035m44,N 7641
F8.4

Andhra patrika

035m44,N
F8

7641

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

5-6-0

ఆంధ్రపత్రిక

పదునాల్గవసంవత్సరాదిసంచిక

రుధిరోద్గారిసంవత్సరము

జాతీయసారస్వతసాంఘికరాజకీయాది

విషయకవ్యాసములువిశేషములు

ఆంధ్రమహాజనులచే వ్రాయఁబడిన యమూల్యవ్యాసములును దేశభక్తుల చిత్రపటములును గలవు

ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రితము: ఆంధ్రపత్రికాధిపతిచే ప్రకటితము
6-7, తంబుసెట్టివీధి, జార్జిటవును, మదరాసు
1928-వ సంవత్సరము మార్చి 18-వ తేది

C. M. V. Sharma
Nalgonda

035m44,N
F8

PRINTED AND PUBLISHED BY
K. NAGESWARA RAO, PROPRIETOR, ANDHRA PATRIKA PRESS
6 & 7, THUMBU CHETTY STREET, GEORGE TOWN, MADRAS.

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. ....7641..........

BHARATA SWARAJYA TREE


D. Banerju
BHATT
CALCUTTA

భారత స్వరాజ్య వృక్షము

C. M. V. Sharma

THE DAWN OF FREEDOM



స్వరాజ్యోదయము

THE DANCE OF GUZARAT'S HEART

గుజరాతు గర్భనృత్యము

I



II

The Citizens of Roi Gopaldas Desai's Land
రాయి గోపాల్దాసు దేశాయివారి ప్రజలు

విషయానుక్రమణిక

ముఖపత్రము—విషయసూచిక - పంచాంగము. 32
ప్రస్తావన—పత్రికాధిపతులు 33-56
రుధిరోద్గారి—(పద్యములు) బుర్రా బాలకృష్ణశాస్త్రిగారు 57-58
మహాత్మస్మరణము—(పద్యములు) పెనుమర్తి వేంకటరత్నముగారు 58
అకాలీల ఆందోళనము—అనువాదకుడు 59-64
ఆంగ్లేయులు - రాజ్యనిర్మాణము—(పద్యములు) కేసాప్రగడ వీరేశ్వరరాయశర్మగారు 64
గయాకాంగ్రెసు—భోగరాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారు 65-69
స్వదేశవస్త్రములు—చాగంటి భీమశంకరరావుగారు 70-71
ఈశ్వరోపాసనము—(పద్యములు) దాసరి లక్ష్మణస్వామిగారు 72
కృష్ణరాయఁడు—కృష్ణాపత్రిక-పురాణం సూరిశాస్త్రిగారు. బి. ఏ. 73-77
అశ్రుతర్పణము—(పద్యములు) చిట్టావూరి కామేశ్వరరావుగారు. బి. ఏ. 77
గజ్నీ మహమ్మదు - ఆకాలపువిద్యాభివృద్ధి—గోవిందరాజు వేంకటకృష్ణారావుగారు 78-80
జాబిల్లి వెలుఁగులు—(పద్యములు) అడవి బాపిరాజుగారు, బి. ఏ. 80
శాసనములు - తటాకవాఙ్మయము—మల్లంపల్లి సోమ శేఖర శర్మ గారు 81-84
అనుమానము నొందఁబోకుమా!—(పద్యములు) మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్య శర్మగారు 84
త్రిలింగదేశ్యము—మల్లాది సూర్య నారాయణ శాస్త్రిగారు 85-87
శ్రీరాజరాజనరేంద్రుఁడు—(పద్యములు) శ్రీయుతులు వడ్డాది సుబ్బారాయకవిగారు 87-88
ఆంధ్రక్షత్రియులు - శరీరవ్యాయామము—శ్రీమత్ప్యవంశము జగన్నాథభూపతిదేవవర్మగారు 89-91
ఆంధ్రవాఙ్మయనిరీక్షణము—ఆండ్ర శేషగిరిరావుగారు 92-95
ఆంధ్రాసుమహర్షి—(పద్యములు) జనమంచి సీతారామస్వామిగారు 96
శాస్త్ర మనఁగా నేమి?—పారనంది జగన్నాథస్వామిగారు, బి. ఏ. ఎల్. టి. 97-99
ఖద్దరువస్త్రప్రబోధగీతిక—సో. సూర్యనారాయణ శర్మగారు 99
ప్రస్తుతప్రజాపరిస్థితి—శృంగారకవి సర్వారాయఁడుగారు 100-102
ఉత్తమస్మృతి—(పద్యములు) వారణాసి లక్ష్మీనారాయణశాస్త్రిగారు 103
ఆంధ్రశృంగారకావ్యములు—రావు వేంకటరావుగారు 104-105
అనుతప్తహృదయము—(పద్యములు) కలశపూడి శ్రీశైలముగారు. బి. ఏ. 106
ప్రభుత్వస్వరూప నిర్ణయాధికారము—జనమంచి వేంకటరామయ్య గారు 107-110
జాతీయవిద్య—వల్లూరి సూర్యనారాయణరావుపంతులుగారు, బి. ఏ., బి. ఎల్. 111-112
కీ. శే. శ్రీరాజా రామేశ్వరరాయలస్మృతి—(పద్యములు) సి. ఎమ్. శ్యామరావుగారు 112
శ్రీనాథుఁ డారాధ్యబ్రాహ్మణుఁడా?—బండారు తమ్మయ్యగారు 113-116
రాజభక్తి—(పద్యములు) గు. శం. సుబ్బారావుగారు 116
సంగీతము—వెదురుమూడి రామ లక్ష్మీ నరసింహ రావు పంతులుగారు బి. ఏ. 117-118
రసము - రసప్రయోజనము - కామఋషి - మృత్యుంజయ వర్మగారు 119-120
ద్వైతమతము—బంకుపల్లి మల్లయ్యశాస్త్రిగారు, కావ్యతీర్థులు 121-122
శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు—యాయజ్ఞి వేంకటవీరరాఘవాచార్యులు గారు 123-126
ఉఱుముకథ—పారనంది పర్వేశ్వరశాస్త్రిగారు 127
కట్టిరగ్గుయొక్క-ఉపయోగములు—మల్లాది సుబ్బారావుగారు 128-130

సంధ్యాన్వేషణము—(పద్యములు) శతావధాని వేదుల సత్యనారాయణశాస్త్రిగారు 131-132
గౌతమిస్వీయచరిత్రము—రాయసము వేంకటశివుడుగారు. ఎమ్. ఏ., ఎల్. టీ. 133-135
సమరతృష్ణాగీతము—(పద్యములు) దువ్వూరి రామిరెడ్డిగారు 135-136
ప్రస్తుతవిద్యావిధానము—పాణంగిపల్లి వరహాలుగారు 137-138
గంగాఘోషము—(పద్యములు) గుండిమెడ వేంకటసుబ్బరావుగారు 139
జాతివ్యవస్థ—కావ్యతీర్థ బంకుపల్లి మల్లయ్యశాస్త్రిగారు 140-142
ఖిలాఫతు - ఐరోపారాజ్యములు—కళా వేంకటరావుగారు 143-147
అరుణోదయము—(పద్యములు) గొర్లమూడి రామారావుగారు 147
మహాకవిపోతన—కల్లూరు వేంకటనారాయణరావుగారు. బి. ఏ. 148-151
సుకవీశ్వరుల ప్రశంస—(పద్యములు) శ్రీయుత నిడుదవోలు వేంకటరమణగారు 152
"ఏకోరసః కరుణఏవ"—బసవరాజు అప్పారావుగారు, బి. ఏ. 153-159
శివరాత్రి—(పద్యములు) కా. శివయోగానందరావుగారు 159
శ్రీనాథసూరసలు—మరాళవర్ణనలు—మండలేముల వేంకటశాస్త్రిగారు. బి. ఏ., ఎల్. టి. ... 160-163
సీత - శకుంతల - కావ్యతీర్థ జనమంచి సుబ్రహ్మణ్యశర్మగారు 164-166
వేణుగానస్మరణము—(పద్యములు) శ్రీ శేషాద్రిరమణకవులు 166-167
నిజాంరాష్ట్రాంధ్రోద్యమము—వడ్లకొండ నరసింహారావుగారు 168-170
కామశాస్త్రము - తత్ప్రయోజనములు—సారంగు నరసింహారావుగారు 171-172
జాతీయవిద్య—ఓరుగంటి వేంకట సుబ్రహ్మణ్యము గారు 173-176
కురువృద్ధుడు—(పద్యములు) సోమంచి లింగయ్యగారు 176
ఉపనిషత్తులు—పండిత మేడేపల్లి వేంకట రమణా చార్యులు గారు 177-183
కుంతీసందేశము—(పద్యములు) ద్రోణంరాజు సీతారామారావుగారు 183
జాతీయవిద్య - గురుశిష్యధర్మములు—ముత్తినూతలపాటి వేంకట నారాయణ శర్మగారు బి ఏ., బి. టి. ... 184-186
నాయకులు—వల్లభనేని వేంకటరావు చౌదరిగారు 187-188
ఆదిభరతుడు—కొండిపర్తి వీరభద్రా చార్యులు గారు 189-192
సహాయనిరాకరణోద్ధారణము—(పద్యములు) చింతలపల్లి రామకృష్ణశాస్త్రిగారు 192
వ్యవసాయము - జలాధారములు—మందపాటి సత్యనారాయణరాజుగారు 193-195
వార్షికప్రకృతి—(పద్యములు) బోరుపాటి శివరామశర్మగారు 195
హైందవకళాసాంప్రదాయము—పాకాల వేంకట రాజ మన్నారుగారు. బి. ఏ. 196-199
కొండపల్లిదుర్గము—(పద్యములు) బుద్ధిరాజు హనుమంతరావుగారు 199
ఆర్యభాష - తదుద్ధరణము—కావ్యతీర్థ జనమంచి శేషాద్రిశర్మగారు 200-202
మతము - సంగీతము—వింజమూరి వరాహ నరసింహా చార్యులు గారు 203-205
మర్మకవిత్వము—దువ్వూరి రామిరెడ్డిగారు 206-211
సాగరుడ!—(పద్యములు) ఎస్. శివరావుగారు 211
భారతీయుల ప్రజాప్రభుత్వములు—తత్సంప్రదాయములు—న్యాపతినారాయణరావుగారు, బి. ఏ., బి. ఎల్. 212-214
ఆంధ్ర తేజము వందనంబందికొనుము - (పద్యములు) తాపీ ధర్మారావుగారు, బి. ఏ. 215-216
మనజాతీయపాఠశాలలు ఏల విచ్ఛిన్నము లగుచున్నవి?—ఎమ్. సాంబశివరావుగారు, బి. ఏ., ఎల్. టి. ... 217-221
అస్పృశ్యుల యాలాపము—(పద్యములు) సోమంచి సూర్యనారాయణ శర్మగారు 221
పార్లమెంటులోని దేశపక్షావలంబులు—దేశభట్ల లక్ష్మీనరసింహముగారు 222-224
గోరక్షణము—(పద్యములు) కామఋషి - మృత్యుంజయవర్మగారు 222
స్త్రీలవిద్యావిధానము—పాలపర్తి అంజనేయులుగారు 226-229

ఆంధ్రులు - ఆంధ్రభాష—(పద్యములు) జేశరాజు రామదాసు గారు 229
సంతానము - దాంపత్యనియమములు—పిన్నంరాజు వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు 230-232
సంధ్యారాగము—(పద్యములు) పెనుమర్తి వేంకట రత్నము గారు 232
గోపరాజు రామమంత్రి—నడింపల్లి జగన్నాధ రావు గారు 233-236
త్రిదోషములు—ముదిగొండ బుచ్చయ్యలింగము శాస్త్రిగారు 237-238
కలికాలవాహినీతరంగపరంపర—కొణిదెన బాలకృష్ణయ్యగారు 239-240
ధర్మమే జయము - అహింసయే పరమసిద్ధాంతము—మల్లెల లక్ష్మీనరసింహారాయశర్మగారు 241-242
మహాత్మాగాంధిసందేశములు—(పద్యములు) ఎస్. రామమూర్తిగారు 242-243
గ్రీకునాటకయుగము—పాలకోడేటి వేంకటరామ శర్మ గారు 244-245
బాలికలు - వృద్ధవివాహములు—(పద్యములు) వేమరాజు వేంకటరావుగారు 246
బ్రాహ్మణ బ్రాహ్మణేతర సమ్మేళనము—పొన్నాడ కృష్ణమూర్తిగారు 247-248
ఉచితమైన సామ్రాజ్యకాంక్ష—(పద్యములు) కందా భీమశంకరముగారు బి. ఏ. (ఆనర్సు) 248
లేఖనప్రమాదము—పారనంది రామశాస్త్రిగారు 249-250
ప్యాలకస్మృతి—(పద్యములు) బండారు తమ్మయ్యగారు 250
భిషగ్వరుఁడు—నారాయణం కేశవచార్యులుగారు 251-252
బ్రమ్మెరపోతరాజస్మృతి—(పద్యములు) తుమ్మల సీతా రామమూర్తి చౌదరిగారు 252-253
మానవవిధి - కావ్యనిధి—చెలికాని లచ్చారావుగారు 254-256
శాలికాలీలలు—(పద్యములు) శిఖరము కోటేశ్వరగుప్తగారు 257
శ్రీమదాదిశంకరులు ఆంధ్రులే—కర్లపాలెం - వేంకటనారాయణప్పగారు 258-262
రాటపుగీతికలు—(పద్యములు) సోమంచి సూర్యనారాయణ శర్మగారు 262
సాంఘికదురాచారములు - తల్లాప్రగడ వేంకటేశ్వరరావుగారు 263-264
దీనసంరక్షణుఁడు—(పద్యములు) పొన్నలూరి నరసింహముగారు 264
జాతీయవిద్యావిధానము—పోతాప్రగ్గడ నరసింహంగారు 265-266
జిహ్వా - (పద్యములు) తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారు 267
రక్తభ్రమణసిద్ధాంతము - శ్రీరంగం సంగమేశ్వరశాస్త్రిగారు 268-269
ఆదర్శపురుషుఁడు—(పద్యములు) ది. చంద్రశేఖరయ్యగారు 269-270
పంచలింగాలు - చింతాదీక్షితులుగారు, బి. ఏ., ఎల్. టి. 271-273
వసంతకుసుమములు - (పద్యములు) అధికార్ల సూర్యనారాయణ రావుగారు, బి. ఏ., బి. ఎల్. ... 273-274
అత్రిమహర్షి - కారాగృహము—పా. శేషాచలార్యుఁడుగారు 275-278
శాణసంఘర్షణము—(పద్యములు) దిడుగు వేంకట నరసింహా రావు గారు 278-279
హైందవరాజకీయకక్షలు—కందుకూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ. 280-283
జ్యోతిషవిచారణము—సోదరి శ్రీమతి సూర్యమణిదేవి కవయిత్రి గారు, మాతుగుల 284-286
వేదాంతసాంఖ్యము - కార్చర్ల శ్రీనివాస రావు గారు 287-291
జగజ్జనని సావిత్రీ దేవి—(పద్యములు) పొన్నలూరి సూర్యనారాయణ శర్మగారు 292-293
శాంతినికేతనము - విశ్వభారతి - యలమంచిలి వేంకట్రామయ్య చౌదరిగారు 294-295
నవయుగారంభము - వోలేటి నరసింహాస్వామిగారు 296-298
భారతీయప్రబోధము—(పద్యములు) క్రొత్త వేంకటసుబ్బరాయ గుప్తగారు 298
చరిత్రరచనము - దానిలోపములు—వంగూరి సుబ్బారావుగారు 299-303
గాంధీమహాత్ముని ప్రశంస—(పద్యములు) రాజా మంత్రిప్రగడ భుజంగరావుగారు 303-304
మనఅదృష్టము - పంగనామముల వేంకటకృష్ణారావుగారు, బి. ఏ. 305-306
మహాత్ముని సంకీర్తనము—(పద్యములు) అద్దేపల్లి కుటుంబరావు గారు 306
తురుష్క-జాతీయ పునరుద్ధరణము - వె. వేం. కృ. రావుగారు 307-308

... ... 309-312
గాంధిశతకము - ఐంజమూరి భావనాచార్యులుగారు 312
ఆశాపిశాచము—(పద్యములు) రామదాసుగారు 313-315
శిశుకల్పనాశక్తి—కె. హెచ్. వి. ఎస్. నారాయణగారు బి. ఏ. ఎల్. టి. 316
బాలెంతరాలు—(పద్యములు) సాహిత్యసరస్వతి సీరిపి ఆంజనేయులుగారు 317
శవవహనము—మద్దులపల్లి సుబ్రహ్మశర్మగారు 318-320
రాణీసారంధ—(పద్యములు) యడపాటి వేంకటసుబ్బారావుగారు 321-330
పుష్పాంజలి-ఉపవేదములు - గ్రంథసూచిక—మానవల్లి రామకృష్ణకవిగారు. ఎమ్. ఏ. 331-332
శ్రీనగరాజకుమారికాపరిణయము—(పద్యములు)-బ్రహ్మశ్రీపండిత.పురాణం సూర్యనారాయణతీర్థులుగారు... ... 334
అభిసారిక—ఏ. వి. నరసింహము పంతులు గారు 333-334
ఆయుర్వేదము—కందుకూరి వేంకట సుబ్బ రావు గారు 335-336
చిత్రపటముల వివరణము ... ...
ప్రకటనలు ... ...

చిత్రపటముల విషయానుక్రమణిక

భారతస్వారాజ్యసభ - గాంధిమహాత్ముని యుపదేశము. ౧

పాంచాలీపరాభవము. ౨

స్వరాజ్యోదయము, గుజరాతుగర్భనృత్యము, రాయి గోపాల్దాసు దేశాయివారిప్రజలు. ౩

భారతస్వరాజ్యవృక్షము. ౪

శ్రీమతి సరోజినిదేవి యుపన్యసించుచుండుట, కాంగ్రెసు ఆహ్వాన సంఘాధ్యక్షుడు తన యుపన్యాసమును చదువుట, శ్రీయుత టి. ప్రకాశం పంతులుగారు, శ్రీయుత సి. రాజగోపాలాచార్యులుగారుపన్యసించుచుండుట. ౫

స్వచ్ఛంద సేవకులదళము - కాశీవిశ్వవిద్యాలయము. ౬

సభాధ్యక్షుడు తీర్మానముల నుపపాదించుట, రాజేంద్రప్రసాదు సంభాషణము, జాతీయమహాసభ, జాతీయసభోపసంఘము. ౭

దేశబంధుదాసు ప్రారంభోపన్యాసము, ఫల్గునీతీరము - ప్రాతఃకాలభజనలు, జాతీయమహాసభ, జాతీయసభాప్రవేశద్వారము. ౮

ఖిలాఫతు మహాసభాధ్యక్షుడు యుపన్యాసమును చదువుచుండుట, భాయి నిర్మలతేజసింగుగారు అకాలీజాతీయగీతము పాడుట జెమయతుల్ ఉలేమా పండితులు, శ్రీయుత బి. వ్రజకిశోర ప్రసాదు గారు ఆహ్వాన సంఘాధ్యక్షులు. ౯

సర్. పి. సి. రే. దేశీయరంగుల ప్రదర్శనము, సింహద్వారము శాలాయి, బెంగాలీగీతము, ఆర్యసమాజకులబస. ౧౦

జాతీయమహాసభ, ఖాదీప్రదర్శనము, బి. యమ్మగారిని ఖిలాఫతు సమావేశమునకు గొంపోవుట, ఉదాసి మహామండలి. ౧౧

దేశీయ మహాసభా సమావేశము - శ్రీమహాత్మునికి తమభక్తిని సూచించు మొదటితీర్మానము సభ్యులందఱునిలిచి యామోదించుట. ౧౨

సబర్మతీ ఆశ్రమములో నూలువడుకుటను నేర్పుట. ౧౩

సబర్మతీ ఆశ్రమములోని నేతశాఖ. ౧౪

సబర్మతీఆశ్రమము-పాఠశాల,ముల్షీ స్త్రీలవేశము,బొంబయిగిగె అకాలీ జట్టు (వాలంటీర్లు). ౧౬

గాయములు తగిలి మృతినొందిన తారాసింగను అకాలీవీరుడు, దెబ్బలుతగిలి.స్పృహతప్పి పడియున్న అకాలీలు, బాధపెట్టబడుచున్న అకాలీలు, ఇద్దరు అకాలీలు కొట్టబడుచుండుట. ౧౭

దెబ్బలు కొట్టబడిన ఒక అకాలీస్త్రీ, గాయములు తగిలి స్పృహ తప్పిపడియున్న మరియొక అకాలీ. ౧౮

సోల్జర్లచే కొట్టబడిన అకాలీలు. ౧౯

శ్రీయుత పత్రి అనంతరావు, శ్రీయుత భట్టిప్రోలు సూర్యప్రకాశరావు, శ్రీయుత కళా వేంకటరావు, బి. ఎ. శ్రీయుతకోలా వేంకటప్పయ్య, శ్రీమాన్, మాడభూషి రంగాచార్యులు, శ్రీయుత కటికనేని కళ్యాణరావు. ౨౦

గోస్వామీ శ్రీతులసీదాసజీ, బుద్ధగయ దేవాలయ సరోవరము, శ్రీబుద్ధమూర్తి-గయాక్షేత్రము, బుద్ధగయదేవాలయము. ౨౧

శ్రీయుత అయ్యంకి వేంకటరమణయ్య, శ్రీయుత బెల్లంకొండ రాఘవరావు, శ్రీయుత కోలాచలం సీతారామయ్య, వైద్యరత్న గూడూరు వేంకటశివకవి, శ్రీయుత దువ్వూరి బాలకృష్ణయ్య, శ్రీయుత కాశీకపూరి నృసింహం. ౨౨

కే. శే. రావుబహదరు వారద మల్లప్ప సోలాపురం, శ్రీసత్పవంశం శ్రీజగన్నాథ భూపతి దేవవర్మ, శ్రీయుత పులవర్తి వేంకట్రాయశర్మ, శ్రీయుత, జి. రంగనాయకులు, శ్రీయుతదోమా వేంకటస్వామి గుప్త, బారిస్టరు ఎ. వేంకటరమణ. ౨౩

శ్రీయుత చివుకుల శ్రీరాములు, శ్రీయుత ఇటికాల సూర్యనారాయణ, శ్రీయుత గుంటూరు వేంకటసుబ్బయ్య, శ్రీయుత కల్లూరు సుబ్బరాయులు, శ్రీయుత ఆత్మకూరి గోవిందాచార్యులు 5-9-22 న వదలబడిరి, గంపలగూడెం కుమారరాజా శ్రీకోటగిరి వేంకటకృష్ణారావుగారు, శ్రీయుత, మరం బాలసుబ్రహ్మణ్యగుప్త ౨౪

శ్రీయుత సర్వభూతదయాలు ఆంజనేయదాసు, శతావధానులు చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, కాశీ కృష్ణాచార్యులు, శ్రీయుత జివ్వాలా రంగూరు, ర్యాన్గస్ రివరెండు ధన్వాడ అనంతం, బెజవాడ, విద్వాన్ కే. శేషశాస్త్రి ఏ. వి. ఎస్, శ్రీయుత బాబుమోతీలాలురాయి. ౨౫

ప్రొఫెసరు హనుమద్భక్త బెల్లూరి నరసింహారావు, గుడివాడ తాలూకాలోని ములకుత్రు గ్రామమునందలి, గాలిగోపురము, కాశీలో క్షేమేశ్వరఘట్టమునందలి ఆర్యవైశ్యసత్రము, సింహాచలంచిత్రకారుడు, శారదావిలాసపఠనమందిరం - అంతర్వేదిపాలెం, కీ. శే. తాతా వేంకటరమణయ్య. ౨౬

శ్రీ శివాభ్యాం నమః

రుధిరోద్గారి సంవత్సర సిద్ధాన్త పంచాగం

శ్లో॥ శ్రీకల్యాణగుణావహం రిపుహరం దుస్స్వప్నదోషాపహం । గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదానతుల్యం నృణాం ।
ఆయుర్వృద్ధిద ముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం । నానాకర్మసుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్॥

ఆంధ్రపత్రిక

దినపత్రిక

చందా సం॥కు	రు.	24-0-0
,, 6 నెలలకు	,,	12-0-0
,, 3 ,,	,,	6-4-0
,, 1 ,,	,,	2-2-0

వారపత్రిక

చందా సం॥కు	రు.	4-0-0
సంచిక సహా	,,	5-0-0
ప్రత్యేకసంచిక	,,	2-0-0

అమృతాంజనము

లోకప్రసిద్ధి జెందిన
దివ్యామృతము.
సకలవిధములైన
తలనొప్పుల మాన్పును.
శరీరమున కలుగు అన్ని
నొప్పులకు సంజీవివంటిది.
అన్ని మందులదుకాణముల
లోను దొరకగలదు.
వెల బుడ్డి 1-కి రు. 0-10-0

ఈ పంచాంగము.

శ్రౌతశైవమార్గప్రవర్తకులును జోస్యుల వంశార్ణవ పూర్ణశశాంకులు నగు
బ్రహ్మశ్రీ నల్లయా రాధ్యులవారి పుత్రులగుదును - బ్రహ్మశ్రీ, కుప్పా వేంకటకృష్ణశాస్త్రిగారు,
యీ. నాగేశ్వరశాస్త్రులవారి ప్రియశిష్యుండును నగు

కనకయ్యసిద్ధాంతిచే గుణింపబడి

ఆంధ్రపత్రికా ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.

ఫలితాంశము.

ఈ సంవత్సరమున చైత్రమాసమునందు తొలకరివర్షములు అచ్చటచ్చట ఖండవృష్టిగా కురియును. వైశాఖమాసమున అత్యంతవాయు ఆతపసహిత ఖండవృష్టి అచ్చటచ్చట కురియును. అధికజ్యేష్ఠ నిజ జ్యేష్ఠములయందు అత్యంతము గాలియు మిక్కిలి యెండలుగలిగి స్వల్పముగావర్షము కురియును. ఆషాఢమాసమున పయిరులకు అనుకూలమయిన వర్షమును శ్రావణభాద్రపదములయందు మధ్యవృష్టియు అనగా పయిర్లు పెంచు వర్షమును ఆశ్వీయుజమున సువృష్టియు కార్తికమున మధ్యవృష్టియు కలుగును. పశుపాలకుడు కృష్ణుడవుటచేత పశువులు తృణసమృద్ధికలవై క్షీరప్రదములై వుండును. జలధాన్యములు మెట్టధాన్యములు కృష్ణధాన్యములు సూక్ష్మధాన్యములు వృక్షజాతులు నల్లభూములు బాగుగఫలించును. పిప్పళ్లు శొంఠి ఇంగువ నూనె నెయ్యి బెల్లం మొదలుగాగల రసవస్తువులు ధరలు గలిగివుండును. ముత్యములు రత్నములు బంగారము కంచు వస్త్రములు వగయిరాలు అభివృద్ధి కలిగియుండును. మాఖ శు ౧౫ లు సంపూర్ణ చంద్రగ్రహణమును ఆషాఢ బ ౧.౨ లు మొదలు ఆశ్వీజ శు ౯ ల వరకు శుక్రమౌఢ్యమును ఆశ్వీజ బ ౩౦ లు మొదలు కార్తిక బ ౧౪ ల వరకు గురుమౌఢ్యమున్ను కలుగును. ఆశ్వీజ శు ౧౪ లు భీమానది పుష్కరప్రవేశము రెండు తూముల వర్షమును కురియును. పంటలు పదివీసములకు యెక్కువగా ఫలించును. దేశారిష్టయోగములవల్ల ప్రజలు యీతిబాధలు కలిగియుందురు. అయినను శుభాధిపత్యములు వుండుటవల్ల తచ్ఛాంతి విశేషముగా కలిగియుందురు.

సర్వేజనాః సుఖినో భవంతు. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీగురుభ్యోనమః

అబ్దత్రయవివరణం । అస్మిన్ దేశే లోకవ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః. శేషాచలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః. వింధ్యస్య వుత్తరదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః. సర్వత్ర గురూదయవర్షం గ్రాహ్యం. చాంద్రమానేన అయం రుధిరోద్గారినామ సంవత్సరః. సౌరమానేన యేతత్సంవత్సర చైత్ర బహుళ ౧౩ ల పర్యంతః దుందుభినామ సంవత్సరః తదుపర్యబ్దాంతం రుధిరోద్గారినామ సంవత్సరః బార్హస్పత్యమానేన యువనామ సంవత్సరః. గురూదయవశాత్ అబ్దప్రభృతి కార్తిక బ ౩౦ ల పర్యంతం చైత్రాబ్దః. తదుపర్యబ్దాంతం వైశాఖాబ్దః. అస్య సమస్తకల్యాణగుణభాజనస్య శ్రౌతస్మార్త నిత్య నైమిత్తిక కామ్య కర్మానుష్టానక్రియా తంత్రజ్ఞాన వ్యవహార హేతుభూతస్య శ్రీ రుధిరోద్గారినామ సంవత్సరస్య సృష్ట్యాదిగత సౌరాబ్దాః ౧౯౫ కో ౫౮ లక్ష ౮౫ వేల ౨౪, కల్యాదిగతాబ్దాః ౫౦౨౪, శాలివాహన శకగతాబ్దాః ౧౮౪౫, ప్రభవాదిగతాబ్దాః ౫౬, హూణశకాబ్దాః 1923-24, ఫసలి ౧౩౩౨-౧౩౩౩, హిజరి ౧౩౩౩ అస్య రుధిరోద్గారినామ సంవత్సరస్య అద్యబ్రహ్మణః సౌరసిద్ధాంతమార్గేణ పరమాయుః శతార్థం గతం. అనంతరం ప్రథమవర్షే ప్రథమమాసే ప్రథమపక్షే ప్రథమదివసే అహ్ని త్రయోదశఘటకా ద్విచత్వారింశత్ విఘటికాః గతాః.

అస్య రుధిరోద్గారినామ సంవత్సరస్య రాజాది నిర్ణయః

రాజా=రవిః
మంత్రి=శుక్రః
సేనాధిపః=శుక్రః
సస్యాధిపః=చంద్రః
ధాన్యాధిపః=శనిః

అర్ఘాధిపః=గురుః
మేఘాధిపః=శుక్రః
రసాధిపః=బుధః
నీరసాధిపః=చంద్రః
పురోహితః=చంద్రః

పరీక్షకః=చంద్రః
గణకః=కుజః
గ్రామపాలకః=శుక్రః
దైవజ్ఞాధిపః=గురుః
పశునాయకః=కృష్ణః

ప్రకారాంతరేణ గోపాల.

అస్మిన్ అబ్దే తమోనామకో మేఘః మేరోః పశ్చిమదిగ్భాగే మేఘస్యోత్పత్తిః మేఘ ఫలం॥ శ్లో॥ మహాఘోరం మహావర్షం గర్జితం మేఘమండలంఏకార్ణవంతమో మేఘం సాగరాంతం ప్రవర్షతి। ద్వ్యాఢక పరిమితః వృష్టిః - తత్ఫలం । ద్వ్యాఢకే మధ్యవృష్టిః ఆఢకప్రమాణం॥ శ్లో॥ వష్టియోజనవిస్తీర్ణం శతయోజన మున్నతం । ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే॥ శ్లో॥ దశభాగాః సముద్రేషు షడ్భాగాః పర్వతేషుచ-భూమ్యాంతుభాగాః చత్వారః వాసవేన వినిశ్చితాః॥

వర్షధాన్యాదయో లిఖ్యంతే

వర్షం ౧౫ ధాన్యాః ౧౩ శీతం ౧౭ తృణం ౧౫ ఉష్ణం ౭ మారుతం ౭ ప్రజావృద్ధిః ౧౫ ప్రజాక్షయం ౧౫ రాజవిద్వేషం ౧౧ ఉగ్రం ౫ పుణ్యం ౫ పాపం ౫ వ్యాధయః ౧౩ జన్మాని ౫ మరణాని ౫ దేశోపప్లవం ౧౩ దేశస్వాస్థ్యం ౧౩ చోరభయం ౯ చోరనాశః ౩ అగ్నిభయం ౩ తన్నాశః ౩ క్షుధా ౫ తృష్ణా ౫ నిద్ర ౧ ఆలస్యం ౯ ఉద్యోగం౧ శాంతం ౧ క్రోధం ౯ డంబం ౯ మిత్రభేదం ౭ నైష్ఠికం ౫ రసోత్పత్తిః ౭ ఫలోత్పత్తిః ౧౧ ఉత్సాహం ౯ అతివృష్టిః ౫ అనావృష్టిః ౯ మూషకవృద్ధిః ౭ తన్నాశః ౧౫ శలభవృద్ధిః ౧౫ తన్నాశః ౫ శుకవృద్ధిః ౧౧ తన్నాశః ౧౭ స్వచక్రభయం ౧౩ పరచక్రభయం ౧౩ మక్షికవృద్ధిః ౧ తన్నాశః ౧౩ మశకవృద్ధిః ౨౨ తన్నాశః ౧౬ మృగవృద్ధిః ౧౬ తన్నాశః ౨౨ కీటకవృద్ధి ౨౨ తన్నాశః ౭ వృశ్చికవృద్ధిః ౨౫ తన్నాశః ౧ మత్కుణవృద్ధిః ౧ తన్నాశః ౧ సర్పవృద్ధిః ౧ తన్నాశః ౧ మార్జాలవృద్ధిః ౧౬ తన్నాశః౮ కుక్కుటవృద్ధిః ౧౪ తన్నాశః ౧౨ భల్లూకవృద్ధిః ౧౦ తన్నాశః ౧౨ వానరవృద్ధిః ౧౨ తన్నాశః ౧౨ వ్యాఘ్రవృద్ధిః ౧౬ తన్నాశః ౬ శునకవృద్ధిః ౮ తన్నాశః ౧౦ జంబుకవృ ౬ తన్నాశః ౧౪ సూకరవృ ౧౪ తన్నాశః ౬ వాయసవృ ౬ తన్నాశః ౧౨ సస్యవృ ౪ తన్నాశః ౩ పశువృ ౪ తన్నాశః ౫ అశ్వవృ ౮ తన్నాశః ౫ గజవృ ౨ తన్నాశః ౮ ద్రుమవృ ౮ తన్నాశః ౪ కామం ౯ క్రోధం ౫ లోభం ౯ మోహం ౫ మదం ౧౫ మాత్సర్యం ౭ సుఖం ౧౩ దుఃఖం ౧౩ భోగం ౧౧ విడంబం ౧౧ మనోవ్యాధి ౩ ద్వేషం ౩ ప్రతిష్ఠా ౧౫ అప్రతిష్ఠా ౧౫ ధాతుర్వాదం ౩ భయం ౭ శౌర్యం ౩ ద్యూతం ౫ ఉన్మత్తం ౧౫ దుష్టనిగ్రహం ౭ శిష్టపరిపాలనం ౭ సత్యం ౩ అసత్యం ౯ విశ్వాసం ౧౩ అవిశ్వాసం ౧౫ దయ ౧౫ నిర్దయ ౧౩ న్యాయం ౯ అన్యాయం ౯ జ్ఞానం ౯ అజ్ఞానం ౧౫ కాపట్యం ౭ నిష్కాపట్యం ౧౧ధర్మం ౧౫ అధర్మం ౫ విద్యుత్ ౪ శిలాపాతం ౨ గర్జితము ౬ ప్రాణిసౌఖ్యం ౧ ప్రాణిదుఃఖం ౧ రాజపూజ్యం ౧౫ రాజావమానం ౩ ఈతయః ౩ మహోత్పాతం ౩ పురుషోత్పత్తిః ౭ వనితోత్పత్తిః ౧ నష్టం ౫ అనష్టం ౫ కౌతుకం ౩ పోషణం ౧ పైత్యం ౧ వాతం ౫ శ్లేష్మం ౧౫ మేధా ౭ పరాక్రమం ౧ మహాభీతిః ౭ వాణిజ్యం ౯ కృషి ౭ మహిషవృ ౧ తన్నాశః ౯ ఛాగవృ ౧౫ తన్నాశః ౧ వృషవృ ౧ తన్నాశః ౧౭ రాసభవృ ౧౫ తన్నాశః ౧౫ ఖరవృ ౫ తన్నాశః ౧౫ విప్రవృ ౭ తన్నాశః ౧౫ క్షత్రియవృ ౧౫ తన్నాశః ౧౧ వైశ్యవృ ౧౭ తన్నాశః ౫ శూద్రవృ ౯ తన్నాశః ౧౩ మ్లేచ్ఛవృ ౧౭ తన్నాశః ౩ సంకరవృ౫ తన్నాశః ౭ వజ్రం ౯ వైడూర్యం ౧౧ గోమేధికం ౧౩ పుష్యరాగం ౧౫ నీలం ౧౭ మౌక్తికం ౧ ప్రవాళం ౧ కౌస్తుభం ౧ మరకతం ౨ స్వర్ణం ౩ రజతం ౨ తామ్రం ౧ కాంస్యం ౨ అయోవృ ౪ ఇంద్రచాపం ౪ ఉల్కాపాతం ౫ పరివేషం ౨ భూకంపం ౧ మధుజన్మ ౭వల్మీకోత్పత్తిః ౧౫ శిథిలీజన్మ ౫ త్రపు ౧౩ సీసం ౧౩ రసం ౧౭ గోమాయు ౧౫ సుస్వప్నం ౧౭ దుస్వప్నం ౧౩ ప్రజారోగ్యం ౭.

అథ సంవత్సరఫలాని లిఖ్యంతే

చాంద్రమానాబ్దఫలం —శ్లో॥ ఆహవే నిహతాః సర్వే । భూపా రోగైస్తథాజనాః । తథాపి తత్రజీవంతి రుధిరోద్గారి వత్సరే ॥ ఇదం ఫలం అబ్దప్రభృతి ఆవత్సరాంతం.

అమృతాంజనము అన్నినొప్పులకు సిద్ధౌషధము

సౌరమానాబ్దఫలం

శ్లో. సర్వసస్యైశ్చ సంపూర్ణా ధాత్రీ దుందుభివత్సరే। రాజాభిః పాల్యతే పూర్వదేశేశ్వర వినాశనం॥ ఇదం ఫలం అబ్దప్రభృతి చైత్ర బ ౧౨ ల పర్యంతం తదుపర్యబ్దాంతం, రుధిరోద్గారినామ సంవత్సరం ఫలం పూర్వమేవ ఉక్తం। బార్హస్పత్యమానేన యువనామ సంవత్సర ఫలం ॥ శ్లో॥ సదాజస్రం రమయతి యువాబ్దే యువతీజనాః-యువానో నిఖిలాలోకాః క్షితిశ్చాపి పటోత్కటా। గుగూదయవశాత్ చైత్రాబ్దఫలం - చైత్రాబ్దే మధ్యమావృష్టి రుత్తమాన్నంసుదుర్లభం। సస్యార్ఘవృష్టయః స్వల్పాః రాజనః క్షోభకారిణః। ఇదం ఫలం అబ్దప్రభృతి కార్తిక బ 30 ల పర్యంతం తదుపర్యబ్దాంతం వైశాఖాబ్దఫలం॥ శ్లో॥ వైశాఖే ధర్మనిరతాః రాజానస్స ప్రజాభృశం। నిష్పత్తిః సర్వసస్యానాం అధ్వగోద్యుక్తచేతసః ॥

అథ రాజాదీనాం ఫలాని లిఖ్యంతే:—రాజ్ఞః రవేః ఫలం॥ శ్లో॥ అన్యోన్య వైరం క్షితిపాలకానాం నాత్యంబు ముంచంతి బలాహకాశ్చ। భూపాద్భయం శస్త్రభయం నరాణాం చోరాగ్ని బాధాబ్దపతౌ పతంగే॥ ఇదంఫలం సౌరాష్ట్ర విదర్భదేశేషు ప్రశస్తం.

మంత్రిణః శుక్రస్యఫలం॥ శ్లో॥ స్త్రీసంయోగే సదాప్రీతిః ఫలితా వృక్షజాతయః భవంతి గావ స్సుదుఘా స్సువృష్టి ర్భృగుమంత్రితః। ఇదం ఫలం పౌండ్రకళింగదేశయోః ప్రశస్తం॥

సేనాధిపతేః శుక్రస్యఫలం - సువృష్టి రత్యంత సమృద్ధసస్యం సుభిక్ష మర్ఘం బహుళం ధరిత్ర్యాం। నరాఃస్త్రియః కామరతాః ప్రవృత్తాః సేనాధిపత్యేఖలు భార్గవస్య॥ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం॥

సస్యాధిపతేః చంద్రస్యఫలం॥ శ్లో॥ జలధాన్యాని సర్వాణి స్తలధాన్యాని యానిచ। ఫలితాః వృక్షజాతిస్తు చంద్రే సస్యాధిపే సతి॥ ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం॥ ధాన్యాధిపతేః శనేఃఫలం॥ శ్లో॥ కృష్ణధాన్యాని సర్వాణి సూక్ష్మధాన్యాని యానిచ। కృష్ణభూమిస్తు ఫలితాః మందే ధాన్యాధిపే సతి॥ ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం- అర్ఘాధిపతేః గురోఃఫలం॥ శ్లో॥ సువృష్టిభిః ధాన్యధనై ర్విరాజతాభూమి ర్మహా యజ్ఞపరా మహీసురాః। నిత్యోత్సవా మంగళతూర్య నిస్వనైః అర్ఘాధిపే దేవగురా సుభిక్షకృత్ ॥ ఇదంఫలం ఆంధ్రదేశే ప్రశస్తం॥ మేఘాధిపతేః శుక్రస్యఫలం॥ శ్లో॥ అతివృష్టి స్సుభిక్షంచ సస్యవృద్ధిః నిరామయం। క్షీరప్రదా స్సదాగావో శుక్రే మేఘాధిపేసతి। ఇదం ఫలం సర్వదేశేషు ప్రశస్తం। రసాధిపతేః బుధస్యఫలం॥ శ్లో॥ శశితనయేరసనాథేపిప్పలి శొంఠిచహింగులశునాని - ఘృతతైలాద్యంసకలం దుర్లభ మిక్షూద్భవం నిఖిలం ॥ ఇదంఫలం కొంకణమాగధదేశేషు ప్రశస్త॥ నీరసాధిపతేః చంద్రస్యఫలం॥ శ్లో॥ ముక్తాఫలం రత్నసువర్ణ బీజం కాంస్యాది వస్త్రాభరణాని సర్వం। వృద్ధిం గతంస్యాచ్ఛుభదం హి లోకే చంద్రోయదా నీరసనాయకోభవేత్॥ ఇదం ఫలం మాళవదేశే ప్రశస్తం॥ పురోహితః చంద్రస్యఫలః॥ శ్లో॥ సర్వసస్య సమృద్ధాని ఫలితాని బహూనిచ। విద్యాభ్యాసరతాఃసర్వే చంద్రే పౌరోహితేసతి॥ పరీక్షకస్య చంద్రస్యఫలం॥ శ్లో॥ జలధాన్యాని సర్వాణి ఫలితాః వృక్షజాతయః। గావః కామదుఘారోగ్యం శశాంకేచే త్పరీక్షకే॥ గణకస్య కుజస్యఫలం॥ శ్లో॥ విషాగ్ని శస్త్రబాధాచ పరస్పర విరోధినః। అంత్యే సస్యవినాశాయ గణకే యది భూసుతే॥ గ్రామపాలకస్య శుక్రస్యఫలం॥ శ్లో॥ శ్వేతధాన్య సమృద్ధిస్స్యా త్ఫలితా వృక్షజాతయః ॥ బహుక్షీరప్రదాగావో శుక్రే గ్రామాధిపేసతి ॥ దైవజ్ఞాధిపతేః గురోఃఫలం॥ శ్లో॥ మంత్రయుక్తాఃసదావిప్రాఃనీతియుక్తానరాధిపాః। దైవజ్ఞాః బుద్ధికుశలాః దైవజ్ఞే దేవమంత్రితః ॥ ఇమాని పురోహితాది సకలఫలాని సర్వదేశేషు ప్రశస్తాని॥ పశునాయకస్య కృష్ణస్య ఫలం॥ శ్లో॥ పశువృద్ధి స్సుభిక్షంచ బహుసస్యా ర్ఘసంపదః। సంపూర్ణ తృణవృష్టిశ్చ గోపాలే పశునాయకే॥ శ్రీ శ్రీ శ్రీ శ్రీ॥

అథ ఆర్ద్రాప్రవేశకాలఫలాని లిఖ్యంతే:— ఏతత్సంవత్సర నిజ జ్యేష్ఠశుద్ధ ౮ శుక్రవాసరే ఉత్తరాఫల్గుని నామనక్షత్రే వరీయాన్ నామయోగే బవకరణే సూర్యోదయాది వింశద్విఘటికాః ౦-౨౦ భోగ సమయే రవేః ఆర్ద్రానక్షత్రే ప్రవేశత్వాత్ తత్ఫలాని లిఖ్యంతే॥ తిథిఫలం॥ శ్లో॥ అష్టమ్యాం అల్పవృష్టిస్స్యాత్ వారఫలం॥ శ్లో॥ శుక్రే శాంతికరం ప్రోక్తం। గ్రంథాంతరే॥ శ్లో॥ గురుసౌమ్యేందు శుక్రేషు యదార్ద్రా రుక్షగోరవిః। తదా జలమయా భూమిః। క్రూరవారేర్ఘనాశనః॥ నక్షత్రఫలం॥ శ్లో॥ అర్యమర్క్షే అతివృష్టికృత్। యోగఫలం॥ శ్లో॥ వరీయోగేతు వృష్టిదః॥ కరణఫలం॥ శ్లో॥ యదా రుద్రక్షగః సూర్యః సౌఖ్యంస్యా త్కరణంబవే॥ కాలఫలం॥ శ్లో॥ దివార్ద్రా సస్య నాశాయ రాత్రౌసస్యాభివృద్ధయే। గ్రంథాంతరే॥ శ్లో॥ పూర్వాహ్ణకాలే జగతో విపత్తిః। భరణ్యాది షణ్మండలఫలం॥ భరణ్యాది షణ్మండలే తృతీయ మండలే విద్యమానత్వాత్ వృష్టినాశః॥ దివార్ద్రాదోషభంగః॥ శ్లో॥ ఆర్ద్రాప్రవేశే యది భాస్కరేచ చంద్రే త్రికోణే యది కేంద్రగేవా జలాలయస్థో భువి వీక్షితోవా సంపూర్ణ మేఘాస్సుదుఘాభవంతి॥

మేషసంక్రాంతి ఫలాని లిఖ్యంతే ఏతత్సంవత్సరచైత్ర బ ౧3 భృగువాసరే సూర్యోదయాది షట్త్రింశద్ఘటికా వింశద్విఘటికాసు సమయే భానోఃమేషరాశిప్రవేశత్వాత్ తత్ఫలం॥ 3౬-౨౦॥ కాలఫలం॥ శ్లో॥ రాత్రౌసస్యాభివృద్ధి స్స్యాత్ క్షేమారోగ్యం సుభిక్షకృత్॥ వారఫలం॥ శ్లో॥ భృగు బుధ గురు శశివారే రవి సంక్రమణం యదామేషే అతిః వృష్టిః అర్ఘవృద్ధిః శని కుజ రవి వాసరేతుదుర్భిక్షం॥ అథ ఫలచతుష్టయం॥ నిజ జ్యేష్ఠ శుద్ధ ప్రతిప ద్యుక్త భృగువారఫలం॥ శ్లో॥ ప్రజారోగ్యం సుభిక్షంచ క్షేమసస్య వివర్ధనం సువృష్టిః సర్వదేశానాం జ్యేష్ఠాదౌ భృగువాసరే ॥ ఆషాఢ శుక్లపంచమీయుక్త బుధవార ఫలం క్షేమం॥ ఆషాఢశుక్ల నవమీయుక్త స్వాతినక్షత్రఫలం॥ శ్లో॥ ఆషాఢే శుక్లపక్షేతు నవమీస్వాతిసంయుతా-వాయుస్సర్వత్రసంవాతి।భూమౌబీజం నవాపయేత్ తత్కృష్ణపక్ష రోహిణీయుక్త దశమీఫలం। శ్లో॥ ఆషాఢే కృష్ణపక్షేతు దశమీ రోహిణీయుతా। సర్వ సస్యసమృద్ధిః స్యాత్ యేకాదశ్యాంతు మధ్యమం॥ యేతత్ఫలచతుష్టయం చాంద్రమానేన ప్రశస్తం॥

అమృతాంజనము అన్నిచోట్లదొరకును.

కుజచారః॥ అస్మిన్నబ్దే కుజవక్రాభావః చైత్ర శుద్ధ ప్రభృతి ౧ శుద్ధ౧౪ ల పర్యంతం భరణీనక్షత్రే స్థితః॥ వైశాఖ శుద్ధ ౪ ప్రభృతి బ ౧౦ ల పర్యంతం రోహిణీనక్షత్రే కుజస్థితః। అధిక జ్యేష్ఠ శుద్ధ ౧౫ ప్రభృతి నిజజ్యేష్ఠ శుద్ధ ౫ ల పర్యంతం ఆర్ద్రానక్షత్రే కుజస్థితః॥ శ్రావణ శు ౯ ప్రభృతి భాద్రపద బ ౧౨ పర్యంతం సింహారాశౌ స్థితః॥ భాద్రపద బ ౬ ప్రభృతి ఆశ్వీజ శు ౧౩ పర్యంతం ఉత్తరానక్షత్రే స్థితః॥ పుష్య బ ౧౪ ప్రభృతి మాఘ బ ౪ ల పర్యంతం జ్యేష్టానక్షత్రే కుజస్తితిః। తత్ప్రభృతి ఫాల్గుణ శుద్ధ ౧౧ ల పర్యంతం మూలానక్షత్రే స్థితః॥ శ్లో॥ స్వాతిపైత్రభ శాక్రేంద్ర ప్రాజాపత్యోత్తరాసుచ। సంచరన్ జలదాన్ హంతి భౌమః సంవర్తకానపి॥ నైరుతి శ్రవణేంద్రక్షే రోహిణీ పూత్తరాసుచ। ప్రచ్ఛన్న వృష్టిదో భౌమః। రోహిణీ యామ్యగోపివా। సింహాంగతే క్షితిసుతే యది సింహభాగే। శోషంనయే త్ప్రళయకాల మివాంబురాశిం। భీమేంద్రనీల సదృశం ఘనమేఘబృందం। ఖద్యోతకైః కృపణదాన మివాంబురాశిం॥

బుధచారః॥ శ్లో॥ పౌషాషాఢ శ్రావణ వైశాఖే ష్వింధుజస్సమాఘేషు దృష్టోశుభాయ జగతః। శుభఫల కృత్వ్యస్తగ స్తేషు॥ శ్లో॥ ఇషోర్జ మాసయో ర్వహ్ని శత్రు దుర్భిక్షకారకః ఉదితః శశిజో నృణాం ఇతరేషు శుభప్రదః. చైత్రశుద్ధ ౯ స్థిరవాసరే ప్రాగస్తంగతః వైశాఖ శుద్ధ ౪ పశ్చాదుదితః అధిక జ్యేష్ఠ శుద్ధ ౩ పశ్చాదస్తమితః అధిక జ్యేష్ఠ బ ౯ ప్రాగుదితః నిజజ్యేష్ఠ బ ౧౨ ప్రాగస్తమితః ఆషాఢ బ ౭ పశ్చాదుదితః- భాద్రపద శు ౧౧ పశ్చాదస్తమితః। భాద్రపద బ ౧౦ లు ప్రాగుదితః ఆశ్వీజ బ ౨ లు ప్రాగస్తమితః మార్గశిర శుద్ధ ౪ లు పశ్చాదుదితః మార్గశిర బ ౩౦ లు పశ్చాదస్తమితః పౌష శుద్ధ ౧౫ లు ప్రాగుదితః ఫాల్గుణ శుద్ధ ౨ లు ప్రాగస్తమితః ఫాల్గుణ బ ౩౦ ల పశ్చాదుదితః॥

గురుచారః :—అబ్దప్రభృతి ఆశ్వీజ శు ౧౪ ల పర్యంతం తులారాశౌస్థితః తత్ప్రభృతి ఆవత్సరాంతం వృశ్చికరాశౌస్థితః॥ శ్లో॥ తులాన్వితే దేవగురౌ సువృష్టిః సంపూర్ణ సస్యాని భవంతి భూమౌ ॥ యానీహవస్తూని తులాభృతాని శస్తాని సర్వాణి సుదుర్లభాని॥ శ్లో॥ మందోద్ధతానాం భూపానాం యుద్ధే జనపదక్షయః।అతుష్టావృష్టిరిత్యుగ్రండాంబరంకీటకేగురౌ.

శుక్రచారః:—ఆషాఢ బ ౧౧ లు ప్రాగస్తమితః ఆశ్వీజ శు ౫ లు పశ్చాదుదితః ॥ శ్లో ॥ ఉదయాస్తమయౌ యాతి శుక్లపక్షే యదాభృగుః। గజాశ్వ రాజపుత్రాణాం శోణితం పిబతే మహీ॥ ఉదయాస్తమయం యాతి కృష్ణపక్షే యదాసితః। గజాశ్వ రాజపుత్రాణాం వృద్ధిం స కురుతేస్వహం॥ రౌద్రభాధి చతుర్థేతు ఉదయే చాస్తగే భృగౌ విప్రపీడాః ప్రజాయంతే సస్యవృద్ధిః ప్రజాయతే॥ భార్గవస్యోదయేచాస్తే యదా పైతృక పంచకే నృపాణాంచ నరాణాంచ పశూనాం మరణం ధ్రువం ॥ శుక్రః చిత్తా నక్షత్రే వుదితః పుష్యమీ నక్షత్రే అస్తమయం ప్రాప్తః. తత్ఫలం పూర్వమేవ ఉక్తం॥

శనిచారః :— అబ్దప్రభృతి ఆశ్వీజ శు ౫ ల పర్యంతం కన్యారాశౌస్థితః తత్ప్రభృతి ఆవత్సరాంతం తులారాశౌస్థితః॥ అబ్దప్రభృతి శ్రావణ శు ౩ ల పర్యంతం హస్తానక్షత్రే స్థితః తత్ప్రభృతి ఆవత్సరాంతం చిత్తానక్షత్రే వక్రగత్యాచ ఋజుగత్యాచస్థితః॥ శ్లో॥ కన్యాస్థితే సూర్యసుతేతురంగ వృషేభధాన్యార్ఘ సువృష్టివృద్ధిః సప్తంతథా కాముకపంచకస్వరసాశ్చ మయూభపదయశ్చ నష్టాః॥ ఘటస్థితేభానుసుతేసువృష్టిస్సస్యాభివృద్ధిస్సుఖినో జనాశ్చ కౌసుంభలాక్షారసకుంకుమాద్యాః నృత్తోపజీవీ ప్రకటాశ్చనష్టాః॥ కరస్తకోద్వీప గ్రాహ భిషజ్ఞాపిత చక్రహృత్ త్వష్టృగోర్కి లేఖనస్త్రీ జనచిత్రజ్ఞ భాండహృత్। ఏకర్క్షచరో వర్షే శ్శుభదోద్విభగతశ్చ మధ్యమ ఫలదః॥

అథశుక్ర గురుమౌఢ్య నిర్ణయః॥ ఆషాఢ బహుళ ౧౧ ప్రభృతి ఆశ్వీజ శు ౫ ల పర్యంతం ప్రాక్ శుక్రమౌఢ్యం. ఆశ్వీజ బహుళ ౩౦ ప్రభృతి కార్తిక బ ౧౪ ల పర్యంతంగురుమౌఢ్యం । శేషాః మాసాః శుద్ధాః ॥

ఏతత్సంవత్సర పుష్య శు ౭ సోమవారే అశ్వనీనక్షత్రే సిద్ధనామయోగే బవకరణే సూర్యోదయాది ఏకాదశ ఘటికా చత్వారింశద్విఘటికానాం ౧౧-౪౦ భోగసమయే భానోః మకరరాశి ప్రవేశత్వాత్ తత్ఫలాని ॥ శ్లో ॥ త్రిశీర్షంద్విముఖం చైవ పంచవక్త్రం త్రినేత్రకం లంబకర్ణం రక్తదంతం లంబభ్రూ దీర్ఘనాసికం అష్టబాహుం ద్విపాదంచ వికృతం కృష్ణవర్ణకం స్త్రీపుం రూపం సువిజ్ఞేయం సంక్రాంతేః నరలక్షణం - అస్యపురుషస్య ధ్వాంక్ష నామధేయః తత్ఫలం వైశ్యానా మరిష్టం చందనోదకస్నానం - స్నానఫలం - శుభిక్షం - శ్వేతవస్త్రధారణం - తత్ఫలం ఆరోగ్యం - కస్తూరి గంధలేపనం - పణ్యస్త్రీణా మరిష్టం - మాణిక్యాభరణఫలం - మణినాశః-పున్నాగ పుష్పధారణ ఫలం - యశోహానిః- సువర్ణపాత్రే అన్నభక్షణం - సువర్ణపాత్ర ఫలం - దుర్భిక్షం - రాజవిద్వేషం - అన్న ఫలం - దుర్భిక్ష భయదం - నారికేళఫల భక్షణ ఫలం - మహార్ఘం - శ్వేతచ్ఛత్ర ఫలం - సదారోగ్యం - భిశండి ఆయుధ ఫలం - క్షుద్భయం - సింహవాహన ఫలం - మహద్భయం - కించిస్మిత చేష్టాఫంల - అశుభం- నివిష్టావస్థాఫలం - అర్ఘవృష్టి వృద్ధిః- పూర్వదిగ్యానం - తద్దేశానా మరిష్టంపశుఫలం॥ శ్లో॥ పుష్యమాసే యదాశుక్లే మకరస్తేదివాకరే అహాకారం జగత్సర్వం దుర్భిక్షంక్షామడాంబరం- తిథిఫలం - అల్పవృష్టిః- వారఫలం - క్షేమం - ఆరోగ్యం - సుభిక్షం-



అమృతాంజనమునకు సాటి వేరొకటి లేదు.

కాలఫలం - రాజ్ఞాం అరిష్టం లగ్నఫలం - జగదానందం - ముహూర్తఫలం-సువృష్టిః-నక్షత్ర ఫలం శుభం - యోగఫలం - సస్యనాశః - కరణఫలం - సువృష్టిః ॥ శ్లో ॥ సంక్రాంతి పురుషోధార్యః వర్ణద్రవ్యం సమృద్ధిదం - తస్మా త్సర్వప్రయత్నేన వర్ణద్రవ్యం నివృత్తయేత్ - సంక్రాంతి పురుషోత్పత్తికాలే స్నానదానాదికం కర్తవ్యం. యేవం ఆలోడ్య నిశ్చిత్యఫలం తృణాది సర్వసస్యాంతం దశాంశాధికం ఫలంభవతి॥

అథపుష్కర నిర్ణయః:—అశ్వీజ శు ౧౪ శుజవాసరే సూర్యోదయాది నవత్రింశద్ఘటికా చత్వారింశద్విఘటికాః 3౯-౪౦ భోగసమయే సర్వమునీనాంభీమానదీ పుష్కర ప్రవేశః॥

అథగ్రహణకాల నిర్ణయః - ఏతత్సం వత్సరమాఘ శు ౧౫ బుధవారే మఖానక్షత్రే రాహుగ్రస్త చంద్రోపరాగః సంపూర్ణగ్రాసఃపింగళవర్ణః ఈశాన్యదిక్స్పర్శః నైరుతి నిమీలనం ఆగ్నేయోన్మీలనం వాయవ్యమోక్షః ఆస్తాద్ధి స్పర్శకాలః ఘటికావిఘటికాః ౪-33 నిమీలనకాలః ఘటికా విఘటికాః ౭-౭ మధ్యకాలఘటికా విఘటికాః ౯-౪ ఉన్మీలనకాలః ౧౧-౧౮ మోక్షకాలః ౧3-౧౪ బింబాదర్శన కాలః ౪-౫ ఆద్యంతపుణ్యకాల ఘటికా విఘటికాః ౮-౪౧ గ్రహణమాసఫలం ॥శ్లో॥ మాఘ ఫాల్గుణ చైత్రేషు జ్యేష్ఠ శ్రావణ మాసయోః-సర్వగ్రాసోర్క- ఇందుర్వా రాజారాష్ట్రవినాశనం - అయన ఫలం విప్రభూపాక్షహంతి-గ్రాసఫలం సర్వగ్రస్తౌచంద్ర సూర్యౌతు ద్వ్యశ్ధ్యగ్నిభయప్రదౌ। మఖానక్షత్రే గ్రహణ సంభవాత్ ఆగ్నేయమండల ఫలం ఆగ్నేయమండలే గ్రస్తే గ్రహణే చంద్రసూర్యయోః ప్రజానాం జ్వరపీడాచ హాని ర్మరణమేవచ॥ ధాతుపర్వ ఫలం ॥ శ్లో । ద్విజ గోపశుసస్యానాం వృద్ధిస్యా ద్ధాతుపర్వణి । వర్ణఫలం॥ దుర్భిక్షం మఖానక్షత్రజాతానాం-కన్యా-వృశ్చికధను-మకర - కుంభరాశి జాతానాం-మఖానక్షత్రే గ్రహణసంభవో పీడాకరత్వాత్ యథావిధి శాంతిః కర్తవ్య మితిజ్ఞేయం - ప్రకారాంతరేణ - సింహ్వకన్యా మకర వృషభరాశి జాతానాం శాంతిః కర్తవ్యం॥ శ్లో॥ జన్మ సప్తాష్టరిఫాంక దశమస్తే నిరాకరే॥ దృష్టోరిష్ట ప్రదోరాహుః జన్మర్షే నిధనేపిః । యన్నక్షత్రగతో రాహుర్గ్రసతే శశి భాస్కరౌ। తజ్జాతానాంభవేత్పీడా యే నరాః శాంతి వర్జితాః॥ శ్లో॥ త్రిషడ్దశాయోపగతం నరాణాం శుభప్రదంస్యాద్గ్రహణం రవీందోః ద్విసప్తనందేషు షుమధ్యమంస్యాత్। శేషేష్వనిష్టం కథితం మునీంద్రైః ॥ జన్మరాశి నామజన్మ కాల చంద్రస్థితరాశి రితిజ్ఞేయం నతు జన్మలగ్న మితి సూచనా ॥ అస్మిన్ గ్రహణె శ్రాద్ధనిర్ణయః॥ శ్లో॥ రాత్రౌప్రథమయామే గ్రహణ సంభవాత్ పూర్ణిమాయాం కర్తవ్య శ్రాద్ధం దివా ప్రథమయామె కర్తవ్యం॥ శ్లో॥ తదుక్తం కారికావృత్తౌ। గ్రస్తే చంద్రే తూదితే తస్యముక్తిం దృష్ట్వా తత్ర శ్రాద్ధమన్నేన కుర్యాత్. రాత్రౌతస్యాః పూర్వయామే గ్రహశ్చేత్। ప్రాతర్యామే పౌర్ణమాస్యాం విధేయం। నిత్యభోజన విచారః॥ శ్లో॥ సూర్యగ్రహేతు నాశ్నీయాత్ పూర్వం యామ చతుష్టయం చంద్రగ్రహేతు యామాన్ త్రీన్ బాలవృద్ధాతురైర్వినా । నిత్యభోజనం ప్రథమయామె కర్తవ్యం॥ చాంద్రార్ఘాః॥ చైత్ర అధిక జ్యేష్ఠ భాద్రపద పుష్య పాల్గుణ మాసేషు అత్యర్ఘః। నిజ జ్యేష్ఠ ఆషాఢ శ్రావణ ఆశ్వీజ కార్తిక - మార్గశిర మాఘ మాసేషు సమార్ఘః॥ వైశాఖే శూన్యార్ఘః॥ సౌరార్ఘాః॥ మేష మిథున- మకర కుంభ మాసేషు సమార్ఘః॥ సింహే అత్యర్ఘః । వృషభ కటక-కన్యా తులా వృశ్చికధను ర్మీనమాసేషు శూన్యార్ఘః॥



అథ కందాయఫలాని లిఖ్యంతే.

అ	భర	కృ	రోహి	మృ	ఆ	పున	పుష్య	ఆశ్లే
౦	3	౬	౧	౪	౭	౨	౫	౦
౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦
౨	౦	3	౧	౪	౨	౦	3	౧
మ	పుభ	ఉత్త	హ	చి	స్వా	విశా	అనూ	జ్యే
3	౬	౧	౪	౭	౨	౫	౦	3
౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦
౪	౨	౦	3	౧	౪	౨	౦	3
మూ	పూషా	ఉషా	శ్ర	ధ	శత	పూభా	ఉభా	రేవ
౬	౧	౪	౭	౨	౫	౦	3	౬
౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦
౧	౪	౨	౦	3	౧	౪	౨	౦

శ్లో॥ ఆదిశూన్యే మహావ్యాధిః మధ్యశూన్యే మనోవ్యథ।
అంత్యశూన్యేఫలంస్వల్పం త్రిశూన్యే నిష్ఫలంభవేత్॥
విషమేత్వర్థలాభంస్యాత్సమేతు సమతాంభవేత్।
శూన్యే శూన్యత్వ మాప్నోతి కందాయస్య ఫలం విదుః॥

అథ ఆదాయవ్యయాః.

మేష - వృశ్చికయోః ౨-౧౪ వృషభతులయోః ౧౧-౫ మిథున కన్యయోః ౧౪-౨ కటకస్య ౮-౨ సింహస్య ౧౧-౧౧ ధనుర్మీనయోః ౫-౫ మకరకుంభయోః ౮-౧౪ సర్వాదాయః ౫౯ సర్వవ్యయః ౫౩

అశ్వన్యాదీనాం సంవత్సరఫలాని లిఖ్యంతే.

అశ్వ	పుష్య	స్వాతి	ఉత్తరాషాఢానాం	అర్థలాభః
భర	ఆశ్రే	విశా	శ్రవణానాం	మనస్తాపః
కృత్తిక	మఖ	అనూ	ధనిష్ఠానాం	రాజపూజ్యః
రోహి	పూఫ	జ్యేష్ఠ	శతభిషాణాం	యుద్ధః
మృగ	ఉఫ	మూల	పూర్వాభాద్రాణాం	భూషణం
ఆర్ద్రి	హస్త	పూషా	ఉత్తరాభాద్రాణాం	రోగం
పున	చిత్త	అభిజత్	రేవతీనాం	ఆయుష్యం

అమృతాంజనము పాతనొప్పులకు వజ్రాయుధము

అథ రాజపూజ్యావమానాని

	రాజపూజ్యం	అవమానం.		రాజపూజ్యం	అవమానం.
మేషస్య	౫	౭	తులాయాః	౨	౨
వృషభస్య	౧	౩	వృశ్చికస్య	౫	౨
మిథునస్య	౪	౩	ధనుషః	౧	౫
కటకస్య	౭	౬	మకరస్య	౪	౫
సింహస్య	౩	౬	కుంభస్య	౭	౧
కన్యాయాః	౬	౬	మీనస్య	౩	౧

అథ వర్ష యోగాశ్చ తద్భంగాశ్చ లిఖ్యంతే.

చైత్రమాసేః కుజ గురు శని రవీణాం చండదహన నీరసనాడిషు సంచారవశాత్ బుధస్యక్వచిత్కాలే మేఘజలనీరసనాడిషు సంచారవశాచ్చ క్వచిత్కాలేదహన వాయు నాడిషు సంచారవశాచ్చ శుక్రస్య సుధా మేఘజలనాడిషు సంచార వశాచ్చ క్వచిత్కాలే అత్యంతాతతఃపాక్వచిత్కాలే బుధ శుక్రయోః మేఘ జలనాడిషు సంచారత్వేన తత్రతత్ర ఖండవృష్టిః భవతి.

వైశాఖమాసే రవి కుజ బుధ గురూణాం వాయుచండ నాడిషు సంచారః శనేః నీరసనాడి సంచారఃశుక్రస్య క్వచిత్కాలజలే నీరసనాడిషు సంచారఃదహనవాయునాడి సంచారః బుధ శుక్రయోః మధ్యేకోవక్రియేకోరు జుగమనాచ్చ అత్యంత అతపసహితపశ్చిమ వాయుర్వాయతీతి వాచ్యం తత్కాలే తత్రతత్ర పశ్చిమవాయు సహితస్వల్పవృష్టి ర్భవతి.

అధిక జ్యేష్ఠమాసే రవి బుధ గురు శుక్రాణాం చండవాయు దహన వాయునాడి సంచారః కుజస్య దహన నీరసనాడిషు సంచార శనేః నీరసనాడి సంచారః బుధ శుక్రయోః మధ్యే పూర్వవత్ యేకోవక్రి యేకోరుజు గమనాచ్చ క్వచిత్కాలే అంత్యంత వాయు సహిత ఆతపో క్వచిత్కాలే సామాన్యాతపయోః సహిత ఖండవృష్టిశ్చ భవతి.

నిజ జ్యేష్ఠమాసే గురు శుక్ర బుధానాం చండవాయు దహన నాడిషు సంచారః కుజ శన్యోః జలమేఘ నీరసనాడిషు సంచారః బుధస్తుదహన వాయునాడిషు సంచారః తన్మధ్యే కుజచలనవశాచ్చ బుధ శుక్రయోః యేకరాశౌ స్థితత్వాచ్చక్వచిత్కాలే పశ్చిమవాయు సహితాతపోక్వచిత్కాలే వాయుసహితఖండవృష్టిః. కుజచలనే సామాన్యవృష్టిశ్చ భవతి।

ఆషాఢమాసే రవికుజ బుధ శుక్ర శనీనాం జలమేఘసుధానీరస నాడిషు సంచారః గురోః వాయునాడిసంచారః క్వచిత్కాలే బుధ శుక్రయోః సంయోగవశాచ్చ సామాన్యవాయుసహిత సువృష్టిః।

శ్రావణమాసే రవి కుజ శుక్ర బుధానాం అమృతజల మేఘ నీరసనాడిషు సంచారః గురు శన్యోః వాయుచండ దహన నాడిషు సంచారః సింహాంగారక దోషశ్చ స్థితే పురో బుధ దోషవశాచ్చ వృష్టి ప్రతిబంధకస్సత్వేపి రవి కుజ శుక్ర బుధానాం అమృతాది నాడిషు సంచారవశాత్ ఖండవృష్టి ర్భవతి।

భాద్రపదమాసే రవి కుజ బుధానాం జల నీరస మేఘనాడిషు సంచారః శుక్రస్యజలనీరసదహననాడీషు సంచారః గురు శన్యోః చండ దహన నాడిషు సంచారః సింహాంగారక దోషవశాచ్చ పురో బుధదోష వశాచ్చ శనే రస్తమయ వశాచ్చ జలచంద్రకాలే చమధ్య వృష్టి ర్భవతి

ఆశ్వీజమాసే కుజస్యజ లనీరసనాడి సంచారః రవి బుధ గురు శుక్ర శనీనాం దహన వాయు చండనాడీషు సంచారత్వేపి । తన్మధ్యే గురో రస్తమయశ్చ శుక్రోదయశ్చ శనే రుదయశ్చ పశ్చిమదిశి శుక్రస్య స్వాతి త్రయ ఋక్షసంయోగ బలాత్ సస్యోపయోగవృష్టి ర్భవతి।

కార్తికమాసే కుజ బుధ గురు శుక్ర శనీనాం చండవాయు దహన నీరసనాడిషు సంచారః రవేః తన్నాడిషు సంచారః గురు శుక్ర బుధానాం యేకరాశౌస్థితత్వాచ్చ స్వల్పవృష్టి ర్భవతి॥

అథ దేశారిష్టయోగాః

వత్సరాది మారభ్య ఆశ్వీజ శు ౫ ల పర్యంతం కన్యారాశౌ శని సంచారదోషః. వత్సరాది మారభ్య నిజ జ్యేష్ఠ శు ౫ ల పర్యంతం కన్యారాశౌ శనేః వక్రత్వదోషః వత్సరాది మారభ్య చైత్ర బ ౪ ల పర్యంతం కుజ గుర్వోః సంసప్తకదోషః వైశాఖ బ౩౦ల ప్రభృతి అధిక జ్యేష్ఠ బ ౧౦ ల పర్యంతం గురు శుక్రయోః సంసప్తకదోషః॥-శ్రావణ శు ౮ ల ప్రభృతి భాద్రపద బ ౧౨ ల పర్యంతం సింహాంగారక దోషః శ్రావణ శు ౧౧ ల ప్రభృతి ఆశ్వీజ శు ౫ ల పర్యంతం బుధ శని సంయోగదోషః ఆశ్వీజ శు ౫ ప్రభృతి శు ౧౪ ల పర్యంతం గురు శని సంయోగదోషః ఆశ్వీజ బ ౯ ప్రభృతి కార్తిక బ ౩ ల పర్యంతం గురు శుక్ర సంయోగదోషః ఆశ్వీజ బ ౪ ప్రభృతి కార్తిక శు ౯ పర్యంతం బుధ శని సంయోగదోషః ఆశ్వీజ శుద్ధ ౯ ప్రభృతి కార్తిక శు ౯ పర్యంతం రవి శని సంయోగదోషః కార్తిక శు ౧౫ ల ప్రభృతి పుష్య శు ౩ ల పర్యంతం కుజశన్యోః యేకరాశిస్థితదోషః తదారభ్యమాఘ బ ౪ ల పర్యంతం కుజ గురు సంయోగః ఫాల్గుణ బ ౮ ప్రభృతి వత్సరాంతం గురుశుక్రయోః సంసప్తకదోషః భాద్రపద బ ౧౨ ప్రభృతి ఆశ్వీజ శు ౫ ల పర్యంతం శని కుజయోః సంయోగః భాద్రపదశు ౭ ప్రభృతి ఆశ్వీజ శు ౫ ల పర్యంతం రవిశని సంయోగదోషః॥ తత్ఫలాని లిఖ్యంతే॥ శ్లో॥ రవిమందా వేకరాశౌనృపాణాంకలహం భవేత్॥ బుధ మందావేక రాశౌ దుర్భిక్షం వ్యాధిపీడనం॥ భౌమేజ్య మందాయది యేకరాశౌ పరస్పరం సప్తభేన్వితాస్యుః సాకేత. లంకాపురి మధ్య దేశే క్షుదా భయం శస్త్రభయం నరాణాం॥ యావన్మార్తాండసూనుః ప్రవిశతి ధనుషం మీనకన్యేచ రాశౌ తావద్రాజేంద్రపీడా జనపతిమరణం క్షుత్పిపాసాది ఘోరాః॥ యద్యేకరాశౌ గురు భార్గవౌచేత్ గురోః కళత్రేచ భృగుస్తువక్రీ। సిద్ధంహి యుద్ధం మనుజాధిపానాం వృష్టే ర్వినాశం సముపైతితద్వత్॥

అమృతాంజనము దురదను తొలగించును

రామానుజీయ శ్రీవైష్ణవ తిరునక్షత్రదినాని.

చిత్రి నెల	అశ్విని	మేషం	వడుగనంబిగారి తిరునక్షత్రం
	కృత్తిక	మేషం	ఉయ్యక్కొండార్ తిరు
	ఆర్ద్ర	మేషం	యెంబెరుమానార్ తిరు
	పునర్వసు	మేషం	మొదలియాండాన్ తిరు
	,,	మేషం	చక్రవర్తి తిరుమఖనార్ తిరు
	చిత్త	మేషం	మధురకవుల తిరు
	హస్త	డిటో	తేవప్పెరుమాళ్ తిరు
వైయ్యాశి	స్వాతి	వృషభమాసం	అళహసింగర్ తిరు
	స్వాతి	డిటో	పెరియతిరుమలనంబి తిరు
	విశాఖ	డిటో	నమ్మాళ్వార్ తిరు
	అనూ	డిటో	పెరియభట్టర్ తిరు
ఆని నెల	స్వాతి	మిథునమాసం	పెరియాళ్వార్ తిరు
	అనూ	డిటో	నాథమునుల తిరు
ఆడి నెల	పూష	కటకమాసం	శ్రీ ఆండాళ్ తిరు
	ఉత్తరాషాఢ	డిటో	ఆళ్వందారు తిరు
	,,	డిటో	పుండరీకాక్షులు తిరు
ఆవణి నెల	రోహిణి	సింహమాసం	శ్రీ కణ్ణన్ తిరు
పెరటాశి	విశాఖ	కన్యామాసం	తిరుమలనంబి తిరు
	శ్రవణం	డిటో	వేదాంతదేశికుల తిరు
	శ్రవణం	డిటో	తిరువేంగడముడయాన్
	పుబ్బ	కటకమాసం	యదుగిరి నాచ్చియార్
అల్పిశి	కృత్తిక	తులామాసం	కూరకులోత్తమదాసన్
	మూల	డిటో	మనవాళ మహామునులు తిరు
	పూషా	డిటో	సేనముదలియాళ్వార్ తిరు
	శ్రవణం	డిటో	పొయిఘయాళ్వార్ తిరు
	శ్రవణం	డిటో	పిళ్లలోకాచార్యర్ తిరు
	ధనిష్ఠ	డిటో	భూధత్తాళ్వార్ తిరు
	శతభిషం	డిటో	పేయాళ్వార్
కార్తిక నెల	కృత్తిక	వృశ్చికమాసం	తిరుమంగయాళ్వార్ తిరు
	కృత్తిక	డిటో	నంబిళ్లగారి తిరు
	రోహి	డిటో	తిరుప్పాణియాళ్వార్ తిరు
మార్గళి	జ్యేష్ఠ	ధనుర్మాసం	తొండరడిప్పొడియాళ్వార్
	జ్యేష్ఠ	డిటో	పెరియనంబి తిరు
తై నెల	పున	మకరమాసం	యంబార్ తిరు
	మఖ	డిటో	తిరుముడిశయాళ్వార్
	హస్త	డిటో	కూరత్తాళ్వార్
మాశి	మృగ	కుంభమాసం	తిరుకచ్చినంబి తిరు
	పున	డిటో	కులశేఖరాళ్వార్
	రోహి	డిటో	నంబెరుమాళ్లు
పంగుని	పుష్య	మీనమాసం	యతిరాజ సంపత్కుమారర్
	ఉత్తర	డిటో	శ్రీరంగనాచ్చియార్
	రేవతి	మేషమాసం	పెరియపెరుమాళ్ తిరు

ఇతి తిరునక్షత్ర నిర్ణయః.

శ్రీమాధ్వపుణ్యదినాని

చైత్ర శు ౨ వేదవ్యాస తీర్థానాంపు
శు ౬ కవీంద్ర తీర్థానాం పుణ్యదినం
౧౩ సత్యవ్రత తీర్థానాం పుణ్య
శ ౩ వాగీశతీర్థానాం పుణ్య
బ ౧౩ సత్యవిజయ తీర్థానాంపు
వైశాఖ శు ౩ విద్యాధి రాజతీర్థానాం పుణ్యదినం
జ్యేష్ఠ శు ౩ సత్యసంధ తీర్థానాంపు
బ ౨ సత్యపూర్ణ తీర్థానాంపు
బ ౩ రఘువర్య తీర్థానాంపు
ఆషాఢ శు ౯ సత్యాధిరాజ తీర్థానాంపు
బ ౫ శ్రీజయ తీర్థానాంపు
శ్రావణ శు ౧ రాఘవేంద్ర తీర్థానాం
శు ౭ సత్యవర తీర్థానాంపు
భాద్రపద శు ౧౦ సత్యేష్టకామ తీర్థానాం పుణ్యదినం
బ ౩౦ మాధవతీర్థానాంపు
ఆశ్వీజ శు ౭ సత్యపరాయణ తీర్థానాంపు
కార్తిక శు ౧౦ సత్యవర తీర్థానాంపు
శు ౧౧ వేదనిధి తీర్థానాంపు
బ ౩ విద్యానిధి తీర్థానాంపు
బ ౧౮ పద్మనాభ తీర్థానాంపు
మార్గశిర శు ౧౧ సత్యనిధి తీర్థానాంపు
శు ౧౨ రఘునాథ తీర్థానాంపు
పుష్య శు ౧౨ రఘూత్తమ తీర్థానాంపు
బ ౬ సత్యకామ తీర్థానాంపు
౭ నరహరి తీర్థానాంపు
బ ౧౮ విద్యాధీశ తీర్థానాంపు
బ ౩౦ పురందరదాస తీర్థానాంపు
మాఘ శు ౯ మధ్వనవమి ఆనంద తీర్థానాంపు
ఫాల్గుణ శు ౨ సత్యబోధ తీర్థానాంపు
శు ౮ వ్యాసరాజస్వామిపు
౬ సత్యవ్రత తీర్థానాంపు

పంచాంగశ్రవణఫలం.

యశ్శృణోతి మధు శుక్లపక్షకే వర్షనాథ సచివాదికం ఫలం, ప్రాప్నుయాద్దురిత ముక్త విగ్రహః- ఆయు రర్థం మతులం యశస్సుఖం, కన్యావనీ కాంచన దిగ్గజానాం- గవాం సహస్రం సతతం ద్విజేభ్యః, దత్వా ఫలం యల్లభతే మనుష్య స్తత్తత్ఫలా న్యబ్దఫలాని శృణ్వన్. రాజా మంత్రీ సస్యనాథో రసానా మీశాస్సార్ఘస్వామినో నీరసానాం అర్ఘాధీశః కించ మేఘాధినాథో దద్యుః శ్రేయః శృణ్వతాం తత్ఫలాని.

అమృతాంజనము బాముల కన్నిటికి రామబాణమువంటిది

శంకుస్థాపనాది ముహూర్తములకు శుభమైన తిథివారనక్షత్రములను తెలియజేయు చక్రము

ముహూర్తములపేరు.	తిథులు.	వారములు.	నక్షత్రములు.	లగ్నములు.	విశేషవిధులు.
శంకుస్థాపనం	౩-౫-౭-౧౧-౧౩	బు-గు-శు	రో-మృ-హ-రే అనూ-ఉఫ-పుష్య శ్ర-పున-ధ-శ-అశ్వ-స్వా	వృ-కర్క-కుం-మీ	చతుర్థశుద్ధిః
గృహప్రవేశం	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉఫ-స్వాతి అనూ-శ్ర-ధ-శత	వృష-సింహ-వృశ్చి కుం-మీ-క-ధ-మి	అష్టమ, ద్వాదశశుద్ధిః
నిషేకం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-రో. ఉఫ-హ-స్వా-అనూ-మూల ఉషా-శ్ర-శత-ఉభా	వృ-మి-కర్కా-సిం తు-ధను-కుం-మీ	లగ్నశుద్ధిః
గర్భాధానం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	రో-ఉఫ-హ-స్వాతి-అనూ ఉషా-శ్రవ శత-ఉభా-ధని-మృగ	వృ-మి-క-సిం-తు ధను-కుంభ	లగ్నశుద్ధి-సప్తమమందు పాపగ్రహములు లేకుండుట పర్వవర్జముగా
పుంసవనం	౨-౩-౫-౭-౧౦ ౧౩ ౧౫	సో-బు-గు-శు	అశ్వ-రో-మృగ-పు-పుష్య-ఉఫ-హ-చి స్వా-అనూ-మూల-ఉషా శ్రవ-ధ-శత ఉభా-రే	మ-ధ-మి-మీ	నవమశుద్ధిః-మూడవ మాసం
సీమంతం	౨-౩-౫-౭-౧౦ ౧౩ ౧౫	ఆ-మం-గు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉఫ-హ-చి స్వా-అనూ-మూ-ఉషా-శ్ర-ధ-శ-ఉభా-రే	మే-ధ-మీ	౪. ౬-౮-మాసములు-నవమ శుద్ధిః
జాతకర్మ	౨-౩ ౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	రో-ఉభా-ఉషా-స్వా-పున-శ్ర-ధని-శత అశ్వ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-క-ధను-మీన-కటక	అష్టమశుద్ధిః
నామకరణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-ఉత్తరాత్రయం-స్వా-పున-శ్ర ధ-శ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-కన్యా-ధను-మీన-కటక	అష్టమశుద్ధిః
డోలారోహణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-ఉత్తరాత్రయం-పున-హ-చి స్వాతి-వి-అనూ	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీ	౧-౩ ౫మాసములు శుభం అష్టమశుద్ధిః
అన్నప్రాశనం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధను-మీ	పురుషులకు-౬-౮-౧౦ మాసములయందును స్త్రీలకు ౫-౭-౯-మాసములు,శుభం దశమశుద్ధి, లగ్నమందుపాపగ్రహములు లేకుండుట
కర్ణవేధః	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-మృ-పుష్య-హ-చి-స్వాతి-అనూ శ్ర-ధ-శ-రే-ఆర్ద్ర-ఉత్తరాత్రయం	వృ-మి-కర్కా-క తు-ధ-మీ	౬ ౮ మాసములయందు శుభం అష్టమశుద్ధిః
కేశఖండనం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-మృ-పున-పుష్య-హ-చి-స్వా-శ్ర ధ-శ-రేవతి	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ	ఉత్తరాయణం - పూర్వాహ్ణం
అక్షర స్వీకారము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-పున-పుష్య-హ-చిత్త-అనూ శ్ర-ధ-రేవతి	మే-కర్కా-తు-మ	ఉత్తరాయణం, ౫-వ సం॥ అష్టమశుద్ధి, సూర్యుడు చరస్థిరరాసులయందుండగా
విద్యారంభః	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	ఆ-సో-బు-గు-శు	అశ్వ-మృ-ఆర్ద్రా-పున-పుష్య-ఆశ్లే పూర్వత్రయం-హ-చి-స్వా-అనూ-మూల	మే-కర్కా-తు-మ మీ	అనధ్యయనములను విడిచిపెట్టవలెను. శస్త్రవిద్యాభ్యాసమునకు-ఆది - మంగళవారములు-శుభం
ఉపనయనం	౨-౩-౫-౭-౧౦	బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హం-చి-స్వా-శ్రవ-ధ-శత	పాపగ్రహములు కేంద్రమునందు లేకుండ నుండు లగ్నము	అష్టమశుద్ధి- లగ్నమందు పాపగ్రహములు లేకుండుట-పూర్వాహ్ణము

అమృతాంజనమను సిద్ధామృతము ప్రతియింట నుండదగినది

ముహూర్తముల పేరు.	తిథులు	వారములు.	నక్షత్రములు.	లగ్నములు	విశేషవిధులు.
వివాహం	౨-౩-౫-౭.౧౦ ౧౩	బు-గు-శు	రో-మృ-మ-స్వా-హ అనూ-శ్రే-రే ఉత్తిరాత్రయం-మూల	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీ-మే	సప్తమ శుద్ధిః
కంచుకధారణం	౨-౩-౫-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-ఉత్తరాత్రయం-హస్త-చి-స్వా-అనూ-శ్రే-రే	వృ-మి-కర్కా-క-తు-మ-కుం-ధ	పూర్వాహ్ణమందు శుభము
నవవస్త్రధారణము	౨-౩-౫ ౭-౧౦ ౧౧-౧౩	బు-గు-శు	అశ్వి-ఉత్తరాత్రయంహ-చి-స్వా-అనూ-శ్రే ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ-మ-కుం	తృతీయశుద్ధిః
ప్రయాణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	మృ-అశ్వి-పుష్య-పున-హ-అనూ-శ్రే మూల-ధ-రేవతి	మే-వృ-కర్కా-తు-ధను-మీనం-మకరం	పంచమశుద్ధిః-వారశూల-తిథిశూల నక్షత్రశూలలు కల దిక్కులు వదలిపెట్టవలెను.
కూపారంభః	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	రో-పుష్య-ఉత్తిరాత్రయం-హ-అనూ-శ్రే శత ధ-రేవతి	కర్కా-వృ-మీ-మ-	తూర్పు-ఈశాన్య-ఉత్తర దిక్కులయందు ఉత్తమము
బీజావాపమునకు	౨-౩-౫ ౭-౧౦ ౧౧-౧౩	సో-బు-గు-శు	రో-హ-చి-స్వా-పున-పుష్యమి-ఉత్తిరాత్రయం మూల-ధ-రే	వృ-మి-కర్కా-కన్య తుల-ధను-మీనం	శుభగ్రహదృష్టిగల లగ్నము శుభమైనది

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు వదలిపెట్టవలెను. పంచకరహితము కావలెను. చంద్రతారాబలయుక్తముగా నుండవలెను. పాపగ్రహములు అనగా - రవి - చంద్ర - కుజ - రాహు కేతు - క్షీణచంద్ర - పాపయుతబుధులు - లగ్నమునకు- ౩ ౬-౧౧ స్థానములయందును శుభగ్రహములగు గురు - శుక్ర - పూర్ణచంద్ర పాపయుతము కాని బుధుడు వీరలు లగ్నమునకు, ౧-౨-౪-౫-౭.౯-౧౦-౧౧ ఈ స్థానములయందును ఉండిన శుభము. చంద్రుడు పాపుడైనను శుభుడైనను లగ్నమునందు నుండకూడదు.

పంచకరహితము చేయువిధము

శుక్లప్రతిపత్తు మొదలు తిథి సంఖ్యయును, ఆదివారము మొదలు వారసంఖ్యయును. ఆశ్విన్యాదిగా నక్షత్ర సంఖ్యయును మేషాదిగా లగ్న సంఖ్యాయును గలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ౧ మిగిలెనేని మృత్యుపంచకము. ౨ మిగిలెనేని అగ్నిపంచకము. ౪ మిగిలెనేని రాజపంచకము. ౬ మిగిలెనేని చోరపంచకము, ౮ మిగిలెనేని రోగపంచకము. శేషసంఖ్యలు శుభమయినవి.

మతాంతరముగా తిథిసంఖ్య శుక్లపక్షములో శుక్లప్రతిపత్తు నుండియు కృష్ణపక్షములో కృష్ణప్రతిపత్తు నుండియు గణించుట కలదు. మార్తాండగ్రంథరీత్యా గతతిథులను లగ్నసంఖ్యను కలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ముందు చెప్పిన ప్రకారముగా చూచుకొనుట కూడ గలదు. ధ్రువకము కలుపుట శాస్త్రసమ్మతము కాదు.

తామర తైలము

తామర, తీట, గజ్జికి మంచిది. డబ్బి 1-కి 0—6—0 మాత్రమే

రాజారాణి గుర్తుగల తామర తైలము పూతినాశకములగు చాల మంచిమందుతో తయారు చేయబడి ప్రఖ్యాతిగాంచినది. అనేక యేండ్లనుండి యున్న తామర నాలుగైదు సారులు రాచిన తోడనే పోయినదని వేల మంది మాకు వ్రాసియున్నారు. దీని రాచిన మంటయుండదు. చర్మము నలుపెక్కదు.

దంతచూర్ణము

పండ్లపోటుకు తీపులకు మంచిపొడుము. చక్కని డబ్బీ 1-కి 0—2—0

ఈ దంతచూర్ణముతో పండ్లు తోముటవలన చిగుళ్లనుండి రక్తము స్రవించకుండును. నోట దుర్గంధము లేక యుండును. పండ్లు ముత్యములవలె తెల్లగా నుండును. అనేకులవల్ల ప్రతిరోజు వాడబడుచున్నది.

అమృతాంజనము డిపో, బొంబాయి లేక మదరాసు

సూర్యునియొక్క ఉదయాస్తమయ కాలములు

నె.లు.	తేది	ఉదయం		అస్తం		నెలలు.	తేది	ఉదయం		అస్తం	
		ఘం	ని	ఘం	ని			ఘం	ని	ఘం	ని
ఏప్రియల్ ౧౯౨౩	౧	౬	౪	౬	౧౪	అక్టోబరు	౧	౫	౫౭	౫	౫౫
	౧౦	౫	౫౮	౬	౧౫		౧౦	౬	౦	౫	౪౪
	౨౦	౫	౫౧	౬	౧౯		౨౦	౬	౨	౫	౩౮
	౩౦	౫	౪౪	౬	౨౦		౩౦	౬	౫	౫	౩౩
మే	౧	౫	౪౪	౬	౨౦	నవంబరు	౧	౬	౬	౫	౩౧
	౧౦	౫	౪౧	౬	౨౨		౧౦	౬	౧౦	౫	౩౦
	౨౦	౫	౩౮	౬	౨౬		౨౦	౬	౧౫	౫	౨౮
	౩౦	౫	౩౬	౬	౨౬		౩౦	౬	౨౧	౫	౨౮
జూన్	౧	౫	౩౬	౬	౩౦	డిశంబరు	౧	౬	౨౨	౫	౨౮
	౧౦	౫	౩౬	౬	౩[illegible]		౧౦	౬	౨౯	౫	౩౦
	౨౦	౫	౩౮	౬	౩౫		౨౦	౬	౩౨	౫	౩౫
	౩౦	౫	౩౭	౬	౩౯		౩౦	౬	౩౫	౫	౩౬
జూలై	౧	౫	౪౦	౬	౩౯	జనవరి	౧	౬	౩౧	౫	౪౬
	౧౦	౫	౪౨	౬	౩౯		౧౦	౬	౩౫	౫	౫౫
	౨౦	౫	౪౬	౬	౩౬		౨౦	౬	౩౯	౬	౦
	౩౦	౫	౪౮	౬	౩౨		౩౦	౬	౩౭	౬	౫
ఆగస్టు	౧	౫	౪౭	౬	౩౧	ఫిబ్రవరి	౧	౬	౩౮	౬	౫
	౧౦	౫	౫౧	౬	౨౯		౧౦	౬	౩౫	౬	౧౧
	౨౦	౫	౫౩	౬	౨౨		౨౦	౬	౩౩	౬	౧౪
	౩౦	౫	౫౫	౬	౧౪		౩౦	౬	౨౬	౬	౧౬
సెప్టెంబరు	౧	౫	౫౬	౬	౧౪	మార్చి	౧	౬	౨౬	౬	౮
	౧౦	౫	౫౬	౬	౮		౧౦	౬	౧౬	౬	౧౦
	౨౦	౫	౫౯	౬	౫౬		౨౦	౬	౧౨	౬	౧౨
	౩౦	౫	౫౮	౫	౫౨		౩౦	౬	౪	౬	౧౫

అమృతయోగములు.

ఆ॥ రో - ఉత్త-ఉత్తరాషాఢ - ఉత్తరాభాద్ర-హస్త-రే శ్రవ-మూల
సో॥ మృగ-స్వాతి-రేవతి-పున-శ్రవ.
మం॥ రోహి-మూల-అశ్వ-ఉఫ-ఉషా-ఉభా.
బు॥ పూష-పుష-పూభా-కృ-ఉఫ-ఉషా-ఉభా.
గు॥ అశ్వ-పుష్య-స్వా-మ.
శు॥ మూ-హ-రే-అశ్వ-అనూ-స్వా-ఉఫ-ఉషా-ఉభా.
శ॥ మ-స్వా-కృ-రో-శత.

మరణయోగములు.

ఆ॥ అనూ-జ్యే-మ-విశా-ధని.
సో॥ విశా-కృ-మ-పూభా-ఉషా.
మం. శత-ఆర్ద్రి-వి-పూభా.
బు॥ ధని-మూల-రే-అశ్వ-హ.
గు॥ మ-రో-శత-ఆర్ద్రి-వి-పూఫ.
శు॥ పుష్య-రో-జ్యే-శ-అ-మ.
శ॥ ఉఫ-హ-చి-ఉషా-పూభా-ఉభా-రే

రాహుకాలం మొదలైనవి.

సూర్య 6 ఘం॥లు అయ్యే దినములకు.

వారములు.	రాహుకాలం.		గుళిక కాలం.	
	మొదలు	వరకు	మొదలు	వరకు
	ఘం.	ఘం.	ఘం.	ఘం.
ఆదివారము	4½	6	3	4½
సోమవారము	7½	9	1½	3
మంగళవారము	3	4½	12	1½
బుధవారము	12	1½	10½	12
గురువారము	1½	3	9	10½
శుక్రవారము	10½	12	7½	9
శనివారము	9	10½	6	7½

ఆంధ్రపత్రిక:—దినపత్రిక చందా సం॥నకు రు 21-0-0 ఇంగ్లీషు భాషాజ్ఞానము లేని ఆంధ్రులకమూల్యమైన వార్తాపత్రిక. విదేశస్వదేశములలో జరిగిన వార్తలనన్నింటిని గలిగియుండి ఇంగ్లీషు పత్రికలసారాంశమును పూర్తిగా బ్రచురించును. ఈ పత్రికను చదువువారు ప్రపంచజ్ఞానమును అత్యధికముగ వృద్ధి చేసికొనుచున్నారు.

COUGHS

అమృతాంజనము

అన్నినొప్పులకు పరమామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోట్లు బాపును.
పార్శ్వపునొప్పుల బారదోలును. పోట్ల పోగొట్టును.
వనమూలికలచే హిందూదేశమందు తయారుచేయబడు మంచిమందు.
దీనిని విదేశములలోకూడ వాడుచున్నారు. చక్కని డబ్బీతో సహా సీసా 1-కి 0 10-0

LUMBAGO

109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి
అమృతాంజనం డిపో,
7 తంబుశెట్టివీధి, మద్రాసు.

అమృతాంజనము తలనొప్పుల మాన్పును

రజస్వలా తిథిదోషములు.

పాడ్యమియందు మహాపాపియును, విదియయందు పుత్రవతియును తదియయందు సౌఖ్యవతియును చవితియందు వృషలియును, పంచమియందు శుభప్రదురాలును, షష్ఠియందు వికృతసంచారిణియును, సప్తమియందు శుభప్రదురాలును, అష్టమియందు వికృతసంచారిణియును, నవమియందు విశేషకష్టవతియును, దశమియందు పుత్రవతియును, ఏకాదశియందు శుచిర్భూతురాలును, ద్వాదశియందు పరులను దూషించునదియును, త్రయోదశియందు పుత్రవతియును, చతుర్దశియందు కోపియును, పూర్ణిమయందు దుష్టవిచారిణియును, అమావాస్యయందు దుష్టచారిణియును అగును.

రజస్వలా నక్షత్రపాదగండములు.

భరణి-ఆశ్లేష-పుబ్బ, పూషా, పూభాద్రలయొక్క 1-వ పాదము భర్తృగండ మనియు, 2-వ పాదము పుత్రనాశనమనియు, 3-వ పాదము ధననాశనమనియు, 4-వపాద మశుభమనియు చెప్పబడినది మరియు కృత్తిక, ఆర్ద్రా, ఆశ్లేష, పున, మఖ, జ్యేష్ఠా, యీనక్షత్రములయొక్క 1-వ పాదము మంగళప్రద మనియు, రెండవపాదము 25 మంది భోజన మనియు, 3,4 పాదములు యథావిధి శాంతియనియు, చెప్పబడియున్నది. కృ మఖ-ఆర్ద్రా-పునర్వసు యీ మొదలగు నక్షత్రములయందును, ఆదివారము, మంగళవారము, శనివారములయందున్నూ దుష్టకాలములయందున్నూ దుష్టతిథ్యాదులయందున్నూ రజస్వలా అయిన యెడల శాంతి జరుగవలెను.

ప్రసూతి తిథిగండ విభాగములు.

శ్లో॥ కృష్ణపక్షే చతుర్దశ్యాం ప్రసూతిఫల మశ్నుతే చతుర్దశ్యాంతు షడ్భాగం ప్రథమేనచ దోషకృత్, ద్వితీయే పితరంహంతి తృతీయే మాతరంతథా । చతుర్థే మాతులం హంతీ పంచమే వంశనాశనం, షష్ఠేచైవ శిశుంహంతి శాంతిం కుర్యా ద్యథావిధిః॥ తా. అనగా, కృష్ణపక్షమం దైన చతుర్దశిగడియలు ఆఱుభాగములు చేయవలయును. అందు 1 భాగమునకు దోషములేదు. 2 భాగమునకు పితృగండము. 3 భాగమునకు మాతృగండము. 4 భాగమునకు మేనమామ గండము. 5 భాగమునకు వంశనాశనము, 6 భాగమునకు శిశుగండము.

ప్రసూతి జ్యేష్ఠానక్షత్రదశగండములు.

శ్లో॥ జ్యేష్ఠాదౌ జననీమాతా ద్వితీయే జననీపితా। తృతీయే జననీభ్రాతా శిశుమాతా చతుర్థకం । పంచమే ఆత్మనాశాయ, షష్ఠేగోత్రక్షయం భవేత్ । సప్తమే చోభయకులం అష్టమే జ్యేష్ఠభ్రాతరం నవమే శ్వశురం హంతి దశమే పితరం హరేత్ ॥

పదిభాగములకు ప్రత్యేకగండములు.

1 భాగము తల్లియొక్క తల్లికిని, 2 భాగము తల్లియొక్క తండ్రికిని 3 భాగము తల్లియొక్క అన్నకును 4 భాగము శిశువుయొక్క తల్లికిని 5 భాగము శిశువునకును 6 భాగము శిశువుయొక్క గోత్రజులకును 7 భాగము ఉభయకులములకును 8 భాగము శిశువుయొక్క అన్నకును 9 భాగము మామకును 10 భాగము తండ్రికిని గండములని తెలియవలయును.

మరణమునకు ద్విపాది త్రిపాది నక్షత్రములు దుష్టతిథ్యాదులు.

రో, కృత్తిక, మృ, పున, ఉత్తర, చిత్త, విశా, ఉషా, భరణి, యీ నక్షత్రములయందు, మృతి పొందినతావున 3 మాసములవఱకు దీపము పెట్టుటకాని మనుష్యసంచారముగాని చేయగూడదు, ధని, పూభా, ఉభా, రేవ, శత, యీ నక్షత్రములందు మృతి బొందిన తావున 6 మాసములవరకు దీపము పెట్టుట కాని మనుష్యసంచారము కాని చేయగూడదు. ౧-౬-౧౧-౧౩-౧౪-౨-౭-౧౨ యీ ౮ తిథులయందును - శుక్ర - శని - ఆది - మంగళవారములయందును, మరణము సంభవించినయెడల దోషకర మయినది.

క్షౌరమునకు యోగ్యనక్షత్రములు, తిథులు, వారములు.

పూషా, పుష్య, పున, రే, హస్త, శ్రవ, మృగ, ధని, అశ్వ, చిత్తలు. జ్యేష్ఠ, స్వాతి, శతభిషం, ఈనక్షత్రములయందును సోమ బుధ గురు, వారములందును విదియ తదియ పంచమి సప్తమి యీతిథులయందును క్షురకర్మ ప్రశస్తము.

వారశూలలు.

ఆదివారము శుక్రవారము పడమరకు, సోమవారము శనివారము తూర్పునకు, మంగళవారము బుధవారము ఉత్తరమునకు, గురువారము దక్షిణమునకు వెళ్లగూడదు.

సుశకునములు.

ఒకరాజు, ఇద్దరు బ్రాహ్మణులు, వేశ్య, సపుత్రికా స్త్రీ, ఏనుగు, గుఱ్ఱము, తెల్లనియెద్దు, ఆవు, గోమయము, ఉద్ధృతమృత్తిక ధౌతవస్త్రరజకుడు, మంగళధ్వని, మండెడి నిప్పు, దీపము, జలపూరితకుంభములు, కల్లు, మాంసము, రక్తము, భక్ష్యములు, మిత్రులు, చెఱకుకట్టలు, తేనె, తాంబూలము, శస్త్రము, అలంకారములు, బంగారము, వెండి, రాగి, అద్దము, అక్షతలు, జెండా, చామరము, గొడుగు, గరిక, దర్భ, రథము, వృద్ధుడు, చందనము, తెల్లనిపువ్వులు, పాలు, పెరుగు, నెయ్యి, అన్నము, శంఖము, గోరోచనము, ముత్యములు, ఆరోహాయము, శుభవాక్యములు, బ్రహ్మచారి, గురువు, దైవజ్ఞుడు, పద్మములు, లాజలు, తెల్లధాన్యము, గేదె, కోడి, కాకి, భరద్వాజము, నెమలి, ముంగిస, మేకపోతు ఇవి మార్గయాయికి దక్షిణముగ వెళ్ళిన సర్వార్థసిద్ధి ॥ తుమ్మెద, ఒంటె, ఆడకుక్క, చిలుక, పిచ్చిక, యెడమభాగమున వెళ్లిన శుభము.

అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవివంటిది.
వెల బుడ్డి 1-కి 0-10-0 మాత్రమే. అమృతాంజనము డిపో, 6,7 తంబుశెట్టివీధి, మద్రాసు.

అమృతాంజనము అన్నినొప్పులకు సిద్ధౌషధము

దుశ్శకునములు.

తాను ప్రయాణమునకు పట్టుకొని పోయెడి వస్త్రాదికము భూమియందు పడుట, కఠినవార్తలను, భయవార్తలను వినుట, గుమ్మముచూరు తగులుట, నీరసముగనుండుట, భోజనముజేసి వెళ్లుమని నిర్బంధించుట, ప్రయాణము వెళ్లునప్పుడు వెనుకకుపిల్చుట, పిచ్చివాడు, శత్రువు, ఘాతకుడు, దుష్టుడు, బోడివాడు-దిగంబరి- సన్యాసి - దొంగ-తైలాభ్యంగుడు, మలినుడు-జాతిభ్రష్టుడు, త్రాడు చేతిలో కలవాడు గర్భిణిస్త్రీ, వంధ్య, నల్లయెద్దు-పాము-కప్ప, చెవులపిల్లి-పంది-తొండ-తోలు - మలిన వస్త్రములు-ఎముకలు-ఊక అమేధ్యము-రాళ్లు-ఉప్పు-నూనె-తెలకపిండి-నువ్వులు-మినుములు-గోదనము-మజ్జిగ- ధూమాగ్ని - ప్రత్తి-యెఱ్ఱని పువ్వులు-బెల్లము, గోఘృతము-నపుంసకుడు - ఈ శకునములు కార్యప్రతిబంధకములు.

సుస్వప్నఫలములు.

మేడయును, పర్వతమును, రథమును, గజమును ఎక్కినట్లు; గుఱ్ఱమును, ఆందోళికమును చూచినట్లు; ప్రభువులతో మాట్లాడినట్లు, చంద్రసూర్యులను చూచినట్లు; అమేధ్యములో పడినట్లు, తెల్లని వస్తువుల చూచినట్లు, తనకు వివాహమైనట్లు, శరీరమంతయు పసుపు అయినట్లు అలంకారములు ధరించినట్లు, తాను మృతిపొందినట్టు - ఫలములు పుష్పములు ఒకరికిచ్చినట్లు, విద్యాధ్యయనము చేసినట్లు, తాను గంగాస్నానము చేసినట్లు, దేవతలను గోవులను ఎడ్లను రక్తమును చూచినట్లు, పరులగృహము కాలినట్లు ఇత్యాదిస్వప్నములు గలిగిన శుభము ద్రవ్యలాభము గలుగును.

దుస్స్వప్నఫలములు.

సర్పము మొదలయిన క్రూరజంతువులు, నువ్వులు నూనె, ఆముదము, ఎముక, ప్రత్తి. నిప్పు, ఇనుము, మురికినీళ్లు, పడిన గృహములు చూచినట్లు, సముద్రమం దున్నట్లు, జలమధ్యమం దున్నట్లు, బురదయందు మునిగినట్లు ఖైదైనట్లు అవయవములు ఖండించినట్లు ప్రవాహమున కొట్టుకొని పోయినట్లు, మృతవార్త విన్నట్లు తనకుటుంబములో చనిపోయినట్లు, గ్రహణస్పర్శ చూచినట్లు, విధవను చూచినట్లు తనకు రోగమువచ్చినట్లు, వైద్యునిచూచినట్లు, ఔషధసేవచేసినట్లు, ఇత్యాది దుస్స్వప్నము లయ్యేనేని దరిద్రము, ద్రవ్యహాని, ఆపదయును కలుగును. తెలివివచ్చిన పిమ్మట నొక మహామంత్రము ౧౦౮ సార్లు ఉచ్చరించిన యెడల ఆదోషము పోవును మంత్రం-సహస్రపరమాదేవీ॥అను మహామంత్రము ఉచ్చరించి పచ్చనిగరిక తీసికొనివచ్చి యీమంత్రోచ్చారణవల్ల తనశిరస్సునందు ధరించుకొని గజేంద్రమోక్షపారాయణమైనను, పంచాక్షరీమహామంత్రమైనను, నారాయణాష్టాక్షరీ మంత్రమైనను, జపము చేసినట్టులయిన దుస్స్వప్నదోషము నివారణమైపోవును.

గండపురుషస్థితి.

గండపురుషుడు కార్తిక-ఆషాఢ-ఫాల్గున-వైశాఖ మాసములయందు ఆకాశమునను-మాఘ-భాద్రపద-చైత్ర-ఆశ్వయుజమాసములలో పాతాళమునను, జ్యేష్ఠ శ్రావణ మార్గశీర్ష పౌషమాసములలో భూమియందును ఉండును. రజస్వల-ప్రసూతి - మొదలగునవి సంభవించినపుడు శాంతి కలిగినయెడల గండపురుషుడు భూమియం దుండె నేని దోషప్రాబల్య మగుటచే విశేషశాంతి. మిగతకాలములలో దోషము సామాన్యము.

వార దుర్ముహూర్తములు.

ఆ	సో	మం	బుధ	గురు	శుక్ర	శని
ఘు ఘ	ఘ ఘ	ఘ ఘ	ఘ ఘ	ఘ ఘ	ఘ ఘ	ఘ ఘ
౨౭।౨౮।	౧౭।౧౮।	౭। ౮।	౧౫। ౧౬।	౧౧।౧౨।	౭। ౮।	౧। ౨
	౩।౨౪।	౪౩;౪౪		౨౩।౨౪।	౧౭।౧౮।	౩। ౪

బల్లిపాటువలన సంభవించెడు శుభాశుభములు.

శిరస్సున కలహము-ముఖమునందు బంధుదర్శనము - కనుబొమ్మలనడుమ రాజానుగ్రహము - పైపెదవిని ధనవ్యయము - క్రిందిపెదవిని ధనలాభము - ముక్కుచివర రోగము, కుడిచెవియందు దీర్ఘాయువు-ఎడమచెవియందు వర్తకలాభము - నేత్రములయందు ఖైదు గడ్డమున రాజదండనము-నోటియందు భయము-కంఠమున శత్రుహాని - కుడిభుజమున ఆరోగ్యము-ఎడమభుజమున స్త్రీసంగమము-కుడిముంజేతియందు కీర్తి-ఎడమముంజేతియందు రోగము - స్తనయుగ్మమున దోషము - ఉదరమున ధాన్యలాభము- రొమ్మునను నాభియందును ధనలాభము-ప్రక్కలందు సుఖ-ముపాదములయందు ప్రయాణము - వీపున శుభము-గోళ్లయందు ధనవ్యయము-లింగమున దారిద్ర్యము-జుట్టుకొనను మృత్యువు ఈ ప్రదేశమునయందు తొండ ప్రాకినను ఫల మిట్లె.

ప్రసూతివిషయమైన తిథ్యాదిగండములు.

అమావాస్యా ప్రతిపత్తులయొక్క సంధియందును పంచమీషష్ఠియొక్క సంధియందును దశమీ ఏకాదశులయొక్క సంధియందును పూర్ణిమాప్రతిపత్తులయొక్క సంధియందును రెండుగడియల కాలము తిథిగండ మనంబడు. కటకసింహములయొక్క సంధికాలమందును వృశ్చికధనుస్సులయొక్క సంధికాలమందును మీనమేషములయొక్క సంధికాలమందును అరగడియకాలము లగ్నగండ మనబడును. రేవతి అశ్వినులయొక్క సంధికాలమందును ఆశ్లేషమఖలయొక్క సంధికాలమందును జ్యేష్ఠామూలలయొక్క సంధికాలమందును ఎనిమిదిగడియలు నక్షత్రగండ మనంబడును. ఈ గండకాలములయందు జనించిన శిశువులకు శాస్త్రోక్తరీతిగా శాంతి జరుగవలెను. దుష్టనక్షత్రములయందు జనించినయెడలను శాంతి విధ్యుక్తముగా చేయవలెను. గండత్రయమందు జనించినశిశువు జీవించుట దుర్లభము.

తామర తైలము:—తామర, తీట, దురద మొదలగువాటికి మంచిమందు
డబ్బీ 1-కి వెల అణాలు 0-6-0 మాత్రమే డజను 1-కి రూ 4-0-0 మాత్రమే
అమృతాంజనము అన్ని చోట్ల దొరకును

ఆనందాదియోగములు

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని	ముహూర్తరాజః
అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	శ	ఆనందం-ద్రవ్యలాభః
భర	ఆ	మ	చి	జ్యే	అభి	పూ	కాలదండం-విఘ్నః
కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	ధూమ్రాక్షం-హానిః
రో	పు	ఉఫ	వి	పూ	ధ	రే	ప్రజాపతిః-కార్యసిద్ధిః
మృ	ఆ	హ	అ	ఉషా	శ	అ	సౌమ్యః-ధనవ్యయః
ఆ	మ	చి	జ్యే	అభి	పూ	భ	ధ్వాంక్షం-విఘ్నః
పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	ధ్వజం-రాజ్యలాభః
పు	ఉఫ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సం-లక్ష్మీలాభః
ఆశ్లే	హ	అనూ	ఉషా	శ	అ	మృ	వజ్రం-కలహః
మ	చి	జ్యే	అభి	పూ	భ	ఆ	ముద్గరం-మరణం
పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	ఛత్రం-రాజ్యలాభః
ఉఫ	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రం-కార్యసిద్ధిః
హ	అనూ	ఉషా	శ	అ	మృ	ఆ	మానసః-శ్రీలాభః
చి	జ్యే	అభి	పూ	భ	ఆ	మ	పద్మం-కార్యహానిః
స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	లంబం-భోజనలాభః
వి	పూ	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతం-ద్రవ్యనాశః
అనూ	ఉషా	శత	అ	మృ	ఆ	హ	మృత్యుః-హానిః
జ్యే	అభి	పూ	భ	ఆ	మ	చి	కారణం-కార్యహానిః
మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	సిద్ధి-కార్యసిద్ధిః
పూ	ధ	రే	రో	పు	ఉఫ	వి	శుభం-శుభకార్యసిద్ధిః
ఉషా	శ	అ	మృ	ఆ	హ	అనూ	అమృతం-స్త్రీసన్తోషం
అభి	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలం-భోజనహానిః
శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	గదా-అశుభం
ధ	రే	రో	పు	ఉ	విశా	పూ	మతంగం-స్వర్ణలాభః
శ	అ	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	రాక్షసం-క్లేశం
పూ	భ	ఆ	మ	చి	జ్యే	అభి	చరం-దుర్వార్తాశ్రవణం
ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	స్థిరం-కార్యసిద్ధిః
రే	రో	పు	ఉఫ	విశా	పూ	ధ	వర్ధమానం-అతిశయలాభః

జీర్ణరసాయనము

26 మాత్రల డబ్బీ వెల రూ 1-4-0.

అజీర్ణమువలన భుజించిన వస్తువులు రక్తమునకు సరిగా మారవు. అజీర్ణము మిగిలిన రోగములకు కారణము. దీనివలన జీర్ణకోశములందు రసస్రావము క్రమముగ గలిగి దుర్బల మేర్పడి ఆయుువు క్షీణించును.

1 ఆకలి లేకపోవుట, 2 అగ్నిమాంద్యము, 3 మలబద్ధము, 4. కడుపులో శూల, 5. అరుచి, పుల్లత్రేపులు, 6 వికారము, గుండెలలోను రొమ్ములోను మంట, బరువు, 7. తలనొప్పి, తలదిమ్ము, 8. చిక్కిపోవుట, 9. జ్వరము, 10. వెన్నుపూస మీదను ప్రక్కను గూళ్ళలోను పోటు, ఆయాసము మొదలగునవి : ఈ గుణము లన్నియు నొకసారియే కనబడకున్నను అజీర్ణము వీటికి ప్రధానకారణము. అజీర్ణలక్షణములు కనిపించిన వెంటనే జీర్ణరసాయనము మాత్రలను సేవించిన జీర్ణశక్తి హెచ్చును; మలబద్ధము మానును. రక్తము పుష్టి జెందును. ఆకలి హెచ్చును.

అమృతాంజనము డిపో, 6 తంబుశెట్టివీథి, మద్రాసు.

అమృతాంజనము

డిపోవారి

దివ్యౌషధములు

	రు.అ.
దంతచూర్ణము, పండ్లుతోముటకు	0- 2
జీర్ణరసాయనము మాత్రలు, అజీర్ణమునకు	1- 4
దంతశూలహారి, పండ్లపోటుకు	0- 8
వజ్రగుళికలు, ధాతుపుష్టికి	1- 0
జ్వరహారి, జ్వరములకు సీసా 1-కి	0.12
మూలశంకకు తైలము, డబ్బి 1-కి	0-12
తేలుమందు, తేలుకాటుకు సీసా 1-కి	0- 8
నేత్రాంజనము, కంటివ్యాధులకు	0- 6
కలరామాత్రలు, వాంతిభేదులకు	0- 4
గజ్జికి తైలము, గజ్జి చుండులకు డబ్బి 1-కి	0- 3
వాముకర్పూరము సీసా 1 కి	0- 6
పేలకు మందు సీసా 1-కి	0- 4
తామరతైలము, తామర, తీటకు	0- 6
కుష్ఠుకు తైలము డబ్బి 1-కి	0- 4
సునతిద్రావకము సీసా 1-కి	1- 0
కఫహారి, శీతగట్టు దగ్గులకు	1- 4
కఫహారిచూర్ణము, దగ్గు ఉబ్బసములకు డబ్బి	0- 8
వాయువుపోట్లకు మందు	1- 0
సుందరితైలము, ముఖకాంతికి	0- 8
పగుళ్లకు తైలము, శీతపగుళ్లకు	0- 6
కర్ణశూలహారి, చెవిపోటుకు	0- 6
జులాబిమాత్రలు, మలబద్ధమునకు	0- 8
జంతువాతహారి, ఎమిడికలకు	0- 8
కుసుమారిమాత్రలు, కుసుమవ్యాధులకు	1- 0
మోహినీతైలము, వెండ్రుకలు పెరుగుటకు	0-12
రోమహారి, వెండ్రుకలు ఊడుటకు	0- 8
ఉబ్బసమునకు మందు సీసా 1-కి	1- 0
కస్తూరిమాత్రలు, పెద్దవి, మంచివి 50-కి	0-10
సుఖభోగి మాత్రలు	1- 0
సుఖభోగి తైలము, పుండ్లకు	1- 0
విరేచనములకు మాత్రలు డబ్బి 1-కి	0- 8
గ్రహణిమాత్రలు డబ్బి 1.కి	0- 8
శిరోవేదన మాత్రలు, తలనొప్పులకు	0-12
శగకు ద్రావకము సీసా 1-కి	1- 0
ఆదిపచ్చికాన లేక జున్ను తులము 1-కి	3- 8
గోరోజనము మొదటిరకము ,, ,,	10- 0
కుంకుమపువ్వు ,, ,, ,,	8- 0
పచ్చకర్పూరము ,, ,,	8- 0
,, రెండవరకము ,, ,,	1- 0
రసకర్పూరము ,, ,,	0-10

అమృతాంజనము అనేకవేల యోగ్యతాపత్రములు పొందియున్నది

గౌరీపంచాంగం కాలము ౧-కి ౩౻ ఘడియ. ఘంట ౧ నిమిషం ౩౦.

పగటి ముహూర్తములు.

వారాః	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	ఆదా	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు.

వారాః	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
౪	రోగం	ఉద్యో	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

నవగ్రహాములు ద్వాదశస్థానములయం దుండునపు డిచ్చుచుండెడి గోచారఫలములను తెలియజేయు చక్రము

గ్ర	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨
రవిః	స్థానచలనం	భయః	సంపత్	మానభంగం	భయః	శత్రుక్షయ	దేహపీడ	రోగః	భయః	లాభః	ఆరోగ్యం	వ్యయం
చంద్రః	సౌజన్యం	వ్యయః	లాభం	రోగం	కార్యనాశః	ధనం	లాభః	వ్యయః	వ్యాకులః	లాభః	సుఖం	దుఃఖః
కుజః	ఖేదః	వ్యయః	లాభం	శత్రుపీడ	రిపుభయం	ధనలాభః	కలహః	భయః	వ్యయః	చలనం	లాభం	రోగం
బుధః	బంధః	లాభః	వ్యయం	శత్రుభయం	దరిద్రం	భూషణం	వ్యసనం	సంతోషః	దుఃఖం	శుభం	సుఖం	వ్యయః
గురుః	గమనః	ధనలాభః	ఆపత్	నాశనం	సంపత్	క్లేశః	ఆరోగ్యం	హానిః	ధనాగమనం	హానిః	సంతోషం	పీడా
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభః	మానహానిః	క్లేశః	భయః	ధనలాభః	హానిః	సౌఖ్యం	లాభః
శనిః	అఫలః	హానిః	సంపత్	కుక్షిరోగం	బుబుక్షు	లక్ష్మీః	రాజదండ	దుఃఖః	రోగః	జాడ్యం	లాభః	క్లేశః
రాహుః	భయః	కలహః	సౌఖ్యః	మానహానిః	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యుః	సంతాపం	కలహం	లాభః	హానిః
కేతుః	భయః	విరోధః	సుఖం	మానహానిః	ధనక్షయం	సుఖం	భీతిః	హానిః	కలహం	విరోధం	ధనాగమః	హానిః

జీర్ణ రసాయనము

26 మాత్రల డబ్బీ వెల రూ 1-4-0



అజీర్ణమువలన భుజించిన వస్తువులు రక్తమునకు సరిగా మారవు. అజీర్ణము మిగిలిన రోగములకు కారణము. దీనివలన జీర్ణకోశములందు రసస్రావము క్రమముగ గలిగి దుర్బల మేర్పడి ఆయువు క్షీణించును.

1. ఆకలి లేకపోవుట, . 2. అగ్నిమాంద్యము, 3. మలబద్ధము, 4. కడుపులో శూల, 5. అరుచి, పులితేన్పులు, 6. వికారము, గుండెలలోను రొమ్ములోను మంట, బరువు, 7 తలనొప్పి తలదిమ్ము, 8. చిక్కిపోవుట, 9. జ్వరము, 10.. వెన్నుపూస మీదను ప్రక్కలను గూళ్ళలోను పోటు, ఆయాసము మొదలగునవి. ఈ గుణములన్నియు నొక సారిసే కనబడకున్నను అజీర్ణము వీటికి ప్రధానకారణము. అజీర్ణలక్షణములు కనుపించిన వెంటనే జీర్ణరసాయనము మాత్రలను సేవించిన జీర్ణశక్తి హెచ్చును; మలబద్ధము మానును; రక్తము పుష్టిజెందును; ఆకలి హెచ్చును.

జ్వరహారి

సీసా 1-కి వెల రూ. 0-12-0. వి. పి. సహా రూ. 1-0-0

జ్వరము శరీరమునందు రక్తభేదము రక్తగతి భేదమువలన గలుగును. సాధారణముగా నీటి, గాలి, స్థలప్రమార్పువలనను దేహమునకు గాసివలనను జ్వరము వచ్చును. జ్వరహారిని అయిదుపూటలు సేవించిన పట్టు విడుపు జ్వరములు, చలి పురాణజ్వరములు మొదలగు సమస్తజ్వరములు మానును; ఆకలి హెచ్చును; మలబద్ధము మానును; రక్తశుద్ధి యగును; కొద్దిదినములు సేవించిన శరీరము యథాస్థితిజెంది ఆరోగ్యము గలిగియుండును.

వలయువారు:—అమృతాంజనం డిపో,

6 తంబుశెట్టివీథి, మద్రాసు

లేక 109 ప్రేరిరోడ్డు, ఫోర్టు బొంబాయి.

అమృతాంజన మను సిద్ధామృతము ప్రతియింట నుండదగినది

వెలస్వల్పము!　　పంచభాషచీటి చూచి కొనిన మోసము గలుగదు.　　పలమధికము!!

అమృతాంజనము

అన్ని నొప్పులకు సిద్ధామృతము.

గొప్ప గొప్పవారిచే వేనకువేలు యోగ్యతాపత్రములు పొందియున్నది.

వేనకువేలు విక్రయము. వెల బుడ్డి 1-కి 0—10—0 మాత్రమే.



అమృతాంజనము అమృతశబ్ద మాదిని గల మాయమందు గాదు. నకలు మందులవలన మోసము గలుగును. పంచభాష చీటిని చూచికొనిన మోసము గలుగదు. అమృతాంజనము అన్ని బాధలకు పరమామృతము. తలనొప్పుల మాన్పును. వాయువుపోట్ల బాపును. పార్శ్వపునొప్పుల బారదోలును. పోట్ల పోగొట్టును. వనమూలికలచే తయారుచేయబడిన మంచిమందు. అమృతాంజనమునకు సాటియైనమందు అమృతాంజనమే.

అమృతాంజనము జగత్ప్రిఖ్యాతివలన దేశమునం దంతటను అమృతములు అంజనములు వెలసినవి. అమృతాంజనము అన్ని నొప్పులకు సిద్ధామృతము. అమృతాంజనము సర్వవిధ నొప్పులకు సంజీవిని వంటిది. అమృతాంజనము పలువిధములైన నొప్పులకు పరమామృతమునంటిని.

ఎమిడికల వెడలగొట్టును. బెణుకుల భేదించును. తేలుబాధను తీసివేయును. దురదను తొలగించును. కీళ్ళపోట్ల పోగొట్టును. వాపులు, గాయములు, పుండ్లు, వీని కన్నిటికిని అమృతము. ఈమందును రుద్దగానే చెమట పట్టుటవలన శరీరమందలి దుష్పదార్థములను తొలగించి దేహమున కారోగ్యము గలిగించును. నొప్పులను తీసివేయును.

అమృతాంజనమును విదేశములలోకూడ వాడుచున్నారు.

మోహినీతైలము

5 తులములనూనెగల సీసా 1-కి రూ. 0—12—0.

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది. ఇది మనోపరిశ్రమను జేయువిద్యార్థులు, ప్లీడర్లు, ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహలావణ్యములకు ప్రాపగు కురులను మనోహరముగ బెంచి కాపాడును. వేమేల ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.

అమృతాంజనము డిపో, బొంబయి లేక మదరాసు.

తామరతైలము — తామర, తీట, దురద, గజ్జికి మంచిమందు. రాజా రాణి గుర్తు గల డబ్బి 1-కి 0-6-0. } అమృతాంజనం డిపో, బొంబయి ** మదరాసు

శ్రీరుధిరోద్గారినామ సం॥ చైత్రమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౫ కల్యాది ౫౦౨౪ హూణ 1923

18		౫	౧౩ ఆ॥ శుక్లప్ర౩౬-౧౫ ఉభా౩౪-౧౮ శుభ్ర౨౯-౨౩ కిం౦-౬ త్యాజ్యాభావః అహః ౨౯-౫౯ రావే యాగకాలః రక్రాం చాంద్ర సంవత్సరాదిః తైలాభ్యంగస్నానం నింబకు సుమభక్షణం నూతన వస్త్రధారణం వసంతనవరాత్రారంభః ప్రపాదానం భు౦-౩౦చ౨౯ [వ్యాస తీర్థానాం పు॥ భు౦-౩౮చ౩౦
19		౬	౧౪ సో॥ ద్వి౩౭-౩౪ రేవ౪౦-౧౬ బ్ర౩౦-౦ బా౪-౩౦ ది౭-౧౮ అహః ౩౦-౦ రావే దక్షిణ శృంగోన్నత చంద్రోదయః వేద
20		౭	౧౫ మం॥ తృ౪౧-౩౯ అశ్వ౪౬-౧౮ ఐం౩౧-౭ తై౯-౧౨ రా౫-౧౮ ఉభా రవిః౫౪-౨౮ అహః ౩౦-౨ ఉత్తమ మన్వాదిః ఆందోళన తృతీయ్యా సౌభాగ్యగౌరీవ్రతం శివడోలోత్సవః భు౦-౪౬చ౧ పాబాన్ [భు౦-౫౪చ౨
21	౮		౧౬ బు॥ చ౪౬-౧ భర౫౨-౩ వై౨౨-౧౫ వణ౧౩-౫౦ ది౧౨-౩౬ మేషాయనగతోరవిః ౨౧-౯ అహః ౩౦-౪ శుక్రాం
22	౯		౧౭ గు॥ పం౫౦-౧౦ కృ౫౮-౭ విష్క౨౩-౧౮ బ౧౭-౩౬ దివి౨౫-౫౫ అహః ౩౦-౬ మత్స్యజయంతిః భు౧-౨చ౩
23	౧౦		౧౮ శు॥ ష౫౩-౨౪ రోహి౬౦-౧౦ ప్రీతి౩౬-౪౪ కౌ౨౧-౪౩ రావి౧౦-౩౨ అహః ౩౦-౮ భు౧-౧౦చ౪
24	౧౧		౧౯ శ॥ స౫౫-౪౨ రోహి౧-౪౭ ఆయు౩౨-౮ గర౨౪-౫౮ ది౧౬-౨౬ అహః ౩౦-౧౦ ఉభా౩ రవిః౧౬-౧౩ భు౧-౧౮చ౫
25	౧౨		౨౦ ఆ॥ అ౫౬-౯ మృ౫-౨౧ సా౩౦-౩౭ భ౨౬-౧౧ ది౨౭-౧౧ అహః ౩౦-౧౨ అశోకాష్టమీ భవాన్యుత్పత్తిః భు౧-౨౬చ౬ది
26	౧౩		౨౧ సో॥ న౫౬-౪౨ ఆర్ద్రా౭-౪౬ శో౨౭-౧౧ బా౨౬-౪౦ రావి౨౭-౯ అహః ౩౦-౧౪ స్మార్తానాం శ్రీరామజయంతిః కవీంద్ర తీర్థానాం పుణ్యదినం భు౧-౩౪చ౭ [దశమీ భు౧-౪౨చ౮
27	౧౪		౨౨ మం॥ ద౫౫-౨౨ పున౯-౦ అతి౨౪-౯ తై౨౫-౫౨ ది౯-౦ త్యాజ్యపర-౦ అహః ౩౦-౧౬ ఉభా౪ రవిః ౩౮-౨౬ ధర్మరాజ
28	౧౫		౨౩ బు॥ ఏ౫౧-౩౨ పుష్య౯- సు౨౦-౨౪ వ౨౩-౫౨ రా౧౦-౪ అహః ౩౦-౧౮ స్మార్త వైష్ణవానాం యేకాదశీ విష్ణుడోలోత్సవః భు౧-౫౦చ౯
29	౧౬		౨౪ గు॥ ద్వా౪౮-౯ ఆశ్రే౭-౫౦ ధృ౧౫-౪ బ౨౦-౩౫ రా౬-౨౨ అహః ౩౦-౨౦ మాధ్వైకాదశీ దమనోత్సవః భు౧-౫౮చ౧౦
30	౧౭		౨౫ శు॥ త్ర౪౩-౫౮ మ౫-౩౪ శూ౮-౫౪ కౌ౧౬-౧౮ ది౨౪-౩౦ అనంగత్రయోదశీ ప్రదోషః భు౨-౬చ౧౧
31	౧౮		౨౬ శ॥ చతు౩౮-౨౭ పూఫ౨-౨౪ ఉఫ౫౬-౨౯ ౨-౦ కృ౫౮-౩౪ గర౧౧-౭ దివి౯-౫ రేవ౧ రవిః ౧-౧౦ అహః ౩౦-౨౪ అనధ్యయనత్రయం భు౨-౧౪చ౧౨ [చంద్రదర్శనం అమృత సిద్ధయోగః భు౨-౨౨చ౧౩
1	౧౯		౨౭ ఆ॥ ○ పూ౩౧-౫౯ హా౫౪ ౬ ధృవం౪౬-౩౩ భ౫-౯ ది౨౮-౭ రౌచ్యకమన్వాదిః దమనపూజా అన్వాధానం శ్రీరాం
2	౨౦		౨౮ సో॥ కృష్ణ ప్ర౨౫-౪౮ చి౪౯-౯ వ్యా౩౮-౨౫ కౌ౨౫-౪౮ దివి౧౨-౩౩ ప్రతిపత్తిథిః శేక్రాంకేవేయాగకాలః భు౨-౩౦
3	౨౧		౨౯ మం॥ ద్వి౯-౨౧ స్వా౪౪-౫౨ హర్ష౩౦-౨౦ గ౯-౨౧ ది౨-౮ రా౨౭-౩౧ రేవ౨ రవి౨౪-౧౪ అహః ౩౦-౨౮ తిథిద్వయం భు౨-౩౮చ౧౫ [౯-౪౨ శుషేవే భు౨-౪౬చ౧౬
4	౨౨		౩౦ బు॥ తృ౧౩-౯ విశా౪౦-౪౯ వజ్ర౨౨ ౩౧ భద్ర౧౩-౯ శేషః౧-౪౨ త్యా ౩-౪౪ రా
5	౨౩		౩౧ గు॥ చ౭-౨౧ అనూ౩౭-౧౭ సి౧౫-౭ బా౭-౨౧ రా౨౦-౪ మడ శితిః ఖః ౨౬-౨౦ భు౨-౫౪చ౧౭
6	౨౪	౧	శు॥ ప౨-౨౪ ఏమ్యం ౫౫ అ౫జ్యే౩౪-౩౯ వ్యా౮-౨౧ తై౨-౩౪ త్యాజ్యాభావః శేవ ౩రవిః౪౭-౪౯ అహః ౩౦-౩౬ శ్వేతవరాహ కల్పాదిః అమా భు౩-౨చ౧౮
7	౨౫	౨	శ॥ స౫౫-౦ మూ౩౨-౫౭ వరి౨-౧౮ పరి౫౪-౨౬ భ౨౬-౨౫ ది ౯-౪ రా ౨౬- భు౩-౧౦చ౧౯ [౨౨-౧ అమృతయోగః భు౩-౧౮చ౨౦
8	౨౬	౩	ఆ॥ అ౫౩-౧౨ పూషా౩౨-౨౮ వ౫౨-౫౦ బా౨౪-౪ శేషః౦-౪౩ త్యా ప్ర౩-౫౮ రా
9	౨౭	౪	సో॥ న౫౨-౪౬ ఉషా౩౩-౧౪ సి౪౯-౪౩ తై ౨౨-౫౨ రా౧౨-౫౧ మృత్యుయోగః భు౩-౨౬చ౨౧
10	౨౮	౫	మం॥ ద౫౩-౯ శ్ర౩౫-౬ సా౪౭-౩౪ వణ౨౩-౩ గా౧౪-౫౨ రేవ౪ రవిః౧౧-౫౦ అహః ౩౦-౪౪ కువేస స్త భు౩-౩౪చ౨౨
11	౨౯	౬	బు॥ ఏ౫౫-౧౧ ధని౩౮-౧౦ శుభ౪౬-౨౦ బ౨౪-౧౫ రా౨౬-౩౬ త్యా పర-౧౬ సర్వేషాం యేకాదశీ భు౩-౪౨చ౨౩
12	౩౦	౭	గు॥ ద్వా౫౮-౧౨ శత౪౨-౧౬ శుక్ల౪౫-౫౨ కౌ౨౬-౩౨ శేషః౧-౩౮ రా౨౮-౪౮ త్యా ప్ర౪-౨౦ భు౩-౫౦చ౨౪
13	౧	౮	శు॥ త్ర౬౦-౧౦ పూ౪౭-౧౪ బ్ర౪౬-౬ గ౩౦-౧౦ శేషః౩-౫౬ అశ్వ౧చరణేపుంపుం సత్కృతేపాదజలరాశౌ మేషే రవిః ౩౬-౨౦ అహః ౩౦-౫౦ పూర్వేచ పశ్చేచ దశ ఘటికాః విషువత్పుణ్యకాలః సౌరసంవత్సరాదిః త్రిద్యుస్పృక్ శవక్రాం భు౩-౫౮ ప్రదోషః చ౨౫
14	౨	౯	శ॥ త్ర౨-౭ ఉభా౫౨-౯ ఐం౪౬-౪౪ వ౨-౭ ది౧౩-౨౬ అనధ్యయన చతుష్టయం మాసశివరాత్రిః భు౦-౩ చ౨౬
15	౩	౧౦	ఆ॥ చతు౬-౨౩ రేవ ౫౮-౪౨ వై౪౨-౫౧ శ౬-౨౩ ది౨౫-౪౮ అన్వాధానం శివసన్నిధౌస్నానం భు౦-౧౨చ౨౭
16	౪	౧౧	సో॥ అమా౧౦-౫౮ అశ్వి౬౦-౧౦ విష్క౪౯-౦ నా౧౦-౫౮ రా౨౩-౩ శుక్రాం యాగకాలః కూర్మకల్పః పిండపితృయజ్ఞః అమా సోమవారవ్రతం భు౦-౨౧చ౨౮

<table>
<tr><td>ర</td><td>శు</td><td></td><td></td></tr>
<tr><td>బు
కే</td><td colspan="2" rowspan="2">శు౧౩ మే ర బ౪ వృ శు. కు మీ బు, బ౧౧ మే బు కుసం శు.</td><td></td></tr>
<tr><td>శు</td><td>రా</td></tr>
<tr><td></td><td></td><td>గు</td><td>శ</td></tr>
</table>

కుజచారః	శు౪బు పూభా౨బు ౬-౨౦	బ౧సో ఉభ ౪బు ౫౭-౧౮	బ౧౪ఆ అశ్వ౪బు ౫౭-౧౧	బ౨మం శత ౨శు ౩౯-౨౪
శు౫ గు భ ౩ శు ౧౩-౫౦	శు౬శు పూభా౨బు ౫-౨౫	బ౩బు రే౧బు ౩౫-౧౮	గురుచారో నాస్తి	బ౫శు శత౩శు ౨౮-౨౪
శు౧౦ మంభ ౪ శు ౫-౨౫	శు౮ఆ పూభా౩బు ౫-౪౮	బ౫శు రే ౨ బు ౧౨-౪౫	శుక్రచారః	బ౯సో శత౪శు ౧౮-౨౦
శు౧౪శ కృ ౧ శు ౪౭-౪	శు౯సో ప్రాగస్తమితో బుధః ౧౫-౨౦	బ౭శ రే ౩ బు ౫౯-౧౫	శు౩మం ధ ౧ శు ౨౨-౧౮	బ౧౨గు పూభా౧శు౭-౧౨
బ౪గు కృ ౨శు ౩౫-౫౦	శు౯సో పూభా౪బు ౫౪-౨౫	బ౯సో రే ౪ బు ౩౫-౨౧	శు౬ శు ధ ౨ శు ౧౨-౨౩	బ౧౩శ పూభా౨శు౫౬ ౩౨
బ౧౦మం కృ ౩ శు ౨౮-౪౦	శు౧౧బు ఉభా౧బు౪౦-౨౫	బ౧౧బు అశ్వ౧బు ౮-౧౧	శు౯సో ధ౩శు ౫-౧౨	శనిచారో నాస్తి
బ౧౪ఆ కృ ౪ శు ౨౨-౧౨	శు౧౩శు ఉభా౨బు [illegible]	బ౧౨గు అశ్వ౨బు ౪౫-౨౦	శు౧౧బు ధ౪శు ౫౫-౧౨	రాహుకేతుచారః
బుధచారః	శు౧౫ఆ ఉభా౩బు౧౬-౫౦	బ౧౩శ అశ్వ౩బు ౧౫-౪౦	శు౧౪శ శత౧శు ౫౦-౧౨	శు౧౩ శుపూఫ ౪ రాహుః
శు౨ సో శత ౪ బు ౮-౫౦				పూభా ౨ కేతుః ౧౨-౨౦

శ్రీరుధిరోద్గారినామ సం॥ వైశాఖమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౫ కల్యాది౫౦౨౪ హూణ 1923

17	౫	౧౨	మం॥శుక్లప్ర౧౫-౩౫అశ్వి౪-౫౧ప్రీ౫౦-౩బ౧౫-౩౫రాం-౧౭అశ్వి౨రవిః౧-౧౦ద్వితియ్యాతిధిః రావేదక్షిణ శృంగోన్నతచంద్రోదయః అమృతసిద్ధ యోగా భుం-౩౦చ౨౯ [జయంతిః భుం-౩౮చ౧రంజాన్
18	౬	౧౩	బు॥ద్వి౯-౫౫భ౧౦-౪౨ఆయ౫౦-౫౦కౌ౯-౫౫రా౧౨-౨౩అహః౩౧-౦ శూన్యతిధిః అమృతయోగః పరశురామ
19	౭	౧౪	గు॥తృ౨౩-౫౦కృ౧౬-౫సౌ౫౧-౫౫గర౨౩-౫౦రా౨౮-౭తృతియ్యాతిధిః శుక్రాం అతః తృతియ్యా త్రేతాయుగాదిః సపద్గౌరీ వ్రతం కరక ప్రదానం ఉదకుంభదానం భుం-౪౭చ౨ [౩౧-౪వృషభాయనగతోరవిః౫౩-౫౦భుం-౫౬
20	౮	౧౫	శు॥చ౨౬-౫౫రో౨౦-౪౬శో౫౦-౪౨భ౨౬-౫౫శేషః౩-౨౮త్యా ప్ర౪-౯రా౪-౩౮ఆశ్వి౩రవిః ౨౬-౩౦ అహః
21	చిత్తిరై ౯	౧౬	శ॥పం౨౯-౪మృ౨౪-౩౮అతి౪౯-౩౧భా౨౯-౪రా౧౫-౨౩. శంకరజయంతిః భు౧-౫చ౪
22	౧౦	౧౭	ఆ॥ష౩౦-౪ఆర్౨౭-౧౫సు౪౭-౪౩తై౩౦-౪రా౨౬-౫౨యెంబెరుమానారు తిరునక్షత్రం భు౧-౧౩
ఏప్రిల్ 23	౧౧	౧౮	సో॥స౨౯-౫౦పున౨౮-౪౬ధృ౪౪-౧౭వ౨౯-౫౦శేషః౨-౭ త్యా ప్ర ౪-౭ రా ౧౭-౪౩అశ్వి౪రవిః౫౨-౧౧అహః౩౧-౮గం గోత్పత్తిః చక్రవర్తి తిరుమఖనార్ తిరుః భు౧-౨౨చ౬
24	౧౨	౧౯	మ॥అ౨౮-౨పుష్య౨౯-౩శు౪౦-౧౨బ౨౮-౨త్యాజ్యాభావః భు౧-౩౧చ౭
25	౧౩	వైకాసి ౨౦	బు॥న౨౫-౪౦ఆశ్లే౨౮-౮గ౩౫-౯కౌ౨౫-౪౦ది౦-౩౧రా ౨౫-౯ నవమీ తిధిః వైష్ణవానాం శ్రీరామజయంతిః భు౧-౪౦చ౮ [తిధిద్వయ భు౧-౪౮చ౯
26	౧౪	౨౧	గు॥ద౨౧-౪౯మ౨౬-౧౫వృ౯-౧౧గర౨౧-౪౯శే౧-౩త్యా౩-౫౩ రా౧౩-౫౨
27	౧౫	౨౨	శు॥ఏ౧౭-౨పూఫ౨౩-౭ధృ౨౨-౯భ౧౭-౨రా౮-౪౩అహః౩౧-౧౬భరణి ప్రథమచరణె స్త్రీస్త్రీ నక్షత్రే అర్ధజలరాశౌరవిః ౧౮-౨౦రా క్రాంసర్వేషాం ఏకాదశి భు౧-౫౭చ౧౦
28	౧౬	౨౩	శ॥ద్వా౧౧-౨౬ఉఫ౯-౨౦వ్యా౧౫-౧౦బా౧౧-౨౬రా౭-౪౩పరశురామద్వాదశి ప్రదోషః భు౨-౩చ౧౧
29	౧౭	౨౪	ఆ॥త్ర౫-౧౬ఏవ్యం౫౩-౫౦హ౧౫-౪ హర్ష ౭-౨౪వజ్ర౫౧-౫౨తై౫-౧౬రా ౨-౧౬ వృశింహజయంతిః అమృతసిద్ధయోగః భు౨-౧౨చ౧౨ [నాని అన్వాధానంవ్యాసపూజ భు౨-౨౦చ౧౩
30	౧౮	౨౫	సో○పూ౫౨-౧౨చి౧౦-౩౧సి౫౧-౧౬భద్ర౨౫-౩౦ది౨౩-౨౬భర౨రవిః౪౪-౫౦అహః౩౧-౨౦ కేవ ధధ్యన్న దా
1	౧౯	౨౬	మం॥కృష్ణ ప్ర౪౫-౫౨స్వా౫-౫౩వ్య౪౩-౨౩బా౧౮-౫౭ది౧౮-౫౫ యోగకాలః భు౨-౯ చ ౧౪
2	౨౦	౨౭	బు॥ద్వి౪౦-౩విశా ౧-౪౪ అనూ ౫౬-౧౫వరి౩౫-౫౫తై౧౨-౫౨దివి౧౧-౬రవె భు౨-౩౮చ౧౫
3	౨౧	౨౮	గు॥తృ౩౫-౦జ్యే౫౪-౫౪సి౨-౫౧వ౭-౨౬ది౧౧-౧౭పార్థివకల్పాదిః పద్మకయోగః భు౨-౪౭చ౧౬
4	౨౨	౨౯	శు॥చ౩౦-౫౦మూ౫౩-౦శి౨౨-౫౪బ౨-౫౦రా౧౭-౪భర౩ర౧౧-౫౦అహః౩౧-౨౬శ్రీముదిగొండ శంకరారాధ్యుల
మే 5	౨౩	౩౦	శ॥పం౨౭-౪౭పూషా౫౨-౧౩సిద్ధ౧౭-౪౦తై౨౭-౪౭ది౧౬-౨౭భు౩-౪చ౧ [వా ఆరాధన కర్తరిప్రవేశః భు౨-౫౫
6	౨౪	౩౧	ఆ॥ష౨౬-౯ఉషా౫౨-౩౬సా౧౩-౨౧వ౨౬-౯ది౧౨-౨౧కవె భు౩-౧౩చ౯
7	౨౫	౧	సో॥స౨౫-౧౭శ్ర౫౪-౧౮శు౧౦-౦బ౨౫-౧౭ది౨-౫౩భర౪రవిః ౩౯-౨౦ అహః౩౧-౩౨ భు౩-౨౨ చ ౨౦
8	౨౬	౨	మ॥అ౨౫-౫౨ధని౫౭-౮శు౮-౦కౌ౨౫-౫౨ది౪-౪౬భు౩-౩౦చ౨౧
9	౨౭	౩	బు॥న౨౭-౩౬శత౬౦-౧౦బ్ర౬-౧౫గర౨౭-౩౬దివి౧౬-౩౮భు౩-౩౯చ౨౨
10	౨౮	౪	గు॥ద౩౦-౨౧శత౧-౫౪ఐం౫-౪౦భ౩౦-౨౧ది౧౮-౫౮భు౩-౪౮చ౨౩
11	౨౯	౫	శు॥ఏ౩౩-౫౬పూభా౬-౨వై౫-౪౭బ౨-౪శాం-౩౬కృత్తికప్రథమచరణే పుంనపుంసక నక్షత్రెనిర్జలరాశౌరవిః౬-౫౪ క్రాంసర్వేషాం ఏకాదశి మృద్దారుశిలాకర్మాణి వర్జనీయాని భు౩-౫౭చ౨౪
12	౩౦	౬	శ॥ద్వా౩౮-౭ఉభా౧౧-౩౦విష్క౬-౨౬కౌ౬-౦ది౧౨-౪౮భు౪-౫చ౨౫
13	౩౧	౭	ఆ॥త్ర౪౨-౩౬రే౧౭-౨౨ప్రీ౭-౨౮గ౧౦-౧౭త్యాజ్యాభావః ప్రదోషః భు౪-౧౪చ౨౬
14	౧	౮	సో॥చతు౪౭-౧౨అశ్వి౨౩-౨౬ఆయు౮-౪౦ భ౧౪-౫౦ది౧౨-౨౨రా౧౮-౬ కృత్తిక౨వృషభేరవిః ౩౪-౫౮ అహః ౩౧-౪౪ప్రవేశాత్ పూర్వో౧౬హారిపదపుణ్యకాలః ద్వాపర యుగాంతః భు౪-౨౩చ౨౭
15	౨	౯	మం॥●అమా౫౧-౨౬భర౨౯-౨౦సౌ౯-౪౭చ౯-౪౪ త్యాజ్యాభావః అన్వాధానంపిండపితృయజ్ఞః భుం-౫ చ౨౮

	రబు	కు	
శు కె	బ౧౪వృషె రవిః శు౧౦వృషే బు, శు౪ మీ శుక్రః బ౩౦ మేశుక్రః		
			రా
		గు	శ

కుజచారః
శు౪శు రో౧కు౧౬-౧౨
శు౯బు రో౨కు౧౧-౧౨
శు౧౫సో రో ౩ కు౬-౧౦
బ౫శ రో౪కు౨-౫౦
బ౧౦గు మృ౧కు౯-౧౫
బ౧౪సా మృ౨కు౫౮-౪౦

బుధచారః
శు౧మం భ౧బు౩౫-౧౫
శు౩గు భ౨బు౧౪-౨౦
శు౪శు పశ్చాదుదితో బు
౩౪-౧౦భ౩బు౫౪-౧౨
శు౬ఆ భ౪బు౩౬-౧౨
శు౮మం కృ౧బు౩౫-౧౫
శు౧౦గు కృ౨బు౩౪-౧౨
శు౧౨శ కృ౩బు౧౫-౧౧
శు౧౫సో కృ౪బు౫౮-౨౫
బ౩గు రో౧బు౪౪-౧౨
బ౬ఆ రో౨బు౪౨-౨౫
బ౧౦గు రో౩బు౬-౪౦

గురుచారః
శు౧మం విశా౧వక్రీ గురుః
౯-౩౪
బ౧౪సో స్వా౪వగు ౮-౨౧

శుక్రచారః
శు౨మం పూభా౩శు౪౫-౨౦
శు౪శు పూభా౪శు౩౪-౧౨
శు౭సో ఉభా౧శు౬౫-౧౧
శు౧౦గు ఉభా౨శు౯-౧౨
శు౧౨శ ఉభా౩శు౫౯-౧౧
బ౧మం ఉభా౪శు౪౫-౨౫
బ౪శు రే౧శు౩౫-౨౦
బ౭సో రే౨శు౨౫-౧౨
బ౧౦గు రే౩శు౧౦-౧౪
బ౧౨శ రే౪శు౫౭-౧౨
బ౧౫మ అశ్వి౧శు౪౪-౧౨

శనిచారః
శు౧మహా౪వ శనిః౧౭-౨౩
రాహు కేతు చారౌనాస్తి.

అమృతాంజనము వాతనొప్పులకు వజ్రాయుధము

శ్రీరుధిరోద్గారినామ సం॥ అధిక జ్యేష్ఠమాస తిథివారాదయః శాలివాహనశకం౧౮౪౫గకల్యాదిగ౫౦౨౪హూణ 1923

16	౩	౧౦	బు॥శుక్ల ప్ర౫-౨౪కృ౩౪-౫౨శో౧౦-౪౦కింస్తు౨౩-౨౦ది౨-౬ర్క్రాం యాగకాలః భు౦-౧౩చ౨౯
17	౪	౧౧	గు॥ద్వి౫౮-౨౩రో౩౯-౪౫అతి౧౧-౫బా౨౩-౫౦ది౧౮-౭రా౨౨-౩౭సమళ్ళంగచంద్రోదయః భు౦-౨౨చ౩౦
18	౫	౧౨	శు॥తృ౬౦-౧౦మృ౪౩-౪౮సు౧౦-౫౪తై౨౯-౨౯త్యాజ్యాభావః కృత్తిక౩రవిః౩-౯అహః౩౧-౫౦ శుక్రాంత్రిద్యు [స్పృక్ భు౦-౩౦చ౧౫వ్వాలు
19	౬	౧౩	శ॥తృ౦-౨౫ఆర్ద్రా౪౬-౪౬ధృ౯-౫౪గర౦-౨౫ది౫-౫౦భు౦-౩౯చ౨ [౯-౨౪అహః౩౧-౫౪భు౦-౫౬చ౪
20	౭	౧౪	ఆ॥చ౧-౨౫పునర౪-౩౬శూ౭-౫౧భద్ర౧-౨౫ది౧౭-౩౧భు౦-౪౭చ
21	౮	౧౫	సో॥పు౧-౧౧వ్యాఘ్రాం౫౪-౫౪పుష్య౪౯-౧౦గం౫-౩౦బ౧-౧౧ది౪-౪౭కృత్తిక౪రవిః౩౧-౪౦ మిధునాయనగతోరవిః
22	౯	౧౬	మం॥స౫౪-౫ఆశ్లేష౪౮-౩౨వృ౧-౩౪ధ్రువ౫౫-౧౬గ౨౮-౫౭ది౨౦-౪౯అమృతయోగః భు౧-౪చ౫
23	౧౦	౧౭	బు॥అ౫౩-౨౦మ౪౬-౪౩వ్యా౧-౧౪భద్ర౨౪-౩౭ది౧౭-౩౭భు౧-౧౩చ౬
24	౧౧	౧౮	గు॥నవ౪-౨౫పూఫ౪౩-౪౭హర్ష౪౪-౩౭బా౨౦-౪౭ది౪౫-౪౫రాక్రాం భు౧-౨౧చ౭
25	౧౨	౧౯	శు॥ద౪౨-౩౭ఉఫ౪౦-౧౪వజ్ర౩౭-౨౭తై౧౫-౨౬ది౦-౨౬రా౨౭-౪౬త్యాజ్యప్ర౩-౪౩రోహిణీప్రథమ చరణే స్త్రీ పున్నక్షత్రే అర్ధజలరాశౌ రవిః౦-౫౪అహః౩౧-౫౭భు౧-౯పాపహర దశమిచర
26	౧౩	౨౦	శ॥ఏ౩౬-౬హా౩౬-౦సిద్ధి౯-౪౪వ౯-౨శేషః౩-౨౭రా౨౨-౩౧శక్రాం సర్వే షాంయేకాదశీ మృత్యుయోగః భు౧-౩౭చ౯ [భు౧-౪౬చ౧౦
27	౧౪	౨౧	ఆ॥ద్వా౨౯-౫౫చిత్త౩౧-౨౭వ్య౨౧-౪౫బ౩-౭రా౧౨-౧౪ప్రదోషః దగ్ధయోగః
28	౧౫	౨౨	సో॥త్ర౨౩-౨౪స్వా౨౬-౫౨వ౧౩-౪౬శై౨౩-౨౪రా౨౭-౪౩రో౨రవిః౩౦-౧౭ తిథిద్వయం అహః ౩౨-౦ అనధ్యయన చతుష్టయం కర్తరిత్యాగః భు౧-౫౫
29	౧౬	౨౩	మం॥చ౧౭-౦విశా౨౨-౩౩పరి౪-౪వ౧౭-౦ది ౩౧-౫౧పూర్ణిమతిథిః అన్వాధానం స్త్రీణాంచంద్రదర్శన భు౨-౩చ౧౨
30	౧౭	౨౪	బు॥ ○ పూ౧౧-౬అనూ౧౮-౨౩శి౧-౩౮సిద్ధ౫౨-౪౧బ౧౧-౬ది౩౧-౪౧ యాగ కాలః భు౨-౧౨చ౧౩ [భు ౨-౨౦ చ ౧౪
31	౧౮	౨౫	గు॥కృష్ణ ప్ర౫-౫౩ జ్యే౧౫-౩౭సా౪౪-౫౫కౌ౫-౫౩త్యాజ్యాభావః రోహి౩రవిః౯-౨౩అహః౩౨-౨యాగకాల
1	౧౯	౨౬	శు॥ద్వి౧-౩౬యేవ్యం౫౬-౩౦మూ౧౩-౨౮శు౩౯-౩౧గర౧-౩౬ది౯-౩౭రా౫-౨అవమా భు౨-౯చ౧౫
2	౨౦	౨౭	శ॥చ౫౬-౭పూషా౧౨-౨౫శు౩౪-౫౬బవ౨౭-౧౩రా౦-౨౬కు.వే అమృతయోగః భు౨-౩౭చ౧౬
3	౨౧	౨౮	ఆ॥ప౫౫-౨౨ఉషా౧౨-౪౭బ౩౧-౩౫కా౨౫-౪౫ది౨౨-౫౫అగస్త్యాస్తమయః౪౭-౩౦భు౨-౪౬చ౧౭
4	౨౨	౨౯	సో॥వ౫౫-౫౨శ్ర౧౩-౫౫ఐ౯-౫౫గ౨౧-౩౩ది౨౪-౨౦రోహి౪౪౯-౨౦అహః౩౨-౫అమృతసిద్ధయోగః భు౨-౫౪
5	౨౩	౩౦	మం॥స౫౭-౩౦ధని౧౬-౨౮వై౨౭-౩౧బ౨౬-౩౬రా౩-౨౬అమృతయోగః భు౩-౨చ౧౯
6	౨౪	౩౧	బు॥అ౬౦-౧౦శత౨౦-౭విష్క౨౬-౪౯బా౨౮-౫౭రా౫-౧త్రిద్యుస్స్పృక్ భు౩-౧౧చ౨౦
7	౨౫	౧	గు॥అం-౨౨పూభా౨౪-౪౧ప్రీతి౨౬-౫౧కాం-౨౨రా౧౮-౨౪ మృగశిర ప్రథమచరణేపుం నపుంసకనక్షత్రే అర్ధజల రాశౌరవిః౯-౨౩కేక్రాం అహః౩౨-౬భు౩-౯చ౨౧
8	౨౬	౨	శు॥న౩-౫౭ఉభా౨౯-౧౫ఆయు౨౭-౨౭గ౩-౫౭త్యాజ్యాభావః శవే భు౩-౨౭చ౨౨
9	౨౭	౩	శ॥ద౭-౫౬రేవ౩౫-౪౬సౌ౨౮-౨౬భ౭-౫౬ది౨-౩౦భు౩-౩౬చ౨౩
10	౨౮	౪	ఆ॥ఏ౧౨-౨౨అశ్వ౪౧-౫౧శో౨౯-౩౯బా౧౨-౨౨ది౩౦-౫౪రావే సర్వేషాం యేకాదశి భు ౩-౪౪చ౨౪
11	౨౯	౫	సో॥ద్వా౧౬-౪౯భర౪౭-౪౯అతి౩౦-౫౦తై౧౬-౪౯ది౯-౫మృగ౨ రవిః ౯-౨౦ అహః ౩౨-౯ త్రయోదశి తిథిః ప్రదోషః భు౩-౫౩చ౨౫
12	౩౦	౬	మం॥త్ర౨౧-౫కృ౫౩-౯సు౩౧-౫౦వ౨౧-౫ది౧౦-౪౬శూన్యతిథిః మాసశివరాత్రిః అనధ్యయన చతుష్టయం భు౪-౧చ౨౬
13	౩౧	౭	బు॥చతు౨౪-౫౩రో౫౪-౩౯ధృ౩౨-౨౧శ౨౪-౫౩రా౪౪-౪౦చతుర్దశితిథిః భు౪-౧౦చ౨౭
14	౩౨	౮	గు॥ ● అమా౨౭-౩౧మృ౬౦-౧౦శూ౩౨-౧౪నా౨౭-౩౧ది౧౩-౩౫మృగ౩మిథునే రవిః ౯-౨౩ అహః ౩౨-౧౦ ర్క్రాం అన్వాధానం పిండపితృయజ్ఞః మృత్యుయోగః భు౪-౧౮చ౨౮

		బు-ర	కు
కే	బ౩౦మిథునే రవిః బ౧౦వృష భే శుక్రః		
			రా
		గు	శ

కుజచారః

శు౪ఆ మృ౩కు ౨-౨౦
శు౯గు మృ౪కు౫౮-౪
శు౧౫బు ఆర్ద్రా౧కు ౪-౨౦
బ౬సా ఆర్ద్రా౨కు ౧౧-౧౪
బ౧౦శ ఆర్ద్రా౩కు౧౬-౨౩
బ౩౦గుఆర్ద్రా౪కు౨౪-౩౫

బుధచారః

శు౧బు బుధవక్రారంభః౧౪
శు౩ శ పశ్చాదస్తమితో బు
౧౧-౨౦
శు౭బు రో ౨వక్రి బు ౪౬-
౧౦
శు౧౪మరో౧వక్రీబు౫౩-౧౫

బ౭బు కృ౪వక్రీ బు౧౭-౨౦
బ౯శుప్రాగుత్తో బు౧౪-౨౦
బ౧౨ సా బుధవక్రత్యాగః
౧౨-౨౫
గురుచారః నాస్తి.
శుక్రచారః
శు౩శుఅశ్వ౨శుక్రః ౨౫-౧౨

శు౫సా అశ్వ౩శు౧౪-౨౦
శు౯గు అశ్వ౪శు౫-౧౪
శు౧౧శ భ౧శు౪౬-౨౪
శు౧౪మ భ౨శు ౩౫-౧౧
బ౨శు భ౩శు ౨౫-౧౧
బ౬సా భ౪శు ౪౮-౨౦

బ౭బు కృ౧శు ౫౨-౨౫
బ౧౦శ కృ౨శు ౩౭-౨౦
బ౧౩మ కృ౩శు ౨౫-౧౨
శనిచారో నాస్తి
రాహు కేతు చారః
బ౨శుపూ౩రాహుః పూభా
౧ కేతుః ౪౮-౫౮

అమృతాంజనము బాముల కన్నిటికి రామబాణమువంటిది

అమృతాంజనము దురదను తొలగించును

శ్రీరుధిరోద్గారినామ సం॥ నిజజ్యేష్ఠమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౫ కల్యాది ౫౦౨౪ హూణ 1923

15	౧	౯	శు॥ శుక్ల ప్ర౩౦-౪ మృ౨-౪౦ గం౩౧-౩౮ బ౩౦-౪ దివి౨౪-౩౭ షడశీతి పుణ్యకాలః సంక్రమణపరతః షోడశఘటికాః యాగకాలః శ్రాద్ధ కల్కిజయంత్యౌ భు ౦-౦చ౯౨
16	౨	౧౦	శ॥ ద్వి౩౧-౬ ఆర్ద్రా౫-౫౨ వృ౩౦-౨ బాం-౩౦ రా౪-౩౧ ఉత్తర శృంగోన్నత చంద్రోదయః సోపపదం భు౦-౧౦చ౩౦
17	౩	౧౧	ఆ॥ తృ౩౦-౫౩ పున౭-౫౫ ను౨౭-౨౬ తైం-౫౫ ది౨౭-౯ రంభాగౌరీవ్రతం భు౦-౨౦చ౧ జీకాజ్
18	౪	౧౨	సో॥ చ౯౯-౨౭ పుష్య౮-౪౬ వ్యా౨౩-౫౧ వణం-౫౮ రా౮-౧౬ మృగ౪ రవిః౯౯-౩౭ అహః౩౨-౧౩ భు౦-౩౦చ౨
19	౫	౧౩	మ॥ పం౨౬-౪౭ ఆశ్రే౨-౨౫ హ౯౯-౯ బా౬౬-౪౭ రా౫-౬౫ భు౦-౪౦చ౩
20	౬	౧౪	బు॥ ష౨౨-౫౮ మ౬-౫౩ వజ్ర౧౩-౫౦ తై౨౨-౫౮ ది౨౫-౫౫ తిథిద్వయం అరణ్యగౌరీవ్రతం భు౦-౫౦చ౪
జూను॥ 21	తిథి॥ ౭	౧౫	గు॥ స౧౮-౧౦ పూఫ౪-౦ సి౭-౩౧ వ౧౮-౧౦ ది౨౧-౬ అష్టమీతిథిః అనధ్యయనద్వయం భు౧-౦చ౫
22	౮	ఆని॥ ౧౬	శు॥ అ౧౨-౩౫ ఉఫం-౫౪ హా౫౬-౦ వ్యం౦-౯ వరీ౫౨-౯ బ౧౨-౩౫ ది౨౦-౩౦ ఆర్ద్రా ప్రథమచరణే స్త్రీ స్త్రీనక్షత్రే నిర్జలరాశౌ రవిః౦-౨౦ అహః౩౨-౧౬ కటకాయనగతో రవిః౨౮-౧౨ శక్రాందగ్ధయోగః భు౧-౧౦చ౬
23	౯	౧౭	శ॥ న౬-౨౪ చి౫౨-౧౮ పరి౪౫-౩ కౌ౬-౨౪ ది౧౫-౨౨ భు౧-౨౦చ౭
24	౧౦	౧౮	ఆ॥ దం-౨౫ ఏవ్యం౫౩-౧౦ స్వా౪౭-౩౯ శి౩౭-౦ గ౦-౨౫ ది౫-౩ స్మార్తానాం ఏకాదశి నిర్జలైకాదశి అవమా భు౧-౩౦చ౮
25	౧౧	౧౯	సో॥ ద్వా౪౬-౪౪ విశా౪౨-౫౪ సి౯-౭ బవ౯-౫౨ ది౦-౨౩ రా౨౦-౨ అర్ద్రా౨ రవిః౩౦-౫౨ అహః౩౨-౧౫ వైష్ణవానాం ఏకాదశి కూర్మజయంతిః భు౧-౪౦ రామలక్ష్మణద్వాదశి చ౯
26	౧౨	౨౦	మం॥ త్ర౪౦-౪౭ అనూ౩౯-౧౫ సా౨౧-౩౦ కౌ౧౩-౪౧ రా౨౦-౭ ప్రదోషః భు౧-౫౦చ౧౦
27	౧౩	౨౧	బు॥ చతు౩౫-౩౧ జ్యే౩౫-౫౫ శు౧౪-౨౭ గ౮-౪ త్యాజ్యాభావః అనధ్యయనత్రయం స్త్రీణాంచంద్రదర్శనం భు౨-౦చ౧౧
28	౧౪	౨౨	గు॥ ○ పూ౩౧-౭ మూ౩౩-౩౦ శు౭-౫౬ భ౩-౧౪ ది౯-౪౦ శా౨౪-౪౩ శువే అన్వాధానం భౌచ్యకమన్వాదిః వటసావిత్రీవ్రతం వృషభపూజా భు౨-౧౦చ౧౨ [అహః౩౨-౧౨రవే యాగకాలః భు౨-౨౦చ౧౩
29	౧౫	౨౩	శు॥ కృష్ణ ప్ర౨౭-౫౦ పూషా౩౨-౧౦ బ్ర౨౨-౨౨ ఐం౫౪-౫౦ కౌ౨౭-౫౦ శేషః౦-౫౧ రా౨౦-౦ ఆర్ద్రి ౩ రవిః ౧-౩౦
30	౧౬	౨౪	శ॥ ద్వి౨౫-౫౮ ఉషా౩౨-౧౬ వై౫౪-౯ గ౨౫-౫౮ రా౧౦-౧౩ భు౨-౩౦చ౧౪
1	౧౭	౨౫	ఆ॥ తృ౨౪-౫౧ శ్ర౩౩-౭ విష్కు౫౧-౬ భద్ర౨౪-౫౧ రా౧౧-౧౬ భు౨-౪౦చ౧౫
2	౧౮	౨౬	సో॥ చ౨౫-౨౨ ధ౩౫-౧౪ ప్రీ౯-౩౩ బా౨౫-౨౨ రా౨౨-౭ ఆర్ద్రా౪ రవిః౩౧-౫౦ అహః౩౨-౧౦ భు౨-౫౦ చ౧౬ [౫౬-౧౫ దగ్ధమృత్యుయోగౌ భు౩-౦
3	౧౯	౨౭	మ॥ ప౨౬-౪౨ శత౩౮-౪౭ ఆ౪౮-౩౩ తై౨౬-౪౨ రా౨౩-౪౬ షడశీతీముఖో రవిః
4	౨౦	౨౮	బు॥ ష౨౯-౨౫ పూ౪౨-౫౯ సౌ౪౮-౩౯ వ౨౯-౨౫ త్యాజ్యాభావః కేక్రాం భు౩-౧౦
5	౨౧	౨౯	గు॥ స౩౨-౫౫ ఉభా౪౮-౯ శో౪౯-౧ భ౧-౫౦ ది౯-౫౪ వే భు౩-౨౦చ౯
జూలై॥ 6	౨౨	౩౦	శు॥ అ౩౬-౪౮ రే౫౪-౧ అతి౫౦-౦ బా౪-౪౭ ది౨౧-౧౦ పునర్వసూ ౧ ప్రథమచరణే స్త్రీ పుంనక్షత్రే నిర్జలరాశౌ రవిః౨-౩౫ అహః౩౨-౭ దగ్ధయోగః భు౩-౩౦
7	౨౩	౩౧	శ॥ న౪౧-౨ అశ్వ౫౯-౫౩ సు౫౧-౧౧ తై౮-౪౫ రా౧౬-౪౭ కావేదగ్ధయోగః భు౩-౪౦చ౨౧
8	౨౪	౧	ఆ॥ ద౪౫-౩౨ భ౬౦-౧౦ ధృ౫౨-౨౬ వ౧౩-౧౨ ది౨౬-౧౭ భు౩-౫౦చ౨౨ [భు౪-౦చ౨౩
9	౨౫	౨	సో॥ ఏ౪౯-౫౦ భ౫-౪౭ శూ౫౩-౩౦ బ౧౮-౪ శ౬-౩౮ పున౨ రవిః౩౩-౮ సర్వేషామేకాదశీ దగ్ధయోగః అహః౩౨-౫
10	౨౬	౧౩౩౩ ఫసలీ ఆడి॥ ౩	మ॥ ద్వా౫౩-౪ కృ౧౧-౪౫ గ౫౪-౧౨ కౌ౨౧-౪౧ కావి౨౩-౩ భు౪-౧౦చ౨౪
11	౨౭	౪	బు॥ త్ర౫౬-౫౨ రో౧౬-౫౫ వృ౫౪-౨౦ గ౨౫-౧౨ ది౩౧-౫౪ ప్రదోషః భు౪-౨౦చ౨౫
12	౨౮	౫	గు॥ చతు౫౯-౫ మృ౨౧-౯ ధృ౫౩-౪౫ భ౨౭-౫౩ రా౧౧-౨౯ అనధ్యయనత్రయం మాసశివరాత్రిః భు౪-౩౦ చ౨౬
13	౨౯	౬	శు॥ ● అ౬౦-౧౦ ఆర్ద్రా౨౪-౪౬ వ్యా౫౨-౯ చతు౯-౩౬ రా౨౩-౪౭ పున ౩ రవిః ౩-౪౧ అన్వాధానం త్ర్యహస్పృక్ అహః౩౨-౩ భు౪-౪౦చ౨౭
14	౩౦	౭	శ॥ అం-౮ పున౨౬-౫౬ హా౫౦-౫ నా౦-౮ రా౧౫-౯ కర్క్రాం యాగకాలః పిండపితృయజ్ఞః భు౪-౫౦చ౨౮

		బు శు	ర కు
కే	బ౬ కటకే కుజః మిథునే బుధః మిథునే శుక్రః		
			రా
		గు	శ

కుజచారః
శు౫మం పున౧కు ౩౦-౨౫
శు౧౦ఆ పున౨కు ౩౭-౧౪
బ౧శు పున౩కు ౪౫-౧౪
బ౬బు పున౪కు ౫౪-౨౦
బ౧౨మ పుష్య౧కు ౭-౨౦
బుధచారః
శు౨శ రో౧బుజ్వ బు౪-౧౫

శు౬బు రో౨బు ౨౫-౧౦
శు౧౦ఆ రో౩బు ౩౪-౧౮
శు౧౪బు రో౪బు ౧౬-౨౦
బ౨శ మృ౧బు ౧౬-౧౨
బ౪సో మృ౨బు ౧౮-౨౦
బ౬బు మృ౩బు ౧౫-౨౫
బ౮శు మృ౪బు ౧౫-౩౪
బ౧౦ఆ ఆర్ద్రా౧బు ౧౪-౨౦

బ౧౧సో ఆర్ద్రా౨బు ౫౯-౨౦
బ౧౨మం ప్రాగస్తమితో బు ౧౫-౨౫
బ౧౩బు ఆర్ద్రా౩బు ౩౭-౨౦
బ౩౦శు ఆర్ద్రా౪బు ౧౮-౨౩
గురుచారః
శు౪సో స్వాతీ ౩వక్రీ గు౩౪ ౧౨

బ౧౦ఆ గువక్రత్యాగః ౫-౨౦
శుక్రచారః
శు౧శు కృ౪కు ౧౦-౨౩
శు౩ఆ రో౧కు ౫౩-౪౧
శు౬బు రో౨కు ౩౯-౧౨
శు౯శ రో౩కు ౨౩-౪౬
శు౧౩బు రో౪కు ౮-౧౭
శు౧౫గు మృ౧కు ౫౩-౨౭

బ౩ఆ మృ౨కు ౩౭-౨౮
బ౬బు మృ౩కు ౨౧-౧౮
బ౯శ మృ౪కు ౫-౫౪
బ౧౧సో ఆ౧కు ౪౯-౨౩
బ౧౪గు ఆ౨కు ౩౩-౧౮
శనిచారః
శు౫మ శవక్రత్యాగః ౧౧-౨
రాహుకేతు చారానాస్తి

అమృతాంజనము జలుబును తొలగించును

అమృతాంజనము అన్ని షాపులలోను దొరకును

జూలై తేది	ఆడి తేది	జిల్‌హేజ్ తేది ౧౩౪౧	
15	౩౧	౮	ఆ॥శు ప్రం-౪ఏప్యం౫౮-౫౪పుష్య౨౮-౧౫వర౪౬-౩౦బం-౪బా౨౯-౨౬త్యాజ్యాభావః అవమః కుక్రాం పుత్తర శృంగోన్నత చంద్రోదయః భు౫-౧చ౨౯
16	౧	౯	సో॥తృ౫౬-౮ఆశ్రే౨౮-౮సి౪౨-౬తై౨౭-౨౯ది౦-౧౧రా౨౫-౨౩త్యాప్ర౩-౫౫పున ౪ కటకేరవిః ౩౪-౧౦ అహః ౩౨-౧సంక్రమణాత్పూర్వం వింశతి ఘటికాత్మకో దక్షిణాయన పుణ్యకాలః భు౫-౧౧చ౧జ్ హేజ్ నెల
17	౨	౧౦	మ॥చ౫౨-౨౦మ౨౬-౪౯వ్య౩౬-౪౨వ౨౪-౯శేషః౧-౨౩రా౧౪-౧భు౦-౫చ౨
18	౩	౧౧	బు॥పం౪౭-౩౧పూఫ౨౪-౨౮వ౩౦-౩౧బ౧౯-౫౦ర౯-౨౯రాత్రాం స్కందపంచమీ భు౦-౧౬చ౩
19	౪	౧౨	గు॥ష౪౧-౫౪ఉఫ౨౧-౧౨పరి౨౩-౩౪కా౧౪-౩౮ది౮-౫౦కుమారషష్టీదగ్ధయోగః భు౦-౨౬చ౪
20	౫	౧౩	శు॥స౩౫-౪౧హా౧౭-౧౩శి౧౬-౧౮గ౮-౩౩రా౩-౪౭ పుష్యమీ౧ప్రథమచరణే స్త్రీపున్నక్షత్రే పూర్ణ జలరాశౌ రవిః౪-౪౪శక్రాం సామగానాం నవీనోపాకర్మ అహః౩౧-౫౮భు౦-౩౭చ౫
21	౬	౧౪	శ॥అ౨౯-౮చి౧౨-౪౯సి౮-౧౭భ౨-౧౦ది౨౪-౫౫అష్టమీతిథిః కేవే భు౦-౪౭చ౬
22	౭	౧౫	ఆ॥న౨౨-౩౧స్వా౮-౧౪సా౦-౧౬శు౫౧-౪౮బా౨౨-౩౧దివి౨౧-౨తిథిద్వయం భు౦-౫౮చ౭
23	౮	౧౬	సో॥ద౧౬-౬విశా౩-౪౫అనూ౫౫-౪౩శు౪౪-౪౧గ౧౬-౬ది౧౩-౨పుష్య౨రవిః౩౪-౪౦అహః౩౧-౫౬ ఏకాదశీతిథిః చాక్షుషమన్వాదిః శాకవ్రతారంభః అమృతయోగః భు౧-౮చ౮ [శయనైకాదశిగోపద్మవ్రతం భు౧-౧౮చ౯
24	౯	౧౭	మ॥ఏ౧౦-౬జ్యే౫౫-౫౫బ్ర౩౭-౧౮భ౧౦-౬ది ౧౨-౩౧ సింహాయనగతోరవిః ౨-౩౨ రవే కువే సర్వేషామేకాదశి
25	౧౦	౧౮	బు॥ద్వా౪-౪౬మూ౫౨-౫౩ఐ౩౦౪౬బా౪-౪౬రా౧౭-౮ప్రదోషః వాసుదేవద్వాదశీ భు౧-౨౯చ౧౦
26	౧౧	౧౯	గు॥త్రం-౧౮ఏప్యం౫౬-౮పూషా౫౧-౪౧వై౨౫-౦తై౦-౧౮గ౨౮-౪ది౧౬-౨౧ అనధ్యాయత్రయం అవమభు౧-౩౯
27	౧౨	౨౦	శు॥ ○ పూ౫౪-౨౭ఉషా౫౧-౧౫వి౨౦-౬భ౨౫-౨౨ది౧౧-౩౭పుష్య౩రవిః౪-౪౦అహః౩౧-౫౧అన్వాధానంమహా ఆషాఢీ వ్యాసపూజ కోకిలావ్రతం శివశయనం ఆపస్తంబనవీనోపాకర్మస్త్రీణాం చంద్రదర్శనంభు౧-౫౦చ౧౨
28	౧౩	౨౧	శ॥కృ ప్ర౫౩-౩౦శ్ర౫౨-౨ప్రీ౧౬-౧౨బా౨౩-౫౨కి౧-౨౩యాగకాలఃఆశ్వలాయననవీనవుపాకర్మభు౨-౦చ౧౩
29	౧౪	౨౨	ఆ॥ద్వి౫౩-౪౫ధ౫౪-౪ఆయు౧౩-౯తై౨౩-౩౩ది౨-౨౨చాతుర్మాస్యద్వితీయా భు౨-౧౧చ౧౪
30	౧౫	౨౩	సో॥తృ౫౫-౧౫శత౫౭-౧౦సౌ౧౧-౨౧వ౨౪-౨౫ది౧౨-౫౮పుష్య౪రవిః౩౪-౫౪అహః౩౧-౪౬భు౨-౨౧చ౧౫
31	౧౬	౨౪	మ॥చ౫౭-౪౫పూభా౬౦-౧౦శో౧౦-౧౮బ౨౬-౨౫ది౧౪-౮కేక్రాం భు౨-౩౨చ౧౬
1	౧౭	౨౫	బు॥ష౬౦-౧౦పూభా౧-౨౨అతి౧౦-౧౨కౌ౨౯-౩౧దివి౨౭-౨౮త్రిద్యుస్పృక్ భు౨-౪౨చ౧౭
2	౧౮	౨౬	గు॥ప౧-౨౮ఉభా౬-౩౩సు౧౦-౨౫తై౧-౨౮రా౭-౪౧శవే భు౨-౫౩చ౧౮
3	౧౯	౨౭	శు॥ష౫-౧౭రే౧౨-౮ధృ౧౧-౧౫వ౫-౧౭ త్యాజ్యాభావః ఆశ్రేషా ౧ ప్రథమచరణేస్త్రీ స్త్రీనక్షత్రే అర్ధజలరాశౌ రవిః౪-౨౬అమృతసిద్ధయోగః అహః౩౧-౩౯భు౩-౪చ౧౯
4	౨౦	౨౮	శ॥స౯-౩౯అశ్వ౧౮-౩౫శూ౧౨-౨౧బ౯-౩౯ది౭-౪రా౧౨-౪౮ రావెఅనధ్యయన ద్వయం రుద్రసావర్ణికమన్వాదిఃభు౩-౧౪చ౨౦
5	౨౧	౨౯	ఆ॥అ౧౪-౯భ౨౩-౫౩గం౦-౧౩-౪౩కౌ౧౪-౯రావి౨౫-౮త్యా౪-౨౩ నవమీతిథిః అమృతయోగః భు౩-౨౫చ౨౧
6	౨౨	౩౦	సో॥న౧౮-౩౭కృ౨౯-౪౧వృ౧౪-౨౮గ౧౮-౩౭శే౧-౧౦ఆశ్రేషా౨రవిః ౩౩-౫౩ అహః ౩౧-౩౪ దశమీతిథిః భు౩-౩౭చ౨౨
7	౨౩	౩౧	మ॥ద౨౨-౯రో౩౫-౧౦ధృ౧౫-౧౮భ౨౨-౯ది౧౩-౧౧రావి౧౮-౩౯శూన్యతి భు౩-౪౬[ప్రాగస్తమిత శు౧౫-౨౦శుక్రమౌఢ్యారంభఃసర్వేషామేకాదశీభు౩-౫౬
8	౨౪	౧	బు॥ఏ౨౫-౩౧మృ౩౯-౪౯వ్యా౧౫-౩౧బా౨౫-౩౧త్యాజ్యాభావః ఏకాదశీతిథిః
9	౨౫	౨	గు॥ద్వా౨౭-౪౬ ఆర్ద్రా౪౩-౩౧హా౧౫-౧తై౨౭-౪-౬దివి౨-౭ప్రదోషః భు౪-౭చ౨౫ [భు౪-౧౮చ౨౬
10	౨౬	౩	శు॥త్ర౨౮-౫౭పున౪౬-౫వ౧౩-౪౩వ౨౮-౫౭ది౧౪-౪౮ఆశ్రే౩రవిః౩-౩౫అహః౩౧-౨౯మాసశివరాత్రిఃఅమృతయోగ
11	౨౭	౪	శ॥చ౨౮-౦పుష్య౪౭-౩౧సి౧౧-౨౪శ౨౮-౦ది౬-౩౩అనధ్యయనత్రయం భు౪-౨౯చ౨౭ [పద్మకయోగః భు౪-౪౦
12	౨౮	౫	ఆ॥ ● అమా౨౭-౪౨ఆశ్రే౪౭-౪౪వ్యా౮-౧౬నా౨౭-౪౨ది౯-౩౭శక్రాం కుక్రాం అన్వాధానం పిండపితృయజ్ఞః

			ర బు-శు
కే	శు౩కటకే రవిః శు౬కటకే బుధః బ౬సింహే బు బ౧కటకే శుక్రః		కు
			రా
		గు	శ

కుజచారః	బుధచారః శు౧ఆపున౧బు౨	శు౧౫శు ఆశ్రే౧బు౪౬-౨౩	బ౧౨గు మ౪బు ౨౧-౩౫	బ౧శ పున౫శు ౫౪-౨
శు౧మం పుష్య౨కు౧౮-౨౫	శు౩ సో పున౨బు ౩౭-౨౫	బ౨ఆ ఆశ్రే౨బు౨౩-౩౪	బ౧౪శ పూఫ౧బు౧౯-౩౦	బ౪మ పుష్య౧శు౩౬-౧౫
శు౭శు పుష్య౩కు ౩౧-౨౪	శు౫బు పున ౩ బు ౧౦-౨౩	బ౪మ ఆశ్రే ౩బు౮-౧౨	శు౧౩ గు. స్వా౪బు గు౧౫	బ౬శు పుష్య౨శు౧౯-౨౩
శు౧౨బుపుష్య౪కు౪౨-౨౩	శు౬గు పున ౪ బు౪౪-౨౫	బ౫బు ఆశ్రే౪బు౫౫-౨౩	శుక్రచారః శు౧ ఆ౩ శు౧౬	బ౯సో పుష్య౩శు౧-౪౧
బ౩సో ఆశ్రే ౧ కు౫౪-౨౩	శు౮శ పుష్య ౧బు౧౭-౨౩	బ౬శు మ౧బు౪౩-౨౨	శు౫బు ఆర్ద్రా౪శు౨-౩	బ౧౧శు పుష్య౪శు౪౩-౨౦
బ౮ఆ ఆశ్రే౨కు౮-౩౪	శు౯ఆ పుష్య ౨బు౫౪-౨౩	బ౭శ పశ్చాదుదితో బు ౨౫	శు౭శు పున ౧శు౪౫-౧౨	ప్రాగస్తమితో శు౧౫-౨౩
బ౧౩శు ఆశ్రే ౩కు౨౨-౩౪	శు౧౧మపుష్య౩బు౩౦-౨౪	బ౮ఆ మ౨బు౨౯-౧౨	శు౧౦సో పున ౨శు౨౭-౧౩	బ౧౪ఆశ్రే౧శు౨౪-౧౨
	శు౧౩గు పుష్య౪బు ౭-౨౩	బ౧౦ మం మ౩బు౨౫-౨౩	శు౧౩గు పున౩శు ౧౪-౧	శనిచారో నాస్తి

రాహు కేతు చారా॥ బ౬శు పూఫ౨ రాహుః శత౪ కేతుః ౧౮-౨౦

అమృతాంజనము - అన్ని నొప్పులకు పరమామృతము - చక్కనిసీసా ౧-కి అణాలు

శ్రీరుధిరోద్గారినామ సం॥ శ్రావణమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౫ కల్యాది ౫౦౨౪ హూణ 1923

13	౨౯	౬	సో॥ శు ప్ర ౨౫-౧౩పు౪౬-౪౦వ౪-౧౫ప౫౫-౫బ౨౫-౧౩ది౧౭-౧౨ ఆశ్రే ౪ రవిః౩౨-౧౦అహః౩౧-౨౪ ప్రతిపత్తిథిఃయాగకాలః వృత్తరశృంగోన్నతచంద్రోదయః భు ౪-౫౧చ౨౯
14	౩౦	౭	మం॥ ద్వి ౨౧-౩౪పూఫ౪౪-౩౦ః౫౩-౧కా౨౧-౪౪దివి౫. ౫౬ తిధిద్వయంధామవ్రతారంభః భు ౫-౧చ౧మొహరం
15	౩౧	౮	బు॥ తృ ౧౬-౫౫ఉఫ౪౧-౨౨సి౪౬-౬గ౧౭-౫దివి౧-౩౦ చతుర్థీతిధిః దగ్ధయోగః భు ౫-౧౨చ౨
16	౩౨	౯	గు॥ చ ౧౧-౨౭హ౩౭-౩౦సా౩౮-౪౮భ౧౧-౨౭దివి౧-౦రా౨౪-౪౩ నాగచతుర్థీ భు ౫-౨౨చ౩
17	౧	౧౦	శు॥ ప ౫ ౨౦ఏవ్యం౫౩-౩౪చి౩౩-౭శు౩౦-౩౯బా౫-౨౦కా౨౬-౪౭రా౧౪-౩౬మఖా౧ ప్రధమచరణే శ్రీ శ్రీ నక్షత్రే అర్ధజలగాశౌరవిః ౦-౪౭ అహః ౩౧.౧౭హరిపద పుణ్యకాలః పరేషోడశఘటికాః కృతయుగాతః గరుడపంచమి అవమానాగ పంచమి సూర్యషష్టి భు ౫-౩౦చ౪
18	౨	౧౧	శ॥ ష ౫౨-౧౨స్వా౨౮-౩౧శు౨౨-౪౬గ౨౫-౨౮రా-౫౮ భు ౦-౧౦ చ ౫
19	౩	౧౨	ఆ॥ అ ౪౫-౪౪వి౨౩-౫౮బ్ర౧౪-౪౪భ౧౮-౫౩రా౧-౫౯ అమృతయోగః దూర్వాష్టమి భు ౦-౨౧ చ ౬
20 ఆగస్టు నెల	౪	౧౩	సో॥ న౩౯ ౪౪అనూ౧౯-౪౬ఐం౭-౪వై౫౨-౫౪బా౧౨-౩౯రా౧-౩౪మఖా౨౪౨౯-౨౦అహః ౩౧-౧౨భు౦-౩౨
21	౫	౧౪ మొహర్ నెల ఫసలి ౧౩౩౨	మం॥ ద ౩౪ ౧౫జ్యే౧౬-౫వి౫౨-౪౭తై౬-౫౪ త్యాజ్యాభావః దధివ్రతారంభః భు ౦-౪౩ చ ౮
22	౬	౧౫	బు॥ ఏ ౨౯-౩౭మూల౧౨-౫౬ప్రీతి౪౬-౧౮వ౧-౫౧ది౯-౮రా౫-౮సర్వేషామేకాదశి భు ౦-౫౩ చ ౯
23	౭	౧౬	గు॥ ద్వా ౨౬-౩౨పూషా౧౧-౨౫ఆ౪౧-౩౩బా౨౬-౩౨ది౩౧-౧ మఖా౩రవిః౫౭-౧౪ అహః ౩౧-౮ అగస్త్యోదయః౫౬-౧౫ దామోదరద్వాదశి పవిత్రార్చనం ప్రదోషః భు ౧-౪ చ ౧౦
24	౮	౧౭	శు॥ త్ర ౨౪-౨౦ఉషా౧౦-౪౨సౌ౩౭-౨౭తై౨౪-౨౦దివి౨౦-౪౭ కన్యాయనగతోరవిః ౨౪-౨౪ అహః ౩౧-౬ త్రయోదశితిధిః వరలక్ష్మీవ్రతం అనధ్యయన చతుష్టయం అమృతయోగః భు ౧-౧౫చ౧౧
25	౯	౧౮	శ॥ చ౨౩-౨౦శ్ర౧౧-౧౨శో౩౪-౩౮వ౨౩-౨౦ ది ౨౧-౨౯ రవేకువే శ్రీణాం చంద్రదర్శనం వరాహజయంతిః ఆశ్వలాయనోపాకర్మ భు౧-౨౬చ౧౨ [సంభు౧-౩౬చ౧౩
26	౧౦ ఆవణి నెల	౧౯	ఆ॥ ○ పూ ౨౩-౩౪ధని౧౨-౫౪అతి౩౨-౭భ౨౩-౩౪రా౦-౪౨ హయగ్రీవవుత్పత్తిః ఆపస్తంబవు పాకర్మ అస్వా
27	౧౧	౨౦	సో॥ కృ ప్ర ౨౫-౧౪శత౧౫-౪౮సు౩౦-౫౪కా౨౫-౧౪రా౧-౫౨ మఖార్కరవిః౨౫.౧౦అహః౩౧-౦శ్రాం యాగకాలః అశూన్యశయనవ్రతం భు ౧-౪౭ చ ౧౪
28	౧౨	౨౧	మం॥ ద్వి ౨౭-౨౯పూభా౧౯-౪౪ధృ౩౦-౨౫గ౨౭-౨౯రా౧౪-౪౧చాతుర్మాస్యద్వితీయా భు ౧-౫౮ చ౧౫
29	౧౩	౨౨	బు॥ తృ ౨౯-౫౦ఉభా౨౪-౩౬శూ౩౦-౩౮భ౨౯-౫౦రా౨౬-౧౬దగ్ధయోగః భు ౨-౮ చ ౧౬
30	౧౪	౨౩	గు॥ చ ౩౪-౫౦రే౯-౪౯గం ౩౧-౯ బ ౨-౫౬ కేసః ౧-౩౩ పూర్వఫల్గుని ప్రధమచరణే శ్రీఫం నక్షత్రే నిర్జలరాశౌరవిః౫౨-౨౫ అహః౩౦-౫౪ భు౨-౧౮చ ౧౭
31	౧౫	౨౪	శు॥ప౩౯-౧౭అశ్వ౩౫-౫వృ౩౨-౨౦కా౭-౯దివి౪-౯రవేరావేభు౨-౯చ౧౮
1	౧౬	౨౫	శ॥ ష ౪౩-౫౪భర౧-౫౫ధృ౩౩-౩౦గ౧౧-౩౧ది౨-౬ కువే భు౨-౪౦చ౧౯
2	౧౭	౨౬	ఆ॥ స ౪౮-౧౪కృ౪౭-౪౭వ్యా౩౪-౪౨భ ౧౫-౫౯ ది ౧౪-౫౧ భానుసప్తమీ భు౨-౫౧[అహః౩౦-౪౬ సర్వేషాం శ్రీకృష్ణజయంతిః కర్క తిరుత్సుతంభు౩-౧
3	౧౮	౨౭	సో॥ అ ౫౦-౧౯రో౫౩-౧౯హ౫౦-౧౨రా౦-౪౪పూ౨రవిః౯-౨౦
4	౧౯	౨౮	మం॥ న ౫౫-౩౮మృ౫౮-౮వ౩౫-౩౪తై౩-౫౩దివి౯-౨౬ భు ౩-౧౧ చ ౨౨
5	౨౦	౨౯	బు॥ ద ౫౮-౫౪ఆ౬౦-౧౦సి౩౫-౧౧వ౨౮-౮దివి౦-౨౫ భు ౩-౨౩ చ ౨౩
6 సెప్టెంబరు నెల	౨౧	౩౦	గు॥ ఏ ౫౯-౨౫ఆ౧-౪౨వ్య౩౪-౦బ౨౮-౪౦రా౦-౧౬పూఫ౩రవిః౪౬-౧౦అహః ౩౦-౪౦ స్మార్తఏకాదశి అమృతయోగః భు ౩-౩౪ చ ౨౪
7	౨౨	౧	శు॥ ద్వా ౫౯-౩౭పునర్వ-౪౪వరి౩౧-౫౪కా౨౯-౨౭దివి౫-౧౪ వైష్ణవానామేకాదశిభు౩-౪౪చ౨౫
8	౨౩	౨	శ॥ త్ర ౫౮-౫౫పుష్య౬౦-౦పరి౨౮-౫౪గ౨౮-౫౫రా౦-౦శనిప్రదోషఃభు౩-౫౫చ౨౬
9	౨౪	౩	ఆ॥ చ ౫౬-౦ఆశ్రే౬-౪౬శి౨౪-౪౬భ౨౬-౦రా౫౫-౨౪ అనధ్యయనత్రయంమాసశివరాత్రిః భు౪-౬చ౨౭
10	౨౫	౪	సో॥ ● అ ౫౨-౨౪ మఖ౨ సిం౯-౫౫వ౨౪-౭ది౨౫-౨౩పూఫరవిః౧౨-౨౦అహః౩౦-౩౨ అన్వాధానపిండపితృయజ్ఞః అగ్నిసావర్ణికమన్వాదిః అమాసోమవార వ్రతం భు ౪-౧౬ చ ౨౮

కే	శుగసిం రవిః శుగసిం-కుజః శు ౧౧క-బుధః సింహ్యా శుక్రః		శు-౧ శు
			బు రా
		గు	శ

కుజచారః
శుశబు ఆశ్రేశకు ౩౬-౨౩
కుసోమగకు ౫౦-౨౫
శు౧౫ఆ మఘకు ౬-౧౫
బ౫కు మ౩కు ౨౧-౧౪
బ౧౦బు౪కు ౩౬-౧౨
బ౨౦సోపూఫ౧కుర౮-౨౦

బుధచారః
శు౫సో పూఫ౨బు ౨౧-౧౫
శు౩బు పూఫ౩బు౩౫-౧౨
శు౫శు పూఫ౪బు ౪౫-౨౦
శు౮ఆ ఉఫ౧బు౯-౨౦
శు౧౧బుఉఫ౬బు౯-౧౧
శు౧౩శుఉఫ౩బు౫౫-౧౨

బగసో ఉఫ౪బు౩౭-౧౩
బ౭ఆహ౧బు౪౧-౧౩
బ౧౧గు హ౩బు౪౩-౨౫

గురుచారః
బ౧౩శనికాగురుః౪౦-౩౫

శుక్రచారః

శు౨మ ఆశ్రేశు౭-౧౮
శు౪గు ఆశ్రే౩శు౫౧-౧౧
శు౭ఆ ఆశ్రే౪శు౨౨-౫౫
శు౧౧బు మఘశు౪౪-౧౧
శు౧౩శు మఘశు౫౫-౧౧
బగసో మ౩శు ౩౭-౧౫
బగగు మ౪శు ౧౮-౧౧

బ౭శ పూఫ౧కుగో ౨౨
బామంపూఫ౨శు౪౧-౨౨
బ౧౨శుపూ౩శు౨౭-౧౫
బ౩౦సోపూఫ౪శు౪-౧౫

శనిచారః
శు౩బుచిత్త౫౪ ౧౪-౧౩
రాహుకేతు చారానాస్తి

అమృతాంజనము వాయుప్రకోపములకు వజ్రాయుధము

శ్రీరుధిరోద్గారినామ సం॥ భాద్రపదమాస తిథివారాదయః శాలివాహనశకం౧౮౪౫ కల్యాది౫౦౨౪ హూణ 1923

సెప్టెంబరు నెల	కన్యా నెల	సఫర్ ౧౩౪౨ నెల	
11	౨౬	౫	మ॥శుక్ల ప్ర౪౭-౪౫పూఫ౪-౮సా౧౩-౫౦కిం౨౦-౦ది౨౧-౧౬దర్క్రాం కన్యాక్రాంయాగకాలః శైవ మౌనవ్రతంభు౪-౨౭
12	౨౭	౬	బు॥ద్వి౪౨-౧౭ఉఫ౧-౧౬హ౫౬-౨౮శు౭-౯బా౧౫-౪౨వి౨౧-౧వుత్తర శృంగోన్నతచంద్రోదయః అమృత యోగః
13	౨౮	౭	గు॥తృ౩౬-౨౧చి౫౩-౯శుం-౮బ్ర౫౨-౧౫తై౯-౯ది౨౧౬-౧౬ఉత్తర ఫల్గుని ప్రథమ చరణే స్త్రీ స్త్రీనక్షత్రే పాద జలరాశౌ రవిః౩౭-౫౨అహః౩౦-౨౬తామసమన్వాదిః బలరామజయంతిః షోడశోమావ్రతం హరితాళికస్వర్ణ
14	౨౯	౮	శు॥చ౨౯-౪౫స్వా౪౮-౪౪ఐం౪౩-౫౬వ౩-౨దివి౬-౫వినాయకచతుర్థి కేవేభు౫-౦ [గౌరీవ్రతం భు౪-౪౯సఫర్ నెల
15	౩౦	౯	శ॥ప౨౩-౧౦వి౪౪-౫వై౩౫-౪౮బా౨౩-౧౦ది౧-౨౯రా౨౨-౫౯తిథిద్వయం రుషిపంచమీ భు౫-౧౧చ౩
16	౩౧	౧౦	ఆ॥ష౧౬-౪౬ అనూ౩౯-౪ వి౨౭-౫౪తై౧౬-౪౬రా౨౨-౨సప్తమీతిథిః సూర్యషష్టి భు౫-౨౨చ౪
17	౧	౧౧	సో॥స౧౦-౫౯జ్యే౩౫-౫౦ప్రీ౨౦-౨౧వ౧౦-౫౯త్యాజ్యాభావః ఉఫ౨కన్యాయాంరవిః౩-౨౦అహః౩౦-౧౯ ప్రవే శాతుపరతః షోడశ ఘటికాత్మకో షడశీతి పుణ్యకాలః అముక్తాభరణ సప్తమీ జ్యేష్ఠాష్టమి భు౫-౩౦చ౫
18	౨	౧౨	మ॥అ౫-౩౦మూ౩౨-౪౯ఆయు౧౩-౪౪బ౫-౩౦ది౨౯-౧౪రా౨౫-౪౭నందనవమీ భు౦-౯చ౬
19	౩	౧౩	బు॥ద౧-౧౩ఏ౫౬-౯పూషా౩౦-౪౮సౌ౭-౯కా౧-౧౩తై౨౮-౯రా౨౦-౮ అవమా క్షీరవ్రతారంభః గజలక్ష్మీ వ్రతం భు౦-౯చ౭ [౨౮-౧౪అహః౩౦-౧౨స్మార్తఏకాదశి అమృతయోగః పరివర్తనఏకాదశి భు౦-౩౦చ౮
20	౪	౧౪	గు॥ఏ౫౫-౯ఉషా౨౯-౪౮శో౧-౫౪అ౫౫-౧౮వ౨౬-౨౧ర౯-౨ఉఫ ౩ రవిః
21	౫	౧౫	శు॥ద్వా౫౪-౧౩శ౩౦-౧సు౫౩-౩౮బ౨౪-౩౬రా౯-౫౫ వైష్ణవానామేకాదశీ శ్రవణద్వాదశి అమలకద్వాదశీ వామనజయంతిః భు౦-౪౦చ౯
22	౬	౧౬	శ॥త్ర౫౪-౩౧ధని౩౧-౨౭ధృ౫౧-౧౨కా౨౪-౧౨రా౨౦-౬శనిప్రదోషః భు౦-౫౧
23	౭	౧౭	ఆ॥చ౫౬-౩౬శత౩౪-౭శూ౪౯-౪౩గ౨౫-౧౨రా౨౦-౫౯ఉఫ ౪ రవిః ౫౨-౫౦ కేక్రాం అనధ్యయనత్రయం అనంతపద్మనాభవ్రతం భు౧-౧చ౧౧
24	౮	౧౮	సో॥○పూ౫౮-౩౪పూభా౩౭-౪౬గం౪౯-౦భ౨౭-౧౭త్యాజ్యాభావః తులాయ నతో రవిః౨౦-౧౦అహః౩౦-౪శవే అన్వాధానం ఉమామహేశ్వరవ్రతం భు౧-౧౧చ౧౨స్త్రీణాంచంద్రదర్శనం [భు౧-౨౨చ౧౩
25	౯	౧౯	మ॥కృ ప్ర౬౦-౧౦ఉభా౪౨-౨౩వృ౪౯-౧ బా ౩౦-౨౩ ది ౩-౩౪ యోగకాలః త్రిద్యుస్పృక్ మహాలయారంభః
26	౧౦	౨౦	బు॥ప్ర౨-౨౨రే౪౭-౪౪ధృ౪౯-౩౪కా౨-౨౨ది౧౫-౩భు౧-౩౨చ౧౪ [౧౬-౫౩అహః౨౯-౫౮భు౧-౪౨చ౧౫
27	౧౧	౨౧	గు॥ద్వి౬-౧౬అశ్వ౫౩-౨౩వ్యా౫౦-౨౮గ౬-౧౬రా౧౨-౨౯హస్తా౧ప్రథమచరణే స్త్రీ పురుష నక్షత్రే నిర్జలరాశౌరవిః
28	౧౨	౨౨	శు॥తృ౧౦-౪౮భ౯-౭హ౫౧-౩౩భ౧౦-౪౮ది౨౯-౪౭భరణీమహాలయః బృహత్యుమావ్రతం భు౧-౫౩ చ౧౬
29	౧౩	౨౩	శ॥చ౧౫-౨౬కృ౬౦-౧౦వ౫౨ ౪౬బా౧౫-౨౬రా౨-౩౪పంచమీతిథిః అమృతయోగః భు౨-౩చ౧౭
30	౧౪	౨౪	ఆ॥పం౧౯-౫౫కృ౫-౧౨సి౫౩-౩౫తై౧౯-౫౫రా౧౯-౧౨హా౨రవిః౪౧-౫౩శూన్యతిథిః చంద్రషష్టి భు౨-౧౪చ౧౮
1	౧౫	౨౫	సో॥ష౨౪-౦రో౧౧-౦వ్య౫౩-౪౬వ౨౪-౦ది౨౬-౯షష్టితిథిః షడశీతిముఖః౨౧-౧౫వ్యతీపాతమహాలయః భు౨-౨౪
2	౧౬	౨౬	మ॥స౨౭-౨౨మృ౧౫-౫౭ప౫౩-౪౦బ౨౭-౨౨రా౮-౪౨అమృతయోగః మహాలక్ష్మీవ్రతం సువాసినీపూజా భు౨-౩౪
3	౧౭	౨౭	బు॥అ౨౯-౫౫ఆ౨౦-౨౪ప౫౨-౨౪కౌ౨౯-౫౫రా౨౨-౧సూర్యసావర్ణికమన్వాదిః మధ్యాష్టమి గద్రాష్టమిః భు౨-౪౫
4	౧౮	౨౮	గు॥న౩౧-౧౫పున౨౩-౧౦శి౫౦-౩౩తై౦-౪౦రా౧౪-౫హా౩రవిః౩-౫౦అహః౨౯-౪౪అః ర్నవమీ శక్రోద్ధాపనం
5	౧౯	౨౯	శు॥ద౩౧-౨౭పుష్య౨౫-౭సి౪౭-౩౯వ౧-౨౬రా౨౭-౩౯త్యాజ్య ప్ర ౪-౨భు౩-౬చ౨౩ [హరిశంకరయోగః భు౨-౫౬
6	౨౦	౩౦	శ॥ఏ౩౦-౨౪ఆశ్లే౨౫-౫౦సా౪౩-౪౫బ౧-౧౮శే౧-౨౫రా౨౫-౫౭సర్వేషామేకాదశి భు౩-౧౭చ౨౪
7	౨౧	౧	ఆ॥ద్వా౨౮-౬మఖ౨౫-౨౦శు౩౯-౦తై౨౮-౬రా౧౫-౨౬హా౪రవిః౨౬-౨౧అహః౨౯-౩౮ ప్రదోషః యతిమహా లయః భు౩-౨౭చ౨౫ [శివరాత్రిః కలియుగాదిః భు౩-౩౭చ౨౬
8	౨౨	౨	సో॥త్ర౨౪-౩౮పూఫ౨౩-౪౧శు౩౩-౧వ౨౪-౩౮రా౧౧-౧౨త్రయోదశీతిథిః ర్యాక్రాం అనధ్యయనచతుష్టయం మాస
9	౨౩	౩	మ॥చ౨౦-౮ఉ౨౦-౯బ్ర౫౬-౨౫శ౨౦-౮రా౧౧-౧౦తిథిద్వయం విషశస్త్రహతానాం మహాలయః భు౩-౪౮
10	౨౪	౪	బు॥●అ౧౪-౫౫హ౧౭-౨౪ఐం౧౯-౯నా౧౪-౫౫రా౬-౩౦ అన్వాధానం చిత్రా౧ప్రథమచరణే స్త్రీనక్షత్రే పూర్వ జలరాశౌ రవిః౪౮-౩౯ తిప తిథిః యోగకాలః పిండపితృయజ్ఞః దౌహిత్రుకః క తమహాలయః భు౩-౫౮

అక్టోబరు నెల

<table>
<tr><td></td><td></td><td></td><td></td></tr>
<tr><td>కే</td><td colspan="2" rowspan="2">శు౭కన్యాం-౪-
బ౧౨కన్యాం౫
శు౫కన్యాం-శు
బ౫తులాం-శు</td><td></td></tr>
<tr><td></td><td>కు-ర శ
రా</td></tr>
<tr><td></td><td></td><td>గు</td><td>బు-శ</td></tr>
</table>

కుజచారః శు౬ఆ పూఫ౨కు ౬-౧౨ శు౧౨శు పూఫ౩ కు ౨౧-౨ బ౧బు పూఫ౪కు ౩౪-౩౬ బ౬సో ఉఫ౧కు౪౮-౧౫ బ౪శ ప్రాగుదితో కుజః౩౦ బ౧౨ఆఉఫ౨కు౪-౧౮ బుధచారః	శు౩గుహా౪బు౩-౧౫ శు౭సో బుధవక్రారంభః౧౧- శు౧౧గు పశ్చాస్తమితో బు ౧౨-౨౩ శు౧౨శు హా౩వక్రి బు ౩-౫ బ౧మం హా౨వ బు౨౦-౩౪ బ౭గుహా౧వ బు౫౯-౨౩ బ౯సో ఉఫ౪వ ౧౧-౨౩	బ౯గు ఉఫ౩వ బు ౨౩-౧౧ బ౧౦శు ప్రాగుదితో బు ౨౩- బ౧౩సో బు వక్రత్యాగః౩౬- గురుచారః శు౯బువిశా౨గు ౯-౫౩ బ౧౨ఆ విశా౩గు౧౦-౧౧ శుక్రచారః శు౭బు ఉఫ౧శు౪౪-౫౯	శు౫శ ఉఫ౨శు౨౩-౨౫ శు౮మం ఉఫ౩శు౪-౩౮ శు౧౧గు ఉఫ౪శు ౪౬-౨౫ శు౧౪ఆ హ౧శు౨౭-౩౫ బ౧బు హా౨శు౮-౩౪ బ౩శు హా౩శు౪౯-౨౩ బ౬సో హా౪శు౨౯-౦ బ౯గు చి౧శు ౯-౨౩	బ౧౧శ చిత్త౨శు౪౯ ౨౩ బ౧౪మం చి౩శు౨౯-౫౯ శనిచారః శు౬ఆ చిత్త ౨శ౫౭ ౨౨ బ౫ఆపశ్చాస్తమితః శనిః౧౭ రాహుకేతుచారః బ౧౦శు పూ౧రాహుః శత ౩ కేతుః ౩౭-౧౮

అమృతాంజన మను సిద్ధామృతము ప్రతియింట నుండదగినది

శ్రీరుధిరోద్గారినామ సం॥ ఆశ్వీజమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౫ కల్యాదిగతం ౫౦౨౪ హూణ 1923

అక్టోబరు నెల

తులా నెల

రబ్బిలావల్ నెల ౧౩౪౨

నవంబరు నెల

11	౨౫	౫	గు॥శుక్లప్రతి౮-౫౨చిత్త౧౩-౨౦వై౧౧-౨౫బవ౮-౫౨దిన౨౬-౩౪క్రాంశక్రాం వృత్తరశృంగోన్నతచంద్రోదయః ప్రతిద్వితీయ్యాకలశస్థాపనం దేవీనవరాత్రప్రారంభః భు ౪-౯చ౨౯ [భు౪-౯౦చ౧౯ బ్బిలవల్
12	౨౬	౬	శు॥ద్వి౨-౨౯ఏప్యం౫౩-౦స్వాతి౮-౪౯విష్క౩-౨౧ప్రీతి౫౧-౩౮కౌ౨-౨౯దిన౨౧-౩౨కేవే అవమాస్తసవృద్ధిగౌరీవ్రతం
13	౨౭	౭	శ॥చ ౪౯-౩౩తై౪-౧౩అనూ౫౫-౨౭ఆయు౪౭-౪౫వ౨౨-౪౦దిన౧౩-౨౯అమృతయోగః భు ౪-౩౧చ౨
14	౨౮	౮	ఆ॥పం ౪౩-౪౦జ్యే౫౫-౩౯సౌ౫౯-౨౦బవ౧౬-౩౯దిన౧౨-౪౧అహః౨౯-౨౪చిత్త౨రవిః౧౦-౨౫ పశ్చాదుదితః శుక్రః ౨౩-౧౨ శుక్రమౌఢ్య నివృత్తిః ఉపాంగలలితావ్రతం భు౪-౪౦చ౩
15	౨౯	౯	సో॥ష ౩౮-౨౫మూ౫౨-౨౩శో౩౨-౯కౌ౧౦-౫౮రా౧౯-౪ సరస్వతిపూజా భు౪-౫౧చ౪
16	౩౦	౧౦	మ॥స ౩౪-౫పూషా౫౦-౨౦అతి౨౫-౩౯గ౬-౧౦దిన౧౫-౨౬ అమృతయోగః భు౫-౧చ౫
17	౧	౧౧	బు॥అ ౩౦-౪౭ఉషా౪౮-౪౭సు౨౦-౦భ౹ద౩౦-౪౭దిన౯-౩౭రా౨౯-౨౪ చిత్త ౩ తులాయాం రవిః ౩౧-౫౧అహః ౨౯-౧౮ కాళికాష్టమి దుర్గాష్టమి పూర్వేపరేచదశఘటికాః విషువత్పుణ్యకాలః భు౫-౧౨చ౬
18	౨	౧౨	గు॥న౨౮-౪౧శ్ర౪౮-౪౩ధృ౧౫-౨౩కౌ౨౮-౪౧శేషః౭-౪౨త్యాజ్యప్ర౪-౦రా౨౯-౩౬స్వారోచిషమన్వాదిః మహానవమి దుర్గాబలిః సువాసినీపూజా కలశోద్వాసనం భు౦-౫౭చ౭ [జ్ఞానపట్టాభిషేకః ద్వాదశవ్రతారంభః భు ౦-౧౫చ౮
19	౩	౧౩	శు॥ద౨౭-౪౮ధని౪౯-౫౧శూ౧౧-౨౫గర౨౭-౪౮శేషః౨-౫౮త్యాజ్యప్ర౪ విజయదశమీ శమీపూజా సోపపదం రా
20	౪	౧౪	శ॥ఏ౨౮-౧౦శ౫౨-౧౨గం౮-౩౫భ౨౮-౧౦దిన౮-౩౨చిర౪౫-౪౬అహః౨౯-౧౩ కేక్రాంసర్వేషామేకాదశీ భు౦-౨౬
21	౫	౧౫	ఆ॥ద్వా౨౯-౪౫పూ౫౫-౪౦వృ౬-౪౩బా౨౯-౫దిన౯-౮ రవేశవేదగ్ధయోగః పద్మనాభద్వాదశీ ప్రదోషః భు౦-౩౬
22	౬	౧౬	సో॥త్ర ౩౨-౨౪ఉభా౫౯-౫౫ధృ౫౪-౧౪కౌ౧-౦దిన౨౧-౨౦అవే భు౦-౪౭చ౧౧ [ధ్యయనత్రయం భు౦-౫౭చ౧౨
23	౭	౧౭	మ॥చతు ౩౫-౫౫రేవ౬౦-౧౦వ్యా౫-౨౪వ౪-౪రా౩-౪౩ విశాఖవృశ్చికే గురుః ౩౯-౪౦ భీమానదీ పుష్కరప్రవేశః అన
24	౮	౧౮	బు॥ ○ పూ ౪౦-౮రేవ౫-౨౭హర్ష౫-౪౩భద౭-౫౬త్యాజ్యాభావః స్వాతిప్రథమ చరణే శ్రీ ఘంన్నసూత్రే పాదజల రాశౌ రవిః౧౩-౨౦వృశ్చికాయనగతో రవిః౩౯-౩ అహః౨౯-౩ అన్వాధానం కాముడిపూజా ఆగ్రయణం శ్రీజ్ఞాచంద్రదర్శనం భు౧-౮చ౧౩
25	౯	౧౯	గు॥కృష్ణ ప్రతి౪౪-౪౫అశ్వి౧౧-౧౦వజ్ర౬-౨౬బా౧౭-౨౨దిన౦-౧౩రా౮-౩౧ రావేయోగకాలః భు౧-౧౮చ౧౪
26	౧౦	౨౦	శు॥ద్వి౪౯-౩౧భర౧౭-౮సి౭-౨౩తై౧౭-౩రా౨౧-౮ భు౧-౨౮చ౧౫
27	౧౧	౨౧	శ॥తృ ౫౪-౧౦కృత్తిక౨౩-౬వ్య౮-౨౧వ౨౧-౪౫ త్యాజ్యాభావః స్వా౨రవిః ౩౩-౨౪అహః౨౮-౫౯ చంద్రోదయోమావ్రతం భు౧-౩౯చ౧౬
28	౧౨	౨౨	ఆ॥చ౫౮-౨౪రో౨౮-౪౭వరీ౭-౬బా౫-౧౨దిన౫-౫౪ ౧౪-౪౮ భు౧-౪౯చ౧౭
29	౧౩	౨౩	సో॥ష౬౦-౧౦మృ౩౩-౫౪పరి౯-౨౯కా౩౦-౩రా౨౮-౨ త్రిద్యుస్పృక్ భు౧-౫౯
30	౧౪	౨౪	మ॥పం౧-౪౨ఆర్ద్రా౩౮-౧౬శివ౯-౨౦తై౧-౪౨శేషః౦-౮౨స్వాతి౩రవిః౫౩-౫ అహః౨౮-౫౫భు౨-౯చ౧౯
31	౧౫	౨౫	బు॥ష౪-౧౪పున౪౧-౩౮సిద్ధి౮-౨౩వ౪-౧౪దిన౯-౪౭ భు౨-౨౦చ౨౦
1	౧౬	౨౬	గు॥స౫-౪౧పుష్య౪౩-౫౩సా౬-౪౨బ౫-౪౧దిన౨౨-౧౬భు౨-౩౦చ౨౧ [చ౨౨
2	౧౭	౨౭	శు॥అ ౫-౫౬ఆశ్లే౪౪-౫౪శుభం౪-౬కౌ౫-౫౬దిన౧౬-౨౫దగ్ధయోగః భు౨-౪౧
3	౧౮	౨౮	శ॥న ౪-౫౫మఘ౪౪-౪౨శుక్ల౦-౦-౨౨బ౫౫-౩౧౪-౫దిన౧౪-౮ స్వాతి౪రవిః౧౨-౨౦అహః ౨౮-౪౬భు౨-౫౧
4	౧౯	౨౯	ఆ॥ద౨-౪౨యేవ్య౫౬-౫౫పూఫ౪౩-౧౫ఐం౫౦-౨౧భద్ర౨-౪౨దిన౪-౧౨· [స్మార్తానామేకాదశీ రమా భు౩-౨
5	౨౦	౩౦	సో॥ద్వా ౫౫-౨౭ఉఫ౪౦-౪౫వై౪౩-౫౦కా౨౭-౧౫దిన౨౦-౩౯వైష్ణవానామేకాదశీ భు౩-౧౨చ౨౫ [౩-౨౨చ౨౬
6	౨౧	౧	మ॥త్ర ౪౯-౩౯హస్త౩౭-౨౧విష్క౩౬-౩౭గర౨౨-౧౬దిన౦-౨౩రా౨౭-౧౬ విశాఖప్రథమచరణే శ్రీ శ్రీ సత్సూత్రే అర్ఘజలరాశౌ రవిః౩౧-౧౪అహః౨౮-౪౧ శుక్రాంప్రదోషః నరక చతుర్దశీస్నానం చంద్రోదయకాలేక స్త్వ్యం భు
7	౨౨	౨	బు॥చతుర్౩-౩౯చిత్త౩౩-౯ప్రీతి౨౮-౫౫భ౧౬-౩౪రా౧౭-౪౫శుక్రాం మాసశివరాత్రిః నరకచతుర్దశీ స్వాత్యభ్యంగనస్నానం అనధ్యయనత్రయం భు౩-౩౩చ౨౭
8	౨౩	౩	గు॥ ● ౩౭-౯స్వా౨౮-౫౦ఆయు౨౦-౫౦చ౧౦-౨౪రా౧౩-౦ పశ్చాదస్తమితో గురుః౩౦-౨౫ గురుమౌఢ్యారంభః అన్వాధానం పిండపితృయజ్ఞః దీపావళిః ధనలక్ష్మీపూజా కేదారేశ్వరవ్రతం ఘూర్జరాణాంసంవత్సరాదిః భు౩-౪౪

కే	శు౭తులాయాం రబ౪తులాయాం బుశు౧౪వృశ్చి గు రువృశ్చికే శుక్రః శు౫తులా గా శ		
			రా
		గు శ కు	శు బు ర

కుజచారః

శు౨శు ఉఫ౩శు౧౮-౨౩

శు౮బు ఉఫ౪శు౩౩-౨౩

శు౧౩సో హ౧శు౪౮-౨౩

బ౪అహస్త౨శు౩-౪

బ౮శు హస్త౩శు౧౫-౨౩

బ౧౪ బుహస్త౪శు౪౨-

బుధచారః [౨౩

శు౨శు ఉ౪బు వ్యబు౬-౧౫

శు౬సోహ౧బు౩౯-౨౩

శు౮బుహ౨బు౫౧-౨౩

శు౧౧శహ౩బు౫-౧౨

శు౧౩సోహ౪బు౧౮-౨౩

శు౧౫బు చిత్త౧బు౩౦-౨౫

బ౨శుచి౨బు౪౪-౧౧

ప్రాగస్తమితో బు౧౮-౨౩

బ౪అచి౩బు౫౩-౨౫

బ౫మం చి౪బు౫౩-౨౫

బ౭శ స్వా౧బు౫౦-౨౧

బ౯శస్వా౨బు౫౩-౨౧

బ౧౨సోస్వా౩బు౫౫-౨

బ౧౪బుస్వా౪బు౫౬-౧౮

గురుచారః

శు౪మవిశా౪గు౩౯-౫౦

బ౧౪బు అనూ౧గు౫౮-౨౫

గు౩౦-౨౫

శుక్రచారః

శు౨శు చిత్ర౩శు౧౦-౨౩

శు౫ ఆపశ్చాదుదితః శుక్ర

౨౩-౧౨ స్వాతి౧శు౫౧-౨౩

శు౮అస్వా౨శు౩౦-౨౫

శు౧౧శస్వా౩శు౧౦-౨౩

శు౧౩సోస్వా౪శు౫౧-౨౩

శు౩౦-౨౫

బ౪అవిశా౨శు౧౧-౨౩

బ౫మవిశా౩శు౫౦-౨౫

బ౮శు విశా౪శు౩౦-౨౫

బ౧౨సో అనూ౧ శు౧౦-౨౫

బ౧౪బు అనూ౨శు౫౦-౨౫

శనిచారః

శు౫ఆచిత్త౩శని౫౪-౩౩

బౌశ్రప్రా ది శనిః౧౮-౨౩

రాహుకేతు చారౌ నాస్తి

శ్రీరుధిరోద్గారినామ సం॥ కార్తికమాస తిథివారాద్యః శాలివాహనశకం ౧౮౪౫ కల్యాది ౫౦౨౪ హూణ 1923

9	౨౪	౪	శు॥ శుక్ల ౩౦-౫౩ విశా ౨౪-౧౩ సౌ ౧౨ ౩౮ కిం ౪-౧ రా ౪-౪౧ విశా ౨ రవిః ౪౯-౪౩ అహః ౨౮-౩౭ క్రాం యోగకాలః కార్తికస్నానారంభః బలిపాడ్యమి గోక్రీడా ఆకాశదీపారంభః యమతర్పణం భు ౩-౫౫ చ ౨౯
10	౨౫	౫	శ॥ ద్వి ౨౪-౩౯ అనూ ౧౯-౪౪ శో ౪-౨౮ అ ౫౧-౪౮ కా ౨౪-౩౯ రా ౪-౧౩ ద్వితీయాత్యతిథిః యమద్వితీయా ఉత్తర [పాని శృంగోన్నతచంద్రోదయః భు ౪-౫ చ ౩౦
11	౨౬	౬	ఆ॥ తృ ౧౮-౫౦ జ్యే ౧౫-౩౯ సుక ౪౯-౦ గర ౧౮ ౫౦ త్యాజ్యాభావః తిథిద్వయం త్రిలోచనగౌరీవ్రతం భు ౪-౧౬ చ ౧౯
12	౨౭	౭	సో॥ చ ౧౩-౪౩ మూ ౧౨-౧౪ ధృ ౪౨-౧ భద్ర ౧౩-౪౩ ది ౮-౨౮ రా ౬-౪౦ పంచమితిథిః నాగచతుర్థి భు ౪-౨౭ చ ౨
13	౨౮	౮	మం॥ పం ౯-౨౮ పూషా ౫౦ శూ ౩౬-౧౫ బా ౯-౨౮ రా ౦-౪౯ విశా ౩ రవిః ౭-౫౯ అహః ౨౮-౩౧ దగ్ధయోగః భు ౪-౩౮
14	౨౯	౯	బు॥ ష ౬-౧౬ ఉషా ౧౦ గం ౩౧-౧౦ తైతు ౬-౧౬ ది ౧౮-౦ భు ౪-౪౯ చ ౪
15	౩౦	౧౦	గు॥ స ౪-౧౬ శ్ర ౭-౧౩ వృ ౨౭-౧౦ వ ౪-౧౬ ది ౧౭-౨౭ సావిత్రీకల్పః భు ౪-౫౯ చ ౫
16	౧	౧౧	శు॥ అ ౩-౩౧ ధని ౮-౪౦ ధృ ౨౩-౫౧ బవ ౩-౩౧ ది ౨౭-౧౧ విశా ౪ వృశ్చికే రవిః ౨౫-౪౬ అహః ౨౮-౨౫ గోష్టాష్టమి కృతయుగాదిః త్రేతాయుగాంతః పూర్వే షోడశఘటికాః హరిపదపుణ్యకాలః భు ౫-౧౦
17	౨	౧౨	శ॥ న ౪-౩ శ ౧౦-౪౪ వ్యా ౨౧-౩౮ కౌ ౪-౩ ది ౨౭-౩౬ కేంద్రాంధదగ్ధయోగః భు ౦-౬
18	౩	౧౩	ఆ॥ ద ౫-౪౭ పూభా ౧౩-౫౮ హ ౨౦-౯ గ ౫-౪౭ రా ౧౧ ౧౩ కు వే-శ వే భు ౦-౧౭
19	౪	౧౪	సో॥ ఏ ౨-౩౪ ఉభా ౧౮-౧౦ వజ్ర ౧౯-౪౫ బవ ౩౪ రా ౨౨-౪ అనూ ౧ రవిః ౪౩-౧౩ అహః ౨౮ ౨౦ సర్వేషామేకాదశి ఉద్ధానైకాదశి భు౦ ౨౯
20	౫	౧౫	మం॥ ద్వా ౧౨-౧౪ రే ౨౨-౩౯ సి ౯ ౪౯ బా ౧౨-౧౪ త్యాజ్యాభావః స్వాయంభువమన్వాదిః యోగీశ్వరద్వాదశి చిలుకుద్వాదశి క్షీరాబ్ధిమహోత్సవః భు ౦-౩౯
21	౬	౧౬	బు॥ త్ర ౧౬-౩౨ అశ్వి ౨౮-౪౯ వ్య ౨౦-౨౧ తై ౧౬-౩ ౨ ది ౧౭-౪౯ రా ౨౬-౫౫ చతుర్దశీతిథిః వైకుంఠచతుర్దశీ అర్ఘ్యయః చతుష్టయం తులశీవ్రతోద్యాపనం భు ౦-౪౯
22	౭	౧౭	గు॥ చతు ౨౧-౧౫ భర ౩౪-౪౫ వరి ౨౧-౧౧ వణ ౨౧-౧౫ త్యాజ్యాభావః శూన్యతిథిః రవేజ్వాలాతోరణం శ్రీణాంచద్రదర్శనం భు ౧-౨ చ ౧౨
23	౮	౧౮	శు॥ ○ పూ ౨౬-౪ కృ ౪౦-౪౪ పరి ౨౨-౫ వ ౨౬-౪ ది ౭-౪౫ అనూ ౨ రవిః ౦-౨౩ ధనుర్గాయనగతో రవిః ౨౬-౩౩ అహః ౨౮-౧౫ అన్వాదానం మహాకార్తికి వ్యాసపూర్ణిమ ధాత్రీపూజా భు ౧-౧౩ చ ౧౩
24	౯	౧౯	శ॥ కృష్ణప్రతి ౩౦-౪౫ రో ౪౬-౩౨ శివ ౨౨-౫౨ కౌ ౩౦-౪౫ ది ౨౪-౩౬ యోగకాలః భు ౧-౨౪ చ ౧౪
25	౧౦	౨౦	ఆ॥ ద్వి ౩౪-౫౭ మృ ౫౧-౫౪ సి ౨౩-౯ తై ౨-౪౬ ది ౧-౪౭ చాతుర్మాస్య ద్వితీయా భు ౧-౩౬ చ ౧౫
26	౧౧	౨౧	సో॥ తృ ౩౮-౯ ఆర్ద్రా ౫౯-౯ సా ౨౩-౧౭ వణ ౬-౩౮ ది ౧౪-౩౦ అనూ ౩ రవిః ౧౭-౧౭ అహః ౨౮-౧౧ భు ౧-౪౭ చ ౧౬
27	౧౨	౨౨	మం॥ చ ౪౦-౫౬ పున ౫౯-౫౪ శు ౨౨-౩౩ బ ౯-౩౮ ది ౨౮-౧౧ భు ౧-౫౮ చ ౧౭
28	౧౩	౨౩	బు॥ పం ౪౨-౩౩ పుష్య ౬౦-౧౦ శు ౨౧-౩ కౌ ౧౧-౪౦ ది ౨౦-౪౬ భు ౨-౧౦ చ ౧౮
29	౧౪	౨౪	గు॥ ష ౪౨-౫౩ పుష్య ౨-౨ బ్ర ౧౮-౩౭ గ ౧౨-౩౮ రా ౬-౫౪ అనూ ౪ రవిః ౩౩-౫౯ అహః ౨౮-౯ దగ్ధయోగః భు ౨-౨౧ [చ ౧౯
30	౧౫	౨౫	శు॥ స ౪౧-౫౦ ఆశ్లే ౩-౪౦ ఐం ౧౫-౧౫ బ ౧౬-౧౭ రా ౫-౩౩ మృత్యుయోగః భు ౨-౩౨ చ ౨౦
1	౧౬	౨౬	శ॥ అ ౩౯-౩౧ మ ౩-౪౩ వై ౯-౫ బా ౧౦-౩౬ ది ౩-౨౧ ఇంద్రసావర్ణికమన్వాదిః భు ౨-౪౪ చ ౨౧
2	౧౭	౨౭	ఆ॥ న ౩౬-౪ పూఫ ౨-౩౬ విష్కం ౫-౩౪ ప్రీతి ౫౩-౫౩ తై ౭-౪౩ ది ౧౯-౫౮ జ్యేష్ఠ ౧ రవిః ౫౦-౨౧ అహః ౨౮-౬ భు ౨-౫౫
3	౧౮	౨౮	సో॥ ద ౩౧-౩౫ ఉఫ ౦-౨౫ హస్త ౫౭-౧౨ ఆయు ౫౨-౩౪ వ ౩-౪౪ ది ౨౦-౪౬ అమృతయోగః భు ౩-౮ చ ౨౩
4	౧౯	౨౯	మం॥ ఏ ౨౫-౫౪ చి ౫౩-౨౬ సౌ ౪౪-౫౩ బా ౨౫-౫౪ ది ౧౬-౧౩ ఏకాదశీతిథిః సర్వేషామేకాదశీ భు ౩-౧౯ చ ౨౪
5	౨౦	౧	బు॥ ద్వా ౨౦-౨౦ స్వా ౪౮-౫౯ శో ౩౬-౪౯ తై ౨౦-౨౦ ది ౧౬-౧౪ తిథిద్వయం శ్రాం కేవే ప్రదోషః యమదీపం భు ౩-౨౯
6	౨౧	౨	గు॥ త్ర ౧౪-౬ విశా ౪౪-౨౧ అతి ౨౮-౩౬ వణి ౧౪-౬ ది ౧౪-౫౫ రా ౨౫-౩౧ జ్యేష్ఠ ౨ రవిః ౬-౩ ౨ అహః ౨౮-౨౦ చతుర్దశీతిథి యమతర్పణం మాసశివరాత్రిః భు ౩-౪౧ చ ౨౬
7	౨౨	౩	శు॥ ● చతు ౭-౪౫ అనూ ౩౯-౪౬ సు ౨౦-౨౦ శ ౭-౪౫ రా ౨౪-౧౮ ప్రాగస్తో గురుః గురుమౌఢ్యనివృత్తిః అన్వాధానం [భు ౩-౫౨ చ ౨౭
8	౨౩	౪	శ॥ ౧-౩౪ యో ౫౩-౫౬ జ్యే ౩౫-౩౩ ధృ ౧౨-౯ నా ౧-౩౪ త్యాజ్యాభావః క్రాం యోగకాలః పిండపితృయజ్ఞః భు ౪-౪

నవంబరు నెల

డిసెంబరు నెల

౧౩౩౩ [illegible]

కే	శు౭-వ్య రవిః ౧౫ తులాయాం కుజః శు౭ వృశ్చికే బు		
	బ౧౨ ధనుషి బు బ౩ ధనుషి శు		రా
	గు శు	బు ర శ	కు

కుజచారః శు౪ సో౬ ౧ కు౪౨
శు౯ శచి౨ కు౫౫-౨౩
శు౧౫ శుచి౩ కు౭-౨౦
బ౫ బుచి౪ కు౨౦-౧౫
బ౧౦ సోస్వా౧ కు౩౩-౨౫
బ౩౦ శస్వా౨ కు౪౬-౨౫
బుధచారః
శు౧ శువిశా౧ బు౫౭-౨౩

శు౪ సోవి౨ బు౧-౨౫
శు౬ బువిశా౩ బు/-౧౨
శు౭ శువిశా౪ బు౧౦-౧౩
శు౧౦ ఆఅనూ౧ బు౧౪-౨౩
శు౧౨ మ అనూ౨ బు౨౧-౧౨
శు౧౪ గుఅనూ౩ బు౨౯-౧౧
బ౧౨ శఅనూ౪ బు౩౬-౧౫
బ౩ సోజ్యే౧ బు౪౩-౩౫

బ౫ బుజ్యేష్ట౨ బు౫౨-౨౩
బ౮ శజ్యే౩ బు౧-౨౫
బ౧౦ సోజ్యే౪ బు౧౦-౨౧
బ౧౨ బుమూ౧ బు౨౨-౨౩
బ౧౪ శుమూ౨ బు౩౫-౧౩
గురుచారః
శు౧౪ గుఅనూ౨ గు౫౯-౨౩
బ౧౪ శుఅనూ౩ గు౫౮-౨౩

ప్రాగుదితో గు౯-౨౪
శుక్రచారః శు౨ అనూ౩ శు౩౦
శు౫ చుఅనూ౪ శు౪౯-౨౫
శు౭ గుజ్యే౧ శు౪౯-౨౩
శు౧౦ ఆజ్యే౨ శు౨౯-౨౫
శు౧౩ బుజ్యే౩ శు౯-౨౪
శు౧౫ శుజ్యే౪ శు౪౮-౨౫
బ౩ సోమూ౧ శు౨౮-౩౫

బ౬ గుమూ౨ శు౯-౧౨
బ౮ శమూ౩ శు౫౦-౧౨
బ౧౧ సంమూ౪ శు౩౦-౨౩
బ౧౪ శుపూషా౧ శు౧౦-౨౫
శనిచారః శు౩ ఆచి౪ శనిః౯
రాహు కేతు చారా
బ౧౪-శుపూఫ౪ రాహుః
శత౨ కేతుః ౩౫-౨౩

అమృతాంజనము అన్నిబాధల దారకము

శ్రీరుధిరోద్గారినామ సం॥ మార్గశిరమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౫కల్యాదిః౫౦౨౪హూణ 1923

డిసెంబరు నెల

మార్గళి నెల

జమాదిలాఖరు నెల ఫసలీ ౧౩౩౩

9	౨౪	౫	ఆ॥శుక్ల॥ద్వి౫౦-౩౯మూ౩౧-౫౯శో౪-౪౦గ౦౫౨-౩౨బా౨౩-౫౪రా౦-౧౨రా౨౬-౪౧జ్యేష్ఠ౩౯వి౨౦-౯ అహః ౨౮-౩ ఉత్తరశృంగోన్నతచంద్రోదయః భు౪.౧౫చ౯
10	౨౫	౬	సో॥తృ౪౬-౯పూషా౯-౧౬వృ౫౧-౪తై౧౮-౯రా౨౧-౩౪భు౪-౨౬చ౧ జమాదిలఃల్
11	౨౬	౭	ం॥చ౪౩-౩౧ఉ.షా౨౭-౨౭ధృ౪౫-౪౦వణ౧౪-౫౫రా౯-౧౮భు౪-౩౭చ౨
12	౨౭	౮	బు॥పం౪౧-౪౩శ్ర౨౬-౫౦వ్యా౪౧-౧౨బ౧౨-౩౨౮ ౮-౫౫జ్యేష్ఠ౪రవిః౩౮-౧౧అహః ౭౮.౦రావేభు౪-౪౮చ౩
13	౨౮	౯	గు॥వ.౪౧.౮ధని౨౭-౨౫హర్ష౩౭-౪౧శా౧౧-౨౧రా౧౭-౫౮స్కందషష్ఠి శీతఘ్నదానాని భు౫-౦చ౪
14	౨౯	౧౦	శు॥స౪౧-౪౯శత౨౯-౧౪వజ్ర౩౫-౭౧౧-౨౪రా౧౮-౨౬వే-శవే-కేక్రాం మిత్రసప్తమి భు౫-౧౧చ౫
15	౩౦	౧౧	శ॥అ౪౩-౪౨పూభా౩౭-౧౭సిద్ధి౩౩-౩౦భ౧౭-౪౧రా౯-౫౦త్యాప్ర౪-౧౬మూ౧ధనుషీరవిః౫౩-౫౩ అహః ౭౨-౫౮పరే షోడశఘటికాః షడశీతిపుణ్యకాలః భు౫-౭౭చ౬
16	౧	౧౨	ఆ॥న౪౬-౩౨ఉభా౩౬-౧౧వ్యతి౩౭-౩౯బా౧౫-౫శేషః౭-౪ప్రశేషః కల్పః ధనుర్మాసారంభః భు౦-౭చ౨
17	౨	౧౩	సో॥ద౫౦-౨౬రేవ౪౧-౪౭రి౩౭-౩౧తై౧౮-౨౬ది౮ ౩౮ అమృతయోగః భు౦ ౧౩చ౮
18	౩	౧౪	మం॥ఏ౫౪-౫౩అశ్వ౪౬-౩౫పరి౩౭-౪౫వ౭౭-౩౫రా౭-౪౪ సర్వేషాంయేకాదశీ వైకుంఠయేకాదశీ శ్రీరంగక్షేత్రే ద్వారదర్శనమహోత్సవః భు౦-౭౪చ౯
19	౪	౧౫	బు॥ద్వా౯-౪౪భ ౫౭.౩౦శివ౩౩ ౩౭బవ౭౭.౭౦ది౧౭-౩౯మూ౭౪వి౯-౭౧అహః౭౭-౫౬ రావె మత్స్యద్వాదశి భు౦-౩౫చ౧౦
20	౫	౧౬	గు॥త్ర౬౦-౧౦కృ౫౮-౩౩శ౩౪-౯కౌ౩౭-౧౭ది౭౭౫-౩౧త్రిద్యుస్పృక్ హనుమద్వ్రతం భు౦-౪౭చ౧౧
21	౬	౧౭	శు॥త్ర౪-౩౬రో౬౦-౧౦సా౩౫-౧౭తై౪-౩౬రా౧౪-౩౭ పాషాణ చతుర్ధశి భు౧-౫౮చ౧౨
22	౭	౧౮	శ॥చతు౯-౧౭శో౪-౭:శు౩౫-౫౭వర్ణ౯-౧౭దిర౯-౩౬మూ౩రవిః౭౪.౪౩అహః ౭౭-౫౩ మకరాయనతోరవిః౫౦-౩ దత్తాత్రేయజయంతిః భు౧౯
28	౮	౧౯	ఆ॥ ○ పూ౧౩-౩౧పున౯-౪౬శు౩౬-౧౭వ౧౩-౩౧రా౪-౭౫ అన్వాధానం చిదంబరక్షేత్రే ఆర్ద్రాదర్శనమహోత్సవః భు౧-౭౦చ౧౪
24	౯	౨౦	సో॥కృష్ణప్ర౬-౫౭ఆర్ద్రా౧౪-౭౭బ్ర౩౫-౩౦కౌ౧౬-౫౭రా౮-౩౦ద్వితియ్యాతిథిః యోగకాలః భు౧-౩౧చ౧౫
25	౧౦	౨౧	మం॥ద్వి౯-౩౦పున౮-౯ఐం౩౪-౭:గర౭౧-౩౦రా౧౧-౭౦మూ౪రవిః౪౦-౩అహః౭౭-౫౫ శూన్యతిథిః రవే భు౧-౪౩చ౧౬
26	౧౧	౨౨	బు॥తృ౭౦-౫౨పుష్య౭౧-౩వై౩౧-౫౦భద్ర౭౦-౫౭౯-౨౫-౫౬తృతీయాతిథిః దగ్ధయోగః భు౧-౫౪చ౧౭
27	౧౨	౨౩	గు॥చ౭౦ ౫౩ఆశ్లే౭౭-౩౮.ష్మ౯-౭౯-౩బా౭౦-౫౩రా౭౪-౫౪చతురి తిథిః భు౭-౫చ౧౮
28	౧౩	౨౪	శు॥పం౯-౫౮మ౭౩-౦ప్రీతి౭౪-౯తై౯-౫౮రా౧౪-౪౭పూషా౪రవిః౫౫-౧౭అహః౭౭-౫౭తిథిద్వయంరాత్రా భు౭-౧౬చ౧౯
29	౧౪	౨౫	శ॥ష౧౭-౩౮పూఫ౭౭-౭ఆయు౯-౪౯వణ౧౭-౩౮రా౧౧-౩౬ సప్తమితిథిః తిస్రోష్టకాః భు౭-౭౮చ౭౦
30	౧౫	౨౬	ఆ॥స౧౪-౧౩ఉఫ-౭౦-౯సౌ౧౩-౫౬బ౧౪-౧౩రా౧౭-౮ భానుసప్తమి కాలభైరవాష్టమి భు౭-౩౯చ౭౧
31	౧౬	౨౭	సో॥అ౯-౩౯హ౧౭-౧౭శో౭-౧౮కౌ౯-౩౯౯ ౭-౫౮భు౭-౫౦చ౭౭
1	౧౭	౨౮	మం॥న౪-౭౧చిత్త౫౪-౫౪ధృ౪-౪౯ తిస్త్రో౩-౩౦అతిం-౧సుక౫౭-౦౪-౭౧దివి౬-౭౦పూషా౭౪వి౧-౩౪ అహః౭౭-౫౯ అమామభు౩-౭:౭౩
2	౧౮	౨౯	బు॥ఏ౫౭-౧౦స్వా౯-౧౩ధృ౪౩-౪౯బ౭౫-౯ది౭౧-౯శక్రాం-కేవే స్మార్తానాం ఏకాదశీ భు౩-౧౩చ౭౪
3	౧౯	౩౦	గు॥ద్వా౪౬-౪౭విశా౪-౪౦శూ౩౫-౩౩కౌ౮-౫౪దివి౩-౫౫వి క్రాం వైష్ణవానాం యేకాదశీ భు౩-౭౪చ౭౫
4	౨౦	౧	శు॥త్ర౩౯-౪౦అనూ౦-౧౭జ్యేష్ఠ౫౫-౪౪౫౦౭౭-౭౫౧౩-౯ది౩-౩ పూషా౩ రవిః౭౫-౪౫ అహః౭౮-౧ అమృతయోగః ప్రదోషః భు౩-౩౫చ౭౬
5	౨౧	౨	శ॥చ౩౪-౭మూల౫౧ ౫౩వృద్ధి౯-౩౯భ౬-౫౭రా౭౦-౯అనధ్యయనత్రయం మాసశివరాత్రిః భు౩-౪౨చ౭౭
6	౨౨	౩	ఆ॥ ● అమా౯-౮పూషా౪౮-౫౫ధ్రువం౭-౭౭చతు౧-౩౦ది౧౪-౨శక్రాం అన్వాధానం పిండపితృయజ్ఞః భు౩-౫౮

కే	శు౭ధను షీ రవిః ౩మకరే బుధః శు౧౩మకరే శు		
			రా
బు-శు	ర-గు	శు శ	

కుజచారః
శు౬గుస్వా౩కుటా-౨౩
శు౧౭బుస్వా౪కు౧౦-౭౩
బ౧సో విశాఖకుక్షి౩-౭౭
బ౬శ సా౭కు౩౬-౧౭
బ౧౭గువిశా౩కు౪౮-౨౫
బుధచారః

కు౭అమా౩బు౪౬-౨౫
కు౪బుష్పశ్చాదుదితోబు౧౫- [౭౩
మూ౪బు౧౫-౭౩
కు౭కుపూషా౧బు౪-౭౩
కు౯ఆపూషా౭బు౪- ౫
శు౧౧గుపూషా౩బు౩౬
శు౧౩గుపూషా౪బు౫౭

శు౧౫ఆఉషా౧ బు౧౭-౧౧
బ౩బుఉషా౩బు౩౪-౨౫
బ౬శుఉషా౩బు౩౪-౨౫
బ౧౭గుబుధవక్రారంభః౧౭
-౧ [బు౭-౭౩
బ౩౦బుప ద్వసప్తమితో
గురుచారః

శు౧౫ఆఅమా౪బు౭౦-౭౩
శుక్రచారః
శు౧౭ఆపూషా౭శు౫౧-౩౪
శు౧౫బుపూషా౩ శు౩౧-౭౫
శు౭౫పూషా౪శు౭-౭౩
శు౧సో౭ షా౧శు౫౩-౭౫
శు౩గుపూషా౭శు౩౪-౭౫

శు౧౫ఆఉషా౩ శు౧౪-౭౫
బ౭మఉషా౪శు౪౫-౭౫
బ౯శు౩శు౩౬-౪౫
బ౧సో౩శు౧౫-౭౩
బ౧౧బు౩శు౪౫-౭౫
బ౧౪శు౪శు౪౦-౭౫
శనిరాహుకేతుచారాః న స్తః

శ్రీరుధిరోద్గారినామ సం॥ పుష్యమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౫ కల్యాది ౫౦౨౪ హూణ 1924

1924 జనవరి నెల

[illegible]

7	౨౩	౪	సో॥శుక్ల ప్ర౨౫-౯ఉషా౪౬ ౫౪వ్యా౫-౪౫బవ౨౫ ౯౯౮-౮ ౨౮-౪౮త్యా ప్ర ౩-౫౬ పూషా౪రవిః౪౧-౩అహాః ౨౮-౪యోగకాలః ఉత్తరశృంగోన్నతచంద్రోదయః భు౪-౯చ౨౯
8	౨౪	౫	మ॥ద్వి ౨౨-౧౫శ్ర౪౬ ౨౯ ౦-౧౯వజ్ర౫౪-౪౨కా౨౬-౧౫శేషః౦-౧౦రా౨౮-౧ద్వితీయాతిథిః వే భు ౪-౨౦చ౧ జమాదిసాని
9	౨౫	౬	బు॥తృ ౨౦-౩౪ధని౪౬-౨౨సి౫౧-౩గ౨౦-౩౪శేషః౦-౬ తృతీయ్యాతిథిః దగ్ధగా గః భు -౩౧చ౨
10	౨౬	౭	గు॥చ ౨౦-౮శత౪౭-౫౪వ్య౪౮-౧౧భ౨౦-౮దివి౪-౪౯ఉషా౧రవిః౫౬-౧౯అహాః ౨౮ ౬ షడశీతిముఖః ౧౭-౨౪ భు౪-౪౨చ౩
11	౨౭	౮	శు॥పం౨౧-౦పూభా౫౦-౪౦వరి౪౬-౧౮బా౨౧-౦దివి౪-౩౮పంచమితిథిః భు౪-౫౪చ౪
12	౨౮	౯	శ॥ష ౨౨-౫౭ఉభా౫౪-౫౫పరి౪౫-౧౨తై౨౨-౫౭ది౧౬-౨౨భ౫-౫చ౫
13	౨౯	౧౦	ఆ॥స౨౫-౫౩రేవ౫౯-౮శి౪౪-౫౧వణ౨౫-౫౩ది౨౭-౯ భానుసప్తమీ భు౫-౧౬చ౬
14	౧	౧౧	సో॥అ ౨౯-౫౦అశ్వి౬౦-౧౦సిద్ధం౪౫-౫బ౨౯-౫౦ ౨౫-౪౭ఉత్తరాషాఢ౨మకరే విః౧౯-౪౦అహా౨౮-౮ పర వింశతిఘటికావృత్తే యణపుణ్యకాలః కూష్మాండదానాని భు ౫-౨౭చ౭
15	౨	౧౨	మ॥న ౩౪-౨౦అశ్వి౪-౪౨సా౪౫-౪౫బా౨-౦గా౨-౫౩ భు౦-౭చ౮
16	౩	౧౩	బు॥ద౩౯-౧౦భర౧౦-౩౦శు౪౬-౩౬తై౬-౪౦ ౫-౧౭కువే-రావే ౦-౧౭
17	౪	౧౪	గు॥ఏ౪౪-౯కృ౧౬-౩౩శు౪౭-౩౦వ౧౧-౩౨త్యాజ్యాభావః ఉషా౩ విః౭-౧౧ అహాః౨౮-౧౧ సర్వేషాం యేకాదశీ రైవతమన్వాదిః భు౦-౨౮చ౧౦
18	౫	౧౫	శు॥ద్వా౪౮-౪౬రో౨౨-౨౭బ్ర౪౮-౧౩బ౧౬-౨౮ది౦-౨౯ రా ౯-౨౭ కూర్మ ద్వాదశీ భు౦-౩౯చ౧౧
19	౬	౧౬	శ॥త్ర ౫౨-౫౯మృ౨౮-౦ఐం౪౮-౩౩కా౨౦-౪౭ ౨౨-౩౪గ వేశనిత్రయోదః భు౦-౫౦చ౧౨ ప్రదోషః
20	౭	౧౭	ఆ॥చతు ౫౬-౨౫ఆర్ద్రా౩౨-౫౬వై౪౮-౯గర౨౪-౩౭త్యాజ్యాభావః ఉషా౪రవిః౪౨-౪౫అహాః౨౮-౧౩ అనధ్య నత్రయం భు -౧చ౧౩
21	౮	౧౮	సో॥ ○ పూ౫౯-౩౬పున౩౭-౦విష్క౪౭-౨భ౨౭-౩౪ది౪-౫౮రా౨౯-౫౦శుంభాయనగతోరవి ౮-౪ అవ్యాధానం భు౧-౧౧చ౧౪ త్రీణాం చంద్రదర్శనం
22	౯	౧౯	మ॥కృష్ణ ప్ర౬౦-౧౦పుష్య౪౦-౪ప్రీతి౪౫-౩౫బా౨౯-౨౨శేషః౨-౧౬ యోగకాలః త్రిద్యుస్పృక్ భు౧-౨౨చ౧౫
23	౧౦	౨౦	బు॥ప్ర ౦-౧౦ఆశ్లే౪౧-౫౮ఆయు౪౩-౧కా౦-౧౦ది౧౩-౭శ్రవ౧రవిః౫౮-౩౧అహాః౨౮-౧౭కువే భు౧-౩౩చ౧౬
24	౧౧	౨౧	గు॥ద్వి ౦-౧౨ఏమ్యం౫౯-౧౨మ౪౨-౩౮సా౩౯-౮గ౦-౧౨ది౧౨-౧౮౪ వైరాక్రాం అవమా భు -౪౪చ౧౭
25	౧౨	౨౨	శు॥చ ౫౬-౩౭పూఫ౪౨-౩శో౩౪-౨౬బవ ౮-౧౬ది౨-౨౬రా౩౧-౧౩ భు౧-౫౪చ౧౮
26	౧౩	౨౩	శ॥ప ౫౨-౫౭ఉఫ౪౦-౧౯అతి౨౮-౩౩కా౨౪-౩౮శేషః౩-౨౬ భు౨-౫చ౧౯
27	౧౪	౨౪	ఆ॥ష ౪౮-౧౫హ౩౭-౩౨సు౨౨-౨౦గ౨౦-౩౧ ౦-౨౦రా౨౭-౫౬శ్రవ౨ విః౧౪-౨౮ అహాః౨౮-౨౪ భు౨-౧౬ (చ౨౦
28	౧౫	౨౫	సో॥స ౪౨-౪౭చి౩౩-౫౭ధృ౧౫-౧౦భ౧౫-౨౬రా౧౮-౨౩త్రిస్పృశ కా: భు౨-౨౬చ౨౧
29	౧౬	౨౬	మ॥అ ౩౬-౪౬స్వా౨౯-౪౬శూ౭-౩౦గ౦౫౧-౫౦బా౯-౪౨రా౧౪-౩౧శ క్రాంకేవ భు౨-౩౭చ౨౨
30	౧౭	౨౭	బు॥న ౩౦-౨౭విశా౨౫-౧౫వృ౫౧-౪తై౩-౩౨రా౫-౫౯శ్రవ౩రవిః౩౦-౪౦అహాః౨౮-౩౦ భు౨-౪౮ ౨౩
31	౧౮	౨౮	గు॥ద౨౪-౮అనూ౨౦-౪౧ధ్రు౪౨-౫౬భ౨౪-౮రా౫-౦దశమీతిథిః కుక్రాం భు౨-౫౮చ౨౪
1	౧౯	౨౯	శు॥ఏ ౧౮-౨జ్యే౧౬-౧౮వ్యా౩౫-౧బా౧౮-౨త్యాజ్యాభావః తిథిద్వయం సర్వేషాంయేకాద భు౩-౯చ౨౫
2	౨౦	౩౦	శ॥ద్వా౧౨-౨౭మూ౧౨-౬హర్ష౨౭-౩౪తై౧౨-౨౭ది౮-౨౩రా౬-౨ శ్రవ౪రవిః౪౬-౫౮ప్రదోష అహాః ౨౮-౩౩ భు౩-౨౦చ౨౬
3	౨౧	౧	ఆ॥త్ర౭-౩౫పూషా౯-౧౦వజ్ర౨౦-౪౭వ౭-౩౫ది౨౮-౨౨ అనధ్యా నత్రయం మాః శివరాత్రిః భు ౩-౩౧చ౨౭
4	౨౨	౨	సో॥[illegible] చతు౩-౪౦ఉషా౭-౨సిద్ధి౧౪-౪౫శ౩-౪౦ది౧౬-౫౧అన్వాధానం అమాతిథిః కేచిన్మతేష మహోదయః భు౩-౪౧
5	౨౩	౩	మ॥౦-౪౮ఏమ్య౫౮-౬శ్ర౫-౫౪వ్య౯-౩౮నా౦-౪౮దివి౧౫-౫౪రక్రాంరా వెయోగకాలఃపిండపితృయజ్ఞః భు౩-౫౨



కుజచారః
శు౩బువిశా౪శు౧-౨౫
శు౮సో అనూ౧శు౧౩-౧౪
శు౧౩శఅనూ౨శు౨౫-౨౩
బ౨గుఅనూ౩శు౩౮-౨౫
బ౮మఅనూ౪శు౫౦-౨౫
బ౧౪సోజ్యే౧శు౩-౧౪

బుధచారః
శు౨మఉషా౨వబు౩౧-౨౩
శు౫శుఉషా౧వబు౫౦-౨౩
శు౯మంపూషా౪వబు౨-౩
శు౧౨శుపూషా౩వబు౭
శు౧౫సో పూషా౨వబు ౧౨
౨౫ప్రాగుదితో బు౨-౧౮

బ౨గు బువక్రత్యాగః౩-౩౭
బ౫శపూషా౩ బుజ్యేబు౫౧
౧౦గుపూషా౪బు౫౧-౩
బ౧౪సోఉషా౧బు౫౬-౨౫

గురుచారః
శు౨మంజ్యే౧గురుః౩౩-౨౫
బ౫శజ్యే౨గు౨౬-౩౫

శుక్రచారః
శు౨మధని౧శు౨౨-౩౫
శు౫శుధని౨శు౫-౧౪
శు౬ఆధని౩శు౪౮-౨౪
శు౧౦బుధని౪శు౨౮-౫౭
శు౧౩శశత౧శు౧౦-౩౩
శు౧౫సశత౨శు౫౩-౧౪

బ౨గుశత౩శు౩౭-౧౨
బ౫శశత౪శు౨౨-౩౫
బ౯బుపూభా౧శు౪-౧౪
బ౧౦శుపూభా౨శు౪౯-౩౪
బ౧౪సోపూభా౩శు౩౪
శనిరాహుకేతు చారాః నస్థః

అమృతాంజనము అనేకవేల యోగ్యతాపత్రములు పొందియున్నది

శ్రీరుధిరోద్గారినామ సం॥ మాఘమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౫ కల్యాది ౫౦౨౪ హూణ 1924

ఫిబ్రవరి నెల

[illegible] నెల ౧౩౩౩

6	౨౪	౪	బు॥ శుక్ల ద్వి౫౮ ౩౨ధ౫-౫౨ రే౫-౨౮బా౨౭ ౫౬ది౨౪-౯ఘని౯వి౩-౪౦అ ః ౨౮-౪౨ మాఘ స్నానారంభః వృత్తిళ్యంగోన్నత చంద్రోదయః భు౪-౩చ౩౦
7	౨౫	౫	॥తృ౯-౨౬శ౭-౧౩పరి౨-౧౬తై౨౮-౫౪ది౨౩ ౫౩శవ కేశాం భు౪ ౧౪చ౧రజబు నెల
8	౨౬	౬	శు॥ చ౬౦-౧౦పూ ౯-౪౨శి౦-౧సిద్ధ౫౮-౧౭వ౩౦-౩౮రా౬-౧౫త్రిద్యుస్పృక్ కుందచతుర్థి తిలచతుర్థి వరదచతుర్థి సోపపదం భు౪-౨౫చ౨
9	౨౭	౭	శ॥ చ౧-౫౦ఉ ౧౩-౧౬సా౫౭-౫౬భ౧-౫౦రా౧౬ ౪౭ధ౨రవిః ౨౦-౩౦అహః ౨౮-౪౭ మదనపంచమివసంతోత్సవః భు౪-౩౫చ౩
10	౨౮	౮	ఆ॥ పం౯-౫౫ రేవ౧౭-౪౮శు౫౮-౬బా౪-౫౫ త్యాజ్యాభావః భు౪-౪౬చ౪
11	౨౯	౯	సో॥ ష౮-౪౯అశ్వి౨౩-౫శు౫౮-౪౨తై౮ ౪౯ది౧౨-౧౨రా౨౦-౩౧భు౪-౫౭చ౫
12	౧	౧౦	॥స౧౩-౧౭భ౨౮-౪౯బ్ర౯-౨౭వ౧౩-౧౭ త్యాజ్యా వః ధని౩కుంభేరవిః ౩౭-౪౦అహః ౨౮-౫౨ అమమితిథిః వారిపద పుణ్యకాలః పూర్వోష్ణ ౪ఘటికాః వైవస్వతమన్వాదిః సూర్యచంద్రవ్రతం అభోజ్యార్కవ్రతం కలియుగాంతః అమృతయోగః భు౫-౭చ౬
13	౨	౧౧	బు॥అ ౧౮-౫కృ౩౪-౪౦ఐం౬౦-౧౦బ౧౮-౫ది ౧-౪౪ శూన్యతిథిః భీష్మాష్టమి భీష్మతర్పణం భుం-౩చ౭
14	౩	౧౨	గు॥ ౨౨-౫౪రో౪౦-౯ఐం౦-౩౩కా౨౨-౫౪ది౧౮-౪౬రా౭-౧౭నవమితిథి భుం-౧౨చ౮
15	౪	౧౩	శు॥ ద౭-౨౮మృ౪౬ ౩౧వై౧-౨౫ర౨౭-౨౮శేషః౦-౩౨ధని౪ రవిః ౫౫ ౭ ఆ౨౮-౫౬ భుం ౨౧చ౯
16	౫	౧౪	శ॥ ఏ౩౧-౩౨ఆర్ద్రా౫౧-౩౯విష్కు౧-౫౩భ౩౧-౩౨ది ౯-౧౬ సర్వేషాంఏకాదశీ భీష్మైకాదశీ భుం-౩౦చ౧౦
17	౬	౧౫	ఆ॥ ద్వా౩౪-౪౯పున౫౬-౦ప్రీతి౧-౫౪బవ౩-౬ ది ౨౩-౧౯ భీష్మద్వాదశీ సోపపదంతిలద్వాదశీ వరాహద్వాదశీ భుం-౩౯చ౧౧
18	౭	౧౬	సో॥ త్ర౩౭-౭పుష్య౫౯-౨౧ఆయు౧-౧౫శా౫-౫౩ది౨౭-౭కువే ప్రదోషః వరాహకల్పాదిః భుం-౪౮చ౧౨
19	౮	౧౭	మ॥ చతు౩౮-౧౬ఆశ్లే౬౦-౧౦సౌం-౨శోభ౫౭-౫౩గ౭-౩౭రా౩-౧౪శత౧రవిః౧౩-౦అహః ౨౯-౪ మీనాయనతోరవి ౩౮-౨౪అనధ్యయనత్రయం భుం ౫౭చ౧౩
20	౯	౧౮	బు॥ ○ పూ౩౮-౧ ౧ఆ౧-౧౭అ౫౪-౨౨భ౯రా౨-౪౧అన్వాధానం వ్యాసపూర్ణిమ స్త్రీణాం ౧౦దర్శం భు౧-౬చ౧౪
21	౧౦	౧౯	గు॥ కృష్ణ ప్ర౩౬-౪౯మ౨-౧౩సు౫౦-౦బా౭-౨౫ది౨౨-౭ క్రాం యాగకాలః భు౧-౧౫చ౧౫
22	౧౧	౨౦	శు॥ ది ౩౪-౧౧పూఫ౧-౫౬ధృ౪౪-౪౧తై౫-౨౫ది౧౯-౨౩శత౨రవిః౩౧-౨అహః౨౯-౧౦భు౧-౨౪చ౧౬
23	౧౨	౨౧	శ॥ తృ౩౧-౨౬ఉఫ౦-౨౯వా౫౭ ౩౨కూ౩౮-౩౦వణి౨ ౧౪ది౨౦-౪౦ భు౧-౩౩చ౧౭
24	౧౩	౨౨	ఆ॥ చ౨౫ ౪౪చిత్త౫౪-౪౩గం౩౧-౩౪బా౨౫ ౪౪ది౧౬-౫౭చతుర్థితిథిః భు౧-౪౨చ౧౮ [భు౧-౫౦చ౧౯
25	౧౪	౨౩	॥ప౦-౧౨స్వా౫౦-౩౫వృ౨౩-౫౦తై౨౦-౧౨ది౭-౪౮ ౩౯౪ ౩౨అహః ౨౯ ౧౬తిథిద్వయం రవేశక్రాంకేశే
26	౧౫	౨౪	॥ష౧౪-౦విశా౪౬-౩ధ్రు౧౬-౬వ౧౪-౧౦ది౩-౨౪రా౨౬-౧సప్తమీతిథిః త్రిస్పృష్టకాః భు౧-౫౯చ౨౦
27	౧౬	౨౫	బు॥ ౭-౫ అనూ౪౧-౨౭వ్యా౭-౫౮బ౭-౫౧రా౨౫-౧౦అమృత సిద్ధయోగః భు౨-౮చ౨౧
28	౧౭	౨౬	గు॥అ౨-౯ఏవ్యం౫౩ ౩౩జ్యేష్ఠ౩౭-౦ ౦-౪వజ౫౧-౫౪కా౧-౨౯ త్యాజ్యాభావః అనమా భు౨-౧౭-౨౨
29	౧	౨౭	శు॥ద౫౯ ౩౪మూ౩౨ ౫౯సిద్ధ ౧౦వ౨౨-౧౮ది౯-౧౫గా౨౬-౧౬శత౪రవిః౨౩అహః౨౯-౨౨క్రాం భు౨-౨౬
1	౧౯	౨౮	శ॥ ఏ౪౪-౪౩పూషా౨౯-౩౯వ్యతి౩౭-౧౦బ౧౭-౪ ౯౯-౨౮సర్వేషాంయేకాదశీ భు౨-౩౫చ౨౪
2	౨౦	౨౯	ఆ॥ ద్వా౪౦-౯ఉషా౨౭-౧౨వరీ౩౦ ౫౭కా౧-౪ రా౭-౩౬దగ్ధయోగః భు౨-౪౪చ౨౫
3	౨౧	౩౦	సో॥ త్ర౩౮-౩శ్ర౨౫-౪౮పరి౨౫-౩౬౯-౨౧రా౬-౯పూర్వాభాద్ర౧౧వి౩౭-౩౭ అహః ౨౯-౩౦ గావే మహాశివరాత్రిః ప్రదోషః భు౨-౫౨చ౨౬
4	౨౨	౩౧	మ॥ చతు౩౬-౨౮ ధ ౨౫-౩ శి౨౧-౧౨భ౭-౧౧రా౧౪-౪కృష్ణాంగారకచతుర్దశిమాసశివరాత్రిః అనధ్యయనత్రయం భు౩-౧చ౨౭ [భు౩-౧౦చ౨౮
5	౨౩	౧	బు ● ౩౬ శత౨౬-౧౨సి౧౭-౬౪చ౬-౧౩రా౩-౨౦శవే కేక్రాం అన్వాధానం పిండపితృయజ్ఞః ద్వాపరయుగాదిః

శు			
కే	శు౭ కుంభే రవిః ౪౪ధన షీ కుజః బ౧౦ కుంభే బు బ౧౩ మేషే శు		
ర-బు			రా
	గు కు	శ	

కుజచారః కుశశ్య౨ము ౧౫
కుంగుజ్యే౩కు౨౭-౫౬
కు౧౪మజ్యేశకు౪౪-౨౫
బ౪అమా కు౫౮-౧౫
బ౧౪మూ౨ము ౫-౧౮
బుధచారః బుశకు౨॥బు ౫
కు౬సోకుషా౩బు౫-౧౪

కు౮బుకుషా౪బు౪౧-౧౨
కు౧౪శ్రబు౧౬-౧౨
కు౧౩సోశ్ర౨బు౪౦-౩౫
కు౧౫బుశ్ర౩బు౫౭-౧౪
౩శశ్రబు౨౦-౩౩
బు౫సోధ౧బు౩ ౨-౨౩
బ౭బుధ౨బు౪౧-౨౪

బ౧౦శుధ౩బు౫౧-౨౩
బ౧౨అధని౪బు౫౬-౨౩
బ౧౪మశత౧బు౫౪-౨౫
గురుచారః
శు౧౧శజ్యే౩గు౧౬-౧౮
శుక్రచారః
శు౩శు [illegible]

శు౫ఆశుభా౧శు౩-౨౫
శు౭మంశుభా౨శు౪౯-౨౩
శు౧౦శుశుభా౩శు౩౬-౨౩
శు౧౩సోశు ౪శు౨౧
బ౧శుశేశు౧౦-౨౩
బ౩శశేశుశు౫౯-౨౬
[illegible] శు౭-౨౪

బ౧౦శుశశు౩౫-౧౮
బ౧౩సోఅశ్వ-శు౨౪-౧౨
శనిచారః
శు౬సోశనివక్రాగతిః౧౧-
రాహుకేతుచారా
శుశశు౩ రాహుః౩౧-౧౨
కేతుకేతుః౩ ౧౨

శ్రీరుధిరోద్గారినామ సం॥ ఫాల్గుణమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౫ కల్యాది ౫౦౨౪ హూణ 1924

6	౨౪	౨	గు॥శు ప్ర౩౭-౪పూభా౨౮-౪౮సా౧౫-౯౧కి౬-౩౬ ౧౨౪-౯పూభ ౨రవిః౪౭-౧౪అహః౨౯-౩౭ గ్రక్రాం యాగ కాలః భు౩-౧౯చ౨౯
7	౨౫	౩	శు॥ద్వి౩౯-౭ఉ౨ ౩౨-౭శు౧౩-౪౭బాల౧-౧త్యాజ్యాభావః సమశృంగ చంద్రోదయః భు౩-౨౮చ౩౦
8	౨౬	౪	శ॥తృ౪౯-౯కేవ౩౬-౨౬శు౧౩-౩తైగ౧-౩౩ది౪-౧౬భు౩-౩౭చ౧షాబాన్
9	౨౭	౫	ఆ॥చ౪౬-౧అశ్వి౪౧-౩౧బ౧౩-౧వణ౧-౦రాం-౯శాంతచతుర్థి భు౩-౪౬చ౨
10	౨౮	౬	సో॥పం౫౦-౨౮భర౪౭-౧౪ఐం౧౩-౩౧బవ౮-౧౦ది౭-౯పూభా౩రవిః౭-౧౮అహః౨౯-౪౫రావే భు౩-౫౫చ౩
11	౨౯	౭	మం॥ష౫౫-౧౨కృ౫౩-౧౫వై౧౪-౨౯కా౨౨-౪౫ది౨౦-౧౪భు౪-౪చ౪
12	౩౦	౮	బు॥స౬౦-౧౦రో౯-౧౮విష్క౧౫-౨౧౨౭-౪౫రా౭.౩౪త్రిద్యుస్పృక్ భు౪-౧౩చ౫
13	౧	౯	గు॥స౦-౧౦మృ౬౦-౧౦ప్రీతి౧౬-౯వం-౧౧ది౧౪-౪౦పూభా౪మీనేరవిః౨౭-౪౭అహః౨౯-౫౭ షడశీతి పుణ్యకాలః పరేషో డశఘటికాః భు౪-౨౩చ౬
14	౨	౧౦	శు॥అ౪-౨౫మృ౫-౨ఆయు౧౭-౦బ౪-౨౫ది౨౭-౫౨దగ్ధయోగః భు౦-౪చ౭
15	౩	౧౧	శ॥న-౨౦ఆర్ద్రా౧౦-౧౬సౌ౧౭-౧౭కౌల-౨౦రావి౧౨-౩౯భు౦-౧౨చ౮
16	౪	౧౨	ఆ॥ద౧౧-౨౯పున౧౪-౪౫శో౧౬-౪౭గ౧౧-౨౯రా౬-౧౧ఉభా౧ రవిః౪౮-౩౮అహః౨౯-౫౯ రవే భు౦-౨౦చ౯
17	౫	౧౩	సో॥ఏ౧౩-౩౭పుష్య౧౮-౧౬అతి౧౫-౪౬భ౧౩-౩౭రా౨౧-౩౭సర్వేషామేకాదశి భు౦-౨౮చ౧౦ [చ౧౧
18	౬	౧౪	మం॥ద్వా౧౪-౩౮ఆశ్లే౨౦ ౪౨సుక౧౩-౪౯బా౧౪-౩౮రా౨౧-౨౦పుష్యశీంపద్ద్వాదశీఆమలకపూజాప్రదోషః భు౦-౩౬
19	౭	౧౫	బు॥త్ర౧౪-౨౪మఘ౨౧-౫౬ధృ౧౦-౫౩తై౧౪-౨౪రా౧౧-౫౬రాత్రక్రాం కామదహనం భు౦-౪౪చ౧౨
2	౮	౧౬	గు॥చతు౧౨-౫౫పూఫ౨౧-౫౭శూ౬-౫౭వణ౧౨-౫౫రా౯-౩౦ఉభా౨౧౦-౦అహః౩౦-౪ మేషాయనగతో రవిః ౩౫-౫౩అన్వాధానం హోళికోత్సవః వసంతోత్సవః స్త్రీణాం చంద్రదర్శనం భు౦-౫౨చ౧౩ [భు౧-౦
21	౯	౧౭	శు॥◯పూ౧౦-౧౧ఉఫ౨౦-౪౩గ౨-౩వృ౪-౧౩బ౧౦-౧౧రా౧౦-౫౦ యాగకాలః బ్రహ్మసావర్ణికన్వాదిః
22	౧౦	౧౮	శ॥కృష్ణ ప్రతి౬-౧౩హ౧౮-౨౭ధ్రువ౯-౪౨కౌ౬-౨౨రా౭-౯రవే మృత్యుయోగః చాతుర్మాస్యస్త్వేష్టి భు౧-౮
23	౧౧	౧౯	ఆ॥ద్వి౧-౩౩చిత్ర౫౩-౬వి౧౫-౧౫వ్యా౪౨-౨౦గ౧-౩౩ది౨౮-౯ఉభా౩రవిః౩౧-౪౭ అహః ౩౦-౧౧ అవమా బ్రహ్మకల్పః భు౧-౧౬చ౧౬
24	౧౨	౨౦	సో॥చ౪౯-౫౧స్వా౧౧-౨౨హర్ష౩౪-౩౨బవ౨౨-౧౬ది ౨౪-౯ శుక్రాం కేతు భు౧-౨౪చ౧౭
25	౧౩	౨౧	మం॥ప౪౩-౨౨విశా౬-౫౯వజ్ర౨౬ ౨కౌ౧౬-౩౨ది౧౬-౧౩దగ్ధయోగః భు౧-౩౨
26	౧౪	౨౨	బు॥ష౩౭-౬అనూ౨-౨౫సిద్ధి౫౫-౩౩సి౧౮-౨౧గ౦-౪ది౧౫-౨౨ఉభ౪ రవిః ౫౩-౫౮అహః ౩౦-౧౭ అమృతసిద్ధయోగః భు౧-౪౦చ౧౯
27	౧౫	౨౩	శు॥స౩౦-౪౫మూ౫౩-౩౭వ్య౧౦-౨౨భ ౩-౪౫ ౯-౩౮ త్రిస్పృశా భు౧-౪౮చ౨౦
28	౧౬	౨౪	శు॥అ౨౫ ౭పూషా౫౦-౫పరి౨-౪౩పరి౫౨-౩౧కౌ౨౫-౭ది ౧౬-౧౨ అష్టమితిథిః శుక్రాం భు౧-౫౬చ౨౧
29	౧౭	౨౫	శ॥న౨౦-౧౩ఉషా౪౭-౨౫శి౪౯-౧౫౨౦-౧౩ది౯-౧౨రా౨౬-౪౪తిథిద్వయం భు౨-౪చ౨౨
3	౧౮	౨౬	ఆ॥ద౧౬-౧౬శ్ర౪౫-౪౫సిద్ధి౪౩-౩౦భ౧౬-౧౬శే.వ.౧-౧౩త్యా.ప౩-౫౫ ౨౫.౧౫శేవా రవిః ౧౬-౪౦ అహః ౩౦-౨౪ఏకాదశితిథిః వే భు౨-౧౨చ౨౩
31	౧౯	౨౭	సో॥ఏ౧౩-౨౭ధని౪౫-౧౭సా౩౮-౫౫బా౧౩-౨౭త్యాజ్యాభావ సర్వేషామేకాదశి భు౨-౨౦చ౨౪
1	౨౦	౨౮	మం॥ద్వా౧౧-౫౦శత౪౬-౦శు౩౫-౧౮తై౧౧-౫౦ది౩.౧౭శవే శుక్రాం ప్రదోషః భు౨-౨౮ ౨౫
2	౨౧	౨౯	బు॥త్ర౧౧-౨౬పూభా౪౭-౫౪శు౩౨-౩౮వ౧౧-౨౬ది౨-౩౦ రవిః౩౯-౪౯అహః౩౦-౩౦అనధ్యయన చతుష్టయం
3	౨౨	౩౦	గు॥చతు౧౨-౧౬ఉ౫౧-౨౧ ౩౦-౫౭శ౧౨-౧౬ది౩-౬భు౨-౪౪చ౨౭ [మాసశివరాత్రిః భు౨-౩౬చ౨౬
4	౨౩	౩౧	శు॥●౧౪-౧౫రేవ౫౫-౮ఐ౩౦-౬నా౧౪-౧౫ది౨౩.౪షడశీతిముఖః అన్వాధానం పిండపితృయజ్ఞః భు౨-౫౨చ౨౮
			శ్రీరక్తాక్షినామ సంవత్సర చైత్రమాస తిథివారాదయః శాలివాహనశకం౧౮౪౬ కల్యాది౫౦౨౫ హూణ 1924
5	౨౪	౧	శ॥శుక్ల ప్ర౧౭-౧౦అశ్వి౬౦-౧౦వై౯-౫౭బవ౧౭-౧౦ ద్వితీయాక్షయతిథిః దక్షిణశృంగోన్నతచంద్రోదయః భు౩-౦

	శు		
బు ౪-కే	శు౧౧మీనే బు బ౧౨మేషే బు ౯ వృషభే శు శు౭ మీనే రవిః		
			రా
కు	గు	శ	

కుజచారః
శు౧కుమా౩కు౩౨-౨౫
శు౬మా౪కు౯-౧౫
శు౧౧సోపూషా౧కు౭-౨౫
బ౧శపూషా౨కు ౨౮-౩౪
బ౭కుపూషా౩కు౪౭-౨౪
బ౧౩బుపూ౪కు౧౩-౨౫
బుధచారః శు౧గుశత౨బు౫౪

శు౨ ప్రాగస్తమితో బు౧౧-
శు౩శశత౩బు౫౦-౨౪ [౨౩
శు౫సోశత౪బు౪౪-౩౨
శు౭బుపూభా౧బు౩౫-౧౪
శు౮శుపూభా౨బు౨౮-౧౨
శు౧౦ఆపూభా౩బు౯-౨౦
శు౧౧సోపూభా౪బు౫౮-౪
శు౧౩బుఉ౧బు౪౫-౧౨

శు౧౫శుఉభా౨బు౨౪-౧౮
బ౨ఆఉభా౩బు౯-౪
బ౪సోఉభా౪బు౪౫-౧౨
బ౬బురే౧బు౨౧-౧౨
బ౭గురే౨బు౫౮-౫౪
బ౯శరే౩బు౩౦-౧౮
బ౧౧సోరే౪బు౫-౧౮
బ౧౨మఅశ్వ౧బు౯-౧౮

బ౧౪గుఅశ్వ౨బు౪౭-౧౧
బ౩౦ పశ్చాదుదితో బు౧౮-
గురుచారః బ౫మఅశ్వ౪గు౨౫
శుక్రచారః
శు౧గుఅశ్వ౨శు౧౭-౧౪
శు౪ఆఅశ్వ౩శు౧౦-౧౫
శు౭బుఅశ్వ౪శు౫-౩
శు౯శుభ౧శు౫౭-౧౨

శు౧౧సోభ౨శు౫౦-౧౧
శు౧౪గుభ౩శు౪౯-౩౩
బ౨ఆభ౪శు౪౬-౧౨
బ౬బుకృ౧శు౪౭-౩
బ౯శకృ౨శు౪౪-౧౪
బ౧౨మకృ౩శు౪౮-౧౪
బ౩౦శుకృ౪శు౫౦-౨౫
శని రాహు కేతు చారాః నష్టః

C. M. V. Sharma
Nalgonda

ఓం

ప్రస్తావన

ఓమ్ నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే । నిర్మలాయ ప్రశాన్తాయ దక్షిణామూర్తయే నమః॥

శ్రీమన్మహాదేవుని యాజ్ఞానుసారము ప్రవర్తమానంబగు మహాకాలచక్రమునం దొక యేడు ముగిసినది. బ్రహ్మకల్పమునందు ద్వితీయపరార్థమునందు సృష్ట్యాది ౧౯౫౫౮౮౫౦౨౪ సౌరాబ్దములు గడచినవి. కలియుగాది ౫౦౨౪ వత్సరములు నిండినవి. ప్రభవాదిచాంద్రమానాబ్దములు ౫౬ గతించినవి. శాలివాహనశకాబ్దములు ౧౮౪౫ ను క్రైస్తవశకాబ్దములు ౧౯౨౩ ను హిజరిశకాబ్దములు ౧౩౪౩ ను ముగిసినవి. దుందుభిసంవత్సర మస్తమయమును బొందినది. రుధిరోద్గారి సంవత్సర ముదయించినది. కాలమహాప్రవాహమునం దంతర్ధానములైన పరార్థములు కల్పములు మన్వంతరములు యుగములు శకములు సంవత్సరములు ప్రకృతి పరిపాకమునకు బరమలక్ష్యములు. అంతర్ధానములైన కల్పములు కల్పాంతములు యుగములు శకములు వత్సరములు నామమాత్రము లైనను యఖండమైన ధర్మప్రతిపాదనమును జేయుచున్నవి. అనంత కాలమహాప్రవాహమునందు సకల స్వరూపములు విలయమునొందినను రుధిరోద్గారిసంవత్సర ప్రభావమును యథావిధిగ ధర్మసంస్థాపనార్థము వినియోగపడగలదు. భగవదనుగ్రహము వలనను రుధిరోద్గారిసంవత్సరఫలమును ధర్మప్రదమై ప్రపంచశాంతి వర్ధిలుగాత !

ప్రపంచమహాప్రవృత్తియందు జీవజాలము లనవరతము సుఖప్రాప్తినిదుఃఖనివృత్తినిగోరుచు మహాప్రస్థానమును జేయుచున్నవి. స్వకర్మసిద్ధమైనదుఃఖమును నివృత్తిచేసి సుఖమును సాధించుట జీవయాత్రకు ఫలమైనను జీవప్రవాహము వికృతగతి నవలంబించుచు దుఃఖావృతము చేయుచున్న విధమును ప్రపంచవ్యవహారములు బోధించుచున్నవి. ప్రపంచము నావరించినమహాసమ్మోహమును నిర్మూలము చేయుటకు మహాదుఃఖానుభవము సంప్రాప్తమైనను మహాసమ్మోహిని యథాప్రకారము విహరించుచు తాండవమాడుచున్నది. ప్రపంచప్రవృత్తియందు సంప్రాప్తములైన మహాప్రళయములు ఘోరసంగ్రామములు మహామారులు జ్ఞానోదయమునకు సాధనములు గాఁజాలకున్నవి. దివ్యావతారచరితములు వేదప్రమాణములు తత్త్వోపదేశములు ధర్మసూత్రములు నిత్యానుభవములు సుఖప్రస్థానమునకు సాధనంబులు గాకున్నవి. దుఃఖసాగరంబున మునిగియున్న వర్తమాన సంధిసమయమునందు ప్రపంచమునకు తరణోపాయమును నిర్ణయించుట పరమధర్మమైనను ధర్మనిర్వహణ మనుదినము దూరస్థమగుచున్నది. దుఃఖమునకు మూలములైన కామము లోభము మోహము మదము మాత్సర్యము ప్రవర్ధమానంబులగుచు సంక్షోభమునకుసాధనంబు లగుచున్నవి. ప్రపంచమునందు దృష్టి నేమూలకు బ్రసరింప జేసినను దుఃఖనిశ్శ్వాసములు గోచరము లగుచున్నవి. మానవహృదయమునకు సహజమైన విశ్వాసానురాగము లంతర్ధానములై ద్వేషాసూయభావములు పొడసూపుచున్నవి. స్వార్థపరములైన మతభేదములు జాతిద్వేషములు రాజ్యవైరములు ధనప్రయోజనములు గౌరవలక్ష్యములు వృత్తిభేదములు మహాసంక్షోభమును గలుగజేయుచున్నవి. మహాసంక్షోభమునకు మూలమైన మహాసంగ్రామము పేరున కంతము నొందినను సంక్షోభము ప్రపంచమునం దంతటను విచ్చలవిడిగ విహరించుచున్నది. అశాంతి పెరుగుచున్నది. పరిణామ మగమ్యగోచరమై మహాపరివర్తనము శాంతిస్థాపనమునకు శరణ్యముగ నున్నది.

మహాసంక్షోభమునకు మూలమై చిరకాలసంవర్ధితములైన సంక్షోభబీజములు వివిధవ్యవస్థలందును గోచరంబగుచున్నవి. ప్రపంచవ్యాప్తములైనపాశ్చాత్యసంస్కార బీజములు సకలజాతులందును వివిధరాజ్యములందును భిన్నసంస్థాపన లం

విక్షోభ బీజములు

దును సంవర్ధితంబులై సంక్షోభమునకు మూలములైనవి. ఆయుధధారణము విజయమునకు సాధనముగ బరిణమించినది. సంహారసాధనము లైన ఆయుధాగారములు విషసంస్కారబీజములను వృద్ధిచేసినవి. భాగ్యాగమనమునకు మూలములైన సంస్కారములు స్వార్థారాధనమును వృద్ధిచేసినవి. భోగారాధనమునకు సాధనము లైన సంస్థాపనలు సంరంభమును పెంచినవి. ఆయుధములు ధనము మహత్వమునకు ప్రమాణములుగఁ బరిణమించినవి. ఆయుధముల ఝుణఝుణధ్వనులు టంకముల నాదములు మానవహృదయమునందు స్థిరాసనమును గైకొనినవి. ఆయుధపూజ ధనపూజ పురుషార్థసాధనములుగ బరిణమించినవి పాశ్చాత్యజాతులు ప్రతిష్ఠించిన వరదేవతలు ప్రపంచమున కారాధనదేవతలై విచిత్రస్థితినిఁ గలుగజేసినవి. ఆయుధపూజ ధనబలిని ధనపూజ ఆయుధబలిని గోరుచు భస్మాసురవరములుగఁ బరిణమించినవి. ఆయుధపూజ కన్ని రాజ్యముల సంపదలును బలియగుచున్నవి. దుర్భరములైన పన్ను లవసరములై రాజ్యాదాయ మాయుధారాధనమునకు వినియోగపడుచున్నది. రాజ్యాదాయమును వృద్ధిచేయుటకాయుధారాధన మవసరమై పరపీడనము విజృంభించినది. పరపీడన సామర్థ్యము స్వజాతీయాభిమానముగను జాతీయప్రతిభకు లక్షణముగను బరిణమించినది. స్వజాతీయాభిమానము భాగ్యారాధనమునకును భోగానుభవమునకును నధికారాభిమానమునకును శ్రేష్ఠతాభిమానమునకును లక్ష్యమై మహాసంక్షోభమును గలుగజేసినది. ఈ మహాసంక్షోభము మహాసంగ్రామ మంత మొందినను విపరీతాకారమును దాల్చి ప్రపంచమునందు భీకరాకృతితో సంచారము చేయుచున్నది. సకలదేశములందును సంరంభము విహరించుచున్నది. రాజ్యాంగసంరంభము సాంఘికసంరంభము ధనసంరంభము జాతీయ సంరంభము స్వాధికారాభిమానసంరంభము సంక్షోభమును గలుగజేయుచున్నవి. మహాసంగ్రామాపేక్షితఫలము లైన శాంతియును ధర్మమును నదృశ్యములై యశాంతియును నధర్మమును సంగ్రామానలమును రగుల్చుచున్నవి. ప్రపంచశాంతికి పాశ్చాత్యహృదయము నావరించిన మహాతృష్ణ ప్రతిబంధకముగ నున్నది. ప్రపంచసంపద లీ మహాతృష్ణ నుపశమింపజేయుటకు వినియోగపడుచున్నను తృష్ణాదేవికి శాంతి గలుగకున్నది.

గతకాలసంస్కారజన్యము లైన దుఃఖబీజములను దుందుభి సంవత్సర మనుభవించినది. ఆ సంస్కారముల ఫలమును రుధిరోద్గారిసంవత్సరము ప్రసవింపనున్నవిధమును గతసంవత్సరానుభవము చాటుచున్నది. ప్రపంచమునం దంతటను నాసురభావము తాండవమాడుచున్నది. రాక్షసబలము రాజ్యము చేయుచున్నది. మారణయంత్రములు ప్రజానాశనమునకు వినియోగపడుచున్నవి. ధర్మనాశనము గలుగుచున్నది. ఆంగ్లదేశమునందు లక్షలకొలది ప్రజలు పనిపాటులు లేక యల్లాడుచున్నారు ఫ్రాన్సు మహాసైన్యమును సమకూర్చి సంక్షోభమును గలుగజేయుచున్నది. నిరాయుధులైన జర్మనులను నిర్బంధించుటకు పూనుకొని జర్మనుదేశము నాక్రమించినది. సీతాపహరణమునకు బూనినది. నిరాయుధులైన జర్మనులు సహాయనిరాకరణధర్మము నవలంబించుచున్నారు. ఇటలీలో సాంఘికపరివర్తనము గలుగుచున్నది. రుష్యాయందు సోవిటు విధానము మహాసంక్షోభమును గలుగజేయుచున్నది. గ్రీకురాజ్యము దురాశాఫలము ననుభవించుచున్నది. తురుష్కరాజ్యము జయభేరిని మ్రోగించినను పాశ్చాత్యరాజ్యముల పాశబంధములను వదలించుకొనజాలకున్నది. అమెరికా జపాను దేశములు ధనారాధనమును జేయుచు ధర్మవిజయమునకుఁ దోడ్పడజాలకున్నవి. చీనాదేశ మంతఃకలహములతో నిండి బీభత్సముగ నున్నది. భరతఖండము నిర్బంధముల ననుభవించుచు నాత్మశక్తిని గోల్పోయి దుఃఖవేదన ననుభవించుచున్నది. సకలదేశములందును నశాంతి యనంతమైనరూపభావములతో సంచారము చేయుచున్నది. ప్రపంచావృతమై ప్రచండమైన యశాంతి భీకరసంగ్రామరూపమును దాల్చుననుటకు సూచనలు గన్పించుచున్నవి.

మహాప్రళయమునకు మూలమైనను మహాసంగ్రామానలము పేరునకు చల్లారినను సంగ్రామానలప్రభావము ప్రపంచము నావరించినది. బ్రిటీషుద్వీపములందు 20,00,000 ప్రజలు పనిపాటులు లేక రాజకీయసాంఘికపరివర్తనము నభిలషించుచున్నారు. రాజ్యాధికారులు ధనాయుధబలములతో స్వీయస్వత్వములను సంరక్షించుకొనుచున్నారు. ఫ్రాన్సుదేశము మహాబలముతో జర్మనుదేశము నాక్రమించుకొని మహాసంక్షోభమును కలుగజేయుచున్నది. రుష్యాదేశము మహాపరివర్తనమయమై భయసంభ్రమములను గలుగ జేయుచున్నది. తురుష్కదేశము విఫలమనోరథమై సంగ్రామము

నకు సిద్ధమగుచున్నది. యూరోపుఖండమునందుగల శేషించిన రాజ్యములన్నియును సాయుధపాణులై సంగ్రామమునకు సంసిద్ధములగుచున్నవి. దురాశాగ్రస్తమై దైన్యస్థితికి పాలైనజర్మనుదేశము నిస్సహాయస్థితి ననుభవించుచున్నది. నానాజాతిసమితియందు జేరిన రాజ్యములన్నియును ధర్మసంస్థాపనమును జేయుటకు శక్తిలేక వెనుకాడుచున్నవి. ప్రపంచము నావరించిన దురాశాలోభమోహమదమాత్సర్యములు యథేచ్ఛగా విహరించుచున్నప్పుడు ప్రపంచశాంతి చేకూరుట యసంభవము. యూరపురాజ్యములైదు వందల ఏండ్లనుండియును సుఖారాధనమునకు జేసిన విశ్వప్రయత్నములు దుఃఖాంతములైనను జర్మనులమహాదుఃఖానుభవము ప్రత్యక్షముగగన్పించుచున్నను ప్రపంచమునకు జ్ఞానోదయము గలుగని విధమును వర్తమానపరిస్థితులు సహస్రముఖములను విశదముచేయుచున్నవి. పాశ్చాత్యరాజ్యములు చిరకాలము కష్టపడి సంక్షోభమును మహాదుఃఖమును గలుగజేసి రాక్షసబలాధారమున గడించిన మహాసంపదలు నాలుగేండ్లలో మటుమాయమైనవి. పాశ్చాత్యసభ్యత్వాధికారమునను నిర్మితములైన పరిశ్రమలు-వ్యాపారములు - సంపదలస్థితులు - ధర్మసిద్ధాంతములు కూలిపోయి పాశ్చాత్యరాజ్యములన్నియును కర్తవ్యమును కనుగొనలేక పరితపించుచున్నవి. పాశ్చాత్యరాజ్యముల దృష్టి పూర్వమువలెనే పరాక్రమణాయత్తమైనవిధమును వర్సేలు సంధినుండి లాసేను సమావేశమువఱకును జరిగిన రాజ్యవ్యవహారములు వ్యక్తముచేయుచున్నవి. వర్సేలు సంధిసభయందు నాటిన విషబీజములు గతించిన నాలుగేండ్లయందును అనంతములైన విషఫలములను సమకూర్చినవి. పాశ్చాత్యరాజ్యములు స్వకర్మసంజాతములైన విషఫలముల ఫలము ననుభవించుచున్నను స్వీయసంస్కారమున కనుకూలమైన విషబీజములనే తిరిగి వృద్ధిజేయుచు ప్రపంచమును మహాదుఃఖమార్గమునను నడుపుచున్నవి. పాశ్చాత్యరాజ్యముల దురహంకారము-స్వార్థపరత్వము-రాక్షసబలము - పరస్పరసంహారమునకు వినియోగపడి మహాప్రళయమునందు ధర్మసంస్థాపనార్థము పరమశాంతస్వరూపుఁ డవతరించుట జగన్నాటకసూత్రధారియొక్క సంకల్పమై యుండును. ప్రళయబీజములకు ఫలము మహాప్రళయముగాని శాంతి గాజాలదు. భారతేతిహాసపురాణములయందు వర్ణింపబడిన కల్క్యవతారావతరణసమయ మాసన్నమైనదని సంక్షోభాయత్తమైన ప్రపంచపరిస్థితులుసూచించుచున్నవి.

క. భగవంతుం డగు విష్ణుఁడు
జగముల కవ్వేళ రాక్ష◆సవ్యథగలుగుం
దగ నవ్వేళలఁ దడయక
యుగయుగమునఁ బుట్టి కాచు ◆ నుద్యల్లీలన్.

ప్రపంచ ప్రవృత్తియందు మహాప్రస్థానమునకు సృష్టిస్థితిలయావస్థలు సాధనములైనను కొన్నిసమయములయందు మందశాంతిస్థితికంటెను తీవ్రప్రళయము పరమసాధనము కాగల విధమును ప్రపంచేతిహాసము లుపదేశించుచున్నవి. ఆ యుపదేశధర్మము సుస్థాపితమగుటకు సన్నిహితమైన ప్రళయావస్థ సాధనమగుట భగవన్నిర్ణయముగ నుండును. ఆ కల్యాణధర్మయుగోదయమునకు సకలజాతులును రక్తాక్షిసంవత్సరమందు ప్రాచీనసంస్కారసంజాతములైన స్వార్థప్రయోజనములను విసర్జించి నవయుగారంభయోగ్యములైన పరార్థప్రయోజనముల స్వీకరించి స్వాగతంబు నొసంగుచు సంసిద్ధములగుటకు భగవంతుఁ డనుగ్రహించుగాక!

మహావిలయమునకు మూలములైన ఇకారాంతసప్తవర్షకమునందును దుందుభి యస్తమించి రుధిరోద్గారి యుదయించినది. ఈసప్తకమునందు కాళయుక్తికి శుక్రుడు, సిద్ధార్థికి కుజుడు, రౌద్రికి రవి, దుర్మతికి శని, దుందుభికి బుధుడును నేలికలై మహాసంక్షోభమును గలుగజేసిన విధమును గతించిన యైదేండ్లదుఃఖానుభవము విశదముచేయుచున్నది. రుధిరోద్గారి సంవత్సరమును గతాబ్దముల దుఃఖసంస్కారానుభవము ననుభవించునని నమ్ముటకు సూచనలు గలవు. రుధిరోద్గారిసంవత్సరమునకు ప్రచండమార్తాండుడు ప్రభువు. ఫలము: యుద్ధము స్వల్పవృష్టి. ప్రజలకు రాజభయము. శస్త్రచోరాగ్నిభయము. శుక్రుడు మంత్రి సేనాధిపతి మేఘాధిపతి గ్రామపాలకుడు. ఫలము: సువృష్టి గోక్షీరాభివృద్ధి వృక్షఫలాభివృద్ధి స్త్రీసంయోగప్రీతి శ్వేతధాన్యాభివృద్ధి. చంద్రుడు సస్యాధిపతి పరీక్షకుడు నీరసాధిపతి పురోహితుడు. ఫలము: వరిపంట క్షీరాభివృద్ధి సస్యసమృద్ధి విద్యాభివృద్ధి వృక్షఫలాభివృద్ధి ధాన్యాభివృద్ధి లోహాభివృద్ధి సువర్ణమౌక్తికాభివృద్ధి వస్త్రాభివృద్ధి. శని ధాన్యాధిపతి. ఫలము: కృష్ణధాన్యాభివృద్ధి సూక్ష్మధాన్యాభివృద్ధి. గురువు అర్ఘాధిపతి దైవజ్ఞాధిపతి ఫలము: సువృష్టి సస్యధనసమృద్ధి నిత్యోత్సవములు రాజ్యనీతి బుద్ధికుశలత.

బుధుడు రసాధిపతి. ఫలము: తైల ఘృత గుడ పిప్పలీ శుంఠి హింగులలశనాదికాభావము. కుజుడు గణకుడు— ఫలము: విషబాధ అగ్నిబాధ శస్త్రబాధ పరస్పర వైరుద్ధ్యము అపరసస్యనష్టము. కృష్ణుడు పశుపాలకుడు. ఫలము: పశువృద్ధి సుభిక్షము తృణవర్షాభివృద్ధి. సంవత్సరపు సామాన్యఫలము:

శ్లో. ఆహవే నిహతా స్సర్వే భూపాహోగ్రై స్తథాజనాః
తథాపి తత్ర జీవంతి రుధిరోద్గారి వత్సరే.

గ్రహములసంయోగమును సమస్తకమును నరిష్టములకు గారణం బగునని దైవజ్ఞులు నిర్ణయించిరి. దైవజ్ఞు లీ యరిష్టరోగములను నిర్ణయించిరి:

శ్లో. రవిమందా వేకరాశౌ నృపాణాం కలహం భవేత్
బుధమందా వేకరాశౌ దుర్భిక్షం వ్యాధిపీడనం.
భౌమేజ్య మందాయది యేకరాశౌ పరస్పరం సప్తభేన్వితాస్స్యుః
సాకేత లంకాపురి మధ్యదేశే క్షుధా భయం శస్త్రభయం నరాణాం.
యావన్మార్తాండసూనుః ప్రవిశతి ధనుషం మీనకన్యేచ రాశౌ
తావద్రాజేంద్రపీడా జనపతిమరణ క్షుత్పిపాసాది ఘోరాః.
యద్యేకరాశౌ గురు భార్గవౌచేత్ గురోః కళత్రేచ భృగుస్తు వక్రీ
సిద్ధంహి యుద్ధం మనుజాధిపానాం వృష్టేర్వినాశంసముపైత్రితద్వత్.

సంగ్రామము సంక్షోభము విప్లవము విద్వేషము సామాన్యఫలములని గ్రహస్థితి కనుకూలముగ లోకస్థితియును విశదము చేయుచున్నది. యూరపు రాజ్యములకు మహాసంగ్రామానుభవము శ్మశానవైరాగ్యముగ బరిణమించినది. సంగ్రామానలదగ్ధములైన దేశములు దుఃఖవేదనముననుభవించుచున్నను సంగ్రామానల ముపశమనమును బొందక యే దుఃఖసాధనములను నపారముగ నిర్మించుచున్నవి. మహారాజ్యములవలె స్వరాజ్యములును లోభగ్రస్తములై ప్రజలను సంపదలను లోభదేవతకుబలి నిచ్చుచున్నవి. లోభమహాదేవత తన పరివారముతో విహారము చేయుచు నఖండమైనయశాంతిని కలుగజేయుచున్నది. లోకావృతమైన యశాంతస్థితియందు గతకాలాగతములైన ప్రళయసంస్కారబీజములు రుధిరోద్గారిసంవత్సరమందును ప్రళయాకారమును దాల్చుటకు ప్రపంచపరిస్థితులు పరిపక్వముగ నున్నవి. పరిపక్వములైన ప్రళయబీజముల నుపశమింపజేసి లోకకల్యాణమునకు భగవంతుడు శాంతిని గలుగజేయును గాక.

ఆసియా లబ్ధావకాశము

ఐరోపామహాసంగ్రామ మాసియాఖండమునకు క్షణకాల ముచ్ఛ్వాస నిశ్శ్వాసములను విడుచుటకు భగవదనుగ్రహమువలన గలుగజేసినది. యూరపు రాజ్యములు పరస్పరసంహారసాధనములను నిర్మించుచు నాసియాదేశముల కాత్మ పరిశోధనమున కవకాశములను గలుగజేసినవి. విజయమును బడసిన రాజ్యములకును పరాజితములైన రాజ్యములకును భాగలబ్ధములను నిర్ణయించుకొనుట దుస్తరమైనది. ఫ్రాంసుదేశమునకును గ్రేటుబ్రిటనునకును గ్రీసుదేశమునకును తురుష్క-రాజ్యగ్రసనము దుర్భరమై అన్యోన్యకలహమును వృద్ధిజేసినది. యూరపుఖండమునందు దండనీతి నవలంబించిన ఫ్రాంసుదేశ మాసియాఖండమునందు దానోపాయ మవలంబించినది. తురుష్కులతో సంధిజేసి తురుష్కుల ప్రతాపవిజృంభణమున కవకాశము గలుగజేసినది. తలతిరిగి ప్రవర్తించిన గ్రీకుబలములను మూడువారములలో ఆసియాఖండమునుండి వెడలగొట్టి తురుష్కులు నిస్సహాయస్థితియం దుండినను వారికి సహజమైన శౌర్యప్రతాపములను విశదము చేసిరి. తురుష్కవిజయములతో నాసియాఖండప్రతిభయును మహమ్మదీయప్రపంచ ప్రతాపమును తలయెత్తినవి. రాక్షసబల ప్రదర్శనమునందైనను పాశ్చాత్యరాజ్యములకుగల ప్రతిభ ప్రాచ్యరాజ్యములకును గలదను సత్యమును జపానీయులు ప్రతిపాదించిన విధముననే తురుష్కులు సయితము ప్రతిపాదించి యాసియాఖండమున కాత్మసంస్మరణమును గలుగజేసిరి. తొంబదికోట్ల ప్రజలకు ప్రబోధము గలిగి ఆత్మబలప్రకర్షమును జేయుటకు తగిన అవకాశము గలుగునపుడు ప్రపంచపరిస్థితులు మాఱగల విధమును ఆసియాఖండ విజయములు విశదము చేసినవి. అనిత్యమైన రాక్షసబలవిసర్జనమును జేసి ఆత్మబలసాధనమున ప్రపంచశాంతిని స్థాపింపగల విధమును నాసియాఖండ విజయమును ప్రతిష్ఠింపగల విధమును శిరోభూషణమైన భరతఖండము విశదము చేసినది.

గత సంవత్సరమునందు నిరంకుశాధికారవర్గము నిర్బంధాయుధములను విచ్చలవిడిగ ప్రయోగించి ఆత్మసంరక్షణమును జేసికొన్నవిధమును గత సంవత్సర వ్యవహారములు విశదము జేయుచున్నవి. శాంతిసందేశకరుడగు గాంధిమహాత్ముడు కారాగృహమందు నిర్బంధము ననుభవించుచున్నాడు. వేలకొలది దేశసేవకులు శాంతిసంరక్షణవ్యాజమునను నిర్బంధముల ననుభవించిరి. మతధర్మసంరక్షణదీక్షను వహించిన అకాలీలు వేలకొలది

నిర్బంధములకు గురియైరి. ప్రజలకు వారి జన్మస్వత్వములను బోధించిన దేశభక్త వేంకటప్పయ్యగారు శ్రీమతి దువ్వూరి సుబ్బమ్మగారు మున్నగు దేశభక్తులు నిర్బంధముల ననుభవించుచున్నారు. దేశమంతయును నిర్బంధాస్త్రమయమై హృదయవేదనమునకు గారణంబైనను ప్రజలు ప్రశాంతస్వభావము గలిగి భారతహృదయమునకు సహజమైన నిగ్రహయోగమును బూని ప్రపంచశాంతికి సాధనమైన ధర్మమార్గమును ప్రదర్శించిరి. లోకప్రియుడైన గాంధిమహాత్మును మహానాయకులు బంధుమిత్రాదులు మహాకష్టముల ననుభవించుచున్నను ప్రజలు నిగ్రహపరాయణులై అసహాయోద్యమ ప్రతాపమును లోకమునకు విశదముచేసి ప్రపంచోద్ధరణమునకు సాధనమైన ధర్మమార్గమును ప్రపంచకల్యాణమునకు సాధనము గాగలవిధమును స్వయందుఃఖానుభవమువలనను విశదము జేసి ధర్మవిజయమును ప్రతిష్ఠించిరి. ఈధర్మవిజయము పరమారిష్టదాయకమైన రుధిరోద్గారి సంవత్సరమందును స్థిరమై వికసించి భారతదేశకల్యాణమునకును ప్రపంచకల్యాణమునకును స్థిరశాంతికిని వినియోగపడుటకై దివ్యమంగళమూర్తి విశ్వేశ్వరుడు తోడ్పడుగాక!

రుధిరోద్గారి సంచిక

భగవదనుగ్రహమువలనను ఆంధ్రుల యాదరణపోషణమువలనను ౧౩ సంచికల నాంధ్రప్రపంచమునకు సమర్పించితిమి. పదునాల్గవ సంవత్సరాది సంచికను మొదటిసంచికలవలెనె సకాలమున కాంధ్రలోకమునకు సమర్పించుటకు దోడ్పడిన యాంధ్రమహాజనులకు వందనశతములు. సాధారణ సంవత్సరాదిని ప్రారంభమైన సంవత్సరాది సంచికల ప్రచురణ మీ పదుమూడేండ్లును నిర్విఘ్నముగ ప్రచురణమునకు దోడ్పడిన మహాజనులకు కృతజ్ఞులము. ఈస్వల్పకాలమునందే ప్రపంచమునందు గలిగిన మహాపరివర్తనమును సంచికలు దెలుపుచున్నవి. ఈస్వల్పకాలమునందు రాజ్యాంగములు సంస్కరింపబడినవి. మహాసంగ్రామము మహాబీభత్సమును గలుగజేసినది. సామ్రాజ్యములు రాజ్యములు మాయమైనవి. అన్నిదేశములందును ప్రజాహృదయమునందు స్వాతంత్ర్యదేవత స్థిరాసనమును గైకొన్నది. ప్రపంచావృతమైన మహాప్రబోధము భారతదేశమందు సహజప్రకాశముతో వెలుంగుచున్నది. ఈ మహోత్సవసందర్భమునందు ఆంధ్రులును యథాశక్తిని ధర్మనిర్వహణమును చేయుచున్నవిధమును సంవత్సరాదిసంచికలు విశదముచేయుచున్నవి. దేశకాలపాత్రస్థితుల కనురూపముగ సంచికల స్వరూపమును మాఱినది. సర్వాంగశోభితమైన యాంధ్రత్వమును సంకీర్తనముచేయగలభాగ్య మింకను సంచికకు కలుగలేదు. దైవానుగ్రహమువలనను నాంధ్రుల సహాయమువలనను నీభాగ్య మచిరకాలముననే గలుగునని నమ్ముచున్నాము. సంచికయందు ప్రచురితములైన వ్యాసములు ప్రజాప్రబోధమునకు నిదర్శనములు. దేశమును కలవరపెట్టుచున్న శాసనసభాబహిష్కార విషయమును శాసనోల్లంఘన విషయమును గయాకాంగ్రెసు నిర్ణయించినవిధమును శ్రీయుత పట్టాభిసీతారామయ్యగారి వ్యాసము తెలుపుచున్నది. ప్రజాహృదయమును కలవరపఱచుచున్న రాజకీయపరిస్థితులు-ఖిలాఫత్ జాతీయవిద్య నిర్బంధములు మొదలగు విషయములకు సంబంధించిన వ్యాసములు త్రిలింగదేశము, శరీరవ్యాయామము ఆంధ్రవాఙ్మయ నిరీక్షణము సంగీతము మొదలగు వ్యాసములును, కథలును, భావగీతములును పద్యములును ఇందుగలవు. రసభావభరితములైన ఇందలి పద్యములు - గీతములు - నవోద్యమదీపితములైన వ్యాసములు ప్రజాహృదయమునందు వికసించుచున్న యాంధ్రప్రబోధమును విశదము చేయుచున్నవి.

చిత్రపటములు

సంచికయందు ముద్రితములైన చిత్రపటముల సందర్శనము సయితము దేశపరిస్థితులకు మహావ్యాఖ్యానముగ నుండగలదు. గాంధియవతారమును స్వరాజ్యవికాసమును పాంచాలీపరాభవమును స్వరాజ్యవృక్షమును దెలిపెడి చిత్రపటముల యవలోకనము ప్రజాహృదయమునందు గాఢముగ నెలకొనిన గాంధిభక్తిని స్వరాజ్యవాంఛను విశదము చేయుచున్నది. పవిత్రమైన గయాక్షేత్రమునందు గూడిన భారతజాతీయ మహాసభకు సంబంధించిన చిత్రపటములనేకములు గలవు. జాతీయమహాసభామంటపమును మంటపద్వారమును మంటపాంతర్భాగములను సభావేదికను, వేదికస్థోపన్యాసకులను దెలిపెడి పటములును గలవు. ప్రపంచోద్ధారకమూర్తియైన బుద్ధదేవుడు బుద్ధత్వమును బడసిన బుద్ధగయాక్షేత్రపటమును బుద్ధదేవుని పటమును గలవు. స్వరాజ్యపురమునకు సంబంధించిన పటములందు ధర్మప్రతిపాలనమునకు రాజ్యవిసర్జనము చేసిన బుద్ధదేవుని పటమువలెనె అసహాయోద్యమ ధర్మ

పాలనమునకు రాజ్యమును విసర్జించిన శ్రీగోపాలదాసు దేశాయి దంపతుల చిత్రపటము ముద్రింపబడినది. అసహాయోద్యమప్రస్థానమును ధర్మసంరక్షణమునకై జయప్రదముగ జేసిన అకాలీలపటములును దేశసేవకై శ్రీకృష్ణజన్మస్థానము నలంకరించిన దేశసేవకుల పటములును ఆంధ్రరాష్ట్రీయసభకు సంబంధించిన పటములును ఇందు గలవు. ఏలూరు పురవాసులైన పంచమసోదరుల పటమును పంచమసోదరుల పురోవృద్ధికి నిదర్శనముగ నున్నది. స్థలాభావముచేతను, నితర కారణముల చేతను చేరిన వ్యాసములందును పటములందును కొన్నిటిని ముద్రింపజాలనందులకు ప్రేక్షకులను మన్నింప వేడుచున్నాము.

ముఖపటము

ముఖపటమునందు గాంధీమహాత్ముడు నిర్దేశించిన శాంతియుతమైన స్వరాజ్యోద్యమవికాసము చిత్రింపబడినది. లోకరక్షకుడు శ్రీకృష్ణపరమాత్ముడు స్వరాజ్య మంగళాచరణమును దివ్యస్థానమునుండి చేయుచున్నాడు. శాంతమూర్తి బుద్ధదేవుడు శాంతమార్గమునను స్వరాజ్యతేజమును ప్రసరింపజేయుచున్నాడు. గాయత్రీదేవి దశహస్తములయందును శాంతిముద్రలను ధరించి స్వరాజ్యమునకును లోకశాంతికిని మహాశక్తిని ప్రసరింప జేయుచున్నది. బుద్ధాలయము హిందూదేవాలయము మహమ్మదీయమసీదు క్రైస్తవచర్చి భిన్నత్వమునకు లక్ష్యములైనను నేకత్వధర్మలక్ష్యమును బోధించుచున్నవి. దేవతాప్రసాదమునకు భాజనుండైన గాంధీమహాత్ముడు నిర్బంధితుడైనను స్వరాజ్యవిజయధ్వజమును హస్తములందు ధరించి స్వరాజ్యప్రాప్తికిని లోకకల్యాణమునకును శాంతిప్రదమైన ధర్మసాధనమును ప్రకటించుచున్నాడు. రాగద్వేషభావభరితమైన ప్రపంచపు కర్ణపుటములయందు శాంతినాదము చొరకున్నది. విశ్వరూపసందర్శనానంతరము విజయుడు వేడిన సౌమ్యస్వరూపసందర్శనమునే చేయుటకు వర్తమానసమయమునందును ప్రపంచము పరితపించుచున్నది. గాంధిమహాత్ముడు నిర్దేశించిన సౌమ్యదీక్షను భారతీయులు వహించి స్వరాజ్యసంరంభమునందు విజయమును శ్రీపరదేవతానుగ్రహమునను బడసి లోకమునందు శాంతి ధర్మవిజయస్థాపనమును జేయుదురుగాత!

ప్రపంచప్రవృత్తి

అనంతకోటిబ్రహ్మాండభరితమైన ప్రపంచప్రవృత్తిని సంభావనచేయుట దుస్తరము. అనంతములైన గోళములు గ్రహతారకాగణములు మహాభూతములు ప్రవృత్తిప్రభావమును విశదము చేయుచున్నవి. మహాప్రవృత్తియందు సృష్టిస్థితిలయములు కాలానుగుణముగ సృష్టిపరిణామమునకు సాధనము లగుచున్నవి. సృష్టియందు స్థితి - స్థితియందు లయము-లయమందుసృష్టి-ప్రపంచప్రవృత్తిపరిపాకమునకు విచిత్రసాధనములు. బ్రహ్మాండభాండమునందాక క్షణమునం దనంతములైన గోళములు జీవజాలములు పుట్టుచు గిట్టుచు నున్నవి. తత్త్వజ్ఞులకీ ప్రవృత్తిరహస్యము గోచరంబగుచు సత్యగ్రహణమునకు సాధనంబైనను సామాన్యులకు భయసంభ్రమములకు సాధనం బగుచున్నది. సకలజీవములు స్వయంకృతప్రపంచమునందు మునిగి తేలుచు ధర్మార్థమును కనుగొనజాలకున్నవి. స్వీయాంతర్గతములైన భావములనే చరాచరప్రపంచమునందంతటను ప్రతిబింబింపజేయుచు జీవజాలములు స్వయంకృతపాశబంధనములను నిర్మించుకొనుచున్నవి. ఈబంధనకల్పనల స్వభావము పరమానర్థములను గలుగజేయుచున్న విధమును ప్రపంచప్రవృత్తి దెలుపుచున్నది. వ్యక్తులందును జాతులందును నీ బంధనమే పరపీడకు గారణం బగుచున్న విధమును దృష్టి నేమూలకు మఱల్చినను ననంతములైన దృష్టాంతములు గనిపించుచున్నవి. వ్యక్తులాత్మోత్కర్షను గోరుచున్నవి. జాతులాత్మప్రతిభను గోరుచున్నవి. ఈ స్వప్రయోజనపరాయణత్వ మాత్మవంచనమునకును పరపీడనమునకును గారణం బగుచున్నను మానవదృష్టి బాహ్యప్రపంచమునుండి ఆత్మనిరీక్షణమునకు మఱలకుండుట సంతాపకరము. పాశ్చాత్యప్రపంచము నావరించిన మమకారాహంకారముల ఫలమీతత్త్వార్థములకు మహావ్యాఖ్యానముగ నున్నది. సామ్రాజ్యనిర్మాతలకు మహాసామ్రాజ్యములు సంతృప్తిని గలుగజేయలేదు. కుబేరులకు పదార్థములు సంతృప్తిని గలుగజేయుటలేదు. భోగులకు స్వర్గములు తృప్తిని గలుగజేయుటలేదు. వర్తకశ్రేష్ఠులకు వాణిజ్యాధిపత్యము తృప్తినిగలుగజేయుటలేదు. మతగురువులకు మతవ్యాపనము తృప్తిని గలుగజేయలేదు. పాశ్చాత్యరాజ్యముల రాజ్యవ్యాపనము వ్యాపారవిజృంభణము మతప్రచారము ధనార్జనము ప్రపంచమంతట

భమునకును పరస్పరవినాశనమునకును సాధనములుగ పరిణమించినను పాశ్చాత్యనిరీక్షణమునందు భేదము గలుగని విధమును గతసంవత్సరవృత్తాంతము వ్యక్తము చేయుచున్నది. రూరుప్రదేశాక్రమణము లాసేనుసంధినియమములు భారతదేశనిర్బంధములు యూరపురాజ్యముల నావహించిన మమకారాహంకారములకు పరమప్రమాణములుగ నున్నవి. ప్రపంచవ్యవస్థలను దగ్ధపటలము చేసిన మహాసంగ్రామానంతరమున సైతము రాజ్యలోభము ధనలోభము వ్యాపారలోభము జాతీయాహంకారము యథేచ్ఛగా విహరించుచు మహాసంక్షోభబీజములను వృద్ధిజేయుచున్నవి.

మహాసంగ్రామము

వర్తమాన మహాసంక్షోభమునకు మూలకారణమైన ఐరోపా మహాసంగ్రామము ప్రపంచప్రవృత్తియందు మహామేరువుగ నున్నది. రాజ్యములను రాజ్యాంగములను సైన్యములను సంపదలను నిర్ణయించుటయందైరోపామహాసంగ్రామము పరమలక్ష్యముగ నున్నది. సకలరాజ్యములకును నాయుధధారణము పరమావసరమైనది. ఆయుధధారణమునకు రాజ్యాదాయ మపారముగ పెరిగి కరగ్రహణము మితిమీరినది. రాజ్యాదాయమును వృద్ధిచేయుటకు వ్యాపారపరిశ్రమములు విపరీతాకృతిఁ దాల్చినవి. వ్యాపారపరిశ్రమల సంరక్షణమునకు సైన్యాభివృద్ధి నౌకాదళాభివృద్ధి పరదేశాక్రమణము పరపీడనము సహజములుగ నేర్పడినవి. ఈ పటాటోపము సుఖస్వరూపమును ప్రత్యక్షము చేయుచున్నను దుఃఖాంతమునకు సాధనం బగుచున్న విధమును మహాసంగ్రామము రుజువుచేసినది. సంగ్రామకాలమునందు గలిగిన మహావైరాగ్యము సంగ్రామముతో నంతము నొందినది. యూరపురాజ్యము లన్నియును తిరిగి ఆయుధధారణము జేయుచు మహాసంగ్రామబీజములను నాటుచు ప్రపంచశాంతిని దుర్లభముచేయుచున్నవి. ఈ విషమదశయందు ప్రపంచశాంతికి గాంధిమహాత్ముడు బోధించిన అసహాయోద్యమయోగమే శరణ్యముగ నున్న విధమును భారతదేశవ్యవహారములవలె నితరదేశవ్యవహారములును విశదముచేయుచున్నవి. ఫరాసులు మహాబలములతో రూరుప్రదేశముల నాక్రమించినపుడు జర్మనులకును నసహాయోద్యమయోగమే శరణ్యమైనది. పశుబలమునకును దుర్బలమునకును సంరంభము గలుగునపుడు దుర్బలులకు విజయమునకు నిగ్రహము శరణ్యమగుచున్నది. నిగ్రహ మజేయమైన యాత్మబలమునకు నిదర్శనముగాని దుర్బలమునకు నిదర్శనము గాదు. బలాంధకారదర్పితములైన పాశ్చాత్యరాజ్యముల పశుబలసంస్కారము నారాధించుచు నాత్మవినాశమును జేసికొనుచున్న విధమును పాశ్చాత్యరాజ్యములు స్థితిగతులు విశదముచేయుచున్నవి. ప్రపంచపరిస్థితులను మానవకల్యాణసాధనములను గనుగొనుటకు యూరపురాజ్యముల స్థితిగతులను దెలిసికొనుట సాధనంబుగ నుండగలదు.

యూరపుమహారాజ్యములు

ప్రపంచస్థితిని నిర్ణయించుటకు వర్తమానకాలమునందు యూరపు మహారాజ్యములు సర్వాధికారమును వహించుచున్నవి. బర్లినుమొదలు హాంకాంగ్ వఱకును గల రాజ్యములు యూరపు రాజ్యాధికారముల ప్రమేయమును గలిగియున్నవి. యూరపురాజ్యముల ధనాధికారమును వ్యాపారాధికారమును బలాధికారమును ఆసియాఖండమును ఆఫ్రికాఖండమును సంపూర్ణముగ నావరించియున్నవి. ఈ ఖండముల వ్యాపారము యూరపురాజ్యములయధీనమునం దున్నది. ఈ ఖండముల సంపదలు శుభస్థితి యూరపురాజ్యముల స్వాధీనమునం దున్నది. తుర్కీ పారశీకము సౌదాను ఈజిప్టు చీనా సయాము ఇండియా మొదలగు మహాదేశములందు యూరపురాజ్యములు ప్రత్యక్షముగను పరోక్షముగను నధికారమును గలిగియున్నవి. ఈ యధికారమే యూరపురాజ్యముల యహంభావమునకు గారణం బయినది. పరరాజ్యాక్రమణమును పరద్రవ్యానుభవమును జేసి బలిసిన పాశ్చాత్యరాజ్యములు ప్రపంచభారము నంతయును మోయుచున్నట్టులు విఱ్ఱవీగుచున్నవి. ఫ్రాన్సు ఇటలీ గ్రేటుబ్రిటను మొదలగురాజ్యములు సిరియా ఈజిప్టు ట్యూనిస్ టుర్కీ ఇండియా మొదలగు దేశముల పట్ల వహించుచున్న నిరాదరణస్వభావ హీనత్వమును విశదము జేయుచున్నది. యూరపుఖండము 37 లక్షల చదరపుమైళ్ల విస్తీర్ణమును 40 కోట్ల ప్రజలను గలిగియుండియును 170 లక్షల మైళ్ల విస్తీర్ణమును 91 కోట్ల ప్రజలును గల నాసియాఖండమును స్వాధీనము జేసికొని యధికారమును నడుపుచున్నది. ఈయధికారము స్వప్రయోజనముల కేర్పడినను పరాధీనరాజ్యముల యుద్ధరణమునకు మహాత్యాగము చేయుచున్నటులు రాజ్యాధికారులు ప్రకటించుచు నాత్మవంచనమును జేసికొనుచున్నారు. పర

రాజ్యాపహారణము పరద్రవ్యాపహారణము దుఃఖానుభవమునకు మూలమైన విధమును వర్తమానకాలమునందు ప్రపంచావృతమైన మహాసంక్షోభము విశదముచేయుచున్నది. ప్రపంచావృతమైన మహాసంక్షోభము నాపుటకును శాంతిస్థాపనమును జేయుటకును బ్రిటీషుసామ్రాజ్యమునకు గల మహావకాశములను సామ్రాజ్యపరిస్థితులు విశదముచేయుచున్నవి.

బ్రిటిషు సామ్రాజ్యము

ప్రపంచమునందుగల సామ్రాజ్యములందు బ్రిటిషు సామ్రాజ్య మద్వితీయముగ నున్నది. విస్తీర్ణమునందును, సంపదలయందును జనబాహుళ్యమునందును బ్రిటీషుసామ్రాజ్యమునకుసాటి వేఱొకటి లేదు. బ్రిటీషుసామ్రాజ్యము 13909782 మైళ్ల విస్తీర్ణమును 436752000 జనసంఖ్యను అఖండమైన సంపదలను గలిగి మహాదశ ననుభవించుచున్నది. సామ్రాజ్యాంతర్భాగముల వివరము:

	చదరపు మైళ్లు	జనసంఖ్య.
యూరపు	121,512	48000000
ఆసియా	1834550	328158000
ఆఫ్రికా	4652000	47000000
ఉత్తర అమెరికా	3893020	9000000
మధ్య అమెరికా	8600	50000
వెస్టిండీసు	12300	1730000
దక్షిణ అమెరికా	97800	814000
ఆస్ట్రేలియా	3300000	7500000
	13909782	436752000

ఈ జనసంఖ్య మతముల ననుసరించి ఈ క్రింది విధముగ నిర్ణయింపబడుచున్నది.

హిందువులు	210000000
మహమ్మదీయులు	100000000
క్రైస్తవులు	80000000
బౌద్ధులు	12000000
ప్రకృతిపూజకులు,	12000000
జైన, సిక్కు, పారసీకులు	4000000
యూదులు	740000
ఇతరులు	
	436752000

బ్రిటీషు సామ్రాజ్యము ప్రపంచావృతమై విస్తీర్ణమునందును జనసంఖ్యయందును భూగోళమునందు నాల్గవభాగము గలిగి యున్నది. జనసంఖ్యయందు మూడువంతుల జనులు భరతఖండమునందుగలరు. భిన్నజాతులను భిన్నభాషలను భిన్నములైన మతసాంప్రదాయాచారములను గలిగి ప్రపంచవ్యాప్తమైన బ్రిటిషు సామ్రాజ్యనిర్వాహణభారము దుర్భరముగనున్న విధమును నంతఃకలహములు యుద్ధములు నిర్బంధములు స్పర్ధలు విశదము చేయుచున్నవి. సామ్రాజ్యాంతర్భాగములకు సామ్రాజ్యమునందు సమానప్రతిష్ఠగలిగి సకలభాగములకును సామ్రాజ్యరాజ్యాధికారము గలుగునపుడు బ్రిటీషుసామ్రాజ్యమునకు స్వారాజ్యసామ్రాజ్యాభిధానము అన్వర్థమై లోకమునకు స్థిరశాంతి గలుగగలదు. ప్రస్తుతము సామ్రాజ్యనిర్వహణాధికారులైన కర్జనువర్గము నావరించిన సామ్రాజ్యదురభిమానము సంక్షోభమునకును విలయమునకును సాధనంబగుచున్నవిధమును సామ్రాజ్య వ్యవహారములు విశదముచేయుచున్నవి. ఐర్లాండు ఈజిప్టు మెసపొటేమియా కెనియా ఇండియా మొదలగు దేశములందు దినదిన ప్రవర్ధమానమగుచున్న ప్రతిఘటనము సామ్రాజ్యాభిమానులకు గుణపాఠమును నేర్పుటకు తగియున్నను, పీలు ఓడ్వాయరులు కర్జనులు వారి సామ్రాజ్య దురభిమానమును విడువకుండుట మిక్కిలి సంతాపకరము.

ప్రభుత్వ విధానము

బ్రిటీషు సామ్రాజ్యమునకు రాజు పార్లమెంటు పాలకులు. వీరి యనుమతిని ప్రజామోదమునుబడసి నియమింపబడిన మంత్రివర్గము పాలనభారము వహించుచున్నది బ్రిటీషుసామ్రాజ్యమునందు వివిధమైన రాజ్యాధికారముగల రాజ్యములుగలవు. 1 స్వరాజ్యరాజ్యములు: ఈరాజ్యములు స్వపరిపాలనము స్వయంపోషణము స్వయంరక్షణము స్వత్వములను గలిగియున్నవి. ఐర్లాండు కెనడా ఆస్ట్రేలియా ఆఫ్రికా మొదలగునవి. 2. రాజ్యాధీనరాజ్యములు: ఈ రాజ్యములందు శాసనసభలున్నను ప్రధానాధికారులను బ్రిటీషు ప్రభుత్వాధికారులు నియమింతురు. ఈ రాజ్యములకు మొదటితరగతి రాజ్యములకు గల స్వయంరక్షణాధికారముగలుగదు. మాల్టా జెమెయికా సింహళము జూలూలాండు మొదలగునవి. 3. సంరక్షిత రాజ్యములు : కెనియా ఉగాండా మొదలగునవి. 4. అధికారస్థానములు; ఈ స్థలములందు స్వపరిపాలనము లేకపోయి

నను రాజ్యాధికారమునకు ప్రతిభగలదు. 5. శాసక రాజ్యములు: యుద్ధానంతరము జాతిసమితినిర్ణయముల ననుసరించి సంరక్షణముల కేర్పరచిన రాజ్యములు. మెసపొటేమియా పలస్థీన్ మొదలగునవి. 6. భారతసామ్రాజ్యము: భరతఖండము స్వాధీనరాజ్యముగ బరిగణింపబడుచున్నది. బ్రిటీషురాజ్యనిర్వాహకులు భరతఖండమునకు ప్రత్యేకస్థితిని నిర్ణయించుచున్నారు. ఆ స్థితిని వర్తమాన సమయమునం దిదమిత్థమని నిర్ణయించుటకు వీలు లేదు. జాతిసమితిసభయందు భరతఖండమునకు ప్రత్యేక ప్రాతినిధ్యము లభించుటవలనను వ్యక్తిత్వముగలిగినదని బ్రిటీషు రాజ్యాధికారులును భారతీయ ప్రతినిధులును జేసెడి సిద్ధాంతములు మాత్రము విచిత్రములుగ నున్నవి. సామ్రాజ్యాంతర్భాగములస్థితిని గనుగొనునపుడు సత్యము విదితమగుచున్నది.

సామ్రాజ్యస్థితి

మహాసంగ్రామవేదన ననుభవించిన రాజ్యముల స్థితిగతులతో బ్రిటిషు రాజ్యస్థితిగతులను బోల్చునపుడు బ్రిటీషురాజ్యస్థితిగతులు సంతృప్తికరముగ నున్నవి. బ్రిటీషుద్వీపములకు 1922 మార్చి మాసాంతమునకు ఇతర రాజ్యములు 201,74 61,000 సవరనులు బాకీపడియున్నవి. గ్రేటుబ్రిటను ఇతర రాజ్యములకు 10,20,64,700 సవరనులు బాకీపడినది. అమెరికాదేశముతో చేసిన యేర్పాటుల వలనను అప్పును నెమ్మదిగ నిచ్చుటకు వీలు గలిగినది. మూడేండ్లలో 50,00,00,000 సవరనుల అప్పును తీర్ప గలిగినది. బ్రిటీషుద్వీపములకు 1922-23 సంవత్సరమునకు 977,50,000 సవరనుల ఆదాయమును 9,10,06,900 వ్యయమును మదింపు వేయబడినది. బ్రిటీషురాజ్యాదాయవ్యయములు పదేండ్లలో ఏడు రెట్లు పెరిగినవి. ఈ యార్థిక స్థితి రాజ్యశుభస్థితిని తెలుపుచున్నను యుద్ధానంతరమున సంప్రాప్తమైన మహాసంక్షోభము గ్రేటుబ్రిటనునందును వ్యాపించియున్నది. దేశమునందు 2000000 ప్రజలు పనిపాటులు లేక పరితపించుచున్నారు. వారిసహాయమునకు 300000000 సవరనులు మూడేండ్లలోను వ్యయము చేయబడినవి. గతించిన నాలుగేండ్లయందును సమ్మెకట్టుల వలనను బ్రిటీషుపరిశ్రమల కపారమైన నష్టము సంప్రాప్తమైనది. బ్రిటీషుద్వీపములందు 1921వ సంవత్సరమునందు 108550006 సవరనుల సరకుల దిగుమతి వ్యాపారమును 810318848 సవరనుల సరకుల యెగుమతి వ్యాపారమును నడచినది. రాజ్యము శుభస్థితియం దున్నను పరిశ్రమలు స్తంభితములై ప్రజలు పనిపాటులు లేక పరితపించుచున్నారు. సామ్రాజ్యస్థానము సంపద్భరితమైయున్నను సామ్రాజ్యాంతర్భాగము లశాంతిభూయిష్ఠములై సామ్రాజ్యనిర్వాహణము దుస్సహముగ నున్నది. గత సంవత్సరమునం దైర్లాండున కొసంగబడిన స్వరాజ్యశాసనమాంగ్లరాజ్యాంగతంత్ర చరిత్రమునందు నూతనయుగారంభమును సూచించుచున్నది. శాపగ్రస్తమైన అయిర్లాండునకీ శాసనము సైతము దుఃఖానుభవమునకు మూలమైనది. దేశము హత్యలకు నిలయమై దుఃఖవేదన ననుభవించుచున్నది. అయిర్లాండునందు ప్రజలాత్మహత్యను జేసికొనుచున్నారు. ఈజిప్టునందు ప్రతిఘటనము వృద్ధియగుచున్నది. మెసపొటేమియాయం దవిశ్వాసము వ్యాపించుచున్నది. భరతఖండమునం దసంతృప్తి వ్యాపించుచున్నది. మహాత్మదీయ ప్రతిఘటనము దినదినప్రవర్ధమానం బగుచున్నది. యూరపురాజ్యము లన్నియును తిరిగి కలహమునకు కాలుదువ్వుచున్నవి. పునర్నిర్మాణము దుర్లభముగ నున్నది. ఈసంక్షోభస్థితియందు ప్రపంచశాంతిస్థాపనమును జేయవలసిన భారము పరమావకాశములు గల బ్రిటీషురాజ్యాధికారులమీద గలదు. బ్రిటీషురాజ్యాధికారులు లబ్ధావకాశముల నుపేక్షించి స్వప్రయోజనముల నాశ్రయించిన మహాలయావర్తమునందు సర్వసంహారముగలుగగల విధమును ప్రపంచపరిస్థితులు సూచించుచున్నవి.

యుద్ధానంతరము లాయిడుజార్జి కర్జను చర్చిలు వర్గమవలంబించిన రాజ్యనీతి బ్రిటీషుప్రజలయం దసంతృప్తిని గలుగ జేసినది. లాయడుజార్జిగారు గ్రీకులకుజూపిన సుముఖత్వమును తురుష్కులకుజూపిన విముఖత్వమును సారహీనమైన రాజనీతియును స్వయంప్రకర్షణమును వారి పతనమునకుమూలములైనవి. లాయిడుజార్జిగారితో బోనర్లాపక్షము గలసి పని జేయుటకు నిరాకరించినది. బోనర్లాగారు మంత్రిపదవి నంగీకరించిరి. క్రొత్తగజరిగిన ఎన్నికలయందు కన్సర్వేటివుపక్షము విజయమునొందినది. ఆ యెన్నికలందు-

కన్సర్వేటివులు	347
లేబరుపక్షమువారు	142
లిబరలులు	59
నేషనలులిబరలులు	59
నేషనలిష్టులు	2
సిన్ఫీనులు	1
ఇండిపెండెంటులు	5
	615

సభ్యులుగ నెన్నుకొనబడిరి. కన్సర్వేటివులవిజయము భరతఖండమునందు నిరంకుశ ప్రస్థానమునకు సాధనంబుగ నున్నది. కార్మికపక్షమునకు గలిగిన విజయము ప్రజాహృదయమునందు గలుగుచున్న భావపరివర్తనమునకు నిదర్శనముగనున్నది. కన్సర్వేటివు పక్షము వారిబలము నే విధముగ వినియోగించునదియును కాలము తెలుపఁగలదు. ఫ్రాన్సురాజ్యమునకును బ్రిటీషురాజ్యాధికారులకును ప్రతిఘటనము వృద్ధిని బొందుచున్నవిధమును రూరువ్యవహారములు లాసేనువ్యవహారములు విశదము చేయుచున్నవి. ప్రధానమంత్రి బోనరులాగారీవిషయమును సువ్యక్తము చేసిరి.

ఇతర రాజ్యములు

యూరపుఖండమునందు సంగ్రామమందు విజయమును పొందిన రాజ్యముల స్థితిగతులును పరాజయమునుపొందిన రాజ్యముల స్థితిగతులును పరమ విచారమునకు గారణములగుచున్నవి. విజయమును బొందిన ఫ్రాన్సురాజ్యమును పరాజితమైన జర్మను రాజ్యమువలె దుఃఖవేదన ననుభవించుచున్నది. ఫ్రాన్సుదేశమును జర్మనుభయము పూర్ణముగ బాధించుచున్నది. ఫ్రాన్సుదేశము యుద్ధము ముగిసినను 1922 సంవత్సరమునందు 600000 సైనికులను సైనికులకు తగినఫిరంగులను గలిగియున్నది. రాగల 20 ఏండ్లయందును నౌకాదళమునకు 2400000000 ఫ్రాంకులను వ్యయముచేయుటకు నిర్ణయించినది. యుద్ధవిమానములు 2000 గలవు. వైమానికులు 30,000 గలరు. బలమునకు తగినరీతిని రూరుప్రాంతము నాక్రమించుకొని యూరపుఖండమునందు మహాసంక్షోభబీజములను వికసింపజేయుచున్నది. ఫ్రాన్సుదేశమున కాదాయమును మించి 3600000000 ఫ్రాంకులవ్యయము 1922-3 సంవత్సరమునందు గలుగుచున్నది. ఫ్రాన్సుచేయుచున్న ప్రయత్నములన్నియును భావిసంగ్రామకారణములను సూచించుచున్నవి. యూరపురాజ్యములందు ఫ్రాన్సువలె యుద్ధమునకు సిద్ధముగ నున్నరాజ్యము వేఱొకటిలేదు. యూరపుఖండమునకు తిరిగి నెపోలియనుశకము కెయిజరుశకము సంప్రాప్తముగానున్నవిధమును ఫ్రాన్సుపరిస్థితులు విశదము చేయుచున్నవి. మిత్రమండలిసంయోగమునకు మూలములైన కారణము లంతరించుచున్న విధమును ఆంగ్లదేశమునందును అమెరికాయందును గలిగిన వైమనస్యము విశదముచేయుచున్నది. జర్మనుదేశాక్రమణమును జేసినఅమెరికాసైన్యములు స్వదేశమును చేరినవి. బ్రిటీషుసైన్యములు తటస్థభావమును పూనినవి. ఫ్రాన్సుదేశము మాత్రము భయంకరమైన సంగ్రామప్రస్థానమును నిరాటంకముగ జేయుచు జర్మనుసంహారమును సంపూర్ణముగ జేయుచున్నది. ఈప్రస్థానమునకు మహాసంగ్రామఫలము గలుగునని విచారశీలురకు విదితమగుచున్నది.

యూరపురాజ్యవ్యవహారములు జర్మనురాజ్యమునందు లగ్నమగుచున్నవి. జర్మనురాజ్యము సమర్పింపవలసిన నష్టపూరణములను జేయుట కశక్తతను దెలిపినది. ఈవిషయనిర్ణయమును జేయుటకు జినీవా హేగులందు గూడినసభలు నిరుపయోగములైనవి. నష్టపూరణములను సమర్పించుటకు జర్మనులు గోరిన గడువు నొసగుటకాంగ్లేయులంగీకరించినను పరాసులు నిరాకరించిరి. జర్మనురాజ్యమునుండి నష్టపూరణములను గైకొనుటకు పరాసుసైన్యములు జర్మనుదేశము నాక్రమించినవి. నిస్సహాయస్థితియందున్న జర్మనులసహాయోద్యమయోగమును బూని పరాసులను ప్రతిఘటించుచున్నారు. ఈయోగఫలమును భావికాలము నిర్ణయింప నోపును. యూరపుఖండమునందలి సకలరాజ్యములందును ప్రజలు పనిపాటులు లేక పరితపించుచున్నను జర్మను రాజ్యమునందలి ప్రజలు పనిపాటులు గలిగి పరిశ్రమలు వికసించుచున్నటులు దేశపరిస్థితులు తెలుపుచున్నవి. యూరపురాజ్యముల భావిపరిస్థితులు జర్మనుల నష్టపూరణసమస్యమీదను, పరాసుల నిగ్రహముమీదను నాధారపడినట్లు యూరపురాజ్య వ్యవహారములు విశదముచేయుచున్నవి.

జర్మనుదేశపరిస్థితులవలె రుష్యాదేశపరిస్థితులును బీభత్సకరములుగ నున్నవి. రుష్యారాజ్యము సోవియటుప్రభుత్వము క్రిందను క్షీణించుచున్నది. రుష్యాప్రజ లేడేండ్లయందు 210 లక్షలు జననాశనమునొందినటులు గణనములు దెలుపుచున్నవి. ఈయేడేండ్లయందును పరిశ్రమలు సంపదలు నాశమునొంది ప్రజలశుభస్థితికి భంగము గలిగినది. దుర్భరమైన కరగ్రహణవిధానము నిస్సహాయస్థితికి మూలమైనది. నగరములు పురములు నిర్జనములైనవి. ప్రజలు పనిపాటులు లేక పరితపించుచున్నారు. రుష్యాదేశమునందు 1000000 సైనికులున్నను వారు శిక్షణమును నాయుధములను లేక సంగ్రామప్రస్థానమునకు నిరుపయోగముగ నున్నారు. దేశాదాయమునందు 1922 జనవరినుండి అక్టోబరువరకు 150000000000000 రూబుల్సు లోటు కన

బడుచున్నది. పరిశ్రమయుగపరిస్థితులను నిర్మూలము చేసిన రుష్యాదేశమునందు పరిశ్రమయుగఫలము ననుభవింపకను జీవయాత్ర దుస్సాధ్యముగ నున్నది. పరిశ్రమజీవనమునకును వ్యవసాయజీవనమునకును గలిగినసంరంభమునందు జీవనసాధనము స్థిరపడలేదు. దేశావృతమైన విలయావస్థయందు సవీర్యములైన వ్యవస్థలు మాత్రము కాలాంతరమునను నిలువగలవు.

సంగ్రామదావానలసంతప్తములైనరాజ్యములందు ఇటలీదేశము మాత్రము కొంతవివేకమును చూపినది. ఇటలీదేశము సంక్షోభకరమైన బోల్షివిజమునుండియును నిస్సహాయస్థితికి మూలమైన ధనస్వామ్యత్వమునుండియును రక్షణమును బొందినది. దేశమునందు ఫాసిటీ సంఘములు శరపరంపరగ బయలుదేరి దేశమును సంక్షోభమునుండి సంరక్షించినవి. ఫాసిటీ సంఘములు ప్రత్యక్షాచరణము నవలంబించి అన్నివ్యవహారములందును ప్రమేయమును గల్పించుకొనినవి. ఈ సంఘమునందలి సభ్యులాయుధములను ధరించి దేశసంచారమును జేయుచు శాంతిసంరక్షణమును జేయుచుండిరి. సమ్మెకట్టుల నాపుటయందును సాంఘికవాదులను ప్రతిఘటించుటయందును దుష్టుల దండించుటయందును ఫాసిటీసభ్యులుచూపినసాహసధైర్యములు ప్రజలవిశ్వాసమును గడించినవి. వారినాయకుడు ముసూలినీ గారు మంత్రియై ఇటలీదేశమును శాంతిమార్గమునను నడుపుచున్నను సాంఘికపక్షబలము నిర్మూలము కాలేదు. ఇటలీదేశమును ఫ్రాన్సుదేశముతో జేరి జర్మనులసంహారమునకు తనబలమును వినియోగించుచున్నది. ఇటలీదేశమునకు 1922 సంవత్సరమునందు ఆదాయమునకు మించిన 7000000000 లైరులవ్యయము గలిగినది.

యూరపుఖండమునందుగల సకలరాజ్యముల స్థితిగతులును సంక్షోభమయముగ నున్నవని రాజ్యవ్యవహారములు విశదము జేయుచున్నవి. అన్నిరాజ్యములందును పరిశ్రమలకు స్తంభనము గలిగినది. పరదేశవ్యాపారముమీద నాధారపడియున్న రాజ్యముల శుభస్థితికి భంగము గలిగినది. రాజ్యాదాయము తగ్గినది. రాజ్యవ్యయము పెరిగినది. అన్నిదేశములకును అప్పులు మితిమీఱి పెరిగినవి. అన్నిరాజ్యములును సంగ్రామము నేర్పినధర్మోపదేశములను మఱచి తిరిగి సంగ్రామప్రయత్నములను జేయుచు సంక్షోభమార్గమును నిర్మించుచున్నవి. ఫ్రాన్సుదేశము యూరపురాజ్యములందు నాయకత్వమును అపేక్షించుచున్నది. యూరపుఖండమునందు మహాబలదుర్బలములు మహాసంపద్దారిద్ర్యములు మహాసంరంభమునందు మునిఁగి తేలుచు సంక్షోభమునకు గారణములగుచున్నవి. యుద్ధము ముగిసి నాలుగేండ్లయినను యూరపురాజ్యములందు శాంతిస్థాపనము గలుగలేదు. ఈనాలుగేండ్లలోను గలిగిన నష్టములు యుద్ధకాలమందు నయితము గలుగలేదని యనుభవజ్ఞులు విశదము జేయుచున్నారు. ఈనష్టపరంపరల నాపుటకు యూరపురాజ్యములు ముఖ్యముగ గ్రేటుబ్రిటను ఫ్రాంసురాజ్యములు నిగ్రహత్యాగములను బూనవలసియున్నవి. నిగ్రహత్యాగములకు మూలములైన సమస్యలు నిర్ణయముకావలసినవి నాలుగు గలవు. 1. సంగ్రామనష్టపరిహారములు 2. మిత్రరాజ్యములఋణవిమోచనమార్గములు 3. ఆయుధధారణనియమములు 4. స్థిరశాంతిసంరక్షణమార్గములు.

అసాధ్యమైన నష్టపరిహారము నిచ్చుటకు జర్మనురాజ్యమునకు శక్తిలేదని తెలిసియును నిర్బంధించుట స్థిరశాంతికి ప్రయోజనకరము గాజాలదు. అన్నిరాజ్యములును నాయుధధారణమునకు సకలసంపదలనువినియోగించుచు శాంతిస్థాపనమును గోరుట బకధ్యానముగ నుండును. అంతర్జాతీయసమితియందు రాబర్టుసిసిలు ప్రభువు సూచించిన విధాన మవలంబితము గానంతవఱకును, యూరపురాజ్యములకును ప్రపంచమునకును శాంతి గగనకుసుమముగ నుండును. యూరపురాజ్యములు ప్రబలరాజ్యభంజననీతి నవలంబించుచున్న విధమును రుష్యాజర్మనీదేశములకు జరిగిన రాపల్లాసంధినియమములును నాంగ్లేయుల యౌదాసీన్యమును విశదముచేయుచున్నవి. ఈవిషమపరిస్థితులందు శాంతిస్థాపనమున కేర్పడిన జాతిసమితియును ధర్మసంస్థాపనమునకు నిరుపయోగమై ప్రబలరాజ్యముల ప్రయోజనసాధనములకు వినియోగపడుచున్నది. మోసూలువిషయమై కర్జనుప్రభువు నానాజాతిసమితి నిర్ణయము నంగీకరించుటకు సమ్మతించినను తురుష్కులంగీకరింపకుండుటకు ప్రబలరాజ్యప్రయోజననీతియే ప్రతిబంధకములుగ నున్నవి. నానాజాతిసమితియందు ప్రబలస్వల్పరాజ్యభేదములును, తెల్ల నల్ల పచ్చ జాతిభేదములును పాటింపబడక సకలజాతులకును సమానప్రతిపత్తిగలుగనంతవఱకును ధర్మసంస్థాపనమునకు దీనిప్రయోజనమత్యల్పముగ నుండగలదు. రూరుసమస్యను నానా

జాతిసమితిపరిశీలనమునకు నియోగింపజాలక మోసూలు సమస్యను మాత్రమే నియోగింప నంగీకరించుట యూరపురాజ్యనీతినిర్ణయములను దెలుపుచున్నది.

ఆసియాఖండము

ప్రపంచప్రవృత్తియందు వర్తమానసమయమునందు సకలదేశములకును దుఃఖానుభవమునందును సుఖానుభవమునందును సన్నిహితసంబంధము గలదు. యూరపురాజ్యముల దుఃఖానుభవము ఆసియాఖండమునకును గలిగినది. వ్యాపారక్షయము వ్యాపారక్షయమునకును, సంపదలక్షయము సంపదలక్షయమునకును, సంగ్రామము సంగ్రామమునకును, ప్రపంచవ్యాప్తమైన బ్రిటీషుసామ్రాజ్యమునందొకభాగమునందు గలిగినసంక్షోభము సామ్రాజ్యాంతర్భాగములందంతటను ప్రతిధ్వనించుచున్నది. ఈ పరిస్థితులం దాసియాఖండసమస్యలకును నైరోపాఖండ సమస్యలకును సన్నిహితమైనసంబంధము గలదని వ్యవహారజ్ఞులకు విశద మగుచున్నది. యూరపుఖండాధీనమైన యాసియాఖండసమస్యయును యూరపుఖండసమస్యకనుబంధసమస్యగా నిర్ణయించుటయును సహజమైనది. ఈ స్థితియం దాసియాఖండసమస్యను విశాలదృష్టితో నవలోకించుట దుస్తర మగుచున్నది.

ఆసియాఖండము వైశాల్యమునందును, జనసంఖ్యయందును, ప్రాచీనసభ్యత్వమునందును, యూరపుఖండమును మీఱియున్నను వర్తమానకాలమునందు సకలవ్యవస్థలకును నాసియాఖండము యూరపుఖండముమీఁద నాధారపడి స్వయంవ్యక్తిత్వమును కోలుపోయినది. యూరపురాజ్యములు మారణయంత్రములను నిర్మించి ఆసియా ఖండమునందు స్వీయాధికారమును వ్యాపింప జేసి ఆసియాఖండవికాసమును స్తంభింప జేసినవి. ప్రజలు నిశ్చేష్టులై సర్వాంగములసంచలనమునకును యూరపురాజ్యములమీఁద నాధారపడుచున్నారు; శరీరపోషణమున కవసరములైన అన్నపానాదులకు యూరపుదేశము లాధారమైనవి. శరీరాచ్ఛాదనమున కవసరములైన వస్త్రాలంకారాదులకు యూరపురాజ్యము లాకరములైనవి. పాదాచ్ఛాదనమున కవసరములైన పాదరక్షలకు యూరపుదేశములు నిలయములైనవి. మనోవికాసమునకును కళావిద్యాదులకును పాశ్చాత్య విద్యాలయములు ప్రమాణములైనవి. ఆత్మవికాసమున కాధారమైన బ్రహ్మజ్ఞానమునకు క్రైస్తవమతస్థులు గురువులయిరి. పాశ్చాత్యసంసర్గమువలనను సకలకోశములందును గలిగిన సమ్మోహమునకు భరతఖండము నిదర్శనముగ నున్నది. రాజకీయసాంఘిక నైతికవిద్యావ్యవస్థలకు భరతఖండమునకు బ్రిటీషు సంస్థాపనలు లక్ష్యములై జాతీయప్రవృత్తియందు మహాస్తంభనమును గలుగఁజేసినవి. ఈ సమ్మోహమును నాసియాఖండప్రబోధమును నైరోపామహాసంగ్రామమును బోగొట్టి ఆసియాఖండప్రత్యభిజ్ఞానమునకుఁ దోడ్పడినవి. జపానీయుల విజయములతో నారంభమైన ఆసియాప్రత్యభిజ్ఞానమును నైరోపాసంగ్రామము వికసింపజేసినది. యూరపు రణరంగములందు ఆసియా సైనికులు చూపిన సాహస పరాక్రమములు వారి ప్రతిభను వ్యక్తముచేసినవి. యూరపుప్రజ లారోపించుకొనిన శ్రేష్ఠత్వప్రకర్షణ మర్థరహితమైనది. తురుష్కుల విజయములును కెమల్ పాషా నాయకత్వమును నాసియా ఖండవాసులకు గలిగిన ప్రత్యభిజ్ఞానమును స్థిరతరము చేసినవి. యూరపు సైన్యముల యజేయత్వము మిథ్య యని తేటపడినది. ఆసియాఖండవాసులును సమాన పరిస్థితులందు యూరపు సైనికులకు రణరంగమునందు గుణపాఠమును నేర్పుటకు సామర్థ్యము గలిగియున్నారని వ్యక్తమైనది. ఆసియాఖండవిమోచనమునకు పాశ్చాత్యులుపయోగించిన బాహుబలము సాధనముగ నున్నను ఆసియాఖండవాసుల దృష్టి యాధ్యాత్మికసాధనమునకు బ్రసరించినది. ఈ యాధ్యాత్మికసాధనమే భరతఖండమునం దసహాయోద్యమయోగరూపమును దాల్చి ప్రపంచమునం దంతటను వ్యాపించినది. ఆసియాఖండసమస్యయం దనేకసమస్యలంతర్గర్భితములై యున్నవి. ఆసియా యూరపుసమస్య - క్రైస్తవ మహమ్మదీయసమస్య - తెల్లనల్లజాతులసమస్య—ఆధిభౌతికాధ్యాత్మికసమస్య-ఆసియాసమస్యయందు జేరియున్నవి. భారతీయసమస్యలను సయితము నీసమస్యలతో సమన్వయము జేయునపుడు స్వరాజ్యతత్త్వము విశదము కాగలదు. ప్రపంచోద్ధరణమునకు వర్తమానసందిగ్ధసమయమునం దవసరమైన యాధ్యాత్మికసాధనమును నిర్ణయించుటకు ప్రపంచదృష్టి భారతభూమిపైఁ బ్రసరించుచున్నది. స్వరాజ్యసంరంభమునందు భారతీయు లపూర్వమైన యసహాయోద్యమయోగము నవలంబించుచు స్వరాజ్యప్రస్థానమును చేయుచున్న విధమును భరతవర్ష పరిస్థితులు దెలుపుచున్నవి.

భారత సామ్రాజ్యము

భారతీయుల ధర్మవిజయము ప్రపంచమున కాదర్శముగ బరిణమింపగలదు. భారతసామ్రాజ్యస్థితి ప్రపంచచరిత్రమునం దపూర్వముగ నున్నది. ప్రజ్ఞాపరాక్రమసంపన్ను లైన ముప్పదికోట్ల ప్రజలు గలరు. ప్రజాపోషణమున కవసరమైన సంపదలు గల విశాలమైన దేశము గలదు. ప్రాక్తనమైన సభ్యత్వము గలదు. ప్రజలకు సాధుప్రవృత్తి గలదు. విశ్వవ్యాప్తములైన మతములు ధర్మసంప్రదాయాచారములు గలవు. దైవదత్తములైన రాజ్యయోగలక్షణములను గలిగియుండియును దేశము దరిద్రగ్రస్తమై పరాధీనస్థితియం దున్నది. ముప్పదికోట్ల ప్రజలను విశాలమైన దేశమును 70,000 సైనికులు 2,000 ఉద్యోగులు 10,000 వర్తకులు స్తంభనమునొందించి పాలించుచున్నారు. పరాధీనములైన రాజ్యవ్యవస్థలు పరిశ్రమలు వ్యాపారము విద్యావిధానము దేశసంరక్షణము దేశము నధోగతిపాలు చేసినవి. ప్రజాహృదయమునందు సహజమైన ప్రతిభ స్తంభితమై నిస్పృహ గలిగినది. పరాధీనస్థితియందును పారతంత్ర్యమునందును పరసేవయందును పరసంస్కారమునందును మునిగియున్న దేశమునకు ప్రత్యభిజ్ఞానము దుస్తరమై యాత్మవిశ్వాసము పోయి పరావలంబనము సహజమైనది. ఈసందిగ్ధస్థితియందు దేశోద్ధరణము సర్వవిధములను దుస్తరం బగుచు కర్తవ్య మగమ్యాగోచరముగనున్నది. ప్రపంచావృతమైన మహాప్రబోధసమయమునందు ధర్మనిర్వాహణము దుర్భరతమముగ నున్నది.

రాజ్యాంగము

మహాసంగ్రామసమయమునందు ప్రపంచమునం దంతటను స్వాతంత్ర్యమహోదయము గలిగిన సమయమునం దాంగ్ల రాజనీతిజ్ఞులు చేసిన ప్రతిజ్ఞలు భారతహృదయమునందు స్వరాజ్యాశాంకురముల నంకురింపజేసినవి. సంస్కరణ శాసనము 1919 సంవత్సరమునందు నిర్మితమైనది. సంస్కరింపబడిన శాసనసభలు రెండేండ్లనుండియును బని జేయుచున్నవి. సభ్యులుగంభీరోపన్యాసములను జేయుచు తీర్మానముల నుపపాదించుచున్నారు. మంత్రు లుద్యోగసౌఖ్యముల ననుభవించుచు నిరంకుశవర్గమును బోషించుచున్నారు. రాష్ట్రప్రభుత్వములును సామ్రాజ్యప్రభుత్వమును వ్యయసమస్వాతములై దుర్భరములుగ నున్నవి. దేశాదాయమునందు విశేషభాగము సైన్యవ్యవస్థలకును పౌరసేవోద్యోగములకును వినియోగపడుచు దేశాభ్యుదయ మసాధ్యముగ నున్నది. సామ్రాజ్యప్రభుత్వమునందు 1922-3 సంవత్సరమునందు వచ్చిన 124 కోట్ల రూప్యములందును 67 కోట్ల రూప్యములు సైన్యవ్యయమునకు వినియోగింపబడినవి. 1921-2 సంవత్సరమునందు 20 కోట్లును 1922-3 నందు 17½ కోట్లును లోటు రాబడియందు వచ్చినది. సామ్రాజ్యప్రభుత్వమునందు వలె రాష్ట్రప్రభుత్వములందును ఆదాయమునకు మించిన వ్యయము 5 కోట్లు సంప్రాప్తమైనది. ఆదాయవ్యయనిర్ణయములను పరిశోధించుటకు రాష్ట్రములం దుపసంఘములు నిర్ణయింపబడినవి. ఆసంఘములు సూచించిన నిర్ణయముల ప్రయోజనము వర్తమానసంవత్సరమునందు వ్యక్తము గాగలదు. సామ్రాజ్య ప్రభుత్వాదాయవ్యయములను పరిశీలించుటకు నియమింపబడిన ఇంచికేపుసంఘము సైనిక వ్యయమునందు 30 వంతునను పరిపాలన వ్యయమునందు 16 వంతునను తగ్గింపును సూచించినది. మొత్తమున 19½ కోట్ల వ్యయమును తగ్గింపును సూచించినది. ఆనిర్ణయములఫలము రాగల బడ్జెట్టునందు విశదము గాగలదు. దేశమునందు రెండేండ్ల నుండియును సంస్కరణములు వ్యాపకమునం దున్నను మంత్రు లధికారము ననుభవించుచున్నను నధికార హృదయమునం దేవిధమైన మార్పును గలుగలేదని రాజ్యాంగవ్యవహారములు చెప్పకయే చెప్పుచున్నవి.

స్వరాజ్య సమస్య

స్వరాజ్యసమస్యను నిర్ణయించుటకు స్వయంపోషణము స్వయంరక్షణము స్వయంపరిపాలనము సాధనములుగ నున్నవి. స్వయంపరిపాలనమును స్వయంరక్షణమును లేనిదేశమునకు స్వరాజ్యలక్షణము గలుగజాలదు. భారతదేశపరిపాలన మంతయును పరాధీనస్థితియందున్న విధమును నుద్యోగములును రాజ్యాంగవిధానమును సువ్యక్తము చేయుచున్నవి. భారతదేశపు ప్రభుత్వము బ్రిటీషుప్రభుత్వమున కుపశాఖయని కర్జనుప్రభువు సిగ్గు వదలి ప్రకటించెను. సివ్రెసుసంధి నియమముల నాక్షేపించిన మాంటాగు రీడింగు ప్రభువులకు తిరస్కారము గలిగినది. మాంటాగుగారు మంత్రిపదవిని వదలుకొనవలసివచ్చినది. లాయడుజార్జిగారు భారతప్రభుత్వమునకు బ్రిటీషు పౌరసేవోద్యోగకవచసంరక్షణావసరమును

సమర్థించెను. బోనర్లా ప్రభుత్వమీనసమర్థనమును సార్థకము చేయుచున్న విధమును రాజ్యవ్యవహారములు విశదము చేయుచున్నవి. భారతీయుల కధికతరముగ నుద్యోగములిచ్చెడి విషయమునను సామ్రాజ్యాభిమానులు ప్రతిఘటనమును జూపుచున్నారు. అన్ని శాఖలయందును నధికతరముగ నాంగ్లేయోద్యోగులు నియమింపబడుచున్నారు వైద్యశాఖయందు నూతనముగ నాంగ్లేయులకుద్యోగములు కల్పింపబడినవి. సైనికోద్యోగీయులకు పౌరసేవోద్యోగము లొసంగబడుచున్నవి. ఆంగ్లేయోద్యోగుల లాభనష్టములను విమర్శించుటకు రాయల్ కమిషను నియమింపబడినది. ఈ నియామకమును భారతీయులేకగ్రీవముగ ఖండించినను భారత రాజ్యాంగ మంత్రియును భారతాంగ్ల ప్రభుత్వమును నిరాదరణచూపిరి. సైనికోద్యోగముల వ్యాపన విషయమునను ప్రభుత్వము ప్రతిఘటనమును జూపుచున్నది. పీల్ ప్రభువు రాజ్యాంగసంస్కరణములను వ్యాపింపజేసి రాష్ట్రీయ స్వపరిపాలనమును స్థాపించుటవిషయమై సామ్రాజ్యశాసనసభ చేసిన తీర్మానమును యోచించుటకు సమయము కాదనిస్పష్టము చేసెను. ఏవిధమున చూచినను స్వపరిపాలనవిధానము స్వాయంరక్షణవిధానము వ్యాపకమును బొందుట లేదని రాజ్యపరిస్థితులు విశదము చేయుచున్నవి. భారత ప్రభుత్వాధికారమంతయును భారతదేశమందు గాక పరదేశమందు గల బ్రిటీషుమంత్రి స్వాధీనమునందున్నపుడు స్వరాజ్యాధికారము మిథ్యావచనముగ నుండగలదు. సివ్రెసుసంధి రాజకీయోద్యోగములు జాతీయభేద నిర్ణయము ఫిస్కలు కమిషను సైన్యవ్యయము మున్నగువిషములను నిర్ణయించుటయందు భారత రాజ్యాంగమంత్రి నిర్వహించిన నిరంకుశత్వము భారత రాజ్యాంగముల పరాధీనస్థితిని విస్పష్టము చేయుచున్నది. భారతరాజ్యాంగములకు మూలస్థానమైన సామ్రాజ్యశాసనసభా వ్యవహారములును నీస్థితినే విశదము చేయుచున్నవి. విద్యాశాఖాధికారమును వహించిన సర్ శంకరము నాయరును న్యాయాంగాధికారమును వహించిన సర్ తేజబహదురు సప్రూయును బ్రిటీషుమంత్రియధికార మహితమైన దని వారి యనుభవమును విశదము చేసిరి.

సామ్రాజ్య శాసనసభ

సామ్రాజ్యసభకు స్వాతంత్ర్యస్థితి లేని విధమును సభావ్యవహారములు విశదము చేయుచున్నవి. సైన్యవ్యయభారమును నిర్ణయించుటకు సభకధికారము లేదు. వ్యయభారమును నిర్ణయించుటకు గతసంవత్సరమునందు శాసనసభ చేసిన ప్రయత్నములను ప్రభుత్వము ప్రతిఘటించినది. గత సంవత్సరమునందు సామ్రాజ్యశాసనసభాధికారము నిర్బంధవ్యాపనమునకు వినియోగపడి ప్రజలకష్టములకు గారణంబైనది. శాంతిన్యాయసంరక్షణవ్యాజమునను వేలమంది దేశభక్తులు నిర్బంధముల పాలైరి. రాజ్యాంగవిస్తరణమువిషయమై సభ నిర్ణయించిన ప్రతిపాదనమును పీలుప్రభువు నిరాకరించెను. సంస్థానాధీశుల సంరక్షణశాసనమువిషయమై ప్రతిపాదితమైన శాసనమును శాసనసభ నిరాకరించినను రీడింగుప్రభువు తన సమర్థనాధికారమును వినియోగించి శాసనమును గావించెను. శిక్షాస్మృతివిధానమును సవరించుట కేర్పడిన శాసననిర్మాణమునందు శాసనసభ చూపిన యౌదాసీన్యము దుర్బలమును వ్యక్తము జేయుచున్నది. క్రిమినలు ప్రొసీజరుకోడువిషయమునందును ఉద్యోగరహస్యశాసనవిషయమునందును నిర్బంధశృంఖలములను నిర్మించుటకు శాసనసభ వినియోగపడుచున్న విధమును సభావ్యవహారములు విశదము చేయుచున్నవి. ప్రభుత్వాధికారసభ్యులు తెలిపెడి బెదరింపులు శాసనసభాదుర్దశకు నిదర్శనములు. శాసనసభకు స్వీయ సంరక్షణమును స్వాయంవ్యక్తిత్వమును జేయుట కధికారము లేకపోయినను నిర్బంధపాశబంధములను నిర్మించుటకుమాత్ర మధికారము గలదు. పరాధీనస్థము లైన రాజ్యములందు రాజ్యాంగము లన్నియును పరాధీనస్థితిని సంరక్షించుటకు వినియోగపడునటుల స్వాధీనస్థితిని బడయుటకు వినియోగపడజాలవని ప్రపంచానుభవము విశదము చేయుచున్నను సంశయాత్ములకు సత్యార్థస్ఫురణము కలుగకున్నది. స్వాతంత్ర్యసంరంభచరిత్ర మనంతముఖముల నీసత్యమును ప్రకటించుచున్నది. ఇటలీ ఒలాండు ఐర్లాండు ఈజిప్టుదేశముల చరిత్రములు స్వాతంత్ర్యసంరంభపరిణామమును విశదము చేయుచున్నవి. స్వాతంత్ర్యసంరంభమునందు భరతఖండ మవలంబింపవలసిన యోగ్యసాధనమును భారతజాతి నిర్ణయించి యవలంబించి విజయమును బడయవలసియున్నది. పరరాజ్యదానమువలన నేజాతికిని స్వరాజ్యము గలుగదు. గాంధిమహాత్ముడు స్వరాజ్యసంపాదనమున క[illegible]మయోగమును నిర్ణయించి గత

సంవత్సరమునందు ప్రజాహృదయమునందు మహాసంచలనమును గలుగజేసెను. ఆమహాసంచలనమునకు ఫలముగ గాంధిమహాత్ముడును నితరనాయకులును నిర్బంధముల ననుభవించుచున్నారు. మహాత్మునినిర్బంధము భేదాభిప్రాయములకు గారణంబై స్వరాజ్యసాధనప్రయత్నములందు భేదభావములు గలిగి సనాతనమైన జాతీయదౌర్బల్యము వ్యక్తమైనది. దౌర్బల్యమునకు మూలమైన విభేదములను వదలి ప్రజలు సంయోగమును బూని యాత్మశక్తిని వ్యక్తము చేసి స్వరాజ్యమును సాధించెదరుగాత!

స్వరాజ్య సాధనము

స్వరాజ్యము సకలజాతులకును జన్మస్వత్వమైన గమ్యస్థానము. స్వరాజ్యప్రాప్తికి రాజ్యాంగసంస్కరణములు ప్రయోజనకరములని బ్రిటీషు రాజ్యతంత్రజ్ఞులు ప్రతిపాదించుచున్నారు. అతివాదులు మితవాదులు జాతీయవాదులు స్వరాజ్యసంపాదనము వారి యాశయములకు ఫలమని ప్రకటించియున్నారు. కాని ప్రజలును నాయకులును స్వీయసంస్కారమునకనురూపమైన స్వరాజ్యసాధనముల నవలంబించుచు స్వరాజ్యసంరంభమునందు బనిబూనుచున్నారు. స్వరాజ్యాశయము సకలమతములవారికిని సమానముగ నున్నను ఫలప్రాప్తి మాత్రము ప్రయత్నములమీద నాధారపడి యుండును. స్వల్పమైన ప్రయత్నము స్వల్పఫలమును విశాలమైన ప్రయత్నము విశాలఫలమును గలుగజేయుట సహజము. మితవాదులకు శాసనసభలు స్వరాజ్యప్రాప్తికి సాధనములుగ నున్నవి. స్వీయానుభవమువలనను సభలప్రయోజనము తెలిసియున్నను మితవాదులసంస్కారము వారి దృష్టిని సభలమీదను లగ్నము చేయుచున్నది. బెజంటమ్మగారు ఫిబ్రవరి మాసారంభమునందు ఢిల్లీనగరమునం దొకసభను సమకూర్చి స్వరాజ్యసాధనములను విమర్శించి నిర్ణయించుటకొక యుపసంఘమును నియమించినది. ఆయుపసంఘమునకు సర్ సప్రూ అధిపతి. బెజంటమ్మగారు కార్యదర్శిని. వీరు స్వరాజ్యవిధానమును నిర్ణయించి ఆ నిర్ణయములను నియోజకవర్గామోదమును బడయజేసి స్వరాజ్యప్రతిష్ఠాపనను జేయ బ్రయత్నింప దలంచునటులు ప్రకటించుచున్నారు. దేశబంధుదాసు వర్గమువారొక స్వరాజ్యవిధానమును సిద్ధముచేసి ప్రచురించిరి. ఎనిమిదధ్యాయములు గల గ్రంథమునందు గ్రామస్వపరిపాలనముతో నారంభమై కేంద్రప్రభుత్వాధికారముతో నంతము నొందెడి స్వరాజ్యనిర్మాణవిధానము నీపక్షమువారు గల్పించిరి. బాబూ భగవానుదాసుగారి విధాన మీ విధానమునందు మేళనమును బొందినది. ఈవిధానమునందు పంచాయతులకు ప్రాముఖ్య మొసంగబడినది. హజరతు సొభాని గారు సంపూర్ణస్వరాజ్యవిధానమును నిర్ణయించుచు బ్రత్యేక ప్రభుత్వవిధానమును నిర్మాణము చేయ గోరుచున్నారు. పాశ్చాత్యసంస్కారసంభృతులైన నాయకులం దిట్టి భేదభావ ముదయించుట సహజమైనను దేశమునకు సంప్రాప్తమైన దుర్దశ విశదమగుచున్నది. ఈసంకులభావములందు కర్తవ్యము దుర్గ్రాహ్యముగ నున్నను భారతజాతీయమహాసభానిర్దేశ మసందిగ్ధముగ నసహాయోద్యమయోగము నాదేశించుచున్నది. గయాకాంగ్రెసు నిర్ణయించిన ప్రతిపాదనమే భారతజాతి కాచరణయోగ్యమైన సాధనముగ నుండగలదు.

అసహాయయోగము

నిరంకుశప్రభుత్వభంజనమునకును స్వరాజ్యస్థాపనమునకును అసహాయయోగసాధనమును నిర్ణయించిన కాలమునుండియును దేశమునందు మహాసంచలనము గలిగి ప్రజాశక్తి విజృంభించినది. కలకత్తాయందు నిర్ణీతమైన విధానమును నాగపురము అహమదాబాదు కాంగ్రెసులు స్థిరపరచినవి. త్రివిధబహిష్కారములును నసహాయోద్యమ విధానమునకు మూలస్తంభములుగ పరిగణింపబడినవి. బార్డోలీ ప్రతిపాదనము పాఠశాలలబహిష్కరణమును న్యాయస్థానములబహిష్కారమును సడలించినను శాసనసభలబహిష్కారమును స్థిరము చేసినది. గతసంవత్సరమునందు ప్రజలు వ్యక్తిశాసనోల్లంఘనమును జేసి యాత్మశక్తిని విశదముచేసిరి. గాంధిమహాత్ముని నిర్బంధానంతరము ప్రజలయందు విజృంభించినయుత్సాహము తగ్గినది. గాంధిమహాత్ముడు నిర్బంధము ననుభవింప బోవునపుడు ప్రజలకు శాంతప్రవర్తనము నాదేశించెను. ప్రజల శాంతప్రవర్తనము నిరుత్సాహచిహ్నముగ గ్రహింపబడినది. ప్రజలయందు స్వరాజ్యోద్రేకభావమును గలుగజేయుటకు సాధనముల నన్వేషించుట కొక యుపసంఘమును లక్నోయందు గూడిన జాతీయ సభోపసంఘము నియమించినది. ఆయుపసంఘసభ్యులు దేశమునం దంతటను సంచారముచేసి శాసనోల్లంఘన విధానక్రమ

మును దేశపరిస్థితులను బరీక్షించి దేశము సమష్టిశాసనోల్లంఘనమునకు దగి యుండ దనియును వ్యష్టిశాసనోల్లంఘనమునకు దగి యున్న దని ఈక్రిందివిధము నను నివేదికయందు దెలిపిరి.

సమష్టిఆజ్ఞోల్లంఘనము- ఆర్గురు నేకీభవించుట

దేశమునం దంతటను సమష్టిఆజ్ఞోల్లంఘనమును జరుపుటకు ప్రజ లిపుడు సంసిద్ధులుగ నుండలేదు. ఏరాష్ట్రమునగాని మండలమునగాని పన్నులను చెల్లింపకుండుటకు గూడ ప్రజలు సంసిద్ధులై యుండలేదు. ఏరాష్ట్రమునందైనను ఏచట్టమునకైన నుల్లంఘించుటకును ఏపన్నునైన నిరాకరించుటకును ఆకస్మికముగ నెట్టి అవసరమైన కలిగినచో నందుల కచటి ప్రజలు సంసిద్ధులైనచో అందునుగూర్చి భారతకాంగ్రెసు సంఘమువారు నిర్ణయించిన నియమములన్నియును నెరవేర్పబడినయెడల- దౌర్జన్యము జరుగ దను నమ్మకము కలిగినయెడల బాధ్యతను తామే వహించి రాష్ట్రీయకాంగ్రెసు సంఘమువా రనుమతి నీయవచ్చును.

వ్యష్టిఆజ్ఞోల్లంఘనము

వ్యక్తులు స్వగతుణమునకును వ్యగ్రభావముతోను ఆజ్ఞోల్లంఘనము నేరాష్ట్రమునందైన నొనరింపవచ్చు నని అందఱు నంగీకరించిరి గాన దానినిగూర్చి రాష్ట్రీయసంఘమువారి యనుమతిని ముందుగా బడయవలయును. ఆజ్ఞోల్లంఘనములనుగూర్చి అనుమతినిచ్చుటకు రాష్ట్రీయసంఘములకే అధికార మియ్యబడెను. ప్రభుత్వమువారి అక్రమశాసనములపట్ల ఆజ్ఞోల్లంఘనముతోఁ బనిలేనేలేదు. అట్టి అక్రమశాసనముల నుల్లంఘించుటకు ప్రతివ్యక్తికిని సంపూర్ణస్వాతంత్ర్యము కలదు.

శాసనసభల ప్రవేశము-అనుకూలుర సూచన

శాసనసభలకు కాంగ్రెసువారు ఎన్నుకొనబడి పంజాబు ఖిలాఫతు అక్రమములను తొలగించుటకును స్వరాజ్యమును బడయుటకును శాసనసభలలోనుండి ప్రయత్నింపవలెనని గయలో దేశీయ మహాజనసభవారును ఖిలాఫతు సభవారును తీర్మానింపవలెనని హకీంజీ, పండిత నెహ్రూ పటేలు గార్లు సూచించిరి. కాంగ్రెసు సభ్యులను హెచ్చుమందిని ప్రజలు ఎన్నుకొనుటకు గట్టిప్రయత్నములను చేయవలెను. సభ జరుపుటకు ముఖ్యముగ నుండవలసినంతమందియైన కోరము నితరకక్షులవారు లేకుండునట్లు లసహాయవాదులే శాసనసభ్యులుగా ఎన్నుకొనబడినచో సభ్యులు తమపదవులు ఖాళీ కాకుండ నపుడపుడు సభలకు వెళ్లుచు, ప్రమాణము చేసినవెంటనే అందరు నొక్కసారిగా సభలలోనుండి లేచిపోవలయును. ఎన్నుకొనబడిన అసహాయవాదులసంఖ్య విస్తారముగా నున్నను కోరము లేకుండ చేయజాలనిచో వారు ఆర్థికపత్రము మున్నగు ప్రతిచట్టమునకును ప్రతికూలురుగానే యుండవలెను. పంజాబు ఖిలాఫతుస్వరాజ్యములనుగూర్చి మాత్రమే తీర్మానముల నుపపాదించుచుండవలెను. అసహాయవాదులలో శాసనసభలకు ఎన్నుకొనబడినవారి సంఖ్య మిక్కిలి తక్కువగా నున్నచో వారందఱు నొక్కసారిగా సభలను వదలివేయవలెను. క్రొత్తసభలు 1924 జనవరివఱకును ఏర్పడవు. కాన 1923 డిసెంబరులో దేశీయ మహాజనసభను మొదటివారమునందే జరుపవలెను, కాని మామూలుప్రకారము కడపటివారమున జరుపగూడదు. ఏలననగా ఎన్నికలఫలితమును గూర్చి సభవారు కడపటి ఉత్తరువు నీయ వీలగును. సంస్కరణముల చట్టముప్రకార మిదివరకు ఎన్నుకొనబడిన శాసనసంఘసభ్యులు ప్రభుత్వమువారితో చేరి క్రొత్తపన్ను ననుమతించిరి. అసహాయోద్యమము నడంచుటకు గూడ నంగీకరించిరి. పంజాబుఖిలాఫతు అక్రమములను తొలగింప వీలులేకుండజేసిరి. స్వరాజ్యమును నిరోధించిరి. ప్రజలకు చాలబాధలను కలుగజేసిరి. కాన నిపుడు అసహాయవాదులు శాసనసభలకు వెళ్లి శాసనసభలలో నుండియే దౌర్జన్యవిరహితమగు అసహాయోద్యమమును సాగించి ప్రభుత్వమును నిరోధించి స్తంభింపజేయదగు నని పండిత హకీం పటేలుగార్లు ముగ్గురును సూచించిరి.

శాసనసభలకు ప్రతికూలురు అయ్యంగారు అన్సారీ ఆచారిగార్లు

366 గురు సాక్షులలోను 302 గురు శాసనసభలకు వెళ్లగూడదని తెలిపియున్నారు. శాసనసభలకు వెళ్ళుట ఆత్మగౌరవమునకు భంగకరము. కార్యనిరతికిగూడ గొప్పలోప మగును. మనలో చాలమంది శ్రేష్ఠులగువారు కారాగృహములకు వెళ్లివచ్చుటచే వారిని వోటర్లు ఎన్నుకొన వీలులేదు. శాసనసభలకు వెళ్లినచో నిర్మాణవిధానము నుపేక్షించినవార మగుదుము. కాంగ్రెసు విధానమున నిది వెనుకంజవేయుటయే. దీనివలన ప్రభుత్వమువారి ప్రతిష్ఠ మఱల ప్రబలమగును అని కస్తూరిరంగయ్యంగారు డాక్టరు అన్సారీ రాజగోపాలాచార్యులుగార్లు మొదటి ముగ్గురి సూచనలకును ప్రత్యుత్తర మిచ్చిరి.

మొదటివారు సమర్థించుట

దొరతనమువారి భావము అన్యాయ్యమును ప్రజాపీడనకరమునై యున్నది. ప్రజలు ప్రభుత్వమువారి పిచ్చిచేష్టలకు లొంగగూడదు. వారి చర్యల నెదిరించుటయందే పాలితులశక్తియు దీక్షయు వెల్లడియగును. సాక్ష్యమునుబట్టి చూచిన ఎన్నికలలో కాంగ్రెసుసభ్యులే హెచ్చుమంది నెగ్గగలరని మాకు తోచినది. ఈశాసనసభలను రూపుమాపినచో విదేశములందు కోట్లకొలది ధనమును ప్రచారముక్రింద వ్యయపరచుటవలన కలుగు ఫలితముకంటె వేయిరెట్లధికమగు సత్ఫలము చేకూరును. సంస్కరణములను రూపుమాపినచో కోట్లకొలది ధనమును వ్యయపరచి ప్రభుత్వమువారు ప్రపంచమునంతను మోసగించుటకు నిర్మించిన ప్రభుత్వవర్గ మొక్కవ్రేటున నేల గూలునని మొదటి వారు ముగ్గురును మఱల సమర్థించిరి.

మ్యునిసిపాలిటీలు - లోకలుబోర్డులు

నిర్మాణకార్యక్రమమును కొనసాగించుట కధికావకాశములను బడయుటకు అసహాయవాదులు మ్యునిసిపలు సంఘములందును తాలూకా జిల్లాబోర్డులందును ప్రవేశింపవలయును. ఆసభ్యులు మండల రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములతో నాలోచించి ఏకాభిప్రాయములతో పనిచేయుచుండవలెను.

ఉపసంఘ మసహాయోద్యమయోగమునకు సాధనమైన శాసనోల్లంఘనసాధనము నన్వేషించుట కేర్పడి

నను శాసనసభాప్రవేశవిషయమును సయిత ముపసంఘము విమర్శించినది. సభాప్రవేశ మసహాయోద్యమమునకు విరుద్ధము గాదనియును ప్రజోత్సాహము నుద్ధరించుట కవసరమనియును శ్రీయుతులు అజ్మలుఖాను మోతీలాలు నెహ్రూ విఠ్ఠలుభాయిపటేలుగార్లు నిర్ణయించిరి. శాసనసభాప్రవేశ మసహాయోద్యమయోగమునకు విరుద్ధమనియును ననర్థదాయకమనియును శ్రీయుత కస్తూరి రంగయ్యంగారు రాజగోపాలాచారి అన్సారీగార్లు నిర్ణయించిరి. దేశబంధుదాసు కేల్కారు జయకరుగారులు మొదలగు వారు నెహ్రూపక్షముతో నేకీభవించిరి. ఈభేదభావము కలకత్తా కాంగ్రెసు కాలమునుండియును నంతర్గర్భితమై యున్నను నిపుడు విజృంభించి బహిర్గతమైనది. నవంబరుమాసాంతమునందు కలకత్తాయందుగూడిన జాతీయసభోపసంఘసమావేశమునం దుభయపక్షములవారును వారిబలాబలములను వ్యక్తము చేసిరి. దాసుపక్షము వారు జాతీయమహాసభాముఖమున గాంధీమహాత్ముడు నిర్ణయించిన అసహాయోద్యమవిధానమును శ్లాఘించుచు నవీనవిధానమును నిర్దేశించుటకు, ఆ విధానమునందు విదేశవస్తుబహిష్కారము నామమాత్రమునకు నిర్ధారణచేయుచు త్రివిధబహిష్కారమును శిథిలముచేసి శాసనసభాప్రవేశమునకు ప్రాముఖ్యమును గల్పించిరి. నిర్మాణ కార్యక్రమమునందు విశ్వాసము ప్రతిపాదింపబడినను కార్యవిధానమునకు ప్రాముఖ్యము తొలగింపబడినది. కలకత్తాయందు గూడినసమావేశమునం దధికసభ్యులు సభాప్రవేశమునకు ప్రతికూలాభిప్రాయమును గలిగి యున్నను విషయనిర్ధారణము గయాకాంగ్రెసునకు నిలుపఁబడినది. డిసెంబరు మాసాంతమునందు గయయందు గూడిన జాతీయమహాసభ గాంధిమహాత్ముని నిర్ణయమును పునః ప్రతిపాదనమును జేసి ప్రజాధర్మమును ప్రజాశక్తిని విశదము చేసినది.

గయాకాంగ్రెసు

పవిత్రమైన గయాక్షేత్రమునందుగూడిన 37-వ జాతీయమహాసభ భారతజాతీయ జీవనమునందు గణనీయముగ నున్నది. నానారాష్ట్రములనుండియును స్వరాజ్యయాత్రా సేవకులు స్వరాజ్యపురమునకు జేరిరి. స్వరాజ్యపురమునందు గూడిన ప్రజానివహములు ప్రజలయుత్సాహమును విశదము చేసినవి. స్వరాజ్యపురము నావరించిన స్వరాజ్యభజనలు గాంధిసంకీర్తనములు స్వరాజ్యోపన్యాసములు సంభాషణములు ప్రజాహృదయము నావరించినస్వాతంత్ర్యాభిలాషను విశదము చేసినవి. విషయనిర్ధారణసభయందును మహాసభయందును విదేశవస్తుబహిష్కారవిషయమునను శాసనసభాప్రవేశవిషయమునను శాసనోల్లంఘనవిధానవిషయమునను ప్రచండమైన సంరంభము గలిగినది. దేశబంధుదాసు మోతీలాలు నెహ్రూ పటేలుగార్ల పక్షవాదమును రాజగోపాలాచార్యులు వల్లభభాయి పటేలు రాజేంద్రప్రసాదు అన్సారీగార్లు ప్రతిఘటించిరి. వాదప్రతివాదములతో కాలహరణమైనను జాతీయమహాసభయం దామోదితములైన తీర్మానములు ప్రజాబలమును వ్యక్తము చేసినవి. నాయకుల భేదాభిప్రాయము లెటు లున్నను ప్రజలు తాము నమ్మిన ధర్మసిద్ధాంతములను పునః ప్రతిపాదనము చేసి ప్రజాశక్తిని గాంధిమహాత్మునిపట్ల భక్తిని స్వరాజ్యాసక్తిని విశదము చేసినవిధమును జనాంగీకృతములైన క్రింది ప్రస్తావములు విశదము చేయుచున్నవి.

“న్యాయవాదులును దావాదారులును గూడ ప్రభుత్వన్యాయస్థానములను బహిష్కరింపవలె నని వెనుక నామోదింపబడిన తీర్మానమును మరల నీ మహాసభవారు స్థిరపరచుచున్నారు.”

“దేశీయులు సాయుధులై విప్లవము చేయుట కంగీకరింపనపుడు శాసనోల్లంఘనమే రెండవ ముఖ్యసాధనము. తక్కిన సాధనములన్నియును విఫలమైనపు డీసాధనమునే అనుసరింపవలెను. దేశమున ప్రభుత్వోద్యోగులు ప్రజల కెంతటి ఆగ్రహకారణమును కలిగించినను ప్రజలు శాంతమును వదల రను గట్టినమ్మకము కలిగినపుడు శాసనోల్లంఘనమును ప్రారంభించుటయే ముఖ్యకర్తవ్యము. నిరంకుశమును కఠినమును ప్రజావినాశకరమునగు ప్రభుత్వభావమును తొలగించుటకు మఱియొక శ్రేష్ఠమగు సాధనములేదు. గాన శాసనోల్లంఘనమును ప్రారంభించుటకు ప్రచారకులు సర్వసన్నాహములను సమకట్టవలెను. జాతీయవర్గములను విస్తరింపజేసి బలపరుపవలెను. తిలకు స్వరాజ్యనిధికి కనీసము 25 లక్షల రూపాయలను చేకూర్పవలెను. 50000 మంది వలంటీరులనైన చేర్పవలెను. ఇందులకు గడువు భారతకాంగ్రెసుస్థాయిసంఘమువారు గయలోనే నిర్ణయించెదరు. ఆతేదీలోగా ఈపనులు పూర్తికావలెను.” గడువు ఏప్రిలుమాసాంతము వరకును నేర్పరుపబడినది.

“కాంగ్రెసు సంబంధములగు కార్యములందుతప్ప తక్కిన కార్యములలో అనగా మతధిక్కారము స్త్రీలమానభంగము, పురుషులను బాలుర నన్యాయముగా బాధించుట మున్నగు దుష్కృత్యముల నెవరైన చేసినపుడు న్యాయశాసనబద్ధమగు ఆత్మరక్షణ మొనరించుకొనుటకు ప్రతివ్యక్తికిని అధికారము కలదు. అందువలన సమష్టిదౌర్జన్యమున కవకాశము కలిగింపగూడదు.”

“లాసేను సభానర్యనుబట్టి ఖిలాఫతుకు టర్కీకిని చాల విషమ స్థితి కలుగునట్లున్నది. అట్టి ఆపద కలుగకుండ చేయుటకు హిందువులును మహమ్మదీయులును దీక్షబూనిరి. గాన కాంగ్రెసు కార్యసంఘము వారు ఖిలాఫతు కార్యసంఘమువారితో నాలోచించి హిందువులును మహమ్మదీయులును కలసి పనిచేయుటకు కేర్పాటుచేయవలెను. టర్కీవారి నోడించుటకు హిందూదేశమునుండి దేశీయులను యుద్ధరంగమునకు పంపకుండ చేయవలెను.”

గయాకాంగ్రెసు చేసిన తీర్మానములు దేశమునందు వ్యాపించిన భేదాభిప్రాయములను స్థిరతరము చేసినవి. దాసుపక్షమువారు ప్రత్యేకపక్షమును కార్యవిధానమును నిర్ణయించిరి. ఆపక్షమునం దొకకొనను డాక్టరు ముంజిగారును రెండవకొనను నెహ్రూగారును గలరు. శాసనసభలయందు బ్రవేశించి సమయానుకూలముగ సహకారధర్మము నవలంబింప గోరెడివారును నిరాకరణధర్మము నవలంబించుచు ప్రతిష్టంభనమును జేయగోరెడివారును నీపక్షమునందు గలరు. ఈపక్షమున కంతకును శాసనసభాప్రవేశఘోషమాత్రమే సమానార్థకధర్మము. దాసుగారి సమయానుకూలవ్యాఖ్యానము లీయర్థమునె ప్రతిపాదించుచున్నవి. ఆరంభమునందు సంపూర్ణప్రతిష్టంభనము నపేక్షించిన దాసుగా రిపు డన్నివిధముల సహకారమును బోధించుచున్నాడు. ఎన్నికలకుబూర్వమె యభిప్రాయమునందు భేద మేర్పడినపుడు సభలయందు జేరిన తరువాతను జరుగగలమార్పు నెవరు నిర్ణయింప గలరు? నాయకులసిద్ధాంతము లెటు లున్నను జాతీయసభానిర్ణయములను శిరసా వహించి స్వరాజ్యసేవను జేయుట ప్రజాధర్మము. స్వరాజ్యపురమునందు జాతీయమహాసభా మంటపమునం దామోదితమైన స్వరాజ్యసాధనవిధానము ననుష్ఠించుచు 25 లక్షలరూప్యములను 50 వేల స్వరాజ్యసేవకులను సమకూర్చి అసహాయోద్యమసాధనమునను స్వరాజ్యసంపాదనమును జేయుటకు ప్రజలు పాటుపడి చరితార్థులగుదురు గాత! ఈసందర్భమునను గాంధిమహాత్ముని భావములను పాటించుట పరమధర్మము.

“నే నవలంబించిన మార్గము సత్యమార్గమని నామిత్రులకు దెలుపుము. నా సంకల్పములు ధర్మయుక్తములు. అసహాయోద్యమ విధానమునందును ప్రజలయందును నాకు గల నిండువిశ్వాసము మారలేదు. వారి మనోరథము నిశ్చయముగ సఫలమగును. నేను సౌఖ్యముగను సంతోషముగను నున్నానని తెలియజేయుము. భేదములను మనము లక్ష్యము చేయజనదు. దాసు నెహ్రూగారులు శాసనసభల నాశించుట దురదృష్టము.”

మహాత్ముని భావములు ధర్మార్థస్ఫురణమును జేయుచు ప్రజలకు స్వధర్మమును బోధించుచున్నవి.

చెన్న రాష్ట్రము

చెన్నరాష్ట్రమునందును నితరరాష్ట్రములందు వలె నిరంకుశాధికారవర్గమునకు ద్వంద్వప్రభుత్వము పోషణము నొసంగినది. నిరంకుశాధికారబలము ప్రజోత్సాహమును సంహారము చేయుటకు వినియోగపడినది. నిరంకుశాధికారవర్గ మసహాయోద్యమయోగులను సపరాధపుపన్నులతోను దండనములతోను నిర్బంధములతోను సత్కరించినది. మంత్రుల బలమును కార్యనిర్వాహకవర్గప్రయోజనములను సంరక్షించుటకు వినియోగపడినది. శాంతిసంరక్షణ వ్యాజమున దేశసేవకులకు శిక్షలు సంప్రాప్తమైనవి. గోదావరి గుంటూరు మండలములందు దండనపుపన్ను విధింపబడినది. అసహాయోద్యమావలంబకుల కుద్యోగాదులం దర్ధచంద్రప్రయోగము గలిగినది. బ్రాహ్మణేతరపక్షమునకు గల పలుకుబడి ప్రభుత్వాధికార సమర్థనమునకు వినియోగపడినది. విల్లింగ్డను ప్రభువు మంత్రులు కార్యనిర్వాహకసభ్యులు కలిసి పని జేసినటులు ప్రకటించినను నుభయపక్షములకును భేదాభిప్రాయము గల విధమును రాష్ట్రవ్యవహారములు విశదము చేసినవి. సామ్రాజ్యప్రభుత్వమునకు భాగధేయ సమర్పణ విషయమై మంత్రులు చేసినయాందోళనము విఫలమైనది. చెన్నరాష్ట్ర మర్పింపవలసిన 348 లక్షలందును తగ్గింపు గలుగలేదు. గతవత్సరమునందు రాష్ట్రాదాయము 167600,000 రాష్ట్రవ్యయము 171800000 లోటు 42,00,000 యని మదింపు వేయబడినను భాగధేయము మాత్రము తగ్గింపబడలేదు. అభివృద్ధిశాఖాంగమంత్రి గౌ. రెడ్డినాయుడుగారును నితరశాఖాంగమంత్రులును ధనాభావముచే జేయగలకార్యము లేవియును లేవని వ్యక్తము చేసిరి. విద్యాశాఖాంగమంత్రి విశ్వవిద్యాలయశాసనమును అభివృద్ధిశాఖాంగమంత్రి పరిశ్రమాభివృద్ధిసహాయశాసనమును నిర్మింపజేసిరి. నీటిపారుదల శాసనమును మంత్రిపక్షము ప్రతిఘటించి ద్వంద్వప్రభుత్వమునందు రెండుపక్షములకును గల భేదాభిప్రాయమును సువ్యక్తము చేసినది. కె. శ్రీనివాసయ్యంగారు కార్యనిర్వాహకసభ్యత్వమును వదలుకొనిరి. సి. పి. రామస్వామయ్యరుగారు వారి స్థానమునకు నియమింపబడిరి. నిరంకుశవర్గపోషణమునకు ప్రతిఫలము సి. పి. రామస్వామయ్యరు

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7641

గారికి గలిగినది. అధికారలాభ మధికారైక్యమునకు మూలమగుచున్న విధమున కిట్టిదృష్టాంతములు ప్రత్యక్షముగ నున్నను సభాప్రవేశపక్షవాదనలు విచిత్రముగ నున్నవి. అధికారపదవులందు జేరిన భారతీయుల దేశభక్తిని వితర్కించుట యసంగతంబుగ నున్నను వారి నిరీక్షణము మాత్రము సంకుచితముగ నుండును. ఈరాష్ట్రమునందు గత సంవత్సరమునం దార్థిక పారిశ్రామిక రాజకీయ విషయములందు విశేషమైన ప్రయోజనము లేవియును గలుగలేదు. ద్వంద్వప్రభుత్వము నిరంతరాయముగ నడుచుచున్న చిన్నరాష్ట్రమునందు రాష్ట్రీయ స్వపరిపాలన మచిరకాలముననె స్థాపిత మగుటకు ప్రయత్నములు జరుగగల వని వదంతి గలదు. శ్రీవిల్లింగ్డను ప్రభువుకాలము నిర్బంధములతో గూడిన దైనను నా కాలమునం దీస్థితిగలుగుట కనుకూలపరిస్థితు లేర్పడుగాత!

ఆంధ్రరాష్ట్రము

బ్రిటీషుపరిపాలనము గలుగజేసిన యనర్థములందు రాష్ట్రవిభాగములు ప్రత్యక్షముగ నున్నవి. భాషలతోను జాతితోను సాంప్రదాయాచారములతోను ప్రజాసౌకర్యములతోను నిమిత్తము లేకయే బ్రిటీషురాజకీయ వ్యవహారముల కనుకూలముగ రాష్ట్రములు నిర్మింపబడినవి. ఈ రాష్ట్రనిర్మాణము ప్రజల ప్రత్యభిజ్ఞానమును నిర్మూలము చేసినవి. మాతృభూమిపట్లను మాతృభాషపట్లను నభిమానమును నస్తంగతము చేసినది. ప్రజావికాసమునకు ప్రతిబంధకములు గలిగినవి. ఆంధ్రులు కర్ణాటకులు, ఉత్కలులు వివిధరాష్ట్రములందు జేర్పబడి స్వవీర్యశక్తిప్రతాపములను గోల్పోయి దురవస్థ ననుభవించుచున్నారు. ఆంధ్రోద్యమమాంధ్రకర్ణాటకోత్కళులకు ప్రత్యభిజ్ఞానమును గలుగజేసి ప్రజావికాసముగలిగించినది. స్వారాజ్యసామ్రాజ్యము భరతఖండమునందు సాధ్యమగుటకు భాషాప్రయుక్తరాష్ట్రవిభాగము లత్యంతావసరములని మోంటుఫర్డు విధానమును కర్టిసువిధానమును నంగీకరించినను బ్రిటీషురాష్ట్రపరిపాలనము పూర్వమువలెనే పర్యాప్తంబగుచున్నది. భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణావసరము నంగీకరించియును నధికారవర్గము రాష్ట్రనిర్మాణమునకుం బూనుకొనజాలకున్నది. అధికారవర్గమున కనవసరమైనవ్యయమును జేయుటకు గల సాహస మవసరమైన నిర్మాణమును జేయుటకు గలుగకున్నది. రాష్ట్రీయ శాసనసభయందు ప్రజాప్రతినిధులుగ నున్న సభ్యులైనను స్వప్రయోజనముల నాసించుచు నాంధ్రరాష్ట్రనిర్మాణవిషయముపట్లను ఉదాసీనభావమును వహించిరి. ఆంధ్రోద్యమము సఫలమగుటకు యావచ్ఛక్తిని ధారపోసిన దేశభక్త కొండ వేంకటప్పయ్యగారు మొదలగు ప్రముఖులు స్వరాజ్యాందోళనమునందు నిమగ్నులై ప్రత్యేకరాష్ట్రనిర్మాణసమస్య నుపేక్షించిరి. దేశమునందు ప్రజాస్వామ్యత్వాయత్తమైన రాష్ట్రీయస్వపరిపాలనము ప్రయోగయోగ్యమగుటకు భాషావిభక్తరాష్ట్రనిర్మాణము శరణ్యమగుచున్నది. దేశమునం దాంగ్లభాషాపరిచయము లేనిదేశసేవాపరాయణులైన శ్రీమంతులు ప్రతిభావంతులును అనేకులుగలరు. వారి ప్రజ్ఞావకాశములు దేశాభ్యుదయమునకు వినియోగపడుట కాంధ్రరాష్ట్ర నిర్మాణ మవసర మగుచున్నది. ప్రజలు దేశప్రయోజనములను స్వప్రయోజనములను గమనించి క్రొత్తయెన్నికలయందు ఆంధ్రరాష్ట్ర నిర్మాణమున కనుకూలురైన ప్రతినిధుల నెన్నుకొనుటకు ప్రయత్నములను జేసి ఆందరాష్ట్రనిర్మాణము నచిరకాలముననే సాధ్యము చేసి స్వరాజ్యనిర్మాణమును స్వధర్మనిర్వహణమును జేయుదు రని నమ్ముచున్నాము.

ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘము

ఆంధ్రరాష్ట్రనిర్మాణముపట్ల పాలకవర్గ ముదాసీనభావమును వహించుచున్నను జాతీయమహాసభ ప్రత్యేకాంధ్ర రాష్ట్రీయసంఘ నిర్మాణము నంగీకరించి ఆంధ్రవ్యక్తిత్వ వికాసమునకుం దోడ్పడినది. ఆంధ్ర రాష్ట్రీయసంఘనిర్మాణ మాంధ్రుల సహజమైన ప్రతిభను వ్యక్తము చేసినది. నాగపురము కాంగ్రెసు భరతఖండమును భాషాప్రయుక్తవిభాగములనుగ విభజించి భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణమును సార్థకము చేసినది. అసహాయోద్యమమారంభమైనతరువాత నాంధ్రుల నామ మితరరాష్ట్రములందు వ్యాపకమును గాంచినది. విజయవాడయందు భారతజాతీయసభా స్థాయిసంఘము నిర్ణయించిన నిర్మాణకార్యవిధాన మాంధ్రదేశమునకు భారతరాజ్యాంగచరిత్రమునందు సుస్థిరప్రతిష్ఠను గలుగజేసినది. గాంధీమహాత్ముని యాంధ్రదేశసంచార మాంధ్రులసహజోత్సాహమును వ్యక్తము జేసినది. లక్షల కొలది జనులు మహాత్ముని సందర్శించి స్వరాజ్యనిధికి కానుకలను సమర్పించిరి. దేశమునం దంతటను స్వరాజ్యచక్రములను స్థాపించి నూలును వడుకుటయందును జే

నూలు బట్టలను నేయుటయందును నాంధ్రులు చూపిన పరమోత్సాహము మహాత్ముని ప్రశంసలకు పాత్రమై భారతీయుల దృష్టి నాకర్షించినది. పొందూరునూలు పొందూరుబట్టలు ఖద్దరునకు లక్ష్యము లైనవి. ఆంధ్రదేశ ఖద్దరు భరతవర్షమునం దంతటను ప్రతిష్ఠను గడించి జనాదరణమునకుఁ బాత్రమైనది. నిర్మాణవిధానము నందువలె నసహాయోద్యమసేవనమునందును నాంధ్రులు పట్టుదలనుజూపుచు ప్రశంసలకుఁ బాత్రులైరి. విద్యార్థులు విద్యాలయములను విసర్జించిరి. ప్లీడర్లు వృత్తిని విడిచిరి. గ్రామోద్యోగస్థులును నితరులును నుద్యోగములను విసర్జించిరి. దేశమునందంతటను శాంతిసేవకదళము లేర్పడినవి. కల్లు సారాయి పాటలయందు శాసనతిరస్కారములను జేసి శాంతిసైనికులు దండనముల ననుభవించిరి. పన్నుల నిరాకరణమును జేయుటకు సైతము ప్రబలమైన ప్రయత్నములు జరిగినవి. రాష్ట్రమునందంతటను జాతీయవిద్యాలయములు స్థాపితములై జాతీయవిద్య వ్యాపకమును గాంచినది. గతసంవత్సరారంభమునం దసహాయోద్యమ మాంధ్రదేశమునందు మహాతరంగములవలె బ్రసరించి ప్రజాహృదయమునందు మహాసంచలనమును గలుగజేసినది. అసహాయోద్యమమునందలి కార్యవిధానము నాచరించుట కాంధ్రదేశము నిర్భయముగను బ్రయత్నించినది. త్రివిధబహిష్కారమును పన్నుల నిరాకరణమును మొదలగు విధానములను నాచరించి ప్రజలు దుఃఖము ననుభవించిరి. వందలకొలది స్వరాజ్యసేవకులు నిర్బంధముల ననుభవించిరి. అసహాయోద్యమమునందు ముందంజవేసిన గుంటూరు మండలము నిర్బంధములకు పాలై అపరాధపు పన్నును సమర్పించినది. ప్రజలు మహాకష్టముల ననుభవించినను పరమోత్సాహభరితులై యున్న విధమును గుంటూరు పురమునందు శాసనోల్లంఘనసంఘమున కొసంగిన మహాస్వాగతమును ప్రజల శాసనాతిక్రమణతత్పరత్వమును విశదముచేయుచున్నవి. అధికారవర్గ మెన్ని నిర్బంధములను గల్పించినను ప్రజలయందు స్వరాజ్యోత్సాహ మప్రతిహతముగఁ బ్రకాశించుచున్న విధము నాంధ్రదేశ పరిస్థితులు విశదముచేయుచున్నవి. దేశభక్త వేంకటప్పయ్యపంతులుగారి నిర్బంధానంతరము శ్రీయుత టంగుటూరి ప్రకాశంపంతులుగారు చేయుచున్న దేశసేవ సంస్తవనీయము. ఆంధ్రుల యసహాయోద్యమయోగతత్పరత్వము కలకత్తా, గయా సమావేశములందు ఆంధ్రప్రతినిధులందఱును నేకగ్రీవముగ నసహాయోద్యమవిధానము నామోదించిన విధమును వ్యక్తము చేసినది. ఆయామోద మాక్షేపణలకు బాత్రమైనను స్వధర్మనిర్వహణమును జేసి యాంధ్రులు తమ ప్రతిష్ఠను కాపాడుకొనిరి. చిత్తూరునందు గూడిన యాంధ్రరాష్ట్రీయమహాసభ శాసనసభాప్రవేశవిషయమై చేసినతీర్మానము గయా కాంగ్రెసునకు మార్గదర్శకముగ పరిణమించినది.

“అసహాయోద్యమతత్వమునకును ఏతత్కార్యప్రణాళికకును శాసనసభాబహిష్కారమే మూలాధార మని యెంచి యీసభవారు నాగపూరు అహమదాబాదులందు దేశీయమహాజనసభవారు గావించిన తీర్మానమును దృఢపఱచుచు, శాసనసభాప్రవేశసమస్యను పునర్విచారణకు తెచ్చుటయందు మనయుద్యమమపజయముపొందినదను అంతర్గర్భితమైన సూచన సత్యమునకు దూరమయినది గనుక అట్టిసూచనను ఈ సభవారు అంగీకరింపక శాసనసభాప్రవేశమును ప్రోత్సహించు అసహాయవాదులు పక్షలలో నుండి అసహాయసూత్రమును అవలంబించెద మను నుద్దేశ్యము, భావములు, అసంభవము లనియు, అసమంజసము లనియు, పరిగణించి యీసభవారు శాసనసభాప్రవేశమును అన్నివిధములను ఖండించుచున్నారు.”

ఆంధ్రరాష్ట్రీయసభయందు జేసిన తీర్మాన మసహాయోద్యమముపట్ల నాంధ్రుల నిశ్చలాభిప్రాయమును తెలుపుచున్నది.

నిర్మాణ విధానము

నిర్మాణవిధానమునందాంధ్రుల ప్రతిష్ఠ భరతఖండమునం దంతటను వ్యాపించినది. మాంచెస్టరు మల్లుతానులను, ధోవతులను మించిన మల్లుతానులును, ధోవతులును నాంధ్రదేశమునందు తయారుచేయబడి ప్రశస్తిని బడసినది. పాశ్చాత్య యంత్రాలయములు నేతపరిశ్రమములను నిర్మూలము చేసినను ఆంధ్రదేశమునందు కొనయూపిరితో నిలిచియున్న నేతపరిశ్రమకు తేజము గలిగి ప్రజలకు జీవనాధారమున కవకాశము గలిగినది. దేశమునందంతటను ఖద్దరు పరిశ్రమాలయములు వెలసినవి. ఆంధ్రదేశ ఖద్దరన్ని రాష్ట్రములకును నెగుమతి చేయబడి ఆంధ్రదేశ సౌభాగ్యమును వికసింపజేసినది. ఖద్దరుధారణ మాంధ్రదేశమునందంతటను విరివిగ వ్యాపించినది. అభివృద్ధిశాఖామంత్రి గా. రెడ్డినాయుడుగారు రాటములను ఖద్దరును పరిహసించినను మాంచెస్టరు గార్డియను పత్రిక ప్రచురించిన వ్యాసమువలనను, ఖద్దరు నిర్మాణమువలనను భారతదేశమునకు స్వయంపోషణము సాధ్యమగునని విశదమగుచున్నది. నిర్మాణవిధానమునందు గల యితర

కార్యనిర్వహణమునందును ఆంధ్రదేశమత్యుత్సాహమును జూపినది. ఆంధ్రరాష్ట్రమునం దితరరాష్ట్రములందువలె నంతఃకలహములు లేకను ప్రజలు దీక్షాపరాయణులై జాతీయసభాదర్శములను సఫలము చేయుటకు బ్రయత్నించిరి. స్వరాజ్యాశ్రమమునుండి తిరిగి వచ్చినవారు సయితము స్వరాజ్యసేవను జేయుటకు సిద్ధముగ నున్న విధమును వారి ఉత్సాహవిశ్వాసములు విశదము చేయుచున్నవి. అసహాయవాదులు సహాయనిరాకరణమునందు జూపుచున్న యుత్సాహమునే సహకారవాదులు ఉద్యోగార్జనమునందును జూపుచున్నారు. ఆంధ్ర ప్రముఖులు బ్రాహ్మణేతరనాయకులు మంత్రులుగ నున్నారు. ఇతర శాఖలందును నాంధ్రులు నున్నతోద్యోగములను బడయుచున్నారు. ఉద్యోగనిర్వహణమునందును నాంధ్రుల ప్రతిభ వ్యక్తమగుచున్నది.

భారతజాతీయనిర్మాణమునకు మూలాధారమైన జాతీయవిద్యావ్యాపనమునందును నాంధ్రదేశము స్వధర్మనిర్వహణమును జేయుచున్న విధమును

జాతీయవిద్య

దేశమునందు వ్యాప్తములైన జాతీయవిద్యాలయములు విశదము చేయుచున్నవి. రాజమహేంద్రవరము తెనాలి ఏలూరు విజయవాడ ఒంగోలు నెల్లూరు మొదలగు పురములందు జాతీయవిద్యాలయములు స్థాపితములై జాతీయవిద్యను నేర్పుచు నాంధ్ర వ్యక్తిత్వమును వికసింప జేయుచున్నవి. మచిలీబందరునందు పదియైదేండ్ల క్రితము స్థాపితమై కోపల్లి హనుమంతరాయవర్ధితమైన జాతీయవిద్యాలయము జాతీయవిద్యాలయములకు మార్గదర్శకముగ నున్నది. స్వజాతీయప్రత్యభిజ్ఞానమునకు సాధనభూతములైన శాస్త్రములను కళలను మాతృభాషాముఖమున నభ్యసింప జేయుచు విద్యార్థుల కాత్మసంస్మరణమును గలుగజేయుచున్నది. ఆంధ్రజాతీయకళాశాల యాంధ్రుల వ్యక్తిత్వవికాసమునకు నిదర్శనముగనున్నది. ఖద్దరు నిర్మాణమునందును ఆర్థికమునందును జాతీయకళాశాల స్వరాజ్యనిర్మాణకార్యక్రమమునకు దోడ్పడుచు జాతీయకళాశాలాభిధానమును సార్థకము చేయుచున్నది. జాతీయవిద్యాలయములు వ్యక్తము చేయుచున్న స్వయంవ్యక్తిత్వమును వాఙ్మయము నే ఋతము సువ్యక్తము చేయుచున్నది.

భారతహృదయప్రబోధమునకు లక్షణమైన వాఙ్మయనిర్మాణమునందు నాంధ్రహృదయము ధర్మా

వాఙ్మయము

రాధనమును జేయుచున్న విధము నాంధ్రవాఙ్మయ పరిశోధనము విశదము చేయుచున్నది. ప్రజాసంకల్పములను ప్రజాశయములను విశదము చేసి ప్రజలను కార్యపరతంత్రులనుగ జేయుటకు వాఙ్మయము పరమసాధనముగ నున్నది. వాఙ్మయమూలమునను ప్రజాహృదయము నావరించిన మాతృభాషాభిమానము మాతృదేశాభిమానము ధర్మపరత్వము బహిర్గతమగుచు ప్రజాశక్తి వ్యక్తమగుచుండును. ఆంధ్రభాషయందు ప్రకటితములైన కావ్యములు నాటకములు ప్రబంధములు పాటలు పద్యములు ప్రజాహృదయమును దెలుపుచున్నవి. స్వరాజ్యనాటకములు గాంధిసంకీర్తనములు స్వరాజ్యగీతములు భజనగానములు ప్రజాహృదయము నావరించిన స్వాతంత్ర్యప్రియత్వమును వ్యక్తము చేయుచున్నవి. ప్రజాభీష్టములను వ్యక్తము చేయుటకు దేశమునందంతటను వార్తాపత్రికలు వెలయుచున్నవి. సర్వతోముఖమైన వాఙ్మయమును నిర్మించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. శ్రీపిఠాపురము మహారాజుగారు బ్రహ్మసూత్ర శంకరభాష్యమును రామానుజభాష్యమును బ్రకటించిరి. శ్రీ వంగూరు సుబ్బారావుగారు నవీనపరిశోధనలను జేర్చి యాంధ్రవాఙ్మయచరిత్రమును వేమనచరిత్రమును శతకకవులచరిత్రమును వేంకటపార్వతీశ్వరకవులు ఏకాంతసేవను బ్రచురించి వాఙ్మయమునకు నూతనాలంకారములను సమర్పించిరి. కవులు పండితులు శాస్త్రజ్ఞులు నూతనకావ్యములను రచియించుచు నాంధ్రుల ప్రతిభను వ్యక్తము చేయుచున్న విధమును నవవాఙ్మయము తెలుపుచున్నది. జాతీయవాఙ్మయనిర్మాణమునం దాంధ్రులు బంగాళీలవలె స్వయంవ్యక్తిత్వమును వ్యక్తము చేయుచున్న విధమును వాఙ్మయము దెలుపుచున్నను నాంధ్రులు వారి ప్రతిభను వ్యక్తము చేయుటకు సకలక్షేత్రములందు నింకను విశేషముగ బని జేయవలసియున్న విధమును దేశపరిస్థితులు విశదము చేయుచున్నవి. జాతీయ విద్యావిధానము శుభస్థితిని బడయుటకు జాతీయవిశ్వవిద్యాలయస్థాపన మవసరంబగుచున్నది. సంపదలు వికసించుటకు పరిశ్రమలు వృద్ధిగావలసియున్నవి. మధురమైనభాషను రమ్యములైన పరిసరములను సరళమైన స్వభావమును వికసింపజేయుటకు కళావికాసము గావలసియున్నది. ఆత్మసంస్మరణము గలుగుటకు సర్వతోముఖమైన వాఙ్మయనిర్మాణ మవసరం బగుచున్నది. సంపూర్ణమైన ప్రత్యభిజ్ఞానము గలు

గుట కాంధ్రరాష్ట్రనిర్మాణ మత్యంతావసరంబగుచున్నది. ప్రత్యేకవ్యక్తిత్వము గలుగఁజేయగల ప్రయోజనములను నుత్కల కర్ణాట కాంధ్ర రాష్ట్రీయోపసంఘములు విశదముచేసినవి. ఈయనుభవమును సార్థకముచేయుట కాంధ్ర నాయకులును ప్రజలును వర్తమానసంవత్సరమునందు పాటుపడి యాత్మోపలబ్ధిని బడయుదురుగాత! వర్తమాన సంవత్సరమునందును నాంధ్రధీరులసహాయోద్యమ ప్రస్థానమును జయప్రదముగ జేసి స్వరాజ్యసంపాదనమునం దర్హస్థానమును బడయుదురు గాత!

ఉపసంహారము

ప్రపంచపరిస్థితులు విషమముగ నున్న విధమును సకలరాజ్యముల వ్యవహారములును విశదముచేయుచున్నవి. యుద్ధానంతరము నానాజాతిసమితి ప్రతిపాదించిన ధర్మసిద్ధాంతములన్నియును భగ్నములైనవి. జాతిసమితి ప్రబలరాజ్యప్రయోజనములకును శ్వేతజాతుల లాభములకును వినియోగపడుచున్న విధమును లోకవ్యవహారములు విశదముచేయుచున్నవి. నానాజాతి సమితియందు గతసంవత్సరమునందు 51 రాజ్యములు చేరినను ధర్మసంరక్షణమునకు నిరుపయోగముగ నున్నది. గతసంవత్సరమునందు జాతిసమితిసభయందు స్వీడనుఫిన్లాండులకు గల తగాదాయును సైలీషియా పాలనమును ఆస్ట్రియాపునర్నిర్మాణమును నిర్ణయింపబడినను శాంతిస్థాపనమునకును సంరక్షణమునకును జాతిసమితినిర్ణయములు నిరుపయోగములుగ నున్న విధమును లోకావృతమైన రాక్షసబలవ్యాపనము స్పష్టము చేయుచున్నది. రూరుసమస్యను ధర్మమార్గమున నిర్ణయించుటకు సాహసధైర్యములను బూనని జాతిసమితి ధర్మప్రతిష్ఠాపనమును జేయఁజాలదు. లోకావృతమైన రాక్షసబలపాలనమును రూరుప్రాంతముల నాక్రమించుకొనుచు బీభత్సమును గలుగజేయుచున్న ఫ్రాన్సుసైన్యములు విశదముచేయుచున్నవి. ఫ్రాన్సుదేశము విల్సను ధర్మములను విసర్జించి పాశుధర్మముల నారాధించుచున్నది. యూరపురాజ్యములు వృద్ధిచేసిన దండనీతినె సకలరాజ్యములును నవలంబించుచున్నవి. అయిర్లాండునందు ఘోరహత్యలు ప్రవర్ధమానంబగుచున్నవి. సోవియటు రక్తసైన్యములు సైన్యప్రస్థానమును గోరుచున్నవి. ఈజిప్టునందు బాంబుప్రయోగములువ్యాప్తమునందు గలవు. ఇరాకు వజీరుస్థానములందు వైమానికు లాగ్నేయగోళములను ప్రయోగించుచున్నారు. గ్రీకులు కయ్యమునకు కాలు దువ్వుచున్నారు. లాసేను సంధిసభ నిరర్థకమైనది. మహమ్మదీయప్రపంచమునందు మహాసంచలన ముదయించినది. భరతఖండమునందు స్వరాజ్యసమస్య ఖిలాఫతు సమస్య మహానిర్బంధములు మహాసంచలనమును గలుగజేసి ప్రజాహృదయమునం దశాంతిని బుట్టించినవి. భారతవ్యవహారములం దనుభవము గల గ్వినుగారు మాన్చెస్టరు గార్డియను పత్రికయందు దెలిపిన భావములు భారతదేశస్థితిని తెలుపుచున్నవి. లోకావృతమై దినదిన ప్రవర్ధమానంబగుచున్న యశాంతిని శాంతింప జేసినగాని తరణోపాయము లేదని ప్రపంచపరిస్థితు లనంతముఖములను బోధించుచున్నను నీమహాబోధ మానవహృదయములందు ప్రవేశమును గాంచుటకు మహాప్రతిబంధకములు గలుగుచున్నవి. ఆగ్రహమున కభ్యస్తమైన పాశ్చాత్య ప్రపంచమునకు నిగ్రహము దురారాధ్యముగ నున్నది భోగమున కలవాటుపడిన లోకమునకు త్యాగ మపరిచితముగ నున్నది. బలదర్పముల భ్రాంతియందు మునిగియున్న జాతులకు వినయవివేకములు పరిహాసపాత్రములుగ నున్నవి. పాశ్చాత్త్యసంస్కారము పరమవిషాదమునుగలుగ జేయుచున్నది. పాశ్చాత్త్యజాతులు వెదజల్లిన విలయ సంస్కార బీజములందు ప్రళయఫలములు ప్రత్యక్షముగ గనుపించుచున్నను పాశ్చాత్త్యజాతు లహమహమికను బూని యాత్మవినాశసాధనముల నారాధించుచు ధర్మారాధనమును జేయజాలక మహాప్రళయప్రస్థానమును చేయుచున్నవి. శాంతిస్థాపనమును జేయుటకు శక్తిసామర్థ్యావకాశములు గల బ్రిటీషుప్రభుత్వము విషాదయోగమును బూని ధర్మసంస్థాపనమున కాత్మప్రకర్షణమును జేయుటకు వెనుకాడుచున్నది. పరాసుల యాక్రమణమును ఖండించియును ధర్మప్రతిపాదనమును జేయుట కాంగ్లప్రభుత్వము పూనుకొన కున్నది. పరాసులస్వార్థారాధనమునందు మహాసంగ్రామాంకురముల నవలోకించియును నుదాసీనభావమును బూనుచు నాత్మవినాశమునకు దోడ్పడుచున్నది. స్వతంత్రరాజ్యవ్యవహారములందువలె సామ్రాజ్యాంతర్గతరాజ్యవ్యవహారములందును బ్రిటీషు ప్రభుత్వము ఉదాసీనభావమును బూనుచు నాత్మవినాశమునకు దోడ్పడు చున్నది. ఈ పరిస్థితులు మాజీ ప్రపంచమునందు శాంతిబీజములు స్థాపితము లగుటకు యూరపు రాజ్యములు ముఖ్యముగ బ్రిటీషురాజ్యము

నూతనమార్గము నవలంబింపవలసియున్నను పూర్వసంస్కారము ప్రతిబంధకముగ నున్నది.

యూరపురాజ్యముల కభ్యస్తమైన రాక్షసబలము శాంతిస్థాపనమునకు ప్రతిబంధకముగ నున్న విధమును యూరపురాజ్యముల వ్యవహారములు బ్రిటీషుసామ్రాజ్యవ్యవహారములు ముఖ్యముగ ఫ్రాన్సు వ్యవహారములు తెలుపుచున్నను వారిసంస్కారము ప్రతిబంధకముగ నున్నవిధమును- పర్యాప్తంబగుచున్న దండనీతి విశదము చేయుచున్నది. మహాసంహారపరములైన మారణసాధనములనే యూరపురాజ్యము లారాధించుచు సంహారఫలములను బడయగోరుచున్నవి. దుర్దశగ్రస్తమైన జర్మను రాజ్యమున కాత్మసంరక్షణమునకు నూతనధర్మారాధన మవసరంబైనది. జర్మనుల కాయుధధారణము సంగ్రామము పరిపాటియైన ధర్మములైనను నూతనధర్మారాధన మవసరమైనది. జర్మనుల శిక్షణము సంగ్రామకౌశలము సంగ్రామసంస్కారమునకు దగియున్నను నవయుగధర్మోదయమునకు వినియోగపడుచు జర్మనులకు నవధర్మారాధన మవసరంబైనది. జర్మను లాత్మనిగ్రహమును బూని యభ్యసించుచున్న యసహాయోద్యమయోగము ప్రపంచదృష్టి నాకర్షించుచున్నది. జర్మనుల యోగసంసిద్ధికి జర్మనుగాంధినాయకత్వ మవసరమని పండితులు వ్రాయుచున్నారు. విశ్వవ్యాప్తమైన గాంధిధర్మము పాశ్చాత్త్యదృష్టికి దురవగాహముగ నున్నది. విషాదభరితమైన పాశ్చాత్త్యప్రపంచమునందు సయితము పరాసుల నిర్బంధములు జర్మనుల కాత్మోపలబ్ధికే సాధనంబు లగుచున్నవి. గాంధిమహాత్ముని దివ్యభావములు ప్రపంచశాంతికి సాధనములు గాగల విధమును జర్మనుల సాత్త్వికనిరోధము విశదము చేయుచున్నది. ప్రపంచసంరంభమునందు సకలరాజ్యములును ధర్మప్రదమైన సత్యాగ్రహయుద్ధమును బూని ధర్మసంస్థాపనమున కేర్పడిన నానాజాతిసమితిప్రయోజనములను సఫలముచేయుటకు భగవంతు డనుగ్రహించుగాత!

భరతఖండపరిస్థితు లయోమయముగ నున్నవిధమును దేశవ్యవహారములు విశదము చేయుచున్నవి. రాజ్యాంగసంస్థాపనలు నిరంకుశశృంఖలబద్ధములై నిశ్చేష్టతను గలుగజేసినవి. స్థానికసంస్థలయందును సామ్రాజ్యశాసనసభయందును నిరంకుశవజ్రశృంఖలము లభేద్యములుగనున్నవి. రాజ్యాంగసంస్థలయం దధికారమంతయును నిరంకుశత్వాయత్తమై ప్రజాప్రతినిధులుకీలుబొమ్మలవలె నాడుచున్నారు. స్వాతంత్ర్యాచరణము స్వల్పసంస్థలయందుసైతము పూజ్యముగనున్నది. ప్రజలకధికారము పూజ్యమైనను రాజ్యభారము దుర్భరమగుచున్నది. దేశాదాయమునందు సగము సైన్యమునకును మూడవభాగము పౌరసేవోద్యోగములకును వినియోగపడుచున్నది. నాలుగేండ్లయందు 100 కోట్ల రూప్యము లధికవ్యయముగలిగి క్రొత్తపన్నులు విధింపబడినను లోటుమాత్రము తప్పనిసరిగ నున్నది. అయిదేండ్లలో 750 కోట్లకు అప్పు పెరిగినది. రాజ్యాదాయమును వృద్ధిచేయుటకు జీవనాధారమైన ఉప్పుపన్ను రెట్టింపు చేయబడినది. క్రొత్తపన్నుల నెన్ని వేసినను నేమి చేసినను బొక్కసముమాత్రము పూడకున్నది. దేశదారిద్ర్య మభివృద్ధిని జెందుచున్నది. ప్రజల ఆయుర్భాగ్యములు క్షీణించుచున్నవి. దేశమునకు తరణోపాయముగ ననుగ్రహింపబడిన సంస్కరణప్రసాదము విషప్రాయమై నిశ్చేష్టతకు గారణంబుగ బరిణమించినది. వ్యయభారమును తగ్గించుటకు సాధనమైన భారతీయనియోగము రిక్తమనోరథము లని ఆంగ్లమంత్రులవ్యాఖ్యానములు భారతరాజ్యాంగాధికారుల యాచరణములు విస్పష్టము చేసినవి. భారతజాతీయోజ్జీవనమునకు సత్వరస్వరాజ్యస్థాపన మవసరమని యంగీకృతమైనను సాధన మగమ్యగోచరముగ నున్నది. ఆంగ్లవిద్యాసంభవులకు వారి సంస్కారమున కనురూపమైన సాధనమునందు విశ్వాసము గలదు. వారు సహకారనీతి నవలంబించుచు నిరంకుశశృంఖలములకు బలము నొసంగుచున్నారు. నిరంకుశవిధానము నవితర్కితముగ బోషించుచు స్వరాజ్యమును దూరస్థము చేయుచున్నారు. ఆంగ్లోహైందవవర్గము స్వరాజ్యస్థాపనమునకు సంపూర్ణవిముఖత్వమును జూపుచున్నది. బ్రిటీషు రాజ్యాధికారులు ముఖ్యముగ సామ్రాజ్యాభిమానులైన కర్నలులు ప్రభువులు స్వరాజ్యమును బ్రహ్మరాక్షసివలె సంభావించుచున్నారు. భారతభోగభాగ్యములను మాన్యముగ ననుభవించుచున్న స్వార్థపరాయణులకు పరశ్రేయస్సహనము దుర్లభము. మహారాజనిరంకుశాధికారము ననుభవించుచున్న నిరంకుశవర్గమునకు స్వరాజ్యస్మరణము సయితము భయకంపములను గలుగజేయుచున్నది. శాసనపరంపరారాధకులకు మోక్షమార్గమంతయును శాసనారాధనమునందు గోచరంబగుచున్నది. ఈపరిస్థితులందు దేశదాస్యవిమోచనమునకు

సాధనమును నిర్ణయించుట దుస్తరమై యసహాయయోగము శరణ్యమైనది. అసహాయయోగము గతించిన రెండేండ్లయందును గలుగజేసిన మహాఫలములు లోకమున కంతకును విశదమైనవి. అధికారవర్గపు దండనములు నిర్బంధములు సామదానభేదోపాయములన్నియును స్వరాజ్యసంకల్పమును స్థిరతరము చేసి స్వరాజ్యమునందలి విశ్వాసమును బలపరచినవి. దురారాధ్యమైన యసహాయయోగప్రభావము విశదమైనది. స్వరాజ్యకాము లసహాయయోగసాధనమునను స్వరాజ్య సంపాదనమును జేయుటకు కృతనిశ్చయులై యున్నవిధమును స్వరాజ్యాశ్రమాగతులైన సేవకుల నిశ్చలసంకల్పము విశదము చేయుచున్నది. శాసనసభాప్రవేశసాధనారాధకులును ప్రయోగసమావేశమునందు నిర్ణీతమైన నియమముల ననుసరించి యసహాయయోగసాధనమునందు గల విశ్వాసమును విశదము చేసిరి. భారతదేశబంధవిమోచనమున కసహాయయోగమే శరణ్యమని స్వజాతీయానుభవమును ప్రపంచానుభవమును విశదము చేసినవి. అకాలీల నిగ్రహావిజయము లసహాయోద్యమయోగానుభవమును భారతహృదయమున కనుభవైకవేద్యము చేసినవి. జర్మనులయోగానుభవము ప్రపంచహృదయమునకు నవధర్మప్రభావమును విశదము చేసినది. ప్రపంచమునందు స్థిరశాంతిస్థాపనమున కసహాయయోగము సాధనముగాగలవిధమును లోకానుభవము క్రమముగ విశదము చేయగలదు. దుఃఖసంతప్తమైన ప్రపంచపరిస్థితులందు శాంతిసాధనముల నుపదేశించిన గాంధిమహాత్ముడు నిర్బంధముల ననుభవించుట ధర్మహానికిని దైవదుర్విపాకమునకును నిదర్శనములు.

ప్రపంచావృతమైన దుఃఖనివృత్తికి సనాతనమైన త్యాగధర్మారాధన ముపసరంబుగ నున్నది. దుఃఖకారణమైన పరపీడనమును మహాజాతులు చేసి సామ్రాజ్యముల నునిర్మించి మహాసంక్షోభకారణములను నిర్మించినవి. లోకవ్యాప్తమైన మహాసంక్షోభము నుపశమింపజేసి శాంతిని స్థాపించుటకు త్యాగవ్రతము శరణ్యముగ నున్నది. భోగారాధనపరమైన ప్రపంచప్రవృత్తియందు త్యాగప్రవృత్తి వ్యక్తమై నవజీవనము సార్థకమగుటకు సకలజాతులకును త్యాగారాధనమే శరణ్యముగ నున్నది. ప్రపంచావృతమైన సకలసమస్యలను నిర్ణయించుటకును శాంతిని స్థాపించుటకును త్యాగమే సాధనముగ నున్నది. సప్తపూరణసమస్య, కార్మికసమస్య, బ్రాహ్మణేతరసమస్య, స్వారాజ్యసమస్య, బ్రిటీషు సామ్రాజ్యసమస్య, నానాజాతిసమస్య, ప్రాక్పాశ్చాత్యసమస్య మొదలగు సకలసమస్యలను నిర్ణయించుటకు నిగ్రహాపరమైన త్యాగమే కీలకము. ఆగ్రహపరమైన వర్తమానప్రవృత్తియందు నిగ్రహమును ప్రతిష్ఠించుటయందు గల కష్టపరంపరలు ప్రతిఘటనమువలనను దెలియుచున్నవి. కోట్లకొలది ధీరులు శాంతిస్థాపనమునకు రణరంగములందు ప్రాణసమర్పణమును జేసినను స్వారాజ్యప్రాప్తికి గాంధిమహాత్ముడాత్మసమర్పణమును జేసినను త్యాగప్రతాపము సంశయాత్ములకు గ్రాహ్యము గాకున్నది. దుఃఖనివృత్తికి సాధనభూతమైన యసహాయయోగమునకు త్యాగమే బీజము. గతసంవత్సరమునందు వేలకొలది భారతపుత్రు లసహాయయోగాభ్యాసమును జేసి త్యాగపరాయణులై దుఃఖవేదన ననుభవించుచు దాస్యపాశబంధనములను శిథిలము చేసి యసహాయయోగప్రభావమును విశదము చేసిరి. అసహాయయోగపరాయణుడు గాంధిమహాత్ముడు నిర్బంధముల ననుభవించుచున్న సమయమునను, స్వరాజ్యసేవకులు కష్టపరంపరల ననుభవించుచున్న సమయమునను, మాతృదేశము మహాదైన్యము ననుభవించు సమయమునను, నాత్మోపలబ్ధికి భారతీయుల కసహాయయోగాభ్యాసము పరమసాధనముగ నున్నది. ఆంధ్రులును నసహాయయోగారూఢులై భక్తిపరాయణులై ఆంధ్రత్వసిద్ధికిని స్వరాజ్యప్రాప్తికిని లోకకల్యాణమునకును యశశ్శక్తికిని ఆత్మసమర్పణము చేసి భగవదనుగ్రహమునకు పాత్రు లగుదురు గాత!

శ్లో. పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి । తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

రుధిరోద్గారి

బుర్రా బాలకృష్ణ శాస్త్రి గారు

కాళయుక్త్యాది దుష్టసం । ఘమునఁ జేరి
దుర్మతిత్వము బూనిదుం । దుడుకు చూపి
ప్రబల సంరంభ గత భయ । భ్రాంతి ముంచి
యన్నమో యన్నమో యను । యార్తరవము
తోడ దుందుభి మ్రోయించి । దుర్ణయమున
నీపయిన్ రుధిరోద్గారి । నే నటంచు
వదనమున వ్రాసికొని నీవు । వచ్చినావు
భయ మగుచునుండె దనువుఁ గం । పంబునొందె
మది చలించెను బుద్ధియు । మంద మయ్యె
నేమి చేయఁగ వచ్చితో । యెఱుఁగరాదు
అకట యెటు రుధిరోద్గారి । వగుదు చెపుమ!

* * * *

నీవు రుధిరము గ్రక్కెదో? । నీకె హాని
నీశరీరమె ద్రుంచును । నిన్నుఁ గలఁచు
నీయసురులను దీయును । నిన్నుఁ జంపు
నిన్ను దరిచేర రారు । ఆపన్న వనరు
ముందు వెనుకలు చూడ కా । మోదమంది
చాలఁ దెగనీల్గి యింత దు । ష్కర్మఫలము
దెచ్చుకొనె నంచు నిన్నె నిం । దింత్రుగాని
యెఱుఁగ కొక్కింతయును నష్ట । ముండఁబోదు
అకట యెటు రుధిరోద్గారి । వగుదు చెపుమ!

* * * *

కాక రుధిరగ్రహంబు నే । గ్రక్కెదనిన
నది యతీంద్రియ మక్రమ । మనభిగమము
నప్రమాణము ప్రకృతిధ । ర్మానవద్య
మత్యసంభవ మీశ్వ రే । చ్ఛాతిరేక
మటు లసంబద్ధమైన కా । ర్యములు కలుగ
వైన "సర్వజ్ఞ సర్వశ । క్త్యాత్ముఁ డైన
యీశ్వరుం డేమి చేయలే । డేమి వింత
యనెదో చెల్లదు. సంకల్ప । మట్లు లేదు.
కలుగఁబోదు. చాల్చాలు శు । ష్కప్రలాప
మింత దుర్బుద్ధి నీకుంట । వింత గాదు
గోళములు గోళములు నోరసి । కొనునె! యెచట
తగుల నన్యోన్యశక్తి । సూత్రములు మిథ్య.
అటుల ప్రళయము జరుగ దె । వ్వటికి నయిన
నదియు మార్గంబు కాదు శ్రు । త్యనుభవమున
చెలుపఁజూడకె నీవును । చెడుట నిజము.
భౌతికాంతరశక్తిని । బట్టుకొనిన
కర్కశత్వము బూని దు । ష్కర్మగొనిన
కేవలశాస్త్రమునె నమ్మి । చేవ గొనిన
నైహిక సుఖానురక్తి పై । నలముకొనిన
నఖిలభోగంబులే పురు । షార్థ మనిన
ధనమె జీవనమై సమ । స్తంబు విడువ
దురభిమాన పిశాచము । తోడువడిన
పరవినాశము స్వార్థలా । భంబుఁ దలఁప
నీవు రుధిరముఁ గ్రక్కెదు । నిప్పుగ్రక్కె
దేమయిన గ్రక్కె దొక్కింత । యిటుల గనుము

* * * *

ధర్మసంస్థాపనము చేయు । తరుణమందు
ధర్మమార్గానుబద్ధ ప్రో । ద్బలమునందు
ధర్మమార్గానుగత మహో । ద్యమమునందు
దయయె ప్రాణంబుగాఁ । గొన్న తరుణమందు
శాంతికవచంబు పైఁ గొన్న । సమయమందు
హింస యనునది లేని లో । కేచ్ఛయందు
స్వప్రకాశకమైన వి । జ్ఞానమందు
నెట్లు చేరెదో? నీకుఁ దా । వెందుఁ గలదో?
దెలియఁగారాదు నీవును । దెలుప లేవు.
తెలుపఁబూనిన నీకు యు । క్తులను వినరు.

కాక, మసిపూసి । మారేడుకాయఁ జేసి
మామదిని గొను । కాలము మాఱె నింక.

* * * *

జ్ఞానవిద్యుత్తు లల్లె దిక్చక్రమందు
శాంతవాతావరణమును । జగము గ్రమ్మె
నాసుధాంశుఁడు కర్మచం । ద్రాకృతి యయి
యభ్యుదయమునఁ బూర్ణవి । హారి యయ్యె
శాంతలోకాబ్ధి । యుప్పొంగె సకలదిశల
భూ నభోంతరాళంబులఁ । బొంగి పొరలె
శ్రోతలై యుండ బ్రహ్మాండ । సూరిజనము
ప్రబలగంభీర ఘుమఘుమా । రావములను
సాంఘికప్రచారంబును । సలుపఁ దొడఁగె
స్వచ్ఛవిజ్ఞానమండల । చ్ఛన్నమయ్యె,
ఇంత తావైన లేదు । నీ వెచట నుందు?
వకట యెటు రుధిరోద్గారి । వగుదు చెపుమ!

* * * *

కాలచక్రంబున న్నీకుఁ । గలదు తావు
అంతమాత్రాన నీకు స । ర్వాంతరత్వ
సర్వశక్తిత్వములు । గల్గఁజాల వెపుడు.
తత్పరి భ్రమణంబునఁ । దల్యఁగు దీవు!
నెట్టి త్రిప్పులఁ బడుదువో । యెఱుఁగ లేవు.
దురభిమానము నింతటి । దుడుకుఁదనము
తగదు నీకీర్తి యడఁగుట । తథ్య మింక
నీస్వతంత్రత మాయుట । నిశ్చయంబు.
నామమాత్రాన భయపడఁ । బోము మేము
సార్థకాభిధ కాదు ని । స్సంశయముగ.
సార్థకంబైన నీశ్వ రే । చ్ఛకె విఘాత
మగుట నీ"వమృతోద్గారి" । వనుట తగును.
దాన నీకును మాకును । దగును మైత్రి
ధర్మసంస్థాపనాఫలో । త్పత్తి యగును.
లోకకల్యాణ మబ్బు చీకాకుఁ దొలఁగు.
జీవకోటికి మోక్షసం । సిద్ధి కలుగు.
శాశ్వతయశంబు నీకును । సంఘటిల్లు,
ధర్మనిర్ణయమును । నీవె తలఁపు మమ్మ.

మహాత్మస్మరణము

పెనుమర్తి వేంకటరత్నము గారు

ఎవ్వాని దీప్తి భూ । మీతలంబున సతం, బజ్ఞానధ్వాంతాల । నణఁచి వైచు
ఎవ్వాని రాక నీ । హిందూతనూజులు; వికసితాత్మలరాచు । వెలయుచుంద్రు
ఎవ్వాని మాహాత్మ్య । మీరేడుజగముల, విజయధ్వనులతోడ । వెలయుచుండు
ఎవ్వానిగుణము లు । ర్వీతలంబున సతం, బగ్గింపఁబడుచుండు । నధికములుగ
గీ. నట్టివాని నిరంతర । మాత్మలోన, మహితభక్తినిఁ జేర్చి న । మస్కరింతుఁ
బ్రథితకీర్తి జగన్మాన్య । భవ్యమూర్తి, దళితపరిపంథి మోహన । దాస గాంధి.
గీ. స్వీయదేశోపకారివై । చెలఁగినావు, ఐహికసుఖాల నొల్లక । నలరినావు
ధరణి నెక్కుడు కీర్తినిఁ । బరఁగినావు, దళితపరిపంథి మోహన । దాస గాంధి.

The Sabarmati Ashramam - the School



సబర్మతీ ఆశ్రమము - పాఠశాల

Mulshi Ladie's Singing Party (Mulshi Mele) Bombay



ముల్షీ స్త్రీల మేళము - బొంబయి

Akali Jatha or Volunteers



అకాలీ జఠ (వాలంటీర్లు)

అకాలీల ఆందోళనము

ప్రభ యను హిందీ మాసపత్రికయందు 'ఏక్ బైతా కాలా గ్రాడుక్ రేటు' అను పేరుతో అకాలీయుద్యమమును గుఱించి ఒకరిట్లు వ్రాయుచున్నారు:—

సెప్టంబరు నెలలో వెలువడిన ప్రభయందు అకాలీల ఆందోళనమును గుఱించి యీ విధముగా వ్రాసియుంటిని. "అకాలీల ఆందోళనము అనునది వర్తమానకాలమునందలి భారతరాష్ట్రీయసంగ్రామమునకు సంబంధించిన - ఒక మహత్వపూర్ణమగు-సంఘటనము. భారతీయుల స్వారాజ్యనిర్మాణకార్యమునందు ఈ ఆందోళనమునకు ఒకవిధమగు విశిష్టస్థానము ఈయబడగలదు ఈ ఆందోళనమున మున్ముందు ఏమేమి ఫలితములు తేలగలవో ఎవరు చెప్పగలరు ? ఏమి తేలినను సరియేకాని వివేచనాశీలుడగు ప్రతిభారతీయునకును ఈ ఆందోళనముయొక్క స్థితిగతులను సావధానచిత్తముతో పరికింపక తప్పదు."

ఈ పైవాక్యములను వ్రాయునాటికి-నాకుగూడ - అకాలీఆందోళనము - ఇంతత్వరలో - ప్రపంచమునంతను ఆకర్షింపగలయంతటిరూపము ధరించునను నాశలేకయుండినది. కడచినదినములలో-చేసిన - ప్రస్తుతము చేయబోవుచున్న - అకాలీల సాత్త్వికమగు ఆందోళనము - ఆకాలీలకీర్తిని సర్వకాలసర్వావస్థలయందును అజరామరముగ నొనర్చివైచినది. గురుకాబాగునందు సత్యాగ్రహసంగ్రామము తళుక్కుమనినవెనువెంటనే-ఒక్కమాఱుగ - దేశీయులందఱు నేత్రములు - అకాలీ ఆందోళనము వైపునకు ఆకర్షింపబడినవి. ప్రజలు - వీరు వారు అను భేదము లేక - ఎల్లవారును అకాలీలను గుఱించియును వారియుద్యమమును గుఱించియును గల - కలవరపు నెఱుంగుటకు ఉద్యుక్తులైరి. ప్రభయొక్క సెప్టంబరు నెల సంచికలు అయిదారుదినములలోనే కర్చుఅగుటయును అందలిలేఖ అనేకభాషలలో - అనేకపత్రికలయందు -పరివర్తింపబడుటయును పైని చెప్పిన ఉద్యుక్తతవలన చేకుఱిన ఫలితములే. అందునను కొన్నికొన్ని పత్రికలు ఈ ప్రభయొక్క పేరునైనను చివఱ సూచింపజాలనంతటి ఆవేగము మఱికొన్నికొన్నిటిలో - తమయుపజ్ఞతకు భంగము వాటిల్లునని యేమో - ప్రభ యను పేరు వచ్చినస్థలములనెల్ల తీసివైచి ప్రకటింపవలసినంతటి ఆవశ్యకతను సైతము కనఁబఱచినవి.

హిందీపత్రిక లవలంబించిన ఈచిత్రమును పాఠకుల మనస్సులకు తెచ్చుచు ప్రస్తుతవిషయమునకువచ్చుచున్నాను. పూర్వాపరసందర్భములు గోచరించుటకై ఆకాలీ ఆందోళనమును గూర్చిన ఈలేఖలో - వెనుకటి లేఖయొక్క ప్రస్తావనను - సింహావలోకనన్యాయమున వ్రాసితిని. కాని వెనుక గడచినసంఘటనలవలన - ఎంత లేదన్నను - అకాలీ ఆందోళనమునకు జెందిన గురుద్వారానుస్థితిపైగూడ కొంతప్రకాశము సోకిన దనక తప్పదు. కనుకనే ఈలేఖను ప్రభాపాఠకుల కుపహారీకరించుచున్నాను. ప్రేమాస్పదులగు మాప్రభాపాఠకులు - గురుకాబాగును గుఱించి విశేషములను స్వయముగా చెప్పజాలిన చిత్రపటములతో విలసిల్లుచున్న - ఈ లేఖను సవిశేషధ్యానముతో పఠింతు రని నమ్మెదను.

కూకాసాంప్రదాయు లగు సిక్కులును తత్ఖాలసాలును అకాలీలును సిక్కుమతోద్ధరణమునకై నడుములుగట్టిన వెనకటిరోజులలో - సిక్కులయొక్క గురుద్వారము - సర్కారువారియొక్క లేక మహంతులయొక్క - చేతులలో నుండెడిది. తారాతరన్‌యొక్క గురుద్వారము-అమృతసరమునందలి సిక్కులదేవాలయము- స్వర్ణమందిరము-అకాలీబంగ్- మఱియును బాబాఅటల్ - ఇవియన్నియును సర్కారువారిస్వాధీనములో నుండెడివి. తత్ఖాలసాలు కూకాలు అకాలీలు అను ఈమూడుజాతులవారికిని ఇట్లుండుట చాల దుస్సహముగను హృదయశల్యముగను ఉండెడిది. మహంతులు సిక్కులయొక్క ఈ పవిత్రములగు ఆలయములను- అపవిత్రతకు నిలయములుగా- మార్చుచుండుటను జూచినప్పుడెల్లను - జాతీయప్రేమ పరిప్లుతమగు వారిహృదయములు చాల ఖేదిల్లుచుండెను. మహంతులచేత నిట్లుండనిచ్చి ఇకను సర్కారువారి స్వాధీనముననున్న ప్రతిష్ఠాపనలైనను చక్కగా నున్నవేమో యనుకొందమన్నను అదియు నంతగనే యున్నది. జలియనువాలాబాగులో జరిగిన వ్యవహారములవలన - సిక్కులు - అసలే దహించుకొనిపోవుచుండి రని ఇదివఱకు తెలిసినవిషయమే. అంతలకు తగినట్లుగా - భగ్గుమనుచున్న వారి హృదయవ్రణములపైని - కారమును చల్లుటకై సిక్కుల - ఉత్తమోత్తమమగు - స్వర్ణమందిరములపైని - పర్యవేక్షకుడుగ ప్రభుత్వమువారిచే నియమింపబడిన మేనేజరు-మామూలుచొప్పున-పంజాబు ప్రభుత్వమువారి ఇషారా తీసికొని - సిక్కులతరపున డయ్యరుకు స్వాగతము నొసగెను. దీనితో పంజాబునందు కొంప లంటుకొనినవి. స్వర్ణమందిరమును ప్రభుత్వమువారి స్వాధీనమునుండి తొలగించుటకై సిక్కులలో అతితీక్ష్ణమగు నాందోళనము ప్రారంభమైనది. సహాయనిరాకరణోద్యమముద్వారా ఈయాందోళనమునకు ఇంకను అధికముగ బలము చేకూరెను. ప్రభుత్వమువారు లోలోపల లక్షలకొలందిసలహాల నొనర్చుచు-ఈయాందోళనము నడంచుటకై - రాజనీతిధురంధరు లగుకతన-తమకు గల యావత్తుపలుకుబడి నుపయోగించి - మొదట సామమును - అది అక్కఱకురాకపోయినపిమ్మట దానమును - ఆపైని భేదమును - చివఱకు విసిగి దండోపాయమును సైతము - విచ్చలవిడిగా ప్రయోగించిరి. కాని ఈ సిక్కుల యాందోళనమును అణఁచివైచుటలోఁ గాని స్తంభింపఁజేయుటలోఁ గాని సాఫల్యమును బడయజాలరైరి. ఈ [illegible] గా పరాజితులై ప్రభుత్వమువారు 1920 సం. జులైలో స్వర్ణ

ప్రాతపర్యవేక్షకుని(Manager) తొలగించి ఆస్థానమునందు క్రొత్తవారిని నేమించిరి. "ప్రాతవారిని తొలఁగించినచో సిక్కులును సంతుష్టులైయుందురు. మందిరముపైని తమప్రాభవము అవిచ్ఛిన్నముగా కొనసాగనుగూడ గలదు" అని వారు (ప్రభుత్వమువారు) తలంచిరి. కాని ఉదారహృదయులగు సిక్కులు ఈవలలో చిక్కుకొనలేదు "ఎంతవఱకు ప్రభుత్వమువారు స్వర్ణమందిరవ్యవస్థలలో సంపూర్ణముగా తమపెత్తనమును వదలుకొనరో అంతవఱకును తమకు శాంతి చేకుఱదు"—అనియును, "చివఱకును తామీ ఏర్పాటుపైననే నిల్వఁగలము ననియును" వారు నిశ్చయించుకొనిరి. ఇయ్య దిట్టు లుండఁగా, ఈగురుద్వారా ఆందోళనము కేవలము క్రొంగ్రొత్తరూపమును దాల్పఁగల్గుటకు మఱొకసందర్భము పొసఁగినది. ఇంతవఱకును సర్వకాలసర్వావస్థలయందును ఉత్తమతరగతికి చెందినసిక్కులే స్వర్ణమందిరమున పూజారులుగ నుండుట సంప్రదాయముగ వచ్చుచున్నదే కాని హిందువులలోని అస్పృశ్యజాతులనుండి క్రొత్తగ మతస్వీకార మొనరించి సిక్కులుగా నైన వారికి - స్వయముగా - అనఁగా స్వతంత్రతతో - గ్రంథసాహేబును అర్చించునధికారము లేదు. కనుక గ్రంథసాహేబును అర్చింపవలసి వచ్చునప్పుడు - మజహాబీ సిక్కులని చెప్పఁబడువీరు ఉన్నతతరగతివారి నాశ్రయింప వలసినదే. అయినను 1020 మే నెలలో తత్ఖాలసావారు వీరిని - అనఁగా మజహాబీ సిక్కులను - చీలదీసి 'ఒక మతమునకు చేరినవారిలో ఈహెచ్చుతగ్గులుండుట చాల నన్యాయ్యము గనుక మీరు ఇటుపైని స్వయముగానే గ్రంథసాహేబును అర్చింపవలయు' నని ఉద్బోధించిరి. పిమ్మట తత్ఖాలసావారు వీరిని (అనఁగా మజహాబీసిక్కులను) ప్రత్యేకముగా నొకనాఁడు హరిమందిరమునకుఁ గొంపోయి గ్రంథసాహేబు నర్చింపఁజేసిరి. అకాలీబంగునకు సంబంధించిన పూజారులు ఈవార్తను విన్న వెంటనే గురూగ్రంథసాహేబు విడిచిపెట్టి పలాయనమంత్రమును పఠించిరి. తత్ఖాలసావారు - పరివార మొక్కరైనను దగ్గఱ లేని స్థితిలో - గ్రంథసాహేబును పరిత్యజించుట యనుచితము - అని తలఁచి అతి శీఘ్రముగా అకాలబంగమందిరముపైనగూడ తమయధికారమును నెలకొల్పిరి. గురూగ్రంథసాహేబుయొక్క అర్చనాదులకై తామె సమస్తమగు నేర్పాటులను చేసిరి. నాటినుండి గురుద్వారములపై నధికారము చెలాయించు విషయములో నాందోళనము జరుగుట తలయెత్తినది. అకాలబంగమందిరముపైని ఇదివఱలో ప్రభుత్వమువారి యధికారము చెల్లుచుండెడిది. ఇట్టి అకాలబంగమందిరముపైని - హఠాత్తుగా - ఇట్లు తత్ఖాలసావారి యధికారము సాగుట ఆరంభము కాఁగానే ప్రభుత్వమువారి కన్నులు మెఱమెఱలాడినవి. తత్ఖాలసావారి విజయపతాక చెలరేఁగినది. స్వర్ణమందిరమునకు - గాని తత్సంబద్ధము లగు అకాలబంగు మున్నగువానికి గాని పరంపరగ - గురుగోవిందసింహుని రాష్ట్రమువారగు - అకాలీలే రక్షకులుగాను స్వయంసేవకులుగాను ఉండుచువచ్చిరి. తత్ఖాలసా సంప్రదాయమువారును అకాలీసంప్రదాయమువారును భిన్నభిన్నము లగు సంప్రదాయములకు చేరినవారు.

"స్వర్ణమందిరముతో సంబంధ ముంచుకొని యున్న అకాలబంగమందిరముపైని తత్ఖాలసాల యధికారము రాఁగానే ఆకాలీలు తప్పక క్రుద్ధులయ్యెదరు. దీన మనకార్యము సులువుగా నెఱవేఱఁగలదు" అని ప్రభుత్వమువారు ద్వైధీభావతంత్రమును ఆలోచించిరి. కనుకనే అకాలబంగుపైని తత్ఖాలసావారు అధికారమును చెలాయించినప్పుడు వీరు మౌనము వహించి యూరకుండిరి. కాని తత్ఖాలసావారి నేర్పు మూలమున ఈతంత్రము సాగినది కాదు. అకాలీలను ప్రసన్నులనుగా నొనర్చుకొనుటకై తత్ఖాలసావారును ప్రయత్నించిరి. ఈయత్నముల ఫలితముగా దొరతనమువా రనుకొన్నట్టులుగా అకాలీవారికిని తత్ఖాలాసాలకును ఘోరమగుపోరు జరుగుటకు బదులుగా - అహార్యమును అమరము నగు నైక్యము చేకుఱినది.

స్వర్ణమందిరవ్యవహారమున విజయము చేకూఱఁగనే మఱొక స్ఫూర్తి (విషయము) విద్యుద్వేగమున సిక్కులలో వ్యాపించినది. గురుగోవిందసింహుని రాష్ట్రీయస్వయంసేవకు లగు అకాలీలు గురుద్వారము పునరుద్ధరింప యత్నించిరి. దీనితో మఱల సంఘర్షణ మారంభ మైనది. అధికసంఖ్యాకము లగు గురుద్వారాలు నిర్మల ఉదాసీ సంప్రదాయ లగుమహంతులవశమున నడివఱ కుండెడివి. ఈమహంతులలోఁగూడ నధికసంఖ్యాకులు తిష్ఠన్మత్తులు. ఇంతమాత్రమే కాక అనేకులు-మేజిస్ట్రేట్లు-హానరరీ మేజస్ట్రేట్లు-సబురుజిస్ట్రార్లు- మున్నగువారి- యాశ్రయమునను డిస్ట్రిక్టుబోర్డులు మునిసిపాలిటీల మహంతులుగ నిర్వహింపఁబడినవారు. అనఁగా ప్రభుత్వమువారి చంకపిల్లలు. రాష్ట్రీయమగు అసహాయోగోద్యమముతోఁ బాటు ఈ సామాజిక రాజ నైతిక మత సంబంధాది భావములుగూడ సమ్మిశ్రణ మగుటచేత గురుద్వారా ఆందోళనము వెనుకటికంటె మిక్కిలి బలిష్ఠ మైనది. గురుద్వారములను ఆక్రమించి వాని ఖాలసీమతస్థులకు వశపఱచుయత్నములు జరిగినవి. ఈ ఆందోళనమున కగ్రేసరుడు సరదారు దానసింహుఁడును ఝూపల్ బంధువును.

విదేశములనుండి ప్రత్యాగతులైన సిక్కులు అకాలీలు కూకాలు గురుద్వారముల నాక్రమించుటకై సుదృఢము లగు దళములను ఏర్పాటుచేసికొనిరి. ఈదళములకు (గుంపులకు) అకాలీజత్థాలు-అని పేరుపెట్టిరి. గురుగోవిందసింహునినాఁడు ఏవిధముగా సిక్కులందఱును తమ ఆత్మలను బలి నర్పించి సిక్కుమతము నుద్ధరించుటకు భీష్మములగు ప్రతిజ్ఞలను బూనిరో అట్లే ఇప్పుడును ఈ అకాలీజత్థాలుకూడ సమయము వచ్చినప్పుడెల్ల-తమ ప్రాణముల నైనను వదలుకొని- గురుద్వారా ఉద్యమమును సాగించుటకు - పవిత్రమగు ప్రతిజ్ఞను బూనిరి. వీ రిట్లుండఁగ నీక సధికారమత్తులగు ప్రభుత్వపు పరివారము తమకుగల సహజమౌఢ్యమును పరిచయ మొనర్చుచు మతధర్మములను లక్ష్యము సేయకయే తమ ఇంజనీరులు తయారుచేసిన ప్లానుచొప్పున కట్టడములను పడగొట్టించుట కట్టించుట మున్నగు తలక్రిందుపనులకు గడఁగిరి. ఈ సందర్భమునందు రికాబుగంజుకు చేరిన యొకగోడగూడ చిమకఁగొట్టఁబడినది. అకాలీలకుఁ ఇయ్యది ప్రాణతుల్య మైనపట్టు. వారిమతాభావములందు దీనితో ఉజ్జ్వాల కలిగినది. కనుక వారందఱును స్వధర్మరక్షణమునకై ఆతురపడసాగిరి. 1920 సెప్టెంబరులో మతప్రియులలో ఒకదళము (గుంపు) ఏర్పడినది. ఈదళమువారి యుద్దేశ్య మేమనఁగా—మనము

AKALIS BEING BEATEN



బాధపెట్టబడుచున్న అకాలీలు

TWO AKALIS BEING BEATEN

ఇద్దరు అకాలీలు కొట్టబడుచుండుట

MARTYR TARA SINGH WHO SUCCUMBED TO INJURIES



గాయములు తగిలి మృతినొందిన తారాసింగను అకాలీ వీరుడు

AKALIS LYING PROSTRATE AND UNCONSCIOUS
AFTER THE BEATING



దెబ్బలు తగిలి స్పృహతప్పి పడియున్న అకాలీలు

AN AKALI WOMAN WHO RECEIVED SEVERE BEATING



దెబ్బలు కొట్టబడిన ఒక అకాలీ స్త్రీ

ANOTHER AKALI WOUNDED AND LYING UNCONSCIOUS



గాయములు తగిలి స్మృహతప్పి పడియున్న మరియొక అకాలీ

చచ్చియైనను పోవలెను లేదా రికాబుగంజుకట్టడమును యథాస్థితిగ నిల్పనైనను నిల్పవలయును-అని. తత్ఖాలసావారు పశుబలప్రయోగమును ప్రదర్శింపనున్నారు గనుక మనమే పశుబలము నడ్డుకొనవలయును-అని. అనుకొన్నట్టులే మతప్రియులగుంపు స్థిరసంకల్పము జేసికొన్నది. సరిగా ఈసమయముననే కలకత్తాలో కాంగ్రెసుసభ జరుగుటయును సహాయనిరాకరణడిండిమము మ్రోయించుటయును జరిగినవి. సిక్కులు నవంబరులో జరిగిన తమపరిషత్తులో బహుళసంఖ్యాకుల యిష్టము ననుసరించి ఈ అహింసాయుత మగు సహాయనిరాకరణ సిద్ధాంతమును చేపట్టిరి. తత్ఖాలసాలు సహాయనిరాకరణమునకు విరుద్ధవర్తులు అయినను అపరిషత్తునందు మహాత్ముడు అలీసోదరులు మున్నగువారు సమ్మిళితులై యున్నందున-తత్ఖాలసాల ఆట లేవియు సాగక-సహాయనిరాకరణాస్త్రము జయధ్వనులతో విజృంభించినది. క్రమముగా తత్ఖాలసాలకును అకాలీలకును కూకాలకును విదేశములనుండి ప్రత్యాగతులైన సిక్కులకును సమాధానము కుదిరి-తత్ఫలముగా-తమ యీ యాందోళనమునందు కేవలము అహింసాస్త్రముతోనే పని జరుపబడవలయు నను నిశ్చయమునకు వచ్చిరి. ఆందోళనమునందుగూడ-డైరెక్టు ఆక్షనే యుండవలయు నని నిశ్చయించి - గురుద్వారములపైని స్వాధికారమును ప్రతిష్ఠింపవలయును. కాని శాంతిపూర్ణము లగు ఉపాయములతో-ఏవిధమైన ఉపద్రవములు గాని రక్తపాతములు గాని లేకుండునట్లు-జరుపవలయును. అకాలీజత్థలతరఫున డిప్యుటేషను ప్రత్యేకముగా మహంతులయొద్దికేగి-తొలుత-వారిని లోకప్రియ మగురీతిని-సామోపాయముతో బోధించి సమరసపెట్టవలయుననియు నిశ్చయించిరి జలియనువాలాహత్యలవలన ఉద్బుద్ధము లయిన రాజకీయవాతావరణములు ఈసందర్భమున అకాలీవీరులకు మంచి యనుకూలపరిస్థితుల నొనగూర్చినవి. అహింసాత్మక మగు సహాయనిరాకరణము విజయము గాంచుటకు తగిన యంకురార్పణము జరిగినది.

ఇట్లు కర్మపథమున నిర్ధారణచేసికొని వీరమణు లగు సిక్కులు ముందునకు సాగిరి. తత్ఖాలసాలు అమృతసరములోని స్వర్ణమందిరమున గూడ స్వాధికారమును సాగించిరి. ఈపరిస్థితులను చూచి పంజాబు దొరతనమువారు ఈబంధమును వదలించుకొనుటకై యోచించి పటియాలాసిక్కు మహారాజును తమచేతి కీలుబొమ్మనుగా చేసికొని ఈఆసరాతో సిక్కులలోని కొందఱిని కూర్చి ఒక కమిటీని ఏర్పఱచిరి. ఈకమిటీలో 16 గురు సభ్యు లుండిరి. పంజాబు ప్రభుత్వమువారు ఈ కమిటీవారి చేతులకు స్వర్ణమందిరవ్యవహారమును ఒప్పగింప దలచినారు. కాని అకాలీలదృఢనిశ్చయమునెదుట వీరి యెత్తు కొంచెమైనను సాగలేదు. సిక్కులు తమగురుద్వారా వ్యవహారములను ప్రభుత్వమువారేర్పఱచిన కమిటీచేతుల కందిచ్చుటకు ఒప్పుకొనలేదు. కనుక అకాలీల స్థితిగతుల విచారణ సేయుటకై సిక్కుపరిషత్తు అతిశీఘ్రముగ 1920 అక్టోబరులో అమృతసరమున కాహ్వానింప బడినది. ఈసమావేశమునందే సమితిశిరోమణి యగు శిరోమణి గురుద్వారా ప్రబంధకసమితి స్థాపింపబడినది. "ఇంతవఱకును స్వవశములైన గురుద్వారాల [illegible] వ్యవస్థల నేర్పఱచుటకును, తక్కినవానిని తమయధికారముక్రిందికి దెచ్చుటకును ప్రయత్నింపవలసినట్లుగా పైని పేర్కొన్న శిరోమణిగురుద్వారా ప్రబంధకసమితిని నియోగించిరి. ఈయేర్పాటు అయినది మొదలుకొని శిరోమణిగురుద్వారా ప్రబంధకసమితియును అకాలీజత్థలును పరస్పరము కలసికొని సంపూర్ణోత్సాహముతో గురుద్వారాలను స్వాధీనపఱచుకొను కార్యమును నిర్వహింప పూనుకొనినవి.

రికాబుగంజు వ్యవహారముతో అకాలీజత్థలు చాల ప్రసిద్ధివడసినవని ఇదివఱకే చెప్పినాము. నాటినుండి-అనగా 1921 ఫిబ్రవరివఱకును పంజాబు ప్రాంతములలోని భిన్నభిన్న భాగములకు సంబంధించిన అనేక గురుద్వారాలపైని అకాలీఅధికారము నెలకొన్నది. ఈ గురుద్వారముల ఏర్పాటులు మహంతులనుండి పూజారులనుండి తప్పించి శిరోమణి గురుద్వారా ప్రబంధకసమితివారి చేతులలో నిలిపిరి. 1921 జనవరిలో ఒక అకాలీజత్థా అమృతసరుజిల్లాలోని తారాతరణ గురుద్వారమును వశపఱచుకొనుటకు కేగెను. ఈ గురుద్వారములపైని ఇదివఱకు పంజాబు ప్రభుత్వమువారి యధికార ముండెడి దని చెప్పియున్నాము గదా. ప్రభుత్వమువారి బలము నండగా గొని గురుద్వారముల పూజారులు అకాలీజత్థలతో దలపడిరి. ఇరువాగులయందలి వ్యక్తులు హతాహతులైరి. ఆహతులసంఖ్య 24 ఉండెడిది. వానిలో 13 అకాలీలు 11 పూజారులు. ఒక అకాలీ గాయములవలన స్వర్గవాసి యయ్యెను.

నాన్ఖానా హత్యలు

ఇది జరిగినపిమ్మటనే నాన్ఖానాహత్యాకాండపు రోమాంచకరమగు సంఘర్షణము గలిగినది. శిరోమణి గురుద్వారా ప్రబంధకసమితి-"మార్చిమొదటివారములో నాన్ఖానాయందు సిక్కుల గొప్పపరిషత్తు జరుగగల దనియును నందు పరిషత్తువారు నాన్ఖానా సాహెబుగురుద్వారాల ప్రబంధము మున్ముందు ఎట్లు జరుగవలసినది నిర్ణయింపబడునని యును" ఒక ప్రకటనను చేసిరి. ఈ ప్రకటనను విన్నవెంటనే గురుద్వారాల మహంతులకు పై ప్రాణములు పైన నెగిరిపోయినవి. వారు ఇటు ప్రభుత్వమువారిని- అటు గాంధిమహాత్ముని- సహాయతకై యర్థించిరి. కాని ఏవైపునుండి కూడ సంతోషాస్పద మగు నుత్తరము వారికి లభింపలేదు. మహంతులు ఈసందర్భమునందు చేసెడివాద మిది (నాన్ఖానా సాహబ్ యొక్క గురుద్వారా, ఉదాసీనమహంతులయొక్క కేంద్రస్థానము కనుక అకాలీసిక్కులకు దానిపై నధికారమును చలాయించుటకు హక్కు లే దని)

ఇది యిట్లుండగా అకాలీలు నలువైపులనుండి మొత్తములుగా వచ్చి గురుద్వారములను ఆక్రమించుచున్నా రనువార్తలు చెలరేగినవి. ఈ వార్తలవలన నాన్ఖానామహంతునకు చాలవిచారము కలిగి గురుద్వారాలసంరక్షణకై ఆయన స్వయముగా ఏర్పాటులను చేయసాగెను. అతఁడు సంరక్షణకై సైనికులను సిద్ధపఱచెను. శస్త్రధరులగు పఠానులను నౌకరులనుగా నియమించుకొనెను. ప్రాచీనపద్ధతులు గల సిక్కులను కొందఱిని చేరదీసి ఒక డిప్యుటేషనుగా పంపుచు నందులో గురునానకు వంశీకు లున్నా రని సూచించుచు వారు డివిజనల్ కమీషను

నరును కలిసికొని అకాలీలు గురుద్వారమును ఆక్రమించినయెడల ప్రభుత్వమువారు తమకు తోడ్పడవలయు ననియుఁ జెప్పుకొనిరి. అకాలీలను బెదరించుటకై కమీషనరుసమ్మతిని కూడ ప్రకటించిరి. ఈమధ్యను షుమారు రెండువారములు ముందుగా - అనఁగా ఫిబ్రవరి 20-వ తేది ప్రాంతమున- సరదారు లక్ష్మణసింగునాయకత్వమున-నొక అకాలీజత్థా మఱియేదో ప్రదేశములకు పోదలచి నాన్కానామీదుగుండ బయలవెడలిరి త్రోవలో నాన్ఖానాయందలి గురుద్వారమునందు అర్చనలు చేయుటకై ఈ జత్థా గురుద్వారములోనికి ప్రవేశించెను. వీరందఱును తమ గురుద్వారాను ఆక్రమించుటకే వచ్చిరని అపోహపడి అచ్చటిమహంతు గల్లంతుచేసెను. నిష్కారణముగ జరిగిన యీగడబిడవలన 130 గురు అకాలీలు వీరస్వర్గము నలంకరింపవలసివచ్చినది. ఈహత్యాకాండవలన చాల మంది యుత్తేజితులైరి. అకాలీజత్థాలు ఒక్కొక్కటిగ నాన్ఖానా సాహేబును ప్రవేశింపసాగెను. సర్కారువారు తమ ప్రభుత్వముతీవిని గనఁబఱచుటకై ఆ అకాలీలందఱకును ఒకవారములోపల నచ్చటినుండి వెడలిపోవలసినట్లుగా శ్రీముఖములను ఇప్పించిరి. ఈ వారము దినముల గడువు ఇంకను ముగిసియు ముగియకముందే ప్రభుత్వపుపెద్దలు అకాలీలను శిక్షింప నారంభించిరి. కొలఁదిరోజులకే 150 మందివఱకును అకాలీలు నిర్బంధింపబడిరి. వారిపైని దొంగతనములు దోపిళ్లు మున్నగు నేరములను మోపి వారిని జయిళ్లకుఁ బంపిరి. ప్రభుత్వమువా రవలంబించిన ఈ మూర్ఖతాపూర్ణమగు నవినీతివలన అయ్యవారిని చేయఁబోయిన క్రోఁతి అయినట్లైనది. అకాలీలయెడల తమకుఁగల సహానుభూతిని ప్రదర్శించుటకై వేలకొలఁది సిక్కులు అకాలీలైరి. ఈకారణముననే కూకాలు అకాలీలు తత్ఖాలసాలు అను భేదము లేకుండ అవాంతరభేదము గలవారందఱును ఒక్కటిగ చేరి ఆందోళన చేయసాగిరి. కాలక్రమేణ మహంతులు మున్నగువారికికూడ ఈఆందోళనమూలమున శిక్షలు సంప్రాప్తములయినవి. కాని వానివలన లోకుల కేమాత్రమును సంతుష్టి కలుగఁజాలదయ్యెను.

ప్రభుత్వపువారి పోకడలు

అకాలీ ఆందోళనము రోజురోజు బలపడి పోసాగినది. దీనిని పరికించి ప్రభుత్వపువారు పలుల చిత్రచిత్రపునడకల నడువ నారంభించినారు. 1921 ఏప్రిలులో పంజాబు లెజిస్లేటివు కౌన్సిలునందు శాసనమంత్రి సిక్కులమందిరములను గురుద్వారాలను గుఱించియును వ్యవస్థలకై ఒకబిల్లును ప్రవేశపెట్టెను. గురుద్వారములలో వివాదములు కలిగినప్పుడు వాటిని తీర్చి - చివఱితీర్పు బయలువెడలి శాంతి చేకూఱునంతవఱకును తత్సంబంధములైన కార్యజాత మంతయును, ఒకబోర్డు ఆఫ్ కమీషనరుల స్వాధీనమునం దుంపవలయు ననియును, ఈ బోర్డులో ముగ్గురుసభ్యు లుండవలయు ననియును, ఈ ముగ్గురిలోను ఇద్దఱు సిక్కులును మూడవవారు ఎవరైన నొక హాకిమును ఉండవలయు ననియును ఆయిద్దఱుసిక్కులు ప్రభుత్వమువారిచే నిర్వాచితులు కావలయు ననియును ఆ బిల్లులోని యుద్దేశములు. బోర్డఫ్ కమీషనరులు చేయు పనులలో- ప్రత్యేకప్రత్యేకములుగ నున్న మందిరములయొక్కయును గురుద్వారాలయొక్కయును పూర్వపుచరిత్రము నన్వేషించి యథార్థములగు విషయములను తేల్చవలసినట్లును, తగినవిచారణ జరిపి మహంతులకును సుధారకదళములకును (Volunteers) సమాధానము కుదుర్పవలసినట్లును, అట్లు సమాధానము కుదురనపుడు ఆ గురుద్వారమున ఏరీతి ఏర్పాట్లు చేసినచో వారికి తృప్తికరముగా నుండునో కనుగొనవలసినట్లును-ఏర్పాట్లు గావింపబడెను. కాని యీబిల్లువలన ఏపక్షమువారు కూడ సంతుష్టులు కారైరి. ఈ నియోజింపబడిన ముగ్గురుసభ్యులు కూడ సిక్కులచేతనే నిర్వాచితులు కావలయు నని సిక్కులు కోరి. సహజధారీ ఉదాసీ నిర్మల సంప్రదాయములకు చెందినసిక్కులు ఈ బిల్లునందు తమ సంప్రదాయములకు చెందినవారొక్కరైనను నియమింపబడలేదు. కనుక వేఁ మంగీకరింప మనిరి. శిరోమణి గురుద్వారా ప్రబంధకసమితివారు కూడ ఈబిల్లు నంగీకరింపలేదు. ఏమనగా తాము కోరిన విషయములు ఆబిల్లునందు చేర్పబడలేదను కారణ మొకటి. అంతవఱకు శిక్షింపబడిన-చెఱపెట్టబడిన-వారినందఱను సంపూర్ణముగా వదలిపెట్టినగాని తా మేవిధమునను ప్రభుత్వమువారిబిల్లునకు తోడ్పడ మనునది రెండవకారణము. ఈరెండువిషయములకును ప్రభుత్వమువారు- శిరోమణి గురుద్వారా ప్రబంధకసమితి సమస్తసిక్కులకును నిజమగు ప్రతినిధి గాదని జవాబు నొసంగిరి. ప్రభుత్వమువారి యీయాక్షేపణమును నిరాధారమని ధ్రువపఱచుటకై 1921 లో శిరోమణిగురుద్వారా ప్రబంధకసమితికి ప్రతినిధులు మఱల యెన్నుకొనబడిరి. ఈయెన్నికలయొక్క ప్రధానమైనయుద్దేశము సిక్కులలోగల సమస్తసంప్రదాయములవారికిని దీనిని ప్రతినిధిగా నొనర్చుటయే కనుక ఈమాఱు వివిధసంప్రదాయముల ప్రతినిధులు నుండునట్లుగా 180 మంది సభ్యులతో క్రొత్త శిరోమణి గురుద్వారాప్రబంధకసమితి ఏర్పడినది. ఇట్లేర్పడిన యీసమితి పంజాబు గవర్నరునొద్దకు-శిక్షలపాల్గావింపఁబడిన సిక్కుల నందఱిని వదలిపెట్టవలయు నని-ఒక డెప్యుటేషనను పంపించెను. కాని ఇది నిరాకరింపబడినది. ఈనిరాకరణమునకు ఫలముగా 1921 ఆగస్టులో శిరోమణిగురుద్వారాప్రబంధకసమితియొక్క ప్రభావపూర్ణమగు ప్రబంధకసమితి ఏర్పాటుచేయబడెను. ఈ సమితియందలి యధికారస్థానము లన్నియును సహాయనిరాకరణావలంబులచే పూరింపబడెను. కౌన్సిలులో ప్రవేశించియున్న సిక్కుల నందఱిని తమతమ స్థానములకు రాజీనామాల నీయవలసిన దని తీర్మానించిరి. పంజాబు హైకోర్టునందు పబ్లిక్‌ప్రాసిక్యూటరుగ నున్న సరదారు మహతాబు సింహగారు - నాన్ఖానాయందు అకాలీలు నిర్బంధములపాల్సేయబడుచున్న కాలములో-తనయసమ్మతిని సూచించుచు ఉద్యోగమును వదలుకొనిరి. డిప్యుటేషను నిరాకరింపబడినవెంటనే తనకుగల పంజాబుకౌన్సిలు మెంబరుపదవికిని తదుపసభాధ్యక్షపదవికినిగూడ రాజీనామా నొసంగిరి. పిమ్మట వీరు పైనిపేర్కొన్న సమితికి మంత్రిగ నెన్నుకొనబడిరి. ఈదెబ్బతో ప్రభుత్వమువారు కన్ను లెఱ్ఱజేసి మఱల నిర్బంధములకు గడఁగిరి. శిరోమణిగురుద్వారా ప్రబంధకసమితివారికి-స్వర్ణమందిరమును గుఱించిన వ్యవస్థను సర్కారువారితోఁపుఁ స్వాధీనముచేసికొనఁడు-అని ఒక ఆజ్ఞను దయచేయుంచిరి. ఈయాజ్ఞకు ప్రత్యుత్తరముగా సమితివారిటు బదులుచెప్పుకొనిరి. స్వర్ణమందిరముపైన తొలుతనుండియును మాకు

సంపూర్ణమగు అధికారము కలిగియే యున్నది. ఇట్టిస్థితిలో సర్కారు వారిపక్షమున మేమేల దానిని స్వీకరింపవలయునో తెలియకున్నది అని. ఈప్రత్యుత్తరము రాగానే అప్పుడు స్వర్ణమందిరమునకు మేనేజరుగా నున్నవారికి-(వీ రిప్పుడు శిరోమణిగురుద్వారా ప్రబంధకసమితిలో నొక సభ్యుడుగ నున్నారు) మందిరమునకు సంబంధించిన తాళపుచెవులను ట్రెజరీని తమకు స్వాధీనము చేయవలసినట్లుగా ప్రభుత్వమువా రుత్తరువును సాయించిరి. మేనేజరుగారు డిప్టీకమీషనరుగారిచ్చిన ఈయుత్తరువును పాలించిరి. ఈసంఘటనముతో మఱల పంజాబునందు భీషణకర మగు ఆందోళనము చెలరేగినది. పంజాబురాష్ట్రములోని అనేకజిల్లాలలో ప్రభుత్వమువారు 'ప్రజలు ఎట్టిసభలను ఆందోళనములను చేయరా దనియును, చేసినచో అయ్యవి రాజద్రోహసభలచట్టముక్రింద పరిగణింపబడు ననియును' ప్రకటించిరి. శిరోమణిగురుద్వారా ప్రబంధకసమితి వారీచట్టము నుల్లంఘించి సభలుచేయ యత్నించిరి. ఈయత్నములకు ఫలముగా ప్రభుత్వమువారు ఈసమితిసభ్యుల నందఱిని నిర్బంధముల పాల్చేసిరి. కాని ఈనిర్బంధములవలన-తగ్గి-పేరులేకుండ-నశించిపోవలసిన అకాలీలయుత్సాహము మఱింతగ చెలరేగినది. సమితియొక్క సభాధికారులను-ఒకరితర్వాత నొకరినిగా ఏర్పడినవారిని- మువ్వురిని నిర్బంధించి శిక్షించిరి. సిక్కులలో - ప్రతిపిల్లవాడును పిల్లయును, ఆడువారు మగవారును ఖడ్గములను బహిరంగముగ చేపట్ట నారంభించిరి. ఖడ్గము లన్న ఖడ్గములా! తళతళమను వాఱలతో చూచినంతనే ఒడలు జలదరించునట్టివి! స్థితి మఱింతభయంకర మైనది. ఈ ఆందోళనపుగాలి సిక్కుసేనలశిబిరములపై గూడ వీచినచో దుస్సాధ్య మగుస్థితి యేర్పడు నని ప్రభుత్వమువారు భయపడిరి. 1922 జనవరిలో వారు ప్రబంధకసమితివారికి-స్వర్ణమందిరపుతాళముచేతులు కోర్టు సంబంధముతో- అనగా కోర్టువారి అధికారమును స్వీకరించి తత్పరస్పరముగా- స్వీకరించెద రేని- ప్రభుత్వమువా రెట్టిషరత్తులతోను నిమిత్తము లేకుండనే నిర్బంధితు లయిన అకాలీల నందఱను వదలుదుము-అని చెప్పి పంపిరి. ప్రభువులు పంపిన యీసందేశమునకును వెనుకటియట్లే సమితి వారు జవాబుచెప్పిరి. ప్రభుత్వమువా రేమనుకొనిరో ఏమో, ఏమియును మాట మంతియు లేకయే 17 జనవరినాడు అకాలీలనందఱను వదలిపెట్టిరి, 20 వ తేదినాడు స్వర్ణమందిరపుతాళపుచెవులను వాపసు ఇచ్చిరి. కాని అకాలీలు-అకాలీలకు తోడ్పడె నన్న కారణమున ఏహిందువును నిర్బంధములపాల్జేసితిరో ఆతనిని సైతము వదలుదనుక-ఇందుల కొప్పుకొనము అని జవాబిచ్చిరి. ప్రభుత్వమువారు మాఱు మాటాడకుండ నీహిందువును గూడ ఫిబ్రవరి 11 తేదిని వదలిరి. ఇంతియేగాక మామూలగు కృపాణములకును ఖడ్గములకును (తల్వారు) ఎట్టిభేదమును లేదు గనుక సిక్కులు నిరభ్యంతరముగ తలవారులను ధరింపవచ్చు ననియును ప్రకటించిరి.

ఈతీరున అకాలీలు ప్రభుత్వమువారిని ముప్పతిప్పలకు గుఱిచేసి లోబఱచికొనిరి. ఇట్లు ఓడిపోయికూడ ప్రభుత్వమువారు తమపట్టిన నీతిని విడచినవారు కారు. శిరోమణిగురుద్వారా ప్రబంధకసమితివారిచేత నవీనముగ గురుద్వారాబిల్లు నొకదానిని సిద్ధము చేయింపవలయు నని వారు (ప్రభుత్వమువారు) మఱల యత్నింపసాగిరి. ఒకవెపున ఈయత్నములు సంధానరూపమున సాగుచునే యుండగా-నింకొకవైపున లాహోరు హైకోర్టువారు నాన్ఖానామహంతునకు ఉరిశిక్షను విధించి ఆజన్మము ద్వీపాంతవాసశిక్షకు పంపిరి. ప్రభుత్వమువారు పైకి తియ్యని మాటలు పల్కుచు గొంతుల గోయనున్నారని ప్రజలలో నొకవార్త నెలకొనెను. ఇది ఇట్లుండ నిందులకు తోడుగా 13 జిల్లాల డిప్యూటీకమీషనరులకు రహస్యపుటుత్తరువులు పంపబడిన వనియును, అందఱును చేరిఅకాలీ ఆందోళనము నెట్లయినను అణగద్రొక్కవలయు నని యందు వ్రాయబడె ననియును తెలియవచ్చినది. దీనితో సమితివారు క్రుద్ధులై- అదివఱకు బిల్లువిషయములో చర్చించుటకై రమ్మని తమకు 1922 ఏప్రెలులో జారీయైన యుత్తరువును సైతమునిరాకరించి-ప్రభుత్వమువారిగురుద్వారాబిల్లుతో ఎట్టితోడ్పాటును పెట్టుకొనకయే సహాయనిరాకరణము నవలంబింపవలయునని నిశ్చయించుకొనిరి. దీనితో ప్రభుత్వమునకు తల దిమ్మెక్కి- అకాలీల నందఱిని వదలిరి. కాని ఈమధ్యనేగురుకాబాగు సంఘటనములు తలచూపి మఱల వారి నస్వస్థచిత్తులనుగా నొనర్చినవి.

గురుకాబాగుసందర్భములను వర్ణించుటకు ముందు గురుద్వారాల జగడాలనుగూర్చి ఒకింతచెప్పుట యుక్తము. మహంతులయొక్క దురాచారాదులట్లుండగా గురుద్వారాల ఏర్పాటులలోని అకాలీసిక్కులకు సహజధారి సిక్కులకు మతవిషయములలో చాలభేదములుకూడ నున్నవి. గురుగోవిందసింహునికి తొలుత తొమ్మండ్రుగు గుర్వనుయాయులు కలరు. వీరు అందచందాలలో హిందువులను పోలియుందురు. హిందువులదేవాలయములలో గ్రంథసాహేబును పారాయణము చేయుదురు. సహజధారుల ధర్మశాలలలో హిందువులదేవతావిగ్రహములకు ప్రత్యేకముగా ఒకస్థానము ఏర్పాటుచేయబడి యుండును. ఉదాసీలు నిర్మలమతస్థులు. వీరికి హిందూమతముపై నభిమానము కలదు. హిందూమతానుసారముగా మందిరములమీద మహంతులకు అధికార ముండును. పారాయణాదులు మహంతులయొక్కయు సంప్రదాయులయొక్కయు ననుమతిచొప్పున జరుగుచుండును. గురుద్వారాలు స్వాధీనములోగల సహజధారీలు ఈపద్ధతితోనే పని సాగింతురు. కాని అన్నిగురుద్వారాలలోను ఒక్కమోస్తరుగా పని జరుగవలయునని అకాలీల ఉద్దేశము- అకాలీలు పదిమందిగురువులకును ఆశిష్యు లయినందున అన్నిగురుద్వారములలోను పూజాపాఠములను చేయుటకును తమకు అధికారము కల దందురు. నిర్మలఉదాసీసంప్రదాయులమహంతులు ఇందు కొప్పుకొనరు. కనుకనే సిక్కులయొక్క అన్నిగురుద్వారాలపైన శిరోమణిగురుద్వారా ప్రబంధకసమితికి అధికారము ఉండవలయు నని వారిపట్టుదల. గురుకాబాగుసందర్భము లన్నియు పాఠకులు వార్తాపత్రికలలో చదివియేయుందురు. అమృతసరుకు 9 మైళ్లదూరమున ఈశాన్యమున గురూకాబాగు అని ఒకగ్రామ మున్నది. ఈగ్రామమునందే సిక్కులమతగురువగు అర్జునదేవునియొక్కయు హరగోవిందునియొక్కయు స్మారకచిహ్నములుగా రెండుగురుద్వారాలు నిర్మింపబడినవి. 1921 లో శిరోమణిగురుద్వారా ప్రబంధకసమితివారు వీనిని తమయధికారములో ఉంచుకొనిరి. అప్పటినుండి ప్రతి అమావాస్యకు అక్కడ సభలు జరుగసాగినవి. కడచిన ఆగస్టు 20-వ తేదిని లంగరువేయుటకై గురుద్వారాల అవ

రణమునుండి కట్టెలను కొట్టుకొనివచ్చి రను అపరాధమును మోపి 5 గురు అకాలీలకు ఆఱుమాసములు కఠినదండనను ప్రభుత్వమువారు విధించిరి. ఇది జరిగినతరువాత ఆగస్టు 22-వ తేదిని జరిగిన సభలో అకాలీలందఱుచేరి గురుద్వారా ఆవరణములో కట్టెలు కొట్టుటకు వెళ్లవలె ననియు నప్పుడు ప్రభుత్వము వారు ఎంతెంత కఠినదండనలను విధించినను నగుమోములతో భరింపవలె ననియును తీర్మానించుకొని పనికి పూనుకొనిరి సరి. ఈ తీర్మానము జరిగినవెంటనే కార్యమున కారంభించి కట్టెలు కొట్టుటకు ప్రారంభించిరి. పోలీసులు-వారిని పట్టుకొని-కట్టి-కొట్టి-నిర్బంధింపసాగిరి. తరువాత సమాచారములు పాఠకు లెఱిగినవే. అకాలీలు గురుకాబాగునకు వెళ్లునప్పుడును- పోయి కట్టెలు కొట్టబూనునప్పుడును- సైనికులు వారిని అడ్డుకొని- ఆసురభావముతో- స్మృతి తప్పి పడిపోవునంతవఱకు కొట్టి కొట్టి కూల్చుచుండెడివారు. అయినను అకాలీజట్టులు కొంచెమైనను జంకక కొంకక - శాంతమును వీడక - గంగాప్రవాహమువలె నిరంతరధారగా- పిల్లలు పెద్దలు ఆడువారు మగవారు అను భేదము లేకుండ తండోపతండములుగా వచ్చి పడచునేయుండిరి. ప్రభుత్వమువారు విసిగిపోయి చివఱకు పరమమూర్ఖత గల తమకూటనీతిని వదలుకొనవలసివచ్చెను. అకాలీలు ఆనాటనుండి దెబ్బలు లేకుండ ఊరకమాత్రమే అరెస్టుచేయబడుచుండిరి. మొత్తముపైని గాయములు పడినవారు వేయిమందికి పైగా నుండిరి. కొందఱుప్రాణములనుగూడ కోల్పోయిరి. ఈసంఘర్షణము ఇంకను నడుచుచునే యున్నవి. అరెస్టు చేయబడిన అకాలీల మొత్తము మూడు వేలకు పైబడుచున్నది. మాపాఠకులకు గురుకాబాగుసందర్శనముల చిత్రపటములతో సహా ఈసంచికను అందించుచున్నాము. అమృతసరమునుండి గురుకాబాగుకు వెళ్లి కట్టెలు కొట్టబోవు అకాలీజట్టుల చిత్రపటములు ఇందు మొట్టమొదట ఇయ్యబడినవి. పిమ్మట సైనికులు కొట్టినదెబ్బలవలన వారు ఎట్లు స్మృతి తప్పి పడిపోయినది మొదలగు సమాచారములను తెలుపుపటములు ఇయ్యబడినవి. పిమ్మట గాయములుపడిన అకాలీలకు తక్కినవారు శుశ్రూష చేయుచున్న విధానము తెలుపు పటములు ఇయ్యబడినవి.

ఆంగ్లేయుల రాజ్యనిర్మాణము

కేసాప్రగడ వీరేశ్వరరాయు శర్మ గారు

వచ్చిరి మూడునంద లగు । వర్షములై స్వమతాభివృద్ధికై
పెచ్చగు కార్యము ల్జరిపి । పిమ్మట మమ్ముల బానిసత్వమం
దెచ్చగ నిల్పి తోడుపడ । తియ్యని మాటలు పల్కి జర్మనీ
కచ్చను డబ్బు బుచ్చుకొని । కష్టపుచట్టము లిచ్చిరా! దొంల్.
సీ. ఆంగ్లేయు లెవరైన । నతిఘోరకృత్యముల్, చేసిన వారికి । శిక్ష లేదు
దొరగార లన్యాయ।సరణిలో నుండిన గీర్తియే కాని యే । కేసు లేదు
పొగబండిలో శ్వేత।ముఖు లుండ, వారితో సలలితంబుగ నైన । నిలువరాదు
యింగ్లీషుచనువుకు । హిందువు లున్నచో, బంట్రోతుగాని పై।పదవి లేదు
గీ. సంఘభావంబు సమయంగా । సలిపినారు, కోర్టులకును నెలకొల్పి । కొంప లమ్ము
కొనుచు జీవింప మమ్ముల । ఘోరముగను, మూర్ఖులను జేసి రాశ్వేత।ముఖులువారు,
ఉ. లంచము లీయలేము ప్రజ । లందున భేదము దీయరాము మా
కించలు వీడుకోము ప్రభు । కీర్తికి వన్నెను తేగబోము మీ
రెంచి మదీయహైందవుల । రిక్తుల జేసిన నూరుకోము మా
మంచితనంబె మాకు జయ । మంచు నెఱుంగుడు శ్వేతబృందముల్.
ఉ. కానము బాలహింసలు వి।కారపుచట్టము లెవ్వియైననున్
గానము పూర్వ మెప్పుడును । కాంచము కాంచము యాంగ్ల రాజ్యని
ర్మాణమునందె నిట్టివి సు।రాసురు లెల్లరు నవ్వుచుండ్రి, మా
మానము దొంగిలించిరి ప్ర।మాదము కల్గె విదేశబట్టచేన్.
ఉ. భారతపుత్రకుల్ మిగుల । భక్తిగనుందురయేని, గాంధియే
ధీరుడు శాంతమూర్తి విను।తింపగ మాధవుడైనయేని, నూ
కోరెడిధర్మమే జయము । కోరికమాట నిబద్ధమేని, యీ
క్రూరపుచట్టము ల్పడని । కూర్మిని మాకు స్వరాజ్య మబ్బుతన్.

TWO STRIKING PHOTOGRAPHS OF UNHAPPY AKALIS BEATEN BY THE SOLDIERS





సోల్జర్లచే కొట్టబడిన అకాలీలు

Sriyut Patri Anantha Rao

శ్రీయుత పత్రి అనంతరావు

Sriyut Bhattiprolu Sooryaprakasa Rao



శ్రీయుత భట్టిప్రోలు సూర్యప్రకాశ రావు

Sriyut Kala Venkata Rao



శ్రీయుత కళావేంకట రావు, బి. ఏ

Sriyut Kola Venkatappayya

శ్రీయుత కోలా వేంకటప్పయ్య

Sriman Madabhushy Rangacharyulu

శ్రీమాన్, మాడభూషి రంగాచార్యులు

Sriyut Katikaneni Kalyana Ra



శ్రీయుత కటికనేని కళ్యాణ రావు

గయా కాంగ్రెసు

భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులు గారు

గయా మహాసభ జయప్రదముగ జరిగిన దని వార్తాపత్రికల వలనను, గయకు వెళ్లి వచ్చిన ప్రతినిధుల వలనను తెలిసికొను చున్నాము. కాని యీ జయముయొక్క స్వభావ మెట్టిది ? కేవలము వాగాడంబరముతోడను, తోరణములు మంటపములు మహాసభలు అంగళ్లు సంకీర్తనలు కోలాటములు ప్రదర్శనములు మున్నగువానితోడను, గలుగు జయమా లేక చిత్తశుద్ధి త్యాగము పవిత్రత మున్నగువానితో కూడినదా ? గయయొక్క విజయము గాంధియొక్క విజయమే. గాంధియొక్క విజయము ధర్మముయొక్క విజయమే. ధర్మముయొక్క విజయమే స్వరాజ్యము. ఇంద్రప్రస్థమునందు ఒకప్పుడు- అనగా- గతవత్సరము నవంబరు 24-వ తేదిని- గాంధి యింకను స్వేచ్ఛగా నున్నప్పుడే- రాజసికవృత్తిలో నిమగ్నులైన రాజకీయధురంధరు లెల్లరు స్వాతంత్ర్యమార్గ మెద్ది యని యోచించుచుండగా నిందుకు ప్రత్యుత్తరముగ సత్యమే స్వాతంత్ర్యసాధన మని గాంధి పలికెను. కాని ప్రజ లట్టి తాత్పర్యమును గ్రహింపక వారి ధర్మోపదేశమును తిరస్కరించుచు వివాదపడిరి. దేశీయమహాజనసభయొక్క లక్ష్యమును, అనగా నుద్దేశ్యమును నిర్వచనము చేయు వాక్యమునందు శాస్త్రసమ్మతమైనట్టియు - శాంతియుత మైనట్టియు - సాధనములవలన స్వరాజ్యసంపాదనము చేయుట - అనునపుడు శాస్త్రసమ్మతమైన అను పదమునకు ధర్మబద్ధమైన అనియే అర్థమని గాంధి ఢిల్లీలో నుడివినపుడు ఒక తెగవారు వీరిని హేళన చేసిరి. ధర్మబద్ధమైన అన్నను, సత్యసంధతతో గూడిన యన్నను ఒక్కటే యర్థము. ఇట్లు కొంత చర్చ జరిగిన పిమ్మట ఆంగ్లభాషయందు లెజిటిమేట్ (Legitimate) అను పదప్రయోగముతో సంతుష్టిచెంది యెవరిభావముతో వారు ఇరు తెగలవారును వీడిపోయిరి.

రాజకీయప్రపంచమునందు భారతదేశమున రెండు మతములవారును ఏర్పడి ఎవరిభావములను వారు పోషించుకొనుచు లోలోపల పరస్పర వైషమ్యములు లేకపోయినను పరస్పర వైమనస్యములతో నైన గత సంవత్సర మంతయు పనిచేయుచుండి రని కలకత్తాయందు జరిగిన అఖిలభారతసంఘసభయందును గయయందు జరిగిన దేశీయమహాజనసభయందును స్పష్టమయ్యెను. ఒకరు గాంధిగారిచే నుపక్రమింపబడిన నూతనతత్త్వ నిర్దేశమునందును, తమ భక్తివిశ్వాసముల నుంచి ధర్మపథమును తప్పక, ఆవేశాగ్రహములను వదలి స్వరాజ్యసంపాదన చేయవలె నని పట్టుదలతో నుండిరి. రెండవ తెగవారు రాజసికమనస్కులై దేశమును పలువిధముల బాధపెట్టు ఈ దొరతనమువారి మీదను ఆంగ్లప్రజలమీదను ఆంగ్లదేశముమీదను కసి యెట్లు తీర్చుకొనవలె ననియు యోచించుచున్నారు. మొదటివారు జాతీయపునర్నిర్మాణమునకై పాటుపడుచుండగా రెండవవారు విజాతీయదండన నుద్దేశించుచున్నారు. గాంధియనుచరులు సాంఘికజీవనమునందు విప్లవము గావలయునని యత్నించుచుండగా దాసు అనుచరులు దొరతనముపై తిరుగుబాటును సంఘటన చేయుచున్నారు. ఉభయులయొక్క లక్ష్యమును ఒక్కటే—స్వరాజ్యము. ఉభయులయొక్క సాధనములుకూడ నొక్కటే — అసహాయవాదము. కాని ఆచరణమార్గములు మాత్రము భిన్నములు. మొదటి తెగవారు చిత్రించుకొనిన అసహాయవాదస్వరూపము ఒకటి రెండవవారిది మఱియొకటి. వీటియొక్క స్వరూపములు-రూపురేఖావిలాసములు- కళలు- సౌందర్యములు - వేఱు వేఱు. ఇందువలననే కలకత్తాయందును గయయందును వీరలకు తీవ్రమగు నభిప్రాయభేదములు గలిగియుండెను.

ఈయీ తారతమ్యములు ఆయా తెగలవారి కార్యక్రమపరీక్షవలన తెలియఁగలవు. స్వరాజ్యము కేవలము రాజకీయవిమోచన మనియును బ్రిటిషువారి బానిసత్వమునుండి తప్పించుకొనుటయనియును ఇట్టి బానిసత్వమున మనల నుంచు బ్రిటిషువారి కెల్లైన హానిని ఇబ్బందిని కష్టమును గలిగించుట ధర్మమనియును తలంచువారు, బ్రిటిషు వస్తుబహిష్కార మావశ్యక మనియు,

శాసనసభాప్రవేశముఁ గావించి శాసనసభలను భగ్నము చేయవలె ననియును స్థానికస్వపరిపాలనసంస్థలలో మన ము చేరి వానిని మనము మన ఉద్దేశ్యములకు వినియోగించుకొనవలయుననియును పాఠశాలలబహిష్కారమును, న్యాయస్థానముల బహిష్కారమును కేవల ఆదర్శప్రాయములే కాని, ఆచరణీయములు కావనియును నుడువుచున్నారు. రెండవ తెగవారు బ్రిటిషు వస్తుబహిష్కారము వలదనియును అందుచేత విదేశవస్తుప్రవేశము ధారాళముగ జరుగుచుండు ననియు, విదేశవస్త్ర బహిష్కారమును ఉభయతెగలవారును సమర్థించుచున్నను సామాన్య జనుల మనంబులందు, బ్రిటిషువారికి నష్టమును గలిగించుటయే ముఖ్యముగ గన్పించుటచే జపానుపట్టులు జర్మనీచెక్కులు బెలిజియం చీటీగుడ్డలు మున్నగువాటిని జనులు ఉపయోగించుట తటస్థించి, ఖద్దరుమీాద మన ముంచిన ప్రాధాన్యము తగ్గిపోగలదనియును బ్రిటిషువారిని దండించుటయును కలవరపఱచుటయును నష్టపఱచుటయు మన ఉద్యమముయొక్క ఫలితము లయితే అయియున్నను, ఉద్దేశ్యములు కాని లక్ష్యములు కాని కావనియును శాసనసభలలో ప్రవేశించి, నిరంతర ప్రతిఘటనము గావించుటకూడ నొక విధమగు కో-ఆపరేషను అగును గాని, నాన్ కో-ఆపరేషను గాదనియును స్థానికసంస్థలలోనికి ప్రవేశింపగోరువారికి యథాపూర్వముగ సంపూర్ణస్వాతంత్ర్యమున్నను, అందు ప్రవేశింపవలయునని తీర్మానించుట మన ఉద్యమమునకు అసమంజసముగ నుండుననియును భారతజాతీయతకు పునాదియగు జాతీయ విద్యను పంచాయితీలను పోషింపవలయునన్న దొరతనము వారి కళాశాలలను న్యాయస్థానములను బహిష్కరింపవలయు ననియు, రెండవ తెగవారి యభిప్రాయము.

ఇట్లు అసహాయోద్యమమునకు రెండు స్వరూపము లేర్పడినట్లు కలకత్తాలో జరిగిన అఖిలభారత దేశీయ మహాసభోపసంఘమునందు వెల్లడియై, గయమహాసభయందు ధ్రువపఱుపబడెను. కావున గయయందు రెండు తెగలవారును ఎక్కువ విస్పష్టముగను వివరముగను విడిపోయిరి. వీరి యుభయులకు రాజీకాని సమ్మేళనము కాని ఎట్లు గలుగవలయునో తెలియకున్నది. ఎవరికి వారు తమ భావములే సక్రమము లైనవని తలంచుచు, ఎదుటివారి భావములను కొందఱు ఉపేక్షతోను, మఱికొందఱు నిర్లక్ష్యముతోడను, మఱికొందఱు అసూయతోడను జూచుచుండిరి. కాని ఎవరిభావములు వారికి మనస్స్ఫూర్తిగను నిష్కల్మషముగను దేశహితైకము లని తోపకపోలేదు. ఆ విషయమును గూర్చి ఇంచుకైన సందియపడుట భావ్యము కాదు. మన బాధవలన ఎదుటివానిని మనము ధర్మపథములోనికి త్రిప్పవలయుననువారు అహింసాతత్త్వముయొక్క సంపూర్ణస్వరూపమును గ్రహించి, ఆ మార్గమును వదలరాదని తలంచుచు, ఛాందసు లనిపించుకొనిరి. అహింసాతత్త్వము భౌతికప్రపంచధర్మములకు విరుద్ధ మనియును మనము బాధపడుట మన చేటునకే కారణమై ఎదుటివాని శ్రేయస్సును పెంపొందించునే గాని మనకు రాజకీయవిమోచనము గల్గింపజాల దనియును ఎదుటివానిని బాధపెట్టుటయందు తప్పేమియు లేదనియును రెండవ తెగవారి అభిప్రాయమై యుండెను. ఈ రెండు తెగలవారికిని పొత్తుకాని, సమ్మేళనముకాని కుదురుట కెట్టి సాధనమును లేకపోవుటయందు ఆశ్చర్య మెద్దియు కానంబడదు. పరుగెత్తుచున్న రైలుబండికిని, నిలిచియున్న నేలకును రాజీ తాత్కాలిక సంపర్కములోనే యున్నది. కాని, నిరంతరసంపర్కమెచ్చట నుండజాలదు. అట్లే ఒకసాధనమునుండి బయలువెడలి భిన్నదిక్కులను ప్రయాణము సలుపు ఇరువురకు గమ్యస్థానము ఒక్కటియే కావచ్చును. గాని మార్గములు కలియజాలవు. ఇదియే గయలో గల్గినచిక్కు. వీరి వీరి మార్గము లంతంత భిన్నములుగ నుండెనా యనుటను ఇంకను అక్కడ గల్గిన (situations) సందర్భములయొక్క వివరములను మన మించుక పరిశీలింపవలయును.

అన్నిటికన్న ప్రధానమైన విషయము శాసనసభలకు వర్తించునది. ఆ సందర్భములో గాంధిమతస్థులెల్లరు ఒక్కపట్టుమీాద నుండిరి. ఎదుటివారు భిన్నాభిప్రాయులై, కలకత్తాలోను గయలోను తమతమ భావములను వెల్లడించిరి. మహారాష్ట్రులు మొదటినుండియు, అనగా స్పెషల్ కలకత్తా నాగపురం అహమదాబాదు సభలలోనెల్ల, శాసనసభలలో ప్రవేశించి, అక్కడి యధికారములను జాతీయవాదుల స్వాధీనము చేసికొని ఖిలెవాదులను పదభ్రష్టులను గావించి, దేశహితైకమార్గములలోనికి పరిపాలనమును మఱలింపవలెననియే చెప్పుచున్నారు. వీరిలో జయకరుగారు, కేల్కారుగారు, మూం గారు, అభయంకరుగారు, ఆణెగారు, ప్రధానపురుషులు కాని కేల్కారుగారు, కలకత్తాలోను పిమ్మటను గూడ

మనము ఎన్నికలలో పాల్గొనవలయు ననియు, అటుపిమ్మట 1923-వ సం॥ డిసెంబరులో జరుగు దేశీయమహాసభ నిర్ణయించురీతిని నడచుకొనవలయు ననియు, భావమును వెలిబుచ్చినారు. ఇదంతయు ఒకమతము. పిమ్మట మోతీలాల్ నెహ్రూగారు కేల్కారుగారి మతమును అవలంబించి- ఆపట్టుమీదనే- కలకత్తా (నవంబరు) సభను గయసభను నడిపించినారు. నిజముగా నెహ్రూపండితుని భావమే కలకత్తాలో కేల్కారుగారిని అవలంబించినది. ఇది ఇట్లుండగా దాసుగారు మొదటినుండియును- అనగా ఖైదునుండి వచ్చినదాదిగ- మనము సభలలో ప్రవేశించి మన స్వరాజ్యప్రణాళికను వారికి దెలిపి అంపుకువలయు ప్రాతిపదికప్రయత్నములను దొరతనమువారంగీకరింపనిచో, మనము ఈ శాసనసభలను భగ్నము చేయవలయునని చెప్పియున్నారు. ఇందులో వా రెట్టి మార్పును గావింపలేదు. డిసెంబరు 1923 వఱకు మన కర్తవ్యము నిర్ణయింపరాదని చెప్పినను, లేక ఈలోపుగనే దాసుగారి సూత్రము ప్రకారము నిర్ధారణ చేసికొనవలయు నన్నను, శాసనసభలలో బ్రవేశించుట యనునది మొదటి సోపానముగ గన్పించుచున్నది. ఇందులను గూర్చిన చర్చల వివరములు దేశమున కంతకును దెలియును. ఒకసారి ప్రవేశించిన పిమ్మట ఎట్టి ఆపదలు సంభవించునో, మొదట మన వాదపువారు మెజారిటీగ నుండగలమా, అథవా అట్లున్నచో మన శపథముమీద నిలబడగలమా అను సంశయములు అనేకులకు గల్గెను. దొరతనమువారిచే ప్రసాదింపబడు గౌరవములు పదవులు మొండు. అందుచే వారి యాకర్షణలచే లొంగిపోగలవారు చాలమంది యుండవచ్చును. మఱియు మద్రాసు బొంబాయి రాజధానులలో ప్రబలియున్న జాతిమతభేదములలో అసహాయవాదులకు మెజారిటీ స్థానములు లభించుట చాలకష్టము. ఒకవేళ లభించినను ఎన్నికపదవులలో ఎక్కువ స్థానములు లభించునే గాని, మొత్తముమీద శాసనసభాపదవులలో మెజారిటీ రాజాలదు. చెన్నపట్టణములోని 127 స్థానములలో 97 మాత్రమే ఎన్నిక స్థానము లున్నవి. ఇందులో 5 జమీందార్లకు, 5 వర్తకులకు, 5 క్రైస్తవులకు, 13 మహమ్మదీయులకు, 1 ప్లాంటర్లకు, 1 విశ్వవిద్యాలయమునకు, 67 జిల్లాలకు కలగాపులగముగ నున్నవి. కాంగ్రెసువిచారణసంఘము నెదుట ఇయ్యబడిన సాక్ష్యమంతయును ఈ 97 లో మెజారిటీ రావచ్చునని చెప్పియున్నారు. కాని, 127 లో మెజారిటీని గూర్చి ఎవరును అభయహస్తమును ఇచ్చియుండలేదు. ఆశపడను లేదు. అట్టి సందర్భములో అసహాయవాదులకు 97 లో 50 స్థానములు వచ్చినను, 127 లో 50 పోను మిగిలిన 77 స్థానములను దొరతనమువారి స్వాధీనములోని మనుష్యులచే నింపబడుచు వారి సౌకర్యములను నిర్విఘ్నముగ జరుపుటవారి వగును. పరిస్థితులు ఇట్లుండగా, అసహాయవాదులు శాసనసభలలోనే, గవర్నమెంటుకు "కోరం" లేకుండ జేయుమనుట కేవలము అనాధారభూతముగ గన్పించెను. అందుచే దక్షిణ భారతీయు లెల్లరును ఈ పద్ధతిని నిరోధించిరి. ఉత్తర భారతీయులకు ఈ చిక్కులు లేవు. కాని అస్సాములో బంగాళాలో ప్రయాగరాష్ట్రములో గూడ తాలూకాదార్లు, జమీందార్ల సంఖ్య హెచ్చుగ నున్నది. అచ్చట గూడ ఎన్నికస్థానములలో మెజారిటీ రాగలదని ఆశించిరి. గాని, మొత్తపు సంఖ్యలో అధికభాగము వచ్చును అని ఎవరును ఆశింపలేదు. అందుచే శాసనసభాప్రవేశవాదుల వాదము ఎంతయును దౌర్బల్యముగ గన్పట్టెను.

ఈ పూర్వపక్ష సిద్ధాంతములు కలకత్తాయందును, గయయందును వివరింపబడిన పిమ్మట, గయలో శ్రీనివాసయ్యంగారి సవరణ ప్రధానస్థానము నావహించెను. ఇందు ముఖ్యాంశ మేది యనగా మనము ఎన్నికలలో పాల్గొని సభలలో ప్రవేశింపకుండవలయుననియే. అప్పుడు కొద్దిరోజులలో మనపదవులు ఖాళీయగును గదా మనము ఏమిచేయవలయు నన్న శ్రీనివాసయ్యంగారు అటుపిమ్మట జరుగవలసిన కార్యక్రమమును గూర్చి తాము చెప్పబూనుకొన మని నుడివిరి. ఏలయని అడుగగా అప్పటికి రాజీ ఏర్పడగలదని వాక్రుచ్చిరి. ఇది ప్రజలకు నచ్చలేదు. 30,000 మంది- అందులో- గాంధి జైలుకుపోయినప్పుడు- నిర్వర్తింపబడని రాజీ- మనపార్టీవారు శాసనసభల ఎన్నికలలో జయమొంది సభలో ప్రవేశింపనిచో జరుగు నని చెప్పుట ఎంతయు సాహసవంతముగ గన్పించినది. మఱియును పదవులు ఖాళీ అయిన పిమ్మట రెండవసారి ఎన్నికలలో పాల్గొనవలయునన్న, తిరిగి విశేషము వ్యయ ప్రయాసల కోర్వవలసి యుండును. అసహాయవాదులము పేదవారము. ఒక్కొక్క ఎన్నికకు సామాన్యముగ రూ 5000 అగును. అట్టితఱి రెండవ ఎన్నిక- మూడవది, నాల్గవది- ఈ ప్రకారము ఎన్నిక తరువాత

ఎన్నికలో పదిహేనేసి రోజుల విరామముతో- పాల్గొనవలయునన్న కార్యక్రమము దుస్సాధ్యముగ గన్పించుచుండెను. అందుచే శ్రీనివాసయ్యంగారి సవరణ జనులను రంజింపజేయలేదు. మఱియును ఇట్లు ప్రవర్తించి ఐరిషువారు జయమునొంది యుండలేదు. మనము సభలలో నున్నను లేకున్నను, దొరతనమువారు తమ కార్యక్రమమును జరిగించుకొనగల అవకాశములను, శాసననిర్ణయములను సౌకర్యములను గలిగియున్నారు. మనము ప్రవేశింపలేదని వారు మనమీద దోషారోపణ చేసి ప్రపంచముయొక్క సానుభూతిని సంపాదింపగలరు. ఇంతకును మనము వోట్లనీయవద్దనిన ప్రజలు త్వరగ నర్థము చేసికొనెదరు. కాని మనలో మనము నభ్యర్థులుగ నుండి, వారివోట్లు ఫలానివారి కియ్యమనిన నప్పుడు మన కార్యక్రమమును సూక్ష్మవిశేషములును వారు గ్రహింపజాలరు. మనచే నిర్ణీతులగు వ్యక్తులకు వారి వోట్లను గూడ నియ్యకపోవచ్చును. వోట్ల నిచ్చితిమా మానితిమా అను స్థూలమగు సారాంశమును వారు అర్థము చేసికొనగలరు. ఎన్నికలలో పాల్గొని, శాసనసభల ద్వారమువద్ద నిలుచుట- నిలిచి ప్రవేశింపకపోవుట- ప్రవేశించి ప్రమాణము తీసికొనకపోవుట- తీసికొని అధ్యక్షుని ఎన్నుకొనకపోవుట- ఎన్నుకొని చర్చలో పాల్గొనకపోవుట- పాల్గొని, నిరంతరము నిరోధించుట- నిరోధించి సభలను భగ్నము చేయుట —— ఇవన్నియు క్లిష్టములగు వివరము లగుటచే, ప్రజాసామాన్యము గ్రహించుట కష్టము. మొత్తము మీద శ్రీనివాసయ్యంగారు గావించిన సవరణ ప్రజలచే గయయందు నంగీకరింపబడలేదు.

గయలో ప్రజలను కలవరబఱచిన విషయము మఱియొకటి గలదు. నెహ్రూపండితుడు మొదటినుండియు శాసనసభలలో బ్రవేశించి భగ్నముచేయవలయునని చెప్పుచు కలకత్తాసభయందును గయలోను ఇప్పటికి ఎన్నికలలో పాల్గొనుటకుమాత్రమే అధికారము ఈయుడనియును అనంతర కర్తవ్యమును 1923 డిసెంబరులో నిర్ణయింతుమనియును చెప్పుచుండిరి. దీనియర్థమేమో ఎవరికిని తెలియలేదు. వీరి యుద్దేశమునకును ఉపన్యాసములకును గొంత, తేడాయున్నట్లు ప్రజలుపడ్డ అనుమానము ఇప్పుడు స్పష్టమగుచున్నది. శ్రీనివాసయ్యంగారి సవరణను వీరంగీకరించిరి. ఇప్పుడు దాసుగారి పార్టీలో ప్రధాన పురుషులుగ నుండి ప్రవేశించి ఎద్దియో యొక కార్యక్రమముప్రకారము నడపవలయు నని ఈ భావమును ఆమోదించుచున్నారు. ఇప్పటికే మంత్రిపదవులను స్వీకరింపవలయునన్న మహారాష్ట్రులును, డిసెంబరు 1923 వఱకు కార్యక్రమము నిర్ణయింప నక్కఱలేదు. నెహ్రూపండితులును, ఎన్నికలలో పాల్గొని ప్రవేశింపవలదన్న దాక్షిణాత్యులును, తమ తమ మతములను మార్చుకొని దాసుగారి యభిమతమును అంగీకరించినచో, రేపు డిసెంబరుకును, అటుపిమ్మటను ఎవరిమతము లెట్లుండునా యని ప్రజలు ఎక్కువ కలవరపడినారు. స్టోక్సుదొరవంటి మహనీయుడు వీరివీరి వాదములకును, వీరి వీరి ఉపసంహారములకును ఎట్టి సంబంధము గలదా యని ఆశ్చర్యపడి, సజావైన అభిప్రాయభేదమే, బేసజావైన సమాధానముకంటె మంచిదని బహిరంగముగ పత్రికాముఖమున దెలిపియున్నాడు. ఏది ఎట్లున్నను, శాసనసభావారు లిప్పుడు సభలలో బ్రవేశించుటకు తొందర లేదు. నిర్మాణకార్యక్రమమును పూర్తిచేయవలసి యున్నది. అటుపిమ్మట శాసనోల్లంఘనసమస్య ఎదుర్కొనగలదు. శాసనోల్లంఘనమును గూర్చి మెజారిటీ పార్టీవారు తగు సౌకర్యము లొసంగలేదని, దాసుగారు గయాసభానంతరము దోషారోపణమును చేయుచున్నారు. ఇట్టి వాదము ఆశ్చర్యమును గల్గింపకమానదు. శాసనోల్లంఘన తీర్మానము విషయనిర్ణయికసభయందు చర్చలో నున్నపుడు నెహ్రూపండితుడు లేచి, ఇ దెంతయు అనాలోచితముగ నుపక్రమింపబడె ననియు, సంయుక్త (ప్రయాగ) రాష్ట్రములో వాలంటీరులను నియమించుటయే శాసనోల్లంఘనమనియు, తక్కిన రాజధానులలో నెన్నడో గావింపబోవు శాసనోల్లంఘనము, తమ రాజధానియందు మరుసటిదినము నుండియు ఆచరణలోనికి వచ్చుననియును ఇతరులు నొప్పిజెందక, తమను నొప్పింప యత్నించుట అసమంజస మనియును వాదించిరి. ఈ వాదమునుబట్టి, శాసనోల్లంఘనమున కెవరు వ్యతిరిక్తు లగునదియును తేలుచున్నది. ఇంతియకాక, గయలో నుపపాదింపబడిన తీర్మానము కంటినీరుతుడుచుచున్నదని నుడివిన దాసుగారు శాసనోల్లంఘనమును గూర్చి చెప్పిన మాటలు కూడ వారి పార్టీవారి మతమును వెల్లడించుచున్నవి. "శాసనోల్లంఘనము తనంతట నదియే ప్రయోజనమయిన సాధనము కాదు. జాతీయతాస్థానమున కత్యావశ్యకమయినచో తప్ప, దానిని ప్రయోగించుట అనవసరము.

Bi-amman being led in procession to the Khilafat Conference

Bi-amman being led in procession to the Khilafat Conference



బియమ్మగారిని కిలాఫతు సమావేశమునకు గొంపోవుట

The Udasi Mahamandal Camp



ఉదాసి మహామండలి బస

The Indian National Congress at Gaya



జాతీయ మహాసభ

The Exhibition and Stalls



ఖాదీ ప్రదర్శనము

THE CONCRESS SITTINGS

Moving the first Resolution, Showing reverance to Mahatmaji, The whole Congress Standing



దేశీయ మహాసభా సమావేశము

నిష్ప్రయోజనము."—అను మాటలో తమభావమును వెల్లడించు పెద్దలు-ఏల-ఎదుటివారిని కపటవేషధారు లని నొక్కి చెప్పవలసివచ్చెనో- దురూహ్యముగ నున్నది. శాసనోల్లంఘనమును ఆచరణలోనికి తేవలయుననిన, నిర్మాణకార్యక్రమమునునిర్వర్తింపవలయునని ఎల్లరునంగీకరింతురు. కావున ఏప్రిల్ 30-వ తేదీవఱకు ఉభయుల ఎదుటను సూచింపబడిన దేశీయమహాసభయొక్క కార్యక్రమమును గూర్చి, కలిసి పనిచేయుటయం దెట్టి ఆక్షేపణ లుండజాలవు గదా! అదియే మౌలానా అబ్దుల్ కలాం ఆజదుగారు చెప్పుచున్నది. ఆయన కుదర్చబూనిన రాజీషరతు లివియే. ఏప్రిల్ 30 వఱకు కౌంసిలునుగూర్చి ఉభయులును మాట్లాడవలదు. సొమ్మును స్వచ్ఛంద సైనికులను సమకూర్చుడు ఇందుకు గలిసి పనిచేయుడు. పిమ్మట శాసనోల్లంఘనము అవలంబింపబడినచో, ఉభయులును కలిసి పనిచేయుచునే యుండుడు. అట్లు అవలంబింపబడనిచో, ప్రత్యేకపు కాంగ్రెసులో తిరిగి ఈ సమస్యలను తేల్చుకొనుడు. ఈ నిర్ణయములతో గూడిన సంధిషరతులను ఉభయులును అంగీకరింపవలసినదే కదా!

గయాకాంగ్రెసు, గాంధిమహాత్ముడు త్రొక్కిన మార్గమునే త్రొక్కి గమ్యస్థానము చేరవలయునను దేశముయొక్క దృఢనిశ్చయమును దెలుపుచున్నది. కాని గాంధి మాత్రము లేడు. గాంధి లేనపుడు గాంధియొక్క మతము- తత్త్వము- కార్యక్రమములు- దేశము హర్షించి పనికిగడంగునా లేక వారి నీడయందే చేరి వారి సహాయముచేతనే నిరంతరము నడపబడవలెనా? ఇదియే దేశమునంతను ఎదుర్కొనిన సమస్య. ఈ సమస్య ప్రజల కుచితమని తోచినరీతిని గయలో దేశీయమహాసభయందు తెల్పబడెను. ఆ కార్యక్రమముయొక్క పరిపక్వము శాసనోల్లంఘన మనుటకు సంశయము లేదు. పరిపక్వమువఱకు కార్యము నడిపింపబడునా? యని ఎదుటివారు అడిగినచో మనము ఆవేశము జూపవలసిన పని లేదు. శాసనోల్లంఘనము సమిష్టిశాసనోల్లంఘనమా? లేక వ్యక్తిశాసనోల్లంఘనమా? అని ప్రశ్నింపవచ్చును. సమిష్టిశాసనోల్లంఘనముయొక్క స్వరూపము మహాత్మునికి తప్ప ఎవరికిని తెలియదు. శాసనోల్లంఘన విచారణ సభ్యులకే తెలియలేదు. మీరు గుంటూరులో నీ విషయమై సాక్షులను ప్రశ్నించునపుడు, మొదలు సంఘము వారికి దీనియర్థ మెట్లు స్ఫురించుచున్నదో చెప్పుడని గోరి, మహాత్ముని భావములను దెలిపినపుడు, రాజగోపాలాచార్యులుగారు అదంతయు స్వకపోలకల్పితమని తటాలున వాక్రుచ్చిరి. సాక్షి చెప్పిన దంతయు నిజమే యని పటేలుగారు చెప్పువఱకు వారు నమ్మలేదు. కావున గయలో నుద్దేశింపబడినది శాసనోల్లంఘన విచారణ సంఘమువారిచే ప్రేరేపింపబడిన వ్యక్తిశాసనోల్లంఘనమే. ఈ శాసనోల్లంఘనమే కలకత్తాలో జరిగిన నవంబరు సభలో తీర్మానరూపకముగ నంగీకరింపబడెను. ఆ సభయందు దీనిని ప్రతిపాదించినది నెహ్రూపండితుడే. అట్టిచో నేల ఇప్పుడు కూడదని మీరు అభిప్రాయపడుచున్నారో తెలియకున్నది. నిజమేమనగా, మీ రెల్లరును అసహాయవాదమూలసూత్రములకు బద్ధులయ్యును దాని'చహారా'ను మార్చవలెనని దృఢనిశ్చితులై యున్నారు. ఇటుప్రక్క శాసనోల్లంఘనమునందు వారికి నమ్మకము పోయినది. అటుప్రక్కను శాసనసభాబహిష్కారమునందును నమ్మకము వీడినది. బహిష్కారతత్త్వమునే, సభలలో నుండి అవలంబింపవలెనని మీరు బోధించి, తమలో తాము ఒక మార్గమును అవలంబింపజాలక ఒకరు ఒకమాదిరిని ఇతరులు ఇతరవిధములను మనస్సును వెల్లడిచేసికొనుచు, కడపటకు మన ప్రణాళిక ననుసరించి మనకోరిక లీడేర్పనిచో, "ఏకరీతిని నిరంతరాభ్యంతరము" పరిపాలనకు గలుగజేయవలయునను పర్యవసానమును దేల్చుకున్నారు. ఇప్పుడు రాజీ కుదురు నను ఆశ ఎవరికిని లేదు. కుదురవలె నను గోరిక అందఱకును గలదు. కాని రాజీ యను మాట మనస్సులో నుంచికొని, కాంగ్రెసు ఆదేశమును నిర్వర్తించుటయం దెవరును ఔదాసీన్యమును పూనవలదు. ఆంధ్రదేశమున రాబోవు దేశీయమహాసభ సమావేశము కానైయున్నది. గయాకాంగ్రెసు కార్యక్రమమునకు బాధ్యులలో ఆంధ్రులే అగ్రస్థానమును వహించియుండిరి. కావున మనదేశముయొక్కయు, మన రాష్ట్రముయొక్కయు, మన దేశీయమహాజనసభయొక్కయు పరువుప్రతిష్ఠలను నిలువబెట్టవలయునన్న, మనవంతు ధనమును, మనవంతుకువచ్చిన శాంతిసేనను సకాలములో సమకూర్చుటకు యత్నించుటకన్నను వేఱుగా ఏ ఆంధ్రునకును ఎక్కువ పవిత్రకర్తవ్య ముండజాలదు.

స్వదేశవస్త్రములు

చాగంటి భీమశంకరరావు గారు

గాంధి మహాత్ముడు భారతీయుల దారిద్ర్యావస్థఁ దొలగించి స్వరాజ్యము చేకూర్చుటకు స్వదేశవస్త్రధారణము సులభతమ మైన మార్గమని యుద్బోధించియున్నాడు. మనదేశమునందు రాట్నముమీద చేతితో వడుకబడిన నూలునుండి తయారుచేయఁబడిన వసనములు స్వదేశ వస్త్రములు నాబడును. ఇవి యార్థికముగను, నారోగ్యవిషయములందును ప్రజలకు మిగుల లాభకారిగ నుఁడవలయును. విదేశములనుండి దిగుమతియగువస్త్రములను కొనుటవలన ప్రతియేట నలువదికోట్లరూపాయలు విదేశముల కేగుచున్నవి. విదేశవస్త్రబహిష్కారముచేసి, మనదేశమునందు మనసోదరులచే తయారుకాఁబడు వసనములనే కొనుచుంటిమేని యీధనవాహిని యరికట్టబడును. మనదేశములో ప్రతియేటను నలువదిలక్షల ప్రజలు తిండిలేక శమనునితో మొఱపెట్టుకొనబోవుచున్నారు. అఱువదికోట్లరూపాయల ధనవాహిని అరికట్టఁబడియెనేని ప్రజ లాకలిచే మడియుటకు నవకాశము లేదు. మన యార్థికదశ బాగుపడెనేని మనమెన్ని ధర్మవైద్యశాలలను నిర్మింపలేము? ఎన్ని పశుచికిత్సాలయములను కట్టలేము? హత్యలు జరుగకుండ నెన్నెని రక్షకభటాలయములను స్థాపింపలేము? ఇదియది యననేల? ఇంక నెన్నెని విధుల మన దేశస్థితిని వృద్ధిచేసికొనగలము. దినమార్తాండునొకపరి ప్రకాశింపజేయ దేశదుస్స్థితి తొలగించుటకు ధనము కావలయును. విదేశముల కేగు ధనప్రవాహము నరికట్టుటవలన ధనము నెంతేని సంపాదింపగలము. కాన స్వదేశవస్త్రధారణ మెంతయు శ్రేయస్కరము.

విదేశవస్త్రములు యంత్రముల సాహాయ్యమున తయారుజేయబడుచుండును. మొదట నూలు యంత్రములవలన తీయబడి కిరసనునూనెలో నాని వసనముల క్రింద యంత్రసాహాయ్యముచే నేయబడును. ఇందుచే, ప్రత్తి తనయందు స్వాభావికముగా నుండు నుష్ణము మొదలగువానిని కోల్పోవుచున్నది. కాని, స్వదేశవస్త్రములు ప్రకృతిచే సాధింపబడుటచే ప్రత్తి తనస్వభావమును కోల్పోవుట లేదు. రాట్నముచే నూలు వడుకబడుటచేతను మగ్గముచేత నేయబడుటచేతను ప్రత్తికి నలుఁగుడు లేక తన స్వాభావికము లగు నుష్ణాదిగుణములను కోల్పోవుట లేదు. కాన, స్వదేశవస్త్రములు ధరించి మనుజుని శరీరమందు గావలసిన నుష్ణాదికముల నుంచుట కీవసనములు సాయపడుచున్నవి. ఏదేని అత్యవసరకారణమున విదేశస్థులు హిందూదేశమునకు తమవస్త్రదిగుమతి నాపితిరని భారతీయులకు వసనము లెందుండివచ్చును? మనమప్పుడు వృక్షములపట్టల నాశ్రయింపవలసివచ్చును. ఐరోపామహాసంగ్రామము జరగుదినములలో విదేశస్థులు వస్త్రముల నధికముగా దిగుమతి చేయలేకపోయిరి. అప్పుడు వస్త్రముల వెల యధికమయ్యెను. 1917-వ సం॥ ఒక యువతీలలామ తనభర్త వస్త్రము తెచ్చునేమో యని ఎనిమిదిదినములు గుడ్డపేలికయైన కట్టుకొనుట లేక తలుపుచాటున గూర్చుండెను. వారముదినము లైనను గూ నతనికి వస్త్రము దొరకినదిగాదట. అప్పు డామె తనకొమరుల నిఱు నూతిలోపడవైచి తానుగూడ పడి చనిపోయెను. ఆహా! మనల నీ తెచ్చినది మన మన్యులపై నాధారపడియుండుటయే గదా. కాన భా తీయులు తమకాళ్లపై నిలువవలయునే గాని యన్యులభుజముపై నాధా రపడియుండరాదు. ఈసందర్భమున "భరతపక్షిపిల్లలు" అను కథ జ్ఞప్తియం దుంచుకొనవలయును.

స్వదేశవస్త్రధారణవలన నచిరకాలములో స్వరాజ్యము తప్ప చేకూరును. స్వరాజ్యము వచ్చినంతటనే మాతృదేశము దాస్యశృంఖ ములనుండి ముక్తిఁ గాంచఁగలదు. ఆంగ్లదేశరాజ్యతంత్రజ్ఞులచే చేయబడి శాసనములవలన గొంపోబడిన భారతజాతియొక్క మానము కాపా బడును. స్వదేశవస్త్ర మను శబ్దమునందలి "స్వ, వస్త్రము" అ నీరెండుమాటలు మాతృదేశము శృంఖలాబద్ధమైనందున కలుగు దుః మును పోగొట్టును. ఆంగ్ల దేశరాజ్యతంత్రజ్ఞులచే చేయబడిన శాసన లెత్తుకొని పోయిన మానము కాపాడును అని తెలియజేయుచున్న ఈరెండుకార్యములు శబ్దార్థములేగాక స్వదేశవస్త్రములను ధరించి మేని స్వరాజ్యము వచ్చి యీరెండుకార్యములు సఫలము లగును.

పొట్టిసుమ్మమునుండి వెడలునపుడు తలవంచినయెడల నది లొం గుబాటునకు సూచకమగునేమో యని తలవెనుకకు విఱుచుకొనునట్లు చేయు మీ పౌరుషము ఓ క్షత్రియసోదరులారా! ఏమైనది? అఱు వదికోట్లరూపాయల ధనవాహిని విదేశములగు నిరాటంకముగ నే చున్నది. లెండు. దాని నరికట్టుడు. లొంగినను పౌరుషహీనమైన కా ములు సేయనేరని మీపూర్వుల బప్పారావుల దలపుడు. దేశముకై ప్రాణములను గోల్పోయిన మీరాజపుత్రవీరులను దలఁచి కార్యరంగమ నకు దిగుడు. కార్యరంగమేది? కత్తిబట్టుట కాదు. రణరంగముగా స్వదేశవస్త్రధారణమే.

దేశమును క్షామదేవత పీకుకొని తినుచున్నది. వైశ్యులారా! మీకర్తవ్య మేది? వర్తకముచేసి దేశముయొక్క ధనమును వృద్ధిచేయు దేశదారిద్ర్యము తొలగించు నీస్వదేశవస్త్రవర్తకమును గావింపుడు ఈవర్తకము మీరు మొదలిడితిరేని మీకు లాభము. మీతోడిదేశీయు లకు లాభము. దేశమును పీడించు క్షామదేవత తత్క్షణమే వదలిపోవును ప్రత్తి నెగుమతి సేయకుడు. ఎగుమతియయిన ప్రత్తి వస్త్రరూపము [illegible] వచ్చి మనధనమును గొంపోవుచున్నది.

కదలీవృక్షముపొంత ప్రొయ్యిలు పెట్టుకొని కాలము గడపునట్లు చేయునోపోడిమీ ! మితవ్యయము చేయుట విదేశవస్త్రములను కొనుట నిన్నతిక్రమించుటయే యని నీశిష్యుల కింకను తెలియలేదా? (కొన్ని జిల్లాలలో కొందఱు పౌరులు తామెంత భూస్వాములైనను తామెంత గృహస్వాములైనను కదలీవృక్షములపొంతనే వంట చేసికొని యెదరు) తనచేనునందు తాను కష్టపడి పండించుకొనిన వంకాయలు కొంచెము చేదుగ నున్నను కృషీవలుడు మిక్కిలి యానందముతో భుజించునుగదా! అంగవైకల్యముగల తనకుమారు నొకమూలకు త్రోచివైచి యంగసౌష్ఠవముగల పెఱవారి కుఱ్ఱని నేకాంతయును తెచ్చుకొనదు గదా! కాన మన స్వదేశవసనము లిప్పట్టున కొద్దిగ మోటుగ నున్నను స్వదేశవస్త్రములు ధరించుటే తగినపని. మనస్వదేశవస్త్రములు కఠినముగ నున్నవని, మృదువుగా నున్న విదేశవస్త్రములను ధనారోగ్యహానులకు నోర్చికొనుట భారతీయులకు తగినపనియా?

ఇప్పుడు మన దురదృష్టముచే మనకళ లన్నియు నాశనమై పోయెనేగాని, మనపూర్వులు నూటయేబదిగజముల తానును కొబ్బరికాయయం దిముడ్చునంతటి నైపుణితో మెలఁగు కళావంతులట. వారి యున్నతదశను మొన్న మొన్నటివఱకును ఢక్కామల్లులు, కాశ్మీర శాలువలు చాటుచునే యున్నవి. ఇప్పట్టున నట్టి కళ నశించిపోయెను. కాన మనవస్త్రము లిప్పుడు కఠినముగా నున్నవి. మన మలవాటుపడిన యెడల మనకుగూడ నట్టికళ పట్టుపడును.

ఎట్టికళయైన ప్రజాప్రోత్సాహముగాని రాజుయొక్క ప్రోత్సాహముగాని లేక వృద్ధిపొందనేరదు. రాజుప్రోత్సాహ ముండెనేని యాకళ యున్నతదశ నలంకరించెనని చెప్పవచ్చును. ప్రజాప్రోత్సాహ ముండి రాజు మాటాడ కూరకుండెనేని యిదియు బాగుగ వర్ధిల్లును. ప్రజాప్రోత్సాహము లేక రాజు నసహనమునకు బాత్రమయ్యెనేని యేకళయును వృద్ధిపొందదు. తప్పక నశించును. ఈగతి పట్టినది మనఢక్కామల్లులకు. ఈమల్లుల నేయు నేతగాండ్ర నావేశించినవి మన తూర్పుహిందూదేశవర్తకపు సంఘమువారి భారతీయోద్యోగపిశాచములు. ఈభారతీయోద్యోగులు నేతవాండ్రవద్దకేగి నూరు, నూటయేబదిగజముల తానును వారముదినములలో తయారుచేయుమని కొంతధనమును పెట్టుబడి పెట్టి వారివద్దనుండి యొప్పుదలపత్రములను వ్రాయించుకొనుచుండెడివారు. సాలీలు సాధారణముగ నంత తానును నేయలేకున్నను నెట్లో కష్టపడి నేసి యిచ్చుచుండెడివారు. అప్పుడు తిరుగ 200 గజములతానును వారముదినములలో నేయవలయునని కొంతధనము పెట్టుబడిపెట్టి యొప్పుదలపత్రము వ్రాయించుకొనుచుండెడివారు. సాలీలట్లు నేయలేక పోవుచుండెడివారు. అప్పుడు పయోముఖవిషకుంభములను బోలు నాయుద్యోగులు సాలీలధనమును మగ్గములను అమ్మి వారిని పలువిధముల బాధించుచుండిరి. మొదట తియ్యనిమాటలు, తరువాత బాధించుట– ఈబాధలు సాలీలు పడలేక బొటనవ్రేళ్లను ఖండించుకొని తమయసమర్థతను ప్రకటించుచు బాధలనుండి విముక్తులగుటకు ప్రయత్నించుచుండిరని కొందఱు చరిత్రకారులు చెప్పుదురు. ప్రభుత్వమువారీపనివాండ్ర నందఱను నిలువబెట్టి బొటనవ్రేళ్ళను ఖండించిరని కొందఱు చెప్పుదురు. ఇందేది నిజమో పాఠకమహాశయులే నిరూపింతురుగాక.

మన భరతఖండమున మనదేశవాసులచేతను ఐరోపాదేశస్థులచేతను స్థాపింపబడిన బట్టలు నేయు యంత్రము లనేకములు గలవు. అవి వర్తకులకు చాలధనమును సేకూర్చుచున్నవి. అయిన నందు నేయబడువస్త్రములు స్వదేశవస్త్రములు కావు. ఆవస్త్రములు భారతీయులకు నార్థికముగను నారోగ్య విషయములందునను లాభకారిగా నుండవు. అవి విదేశవస్త్రములవలె యంత్రముల సాహాయ్యమున నేయబడుచుండుటచే నవి స్వదేశవస్త్రములకు వోలె నారోగ్యకరముగ నుండవు. బట్టలు నేయు నీయంత్రముల యజమానులు ప్రతివత్సరము దొరతనమువారికి గప్పము కట్టవలయును. అందుచే ధనము విస్తారముగా విదేశముల కేగుచున్నది. ఇంకొకవిశేషము. ఒకయంత్రము వేయిమంది ప్రజలు చేయుపనిని నూరుమందితో చేయుచున్నది. కాన మిగిలిన తొమ్మిదివందల ప్రజలును పనిలేక నుండవలయును. కనుకనే ఆంగ్లదేశమునందు నిట్లు మిగిలిన తొమ్మిదివందల ప్రజలకును ఇండియా, ఆస్ట్రేలియా, కెనడా మొదలగు దేశము లాశ్రయ మొసగుచున్నవి. మనము యంత్రముమీదనే యాధారపడియుంటిమేని మనదేశవాసులగు నా తొమ్మిదివందల ప్రజలును వారిదేశమునకు పోవలసివచ్చును. ఆంగ్లేయులకు వలసరాజ్యములున్నవిగాన వారక్కడ సుఖజీవనము చేయుచున్నారు. మనకు వలసదేశములు లేవు. మన మాదేశములకుబోతిమేని మన మనేక కష్టములకు లోనుగావలసియుండును. మనము మనదేశముననే యుంటిమేని పనిలేక తిండిలేక మలమల మాడవలసివచ్చును. రాట్టములచేతను, మగ్గములచేతను యంత్రసాహాయ్యము లేకుండ తయారుగాబడిన వసనములను మనదేశస్థు లుపయోగింతురేని మనదేశమందు క్షామదేవతయొక్క నీడయైన కన్పట్టజాలదు. కనుక భారతీయసోదరసోదరీమణులారా! విదేశవస్త్రములందుగల నష్టములను యోజింపుడు. దేశద్రోహమును దలపుడు. వానిని విడనాడుడు.

స్వదేశవస్త్రములందు గల లాభములను యోజింపుడు. అందుండిన నీతిని తలపుడు. మీ రన్యులపై నాధారపడితి రేని మిమ్ముల నందఱును చులకనగ జూతురని జ్ఞప్తియం దుంచుకొనుడు. మీ పూర్వుల దేశభక్తి శౌర్యధైర్యస్థైర్యములను దలపుడు. దేశభక్తులు మీకొఱకు కారాగారముల కేగుచున్నా రనుమాట మఱువకుడు. దుందుభులు మ్రోసినవి. గాంధిమహాత్ము డెరవాడచెఱసాలనుండి స్వదేశవస్త్రములను గట్టి స్వరాజ్యము దెచ్చి నిలుపుకొను డనుచున్నాడు. భరతమాత తన తేజోమయంబులగు హస్తము లెత్తి మిమ్ము దీవించుచున్నది. స్వదేశవస్త్రములను ధరింపుడు.

ఈశ్వరోపాసనము

దాసరి లక్ష్మణస్వామి గారు

(తిగలోచర్ మధుమాపియారే అనుమట్టు)

పరమేశా - దురితవినాశా
వరభువనేశా మము - పాలింపు మీశా. పర.

విశ్వరూపా - విశ్వజనరక్షణా
విశ్వాభిరంజనా - విశ్వావనా. పర.

ఉరుతాపా - హర శుభకలాపా
పరమ తేజః ప్రదీప - బ్రహ్మస్వరూపా. పర.

సర్వసాక్షి - సర్వలోకసంస్తుతా
సర్వసద్గుణోపేత - శరణిదె పరమపిత. పర.

(జప్తకులందఱు అనుమట్టు)

కనుఁగొన లోకే-శ్వరుఁ డొక్క-డె యని
ఘనముగ నెంచవె - యోమనసా,
జనకుని గతి యా - తనినె సతము పూ
జన మొనరింపవె - యోమనసా. క.

మానము సిగ్గుఁ బ-రిత్యజించి కొఱ
గాని పనులు సే-యకె మనసా,
ఆ నిరామయుని - చరితలనే విన
వీనుల నియ్యవె - యోమనసా. క.

నోరెఱుఁగని జీ-వావళి నీ విల
మారణ సేయకె - యోమనసా,
సారెసారెకు - సమస్త ప్రాణులను
గూరిమిఁ బ్రోవవె - యోమనసా. క.

హేయమైన శు-ష్క-వ్రతంబు లిలఁ
జేయఁగ నెంచకె - యోమనసా,
మాయ మాయ స-త్యవ్రతంబె మదిఁ
బాయక సల్పవె - యోమనసా. క.

గరువమునను స్వ-ప్నముననైన మఱి
పరదూషణ సే-యకె మనసా,
ధరణి సమస్త జ-నంబులను సమా
దరమునఁ జూడవె - యోమనసా. క.

వెరవరు లగుచును - ధరఁ జరియించెడు
నరులను గూడకె - యోమనసా,
వరసుఖదం బగు - సజ్జనగోష్ఠియె
నిరతము సల్పవె - యోమనసా. క.

పారమార్థచిం-తన మెద సదా నిను
జేరఁగ నియ్యవె - యోమనసా,
ఓరిమితో సం-సారములోఁ గల
సార మెఱుంగవె - యోమనసా. కను.

(గిరిజామనోవిహార్ అనుమట్టు)

పరమపితావన - వరచరితా యని
నిరతముఁ గొల్వుఁడి - నరులార,
పరమేశ్వరుఁ డురు-తరకృపఁ గని మిము
దరి జేర్చును స-జ్జనులార. పర.

పాపకార్యముల - దాపున కేగక
చూపుఁడు భక్తిని - నరులార,
ప్రాపుఁ జేర్చి మి - మ్మా పరాత్పరుఁడు
కాపాడును స-జ్జనులార. పర.

ఒద్దిక మీఱఁగఁ - బెద్దల నిలనే
ప్రొద్దు గొల్వుఁడీ - నరులార,
హద్దు మీఱ కిఁక - బుద్ధి గలిగి యీ
సుద్ది వినుఁడి స-జ్జనులార. పర.

President Proposing Resolutions



సభాధ్యక్షుడు తీర్మానముల నుపపాదించుట

Babu Rajendra Prasad's Lecture



రాజేంద్రప్రసాదు సంభాషణము

The Indian National Congress at Gaya



జాతీయమహాసభ

Subjects Committee Meeting at Gaya



జాతీయసభోపసంఘము

The Indian National Congress



జా తీ య మ హా స భ

Opening Speech of Desabandu Das



దేశబంధుదాసు ప్రారంభోపన్యాసము

Entrance to the Congress Pendal



జాతీయసభా ప్రవేశద్వారము

Prayers and Bhajanas near the River Phalguni

ఫల్గునీతీరము - ప్రాతఃకాల భజనలు

కృష్ణరాయఁడు - కృష్ణాపత్రిక

పురాణం సూరిశాస్త్రి గారు, బి. ఏ.

(P. S ఈ వ్యాసములో పెద్దలపట్ల నుపయోగింపబడిన యేకవచనములు, వాక్యసారళ్యముకొఱకు, ప్రసిద్ధార్థతకు,
భక్తిప్రీతివాహకంబుగ బ్రయోగింపబడినవి.—పు. సూ. శా.)

కృష్ణాపత్రిక 1902 ఫిబ్రేవరిలో కృష్ణాజిల్లా సంఘమువారి యాందోళనసాధనముగ నెలకొలుపఁబడెను. 1905-6లో గుంటూరుతాలూకాలు వేఱొక చిల్లగ గూర్పబడినందున నీపత్రిక కృష్ణా గోదావరీమధ్యదేశనివాసుల ప్రచురణసాధన మాయెను. 1909 ప్రాంతముల నీపత్రిక జిల్లాసంఘపు స్వాధీనమునుండి తొలగి బందరులోని కొందఱ స్వకీయపత్రికయై వారిమతానుసారముగ నేటివఱ కవిచ్ఛిన్నముగ నడుపబడుచున్నది. దాసు నారాయణరావు గారు కొండా వెంకటప్పయ్య గారు ఆవటపల్లి నారాయణారావుగారు గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు గారు భోగరాజు పట్టాభిసీతారామయ్య గారు మున్నగు నాంధ్రావనీధీరు లీపత్రికలోని ప్రధానవ్యాసముల రచించుచుండిరి. వల్లూరి సూర్య నారాయణ రావుగారు కూడ నిరంతరము వ్యాసముల వ్రాయుచుందురు. 1906 మొదలు నేటివఱకు, పత్రికానిర్వహణ ధూర్వహుఁడై- నవీనాంధ్రభావోద్వేగనిర్మాత యై- గద్యరచనపరిపోషకుడై- యాంధ్రుల భక్తివిశ్వాసముల కాశయమై వెలుఁగొందియున్న ముట్నూరి కృష్ణరాయఁడీ కృష్ణాపత్రికను గైకొని, సకలకళాశోభితంబుగ- నవీనభావోద్దీపితంబుగ- నిజచారిత్రగౌరవపటిష్ఠంబుగ- నిర్వహించి యాంధ్రపత్రికలకు శిరోభూషణంబుగ చిత్రించినాడు.

వార్తాపత్రికల కేహేతుసముదాయమున నుత్తమగుణము లేర్పడుచున్నవో అవి యన్నియును కృష్ణాపత్రికయందు రూఢములు. సుప్రసిద్ధములై - సుస్థిరములై - యమాత్యనేతలై - సంఘాభ్యుదయాకాంక్షులై రాజిల్లు పత్రికారాజము లన్నియు సద్గుణచతుష్టయముచే నొప్పారుచుండును. ఎట్టి యాటంకములనైన - లాభనష్టములనైన - ప్రభుసంఘవిద్వేషములనైనను- ధీరతతో నోర్చి- యవిచ్ఛిన్నముగ నియతకాలాగమనముగలవై కాలప్రవాహ మనువర్తించియు, నిజసాంప్రదాయపరత్వమును విడువకయు, ప్రభువుల అనూయాదరణములను ప్రజల తారుణికావేశములను పాటింపకయు-శీలప్రధానములై నిజసత్త్వప్రభావమును నిలిపికొను సద్గుణమే వార్తాపత్రికల మొదటిగుణము. పత్రికలో ప్రచురింపబడు విషయములు యథార్థముగ నుంటయు నాయా విషయములం దారితేరిన యధికారులే వానింగూర్చి వ్రాయుటయు, జాతియొక్క వృత్తవర్తిష్యమాణవర్తమాన సంచారమును లెస్సగ గుర్తించు గాఢాస్థైర్యమున విశ్వాసపాత్రములై యొప్పిదమగుటయు వార్తాపత్రికల రెండవ యుదారగుణము. సహేతుకమైన యభినవభావో[illegible] ప్రకటించుచు, దేశములోని ధీయుతుల కవకాశ మొసంగుచు, జాతిస్వతంత్రపరిణామసౌభాగ్య మందు క్షేత్రమై యుంటయే వార్తాపత్రికల తృతీయసద్భావము. భావిభాగ్యసూచకములగు దారులను- సాంఘికరాజకీయకళాసారస్వతప్రయత్నములను ఊహించి- భావావేశసంచలితములుగ నొనర్చి-సంఘమును ముందునకు త్రోయుచు-త్రుళ్లిపడని జాగరూకతతో నడిపించు కార్యకౌశల్యము - వీనియందు గల నాల్గవ మహాగుణము. ఇట్టి సద్గుణముల నొప్పు- కృష్ణుని కృష్ణ- వనసుమంబులవలె గిరిశిరంబుల గాయు శరచ్చంద్రికల బోలి- యాంధ్రనైజవినయభూషితమై మై - వంగమహారాష్ట్రపత్రికలవలె నిజప్రభావార్భాటముఖరిత దిఙ్ముఖంబుల జాడ నరయక దాగియున్నది.

కృష్ణాపత్రిక గుణకీర్తనము గావించుచో పత్రికావిక్రయపు బాహుళ్యమునుబట్టి చేయరాదు. కొందఱాంధ్రులు విద్యావిభూషితులయ్యును కార్యకారణసాంప్రదాయముల గుర్తెఱుఁగరు. వ్యక్తిపరిస్థితుల యన్యోన్యసంబంధ మఱయకుందురు. వీరు నిరంతర మాంధ్రసత్త్వమును దూషించుచు - తిలకు మోతీలాలో గోషు మున్నగు పత్రికాధిపతుల చారిత్రసంపత్తిచే వారిపత్రికలు వన్నె కెక్కినవని యుప్పొంగుచుందురు. కలకత్తా నూఱుసంవత్సరములు హిందూదేశరాజ్యస్థాన మనియు, మహారాష్ట్రులు భాగ్యవంత మయిన బొంబాయిరాష్ట్రమున సర్వప్రచారకులై మొన్న మొన్నటివఱకు యావద్భారతరాజ్యనిర్వాహణ మొనర్చినవారనియు స్థానబలముచే కాలబలముచే నచ్చటి ప్రతిభాశాలు రత్యున్నతిని జెందిరనియు మనవారు గుర్తింపరు. బందరులోని న్యాయవిద్యావైదుష్యము రావుబహద్దరయినది. మద్రాసులో అదియే సర్వాభవ్య మయినది. కలకత్తాలో లార్డుసింహారూపమున భారతవిఖ్యాత మొందినది. సీమలో నదియే యాంగ్లసామ్రాజ్యప్రధానప్రాముఖ్యమును వహించి జగద్వ్యవసాయ మొనరించుచున్నది. కాని వైదుష్యము - ప్రతిభాసంపత్తి- సత్స్వభావము- మున్నగు వ్యక్తిసత్వముల దిలకించినచో మన పత్రికాధిపులందు మనవిమర్శకులందు - మన కవులందు - మన ధీవరులందు - అమేయగుణవిభూతి గోచరింపక మానదు. మనకర్మ మేమో కాని యాంధ్రులు నిజసత్త్వ మారయ కున్నారు. "నమ్రత్వేనోన్నమంతః పరగుణకథనైః స్వాన్ గుణాన్ ఖ్యాపయంతః" అను న్యాయానువర్తనము వ్యక్తులయం దుచితమే. కాని జాతీయాభివృద్ధికి విరోధసాధనమై యుండును. ఆత్మవిషయమున నతివినయ ముండవలయును. జాతీయసందర్భములలో వెల్లు[illegible]వలె వెలుగవలయును. సత్త్వబలమున కృష్ణాపత్రిక

భారతపత్రికారాజముల మొదటి తరగతిలో చేరియున్నది. కాని యాంధ్రుల పౌరుషగౌరవప్రాచుర్యపరత్వము లేమిచే దీని కా కళంక మేర్పడుచున్నది. వంగదేశీయులు ఆంగ్లజర్మను వాణిజ్యప్రాముఖ్యప్రాగల్భ్యరీతుల ననుకరించి - తమ మిట్టవేదాంతములను - తమ యసంపూర్ణచిత్రకళలను-విక్రయింపసాగిరి. మన తెలుఁగువారీ వంగదుండగ మెఱుంగక - వారి ప్రాచుర్యము నుదారభావపూర్ణ- మని భ్రమపడిరి. కృష్ణాపత్రిక నిజముగా తెలుగుబాసలో వ్రాయబడిన వంగసంస్కారసాంప్రదాయముల ప్రాముఖ్యసాధనముగ బరిణమించినది. ఆంధ్రపత్రిక జాతీయతత్త్వమున కెక్కువయవకాశ మేర్పఱచి యాంధ్రత్వ మను శుభావేశమును గల్గించి యున్నది. కృష్ణాపత్రికలోని రెండవలోపము ఆపత్రిక ఆంధ్రజాతి కాదు. ఆంధ్రపత్రిక ఆంధ్రజాతియొక్క దీనాలాపనినాదములతో నోంకారముఖరితమై యుండును. సామాన్యముగా వ్యక్తులకుగాని- సంస్థలకుగాని - ఏ సద్గుణము- బలహేతు వగునో- ఆ సద్గుణమే దౌర్బల్యబీజ మగును. భావావేశతన్మయత్వమున మానవు లాభావములకు బానిస లగుచ౦దురు. ఆటులే పత్రికలుకూడను. ఆంధ్రత్వ ముద్ఘోషించు ఆంధ్రపత్రిక బహుజనానీతమై మెత్తందనము (Elastic) సూచించుచుండును. కృష్ణరాయని గుణరూపచారిత్రభావసాదృశ్య మొందిన కృష్ణాపత్రిక వారియొక్కయు. వారిమిత్రమండలియొక్కయు నిర్భయదీక్షాపరత్వమున(Policy) ఘనతమమై యున్నది. పట్టాభిగడుసుతనము-స్థైర్యాహంకారములు- హనుమంతరా యని భావలతికావిర్భావసంస్ఫురణము-కోమలాంతఃకరుణయు-కృష్ణరాయని సత్యన్యాయైకదీక్షయు- వీరి సామాన్యవంగోద్భూత బ్రహ్మసంస్కారములో మిళితములై కృష్ణాసంపుటంబుల శోభిల్లుచుండును. పట్టాభి వర్తమానరాజ్యతంత్రజ్ఞుడు. జాతీయవిద్యాప్రతిష్ఠాత. భూతజీవి - పత్రికానిర్వాహకుడు. భవిష్యద్భావస్వప్నానందపిపాసి- కృష్ణాపత్రిక ఈ ముగ్గురితత్వసమ్మేళనము. 1909 మొదలు నేటివఱకు కృష్ణరాయలే కృష్ణాపత్రిక. కాళీఘట్టభక్తిఘోషారవములు- రామమార్గణటంకార నినాదములు- బృందావనవైదుష్యశీతలము:- నీతిలాలిత్య మొంది- కృష్ణుని గద్యగీతములై- పత్రికాముఖంబున వెల్లివారినవి నాంధ్రభావశిల్పకకీర్తి నొందియున్నవి.

కృష్ణరాయలే కృష్ణాపత్రిక. ముట్నూరికృష్ణారావు గారు బందరు గొడుగుపేటలోని యొక సత్సాంప్రదాయవైదిక కుటుంబమున జన్మించిరి. వీరితండ్రి నాగభూషణం గారు లౌకికులై గొప్పయుద్యోగమును బడసియుండిరి. అన్నగారైన వేంకటరత్నముగారు న్యాయపట్టభద్రులై పౌశీల్యమునకును సౌందర్యమునకును అమాయికమైన తెలివికిని స్నేహవాత్సల్యమునకును పేరొందిన న్యాయాధికారపదవిలో నస్తమించిరి. కృష్ణారావుగారు వీరి నేతృత్వమున చిన్ననాటినుండియు విద్యాభ్యాసనిరతులై- సంఘసంస్కరణాభిలాషులై - భావోద్రేకపూరితులై- యొజ్జల ననురక్తి గొలుచుచు - శీలవంతులై - దేహమనస్సంస్కారములతో కుంభకోణంకృష్ణమాచార్యులవారి యుపన్యాస పూత్కారముల వల్లనమించి, నోబుల్ కళాశాలలో రఘుపతి వేంకటరత్నం నాయుడుగారి ప్రాచీనాచార నిర్మూలక వాక్ప్రవాహప్రాబల్యతరంగములఁ జిక్కిని, భక్తిపూరితులై- బ్రహ్మమతావలంబనము గావించియుండిరి. కృష్ణారా గారితో సహాధ్యాయులుగ నాయుడుగారిపంచ జేరిన దేశరాజు బాపయ్య పట్టాభిసీతారామయ్య కోపల్లె కళారాసి మొక్కపాటి సుబ్బారాయుడు, మున్నగు ధీవరు లాంధ్రసాంఘిక రాజకీయరంగములలో వన్నెకెక్కిన సుధీమణులై- ధీరోదారనాయకులై యాంధ్రోద్యమ సూత్రధారులై బరగుచుండిరి. వీరికాలమున నాయుడుగారి యుద్బోధ లాలించుటయేగాక బందరు రామన్నపేటలోని సోషల్ క్లబ్బునందు నాయుడుసాంగత్య మధికముగ సేయుచు, వైదికాచారములందును హిందూ సాంప్రదాయములందును, భారతభాగవతాది పురాణములందును అసూయాపరులై, పాశ్చాత్యవిజ్ఞాన వైదుష్యసామ్రాజ్యము నుప్పొంగుచునుండిరి. యఫ్. ఏ. చదువు- పిన్నతనమున బ్రహ్మమతావలంబనము- నగుటజేసి వీరివిజ్ఞానాదర్శములు వంగసంస్కర్తలచెంత జేనవి. కృష్ణారావుగారు బ్రహ్మసమాజపు ఋషిపారంపర్యమును జక్కగ గుర్తించి యుపాసించి యావల చెన్నపురి కేగుతఱి, యచ్చట వీరేలింగం పంతులుగారి సంస్కరణాభిలాష సంక్రమింప, దేశహితకార్యోత్సాహులై యుండిరి. ఆకాలములో వీరనేకసుప్రసిద్ధనటుల నాటకములఁ జూచుటయు నేర్పడెను.

కృష్ణాగావుగారు చెన్నపురి జేరకముందు వివేకానందస్వామి యచ్చటి కరుదెంచి హిందూమతప్రాశస్త్య ముద్బోధించెను. బీసెంటమ్మ కాశినుండి యరుదెంచి యప్పుడప్పుడు హిందూమతౌత్కృష్ట్యము సూచించు దివ్యజ్ఞాన ప్రబోధములను గావించుచుండెను. కలకత్తాలో బుద్ధిమంతులు లౌకికకారణములచే నాంగ్లప్రభుత్వవిధానములయం దసూయగలిగి పాశ్చాత్యహైందవ విమర్శకుల గ్రంథముల నవలోకించి, హిందూసాంప్రదాయములను తృణీకరించుట మాని- వాని యాథార్థ్య మరయ జూచుచుండిరి. కృష్ణారావుగారు చెన్నపురి వదలుతరుణమున నాపత్తనములో. హేతువాదమా? జాతీయవాదమా? అనుచర్చ సాంఘిక సమస్యలపట్ల జరుగుచుండెను.

బాపయ్య సుబ్బారాయడుగార్ల తక్క, తక్కినస్నేహబృందముతో కృష్ణారావుగారు 1906 కు బందరులో నివిష్టులయిరి. అప్పటికే తిలక్, గోఖ్లేలయాదర్శమున బహిరంగజీవనము స్వార్థదూర మను తలంపు లాడముచుండెను. ఆంగ్లప్రభుత్వమును నిర్భయముగఁ దర్కించు తెలివు లమరుచుండెను. బంగాళావిభాగరోషావిష్టులైన దేశనాయకులు (వాగుడుగాండ్రు) ఆంగ్లరాజనీతియందు విక్టోరియా కాలమున నేర్పడి విశ్వాస మెల్లద్రుంచి "ఉద్ధరే దాత్మనాత్మానం" అను సూత్రము గ్రహించి, యొకచెంప నాంగ్లద్వేషమును, మఱియొకచెంప హైందవసాంప్రదాయాభిమానమును ఉద్దీపింపజేయ దొడగిరి. ఆంగ్లప్రభుత్వప్రతి నూడగొట్టుటకు ప్రభుత్వవిధానములను ఖండించుటయే గాక, నా నాగరకసాంప్రదాయములం దసూయఁ బురికొల్ప నగత్య మాయెను. అసూయాజనితమైన ఈవిద్వేషకప్రచారములో భారతీయులకు స్వ విజ్ఞానమం దంతర[illegible]యు నాదరణము నేర్పడి 1907 లగాయతు ప్ర లెల్ల రెఱింగిన జాతీయభావ మేర్పడినది. ఇది 1912 వఱకు వంగప్రేరితమై

యుండెను. ఆవల తిలకు బీసెంటమ్మల యాదర్శముల నంటి నడచెను. 1918 లగాయతు మహాత్మనితపఃప్రభావపు లేనీడల నాశ్రయించి చరించుచున్నది. కృష్ణారావుగారును వారిమిత్రులును తొల్లి వంగభావోద్దీపనంబున వంగాదర్శరాజితులై బాహ్యజీవనము సలుపుచు 1907 లో జాతీయవిద్యాలయప్రతిష్ఠాపన మాలోచించి క్రమముగ నద్దాని సిద్ధింపఁజేసిరి. ఆవల 1911 నుండి యాంధ్రోద్యమ మంగీకరించి పనిజేసిరి. 1917 ఆప్రాంతములలో కృష్ణారావుగారు బ్రహ్మసిద్ధాంతములను నాపనిషదర్థముల జాడను - సంస్కృతసాంప్రదాయానుసరణమునను - బరీక్షించి 1918-19 లో విపులమగు ఖండన మొకదానిని రచించిరి. 19 నుండి గాంధీమతావలంబకులై కాంగ్రెసుతీర్మానముల ననుసరించి యుద్బోధించుచున్నను తొల్లింటి భావసంపూర్ణత గాని, యుదార వాగ్జాలోజ్జ్వలనము గాని ఇప్పుడు కృష్ణాపత్రికయందు గానరాదు. కృష్ణారావుగారు 1910 మొదలు నేటివరకు కృష్ణాపత్రికను స్వతంత్రముగ నిర్వహించుచున్నారు. వీ రాంధ్రు లయ్యును వీరిభావనిలయము మెత్తని పిన్నతనములో వంగరాజ్యమున నేర్పడి యచ్చటి లక్ష్యములతో నిండియుండెను. వంగదేశీయుల యుద్బోధనల నందికాని, కృష్ణుని రాసక్రీడల నాదరింపసాగిరి. మాడర్న్ రివ్యూ ఆర్య మున్నగు వంగీయపత్రికా నేతృత్వమున కళలు కావ్యములు శిల్పములు మొదలగు వాని నే గాక సర్వవిషయములఁ దిలకింపుచుండిరి. వంగ పట్టుల వైష్ణవసాంప్రదాయములం దిటీకల గురి కుదిరినట్లగపడును. ఇందుకు రవీంద్రుని కవితావిర్భావ మొక కారణమై యుండనోపును. కృష్ణాపత్రికలో నాంధ్ర రచకుల కెడమిచ్చిరి గాని, యాంధ్రుల నెల్లైన నభివృద్ధికి దేవలెనను దీక్షతో పనిసేయలేదు.

కృష్ణాపత్రిక వంగసాంప్రదాయముల తెలుగు పత్రిక. పత్రికయే గాక ప్రతిభాప్రాచుర్యసాధనము కూడ. రవీంద్రు డేభావములతో జగముల వెలుగొందెనో ఆభావములు తెలుఁగుదేశమునఁ బూర్వమునుండియు ననేకదేశీయతత్త్వములలో నిమిడియున్న సంగతి కృష్ణుఁడెఱుఁగును. కావ్యఘణతులందు మనపోతనాదుల మించలేదని గూడ వీరి యనుభవమే. కాని కృష్ణాపత్రికలో వందలకొలది వ్యాసములు వంగచాతుర్యప్రవచనమున కుపయోగింపబడినను, ఆంధ్రు లీ రీతులం దెంతవఱకు సిద్ధినొందిరో, ఎందునఁ దెలుఁగు వెనుకపడినదో యెందున ముందున్నదో ఒకనాడైన కృష్ణరాయఁడు నుడువలేదు. దివాకరాస్తమయసంజనిత సంధ్యారాగచిత్రదీప్తులలోఁగల కళాలేశమయినను కృష్ణుని భావప్రపంచమున జేరలేదు. కృష్ణారావుగా రాంగ్లపండితులు. వంగభక్తులు. పిన్నతనమున నాటి భావస్థిరములై యున్న తత్త్వములు అర్ధక్రైస్తవము లగు బ్రహ్మసామాజపువి. ఆంగ్లనాగరకసంపర్కోపాసనమువలన జాతిభ్రష్టులై నల్లదొరలై, యుభయసాంప్రదాయదూరులై క్రమ్మఱ నైజజాతీయత నొంద యత్నించు వంగదేశీయులు వీరి యాదర్శపురుషులు. కృష్ణారావుగారికేగాక వీరి మిత్రమండలియంతయు నిట్టి మనస్స్థితి గలవారే. కుమారస్వామిసిఫార్సుచే హైందవకళల నామోదించిరి. వంగవిమర్శకుల నేత్రములతో శాకుంతలలోని రసప్రపంచమును వీక్షింపదొడగిరి. ఇందుచేతనే వీరు జాతీయకళాశాలను స్థాపించినను జాతీయవిద్యాస్వభావస్వరూపముల నిర్ణయింపజాలకున్నారు.

కృష్ణాపత్రిక పట్టాభి సీతారామతత్త్వపూరితమై నిర్భయమగు ఖండనము స్థైర్యాహంకారములు గల్గియుండును. వారిభావముల బ్రకటించి వారిస్వరూపముల కనఁబఱచుటయే గాని దేశములోని ధీయుతులందఱఁ జేరదీసి సాంఘిక రాజకీయపద్ధతులలో నొక ఆంధ్రసాంప్రదాయమును (School of thought) సృష్టింపరైరి. కృష్ణారావుగారు శోధకుఁడు. సాధకుఁడు. ఉపాసకుఁ డనియుఁ జెప్పదగును. కాని తన తొల్లిటితోడు లైన సమానుల నేదక్క, శీలవిజ్ఞానభావవిభేదముల నానారూపులై తోఁచు చిన్న పెద్దల నొకచోఁగూర్చి - యాదరించి- పెద్దఁజేసి తమసాంప్రదాయానుక్రమ మేర్పరచుకొనలేదు. కృష్ణారావుగారు పట్టాభిసీతారామయ్యగారు ఆంధ్రుల భక్తివిశ్వాసములకుఁ బాత్రులైన తెలుఁగునాయకు లయ్యును భక్తకోటిని శిష్యగణమును సంపాదించు "అభిగమ్యత" నొప్పకున్నారు. నాగేశ్వరరావుగారి యాంధ్రపత్రిక కొంతకాలము బొంబాయిలోను, ప్రస్తుతము చెన్నపురమునను ఉండి ఆంధ్రజాతీయవిజ్ఞానకూటమునకు దూరముగ నుండి కృష్ణాగోదావరీసలిలపోషితమేధావిభూతుల సహాయ్యసంపదల నొందకుండినను; దయోదారగుణములచే నభిగమ్యమై యాంధ్రత్వమున కాలవాలమై యొప్పుచున్నది. తెలుఁగుపత్రికలకు మకుటమువలె నలంకారమైన కృష్ణ యీపుణ్యమును నిజప్రతిభానుగుణముగ సంపాదించుకొనలేదు.

కృష్ణారావుగారు సత్యాన్వేషి. సహనము దయ సమత్వము సౌశీల్యము వ్రతదీక్ష అనుష్ఠాననిరతి గల మంచిబ్రాహ్మణుఁడు. వ్యక్తుల గాని సంస్థలగాని ఖండించుచో దయార్ద్రులై పురోభివృద్ధి గోరుదు యమలోకవార్తలలో సాత్త్వికమగు హాస్యవిమర్శనమును జేయునే కాని భావభేదమున నాజన్మవైరుద్ధ్య మవలంబించు నిర్దయత వీరియం దగపడదు. పరగుణామోదము పరాభిప్రాయసహిష్ణుత పెదబాపయ్యగారి తరువాత వీరిసమకాలకులలో వీరియందే గోచరించును. ఈమంచికలన కృష్ణాపత్రికలో పెక్కు తెలుగు పిన్నలు తమభావములను గీతఘణతులను వెలిపుచ్చ గలిగిరి. అవకాశమిచ్చి తెలుగుతెలువుల మచ్చుదెలిపెనే గాని యభిమానించి తనప్రతిభచే వారిని అభివృద్ధికి దేలేదని మా విషాదము.

కృష్ణుని ప్రేమరంగమున విశ్వవ్యాప్తమయిన భౌతికప్రణయ మగ్రస్థాన మాక్రమించి - ప్రాచ్యావని - భారతభూమి - వంగదేశము ఆంధ్రజాతి-పట్టాభి-బందరు-తనసంసారము-తాను-క్రమతుతి ప్రేమాస్పదములై యమరియుండును. ఇట్టి యాంతరంగ మలౌకికమై గౌరవాస్పదమనుటకు సందియములేదు. కాని యీమనస్స్థితివల్ల పత్రిక స్థానికాంధ్రీయవ్యవహారములపట్ల కన్న భావప్రపంచమున నెక్కు డుపయుక్తమగుచున్నది. ఈలోపమే ఈపత్రికసుగుణ మని కూడఁ జెప్పవచ్చును.

కృష్ణునిదృష్టి భవిష్యత్కాలమును వీక్షించుచుండును. వీరి మానసము భవిష్యద్భావసౌధనిర్మాణానంద వీచికావిహారములం దూగుచుండును. భూతవర్తమానముల పరిజ్ఞానము జక్కగ గలదు. వర్తమానపరిస్థితులలోని [illegible] సమానప్రజ్ఞావిశేషముల వ్యక్తపఱచును. కాని

వానిలో జీవించి యనుభవించు సాధన మలవడలేదు. ఇందుచే వర్తమానస్వరూపములగు పట్టాభిగోపాలకృష్ణులవలె కృష్ణరాయఁడు మంత్రిపదవులకు కార్యదర్శిత్వమునకును తగుదారుల ద్రొక్కఁజాలఁడు. దేశాదర్శములు కాలగర్భితమగు భావనాప్రపంచము నెంతకాల మాశ్రయించెనో అంతకాలము కృష్ణరాయని కృష్ణాపత్రిక అసమానలేఖినీప్రభావము గల్గియుండెను. తిలకు నిర్యాణముతో వీరివ్యాసరత్నములు మెఱపుచెడ నారంభించినవి. గాంధి వర్తమాన మడుగడుగునఁ బరీక్షించి నడచు రాచతండేలు. కృష్ణరాయ లీయుద్యమము నంగీకరించినను పట్టాభి లౌకిక మెలుకువల నాశ్రయించి నడచుటచే తనభావసంపూర్ణతకును నిరాఘాటలేఖినీప్రచారమునకును ఉచితమయిన సహజావకాశములఁ గలిగింపఁజాలకున్నారు.

సంఘసంస్కరణముపట్ల వీరియభిప్రాయములు కేల్కారు సిద్ధాంతముల ననుసరించి - కొంత సౌమ్యతను హైందవ ధర్మశాస్త్రానురూపమును బొందియున్నను, ఆచరణలోమాత్రము వీరొకరే నిశ్చలమైన - సంఘసంస్కరణసిద్ధాంతానుష్ఠాత లని చెప్పవచ్చును. జాతీయోద్యమ మల్లికొనినకొలది నాంగ్లసాంప్రదాయానురూపమున వంగసంస్కర్తలచే నెలకొల్పబడిన సంస్కరణప్రణాలిక చాలవఱకు రూపుమాసినది. మఱియుఁ గాలప్రభావమున విద్యాధికులే ప్రబోధముల తక్కుడుకులంబుల కొసంగదలచిరో ఆప్రబోధములు విపరీతాహంకారవిషగర్భితములై యుదయించి తొల్లింటిసంస్కర్తల నాయకత్వమును త్రుంచివైచినవి. ఇందుననో ఎందుననో సంఘసంస్కరణము కృష్ణాపత్రిక పురిటిగుణమైయుండ నీనాఁ డంతప్రాముఖ్యము వహింపకున్నది. సంస్కరణానుష్ఠానము సంస్కర్తలయం దాదరణమును కృష్ణయం దగపడును.

వేంకటరత్నంనాయుడుగారి విశ్వాంతఃకరణయు నిర్గుణోపాసనయు కాలావకాశము కుదురని బ్రాహ్మణేతరాభిమానమని తేలినది. వీరేశలింగముగారి గద్యవిధాన మాంధ్రుల కుపకరించినను, వీరి సాంఘికవిమర్శనము లోతులేక సంప్రదాయాభిజ్ఞత లేక వంగాంగ్లవిదేశాదర్శపూరితమై - వైదికద్వేషకలుషితమై - రాగాహంకార మాలిన్యదూషితమై జాతీయోద్బోధవీధులఁ జూడజాలక తెరగమ్మిపోయినది. బ్రహ్మసమాజములోనే హైందవసాంప్రదాయముల ప్రభావము హెచ్చెను. రామకృష్ణపరమహంస, అశ్వనీకుమారదత్తు, మున్నగు· భక్తులయు రవీంద్రాదుల వైష్ణవసాంప్రదాయులయు ఆదర్శములు సాధనలు వంగరాజ్యము నాకర్షించుచున్నవి. స్వతంత్రముగనో, అనుకరణముననో మన కృష్ణాపత్రికకూడ హైందవమతసాంప్రదాయములందు గౌరవ మగపఱచుచున్నది. బాల్యమున బ్రహ్మద్వేషములో - పండితదూషణలో - పురాణేతిహాసతిరస్కారములో - మతసాంఘికాభిప్రాయ నిర్మూలనములో - నిరవధిగ - శూరత మించి చెండాడిన కృష్ణాపత్రిక - కాలమహిమచే వీనిఁ గౌరవించుటయే గాక వీనికన్నిటికి వైష్ణవసాంప్రదాయార్థములను భావవ్యంగ్యసంపత్తిని సంపాదించుచున్నది. భావ మెట్లున్నను చిరాభ్యస్తవిశ్వాసములు సంపూర్ణముగ రూపుమాయవు. కృష్ణారావుగారి పవిత్రసాధక సాధుజీవనము మాత్ర మీపత్రికలో ప్రతిబింబించియుండును.

ఇంతవరకు కృష్ణాపత్రికచరిత్ర - దానిగుణవిశేషములు - ద్రా సత్వము - యందలి వ్యాసరీతులు - పత్రికాధిపతిజీవితము - వారి యను చరులు - దేశములోని భావప్రవాహములు - వానిని చలిపజేసిన మార్గములు - ఆంధ్రవిజ్ఞానమున కీపత్రిక యొనర్చిన యుపకారములు - పత్రికయందలి గుణదోషములు - వానికారణములు - విమర్శకబుద్ధితో వీలయినంత వినయముతో చిత్రించియున్నాను. ఒకవ్యక్తినిగాని సంస్థనుగాని విమర్శించి దానిరూపచిత్రణము గావించునపుడు వెలుగునీడల బరిగణింపక నంతయు తేజోరూపముగ నేరును శిల్పింప నేరరు. కాని నీడల సహేతుకముగ విచక్షణతో నిరూపింప బూనుటయే చిత్రకారుని భక్తిసానుభూతిని ఔదార్యమును వెల్లడించును. నీబాహ్యగుణరూపాలోపము లెవ్వియైనను కృష్ణా! నిన్ను ప్రేమించియే దీనిని రచించితిని. ఇక ముందు కేవల మాంధ్రభాషకు కృష్ణాపత్రిక యొనర్చిన యుపకారముల నుడివెదను.

వీరేశలింగముపంతులుగా రాంధ్రప్రబంధ పురాణాదులలో వాడబడు గద్యఘణతులు యమకాదిచిత్రలక్షితంబు లనియు, సామాన్య సందర్భప్రయోగానర్హము లనియు గుర్తించిరి. వీరికాలమునకు రాయవాచకము మున్నగు తేలిక తెలుగు గద్యపుస్తకములు దొరకలేదు. ప్రబంధాదులలోని తెలుగుసాధనలచే నాయన యనుపమాన రమణీయ గద్యరచనావైఖరుల నేర్పరచి - శాస్త్రములు సాహిత్యము మతము సంస్కరణము ప్రహసనములు - మున్నగు వానిని రచించి సర్వసారస్వతప్రయత్నముల కుపయోగించిరి. కాని పంతులుగారు శాస్త్రాదులందు లోతు దిగకుండుటచే వీరి పరిభాష 1905 లగాయతు దేశములో బొడమిన సర్వతోముఖమైన భాషావిన్యాసమునకు జాలకుండెను. ఈ లోపము నివారించుటకు విజ్ఞానచంద్రికామండలి యొకప్రక్కను, ఆంధ్రపత్రిక లొకప్రక్కను, కృషిసేయ దొడగినవి. నిర్ణయసాగరముద్రాక్షరశాలవారి నిఘంటువులును, ఆప్టే సీతారామాచార్యులవారి నిఘంటులను ఉపయోగపఱచుచుండిరి. ఇంతలో వంగసాహితీనిర్మాతలు తమతమ రచనలం దనేక సంస్కృతజన్యాభాసపదముల నుపయోగించుచు నాంగ్లోపన్యాసఘణతులను పత్రికావిరచనామార్గముల ననుకరించురీతి ప్రాగల్భ్యముల వంగవచనరచనారీతుల నేర్పరచుచుండిరి. కృష్ణారావుగారు ఈపదవాక్య ప్రయోగవైఖరిని దెలుగున నమర్చిరి. దిగుమతిలో, నితర వంగానువాదులవలె వాక్యరచనారీతు లంత విపరీతాంధ్రేతరమార్గముల జే యుండకున్నను, కొంతకాలము "కృష్ణాపత్రిక తెలుగు" వింతగను దురవబోధముగను ఉండెను. రాజకీయపరిభాష మిక్కిలి పెరుగుచుండెను. కృష్ణరాయనిబాస 1906-1918 వఱకు తెలుగుదేశపు నాయకమణులైన బందరుదేశభక్తుల వ్యాసోపన్యాసముల కుపయోగింపబడి నందున నిదియె ఇప్పటివరకును జనసామాన్యమునకు బాహ్యజీవనప్రవాహకమై యున్నది. కాని కాలక్రమమున కృష్ణ డాంధ్రసంస్కృత సాహిత్యగ్రంథముల నవలోకించియు రాజమహేంద్రవరము గుంటూరు పురప్రముఖులును ఆంధ్రపత్రికయందును వాడబడు సులలితాంధ్ర వాక్య ప్రయోగానుసారమునను, తన వాక్యరచనను వంగాంగ్ల సాంప్రదాయములనుండి తగ్గించి తెలుగు తెఱవుల నలవరచియున్నాడు. ఏమైనను

నవీనజాతీయజీవనమున విలసిల్లు వాడుక తెలుఁగు కృష్ణరాయకృత మని యెంచి “ యంజలిసేయక తీర దేరికిన్. ”

కృష్ణారావుగారు బంగాళాకవీంద్రులయొక్కయు తత్త్వవేత్తల యొక్కయు గాథలను వ్యాసములను తెలిగించి తెలుపుచు నాంధ్రరసికులకు నూతనమార్గముల జూపిరి. వీరి భాషాంతరీకరణములు కొన్ని సందర్భములలో చక్కని యాంధ్రభాషావ్యక్తిచే నొప్పుచు ప్రధానవ్యాసముల కన్న నెక్కువ యాంధ్రస్వతంత్రకృతులుగ నగపడును. తరువాత యమలోకవార్తలు మున్నగు హాస్యప్రధానసంఘావలోకనములలో వాడుక గ్రామ్యతెలుగుపద్ధతుల నవలంబించి పర్లాకిమిడివారివలె సంస్కృతభూయిష్ఠవాక్యములకు వెక్కిరించినట్లు గ్రామ్యతోకను తగిలింపక- విశుద్ధగ్రామ్యప్రయోగమార్గముల నలవరచికొనిరి. కృష్ణారావుగారు గిడుగు రామమూర్తి గారిసార్వత్రికగ్రామ్యభాషాప్రయోగమునకు వ్యతిరేకముగ నభిప్రాయపడినను- గాంభీర్యవాక్యరచనాప్రౌఢు లయ్యును గ్రామ్యము తరీతుల సందర్భానుసారముగ నుపయోగించు విచక్షణ గల్గి యున్నారు. కృష్ణాపత్రికలో నానావిషయములఁగూర్చి ప్రచురింపబడు వ్యాసములు కృష్ణరాయని గాంభీర్యభాషాక్రమముననో. గ్రామ్యప్రయోగానుసారముననో వ్రాయఁబడుచున్నవి.

కృష్ణారావుగారు తెలుగుబాసల కొలుమి పిన్నల కనేకులకు స్థలావకాశ మిచ్చి ప్రోత్సాహపరచి భావగీతము నాటకసాహిత్యవిమర్శనము మున్నగు నవీనవాణీవిలాసములకు తమపత్రిక నుపకరింపజేసిరి. వీరు 1916-17 లో దేశీయపదముల తెరంగులు సారస్వతమున జేర్పదగు నను ఆందోళన కిచ్చిన యవకాశము వీరి సమభావమును వెల్లడించుచున్నది. కృష్ణారావుగా రటీవల కొన్ని సంస్కృతకావ్యనాటకములగూర్చి వ్యాసములను ఉపన్యాసములను రచించి ప్రచురించి యున్నారు. వీరి రూపకల్పనము లోకవిదితము.

కృష్ణారావుగారు ఆంధ్రజాతీయోద్యమనిర్మాతలలో నొకరు. ఉపన్యాసవ్యాసరచనారీతులకు తండ్రి. సాంఘిక రాజకీయ కళా సారస్వతముల తెరం గాంధ్రులకు దెలుపుచు దేశోపకారారంభదీక్షితులై- తమ ప్రతిభావిశేషమునకన్న- భాషాసేవకన్న- పాండితీగరిమకన్న తమ నిర్దుష్ట నిర్మలచారిత్ర ప్రకాశమునను భావస్థైర్యమునను ప్రథాన స్థాన నియమమునను - బందరుదేశభక్తులలోనే. కాక, ఆంధ్రమాతృసంతాన మందఱిలో మిన్నలని గారవింపదగు ధీరులు. వీరికి పరమేశ్వరుఁడు చిరాయురారోగ్య సౌభాగ్యముల నొసఁగి ప్రోచుగావుత! వీరు వంగప్రతిభావిశేషముల వెల్లడించిన పూనికతో నాంధ్రుల సహజప్రతిభను గూడ నలుదెసల వెదజల్లుదురు గాక!

అశ్రుతర్పణము

చిత్తావూరి కామేశ్వరరావు గారు, బి. ఏ.

నవ్వుపై నవ్వు తొలకాడఁ । బువ్వుగుత్తి
పోలె నలరిన భువనైక । మోహనాంగి
పరమ సుకుమారి నన్నెడఁ । బాసి పోయె
ఎందుఁ జనియె? నే నామెకై । యెందుఁ బోదు
సకియ శారద శర్వరీ । చంద్రరేఖ
యందు సున్నిగ్ధముగ లీన । మయ్యెనేమొ
సిద్ధసంకల్పులకు సిద్ధియై । చెలఁగు నేమొ
నీలజలరాశి కల్లోల । లీలలందుఁ
దన్మయత్వంబున మెలఁగఁ । దలఁచె నేమొ
దివ్యసుందరి యెటకేగెఁ । దెలియఁబడదు

అతుల శీతల నీహార । మందు డాఁగి
సొగసుఁ బ్రసరించు । ప్రత్యూష సూర్యకాంతి
కెమరు చూచు నేమొ? మనోజ్ఞ । సదనులాంగి
సాంధ్య తారాపథంబున । శాంతి విభవ
మేలు చున్నదేమొ మెలఁగు । నేమొ మెలఁత
యమర ప్రేమైక స్వప్నరం।గాలయమున
లేదు!___లేదు!___ముదిత కిది । కాదు తావు!-
ఏది యకలంకగుణపూర్ణ । మేది పుణ్య
మయము? సుపవిత్ర మేది! యా । మహిత నిర్గు
ణాత్మయందు సుందరి లీన।మయ్యె, నిజము!

గజ్నీ మహమూదు - ఆకాలపు విద్యాభివృద్ధి

గోవిందరాజు వేంకట కృష్ణారావు గారు

గజ్నీ మహమూదు హిందూదేశముమీది కనేకసారులు దండెత్తివచ్చి, దేవాలయములను మందిరములను పట్టణములను నాశనముచేసి, యసంఖ్యధనమును దోచుకొనిపోయిన తురుష్కులలో నగ్రగణ్యుడని చరిత్రలలో గానవచ్చును. గజ్నీమహమూదు పేరు వినినతోడనే, ఆతని దుర్గుణములనే మనము దలంచెదము. ఇందులకు కారణము లేకపోలేదు. హిందూదేశమందు రాజ్యస్థాపనము గావించుటకు మహమ్మూదు యత్నములు సల్పియుండకపోలేదు. అనేక పర్యాయములు దండయాత్రలు సల్పెను. ధనము కొల్లగొట్టెను. అంతేగాని యిచ్చట నివాస మేర్పరచుకొని తన ప్రతిభ వెదజల్లుట కిష్టపడలేదు.

విగ్రహధ్వంసకుడని ప్రసిద్ధికెక్కినప్పటికిని మహమూదు కొక సద్గుణము గలదు. ఈతడు గొప్ప విద్యాభిమాని. పండితులకు కామధేనువు. స్వమతాభిమానపు పట్టుదలచే నితరమతములందుగల విద్వాంసులను, పండితులను సత్కరింపలేదు. ముఖ్యనగరమగు గజ్నీపట్టణమందు దన దాతృత్వములో చాలభాగము వ్యయపరచెను. అందుచే యతని సద్గుణములకంటె దుర్గుణములే మన కెక్కువగ దెలియును.

ఇతని గురించి అనేక కథలు గలవు. హమ్దుల్లా ముస్టఫీయను కవీశ్వరుడీ క్రింది కథను తన గ్రంథమగు "తారిఖీగుజీడా" యందు వ్రాసెను.

"మహమూద్ వికారస్వరూపి. ఒకదినము యుద్ధమునందు తన ప్రతిబింబము చూచుకొని దుఃఖితుడయ్యెను. కొంతసేపటికి మంత్రివచ్చి 'దేవా! అట్లు విచారించుచు గూర్చింటి రేల?' యని ప్రశ్నించెను. మహమూదు 'మంత్రీ! సాధారణముగ ప్రపంచమందు రాజుముఖావలోకనము గావించిన ప్రజ లుత్సాహవంతు లయ్యెదరు గదా! కాని నా ముఖవైఖరి గాంచిన ప్రజలు భీతచిత్తులై పారిపోయెద రేల?' యని విచారించుచుంటి ననెను. వజీరు విని 'దేవా! ప్రజలు మిమ్ముగాంచుట యరుదు. కాని మీ సద్గుణంబులు ప్రజల నందఱిని నాకర్షించుచుండు నని' ప్రత్యుత్తర మిచ్చెను."

మహమూదు ప్రతివత్సరము కవీశ్వరులకును పండితులకును నాల్గులక్షల దీనారములనిచ్చెడివాడు. ఆత విద్యాభిరుచి పండితుల సత్కరించుట మాత్రమే గాదు, శాశ్వతముగ విద్యాభివృద్ధికి గాను అనేక పాఠశాలల నిర్మి చెను. నల్లరాయితోడను చలువరాయితోడను కట్టబడి, తివాచీలతోను మైనపువత్తి గ్లోబులతోను బంగారు వెండి భూషణములతోను నలంకరింపబడి, 'స్వర్గపువధువ కీర్తిగన్న మసీదు సామీప్యమున మహమూదు విశ్వవిద్యాలయ మొకటి స్థాపించెను. ఆ విద్యాలయమందు వి ధభాషా గ్రంథములు గలవు. సృష్టివైచిత్ర్యము జూపు వస్తుప్రదర్శనశాలగలదు. ఈ విద్యాలయపు సంరక్షణనిమి త్తము చాల ధనము ఖర్చుపెట్టెను. బాలురకు సకల విద్యల నేర్చుటకు యుపాధ్యాయుల నియమించి వా జీవనోపాధికి తగు నేర్పాటుల గావించెను.

విశ్వవిద్యాలయ స్థాపనమును - సాహిత్యప్రోత్స హమును, విద్వాంసుల సత్కారమును - మహమూదు దోపిడివలన సంపాదించిన యధర్మపు ధనముకొఱ గావించిన ప్రాయశ్చిత్తముగ గన్పట్టును. కొలది కా ములో గజ్నీనగరము కవులకును వేదాంతులకును శాస్త్రజ్ఞులకును నాలవాలమై, మసీదులతో గొప్పమే లతో సరోవరములతో విరాజిల్లుచుండెను. ఆ నగరము కీర్తియందు మధ్యయుగములలో యైరోపాదేశమంద బొలోనా నగరముతోగాని పాదుయా నగరముతోగా తులదూగుచుండెను.

సుల్తాను సత్కారము నొందిన విద్వాంసులలో ఉట్బి యను నతడు శబక్తజీను వంశ చారిత్రమును వ్రాసెను. పారసీక దేశీయుడగు ఉజిరీరాజీ చిన్ని స్తోత్రపా మొనర్చినందులకు సుల్తానతనికి 14,000 దీనారముల నిచ్చెను. ఖురాసానుదేశజుడగు అసాదీతుసీ గొప్పకవి. ఫర్దౌ గురువు. షానామావ్రాయమని సుల్తా నసేకపర్యాయములితని నడిగెను! కాని వార్ధక్యదశయందుండుటచే వ్రాయలేనని యెను. గజ్నీనుండి ఫర్దౌసి పారిపోయినపుడు షాన మాలో 4000 ద్విపదలను పూర్తిచేయుమని సుల్తా

అసాదీతుసీని వేడుకొనెను. బాల్క్ దేశపు లీకునుడును సుప్రసిద్ధ కవీశ్వరుడును హాస్యకారియు నగు మునుచిహిర్ సుల్తానాస్థానమం దుండెను. అక్కాలమందలి కవీశ్వరులలో గొప్పవాడును వేదాంతియు శాస్త్రజ్ఞుడును వివిధభాషా పరిచితుడు నైన ఉన్సూరి, సుల్తాను స్థాపించిన విశ్వవిద్యాలయమందు కృషిసల్పెను. ఇతని గురించి చిత్రకథ యొకటి గలదు.

“ఒకరాత్రి సుల్తాను మద్యపానలోలుండై, యొడలెఱుఁగక తన పట్టపుదేవి శిఖను కోసివైచెను. మఱునటి దినము ప్రాతఃకాలమున తాను యుక్తాయుక్త వివేచన జ్ఞానములేక చేసిన పనికి విచారించుచు, యేమియు దోఁచక వెఱ్ఱివానివలె నిటునటు పచారు చేయుచుండెను. నౌకరులు యజమాని దగ్గరకు వెళ్లుటకు భయపడుచుండిరి. అప్పుడు ఉన్సూరి సుల్తానును సమీపించి రెండు పద్యములను చదివెను. సుల్తాను చాల హర్షించి అనేకనగలు పారితోషికముగ నిచ్చెను. తరువాత వారిద్దరును మాట్లాడుకొనుచు కాలక్షేపమును జేసిరి.”

వీరేగాక సాహిత్యమందు కీర్తిగన్న ఫర్దాసికూడ సుల్తానుని ఆస్థానమందుండి షానామా యను గ్రంథము రచించెను. ఫర్దాసి మరణమును, అతను మహమూదు యాస్థానమున నియమింపబడుటయు బహు విచిత్రముగ సంభవించెను. అది యెట్లనగా

“ప్రథమదినములాగు ఫర్దాసికి పద్యరచనయందు బహుప్రీతి. ఒకానొక సమయమున నితని నొక దుర్మార్గుడు దౌర్జన్యము గావింపగా మహమూదునొద్దకు వెళ్లి తాననుభవించిన కష్టములు చెప్పుకొనవలయునని గజ్నీనగరము వెళ్లెను. గజ్నీపట్టణ సామీప్యమునకు వచ్చి అచ్చటనున్న యుద్యానవనమందు ముగ్గురు పురుషులు సంభాషించుట గాంచెను. తన కార్యసాఫల్యమునకు వారు సహాయభూతులు గావచ్చునని దలంచి వారితో ఫర్దాసి మాట్లాడుటకు వెళ్లెను. వారితనిని వీక్షించి ‘అయ్యా! మేము సుల్తాను సంస్థాన కవీశ్వరులము. మాతో మాట్లాడ నపేక్షించువారు కవీశ్వరులై యుండవలయును. లేకున్న మేము మాట్లాడము. మాతో సంభాషింప గోరువారు మేము చేయు పరీక్షకు పాత్రులు గావలయును. మేము ముగ్గురము వరుసగా మూడు పాదములు చెప్పెదము. మీరు నాల్గవపాదము ముగింపవలయు’ నని చెప్పిరి. ఫర్దాసి యట్లే యని సమ్మతించి జయము గాంచెను. అప్పుడు వారతనిని తమలో నొక్కనిగ జూచుకొని గజ్నీ నగరమునకే పనిమీదవచ్చెనో దెలిసికొని, సుల్తాను కృపచే కార్యసిద్ధి నొందజేసిరి. మహమూదు ఫర్దాసిని షానామా వ్రాయుమని ప్రోత్సహించెను. ప్రథమమున వేయిద్విపదల వ్రాసి సుల్తానుకు చదివి వినిపింప నాతడు సంతోషించి, వేయిదీనారముల బహుమాన మొసంగెను. ఫర్దాసి కొన్ని నెలలకు, 60,000 ద్విపదలతో గ్రంథము ముగించెను. సుల్తాను తనకు 60,000 దీనారముల నిచ్చునని యాశతో నుండెను. కాని తానొకటి దలచిన దైవ మొకటి దలచు గదా! తన యాశ నిరాశమైనందుకు ఫర్దాసి కుపితుడై నలుబది పద్యములు సుల్తానును దూషించుచు వ్రాసి, వానిని షానామాలోచేర్చి, సుల్తాను దండించునను భయముతో టస్ నగరమునకు పారిపోయెను.

ఒకదినము సుల్తాను పేటనుండి తిరిగివచ్చుచు ఫర్దాసిచే కడపట వ్రాయబడిన 40 పద్యములను హసన్ మైనంది యను కవీశ్వరుడు పఠించుచుండగా వినెను. సుల్తాను కొంతతడవు పద్యములు విని వ్రాసినకవి యెవ్వరని ప్రశ్నించెను. కవి ఫర్దాసి యని దెలిసికొని, తనదుర్నడతకు చాల విచారించి, కొంతమంది మనుష్యుల బిలిచి వారిని 60,000 దీనారముల దీసికొనివెళ్లి కవిని క్షమాపణ యడుగవలసినదని యుత్తరువు గావించెను. సుల్తాను పంపిన బహుమానము కొంత యాలస్యముగ వచ్చెను. ఫర్దాసి మరణించెను. అతని కొక కుమార్తె గలదు. సుల్తాను పంపిన ధనమామెకు సమర్పింపగ నా కీధన మక్కఱలేదు. నాజీవితకాలమునకు గావలసిన ధనము నాయొద్దగలదని ధీరముగ వాకొనెను.”

పులిపిల్ల పులిపిల్ల యనిపించును గాని మేకపిల్ల యనిపించునా? సుల్తానాధనముతో ‘టస్’ నగరసమీపమున నొకసత్రమును గట్టించెను.

పండితుల నౌదార్యముతో సత్కరించుటయే గాక ఒకానొకసమయమున మహమూదు రణోత్సాహము కన్న కూడ విద్యాభిరుచియే తనకు మెండుగ గలదని నిరూపించెను. 1023 సంవత్సరమున గ్వాలియరు కోటను మహమూదు ముట్టడించెను. కోట కధిపతి యగు నందరాయడు 300 యేనుగులను మావటీలు లేకుండ తురుష్కులు పట్టుకొనుటకు విడిచిపెట్టెను. కాని ఫెరిస్తా నీ విషయమున వేరొక విధమున వ్రాసెను. ఏనుగులకు మదద్రవ్యముల బెట్టి, సుల్తాను సేనలు పట్టుకొనగలవో

గజ్నీ మహమూదు - ఆకాలపు విద్యాభివృద్ధి

గోవిందరాజు వేంకట కృష్ణారావు గారు

గజ్నీ మహమూదు హిందూదేశముమీఁది కనేకసారులు దండెత్తివచ్చి, దేవాలయములను మందిరములను పట్టణములను నాశనముచేసి, యసంఖ్యధనమును దోచుకొనిపోయిన తురుష్కులలో నగ్రగణ్యుడని చరిత్రలలో గానవచ్చును. గజ్నీమహమూదు పేరు విననతోడనే, ఆతని దుర్గుణములనే మనము దలంచెదము. ఇందులకు కారణము లేకపోలేదు. హిందూదేశమందు రాజ్యస్థాపనము గావించుటకు మహమ్మూదు యత్నములు సల్పియుండఁ బోలేదు. అనేక పర్యాయములు దండయాత్రలు సల్పెను. ధనము కొల్లగొట్టెను. అంతేగాని యిచ్చట నివాస మేర్పరచుకొని తన ప్రతిభ వెదజల్లుట కిష్టపడలేదు.

విగ్రహధ్వంసకుడని ప్రసిద్ధికెక్కినప్పటికిని మహమూదు కొక సద్గుణము గలదు. ఈతడు గొప్ప విద్యాభిమాని. పండితులకు కామధేనువు. స్వమతాభిమానపు పట్టుదలచే నితరమతములందుగల విద్వాంసులను, పండితులను సత్కరింపలేదు. ముఖ్యనగరమగు గజ్నీపట్టణమందు దన దాతృత్వములో చాలభాగము వ్యయపరచెను. అందుచే యతని సద్గుణములకంటె దుర్గుణములే మన కెక్కువగ దెలియును.

ఇతని గుఱించి అనేక కథలు గలవు. హమ్దుల్లా ముస్తఫీయను కవీశ్వరు డీ క్రింది కథను తన గ్రంథమగు “తారిఖీగుజీడా” యందు వ్రాసెను.

“మహమూద్ వికారస్వరూపి. ఒకదినము యుద్ధమునందు తన ప్రతిబింబము చూచుకొని దుఃఖితుడయ్యెను. కొంతసేపటికి మంత్రి వచ్చి ‘దేవా! అట్లు విచారించుచు గూర్చుంటి రేల?’ యని ప్రశ్నించెను. మహమూదు ‘మంత్రీ! సాధారణముగ ప్రపంచమందు రాజుముఖావలోకనము గావించిన ప్రజ లుత్సాహవంతు లయ్యెదరు గదా! కాని నా ముఖవైఖరి గాంచిన ప్రజలు భీతచిత్తులై పారిపోయెద రేః?’ యని విచారించుచుంటి ననెను. వజీరు విని ‘దేవా! ప్రజలు మిమ్ముగాంచుట యరుదు. కాని మీ సద్గుణంబులు ప్రజల నందఱిని నాకర్షించుచుండు నని’ ప్రత్యుత్తర మిచ్చెను.”

మహమూదు ప్రతివత్సరము కవీశ్వరులకు పండితులకును నాల్గులక్షల దీనారములనిచ్చెడివాడు. ఆత విద్యాభిరుచి పండితుల సత్కరించుట మాత్రమే గాదు, శాశ్వతముగ విద్యాభివృద్ధికి గాను అనేక పాఠశాలల నిర్మి చెను. నల్లరాయితోడను చలువరాయితోడను కట్టబడి, తివాచీలతోను మైనపువత్తి గ్లోబులతోను బంగా వెండి భూషణములతోను నలంకరింపబడి, ‘స్వర్గపువధువ కీర్తిగన్న మసీదు సామీప్యమున మహమూదు విశ్వ విద్యాలయ మొకటి స్థాపించెను. ఆ విద్యాలయమందు వి ధభాషా గ్రంథములు గలవు. సృష్టివైచిత్ర్యము జూ వస్తుప్రదర్శనశాలగలదు. ఈ విద్యాలయపు సంరక్షణని త్తము చాల ధనము ఖర్చుపెట్టెను. బాలురకు సక విద్యల నేర్పుటకు యుపాధ్యాయుల నియమించి వా జీవనోపాధికి తగు నేర్పాటుల గావించెను.

విశ్వవిద్యాలయ స్థాపనమును - సాహిత్యప్రోత్స హమును, విద్వాంసుల సత్కారమును - మహమూదు దోపిడివలన సంపాదించిన యధర్మపు ధనముకొఱ గావించిన ప్రాయశ్చిత్తముగ గన్పట్టును. కొలది కా ములో గజ్నీనగరము కవులకును వేదాంతులకు శాస్త్రజ్ఞులకును నాలవాలమై, మసీదులతో గొప్పమే లతో సరోవరములతో విరాజిల్లుచుండెను. ఆ నగరము కీర్తియందు మధ్యయుగములలో యైరోపాదేశమందు బొలోనా నగరముతోగాని పాదుయా నగరముతోగా తులదూగుచుండెను.

సుల్తాను సత్కారము నొందిన విద్వాంసులలో ఉట్బీ యను నతడు శబక్తజీను వంశ చారిత్రమును వ్ర సెను. పారసీక దేశీయుడగు ఉజిరీరాజీ చిన్ని స్తోత్రపా మొనర్చినందులకు సుల్తానతనికి 14,000 దీనారముల నిచ్చె ను. ఖురాసాను దేశజుడగు అసాదీతుసీ గొప్పకవి. ఫర్దౌ గురువు. షానామా వ్రాయమని సుల్తా ననేకపర్యాయము లితని నడిగెను! కాని వార్ధక్యదశయందుండుటచే వ్రా లేనని యెను. గజ్నీనుండి ఫర్దౌసి పారిపోయినపుడు షానా మాలో 4000 ద్విపదలను పూర్తిచేయుమని సుల్తా

అసాదీతుసీని వేడుకొనెను. బాల్క్ దేశపు లీకుసుడును సుప్రసిద్ధ కవీశ్వరుడును హాస్యకారియు నగు మునుచిహిర్ సుల్తానాస్థానమం దుండెను. అక్కాలమందలి కవీశ్వరులలో గొప్పవాడును వేదాంతియు శాస్త్రజ్ఞుడును వివిధభాషా పరిచితుడు నైన ఉన్సూరి, సుల్తాను స్థాపించిన విశ్వవిద్యాలయమందు కృషిసల్పెను. ఇతని గురించి చిత్రకథ యొకటి గలదు.

“ఒకరాత్రి సుల్తాను మద్యపానలోలుఁడై, యొడలెఱుఁగక తన పట్టపుదేవి శిఖను కోసివైచెను. మఱునటి దినము ప్రాతఃకాలమున తాను యుక్తాయుక్త వివేచన జ్ఞానములేక చేసిన పనికి విచారించుచు, యేమియు దోఁచక వెఱ్ఱివానివలె నిటునటు పచారు చేయుచుండెను. నౌకరులు యజమాని దగ్గరకు వెళ్లుటకు భయపడుచుండిరి. అప్పుడు ఉన్సూరి సుల్తానును సమీపించి రెండు పద్యములను చదివెను. సుల్తాను చాల హర్షించి అనేకనగలు పారితోషికముగ నిచ్చెను. తరువాత వారిద్దరును మాట్లాడుకొనుచు కాలక్షేపమును జేసిరి.”

వీరేగాక సాహిత్యమందు కీర్తిగన్న ఫర్దౌసికూడ సుల్తానుని ఆస్థానమందుండి షానామా యను గ్రంథము రచించెను. ఫర్దౌసి మరణమును, అతను మహమూదు యాస్థానమున నియమింపబడుటయు బహు విచిత్రముగ సంభవించెను. అది యెట్లనగా

“ప్రథమదినములందు ఫర్దౌసికి పద్యరచనయందు బహుప్రీతి. ఒకానొక సమయమున నితని నొక దుర్మార్గుడు దౌర్జన్యము గావింపగా మహమూదునొద్దకు వెళ్లి తాననుభవించిన కష్టములు చెప్పుకొనవలయునని గజ్నీనగరము వెళ్లెను. గజ్నీపట్టణ సామీప్యమునకు వచ్చి అచ్చటనున్న యుద్యానవనమందు ముగ్గురు పురుషులు సంభాషించుట గాంచెను. తన కార్యసాఫల్యమునకు వారు సహాయభూతులు గావచ్చునని దలంచి వారితో ఫర్దౌసి మాట్లాడుటకు వెళ్లెను. వారితనిని వీక్షించి ‘అయ్యా! మేము సుల్తాను సంస్థాన కవీశ్వరులము. మాతో మాట్లాడనపేక్షించువారు కవీశ్వరులై యుండవలయును. లేకున్న మేము మాట్లాడము. మాతో సంభాషింప గోరువారు మేము చేయు పరీక్షకు పాత్రులు గావలయును. మేము ముగ్గురము వరుసగా మూడు పాదములు చెప్పెదము. మీరు నాల్గవపాదము ముగింపవలయు’ నని చెప్పిరి. ఫర్దౌసి యట్లే యని సమ్మతించి జయము గాంచెను. అప్పుడు వారతనిని తమలో నొక్కనిగ జూచుకొని గజ్నీ నగరమున కే పనిమీదవచ్చెనో దెలిసికొని, సుల్తాను కృపచే కార్యసిద్ధి నొందజేసిరి. మహమూదు ఫర్దౌసిని షానామా వ్రాయుమని బ్రోత్సహించెను. ప్రథమమున వేయిద్విపదల వ్రాసి సుల్తానుకు చదివి వినిపింప నాతడు సంతోషించి, వేయిదీనారముల బహుమాన మొసంగెను. ఫర్దౌసి కొన్ని నెలలకు, 60,000 ద్విపదలతో గ్రంథము ముగించెను. సుల్తాను తనకు 60,000 దీనారముల నిచ్చునని యాశతో నుండెను. కాని తానొకటి దలచిన దైవ మొకటి దలచు గదా! తన యాశనిరాశమైనందుకు ఫర్దౌసి కుపితుడై నలుబది పద్యములు సుల్తానును దూషించుచు వ్రాసి, వానిని షానామాలోచేర్చి, సుల్తాను దండించునను భయముతో టస్ నగరమునకు పారిపోయెను.

ఒకదినము సుల్తాను పేటనుండి తిరిగివచ్చుచు ఫర్దౌసిచే కడపట వ్రాయబడిన 40 పద్యములను హసన్ మైనంది యను కవీశ్వరుడు పఠించుచుండగా వినెను. సుల్తాను కొంతతడవు పద్యములు విని వ్రాసినకవి యెవ్వరని ప్రశ్నించెను. కవి ఫర్దౌసి యని దెలిసికొని, తనదుర్నడతకు చాల విచారించి, కొంతమంది మనుష్యుల బిలిచి వారిని 60,000 దీనారముల దీసికొనివెళ్లి కవిని క్షమాపణ యడుగవలసినదని యుత్తరువు గావించెను. సుల్తాను పంపిన బహుమానము కొంత యాలస్యముగ వచ్చెను. ఫర్దౌసి మరణించెను. అతని కొక కుమార్తె గలదు. సుల్తాను పంపిన ధనమామెకు సమర్పింపగ నా కీధన మక్కఱలేదు. నాజీవితకాలమునకు గావలసిన ధనము నాయొద్దగలదని ధీరముగ వాకొనెను.”

పులిపిల్ల పులిపిల్ల యనిపించును గాని మేకపిల్ల యనిపించునా? సుల్తానాధనముతో ‘టస్’ నగరసమీపమున నొకసత్రమును గట్టించెను.

పండితుల నౌదార్యముతో సత్కరించుటయే గాక ఒకానొకసమయమున మహమూదురణోత్సాహము కన్న కూడ విద్యాభిరుచియే తనకు మెండుగ గలదని నిరూపించెను. 1023 సంవత్సరమున గ్వాలియరు కోటను మహమూదు ముట్టడించెను. కోట కధిపతి యగు నందరాయడు 300 యేనుగులను మావటీలు లేకుండ తురుష్కులు పట్టుకొనుటకు విడిచిపెట్టెను. కాని ఫెరిస్టా నీ విషయమున వేరొక విధమున వ్రాసెను. ఏనుగులకు మదద్రవ్యముల బెట్టి, సుల్తాను సేనలు పట్టుకొనగలవో

లేవో యని పరీక్షించుటకై నందరాయడు పంపె ననియు, ఏనుగులతోపాటు బహుమానములు కొన్ని పంపెననియును ఫెరిస్టా దెల్పుచున్నాడు. ఏది యెట్లున్నను సుల్తానా సమయమున నందరాయడు పంపినబహుమాన పూర్వక మగు పద్యములచే సంతృప్తుడయ్యెనని స్పష్టపడుచున్నది. తన యాస్థానమందున్న హైందవ, అరబ్బీ, పారసీక కవులచే యెక్కువ పొగడ్తనొందిన నందరాయని పద్యములకు సుల్తాను సంతోషించి అతనికి కలింజర్ కోటతో 15 కోటల బహుమాన మిచ్చెను. హిందూదేశ చరిత్రలో నీ దృష్టాంతము చాల నపూర్వమైనది. సాహిత్యకవిత్వ జయమున కిది చరిత్రాత్మక వ్య ముఖ్యాంశముగ పరిగణింపవలయును.

దోపిడికి, క్రూరత్వమునకు ప్రసిద్ధిగన్న మహ మూదు యెంత గొప్ప విద్యాభిమానియో పాఠకు లూహించెదరు గాక!

జాబిల్లి వెలుగులు

అడవి బాపిరాజు గారు, బి. ఏ.

I

పతీపుత్రులు.—

పనికిఁబోవలె నంచు ప్రక్కపై లేవ
సిద్ధమై యుండంగ చేపయ్యె పాలు
గుప్పిట్లు ముడిచికొని కులుకునిద్దురలో
పనసపండుతోనల బాబు పకఁకొనెను
పొంగివచ్చెను ప్రేమ ముద్దుపెట్టంగ
గుండ్రని కన్నులు గోముగాఁ దెరచె
ఉబుకు నావక్షంబు నొక్కింతఁ దగుల
నావులించుచు లేచె నపుడు నాతండ్రి.
చిరుచేతులున్ జాచె చిట్టిపాదములు
చటుకున జ్ఞప్తిమై స్తన్యంబుఁ ద్రావ
మొదలుపెట్టెను. నేను మూర్ధంబు తడుమ
బాటప్రక్కదిగుడు బావిగలచోట
పాంథుఁ డొక్కరుఁ డాగి పచనంబు చేయ
మెలికల చుట్టుచు మింటిపై కెగసి
మాయమా భాగీరథి మరలె చీకట్లు
నీలంపు వెలుగులు నింగి కప్పినవి
నిద్ర మేల్కాన దింక నింట చిరుగాలి
తరుకాండముల మత్తు తరలి పోలేను
కాకముల బాకాలు నేకడనో తోచె
అరుణరాగంబంత నలమె పూర్వమున
ప్రక్కలోనున్న నా బాబు పాల్దారివు
కంఠమున హారముల్ గలగలలాడ
బూరిబుగ్గలు కదల బుణుకుచో పాలు
హృదయంబు సంతోష మినుమడించింది
రత్నగర్భగల ధనరాసులే వద్దు
పక్కలో నాచిన్న బాబున్నయెడల

II

బంగారుతండ్రి.—

నాబాబు బంగారు తండ్రమ్మా
సూర్యుం డెట్టని మొండమ్మా
నాబాబు బొజ్జలో వరహాలు
దానిమ్మలో గింజ తరహాలె
నాబాబు బుగ్గలు పాలమ్మా
మల్లెలు సున్నపు పూలమ్మా
నాబాబుకన్నులు నీలాలు
కొండపై చుక్కలు పేలాలు
నాబాబు మాటలు పాటమ్మా
యెద్దుల గంటలు వోటమ్మా
నాబాబు బువ్వలు రుచు లమ్మా
రసాలఫలములు పులు సమ్మా
నాబాబు నిద్దుర జోలమ్మా
అందరి పిల్లలు గోలమ్మా
నాబాబు బంగారు తండ్రమ్మా
సూర్యుం డెట్టని బండమ్మా.

III

అసంతృప్తి.—

చాలు వర్షఋతువు వాన సాలుపొడవు,
పవలు వెలుగు విడు ప్రచండ భానుకాంతి
చాలు దినము పొడవు, ప్రేమ సఖియ! నిన్ను
సతతమున్ జూచిన నాకు చాలదేల?

Sarojini Devi on the rostrum


Gorus
Benares

శ్రీమతి సరోజినిదేవి యుపన్యసించు చుండుట

Sry T Prakasam on the rostrum


Gorus
Benares

శ్రీయుత టి. ప్రకాశం పంతులు గారు

Chairman, Reception Committee, reading his Address


Gorus
Benares

కాంగ్రెసు ఆహ్వాన సంఘాధ్యక్షుండు తన యుపన్యాసమును చదువుట

Sry. C. Rajagopalachari on the rostrum


Gorus
Benares

శ్రీయుత సి. రాజగోపాలాచార్యులుగా రుపన్యసించు చుండుట

NATIONAL VOLUNTEER'S GATHERING



స్వచ్ఛంద సేవకుల దళము — కాశీ విశ్వవిద్యాలయము

శాసనములు — తటాక వాఙ్మయము

మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు

పూర్వము ప్రజలలో ధర్మకార్య ప్రవృత్తి విశేషముగ నుండినట్లు తెలుపు శాసనములు మన తెలుఁగుదేశమునఁ జాలఁ గలవు. ఈ శాసనములు శిలలమీఁదనో రాగిరేకులమీఁదనో చెక్కఁబడుచుండెడివి. తెలుఁగుదేశమునఁ గానవచ్చు శిలాశాసనముల తామ్రశాసనములవలననే పూర్వపు మనదేశచారిత్రము తెలిసికొనుటకు ఇప్పుడు వీలు కలుగుచున్నది. శిలాశాసనములుగాని-తామ్రశాసనములుగాని- సాధారణముగ శాసనములన్నియు దానధర్మములను దెలుపుచుండును. తామ్రశాసనములు బ్రాహ్మణుల కొసంగిన దానధర్మములను దెలుపుచుండును. అవి చాల భాగము సంస్కృతములో నుండును. శిలాశాసనములు కొన్ని సంస్కృతభాషలోను మఱికొన్ని తెలుఁగుభాషలోను వ్రాయఁబడి దేవాలయముల కొసఁగఁబడిన దానములను తెలుపును.

సంస్కృతమున చెప్పఁబడినను తెలుఁగున చెప్పఁబడినను శాసనగ్రంథమంతయు నొక ప్రత్యేక వాఙ్మయమని ప్రవచింపవచ్చును. సంస్కృతమున చెప్పఁబడిన శాసనములలోఁ గొన్ని కొన్ని మహాకావ్యములకుఁ దీసిపోక, శబ్దాలంకారములతోను అర్థాలంకారములతోను అద్భుతములైన వర్ణనములతోను ఒప్పుచు హృదయంగమముగ నున్నవి. ఇట్టి చక్కని శాసనములను ఓరుగంటి కాకతీయుల కాలమునను, కొండవీటిరెడ్ల కాలమునను, విజయనగరపు కర్ణాటుల కాలమునను గూడఁ జూడవచ్చును.

ఇఁక తెలుఁగునఁ జెప్పఁబడిన శాసనములలో సైతము చక్కని పద్యములు కలవు. కొన్ని కొన్ని తెలుఁగు శాసనములు సంపూర్ణముగ పద్యములతో నిండి తెలుఁగు ప్రబంధములను మఱపింపఁజాలియున్నవి. శాసనములందలి తెలుఁగుపద్యము లెట్లున్నవో చూపుటకుఁ గొన్ని యుదాహరణముల నిచట నొసంగుచున్నాఁడను.

ఉ. శ్రీమదనూనదానజల ♦ సేకముఁ బాయక ప్రోయు మత్పద
స్తోమనిశాదము న్వినుచు ♦ సూరెల నెప్పుడుఁ బ్రస్తుతించు సి
ద్ధామరకోటికి న్వరదుఁ ♦ డైన గణేశుఁడు సుస్థిరస్థితిం
గామసమానమూర్తి యగు ♦ గాటయ కీవుత మిష్టసంపదల్.

క. చరణసరోరుహారాగ
స్ఫురణ న్మహిషుని శిరంబు ♦ వొలుపుగ సంధ్యా
భ్రరుచి నెసయ మీటిన స
త్కరుణాన్విత దుర్గి వరము ♦ గాటయ కొసఁగున్.

క. ఉరగేంద్ర దిగ్గజములకుఁ
బరమోత్సాహముగ నాత♦పత్రమువోలెన్
ధరె యెత్తిన కిరి వరదుఁడు
హరి గాటయ కీవుతము ద♦యామతి శుభముల్.

—గణపతిదేవుని ఉపరపల్లిశాసనము.

మ. సకలాధీశ సతోత్తమాంగమణిభా♦పారమ్యపాదాబ్జుఁ దా
టకనారాయణు భానువంశనృపచూ♦డారత్న శిష్టేష్టబం
ధుకవీంద్ర ద్విజరక్షుఁ గాశ్యపసుగో♦త్రుం బాటకవ్రాతపు
త్రకు మాయోపిలిసిద్ధిఁ జెప్పఁదగు ను♦ద్యద్గండ గోపాలునిన్.

—ఓపిలిసిద్ధి కొణిదెనశాసనము.

శా. భారద్వాజ పవిత్రగోత్రుఁడు జగ♦త్ప్రఖ్యాతిగాఁ బెట్టెఁ బు
ణ్యారంభుం డొరిగంటివల్లభుఁడు ద♦త్తామాత్యసోముండు ద
క్షారామప్రముఖోల్ల సత్ప్రకట పం♦చారామ తీర్థంబులన్
సారాఖండ దిశాప్రదీపకము లా♦చంద్రార్క తారంబుగాన్.

—ఎపి. రిపో. ౧౯౧౭. నెం. ౪౦.

శాసనములలో నిట్టి పద్యము లనేకము లున్నవి. పై పద్యములలోని ఎత్తుగీటు గల పదములను రూపములను ఆంధ్రభాషాభిమానులైన పండితులు గమనింతురు గాక! ఇంతవఱకు గవర్నమెంటువారు నకల్లెత్తిన శాసనములన్నియుఁ బ్రకటింపఁబడుచో నిట్టి భాషావైచిత్ర్యము లనేకము బయలుపడును. ఇంతవఱకు మన తెలుఁగుదేశమునందలి శాసనములు సంపూర్ణముగఁ బ్రకటింపఁబడ లేదు.

శాసనములలో దేవాలయముల కొసఁగిన దానములను గుఱించి చెప్పునవియేగాక మఱియొక రకము శాసనములు కూడఁ గలవు. అవి తటాక శాసనములు. అనఁగా తటాక ప్రతిష్ఠ చేసినపుడో, లేక యవిపాడయి

యుండగా వాటిని బాగు చేయించినపుడో వేసిన శాసనములు. ఇట్టి తటాక శాసనములందుఁ గానవచ్చు పద్యములకే 'తటాక వాఙ్మయ' మని సంజ్ఞ యుంచితిని. వాటినే యిందు పొందు పఱుచుచున్నాఁడను.

ఆంధ్రదేశమునఁ దటాక శాసనములు పెక్కులున్నను వెల్లడి యైనంతవఱకు సరసమైనట్టియు, అల్లిక జిగిబిగి కలిగినట్టియు పద్యములు రెండు మూడు శాసనములలో మాత్రము కలవు. వీటిలో నొకటి రెండు శ్రీనాథకృతులు. శృంగారనైషధము, భీమేశ్వర పురాణము, కాశీఖండము మొదలగు నుద్గ్రంథములను రచియించి, కవిసార్వభౌముఁ డని పేరెన్నికఁ గన్న శ్రీనాథుఁడు ఆంధ్రలోకమునకుఁ దెలియనివాఁడు కాఁడు. ఈతఁడు కొండవీటిని బరిపాలించిన పెదకోమటి వేమారెడ్డి (క్రీ. శ. ౧౪౦౦-౧౪౨౦) యొద్ద విద్యాధికారిగ నుండెను. ఈ కోమటి వేమారెడ్డి కుమారగిరి భూపాలుని యనంతరము రాజ్యమునకు వచ్చెను. పెదకోమటి వేమారెడ్డి యొసఁగిన తామ్రదానశాసనములు శ్రీనాథ విరచితములే.

పెదకోమటి వేమారెడ్డి భార్యయు, ధరణికోట గన్నమనాయనికూఁతురు, నైన సూరాంబ సంతానసాగరమను పెద్దచెఱువును త్రవ్వించి, ధానికి ౧౩౩౧-వ శకవత్సరమునకు సరియైన విరోధిసంవత్సర ఫాల్గుణ బ ౨ శుక్రవారము ప్రతిష్ఠ యొనర్చెను. ఏతత్తటాక ప్రతిష్ఠా సందర్భమున వేసిన శాసనమున* శ్రీనాథకవి సార్వభౌముఁ డీక్రిందిపద్యములను జెప్పెను.

సీ. శాకాబ్దములు సహ♦స్రమును మున్నూటము
ప్పదియొక్కఁడును నైన ♦ భవ్యసంఖ్య
వఱలు విరోధిసం♦వత్సరంబున ఫాల్గు
నంబున బహుళప♦క్షంబు విదియ
శుక్రవారంబున ♦ శుభముహూర్తంబున
శ్రీధాన్య వాటీపు♦రాధి పతియుఁ
గృష్ణవేణ్ణాజల♦క్రీడావినోదుండు
నగు గన్న భూపాలు ♦ ననుఁగుఁ బుత్రి
గీ. వీరనారాయణుఁడు వేమ♦విభునిదేవి
భూరిసద్గుణ నికురుంబ ♦ సూరమాంబ
జగము వినుతింప సంతాన♦సాగరాఖ్య
వరతటాక ప్రతిష్ఠోత్స♦వం బొనర్చె.

సీ. జాహ్నవీయమునాది ♦ సకలపావననదీ
విమలతీర్థాంభః ప♦విత్రితంబు
సవిధదేశస్థాటు ♦ శివమౌళి బాలేందు
కామినీ సంఫుల్ల ♦ కైరవంబు
బహుమహాపరివాహ ♦ పాథోభరధ్వన
ఘుమఘుమాయిత దిశా ♦ గోళకంబు
జలసారిణీసేక ♦ సంవర్ధితానేక
వనివనీతాధ్వగా♦ధ్వశ్రమంబు
గీ. జలపదురు మత్స్యకచ్ఛప ♦ ధులికుళీర
తిమితిమింగిల విక్రమ ♦ క్రమవిహార
తరళతర తుంగ భంగక♦దంబ చుంబి
తాభ్రవీధి సంతాన మ♦హాపయోధి.

సీ. కపటసూకరమైన ♦ కైటభాసురవైరి
ఖురపుటంబులఁ బరి♦క్షుణ్ణమయ్యె
రఘుకులోద్వహ ధను♦ర్యంత్రముక్తములైన
చిచ్చుఱమ్ములవేఁడిఁ ♦ జేవఁదఱె
కుంభసంభవుని హ♦స్తాంభోరుహంబున
నాపోసనంబయి ♦ ప్రోస మందెఁ
బాషాణములనచ్చ ♦ భల్లగోలాంగూల
కపియూథములచేతఁ ♦ గట్టువడియె
గీ. వనధియేభంగి సరివచ్చు ♦ ననఁగవచ్చు,
సారసాతలగంభీర ♦ వారియగుచు
నపగతాపాయ మగుచు శో♦భాఢ్యమగుచు
ననుపమంబైన సంతాన ♦ వనధితోడ.

ఈ సంతానవనధికి నీరువచ్చుటకై పెదకోమటి వేమారెడ్డి కొడుకయిన రాచవేమారెడ్డి (క్రీ.శ.౧౪౨౦-౧౪౧౪) జగనొబ్బగండ కాలువ యనుపేర నొక కాలువ త్రవ్వించెనని యీ క్రింది శాసనము తెలుపుచున్నది. ఇదియు శ్రీనాథ కృతియే. ఇది ఫిరంగిపురమునకంటి యున్న అమీనాబాదులో కలదు.

సీ. శాకాబ్దములు సహ♦స్రంబును మున్నూఁట
ముప్పదియేడును ♦ నొప్పుమీఱు
మహనీయమైన మ♦న్మథవత్సరంబున
మఘమాసమునఁ బూర్ణి♦మాదినమున
హేమాద్రిదానచిం♦తామణి యరిరాయ
బసవశంకరుఁ డాజి ♦ ఫల్గుణుండు

---

* ఈ శాసనము గుంటూరుజిల్లా, సత్తెనపల్లి తాలూకా ఫిరంగిపురములో వీరభద్రస్వామివారి యాలయమున కెదుట శిలాస్తంభముమీఁద నున్నది. అందువలన దీనిని ఫిరంగిపురము శాసనమందురు.

సమదారిరాయవే♦శ్యాభుజంగుండువే
మయరాచవేమస♦క్ష్మావరుండు
గీ. తల్లినూరాంబచే సము♦త్పన్నమగుచుఁ
బరగు సంతాన వార్ధికి ♦ వరుసగాఁగ
నొలయు గిరివాహినుల జగ♦నొబ్బగండ
కాలువఘటించె నాతార♦కంబుగాఁగ. *

విజయనగరము నేలిన కర్నాటకరాజుల కాలమునఁ గూడ నిట్టి పద్యములు శాసనములలోఁ గన్పట్టుచున్నవి. కృష్ణదేవరాయల యనంతరము విజయనగరమును బాలించిన అచ్యుతరాయలకు (క్రీ. శ. ౧౫౩౦-౧౫౪౨) మంత్రులుగను, కొండవీటిసీమకుఁ బరిపాలకులుగను ఉండి ప్రసిద్ధికెక్కిన రామయమంత్రులును రామయమంత్రిభాస్కరులును గొప్ప తటాకనిర్మాతలై బహుజనోపకారులై కీర్తిఁగన్నవారు. అందొక రామయమంత్రి బ్రాహ్మణుల కనేకాగ్రహారముల నొసంగుటయే గాక, పదునాఱు తటాకములను నిర్మించెనని శాసనముల ననుసరించి తెలియుచున్నది. రామయమంత్రి భాస్కరుని సోదరియును, ప్రతాపయల్లార్యుని ధర్మపత్నియు, నైన చిన్నమాంబ సాతలూరునొద్ద పర్వతనాథుని పేర నొక శివాలయమును గట్టించి, రామచంద్రపురమనుపేర వంకాయలపాటి నగ్రహారముగ మార్చి, గోపినాథసముద్ర మనుపేర నొక తటాకమును నిర్మించెను. ఈతటాకశాసనము ♦ నందలి పద్యములు ఫిరంగిపుర శాసనమునందలి పద్యములను బోలియున్నవి. వానిని రచియించిన కవి యెవ్వరో తెలియదు. కాని యతఁడు శ్రీనాథుని పద్యములను బాగుగ అనుకరించి చెప్పెను. వాటినీక్రింద పొందుపఱచుచున్నాఁడను.

సీ. చతుర జనాన్విత ♦ సప్త పావన నదీ
తీర్థ పవిత్రి తా♦ధికజలంబు
సవిధదేశ విశాల ♦ సరస రసాలాది
ఫలరస జంబాల ♦ భాసురంబు
కలకంఠ చంచరీ♦క శుక కలాపసం
కలితపాంథ మనోజ ♦ కౌతుకంబు
ఘటిత కుల్యాగత ♦ ఘన నీరసంచార
సంవర్ధితా నేక ♦ సస్యచయము
గీ. చక్రవాళాచలోపమ ♦ చారుసేతు
బంధబంధుర నీరంధ్ర ♦ భాసురోర్మి
చుంబితాంబర మత్యంత ♦ సుకృతమణిస
నాథశుభనిధి శ్రీగోపి♦నాథజలధి.

సీ. జలతృష్ణమాన్పనీ ♦ జలధిఁబూనకయున్న
పవనంబుచే దాటు ♦ బడకయున్న
మంథానభూధర ♦ మథితంబుఁగాకున్న
మాటిమాటికి నుబ్బి ♦ మఱలకున్న
గరళంబుఁదనలోన ♦ గల్గిమెలఁగకున్న
నొకవేళ లోఁబడి ♦ యుండకున్న
బడబాగ్నికీలలఁ బడి ♦ తపింపకయున్న
నొండుగూడినవారి ♦ నొరయకున్న
గీ. జలధిసరివచ్చు మాధుర్య ♦ చారుజలధి
అపగతాఖిలదోషంబు ♦ నగుచు ధరణి
తనయధీసత్వమహిమచే ♦ ననుదినంబు
వెలయు శ్రీగోపికానాథు ♦ జలధితోడ.

సీ. శ్రీమించుగన్నడ ♦ క్షితివరాచ్యుతరాయ
సన్మిత్రరత్నంబు ♦ జలజనాభ
పాదాబ్జసేవాది ♦ భాసురహృదయుండు
కొండ ధరా ♦ మండలేంద్రుఁ
డైనరామయభాస్క♦రా మాత్యుసోదరి
యలఘుప్రతాప య♦ల్లార్యపత్ని
పర్వతేశ్వగదేవు ♦ భక్తిప్రతిష్ఠించి
గ్రామాదిభోగముల్ ♦ కలుగఁజేయు
గీ. చిన్నమాంబిక ద్విజకృత ♦ స్థిరతరాగ్ర
హారవంకాలపాటి శు♦భాపరాఖ్య
రామచంద్రపురాభ్యర్ణ ♦ సీమయందు
విప్రసత్ఫలసంధాన ♦ విమలమతిని.

సీ. కర్నాటభూపాల ♦ ఘనకృపాకలితవి
స్తీర్ణ గజాంత ల♦క్ష్మీవరుండు
చండప్రతాప భా♦స్కరుఁడు భాసురదండ
నాథు సోదరి మహో♦న్నతగుణాఢ్య
పూని షోడశ మహా♦దాన విద్యాప్రౌఢిఁ
జిరకీర్తి మనిసట్టి ♦ చిన్నమాంబ
దుగ్ధాంబునిధితోడఁ ♦ దులతూఁగుగోపికా
నాథు సముద్రంబు ♦ నలువుమీర
గీ. ధరణిఁగట్టించె నాచంద్ర♦తారకముగ
నఖిలహితమైనయీధర్మ ♦ ముద్ధరించె. ‡

---

* ఎపి. ఇండి. ౯ పుట ౩౧౩; ఆం. సా. ప. ప. సం ౩; పుట ౨౬౧. ♦ ఎఫ్. రిపో. ౧౯౧౫, నెం. ౪౨౨.

‡ ఈపద్యములను గవర్నమెంటు శాసనశాఖవారు ఇంకను ప్రకటించి యుండలేదు. నేను వీటిని స్థానికచారిత్రములు ౪౮-వ సంపుటము ౭౬-వ పుటలోనుంచి యెత్తి ఉన్నవి యున్నట్లు, ఏమియు సంస్కరింపక యిచ్చుట పొందుపఱచితిని. కడపటి పద్యమెత్తు గీతములో రెండుపాదములు కానరావు.

తటాకనిర్మాణవిషయమును దలఁచునపుడు వెలుగోటివారిని తలఁపక తీరదు. విజయనగరాధీశులయొద్ద అమరకముగ సంపాదించి, నెల్లూరుమండలమునందలి దక్షిణసీమఁ బాలించిన వెలుగోటివారు పెక్కు తటాకములను నిర్మించియును, 'ఖల'మైన తటాకములను మరల 'నూర్జితము' సేయించియును, వ్యవసాయాభివృద్ధికిఁ జాల సహకారులైరి. అందు వెలుగోటికుమార తిమ్మానాయనింగారి నందనులయిన వేంకటపతి నాయనింగారు పేర్కొన దగినవారు. శాసనముల ననుసరించి వీరు శా. శ. ౧౫౩౫ మొదలు ౧౫౬౦ వఱకుఁ బరిపాలించినట్లు కన్పట్టును. వీరు వేయించిన తటాకశాసనములనేకము కలవు. వీరి యానతిని చింతపట్ల రుద్రప్పనాయుఁడు కల్లూరిచెఱువునకు అలుగు 33 శిలాస్తంభములు నిలిపి, యిరుగడల 'సంతనిసారువులు, సోపానాలు' కట్టించినట్లు ఒక శాసనమువలనఁ దెలియుచున్నది. ఆ శాసనమున చక్కని యీ క్రింది పద్యము కలదు.

సీ. అవగాహనేహస ◆ మాయాతవిబుధరా
ట్కమనీయమణి శతాం◆గములనఁగ
తాటాకసేతుసం ◆ దర్శనేచ్ఛాగత
స్థిత సమున్నత మహా ◆ శిఖరులనఁగ
నీతిసుజ్జ్వలధరా ◆ నేతృసంపాదిత
మూర్తీభవత్కీర్తి ◆ మూర్తులనఁగ
ముక్తామణీ యుక్త ◆ మోహనాంబర చుంబి
వరుణరాజన్య గో◆పురము లనఁగ
గీ. నిలిపెఁగల్లూరి నలచెఱు ◆ వలుగునందు
ముప్పదియుమూఁడు రాకంబ◆ములు చెలంగ
చింతపట్లపురస్థాయి ◆ శ్రీనిధాయి
రుచిరగుణహారి చెంచయ◆రుద్రశౌరి.

ఇది నెల్లూరుమండల శాసనములలోఁ గలదు. (సం ౧. ఆ ౩౫. పుట ౨౮౫.) దీనిని రచియించిన కవి యెవ్వరో తెలియరాదు. గవర్నమెంటువారు ఆంధ్రదేశమునఁ దీసిన శాసనముల నకళ్ల నన్నిఁటిని బ్రకటించినచో నిట్టి వెన్నియో దొరకఁగలవని నా నమ్మకము. ఇట్టి శాసనవాఙ్మయమునుగూడ భాషాభిమానులు గోల్పోవఁజాలరు.

అనుమానము నొందఁబోకుమా!

మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశర్మ గారు

గాంధిమహాత్ముఁ డేమనసుఖంబును గోరి మనంబునందు ని
ర్బంధముకైన నోర్చి జనపాలురబాధల లెక్కసేయకే
బంధులతోడఁ గృష్ణుని నివాసముఁ జేరె స్వరాజ్యదీక్షకై
యంధతఁ జెందఁబోకు జనమా! యనుమానముఁ నొంధఁబోకుమా!

ఉ. శాంతము సజ్జనద్రుమవసంతము నిర్మలనిత్యసంతస
స్వాంతము గీయమానగుణవంతము దుర్గమరాజ్యపాలనా
క్రాంతము సర్వభూత మతికాంతము వాంఛితసర్వకార్యసి
ద్ధ్యంతము వీడఁబోకు జనమా! యనుమానము నొందఁబోకుమా!

ఉ. ఖద్దరుబట్టనే మనము కట్టినచో మనదేశమందు నా
పద్దశలున్ దొలంగుఁ గడు భాగ్యము గల్గు స్వరాజ్యసిద్ధియున్
ఒద్దికఁ జెంతఁజేరు నను నుక్తుల నమ్మి భజింపు గాంధియన్
హద్దును మీఱఁబోకు జనమా! యనుమానము నొందఁబోకుమా!

త్రిలింగదేశ్యము*

మల్లాది సూర్యనారాయణ శాస్త్రి గారు

తెలుఁగు మృదుమధురభాష యని పేరొందుటకు దేశ్యమే మూలము. కాని కేవల దేశ్యకావ్యములు గానరామి దీనికిం దగిన ప్రత్యక్షప్రమాణ మొకటి కొఱఁతవడినను, వేఱు ప్రమాణముల కలిమి దీని వ్యవహారదక్షతను వేనోళ్లఁ జాటుచున్న దని తెలిసికొన వచ్చును. ఇఁకనో యెంద ఱెంత యత్నించినను దీఱరాని యాకొఱంత యట్లుండఁదగినదియే. కాని యథర్వణాచార్యుఁడు వికృతివివేకము చివరఁ జేసిన దేశ్యప్రశంసనుమాత్ర మీసందర్భమునఁ జదివి యానందింతము.

> "భాషేయ మమితా దేశ్యా
> తత్ర చిత్రస్వభావయుక్
> తచ్చిత్రతాతు ద్రష్టవ్యా
> పూజ్యపాద సుభాషితే
>
> * * *
>
> * * *
>
> ప్రమాణ మకలంకస్య
> పూజ్యపాదస్య లక్షణం"

"ఈ యాంధ్రభాష యమిత మైనది. అందును దేశ్యము చిత్రస్వభావముతోఁ గూడినది. దాని వైచిత్ర్యమో పూజ్యపాదుని సుభాషితమునఁ జూడఁ దగినది. ......పూజ్యపాదునిలక్షణ మిందుఁ బ్రమాణము." అనెడి యర్థము గల పై శ్లోకములందుఁ బేర్కొనఁబడిన సుభాషితము దేశ్యనీతికావ్యమో లేక లక్షణగ్రంథమో యని సంశయము. అది కావ్యమే కానిచోఁ గేవల లక్షణమునఁ జూడఁదగిన వైచిత్ర్యమేమియు నంతగా నుండ దని యితరలక్షణములవలననే గ్రహింపవచ్చును. ఒకవేళ నది లక్షణమే యగు ననుకొన్నను, అందు మనోహరమయిన దేశ్యప్రసంగ ముండియుండు ననుట కనుమానము లేదు. అయిననేమి? సుభాషితమున దేశ్యచిత్రత చూడుఁ డనెడి యథర్వణుని యుపదేశమునఁ గూడ మన కిపుడు చందమామ ఘుటికయే నిజమయినది. కాని యతఁడు భాషనుండి వేఱుచేసి దీని నిట్లు ప్రశంసించియుండుటచే దేశ్యము తప్పక కావ్యరచనకుఁ గూడఁ దగినంతటిదై యుండు ననెడి యభిప్రాయము స్ఫురింపకపోదు.

దేశ్యమందలి వ్రాలతేలికయును- వీనులపండువగు నొడువుల నుడికారమును- తేనెలొలుకు వానిపలుకుబడియు ననన్యభాషాసామాన్యములు. అర్ధానుస్వార శకటరేఫములు దక్క నిం దుచ్చారణక్లేశమును గలిగించెడి యచ్చులుగాని హల్లులుగాని లేవు. అందును ఖండబిందూచ్చారణము పోనేపోయినది. మఱియు నిందు హల్లు లన్నియుఁ బరస్పరము యథేచ్ఛముగాఁ గలియవు. రేఫలకారములకు మాత్ర మితర వర్ణములతో సంశ్లేషము గలదు. కాని యదియును శ్రుతికటువు గాదు. హలంతపదము లిందు లేవు. తన యీ గుణముల కనుకూలముగానే యిది తద్భవములను గ్రహించినది. కావుననే దేశ్యతద్భవము లుచ్చారణమార్దవమున నైక్యమును జెంది యచ్చతెలుఁగున నేకీభవించినవి. ఇందులకుఁ గొన్ని యుదాహరణముల నరయుదము. ఈభాషయందలి 'పాలు, పెరుఁగు' వలెనే. పుడమి శబ్దము తన ప్రకృతు లయిన పృథివీపుఢవీపదముల కాఠిన్యమును విడిచి దేశ్యకల్ప మయినది. అన్న తల్లి బియ్యము నవ్వు మున్నగువానియందు వలెనే తండ్రి చెట్లు శబ్దములలోని హల్సంయోగము పలుకుబడిని అంత కఠినము గాదు. అడ్గు ఇప్డు తోడ్పాటు చిల్క- గోర్వంక ఇత్యాదులలోని భిన్నవ్యంజనసంశ్లేషములును, చేయఁదుర్ మున్నగు హలంతములును గవి కల్పితములు. కాని నైజములు కావు. ఇట్టి వయినను తఱచుగాఁ గానరావు.

దేశ్యమున నొక్క- యవ్యయీభావము తక్కఁ దక్కిన సమాసము లన్నియు నుండుటయేకాక వానియందుఁ గొంత వైచిత్ర్యము గూడఁ గాననగును. అందును గర్మధారయము మిక్కిలి చిత్రమైనది. ఇందుఁ బ్రథమైకవచనము ప్రత్యయములలో డు-వు- తుద లేనివియు, ము ప్రత్యయము తుదఁ గలవియు మాత్రము విశేష్యములం గూడును. ఇట్లు కలిసెడి పదములు కొన్ని విశేషణములు విశేష్యములు గూడ నగుటయు, గొన్ని విశేష్యములు మాత్రమే యగుటయుఁ గలదు. చెడ్డపని మంచిదొర మేలుమాట మొదలగువానిలోని పూర్వపదములు ప్రథమైకవచనప్రత్యయహీనములు. వేఱుగా నున్నపుడును తత్పురుషసమాసమందును తఱచుగా విశేష్యము లగు నివి యిందు విశేషణము లగుచున్నవి. చెఱకువిల్లు- పూములికి- కుందనపుబొమ్మలలోని పూర్వపదములు విశేష్యము లయ్యు నిందు విశేషణధర్మము నాశ్రయించినవి. కన్నము వేయు దొంగ- గుఱ్ఱము నెక్కు రౌతు- అనెడి విగ్రహముల సిద్ధించు 'కన్నపుదొంగ గుఱ్ఱపురౌతుల'లోని మొదటివి విశేషణ ధర్మమునుగూడఁ బొందలేదు. అయిన నివి కర్మధారయములే యగుచున్నవి. దీనంజేసి విశేషణము విశేష్యముతో సమసించు ననెడి నియమము గాని విశేషణము విశేష్యగుణమును దెలుపు ననెడి నియమము గాని యిందలి కర్మధారయమున నంతటు నన్వయింపదనియు నుత్తరపదార్థప్రాధాన్యముతోడి సామానాధికరణ్యమే కర్మధారయమున కావశ్యక మనియుఁ దెలియుచున్నది. అనఁగా సమాసమును బొందునట్టి రెండుపదములును ప్రథమావిభక్తిలో నుండుటయును, రెండవపదము నర్థమే ప్రధాన మగుటయుఁ గర్మధారయమునకు గుర్తు.

---

* ఇది వీరి యాంధ్రవాఙ్మయము నుండి సంగ్రహింపబడినది. [illegible]

మఱియు నిందుఁ గ్రియాజన్యవిశేషణము లయిన చేసిన చేయక చేయుచున్న యిత్యాదులకు వ్యస్తప్రయోగమే లేదు. అవి తప్పక చేసినవంట- చేయనివాఁడు- చేయుచున్నపని- యనురీతిని నామవాచకములనే యంటియుండును. ఇట్టివియును గర్మధారయములే. పూర్వులిట్టివానినిఁ గర్మధారయాభాసము లనిరి. దీనింబట్టి యందు సుబంతవిశేషణములే కాక యస్వతంత్రము లయిన ధాతుజన్యవిశేషణములు గూడ సమాసమును బొందునని తెలియుచున్నది. మఱియుఁ బ్రాఁజదువు- క్రీఁగాలు- మీఁగాలు- మోఁకాలు - మోఁచేయి మున్నగునవి కర్మధారయము లయ్యు నిత్యబద్ధము లగుటంజేసి తత్తదర్థరూఢములై వ్యుత్పత్త్యర్థమాత్రవిభాజ్యములై యేకపదములునా విలసిల్లును.

ఉభయపదార్థప్రధానము ద్వంద్వమని నియమము గలదు. కాని యిందు నామవాచకములే కాక యవ్యయములు క్రియాజన్యవిశేషణములుగూడఁ జేరును. ఇందులకు- చేసిచేయములు కన్నవెంచినవారు మొదలైనవి యుదాహరణములు. మఱియు నీదేశ్యమునందు అలరువిల్తుఁడు- ముక్కంటి-యనెడి బహువ్రీహులేకాక 'పూవింటివాఁడు- మూఁడుకన్నులవాఁడు- వేఁడివెలుఁగువాఁడు-' వంటి యాభాసబహువ్రీహులుగూడఁ గలవు. ఇట్లే యరసినచో సంధి సమాసాదివ్యాకరణకార్యవిశేషంబు లెన్నేని యిందు సహజములై కానవచ్చును. కొన్నిపదములతుదనుండు- 'ర ఱు ల్లు-డు-ను-యి-ము-' మున్నగువర్ణములకు, 'ఇ టిం టి తి ప' యనెడి వర్ణములు విభక్తిపర మగునపుడు గాని సమాసమునందుఁగాని రెండువేళలఁగాని యాదేశము లగును. వీని కాపవిభక్తికము లనియు నివి యంతములఁగలవాని కాపవిభక్తికాంతము లనియుఁ బేర్లు గలవు. ఇవి యిందువచ్చు నిందురా వనుటకుఁ బ్రయోగవిజ్ఞానమే యాధారముగాని వేఱుత్రోవ లేదు. ఈవర్ణాదేశవైచిత్ర్యమీదేశ్యమునకుఁగల సహజాలంకారములలో నొకటి. ఇట్టివ్యాకరణాంశములను గూర్చి యెన్నిసూత్రములను మనము రచియించికొన్నను వాని కింకను గార్యవిశేషములు మిగిలియే యుండును. సంస్కృతమున- "ఇకారమున కచ్చుపరమగునపుడు యకారమువచ్చు" ననెడి సూత్రము చాలవఱకు సార్వత్రికమై కడముట్టును. కాని యిం దికారసంధినిగూర్చి విధినిషేధాపవాద సూత్రములను గల్పించికొనుచుఁ బోవలసినదే కాని యొకటియును దుదముట్టఁజాలదు. ట్లే యిందలిక్రియాపద్ధతిగూడఁ విచిత్రముగా నున్నది. అందుఁ దద్ధర్మార్థకక్రియలను గూర్చి యొకింత యరయుదము.

తక్కినభాషలలోఁ గ్రియలకు మూఁడే కాలములైయుండ నిందు మూఁడుకాలములను దెలుపుచుఁ దద్ధర్మకాల మొకటి యధికముగ నున్నదిగదా! వర్తమాన భవిష్యదర్థక క్రియలకుఁ బోలె దీని కనుబంధ మక్కఱ లేదు. వానివలె నిది ప్రథమపురుషైకవచనమందును స్త్రీపురుష భేదమునుఁ జూపదు. వైగా నింకొక్కవిశేషము. ఏక్రియారూపములకును లేని వ్యతిరేకార్థబోధకత్వము, 'కోరును- కోరఁడు' 'చేసెడున్-చేయడు' అనునట్లుగా ననుబంధాదిరహితమైన దీనికి సహజముగాఁ గలదు. వ్యతిరేకంబునఁ బైవిధముగా నిది స్త్రీపుంలింగభేదమును బ్రథమపురుషైకవచనమునఁ జూపును. ఇన్నియంశములు గలవు. కావుననే కవుల కిది కామధేనువై యొప్పినది. ఇట్లే పరిశీ కొలఁదిని ధాతుజన్యవిశేషణావ్యయాదిరూపసిద్ధి దేశ్యస్వాతంత్ర్య వేనోళ్లఁ జాటుచుండు నని తెలుపుటకై యిట్లు దిఙ్మాత్రముగ హరింపఁబడినది.

దేశ్యమునఁ గొంచె మెచ్చుతక్కువగా మూఁడువేలపద లుండు నని శబ్దరత్నాకరాదినిఘంటువులవలనఁ దెలియఁగలదు. అంతే వెన్నుఁడునో మన మిపు డూహింపఁజాలము. మన్ను-మట్టి-పాల పిల్ల-మేఁక-గొఱ్ఱె మున్నగుపదములు తద్భవము లనియే మన నమ్మినచో నిత్యవ్యవహారమున నుండఁదగిన యీపదములస్థానములలో దేశ్యములు పోయినట్లే కదా. ఇంత యేల ? మానవజాతిసామాన్య చకపదము దేశ్యమునఁ గానరాదు. మానిసి యనెడి తద్భవమే యి లకు గతి యయినది. దీనిచేనైన దేశ్యములు కొన్ని యడుగంటిన కనుమాన ముండునా? ఇందుల కింక నొక్క యుదాహరణ మరయుదు అమ్మ-నీరు- ఇవి తద్భవము లనియే యొప్పికొందము. ఇందు మొద దేశమంతట నాబాలగోపాలము వాడునదే యైనను దేశ్య మయిన గూడ నెట్లో మిగిలియున్నది. కాని నీటిని దెల్పుదేశ్య మేది !! తొ దేశీయు లీతద్భవము చేరువఱకు నీటికిఁ బేర లేకుండఁగనే నీటిని వా కొనియుండెడివా రని చెప్పనొప్పునా ? అగ్గినిప్పు-బట్టగుడ్డ- బల్లచె మున్నగువానిలో నిప్పు మొదలగు దేశ్యము లగ్గి మొదలగుతద్భవముల కొని యున్నట్లుగా, నీటి నంటికొనివచ్చిన వేఱుపదమైనఁ గానవ చున్నదా ? లేదు. కావున దీనినిబట్టిచూడఁగాఁ దద్భవములు దేశ నలమికొనుకాలమున నార్యులవలెనే యిందలి ప్రాఁతకాఁపులును వాని వాడుచు వచ్చుటంజేసి కొన్ని దేశ్యములు మెల్లమెల్లగా జాఱినవనియు దద్భవాభిమానులు గొందఱు కొన్ని దేశ్యములను తద్భవములనుగా ని పించి రనియుఁ దోఁపకమానదు. (దేశ్యములను తద్భవములనుగా ప్ర నిరూపించిన విషయము తద్భవప్రకరణమున విస్తరింపఁబడినది.)

మఱియు దేశ్యములలో నన్యదేశ్యపదములు గొన్ని కలిసియు వని యర్వాచీనలక్షణములవలనఁ దెలియుచున్నది. అందు తావు- వంటి యనాంధ్రవర్ణయుక్తములు సుస్పష్టములే. కావున వానిని వి తావుమోవి మున్నగు నాంధ్రవర్ణయుక్తములం గూర్చి ప్రసంగింతమ ఇందులకు ముందుగా నన్యదేశ్యము లన నేమి ? లాక్షణికు లెట్టివా కీపేరు పెట్టిరి ? అనునంశములం గూర్చి యాలోచింతము. వాగను సనాదులు దేశ్యలక్షణమున నన్యదేశ్యప్రశంసను చేసినట్లు గానరా కాని వానితరువాతివారు వేని నన్యదేశ్యములనుగాఁ బరిగణించిరో య భారతములోఁ గనఁబడుచునే యున్నవి. కావున నన్యదేశ్యము లనఁ నాంధ్రవర్ణపదములు భారతరచనకు మున్నే దేశ్యభాషలో నున్న నిక్కము. కేతనకవి—

" ఆ. తత్సమంబు నాఁగఁ ♦ దద్భవం బన నచ్చ
తెలుఁగు నాఁగ ♦ దేశితెనుఁగు నాఁగ
గ్రామ్యభాష నాఁగఁ ♦ గల వైదు తెఱఁగులు
వేఱువేఱ వాని ♦ విస్తరింతు."

అని ప్రతినసలిపి యచ్చతెలుఁగు దేశితెనుఁగు భేదమున దేశ్యమును విభజించి యెల్లజనులకును దెలియుపలుకు లచ్చతెలుఁగు లనియుఁ, గొందఱకు మాత్రము తెలియు తెలుఁగుఁబలుకులు దేశితెనుఁగు లనియు వేఱు వేఱు లక్షణములు వ్రాసి దేశితెనుఁగునకు నూఱుపదము లుదాహరించి యున్నాఁడు. అప్పకవియును గేతనయాశయమున కనుగుణముగానే దేశ్యమును ద్వివిధముగా విభజించి—

గీ. ఆంధ్రదేశపురస్థాయు ♦ లైన సకల
జనములకును మఱుంగు లే♦శంబు లేక
తేటతెల్లముగాఁ బల్కు♦మాట లెల్ల
నవని శుద్ధాంధ్రదేశ్యంబు ♦ లనఁగఁ బరఁగు.

క. కేశవ ! యాంధ్రులు నానా
దేశంబులయందు నిలిచి ♦ తెలుఁగులె తత్త
ద్దేశోక్తు లంటఁ బలికిన
నాశబ్దము లన్యదేశ♦జాంధ్రము లయ్యెన్.

అనుచుఁ దద్భేదంబులకు విశదముగా లక్షణములు వ్రాసి రెండవ జాతివానికి రమారమి యఱువదిపదము లుదాహరించియున్నాఁడు. ఇం దీతని రెండులక్షణములను జక్కఁగాఁ బరిశీలించినచో నన్యదేశ్యముల యెడఁ గొందఱకుఁగల భ్రాంతి తొలఁగుటయేకాక వానియెడఁ గేతనాప్ప కవు లేకాభిప్రాయు లయినట్లు స్పష్టపడఁగలదు. చూడుఁడు— ఆంధ్ర దేశమునఁ దొలుత నివసించినవారికెల్లఁ దేటతెల్లముగాఁ దెలియుమాట లచ్చతెలుఁగు లనియును, నితరదేశముల నివసించిన యాంధ్రు లాయాదేశపుమాటలతోఁ గలిపి పలికిన తెలుఁగుమాటలే యన్యదేశజాంధ్రము లనియు నప్పకవిమతము. దీనింబట్టిచూడఁగాఁ గేతన చెప్పిన దేశితెనుఁగులే యప్పకవి నిరూపించిన యన్యదేశ్యములనియు, నితరదేశములనుండి వచ్చిన తెలుఁగువారితెలుఁగుమాటలు గొన్ని యిందలివారికిఁ గ్రొత్తవియై యన్యదేశ్యసంజ్ఞఁ జెందినవనియును దెలియుచుండలేదా? ఇందులకు వీరిరువురుఁ గూడ నుదాహరించిన- వెలఁది తొయ్యలి చెలి బోటి కాను వెన్ను తావి మోవి మొదలగు పదముల యేకీభావమే ప్రమాణము. దీనివలన నాంధ్రవర్ణయుక్తములయిన యన్యదేశ్యములు- అనఁగా నితరభాషలనుండి యిందుఁ గలిసినవి- గావనియు నితరదేశములనుండి యిందరుదెంచిన తెలుఁగువారితెలుఁగుమాటలే యిందలివారికిఁ గ్రొత్తవియై కొందఱకుమాత్రమే తెలిసెడి తెలుఁగుఁబలుకులు-లేక దేశితెనుఁగుమాటలు-అనియు గ్రహింపనగును. ఇట్లాంధ్రదేశ్యములో నన్యదేశ్య మంతర్భూతమయినదని నిర్ణయించికొన్నను మన మింతటితో నీప్రసంగమును దాఁటలేదు. పైనిఁజెప్పినట్లు గేతనకవి చూపిన దేశితెనుఁగులలోని ఉవిద వేసలి నాన మున్నగు వానిని, అప్పకవి చూపిన యన్యదేశ్యాంధ్రములలోని బవరము దురము వేసవి మున్నగువానిని మనవైకృతదీపికాశబ్దరత్నాకరములు తద్భవము లనుగాఁ జూపుచున్నవి. చూచితిరా ! మన తద్భవ[illegible] మెంత వఱకుఁ బోయినదో!! ఇవి దేశ్యములని వారిమాట నమ్మఁదగునా? తద్భవములని వీరిమాట నమ్మఁదగునా! ఇందులకు విద్వల్లోకమే ప్రమాణము. కాని పరిశీలింపక యక్షరసామ్యమునుబట్టి దేశ్యపదములను దద్భవము లనుగా నిరూపింపరాదనియుఁ గాలకర్మవశంబునఁ గొన్నికొన్ని పదములు లోపించుటచే నిపుడు సన్నగిల్లినట్లు కనఁబడుచున్నదే గాని లేకున్న మనత్రిలింగదేశ్యము తొలుత గ్రంథరచనకుగూడఁ దగినంతటి స్థితిలో నుండియుండు నని యూహింప మనకు నవకాశముగల దనియు విన్నవించుచు నీవ్యాసమును ముగించుచున్నాను.

* శ్రీ రాజరాజనరేంద్రుఁడు

శ్రీయుతులు వడ్డాది సుబ్బారాయ కవిగారు

శ్రీవేఁగీ తిలకాయమానమయి, కా♦శింబోలు క్షేత్రం బనం
గా వాసింగని, గంగకగ్రసహజం♦గా భారతుల్ వల్కు గో
దావర్యాపగ వామభాగమున నాం♦ధ్రజ్యోతియా ప్రోల్ తదా
ఖ్యావిఖ్యాతము; రాణ్మహేంద్రుఁడు మహేం♦ద్రాభుండు నాకస్థితిన్.

ఉ. కాయము వోయినం జెడని♦కాయము కీరితి యాత్మవోలె, నిం
ద్రాయితవైభవోజ్జ్వలుఁడు ♦ రాజనరేంద్రు నగ ర్నశించినన్,
బాయక కోటయన్మహిత♦నామము మున్నటిచోట వాడుకన్
స్థాయిగ రాణ్మహేంద్రమున ♦ స్మారకమా గత తద్విభూతికిన్.

---

* ఈ పద్యములు శ్రీ. వ. సు. రాయకవిగారు రాజనరేంద్రుని వర్ధంతిసందర్భమునఁ జదివినవి.—సంపాదకుఁడు.

ఉ. "ఒడ్డెలు రేవుగావను, ద్వి।జోద్ధులొనర్పను స్నానపూజ, లే
యడ్డము లేనియట్టులు, శి।వాలయమున్ మఱి వారివారియిం
డ్లొడ్డున నేటికిం దవుల। నొండ్లవి యొప్పఁగఁ గట్టె మెట్టఁ బ్రోల్
దొడ్డగ" నంచు, వాస్తుకుశ।లుల్ నుతిసల్పరె రాణ్మహేంద్రురిన్ !

సీ. "చిత్రవధంబుచే।సినచోటు సారంగ,ధరునిమె" ట్టంచుఁ "జి।త్రాంగిమేడ"
యంచుఁ, "గాతేలు గా।దద్ది పాతే" అంచు, జనములాయాయి యం।శములఁ గూర్చి
వింతవింతలుగఁ గ।ల్పించి విస్తురు కథల్, రాజమహేంద్రవ।రంబునందు,
భారతంబున నన్న।భట్టారకుఁడు గాని,నాఁడు వ్రాసిన శాస।నములుగాని
వాకొననివాని; వానిని। బాటిసేసి, శారదాంబుదచంద్ర న।క్షత్రకాశ
రాజహంసప్రకాశయా। రాణ్మహేంద్రు, కీర్తిసతిఁ ద్రోయనవునె దు।ష్కీర్తిఁ గవులు?

ఆ. పురుషుఁ డిరుపనులను। బొనరించె నే నందు, మంచిఁ గొంచుఁ, జెడ్డ।మానవలయు;
రాణ్మహేంద్రుసుగుణ।రత్నముల్ గొనుఁడు; చిత్రాంగికల్లమాట। యటకుంచు.

ఉ. వాడుక నాంధ్ర మాటవిక।భాషగ నుండక, సంస్కృతంబుతోఁ
గూడికఁ జెంది, భారతపుఁ।గోశముచే నసమానధన్యమై
వేడుక సేఁత కిందుకుల।వీరుఁడు మూలము రాణ్మహేంద్రుఁ డం
చోఁడక వాని యాంధ్రజనుఁ। డొందదె ఘోరకృతఘ్నతాఘమున్.

ఉ. ఆదివిరాటపర్వమున "।నాంధ్రకవిత్వవిశారదుండు వి
ద్యాదయితుం" డటంచుఁ గొని।యాడెను మెచ్చి కవిస్వయంభు వే
వేదపురాణశాస్త్రముఖ।వేదిసి, వాగనుశాసనుం డతం
డైదవవేద మిచ్చెఁ, గృతి। నందఁడె బ్రహ్మత రాణ్మరేంద్రుఁడున్.

ఉ. తొమ్మిదినూఱు లీజరుగు। దుందుభికిన్ మనరాణ్ణరేంద్రు కా
ల మ్మఖిలమ్ముఁ దద్రమ ఖి।ల;మ్మతఁ డిడ్డవి నట్లె; కాని స్వ
ర్గమ్మున భోజరాజు సరి।గద్దియ భర్తనునిల్పి, సామన
స్యమ్మునఁ గ్రాలు నందు కృతి। సత్కవియావికిఁ జావులేదుగా.

ఉ. నాకమునుండి యొక్కపరి। నన్నయభట్టును, రాణ్ణరేంద్రుఁడున్,
రాకయొనర్చిరే నిటకు,। రాజమహేంద్రము వింపుసేయదే
నైకకళాలయంబులఁ, ద।దంధకృతుల్ గల కోశశాలలన్,
జేరుఱు ధూమనౌశకట।సేతుపథంబుల, సౌధవీథులన్.

మ. కురువంశాంకుర మేముహూర్తమున శం।కుస్థాపనం జేసెనో
పురముంగట్టను రాణ్మహేంద్రుఁడు మఱే।ముహూర్తంబునం గావ్యమున్
విరచింపం గవినన్నభట్టు పసుపుం। బిళ్లారిఁ బూజించెనో
సిరియున్ వాణి వసింత్రు నేఁడుఁ జెలిమిన్। శ్రీ రాణ్మహేంద్రమ్మునన్.

మ. శ్రీయుతకృష్ణరాయలచ।రిత్రలవంటివి రాణ్ణరేంద్రు వే
చాయ వినంగరామిని య।శస్వినరచిహ్నపురప్రబంధపా
రాయణ మాచరించి వసు।రాయఁడు వానిజయంతి నెక్కవన్
వ్రాయఁగలారి వ్యాసరచనల్। వినఁగోరి ముగించు నింతటన్.

ఆంధ్రక్షత్రియులు - శరీరవ్యాయామము

శ్రీ మత్స్యవంశము జగన్నాథ భూపతిదేవ వర్మ గారు

ధర్మము అర్థము కామము మోక్షము అను నాలుగు పురుషార్థముల కాశ్రయభూతము లయి ఋగ్యజుస్సామాథర్వణంబు లను చతుర్వేదంబులు విలసిల్లుచున్నవి. అందు ఋగ్వేదంబునం దాయుర్వేదంబును, యజుర్వేదంబునం దర్థవేదంబును, సామవేదంబున గాంధర్వవేదంబును, అథర్వణవేదంబునందు ధనుర్వేదంబును నను నుపవేదంబులు గల్పితంబు లయ్యె. శిక్ష వ్యాకరణము ఛందస్సు నిరుక్తము జ్యోతిషము కల్పము ఇవి చతుర్వేదంబులకు నంగంబులుగను, మీమాంస న్యాయశాస్త్రము పురాణము స్మృతి యివి ఉపాంగములుగను నేర్పరుపఁబడియె. ఉపవేదములునాలుగు-అంగములు ఆరును-ఉపాంగములు నాలుగును-మొత్తము పదునాలుగును వేదార్థమును వేదమహిమను దెలిసికొనుటకు సహాయము చేయుచున్నవి. వేదపురుషునకుచతుర్వేదంబులు మధ్యకాయము. శిక్షాది షడంగములు అంతరంగములు. మీమాంసాదికము లగు ఉపాంగములు బహిరంగములు. ఆయుర్వేదము మొదలగు ఉపవేదములు వేదపురుషునకు ప్రధానులవంటివి. అష్టాదశపురాణములును అష్టాదశోపపురాణములును ధర్మశాస్త్రమును మూలస్మృతులు పదునెనిమిదియును ప్రాయశ్చిత్తకాండమును వ్యవహారకాండమును సూతశాస్త్రమును (అనగా సారథ్యమును) గజశాస్త్రమును అశ్వశాస్త్రమును వ్యూహశాస్త్రమును సాముద్రికశాస్త్రమును మల్లశాస్త్రమును ద్వాత్రింశదాయుధసాధనంబులును దేహపరిశ్రమమును యోగశాస్త్రమును శివప్రోక్తములగు ఇంద్రజాల మహేంద్రజాల మహామాయాశాంబరములును మొదలుగాగల చతుష్షష్టితంత్రములు మొదలగు అఱువదినాలుగువిద్యలను నేర్వక యే ఉత్తమక్షత్రియవంశంబున జన్మించితిమని వర్ధిల్లుటకంటె మృతినొందుట మేలు. ఇందుపవేదోత్తమంబైన ధనుర్వేదము సకలజన రక్షణంబయి విలసిల్లునది కావున పూర్వంబున క్షత్రియు లీవిద్యను విడువక అభ్యసించిరి.

కాని ఈకాలమునందలి క్షత్రియులన్ననో విద్యావిహీనులయి రాజ్యమదాంధతచే స్నానభోజననిద్రామైథునాది సమస్తభోగముల నాసక్తులై సురాపానవ్యభిచారద్యూతక్షుద్రసహవాసంబులను దుర్వ్యసనంబులం దగిలి ధైర్య శౌర్య సాహస సత్య శౌచధర్మములు మొదలగు సద్గుణములను విడిచి-సోమరితనంబున బొజ్జలుపెంచి-నాలుగడుగులు నడువనైన సమర్థతచాలక- ఉస్సురుస్సురనుచు దేహపరిశ్రమలేనందున - బలహీనులయియుండి- విద్యాశూన్యులగు కొందఱు దేహపరిశ్రమను తగుమాత్రము గావించి ప్రదర్శించువిద్యలంజూచి సంతసించుచు- తమ బలసాహసమానధనంబులును రాజ్యంబును స్వాన్యులకు సమర్పించి వారలకు దాసానుదాసులయి ప్రవర్తించుచున్నారు.

క్షత్రియులు నీతికోవిదులును బలవంతులును గాకపోవుటచే దేహపరిశ్రమవిద్య విద్యాశూన్యుల పాలఁబడి తత్సంబంధములగు శాస్త్రములు నశించినవి. విప్రునకు వేదాధ్యయనంబును, క్షత్రియునకు క్షాత్రమును, వైశ్యునకు వాణిజ్యమును, శూద్రునకు త్రివర్ణసేవకత్వంబును విధింపఁబడిన కార్యంబులు. అందు క్షత్రియునకు బలంబునను విద్యావశంబునంగాని క్షాత్రం బఖండమంతంబై వెలుంగంబడదు. గాన తద్విద్యాభిలాషులయి క్షత్రియకుమారు లుండుట యుత్తమము.

దేహపరిశ్రమ ధనుర్విద్యామహిమముల నించుక విమర్శింతము. త్రిమూర్తుల కాదిమూర్తియగు బ్రహ్మమునందు లక్ష్యలాఘవదృఢములను శక్తిత్రయము లుద్భవిల్లి - అవి తమ శక్తిబలంబున నొక్కటొక్కటి మూర్త్యంతరంబులు గైకొని- లక్ష్యశక్తివాణీనామంబునను, చతుర్ముఖుని లాఘవశక్తి కమలాభిధానంబునను, శ్రీవిష్ణుని దృఢశక్తి దుర్గాఖ్యను చంద్రధరుని వరించినవి. ఇట్టి సనాతనదంపతులైన ముర్వురును యీలోకముల సృష్టిస్థితిలయంబులను చేయుచుందురు. అయ్యాదిశక్తిత్రయంబునే రాజససాత్వికతామసంబులని పౌరాణికులు వాడుదురు. ఇట్లేర్పడిన ఆరూపత్రయము లోకంబులు సృజియించుచున్న బ్రహ్మదరి కేగి నమస్కరించి- దేవా! సమస్తప్రాణులను సృష్టించి పనులువిభాగించి పంచుచుంటివి.

మాకును స్వర్గమర్త్యపాతాళంబునంగల సురాసుర గరుడ గంధర్వ యక్షకిన్నర కింపురుష సిద్ధసాధ్య గుహ్యకమనుజ విషధరాది ప్రసిద్ధులగు వీరపుంగవులకును పూజనీయంబగు కార్యమెద్దియో విచారించి నియమింపుఁడని వేఁడెను. చతుర్ముఖుఁడును చతుష్షష్టివిద్యలలో శ్రేష్ఠంబును- వీరపురుషసేవితంబును-నగు ధనుర్వేదకళను నిర్మించి సమస్త మార్గములకు కులాచారము ప్రశస్తమనియును, దానికంటె ధర్మము దశగుణిత మధికమనియును, ఆధర్మగుణముకన్న సత్యవ్రతము దశగుణిత మధికమనియును, ఈమూఁడుగుణముల నాశ్రయించి యుండు నది ధైర్యమనియును, అట్టి ధైర్యము పరాక్రమమందు నిలుచునని యును, పరాక్రమముగలవారలే వీరసింహులనియు శ్రుతులు నుడువుచున్నవి. కాన వీరాగ్రేసరులు దృష్టి బాహు భుజంబుల లక్ష్యలాఘవదృఢంబులను మీరు మువ్వురు వసింపుఁడని యానతిచ్చెను.

ధనుర్విద్యయందు దృఢశక్త్యంశము ధనువుగాను-లాఘవశక్త్యంశము నారిగాను - లక్ష్యశక్త్యంశము బాణముగాను - ఈత్రయము పరికరములుగను - ధన్వశక్తిసారము గోధగాను - శింజినీశక్తిసారము అంగుళిత్రాణ (కసినీ)గాను - కాంతశక్తిసారము తూణీరముగాను - ఈత్రయ ముపపరికరములుగను-ఈపరికరత్రయమును ఉపపరికరత్రయమును కలసి ఆఱువిధములుగను విభాగింపఁబడెను. సహస్రార్కప్రభాభాసితంబైన ఈశక్తిత్రయము వలన దుష్టనిగ్రహశిష్టప్రతిపాలనంబు జరుగుచున్నది. యీ సాధనషట్కవినియోగంబులును మిక్కిలి ప్రపంచింపఁబడినవి. ఎట్లనిన - ధనువుబాణములను జిమ్ముచు వామహస్తమందు బ్రకాశించును. మౌర్వి శరపుచ్ఛముల గ్రహించి ధనువు నాకర్షించును. చిత్తమెచ్చట నాటునో అటకు బాణముపోయి నాటును. శరమువిడుచునపుడు నారిదెబ్బ ఎడమచేయికి తగులకుండ గోధ రక్షించును. అంగుళిత్రాణము దక్షిణహస్తాంగుష్ఠమును కాపాడును. బాణముల నుంచుటకు తూణీర ముపయోగించును.

శ్రీవిష్ణునకు ధ్యానంబును సూర్యునకు నమస్కారంబులును శివునకు పత్రపూజలును భైరవాది సమస్త నీచదేవతలకు ప్రాణిహింసలును వారివారి మనఃప్రీతి కొఱకు పూజచేసి ఆదేవతలవలన మనోభీష్టవరములను బొందుదురు. అది గావున దేవతాప్రసాదంబు గోరువారలకు తదనుకూలంబైన యారాధనావిశేషంబునఁ గాని తద్దేవత ప్రసన్న గానేరదు. లక్ష్మ్యాదిదేవీత్రయంబు నకు అభ్యాసారాధనంబు గర్తవ్యంబై యుండు. అంత కాలంబు దృఢనిశ్చయుఁడై యభ్యాసంబను నారాధనంబు జేయుచుండు నంత దేవీకటాక్షంబు వడయుఁగావున నభ్యాసారాధనం బవశ్య కర్తవ్యము.

ఇఁకను దేహబలంబును శరీరపరిశ్రమను చర్చి తము:—— సాదాదండెములు జమిలిదండెములు గో దండెములు హనుమంతులఘువులు వాలుమొగ్గలు గుజీలు ముగుదారులు లేజము సంగిడీలు తిరువాళీలు ఆసనములు దండలు గతులు పసువుల్లు మొనలు కాయమానములు విసరులు ఉపపీడములు విన్నాళములు ప్రచారములు నఱకులు మల్లశాస్త్రము- ఈ మొదలుగా గల దేహపరిశ్రమవిద్యలను ప్రథమంబున నభ్యసింప వలయును.

రణరంగమున శత్రుసంహారమొనర్చు దివ్యాస్త్రములు:——బ్రహ్మాబాణములు గీలించి హుంకారం బొనర్చిన మాత్రంబున నొక యనూనంబైన తేజంబు ప్రళయాగ్ని సన్నిభంబై శిరంబున వెలువడిన నవి ప్రణవపూర్వకంబైన గాయత్రీ వర్ణంబుల గుప్తంబుజేసి - తదుచ్చారణంబున దత్తేజం బుద్భవంబుగా నియమించి - శరాకర్షణంబునమంత్రోచ్చారణంబును షట్త్రింశద్యోగంబులనెయ్యది సన్నిహితకార్యమై యుండు దానిందలంచు విధంబును తద్ధ్యానంబును-తల్లక్ష్యస్థానభేదంబులైన యంత్రంబులును గల్పించి యమ్మంత్రంబు పఠియించిన నంత నొక తేజము భయంకరాకారమును శ్వేతవర్ణమును గలిగి బ్రహ్మా రమ్మనుపేరిట మహాస్త్రంబై యుద్భవిల్లె. ఇంద్రాంశ బున నైంద్రంబును దహనాంశబున నాగ్నేయంబును యమాంశంబున యామ్యాస్త్రంబును ధర్మపాశము [కాలపాశము] నైరుతియంశంబున రాక్షసాస్త్రంబును వరుణాంశంబున వారుణాస్త్రంబును అనిలాంశంబున వాయవ్యంబును, గుబేరాంశమున గౌబేరంబును, రుద్రాంశంబున రౌద్రంబును, మేరునగేంద్రాంశంబున నచలాస్త్రంబును, అంబుదాంశంబున ఘనాస్త్రంబును, అనంతునియంశంబున నాగాస్త్రంబును, వైనతేయాంశంబున గరుడాస్త్రంబును, భాస్కరాంశంబున తేజోస్త్రంబును, గంధర్వాస్త్రంబును, హిమకరాంశంబున సోమశతాస్త్రంబును, మనుష్యాంశంబున మానవాస్త్రంబును, బ్రాహ్మణాంశంబున భార్గవాస్త్రంబును, వజ్రాంశంబున

వచభేదనాస్త్రంబును, దిగ్గజాంశంబున వారుణాస్త్రంబును దండచక్రము, (కాలచక్రము విష్ణుచక్రము) శైవశూలము ఐహికము బ్రహ్మాస్త్రము శిఖరిగద కౌమోదకీగద (శుష్కాశని, ఆర్ద్రాశని) పైనాకాస్త్రము నారాయణాస్త్రము ప్రమథాస్త్రము హయశిరము కాంచనాస్త్రము శక్తి కంకాలము మౌసలము కాపాలము కంకణము విద్యాధరాస్త్రము నందనాస్త్రము అసిరత్నము ప్రస్వాపనము ప్రశమనము సౌరము దర్పము శోషణము సంతాపనము విలాపనము దమనము కాందర్పము పైశాచము మోహనము తామసము సౌమనస్యము సంవర్తనము సత్యాస్త్రము మాయావంతము సర్వమాయాదమనము, తేజఃప్రదము తేజోపకర్షణము త్వాష్ట్రకము సుదామనము శివేషుమానవాస్త్రము ముసలము—యీమొదలగు దివ్యాస్త్రములు మూడువందలు గలవు. ఈదివ్యాస్త్రములకు మంత్రములును తల్లక్ష్యస్థానభేదంబులైన యంత్రంబులును తదాదిదేవతాధ్యాన రూపంబును తన్నియమంబులును తత్ప్రయోగదక్షిణంబులును తదుప సంహారక్రమంబులును నెఱింగి బ్రయోగింపనగు. అస్త్రములకు మంత్రమనఁగా తుపాకికి వాడఁబడు అగ్నిచూర్ణమువంటిది. యంత్రమనఁగా తుపాకికినాళము వంటిది. తంత్రమనఁగా నాళములో అగ్నిచూర్ణము-గుండు-వేసి గజముతో ధట్టించి చెవికాడలో అగ్నిచూర్ణము వేసి అగ్నితో ముట్టించుట మొదలగునవి. పైనివ్రాసిన అస్త్రములకు ప్రస్తుత మట్టి మంత్ర యంత్ర తంత్ర శాస్త్రములు మనహిందూదేశమందు నశించుచున్నవి.

శస్త్రములు:—సత్వవంతము సత్యకీర్తి ధృష్టిరభసము ప్రతిహారతరము పరాఙ్ముఖము అవాఙ్ముఖము లక్ష్యాక్షవిషమము దృఢనాభము సునాభము దశాక్షము శతవక్త్రము దశశీర్షము శతోదరము పద్మనాభము మహానాభకము సునాభకము డుందునాభము జ్యోతిషము కృశనము నైరాశ్యము విమలము యాగంధరము హారిద్రము దైత్యము ప్రశమనము శుచిర్బాహువు మహాబాహువు నిష్కలి విరుచి సార్చిర్మాలి ధృతిర్మాలి వృత్తిమంతము పితృసౌమనసము విధూతము మకరము కరవీరకము ధనధాన్యము కామరూపము కామరుచి మోహనము మారణము జృంభకము సర్వనాభము సంతానము వరణము రుచిరము మున్నగునవి.

ఆయుధములు:—బాణము ఖడ్గము తోమరము స్తోమము చేరి సృగము శక్తి యష్టి భిండివాలము పరిఘము పరశ్వథము — గద ప్రాసము ముద్గరము ముసలము శూలము పాశము చక్రము ముసుండి దంశము వజ్రము అశని హలము అరిష్టము క్రకచము కుంతము పరశువు వేణువు తోత్రము కుసూలము త్రిశూలము కఠారి కైజారు బాకు సూరి పేష్కష్షు మొదలుగాగల ఆయుధములు కర్మకరుల మనమునకుం దోఁచినటుల నిర్మించిరి. అట్టి ఆయుధపరిశ్రమ జేయవలయును. ప్రస్తుత కాలంబున ఐరోపాఖండవాసుల భౌతికశాస్త్రచర్చలు, శోధనలు చాల ప్రబలముగా నున్నవి. ఆశాస్త్రశక్తులు-పెట్రోలు-మోటారులు- విద్యుద్యంత్రములు-ధ్వని లేనితుపాకులు-పొగ లేనితుపాకిమందు-గొప్పఅగాదుగల ఫీరంగిగుండ్లు - విషజల విషవాయుప్రయోగములు - ఆకాశవిమానములు- విద్యులతలదళ్లు- బాంబులు కందకములు- వార్తాయంత్రములు- విద్యుత్కిరణములు - సెర్చిలైట్లు అదృశ్యవిమానములు- శబ్దగ్రాహియంత్రములు- జలాంతర్గాములు యుద్ధనౌకలు వాటిని కనిపెట్టుయంత్రములు తీగలేనివార్తాయంత్రములు టెలిఫోనులు తీగలేనిటెలిఫోనులు టార్పిడోగొట్టములు- మొదలగు సమస్త విద్యలకు పుట్టినిల్లని ప్రసిద్ధినొందిన మనభారతదేశము ఈకాలంబున క్షీణదశనొందినది. కావున తగు విధమున మన ఆంధ్ర క్షత్త్రియ కుమారులకై విద్యాశాలలేర్పరచి గురువుల నియమించి ఈప్రాచీన తమములగు క్షాత్త్రవిద్యల నభ్యసింపజేసినంగాని మఱల ఆర్యావర్తపు క్షాత్త్ర తేజము ముందటివలె సర్వతోముఖమగు నభివృద్ధి నొంద జాలదు.

అమృతాంజనమునకు సాటి వేరొకటి లేదు.

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే] [6, తంబుశెట్టి వీధి, మద్రాసు

ఆంధ్రవాఙ్మయనిరీక్షణము

ఆంధ్ర శేషగిరిరావు గారు

“మ. మహి మున్ వాగనుశాసనుండు సృజియింపన్ గుండలీంద్రుండు త, న్మహనీయస్థితి మూలమై నిలుప శ్రీనాథుండు ప్రోవన్ మహా
మహులై సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపువాటించు నీ, బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁ దత్ప్రాగల్భ్యమూహించెదన్.”
—రామరాజభూషణకవి

“దేశభాషలందుఁ దెలుఁగు లెస్స” యని రాయలవచనము. తీరుతీయములు కలిగి తెనుంగుబాస వీనులకు విందొనర్చు. మృదుమాధుర్యములఁ జూచుకొని దీనికి ‘Italian of the East’ అని పాశ్చాత్యపండితప్రకాండులు నామకరణ మిడిరి. ఆంధ్రభాష యనఁగా నాంధ్రునిచే మాటలాడబడు భాష యని కాని, లేక యాంధ్రదేశోద్భవమగు భాష యని కాని చెప్పవచ్చును. త్రిలింగదేశమునఁ బుట్టిన దగుటు తెలుఁగు తెనుఁగు అనియు వ్యవహరింపఁబడును. ఆంధ్రభాషలో నన్నయభట్టారకునకుఁ బూర్వ మనేకగ్రంథము లుండి యుండును. మనదురదృష్టమువలన తదుపలబ్ధి లేకపోయినది. క్రీ. శ. పదునొకండవ శతాబ్ది ఆరంభమునుండియు వాఙ్మయ మభివృద్ధి నొందినది. ఆంధ్రసారస్వతాభివృద్ధికాలమును నాలుగుభాగములుగా విభజింపవచ్చును. అందు 1. భాషాంతరీకరణయుగము. (11-15 శతాబ్దులు) 2. ప్రబంధయుగము. (16-17 శతాబ్దులు) 3. మధ్యమయుగము. (18-19 శతాబ్దులు) 4. ఆధునికయుగము (20-వ శతాబ్ది). ఇందు తొలుతటిదైన భాషాంతరీకరణయుగములోఁ గావ్యములు కేవల మర్థగౌరవముతో రచించిరి. ప్రబంధయుగములో శబ్దార్థముల రెంటికిని సమానముగ ప్రాముఖ్యము నిచ్చిరి. మధ్యమయుగములో శబ్దగౌరవమునే విశేషముగఁ బాటించిరి. కావున నీ కాలముననే భాష క్షీణింప మొదలిడెను. భాషాంతరీకరణయుగమందలి వాఙ్మయాభివృద్ధిని ప్రత్యేకించి విమర్శించుకొందము.

భాషాంతరీకరణయుగము-1 పాదము. 11-13 శతాబ్దులు

కవులు:—నన్నయభట్టు ప్రథమాంధ్రకవి. రాజరాజనరేంద్రుని ప్రోత్సాహముచేఁ గవితాప్రపంచమును సృష్టించినాఁడు. ‘భారత వేదవాక్య రసభావము తెలుఁగులేక నిస్సారమనస్కులై’ ‘కాసటబీసటే చదివి గాథలఁ ద్రవ్వు తెనుంగువారి’కినై భారతము పరివర్తింప దొరకొని ఆరణ్యపర్వము నాలవయాశ్వాసము సగమువఱకు రచించి కీర్తిశేషుఁడయ్యెను. ఈతనిరచన మృదుమధురమై—శబ్దాలంకారశోభితమై—సంస్కృతపదభూయిష్ఠమై - యుండును. మధ్యాక్కఱలు మొదలగు వృత్తములరచన నన్నయప్రాచీనతను వెల్లడిసేయును. ఈతని భాషాంతరీకరణము స్వతంత్రమైనది. తర్వాత తిక్కన విరాటపర్వము మొదలుకొని భారతభాగమును ‘ఆంధ్రావళి మోదముం బొరయ’రచించెను. నుడికారముగల తెలుఁగుఁబలుకుబళ్లఁ గూర్చుట యం దీతఁడద్వితీయుఁడు. తిక్కయజ్వ విరాటోద్యోగపర్వములందు జూపి ‘మహత్త్వకవిత్వపటుత్వ’సంపదలసదృశములు. పదంపడి ఈయిర్వురకు దుల్యుఁడగువాఁడు ఎఱ్ఱాప్రెగ్గడ. ఆరణ్యపర్వశేషపూరణమునం దీతఁడు నన్నయనే యనుకరించెను. ప్రబంధశైలికి ఇతఁడే మార్గదర్శి. ఈతని ప్రబంధశైలి ననుసరించి శ్రీనాథాదులు గ్రంథములను మనోహరముగా వ్రాసిరి. నన్నయ తిక్కన ఎఱ్ఱాప్రెగడలను కవిత్రయ మందురు. వీరాంధ్రభాషకుఁ బ్రామాణికకవులు. వీరి కవిత్వము పదాఱువన్నె బంగారమువలె నిర్దుష్టమైనది. తిక్కన భారతమును ముగింపఁగానే తర్వాతి కథయగు హరివంశమందలి యుత్తరభాగమును ‘నవీనకవితాసనాథుఁడ’గు నాచనసోమనాథుఁడు రచించెను. ఈతఁడు కల్పనాకౌశలమున-ప్రతిభావిశేషమున-బుద్ధివైశద్యమున- నిరుపమానుఁ డగుట నాంధ్రకవులలో మిన్న యనవచ్చు. కొన్నివిషయములలో నీతనికి సోమయాజియైనను తీసిపోవును. కేతన దశకుమారచరిత్ర మీసందర్భమున పేర్కొనఁ దగినది. పిమ్మట రంగనాథభాస్కరాదులు రామాయణమును తెనిఁగించిరి.

కవిత్వలక్షణములు:—ఆంధ్రభాష భట్టారకుతో నవతరించి తిక్కనకాలమునకే జాతీయత యేర్పడి మహోన్నతదశకు వచ్చినది. భారతకవులగ్రంథములు భాషాంతరీకరణము లయ్యును స్వతంత్రముగా నుండును. ఈకాలమున కవు లాంధ్రపదముల నధికముగా వాడుచు వలయుపట్ల సంస్కృతపదప్రయోగముఁ జేయుచు రసవంతమును మనోరంజకమునునగు కవిత్వము సెప్పిరి. ఈయుగమునందలి గ్రంథము లన్నియు భాషాంతరీకరణములే. కాని స్వకపోలకల్పితములు కావు. భారతకవు లెవ్వరును కేవలశబ్దాలంకారములను విశేషించి వాడియుండలేదు. నన్నయ కవనమందును, భాస్కరరామాయణ హరివంశములందునుఁ గొలఁదిగ శబ్దాలంకారములు కలవు. నన్నయ మొదలు సోమనాథునివఱకు నాంధ్రభారతి సర్వాంగసౌందర్యసౌకుమార్యసంపాదన మొనర్చుకొన్నది. ఈ యుగకవులు దీర్ఘసమాసములు వాడియుండలేదు. వీరు స్వతంత్రగ్రంథకర్తలు కాకపోయినను శక్తిమంతులు. వాఙ్మయధురంధరులు. ఈ కాలమందలి కవులు సాధారణముగా బ్రాహ్మణులే. అయినను బద్దెన నన్నెచోడులవంటి రాజకవులును లేకపోలేదు. తిక్కనకాలమునాటి కవులు మంత్రులుగా- రాజకీయతంత్రజ్ఞులుగా-యోధులుగా నుండిరి. ఈ యుగమందలి కావ్యరచన నీతిబోధకమును, మతవ్యాప్తికి తోడ్పడినది.

మతములు:—ఈకాలమున బ్రాహ్మణమతమే విజృంభించి యున్నను జైనగ్రంథములు కొన్ని తలసూపినవి. నిదర్శనము జినేంద్ర పురాణము. ఆదిత్యపురాణము. భారతభాగవత రామాయణాది గ్రంథ భాషాంతరీకరణము బ్రాహ్మణమతవ్యాప్తినొనర్చి జైనమతమును క్షీణింపఁ జేసినవి. నన్నయాదుల భారతభాగవతాదుల భాషాంతరీకరణములు జైన మతవిజృంభణ మడంచి బ్రాహ్మణమతప్రచారమునకే తోడ్పడెను. కాని వాఙ్మయాభివృద్ధికి గాదని వాఙ్మయచరిత్రకారునినిర్వచనము. వీరశైవమతావలంబకులు 'జానుతెనుంగు'లో గ్రంథములను రచించి మతప్రచార మొనర్చిరి. పాలకురికిసోమనాథుని పండితారాధ్యచరిత్రము బసవ పురాణము లను ద్విపదకావ్యము లిందుకు నిదర్శనములు.

పోషకులు:—ఆదినుండియు ఆంధ్రకవిత రాజపోషణమున వృద్ధిపొందినది. 11-13 శతాబ్దులలో మన వాఙ్మయమును పోషించినది చాళుక్యులు. చాళుక్యవంశజు లగు సత్యాశ్రయుఁడు యుద్ధమల్లుఁడు మొదలగువా రాంధ్రసారస్వతమును పోషించి రనుటకు నిదర్శనములు పెక్కు లున్నవి. చాళుక్యులు పిమ్మట చోళులు ఆంధ్ర కవిపోషకులుగా నుండిరి. అటుపిమ్మట కాకతీయులును, రెడ్లును ఆదరించిరి. నన్నయ నారాయణభట్టుల భారతము- మల్లనగణితము- విన్నకోట పెద్దన్న కావ్యాలంకారచూడామణి-చాళుక్యుల కాలము నాటి సారస్వతములు. తిక్కన రామాయణ భారతములు చోడులనాఁటి వాఙ్మయము. భాస్కరరంగనాథరామాయణములు కాకతీయులనాఁటివి. ఎఱ్ఱాప్రగ్గడ భారత రామాయణ నృసింహపురాణాదులు రెడ్లయాదరణమున బయలుదేఱిన సారస్వతము.

వాఙ్మయ రంగములు :—ఆంధ్రకవితాసతి గోదావరీతీరస్థమగు రాజమహేంద్రవరమున నన్నయచే సృష్టింపఁబడి క్రమముగా పినాకినీనదీప్రాంతముల స్వేచ్ఛావిహారములనుసల్పి-అద్దంకి ఓరుగల్లు ప్రాంతముల బాల్యావస్థను గడపినది. నన్నయకాలమున రాజమహేంద్రవరమును- తిక్కనకాలమున సింహపురియు-ఎఱ్ఱాప్రగ్గడకాలమున అద్దంకిప్రాంతములును-భాస్కరాదులకాలమున ఓరుగల్లును-నాచనసోమనాథునికాలమున విద్యానగరమును - వాఙ్మయకేంద్రస్థానములుగ నుండినవి.

ద్వితీయపాదము-14-15 శతాబ్దులు

కవులు:—ఈకాలము నాఁటి ఆంధ్రవాఙ్మయ విజృంభణమును తిలకించి మనము విస్తుపోఁగవలసినదే. పినవీరభద్రుఁడు అనంతుఁడు శ్రీనాథుఁడు బమ్మెరపోతన ఈకాలమందలి అనర్గళులగు కవులు. పినవీరభద్రకవి భారతకవులతోఁ దుల్యమైనవాఁడు. జైమినిభారతము శకుంతలాపరిణయము లీతనికృతులు. దృశ్యకావ్యములను ప్రబంధములుగా భాషాంతరీకరించుట కితఁడే ప్రథముఁడు. ఈశకుంతలాపరిణయరచనమే ప్రబంధనిర్మాణమునకు దారిచూపెను. అనంతుని భోజరాజీయము నూతన కథావర్ణనాంశములు కలిగి మృదువై మధురముగ నుండును. స్వతంత్ర గ్రంథరచన కితఁడే మార్గదర్శి. భోజరాజీయము స్వకపోలకల్పితగ్రంథములలో మొదటిది. శ్రీనాథుఁడు లాక్షణికుఁడైన గొప్పకవి. ఈతని సార్వభౌముఁడు 'చిన్నారిపొన్నారి చిఱుతకూకటినాఁటి' నుండియు భాషాసేవ నొనర్చినవాఁడు. 'కాశీఖండ మయఃపిండం నైషధం విద్వదౌషధమ్' అని కొనియాడఁబడు రెండుగ్రంథముల నొనర్చిన యాంధ్రీకరణమే యీతని పాండితీగరిమమును వెల్లడించుచున్నది. ఈతని సీసపద్యములొయ్యారఁపు నడకలు కలవి. ప్రబంధపరమేశ్వరునిచే నిర్మింపఁబడిన ప్రబంధశైలిని శ్రీనాథుఁడు సొంపుగా నింపుగా నభివృద్ధిపఱిచెను. తిక్కన సృజియించిన మహనీయస్థితిని శ్రీనాథుఁడు ప్రోచినాఁడు. ఇతని కవితాధార మత్తేభగమనిక గలది. ఇతఁడు దీర్ఘసమాసములను విశేషముగా బ్రయోగించెను. బమ్మెరపోతన భక్తిరసప్రధానముగా భాగవతముఁ దెనింగించిన ఆత్మగౌరవముకలిగిన కవిసత్తముఁడు. ధనమున కాశించి ఆంధ్రభారతిని కర్ణాటకిరాటకీచకుల కమ్మని మహాత్ముఁడు. లాక్షణికు లీతనిగ్రంథమున లక్షణదోషంబులు కలవందురు. ఇతని కవనమున శబ్దాలంకారములు మెండుకొనియుండును.

కవిత్వలక్షణము:—ఇది స్వతంత్రగ్రంథములు బయలుదేఱిన కాలము. భారతమందలి శకుంతలకథ శకుంతలనాటకము సమ్మేళన మొనర్చి స్వతంత్రముగాఁ బినవీరభద్రుఁడు శకుంతలాపరిణయము రచించెను. భోజరాజీయము నిర్వివాదముగా స్వతంత్రగ్రంథము. శ్రీనాథుని హరవిలాసము కొంతవఱకు స్వకపోలకల్పితము. భాషాంతరీకరణమన్న మాటయే కాని ఆంధ్రభాగవతము సంస్కృతభాగవతముకంటె పెద్దది. ఆంధ్రవాఙ్మయనిర్మాతలని మహాకవులని మనము కీర్తించు శ్రీనాథుఁడు పోతన్నగారు భాషావ్యాప్తికి చెఱియొక అర్గళమును దెచ్చి పెట్టిరి. అవి అత్యంత దీర్ఘతమము లగు ప్రౌఢసమాసములను వాడుట యొకటియును, శబ్దాలంకారాడంబరత్వము నెలకొల్పుట యొకటియు నని నాభావము. సంస్కృతాంధ్రభాషాపారంగతుఁ డగుట శ్రీనాథునకు దీర్ఘసమాసము లుపయోగించుట సులభసాధ్యమే. కాని పండితేతరులకది కొఱుకుపడని కొఱముట్టైనది. పోతన్న శబ్దార్థముల రెంటికి సమానగౌరవ మిచ్చి సామర్థ్యాతిశయముతో శబ్దార్థాలంకారము లుపయోగించెను. వారితర్వాతికవులు అవిమృశ్యమగు వికారముదెచ్చిరి.

మతములు :—భాషాంతరీకరణయుగపు ద్వితీయపాదములో రామానుజశిష్యు లగు శ్రీవైష్ణవులును, మధ్వాచార్యశిష్యు లగు మాధ్వులును అనేకాంధ్రగ్రంథములను వ్రాసి వారివారి మతసిద్ధాంతప్రచారమును, ఆంధ్రసారస్వతాభివృద్ధిని నొనర్చి కీర్తికాయు లైరి. శ్రీనాథుని కాలము నాఁటికి యవనసంపర్కము కలిగినది.

పోషకులు :—పిల్లలమఱ్ఱి పినవీరభద్రుని కాలమున కృష్ణదేవరాయల పూర్వులును, శ్రీనాథుని కాలములోఁ గొండవీడు రాజమహేంద్రవరము రెడ్లును ఆంధ్రసారస్వతమునకు పోషకులుగా నుండిరి. పోతన లక్ష్మీదేవిని తృణీకరించి సరస్వతిని ఆత్మగౌరవమున నిలిపెను.

వాఙ్మయ రంగస్థలములు :—ఆనెగొంది రాజమహేంద్రవరము లీకాలమున వాఙ్మయరంగములు. రాజమహేంద్రవరము భాషాంతరీకరణయుగపు టాద్యంతములందు సారస్వతకేంద్రస్థానముగా నుండుట విశేషము. పుట్టినిల్లు విడిచి దూరమేగిన ఆంధ్ర

భాషాయోషను తిరిగి జన్మస్థానమునకుఁ దెచ్చినవాఁడు శ్రీనాథుఁడు. ఆంధ్రభారతిని శ్రీనాథుఁడు దేశమంతయుఁ ద్రిప్పినాఁడు. ఈ యుగమందలి తక్కినపాదములలోఁగూడ నించుమించు నిదియే.

ప్రబంధయుగము. 16-17 శతాబ్దులు

భోజరాజీయశకుంతలాపరిణయములను- శ్రీనాథుని దీర్ఘసమాసములను - సీసపద్యములను పోతరాజు శబ్దాలంకారములను—శంభుదాసుని ప్రబంధశైలిని - ఆదర్శముగాఁ గొని ఈయుగమున స్వతంత్రగ్రంథములను వ్రాయ మొదలిడిరి. పెద్దన తిమ్మన కృష్ణదేవరాయలు రామరాజభూషణుఁడు సూరన రామకృష్ణుఁడు వీరలు ప్రబంధకవితాతారాపథమున దివ్యజ్యోతులు. మనుచరిత్ర రచించి ప్రబంధములకుఁ బెద్దన్న మార్గదర్శి యయ్యెను. మారనమార్కండేయపురాణమునుండి కథావస్తువును గ్రహించి - విస్తరించి - మెఱుంగుపెట్టి - మనుచరిత్ర వెల్వరించెను. ఇందలి అల్లికజిగిబిగి నిరుపమానము. ప్రకృతివర్ణనలు మనోహరములు. తిమ్మన పారిజాతాపహరణము ముద్దులుమూటగట్టుచుండును. "ముక్కుతిమ్మనార్య ముద్దుపలుకు" అను చాటువు నతురాస్యులైన ఆంధ్రులలో నెఱుంగనివా రరుదు. కృష్ణరాయలాముక్తమాల్యదను రచించి తన సారస్వతాభిమానమును వ్యక్తీకరించినాఁడు. ఇతఁడు మానవజీవితపరిశీలనమునం దసదృశుఁడు. ఆముక్తమాల్యద నారికేళపాకమునఁ బడినది. అయినను అద్భుతజనకములైన ఇందలివర్ణనలు హృదయరంజకములు. మాంధాతృచరిత్ర కాళహస్తీశ్వర మాహాత్మ్యము మొదలగు మధ్యరకపుగ్రంథము లిప్పటివే. ధూర్జటికాళహస్తీశ్వరశతకము గంగా ప్రవాహప్రతీకాశమగు ధారావేగము కలది. రామరాజభూషణుని వసుచరిత్ర శబ్దాలంకారములందు భాగవతమును మించెను. భాషావిషయములో నేగ్రంథమును వసుచరిత్ర కీడురాకపోయినను కథాసంవిధానమందు-సంభావనసమీచీనతయందు-వర్ణనసందర్భమందు - వసుచరిత్ర యధమగ్రంథము. పింగళిసూరన ప్రబంధయుగమునఁ జక్రవర్తి. ఈతనిగ్రంథములు అన్నియును రత్నములు. ఆంధ్రభాష కీతఁడొనర్చినసేవ వర్ణనాతీతము. రాఘవపాండవీయము ద్వ్యర్థికావ్యము. ప్రభావతీ ప్రద్యుమ్నము జాతీయములకునిలయమై-మనోహరమై-నాటకసాంప్రదాయములు కల ప్రబంధము. కళాపూర్ణోదయము కథాసంవిధానమున మిన్న. వ్యర్థపదములు మందునకైనలేకుండ తెన్నాలిరామలింగము పాండురంగమాహాత్మ్యమును రచించెను. పాండురంగమాహాత్మ్యములోనికథలు నీతిబోధకములు. ఇందలి నిగమశర్మకథననుసరించి కందుకూరు రుద్రకవి నిరంకుశోపాఖ్యానమను రసవత్ప్రబంధము రచించెను. పాండురంగమాహాత్మ్యముశైలి యనుకరణీయమైనది. నిర్దుష్టమైనది.

కవిత్వసామాన్య లక్షణములు:— మనుచరిత్రరచన దుర్నీతిబోధక మాయెను. ఇందలి రతివర్ణనలు దూష్యములు. వసుచరిత్ర రచనకుఁ బూర్వపు కవులు మనుచరిత్రనే యనుసరించిరి. ఇది మొదలుకొని యనుకరణమే కవిత్వమైనది. ప్రబంధకవులు విశేషసమ్మానములు బడయుటచేఁ గవులు ప్రబంధములు కుప్పతెప్పలుగా రచించిరి. ప్రస్తుతము మనకాలమున నాటకరచనకూడ నిట్లే యున్నది. మనుచరిత్ర రచనానంతరము భాషకు మూఁడున్యూనతలు సంభవిల్లినవి. అవి— కవులు యౌచిత్యమును గమనింపక కేవలము అనుకరణపై నాధారపడుట. శ్రీనాథపోతనల దీర్ఘసమాసాలంకారముల యాదర్శము. భాష కవుల కధీనమై యుండుటకు మాఱు కవు లీభాషకధీనులై నిఘంటువులపై నాధారపడుట. ఇఁకను రామరాజభూషణుని వసుచరిత్రతో మనభాషకు నాల్గవన్యూనత సంభవించెను. వసుచరిత్ర తరువాతి ప్ర ధము లన్నియు దానికి ప్రతిమలే. ఈకాలములోనివాఁడైనను జేమ వేంకటకవి 'పూమొగ్గలవలె తమకుఁదామే విడు శ్లేషలతో' చవు రచనలతో అనుద్వేగకరములగు వర్ణనలతో-విజయవిలాసమును విరచి ధన్యుఁడాయెను. అడిదముసూరకవి కూచిమంచితిమ్మకవి మొదలగు పప్పులోఁగాలు వేసిరి. పింగళిసూరన్న ద్వ్యర్థికావ్యరచనతో న్యూనత కలిగెను. రసవిజృంభణము- శయ్యాలాలిత్యము- కథా త్కారము- శ్లేషకావ్యములందుఁ బూజ్యములు. అనఁగా నభా లనుట. కావున నదిమొదలుకొని భాష క్షీణదశ నొందినది.

పోషకులు - వాఙ్మయరంగములు :— ఆంధ్ర తిని జయంత్యుత్సవములతో పల్లకులపై నూరేగించినది యీయుగ కృష్ణదేవరాయల 'భువనవిజయమున' వెల్వడినగ్రంథము ల నాంధ్రకవితాసతికలంకారములు మనసారస్వతాభివృద్ధికాలములో 'అగస్టన్ ఏజి', అనవచ్చును. తంజావూరు రాజులు - మధురనా కులు- శక్తికొలది సారస్వతమును బోషించిరి. విద్యానగరమే ఈయు మందలి సరస్వతీనిలయము.

మధ్యమయుగము- 18-19 శతాబ్దులు

కవిత్వసామాన్యలక్షణములు :— మధ్యమయుగ భాషాయోష కురూపయై కుంట నారంభించినది. ఇదివఱకే వ్యా యున్న న్యూనములు గాక మఱిరెండు న్యూనములు వచ్చినవి. మొద అచ్చతెనుఁగుగ్రంథములు. పొన్నగంటి తెలగనార్యుఁడు యయాతి నచ్చతెనుఁగులో రచించి భాషను విధ్వస్తమొనర్చినాఁడు. మహా లనిపించుకొనుటకైఁ గూచిమంచి తిమ్మనాదు లచ్చతెనుఁగులో గ్ర ములు కురియించిరి. వీరి గ్రంథములు సారస్వత వినాశనమునకుఁ దో డినవనక తప్పదు. 2. నిరోష్ఠ్యాదినియమములతో గ్రంథరచనము. అధు లగు శ్రీవీరేశలింగముపంతులుగారుకూడ నిరోష్ఠ్యాది నియమ ము గ్రంథములు వ్రాసి భాషాదేవిని బంధించుటలో పాల్గొనఁగల్గిరి. ఉ కావ్యమనఁదగినది యొక్కటియు నీమధ్యమయుగమున వెడలలేదు.

అష్టాదశవర్ణనలు-శృంగారరసము:— ఈయు వారు ప్రాచీనుల పద్యములనే మార్చి-మార్చి వ్రాసి వెలార్చిరి. లక్ష్మ తిమ్మకవి మొదలగువారు ఇందులకు దక్షులు. వీరితోఁ బ్రబంధ మున కవసానదశ సిద్ధించి- స్త్రీవర్ణనములు. మితిమీఱి- అష్టాదశ ప్రబంధమునకు ముఖ్యవిషయములుగ-నైనది. భోగపరాయణులైన వంతులు పోషకులుగా నుండుటచే అసభ్యశృంగారము ప్రధానమై కనుకనే ఈ ప్రబంధములు ఇప్పటినాగరకుల కనిష్టజనకములైయున్న శేషము వేంకటపతిగారి తారాశశాంకవిజయము ముద్దుపళనిరా సాంత్వనమును ఇందులకు నిదర్శనములు.

క్రైస్తవ వాఙ్మయము:— మహమ్మదీయసంపర్కము ప్రబంధయుగములో మహమ్మదీయగ్రంథము లేవియు వెల్వడకున్న ఇప్పుడు క్రైస్తవమతసంపర్కములో మాత్రము మతప్రధానము గ్రంథములు పొడసూపినవి. ఈయుగాంతమున బైబిలు వచనరూప వ్రాయఁబడినది. ఆంగ్లేయభాషలో బైబిలుశైలి (Standard st నిర్దుష్టమైనది. ఇఁక నాంధ్రమునందన్ననో బైబిలుశైలి విపరీతమై మహ్యముగనున్నది. ఇది ఇప్పటి పబ్లిసిటీబ్యూరోవారిశైలినిపోలియున్న

ఆధునికయుగము - 20 వ శతాబ్ది

ఆధునికయుగారంభముతో నాంధ్రభారతికి శుభదినములు

నవి. ఇంతవఱకుఁ గుంటుచుండినవాఙ్మయము కుప్పిగంతులు వేయుచున్నది. ఈయుగమునఁ బ్రజాదరణమే గ్రంథరచనకుఁ బురిగొల్పుచున్నది. ప్రభువులకు బదులు ప్రజలే పోషకులైరి. ముద్రాశాలలు ప్రతిపట్టణమునను నెలకొని ప్రతివ్యక్తియు సారస్వతాభివృద్ధికి కొద్దియో గొప్పయో పాటుపడుచుండుట శుభచిహ్నము. ముద్రాయంత్రస్థాపనతో వాఙ్మయాభివృద్ధి విశేషమైనది. పుస్తకములు చవుకగా సులభముగా నెల్లఱకు లభించుచున్నవి. విద్య సులభసాధ్యమైనది. ఆధునికాంధ్ర వాఙ్మయము పాలసముద్రమువలె అపారముగా నున్నది. అయినను నాయోపినకొలఁది ప్రస్తుతయుగమునందలి సారస్వతభాగముల నొక్కొకటిగాఁ దీసికొని చర్చింతును.

వచనము:—ప్రస్తుతము పద్యకావ్యములు ప్రజాదరణఁ బడయఁజాలకున్నవి. వచనగ్రంథము లాదరణీయము లగుట పదునెనిమిదవశతాబ్దినుండియు. మధ్యమయుగకవులవచనములు కొండవీటిచేదత్రాళ్లవలె దీర్ఘములై దుర్భేద్యములైన దుర్గములవలె నుండును. భారతకవులలోఁ—దిక్కనవచనముకంటె నన్నయవచనము మనోహరము. ప్రబంధములందలి వచనములు నిర్గమములేని దుర్గములు. నిఘంటుసాహాయ్యములేనిదే యవి లొంగవు. మధ్యమయుగములోఁ గొన్ని మనోహరవచనకావ్యములు రచింపఁబడినవి. జైమినిభారత మిట్టిదే. చిన్నయసూరి ఆంధ్రవచనరచనకు * గట్టి పునాదులు వైచిరి. ఆధునికవచనరచనయందు శ్రీ వీరేశలింగముగారే ఆదర్శకులు. ఇక నవలలను గుఱించి చర్చింతము.

నవలలందు సహజమగుమాధుర్యము కలదు. విమలాదేవి రాయచూరు యుద్ధము నవలాసారస్వతమున సుప్రసిద్ధగ్రంథములు. చిలకమర్తివారి నవల లాంధ్రభాష కలంకారములు. ఇంగ్లీషున స్కాటువ్రాసిన ఐవన్హో తాలిస్మానులవలె ఆంధ్రమునందు చిలకమర్తివారి కర్పూరమంజరి సౌందర్యతిలక చిరస్థాయులు. ఇప్పుడు పెక్కులు నవలలు బయలుదేరుచున్నవి. కాని వాఙ్మయాభివృద్ధి చేయలేని కాగితంపుకట్టలు. ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము ఇట్టి నవలలకు ఫ్యాక్టరీ. కనుక నవలలసంఖ్య పెఱుగుచున్నదే గాని జీవకళగల వాఙ్మయము అందుండి వెలువడలేదు.

౧ **ప్రకృతిశాస్త్రములు:**—ప్రకృతిశాస్త్రము లవశ్యముగా నాంధ్రీకరింపవలయును. పారిభాషికపదములను సేకరింపవలయును. ప్రకృతిశాస్త్రము లాంధ్రీకరించుటకును ప్రచురించుటకును ముఖ్యులు శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు. వారిదే విజ్ఞానచంద్రికామండలి. ఈ మండలినుండి చంద్రికాప్రసారము నిలచిపోవుట ఆంధ్రవాఙ్మయాభివృద్ధికి గొప్పలోపము. శ్రీ లక్ష్మణరావుగారి విజ్ఞానసర్వస్వసంపాదకత్వము మిక్కిలి స్తుత్యమైనది.

నిఘంటువు-వ్యాకరణము:—సూర్యరాయాంధ్రనిఘంటునిర్మాణముతో నిఘంటువు లేనిలోపము తొలఁగును. సమగ్రమగు వ్యాకరణముకూడ మనకు లేకయున్నది. మహామహోపాధ్యాయులగు వేదము వేంకటరాయశాస్త్రులవంటివారిట్టి కార్యములకు పూనుకొనునట్లుచేయుట ఆంధ్రులవిధి.

నాటకములు:—పూర్వకవులు నాటకములు రచింపరైరి. సంస్కృతనాటకము లాంధ్రీకరించుచోఁ బ్రబంధరూపముగాఁ బరివర్తించిరి. నిదర్శనముగ శృంగారశాకుంతలము ప్రబోధచంద్రోదయము చేకొననగును. శ్రీ సాధునివీధినాటకము నాటక మనిపించుకొనదు. నాటకవాఙ్మయాభివృద్ధి యాధునికమైనది. నాటకసారస్వతాభివృద్ధి-ప్రోత్సాహకరముగా-శుభప్రదముగా-లేదు. శతాధికనాటకకర్తలు ఇపు డాంధ్రదేశమున శతాధికు లున్నారు. అయినను ఉత్తమనాటకము లింకను బయలుదేరవలసినస్థితియే యున్నది.

పత్రికలు:—పత్రికలు నాగరకతకు ముఖ్యములు. నార్తక్లిఫ్వంటిపత్రిక మనదేశమునం దుద్భవిల్లిన బాగుండును. మనఁబత్రికాప్రచారము ఉత్సాహకరముగా లేదు. దినపత్రికలలో నాంధ్రపత్రికయును వారపత్రికలలో కృష్ణాపత్రికయును మంచి సేవ చేయుచున్నవి. ఆంధ్రపత్రిక ఉగాదిసంచిక లమూల్యములు. చిత్రపటశోభితములు. ఆంధ్రపత్రికను చూడనివాఁడైనను ఉగాదిసంచికనుమాత్రము చూచితీరును. ఉగాదిసంచికలోని చిత్రపటము లయస్కాంతములవలె జనుల మనముల నాకర్షించును. ఆంధ్రపత్రిక సారస్వతానుబంధము సారస్వతసేవ నిరుపమానముగా నొనర్చుచున్నది. ఆంధ్రమున సచిత్రమాసపత్రిక లేనిలోపము గొప్పదే. టాగూరుఅండుకోవారి 'కళ' ఈలోపమును కొంతవఱకు నివారింపగల దనవచ్చును. ఆంధ్రభారతి గ్రంథాలయసర్వస్వము మొదలగు సచిత్రమాసపత్రిక లిప్పుడు వెల్వడకుండుట శోచ్యము.

చరిత్రలు:—చరిత్రరచన మనకుఁ గ్రొత్తకాదు. కృష్ణరాయవిజయము రంగరాయచరిత్ర పల్నాటివీరచరిత్ర ప్రతాపచరిత్ర మొదలగునవి పెక్కులు చరిత్రలు పూర్వకవులు వ్రాసిరి. చారిత్రకసారస్వత ముత్సాహకరముగా వృద్ధినొందుచున్నది. వీరేశలింగము పంతుల ఆంధ్రకవులచరిత్ర- లక్ష్మణరావుగారి హిందూదేశచరిత్ర- వీరభద్రరావు ఆంధ్రులచరిత్ర- సోమశేఖరశర్మ ఆంధ్రవీరులు- వంగూరి సుబ్బారావు వాఙ్మయచరిత్ర - ప్రాచీనాంధ్రనౌకాజీవనచరిత్ర- మొదలగునవి ఇప్పటి చారిత్రకగ్రంథభాండాగారమునం దున్న చారిత్రికములగు గ్రంథములు.

రాజకీయవాఙ్మయము:— రాజకీయవాఙ్మయాభివృద్ధి ఉత్సాహకరముగా నున్నది. మహాత్మగాంధి నిరాకరణోద్యమఫలితముగా మనలో రాజకీయసారస్వతము తామరతంప రైనది. ఈసందర్భమున నూనికొండ సత్యనారాయణగారి రాజకీయగ్రంథానువాదములు స్తుత్యములు.

విమర్శనములు:—సత్యదృష్టిగలవిమర్శనలు మనలో లేవు. మనలో బ్రతిపక్షదూషణమే విమర్శనమని రూఢమైనది. వీరేశలింగము పంతులే యిట్టి పేరుగొనుటకు పాల్పడిరి. ఇప్పుడిప్పుడు మంచిమంచి విమర్శనములు వెలువడుచున్నవి. రామలింగారెడ్డి కవిత్వతత్త్వమును- మల్లాదివారి భారతవిమర్శనమును- తేవప్పెరుమాళ్లయ్య గ్రంథపీఠికలు- నిష్పక్షపాతవిమర్శనలు. బ్రహ్మయ్యశాస్త్రిగారి విమర్శనము లాంధ్రవిమర్శనవాఙ్మయమున విమర్శకాదర్శప్రాయములు.

ఉపసంహారము:— నేడాంధ్రభాష సర్వాంగసుందరముగా నున్నది. వచనగ్రంథములు వృద్ధియగుచున్నవి. నవలావాఙ్మయము వృద్ధికావలసియున్నది. ప్రకృతిశాస్త్రములు పత్రికలు వృద్ధియగునట్లు మనమెక్కువ పట్టుదల చూపవలయును. చారిత్రిక రాజకీయ విమర్శకవాఙ్మయాభివృద్ధి ప్రోత్సాహకరముగ నున్నది. సూర్యరాయాంధ్రనిఘంటు ప్రచురణమునకై ఆంధ్రులు స్వాతివానలకు ముత్తెపుచిప్పలవలె వేచియున్నారు. ఆంధ్రవాఙ్మయమునకు మున్ముందు సర్వతోముఖమగు నభివృద్ధిగల్గు దినములు లభించుగాక.

---

* ఆంధ్రవాఙ్మయ విమర్శకులలో బహుళసంఖ్యాకులు ఇందుల కంగీకరింపరు.—సంపాదకుడు.

ఆండ్రూసు మహర్షి

జనమంచి సీతారామస్వామి గారు

భారతపుత్త్రు లెప్పు డెట । బాధలు పడ్డ, నవెల్ల నీకుఁ జే
కూరినయట్లె యెంచి కడుఁ । గుందుచు వానిని దీర్ప నిత్యమున్
భూరి ప్రయత్నముల్ సలుపు । పుణ్యధనుండవు తెల్లవారిలో
నేరయినన్ భవత్సములు । పృథ్విఁగలారె! మహాత్మ! యాండ్రుసూ!

ఉ. శ్వేతశరీరమే మొదటఁ । జెందినవాఁడవు; కాని, నీవు మా
జాతికి మేలుచేయుటకు । సర్వవిధంబుల నున్నదేశమం
దాతతకష్టముల్ పడుట । నద్ధవళత్వమువోయి నీదు ప్ర
ఖ్యాతికి నబ్బుచున్నదిగ । దా! యిఁక శాశ్వతమాట యబ్రమే!

శా. నీనమ్రత్వము, నీదయాహృదయమున్ । నీశాంతిసంపత్తియున్
నీనిర్ణిద్రపరోపకారమతియున్ । నీశౌర్యధైర్యంబులున్
నీనిశ్చంచలభక్తియున్ బొగడఁగా । నేర్పెమియున్ లేదు నా
కానందంబది యెంతయైనఁ గల ద । య్యా హైందవోద్ధారకా!

మ. ఒకమాటయ్యెను నీదుదర్శనము నా । కోహో! మదింబుట్టె నీ
వొక బ్రహ్మర్షివటన్న భావ మది నీ । యుక్త్యమృతం బానఁగా
నిఁక నెంతో దృఢమైన దయ్యె భళిరా! । యే మెన్నఁడున్ మర్వలే
మకలంకంబగు నీదుజీవితము నో । యాండ్రూసు ధీరోత్తమా!

ఉ. కొందఱు తెల్లవా రమిత । కోపముతో నినుఁ దిట్టిపోయఁగాఁ
గొందఱు ముష్కరాధములు । కొట్టుట కుద్యమ మాచరింపఁగాఁ
గొందఱు రాక్షసుల్ మిగులఁ । గ్రొవ్వి నినుం బయికీడ్చుచుండఁగాఁ
హైందవజాతివృద్ధికి గదా । సహియించితి వెల్ల బాధలన్.

తే. తెలివియణుమాత్రమును లేక । పులినిజూచి,నక్కవాఁత పెట్టుకొనిన । ట్లక్కటకట!
తెల్లదొరల వేషము వేయు । నల్లదొరలు, సిగ్గుపడరేల నినుఁజూచి । నప్పుడైన !

తే. కామినీకాంచనాపేక్ష । గలుగనీక, యనృతవాక్యము లెన్నఁడు । నాడఁబోక
భరతజననీచరణసేవ । వదలలేక, యలరుచుండెడు నీకన్న । నధికుఁడెవఁడు ?

సీ. అస్పృశ్యతాదోష । మంతరింపకయున్న భరతదేశము ముక్తిఁ । బడయ లేదు
మనకందఱకు నైక । మత్యంబు లేకున్న భరతదేశము ముక్తిఁ । బడయ లేదు
స్వార్థపరత్వంబుఁ । జంపుకొనకయున్న భరతదేశము ముక్తి । బడయ లేదు
కష్టసహనశక్తి । గలిగించుకొనకున్న భరతదేశము ముక్తి । బడయ లేదు

గీ. అనుచు బోధించి, బోధించి । నట్లు చేసి దేశ మభివృద్ధి నొంద, రా । త్రింబవళ్లు
పాటుపడుచున్న నిన్నెన్న । వశమె మాకు? ధన్యచారిత్ర! భారత । దత్తపుత్ర!

తే. పరమదీర్ఘాయురారోగ్య । భాగ్యమొనగి,యీశ్వరుఁడు నిన్నెపుడు ర । క్షించుగాక
యనుచు బ్రార్థింతుమయ్య మే । మహరహంబు,సద్గుణగణ్య ఆండ్రూసు । ఋషివరేణ్య

శాస్త్ర మనఁగా నేమి?

పారనంది జగన్నాథస్వామి గారు, బి. ఏ., ఎల్. టీ.

ఆంధ్ర వాఙ్మయావిర్భావములలో నొకటి యైన నూతనపరిభాషలో - శాస్త్రము శాస్త్రీయ విచారణ శాస్త్రీయపద్ధతి శాస్త్రీయదృష్టి - మొదలుగా గల పదముల నుపయోగించునపుడు లేఖకుల అభిప్రాయ మేమియో, చదువరుల మనస్సున గలుగు సంస్కార మేమియో, స్పష్టము కాకుండుట సంభవించుచున్నది. ఎట్లనఁగా నాయుర్వేదవైద్యము శాస్త్రీయమని కొందఱును గాదని కొందఱును జ్ఞానవంతులే వివరించుచుండుట మనమందఱము నెఱుఁగుదుము. ఇళ్లే దయ్యములున్నవా లేవా? స్వప్నములు సత్యములా, లేక అసత్యములా అనెడు చర్చలలోఁ గూడ శాస్త్రీయపద్ధతి ఉన్నదని కొందఱును, లేదని కొందఱును వాదించుచున్నారు. పాశ్చాత్యవిజ్ఞానసంపర్కముకల వారు ఒక తీరునను, లేనివారు ఇంకొక తీరునను, ఈపరిభాషాశబ్దమును నిర్వచించుటను ఈవాదములకు ఈవాదములలో నుండు అస్పష్టతకును కారణ మగుచున్నది. పాశ్చాత్యవిజ్ఞానములో వాడఁబడుచుండు 'సైన్సు' అనెడు శబ్దమునకుఁ బర్యాయముగ దీనిని - అనఁగా నీశాస్త్రశబ్దమును-ఉపయోగించుచుండునటుల నందఱకును విదితమే. ఆవిషయమునే కొంచెముగ నిచ్చట విచారింతము.

విజ్ఞానచరిత్రమును పరీక్షించినచో విజ్ఞానసంపాదనము రెండుప్రకారములజరుగుచున్నదనిస్పష్టమగును. ఒకటి వ్యాప్తిప్రయోగపద్ధతి. రెండవది వ్యాప్తిసంపాదకపద్ధతి. వ్యాప్తి అనఁగా-ఒకసామాన్యమును వ్యక్తపరచు సూత్రమువంటిది. దానిని ప్రత్యేకసంగతులకు పట్టించి-అందుండి ఒక విశేషమును గ్రహించుట మొదటి పద్ధతి. ఇందులకు ఒక ఉదా.—"ఎచ్చటెచ్చట పొగయుండునో అచ్చటచ్చట అగ్నియునుండును." అనెడువ్యాప్తిని తోలుత ఒకపొగ కనబడుస్థలమునకు సంయోజించి, ఆస్థలమున తప్పక నిప్పుండి తీరవలయునని గ్రహించునపుడు అవలంబించెడిపద్ధతి. ఇట్లు ఎచ్చటెచ్చట సూత్రములను సిద్ధాంతములను న్యాయములను ప్రత్యేకవిషయములకు సంబంధించునట్లు తర్కించుచుండుమో ఆపద్ధతిని వ్యాప్తిప్రయోగపద్ధతిగఁ దలంచెదము. ఒకమారు సూత్రములు స్థిరమైనపిదప లభించుజ్ఞానము ఆసూత్రసంయోజనమువలనఁ గలుగుచుండును. ఈ పద్ధతిలో సూత్రములతథ్యతఁగుఱించి ప్రశ్న మేయుండదు. సూత్రముల ప్రయోగములోను సమన్వయములోను విచారణకు అవకాశముండును. కాని ఆసూత్రము ఋజువగునది కానిది అనుచర్చకు అవకాశ ముండదు. సూత్రములు అమోఘములు - అనాదులు - పరిపూర్ణములు - అనెడు అభిప్రాయము అట్టి స్థితిలోఁ గ్రమముగ స్థిరపడును. అపుడు జ్ఞాన మనఁగా సూత్రములను దెలిసికొనుట, సూత్రముల అన్యోన్యసంయోజనము ఎట్లని విచారించుట - సూత్రములను ప్రత్యేకసంగతులకు పట్టించుటమాత్రమే యగును. అంతియకాక నూతనసూత్రసంపాదనము కూడ అసంభవమగును. విషయ మెట్టిదైనను అల్పోత్కృష్టభేదము లేకుండ దానివిచారణ చేయవలెననిన దానికి హత్తెడు ఒక సూత్రమును, లేక రెండు మూఁడు సూత్రముల సంయోజనను నిరూపింపవలయును. ఇట్లు జరుగుటవలన జ్ఞానవృద్ధికి అరికట్టు కలుగును. ఈస్థితిని విశదపఱచుటకు పాశ్చాత్యదేశములో నొకప్పుడు తటస్థించిన ఒకవృత్తమును తెలియజేసెదను.

ఆ దేశములలో 300-1200 సంవత్సరముల సమయమున విజ్ఞానమంతయు వ్యాప్తిప్రయోగమేమై యుండెను. పూర్వము అరిస్టాటిలు మొదలైన పండితులు సంకల్పించిన జ్ఞానము క్రమముగా సూత్రిత మైనది. ఈజ్ఞానమంతయును ఆనాఁటి మతప్రవక్తల చేతులలోనుండెను. వారు పెద్దపెద్దమఠములను జేరియుండిరి. అట్టి మఠములలోనే అధ్యాపనము ఆరోజులలో జరుగుచుండెను. ఒకనాడు ఒకపెద్దమఠములో ఒకనికి ఒకసంశయము కలిగినది. చచ్చినచేప నీటిలో మునుఁగునా? లేక తేలునా? అని శంక. దాని నివృత్తికై సూత్రపర్యాలోచనము చేయవలసివచ్చినది. అదియే ఆనాఁటి విజ్ఞానపద్ధతి. అతనియొద్ద నున్న పుస్తకములను త్రిప్పి చూచినాడు. ఎక్కడను అతనికిఁ దగినసమాధానము కానరాలేదు. అందుచేతఁ దనకంటె

వ్యాపకుఁడైన పండితునిఁ జేరి సంశయనివృత్తికై ప్రార్థించి నాఁడు. మతస్థలములలో సంశయము తీరనిచో ఉపవాసముచేసి దైవప్రార్థనముఁగావించి నివృత్తియగుఁవఱకు ఉపవాస ప్రాయశ్చిత్తమున నుండవలసియుండును. ఆ యిద్దఱు పండితులును ఎంత శ్రమపడినను ఫలము కలుగక పోయినందున ఈ సంశయము క్రమశః మఠాధిపతి సమక్షమున నుంచఁబడినది. అంతట మఠస్థు లందఱును సభ చేసినారు. శంక తీఱలేదు. పూజాదులు కట్టి వేయఁబడినవి. పుస్తకములపరిశోధనము- భాష్యములసమన్వయము- పంక్తివిచారణము- ఒకవైపునను, ప్రార్థనలు- ఉపవాసములు- ప్రాయశ్చిత్తములు-ఒకవైపునను, ఇట్టిదౌర్భాగ్యస్థితికిఁగారణమైయుండుపాపమేమైయుండునని శోధన మొకవైపునను, మఠములో జరుగ నారంభించెను. పాపము. ఏమైనను సరియే. శంకకుఁదగిన సమాధానము కుదుర లేదు. పండితులెక్క వైనకొలఁది - భాష్యపంక్తుల సమన్వయచర్చ యెక్కువైనకొలఁది - శంకానివృత్తి తక్కువగుచుండెను. ఇట్లొకవారము నడువగా మఠాధిపతి మరణాంతః ప్రాయశ్చిత్త నిశ్చయమునకై ఒకమహాసభను గావించి చర్చ ప్రారంభింపించినాఁడు. ఈ అవస్థను జూచుచుండిన బాలకుఁడొకడు భయభక్తులతో వణకుచు లేచి నిలుచుండి మాటాడ ననుజ్ఞను వేఁడునట్లు సూచించెను. అనుజ్ఞనుబొంది పండితశిరోమణులారా! మఠాధిపతీ! నాకొక సాధనము తోఁచినది. ఈశంకను తీర్చుటకు ఒక చిన్ననీళ్ల తొట్టిలో ఒక చచ్చినచేపను వేసి చూడగూడదా యని ఆవిద్యార్థి పలుకగా అందఱు ఆసభలో నున్నవారందఱు ఒక్కమాఱు ఆతనిని కసరి "ఈమాత్రము మాకు తెలియదని చెప్పవచ్చినావా" అని అఱచిరి.

వ్యాప్తిప్రయోగపద్ధతియే జ్ఞానమార్గమైనపుడు ఇట్టి దుస్స్థితి జ్ఞానమునకు ప్రాప్తించును. చాల కాలము నుండి మనము ఈదేశములో నిట్టి స్థితిలోనే యుండుచున్నాము. పూర్వులు సంగ్రహించిన విజ్ఞాన మంతయు సూత్రింపింపబడి మనకు భాష్యములమూలమున వ్యక్తము చేయబడుచుండుటచేత ఆసూత్రసమన్వయము ఆభాష్యనిర్వచనము అనెడు వ్యాప్తిప్రయోగపద్ధతిలో పడి కొట్టుకొనుచున్నాము. అందుచేత మనదేశములో శాస్త్రమనగా ఈపద్ధతి నవలంబించు వాటికే చెల్లుచున్నది. శాస్త్రమను శబ్దమునకు శాసించునది- అనగా ఆజ్ఞనిచ్చునది- అనెడు అర్థమును మన పండితులు చెప్పుచున్నారు. ఆ అర్థములో వృక్షశాస్త్రము ధర్మశాస్త్రము ఈరెండు శబ్దముల నిర్వచనమును పరీక్షింతము. వృక్షశాస్త్రసూత్రములు ఎవరిని శాసించును. సూత్రములు వృక్షములను శాసించునా లేక వృక్షములు సూత్రములను శాసించునా? ఏది సమంజసముగ నున్నది? ఆవిధముననే ధర్మశాస్త్రమున ధర్మసూత్రములు మనుజులను శాసించునా లేక మనుజులు వారి ప్రవర్తనద్వారా ధర్మసూత్రములను శాసింతురా? ఈవిచారణవలననే శాస్త్రశబ్దము మన పండితులచే ఎట్లు నిర్వచనము చేయబడుచున్నదో వ్యక్తమగుచున్నది.

వ్యాప్తిప్రయోగపద్ధతి నవలంబించునది శాస్త్రము కాదని చెప్పుట పొరపాటు. కాని యేసూత్రములను వ్యాప్తులను ప్రయోగించుటకు అది సిద్ధమగునో ఆవ్యాప్తుల గురించి శోధనలు అవకుంఠము కాగూడదు. వ్యాప్తిసంపాదనము అందుచేత నెల్లప్పుడును ముఖ్యము. వ్యాప్తులు అమోఘములు. ఎప్పటికిని కానేరవు. ఎందుచేత ననగా వ్యాప్తికి ఆధార మేమి అనెడు ప్రశ్నకు ఎల్లప్పుడును అవకాశము కలదు. ఆకారణముచేతనే పాశ్చాత్యదేశములో వ్యాప్తిప్రయోగవిజ్ఞానలోపములు విశదమైన నాటినుండి వ్యాప్తిసంపాదకవిజ్ఞానము ఉత్కృష్టమగుట తటస్థించినది. ఆలాగుననే శాస్త్రమను శబ్దము క్రమముగ వ్యాప్తిసంపాదకవిజ్ఞానమునకు ప్రవర్తకమాయెను. న్యాయముగ శాస్త్రమనగా రెండును నైనప్పటికి వ్యాప్తిసంపాదనవిచారణము ముఖ్యమగుటచే ఆపద్ధతికి ఆమాట చెందుట తటస్థించినది. శాస్త్రమనగా వ్యాప్తిని సంపాదించునది అని యర్థమాయెను. ఒకమాఱు వ్యాప్తిసిద్ధమైనపిదప జరుగవలసినది వ్యాప్తిప్రయోగమే కదా. చర్చ కలిగినచో ఆవ్యాప్తియొక్క తథ్యత గుఱించియే సందేహము కలుగును. అప్పుడు వ్యాప్తిసంపాదక నియమములను నిరూపించి ఆవ్యాప్తియొక్క ఆధారములను తెలియబఱుపవలసివచ్చును.

వ్యాప్తికి ఆధారము ఎల్లప్పుడును జరిగిన సంగతులు కదా. ప్రకృతిలో సంభవించెడు సంగతుల ఏకీకరణము చేసి అన్నిటికిని సంబంధించెడి సూత్రమును ప్రతిపాదింపవలయును. ఎట్లనగా- వృక్షములతత్వమును తెలియబఱచుసూత్రములకు ఆధారము వృక్షములు. ఆసంగతులనుబలపఱచి ఆవృక్షము లన్నిటికిని సరిపడు సూత్రమును ప్రతిపాదింపవలయును. ఒకవృక్షమైనను ఆసూత్రమునకు సరిప

నిచో ఆసూత్రమును అంగీకరింపజాలము. వ్యభిచారము లేని సూత్రమే సిద్ధాంత మనదగును. ఎపుడు ఒక్క వ్యభిచాగసంగతి యైనను కనబడునో అప్పుడే ఆ సూత్ర సామాన్యమునకు భంగము కలుగును. ఈసంబంధమును- అనగా సూత్రములకు ఆధారము సంగతు లనెడు సంబంధమును-అవలంబించునదియే శాస్త్ర మనదగును.

ప్రతివ్యాప్తికిని ఆధారము జరిగినసంగతులైనచో విజ్ఞాన సంపాదనమునకు సాధనములైన ప్రమాణములలో శబ్దప్రమాణ ముండనేరదు. వ్యాప్తియొక్క నిరంకుశ ప్రామాణ్యమును భంగపఱచునట్టి ఈశాస్త్ర పద్ధతి అంగీకార్యము కాని కాలములో మాత్రము శబ్దప్రమాణము అన్నిటికంటెను బలవత్తరముగనుండెను. అందుచేత శాస్త్రమునకును ఆప్తవాక్యమునకును విరోధము కలదని చెప్పవచ్చును. పాశ్చాత్త్య విజ్ఞానమునకు ఈ కాలమున శబ్దప్రమాణము నిరూపించుపండితు లెవరును లేరు. ప్రకృతివిషయములలోనే కాక ఆధ్యాత్మికవిచారణమందు సహితము వ్యాప్తికి ఆధారము లెల్లప్పుడు జరిగిన సంగతులే. శాస్త్రములను నిరసించెడి వ్యాప్తి యెట్టిదియు నుండనేరదని వారిసిద్ధాంతము. అందుచేత శాస్త్ర మనగా జరిగిన సంగతుల నాధారము జేసుకొను జ్ఞానమని నిస్సంశయముగ జెప్పవచ్చును.

శాస్త్రమునకు మఱియొక ముఖ్యలక్షణము కలదు. ప్రతివ్యాప్తియు శోధనార్హమైనదై యుండవలెను. అనగా ఎవరైనను ఏ దేశమందైనను ఎప్పుడైనను ఆవ్యాప్తియొక్క నిజానిజముల గురించి పరీక్షింప బూనుకొనునపుడు అట్టిపరీక్ష వీలైనట్లుండవలెను. పరీక్షజేయ బూనుకొను వారికి కొంత ప్రత్యేకజ్ఞానము ఆవశ్యకమే. ఆ జ్ఞానము సంపాదించుటకు ఆ తరువాత పరీక్షజేయుటకు సాధ్యము కానట్టి వ్యాప్తులకల్పనము అసంభవ మని శాస్త్రరీత్యా చెప్పవలసివచ్చును.

ఈచర్చవలన ఆధ్యాత్మికశాస్త్రమునకును జరిగిన సంగతులే ఆధారమని సూచింపబడుచున్నది. కాని ఆ శాస్త్రమునకు మాత్రము మరియొకవిశేషము గలదు. దానికి సంగతులు సాక్షాత్తుగ ఆధారములు కానేరవు. ఆధ్యాత్మికశాస్త్రచర్చలు ప్రత్యక్షబలమున జన్యములగు వ్యాప్తులసూత్రములపై నిలిచియుండును. అందుచేతనే యుక్తి ఊహ అనుమానము ఆధ్యాత్మిక శాస్త్రమునకు సాధనములు. ఆసాధనము లుపయోగించు సూత్రములకు ఆధారములు సంగతులు. అందుచేత సంగతులు ప్రకారాంతరమున ఆధారములగుచున్నవి. ఆ కారణముననే ఆధ్యాత్మికశాస్త్రచర్చయందు మతభేదములు మెండు. ఎన్నిమతము లున్నను ప్రత్యక్షశాస్త్రజన్యసూత్రములకు విరుద్ధమగు ఊహాచే నిర్మితములైన మతములు గ్రాహ్యములు కానేరవు. అదియే పాశ్చాత్త్యవిజ్ఞానవిశిష్టమైన ఆధ్యాత్మికవిచారణలలో పూర్వాధునికములకు గలవిశేషము. అందుచేతనే ఆధునికకల్పనములో ఆధ్యాత్మిక విచారణను శాస్త్ర మని కొందఱు పాశ్చాత్త్యపండితులు నుడువుచున్నారు. అందుకే వారి ఆధ్యాత్మచర్చలకు మనదేశమున ఆవశ్యకమైన ఉపనిషద్వాక్యములవంటి ఆప్తవాక్యముల శబ్ద ప్రమాణము కల్పింపబడలేదు.

కద్దరువస్త్రప్రబోధగీతిక

శ్రీ. సూర్యనారాయణ శర్మ గారు

జైయిలు కేగనైన । సిద్ధమై యెందఱో, సేవఁ జేయుచుండ । నీవిదేశ
వస్త్రమైన విడిచి । వరలజాలవా! యెంత యలసబుద్ధివైతి । వార్యపుత్ర!
చెఱలనుండి దేశసేవకు । లేతెంచు, తరుణమందు । స్వాగతం బొసంగ
నెట్లుఁ జనెదవయ్య? । యింక నీగుడ్డతో, లేశమేని అజ్ఞ లేదె! చెపుమ.
తల్లి యిచ్చు బట్ట । నొల్లక మాయల, మల్లి పంపునట్టి । మల్లుగుడ్డ
గట్టఁ దగదు నీకుఁ । గడు సధర్మము మాతృ, భక్తి విడకుమయ్య । భరతపుత్ర!
కదరుబట్టఁ గట్టఁ । గడు బరువౌ మోయ, లేమటంచుఁ బల్కు । లేమలార!
అందెలు కడియంబు । లాదియాభరణాల, కన్న భారమగునె యెన్నరమ్మ.
ఇతరుచేతియన్న । మే భుజింపని నైష్ఠి కాగ్రగణ్యులార । కరుణమీర
వినుడు! నామనవిని. । [illegible] దగదు । సీమగుడ్డ.

ప్రస్తుత ప్రజాపరిస్థితి

శృంగారకవి సర్వారాయుడు గారు

సృష్ట్యాదినుండి జాతిభేదము లున్నవి. ఇవి పరమేశ్వరకల్పితములే కాని మానవకల్పితములు కావు. ధర్మకర్మాను లిందులకుఁ బ్రధానకారణములు. వీనికి వేదము ప్రమాణము.

“ బ్రాహ్మణోఽస్య ముఖ మాసీత్
బాహూ రాజన్యః కృతః
ఊరూ తదస్య వైశ్యః
పద్భ్యాం శూద్రో అజాయత ”

యని పురుషసూక్తము.

అనఁగా పరమేశ్వరునిముఖమునుండి బ్రాహ్మణులు, బాహువులనుండి క్షత్రియులు, ఊరువులనుండి వైశ్యులు, పాదములనుండి శూద్రులు, పుట్టిరని భావము. వీనిపరమార్థము విచారింతము. ముఖమనఁగా వాక్కు. వాక్కే విద్య. విద్యాప్రధానులు బ్రాహ్మణులు. వీరే సర్వవర్ణములవారికి నుపదేష్టలు. విధివిధాననిర్ణేతలు. కావుననే భూదేవత లని వీరికిఁ బేరు వచ్చినది.

దైవాధీనం జగత్సర్వం మంత్రాధీనం తు దైవతం
తన్మంత్రం బ్రాహ్మణాధీనం బ్రాహ్మణో మమ దేవతా.

యని శ్రీకృష్ణభగవానుఁడుకూడ బ్రాహ్మణుఁడు తనకు దైవమని వక్కాణించినాఁడు. బాహు వనఁగా భుజము. భుజకార్యము శౌర్యము. శౌర్యప్రధానులు క్షత్రియులు. విలువిద్యచే వైరుల గెల్చి దిగ్విజయ మొనర్చి దుష్టశిక్షణము శిష్టరక్షణము గావించు రాజ్యపాలకులు రాజులు. క్షత్త్రచాపమున కీ విప్రశాపము తోడు. ఊరువన నుత్పత్తిస్థానము. ప్రపంచోపయోగమైన సమస్తవస్తువుల సముత్పత్తి కాధారభూతులు వైశ్యులు. వీరికిఁ గృషిపాశుపాల్యవాణిజ్యములు వృత్తులు. పశువులచే వ్యవసాయము, దానివలనఁ బంటలు. పండిన పైరుల క్రయవిక్రయరూపమే వాణిజ్యము. ప్రపంచము వీరితో నున్నది. పాద మనఁగా నడక. ప్రతిపని వీరివలన నడచుచుండుటఁ బట్టి సకల వ్యాపారప్రవర్తకులుగ నీ పాదుజు లైరి. కనుకనే ఈ చాతుర్వర్ణ్యమునకుఁ గ్రమంబుగ “ శర్మ వర్మ గుప్త దాస ” యన్న యన్వర్థచిహ్నములు వచ్చినవి. శర్మ అనఁగా సుఖము. సుఖాపాదకులు విప్రులు. వర్మ అనఁగా కవచము. కవచము శరీరమునువలె సర్వవర్ణములవారిని గాపాడువారు క్షత్రియులు. గుప్త అనఁగా దాచఁబడినది. పండించిన ప్రతిపదార్థము నక్కఱవేళకు దాఁచియుంచువారు వైశ్యులు. దాస అనఁగా భృత్యుఁడు. ప్రతికార్యమును నెఱవేర్చు సేవకులు శూద్రులు. బొందిలీలు మున్నగువారిలోఁ గూడ నీనాలుగుజాతు లున్నవి. ఇంత యేల ? అచేతనము లగు రాళ్లలోను - అనఁగా వజ్రములలోను - బ్రాహ్మణాదిజాతు లున్నవి.

నాలుగువర్ణములవారి పరస్పరసంయోగసంబంధములచేత నే విశ్వకర్మోపయుక్తలైన తక్షకశిల్పక రజక క్షురక ప్రభృతిక యగు నానా జాతి సముత్పత్తియు నైనదని మనుధర్మశాస్త్రము. జన్మభేదముచేతనే కర్మభేదము. ధర్మకర్మములను శ్రుతిస్మృతులు నిర్దేశించుచున్నవి. సృష్టికర్తచే నుద్బోధితములై వినఁబడునవి శ్రుతులు. తత్తద్ధర్మజ్ఞా సూచకములు స్మృతులు. మహర్షులు వానిని మన ప్రవర్తనలకై శాస్త్రరూపమున వెలువరించిరి. వారి యనుభవమునుబట్టి వ్రాయఁబడిన యా శాస్త్రము లసత్యములుగ నెన్నఁడుఁ గాఁజాలవు.

యుగభేదముచే వర్ణధర్మములు భిన్నము లైనవి. కృతత్రేతాద్వాపరకలినామకములు యుగములు. ఇందు సత్యధర్మశౌచాదు లొక్కొక్క పాదముచొప్పునఁ గ్రమంబుగాఁ దఱుఁగఁజొచ్చినవి. పాద మన భాగము. మంచిచెడ్డల హెచ్చుతగ్గులె యుగభిన్నతకు హేతువులు. ప్రకృతకాలము కలి. ఇందు అసత్యము- అధర్మము- మోసము- పరాభవము- గర్వము- దంభము- కామము- లోభము- మున్నగు దుర్గుణపరంపర మూర్తీభవించియున్నది. ఇందు పరోపకారముకన్న స్వార్థపరత్వము మిన్న. త్రికరణశుద్ధి తక్కువ. కలఁతలె వృత్తులు. ఇట్లెన్నెన్నో యున్నవి. పూర్వయుగములం దెంతయో ధర్మాదిసంపత్తి కలదని గ్రంథములు వర్ణించుచున్నవి. భారతభాగవతరామాయణములందలి యుత్తమోత్తమచరిత్రములు చదువుచున్నవే. మఱి వినుచున్నవే. భారతమునఁ బాండవుల ధర్మము - కౌరవుల యధర్మము - దృష్టాంతములే. మంచిచెడ్డ లెప్పుడును వెన్నెలచీకట్లవలె కలసియుండునవే. మంచిచెడ్డలలో నెయ్యది హెచ్చయిన నయ్యది యెన్నికకు వచ్చుచున్నది. మంచివాఁడనఁగానే చెడ్డ లేదనికాదు. చెడ్డతక్కువ. మంచియెక్కువ. చెడ్డవాఁడనఁగానే మంచిలేదని కాదు. మంచి తక్కువ. చెడ్డ యెక్కువ. ఇట్లే ధర్మాధర్మ హెచ్చుతగ్గులనుబట్టి యుగములు మార్పుఁ జెందు నని యార్యులు నిశ్చయించిరి.

ఇప్పుడు జాతి బ్రువత్వమే గాని శుద్ధజాతితలుమగ గాని కానఁబడదు. నామమాత్రమే జాతులు. ఇందులకు ముఖ్యకారణములు మూఁడు. ఒకటి యుగధర్మము. రెండు ప్రభుత్వము. మూఁడు సాహచర్యము. అధర్మాదిప్రవృద్ధమైన స్వభావము, యుగధర్మము. మంచికిఁ బోఁదలంచినను చెడ్డకై యీడ్చును. జాతిమతాదులను గూర్చి ప్రత్యక్షముగ జోక్యము కలుగఁజేసికొనమని యన్నను బరోక్షమునఁ దమవిద్యా వ్యాసంగమందును నుద్యోగసంగతియందును బంచమాది సర్వవర్ణ సమత్వ

దృష్టిని బ్రసాదించినది ప్రభుత్వము. నిరంతరమగు నిమ్నజాతిసంస్పర్శ సంభాషణాదిసంబంధము సాహచర్యము. ఇందువలననే ధర్మకర్మవైరుధ్యము తటస్థించుచున్నది.

కట్టు బొట్టు జుట్టు జాతినిరూపకచిహ్నములు. అవి యిప్పుడు విరుద్ధములు. బ్రాహ్మణులు పంచకచ్ఛలు పెట్టిన పంచెగట్టు. పైమీఁదఁ బంచె. ఉపవస్త్రము. నుదుట విభూతి. త్రిపుండ్రముపై గంధాక్షతములు. పిల్లజుట్టు. చేతిలోఁ బుస్తకమో. పంచాంగమో; రాజులు విఱిచికట్టు. కోరపాగా. అంగీ. నుదుటఁ దిరుచూర్ణపు టూర్ధ్వరేఖ. కొండెసిగ, చేతఁగత్తి. వైశ్యులు సాధారణపుఁ బంచెగట్టు. ప్రక్కలను జుక్కలుగల గంధపుఁదిర్యగ్రేఖ. మీఁద నక్షతపుబొట్టు. చేత గంటము. తాటాకు కవిలెకట్ట. శూద్రులు పంచెయెగగట్టు. పైని పంచె నెత్తిని పాగ. నుదుటఁ దిరుచూర్ణపురేఖ. సిగముడి. చేత ములకాలకఱ్ఱ. ఇది పూర్వాచారము. చూడఁగానే యివి యీ జాతివాఁడని తెలియఁజేయును. మఱియుఁ బేరుతుదఁ జేర్పఁబడు "శర్మ వర్మ గుప్త దాస" శబ్దములును జాతినిర్ణయమును జేయుచున్నవి.

ఇప్పు డప్పద్ధతి తప్పి, వర్ణనిర్ణయ మిసుమంతయు నెఱుంగ నీకున్నది. ఎల్లరు నొకరూపువారే! అందఱు రావులే. పంచెలుమాని కండువాలే కట్టుట. అదియుం బోయి విఱిచికట్లు. వానినిమించి యిజార్లు. పైమీఁద వేసికొనుటే లేదు. లోన షర్టు. పైనికోటు. మెడకు కాలరు. నెత్తికి టోపి. కాళ్లకు బూట్సు. కళ్లకు స్పెక్ట్సు.

బ్రహ్మక్షత్రవైశ్యులకు ద్విజు లని పేరు. వీరికే కర్మాధికారములు. "జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః" అని శాస్త్రము. కర్మసిద్ధిచేతనే యీద్విజత్వము, జన్నిదము వీరి కొకచిహ్నము. ఉపనయనాదిసంస్కారములు వర్ణోచితములు. ఉపనీతుని కొకటి. వివాహితునకు మూఁడు జన్నిదములు. వస్త్రాభావమున నాల్గు. యజ్ఞోపవీతము గాయత్రి బ్రహ్మప్రతిపాదక మని శ్రుతి కనుకనే దానిముడికి బ్రహ్మముడి యని పేరు. ఒక్కొక్కజన్నిదమునందు మూఁడేసి పేటలు. పేటకుఁ దొమ్మిదేసి పోచలు. మూఁడుతొమ్మిదు లిరువదియేడు తత్త్వములు. వానిముడి బ్రహ్మైక్యబంధము. ఇది వేదార్థము. ఇయ్యర్థ మెఱుంగరు. ఇయ్యుపాసనము చేయరు. ఏనూలుపోగో మెడలో నుండుటే చాలు నన్నకడకు దిగినది. వేదాధ్యయన మొనర్చు బ్రాహ్మణపత్తి పింజెతో నీజందెములను వడుకవలసిన దని నియమము. ఇట్టి నిష్ఠాపరులైన వేదవేత్త లరుదు. ఉండిరో- యింతతీరికగా వడుకరు. ఎవరో కొందఱుమాత్రమే జన్నిదములు వేసికొనువారు. చాలమంది తీసియే వేయుచున్నారు. ఇదేమి చిత్రమో. లేనివారు తెచ్చిపెట్టుకొనుచుండఁగా నున్నవారు పోఁగొట్టుకొనుచున్నారు.

ఇఁక వేషములలో నల్లవారు తెల్లవారలైరి. శీతలదేశపుదుస్తు లుష్ణదేశములవారి కెట్లు సరిపడఁగలవు? అచట శీతముచేత నీరు సైతము పేరుకొనును. సూర్యరశ్మి పట్టపగలేకాని కన్పట్టదు. వర్షములు తఱచు. మంచు విస్తారము. కావుననే టోపీలకుఁ బంచలు దింపఁబడియుండును. మూఁడునాలుగు తొడుగులు. కాళ్లకుఁ జేతులకుం గూడ మేజోడులే. ఇంత యేల? శరీరమాద్యంతము కప్పియుంచక తప్పదు. లేకున్న నొడలు కొరడుబాఱిపోవును. అంతటి శీతము కలుగుటంబట్టియే తెల్లబాఱియుండుట సూర్యరశ్మి తగులనిచోట మొలచిన మొలకలైనను దెల్లఁబాఱిపోవుట మనము చూచుచున్న విషయమే. ఎవరి కెయ్యది యుచితమో యయ్యది తగుఁగాని యన్యము తగదు.

మీసము లుంచుకొనవలసినవారు తీయించుట, కూడనివారు పెంచుట. చత్వారమున్నవాఁడు లేనివాఁడుగూడ సులోచనములు పెట్టుట. జేబుగడియారమో చేతిగడియారమో దాల్చుట. తఱచు కాఫీగాని టీగాని పుచ్చుకొనకుండుట నాగరకతాహీనతయైనది. ఇవి యుష్ణతత్త్వములకు వర్జింపవు. మీఁదుమిక్కిలి వీనివలన నెంద ఱెన్నిబాధలు పడుచుండిరో యెవరికివారికే? యనుభవము. హిందువులలోఁ బనిపాటులు గలవారికిఁ జలిదియన్న మంతబలమైనది మఱి లేదు. సర్వసస్యసమృద్ధియున్న మనకు షడ్రసయుక్తమైన భుక్తియే సౌఖ్యకరము. నిత్యకర్మములమాట యటుంచినను బితృకర్మము తప్పని దని కొంద ఱందురు. ఇదేమి తండ్రితద్దినమా యున్న సామెత వినుచున్నదేకదా! దానిని మానినవా రున్నారు.

మాతృభాష సంస్కృతము. ఇందే శ్రుతిస్మృతిపురాణాదిగ్రంథము లున్నవి. ఇదే యార్యభాష. దీని తరువాతిది దేశభాష. ప్రభువులయాదరణముగలది. దానివలన నుదరపోషణము నగుచుండునది. అందుచే నెందఱో తద్భాషాభ్యాసకు లుండుచువచ్చిరి. అన్యదేశభాష యనావశ్యకమైనది. ఇప్పుడు వేదము లడుగంటినవి. శాస్త్రములు సన్నగిల్లినవి. సంస్కృతముమాట యటుండ స్వభాషయే మోటైనది. అన్యభాష రుచి కెక్కినది. ఏల? జనాదరము. ఉదరభరణము కలదు. సేవకవృత్తి గౌరవపద మయ్యె. చదువఁగూడ దని కాదు. జాతిభేదము. స్త్రీపురుషవివేచనము లేక యెల్లవారు రాజభాషాభ్యాసమున కుపక్రమించువారే. సమర్థులు ధనము వెచ్చించి, సామాన్యులు తమకున్న మడిమాన్యములు తాకట్టుపెట్టియుఁ, ఇండ్లువాకిండ్లమ్మి, పేదలు యాచించి తెచ్చి, విద్య నేర్పింపఁ జొచ్చిరి. పెద్దవాఁడై యుద్యోగము చేసి తమ్ముద్ధరించుననియే వారియూహ. ఎంతచదివి పనిలోఁ బ్రవేశించినను బ్రప్రథమమున జీతము పదునైదే. ప్రస్తుతము కఱవుచే ముప్పదిరెండైనది. వ్యయపఱిచిన ద్రవ్యమునకు వడ్డియైనం గిట్టదు. ఎన్నఁటికిఁ బెద్దయుద్యోగమగును? ఎప్పుడు బాగుపడును? ఎందఱకని వచ్చును? విద్య వేలము వెఱ్ఱిక్రిందఁ బడినది. అన్యభాషాభ్యాసముచే స్వభాషయం దనాదరణము మాత్రమే కాదు. చాలవఱకు మఱపుకూడఁ దటస్థించుచున్నది. అనుభవముచేఁ జెప్పుచున్నాను. ఎందఱో తెనుఁగువర్ణక్రమమునే యెఱుఁగనివా రున్నారు. మాటలాడుటలో నూటికిఁ బదియంతులు స్వభాషాపదములు. తక్కినవన్నియు నన్యదేశ్యములే.

మనపండితులు ప్రసంగించు శాస్త్రసంగతులు రుచింపవు. అయ్యవియే యన్యు లన్యభాషలో నుపన్యసించినచో నాదరపురస్సరంబుగ

నాలించి బలే యని మెత్తురు. మే లని సంతసింతురు. నూతనమార్గద్రష్టల మని కొందఱు బుద్ధిమంతులు బయలుదేఱిరి. సమగ్రగ్రంథద్రష్టలు గాకుంటంబట్టి యట్టియూహలు పుట్టినవి. పూర్వులు విద్యలు గురుశుశ్రూషాగ్రాహ్యములని కొన్ని గోప్యములు గావించిరి. ఇప్పు డవి భాషాంతరీకరణములందు వివరణవిశేషసౌలభ్యము నందినవి. కాని ప్రతి విషయము మన శ్రుతులలో మనస్మృతులలో మనపురాణములలో నిదర్శింపఁబడినదే. లేనిది లేనేలేదు. సర్వగ్రంథముల వ్యాసంగము- వ్యాపకత్వము- లేమింజేసి స్వకపోలకల్పితములుగాఁ దోఁపవచ్చును. విమర్శకుల కది సులభగ్రాహ్యము.

చదువుచదువందు రేకాని గట్టెక్కుటకుఁ దనకెంతవట్టు కావలెనో యంత ముక్కునఁబట్టి కక్కుట తక్కగట్టి దొక్కముక్కయైన రాదు. లోకజ్ఞానము లేదు.

ఉద్యోగధర్మముచేత- విద్యాభ్యాసముచేత- సనాతనాచారములు జాఱినవి. నిరంతరము పంచమాదిజాతిసంపర్కము శూద్రప్రకల్పితభక్ష్యభక్షణము. వంటపూటింటితిండి. ఇందు తురకమరక యేకమె. తినువాఁడు తినుచుండు. వెళ్లువాఁడు వెళ్లుచుండును. తిన్న యెంగిలి తిన్నఁగఁ దీయరు. తినువారినిబట్టియే వెట్టువా రుందురు. తినువారు జోడుతీయనివారు కొందఱు. చొక్కాల తీయనివారు కొందఱు. పట్టుగుడ్డ చుట్టఁ బెట్టుకొనువారు కొందఱు. ఆచామన్న నాక్షేపించువారు కొందఱు. ఆచారమునకని కాదు కాని తెల్లవాఱలేవఁగానే మాత్రము సబ్బురుద్దికొని శిరస్స్నానము చేయు టొకటి కన్పట్టుచున్నది. ఎంగిలి యస్పృశ్యత యన్నవి యేకోశమునను లేవు. కాఫీ మంచితీర్థము మున్నగువానిలో జాతిభేదము విద్యార్థులే కాదు పెద్దలు ఉద్యోగస్థులు పాటించుట లేదు. సహపంక్తికి నంగీకరింతురు. రైలుప్రయాణమునఁగాని-నౌకాయాత్రలోఁ గాని- యిట్లే. ప్రయాణములోను-, తీర్థములలోను- కొంత యొప్పుకొందమన్నను ఇంట నుండియు శూద్రులచే నన్నము దెప్పించుకొని తినువారెందఱు లేరు? సర్వసమత్వము పాటింపవలెనని- నిమ్నజాత్యుద్ధరణము గావింపవలెనని- చెప్పువారుకూడఁ దమ క్రిందితరగతులవారితోఁ గలసి మెలసి భోజనభాజనాదులు గావించుట లేదు. ఎవ్వఁడును పైతరగతివారితోనే చేరఁగోరును. ఈసంగతి యొక్కరుఁ గనిపెట్టకుండుట గొప్పయనర్థక మైనది. మహర్షులు ద్వైతాద్వైతవిశిష్టాద్వైతము లని మతత్రయము. శంకరులు శైవ వైష్ణవ సౌర గాణాపత్య శాక్తేయాది షణ్మతములు నిర్ణయించిరి. ఇవి యాస్తికమతములు. జైనబౌద్ధాదులు నాస్తికమతములు ఆస్తికమతముల సిద్ధాంతీకరించి నాస్తికమతముల నిరాకరించిరి. మత మనఁగా జనసంఘముయొక్క సమ్మతి యని యర్థము. ము న్నెక్కడనో యొక్కఁడుగాని సర్వసాధారణముగా నెల్లరు స్వమతాచారులే. అన్యమతావలంబకులు గారు. ఒకప్పు డొకనిమతము భేదించె నేని ప్ర లో పెద్దలో పీఠస్థులో నిరోధించుచుండిరి. శిక్షించు వా రుండ భయముననే కాదు- స్వతస్సిద్ధముగనే ప్రతిజాతికిని ఆస్తికత గ “స్వధర్మో విగుణ శ్శ్రేయః పరధర్మా త్స్వనుష్ఠితాత్” అను స్వధర్మము విగుణమైనం బ్రశస్తము. పరధర్మ మెంతసగుణ న ప్రశస్తము. ఇప్పు డన్యమతావలంబనము ముఖ్యధర్మము. గాని ప్రభువులు గాని యేమందురో యన్న భయము పోయినది. గాలానుసారులే యైరి. ఇఁక మతము స్వేచ్ఛానుసారిగాక మ

ప్రజల ప్రవర్తనవైరుద్ధ్యమునంజేసి క్షోభములు సం చుట స్వభావసిద్ధము. తెలివితేటలు తాటాకుమంటలు. సందేహ తండోపతండములు. ఆలోచన లనంతములు- ఊహాపోహాలు కొలఁదినాయువులు తగ్గఁజొచ్చినవి. అకాలమృత్యువులు- బాల్య ములు పెచ్చుపెరుఁగుచున్నవి. భూమి నిస్సత్త్వమైనది. అందుత్పన్న చున్న ప్రతిపదార్థము నిస్సారమైనదే. వాని దిను ప్రాణు లేల నులు గారు? అందుచేతనే చిరాయువులు పుట్టుట తటస్థింప శరీరతత్త్వములు ద్వంద్వములు. ఆరోగ్యములు తక్కువ. మశూచి బొబ్బజబ్బులు వింతజ్వరములు ప్రబలి; వఱదలు వచ్చి; వానలు రైలు ప్రమాదములు పుట్టి; యింతకు మించి క్షామము- సంగ్రామము- బయలు వెడలి జనక్షోభము కల్పించుచున్నవి. పండియు రెండుదశలనుండి కఱవు పీటలుపట్టుకొనియుండినది. నష్టప్రద మేమనఁగా సంగ్రామము.

పూర్వాపరవిమర్శన చేసి చూడఁ దేలినవిషయ మొక్కటి. కత మీఱినది. బుద్ధివిశేషములు హెచ్చినవి. స్వాతంత్ర్యములు నవి. ప్రతిమనుష్యుఁడు, పేరుప్రతిష్ఠలకుఁ బ్రయత్నింపఁజొ స్వబుద్ధి నుపయోగింపసాగెను. విద్య గ్రహింపఁగడంగెను. విదే లతోడ సంబంధము. పరదేశసంచారము దేశచరిత్రపరిజ్ఞానము నాచారములకు దారిదీసినది. దీనంజేసి రాజ్యపాలనలోని లో ములు కనిపెట్ట ననువయ్యె. 'స్వరాజ్యస్థాపనమున కుద్యమము పడుచుండినవి. సాహసధైర్యాదు లుద్బోధితము లగుచున్నవి. రాజ లోచనములలోఁ బాలుగొనసాగిరి. ప్రజ్ఞావిశేషములచేతనే లలోను- రాజప్రతినిధికౌల్సిలులోను- లోకల్ బోర్డులలోను- ముని టీలలోను- కాంగ్రెస్సులలోను-యూనివర్సిటీలలోను- ఇంక నెన్నె యెన్నికఁగన్న పదవులలో- సభ్యత్వము సంపాదించి యాధిప సంగ్రహించి బిరుదము లార్జించి పేరుకెక్కిరి. కాల మొక్క నుండదు. మరల సనాతనధర్మములు జీవితములై యార్యా లుద్బోధితములై యార్యావర్త మన్వర్థసంజ్ఞను జెందఁగాత.

అమృతాంజనమునకు సాటి వేరొకటి లేదు.
చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే]
[6, తంబుశెట్టి వీధి, మ

ఉత్తమస్మృతి

వారణాసి లక్ష్మీనారాయణ శాస్త్రి గారు

ఏరులు పారగ రక్తము
కారును నిందనుచు ప్రజలు । కళవళపడగా,
దారసిలెగాదె రుధిరో
ద్గారి! తదుపశాంతి యిపుడు । తగు నొనరింపన్.

క. ధీరులు వీరులు కరుణో
దారులు భాగవతపాద । ధ్యాన జ్ఞానా
పారులు నగు నుత్తములను
కోరి భజించినను గొంత । గుణము నొసర్చున్.

క. కావునఁ దలచెద పెద్దల
భావలయంబునను శాంతి । పుట్టుటకొఱకై
యీవత్సరమున, ముందుగ,
ధీవరు వాల్మీకిముని ను । తింతును భక్తిన్.

క. వ్యాసుని హరిపదభక్త్యు
ల్లాసుని భజియింతు శాంతి । లభియించుటకై
ధీసురగురుఁడగు కాశీ
దాసుని స్మరియింతు శాంతి । ధరణికిఁ గలుగన్.

గీ. రామసేవాపరుండయి । కామ ముడిగి
రాజదండన నొందియు । రామభజన
మానకొనరించి ముక్తుడౌ । మాన్యుదలతు
రామపూజాభిలాషు మా । రామదాసు.

గీ. పరమభక్తునిఁ బ్రహ్లాదుఁ । బ్రస్తుతింతు
సమరసముని విభీషణు । నభినుతింతు
విమలవిజ్ఞానులౌ వారు । విష్ణువలన
శాంతిమార్గంబు జగతికిఁ । జక్కఁజేయ.

గీ. సత్యమార్గంబు దప్పక । జగతి నేలి
ప్రజలఁ దన కన్నబిడ్డల । పగిదిఁ బ్రోచి
యార్తపరిరక్షణంబునె । యాత్మరక్ష
ణముగఁ దలపోసికొన్న యు । త్తములదలతు.

గీ. సన్నయాదుల కొనరింతు । విన్నపంబు
ప్రజల కీ రుధిరోద్గారి । వత్సరమున
రక్తసంపర్క మేమియు । రానియట్లు
ధర్మకథనఫలంబును । ధారవోయ.

గీ. తనకుఁ దెలియని మెలకువ । లను గురుండై
తెల్పఁదగు నని మాటాడ । దివికిఁ జన్న
బాలగంగాధరుని పాద । పద్మములకు
భక్తి నర్పింతు పది వేల । వందనములు.

సీ. ధరణికంతకు ప్రబో । ధమును గల్పించి భా
స్కరుడు పోవగవచ్చు । చంద్రమాత్మ
పదునుఁదెచ్చిన నేల । పయిన విత్తనమిడు
పంటాతనిపిరుంది । వర్షమట్లు
మంత్రశక్తినిఁ దెల్పు । మానిసియలుగఁ దో
తెంచియుండిన యుప । దేష్టవోలె
జమదగ్ని రాముడు । చనఁ గల్గు సత్యధీ
ధాముడు దశరథ । రాముని గతి

గీ. బాలగంగాధరుడు భూమి । బాసినంత
వెలువడిన శాంతమూర్తిని । విష్ణుతుల్యు
మధురసంభాషు సర్వస । మ్మతమనీషు
గాంధిదేవుని స్మరియింతు । కరము మోడ్చి.

తామర తైలము

తామర, తీట, గజ్జికి మంచిమందు. డబ్బి 1-కి 6 అణాలు మాత్రమే.

అమృతాంజనం డిపో,
6 తంబుశెట్టివీధి, మద్రాసు.
199, ఫ్రేరిరోడ్డు, బొంబయి.

ఆంధ్రశృంగారకావ్యములు

రావు వేంకటరావు గారు

సంస్కృతాంధ్ర భాషాకోవిదుఁడును కర్ణాటభాషయందు ప్రచండపాండిత్యమును కలిగిన ప్రభువతంసమును కవిరాజు నగు శ్రీకృష్ణదేవరాయలు తన యాముక్తమాల్యదయందు—

" దేశభాషలందు దెనుఁగు లెస్స "

అని వచించెను. ఆంధ్రభాష విదేశీయులచేకూడ మిగుల మృదువైనదనియును మనోహరమైనదనియును గొనియాడఁబడినది. పశ్చిమఖండములయం దన్నిఁటిలో "ఇటలీభాష" ఎట్లగ్రస్థానమును వహింప దగినదో తూర్పుఖండములకుఁ దెనుఁ గట్టిదని పలువురు నుడివిరి. అట్టి మృదుమధురంబగు నాంధ్రభాషలో ప్రాచీనకవిశేఖరుల గ్రంథరాజములను విమర్శనపూర్వకముగఁ జదివినగ్రంథకర్తలు-మాతృభాషాగ్రంథములఁ బెక్కింటిని పఠించి-పాండిత్య మలవఱచుకొని-యసాధారణప్రజ్ఞాశోభితులై-తాతతండ్రులనాటినుండియు వచ్చు నిరర్గళకవితాధారతో గ్రంథరచనముజేసినట్లు విస్పష్ట మగును. ఆకవిశ్రేష్ఠులు సంస్కృతమునుండి పురాణేతిహాసాదులఁ దెనిగించియు నూతనకథల గల్పించియుఁ జమత్కృతివిజ్ఞానవిశేషంబుల వెల్లడించియు మనస్తోషజనకముగను గంభీరార్థప్రతిపాదకములుగ నుండునట్లును పెక్కు ప్రబంధములను రచించిరి. అందుండు పద్యాదులు పదలాలిత్యమును అర్థగాంభీర్యమును గలిగి యిక్షుఖండముల బోలి రసాలవాలములై క్రాలుచు నీతివిజ్ఞానదాయకములును సలక్షణములునై, అష్టాదశవర్ణనలతో సరసజనహృదయంగమములై, వీర హాస్యశృంగారకరుణేత్యాదిరసోపేతములై అమేయకల్పనలతో నొప్పుచుండును. అట్టి యుత్కృష్టగ్రంథములు రచించి భాషాప్రపంచమున కమితోపకారమును జేకూర్చిన కవిపుంగవులమేలు ఆలోకము మఱవజనదు.

పూజ్యు లగునట్టి యాపూర్వకవివరులలో గొందఱు సుధారసలహరులచందంబున-శ్రవణపుటపేయమై-నీతినిబోధించిలోకజ్ఞతనుచేకూర్పవలసిన కవితను-గుట్టువిడిచి బట్టబయలుగ శృంగారరసవర్ణనలకు వినియోగించినందున, నట్టిగ్రంథములు పామరులను భ్రమపెట్టుచున్న వని తలచి యంతరింపజేయ యత్నించుచుండిరి. ఒకవస్తువును సూక్ష్మదృష్టితో పరిశీలించునప్పుడు అందుండు సుగుణములను గ్రహించి దోషములను విడిచిపుచ్చుట ధర్మమే యైనను నందలి భాగోగులను వెలిపుచ్చుట స్వాభావికమై యున్నది.

సాధారణముగా ప్రబంధములయం దెందుఁ జూచినను కవివరులు కొలఁదిగనో గొప్పగనో శృంగారమును వర్ణించియే యుండిరి. కాని కొందఱు సౌమ్యముగను మరికొందఱు ధారాళముగను వర్ణించియుండిరి. ధారాళముగ జెప్పబడిన గ్రంథములలో గొన్ని నీతిదూరములై యున్నవనుట సత్యము. అట్టి గ్రంథములు పామరు లన నేల? ఒక్కొక్క ప్రాజ్ఞులగూడ నీతిబాహ్యులనుగఁ జేయుననుట నిక్కము. రాజ క్షీరనీరములను వేఱుచేయుపగిది నుచితభావములను గ్రహించుట ధ యైనను, ఉచిత భావములతో పాటు అనుచితభావములుకూడ మన నాటఁబడుననుట నిశ్చయము. అదియునుఁ గాక కొన్నిగ్రంథ నుచితభావములు లేకుండుటయేగాక మిక్కిలి యనుచితవిషయ ఉద్బోధకములుఁగూడనై యున్నవి.

తారా శశాంకవిజయాదిగ్రంథములు కేవలము శృంగా ప్రధానంబులగు కావ్యములై దుష్టవర్ణనములతో నీతిబాహ్య యున్నవి. మన శృంగారకవులు తమకుగల యకుంఠితకవితా మదనకదనరంగమున మల్లయుద్ధముజేయ మఱలించిరే గాని మం మునకు ద్రిప్పరైరి. ఉదాహరణార్థము ఒక్క తారాశశాంక మును చూచినఁ జాలును.

" లోకములోనఁ గొంద ఱబలుల్ ....తా
టాకులలోన వ్రాసిరి పరాంగనఁ గూడినఁ బాప మంచు "
"ఎన్ని పువ్వులన్ వ్రాలదు త్రేఁటి యట్లు
మగవాఁ డనువానికి దోస మున్న దే "

ఇత్యాది యవినీతికరము లగు విషయములతోడను,

" సీ. కన్నొతలాగించి కాంతమోము గదించి

అను నీ మొదలగు జుగుప్సాజనకములగు వర్ణనలతోడను నిండియుం తొలుత కథాభాగమే అప్రశస్తమై యుండగాఁ గర్ణకఠోరము నుడువులు అందులకు సహకారములా? శృంగారరసమును జిలికిం నన్న రసౌచిత్యమును గమనించి రమ్యతరముగా రచింపవలెనే లోకానంగీకారము లగు విషయములలో, కంజాస్త్రకయ్యమునఁ చాశీతిబంధనావిధానమును విప్పి చెప్పరాదు. చెప్పినను అదిశృంగా కానేరదు. అట్టివర్ణనలు పాఠకులకసహ్యమును విసువును జనింపజేయు

ముద్దుపళనిప్రణీతంబైన రాధికాసాంత్వనము మృదుమధు భూయిష్ఠమై, సరసంపుబల్కుల కాకరమై యున్నను కథాంతము ఆలుమగలాటలను వివిధగతుల విస్తరించి వర్ణించుటయందే తన జాణతనమునుఁ గనఁబఱిచెను. ఆంధ్రభాషలో నిట్టి దుర్నీతికర కావ్యము వేఱొండు కానరాదు. కావ్యలక్షణములను లక్ష్యము జంకుగొంకులేక రసంపుజెంపుకు సొంపుగా గూర్పఁదలచి బూతులు జేసెను. అందం దనేకము లనుచితవిషయములు గూడ గలవు. హరణమునకై " సీ. చెలువుడుఁ గాఁగిటఁ జేర్చినయపు డీవు- మున్నగు పద్యములను చూడుడు.

Goswamy Sree Tulasi Dasjee



గోస్వామి శ్రీ తులసీదాసజీ

Gautama Buddha at Gaya

శ్రీ బుద్ధమూర్తి, గయాక్షేత్రము

Buddha Gaya Temple Tank


STUPA & TANK
Coras

బుద్ధగయ దేవాలయ సరోవరము

Buddba Gaya Temple


BODH STUPA
Coras

బుద్ధగయ దేవాలయము

Sriyut Ayyanki Venkata Ramanayya

శ్రీయుత అయ్యంకి వేంకటరమణయ్య

Sriyut Bellamkonda Raghava Rao

శ్రీయుత బెల్లంకొండ రాఘవరావు

Sriyut Kolachelam Seetharamay



శ్రీయుత కోలాచలం సీతారామయ్య

Vaydyaratna Gudur Venkata Siva Kavi



వైద్యరత్న గూడూరు వేంకటశివకవి

Sriyut Duvvuri Balakristnayya



శ్రీయుత దువ్వూరి బాలకృష్ణయ్య

Sriyut Kallakuri Nrusimham

శ్రీయుత కాళ్లకూరి నృసింహం

ఇట్లు అవి నీతికరముగను, అసహ్యకరముగను, దురుసుగను వర్ణించిన గ్రంథములను మచ్చునకైన లేకుండ * మంటగాల్చుటయే యుత్తమ మని నాయభిప్రాయము. వేఱొకచో, కేళీమందిరాంతరస్థితుఁడగు శ్రీకృష్ణుఁడు ఇళాదేవితో కేళీవినోదము లాడువేళ రాధ యేగుదెంచి యిళాదేవి యున్నదనియైన జంకులేక మోహాతిరేకముతో బింకముగ సయ్యాటల కుద్యమించెనఁట! ఇళాదేవి ఈయసందర్భమును గమనించి పాఱెనఁట! ఇవి యెట్టిదుశ్చరిత్రములు! వెలయాలగు ముద్దుపళనికవిత్వపుముద్దు గాబోలునిది!

హంసవింశతి పృథగ్విధము లగు పుర, ఋతుషట్కాదులగు నిరువది వర్ణనలను గలిగి మనోహరముగ జిత్రించి వ్రాయఁబడెను. ఆయా కులములను-ఆచారములను - ధర్మములను-ఎఱింగించుచు ప్రాచీననాగరకతా విభవములను ఇయ్యది చక్కఁగఁ దెల్పెను. ఇది నిర్దుష్ట మగు కావ్యములలో నొకటి గాకపోయినను సార్థకపదములతో హృదయంగమముగ నుండెనని యొప్పుకొనక తప్పదు. కాని వైగ్రంథములను బోలి ఇదియును నీతి దూరమే. సనాధలగు సతీరత్నములకే పరపురుషసంగమాపేక్షను సంకల్పించి యసత్యప్రకటనలతోఁ గప్పిపుచ్చినట్లు చేసెను. ఏ కావ్యమును జదివినను తద్రచయిత పాఠకుల కొకింత నీతిజ్ఞానములు కలుగునట్లు ప్రసాదించుట ధర్మమే గాని విరుద్ధాభిప్రాయములను సమకూర్చుట యుత్తమపద్ధతికాదు. భావగర్భితముగ శృంగారరసమును జిమ్మిన చిత్తము నాకర్షించునే గాని గుట్టు విడిచి బట్టబయ లొనర్చిన గణనీయ మగునా?

విప్రనారాయణచరిత్రంబు నందునుఁ గొన్నిచోటుల నవయవనిర్ణయమును విడిచి వర్ణించినను కథాంతము నీతిసంగ్రాహకమై యున్నది.

శుకసప్తతి హంసవింశతినిబోలి మితిమీఱిన శృంగారమును గుప్పింపకపోయినను కథావిధానము ఇందును తుల్యమే!

ఇట్లే కొన్ని గ్రంథములు కేవలము శృంగారరసైకప్రధానంబులై జంకులేక జుగుప్సావర్ణనములను వర్ణించినయవి యున్నవి. కొన్ని కావ్యములు మోటుతనములేక సరసముగ రసౌచిత్యమును గమనించి రసికజనహృదయంగమముగ విరచించినవియునుఁ గలవు.

ప్రాచీనకవిశేఖరు లగు పెద్దన్న - సూరన్న - తిమ్మనార్యుఁడు మున్నగు కవిసింహము లాయాభావములను దెల్లము సేయునపు డెంత సరసముగ, క్రొంజివురుటాకువలె కోమలముగ వర్ణించిరి! గీర్వాణకవిరాజగు కాళిదాసంతటి శృంగారరసైకప్రధానుఁ డెవ్వరును గారు కదా! శృంగారవర్ణనములను హృదయంగమముగా సౌకుమార్య సౌందర్య సౌరభ్యాదు లెసంగునట్లు ఆమహాకవి వర్ణించినాఁడు. చూడుడు— శకుంతలను వర్ణించునప్పుడు.

"శ్లో. అనాఘ్రాతం పుష్పం కిసలయ మలూనం కరరుహై
రనావిద్ధం రత్నం మధు నవ మనాస్వాదితరసం
... ... "

యిట్టిశ్లోకమును రచించుట ప్రాకృతతపఃఫలము గాక మఱియొండగునా!! ముద్దుపళనిగాని వేంకటకవి గాని వర్ణించుచో వట్రువు లగుగబ్బిగుబ్బలు-సయ్యాటలకుచక్కఁదనమా రతనంపుబొమ్మ-చాశీతిబంధనావిధానవిజ్ఞానము గల సరసులసొమ్ము-అని ఇట్లింకను నూత్న దృష్టితో నేమేమో జెప్పుటకు సంశయము లేదు. కళాపూర్ణోదయమునఁ బింగళిసూరన ఎట్లు వర్ణించెనో చూడుడు.

"శా. ఆవాలుంగనుదోయి యానగుమొగం ♦ బాగుబ్బపాలిండ్ల పెం
పావేణీభర మాతనూవిలసనం ♦ బాయొప్పు లేఁ జెప్పినం
గైవారం బగు గాదె? కేవలశిరః♦కంపంబు గల్పించి యా
హా పుట్టింపదె యిక్షుధన్వునకు న♦య్యబ్జాక్షి నీక్షించినన్."

ఇట్టి కవిత్వమే కవిత్వము. పూలరేకులవలె మెత్తనై రసాస్వాదనము సులభమై యుండును. రతికేళీవిలాసగతులను వివిధవిధముల విప్పిచెప్పినదే శృంగారమని మనవారిభావమైనచో రసమనుపదమునం దర్థముండజాలదు. నూత్నరసంపు బెంపును చూపి చిత్రకళాప్రదర్శన మొనర్చిన అల్లసాని పెద్దన్నగారి శృంగారమున కక్కఁజమొంది-అక్కటా! వింతవింత విమర్శనములను వ్రాయుచుండగా- మొల్లగారి సుఖాస్వాదన మొసంగు మొగలిపూరేకువంటి రామాయణమును గికారాలతో మితిమీఱి నశృంగార మనిగిలిగింతలుకొట్టి ఖండనములొనర్చుచుండగా-తారాశశాంకవిజయాదిగ్రంథములు సన్నుతిఁగాంచఁదగినవా? ప్రభుత్వాధికారుల యాంతఱ యిం దేమియు నన్యాయ్యము గాదు. పామరులనేగాక యినుపకచ్ఛడములనుగట్టిన మునిముచ్చులనైనను నియ్యవి భ్రమింపజేయును. ఇట్టి గ్రంథములు భాషాప్రపంచమున కనుపయోగములును నపకారకములు నగుననుట నిస్సంశయము.

---

* ఆదర్శములలో నప్పటివారికి నిప్పటివారికిని అభిప్రాయభేదమగుటచే లేఖకుల యీ యభిప్రాయముతో మే మేకీభవింపము-సంపాదకుడు.

అమృతాంజనము

చక్కని డబ్బితో సహా సీసా ౧-కి అణాలు ౧౦ మాత్రమే] [6, తంబుశెట్టివీధి, మద్రాసు

అనుతప్త హృదయము

కలశపూడి శ్రీశైలము గారు, బి. ఏ.

సాంగసుఁదనర్చు కెంజిగురు జొంపము దియ్యని కమ్మవాసనల్
బుగబుగలాడు క్రొన్ననలు పొల్పువహించెడు మావిగున్న నొం
టిగ వసియించి యానిశను నిద్దురఁ బాసి వసంతగానమున్
వగ నిటు లాలపించెదవు వాకొను కారణమున్ బికోత్తమా !

ఉ. తమ్ములదాయ హాయినిడు దట్టపు వెన్నెలగాయ వాయువుల్
నెమ్మదివీవ నీజగము నిశ్చలతన్ దనరార నీదు ప్రా
ణమ్ములు సొమ్మసిల్లఁ గరుణారస నిర్భరగానవాహినిన్
బమ్మరిలంగఁ జేసెదవు పల్కుము కారణమేదో కోయిలా !

ఉ. నిన్న రసాలశాఖపయి నిక్కి గళంబుల నెత్తి పెల్లుగాఁ
దిన్నని కంఠరాగఘణితిన్ ముద మారఁగ జోడుకంఠముల్
గ్రన్ననఁగూడి పాడినటులన్ వినియుంటిని. ఇప్పుడక్కటా !
మిన్నునుదాఁకు శోకమునిమిత్తము నేఁ గనుగొంటి కోయిలా !

చ. ఎలమిని నప్పుడే పొటమరించెడు మవ్వపు జవ్వనంబునన్
వలపులుగుల్క కన్నియలు వారక తన్గవియింప రివ్వనన్
లలిత మనోజ్ఞ గానశకలంబుల మేఁతను మాని రివ్వనన్
మెలగిన నీసతీమణియు మేదిని బాసి తొలంగిపోయెనే

చ. ఇడుమలచేత హృత్తరణి యెంతయు శోకజలార్ణవంబునన్
సుడివడ మున్గ నీయక మనోధృతిఁ బ్రోచెడు గర్ణధారి యా.
విడువక వెక్కి వెక్కి విలపించిన నుంతయు లాభమున్నె ? యా
అడిలుము చన్న నీయువతి రాదుగదా ! పికరాజచంద్రమా !

చ. సెలవులువాడి ప్రాణములు సేదగొనెన్ గడు వేగ రమ్ము నీ
కొలుకులజారు బాష్పములు గోటనుమీటి సుశీతలమ్ములా
జలముల డప్పిదీర్చి పికసత్తమ నాదగుబిడ్డరీతి వ
త్సలతను నిన్ను సాకొనెదన్ హృదయార్తి శమించి పోవఁగన్.

ప్రభుత్వ స్వరూప నిర్ణయాధికారము

జనమంచి వేంకట రామయ్య గారు

రాజనీతివేత్తలలో రాజ్యాంగప్రతిష్ఠాపనము లనఁగా నేమి యను విషయమునఁ బరస్పరవిరుద్ధములై భావనలు పుట్టుటచేత, వాని ననుసరించి రెండుపక్షము లేర్పడినవి. అం దొక తెగవారు పాలన మనునది కృషివాణిజ్యాదులవంటి వ్యాపారమే యనియును, అందు సాధ్యసాధనవిచారము నకుఁ (అనఁగా నుద్దిష్టప్రయోజనమును సంపాదించుట కేయే సాధనము లావశ్యకములో అను విచారము) దక్క మఱి యన్యవిచారమున కవసరము లేదనియును, పురుషార్థసంపాదనమున కనువైన సౌకర్యములును సదుపాయములు నెప్పటికప్పు డవసరములను బట్టి క్రొత్తగాఁ గల్పింపఁబడునవియై-పాలనవిధానములో-దేహతత్త్వమునం దన్నరసమువలెనే - చేరి కలియుచుండు ననియుఁ దలఁచుచున్నారు. మఱియు పాలనము చేయుట యనఁగా యంత్రతంత్రములను విచారించుకొనుటే యనియును, ఈయంత్రములు మనుష్యనిర్మితములగుటచే వానిని నిర్మించుకొనుటగాని నిర్మించుకొనకుండుటగాని మనుష్యేచ్ఛాధీనమై యున్నదనియును భావించుచున్నారు. వీరిమతమునందు పాలనసమస్య తక్కిన లౌకికవ్యవహారసమస్యలవంటిదే. కనుక వీరుపదేశించెడి కార్యక్రమ మేమనఁగా, మునుముందు పాలనమువలనఁ గలుగవలసినవిశిష్టప్రయోజనము లేవో వానిని నిర్దేశింపవలెను. ఆ వెనుక నాప్రయోజనములను సంపాదించుట కత్యంతానుకూలమైన పాలన మెట్టిదై యుండవలెనో దానినిగూర్చి ఆలోచింపవలెను. అటుపిమ్మట నేపాలనపద్ధతివలన లోకమునకు మిక్కిలి యెక్కువ మేలును మిక్కిలి తక్కువకీడును గలుగఁగలదో దానిని నిర్ధారణచేయవలయును. అప్పు డెవరికొఱకీపాలనవిధాన ముద్దేశింపఁబడినదో అట్టి స్వదేశీయులకుఁ గాని విదేశీయులకుఁ గాని మన నిశ్చితాభిప్రాయములను తెలిపి యందులకుఁ గాను వారిసమ్మతిని బడయవలెను. అనఁగా నత్యుత్తమమైన పాలనవిధానమును కనుఁగొనుట. కనుఁగొని యదియే యత్యుత్తమమైనదని యితరులకు నచ్చఁజెప్పుట. చెప్పి దానిని సంపాదించుటకై వారిలో గొప్పకదలికను బుట్టించుట. ఇదియే యీరాజనీతికోవిదులు తలంచుత్రోవ యై యున్నది.

ఇంక రెండవ తెగలోఁ జేరిన రాజనీతిజ్ఞు లేమనుచున్నారు? వీరు పాలనవిధానము యంత్రమువంటిది కాదనియు నది యనన్యప్రేరితమైన యుత్పత్తికలదనియు ననగాఁ బ్రకృతిసిద్ధమనియును పాలనవిద్యయనునది జంతుస్వభావశాస్త్రముయొక్క శాఖగాఁ బరిగణింపఁ దగిన దనియు వాదించుచున్నారు. వీరిమతమునఁ బాలనవిధానము లిచ్ఛాధీన విషయములు గావు. చాలవఱకును యథాసంభవముగ గ్రాహ్యములు. అవి యొక నమూనాను బట్టి తయారుచేయఁదగినవియుఁ గావు. అట్లయిన వానితో వ్యవహరించుట యెట్లుండుఁ లేని మనము ప్రకృతిధర్మముల ననుసరించి ప్రవర్తించుచున్నారమే కాని, ప్రకృతి మనయభీష్టము ననుసరించి నడచుచుండుటలేదు కదా! అట్లే పాలనప్రతిష్ఠాపనముల స్వాభావికధర్మములను గుర్తించి, వాని ననుసరించి మన వ్యవహారములను సవరించుకొనవలయు నందురు. మఱియు నీ సంప్రదాయమువారు ఒకజాతియొక్క ప్రాతిపదికరాజ్యాంగవ్యవస్థ లాజాతియొక్క ప్రకృతితత్త్వములోఁ బుట్టి పెరుఁగుచుండు ననియును సాధారణముగ చెట్లయందును, ఆ చెట్లు పుట్టిన భూమియొక్క సారము చేరునట్లే వానియందును వాని గుణస్వభావాదులు చేరుచుండు ననియు, కనుక వాని మూలతత్త్వ మెన్నఁటికిని మాఱునది కాదనియుఁ జెప్పుదురు. మఱియు నీ ప్రతిష్ఠాపనకార్యమునం దాజాతియొక్క యిచ్ఛాశక్తి ఏదేని యొక పరమోద్దేశ్యము ననుసరించి ప్రవర్తించియుండక యెప్పటి కప్పుడు తటస్థమైన యర్య్యోయవసరముల నర్య్యోయుపాయములఁ గడపుకొనుటకు మాత్రమే వినియోగపడుచుండె ననియును, ఈయుపాయసామగ్రిలో ఆజాతియొక్క సహజప్రవృత్తుల ననుసరించి సంప్రదాయసిద్ధములైన యాచారవ్యవహారములకు విరుద్ధములు కానివెల్ల నిలువంబడి కాలక్రమమున పెరిఁగి పేరుకొని రాజ్యతంత్ర మనుపేర స్థిరాకృతిని తాల్చియుండుననియును, అట్టి రాజ్యతంత్రములను-భిన్నప్రకృతులును భిన్నపరిస్థితులును గల యితరజాతులకు - మెడఁ గట్టబూనుట వ్యర్థప్రయాసమనియుఁ దలంచుచున్నారు.

ఈ రెండుమతముల సిద్ధాంతములను పరస్పరానపేక్షము లగు రెండు ప్రత్యేకవాదములుగా నంగీకరింపఁగలిగినయెడల మనకు ఆరెంటిలో నేది కేవల మసంగతమో నిర్ణయించుట కష్టసాధ్యమై యుండును. కాని యదృష్టవశమున నవి యట్టివి కావు. ఏ మనఁగా, సాధారణముగా లోకములో నొకవివాదవిషయమున నొకమత మవలంబించితిమని చెప్పుకొనువారి సిద్ధాంతములు ఆవిషయముననే వారు వ్యావహారికదశలో వెల్లడించు నభిప్రాయములను పూర్తిగా వివరింపఁజాలవు. అవలంబితులమతసిద్ధాంతములకును, అవలంబకులయాచారమార్గములకును పూర్ణసమన్వయము కుదురుట కష్టము. ఈయంశ మీయుభయవాదములను పరిశీలింతుమేని బయలుపడఁగలదు. అన్నిజాతులవారును అన్నివిధముల ప్రతిష్ఠాపనములను జక్కఁగా సాగింపఁగలుగుదు రని యంత్రసామ్యవాదు లనుచున్నారు. కాని యిది విశ్వాస్యము కాదు. లాగుటకు బలిష్ఠములైన యెద్దులును - తదుపయోగము తెలిసి లాభకరముగాఁ బనిచేయించు నేర్పుగల సేవకులును - తనకున్నప్పుడే యొకరైతు ఇనుపనాఁగలిఁ గొనుచున్నాఁడు. గాని అవి లేనప్పుడు చెక్కచెదరనియుక్క [illegible] యున్న కారణముచేత నే యొకటి కొని తెచ్చి పెట్టుకొనుచుండుట

లేదు. ఇఁక చెట్లుచేమలవలె రాజ్యతంత్రములుకూడ నెట్లు పుట్టిన నట్లే పెరుఁగవలెనని చెప్పెడి ప్రకృతిసిద్ధవాదులు తాము నియతివాదుల మని చెప్పుకొనుచున్నారు. కాని యది వట్టిభ్రమ. ఏమనఁగా మన మొకనిఁ బిలిచి "ఓయీ! ఇన్నివిధములైన రాచటికము లున్నవి. వీని వీని లాభము లిట్టి విట్టివై యున్నవి. ఆలోచించుకొని నీ వెట్టి యేలుబడిలో నిలువఁ గోరెదవో చెప్పు" మని యడిగినప్పుడు నే నిట్టి రాచటికములో నుండఁగోరుదు నని చెప్పి యెన్నుకొనుటకు వాని కవకాశము కేవలము లేకపోలేదని వీరును ఒప్పుకొనుచునే యున్నారు. దీనినిబట్టి చూడఁగా నీరెండువాదములును గొంచెము ప్రకారపరివర్తనమునొందకుండ సరి పుచ్చుకొనఁజాలని వనియు, ఆకారణముచేత వీని ప్రాబల్యదౌర్బల్యములు తుల్యములే యనియుఁ దేటపడుచున్నది. అట్లయిన నింక వీ రొకరితో నొకరు పోరాడుటకుఁ గారణభూతమైన భేద మెందున్నదందు రేని అది వీరి విచారసరణియొక్క ప్రకారద్వయమునం దంతర్నిరూఢమై యున్నది. అయినను ఈ రెంటను కేవలసత్యములును కేవలాసత్యములును గాకునికి స్పష్టమగుటచే, వీనిమూల మరసి సత్యమును సంగ్రహింప వలయును.

రాజ్యాంగప్రతిష్ఠాపనములు మనుష్యనిర్మాణములే యనియు, వానియుత్పత్తిస్థితులకు మూలము మనుష్యసంకల్పమే యనియు మనము జ్ఞప్తియం దుంచుకొనవలయును. మనుజులు నిద్రించుచుండఁగా నవి చెట్లవలెఁ బెరుఁగుచుండునవి కావు. కథలలోని గాఁడిచిక్కులవలె సంచరించి యొక్కసారిగ నంతరిక్షమార్గమున కెగఁబ్రాకినవియుఁ గావు. వాని విద్యమానస్థితి యెప్పటికప్పుడు మనుష్యకర్తృక మైన యిచ్ఛావ్యాపారము ననుసరించియుండును. మనుష్యుఁడు కావించు నితర కార్యములవలెనే, అవియును వానియందు వినియోగపడు వివేకకౌశలములకొలఁదులను బట్టి, మంచివయినను చెడ్డవయినను కావచ్చును. ఒక విషమదశ ప్రాపించినప్పుడెల్ల, నద్దానిని బ్రతివిధానములచే సవరించుకొనుచు గాని, తమకుఁ జేకూఱిన బలముతో విరోధించుచు గాని, తాత్కాలికప్రక్రియ నాశ్రయించి యొకవ్యవస్థ నేర్పఱచుకొనుటకు, స్వబుద్ధిలోపముననో అన్యులబలాత్కారముననో, యశక్తులైన జనులకీ రాజకీయపురోగమావరోధము నిస్సంశయముగా నొక ప్రతిబంధమే యగును. కాని ఇతరులకు మేలయిన ప్రక్రియ వీరికి మేలయి యుండకపోయెడి దని కాని, యర్హ మని తలఁచి యవలంబింతురని మీఁద నయినను మేలుచేయదనికాని సాధించుట కవకాశము కలుగదు.

రాజ్యయంత్రము తనకుఁదానుగా నడచునదికాదనువిషయమును కూడ మనసునం దుంచుకొనవలయును. దానిని దొలుత నిర్మించిన మనుజులే—సామాన్యమనుజులే—దానిని నడపింపవలసినవారునై యున్నారు. వారు కదలిక గలిగి కలిసి పనిచేయవలయును. కాని వారు అంగీకారసూచకముగాఁ దలయూఁచినంతనే యది కదలునది కాదు. పనిచేయలభించినవారి శక్తిసంపదకును గుణసంపదకును దగియుండునట్లు దానిని సరిపుచ్చుచుండవలయును. ఇదియెల్ల మూఁడు నిబంధనల నాశ్రయించియున్నది. ఎవరికొఱకొకపాలనపద్ధతి యుద్దేశింపఁబడునో వారు దాని నంగీకరింపనైన నంగీకరింపవలయును. లేదా యథమపక్ష తత్స్థాపనమునకుఁ బ్రబలప్రతిబంధరూప మైన యసమ్మతి నైనను జూ కుండవలయును. వారు దానిని నిలువబెట్టియుంచుట కావశ్యకమైన దె నొనరించుట కభిముఖులును సమర్థులును నై యుండవలెను. వా ప్రయోజనముల నది చక్కఁగా సాధింపఁగలుగుటకై యది వారి నేమే చేయవలయు నని కోరునో దానినెల్లఁ జేయుటకు వా రభిముఖులు సమర్థులునై యుండవలెను. ఈమూఁడునిబంధనలలో నేది కొఱవడిన ఆజాతిచేఁ బ్రతిష్ఠింపఁబడిన పాలనపద్ధతివలన నాజాతికిఁ గలుగవలసి పరమప్రయోజనము కలుగకుండును.

ఏపాలనమునైనను బ్రతిష్ఠించుటకు మొదటి యాటంకము అజ్ఞ లకు దానియెడలఁ గలుగు విద్వేషమే యని చెప్పియుంటిమి. ఇందుకు లోకచరిత్రమునం దుదాహరణములు పెక్కులు గలవు. విదేశీయు తుపాకిగుండుదెబ్బలు తగిలి దేహములు నొచ్చినప్పుడే, ఉత్తర అమె కాలోని యిండియనుమోటుజాతివారి మనస్సులకు నాగరకపరిపాలన వలని లాభములు నచ్చినవి కావు. అదేప్రకారముగా ప్రాచీనరోమ రాజ్యములపై దండెత్తిన బర్బరజాతులయుద్ధానంతరస్వేచ్ఛావిహారము వారి నాయకులకైన నడంపశక్యములు కాకపోవుటచే వారి నాజ్ఞాబ లనుగా దిద్దుటకుఁ గొన్ని శతాబ్దము పట్టెను. మఱియును గొన్ని జాతులవారు, తమ్ముఁ జిరకాలమునుండి పరిపాలించుచుండిన రాజవ ములలోని రాజులచేత నేకాని తదితరులచేఁ బరిపాలింపఁబడుట కిష్ట కున్నవారు. మఱికొందఱు తాము విదేశీయులచే జయింపఁబడినప్పు తప్పఁ దక్కిన సందర్భములలో నేకచ్ఛత్రాధిపత్యమున కియ్యకొన న్నారు. ఆదేవిధముగా నీకఁ † గొందఱకుఁ బ్రజాస్వామ్యపద్ధతి యస దలకంటకముగ నున్నది. మీఁదఁ జేర్కొనఁబడిన యాటంకములన్నియు నశక్యత్వరూపములై యున్నవి. ఈయశక్యత్వము నైమిత్తికమేగాని నిత్యము మాత్రము కాదు.

మఱియు నొకజాతివా రొకపాలనపద్ధతియెడలఁ గేవలద్వే ము బూనకున్నను సాధ్యమయినవఱకు ననురాగమునే ప్రకటించు చున్నను, పూర్వోక్తనిబంధనలను చెల్లించుట కభిముఖులుగాఁగాని సమర్థులుగాఁగాని యుండకపోవచ్చును. పేరునకైనను దానిని నిల బెట్టియుంచుట కావశ్యకము లైన నిబంధనల నైనను పాలింపఁ వారుగా లేకపోవచ్చును. ఎట్లనఁగా నొకజాతివారు స్వతంత్రపరిపా మెక్కువ మేలైనదని తొలుత నెన్నుకొని, యావెనుకఁ బ్రమాదా స్యాది తమోగుణగ్రస్తులును, శౌర్యౌదార్యాది సుగుణరహితులు నై టచే నద్దానిని రక్షించుట కావశ్యక మయిన ప్రయాసమునకు ఓపజా అన్యులు తమప్రభుత్వముమీఁదికి దండెత్తివచ్చినప్పుడు వారి నెదిరి పోరలేని, తమ్ము నందుంచి మెల్లగాఁ ద్రోసివేయుటకై కుమంత్ర పన్ను పన్నుగడలకు వశులగుదురేని క్షణమాత్రపు నిరుత్సాహముచే గాని, హఠాత్సంభవమైన తాత్కాలికభీతిచేతఁ గాని లేక యొకానొ వ్యక్తిచేఁ బ్రేరితమైన యుత్సాహావేశమునఁగాని యొక మహాపురుషు పాదముల నాశ్రయించి తత్సన్నిధిని తమస్వాతంత్ర్యములనెల్ల సమర్పించి

తాముకట్టినదెల్ల నేలపట్టు మొనరింప నవకాశమొదవించు నధికారముతో నాతని నమ్మి సర్వస్వతంత్రునిఁజేయ వెనుదీయరేని, యట్టివారు స్వాతంత్ర్యమున కించుమించుగా ననర్హు లేయని చెప్పవలయును. మఱియు నొక యనాగరకజాతివారు తమపరిపాలనముచే విధింపఁబడిన ధర్మముల నెఱవేర్చుట కభిముఖులును సమర్థులును గాకపోవచ్చును. వీరు నాగరక సంఘమువలని లాభములను కొంతవఱకు గుర్తింతురు. కాని యాసంఘముచే నిషేధింపఁబడిన వాని నాచరించుటకు విముఖులను గనఁబఱుపఁజాలరు. వీరిచిత్తవృత్తుల యుద్రేకమును - వీరియభిమానముల దుస్త్యజత్వమును - వీరిలోవీరికి సకారణముగనో అకారణముగనో తగవులో లేక తగవులవంటివో పుట్టినప్పుడు, వీరిచేఁ గత్తిగట్టి కసిదీఱఁ బోరాడించునే కాని, వీరిని న్యాయస్థానములకుఁ బంపుట కొప్పుకొనదు. అట్లుసేయుట పౌరుషహీనమైన కార్యముగాఁ దోఁచును. ఇట్టిస్థితిలో నాగరక పరిపాలనమువలన వాస్తవమైనలాభము కలుగవలెనన్న నది చాలవఱకు నిరంకుశముగనే యుండవలెను. అప్పు డాజనులకు దానిని కట్టుఁబాటులో నుంచుట కధికారమేమియుఁ గలుగకపోవుటయును, అదియే వారివ్యాపారములనెల్ల నణఁచిపెట్టి యుంచుటయును, తటస్థించును. మఱియు దుష్టశిక్షణకార్యమునందు శాసనములకును వానిఁ బాలించు నుద్యోగస్థులకును పూని తోడుపడనిజనులు కొలఁదిస్వాతంత్ర్యమునకు మాత్రమే అర్హులు. దండ్యులైన దోషినిబట్టి యొప్పగించుటకు మాఱుగా దాఁచి కనఁబడకుండఁ జేయువారును, తమయింటఁ గన్నమువైచిన దొంగమీఁద సాక్ష్యమిచ్చుట శ్రమకుఁ గారణమనియో, లేక పగలు పెరుఁగుటకుఁ దెరువని వెఱచియో యెఱుఁగమని యప్రమాణమునకు సిద్ధపడువారును, నడువీధిలో నొకఁడు బాఁకుగొని వేఱొకనిఁ బొడువఁగాఁ జూచియు నిది విచారించుట రక్షకభటులపనియే కాని మనపనికాదనుకొని తొలఁగి యవ్వలివైపుగా మొన్నమొన్నటివఱకును బోవుచుండిన కొన్ని ఐరోపాజాతులవంటివారును, హత్యకసవ్యాపదక హంతకుని నురిదీయునప్పుడు తిరుగఁబడుటకుఁ గొంకనివారును, ఇందుకు లక్ష్యభూతు లగుచున్నారు. వీరిని బాలించుసందర్భమున నధికారులకుఁ జేతినిండఁ జండతరమైన యధికార ముండిననే కాని, దౌష్ట్య మడఁగి నాగరకపరిపాలనము నడచుట కాధార మేర్పడదు. అనాగరకవృత్తినుండి యప్పుడప్పుడే బైటఁబడిన యేజాతివారిలోనైనను శోచనీయములైన యీవిరుద్ధభావము లుత్పన్నములగుటకుఁ గారణము నిస్సంశయముగా వారి వెనుకటి దుష్పరిపాలనమే. శాసనములు వారి మేలుకొఱకుఁ గాక మఱియెందులకో నిర్మింపఁబడి యున్నవనియును, శాసనపాలకులే శాసనతిరస్కారులకంటెఁ దమకుఁ బ్రబలశత్రువులనియును, వారు భావించుట కీదుష్పరిపాలనమే కారణము. ఇందులకు వీరిని నిందింపవలసినపని లేదు. సత్పరిపాలనమున నవి క్రమక్రమముగాఁ దొలఁగిపోవఁ గలవు. కాని అంతవఱకును, శాసనమన్న గౌరవమును సానుభూతియుఁ గలిగి శాసనపాలనకార్యమున హృదయపూర్వకముగాఁ దోడుపడుటకు ముందడుగు వేయువారిని పాలించినట్లు, వీరిని బరిమితాధికారముతోఁ బాలించుట కవకాశము లేదు.

ఇంకఁ బ్రాతినిధ్యపరిపాలనము :—ఈ పాలనమువలనఁ బ్రజలకు మేలు కలుగవలయు నన్నయెడలఁ, బ్రతినిధుల నెన్నుకొనుట కధికారము గలవారిలో చాలభాగము తమరాజ్యముయొక్క యోగక్షేమములఁ గూర్చి శ్రద్ధవహించినవారయి తమ యెన్నికచీట్లను ప్రజాసేవాపరాయణులగు నర్హులకే యియ్యవలయును. అట్లు సేయక వా రుదాసీనులయినను లేక ద్రవ్యాపేక్షచేఁ దమయెన్నికచీట్ల నమ్ముకొనినను లేక తమ్ము లోఁబఱచుకొన్నవారి యాగ్రహానుగ్రహములకుఁ బాత్రుల మగుదుమని భయపడికాని యాశపడికాని యనర్హులకిచ్చినను, ఈపాలనమువలనఁ దంత్రములు హెచ్చి తన్మూలమునఁ బ్రజోపద్రవము వాటిల్లును. ప్రజాప్రాతినిధ్యవరణ మీతీరుగా నడపఁబడినయెడల, దుష్ప్రభుత్వము కృశించి నశించుటకు మాఱుగా మఱియింత బలపడుట తటస్థించును. రాజ్యయంత్రము నడచుటకు నైతికములైన యీయాటంకములే గాక, తెఱచుగ దుస్తరము లగు నితరాభ్యంతరములును గలవు. అదియెట్లన, పూర్వకాలమునందు [అనఁగా పౌరసంఘములు పౌరరాష్ట్రములు స్థాపింపఁబడిన కాలమందు] ప్రజలలో వ్యక్తిస్వాతంత్ర్యము సర్వసాధారణమై యుండెను. కాని తత్స్వాతంత్ర్యము తద్రాజ్యములలోనే కాని తత్సీమలకు వెలుపలిప్రదేశములలో నెక్కడను ప్రజాసమ్మతమైన సక్రమపరిపాలనకార్యమందు వినియోగపడినట్లు సూచనలెవ్వియుఁ గానరావు. ఏ మనిన, ఈరాష్ట్రన్యాయస్థానములకు లోకవ్యవహారములనుగూర్చి యాలోచించుటకై రప్పింపఁబడఁగలిగిన పౌరప్రముఖులలోఁ దక్క, దక్కిన పైప్రదేశములలోని జనాభిప్రాయమును నిరూపించుటకును అద్దానిని వ్యాపింపఁజేయుటకును వలయు సాకారసాధనకలాప మేదియును లేకయుండెను. అందుచే నీప్రాతినిధ్యవిధానము నవలంబించిన వెనుక నీయాటంకము కొంతవఱకుఁ దీఱిన ట్లెంచఁదగియున్నను, దానిని పూర్తిగాఁ దొలఁగించుట కాకాలపు న్యాయస్థానాదులతో నొకవిధముగా సరిపోల్పఁదగియుండు నేఁటికాలపు ముద్రణయంత్ర వార్తాపత్రికాదికము కావలసివచ్చెను. మఱియు విస్తీర్ణములైన యేకచ్ఛత్రాధిపత్యములు సుస్థిరములై నిలిచియుండుట కనుకూలింపని సాంఘికస్థితులు గల కాలములు కొన్ని కలవు. రాజు తనరాజధానినుండి దూరస్థప్రజలకు శాసనముల నంపుటకుఁగాని, ఏ విధముననో అంపఁగలిగినను అవి యెట్లు మన్నింపఁబడెనో తెలిసికొనుటకుఁగాని యావశ్యకమైన అధికారయంత్రసామగ్రి కొదువ యగుటచే నట్టి రాజ్యములు కాలక్రమమునఁ జిన్నచిన్న స్వతంత్రసంస్థానములుగఁ గాని, లేక యొకే ప్రభువు నాశ్రయించి కొలుచు పాలెగాండ్ర సైనికవృత్తులుగఁ గాని చీలిపోవుట తప్పనిసరి యగుచుండెను. మఱియు రాజు తనసైన్యమునైనను స్వాజ్ఞాబద్ధముగాఁ జేసికొనుటకుఁ దత్సైనికులు స్వేచ్ఛాపూర్వకముగఁ దమస్వామియెడలఁ జూపఁగలిగిన భక్తివిశ్వాసములుదక్క వేఱుశరణము లేనివాఁడయి యుండెను. రాష్ట్రములోని ప్రజలెల్లరును దనయాజ్ఞలను జెల్లించునట్లు చేయవలెనన్న నాతనికి గొప్పసైన్య మొకటి కావలసియుండెను. కాని తత్సైన్యపోషణమునకు వలయుధనము ప్రజలవల్లఁ బన్నులమూలమున వచ్చుమార్గము గానఁబడకుండెను. కావున

నీపరిపాలనవిధానములకెల్ల నివియును నిట్టివియును ఆర్థిక భౌతిక నైతిక ప్రతిబంధములై యున్నవి. ఈప్రతిబంధసామగ్రి కొన్ని పాలనముల నెక్కువగను కొన్నిటఁ దక్కువగను నుండునని తెలియవలయును. అది గొప్పదిగా నున్నప్పుడు ఒకరాజ్యమును కేవలము త్రోసివేయనప్పటికిని అనఁగా, తత్ప్రజలకు దానిని విడిచి మఱియొకదానిని గోరుకొనుట శక్యమనుతలంపు పుట్టింపనప్పటికి, దానిని మిక్కిలి శోచనీయమైన దుస్థితికిఁ దేఁగలుగునంత గొప్పదిగా నుండవచ్చును. ఇట్టిస్థితిలో మనమా యనన్యగతికులగు ప్రజ లొక యభావప్రతినిధి నాశ్రయించి యల్లాడుచున్నా రని యెఱుంగవలయునే కాని వారు దానికిని-అది వారికిని-దగియున్న దెంచుట న్యాయ్యము కాదు.

ఇంతవఱకుఁ బాలనపద్ధతులు పాలితుల కనుకూలములై యుండ వలయు ననుటకు మూఁడు ముఖ్యనిబంధనలను గూర్చి చర్చించి యున్నాము. రాజ్యప్రకృతిసిద్ధత్వవాదులు చెప్పెడిమాటల కర్థ మీ మూఁడును అవశ్యోపాదేయములే యనుట యగునేని, ఇందు మొదటి రెంటిని పూర్తిగను మూఁడవదానిని గొంతవఱకును నెఱవేర్పక ఏ ప్రభుత్వముగాని సుస్థిరమై నిలువనేరదనుటయే యగునేని, వారివాదము మితవాదమై నిర్వివాద మగును. ఇంతకంటె నెక్కువయర్థము చెప్పుదు రేని యది నిలువనేరదు. ప్రతిష్ఠాపనములు చరిత్రాత్మకాధారములై యుండవలె ననియు నవి తత్ఫలభాక్కు లగు జనుల యాచారవ్యవహారాదులతో సన్నేహముగా మిళితములై యుండవలెననియు వీరుచెప్పెడి మాటల కింతే యర్థము. ఈమాటలకు వాస్తవముగాఁ జెప్పవలసిన సహేతుకార్థముకంటె రసప్రధానముగాఁ జెప్పెడి యాలంకారికార్థమే యెక్కువగ నున్నది. కాని రాజ్యాంగప్రతిష్ఠాపనముల కావశ్యకము లని చెప్పఁబడు నీయాచారాదులు—నిజముగా వానియుపయోగమును బట్టి చూచినయెడల—పూర్వోక్తనిబంధనలను నెఱవేర్చుటకుఁ దోడుపడెడి సౌకర్యములవంటివే యగును. ఒక ప్రతిష్ఠాపనమునకుఁ గాని కొన్ని ప్రతిష్ఠాపనములకుఁ గాని జనుల యభిప్రాయములచేతను అభిరుచులచేతను అభ్యాసములచేతను ఒక త్రోవ యేర్పడినప్పుడు, వారు వానిని బరమసంతోషముతోఁ జేకొనుటయే గాక, వానిని సంరక్షించి ఫలప్రదములుగా నొనరించుట కావశ్యకమయినదెల్లఁ బ్రారంభము నుండియు నెక్కువ సుకరముగాఁ జేయఁ గలుగుదురు. ఇట్టిసౌకర్యము లున్నప్పుడు శాసననిర్మాత వానిని గుర్తింపక తల్లాభములను గణింపక చట్టములను జేయఁ బూనుకొనుట కూ యగును. కాని యివి లేకపోయినఁ జేయున దేమియు లేకపో కొనుట యంతకంటెను దప్పగును. ఏ మనఁగా జనులు తాము నలవాటుపడియున్నవాని నెక్కువసుకరముగాఁ జేయఁగలిగినను, వానినిగూడఁ జేయనేర్చుకొన వలఁతులై యుందురు. ఎఱుక పిడి ధన మన్నట్లు పరిచయము చాల సాహాయ్యకారియే యగును. కాని చితముకూడ నదేపనిగఁ జింతింపఁబడినప్పుడు, పరిచితమే యగును. నూత్న విషయములనుగూర్చి యత్యాసక్తిని గనఁబఱుతు రనుటకు తములు పెక్కులు కలవు. అపూర్వముల నాచరించుటకును పరిస్థితులకుఁ దగినట్లు మెలఁగుటకును వలసిన సామర్థ్యసంపద జాతులయందు వారివారి నాగరకతలనుబట్టి వేఱువేఱు కొల కలదిగా నుండును. ఒకపాలనపద్ధతినిబంధనలను నెఱవేర్చుట జాతికిఁ గల సామర్థ్యమును నిర్ణయించుట యంతసులభసాధ్యము ఈపనికిఁ గడఁగువారి కాజాతినిగూర్చి చక్కఁగాఁ దెలిసియుండు మఱియుఁ గార్యసాధనానుకూల మగు సామాన్యవివేచన తో సూక్ష్మమతిత్వము కూడఁ గావలయును. ఈ సందర్భమున నింకొ యంశముకూడ విచారింపఁదగియున్నది. ఒకజాతివారు మంచిప్ర పనములకు సంసిద్ధులై యుండకపోవునప్పుడు తద్విషయక కోరిక నంకురింపఁజేయుట నాయకులకు ముఖ్యకర్తవ్యము. సన్నాహప్రధానాంగములలో నొకటి. ఒక ప్రతిష్ఠాపనముయొ ప్రాశస్త్య మిట్టిదని తేటతెల్లముగఁ దెలిపియు దానివలనఁగలుగు లా లిట్టి వని కన్నులకుఁగట్టినట్లు వర్ణించిచెప్పియు, వాదించియు, నా లయినవారు ప్రజల కుద్బోధమును గలిగింతు రేని, వారు మేలు వలయు దానిం గోరుకొని యది సిద్ధించు వఱకును నిదురవోక ములఁ బాటుపడుదురు. ఇట్లు చేసియే - మాజినీ గారిబాల్డీయను దేశాభిమానులు తమదేశమున కేకాధిపత్యస్వాతంత్ర్యములను దింపగలిగిరి. కాని నాయకు లొక యంశమును మఱవఁగూడదు. మంచివని చెప్పు ప్రతిష్ఠాపనమువలని లాభములను మాత్రమే గాక, దేశీయుల కాయికమానసికనైతికశక్తిసంపదల పరిమితులనుగూడ ర్ణముగ గుర్తించి ప్రవర్తింపవలెను. అట్లు సేయ రేని వారి ప్ర మేరమీఱిన యాశలను బుట్టించి గొప్పసంక్షోభమునకుఁ గారణ ఇంతవఱకుఁ జేసిన నిబంధనత్రయవిచారణవల్లఁ బ్రజలకుఁ స్వరూపనిర్ణయాధికారము కల దని ఫలితార్థ మేర్పడుచున్నది.

మోహినితైలము
స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తు॥ నూనె గల సీసా 1-కి అణాలు 12 మాత్రమే
నెం. 6, తంబుశెట్టి వీధి, మద్రాసు
అమృతాంజనము డిపో,
109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు,

జాతీయ విద్య

వల్లూరి సూర్యనారాయణ రావు పంతులు గారు, బి. ఏ., బి. ఎల్.

పందొమ్మిదివందల ఐదవ సంవత్సరమునందు కాశీలో జరిగిన కాంగ్రెసుసభలో, జాతీయవిద్యాప్రసంగము మొదట బయలుదేరి 1907,1908 సం॥లలో దేశమునందు అక్కడక్కడ కార్యరూపము దాల్చినది. ప్రస్తుత పరిపాలకులతో సంబంధము లేకుండ సాధ్యమైనంత వఱకు దేశభాషలలో సమస్తమైన శాస్త్రములు కఱపవలెననియు, మనపూర్వుల విజ్ఞానము, మతము చరిత్ర వేదాంతము మొదలగు వానియందు ఎక్కువగ దృష్టి నుంచి వివిధవర్ణములలో దేశాభిమానము ఐకమత్యము మానవసేవ మొదలగు సద్గుణములను అలవడఁజేయుచు ప్రతివిద్యార్థికిని అతని జీవనోపాధికి ఒకకళనైనను నేర్పవలెననియును,విద్యార్థులును ఉపాధ్యాయులును రాజకీయ సాంఘిక విషయములలోఁ బాల్గొనుటకు సంపూర్ణస్వాతంత్ర్య ముండవలయు ననియును మనవారియుద్దేశ మగుటచేత, ఆవిధముగానే మనదేశమునందు కొన్ని పాఠశాలలు బయలుదేరినవి. కాని అయ్యవి తగినంత ధనసహాయము లేక నానాటికి కృశించుచున్నవి.

ఈ జాతీయపాఠశాలలను మొదటను స్థాపించినపుడు, ప్రస్తుతము సర్కారు పాఠశాలలలో నేర్పు విద్యకు సహకారముగా నుండుటకే గాని, వానిని బొత్తిగా మార్చి వేయుటకు ఏర్పఱచలేదు. గనుక నీ రెండు విధము లగు పాఠశాలలలోని విద్యావిధానమును కొంచెమించుమించుగ ఒకమాదిరిగనే యున్నది. ఈజాతీయపాఠశాలలలో మనము చేసిన కొలదిమార్పులను మనమంత్రులు కూడ నిప్పుడంగీకరించి ప్రాథమిక మధ్యమ పాఠశాలలలో వానిని చొప్పించుచున్నారు. కాని యది జాతీయవిద్య కాదని నాయభిప్రాయము. విద్యలో జాతీయము అవిజాతీయ మను భేదములు సామాన్యదృష్టికి గోచరింపవు. విజ్ఞాన మనునది ఏదేశమునుండి వచ్చినను స్వీకరింపఁదగినదే. కాని పాశ్చాత్త్యపరిభాషాపదముల నుపయోగించుచు భౌతిక శాస్త్రములను మన మభ్యసించు చున్నంతవఱకును, వానిని మన శరీరములోఁ జక్కగ జీర్ణము జేసికొన్నట్లు యెంచబడదు. మఱియు నాజ్ఞానము విదేశీయముగనే భావింపబడునే గాని మన రక్తములో కలియదు. ప్రపంచములో నెచ్చటనుండి యైనను మనము విద్యలను గ్రహింపవలసినదే గాని దానిని మనజాతీయముగా చేయగలిగినపుడే అది సామాన్యప్రజలలో వ్యాపించుటయును, నూతన పరిశోధనములకు ప్రోత్సాహము నొసంగుటయును సంభవించును. ఆయా శాస్త్రములలో నెంతవఱకు మనపూర్వులు కృషిచేసినదియును తెలిసికొని వానిలో నేటివఱకును ప్రపంచములో తక్కిన దేశములందు వృద్ధి పొందిన జ్ఞానమును చేర్చవలెను. పూర్వపు పునాదుల మీదనే - అట్టి సంప్రదాయములను అనుసరించియే- అట్టి దేశీయ వాఙ్మయముతోనే - ఈ నూతనజ్ఞానమును కూడ నిర్మింపవలెను. అట్లు కానియెడల పూర్వాధునిక విజ్ఞానములకు రెంటికి సంబంధములేక విడివిడిగా నుండి పోవుటయును, ఎప్పటికిని మన విద్యాధికులు విదేశీయ దృష్టితోనే ప్రతివిషయమును పర్యాలోచనము సేయుచు, తమ పూర్వులకును ఇప్పటి తమ సామాన్య సోదరులకును దూరముగ నుండుటయును తటస్థించుచుండును. ఈ నూతనజ్ఞానము మనది కాదను భ్రమతోనే యుందురు.

మన వాఙ్మయమునందు అరువదినాలుగుకళలు నున్నవనియును వానిఁగూర్చి పెక్కుగ్రంథములు సంస్కృతభాషయందు నున్నవనియును చెప్పెదరు. ఇది నిజమైనయెడల నాగ్రంథములను మున్ముందుగ మన సంస్కృతపండితులచేత, ఆంధ్రీకరింపఁజేసి,తరువాత నాయాశాస్త్రములలో ఆధునికజ్ఞానమునంతయుకలిగినపండితులద్వారా, దానిని పూర్వుల విజ్ఞానముతోచేర్చి గ్రంథములను వ్రాయింపవలెను. ఇట్టి యుద్గ్రంథములనుండి బాలురకొఱకు ఆయాతరగతులకు తగినట్లుగ - చిన్నచిన్న పుస్తకములను - (Primers) వారి వాచకపుస్తకములలో-చిన్నచిన్న పాఠములుగ-వ్రాయించి నేర్పిన యెడల, మనబాలురకు జాతీయవిద్య బోధించుచున్నట్లు యెంచబడును. బెరామిటర్ థెర్మామిటర్ కాల్సియమ్ పారలాక్సు థోరాక్సు మొదలగు పదములతో నిండిన పాశ్చాత్యశాస్త్రములను ఆంధ్రభాష ద్వారా నైనను, యెంతకాలము కఱపినను ఆవిద్య మన శరీరములో చేరక విజాతీయముగానే యుండును. అంక గణితము బీజగణితము రేఖాగణితము ఖగోళశాస్త్రము

శారీరకశాస్త్రము జీవశాస్త్రము వృక్షశాస్త్రము మానసికశాస్త్రము, రసాయనశాస్త్రము, పదార్థవిజ్ఞానశాస్త్రము వాస్తుశాస్త్రము శిల్పిశాస్త్రము ఆరోగ్యశాస్త్రము వైద్యశాస్త్రము వ్యవసాయశాస్త్రము పశుశాస్త్రము ఖనిజశాస్త్రము చిత్రలేఖనము సంగీతము ఈ మొదలగు శాస్త్రములను, కళలనుగురించి గ్రంథములు దేశభాషలలో వ్రాసి బాలురకు పఠనీయగ్రంథములుగ పాఠశాలలలో నేర్పరచినపుడే, అవి జాతీయపాఠశాలలని పేర్కొనుటకు అర్హములై యుండును.

ప్రపంచమునందు ఎచ్చటెచ్చట నూతనముగఁ గని పెట్టిన విషయము లున్నను అవి తమవిగానే భావించి మన పూర్వులు విదేశీయులనుండి అనేకశాస్త్రములనుగ్రహించిన జ్ఞానమును సంపాదించుకొనుచు తమ విజ్ఞానమును వారి కిచ్చుచునుండిరి. ఈజిప్టుదేశవాసులు అరబ్బులు గ్రీకులు మొదలగువారు ఈ దేశజులతో అనేకవిద్యలను మార్చుకొనుచుండినట్లు ప్రాచీనములగు నిదర్శనము లున్నవి. ఆ విధముగా నేమనము విదేశీయులచే సంపాదింపబడిన జ్ఞానమునంతను దేశభాషలలోనికి తెచ్చుకొనునపుడే అది హైందవ విజ్ఞానములో నిముడును. ఇట్టి జాతీయాభివృద్ధికి యెంత ధనమైనను వెచ్చింపవలసి యున్నది. ఎంతమంది విద్యాధికులో ఈ విషయమునందు రాత్రిందివములు పని చేయవలసి యుందురు. అయినను యిప్పుడు జాతీయ పాఠశాలలను స్థాపించినవారును స్థాపింప దలచినవా ఒక్కొక్క శాస్త్రపుఅభివృద్ధికైనను సొంతముగ కృషి నయెడల శీఘ్రకాలములోనే జాతీయవిద్య మన దేశము సర్వతోముఖముగ వ్యాపించుననుటను సందేహము లే

ఇప్పటి గవర్నమెంటు పాఠశాలలమాదిరిగనే పా శాలల నేర్పరుచుటవలన కలుగు లాభముకంటెను ఇ నూతనమార్గమున ప్రజలు తమధనమును వెచ్చిం యెడల దేశమునకు ఎక్కుడు ఉపకారమును చేసిన రగుదురు. ముందుగా ఒక్కొక్క శాస్త్రములోను సంస్కృతగ్రంథము లెక్కడదొరకునో కనుగొనవలయు వానిని సంపాదించి మనసంస్కృతపండితులచేత ఆంధ్ర లోనికి అనువదింపజేయవలయును. తరువాత ఆశాస్త్ర నభ్యసించిన ఒక ఆధునికపండితుని సహాయముతో దా పూర్తి చేయింపవలెను. మన ఉపాధ్యాయులు విషయములో తమ విధాయకత్వమును మ చున్నారు. భారమంతయు వీరిమీఁదనే యున్నది. గ్రంథములను వ్రాసినయెడల వానిని అచ్చొత్తించు సంఘములు బయలుదేరును జాతీయపాఠశాలాస్థాప ఈ సంఘములలో చేరి యిట్టి గ్రంథములను బయ వెడలునట్లు చేసి తమతమ పాఠశాలలలో వానిని పఠనీ గ్రంథములనుగా నేర్పాటు చేసినయెడల ఇప్పటికంటె దేశమునకు ఎక్కుడు ఉపకారమును చేయఁగలుగు

కీ. శే. శ్రీరాజా రామేశ్వర రాయల స్మృతి

సి. ఎమ్. శామరావుగారు

జనుల గుండెలు జల్లురనఁగను
జగతివిరహము నందుల బ్రుంగగ
తనయు లాప్తులు తల్లడిల్లఁగఁ
—దరలపోయితివె!

కనులు దెరువని కూన లిరువురు
వినుతరాజ్య మొకండు మిగిలెను
ఘనతమంబగు శోకసంద్రము
—గడవదాటఁగను!

నీదుస్మృతికై వగలఁ బొగులుచు
బాదుకొనుచున్నారు గుండెలు
"ఏదిమాదిక దిక్కు"టంచును
—నెల్లవేళలను!

తెలుఁగుతల్లికి పోషణంబిక
గలుఁగుబెట్టుల నీవు లేనిది?
కలగెకవుల హృదబ్జకోశము
—లొక్కతీరునను!

జగతినిండెను నీదుకీర్తియు
నగణితంబగు వితరణంబును
సుగతినీకటఁ గల్గకుండునె?
—యాత్మశాంతియును!

ధీరగుణమును దేవతాంశము
సారధర్మము నిర్వ్యచారము
భూరిసౌఖ్యము నెల్లకాలము
—నీకునిల్చులను!

Sriyut Gandi Venkataswamy



శ్రీయుత గండి వెంకటస్వామి

Sriyut Karry China Venkata Reddy



శ్రీయుత కర్రి చినవెంకట రెడ్డి

Late Konala China Venkata Reddy



కీ. శే. కోనాల చినవెంకట రెడ్డి

Sriyut Dommety Venkataswamy



శ్రీయుత దొమ్మేటి వెంకటస్వామి

Sriyut Sreepadam Subbarayudu

శ్రీయుత శ్రీపాదం సుబ్బరాయడు

Dr. K. U V. Row



డాక్టరు కె. యు. వి. రావు



Sree Mahanandeeswara Cow-protection Shed, Nandyala

శ్రీ మహానందీశ్వర గోరక్షణశాల - నంద్యాల

Sriyut Ummidi Ramayya Chetty



శ్రీయుత ఉమ్మిడి రామయ్య శెట్టి

Sriyut Ummidi Guruswamy Chetty

శ్రీయుత ఉమ్మిడి గురుస్వామి శెట్టి

Sriyut Nemalj Subba Ra

శ్రీయుత నెమిలి సుబ్బారా

Sriyut Dronamraju Sita Rama Rao

శ్రీయుత ద్రోణంరాజు సీతారామరావు

Sriyut Nallagonda Janaki Ramayya

శ్రీయుత నల్లగొండ జానకిరామయ్య

Sriyut Jarugumilly Venkataraman



శ్రీయుత కీ. శే. జరుగుమిల్లి వేంకటరమణ

శ్రీనాథుఁ డారాధ్యబ్రాహ్మణుఁడా?

బండారు తమ్మయ్య గారు

అక్షరాస్యు లగు నాంధ్రులలో శ్రీనాథమహాకవి పే రెఱుంగనివాఁ డొక్కఁడు నుండ నేరఁ డనుట యతిశయోక్తి కాఁజాలదు. ఇతని గ్రంథములు చాలవఱకు జనసామాన్యమున కందుబాటుగాని శైలిలో రచింపఁబడినను నాంధ్రదేశమునం దీతఁడు గడించిన యనన్యసామాన్యకీర్తిగౌరవములచే నీతనినామము సామాన్యజనంబులకుఁగూడఁ బరిచితమగుటకుఁ గారణమైనది. ఇఁక నీతనిగ్రంథములు చదివి యీతని కవితామృతంబును గ్రోలిన రసజ్ఞు లీతని కాంధ్రవాఙ్మయమున నెట్టి మహోన్నతస్థానంబు నొసంగుచున్నదియును నేనిచ్చట వివరింపఁబనిలేదు. ప్రభువులప్రేమాతిశయంబునఁగాక యజేయం బగు నిజవిద్వత్కవితావిక్రమంబున నీతఁడు స్వయముగా గడించికొనిన "కవిసార్వభౌమ" బిరుదమే యీతని యుత్కృష్టతను వేనోళ్లఁ జాటఁగలదు. అనన్యవిషయకంబగు నీబిరుదంబును మఱియొకఁడు దాల్చుట పులిని జూచి నక్కవాతఁ బెట్టుకొనురీతియే గాని వేఱు కాదు. ఇట్టి కవిసార్వభౌముని చరిత్రముగూడ సమగ్రముగను యథార్థముగను నింతవఱకు లభింపకుండుట మన దురదృష్టమని చెప్పకతప్పదు. ఈతఁడు జననమందిన గ్రామ మట్లుండ దేశముగూడ నిదమిత్థ మని తెలియుటలేదు. ఈతనిఁ గడుపారఁ గన్న గౌరవమును మనయాంధ్రదేశమునకుఁ జెందనీక కొందఱు మహనీయు లీతఁడు కర్ణాటుఁ డని కొన్ని కారణాభాసములచే వాదించుచున్నారు. పాకనాటింటివాఁడ నని శ్రీనాథుఁడు స్వయముగా వ్రాసికొనిన వ్రాత లుండగ, వానిని ద్రోసిపుచ్చి యాతనిపూర్వు లసలు కర్ణాటదేశీయులై యుండురనియుఁ దరువాతఁ బాకనాటికి వచ్చియుందురనియు నత్యూహ లొనర్చుట విమర్శకుల చాతుర్యమునే గాని, సత్యగ్రహణమును బ్రకటింపఁజాలదు. శ్రీనాథుఁడు పాకనాటివాఁ డని గ్రంథాధారము లుండుటచే నాతఁ డాంధ్రదేశమునఁ బాకనాటిలో జన్మించె ననుటకు నావంతయు సందియ ముండఁరాదు. ఇఁక నీతఁడు జన్మించినగ్రామ మేది యీతనిగృహనామ మేమి యనుప్రశ్నలకు మూకీభావము తప్ప సరియైనప్రత్యుత్తరమున కాధారము లింతవఱకుఁ లభింపలేదు. ఇంక నితఁడేకులమువాఁ డన బ్రాహ్మణుఁడని నిర్వివాదముగాఁ జెప్పవచ్చును. కాని మఱలనందులో నేశాఖవాఁ డను నంశము వివాదగ్రస్తముగనే యున్నది. శ్రీనాథుఁడు వైదికుఁ డని సూచించువారు కొందఱు. నియోగి యని వచించువారు కొందఱు. ఆతఁడు వైదికుఁడుగాక నియోగియే యని నాదృఢాభిప్రాయము. అందులో మఱియు లింగధారణము నొందిన ఆరాధ్యబ్రాహ్మణుఁడేమో యనియు నాయనుమానము. విశేషజ్ఞులు విషయవిమర్శన మొనర్చి సత్యనిశ్చయ మొనరించుటకై నాకుఁ దోఁచిన స్వల్పాంశములనిచ్చట వివరించుచున్నాఁడను.

శ్రీనాథుఁడు వైదికుఁ డగు నేమో యని సూచించినవారు శ్రీ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు. "గోపాలునిరామకవి నన్నయభట్టువంశకవి కాఁడు" అనుశీర్షికతో రౌద్రిసంవత్సరపు టుగాదిసంచికలో వారు వ్రాసిన వ్యాసమందలి యీ క్రిందివాక్యములఁ దిలకింపుఁడు.

"అది యటులుండ భట్టశబ్దమును వాడుకొనిన శ్రీనాథుఁడు రూఢిగా నియోగి యని తలంచుటకుఁ గత మేమి? ఆతఁడు తాను నియోగి నని వ్రాసికొనెనా? లేదు. అమాత్యపదకలితుం డగుటనా? ఆపదముచే నొప్పువార లితరులు లేరా? కలరు. శ్రీనాథుఁడు నియోగియా? వైదికుఁడా? యనుశంకనుగూడ శ్రీరామమూర్తిగారు చేసికొనిరి. రామకవివలె నియోగి యని యతడు వ్రాసికొనలేదు. ఇఁక నియోగియే యని యెట్లు రూఢిచేయఁగలము?"

శ్రీనాథుఁడు వైదికుఁడేమో యని శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారు శంకించుటకుఁ గల ప్రబలకారణ మాతఁడు కాశీఖండములో "కర్ణాటదేశకటక పద్మవనహేళి శ్రీనాథభట్టసుకవి" అని వ్రాసిన పద్యపాదములో భట్టశబ్ద ముపయోగించుకొనుటయే యని స్పష్టమగుచున్నది. భట్టశబ్దసంకలితు లందఱు వైదికులే యని శ్రీశాస్త్రులుగారి యభిప్రాయము. అట్లైనచో నమాత్యపదసంకలితు లందఱు నియోగులే యని కూడ నంగీకరింపక, యాపదముచే నొప్పువార లితరులు లేరా యని శాస్త్రులవా రేల ప్రశ్నింపవలెనో తెలియకున్నది. భట్టశబ్దము శాస్త్రిశబ్దమువలెనే పాండిత్యసూచక మైనది. యాగాదు లొనర్చిన వైదికేతరులు తమనామముచివరను 'సోమయాజి' శబ్దమును జేర్చికొనినట్లే (ఉదాహరణము— తిక్కనసోమయాజి, ఆత్మూరి లక్ష్మీనృసింహసోమయాజి మున్నగువారు) పాండితీసంపన్ను లగు నితరకులములవారుకూడఁ దమనామముచివరను శాస్త్రిశబ్దము చేర్చికొనుట యాచారము. కర్ణాటదేశములో వీరశైవమతావలంబకు లగు జంగమపండితు లందఱు శాస్త్రిశబ్దసంకలితులే. కాఁబట్టి భట్టశబ్దసంకలితు లందఱు వైదికులే యగుదురని నొక్కి వక్కాణింప వీలులేదు. ఇంతకుఁ దక్కినవారివిషయ మెట్లున్నను శ్రీనాథుఁ డుపయోగించుకొనిన భట్టశబ్దముగూర్చి మాత్రమే మన మిపుడు విచారింతము.

ఈభట్టశబ్దమును శ్రీనాథుఁడు తనకావ్యములోఁ బైని చెప్పిన యొక్కతావునందుమాత్రమే వేసికొనియున్నాఁడు. అదియైనను బద్యపాదములో యతిస్థానమందు. ఈభట్టశబ్ద మితనికి వైదికుఁ డగుటచేఁ బుట్టుకతో వచ్చినదికాదు. ఉద్భటవివాదమున గౌడడిండిమభట్టకవిసార్వభౌముని నోడించి యాతనికంచుఢక్కను బగులఁగొట్టించి తన్మూలమున

శ్రీనాథుఁ డాడిండిమభట్టారకుని కవిసార్వభౌమబిరుదంబుతోఁ బాటు గైకొనినదే యీభట్టశబ్దముకూడ నై యుండనోపు. ఈవిజయానంతరము రచియించిన కాశీఖండములోనే యీశబ్ద ముపయోగింపఁబడుటకూడ నీయూహకుఁ దోడ్పడఁగలదు. మఱియు "డిండిమభట్ట" అనునది కూడ శ్రీనాథునిచే నోడింపఁబడిన యాతని ప్రత్యర్థి నామము ! గాక వంశపరంపరాగత మగు బిరుద మై యున్నది. "అరుణగిరినాథుఁడు" అనునది యాతని యథార్థనామము. డిండిమభట్టబిరుదములోని భట్టశబ్దముచే నాతఁడుకూడ వైదికుఁడో లేక నియోగియో రూఢిపఱుప వీలు లేదు. భట్టశబ్దము పాండిత్యసూచకముగఁ జిరకాలమునుండి యుపయోగింపఁబడుచుండుట కిది కూడ నొకదృష్టాంతము కాఁగలదు. ఇఁక శ్రీనాథుఁడు తాను నియోగి నని స్పష్టముగా వ్రాసికొనకపోయినను దన కావ్యములలోఁ దనతండ్రికిఁ దాతకు బంధుగులకుఁగూడ నమాత్యశబ్దముఁ జేర్చియున్నాఁడు. శ్రీనాథుఁడు తాను నియోగి నని స్పష్టీకరింపక పోయినంతమాత్రమునఁ బ్రత్యవాయము లేదు. వైదికకవు లందఱు తాము వైదికులమని మాత్రము స్పష్టముగ వ్రాసిరా ? ఉన్నచో మన కిన్ని తిప్పలు లేకుండును గదా ? బ్రాహ్మణులలో వైదికనియోగభేద మేర్పడినతర్వాత నప్పటికాలములో వైదికబ్రాహ్మణులలో వైదికవృత్తిని విడనాడి లౌకికవృత్తిలోఁ బ్రవేశించినవారు గానరారు. అమాత్యపదసంకలితు లగు వైదికులనామము లానాఁటి వాఙ్మయములో మృగ్యములు. కావున నమాత్యపదసంకలితు లందఱు నియోగులే యని సర్వసాధారణముగా నంగీకరింపవచ్చును. ఎచ్చటనైనను మిక్కిలి యరుదుగా నొకరిద్ద రట్టివారు వైదికులలో నుండియుందు రనుకొన్నను, తాతలనాఁటినుండియు నమాత్యపదసంకలితులేయైన శ్రీనాథుడు నాతని వంశ్యులును నియోగులే యని యంగీకరింపకతప్పదు. శ్రీనాథునితాత కమలనాభుఁడు- తండ్రి మారయ- బంధువు బెండపూడి అన్నయ్యా- మఱఁది దగ్గుపల్లిదుగ్గయ్య- అందఱు నమాత్యపదసంకలితులైనట్టు గ్రంథాధారము లున్నప్పుడును, వారిలోఁ గమలనాభుఁడును అన్నమంత్రియు మహాలౌకికధూర్వహు లైనట్లు ప్రబలప్రమాణము లున్నప్పుడును- శ్రీనాథుఁడు నియోగియే యని నిస్సంశయముగా నంగీకరింపవచ్చును.

ఇఁక శ్రీశాస్త్రిగారు శ్రీనాథుఁడు వైదికుడా నియోగియా యను శంకను గురుజాడ శ్రీరామమూర్తిగారుకూడ చేసికొనినా రనినమాట విచారింతము. శ్రీరామమూర్తిగా రిట్టిశంకను చేసికొనినట్లు వారికవిజీతములలో నాకెచ్చటను నగపడలేదు. శ్రీనాథునిచరిత్రములో "శ్రీనాథుఁడు భారద్వాజసగోత్రుఁడు, ఆపస్తంబసూత్రుఁడు, నియోగి బ్రాహ్మణుఁడు" అని యొకమాఱును, మఱొకపరి సీ. వినిపించినాఁడవు వేమభూపాలున కఖిలపురాణవిద్యాగమములు" "పాకనాఁటింటి వాఁడవు బాంధవుఁడవు........................." అను భీమఖండములోనిపద్యము నుదాహరించి పిమ్మట "ఇందుఁ బాకనాఁటింటివాఁడ వనుదాని కర్థము." అను మున్నగువాక్యములను వ్రాసి శ్రీరామమూర్తిగారు శ్రీనాథుఁడు నియోగియేయని నొక్కివక్కాణించిరి. మఱియు నన్నయభట్టారకచరిత్రములో నన్నయ నియోగియే యను తమవాదమున కనుగుణముగ నియోగులలోఁగూడ భట్టశబ్దసంకలితులు గల రని టకుఁగాను శ్రీనాథుని ప్రశంసయెత్తి యీ క్రిందివాక్యములను శ్రీరామమూర్తిగారు లిఖించిరి.

"పూర్వులలో లౌకికశబ్దవాచ్యు లగు నియోగులుకూడ భట్ట ముంచి వ్యవహరించినందులకుఁ బ్రయోగము కలదు. అది యెట్లన

"గీ. ప్రాయ మింతకు మిగులఁ గైవ్రాలకుండఁ,
గాశికాఖండ మను మహాగ్రంథ మేనఁ
దెనుఁగుఁ జేసెదఁ గర్ణాటదేశకటక,
పద్మవనహేళి శ్రీనాథభట్టసుకవి."

అని యున్నది గాని యీ శ్రీనాథుఁడు నియోగియేయగునా ? యూహింపఁగా నాగ్రంథాంతములోని యాశ్వాసాంతగద్యము సందేహమును నివారించును."

ఈవాక్యములలో నున్న శ్రీనాథుఁడు నియోగియే యగునా అను నొక్కవాక్యమునుమాత్రమే గైకొని శ్రీరామమూర్తిగారు శ్రీనాథుఁడు నియోగియా వైదికుఁడా యనుశంకను జేసికొనినా శ్రీబ్రహ్మయ్యశాస్త్రిగారు వ్రాసిరేమో ? సాంతముగఁ బైవాక్య నన్నిఁటిని జదువగ శ్రీనాథుఁ డుపయోగించుకొనిన భట్టశబ్దము యాతఁడు వైదికుఁడని తలంచుటకు వీలు లేదనియు నాతఁడు నియోగియే యని రూఢిపఱుచుటయు శ్రీరామమూర్తిగారి య మైనట్లు స్పష్ట మగుచున్నది.

గద్యలోఁ గాకపోయినను స్థలాంతరములందు శ్రీనాథుఁడు తాతకుఁగూడ నమాత్యశబ్దమును జేర్చియున్నాఁడు. భీమఖండము యీక్రిఁదిపద్యమును జూడుఁడు. ఈపద్యమును శ్రీరామమూర్తి కూడ శ్రీనాథునిచరిత్రములో నుదాహరించియే యున్నారు.

మ. కనకక్ష్మాధరధీరు వారిధితటీ • కాల్పట్టణాధీశ్వరున్
ఘనునిన్ బద్మపురాణసంగ్రహకళా • కావ్యప్రబంధాధిపున్
వినమత్కాకతిసార్వభౌముఁ గవితా • విద్యాధరుం గొల్తు నా
యనుగుందాతఁ బ్రదాత శ్రీకమలనా • భామాత్యచూడామణిన్.

కమలనాభుఁ డమాత్యచూడామణి యనియును, కాల్పట్టణ కధీశ్వరుఁ డనియును, వినమత్కాకతిసార్వభౌముఁ డనియును, దీ దెలియుచున్నది. నిక్కమాలోచింపగ శ్రీనాథునితండ్రికన్నఁ దా మహాలౌకికధురంధరుఁడని తోఁచుచున్నది. వినమచ్ఛబ్దార్థమును నింపక శ్రీవీరేశలింగముపంతులుగా రీకమలనాభుఁడు కాల్పట్టణ గ్రామమునకుఁ గరణమై యుండునని వ్రాసిరి. కాకతీచక్రవర్తి స్కరింపఁబడినవాఁడు సామాన్యగ్రామకరణమైయుండు సాస్పదము. కమలనాభుఁడు తప్పక మహామాత్యశిఖా నాథుఁడో యై యుండును. శ్రీనాథుఁ డాతనియెడ "అమాత్యచూడామణి" శబ్దము నిరర్థకము గాక, స పూర్వోక్తకారణములచే శ్రీనాథుఁడు తప్పక నియో యని పాఠకులు నిర్వివాదముగా నంగీకరింతురని తలంచెద

శాస్త్రిగారికిఁ గూడ శ్రీనాథుఁడు నియోగియే యనెడి గట్టి యనుమానము లేకపోలేదు. కాని శ్రీనాథుఁడు నియోగియే యనువిషయము ననుమానముతోఁ గాక ప్రమాణముతో నంగీకరింపవచ్చునని శ్రీశాస్త్రులువారికిని లోకమునకుఁగూడ విన్నవించి యింక నాతఁ డారాధ్యబ్రాహ్మణుఁ డగునా యను నంశమునుగూర్చి విచారించెదను.

శ్రీనాథుఁడు శివభక్తుఁ డని కవిచరిత్రకారులేగాక తదితరులు గూడ నంగీకరించియున్నారు. ఈతఁడు రచించిన గ్రంథములలో హరవిలాసము భీమఖండము కాశీఖండము శివరాత్రిమాహాత్మ్యము అనునివి పరమశివభక్తిప్రబోధకములై యున్నవి. అందునను నీతఁడు వర్ణించిన శైవాచారము సామాన్యశైవవిషయికము గాక వీరశైవమతప్రతిపాదితమని విమర్శకులకు గోచరింపక పోదు. దశవిధశైవములలో నిష్టలింగధారణము నంగీకరించిన శైవమునే వీరశైవ మని వ్యవహరింతురు. అష్టావరణసిద్ధి లేక భస్మరుద్రాక్షధారణము మాత్రమే స్వీకరించి పార్థివలింగపూజ నొనర్చు శైవులు వీరశైవులు కాఁజాలరు. బసవేశ్వర పండితారాధ్య సోమనాథాదులచే నుద్ధరింపఁబడిన వీరశైవము శ్రీనాథుని కాలమునాఁటికి విశేషవ్యాప్తిలో నున్నది. శ్రీనాథునికృతిపతులలో అవచి తిప్పయశెట్టి (హరవిలాసకృతిపతి) చిఱుతొండనివంశీయుఁ డని వర్ణింపఁబడుటచే నాతఁడు లింగధారియగు వైశ్యుఁడని స్పష్ట మగుచున్నది. ముమ్మయశాంకయ్య (శివరాత్రిమాహాత్మ్యకృతిపతి) వీరశైవుఁ డగు జంగముఁడు. ఇఁకను నైషధభీమఖండకాశీఖండములకృతిపతు లగు మామిడిసింగయ్య బెండపూడి అన్నయ్య వీరభద్రరెడ్డియుఁ గూడ - శ్రీనాథుఁడు వారి శైవాచారముఁగూర్చి చేయువర్ణనలనుబట్టి చూడ-సామాన్యశైవులుగాక వీరశైవులేమోయని యనుమానము తోఁచుచుండును. గీ. పాకనాటింటివాఁడవు బాంధవుఁడవు” అను భీమఖండములోని పద్యపాదమునుబట్టి బెండపూడిఅన్నామాత్యుఁడు శ్రీనాథునకు బంధు వనికూడ స్పష్టమగుచున్నది. బెండపూడివారిలో నారాధ్యబ్రాహ్మణు లిప్పటికి నున్నారు. కావున నన్నామాత్యుఁడును తద్బాంధవుఁ డయిన మనశ్రీనాథుఁడు నారాధ్యబ్రాహ్మణులే కాఁదగును. ఆరాధ్యబ్రాహ్మణుఁ డగు మల్లికార్జునపండితారాధ్యుని చరిత్రమును వీరశైవుఁడగు పాలకురికి సోమనాథుఁడు ద్విపదకావ్యముగా రచియించియున్నాఁడు. శ్రీనాథుఁడు దానిని తనబాల్యములోనే పద్యకావ్యముగా రచించుట చూడ నాతని వీరశైవమతాభినివేశము వ్యక్తమై యాతనివీరశైవము స్వావలంబితము గాక వంశానుగతమేమో యనికూడఁ దోఁపకపోదు. మఱియు శ్రీనాథునిది భారద్వాజగోత్రమనియును ఆపస్తంబసూత్రమనియును

శా. భారద్వాజపవిత్రగోత్రుని శుభా◆పస్తంబసత్సూత్రుని
ద్యారాజీవభవుండు మారయకుఁ బు◆ణ్యాచారభీమాంబకున్
గారామైనతనూజు........

అను నైషధమునందలి పద్యమునుబట్టి విశదమగుచున్నది. నైషధకృతిపతి యగు సింగామాత్యునిదికూడ భారద్వాజగోత్రమే. కృతిపతికిని దనకును గూడ గోత్రకర్తయైన భారద్వాజమహర్షిని శ్రీనాథుఁడు నైషధములో నిట్లు వర్ణించెను.

శా. తోరంబైన తపోవిశేషమున స◆ద్యోజాతవక్త్రంబునన్
గౌరీవల్లభుచేత దీక్షగొనియెన్ ◆ సప్తర్షులం దొక్కఁడై
తారావీథి నలంకరించెఁ గొనియెన్ ◆ ద్రవ్యార్థసంఘాతమున్
భారద్వాజమహామునీంద్రుఁ డగదే ◆ భక్తిం బ్రశంసింపఁగన్.

(ఆ. 1. ప. 19)

ఇం దుదాహృత మయిన దీక్ష వీరశైవదీక్షయే యని నాయభిప్రాయము.

“శ్లో. దీయతే లింగసంబంధః క్షీయతేచ మలత్రయమ్.
దీయతే క్షీయతే యస్మాత్ తస్మా ద్దీక్షేతి కథ్యతే.”

అని పారమేశ్వరాగమలింగపురాణాదులందు దీక్షాశబ్దము నిర్వచింపఁ బడినది. శ్రీనాథుఁడు తాను వీరశైవుఁడుగనుకనే గోత్రకర్త వీరశైవదీక్షను ఇట్లభివర్ణించినాఁ డని తోఁచుచున్నది. భారద్వాజుఁ డొక్కరుఁడేగాక పూర్వమహర్షులందఱు లింగధారణము నంది వీరశైవదీక్షను స్వీకరించినట్లు ప్రమాణము లున్నవి. సనాతనం బగు వీరశైవమతము కాలవశమున క్షీణించుటచేతనే దాని నుద్ధరించుటకు బసవేశ్వరాదు లవతరించిరి. ఈవిషయ మిట నప్రస్తుత మగుటచే విస్తరింపను. మఱియును-

సీ. స్వర్గస్థుఁ డయ్యె వి◆స్సనమంత్రి
మఱి హేమపాత్రాన్న మెవ్వని◆పంక్తిఁ గలదు.

అను పద్యపాదము శ్రీనాథకృత మని యంగీకరించినచో నదికూడ శ్రీనాథుఁ డారాధ్యబ్రాహ్మణుఁ డను నూహకే తోడ్పడఁగలదు. ప్రసాదనియమము గల వీరశైవులకుఁ బాత్రభోజనమే విధ్యుక్త మగును కాని పత్రభోజనము సర్వథాదూష్యము.

శ్రీయుతులు అక్కిరాజు ఉమాకాంతముపంతులుగారు పల్నాటివీరచరిత్రపీఠికలో “శ్రీనాథుఁ డాచారమునకు వీరశైవుఁడైనను-శివుఁడని విష్ణువని పోరాడెడు బుద్ధిమంతులవలెఁ గాక-న్యాయాదిశాస్త్రములనభ్యసించి జ్ఞానదృష్టి గలిగిన వేదాంతిగాఁ గన్పట్టుచున్నాఁడు. హరవిలాసములోని.

గీ. ఆవగింజత బూదిమై◆ నలఁద కేని
వెలఁది గుమ్మడికాయంత◆ వెట్టి పుట్టు

అను పద్యపాదములవలనను మఱికొన్ని పద్యములవలనను భస్మధారణాదిబాహ్యవేషములయం దితని కెక్కువ నమ్మకము లేనట్లు కనఁబడుచున్నది.” అని కొన్ని విపరీతవాక్యములను వ్రాసి యాతఁ డద్వైతి యని చూపనెంచిరి. పాపము. వీరిదృష్టిలో బసవేశ్వరుఁడు- పండితారాధ్యుఁడు-పాల్కురికిసోమనాథుఁడు మున్నగు వీరశైవులును, రామానుజుఁడు మొదలగు వీరవైష్ణవులును జ్ఞానదృష్టిలేని మూర్ఖశిరోమణులు కాఁబోలును! న్యాయాదిశాస్త్రములను వారుమాత్ర మభ్యసింపలేదా? భస్మధారణాదులు పిచ్చివేషము లని శ్రీపంతులుగారి యభిప్రాయమై యుండును కాఁబోలు! ఏమివీరియద్వైతవిజ్ఞానము!! అద్వైతమతాచార్యుఁ డగుశంకరభగవత్పాదులుభస్మరుద్రాక్షధారి కాఁడా? ఉమాకాంతముగారు

ఉదాహరించిన హారవిలాసములోని వైపద్యపాదములు మాయాతపస్వినీవేషముతో నున్న పార్వతి సిరియాలకుమారునిఁ జంపి జంగమవేషధారియై వచ్చిన శివునకు నారగింపఁబెట్టఁ దలంచి చిఱుతొండనంబియొక్క భార్య తిరువేంగనాంచితో నట్టియుద్యమమునుండి భర్తను మరలింపుమని యుద్బోధించిన పట్టులోనివి. ఇది సంపూర్ణపద్యము.

గీ. ఆవగింజంత బూది మై ♦ నలఁదికొనిన
వెలఁది గుమ్మడికాయంత ♦ వెట్టి పుట్టు
గటకటా! యెట్లు తనబుద్ధి ♦ కాటఁ గలియ
నిసువుఁ జంపంగఁ దలఁ ♦ చెనో నీమగండు   ఆ 2 ప 99

కవులు రసోచితములగు భావములను వాక్యములను సందర్భానుగుణముగఁ గూర్చి పాత్రములచేఁ బల్కించుచుందురు. ఆవాక్యములు సందర్భానుసారములగు ఏకదేశోక్తులే గాని సిద్ధాంతములు కావు. అట్టిభావములచేతను వాక్యములవలనను వారి మతములను గుణములను నిర్ణయించుట హాస్యాస్పదము. పాల్కురికిసోమనాథుఁడు వీరశైవుఁ డని యందఱు నిర్వివాదముగా నంగీకరింతురు గదా! ఆతఁడు బసవపురాణములో నొక సందర్భములో బిజ్జలునిచే బసవేశ్వరు నిట్లు గేలిచేయించినాఁడు.

ద్వి. ఇసుమంత బూడిద ♦ నొసలఁబూసినను
మసలక కొండంత ♦ మరులెత్తె ననుట
తెల్లమనుచు రా జు ♦ మెల్లన నగుచుఁ
జెల్లవో బసవయ్య! ♦ శివమరుల్ గొంటె.

దీనినిబట్టి సోమనాథుఁడు వీరశైవుఁడు కాఁడనియు భస్మధా ణాదులందు నమ్మకము లేనివాఁ డనియు నెట్టి వెంగలియైనఁ దల చునా? కావున శ్రీనాథుఁ డాతని గ్రంథములఁబట్టియు నాచారముల బట్టియు వీరశైవుఁడుగనే గాన్పించుచుండినను నట్టివాఁడు కాఁడని యట్టి ప్రమాణాభాసములతో నిరూపింపనెంచుట మహాసాహసము గా మానదు. ఈవిషయము నింతతో విరమింపనెంచుచు శ్రీనాథగురుపా దివ్యమూర్తిని మనమున ధ్యానించి యాతనికి నేనర్పించికొనిన గురుభ జ్ఞానవరత్నములలోని యీక్రిందిపద్యము నిచ్చట నుదాహరించుట యప్రస్తుతము కాఁజాలదు.

మ. జితసర్వేంద్రియవర్గమై శుభకర శ్రీభూతి రుద్రాక్ష భూ
షితమై నిత్యషడక్షరీమను జప స్థేయప్రలీనాత్మభా
సితమా నీశివమూర్తి నెప్పుడు మనోక్షేత్రంబున న్నిల్పి స
న్మతి సేవించెడువాఁడె మోక్షరమణీనాథుండు ముమ్మాటికిన్.

రాజభక్తి

గు. వేం. సుబ్బా రావు గారు

తనరాజ్య మఖిలభూ।తల విశాల మగు మా, త్రమున రారాజు రా।రాజు కాఁడు
తన దోఃప్రతాపాగ్ని । యనివార్యమైన మా, త్రమున రారాజు రా।రాజు కాఁడు
తన వాహినీసము।ద్ర మపారమైన మా, త్రమున రారాజు రా।రాజు కాఁడు
తనయాజ్ఞ ముక్తయం। త్రము రీతి సాగు మా, త్రమున రారాజు రా।రాజు కాఁడు
గీ. రాజు కావలె నవసుధా।రాజ్యగరిమ! రాజు కావలె విబుధాను।రాగగతుల
రాజు కావలె సత్యవి।క్రమనిరూఢి! రాజు రాజౌనె రాజ్య మే।ర్పడిన యంత.

సీ. నరమాంసభోక్త యా। ధరణీశుపై భక్తి, భక్తి కాదు విషాన్న।భుక్తి గాని
సాధువిద్రోహి యా। జనపాలుపై భక్తి, భక్తి కాదు వినాశ।యుక్తి గాని
దర్పాంధుఁ డైన భూ।తలనాథుపై భక్తి, భక్తి కా దుత్పాత।శక్తి గాని
ప్రజలకుఁగాని భూ।వల్లభుపై భక్తి, భక్తి కా దధమసం।సక్తి గాని
గీ. ప్రజల దుఃఖంబె తనదిగాఁ। బరిగణించి, ధర్మదేవత నాలుపా।దముల నడుప
మించు వేడుకభూమి పాలించుచుండు, రాజుఁ గొల్చుటె నిక్కంపు। రాజభక్తి.

సంగీతము

వెదురుమూడి రామలక్ష్మీ నరసింహారావు పంతులుగారు బి. ఏ.

సర్వచిత్రమయంబగు ఈ ప్రపంచమందున మానవుఁడు జ్ఞానరత్నమహిమచే నాధిక్యమును పొందుచున్నాఁడు. అట్టి జ్ఞానమునకు మనోనిశ్చలత ముఖ్యాంశము. కాని మన యనుభవమునం దట్టిది సర్వదా యెల్లరయందును కానము. ఒకఁడు సర్వధనసంపద్ప్రధానుం డయ్యు దేహదార్ఢ్యము లేమి మనశ్చంచలుఁ డగును. మఱియొకఁడు దేహారోగ్య సంపన్నుఁ డయ్యు ధనహీనతచేఁ గుందుచుండు. ఒకరి మరణమునకై మఱియొకరు చింతింతురు. ఇట్టి సర్వదుఃఖస్థానంబు నాఁబఱఁగు నబ్ధిమేఖల నట్టి దుఃఖములనుండి ప్రజల విముక్తులఁ జేసి మనంబుల స్థాయియందు నుంచుటకై భగవన్ముఖమునుండి సామవేదరూపమున వెలువడిన నానాస్వరసమ్మేళనాజనిత ప్రమదమే సంగీతమని నాయభిప్రాయము. అట్టినాదము మనహృదయమునుండి జనించును. నాదమునుండి యక్షరములును, అక్షరమువలనఁ బదములును, పదములవలన లోకవ్యవహారమును కలుఁగుచున్నది. కావున జగమంతయు సంగీతంబున బుట్టి వృద్ధిఁజెంది యందే లీన మగుచున్న దని పెద్దల యభిప్రాయము.

సంగీతమును తఱచిన కొలఁదిని, అం దంతర్భూతములై యున్న దివ్యశక్తులు వెలువడి, జ్ఞానబీజాభివృద్ధికి సాధనము లగుటయేగాక. ఇహపరసౌఖ్యములఁ గూడ నిచ్చుచున్నవి. స్వానుభవముల ననుసరించి పిపీలికాదిబ్రహ్మపర్యంతము సంతోషమునిడునది కేవల మొక్క సంగీతమే యనదగును. శంకరాదు లగు మహనీయులు సంగీతరసజ్ఞశిరోమణులు గదా! ఇట్టిసంగీతసుధారసమును గ్రోలని మానవుఁడు గార్ధభరాజుకంటెను ఘనుఁడే. స్వరప్రధానముగఁ గలఁది సంగీతము. గీతవాద్యనృత్యంబులుఁ జేరి సంగీత మగుచున్నది. ఈ సంగీతమును తందానపదములవలె స్వేచ్ఛానుసారముగఁ బాడఁగూడదు. దాన నపస్వరములును అపార్థములును యుత్పన్నము లగును. సర్వవేదములును స్వరమునందున నియామకముల నెట్లు కలిఁగియున్నవో యట్లే సంగీతమును స్వరనియామకమును కలిఁగియున్నది.

ఇఁక సంగీతాంగ మనఁ బఱఁగునట్టి స్వర మెందు జన్మించెనని తలంచినచోఁ బరబ్రహ్మస్వరూపమగు "ఓం" కారమందున జనించినటులఁ దేలుచున్నది. ఇందు—ఓం=అ+ఉ+మ, అను మూడక్షరములు గలవు. ఇందు నకారము ఋగ్వేదము. మకారము సామవేదము. అకారము నాదము. ఉకారము బిందువు. మకారము కళ. అని పెద్దలందురు. ఇట్లు "ఓం" కారమను రూపముననున్న ప్రణవమే సంగీతము. ఇందులకుఁ దార్కాణముగా:—

శ్లో. "ఓంకారప్రభవో వేదాః
ఓంకారప్రభవ స్స్వరాః
ఓంకారప్రభవం సర్వం
త్రైలోక్యం సచరాచరం

అని యున్నది. ఇట్టి ప్రణవ ముజ్జృంభణమునందు నధ్యాత్మికమునందు అష్టాక్షరివలె - స-రి-గ-మ-ప-ద-ని-యను సప్తాక్షరితో జనించి, షడ్జమ ఋషభ గాంధార మధ్యమ పంచమ దైవత నిషాదము లను శృతిస్థాయుల ననుసరించి రాగోత్పత్తి యయ్యెను. అట్టి రాగములు వేనవేలు గలవు. కాని వానియందు శంకరాభరణము ధన్యాసి కళ్యాణి భూపాళి వసంత నాటీ కాంభోడి ఘూర్జరి భైరవి బంగాళి మేఘరంజని దేవగాంధారి కురంజి సింధు సావేరి ఆరభి మంగళకౌశికి తోడి కేదారగౌళ హిందూస్థాని మోహన మున్నగు ముప్పదిరెండురాగములు ముఖ్యములు.

ఈ రాగములను పాడుటకును సమయములు కలవు. ఆయాసమయోచితరాగములు బాగుగ రాణించును. ఇందులకుఁ దార్కాణముగా వసంతరాగ మపరదినమందునను-మేఘరంజని మధ్యాహ్నమునను-భూపాల ప్రాతఃకాలమందునను-పాడవలెనని నుడువుదురు. అనఁగా నాయారాగములను నిర్దిష్టేతరములగు సమయములఁ బాడరాదని కాదు. ఒక విధముగ నైసర్గిక సంతోషజనిత రాగ మగుటచే మన మానందముగనున్న యెల్ల సమయములను పాడనగును. కాని యందునను నాయానియమిత కాలములు శ్రేష్ఠము లని యెఱుంగవలయును. ఒకఁడు సారంగరాగమును పాడి సారంగముల స్వాధీనము జేసికొనియె ననియు, ఇంకనొకరు మేఘరంజిని గానముఁజేసి మేఘములఁ గ్రమ్మించి వర్షమును కురియించె ననియును విందుము.

అభినవ నాగరకురాలగు "వాట్సుహ్యూగ్సు" దొరసాని స్వాత సంగమమువలన నంతరాళమునఁ గలుఁగు మ్రోతచే నయ్యైరూపము లుప్పతిల్లునని సిద్ధాంతీకరించినది. ఈ వనితామణి "ఈడోఫోన్" అను యంత్రమువలనఁ దానుఁ బాడిన గానస్వరజనిత నానాస్వరూపములను బ్రపంచమునఁ దిలకింపఁ జేసినది. దీని ననుసరించి స్వరవిశేషము రూపవిశేషోత్పత్తికిఁ గారణమని తేలుచున్నది. వెండియు నేత్రగోచరములుగాని వస్తువులకు రూపములను కల్పించి, ప్రత్యక్షముఁ జేసికొనుశక్తి సంగీతమునకుఁ గలదని ఋజువగుచున్నది. అట్టి సమయమున మంత్రశక్తిచే మనయార్యులును, నృత్తగీత వాద్యములచేఁ గొందఱు భక్తులును, భగవద్రూపమును ప్రత్యక్షముఁ జేసికొని రనుటలో నతిశయోక్తి యేమియును లేదు. ఈ సంకల్పశక్తి యెట్టి దుర్ఘటముల నైనను రూపింపఁ గలదని సూరిజనాభిప్రాయము. సంగీతవేదులగు పర్వత నారద వాయుపుత్రాదులు దమతమ గానచమత్కృతులచే శిలలఁగరిగించినట్లును, నీటిని శిలలుగా మార్చినట్లును వినియున్నాము. ఇందు మన వారి కంతగా

నమ్మక ముండకఁ బోవగును. కాని కొలఁది దినములకుఁ బూర్వమున నమెరికాయందున నొక చిన్నవంతెనపై నొక గాయకుఁ డొనరించిన కజ్జమునుగూర్చి వార్తాపత్రికలలో ప్రకటించినవార్తను పఠించినవారలు దీని నతిశయోక్తిగాఁ బరిగణించరు. ఇట్లే యనేకములు మనశాస్త్రము లందునఁ జెప్పఁబడి, మనవారలు నమ్మని వెన్నో దినదినమును ఇతరుల హస్తములందున ఋజువునకు వచ్చుచున్నవి. కావున నో సహోదరులారా! మనశాస్త్రము లందునఁ గన్పించిన వానినెల్ల నతిశయోక్తులగాఁ బరిగణించి వానియందు నమ్మక ముంచకపోవుట కేవలము బుద్ధిలేమియేయని నాతలంపు. కొంచెమంత నిదానము-శాంతము-దూరదృష్టి యవసరములు. మనయందున మనకే నమ్మకములు లేకపోవుట మన క్షీణస్థితికి ముఖ్యమగు గారణము.

వీణ తంబుర మృదంగము పిడేలు జలతరంగిణి పియానా పిల్లనగ్రోవి వేణునాదము మున్నగునవి సంగీతసహాయోపకరణము లని యెల్లరకును విశదమే.

సంగీతము రాగరూపమై తాళము ననుసరించి యుండును. ఇట్టి తాళము ధ్రువము - మధ్యము - రూపకము - జంపె - త్రిపుట - అట- ఏకతాళము అని యేడువిధములు. "శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణిః" యను పరమానందదాయకం బగు ఇట్టి గానము నృత్యవిద్యచేఁ బరిపూర్ణకళాప్రజ్వలం బగుచున్నది.

నృత్యమనఁగా బాత్రానుగుణ్యముగా స్థూలసూక్ష్మాభినయములవలన నాయా పద్యగద్యాదులందలి రసములను ముఖబింబమునఁ బ్రకటించుటయే! ఇందు సూక్ష్మాభినయము వేశ్యలకును, స్థూలాభినయము నటులకును యొప్పును. నృత్యశాస్త్రము భరతాదిమహామునులచేఁ బ్రచురింపఁబడి రానురాను లెక్కకు మించిన మార్పులను చెందినది. ఈ నృత్యములనుండియే యభినవనాటకములును వేశ్యానాట్యములును యుప్పతిల్లినవి. నిజమునకు నీ నాట్యములు జగమున కెంతో యుపకారకములు. అట్టినాట్యములు మనవారల గొప్పకార్యములను మనమునందున ముద్రితములజేసి నాగరకతకుఁ గొనివచ్చి, మేధాశక్తిని దేశభక్తిని దైవభక్తిని సత్యదయాశౌచాది సుగుణములను వృద్ధిలోనికిఁ గొనివచ్చి, సన్మార్గులను జేయును. కాని ప్రకృతము నటులు వేశ్యలు కేవలము మత్తులు కుక్షింభరులు- నగుటచే వారి యభినయ గానాదులును అందులకు దగినట్లుగానే యున్నవి.

నాటకశాలలో నటుఁడుగాని, వివాహసభయందునఁ వేశ్యగాని ప్రవేశింపగనే—

రావే! నా సుందరాంగి! నవయౌవన కుచకచ శోభిత

అని మొద లిడుట యాచార మైనది. ఇది ఇంతతో ముగిసినను కొంత మేలుగనే యుండును. కాని శ్రోతలుగ వచ్చిన సభవారిలో నుండి ఒకఁడు హిందూస్థానిజావళీ పాడు మనియు, మఱియొకఁడు మోహినీ రాగములో శృంగారజావళీ పాడవలయు ననియును, నింకొకఁ "తాళలేనె చెలియా" యను దరువును పాడు మనియు, నె తోచిన విధమున వారు పలుకుదురు. ఆది సంగీత మెందు పుట్టినదో యాదారి పెడదారిని నైనది. ఇప్పగిది నభినవు ల శాపపాత్రుఁగాఁ జేసి ప్రసిద్ధికెక్కినట్టియు, శంకరునిచే సంస్కృతా ములుగఁ బ్రచురింపఁబడి సర్వభాషామతల్లియై పరఁగు సంగీతయో కురూపిఁగాఁ జేసి, దర్శకులకు దుర్నీతులను బోధించుచున్నారు.

శ్లో. నాహం వసామి వైకుంఠే
న యోగిహృదయార్ణవే
మద్భక్తా యత్ర గాయంతి
తత్ర తిష్ఠామి నారద!

అని శ్రీ కృష్ణ భగవానులు జెప్పియున్నారు. కనుక మనమెల్ల మును నభినయమును వేశ్యలపాలిఁటను దుష్టనటకులపాలిఁటను జ యున్న గాన విద్యను వారలనుండి తొలఁగించి - సన్మార్గమునకుఁ గొ వచ్చి- నాటకశాలాదులందు తగిన మార్పులనుఁ గొనివచ్చి- త్రిమూర్తు సహిత మానందనిలయమై యొప్పిన సంగీతహర్షాబ్ధిని విలీనంబగుదు గాఁక.

పూర్వపునాటకాగారములకును ప్రకృతపు నాటకశాలలకు వ్యత్యాస మెంతయో గలదు. పూర్వరంగశృంగారములును, నటుల నయములును ప్రకృతమున కంటె మోటులని చెప్పకయును డిప్పకొ యును తప్పదు పూర్వకాలమందు నాటకమున దర్శకులకు లం దహనమును చూపించవలయు ననిన శక్యము కాకుండెడి ఇప్పుడన్నో బుద్ధిమంతులచేఁ గనుఁగొనఁబడి విద్యుచ్ఛక్తివలనఁ జూపనగును. ఇట్లే ప్రకృతనాటకములందునను నా కశాలలందునను లెక్కకుమించి- బుద్ధికుశలతఁ దెల్పు మార్పులు గొ రాఁబడినవి. ఇట్టివానిని కనుఁగొని- తొల్లింటివాని నభివృద్ధికిఁ గొనివచ్చి వారలకు నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

పవిత్రమైన మన భరతవిద్య తొల్లి నారద గౌతమ కాశ్య భరతోపాధ్యాయ గాలవ కాత్యాయన ఆంజనేయ న్యాదులచే వృద్ధికిఁ గొనిరాఁబడి, దేవదాసీలనామమునఁ బరఁగు వే కాసిన్నలచే భగవత్పూజాసమయములందున నాట్యములఁ జతిపెడివా ఆవిధమున నిప్పుడును దేవాలయాదుల వేశ్యలఁబెట్టి నాట్యము జేయించుచున్నారు. మనవారుఁ బూర్వమున నాచరణ యందుంచి ఇప్పుడును ఈపద్ధతినాచరణయందుంతురే కాని,ఆదేవదాసీలకును ప్ర తవేశ్యలకును కలభేదములఁ గనరైరి. వీరుఁ దమవిన్నాణంపుఁ బలుకు ననేకుల మోసముఁజేయు ధూర్తనారులు. కావునఁ బ్రకృతమున దేవాలయాదుల నిట్టి వేశ్యలచే నభినయాదులఁ జేయింపక హరి శ్రవణాదులఁ గావించినచో చాలబాగుండు నని మాయభిప్రాయము.

రసము - రస ప్రయోజనము

కామఋషి - మృత్యుఞ్జయ వర్మ గారు

లో లోహములలో రసముకూడ లోహమే. కాని ద్రవరూపమైన లోహము. ఇది స్వాభావికముగా ద్రవరూపమై యున్నను అరణ్యసంబంధములగు నోషధుల యొక్క పాకమువలన స్వరూపబద్ధతను పొంది స్వర్ణాది సమస్తధాతువులను తనలో జీర్ణింపజేసికొనుసామర్థ్యము గలదియై సర్వరోగములను హరింపఁజేసి రసాయన మగుచున్నది. రసాయనశబ్దమునకు ఇప్పటివారు చెప్పెడి Tonic- బలవర్ధకము అను నర్థముచాలదు.

“శ్లో. యజ్జరావ్యాధినాశకం తద్రసాయనం”

ముదిమిని వ్యాధులను బోగొట్టి దీర్ఘాయువును గలిగించు మహౌషధము ఏదిగలదో అది రసాయన మనఁబడును. వైద్యవాఙ్మయమునందు రసతంత్రవేత్తలగు రసాచార్యులెల్లరును రససంస్కారములను రసాయనవిధులను ప్రకటించిరి. రసవాదవిజ్ఞానమున రసముచే స్వర్ణధాతుకరణమునకు ప్రయత్నించిరి. వాదజ్ఞులకు సర్వసంస్కారములు చేసిచూడవలసియుండుటచే- వాదమునందు భ్రష్టులైనను వైద్యమునందు శ్రేష్ఠులగుచున్నారు. రససంస్కారములచే నాగవంగ దోషములు మాలిన్యదోషము చాంచల్యదోషము విషదోషము గిరిదోషము యగ్నిదోషము కంచుకదోషము అను నీ యేడును నశించి రసము నిర్మలముగా నుండును. స్వేదన మర్దన మూర్ఛనో ఉత్థాపన పాతనబోధననియమనదీపనము లను నెనిమిదిసంస్కారములును, అనువాసన, మగ్నాదిగ్రాసము, చారణ జారణ, రంజనద్రావణ,' మారణవేధనాదిసంస్కారములం జేసి రససిద్ధిని పొందవలయును. అందు జారణసంస్కారమువలన రసాయనవిధులేర్పడుచున్నవి. రంజనసంస్కారమువలన సిందూరాదు లేర్పడుచున్నవి. ఈరెండింటి సౌకర్యమువలన స్వర్ణాదిధాతువులు జీర్ణములై పూర్ణచంద్రోదయ సువర్ణపుష్పరసాయనాద్యనేకౌషధము లుత్పన్నములగుచున్నవి. రసము ననుసరించి వ్యాపించియున్న స్వర్ణాదిధాతువులు జీర్ణములుగాక రసమువలన గొప్పఫలమును బొందజాలరనియు, అట్టి కోరిక క్షేత్రము మంచిదైనను బీజనివృత్తిలేనిఫలమువలె-వ్యర్థ- మగునని యు రామచంద్రగుహులు తమ రసేంద్రచింతామణియం దుదాహరించినారు. అష్టాదశసంస్కారసిద్ధమైన రసము గుణాధిక్యముకొఱకు గంధకజారణము చెప్పఁబడినది. రోగహారత్వసిద్ధికొఱకు రసమునకు సంస్కారవిధిప్రకార మాఱురెట్లు గంధకముచే జారణము చెప్పబడినది. అభ్రకాది సర్వధాతువులకు విధిప్రకారము సత్వపాతనముచేసికొని యాయాసత్వములయందు రసము జీర్ణించుటవలన రసాయనద్రవ్య మగుచున్నది. అట్లే సువర్ణమునందు జీర్ణించినరసము సహస్రగుణాధిక్యము గలది యగుచున్నది. ఏరసము గాఢాగ్నియందు చలింపదో అట్టిపాదరసము స్వర్ణరజతములను జేయుటకు సమర్థ మగును. అట్టి రససేవవలన జరామరణహారణరూపకమైన కాయసిద్ధిని గలిగించు నని రససిద్ధుల యభిప్రాయము.

రసమును గంధకమును సమాంశములుగ గ్రహించి గంధకము మాత్రము జీర్ణించువఱకు పచనముచేసిన రసము నిల్చియుండును. అట్టి గంధకజీర్ణితరసము సర్వరోగములను శాంతింపజేయును. ఇట్లే రెట్టింపుగ గంధకమునందు జీర్ణింపఁబడిన రసము క్షయరోగమును శాంతింపజేయును. మూడురెట్లు గంధకముచే జీర్ణింపబడినరసము కామవృద్ధి నిచ్చును. నాలుగురెట్లు గంధకముచేఁ జీర్ణింపబడినరసము తేజోధాతువులను వృద్ధిచేయును. మేధాశక్తిని నభివృద్ధిచేయును. ఐదురెట్లు గంధకముచే జీర్ణింపఁబడినరసము వలీపలితములను నశింపఁజేసి యౌవనమును నిల్పును. ఆఱురెట్లు గంధకముచే జీర్ణింపఁబడినరసము మృత్యువును జయించును.

ఇట్లు గంధకపచనమువలన అంతర్ధూమవ్యాప్తి బహిర్ధూమవ్యాప్తి నెఱుంగవలయును. ఇక్కడ ధూమశబ్దము పొగయను నర్థమున వర్తింపదు. ఆవిరి అని అర్థము. ఆ యావిరి యందలి యణుమార్గమున రసము పైకి వచ్చుచున్నది. స్వర్ణపిష్టాదులయందుగూడ నిట్లే గ్రహింపవలయును. ఊర్ధ్వభాగమునందు జలము నిలుచునట్లును మధ్యభాగమునందు రసగంధకజ్జలి యుండునట్లును క్రిందిభాగమున పాకాగ్ని తగులునట్లును నొకయంత్రమును సిద్ధముచేసి యందు పాకముచేయవలయును. రంజనసంస్కారమునందు గంధకజారణముకొఱకు వాలుకాయంత్రము ప్రసిద్ధమై యున్నది. స్వర్ణాదిధాతువులకు ద్రావణసంస్కారము సత్వపాతనము చేసి రససంస్కారప్రకారము గ్రాసవిధి నెఱింగి కజ్జలిచేసి నియమితగంధకముచే జీర్ణింపజేయుటచే నొక్కొక్క రసాయన మేర్పడుచున్నది. ఇట్లే స్వర్ణపుష్పరసాయనము పూర్ణచంద్రోదయము మకరధ్వజరసము మొదలగు ననేక రసరసాయనములు కల్పింపఁబడినవి. రసభస్మవిధులు కేవలము లవణక్షారసంసర్గమువలన సిద్ధ మగుచున్నవి. ఇందులకు ఊర్ధ్వపాతనయంత్రము ప్రసిద్ధమై యున్నది. ఇట్టి భస్మప్రక్రియలయందు గంధకసంపర్కము లేదు. భస్మవిధానములలో రసప్రకాశసుధాకర మను రసశాస్త్రమున యశోధరుఁ డను రసతంత్రవేత్త వర్ణచతుష్టయవిభాగముచేసి అందు రసకర్పూర, రసభస్మాదులు శ్వేతవర్ణభస్మములుగాను రససిందూరము రక్తవర్ణభస్మములుగాను పీతవర్ణభస్మములు కృష్ణవర్ణభస్మములు వర్ణించెను. ఇందులో రససిందూరప్రక్రియలు ప్రాయికముగా రసకోవిదులు గంధకభాగభేదముల ననుసరించి నామభేదములు జారణసంస్కారబలము ననుసరించి గుణప్రాబల్యమువర్ణించిరి. అందుసమసిందూరముకంటె ద్విపాదసిందూరము ద్విపాదముకంటె త్రిపాదసిందూరము, త్రిపాదముకంటె షడ్గుణసిందూరము బలోత్కర్షము గలిగియుండుటచే నొకదానికంటె నొకటి గుణాధిక్యతను పొందుచున్నవి.

ఇందు కృష్ణభస్మము - రసగంధకములు సమభాగములు కజ్జలిచేసి అయశ్శరావమునందు గాని మృచ్ఛరావమునందు గాని యుంచి దీపాగ్నిచే - గంధకము సమగ్రముగా లేచిపోయి రసభాగము మిగులువఱకు - పచనముచేసిన కృష్ణభస్మము మిగులుచున్నది. ఈ కృష్ణవర్ణ రసభస్మమును ఇట్లే షడ్గుణగంధకముచేత భస్మీకరింపఁజేయుటచే గుణాధిక్యతనుబొంది యనేకరోగజాలములందును వాడుటకు సమర్థతను బొందుచున్నది. ఈభస్మసేవవలనఁ గామవృద్ధి క్షయరోగనాశనము కుష్ఠాదిరోగనివారణము సిద్ధించును. రససంకేతకలిక యను రసశాస్త్రమునందు

చాముండుఁడను రసతంత్రవేత్త రసమునకు రక్తపీతకృష్ణనీలము లని భస్మవిధానములు నాలుగుగా విభజించి రసగంధకకజ్జలీకరణము మాత్రమే వర్ణించి యనంతరపాకవిధానము చెప్పకయే కృష్ణభస్మ మని పేర్కొనెను. ఇందు శ్వేతవర్ణభస్మమును వచింపనే లేదు. రసోత్కృష్టత నిరూపించుటకు గ్రాసవిధానము ననుసరించి ధాతుసమ్మేళనముచేసి బహిర్ధూమాంతర్ధూమపాకములకుం గావలసిన త్రేతాగ్నులచే పచనంబొనర్చి యనంతరము మాలికా రసక్వాథాది ద్రవరూపములచే మర్దించుటవలన గలిగిన వివిధౌషధములు వివిధరోగజాలమును నిర్మూలించుచున్నవి. అందు లోహరసాయనము స్వర్ణలోహరసాయనము మేహవంగరాజీయము తామ్రలోహరసాయనము రసరాట్టు స్వయమగ్ని రసము మొదలగునవి ప్రసిద్ధములై యున్నవి.

కేవలవస్తు సమ్మేళమువలననే స్వయంపచితములగు స్వయమగ్నిరసము మొదలగునౌషధము లంతర్ధూమప్రధానములై దివ్యరసాయనములుగా నున్నవి. ఇందు గంధకమునకు సమగ్రజీర్ణభావము లేదు. వజ్రవైడూర్యాదినవరత్నములు క్షారరూపకమైన భస్మములుగా మార్చి రససమ్మేళనముచేసి గంధకముచే జీర్ణింపంజేసి రసచింతామణి నవరత్నచింతామణి త్రైలోక్యచింతామణి మొదలగు ననేకౌషధములను గల్పించిరి. కేవలభస్మములు రసగంధకకజ్జలీకరణము చేర్చి కషాయకల్కాదుల సమ్మేళనముచేసి వసంతకుసుమాకరరసము మొదలగు రసాయనౌషధముల వచించిరి. కొన్ని సమ్మేళనములయందు వంటఁజేసి తరువాత కల్కాదులఁజేర్చి కాంతవల్లభరసము లక్ష్మీవిలాస రసము మొదలగు నౌషధములను పేర్కొనిరి. ఎన్ని కోట్ల యౌషధములు కల్పించినను రసగంధకములు ప్రధానద్రవ్యములుగా నున్నవి. ధాతువులయందు స్వర్ణ లోహ తామ్రములు ప్రధానముగా నున్నను రసగంధకసమ్మేళనము లేనిదే రసాయనముగాఁ బ్రయోగింపఁబడలేదు. అందువలన గుణోత్కర్షకొఱకు రసమే సర్వోత్కృష్టముగా నున్నది. రసమువలననే – అమరసుందరీఘుటిక ఖేచరీఘుటిక సంస్కృత మగుచున్నవి. ప్రతి వంటయౌషధమునకు ప్రతికజ్జలియౌషధమునకు చిగురున నామకరణమునందు రసశబ్దముగాని రసాయనశబ్దముగాని ప్రయోగింపబడుచుండును. పూర్వకాలమున రససంస్కారము నిమిత్తము ప్రత్యేకరసశాలలు నిర్మింపఁబడి యందు రసాయనపరికరము లన్నియు సిద్ధముచేయఁబడి రసోపరస ధాతూపధాతు సంసర్గముల ననుసరించి వివిధయంత్రసహాయములచే ననేకవిధ రసరసాయనములం జేసి యనేకరోగములను నిర్మూలము గావించిరి.

రసస్య మనసశ్చైవ చంచలత్వం స్వభావతః
రసబంధో మనోబంధః కిన్న సిద్ధ్యతి భూతలే.

అనుటచే రసబంధమనోబంధము లిహపర సాధకములై యున్నవి. సంసారమును తరించుటకు ముక్తిసాధనములలో పాదరస మొకటి యని రససిద్ధాంతమై యున్నది. ఈ రసము నుపాసించుమతమునకు రసేశ్వరమత మని వ్యవహరింతురు. ఈ రసేశ్వరమత సిద్ధాంతములలో ముఖ్యముగా క్షణభంగురము దుర్బలము రోగభూయిష్ఠము నగు నీ మానవశరీరముల కేర్పడిన పరమాయువు మోక్షసంగ్రహమునకు చాలదనియు మోక్షార్థి జన్మ జన్మాంతరములను పొందకుండ–ఈ జన్మముననే ముక్తిని పొందుటకు అంతరాయములు గలుగకుండ – దీర్ఘకాలజీవనము శరీర పాటవము జరామరణరాహిత్యము సంపాదించుటకు రససిద్ధిని పొందవలయు ననియును రససిద్ధివలన ననేకవిధయోగబలములను బొందుట కవకాశము గల్గుననియు రసేశ్వరమతాచార్యులు వచించిరి. ధాతుమారణ కర్మవిషయమై సిద్ధలక్ష్మీశ్వరతంత్రమునందు

“ లోహానాంసరసం భస్మ సర్వోత్కృష్టం ప్రకల్పయేత్,”

అని ప్పుటచే గ్రాసవిధానము ననుసరించి రసధాతుసమ్మేళన మొ మారకోచితమాలికలచే మర్దించి పుటప్రకారము నెఱింగి భస్మము జేసిన సర్వోత్కృష్టము లగును. అంతర్ధూమముచేత పచనము చే బడినయెడల సర్వలోహములు దోషవిముక్తినిఁ బొందును. అ ష్డ్గుణగంధకముచే పాకముచేయబడిన రసమువలన లోహదోష సహస్రమున్నను పోగొట్టబడును. రసమువలన దోషములు గలు యును నోరుపట్టు ననియు లోకము భయపడి రసవైద్యము మం కాదని దుర్భ్రమపడుచున్నారు. రసములేని యౌషధమే సంస్కారములవలన నిర్దుష్టమై జారణము నొందిన రసమే యున్నది. కాని నాగవంగాది దోషయుక్తరసమునుగాని గంధక గాక లోహగ్రాసముగాక పాచేహీనమైన రసముగాని రోగకారణ చున్నది. సర్వవ్యాధిహరణసిద్ధికొఱకు శ్రీపూజ్యపాదులను రసాచా “సర్వవ్యాధిహరణరస”మను పేర నొకరసరసాయనమును వచించిరి. ఇంగిలీకమునుండి తీయఁబడినరసము 1 భాగము,రసకర్పూరము 2 భాగ లు, గంధకము 1 భాగము కజ్జలీకరించి కుక్కుటాండమున నుంచి ర్ధూమవ్యాప్తిచేత వాలుకాయంత్రసహాయముచేత వండవలయునని పఁబడినది. రసమునకు ప్రత్యేకశుద్ధు లవసరము లేకుండ హింగులో ముదాహరింపఁబడెను. గంధకము మాత్రము శుద్ధులుచేసికొని కజ్జలీ వలయును. పాకముచేయునప్పుడు క్రమాగ్ను లుపయోగింపవలయు కుక్కుటాండమునకు గంధకధూమము పైకిపోవునట్లు (బహిర్ధూ వ్యాప్తికొఱకు) రంధ్రము విడువగూడదు. కాని జాగ్రతగా 5, 6 మన్నులిచ్చి గాఢముగా నారనిచ్చి వాలుకామధ్యమున నుంచి వం యును. సాంగశీతలమున రసమును సిందూరించి చిన్నచిన్నర యుండును. అందు అండసంబంధ మగు క్షారకళంకము పోవునట్లు మున కడిగి యెండించిన యౌషధము రససిందూరమువలె ప్రకాశ యుండును. ఇట్లుచేయబడిన ప్రక్రియలెల్ల “మూర్ఛిత్వాహరతి రు అను రసహృదయాభిప్రాయముగా సర్వరోగముల నిర్మూలన ర్చును. రసపాషాణసమ్మేళనమువలన సౌవీరమను నొకరసవిశేష నౌషధము ప్రసిద్ధమై యున్నది.

దక్షిణదేశసాంప్రదాయానుసారముగా దీనిని వీర మను పే వాడుదురు. అగస్త్యతంత్రములయందు దీనివాడుక విస్తారముగా ది. ఈ సౌవీరము ఫ్రాన్సుదేశీయులు అనేకరోగముల కనేకవిధము వాడుకచేయుదురు. ఉపదంశరోగములకు విశేషముగా వాడు 1295–1488 క్రీస్తుశకప్రాంతమున ఫ్రాన్సుదేశీయులు హిందూదేశ సౌవీరముయొక్క వాడుకను గుఱించి యుపదేశించినట్లును 17-వ శ బ్దమునుండి బాహాటముగా హిందువులు వాడుకొనుచున్నట్లును చరి శమై యున్నది. హింగులోత్థరసమునకు షండత్వదోషము కల లోకుల మతము. హింగుళరూపకముగా నున్నప్పు డుండిన వచ్చునే వాని యూర్ధ్వపాతనవిధిచే నింగిలీకరసమును సంగ్రహి నప్పు డుండదు. కనుక హింగులోత్థరసమును ధారాళముగా ముల నుపయోగింపదగును. రసతంత్రములయందు తఱచుగా ము లగు శ్లీపద భగంధర లూతోపదంశాదిరోగములకు రసభస్మ ప్రధానచికిత్సగా రసాచార్యు లెల్లరు నుదాహరించిరి. కనుక ర్వేదవేత్తలు నాయుర్వేదాభిమానులు రసమాహాత్మ్యమును సమగ్రము గ్రహించి రసోపరస సాధారణరస ధాతూపధాతుసమ్మేళనముల వివిధరసాయనములను వండి వివిధరోగముల కుపయోగించి లగు నల్లజనులకు నారోగ్యాభివృద్ధి యగునట్లును చేయుదురు గా

The President of the Kilafat Conference
Reading his address



ఖిలాఫతు మహాసభాధ్యక్షుడు
యుపన్యాసమును చదువుచుండుట

Bhai Nirmala Thej Singh
Sings Akalinational Song



భాయి నిర్మలతేజసింగుగారు
అఖాలీ జాతీయగీతము పాడుట

The Jamiat-ul-ulma Pandits



జెమయతులే ఉలేమా పండితులు

Sri B. Braj Kishore Prasad
Chairman Rec. Committee

శ్రీయుత బి. వ్రజ కిశోర ప్రసాద్ గారు
ఆహ్వాన సంఘాధ్యక్షులు

The Bengali Chorus



బెంగాలీ గీతము

Sir P. C. Ray's Dyeing Demonstration


Gorus
Benares

సర్. పి. సి. రే. దేశీయరంగుల ప్రదర్శనము

The Arya Samajists' Camp



ఆర్యసమాజకుల బస

Main Gate-way and Fountain


Gorus
Benares

[illegible]

ద్వైతమతము

బంకుపల్లి మల్లయ్యశాస్త్రి గారు, కావ్యతీర్థులు

శ్లో॥ స్వతంత్ర మస్వతంత్రం చ ద్వివిధం తత్త్వ మిష్యతే । స్వతంత్రో భగవా న్విష్ణుః నిర్దోషో ఽ శేషసద్గుణః

విష్ణువు ప్రపంచము అని రెండువస్తువులు. విష్ణువు స్వతంత్రుడు. ప్రపంచ మస్వతంత్రము. విష్ణువే ఆత్మ యని యుపనిషత్తులలో జెప్పుపదార్థము. అయితే స్వజాతీయ విజాతీయ స్వగత భేద శూన్య మాత్మయని శ్రుతులు జెప్పుచున్నవి కదా. వానిగతి యేమి? భేదము చెప్పు "సత్యంభిదా సత్యంభిదా" అను శ్రుతుల కేమిగతి? మనకు గనబడు భేదమును అసత్యమని చెప్పి భేద శ్రుతులకు గౌరవార్థము కల్పించుటకంటె భేదమును అంగీకరించి అభేద శ్రుతులకు గౌరవార్థము కల్పించుట న్యాయ్యమా? మీరే యోచింపుడు. భేదమును జెప్పు శ్రుతులసంఖ్య యధికము. ప్రత్యక్షముగా నీలపీతాది భేదము గోచరించుచున్నది. అయితే - "యథాతా సౌమ్యైకేన మృత్పిండేన" ఇత్యాది శ్రుతిలో ఏకవిజ్ఞానమువల్ల సర్వవిజ్ఞానము చెప్పి నామరూప ప్రపపంచమునకు మిథ్యాత్వము చెప్పుట నెట్లు సంగత మగును? అనినచో, ఇట్లు.—

ప్రధానపురుష జ్ఞానమువల్ల గ్రామమంతయు దెలియునని లోకములో వాడుక యెట్లో అట్లే. మీరు చెప్పినట్లే అయితే సత్తా జ్ఞానమువల్ల మిథ్యాజ్ఞానము పుట్టునని చెప్పవలసివచ్చును. అది అసందర్భము. మా పక్షమునఁ గార్యకారణ భావమున - కారణ మయిన తండ్రి తెలిసినంతట గార్యమయిన కొడుకు దెలియునట్లు సమాధానము. మీది శ్రుతిలో "ఏకమృత్పిండ" శబ్దములు రెండు మీమతమున వ్యర్థములు. మృదాజ్ఞాతయా అంటే చాలును. అట్లయితే మృత్తికేత్యేవ సత్యం అని కార్యరూప ప్రంచము మిథ్య యని యర్థము నెట్లు మీమతమున సమర్థింతురు? ఇట్లు:—

వాచారంభణం వికారో యస్యతత్ అవికృతం నిత్యం నామధేయం మృత్తికేత్యాదివచనం సత్యం-అని తథ్యార్థమే చెప్పునుగాన. లేకుంటే "నామధేయమేవ" అను రెండుశబ్దములును వ్యర్థములు. మఱియు:—ప్రపంచము మిథ్యయనునపుడు మిథ్యాత్వము తథ్యమా? అతథ్యమా? మొదటిపక్షమున సత్యాద్వైతభంగము. రెండవపక్షమున ప్రపంచముసత్యము కావలసివచ్చును. అద్వైతులపూర్వపక్ష మింకొకటి:—మీరు ధర్మిప్రతియోగిఘటితముగా భేదమును అంగీకరింతురా? లేకుండనా? రెండవపక్షమున ధర్మిప్రతియోగి ప్రతిపత్తి లేని దీభేదమేయుండదుగదా? మొదటిపక్షమున వికల్పము. ప్రతియోగి జ్ఞానముండు పిమ్మట భేదజ్ఞానమా? రెండును నొకేకాలముననా? ఇందు మొదటిపక్షమున బుద్ధివిరమించి వ్యాపారము చేయదు- గావున ప్రతియోగిజ్ఞానము ముందువీలు లేదు.

అన్యోన్యాశ్రయదోషమున్ను. రెండవపక్షమున కార్యకారణము లొక్కకాలమందు గలవు. అన్వయవ్యతిరేకములవల్ల ప్రతియోగిజ్ఞాన భేదజ్ఞానములకు గార్యకారణభావ మంగీకరింపక తప్పదు. కనుక భేదము ప్రత్యక్షమనుట సుకరము కాదు; అని ఇందుకు ద్వైతుల సమాధానము. ఈ మీ గందరగోళము వస్తుస్వరూపభేదవాది మీదనా? ధర్మి స్వరూపవాదిమీదనా? నేను ధర్మి స్వరూపభేధవాదిని గావున నామీద నీదోషము లెంత మాత్రము పనికిరావు. ప్రతియోగిసాపేక్షము కాని భేద మెక్కడ నుండ దందురా? కాదు కాదు. సర్వతోవిలక్షణముగా వస్తుస్వరూపము దెలిసినపిమ్మట బ్రతియోగ్యపేక్ష వ్యవహారమున కావశ్యకము. పరిమాణఘటిత వస్తుస్వరూపజ్ఞానము. మొదట- తరువాత ప్రతియోగి సాపేక్షదీర్ఘహ్రస్వజ్ఞానము.

నీరక్షీరములచోటవలె భేదప్రతిభాసకూడఁ గలుగరాదా అందురేమో? అట్లుకాదు అభేదజ్ఞానము.

అతిదూరా త్సామీప్యాత్
ఇంద్రియఘాతా న్మనోనవస్థానాత్
సౌక్ష్మ్యా దవ్యవధానాత్
అభిభవా త్సమానాభిహారాచ్చ

భేదమును అభేదమును రూపింపజేయు స్థలములను నాటికారణములను క్రమముగా జూడుడు. ఈ శ్లోక

The Bengali Chorus



బెంగాలీ గీతము

Sir P. C. Ray's Dyeing Demonstration


Gorus
Benares

సర్. పి. సి. రే. దేశీయరంగుల ప్రదర్శనము

The Arya Samajists' Camp



ఆర్యసమాజికుల బస

Main Gate-way and Fountain


Gorus
Benares

[illegible]

ద్వైతమతము

బంకుపల్లి మల్లయ్యశాస్త్రి గారు, కావ్యతీర్థులు

శ్లో. స్వతంత్ర మస్వతంత్రం చ ద్వివిధం తత్వ మిష్యతే । స్వతంత్రో భగవా న్విష్ణుః నిర్దోషో ఽశేషసద్గుణః

విష్ణువు ప్రపంచము అని రెండువస్తువులు. విష్ణువు స్వతంత్రుడు. ప్రపంచ మస్వతంత్రము. విష్ణువే ఆత్మ యని యుపనిషత్తులలో జెప్పుపదార్థము. అయితే స్వజాతీయ విజాతీయ స్వగతభేద శూన్య మాత్మయని శ్రుతులు జెప్పుచున్నవి కదా. వానిగతి యేమి? భేదము చెప్పు "సత్యంభిదా సత్యంభిదా" అను శ్రుతుల కేమిగతి? మనకు గనబడుభేదమును అసత్యమని చెప్పి భేదశ్రుతులకు గౌరవార్థము కల్పించుటకంటె భేదమును అంగీకరించి అభేదశ్రుతులకు గౌరవార్థము కల్పించుట న్యాయ్యమా? మీరే యోచింపుడు. భేదమును జెప్పు శ్రుతులసంఖ్య యధికము. ప్రత్యక్షముగా నీలపీతాదిభేదము గోచరించుచున్నది. అయితే - "యథాతా సౌమ్యైకేన మృత్పిండేన" ఇత్యాది శ్రుతిలో ఏకవిజ్ఞానమువల్ల సర్వవిజ్ఞానము చెప్పి నామరూప ప్రపంచమునకు మిథ్యాత్వము చెప్పుట నెట్లు సంగత మగును? అనినచో, ఇట్లు.—

ప్రధానపురుష జ్ఞానమువల్ల గ్రామమంతయు దెలియునని లోకములో వాడుక యెట్లో అట్లే. మీరు చెప్పినట్లే అయితే సత్తా జ్ఞానమువల్ల మిథ్యాజ్ఞానము పుట్టునని చెప్పవలసివచ్చును. అది అసందర్భము. మా పక్షమునం గార్యకారణ భావమున - కారణ మయిన తండ్రి తెలిసినంతట గార్యమయిన కొడుకు దెలియునట్లు సమాధానము. మీది శ్రుతిలో "ఏకమృత్పిండ" శబ్దములు రెండు మీమతమున వ్యర్థములు. మృదాజ్ఞాతయా అంటే చాలును. అట్లయితే మృత్తికేత్యేవ సత్యం అని కార్యరూపప్రంచము మిథ్య యని యర్థము నెట్లు మీమతమున సమర్థింతురు? ఇట్లు:—

వాచారంభణం వికారో యస్యతత్ అవికృతం నిత్యం నామధేయం మృత్తికేత్యాదివచనం సత్యం-అని తథ్యార్థమే చెప్పునుగాన. లేకుంటే "నామధేయమేవ" అను రెండుశబ్దములును వ్యర్థములు. మఱియు.— ప్రపంచము మిథ్యయనునపుడు మిథ్యాత్వము తథ్యమా? అతథ్యమా? మొదటిపక్షమున సత్యాద్వైతభంగము. రెండవపక్షమున ప్రపంచముసత్యము కావలసివచ్చును. అద్వైతులపూర్వపక్ష మింకొకటి:—మీరు ధర్మిప్రతియోగిఘటితముగా భేదమును అంగీకరింతురా? లేకుండనా? రెండవపక్షమున ధర్మిప్రతియోగిప్రతిపత్తి లేని దీభేదమేయుండదుగదా? మొదటిపక్షమున వికల్పము. ప్రతియోగి జ్ఞానముండు పిమ్మట భేదజ్ఞానమా? రెండును నొకేకాలముననా? ఇందు మొదటిపక్షమున బుద్ధివిరమించి వ్యాపారము చేయదు- గావున ప్రతియోగిజ్ఞానము ముందువీలులేదు.

అన్యోన్యాశ్రయదోషమున్ను. రెండవపక్షమున కార్యకారణము లొక్కకాలమందు గలవు. అన్వయవ్యతిరేకములవల్ల ప్రతియోగిజ్ఞాన భేదజ్ఞానములకు గార్యకారణభావ మంగీకరింపక తప్పదు. కనుక భేదము ప్రత్యక్షమనుట సుకరము కాదు; అని ఇందుకు ద్వైతుల సమాధానము. ఈ మీ గందరగోళము వస్తుస్వరూపభేదవాది మీదనా? ధర్మి స్వరూపవాదిమీదనా? నేను ధర్మి స్వరూపభేధవాదిని గావున నామీద నీదోషము లెంతమాత్రము పనికిరావు. ప్రతియోగిసాపేక్షము కాని భేద మెక్కడ నుండ దందురా? కాదు కాదు. సర్వతోవిలక్షణముగా వస్తుస్వరూపము దెలిసినపిమ్మట బ్రతియోగ్యపేక్ష వ్యవహారమున కావశ్యకము. పరిమాణఘటిత వస్తుస్వరూపజ్ఞానము మొదట- తరువాత ప్రతియోగి సాపేక్షదీర్ఘ హ్రస్వజ్ఞానము.

నీరక్షీరములచోటవలె భేదప్రతిభాసకూడం గలుగరాదా అందురేమో? అట్లుకాదు అభేదజ్ఞానము.

అతిదూరా త్సామీప్యాత్
ఇంద్రియఘాతా న్మనోఽనవస్థానాత్
సౌక్ష్మా ద్వ్యవధానాత్
అభిభవా త్సమానాభిహారాచ్చ

భేదమును అభేదమును రూపింపజేయు స్థలములను నాటికారణములను క్రమముగా జూడుడు. ఈ శ్లోక

మున పర్వతము దూరమున నున్నగా గనుపించును. ఇంద్రియఘాతమువల్ల విద్యుదాదులు మనస్సు స్థిరముగా నుండకపోవుటవల్ల వెలుగులో నున్న వస్తువుకూడ గనంబడదు. కన్ను చీకః క్రమ్మినట్లు తోచును. చిన్నదగుటచే పరమాణువులు భిన్నములుగా గోచరింపవు.

గోడ వెనుకనున్న వస్తువువ్యవధానమువల్లను-పగలు నక్షత్రములు దృష్టి తిరస్కారమువల్లను- నీరిక్షీరములు సమానాభిహారమువల్లను- భేదఘటితములుగా గానరావు. ఇక్కడకు బ్రత్యక్షప్రమాణసిద్ధమే భేదమని సాధించి యుపమాన ప్రమాణముచేతనుగూడ సాధించుచున్నాడు.

పరమేశ్వరుడు జీవునికంటె భిన్నుడు. జీవునకు సేవ్యుడు. గనుక భృత్యుడు ప్రభువువలె లోకములో దనకు సుఖముగావలెను దుఃఖము వద్దు అనువాడు అనర్థము పొందును. తాను హీనుడనని పరుని గుణోత్కర్షమును గొనియాడువానికి బరునివల్ల దప్పక సుఖము గోరక సిద్ధించును.

“ఘాతయన్తి చ రాజానో
రాజాఽహ మితి వాదినం”
తద్వ త్సకల మిష్టంచ
స్వగుణోత్కర్ష వాదినాం.

నేనే రాజుననువానిని రాజు దండించును. గుణోత్కర్షను గొనియాడుచు దాను దక్కువవాడను అని సేవించువానిని సుఖింపజేయును. సేవ త్రివిధము. అంకనము నామకరణము భజనము అని తొలుతటి రెండును స్పష్టములు. మూడవదగు భజనము పదివిధములు:—

వాక్కుతో 1 సత్యము 2 హితము 3 ప్రియము పల్కుట స్వాధ్యాయము చెప్పుట. శరీరముతో 1 దానము 2 పరిత్రాణము 3 పరిరక్షణమును. మనసుతో 1 దయ 2 స్పృహ 3 శ్రద్ధకలిగియుండుట.

ద్వైతసాధకశ్రుతి

“సత్యమేవ తమనువిశ్వే మదన్తి
రాతిం దేవస్య గృణతో మఘోనః
సత్యాసో........సత్య ఆత్మా
సత్యో జీవః- సత్యం భిదా సత్యం భిదా
మయివారుణ్యో మయి వారుణ్యో
మయి వారుణ్యః.”

అని. అయితే—

బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి

అను శ్రుతి యెట్లు సమరసించు ననగా నిట్లు:—

బ్రాహ్మణుని సేవించిన శూద్రుడు బ్రాహ్మ డగును అన్నట్లు స్మృతిని.

ప్రపంచోయది వర్తేత
నివర్తేత న సంశయః
మాయామాత్ర మిదం ద్వైతం
అద్వైతం పరమార్థతః.

ప్రపంచము మాయామాత్రము. అద్వైతమే మార్థము. అంటే సమాధానము. శ్లోకార్థ మట్లు ఇట్లు పరమార్థాపేక్షచే అంతటికి ముఖ్యమైన విష్ణుత ము సములని అధికులని ప్రపంచము వానిని జూ అని తాత్పర్యము.

పరమేశ్వరజ్ఞానవిషయ మయినది కనుక ద్వై భ్రాంతికల్పితము కాదు. పరమేశ్వరుడు సర్వజ్ఞుడని శ్రు లలో జెప్పియున్నది. కనుక ప్రపంచ మయిదువిధ లైనది 1 జీవేశ్వరభేదము 2 జడేశ్వరభేదము. 3 జీవా న్యభేదము. 4. జడజీవభేదము 5 జడాన్యోన్యభేదము

ద్వైతం న విద్యత ఇతి తస్మా దజ్ఞానినాం మతం

ద్వైతములేదు అని చెప్పునది యజ్ఞానులమతము. భ ద్గీతలలో—

ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవచ.

అను మొదలయినదారుశ్లోకము లీయర్థమునె ప్రతిపా చుచున్నవి. మోక్షమువిష్ణుసాలోక్యసామీప్యాదులు ములు. తక్కుంగల ధర్మార్థకామము లనిత్యములు. ఆ క్షము భగవదాధీనము. అనిచెప్పి “సఆత్మా తత్త్వమ వాక్యమునుగూడ అతత్త్వమసి. అని పదచ్ఛేదము యొకసమస్యయును

ఆదిత్యో యూపయితివటీ సాదృశ్యా త్ఖాతు సాశ్రుతిః

అని ఈ యూపస్తంబము సూర్యుడు అనుశ్రుతిలో సూ కాన్తివంటి కాన్తి కలది యని యెట్లు తాత్పర్యమో నీవు వాడయితివి. అనునపుడు అట్టి గుణములుగలిగి పూజ్యుడ వగుదువు. అనియే యర్థము. అని పూర్ణప్ర వారి మతము.

ప్రథమస్తు హనుమాన్ స్యాత్
ద్వితీయో భీమఏవచ
పూర్ణప్రజ్ఞ స్తృతీయ స్స్యాత్
భగవత్కార్యసాధకః.

భగవంతునికార్యమును సాధించువారిలో మొ టివాడు హనుమంతుడు. రెండవవాడు భీముడు. మూ వాడు పూర్ణప్రజ్ఞుడు. పూర్ణప్రజ్ఞుడనునది మధ్వా చార్యులకు నామాన్తరము.

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు

ఋయ్యుణ్ణి వేంకట వీర రాఘవాచార్యులు గారు

స్వభాషాపరిజ్ఞాన మందఱకు నత్యంతావశ్యకము. అందుల కాయా భాషాగ్రంథము లామూలాగ్రముగఁ బఠింపవలయును. అట్లు చదువునపుడు శబ్దార్థపరిజ్ఞానమునకు నిఘంటువులు ముఖ్య సాధనంబులు. ఆనిఘంటువులు రెండు విధములు. పద్యరూపములు, అకారాదికోశరూపములు. ఆంధ్రగీర్వాణభాషలయందుఁ బద్యరూప నిఘంటువులు నాంగ్లేయాదిభాషలయం దకారాదికోశములు నున్నవి. పద్యరూపకోశములు బాలురు చిన్నతనములో సంత చెప్పుకొని, శబ్దార్థ జ్ఞానవిశారదు లగుటకు మిగుల నుపయోగించును. ఈ మహోపకార మాంగ్లభాషాభ్యాసకులకు లేదు.

అమరము, అమరపదపారిజాతము, నానార్థరత్నమాల, మేదిని, విశ్వప్రకాశిక, త్రికాండశేషము, వైజయన్తీనిఘంటువు, ధనంజయ నిఘంటువు మొదలగునవి సాంస్కృతిక శ్లోకమయ కోశములు. ఆంధ్ర భాషార్ణవము, ఆంధ్రపదాకరము, ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్ర నామశేషము, సాంబనిఘంటువు మొదలగునవి యాంధ్రపద్య నిఘంటువులు. ఈ పద్యనిఘంటువుల సమయమునకు స్ఫురించునటులు చక్కఁగా నేర్చుకొనినచో భాషావశ మగును. అందుచేతనే, "అమగము నెమరు నకు వచ్చినచోఁ, గావ్యము లెందుకు కాల్పనా" యను లోకోక్తి కలిగినది.

ఆంగ్లేయ నిఘంటువులవంటి యాంధ్రాకారాది నిఘంటువులకు శ్రీ పరవస్తు చిన్నయసూరిగారు మార్గదర్శకులు. తన్మార్గప్రథమపథికులు శబ్దరత్నాకరకారు లగు శ్రీమాన్ బహుజనపల్లి సీతారామాచార్యులవారు. పిమ్మట శబ్దార్థచంద్రిక యను నకారాది మిశ్రాంధ్ర నిఘంటువు, పురుషోత్తమకవీయ మను తెలుఁగునిఘంటువు, ఆంధ్రపద పారిజాతము, లక్ష్మీనారాయణీయము మొదలగు నచ్చాంధ్రనిఘంటువులు బయలుదేఱినవి. ఈ యకారాదినిఘంటువులు మూడు విధములు.

(1) శబ్దార్థములఁ బ్రయోగసహితముగఁ జూపు నిఘంటువులు:- ఉదా. శబ్దరత్నాకరము; ఆంధ్రపదపారిజాతము.

(2) అర్థము, పర్యాయపదములఁ జూపునిఘంటువులు:—ఉదా. లక్ష్మీనారాయణీయము.

(3) కేవల శబ్దార్థముల నొసఁగు నిఘంటువులు:—ఉదా. శబ్దార్థ చంద్రిక.

ఇపుడు శ్రీ పీఠికాపుర మహారాజావారొక విపులాంధ్రనిఘంటువును రచియింపించుచుండిరి. విద్వాంసులు దానికి శ్రీసూర్యరాయాంధ్రనిఘంటు వని పేరిడిరి. తత్సంపాదకులు శ్రీ జయంతి రామయ్య పంతులుగారు. ఆంధ్రగీర్వాణమహావిద్వాంసు లగు బ్రహ్మశ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారు, కీర్తిశేషు లగు తంజనగరం తేవప్పెరుమాళ్లయ్య గారు, శ్రీ వఝల చిన సీతారామస్వామిశాస్త్రి గారు శ్రీ మేడేపల్లి వేంకటరమణాచార్యులు గారు శ్రీ దంతుర్తి సుబ్బరాయ శాస్త్రి గారు, శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు శ్రీ అల్లంరాజు రంగశాయి కవిగారు (శతావధానులు), శ్రీ అల్లంరాజు సోమకవిగారు మొదలగువారీనిఘంటువున వ్రాసి భాషాసేవచేసినారు. వ్రాతపని ముగిసినది. ఇపు డర్థనిర్ణయము జరుగుచున్నది. అర్థనిర్ణయప్రారంభములో, నాంధ్రగీర్వాణ మహావిద్వాంసులును, ఆంధ్రశంకరభాష్య శుక్రనీతిసారాద్యుద్గ్రంథకర్తలు, మద్గురుశిరోమణులు నగు బ్రహ్మశ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రులవారు, శ్రీ రామకృష్ణ పరమహంస చరిత్రము, గౌరాంగస్వామి చరిత్రము మొదలగు పావనగ్రంథకవులును, రామభక్తశిరోమణియు, మద్గురువర్యులు నగు బ్రహ్మశ్రీ కూచి నరసింహం పంతులు గారు (బి. ఏ.,) శ్రీ శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రిగారు, (మద్గురువులు) శ్రీ అల్లంరాజు సోమకవి గారునుఁ బని చేసిరి. జ్ఞానవయోవృద్ధు లగు శ్రీ మల్లయశాస్త్రిగారు కొంతకాలమునకు విశ్రాంతి తీసికొనిరి. వారి స్థానములో, వైయాకరణులును, మహా విద్వాంసులును, మద్గురు శిఖామణులు నగు బ్రహ్మశ్రీ పేరి పేరయ్య శాస్త్రులవారు పనిచేయుచున్నారు. వీ రందఱును వృద్ధులు. చిన్నవార మగు మేమే వారి భాషాసేవాఫల మనుభవింతుము. "Planting trees for others" (ఇతరుల కొఱకుఁ జెట్లు నాటుము)అను లోకోక్తి వినమే. భాషాసేవచేసి వా రందఱు ధన్యులైరి. ఇఁక నొక విజ్ఞాపనము.

"నీచాదపి మహద్గ్రాహ్యం, బాలాదపి సుభాషితమ్."

పూర్వోక్తనిఘంటురాజవిషయమై విద్వాంసుల యభిప్రాయములఁ గైకొనిరి. నేను పండితుఁడఁ గాను. కవిని గాను. ఐనను దన్నిఘంటు విషయమున నామనవిచేయుదానిలో నేమైన నొప్పు లున్న గ్రహించి, నన్ను ధన్యుం జేయ నంతర్వాణులకొఱకుఁ గేల్మోడ్చుచున్నాఁడను.

1. ప్రతిపదమునకు, (సంస్కృతమైనను, దెలుఁగైననుఁ) బ్రయోగము (ప్రమాణము) వ్రాయవలయును.

2. ప్రతిపదమునకు నిర్వచనము లేక వివరణము (Definition) వ్రాయవలెను.

3. సంస్కృత (ప్రకృతి) శబ్దముల కచటనే తద్భవములు వ్రాయవలెను. తద్భవము (వికృతి) లేని సంస్కృతపదమునకుఁ దెలుఁగు మాట వ్రాయవలెను.

4. అట్లు, తెనుఁగుమాటకుఁ బ్రకృతి యచటనే వ్రాయవలెను. ప్రకృతి లేని దేశ్యములు మొదలగు పదములకు సంస్కృతపదములు వ్రాయవలె. కవ్వడికిఁ బ్రకృతి లేదు కనుక, సవ్యసాచి యను నాయర్థము నే యొసఁగు సంస్కృతపదమును వ్రాయనగు.

5. ఏకాక్షరపదములు విడువరాదు.

6. ప్రతిశబ్దమునకు నాంధ్రగీర్వాణపర్యాయపదములు వ్రాయవలెను. అట్లు సంస్కృతపదమునకుఁ బర్యాయపదములు వ్రాయుచో సంస్కృతపర్యాయపదములనే యకారాదిగ వ్రాసి, చివర నాంధ్రపర్యాయ పదములకు, చూ. అను సంజ్ఞ వేసి యవి యేపదముక్రింద నున్నవో యా పదము వ్రాయవలెను.—

ఉదా. (a) గజము:—ఏనుఁగు (పర్యాయపదములు. సంస్కృతము చూ. అనేకపము—తెలుఁగు ఎక్కుడుమెకము)

(b) అనేకపము:—ఏనుఁగు (పర్యా. సం. (1) ఇభము. (2) కరి. (3) గజము. (4) దంతి (5) దంతావళము. (6) దాని. (7) ద్విపము. (8) ద్విరదము. (9) నాగము. (10) పద్మి. (11) మాతంగము. (12) వారణము. (13) స్తంబేరము. (14) హస్తి. తెనుఁగు చూ. ఎక్కుడుమెకము.)

(c) ఎక్కుడుమెకము=ఏనుఁగు. (పర్యా. సం. చూ. అనేకపము. తెలుఁగు (1) ఏనుఁగు (2) చేమెకము (3) చేటచెవులమెకము. (4) పలుగొమ్ములమెకము (5) బలుహజ్జమెకము.)

(a) లో నష్టదిగ్గజములఁ దద్భార్యలనామములు వ్రాయవలె.

(b, c) లలోఁ బర్యాయపదము లన్నియు వ్రాయలేదు. ఉదాహరణమునకై కొన్ని చూపినాను.

7. ప్రతి సంస్కృతపదమునకు, సాధ్యమైనంతవఱకుఁ దెలుఁగు పదములకు వ్యుత్పత్తి, ధాతువు వ్రాయవలెను.

ఉదా. ఖగము:—[వ్యు. ఆకాశమునఁ బోవునది. ధాతువు, గం గచ్ఛ=(To go) వెల్లుట.]=పక్షి

నలువ=[వ్యు. నాలుగు + వా] బ్రహ్మ, చతుర్ముఖుఁడు.

8. రూపాంతరము లున్నచో నకారాదిగ వ్రాయవలె. రూపాంతరము లత్యంతావశ్యకములు.

ఉ. నీవృతము — నీవృక్కు
ఘృతస్పృక్కు — ఘృతస్పృశుఁడు
దృక్కు — దృశ
అంగిరుఁడు — అంగిరసుఁడు
ఒకరిత — ఒకర్త ఒకర్తు. మొ.

9. అల్పార్థములు (Diminutives) వ్రాయవలె..

ఉదా. i స్వము — స్వకము
ii బాలుఁడు — బాలకుఁడు
iii నెలఁత — నెలఁతుక
iii పొలఁతి — పొలఁతుక

10. అవసర మగుచో స్త్రీలింగములకుఁ బుల్లింగరూపములు, బుల్లింగములకు స్త్రీలింగరూపములును జూపవలెను.

ఉదా. విద్వాంసుఁడు — విదుషి (స్త్రీ)
భ్రాత — స్వస
వృషభము — ధేనువు
జామాత — స్నుష
అశ్వము — బడబ
సోమయాజి — సోమపీథిని
వ్రేఁడు — వ్రేఁత

11. కొన్నిచోట్ల బహువచనరూపములు చూపవలెను.

ఉ. వ్రాయి — బ. వ. వ్రాలు.

వెండి, పైఁడి, కేలు, మొన్న, నిన్న, రేపు మొదలగునవి నిత్యై వచనము లనియు,

కురులు, ఇసులు, వడ్లు, పెసలు మొదలగునవి నిత్యబహువచ లనియుఁ దెలుపవలెను.

12. అలంకారము లాయాచోట్ల నిర్వచింపుచు (Define) మొదలగువారి ప్రమాణముల నిచ్చి, యుదాహరింపవలెను.

ఉ. అర్థాంతరన్యాసము:—సామాన్యవిధిని విశేషవిధిచేఁ విశేషవిధిని సామాన్యవిధిచేఁ గాని స్థిరపఱచు నొక యర్థా కారము.

ఉ. "కామార్తాహి ప్రకృతికృపణా శ్చేతనా చేతనేషు"
(మేఘదూ

"కలంచునే సతులమాయల్ ధీరచిత్తంబులన్"—(మను.

13. సంధు లాయాచోట్ల నిర్వచించి యుదాహరింపవలెను.

ఉ. సవర్ణదీర్ఘసంధి:—సంస్కృత సంధి. హ్రస్వదీర్ఘంబు 'అ, ఇ, ఉ, ఋ' లకు సవర్ణంబులు పరమగుచో నా కొక దీర్ఘ మాదేశ మగు. "అకస్సవర్ణే దీర్ఘః"

ఉదా. రామ + అనుజుఁడు=రామానుజుఁడు.
ముని + ఇంద్రుఁడు=మునీంద్రుఁడు.
పృథు + ఊరువు=పృథూరువు.
పితృ + ఋణము=పితౄణము.

14. శబ్దవృత్తులు.—సమాసములు. 3 విధములు. (Gen ral)

(1) సాంస్కృతికము - ఉ. తటాకోదకము
(2) మిశ్రము ఉ. చెఱువునుదకము
(3) ఆచ్ఛికము ఉ. చెఱువునీరు.

(1) తత్పురుషస—8
(2) కర్మధారయస— 7
(3) ద్విగుస.—2
(4) బహువ్రీహిస.—
(5) అవ్యయీభావస—
(6) ద్వంద్వస—4

ఆయాసమాసములక్రిందవానినిర్వచింపుచునుదాహరణములీఁదగు.

15. తద్ధితము లనేకవిధములు. అవి 30 కంటె నధికముగా నున్నవి. ఆయాచోటుల వాని నిర్వచింపుచు నుదాహరింపవలెను.

ఉ. సంస్కృతార్థకము—దధ్ని సంస్కృతం దాధికమ్
సమూహార్థకము—శౌకము=శుకసమూహము.
అధ్యేతృవేదిత్రర్థకము — వైయాకరణి = వ్యాకరణ శాస్త్రజ్ఞుఁడు.

వ్యాకరణము—అ. తద్ధి. వైయాకరణి.

సుస్నానము—పృచ్ఛత్యర్థకత. సౌస్నాతికుఁడు= సుస్నానమా యని యడుగువాఁడు.

సుఖశయనము—పృ. త. సౌఖశాయనికుఁడు=సుఖశయనమా యని యడుగువాఁడు.

సరస్వతి—సంబంధార్థకత. సారస్వతము (Literature)

16. దేశీయములు (Idioms):—దేశీయములు వ్రాసి వాని చమత్కారములం దెలిపి ప్రయోగము చూపవలెను.

ఉ. (i) శిలాక్షరము;—(శిలలయందుఁ జెక్కఁబడిన యక్షరము లెట్లు శిథిలముగాక యుండునట్టు లెన్నఁటికి మార్పుచెందక శాశ్వతముగా నుండునది) స్థిరమైనది.

ఉ. "పలుకు శిలాక్షరంబు నయపాలనరూపము లానిరూపముల్"
(రామాభ్యుదయము.)

దీనికి వ్యతిరేకము(×)నీటివ్రాలు.

"నీట వ్రాసినవ్రాలునై"—కాళహస్తిమాహాత్మ్యము (తృ.ఆ.)

(ii) ముంగొంగుపసిఁడి:—సులభముగా నభీష్టమును దీర్చునది.

ఉ. "పరమార్థలాభతత్పరుఁ డైనవానికి
ముంగొంగుపసిఁడి శ్రీరంగశాయి"—(కవికర్ణరసాయనము)

(iii) పుక్కిటిపురాణము:—వ్యర్థపుఁబలుకులు

ఉ. "కన్యక యిది పుక్కిటిపురాణమై తోఁచెఁ జుమీ"
(రామాభ్యుదయము)

(iv) ఉట్టికట్టుకొని యూఁగులాడుట:—(శిలవేసికొనియుండుట) ఎంతకాలమునకుఁ జావకయుండుట.

ఉ. "నిశ్చలత న్వ్రేలెద వుట్టిగట్టుకొని దుస్సాధ్యంబు సుమ్మీ"
(పాండురంగమాహాత్మ్యము.)

(v) తేనెపూసినకత్తి:—పైకి నెమ్మదిగా గన్పించుచు లోనఁ గ్రౌర్యము గలవాఁడు.

ఉ. "తేనెపూసినకత్తి ధాత్రీసురుండు"—(పాం. మా)

ఇట్లు చూ. "గోముఖవ్యాఘ్రము"
పయోముఖవిషకుంభము.
దర్దురస్వరదర్వీకరము= "కప్పయెలుంగుఁబామువై".

(vi) గగనకుసుమము } :— లేనిది, దుర్లభము.
నభఃకుసుమము }

ఉ. "పగలనుశబ్దమాత్రము నభఃకుసుమంబు నిజంబు నాన్"
—కళాపూర్ణోదయము.

ఇట్లు చూ. శశవిషాణము=కుందేటికొమ్ము
వంధ్యాపుత్త్రుఁడు
మృగతృష్ణికాజలము

(vii) గజస్నానము=నిరుపయోగము
ఇట్లు (చూడు) అరణ్యరోదనము.
అడవిని గాచినవెన్నెలు
బూడిదలో హోమము చేయుట

ఉ.శ్లో. ఆమ్నాయాభ్యసనా న్యరణ్యరుదితం వేదవ్రతా న్యన్వహమ్
మేదశ్ఛేద ఫలాని పూర్తవిధయః సర్వే హుతం భస్మని
తీర్థానా మవగాహనానిచ గజస్నానం, వినా యత్పద
ద్వంద్వాంభోరుహ సంస్మృతీ ర్విజయతే దేవ స్స నారాయణః"
—(ముకుందమాల)

17. లోకోక్తులు:—"Proverbs are the daughters of daily life"—Dutch proverb)
="(లోకోక్తులు లోకానుభవసంజనితములు) సామెతలు తప్పక వ్రాయవలయును. ఈ క్రింది విధమున శబ్దములకు సామెతలు ప్రమాణముగఁ జూపవలెను.

ఉ. సిద్దె=బుంగవలెఁ దోలుతో గుట్టినపాత్రము.
[ప్రయోగము]"చెప్పు కొఱుకుతే సిద్దె కొఱుకనా"-లోకోక్తి
(కొఱుకనా=కొఱుకవలయునా) ఇందు మంచినీతి యున్నది.

(ii) ముగ్గురిని గూర్చెను ముండదయ్యము.
ఉ."ముగ్గురంగూర్చెనె ముండదయ్య"మని-(రామాభ్యుదయము)

(iii) బట్టతలకు మోకాళ్లకు ముడిపెట్టుట=దుస్సాధ్యము.
ఉ. "ఏగతిని బట్టతలలు మో
కాళ్లు ముళ్లుపెట్టఁగలదో కాని"—కళాపూర్ణోదయము.

(iv) ఎంగిలిచేయి కాకికి విదల్పనివాఁడు=లుబ్ధాగ్రేసరచక్రవర్తి
ఉ. "కసరి యెంగిలిచేతఁ గాకి నేయనివాఁడు
న్నదా సతతా న ప్రశస్తుఁ డయ్యె"— (పాండు. మా)

(v) ఆత్మవత్సర్వభూతాని=Do to others as you would be done by) "ఆత్మవత్సర్వభూతాని యనెడు పలుకు"—(కుచే.)

(vi) సహసావిదధీతనక్రియాం=Haste makes waste
"శ్లో॥ సహసావిదధీతనక్రియా
మవివేకః పరమాపదాంపదం ॥—భారవి.

18. న్యాయములు:—

(i) ఉ. తృణజలూకన్యాయము=ముందటిపట్టు దొరకినగాని వెనుకటిపట్టును—జలగవలె వదలకుండుట.

(ii) చంద్రచంద్రికాన్యాయము=చంద్రుని వదలి వెన్నెలయుండదు.

19. (i) ఉపస్కారపదములు:— వేళపాళ. ఈడుజోడు. కలసిమెలసి.

(ii) సంఖ్యావాచకములు.

(a) చిరజీవు లేడుగురు

"అశ్వత్థామా బలిర్వ్యాసః హనూమాంశ్చ విభీషణః
కృపః పరశురామశ్చ సప్తైతే చిరజీవినః"

(b) కావ్యపంచకము:—

రఘువంశము కుమారసంభవము మేఘదూత
మాఘము భారవి.

(iii) కవిసమయములు=(Poctic connentions) ప్రాచీనకవులేర్పరచిన సంకేతములు.

(a) కీర్తి తెలుపు. అపకీర్తి నలుపు.

(b) బుద్ధి—బృహస్పతి

(c) విద్య—పుంభావసరస్వతి

20. గ్రంథస్థములై యనైఘంటికము లగు పదముల వ్రాయవలెను.

(i) అవి (సం)—తద్భ. బవి=గొఱ్ఱె

ఇట్లప్పకవీయములో నున్నది. ఈబవిశబ్ద మిదివఱ కున్నయే నిఘంటువులోను లేదు.

(ii) ముక్కంటి=(1) ఈశ్వరుఁడు (నైఘంటికము)

- కొబ్బరికాయ (అ. నై)

ఉ. "ముక్కంటిపండుల మెక్కెడితిండీఁడు"

—(ఆం. నా. సంగ్రహము)

21. కొన్నిపదముల యర్థములు గ్రంథస్థములును గాక, నైఘంటికములును గాక యున్నవి. అట్టివానిని వ్రాయవలె.

(i) ఆబ=(1) కంటిపాప (నైఘంటికము)

(2) పేరాశ, దురాశ (అనైఘంటికము.)

"ఆబచే మామిడిపళ్లు వేయించుకొని పాఱవేసినాఁడు"

(ii) తోటబెద్దు—(మృగ్యము.)

(iii) కుచేలము=(1) కుచ్ఛితమైనచేలము. చింపిగుడ్డ

ఉ. కుచేలుఁడు (వ్యు. కుచ్ఛితం చేలం యస్యసః= చినిఁగిపోయినబట్ట యెవనికో యతఁడు) (అనైఘంటికపదము)

(2) (కు=భూమికి + చేలము=వస్త్రము) సముద్రము.

(అనైఘంటికము)

ఉ. శ్లో. కాచాయ నీచం కమనీయవాచా।
మోచాఫలస్వాదుముచానయాచే।
దయాకుచేలే ధనదత్కుచేలే।
స్థితే కుచేలే శ్రితనాకుచేలే॥

—(వేదాంతదేశిక[illegible])

దయాకుచేలుఁడు=దయాసముద్రుఁడు

(iv) నారదగజసుతుఁడు:— (అనైఘంటికము)=అభిమన్యు

నార=నీళ్లు
నారద=మేఘము
నారదగ=ఇంద్రుఁడు
నారదగజ=అర్జునుఁడు
నారదగజసుతుఁడు=అభిమన్యుఁడు.

22. కొన్ని సంస్కృతపదములు తత్సమములై వేఱొకయర్థము బొందుచున్నవి. అట్టివానిఁ జూపనగు.

ఉ. (i) కైంకర్యము=(సం) కింకరునిధర్మము ము=సేవ

(తత్స) దొంగతనము.

ఉ॥ వాఁడు నాపుస్తకము కైంకర్యము చే

(ii) ప్రమోషించు=(సం) దొంగిలించు

(తత్స) మోసపుచ్చు

ఉ. "క. అనవుడు సిగ్గును గోపం
బును మదిఁ బెనఁగొనఁగ మోసపోయితిఁ గదా
ననునితఁ డిట్లు ప్రమోషిం
చెనె దీనికి మాఱుచేయఁ జెల్లదె యనుచున్"

—భోజరాజీయము

23. గ్రంథరాజములనామములు, కవిశిరోమణులనామమును వ్రాయనగు.

ఉదా. 1. కువలయానందము:— అలంకారగ్రంథము సం
తము. కవి, అప్పయదీక్షితుఁడు (1554-16

2. అనర్ఘరాఘవము:— నాటకము-సంస్కృతము-
మురారికవివిరచితము.

3. కాళిదాసు:—గీర్వాణకవితల్లజుఁడు
రఘువంశము, కుమారసంభవము, మేఘ
మొదలగు కావ్యములు, శాకుంతల, విక్ర
శీయము, మాళవికాగ్నిమిత్రము మొదలగు
నాటకరాజములు రచించినమహాకవి.

4. పోతనామాత్యుఁడు:—ఆంధ్రకవిచక్రవర్తి
భాగవతగ్రంథకర్త. ఇతరగ్రంథములు,
వీరభద్రవిజయము, నారాయణశతకము, భోగినీదండ

24. ఆంధ్రభాషాయోష కీనిఘంటుమూలమున సేవయొనర్చిన వి
ములఛాయాపటములను, నొక్కొక "పేరా"లో వారివా
గ్రహజీవితములును వ్రాయనగు.

25. పూర్వకవీశ్వరులకు, వారివారి గ్రంథరచనానైపుణ్యము,
ప్రాశస్త్యముంబట్టి, శబ్దరత్నాకరకారులు చేసినట్లు,
ఏర్పఱుపవలెను.

ఉరుము కథ

[బృహదారణ్యకోపనిషత్తు సప్తమాధ్యాయము ద్వితీయబ్రాహ్మణము]

పారనంది సర్వేశ్వర శాస్త్రి గారు

దేవతలు మనుష్యులు రాక్షసులు అని మూడువిధములుగ బ్రహ్మదేవుని సంతానము లుండెను. ఈత్రివిధ సంతానములుగూడ తండ్రి యగు బ్రహ్మయొద్ద శిష్యులై యుండిరి. ఇట్లు కొంత కాలము గడచినపిదప "శిష్యుల మగు మమ్ము శాసించి యేమైనఁ జెప్పవలయు" నని ముందుగ దేవతలు పలికిరి. పిదప మంచిది యని దేవతలకొరకు "ద" అను నీయక్కరమును మాత్రము బ్రహ్మ యుపదేశించి "దేవతలారా! నే జెప్పినది మీరు దెలిసికొంటిరా?" అని ప్రశ్నించెను. అటుపైని దేవతలు "మేము తెలిసికొంటిమి" స్వభావముచే మాకు దమగుణము లేదుగాన "మీరు దమ గుణము కలవారు కండు" అని మీరు మా కుపదేశించినటుల దెలిసికొంటిమి అని బదులు చెప్పిరి. ఔను. అదియే నేను మీకొరకు జెప్పినాడ నని బ్రహ్మ యంగీకరించెను.

పిదప మనుష్యులు గూడ "శిష్యుల మగు మమ్ము శాసించి యేమైనఁ జెప్పవలయు" నని బ్రహ్మతో పల్కిరి. వారికి గూడ ఆచతురాననుండు "ద" అను నీ యక్షరమునే యుపదేశించి "మనుష్యులారా! నే జెప్పినదానిని మీరు దెలిసికొంటిరా?" అని ప్రశ్నించెను "మీరు స్వభావముచే దాతృత్వము లేనివారలు గాన నిటుపై మీరు దాతృత్వము కలవారు కండు" అని మీరు మా కొరకు చెప్పియున్నారని తెలిసికొంటిమని మనుష్యులు జవాబు జెప్పిరి. ఔను అదియే మీకొరకు నేను చెప్పినాడ నని బ్రహ్మ యంగీకరించెను.

పిదప రాక్షసులు గూడ "శిష్యుల మగు మమ్ము శాసించి యేమైనఁ జెప్పవలయు" నని బ్రహ్మను గూర్చి పలికిరి (తండ్రికి బిడ్డలయందు పక్షపాత ముండునా?) వారికిఁ గూడ బ్రహ్మ "ద" అను నీయక్షరమునే యుపదేశించి "ఓయసురులారా! నే జెప్పినదానిని మీరు తెలిసికొంటిరా?" అని ప్రశ్నించెను. "మీరు స్వభావముచే నెవ్వరియందును దయ లేనివారలు గాన నిటుపై మీరు దయకలవారై యుండుడు" అని మీరు మా కుపదేశించినటుల తెలిసికొంటి మని యారాక్షసులు ప్రత్యుత్తర మిచ్చిరి. ఔను అదియే నేను మీ కొరకు చెప్పినాడ నని బ్రహ్మయు నంగీకరించెను. పైని చెప్పిన మూడు దకారములకును ఆమువ్వురు దమము, దానము, దయ, అను మూడు అర్థములను చేసికొనిరి. ఆమూడు సుగుణములను మరువకూడదని యిప్పటికిని దివ్యమగు వాక్కు "ద ద ద" అని ఉరుము రూపముగ పలుకుచున్నది గాన నీగుణత్రయము నందరు నభ్యసింపవలయును.

తామర తైలము

తామర, తీట, గజ్జికి మంచిమందు. డబ్బి 1-కి 6 అణాలు మాత్రమే.

6 తంబుశెట్టివీథి, మద్రాసు. అమృతాంజనం డిపో, 109, ఫ్రేరిరోడ్డు, బొంబయి.

కర్రరద్దుయొక్క ఉపయోగములు

మల్లాది సుబ్బారావు గారు

అడవిలో మానులు నరకుట మొదలు పట్టణములలో సొగసైన బీరువాలు చేయువరకు కర్రపనివలన అపారమైన రద్దు బయలుదేరుచున్నది. ఇది గొడ్డలిపెచ్చులు, బాడిదపేళ్లు, రంపముపొట్టు చిత్రికపొట్టు అయియుండును. కాకినాడవంటి ఒక్క పెద్దపట్టణములో సంవత్సరమునకు కొన్ని వేలపుట్ల కర్రపని జరుగుచున్నది. దీనినుండి ఎంత రద్దు పోవుచున్నదో ఊహింపవచ్చును. దినమునకు 20 మణుగుల బరువు గల కర్రతో పనిచేయు ఒక ఫ్యాక్టొరీనుండి 16 మణుగుల రద్దు వచ్చుట నాకు తెలియును. వీనికి తోడు చర్మములు బాగుచేసినపిదప మిగిలిన తుమ్మచెక్క మొదలైనవియు చెడిపోయిన కర్రమున్నగునవియు చేర్చిన ఎంత కర్రరద్దు ఉండునో చెప్పలేము. ఇందులో కొంతభాగము వంటచెరకుగా వాడుచున్నారు. కాని సన్నని రంపపుపొట్టువంటిది వంటచెరకుగా వాడ వీలులేనిది సంవత్సరమున కెన్నియో మణుగులు వృధాపోవుచున్నది. ఇది వృధాపోవుట యటుండ కొన్ని స్థలములలో దాని పోయుటకు స్థలములేక చిక్కుపడుటయు ఎవ్వరైనను ఊరికె ఎత్తుకొని పోయిన సంతోషించుటయు తటస్థించుచున్నది. రంపపుపొట్టు విస్తారము ఒకచోట కుప్పగా పోసి అశ్రద్ధగా వదలివేసినయెడల అగ్నిభయము గూడ గలదు. ఇట్టితేరి పొట్టు మొదలగు కర్రరద్దును ఉపయోగించుమార్గము లేవైన దొరకినచో అవి కొంత మిక్కిలి ఆదరణీయములని తోచుచున్నది. ఈముందుపుటలలో అట్టిమార్గములగురించి క్లుప్తముగ చర్చింతును. * 1. రంపపుపొట్టు సన్నముగ నుండుటచే సామాన్యపు పొయిలలో వంటచెరకుగ విరివిగ ఉపయోగించుటకు వీలు లేకున్నది. కాని ఇటీవల రంపపుపొట్టును కాల్చుటకు వివిధములగు పొయిలు కల్పింపబడినవి. వీనివలన విస్తారము పొట్టు స్టీముబోయిలర్లు వగైరాలకు వంటచెరకుగా ఉపయోగింపబడుచున్నది.

2. ఇంకను ఈపొయిల సదుపాయమువల్లనే రంపపుపొట్టు విరివిగా డిస్టిలేషనుకు గూడ ఉపయోగింపబడుచున్నది. దీనినుండి ఈ సదుపాయమువలన ఆసిటిక్ ఆసిడ్డు, ఆల్కహాలు, ఆసిటోన్, కోల్ గాసు, తారు, తారునుండి తీయు అనిలైనురంగులు మున్నగునవెన్నియో తీయబడుచున్నవి. కర్రనుండి స్టిలుచేసి తీయ వీలగు వస్తుసముదాయమును చూచినచో కొంత బోధపడును. కాన దాని నిక్కడ పొందుపరచుచున్నాను.



అమెరికాలో కర్రనుండి ఆల్కహాలు తీయుచుండుటచే ఇక్క
అర్ధరూపాయ కష్మేసీసా స్పిరిటు అక్కడ అణాన్నరకు అమ్ముచున్నా
విరివిగా తయారుచేసినయెడల అర్ధణాకు అమ్మవచ్చునని లెక్క
కనబడుచున్నవి. స్పిరిటు చౌక అయినచో ఏమయ్యేడి దనుకొనవా
ఫ్రెంచిపోలిషు లన్నిటికిని లక్క స్పిరిట్ మూలమనిన్నీ స్పిరిట్ ఖ
జాస్తియగుటచే ఇక్కడ పోలిషులుచేసిన కిట్టుటలేదనియు తెలిసి
నగును.

3. రంపపుపొట్టును జిగురులతో కలిపి మరల కర్రచేయుట
వరకు వినియున్న విషయమె. ఇది సహజమైన కర్రవలెనె అ
పనుల కుపయోగపడుచున్నది.

4. రంపపుపొట్టును తుపాకిమందులో ఉపయోగించుట ఇం
విరివిగా జరగుచుండలేదు గాని కొంతప్రయత్నము జయప్రదము
యున్నది.

5. రంగులు వేయుటలో విస్తారముగ ఉపయోగపడు ఆగ్జా
ఆసిడ్ రంపపుపొట్టులోనుండి మాత్రమె తయారుచేయుచున్నారు.

6. ఫ్రాంసులో సిరాను ఒత్తుటకు ఇసుకకు మారుగ రంప
పొట్టు వాడుదురు. సన్నపొట్టుకు రంగువేసి సువాసనకు అ
కలుపుదురు.

7. సన్నని.రంపపుపొట్టు మక్కుగా ఉపయోగింతురు.

8. గాజుసామానుల ప్యాకింగుకు రంపపుపొట్టు విరివిగా
యోగపడును.

9. గుడ్లను భద్రపరచుటకును, ప్యాకింగు చేయుటకును
కంటె పొట్టు ఎంతో మంచిది.

---

* ఈవిషయమున నింకను వివరముల గోరువారు— సూపరెండెంటు ఆంధ్ర ట్రేడ్సు ఇన్స్టిట్యూటు, 68 నాటుపిళ్లారికోవిల్
చెన్నపురి—అను చోటునకు వ్రాయవలయును.

10. రంగులు వేసిన పిదప పెయింటుడబ్బాలు మొదలైనవి శుభ్రపరచుటకు పొట్టును ఉపయోగపరతురు.

11. మినరల్ ఫాస్ఫేట్లు, పీటు, పొట్టు, తారు మున్నగు వానితో కలిపి కాల్చి గుండచేసి. దీనిని ఎముకబుగ్గికి మారుగ ఉపయోగపరచవచ్చునని మాక్సివెల్ లిట్ వ్రాసెను.

12. ఇది మంచి ఉష్ణప్రచారిణి (conductor of heat) కాకుండుటచే ఈ గుణమవసరమైన అనేకపనులలో దీని నుపయోగించుచున్నారు. మంచును నిలవచేయుటకు దీని ఉపయోగ మెల్లరకు తెలియును.

13. లినోలియం అను వస్తువు చేయుటకు కార్కురద్దును అగిసెనూనెతో కలిపి అట్టలుగా పోయుదురు. ఈకార్కురద్దుకు మారుగ రంపపుపొట్టును తిరగళ్లలోవేసి మెత్తగ నూరి వాడుచున్నారు. చౌక రకము లినోలియంకు బాగానే యున్నది.

14. కాగితము తయారుచేయుటలో ఫిల్లింగు మెటీరియల్ గా రంపపుపొట్టును మెత్తగా విసరి ఉపయోగించుచున్నారు.

15. సిమెంటుపలకలతోను, కడపరాళ్లతోను చపటాలు చేయునప్పుడు క్రింద ఇసుకకు మారుగ రంపపుపొట్టు వాడవచ్చును. దీని వలన ఇల్లు వేడిమిగగూడ నుండును.

16. రంపపుపొట్టును పిచ్చితో చేర్చి మంచి బలమైన ప్రెస్సులలో నొక్కిన కర్రవంటి వస్తువు తయారగును. దీనిని మామూలు కర్రవలె కోయవచ్చును. చిత్రిక పట్టవచ్చును.

17. పొట్టును ప్లాస్టరుఆఫ్ పారిసుతోగాని సిమెంటుతోగాని నీటితోగాని చేర్చి అట్టలుగా పోతపోయవచ్చును. ఇవి తేలికగాను బలముగాను ఉండును.

18. ప్లాస్టరు ఆఫ్ పారిసును పొట్టును చేర్చి బోయిలరుకు స్టీము గొట్టములకు ప్యాకింగుకు నుపయోగింపవచ్చును.

19. పొట్టును ఆస్ఫాల్టుతో కలిపి గోడలకట్టడములో నీరు పైకెక్కకుండుటకు ఉపయోగింతురు.

20. రంపపుపొట్టు, సర్వీసు, నీరు చేర్చి వుడ్ సిమెంటు అను వస్తువును తయారుచేయుదురు.

21. ఇటుకలు చేయునప్పుడు మన్నుతో రంపపుపొట్టును చేర్చిన తేలికై సూక్ష్మమైన రంధ్రములు గల ఇటుకలు తయారగును. ఇవి ఉష్ణప్రచారిణులు కాకుంటచే ఈగుణము ప్రధానమగు పనులలో వాడుదురు.

22. మన్నుతో పొట్టును కలిపి దానిని బట్టీలలో బాగుగా కాల్చినయెడల నీరుమున్నగువాని వడగట్టుటకు ఉపయోగపడును. ఇందు కర్రబొగ్గు చేరియుండుటచే ఇది క్రిమిహారిణిగ గూడ నగుచున్నది.

23. పొట్టును తారుతో చేర్చినయెడల నీటిమయ మగు స్థలములలో కట్టు ఇండ్లకు క్రిందవేసిన నీరెక్కకుండ చేయును. చాల్సమ్ ఆఫ్ సల్ఫర్ తో చేర్చిన రబ్బరువలె మెత్తనైనదిగను, ఆస్ఫాల్టుతోను అగిసెనూనెతోను చేర్చిన కొంచెము గట్టిదిగను ఉండి గోడలకు పూయుటకు పనికివచ్చును.

24. మట్టిగొట్టములు కాల్చునప్పుడు మధ్యమధ్య పొట్టువేసిన యెడల ఈపొట్టుకాలి దీనిలోని పదార్థములు గొట్టములు పీల్చుకొని కాటుకనలుపుగ తయారగును.

25. గోడల కంటించు కాగితము చేయుటలో ముఖమల్ కాగితము చేయుటకు రంపపుపొట్టు లేదా కర్రపిండి విస్తారముగా ఉపయోగింతురు.

26. చేతపువ్వులకు పుప్పొడికి మారుగ కర్రపిండికి వేర్వేరు రంగులు వేసి వాడుదురు.

27. పశువులశాలలలో రంపపుపొట్టు పరచిన పశువులకు వేడిగను మెత్తగను ఉండుటయే గాక పొలములకు మంచియెరు వగుచున్నది.

28. రంపపుపొట్టు ముక్కించి పేడమొదలైనవానితో చేర్చి మొక్కలకు దానిపాళంగాగూడ నుపయోగింపవచ్చును. ఇది ముక్కిన ఆకు చెత్తకంటె తేలికగా నుండును.

29. చిక్కనివస్తువులను గుల్లగా చేయుటకును బరువువానిని తేలికగా చేయుటకును రంపపుపొట్టు ఎంతయో మంచిది. బొగ్గుగాసును శుభ్రపరచుటకు ఉపయోగించువస్తువులలో పలువురు శాస్త్రవేత్తలు పలువిధములుగ రంపపుపొట్టును విరివిగా ఉపయోగించుచున్నారు.

30. ఉక్కుచేయుటకు ఒకపద్ధతిలో ఇనుమును రంపపుపొట్టుతో చేర్చి కాల్చుదురు. పిదప దానిని ప్లంబగోమూసలలో కరగించుటకు గూడ పొట్టును విరివిగా వాడుదురు.

31. పొటాసియం సోడియం ఆసిటేట్లు తయారు చేయుటలో పొట్టు విరివిగ ఉపయోగపడును.

32. గోడలు కట్టుటకు సున్నమును ఇసుకకు మారుగా పొట్టుతో తయారుచేయుపద్ధతి గలదు.

33. పొట్టు, తారు, గుండు గంధకము, సున్నము కలిపి ఈముద్దను అచ్చులలో పోసి ఇంటికప్పులకు పెంకులుగా చేయుదురు.

34. బోయిలర్లలో ఉప్పునీటి వాడకమువల్ల పెంకుకట్టకుండగ పొట్టు సోడా, పైనుకర్రబొగ్గు, రైపిండి, మన్ను కలిపివేయవచ్చునని మోర్టిలెటి చెప్పినాడు.

35. క్రోయిజాను, బ్రిటోనీరు రంపపుపొట్టు, పొట్టుపోయిన కర్రనుండి రంగులు తీయు పద్ధతిని కల్పించిరి. ఈపద్ధతి మిక్కిలి సులభము. పెద్ద యంత్రసామగ్రి అక్కర లేదు. శాస్త్రజ్ఞాన మవసరము లేదు. చౌక.

36. పొట్టు నీటిని పీల్చుకొను గుణము గలుగుటచే వర్షకాలములో ట్రాంకార్లలోను, మోటారుబస్సులలోను దీనిని చల్లుదురు. జారుడుస్థలములలో దీనిని చల్లిన మంచిది.

37. కగ్గిన వెండిసామానులనుతోముటకు పొట్టు నుపయోగింతురు. బీచికర్రపొట్టు బంగారము మెరుగుపెట్టుటకు ఉపయోగపడును. ఇండ్లలో దుప్పట్లు, తలగడాగలీబులు ఉదుకునప్పుడు రంపపుపొట్టుతో తోమిన అవి శుభ్రపడును.

38. ఆర్గోలోని స్మిత్ కంసోలిడేటెడ్ కంపెనీవారు బొగ్గునలినే గాక రంపపుపొట్టునుగూడ ఇటుకలుగా చేసి వంటచెరకుగా నుపయో

గించుటకు వీలుగా చేయుచున్నారు. ఈపనికై ఉపయోగించిన యంత్రములో ఒకయిరుసుకు మూడుఅచ్చులు తగిలించి యుండును. ఒక అచ్చులో సరుకుపడుచుండ ౨: అచ్చులోని పొట్టు గట్టిగా నొక్కబడుచుండును. మూడవ అచ్చులోని యిటిక బైటకు త్రోయబడుచుండును. ఇట్లు గంటకు 135 మణుగుల పొట్టును ఇటికలుగా చేయును. ఈ యిటికలు వంటచెరకుగా నుపయోగింపబడుచున్నవి. మూసినపాత్రలలో డిస్టిల్ చేసి, తారు క్రీసోట్ మున్నగు వస్తువుల తీయుటకును ఉపయోగపడుచున్నవి.

39. కాగితము, అట్టలుచేయుటకు పొట్టును చిన్న కర్రముక్కలను, పేళ్లను గుజ్జుగా మార్చుటకు యంత్రములు గలవు. కొంతపొట్టును గుజ్జుగామార్చి అట్టనుచేయుటకు పైనజెప్పిన ఆంధ్రట్రేడ్సుఇన్స్టిట్యూటులో పరిశోధనచేయబడెను. కొంచెము ప్రోత్సాహకరముగనే యున్నది.

40. కర్రపిండిని పశువులకు ఆహారముగ నుపయోగించు పద్ధతిని వెండెంబర్గు కనిపెట్టెను.

41. రంపపుపొట్టు లోహపరిశ్రమలలో విస్తారము ఉపయోగించుచున్నారు. ద్రావకములలో నుండి తీసినవస్తువుల నారబెట్టుట కిది మంచిది. దీనితో తోమినపిదప అవి కగ్గవు. కొమ్ము, దంతము, తాబేటి చిప్ప, ఎముకలతో చేసిన వస్తువులను పదను ఆర్పుటకు పొట్టు చాల మంచిది. ఇత్తడి కంచు మొదలైనవానితో చేసిన వస్తువులకు మెరుగు బెట్టుటకు పొట్టు మంచిది. ఇందుకు పొట్టు బాగుగ ఆరి ఎంతమాత్రము తేమలేక యుండవలెను.

42. కర్పూరతైలము, రజానుఫ్యాక్టొరీలలోని రద్దుతో రంపపు పొట్టును చేర్చి చిన్నపుల్లలుగాచేసి నిప్పంటించుటకు ఉపయోగింతురు.

43. ఈవస్తువులనే కార్బొరండం, కాల్సియం కార్బైడు చేయుటలోగూడ వాడుదురు.

44. కొలదికాలములో మెండుగ నభివృద్ధి గాంచి రంపపుపొట్టు ఎంతదొరకినను హరించు కృషి. పొట్టునుండి చక్కెర, ఆల్కహాలు తయారుచేయుట. ఇది యిప్పుడు అమెరికాలో ధారాళముగ పని జరగుచున్నది.

పొట్టును ఉపయోగించుమార్గము లింక నెన్నియో గలవు. కాని కొన్ని అంత ముఖ్యమైనవిగావు. కొన్ని యింకను బహిరంగముకాలేదు.

పైనజెప్పిన వస్తువులలో చాలభాగము పొట్టుతోనే గాక ఏవిధమైన కర్రరద్దుతోనైనను తయారుచేయవచ్చును.

ఇచ్చట చర్మములు బాగుచేయు తుమ్మచెక్కను గురించి కొంచెము వ్రాయుట అప్రస్తుతము కాదు.

ప్రస్తుతపు పద్ధతులవలన చెక్కనుండి రసమంతయు వచ్చుట లేదు. బీటుదుంపనుండి చక్కెరరసమంతయు న్యూజెఱబాకు పద్ధతి ననుసరించి ఫ్రాంసులో ఒకపద్ధతి ప్రచారములో నున్నది. దా విస్తారము రసము తీయ వీలగుచున్నది. దానిని వివరించి వ్రాయ స్థలము చాలదు. ఎవ్వరికైన అభిలాష గలిగినచో ట్యూట్ సూపరెండెంటుకు వ్రాసిన తెలియును.

రసముతీసినచెక్కను పొలములలో ఎరువుగా నుపయోగిం నారుమళ్లలో ఉపయోగించినచో వానికి కావలసిన వేడిమి నిలు పూలమడులలో ఈచెక్కను మట్టిని కలిపివేసినచో కలుపు మొ భూమి గుల్లగా నుండును. వేసగిలోకూడ కొంత తేమగా నుం చెడుపురుగులు పట్టవు. చెట్లు శీఘ్రముగ పెరుగును. కొమ్మలు దగ్గరగా మొలచును. ఆకులును మొగ్గలునుగూడ బలముగ వ వేరులుగూడ విస్తారముగ బయలుదేరును. చర్మములు బాగుచేసి విస్తారముగ పడుస్థలములలోని ముసలిచెట్లు పరల చక్కగ కాయు డుట ఎవ్వరైన గమనించి యుందురేమో. చెక్కరద్దు ఉపయోగి వలన మొక్కలలో కలుపుతీయు ఖర్చు తగ్గును. వేళ్లకు పురుగుప పెరుగుట పండుట అభివృద్ధినొందును. కనుక లాభము హెచ్చుగాను

అమూల్యమైన యీ సంవత్సరాదిసంచికయం దెన్నియో ములు ప్రచురింపవలసి యుండుటచే నావ్యాసమును అతివిపు వ్రాయుట కనువు చాలదు. కాని వీలైనకొలదిస్థలమున విషయ తగువరకు స్పష్టపరచితి నని నానమ్మకము. వృథాపోవు కర్రరద్దు ఎన్నెన్ని విలువగల పదార్థములు తీయవచ్చునో కనబరుపబడినది. లో కొన్ని సులభసాధ్యములు. కొన్ని కొంచెము కష్టసాధ్య అన్నియు సాధింపయోగ్యములు. మన రసాయనశాస్త్రవే కొంచెమైన అభిలాష ఆనెడి అంకుర ముండెనేని వారు వీనిని పక విడువరు. జీవనోద్దేశము కేవలము ధనార్జనము మాత్రమె క్రొత్తపనుల సాధించుట, క్రొత్తవస్తువుల కల్పించుట ఖ్యాతి చుటయు న్యూనమైన జీవనాశయములు కావు. మన ఆంధ్రయు తీరుబాటుకాలమును చిన్న లేబొరేటరీలో ఖర్చుపరచిన ఎన్ని మంచి వస్తువులు తయారగుచుండును. వీరికి తోడుగా కొంద కులు రావలెను. మన ధనికులు షోకులకు ఖర్చుపెట్టు ధనములో 5 చొప్పునైనను ఇట్టి సత్కార్యములకు వినియోగపరచినచో పేరు ఎంతయో ఖ్యాతిగాంచును. దేశము ముక్తి గాంచును. లును శాస్త్రవేత్తలును కొంతపని చేయవచ్చునని వ్రాసితిని వీరు మత్సరులై యుండవచ్చు. అప్పుడుగూడ నేవ్రాసిన ఈవ్యా వృథపోవునని తలపను. రసాయనశాస్త్రజ్ఞానము లేనివారయ్యు సహాయము లేనివారయ్యు మనము ఖ్యాతి గాంచవలెను, దేశము త్యమునకు దేవలెను అను అభిలాష గలవారు ఎట్టిటో కష్టపడి రెవ్వరినో సహాయము వేడి కేవలము కార్యదీక్షచే జయమొంద ఈవ్యాసమును జదివి దీనిలోని విషయముల విపులముగ దెలిసికొ కొన్ని గ్రంథముల జదివి పరిశోధనల జేసి జయమొంది ఆంధ్ర ఋణమును దీర్చుకొను భాగ్యశాలు లుందురు గాక.

శా. ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై
యారంభించి పరిత్యజింతు రురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరు ల్విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధు లావునన్.

సంధ్యాన్వేషణము

శతావధాని వేదుల సత్యనారాయణ శాస్త్రి గారు

అంతరించెను పశ్చిమా।శాంచలాంభోద, రాజిఁ బర్విన సాంధ్య।రాగశోభ
చిందువారెను దిన।శ్రీ కాలకుంతల, చ్ఛాయలోఁ ప్రబలవి।షాదరేఖ
శాంతించె ద్విజరాజ।సాంధ్యగీతికలందు, కడసారి గాద్గది।క ప్రశస్తి
తడవాయె తలఁగి వా।త్సకలోలధేమకా, వారంబునందు సం।భారవంబు
గీ. కలిగె ప్రేయసీ సల్లాప।కాంక్ష కొంత
దోహనోత్సుక గోపసం।దోహమందు
శ్యామికా గోకులమున నీ।జాడ లేదు.
స్రుక్కి యెటనుంటి వోయికి।శోరమూర్తి!

ఉ. త్రోపుడులాడు కార్మ్ముఖులు।దొంతరచేత తమాలపాదప
వ్యాపితమైన గోకులవ।నాంతర మంతయుగూడ, శ్యామికా
స్థాపితమయ్యె నీయడుఁగు।జాడలు గానఁగరావు తోడి గో
గోపకులన్ దిగన్విడిచి।గోపకిశోరక! యెందుఁ బోయితో!

ఉ. తీయని వాయుపూరణగ।తిన్ నును బుగ్గలు బూరటిల్ల హ
ర్షాయితమై జగంబులు క।రంగగ మోహన వేణుగానముం
జేయుచు బర్హిపింఛ నవ।నృత్యము జూడమి నీపవాటికా
చ్ఛాయలు విన్నబాటు గొన।సాగె నెటేగితో! శ్యామసుందరా!

ఉ. మేలములాడు తెమ్మెరల।మించి వినీలకళిందజా సరి
త్కాలతరంగమాలికలు।గూడ భవత్ప్రణయ ప్రశాంత గీ
తా లలితానురాగ రస।తత్పరతన్ దురపిల్ల శ్యామికా
వేళ నెటేగితోయి! వన।వీధుల నొంటిని గోపబాలకా!

ఉ. కోమల వల్లికావృత ని।కుంజతలంబులయందు శాద్వల
శ్యామలభూములందు సువి।శాల తమాల మహీజవాటికా
రామములందు శీతలత।రంగ నిషిక్త నదీతటోపల
స్తోమములందు నీయునికి।దోఁప దెటేగితో! శ్యామసుందరా!

ఉ. కెందలిరాకు జొంపముల।గీతికలందు విషాదరాగముల్
చిందులువారె స్నిగ్ధలవ।లీలతలన్ హిమబాష్పసంహతుల్
కొందలవెట్టె పూఁబొదల।లో వలపుంబొగ గ్రమ్మె తీవలన్
సందడి గొల్పసాగె యదు।నందన నీ వెట కేగినాడవో!

ఉ. తావులఁ జిమ్ముమంజుల ల।తాంతచయమ్ములనుండి జిమ్మునం
గ్రేవల జాలు తేనియల।రీతిని తీయగ హాయిగా చవుల్
జీవకళల్ దొరంగు ముర।ళీ మృదు గానరవంబు లేమి బృం
దావని శూన్య మయ్యె యదు।నందన! నీ వెట కేగి యుంటివో!

చ. పొదుగులఁ జేపు పాలు గొనఁ। బోవక పచ్చిక ముట్టఁ గోర కె
ల్ల దిశల శూన్యవీక్షణము।లన్ నిగుడించుచు నే విషాదమో
యొదవినయట్లు ఱిచ్చవడి। యున్నవి మోముల వ్రాల్చి లేఁతయా
గదుపులు నీవు గన్పడమి। కాన నె టేగితి వోయి గోపకా!

ఉ. వ్రేలెడు మావికొమ్మల న।వీన కిసాలయ పీఠి నెక్కి యు
య్యాలల నూగు కోయిలల। యామని వేడుక పాటలున్ విషా
దాలస తాంకితంబులయి।నట్లు వినంబడుచుండె నోయి గో
పాల! తమోవిలీన వన।పాంథుఁడవై యెట కేగి యుంటివో!

గీ. సగము కొఱికిన దర్భపో।చలను విడిచి
హృదయ నిర్వేదమున లేడి। కొదమ లెల్ల
దెసలఁ బరికించు సాకూత। దృష్టి నిపుడు
మురళి వినరాని హేతు వే।మో యటంచు.

ఉ. లాలనఁ జేసి పూవు జెలు।లన్ చిగురాకుల జొంపమందు ను
య్యాలల నూచి బాలమల।యానిలుఁడున్ భవదార్ద్రగీతికా
శ్రీ లలరింపమిన్ ప్రణయ। శీకర గర్భిత దుఃఖవీచికాం
దోళితుఁడై చలించును య।దుప్రవరా! యెట కేగితో గదా!

గీ. మేచకాంభోద పటల చుం।బితము లగుచు
దరుల నెరసెడి సెలయేటి। తరగలందు
వలపు చికిలించు తేటపా।టల మెలుంగు
మలయ దది యేమొ! కృష్ణ।కుమార! యిపుడు.

ఉ. చామనచాయవాఁడు జల।జంబుల నేలెడు కన్నుదోయి ప్రే
మామృత మొల్కు వాడు మకు।టాంచిత బర్హమువాఁడు ముంగురుల్
బ్రామిన నవ్వుమోముగల। బాలుఁడు ముద్దులు మూటగట్టు మా
కోమల వేణుగాన రసి।కుండు గనంబడఁ డేమి పాపమో!

ఉ. గోవుల మేపుచున్ సుమ ని।కుంజమునీడల విశ్రమించి యి
చ్ఛావిధి వేణుగానమును। సల్పుచు నీవలరింప ధన్యయా
యీవని నొక్కతీవనయి। యేల జనింపకపోతి నంచు, చిం
తావివశాత్మయా చరణ। దాసికి గన్పడవేల [illegible]!

గౌతమి స్వీయ చరిత్రము.

[కరుణార్ద్రమగు చిన్న కథ]

రాయసము వేంకట శివుడు గారు. ఎమ్. ఏ., ఎల్. టీ.

నేనెక్కడ జనించితినో నాతలిదండ్రు లెవరో నాకుఁ దెలియదు.

బాల్యావస్థ

నా చిన్ననాఁటి దినములు జ్ఞప్తికిఁ దెచ్చుకొనునప్పుడు- ఉన్నతమైన కాయమును తెల్లని ముఖకాంతియును గల యొక కుక్కయాకారము స్ఫురించుచుండును. స్తన్యపానము చేయుచు దాని వెనువెంటనే నేను దుముకుచుఁ బోవుచుండుట నాకుఁ దోఁచుచుండును. కాని యానాఁటి సంగతులు వివరముగను వరుసగను నేను బేర్కొనఁ జాలను. పిమ్మటఁ గొంత కాలమునకుఁ దటస్థించినవి మాత్రమే నేను గుర్తెఱుఁగుదును.

ఒకానొక దినము నేను వాయువేగముతో గ్రామములో నొక క్రొత్త వీథిని బరుగెత్తి పోవుచుంటిని. ఇరుపార్శ్వముల నుండియు నపుడు కుక్కలు నన్ను ముట్టడింప సాగెను. నేను వానిని లెక్కసేయక- పిక్కబలము చూపి పోసాఁగఁగా నా దేహమంతయు గాయములతోఁ గప్పఁబడెను. శత్రువుల గోళ్లగీఱలును - పండ్లకాటులును- దిగి నాశరీరమునుండి రక్తధారలు సెలయేళ్లవలె స్రవింపసాగెను. కాని యింతటితో శునకసమూహమునకు మత్సరము శమింపలేదు. అలసట చేతను బాధచేతను గొంతవడికి నేను నేలఁ బడితిని. కుక్కలు చుట్టును జేరి నన్నింకను బాధింపఁ జొచ్చినవి. ఒకటి చెవి పట్టిలాగును. ఇంకొకటి తోఁక పెఱుకును. వేఱొకటి కాలు కొఱుకును. ఇటు లుండఁగా గుభాలునఁ బెద్ద శునక మొకటి యెచటినుండియో వచ్చి నా గొంతును పట్టుకొనెను. అంతటితో నాకు స్మృతి తప్పిపోయెను. మరణమాసన్న మయ్యె నని తలంచితిని.

కాని కొంతసేపటికి నాకు స్మృతి కలిగెను. మృత్యుదేవత యపరావతార మనఁదగు ఆపెద్ద శునకమువాతనుండి నన్నెవ్వరు తప్పించిరో ఎంతకాలము నేను స్మృతిలేని యవస్థయం దుంటినో నాకుఁ దెలియదు. కాని యిపుడు నేనొక నిశ్శబ్దమగు చావడియం దుంటిని. నాశరీరము నందలి గాయములకు మందు దట్టముగఁ బూయబడి యుండెను. అప్పుడప్పుడు వయసుదీరిన యొక మనుజుఁడు వచ్చి నాముఖమును నిమురుచు, తన కన్నులనుండి రాలు బాష్పములను తుడుచుకొనుచు నాబాధను శమింపఁజేయఁ జూచుచుండును. ఇట్లాయన వచ్చి నా కుపచారములు చేయునపుడెల్లను నేను దోఁక నాడించుచుందును నాకు దగ్గఱగఁ జాఁపబడిన యాతని హస్తమును నాకుచుందును. ఆపత్కాలమునఁ గనిపెట్టినవారే గదా నిజమైన తలిదండ్రులు! అని బాధచే నహర్నిశము నేను గనులు మూసికొని మూలుగుచున్నను ఈయన వచ్చి నాచెంత నుండునపుడు మాత్రము నాబాధకుఁ గొంత యుపశమనము గలుగుచుండును.

మిత్రులు

ఆయింట నుండునది నా రక్షకుఁడగు నీపురుషుఁడు గాక యింక నిరువురు మాత్రమే. వారు ఒక వృద్ధస్త్రీయును. ఒక బాలికయును. నాకు గంజి పోయునపుడు మాత్రమే యవ్వ వచ్చుచుండును గాని, బాలికమాత్రము తన తండ్రి యగు నారక్షకునితో వచ్చి నన్ను పలుమాఱు సందర్శించుచుండును. మొట్టమొదట నన్ను సమీపింప నామె వెఱచుచుండినను, అంతకంతకు నే ననిన గోఁత వెఱపులు లేక, తండ్రివలెనే నాకు సాహాయ్యముఁ జేయుచుండును. జ్వర తీవ్రతవలన నా కాఁకలి నశించి యాహార మసహ్యమైన యాదురవస్థయందు నాకుఁ దిరిగి భోజనమం దిష్టము కలిగించిన మహనీయురా లీమెయే. చిఱునవ్వుతో నలంకరింపఁబడిన యీమెవదనపద్మము నాకన్నులయెదుటఁ దోఁచిన తోడనే నాబాధకుఁ దీక్ష్ణత తగ్గుచుండును. ఈమె చిన్నిచేతులు పోయు గంజి యెంతో మధురిమఁ దాల్చియుండును. నాయం దపరిమిత మగు దయ గలిగి యాబాల రొట్టెముక్కలు మిఠాయి మొదలగు నూడిదవస్తువులు దెచ్చి నాజిహ్వకుఁ దిరిగి చైతన్యము గలిగించెను. ఆబాలిక దయాపూర్వకముగ నా కిచ్చుచుండు ముద్దుపేళ్లకు లెక్కలేదు. ఆమె నా యెడలఁ జూపించిన కరుణయును ప్రేమయును నే నెన్నఁడును మఱచిపోఁ జాలను.

ఇట్టిగృహస్థుల దయయే కారణముగా నేను బునర్జీవము నొందితిని. నానాఁటు నాగాయములు మానిపోయెను. శరీరమునకుఁ గ్రొత్తనెత్తురు పెట్టెను. సోయగ మిగిరించుచుండ నే నంత గ్రామములో రాకపోకలు సేయుట కారంభించితిని. మావీథిని గల శునకము లన్నియు నా బలమును జూచి నన్ను మన్నింపసాగినవి. ఏయుపద్రవమును లేక నేను మావీథిలో నిచ్ఛావిహారము సలుపుచుందును. పగలంతయును గ్రామములోని రాచకార్యములను చక్కపెట్టి రాత్రిపూఁట నిలుసేరుచుందును. అంత నత్యాదరముతో నారక్షకు నింట నా కాహార మిడుదురు.

దినచర్య

ఆకాలపు నాఁటి నాదినచర్య నాకు జ్ఞప్తిలో నున్నది. వేకువనె నేను నిద్రనుండి లేచునప్పటికి నారక్షకుఁడు లేచి గ్రంథకాలక్షేపము చేయుచుండును. అంత నే నాయనదగ్గఱకుఁ బోఁగా ఆయన నాదేహము నిమురుచు, “ఇఁకఁ బోయిరా!” యని పలుకుదురు. వారి యనుజ్ఞగైకొని నేను వీథిలోనికిఁ బోయి గ్రామవ్యవహారములు చక్కఁబెట్టుచుందును.

వీథిసంరక్షణము శునకజాతికి విధికృతమైన కార్యము. గ్రామములోని ప్రతి వీథియును బ్రత్యేక శునకసమాజ పరిపాలనమునకు లోనయి యుండును. వీథిలోనికిఁ గ్రొత్తవా రెవరును రాఁగూడ దనునది మాసమాజపు మొదటి నిబంధన. ఇది మాత్రము మానవులయెడఁ బూర్తిగ వర్తింపఁజేయుట మాకు సాధ్యము గాదు. కావున నే మానవు లిన్ని యనర్థముల పాలగుచున్నారు. కాని మా విధి మేము నెఱవేర్చుకొను చుందుము. క్రొత్తమనుష్యుఁడు గాని క్రొత్త వేషము ధరించినవాఁడు గాని వీథిఁ బడఁగనే, మేము మొఱుఁగుచుందుము. ఇంకొక వీథికుక్క కానఁబడఁగనే మేము మొఱుఁగుచు దానిని ముట్టడింతుము. అది పాఱిపోయి తప్పించుకొనినఁ గాని దాని పరువు నిలువదు. అది తోఁక ముడుఁచు కొనినచో ఇంక దానివంకఁ బోము. వీథిలోనుండి పిల్లులు మొదలగు క్షుద్రజాతిజంతువులను బాహాటముగ మేము నడవనీయము. వన్యమృగము లేవైన దూరమున నుండఁగనే మేము పసిపట్టి ఆజాడ లూరివారికిఁ దెలియునట్లుగ బొబ్బ లిడెదము. ఒక్కొకసారి రాత్రులు మాకన్నులకుఁ బగ లెన్నఁడును గానరాని వికృతాకారములు పొడసూపును. వెంటనే మేము ఆకాశమువైపునకుఁ దలలెత్తి పొలికేక లిడుచుందుము. వీథిలో నుండు కుక్కలన్నియు నొక్కపెట్టున నేడువఁగా నాయాకారములు మటుమాయ మగును! ఏదో యొక కాలమునందు తప్ప సామాన్యముగ శునకజాతివా రందఱును నిరంతరము మిత్రతతో నుందురు. ఊసు పోనపుడు మేము చెరలాటములతోను, కృత్రిమపుఁ బోరాటములతోను గాలము గడపుదుము.

ఇటువంటి బయటి పనులు చక్కపెట్టుకొని నే నిలు చేరి యజమానుని దగ్గఱకుఁ బోఁగా నపు డాయన ప్రేమ ఉట్టిపడునట్టుగ నా శరీరమును స్పృశించును. తోఁక యాడించుచు ఆయనచేతిని దాఁకుచు "కుయ్యో" యని మొఱుఁగుచు నాయనయెడల ననురాగము నగపఱచుచుందును. అంతట ఆయన స్నానమొనర్చి భోజనమునకుఁ బోవును. ఆసమయముననే యవ్వ నన్నుద్దేశించి, "గంజిమూఁకుడు తెచ్చుకొమ్మ" అని పలుకును. నే నపుడు దొడ్డిలోనున్న మూఁకుడు దెచ్చుకొందును. దానిలో నాకుఁ గావలసిన యన్నమును గంజియు వైతురు. అది భుజించి, తిరిగి మూఁకుడు యథాస్థానమునఁ జేర్చి చావడి మీఁద నేను విశ్రమింతును.

మధ్యాహ్నసమయమున నేను యజమానుని జేరరాదు. ఈనిర్బంధముయొక్క యర్థము మొట్టమొదటి దినములలో నాకుఁ దెలియక, నామీఁద యజమానునికిఁ గోపము వచ్చెనా యని తలంచుచు వచ్చితిని. కాని, అంతకంతకు, ఆయన నిష్ఠాపరుఁ డనియును, భోజనానంతరమున నను స్పృశింప నొల్లఁ డనియును నేను గుర్తెఱిఁగి, జాగరూకతతో నే నాయనకు దూరముగనే తిరుగుచుందును. అవ్వగారిని నే నెపుడును సమీపింపనే కూడదు. నా యజమానుని కొమార్తె యగు "మీనాక్షి"కిని నాకును జెప్పనలవిగాని మైత్రి. ఆమె యిల్లు విడిచి యెచటికిఁ బోయినను తిరిగి యిలుసేరువఱకును నే నామెను వెంబడించుచుందును. ఆమెచెలికత్తెలమీఁదికి నే నెన్నఁడును పోవువాఁడను గాను. కాని దుష్టులెవరైన నామెకుఁ జెడుగు చేయఁజూచినచో నిఁక వారి కర్మ మూఁడినదే. "గౌతమీ!" యనునామె పలుకు నా కెంత దూ వినవచ్చినను కను ఱెప్ప గీఁటునంతలో నేను మీనాక్షిదగ్గఱకుఁ చేరుదును. ఆహా! ఆమెముద్దుపలుకులకును ఇతరులమాటలకును వ్యత్యాసము గలదు! నాహృదయమునకు మీనాక్షికంటెఁ బ్రియ మగు వస్తు వేదియును గానరాదు. ఆమె నాబహిఃప్రాణమే.

యజమానుడు

శునకజాతిజంతువు నగు నాకు మానవుఁ డగు నా యజమా యూహాపోహాలు కష్టసుఖములు నేమి తెలియఁ గలవు? ఐనను నే బగటిపూఁట చావడిమీఁదఁ బండు యుండునపుడు సదా కనులాయన వైపు త్రిప్పి ఆయనముఖావలోకనము చేయుచుందు ఆయన మితభాషి. నైష్ఠికుఁడు. గ్రంథకాలక్షేపమునందును ధ్యాన నందును గాలము గడపుచుండును. ఆయన యాలోచనల విషయము నాకు దుర్గ్రాహ్యములైనను, అవి యుత్కృష్టమైనవని మాత్రము నా దృఢవిశ్వాసము. ఆయనయాజ్ఞలను జవదాఁటకుండుటయే నాము ఆయనయభిమతము నెఱవేర్చుటయె నాకు మోక్షము. అట్టిమహనీయు వాక్కులనే నిదానముగఁ జేసికొని ఆయనకనుసన్నలనే మెలఁగవలె నాయుద్యమము. కావున శునకజాతిచర్యలందు నాకు వాంఛ క్ర ముగఁ దగ్గసాగెను. ఒక్కొకప్పుడు కొన్ని దినములవఱకును నేను తో శునకములను దర్శించుటకు వీథిలోని కడుగైన నిడను. నాయజమా ముఖమునందు నిమేషనిమేషమునకును గానవచ్చెడిమార్పులను బరికిం చుందును. అర్థము బోధపడకున్నను ఆయన చదివెడి సంగతులు వీను వినుచు నేను బుద్ధికుశలతఁ జాల్చి యుందును. నా కాయనయందున్న వెఱ్ఱివిశ్వాసమున పరమోత్కృష్టములైన వని యాయనచర్యల నే నూ రింతును. ఆయన నెలకు రెండుపర్యాయము లుపవసించును. నేను నట చేయుటను అలవఱచుకొంటిని. ఒక్కొక్కతఱి ఆయన రాత్రిపూ భుజింపకుండును. నేను నపుడు భుజింపనొల్లను. నాయందు జాలిగొ అట్టి సమయములందు యజమానుఁడు భుజింపుమని నన్నెంత ప్రేమ నను నే నారగింపను.

మీనాక్షితో నేడఁబాటు

ఇట్లు దినములు మాసములు వత్సరములును గడచిపోయె మీనాక్షి నాకన్నుల యెదుటనే పెరిఁగి పెద్దదయ్యెను. అంత నాయ మానుని యింట నొక గొప్ప యుత్సవము జ గెను. ఎందఱెందఱో యతిథులు వచ్చిరి. అంద క్రొత్తవారగుటచేత వారియెడల నేను ద్వేష వహింప మొదట నుద్యమించినను మీనాక్షి కిష్ట రక్షకునికిని వారు హానితలంపకుండుటచే నేనూరకుంటిని. పల్లకిలో మీనా క్షిని నొకయువకుని నెక్కించి యూరేగించునపుడు నేనును చెలి సంరక్షణకై వారితో నూరేఁగి యింటి కామెను సురక్షితగఁ గొని చుందును. ఇంతవఱకును ఉదంతములు శాంతతతోనే జరిగినవి. కాని నొకదినము మీనాక్షిని బల్లకిలో నెక్కించి వారందఱు గ్రామాంతరము నిపోవ సమకట్టిరి. ఆసమయముననే నా యజమానుఁడు దేవ

లేకపోవుటచే మంచముమీఁదఁ బడియుండుట తటస్థించెను. తాను పోవునపుడు బాలిక కంటఁ దడిపెట్టెను. తండ్రికిఁ గూడఁ గన్నీరు క్రమ్మెను. అట్టిసమయమున నాచెలికత్తెను వారు పల్లకిలోఁ గూర్చుండ బెట్టికొని పోసాగిరి. ఆహా! నాకిఁక దీనియర్థ మంతయు బోధపడినది. ఆద్రోహులు మొదట మిత్రులవలె వీరియింటఁ బ్రవేశించి పిమ్మట బాలికను గొనిపోవ నుద్యమించిరి! ఇది మీనాక్షికిని దండ్రికిని దుస్సహముగ నున్న దనుటకు వారిదుఃఖమే నిదర్శనము. కష్టకాలమున స్వామికార్యము మఱచిన సేవకుని ప్రయోజన మేమి? కావున నేను వేగముగఁ బల్లకి మోచుకొని పోవు బోయలకాళ్ల కడ్డము వచ్చి- వారిని దక్కిన వారిని- గఱవ మొదలిడితిని. అంత వారిలో నాకుఁ బెద్ద కయ్యమయ్యెను. వారిచేతులనుండి మీనాక్షిని విడిపింపలేకపోయినను, తుదకు నేనామెను విడువకయైన నుండవలెనని నాకుఁ బట్టుదల కలిగెను. కాని యింట వ్యాధిగ్రస్తుఁడగు యజమానుఁ డేమగునో యని మనస్సు ఉయ్యేలవలె నిటునటు నూఁగెను. యజమానునిమీఁద మనసు తిరిగినపుడు వెంటనే నేను మీనాక్షిని విడిచి యింటికిఁ బోవుదును. యజమానుఁ డింట భద్రముగ నుండుటఁ గాంచి సంతుష్టిఁ జెంది ఇఁక మీనాక్షిని గాపాడవలయు నని యచటికిఁ బరుగు లిడుదును. ఇటు లెన్నియో సారు లిటు నటు నాదినము పరుగెత్తుచుంటిని. నాసందడిలో నే నిటులుండఁగా దూరపువీథికిఁ గ్రొత్తగ వచ్చిన పెద్దకుక్క యొకటి ఒక సందునుండి నేను మఱలుచుండఁగా నన్నాకస్మికముగఁ బట్టుకొనెను. దాని నోడించుటకు నాకు శక్తియున్నను యుద్ధముచేతఁ గాలహరణ మగుననియును ఇంతలోఁ బల్లకి మోచువా రాబాలను గొనిపోదు రనియును నేను బలాయనమైతిని. ఆదుష్టశునకము మాత్రము నామనసు గ్రహింపక నేను బిఱికిదాని నని భ్రమఁ జెంది, నా వెన్నుమీఁది కంప గట్టిగఁ గొఱికివైచెను. అప్పటికిని నేను స్వామికార్యమును విడువక బాధ కెటులో సహించి పోతిని. ఇంతలో మీనాక్షిపాలకి చాల దూరము పోయెను. నాకు ఆమె కానిపింపలేదు. అంత నేను విఫలమనోరథనై యిలు సేరితిని.

మీనాక్షి గానఁబడుట

ప్రియమిత్రమగు మీనాక్షిని బాసి నే నిఁక నెట్లు జీవింపఁగలను? ఐనను రోగపీడితుఁడగు యజమానుని పడకను దివారాత్రములు నేను గనిపెట్టుకొనియున్నాను. ఆహారమనిన నాకిపుడు వాంఛ లేదు. ఱేయి కంటి కొకకునుకైనఁ బట్టదు. యజమానుఁ డెంతయొత్తిచెప్పినను నే నాహారము భుజింపలేదు. శరీరము మనసు గూడఁ బెద్దకొలిమిలోఁ బడి మండుచున్నట్లు తోఁచుచున్నది. ఇటులుండ నీ ప్రాతఃకాలమున వాకిటఁ బల్లకిమ్రోఁత వినవచ్చుచున్నది! ఎవరో బాలిక యొకతె నా కన్నుల కగపడుచున్నది. ఆహా యీమె మీనాక్షియే! ఆహా ఏమి నాపుణ్యము!!

[మీనాక్షికొఱకుఁ బనవి పనవి, ఆమె క్రొత్తగ నత్తవారింటనుండి రావేగమె చూచునపు డానందపరవశయై గౌతమి యాకస్మికముగ మరణము నొందె నని యింటివారు చెప్పుచున్నారు. గౌతమి వెన్నుమీఁద నొక పెద్దపుండు ఉండుట గనిపెట్టినది మీనాక్షియే. వ్యాధిగ్రస్తుఁడగు మీనాక్షితండ్రి యిన్నాళ్లు నిది చూడనేలేదు. కాని గతించినదాని కిపు డెవ రేమి చేయఁగలరు? ఆదిన మాగృహము రోదనధ్వనులతో నిండెను. ఎట్టకేలకు మీనాక్షి తండ్రి ధైర్యము తెచ్చుకొని- గౌతమి శునకజన్మ మెత్తినను ఋజుమార్గమున నడుచుకొనుటచే నది పుణ్యమనుజునివలెనే యుత్తమలోకప్రాప్తిఁ జెందు నని నిర్ధారణచేసి - దానికి దహనసంస్కారాదిక్రియలు గావించె నని తెలియవచ్చుచున్నది—కథకుడు.]

సమరతృష్ణాగీతము

దువ్వూరి రామిరెడ్డి గారు

సంగరతృష్ణచే। స్వాంతంబు రగులఁ
బటు దురాశావేశ। పారవశ్యమున
నధికారదాసులై। యవనిఁ బీడించు
మనుజసంతతులార। కనికరము లేక
బలహీనజాతులఁ। బట్టి చంపెదరు
దేహంబు నలుపైనఁ। దెలుపు పసుపైన
నాత్మబంధులు గారె। యఖిలజనంబు?

కామంబు క్రోధంబు। గర్వంబు జాతి
దేశంబు భాషయు। న్దైరలు చింపంగ
సర్వసామాన్యమై చను। మానవత్వ
మొక్కటీరునఁ గాక। యున్నె వేర్వేఱ?
మానవరక్త సం। భార విక్రయము
గావించు నక్రైస్త। ఘాతుకులార
విజయమదిరాపాన। వీతచిత్తమున

నేల పావనమూర్తి । నేను మహాత్మ
మఱియొక్కమాఱు క । ర్మాగారపంక్తి
చిమినీలపై కీల్చి । సిలువ వేసెదరు?

* * * *

నిస్సహాయయు దాస్య । నిగళబద్ధయును
నగు నమాయికజాతి । యస్థిపునాదిఁ
గనకమందిరములఁ । గట్టుచున్నారె ?
యూలపోయెడి వారి । యుడుకు నిట్టూర్పు
విసరదేమీ చితి । వేడిమంటలను ?
సొంత యక్కఱకన్న । నెంతో యెక్కుడుగ
వస్తుల నిర్మించి । వాని వెలపుచ్చ
జనసంఘముల బాని । సలుగఁ జేయుదురె ?
యిట్టి యన్యాయ్య మిం । కెంత కాలంబు
అవునుగా దనకుండ । రవులుకొనఁగలదు?

* * * *

ఐశ్వర్యవంతుల । యఱచేతి ఫలము !
కష్టజీవులపాలి । కంఠపాశంబ !
ఓనాగరకత ! నీ । యున్నతాదర్శ
మిదియెమై యుండిన । నింకఁ జాల్చాలు;
మానవహృదయమ్ము । మంట వెట్టకుము
చీఁకట్లఁ బెనుగాలిఁ । జిమ్ము తెక్కలను
భూతలముం గప్పి । పొదుగంగఁ బోకు
కాలకూటజ్వాల । గ్రక్కు సర్పముల
వాణిజ్యదేవతా ! । వాయుసామ్రాజ్య
మందుఁ జరించు మా । యలమంత్రకత్తె
అతిదురాశాతృషఁ । బతితులౌ జనుల
బంగారుపావలకుఁ । బట్టి బంధించి
కొండలం గానలఁ । గోనల గుహల
మింటను మంటను । వెంట జీరాడ
నీడ్చికోఁబోయెద । వేమి నీమహిమ !

* * * *

నీపాదచిహ్నల । రాపాడి వచ్చు
సంగరపశుశక్తి । చచ్చిచావకయ
యాత్మకృతాపరా । ధాంకమై నిలిచి
బహుళ పశ్చాత్తప్త । బాష్పపూరముల
దన మనోవికృతుల । దాహంబు దీర్చు
శాంతి నానాజాతి । సమితి చేకూర్పఁ
జాలునే చిత్తముల । సలసలఁ గ్రాఁగు
పాషాణరసములు । పైకిఁ బొంగంగ ?
సమరపరాజిత । శత్రువర్గముల
కొల్లద్రవ్యముఁ బంచు । కొను వేళఁ బెద్ద
భాగంబులకుఁ బోరు । "పరమసౌహార్ద
చక్రవర్తుల" కేల । శాంతిపీడనము ?
ఖండాంతరంబుల । కపటనాటకము!
కాల మెప్పటికైనఁ । గసికరము లేక,
నీముసుఁగును జీల్చి । నిజరూపుఁ జూపు

* * * *

భావిసంగరముష్టిఁ । బట్టుపడనీక
జగతినిఁ గాపాడ । సకలదేశముల
కవిమహాశయు లొక్క । కట్టు గావలయు.
ఇదియె నా స్వప్నంబు; । నిదియె నాయాశ
కలయు నిక్కం బగు । కాలంబు రాదె?
ఓకవివరులార! । యోజగదేక
శాంతిదాయకులార ! । సర్వజనీన
సేవాసమాసక్త । చిత్తాబ్జులార !
అల్లదే దర్శింపుఁ । డవతరించెడిని

* * * *

ఆధ్యాత్మికయుగంబు । నానందమఖము
జ్ఞానహోమాగ్ని మీ । కరదీపికలను
వెలిఁగించి జండాలు । విను వీథి నెగుర
నఖిలమానవహృద । యధ్వాంసి కీట
కములకుఁ దల్లియౌ । కఠినదురాశ
సమయింప సంగ్రామ । సన్నద్ధు లగుఁడు

* * * *

అదిగో దివ్యాహ్వాన । మభ్రమున వినుఁడు
నిభృతశాంతకుటీర । నీడముల నుండి
కవికోకిలములార ! । గగనంబు గనుఁడు
ఎంతవిశాలమై । యెంత గాంభీర్య
రామణీయకమున । రాజిల్లు నదియొ !
లెలెండు తఱియిదే । లెండు సఖులార !

ప్రస్తుత విద్యావిధానము

పోణంగిపల్లి వరహాలు గారు

జీవితములో మానవుని లక్ష్యము సుఖసంపాదనము. ఆసుఖము కేవల మైహికమై యుండుటయేగాక ఆముష్మిక మగునప్పుడే పూర్ణతం జెందును. జ్ఞానములేనిది శాశ్వతసుఖము మృగ్యము. జ్ఞానముకలవాడే సంతుష్టుం డగును. సంతుష్టికలవాడే నిత్యసుఖము కలవాడు. అట్టి జ్ఞానసంపాదనమునకు విద్య సాధన మగుచున్నది. కాబట్టియే విద్య ఇహపర సాధనము.

విద్యవలనను వినయంబు వినయమునను
బడయు బాత్రత పాత్రతవలన ధనము
ధనమువలనను ధర్మంబు దానివలన
నైహికాముష్మిక సుఖము లందు నరుడు.

విద్యాభ్యాసము వివిధదేశములలో నాయాదేశ మతాచారములను బట్టి వేర్వేఱువిధానములపై బాలురకు గఱుపఁబడును. ఒకదేశము యొక్క యౌన్నత్యము రాజకీయముగాగాని నైతికముగాగాని ఆధ్యాత్మికముగాగాని చాలవఱకు ఆదేశములో బాలురకు గఱపబడు విద్యపై నాధారపడియుండును. ప్రకృతము మనదేశములోనున్న విద్యావిధానము విదేశీయము. మనదేశమును ప్రస్తుతము పీడించుచున్న బీదఱికము బానిసత్వము పరాధీనత దౌర్బల్యము చాలవఱకు ప్రస్తుతవిద్యావిధానముచే గల్గినవి. కనుక ఈ విధానమున గలిగిన గొన్ని లోపములను ఇట వివరించెద.

విద్య యనగా కేవలము భాషాజ్ఞానము కాదు. జ్ఞానసంపాదనము, భాషాశకట మధిరోహించి జ్ఞానగమ్యస్థానమును జేరవలయును. కాబట్టి భాష జ్ఞానసంపాదనమునకు నిమిత్త మగుచున్నది. అట్టిచో మనకు నేర్పబడుచున్న భాష - మతములోగాని ఆచారములోగాని సాంప్రదాయములలోగాని నాగరకతలో నేమాత్రము పోలికలేని పరులగు నాంగ్లేయులభాష. ఈభాషను మనము బలవంతముగా నేర్చుకొనుచున్నాము. పరభాషను నిర్బంధముగా నందఱును నేర్చుకొని తద్ద్వారా జ్ఞానమును సంపాదించుటలో నమూల్యమైన మనకాలము చాలవఱకు వృథగా వ్యయపఱచుచున్నాము. అట్లనుటలో నింగ్లీషుభాష నేర్చుకొనగూడ దనుట కాదు. ఏలయనఁగా లోకమాన్యతిలకు నుడివినట్లుగా దేశభాషలో సులభముగా నేడు లేక యెనిమిది సంవత్సరములలో నేర్చుకొనగల్గిన విద్యను పరభాషయైన యాంగ్లభాషలో నేర్చుకొనుటకు ఇరువది లేక యిరువదైదేండ్లు వ్యయపఱచుచున్నాము. ప్రస్తుతవిద్యాలయములలో, మతవిషయికజ్ఞానము నుపదేశించుట లేనేలేదు. దీనికిఁ గారణము మనపాలకులయొక్కయును మనయొక్కయును మత మొక్కటి కాదు.

మనదేశములో నున్న విద్యావిధానమును గూర్చి చెన్నపురిలో శ్రీ వివేకానందస్వామి లొకమా రిట్లు నుడివిరి. "ప్రకృతము మీరు నేర్చుకొనుచున్న విద్యవలన కొంతమేలుగల్గినను, అంతకంటెను కీడు అధికముగా నుండుటంబట్టి ఆ మేలు ఆ మఱుగునఁ బడిపోయినది. మఱియు నావిద్య ఉత్తమగుణముల నొసగునది కాదు. ఉన్నమతిని సైతము పోగొట్టునదిగ నున్నది. అది మన కనావశ్యకమైనదానిని వృద్ధికిఁ దెచ్చుచున్నది. బాలుడు బడికిపోయినవెంటనే నేర్చుకొనుచున్నక్రమ మీక్రిందివిధముగ నున్నది--ఒకటి తండ్రి మూఢుడు. రెండు తనతాత అప్రయోజకుడు. మూఁడు తన ఆచార్యుడు వేషధారి. నాలుగు వేద మబద్ధము. అయిదు అన్నివిధముల నాంగ్లమాదర్శ్యము- అని నేర్చుకొనుచున్నాడు. ఇట్లు చదివి పదునారవయేట దుర్బలుడై సర్వ మసత్యము అనెడిశూన్యవాదమునకు సంసిద్ధుఁ డగుచున్నాడు. కాబట్టియే ఈవిద్య ఒకశతాబ్దిగా నభ్యసింపబడుచున్నప్పటికిని మనదేశమంతటను నొక్కఁడేని స్వతంత్రబుద్ధికలవాడు లేకయున్నాడు. స్వబుద్ధికలవారు కొందఱుందు రేని వారు ఇతరస్థలములందో లేక సద్గురువులయొద్దనో నేర్చినవారే కాని ప్రకృతము సర్వవ్యాప్తమై యుండు నాంగ్లవిద్యవలన కాదు."

ఇక రాజకీయవిషయమైన జ్ఞానము అసలేలేదు. ప్రస్తుతవిద్య బానిసత్వమును పెంపొందించుచున్నదియే కాని స్వాతంత్ర్యబుద్ధి నణుమాత్రమైనను గలిగించుట లేదు. మనకు అత్యవసరమైన మతవిషయికజ్ఞానము రాజకీయవిషయములు కార్మికవిద్యలు మొదలగువానివిషయమై తలపెట్టరు. ఇంతియకాక ప్రస్తుతవిద్యాలయములలో నేర్పుచున్న చారిత్రికవిషయములు చాలవఱకసత్యములు. భారతజాతియొక్క సత్యమైననాగరకత ఆధ్యాత్మికోన్నతి శిల్పకళానైపుణ్యము భారతవీరుల ప్రతాపధైర్యస్థైర్యములు జ్యోతిషముఆయుర్వేదవైద్యము-వీనినిగూర్చి తలఁపనైన తలఁపరు. పఠనీయగ్రంథము లన్నియును పాశ్చాత్యనాగరకతతోను సాంప్రదాయములతోను పాశ్చాత్యవైవాహికాచారములతోను వారి స్వదేశవర్ణనములతోను గృహవర్ణనలతోను నిండియుండును. పాశ్చాత్యగౌరవములు వేషభాషలు మున్నగువానియందు నిర్బంధముగా భారతయువకులు బుద్ధిని లయింపజేయవలసివచ్చుటచే స్వధర్మనిరసనమును పరధర్మాదరణమును గలుగుచున్నవి. పఠనీయగ్రంథముల మార్పువిషయమై మన మెంత గట్టిగ- పట్టుపట్టి- మొఱబెట్టినను- అవియన్నియు నరణ్యరోదనము లగుచున్నవి. ప్రభుత్వమువారు వానినిమార్చుట కిష్టపడరు. పెడచెవిని బెట్టి బుట్టదాఖలా చేయుదురు. కాని మార్పు చాల అవసరము. దానిని పాలకులుపేక్షించినను ప్రజల పట్టుదలవలననైనను స్వప్రయత్నముచే, మన దేశమతాచారముల కనుగుణముగా విద్యావిధానములోఁ బూర్తిగ పునర్నిర్మాణము కావలయును. మార్పు చెందనిది విద్యాలయములకు పోగూడదు. దేశము నానాటికిని- కడుంగడు- హీనదశకు పాలగు

చున్నది. దరిద్రదేవత దేశమందు నలుగడలను చెలరేగి విజృంభించు చున్నది. భారతీయుల సహజప్రతాపధైర్యస్థైర్యతేజము లడుగంటు చున్నవి. వృత్తులు నశించుచున్నవి. అధర్మము సమస్తవిధముల పెంపొందుచున్నది. స్వయంసహాయము లేదు. ఇక మన కిపు డున్నవి దౌర్బల్యము- పరాధీనత- ఇంతే.

పైని వివరింపబడిన అన్యాయము మన మెన్నిసారులు చర్విత చర్వణముగా చాటినను లాభ మేమి? అది పోవుమార్గ మన్వేషించుట కర్తవ్యము. కాబట్టి రెండవ ప్రహ్లాదు డనదగు గాంధిమహాత్ముఁడు ఎలుగెత్తి భారతయువకుల కీ సందేశము నిచ్చుచున్నాడు. వినుఁడు.

ఉ. బాలకులార రండు మనప్రాయపు బాలురు కొంద ఱుర్విలోఁ
గూలుటఁ గంటిరే గురుడు క్రూరు డనర్థచయంబునందు దు
శ్శీలత నర్థకల్పనముచేసెడి. గ్రాహ్యముకాదు శాస్త్రమే
మే లెఱిగించెదన్ వినిన మీరు నిరంతరభద్ర మయ్యెడిన్.

—ఆంధ్రమహాభాగవతము

జాతీయవిద్య అనుటతోడనే జాతీయ మనుపదమున కేమర్థ మీయవలయునో ప్రప్రథమముననే తెలుపవలసియున్నది. జాతీయము అనుటతోడనే విదేశమునకు విరుద్ధము. ఏవిద్య- మన మతమును ఆచారములను సాంప్రదాయములను స్వధర్మమును వెనుకటి ఔన్నత్యమును జాతీయాశయములనుగూర్చి సర్వతోముఖముగవృద్ధిపొందించునో యది జాతీయ విద్య. ఇప్పుడు మనము చదువుచున్న ఆంగ్ల పుస్తకములు వారి ఆచారములను వారిచరిత్రలను వారిపరాక్రమములను వారి శక్తిసామర్థ్యములను వారి వాణిజ్య పారిశ్రామికరాజకీయతంత్రములను వారివేషభాషలను తెలుపునే కాని మన బాలురకు మనసమీపమున జరుగుచుండు విషయములనుగూర్చిగాని జరిగినవిషయములను గూర్చిగాని వారి సమీపమందున్న వస్తువులనుగూర్చిగాని ఆపాత్తములలోనుండవు. ఎల్లప్పుడును పాశ్చాత్యపరాక్రమసంస్మరణముచేత స్వీయపరాక్రమమును మఱచి స్వయంసహాయమును వారు విడిచిపెట్టుచున్నారు.

భవిష్యజ్జాతీయవిద్యావిధాన మిదమిత్థ మని స్థిరపఱుచుటకై పూర్వకాలమునందు మనదేశమునం దెట్టి విద్యాభ్యాస ముండెడిదో- విద్యాదానమే ఆదర్శముగా గల యెట్టి గురువులు- గురుభక్తి యుండెడిదో- ఎట్టి శిష్యవాత్సల్య ముండెడిదో- మన మొకసారి జ్ఞాపకమునకు తీసికొని రావలసియున్నది. ఎట్లు శిష్యుడు బ్రహ్మచర్యము నవలంబించి గురుశుశ్రూష నొనర్చి తర్కమీమాంసాది శాస్త్రములను అభ్యసించుచు ఆధ్యాత్మికవికాసమును పొందుచుండెడివారో మనము స్మరణయం దుంచుకొనవలయును. బాలుర విద్యాభ్యాసకాలమున నవీన నాగరకసౌకర్యములు లేకున్నను చెట్లక్రిందనే ఋషికుటీరములయొద్దనే యాడంబరరహితముగ నెట్లు విద్య నభ్యసించుచుండెడివారో ఎట్లు గురుశిష్యులు ప్రేమపాశాబద్ధులై యుండెడివారో, జ్ఞాపక ముంచు వలయును. ఆవిద్య ప్రస్తుతవిద్యవలె నొక్క మేధాభివృద్ధికేగాక, ఆ వికాసమునకును తోడ్పడుచుండెడిదో ఆవిషయముకూడ మనము జ్ఞా యం దుంచుకొనవలయును. ఈమాట కర్థము—పూర్వ ముండునట్టి నమే కావలయును గాని అన్యము వద్దనుట కాదు. కాని కాలానుసార మానవజాతిపరిణామమునుబట్టి విధానములు మార్పుచెందుచుండును. మార్పు యేజాతియొక్కగాని ముఖ్యోద్దేశమునకు భంగకరముగ కూడదనియే. వాణిజ్యము నభివృద్ధిచేసి కేవలలాభేచ్ఛతో పరదేశ కేగి తద్దేశజులవంచించి పరరాజ్యాక్రమణముచేయుటకు కాదు. మానవ కల్యాణమునకు భంగకరములు అపాయములు అగు యంత్రములు వాయువులు కనిపెట్టుట వారిలక్ష్యము కాదు.

ఈ మన దేశమునందే కదా "మానవు డెట్టివాడు? ప్రప మెట్టిది? మానవుడు జననమునకుపూర్వము మరణానంతరమున నే చున్నాడు? అను తత్త్వవిచారము గలిగి తుదకు దేవుఁ డొక్క కలడు. పరబ్రహ్మము సత్యస్వరూపమైనది. జ్ఞానాత్మకమై అంతములేనిది. శాంతమైనది. మంగళస్వరూపమైనది. అద్వితీ మైనది పరిశుద్ధమైనది. భగవంతుడు సర్వవ్యాపియును శాశ్వతుడు స్వప్రకాశుడు సృష్టిస్థితిసంహారకర్త నిర్వికల్పుడు నిరంజను లుడు నిర్వికారుడు అవాఙ్మానసగోచరుడు సర్వసాక్షి. ఆత్మ నా రహితమైనది" అను తత్త్వజ్ఞానోదయము మొట్టమొదట మనభరత వాసజ్ఞానులకే గదా గలిగెను. జ్ఞానభానూదయము ప్రాగ్దిశ నుదయి పశ్చిమఖండములను ప్రకాశింపఁజేయును. ఇచ్చటనుండియే జ్ఞానా నులు జ్ఞానబలములేని దేశమునకు ప్రవహింపవలసియున్నవి. భరతఖండ ముఖ్యలక్ష్యమగు ఆధ్యాత్మజ్ఞానాభివృద్ధికి భంగకరము లగు విధాన దీనికిపనికిరావు అయితే పూర్వమువలె దేశములోనంతః ప్రపంచముయొ జ్ఞానము విశేషముగా గలిగియుండుటకు సంస్కృతభాష ప్రాము ముగ నేర్పవలెను. హిందువుడైన సంస్కృతమును- మహమ్మదీయు నరబ్బీ భాషయును- తమతమ మతవిషయికజ్ఞానమును పూర్తిగా యుండుటకు తప్పక నేర్చుకొనవలయును. రాజకీయముగా దేశమ వివిధభాషలను మాట్లాడు పలుతెగలవారి నైకమత్యముగా నుంచు హిందీభాష రాజభాషగా నుండవలయును. మనదేశములో స్వరాజ్య స్థాపించుటకు పూర్వము హిందీని ప్రతిభారతీయుఁడును నేర్చు యుండవలయును. దేశము రాజకీయముగా స్వతంత్రతతో నుండు మనవిద్యావిధానములో హిందీభాషను-ఆధ్యాత్మికజ్ఞానోన్నతికి సంస్కృ తభాషను- ప్రతిభారతీయుడును నేర్చుకొనుచు, భారతీయులకు వన్నిర్ణీతమైన ప్రాచీనజ్ఞానసందేశమును అచిరకాలముననే ప్రపంచ కంతకు వెల్లడించు భాగ్యమును భగవంతుడు మన కనుగ్రహించుగా

గంగాఘోషము

గుండిమెడ వేంకట సుబ్బరావు గారు

శ్రీభువనారాధ్యలౌ దేశభక్తుల కెల్ల నిర్జరాశీర్వాదనిస్స్వనంబు
కపటదేశద్రోహ గజయూథముల పాలి, ఘోరసింహేంద్రనిర్ఘోషణంబు
సమదశాత్రవలోకసంహారధీరులౌ, క్షత్రశూరులకు సంగ్రామభేరి
పరమతద్వేషులౌ పాపకర్ములపాలి, భీభత్సయమభటాన్వేషణంబు
గీ. పరమపూజ్యులౌ వంశపావనుల కెల్ల, మధురవాగ్జాలకుశలసంభాషణంబు
సాధుకంటకబహుళః స్తంత్రలోక, భీషణంబు గంగానదీఘోషణంబు

గీ. ముప్పదియు మూడుకోటుల పుత్రకులను, గాంచియును గొడ్డువోతివే కన్నతల్లి
ఏటి కూరక యిటుల ఘోషించెదమ్మ, నిన్నుగనువార లింక నెందున్నవారు ?

సీ. నిజసహోదరకోటి నెమ్మేని రక్తంపు, టేర్లు హోరున ప్రవహించునాఁడు
పగరచేతులఁ జిక్కి ప్రాణభయార్తయై, పాంచాలకన్య ఘోషించునాఁడు
అకలంకభరతరాజ్యకుమారి బాష్పప్ర, వాహముల్ పరియలై పారునాఁడు
అధికారదర్పదావాగ్నిహోత్రము తేగి, కన్నతల్లిని కాల్పఁ గడఁగునాఁడు
గీ. కంటవీక్షించుచును దోమగఱచినట్లు, లైన లేక యథారీతి నలరుచున్న
ఘోరపాషాణకఠినాత్మకులము తల్లి, నీమృదులఘోషణంబు మాకేమిలెక్క

సీ. దశరథరాము సుత్రాము రాజ్యప్రభల్, కఱవు తీఱఁగఁ గాంచి మురిసినావు
శ్రీహరిశ్చంద్రు సుస్థిరసత్యదీక్షఁ గ, న్నారఁ గాంచెడు భాగ్య మందినావు
ప్రకట పాండవధార్తరాష్ట్రసంగ్రామంబు, కంటఁ జూచి విముక్తిఁ గాంచినావు
విశ్వధూర్వహుఁడైన విశ్వేశ్వరునకు న, ర్ధాంగివై మొతో యుప్పొంగినావు
గీ. అట్టి నీయట్టి భువనత్రయైకధన్య, కిమ్మహాఘోరపాపకూపమ్మునందు
నిలువఁ జనదమ్మ, యిటనుండి తొలఁగుమమ్మ, హరిపదాంభోజవల్లి ! గంగామతల్లి!

శా. మానశ్రీహరణాభిలాష నరమాంసాహారమత్తంబులై
సానల్ దీరిన భూతకోటు లిట సంచారంబుఁ గావించెడున్;
కానన్ యోగ్యవు పూజ్యమానసవు గంగా! సుంత మానంబుపై
ధ్యానం బుంచుము ఇంకనేన్ దొలఁగి పొమ్మా యన్యలోకార్థివై !

జాతివ్యవస్థ

కావ్యతీర్థులు బంకుపల్లి మల్లయ్య శాస్త్రి గారు

బ్రాహ్మణాది జాతివ్యవస్థ సృష్ట్యాదిగనే వచ్చుచున్నదని కొందఱును, కొంత సృష్టి ప్రవర్తించిన తరువాత నీవిభాగము వచ్చినదని మఱికొందఱును, ఎప్పుడైతే నేమి జన్మతోడనే జాతి ప్రారంభము గాదు జన్మానంతరము గుణకర్మానుగుణముగ జాతివ్యవస్థ యేర్పడినదని యొకకొందఱును, కాదు కాదు జన్మతోటిగనే జాతిజాతి యని యొక కొందఱును నీజాతిని చర్చించుచున్నారు. నేనిప్పుడు స్మృతులను బట్టి చర్చించిన నెట్లు తేలునో యాసంగతిని వ్రాయుచున్నాను. అందు ముఖ్యములు మను యాజ్ఞవల్క్య పరాశరస్మృతు లని పెద్దలు వ్యవహరించుటచే వానిలోని విషయమునే సంగ్రహించితిని. స్మృతుల యభిప్రాయమని చెప్పునదే కాని యిదియే నాయభిప్రాయమని కాదు. దీనిని బట్టి కాదనియు ననుకోరాదు. ప్రకృతమున జాతియనుపదము పాణిని శాసనము ననుసరించి జనుధాతువునుండి పుట్టినదని చెప్పక తప్పదు. దానికి ప్రాదుర్భావ మని యర్థము. ప్రాదుర్భావ మనఁగాఁ బుట్టువు. మఱి యేవ్యాకరణమును ఈ యర్థమును బ్రతిఘటింపదు. ఈ ధాతువు స్మృతియందుఁ దఱుచుగ—

"ముఖబాహూరుపజ్జానాం పృథక్కర్మాణ్యకల్పయత్"

అనుచోట పజ్జానాం అనుపదమునందును, అపరవర్ణజ—అనుస్థలమునను,

"స్వజాతిజానన్తరజా ష్షట్సుతా ద్విజధర్మిణః"

అను తావునను ప్రయోగించినాడు. ఇట్లే మఱికొన్నియెడల గనుపట్టుచున్నది. కావున జన్మ ననుసరించియే జాతకర్మాదిసంస్కారములు ప్రవర్తిల్లును. కాని ఐచ్ఛికముగఁ బ్రవర్తిల్లవు.

"తథార్యా జ్జాత ఆర్యాయాం సర్వం సంస్కారమర్హతి"
(మను. అ 10, శ్లో 68-69)

'ఆర్యునివల్ల నార్యస్త్రీయందు బుట్టినవాడే సంస్కారములకు నర్హుడు' అని చెప్పుటవల్ల జన్మనుబట్టి జాతియును జాతిననుసరించియే సంస్కారములు ననితోఁపక మానదు. ఇట్లు కాఁగా సంస్కారార్హులు ఆర్యులే యనియును ననార్యులు సంస్కారానర్హు లనియును గావచ్చును. అట్లయినప్పుడు ద్విజు లార్యుల నియు నితరుల నార్యులనియును ఫలితము కావచ్చును. అయితే యార్యునకు శూద్ర (అనార్య) స్త్రీయందు బుట్టినవాఁడును, అనార్యునకు నార్యస్త్రీయందుఁ బుట్టిన వాఁడును సంస్కారార్హులు కారు. గాని యిందు మొదటివాఁడు మాత్రము గుణోత్కృష్టుఁడని చెప్పెడు. దీనిమీఁద—

"శ్లో. జాతో నార్యామ నార్యాయా మార్యా దార్యో భవే ద్గుణైః"

అనుదానిని బట్టి యార్యశబ్దము శ్రేష్ఠవాచకమై యనార్యశబ్దము నికృష్టపర్యాయమై యుండగ మీఁద ద్విజాద్విజవాచకముగఁ జెప్పుట సంగతము కాదని యాక్షేపింపవచ్చును. అది సత్యమే. కాని "గుణై రార్యః" అనుటచే బీజప్రాధాన్యము ననుసరించి యార్యగుణములు సంక్ర మింపవచ్చును. కాని జాతిచే నార్యుడు మాత్రము గానేరడు. అట్ల కాకున్న వీని కేల సంస్కార మర్హము కాకపోయెను? తల్లిదండ్రు లిద్దఱును ఆర్యులే యయినప్పుడు మాత్రమే సంస్కారార్హత కలద యేల చెప్పును? ఈవిచారణకుఁ దాత్పర్యము బ్రహ్మక్షత్రవైశ్యశ మున నార్యులు ద్విజు లను నామాంతరమున వ్యవహృతు లగుచున్నారని.

దీనిపై మఱియొక యాక్షేపము. ఆర్యునకు ఆర్యయందు బుట్టి వానికే సంస్కారార్హత కలదే గాని యితరులకు లేదనుట- బీజప్రాధా మంగీకరించినపుడు ఆర్యునకు ననార్యస్త్రీయం దుద్భవించినవా డసం స్కార్య డని యనుట - యెట్లు సంగతము లగును? అంగీకరింపరే దందుమా! బ్రాహ్మణునకు శూద్రస్త్రీయందుఁ గన్యక పుట్టి యది ఆ బ్రాహ్మణునే పెండ్లాడఁగోరిన దానిసంతతి పుత్త్రికలను బ్రాహ్మణు యిచ్చుచురాఁగా నయిదవతరమునఁ గాని యేడవతరమునఁ గాని పుట్టి వాఁడు బ్రాహ్మణుఁ డగునని యెట్లు చెప్పినాఁడు.

దీనికి సమాధానము—బీజప్రాధాన్యము నంగీకరించి క్షేత్రము నకు మాత్రము తత్సంపర్కమునఁ గొన్ని తరములకు గుణోత్కృష్ట నంగీకరించి సంస్కారార్హజాతిమత్త్వము స్మృతులలో నంగీకరిం యున్నారు—అని. కావున ద్విజపురుషులకు ద్విజస్త్రీలయం దుదయిం చినవారు వెంటనే సంస్కార్యులని, ద్విజేతరస్త్రీలయందు ఉద్భవించి వారు స్మృత్యుక్తక్రమమునఁ గొన్నితరములకు ద్విజులు కాఁగ రని, ద్విజేతరులకుఁ బుట్టినవారు బీజప్రాధాన్యముచేతను స్మృత్య గ్రహము లేకుండుటచేతను ద్విజులు కాలేరని తేలిన ఫలితము.

ఇది యిట్లుండ మఱియొకతీరున మీఁది శ్లోకమును విచారింతము "ఆర్యో భవే ద్గుణైః" అనుచోట గుణము లనఁగా—తపశ్శౌచశమ ర్జవాదులు బ్రాహ్మణగుణములు. ఇవి సాత్త్వికములు. శౌర్యతేజోధృ దాక్ష్యాదులు క్షత్త్రియగుణములు. రాజసములు. కృషివాణిజ్యాది పారీణత వైశ్యగుణము. ఇది తామసము. వీటినిబట్టి శూద్రుఁడు నాయాయి జాతికిఁ దుల్యుఁ డగును. అనఁగా "మంత్రవర్జం న దుష్య న్తి" అనుశాసనము ననుసరించి వేదాధ్యయనము మాత్రము తక్క లన్నియు మంత్రము లేక చేయనర్హుఁ డని తేలును. అందుచేత హారకాలమున వారివారి యోగ్యతానుసారముగ నుత్కర్షాపకర్షలు వనియును, జాతిమాత్రము జన్మమునఁ దప్ప వేఱువిధమున సంపాదింప దనియు మంత్రపురస్కృతకర్మములలోఁ బ్రవేశము లేదనియునుఁ బా [illegible] ర్మేతరకాలమునఁ శాకాదిపరిగ్రహము- వైది

దక్క వ్యావహారికసభల బ్రాహ్మణసన్నిధాన మున్నను గుణోత్కర్షను బట్టి యగ్రాసనాధికారము - మొదలగునవి శూద్రులకు సయితము స్మృత్యుక్తము లనవచ్చును. ఇందుకుఁ బ్రమాణము—

“శ్లో. శూద్రేషు దాస గోపాల కుల మిత్రార్ధ సీరిణః
భోజ్యాన్నా నాపి తశ్చైవ యు శ్చాత్మానం నివేదయేత్”
(మను. అ ౪, శ్లో 166)

అనగా ద్విజునింట సచ్ఛూద్రులైన వీరిచే వంట చేయించి యన్నమును గొనవచ్చు ననియే దీనికిఁ దాత్పర్యము. ఏలనగా శ్రాద్ధకాలమున మాత్రము ద్విజుఁడు శూద్రునింట భుజింపవచ్చును. ఇతర కాలమునఁ గూడదు-అని చెప్పినచో

“నాద్యా చ్ఛూద్రస్య పక్వాన్నం విద్వా నశ్రాద్ధినో ద్విజః”(అ. 4.) అనువచనమును బట్టి అట్లయితే “స్పర్శనావరవర్ణజః” శూద్రుఁడు ముట్టితే యన్నము పవిత్ర మగును- అను మనువచనమునకు గతి యేమందురేమో! ప్రకరణమునుబట్టి ద్విజునింట శ్రాద్ధకాలమున శూద్రుఁడు ముట్టిన యన్నము పనికి రాదనియే యర్థము చెప్పక తప్ప దందుము. కాకుంటే దాసనాపితగోపాలా అను శ్లోకముగతి యేమగును? ఇక్కడి ద్విజశబ్దము బ్రాహ్మణేతరపర్యాయము కారాదా యనవచ్చును. అట్లు కాదు. అధ్యాయాన్తమునందు—

“ఏషోదితా గృహస్థస్య వృత్తి ర్విప్రస్య శాశ్వతీ”

యని బ్రాహ్మణవృత్తినే చెప్పియున్నాడు. మఱియును

“న విప్రం స్వేషు తిష్ఠత్సు మృతం శూద్రేణ నాయయేత్”

తనజాతివారు లేనప్పుడు బ్రాహ్మణులు బ్రాహ్మణశవమును శూద్రునిచేత మోయింపవచ్చు ననుటచే శూద్రులను మన మిపు డనుకొన్నంత దూరమున గర్మలలో సయితముఁ బూర్వు లుంచినట్లు కానరాదు.

దీనిపైని పరాశరస్మృతి—

“శూద్రాన్నం శూద్రసంపర్కం శూద్రేణతు సహాసనం
శూద్రాత్ జ్ఞానాగమః శ్చ జ్వలంతమపి పాతయేత్”
(అ. 12, శ్లో 34)

“యశ్శూద్ర్యా పాచయే న్నిత్యం శూద్రా చ గృహమేధినీ
వర్జితః పితృదేవేభ్యో రౌరవం యాతి సద్విజః.” (శ్లో. 5)

అను శ్లోకములు విచారించినపుడు “కలౌ పారాశరా స్స్మృతా” యని ప్రతిజ్ఞానుసారము కలియుగమున నివన్నియు నిషిద్ధము లందురేమో యట్లనరాదు. ఈతఁడు గూడ మనుయాజ్ఞవల్క్య లుదాహరించిన దాసనాపిత భోజ్యాన్నా యనుశ్లోకము నంగీకరించి తాను బ్రకటించినాడు. ఇదిగాక—

శూద్రునింట క్షీరాజ్యతైలములతోఁ జేసిన పదార్థములు నదియొడ్డునకు దీసికొనిపోయి తినవచ్చు నని యన్నాడు. దీనిని బట్టి చూడ శూద్రునింట భోజనముమాత్రమే పరాశరుఁ డంగీకరించనట్లు తోఁచును. ఇక్కడ నిషేధించినాడు. ఒకచో నంగీకారము మఱియొకచోట నిషేధమును జెప్పుచు “యశ్శూద్ర్యా పాచయే న్నిత్యం” అని నిత్యశబ్దప్రయోగము సేయుటఁ జూడ నెప్పు డెప్పుడో యవసరమును బట్టి శూద్రపక్వాన్నభోజనము కూడు ననియు నదియును పాలు నెయ్యి నూనెలతోఁ జేసినదే గ్రాహ్యమనియును కావలసి వచ్చినది. లేదా యీనిషేధము-అసచ్ఛూద్రవిషయము గాని సచ్ఛూద్రులగు దాసనాపితాదుల విషయము గాదన్నను బాధకములు గానరావు. లేక “పితృదేవేభ్యో వర్జితః” అనుటచే శ్రాద్ధాదులయందు మాత్రము శూద్రీపాకము నిషిద్ధ మనియైనఁ జెప్పనగును గాని వ్యవహారదశలోఁ గూడ - శూద్రాన్న శూద్రసంపర్క శూద్రసహాసనములు నిషేధించిన పరాశరుఁడు“దాసనాపిత...భోజ్యాన్న...యని యెట్లు చెప్పఁగలఁడు? అట్లుం గానిచో వెఱ్ఱివాఁడని చెప్పినను చెప్పవలసివచ్చును. ఇది గాక పైపెచ్చుగా—శ్లో. 88 లో

“దక్షిణార్థంతు యోవిప్ర శ్శూద్రస్య జుహుయా ద్ధవిః
బ్రాహ్మణస్తు భవే చ్ఛూద్ర శ్శూద్రస్తు బ్రాహ్మణో భవేత్.”

దక్షిణకొఱకు శూద్రునింట హోమముచేసిన బ్రాహ్మణుఁడు శూద్రుఁడగును. శూద్రుఁడు బ్రాహ్మణుఁ డగు అన్నాడు. కాన నిప్పుడు బ్రాహ్మణులచేఁ గర్మలుచేయుచు శూద్రులు మాత్రము పరాశరుఁడు చేసిన బ్రాహ్మణులు కావచ్చును. వారికిఁ గర్మలు చేయించు బ్రాహ్మణులు శూద్రు లనియుఁ జెప్పుట కొప్పవలసివచ్చినది. కలౌ పారాశరా అని కదా! కావున సోమహాశయులారా! ఒకయుగమున కాకరకాయ మఱియొకయుగమున బీరకాయ యగునా! యుగవ్యవస్థ నంగీకరించినప్పుడు కాలానుసారము స్మృతులు మాఱుచున్న వని చెప్పక తప్పదు. పరాశరుఁడు వ్యవహారకాండ చెప్పక యాచారకాండ సర్వసామాన్యముగఁ జెప్పి ప్రాయశ్చిత్తకాండను విస్తరించి వ్రాయుటచే నిది స్మృతియే యనిపించుకొనదని కొందఱును - చెప్పనిభాగము నితర స్మృతులలోనిది తన కంగీకృతము గావున స్మృతిత్వమునకు భంగము లేదని మఱికొందఱును. ప్రాయశ్చిత్తము నే పరాశరప్రోక్తముగ గ్రాహ్యమని పలువురును పండితులు వివరించుచున్నారు. ఏది యెట్లయినను స్మృతిత్వ మంగీకరించియే నేను వ్రాయుచున్నాను. ఋషివాక్యము గాననే ఋషియైన నేమి? ఏస్మృతియైన నేమి? ఏయుగమైన నేమి? అనుకూలప్రతికూలభావముల ననుసరించి కాలానుగుణముగ స్మృతికి విరుద్ధములు కానివి. స్మృతిలో ననుగృహీతము లైనను కాలానుగుణములును గ్రాహ్యములు కావు అని కొందఱి మతము.

ఇది యిట్లుండనిండు.

“శుచి రుత్కృష్ట శుశ్రూషు ర్మృదువా గనహంకృతః
బ్రాహ్మణాద్యాశ్రయో నిత్యం ఉత్కృష్టాం జాతి మశ్నుతే”

తాను శుచియై తనకంటె నెక్కువవారిని సేవించుచు మృదువాక్కు గలిగి యహంకారదూరుఁ డయిన శూద్రుఁ డుత్కృష్టజాతిని బొందును. అనునర్థము గల శ్లోకమును విచారించి చూతము. ఉత్కృష్టజాతిని బొందుట యనఁగానే మీఁద వివరించినతీరున గుణములచే జాతి

సామ్యమును బొందుటా? లేక జాతినే పొందుటా? రెండవపక్షమున సంస్కారము లన్నియు రావలసివచ్చును. మొదటి పక్షమున లేవు. ఇట్లు ఫలభేదము గానవచ్చుచున్నది. ఫలములనుబట్టి తంత్రన్యాయమున నిది యొక్కటే శ్లోకమయినను రెండర్థముల నిచ్చు రెండుశ్లోకము లనకతీరదు. అట్లయినపుడు రెండుస్మృతులకు విరోధము వచ్చినప్పుడు ఆచారమును బట్టి యర్థనిర్ణయము చేయవలెను.

"స్మృత్యో ర్విరోధే న్యాయస్తు బలవాన్ వ్యవహారతః"

అను యాజ్ఞవల్క్యవచనము ననుసరించి వ్యవహారపర్యంతధావనము చేయవలసివచ్చినది. వ్యవహార మనఁగా పురాణేతిహాసాదులవల్లను, నితరశాస్త్రవిషయానుప్రసక్తముగ నూహించిన యాచార మని చెప్పనగును. పురాణములలో, విశ్వామిత్ర కవష నూతాదు లుత్కృష్టజాతిని బొందినట్లు గానవచ్చుచున్నది. శుక్రనీతిలో

"నజాత్యా బ్రాహ్మణ శ్చాత్ర క్షత్త్రియో వైశ్యఏవ న
న శూద్రో నచ వై మ్లేచ్ఛః భేదితా గుణకర్మభిః"

అనుటచేతనుగూడ గుణమునుబట్టి జాతినే పొందవచ్చును. అట్లయినప్పుడు సంస్కారములుగూడ యథోక్తములు రావచ్చునని దేలుచున్నను ఆర్యునకు నార్యయందుఁ బుట్టినవాఁడే సంస్కారార్హుఁడు ఇతరుఁడు కాఁడు అని చెప్పునది. గుణోత్కృష్టత గలయపుడు ఆర్యానార్యభేదము లేక సంస్కారత్వ మభిప్రేత మయితే మనువు—

"గుణోత్కృష్ట స్సర్వం సంస్కార మర్హతి"

అని చెప్పలేకపోయెనా? ఏల?

"యఆర్యా జ్జాత ఆర్యాయాం"

అని చెప్పినాఁడు? కావున నిష్పక్షపాతదృష్టితోఁ జూచునప్పుడు జాతిచేతనే సంస్కారము. గుణములచేతనే యుత్కృష్టనికృష్టభావము అని సిద్ధాన్త మేర్పడుచున్నది. మఱియు శుక్రనీతివచనము గూడ నీయర్థమందే యభిప్రేతము. కాకున్నచో—

"యోవా స్వధర్మనిరతః........"

రాజా స్వధర్మే స్థాపయేత్ ప్రజాః త్యక్త స్వధర్మాచరణాః"

అని శుక్రనీతి ప్రథమాధ్యాయప్రారంభముననే చెప్పుట యెట్లుసంగతము? స్వశబ్దమున కర్థమేమి? నియతముగాని గుణకర్మలనుబట్టి యిపుడు బ్రాహ్మణు డైనవాఁడు క్షత్త్రియగుణములచే నాజన్మలోనే క్షత్త్రియుడు గావచ్చును.

ఇట్లే గుణములనుబట్టి పర్యాయముగ జాతిత్వము రావచ్చును. అప్పుడు స్వశబ్ద మెట్లుప్రవర్తించును? అప్పుడు స్వధర్మమేదని గ్రహించి రాజు శాసించును? కావున శుక్రనీతిగూడ గుణోత్కృష్టతను తన్నికృష్టతనుజూపి వ్యవహారమున గుణములను గ్రహింపవలయును. సంస్కారములు జన్మతోడనే యని చెప్పు నని యొప్పక తప్పదు. మఱియు శుక్రనీతివచనమున "ఏవ" అను పద మున్నది. దీనిని జూడక పలువురు భ్రమించుచున్నారు.

జాత్యైవ బ్రాహ్మణః క్షత్త్రియః వైశ్యః న

అని పదయోజన చేయక తప్పదు. దానియర్థము జాతిచేతనే బ్రా ణుఁడు క్షత్త్రియుఁడు కానేరడు. అనగా గుణములు గూడ సం సినవే అని గుణసద్భావమును సాధించునె గాని జన్మచే జాతి చెప్పదు. నాకేమో పట్టుదల యుండి వ్రాయుట లేదు. నిష్పక్ష ముగ నాబుద్ధి ననుసరించి వ్యాఖ్యానించుటయే యుద్దేశము.

ఇంక చండాలజాతిని ఇంచుక విచారించి ఈ యుపన్యాస ముగింతును. మన స్మృతులలో—

"దివాకీర్తి ముదక్యాంచ పతితం సూతికాం తథా
శవం తత్స్పృష్టినం చైవ స్పృష్ట్వా స్నానేన శుద్ధ్యతి"

మాలవానిని ముట్టుదానిని పతితుని పురిటాలిని శవమును శవ ముట్టినవారిని, ముట్టుకొంటే స్నానముతో శుద్ధియని చెప్పుటచేతను అస్ శ్యత అని చెప్పియె యున్నారు. కాని మీఁదిజాతులలో గుణోత్కృష్ట బట్టి యేలాగునఁ దత్తజ్జాతిసామ్యము నంగికరించినారో యట్లే "స్ యుక్తి"తో నిచ్చుటఁగూడ గుణోత్కృష్టత లేదని చెప్పుట సా మాత్రమే యగును. అన్యాయ్యమును అంత్యజాతిగుణము లని నా జాతులగుణములను జెప్పినపిమ్మట శుక్రనీతిలో నిట్లు వ్రాసిరి.

"త్యక్తస్వధర్మాచరణా నిర్ఘృణాః పరపీడకాః
చండాశ్చ హింసకా నిత్య మ్లేచ్ఛాస్తే హ్యవివేకినః"

ఇతరులను హింసించువారు ధర్మత్యాగమును జేసినవారు అ శులును దయలేనివారు అని యనుటచేత నాగుణములుగల బ్రాహ్మణ తత్తుల్య లనియు ఆగుణములులేని చండాలురు శూద్రతుల్య లని ఉత్కృష్టగుణము లుండినచోఁ దత్తదుత్కృష్టజాతితుల్యలగుదురని జెప్పుట కేమియు బాధకము లేదు. ఉత్కృష్టజాతితుల్యతకు ఫలము అస్పృశ్యత లేకపోవుటయే. సంస్కారములుమాత్రము జన్మచే రా సిన వగుటచే నిప్పుడు రానేరవు. కావునఁ బరాశరవచనము లక్షితచండాలురే యస్పృశ్యు లని చెప్పుటచే సార్థకము.

"యుగం యుగద్వయం చైవ"

అనుశ్లోకమున చండాలుని 16 మూరలదూరమున నుంచవలసినదని అును, యథాక్రమాత్తని పాఠముగాని అథఃక్రమాత్తని కాదు. యిన నాలుగుమూరల యెడ మున్న చాలునని మఱికొందఱును పర శ్లోకమున భేదింతురు. ఏది యెట్లున్నను అస్పృశ్యత గుణోత్కృ పరము గాదు. స్మృతులన్నియు నిందు కనుకూలముగనే యున్న సంస్కారములు మాత్రము జన్మతోనే తప్ప గుణములతో రా ధర్మశాస్త్రమున హేతువాదము చేయ వీలు లేనందునఁ గారణ యని శంకింప వీలులేదు. శాస్త్రమున నెట్లున్నది యని విచారి మాత్రమే కాని శాస్త్ర మట్లేల చెప్పెను అని యడిగినవారికిఁ లోకములో నందఱు నంగీకరించిన ధర్మమే కదా "సత్యము పలు కోర్టులో నయితము నంగీకరించినదే కదా! సత్య మేల పలు నంటే సమాధాన మేమి? బాగుగ దీని చర్చించి నిష్పక్షపాతబు విద్వాంసులే నిర్ణయింతురుగాక.

ఖిలాఫతు - ఐరోపా రాజ్యములు

కళా - వేంకటరావు గారు బి. ఏ.

మహామ్మదు ప్రవక్త బోధించినమతము హైందవ మతముకంటెను క్రీస్తు మతముకంటెను ఆధునిక మయినది. మహామ్మదు ప్రవక్త మహాపురుషుడు అతిహీనస్థితిలో నున్న అరేబియా ప్రజల దుస్థితిని వైషమ్యములను గాంచి కాలక్రమేణ నూత్న తేజము నార్జించి

> "ఈశ్వరు డొక్కడు. అతనిదూత మహామ్మదు. విగ్రహారాధనము చేయగూడదు. మద్యపానము చేయరాదు."

యనిబోధనల గావించెను. దీనివలన నాయన పట్టణము నుండి వెడలగొట్టబడి మదీనా పట్టణమునకు జేరి సైన్యసహాయముతో జన్మస్థానమును వశపఱచుకొని రాజును ప్రవక్తయు గూడ నయ్యెను. వేలకొలది అరబ్బులు మహామ్మదుశిష్యు లయిరి. ఖురేషు లనువారు మహామ్మదుశిష్యులను బాధింపసాగిరి. మొదట శాంతముగ ధర్మోపదేశముఁ జేయ నుంకించిన మహామ్మదు శత్రువులబాధలను సైపజాలక కఠినపరిస్థితులలో కత్తిఁ ధరింపక తీరినది కాదు. నాటినుండియు మహామ్మదీయులు మతదీక్షయును త్యాగశీలయును ఉగ్రతయును గలవారైరి.

మహామ్మదు గతించిన వెనుక నాయనపీఠ మధిష్ఠించినవారలను "ఖలీఫా" లందురు. వివిధ కాలములలో ఖలీఫాముఖ్యస్థానము వేర్వేరుచోట్లకు మారినది. ఈఖిలాఫత్ పీఠము ప్రథమమున మదీనాపట్టణములోను పిమ్మట డమాస్కసులోను తదనంతరము బాగ్దాదులోనుండి, ఆఖరునకు ఇస్తంబలు లేక కాన్స్టాంటినోపిలు నగరమునకుమారినది.

ఖలీఫాల రాజ్యకాలములో, మహామ్మదీయ ఇస్లాముమతము అన్యదేశములలో బాగుగ వ్యాప్తిజెందెను. రెండవఖలీఫా ఏసుక్రీస్తు జన్మస్థానమును క్రైస్తవులకు పుణ్యక్షేత్రము నగు జెరూసలేమును స్వాధీనము జేసికొనెను. సిరియా పరిష్యా ఈజిప్టు మాల్టా గ్రీసు రోడ్సు ఆఖరుకు ఉత్తరఆఫ్రికా స్పెయినురాజ్యములను గూడ పిమ్మట పూర్తిగా జయించిరి.

మహామ్మదీయమత విజృంభణము పాశ్చాత్య నాగరకతను చాల తోడ్పడెను. ఈసమకాలమును ఐరోపాచరిత్రలో "చీకటిశతాబ్దు" లని వ్రాయుదురు. 15వ శతాబ్దములో ఐరోపాఖండమునకు వచ్చిన జ్ఞానోదయమునకును మతవిజ్ఞానవిప్లవములకును మహామ్మదీయ మతప్రచారమే కారణము. కార్డోవాపట్టణములో స్థాపింపబడిన యిస్లాము విశ్వవిద్యాలయమునకు క్రైస్తవపండితులు చేరి జ్ఞానోదయము గాంచినసంగతి లోకవిదితమే. ఆశతాబ్దులలో మహామ్మదీయమతము ప్రపంచకములో నూతన శక్తిని జ్యోతిని విజ్ఞానమును పెంపొందింపఁజేసెను.

తమపుణ్యక్షేత్రమును మతమునకు జన్మస్థానమునునైన జెరూసలేము పట్టణము పలస్తీను రాజ్యము మహామ్మదీయులహస్తగత మగుట క్రైస్తవులగు ఐరోపియనుజాతులకు కంటకముగా నుండెను. కాని ఆసమయమునందు వారలేమియును జేయఁజాలక మిన్నకుండిరి. మతముపై భక్తిగాని గ్రీసుసామ్రాజ్యమునాటి విజ్ఞానముగాని రోమనులశౌర్యముగాని యాకాలపు ఐరోపియను ప్రజలకు లేవు. కాలక్రమేణ వారిలో విజ్ఞానము పెరుగఁజొచ్చెను. ఆనాటిక్రైస్తవుల ప్రధానమతాధిపతి పోపు అను నామముతో రోము పట్టణములో నుండెడివాడు. పోపు కాలమునాటికి పీటరు అను నాతడు పోపు సహాయముతో ఐరోపాదేశమునంతను పర్యటనము గావించి, మహామ్మదీయులపై మతయుద్ధమునకు డీకొనవలయునని ప్రజలకు బోధింపసాగెను. దానిపై మొదటిదాడి "పలస్తీను" రాజ్యముపై బయలువెడలెను. కాని యుత్సాహముతో మతావేశపూరితులై దాడివెడలిన భక్తులు క్రియలలో నేమియును జేయలేక ఖిన్నులైరి. పుణ్యక్షేత్రమును సంపాదించుకొనలేకపోవుచింత యటుండ, వేలకొలఁది మైళ్లదూరము నడువవలసి దారిలోను ఓడింపబడి తిరిగి వచ్చునాఁడును వారు పడిన కష్టనిష్ఠురములకును మితి లేదు. ఈదాడిని మొదటి "క్రూసేడు" అందురు. కొంత కాలమునకు పిమ్మట రెండవక్రూసేడు కూడ నేమియు కార్యసాధనము చేయలేకపోయినది. మూడవక్రూసే

డన్నిటియందును ముఖ్యమైనది. ఈ దాడిలో నింగ్లండు రాజగు 'సింహహృదయు'డను బిరుదుగాంచిన రిచ్చర్డును ఫ్రాన్సు జర్మనీ మొదలగు దేశముల రాజులును స్వయముగా పాల్గొనియుండిరి. సైన్యాధిపత్యమున కంతఃకలహము లుద్భవించినను వీరుఁడగు రిచ్చర్డు సేనాధిపతి యయ్యెను. కాని వీరును పూర్వపుపరాజయమునే పొందవలసినవారైరి. ప్రతికక్షి యగు సలాద్దీనుడు మహాతేజస్వి. ఆంగ్లరాజసింహమునకు దగినశరభము. భగ్నమనోరథుడై రిచ్చర్డు ముట్టడి లేవదీసికొని జెరూసలేము కోటను కండ్లారజూచుచునే వెనుకకు మఱలవలసివచ్చెను. పిమ్మట జరిగిన "క్రూసేడు" దాడు లంత ముఖ్యము లైనవి గావు. కాని యొకవిశేషము జరిగెను. "బాలుర క్రూసే" డనునది యొకటి పరాసుదేశమునుండి బయలువెడలెను. మతావేశపూరితులై 15 వేల బాలురు దూరమును నడువజాలక తిండిలేక బాటప్రక్కను అసువుల విడిచిన వారును శత్రులచేతిలోఁ జిక్కి బానిసలైనవారు నై యొక్కరు మగిడి గృహముల జేరలేదు పై విషయము లన్నియు క్రైస్తవుల మతావేశమును నిరూపింపగలవు.

పరమతసహనము లేకపోవుట పాశ్చాత్య క్రైస్తవులకు ముఖ్యాదర్శ మనుట చరిత్రయే చాటుచున్నది. కాని వారి యావేశము కార్యకారి కాలేదు. మొన్నటి ఐరోపా మహాసంగ్రామమునకు దరువాత "సెవర్సు" సంధి పూర్తియగుదనుక, నిన్నినాళ్లనుండియును పలస్తీను రాజ్యము తుర్కీసుల్తానగు ఖలిఫాపాలనమం దుండెను. ఎనిమిదివందల సంవత్సరములకుఁ బైగా తమరాజ్యమును ముఖ్యముగా పలస్తీను ప్రదేశమును సంరక్షించుకొనగలిగిన తురుష్కుల ప్రతిభను "సెవర్సు" సంధితో నిర్మూలించుటకు మిత్రమండలివారు కృతనిశ్చయు లయిరి.

గ్రీకులును తురుష్కులును వంశానుగతు లగు శత్రువులు. దీనికి కారణమును వెదక నక్కఱలేదు. తురుష్కులు మొదటిదాడులలో తూర్పు ఐరోపాఖండమును జయించిరి. ఆప్రదేశములు మొన్నటివఱకు తుర్కీస్వాధీనములో నుండెను. గొప్పసామ్రాజ్య వైభవము ననుభవించిన గ్రీసుజాతులకు శత్రువుల రాజ్యములో నుండుట కష్టముగానుండెను. స్వాతంత్ర్యేచ్ఛకు తోడుగా పాలకపాలితులు వేర్వేరుమతస్థులు. గ్రీసువారును [illegible] రెండవ కారణము నాధారముచేసికొని యితరరాజ్యములవారి యొక్కయు స్వమతస్థులయొక్కయు సానుభూతిని సంపాదించుకొని క్రమేణ స్వాతంత్ర్యసిద్ధిని గాంచిరి. కాని యింతటితో సంతృప్తిఁబొందక తుర్కీయధీనములో నున్న యితరప్రదేశములనుగూడ వశపరచుకొనుటకు వాంఛింపసాగిరి. ఆసియామైనరులోని స్మిర్నావగైరా ప్రదేశములలో క్రైస్తవప్రజలు గలరు. వారలను సుల్తాను పీడించుచున్నాఁడనియును ఆర్మీనియా ప్రాంతములలో క్రైస్తవులను చిత్రవధ చేయుచున్నాఁడనియును లోకమునకు వెల్లడిచేయసాగిరి. కాని నిజముగా నట్టి మహాఘోరములు వర్ణించినరీతిని జరుగలేదు. గ్రీకులు కూడ నిస్లాము ప్రజను పెట్టిన బాధలు స్మిర్నాలోని యుద్ధానంతరపరిస్థితులు పాఠకులెఱుంగనివి గావు. క్రైస్తవమతోద్ధరణముకంటెను ధనాపేక్షయును స్వలాభాపేక్షయునుమాత్రమే పాశ్చాత్యులకారాధన దేవతలు. ఇట్టి దురుద్దేశముతోడనే సమీప ప్రాంతరాజ్యములు సమయము వచ్చినప్పుడెల్లను దక్కినంతవఱకు కొంచెముకొంచెముగ తుర్కీప్రదేశములను వశపరుచుకొనఁజొచ్చినవి. ఇంగ్లీషువారు జిబ్రాల్టరును - ఫ్రెంచివారికి మొరాకోయును [illegible] చేత మాకుకూడ నాఫ్రికాయుత్తరతీరమున నేదోయొక వలయు ననుదానికంటె ఇటలీకి ట్రిపోలీని తుర్కీనుండి లాగుకొనుటకు న్యాయ్యమైన కారణము మఱేదియును కానరాదు. పలుమారులు జరిగిన బాల్కను యుద్ధములకు గూడ నిట్టి స్వార్థపరాయణత్వమే మూలకారణము.

ఇంతలో మహాయుద్ధము సంప్రాప్తమైనది. తుర్కీ జర్మనీపక్షము వహించినది. చాలకాల మతిధైర్యముతోఁ బోరాడినది. కాని జయము పరాధీనమైనది. గెలిపొలీలోను మెసపొటోమియాలోను ఆంగ్లులకు పాఠము చెప్పిన తుర్కీసైన్యములు 31-10 18 తేదిని తెల్లజెండా నెత్తవలసివచ్చినది. రాజీషరతుల ప్రకారము సంధి కుదురుదనుకను తుర్కీసైన్యములను నిరాయుధరహితుల జేయుటకును మిత్రమండలివారి యధికారములో ముఖ్యప్రదేశముల నుంచుటకును తుర్కీ యొప్పుకొనెను.

1918 వ సంవత్సరము నవంబరు 30 వ తేదిని యుద్ధము విరమింపఁబడినను 1920-వ సం॥రము ఆగష్టు 10-వ తేదీ వఱకు సంధిపత్రము లంగీకృతములు లేదు. ఈలోపుననే ప్యారిసుపట్టణములో గ్రీసుమంత్రి యగు వెనిజలాసు థేసుప్రాంతములును కాన్స్టాంటినోపిలునగరముగూడ తమకే చెందవలయు నని ఆందోళనము జరుపసాగెను. దీనికి ఫలితముగా సంధి కుదరక

The Fifth Annual gatharing of the Andhra Parisothaka Mahamandaly, Pithapuram

ఆంధ్రపరిశోధకమహామండలి పంచమ వార్షికోత్సవము, పిఠాపురము

Reception to Sreeyut C. Venkatarangam Sresty garu, Chittoor



శ్రీయుత సి. వేంకటరంగం శ్రేష్ఠిగారి స్వాగతసభ, చిత్తూరు

A group photo of little girls in a drama at Guntur



గుంటూరు బాలికల నాటకప్రదర్శనము

Hindi Vidyalaya for Andhras at Nellore



ఆంధ్ర హిందీశిక్షక విద్యాలయము - నెల్లూరు

Professor Hanuman Divi Hanumanthacharyulu



ప్రొఫెసరు హనుమాన్ దివి హనుమంతాచార్యులు

అనగా 1919-వ సం॥రము మే నెలలోనే- గ్రీసుదేశమునకు స్మిర్నాను వశపరుచుకొనుటకు సుప్రీము కౌన్సిలువారు హక్కు నిచ్చిరి. ఇంతకన్న అన్యాయ్యమగు విషయము వేరొకటిలేదు. ఇట్టి నీతిబాహ్యమగు సహాయము నూతజేసికొని గ్రీసుదేశస్థులు స్మిర్నా ప్రదేశమును వశపరచుకొని తురుష్కులను పెట్టిన హింసలకు మేరలేదు. నేటికి గ్రీసువారు ప్రాతపగను చిత్రవధలచే దీర్చుకొన గలిగిరి.

ఈలోగా తురుష్కు లూరకుండలేదు. జాతీయవాదు లందఱును ఐరోపాఖండమును వదలి ఆసియామైనరులోని అంగోరాకు చేరసాగిరి. అక్కడ కెమలుపాషా యను నాయన అతిసామర్థ్యముతో వారి నందఱను సైనికులుగ తయారుచేయసాగెను. ఇట్టి ప్రయత్నములలో 1919 వ సంవత్సరము గడచిపోయినది. ఈసంవత్సరాంతమున జాతీయపక్షమువారు నూతనప్రణాళికను ప్రచురపరచిరి. దానిలో తుర్కీస్వాతంత్ర్యమును ప్రకటించిరి. 1920 సంవత్సర ప్రథమదివసములలో వారు ఎన్నికల జరిపిరి. ఏప్రిలునెలలో జాతీయ శాసన సభానిర్మాణము పూర్తియయి ప్రథమసమావేశము జరిగెను. ఆసమావేశములో పై ప్రణాళికను న్యాయమని స్థిరపరచిరి. ఇంతటితో ఈ నూతన మగు అంగోరా ప్రభుత్వము నిజమయిన జాతీయసంస్థక్రింద నేర్పడి పూర్తియధికారమును సంపాదించినది. దీనితో గ్రీసువారును మఱికొందఱును పోరాటమును మొదలుపెట్టిరి.

పైనిచెప్పిన రీతిని 1920 సంవత్సరము ఆగస్టు 10 వ తేదీని నిజాధికారరహితు డగు తుర్కీసుల్తానునకును మిత్రమండలివారికిని సంధి పూర్తి అయినది. దీనినే సెవర్సుసంధి యందురు. దీనిప్రకారము తుర్కీకి ఐరోపాఖండములోని ప్రదేశమంతయు పోయెను. ఒక్క కాన్స్టాంటినోపిలు పట్టణము మాత్రమే మిగిలెను. దానిని పరిశీలించుటకుఁగూడ మిత్రమండలి వారికి సైన్యముల నచ్చట నుంచుటకు హక్కుగలదు. డార్డినల్సు జలసంధి అంతర్జాతీయ మైనది. దాని యిరుప్రక్కల నున్న ప్రదేశములు తటస్థములు చేయఁబడెను. గ్రీసుదేశము స్మిర్నాథ్రేసుప్రాంతములు సంపాదించెను. ఫ్రాంసునకు సిరియాదేశము సిలీషియాయును, ఇటలీకి అనటోలియాయు,నీయఁబడెను. ఆర్మీనియా స్వతంత్రరాష్ట్రముగా జేయఁబడియెను. అరేబియాకూడ నూతనరాజ్యము క్రిందికీయబడెను. మెసపొటేమియా బ్రిటిషు సంరక్షణక్రింది రాష్ట్రమయ్యెను. తుర్కీకి నౌకాసైన్యముగాని వాయువిమానములుగాని యుండరాదు. సామాన్యసైన్యము 50700 కంటెను మించరాదు. ఆర్థికవ్యవహారములు అంతర్జాతీయసంఘమువారి పరిశీలనములో నుండవలయును.

ఈ సెవర్సు సంధికంటె అన్యాయ్య మగు సంధి వేరొక టుండబోదు. బ్రిటిషుమంత్రి హిందూదేశములోని ముసల్మానులకు జేసిన వాగ్దానములును- విల్సను గారు తమ పదునాలుగు సూత్రములలో జెప్పిన మాటలును- దీనితో నీటిపై వ్రాసిన మాటలని తెల్లమయినది. అంతర్జాతీయ న్యాయసూత్రములను గమనింపకయే చేసిన పై సంధికి సామ్రాజ్యవిస్తీర్ణాభిలాషయు ధనాభిలాషయు మతవైషమ్యమును దప్ప వేరుకారణములు గానరావు. ఆంగ్లులకు తమ వాటా ప్రదేశములలోని కిరసనాయిలు నూనెగనులు కండ్లకు మిరుమిట్లు గొలుపుచుండగా వాగ్దానము లెచ్చట నుండగలవు? తుర్కీ తనరాజ్యములోనున్న క్రైస్తవుల బాధించుచున్నదన్నను- మిత్రమండలి దేశములు దమ సామ్రాజ్యములలో జేయుచున్న చర్యలకంటె- హీనమగు పనిని గావించుటలేదు. డయ్యరు చర్యలకంటెను గ్రీసు స్మిర్నాలోజేసిన ఘోరములకంటెను స్పెయినువారు ముసల్మానుల బెట్టిన బాధలకంటెను, అరేబియాలో పన్నుల వసూలుచేయుటకు గ్రామములపై బాంబుల ప్రయోగించిన మార్గముకంటెను తుర్కీపాలనము అధమస్థితిలో లేదు. తుర్కీలోని అధీనరాజ్యములకు స్వతంత్రమఁట! ఒక్కొక్కదానికిని మిత్రమండలివారు సంరక్షకులట. నిజమైన ప్రజాస్వాతంత్ర్యవాదికైనను అధీనరాజ్యముల స్వయంనిర్ణయమున కొప్పుకొనుట నూతనము గానేరదు. కాని అధీనుల స్వాతంత్ర్యసిద్ధి యని పలుకుచు తమ సామ్రాజ్యవిస్తీర్ణము జేసికొనుచు నూతనరాజ్యములను తమచేతిక్రింద నుంచుకొనుటకంటె వింతయుండదు. తమ చేతిలోని హిందూసామ్రాజ్యమును సరిగా పాలింపలేని ఆంగ్లులు ఇతరసామ్రాజ్యములోని అధీనరాజ్యములకు స్వాతంత్ర్యసిద్ధిని చేకూర్చెద రనుట కల్ల గాదా?

సెవర్సుసంధి ప్రపంచకమునకును ముఖ్యముగా హిందూదేశములోని ముసల్మానులకును వర్ణింపనలవికాని ఆశాభంగమును గలిగించినది. తమ ఖిలాఫతు పీఠము సర్వస్వమును గోలుపోవుటనుగాంచి హిందూముసల్మాను

లసంఘములు- జేసిన మహోద్యమములు- తుర్కీ-బాధితులకు చేసిన సహాయములు- ప్రస్తుతవ్యాసమునకు చెందనేరవు.

సెవర్సుసంధి న్యాయ్యము గాదనియును దాని వలన తుర్కీకిసర్వనష్టమనియును దానికిని తమ చర్యలకును సంబంధము లేదనియును అంగోరావారు ప్రకటించిరి. ఎన్నుకొనఁబడిన జాతీయ ప్రభుత్వమువారి ప్రకటనతో సంధిపటుత్వము తగ్గిపోయెను. అంగోరాప్రభుత్వము గ్రీసుతో యుద్ధమును సాగించుచుండెను. ఇట్టి స్థితిలో లండనులో 1921 మార్చిలో జరగిన సభలో మిత్రమండలివారు సూచించిన షరతులుగూడ నూతనప్రభుత్వమువారంగీకరింపక యుద్ధమును సాగించిరి. కాని 1921 అక్టోబరు 20 తేదీని అంగోరాకును ఫ్రాంసునకును ప్రత్యేక సంధి జరగెను. దానిప్రకారము రెండుదేశములును యుద్ధమును విరమించుకొని వర్తకసంధానమును ఏర్పరచుకొనెను. ఇఁక గ్రీసుమాత్రము యుద్ధమును కొనసాగించుచుండెను. గ్రీసువంటి చిన్నదేశ మింతకాల మెట్లు యుద్ధము జేయుచుండెనో యందఱకు వింతగానుండెను. తాము సహాయము జేయుటలేదని లాయడు జార్జిగారు 16-8-21 తేదిని 20-2-22 తేదిని ప్రకటించిరి. కాని నిజము దాగదు. 23-3-22 తేదిని హిల్టనుగారు ప్రభుత్వపక్షమున గ్రీసునకు 21-12-1921 తేదిన 15000000 పౌనులు అప్పు నిచ్చితి మని ఆంగ్ల పార్లమెంటులో ప్రకటించిరి. దీనినిబట్టి తుర్కీ-విషయమై ఆంగ్లమంత్రివర్గము తీసికొనుచున్న గూఢచర్యలు బయల్పడక మానవు. తాము చేయునదేమియును లేక 27-3-22 తేదీని లాయడు జార్జిగారు ప్యారిసులో తుర్కీ-సంధిషరతులను బాగుగా విరళము జేసిరి. కాని స్మిర్నాను గ్రీసువదలిన గాని సంధి యొనగూడదని తుర్కీ-వారు చెప్పుటచే ఈ సమావేశము ఫలకారి కాలేదు.

ఇట్టి పరిస్థితులలో 9-10-22 తేదిని రూటరునంజయుడు ప్రపంచకమునకు నూతనవార్తను అందజేయక తీరినదికాదు. నాటితో గ్రీకులు పూర్తిగా నోడింపఁబడిరి. జాతీయసైన్యములు డార్డినల్సు జలసంధిని దాటుటకు సంసిద్ధము లయ్యెను. లాయడుజార్జిగారు కుతంత్రములచే నిర్మించిన సౌధము నేలమట్టమయ్యెను. ఇట్లు ప్రపంచకమున కంతకును వింత గలిగించిన తుర్కీ-విజృంభణమునకు కారకుడు పూజ్యుడగు కెమలుపాషాగాక వేరెవరు? ముస్తఫా కెమలుపాషా విద్య నభ్యసించినపిమ్మట సైనికుడై గొప్పసమర్థుఁడయ్యెను. గేలిపోలిలో అనజాక్సు పటాలమును లొంగదీసిననాడే యీతని ప్రతిభ లోకమునకు వెల్లడియయ్యెను. అంగోరా ప్రభుత్వస్థాపనకు ఈయనయే కారకుడు. దాని ముఖ్యాధ్యక్షుఁడు కూడ కెమలుపాషాయే యయి తననిర్మాణశక్తిచేతను ధైర్యముచేతను రాజనీతికౌశలముచేతను శాంతముగా తన కోరికను నెరవేర్చుకొనగలుగుటయే గాక లోకమువారికి వంద్యుడై పాశ్చాత్త్యరాజ్యములకు బోధకుఁడునై నేడు దివ్యజ్యోతితో వెలుంగుచున్నాడు. కెమలుని విజృంభణముతో లాయడుజార్జిగారికి విచక్షణ క్షీణమై, తత్క్షణము కెమలుని దాడి నెదిరింపుడని డార్డినల్సు ప్రాంతములోని సైన్యమున కాజ్ఞ నిచ్చెను. కాని కెమలునిబలము బ్రిటిషుసైన్యాధిపతికి పూర్ణముగా దెలిసియుండుటచే హారింగటను సైన్యాధ్యక్షుడు ఆఉత్తరవును జేబులో నిముడ్చుకొని యుద్ధము మానుకొని వ్యతిరేకాభిప్రాయమును తెలియజేసెను.

దానితో లాయడు జార్జిగారి యసామర్థ్యము ప్రకటితమగుటచే మంత్రిపదవికి రాజీ నిచ్చెను. పాపము క్రొత్తయెన్నికలలో ఈయనపక్షము జయమొందలేదు. పిమ్మట నిరుపక్షములవారును లాసేనులో సంధిసభ జరుపుకొనుట కంగీకరించిరి. ఈవ్యాసము వ్రాయుసరికి సభ పూర్తిగా లేదు. పర్యవసాన మెట్లుండినను తుర్కీ-విజయము మాత్రము స్థిరమైనది. మోసూలును నెగను కొరకు కర్జను ప్రభృతులు చేయుచర్యలు సభను విజయవంతముగ జేయలేనిచో తప్ప తుర్కీకిమాత్రమేగా నేరదు.

క్లుప్తముగను, అసంపూర్ణముగను పైనివివరించిన విషయములు పాశ్చాత్త్య రాజ్యనీతిని వెల్లడింపగలవు. ధనలాభముకొఱకును, సామ్రాజ్యవిస్తీర్ణము కొఱకును నీతినైన వదలి వారు తమచర్యల సమర్థించుకొందు రని తెల్లమగుచున్నది. కడచిన పదిశతాబ్దులలో తెల్ల రాజ్యములవారు తుర్కీ-విషయమునందు జరిపినచర్యలు, ఆంగ్ల ప్రభుత్వముతో శాంతిసమరమును జరపుచున్న మనకు మంచిపాఠమును నేర్పకమానవు. ప్రభుత్వవాగ్దానములు బూటకము లని నేటికయినను మనవారు తెలిసికొనక మానరు. తుర్కీ- స్వాతంత్ర్యసమరములో హిందువులును ముసల్మానులును సోదరత్వముతో జేసికొన్న సహాయము విస్మరింప నక్కఱలేదు. ఏతద్విజయము

ఆసియా ఖండము ప్రతిభ గడించినది. దీనిలో హిందూదేశముయొక్క వాటా కెమలుపాషాగారు చోటానీగారికి వ్రాసిన లేఖలోని యీ క్రిందియంశము వలన విదితమగును.

"మా దిగ్విజయగౌరవములో ముఖ్యభాగము హిందూదేశమునకు చెందును. మీరు చేసిన సంపూర్ణసహాయమును- కష్టపడి వసూలుచేసి పంపినసహాయనిధులును- మావిజయమునకు చాల తోడ్పడినవి. మీవంటి సేవకులు గల హిందూదేశము సత్వరస్వరాజ్యసిద్ధి నందునని నమ్ముటయే గాక అద్దానికొఱకు భగవంతుని నిరంతరము ప్రార్థించుచున్నాము."

కెమలుపాషా ఆశయమును దైవప్రార్థనమును సఫలీకృత మగుగాక! గాంధిమహాత్ముని పదానుచరు లగు హిందూ ముసల్మానులు స్వసహాయముతో- దౌర్జన్యరాహిత్యసహాయ నిరాకరణమంత్రాచరణచే- తుర్కీవలెనే- భారతదేశమునకు పాశ్చాత్యశృంఖలములను ద్రుల్చి వైచి స్వరాజ్యమును సంపాదించెదరు గాత.

అరుణోదయము

గోళ్లమూడి రామారావు గారు

వెన్నెలచందము । వెలవెలఁ బాఱ
తారలనిగ్గులు । తరగిన పద్మో
కలువల మిత్రుఁడు । కాంతిసఁబాసి
మందస మీరుఁడు । నందము తోడ
నడుగులఁనల్లన । బుసుకుచు వెడలె
కొక్కొఱోకోయని । కోళ్లుగూసెను
మెలఁకువఁగాంచిరి । మేదిని జనులు
తెల్లని పిట్టలు । తీరములందుఁ
పిల్లలఁగూడుక । వెలయుచునుండెఁ
నెమళులుఁనొక్కెడ । నింపుతోఁజేరి
నీటుగ నెంతయొ । నాటల నాడి
తరుగుల్మంబుల । పొరుఁగున కేగి
కేరదొడంగెను । కేకారవముల
కలువలుఁదమ్ములు । గలిగినయట్టి
కాసారమ్ములు । కాంతులనొప్పె

* * * *

నీటులఁ జూపెడి । నెరజాణులార!
పాటలఁ బాడెడి । పద్మాక్షులార!
ముదమున మీరలు । మోహంబుతోడ
సదముల భక్తితో । సరసంబుగాను
ధ్యానంబు జేయుడు । తమ్ములతోని
వేదగోష్ఠినిఁజేయు । ద్విజవర్యులార!
భూములఁనేలెడి । భూపతులార!
బేరముల్ సేసెడి । బేహారులార!
ముదమున మీరలు । మున్ముందు లెండు
సమయంబుసుఁడీ దీనిజరుపగారాదు
ఆప్తుల మిత్రుండు । ఆర్యముండింక
పుడమిఁగాంచగ వచ్చు । మోదంబు మీర

* * * *

మీకృత్యములఁదీర్ప । మెలకువతోడ
తరలుఁడు వేగమే తర్కించు కొనక
లోకబాంధవుఁడును । లోకరక్షకుఁడు
సన్మార్గులనుఁబ్రీతి । సదయుఁడై బ్రోవ
దుర్మార్గులను చాల । దురపిల్ల జేయఁ
వేవెల్గు భూమిని । వెలయింపఁజేయఁ
సకల సద్గుణరాశి । సర్వాత్మకుండుఁ
గగన భాగంబంత । గగ్గోలుఁబడగ
రక్తవర్ణపుఁగాంతి । రాజిల్లఁ[illegible]
బాల భాస్కరమూర్తి । బంగారుచాయ
నలుదెసలకు గ్రమ్మ । నాణెమైనట్టి
సింధూరకాంతులు । చెన్నుమీరగను.

* * * *

మణిమయ మేడలు । మహినొప్పదొడఁగ
కోటలుఁ బేటలు । కొమరారదొడఁగ
రాచవీథులుకడు । రంజిల్లదొడఁగ
పచరించుకన్నుల । పండుగనలము
న్నుద్యానవనములు । యొప్పుగానెంతొ
చిగురుటాకులతోటి । చెన్నారుచుండె
మెఱుఁగుతీవలఁబోలి । మెఱయుచునుండె.
దిగ్గున వికసించి । తెలుసొంపువిరులఁ
నలుదగుత్తుల నెత్తు । నలఘులమించి
విలసితంబయ్యెను । వికృతిసంతటను.

మహాకవి పోతన

కల్లూరు వేంకట నారాయణ రావు గారు. బి. ఏ.

ప్రతిగ్రంథమును తత్కర్తయొక్క జీవితాశయమును వ్యక్తీకరించును. ఆవ్యక్తీకరణమున రచయితయొక్క జాతీయత ప్రతిబింబితమై యుండును. దానియందే, కవికాలసాంఘికరాజకీయస్థితు లప్రయత్నముగఁ బ్రదర్శితములై యుండును. పోతన భాసిల్లినది బదునైదవశతాబ్ది- అని సింగమనాయని సమకాలికత్వము మున్నగు వానిఁబట్టి వీరేశలింగకవి ప్రభృతు లూహించిరి. కాని యింకను సునిశ్చితము కాలేదు. ఆశతాబ్దిని భారతదేశ మే రీతి నుండెనో చర్చింపవలయును. పఠానురాజ్య మస్తమించినది. ముఘల్ చంద్రుఁ డింకను ఉదయింప లేదు. విజయనగరరాజ్యమున నరసింహానాయకుని వంశతటిల్లత తలయెత్తలేదు. కాకతీయరాజ్యము భామినీవిక్రమాబ్దిలో మునిగిపోయియున్నది. ప్రసిద్ధమైన యాంధ్రరాజ్య మేదియును అప్పటికి తలెత్తలేదు. కాని ద్వితీయదేవరాయని సేనానాయకుల విజృంభణములో భవిష్యద్విజయనగరసామ్రాజ్యవైభవమును సూచించు నఱుము లుఱుముచునే యున్నవి. అంతయు నంధకారావృతము. మహమ్మదీయుల భామినీరాజ్యమున మహమ్మదుగావను రాజనీతి- చైతన్యుని శిష్యులు వంగదేశమున- నానక్ యొక్క యంతేవాసులు పంజాబునందు- కబీరతుకారాముల వచస్సరణి హిందీమహారాష్ట్ర వాఙ్మయములందు-విరాజిల్లుచున్నది. ఇట్టి సమయముననే గాఢతమఃపటలి నపనయించుటకై ఆంధ్రదేశమున భక్తాగ్రగణ్యుఁ డగు పోతన యవతరించెను.

పోతనయవతరించినది సంధిసమయము. రాజకీయ వాతావరణమున సంజెచీకటి గ్రమ్ముకొనియుండెను. ఆంధ్రమహాజనుల రసనారంగమున నుదయించి, గణక-విజయాదిత్యుఁడు, యుద్ధమల్లుఁడు మున్నగువారిచే సీసములు తరువోజలు గొన్ని నేర్చి, వారి శాసనముల లోఁగొని, నన్నయచే సభామధ్యమున నిలువఁగలిచి, కుండలీంద్రునిచే నర్థసంపద నొంది, ప్రబంధపరమేశ్వరనాచనసోముల ప్రౌఢపదవిన్యాసమును వడసి బాల్యదశను గడచి, నవయౌవనరస సౌభాగ్యము నందుస్థితి అప్పటికి ఆంధ్రభాషాయోషకుచేకూరినది. ఐనను ఆమె యుద్విగ్నమనస్కయైయుండెను. సాంఘికస్థితి స్వమతావేశపరవశులగు మహమ్మదీయుల దుండగములచే కళంకిత మగుచుండెను. అట్టితఱి సహంకారభూయిష్ఠులగు భూపతుల నిరసించుటయు, నాంధ్ర భాషారమణికి నూత్నయౌవనసందర్భసముచితస్వాతంత్ర్యగౌరవమానంబులఁ గలిపి సరసవిభవంబుచే నుద్బోధించుటయు, భగవద్భక్తితత్త్వప్రకాశీకరణంబుచే మహమ్మదీయమతధ్వాంతమునుఁ బాపుటయు, అను ఆదర్శ కార్యంబులు పోతననపై నాధారపడినవి. పోతన వీని నెంతవరకు నిర్వహించి, సిద్ధసంకల్పుఁడైనదియు కనుగొనుటయే పోతనకవిత్వమును విమర్శించుట యగును.

భగవత్తత్త్వార్థప్రతిపాదనమునందు భగవద్గీతకుఁ బిమ్మట భాగవత లోకోత్కృష్టమైన గ్రంథరత్నము. దానిని మూలానుసారముగఁ దెన్గి వేదాంత పరిజ్ఞానమ్మును, నిస్తులమేధావిస్తృతనిరంకుశకవితావై బునుఁ గల మహాకవికిఁ దప్ప నొరుల కసాధ్యము. భాషాంతరీకరణ మూలమునందలి భావార్థసర్వస్వమును హృదయంగమంబగు పదో యములో బొదివించి, తేటతెల్లము గావించి, మూలరచయిత రచి చిన కాలపుఁ బాఠకు లెట్టి మనస్తుష్టిఁ గాంచిరో యట్టిదానినె పరివ చిన గ్రంథమునుఁ జదువఁబూనుజదువరులు నైతము పొందునట్లు రచించు టయే యగును. కాని, తూ, చా, తప్పక, భావము గూఢమైనను సరి యక్కఱమున కక్కఱముఁ బొందుపఱచుట కాదు. పోతన్న కవిత గురించి తర్కించుటకు ముందతని యాంధ్రీకరణపద్ధతి నించుక య యుదము.

(1) మూలార్థములు గూఢముగా నున్నచోట శ్రీధరవ్యాఖ్యానము ననుసరించి, వానిని తేటతెల్లము గావించుట (2) వలయుకడఁ బెక్కువ్యాఖ్యానపదంబులనే దెన్గునఁ జొప్పించుట (3) కవివైచిత్ర్య మునకు ననువుపడని వేదాంతఘట్టముల, మృదుపదఘటనచే దెనుఁగు మనోరమ్యముగ జొప్పించుట (4) సరసంబులుగాని కథాంశంబుల నైతము రసవత్తరములుగా రచించుట (5) మూలము నెక్కడను నుంతే నియు విడువక విపులీకరించియు, విశేషము లెడుక్కజేసియు, అర్థ హుళ్యము హావణించియు కొండొకచో పాఠకులచిత్తముల నాటికొ సులభపదంబుల, భావంబును సంగ్రహించియు, మొత్తముమీద కావ్య ఫక్కికి రసపుష్టికి ననుకూలపడునట్లు, మూలావిరుద్ధముగ, నవ్యయసౌ భ్యంబుఁ గల్పించుట యను నైదుసూత్రంబు లీతని భాగవతాంధ్రీక ణంబుఁ బట్టి ముఖ్యంబులని పూర్వవిమర్శకమతానుసారంబుగ నిశ్చయిం పవచ్చును. ఈపైభాషాంతరీకరణసూత్రముల యాథార్థ్యముఁ గన్గొ టకు భాగవతసప్తమస్కంధము నొక్కదానినైనను యథామూలము బఠించిన గోచరమగును.

పైసూత్రములను సూక్ష్మముగఁ బరామర్శించిన పోతన లాంధ్రీకరణకర్తయైనదియు సహజకవితామృతతరంగిత దుర్వారప్రతి సముద్రుఁడైనదియు నిశ్చయింపనగును. మొదటిమూఁడును సమర్థుఁడ భాషాంతరీకరణకర్త యవలంబింపవలసిన పద్ధతులే, కాని నాల్గవసూత్రము నుడువు రసోద్దీపనము, కవికి గాక కేవలపరివర్తనకున కష్టసాధ్యము ఐదవసూత్రమువచించు (1) కావ్యఫణితి లేక రచనాశిల్పము (భావవైశద్యోత్కర్ష రససౌభాగ్యసంపదకంబు లగు సంద ముచితపదంబులఁ గూర్చి మూలాతిక్రమణమును సరకు గొన

వ్యర్థవిశేషణంబుల మూలశ్లోకగతంబులను బాటింపక స్వకీయకల్పనా విజృంభణపారవశ్యంబుచే, ప్రత్యేకవ్యక్తిత్వమును సంతరించుట, యను రెండుపనులు మహాకవిపుంగలకు గాక మరేరికి నలవడును? ప్రాణము లేని కళేబరంబులో జీవకళ నింపునట్లు, సర్వసాధారణంబయిన చప్పిడి సంగతి నిసర్గరసోల్లసితంబగు కావ్యరాజంబుగా మార్చుట, కవితాప్రభావమే గదా? వైతర్క్యమునుఁబట్టి పోతన నిస్సందేహముగా మహాకవి యనవొప్పునని నిశ్చయించితిమి.

ఇంక నాంధ్రీకరణకర్తయగు పోతన నటుంచి కవియగు సహజపాండిత్యుని గుఱించి విచారింతము. ఇతఁ డొనర్చినకృతులని ప్రతీతి నందినవి వీరభద్రవిజయము భోగినీదండకము నారాయణశతకము ఉత్పన్నములుగాని భాగవతభాగములు. కడపటిదితప్ప తక్కినగ్రంథములు వివాదావస్థ నతిక్రమింపకుండుటచే వానినిగుఱించి మనము, నిజస్థితి దెలియువఱకు నౌదాసీన్యము వహింతము. భాగవతకవితయే విచారణీయాంశమగుట నిఁకఁ బ్రస్తుత మనుసరింతము.

శ్రీకారముననే కృష్ణస్తుతితరువాత శివబ్రహ్మస్తోత్రములు అనంతరము గణనాథ సరస్వతీ పార్వతీ లక్ష్మీ వ్యాస వాల్మీక శుకాభివాదనము పిదప సంస్కృతాంధ్రకవిజనాభివందనము. ఆపైని భావికవిబహూకృతి, పదంపడి కృతిపతిత్వనిర్ణయము. ఆంధ్రకవులలో నన్నయతిక్కన ఆర్యులే చేర్కొనఁబడిరి. కాని సంస్కృతకవులు బెక్కురు స్తుత్యులైరి. సంస్కృతసాహిత్యమున పోతన కధిక ప్రావర్యము కల్మియే దీనికి హేతువేమొ! కొండొకచో ననుసరణమున కనుపడిన సోమభాస్కరులఁ దలంపలేదు. వారును "నితరపూర్వకవి" సంభావనలో జెల్లిపోయినారు. కృతిపతిత్వనిర్ణయారంభముననే "ఇమ్మనుజేశ్వరాధముల" నని యప్పటి నరనాథుల తిరస్కారసరణి. ఈ వ్యత్యస్తతకు ఆంధ్రసరస్వతి వల్లెయనినది. ఇతనికన్న ముందటివారై-నరపాలుర ననేకుల నాశ్రయించి వారిమూర్తుల తమకవితాసుధారసమున అమరమూర్తుల గావించిన-రాజరాజనరేంద్రుని సంపద ననుభవించిన- నన్నయ, మనుమసిద్ధిశకుమాచక్రము తనచేత ద్రిప్పిన సోమయాజి, దేవరాయనిచే నగ్రహారములనొంది సుఖించిన సోమకవి, యాశ్చర్యచకితులై పరమపదమునుండి యవలోకించుచునే యుండిరి పోతన స్వాతంత్ర్యశీలయ మాగలేదు. ఆగర్భదారిద్ర్యబాధ మూలకు ద్రోయఁబడినది. ఒకటేవీతు! ఆంధ్రభాషాలలనకు స్వాతంత్ర్యమానగౌరవముల ప్రాశస్త్యము చక్కఁగఁ దెలిసినది—పోతనా! నీవేధన్యుడవు! అన్నికష్టములను నిరసించి, రాజభీతికిఁ దలంకక స్వాతంత్ర్యశీలుఁడే మహాకవియని తేటపఱచితివి !!

"దయయు సత్యంబు లోనుగాఁ దలపఁడేని, గలుగనేటికి తల్లుల కడుపుచేటు" కించి దున్మీలిత లోచనుండై "వల్లీయుత తమాల వసుమతీజము భంగి బలువిల్లు మూపున బరఁగువాఁడ"గు రామభద్రునిఁ గాంచి యాతనిచే భాగవతాంధ్రీకరణమున కాజ్ఞవడసెను. కాననే యత్యుత్సాహముతో "భాగవతంబు దెలిసి పలుకుట చిత్రంబు; అయినను తెలియవచ్చినంత తేటపఱతు"నని కార్యముయొక్క ఘనతయు తనశక్తియు వినమ్రభావముతో వచించినాఁడు. అంతియగాక "సందఱ మెప్పింతు గృతుల నయ్యై యెడలక" అని ప్రతినఁబట్టినాఁడు. పిదప రాముని సాన్నిధ్యమునుఁ గల్పించుకొని, పద్యాంతములలో రామకృష్ణావతారముల కభేదాధ్యవసానము ఘటించినాఁడు. ఇదంతయు నాంధ్రభాగవతమునకు పోతనకృతంబునకు పీఠికయనఁదగును. దీనినుండి కవియభిప్రాయముల గ్రహింతము.

కవివిమర్శనము, కవిమానస, కవికాల రాజకీయసాంఘికస్థితి, పరస్పరసంఘర్షణ పర్యవసానము దేలినగాని తుదముట్టదు గదా! కాన పోతనయాశయములిట్టివని గుర్తించి తత్కాలస్థితి యెంతవఱకు కాతనిని లోగొనినదియు గుర్తింపవలసియున్నది. ఆకాలపురాజులను సమకాలికు లగు కవులవలె నింద్రుఁడుచంద్రుఁడుపేంద్రుడని భూషింపక, వారినాశ్రయించి యాచించుటనుతుచ్ఛీకరించి స్వతంత్రదృక్పథము-నాంధ్రవాఙ్మయమున ప్రప్రథమముననిర్మించినఖ్యాతికిఁ బాత్రుఁడై, తనకాలపద్ధతివిడనాడికాలము నేశాసించినవాఁడీతడు. ఇట్టీతఁడుతత్కాలశాసకుఁడై, భక్తిభావప్రాధాన్యైకేశ్వరోపాసన వెలయు నద్వైతతత్త్వమును ప్రచురించుటచే, నుత్తరవిషయంబులఁ గబీరు. తుకారామ చైతన్యు లెట్టిమహాత్ములో, యట్టి మహాత్ముఁడేఁ! యట్టిగౌరవనీయుఁడే! యట్టియుగోద్ధారకుఁడే! యాంధ్రదేశమున కనుట సాహసము గాకున్నది. నిడుదలు నన్యాయసులభంబులు నగు సాంస్కృతికసమాసంబుల హవణించిన నన్నయను నూరియనియు. ప్రౌఢపదప్రయోగార్థసారస్యములకుఁ బెన్నిధియైన తిక్కనను మనీషియనియుఁ జేర్కొని, యితరపూర్వకవిజనంబుల వేర్వేఱఁ జేర్కొనమిచే నాయిర్వురికవితాగుణంబుల నితం డవలంబించె ననుట పొసగుచున్నది. పైనుడివిన యర్థసామరస్యాన్వయసౌలభ్యాదు లితనియందు నన్నను యితనిసందర్భోచిత నవరసవిస్ఫురత నిసర్గళ నిరుపమ మధురశైలి దానిని దనలో లీనముఁ గావించుకొన్నది. నాల్గవయంశ మితండు సంస్కృతాంధ్రపద జాలంబులు రెంటియందును మనోహరరచనలు సల్పునట్లుద్దేశించుట తుదిని గ్రహింపఁదగినది. తూచిన సరిఁదూగు పాదంబులయందంబుచే రామవర్ణనావిలసితమై యుండు సీసపద్యములందలి, వస్తుగుణప్రకటీకరణవైశద్యము (Detailed and analytical decription) వర్ణనాపద్ధతి, పోతనరచించిన ప్రతిపద్యమున నెలకొనియే యున్నవి. సోమభాస్కరులయందుండు రససౌభాగ్య మీతని కడ, పూర్ణరాకాచంద్రదర్శనంబున నుప్పొంగిన సముద్రంబుచాడ్పున భక్త్యుద్రేకసాతత్యముచే సహజసముల్లసనముఁ గల్గియున్నది. పై యంశములు పోతనచే స్వకీయముగ నుక్తములయ్యె, యతని కవితను సంగ్రహించి వర్ణించునవి గాన దృష్టాంతముల నభిలషించెదు. వాని నీక్రింద నించుక వివరించువాఁడను.

"వేదకల్పవృక్ష విగళితమై శుక
ముఖసుధాద్రవమున మొనసియున్న,
భాగవతపురాణ ఫలరసాస్వాదన
పదవిఁ గనుఁడు రసిక భావవిదులు

పరిశీలకులను హెచ్చరికఁ గొల్పి ప్రథమస్కంధ మనఁబరగు భాగవతావతారిక నారంభించుచున్నాఁడు. నైమిశారణ్యవర్ణనము మొదటిదీర్ఘవచనరచన. దీనిలో శ్లేషానుప్రాణితాభేదాధ్యవసానం బగు

నర్థాలంకారంబు మెండుగొనియున్నది. ఈయలంకారంబు సాధారణంబుగఁ బోతన వచనరచనలందే గుప్పించినాఁడు. ఇయ్యలంకృతి యష్టమస్కంధంబున సరోవరవర్ణనంబున, రామరాజభూషణుని ద్వ్యర్థపదవిన్యాసప్రౌఢిమను సూచించి, హాలాహలోదయసందర్భమున నుపమాలంకారసహజసౌభాగ్యంబు వడసి, గంగావతరణంబున నసదృశగంభీరభావరససముత్తేజితమై పొంగి కట్టతెగి విశృంఖలకల్పనాప్రవాహంబుగా పరిణమించినది. ఇతనివచనరచనలు నిడుదలైనయెడల వర్ణనావసరంబులందెల్ల, కోమలపదమాధురీఝరీవిలసితం బగు వృత్తంబులనియే యెన్నవలసియుండును. నృసింహావతారఘట్టంబునందలి వీరరసభాసురంబులైన శబ్దార్థాలంకారంబులును, మోహినీవిలాసప్రదర్శనవేళలోని, యనన్యసాధ్యశృంగారరససన్నివేశసమంచితానల్పకల్పనలును అమరావతీనగరవర్ణనమందలి ప్రకృతిసౌందర్యమును సుంతేని కొఱగానీయక ప్రత్యక్షముగ చూచినవానివలె రచించిన ప్రతిభావిభవమును, సూక్ష్మపరిశోధనద్యోతకం బగు వర్ణనావైశద్యంబును, ఈ మహాకవిని సర్వజ్ఞునిగా వేనోళ్లఁ జాటుచున్నవి. ఎన్నిమాఱులు చదివినను తనివిదీరక, నవనవభావస్ఫూర్తి దోపించు, నాతనివచనకవితారచన మితరకవు లెవ్వరికి నంతటి శిరీషమృదులలలితపద సరళధారా ప్రసాదవిలాసములతో రచించుట కలవడలేదన్న సాహసోక్తి కానేరదు.

వచనరచనలయందలిసుగుణము లే-అనగావర్ణనావైశద్యము పండితపామరజనహృదయంగమం బగు కోమలపదవిన్యాసము- శబ్దార్థాలంకారములు- అన్వయసౌలభ్యము- నిరంతరసందర్భోచితరసపుష్టి- పద్యములందును గన్పట్టుచున్నది. ముక్తపదగ్రాసయమకముల నితండు, సంపూర్తిగా సంతరించి పోషించినాఁడు. 'ఈయలంకారము శంభుదాసభాస్కరులకుఁ గూడ ప్రియముగఁ గన్పట్టుచున్నది. పద్యములను పాదపాదమున విఱిచియే రచించినాడు. పద్యములన్నిటను నొకవిధమగు తూఁగు కన్పట్టుచున్నది. అదియితనికవితకు స్వాభావికముగా నున్నది. మచ్చున కొక్కపద్యము:-

మ. మలఁగున్ మెల్లనిగాలికిన్ బటురటన్మత్తద్విరేఫాళికిన్
దలఁగున్ గోయిలమ్రోతకై, యలఁగు నుద్యత్కీరసంభాషలన్
గలఁగున్ వెన్నెలవేఁడిమిన్ సలఁగు మాకందాంకురచ్ఛాయకున్
దొలఁగున్ గొమ్మ మనోభవానలశిఖాదోదూయమానాంగియై.

యతిప్రాసములందు వెదకికోలు గాన్పింపక శబ్దాలంకారవైచిత్రితో, సరసపదాభినివేశము వెలయ పద్యాదినుండి పయింబయి రసపుష్టి నొదవించుటలో నితఁ డసమానుఁడు. రుక్మిణీకల్యాణఘట్టమున "ఘనుఁడా భూసురుఁ డేగనో" యను పద్యమును బఠించిన దానిలో రసానురూపంబుగఁ బద్యమెట్లు సువిభక్తమై యుండునదియుఁ గోచరించును. నవరసభావపోషణవైదగ్ధ్య మెందును గుంటువడనిధారతో, చాయశయ్యతో, కటువులుగాని పదముల సౌకుమార్యంబుతో, వెలయించుట పోతనకు సమకూరినట్లింకెవరికిని సమకూరలేదు. సంగీతపరిజ్ఞానము రసోత్కృష్టతతో మేళగించి తుఱంగలించు తెఱంగున ప్రతిపద్యంబు నితండు శ్రావ్యముగా ఘటించినాఁడు. అందఱకు సమ్మోదావహంబైనది భావసుభగత్వము. దాని నెల్లెడల నితండు బ్రకటించినాఁడు.

క. అంగీకృత రంగన్మా
తంగీమదగంధ మగుచు ♦ దద్దయు వేడ్కన్
సంగీతవిశేషంబుల
భృంగీగణ మొప్పె మ్రాసు ♦ పెట్టెడి మాడ్కిన్.

క. కంటే జగములదుఃఖము
వింటే జలజనితవిషము ♦ వేఁడిమిప్రభువై
యుంటకు నార్తులయాపద
గెంటించుట ఫలము. దాన ♦ గీర్తి. మృగాక్షీ!

పోతన కమనీయకవితాకల్పశాఖి- భాగవతప్రథమస్క
మున నశ్వత్థామావమానకలినిగ్రహంబుల భయానకభీభత్సరసంబు
కృష్ణస్తవశుకసందర్శనంబుల శాంతిరసంబును, కృష్ణనిర్యాణవార్తఘూ
వీదీనాలాపంబుల శోకకరుణారసంబులును, బ్రోదిసేయ మెల
యుత్పన్నంబులుగాక నిల్చిన ద్వితీయ తృతీయ చతుర్థస్కంధంబు
భాగంబులందలి మైత్రేయ విదుర సంవాదంబులను, ధ్రువాద్యుపాఖ్యా
నంబులను, కపిలజననకథాదికంబులందు వెలయు దత్త్వఘట్టంబు
దలి భక్తిభావైకద్యోతకంబగు నద్వైతసరణిని రూపించుటలోని
విశదీకరణనైపుణ్యంబుచే బలిసి- సప్తమస్కంధంబున వీరరౌద్రశా
ద్భుతరసంబులకు దావలంబైన బ్రహ్లాదచరిత్రంబునందలి మంజులశో
హనీయపద్యజాలంబులచే బల్లవించి- యష్టమస్కంధంబున చిత్ర
శబ్దార్థాలంకారవిశిష్టదుర్వారశైలిశాఖోపశాఖలం బెరిగి- నానావిధ
కల్పనాకోరకంబుల జిగిచే రహించి- నవమస్కంధమున వివిధరాజ
త్రమాలాత్తకోమలవాక్యకలకంఠకాకలీ సుస్వరమాధురిమచే
భగీరథప్రయత్నసమాగత గంగాప్రవాహారామకథామృతని
మధురశబ్దమకరందమ్ము వహించిన మనోజ్ఞభావపుష్పములఁబూఁచి- ద
స్కంధమున సర్వరసోత్కృష్ట్యముఁ బ్రదర్శించుచు- భరతశాస్త్రప్ర
శాస్త్రపరిచయమును శిశులీలాదికప్రపంచజ్ఞానధౌరంధర్యమును య
యాత్రాప్రముఖరాజకీయవిశేషవిజ్ఞానము నొక్కుమ్మడి గ్రుమ్మరించు
సర్వజనహృదయంగమంబు లగుచుండు రాసలీలా జరాసంధసం
కంసశాసన గోపికాలాప రుక్మిణీకల్యాణాదికకథాసముల్లసితకృష్ణ
లను సత్ఫలంబులఁ గాఁచి- శృంగారభక్తిరసంబులను, కొండొక
శృంగారంబులను, సమ్మేళనంబు జేసి యనంతభావసౌభాగ్యంబు
రచించిన భాగంబులందలి ప్రతిభచేఁ బండితులకు బామరులకు భా
సించువారికి వారువీరనక నాంధ్రమహాజనుల కెల్లరికి సర్వకామ
చెన్నారినది. పోతనకవిత్వమును పూర్తిగ విమర్శింపవలసిన శా
బులనెల్ల గల్గి యాతని యుపాఖ్యానంబులఁ బ్రతిదానిని ప్రత్యేక
ధమువోలె గణింపవలయును. ఆపనికి బండితులు గుణగ్రాహ
లగు వార లియ్యకొందురుగాక.

పోతనయందు విమర్శకులు గొందఱు దోషంబుల
నారోపింతురు. అవిఉభయరేఫమైత్రి సంధిసూత్రనిరాకరణము,
దాడంబరము. ఉభయరేఫమైత్రి పోతనయందుగన్పడదనియు

భాగవతభాగములందే ప్రయుక్తమనియుకూచిమంచితిమ్మకవి సోదాహరణముగనిశ్చయించినాఁడు.

ఇఁక సంధిదోషములు:—పోతన యెచ్చటను సంధి దోషముల పాలై యుండలేదు. “సర్వమున్నతని” యనువానిలోని సంధిని బ్రహ్మశ్రీ కల్లూరు ‘వేంకటరామశాస్త్రిగారు గుప్తార్థప్రకాశికలో నిర్దోషమని సమర్థించియున్నవారు. “పుట్టెన్నడు” మున్నగునవి ప్రమాదపతితములు. ఇఁక పదాడంబరదోష మొకటి మిగిలినది. అది రసావేశపారవశ్యముచే శ్రావ్యతగలది. సందర్భౌచిత్యము గలది. కాన విచారణీయముగాదు. అంతియగాక యీయభ్యాసము మహాకవులెల్లరిలో గన్పట్టుచున్నది. షేక్స్పియర్ “హేమ్లెట్” అనునాటకరాజములో సమయస్ఫూర్తికొఱకు పదాడంబరము కవులచే రసోద్దీపకముగా బ్రయోగింపఁబడె నని వచించెను. కాన దాని నొక దోషముగా గణించుటకు వీలుగాదు.

ఇతనియెడఁ గొన్ని వివాదాంశము లున్నవి. వీరభద్రవిజయ భోగినీదండకముల కర్తృత్వము-పోతనవాసస్థలనిర్ణయము-జనపారంపర్యముగా వినఁబడు పోతనమహిమానుభావములగు కథలు- సంశయాళువులకు చర్చనీయములుగా నున్నవి. వీరభద్రవిజయములోని గద్య వేఱుగానున్నందున శ్రీనాథునిబావమఱది యగు పోతన్న యొక్కఁడుండుటవల్లను, (చూ. ఆంధ్ర పరిషత్పత్రికాసంపుటములు) నది పోతన్నది కాదనవచ్చును. అట్టినీరసమైన కవిత పోతనకు నచ్చియుండదు. భోగినీదండకము పోతనకూర్పునకు వెనుదీయకున్నను పోతనదేయని యొక వేళ సిద్ధాంతరీకరింపఁబడినను, ఈ నిషలననే పోతన యాచంద్రతారార్కమగు కీర్తిని గడింపనికతంబున దానివిషయ మంతగా చర్చింప ననవసరము. పోతన యొంటిమిట్టవాఁడైనను యోరుగంటివాఁడైనను నాంధ్రమహాజనుల కెల్లరకును వంద్యుఁడే యగుట పరస్పరవివాదోద్ధత్యములు ద్వేషములు నిందలు ప్రయోజనరహితము లని నుడువవలసియున్నది. విమానములన్న వింతగా నింతవర కుండియు నిపుడు సాధారణవిషయమైనట్లు సరస్వతియే పోతనకు స్వాతంత్ర్యపథంబు గఱపుట, యొకసారి యన్నమువడ్డించుట, విష్ణువువరాహావతారమున రాజభటులను పాఱద్రోలుట, మున్నగువిషయంబులు నమ్మనివారికి భ్రాంతిగా దోచినను, నట్టిభక్తుఁడే, నేడు మహిమలఁ బ్రదర్శించిన నమ్మఁగల్గుదురు. కొందఱు నమ్మెదువారుగను మఱికొందఱు సంశయగ్రస్తులుగా నుండినను, పోతన మహాత్ముఁడగుట నిస్సందేహము.

పోతన యాంధ్రప్రపంచమునకును తద్ద్వారా ప్రపంచమునకు నర్పించిన సందేశ మెద్ది? భక్తిప్రాధాన్యైకేశ్వరోపాసనాద్వైతతత్త్వావలంబనముఁ గల్గి, సాత్త్వికగుణవిశిష్టమగు నిష్కామకర్మయోగముచేఁ బరమపదరూపంబగు జీవయాత్రనుఁ గడతేరి మానవుఁడు సుఖింపవలయు ననుటయే యీతని సందేశము.

గీ. “కర్మతంత్రుఁ డగుచు ◆ గమలాక్షుఁ గొల్చుచు
నుభయనియతవృత్తి ◆ నుండుచుండ
చెడును గర్మమెల్ల ◆ శిథిలమై మెల్లన
ప్రబలమగుచు ◆ విష్ణుభక్తి చెడదు”

మొదలగుకథాంత్య తీర్మానపద్యంబులం దెల్ల నీయర్థమే ప్రతిధ్వని నిచ్చుచున్నది.

వాఙ్మయస్థానమున పోతనపదవి యేది? ప్రపంచకవులగు వాల్మీకి వ్యాసామరు (Homer) లకు గాని వారికి గ్రిందిమెట్టుననే యుండు కాళిదాసు దాంతి (Dante) ఫూరిదర్సి (Furdnsic) శకవీర (Shekspeare) గాధి (Goethe) ప్రభృతులకుఁగాని పోతన్నఁ బోల్చుటకు, భాషాంతరీకరణకళంకంబొకటి యాతనిని బాధించుచున్నది. మహాకవికి స్వకీయకల్పన విశ్వభావనము కళాచాతురీకల్పిత సర్వసహృదయ హర్షోత్కర్షము (Originality universality and everlasting artistic pleasure) లావశ్యకంబులు. తుదిరెండుగుణములచే పోతన్నను కవిశ్రేష్ఠునిగా నిర్ణయింపనగునుగాని మొదటిగుణముఁ బరామర్శించి పోతన భాషాంతరీకరణకర్త కాదని చెప్ప వలనుపడదుగదా! ఎట్లయిననేమి? ఆంధ్రసరస్వతికి రూపకల్పనఁ జేయగోరు చిత్రకారు లున్నచో ననన్యసాధ్యార్థగభీరతయును వ్యాకరణవైచిత్ర్యసమంచితపదప్రయోగపటిమయు గల తిక్కన ప్రసన్నవదనముగను రసోత్కృష్టగరిమయు సుకుమారరచనాప్రసన్నతయు గల పోతనయే హృదయముగను ఏర్పరుపవలసియుండును. తిక్కన్న పోతన్నల మించు కవి జనించువఱకు ప్రపంచదేశభాషామతల్లు లెల్లయు నొక్కసమావేశంబు గావించుటయే యెప్పుడేని తటస్థించినచో నాంధ్రవాణి కనపాయులై వెన్క నరుగుట కిర్వురుమాత్రమే సర్వవిధముల నర్హులు. వారే తిక్కన్న పోతన్నలు. యోగ్యతనుఁబట్టి యాంధ్రసారస్వతమునఁ దిక్కనప్రథముఁడు పోతన్న ద్వితీయుఁడు. తక్కుంగలవారలు మిగిలినస్థానముల నలంకరింపదగినవారు?

చ. తెలిసియొ, బాల్యధీఫలమొ ◆ దేల్చితి నింత భవద్విచర్చనం
బలఘుయశోవిభూతియు మ◆హాత్మ్య మనంతముగాఁగ గల్గు నీ
లలితపదప్ర యోగరస ◆ లాలితసత్కవితామతల్లి నే
నలతిగఁజేయ నాపయిని ◆ నాగ్రహ మూనక తొల్లియట్ల న
గ్గల మగు బుద్ధిదైన్యమిడి గైకొను ◆ పోతన నా నమస్కృతుల్.

క. నీ మహితకవిత నెఱుఁగన్
బామరుఁడగు నాకుఁ గాని ◆ పని, దుస్సహ తే
జోమాన్యుని రవిఁ జూడఁగ
నేమానవునకు సుసాధ్య ◆ మిలఁ బోతన్నా!

సీ. కాటుక కెప్పలఁ ◆ గన్నీ రురవడింప
యాంధ్రవాణియె వచ్చి ◆ యఱయు మెల్ల
రఘువంశకలశాబ్ధి ◆ రాకాసుధాంశు డే
యలవడని కవిత్వ ◆ మల్లుటెల్ల
గురుముఖంబున విద్య ◆ నరయకయేబుట్టు
రసభావ విస్పుమర రచన ◆ లెల్ల
అతిశయభక్తి ◆ భావానుపోషణపార
వశ్యోత్థసుకుమార ◆ పదము లెల్ల
గీ. నీకె చెల్లును గాక య◆స్తోక శేము
మీప్రభావంబునఁ బ్రబంధ ◆ శేఖరులకు
భావికవులకుఁ జూపితి ◆ త్రోవలెల్ల
ప్రణుత తత్త్వార్థభాషి! ◆ పోతనమనీషి!

సుకవీశ్వరుల ప్రశంస

శ్రీయుత నిడుదవోలు వేంకటరమణ గారు

సకలామోద రసప్రవర్షిత వచ।స్సౌందర్య మేపారగా
నకలంకం బగు భావసంపదను కా।వ్యశ్రేణి నిర్జింపుచున్
ప్రకృతిగ్రంథ రహస్యశోధనకళా । పారీణులైనట్టి యా
సుకవిశ్రేష్ఠుల నాశ్రయించెదను సం।శుద్ధాంతరంగంబునన్.

చ. అలయక దీక్షఁబూని కవి।తామృతవాహినిచే జగంబునన్
జెలఁగెడి మానవాళిఁ జిర।జీవులఁ జేసి యమూల్య కావ్య భూ
షలఁ దనియించి వాక్సతి వి।శాలయశోంబర మధ్యమందు ని
శ్చలగతి వెల్గు సత్కవులు । సంస్మరణీయులు గారె నిచ్చలున్.

సీ. మహికర్ణ మకరంద । మాధురీమహిమంబు, దలపించు నీముద్దు । పలుకులోన
నవనవోన్మీలిత । భువనసంజాతంబు, వలపించు నీదు భా।వంబులోన
ప్రాలేయకిరణసం।భవసుధాజాలంబు, మఱపించు నీగాన । మహిమలోన
సకలకలాన్వితా।ధికసౌధరాజంబు, హవణించు నీదు కా।వ్యంబులోన

గీ. ఎంత యానంద మున్నదో । యెఱుఁగగలమె?, ఎంత మాహాత్మ్య మున్నదో । యెఱుఁగగలమె?
సర్వ మెఱిఁగిన యొక్క యీ।శ్వరుఁడు దక్క, సకలకల్యాణగుణసాంద్ర! । సుకవిచంద్ర!

గీ. అఖిలజగముల । కాధార మైనయట్టి, సత్యము నెఱింగి పరమార్థ।సార మెఱిఁగి
ఎఱుఁగఁదగువాని నెల్లను । నెఱిఁగినట్టి, సకలకవివర్యులకు నమ।స్కారశతము.

గీ. కవితచేతనె జగములు । గలుగుచుంట, జగములుం గవిచేతనె । సాగుచుంట
కవిత కెఱుఁగని చిత్రసం।గతులు గలవె?, కవితచేఁ జెందరాని స।ద్గతులు గలవె?

గీ. అమలతర కీర్తిమయశరీ।రములనుండి, అసువులు దొఱంగకుండ కా।వ్యామృతంబు
జీవరసమును పోసి పో।షించువారు, కవులుగాక మఱెవ్వరు । గలరు జగతి.

గీ. జీవములు నిల్పు నిర్మలో।జ్జీవరసము, భువనమోహనకరము స।మ్మోదరసము
పరులకేగాని తమకునై । పాలుగొనరు, జగతి నుపకృతి కవులకు సహజగుణము.

గీ. చంచలం బగు విశ్వప్ర।పంచమందు, నిక్కవంబుగ నిలుచువాఁ । డొక్క కవియె!
కాలపురుషుని దండ ప్ర।ఘాతమునకు, జెక్కుచెదరక నిల్చువాఁ । డొక్క కవియె!

గీ. ప్రకృతి యనునట్టి యీ మహా।గ్రంథమందు, నొక్కపుటమైనఁ ద్రిప్పువాఁ । డొక్క కవియె!
పెక్కురీతులు దాల్చు నీ । పృథివియందు, నొక్కరీతిగ నుండువాఁ । డొక్క కవియె!

గీ. దిక్కులెల్లను నిండి పెం।పెక్కు వెలుఁగు, చక్కఁగాఁ జూచినట్టివాఁ । డొక్క కవియె!
అట్టి కవికన్న నెవ్వరీ । యవనియందు, ధన్యు లతులితమతులు స్వ।ధర్మపరులు.

“ఏకో రసః కరుణ ఏవ”

బసవరాజు వేంకటప్పారావు గారు బి. ఏ.

ఏకో రసః కరుణఏవ నిమిత్తభేదా ద్భిన్నః పృథక్పృథగివాశ్రయతే వివర్తాన్,
ఆవర్త బుద్బుద తరంగ మయాన్వికారా నంభోయథా సలిలమే వహి తత్సమస్తమ్.
(భవభూతికృత ఉత్తరరామచరితము.)

రసములం దెల్ల కరుణయే రసమా? ఔరా యేమి యీభవభూతి యభిమానము? ఇతనికి నిజముగ సంస్కృత కావ్యలక్షణము తెలియ దందుమా? లేక తానేమో ఉత్తరరామచరితము నాటకముగ వ్రాయుచు అందు కరుణరసమే స్థాయీభావముగ గ్రహించియుండిన కారణముననే స్వాభిమానప్రేరితుఁడై, స్వోత్కర్ష ప్రకటన కాంక్షాపరతంత్రుఁడై యిట్లు వ్రాసె నందుమా? లేకున్న కరుణతక్క వేఱు రసమే లేదని మనఃపూర్వకముగ నమ్మి యీవిధమున వ్రాసెనందుమా? భవభూతితోపాటు మనము కూడ రసములం దెల్ల కరుణయే రస మని యొప్పికొందుమా?

మున్ముందు శ్లోకభావమును గ్రహింప యత్నింతము. రస మనఁగ కరుణయే రసము. ఈ భావమునే మఱొక విధమున స్ఫుటముఁ గావింపవచ్చును. లోకములో నెల్ల ఒక్కటే యనఁదగు రస మేది యని ప్రశ్నింప కరుణయే యని భవభూతి ప్రత్యుత్తర మొసఁగుచున్నాఁడు. “మంచిదే. అంతవఱకొప్పికొందము. కాని కరుణ కాక ప్రపంచమున నితరరసము లెన్నియో యనుభూతము లగుచున్నవి కదా? ఈరసము లన్నియు నెచ్చటనుండి వచ్చినవి?” అని జిజ్ఞాసువు ప్రశ్నింపక మానఁడు. అందులకు భవభూతి యేమని సమాధాన మొసఁగుచున్నాఁడు? “ఓయి అమాయికుఁడా! లెక్కకు మిక్కిలిగఁ దోఁచు రసము లన్నియు కరుణకన్న వేఱగు రసము లని తలంచుచుంటివా? పొరపాటుసుమీ! నిమిత్తభేదములవలన, అనఁగ రసమునకు కారణభూతులును లక్షీభూతులు నైన వారియొక్క ఉపాధిభేదముల మూలమున, భిన్నమై కొంతకొంత వేఱుగఁ దోఁచురూపములఁ దాల్చుచున్నదే కాని రస మనఁగ కరుణ యొక్కటే సుమా? ఎట్లంటేని చూడుము. జలము సుడిగుండములో తిరుగుచున్నపుడు, బుడగలు తరఁగలు మొదలగునవి యెన్నో కన్నుల కగపడును. అవి యన్నియు జలమే కదా? సుడిగుండము నాశ్రయించిన కారణముననే కదా జల మీవికారముల, ననఁగ రూపాంతరములను, పొందినది? కావున నిప్పటికైన కరుణ యొక్కటియే రస మనియు మిగిలిన రసములు, అనఁగ కరుణ కాక వేఱైన వని నీవు తలఁచు రసములు, అన్నియు ఉపాధిభేదజనిత రూపాంతరములే యనియు తెలిసినదా?” యని నచ్చ జెప్పుచున్నాడు.

కాని, యెట్లో యొకట్లుగ మనస్సును సమాధానపఱచికొని కరుణ యొక్కటియే రస మని యొప్పికొందు మన్న లాక్షణికు లూరకుండరు కదా? “వీరశ్శృంగార యోరేకః ప్రధానం యత్రవర్ణ్యతే” అని మహాకావ్య నాటకాదుల లక్షణముగ నిర్వచించిరే! వీర శృంగారములలో నొకటే కావ్యమునఁ గాని నాటకమునఁ గాని ప్రధానముగ వర్ణింపవలెనని కదా లాక్షణికులు శాసించిరి! ప్రజలకు రాజశాసనమువోలె కవులకు లాక్షణికుల శాసనము ననుల్లంఘ్యము కదా? లక్షణ విరుద్ధముగ నేఁటికీభవభూతి యొకఁడు కరుణయే రసమని నిర్ణయించి దానినే తన యుత్తరరామచరిత నాటకమునఁ బ్రధాన రసముగఁ బోషించినా డన్నంత మాత్రమున బుజము లెగురవేసి లాక్షణిక శాసనము నతిక్రమించి భవభూతితోపాటు తోడిదొంగలుగ (*bettor's అని భావము) మనము దారుణ లాక్షణిక శాతాసిహతికి గుఱి యగుదుము కదా? అయ్యో బుగ్గను నమ్ముకొని నట్టేట దుమికి నట్లైనదే మనగతి! కరుణ యొకటియే రస మని యీతఁడు చెప్పినంతమాత్రమున నేదో మొగమాటముచే నొప్పికొని యేల యీలాక్షణికులచేతఁ జిక్కి సిలుగుల పాలైతిమి?

మొదటి ముద్దాయి యగు భవభూతి తుండు తుపాకి లేకుండ నెగురఁగొట్టుచున్నాఁడు. “ఎదుటి పక్షపు న్యాయవాదియొక్క కేసంతయు అబద్ధము. నా కేసంతయు

నిజము. కావున వెంటనే కేసు నాపక్షమున డిక్రీయీయావ లెను. మీరు డిక్రీయీయకున్న అపీలు కోర్టులో తప్ప కుండ నా పక్షముననే డిక్రీయిచ్చితీరుదు" రని పల్కు న్యాయవాదివలె వాదించుచున్నాఁడు.

" ఏకో రసః కరుణఏవ నిమిత్తభేదా
ద్భిన్నః పృథక్పృథగి వాశ్రయతే వివర్తాన్.

అను నది నాకేసు. అందులకు తీర్పు

" ఆవర్తబుద్బుదతరంగమయాన్ వికారాన్
అంభోయథా సలిలమేవహి తత్సమస్తమ్.

అనుసదియే. కావున నావాదమే నిజమైనది. ప్రతిప క్షులవాదము నిరాధారమైనది. ఇందులకు మీ రంగీక రింపక నాకావ్యమును త్రోసి రాజందురా నాకేమియు భయములేదు. ఇదిగో అపీలు చేయుచున్నాను.

" యేనామ కేచి దిహ నః ప్రథయన్త్యవజ్ఞాం
జానంతితే కిమపి తాన్ప్రతి నైవయత్నః
ఉత్పత్స్యతేస్తి మమకోపి సమానధర్మా
కాలోహ్యయం నిరవధి ర్విపులాచ పృథ్వీ "

మీకు నా కావ్య రసము రుచించకపోయిన నాకేమియు లోటులేదు. దానిని గ్రోలి పరవశులై తాండవము సల్పువారు ముందు పుట్టకపోరు. కాలమున కంతు లేదు కదా! ఈ పృథ్వి విశాలము కదా? మరేమియు భయ ము లేదు పొం డని లాక్షణికులను బోకరించి మరీ వాదించుచున్నాఁడు. పోసి మన మేదైన క్రొత్తమార్గము నాలోచించి సవినయముగ వాదించి తప్పించుకొందమా? ఇట్లు మనవిఁ జేసికొందము.

"రసిక శిఖామణి వగు నో న్యాయ నిర్ణేతా! మా మనవి చిత్తగింపుము. స్థూలదృష్టితోఁ జూచువారికి. మా భవభూతి లాక్షణికులయాజ్ఞ నతిక్రమించి తమశాసనము బారికి గురియైనట్లు కన్పించును. కాని సూక్ష్మముగఁ బరిశీలించిన నతఁడేమియుఁ దప్పుఁ గావింపలేదనియు రస మనఁగ నేమో, కరుణ శృంగార వీర రసముల నేమో తెలియకపోవుటయే యీనిందకుఁ గారణమనియు విశదమగుచు. ప్రప్రథమమున రస మన నేమో తెల్పెదము. రస్యత ఇతి రసః అనియు, రసః సఏవ స్వాద్యత్వాద్, రసికస్యైవ వర్తనాత్ అనియు రసరహ స్యవేత్తలు నిర్వచించి యున్నారు. రసమునకు రుచి కల్గించుటయే ముఖ్య లక్షణము. అట్టి రుచి అనుభవ శాలికే కలుగును. అనఁగ జన్మాంతర సంస్కారవా నాబలము కలిగిన యనుభవ రసికుఁడే రసము నను వింప గలుగును. అట్టిరసికునే రసము రంజింపజేయు వస్తు విశేషమును తిలకించినపుడు అనుభవరసికుఁ డగ వానికి కలుగు భావమే రసము. వస్తువును తిలకించని రసము జనింపదు. జన్మాంతర సంస్కారము కాని, అ మపక్షమున నిహజన్మసంస్కారము కాని లేనివాఁ వస్తువును తిలకించి నంతనే భావము, అనఁగ రస జనింపదు. అందుకనియే కదా కాళిదాసు—

"అధరస్యమధురిమాణం కుచకాఠిన్యం దృశోశ్చతైక్ష్ణ్యంచ,
కవితాయాః పరిపాకం హ్యనుభవరసికో విజానాతి"

యని నిష్కర్షగఁ బలికెను? జన్మాంతర సంస్కా బలమున రసపరవశుఁడై కావ్యగానము సల్పునతఁ సహజకవి. ఇహజన్మసంస్కారముచే రసానుభవమ నొందు నతఁడు పండితకవి కాని కేవలపండితుఁడు కా యగును.

ఈ ప్రసక్తి యేలయందురా వినుఁడు. రసమ జన్మాంతరసంస్కారబలముచే జనించునని యంగీకరిం నచో మా వాదముయొక్క ప్రాతిపదిక నంగీకరిం యట్లే. జన్మాంతరసంస్కారబలసమన్వితుఁ డగు క యేదేనివస్తువును దిలకించినపు డది యాతనికొక ప్రత్యే రూపముదాల్చినట్లు కన్పించి యాతనియం దొక ప్రత్యే భావమును జనింపఁ జేయును. అతనికి సంబంధిం నంతవరకు అతనికి గోచరించు రూపమే వస్తువు యొక్క సిద్ధముగు రూపము. ఆతనిమనమున జనించు రసమే ల ర్శనమువలన జనింపఁదగిన రసము. వెనుకటి కొకడు "నీభార్య కోతివలె నున్నదేమిరా" యన వెంటనే "ఓరీ నాకన్నులు పెట్టుకొని చూడు" మని రెండవవాఁ పూర్వపక్షము చెప్పెనట. అట్లే కవి విషయము కూ ఒక్కొక కవికి జన్మాంతరసంచితపరిపాకమున ప్రకృ ఆనందమయముగ గన్పట్టును. వెనుకటికి మా గురువ రాధాకృష్ణన్ గారు "కడుపునిండ భోజనము చేసినవాఁ ప్రపంచముననున్న తోడిమానవులను దయార్ద్రహృదయ మున మన్నించును. ఆకలిచే మటమటమాడువాఁ కాని, విచారసంక్షుబ్ధ మనస్కుఁడు కాని, అపచా క్షుద్ధాంతరంగుఁడు కాని తోడిమానవుల లోపములు నిష్కరుణతో ఖండించు" ననియు పల్కుచుండెడి వా షేక్స్పియర్ మహాకవి జూలియస్ సీజర్ అనునాటకము

"Yon Cassius hath lean and hungry looks, I fear him."

అని వచించి యున్నాడు. మరియొక్కనికి ప్రపంచము విచారజనకమగును. ఒకడు పుట్టుకతోడనే మానవకల్పితనియమశృంఖలల నొక్కపెట్టున త్రెంచివేయవలెనను స్వాంతత్ర్యేచ్ఛతోడనే జన్మించి షెల్లీకవివోలె సాంఘికనియమముల నెల్ల తృణీకరించి తుదకు విషాదజనకమగు పరిణామము నందును. మఱియొకడు ప్రకృతి ధర్మములను మానవకల్పితము లగు సాంఘిక ధర్మములను సమన్వయము కావించి సమరసబుద్ధితో ననుభవించి జీవితసంరంభమున విజయము నొందగలుగును. కావున సుఖదుఃఖ, ఆనంద విచారాది విభేదములన్నియు అనుభవించువాని పూర్వజన్మవాసనను బట్టి యనుభూతము లగుచుండును. మానవప్రకృతు లనంతము లగుటచే నిట్టి రసవిభేదము లనంతము లగును. ఎవని కెట్లు రస మనుభూత మగునో అట్లేయాతఁడు వర్ణించును. అందుచే నీవు శృంగారమునే వర్ణించుము, వీరరసమునే వర్ణింపుము అని శాసనముఁగావింపఁజూచుట లాక్షణికనిరంకుశాధికారధూర్వహణము మాత్రమే యగును. నిజముగ నిట్టి విషయమున స్వాతంత్ర్య మెవ్వరికైన నుండదగు ననినచో నదియొక కవికేఁ గాని తదితరులకుఁ గాదు. అందుకనియే కదా “ నిరంకుశాః కవయః”అని మనవారును,“ Poets are the unacknowledged legislators of the world ” అని షెల్లీ మహాకవియు నుద్ఘోషించినారు? ఈభావమే—

“ కవుల బంధింపగల్గు శృంఖలలు లేవు,
వారె సర్వలోకములకు ప్రభువు లఱియ ”

ననుచు నిరాఘాటముగ దెల్పవచ్చును గాదే! భవభూతి అత్యంతస్వాతంత్ర్యప్రియుఁడు. లాక్షణికుల యడుగులకు మడుగులొత్తు వాఁడు కాఁడు. అట్టిభాగ్యము కాని దౌర్భాగ్యము కాని ఇతరులకు పట్టవలసినది భవభూతికి మాత్ర మెన్నటికిని కాదు. ఎదుట సాక్షాత్కరించిన రసస్వరూపమును తోడివారి లాలింపులకుఁగాని పైవారి బెదరింపులకుఁగాని క్రిందివారి యీసడింపులకుఁగాని లొంగక యథాదృష్టముగ చిత్రించిన కవిశేఖరుఁడు. ఆతనిహృదయమునకు కరుణకన్న వేరురసము లేదని యనుభవైకవేద్యమగుటచేతనే యతఁ డట్లు వ్రాసెను. అతని హృదయమునకే యనుమాట యేమి? ఆదికవియగు వాల్మీకి తమసానదీతీరమున క్రౌంచమిథునమునం దొకటి కిరాతునిచే వధింపఁబడుటఁ గాంచి యార్ద్రీభూతహృదయుఁడై, అనుకంపాచకితాంతరంగుఁడై తోడనే ఆకస్మికప్రత్యవభాసమును, అవ్యతికీర్ణరూపమును నగు భావమును దేవభాషలో, ననుష్టుప్ ఛందరూపమున—

“ మానిషాద ప్రతిష్ఠాం త్వ
మగమః శాశ్వతీ స్సమాః
యత్క్రౌంచ మిథునా దేక
మవధీః కామమోహితమ్. ”

అనుచు కరుణరసము జగము నంతయు కరగింప నాక్రోశ మొనరించెను. తోడనే బ్రహ్మ ప్రత్యక్షమై యతనిని—

“ఋషే! ప్రబుద్ధోసి వాగాత్మని,
తత్ బ్రూహి రామచరితం,
అవ్యాహతజ్యోతి రార్షం
తే చక్షుః ప్రతిభాతి. ఆద్యః కవి రసి.”

యని యాదేశించి యాశీర్వదించి యంతర్హితుఁడయ్యెను. అనంతరము వాల్మీకి యాశ్లోకమునే ప్రాతిపదికగ గ్రహించి శ్రీరామచరిత్రమును రచించి ధన్యుఁడై సంస్కృతకవులకు కల్పవృక్షమును ప్రసాదించియేగెను. ఆ కల్పవృక్షఫలములనే కాళిదాసు భవభూతి, శంకరుడు మొదలగు మహాకవులు భుజించి తద్రసగ్రహణ పారవశ్యమున కావ్యగానముఁ జేసిరి. అట్టివాల్మీకినే లక్ష్యమున నుంచికొని రామచరితమును వ్రాసి ధన్యుఁడు కాదలచిన భవభూతికి- రామజీవితమున లీనమైపోయిన భవభూతికి- కరుణతక్క నన్యరసములు గోచరించునే? అది యతనికి భగవంతుఁడు ప్రసాదించిన రసము. అదియే అతని జీవితమును సర్వమును చలింపఁజేసినరసము. అందుచేతనే అతఁడు“ఏకో రసః కరుణ ఏవ”అనియుద్ఘోషించెను. తక్కిన రసములన్నియు కరుణయొక్క రూపాంతరములే యని సమర్థించెను. ఏ యితివృత్తమునకు తగినరసమా యితివృత్తమునకే. ఏకవికి ప్రసాదింపఁబడిన రసమా కవికే గ్రాహ్యమగును కాని అలంకారికనియమితములగు రసములు కావు. కవికి ప్రసాదింపబడిన రసమును ఆలంకారికుఁడు కోరురసమును నొకటైయైన ఆలంకారికునిదే యదృష్టము. వెనుకటికి “రోగియు పాలే కోరెను. వైద్యుడును పాలే యొసగె” ననులోకోక్తి కలదు. అట్టియాలంకారికులకు శరణ్యుఁడు కాళిదాసే! అతఁడు తన నాటకముల శృంగారమునే యుపయోగించి తన మర్యా

దను ఆలంకారికుల మర్యాదనుకూడ కాపాడెను. అందుకనియే మన లాక్షణికు లెల్లరును "కవికులతిలకః కాళిదాసః" అని పొగడుట. కాళిదాసు సమకాలికసాహిత్యసంప్రదాయముల ప్రతిఘటించు వాఁడు కాఁడు. ఉన్నవారి కనుగుణముగనే తన ప్రజ్ఞను కనుబఱచినాఁడు. ఆపరితోషా ద్విదుషాం నసాధుమన్యే ప్రయోగవిజ్ఞాన" మ్మని నమ్మువాఁడు. భవభూతి స్వేచ్ఛాప్రియుఁడు. అవసరమైన సమకాలికసంప్రదాయముల తిరస్కరించి నిజమనోగతభావమును యథానుభూతముగ వర్ణించు ఖండితస్వభావము కలవాఁడు. కవుల సంఖ్య యనంతము. వారనుభవించు రసములును తద్రసముల కాశ్రయము లగు నితివృత్తములును ననంతములు. అనంతో వైరసః అను మాట సిద్ధాంతము. వీరశృంగారములు మాత్రమే కావ్యమున ప్రధానరసములుగ నుండవలెననుట పొసగనిదియు కవికావ్యప్రకృతివిరుద్ధమును నగు మతము. ఈ విషయమున కవియొక్క విషయసాక్షాత్కారమే - రససాక్షాత్కారమే-అంతఃకరణ ప్రవృత్తియే- కవికి ప్రమాణము. కాని యాలంకారికనిర్వచనములు కావు. నిరంకుశాః కవయః అనుట సర్వకాలములను సర్వదేశములను సత్యము.

ఇక కరుణరసము మూలరసమును, అందుచేత నదియే యేకరస మనియు నెట్లు నిర్ధారణ జేయనగును? ఈ నిర్ధారణఁ జేయుటకు ముందు కరుణరస మన నేమో తిన్నగా గ్రహింపఁ దగును. కరుణరసము శోకమను స్థాయీభావమువలన జనించు నని కావ్యప్రకాశికాది గ్రంథములలో లాక్షణికులచే నిర్వచింపఁ బడినది. కరుణరసమనఁగ నిష్టబంధుజనవియోగజనితదుఃఖమే యని వారిమతము. ఇట్టిదుఃఖమే ప్రపంచమున సర్వత్ర మూలరస మనుట యొకవిధముగ సాహసమే యగును. దుఃఖమే మూల రస మగుచో నొక్కరామునికి మాత్రమే కాక జీవరాసుల కెల్లను—

"అద్యావసితం జీవితప్రయోజనం శూన్యమధునా
జీర్ణారణ్యంజగత్ అసారస్సంసారః కాష్ఠప్రాయం శరీరం"

అను వాక్యములు వర్తింపవలసివచ్చును. జీవరాసులెల్లను

"అశరణావయం, కింకుర్మః కాగతిః క్వగచ్ఛామః.
దుఃఖసంవేదనాయైవాస్మాసుచైతన్యమాగతం,
మర్మోపఘాతిభిః ప్రాణైః వజ్రకీలాయితంస్థిరైః.

అనుచు రామునివలె విలపించుచు తుట్టతుదకు నివృత్తిమార్గము నవలంబింపవలసి వచ్చును. ఇట్టి జగత్ప్రళయసమానమగు నవస్థ మానవులకు సహజముగ ననుభవ్యము కానలెననియు నిట్టి యనుభవమే కరుణరసమనియు భవభూతి యెన్నటికిని తలచియుండఁడు. ఇట్లు తలచియుండనిచో కరుణరసమున కింకొక యర్థమేమి చెప్పవలెనను ప్రశ్న ముదయించును. మా మతము ప్రకారము భవభూతి కరుణరస మనఁగ పరులకష్టసుఖములగని చకితమై ఆర్ద్రమగు హృదయమున జనించు ననుకంపమే య భావించెను. హృదయమున నార్ద్రత లేనివానికి కరుణ జనింపదు. కరుణ యన నొక్కదుఃఖవిషయమున జనించు ననుకంప మాత్రమే యని భావింపదగదు. ఒక అట్లు భావించినను దుఃఖానుభవములోనే అనేక తా తమ్యస్థితు లున్నవి. ఒక స్త్రీ మరణము నొందినపు భర్తకొకవిధమగు దుఃఖము పిల్లల కొకవిధమగు దుఃఖము- తల్లితండ్రుల కొక విధమగు దుఃఖము - చెలికత్తె కొకవిధమగు దుఃఖము. మిగిలిన తోడిజనుల కొక వి మగు దుఃఖము కలుగుచున్నవి. కాని వీని నన్నిటి నిమిత్తభేదములుగమాత్రమే పరిగణించి వీని నుద్బుద్ధము గావించు మూలరసము సర్వత్రాపి కరుణయే యని సాదృశ్యమును బట్టి భవభూతి నిర్ణయింప జూచెనని కొందరందురు- కాని ఇది అంత సమంజసము కాదు. దుఃఖమయ మప్పుడు జనించు కరుణయే మూలరసమని చెప్పుటకు చాల యభ్యంతరము కలదు. పైన చెప్పఁబడి దుఃఖభావములలో నొకదాని కింకొక దానికి నిసర్గముల భేదము లెన్నో కలవు. భర్తయొక్క దుఃఖము ప్రణయోద్బుద్ధము. తల్లిదండ్రుల దుఃఖము వాత్సల్యోద్బుద్ధము. పిల్లల దుఃఖము మాతృప్రేమోద్బుద్ధము. తోడిజను యొక్క దుఃఖము సాధారణానుకంపాజనితము. చెలికత్తెల దుఃఖము స్నేహోద్బుద్ధము. అన్నియు దుః ములే కావున దుఃఖమే మూలరస మనుట బియ్యా నకును పిడుగునకు ఒకే మంత్ర ముపయోగించి గును. అది కాక దుఃఖమే జీవితమునకు మూలమని దుఃఖమే జీవితసర్వస్వమనియు దుఃఖమే జీవితపరి యనియు చెప్పుట చెప్పువానియొక్క మనఃప్రవృత్తి అతని విచారమును మాత్రమే సూచించును కాని దుః మే మూలరసమని సిద్ధాంతము చేయుటకు తార్కా కాజాలదు.

అథేదం రక్షోభిః కనకహరిణచ్ఛద్మవిధినా
తథావృత్తం పాపై ర్వ్యథయతి యథా క్షాలితమపి

జనస్థానే శూన్యే వికలకరణై రార్యచరితై
రపిగ్రావా రోది త్యపిదళతి వజ్రస్యహృదయమ్.

అను శ్లోకము రాముని శోకముయొక్క తీవ్రతనే సూచింపగలుగును కాని దుఃఖాత్మ మగు కరుణయే మూలరసమని స్థిరీకరింపఁజాలదు. ఒక్క రాముని జీవితము దుఃఖమయమైనది కావున జీవితమునకు దుఃఖమే మూలమనుట హేత్వాభాసమగును. అందువలన దుఃఖమే కరుణ యనునెడల కరుణ మూలరసము కానేరదు. కాఁదగదు కూడ. ఇక కరుణ యన పరుల కష్టసుఖముల విషయమున ననుకంప. ఆర్ద్రిత, సంచలనము నొందుట, తన కష్టసుఖముల నార్ద్రానుకంపాదిభావములతో ననుభవించి యితరులకు తదనుభూతరసవాసన వ్యాపింపజేయుటయే యగుచో తప్పక యంగీకరింపవచ్చును. కాని యిట్టి కరుణకు ప్రత్యేకవిలక్షణత్వ మేమియు నుండదు. అట్టి యనుకంపాజనకశక్తి ఆర్ద్రీకరణశక్తి సర్వరసములకు కలదు. అట్టి శక్తి శృంగారమునకు కలదని కాళిదాసు చూపింపగలిగెను. శాకుంతల సౌందర్యదర్శనమొక్క దుష్యంతునికే కాక సర్వమానవప్రపంచమునకును నేత్రనిర్వాణముఁ గూర్పఁ గలుగును.

కుసుమమివ లోభనీయం యౌవన మంగేషు సన్నద్ధం
అనాఘ్రాతం పుష్పం కిసలయ మలూనం కరరుహై
రనావిద్ధం రత్నం మధునవ మనాస్వాదితరసం
అఖండం పుణ్యానాం ఫలమివ చ తద్రూప మనఘం
యా తత్ర స్యా ద్యువతివిషయే సృష్టి రాద్యైవ ధాతుః
జీవితం మే ద్వితీయం

ఇత్యాది వాక్యముల కాళిదాసునిచే వర్ణితమైన ప్రేమరసము సమస్తజీవరాసులకును మాధవీలతాసహకారములకును, పద్మినీభాస్కరులకును కువలయినీసుధాంశులకును కలదుకదా. సర్వసృష్టికిని మూలకారణమగు భావము నుదయింపజేయు శృంగారము మూలరసమని యేల నిర్ణయింప దగదని వాదించుచో కాళిదాసునకెవ్వరు ప్రత్యుత్తర మీయగలరు? సకలజీవరాసులను చలింపజేసి కడుపులు చెక్కలుగ నవ్వింపగల శక్తి హాస్యరసమునకుఁ గలదని మహాకవి షేక్స్పియర్ రాబర్ట్ బరన్స్ డికెన్స్ మొదలగు వారిచే వర్ణింపఁబడినహాస్యరసము నాస్వాదించిన వారికి గోచరింపకపోదు. ఫాల్స్టాఫ్యొక్క వేషమును చూచికాని, షేక్స్పియర్ సృష్టించిన యితరహాస్యరసపాత్రములవాక్యములనుకాని,

"The rank is but the guinea's stamp, a man is a man for a' that,"

అని వర్ణించిన రాబర్టు బరన్సు హాస్యప్రసంగములను కాని, డికెన్సుయొక్క దయాపూర్ణహాస్యభరితప్రసంగములను కాని

"Ah, take the cash in hand, and waive the rest, Oh the brave music of a distant drum"!

అనుచు ఆముష్మికసుఖాపేక్షకుల నందఱ నెగతాళిజేసిన ఒమార్ ఖాయాంయొక్క వికటహాస్యభరితవాక్యములను కాని జదివినప్పుడు ఏకో రసో హాస్యఏవ అనిపించును. మార్లో రచితమగు టాంబర్లేన్, గేతే రచితమగు ఫాస్టు మొదలగు నాటకములలోని వీరరౌద్రబీభత్స భయానకాద్భుతాది రసములలో దేని కదియే “ఏకోరసః” అను నట్లుండును. కావున నింతదూరము చర్చించుటవలన తేలిన దేమనఁగా ననుకంపాజనకశక్తియు, హృదయవిద్రవణశక్తియు ప్రతిరసమునకు లక్షణములే యనియు, కరుణకుమాత్రమే ప్రత్యేకలక్షణములు కావనియునే. నిసర్గప్రతిభాశాలియగు కవిబ్రహ్మ లెట్టి రసమునకైనను విశ్వవ్యాప్తి నొసగి అదియే మూలరసమని యెల్లరు ననుకొనునట్లు చేయఁగలరు. అందమొకరిసొమ్ము కానట్లు హృదయవిద్రవణశక్తి యేదో ఒక్క రసముయొక్క సొమ్ము మాత్రమే కాదు. కావున కరుణ యొక్కటియే రస మనునది సర్వత్రాపి సిద్ధాంతము కానేరదు. కాని భవభూతికి మాత్రము రసము కరుణ రూపమున సాక్షాత్కరించెను. అతడు కరుణ రసమును వర్ణించుటలో చూపిన ప్రజ్ఞ యనన్యసామాన్యము. అందుత్తరరామచరితమున నతడు కరుణ రసమును పోషించిన విధము శ్లాఘ్యతమము. అందుచేతనే “ఉత్తరే రామచరితే భవభూతి ర్విశిష్యతే” యని లాక్షణికులు కూడ విధిలేక చల్లచల్లగ నంగీకరించిరి. ప్రపంచమున కెంతటికైనను కాకపోయినను భవభూతికి మాత్రము “ఏకో రసః కరుణ ఏవ.”

ఇక భవభూతి కరుణరసము నేవిధముగఁ బోషించెనో, కాళిదాసునకు నితనికీ విషయమునఁ గల భేదమెట్టిదో స్థాలీపులాకన్యాయమున సూచించెదము. భవభూతియొక్క కరుణరసము వాచ్యప్రధానము. కాళిదాసుని కరుణరసము వ్యంగ్యప్రధానము. భవభూతి భావమను పండు నొలిచి తొనలను తీసి యొకతొన వెంబడి యింకొక తొనను తీసి చేతపెట్టి తినిపించును. కాళిదాసు

తొనలతో నిండియున్న పండును మాత్రము చేతికిచ్చుచు దాని నొలిచికొని తొనలను దీసి భుజించు భారమును పాఠకునికే వదలివేయును. ఈ భేదమునకుఁ గారణము స్పష్టమే. భవభూతి కరుణనే ప్రధానముగఁ గైకొని యుంటచే దానిని విప్పిచెప్పి, పెంచి, వ్యాప్తి కలిగించి యేకపుత్రునిఁబోలె పోషించెను. కాళిదాసన్ననో దానిని శృంగారరసమున కుపాంగముగ గైకొని యుంటచే తన ప్రేమమంతయు నూరక పొరలనీయక ఒక్కొకపరి వ్యంగ్యముగ-ధ్వనిప్రధానముగ-సూచించి విడచును. భవభూతికరుణరసము తల్లిప్రేమవలె యూరక పైకుబుకుచుండును. కాళిదాసుని దన్ననో తండ్రిప్రేమవలె గంభీరమై యొప్పును. భవభూతికరుణసముద్రము నిరంతరతరంగసంక్షుభితము. కాళిదాసునిదో ప్రశాంతగంభీరము. అగాధము. భవభూతియొక్క కరుణరసపోషణశక్తి విషయమునే యాధారము జేసికొని దానిచేఁ బరిమితమై యొప్పును. కాళిదాసన్ననో యవకాశము చేఁజిక్కినప్పుడెల్ల భూమ్యాకాశముల తాళము వాయించుచు, షేక్స్పియర్ చెప్పినట్లుగా—

"The Poet's eye in a fine frenzy rolling, Doth glance from earth to heaven and heaven to earth".

అను వాక్యమునకు లక్షీభూతుఁ డగుచున్నాఁడు. తారతమ్యమును జూపించుటకుఁ గాక యిరువురి మార్గముల యందుగల భిన్నత్వమును సూచించుటకు మాత్రమే కొన్ని యుదాహరణము లొసఁగి వానిపై యభిప్రాయము లొసఁగు భారము పాఠకులకే వదలివైచెదము.

కాళిదాసు:—

శివశిరసి శిరాంసి యాని రేజుః
శివశివ! తాని లుఠంతి గృధ్రపాదైః
అయిఖలు విషమః పురాకృతానాం
భవతిహి జంతుషు కర్మణాం విపాకః.

మా మాకాశప్రణిహితభుజం నిర్దయాశ్లేషహేతో
ర్లబ్ధాయా స్తే కథమపి మయా స్వప్నసందర్శనేషు
పశ్యన్తీనాం నఖలు బహుశో న స్థలీదేవతానాం
ముక్తాస్థూలా స్తరుకిసలయే ష్వశ్రులేశాః పతంతి.

ఉద్గలితదర్భకబలా మృగ్యః
పరిత్యక్తనర్తనా మయూరాః
అపసృత ఇవ పాండుపత్రాన్
ముంచం త్యశ్రూణీవ లతాః,
కథ మేష్యతి మమశోకః
నీవారబలిం విలోకయతః.

యాస్య త్యద్య శకుంతలేతి హృదయం సంస్పృష్టముత్కంఠయా
కంఠః స్తంభిత బాష్పవృత్తికలుష శ్చింతాజడం దర్శనం
వైక్లబ్యం మమ తావ దీదృశ మిదం స్నేహా దరణ్యౌకసః
పీడ్యంతే గృహిణః కథం ను తనయావిశ్లేషదుఃఖై ర్నవైః.

ధూమజ్యోతిస్సలిలమరుతాం సన్నిపాతః క్వ మేఘః
సందేశార్థాః క్వ పటుకరణైః ప్రాణిభిః ప్రాపణీయాః
ఇ త్యౌత్సుక్యా దపరిగణయన్ గుహ్యక స్తం యయాచే
కామార్తాహి ప్రకృతికృపణా శ్చేతనా చేతనేషు.

త్వామాలిఖ్య ప్రణయకుపితాం ధాతురాగై శ్శిలాయాం
ఆత్మానంతే చరణపతితం యావదిచ్ఛామి కర్తుమ్
అ స్రై స్తావ న్ముహు రుపచితై ర్దృష్టి రాలుప్యతేమే
క్రూర స్తస్మి న్నపి నసహతే సంగమం నౌ కృతాంతః.

అయి జీవితనాథ జీవసీ
త్యభిధాయోత్థితయా తయా పురః
దదృశే పురుషాకృతిః క్షితౌ
హరకోపానలభస్మ కేవలమ్.

భవభూతి:—

అయం తావ ద్బాష్ప స్త్రుటిత ఇవ ముక్తామణిసరో
విసర్పన్ ధారాభి ర్లుఠతి ధరణీం జర్ఝరకణః
నిరుద్ధో ప్యావేగ స్స్ఫుర దధరనాసాపుటతయా
పరేషా మున్నేయో భవతి చిర మాధ్మాత హృదయః.

తత్కాలం ప్రియజన విప్రయోగజన్మా
తీవ్రోపి ప్రతికృతివాంఛయా విసోఢః
దుఃఖాగ్ని ర్మనసి పున ర్విపచ్యమానో
హృన్మర్మ వ్రణఇవ వేదనాం తనోతి.

ఏతస్మి న్మదకలమల్లికాక్షపక్ష
వ్యాధూతస్ఫురదురుపుండరీకభాగాః
బాష్పాంభఃపరిపతనోద్గమాంతరాళే
సందృష్టాః కువలయినో మయా విభాగాః.

శైశవా త్ప్రభృతి పోషితాం ప్రియాం
సౌహృదా దపృథగాశ్రయా మిమాం
ఛద్మనా పరిదదామి మృత్యవే
శౌనికే గృహశకుంతికా మివ.

అపూర్వకర్మచండాల మయి ముగ్ధే విముంచ మాం
శ్రితాసి చందనభ్రాంత్యా దుర్విపాకం విషద్రుమమ్.

విస్రంభా దురసినిపత్య జాతనిద్రా
మున్ముచ్య ప్రియగృహిణీం గృహస్య శోభాం

ఆతంకస్ఫురిత కఠోరగర్భగుర్వీం
క్రవ్యాద్భ్యో బలి మివ దారుణః క్షిపామి.

చిరా ద్వేగారంభీ ప్రసృతఇవ తీవ్రో విషరసః
కుతశ్చి త్సంవేగా త్ప్రచల ఇవ శల్యస్య శకలః
వ్రణో రూఢగ్రంథి స్స్ఫుటిత ఇవ హృన్మర్మణి పునః
ఘనీభూతశ్శోకో వికలయతి మాం నూతన ఇవ.

దళతి హృదయం గాఢోద్వేగం ద్విధాతు నభిద్యతే
వహతి వికలః కాయో మోహం నముంచతి చేతనాం
జ్వలయతి తనూ మంతర్దాహః కరోతి నభస్మసా
త్ప్రహరతి విధి ర్మర్మచ్ఛేదీ నకృంతతి జీవితం.

వేలోల్లోలక్షుభిత కరుణోజ్జృమ్భణ స్తంభనార్థం
యోయోయత్నః కథమపి సమాధీయతే తంత మంతః
భిత్త్వాభిత్త్వా ప్రసరతి బలాత్కోఽపి చేతోవికార
స్తోయ స్యేవా ప్రతిహతరయ స్సైకతం సేతుమోఘః.

హాహా దేవి! స్ఫుటతి హృదయం ధ్వంసతే దేహబంధ
శ్శూన్యం మన్యే జగద విరళజ్వాల మంతర్జ్వలామి
సీదన్నంధే తమసి విధురో మజ్జతి వాంతరాత్మా
విష్వఙ్మోహ స్థగయతి, కథం మందభాగ్యః కరోమి!

ఈ శ్లోకము లన్నిటి భావవిశేషములను సరిపోల్చి విమర్శించి చెప్పజూచుట గ్రంథవిస్తరభీతివలనను, అట్టి పని పాఠకుల రసికత ననుమానించుట యగునేమో యను శంకచేతను సూచనల గావించినదానితోడనె తృప్తిజెంది విరమించుచుంటిని. పాఠకులు మదభిప్రాయముల సాదర బుద్ధితో పరిశీలింతురు గాక.

శరద్రాత్రి

కా. శివయోగానందరావు గారు

పండువెన్నెల లెల్లెడ నిండుకొనియె.
కంటి కింపుగ నుండె నక్షత్రపంక్తి
అద్దమున కన్న నిర్మలంబైన గగన
జలధిఁ దోఁగుచునున్న నిశాచరుండు
రమ్యముగ నుండె శారదరాత్రి వేళ
ప్రకృతియంతయు శాంతభావమును దాల్చె.

* * * *

కోమలంబైన పూలతాకుంజములను
పచ్చనౌ చెట్ల యాకులఁ జొచ్చి లోన
పాన్పుపైఁబడి కిటికిచువ్వలను దాటి
పొడలుపొడలుగ చంద్రికల్ పొల్పుమీఱి
హృదయమున కెంతయో ముద మొదవుచుండ.

* * * *

ప్రియుని నెడబాసి నొంటి జీవించుచుండి
కాలమును బుచ్చు విరహిణి కలముబూని
ప్రేమలేఖను లిఖియింపగా మొదలిడి
దీర్ఘయోచనలను మున్గి తేలుచుండి
తన్మయత్వముఁ జెందగ తనువు మఱచి
ప్రకృతి శాంతములోన విశ్రాంతి గాంచె.

నిర్మలంబుగ నున్న కోనేటినీట
కళలఁబర్వుచుఁ జంద్రుఁడుఁ గాంతి గులుక
చూచుచుండెను నెమ్మోముసోయగంబు.
కాంతు డేతెంచ నూత్నవికాస మొంది
కలువపూవులు వికసించె. గంధవహుఁడు
సార తరులతాఫలపుష్ప సౌరభముల
సరగఁదాలిచి నీటను స్నాన మాడి
కదల లేకుండుటను మందగతిఁ జరించె
గాలితాకున లేచి సున్నాలవోలె
తెరలు తెరలుగ మెల్లన తీరమునకు
తరలుచుండెడి యలలమొత్తంబునందు
యామినీకాంతు డలరి యుయ్యాల లూగె.

* * * *

అక్కడక్కడ నెగిరి తళుక్కుమనుచు
వెండిముక్కలవోలె కన్పించుచుండి
నీట మున్గెడి చేపల నిస్స్వనంబు
శ్రోత్రపుటములకును విన సొంపు గలిగి
శాంతిభంగంబు గావించె జలమునందు.

శ్రీనాథసూరనలు — మరాళవర్ణనములు

మండలేముల వేంకట శాస్త్రి గారు. బి. ఏ., ఎల్. టీ.

శుచిముఖిచరిత్ర మత్యద్భుతము. వజ్రనాభునిపురమునందలి వృత్తాంతముల నెఱిఁగి తనకు నివేదింపుడని మరాళముల నెల్ల దేవేంద్రుఁడు స్వప్రయోజనసిద్ధికై పనుపఁ దనవల్లభునియనుమతి వడసి, శుచిముఖి కథలోఁ బ్రవేశించినది. సహజమగు తన మృదుమధుర వచనరచనచే నతని సంతుష్టుఁ జేసినది. తనపూర్వము నెఱిఁగించుచు—

గీ. "విను సురేంద్ర పద్మ◆జుని తేరు దివుచు సా
రంధరాఖ్యుఁ డగు మ◆రాళవిభుని
బిడ్డ నేను వాణి పెనుపంగ ◆ బెరిఁగి త
ద్విమలశిక్షుఁ గంటి ◆ విద్యలెల్ల."

అని దేవేంద్రునితోడను, బ్రభావతిని వర్ణించు నవసరమునను బ్రద్యుమ్నునితో—

ఉ. "......................అతివాఙ్మహిమాఢ్య నేను, మా
యమ్మ సరస్వతీసతి త◆నంతటిదానిగ నన్ను దిద్దుటన్."

అని తాను బ్రహ్మదేవుని రథవాహనంబైన సారంధరుం డను హంస వంశావతంసు కూఁతురగుటయుఁ దదీయసంబంధవశంబునందు వాణి పెనుపఁ బెరుఁగుటయు, తదనుగ్రహంబున దనకు నఖిలవిద్యలుం గరతలామలకంబగుటయుం జెప్పి, "శుచిముఖి" యను నామము సార్థక మనియును తనముఖము శబ్దసంస్కారపూతం బనియెంచి వాణియే యిడినదనియును తెలిపియున్నది. కవిత్వమునఁ దనకుఁగల శక్తిని మెచ్చి—

చ. ప్రబలములైన గౌతుకకృ◆పారస వత్సలతాదరంబులన్
శబలితచిత్తయై యపుడు ◆ నాకుపమాతిశయోక్తికామధే
నుబిరుదమిచ్చి తల్లిఖిత◆నూపురమున్ భువనైకమాత య
య్యబల మదంఘ్రిఁ దాఁదొడిగె◆నాబిరుదం బిది చూడు మేర్పడన్.

అని పల్కి వలయు గరువతనము నంతయు వ్యక్తపఱచినది.

ప్రభావతీప్రద్యుమ్నమున శుచిముఖియే ముఖ్యపాత్ర. ఆమె లేనియెడ కథావేగమునకు భంగము కలుగును. కథయే లేకపోవు నని నుడివినను సమంజసమై యుండనోపు. లోలుపోత్త వజ్రనాభునివలనఁ గలుగు విపత్పరంపరచే మిగుల నొచ్చిన దేవేంద్రుని మనస్తాపమును ప్రభావతీస్వప్నవృత్తాంతమును నివేదించి - యుపశమింపఁ జేసినయది. "అకించిదంచిత సహజమాధురీధురీణ వాణీరామణీయకంబు కార్యకామనీయకంబున నినుమడించి" యాహంస యీవిధమున "బిడౌజుని బిడౌజుం" జేసినది. వజ్రనాభునిపుర మన్ననో "తపమున బ్రహ్మఁ బ్రసన్నుఁ జేసిన" "మారుతాతపములకు న్నిజానుమతిఁ దక్క ప్రవేశ మొనర్పరానిది." దుర్గమ మగు నా వజ్రపురి తనకు సుసాధ్య మని తెలిపి, దేవేంద్రుని కార్యము నిర్వహించుటకు కర్హతను దెలిపినది. ఇట్టి యుత్తమప్రయో మున నచ్యుతుఁడుగూడ దృఢమనస్కుఁడై యుండు ననుటకును సిద్ధి యచిరకాలముననే కలుగు ననుటకును తార్కాణగ నీ స్వ వృత్తాంతము నివేదింపఁబడిన దని తోఁచెడిని. మఱియు నీకార్యము నేర్పుభారము తనపై నిలిచియుండుటచే, శ్రీకృష్ణునితోడ నేకాం సంభాషించి యాతని మనోధర్మమును గుర్తెఱిఁగినది. ప్రద్యుమ్నుఁ వధకు సాధన మగుటచే నతని మనోదార్ఢ్యము నెఱిఁగి యరు యుక్తమని తలచి గగనసరణి నరుగు నతనికి వినఁబడు విధమున " డితం"డని పల్కి, మరాళములతో గూడ యాదృచ్ఛికముగ వ్రాలి నటించినది. తనప్రయోజనం బతనికి దెలుపుట ముఖ్యావసరము. ప్రద్యుమ్నుఁడు మిగులఁ బ్రార్థింపని రహస్యమును తెలుపునట్లు న సమాచారము నెఱిఁగించినది. ఈకార్యమున నతనియుత్సాహ మినుమ చుటకు ప్రభావతివృత్తాంతము దెలిపి, యామె రూపవయోవిలాస మును నగ్గడించుచు, తన బిరుదమును జూపి యాతనిప్రశస్తి వడసి మఱల ప్రభావతియు రాగవల్లరియు నుద్యానమున నుండి - చిత్ర మునుగూర్చి ముచ్చటించుచుండ, వారి తెఱఁగంతయుఁ జూచి వాగ్ధ నిపుణముగ సలిపి- ప్రార్థితయై- ప్రద్యుమ్నుని గూర్చి ఎట్టకేలకు ము టించినది. వజ్రనాభునికి సహజవైరియగు మురారిసూనునియెడ నా ప్రేమలత లెంతబలముగ నున్నవని పరీక్షించి, వేఱొకని పైకొనజాల యామెచే ప్రతినఁ జేయించుకొనినది. ఈవిధముగ శుచిముఖి కథ గమనము తనపై నాధారపడియున్న దని మనము భావించునటు ప్రాముఖ్యము నొందినది. కథ ముగియువఱకు నప్రమత్తయై సంచరి నిర్వహించి కృతార్థత నొందినది. ప్రభావతికి బ్రద్యుమ్నునితో హ మగుటయే కథలో ముఖ్యాంశ మగుటచేఁ గాని, లేనిచో నీప్రబ మును "శుచిముఖీయ" మనినను సమంజస మని నా యభిప్రాయము సాధారణమగు మరాళ మొకటి దేవదానవులకుఁ గల ప్రయోజనము సంఘటింపఁదగు నుపాయముల నరసి, వలయుయుక్తులఁ బన్ను నింద్రాదులనెల్ల సాధించియుంట యాశ్చర్యము! కడుంగడ ప్రశంసాపాత్రము. కవికల్పితమయ్యును సృష్టివైచిత్ర్యముల యుండుట కవినాథుని యసాధారణప్రతిభను వేనోళ్లఁజాటుచు సామ్రాజ్యమున నతఁ డున్నతస్థానము నలంకరింప నర్హతనుగూడ టించునది.

గుణములు - స్వభావము

ఇఁక శుచిముఖిస్వభావమును ముఖ్యము లగు గుణము గొంత విమర్శించి చూతము. మరాళమును "ప్రౌఢ" యనఁదగు

యేకగ్రీవముగ నొప్పుకొనక తీరదు. ఉత్తమస్త్రీరత్నములకు వలయు గఱువతనము నీమెయందు వేయిమడుఁగులుఁ గాన నగును. మఱియు నౌచిత్యమునకు శుచిముఖి పెట్టినది పేరు. అనుచితమగు నొక్కపనియైనఁ జేసి యెఱుఁగదు. ఒక్కమాటు నాడియెఱుఁగదు. చదువరులెల్లరు నామె చర్య ముమ్మాటికి నుచితమని యొప్పుకొనవలెను. పరిస్థితుల లెస్సగా నరసి యనుకూలములగు మార్గముల నిర్ణయించి, యనువగు విధమున నుపాయాంతరములఁ గల్పించి తనకార్యము సంఘటించుకొనుటలో శుచిముఖిని గడచువా రుండరు. అట్లగుటచే నీమెస్వభావము వర్ణనాతీతము. దుర్గ్రాహ్యము. నిదర్శనము లొకటిరెండుమాత్రము చాలును. తనకార్యమును ఫలింపఁజేయుటకు ముఖ్యాధారము ప్రద్యుమ్నుఁడు. దేవేంద్రుని ప్రయోజన మతనికి నివేదించి, సమరమునకుఁ బురికొల్పుట తనకు కర్తవ్య మయ్యు శుచిముఖి సామాన్యపు మర్యాదను గనఁబఱచురీతిని

గీ. ....
యతనిజూచియల్ల ◆ యతఁ డితండ
కావలయు నవశ్య ◆ మీవరపురుషుతో
మాటలాడి చనుట ◆ మనకు మేలు.

అని యాదృచ్ఛికముగ దిగుట నభినయించినది. పిదపఁ బ్రద్యుమ్ను నుద్దేశించి—

ఉ. ఇప్పుడు నిన్నుఁ జూచి కొలు ◆ వించుక సేయ కతిక్రమించి పో
నొప్పదటంచు వచ్చితిమి ◆ యోగ్యసమర్హణ మాను టెంతయున్
దప్పగదయ్య యాదవవ◆తంస! నినుం గని నీయనుగ్రహం
బొప్పుగఁ గాంచిపోవుట ప్ర◆యోజనసిద్ధికి మూల మారయన్.

అని తనయవసరమును వెలిపుచ్చియు నిగూఢముగ నుంచి మనోగాంభీర్యమును వ్యక్తపఱచినది. 'ఏమువోయివచ్చెద' మని తోడనే పలికినది. ఆమె ప్రయోజనసిద్ధికిఁ దనయనుగ్రహ మెట్లు మూలము కాఁగలదను సందియము ప్రద్యుమ్నునియం దుదయించుట సహజము. కావున నతడు రాచపాడి దప్పని విధమునఁ దత్కార్యము నెఱింగిపుఁ డని శుచిముఖిని వేఁడగా—

చ. అనుడు; రహస్యమైనదియె ◆ యౌను భవత్పరిపృష్ట మెంతయున్
జనక నిమేషమున్ దడయ ◆ సంగతిగాదును మాకు నైన నీ
వనఁగ జనార్దనుం డనఁగ ◆ నారయ భేదము లేదు! కావునన్
నిను వినిపింతు మాపనియు◆నీదుప్రసంగము మున్ను కల్మియున్.

అని విధిలేక తెలిపినటుల సవిస్తరముగ నేకాంతమున బలికినది. మఱియు నీసమయమున నుచితమగురీతిని బ్రభావతీవృత్తాంతము నెఱిఁగించి యాతని మన స్థైర్యమును బలపఱచినది. ఇం దెంత గఱువతనము వ్యక్త మగుచున్నది! సామాన్యపు మరాళమే యయిన నింతటి ప్రయత్నముసేయక తొలుదొల్తనే దేవేంద్రునిప్రయోజన మెఱింగించియుండును. అట్లయిన నొకవేళఁ గార్యము సిద్ధిఁబొందినను నిజమనోగాంభీర్యము వ్యక్తపడఁజాలదు. ఈప్రయోజనమునఁ బ్రద్యుమ్నునికిఁ గొంతవఱకు లక్ష్యము తగ్గియుండును. ప్రభావతీరాగవల్లరు లుద్యానవనమునఁ జిత్రఫలకమును తద్వృత్తాంతమును విమర్శించునవసరమున శుచిముఖి యదృచ్ఛనపోలె నొనరించినది వర్ణనాతీతము. ప్రద్యుమ్నకుమారుని వృత్తాంత మామెకుఁ దెలియఁజేసి ప్రభావతి నతనియెడ బద్ధానురాగఁ జేయవలయు. సంశయాకులిత మగు నామెహృదయమును స్థిరపరచి, యతనిఁ దప్ప వేఱొకని వరింపనను వాగ్దానముఁ గైకొనవలయు. లేనిచో వజ్రనాభునివధ సుసాధ్య మగునా? తోడనే ప్రద్యుమ్నునివృత్తాంత మామెకు నివేదించినచో తనయుదంతమునను తనయెడనుఁ బ్రభావతికి గల గౌరవ మల్పము కావచ్చును. కావునఁ జిత్రఫలకమును సంశయించు ప్రభావతిని జూచి, యదియ యిదని తలఁచి, యామెయెదుట నడ్డముగ సంచరించుచు, నావరపురుషుఁ జూడ మొదలుపెట్టినది. తోడనే ప్రభావతికి సందియము గలిగి వయస్యతో మరాళముఁగూర్చి పల్కుచుండ మున్నొక్కచోట నొక్క వరపురుషుంజూచి తత్సమానరూపుని మఱియెందునుం గానలేక ఇప్పు డిందు నతనికైవడి దోఁచిన నిది తదీయ రూపం బెఱింగి వ్రాసినతెఱంగో యటుగాక యట్టివాఁ డెక్కడనైనం గలిగెనో యని యించుక విమర్శించి వీక్షించితి నని పలికి యామెహృదయమున నద్భుతప్రమోదసందేహంబులఁ గ్రందుగొనఁ జేసినది. శుచిముఖివంటి తిర్యగ్జంతువున కంతటి సుజ్ఞానము కలదను నద్భుతమును- కలఁడో లేఁడోయని పరితపించి తనకు నిశ్చయ మెఱుగనయ్యె నను ప్రమోదమును- అట్టివాఁడుండునా యనియు నుండిన నతనిసాంగత్యము తనకు లభించునా యనుసందియమును- బ్రభావతియం దొక్కసారి పొడమినవి. శుచిముఖియెడ గౌరవ మతిశయము నొందినది. చిత్రఫలకమును విమర్శించి తనకుఁ దెలిసినది నివేదింపుమని మరాళమును మిగుల సాభిప్రాయముగఁ బ్రార్థింపఁగా-

క. నీవనిన యట్ల యేను భ
యావహులను గానివారి ◆ సాకృతిన కనం
గాతలతి; నైనఁ బిలువక
యే వెట్టిన చేర నిరువు ◆ రేకత మాడన్.

అని తనగఱువతన ముట్టిపడునటుల పలికినది. ఇది శుచిముఖిగాంభీర్యమున కొక దృఢనిదర్శనము. దీనిని గ్రహించి యాచెలువ లిద్దఱును-

గీ. ఈక్షితాన్యోన్యవదనలై ◆ యెంతమూర
మఱుగుచున్నది దీని వాక్యాళియ మని-
మివుల వెఱఁగందిరి. అంత లక్షణకథన మొ◆కింత సలిపి.

చ. ఎనయఁగ నెవ్వ రెంత మన ◆ సిచ్చి వచించిరి తాను వారిలో
పనుపడ నంతమాత్రఁ బ్రతి◆భాషణ మాడుట యుక్తమంద్రుమీ
కొనరఁగఁబన్ని దంపుగెలు◆పోటులు దీర్పఁగ నిప్పు డేనుఁ జె
ప్పినయది చాలు నింకఁ దలపెట్టుట చెల్లద◆యెక్కు డేమియున్.

అని తనప్రయోజనసిద్ధికి మూలమగు నీఘట్టమున నెంత బిగువుఁ గనఁబఱచుచున్నది! వారిచే ప్రార్థితయై కాక రవంతయు మాటాడదు. కొంతయుదంతము దెలిపి సాంతముగ నెఱుఁగఁగోరుట యాయింతులకును సహజము. వారు ప్రార్థించి విసిగి వేసారియుండఁగఁ బ్రభావతిని భేదిల్ల జేయుట యగునను భయమున వాచోయుక్తిని చాలించి-

ఉ. అంతిపురంబుకన్యలటు ♦ యాత్మతెఱంగభిధాప్రయుక్తి నొ
క్కింతయు నేర్పఱింపరటు ♦ యిట్లననిట్లని నాకు నాకె య
ర్థాంతరముల్ గడించుకొని♦యంజక యెట్లు యఁవస్తుతుల్ ప్రపం
చింతునటంచు నుంటి నికఁ ♦ జెప్పెద మీరలు గుట్టుదెల్పుటన్.

అని యావచ్చరిత్రయును గడు రమ్యముగనుడివినది. ఈఘట్టమంతయుఁ జదివినగాని మనోగాంభీర్యమున శుచిముఖి ఎంత ప్రశంసాపాత్ర మో గ్రహించుట కష్టము.

మఱియు నౌచిత్యమునకు శుచిముఖి పెట్టినది పేరని నుడివియుంటిమి. కథానిర్వాహణమునకు ముఖ్యసాధనమగు నామెచర్య కడుఁగడు నుచితము. తమయొడయడగు దేవేంద్రునివైరియగు వజ్ర నాభునికర జీవనము సలుపుచుండుట యేహ్యాముగతనకే తోఁచి శుచిముఖి—

చ. తడవులబట్టి యేము సత♦తంబును బోదుము వానివీటికిన్
గడు మతిచాలమిన్ గడుపు♦కక్కుఱితిన్ సురలోకనాథ మా
యెడఁగలయట్టి తప్పిది, స♦హింపుము పక్షులమాట నొక్కవెం
బడి నిది చెల్లెఁగాక రిపు♦ప్రాంతము చేరెడువార లాప్తులే ?

యనియు, నతఁడు తనసరసులయందు గనకనళినజాతు లెల్ల నాటించినాఁడనియు నటుచనక మేతనడమనే హంసములకు" అని సమర్థించినది. ఇది యెంత యుచితముగ నున్నది! చూడుఁడు ప్రద్యుమ్నునితోడఁగాని శ్రీకృష్ణునితోఁగాని యీసమాచారముఁ జెప్పినదా?

పరిస్థితులనెల్ల లెస్సగ బరీక్షించి యనుకూలములగు మార్గముల నిర్ణయించి స్వకార్యసాఫల్యము నొందుటకు శుచిముఖిసలుపుప్రయత్నము స్తుత్యతీతము. కథాసరణియం దామెకుఁగల ప్రాముఖ్యము నరయుసందర్భమున నియ్యది చాలవఱకు నరయఁబడినది. ముఖ్యవిషయముల నొకటి రెండిటిని మాత్ర మిందుఁ బొందుపఱచుట యుక్తము. దేవేంద్రునిప్రయోజనము వజ్రనాభునివధ అందులకు ప్రతికూలమగునంశము వజ్రపురి మారుతమునకైన జొరరాకయుండుట. అట్టితఱి నాపట్టణము తమకు సుగమమగుట సూచించి, యాతని మనస్సును దృఢపరచినది. అచ్యుతుని కీప్రయోజనమున సంబంధము గల్పించినది శుచిముఖియే. ఇందులకు కారణము ప్రభావతీస్వప్నవృత్తాంతము. ప్రద్యుమ్నుని యుద్వాహము నెఱుఁగక పూర్వము గూడ నిష్కారణవత్సలుఁడగు శ్రీకృష్ణుఁడు తగుసహాయ మింద్రునికిఁ జేసియుండును. కాని తప్పక సహాయము దొరకునను ధైర్య మింద్రునకు గలుగుటకును, వజ్రనాభుని వధగూడ నిశ్చయమని యాతఁడు నమ్మకొని యుత్సాహియై యుండుటకును గూడ నీస్వప్నవృత్తాంత ముపయోగకరము. దేవేంద్రుఁడుగాని, శ్రీకృష్ణుఁడుగాని ప్రద్యుమ్నునితో నీవృత్తాంతమును దెలిపి యుండుమని కోరలేదు. అదియును స్వకపోలకల్పితము. తన యుద్యమించిన కార్యమునకు సాధనమని శుచిముఖి తలఁచియుండును.

శుచిముఖిస్వభావము నింత గంభీర మొనరించిన యాకవిచంద్రుని ప్రతిభ వర్ణనాతీతము. నైషధమునను ఈకావ్యమునను గల మరాళము లొండొంటిని గొంతవఱకు పోలియు, వ్యక్తిస్వభావములు గ విగఁ దోఁచును. ఈపరస్పరవిషయముల నించుక విమర్శింతము.

తిర్యగ్జంతువులలో నెల్ల మరాళము లుత్తమము లగుటచేఁ గా ములకుఁ గారణములుగ నీగ్రంథములలో నయ్యవి పేర్కొనఁబడినవి. ఇంతియకాక యిమ్మరాళములకుఁ గవికల్పితములగు నుత్తమవంశము గలవు. వంశాభిజాత్యులమను జ్ఞానమున రెండును సంచరించుచు వచ్చి మరాళము బ్రహ్మకు వాహనము. అట్లగుటచే శుచిముఖి ఇంద్రునితో తన సత్కులీనతను 'వినుసురేంద్ర' యనుపద్యమునఁ దెల్పినది. నై దమయంతితో సంభాషించు నవసరమున శృంగారనైషధము మరాళముసైతము—

గీ. భారతీదేవిముంజేతి పలుకుచిలుక
సమదగజయాన సబ్రహ్మచారి మాకు.

ననియు "ఒక్కనాఁడు విధాత వినోదార్థంబు వాహ్యాళివెడలి వచ్చునపుడు మాకులస్వాములైన యతని రథరథ్యంబులు శ్రమం డీలుపడియున్నం జూచి యేను విమానదండంబు కంఠంబున ధరియి విరించిచేతం బారితోషికంబు పడసితి. నేను దివ్యతిర్యగ్జాతిని మనియె. ఈరెండిటిలో సూరనార్యుని శుచిముఖి, విరించి రథవాహ డగు సారంధరాఖ్యుని వంశంబునఁ బుట్టినది గావున మిన్న యనఁదగు విద్యాభ్యాసాదికమును వర్ణించుకొనుచు "నలినజురాణివాసమున నా పెనుపఁ బెరిఁగి, తద్విమలకీర్తి విద్యలెల్ల గంటిన"ని నుడివినది. క దనకుఁగల యుత్తమప్రజ్ఞకు నిదర్శనముగ పెండేరమును ధరించి మునకు దగినపలుకులచే శుచిముఖి యను సార్థకనామముఁ దాల్చి నైషధమున మరాళము 'వేఱొకభంగి' తన యౌన్నత్యము నుగ్గడి కొనుచున్నది. చూడుఁడు!

సీ. నలినసంభవు వాహ♦నము వారువంబులు
కులముసాములు మాకుఁ ♦ గువలయాక్షి
చదలేటిబంగారు ♦ జలరుహంబులతూండ్లు
భోజనంబులు మాకుఁ ♦ బువ్వుబోఁడి
సత్యలోకముదాక ♦ సకలలోకంబులు
నాటుపట్టులుమాకు ♦ నబ్జవదన
మధురాక్షరములై ♦ మామాటలు వినంగ
నమృతాంధసులు యోగ్య♦లనుపమాంగి.
గీ. భారతీదేవి ముంజేతి♦పలుకుచిలుక
సమదగజయాన స♦బ్రహ్మచారి మాకు
వేదశాస్త్రపురాణాదివిద్య లెల్ల
తరుణి! నీయానఁ ♦ ఘంటాపథంబు మాకు.

అని పలికినది. అట్లయ్యు ప్రౌఢిమను తనచర్యచే సువ్యక్త మొనర్చు జాలినది కాదు. శుచిముఖి యన్ననో ఉత్తమవంశమున జన్మించి విద్యా భ్యాసాదికమునఁ దనకుఁ గలిగిన యౌన్నత్యమును హేతుసహిత మ వాదము సలిపి బలపఱచుకొనినది. తన బిరుదమున కాదర్శప్రాయము వర్ణనలసలిపి ప్రశస్తివడసినది. శ్రీనాథుని రాశమమున కింతటి

చర్యలోఁ గానఁబడినది కాదు. మఱియు నీప్రబంధమునఁ గథ యంతయుఁ శుచిముఖిపై నాధారపడి యుండినది. వజ్రనాభునివధకుఁ దగు ప్రయత్నము సలిపి వలయు మార్గముల నిర్ణయించు భార మామె వహించినది. పురుషోత్తము దృఢమనస్కుఁ జేసినది. ప్రభావతీప్రద్యుమ్నులను గృత ప్రతిజ్ఞులఁ గావించి, కార్యసిద్ధి కరగతఁ మొనరించుకొనినది. ఆమె లేనియెడ కథ యెట్టుల జరిగియుండునదియు దురూహ్యము. శ్రీనాథుని మరాళమున కంతటి ప్రాముఖ్యము లేదు. నల దమయంతు లిరువురును పరస్పరము ప్రేమించుకొనుచుండ నీమరాళము దూత కార్యము నెరవేర్చి యంతరించినది. కథయంతయుఁ దనంతన నొకరి జోక్యము లేకయే జరిగినది. మఱియు నలునిచేఁ బ్రాణదానము గైకొని ప్రతిఫలముగ దమయంతిని గూర్తునను ప్రయోజనము కల్పించుకొనుటలో సత్యవాక్పరిపాలనము వ్యక్తమైనను, అంత రసభరితముగఁ దోఁచదు. ప్రత్యుపకార నిస్స్పృహచే శుచిముఖి దేవేంద్రుని ప్రయోజనము సాధింప సమకట్టియుండుటలో విశేషమగు సౌజన్య మేర్పడినది. ఈ సౌజన్య మనన్యసామాన్యము. నలునితో మాటలాడుచు మరాళము, "ఫలకుసుమ మూలమాత్రంబున శరీరయాత్ర నడపుచు, మునులువోలె సలిలంబులోనం దపంబు చేయుచున్నవార మని పల్కియు శుచిముఖివలె నిష్కారణ సౌజన్యమును బ్రకటింపక ప్రత్యుపకారస్వభావము మాత్రము ఘటించినది. శుచిముఖిసౌజన్యము వర్ణనాతీతము. మఱియు నింకొక భేదము గలదు. నలదమయంతులతోడ నొండొరుల యుదంత మామరాళము తనంతటదానిగ నివేదించినది. అందు ప్రౌఢిమ కొంత తఱిగినది. ముఖ్యావసరములగు ఘట్టములయందును శుచిముఖి ప్రకటించిన బిగువు బింకముల నీ వఱకే విమర్శించియుంటిమి. ప్రభావతీ రాగవల్లరులతో సలిపిన వాగ్యుద్ధ మామెను "ప్రౌఢ" యని వేనోళ్లఁ జాటెడిని. స్త్రీస్వభావమును శుచిముఖి లెస్సగ నెఱిఁగినది. కావున తనసొబగును వర్ణించి ప్రభావతి స్తుతించుచుండ తనవలన రహస్యము దెలిసికొనుటయే యామె ముఖ్యోద్దేశ మని గ్రహించి ఎత్తి పొడుచుచున్నది-

ఉ. ఇప్పుడు నీవు చెల్మికిని ♦ హేతువుగాఁగ గణించినట్టి నా
యొప్పును గిప్పుఁ దా నెచట ♦ నుండు రహస్యవిచారవిఘ్నమా
యెప్పుడు నీకుఁ దోఁచె నపు♦డింతయు రోసెదు; దీనిచేత మీ
యిప్పటి మంతనంపు పని ♦ యేమఱి కంపుడు పోయివచ్చెదన్.

అనినది. అట్టిసమయమున నైషధమున మరాళము మిన్నకుండి 'ముగ్ధ' యనిపించుకొనినది.

అయిన నీయుభయములలోఁగల సామాన్యవిషయముల నొకటి రెండింటిని విచారించెదము. స్త్రీస్వభావము చంచల మనియు, దానిపై నాధారపడరాదనియు నిరువురు లెస్సగ గ్రహించిరి. దమయంతీ ప్రభావతుల యనురాగములు దృఢములు కావని యెంచి పరీక్షించి యుపాయాంతరముల గల్పించి వలయు ప్రతిజ్ఞల గైకొనిరి. ప్రభావతి

క. విను ప్రద్యుమ్నుని దక్కన్
మనమున నే నొరు వరించు ♦ మాట విడువు మా
ఘనుఁ డొల్లకున్న జెందుదు
మనసిజశిఖి దనువు వ్రేల్చి మఱుసటిమేనన్.

అనియును దమయంతి—

గీ. అనలసబంధవాంఛ నా ♦ కగునె యేని
యనలసంబంధవాంఛ నా ♦ కగునె చూవె
చాలు సందేహవక్రభా ♦ షణము లింకఁ
దరుణచక్రాంగపాథఃప♦తంగశక్ర.

గీ. తండ్రి నిషధాధిపతి కీక ♦ తక్కె యొరున
కీఁదలంచిన నే విహగేంద్ర వినుము
దేహ మనలంబునకు నాహుతిగ నొసంగి
యతనిఁ బొందంగఁ గందు జ♦న్మాంతరమున.

అనియు దగురీతిని తీవ్రము లగు ప్రతిజ్ఞల సలిపిరి. వర్ణనకౌశల మీ మరాళములకు సమానము. నలదమయంతులయుఁ బ్రభావతీప్రద్యుమ్నులయు లింగరూప వయోవిశేషాదుల వర్ణించుఘట్టములఁ జదివి యానందించి యారసమును గ్రోలఁదగునేగాని నుడువ శక్యముగాదు. శ్రీనాథుని మరాళమునఁ గృతజ్ఞతయు సత్యవాక్పరిపాలనమును విదితములు. సహజమగు సౌజన్యమును స్వామికార్యధురంధరతయును అనన్యసామాన్యశేముషీవిశేషమును, అసాధారణ ప్రౌఢిమయు శుచిముఖియెడ సువ్యక్తములు. ఈమరాళముల నింతటి యుత్తమపాత్రలఁ జేసిన కవినాథుల ప్రజ్ఞ స్తుత్యతీతము.

తామరతైలము
తామర, తీట, గజ్జికి మంచిమందు. డబ్బి 1-కి 6 అణాలు మాత్రమే.
6 తంబుశెట్టివీధి, మద్రాసు. అమృతాంజనం డిపో. 109, ఫ్రేరిరోడ్డు, బొంబయి.

సీత — శకుంతల

కావ్యతీర్థ జనమంచి సుబ్రహ్మణ్యశర్మ గారు

సీత భారతదేశవాసులలో నసామాన్యయగు నొకవ్యక్తి. ఈమెవలె యోషిద్గణాలంకారభూతయై లోకోత్తర సౌందర్యవతియై నతిమృదులహృదయయై జన్మభూమిని తరింపజేసిన భారతీయ యువతీమణులు మిక్కిలి యరుదు. ఎపుడైన నెందైన సీతాదేవివంటి రామారత్నము ఇతర లోకంబునందుఁ బ్రసిద్ధిఁ గాంచి యున్నదా? మహోత్తమ మగు నాదర్శముతో సతీత్వమును పతిభక్తిని వ్యాపింపఁజేసినది సీతయే. ఈ పూజ్యురాలే గంగోత్తరీయ జలధారవలె స్వచ్ఛతమయై నిష్కాపట్యగ్రథితయై సమస్తసద్గుణధారచే మనకు నిరంతర సమారాధ్యయై నది.

సకలకర్తవ్య కర్త్రైకాయనీభూతుఁ డగు భర్తయే యాత్మావలంబన మని యెంచి తదనుసరణమునే నిఖిలకర్తవ్యములకంటె నధికతమంబుగఁ దెలిసికొన్నదై పురాణకథలయందుఁ గడుఁ బ్రఖ్యాతిఁ జెందినదై సహృదయులహృదయంబును బుణ్యతోయయగు భాగీరథింబోలె నలంకరింపఁజేసి పావన మొనఁగూర్చుచున్న కాంతామతల్లి సీతామహాదేవికన్న వేఱులే రనవచ్చును. జనశ్రుతులయందుఁ దదీయచారిత్రపద్ధతి లోకములకు సచ్చరిత్రమును సాధువిశుద్ధిని బోధించుచున్నది. సమాజశిక్షయందుఁ దత్పాతివ్రత్యమే కామినీసమూహంబులఁ గలుషవిషయంబులనుండి తప్పించి తరింపజేయుచున్నది. మఱియును ఈమె సుఖంబులందైనను దుఃఖంబులందైనను విరక్తమానసంబు గాంక్షింపనిదై యపూర్వభావసమారాధితాంతఃకరణయై ధైర్యమయియు నవస్థానుకారిణియునై ప్రవర్తించిన సతీరత్నము.

వాసన్తి (వనదేవత) సకలదేవతలయందును సమాన భావమయంబగు ప్రీతి గలదయ్యు, నే కారణంబున సీతాదేవి గుణగణంబులయందాసక్తిగలదై విరాజిల్లెనో యెఱుఁగఁగోరిన నామె గుణాతిశయంబే మూలమని సకలసహృదయ హృదయములకును నవగతంబగుచున్నది. విలాపంబుఁగూడఁ బై విషయంబు ననుసరించియే ధీరుండగు శ్రీరామునకు సైతము సీతనుగురించియేకదా సంతాపము? ప్రజలకును నీమెయందే కాంతానురాగము మునికులముఖ్యులగు వసిష్ఠాదులకును నీమెయందే భావసంస్థాపనంబు. ఇట్లే యెన్నఁబూనిన పెక్కులు సద్గు పుంజంబు లీ జనకజయందుఁ గలవని చెప్పఁబూను యతిశయోక్తియగు నని యేరన సాహసింతురు?

మహాకవి భవభూతిచే నుత్తరామచరిత్రంబు జక్కఁగ నివ్విషయంబు ప్రతిపాదింపఁబడినది. నారీకుల బున రాఘవకులలక్ష్మి యగు వైదేహియే దృష్టా భూత యని మొదటినుండియును దచ్చారిత్రశుద్ధిప్రకా నము జేయ నతడు పాటుపడినాడు.

"దైవ్యా మపి హి వైదేహ్యాం సాపరాధో యతో జనః"

అని ప్రత్యేకముగనే నిర్వచించినాడు. సీత రామునితోఁ బరమస్నేహ ముదయించిన పిమ్మట స్వ విరహాతిదూనయగు సీత రామోపదేశమును విని "జానా మి ఆర్యపుత్ర జానామి" అనునట్టి సందర్భములచేత మునిసమీపమున మిక్కిలి సరళత్వమును బ్రకటింపఁజే యున్నది. శ్రీరాముఁడు వసిష్ఠుని యాదేశమును గ్రహి చు సమయంబున——

"స్నేహం దయాంచ సౌఖ్యంచ యది వా జానకీ మపి,
ఆరాధనాయ లోకస్య ముంచతో నాస్తి మే వ్యథా"

అని యుచ్చరింపగనే సీత——

"అతఏవ రఘుకులధురంధరః ఆర్యపుత్రః"

అని వచించి తన సహజనిర్మలగుణంబును వ్య పఱచె. ఇయ్యది సాధారణ వాణి యగునా? లేక య న్యసామాన్య మహత్త్వమా? భర్తృముఖమున స్వ త్యాగసంకల్పమును వినియును నట్టి వచనవ్యాపార మొ రించుట యెట్టిదో యెఱుఁగనగు. చిత్రపటదర్శనావస బున లక్ష్మణుఁడు "ఏషా పంచవట్యాం శూర్పణ అని తెల్పఁగనే సీత "హా! ఆర్యపుత్ర! ఏతావత్తే దర్శ అని తన సరళభావంబును వ్యక్తీకరింపఁజేసెను. ఇయ్య పూర్వవిషయంబని యెఱింగియును నపుడు జరుగుచు నట్లు తలంచి కలఁతఁ బొందినదై సీత భ్రాంతి నొందిన గడగడ వడఁకసాగెను. శ్రీరాముఁడు "చిత్రమేత అని యామె నూరడించెను. ఈమెకుఁ బ్రణయవికాస

గూడ నతిశయంబుగ తపోవన గమనాసక్తికల దైనను అయ్యది రామవిరహముచేత సుఖదాయకము కాదనియే కదా "ఆర్యపుత్ర యుష్మాభి రప్యాగన్తవ్యమ్"అని పల్కినది. ఈ సతీరత్నము కాననమును సౌధాధివాస సుఖంబునే రామునితోఁగూడి యుండుటగఁ దలంచినది. శ్రీరాముఁడు సీత నిర్దోషియైనను, నగ్నిపరిశుద్ధయైనను, సకలగుణగణపరివృతయైనను, నళీకలోకాపవాద దూషితంబుచే గేవలము ప్రజానురంజనార్థమై కాంతారంబునందు విడిపించెను. ఇట్టి యిక్కట్టునకుఁ బుట్టినిల్లగు చెట్టలకుఁ బాల్పడియుఁ బతియం దించుకేనియు విరక్తభావంబును గాని, విషమభావంబును గాని పొందలేదు. ఈ మహామాతయొక్క హృత్కేంద్రము పూర్వాపేక్షచేనైన విరహముచేత స్వచ్ఛమైనదివలెఁ బ్రేమసంవాద మొనరించెను. ప్రతిపదమునందును శ్రీరామ విషయకమగు విషణ్ణము గలదియైనను రాముని క్షణదర్శనమైనను నమృతస్నాన సంతృప్తివలె దలంచుచు సంతసించుచుండెను. ఇందులకు ఛాయాంకోపసంహారమే తార్కాణము. ఈయర్థమును దేటతెల్లముగఁ జేయు నీ సందర్భమును స్థాలీపులాకన్యాయముగ గమనించిన జాలును.

తమసా:—కథంవా గమ్యతే. యస్యాస్తవ—

ప్రత్యుప్తస్యేవదయితే తృష్ణాదీర్ఘస్య చక్షుషః
మర్మచ్ఛేదోపమైర్యత్నై స్సన్నికర్షో నిరుధ్యతే.

సీతా:—నమోనమః సుకృతపుణ్యజనా పూర్వదర్శనీయాభ్యాం
ఆర్యపుత్రచరణకమలాభ్యామ్ (ఇతిమూర్ఛతి)

ఈ ప్రదర్శనమునకుఁ బిమ్మట దమసచే ననురుద్ధయయ్యును సీత చేష్టఁగలది యయ్యును దనదృష్టిని శ్రీరామునినుండి మఱలింపలేదు. కాననంబున మనోహరంబులైన గిరినిర్ఝరాది చేతస్సంతోషకరంబులును శ్యామావిటపాదితరుబృందంబులును, వల్లీపుంజంబులును మఱియు ననంఖ్యము లున్నను నివియన్నియును శ్రీరామవిరహంబున లావణ్యవిహీనంబులుగఁ దెలిసికొనెను. ఈమహామహురాలి మనస్సున కెచటను శాంతి కలుగనే లేదు. సకలశాంతి మయమును గేవలశాంతిమయంబును సంతోషమయంబును సద్వృత్తిమయంబును నగునది శ్రీరామచంద్రదర్శనమే యని నిశ్చయించినదై శ్రీరామరమణి తనదుదృష్టిని శ్రీరామచంద్రునినుండి వెనుకకు మఱలింపగల్గునా?

ఇఁక శకుంతలా గుణగణంబు నొక్కించుక పరిశీలింతము. కాళిదాస పరికల్పితయగు శకుంతలాపేక్షచేఁగూడ నాయికాగుణంబులయందు వైదేహియే యుత్తమయని సమాలోచనావసరంబున బ్రాయికంబుగఁ బండితులంద ఱంగీకరింతు రనుట నిస్సంశయంబు. దుష్యంత పురంబును జేరి నిజప్రాణనాథుఁడగు భర్తచే విస్మృతిసూచకంబగు వాక్యంబును విని రోషాతిశయ రూషితయయి—

"అనార్య! ఆత్మనో హృదయానుమానేన కిల సర్వం ప్రేక్షసే
కోనామాన్యో ధర్మకంచుకవ్యపదేశిన స్తృణచ్ఛన్నకూపోపమస్య తవా
ఽనుకారీ భవిష్యతి"

అని పలికెను. గుణవంతులలో నగ్రగణ్యుఁడయి రాజపదంబుచే విరాజమానుండగు దుష్యంతుఁడు శకుంతలచే "అనార్య!" అనునట్టి వాదంబులచే నెట్లు భర్త్సింపదగినవాఁడు? ఇదియే వైదేహి నున్నతపదంబునఁ బ్రతిష్ఠింపఁజేయు గుణము. మఱికొన్ని విషయంబులచేఁ గూడ దఱుచుగా సీతాశకుంతలలయొక్క చరిత్రాంశంబున సాదృశ్యంబున భేదంబుగన్పట్టుచున్నది. విస్తరభీతివద లెదను.

సీతయనఁగా లోకాదర్శభూతయగు పతివ్రతయు గుణవతియు నగు రమణీమణియని వేఱ నుతించి చెప్పననవసరంబు. శ్రీరాముఁడు కష్టకరంబులగు విషయంబులను గలిగించినను గష్టంబని యెంచక రామునియందు నిమగ్నయై తదేకధ్యాన పరాయణయయి యుండెను. రామదర్శనముచే సకలకష్టములను బ్రహ్మానంద సదృశములుగ నెంచెను. ఒకప్పుడైనను శ్రీరాముని నిందావేశమును గూడ వినుట కిచ్చగింపక వజ్రపాతమువలె నద్దానిని దన శ్రవణకుహరంబులం జిల్చునట్టిదిగ నెంచుకొనెను. నరకజ్వాలలవలె రాముని కష్టవేళమునకుఁ గూడ దుఃఖపడుచుండెను. భవభూతి యుత్తరరామచరితంబున—

వాసన్తీ:—అయిదేవ! కిమపి దారుణో దారుణః ఖల్వసి?

సీత:—వాసన్తి కిం త్వమపి ఏవంవాదినీ భవసి?

పూజార్హాః సర్వస్యార్యపుత్రో విశేషతః మమ ప్రియ సఖ్యాః

అనియును మఱొకచో వాసన్తి శ్రీరాముని గురించి—

"కి మకార్య మనుష్ఠితం దేవేన"

అని యుచ్చరించుచుండగనే

సీత:—"సఖి! వాసన్తి! విరమ విరమ.

అని వినజాలనిదై చెప్పెను. మఱియొక సందర్భమున

వాసన్తి.—“అయి కఠోర! యశః కిలతే ప్రియం
కిమయశో నను ఘోర మతః పరమ్
కిమభవ ద్విపినే హరిణీదృశః
కథయనాథ! కథంబత! మన్యసే.

అని శ్రీరామునిఁ గూర్చి యనెను. సీత “కఠోర” అను నిత్యాదికములు తనభర్తను గురించి యనుటకు వినుటకైన సహింపలేక

వాసన్తి! త్వమేవ సఖి దారుణా కఠోరాచ,
యైవం ప్రలపంతం ప్రలపయసి

అని చెప్పినది. ఆహా! ఎంత కోమలహృదయ! మఱియు నునిట్టి సందర్భములఁ బట్టి చూడఁ గాళిదాస మహాకవి శకుంతలకంటె భవభూతి సీతయే యుత్తమగుణాఢ్య యని చెప్ప నొప్పును. సీతా రాములకు గల యనన్య సాధారణ దాంపత్యభావమును కనుఁగొనుఁడు.

“ప్రకృత్యైవ ప్రియా సీతా రామాస్యాసీ న్మహాత్మనః
తదైవ రామః సీతాయాః ప్రాణేభ్యోపి ప్రియోఽభవత్

ఆహా ! సీత యెంతటి ధన్య రాలు ! ఆమె పాతివ్రత్య మంతకంటె ధన్యతరము. ఇట్టివ్యక్తి మనుష్యు లలో సంభవించుట దుర్ఘటము. ఈమె యుత్పత్తి పాతి వ్రత్యశిక్షార్థమే యని నమ్మకము. శకుంతల గుణవిశిష్ట యని నిర్వచింపుట కేరును సాహసింపరు. శకుంతలకంటె సీతయే యుత్తమ గుణాఢ్య యని యందును. ఈమె జన్మ ముచే భారతవర్ష మెంతటిధన్యత నొందినదో యార్యు లెఱుంగదగుదురు.

వేణుగాన స్మరణము

శ్రీ శేషాద్రి రమణ కవులు

ఆవులు మోరలెత్తి భవ | దద్భుత వేణురవామృతం బొగిన్
ద్రావుచుఁ గన్నుమూసె నఁట | తల్లులుపిల్లలు గోపకుల్ మనో
భావము లుల్లసిల్లగను | వంశరవంబును మెచ్చిరంట కృ
ష్ణా! వినిపింపరాదె యల | నాఁటి భవన్మురళీనినాదముల్.

చ. పదములు వక్రరీతి నిడి | బంగరుదుప్పటి నేలజీర మై
నదుముచు భూమిపైని మృదు | లాంగుళి మోపి మనోహరంబుగాఁ
బెదవిని వేణువుంచి కను | వెల్గులు పైనె లయించి గానసం
పద వెలయించినావె! యదు | బాలక! గోపకు లుల్లసిల్లఁగన్.

ఉ. విచ్చినతెల్లుచా లొరసి | వేగమ బాఱు కళిందజాతటిన్
బచ్చికపట్టు నెన్నడుమ | వాసమొనర్చిన గోపగోపికల్
ముచ్చటదీరగా వినిన | మోహనగానము భక్తచిత్తపా
టచ్చర! కృష్ణ! యెప్డు విను | టల్ ఘటియిల్లునొ తృప్తితీరఁగన్.

చ. తరువులు మొగ్గ లీనె నఁట | దాపున నున్న శిలాప్రతానముల్
కఱఁగఁగ సాగెనంట యదు | కన్యక లీప్రకృతిప్రపంచమే
మఱచి మనోజ్ఞగానరస | మగ్నమనోంబుజలై కడింది చి
త్తరువులఁ బోలినారఁట గదా! | యదురత్నమ! వేణువ్రాదఁగన్.

ఉ. శారదరాత్రియే ప్రకృతి । సంపద కెంతయు నాటపట్టు వా
చారురుచిప్రకాశ మగు । సాంధ్యముఖంబున గోపగోపికా
వారము గోకదంబకము । వన్యములున్ దనియంగ నవ్యవం
శీరవమాధురిన్ వెలయఁ।జేవితి వే! యదునందనందనా.

చ. విలసితచంద్రికానిశలు । వీనులవిందుగఁ గ్రోలెనో సము
జ్జ్వలయమునాతరంగిణి ప్ర।సన్నజలంబుల లీనమయ్యెనో
తెలియఁగరాదు కృష్ణ భవ।దీయ మనోహర వంశగీతి యా
కలియుగమందు నీమహిత । గానరసామృత మానఁగల్గునే.

చ. జరుగుచునున్న వెన్నెలయొ ప్ర।సన్నసుధానవచంద్రచంద్రికా
సరళమనోహరమ్ము లగు । శారదరాత్రులు తావకీనమా
మురళిరవంబు నీభువన।మోహనగానము నోఁచకుంట ని
ర్భరయశమున్ దొలంగెను శ।రన్నిశ లో యదునందనందనా!

ఉ. మూఁపునఁ జల్దిచిక్కము । ముద్దుమొగంబున లేఁతనవ్వు వా
ల్జూపులయందు బింకము । శోణతరాధరమందు వేణువు
ద్దీపితమై తలిర్పఁ బ్రకృ।తిన్ వలపించుచు గానమాధురీ
రూప మలంకరించితె! । సరోజభవాండమునందు మాధవా!

ఉ. వాలుమెఱుంగుచూపులను । వత్సలమున్ శిఖిపింఛభూషణ
శ్రీలలితాననంబు పయి।స్మేరరుచుల్ నుదులందు శాంతమున్
నీలశరీరమందు స్మర।ణీయవిలాసము మించఁగా శర
త్కాలనిశన్ భవన్మురళి । గానముసేయవె క్రమ్మఱన్ హరీ.

చ. చెలువముజిల్కు లేఁజిఱుత । చెక్కుల నూఁది కరాంగుళీతలం
బులఁబయిఁ బాదుకొల్పి పశు।వుల్ నిసువుల్ తము విస్మరింపగా
నల మధురాపురీపరిస।రాంతరదంతుర శాద్వలస్థలిన్
జిలికిన వేణునాథసుధ । శ్రీధర! మాకు ననుగ్రహింపవే.

ఉ. ఆయమునాతరంగిణియు । నప్పటి నందకులంబు నాటి యా
త్మీయపురప్రదేశములు । దృష్టిగతంబులే! వైన లాభమే
మీ? యదుపుత్రకా! భవద।మేయమనోహరవంశగానమున్
బాయుటఁజేసి యందుఁ । గనుపట్టవు జీవకళారహస్యముల్.

అమృతాంజనము

అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవివంటిది.

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే] [6, తంబుశెట్టి వీథి, మద్రాసు.

నిజాంరాష్ట్రాంధ్రోద్యమము

వడ్లకొండ నరసింహారావు గారు

నిజాము రాష్ట్రములోని తెలుగుజిల్లాలు ఎనిమిది. రాజధానియగు హైదరాబాదును దానిసమీపముననున్న సెకందరాబాదపట్టణమును తెలుగుదేశములోనే చేరియున్నవి. వరంగల్లు కరీంనగరము నల్లగొండ యందు కేవలము తెలుగుభాషయే వాడబడుచున్నది. ఆదిలాబాదలో కొంతభాగము మహారాష్ట్రభాషయును, మెదకు నిజామాబాద మహబూబ్‌నగరము అత్రాఫ్‌బల్దాలో కొన్నిభాగములు మహారాష్ట్రకర్ణాటకభాషాసంపర్కము గలిగియున్నవి. నిజాంరాష్ట్రమున రెండు అయోమార్గములు గలవు. ఒకటి బెజవాడనుండి వాడీవరకును మరియొకటి మన్మాడ్‌నుండి హైదరాబాదవరకు పూర్వము నడుపబడుచుండెను. ఇటీవల ఇది గద్వాలవరకు మహబూబ్‌నగరము జిల్లాలలోనుండి నడుపబడుచున్నది. దీనివల్ల మహబూబ్‌నగరముజిల్లాకు రాకపోకల విషయమునందును వాణిజ్యాది విషయములందును సౌకర్యము లేర్పడినవి. కరీంనగరము అయోమార్గమునుండి కడుదూరముగా నుండుటంబట్టి అయోమయములో మునింగియున్నది. నల్లగొండ మెదకుజిల్లాలలోని విశేషభాగము రైల్వేకు దూరముననున్నది. ఆదిలాబాదకు రైల్వేసంబంధము లేదు. మొత్తముమీద తెనుగుజిల్లాలకు విశేషముగా రైల్వేయనుకూలములు లేవని చెప్పవచ్చును. మహారాష్ట్రప్రాంతములకు నిజాము రైల్వేలుగాక జి. ఐ. పి, బి. ఎల్. ఆర్. రైల్వేలవల్ల గూడ సౌకర్యమేర్పడినది. వాణిజ్యమందు మహారాష్ట్రజిల్లాలు ముందుకు వచ్చుటకిది యొకకారణమై యున్నది. కరీంనగరము ప్రాంతములనుండి ధాన్యాదులు విక్రయార్థము వరంగల్‌కు తేబడుచున్నవి.

విద్యాస్థితి

ఉస్మానియా యూనివర్సిటీ ఏర్పడి మద్రాసు యూనివర్సిటీతో సంబంధము కొంతవఱకు విడనాడిన తరువాత ఆంధ్రవిద్యార్థులసంఖ్య కళాశాలలందు హెచ్చినది. ఉస్మానియాకాలేజి, నైజాముకాలేజి అను రెండుకళాశాలలు ఇచ్చట గలవు. కొలది కాలములో ఏఫ్. ఏ. బి. ఏ. లసంఖ్య స్వల్పముగా నుండదన్న నమ్మకముగలదు. వైద్యకళాశాలలోనేమి శిల్పకళాశాలయం దేమి న్యాయశాస్త్రతరగతిలో నేమి ఆంధ్రవిద్యార్థులసంఖ్య పూర్వముకంటె హెచ్చినది. అమెరికా ఇంగ్లాండునకు తెలుగుజిల్లాలలోని వతందారులపిల్లలు విద్యాభ్యాసమునకై పంపబడుచున్నారు. బార్-అట్-లా బిరుదులను పొందిన ఆంధ్రసోదరులు కలరు. ప్రభుత్వమువారి సహాయము లేకయే హైద్రాబాదునందు రెడ్డివిద్యార్థులకై బోర్డింగుగృహము సక్రమపద్ధతులపైన నడుపబడుచున్నది. పాఠశాలలసంఖ్య తెలుగుజిల్లాలలోగూడ హెచ్చింపబడినది. వరంగల్లుజిల్లాలో హనుమకొండయందు బోధనాభ్యాసనపాఠశాల ఏర్పడినది. ఇచ్చట ఆంధ్రమునందే బోధనాపద్ధతులు నేర్పింపబడుచున్నవి. బాలబాలికలకై తెలుగు పాఠశాలలు సక్రమపద్ధతులపైని స్థాపించి నడపవలెనన్న యపేక్ష ప్రజలలో నంకురించినది. చందాలవల్ల ద్రవ్యము పోగుచేసి పాఠశాలకార్యములు నిర్విఘ్నముగా కొనసాగునట్లు ప్రయత్నము చేయుట కలవాటుపడినది. ఇట్టి ఉద్యమములు ప్రభుత్వమువారి సహాయ మవసరమైనంతవరకు బొందుచునే యున్నవి.

ఉన్నతన్యాయసభయందు పనిచేయుచున్న ప్రముఖులగు న్యాయవాదులలో ఆంధ్రులు లేకపోలేదు. ఆంధ్రన్యాయవాదులసంఖ్య క్రమక్రమముగా హెచ్చుచున్నది. జిల్లాలలో పలుచోట్ల ఆంధ్రన్యాయవాదులసంఖ్యయే ఎక్కువగా నున్నది.

నిజామాబాదప్రాంతములనుండి కొంతకాలమునకు పూర్వము పూనా బొంబాయి ప్రాంతములకు పోయి అచ్చటనే స్థిరనివాస మేర్పరచుకొనిన కొందఱు ఆంధ్రులు నిజామురాష్ట్రాంధ్రుల యెడ తమ సానుభూతిని చూపుచున్నారు. నిజాంరాష్ట్రాంధ్రుల శాకర మగు సంస్థలకు వలయు ద్రవ్యసహాయము చేయ సంసిద్ధులైయున్నారు.

బ్రిటిషుప్రాంతములోని యాంధ్రసోదరులచే చేయబడు ప్రయత్నములం దిప్పటి యాంధ్రులు తమ సానుభూతిని చూపుచు నోపిక కొలది సాయపడుచున్నారు. బందరులోని ఆంధ్రజాతీయకళాశాలయభివృద్ధికై యేటేట చేయు సహాయము చాల ప్రశంస్యముగ నున్నది.

గ్రంథాలయములు

గ్రంథాలయములు విరివిగా స్థాపింపబడుచున్నవి. యువకులు ఉత్సాహపూరితులై వీని యభివృద్ధికై పనిచేయుచున్నారు. హైద్రాబాద, సెకంద్రాబాద, హనుమకొండ, ఖమ్మంమెట్టు, ఎఱ్ఱుపాలెము, మట్టెవాడ, కొలనుపాక, సూర్యాపేట, హజూరాబాద, మహబూబ్‌నగరము మున్నగుచోట్ల గ్రంథాలయములు పఠనమందిరములు ఆంధ్రభాషాభివృద్ధికి నెలకొల్పబడినవి.

హైద్రాబాదునందలి శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయము వీనిలో మొట్టమొదటిది. ఆంధ్రప్రపంచమున కంతకు కేవలము ఆంధ్రభాషాభివృద్ధికై స్థాపింపబడి నేటివరకు సక్రమముగా నడుపబడుచున్న గ్రంథాలయములలో కూడ నిదియే మొదటిదని చెప్పవచ్చును. [illegible] సంవత్సరమున పాల్వంచ, మునగాల సంస్థానాధిపతుల పోషకత్వమున నిది రావిచెట్టు రంగరావుగారు మున్నగువారివల్ల స్థాపింపబడినది.

Sriyut Darbar Saheb Gopal Das De·ai and Rani Saheb



శ్రీయుత గోపాలుదాసు దేశాయి దంపతులు

Sriyut Babu Bhagavan Doss



శ్రీయుత బాబు భగవాన్ దాసు

Sreemathi S. Janakibayamma



శ్రీ. శే. ఫబ్‌నవీస్ జానకిబాయమ్మ

Sreemathi H. Jimmabayamma



శ్రీమతి ఎచ్. జిమ్మాబాయమ్మ

Sreemathi Sakuntala Devi



శ్రీమతి శకుంతలాదేవి

Sreemathi M Kanthamma



శ్రీమతి కాంతమ్మ

Late Ramatilakamma



శ్రీ. శే, రామతిలకమ్మ

Daughter of Nemili Subba Rao



శ్రీయుత నెమిలి సుబ్బారావుగారి

కుమార్తె

పదిరెండుసంవత్సరములనుండి నీభాషానిలయము ఇతరనిలయముల స్థాపనకు ఆదర్శకముగా నుండియు, ఇచ్చటియాంధ్రులందు మాతృభాషాభిరుచి గలుగజేసినారు. అన్యభాషాపదప్రయోగము మాటలాడుటయం దేమి, వ్రాయుటయం దేమి నిర్మూలముచేయుటకును ఆంధ్రభాషాపరివర్తనము సక్రమముగా నేర్పుటకును నిజాంరాష్ట్రాంధ్రుల యభివృద్ధికి పునాదిగా నుండి భాషాసేవ జేయుచున్నది. సుమారు ౧౨,౫౦౦ రూప్యంబులు నిలయాభిమానులవల్ల ప్రోగుచేసి స్వంతభవనము గడింపగలిగినది.

పత్రికలు

ఇటీవల దేశాభ్యుదయమునకును ప్రపంచవ్యవహారజ్ఞానమును జనసామాన్యమునకు బోధించుటకును ప్రత్యేక తెలుగువార్తాపత్రికలు నిజాంరాష్ట్రమునుండి వెలువడు టావశ్యకం బని ఇచ్చటి ఆంధ్రులు గమనించినారు. మహబూబ్ నగరమునుండి కొంతకాలమువరకు హితబోధిని యను మాసపత్రిక వైద్య పారిశ్రామిక సంస్కరణాదివిషయములను చర్చించుచు వెలువడినది. అటుపైని దివ్యజ్ఞానసమాజమువారిచే నొక పత్రిక ప్రచురింపబడినది. కాని ఈ రెండును అంతరించినతరువాత నల్లగొండనుండి "నీలగిరి" యను పేరను వరంగల్ జిల్లాలోని ఇనుగుర్తి యను గ్రామమునుండి "తెనుగుపత్రిక" యను పేరిటను రెండువారపత్రికలు వెలువడి సక్రమముగా నడుపబడుచున్నవి. వీనికి స్వంతముద్రాక్షరశాలలు గలవు ప్రజలు పత్రికలయభివృద్ధికై అనేకవిధముల తోడ్పడుచున్నారు. నిజామురాష్ట్రములో తెలుగుపత్రికలు లేవన్న యపకీర్తి వీనితో తొలగినది. నూతనముగా "హైదరాబాదయూత్ "అను పేర ఆంగ్లేయ మాసపత్రిక" నొక యాంధ్రయువకుని సంపాదకత్వమున నే వెలువడుచున్నది.

గ్రంథమాలికలు

ఆంధ్ర వాఙ్మయమున కొక క్రొత్త సోయగ మేర్పరచి ఆంధ్రవధూటిని వన్నెకుదెచ్చిన విజ్ఞానచంద్రికామండలి మొట్టమొదట హైద్రాబాదులో నిజామురాష్ట్రాంధ్రులవల్ల స్థాపింపబడి తరువాత చెన్నపట్టణమునకు మార్చబడినది. తరువాత సెకంద్రాబాదులో "కలవాణీగ్రంథమాల" స్థాపింపబడినది. ఇటుపిమ్మట సంస్కారిణీగ్రంథమాల పేర నల్లగొండలోను, విజ్ఞానప్రచారిణీ గ్రంథమాల యను పేర ఇనుగుర్తియందును బయలువెడలినవి. వీనిలో మొదటిది వేరొండురూపమును బొంది గ్రంథమాలయుద్యమము మానుకొన్నది. రెండవదానికి కార్యనిర్వహణమునందు చిక్కులనేకము సంభవించినను ధైర్యస్థైర్యములు విడనాడక పాటుపడుచున్నది. కీర్తిశేషులగు వీరేశలింగముపంతులుగారి జ్ఞాపకార్థము "శ్రీ వీరేశలింగ కంఠాభరణ గ్రంథమాల" యను పేర మఱొక గ్రంథమాలిక నల్లగొండయందు స్థాపింపబడి హైదరాబాదుకు మార్చబడినది. ఇది పంతులుగారి నామాంకితమువల్లనైనను ఆచిరకాలమున వృద్ధిలోనికి వచ్చి సర్వజనసమాదరణీయమగునని నమ్ముచున్నాము. భక్తిరసప్రధానంబగు గ్రంథములు మాత్రమే ముద్రించి ప్రచురించునట్టి గ్రంథమాల నల్లగొండయందు మరొక్కటి కలదు. ఇయ్యది "జగదీశ్వర గ్రంథమాల".

స్త్రీవిద్య

బాలికాపాఠశాలలు పలుచోట్ల స్థాపింపబడుచున్నవి. పిల్లలను బడులకు పంపుటకై తలిదండ్రులు వెనుదీయుట లేదు. ప్రభుత్వము వారి పాఠశాలలు లేనిచోట్ల ప్రత్యేకసంఘములవారు తమబాలికల విద్యాశిక్షణకై పాఠశాలలు స్థాపించుటకు ప్రయత్నించుచున్నారు. బోధకురాండ్రు దొరకుట యొకింతదుర్లభముగా గన్పట్టుచున్నది. ప్రభుత్వమువారిచే వరంగల్లుజిల్లాలోని హనుమకొండయందు ప్రత్యేకముగా స్త్రీలకొరకు బోధనాభ్యసనపాఠశాల స్థాపింపబడినది. ఇది కేవలము స్త్రీలచే నడుపబడుచున్నది. బోధనాపద్ధతులు ఆంధ్రమున నేర్పబడుచున్నవి. పురుషులయందు స్త్రీవిద్యాభిమానము గలిగియున్నది. స్త్రీలయందు పఠనాసక్తి యంకురించినది. హైద్రాబాదునందు కొంతకాలము క్రిందట స్త్రీసమాజ మొకటి కీ. శే. రావిచెట్టు లక్ష్మీనరసమ్మగారిచే స్థాపింపబడి వారిజీవితకాలమున అతిసమర్థతతో దానిని నడుపుటకు ప్రయత్నములు జరుపబడినవి. ఆటుతరువాత స్త్రీసమాజములజాడ గన్పట్టలేదు. దుందుభినామసంవత్సరమున హైదరాబాద రెసిడెన్సిబజారులో "ఆంధ్రసోదరీసమాజము" స్థాపింపబడినది. ప్రతి ఆదివారము ఆంధ్రభాషానిలయమున స్త్రీలు గుమిగూడి సభలు జరుపుకొనుచున్నారు. ధైర్యోత్సాహములు అభివృద్ధి యగుచున్నవి.

కవీశ్వరులు, గ్రంథకర్తలు

పూర్వమునుండి నిజామురాష్ట్రము కవిమూర్ధన్యులకు పుట్టినిల్లనిపించుకొనినది. పోతన, సోమనాథుడు, భీమకవి మున్నగు సుప్రసిద్ధ ప్రముఖులైన కవిపుంగవులు నిజామురాష్ట్రములోనివా రని నిరూపింపబడినది. ఇప్పటికిని కవిత జెప్పువారు లేకపోలేదు. విద్యార్థులలో సహితము రసవంతమైన పద్యముల నల్లగలవా రున్నారు. అష్టావధానము చేయగల యువకు లొకరిద్దఱు కేవలము నైజామురాష్ట్రములోనివారై యున్నారు. వీరు శ్రీమాన్ వానమామలై వెంకటాచార్యులును వారి సోదరులగు లక్ష్మణాచార్యులును, వరంగల్ జిల్లాలోని మడికొండగ్రామమందు పుట్టిపెరిగినవారు. గద్వాలసంస్థానమందు ప్రతిసంవత్సరము విద్వత్సభలు జరుగును. పండితులకు వార్షికము లేర్పడియున్నవి. పెక్కండ్రు విద్వాంసులు ప్రతిసంవత్సరము నానాభాగములనుండి ఇచ్చటికి వచ్చెదరు.

మాతృభాషాభిమానము

ఎల్లరును ఆంధ్రభాషాభిమానమును జూపుచున్నారు. సభలలో తెలుగునందు ఉపన్యాసము లిచ్చుటకు ప్రయత్నించుచున్నారు. మాతృభాష యగు తెనుగునందే శ్రద్ధ వహించి యావశ్యకతను గ్రహించుచున్నారు.

ఆదిమాంధ్రులు

ఆదిమాంధ్రులప్రసక్తి నిజామురాష్ట్రమునందు లేకపోలేదు. వీరిలో శాకాహారులు గలరు. మంచి ఉద్యోగములందు పలువు రున్నారు. నిమ్నజాత్యుద్ధరణమునందు సానుభూతి కనబఱచువా రున్నారు. నిమ్నజాతి

బాలబాలికాపాఠశాల లున్నవి. ఇంకను నెలకొల్పబడుచున్నవి. ఆది హిందూ సాంఘిక సేవాసమాజము ఇటీవల స్థాపింపబడినది. బాలబాలికలకై ప్రత్యేకముగ నొకపాఠశాల పైసమాజమువారిస్వాధీనమున నున్నది. చందాలవల్ల ద్రవ్యము పోగుచేసి పాఠశాలకై స్వంతభవన మొకటి కట్టింప నుద్యమించినారు.

కళావంతులు

కళావంతులసభ సెకందరాబాదునందు కలదు. హేయమగు వ్యభిచారవృత్తిని మానవలె ననియు, ముందుసంతతివారికి వివాహములు చేసి కుటుంబమువారినిగా జేయుటకును, స్త్రీలసహాయమున జీవనము చేయువారు తమశక్త్యనుసారము ఇతరవృత్తుల నవలంబించుటకును త్రాగుడును శుభాశుభదినములందు ఖండితముగ నిషేధించుటకు ఈసభవారు తీర్మానించుకొని యున్నారు.

వైశ్యులు

సెకంద్రాబాదునందు వైశ్యులు సంస్కరణాపేక్ష గలిగియున్నారు. పూర్వమువలె వీరు తమవర్తకవ్యాపారముతో తృప్తినొందుట లేదు. విద్యావ్యాసంగములను, సంఘాభివృద్ధికరమగు సంగతులను ఆలోచించుచున్నారు. వైశ్యమహాజనసభ యొకటి గలదు. మట్టెవాడయందు నొక సంఘము కలదు.

సంస్కరణము

వైశ్యులే గాక తదితరులయందును సంస్కరణాభిలాష యంకురించినది. ముదిరాజసంఘము యాదవజనసంఘము హైదరాబాదయందున్నవి. ఇవి కేవలము ఆయా తెగలవారి యభివృద్ధికై కృషి చేయుచున్నవి. ముదిరాజసంఘమువారి యధీనమున బాలికాపాఠశాల యొకటి నూతనముగ స్థాపింపబడినది. బ్రాహ్మణబ్రాహ్మణేతరకక్షలిచ్చట లేవు. పరస్పర మసూయాభావములు లేవు. అందఱును కలసిమెలసి స్నేహభావముతో నభివృద్ధికై పాటుపడుచున్నారు.

రాజకీయము

రాజకీయసమస్యలు పరిపాలనావిధానమునుబట్టి యిచ్చటివారిని బాధించుట లేదు. కాని భారతదేశపు భవిష్యత్ స్థితిని గుఱించి, ప్రస్తుతము జరుగు వ్యవహారములను గుఱించి తల పంకింపనివారు లేకపోలేదు. మహాత్ముల సందేశములు పెడచెవిని పెట్టుట లేదు. ఖద్దరునందు అభిమానముగలవా రిచ్చటియాంధ్రులందు అనేకులు గలరు.

పరిశ్రామికములు

పరిశ్రామికములయందును నిజాంరాష్ట్రాంధ్రులు శ్రద్ధ వహించియున్నా రనుటకు ఈసంవత్సరమున ఓరుగల్లునందు జరుపబడిన విజయదశమిప్రదర్శనమే సాక్ష్యము. విద్యుద్దీపము, స్టవ్ (పొయ్యి) వీవన, సబ్బుబిళ్లలు, తాళములు, గుండీలు, కత్తులు, తివాచులు, జంపఖానాలు మున్నగునవి ఓరుగల్లువాస్తవ్యులచే తయారుచేయబడినవి ప్రదర్శింపబడినవి.

ఆంధ్రజనసంఘములు

నిజామురాష్ట్రములోని యాంధ్రులందు పరస్పరసహానుభూతి గలిగించి వారి యభివృద్ధికై యత్నించు నుద్దేశ్యముతో హైదరాబాదు పట్టణమునం దొక యాంధ్రజనసంఘము మొట్టమొదట స్థాపింపబడినది. ఇదే యుద్దేశముతో హనుమకొండ, నల్లగొండ, సికందరాబాద, [illegible] ఖమ్మంమెట్టు లం దాంధ్రజనసంఘము లేర్పడినవి. ప్రతిజిల్లాయందును ప్రతితాలూకాయందును సంఘములు స్థాపించు ప్రయత్నములు జరుగుచున్నవి. పరస్పరస్నేహభావము ఐకమత్యము ఆంధ్రులయం దం[illegible] ఈ సంఘములవల్ల ఘనకార్యము లవలీలగా జరుగునన్న నమ్మకముగల[illegible]

ముగింపు

ఈ వ్యాసమును ముగించుటకు పూర్వము ఆంధ్రోద్యమము లన్నిటియందు ముఖ్యముగా పాలుగొనువారి నిద్దరిని పేర్కొనవలసియున్నది. వీరిలో మునగాల సంస్థానాధిపతు లగు రాజా నాయని వెంకటరం రావు బహద్దర్ గారు ఒకరు. శ్రీ రాజాగారు ఇంచుమించుగా ఆంధ్ర భాషానిలయములన్నిటికి పోషకత్వభారము వహించియున్నారు. ముఖ్యముగా హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయమునకు స్థాపకులు, రాజపోషకులు, అధ్యక్షులు. మందిరనిర్మాణకాలమున కమితమైన ద్రవ్యసహాయము చేయుటయే గాక నిరంతరము దాని యభివృద్ధికై తోడ్పడుచున్నారు.

రెండవవారు శ్రీమాడపాటి హనుమంతరావు పంతులుగారు. వీరు హనుమకొండయం దున్నకాలమున అచ్చటి నిలయపాలనమునకు తోడ్పడినారు. తరువాత హైదరాబాదయం దుండి అచ్చటిభాషానిలయమునకు పాలకసభ్యులుగాను, కార్యదర్శిగను, ఉపాధ్యక్షులుగను ఉండి యతిసమర్థతతో కార్యభారమును నిర్వహించియున్నారు. మందిరనిర్మాణము పూర్తియగువఱకు వీరు పడినప్రయాసము నిలయాభిమానులు మఱువదగనిదై యున్నది.

తామరతైలము:—తామర, తీట, దురద మొదలగువాటికి మంచిమందు
డబ్బీ 1-కి వెల అణాలు 0-6-0 మాత్రమే డజను 1-కి రూ 4-0-0 మాత్రమే
109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి. అమృతాంజనం డిపో, 7 తంబుశెట్టివీధి, మద్రాసు

కామశాస్త్రము — తత్ప్రయోజనములు*

సారంగు. నరసింహారావు గారు

ధర్మార్థకామమోక్షము లగు చతుర్విధపురుషార్థములలో ప్రధానములు కామమోక్షములు. కొందఱు ధర్మమోక్షములు ముఖ్య మందురు. కాని యది సరి గాదు. ధర్మార్థములు రెండును కామమున కంగములు. ఈ మూఁడిటికిని భిన్నమైనది మోక్షము. ఎట్లనఁగా జ్యోతిస్స్వరూప మగు నాత్మకు శరీరములు మూఁడని తత్త్వవిదులు చెప్పెదరు. మొదటిది బుద్ధ్యాత్మకము. చిత్తము రెండవది. ఈ రెంటిని ఆవరించిన భౌతికదేహము మూఁడవది. ఇందు బుద్ధి విషయముగా గలది మోక్షశాస్త్రము. రాగద్వేషాదులకు స్థానమగు చిత్తము కామశాస్త్రవిషయము. ఇఁకను ధర్మార్థములు భౌతికదేహమునకు చెందినవి. ఇట్లు పురుషార్థముల నాలిగింటిని దేహములతోపాటు స్థూలముగ భాగింపవచ్చును. జీవునకు జన్మాద్యవస్థలు కలుగుట ఆత్మవికాసానుసారము ముక్తుఁడగుట కని అందఱు నెఱిఁగినదే. ధర్మార్థములు భౌతికదేహస్థితికే తోడ్పడును కాన ఆత్మవికాసానుసారముగ ముక్తిసాధనమునకు ముఖ్యములు కావు. ఎట్లనగా భౌతికశరీరము జీవునకు స్థూలప్రపంచముతో సంబంధము కలుగఁజేయునే గాని ఆత్మవికాసమునకు తోడ్పడజాలదు. అంతపై సూక్ష్మము లగు బుద్ధిచిత్తముల ననుసరించి భౌతికదేహము నిర్మింపబడు ననునది జంతువులలో నిత్యమును మనము చూచుచున్నాము. కాబట్టి చిత్తము బుద్ధి యనునవియే ఆత్మవికాసమునకును, తద్ద్వారా ముక్తికిని సాధనము లని సిద్ధాంతమగుచున్నది. కాన భౌతికదేహస్థితికై నియమింపబడిన ధర్మార్థశాస్త్రములు జీవున కుత్కృష్టఫల మీయజాలవు. ఇటులు చేయునది కేవలమును కామమోక్షశాస్త్రము మాత్రమే!

చిత్తవికాసము కామశాస్త్రవిషయము. మనుష్యుని వ్యక్తిత్వము (Personality) చిత్తానుసృతము కావున కామశాస్త్రప్రయోజనము వ్యక్తిత్వాభివృద్ధి యగుచు. బౌద్ధికమగు ఉత్కృష్టజ్ఞానస్వరూపము విభాగాసహ్యము కావున వ్యక్తిత్వమునకు బుద్ధివికాసమునందు తావులేదు. ఇఁకను, సర్వసామాన్యమగు భౌతికశరీరము ప్రత్యేకత్వము నీయఁజాలును. గాని వ్యక్తిత్వాపాదక మెంతమాత్రము కాదు. దీనివలన చిత్తమే వ్యక్తిత్వమునకు నిధానమని సిద్ధించుచున్నది. కాన చిత్తవికాసమే విషయముగాగల కామశాస్త్రము అవశ్యము సాధనీయము. చిత్తవికాసము నఁగాని వ్యక్తిత్వము రాజాలదు. వ్యక్తిత్వము లేనిదే జీవుడు మోక్షగామిగాజాలఁడు. కాన వ్యక్తిత్వాభివృద్ధి ముఖ్యకర్తవ్యము. దానికై కామశాస్త్ర మభ్యసింపవలెను. "కామిగాక మోక్షగామి కాఁడు" అనిగదా సామెత.

ఇఁక చిత్తవిషయమును చర్చింతము. రాగద్వేషాదు లగు భావములకు చిత్తము స్థానభూతము. లేదా చిత్తము ఈభావముల పుంజమే గాని వేఱుగాదని చెప్పినను చెప్పవచ్చును. కావున చిత్తమునుగూర్చి విచారించుటకు భావజ్ఞాన మావశ్యకము. సద్భావములను సాధించుటచేఁ జిత్తమును తదాధార మగు వ్యక్తిత్వమును అభివృద్ధి జెందును. భావములలోగల మంచిచెడ్డలను తెలిసికొనుటకు మున్ముందుగ భావములు తెలియవలయును గదా! చిత్తవృత్తి యగు భావజ్ఞానము కేవలము ఆధ్యాత్మికముగఁ దర్కించుటచే కలుగదు. అనుభవజ్ఞానము కలుగుటకు కళాజ్ఞాన మావశ్యకము. కళలు భావబోధకము లగుటచే చిత్తవికాసమునకును, తద్ద్వారా వ్యక్తిత్వాభివృద్ధికిని కారణములు. రసికత వ్యక్తిత్వసూచకము కావున నవరసరసికుఁడు మహాశయుఁ డని చెప్పఁబడును. మఱియును రసానుభవము బ్రహ్మానుభవమునకు ప్రతీకమని శాస్త్రోక్తమగుటచేత ముఖ్యముగసాధింపఁదగినది. దానికై కామశాస్త్రాభ్యాసమవశ్యము. కావునకళాజ్ఞానమును రసానుభవమును కామశాస్త్రవిషయములు,

---

* (వాత్స్యాయనమహర్షి కృత కామశాస్త్రమును ఆంధ్రములోనికి పరివర్తించి జయమంగళవ్యాఖ్యతోను నృసింహకారికలతోను మేళవించి- కావ్యవ్యాకరణతీర్థులు బ్ర. శ్రీ. పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు- [10, ఆర్మగంలేను, ట్రిప్లికేను మద్రాసు.] ముద్రింపనున్నారు. వీరి ముద్రణమునందు సులభమైనశైలిలో రతిరహస్యము అనంగతంత్రము మున్నగు 20 సంస్కృతగ్రంథములనుండియును, కొక్కోకము రతిచంద్రిక మున్నగు 15 ఆంధ్రగ్రంథములనుండియును, సారాంశములు వివరణరూపమున నుద్ధరింపబడుటయేగాక సుశ్రుత చరకాది వైద్యగ్రంథముల నుండి ఆంగ్ల వంగాదిభాషల నుండి అనేకము విశేషాంశములు చేర్పఁబడినవి.—సంపాదకుఁడు.

కామశాస్త్రమునకు విషయము- అనగా సాధ్యము- స్త్రీతక్క వేఱు లేదని పెక్కురు అభిప్రాయపడుచున్నారు. కాని అది సరియైనది కాదు. స్త్రీసాధనము ముఖ్యవిషయముగ నుండవచ్చునే కాని దానికంటె మఱి లేదనుట మిక్కిలి యనుచితము. మానవజాతియొక్క వ్యక్తిత్వమునకు స్త్రీ ఆధారమైయున్నది. జాతికి పురుషుడు బుద్ధి యనియును స్త్రీ చిత్త మనియును చెప్పవచ్చును. కావున పురుషుడు బౌద్ధిక మగు నుత్కృష్టజ్ఞానమునకును- స్త్రీ చైత్తికమగు వ్యక్తిత్వమునకును ప్రతీకములని గణింపనర్హులు. స్త్రీజ్ఞానము జాతివ్యక్తిత్వమును బోధించును. కావున ప్రత్యేక వ్యక్తిత్వాభివృద్ధికి తోడ్పడును. ఇందువలన స్త్రీజ్ఞానము కామశాస్త్రముఖ్యవిషయ మన్నచో తప్పునులేదు.

ప్రస్తుత మీ వ్యాసమున చర్చింపదగినది ఇంకొక విషమవిషయము గలదు. సాంప్రయోగికజ్ఞానము జీవగుణోన్మీలనమునకు సాధన మనుట. బహుజనుల కిది పథ్యము గాకపోవచ్చును. కాని తత్త్వదృష్టితో నించుక పరీక్షించినచో ఇందలి యాథార్థ్యము బోధపడును. ఎట్లనఁగా స్త్రీపురుషభేదము జీవునకు ముక్తిసాధన మనుట తప్పైనచో సృష్టిలో నీభేద ముండనక్కఱయే లేదు. ఈ విభేదము దేహప్రసూతికిమాత్ర మని యందురేని లింగవివక్షలేని స్వేదోద్భిజ్జాదికములగతి యేమి? కావున లింగభేదము జ్ఞానప్రయోజక మని సిద్ధించును. తారకమంత్రోపదేష్ట యగు పరమశివుని లింగరూపమున నారాధింతు మని జ్ఞప్తియం దుంచికొనినచో రతిజ్ఞానము అత్యుత్కృష్ట మగు విజ్ఞానదాయక మగు నంశమనుట కాక్షేపణ ముండదు. రతికౌశలము చిత్తపరిస్పందన మగుటచే వ్యక్తిత్వాభివృద్ధికారకము. అయినను మనము సురతము నీచమను దురభిప్రాయమునకు దాసులమై, దాని ప్రాధాన్యమును గుర్తింపజాలకున్నాము. కొంచెము విచారించినచో తదుత్కృష్టప్రయోజనము బోధపడును. బాల్యావస్థనేమో చెప్పజాలముగాని, ఇతరావస్థల నెట్లుగా విధించునో చెప్పవలెనన్నచో పెద్దగ్రంథ మగును. ఇది మానవజాతికే గాక స్త్రీపురుషవివక్షగల జంతుజాముల కన్నిటికిని సామాన్యము. నెమలిపింఛమును చూచునప్పుడును, పుంస్కోకిలాలాపమును వినినప్పుడును, యువకుల శరీరాలంకరణమును చూచినప్పుడును, సాంప్రయోగిక ప్రాధాన్యమును చక్కగా తెలిసికొనఁజాలుదుము. మానవదేహముల ప్రస్తుతస్థితి సాంప్రయోగిక వైదగ్ధ్యమని డార్విననుజంతుశాస్త్రజ్ఞుఁడు సూత్రించియున్నాడు. అందుచే సురతము నీచముగాదని సిద్ధించును. అందునను రతితృప్తిలేనిది గర్భధారణము లేదనియును, అసంతుష్టరతి స్త్రీపురుషుల కనారోగ్యకర మనియును పాశ్చాత్య వైద్యులు గూడ నంగీకరించియున్నారు. కావున భావానురంజనము ప్రాధాన్యముగ సాధనీయము. సాంప్రయోగికజ్ఞానము కామశాస్త్ర ముఖ్యవిషయము. దంపతులవిధులు వివాహభేదాదికములు సురతాధికారమునకు అంగభూతములు కావున నవియును కామశాస్త్రమునందు చర్చనీయాంశములే.

కామశాస్త్రవిషయములు అముఖ్యములు పెక్కులుగలవు. అనేక క్రీడలు- హల్లీసకాదినర్తనములు- గృహారామనిర్మాణములు- మొదలగువాని నుదాహరణముగ గైకొనవచ్చును. వాత్స్యాయనాదులు వేశ్యాధర్మములను గూడ కామశాస్త్ర విషయములుగా నంగీకరించియున్నారు. కాని అది ధర్మశాస్త్రసంబంధమేమో యని సందేహము. సంఘమును కాపాడుటకై వ్యభిచారమును నియమింపవలసివచ్చినది. అందులకే కాబోలు వేశ్యావృత్తి ఏర్పరుపబడినదని యూహింతును. ఈయాచారముచే సంఘమునకు కలుగుమేలు స్థూలబుద్ధులకు గోచరింపక పోవచ్చును. కాని వ్యభిచారమును నియమితవృత్తిగా విధించుట శ్రేయమని పక్షాంతరమున నంగీకరింపవచ్చును. ఎట్లులైన వేదకాలమునుండియు వేశ్యలున్నారనుట నిర్వివాదము.

కామశాస్త్రసంప్రదాయము లగు గోష్ఠీసమవాయాదికములను, వాత్స్యాయనుఁడు వర్ణించియున్నాడు. వాటిని నవీనులు Clubs అని వాడుదురు.

ఇట్టి ప్రయోజనములు గల శాస్త్రము అవశ్యసాధనీయ మని వేఱుగ చెప్పనక్కఱయే లేదు. ఈశాస్త్రగ్రంథములనుగూర్చి కొంచెము చెప్పెదను. వాత్స్యాయనసూత్రము లీశాస్త్రమును పూర్తిగ చర్చించును. కొక్కోకకృతమగు రతిరహస్యము సురతాధికారమునే చర్చించును. ఇవి సంస్కృతపుస్తకములు. ఆంగ్ల జర్మను భాషలలో ఈశాస్త్రగ్రంథము లనేకము లున్నవి. ఇంకను నిర్మింపబడుచున్నవి. కామశాస్త్రము నింద్యమని త్రోసివేయఁదగినది కాక తత్త్వజ్ఞులగు వారి కెల్లరకును అవశ్యముపాదేయ మని నామనవి. ఆంధ్రమహాజనులు దీని నాదరింతురుగాక.

జాతీయవిద్య

ఓరుగంటి వేంకట సుబ్రహ్మణ్యము గారు

శ్లో. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్, స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః.

పునాది లేని కట్టడముగాని బాధతెలియని సౌఖ్యముగాని, అనుభవైకయోగ్యములుగావు. స్వరాజ్యము అప్రయత్నముగ ఊడిపడునని యెంచు టెంతయు హాస్యాస్పదము. అస్వతంత్రజాతీయుల మైన మనము స్వరాజ్యసాధనమునకై తీవ్రతమసంరంభమునం దగిలి విజయులము కాగల్గుటకు ముందు కొన్ని యుపకరణముల సమకూర్చుకొనవలసియున్నది. ఆర్థికముగ నధోగతి నున్న తోడి దేశీయసోదరులకు కొంతకుకొంత బ్రదుకుతెరవును కల్పించినచో దేశమాతృసేవకు వందలు వేలై స్వరాజ్య భక్తులు పరుగువాఱక పోరు. ఈ యుద్దేశసాఫల్యమునకే గాంధిమహాత్ముడు స్వదేశవస్త్రపరిశ్రమోద్ధరణమును గూర్చి మాటిమాటికి దేశము నుద్బోధించెను జాతీయభావములను భరతఖండమునం దంతట మూలమూలలకును పల్లెపల్లెలకును ప్రాకునట్లు చేసి సుస్థిరముగ నెలకొల్పవలయు. స్వరాజ్యప్రయత్నములందు చేదోడువాదోడై నిరుపమానసాహాయ్యము నొనర్పగల్గినవారును ఉత్సాహసంపన్నులు నగు యువజనుల నుపేక్షింపరాదు. స్వాతంత్ర్యసంపాదనమునకై యిటలీదేశముననేమి, ఐర్లండ్ హంగరీలందేమి విద్యార్థులు చూపిన త్యాగశీలమును కష్టసహిష్ణుతయు నసమానములు. జాతీయతను ధ్వంసము సేయునవి యగు పరరాజ్యాంగపు పాఠశాలలపైని వ్యామోహమును పాఱద్రోలి విద్యార్థులలో నచంచలమగు స్వాతంత్ర్యేచ్ఛను, నిష్కలంకమగు మాతృదేశారాధనతత్పరతను పురికొల్పజేయు జాతీయవిద్యాలయముల దేశమునందు విరివిగ స్థాపించుట అవసరము. ఇదియే జాతీయనిర్మాణమునకు నిజమైన పునాది. హంగరీవారును ఐర్లండువారును ఈ విషయప్రాముఖ్యమును గమనించియే స్వరాజ్యలాభమును బొందుటకు మున్ను ఏండ్లకొలందిని తమతమరాష్ట్రములందు జాతీయవిద్యాలయప్రతిష్ఠాపనలకై కడుంగడు పాటుపడిరి. 1906 వ సంవత్సరమునందు కాలీఘట్టమున- మహామహుడు దాదాభాయినౌరోజి అధ్యక్షుడుగా సమావేశమైన భారతదేశీయమహాసభవారి తీర్మానానుగుణముగ నీదేశమందు జాతీయవిద్యావ్యాపనమునకై విపులప్రయత్నములు గావింపబడినవి. కాని తత్సందర్భమున స్థాపింపబడిన విద్యాలయములు ఆయుద్యమపువేడి చల్లారుటతో నదియును చల్లారిపోయెను. ఐనను స్వార్థత్యాగులును కార్యశూరులు నైన లాలామున్షీరామ శ్రీకోపల్లెహనుమంతరావు మున్నగు మహానుభావుల అసమానకృషి- హారిద్వారమందేమి బందరునందేమి. తక్కినప్రదేశములయందేమి దివ్యఫలము లీనగల్గెను.

గాంధిమహాత్ముడు సహాయనిరాకరణసందేశము ననుగ్రహించెను. దీనితో జాతీయవిద్యాప్రయత్నముల కుజ్జీవము గల్గెను. కాంగ్రెసుసభాదేశానుసారముగ విపినచంద్రుడు గాంధి చిత్తరంజనుడు లజపతిరాయి మున్నగు నాయకవతంసములచే నుద్బోధింపబడి వందలకొలది విద్యార్థులు విదేశీయపాఠశాలలను వదలిరి. కాని జాతీయవిద్యాలయనిర్మాణమునకై కాంగ్రెసుమహాసభవా రింతవఱకును ప్రశంస్యములగు ప్రయత్నముల నేమాత్రము గావించియుండలేదు. ఎన్నియో నెలలకుబూర్వము కాంగ్రెసుకార్యనిర్వాహకసంఘమువారిచే నియోజింపబడిన 'జాతీయవిద్యాసమితి' వారు తమనివేదికమును త్వరలో ప్రచురింపనున్నారు. ఇది జాతీయవిద్యాభిమానులకు సమ్మోదావహము.

ప్రభుత్వపాఠశాలలందలి ఆంగ్లభాషైకప్రధానమైనను ప్రస్తుతపు విద్యాపద్ధతికి మూలకారకు లనందగు మెకాలె- గతశతాబ్దాదిని హిందూదేశపురాజప్రతినిధియై యుండిన విలియంబెన్టిక్- దేశీయవిద్యాపద్ధతులన్నను, అరబిక్ సంస్కృతము మున్నగుదేశభాష లన్నను ఎంతో కంటగించుకొనువారట. మెకాలేగారి యభిప్రాయప్రకారము మనదేశమునం జదువదగిన గ్రంథమే లేదు. ఉన్నచో కొఱగానివి! సంస్కృతవాఙ్మయ మంతయుం గలిపినను పెట్టె డాంగ్లేయపుస్తకములకు సరిగావు. బెంటిక్ రాజ్యపాలనకాలమున సంస్కృతమునకును నరబ్బీభాషకు ప్రభుత్వమువారు ధనసహాయమును బొత్తుగ నిలిపి, సంస్కృతభాషాగ్రంథముల ముద్రింపరాదనియు నాంగ్లభాషమాత్రమే యీ దేశమువారికి నేర్పవలసినదనియు శాసించిరి. “సంస్కృతభాషాభ్యాసనమున కనుమతించినయెడల నది యైరోపీయవాఙ్మయాభివృద్ధికి నెదురొడ్డి నిలుచుననియు నాంగ్లభాషాప్రచారముచే హిందూదేశములోని మతములను నాగరకతను క్రమముగ గోతిలోం ద్రోయుటయు, సాధ్యమైనచో దలక్రిందుచేయుటయు” ప్రభుత్వమువారి ముఖ్యోద్దేశము. ఇట్టి దురుద్దేశములచే నంకురించిన ఆంగ్లేయవిద్యాపద్ధతి మనదేశమునం దెట్టి దుష్ఫలము లొసంగెనో గమనింపుడు.

మున్ను లెక్కకుమిక్కిలియైయుండిన పల్లెకూటములును స్వతంత్రములై సంఘావసరముల నెంతో చక్కగ దీర్పగలిగియుండిన పాఠశాలలును ప్రస్తుతము మాయమైనవి. వీనిస్థానమున బయలుదేరిన గవర్నమెంటుబడులు అల్పసంఖ్యాకములై ప్రజావసరములకు చాలకున్నవి. ఇన్నియేండ్లనుండియు బ్రిటిష్వా రీదేశమును పాలించుచున్నను కలిగిన ఫలితము వారిమాటలవలననే తెలియుచున్నది: “హిందూదేశములో నూటికి 75 గ్రామములలో బడి యన్నమాటయే లేదు. చదువుకొన్నవారు జనసంఖ్యలో 100 టికి 7 మంది మాత్రమే. చదువుకొననీడుగలబాలురలో 100 టికి-87 మంది. బాలికలలో 100 కి-93½

మంది చదువు లేకయున్నారు." ఇటు విద్యార్థులజ్ఞానవికాసము ముఖ్యోద్దేశముకాదు. గానీ తెల్లవర్తకులసంచులు నింపుటమాత్రమే యని మాటిమాటికి మాఱుచుండు పఠనీయగ్రంథములే చాటుచున్నవి. విద్య యనఁగా ఎఱుగుటకు యోగ్యమైనది. అర్థాత్తుజ్ఞానమును కలిగించున దేదియో అదియే విద్య. మోక్షసాధనమైన బుద్ధికి జ్ఞానము అని పేరు. తజ్జన్యమైనది విజ్ఞానము. కాని యిపుడు సర్వసాధారణముగ ప్రభుత్వ పాఠశాలలలో అజ్ఞానము నవిద్యయు నేర్పఁబడుచున్నది. ఈవిదేశీయపాఠశాలలు ప్రభుత్వమునకు నౌకరులఁ దయారుచేయు యంత్రశాలలుగాని విద్యాశాలలు గావు. సుస్వతంత్రజీవనమును నిర్మూలించు నీపాఠశాలలు బానిసవ్యాపారమున తగిలియున్న వేగాని వేరుకాదు. 1920 సంవత్సరమునందు మదరాసు విశ్వవిద్యాలయస్నాతకులకు పట్టము లిచ్చుసందర్భమున శ్రీయుత కే. శ్రీనివాసయ్యంగారొసంగిన యుపన్యాసమును పరికించువారికి ప్రభుత్వవిద్య యెట్లు వ్యర్థమైన దగుచున్నదో తెలియగలదు. స్వభావసిద్ధమును ప్రత్యేకవ్యక్తిత్వము గలదియు నగు హైందవ జాతీయసంస్కారము నీవిజాతీయవిద్య విపరీతముగ నిర్మూలన మొనర్పగల్గినది. మఱియు నిది విద్యార్థులందు మాతృభాషానిరసనమును దేశభాషా పాండిత్యాభావమును ప్రబలునట్లు చేసెను.

జాతీయవిద్య - తద్విద్యాధికారము

ఇట్టి పరిస్థితులలో భారతీయస్వాతంత్ర్యాభిలాషు లెల్లరకును జాతీయభావోత్తేజకము లగు జాతీయవిద్యాలయముల ఆవశ్యకత తెలిసివచ్చుచున్నది. జాతీయవాంఛలెల్ల రూపుదాల్చినది యగు దేశీయమహాసభకును జాతీయపాఠశాలలకును ఉండదగు సంబంధ మెద్ది? జాతీయవిద్యావిధాననిరూపణ మెట్టిది? దానిని నిర్ణయించున దెవరు? ఇత్యాదిప్రశ్నలిపుడు కలుగుచున్నవి. సంపూర్ణస్వరాజ్యభాగ్యము మన కొనగూడు దనుక సంపూర్ణవికసన మొందిన స్వతంత్రజాతీయవిద్యాపద్ధతి లభ్యమగు ననుమాట కల్ల. ఐనను ప్రస్తుతపుస్థితిగతుల ననుసరించిచూడ సాధ్యమైనంతవఱకు జాతీయవిద్యాసంస్థల అర్హనిర్మాణముం గూర్చియు, అందలి విద్యాబోధనాపద్ధతులం గూర్చియు దేశశ్రేయోభిలాషులెక్కుడు శ్రద్ధ వహింపకతీరదు.

దేశమునంతను జాతీయవిద్యాలయములతో నింపివైచుటకు- తగినంత ధనసమృద్ధి- తీరిక- కాంగ్రెసుమహాసభకు గాని మఱి యేయితర సంస్థకుగాని లేదు. మొన్నమొన్న పుట్టిన కొన్ని జాతీయవిద్యాలయములు ధనాభావముచేతను జీర్ణోత్సాహముచేతను కృశించి చావుబ్రదుకుల నున్నవి. అందుచే జాతీయపాఠశాలలను నిర్వహించు భారము తత్ప్రాంతజనులపై నుండును. ధనమీయని అధికారమును విద్యాలయాధికారులోర్తురనుటను నమ్మరాదు. అందుచే జాతీయవిద్యాప్రయత్నముల నేకోన్ముఖము చేయనెంచువారును- జాతీయవిద్యావిధానమందును బోధనాపద్ధతులందును ఏకత్వము సాధింపఁజూచువారును తమ తీర్మానములును జతనములును జాతీయవిద్యాలయములకును ప్రజలకును- ఉద్బోధకములుగ- మార్గదర్శకములుగ- నుండునట్లు చూచుకొనదగునే కాని కంటకప్రాయ మగువిధము నవలంబింపరాదు.

మఱియు జాతీయవిద్యావిధానమందుగాని, బోధనాపద్ధతులం గాని ఏకత్వమును సాధించుట ముఖ్యము గాజాలదు. అట్లేకత్వము సాధింపజూచుట అనుచితము నసాధ్యమునైన కార్యము. భిన్నత్వ ప్రపంచపుపద్ధతి. ఇదియే స్వాభావికము. ఇందే అభిరుచియు కవిత్వచిత్రలేఖనములవలె విద్యాబోధనమును ఉపదేశకుని స్వ వ్యక్త్యనుగుణముగ హృదయమునుండి సహజముగ నసర్గళముగ ప్ర హింపఁగలయును. "జాతీయవిద్యాస్వరూపమును మే మి ముగ నిర్ణయించితిమి విద్యాబోధన మీనిర్ణీతవిధమున నుండుగాక" అని యాదేశించుట సమంజసము కాదు. లాలామున్షీరాము ద్వారమందు స్థాపించిన గురుకులమహావిద్యాలయమును- బందరు కోపల్లి హనుమంతరావుగారేర్పఱచిన ఆంధ్రజాతీయకళాశాలను డొంటితో బోల్చి చూడుడు. రెండును ప్రత్యేకవిద్యావిధానము నలరుచు ప్రత్యేకవ్యక్తిత్వలక్షణములను ప్రదర్శించుచున్నవి. జాతీయవిద్యాలయముయొక్క స్వతంత్రవికాసమునకు అడ్డుపడ దేశీయపాఠశాలలన్నింటియందును విద్యావిధానము నేకరీతిని స్థా జూచుట, దేశపురోవృద్ధికి నిశ్చయముగ నాటంకముల గల్పించుట

ఐనను కాంగ్రెసుమహాసభ జాతీయవిద్యావిషయమున నెట్టి చేయదగు ననుటయు నాలోచింపదగినదే ప్రస్తుతదేశస్థితిని నించువారికి కాంగ్రెసువారు స్వయముగ జాతీయవిద్యాలయ నడపుబాధ్యతను దమమూపులపై మోయుట యసందర్భ పొడగట్టును. ఇందులకై సాంగమగు జాతీయవిద్యాసంఘము వారు నెలకొల్పి వానిసహాయమున జాతీయవిద్యాప్రచారమును మముగ సాగింప వీలు గలదు. జాతీయవిద్యాసంఘనిర్మాణముం గూ నాయభిప్రాయముల గొన్నింటి నిందు బొందుపఱుచుచున్నాను.

జాతీయవిద్యాసంస్థలు-వ్యవస్థలు

(1) జాతీయవిద్యాసంఘము ప్రతిమండలమున కొక్కటి య దగును. అందు జిల్లాయందలి ఒక్కొక్కజాతీయ పాఠశాలప నొక్కొక్కప్రతినిధియు, మండలకాంగ్రెసుసంఘమువారిచే కొనబడిన యిరువురు పెద్దలును, మండలకాంగ్రెసు సంఘాధ్య సభ్యులగుదురు. (2) రాష్ట్రీయజాతీయవిద్యాసంఘము ప్రతిమండ యవిద్యాసంఘమునుండి మువ్వురేసి ప్రతినిధులును రాష్ట్రీయకాం సంఘాధ్యక్షుఁడును రాష్ట్రీయకాంగ్రెసుసంఘమువారిచే ఎన్ను బడిన మఱియిద్దఱును ఈ రాష్ట్రీయ జాతీయవిద్యాసంఘసభ్యు (3) అఖిల భారత జాతీయ విద్యాసంఘము. రాష్ట్రీయసంఘ ఒక్కొక్కటియు ముగ్గురుసభ్యుల నిందుకు నియమింప అట్లే అఖిలభారతకాంగ్రెసుసంఘపక్షమున తత్సంఘాధ్య మఱియు నిద్దఱును భారతజాతీయవిద్యాసంఘమున కెన్నుకొనబడి లౌదురు. (4) మండల రాష్ట్రీయ దేశీయ జాతీయవిద్యాసంఘాధ్య ఆయా మండల రాష్ట్ర, దేశీయకాంగ్రెసుసంఘములందును, కా హకవర్గములందును సభ్యులగుటచే కాంగ్రెసుజాతీయవిద్యాసం [illegible] హెచ్చుగ నీలై, అందుచే భారతదేశమందు

విద్యాభివృద్ధికార్యము సుగమ మగును. (5) భారతజాతీయవిద్యాసంఘాధ్యక్షుడు అఖిల భారత జాతీయ విద్యాంగమంత్రి యగును. (6) భారతజాతీయ విద్యాంగమంత్రి భారతజాతీయవిద్యాసంఘము వారి సలహాననుసరించి రాష్ట్రరాష్ట్రమునకును ఒక్కొకజాతీయవిద్యాపరిశీలకుని జీత మిచ్చి నియమింపదగును. ఈ పరిశీలకులు ఆయా రాష్ట్రపు జాతీయవిద్యాసంఘముల నధికారరీత్యా సభ్యు లగుదురు (7) ప్రతిజిల్లా జాతీయవిద్యాసంఘముననుపైవిధమున నేర్పడు సభ్యుల మొత్తపుసంఖ్యలో నేడవభాగమునకు మించకుండ పండితులను శాస్త్రజ్ఞులను ఆయామండలజాతీయవిద్యాసంఘమువారు నియమింపవచ్చును.(8) ప్రతివత్సరమును మండల రాష్ట్రీయ అఖిలభారతజాతీయ విద్యామహాసభలు జరుగుచుండుట బాగు.

జాతీయవిద్యాసంఘముల కార్యవిధానము

(1) భారతదేశమం దీనాడు జాతీయవిద్యాలయములం దుపయోగింప నర్హములైన పఠనీయగ్రంథములకు చాల కొఱంత గలదు. గ్రంథకర్తల కిట్టి అత్యుత్తమగ్రంథములు రచించుటయందును ప్రకటించుటయందును జాతీయవిద్యాలయములందు పఠనీయగ్రంథములుగ గమనించుటచే నేమి ధనసహాయముచే నేమి ప్రోత్సాహము నీజాతీయవిద్యాసంఘము లీదగును. (2) దేశమందలి జాతీయవిద్యాలయముల స్థితిగతులను గూర్చి లెక్కలు తయారుచేసి ప్రకటించుట. (3) జాతీయవిద్యావిషయములం గూర్చి సంతతము చర్చలమూలమునను ఇతరవిధములను ప్రజలజ్ఞానము నుత్సాహమును వృద్ధిజేయుటయు, జాతీయవిద్యాప్రచారమును సాగించుటయు నీసంఘములు నిర్వహింపవలసినవిధులు. (4) "సామాన్యవిద్య నిచ్చు జాతీయపాఠశాలలందు విద్యార్థుల మాతృభాషలకే ప్రధానస్థానమీవలయు"—పయివిధులను జాతీయపాఠశాలలు గమనించునట్లు చేయవలయు. ఇక జాతీయవిద్యావిధానముం గూర్చి కొంత యాలోచింతము. సంపూర్ణముగ కాంగ్రెసువారిచే బోషింపబడుచుండు పాఠశాలలు కాంగ్రెసువా రేర్పరచు విద్యావిధానమునే అవలంబింపగలవు. ఇం దసహజ మేమియు లేదు. తదితర జాతీయవిద్యాలయములకు కాంగ్రెసు విధానము నిర్బంధముగ అవలంబనీయము కాజాలదు. కాంగ్రెసువిధాన మీక్రిందివిధమున నుండదగు నేమో ఆలోచింతురుగాక.

విధానము:— ప్రతిజాతీయవిద్యాలయమును భారతస్వరాజ్యాదర్శము నంగీకరించి తద్వ్యతిరిక్తములైనబోధల వేనిని జేయక విద్యార్థులందు మాతృదేశాభిమానమును మానవసోదరత్వభావమును, కష్టసహిష్ణుతయు భోగరాహిత్యమును పెంపొందజేయవలయును. ఆడంబరరహితమును స్వతంత్రమునైన జీవనముయొక్క చవిని బాలుర గ్రహించి సుఖు లగునట్లు చూచుట లెస్స. ప్రభుత్వపాఠశాలలందు నేర్చినవిద్య అసంఖ్యాకులను విదేశవస్తువ్యామోహమున బడద్రోయుటచే నానాటికి దేశభాగ్యము గ్లాస్గోమల్లులమూలమునను, హాటు- బూట్- కోట్- సూటు-లనీటులకొఱకును పరదేశములపాలై పోవుట కడుశోచనీయము. వెలపాడుగువియగు నాజూకువిదేశవస్తువులజోలి మాని జాతీయపాఠశాలలందలి బాలబాలికలు స్వదేశీవ్రతదీక్షాపరు లగునట్లు ప్రోత్సహింపబడవలయు. ఆజానుబాహులు వజ్రకాయులును బలిసియుండిన యీ భారతభూమి నేడు హ్రస్వాంగులును రోగపీడితులునైన విద్యార్థిజనసమూహములతో కాంతిహీనమై వెలవెలబోవుచున్నది. దేశీయవిద్యాశాల లీదుర్భగస్థితిని చక్కబఱుప నడుములుకట్టి తమవిద్యార్థుల యారోగ్యముంగూర్చి హెచ్చైన శ్రద్ధ గైకొనునుగాక. విశేషధనవ్యయసాధ్యము లగు క్రికెటు ఫుట్‌బాలు హాకీ మున్నగు వైదేశికములగు ఆటలు పరిత్యాజ్యములు. విద్యాదానమందు మతభేదములకును వర్ణభేదములకును తావుండరాదు. విద్యాబోధ దేశభాషలమూలమున జరుగవలయును. విద్యార్థులు నూలువడుకుటను నిర్బంధముగ నభ్యసించునట్లు చేయదగును. సామాన్యముగ సంభాషణశైలి యలవడునంత మాత్రము హిందీభాషాజ్ఞాన మత్యవసరము. సాధ్యమైనయెడల గురుశిష్యసంబంధ మెక్కుడగుటకుగా 'ఆశ్రమ' వాసపద్ధతిని అవలంబింపదగును. భౌతికరసాయనాదిశాస్త్రజ్ఞానమును ఆయుర్వేదయూనానీవైద్యములతోడు పాశ్చాత్యదేశములం దీనడుమ నత్యుచ్చదశకు వచ్చియున్న శస్త్రవిద్యయును పరిగ్రాహ్యములు. జ్ఞానము దేశకాలపరిమితుల నతిక్రమించునది. అది యేయొకజాతివారి ముల్లెయును మూటయు గాదు.

బాలభటశిక్షణము:— జాతీయవిద్యావిధానమున 'స్కౌట్ ట్రైనింగ్' ప్రాముఖ్యముగ గ్రహించుట మంచిది. విద్యార్థులకు రాజకీయపరిజ్ఞానమును ప్రాపంచికజ్ఞానము నలవడునట్లు చేయుట, సామాన్యముగ వారిదేహమనశ్శక్తుల నన్నింటిని సమగ్రముగ విజృంభింపజేయుట, సంఘ దేశసేవలందు వారి కనుభవమును భక్తిప్రేమలను కల్పించుట జాతీయవిద్యాలయోపదేష్టల కర్తవ్యకృత్యములు.

మతవిద్య - నీతిబోధ

భిన్నాచారములును భిన్నమతములును గల యిట్టి దేశమున మతభేదములను గమనింపక యేకవిధమైన మతవిద్య నొసంగుట అసాధ్యము. అందుచే వీలైనచో క్రైస్తవులకు బైబిలుబోధయు మహమ్మదీయులకు ఖురానుబోధయు హిందువులకు భగవద్గీతాదికమైన హిందూమతబోధయు పార్శీ ఆర్యసమాజాది వివిధమతస్థులకు వారివారి మతానుసారముగ ప్రార్థనలను క్రమముదప్పక ఒనరించుట కేర్పాట్లు చేయనగును. నీతిబోధ చేయుతరగతుల కన్నిమతముల విద్యార్థులును రావలయు. అట్టితరగతులందు సామాన్యముగ నీతిబోధచేయుచో వివిధమతప్రవక్తలయు మహాత్ములయు జీవితచరిత్రల నుపదేశింపదగును.

జాతీయవిద్యాక్రమము

శిశువిభాగము— నాల్గేండ్లకాలపరిమితి:—i. మొదటి తరగతి—చదువుచెప్పుట. ఆటుపాటలమూలమునను చిత్తరువులు పిట్టకథలు వలనను మాత్రమే. అక్షరాభ్యాసతరగతికిని చాలియుండని పసికూనలీతరగతివారు. ii. మిగతమూడుతరగతులందును వారివారి మాతృభాషలందు విద్యార్థులు చక్కగ చదువుట వ్రాయుట—కూడుట తీసివేయుట భాగహారము గుణకహారములను నేర్చి, చిన్నచిన్న పద్యములను పాటలను కంఠతః రాజేసియుందురు. బాలురచరిత్రజ్ఞానమునుకొంతవఱకు

వృద్ధిజేసి నీతిబోధకము లగు ప్రాచీనభారతదేశపుకథలను నేర్పవలయు. ఈయీడుపిల్లలకు ఆటపాటలందు తమి యెక్కుడుగ నుండుటను గమనించి గురువులు వర్తించు టవసరము.

బాలవిభాగము— ఈ విభాగమందు హిందూభాషాభ్యసనము నిర్బంధము. ఈవిభాగపరిమితియు నాల్గేండ్లు.

యువవిభాగము— మూడేండ్లు—ఇందు మాతృభాష గాక హిందీ సంస్కృతము, ఆంగ్లేయము, ఉర్దు, పారసీ, అరబిక్, అరవము, బెంగాలీ, మరాటీ మున్నగు భాషలం దేరెంటినయిన నేర్పవలయు. యువవిభాగము తెలుగు, మళయాళము, మొదలగు కొన్ని దేశభాషల కనుబంధముగ సంస్కృతము కొంత నేర్పుట లాభకరముగ నుండును. మఱియు నీసంస్కృతపుజదువు యువవిభాగకాలము నాక్రమింపదగును.

బాల యువ విభాగములు: — గణితము — ఇపుడు ప్రభుత్వపాఠశాలలందు గణితమును బోధచేయు విధము బాలురను సామాన్యజనుల యభిప్రాయములో కొఱమాలినవారినిగ నొనర్చుచున్నది. స్వయంకృషిచే వర్తకులు వీరు చదివినచదువు చదువకయే వ్యాపారసంబంధమైన లెక్కలను కడు నేర్పుమీఱ గుణింప సమర్థులు. ఇట్టిపాటులు జాతీయపాఠశాలలందు కలుగకుండ జూచుట శ్రేయస్కరము.

భౌతిక, ఆరోగ్య, శారీరశాస్త్రజ్ఞానమును కొంత యీతరగతుల వారికి బోధించు టవసరము.

చరిత్ర:—హిందూదేశచరిత్ర కెక్కువప్రాముఖ్య మీవలయును. మఱియుఆంగ్లదేశముయొక్కయు తదితరదేశములయొక్కయు వీరులసంగ్రహచరిత్రమును తద్దేశీయుల రాజకీయవికాసక్రమమును బోధింప మేలు; మఱియు యువవిభాగమున నధమపక్ష మొక్క చేతిపని దైనను విద్యార్థి ప్రవీణుడు కానగును.

4. పండితవిభాగము—ఇందు కాలపరిమితి విద్యార్థియొక్క అభిమానశాస్త్రము లేక కళయొక్క అవసరమునుబట్టి నిర్ణయిం బడును.

స్త్రీవిద్య:—బాలికలు ఉద్యోగములు చేయబోవువారున్, క లువారును కాదు అన్న సామెతను ప్రజలమనస్సులకు పట్టునట్లు స్త్రీలు విజాతీయవిద్యచే చెడిన తరువాత జాత్యుద్ధరణము మహా మగుననుటఁ దెలిసి, బాలికలను జాతీయవిద్యాలయముల స్థాపించి పవలయు. స్త్రీవిద్యాభిమానులు వారికి జెప్పు చదువు ఉత్తర మున వారు సంసారముల దిద్దునపు డుపకరించునట్టిదై యుండునట్లు ప్ర వహింపవలయు.

జాతీయవిద్య యీదేశమున త్వరలో సుస్థాపితము కాగ యన్న శంకకు నూరత్ మున్నగు ప్రదేశములందు ప్రభుత్వమువారు ప్రారంభవిద్య నిచ్చుకారణమున నవలంబించుచున్న నిరంకుశ, ని విధానము తావిచ్చుచున్నది. జాతీయవిద్యారక్షణమునకై కొన్ని శాసనతిరస్కారమునకును భారతీయులు పూనవలసివచ్చునేమో! అడ్డంకులను వెనుదివియక జాతీయవిద్యాభిమానులు సత్యస్వరాజ్య దాతీయుజాతీయవిద్య యను పవిత్రోద్యమమును భగవంతునిపై మూని జయప్రదముగ కొనసాగింతురుగాక.

కురువృద్ధుఁడు

సోమంచి లింగయ్యగారు

తనతండ్రి కొఱకయి । తన రాజ్యలక్ష్మిని, వదలగా జాలిన వాఁ । డితండు
తన సోదరులకయి । తన వివాహంబును, సౌఖ్యంబు వీడిన, సదయుఁ । డితఁడు
తన మనుమలకయి । తన జీవములగూడ, వీడజాలినయట్టి వాఁ । డితండు
అంప శయ్యాగతుం డయ్యు ధర్మంబులఁ, బూర్తిగాఁ దెలిపిన పూజ్యుఁ । డితఁడు
గీ. కౌరవ పితామహుం డనఁ । గౌరవమున, నందరును జూడఁ । బ్రబలినయట్టివాఁడు
వీరుఁడును త్యాగియును । బ్రహ్మచారి యితఁడు. ఔర! భీష్మునిఁ బోల నెవ్వారు గలరు?

BHARATA SWARAJYA CONGRESS COMMITTEE
MAHATMA GANDHI'S EXHORTATION



భారతస్వారాజ్యసభ

గాంధిమహాత్మునియుపదేశము



ఉపనిషత్తులు

పండిత మేడేపల్లి వేంకట రమణాచార్యులు గారు

శ్లో. డితిజేన పురా వేదే వ్వఖిలేషు హృతేషు యః, తం నిహత్య పునః ప్రాదా ద్వేధసే తంన తో స్మ్యహమ్.

సర్వశక్తి యగు పరమేశ్వరునిచే సృజింపఁబడిన యీ లోకమందు వేద మనాదినిధనావిచ్ఛిన్నసంప్రదాయప్రవర్తమానమై ప్రకాశించుచున్నది.

“ వాచాఽ విరూపనిత్యయా ”

“ అనాదినిధనా హ్యేషా వా గుత్సృష్టా స్వయమ్భువా ”

ఇత్యాదిశ్రుతిస్మృతులచే నీ వేదముయొక్క నిత్యత్వ ముద్ఘోషింపఁబడుచున్నది.

“ప్రత్యక్షే ణానుమిత్యా వా య స్తూపాయో న బుధ్యతే
ఏతం విదన్తి వేదేన తస్మా ద్వేదస్య వేదతా”

బౌద్ధులకు త్రిపీటకములు- క్రైస్తవులకు బైబిలు - మహమ్మదీయులకు ఖురాను- జోరోష్టరుమతస్థులకు ఛన్దోఽవస్థానము- మఱికొన్ని జాతులవారికి మఱికొన్ని మతగ్రన్థములు నున్నను అవి యెవ్వియు వేదముతోఁ దుల్యములు కావు. అవి యన్నియుఁ బురుషబుద్ధిప్రణీతము లగుట వలన గ్రంథకర్తల భ్రమవిప్రలమ్భాది దోషములు వానిలో సంక్రమింపక మానవు. మన వేద మన్ననో కర్త్రభావమువలనఁ దాదృశదోషగంధసంభావనారహితము. సర్వజ్ఞాననిధి. అతీంద్రియవస్తుబోధకము. సర్వధర్మమూలము. సకలశాస్త్రనిదానము. జైమిని తాను రచించిన పూర్వమీమాంసాసూత్రములలో నిది యపౌరుషేయ మని సమర్థించియున్నాడు.

“యో బ్రహ్మణం విదధాతి పూర్వం
యోవై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై
తస్మా ద్యజ్ఞా త్సర్వహుతః ఋచ స్సామాని జజ్ఞిరే
ఛన్దాగ్ంసి జజ్ఞిరే తస్మా ద్యజు స్తస్మా దజాయత”

అను నీ ప్రమాణములచేఁ దార్కికు లీ వేదము లీశ్వరప్రణీతము లని సమర్థించిరి. బాదరాయణుఁడును “శాస్త్రయోనిత్వాత్” అను సూత్రముచే వేదమున కీశ్వరుఁడే కర్తయని చెప్పెను. ఇట్టి వేదము ఋగ్యజుస్సామాథర్వణము లని నాలుగు విధములుగా విభజింపఁబడియున్నది. ఇది మఱల “మంత్రబ్రాహ్మణయో ర్వేదనామధేయం” అని రెండుభాగములు. “తచ్చోదకేషు మంత్రాఖ్యా” అనియును “శేషే బ్రాహ్మణశబ్దః” అనియు జైమిని మంత్రబ్రాహ్మణలక్షణమును చెప్పియున్నాడు. ఇవిగాక యర్థవాదవాక్యము లని మఱికొన్ని గలవు. అవి మంత్రాన్తర్భూతము లయినను వానికిఁ బ్రామాణ్యము లేదనుచు పూర్వమీమాంసాశాస్త్రకర్త—

“ఆమ్నాయస్యక్రియార్థత్వా దానర్థక్య మతదర్థానామ్”

అని పూర్వపక్షము జేసి “విధినా త్వేకవాక్యత్వాత్” అని యీయర్థవాదవాక్యములు విధితో నేకవాక్యతాపన్నములయి ప్రమాణభావమును బొందుచున్న వని సిద్ధాంతీకరించినాడు.

పూర్వోక్తములగు నాలుగువేదములలో వేఱువేఱుగా నొక్కొకదానికిని బ్రాహ్మణమనియును ఆరణ్యకమనియు, నుపనిషత్తనియు, సూత్రమనియు ననుక్రమణికయనియు గలవు.

బ్రాహ్మణములు

“శేషే బ్రాహ్మణశబ్దః” అని చెప్పుటకంటె బ్రాహ్మణమునకు వేఱగు నిర్దిష్టలక్షణమును జైమినిగాని మాధవాచార్యుఁడు గాని చెప్పియుండలేదు. వానిలోఁ గొన్నింటిని చదివిచూడఁగా నవి కొంతమట్టుకు మూలమంత్రములకు అర్థవివరణమును, యజ్ఞాదికర్మల నొనరించు విధానమును, ప్రాచీనేతిహాసములను, ప్రాచీనాచారములను, గొన్నిశబ్దముల వ్యుత్పత్తులను బ్రతిపాదించునవిగ నున్నవి. బ్రాహ్మణములు వేదసంహితలకు వ్యాఖ్యానరూపము లని వైదికులు వ్యవహరించెదరు. కాని యది సరికాదు. బ్రాహ్మణములలో చాలభాగము మూలసంహితానిర్వ్యపేక్షముగా క్రొత్తసంగతులు మూలములలో లేనివి యెన్నియో ప్రతిపాదింపబడుచున్నవి. గ్రంథవిస్తర మగు నని వివరింపమానితిని.

ఋగ్వేదమునకు ఐతరేయబ్రాహ్మణ మనియును కౌషీతకీబ్రాహ్మణ మనియును రెండు బ్రాహ్మణములు కలవు. కృష్ణయజుర్వేదమునకు తైత్తిరీయబ్రాహ్మణము. సామవేదమునకు బ్రాహ్మణద్వయము కలదు. వానిలో నొకటి తాండ్యమహాబ్రాహ్మణము. దీనికి పంచవింశబ్రాహ్మణ మను నామాంతరము గలదు. మఱియొకటి షడ్వింశబ్రాహ్మణము. శుక్లయజుర్వేదము (వాజసనేయ సంహిత) కాణ్వశాఖ యనియు మాధ్యందిన శాఖయనియు రెండుభాగములఁ గూడినది. దీని బ్రాహ్మణము శతపథబ్రాహ్మణము. అథర్వణవేదమునకు గోపథబ్రాహ్మణము.

ఆరణ్యకములు

"అరణ్యాధ్యయనా దేత దారణ్యక మితీర్యతే
అరణ్యే తదధీయేతే త్యేవం వాక్యం ప్రచక్షతే"

బ్రహ్మచర్యగృహస్థాశ్రమములఁ గ్రమముగా నడిపి తురీయాశ్రమమును స్వీకరించువానికి మంత్రాధ్యయనమందు నగ్నిహోత్రప్రధానములగు శ్రౌతకర్మల నాచరించుటయందు నధికారము లేనందున నీయారణ్యకములనే చదువవలయు నని ఆరుణికోపనిషత్తులో నున్నది.

"అత ఊర్ధ్వ మమంత్రవ దాచరే దూర్ధ్వగమనం విసృజే త్త్రిసంధ్యాం స్నాన మాచరే త్సంధిం సమాధా వాత్మన్యాచరే త్సర్వేషు వేదేష్వారణ్యక మావర్తయే దుపనిషద మావర్తయేత్"

కొన్నియారణ్యకములుబ్రాహ్మణములలోనిభాగములు. వీనికిని వేదముతో సమానమగు ప్రామాణ్యము కలదు. కాని కౌషీతక్యారణ్యకములోని నాల్గవ యధ్యాయమును శౌనకశిష్యుఁడగు నాశ్వలాయనుఁడు రచించిన ట్లున్నది. ఆ యారణ్యకములో నేడవ ప్రపాఠకము మొదలుకొని పదియవ ప్రపాఠకమువఱకు శౌనకుఁడు వ్రాసిన సూత్రము మఱికొంతభాగ మున్నది. మాధవాచార్యుఁడు ఋగ్వేదవ్యాఖ్యానోపోద్ఘాతమునం దిట్లు వ్రాయుచున్నాడు-

"పంచమారణ్యక ఔష్ణిహతృచా ఒశీతిరితి ఖండే శౌనకేన సూత్రితం।
సురూపకృత్ను మూతయఇతి త్రైష్ట్యుద్రం సానసింరయి మితిద్వేఇతి"

పరబ్రహ్మతత్త్వప్రతిపాదకములగు నుపనిషత్తులు కొన్ని యారణ్యకములలోనివే. ఎట్లనఁగా- బృహదారణ్యకమారణ్యకములోనిది తైత్తిరియోపనిషత్తు తైత్తిరీయారణ్యకములోనిది. ఆరణ్యకము వేదమున కంతకు సారభూత మని తలంపబడుచున్నది.

"తస్యవా ఏతస్య యజుషో రస ఏ వోపనిషత్ శత. బ్రా. 10-3-5-12

మహాభారతములో గూడ నీయారణ్యక మి ప్రశంసింపఁబడినది.

"భారతస్యవపు ర్హ్యేత త్సత్యం చామృత మేవచ
నవనీతంయథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా
ఆరణ్యకంచ వేదేభ్య శ్చౌషధిభ్యోఽ మృతం యథా
హ్రదానా ముదధి శ్శ్రేష్ఠో గౌ ర్వరిష్ఠా చతుష్పదాం
ఏతేషా మితిహాసానాం తథా భారత ముచ్యతే.

భార. ఆదిప

బృహదారణ్యకోక్తమగు జనకునికథ మన పూర్తిగాఁ జదివినయెడల నీ బ్రాహ్మణము లారణ్యకము కంటెఁ బ్రాచీనతరములని నిశ్చయముగాఁ జెప్పగలము. జ కుఁడు యజ్ఞముఁ జేయుచుండగా నచటికేతెంచిన బ్రాహ్మ లలోఁ బ్రాజ్ఞతముఁడైనవానికి బారితోషిక మిచ్చెద ప్రతిజ్ఞఁ జేసెను.

"జనకో హ వైదేహో బహుదక్షిణేన యజ్ఞే నేజే. తత్ర పాంచాలానాం బ్రాహ్మణా అభిసమేతా బభూవుః. తస్యహ కస్య వైదేహస్య విజిజ్ఞాసా బభూవ. కస్స్విదేషాం బ్రాహ్మణా మనూచానతమ ఇతి. సహగవాం సహస్ర మవరురోధ. ద పాదా ఏకైకస్యా శ్శృంగయో రాబద్ధా బభూవుః. తాన్ వాచ. బ్రాహ్మణా భగవన్తో యో వో బ్రహ్మిష్ఠ స్స ఉదజతా మితి"—బృహదా ౩ అ. ౧ బ్రా.

బృహదారణ్యకమందుఁ జెప్పఁబడిన జన కథయే శతపథబ్రాహ్మణమందునుఁ జెప్పఁబడినది. గా యాజ్ఞవల్క్యునికిని తక్కిన పండితులకును దత్త్వ విషయమును జరిగిన వివాదములు మొదలగు కొన్ని విశేషములను జేర్చి బృహదారణ్యకము పెంచి వ్రాయఁబడినది. అంతియే కానికథాభాగ మొ టియే. దీనివలన నారణ్యకము బ్రాహ్మణముయొ ఉపబృంహణ మని స్పష్టమగుచున్నది. ఆరణ్యకము లోని వేదాన్తభాగముల కుపనిషత్తు లని పేరు. వేదవాఙ్మయము నంతగా గృషి చేసినను చేయఁ బోయి యిప్పటి మనవారియుపనిషత్తులనే మిక్కిలి శ్రద్ధ నధ్యయనము సేయుచున్నారు. ఇవి పరతత్త్వప్రతి కములు. హిందువుల దివ్యజ్ఞానసంపద కివియే మూల బ్రహ్మసూత్రముల కివియే ఆకరము. మతత్రయసి తములకే కాక తక్కిన సాంఖ్యయోగ న్యాయ వై కాది శాస్త్రసిద్ధాన్తములకు గూడ నివియే కములు. వీనియందలి శ్రుతులు సగుణ నిర్గుణ భేదా ఘటకశ్రుతు లని యయిదు విధములుగా విశి

లోక వర్గీకరణము నేర్పఱచిరి. ప్రాచీనోపనిషత్తు లన్నియు బ్రాహ్మణముల నుండియును నారణ్యకముల నుండియును నుత్పన్నము లయినవి. ఐతరేయారణ్యకము కౌషీతక్యారణ్యకము ఋగ్వేదారణ్యకములు. తైత్తిరీయారణ్యకము కృష్ణయజుర్వేదసంబంధ మయినది.

ఉపనిషత్తులు

వెనుక వ్రాసినట్లు ప్రతివేదమునకు గొన్ని యుపనిషత్తులు కలవు. వానిసంఖ్య నూటయెనిమిది. ఇవియన్నియు నష్టోత్తరశతోపనిషదన్తర్భూతముక్తికోపనిషత్తులో నిట్లు చెప్పఁబడినవి:—

ఐతరేయకౌషీతకీనాదబిందు ఆత్మబోధ నిర్వాణ ముద్గలా అక్షమాలికా త్రిపురాసౌభాగ్య బహ్వృచము లను పదియుపనిషత్తులు ఋగ్వేదీయములు. ఈశావాస్య బృహదారణ్యక జాబాల హంస పరమహంస సుబాల మంత్రికా నిరాలంబ త్రిశిఖీ బ్రాహ్మణమండల బ్రాహ్మణాద్వయ తారక పైఙ్గల భిక్షు తురీయాతీత అధ్యాత్మ తారసార యాజ్ఞవల్క్య శాట్యాయనీ ముక్తికోపనిషత్తులు పందొమ్మిదియును శుక్లయజుర్వేదీయములు. కఠవల్లి తైత్తిరీయక బ్రహ్మ కైవల్య శ్వేతాశ్వతర గర్భ నారాయణ అమృతబిందు అమృతనాద కాలాగ్నిరుద్ర క్షురికా సర్వసార శుకరహస్య తేజోబిందు ధ్యానబిందు బ్రహ్మవిద్యా యోగతత్త్వ దక్షిణామూర్తి స్కంద శారీరక యోగశిఖ ఏకాక్షర అక్షి అవధూత కఠ రుద్రహృదయ యోగకుండలినీ పంచబ్రహ్మ ప్రాణాగ్నిహోత్ర వరాహకలిసంతరణ సరస్వతీరహస్యోపనిషత్తులు ముప్పదిరెండును కృష్ణయజుర్వేదగతములు. కేన ఛాందోగ్య ఆరుణి మైత్రాయణీ మైత్రేయీ వజ్రసూచిక యోగచూడామణి వాసుదేవ మహత్సన్న్యాస అవ్యక్త కుండికా సావిత్రీ రుద్రాక్ష జాబాల దర్శనజాబాలోపనిషత్తులు పదునారును సామవేదగతములు. ప్రశ్న ముండక మాండూక్య అథర్వశిరో అథర్వశిఖా బృహజ్జాబాల నృసింహతాపనీ నారదపరివ్రాజక సీతా శరభ మహానారాయణ రామరహస్య రామతాపనీ శాండిల్య పరమహంసపరివ్రాజకాన్నపూర్ణా సూర్యాత్మా పాశుపత పరబ్రహ్మ త్రిపురాతపన దేవీభావనా భస్మజాబాలగణపతి మహావాక్య గోపాలకృష్ణ హయగ్రీవ దత్తాత్రేయ గారుడోపనిషత్తులు ముప్పదియొకటి అథర్వవేదములో జేరినవి.

మన మీయుపనిషత్తులను విమర్శనసౌలభ్యమునకై నాలుగుతరగతులుగ విభజింపవచ్చును.

(1) వచనరూపముగా వ్రాయఁబడిన ప్రాచీనోపనిషత్తులు. ఛాందోగ్యబృహదారణ్యకములు. తైత్తిరీయము. ఐతరేయము. కౌషీతకి. కేనోపనిషత్తు.

(2) ఛందోబద్ధ మయినది — కఠోపనిషత్తు. ఈశావాస్యము. శ్వేతాశ్వతరము. ముండకము. మహానారాయణము మొదలగునవి.

(3) వచనరూపమయినవి-నవీనోపనిషత్తు ప్రశ్న మైత్రాయణీయ మాండూక్యోపనిషత్తులు.

(4) నవీనోపనిషత్తులలో నే మహోపనిషత్తు యోగశిఖ మొదలగునవి శ్లోకరూపముగా నున్నవి.

ఈ నవీనోపనిషత్తులలో బ్రహ్మవిద్య క్షురిక నాదబిందు బ్రహ్మబిందు అమృతబిందు ధ్యానబిందు యోగశిఖ యోగతత్త్వ హంస మొదలగునవి యోగమును బ్రతిపాదించునవి. అథర్వశిరస్సు అథర్వశిఖ నీలరుద్ర కాలాగ్నిరుద్ర కైవల్యోపనిషత్తులు రుద్రపరములు. మహానారాయణ ఆత్మబోధ నృసింహతాపని రామతాపని విష్ణుపరములు. బ్రహ్మసన్న్యాస ఆరుణేయ కంఠశ్రుతి పరహంస జాబాల ఆశ్రమోపనిషత్తులు సన్న్యాసమును బోధించును. ముండకోపనిషత్తులోని మంత్రములు కొన్ని మహానారాయణమందును శ్వేతాశ్వతరమంత్రములు ముండకోపనిషత్తునందును బఠింపబడినవి. ఇందువలన నీయుపనిషత్తులలో గొన్ని ప్రాచీనములు కొన్ని నవీనములని మన మూహించుకొనవలయును. శ్వేతాశ్వతర పంచమాధ్యాయములో నున్న—

తద్వేదగుహ్యోపనిషత్సుగూఢం తద్బ్రహ్మావేద తే బ్రహ్మయోనిం
యేపూర్వదేవా ఋషయశ్చతద్విదుస్తే తన్మయా అమృతా వై బభూవుః

అను మంత్రమందు వేదగుహ్యోపనిషత్తులయందు గూఢముగా నున్న యా పరబ్రహ్మము పూర్వపు దేవతలు ఋషులు తెలిసికొని తన్మయులై మోక్షము నొందిరని చెప్పుటచే మన మెఱిఁగినవానికంటెఁ బ్రాచీనతరము లగు కొన్ని యుపనిషత్తు లున్నట్లు తలంపవలయును.

“వేదాన్తవిజ్ఞాన సునిశ్చితార్థాః
సన్న్యాసయోగా ద్యతయ శ్శుద్ధసత్త్వాః
తే బ్రహ్మలోకే తు పరాంతకాలే
పరామృతాః పరిముచ్యంతి సర్వే. (ము-3-౨౬)

ఈశ్రుతి మహానారాయణోపనిషత్తులోను(౧౦-౨౨) కైవల్యోపనిషత్తులోను బఠిత మైనది. ఈ యుపనిషత్తు లన్నియుఁ బరబ్రహ్మతత్త్వమునే ప్రతిపాదించునని మైత్రాయణ్యుపనిషత్తులో ద్వితీయ ప్రపాఠకమందు—

“అథ ఖల్వియం బ్రహ్మవిద్యా సర్వోపనిషద్విద్యా వా రాజన్నస్మాకం భగవతా మైత్రేయేణ వ్యాఖ్యాతా”

అని చెప్పఁబడినది. ఈ యుపనిషత్తు లన్నిఁటిలో ఈశ కేన కఠ ప్రశ్న ముండ మాండూక్య తైత్తిరీయములు ఛాందోగ్యబృహదారణ్యకములు కౌషీతకి సుబాలోప

నిషత్తు ఐతరేయము శ్వేతాశ్వతరము ననునవి ప్రధానములు. మతత్రయభాష్యకర్తలు వీనినే ప్రమాణముగఁ బరిగ్రహించి భాష్యములను వ్రాసియున్నారు. బాదరాయణసూత్రములకు గూడ నివియే విషయము. సకలోపనిషద్వాక్యజాతమును పరబ్రహ్మమందుఁ జక్కఁగా సమన్వయించు నను నంశము "తత్తు సమన్వయాత్" అను సూత్రమునందుఁ జెప్పఁబడినది.

ఉపనిషచ్ఛబ్దార్థము

శ్రీశంకరాచార్యులవా రుపనిషద్భాష్యప్రారంభమం దుపనిషచ్ఛబ్దమున కిట్లు వ్యుత్పత్తిని వ్రాసియున్నారు.

> సదేర్ధాతో ర్విశరణగత్యవసానార్థస్యోపనిపూర్వస్య క్విప్రత్యయాన్తస్య రూప ముపనిషదితి ఉపనిషచ్ఛబ్దేన వేదాన్తవేద్యవస్తువిషయా విద్యోచ్యతే. అవిద్యాదే స్సంసారబీజస్య విశరణా ద్ధింసనా ద్వినశనా దిత్యనేకార్థయోగేన బ్రహ్మవిద్యా తత్పరో వేదాన్తశ్చ ఉపనిష దిత్యుచ్యతే.

ఈ శబ్దము నితరశాస్త్రకర్తలు పలుతెఱంగుల వివరించి యున్నారు.

శ్లో. ఉపనీయత మాత్మానం బ్రహ్మాపాస్తద్వయం యతః
నిహం త్యవిద్యాం తజ్జంచ తస్మా దుపనిష ద్భవేత్"
శ్లో. నిహా త్యానర్థమూలం స్వావిద్యాం ప్రత్యక్తయా పదం
నయ త్యపాస్తసంభేద మతో వోపనిష ద్భవేత్.

ఉపోపసృష్ట మగు సద్ధాత్వర్థమును బట్టి విచారింగా నిది సరియైన యర్థముగా గనుపించదు. ఈ శబ్దపమునకు మఱికొందఱు గ్రంథకర్తలు రహస్యమనియర్థముఁ జెప్పిరి. ఉపనిషద్వాక్య ప్రామాణ్యమును బట్టి యిదియే సమంజసమమైన యర్థమని తోఁచుచున్నది. ఉపపూర్వకమగు సద్ధాతువునకు సమీపమందుఁ గూర్చుండుట యని మొదటియర్థము. సాధారణముగా నుపదేశకాలమందు శిష్యుఁడు గురుసమీపమునందు గూర్చుండియుండుట యాచారము. గురువు శిష్యునికుపదేశించునపుడు రహస్యముగ నుపదేశించును. అందువలన నీశబ్దమునకుఁ గాలక్రమమున రహస్య మనునర్థముకలిగినది. ఇందులకుఁ బ్రమాణముగా నృసింహోత్తరతాపనియందు ౨ వ ఖండలో,

"బ్రహ్మ భవతి య ఏవం వేద రహస్యమ్"

అని నాలుగుస్థలములయం దావృత్తమైనది. "ఇతిరహస్యమ్" అనుదానికి బదులుగా "ఇత్యుపనిషత్" అనియుఁ బ్రయోగింపఁబడినది. తైత్తిరీయోపనిషదవసానమందు

"తస్మాద్బ్రాహ్మణో మహిమాన మి త్యుపనిషత్"

అని యున్నది. మహానారాయణోపనిషత్తులో సర్వా
యాంతమందు మూఁడుస్థలములలో—

"పురుష స్స నారాయణో భవతీ త్యుపనిషత్" "ఇత్యు
నారాయణ స్త్రిరోదధే త దే త్యుపనిషత్"

అని యున్నది. ఇంకను మఱికొన్ని ప్రాచీనోపనిషత్తులలో

"గుహ్యాదేశః" (ఛాం 3-౫-౨) "పరమంగుహ్యమ్" (కఠ 3-
వేదగుహ్యోపనిష త్సుగూఢమ్ (శ్వే ౬-౨౨) గుహ్యతమ
(మైత్రా ౬-౨౦)

అని గుహ్యోపనిషద్రహస్యశబ్దములు మూఁడును పర్యా
యపదములుగఁ బ్రయోగింపఁబడినవి. కాఁబట్టి యి
రహస్య మగుటవలననే అనధికారు లగువారికి దీ
బ్రకాశింపజేయఁగూడ దని నిషేధముకూడ ననేకోపనిషత్తులలోఁ గానవచ్చుచున్నది. ఎట్లనఁగా—

ఇదం వా వత జ్యేష్ఠాయ పుత్రాయ పితా బ్రహ్మ ప్రోవాచ ప్ర
య్యాన్తేవాసినే నాన్యస్మై కస్మైచన (ఛాం 3-౧౧-3) వేదా
పరమం గుహ్యం పురాకల్పప్రచోదితం నాప్రశాన్తాయ దాత
నాపుత్రాయా శిష్యాయ వై పునః (శ్వే ౬-౨౨) తేషామే వైతాం
బ్రహ్మవిద్యాం వదేత శిరోవ్రతం విధివద్యైస్తుచీర్ణమ్. ముం3-౨-

గీతాచార్యుఁడును నర్జునునికి చరమశ్లోక ము
దేశించునపుడు—

"ఇదం తే నా తపస్కాయ నాభక్తాయ కదాచన"

అని యాజ్ఞాపించెను. ఇటులే ప్రతియుపనిషత్తునం
జ్ఞానోపదేశముకొఱకు తనయొద్దకువచ్చినశిష్యుని గురు
ప్రయత్నముతోఁ బరీక్షించి- వాని యోగ్యతాయో
తలఁగనుఁగొని- వానికి బ్రహ్మవిద్య నుపదేశించువాఁడు
గానవచ్చుచున్నది. కుపితుఁడైన తండ్రి నచికేతస్సు
యమునికడకుఁ బంపఁగా నాయముఁ డాతని ననేకతు
వరప్రదానములచే లోభపెట్టి నిరసింపఁదలఁచినను వి
యతఁడు పట్టినపట్టు విడువనివాఁడై యుండుటఁ బ
తుదకు వైవస్వతుఁడు నచికేతస్సునకు బ్రహ్మవిద్య ను
దేశించె నని కఠోపనిషత్తు చెప్పుచున్నది. దివో
కుమారుఁ డగు ప్రత్యర్దనుఁ డింద్రుని సవిధమునకుఁ బో

"త్వమేవ మే వరం వృణీష్వ యం త్వం మనుష్యాయ హిత
మన్యసే" (కౌషీ-3 అ ౧౧ వా)

అని యడుగగాఁ దొలుత నింద్రుఁ డతనిని బరీక్షించి పి
బ్రహ్మవిద్య నుపదేశించెను. ఇటులనే రైక్వుఁడు జా
శ్రుతిని సత్యకాముఁ డుపకోసలుని బవాహణుఁడారుణి
ప్రజాపతి ఇంద్రవిరోచనులను- పరీక్షించె నని ఛాం

గ్యములోను, యాజ్ఞవల్క్యుఁడు జనకుని పరీక్షించె నని బృహదారణ్యకములోను, శాకాయన్యుఁ డిక్ష్వాకువంశపు రాజగు బృహద్రథుని పరీక్షించె నని మైత్రాయణీయోప నిషత్తులోను జెప్పబడి యున్నది. బ్రహ్మనిష్ఠు లగు పూర్వపు ఋషులందఱును తమజ్ఞానమును గూఢముగా నుంచు కొని రనియు, దానిని బరుల కుపదేశించునపు డుపదేష్టవ్యుల బరీక్షించి యుపదేశించి రనియును బూర్వోక్తకథల వలన స్పష్ట మగుచున్నది.

మహోపనిషద్వాక్య తాత్పర్యము

అధ్యాసస్వరూప నిరూపణము:—'నీవు నే నను వ్యవహారమునకు గోచరము లగునవి- తేజస్తిమిరములవలె బరస్పర విరుద్ధస్వభావములు గలవి - యగు - విషయ (Object-పరాక్కు-) విషయులకు (Subject-ప్రత్యక్కు-) అనాదికాలమునుండి యనువర్తించుచున్న అజ్ఞానముచే గలుగు పరస్పరావివేకమువలన జడాత్మక మగు విషయి యందు విషయమునకు దానిధర్మములకు గలుగు పరస్పరావివేకమున కధ్యాస మని పేరు.

ముత్తెపుచిప్ప దూరమునకు దళతళ లాడుచు వెండివలె నగపడును. ఆపాతముగా జూచినవాఁ డిది వెండియని భ్రమ జెందును. "ఇది, వెండి" అను నీ యుభయమునకు నైక్య మజ్ఞానవిజృంభితము. ఇదియే అధ్యాస మనంబడును.

దీనిపై నద్వైతసిద్ధాంత మిట్లు నిర్వాహింపబడినది:—

నిర్విశేషచిన్మాత్ర మగు బ్రహ్మమే పరమార్థము. తదతిరిక్త మయిన జ్ఞాతృజ్ఞేయాది నానావిధభేదభిన్న మగు నీజగమంతయు బ్రహ్మ మందుఁ గల్పింపఁబడిన దగుటచే మిథ్యాభూత మయినది. విశేషమనగా భేదము. నిర్విశేష మనఁగా భేదము లేనిది. సజాతీయభేద మనియు, విజాతీయభేద మనియు, స్వగతభేద మనియు భేదము మూడువిధములు. ఒకజాతిలో జేరిన రెండువస్తువులకు గల పరస్పరభేదము- అనఁగా నొక గోవునకు మఱియొక గోవునకు గల భేదము - సజాతీయభేదము భిన్నజాతిలో జేరిన రెండువస్తువులకు గల భేదము - అనగా నశ్వమునకు మహిషమునకు గలభేదము- విజాతీయభేదము. తనలోదనకుండు భేదము- అనఁగా గోవునకు సాస్నా (Dew-lap) లాంగూలాదిభేదము - స్వగతభేద మనంబడును. చైతన్యమాత్ర మగు బ్రహ్మముకంటె విజాతీయమై చేతనాచేతనవిశిష్ట మగు నీ ప్రపంచ మంతయును భ్రాంతివశమున బ్రహ్మమునందు గల్పింపఁబడినది గావున వాస్తవమునకు బ్రహ్మవ్యతిరిక్తముగ బ్రపంచ మనునది యొకటి లేదు. అందువలన బ్రహ్మమునకు విజాతీయభేదము లేదు. బ్రహ్మ మొక్కటియే గాని యనేకబ్రహ్మలు లేరు గనుక యతనికి సజాతీయభేదము లేదు. బ్రహ్మమున కాకారము లేదు గాన నతనికి స్వగతభేదముకూడ లేదు, ఇట్లు త్రివిధభేదశూన్య మగు చైతన్యమే బ్రహ్మము.

ఉపనిషత్తు లీ యర్థమునే దృఢముగా ఇట్లు బోధించుచున్నవి.

"సదేవసోమ్యేద మగ్ర ఆసీ దేక మే వాద్వితీయమ్"

(ఛాం ౬-౨-౧)

అథ పరాయయా తదక్షర మధిగమ్యతే యత్త దదృశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షుశ్శ్రోత్రం తదపాణిపాదం నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం య ద్భూతయోనిం పరిపశ్యంతి ధీరాః(ముండక ౧-౧-౬) "సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మ"(తై.ఆన.౧-౧) నిష్కళం నిష్క్రియం శాన్తం నిరవద్యం నిరంజనమ్.

(శ్వేతా ౬-౧౯)

యస్యా మతం తస్య మతం మతం యస్య నవేద సః
అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాత మవిజానతామ్ (కేన. ౨-3)

బ్రహ్మము మననమునకు గోచరము కాఁదగని దని యెవనికి నిశ్చయమో వానికి బ్రహ్మము మననమునకు గోచర మైనదియే యగుచున్న దని నిశ్చయము. బ్రహ్మము-మననమునకు గోచరము కాదగినదని యెవనికి నిశ్చయమో వాడు బ్రహ్మము నెఱుఁగనివాడని నిశ్చయము. బ్రహ్మము- జ్ఞానమున కనఁగా శ్రవణమునకు గోచరము కాదగినదని యెవరికి నిశ్చయమో వారికి- బ్రహ్మము- జ్ఞానమున కనఁగా శ్రవణమునకు గోచరము కానిదియే యగుచున్నదని నిశ్చయము. బ్రహ్మము జ్ఞానమున కనగా శ్రవణమునకు గోచరము కాదగనిది యని యెవరికి నిశ్చయమో వారికి బ్రహ్మము జ్ఞానమున కనగా శ్రవణమునకు గోచర మయినదియే యగుచున్నదని నిశ్చయము. శ్రవణమననములకు బ్రహ్మము విషయము కాదని తాత్పర్యము.

"న దృష్టే ర్ద్రష్టారం పశ్యేః నమతే ర్మన్తారం మన్వీథాః"

(బృ. ౫-౨)

"ఆనన్దో బ్రహ్మ" (తై. భృగు. ౬ అను)

"ఇదం సర్వం యదయ మాత్మా" (బృ ౪. అ ౪. బ్రా ౬.)

"నేహ నానాస్తి కించన, మృత్యోస్స మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి (బృ. ౬-౪-౧౯)

"యత్రహి ద్వైత మివ భవతి తదితర ఇతరం పశ్యతి యత్రత్వస్య సర్వ మాత్మైవాభూత్తేన కం పశ్యేత్ కేన కం విజానీయాత్"

(బృ. ౪-౪-౧౪)

"వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్"

(ఛాం. ౬-౧-౪)

"యదా హ్యేవైష ఏతస్మి న్నుదర మంతరం కురుతే అథ తస్య భయం భవతి" (తై. ఆనంద. ౭-౨)

సూత్రకారుఁడు నయితము

“నస్థానతోపి పరస్యోభయలింగం సర్వత్ర హి”
(బ్ర-సూ. ౩ అ. ౨ పా. ౧౧ సూ)

అను సూత్రమున వేదాంతములయం దంతట బ్రహ్మము నిర్విశేష మని చెప్పబడి యున్నందున స్వాభావికముగ గాని ఉపాధివశమునఁ గాని బ్రహ్మమున కుభయలింగములు - అనఁగా సవిశేషత్వము నిర్విశేషత్వము అను నీ రెండు లక్షణములు- లేవనియును, అది నిర్విశేషాత్మక మగు నేకలింగమే యనియును,

“మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్త స్వరూపత్వాత్”
(బ్ర-సూ. ౩ అ. ౨ పా. ౩)

అను సూత్రమున నిరూపింప శక్యము గాని స్వరూపము గలది యగుటవలనను స్వప్నమందు గనఁబడు ప్రపంచక మెట్లవాస్తవమో అట్లే పరిదృశ్యమాన మగు నీ ప్రపంచక మంతయును మాయయే యనియుఁ దెలియఁ జేయుచున్నాఁడు.

వస్తుస్వరూపమును దెలియజేసెడి సకలోపనిషద్వాక్యములను బ్రహ్మసూత్రములును “నిర్విశేషచిన్మాత్ర బ్రహ్మమే సత్యము. మిగిలిన దంతయు మిథ్య” యని తెలియఁజేయుచున్నవి.

మిథ్యాత్వ లక్షణము

మిథ్య యనగా నెయ్యది? ముందు మనచేత నొక వస్తు వొకవిధముగాఁ దెలియబడినదై- చక్కఁగా మఱల దానినిఁ బరిశీలించుటచేఁ గలిగెడి తద్వస్తుయథార్థజ్ఞానముచే మొదటఁ గలిగిన జ్ఞానము నివర్తింపఁబడఁదగినది యగును. అట్టి స్థితికి మిథ్యాత్వ మని పేరు.

ఉదాహరణము:—

మనము చీకటిలోఁ జూచి సర్పమని భ్రాంతిగొని భయమునొందు భూదళనము అంబుధార రజ్జువు మొదలగువానిని- దీపము దెచ్చి పరిశీలించి చూచుటవలనఁ గలిగిన వాని యథార్థవస్తుజ్ఞానముచే మొదట మనకు జనించిన సర్పమనెడు భ్రాంతిజ్ఞానము నివర్తించును. ఇచట నంధకార మనెడు దోషమువలనఁ గదా రజ్జువునందు సర్ప మనెడి భ్రాంతి జ్ఞానము గలిగినది. అటులనే చిన్మాత్రస్వరూప మగు బ్రహ్మమునందు- సురనరతిర్యక్స్థావరాదిభేదభిన్న మగు నీ జగత్తనెడి భ్రాంతి దోషవశమునఁ గలుగుచున్నది. అట్టి భ్రాంతి బ్రహ్మస్వరూపమును గుఱించిన యథార్థజ్ఞానముచే నివర్తించుచున్నది. కావున కల్పనారూప మగు నట్టి యీ జగమంతయు మిథ్య యనఁబడుచున్నది.

ఇట్లు చిన్మాత్రస్వరూప మగు బ్రహ్మమునందు జగద్రూప మగు కల్పనను గలుగఁజేయుటకు హేతుభూత మగు దోష మెద్ది యనఁగా - వస్తుస్వరూపయాథార్థ్య మును గప్పివేయునది - నానావిధ చిత్రవిచిత్ర విక్షే ములను బుట్టించునది - సత్ (ఉన్నది) అని గాని అసత్ (లేనిది) అని గాని చెప్పుటకు శక్యము కానిది- యగు నవిద్యయే. (అజ్ఞానము) అట్టి దోషము ఇందులకు-

“అనృతేన హి ప్రత్యూఢాః (ఛాం. ౮-౩-౨)

“తేషాం సత్యానాం సతా మనృత మపిధానమ్ (ఛాం. ౮-౩-౧)

అను శ్రుతులు ప్రమాణము. యజుర్వేదమందును

“నాస దాసీ న్నోస దాసీ త్తదానీం తమ ఆసీ త్తమసా గూ
మగ్రే ప్రకేతమ్” (తై. బ్రా. ౨-౮-౯)

అని పఠింపబడియె. మఱియు:—

“మాయాంతు ప్రకృతిం విద్యా న్మాయినం తు మహేశ్వరమ్”
(శ్వే. ౪-౧౦)

అనియు చెప్పఁబడినది. భగవద్గీతలలో గూడ—

“మమ మాయా దురత్యయా” (భగ. ౭-౧౪)

“ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే” (బృ. ౪-౫-౧౯)

అని చెప్పఁబడినది.

“అనాది మాయయా సుప్తో యదా జీవః ప్రబుద్ధ్యతే”
(మాం. ౨-౨౧)

ఇట్లు పూర్వోక్తము లగు శ్రుతులచే నవిద్య స్థాపింపబడినది. అద్వైతవేదాంతులు దీనినే భావరూప జ్ఞాన మని వ్యవహరించుచున్నారు.

నిర్విశేషచిన్మాత్ర మగు బ్రహ్మము సదసదని చనీయ మగు ననాద్యవిద్యచేఁ దిరోహితస్వస్వరూపము గలదియై తనయందుండు నానావిధభేదములను దే కొనుచున్న దని పూర్వోక్తము లగు నుపనిషద్వా ములవలన విస్పష్ట మగుచున్నది.

సదసదనిర్వచనీయ మగు నీ యవిద్య - నిర్వి చిన్మాత్రబ్రహ్మమే ఆత్మ యని తెలిసికొనుటవలన ని ర్తించుచున్న దని యీ దిగువ వ్రాయఁబడిన శ్రుతు తెలుపుచున్నవి.

“నపున మృత్యవే తదేకం పశ్యతి”

“న పశ్యో మృత్యుం పశ్యతి” (ఛాం. ౭-౨౬-౨)

“యదా హ్యేవైష ఏతస్మి న్నదృశ్యే అనాత్మ్యే అనిరుక్తే అ
యనే అభయం ప్రతిష్ఠాం విందతి, అథ సో ఽభయంగ
(తై. ౨-

"తమేవం విదిత్వా ఽతిమృత్యు మేతి నాన్యః పన్థా అయనాయ విద్యతే" (శ్వే. 3-౮)

"భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యన్తే సర్వసంశయాః
క్షీయన్తే చాస్య కర్మాణి తస్మి న్దృష్టే పరావరే"
(ముం. ౨-౨-౮)

"బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి"

ఇచ్చట పై వాక్యములయందున్న మృత్యుశబ్దమున కవిద్య యని యర్థము.

"ప్రమాదం వై మృత్యు మహం బ్రవీమి సదా ప్రమాద మమృతత్వం బ్రవీమి" "సత్యంజ్ఞానమనంతం బ్రహ్మవిజ్ఞానమానందం బ్రహ్మ"

ఇత్యాది స్వరూప నిరూపక వాక్యములచే నిశ్చయింపఁబడిన నిర్విశేష చిన్మాత్ర బ్రహ్మమే ఆత్మ యను జ్ఞానము

"అథ యోఽన్యాం దేవతా ముపాస్తే అన్యోసా వన్యోహ మస్మీతి న స వేద (బృ. 3-౪-౧౦) "ఆత్మే త్యే వోపాసీత" (బృ. 3-౪-౭) తత్త్వమసి సర్వం ఖల్విదం బ్రహ్మ, త్వం వా అహ మస్మి భగవో దేవతే, అహం వై త్వ మసి భగవో దేవతే, త ద్యోఽహం సోఽసౌ యోఽసౌ సోఽహమ్.

ఇత్యాది శ్రుతిశతములచే నిర్ణయింపఁబడుచున్నది.

ఇట్టి యద్వైతజ్ఞానము గల బ్రహ్మవేత్త యావజ్జీవమును బ్రహ్మము నుపాసించుచు- తుదకు___

"సఖల్వేవం వర్తయన్ యావ దాయుషం బ్రహ్మలోక మభిసంపద్యతేనచ పున రావర్తతే నచ పున రావర్తతే"

అని శ్రుతిలో జెప్పినట్లు బ్రహ్మసంపత్తిని బొంది మఱల నీ లోకమునందుఁ బుట్టఁడు.

శ్రీ కృష్ణభగవాను లీ యర్థమునే గీతలో నీ క్రిందివిధముగ సెలవిచ్చిరి.

శ్లో. మా ముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతం
నాప్నువంతి మహాత్మాన స్సంసిద్ధిం పరమాం గతాః (గీ. ౪-౧౫)

కుంతీసందేశము

ద్రోణంరాజు సీతారామారావుగారు

అమరౌఘంబు నుతింప నిందనుక భా♦గ్యశ్రీల నోనాఁడి చి
త్తములన్ శాంతివహించినార లిఁకమీఁ♦దన్ మీవృథావాక్యవా
దముఁ జాలింపుచు, శౌర్యమేర్పడ సము♦ద్యచ్ఛాత శస్త్రాస్త్ర వా
దము వాదింపుఁడు బీరుపార్థులగుచున్ ♦ దైవారఁగాఁ బుత్రకుల్.

శా. చంచద్ఘోరగదాభిఘాతములచే ♦ శత్రుత్తమాపాలహృ
త్పంచప్రాణములన్ హరించి సురబృం♦దంబెల్ల హర్షింప న
ప్పాంచాలక్షితినాథపుత్రికపరీ♦భావాగ్నిఁ జల్లార్పఁ గా
సెంచం జెల్లును శౌర్యమూర్తు లయి మీ♦రీవేళ సత్పుత్రకుల్.

మ. పరమాశ్చర్యనిమగ్నచిత్తులయి మీ♦ప్రఖ్యాతి దేశీయసో
దరు లీక్షించి తదీయమాతృవిమల♦స్తన్యప్రభావం బటుం
చరయన్ జేయుఁడు కీర్తిడిండిమము మ్రో♦యంగా రిపుక్ష్మాతలే
శ్వర రింఛోళిభయప్రద ప్రబల తే♦జస్తాండవుల్ పుత్రకుల్.

మ. కలనన్ శత్రుల నెల్ల గెల్చి జయమున్ ♦ గైకొన్నచో సద్యశః
కలనం జెందఁగవచ్చు శత్రుజన సం♦ఘాతంబుచేఁ గూలినన్
బల భిల్లోక నివాస సౌఖ్యము వహిం♦పన్వచ్చు నిందేదియో
కవిత ప్రజ్ఞను జేసి నాకు బర లో♦కం బీయఁ దీపుత్రకుల్.

జాతీయవిద్య - గురుశిష్యధర్మములు

ముక్తినూతులపాటి వేంకట నారాయణ శర్మ గారు, బి. ఏ., బి. టి.

"To Teach Krishna Sanscrit, you must not only Know Sanscrit but also know Krishna"

I

ప్రతి జాతికిని ప్రత్యేక స్వరూపము గలదు. స్వభావగుణ సంపత్తులును గలవు. వీని తత్వమును సైతము సిద్ధాంతరీకరించుట దుర్లభము. విజాతీయు లీ తత్వార్థమును గ్రహించుట ఎంతయో కష్టము. స్వజాతి మాత్ర మీ కళాలక్షణములను గ్రహింప గలదు. సమన్వయము చేసికొన గలదు. విజాతీయులు తమ పశుబలము నుపయోగించుచు స్వజాతి దేశ సంపదల నపహరింప వచ్చును. తమ సాంప్రదాయానుసారముగ రాజ్యతంత్రము నడపవచ్చును. తమ పద్ధతుల ననుసరించి విద్యాబీజములను దేశము నంతటను వెదజల్లుటకు అన్నివిధముల కట్టుదిట్టముల చేయవచ్చును. పరాధీన దేశ మేదైన- అనాదినుండి నాగరకతా లక్షణములతో విలసిల్లుచున్న యెడల వైరాజ్యపద్ధతులు తాత్కాలికముగ విజయ వంతములైన కావచ్చును. దేశజాత్యాదర్శములను అరాజకము చేసిన చేయవచ్చును. పర్యవసానమున నవియన్నియు నామావశిష్టములు కావలసినవే! ప్రఖ్యాత భారతరాజ్య చారిత్ర పరిణామము ననాదినుండి చదివిన వారి కిది యొక క్రొత్త విషయముగాదు.

భారతీయులు ప్రప్రథమమున పాశ్చాత్య వ్యామోహమున జిక్కి తమజాతీయ స్వరూపమును మఱచి వైరాజుల చేతులలో కీలుబొమ్మలై, వారాడిన ఆటపాటల కన్నిటికిని తాళము వేయుచు గంతులు వైచిరి. తమ జాతిని ప్రశంసించుటకు గొప్ప అవమానముగా తలంచిరి. కాలము లొక రీతిగ నుండునా ? జాతీయ చరిత్రమున సందిగ్ధ కాలము సమీపించినది. పురాణ పురుషు లనేకు లవతరించి జాతి నధర్మమునుండి రక్షించి ధర్మ సంస్థాపన మొనర్చు చున్నారు. జాతి మహాత్ముల సందర్శమున పావనమై తన ప్రస్తుత పరిస్థితులను గ్రహించినది. ఈ విషయమున మహనీయులు చేసిన సేవ ప్రశంసనీయము. భావిసంతతివారీమహాత్ముల సేవ నెన్నటికిని మఱువజాలరు.

నూతనోద్యమ వాతావరణమునందు ప్రజలు లోకసంగ్రహార్థమై తాము నిర్వహింప వలసిన విద్యుక్తధర్మములను తెలిసికొనుచున్నారు. సత్వరము తమ గమ్యస్థానమును చేరుటకు ప్రయత్నించుచున్నారు. మహనీయు లెందఱో బయలుదేరి ప్రజల ననుష్ఠానపరులుగఁ జేయుటకు చేయవలసిన సన్నాహములలో విద్య ప్రథమమైనది. అన్నిటికిని అదియే మూలాధారము. అది లేనియెడల ఇతరములన్నియు నిర్జీవములే. జాతికి ప్రాణపదమైనది విద్యయే. మన ప్రాచీనులు విద్యాపరమార్థమును గ్రహించి లోకసేవను చేసి అమరతుల్యులైరి. పాశ్చాత్యదేశముల వారందఱు దీనిని గ్రహించి అన్ని విషయములలోను ప్రపంచ సంతతిని పరిపాలింపఁ గలుగుచున్నారు. ప్రాచీన భారతసంతతివా సం లగు మనవారీపవిత్రాదర్శములను మూలద్రోసి వెడమార్గము నె టికిని ననుసరింపరు. విద్యయన నేమి? దాని పారమార్థిక మేమి? అన యమును దెలిసికొనినఁ గాని మన ప్రయత్నము లేవియును విజయశీల కొనసాగజాలవు.

పాశ్చాత్య దేశములలో విద్యయొక్క పరమార్థములను ని చుటకు అనాదినుండియు చేయబడుచున్న ప్రయత్నము లసంఖ్యా ములు. శిశువునకును ఇతర మృగములకును విద్యారంభమునకు పూర్వ వ్యత్యాస మంతగ లేదనియును శిశువు తన పరమార్థమును, క్ర గ్రహింప గలుగుటకు చేయవలసిన బాధ్యత లన్నియు గురువుల య నిమగ్నము లైనవని పాశ్చాత్యుల తలంపు. వీరి యభిప్రాయము సరించి శిశువొక కొయ్య ముక్క. వడ్రంగి తన కళానైపుణ్య చూపుచు ఎట్టి వికృతాకారములగు వస్తువులనైన చక్కని రూప ముల నిర్మించుచుండునో అటులనే ఉపాధ్యాయుఁడు సైత వడ్రంగి. తన సాంప్రదాయానుసారముగ నిర్మించుకొనిన విద్యా లను శిశువుపై నుపయోగించుచు తన యిష్టము వచ్చినరీతిని జీవ కల్పింపవచ్చునని పాశ్చాత్యుల భావము. గ్రీకుల రోమను విద్యా ములలో మన మీ సాంప్రదాయములను గాంచవచ్చును. రూసో స్సరు ఫెస్టిలాజి మొదలగు మధ్యయుగ విద్యావేత్తల బోధన సైతము గాంచనగును. ఒక్క విద్యా విషయమే కాదు. పాశ్చాత్య సాంఘికాదర్శములు సైత మీసూత్రముల ననుసరించియే నిర్మింప నవి. యుద్ధానంతరము ఈ విపరీతాదర్శముల గమ్యస్థానమును గ్రహి జాతీయోద్ధరణమునకు సర్వజన సోదరత్వమే ప్రధాన సోపాన యందఱును గ్రహించుచున్నారు. ప్రతిమానవునియందును రాముఁడు గల,డనియు, ఆతని ఆదర్శము లతిపవిత్రములనియు, కొనసాగించుటకు చేయు ప్రయత్నములే సత్ప్రయత్నము అవి విజయ వంతములుగ కొనసాగినఁ గాని మానవ జాత్యభివృద్ధి మోక్షములు లేవనియు పాశ్చాత్యు లిపుడే గ్రహింపగలి

ఋజువాంద్ర భావములను గ్రహించి, వారి స్వభావము గుణ్యమైనవిద్యను ప్రసాదించుటకు విద్యావేత్తలు చేయుచున్న ప్ర త్నములు అనంతములు. శిశుభావములను గ్రహించుటకు గాను పా త్యదేశములలో అనుదినముఁ బ్రకటింపబడు చున్న గ్రంథములకు [illegible]దు. దీని నొక శాస్త్రముగ పరిగణించుచున్నా

విశ్వవిద్యాలయము లన్నింటిలో ఉపాధ్యాయుల కీవిషయమున తగిన శిక్షణ మీయబడుచున్నది. శిశుభావములను గ్రహింపనివారే ఉపాధ్యాయులుగా నుండుటకే అర్హులు గారని పాశ్చాత్య విద్యావేత్తలందఱు నుద్ఘోషించుచున్నారు.

II

శిశుభావములను గ్రహించుట కష్టతరము. శిశువునకు తెలివితేటలలో పెట్టినదే పేరు. తన స్వాభావికలక్షణముల నేరైన పరీక్షించుచున్నారని గ్రహించినచో తన ప్రవర్తనమును సదా మార్చుకొనుచుండును. ఈవిషయమున నుపాధ్యాయుని పని యెంతయో కష్టతరమైనది. గురువు మిత్రభావముతోఁ దప్ప అధికారభావముతో శిశువును చేరిన నాతని ప్రయత్నములన్నియు భగ్నములగును. తాను ప్రత్యక్షముగా చూచు శిశురూపము నిజరూపము కాదనియును, ఆయన రూపమంతరాత్మలో నిమగ్నమై యున్నదనియు, జననమరణము లా ఆత్మారామునికే లేవనియు, సనాతనుఁడనియు ఇంతకుముం దెన్నియో జన్మలగాంచి కీర్తికాముఁడై యున్నాడనియు గురువు గ్రహింపవలయును. కొన్ని కొన్ని విషయములలో తన కన్న శిశువునకే యెక్కువ సంగతులు పూర్వజన్మసంస్కారమునుబట్టి దెలిసియుండినను ఉండవచ్చుననియుఁ దెలిసికొనిన గాని గురువుల ప్రయత్నము లేవియు సఫలములు గావు. శిశువును సతతము ప్రేమించుచు ఆతని కార్యసాగరమునకు సంపూర్ణ స్వాతంత్ర్య మిచ్చుచుండవలయును. శిశుప్రవర్తనమునందలి మూలభావమును గ్రహించి తీరవలయును. మూలభావము, స్వాభావిక వికాసకళలతో విలసిల్లుచుండుటకు గురువు శిశువున కన్నివిధముల నవకాశము లిచ్చుచుండవలయును. కుర్రవాని ప్రకృతి పరిస్థితులు శాంతవంతముగా నుండవలయును.

ఈ విషయమున తలిదండ్రాదులు గ్రహించవలసిన ముఖ్యసూత్రము లెన్నియో గలవు. శిశువు జననమొందిన నాటనుండి ఆతని పురోభివృద్ధికి గాను అవలంబించ వలసిన వారు ధర్మములను గ్రహించియుండవలయును. బిడ్డ తమ సొత్తనియు, ఇతర సొత్తుల నిష్టానుసారముగ నుపయోగించుకొను మాదిరిగనే, శిశువును తమ అభిప్రాయముల ననుసరించి, పెంచుటకు ప్రయత్నించకూడదు. శిశు వుదయమైనదాగది పరలోకమున తానింతవఱకు గాంచిన పరిస్థితులను స్మరణకు దెచ్చుకొనుచు అదృశ్యపథముననే భూతల స్థితిగతులను సైతము గాంచ ప్రయత్నించుచుండును. తన కంటబడిన ప్రతివస్తువునకు నూతన స్వరూపము నిచ్చుచుండును. తెలివి తక్కువ వారగుపిత్రాదులు, కుఱ్ఱవానిచేష్టల యంతరార్థమును గ్రహింపజాలక వాని కార్యముల నన్నిటిని భగ్నము చేయుటకు ప్రయత్నించెదరు. కేవలము ముద్దులని- ఉన్మత్తులని మనము పిలుచుచుండు కుర్రవాండ్రందఱు బాల్యావస్థలో జననీజనకాదులు చెడగొట్టిన వారు తప్ప మరెవరు గారు. తల్లిదండ్రులు కుఱ్ఱవానికి పెత్తన దారులు. కుఱ్ఱవాని యందు దైవత్వమును గాంచని మాతాపితరులు ఈగౌరవమున కనర్హులు. అదరుబెదరులు లేనియెడల కుర్రవాండ్రు చెడిపోదురనియు, వారిని వినయవిధేయతలతో ప్రవర్తింపఁజేయుటకై శిక్షింపవలయుననియు మనవారి అభిప్రాయము. స్వర్గలోకమున జీవాత్మలకు భయమనుమాటయే లేదనువిషయము మనకందఱికిని తెలిసిన విషయమే. ఆత్మస్వరాజ్యసుఖ సంపదల ననుభవించిన మనకుఱ్ఱవాఁడీలోకమున నీశిక్షావిధానమువలన నెంతయో కష్టపడుచున్నాడు. తలిదండ్రుల, గురువుల దెబ్బల బారినుండి తప్పించుకొనుటకు తనయింతునొంటలేనికుతంత్రముల నెన్నో పన్నుచున్నాడు. పెద్దయైన తరువాత మానవుఁడు క్రూరుఁడై ప్రవర్తించుటకు సైతము మనపెద్దలే అవకాశమిచ్చుచు వాని యభివృద్ధిని తొలుతనే అణగద్రొక్కుచున్నారు.

మన మీ పవిత్రాదర్శమును: గ్రహింపజాలక బాలకలోకమునకెంతయో కళంకము నాపాదించియున్నారము. కుఱ్ఱవాండ్రే కొంతకాలమునకు పెద్దలై- రాజ్యతంత్రమును నడపుచు- సత్పరిపాలనముఁ జేయుచు లోకమున ధర్మము నుద్ధరించెదరని మనవార లనేకులు ఘంటాపథముగ చాటుచున్నారు. మన యీదుష్ప్రవర్తనమువలన ఈ ఘనకార్యమును కొనసాగింపగలమా? మన కార్యచాతుర్యము రాజ్యతంత్రనైపుణ్యమును పెడద్రోవలద్రింపుచు, మనసంఘమున కెన్నో హెచ్చుతగ్గులను కల్పించి సంఘము నరాజకముచేసి పుణ్యము కట్టుకొనుచున్నాము.

III

పాశ్చాత్యుల శిశువులు నూతనోద్భవ వాతావరణము వలన పాశ్చాత్య నాగరకతనుండి రక్షింపబడుచున్నారు. స్వాతంత్ర్యము ననుభవించుచు అభివృద్ధిగాంచుచుండ, మన శిశుసంతతి పరిస్థితుల వంకగాంచువారే గానము. ఇందువలన మన శిశువులెందఱో పడుచున్న కష్టము లనంతము. అచ్చటచ్చట ప్రాచీనభారత సాంప్రదాయములను పునరుద్ధరించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. కాని అవి అనుకొనినంత పని చేయుటలేదు. భారతీయ శిశువు విదేశీయుల పాలనమున స్వీయ గుణసంపదలను పెంపొందింప జేసికొని స్వభావానుగుణముగ, వృద్ధినొందుటకు అవకాశములేక, కూపస్థమండూకమైనాడు.

ప్రాచీన భారతకాలమున మనవారు ఈకష్టముల నేమియు ననుభవించి యుండలేదు. ఆకాలమున గురువులు దైవసంభూతులుగ పరిగణింపబడుచుండెడివారు. విద్యావినయ సంపన్నులు ఆత్మజ్ఞానులు. భారత శిశువుల విద్యాభ్యాసమున వారికి అగ్రస్థాన మీయబడుచుండెడిది. పిల్లవానికి రెండవ తండ్రులనియే వారిని మన పూర్వులు పేర్కొనుచుండెడివారు. మన ప్రాచీన గ్రంథసంచయ మంతయు మానవునందు దైవత్వము నిరూపించుచున్నది. ఆ దైవము మానవావస్థలో తనపరిస్థితిని గ్రహించి తన మూలస్థానము సత్వరమున చేరుటకుగాను అన్నివిధముల నవకాశముల నిచ్చుటకు మన శాస్త్రజ్ఞు లనేకులు స్మృతులను వ్రాసియున్నారు. వారిలో మనువును ప్రత్యేకముగా పేర్కొనవచ్చును. ఆయన వ్రాసిన ధర్మశాస్త్రము నందలి సూత్రము నన్నిదేశములకు నన్నికాలముల కన్వయించుటకు ఎంతయో అవకాశము గలదు. *

---

* మనుధర్మసూత్రములు ప్రస్తుత పరిస్థితులకు సమన్వయముచేయుచు, బాబూ భగవానుదాసుగారు "Science of Social organisation" అనుఁ గ్రంథమును వ్రాసియున్నారు.

గురువు శిశు వుదయించిన దాదిగ ఆతని గృహమున కరుదెంచుచు- గృహ సంప్రదాయములను శిశుస్వభావమును చక్కగా పరిశీలించుచుండ వలయునని మనువు శాసించుచున్నాడు. కుఱ్ఱవాడు బాల్యావస్థలో నున్నకాలముననే తలిదండ్రులతో సతతము కలిసి మెలసి యుండి పెద్దవాడైన పిమ్మట ఎట్టిగుణములలో సుప్రసిద్ధు డగునో ఏయే విధముగ మానవసేవ చేయుచుండగలడో వారితో చెప్పు చుండవలయును. అవి యివి యననేల గురువునకు జీవిత గమ్యస్థానము కన్నుల యెదుట గన్పట్టుచుండును. ఈ దివ్యజ్ఞానము వలననే ముందు ముందు బాలు డెట్టి విద్యల నేర్వవలసినది- వాని సహజసంపత్తి యేయే విధముగ పెంపొందగలది- గురువు తెలిసికొనుటకు సమర్థుడైయుండెను. విద్యాభ్యాస కాలమును సైతము ఈసిద్ధాంతముచొప్పున ఆయాజాతుల వర్ణముల జీవాత్మల పరిణామము ననుసరించి నిర్ణయించుచుండిరి.

కుఱ్రవాడు అన్ని విద్యలలో నారితేఱుటకు కొంతకాలము పట్టినను, గురు సన్నిధిని విద్యను సాంతముగా ముగించుకొనుటకు బద్ధకంకణుడై యుండవలయును. జీవితకాల మందలి బాల్యావస్థలను గురు సాన్నిధ్యమున గడపి శాస్త్రము లన్నింటిలో శిక్షితుడై జీవిత గమ్యస్థానమును గ్రహించి, దానిని సత్వరముగ చేరుటకు తగినవిధానమును దెలిసికొనిన పిదప- విద్యార్థి గృహస్థధర్మముల నవలంబింప వలయునని మనువు ఉపదేశించుచున్నాడు. ఈ సుశిక్షణమును బడసినవారే కర్మయోగులని జీవితమున సంభవించుఎట్టికష్టములనైనను ధైర్యసాహసములతో ననుభవించుటకు సంసిద్ధులైయుండగలరని అనుటలో వింతయేమిగలదు.

మను ధర్మముల ననుసరించి శిశు వుదయించినదాది పంచవర్ష ప్రాయమువరకు పిత్రాదుల పోషణమున నుండవలయుననియు, శిశువు తన విధ్యుక్తధర్మములను సక్రమముగ నెఱవేర్చుకొనుటకు పెద్దలు అన్ని విధముల తోడ్పడుచుండవలయునే గాని గారాబముగ పెంచ కూడదు. ఈ కాలమున స్వయంసహాయ మత్యవసరము! కుఱ్ఱవాడు స్వంతముగనే దోగాడుటకును ఆటలాడుటకు స్వేచ్ఛ నీయవలయును. చిత్ర విచిత్రములగు పటముల నాతనికి చూపెట్టుచు వాని వింతలను గ్రహించుట కాతనికి యుత్సాహము నీయవలయును. తృతీయ వర్షమున ఈవిషయమున నింకను నెక్కువ అవకాశముల నీయవలయును. ప్రకృతి సౌభాగ్యమును చూచి ఆనందించుటకు అవసరము లగు అవకాశముల నాతని కీకాలమున ప్రసాదించుట అవసరము. బాల్యమునుండి కాల్యకృత్యములను నియతకాలమున నిర్వహించుటకు తగిన శిక్షణ మీయవలయును.

భయ మనుమాటయె ఆతనికి వినబడకుండ చేయవలయును. ఆతని మనోభావములు సతతము సంతోషాస్పదముగ నుంచు బాధ్యత తలిదండ్రుల యందు గలదు. ఆతడుచేయు ప్రతి పనికిని సంతోషము గనుబఱచుచు ప్రోత్సాహముఁ గనుబఱుపవలయును. ఆతడు చేయు పనులలో దోషము లేవైనయున్న కసరికొట్టక, ఆతని స్వేచ్ఛానుసారముగనే పోనీయవలయును. కాలక్రమేణ తనదోషముల నాతడె కనుగొని దిద్దుకొనగలడు. చుట్టుప్రక్కలవారి కందరికిని కుఱ్ఱవాడు సేవచేయుచుండుట కీకాలమున తగిన అవకాశ మీయవలయును. చిన్ననాటు అలవడిన అలవాటులే అమరణము నుండగలవు.

ఇంటు బాలకుడు సుశిక్షితుడై కృతకృత్యుడైన తదనంత రము గురుసన్నిధిని చేరి విద్యాభ్యాసము చేయవలయును. ఈకాలమున బాలకుని పిత్రాదులు, బంధు మిత్రాదులు లందఱు గురువర్యులే. వా వీరననేల కుఱ్రవానిని గురువు తన కుమారుని వలె జూచుచుండవలయును, విద్యార్థులు- రాజ బిడ్డలైనను భాగ్యవంతుల తనయులైనను వేదశా పుత్రులైనను- గురువులు అందఱను సమానాదర ప్రేమల జూ వలయును. గురు సన్నిధిని అందఱు కలసి మెలసి చదువు కొనుచు వారికి సదా సేవ చేయుచుండవలయును. శిష్యులు వారి వారి సంప్రదాయానుసారముగ నిర్ణీతకాలము వఱకు విద్యనభ్యసించిన తమతమ వర్ణా శ్రమ ధర్మములను నిర్విఘ్నముగ కొనసాగింపగల రని మనువు వచించు చున్నాడు. శిక్షణకాలము మూడుభాగములుగ విభజింపబడును. ప్రా కాలము (7 వ సం॥ మొదలు) బాలుడు దేహపటిమను పెంపొందింప కొని యెన్నికష్టముల కైనను నోర్చుకొనుటకు సంసిద్ధు లగుటకు గు వర్యులు పూనుకొన వలయును. ఇతరవిద్యలు సైతము అవసరమే. కా శరీరవ్యాయామమునకే ఎక్కుడు ప్రాముఖ్యము నీయవలయును. 14 వ సంవత్సరమునుండి బాలకుల చిత్తవృత్తి అతీతముగ వికసించుచుం డును. బాలకులు ఒక్కొక్కసారి దాని నాపుకొనుట కశక్తులై ఎం యో బాధ పడుచుందురు. ఇట్టికాలమున పెద్దలు తగినవిధమున వా తోడ్పడక పోయిన తరువాత వారి జీవితములకే ముప్పు వాటి గలదు. ఈకాలమున చిత్తవృత్తిని జయించి దాని నుత్తమమార్గమున బా లకు లుపయోగింపఁ జేయుటకు గురువర్యులు తగిన శిక్షణము నీయవ యును. 21-వ సం॥ నుండి బాలకులు, శారీర చిత్తవృత్తులను తమకు దాసానుదాసులుగ జేసికొని మేధాశక్తులను నిర్విఘ్నముగ కొనసా చుకొనగలుగునట్లు గురువులు ప్రసాదింపవలయును.

మను ధర్మసూత్రములు అమరతుల్యములు. ప్రస్తుతపు భార సంతానము వాని పట్ల నిరాదరణము చూపుచున్నను ఇతర జాతులవా రందఱు తత్పరమార్గమును గ్రహించి లోక సేవ చేయుచున్నా మన మెంతకాల మీ విషయమున మూకీభావము వహింప వలయును! మన భారత విద్యావేత్తలు ఈమహాశయములను కొనసాగించుటకు ఎన్ని యో ప్రయత్నములను సలుపుచున్నారు. రవీంద్ర కవి సార్వభౌము శాంతి నికేతనమునను- అనిబిసెంటుగారి జాతీయవిశ్వవిద్యాలయమునను- బందరులోని ఆంధ్రజాతీయకళాశాలయందును- గురుకుల విశ్వవిద్యాల మునను- ప్రాచీనభారతవిద్యాధర్మములను ప్రస్తుత పరిస్థితులకు సమన్వ యము చేయునట్టి ప్రయత్నములు సలుపబడుచున్నవి. ప్రాచీన గురుకుల ధర్మావతారముల మన మీవిద్యాలయములలో గాంచగలము. ఇంతటితో తృప్తిపడిన లాభముగలదా? లక్షలకొలది భారత విద్యార్థు లింకను కూప మండూకములుగనుండి పలుకష్టములబడుచున్నారు. వారిని గట్టెక్కి పుణ్యము గట్టుకొను భారము మన విద్యావేత్తలయందుగలదు. ఈసందర్భ మున నుపాధ్యాయుల విధ్యుక్త ధర్మములను నివేదింపననవసరము. వా వృత్తి పవిత్రమైనది. నూతన పరిస్థితులను శ్రద్ధతో గమనించి ప్రాచీన ధర్మముల నుద్ధరించి శిశోద్ధరణమునకు పూనుకొన వలయును. స్వార్థ త్యాగమున వారు పెట్టినది పేరు. వారీ సందిగ్ధకాలమున లోకకల్యా ణమునకు పూనుకొనక పోయినచో భావిసంతతి వారి నెంత దూ నదియుఁ చెప్ప ననవసరము. పూర్వకాలమున గురువులు లోకరంగమున ప్రవేశించి అమర తుల్యులైరి. ఇప్పటివారు సైతము ప్రాచీనపథమున నాడెదరా! ఎన్నటికిని అటులచేయరు. భగవానుడుమనకు తోడ్పడుగాక

నాయకులు

వల్లభనేని వేంకటరావు చౌదరి గారు

ఎట్టి సంస్థాపన మైనను, విధాన మైనను కొంతకాలము కడచిన తరువాత శిథిలమై యందలి గుణములు నశించి దోషములు బయలుపడును. కాలము బమ్మిని తిమ్మిఁ జేయఁగలదు.

మనమతములోని ప్రమాణగ్రంథములకును గురువులకును ఆప్తులకును పూర్తిగా లొంగియుండుట యెంత యవసరమో యెంత శ్రేయోదాయకమో గ్రహించి పూర్వము మతసంస్కర్తలు జనులలో ననుసరణయోగ్యములగు విశ్వాసము, వినయము అను గుణములను మిక్కిలి పెంపొందించిరి.

హిందూదేశమునఁ బైని జెప్పిన వినయవిశ్వాసములు కాలవశమున తాము నశించుటే కాక దేశకాలములను బట్టి యుక్తాయుక్తములను విచారించుకొనగల సామర్థ్యమును జనమునందు నశింపఁజేసినవి. ఇట్టి దశయం దుండు తరుణమున తురుష్కసంసర్గమును, నాంగ్లసంపర్కమును వరుసగ సంభవించినవి. మహమ్మదీయసంసర్గఫలముల విచారించుట కిది తావు కాదు. ఆంగ్లవిద్య మనదేశమున వ్యాపింపక పూర్వము, ఆంగ్లప్రభుత్వమువలన మనకు కలిగిన నష్టము లంతగ గణింపదగినవి కావు. విజాతీయప్రభుత్వములవలన ననేకదేశముల కట్టి కష్టనష్టములు సంభవించినవి. కాని పాశ్చాత్యవిద్యవలన కలిగిన నష్టము వర్ణనాతీతము. నలునికి కర్కోటకదంశనమువలన కలిగిన మార్పువంటిది. స్వరూపమే పోయి నపుడు వేఱుగ జెప్పున దేమున్నది?

ఆత్మవిశ్వాస మడుగంటి పోయినది. పై పెట్టుఁగ పాశ్చాత్యవిద్యవలన నాప్తవిశ్వాసము పోయి యాంగ్లవిశ్వాస మేర్పడినది. హిందూదేశముకొఱ కెంత సంకుచితముగఁ జేయబడినను స్వతంత్రదేశమందు పెరిఁగిన పాశ్చాత్యవిద్యావిధానమందు కొన్ని చిహ్నములు విడిచినవి కావు. విద్యకు మతసంపర్కము లేకుండఁ జేసిరి. విద్యార్థికి ప్రతివిషయమును యథేష్టముగ నాలోచించుకొను స్వాతంత్ర్య మొసఁగిరి. తపస్సమాధిలో నున్న విశ్వామిత్రుఁడు కన్ను తెఱచినతోడనే యెదుటకు మేనక పంపబడినట్లు పాశ్చాత్యనాగరకతావధూటియును, క్రీస్తుమతాభిచారికయును, విద్యార్థి స్వతంత్రాలోచనము బయలుదేఱినతోడనే తారసిల్లునట్లు నియోగింపఁబడెను.

అదంతయు నట్లుండనిండు. ప్రకృత మేమన నాంగ్లవిద్యాసంస్కార మేపాటిదైనఁ బొందిన ప్రతిహైందవునకును దుస్స్వతంత్రత యలవడినది. యథార్థముగ తనకంటె సర్వవిధముల నధికు లగువారి నేరీతిగ నెంతదనుక ననుసరించి యుండుట ధర్మమో, శ్రేయోదాయకమో తెలియలే రైరి. ఆరంభముననె గురువుతో సమానుఁడ నని శిష్యుఁ డనుకొనుచున్నాఁడు. నీతుఁడు నాయకునితో సమానుఁడ ననుకొనుచున్నాఁడు. నేనొకనాయకుఁడ నని కాని నేనే నాయకుడ నని కాని తలంచుచున్నాఁడు.

ఉత్తమగృహస్థుఁడు గాని యతి కానేరఁడు. శిష్యులలో నుత్తముఁడు కానిది గురువు కాజాలఁడు. నీతోత్తముఁడు కాకయే నేతయగుట యసంభవము. మహావినయసంపన్నుఁడు కాని యత్యున్నతాధికారమునకుఁ బనికిరాఁడు. అహంకారము నడఁచిపెట్టఁగల్గినఁ గాని తనకును, తనయెదుటివానికిని గల తారతమ్యము గోచరము కాదు.

యథార్థస్థితి కనఁబడదు. యథార్థజ్ఞానము గలవాఁడు, ఇతరునియందలి గుణాధికతను గ్రహించినవాఁ డగుటచే, నప్రయత్నముగా నుత్తముల ననుసరించి లొంగి, వారిలో లీనమైయుండును. ఇట్టివారే, యీ ప్రథమావస్థ చాలకాలము కడచినతరువాత, ఇచ్ఛ లేకయే నాయకులగుచున్నారు. యతులు గురువులు నగుచున్నారు.

వ్యష్టిదృష్టి నశించి సమష్టిదృష్టి ప్రబలినకొలంది పురుషునికి ప్రేమ వృద్ధి యగును. ద్వేషము నశించును. అజ్ఞానము వీడిపోవును. ప్రథమదశలో నిది స్థిరముగా నుండదు. శాంతముగా విచారించినపు డంతయుఁ జక్కఁగా కనఁబడును. కాని యాచరణములోఁ బెట్టుట కలవి కాదు. సంఘకార్యములకంటె స్వకార్యములే బలవత్తరములై యుండును. ఇది పరోక్షజ్ఞానము.

ఇట్టివారు వీరైనప్పుడు వ్యాసరూపమునఁ గాని యుపన్యాసరూపమునఁ గాని యితరులకు బోధింప నారంభించుదురు. వీరెన్నఁడును నాయకులు కాఁజాలరు. సమష్టిదర్శనమున వీ రారంభదశలోనివారు. ఇఁక రెండవదశలోనివారికి వ్యష్టిదృష్టితో సమముగా సమష్టిదృష్టియు నుండును. స్వకార్యములందున్న ధ్యానము ఆసక్తి

ప్రవృత్తిసంఘకార్యములందుకూడ నుండును. సంఘసేవ చేయునపుడును స్వకుటుంబసేవవలన కల్గినట్టి సంతృప్తి కలుగుచుండును. వెనుకటి కార్యసాఫల్యముచేతను జయముచేతను, జనుల యభినందనములచేతను ముందు కార్యములను నిర్వహించుటకుఁ దగిన సామర్థ్యము చేకూఱును. వీనిలో నేదియు లేనివాఁడు హృదయమున నివృత్తి యంకురించుచుండును. మరల నుపశమించుచుండును. కార్యమధ్యమున కల్గుకష్టములకు లోలోన వెఱపు జనించుచుండును. కాని యంతమాత్రమున కార్యమును విసర్జింపరు. అంతరాయములు కల్గినను మరల మరల పూని, నిర్వహించుచునే యుందురు. ఇట్టిదశలోని నాయకులు ప్రధమనాయకులు. నాయకత్వసంపాదకము లగు గుణములలో ప్రధానమైన వానిని సమష్టిదృష్టితో విభజించుచున్నాను. ఇతరలక్షణములు గుణములు లేనిది నాయకుఁడంతమాత్రమున కాగలడని నా యభిప్రాయము కాదు. కాని సమష్టిదృష్టి ప్రబలినకొలంది జీవుఁ డింద్రియముల నొనఁగూర్చుకొనినట్లు, అదియే తక్కిన గుణసామగ్రిని క్రమముగా సమకూర్చుకొనును.

ఇఁక మాధ్యమికదశయందు వ్యష్టిదృష్టి క్షీణించిపోవును. స్వకార్యములే యుండవు. స్వకుటుంబవ్యాపారములను జనులయాదరణమే నడపుచుండును. ప్రాథమికదశలోవలె కాక ఈదశలో స్వజనులుకూడ వీనికి లోఁబడుదురు. వీనినే యనువర్తింతురు. ఈ దశయందలి నాయకుని త్యాగము అపారముగా నుండును. లోకమునకాశ్చర్యము కలిగించును. ప్రాణత్యాగమునకు వెనుదీయఁడు. ప్రతిపక్షులుకూడ నిట్టివానిని హింసింప జంకుదురు. అసాధారణమైన శక్తి యొక్కటి వీని నావహించును. ఆరంభించిన ప్రతికార్యమునను జయమునే పడయుచుండును. అన్ని లక్షణముల నుత్తమనాయకుడే యను భ్రమను కలుగఁజేయును. కాని యెట్టి బుద్ధిశాలులకును దుర్గ్రాహ్య మగు రూపమున వ్యష్టి వీని నాశ్రయించియుండును. జీవులలో నొక్కజాతినో, కొన్ని యెల్లలకు లోఁబడిన భూఖండమునో యాశ్రయించుకొని వీని దృష్టియును హృదయమును వ్యాపించియుండును. విషమస్థితులు వచ్చినప్పుడు గాని యీ విషయము, ఇతరులకును వానికిని తెలియదు. సంకుచితత్వ మప్పుడు బయల్పడును. తన యెల్లలను దాఁటినపుడు తాను వెలవెలలాడిపోవును. ఇట్టివారు మధ్యమనాయకులు. ఈ కాలపు మహాసంస్కర్త లందఱు నిట్టివారే యని చెప్పవచ్చు

ఉత్తమదశలోనివారిని గుఱించి చెప్పదగినది వి ముండదు. పూర్తిగా వ్రాయఁగల్గుట యసంభవము. వా వ్యష్టియన నేమో దెలియదు. పుట్టుటే యట్లు పుట్టుదు ఒకానొకప్పుడు సామాన్యజనులవలె నుద్భవించి కొలఁది కాలములోనే మాఱిపోవుదురు. అట్టివారు చే లందును నభిరుచులందును బాలురవలెఁ గాని పిచ్చి వలెఁ గాని యుందురు. సామాన్యముగఁ జనసంఘము కును మతములకును నుండు నియమములలో నొక్క మైన పాటింపరు. సర్వసంఘములకు సమానములైన నియమములుకూడ వారి కన్వయింపవు. వా రతీమా ప్రజ్ఞులు. వారికి దోషము లంటవు. వారి శరీరేంద్రి ములు తేజోమయములు. ఏ కార్యమందును వారికి ప్ర త్తి యుండదు. ఒకొక్కప్పుడు లీలామాత్రమున కొ పనులు చేయుచుందురు. అవి పిచ్చిపనులుగా నుండు కొన్ని వేళల నీతిబాహ్యములును దుర్మార్గము కావచ్చును మనదృష్టికి. అట్లొందుకుఁ జేయునది మన గోచరింపదు. ఇది యట్టివారి సామాన్యలక్షణము. ప్రేమపూర్ణులు. వీరిప్రేమ మనుష్యజాతియందు కా సర్వప్రాణులయందును వ్యాపించియుండును. అఖండ గర్భితమై వీరియందుండును. ఇట్టివారి ప్రయత్న లేకయే జను లాకర్షింపఁబడుదురు. ప్రధమమున హితు లగు బుద్ధిమంతులకు వారిశక్తి గోచర మగు క్రమముగ నందఱకును విదిత మగును. ఎట్టి య శము గలవానికిని, అట్టి యుత్తముని సమీపించినతో తన యల్పత్వము మోమునఁగొట్టినట్లగపడును. ఉ మైన దేదియో పొందదగిన దున్నదని గోచరించును.

అట్టి జ్ఞాను లుత్తమనాయకు లగుదురు. వారిని ప్రార్థించి, పురస్కరించుకొని తమ్ము సంస్క కొందు రని చెప్పవచ్చును. ఆ జ్ఞానుల సంకల్పము ఘములు. వీరి దర్శనమాత్రమున ప్రతిపక్షులుకూ ననుసరించెద రని చెప్పిన, వీరి సామర్థ్యమును నక్కఱ లేదు. దేవాంశసంభూతు లని వీరి క్రూరవన్యమృగములు సైతము వీరికి లోఁబడును. డము నేభాగమున నుంచినను వీ రొక్కతీరుననే దురు. బుద్ధుఁడు, క్రీస్తు మొదలగువా రిందుల ణములు గాంధిమహాత్ముఁ డీ యుత్తమనాయ కదగినవాఁడని చెప్పవచ్చును.

ఆదిభరతుడు

కొండిపర్తి వీరభద్రాచార్యులు గారు

పూర్వకాలమున మనదేశము మోటుజాతులవారితో నిండి యుండెననియు, క్రమక్రమముగా మధ్య ఆసియానుండి పలుతెగలవారు వేరువేరు కాలములందు వచ్చి యిచ్చటి యాదిమవాసులను కొండలకు, గుట్టలకు, అడవులకు దరిమివేసి వాసయోగ్యములగు మైదానములను దాక్రమించుకొని రనియు చరిత్రకారు లనేకులు వ్రాయుచున్నారు. ఆర్యులు నట్టివారిలో నొకతెగవా రని వారి యభిప్రాయము. ఇందుకు భిన్నముగా ఆర్యులు స్థలాంతరమునుండి వచ్చినవారు కారనియు, వారెప్పుడు నీదేశముననే వెలసినవారనియు కొందఱు చరిత్రకారులు వక్కాణించుచున్నారు. ఏదెటులనున్నను సుమారు నాలుగువేల వత్సరముల క్రిందట ఆర్యులు హిందూదేశపు వాయవ్యభాగమున నుండిరనియు, అప్పుడు వారొకజాతిగా గలిసి యైకమత్యముతో వెలయుటకు మారుగా దమలోదాము పోరాటములు సలుపుచు భిన్నభిన్నములగు కూటములుగ నుండిరనియు నందఱు నంగీకరించుచున్నారు.

ఆకాలపు టార్యులు సంపూర్ణమగు సంఘీభావము లేనివా రయ్యును, వారిచుట్టును నివసించుచుండిన యితరసంఘములకంటె సరళస్వభావులును, దైవభక్తియుతులును, సాంఘికనీతియం దనురక్తిగల వారును, పరశ్రేయస్సహిష్ణుత కలవారునై యుండిరి. ప్రతికుటుంబమును వేరువేరుగ నివసించుచుండెను. ఆ కుటుంబమునకు మూలపురుషుడు అనగా తండ్రి సర్వాధిపతి. తక్కినవా రందఱును వాని యధికారమునకు లోబడి నడువవలయును. ఆవులు, ఎద్దులు గొఱ్ఱెలు వారిసంపద. ఈ పశువులకు మేతయును, దమకాహారమును నెక్కడ సులభముగ దొరకెడిదో యచ్చటికెల్ల పోవుచుండెడివారు. వారికి స్థిరములగు నివాసస్థలములు లేవు. వర్షకాలములందు కొండగుహలలోను, లోయలలోను, తలదాచుకొనుచు వానలు లేనప్పుడు బయళ్లమీదను, నరణ్యపరిసరములందును ద్రిమ్మరుచుండిరి. ఒక్కచోట్ల తమమందలకు దొరకిన మేత యైపోగానె మఱొకచోటికి బోవుచుండిరి. ఇట్లు సంచారములు చేయుచు నొకకుటుంబ మొకపర్వతపార్శ్వమున జేరియుండ, ఆపర్వతమునకు మఱొకవైపున వేరొండు కుటుంబము వసించుచుండవచ్చును. అప్పుడు వారిమందలు వీరిమందలు నొకానొకచోట కలిసిపోయెడివి. తగవులు పొసగెడివి. సాధారణముగా శాంతముతోడనే వివాదలను దీర్చుకొనుచుండెడివారు. సఖ్యతతోనే యెవరోయొకరు స్థలాంతరములకు వెడలిపొయ్యెడివారు. కాని క్రోధపూరితులై పోరి యొండొరుల నిర్జించుకొనుచుండుటయు నప్పుడప్పుడు పొసగుచునే యుండెడిది.

ఒక్కొకసమయమున ననార్యులగు మోటుజాతులవారితో యుద్ధములు వాటిలుచుండెడివి. ఆర్యులు సామాన్యముగా సరళస్వభావులని చెప్పియున్నాము. వీరితో దలపడుచు వచ్చిన యనార్యు లటులగాక తీవ్రస్వభావులును, కఠినహృదయులునై యుండి వీరిని బాధించుచుండెడివారు. కత్తులబలాబలము ననుసరించి జయాపజయములు వాటిలుచుండెను. అరుదుగ మైత్రి పొసగుటయు గలదు.

ఆ కాలపు ఆర్యులు నిరాడంబరజీవులు. వారి జీవితావశ్యకపదార్థములు కడుంగడు స్వల్పములు. శరీరమున ప్రాణములు నిలుపుకొనుట కవసరమగు నాహారము, శీతమునుండి గాచుటకు దగిన దుస్తులును నున్నచో తృప్తి నందెడివారు. పశుసంపదను మించిన సంపద వారికి లేదు. లోహరూపమగు ధనము వా రెఱుగరు. మిక్కుటముగ ఆస్తిని కూర్చిపెట్టుకొనుట వారికి తెలియదు. ఒండొరుల బాధించుకొని సాధించుకొనుటకు దగిన దుష్ప్రేరణలు వారికి లేవు. సుస్థిరగృహముల నిర్మాణమునకు వారు గడంగలేదు. ఎచ్చట వీలుగనున్న నచ్చటికేగెడివారు. వారి నొక్కస్థలమునకు బంధించియుంచు పరిస్థితులును శూన్యములు. అందుమూలముననే వేరువేరు కుటుంబములకు మైత్రి గల్పించుకొనవలయునని గాని, యొండొరుల సహాయము చేకూర్చుకొనవలయు నని గాని, పరస్పరసానుభూతితో పెద్దపెద్ద సంఘముల నిర్మింపవలయు నని గాని వారిని ప్రేరేపించు పరిస్థితులు మొదట లేవయ్యెను. ఇందులకు మారుగా వారిని వేరువేరుగా నుంచు పరిస్థితులే మెండుగ నుండెను. సంఘబాహుళ్య మైనకొలది వారి కొక్కచోటనుండుట యసంభవమగుచుండెను. అందఱికి నాహారము దొరకుటయు, నందఱిమందలకును మేత దొరకుటయు గష్టమగుచుండెను. పరుల సంపర్కము లేకుండ దమను గాపాడుచుండు డనియే ప్రతికుటుంబమువారును దేవుని ప్రార్థించెడివారు. ఋగ్వేదమును బరిశీలించిన నప్పటి యార్యుల సంఘస్థితియు జీవితాదర్శములును తెల్లము గాగలవు.

ఈస్థితి చాలకాలము సాగినది. జనసంఖ్య హెచ్చుచు రాగా కుటుంబములు పెరుగుచు రాగా వారు ద్రిమ్మరుటయు నెక్కువయ్యెను. క్రమక్రమముగా విశాలతరప్రదేశములకు చేరిరి. పెద్దపెద్దబీళ్లు గల చోట్లకు చేరిరి. ప్రవాహతీరములకు చేరిరి. అక్కడ ఒక్కొక్క కుటుంబమునకును, వారిమందలకును వసతు లమరుటేగాక రెండుమూడు కుటుంబములు సుఖముగ జీవింపగల్గిరి. వైరములు, స్పర్థలు లేక మనగల్గిరి. అతిసంచయపద్ధతి లేనివారు గాన నొకరు సేకరించిపెట్టుకొనినదానిని మఱొక రపహరించుట సంభవింపలేదు. అందఱికిని జాలినంతయాహారము సుల[illegible] లభించుటచేత వారు వెంటనే స్థలాంతరములకు బోవలసిన యావ [illegible]లగినది. చిరకాల మొక్కచోట గల్లిమెలసి యుండు రెండు [illegible]టుంబములకును మైత్రి యేర్పడినది. పరస్పరానురాగము సిద్ధించి కొన్నాళ్లకే రెండుమూడు కుటుంబములు నొక్కశ్రేణిగ గూడు

ప్రవృత్తిసంఘకార్యములందుకూడ నుండును. సంఘసేవ చేయునపుడును స్వకుటుంబసేవవలన కలిగినట్టి సంతృప్తి కలుగుచుండును. వెనుకటి కార్యసాఫల్యముచేతను జయముచేతను, జనుల యభినందనములచేతను ముందు కార్యములను నిర్వహించుటకుఁ దగిన సామర్థ్యము చేకూఱును. వీనిలో నేదియు లేనివాఁడు హృదయమున నివృత్తి యంకురించుచుండును. మరల నుపశమించుచుండును. కార్యమధ్యమున కల్గుకష్టములకు లోలోన వెఱపు జనించుచుండును. కాని యంతమాత్రమున కార్యమును విసర్జింపఁడు. అంతరాయములు కలిగినను మరల మరల పూని, నిర్వహించుచునే యుందురు. ఇట్టిదశలోని నాయకులు ప్రథమనాయకులు. నాయకత్వసంపాదకములగు గుణములలో ప్రధానమైన వానిని సమష్టిదృష్టితో విభజించుచున్నాను. ఇతరలక్షణములు గుణములు లేనిది నాయకుఁ డింతమాత్రమున కాగలడని నా యభిప్రాయము కాదు. కాని సమష్టిదృష్టి ప్రబలినకొలంది జీవుఁ డింద్రియముల నెనఁగూర్చుకొనినట్లు, అదియే తక్కిన గుణసామగ్రిని క్రమముగా సమకూర్చుకొనును.

ఇఁక మాధ్యమికదశయందు వ్యష్టిదృష్టి క్షీణించిపోవును. స్వకార్యములే యుండవు. స్వకుటుంబవ్యాపారములను జనులయాదరణమే నడపుచుండును. ప్రాథమికదశలోవలె కాక ఈదశలో స్వజనులుకూడ వీనికి లోఁబడుదురు. వీనినే యనువర్తింతురు. ఈ దశయందలి నాయకుని త్యాగము అపారముగా నుండును. లోకమునకాశ్చర్యము కలిగించును. ప్రాణత్యాగమునకు వెనుదీయఁడు. ప్రతిపక్షులుకూడ నిట్టివానిని హింసింప జంకుదురు. అసాధారణమైన శక్తి యొక్కటి వీని నావహించును. ఆరంభించిన ప్రతికార్యమునను జయమునే పడయుచుండును. అన్ని లక్షణముల నుత్తమనాయకుఁడే యను భ్రమను కలుగఁజేయును. కాని యెట్టి బుద్ధిశాలులకును దుర్గ్రాహ్య మగు రూపమున వ్యష్టి వీని నాశ్రయించియుండును. జీవులలో నొక్కజాతినో, కొన్నియెల్లలకు లోఁబడిన భూఖండమునో యాశ్రయించుకొని వీని దృష్టియును హృదయమును వ్యాపించియుండును. విషమస్థితులు వచ్చినప్పుడు గాని యీ విషయము, ఇతరులకును వానికిని తెలియదు. సంకుచితత్వ మప్పుడు బయల్పడును. తన యెల్లలను దాఁటినపుడు తాను వెలవెలలాడిపోవును. ఇట్టివారు మధ్యమనాయకులు. [illegible] ల్పు

మహాసంస్కర్త లందఱు నిట్టివారే యని చెప్పవచ్చు

ఉత్తమదశలోనివారిని గుఱించి చెప్పదగినది వి
ముండదు. పూర్తిగా వ్రాయఁగల్గుట యసంభవము. వా
వ్యష్టియన నేమో దెలియదు. పుట్టుటే యట్లు పుట్టుదు
ఒకానొకప్పుడు సామాన్యజనులవలె నుద్భవించి
కొలఁది కాలములోనే మాఱిపోవుదురు. అట్టివారు
లందును నభిరుచులందును బాలురవలెఁ గాని పిచ్చి
వలెఁ గాని యుందురు. సామాన్యముగఁ జనసంఘము
కును మతములకును నుండు నియమములలో నొక్క
మైన పాటింపరు. సర్వసంఘములను సమానములైన
నియమములుకూడ వారి కన్వయింపవు. వా రతీవా
ప్రజ్ఞులు. వారికి దోషము లంటవు. వారి శరీరేంద్రి
ములు తేజోమయములు. ఏ కార్యమందును వారికి ప్ర
త్తి యుండదు. ఒకొక్కప్పుడు లీలామాత్రమున కొ
పనులు చేయుచుందురు. అవి పిచ్చిపనులుగా నుండ
కొన్నివేళల నీతిబాహ్యములును దుర్మార్గము
కావచ్చును మనదృష్టికి. అట్లేందుకుఁ జేయునది మ
గోచరింపదు. ఇది యట్టివారి సామాన్యలక్షణము.
ప్రేమపూర్ణులు. వీరిప్రేమ మనుష్యజాతియందు కా
సర్వప్రాణులయందును వ్యాపించియుండును. అఖండ
గర్భితమై వీరియందుండును. ఇట్టివారి ప్రయత్న
లేకయే జను లాకర్షింపఁబడుదురు. ప్రథమమున
హితు లగు బుద్ధిమంతులకు వారిశక్తి గోచర మగు
క్రమముగ నందఱకును విదిత మగును. ఎట్టి యభి
శము గలవానికిని, అట్టి యుత్తముని సమీపించినతో
తన యల్పత్వము మోమునఁగొట్టినట్లగపడును.
మైన దేదియో పొందదగిన దున్నదని గోచరించును.

అట్టి జ్ఞాను లుత్తమనాయకు లగుదురు. జ
వారిని ప్రార్థించి, పురస్కరించుకొని తమ్ము సాన్ని
కొందు రని చెప్పవచ్చును. ఆ జ్ఞానుల సంకల్పము ల
ఘములు. వీరి దర్శనమాత్రమున ప్రతిపక్షులుకూడ
ననుసరించెద రని చెప్పిన, వీరి సామర్థ్యమును
నక్కఱ లేదు. దేవాంశసంభూతు లని వీరి
క్రూరవన్యమృగములు సైతము వీరికి లోఁబడును.
డము నేభాగమున నుంచినను వీ రొక్కతీరుననే
దురు. బుద్ధుఁడు, క్రీస్తు మొదలగువా రిందుల కుదా
ణములు గాంధిమహాత్ముఁ డీ యుత్తమనాయక
కెడపటివాఁ డని చెప్పవచ్చును.

ఆదిభరతుడు

కొండిపర్తి వీరభద్రాచార్యులు గారు

పూర్వకాలమున మనదేశము మోటుజాతులవారితో నిండి యుండెననియు, క్రమక్రమముగా మధ్య ఆసియానుండి పలుతెగలవారు వేరువేరు కాలములందు వచ్చి యిచ్చటి యాదిమవాసులను కొండలకు, గుట్టలకు, అడవులకు దరిమివేసి వాసయోగ్యములగు మైదానములను దామాక్రమించుకొనిరనియు చరిత్రకారులనేకులు వ్రాయుచున్నారు. ఆర్యులు నట్టివారిలో నొకతెగవారని వారి యభిప్రాయము. ఇందుకు భిన్నముగా ఆర్యులు స్థలాంతరమునుండి వచ్చినవారు కారనియు, వారెప్పుడు నీదేశముననే వెలసినవారనియు కొందఱు చరిత్రకారులు వక్కాణించుచున్నారు. ఏదెటులనున్నను సుమారు నాలుగువేల వత్సరముల క్రిందట ఆర్యులు హిందూదేశపు వాయవ్యభాగమున నుండిరనియు, అప్పుడు వారొకజాతిగా గలిసి యైకమత్యముతో వెలయుటకు మారుగా దమలోదాము పోరాటములు సలుపుచు భిన్నభిన్నములగు కూటములుగ నుండిరనియు నందఱు నంగీకరించుచున్నారు.

ఆకాలపు టార్యులు సంపూర్ణమగు సంఘీభావము లేనివారయ్యును, వారిచుట్టును నివసించుచుండిన యితరసంఘములకంటె సరళస్వభావులును, దైవభక్తియుతులును, సాంఘికనీతియం దనురక్తి గలవారును, పరశ్రేయస్సహిష్ణుత కలవారునై యుండిరి. ప్రతికుటుంబము వేరువేరుగ నివసించుచుండెను. ఆ కుటుంబమునకు మూలపురుషుడు అనగా తండ్రి సర్వాధిపతి. తక్కినవా రందఱును వాని యధికారమునకు లోబడి నడువవలయును. ఆవులు, ఎడ్లు గొఱ్ఱెలు వారిసంపద. ఈ పశువులకు మేతయును, దమకాహారమును నెక్కడ సులభముగ దొరకెడిదో యచ్చటికెల్ల పోవుచుండెడివారు. వారికి స్థిరములగు నివాసస్థలములు లేవు. వర్షకాలములందు కొండగుహలలోను, లోయలలోను, తలదాచుకొనుచు వానలు లేనప్పుడు బయళ్లమీదను, నరణ్యపరిసరములందును ద్రిమ్మరుచుండిరి. ఒక్కచోట తమమందలకు దొరకిన మేత యైపోగానె మఱొకచోటికి బోవుచుండిరి. ఇట్లు సంచారములు చేయుచు నొకకుటుంబ మొకపర్వతపార్శ్వమున జేరియుండ, ఆపర్వతమునకు మఱొకవైపున వేరొండుకుటుంబము వసించుచుండవచ్చును. అప్పుడు వారిమందలు వీరిమందలు నొకానొకచోట కలిసిపోయెడివి. తగవులు పొసగెడివి. సాధారణముగా శాంతముతోడనే వివాదలను దీర్చుకొనుచుండెడివారు. సఖ్యతతోనే యెవరోయొకరు స్థలాంతరములకు వెడలిపొయ్యెడివారు. కాని క్రోధపూరితులై పోరి యొండొరుల నిర్జించుకొనుచుంటయు నప్పుడప్పుడు పొసగుచునే యుండెడిది.

ఒక్కొకసమయమున ననార్యులగు మోటుజాతులవారితో యుద్ధములు వాటిలుచుండెడివి. ఆర్యులు సామాన్యముగా [illegible]వులని చెప్పియున్నాము. వీరితో దలపడుచు వచ్చిన యనార్యులటుల గాక తీవ్రస్వభావులును, కఠినహృదయులునై యుండి వీరిని బాధించుచుండెడివారు. కత్తులబలాబలము ననుసరించి జయాపజయములు వాటిలుచుండెను. అరుదుగ మైత్రి పొసగుటయు గలదు.

ఆ కాలపు ఆర్యులు నిరాడంబరజీవులు. వారి జీవితావశ్యకపదార్థములు కడుంగడు స్వల్పములు. శరీరమున ప్రాణములు నిలుపుకొనుట కవసరమగు నాహారము, శీతమునుండి గాచుటకు దగిన దుస్తులును నున్నచో తృప్తి నందెడివారు. పశుసంపదను మించిన సంపద వారికి లేదు. లోహరూపమగు ధనము వా రెఱుగరు. మిక్కుటముగ ఆస్తిని కూర్చిపెట్టుకొనుట వారికి తెలియదు. ఒండొరుల బాధించుకొని సాధించుకొనుటకు దగిన దుష్ప్రేరణలు వారికి లేవు. సుస్థిరగృహముల నిర్మాణమునకు వారు గడంగలేదు. ఎచ్చట వీలుగనున్న నచ్చటికేగెడివారు. వారి నొక్కస్థలమునకు బంధించియుంచు పరిస్థితులును శూన్యములు. అందుమూలముననే వేరువేరు కుటుంబములకు మైత్రి గల్పించుకొనవలయునని గాని, యొండొరుల సహాయము చేకూర్చుకొనవలయునని గాని, పరస్పరసానుభూతితో పెద్దపెద్ద సంఘముల నిర్మింపవలయునని గాని వారిని ప్రేరేపించు పరిస్థితులు మొదట లేవయ్యెను. ఇందులకు మారుగా వారిని వేరువేరుగా నుంచు పరిస్థితులే మెండుగ నుండెను. సంఘబాహుళ్య మైనకొలది వారి కొక్కచోటనుండుట యసంభవమగుచుండెను. అందఱికి నాహారము దొరకుటయు, నందఱిమందలకును మేత దొరకుటయు గష్టమగుచుండెను. పరుల సంపర్కము లేకుండ దమను గాపాడుచుండుడనియే ప్రతికుటుంబమువారును దేవుని ప్రార్థించెడివారు. ఋగ్వేదమును బరిశీలించిన నప్పటి యార్యుల సంఘస్థితియు జీవితాదర్శములును తెల్లము గాగలవు.

ఈస్థితి చాలకాలము సాగినది. జనసంఖ్య హెచ్చుచు రాగా కుటుంబములు పెరుగుచు రాగా వారు ద్రిమ్మరుటయు నెక్కువయ్యెను. క్రమక్రమముగా విశాలతరప్రదేశములకు చేరిరి. పెద్దపెద్దబీళ్లు గల చోట్లకు చేరిరి. ప్రవాహతీరములకు చేరిరి. అక్కడ ఒక్కొక్క కుటుంబమునకును, వారిమందలకును వసతు లమరుటేగాక రెండుమూడు కుటుంబములు సుఖముగ జీవింపగల్గిరి. వైరములు, స్పర్ధలు లేక మనగల్గిరి. అతిసంచయపద్ధతి లేనివారు గాన నొకరు సేకరించిపెట్టుకొనినదానిని మఱొకర పహరించుట సంభవింపలేదు. అందఱికిని జాలినంతయాహారము నుల[illegible] లభించుటచేత వారు వెంటనే స్థలాంతరములకు బోవలసిన యావ[illegible]లగినది. చిరకాల మొక్కచోట గలిసిమెలసి యుండు రెండు [illegible]టుంబములకును మైత్రి యేర్పడినది. పరస్పరానురాగము సిద్ధించి [illegible] కొన్నాళ్లకీ రెండుమూడు కుటుంబములు నొక్కశ్రేణిగ గూడు

చువచ్చిరి. పూర్వ మొక్కొక్క కుటుంబ మితరకుటుంబములయెడ వర్తించినటుల నిప్పుడు ఒకశ్రేణి యితరశ్రేణులయెడ వర్తింపసాగెను. కాలక్రమమున శ్రేణులు పెరుగసాగినవి. ఇదివరలో ప్రవాహమున కూడుచు విడిపోవుచు నుండు పుడకలమాదిరి ఒక్కస్థలమునగూడుచు, నొండొరులతో బంధములులేక నిశ్చింతగా విడిపోవుచు వచ్చిన కుటుంబములు పెద్దపెద్ద శ్రేణులుగా నేర్పడినవి. అంతసులభముగా విడిపోజాలకుండెను.

శ్రేణులలో జనము హెచ్చుగ నుండుటచేతను, వారు సులభముగా విడిపోజాలక యొకేస్థలమున జిరకాలము నివసించుచుంటచేతను, సిరతరనివాసస్థానము లేర్పడసాగెను; మఱియు వారందఱి యాహారపానీయములకై యన్ని ఋతువులందును బ్రకృతిని నమ్మియుంటకు వీలులేదయ్యెను. పదార్థముల నేకరించి పెట్టుకొను నాచారము సాగినది. పదార్థముల యుత్పత్తింగూర్చి శ్రద్ధవహింపవలసినవారైరి. ఇందుకొఱకై వారు పంచభూతములరూపమున ప్రకృతిశక్తులప్రసాదము నర్థింపవలసినవారైరి. ఎండవానలు గాడ్పులు నీటిధారలు వీరికష్టసుఖములకు మూలాధారములై పూజనీయము లైనవి. వీనియన్నింటికి నిలయమగు తమనివాసస్థానము సకలేప్సితార్థప్రదాయినియై యుత్తమదేవతయై వెలసినది. తల్లి బిడ్డకువలె జన్మస్థానము ప్రధానపోషకురాలుగ నుండెను. మరణానంతరము సుఖముల నిచ్చు స్వర్గముకంటెను నుత్తమముగ గ్రహింపనయ్యెను. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి యని వారు గానము చేయుచుండిరి.

ఇప్పటికి కొన్ని స్థిరావాసములును కొంతకొంత స్థిరచరాస్తియు నేర్పడినవి. ఏదినమున కాదిన మాహారపదార్థములను సంపాదించుకొనుటకు మాఱుగా కూర్చి పెట్టుకొనినదాని ననుభవించు వసతు లేర్పడినవి. మమకారలోభములు పెరుగసాగినవి. ఈగుణములు మత్సరములకు దారిచూపినవి. ఒకరియాస్తిని జూచి మఱొకరు మాత్సర్యమూనుట, తస్కరణములు సాగినవి. క్రమముగా కుటుంబములకు కుటుంబములకు శ్రేణులకు శ్రేణులకు గలహములు తలనూపినవి. ఇట్లు వీరిలోవీరు గలహించుటేగాక వీరినివాసములకు పరిసరములందు నివసించు ననార్యులదాడులును పెచ్చు పెరిగినవి. స్థిరచరాస్తులతోపాటు రణములు, జయాపజయములు, కక్షలు, పరస్పరద్వేషములు, ఈ ద్వేషముల సాధించుకొనునిమిత్తము వేర్వేరు తెగలవారికి మైత్రి చిత్రవిచిత్రములుగ సాగినవి. పూర్వమున్న సంతుష్టి, శాంతి, యానందము దూరములైనవి, మఱియు వానియం దాసక్తియు పెరిగినది.

సఖ్యభావమును బెంచుకొని యొండొరుల క్షేమమును బాటించుచు కొన్ని నీతులను రచించుకొని సంఘనిర్మాణమునకు గడంగిరి. సాంప్రదాయసామరస్యము గలవారికి మున్ముందు సఖ్యత సమకూరగలదు. కావున వేర్వేరు ఆర్యశ్రేణులు తా మొకజాతి యని నిర్ణయించుకొని తమలో దేశకాలముల ననుసరించి యుద్భవములైన భిన్నభిన్న యాచార సాంప్రదాయములయెడ సహిష్ణుతయు, పరస్పరసానుభూతియు గౌరవమును వహింప నిశ్చయించుకొనిరి. సమయానుకూలములగు మార్పులను సవరణలను గావించుకొని యార్యసంప్రదాయము నొకదాని పించుకొనిరి. ఈమహార్యజాతినిర్మాణమునకు మూలపురుషుడై శ్రేణుల సఖ్యముగూర్చి, యందఱిభక్తిగౌరవముల జూరగొన్న యుని చారిత్రము సర్వత్ర పూజనీయ మనుటకు సందియముండదు. చరిత్రము ఋగ్వేదమున గానవగును. వీనిచే గావింపబడిన మహా ర్యములు ఐతరేయ బ్రాహ్మణమున వర్ణితములై యున్నవి. ఈమహా షుని నామము భరతుడు. భరతుడను నామముగల వీరులు మన్వం ములలో ననేకులు గాన్పించుచున్నారు. వారిలో నీతడు ప్రథమ మహార్యజాతినిర్మాణకుండు నై యున్నాడు. కావున వీని భరతు డని ప్రశంసించియుంటిమి.

భరతుడు జన్మించునాటికి ఆర్యశ్రేణులు అనేకము సింధు నదీయాశయముల నచ్చటచ్చట స్థిరనివాసముల నేర్పఱచుకొని యు వానియం దత్యంతము నభిమానమును గుదుర్చుకొనిరి. తమయన్ని గౌరవమునకును నవియే మూలాధారములని గ్రహించిరి. ఎ తమజన్మస్థానముల స్వర్గముకన్న మిన్న యని గానముచేయుచు వానిని పూజింపుచుండిరి. కాని వీరందఱికిని సమష్టిభావము గ ర్చుట సులభమైనపని కాదు. వీరందఱు నొకే కూటమునుండి ప్ర వించినవారైనను తామందఱు నొక్క మూలము నుండి యు చితి మను జ్ఞానము వారికి లేదు. పూర్వమును మఱచియుండిరి సంప్రదాయము కలవారయ్యును కాలానుసరణిని వారి నావరించియు పరిస్థితులను బట్టి కల్గిన కించిద్భేదములను గొండంతలుసేసి సంఘ చుట కొల్లకుండిరి.

భరతుడు దేశాటనముచేసి యాయా యార్యశ్రేణుల పెద్ద గలిసి సంభాషించి, వారివారి యాచారవ్యవహారముల విమర్శించి పైన బేరుకొనిన భేదము లెన్నియున్నను వానియడుగున బలు త్వమును నిరూపించి ప్రకటించి వివిధశ్రేణులవారికి సమష్టిభావ బురికొల్పెను. వారిసంప్రదాయమునందలి మూలభావము లెవ్వియో ప్రధానాంశము లెవ్వియో, అప్రధానాంశము లెవ్వియో చూపి యందఱిదృష్టిని ప్రధానాంశములవైకి ద్రిప్పగల్గెను. అప్ర నములను గొన్నింటి మార్చియు, గొన్నింటి సవరించియు, గొన్ని దొలగించియు నవీనార్యసంప్రదాయము నొకదానిని సర్వాంగసు ముగ బయలుదేరదీసెను. ఎంతయో కష్టపడెను. వాని కష్టము ఫలి నది. సింధునదీయాశయమున నెల్లగల యార్యశ్రేణుల నతడొక మహాజాతిగ సమ్మేళనము గావింపగల్గినాడు.

వేర్వేరుకుటుంబము లేకమై శ్రేణులుగట్టి జీవించుట ధారభూత మయ్యెనో ఆజన్మస్థానాభిమానమునే భరతుడు ముఖ్యా రముగ గ్రహించెను; ఆజన్మభూమియొక్క పావనవిగ్రహమునే రముగ నొనర్చెను. అదివఱకు మిగుల సంకుచితమై పూర్ణతయే లేని యా రమున కితడు అవయవస్ఫూర్తి గావించి యొక దివ్యసుందరవిగ్రహ నిర్మించి వారియెదుట బ్రతిష్ఠించెను. అందఱును సమష్టిని పూర్ణ నముతోడను, భక్తిశ్రద్ధలతోడను నర్చించుట కనుకూలముగ నొన

ఆసంపూర్ణసుందరవిగ్రహమున శోకనామము కావలెను గదా. నామరూపముల ననుసరించియే జగత్తు వెలయుచున్నది. ఇవిలేనినాడు జగమే లేదు. నామరూపములును విడివడి యుండజాలవు. నామములేనిది రూపముగాని, రూపములేనిది నామముగాని స్మరణీయము గాజాలదు. ఇప్పుడే సంఘీభవించిన వేర్వేరు శ్రేణులందఱికిని హితవుగ నుండగల నామ మేది ? అంతకు బూర్వము కొన్నికొన్ని శ్రేణులవారు తమ నివాసస్థలములకు జంబూద్వీపము, ఆర్యావర్తము, సప్తసింధువు, మొదలు గాగల పేరుల బెట్టి వ్యవహరించుచుండిరి. సింధూనదీయాశయమంతయు నీనామముచే గ్రాహ్యమగుచుండెను. కాని వీనిలో దేనికి బ్రాముఖ్యము నిచ్చుట యనుప్రశ్న గలుగ నూతనోపపాదన బయలుదేరినది. దాని నందఱును మహానందముతోడ స్వీకరించిరి. "భారతవర్షము" అనునదియే యిది ! చెల్లాచెదరైయుండి, దుర్బలములై మనుచున్న తమతమశ్రేణుల నన్నింటిని సమ్మేళనము గావించి యొక్క మహార్యజాతిని నిర్మించి తమనందఱిని గణనీయులుగ నొనర్చిన భరతుని కింతకంటె వారు కృతజ్ఞతను జూపగల యుపాయ మే ముండగలదు ! అప్పటినుండి యార్యనివాసము లన్నింటికిని సమష్టినామము భారతవర్షమై పఱగెను. భారతవర్ష మనగా. భరతుని నాయకత్వముక్రింద సమ్మేళనము గాంచిన ఆర్యశ్రేణు లన్నియు నివసించు సమష్టిభూభాగము.

భరతుడు మహావీరుడు. సప్తసింధువు నాశ్రయించియున్న యార్యశ్రేణుల నొక్కటిచేసి వారందఱికి నాయకుడై క్షాత్రధర్మమును నెలకొలిపినాడు. నాయకుని శ్రేష్ఠత్వము వానినాయకత్వము నొప్పుకొని వర్తించునందరికిని క్షేమము సమకూర్చుట ననుసరించి యుండును. అందఱి కష్టములను దనవిగ భావించి వానినివారణ తనవిధిగ నెంచి యతడు వర్తింపవలసియుండును. నాయకుడనగా నందఱి పొగడ్తలను, నమస్కృతుల నందగోరువాడు కాడు. అందఱికొఱకు పాటుపడువాడు. అందఱికి సేవచేయువాడు. సర్వమాన్యుడగు సేవకు డని యర్థము. భరతు డట్టి నాయకశ్రేష్ఠుడు. వానినాయకత్వమున జేరినవారి నావరించి యనేకముగ అనాగరకజాతు లుండెను. వారివలన నార్యశ్రేణులకు పెక్కు ఇక్కటులు మూడుచుండెను. ఈయనార్యులు వీరి గోవులను, పంటలను, పశువులను, స్త్రీలను సయితము దొంగిలించుకొని పోయెడివారు. ఆటంకపఱుపబడినప్పుడు ఘోరయుద్ధముల సలిపి క్రూరముగ బాధించెడివారు. బుద్ధికుశలతయం దెట్లున్నను పశుబలమున ననార్యులు బలిష్ఠులుగ నుండిరి. కేవలము సరళమార్గమున బోయెడి యార్యులను మాయోపాయముల బన్ని భంగపఱచుచుండెడివారు. వీరినే దస్యులు, రాక్షసులు, దైత్యులునని యార్యులు వ్యవహరించుచువచ్చిరి. వీరితో దలపడి వీరిని నిర్జించుట భరతునకు ప్రధానవిధిగ నేర్పడినది.

కావున భరతుడు కొంత యోధగణమును సిద్ధపఱచెను. రణనీతిప్రచారము గావించెను. యుద్ధవీరులకు శిక్షణము నమర్చెను. దస్యులతో సంగ్రామముల సలిపెను. విజయముల భగవంతుని కర్పించుచు యాగముల సలిపెను. ఈతడు జయించిన కిరాతులు, [illegible] యవనులు, పౌండ్రులు మొదలగు ననేకజాతులవారిని ఆర్యసంఘమున జేర్చెను. వారిని అనేకవిధముల సంస్కరించెను. ఈతని శిక్షణధర్మము వ్యాపించినంతవఱకు దేశమున కంతటికిని ఆర్యావర్తమను నామ మమరినది. ఆర్యులును వారితో జేరి సఖ్యము గావించుకొనిన ప్రజలందఱును ఈదేశభాగమును ప్రబలమగు నభిమానముతో జూడగల్గిరి. అందఱిదృక్కులును ప్రేమగౌరవపూరితములై భరతునిమీద కేంద్రీకరించుచుండెను. భగవద్భక్తిపూరితుడును, నిగర్వచూడామణియు నగు నీతడు, ప్రజల నైకమత్యమును, పరస్పరాభిమానమును నొక్కవ్యక్తి నరునిపై నాధారపడి యుండకుండ, వారిసకలకష్టసుఖములకును, నైశ్వర్యములకును నాలవాలమగు నివాసభూమిపై స్థిరముగ స్థాపితమగునటుల గావించెను. మాతృభూమిని దైవముగ బ్రకటించెను. ఆదివ్యభూమి వర్ణనను స్తోత్రములం దిమిడ్చెను. అనుదినారాధనయం దీస్తోత్రపాఠమును విధిగా నిర్ణయించెను. ఈపూజావిధానము స్థిరమగుటకు ప్రజాసామాన్యమునందు బ్రచారము చేయ వలయును. కావుననే ఆర్యులు తమ నివాసభూమియొక్క దివ్యమంగళవిగ్రహమును సమగ్రముగ వారియెదుట బ్రతిష్ఠించి, దాని నిట్లు ధ్యానము చేయుడని విధించిరి.

> " ఇమం మే గంగే యమునే సరస్వతి
> శుతుద్రి స్తోమం సచతా పరుష్ణ్యా
> అసిక్నియా మరుద్వృధే విత స్తయార్జీకీయే
> శృణు హ్యా సుషో మయా "

దీనిభావ మేమనగా ఓగంగా యమునా సరస్వతి శుతుద్రి పరుష్ణీ నాప్రార్థనల గైకొనుడు. అసిక్నీనదితో గలియు మరుద్వృధా, ఓవితస్తా, సుషోమానదితో గలియు అర్జీకీయా నాప్రార్థనల నాలకింపుడు" ఈస్తోత్రము నార్యులెల్లరు ననుదినము పఠించెడివారు.

ఈస్తోత్రముకంటె నప్పటి ఆర్యుల మాతృభూమిని సమగ్రముగ బ్రదర్శింపజాలునదియు శ్రేష్ఠమునగు సులభోపాయ మేమియుండగలదు. ఈదేశమాతృపోషణమున నున్నవా రందఱొక్క కుటుంబము. వీరందఱికిని భారతవర్షము మాతృదేవత. స్వర్గముకంటెను గరిష్ఠురాలు. దేశాభిమాన మిట్లు పావనతమ మగు మతధర్మముగ నేర్పడినది.

ఇట్లు లార్యులు స్వదేశమును దేవతగా భావించి ధ్యానించుట క్రొత్త గాదు. అంతకు పూర్వము సింధునదీయాశయమున మాత్రమే యార్యనివాసము లేర్పడియున్నప్పుడు దానిని "ఆర్యావర్త" మని పిలుచుచు, మహాపుణ్యభూమి యని పూజించెడివారు. ఆకాలమున దాని నిట్లు వర్ణించిరి :

> " శతద్రుశ్చ విపాశాచ తృతీయే రావతీ తథాః చంద్రభాగా
> వితస్తాచ సింధుః షష్ఠా వహిర్గిరేః."

ఆదిభరతుడు ప్రచారములోనికి దెచ్చిన ఈ దేశమాతృపూజావిధానమే భారతదేశ స్వరూపవికాసమునకు దరువాతనుగూడ నాచరణలో నుంచబడినది. ఈమహాపురుషుని నాయకత్వముక్రింద సుస్థా

పితమైన సూత్రమే వానితదనంతరము విశాలతరదేశమున వ్యాపించినప్పుడు ఆర్యులు ప్రయోగించి ఈమాతృమూర్తిని సంపూర్ణవికాసము గలదానిగ నొనర్చిరి. దక్షిణదేశమునగూడ ఆర్యులు చొచ్చినప్పుడు ఈదేశభాగమును గూడ నొకయంగముగ గ్రహింపజాలిరి. ఇంకొక విశేషము గలదు. ఆర్యులు క్రొత్తగా నాక్రమించిన దేశములం దదివఱకే నివసించుచున్న ప్రజలను సదా శత్రులనుగ భావించి వారిని నాశము చేయజూడక, తమ సంప్రదాయము నంగీకరించిన పట్ల వారిని గూడ దమలో జేర్చుకొనుచు వచ్చిరి. వారి యాచారములను గూడ గౌరవించుచు వచ్చిరి. ఇటు లనేక జాతులవా రార్యులలో గలిసిపోయి అందఱు నార్యుల మని చెప్పుకొనుచుండిరి. ఆంధ్రులు ఆర్యులగుట కీ సూత్రమే ఫలించినది. ఇట్లు క్రొత్తగ జేరినవారి ప్రాముఖ్యమును నిలువబెట్టుటకు ,మాతృమూర్తిని పూర్ణవికాసకలితముగ నొనర్చి

“ గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి
నర్మదే సింధుకావేర్యా జలేస్మిన్ సన్నిధిం కురు.”

అని ఆర్యు లనుదినమును పఠించుచు ముఖ్యనదుల నెల్ల నాహ్వానించి పూజించు చున్నారు. మన కృష్ణాగోదావరినదులు ద్రావిడుల కావేరీనదియు స్తోత్రమున జేర్పబడినవి. క్రమక్రమముగా, ప్రధాన పర్వతములును, తటాకములును, నగరములును గూడ ధ్యానశ్లోక దిముడ్చుట చేకూరినది. అఖండభారతమాతృస్వరూపము నందఱికిని ధ్యేయమై వెలుంగుచున్నది. దీని కంఠకును షుడు ఆదిభరతుడు. ఆతడే యీ విశాలతరభూఖండమున నన్నిజాతులను, జాతిమతవర్ణభేదము లేక యొక్క మహాకుటుంబ జేర్చి యొక్క మహామాత నాశ్రయించియుండు దివ్యమార్గము ఱచి యున్నాడు. ఈసూత్రము నంగీకరించి ఆధునిక భారతీ హిందూదేశము నాశ్రయించియున్న సమస్తజనమును, హిందూమహ దీయపారసీక్రైస్తవాదిమతభేదములు లేక, ఐరోపా యమెరికా గ్రీసు యిండియా యను భేదములును లేక ఈదేశమున నివసించు ఈదేశమాత నారాధించుచు, ఈదేశక్షేమమునకై ఆత్మార్పణము గా ప్రవర్తించుచు నందఱను సోదరప్రజగా భావించి మహో పొందనగును. ఇట్లు దలపోసి ఆదిభరతునకు మన మెంత కృ జూపవలసియుండెనో వానిస్మృతిని మన మెట్లు గౌరవింపవలసి డునో సోదరు లెల్లరును యోచింపవలయును.

సహాయనిరాకరణోద్ధారణము

చింతలపల్లి రామకృష్ణ శాస్త్రి గారు

తగిన జాతీయ విద్యాపాఠశాలల, నెలకొల్పి కళల మ।న్నింపరయ్య!
ప్రతియింట రాటముల్ । పరమాదరత నిల్పి, వడికి నూలును నేత । గడగరయ్య!
భారతదేశ స।ర్వజనంబులును నేక,మతు లౌచు భేదంబు । మానరయ్య!
ఖద్దరు హైందవా।ఖండగౌరవచిహ్న, మని యెంచి ధరియించి । తనరుడయ్య!
తే. సత్య ధర్మంబులు నహింస । సతత మూని, నిర్మలాత్మక దీక్షావి।నియతు లగుచు
శాసనోల్లంఘనము లేమిఁ । జప్పఁబడక, మిగులు పరికరముల విజృం।భింపరయ్య.

సీ. ఎసగంగవలెఁ గదా! । హిందూమహమ్మదీ,యులకు సఖ్యంబు సం।యోగములును;
స్థాపింపవలెఁ గదా! । సరగ గ్రామముల, బంచాయతీన్యాయంపు । సంఘములను;
వహియింపవలెఁ గదా! । సహనంబుతో ‘న శా,ల్యాదివీరు’ లన స।త్యాగ్రహంబు;
సాగింపవలెఁ గదా! । సాత్త్విక సార్వజ,నికమైన శాసన । నిగ్రహంబు;
తే. శాంత దౌర్జన్యరాహిత్య । సహితముగనె, రాఁగలదు పుష్పవృష్టి సు।రాళి నింప;
భారతీయులు కృషిసల్పు । బట్టు విడక, పూజ్యపూర్ణస్వతంత్ర స్వ।రాజ్య మపుడు.

వ్యవసాయము — జలాధారములు

మందపాటి సత్య నారాయణ రాజు గారు

పైరులకు నీరు లభింపనిచో నెటువంటి భూమి యైనను లాభము లేదు. ఏపైరు వేసినను నెంత శాస్త్ర జ్ఞాన మున్నను కడు నిరర్థకము. ఏదేశమం దైనను నీరు లేని వ్యవసాయము నూహింప శక్యము గాదు.

మన దేశమందు వ్యవసాయమున కుపయోగించు భూమియొక్క పరిమితి రమారమి 625 మిలియనుల ఎకరములు. అందు 223 మిలియనుల ఎకరములు మాత్రము సేద్యముక్రింద నుండెను. ఇందు $\frac{1}{5}$ భాగము మనుష్యనిర్మితము లైన ఆనకట్లు మొదలైనవానివలనను, 39 మిలియనుల ఎకరములు నదులు కాలువలు నూతులు మొదలైనవానివలనను తడియుచున్నవి.

మఱియు కట్టడములవలన పంజాబునందు $\frac{1}{2}$ వంతు; సింధు $\frac{1}{8}$; మదరాసు $\frac{1}{8}$; సంయుక్తరాష్ట్రములు $\frac{1}{8}$; బిహారు, ఒరిస్సాలలో $\frac{1}{10}$ వంతు సాగు చేయఁబడుచుండెను. హిందూదేశమం దంతటిలోను పంజాబునందు చాల బాగుగ నుండెను.

ఇతర దేశములలో ఈజిప్టునందు 6 మిలియను ఎకరములు, అమెరికా 14, ఇటలీ 3.7 స్పెయిను 5 లక్షలు, ఫ్రాన్సు 4 లక్షలు ఎకరములును తడియుటవలన సాగు చేయఁబడుచుండెను. ఆయాదేశములలో నీటివసతులను కల్పింపనిచో సదరు భూములు పంటలు లేక వృథగా నుండవలసివచ్చును.

మనదేశమందు గవర్నమెంటువారు 44 కోట్లు హెచ్చించుటవలన 2 కోట్ల రూపాయలు ప్రతిసాలున నికరలాభము వచ్చుచుండెను. ఇతర పనులకు $4\frac{1}{2}$ కోట్లు ఖర్చు చేయుటవలన $10\frac{1}{2}$ లక్షలు నష్టము వచ్చుచుండెను. ఇది గాక పడవల రాకపోకల సౌకర్యముల నేర్పఱచుటకును తక్కిన చిల్లర పనులకును మొత్తముమీద కోటి రూపాయలు నష్టము పోగా 1 కోటి రూపాయలు ప్రతిసాలునను లాభము వచ్చుచుండె నని పది సం॥ముల క్రిందటి లెక్కలవలననే తేలెను. ఇటీవల గవర్నమెంటు వారు ఎంతఖర్చు చేసినదియును ఎంతలాభ మున్నదియు జలాధారముల యభివృద్ధి ఎంతవఱకు జరిగినదియు నూహింపవలసి యున్నది. అధమపక్షము గవర్నమెంటు వారికి వచ్చు లాభము నైనను ప్రతిసాలున నీటికట్టడములకు వినియోగించినచో వ్యవసాయము ప్రస్తుతముకంటె నెన్నియో రెట్లు అభివృద్ధి పొందవలసి యుండెను.

ఇది యిట్లుండగ యుద్ధమునకు ముందు గవర్నమెంటువారు రయిల్వేల యభివృద్ధి నిమిత్తము ప్రతిసాలునను 15 కోట్లు హెచ్చించుట 350 కోట్లు ఇన్వెస్టు చేయుట బ్రిటీషు ప్రయివేటు కంపెనీదారులు 100 కోట్లు ఖర్చు చేయుటవలన ఇనుపదారులు పెరిగినవి. ప్రస్తుతము ఫలించు సరకులకు పదిరెట్లు రవాణా చేయుటకు వీలుగా నుండెను. ఇట్టి యవస్థ మాఱి ఎగుమతి కంటె సప్లయి పదిరెట్లు దేశమందు లభించునట్లు చేయవలసి యుండెను. నీటి కట్టడములకు డబ్బును విస్తారముగా హెచ్చించి వ్యవసాయమును వృద్ధిచేసినప్పుడే దేశమందలి దరిద్రదేవత వదలును. కాని విస్తారముగ డబ్బును వ్యవసాయపు డిపార్టుమెంటు క్రిందను, దానికి సంబంధించిన భవనముల క్రిందను మాత్రమే వెచ్చించినచో "కొండనాలుకకు మందు వేసిన నున్న నాలుకయు నూడిపోయిన" దన్నట్లు వ్యవసాయము వృద్ధిపొందుటకు మాఱుగా క్షీణింపవచ్చును.

మనదేశమందలి జలాధారములయొక్క దురవస్థ కుదాహరణముగా విశాఖపట్టణముజిల్లానుతీసికొనినచో బాగుగ విశదము కాఁగలదు. ఇందులకు కారణము మహారణ్యములు లేక కాదు. వర్షపు లేమి కాదు. నదులు కాలువలు లేక కాదు. భూములు నిస్సారములు కావు. రయితులకు వ్యవసాయజ్ఞానము లేక కాదు. మఱేదియన్నచో నదులలోని నీరు వృథగా సముద్రములపా లగుటయే. ఇందులకు ముఖ్యకారణము పాలకుల ఉపేక్ష, ప్రజలబీదతనము నై యున్నది. ఇటువంటి జిల్లాలలో నెన్ని వ్యవసాయకళాశాలలు పెట్టినను, ఎంతమంది బోధించినను, ఎటువంటి మెరుగులు

వేసినను నెంతనేర్పుతో కృషి సల్పినను కడు నిరర్థకము. వ్యవసాయదారుఁడు చేతులు జోడించి ఆకాశమువంక చూడవలసినదేగదా! ఒకమానుసూన్ నెగవేసిన కాటకము కౌఁగిలించుకొనక మానదు.

ఏదేశమందైనను వర్షముల లేమిచే పంటలు పోయినవని చెప్పుట పరిపాటిగాని సరియైనది కాదు. ఎచ్చటనైనను సర్వకాలములందును శాశ్వతముగ నిట్టి సమస్య ఉండదు. సం॥ము పొడవున కాకపోయినను కొన్ని నెలలలో నైనను వర్షముండును. జలముండును. కాని దానిని నిలువచేయుటకు పాలకులు పూనుకొనరు. రయితు నీటిని నిలువచేసికొని యుక్తముగా నుపయోగించుకొనుశక్తి లేనివాఁడై యుండును. చైనా జపాను ఇటలీ ఫ్రాన్సు మొదలైన దేశములలోకంటె హిందూదేశమందు వర్షము తక్కువ కాదు. అమెరికా కుత్తరభాగమందు 24-52 పదునుల వర్షము మాత్రమే కలదు. పెర్సియా అఫ్ఘనుస్థానము క్వీన్సులండు విక్టోరియా దక్షిణాఫ్రికా కేపుకాలనీ ఆల్గేరియా స్పెయిను అమెరికాకుత్తరభాగమునందును విశాఖపట్టణపు జిల్లాలోకంటె నెక్కువ వర్షము లేదు.

హిందూదేశమందు విశాఖపట్టణమువంటిజిల్లాలలో సమితము సరాసరిని సంవత్సరమందు చదును ప్రదేశములలో 42 పదునులకు, కొండప్రదేశములలో 56 పదునులకు పైగా వర్షించుచుండెను. దీనినిబట్టి చూచినచో కఱవులకు కారణ మేమై యుండునది తెలియఁగలదు. పెక్కుచోట్ల జలాధారములహక్కు గవర్నమెంటువారిది కొంత, సామంతరాజులు జమీనుదారులు మొదలైన వారిది కొంత యగుటచేతను, అట్లు కానిచో ఒక నది యొక్క హక్కు పెక్కుమంది కుండుటచేతను జలాధారములు అభివృద్ధికి మాఱుగా దావాలు తటస్థించి నశించుచుండెను. అట్లు కానిచో బల్గేరియావంటి యిసుక యెడారులలో సహితము 145 అడుగుల లోఁతు గల నూతులను త్రవ్వి వ్యవసాయమునకు వీలు కల్పించినప్పుడు మన దేశమందు కఱవని చెప్పవలసి వచ్చునా? చైనాదేశమందు మెట్టపల్లములతో నిండిన పెక్కుమైళ్ల భూమిని పదును చేయుట కాలువలు త్రవ్వుట మొదలైనవి చేసి చూచుటకును మిక్కిలి సొగసుగాను, పంటలు పండించుటలో నన్ని దేశములలోకంటె నధిక మైనదిగాను చేసిరి. అమెరికాదేశమందు ప్రైవేటుకంపెనీదారులు 60 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 10 మిలియనుల యకరములకు నీటివసతులను కల్పించుకొనిరి.

ఇట్టి పనులు మన దేశమందు జరుగక పోయి జలాధారముల అభివృద్ధికొఱకు పాలకులు చాల కృ సల్పియుండిరి. ఒకప్పుడు మదరాసు గవర్నమెంటువా విశాఖపట్టణ జిల్లాలోని చెఱువుల అభివృద్ధి కొ నొక పార్టీని నెలకొల్పిరి. వారు 1½ లక్షలు ఖర్చు 142 చెఱువులను అభివృద్ధి చేయవచ్చునని తెల్పి మఱొకప్పుడు జలాధారముల కమీషనువారు 20 స త్సరములలో 44 కోట్లు వెచ్చించినచో 6½ మిలియ ఎకరములు తడుపుటకు వసతులను కల్పింపవచ్చు సూచించిరి. ఇటీవల చాటర్టను మహనీయుఁడు యంత్రములను గుఱించి అపారమైన కృషిని సల్పి పెద్ద గ్రంథమును వ్రాసెను. సదరు సూచనలు గా యీ దర్మిలాను జలాధారములు ఎంతవఱకు అభి నొందినది ఎల్లరకు తెలిసినదేను. దీవి దిబ్బలలో 18 ల లు ఖర్చు చేయుటచే 50,000 యకరములు సాగుచే టకు వీలుగా నుండెను. గవర్నమెంటువారు రైత బాగుకొఱకు భూముల యభివృద్ధి ఆక్టును శాసి రయితులకు ఋణము లిచ్చుటకు నేర్పాట్లు గావి సదరు సంగతి పట్టణములలోని వకీళ్లకే తెలియును గా పల్లెటూళ్లలోని రైతుప్రజలకు తెలియనే తెలియ బోరింగునూతులను త్రవ్వుటవలన చాల లాభకా నుండగలదని యొక డిపార్టుమెంటును గవర్నమెం వారు పోషించుచుండిరి. కాని అందలి ఫలితము మాత్ర అంతగా కనిపించుట లేదు.

వ్యవసాయము ఏదేశమందైనను జలాధారము యభివృద్ధి లేనియెడల కడు నిరర్థకము. ప్రభుపాలన నై ను ప్రజాపాలన మైనను జలాధారముల యభివృ ప్రతిపాలునను తప్పనిసరిగా కొంతసొమ్మును విని గించుట అన్నిటికంటెను ముఖ్యము. మఱియు వ్య సాయ శాఖాధిపతులకు దానికి సంబంధించిన శా పై నధికారము లేనిచో నదియు కడు నిరర్థకమ ఒకప్పుడు మదరాసు అభివృద్ధిశాఖా మంత్రిగారు వ్య సాయాభివృద్ధికి గల అనర్థకములను తెలియఁజేయు నుడివిన వాక్యముల నీ దిగువఁ బొందుపఱచుచున్నా

> అభివృద్ధికి మంత్రులే గాని అడవులు మాత్రము వారి స్వా మున లేవు.

> [illegible]మలకు వాగు మంత్రులే గాని, ఫ్యాక్టరీలును విద్యు లును వారి స్వాధీనమునందు లేవు.

వ్యవసాయమునకు వారు మంత్రులే గాని, ఇరిగేషను మాత్రము వారి స్వాధీనమున లేదు.

ఇరిగేషను లేని వ్యవసాయము నూహింప శక్యము గాదు. ఇట్టి పరిస్థితులు వారికి గోచరమై దేశాభివృద్ధికి ప్రధానమైన వ్యవసాయమును వృద్ధిచేయుటకు సర్వవిధములను బ్రయత్నించుచుండిరి. ఇట్టితఱి ప్రజలు మౌనము దాల్చి యూరకుండక ప్రభుత్వమువారికి సర్వవిధములఁ దోడ్పడి వ్యవసాయాభివృద్ధికి ప్రయత్నింపవలసి యున్నది. అట్లు గానిచో మొక్క మొలవనిచోట మొలపించుటకును, ఒక వెన్నువేయు సస్యము పది వెన్నులు వేయునట్లు చేయుటకును నే మహానుభావుఁడు మనదేశమందు నుద్భవించునో తెలియదు! దేశీయులకు శాస్త్రజ్ఞానము కొఱకు నెన్ని కళాశాలల నెలకొల్పినను, నెంతమంది బోధించినను, నెంతడబ్బును హెచ్చించినను కొంచెమైనను లాభ ముండదు.

ఏది యెట్లున్నను, స్వయంసాహాయమునకు మించినది మఱియొకటి లేదను లోకోక్తి ప్రకారము వ్యవసాయదారులు సంఘములుగాఁ గూడి జలాధారముల యభివృద్ధి కొఱకు కృషిసల్పి మరమ్మత్తులు మొదలైనవి చేయించుకొనవలసి యున్నది. విద్యాధికులు ధనాఢ్యులు జమీన్‌దారులు మొదలైనవారు రైతుప్రజలకు సర్వవిధములఁ దోడ్పడి జలాధారముల యభివృద్ధికొఱకు అపారమైన కృషిని సల్పినచో దేశమునందలి దరిద్రదేవత తొలఁగుటయును కలుగును. ఇందువలన వ్యవసాయాభివృద్ధియును ప్రజాసౌఖ్యమును దేశఖ్యాతియును నిస్సంశయముగ చేకూఱును.

వార్షిక ప్రకృతి

బోరుపాటి శివరామశర్మ గారు

అపరదిక్కాంత యంశుమా♦ల్యగ్ని సేయ
దాన జనియించు ధూమంపు ♦ తతియనంగఁ
దోఁచెఁ జదలు; తద్ధూమంబు♦తోడ నెగయు
విస్ఫులింగంబు లన నొప్పె ♦ వింటనుడులు
పద్మినీప్రభాకరుల వి♦వాహవేళ
నడుమ బట్టిన నీలంపు ♦ టుడు పనంగ
సవితృ తీవ్రపాదములను ♦ సైఁపలేక
ప్రకృతికాంత దాల్చిన యాత♦పత్ర మనఁగ
మొయిలు చూపట్టె ముద్దుల ♦ ముచ్చటాడ
నందనవనంబునందు ♦ నమందవృత్తి
మలయపవనుండు వైయాళి ♦ సలుపునపుడు
రాల్ప నిల రాలిన లతాంత♦రాజి యనఁగ
భరతమాత దాస్యంబును ♦ కరము దలంచి
విన్నపడంతి భోరన ♦ విలపించునాఁడు
కనులనుండి రాలిన యశ్రు♦కణము లనఁగ
జల్లుజల్లున జల్లులు ♦ జల్లు మనియె
నరునిపాటు కనుంగొని ♦ తరులుగూడ
కనుల నించిన యశ్రుల ♦ కణము లనఁగ
సాలపర్ణస్థితాసార ♦ జలకణతతి
జలజలని రాలె మలయా♦నిలంపు వీఁక
నడచు పటికంపు మబ్బుల ♦ నడుమదోఁచి
చలువవెన్నెలజనిసీమ ♦ చందమామ
పడఁతి! నీమోము పసకోడి♦పఱచుచున్న
వాఁడు నాఁగఁ జూపట్టెడు ♦ భావమునకు.

అమృతాంజనము

అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవినంటిది.

చిక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే] [6, తంబుశెట్టి వీధి, మద్రాసు.

హైందవకళా సాంప్రదాయము

పాకాల వేంకట రాజ మన్నారు గారు, బి. ఏ.

లోకమునం గేవలము స్థూలదేహపరంబును, భౌతికవిధంబు నగు వస్తుసంచయ మంతయు నాశనము నొందునట్టిదియే. కాలమును ధిక్కరించి జీవించుటకు భౌతికాతీతంబగు గుణము నిలయమైయుండుట ఆవశ్యకము. కాలచక్రము ప్రచండవేగమునం జరుగుచున్నది. తద్వేల యమాత్రకారణంబున దేశము - జనసంఘములు- రాజ్యములు- రాజ్యాంగములు- ఉద్భవించి- వృద్ధినొంది- నశించుచున్నవి. పురాతనచారిత్రక విషయ మంతయు నిదియే.

శా. కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం జెందరే
వా రేరీ సిరి మూటగట్టుకొని పోవంజాలిరే.

అని బలిచక్రవర్తి నుడివిన దెంతసత్యము ! అట్లు నశించిన దేశములందు, రాజ్యములందు ఏమి మిగిలియున్నది ? ఆజనసంఘములం దెవరు కడతేరి యిక్కాలమువఱకును జీవించియున్నారు? అపూర్వవైభవమున- అపూర్వజీవితమునం బ్రస్తుతకార్యక్రమమున కుపయుక్తమై అర్థపూరితమై యున్న విషయ మెయ్యది? విచారించి చూచినచో- అట్లు శేషించి నిలిచినవన్నియు భావపరములగు అనుభవవిశేషములే. మన మిప్పటికిని స్మరించు నామములు అట్టి అనుభవవిశేషములకుం గర్తలైనట్టి ప్రతిభాసమన్వితుల నామరాజములే. పురాతన గ్రీసు రాజ్యము నశించి సుమారు రెండువేలసంవత్సరము లైనవి. ఆరాజ్యమునందలి పట్టణము లన్నియు రూపుమాపైనవి గాని మిగిలిన వెయ్యవి? 'గ్రీసు' అనినంతనే స్ఫురించువా రెవరు ? ప్రస్తుతకాలమున సైతము జీవపూరితమై విలసిల్లిన దెయ్యది? ప్లేటో, అరిస్టాటల్, సాక్రటీస్, మొదలగు మహనీయుల తత్త్వవాదములు. ఆధ్యాత్మికవిచారములు. అనుభవాభిప్రాయములు. ఈస్కలస్ యూరిపిడీస్, సోఫోకలీస్ మున్నగు కవిసార్వభౌముల నాటకరాజములు. హోమర్ ఆదిగాం గలవారి ఇతిహాసరత్నములు. ఫిడియస్ ప్రముఖుల శిల్పకళానైపుణ్యము. ఈవిషయములు ఇప్పటికిని కాలచక్రాధికారమునకు లొంగక జీవించి మనజీవితములందు నివాస మేర్పఱచుకొనినవి. గ్రీకులు నశించినను వారి భావములు నశింపలేదు. భావోత్పన్నములైన కృతులును నశింపలేదు. అవియే మానవాభివృద్ధికి ముఖ్యము లైనవి. కాన జీవింపం దగినవి.

ఈసత్యము అన్ని దేశములకు ననుసరించును. కావుననే దేశాభిమానము జాత్యభిమానము గలవారు తమవారి పూర్వప్రతిభ పూర్తిగ నశింపకుండుటకు పురాతనగ్రంథరాజములను చిత్రలేఖనములను శిల్పములను సేకరించి - భద్రపఱచి - వానిని ఆదరముతోం బరీక్షించి- వాని సుగుణంబులను లోకమునకుం బ్రకటించుచున్నారు. ఆ గ్లేయు లిట్టిపనియందుం బ్రాముఖ్యముం గన్నవారు. వారి జాత్యభిమానమున నూఱవవంతు సైతము మనకు లేదనిన చదువరులు కోపింపంబనిలేదు. అట్లు ఆజాతియొక్క పురాతనప్రతిభావిశేషమును గ్రహించుటచే నా జాతి యొక్క ప్రస్తుతప్రతిభ వికసించును. లేకున్న నడుగంటును. ఏక్షణమున నొక దేశముగాని జనసంఘముగాని తన పూర్వపరిజ్ఞానవిశేషమును విస్మరించునో అక్షణమునుండియు దాని ప్రత్యేకప్రతిభ నానాటికి క్షీణత నొందసాగును. ఈలోకమున దేశదేశమునకును ఒకజాతికి నింకొకజాతికిని, అభివృద్ధిమార్గానుసరణమునం బరస్పరవిరుద్ధభావము లట్టి తప్పదు. విశ్వప్రతిభ సంపూర్ణవిలసన మందుటకీ విరుద్ధభావముకతం నుద్భవిల్లు పోరాటమున నేయొక్క దేశముగాని జాతిగాని దురవస్థనొంది వ్యక్తిత్వము గోల్పోయినచో ఆభాసము సిద్ధించును. గాన సన్నివేశ ములను విశ్వక్షేమంకరమైన తెఱంగు ఆయాదేశమును జాతియు తమ తమప్రతిభను పోషింపంజేయుటయే యని యెఱుంగవలయును.

ప్రతిభ మూర్తీభవించెడు నుదాహరణములలోం గళలు గణనీయములైనవి. వానియందుం బ్రతిభ నెలకొని పదార్థముతో మిళితమై యుండును. గాన నొకదేశపు పూర్వప్రతిభ నెఱుగవలయు ననిన ఆ దేశపు పురాతనకళలను పరీక్షించుచు వానియందు స్థితమై వాని మూలాధారములైన ముఖ్యసూత్రములను కనుగొనవలయును. అట్లొనర్చిననే మనకు సరియైన దృష్టి కలుగును. అప్పుడే మనకళలందలి గుణమును పూర్తిగ గ్రహింపంగలము. అట్లు లేకున్న నవి అర్థశూన్యములగును. మనపూర్వశిల్పములేమి చిత్రములేమి ఆదురవస్థయందే యున్నవి. అవి ఏసూత్రముల నాధారముగం జేసికొని యేభావములకు నాకారము నొసగినవో ఆ సూత్రములను మఱచిపోతిమి. ఆభావములు మనకు క్రొత్తవైనవి. మనకళాపరిజ్ఞాన మంతయు మబ్బుమాపై పోయినది. మనకిప్పుడు కళాజ్ఞానము నొసంగుజ్యోతి అప్పుడెచ్చుకొనిన దీపమై పోయినది. మనప్రతిభను గుఱించియు నాగరకతను గుఱించియు గుఱించియు సారస్వతమును గుఱించియు మనకుం గల ప్రాయములు మనవి గావు. ఎరవు దెచ్చుకొనినవి. తల్లిపాలు కట్టుచుండగా త్యజించి దాదిపాలు కుడుచుచుంటిమి. కాన గుణములే తలకెక్కినవి. దాది కట్టుకొసన నల్లచీరవలె లేదని అమ్మ చిన దివ్యాంబరమును చూచి నవ్వుచుంటిమి. ఈపరితాపకరమైన గాంచియే కొందఱు విలపించుచు గ్రంథములను వ్రాసియున్నారు. శ్రీ ఆనందకుమారస్వామిగారి గ్రంథములన్నిటియందును మనపూర్వ ప్రతిభ దీనారవముతో మనల వేడుకొనుచుండుట వినవచ్చును. ఇప్పటికైనను మించిపోలేదు. మేల్కాంచి పాశ్చాత్యపరిజ్ఞానమునకన్న మైన పరిజ్ఞానము మనకుం గలదని యెఱింగి. తల్లక్షణములను గ్రహించ

జాలును. మనకళలను గాంచి నవ్వక, సత్యదృష్టితో వానిని బరికించి, తదాధారములైన ముఖ్యసూత్రములను పాటించి తత్సంప్రదాయమును అర్థయుక్తముగఁ జేసిననే మనము తల్లిమేలు మఱవకుండిన ట్లగును.

హైందవకళాసాంప్రదాయము నెఱుంగుటకు ముఖ్యకష్ట మేమన ప్రస్తుతము మనము పరదేశకళాసాంప్రదాయముతోడనే పరిచితులమై యుండుట. ఆసాంప్రదాయమున కాధారమైన భావములకును మన సాంప్రదాయమునకు నాధారమైన భావములకును భేదము అపారము. అగాధము. కొన్ని విషయముల నొకటి ఈవలిమొన. ఒకటి ఆవలిమొన. అందుచేఁ గొందఱకు మనకళాసౌభాగ్య మంతయు ఆనందజనకము గాకుండుటయే గాక అసహ్యకరముగను సౌందర్యరహితముగను ఉండుననుటయం దాశ్చర్యములేదు. కారణ మేమనఁగా వారుమనకళలను పరుల కళాసాంప్రదాయము ననుసరించి పరికింతురు. ఆదృష్టి మాఱినఁగాని మనకళలు విలసిల్లనేరవు.

ప్రస్తుత పాశ్చాత్యకళాసాంప్రదాయము పలువిధముల కేవలము నైహికపరంబైయున్నది. ఆశయములందుఁగాని, విషయములందుఁగాని, నిలయమైన భావములందుఁగాని, ఆధ్యాత్మికగుణము విదితమగుటలేదు. ఇఁక మనకళలయం దన్ననో బాహ్యాకృతియం దెన్ని భేదము లుండినను, ఆంతరాత్మికముగ నన్నిటియందును ఆధ్యాత్మికభావము నివసించియే యున్నది. ఈవిషయమే యొకరీతిని శుక్రనీతిసారమందును నొక్కిచెప్పఁబడి యున్నది.

> దేవానాం ప్రతిబింబాని కుర్యాచ్ఛ్రేయస్కరాణిచ
>
> ……………………………………
>
> అపిశ్రేయస్కరం నృణాం దేవబింబ మలక్షణం
> సలక్షణం మర్త్యబింబం నహి శ్రేయస్కరం యథా.

సలక్షణముగా నుండినను మానవుని ప్రతిమ నొనర్చుట శ్రేయస్కరము గాదట! అనఁగా ఆధాత్మికభావము నెలకొనియుండనిచో నది దృక్కునకు సంతోషజనకమైనను శ్రేయస్కరమైనది గాదు. ఏకృతి ఐహికాతీతంబో ఆకృతియే యుత్తమము. ఈసూత్రము నెఱుంగనిచేతనే గదా నవీనసాంప్రదాయమగ్నులగు మనవారు సైతము "మనపూర్వుల కేమి వచ్చును? ఎంతసేపును దేవతావిగ్రహములే! చూడుడు. ఐరోపాదేశములను. ఎంత చక్కని వనితల బొమ్మలు! ఆ యవయవ విలసన మెక్కడ! మనవారి వక్రాకారములైన విగ్రహము లెక్కడ!" నని యందురు. ఈభేదమునకుఁ గారణము దెలిసినచో నట్లనరు. మనవారి పూర్వకళలు ముఖ్యముగ దైవసంబద్ధములై యుండినవి. కేవలము మనవారివే గాదు. మనదేశ మంతటి పురాతనదేశములవారందఱికళలు నట్లే- ఈజిప్టు, బాబిలోనియా, మొదలగునవి. హైందవకళ లన్నిటియందును, అందునఁ బురాతనకాలమున సర్వసాధారణముగ మతసంబంధము గాని శిల్పమే మృగ్యము.

దైవసంబంధములు ఆధ్యాత్మికపరంబులు నగు విషయములే కళల కాధారము లైనవని చెప్పినంతమాత్రమున హైందవకళాసాంప్రదాయము బోధపడదు. ప్రపంచమున, నన్ని దేశములయందును అట్టి విషయములు కళలయందుఁ బ్రకటింపఁబడియే యున్నవి. పురాతన గ్రీకుశిల్పములం దనేకములు వారి దేవతావిగ్రహములే. మన సూర్యభగవానునకుఁ బ్రతియగు అపాలో- మన రతీదేవికి జోడగు వీనస్- మన దేవేంద్రునకు జతయగు జూపిటర్- మొదలగు దేవతల విగ్రహములనే ఆ శిల్పులు ప్రతిమలొనర్చి గ్రీకుకళాసౌభాగ్యమును పోషించిరి. క్రైస్తవమతము వృద్ధియై ఐరోపాఖండమంతయు వ్యాపించినపుడు ఇటాలియను చిత్రకారులు క్రైస్తుజీవితమునే తమ చిత్రములకు విషయముగ చేసికొనిరి. క్రీ. వె. ౧౨ మొదలు ౧౫-వ శతాబ్దుల మధ్య జీసస్ అతని తల్లి మేరీ ప్రణిములే విషయముగ రచింపఁబడిన చిత్రలేఖనముల సంఖ్యకు మితియే లేదు. అప్పుడే కాదు. ఈ కాలమున సైతము ఐరోపాదేశమున క్రైస్తవమత సంబంధమైన చిత్రపటములును శిల్పములును లేకపోలేదు. అయినను వీని యన్నిటికిని పురాతన హైందవ శిల్ప చిత్రలేఖనములకును ముఖ్యమైన భేదము లెన్నియో గలవు. దేవతారూపములను ప్రతిమలందుఁ బ్రతిబింబింపఁజేసినపుడు, ఇతరదేశ శిల్పులు మానవరూపములందే అత్యుత్తమావయవలక్షణసౌభాగ్యము పొందుఁబఱిచిరి. అపాలో ప్రతిమకును ఆ కాలమునాటి సుందరపురుషునకును అవయవలక్షణభేదమే యుండదు. గ్రీకుశిల్పులకు దేవతాస్వరూపములనిన మానవస్వరూపములకన్న నతీతములైనవి గావు. వారి భావనాశక్తి యంతటితో నిలిచినది. ఇఁక నిప్పుడు ఐరోపాదేశమున రచింపఁబడు చిత్రము లన్ననో! అందలి దేవతాస్వరూపములు మానవుల యాకారములనుండి ప్రత్యక్షముగ వ్రాయఁబడినవి. ఇప్పటి చిత్రకారుఁడు, గంటకు ఒక షిలింగో రెండు షిలింగులో యిచ్చి యెవరినో యొకరిని కూర్చుండఁబెట్టి చూచి యతని ప్రతిబింబమును రచించి దానికి "జీసస్" అని నామ మిడును. ఇంతయేల, ఐరోపాకళాసాంప్రదాయమునఁ బుట్టి పెఱిగిన మనదేశపు చిత్రకారుఁ డగు రవివర్మ సైతము అదేపద్ధతి ననుసరించెను. పూర్వభారతపద్ధతి పైనిజెప్పినదానికి వ్యతిరేకమైనది. శిల్పిగాని చిత్రకారుఁడు గాని కృతిని రచించుటకు మున్ను మనోదృష్టిని ఆదివ్యాకారమును తదేకాయత్తచిత్తముతో గ్రహింపవలెను. అందులకు నావశ్యకమైనది ధ్యానయోగము. దేవతాప్రతిమానిర్మాణమునకుఁ బ్రథమసోపానము ధ్యానయోగమే!

> స్వారాధ్యదేవతాధ్యానైః ప్రతిమా స్తేషు యోజయేత్
> ధ్యానయోగస్య సంసిద్ధమ్ ప్రతిమాలక్షణం స్మృతం
> ప్రతిమాకారతో మర్త్యో యథా ధ్యానరతో భవేత్
> తథా నాన్యేన మార్గేణ ప్రత్యక్షేణాపి వా ఖలు.
>
> —అధ్యా ౪. ప్ర ౪. శుక్రనీతిసారము.

గమనింపుడు! ధ్యానయోగమే అనుసరణీయమార్గము వేరు మార్గమే లేదు. "ప్రత్యక్షేణాపి వాఖలు" పురాతన భారతశిల్పమునకంతయు ముఖ్యాధారమైన యీ మహాసూత్రము నెఱింగినవారు సైతము ప్రస్తుతము మనవారిలో యరుదు. సాధారణముగ మనము వినవచ్చు దేవతావిగ్రహములపై విమర్శన లెట్టివనఁగా "ఇదెట్టిప్రతిమ! ఇట్టి హస్తములు- ఇట్టినడుము- ఇట్టి నేత్రములు- పాదములు- ఎవరికైన [illegible] రెండుచేతులుండవచ్చును గాని నాల్గు చేతులా? ఈవిధ

ముగ నెవ్వరైనను కూర్చుందురా?" అను ప్రశ్నలే. అనఁగా వారి దృష్టియంతయు నైరోపాకళాసాంప్రదాయము ననుసరించినదే. కేవలము స్థూలదేహమే కళలయందు రచింపనగు నని వారి యభిప్రాయము. పంచేంద్రియములకుఁ దెలిసిన భౌతికపదార్థములే కళావిషయములై యుండవలయునని వారి యెన్నిక. భారతసంప్రదాయముల ప్రకారము అట్లు గాదు. ఆధ్యాత్మికచింత మనకు వెన్నతోఁ బెట్టినది. కాన మన కళలయందు తద్భావములు సూక్ష్మబుద్ధిగ్రాహ్యంబు లైనను ఆకార యుక్తంబులుగఁ బ్రదర్శింపఁబడినవి. కాన నది భౌతికసూత్రములచే బంధింపఁబడఁజాలవు.

పై సూత్రమున కనుబంధమైన యింకొక ముఖ్యసూత్రమును వివరింపనగును. ఈ సూత్రముకతననే ప్రాచ్యపాశ్చాత్యకళాసాంప్రదాయములకు నత్యంతభేదము సిద్ధించుచున్నది. పాశ్చాత్యకళాకోవిదుల యభిప్రాయమున కళలు అనుకరణములు. హైందవకళాసాంప్రదాయమున కళలు అనుకరణములే గావు. పాశ్చాత్యులకు రచింపఁబడిన ప్రతిమగాని చిత్రముగాని తద్విషయముయొక్క ప్రాపంచిక బాహ్యాకృతి నెంతసమీపించిన నంత గొప్పది యగును. నృత్యము సేయునట్లున్న వనిత చిత్రమును విమర్శించుటకు ఆధార మేమనఁగా- అట్టిస్థితియందే ప్రకృతియందు వనిత యెట్లుండునో ఆస్థితిని ఈ చిత్రము ఎంత యనుకరించుచున్నది?- అని పాశ్చాత్య చిత్రకారు లెంతసేపును సామ్యము సంపూర్ణముగ నుండుటకుఁ బ్రయత్నింతురు. వారి పద్ధతి యంతయు నదియే. హిమాలయమును చిత్రింపవలయు నని ప్రయాణమైపోయి యెదుటఁగూర్చుండి, ఫలకముపై రంగులతోఁ జిత్రింతురు. కన్నులపండువగు నా సౌందర్యమును ప్రయాసతో ననుకరింప యత్నింతురు. అనుకరణము మూలము నెంత సమీపించిన నంత సంతసింతురు. చిత్ర మంత గొప్పదగును. వేయేల - ఐరోపాకళాసాంప్రదాయమున అనుకగణము ప్రధానము. ఆసియాకళాసాంప్రదాయమున- అందునను భారతకళాసాంప్రదాయమున - అనుకగణము కళకు అప్రధానము. మఱి యేది ప్రధానము? అనిన- భావము. భావములేనికళ రసశూన్యము. అర్థశూన్యము. ఆనందహీనము. కళకు జీవము నొసగునది అనుకరణము గాదు. భావోత్పన్నమైన సృష్టి. సృష్టిలేనికళ కళయను నామమున కర్హము గాదు. మామిడిచెట్టును ఆకుపిందెలనుండి తూచాతప్పక మూలమునకు సరిగ వర్ణించినచో నా వర్ణన వృక్షశాస్త్రపరమైన వ్యాసము గావచ్చునే గాని కావ్యము గానేరదు. అట్లే ఆచెట్టును ఉన్నది యున్నట్లు పటముపై దింపిన నా చిత్రము కళ గానేరదు. అనుకరణమే ప్రధానమైనచో అట్టి చిత్రమునకును ఫోటోకును భేదమేమి? "ఫోటోయందు పురుషుని శక్తికుశలత్వము కొంతయేనియు లేదు. కాని చిత్రమునందు గలదు. లేనియెడల నందఱును ఆరీతిని వృక్షమును చూచినట్లు వ్రాయఁగల్గుదురా?" అని కొందఱు ఉత్తరపూర్వకముగఁ బ్రశ్నింపవచ్చును. ఆ వాదమువలనఁ దేలిన దేమనగా- అభ్యాస మెంత యెక్కుడైన చిత్రకారుఁడుగాని శిల్పిగాని యంత గొప్పవాఁడగునని. ఏలయన, మూలము ననుసరించి వ్రాయుటకు వలసినవి— అభ్యాసము నేర్పు శ్రద్ధ ఓర్పు శాస్త్రజ్ఞానము. కాని ఇవన్నియు నుండిన కళకుఁ జాలునా? ఒక్కనాటికిఁ జాలదు. కవి- చిత్రకారుఁడు - శిల్పి—వీరిని మనము నుతించి గౌరవించుట పై గుణముల కారణముననా? కాదు. వా యెడ వీరికిఁ బయింబయిన నొక్క మహాగుణము గలదు. అది సృష్టి ప్రతిభ. స్థూలపదార్థపరంబైన సృష్టి మానవునకు దుర్లభము. మఱి యా సృష్టి యెట్టిదనిన—భావసృష్టి. భావపూరితమైనదే కావ్యము. శిల్పము, చిత్రము. కట్టి యనుకరణమునకు ఈ గౌరవనామము లర్హములు గావు. ఈ సత్యము ననుసరించియే మన పూర్వకళాకోవిదులు అనుకరణము శిరసావహింపక, ప్రాధాన్యమని యెన్ని భావోల్లాసయుతంబైన నిర్మా శక్తినే పోషించిరి. ఈ సత్యమునే ఇప్పుడిప్పుడు పాశ్చాత్యకళా ర్శకులలో కొందఱు గ్రహించి దాని ననుసరింప సమకట్టుచున్నారు.

కావున మన పూర్వశిల్పములను చిత్రములను పిచ్చిచేష్ట లనియు వక్రము లనియుఁ జేతరాక రచింపఁబడినవనియు విమర్శింపక మున్ను యోచింపవలసిన దేమన—వానిని రచించినవారు ఏ యాశయములతో ఎట్టి కళావిషయమును నిర్మింప సమకట్టిరి? ఆ యాశయములు కొనసా నవా? లేవా? అని. ఈచిత్రములందు అనుకరణగుణము అతిస్వల్పము గా వీనిని చిత్రించినవారికిఁ జిత్రవిద్య రాదని చెప్పుట అసమంజసము. అట్టి విమర్శనము సత్యదృష్టితో నొనర్చినది కాదు. పురాతన హైందవ కళాసాంప్రదాయమున ననుకరణసూత్రము త్యజింపఁబడినది. అది ముఖ్యస్థానమున వసించునది భావసృష్టిసూత్రము. ఆ భావసృష్టి సిద్ధించుటకు మార్గము ధ్యానయోగము. ఈ మార్గము దప్పిన వేరు మార్గము శ్రేయస్కరమే కాదు.

దేవతా సంబంధమైన విషయములైన శిల్పిగాని చిత్రకారుఁడు గాని ధ్యానయోగము ననుసరింపఁగలరు. కాని కేవలప్రాపంచిక విషయములపట్టున ననుకరణ ముండవలసినదే కదా యని కొందఱు ఆక్షేపింప వచ్చును. అయినను ఇచ్చోటనైతము పాశ్చాత్యకళాపద్ధతికిని మనపూర్వ పద్ధతికిని పైవివరించిన భేద మింకొకరూపమునఁ గలదు. ఏదేని యొకసుందరమగు ప్రకృతి రంగమునో కాక పురుషునో రచింపవలయునని నైరోపాచిత్రకారుఁడు వ్రాయఁబోవు విషయముప్రక్క గూర్చుండి అతిజాగ్రత్తతో దాని ననుకరింప మొదలుపెట్టును. హైందవచిత్రకారుఁ డన్ననో విషయమును తదేకధ్యానముతోఁ దిలకించి గృహమున కే మనోఫలకమున నెలకొనిన ప్రతిబింబమును రచించును. అనఁగా నొకఁడు కేవలము అభ్యాస కౌశలమును అనుకరణశక్తిని మాత్రము వినియోగించును. ఇంకొకఁడు భావనా శక్తియు సృష్టిప్రతిభను వినియోగించును. మన కళల సౌభాగ్యమును బాగుగ నెఱింగి అనేక గ్రంథముల రచించి పేరెన్నికఁ గన్న ఇ. బి. హావెల్ గారు తమ హైందవ శిల్పచిత్ర చరిత్ర (History of Indian Sculpture and Painting) లో నిట్లు వ్రాసియున్నారు. "నేత్రములతోఁడనే గాక మనస్సుతో జూచుటకును వస్తువులు ఎముకలు కండలు మాత్రము ప్రధానగుణము [illegible] చిత్రించుటకును — అన్నిటికిని పయింబయి

రచించు విషయముయొక్క— ఆత్మతో లీనమొంది ప్రకృతినంతయుఁ బరిపాలించు ధర్మమును విశదపఱచుటకును హైందవచిత్రకారుఁడు ఎల్లప్పుడును ప్రయత్నించుచుండును”

పాశ్చాత్త్యకళా సంప్రదాయమునకును పురాతన హైందవ కళాసంప్రదాయమునకును ఎట్టిభేదము లున్నవో కన్గొంటిమి. పై వర్ణించినసూత్రములను పరీక్షించి- వాని యర్థమును గ్రహించి- మన పూర్వ కళలను గౌరవించి - తత్సాంప్రదాయము నశింపకుండ ప్రస్తుతమున సైతము ఆ సూత్రములనే ఆధారము చేసికొని - మనకళలను వృద్ధి నొందింప సమకట్టవలెను. ఈ విషయమున శ్రీ అరవిందయోగి వాక్యములు మన్నింపఁదగినవి. “పాశ్చాత్యాశయముల మాలిన్యమును- మన కనుకూలము గాని పరదేశపద్ధతులను- మనము త్యజింపవలయును. పురాతన హైందవకళాప్రతిభను పునర్జీవయుతంబుగఁ జేయవలెను. ఆధ్యానదృష్టియు, భావోద్రేకమును, ఈ కాలమున సైతము పురాతన సాంప్రదాయముల ననుసరించు కొందఱికడఁ గానవచ్చుచున్నవి. మనవారి ప్రత్యేక ప్రతిభాకౌశలములు — హైందవ నైపుణ్యమును హైందవ జ్ఞానదృష్టియు—నశింపకుండఁ జేయవలయును. దేశమంతయుఁ బూర్వపరిజ్ఞానౌన్నత్యమునకుఁ దెచ్చి బెంపొందజేయవలయును—అంతియ కాదు. ఇంకను నున్నతస్థానముఁ జెందవలెను.”

కొండపల్లి దుర్గము

బుద్ధిరాజు హనుమంతరావు గారు

అన్న వేమారెడ్డి । అంతఃపురంబులు, శుకపికాదులకును । జోటు లాయె
ధీరగజపతుల । వారువశాలలు, పలువిధమెకముల । శాల లాయె
శూరవనితల వి।హారసౌధంబులు, మేటిరక్కసులకుఁ । జోటు లాయె
శిల్పచాతుర్యము।చేఁ బ్రకాశించెడి, చిత్రపుమేడలు । శిథిల మాయె
గీ. కోటబురుజుల వరుసలు । కూలిపోయె, పటుఫిరంగుల శాలలు । పాడువడియె
కటకటా! ఎట్టి దుస్స్థితి । వట్టె నయ్యొ, కొండపల్లి రెడ్డివరుల । కోట కిపుడు!

సీ. గజపతిరాజులు । కరుణతో పాలించు, కోట వానరులకు, । జోటు లాయె
కృష్ణభూపాలుడు । కృపతోడఁ గాపాడు, కోట వానరులకుఁ । జోటు లాయె
అనవేమభూపతి । యనుజులు రక్షించు, కోట వానరులకుఁ । జోటు లాయె
మహమదుషా యను । భామినీరాజేలు, కోట వానరులకుఁ । జోటు లాయె
తే. గీ. రెడ్డిరాజులు గట్టిన । దొడ్డకోట, మేటిటాకులు గల్గిన । మేటికోట
కటకటా! ఎట్టి దుస్స్థితి । పట్టె నయ్యొ, కొండపల్లి రెడ్డివరుల । కోట కిపుడు.

సీ. గజపతిరాజులు । నిరతము విహరించు, రమ్యంపు టుద్యాన । రాజు లెచటొ
దొడ్డకీర్తిని గన్న । రెడ్డివనిత లుండు, రమణీయ కాంతఃపు।రంబు లెచటొ
వీరరాజన్యులు । పౌరులతో గూడి, కొలువును దీర్చెడి । స్థలము లెచటొ
వైరివీరుల సుల।భంబుగా నోడించు నిఱుకైన గూఢపు।దారు లెచటొ
గీ. మాన్యవరు లుండు సుందర । మహలు లెచటొ, కానరావు నేడు మనకుఁ । గంటికైన
కటకటా! ఎట్టి దుస్స్థితి । పట్టె నయ్యొ, కొండపల్లి రెడ్డివరుల । కోట కిపుడు.

ఆర్యభాష - తదుద్ధరణము

కావ్యతీర్థ జనమంచి శేషాద్రిశర్మ గారు

"నిందతు నందతువా సన్ అనూయు రసనూయు రత్ర కింతేన యత్సన్మానసగమనాయై వేదం మమతు పాథేయమ్"

భరతఖండము జ్ఞానకర్మ ప్రధానాచారములంబట్టి జ్ఞానభూమి (పుణ్యభూమి) యనియు, కర్మభూమి యనియు రెండుగా విభజింపఁబడినది. ఈవిభాగము సామాన్యలోకవ్యవహారముల విషయమై కాదు. మతాచారవిషయములకే యని తెలియఁదగియున్నది. వింధ్యోత్తరదక్షిణభాగములయందుఁ గనఁబడు నాచారభేదములే వైభావమును స్పష్టపఱచుచున్నవి. ఈయాచారద్వయమందును ఫల మొక్కటియే యైనను స్మృతులనుబట్టి పరికించునపుడు ఫలము సమము కాదని తోఁచును. వింధ్యదక్షిణభాగము, కర్మభూమినాఁ గీర్తిగాంచినది. శ్రౌతకర్మములయం దంతటను ఆచార మొక్కటియే యైనను స్మార్తకర్మకలాపమునందు దక్షిణోత్తరభాగవాసులకు మిక్కిలి భేదము లగుపడుచున్నవి.

ఈభాగద్వయవాసు లగు హిందువులు మతాభిమానము గలవారే గాని మత మనునది నామమాత్రమని భావించువారు కారు. మతసూత్రనిబద్ధు లౌటచేతనే ఆచారమున నించుమించుగా శ్రుతిస్మృతి పురాణములను బ్రమాణముగా గ్రహించుచున్నవారు. కావున భరతఖండమం దంతటను మతము ప్రధానమైనది. ఆచారవ్యవహారములును తదనుగుణములుగా నడచుచున్నవి. ఐహికమునకన్న నాముష్మికము ప్రధానమని వీరికి నమ్మకము గలదు. కాఁబట్టి పుణ్యపాపములు తత్ఫలానుభవములు మొదలగువానిం దెలుప శ్రుతిస్మృతిపురాణాదు లవసరము లైనవి.

శ్రుతిస్మృతిపురాణాదిసద్గ్రంథములు ఏకాలమున బుట్టినవి? కర్త లెవరు? అను నీమొదలగు చప్పిడిచర్చలయందు వీరికి వాంఛ యంతగా లేదు. ఆచర్చలవలనఁ బురుషార్థ మించుకంతయు లేదనియు, వృథా కాలక్షేపము చేసిన ట్లగుననియు, అద్దాని కంగీకరించినను దానఫలము శూన్యమనియు, అంతమాత్రమేగాక నాస్తికత జనించు ననియు, పరమున్న దనుట సంశయముగా మార్పునొందుననియు నిహఫలములే ప్రధానము లనుభావము స్థిరపడవచ్చు ననియు నతీంద్రియవిషయములం దెల్పు సద్గ్రంథముల విషయమై యిట్టిచర్చలు చేయకుండుటయే యుక్తమనియు వీరి ముఖ్యవాంఛ.

ఎప్పుడే నొకప్పు డిట్టిచర్చలు వచ్చినను సమాహితచిత్తంబుల వానిం బాటింపక సత్కర్మానుష్ఠానమును బోధించు నవ్వానియందు మిగులఁ బూజ్యబుద్ధి నెలకొల్పుకొనుచుందురు. ఇట్టియాచారము సాగుచుండుటంబట్టియే రాజద్వేషము లోనగు క్రూరగుణములు వీరియందుఁ దోఁపవు. అష్టదిక్పాలకాంశసంభూతుఁడే ప్రభువని భావించుచుందురు. దీనికిం గారణము ప్రాచీనగ్రంథగౌరవమే యని చెప్పుట కావంతయు శంకయుండదు.

ఇంతియకాక ఆగ్రంథపఠనము లోనగువానివలన భక్తిజ్ఞానము కుదిరి, బాహ్యప్రపంచానుభవములు బుద్బుదప్రాయము లనియు నా రంగికానుభవములు శాశ్వతము లనియుఁ దోఁచి వీరిని సన్మార్గప్ర కులనుగాఁ జేయుచున్నవి. పునర్జన్మాదిసిద్ధాంతములు శ్రుత్యాద్య జ్ఞానమువలననే కలిగినవి. ఈవిషయములఁ బూర్వ మితరఖండవాసు నిందించినను ఇపుడిప్పుడు శిరసావహించుచు నమ్ముచునే యున్నా భరతఖండమతగ్రంథములు ఖండాంతరుల అఖండగౌరవము గా చున్నవి.

భరతఖండవాసులు అనఁగా హైందవులు- మతనిబద్ధు లనుట వాదాంశము. మతధర్మముల నుల్లంఘించువారు కొంద ఱుండకపో మొత్తము మీఁద మతధర్మముల నొకరీతి నాచరించుచు నేయున్నా మెందు. దానఁ గ్రూరకృత్యములయందు భీతి దోఁచుటయే సర్వ భూతదయ గలుగుటకన్న గొప్పగుణ మేదికలదు?

మతగ్రంథము లనఁగా శ్రుతిస్మృతిపురాణేతిహాసాదు యర్థము. ఏ యితిహాసము చదివినను గథారూపమున నొకధర్మ గ్రహింప వీలగునేకాని వేఱుకాదు. ఆగ్రంథము లన్నియు నొకభా తోనే వ్రాయఁబడినవి. ఆభాష యేవిషయమునఁ గాని లోపభూ ష్ఠమా కాదు. మనుష్యనిర్మిత మిట్టిదొకటి యుండునా యనున యాశ్చర్యమును బుట్టించుచుండును. చతుష్షష్టివిద్యలు దీన్ని బద్ధము ఆభాష దేవభాషయే యనుపే రొందినది. పదములలోపమా! అది సముద్రమువంటిది. తక్కినభాషల కది మాత. వికారముల నానాత్వముగ నదియే ప్రసరించుచున్న దనవచ్చును. కాని యట్లు దాని కొకకళంకమును దెచ్చిపెట్టిన ట్లగు. నిస్సారములగు పదము తక్కినభాష లెక్కడ? ఇక్షుఖండమువలె సర్వత్ర రసనిబద్ధపదము మున వెలయు నాభాష యెక్కడ? అది విరాట్పురుషునిలో తగినది. సాటిలో ననన్వయాలంకారమున కదియే యుదాహరణము

ఆభాషను దేవభాష యని వాడుచున్నారు. ఇటీవల కొంద మహర్షికల్పులు దానిని భాగద్వయముగ నొనరించి యొకభాగము వే ప్రతిపాదక మని, తక్కినది ఇతరగ్రంథప్రతిపాదక మని వ్యవస్థ ఱచినట్లు కొందఱిమతము. కాననే సంస్కృతమని దానిని వాడుచున్నా రందురు. ఆయుక్తుల కేమిగాని ప్రాకృతాదిభాషలనుండి సంస్క బడినది గాన నాపేరు గల్గెననుట బాగున్నయది. అయితే సంస్కృ మను వాడుకలోనున్న భాషకు వేదభాషకు చాల భేదము గలదు. కున్న వ్యాకరణము దానికిఁ జాలదు. దానివ్యాకరణము వేఱు.

ట్టియే దేవభాష రెండుభాగములుగా నొప్పుచున్నను సమానగౌరవమును బొందుచున్నది. వేదము పఠనమునఁ బుణ్య మొసంగునన్న విఖ్యాతి నొందినది. తక్కిన స్మృత్యాదులు పఠనము అర్థావబోధము అనువానివలన సత్ఫలము నొసంగునవి యని విఖ్యాతి నొందినవి. ఈరెండు భాగములకు దేవభాష యని పేరు.

ఖండాంతరవాసులు గూడ ఈగీర్వాణము నభ్యసించి యిందలి సద్గ్రంథములం బఠించి వానిని దమభాషలోనికి మార్చుకొని లోకాద్భుతకరకృత్యముల నొనరించి ప్రఖ్యాతి గాంచిరి. కాంచుచున్నారు. కాంచగలరు. అట్టివా రందఱు దీనిని మాతృదేవతనుగాఁ బూజించుచు నానందాంబుధి నోలలాడుచుండఁగా మనము వీనులార నావార్తల నాలకించుచు-నట్టిమాన్యులం జూచుచు-వారు రచించిన గ్రంథములఁ జదువుచు నున్నారమే కాని వారి కున్నంతగౌరవము మనలోఁ జాలమందికి లేదనుట నిక్కము. కొందఱు సభలలో నభిమాన మున్నదనుట వెల్లడించుచుందురు గాని తత్పఠనమున నిరుత్సాహులే. కొందఱద్దానిని బహిరంగముగా దూషించుచు నుందురు. కాని ప్రకృతము ఆగీర్వాణభాషామతల్లి కీసృష్టియం దెల్లయెడలఁ దనమహామహిమను ప్రకాశింపఁజేయుచు ననన్యసామాన్య విఖ్యాతిచే నలరారుచున్నదనుట సాహసమా ?

భరతఖండమున కేమాత్రము గౌరవము గల్గినను దానినుండియే కాని వేఱుకారణమునఁ గాదు. సాధారణ ప్రాపంచిక విషయముల వలన విఖ్యాతి గల్గుట యట్లుండ నిహపరములలో రెండవ దేమిటి? యని ప్రశ్నించువారిని గూడ "నిహము మనిత్యము, పరమే శాశ్వతము" అను నభిప్రాయము గలవారినిగా మార్చినది. నాస్తికులను ఆస్తికులనుగా నొనరించినది. ఇంతకన్న వే ఱుదాహరణము లేల?

హిందూమత మనఁగా నతితుచ్ఛ మను దురూహ దూరద్వీపనివాసులకుఁ గల్గియుండెను. కాననే వారు నవీనమగు తమ మతమే శ్రేష్ఠమని నమ్మి దీనిని బలువిధములఁ దోఁచినటు దూషింపసాగిరి. అంతతో బోక వీరిని వారిమతములోఁ జేర్చుకొనం బ్రయత్నించిరి. మతగురువులను బంపిరి. కాని వారి కాముష్మికజ్ఞానము శూన్యము. అయినను చాల శ్రమ పడి వారును దమది సత్యమత మని బోధించుచు రామకృష్ణాద్యవతారములను దమ కుయుక్తులతో దూషించుచు నుపన్యసించుచుఁ గాలము గడపుటయేగాక కొందఱను దమమతములోఁ జేర్చుకొనిరి దీనిచే వారికి మఱింత యుత్సాహము కలిగి హిందూమతము మతమే గాదని గట్టిగా బల్లలు గ్రుద్ది యుపన్యసించు నవకాశము గలిగెను.

కాని ఇది భగవంతుఁ డోర్చునా? దేవభాష యంగీకరించి యూరకుండునా? కొలఁదికాల మిట్లు జరిగెను. అంతట భరతఖండమున నొకమహాత్ముఁ డుదయించెను. దేశాంతరభాషాకోవిదుఁ డయ్యెను. మతము నుద్ధరించి దీనిప్రాశస్త్యమును ఇతరులకుం దెలుపు నభిప్రాయము గలవాఁ డయ్యెను. కాని యాభాషారహస్యవిషయజ్ఞాన మాస్వల్పవయస్కమున కెట్లు లభించును?

భగవంతుఁడే యీదారిం ద్రొక్కుమా యని యాసజ్జనశేఖరునిం బ్రోత్సహించెను గాఁబోలు. అట్టితఱి నాతరుణుఁ డొకయోగిశేఖరు నాశ్రయించెను. అదియుఁ గొలఁదికాలమే కుదిరెను. ఆయోగియుఁ గపటయోగిశిఖామణిగాఁడు. సత్యయోగి. ఈశిష్యుఁ డెందులకుఁ దన్నాశ్రయించెనో ఆతఁ డెఱుఁగును. కాఁబట్టి యీయంతేవాసిని జూడఁగనే భగవదిచ్ఛ యిట్టిదని గ్రహించి సనాతనపూజ్యతమమతమునకుఁ గలిగిన కళంకమును దీర్చుట సముచిత మని నిశ్చయించి - మతసార మగు యోగము నుపదేశించెను. భగవదిచ్ఛతోడ్పాటుగ నున్నది గాన నచిరకాలమందే యీశిష్యుఁడు దానఁ బరిపూర్ణుఁ డయ్యెను.

అంతట నీశిష్యుని లెమ్ము పొమ్మని భగవదిచ్ఛ పురికొల్పసాగెను. కాఁబట్టి ధనహీనుఁ డైనను దక్షిణదిగలంకార మగు నొక రాజధానిం జేరి యచ్చటి సజ్జనశేఖరుల సాయమున నాఖండమునకుం బోయెను. అప్పు డందొక మహాసభ సాగుచుండెను. అందు మతవిషయములే ముఖ్యముగ నుపన్యసింపఁబడుచుండెను. ఈయోగిని జూచినప్పు డచ్చటివా రెల్ల నవ్విరి. హిందూమతోపన్యాసకుఁడు! అని తలలూచిరి. దూరదేశమునుండి వచ్చినాఁ డన్న గౌరవముచేత నాలుగుమాటలు మాటలాడనిత్త మని ఇంచుక సమయ మొసంగిరి.

శిష్యుడు పీఠము నెక్కెను. సమయము కొంచెమని సంశయింపలేదు. గురుకృపాతరంగితాంతరంగుఁడు గాన భగవత్కృపాపాత్రుఁడు గాన-ఝంఝామారుతమురీతి- నుపన్యసింపసాగెను. ఆవాగ్ధోరణి-త్రిభువనజననియన నొప్పు దివిష న్నదివలె-ననన్యాదృశమై-వెలసెను. వా రెల్లరుఁ జేష్టలు దక్కి యూరక వినుచు నిదియేమిధాటిరా తండ్రీ యనుకొనసాగిరి.

ఇంతతో ముగిసినదా కేళిక. పరీక్షకు లొంగవలసి వచ్చెను. యోగపరీక్ష యనఁగా వదరుటయే కాదు. వాయునిరోధాదులు చూపఁదగినవి. కేవలోపన్యాసకుల కది సాధ్యమా? ఆయోగి యాయోగపరీక్షయం దాటితేరెను. వారి కత్యాశ్చర్యమును కల్గించెను. వారును ఇట్టి మహనీయవిషయములు హైందవమతమునఁ గలవా యని విస్మయంపడి తచ్ఛిష్యులైరి. దేవభాష నభ్యసించి యందలి గ్రంథములఁ బఠించినఁ గాని యామతము కనుఁగొన నవకాశ ముండదని నిరంతరముగ తత్పఠనాసక్తులైరి.

క్రమక్రమముగా దానింబఠించి పునర్జన్మాదు లగు సిద్ధాంతముల నంగీకరించిరి. ఇందలి గ్రంథరాజములఁ దమభాషలోనికి మార్చుకొనిరి. రసగ్రహణపారీణులు గాన నిపుడిపుడు హిందూమతమును దూషించుట పాడిగా దని గ్రహించిరి.

ఇట్టి యుత్కృష్ట గ్రంథరత్నాలంకృత యగు గీర్వాణభాషను మృతభాషయనుట కన్న గొప్పతనము వేఱేమున్నది. ఏదేశమున నాదేవభాష విహరించు నవకాశ ముండునో ఆదేశము కలావంతముగ నుండును, లక్ష్మి యందే స్వేచ్ఛగా నాడుకొనుచుండును. ఆభాషకేదేశమున గౌరవము లేదో ఆదేశమునఁ దృప్తియుండదు, లక్ష్మి యాగు [illegible] నశించును. కాఁబట్టి దేశాభివృద్ధిని గోరువా

రాభాషకు చేయూఁత నొసంగి గౌరవించుచుండవలయును. గౌరవమను నది మాటలలోఁ గాక మనోవాక్కాయములచే కనఁబఱుపవలయును. అట్లు చేయ నంగీకరించునో తత్ఫలము క్రమక్రమముగా స్పష్టమగుచుండును.

భరతఖండమున నెందరో పండితులు గలరు కదా యనవచ్చును. నిజమే. పండితులుగలరు. కాని వారికి గౌరవ మెచ్చట? కొంచెము పండితు లుండినఁ జాలదు. దేశభాషవలె నావాణికిఁ బ్రాముఖ్యస్థాన మొసంగవలయు. అప్పు డన్నిగ్రంథములు పఠనార్హములై మహోపకారము చేయఁజాలును. మతధర్మములు ఎల్లరకుఁ బట్టుపడును. శీల మలవడును.

వంగదేశమున నిపుడు తక్కుభాగములకన్న నాదేవవాణికిఁ దావు విశాలబుద్ధితో నచ్చటివా రొసఁగినట్లు కనుపట్టు. జనసామాన్యమున కుపయోగములగు పరీక్షలు వివిధవిషయములలో నున్నవి. నవద్వీపమునందును, డక్కాయందును దానికిఁ బరీక్షలు గలవు. నిర్బంధములు లేవు. ఇచ్ఛానుసారము తోఁచినవిషయములఁ జదివి పరీక్షకు వెళ్లవచ్చును. క్రమక్రమముగా భాషాపాండిత్యము సంపాదిచుకొనవచ్చును. అట్టియవకాశము లందుండుటంబట్టి యాప్రాంత్యముల జనులలోఁ జాలమంది సంస్కృతమును బఠించుచున్నారు. ప్రాచీనగ్రంథము లన్నియు వృద్ధిదశయం దున్నవి. ఆపరీక్షలు దొరతనమునకే సంబంధించినవి కావు. విద్యార్థు లెచ్చటఁ జదివినను జదువవచ్చును. పరీక్షాస్థానములు పెక్కు లున్నవి. పరీక్షాకాలమున విద్యార్థులకుఁ బెక్కుసదుపాయము లానగరవాసులచేఁ జేయఁబడును. ఇంతియకాక ఉపాధ్యాయులకు గౌరవము కలదు. గౌరవ మనఁగా మాటలచేతఁ గాదు. ద్రవ్యరూపముగఁ బరిణమించును. కాఁబట్టి యొక్కొక్కరు పెక్కుమందివిద్యార్థుల సిద్ధపఱచి పరీక్షలకు బంపుచున్నారు.

ఈపద్ధతినే దొరతనమువారు నవలంబించిరి. పరీక్షలను సకలశాస్త్రములలో నేర్పఱచిరి. వయోనియమ మక్కఱలేదు. ఎచ్చటఁ బఠించినను బఠింపవచ్చును. పరీక్షలో కృతార్థుఁ డైనం జాలును. ఉపాధ్యాయగౌరవ మాదొరతనపుఁ బరీక్షలలో జరుగుచున్నది. ఇట్లుండుటఁబట్టి యందు దేవభాష విశేషముగా వ్యాపించినది. జనసామాన్యమున కద్దానియందు మిగుల గౌరవము కలదు. దాన నవీనగ్రంథములు వెలువడుచున్నవి. ప్రాచీనగ్రంథములకు నవీనవ్యాఖ్యలు చేయఁబడుచున్నవి. అవి పాఠ్యగ్రంథములుగ, నేర్పఱుపఁబడుచున్నవి. దాన విద్యార్థులకు నుపాధ్యాయులకు నుత్సాహము గలుగుచున్నది.

దక్షిణదేశమున నాపద్ధతి గానరాదు. పండితాఖండలు గలరు. ఏమిలాభము? సభలో వాక్పారుష్యమును జూపుదురు. గ్రంథరచనకు వారి కవకాశము బొత్తిగా లేదు. వారి కాపాండిత్యము కష్టజీవిక కాధారమగుటఁ బట్టి విసుగు గలుగఁజేయుచున్నది. కాశ్యాదిమహానగరములకుం బోయి చదివివచ్చుట తగ్గుచున్నది. అట్టిపండితులు మరణించిన వెనుక వారివంటివా రుండుట చాల తక్కువగాఁ గనుపట్టుచున్నది.

దొరతనపుఁ బరీక్ష లన్నను నియమములు మెండు. దాన దేవభాష యెల్లరకు సులభసాధ్యము కానేరదు. దానిచే లాభముగూడ నంతియే. పరీక్షలు విద్యార్థులకు ప్రోత్సాహము నొసగుచుండవలయు. అప్రాయనిపించరాదు. కాఁబట్టి నవద్వీపాదుల పరీక్షలవలెఁ బ్రజలే యొక్కష నేర్పఱచి పరీక్షలు చేయవలయును. పరీక్షాస్థానములు విశేషముగా నుంచవలయును. అచ్చటి సత్పురుషు లాకాలమున నుచితముగ నన్నదానము చేయునట్టి పద్ధతుల నొనరింపవలయు. పరీక్షాగ్రంథములు జనసామాన్యమునకు భాష యలవడఁజేయునవిగా నుండవలయు. తర్కవ్యాకరణములే గాక యితరశాస్త్రములు, స్మృతులు, పురాణములు గూడ పరీక్షలలో నుండవలయు. పరీక్షకు విద్యార్థులను బంపువారికి ద్రవ్యగౌరవరూపమగు బహుమానము– విద్యార్థులకు బిరుదము– లుండవలయును.

దేవభాషతోటి దేశభాషయు నించుక పఠనార్హముగ నుండవలయు. పరీక్షలనఁగా విద్యార్థి క్రమముగాఁ బఠించి యుత్తీర్ణుఁ డగునట్లుండవలయు. ప్రతివిషయమునందును మధ్యమోత్తమోత్తమతమ పరీక్షలుండవలయు. బిరుదములు నట్టే యుండవలయు. తొలిపరీక్షకుం బోవు విద్యార్థికి సులభతమముగను, రెండవది సులభముగను, మూఁడవది యించుక కష్టముగ నుండవలయునే గాని మనస్సు చెదఱునట్లు, గుండెలు బ్రద్దలగునట్లు, ఉత్సాహముడుగంటునట్లు ఉండరాదు. ఇట్టి యేర్పాటులు చేసినయెడల దేవభాష పెక్కుముఖముల నావహించి విహరింపఁగలదు. మతగ్రంథములు వృద్ధి నొందఁగలవు. దాన నైకమత్యము సద్బుద్ధి సత్ప్రవర్తనము, గురు దేవతాభక్తి వృద్ధినొందఁగలవు. అప్పు డాదేశస్థితి బాగడఁదగియుండును

మనలో నెన్నెన్నిరీతులనో ధర్మములను జేయుచున్న మహనీయులు గలరు. అట్టివా రీవిషయము నాలోచించినట్లు కనుపట్టు. ఈధర్మమున కారంభింతురేని సకలహైందవధర్మములు చక్కఁగా నభివృద్ధి నొందఁగలవు. ఎంతకాలము దీనిం ద్రుణీకరింతురో యంతకాలము ప్రాచీనధర్మములు వృద్ధి నొందఁజాలక పోవుటయే గాక నశించుచు నుండును. ఇంతియే గాక స్వమతాభిమాన మడుగంటును. కుబుద్ధు లెక్కువయగును. గురుభక్తి దేశభక్తి రాజభక్తి దైవభక్తి తగ్గుచుండును.

కావున నాంధ్రమహాజనులారా! మనదేశమున సంస్కృతశాస్త్రపరీక్షలు మహాజనుల పక్షమున జేయుట కేర్పాటు లొనరింపుడు. పండితులు వృద్ధియగుదురు. ప్రాచీనసద్గ్రంథములు వృద్ధినొందును. ప్రతిజాతివారును సంస్కృతాంధ్రములలో గొలదిగనో గొప్పగనో పాండిత్యము సంపాదింపఁజాలుదురు. దానఁ బ్రజలయందు మతాభినివేశము పాదుకొనును. దానిచే సత్ప్రవర్తనము బాలుర కలవడును. సకల విద్యలు కళలు మనదేశమున విహరింపఁగలవు. అంతకంటెఁ బురుషార్థ మేది కావలయును. ఇదియే స్వరాజ్యసంపాదనమునకు గాని స్వారాజ్యసంపాదమునకు గాని అనువగు త్రోవయని మనవి.

మతము - సంగీతము

వింజమూరి వరాహ నరసింహాచార్యులు గారు

శ్లో. చైతన్యం సర్వ భూతానాం వివృతం జగదాత్మనా, నాదబ్రహ్మ తదానన్ద మద్వితీయ ముపాస్మహే.

శ్రీయఃపతి సంకల్పమాత్రంబున నిఖిల చరాచర ప్రపంచంబును స్వేదోద్భేద జరాయ్వణ్డజములను నాలుగువిధములచే సృజించెను. అందు మానవకోటి తక్కుంగల ప్రాణులకన్న జ్ఞానమనుశక్తిచే నుత్కృష్టతను పొందినది. జ్ఞానాభివృద్ధివలన సదసద్వివేకచతురులై వేదాంతయుతమత ప్రవర్తకులై శ్రీమన్నారాయణుని చేరుదురు. ఇట్టి జ్ఞానావలంబనకరము లగు విద్యలందు ఆధ్యాత్మికతత్వనివేదనసమర్థంబగు విద్యలలో సంగీతవిద్య యనున దొకటి. భగవంతుని యనంతలీల లనుభవింపఁజేయు నీవిద్యాప్రభావ మెఱింగిన మహానుభావులుండ నే నీవ్యాసమును వ్రాయగడంగుటకు మన్నింతురు గాక!

సంగీతమునగల మహాశక్తి ప్రపంచమున నీశ్వరుని భావరాగముల నుద్బోధించుటయే! మానవునిమాటయేల? గోవులు సర్పములు మున్నగు జ్ఞానవిహీనజీవులే సంగీతమునకు వశము లనుమాట మరువ నగునా? పాములు నాగస్వరమున కెట్లు తల నుంకించుచు పాములబట్టువాని కెట్లు వశము లగుచున్నవో మనము చూచుట లేదా? మురళీనాద ప్రభావవశమున గోవులు శ్రీకృష్ణుని బరివేష్టించి యమాయికానంద మనుభవింపగలిగిన వని పురాణవిదితము. తోడిరాగప్రభావమును వర్ణించుచు "దవ్వుననున్న వివిధస్థానములనుండి లేళ్లు వినుటకుఁ బరువిడి యద్దాని విని"నట్లు సంగీతగ్రంథముల వ్రాయబడినది అసత్యమా? మృగాదులమాటయే యిట్లుండ జ్ఞానాతిశయముగల మానవకోటి సంగీతమునకు వశులగుదురన్న నాశ్చర్యమేమి? రాళ్లు మున్నగువానిని సైతము కరగించుశక్తిగల సంగీతము మానవుని భావరాగముల నరికట్టి శాశ్వతానందమున నుంచుననుట వింత యగునా? నవరసయుతమైన నాదము మానవుని నిశ్చేష్టితునిగఁ జేయఁజాలకఁ బోవునా? వీణెమాటయేల? నాగస్వరపు ధ్వనిని వినినంతనే ప్రశాంతమగు నానంద మెవరికి కలుగదు? కావుననే ఎట్టి శుభకార్యములందైనను మంగళకరమైన ఈ వాద్యమునే మనవారు వాడుచుండిరి. పిల్లనగ్రోవియొక్క చల్లని వెన్నెలవంటి నాద మెంత సుఖముగ నుండును యుద్ధసమయముల భేరీపటహాడిండిమ దుందుభి శంఖాది వాద్యముల ప్రభావము వర్ణనాతీతము. శత్రువులకు దనప్రాణముల నర్పించుటకు వెరువనంతటి త్యాగశక్తి దేశోద్ధరణదీక్ష కలుగఁజేయున దీసంగీతమే!

సంగీతము మానవుల మనస్సుల నరికట్టి సత్స్వభావమునుద్బోధించుశక్తికలది. కావునఁ బ్రతిజాతియు బ్రతిమానవుఁడు దమతమ మతానుసారము ఈవిద్యకు వశులై యద్దానిని దమతమ మతము స్థిరత్వము వ్యాపకముపొందుటకై యుపయోగించుచుండిరి. భారతీయులు ప్రథమము నుండియు నీవిద్యను యాధ్యాత్మికభావమునఁ బ్రాధాన్యమిచ్చిరే కాని భౌతికవిషయములఁ గాదు.

శ్లో. గాయం శ్చరి త్రాణి రథాంగపాణేః
  నృత్య న్నిరస్తా ఖిలకర్మబంధః
  నిరంకుశ స్సర్వసమో విరాగీ
  కైవల్య మభ్యేతి ముకుంద భక్తః.

అను నారదస్మృతివలన సర్వవస్తువులందు వాసుదేవభావనచేతను మనోవాక్కాయ కర్మలచేతను దేవుని భజించునట్టి భక్తిని బోధింపదగు మోక్షసాధనము సంగీతమునకన్న వేరు లేదని తెలియుచున్నది. గాన విద్య రాగద్వేషాదుల నరికట్టి నిశ్చలభక్తిని బురిగొల్పి భగవత్సాక్షాత్కారమునకు హేతువైనది. కావున మతమున కిది కూడ నావశ్యక మగుచున్నది.

ఇట్లే పాశ్చాత్యులుకూడ దమతమ దేవాలయములలో నేమి ప్రార్థన మందిరములలో నేమి సంగీతము నుపయోగించుచుండిరి. గానమును వినుచుండినంతకాలము మనస్సునకు స్థిరత్వము ఏకవాంఛ ఘటిల్లును. కావున నద్దానిఁ బ్రతిజాతియు మతసంరక్షణకు కొఱకు నుపయోగించుచుండి రనవచ్చును. తదితరజాతులకన్న భారతీయులు ముందునకు జని లోకము లన్నియు నాదబ్రహ్మవశము లని కనుఁగొని—"ఓంకార ప్రభవా స్స్వరాః, ఓంకార ప్రభవా వేదాః ఓమిత్యేకాక్షరం బ్రహ్మ

అను మున్నగువానిని నిర్దేశించి పరమాత్మయన నోంకార స్వరూపమే యనియు నాదోపాసన ప్రణవవిజృంభణమే కావున నాదమునకు బరమాత్మకు భేదము లేదనియు జెప్పుచుండిరి.

శ్లో. కావ్యాలాపాం శ్చ యేకేచి ద్గీతాని సకలానిచ
శబ్దమూర్తిధర స్యైతే విష్ణో రంశా మహాత్మనః.

అని శ్రీ విష్ణుపురాణమున జెప్పబడినట్లు శబ్దరూపకమైన కావ్యములు సంగీతము భగవంతుని యానంద మొనగూర్చునని తెలియవలయు. ఇట

“ ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్ ”

అనుటచే నానందమనఁగ బ్రహ్మానుభవమే కావున మతము మానవుని శాసించి భగవంతుని జేరునట్లు చేయుపనినే సంగీతముకూడ చేయుచున్నదని తెలియవలయును.

ఇట్లే గానవిద్య మానవునకు పరమాత్మానుభవము కలిగించి శ్రీమన్నారాయణుని సాన్నిధ్యముఁ బ్రసాదించును. కావున మత మీ సంగీతము నొక యాధారముగ జేసికొనిన దనవచ్చును. ఎట్లన జీవాత్మకు ప్రకృతి సంబంధములో మంచి జ్ఞానముతో గూడిన మనుష్యశరీరము తటస్థించినప్పుడు భగవద్ధ్యాన భగవదారాధనాది సత్కర్మలే చేయవలయునని ప్రతిమతము బోధించును. ఇట్టివానిచే భగవత్ప్రాప్తియే పురుషార్థమని వ్యక్తమగుటచేత నాదమున చిత్తవృత్తుల భోగ్యవిషయములందు ప్రవర్తింపనీయక పురుషార్థ ప్రాప్తికరముగ నగుటచేత నీపనినే నెఱవేర్చుచున్నదగుటచే మతమున కిదికూడ సహకారి యగుచున్నది. కావుననే శ్రీ శంకర రామానుజాది మతప్రవర్తకులేమి- చైతన్య తులసీంద్రులు మొదలగు తత్త్వవేత్తలేమి- త్యాగరాజు మొదలగు భక్తవరులేమి గానము నాధారముగ జేసికొని తమతమ మతములను విజృంభింపజేయగలిగిరి. శ్రీమద్రామానుజాది మతప్రవర్తకులు పాశురములు మున్నగు భక్తితత్త్వకీర్తనములను ద్రావిడమున గానముచేసి మార్గావలంబకులైరి. 15-వ శతాబ్దమున చైతన్యుఁ డుత్తర హిందూస్థానమునందు తనసంగీతకౌశల్యముచే భక్తిప్రబోధము గావించెను. రామాయణతత్త్వమును పాడి హిందీలోకమునకు మార్గదర్శకుడైనట్టి తులసీదాసు నెవ రెఱుగరు? భారతీయులవలె- హెబ్రూలు- చైనాదేశస్థులు- పారసీకులు- జపాను మున్నగు దేశములవారుకూడ సంగీతమును ప్రార్థనస్థానములం దుపయో[illegible] భగవత్సంబంధములైన కీర్తనములచేతనో సృష్టికర్తను తెలి యుటలో పరమోపకారకమైనదిగ నిప్పటికిని యెంచుచున్నారు.

ఇక సంగీత మెట్లు భగవద్ధ్యానకర మగుచున్నది యను మానవుల చిత్తవృత్తులను భౌతికవిషయములందు ప్రవేశింపనీయక యుత్కృష్టమైన భగవ దనుభవజ్ఞా దాయినియై మానవుని భగవత్సాన్నిధ్యమునకు గొంపోవు మార్గములలో ప్రణవోపాసన మొదలగు సాధనములకన్న నీ సాధన మెట్లు ప్రాధాన్యమైనదియును తెలిసికొందము. జీవునకు స్థూలసూక్ష్మ కారణములను మూడు శరీరములు కలవు. ఒకపాత్రలో కొంచము నీళ్లుపోసి దానిలోఁ జక్కెర వేసిన నది కరిగిపోవును. ఆనీటిలో గుడ్డ నద్దిన గుడ్డ తడిసి ఈ తడిగుడ్డలో నీరున్న నీటిలో జక్కెర యున్న వ్యాపించియుండును. ఇట్లే స్థూలశరీరము స్థూలపంచభూతములచే నేర్పడియుండును. సూక్ష్మశరీరము సూక్ష్మమగునవియును - స్థూలశరీరపువానికన్న శీఘ్రగమనము కలిగినవియును- అగు అణువుల తరంగములచే నేర్పడియుండును. కారణశరీరము సూక్ష్మశరీరముకంటె నతిసూక్ష్మమై స్థూలసూక్ష్మశరీరములందు తడిగుడ్డనీటిలో జక్కెర నిండియుండునట్లు వ్యాపించియుండును. సూక్ష్మశరీరమందు స్థూలపదార్థములలో కఠిన పదార్థములు ద్రవపదార్థములు వాయుపదార్థములు ఆకాశపదార్థములు (Ethers) అనునట్టి పరిణామములు గల వివిధ సూక్ష్మపదార్థము లన్నియును చేరియుండును. ఈ వివిధ పరిణామములుగల అణువులు వానివాని గమన వేగమున సంచరించుచు సంగీతపు అణువుల కదలికవలన నేర్పడిన కెరటజాలముల జక్కగ గ్రహించుచుండును. ఇట్టివి స్థూలమగున (Coarser) వాశాబద్ధములుగను సూక్ష్మమగునవి ప్రేమాబద్ధములుగను అగుచున్నవి. పదార్థపణువులగను చలనమువలె చిత్తవృత్తులు చలించును. కావున సూక్ష్మభూతపణువుల గమనమువలన చిత్తవృత్తు లేర్పడుటచే శ్రోత సంగీతమునగల భావరాగము లనుభవించును. కావుననే సంగీతము మానవుని చిత్తవృత్తుల నరికట్టి తన భావరాగముల నుద్బోధింపగలుగుచున్నది. మానవుని కర్ణము భౌతికమందుగల గాలినుండి వచ్చిన శబ్దతరంగముల మాత్రమే వినగలుగును. కావున నియ్యది దివ్యదృష్టికి మాత్రము గోచర మగును. పెక్కు స్వరసమూహములు పలుకునప్పుడు కదలికగల పెక్కుతరంగము లుద్భవించును వినిని సూక్ష్మశరీరపు స్థూలభూతపు అణువు లనుభవించు

ను. శ్రావ్యమైన శ్రుతులమాత్రము సూక్ష్మశరీరపు సూక్ష్మ భూతపణువు లనుభవించును.

ఇట ధ్వని శ్రుతులు వీనికిగల భేదమును తెలిసికొందము. నియమానుసరణము కానివియును కలసినవియును అగు శబ్దతరంగములవలన నివి కలుగును. రైలుబండి పోవునప్పుడు కలుగున దీ ధ్వనియే. ఇట్టిధ్వని చెవికి కఠోరముగ నుండును. కాని శ్రుతి నియమముగలవేగముతోను శ్రావ్యమైన నాద తరంగములచేతను గలుగును ఇట్టిశ్రుతులు చెవికి వినసొంపుగ నుండి హృదయమును పల్లవింపజేయును. ఇవి చెవికి వినబడునట్టియును (ఆహతనాదము) వినబడనవియును (ఆనాహతనాదము) కూడ గలవు. సూక్ష్మశరీరమున చిత్తమునకు గ్రాహ్యమైన శ్రుతులు ఆహతనాద మగుచున్నవి. చెవికి గ్రాహ్యముకానివి- అనఁగా అనాహతనాదమును- ఋషులు మున్నగువా రనుభవింతురు. సంగీతమునందున్న సూక్ష్మభేదములుకల శ్రావ్యమైనశ్రుతులను సూక్ష్మశరీరపు సూక్ష్మభూతపణువులును, స్థూలభేదములను స్థూలభూతపణువులును గ్రహించును. కావుననే యీరహస్య మెఱింగినవాఁడు తన కైమ్యెఫలితములు కావలయునో అయ్యా పరిణామముగల ధ్వన్యాకుల జేర్చుకొని. మంత్రము లని చెప్పుకొనుచు తనకోరికల నెఱవేర్చుకొనును. ఆయా మంత్రము లాతనికోరికల బట్టి ఫలితము లిచ్చును. దయ్యములు మున్నగువానిఁ బోగొట్టువారి కట్టిమంత్రము లట్టి ఫలములనే యిచ్చును. భగవద్విషయమైక మంత్రములు భగవంతుని సాన్నిధ్యమును ప్రసాదించును. గాయత్రీమంత్ర మిట్టిది కాదా? వాంఛల ననేకవిధములైన పరిణామము కలవిగ జేసికొనవచ్చును. కావున సంగీతమునగల సూక్ష్మ భావములను కలుగజేయునట్టి త్యాగము అమాయకపను రాగము భగవద్ధ్యానము లీనత్వము మున్నగు సూక్ష్మ భావము లానందమయకోశము [illegible] నాద తరంగ ప్రభావముచే మానవుడు [illegible] కాగలడు.

ఇట్లు సంగీతము భారతదేశమందేమి పాశ్చాత్యదేశములందేమి మతములకు తో డగుచున్నది. పాశ్చాత్యదేశపు సంగీతముకన్న భారతదేశపు సంగీతము మిగుల భగవద్ధ్యానపర మగుచున్నదని చెప్పగలను. వీణ వేణువు మున్నగు వాద్యములేమి- భేరి దుందుభి డిండిమ శంఖాది వాద్యములేమి - మానవుని చిత్తవృత్తుల నరికట్టి సూక్ష్మ కారణశరీరముల సూక్ష్మాణువులందు చలనము కలిగించి ఆత్మను విజృంభింపజేసి భగవంతునియెడల ఆత్మైకసంధానమును కలుగజేయును. నిశ్చలమైన ధ్యానయుతుల మగుటకున్న స్థూలశరీరమందు దుర్వాంఛలు రాగద్వేషాదులు మున్నగు భౌతికవిషయము లన్నియు నడ్డుపడి మానవుని మనస్సును హరించి చంచలింపజేయుచున్నవి. అప్పుడు నిశ్చలభక్తి నొనగూర్చునది సంగీతమే! వేదాంతయుతమైన నాదవిద్య ఇట్టివాని కవకాశ మియ్యక స్వకీయమైన భావరాగములను మానవునియందు పురికొల్పి యాతని శాంతిపరచి తన భావములందు లీనము గావించి నిశ్చలధ్యానయుతునిగ జేయగలుగుచున్నది. మానవునియెడ మత మెందులకు పాటుపడుచున్నదో ఆ పనినే సంగీతముకూడ జేయుచు నిశ్చలధ్యానయుతునిగ జేయు తక్కిన సాధనములకన్న మిన్నయై మోక్షమార్గమునకు ప్రధానకారణమై మతమునకు మహోపకారి యగుచున్నది. ఒండొంటి సహాయమువలననే మతము సంగీతవిద్య కూడ నుత్కృష్టతను పొందుచున్నవి. ఇట్లు నాదవిద్యసహాయమున మతము మానవుని శ్రీమన్నారాయణుని యనుభవించు వేదాంతునిగఁ జేసి తరింపఁజేయునను నట్టి సంగతు లింకను పెక్కు లూహ్యములు.

త్రాషుర తైలము

తామర, తీట, దురద మొదలగువాటికి మంచి మందు

డబ్బీ 1-కి వెల అణాలు 0-6-0 మాత్రమే డజను 1-కి రూ 4-0-0 మాత్రమే

109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి. అమృతాంజనం డిపో, 7 తంబుశెట్టివీధి, మద్రాసు.

అను మున్నగువానిని నిర్దేశించి పరమాత్మయన నోంకార స్వరూపమే యనియు నాదోపాసన ప్రణవవిజృంభణమే కావున నాదమునకు బరమాత్మకు భేదము లేదనియు జెప్పుచుండిరి.

శ్లో. కావ్యాలాపాం శ్చ యేకేచి ద్గీతాని సకలానిచ
శబ్దమూర్తిధర స్యైతే విష్ణో రంశా మహాత్మనః.

అని శ్రీ విష్ణుపురాణమున జెప్పబడినట్లు శబ్దరూపకమైన కావ్యములు సంగీతము భగవంతుని యానంద మొనగూర్చునని తెలియవలయు. ఇట

"ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్"

అనుటచే నానందమనఁగ బ్రహ్మానుభవమే కావున మతము మానవుని శాసించి భగవంతుని జేరునట్లు చేయుపనినే సంగీతముకూడ చేయుచున్నదని తెలియవలయును.

ఇట్లీ గానవిద్య మానవునకు పరమాత్మానుభవము కలిగించి శ్రీమన్నారాయణుని సాన్నిధ్యముఁ బ్రసాదించును. కావున మత మీ సంగీతము నొక యాధారముగ జేసికొనిన దనవచ్చును. ఎట్లన జీవాత్మకు ప్రకృతి సంబంధములో మంచి జ్ఞానముతో గూడిన మనుష్యశరీరము తటస్థించినప్పుడు భగవద్ధ్యాన భగవదారాధనాది సత్కర్మలే చేయవలయునని ప్రతిమతము బోధించును. ఇట్టివానిచే భగవత్ప్రాప్తియే పురుషార్థమని వ్యక్తమగుటచేత నాదమున చిత్తవృత్తుల భోగ్యవిషయములందు ప్రవర్తింపనీయక పురుషార్థ ప్రాప్తికరముగ నగుటచేత నీపనినే నెఱవేర్చుచున్నదగుటచే మతమున కిదికూడ సహకారి యగుచున్నది. కావుననే శ్రీ శంకర రామానుజాది మత ప్రవర్తకులేమి- చైతన్య తులసీంద్రులు మొదలగు తత్త్వవేత్తలేమి- త్యాగరాజు మొదలగు భక్తవరు లేమి గానము నాధారముగ జేసికొని తమతమ మతములను విజృంభింపజేయగలిగిరి. శ్రీమద్రామానుజాది మతప్రవర్తకులు పాశురములు మున్నగు భక్తితత్త్వకీర్తనములను ద్రావిడమున గానముచేసి మార్గావలంబకులైరి. 15-వ శతాబ్దమున చైతన్యుఁ డుత్తర హిందూస్థానమునందు తనసంగీత కౌశల్యముచే భక్తిప్రబోధము గావించెను. రామాయణతత్త్వమును పాడి హిందీలోకమునకు మార్గదర్శకుడైనట్టి తులసీదాసు నెవ రెఱుగరు? భారతీయులవలె- హెబ్రూలు- చైనాదేశస్థులు- పారసీకులు- జపాను మున్నగు దేశములవారుకూడ సంగీతమును ప్రార్థనస్థానములం దుపయో[illegible] భగవత్సంబంధములైన కీర్తనములచేతనో సృష్టికర్తను తెలియుటలో పరమోపకారకమైనదిగ నిప్పటికిని యెంచుచున్నారు.

ఇక సంగీత మెట్లు భగవద్ధ్యానకర మగుచున్నదియును మానవుల చిత్తవృత్తులను భౌతికవిషయములందు ప్రవేశింపనీయక యుత్కృష్టమైన భగవదనుభవజ్ఞానదాయినియై మానవుని భగవత్సాన్నిధ్యమునకు గొంపోవు మార్గములలో ప్రణవోపాసన మొదలగు సాధనములకన్న నీ సాధన మెట్లు ప్రాధాన్యమైనదియును తెలిసికొందము. జీవునకు స్థూలసూక్ష్మ కారణములను మూడు శరీరములు కలవు. ఒకపాత్రలో కొంచము నీళ్లుపోసి దానిలోఁ జక్కెర వేసిన నది కరిగిపోవును. ఆనీటిలో గుడ్డ నద్దిన గుడ్డ తడిసి ఈ తడిగుడ్డలో నీరున్న నీటితో జక్కెరయున్ను వ్యాపించియుండును. ఇట్లే స్థూలశరీరము స్థూలపంచభూతములచే నేర్పడియుండును. సూక్ష్మశరీరము సూక్ష్మమగునవియును - స్థూలశరీరపువానికన్న శీఘ్రగమనము కలిగినవియును- అగు అణువుల తరంగములచే నేర్పడియుండును. కారణశరీరము సూక్ష్మశరీరముకంటె నతిసూక్ష్మమై స్థూలసూక్ష్మశరీరములందు తడిగుడ్డనీటిలో జక్కెర నిండియుండునట్లు వ్యాపించియుండును. సూక్ష్మశరీరమందు స్థూలపదార్థములలో కఠిన పదార్థముల ద్రవపదార్థములు వాయుపదార్థములు ఆకాశపదార్థములు (Ethers) అనునట్టి పరిణామములు గల వివిధ సూక్ష్మపదార్థము లన్నియును చేరియుండును. ఈ వివిధ పరిణామములుగల అణువులు వానివాని గమన వేగమున సంచరించుచు సంగీతపు అణువుల కదలికవలన నేర్పడిన కెరటజాలముల జక్కగ గ్రహించుచుండును. ఇట్టివి స్థూలమగున (Coarser) వాశాబద్ధములుగను సూక్ష్మమగునవి ప్రేమాబద్ధములుగను అగుచున్నవి. పదార్థపణువులగను చలనమువలె చిత్తవృత్తులు చలించును. కావున సూక్ష్మభూతపణువుల గమనమువలన చిత్తవృత్తు లేర్పడుటచే శ్రోత సంగీతమునగల భావరాగము లనుభవించును. కావుననే సంగీతము మానవుని చిత్తవృత్తుల నరికట్టి తన భావరాగముల నుద్బోధింపగలుగుచున్నది. మానవుని కర్ణము భౌతికమందుగల గాలినుండి వచ్చిన శబ్దతరంగములను మాత్రమే వినగలుగును. కావున నియ్యది దివ్యదృష్టికి మాత్రము గోచర మగును. పెక్కు స్వరసమూహములు పలుకునప్పుడు కదలికగల పెక్కుతరంగము లుద్భవించును వీనిని సూక్ష్మశరీరపు స్థూలభూతపు అణువు లనుభవించు

ను. శ్రావ్యమైన శ్రుతులమాత్రము సూక్ష్మశరీరపు సూక్ష్మభూతపణువు లనుభవించును.

ఇట ధ్వని శ్రుతులు వీనికిగల భేదమును తెలిసికొందము. నియమానుసరణము కానివియును కలసినవియును అగు శబ్దతరంగములవలన నివి కలుగును. రైలు బండి పోవునప్పుడు కలుగున దీ ధ్వనియే. ఇట్టిధ్వని చెవికి కఠోరముగ నుండును. కాని శ్రుతి నియమముగలవేగముతోను శ్రావ్యమైన నాద తరంగములచేతను గలుగును ఇట్టిశ్రుతులు చెవికి వినసొంపుగ నుండి హృదయమును పల్లవింపజేయును. ఇవి చెవికి వినబడునట్టియును (ఆహతనాదము) వినబడనవియును (అనాహతనాదము) కూడ గలవు. సూక్ష్మశరీరమున చిత్తమునకు గ్రాహ్యమైన శ్రుతులు ఆహతనాద మగుచున్నవి. చెవికి గ్రాహ్యముకానివి- అనఁగా అనాహతనాదమును- ఋషులు మున్నగువా రనుభవింతురు. సంగీతమునందున్న సూక్ష్మభేదములుకల శ్రావ్యమైనశ్రుతులను సూక్ష్మశరీరపు సూక్ష్మభూతపణువులును, స్థూలభేదములను స్థూలభూతపణువులును గ్రహించును. కావుననే యీరహస్య మెఱింగినవాఁడు తన కైర్యోఫలితములు కావలయునో అయ్యాపరిణామముగల ధ్వన్యాకుల జేర్చుకొని. మంత్రము లని చెప్పుకొనుచు తనకోరికల నెఱవేర్చుకొనును. ఆయా మంత్రము లాతనికోరికల బట్టి ఫలితము లిచ్చును. దయ్యములు మున్నగువానిఁ బోగొట్టువారి కట్టిమంత్రము లట్టిఫలములనే యిచ్చును. భగవద్విషయైక మంత్రములు భగవంతుని సాన్నిధ్యమును ప్రసాదించును. గాయత్రీమంత్ర మిట్టిది కాదా? వాంఛల ననేకవిధములైన పరిణామము కలవిగ జేసికొనవచ్చును. కావున సంగీతమునగల సూక్ష్మభావములను కలుగజేయునట్టి త్యాగము అమాయకపను రాగము భగవద్ధ్యానము వీనత్వము మున్నగు సూక్ష్మభావము లానందమయకోశమున నుద్భవించుటచే నాద తరంగ ప్రభావముచే మానవుడు దేవలోకానుభవవర్తి కాగలడు.

ఇట్లు సంగీత మీదేశమందేమి పాశ్చాత్యదేశములందేమి మతమునకు దోడగుచున్నది. పాశ్చాత్యదేశపు సంగీతసరణికన్న భారతదేశపు సంగీతము మిగుల భగవద్ధ్యానకర మగుచున్నదని చెప్పగలను. వీణ వేణువు మున్నగు వాద్యములేమి- భేరి దుందుభి డిండిమ శంఖాది వాద్యములేమి - మానవుని చిత్తవృత్తుల నరికట్టి సూక్ష్మకారణశరీరముల సూక్ష్మాణువులందు చలనము కలిగించి ఆత్మను విజృంభింపజేసి భగవంతునియెడల ఆత్మైకసంధానమును కలుగజేయును. నిశ్చలమైన ధ్యానయుతుల మగుదుమన్న స్థూలశరీరమందు దుర్వాంఛలు రాగద్వేషాదులు మున్నగు భౌతికవిషయము లన్నియు నడ్డుపడి మానవుని మనస్సును హరించి చంచలింపజేయుచున్నవి. అప్పుడు నిశ్చలభక్తి నొనగూర్చునది సంగీతమే! వేదాంతయుతమైన నాదవిద్య ఇట్టివాని కవకాశ మియ్యక స్వకీయమైన భావరాగములను మానవునియందు పురికొల్పి యాతని శాంతిపరచి తన భావములందు లీనముగావించి నిశ్చలధ్యానయుతునిగ జేయగలుగుచున్నది. మానవునియెడ మత మెందులకు పాటుపడుచున్నదో ఆ పనినే సంగీతముకూడ జేయుచు నిశ్చలధ్యానయుతునిగ జేయు తక్కిన సాధనములకన్న మిన్నయై మోక్షమార్గమునకు ప్రధానకారణమై మతమునకు మహోపకారి యగుచున్నది. ఒండొంటి సహాయమువలననే మతము సంగీతవిద్య కూడ నుత్కృష్టతను పొందుచున్నవి. ఇట్లు నాదవిద్యసహాయమున మతము మానవుని శ్రీమన్నారాయణుని యనుభవించు వేదాంతునిగఁ జేసి తరింపఁజేయునను నట్టి సంగతు లింకను పెక్కు లూహ్యములు.

త్రాషర తైలము
తామర, తీట, దురద మొదలగువాటికి మంచి మందు
డబ్బీ 1-కి వెల అణాలు 0-6-0 మాత్రమే డజను 1-కి రూ 4-0-0 మాత్రమే
109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి.　అమృతాంజనం డిపో,　7 తంబుశెట్టివీధి, మద్రాసు.

మర్మకవిత్వము

దువ్వూరి రామిరెడ్డి గారు

పాశ్చాత్యదేశములందు శాస్త్రవిజ్ఞానము పెచ్చుపెరిఁగి లలితకళల స్థానమును సైతము నాక్రమింపఁ జొచ్చెను. కావ్యములయందు మనోమోహనమైన దివ్యానుభూతికి మాఱు మేధోవ్యాపారము అధికారస్థాపనము గావించెను. ఆ తరుణమునఁ బ్రాంసు దేశమునందు నిందుకుఁ బ్రతీకారముగ నొక కవితోద్యమము బయలుదేఱెను. ఆ యుద్యమకారకులు సమకాలీనకవిత్వముతోఁ దృప్తిపడి యుండక యింద్రియముల నంతర్ముఖములఁ గావించి యగాధమును విశాలమునైన సూక్ష్మప్రపంచమును జొచ్చి యందలి యనిర్వచనీయమైన సత్యమును సౌందర్యమును గానము చేసిరి. ఈ తెగకు సంబంధించిన కవులను పాశ్చాత్యులు మర్మ (Mystic) కవు లనియు సాంకేతిక (m.blogists) కవు లనియు నామకరణము గావించిరి. బాడిలేర్ అను ఫ్రెంచికవి యిటువంటి కవిత్వమునకు మొదట మార్గము సిద్ధపఱచెను. అనంతరము వెర్లైన్, మ్యాలర్మ్మి, అనుకవులు సుప్రసిద్ధు లైరి. ఈ మర్మకవిత్వము యూరపుఖండమందుఁ దన ప్రకృతి కనుకూలించిన దేశములం దెల్ల వేరు నాటుకొనెను. జర్మనీదేశమందు డెమ్మెల్ అను యువకకవియు ఆతని యనుచరులును, అయిర్లాండునందు, ఈట్సు యే. యి. ఆర్థరు సిమ్మన్సు, * జేమ్సు, హెచ్. కజిన్సు మున్నగుకవులును ఈమర్మకవిత్వసంప్రదాయమునకు సంబంధించినవారు.

మర్మకవిత్వము సామాన్యముగ గీతి (Lyric) రూపమున నుండును. ఆగీతములందు గానమునకును భావమునకును సమానగౌరవము గలదు; ఒకవేళ గానమే ప్రాధాన్యము వహించిన దని గూడఁ జెప్పుటకు వీలున్నది. కావ్యరూపములలో గీతమె యుత్తమోత్తమ మని కొందఱి యాధునికుల యభిప్రాయము. మర్మకవులు తక్కువ పదములలో నెక్కువగానమును, సూచనలను గర్భీకరింతురు. పాల్ వెర్లైను ఈ తెగకవిత్వమునకు లక్షణముగఁ గ్రింది గీతముల రచించెను.

Music, Music before all things
The eccantric still prefer,
Vague in air, and nothing weighty,
Soluble, yet do not err,
Choosing, words ; still do it lightly,
Do it too with some Contempt ;

* *

Music always, now and ever
Be thy verse the thing that flies
From a soul that's gone, escaping,
Gone to other loves and skies.

ఈ కవిత్వమునకు మర్మకవిత్వ మని యేల పేరు రావలయు ఈకావ్యములయందు సామాన్యప్రజల కగమ్యగోచరము లైన విషయ లుండును. సాధారణముగ నీతరగతి గీతములవస్తువు ఆధ్యాత్మిక యముగ నుండును. కవియొక్క యాంతరంగికానుభవమును విశ్వ నతయు గీతములయం దంకితమై యుండును. కవులయం దాధ్యా స్వభావము నిర్నిద్రము: కావున వారు బహిరింద్రియనిర్ణీతము లైన లను దాఁటి సూక్ష్మప్రకృతినిఁ బ్రవేశించి యందుఁ గలిగిన యను తిని ధ్వనిమూలకముగనో - సూచనగనో - సాంకేతికముగనో - వెలిప్రక ఈమర్మకవిత్వము కేవలము ఆత్మానుభవజనితమును ఆత్మసంభో నై యున్నది. జీవనముయొక్క యవ్వలిగట్టు ఈగీతములందుఁ బొడ చుండును. యూరపుదేశపు సామాన్యజనులకు ఆధ్యాత్మికగ శూన్యము. కావున వారి కీ కవిత్వము మర్మముగఁ దోఁచినది. బాడి కవిత్వము ఆధునికపాశ్చాత్యమర్మకవిత్వమునకు మార్గదర్శక మైన యిదివఱకుఁ దెలిపియుంటిని. ఆతని రచనలలోఁ జాలప్రసిద్ధ యీ క్రింది పద్యములలోని యగాధాశయములను గమనింపుడు.

Earth is a temple, from whose pillared mazes
Murmurs confused of living uttterences rise;
Therein man thro' a forest of symbols paces,
That cotemplate him with familiar eyes.
As prolonged echos, wandering on and on,
At last in one far tenebrous depth unite,
Impalpable as darkness, and as light,
Scents, sounds, and colours meet in unision.

ఈ తెగకవులలో మఱిల ఫ్రెంచివారికిని అయిరిషువారికిని గొ భేదము గలదు. అయ్యది దేశకాలపరిస్థితులకు సంబంధించినది. అ రిషుకవుల కుండినంత ప్రకృతిసాంగత్యము ఫ్రెంచికవులకు లేదు. అం వలన వారి కావ్యములందుఁ గొంత కృత్రిమత పొడకట్టుచున్నది. వా సమకాలీనుఁడైన ప్రసిద్ధ అయిరిషుకవి ఈట్సు రచియించిన యీ క్రిం తేనెగడ్డను జవిచూడుఁడు.

In all poor foolish thigs that live a day
Eternal beauty wandering on her way.

ఈకవి తన యాత్మానుభూతిని పైరెండు పాదములలో యున్నాఁడు; అనంతసౌందర్యమును బ్రతివస్తువునందు సందర్శించి

....................“ సత్కవీశ
భావలోచన మెరుపుగాఁ బడయకున్నఁ
గాంచనేర వంతర్లీనకాంతిసరణి” (కృషీవలుఁడు)

---

* ప్రస్తుతము కజిన్సు గారు అడయారునందలి జాతీయవిశ్వవిద్యాలయమునందు ఇంగ్లీషు అధ్యాపకులుగా నున్నారు.

సత్యము! సత్కవీశుని భావలోచనము గాక, అంతర్లీనకాంతిని సౌందర్యమును తక్కినకన్నులు చూడఁగలుగునా?

మర్మకవిత్వమునం దొకవిధమైన యస్పష్టతయు ననూహ్యమైన భావనేంద్రజాలమును గోచరించుచున్నది. ఆగీతములందు భావములు అంటీయంటక- చిక్కిచిక్కక- దక్కిదక్కక- మనతో దాగుడుమూతలాడుచుండును. "ఆకావ్యమునుండి నీ వేమిగ్రహించితివి?" అని యితరులు ప్రశ్నించినపుడు "ఏమో నేను జెప్పఁజాలను గాని యొకవిధమైన యవ్యక్తమాధుర్యమును, ఆనందమును అనుభవించితిని" అని చెప్పుటకుమాత్రము సాధ్య మగును. కళయొక్క పరమావధియు నిట్టి యనిర్వచనీయ మైన రసానుభూతిని గలిగించుటయే యని యన్నిసంప్రదాయములకు సంబంధించిన రసజ్ఞులును శిల్పులును నిర్ణయించిన విషయమే. "When one art can fully be explained by ancther then, it is a failure" అని రవీంద్రుఁడు కళయొక్క యనిర్వచనీయతను బోధించెను. "It (art) is to be felt! not to be explained." శిల్పము అనుభవింపఁదగినది గాని వివరింపవలసినది గాదని డాక్టరు అవనీంద్రనాథటాగూరు నుడివియున్నాఁడు. ఇట్లనుటవలన నుత్తమశిల్పమునందు వివరించి చెప్ప నలవిగాని యొకవిధమైన రసస్ఫురణము గలదని మనము తెలిసికొనవచ్చును.

అడయారునందు జేమ్సు- హెచ్చి- కజిన్సుగారి యింట నేను మూడు చిత్రపటములను జూచితిని. ఒకటి నందనలాలువసువు రచియించిన "శివనాట్యము." మఱిరెండు కజిన్సుగారు జపానునుండి తెచ్చినవి. వానిలో నొకదానియందు జపానుస్త్రీలు మంచుకాలమునఁ గాగితపు గొడుగులు వేసికొని సంచరించుట చిత్రింపఁబడియున్నది. మఱియొకదానియందు కేవలము సన్ననిగీతలతో — నవియు నే డెనిమి దింటితో నొక జపానుదేశపు స్త్రీముఖము అత్యద్భుతముగ లిఖింపఁబడియున్నది. ఈమూడుచిత్రములు నాహృదయమును హరించినవి. మర్మకవిత్వము (Mystic poetry) యొక్క రహస్యము ఆ చిత్రపటముల మూలమున నేరుగ నామనమున నంకితమైనది. అంతవఱకు ఆకవిత్వములోని యస్పష్టత (Vagueness) యొక్క గుణమును నేను పూర్ణముగ గ్రహింపలేకుంటిని. "శివనాట్యమును" మంచుకాలమున జపానుస్త్రీల సంచారము చిత్రింపఁబడినపటమును సాధారణమైన బొమ్మలపటములవలె పరిస్ఫుటముగ రంగులు పూయఁబడినవి కావు. వానిలోని యాకృతులు మనకు స్పష్టముగఁ బొడకట్టును. ఆయస్పష్టత శిల్పకళానైపుణ్యము యొక్క పరసీమయని తలఁపవలయు నేగాని, అల్పకౌశలముగల చిత్రకారుల వచ్చీరాని బీరకాయపీచుఁదనము గాదు. అట్లు చిత్రించుటకు శిల్పి చాల కళాభిరుచి గలవాఁడుగను, జేయితిరిగినవాఁడుగను, వర్ణసమ్మేళనాది విషయములందుఁ బరిపూర్ణజ్ఞానము గలవాఁడుగను నుండవలయును. ఆ పటములయందలి రూపములనుఁ దిలకించినపుడు మనమనసు గాలిలోఁ దేలిపోవునటులఁ దేలికయై చిత్రసారూప్యమును బొందినట్లుండును. ఆరూపము లేదో యొక యగాధరహస్య వాతావరణమున వెన్నెలరాత్రియందుఁ దేలియాడు మేఘశకలములవలెఁ బొడకట్టును. చూడఁజూడ నవి గాలిలోఁ గఱగిపోవుచున్నవా యేమి యను సంశయముగూడ పొడమును. ఇట్టి యస్పష్టతామాధుర్యమే నాకు మర్మకవిత్వమునఁ దోఁచుచున్నది. రేఖలతో లిఖింపఁబడిన పటమును గాంచినపుడు "ఎన్ని కొద్ది గీరలతో నెంత సుందరమైన యాకృతిని నేర్పరియైన చిత్రకారుఁడు సృజింపఁగలఁడు" అను నాశ్చర్యము దోఁపకమానదు. జపానుకవుల * "హొక్కు" కవిత్వమునందువలె నీ చిత్రపటమునందును అనవసర కళాప్రదర్శనము నా కగపడలేదు. అయినను నందు సౌందర్యమును నిరాడంబరతయుఁ దొలకాడుచున్నవి. అట్టి యస్పష్టతయు సంక్షిప్తతయుఁ గేవలము అనల్పకళానైపుణ్యసాధ్యము లని నేను గ్రహించితిని.

మర్మకవిత్వమునందలి యస్పష్టతను గుఱించిన కొందఱి యభిప్రాయముల నిట సంకలించితిని.

1. And the very perfection of such poetry often appears to depend, in part, on a certain suppression or vagueness of mere subjects, so that the meaning reaches us through ways not distinctly traceable by the understanding.

2. Vagueness is often virtue; a god lives in Walter Pater. A loud; truth cannot be put on one's finger tip.

Yone Noguchi.

3. I think there should be nothing but allusions. The contemplation of objects, the flying image of reveries evoked by them are song.......... To name an object is to take the three quarters from the enjoyment of the poem, which consists in the happyness of guessing little by little; to suggosts, that is the dream.

Jules Huret.

ఈలక్షణములు ముఖ్యముగ గీతకవిత్వమున కన్వయించును.

---

* జపానుకవిత్వ పద్యభేదములందు "హొక్కు" అనునది చాల చిన్నపద్యము. అది పదునేడు నేకాచ్క శబ్దముల పరిమితి గలది. ఈ పద్యములలోని విషయము జపానుదేశస్థులకుఁ దప్ప, ఇతరులకు సాధారణముగ బోధపడనంత సంక్షిప్తముగ నుండును. అందువలననే జపానువాఙ్మయవిమర్శకులు "కవి యెట్టివాఁడో, పాఠకుఁడును నట్టివాఁడుగ నుండవలయును" అని చెప్పుట. హొక్కుపద్యముల రచించుట చాల కష్టమనియు, బాషో అను సుప్రసిద్ధ "హొక్కు" కవి తన జీవితకాలమునందు మూడునూర్ల పద్యములను మాత్రమె రచియింపఁగలిగెననియు యోన్ నొగూచి తెలిపియున్నాఁడు. విషయముఁ దెలుపుట కొక నుదాహరణము ననువదించితిని.

కాలిపోయెను కొంప; రాలెడుపూవు, లెంత నిశ్చలకాంతి నెసగెడు నిపుడు!

తనయిల్లు కాలిపోవు సమయమున రాలెడుపూవుల నిశ్చలకాంతిని గమనింపగల కవిమనస్థితియే యీ పద్యమునందలి విశేషము.

మర్మకవిత్వమును టాల్‌స్టాయి "శిల్పమన నేమి" అను తన గ్రంథమందుఁ జాల తీవ్రముగ ఖండించియున్నాఁడు. అందు కా కవిత్వమునఁ గల యగమ్యగోచరత్వము కారణము. అయినను టాల్‌స్టాయి తర్కమంత సహేతుకముగఁ దోఁపదు. ఆయన ప్రజాపక్షవాది. కావున సామాన్యజనుల కర్థముగాని శిల్పము వ్యర్థమనియు నింద్యమనియు ఆయన యభిప్రాయము. ఈయపూర్వమైన మానదండమును గల్పించి టాల్‌స్టాయి రష్యాదేశమునందలివే గాక యూరపుఖండమునందలి యన్ని దేశముల లలితకళలను దానితోఁ గొలిచి, సరిపడనివానిని తనవిపరీతపు విమర్శనమునకు గురిగావించెను. ఒక పెద్దసౌధమును గాని క్రైస్తవుల ప్రార్థనాలయమును గాని దిలకించినప్పుడు వానిసౌందర్యముఁ దోఁచుటకుఁ బూర్వమే "ఈ కట్టడము లెందరి పాటకపుజనుల నిట్టూర్పులతోడను గన్నీటితోడను, కడుపుమంటలతోడను రూపొందినవో" యను కారుణ్యమా దయాశాలి మెత్తనిమనసును తడిసేయును. కావున టాల్‌స్టాయి నిర్వచనములందుఁ గళాన్యాయ్యానిర్ణయమున కంటెఁ గరుణారసమె యెక్కుడుగ నుండును. ఒకకళయొక్క శ్రేష్ఠత్వము దాని నర్థముచేసికొనఁగల ప్రజలసంఖ్య ననుసరించి యుండుననియు, నట్లుగాక యెవరో కొందఱి భాగ్యవంతులకును గేవలము శిల్పాభిరుచి గలవారికిని మాత్రమె పనికివచ్చు కళ యొకకళగా దనియు నాయన సిద్ధాంతీకరించెను. ఇది చాల యన్యాయ్యమును శిల్పతత్త్వమునకు పరమవిరుద్ధమైన తీర్మానముగను నున్నది. —

మన మొక కావ్యమును జదువునపుడు హృదయము రసాతిరేకమైనదా లేదా యనుదాని ననుసరించియు, అయినయెడల దాని తీవ్రతను బట్టియు ఆకావ్యముయొక్క గుణాగుణములను నిర్ణయింతుము. ఒకప్పుడు కావ్యము రమ్యమైన దయ్యుఁ జదువరిహృదయము సంస్కారపక్వము గానియెడల రసోత్పాదనము గాకపోవచ్చును. ఈరెండుసందర్భములయందును గృతికిని జదువరిస్వభావమునకుం గల సంబంధము ముఖ్యము. కాని "ఇతరు లెంద ఱీకావ్యమును జదివి యానందించిరి?" అను ప్రశ్నపై ఆతని యనుభూతి యాధారపడి యుండవలసిన యక్కఱ లేదు. చిత్రముల విషయముగూడ నిట్లే యూహింపవలయును.

టాల్‌స్టాయి సిద్ధాంత మంగీకరింపఁబడినయెడల లోకమునందలి చాల యుత్తమోత్తమము లగు చిత్రములు కావ్యములు శిల్పములు కట్టడములు ధ్వంసము కావలసియుండును. ఒక రచనయొక్క రసవత్తయుఁ గళానైపుణ్యమును సూక్ష్మబుద్ధిగ్రాహ్యము లగు గుణవిషయములను మెచ్చుకోలేఁది వానిని గ్రహించి తదనురూపానందమును బొందు రసికులసంఖ్యయుఁ దగ్గుచుండును. కావుననే కాళిదాసుని అభిజ్ఞానశాకుంతలము జంగమకతలవలె సామాన్యప్రజానురంజకము కాకుండుట. రసజ్ఞత కుశాగ్రముగ నుండనిదే యుత్తమమైన కళాసృష్టిని మెచ్చుకొనుటకు సాధ్యముగాదు. అట్లు మెచ్చుకొనుటకు శిక్షితమైన యభిరుచియు నవసరము. అట్టి రసజ్ఞత ప్రజాసామాన్యమునందు నభివృద్ధి చెందియుండదు. వారికిఁ దగినశిల్పము లుండనేయున్నవి. ఇంకను గావలసినయెడల అట్టివి వేనవేలుగఁ గల్పించి క్రమక్రమముగఁ బ్రజల యభిరుచిని శిక్షించి యుత్తమశిల్పముల మెచ్చుకొనున ట్లొనరింపవ గాని, యాదర్శమును మాత్రము జనబాహుళ్యమునకుఁ దెలియ క్రిందిమెట్టులోనికి దింపరాదు. మేఘసందేశములోని రామణీయక ఒక పల్లెటూరికాఁపునకు గోచరింపని కారణముచేత దానిని సరస్వతీ యంకపీఠమునుండి క్రిందికిఁ ద్రోయవలసినదేనా?

కాళిదాస భవభూతులు సమకాలీనప్రజల యభిరుచి ననుస వారినాటకములను రచియింపలేదు. అట్లే వారు రచియించి యు యెడల అవి యెల్లకాలమునకు నాదర్శప్రాయములుగ నుండక ప్రజల యభిరుచి మాఱినవెనుక వాని మొగము చూచువా రుండరు. గా శకుంతలనాటకము కాళిదాసుని యభిరుచి ననుసరించి సృష్టింప దగుటచేతనే చిరంజీవియైనది. ఈవిషయము కవులకుఁ దెలియనిది గా తననాటకములోని సారమును భవభూతిమహాకవి తెలిసికొని సమ నుల యజ్ఞానజనితమైన నిరాదరణము నిట్లు తూలనాడెను.

యే నామ కేచి దిహ నః ప్రథయం త్యవజ్ఞాం
జానంతి తే కిమపి తా న్ప్రతి నైష యత్నః
ఉత్పత్స్యతే ఽ స్తి మమ కో ఽపి సమానధర్మా
కాలో హ్యయం నిరవధి ర్విపులాచ పృథ్వీ.

ఈ విశాలప్రపంచమునందు ననంతకాలమునఁ దనతోడి స ధర్మముగలవాఁ డెవ్వఁడైన జన్మించి తననాటకమును జదివి య దింపఁడా యను తలంపు భవభూతిని నూఱడించినది. ఎంతసహ ఎంత స్వార్థత్యాగము! నేఁటికవులు అప్రయాసలభ్య జనరంజకత్వ కయి తమశక్తిని వ్యర్థపుచ్చుచున్నారు.

మాలర్మి ప్రభృతుల కావ్యములలోనిసూచనలను, అస్పష్ట దోషములుగఁ బరిగణించి టాల్‌స్టాయి ఖండించుటయందుఁ దప్పే ఏలయనఁగా నాయనకుఁ దోఁచినట్లును ఆయన భావించినట్లును దా కములేక విమర్శించెను. ఇది చాల గొప్పతనము. కాని సామాన్య మనస్తత్వమును బ్రమాణముగఁ గొని ఆ కావ్యములలోని విషయ వారి కగ్రాహ్యములు గాన దోషము లని తీర్మానించుట సాహస

మనదేశమునందు "మర్మకవిత్వ" మనాది యైనది. దానిని కవిత్వ మని పేర్కొనక యాధ్యాత్మికకవిత్వ మని వ్యవహ దను. ఏలయన ఆలాటిరచనలను మర్మకవిత్వముగ మన మెన్న భావించినది లేదు. హైందవజనసామాన్యమున కవి మర్మములు గా పంచేంద్రియగోచర మగు స్థూలప్రపంచమున కన్న భిన్న మగు యొక యంతఃప్రకృతి గలదనియు, నశించునది పాంచభౌతిక గాని యాత్మ గాదనియు, జన్మాంతరము గలదనియు నేమి దెలియని కూలివానిమొదలు సకలశాస్త్రపారంగతుఁ డగు పండి వఱకు హిందూదేశమున నందఱును విశ్వసింతురు. ప్రతిదినమును బిచ్చమునకు వచ్చు దాసరిగూడ—

"మనది తనది యనుచు నరుడా, మాయలో బడబోకురా
మరణ మొందిన మనది తనది మంటలో దే పోనురా!

బంకమట్టీ యిల్లురా యిది బగ్గిబుగ్గీ యౌనురా
ఆత్మ యొక్కటె బ్రహ్మరూప మ్మంతటా తా నుండురా."

అని పాడుచుండును. కావున మనవారు ఆధ్యాత్మికగీతములను కీర్తనలను మర్మకవిత్వ మని పేర్కొనలేదు.

మొట్టమొదట ఆర్యావర్తమున వేదములయం దీయాధ్యాత్మిక కవిత్వము జన్మించి యుపనిషత్తులయందుఁ బరిపూర్ణత నొందినది. అనుక్షణము విస్తరించుచుండిన వైదికకవి యాత్మబహిః ప్రపంచమునఁ దనివి నొందక, యంతర్ముఖేంద్రియ మై యగాధమైన యమృతానందమున నోలలాడి యాయనుభూతిని వెలికి నిట్టూర్చినది.

"శృణ్వంతు విశ్వే అమృతస్య పుత్రా, ఆయే ధామాని దివ్యాని తస్థుః
వేదాహ మేతం పురుషం మహాన్త మాదిత్యవర్ణం తమసః పరస్తాత్"

అని వైదికఋషి ఘోషించినాఁడు. ఇంతటి మహానందము వెలిపుఱకక కవిహృదయమున నెట్లు దాగియుండగలదు? పిపీలికాది బ్రహ్మపర్యంతముఁగల ప్రాణికోటులను- అమృతసంతానములారా! యని సంబోధించినాఁడు. ఎంతప్రేమ! ఎంతయానందము! ఎంతసత్యము! తాను దర్శించిన తేజస్సు అప్రాకృతము. కావున నది వర్ణింప నలవిగానిది. సామ్యముచే మాత్రము నూహింప సాధ్యమైనది. అదియు విలోమమార్గమున —

"న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం
నేమా విద్యుతో భాంతి కుతో ఒయ మగ్నిః
తమేవ భాంత మనుభాతి సర్వం తస్య భాసా
సర్వ మిదం విభాతి"

ఆత్మానుభవజన్యమైన యిట్టి యపూర్వసత్యములను వైదిక ఋషులు వర్ణించిరి. వారు ఆధ్యాత్మికకవిగురువులు. ప్రథములు.

వివిధమత సంప్రదాయములయందును ఇట్టి కవిత్వ మంకురించి శాఖోపశాఖలుగ నభివృద్ధి నొందినది. వైష్ణవకవుల కీర్తనలయందు రసమాధుర్యములు పొంగి పొరలినవి. ఇందుకుఁ గొన్ని కారణములు గలవు. వైష్ణవులకు భక్తి ప్రధానము. ప్రేమ యాలంబము. ఆత్మకును బరమాత్మకును గల సంబంధమును రాధాకృష్ణుల ప్రేమలీలలుగ సంకేతించి వారు సంకీర్తనము చేసిరి. నేను రచియించిన "రాధయుత్కంఠ" యను ఈ క్రిందిద్విపదను దత్సంబంధసూచకమైన యొక యుదాహరణముగఁ గైకొనవచ్చును.

చల్లనిపన్నీట ◆ జలకంబులాడి
యగరుధూపము వెట్టి ◆ యలకంబులార్చి
నుదుటఁ గస్తురిబొట్టుఁ ◆ గుదుటుగాఁ దీర్చి
కన్నుఁదమ్ములఁ గ్రొత్త◆కాటుకదిద్ది
గోరంట పూగుత్తి ◆ కొప్పునం దురిమి
కమ్మతావుల నీను ◆ కలపంబు నలఁది
పాడికప్పురంబులఁ ◆ బడకింటఁ జల్లి
పాన్పుపైఁ బువ్వులు ◆ పఱపుగాఁ బఱచి
యేలరాఁడో సామి ◆ యింకేలరాఁడో
యనుచుఁ బోరము నాను◆కొని వేచియుంటి
స్వాంత మాలస్యంబు ◆ సైరింపలేక
వేదనాభరమున ◆ ప్రీలంగఁ జొచ్చె.
గనికని దారులు ◆ కన్నులు నొచ్చె;
నాసామి కృష్ణుండు ◆ ననుఁ గాంచరాఁడు.
సంజ కెంజాయలు ◆ శమియించి పోయెఁ,
బత్తులు గూళ్లకుఁ ◆ బరుగిడసాగె.
మందలకావులు ◆ మరలిపోయెడిని
వేణుగానంబులు ◆ వీనులసోకఁ!
గోయిల క్రొమ్మావి ◆ గుబురులోఁ గూసె
సందెచీకటి పొగ ◆ చద లావరించెఁ
జుక్కల రసగుండ్ల ◆ జొంపంబు లలరె
నేలరాఁడో కృష్ణుఁ ◆ డిం కేల రాఁడో?
కప్పురపుం దివ్వె ◆ కడమ్రుట్టవెగ్గెఁ
బాన్పుపై పువ్వులు ◆ వసివాళ్లువాడె
మంచిగందపుఁ బూత ◆ మైఁ జిట్లిపోయె
నిద్రమాంద్యమ్మున ◆ నేత్రముల్ మొగిడెఁ
బడమటి దెస ◆ కేఁగు నుడుగణంబులను
గనుచు ద్వారముకడఁ ◆ గన్నుకూర్కితిని.
నాసిగ్గుపుచ్చంగ ◆ నలినబాంధవుఁడు
వెయ్యిదివ్వెలతోడ ◆ వెలుగుచు వచ్చె.
కూర్కులేమిని ◆ గన్నుఁగొన లెఱ్ఱవాఱెఁ
బొరలుచిట్టిన ◆ మేనిపూఁతలు రాలెఁ
జెమ్మట ముత్యాలు ◆ చెక్కిళ్లజాఱ
ఘల్లుఘల్లని ◆ చేతిగాజులు మ్రోయ
మజ్జిగఁ జిల్కుచు ◆ మధురగీతములఁ
గాంతుఁ డొనర్చిన ◆ కఠినంపుసేఁతఁ
దుమ్మెదవైఁ ◆ బెట్టి దూఱుచునుండ
నాముద్దుకృష్ణుండు ◆ వావెన్క నిలిచి
ముసిముసినవ్వుల ◆ ముఱియుచు నుండె.

*　　*　　*　　*

వేచియుండినయప్డు ◆ విభుఁ డరుదేఁడు
వేసవివానల ◆ విధముగా నతఁడు
కలవలె వచ్చును గనిపించి పోవు!

విరహిణియైన నాయిక యెన్ని యవస్థలకుఁ బాల్పడునో తన్ను రాధనుగను సర్వేశ్వరుని కృష్ణునిగను సంకేతించుకొన్న భక్తుఁడును అన్ని యవస్థల ననుభవించును. నాయకుని నెడఁబాసిన నాయిక పునః సమాగమముకొఱ కెట్లు త్వరపడుచుండునో, అటులనే పరమాత్మవిశ్లేషమును సహింపఁజాలని భక్తుఁడును వేదనఁ బొందుచుండును. ఇట్టిపారవశ్యము సాధారణముగ నందఱిభక్తులకుఁ గలుగునది గాదు. ఇది భవముయొక్క పరపారము నంటు కడపటియవస్థ. పన్నిద్దరాళ్వారులలో నమ్మాళ్వారులకీ యాదశ కలిగెను. చైతన్యుఁడును నట్టియవస్థ ననుభవించెను. రామ

కృష్ణపరమహంసయు నట్టి విశ్లేషవేదన నొందెనని వివేకానందస్వామి నుడివియున్నాఁడు. నమ్మాళ్వారులు రచించిన "తిరువాయిమొళ్లి" యంతయుఁ గొంచె మించుమించుగ విరహిణీగీతము లని చెప్పవచ్చును. మీరాబాయియు మహారాష్ట్రదేశపు భక్తులును అట్టికీర్తనలను రచియించిరి.

తెలుఁగుదేశమున మఱియొకవిధమైన యాధ్యాత్మికకవిత్వము ప్రచారములోనికి వచ్చినది. * పోతులూరి వీరబ్రహ్మము, అతని శిష్యుఁడగు సిద్ధయ్య, వేమన్న మొదలగు తత్త్వజ్ఞానులీసంప్రదాయమున ముఖ్యులు. బ్రహ్మంగారి కాలజ్ఞానకీర్తనలను వేదాంతకీర్తనలను తరుణాయిదాసరులు పాడుచుండగ మనము చాలమాఱులు వినియుందుము. భక్తిగీతములందువలె వానియం దంతరసము చిప్పిల్లుటకు వీలు లేదు. అయినను అవి నీరసములుగ నుండవు. ఇచ్చట నొకటిరెండు ఉదాహరణములు అప్రస్తుతములు గావని తలంచెదను.

1. తెలుసుకోండి యన్నలార తేట తెరువు బట్టాబయలు
నట్టనడుమా పుట్టాలో గురునాధూ డున్నాడు
మూడుచుట్లా కోటాలోన ముప్పయిముగ్గూ రున్నారన్నా
ధ్యానాము కోటాకు ఎక్కూపెడితే తలుపూలు దీసేమన్నారు.
ఇంపుగాదూ మెప్పూగాదు ఎన్నరాని యీబ్రహ్మపదవి
చప్పరించీ చూడండన్న సారా మున్నాది.

2. తనకు బొందెకు ఎపుడో తగులాట మారెను
వీ కెవ్వరో గురుడ! నా కెవ్వరో!
పుట్టి బూరుగమాను పూసి లెస్సా కాసి
గట్టిగ కొమ్మలు కదిలాడగా
సుడిగాలి దెబ్బకు తొడిమజాటిన పండు
తొడిమాతో యేమైన నుడివిపోయిందా?
తనకు బొందెకు..................
వీ కెవ్వరో గురుడ..................
చిత్తాస్వాతులు రెండు సంధింప ముత్తెపు
చిప్పాలో పడ్డాది చినుకొక్కటి
ముత్యమై నీళ్లల్లో మునిగీ పొయ్యేనాడు
చిప్పలో యేమైన చెప్పి పోయిందా?
తనకు బొందెకు..................
వీ కెవ్వరో గురుడ..................

వేమనపద్యములలోని భావములను గ్రహించి కొందరు, వానినిఁ గీర్తనలలో నిమిడ్చిరి. అట్టి కీర్తనలే యిప్పుడు తెలుగుదేశమునందుఁ జాల వఱకు వ్యాపించియున్నవి.

సమకాలీనమైన యాధ్యాత్మిక కవిత్వమునుగుఱించి కొం విచారించి యీవ్యాసమును ముగించెదను. బెంగాలుదేశమున రవీంద్ర నాథటాగూరును, ఆయన కవిత్వమార్గమును మెచ్చుకొని దానిన బించు సత్యేంద్రనాథదత్తు మున్నగు నితరయువకకవులును ఆ కవిత్వసంప్రదాయమునకు సంబంధించినవారు. ఈ తెగకు రవీంద్రు మార్గదర్శకుడు. కావున మొట్టమొదట ఆయన కవిత్వమును గుఱించి చె సికొందము. రామమోహనరాయలు కలకత్తానగరమున బ్రహ్మసమా మును స్థాపించిన వెనుక బెంగాలీసారస్వతమున నూతనజీవనసంచా ప్రారంభమయి దినదినాభివృద్ధి గాంచినది. బ్రహ్మసమాజపు ప్రా మందిరములందుఁ జదువుటకును మతప్రచారము గావించుటకు క్రైస్తవుల పాటలు (psalms) వంటి గీతములు రచియిం బడినవి. ఈ గీతారచనమె బెంగాలుదేశపు ఆధునికాధ్యాత్మిక క త్వమునకు బీజము. రవీంద్రుఁడు బాల్యమునందె యింగ్లీషువాఙ్మయము జదివెను. అందు ముఖ్యముగఁ గీట్సు, షెల్లి, బ్రౌనింగు అను ఇంగ్లీషుక కవిత్వములలోని సారమును దనివిదీఱ నాస్వాదించెను. కాళిదా శాకుంతలము కుమారసంభవము మేఘసందేశము రవీంద్రునిహృదయ ప్రబలముగ నాకర్షించిన వనుటకు ఆయన "ప్రాచీనసాహిత్యము" గ్రంథమునఁ గావించిన తత్సంబంధము లైన విమర్శనములే సా లుగ నున్నవి.

చైతన్యుఁడు జయదేవుడు మున్నగు వైష్ణవభక్తుల కీర్త టాగూరు గానము చేసిచేసి యానందించెను. ఆ కీర్తనల యధికా ఆయన రచించిన "భానుసింహపదావళి" యను గీతములందు స్ప ముగ నంకితమై యున్నది.

కీట్సు సౌందర్యమును బోషించిన కవి. షెల్లీ యింద్రి తీతము లైన యాధ్యాత్మిక విషయములను గానము చేసిన క రవీంద్రుని కవిత్వమందు గీట్సు రచనలలోని రామణీయకము- కావ్యములలోని యాధ్యాత్మికతృష్ణయు వైష్ణవగీతములలోని భక్తి వశ్యమును- వీని మూటిని ఆత్మసాక్షాత్కరించుకొని మించిన స్వ ప్రతిభావ్యక్తిత్వములును సామరస్యము నొందినవి. కావున రవీం యాధ్యాత్మికకవిత్వము ప్రాచ్యపాశ్చాత్యమనస్తత్వముల కనుకూ సంధిస్థానమై యున్నది.

"తుమి రేన్ ఒయ్ ఆకాశ్ ఉధార్
ఆమి రేన్ ఎయ్ అసీమ్ పాథార్
ఆకుల్ కొరేచె మాఝు కానే తార్
ఆనందపూర్ణిమా" (మానసి - ధ్యానము)

నీవు విశాలమైన ఆ యాకాశమువు;
నేను సీమారహితమైన యీసముద్రమును;

---

* ఈతరగతి కవిత్వమును ప్రచారమునకు తెచ్చుటలో ఏగంటివారు, సిద్ధరామదేవుడు మున్నగు కవులు అనేకులు (11-12 శతాబ్దుల పేర్కొనబడవలసియున్నారు. వీరబ్రహ్మము వేమన ప్రభృతులు వైవారికంటె చాల నవీనులును, వారివాఙ్మయమునే ఆదర్శముగా గొని ర చుకొన జాలని అసమగ్రభావనా విభవులును మాత్రమే.—సంపాదకుడు.

వాని రెంటిమధ్య ఆనందపూర్ణిమ
తాండవించుచున్నది.

ఆంగ్లేయసారస్వతసంబంధమువలన బెంగాలునందువలెఁ దెలుఁగు దేశమున సైతముఁ గొంత యాందోళనము గలిగినది. యువకకవులు సంప్రదాయసిద్ధము లైన పురాతనపద్ధతులను ద్యజించి స్వతంత్రముగఁ గ్రొత్తదారులు త్రొక్కసాగిరి. ఇప్పుడు తెలుగుదేశమున నాంగ్లేయ వాఙ్మయపరిచితి గల యువక కవు లందఱు కొద్దిగనో గొప్పగనో (Romantic) కవు లనుటకు యోగ్యులు. రవీంద్రుఁడు "నోబుల్" బహుమానముచే సత్కరింపఁబడి యాతని కావ్యములు హిందూదేశమంతటను వ్యాప్తిచెందిన యనంతరము తెలుగు రొమాన్టిక్ కవిత్వము ఆధ్యాత్మికకవిత్వముగఁ బరిణమింప మొదలుపెట్టెను. తత్పరిణామ చిహ్నములు ఇప్పు డిప్పుడు తెలుగుకవుల రచనలయందు బొడకట్టు చున్నవి. కాని యిది ప్రథమదశ యగుటవలనఁ గొందఱి రచనలయందు అనవసరపదాడంబరత్వమును కళాకౌశలమువలనఁ బ్రాప్తమైన భావ సేంద్రజాలముగాక, భావప్రకటనము గావింపఁజాలని గజిబిజితనమును గోచరించుచున్నది. ఈ లోపము మొట్టమొదట యనివార్య మైనది. కావున సహింపఁదగినది. ఇందుకు లక్ష్యములుఁగ సమకాలీనుల కావ్యములనుండి కొన్ని యుదాహరణములను సంకలింపవచ్చును గాని అనవసర వివాదహేతువుగఁ బరిణమించు నని మానితిని.

సాగరుఁడ!

ఎన్. శివరావు గారు

అమితగాంభీర్యనిధివి ర।త్నాకరుఁడవు.
భువనసామ్రాజ్యభరణ ప్ర।భుండ వయ్యు
యల్లకల్లోలపడి యెప్పు। డఱచె దేల
సత్వసంతానయుతుఁడవు। సాగరుండ!
త్రిజగదాహ్లాదకరుఁడు సం।దీప్తయశుఁడు
కువలయం బేలు చల్లని।కొడుకు రాజు
రాజితతనుండు దోషాను।రక్తుఁ డగుచు
గరములఁ గలంచి పీడింప। మొఱయు దేమొ.
జగము లన్నియు రక్షించు। జాణయైన
యిల్లటపుటల్లుఁ డింటిగు।ట్టెల్ల నెఱిఁగి
వైరులం గూడి మథియించి। వలయునిధులఁ
జూఱగొని లక్ష్మిఁ గైకొన। స్రుక్కు దేమొ.
దుర్దినమ్ములఁ దన్నేచఁ। దొడఁగు ఘనుని
నీదు గాలియె కాఱింప। నెగడునట్టి
మిత్రుఁడే శత్రుఁడై తన్ని।మిత్త మిడిన
యప్పులను బల్మి లాగుట। నడలె దేమొ.
ఆకులమఱుంగు పిందెలై। యడర లేక
నీదు భువనప్రపంచమం। దీదు నట్టి
జీవు లన్యోన్యకలహసం।భిన్ను లగుట
నరసియు నడంపలే కిట్టు। లడలె దేమొ,
ఘనవిభవశోభితుండ వా। కాలమందు
పొరలి పైఁబడి తద్భూతి। పోఁ గృశింప
దగ్గఱకు రాక విరసమై। తాఱునీవు
కుటిలవేణుల నడతకుఁ। గుందు దేమొ.
దుష్టసాంగత్యమున గురుం। దూఱువారు
గుట్టెఱింగి విరోధుల। గూడువారు
మేలునకుఁ గీడు సేయఁగా। వెలఁగువారు
మించి యన్యోన్యవైరముల్। పెంచువారు
సిరికినై కృత్రిమపుమైత్రి। సేయువారు
గలుగువారికి భంగముల్। తొలఁగ వనెడి
తత్త్వమును మాకు బోధింపఁ। దలఁచి తలఁది
నిన్నె సాదృశ్యముగఁ జూప। నిలిచియుండి
యల్లకల్లోలపడి యెప్పు। డఱచె దేమొ
యమితగాంభీర్యనిధివి ర।త్నాకరుఁడవు.
భువనసామ్రాజ్యభరణ ప్ర।భుండ వఱయ
సత్త్వసంతానయుతుఁడవు। సాగరుండ!

భారతీయుల ప్రజాప్రభుత్వములు - తత్సంప్రదాయములు

న్యాపతి నారాయణ రావు గారు, బి. ఏ., బి. ఎల్.

హిందూదేశస్థులు మతమునందు నిమగ్నులై పరిపాలనము నందు వైదుష్యము నొందలే దనియు ఆంగ్లప్రభుత్వము స్థాపితమైన పిదపనే ప్రజాహితప్రభుత్వాభిలాషలు మనదేశజనుల మనంబుల జనించెననియు నొక్కవాదుక గలదు. కాని ఆధునిక రాజకీయ పరిజ్ఞానవేత్త లుద్భవించకపూర్వమే మనదేశములో రాజకీయపరిజ్ఞాన సంపన్నులు రాజకీయపద్ధతులు రాజకీయ ప్రతిష్ఠాపనలు విలసిల్లుట గల్గినది. హిందువులు రాజకీయశాస్త్రము నందు గొప్ప అభినివేశము గలవారై యుండిరి. కౌటిల్యుడు రాజకీయశాస్త్రమున కగ్రస్థాన మొసగెను. దానియందు వార్త (Economics) దండనీతి (Politics the science of Govt) జేర్పబడినవి. తత్వము వార్త దండనీతి అనునవి మానవపరిజ్ఞానము నావరించియుండె నని మానవులు చెప్పియున్నారు. బృహస్పతి- సంస్కారశాస్త్రము వార్తాదండనీతి శాస్త్రములే- నేర్చుకొనదగినవనియు, దండనీతిశాస్త్రమును నిజముగ పఠించి అనుసరింపదగిన దనియు ఘోషించెను. మహాభారతమునందు నిట్లు జెప్పబడెను. "వివిధధర్మములు నీతిశాస్త్రమునందే సిద్ధించును. సర్వ శాస్త్రములు నీతిశాస్త్రమునందే గూడును. మానవజాతియంతయు ధర్మశాస్త్రమునందే పనిజేయును" శుక్రుడు చెప్పినట్టులు నీతిశాస్త్రము మానవజాతికి చాల నుపయోగకారి. మానవసంఘపోషణమునకు ముఖ్యమైన సాధనము. సత్ప్రవర్తనము ధనము సుఖము ముక్తికి సాధనములు. నీతిశాస్త్రపారంగతు లగుటచే రాజులు శత్రువుల జయించి ప్రజలను ప్రేమించి రాజ్యపరిపాలనము నందు నిపుణు లగుదురు. అది 'పరిపాలనా సంఘములను దేశములను సంపాదించి కాపాడుటయందు గొప్ప సహకారి' యని కామందకుడు నుడివెను. థామస్ మొదలగు రాజకీయవేత్తలును నీవిధముగనే జెప్పిరి. "క్రీస్తుకు పూర్వము 4-5 శతాబ్దులలో హిందూదేశమున మానవ బార్హస్పత్య ప్రభృతు లగు సంప్రదాయములును పారాశరాది పరిజ్ఞానవేత్తలును ఉండిరి. వీరిభావములనే మనువు మొదలగు శాస్త్రకారులును వ్యాపింపజేసిరి.

హిందూతత్వవేత్తల భావములను ఆధునిక రాజకీయపరిజ్ఞానము ననుసరించి చూచినప్పుడు ముక్కుమూసికొని దైవధ్యానతత్పరు లగు హిందువులు ప్లేటో కెంతయోపూర్వమే రాజకీయములందు అసమాన మగు చాకచక్యమును గనబఱచిరని తేలును. మనవారు రాజుయొక్క ఉత్పత్తివిధానముల నన్నిటిని విచారించిరి. ఏకముఖవర్తను లై ఒక యొడంబడికను చేసికొనిరి. దుర్మార్గుల తఱిమివేయవలయు ననిరి. ఈ సంఘపు టొడంబడికయే రాజ్యపు టొడంబడిక గామారి మనువును రాజుగా ప్రజలు ఎన్నుకొనిరి. ఆయొడంబడిక పరస్పర [illegible] పడి యున్నది. కౌటిల్యుని అర్థశాస్త్రమునందు ఈ రాజకీయపు టొడంబడిక విషయమై నీవిధముగఁ జెప్పఁబడియున్నది. అరాజకస్థితియందు సించుటకు మనుష్యులసహ్యపడియున్నప్పుడు చిన్నచేపలను బెద్దచేప తినెడిస్థితిలో నున్నప్పుడును మనువును రాజుగా నెన్నుకొని వారిధా ములో నాఱవవంతును వణిజుల లాభములో పదియవభాగము ని మనలను రక్షించుట కిది పన్ను అని చెప్పియుండిరి. ఆదాయము దాధారపడి వారల సంరక్షించి వారి సౌఖ్యమును సురక్షితముగ కా డుటకు బద్ధకంకణుడై యుండక, ధర్మమును నిరోధించి దోషుల శి కావింపక యుండిన యెడల రాజు జనులపాపములకు జవాబుదా కాకతప్పదు. ప్రజలయొక్క శరీరములను ఆస్తులను సంరక్షించు యందు ప్రభువుకుగల జవాబుదారీ ఎంతవరకు నుండె ననగా "ప్ర జలయొక్క సరుకులు దొంగిలింపబడి దొంగ నిర్దేశింపబడనప్పుడు సరుకు దొరకనప్పుడును రాజు ఖామందునకు నష్టమును పూర్తిచేయవ యుండును." ఏలయన మనుస్మృతి చెప్పునట్టి ఒడంబడిక ననుసరించి రాజు ప్రజలనుండి కప్పముల గొనినపుడు ప్రజలయెడల నాయన వి లను నివర్తింపవలెను. ప్రజలే ఖరారు నమలులో పెట్టవలయును. ప్రజల రక్షింపని దుర్మార్గపు రాజును సంహరింపవలె నని మహాభారతము చెప్పబడినది XIII (69, 62, 77) అందువలననే 'యథారాజా తథా ప్రజాః' అని ప్రజలపాపముల ప్రభువు భరింపవలెనని మారినది. దీని కౌటుల్యుడును ననుకరించెను. ఏలయన "ప్రజలసౌఖ్యమే ప్రభు సౌఖ్యము. వారి యారోగ్యమే ఆయన ఆరోగ్యము" అని రాజు నధికారియైనను, నిజమునకు ప్రజలయొక్క దాసుడు (నౌకరు). అన్ని వేళల జనులను సంరక్షించుకొనుటకు పన్నులమూలమున బత్తెమును గొను ఆయనను 'భత్తరక్షుణి!' అనికూడ వాడుదురు. ఆయనకు రాజ్యా అధీనము చేయబడెను. తనబాధ్యతకు విరోధమును కలిగించినయెడ చిల్లిపడిన పడవవలె ఆతడు వర్జింపబడవలెను. రాజు నెన్నుకొను విష ములోకూడ మనహిందూదేశము ప్రఖ్యాతిని గాంచినది. జనులు వారి నొకరిని నేకగ్రీవముగా రాజుగ నెన్నుకొనియెదరు. అప్పుడు వా విధముగా జెప్పెదరు. "జనులందరు రాజ్యాధికారము నిర్వర్తించుటకు నిన్ను కోరుచున్నారు. నీవు రాజ్యమును వృథపరచవలదు, కనుక రాజుగా మీరుఎన్నుకొనబడితిరి." ఒకజాతివారినే ఎన్నుకొనవలయు నని విధి శూద్రప్రభువులును గలరు సామాన్యముగ క్షత్రియులు ప్రభు శాఖగా వాడబడుదురు. సుగుణసంపత్తి ననుసరించి రాజు నెన్ను కొనియెదరు. పంజాబులో అమృతసరు ప్రాంతమునందును శారీరకా ననుసరించి ఎన్నుకొనబడియెద రని చరిత్రకారులు నుడివిరి.

హిందూరాజ్యాంగములో నంతరాంగములు పెక్కుగలవు. "రాజు మంత్రులు, ప్రజలు రాజ్యము, కోట నగరము, ధనాగారము సేన, స్నేహితులు" అని. రాజుయొక్క ముఖ్యవిధి ధనము సంపాదించుట. తగిన బీదలకు దానిని సద్వినియోగము చేయుట. ధనవంతులు పన్నుల నెక్కువగా నియ్యవలయును. ప్రజల సౌకర్యమునకే పన్నుల వసూలు చేయవలయును. (ప్రజానా మేవ భూత్యర్థం సతాభ్యో బలి మగ్రహీత్) "భోగ్యవస్తువులును గాత్యారిష్టము లగు వస్తువులును త్యజింపవలయును. రాజ్యములో గనులు, పరిశ్రమ ప్రతిష్ఠాపనలను సృష్టించి శోధింపవలయును. ఏలయన వాణిజ్యము పరిశ్రమ సంఘమును ధరించును. ప్రభుత్వము సంఘాభివృద్ధికే పాటుబడును" అని మహాభారతము చెప్పుచున్నది 1903 సంవత్సరమున రస్ డేవిడ్ గారు నీవిధముగ వ్రాసిరి. "బౌద్ధుల అధీనములో నున్న హిందూదేశభాగములలో కొన్ని ప్రభుసంబంధమైన ప్రజాప్రభుత్వములు (aristoracted republics) ప్రబలి నిప్పటికి సజీవులై యున్నవి. అదియును గాక ప్రభుత్వరాజ్యములతోఁబాటు సంపూర్ణస్వతంత్రాధికారములు గల ప్రజాప్రభుత్వములును గలవు. విన్సెంటుస్మిత్ సహితము పంజాబుదేశమునందు ఇప్పటి అమృతసర్ కాంగరా మొదలగు ప్రాంతములందును తదితరములందును ప్రజాప్రభుత్వరాష్ట్రము లుండెనని సెలవిచ్చిరి. దీనివిషయమై చెప్పవచ్చినప్పుడు సంస్కృతములో నుండు కొన్నిమాటలను బట్టి కొన్ని నగరములు. సంఘములు రాజులవల్ల పరిపాలింపబడక ప్రజాప్రభుత్వాధికారాధీనములై యుండెనని తేలెను. అప్పుడే సంస్కృతపదమగు "గణ" అను శబ్దమును బట్టి పైయూహను స్థిరపరచగలిగిరి.

యవనదేశస్థులు ప్రజాప్రభుత్వప్రియులు. కాన పంజాబు, సింధు, మాలవదేశములలో ప్రజాప్రభుత్వములు ప్రబలెనని నుడివిరి. క్రీస్తుకు పూర్వము 302 సంవత్సరములో చంద్రగుప్తనికోర్టుకు రాయబారిగా వచ్చిన మెగాస్తనీస్ యీవిధముగ జెప్పెను. "డోరియనుపరిపాలన నుండి చంద్రగుప్తుని కాలమువరకు 6042 సంవత్సరములు పరిపాలించిన కాలములో ప్రజాప్రభుత్వములు మూడుపర్యాయములు స్థాపింపబడెను. కొన్ని పురుషాంతరములు గడచిన పిదప ప్రభుత్వపాలనము నగరములం దంతరించి ప్రజాప్రభుత్వమునకు స్థాన మిచ్చెను" మెలోయి ఆక్సిడ్రోకై, కేతోయి, జాతులు స్వాతంత్ర్యాభిలాషులై చాల కాలము తమస్వేచ్ఛను అవిచ్ఛిన్నముగ సాగించిరనియు, నాశయిను అను జాతివారలు స్వతంత్రజీవులై, అధ్యక్షునకు లోబడి ప్రజాపరిపాలన సంఘములు పరిపాలనముఁ జేయుచుండెను. శిబర జాతివారలు ప్రజాప్రభుత్వమునకు నధీనులై యుండిరని అనేకచరిత్రకారులు నుడివిరి. పాటియాలాదేశము రాజుయొక్క యధికారము లేక ప్రజలే పాలించుకొనుచుండిరి. అట్లె బ్రాహ్మణపట్టణము లుండెను. అలగ్జాండరుని దండయాత్రలప్పుడు సింధుదేశమునం దుండెడి ప్రజాప్రభుత్వాధికారులకు నెక్కువ ఉత్సాహము నిచ్చి యవనులవాడికి నిరోధమును గలిగించి వారిస్వేచ్ఛను పునరుద్ధారణ చేయుటకును పోరాటమును సాగించుటకు ప్రబలకారకులైనవారలు యీ బ్రాహ్మణ ప్రజాప్రభుత్వాభిలాషులె. కొన్ని ప్రభుత్వములు కలిసి ప్రప్రథమమున పోరాడెను గాని అన్నిటికి స్నేహభావము కుదరనందున అలెగ్జాండరునియొక్క దాడిని పూర్తిగ నిరోధింపలేకపోయెను.

మలోయి, కతేయి, ఆక్సిడ్రోకై ప్రజాప్రభుత్వజాతులు జయప్రదముగ అలెగ్జాండరుని దాడిని నిరోధించెను. వీరు వారి అంతఃకలహములను మాని పోట్లాడిరి. కాని పైజెప్పిన కారణమున పూర్ణజయమును పొందలేదు. ఆక్సిడ్రోకైరాజ్యమున 80 వేల కాల్బలములు, 10 వేల గుఱ్ఱములు, 700 రథములు గలవు. తూర్పు రాజపుటానా మాల్వాదేశములలో ఆర్జునాస్ మాలవాస్ అంభియాన్ అను స్వతంత్రజాతులు నప్పటికాలములో ప్రబలియుండిరి. యౌధేయ జాతివారు సట్లేజినదీప్రాంతము లందును, పంజాబు మధ్యభాగములందును దరకాన్ అను జాతివారును ప్రజాప్రభుత్వ ప్రతిష్ఠాపన పాలనాధికారములో నుండిరి. ఎడ్విన్ బీవన్ చెప్పినట్లు అలెగ్జాండరు దండయాత్ర కాలమునందు పంజాబునందు రాజ్యాధికారము లేక వారివారి కులీనులచేత పరిపాలింబడిన స్వతంత్రజాతులు గలవు. ప్రభుత్వపరిపాలన రాజ్యములకును, ప్రజాప్రభుత్వరాజ్యములకును కొంత సంఘట్టనము కలిగినది. వేదములకాలములో నొక కుటుంబమువల్లగాని కులీనులసంఘములచేత గాని పరిపాలింపబడు జాతులు గలవని థామస్సుగారు చెప్పెదరు. కుసినారయొక్క మల్లులు వైశాలియొక్క లికలిస్ దీనికి తార్కాణములు. గొప్పరాష్ట్రాభివృద్ధిచేత క్రమముగా నివి నశించినవి. మౌర్యసామ్రాజ్యములో నవి అంతరించినవి, కాని మాలవప్రజాప్రభుత్వము మాత్రము నిలిచినది.

ఐతరేయబ్రాహ్మణమునందు భోజస్వారాట్ అను ప్రజాప్రభుత్వములు చేర్కొనబడినవి. ఆ సందర్భముననే ఉత్తర కురు ఉత్తర మద్ర అనునవి రాజులేక సంఘము యావత్తు పరిపాలనకు నధికార మున్నట్లు చెప్పబడినవి. మధ్యదేశమునందును ప్రాగ్దేశమునందును గంగాయమునా ప్రాంతములందుమాత్రము ప్రభుత్వరాజ్యములు గలవని దానియందు చెప్పబడెను. పతంజలి మహాభాష్యములో ప్రజాప్రభుత్వాధ్యక్షుని రాజుగ నిర్ణయించెను. మహాభారతమునందు ప్రభువునకు లోబడక స్వతంత్రముగ పరిపాలించుకొను స్వతంత్రసంఘములకు 'గణముల'ని పేరుపెట్టబడెను. శాంతిపర్వమునందు గణములు ప్రజాప్రభుత్వముల విషయమై వర్ణింపబడినది. గణములయొక్క బలాబలములు రాజులు వానియందు కనుపఱచవలసిన సానుభూతిని వర్ణించిరి. ఆ సందర్భమున యుధిష్ఠిరునకు భీష్ముడు చెప్పియున్నాడు. "ప్రభుత్వముపట్ల ఏకత్వము సంఘీకృతకార్యము రాజ్యకార్యములందు గూఢము నాయకులందు నమ్మిక ననునవి గణములయొక్క గొప్పచిహ్నములు" అని. ప్రజాప్రభుత్వవాదులు, మహాజ్ఞానులు, చట్టనిబంధకులు, న్యాయమునకు కట్టుబడువారు. తమలో తమకును విదేశీయులకు సహాయము చేయుటయందు నభిలాషగలవారు. బలవంతములగు ప్రజాప్రభుత్వములు నీరసములగు సంఘములకు సహాయము చేయుచుండెడివి. వారి ఏకత్వము శౌర్యమును సుస్థిరమై విదేశీయులు వారిప్రాపును గోరుచుండెడిది."

మౌర్యరాజ్యస్థాపనకు ఈ ప్రజాప్రభుత్వములు నెక్కువ నాటంకముగ నుండెను. అర్థశాస్త్రమునందు కౌటిల్యుడు ఈ స్వాతంత్ర్యప్రజాప్రభుత్వముల రూపుమాపుటకు యుక్తిని చెప్పెను. ఆయా దేశములలో నల్లకల్లోలముల గలిగించి, వానిని నీరసముగ జేసి వానిని నాక్రమింపవలయునని తనరాజునకు నుపదేశించెను. ప్రజాప్రభుత్వవాదులకు అంతులువేసి వారి నెక్కువగ బాధలుపెట్టి క్రమముగ నాశనము చేయుటయందు మనుస్మృతియు కొంత బనిజేసెను. మతాధిపతులును, ప్రభువులును ప్రజాప్రభుత్వమువలన జనులు స్వేచ్ఛాభిమానులై స్వతంత్రమనియెడు స్వచ్ఛందజలమును పానముజేయువారని ఇప్పటి మన ఆంగ్ల ప్రభువులవలె అసహ్యించుకొని వారి ననేకక్షోభలబెట్టి వారియందు ఆయున్న తాదృశ్యములను ఆశలను నిర్మూలము జేసిరి. ఆ విధముననే మౌర్యగుప్త సామ్రాజ్యములను ప్రజాప్రభుత్వములు సాకల్యముగ నంతరించినవి.

మన హిందూదేశమున 26 ప్రజాప్రభుత్వములు విజృభించెనని కౌటిల్యుడు నర్థశాస్త్రమునందు చెప్పియున్నాడు. వానిలో అంగ, మగధ, కాశి, కోసల, వ్రజ, కురు, పాంచాల, అవంతి, గాంధారి, శాక్య ముఖ్యమైనవి. కాంభోజి మొదలగు రాష్ట్రములలో క్షత్రియులు నెక్కువమంది యుండెడివారు. అవి నైనా ప్రజాప్రభుత్వములుగ ఘనతకెక్కినవి. యూరోపుఖండములో స్విస్ ప్రజాప్రభుత్వము నందువలె వారిని యుద్ధమునందు వినియోగింపబడిరి. లికిలిల్, వజాస్, మద్రాక్షి, కురు, ప్రభుత్వములు సరియైన ప్రజాప్రభుత్వములు. కొన్ని రాజ్యములు రాజాధీనములో నుండి క్రమముగ ప్రజాప్రభుత్వములుగ మారినవి.

శాఖ్య ప్రభుత్వములో పదిలక్షలజను లుండెడివారు. వారు నాయకులలో నొకరిని నధ్యక్షులుగ నెన్నుకొనిరి. ఆయన రాజు అను నామములో రాజ్యమునకు నిర్వాహక ప్రాముఖ్యుడై గ నుండి వారియొక్క ఆలోచన, సభలయందు అధ్యక్షత వహించియుండెడివాడు. వారి హోదా నంతరం సామాన్యజనులవలె పరిగణింపబడెడివారు. బుద్ధుని తండ్రియగు శుద్ధోధనుడు ఎన్నుకొనబడిన అధ్యక్షుడు. అధికారానంతరము ఆయన సామాన్య పురజనునివలె పరిగణింపబడెను.

వైశాలి ప్రభుత్వము విర్జ్జుక్ ప్రజాప్రభుత్వములు కలిసియుండెను. వారిలో నధ్యక్షులు రాజులని పిలువబడెడువారు. వైశాలి అనునది ఒక గొప్పపట్టణము. ఆ పట్టణమునందు ప్రజాప్రభుత్వము గలదు. అందు 5 వేలమంది సభ్యులు గల సభ గలదు. ప్రతిసభ్యున కొక గజ ముండెను. వారికి యువరాజు గలదు. వారి చట్టములు ఆచారముల ననుసరించి చేయబడుచుండెను.

యాదేయ ప్రజాప్రభుత్వమునందు శూరత్వముగల జను లుండెడివారు. వారికి ఆరువేల రౌతులు 60 వేల కాల్బలములు గలవు. వీరి రాజ్యము క్రమముగ చంద్రగుప్తుని సామ్రాజ్యమునందు జేర్పబడినది. వీరు మహాభారతములో జెప్పబడిన యాదవులసంతతివారని కొందఱు జెప్పుదురు. మాలవప్రజాప్రభుత్వమును సట్లెజిప్రాంతముల ప్రబలినది. ఈ ప్రజాప్రభుత్వములు తమంతటతాము వృద్ధిపొందెను. కొన్ని సమ్మేళనము (Frederation) గా జేర్చి యెక్కువబలము గలిగియున్నవి. విర్జిస్ సమ్మేళనము స్విస్‌సమ్మేళనమువలె భౌద్ధమతకాలమునందే ప్రబలెను. అదియే ఉత్తరజాతులయొక్క సమ్మేళనము. అది ఇప్పటి బీహారు దేశమును ఆక్రమించుకొని చివఱకు అజాతశత్రువువల్ల తరుమబడెను.

బుద్ధుడు ప్రజాప్రభుత్వస్వరూపము ననుసరించి ఆయన తన [illegible]శ్రమ సిద్ధాంతమును బొందుపరచెను. ఆయనకు ప్రజాప్రభుత్వమన్న నెక్కుడు ప్రీతి. జైనులు ఏకముఖత్వమున సభల గావించి పనులను గొనసాగించిన యెడల వారు ఎప్పుడు గొప్ప యున్నస్థితియం దుందురని ఆ మహానుభావుడు చెప్పెను. వారిలో అంతర్గర్భితములై లోపములవల్ల మౌర్యగుప్త సామ్రాజ్యములో నవి అంతరించిపోయినను హిందూదేశమున ప్రజాప్రభుత్వములు జనసామాన్యముయొక్క జీవనము కతీతములు కావు. చిన్న పెద్దలు స్త్రీలు ఆలోచనసభలందును చట్టనిర్మాణమునందును, పాలనమందును జోక్యము పుచ్చుకొనుచుండెడివారు. రాజ్యవ్యవహారములలో జోక్యము పుచ్చుకొనుటకు గ్రామము గ్రామవాసుల (స్త్రీలతోసహా) తోడ్పాటుకు ప్రభుత్వము ననుకరించుచుండెను. రాజును కార్యనిర్వాహకసభ్యులను సేనాధిపతిని ప్రజ ఎన్నుకొనుచుండిరి. కేంద్ర ప్రభుత్వమునకు స్థానిక ప్రభుత్వమునకు సఖ్యము బాగుగ నుండెడిది. కేంద్ర ప్రభుత్వము ననుసరించియే స్థానిక ప్రభుత్వము గ్రామసంఘములు పారిశుద్ధ్యసమితులు స్వరూపస్థాపన జేయబడెను. రాజనగరములందు మోతేహాలువలె, పట్టణములందును, గ్రామములందును తగినరీతిని సభామందిరము లుండెడివి. మౌర్యచక్రవర్తులు ప్రజాప్రభుత్వస్వరూపములనే అనుకరించిరి. వారు రాజ్యము ఏకత్వముగ నుంచి రాష్ట్రముల బాలించుటకు రాష్ట్రాధికారుల నియమించిరి. గ్రామ పట్టణ మండల రాష్ట్రాధికారులు వారివారిప్రదేశములలో జరుగు వ్యవహారములను కేంద్ర ప్రభుత్వమునకు పంపుచుండి మనదేశములో ప్రజాప్రభుత్వములు గుప్తసామ్రాజ్యమువల్ల నా మైనను కేరళదేశమున 18-వ శతాబ్దివఱకు స్వతంత్ర ప్రజాప్ర త్వము తలయెత్తుకొనియుండెను. దానిలో స్థానిక ప్రభుత్వవిషయమై 1743 సం॥ వఱకు జనులు సభలద్వారా పరిపాలించుకొనుచుండి ముఖ్యప్రజాప్రభుత్వసభను ‘నాడు’ అని పిలుతురు. ఈ సభకు ప్రతి గ్రామములనుండి గ్రామభాగములనుండి గ్రామకూటములనుండి ప్రతి నిధులు ఎన్నుకొనబడిరి.

ఇంతియగాక ఒకవిధమగు నధికారము స్వతంత్రము గల స్థా ‘జాతీయ (Tibul) సంఘములు గలవు. వానినే శుక్రనీతియం గణములు’ అని చెప్పబడెను. ప్రతికులమునకు ప్రతిశ్రేణికి ప్రతి ములకు దొంగతనము బందిపోటు తప్ప ఇతర నేరముల విచారించి తుల దండించుటకు నధికారము గలదు. కొన్ని సంఘములు కొన్ని ములను- కొన్ని సంఘములు కొన్ని నేరములను- వారివారి సామర్థ్యము బట్టి అధికారమును చలాయించుటకు నిర్ణయింపబడెను.

దక్షిణహిందూస్థానములో నయితము కొన్నిగ్రామములు కల మిగ జేరి తమలో తాము పరిపాలన జేసికొనుట మొన్నటివఱకు గలదు. చోళరాజ్యములో అనేకగ్రామములు సభల నేర్పరచు అంతర్వ్యవహారముల బరిష్కరించుకొనుచుండెను. పరాంతక చోళరాజు కాలములో పరిపాలనమును నిర్వహించుటకు ఉపసంఘములు గలవు. సాంవత్సరికోపసభ (Annual Committe వ్యవసాయసంఘము-పారిశుద్ధ్యసంఘము-కోశసంఘము-న్యాయసంఘ కార్యనిర్వాహకసంఘము అని. అందులో స్త్రీలుకూడ సభ్యులై తరువాత కొన్నిగ్రామములలో ‘పంచాయితీ’ అను పేరుతో రముల బరిష్కరించుకొనుచుండిరి. అయితే ఆంగ్లనిరంకుశప్రభుత్వ వలన జనులయందు ప్రభుత్వాభిలాష నశించెను. దానిచేతనే ఆ నిస్పృహాయు లైరి. అభిలాషను ఉద్ధరించుటకు సరియైన స్వాతంత్ర్య జనుల కొసగవలయును. జనులయందు ననుమానము పోయి వారి వ్యవహారములను పరిష్కరించుకొనుటకు తగిన యవకాశము వారి కియ్య వలెను.

ఆంధ్రతేజమ వందనం బందికొనుమ

తాపీ - ధర్మారావు గారు, బి. ఏ.

౧

విజయనగరాంజనేయు సేవింప నేఁగి
క్రూర విరచిత పరిభావ । ఘూర్ణితాత్మఁ
బెల్లు వగఁ ద్రెళ్లి, మది తల్ల । డిల్లి, యుల్ల
మందునం బాపసందేహ । మల్లికొనఁగ
"నాంధ్ర తేజంబు గలదె యీ । యవని నింక?"
నంచుఁ గించిజ్ఞత మించ । నెంచినాఁడ;
కాని సందేహమును బూని । నాను గాన
దోస మూనెను మది కిదె । దోసిలిడెద
నాంధ్ర తేజమ వందనం । బందికొనుమ.

౨

మౌర్యవంశ సంస్థాపనా । చార్య వర్యుఁ
డైన చంద్రగుప్తుండు చం । డాంశులీల
యవనజనమును గవనున । కవల నునిచి,
దండితారాతివీర ప్ర । కాండుఁ డగుచుఁ
బాలనము సేయు మగధకుఁ । బాటవమునఁ
గయ్యమునకు వియ్యమునకు । నెయ్యమునకు
నీడుజోడనఁ గూఁతునీ । ప్రోడ యనఁగ
మన్ననలఁ గన్న వన్నెయే । మాఱియున్న
తెఱఁగు నెఱుఁగక పొరపడి । తెగఁ దలఁచితి,
దోసమూనెను మది, కిదె । దోసిలిడెద
నాంధ్ర తేజమ వందనం । బందికొనుమ.

౩

కైదు వనఁ బాప మని యశో । కక్షితీశుఁ
డాత్మ పరితాపబోధనీ । యానురాగ
పూరితం బగు సందేశ । ముం బనుపఁగ,
విమలదర్పణప్రక్షిప్త । బింబ మటులు
"ప్రణయభరితాత్ములమె మేముఁ । బగఱకొఱకె
"యాయుధాంకితపాణుల । నలరినార"
మిన్ని నాళులు; పశుబల । మెన్ని తాత
పడయని జయంబు శాంతినిఁ । బడసి తనుచు,
ఖడ్గధారలఁ బ్రేమ భం । గములఁ జేసి,
భువి నశోకంపు మున్నీట । ముంచి యెత్తు
నాఁటి తేజంబు గల దను । మాట లేమి
దోస మూనెను మది కిదె । దోసిలిడెద
నాంధ్ర తేజమ వందనం । బందికొనుమ.

౪

అవల, నన్నూట యేఁబది । హాయనంబు
లొక్కఫక్కిని దిక్కుల । నుక్కు మిగిలి
యుర్వి సర్వంబు నేలు చ । ఖర్వమతిని
"వేల లింకేల మాకలా । లీలల" కని
మణిమయూరాది దేదీప్య । మాన మైన
వస్తువులతోడ విహరింప । వనిధి నెల్ల
నంచితోద్యానసరసిఁ గా । వించి మించి;
దుర్గ మాహార్యముల నెల్ల । తొల్చి మల్చి
'స్వర్గ మీచోట భూమికి । సాఁగి వచ్చె
నేమొ' యనునట్లు సొంపుల । నింపు నింపు
దేవళంబుల శాశ్వత । శీవి మెఱయఁ
గట్టి గట్టిగ భక్తినిఁ । జెట్టఁ బట్టి;
గహ్వరంబుల కుడ్యభా । గంబు లెల్ల
పటము లొనరించి, తా మెంత । ప్రాఁత వడియు
నైగనిగ్యంబు వోని వ । ర్ణములతోడ
బళిరె నేర్పున రచియించి । భారదీయ
చిత్రలేఖన కౌకకాంత । యాత్ర ముడిపి
వజ్రమున కన్న పరుసనై । వైరిపట్లఁ
గష్ట మన్నను గుసుమంబు । కన్న మెత్త
నగుచు లోకంబు మెచ్చఁగా । నలరినట్టి
తేజ మున్నది మఱియొక్క । యోజ ననుచు
నెంచఁ జాలక యే సంశ । యించినాఁడ
దోస మూనెను మది, కిదె । దోసిలిడెద
నాంధ్ర తేజమ వందనం । బందికొనుమ.

౫

వేఁగిదేశానఁ బాలన । విధమునందు
నిగమసభలను నిర్మించు । నేర్పు మించు
సౌష్ఠవముఁ జూపి దేశభా । షా ప్రపంచ
సార్వభౌమత నర్థించి । సాహితీవి
శుద్ధవాహినీగతబుద్ధి । నుద్ధతు లయి
నాఁటికిని నేఁటికినిఁ గూడ । సాటి యన్న
మాట లేకుండు రత్నాల । మూట లనెడు
కృతుల నతులితగతుల స । న్నుతుల నందు
నాచళుక్యాది నృపుల క । ళ్యాణకాల
మందుఁ గల తేజ మింకొక । చంద మంటఁ
గాంచ నేరక మది సంశ । యించినాఁడ

దోసమూనెను మది కిదె । దోసిలిడెద
నాంధ్రతేజమ వందనం । బందికొనుమ.

౬

ఖండనాపరరుద్రులు, । ఖండితారి
నికరభద్రులు కీర్తినిర్ణిద్ర లలఘు
వితరణసముద్రులును రుద్ర । క్షితివిభు లట
నోరుగల్లున విలసిల్ల । నుల్లసమున
మొఱకుఁ దురకల డీకొని । నఱకుటొండె
రమ్యకావ్యంబులను బరి । శ్రమలయందు
కాలమును బుచ్చియొండె వి । ఖ్యాతిఁ గాంచి
రుద్రమాంబిక సామ్రాజ్య । భద్రపీఠి
నెక్కి నెక్కట సర్వంబుఁ । జక్కఁ జేసి
'అబల యఁట! పాలనంబున । సబల గదేటు!
మేలు మే లని పరులును । జాలఁ బొగడ
వైభవమునఁ దులఁదూఁగి । వన్నెఁ గన్న
నాఁటి తేజంబు దాఁ బరి । ణామ మంది
యున్న దీనాఁడుఁ గనఁజాల । కున్నకతన
దోసమూనెను మది కిదె । దోసిలిడెద
నాంధ్రతేజమ వందనం । బందికొనుమ.

౭

సప్తవప్రావృతంబు ప్రా । సాద సీమ
దక్షిణాపథమెల్ల ను । ద్యానవనము
విజితవైరిరాట్ శ్రీ లక్ష్మీ । వితతి గాఁగ
హాయి విహరించి యాకాశ । మంటుచుండు
స్వీయ కేతనచేలాగ్ర । సీమ పవన
చాలనంబునఁ దటతట । సద్దుసేయు
నంతమాత్రాన శత్రుహృ । దంతరములు
దడదడని కొట్టికొనునంత । ధాటిఁజూపి
మణిగణపురాసు లచటి వి । పణులలోన
లోచనంబులు దనివారఁ । జూచి చూచి
నవసుధా ధారలను మీఱు । నవ్యభవ్య
కావ్యపీయూషపాన సౌ । ఖ్యంబుఁ గాంచి
యెందుఁ జూచినఁ దనవారె । ముందుగాఁగ
సర్వతోముఖసుస్థిరై । శ్వర్య మంది
విజయనగరాన ప్రతిభమై । వెలయు నాఁటి
తేజ మీనాఁడుఁ గ్రాలుటఁ । దెలియకుంట
దోసమూనెను మది కిదె । దోసిలిడెద
నాంధ్రతేజమ వందనం । బందికొనుమ.

౮

అన్నిదిశలను మన్నన । లందియవని
నల్లుచున్న నీభుజబలం । బైనఁగాని
జలధివలయిత మేదినీ । చక్రమందు
నిదియు నదియును ననకుండ । నెల్లయెడల
కఱగి మాన్యత మనెడి సా । హసము గాని!
అద్వితీయపరాక్రమ । మరులు మెచ్చ
నాహవక్షోణిఁ బోరు ధై । ర్యంబు గాని;
శీతనగ మంటి దీప్తి రా । జిల్లుచున్న
ప్రాభవస్ఫూర్తిలో నొక్క । పాలు గాని;
కడలి మొదలుగ నల చలి । గట్టువఱకుఁ
గలుగునాడులఁ బోడిమిఁ । గాంచుచున్న
భవ్య భవదీయ పాలన । ప్రౌఢిఁ గాని;
న్యాయశాలల నున్న యు । గ్రాసనములఁ
గొలువు నెలకొని శోభలఁ । గులుకుచున్న
యమల విజ్ఞాన వైభవ । మైనఁ గాని;
కార్యసాఫల్యమునకు గం । కణము గట్టి
మెట్టి యిక్కట్టు లలమిన । నీసడించి
ముందె నడచెడి నీదగు । పూన్కి గాని;
'ఆత్మశిక్షను జేకూఱు । నలఘుభాగ్య'
మనెడి నానుడితత్త్వంబు । నరసి చూపు
నబ్బురం బగు త్యాగంబు । నైనఁ గాని
దేనినైనను నొక్కింత । మైనఁ గాని
యరసినంతన నద్దిరా । యాంధ్ర తేజ
మంతరింపఁగ లేదు రూ । పాంతరముల
నలరుచున్నది నేఁడును ననఁగ దగదె!
అట్లు చూడంగ లేక నే । నక్కటకట!
కానిసందేహమును బూని । నాను కాన
దోసమూనెను మది కిదె । దోసిలిడెద
నాంధ్రతేజమ వందనం । బందికొనుమ.

౯

ఆంధ్ర తేజంబు గలదింక । నలరఁగలదు
చూడఁజాలక చేలనై । గోలుమంటి
శోకపుంబొర కప్పె నా । లోకనముల
నందియుం బంధకారమై । క్రందుకొనియె
బాగునోగు నెఱుంగని । పాడువంత
వింతచింతలఁ బైకొని । యింతఁ జేసె
అక్షయ మనశ్వరము సిద్ధ । మక్షరంబు
నైన నినుఁగూర్చి సందేహ । మందినాఁడ
దోసమూనెను మది కిదె । దోసిలిడెద
నాంధ్రతేజమ వందనం । బందికొనుమ.

Late Rao Bahadur
Varada Mallappa Sholapur

కీ. శే. రావుబహాదరు
వారద మల్లప్ప సోలాపురం

Sree Matsyavamsam
Sree Jagannadha Bhupati Deva Varma

శ్రీమత్స్యవంశం శ్రీజగన్నాథభూపతి దేవవర్మ

Sriyut
Pulavarty Venkatraya Sarma



శ్రీయుత పులవర్తి వేంకట్రాయ శర్మ

Sriyut G. Ranganayakulu



శ్రీయుత జి. రంగనాయకులు

Sriyut
Doma Venkataswamy Gupta

శ్రీయుత దోమా వేంకటస్వామి గుప్త

Barrister A. Venkata Ramana, Narsapur

బారిస్టరు ఎ. వెంకట్రమణ

Sriyut Chivukula Sree Ramlu



శ్రీయుత చివుకుల శ్రీరాములు

Sriyut Guntur Venkatasubbayya



శ్రీయుత గుంటూరు వేంకటసుబ్బయ్య

Sriyut Kalluri Subbarayulu



శ్రీయుత కల్లూరు సుబ్బరాయులు

Sriyut Atmakuri Govindacharyulu Released on the 5th Sep. 1922



శ్రీయుత ఆత్మకూరి గోవిందాచార్యులు 5-9-22 న వదలబడిరి

Sri Iticala Sooryanarayana



శ్రీయుత ఇటికాల సూర్యనారాయణ

Sri Kotagiri Venkata Krishna Rao gar



గంపలగూడెం కుమారరాజా శ్రీ కోటగిరి వేంకటకృష్ణారావు గారు

Sriyut Mattım Bala Subrahmanya Gupta



శ్రీయుత మఠం బాలసుబ్రహ్మణ్య గుప్త

* మన జాతీయపాఠశాలలు ఏల విచ్ఛిన్నము లగుచున్నవి?

ఎమ్. సాంబశివరావు గారు, బి. ఏ., ఎల్. టి.

వెనుక నొకసారి కాకినాడలో మహాకవి రవీంద్రనాథ టాకూరు గారి సందర్శనము లభించినపుడు కవిపుంగవుని నీక్రింది ప్రశ్నమే మడిగియుంటిమి. "వంగదేశమునందు జాతీయవిద్యాపీఠము స్థాపింపబడి యంతరించుటకు కారణ మేమి?" దానికి మిక్కిలి సరసముగాను, యుక్తియుక్తముగాను, కవిసార్వభౌమునకు సహజమైన భావగుంభనముతోను వా రిట్లు సమాధాన మొసగిరి. "అది జాతీయము కాక పోవుటయే దాని విచ్ఛిన్నమునకు కారణము" అని సెలవిచ్చిరి. వ్యంగ్యప్రధానం కావ్య మను నార్యోక్తి ననుసరించి మహాకవి వాక్యములయందు వ్యంగ్య ముండుట సహజము. కాన, నీపై వాక్యమునం దొక కావ్య మిమిడి యుండవచ్చు నని మాలో కొందఱకు దోచినను, వారి ప్రత్యుత్తరము తాత్కాలికముగా మాకు సరియైన సమాధాన మిచ్చినట్లు మాత్రము సంతృప్తి గల్గలేదు. కాని వత్సరములు గడచినకొలదిని దాని నిజవ్యాఖ్య ప్రకృతపరిస్థితులలో "అనేక జాతీయపాఠశాలలు" మన యాంధ్రదేశమున నుద్భవించుటయు, నవి కొలదికాలములోనే నామమాత్రము లగుటయును కన్నులార గాంచి, పరిశీలించినవారికి సుబోధకమగుచున్నదని నేనూహించుచున్నాను. నా యూహాప్రపంచమును, నామిత్రుల దిద్దుబాటునకు బద్ధుడనై, వాత్సల్యపూర్వకముగా నీక్రిందివాక్యములలో పొందుపరచుచున్నాను.

జాతీయపాఠశాలల చరిత్రము

సంగ్రహముగా వీని యుత్పత్తియును వృద్ధిక్షయములును నొకింత విచారణీయములు. ఈమధ్యను అందందు "జాతీయపాఠశాల" లను నామముతో వెలసిన వ్యవస్థ లన్నియు తోకచుక్కలవలె నావేశఫలితములును, క్షణికములునగు ఉల్కలవంటివియే కాని స్వయంప్రకాశమాన మగు తారకామండలివంటివి గావు. అట్లు చెప్పుటవలన వాని ప్రయోజనము శూన్యమని మాత్రము పాఠకు లర్థము చేసికొనగూడదు. ఉల్కలలకును ధూమకేతువులకును భగవత్సృష్టియందు ప్రయోజనము లేదని ఏమూఢుడైనఁ జెప్ప సాహసింపఁగలడా? అట్లే వీనికిగూడ తాత్కాలిక ప్రయోజన ముండి యుండవచ్చును. అట్టి యవస్థగూడ జాతీయతానిర్మాణమునందు అవసరమై యుండనోపును. ఈపాఠశాలలు ఆవేశజనకములని చెప్పియుంటిని. ఏలయనఁగా అవి రాజ్యాంగరథమును త్వరలో గమ్యస్థానమును జేర్చుటకు సాధనములుగా పరిగణింపబడినవే గాని, కష్టముల కోర్చియైనను సంపాదింపవలసిన సాధనవస్తువులుగా పరిగణించి పాటుపడుటకు కావలసిన కాలపరిమాణమును, వివేచనశక్తియు లేకపోయెను. సాధనముగా పరిగణింపబడినవస్తువు సాధ్యముగా నెన్నటికినిఁ బనికిరాదు. కాలక్రమమున నవసరము తీరినవెంట నే దానిని పరిత్యజింపవలసినదే. అట్లే మన జాతీయపాఠశాలలును, రాజ్యాంగరథముయొక్క గమనము మందగించినతోడనే స్రుక్కి వాడిపోయినవి. ఒకయుదాహరణమువలన దీనిని బాగుగ వివరించెదను. ఇదివఱకు రాజ్యాంగసభలకు జాతీయవిద్యాపాఠశాలల బాలురను తీసికొనిపోయి ఉద్రేకపూరితములైన పాటలు పాడించుచుండెడివారు. అప్పుడు అందఱకును ఆనందముగనే యుండెడిది. కొంతకాలమునకు అట్టిసభలే కట్టిపెట్టవలసి వచ్చినది. అప్పుడీబాలుర యుత్సాహమునకు తావు కనబడలేదు. ఆవిధముగా సాధనమాత్రము లైన నివిగూడ, క్రమముగ సాధ్యవస్తువు లోపించుటచే లోపింపవలసివచ్చినవి.

కాబట్టి మన జాతీయపాఠశాలలకు సాధ్యాభావమే ముఖ్యలోపములలో నొకటియని పైన వివరించితిని. అట్టివిగాక మఱికొన్ని ఏదో ఆదర్శమును పెట్టుకొని పని ప్రారంభించి యిప్పటికిని నిలిచి వృద్ధి పొందుచున్నవి కొన్ని యచ్చటచ్చటఁ గలవు. వానికీవిమర్శ వర్తించదు. అవి తదాదర్శప్రాప్తికై సర్వకాలము వర్ధిల్లుగాక. ఈసందర్భమున నా మిత్రుడును-ఆంధ్రజాతీయకళాశాలా ప్రధానాచార్యుడును-మన దురదృష్టవశమున కీర్తిశేషుడును-నగు-శ్రీయుత కోపెల్ల హనుమంతరావు పంతులు గారి దూరదృష్టిని మిక్కిలి కొనియాడవలసి యున్నది. ఆమేధావి ఎంతమాత్రమును ఈమధ్య విజృంభించిన రాజ్యాంగకల్లోలమునందు పాల్గొనకుండిన విషయము నంద ఱెఱుగుదురు. అయినను నీపరిస్థితుల వలన లభించెడి లాభములను ఆయన తనకళాశాల కొడగూర్పక విడిచిపెట్టెనా? ఎంతమాత్రమును లేదు. వచ్చెడిలాభములను గ్రహించుచు సుడిగుండము మధ్యకు కళాశాలనీడ్వక చక్కగ నేర్పరియైన కర్ణధారివలె కళాశాలను నడిపించి కీర్తిశేషులైన మహానుభావుడు ఆయనయొక్కడే! దానికిఁ గారణము ఆయన సాధ్యవస్తువుకు ఎట్టి ఆవేశకారణ మున్నను, మఱుపుదగులక యుండుటయే. అట్టి ప్రజ్ఞావేశములు గలవారు మఱికొందఱు గూడ నచ్చటచ్చట పాఠశాలలను నడపుచున్నారు. వారును మన కృతజ్ఞతకును, మన్ననలకును పాత్రులే. అట్టివారు కొందఱైనను ఉండుటఁబట్టియే, అవియు నిలచియున్న వని ఎంచవచ్చును.

మనజాతీయపాఠశాలలో చేరినవారందఱును, విద్యార్థులును, ఉపాధ్యాయులును గూడ- ఆంగ్లపాఠశాలల నుండి వెలువడినవారే గాని, తదితరులు విశేషముగా లేరు. వారికి ఆజన్మతః జాతీయత యన నేమియో, యెట్టిదియో ఏ ఆంగ్లపాఠశాలయందును జెప్పియుండకపోవుటచే

---

* నేనీవ్యాసమును వ్రాయుట ఆత్మవిమర్శనము కొఱకే గాని పరదూషణమునకు గాదు. కనుక నిందలిపొరపాటులను పాఠకులు క్షమింప ప్రార్థితులు—మం, సా.

వారికది గగనకుసుమువంటిదైనది. ఏమైనను కొలదిగ గృహసంబంధమున వచ్చిన నది మొదటువచ్చిన చెవులకంటె తరువాత వచ్చిన కొమ్ములు వాడి యనునట్లు, ఆంగ్లవిద్యాసంపర్కమువలన నశాగంటిపోయి యుండును. అట్టివారే అనేకులు కర్ణధారులైనారు. వారు చేయున దేమి? వారి యభిప్రాయము లెట్లుండును? వారు ఆంగ్లవిద్యావాసనను వదలించుకొనగలరా? ఎక్కడనో ఒకరుండిన నుండురుగాక! ఆంగ్లపాఠశాలలలోని విద్యాభ్యాసమును మించిన విద్యయే తామొసగవలెనని వారి యాదర్శము. ఆ యాదర్శమును ముందుబెట్టుకొని ఇంగ్లీషు భాషకు హిందీని డ్రాయింగునకు చిత్రకళాసంగీతములును ఆనందవాచమునకు ఆంధ్రనామసంగ్రహమును చేర్చినారు తడిసిమోపెడు అనునట్లు, జాతీయహృదయుల దయార్ద్రతచే జాతీయవిద్యాభ్యాసము బహుభారమై, తనభారముచేత తాను క్రుంగిపోవుచున్నది. ఇట్టి జాతీయపాఠశాలలైనను బాలికలకు గూడ నున్న దేమో యనలేదు. వారిని ఇతరులచేతులలోనే విడిచిపెట్టినాము. ఇట్టివియా జాతీయపాఠశాలలు!

ఇప్పటికిని అచ్చటచ్చట మనచే మిక్కిలి హీనముగా చూడబడు "వీథిబడు లనునవి గల"వని మనవారికి దెలియునా? తెలిసినను అవి జాతీయసాంప్రదాయమును ఇప్పటికిని నిలవబెట్టుచున్నవని మనము గుర్తించితిమా? హేళనచేయవలయునని యున్నప్పుడే వానిని తలపెట్టుదుము. గాని జాతీయవిద్యాపాఠశాలకు పాఠక్రమ మేర్పఱచుటకు మనము పూనుకొనినప్పుడు అవి మన మానసవీథినైనఁ బొడగట్టవు. పాఠక్రమమునకు గాకపోయినను మూలసూత్రములకొఱకైన ప్రాణావశిష్టమైన నీపూర్వసంస్థలను మన మెప్పుడైన పురస్కరించినామా? ఆపని చేసిన మన కిప్పటికే నూతన జాతీయవిద్యావిధాననిర్మాణము సులభసాధ్యమై యుండెడిదికాదా?

వీథిబడుల మూలసూత్ర మేది?

వీథిబడులలో ముఖ్యమైనవాడు ఒక్కడే పంతులు. వానిక్రింద సహాయోపాధ్యాయులుకాని బడిపెద్దకాని లేడు. ఎగదీయువాడొకడును దిగదీయువాడు మఱియొకడును లేడు. ఎట్టి ఉపాధ్యాయసంఘర్షణము లేదు. అందఱును పంతులుమాటమీద నడువవలసినవారే గాని, వాని మాట కడ్డుచెప్పువారు లేరు. ఆ పంతులకు ఒక్కవిషయమునందెక్కుడు ప్రావీణ్యముండును. ఒరవడిపెట్టుటయందో, లేక కోమటిలెక్కలు చెప్పుటయందో, లేక పద్యములు పురాణశైలిని శ్రావ్యముగా చదివించుటయందో, మఱి దేనియందో! కొందఱు కవిత్వము నేర్పగలవారు నున్నారు. ఇట్లు వారి ప్రతిభను బట్టి ఎవరికి దేనియందు రుచి గలదో అట్టిబాలురను ఆకర్షించుచు, ఎవరి కేది కావలయునో దానినే వారికి నేర్పుచు, ఎవరేది యిచ్చిన దానినే స్వీకరించుచు, ధనము ఆవశ్యకము కాదని తన జీతమువల్లనే బోధించువాడు. ఇట్టి ఆదర్శముతో నిండియున్న వీథిబడిని జాతీయపాఠశాల యని మన మెంచితిమా? వాని పేరునైనను తలపెట్టితిమా! వాని మూలసూత్రములనైన గుర్తించి మనలో నిమిడ్చికొంటిమా? ఇమిడ్చికొనుటకైనను ప్రయత్నించితిమా? అట్లు చేయకపోవుట మనలోప మని ఇప్పటికైనను మనము [illegible] ప్రతివిధికని ఒక వీథిబడిని మనము పెట్టగల్గినచో జాతీయవిద్య సఫలము కాగలదని మనము నమ్మవచ్చును.

అయితే మనము వీథిబడులను సంస్కరింపవలసిన యవసరము లేదాయని ప్రశ్న రావచ్చును. సంస్కరింపవలసినదే. వాని మూలసూత్రములకు భంగము గలుగకుండ- వానిస్వరూపమును నాశనము చేయకుండ- వాని యాదర్శములను దిగకుండ- మన మేమిచేసినను తమపూర్వకార్యమును నిర్విఘ్నముగా జరుపుకొనుచు జాతీయవి తోడ్పడు ననుటకు సందియము లేదు.

వందలకొలది పిల్లలను ఒక్కచో చేర్చి ధనము స్వీకరించి నేర్పుట మనసంప్రదాయమున కనుకూలము గాదు. పెద్దపెద్ద ములు బోధనసామగ్రి విశేషముగా నుండినగాని విద్య నేర్పుటకు వీలు ని తలచుట నవీనపాశ్చాత్త్యసాంప్రదాయమే కాని, మన భారతసంప్రదాయము కాదు. మన వ్యవహారములకు సూర్యచంద్రులును నక్షత్రములునే సాక్షులు గాని, దేవాలయములోని పూజారులును రిజిస్టరులు సాక్షులు గారు. పాశ్చాత్యసంసర్గమువలన మనం సత్యప్రియత్వము రించినకొలది ఇట్టి బాహ్యాడంబరములే ముఖ్యము లనియు, అనావశ్యక మనియు నమ్మకము విస్తరించి పోయి, భారతీయ మూలచ్ఛేదము చేయుచున్నది. కాబట్టి మన జాతీయతను గాపాడు మనజాతీయవిద్య నిర్మితము గావలయును. మన జాతీయసాంప్రదాయములనే మన మనుసరింపవలయును.

మన జాతీయ విద్యా నిర్మాతలు జేసిన దోషము మఱియొకటి కలదు. వీథిబడులను తిరస్కరించుట యొకటియే యైన జాతీయ సాంప్రదాయసిద్ధములైన వృత్తులను వేనినిగూడ మనము తగఁ బ్రోత్సహించియుండలేదు. ఏపల్లెటూరిలోనో ఒకమూలను రుగుమీదనో లేక దేవాలయమంటపమునందో ఒక ఘనాపాఠి నలుగురు బ్రహ్మచారులనుసుకూర్చుకొని అధ్యయనముచెప్పుచున్నాడు. కడియం అను గ్రామములో ఒక మహాకవి శతావధానిగారు కొందఱు విద్యార్థులను ప్రోగుచేసి వారివారిసహాయమువలననో లేక తనచేతి సొమ్ము వలననో, ఒక పాఠశాలను స్థాపించి—అందులో కావ్యములు కౌముది యిత్యాదివిద్యలను నేర్పుచున్నాడు. మఱియొకయూరిలో ఒక జ్యోతిష్కుడు, తన శిష్యునిచేత పంచాంగమును గుణింపజేయుచు శుక్రాదిగ్రహగతులను సంవత్సర మంతయు నిమిషము లైనను తప్పకుండ లెక్కింపజేయుచున్నాడు. మఱియొకయూరిలో ఒకసిద్ధాంతి అను జ్యోతిషమునందలి జాతకభాగమును నేర్పుచు, మహాదశలు, అంతర్దశల ఫలమును శాస్త్రప్రకారము లిఖింపజేయుచున్నాడు. ఇట్టి పాఠశాలలు అనేకము లున్నను అవియే నిజమైన జాతీయవిద్యను నేర్పుచున్నను వానిని "జాతీయపాఠశాలలు"గా గాని తుదకు పాఠశాలలుగా గాని మనము గుర్తించియుండలేదు. వానికి సహాయము చేయవలసి యుండు నని మనము కలలోనైనను తలచియుండలేదు. ఉన్నవానికి సహాయము నిచ్చి పోషింపకపోవుటయే గాక క్రొత్తవా విజాతీయపాఠశాలల నమూనామీద స్థాపించి వానినైనను సరిగా

బాలక మహాదోషము నొనర్చుచున్నాము. అందువలన కొన్ని అంతరించి పోవుచున్నవి. అందుకు విచారపడవలసిన అవసరము లేదు. ఏలయనఁగా వానియందు జాతీయమైన జీవకళ యేమియు లేకపోవుటయే వాటి విలయమునకు కారణము. నిలచియున్న వానిలోను అట్టి జీవకళ ఏదో యొకటి గలదనియే మనము నమ్మవలసి యున్నది. ఇందుకు బందరు ఆంధ్రజాతీయకళాశాలవంటి కొన్ని సంస్థలే నిదర్శనములు. ఇంతియ కాదు. మనయూరిలో నొక మూలను చిన్న గుడిసెలో కుమ్మరివాడు తన కుమారునిచే మన్ను కలిపించుచు తాను సారెమీద కుండలను తయారుచేయుచున్నాడు. ప్రక్కను వానిభార్య కుండలు సొట్టలు దీర్చి సరిచేసి ఆవమునకు సిద్ధముచేయుచున్నది. మన యూరిలోనే మఱియొక మూలను చిన్న పెంకుటింటిలో కంచరి యిత్తడిగిన్నెలు పోత పోసి ఎదిగిన కుమారుడు చక్రము త్రిప్పుచుండఁగా తాను గిన్నెను సానపట్టుచున్నాడు. ప్రక్కను చిన్నకుమారుడు మంటితో క్రొత్త చెంబులకు మూసలు తయారుచేసి ఆరబెట్టుచున్నాడు. ఈపైని వర్ణింపబడినవి జాతీయపాఠశాలలగునా? కావా యని చదువరులను ప్రశ్నించుచున్నాను. వానిని మనము గుర్తింపకపోవుట మనదోషము గాదా? ఇట్లే యితరవృత్తులలో సంబంధించిన పాఠశాలలను పాఠకులే యూహించుకొనవచ్చును. నే నిచ్చట వర్ణించి కాలమును వృథాపుచ్చ నవసరము లేదు.

కాబట్టి పైని వ్రాసిన విషయములను బట్టి సిద్ధాంతీకరింపవలసిన దేదియనఁగా— మనము జాతీయపాఠశాల లని పేరుపెట్టి ఏ శామ్యుయల్ గారి బంగాళాలోనో పెట్టునవి నిజమైన జాతీయపాఠశాలలు కావనియు; నిజమైన జాతీయ విద్యకు పోషణము ఏ చిన్ని కుటీరములందో, ఏ మాఱుమూలలనో లభించుచున్న దనియును గుర్తించుట ముఖ్యము. అట్లు గుర్తించినఁగాని మన జాతీయ విద్యను గూర్చి తలపోయుటకైనను మనకు అర్హత లేదనియును మన జాతీయవిద్య లన్నియు జీవనాధారములగు వృత్తులకుఁ ద్రోవఁ జూపుచు, బ్రహ్మానందమునకును మోక్షమునకును గూడ అర్హతను గల్గించు చతుష్షష్టి (అఱువదినాలుగు) కళ లని చెప్పబడు విద్యలే యనియును వానిని స్థాపించి పోషించి పెంపుఁజేయుటయే జాతీయవిద్యయొక్క పరమావధి యనియును మనము తెలిసికొనవలసి యున్నది. కాబట్టి జాతీయ విద్యాలయముల పట్టికలలో పైని పేర్కొనబడిన పాఠశాలల నన్నిటిని జేర్పవలసినదనియే నాయభిప్రాయము. నేను "జాతీయవిద్యాలయముల" లోని యుపాధ్యాయు లందఱితోను ముచ్చటించినప్పుడు "మీ యూరి యందు ఎన్ని జాతీయపాఠశాల లున్న"వని నే నడిగినప్పుడు "ఒక్కటి" లేక "రెండు" అనియే వారి సమాధానము వచ్చినదే గాని మఱియొకటి లేదు. వారి యభిప్రాయములో ఆంగ్లపాఠశాలలు విడిచిపెట్టి బయటికి వచ్చినవారికొఱ కేర్పడినవే జాతీయపాఠశాలలు. ఆంగ్లపాఠశాలల మొగ మెప్పుడును జూడక వాటిలో చిక్కి చెడిపోవక, పుట్టిననాఁటనుండియు జాతీయతతప్ప మఱొక టేమియు నెఱుఁగని పాఠశాలలు ఎన్నియో గలవనియు, అవే నిజమైన పాఠశాలలనియు మనలో ననేకుల దృష్టికి గోచరింపకపోవుట మన జాతీయభావము ఎంతవఱకు అస్పష్టమైనదో మేర ఏర్పఱచుచున్నది. వేదాధ్యయనము చేయుటవలన మోక్షము లభించునను నమ్మక ముండుటచేత నే అనేకులు వేదవిద్య నభ్యసించుచుండెడివారు. కావలసినవారి కది జీవనోపాధిగఁ గూడ నుండి భుక్తిముక్తులకు రెంటికిని సాధన మయ్యెడిది. మనలో నన్ని విద్యలకును తుదకు పరమావధి మోక్షమే. చివరకు వ్యాకరణశాస్త్రమునకుగూడ నదియే పరమావధి. కాబట్టి జాతీయజీవనమునకు సాధనమైన విద్యలను పోషించుటయే మన జాతీయపాఠశాలల విధి. జాతీయపునర్నిర్మాణమునకు జాతీయవిద్యయే సాధనము. ఈ విషయమును చాల సంవత్సరముల క్రిందటనే గుర్తించినట్టి మహనీయులు కొందఱు గలరు. వారిలో కీర్తిశేషులగు కోపల్లె హనుమంతరావు పంతులుగా రొక రని ఇదివఱకే చెప్పియుంటిని. వారిని గౌరవింపఁదలచితిమో వారి యభిప్రాయములను గ్రహించి వారిచే స్థాపితమైన సంస్థను పోషించి, పెంపుజేసి యట్టి వానిని అన్నిచోట్లను నిర్మించుట యవసరము. కాబట్టి నేనింతవఱకును వివరించిన విషయములు సరిగా గ్రహించిన, మన మెప్పటికిని మన పాఠశాలలయందు పిల్లలు లేరని, కాని పాఠశాలలు నిలిపివేయవలసివచ్చుచున్న దని కాని వగవము. పాఠశాలలు మన కనేకము లిదివఱకే యున్నవి. క్రొత్తవి స్థాపింపవలసిన యవసరము ఉన్నదని నే ననుకొనను. ఉన్న వానిని వృద్ధిచేసి, పోషించుట యెట్లనియే మన మాలోచింపవలసినది. ఇదియే ప్రకృతపు కఠినసమస్యగాఁ దోఁచుచున్నది. అందులకు నాకు తోఁచినమార్గముల గొన్నిటిని ఈక్రింద సూచించెదను.

౧. ఆపాఠశాల లెచ్చటెచ్చట నున్నవో కనుగొని, లెక్కవేయవలెను.

౨. ఆపాఠశాలలను మనలో నిముడ్చుకొనుటకు ప్రయత్నము చేయగూడదు. అట్లుచేసిన నవిగూడ మన సాహచర్యమువలన భ్రష్టము లగును. మనము వానిలోనికి స్వల్పసంఖ్యలుగా జేరి ఆయావిషయములను గ్రహించి జీర్ణింపజేసికొని, వానిలో నైక్యమగుటకు అర్హత సంపాదింపవలెను. ఒక్క ఉదాహరణము వలన నా యభిప్రాయమును తేటపఱచెదను. కొన్ని గ్రామములలో ఒక్కపంతులు వీథిబడి పెట్టుకొని విద్య గఱపుటను మనమెఱిగియున్నాము. వారిమీదికి బోర్డువారు పోటీకి వెళ్లి, వారితో సమానముగా తమ పాఠశాలను నడుపజాలక చివరకు, వానిని తమ పాఠశాలలలో వేతనముమీద నుపాధ్యాయునిగా బిలిచిన నిదర్శనము లెన్నియో గలవు. దానితో ఆ పంతులకును పిల్లలకును గూడ భ్రష్టత సంభవించి, శని మహాదశ ఎత్తికొనినదనే చెప్పవచ్చును. నిజముగా జరుగవలసిన పని బోర్డుపాఠశాలలను, వారి కప్పగించి, మన సాధనములను గూడ వారికిచ్చి, "ఇది నీయది. నీకు మేము సహాయము చేయుటకు వచ్చినామే గాని నిన్ను మాతో సమానభ్రష్టులను చేయుటకు రాలేదు. మాసహాయమును స్వీకరించి, ఎక్కు డుత్సాహముతో నీపని నెఱవేర్చుకొని, నీవు కాపాడుచున్న జాతీయతను నిలవబెట్టి, దానికి చుట్టును కోట నిర్మింపుము." అని చెప్పవలసినది. ఇట్టి దెక్కడను జరిగియుండలేదు. మన జాతీయ విద్యా విచ్ఛిన్నమునకు ఇదియే మూలకారణమైనది. కాబట్టి ప్రతివీథిలో నొకవీథిబడి పెట్టించి

దానికి ఒక్క పంతులనే నియమించి, జాతీయతను పెంపుచేయవలెను. మనము దానిలో నైక్యము గావలయుననినమాట కర్థ మిదియ.

3. వానిలో బాలురను విశేషముగా జేరనీయక ఎక్కువ మందియున్న నెక్కువగా పాఠశాలలను స్థాపింపవలయును. చాలమందిని ఒక్కచో చేర్చుట మంచిదిగాదు. అట్లు చేసిన ఇప్పటి పాఠశాలల వలెనే ధనాకర్షణముకొఱకు చాలమందిని చేర్చుచున్నా మను అపవాదు మనకుకూడ వచ్చును.

౪. ఆగ్రామములోని వృత్తులన్నియు ఈపాఠశాలకు అనుబంధములుగా నుండవలెను. ఉదయము సాధారణవిద్య అందఱకును సమానముగా నేర్పిన తరువాత, మధ్యాహ్నము ఏవృత్తికి సంబంధించిన బాలురు ఆవృత్తి పాఠశాలలలోనికి పోయి చిన్నవయసువారు మొదట చూచుచుండుటయు, తరువాత చిన్నచిన్న పనులు, పనిముట్లు సరిచేయుట పట్టుకొనుట, ఉపయోగించుట క్రమక్రమముగా నేర్చికొనవలయును.

౫. అక్షరాభ్యాసము మొదలు 8 సంవత్సరములు వచ్చువఱకును ఒక్కపలకబలపముతోనే కాలక్షేపము చేయునట్లును చాలవఱకు నోటిపాఠముగనే అన్ని విషయములును నేర్చికొనునట్లు చేయవలెను జ్ఞాపకశక్తి విశేషముగా పెంపుజేయుటకు ఇదే తరుణము. విశేషముగా నోటిపాఠమేగాని, పుస్తకపఠనము తగ్గించివేయవలెను. పుస్తకముల నెప్పుడు తీసివైచితిమో అప్పుడే బాలునియందు స్వయంకృషి స్వాతంత్ర్య వికాసము లేర్పడి, వాని యభ్యున్నతికిని, శరీర సౌష్ఠవమునకును కారణము లగును.

౬. 8 సం॥ మొదలు 12 వఱకు పుస్తకపఠనము ఏర్పఱుపవచ్చును. ఇక్కడ ఇదివరకు నేర్చికొనిన దంతయును పుస్తకములలో నున్నదనియు, దానిని కొంత మఱచిపోయినను ఇబ్బంది లేదనియు, క్రొత్త విషయములు చదివి తెలిసికొనుట యావశ్యకమనియును వానికి దెలియునట్లు చేయవలెను.

౭. ఇంతవఱకును వానికి ఒక్క మాతృభాషనే నేర్పవలయును. అప్పటికి వానికి ఒకవిధమైన పాండిత్యము కుదురును. తరువాత సంస్కృతము ప్రారంభించి నేర్పవలయును. 12 మొదలు 16 వఱకు ఈ రెండుభాషలును జోడుగా నడుచుచుండవలెను.

౮. తరువాత ఇంగ్లీషుగాని హిందీగాని లేక రెండును గాని ప్రారంభింపవచ్చును. ఇవన్నియు ప్రొద్దున నేర్పుచు, మధ్యాహ్నము వానివృత్తి ఏదియో ఆవిద్యను నేర్పుచు నుండవలయును. 20 సంవత్సరముల వయస్సున వాని బ్రహ్మచర్యము తీరి, గృహస్థాశ్రమము జొచ్చుటకు అనుజ్ఞనీయవలయును. ఇప్పటికి వాని జ్ఞానము సర్వతోముఖముగ వికసించుటయే గాక, శరీరసౌష్ఠవ మేర్పడి, స్వతంత్రజీవనము చేయుటకు వలయు వృత్తి విద్య చేతజిక్కి వాఁడు ప్రకాశించును. మొట్టమొదటి నుండియు వృత్తి విద్యను సామాన్యవిద్యతో బాటు అభ్యసించి యుండుటచేత వృత్తినిరసనము గలుగక, వృత్తులు నిలవఁబడును. ఇప్పటి విద్య వృత్తిచ్ఛేదము చేసి, విద్యార్థులను కొఱగానివారినిగ జేయుచున్న సంగతి సర్వవిదితము. ఈ ఆపద గలుగకుండ జేయు జాతీయవిద్యయొక్క ముఖ్యోద్దేశముగా నుండవలయును.

పైని చెప్పిన విషయములలో నీక్రింది సంగతులు గ్రహింతురుగాక. ఇవి మనపూర్వులచే నాచరింపబడిన మహ విద్యాసూత్రములు. బ్రహ్మచర్యాశ్రమము అనఁగా విద్యార్థి నాలుగు విభాగములు. అందు మొదటిది 8-12 సం॥ వఱకు బాల్య సంబంధించినది. ఇప్పుడు బాలుడు పుస్తకపఠనమునందు వ్యర్థపుచ్చక, నోటిపాఠముగానే మాతృభాషయందే అన్ని ములను నేర్చికొనుచు, జ్ఞాపకశక్తిని ధారణాశక్తిని మిక్కిలిగా చేసికొనవలసియున్నది. మొదట చక్కగా పెంపుచెందిన తరువాత వానికి విషయగ్రహణమునందు మిక్కిలి తోడ్పడి జ్ఞానాభివృద్ధికి సహాయకారి యగును. ప్రస్తుత విద్యావిధానము అనేకవిషయములను అనవసరముగా గుది గ్రుచ్చుటచేత బాలుని శక్తి వృద్ధిజేయుటకు అవకాశమే లేకున్నదని నాయభిప్రాయము

8-వ యేట రెండవభాష ఇంగ్లీషు ప్రారంభించుచున్నా ఇట్లు చేయుట కేవలము వినాశకరము. 12 సం॥ ల లోపున రెండవభా ప్రారంభించుట మాతృభాషకు ద్రోహముచేసినట్లే యగును 8-వ యే ఉపనయన మయినతోడనే వాని జ్ఞాననేత్రము వికసించునని మన చెప్పుదురు ఇంతవఱకును వానికి చిన్న అక్షరములు గల పుస్త యందు దృష్టినిలిపి చదువుటకు గలశక్తి కండ్లకు ఏర్పడదు అందు "పుస్తకము పట్టించుటకు" అనువైనవయస్సిది. ఇదిమొదలు 12 వఱ పుస్తక సహాయమున మాతృభాషలోనే విద్య జరుగుటచే, వానిమన మఱింతగా వికాసము జెందును. తరువాత మనకు ఆదిభాషయు, భాషయు నైన సంస్కృతమునే జెప్పవలయును గాని పరభాష మాత్రమును జెప్పగూడదు. సంస్కృతము పరభాషయని చెప్పవీలులే మనశాస్త్రము లన్నియును ఆభాషలో నుండుటచే నది తప్పక నేర్ప వలసియే యున్నది.

16 వత్సరముల తరువాత పరభాషను దేనినైన ప్రారంభించ మనశ్శక్తి వ్యర్థముగాకుండ, సులభముగా తక్కువ కాలములో గ్రహించుటకు వీలగును. కొందఱు జాతీయవాదులు ఇంగ్లీషునకుబదులు హిం నేర్పవలయు నని చెప్పుదురు. నాయభిప్రాయములో నేదైన నొకటే నాగరకతకు సంబంధించిన విషయములు హిందీనుండికంటె ఇంగ్లీషు సులభముగా గ్రహించుటకు వీలు గలదు గాన ఇంగ్లీషుకే ప్రాము మీయవలయు నని నాయభిప్రాయము. ఈ వయస్సులో ఇంగ్లీషు ప్రారంభించుటచేత దానివలన గలుగువ్యామోహమునకు విద్యార్థి గాఁడు కనుక నిర్భయముగా దాని నభ్యసింపవచ్చును. ఇంతవఱకు దానిని ప్రారంభించిన మనవలెనే మనబిడ్డలు గూడ వ్యామోహమునఁ బడి, దేశద్రోహు లగుదురు.

5-12 వఱకు ప్రారంభవిద్యాకాలము. ఇంతటితో మాతృ వానికి మాతృభాషయందలి ప్రవేశమును, వృత్తివిద్యయు నలవడి పునాది ఏర్పడును.

12–16 వఱకు మధ్యమవిద్య. ఇందు మాతృభాషాసంస్కృతములందు కుశలత ఏర్పడును. వృత్తి విద్య వృద్ధినిఁ జెందును.

16–20 వఱకు ఉన్నతవిద్య. పై రెండుభాషలే కాక మూఁడవ భాషకూడ నేర్చి యుండును. వృత్తివలన స్వతంత్రజీవనమునకు లోటు లేదు.

20 సం॥ తరువాత స్వయంకృషివలననే ఏదో యొకదానియందు ప్రావీణ్యమును సంపాదించి పేరుగాంచినవాఁడే "ఆచార్యుఁ" డగును. దీనికి పాఠశాల లవసరములేదు.

ఈసందర్భములో ఒక్క విషయమును గూర్చి ముఖ్యముగఁ జెప్పవలసి యున్నది. ప్రస్తుతము నవనాగరకతాప్రభావము వలన జాతీయత అడుగంటి యున్నది. వేదపండితుఁడువచ్చి మన గుమ్మములో ఎంతసేపు నిలవఁబడినను మనము వానివైపు కన్నెత్తియైనచూచుటలేదు. మన కుమ్మరివారు చేయుచున్న మట్టికుండలవలన గలుగు లాభములను, వానిలో భోజనపదార్థములను వండుటవలన లభించు ఆరోగ్యమును తెలిసికొనఁ జాలక, పైపై మెఱుగులు గల అల్యూమినపు సామగ్రి వెంట పరుగిడుచున్నాము. ఇట్టి నిరర్థకపు నష్టదాయకపు అనారోగ్యకరపు వ్యామోహము లెన్నిటిచేతనో, మనము బంధింపఁబడి యున్నాము. వీని నన్నిటిని వదలుకొనిన గాని మన జాతీయత పెరుగ నేరదు. జాతీయత పెరిగినగాని జాతీయవృత్తులతో మిళితమై యున్న జాతీయవిద్య పెంపొంద నేరదు. వృత్తులనుండి విద్యను విడదీయుటకే వీలు లేదు. రెండును సమానార్థకములనియే మనము గ్రహింపవలయును.

నే నీవ్యాసమును వ్రాసిన ముఖ్యోద్దేశము జాతీయపాఠశాలలయందు మాత్రమే విద్యా విధాన మిట్లు మార్పు జెందవలయునని గాదు. దేశమందున్న పాఠశాలలన్నియు నిట్టి విధానమునే అవలంబించి, జాతీయతను పెంపుజేసి, భారతవర్షమును పూర్వపు ఔన్నత్యస్థితికి దీసికొని రావలయుననియు; అందు ముఖ్యముగా దేశీయవిద్యామంత్రి జాతీయ విద్యాస్వభావమును గుర్తెఱిగి, తన యధికారముక్రిందనే ఇట్టి జాతీయ పునర్నిర్మాణమునకు సత్వరముగ బూనవలయుననియును అప్పుడే వారు తలపెట్టిన వృత్తివిద్యలకు సాధన మేర్పడ గలదనియును వృత్తివిద్య లను పేరుతో విదేశ సంబంధ విషయములను పాఠశాలలలో బోధించుట వలన విదేశవ్యాపారము వృద్ధియగునేగాని మనకు వృత్తివిద్యలవలని లాభము లేకపోవుటయేగాక అట్టి వానివలన జాతీయత క్రమముగా నశించు ననియును మనవిచేయుచున్నాను.

నా యభిప్రాయములు చాలకాలమునుండి ఏర్పడిన వగుటచే, నిప్పటికి నీరూపు దాల్చినవి గాన మిత్రులందఱును వీనిని పరిశీలించి సంస్కరించి మెఱుఁగుపెట్టవలయు నని వేడుచున్నాను.

అస్పృశ్యులయాలాపము

సోమంచి సూర్యనారాయణ శర్మ గారు

అనుచారులము మహా♦త్మా గాంధి కనువారు, కనికరమ్మున మమ్ముఁ ♦ గనరదేల?
దొరలదురంతము ♦ ల్మరచిపోమనువారు, మాయగచాట్లను ♦ మఱతురేల?
స్వాతంత్ర్యమునకు స♦ర్వమ్మొసంగెడివార, లింకనేని న్మమ్మాద♦రింపరేల?
సంఘైక్యమునుసల్ప ♦ సాగుదు మనువార, లంటరాదని మమ్ము ♦ గెంటనేల?
గీ. సోదరుల మమ్మునింత ని♦రాదరణము, సేయ దగునయ్య మీకది ♦ శ్రేయమయ్య!
గెలిచి యింటను రచ్చను ♦ గెలుపుఁడయ్యా, పుణ్యమతులార ♦ భారతపుత్రులార!

సీ. కుష్ఠరోగుల ప్రక్కఁ ♦ గూరుచుందురు గాని, వీధినైనను మమ్ము ♦ వెడలనీరు
కుక్కలఁ బ్రక్కల ♦ నెక్కించుకొందురు, వీధినైనను మమ్ము ♦ వెడలనీరు
పంక్తిని బిల్లుల ♦ భక్షింపనిత్తురు, వీధినైనను మమ్ము ♦ వెడలనీరు
కోళ్ల వాకిళ్ల నెక్కుడు ♦ గూర్మిఁ బెంతురు, వీధినైనను మమ్ము ♦ వెడలనీరు.
గీ. ఏమి పాతక మొనరించి♦నామొ మేము? ఏల దేవుఁడు మమ్ము సృ♦జించినాఁడొ
ఎపుడొ మాకు ♦ విముక్తి? వచింపరయ్య, పుణ్యమతులార ♦ భారతపుత్రులార!

సీ. పరుని దిట్టినయట్టి ♦ పాపంబునకుఁ బడి, మాడలో యెంతొ ♦ జుర్మాన కలదు
అప్పుఁదీరుపనట్టి ♦ తప్పున కోర్ట్కును, మాసాల చెఱ♦సాలవాస మబ్బు
దొంగిలించినయట్టి ♦ దోసంబునకు నొక్క, యేఁడొ రెండేఁడులో ♦ హెచ్చు శిక్ష
హత్య నొనర్చు ద్రో♦హంబున కురియొ ద్వీ, పాంతరవాసమో ♦ పాడి యగును
గీ. మే మొనర్చిన పాతక ♦ మేమొ యెన్ని, తరములకు మాదు శిక్ష కం♦తంబు లేదు
అరయఁ గదరయ్య! [illegible] ♦ భారతపుత్రులార!

పార్లమెంటులోని లేబరుపక్షావలంబులు

దేశభట్ల లక్ష్మీనరసింహము గారు

ఆధునికయుగపు ప్రజాపరిపాలన మనగా ప్రజాప్రతినిధిపరిపాలన మని యందఱకు దెలిసిన విషయము. ఆంగ్లరాజ్యమున నట్లె దేశీయప్రతినిధులు దేశజనమనోభీష్టానుసారముగ రాజ్యవ్యవహారము నడుపుదురు. ఆంగ్లప్రజాప్రతినిధిసభయే పార్లమెంటు. రాజకీయవ్యవహారములలో జనాభిప్రాయప్రాయ మేకాభిముగ నుండదు. తదనుసారముగ దమచే నెన్నుకొనఁబడిన పార్లమెంటుసభ్యులుకూడ భిన్నాభిప్రాయులై భిన్నపక్షములవారుగ పరిణమించుట న్యాయ్యమేగాక దేశపరిపాలనకత్యవసరమగువిషయము. కారణ మేమనగా చర్చసభయందంద ఱేకమతిమువారైనచో- వారిచే నిర్మింపబడిన రాజకార్యనిర్వాహకసంఘసభ్యులు తమవిధుల నెఱవేర్చుటలో జరుపులోపముల నాక్షేపించువా రుండరు. ఎదుటివాని యాక్షేపణభయముచేత నే గదా ప్రతి మనుజుడును ప్రతి సంఘమును తమశీలము నభివృద్ధిపఱచుకొనుట.

1922 వ నవంబరు నెలలో జరిగిన యెన్నికలఫలితముగ లాయడు జార్జిగారి యాధిపత్యముక్రింద నుండిన మంత్రివర్గము మాఱిపోయి- బోనరులాగారి యాజమాన్యమున నూతనమంత్రివర్గ మేర్పడుట పార్లమెంటులోని వివిధపక్షములవారి అభిప్రాయభేదములచేతనే. పూర్వాచారపరాయణు లని పిలువబడు నీపక్షమువారు ఇతర పక్షములవా రందఱికన్న సంఖ్యలో నెక్కుడుగ నుండుటచేత, పార్లమెంటువారిచే నిర్మింపబడు మంత్రిసంఘము వీరిసంఘమే యని యర్థ మగుచున్నది. ఇప్పుడు పార్లమెంటులో నీపక్షమువారు 347 గు రున్నారు. ప్రతిపక్షులసంఖ్య లిట్లున్నవి :—

లేబరుపక్షమువారు 1420 స్వతంత్ర విశాలమనస్కులు (Independent Liberals) 65, జాతీయవిశాలమనస్కులు (National Liberals) 49, ఇతరులు (చిల్లరపార్టీలు) 12 అనగ నెదుటి పక్షములవా రందఱు గలసి 268 మంది. ఇందు లేబరుపక్షమువారి సంఖ్య హెచ్చుగ నున్నది. జయశాలు రెన్నుకొనబడిన స్థానములబట్టి చూడగ పరిశ్రమల కునికిపట్టయిన ఉత్తర పశ్చిమోత్తర భాగములనుండి లేబరు పక్షమువా రనేకు లెన్నుకొనబడినట్లు తెలియవచ్చుచున్నది. ఇఁక నెన్నుకొను భాగ్యము కలిగిన వోటర్లసంఖ్యలవలన 55 లక్షలవోటర్లు బోనరులా పక్షమువారికిని 42 లక్షల వోటర్లు లేబరుపక్షమువారికిని వానికన్న చాల తక్కువమందివోటర్లు ఇతరపక్షములవారికినివోట్లనిచ్చినట్లు తెలియుచున్నది.

రాజ్యమును నడుపుచున్న బోనర్లాపక్షమువారికి నితరపక్షములవా రందఱు గొప్పరాజ్యాంగవిషయములలో వ్యతిరేకాభిప్రాయు లగుటచే నొకకట్టుగ నుండుట సహజము. అందు లేబరుపార్టీ బలిష్ఠమైనదై పలుకుబడికలిగినదగుటచే లేబరుపక్షాధ్యక్షులలో నొకరగు రామ్సే మెక్డానల్డుగారిని ఎదుటిపార్టీలవా రందఱు తమనాయకునిగ నెన్నుకొనిరి.

ఇఁక లేబరుపక్షపు కట్టుబాట్లను గుఱించియు వారి ముఖ్యో ముల గుఱించియు చరిత్రాత్మకముగ చర్చింపవలసియున్నది. ఇంగ్లండు 18 వ శతాబ్దిమధ్యమున పారిశ్రామికాందోళనము వెలువడినది కర్మాగారవ్యాప్తి హెచ్చె దేహబలముచే కూలినాలిచేసికొని పనివాండ్రయవస్థ దురవస్థ కాసాగెను. కష్టము వారిది. కర్మాగారనిర్మాతలది. లాభము హెచ్చుగనున్నపుడు గూడ కులలో నొకయంగ మగు పనివాండ్రజీతము లభివృద్ధి నగుట నుండెను. అంతకన్న నెక్కుడుదురవస్థ—సావకాశముగ నాహా భుజించుటకు వలయు విరామమైనను వారనభవింప కుండిరి. దినమునకు 12, 14 గంటలకాలము వారు కర్మాగారము పనిచేయవలసియుండెను. విద్యాగంధ మన్న వారికి సున్న. ములు సహింపరాని స్థితిలో నుండెను. 7, 8 సంవత్సరములవయస్సు పసిపనివాండ్రుకూడ నీ కష్టములపాలై యుండిరి. అట్టి జీవనమున పెద్దవా రగుకొలది బలహీనులుగను కురూపులుగను నగుట యొక కాదు. పనివాండ్రు సమాజములుగ నేర్పడి తమ పురోవృద్ధి బాటుపడెదమన్న నక్కాలపుచట్టములువారికివ్యతిరేకములుగనుండె

పార్లమెంటు ధనాధికుల యధీనమున నుండుటయె యిట్టి లకు గారణము. అయిన నాకాలమున గూడ పనివాండ్ర జూచి జాలినొందని మహాపురుషు లుండకపోలేదు. మైఖేల్ ఆష్లీ మున్నగువారు పనివాండ్రస్థితిని బాగుచేయుచట్టములను మెంటులో నిర్మింపజేయగల్గిరి. కాని 19-వ శతాబ్ది మధ్యకాలము పనివాండ్రగతి చాలమట్టునకు మాఱలేదు. అయితే వారికి తమ ముల నేర్పఱచుకొను స్వేచ్ఛ లభించెను.

అప్పటినుండి వారి సంఘములు పెక్కులు దేశమున స్థాపి నవి. ఈ సంఘముల మిశ్రసంఘ మొకటి గొప్పది క్రమముగ డెను. ధనస్వాములతోఁ బోరాడ శక్తివచ్చినను, పార్లమెంటులో ప్రతినిధులై సభ్యులుగ నుండినగాని తమకు విముక్తి కలుగదని యించి, లేబరుపక్షావలంబులు రాజకీయసంఘ మొకదానిని నిర్మించి తద్ద్వారా తమ యాశయమును సాధింప మొదలిడిరి. 20-వ శతా నాటికి నీసంఘమున రెండులక్షలకన్న నెక్కువగ సభ్యు లేబరుపక్ష సంఘము తరఫున కేరుహార్డి షాకిల్టన్ ఆర్థర్ హెండ మున్నగు కొందిమంది పార్లమెంటులో సభ్యులుగ నెన్నుకొనఁబడి ఇందు కేరుహార్డిగారు లేబరుపక్షమున కొసగిన సహాయ మి చెప్పనలవికాదు. 1892 సం॥ననే కార్మికుల తరఫున పార్లమెం సభ్యుడై పనివాండ్రకష్టముల దొలగించుట కెంతయో తాను పడుచుండెను. అయినను వందలకొలది ప్రతినిధులున్న పార్లమెం ముగ్గురు నల్గురు లేబరుపక్షసభ్యులు సముద్రములో వేయబడి

చుక్కలవలె నుండిరి. అంతమాత్రమున దేశములోని లేబరుపక్షావలంబులు నిరుత్సాహులు కాక పాటుపడి, తమపక్షమునకు నెందఱనో తమ ప్రత్యర్థులం ద్రిప్పుకొనగలిగిరి. 1910 సం॥న జరిగిన ఎన్నికలలో 40 మంది లేబరుపక్షమువారిసభ్యులు కాగలిగిరి. 1918-వ సం॥పు ఎన్నికలలో 70 మందికన్న నెక్కువమంది జయమొందిరి. ఆ సం॥న జరిగిన కార్మిక మహాజనసభలో లేబరుపక్షోద్దేశములు కట్టుబాట్లు సర్వజనాభీష్టముగ నుండగలందులకై సవరింపబడెను. ఈ సవరణల ప్రకారము— లేబరు సంఘోద్దేశములకు సానుభూతిం జూపించు ప్రతిపురుషుఁడును స్త్రీయును దేశములోని యే లేబరుసంఘములలో నైనను సభ్యులుగ నుండవచ్చును. లేబరుపక్షము తరఫున పార్లమెంటు సభ్యత్వము కోరువారు తా మున్న యుపసంఘములయొక్కయు పక్షపువారి మహాసంఘముయొక్కయు ననుమతిం బడయవలయును. తాము వోటర్లతో ముచ్చటించునపుడు లేబరుపక్షమున నే- తాము అభ్యర్థులుగ నున్నామని- లేబరుపక్షమువారి ముఖ్యోద్దేశములు ఫలానివియని- స్పష్టముగ వోటర్లకు దెలియఁజేయవలెను.

ఆంగ్లదేశమునం బ్రతిపక్షమువారును తమ పక్షాభివృద్ధికొఱకు వివిధవార్తాపత్రికల స్థాపించుకొనియున్నారు. లేబరువారికి మాత్రము ధనసహాయము కొలఁదియగుటచే నిప్పటికిని స్వంతవార్తాపత్రిక లెక్కువగ లేవు ఒకటి రెండు వారపత్రికలును మాసపత్రికలు నున్నవి. మఱియు జార్జిలాన్సుబరీ గారిచే నడుపబడుచున్న "డెయిలి హెరాల్డు" అనుపత్రిక లేబరుపక్షమునకు గొప్ప సహాయకారి. "నేషను అథీనియన్" "న్యూ స్టేట్సుమెన్" మున్నగు కొన్ని పత్రికలును తమకు వీలైనపుడు లేబరువారి కనుకూలములగు వ్యాసములు ప్రకటించుచున్నవి ఇట్లు చాల శ్రమపడి లేబరునాయకులు తమ యుద్యమము నభివృద్ధిపఱచుచున్నారు. తమ యత్నములు సఫలము లగుచున్న వనుటకు మొన్నయెన్నుకొనఁబడిన పార్లమెంటులో 142 గురు లేబరుపక్షసభ్యు లగుటయే గాక తమ నాయకుఁడే గవర్నమెంటుపక్షమువారికి వ్యతిరేకముగ నున్న పార్టీలవారిని నడిపించుటయే తార్కాణము.

ఇఁక లేబరుపక్షపు ముఖ్యోద్దేశములం జర్చింతము. చేతితోగాని బుద్ధిచేగాని పనిచేసి ద్రవ్య మార్జించువారి యీపక్షము, భూరూపమునగాని, కర్మాగారరూపమునగాని నాణెములరూపమునగాని యున్న ధనసంపత్తిగలిగిన వారిపక్షము కాదని స్పష్టమగుచున్నది. ద్రవ్యవంతులు దేశమున నెక్కువమంది కాకపోయినను సహజముగ పలుకుబడి యున్నవారగుటచే జనసామాన్యులగు బీదపనివాండ్ర యభివృద్ధిని పాటింపకున్నారు. తమ ధనసంపత్తి తగ్గిపోవునను భయమే దీనికి కారణము. గవర్నమెంటులో గూడ వారికి పలుకుబడి యుండక తప్పదు. అందుచే నీ కాలపు గవర్నమెంటువారు పనివాండ్రవిషయమై తగినంత శ్రద్ధ వహించుట లేదని లేబరుపక్షమువారి వాదము. ఏవృత్తిలోని పనివాండ్రైనను (అనఁగా, కార్మికులు, భూమి సాగుఁబడిచేయు కూలివాండ్రు, గనులలో పనిచేయువారు- రైలుమార్గములలో నున్నవారు- ధనికుల క్రింద గుమాస్తాలుగ నున్నవారు- తదితరులు) అభివృద్ధికావలయునన్న ధనికుల యౌన్నత్యము కడిపోవలెను సంసారపోషణార్థము సరిపోవు బత్తెము పనివాండ్రకు దొరకవలయును. జనసామాన్యమును పీడించు పన్నులు తొలఁగిపోవలయును. పని లేనివారికి పని కలుగవలయును. అప్పుడే లోకము క్షేమమార్గమునకు వచ్చును. అను నివి లేబరువారి యాశయములు.

అంతే కాదు. లోకములోని బలిష్ఠములగు రాజ్యములు బలహీనములగు రాజ్యముల నణఁచి యార్థికసామ్రాజ్యము వహించుటయు ధనపిశాచగ్రస్తతచేతనే. ఆర్థికవిషయములలో నన్ని దేశములవారికి సమానములగు సదుపాయము లుండినగాని వారు సర్వభ్రాతృత్వబుద్ధితో మెలఁగుట కవకాశ ముండ దని లేబరుపక్షమువారి నమ్మకము.

పై యుద్దేశములు దేశాంతర్విషయములలో వలయు మార్పులు దేశబాహిరవిషయములలో వలయు మార్పు లని సహజముగ రెండు భాగము లగుచున్నవి. ఈ యుద్దేశముల నాచరణలోనికి తెచ్చుటకై లేబరుపక్షమువారీ క్రింది కార్యక్రమము సూచించుచున్నారు.

పనివాండ్రకు న్యాయ్యముగ కావలసిన దేహారోగ్యవసతులు- విద్య- విశ్రాంతి- జీతము లేర్పడవలెను. వీలగునంతవఱకు నిర్వ్యాపారస్థితి వారికి రాకుండఁజేయు నుపాయములను గవర్నమెంటువారు వెదుకవలయును. నిర్వ్యాపారమనఁగ పనివాండ్రు తమంతట తాము పనిని వదలుకొనుట కాదు. తమ శక్తికి మించిన ప్రబలవైపరీత్యములు- అనఁగ తాము వ్యాధిగ్రస్తులగుటయో- తమ వృత్తులే యడుగంటుటయో- మున్నగు నిట్టి కారణములచే దాము నిరుద్యోగు లగుట యని యర్థము. అట్టిస్థితి ఐరోపామహాసంగ్రామానుగతముగ నిప్పుడు దేశమున ప్రబలియున్నది. రమారమి 10 లక్షల పనివాండ్ర కుద్యోగములు లేవు. తన్నివారణార్థము పార్లమెంటులో నీక్షణమున నెట్లు లేబరుపక్షప్రముఖులగు మాక్డొనల్డు, లాన్సుబరి, క్లైన్సు, సెక్లత్‌వాల మొదలగువారు చర్చలు జరుపుచున్నారో దినవార్తాపత్రికలమూలమున మనకు వెల్లడియగుచునేయున్నది. ఈ విషయమున లేబరుపక్షమువారి ముఖ్యాభిప్రాయ మిది. సర్కారువారు తమ తరఫున జరుగవలసిన పనులన్నియు నిర్వ్యాపారులచే జరిపింపవలెను. అప్పటికిని నిర్వ్యాపారము హెచ్చుగ నున్నదని వారికి తోఁచినపక్షమున యుక్తవయస్కులగు పనివాండ్రు చేయుపనియొక్క దినప్రమాణము బాగుగ తగ్గింపవలెను. దేశములోని చిన్నవాండ్ర విద్యాభ్యాసకాలము హెచ్చింపవలయును. సర్కారువారు నిర్వ్యాపారుల యిన్సూర్యెన్సు అను నిధిని ప్రతివృత్తిలో నున్న ప్రతిపనివానికి నందునట్లేర్పాటులు జరుపవలెను. అట్లు చేసినచో నిర్వ్యాపారసమయమందు తనసంసారమును పోషించుకొనుటకు వానికిం దగినవసతియుండును.

దేశములోని భూస్వాముల నిరంకుశాధికారము నణపవలయును. వ్యవసాయదార్ల యభివృద్ధికై దేశములోని సాగుబడిభూమి నంతయు కేంద్రప్రజాప్రభుత్వముక్రిందికిని స్థానికప్రభుత్వసంఘములవారి క్రిందికిని తెచ్చు సాధనములు జరుగవలయును. స్థానికప్రభుత్వసంఘములు వ్యవసాయములు స్వయముగ నడిపింపవలయును. దేశములో కో-ఆపరేటివు సంఘములకును కొన్ని చిన్నభూభాగముల నిచ్చి వాని ద్వారా వ్యవసాయమును సాగింపవలయును. మఱియు వ్యవసాయములో లాభాపేక్షతో గాక వ్యవసాయశాస్త్రాభివృద్ధి జేయ నిష్టమున్న జనులకు నట్టి భూభాగముల నీయవలెను. పైవారందఱును పనివాండ్రకు వ్యవసా

యము చేసినందుకు న్యాయ్యమగు కూలి నియ్యవలయును. ఇట్లు భూమి సాగుబడి జరిగిన, భూస్వాములు నిర్దయతో రైతులయొద్దనుండి శిస్తులు లాగు దురాచారము పడిపోవుటయె గాక, భూమిమీద పని చేయు వ్యవసాయదారులస్థితి బాగుపడును. భూమిమీద వచ్చు లాభము సంఘమునకే చేరును. అందుచేత కూలివాండ్రకు తమ సేద్యకార్యములో మఱింత యుత్సాహము పుట్టి భూమిని మఱింతగ ఫలింపజేయుదురు. భూమి యిచ్చు భోజనపదార్థములు గూడ స్థానికసంఘముల యధీనమునను సహాయసంఘముల యధీనమున నున్నచో ప్రజలకు సరకులు చౌకగ దొరకును. లాభము సంఘమున నేయుండును. ఈ ప్రకారముగ దేశములోని యినుపమార్గములు నీటిరహదార్లు విద్యుచ్ఛక్తిప్రతిష్ఠాపనలు బొగ్గుగనులు కర్మాగారపరిశ్రమలు మొదలయినవి ధనస్వాముల యధీనమునుండి తప్పించి సంఘస్వామ్యముగ జేర్చుట న్యాయ్యమని లేబరువారి మతము.

ఇక సర్కారువారి ఆయవ్యయములలో పెక్కుమార్పులు జరుగవలయు నని లేబరువారి యభిప్రాయము. దీని ప్రకారము సర్కారు పన్నులు విధించుటలో ధనాధికుల మూలధనముపైని చాల నెక్కువగ విధించి వారి సంసారసౌఖ్యార్థముకన్న నెక్కువగ నున్న యావత్తు ద్రవ్యమును క్రమముగ సర్కారునకు (అనగా సంఘమునకు) జేర్చు మార్గము న్యాయ్యమైనది. ఇట్లు చేయుటవలన కలుగు లాభము లివి- ఇటీవలి మహాసంగ్రామఫలితముగ రాష్ట్రీయఋణము చాల పెరిగిపోయినది. సర్కారునకు సంవత్సరపు వరుంబడిలో సగముకంటె నెక్కువభాగము ఋణము తీర్చుటయందె ఖర్చగుచున్నది. అట్టి స్థితిలో నిర్వ్యాపార సమస్య బరిష్కరించుటకు సర్కారునకు దగినసాధనము కనబడలే/దనుట సహజము. ధనాధికుల మూలధనముపై తీవ్రముగ పన్నులు విధింపబడుట రాష్ట్రీయఋణము తగ్గుసాధనమె గాక నిర్వ్యాపారత్వసమస్యకును సులభసాధనము. మహాసంగ్రామకారణముననో తత్కార్యముననో దేశీయు లనేకులు కోట్లకొలంది ధనము నార్జించిరి. 2000 సవరలపైబడిన ప్రతివాని మూలధనముపై బాగుగ పన్ను విధింపవలయును. మూలధనము హెచ్చుగ నున్నవారు హెచ్చుగ పన్నుల నిచ్చుట న్యాయ్యము. కాని దేశములోని భోజనపదార్థముల ధరలు హెచ్చగుటకు గారణభూతములగు పన్నుల విధించుటకు లేబరువా రొప్పుకొనరు. అనేకులు మరణశాసనముల ద్వారా తమయాస్తిని తమ సంసారముల కందజేయుచున్నారు. అట్టి యాస్తులు హెచ్చుగ నున్నచో వానిపైగూడ "మరణపుపన్ను" అను పేర పన్నులు హెచ్చుగ విధింపవలయును. లోకములోని వస్తువులధరలు వృద్ధియగుకారణమున భూస్వాములకు శిస్తులు హెచ్చగుచున్నవి గదా. అనాయాసముగ జేకూఱు నిట్టి యాదాయభాగము న్యాయముగ సంఘమునకు జేరవలసినదే. కాన దానిపైని పన్నుల విధింపవలయును. ఇట్లనేకవిధముల సంఘద్రవ్యమును వృద్ధిచేసి దేశక్షేమమునకు పాటుపడుట లేబరుపక్షమువారి యుద్దేశము.

ఇక దేశబాహ్యవిషయములలోని కార్యక్రమము అంతర్జాతీయ కలహములన్న నెవరి కిష్ట ముండదు. అట్టి కలహములను దీర్చుటకై నానారాష్ట్రీయసభ యూరపుఖండమున నిటీవల స్థాపితమైనను, అది తగిన యుపయోగకారిగ నుండుట లేదనియు దానిని ఉత్కృష్టమైన సభగ మార్చుట ముఖ్యమనియు లేబరువారి నమ్మకము. ఇట్లయినచో నార్థికకారణములు మూలములుగ నున్న సమీపప్రాచ్యసమస్యలవంటి యనేకక్లిష్టసమస్య లన్ని రాష్ట్రములవారి కనుకూలముగ పరిష్కరింపబడును. అంతర్జాతీయవ్యాపారము బాగుగ సాగును. ఈ యుద్దేశము ననుసరించియె పరదేశములనుండి యాంగ్లదేశమునకు వచ్చు సరకులమీద సర్కారువారు ఏకారణముచేతనైనను రేవు కప్పము విధించుట న్యాయ్యము కాదని లేబరుపక్షమువారు చెప్పుచున్నారు. ఎందుకనగా రేవుపన్నులు విధించుటవలన, నా సరకులయొక్కయు వానిమూలమున నితరము లగు కొన్ని సరకులయొక్కయు ధరలు హెచ్చుగును. ధరలు పెరిగినచో, ధనస్వాములు బాగుపడుదురు గాని, కూలివాండ్రజీవనము మఱింత హీనమగును. అంతర్జాతీయవ్యాపారవిషయములను పరిష్కరించుటకు నానారాష్ట్రీయసభ ప్రత్యేకముగ నార్థికవిషయములపట్ల నెక్కుడుశ్రద్ధ వహించి ప్రపంచవ్యాపారరంగమునం లేనిపోని తొందరలు కలుగకుండు మార్గముల వెదకుచుండవలెను.

ఇట్టి కారణములచేతనే ప్రస్తుతమున బ్రిటిషురాజనీతి తులచే చర్చింపబడుచున్న "ఇంపీరియల్ ప్రిఫరెన్సు" అను వ్యాపారవిధానమునకు లేబరువారు విముఖులుగ నున్నారు.

పై చర్చవలన లేబరుపక్షమువారి కార్యక్రమము జనక్షేమవృద్ధికి దోడ్పడునట్లు కనబడుచున్నది. దానికి తోడుగ లేబరునాయకు లగు క్లైన్సు, మెగ్డానల్డు, హెండర్సను, వెడ్జివుడు బెన్నూస్సరు, మొదలగువారు-రాజనీతికోవిదులు-కార్యక్రమమును నడిచుటయందు ఘనులు కాన మఱియొకమాఱు రాబోవు నెన్నికలలో లేబరుపక్షమువారు సంపూర్ణజయము నొంది రాజ్యభారము వహింతురని యూహింపవచ్చును. అయితే లేబరుపక్ష కార్యక్రమమునందు ఆ పక్షమువా రందరు ఏకాభిప్రాయులుగ లేరు. కొందఱు రష్యాదేశములో లెనినుప్రముఖులవంటి తీవ్రవాదు లున్నారు. అంతియుకాదు. లేబరుపక్షమువారు రాజ్యభారమును వహించినతర్వాత తమ కార్యక్రమము నాచరణలోనికి దెచ్చుటలో నెన్నియో చిక్కులు పడుదురనుట వాస్తవము. ఒకటి రెండుదాహరణములు చాలును. కర్మాగారముల నితరధనోత్పత్తిసాధనముల ధనస్వాములు సంఘాస్తిగ మార్చ నిచ్చగించినతర్వాత వారేమి ప్రతిఫలము కోరెదరో వారి నెట్లు గవర్నమెంటువారు తృప్తిపఱచెదరో తెలియకున్నది. పరిశ్రమలు ధనస్వాముల యధీనమున నున్నంతకాలము పరిశ్రమాభివృద్ధికిని వ్యాపారాభివృద్ధికిని వారలు పాటుపడుట సహజము. అవి సంఘముక్రిందికి వచ్చినతర్వాత నవి యభివృద్ధిగాంచునా యను సంశయము మనకు పుట్టక మానదు. ఒక గొప్ప నౌకాస్వామి సర్ జాన్ యెల్లరుమెన్ గారు వచించినట్లు ద్రవ్యము పెక్కుమంది జనులయొక్క మితవ్యయబుద్ధిచేతను, కూడబెట్టు నిచ్చచేతను భోగపరిత్యాగముచేతను, దేహకష్టమున కోర్చి పనిచేయుటచేతను గూర్పబడుచున్నది. తన మరణానంతరము తన భార్యకో తన సంతానమునకో పోషణార్థమనియొ తన వార్ధకదశయందు స్వపోషణార్థమనియో ధనమునార్జింప ప్రతి మానవుడును బురికొల్పబడుచున్నాడు. మూలధనము మీది పన్నులవల్ల ప్రతివానికిని భవిష్యత్తునందలి నమ్మకము చెడిపో తా నార్జించిన ద్రవ్య మంతయు తన జీవితకాలమునందే వెచ్చపెట్టుట సర్కారువా రప్పు డేమి చేయుదురో యూహించుట శక్యము కాకున్న దని యనేకుల యభిప్రాయము. ఇంతకును కాలదేవత యొక్క ప్రపంచమునం దెన్నిమార్పుల జరుపనున్నదో వేచి చూతము.

Andhra Lady Volunteers, Chittoor Conference ఆంధ్రమహిళా స్వచ్ఛందసేవకులు, చిత్తూరుమహాసభ

Andhra Conference Delegates, Chittoor



ఆంధ్రరాష్ట్రీయ సభా ప్రతినిధులు, చిత్తూరు

Andhra Provincial Khaddar Exhibition



ప్రదర్శనము, చి

గోరక్షణము

కామఋషి మృత్యుఞ్జయ వర్మ గారు

అదిగో దుర్భరభయ కంపి♦తాంగి యగుచు
నంబ! యంబా! యటంచు బి♦ట్టఱచి యఱచి
యస్వతంత్రురా లగుటఁ గా♦ర్యంబు దోప
కునికి దీనాస్యయై బావు♦రనుచు గంటు
నీరుగ్రుక్కుచు నిటునటుఁ ♦ దారిపోవు
నావును వెనువెంటఁ దగిలి ♦ యమునిదూత
కరణిఁ గొనిపోవుచున్నాఁడు ♦ కటికవాఁడు

* * * *

వానికెంత నిర్దాక్షిణ్య ♦ మానసంబొ
యట్టి క్రూరకర్మల కమ్మ ♦ నదయుఁ డెవఁడొ
మ్లేచ్ఛుఁడై యుండవలయు నా♦తుచ్ఛుఁ డట్టి
వాఁడు మనభారతీయుఁడు ♦ గాఁడు. నిజము.
నోరులేని జంతువు నిట్లు ♦ క్రూరమతుల
కమ్మఁ జూపుట కంటెఁ బా♦పమ్ము గలదె?
కటికవానికిఁ బసుల ని♦ష్కారణముగ
నప్పఁజెప్పి గోఁతులఁగోయు ♦ మనుట తగునె?
మాసములు పది కడుపున ♦ మోసి మోసి
గర్భవేదన సహియించి ♦ కన్నతల్లి
పాలుచాలని యప్పు డే ♦ పాట్లఁ బడియొ
పరయువతులను బ్రతిమాలి ♦ పాలు సంగ్ర
హించి పొట్టనింపి శిశువుఁ ♦ బెంచు తల్లి
వృద్ధురాలంచుఁ గ్రూరుఁడై ♦ బుద్ధిమాలి
యెవ్వఁడు ధనార్థియై విక్ర♦యింపఁ దలఁచు?
గన్నతల్లికి విషమిచ్చు ♦ కఠినుఁ డెవఁడు?
పనికిమాలినవా డంచు ♦ జనకుఁ జెనకు
పాపి యెవ్వఁడు? తనతల్లి ♦ పాలుఁ ద్రావి
రొమ్ము నెవఁడు కృతఘ్నుఁడై ♦ రొప్పజేయు?
పసులరక్షింప నట్టి ద్వి♦పాదపశువు
వసుధ నుండదు నిష్పక్ష♦పాతబుద్ధి
నీయవస్థ విచారించి ♦ యీకులంబు
నుద్ధరింపవలయు శ్రమ♦కోర్చి యెట్లొ

* * * *

తలఁపఁగాఁ గోటిశెట్లు భూ♦దానఫలము
కంటె నన్నదానఫలము ♦ కంటె సప్త
సంతతిఁ బడయుకంటె మో♦క్షఫలదాయ
క మగు సుచ్రితము పశుర♦క్షణము దాని
కంటెఁ దారకోపాయ మొ♦కండు లేదు
గోధనం బెన్న నిహపర♦సాధనంబు
భారతీయులే గోక్షీర♦పాన కలన
సర్వరోగవిముక్తులై ♦ సత్వగరిమ
నెగడినారొ శుక్లంబు శో♦ణితము మొదలు
కండ బెంచుట కెయ్యది ♦ కారణంబు
కుక్షిగతమైన యష్టోద♦ర క్షయాది
బాధలకుఁ బాలు నిర్మూల ♦ సాధకంబు
పాప మా గోవులకు దుర♦వస్థ యిట్లు
పరిణమించెనె! నేటి కీ ♦ ధరణియందు
కామధేనువై యర్థుల ♦ కామితముల
నిచ్చు నాశ్రమభూముల ♦ స్వేచ్ఛఁ దిరిగి
జీవనదుల శుద్ధజలము ♦ ద్రావి యక్క
డక్కడఁ గల మెత్తని పూరి ♦ మెక్కి మెక్కి
యడిగినంతనె పాలు మీ♦గడయుఁ బెలుగు
వెన్నయు ఘృతంబు నొసఁగుచుఁ ♦ గన్నతల్లి
కంటె మిక్కిలి ప్రేమచేఁ ♦ గనుచు నెల్ల
జీవరాసులఁ బోషించు ♦ గోవు ఘనత
యెన్నఁబడు గాదె? విప్రుల ♦ కన్న మున్న
పాడిపంటల కీ జాతి ♦ మూలధనము
గడ్డిఁ దిని వడ్లనిచ్చును ♦ గడుగు నీటి
ద్రావి పాలిచ్చునిట్టి వ♦దాన్య కదవె!

* * *

మహిని స్వార్థపరిత్యాగ ♦ మహితమతము
గలుగు గోజాతి రక్షింప ♦ వలయు సతము
దానబలులార! వ్యవసాయ♦దారులార!
సకలవైద్య వాణిజ్య సం♦స్కారులార!
మీకుఁ దోఁచినంత ధనంబు ♦ సేకరించి
బక్కపశువులఁ బోషింపఁ ♦ బాటుపడుఁడు
మానవులు నిష్కలుషితాభి ♦ మాను లగుచుఁ
బట్టుదలఁ గల్గి గో పరి ♦ పాలనంపు
భారమును దమశక్త్యను ♦ సార మెట్లొ
నిర్వహింపంగ నెంచిన ♦ సర్వపుణ్య
తీర్థయాత్రాఫలము గల్గు ♦ దీనికంటె
నన్యతారక పుణ్యకా ♦ ర్యంబు లేదు.
ధరణి శ్రీహరి కృష్ణావ ♦ తార మెత్తి
పశులగాపతియైన పా ♦ వనచరిత్ర
దలఁచి స్మరియించి తరియింప ♦ వలదె నరులు?
సర్వలోకోపకార వి♦జ్ఞాన మూర్తి
యైన గోవును సేవించి ♦ మానవుండు
సంతతాయురారోగ్య ప్ర♦భావుఁ డగుత!

స్త్రీలవిద్యావిధానము

పాలపర్తి ఆంజనేయులు గారు

ఇటీవల ప్రభుత్వమువారు కొన్ని ముఖ్యపట్టణముల యందు ఉన్నతబాలికాపాఠశాలలను స్థాపించి యున్నారు. కాకినాడ పురస్త్రీలు తమపురమున నొక పాఠశాలను స్థాపింపవలసినదిగా విజ్ఞాపనము నంపుకొని యున్నారు. గుంటూరుపురమున స్త్రీలకు విద్య గఱపుటకై 'శారదానికేతనము' ఏర్పాటు చేయబడినది. ఈ ప్రకారముగా ప్రభుత్వమువారును దేశీయులును కూడ కొంత శ్రద్ధను జూపుచున్నందులకు మనము సంతసింపవలసినదే. కాని ఇప్పటి జాతీయావసరముల ననుసరించి స్త్రీవిద్య యెట్లుండవలయునో ఇంకను నిర్ణయముకాక నిలచియున్నది. ఈవిషయమై విచారించుటకుపూర్వము సంఘమునందు స్త్రీలస్థానమును, స్థితిని నిర్ణయింపవలసియున్నది.

ఈశ్వరదృష్టియందు మానవకోటి యంతయు ఒక్కటియే. ఆధ్యాత్మికదృష్టితో విచారించినను స్త్రీపురుషభేద మావంతయు లేదు. స్త్రీగాని పురుషుడుగాని ఎవరికర్మను వారు అనుభవింపవలయును. ఎవరిముక్తిని వారు సాధించుకొనవలయును. స్త్రీలయం దొకరకాత్మయును పురుషులయందు మఱియొకయాత్మయును లేవు. సమస్త మానవకోటియందును ఆ పరమాత్మయొక్క యంశమే ప్రకాశించుచున్నది. ప్రపంచమందలి సమస్తభేదములును ప్రాకృతికములై యున్నవి. అటులనే మానవకోటియందును స్త్రీ పురుషభేదము స్వజాత్యభివృద్ధికై యేర్పడిన ప్రాకృతికభేదము మాత్రమే. కావుననే స్త్రీపురుషులకు సమానమైనహక్కులు ఉండవలయునని కోరబడుచున్నది. ఇట్టి కోరికయందు విపరీత మెద్దియును లేదనుట స్పష్టము.

కాని మానవసంఘమందలి అంతరములు కేవలము మానవనిర్మితములా లేక పరిస్థితులనుబట్టి యేర్పడినవియా యని కొంతవఱకు యీసందర్భమున విచారింపవలసియున్నది. సంపదనుబట్టి ధనికులును దరిద్రులును- సభ్యతనుబట్టి నాగరకులు ననాగరికులును- విజ్ఞానమును బట్టి వివేకులు నవివేకులును- ఏర్పడుచున్నారు. ఇవి- కేవలము మానవనిర్మితము లనుటకు వీలులేదు. బ్రహ్మక్షత్రియాది భేదములు సంఘసౌలభ్యముకొఱకు ఏర్పడిన వనుట స్పష్టము. ఈభేదము లెల్లప్పుడు నుండినను ఉండకపోయినను ఏవియో కొన్ని భేదము లుండుట నిస్సంశయము. ఏలయనఁగా మానవాత్మస్వతంత్రము గలది. దాని యభివృద్ధి సంఘమునకు సంబంధించి యుండినను వ్యక్తిగతమై యున్నది. ఒకేవిధమైన పరిస్థితుల యందు- ఒకేవిధమైన సాధనయందు- ఇద్దఱు మనుష్యులు కృషి సలిపినచో వారిద్దఱును ఒకేవిధమైన సంస్కారము పొందుదు రని చెప్పుటకు వీలు లేదు. మానవాత్మ స్వతంత్రవ్యక్తిత్వము గలదియే గాని అంధప్రాయముగా ననుసరించునది కాదు. కావునఁ బ్రపంచములో భేదములు సహజముగా నుండితీరును. సర్వసమత్వమును స్థాపింపదలచినను సాధ్యము కానేరదు. కాని సత్యమే మనగా భేదమే చైతన్యమునకు మూలమును, అభివృద్ధి హేతువునై యున్నది. అట్టిస్థితిలో స్త్రీపురుషులకు(మానవకోటియందు) సర్వతోముఖమైన సమధర్మములను ప్రతిష్ఠింపగలుగుటయు నసంభవము. కాని తగిన అవకాశముల కల్పించుటయు నిచ్చుటయు సమంజసము. ఒక్క విషయము మాత్రము గమనింపఁదగియున్నది. స్త్రీపురుషధర్మములు పరస్పరసహకారములు గాని, విరుద్ధములును సమములును కావు. కావున వారి విద్యకూడ పరస్పరము లాభప్రదముగా నుండవలయునే గాని ఒకటేవిధమైనదైనచో ప్రయోజనము లేదు.

మానవసంఘమునందు స్త్రీయొక్క ప్రధానధర్మమేమి? ఇప్పుడుండుస్థితిలో నామె యాధర్మమును సక్రమముగా నిర్వహింపగలుగుచున్నదా? యని మనము విచారింపవలయును. విశ్వజననిగర్భమునుండి యావిశ్వము ప్రభవించినటులే స్త్రీయొక్క గర్భమునుండి మానవకోటి యావిర్భవించుచున్నది. కావుననే సంఘమునందు స్త్రీ మాతృస్థాన మాక్రమించుచున్నది. స్త్రీకి యొసంగబడు విద్యయును ఈ మాతృత్వ ధర్మమునకు పోషకముగ నుండవలయును.

శ్లో. గురూణాం చైవ సర్వేషాం మాతా పరమకో గురుః,
మాతా గురుతరా భూమేః ఖాత్పితోచ్చతర స్తథా.

మానవసంఘమునందు అత్యున్నతమైన స్థానము నాక్రమించిన స్త్రీ ఆఫీసులలో నౌకరీనిగాని, కోర్టులలో ప్లీడరీనిగాని, సైన్యములో నాయకత్వముగాని, దుకాణములలో అమ్ముటగాని పూనుకొనినచో నట్టిపని మాతృత్వ ధర్మపోషకము కాగలదా? కనుక నిట్టి యుద్యోగములు స్త్రీలకు సర్వథా అయోగ్యములు. కాని యీపదవులకు స్త్రీలుఅసమర్థులని కాని అనర్హులని కాని నాయుద్దేశము కాదు. తగిన యవకాశముల నిచ్చినచో స్త్రీయును పురుషునితో సమానముగా ప్రాపంచికవ్యవహారముల నన్నిటిని నిర్వహింపగలరు. కాని స్త్రీలయందు సహజముగాగల కోమలత్వముమార్దవముప్రేమయుద్యోగధర్మత్వేన చేయు కఠోరచర్యలచే శోషించును. స్త్రీ ప్రేమకు నిధి. జడమైన శుద్ధభౌతికకర్మకలాపములందు ప్రేమకు తావు లేదు. ఇట్టి కర్మలయందు స్త్రీయును ప్రవేశించిన మానవునియందు దినదినప్రవర్ధమాన మగుచున్న పశుత్వము స్త్రీయందును పెంపొంది మానవజీవితము దుర్భరము కాగలదు. పురుషుడు ప్రాపంచికవ్యవహారములం దెట్టి యకృత్యముల నొనరించినను గృహమునకు మఱలినంతనే ప్రేమ శాంత్యాదిగుణస్వరూపిణి యగు తల్లిని గాని, భార్యను గాని గాంచినతోడనే తిరిగి మానవత్వము ఆతనియందు తలయెత్తుటకును, ఎప్పటికైన నాతడు ముక్తిజెందుటకు అవకాశము గలుగుచున్నది. కావున నిట్టి యుత్తమ మాతృత్వధర్మమునకు పోషక మగు విద్యనే స్త్రీలకు గఱపనగును.

స్త్రీయందు గల మఱియొకధర్మము సతీత్వము. ఇంతకన్నను దాంపత్య మనిన నది స్త్రీపురుషుల కిద్దఱకు సమానముగా వర్తింపగలదు. మనదేశమం దేమి తదితర దేశములం దేమి యీధర్మము క్రమముగా గ్రహింపబడి యాచరింపబడుట లేదు. మనదేశమందు స్త్రీయొక్క అస్వాతంత్ర్యమువలనను, అన్యదేశములందు స్త్రీయొక్క స్వేచ్ఛవలనను దాంపత్యధర్మము వికాసము నొందుట లేదు. కట్టుబాటులయొక్క శూన్యతగాని బహుత్వము గాని యభివృద్ధికి ననుకూలము కాదు. అభివృద్ధి మానవాత్మయొక్క సహజలక్షణము. నదికి సర్వదా గతి సహజ లక్షణము. అట్టిగతికి అడ్డుగ గట్టు వేసిన సహజముగా నుండవలసిన కట్టలను సహితము తెగగొట్టి విచ్చలవిడిగా ప్రవహింపవచ్చును. నదికి ఇరుపార్శ్వములను కట్టలు లేనియెడల నది స్వరూపముగాని, గతిగాని యుండనేరదు. ఆరీతిగనే, స్త్రీకిగాని పురుషునికి గాని తగిన కట్టుబాటులలో అభివృద్ధికి తగిన అవకాశ ముండవలయును. అట్లు లేనిచో సంఘము చిందఱవందఱ కాగలదు. హిందూసంఘమునందు స్త్రీకిజ్ఞానాభివృద్ధికి, హేతువగు విద్య లేకపోవుటయును బాల్యముననే సంసారము చేయుటను గృహమునందస్వాతంత్ర్యము గౌరవము లేకుండుట, నిర్బంధవైధవ్యము మొదలగునవియు నామెయొక్క అభివృద్ధికి ప్రతిబంధకములుగానున్నవి. ఈఅడ్డంకులన్నియు తొలగినగాని స్త్రీకి గౌరవస్థానము రాదు. అత్తయందు మాతృత్వము, భర్తయందు సోదరభావము, పెంపొందినగాని హిందూసంఘమున కోడఱికపువిషయమున గల అపకీర్తి పూర్తిగ నశింపదు. భర్తలుదాంపత్యధర్మమును మఱచి భార్యలు కేవలము తమ శరీరసౌఖ్యముకొఱకు మాత్రమే నిర్మింపబడిన బొమ్మలని భావించెదరు. భార్య అర్ధాంగలక్ష్మి- సహధర్మచారిణి- యనెడి ప్రాచీనార్యభావము వారి మనస్సునకు సోకదు. బానిసయను భావము అంతరించి సహధర్మచారిణి యను భావముదయించినఁగాని హిందూసంఘమునందు స్త్రీకి నిజమైన గౌరవము గాని, గృహమునందు నిజమైన ఆనందము గాని కలుగజాలదు.

శ్లో. సంతుష్టో భార్యయా భర్తా భర్త్రా భార్యా తథైవచ
యస్మిన్నేవ కులే నిత్యం కళ్యాణం తత్ర వై ధ్రువం.

కావుననే స్త్రీ దాంపత్య మాతృత్వధర్మముల బాధ్యతతో నిర్వహింపవలయునన్నచో విద్యావంతురాలై యుండవలయుననుట స్పష్టము. విద్యావంతులు కానివారు గృహధర్మములను నిర్వహించుట లేదా? యని ప్రశ్నింపవచ్చును. అట్లని విద్యవల్ల ప్రయోజనము లేదని చెప్పగలమా? స్త్రీపురుషు లిద్దఱును విద్యావంతులైనచో వారి దాంపత్యమేమి, సిరిసంపద లేమి, యెట్టి శోభతో ప్రకాశించునో చెప్పవలయునా? దురదృష్టవశమున స్త్రీ విధవ యయినచో ఆమెస్థితి యెంతహీనముగా నున్నదో వర్ణించుట లజ్జాకరము. అట్టిస్థితిలో నామె విద్యావంతురాలైనచో గౌరవముగా జీవితమును గడపవచ్చును. ఒకవేళ జీవనోపాధి లేకున్నను ఎవరికిని నూడిగము చేయ నవసరము లేకయే మర్యాదగా సంపాదించుకొనుటకు వీలుండును. స్థితిమంతురాలైనచో అనేకవిధముల దేశసేవ చేయవచ్చును. విద్య, విద్యకొఱకే నేర్చుకొనదగిన దైనను

మన దేశస్థితినిబట్టి కూడ స్త్రీలు ఎక్కువగా విద్యావతులు కావలసియున్నది.

మనము నూతన స్త్రీవిద్యావిధానమును సూచించుటకు పూర్వము, ప్రస్తుతము స్త్రీవిద్య యేరీతి నున్నదో విచారింపనగును. ప్రభుత్వము వారిచేతను- క్రైస్తవ మిషనరీలచేతను- ఇతర స్త్రీవిద్యాభిమానుల చేతను- బాలికాపాఠశాలలు స్థాపింపబడి నడిపింపబడుచున్నవి. ఇవిచాలవఱకు ప్రాథమికపాఠశాలలు మాత్రమే. ఈ పాఠశాలలయందు చదువుట వ్రాయుట లెక్కలు మాత్రమే నేర్పుదురు. కాని ప్రభుత్వము వారి చేతను మిషనరీలచేతను స్థాపింపబడిన ఉన్నతపాఠశాలలందు బాలురకువలెనె, బాలికలకు సైతము నిరుపయోగ మైనట్టి విద్య గఱపబడుచున్నది. మీదు మిక్కిలి భాషేతరవిషయములు- అనగా భూగోళము, లెక్కలు, చరిత్ర మొదలగునవి- ఆంగ్లభాషలోనే బోధింపఁబడుచున్నవి. ఇది మిక్కిలి శోచనీయమైన స్థితి. ప్రభుత్వోద్యోగముల నాశించు బాలురకు లేనినిర్బంధము వీరి కెందులకో తెలియకున్నది. భాషేతర విషయములు అన్యభాషలో జదువుట అనవసర శ్రమ యని బాలురకే తీసివేయబడినప్పుడు బాలికలకు ఆపద్ధతిని అల్లెయుంచుట కేవలము మూర్ఖత కాదా. మఱియు బాలికాపాఠశాలలందు గల ఉపాధ్యాయినులు చాలవఱకు హైందవసంప్రదాయముల నెఱుగని- యూరపియను వేషభాషలయందు వ్యామోహము గలిగిన క్రైస్తవనారీమణులై యున్నారు. వీరి ప్రోత్సాహము వలనను, అనుకరణమువలనను, ఆదర్శమువలనను జాతీయములపై నిరసనమును- విజాతీయములపై వ్యామోహమును- చిన్ననాటనే బాలికలకు గలుగుట దేశక్షేమకరమా? మఱియు నిది గృహమునం దశాంతికి కూడ హేతువు కాఁగలదు.

ప్రస్తుతపు విద్యావిధానము నిరుపయోగ మైనదనుట నిర్వివాదాంశము. ప్రభుత్వోద్యోగశాఖలు నిండిన వెనుక బాలురు పదిపండ్రెండువత్సరములు విద్య నభ్యసించినను స్వాతంత్ర్య జీవనము చేయుటకు శక్తిలేక యెట్లు అల్లాడుచున్నారో మనము చూచుచున్నాము. విద్యావతులయిన స్త్రీలు ప్రభుత్వస్త్రీవిద్యాశాఖయందు నుపకృతుల నేర్పఱచుకొనుచున్నారు. తక్కినయుద్యోగములు పురుషులకే చాలుటలేదు. ఇవి స్త్రీలకువాంఛనీయములు కావని యిదివఱకే సూచించియున్నాను. ఈ అభిప్రాయము స్వాతంత్ర్యదేశముల నివాసము గాంచిన ఫ్రాన్సు అమెరికాదేశములందే వ్యాపించి యున్నది. ఆదేశములం ఉద్యోగములను జేయుచున్న స్త్రీలను "మీకొమా ఉద్యోగముల జేయుట మీకు యిష్టమేనా?" య ప్రశ్నించినప్పుడు తమకు ఇష్టము లేదని చెప్పియున్నారు. మఱియును గృహనిర్వాహకమే స్త్రీకి ఉత్తమమ ధర్మమని అంగీకరించి యున్నారు. ఒకవేళ ఎవరైన ఉద్యోగముచే కుటుంబపోషణ చేయవలసిన యవస మున్నచో నట్లు చేయుటకు వారికి అవకాశము మా ముండవలయునని కోరియున్నారు. కావున స్త్రీలకు సంపూర్ణమైనహక్కులు ఉండవలసినదే. కాని దైవవిహితధర్మమును విడిచి పురుషులతో సమస్తకార్యములందు పో నిలుచుట దేశసేవగాని మానవసేవగాని ఎన్నటికీ గా జాలదు. ఎవరిధర్మమును వారు నిర్వర్తించుటయే ఉత్త మైన ధర్మము. ప్రత్యేకపరిస్థితులలో స్త్రీలు ప్రజాహి జీవనమందును, ఉద్యోగములందును ప్రవేశించుట అవ రము కావచ్చును.

పైని వివరించిన సందర్భములను బట్టి జాతీయా రములకును, సంప్రదాయములకును అనుకూలమైన యు స్త్రీవిద్యావిధానపుచిత్తును ఇచ్చుట వ్రాయుచున్నా దీనిని విద్యాధికులు విమర్శించెదరుగాక.

శిశుభాగము

పదియవ సంవత్సరము ఆఖరువఱకు ఇం నాలుగు గాని అయిదుగాని తరగతులు ఏర్పడవచ్చు ధారాళముగా చదువుటయు వ్రాయుటయు బజారులెక్క లును మాత్రమే ఇందు నేర్పదగును.

బాలికాభాగము

11 సం॥ మొదలు 13 సం॥ ఆఖరువఱకు మూ తరగతులు ఉండవచ్చును.

మాతృభాష

చిత్రలేఖనము సంగీతము నిబంధములు సైన్స చరిత్ర భూగోళము వీనినిగూర్చి సూక్ష్మమైన జ్ఞాన మూడుసంవత్సరములలో కలుగజేయవచ్చును. కుట్టుపని అల్లికపని నవారు నేత మొదలగు వా బొమ్మలు మొదలగు ఆటవస్తువులు చేయుట మొద గృహపరిశ్రమలలో గొన్నిటిని నేర్పింపవలెను.

యువతీవిభాగము

14 సం॥ మొదలు 16 సం॥ ఆఖరువఱకు మూ తరగతులు. ఇందు, తెలుగు సంస్కృతము హి

ఇంగ్లీషు ఈ భాషలలో నేవియో రెండును; గృహవిద్య గృహవైద్యమును; సంగీతము చిత్రలేఖనములలో నొకటియు; గృహపరిశ్రమలలో నేవియైన రెండును నేర్పదగును.

వీనిలో గొన్ని ప్రత్యేకముగా విశదపఱచుట అవసరము. గృహవిద్య యనగా వంటచేయుట ఇల్లు చక్కబెట్టుట మొదలగు గృహనిర్వాహకమునకు సంబంధించిన పనులు. ఈపనులు పెద్దబాలికలకు కొద్ది ఉపకారవేతనముల నిచ్చి తగిన గృహవసతుల నేర్పరచి నేర్పింపదగును. గృహవైద్యమనఁగా, సామాన్య ఆరోగ్యవిధానములు శిశుపోషణ. శిశువైద్యము అనగా మనదేశములో తల్లులు పిల్లలకు వాడు ఓషధులయొక్క ఉపయోగము. నిశ్చయముగా వాడదగిన అల్లోపతి హోమియోపతి మందుల ఉపయోగము. ప్రథమచికిత్స (ఫస్టు ఎయిడ్) మంత్రసానితనము అయియున్నది. స్త్రీలు పురుషులకంటె ఎక్కువ రసజ్ఞలును సౌందర్యాభిలాషలును. రసజ్ఞానము మానవప్రకృతిలోగల సహజగుణము. ఇది జీవితమునకు నూతనవికాసమును, ఉత్సాహమును ప్రసాదించును కావున నిది పోషింపదగిన గుణమై యున్నది. కాని వెఱ్ఱితలలు దాల్పకుండునట్లు మాత్రము చూడవలసియుండును. ఈరసజ్ఞతను పోషించుటకే సంగీతము చిత్రలేఖనము జవళిపని అల్లికపని, మొదలైనవి చేర్పబడినవి. నిర్మలమైన ఆనందమును సౌందర్యమును అనుభవించుటకు అవకాశ మున్నచో విపరీతభావములమీదికిగాని, వికారచేష్టలమీదికిగాని మనస్సు పోవుటకు వీలుండదు. కావున దీనివలన నైతికలాభము కూడ కల దని చెప్పవచ్చును.

ఈ విధానమందు విద్య పదునాఱు సంవత్సరముల వఱకుమాత్రమే యేర్పాటు చేయబడినది. సాధారణముగా మనబాలికలు అంతకుమించి చదువుట తటస్థింపదు. ఈ విధానమైనను- తల్లిదండ్రులు బాలురయందు జూపు శ్రద్ధను బాలికలయందు గూడ జూపినఁగాని కొనసాగజాలదు. స్త్రీవిద్యయొక్క ఆవశ్యకతనుగూర్చి ముఖ్యముగా తల్లిదండ్రులను ఉద్బోధింపవలసి యున్నది. వారి తోడ్పాటు లేనియెడల నెన్నివిద్యాలయములను స్థాపించినను ప్రయోజనము కలుగదు. దేశసౌభాగ్యమును మానవకల్యాణమును గోరువా రందఱును ఈవిషయమై శ్రద్ధ వూనుదురు గాక.

ఆంధ్రులు - ఆంధ్రభాష

దేశరాజు రామదాసు గారు

యతియును బ్రాసయు ♦ నలరియుంటను గదా, యడుగంటకుండె నీ ♦ యాంధ్రభాష
మధువుకన్నను మించి ♦ మధురంబుగా నుంట, నడుగంటకుండె నీ ♦ యాంధ్రభాష
గీర్వాణముంబలె ♦ సర్వపూర్ణం బౌట, నడుగంటకుండె నీ ♦ యాంధ్రభాష
రాజులపోషణ ♦ రవ్వంత ప్రిదులుట, నడుగంటకుండె నీ ♦ యాంధ్రభాష
గీ. కాకయుండిన నీభాష ♦ కమ్రయోష, నవ్యమరకతమంజూష ♦ నరవిభూష
సకలజనతోష యాంధ్రహృ♦ద్సద్మపోష, కటకటా! నేఁటికే ♦ యడుగంట కున్నె.
సీ. భాషాజనుల నొక్క ♦ భాగంబునను జేర్చి, సౌకర్యములఁ గూర్చు ♦ జాడలేదు
ఆంధ్రవిద్యార్థుల ♦ కనువైన యొకవిశ్వ, విద్యాలయము నిల్పు ♦ విధము లేదు
దేశపరిశ్రమల్ తివిరి ♦ వృద్ధిని జేయు, తగు ప్రయత్నం బొండు ♦ తలఁప లేదు
పైరుపంటలకును ♦ వాణిజ్యమునకైన, కాల్వలఁ బొడిపించు ♦ క్రమము లేదు
గీ. కటకటా! యాంధ్రదేశంపు ♦ కర్మ మిద్ది, ఆంధ్రభాషకు దారియెం ♦ దైనఁ గలదె
తొంటి యౌన్నత్యములు మది ♦ దోఁచియున్న, నాంధ్రులు స్వహస్తముల ♦ దాని నానకున్న.
సీ. ఆంధ్రవిప్రుల కుండు ♦ నమితశాంతియు శుచి, మన్ననల్ నేఁడు ♦ లేకున్నఁ బోయె
ఆంధ్రవీరుల కుండు ♦ నత్యంతశౌర్యంబు, క్రొన్నెత్తురులఁ బార♦కున్నఁ బోయె
ఆంధ్రవైశ్యుల కుండు ♦ నతిమాత్రధనములు, కోట్లకు పడగ లే♦కున్న బోయె
ఆంధ్రకర్షకులకు ♦ నసఁరెడు నోపిక, మన్ననఁ గలసి ♦ లేకున్నఁ బోయె
గీ. నాల్గుజాతులవారు మ ♦ నంబు మనము, గలిపి యైకమత్యంబుతోఁ ♦ గ్రాలిరేని
తొంటిజనమును వైశ్వర్య[illegible] లక్ష్మి వశియింపదే యాంధ్ర♦రాష్ట్రమందు.

సంతానము—దాంపత్యనియమములు

పిన్నంరాజు వేంకటసుబ్రహ్మణ్యశర్మ గారు

సకలజగదాధార భూతుండగు కమలాసనుఁడు నిఖిలమానవసృష్టికై శుక్రమే ప్రధానమని నిర్ణయించె. ఆశుక్రము శరీరనిష్ఠసర్వధాతువులలోను శ్రేష్ఠమై మూలాధారమై తేజరిల్లుచున్నది. అయ్యది దుష్టంబుఁగాక పవిత్రమై, బహునియమసంరక్షితమై యుండినగాని ఆరోగ్యవంతమగుసత్సృష్టికిఁ గారణము గానేరదు. నియమసంరక్షితశుక్రసామర్థ్యముచే లోకపావనులై తేజోవీర్యజ్ఞానబలోపేతులై, సర్వకార్యకరణదక్షులై పొలుపారుసంతానములు జనించుచున్నవి. ఈ శుక్రము మనుజుని బాల్యము మొదలు చేయుచున్న ధర్మాధర్మకృత్యముల యందలి దోషాదోషంబులచే దుష్టాదుష్టరూపము నొందుచున్నది. దుష్టముకాని రేతస్సు సత్సంతానమునకు కారణమగుచున్నది. దుష్టమగురేతస్సు దుస్సంతానమునకు హేతువై లోకకంటకమగుచున్నది. అందుననే త్రికాలవేదు లగు ప్రాచీనమునిపుంగవులు ధర్మసాధనమగు దేహమును గాపాడుటకై, సంతానమూలాధారమగు శుక్రమును పవిత్రింపజేయుటకై బహునియమముల నేర్పరచిరి. స్త్రీ గర్భమును ధరించినది మొదలు కొన్ని మంత్రసంస్కారములచే రక్షింపుచుండవలయును. ఈవిషయమునే సుశ్రుతమందు సూత్రస్థానములో ద్వితీయాధ్యాయమున "లబ్ధగర్భాయా శ్చైతే ష్వహస్సు లక్ష్మణావటశుంగాసహదేవా" అను మొదలు కొంతభాగము గర్భసంరక్షణకై కొన్ని యోషధక్రియల నుడివియున్నారు. జనించినపిదప జాతకర్మనామకరణచూడాన్నప్రాశనచౌలోపనయనాదిక్రియలచే పునీతుంజేసి గురుకులవాసంబున కంపవలయు. అచ్చట గురువును యథావిధిగ నుపాసింపుచు సంధ్యావంద నాగ్నికార్యభైక్షాచరణాది సత్కర్మల నాచరించుచు ద్వాదశవర్షములు బ్రహ్మచర్యనియమముతో స్వాధ్యాయము చేయవలయు. ఆబ్రహ్మచర్యంబు నాచరించు కాలంబున సంధ్యావంద నాగ్నిహోత్రాదిమంత్రంబులందు గాయత్రీవీతిహోత్రులను తనబ్రహ్మచర్యరక్షణకై ధ్యానింపుచున్నాడు. ఓమిత్యేకాక్షరాది మంత్రములందు గాని మిత్రస్యచర్షణీత్యాద్యుపస్థాన సూక్తములందు గాని అగ్నికార్యమంత్రంబులందుగాని తనకు బ్రహ్మచర్యము సిద్ధింపవలయుననియు, తేజోబలవీర్యాదుల ప్రసాదింపుమనియు, అజయ్యత్వంబు ననుగ్రహింపుమనియు గాయత్రీవీతిహోత్రాదుల నచంచలమానసుండై సర్వకాలసర్వావస్థయందును ; తదేకధ్యానచిత్తుండై చిత్తకుహరంబున ధ్యానింపుచు స్వాధ్యాయము చేయుచున్నాడు. ఇట్లు బ్రహ్మచర్యవిధిచే సంరక్షింపబడిన రేతస్సు సత్సంతానమునకు గారణమగుచున్నది. గర్భాష్టమమందు ఉపనయనముచేసి ద్వాదశవత్సరములు బ్రహ్మచర్యము నాచరించుటచే వానిమనంబు కల్మషరహితమై తేజో[illegible]ప్రకాశించు. ఆ బ్రహ్మచర్యవ్రతాచరణకాలంబున వానిమనంబు యాసక్తము గామిఁజేసి నిశ్చలగుచున్నది. అట్టి నిశ్చలమనస్సు నింద్రియంబులు వశ్యంబులై నడుచుచున్నవి. ద్వాదశవర్షంబుల యములు స్వాధీనము లగుటంజేసి దుష్టవిషయంబులం జొర నేరదు. కాని యిప్పటి కాలపు బాలుర నియమములకు లోనై బడుటలేదు. బ్రహ్మచర్యమునకన్న సత్సంతానమునకు వేఱు లేదు. దీనిని మనోవాక్కాయకర్మలందు జ్ఞాపకముంచుకొనవలయు. వృక్షోత్పాదనసమర్థంబగు బీజంబువలెనె సంతానమునకు మూలభూతమగు రేతస్సును గూడ బహుజాగరూకలతో గాపాడి సజాతీయక్షేత్రమునందు దేశకాలాదుల గుర్తెఱింగి నాటి కాపాడినగాని యారోగ్యసంతానమును బడయనేరడు. చెట్టునుండి సుఫలము నొందుటెంత కష్టమో సత్సంతానమును బడయుటయు దానికన్న వెయి గులు కష్ట మని ఆయుర్వేదము ధర్మశాస్త్రము యీరెండును దేహరక్షణోపాయబోధకములై అవినాభూతములై వాగర్థంబులబోలె మెబాటు చెందకుండ నైకకంఠ్యముగ ధర్మముల బోధింపుచున్నవి. రేతస్సు సకలజగత్సార మని బృహదారణ్యకోపనిషత్తునందు జెప్పఁబడియున్నది.

"ఏషాంవై భూతానాం పృథివీరసః, పృథివ్యా ఆపః, అపా మోషధయః, ఓషధీనాం పుష్పాణి, పుష్పాణాం ఫలాని, ఫలానాం పురుషః, పురుషస్య రేతః, సహ ప్రజాపతి రీక్షాంచక్రే హంతాస్మై ప్రతిష్ఠాం కల్పయానీతి స స్త్రియగ్ం ససృజే తాగ్ం సృష్ట్వా ధఉపా"

పైని వివరించినరీతిని సర్వజగత్సారమై సర్వజగదధిష్ఠా యమూల్యమై వెలింగెడి నీరేతస్సును భ్రంశముచేయుట పండితు రము కానేరదు.

మరియు నీబ్రహ్మచర్యమునకనుకూలంబుగ స్త్రీపురుషుల శుక్లశోణితములు దుష్టంబులుగాకుండుటకై భోజనాదుల నియమ నుండవలయు. కాన లోకమందలి మనుజులయొక్క భోజనాది భేద చేతను, ఆచారవ్యత్యాసములచేతను, శౌచవిధుల పరివర్తనంబుల శుద్ధాశుద్ధంబుల నొందుచున్నవి. స్త్రీపురుషులు ఆహారములను గ్రహిం నవసరంబున హితములగను, నుండువాటిని దేశకాలాదులను వాటివీర్య గుణములను, బాగుగా నెఱింగి తగునట్లు నాయా యాహారముల భు వలయు. ప్రాతఃకాలికకృత్యములను, వైశ్వదేవాతిథిపూజాదుల బూర్తి గావించుకొని, పదంపడి యాహారమును గైకొనునవసర "ఓ ఓదనమా! నీవు పరబ్రహ్మస్వరూపమవు. నీవు నా దేహము బ్రవేశించి యమృతమయమగు రసస్వరూపమును బొంది నన్ను బలవీర్యజ్ఞానోపేతునిగ జేయుము." అని ప్రార్థించి భుజింపవలయు

ఇట్లు భుజింపబడిన యాహారము హృదయమందు జఠరాగ్నిచే బచనమై రసస్వరూపము నొంది క్రమక్రమముగ సప్తధాతువుల బొందును.

> “రసా ద్రక్తం తతో మాంసం మాంసా న్మేద స్తతోస్థిచ
> అస్థ్నో మజ్జా తతశ్శుక్రం శుక్రా ద్గర్భః ప్రసాదజః”.

మఱియును ప్రతిమనుజుడును ఆహారముల గుణాగుణముల గుర్తెఱింగి సద్గుణజనకంబులును సాత్వికములును నగు నాహారము గైకొనవలయు. ఆయాహారములు సాత్విక రాజస తామస భేదంబులచే మూడువిధములుగా నున్నవని కృష్ణభగవానులు చెప్పియున్నాడు.

> “ఆయు స్సత్వ బలారోగ్య సుఖప్రీతి వివర్ధనాః
> రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారా స్సాత్వికప్రియాః
> కట్వమ్ల లవణాత్యుష్ణ తీక్ష్ణరూక్షవిదాహినః
> ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః
> యాతయామం గతరసం పూతిపర్యుషితం చ యత్
> ఉచ్ఛిష్టమపి చామేధ్యమ్ భోజనం తామసప్రియం”.

ఇట్లే చరకమందును ఆత్రేయభద్రకాప్యీయాధ్యాయమునను “యచ్చాపి దేశకాలాగ్ని సాత్మ్యాసాత్మ్యాదిభిః” అను పర్యంతము విరుద్ధాహారముల గ్రహించుటచే దేహపాటవము చెడునని వానిని సేవింపరాదని నియమము చేసినారు. మరియు చరకమందే అన్నపానవిధ్యధ్యాయమున వస్తువర్గముల వానిగుణముల నుపయోగముల బాగుగా విమర్శించిరి. కావుననే మితాహారముల దేశకాలాదుల నెఱింగి యుపయోగించుటయే సమంజసమై యున్నది.

పురుషులవలెనే వనితయు బ్రహ్మచర్యమును ఆహారవ్యవహారము లందు నియమములను, గలదై వర్తింపవలయు నని నియమముచేసిరి. అందున స్త్రీయొక్క ఆర్తవమును శుభ్రముగ దోషరహితముగ నుంచుకొనవలయు. పురుషుని రేతస్సు పవిత్రముగా నుండినను స్త్రీశోణితమును మనోభావనలు దుష్టంబులైనచో నాయబలయందు నిషిక్తమగు రేతస్సు సఫలమొందక నూసర క్షేత్రమునందలి శాలిబీజమువలె నిష్ఫలం బగు. అట్టి కారణంబులచేత బురుషుని రేతస్సుగాని స్త్రీయొక్క శోణితముగాని, వారిద్దరి మనోభావనలుగాని వారి పరస్పర బ్రహ్మచర్యాచారవ్యవహారములు గాని యివియన్నియుం గలసి సత్సంతానమునకు మూలకారణంబులై విరాజిల్లుచున్నవి. కాన స్త్రీయొక్క శోణితము పరిశుద్ధముగ నుండవలయు. వనితల దేహమందుండు యపరిశుద్ధశోణితము ఋతుకాలంబున బహిర్గతమై తదాదిగ శుద్ధశోణితము వృద్ధిబొందుచున్నది. కనుకనే ఆకాలమునందు వారికి భోజనమందుగాని యాచారములందుగాని నియమముల గల్పించిరి. ఇట్లు నియమముల గల్పించుట స్త్రీల దేహసౌకర్యముకొఱకును, జనించుసంతాన మారోగ్యవంతమై బలవంతమై జ్ఞానవంతమై యుండుటకొరకే గాని వేరుకాదు.

ఋతుమతియగు వనిత యెట్టినియమముల నాచరింపవలయునో యాచరింపని యెడల కలుగు యనర్థము లెవ్వియో వానినన్నింటిని కృష్ణయజుర్వేదీయసంహితలో ద్వితీయకాండ పంచమప్రశ్నమందు వివరముగ నిరూపించిరి. ఆవిషయమునే సుశ్రుతమందు సూత్రస్థానములో ద్వితీయాధ్యాయమున “ఏవ మదుష్టశుక్ర శ్శుద్ధార్తవా” అనునది మొదలు “అతఃపరం మాసాదుపేయాత్” అనుపర్యంతము చెప్పియుండిరి. స్త్రీకి గల యార్తవదోషము ఋతుకాలమందలి యాచరణలచే బోవుచున్నది. స్త్రీ ఋతువైన ప్రథమ దివసము మొదలుకొని మూడు దివసములవరకు బ్రహ్మచర్యవ్రతమును బరిపాలనము చేయుచు నియమవంతురాలై పగటినిద్ర అంజనము రోదనము స్నానము చందనానులేపనము అభ్యంగనము నఖచ్ఛేదనము పరుగులిడుట దుముకుట నవ్వుట అధికసంభాషణము అధికశబ్దశ్రవణము మొదలగు పనుల నాచరింపరాదు. అట్లాచరించినచో సంతానము రోగవంతమై జనించును కనుక ఈనియమములను పాటింపజేసి ఋతుమతియగు కాలమందు స్త్రీమనోభావనలు చంచలములు గాకుండునట్లు కాపాడవలయు. మన ప్రాక్తనమహర్షులు వాటి యుక్తాయుక్తముల, గుణాగుణముల కాలాకాలముల ననుసరించి మనసంరక్షణమునకై వారిజీవితముల ధారబోసి గ్రంథముల బహునియమముల నేర్పరచిరి. మనమువాటి సారమును గ్రహింపనేరక కష్టములకు బాల్పడుచున్నాము. నాల్గవ దినంబున స్నాతయై శుభ్రవస్త్రధారిణియై యలంకరించుకొని ప్రప్రథమమున భర్తనే జూడవలయు.

> “పూర్వం పశ్యేదృతుస్నాతా యాదృశం నరమంగనా
> తాదృశం జనయే త్పుత్రం భర్తారం దర్శయే దతః
> తతో విధానం పుత్రీయ ముపాధ్యాయ స్సమాచరేత్
> కర్మాంతే చ క్రమం హ్యేన మారభేత విచక్షణః”

అని సుశ్రుతమునం జెప్పినట్లు ఋతుస్నాత యగుస్త్రీ వెంటనే యెట్టిపురుషుని దర్శించునో అట్టిపుత్రుడే జనించును. కాన నాకాలమున భర్తను తప్ప మరియెవ్వరిని జూడరాదు. అట్లు భర్తనుం జూచుటచే తాదృశరూపవీర్యబలతేజములుగల జ్ఞానవంతుడగు పుత్రు డుదయించు.

> “న కశ్చి ద్యోషితః శక్తః ప్రసహ్య పరిరక్షితుం
> ఏతై రుపాయయోగైస్తు శక్యా స్తాః పరిరక్షితుం
> అర్థస్య సంగ్రహే చైనాం వ్యయేచైవ నియోజయేత్
> శౌచే ధర్మే న్నపక్త్యాంచ పారిణాహ్యస్య వేక్షణే.”

అని స్త్రీకి స్వాతంత్ర్యము నిచ్చు సందర్భములను మనువు పేర్కొనుచున్నాడు. ఈవిధానమువలన స్త్రీల మనంబు నిర్మలమై సంతోషతరంగితమై పవిత్రమై యొప్పును. అట్టిస్త్రీకి బ్రహ్మచర్యవ్రతమింతకంటె వేరుగానరాదు.

కాన తాదృశబ్రహ్మచర్యవ్రతాచరణ పరాయణ యగు స్త్రీకిని బాల్యమునుండి బ్రహ్మచర్యము నార్జించిన పురుషునకిని గలుగు సంతాన మారోగ్యవంతమై నిష్కలంకమై తేజోవీర్యబలాదులచే నొప్పునదై జన్మించు.

వీటి కన్నింటికిని వివాహసంబంధములు ప్రధానములై యున్నవి. వివాహములు నెనిమిదివిధములుగ మన్వాదులు విభజించిరి. వానిలో

ప్రాథమికము లగు నాలుగువివాహములు మాత్రము శ్రేష్టము లనియు, మిగిలిన వివాహములు నీచములు నింద్యము లనియు నిర్వచించిరి. వానిలో ప్రాథమికము లగు బ్రాహ్మ ప్రాజాపత్య దైవార్షములు మాత్ర మాచరణీయంబు లని నిర్ధారణ చేసిరి. అదియుంగాక పురుషునికి స్త్రీరత్నమునకు వివాహయోగ్యకాలమును నిర్ణయించిరి. పురుషునికి 24 వత్సరములకు వివాహము చేయవలయు ననియు, స్త్రీకి యెనిమిదవవర్షమున వివాహము చేయవలయు ననియు మనువు జెప్పెను. ఇరువదినాల్గవవర్షమున వివాహమాడువాడు పురుషార్థచతుష్టయంబును బరిసమాప్తి నొందించువాడగును. ఇట్లు బ్రహ్మచర్యవ్రతముతో నుండి సజాతీయయగు స్త్రీని వివాహమాడి యౌవనితతో గార్హస్థ్యధర్మమును యథాక్రమముగ నాచరించువాఁ డారోగ్యసంతానవంతుడగుచున్నాడు. ఇదియుంగాక సత్సంతానమును బొందుటకు "ఋతావుపేయాత్" అనుశాస్త్రము ననుసరించి వర్తింపవలయు. అట్లు వర్తించుటయు ఆరోగ్యసంతానమునకు హేతు వగుచున్నది. స్త్రీ ఋతుమతియైన పదియారుదినములలో ప్రథమదినత్రయము కప్ప మిగిలినరోజులలో సమాగమం బొనరించుటచే సత్సంతాన మేర్పడుచున్నదని ప్రమాణము గలదు. కావున స్త్రీ పురుషులు పుట్టినది మొదలు శిశూత్పత్తిపర్యంతము బ్రహ్మచర్యమును గాపాడుకొనుచు ఆహారవ్యవహారాదుల నియమములతో నాచరించుచు నుండిరేని, జన్మించువారు దీర్ఘాయుష్మం ఆరోగ్యభాగ్యసంపన్నులై జ్ఞానతేజోవీర్యబలోపేతులై సత్ చరణదక్షులై లోకపావనులై జననీజనకులగౌరవము గాపాడువా యుండెదరు.

ఇట్టి యాచారవ్యవహారములతో నున్నను రోగిష్ఠులు దు ప్రవర్తనులు పుట్టగూడదా యని యాక్షేపింతురేని అట్టిసంతాన డుటకు పూర్వజన్మోపార్జితపాపఫలము బలవత్తరమగుటచే నిట్టి నాదరించినను రోగిష్ఠులు కలిగెదరు. దానికంతయు మనము గ్ర కానేరము. ఎప్పుడు మనము కర్తలముగాబాలమో యట్టి సమయ నాకర్మల నేల జేయవలయు నని యాక్షేపింతురేని తాను జేయ కృత్యములఁ జేయక యుపేక్షించుటచే పాపఫలము పెరిగిపెరిగి నశింపజేయును ఇదియే పర్యవసానమగును. ఈసందర్భమున సుశ్రు చార్యుల ఈ క్రిందివాక్యములు మననార్హములు.

> "భావితాః పూర్వదేహేషు సతతం శాస్త్రబుద్ధయః।
> భవన్తి సత్వభూయిష్ఠాః పూర్వజాతిస్మరా నరాః,
> కర్మణా చోదితో యేన తదాప్నోతి పునర్భవే
> అభ్యస్తాః పూర్వదేహే యే తానేవ భజతే గుణాన్"

సంధ్యారాగము

పెనుమర్తి వేంకటరత్నము గారు

బంధుజీవసుమమ్ములఁ । బరిభవించి
గరిమ దాసానిపువ్వులఁ । గాకుసేసి
యలరు కంకేళిసుమముల । నవఘళించి
పశ్చిమంబునఁ గెంజాయ । పరిఢవిల్లె;
అమల కాసార సంస్థితాబ్జముల నుండు
భృంగసంతతి ఝుమ్మని । యెగురుచుండె;
ధవునకై దుఃఖమొందుచుఁ । దనరుచుండె
అంబుజాకరమందున । నలరుతమ్మి;

పోఁదిఁ జీకటు లెల్లెడఁ । విరియఁజొచ్చె
నని నిశాంగన, దుఃఖాబ్ధి । నలరుచుండు
తమ్మిపెలఁదిని గాంచి తద్దయు హసించె
కిసలయమ్ములఁ మెసవి కోకిల యొకండు
మావిగున్న నధిష్ఠించి । మధురముగను
సాంధ్యగీతంబుఁ బాడె హర్షము సెలంగ
మానవప్రపంచకం బెల్ల । మానసములఁ
మఱచి గానాంబురాశి నిర్మగ్ను లైరి;

అమృతాంజనము
అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవివంటిది.
చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే]
[6, తంబుశెట్టి వీథి, మద్రాసు

గోపరాజు రామమంత్రి

నడింపల్లి జగన్నాథ రావు గారు

ఈమహామహుని నామము నీయాంధ్రదేశమున నెఱుంగనివారు లేరు. బ్రాహ్మణులకు గ్రామ స్థావరవృత్తులను అనగా కరణీకపుమిరాశీలను యిచ్చినది ఈతఁడే. ఇతఁడు కరణీకోద్ధరణమును గావించినటుల చాల స్థానికపురాణములయందును కొండవీటిదండకవిలె లందును జెప్పఁబడియున్నది. ఇతనినిగూర్చి కొండవీటిదండకవిలెలో నీక్రింది విధముగ జెప్పబడియున్నది.

శ్లో. గోత్రశాస్త్రాంబరేందూనాం (1067) సంఖ్యాబ్దే శాలివాహనే,
గ్రామస్థావరవృత్తీనాం ప్రథమో గణికాగ్రణీః.
శ్రీమా న్గణపతి ర్భూపో, గజపత్యన్వయోద్భవః,
అస్తి భూమండలే తస్య బహవ స్సంతి మంత్రిణః,
తేషాం శ్రేష్ఠతమామాత్యో యాజ్ఞవల్క్యో త్తమోద్విజః,
గోపరాజాన్వయోత్పన్నో రామాఖ్యో గణకాగ్రణీః,
రక్తాక్ష్యబ్దే మాసి భాద్రపదే బహుళపక్షకే
దర్శేర్కగ్రహణే పుణ్యకాలేం గారకవాసరే
గణకానాం హితార్థాయ సద్యశ స్థాపనాయచ,
తిష్టత శ్శక్తిమార్తాండౌ యావ త్తావ చ్చ వర్ధతాం
తేషాం రాజా గ్రహత్వాణాం కృష్ణవేణీ తటే తథా
గ్రామస్థావరవృత్తీనాం సాక్షిణ్య స్సర్వదేవతాః
తస్మా ద్ధర్మవృత్తీనాం సాక్షిణ స్సర్వదేవతాః
తస్మా ద్ధర్మ మిదం సత్యం నిర్మితం యో దురాత్మనాం
కరోతిచే దన్య థాసౌ జాయతే ఖరయోనిషు
ఆపస్తంబసూత్రస్య శాఖాభేదః స్తుప్రోచ్యతే
యాజ్ఞవల్క్య తివిఖ్యాతో గోత్రం కాశ్యప ఇత్యథా
విప్రాణాం శాప ముద్వేవం వేదబాహ్య శ్చకారయత్
తచ్చ శాపవిము క్తిత్వం భానుశక్త్యాద్యపండితః
మాఘమాసే సితేపక్షే విజయే వత్సరే తథా
పంచమ్యాం రవివారేచ యాజ్ఞవల్క్య భవోభవత్.

దీనినిబట్టి గోపరాజు రామప్రధాని యాజ్ఞవల్క్యశాఖాబ్రాహ్మణుఁడనియును కాశ్యపగోత్రుఁడనియును గజపతివంశీయుఁడగు గణపతిదేవుని కడ ప్రధానమంత్రిగా నుండి శా. శ 1067 సం॥ (క్రీ.శ. 1145) సం॥రము భాద్రపద బ 30 లు రోజున సూర్యగ్రహణ పుణ్యకాలమున కృష్ణవేణీతటమున రాజానుమతమును బొంది బ్రాహ్మణులకు స్థావరవృత్తుల నొసంగె ననియును దెలియుచున్నది.

ద్వాత్రింశన్మంత్రిచరిత్రమునందు నీగోపరాజు రామప్రధానిని గూర్చి చెప్పు సందర్భములో “గణకనిర్వాహంబు గావించె నూరారమహి గోపరాజు రామప్రధాని” యని చెప్పఁబడియున్నది.

ఇటులనే యాంధ్రదేశమునందలి ఏస్థానికచరిత్రమును జూచినను గోపరాజు రామమంత్రి బ్రాహ్మణులకు కరణీకముల నిచ్చినటుల గాన్పించుచున్నది. జనప్రతీతియు నటులనే గలదు. వీని నాధారము జేసికొని కర్నూలుమండలములోని త్రిపురాంతకనివాసి యగు ఊరె వీరభద్రకవి “కరణీకోద్ధారిణి” యను గ్రంథమును రచించియుండెను. ఇతఁడు బ్రాహ్మణులకు కరణికముల నిచ్చుటను గూర్చి స్థానికచరిత్రల యందును ద్వాత్రింశన్మంత్రిచరిత్రమందును యీక్రిందివిధిగ జెప్పఁబడియున్నది. జనప్రతీతియు నిటులనే యుండెను.

గోపరాజు రామప్రధాని మాదలగ్రామమునకు వెళ్లినటులను, (మాదలగ్రామము సత్తెనపల్లితాలూకాలో సత్తెనపల్లికి దాపున నున్నది.) ఆదిన మాతనితండ్రియాబ్దిక మగుటచే నాగ్రామమందలి బ్రాహ్మణు నొకని నిమంత్రణకు నియమించినటులను, ఆగ్రామకరణ మగు విశ్వబ్రాహ్మణుఁడా బ్రాహ్మణుడు ప్రభువున కియ్యవలసిన పన్ను నీయనందున నాపన్ను చెల్లించనిది విడువనని దండనను విధించి యా బ్రాహ్మణునకు బండకొయ్యవేసినటులను, కాలాతిక్రమణ మైనను నిమంత్రితుఁడైన బ్రాహ్మణుఁడు రామికి కారణమారసి తనపితృకార్యమును నెరవేర్చుకొనువఱకా బ్రాహ్మణుని వదలవలసినదిగా కరణమునకు కబురుచేయగా నవసర మున్నచో పన్నును చెల్లించి విడిపించుకొని వెళ్లవలసినదిగా నా కరణము జవాబుపంపెను. ఆబ్రాహ్మణుఁ డీయవలసిన పన్నును రామప్రధాని చెల్లించి బ్రాహ్మణుని విడిపించుకొని తనకార్యమును నెఱవేర్చుకొనినటులను, అయ్యది మది నిడుకొని కరణీకములనుండి వారిని తొలగించి బ్రాహ్మణుల కిప్పించఁదలఁచి సమయమునకై వేచియుండి సూర్యగ్రహణకాలమున రాజు కృష్ణానదీస్నానమును గావింప కృష్ణానదికేగ నటకు బ్రాహ్మణు లెవ్వరును రాకుండునట్లు జేసినటులను, ప్రభువు కృష్ణానదిలో స్నాన మాచరించు నెడ,సంకల్పముఁ జెప్పుటకు బ్రాహ్మణు లెవ్వరు లేకుండుటను జూచి రామప్రధానితో. బ్రాహ్మణులు లేరే మని ప్రశ్నించినటులను తాను బ్రాహ్మణుఁడనే ననియు, సంకల్పము జెప్పి పురోహితకృత్యమును నెరవేర్పసమర్థుఁడ ననియు చెప్పినటులను అందు పై రాజు నియోగికి దానమియ్యకూడదుగదా యనినటులను, అప్పుడు

ఉ. మానఘనుండు బ్రహ్మకుల ♦ మండనమూర్తి పరోపకారి దు
ర్దానదురాన్నముల్ గొనఁడు ♦ తప్పడు స్వామిహితైకకార్యముల్

దీనులఁబ్రోచు బాంధవవిధేయుఁడు ♦ డస్సియు వేడఁబూనఁ డిం
పూనిన భక్తితోఁడుత ని♦యోగి కొసంగిన దాన మల్పమే.

యని రామప్రధాని యనినటులను, నీవు గణికాగ్రణివి. కావున దాన మియ్యఁగూడ దని రా జనినటులను,

ఉ. వ్రాయుట దోసమా? వికృతివైదికమా ? సుతదారరక్షణో
పాయముకై నియోగి నయి పార్థివసేవ యొనర్చునంతనే
పాయునె వంశశీలములు ? ♦ బాగుగ మున్నలచిత్రగుప్తులున్
వ్రాయరె యెల్లలోకముల ♦ వారలు చేసిన పుణ్యపాపముల్."

అని రామప్రధాని సమాధానము చెప్పినటులను పిమ్మట నీవు కవివిగాన నీకు దానమియ్యఁగూడ దని రా జనినటులును,

చ. కవి కమలాసనుండు త్రిజగ♦త్పతి యైనపినాకపాణియు
న్గవియె తలంపగాఁ గవులు♦గారె పరాశర బాదరాయణుల్
కవికృతపుస్తకగ్రహణ ♦ గర్వితు లల్పులు పూజ నొందగా
కవులట! పూజపాత్రు లిల♦గారట ! యిట్టివిపో విచిత్రముల్ !

అని రామప్రధాని జవాబియ్య రాజు లజ్జపడి యాతనిచే సంకల్పము జెప్పించుకొని స్నాన మాచరించి దానమియ్య బోవఁగా తాను కోరినవరమిచ్చెదనని ముందుగ చేతిలో నుదకము విడువుమని రామప్రధాని కోరినటులును రా జారీతిగావించిన పిమ్మట తాను కోరినప్పుడు రాజముద్రిక నేడు గడియలు తన కొసంగి తా నారాజముద్రిక వేసిన ప్రతియుత్తర్వున కేయభ్యంతరమును జెప్పక నెఱవేర్చెద నను వర మిమ్మని కోరినటులును రాజు సంకోచించుచుండ తనయుద్దేశ్యమును జెప్పి రాజుచే వరముఁ బొంది గ్రామకరిణీకములనుండి విశ్వబ్రాహ్మణులను తొలగించి బ్రాహ్మణుల నేర్పాటు గావించియుండినటులును జెప్పఁబడియున్నది.

కొండవీటిదండకవిలెయం దీవృత్తాంతము చెప్పఁబడియుండలేదు గాని బ్రాహ్మణులకు కరిణీకముల నిచ్చినటులుమాత్ర మున్నది. రామప్రధాని కరిణీకముల నియోగుల కిచ్చియుండె ననియు వారలే యార్వేలనియోగు లయి రనియు కొందఱు చెప్పెదరు. గాని అయ్యది సరి కాదు. నియోగులకు షట్సహస్రవిశేషణము శంకరశిష్య వ్యాపకమువలనఁ గలిగెను. రామప్రధాని యొసంగిన కరిణీకముల పట్టిక నొకమాఱు చూచిన వైదికి నియోగి భేదములు లేకుండ వివిధశాఖల బ్రాహ్మణులకు కరిణీకముల నిచ్చినటుల స్పష్టముగ గాన్పించును.

గణపతిదేవచక్రవర్తికడ రామప్రధాని మంత్రిగ నుండినటులు ఈమంత్రి పేరు దెలుపు నాధారము లేవియు గాన్పింపమిచే నీరామమంత్రికథ యెంతవఱకు సత్యమో యని కొందఱు చరిత్రకారులు సందియముఁ జెందుచుండిరి. కొందఱు పుక్కిటిపురాణములలో నొకటిగ నెంచుచుండిరి. ఇయ్యది యెంతవఱకు సత్యమో యెఱుంగుట యాంధ్రులకు కర్తవ్యము.

ఆంధ్రదేశమున కాకతీయవంశజుఁ డగు గణపతిదేవచక్రవర్తి నామము ప్రతీతిగ నున్నది. ఆతఁడు క్రీ. శ. 1199 మొదలు క్రీ. శ. 1262 సంవత్సరము వఱకు కాకతీయసామ్రాజ్యమును పరిపాలి నటులు గన్పట్టుచున్నది. ఆ కాలమున నీకొండవీడురాజ్యప్రదేశ కాకతీయసామ్రాజ్యములో చేరియుండెను. గోపరాజు రామప్రధా కరిణీకోద్ధరణమును శా. శ. 1067 (క్రీ. శ. 1145) సంవత్సరమున గావించినటులు చెప్పఁబడియున్నది. రామప్రధాని గజపతివంశీయుఁడగు గణపతిదేవునిదగ్గఱ మంత్రిగ నుండినటులు చెప్పఁబడియున్న కావున కాకతీయగణపతిదేవుని శాసనములలో నీమంత్రి పేరుదాహ బడుట యసంభవము. అటులు పేర్కొనఁబడినంతమాత్రమున నీరా మంత్రి యుండెనా లేదా యను సంశయమున కాస్పదము కానే మఱియు కొండవీడు రాజ్యప్రదేశమును గజపతివంశీయు లగు విశ్వం దేవుఁడును ఆతనియనంతర మాతనికుమారుఁ డగు గణపతిదేవుఁడు పరిపాలించినటులు కొండవీటిదండకవిలె నుడువుచున్నది. ఆ విశ్వం భరదేవునకు గణపతిదేవుఁడు బాలభాస్కరదేవుఁడు నరహరిదేవుఁ విశ్వంభరదేవుఁ డను కుమారులు నల్వు రుండినటుల దండకవిలె చె చున్నది. ఆ కాలమున కొండవీడు ప్రాంతరాజ్యమున గణపతిదేవుఁ బాలభాస్కరదేవు లనువా రుండినటులు గన్పట్టిన వారిలో గణపతిదే కడ రామమంత్రి యుండినటులు గ్రహింపవచ్చును. దాని కరిణీకోద్ధరణమును గూర్చి పైన చెప్పఁబడిన శ్లోకములలోని సం యాథార్థ్యము తెలియంగవచ్చును. వీ రొసంగినదానములనుగూర్చి కొం వీటిదండకవలె యీ క్రిందివడువున నుడువుచున్నది.

శ్లో. గజపత్యన్వయో భూపో గణపత్య వనీశ్వరః
బ్రాహ్మణేభ్య శ్చతుశ్చత్వారింశ జ్జనపదం దదౌ."

శ్లో. శ్రీమచ్ఛకాబ్దే రసబాణఖేందు (1056)
సంఖ్యాప్రవృత్తే ద్విజపుంగవేభ్యః
దండాత్రిభౌ శ్రీమతు టుగ్గిరేల
పూడిం దదౌ త్యాగపరాంగతాభ్యః.

* * *

శ్లో. శేష స్తక్షకపద్మనాభకులికానంతాబ్జకర్కోటకః
వాసుక్యాది మహార్ధనాగవిచదం పండాత్మజానందనం
భీమం పాండవభీమవిక్రమనిభం శ్రీఖండవాటీశ్వరం
క్రూరారాతిమహీధ్రవజ్రతులితం రక్షంతభూపోత్తమః

శ్రీ శ్రీ శ్రీ స్వస్తిశ్రీమత్త్రిభువనచక్రవర్తి శ్రీ
రాజవిజయరాజ్యవత్సరములు శాహి ౧౦౫౬ అగు నేటి ప్ర నామ సంవత్సరము నందునను బాలభాస్కరదేవు యీవనిపాల ఖండ్రపాటిదుగ్గిరేలపూడి అలాహిదాగాను పొలిమేరహద్దు చేసి బ్ర ణులకు పండ్రెండుగోత్రాలవారికి వృత్తులు యిరువయి ఖండ్ర గ్రామం యిచ్చెను.

"శ్రీమచ్ఛకాబ్దే రసబాణఖేందు(1056)సంఖ్యాప్రవృత్తేద్విజపుంగ ముప్పాలపూడి మపి పండితేభ్యో దదౌ పంత్యాః పరాగదేభ్యః."

(సూచన:—ఇందు చెప్పఁబడిన ఖండవాటి యనునది కొండవీడునకు పూర్వపు పేరు.)

శ్లో. ప్రస్వశాకపురీ (చినకూరపాడు) ధాత్రి వష్టిత్రిశతిసంఖ్యాకే
అంబరం గజకర్ణంచ ఖండలీ గణపతి ర్దదౌ.
శ్లో. అర్కసంఖ్యాకగోత్రాణాం విప్రాణాం చ మహాత్మవాన్
వష్టిత్రిశతిసంఖ్యానా ముర్వీం గణపతి ర్దదౌ.

స్వస్తిశ్రీ త్రిభువనచక్రవర్తి శ్రీరాజరాజ దేవరవిజయరాజ్య సంవత్సరములు శ్రాహి ౧౦౫౬ అగు నేటి ప్రమాదీచనామసంవత్సరము నందునను దుగ్గిరేలపూడి, ముప్పాలపూడి మొదలుగాను గణపతిదేవు గజపతి నలుభయినాలుగు గ్రామాదులు బ్రాహ్మణులకు వృత్తిక్షేత్ర అగ్రహారములు యిచ్చెను.”

ఇటులనే గజపతింవంశీయు లగు గణపతిదేవుఁడును, బాలభాస్కరదేవులును శా. శ 1056 (కీ. శ 1134) సంవత్సరమున నలువది నాలుగు అగ్రహారము లిచ్చినటుల గ్రామనామములను చేర్కొనుచు దండకవిలె వాకొనుచున్నవి. శా. శ. 1056 సంవత్సరమున గోరంట్ల మొదలగు గ్రామముల నగ్రహారముగ నీగణపతిదేవుఁ డిచ్చినటుల బ్రిటిషు దొరతనమువారిచే తయారుచేయింపబడిన యీనాముల ఫెయిరు రిజిస్టరు(Inams fair Register)ల యందును వ్రాయఁబడియున్నది. గోపరాజు రామమంత్రి కరిణీకము లిచ్చినటులు చెప్పఁబడిన సంవత్సరము శా. శ. 1067 (క్రీ. శ. 1145). ఇఁక నాప్రాంతకాలమున గణపతిదేవుఁడు బాలభాస్కరదేవు లనువా రుండినటులు శాసనదృష్టాంతము లెవ్వియైన గన్పట్టునేమో కొంచె మాలోచింతము.

శా. శ. 1056 (క్రీ. శ 1134) సంవత్సరమున గణపతిదేవుని సోదరుఁ డగు బాలభాస్కరదేవుఁడు ఖండవాటిలోని దుగ్గిరేలగ్రామమును 22 భాగములు చేసి 12 గోత్రముల బ్రాహ్మణుల కిచ్చినటులును ఇటులే యింకను 43 గ్రామములను బ్రాహ్మణుల కిచ్చినటులను దుగ్గిరాల యందలి శాసన మొక్కటి చెప్పుచున్నది. (See Mack. M. S. S. B. xx pp. 67-70).

కంచెఱులకోటదగ్గఱ వెలనాటి గొంకనరేంద్రుని బావమఱఁదియు, సేనానియు నగు కామఁడనువాఁడు గణపతిసైన్యముల నెదుర్కొని ఆయుద్ధములోఁ జనిపోయినటులును ఆతనిసోదరుఁడగు సరణుఁడు గణపతి సైన్యముల నోడించి జయమును చేకూర్చినటులును, వెలనాటి గొంక రాజు మెచ్చుకొని కొండపడమటిదేశమున జీవరము నిచ్చినటులును నర్సారావుపేట తాలూకాలోని తిమ్మాపురమునం దున్న శిలాశాసన మొక్కటి చెప్పుచున్నది. ఆశాసనము శా. శ. 1081 (క్రీ. శ 1159) సంవత్సరమునాఁటిది. దాని నీవ్యాసముచివర గనఁబరచితిని.

ఈ శాసనమునుబట్టి చూచిన శా. శ 1158) సంవత్సర ప్రాంతమున గణపతి యనురా జొక డుండినటులును, ఆగణపతికిని వెలనాటి చోడగొంకరాజునకును యుద్ధములు జరుగుచుండినటులును బోధపడ గలదు. ఆకాలమున నీకొండవీటి ప్రాంతరాజ్యములోని పరిపాలనాది విషయము లాలోకించక యోచించిచూచిన నీదేశము రాజవిప్లవదశ ననుభవించుచుండినటులు గన్పడుచున్నది. సామంతాధిపులు సామ్రాట్టగు చోళరాజుయొక్కయు చోళరాజప్రతినిధు లగు వెలనాటిచోడుల యొక్కయు అధికారమును నిరసించి తమకు తామే స్వతంత్రరాజ్యస్థాపనము గావించుకొను ప్రయత్నములు సల్పుచుండినటులును, అట్టియెడ వెలనాటిచోడులు తమ యధికారమును నిర్వహించుకొన విశ్వప్రయత్నములు గావించినటులును గాన్పించుచున్నది. అట్టి ప్రయత్నములలో వెలనాటిచోడులకు బంధువులగు కొండపడమటిరాజులును ధరణికోటనాధిపతియును వారికిఁ దోడ్పడియుండిరి. కొండవీటిదండకవిలె నుడువుప్రకార మాకాలమున గజపతివంశీయులు కొండవీడును రాజధానిగ జేసికొని కొండపైన నొక పెద్దకోటను గట్టుకొని పరిపాలించుచుండిరి. వెలనాటిచోడుల యధికారమును ధిక్కరించి వారలు స్వతంత్రరాజ్యస్థాపన మొనర్చుకొని కృష్ణానదికి దక్షిణమునను పశ్చిమమునను నుండు దేశము నెల్లను పరిపాలించుచుండినటులు గన్పట్టెడి. అ కారణమున వెలనాటిచోడులకును వారికిని యుద్ధములు జరుగుచు వచ్చెను. అట్టియుద్ధములలో తిమ్మాపురము శాసనమున జెప్పబడిన కంచెఱుల కోటదగ్గఱి యుద్ధ మొక్కటి యై యుండును. తిమ్మాపురము శాసనములో చెప్పఁబడిన గణపతి యీ గజపతివంశీయుఁ డగు గణపతిదేవుఁ డనియే చెప్ప నొప్పుచున్నది. లేక కాకతీయగణపతిదేవుఁ డనినచో నాతఁడు 150 సంవత్సరములపైకాలము జీవించియుండినటులును 125 సంవత్సరములపైకాలము రాజ్యపాలన మొనరించినటులును చెప్పవలసి వచ్చును. అయ్యది అసంభవమును చరిత్రాంశములకు విరుద్ధమునై యుండును.

కావున కాకతీయగణపతిదేవుఁడు గాక యాతనికి పూర్వము కొండవీడుప్రాంతదేశమున గణపతి యనురా జొకఁడు శా. శ. 1080 సంవత్సరప్రాంతమున నుండినటులు శాసనదృష్టాంత మగపడుచుండుటచే కొండవీటిదండకవిలెలో చెప్పఁబడిన గజపతివంశీయుఁ డగు గణపతిదేవు డాతఁడే అయ్యుండు ననియు నాతనికడనే గోపరాజు రామమంత్రి ప్రధానమంత్రిగ నుండి శా. శ 1057 సంవత్సరమున కరిణీకోద్ధరణము గావించియుండుననియు చెప్పఁదగియున్నది. ఈ గణపతిదేవుఁడు 38 సంవత్సరములు పాలనము చేసినటులు స్థానికచరిత్రలు కొన్ని చెప్పుచున్నవి. తిమ్మాపురము శాసనము తేది యగు శా. శ. 1081 సంవత్సర మాతనిపరిపాలనాంతిమకాల మని యెంచినను, దుగ్గిరాలశాసనము తేది యగు శా. శ. 1056 సంవత్సర మాతనిపరిపాలన మారంభమయిన తేది యని యెంచి శా. శ. 1067 సంవత్సర మాతని పరిపాలనాకాలమునం దుండె ననుట నిర్వివాదాంశ మనియే చెప్పఁదగియున్నది.

శాసనపు ప్రతిలిపి

శ్రీజయలక్ష్మ్యర్ధరామః పరమండలీకాన్వయాబ్జదే (*) నహి మధామః
వైభవజితమహేంద్రో జయతి కులోత్తుంగచోడ గొంకనరేంద్రః.

ఇట్టి శ్రీగొంకరాజు కిష్టభృత్యుడైన సరణయనామావలి యెట్టిదె,

శ్రీవిలసద్విలాసజిత జిష్ణునిచే నహిసీమకృష్ణచే
దేవసమానుచేత నరదేవశిఖామణిచేత ధాన్యవా

టీవరవృత్తి శాసనపటీయశినాంటగి మేలునాయక
శ్రీవిభు డొప్పె బోతయవశీకృత సజ్జనలోకుడై భువిన్.
జితకాశిదూబవాడకు బతిపోతయనాయకునకు భావజరాజ్యా
న్వితలక్ష్మియుదయమయ్యెను సుతను శ్రీవిజితరంభసాక్కమధరణిన్.
మితగుణరూపశీలము లె మేనక నూర్వశి రంభ బోలి సం
స్తుతికెక్కువట్టినై వెలయు సాక్కమశీలమునందు మానవీ
వితతి నఘకరించి సుకవిద్విజబాంధవ * * బ్రిందస
మ్మతవిప్రలార్తదాన మహిమం బ్రభదాలిన ధన్య పెంపునన్.
ధర సనదవ్రోలి పణ్డీశ్వరజేవరన ర్తకియం ద్రివర్గఫలశ్రీ
కరసాక్కమమాహేశ్వర శ్రీ పరివారస్త్రీలలోన బ్రస్తుతిదనరెన్.
సురవనితావిలాస యగు సాక్కమ కుద్భవమైరి దేవతా
వరమున వైరివీరభటవంశవిరాముణ్డు గాముణ్డును మహీ
నరనుత శౌర్యమూర్తి సరసణ్డును కొంంమహాశు దేవిరైౖ
పరగిన లక్ష్మిదేవియసం బ్రస్తుతి కెక్కిన కామదేవియున్.
నరనుత రాజకలాగమ గుణ్డు గులోత్తుంగ చోడగొంకధరిత్రీ
శ్వరుం డీశ్వరాంశ మగుటం బరగిన శ్రీకామిదేమి పార్వతింబోలును
కామాంబిక నిజాగ్రజుంగ గామని పరభటవారని * మన * బుధ చిం.
తామణి నవ్వయనజ నభోమణి * * * ందగు నభోమణి తేజును.
అనింగం (చె) అలకోటను గణపతి సైన్యంబు నోడిచి ఘనుగొంకమహిమ
నంశజు మెచ్చించి సురాంగనలకుం గాముణ్డొసనియె గామణుమహిమను.
వీరుణ్డు సరనయచోడమ హారాజేంద్రుణ్డుమెచ్చ * * రియనిని
శూరారిం జెండరాయని వారిధి సొరనగిచి వైరివర్గము జంపను.
సరణయశౌరియుమ్రద్రిపనయ గురుణ్డు గులోత్తుంగ గొంకధరిత్రీ
శ్వరుణ్డు నిలమెచ్చి యిచ్చెం బరగిన జేవరము గొణ్డ పడమటిలోనను.
పరగు శకాబ్దములు జగత్కరివియ దిందుమితి నొనరంగ నిమ్మహివి
స్ఫురదుత్తరాయనంబు గిరి పశ్చిమజేవరమునం గీర్తనం దనరెన్.
వర గోకీశ్వరనామధేయమున సర్వజ్ఞుం బ్రతిష్ఠించి సు
స్థిరత న్నిత్యనివేద్య భూసురభుజద్దీపార్థ మై యొప్పం గా
శరణణ్డిటుందటాకమును ధరయు శశ్వత్తైలయంత్రంబునా
స్ఫురదిందుమ్యదీశాంబరామర కుచ్ఛ్రి ద్యూభతారకం బై చనన్.
శ్రీరామరామంద్రిప శేఖరవిష్ణుమూర్తి
వీరాగ్రగణ్య భుజవిక్రమపార్థి వేంద్ర
మారారియంఘ్రియుగ మానసరాజహంస
కారుణ్య దానసహకార మహీజరాజా.

అద్రిపశ్చిమభూమియందు ప్రసిద్ధమై జీవపోషణ సేయ
గంబు ఖండనభీమండిబడిగోలార్జునమ్రోలం బెక్కగయ్యములందు
కొనినం బతిమెచ్చి శాసనబద్ధంబు సేయుడు నందు గోకీశ్వరదేవ
వరకామని లక్ష్మివల్లభు వల్లభిగామిదేవుల పేర గట్టి చెఱువు
నిచ్చి ధర్మభివృద్ధి గాంగదీపవర్తికి గాను మద్రిడము నేసి భూసు
వరులకు భూమిదాన మిచ్చినవిండ్లునిలిపి తాని న్నీవట్టి సొదు
దానంబు శాశ్వతముగ * మముగానువార్తిరై ధర్మము.

(తర్వాత కొంత కనపించుట లే

స్వస్తిశకాబ్దము ౧౦౭౩ గు నేంటి ఉత్తరాయణసం
నిమిత్తమున జేవరమున సరణము శ్రీ గొంకరాజునకుం గామిదే
ధర్మార్థముగం బెట్టిన ధర్మములు గోకీశ్వరదేవరకె * * నీరినేల వ
౨౦ వెలిపొలమునని వెట్టము ఖ౧గద్యావముడి ఖ౧మల్లిఖార్జునదేవ
వసు ఖ౧ యీదేవర్లకు పూజారి మేనుతప్పసి మూలస్థానదేవరకు
వమహి ఖ౧ దీని పూజారిచుపన నారాయణదేవరకు నివేద్య
గద్యావముడి ఖ౧ దీని పూజారిపోతే దేవరశంకరాని ఖ౧చిట్ట
కేశవభట్లు ఖ౩ దేవప్రతిష్ఠలకు లగ్నము సెప్పిన రియభట్లు ఖ౩
బ్రహ్మసముద్రము వెనుక నీరిదరి పొలము మజ్జుల్తు అప్పన ఖ౨
భట్లు ఖ౧ విద్దరజు యామునభట్లు ఖ౨ మాధవబట్లు ఖ౧ జా
ఖ౧ కేశవభట్లున ౧౦ అల్లెక్కట్లు న ౧౦ వామనభట్లు ఖ౨ వి
ఖ౧ స్వదత్తం పరదత్తం * * * * * యీధ
చెరిచినవారు వారణాసి వ్రచ్చినవారు పెద్దకొడుకు వధించినవా

(సూచన :—

ఈశాసనములో అరసున్న లుండవలసినచోట నిండుసున్న
కొన్నిచోట్ల "న్" కారమునకు బదులు "ను" వ్రాయబడినది.

శాసనములోని యక్షరములు కొన్ని చోట్ల బాగున్న
చుటలేదు. ఎటుల పోల్చుటకు వీలయ్యెనో అటుల పోల్చివ్రా
కొన్నిచోట్ల తప్పులు గన్పట్టుచున్నవి. శాసనమును సవరించ
వ్రాయబడిరెనో ఆవిధిని గనంబఱచడమైనది.

తామర తైలము
తామర తీట, దురద మొదలగువాటికి మంచి మందు
డబ్బీ 1-కి వెల అణాలు 0-6-0 మాత్రమే డజను 1-కి రూ 4-0-0 మాత్రమే
109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి. అమృతాంజనం డిపో, 7 తంబుశెట్టివీథి, మద్రా

త్రిదోషములు

మదిగొండ బుచ్చయ్య లింగము శాస్త్రి గారు

ఈకాలమునందు వాతపిత్తశ్లేష్మములను పదార్థములనియు గుణములనియు శక్తులనియు అనేకులనేకవిధముల విచారించుచున్నారు. వాతపిత్తశ్లేష్మములను శాస్త్రానుభవముల నరసి నిశ్చయించుకొనుట మన కర్తవ్యము. ఆయుర్వేదమునందు త్రిదోషములకు పదార్థగుణశక్తులలో నొక నామంబైనను వేరొక్కటియుండ లేదు. శాస్త్రకారుల అభిప్రాయములు అగమ్యములు. త్రిదోషములు వాయ్వాది పదార్థజన్యము లని స్పష్టముగా జెప్పినపుడు పదార్థము లెటుల గానేరవు. పదార్థములగునపుడు గుణశక్తు లుండకమానవు. ఈ త్రిదోషములకు వారు ప్రత్యేకనామంబుల నిడుట యనవసరమని విరమించియున్నారు. పదార్థగుణములకు ఆకాశాదిపంచభూతములే ఆధారములు. అయినను శాస్త్రానుభవముల నాలోచింపుడు.

ఈశ్వరసృష్టియందలి వ్యక్తులయొక్క త్రిదోషతత్త్వములనరయుటకై ప్రథమమునందు సృష్టిక్రమమును కనుగొనుట యత్యవసరము.

మొదట ఆత్మవలన నాకాశము నాకాశమువలన వాయువు, వాయువువలన నగ్ని, అగ్నివలన జలము, జలమువలన పృథ్వి, పృథ్వివలన ఓషధులు; ఓషధులవలన అన్నము, అన్నమువలన పురుషుడు, పురుషునివలన నీ సమస్త మని సూక్తవచనము.

ఈ పురుషుని గుఱించి సుశ్రుతము(పంచభూతశరీరిసమవాయః పురుష ఇత్యుచ్యతే) పంచమభూతసంబంధము పురుషుడనియు ఈపురుషుని శరీరి యనియు ఈశరీరికి శరీర మాధార మనియు శరీరమునకు (దోషధాతుమలమూలంహి శరీరం) త్రిదోషములు సప్తధాతువులు త్రిమలములు మూలకారణము లందురు. ఈ త్రిదోషములు కాలచక్రమునకు సరిపోవుచున్నవి.

శ్లో. శీతాంశుః క్లేదయేత్సర్వం వివస్వాన్ శోషయత్యపి,
తావుభావపి సంశ్రిత్య వాయుః పాలయతి ప్రజాః.

చంద్రుడు అమృతకిరణములచే దడుపుచుండును. సూర్యు డుష్ణకిరణములచే నెండింప జేయుచుండును. ఈ రెంటి నాశ్రయించి వాయువు ప్రజలను పాలించుచుండును. సూర్యచంద్రుల ననుసరించి కాలచక్రము నడుపుటకు జగదాయువగు వాయువే ప్రాణాధారమై యుండుట లోకప్రసిద్ధము. శీతోష్ణస్వభావముగల చంద్రసూర్యుల నడుపునట్టివాయువు పంచభూతములలో రెండవ భూతము.

రూపరహితస్పర్శవా న్వాయుః

రూపము లేక స్పర్శగలదై (సర్వశరీరవృత్తిః) సర్వశరీరములకు నాధారమగుచు (శరీరాంతస్సంచారీవాయుః ప్రాణశ్చ) శరీరాంతర్గతసంచారము గలది వాయువు. అదియ ప్రాణము. వాయో త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి యను వచనముచే వాయువునకు బ్రహ్మత్వ మేర్పడుచున్నది. ఇట్టి బ్రహ్మపదార్థము కాలచక్రమును నడుపునదియె గాక శరీరచక్రమును నడుపుటకు సర్వసమర్థ మని నిస్సంశయము. వైద్యశాస్త్రసంబంధమును గమనింపుడు. వాయు రాత్మై వాత్మా పిత్త మాగ్నేయం శ్లేష్మా సౌమ్యా ఇతి.

వాయువు స్వతంత్ర మగు ఆత్మ యనియు పిత్త మాగ్నేయ మనియు శ్లేష్మము సౌమ్య మనియు జెప్పబడియున్నది. కాలచక్రమునందు శీతోష్ణము గల చంద్రసూర్యుల నడుపునట్టి వాతము శీతోష్ణములు గల శ్లేష్మపిత్తములను శరీరచక్రమునందు నడుపుచున్నది. సాదృశ్యమును గమనింపుడు.

విసర్గాదానవిక్షేపైః చంద్రసూర్యానిలా యథా
ధారయంతి జగద్దేహం శ్లేష్మపిత్తానిలా స్తథా

చంద్రుం డమృతము నిచ్చుట సూర్యు డాకర్షించుట వాయువు రెంటిని వ్యాపింపజేయుట ఈ మొదలగు కర్మలచే ప్రపంచ మేవిధముగా ధరింపబడుచున్నదో నదే విధముగ పిత్తశ్లేష్మవాతములు శరీరమునుధరించుచున్నవి. ఇందుకు ప్రమాణము. దోషధాతు మలమూలంహి శరీరం అని గలదు. కాబట్టి శరీరధారణమునకు దోషధాతుమలములు కారణములు. అందు త్రిదోషములు ముఖ్యకారణములు.

వాతపిత్తశ్లేష్మాణ ఏవ దేహసంభవహేతవః-

వాతపిత్తములే శరీరమునకు ప్రధానకారణము లని యున్నది. కాలచక్రమున కెటుల సోమసూర్యానిలములు ప్రధానకారణములో అటులే శరీరచక్రమునకు వాతపిత్తకఫాదులు పరమకారణములు. ఇట్టి శీతోష్ణముల ననుసరించి వాతము శరీరమందంతటను సంచరించును. వాతమునకుగల సంచారము పిత్తశ్లేష్మములకు లేదు. ఏలయన పిత్తశ్లేష్మములు వక్రములు.

పిత్తం పంగు కఫః పంగుః పంగవో మలధాతవః
వాయునా యత్ర గచ్ఛంతి తత్ర గచ్ఛంతి మేఘవత్-

కఫపిత్తములు పంగువు లనియు వీటిసంచారమునకు వాయువే ఆధార మనియు మేఘములను నడుపు వాయువువలె శరీరమునందలి కఫపిత్తములను నడుపు వాయువును వాతమనియునందురు. ఈవాతసహాయము వినాకఫపిత్తములకు చలన ముండనేరదు. కాబట్టి కాలచక్రమునకు శరీరచక్రమునకు ఈషద్భేదమైన నుండనేరదు.

షడృతువుల ననుసరించి కాలచక్రము మారినట్లు శరీరచక్రము మారుచుండును. మధురామ్లలవణకటుతిక్తకషాయములు ఋతువుల ననుసరించి మారునట్లు శరీరప్రకృతులు మారు చుండును. త్రిదోషప్రకోపశమనంబులు చంద్రసూర్యులవాయువులవలె అయనములయందును ఋతువులయందును మాసములయందును పక్షములయందును అహోరాత్రములందును శరీరమునకు మార్పులను గలిగించుచుండును. కాలచక్రశరీరచక్రంబులు సమానంబులు.

సృష్ట్యాదియందు (వాయోరగ్నిః రగ్నేరాపః) శబ్దస్పర్శలు గల వాయువువలన శబ్దస్పర్శరూపములు గల అగ్నిజననము. అగ్నివలన శబ్దస్పర్శరూపగ్రహణధారణయోగ్య మయిన యుదక మావిర్భవించిన దనియు కలదు. అటులే వ్యాపకశక్తిగల వాతముచే పిత్తము, పాచకరంజకాదిస్వభావము గల పిత్తముచే కఫము శరీరమునందు గలుగుచున్నది. అవకాశముగల యాకాశమునందు సంచరించు వాయువువలె శరీరాకాశమునందు సంచారముగల వాతము భక్షించినయాహారపదార్థములను పిత్తముచే పాకావస్థను జెందించుచు బలస్థైర్యాదుల నిచ్చు శ్లేష్మమును జనింపజేయుచు శరీరమును వృద్ధి పొందించును. పంచభూతములగుణములను తెలియబడు శరీరమునందలి త్రిదోషములే వైషమ్యమువలన వృద్ధిక్షయ కారకము లగుచున్నవి.

సూ. వాతపిత్తకఫాదీనాం వైషమ్యా ద్వ్యాధి రుచ్యతే.

ఈవాతపిత్తకఫాదులు ఋతుచర్యలవలన షడ్రసోపయోగములవలన వృద్ధిక్షయకారణము లగుచున్నవి. కాబట్టి చంద్రసూర్యానిలములతత్త్వములను దెలిసికొను మేధావంతులు శరీరమునందలి వాతపిత్తశ్లేష్మముల తత్త్వములను దెలిసికొను నవసరము లేదు. శరీరమునందలి యుష్ణశీతములు పిత్తశ్లేష్మము లనియు వీటిని నడుపునట్టిది వాతమనియు శాస్త్రాభిప్రాయము. పంచభూతములు పదార్థములు. అట్టి పంచభూజన్యము లగు త్రిదోషములును పదార్థములే యగును. త్రిదోషములు శరీరికి ప్రధానములవంటివి యగుటచే గుణములు త్రిదోషములే. శరీరమును నడుపునవి గావున శక్తు లనియు ఈత్రిదోషములకు మూడునామములు గాక నిజము దెలిసికొని నూతననామంబుల నిడవచ్చును. ధీమంతులు త్రిదోషములను విచారింప సమర్థులు. ఈ తత్త్వమును సక్రమముగా నాలోచించుటకు వైద్యనామకులు ప్రార్థితులు.

మోహినితైలము
స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది 5 తులముల సీసా 1-కి 0-12-0
అమృతాంజనము డిపో. బొంబాయి లేక మదరాసు

కలికాలవాహినీతరంగపరంపర

కొణిదెన బాలకృష్ణయ్య గారు

జ్ఞాతిన్ పేర్వెలయించు వేద•విహితాచారంబుఁ గోల్పోవ, వి
ఖ్యాతి గ్గూర్చు నుదారసాహస కళా • కౌశల్యము ల్మాయ, దు
ర్నీతి న్పోకడఁబెట్టు శాస్త్రత•తియున్-నిర్జీవమై పెల్ల, నా
రా! తా భారతధాత్రి కుందెఁ గలికా•లప్రాప్త యోగంబునన్.

చ. కులమరియాదఁ గట్టువడఁ • గూడును గుడ్డయు దూర మౌను, లో
కుల నడుగంగఁబోక నోడఁ • గూడినదాన సుఖింతమన్నఁ గ
న్నులఁ గని యోర్వలేరు, సుగు•ణుండగు వాఁ డెటు లేని యున్న బా
ధల నలయింత్రు నీచులు వృథాఁ • గలికాలవిచిత్ర మయ్యారే!

చ. కలుషమతు ల్మహాకఠిన•కర్ములు సత్య-దయావిహీను ల
ల్పులు నిజధర్మమారకులు • లుబ్ధులునై నరు లిద్ధరిత్రి మా
కలుగొని యున్నవారు కుల•గౌరవము ల్చెడె ధర్మవర్తనల్
మలినము లయ్యె నేఁడు కలి • మాయ యవారణలీలఁ బైకొనన్.

ఉ. పాపము పుణ్యమం చనకఁ • బాఱులె బారులు గట్టి వృత్తుల
న్మాపఁగ దారసిల్లుటు స•మంచిత ధర్మమడంగె నందుచేఁ
జేపడె వర్ణసంకర మి•సీ యది గాదె యరిష్టకోటికిన్
దాపురమై వసుంధరకుఁ • దప్పని ముప్పును దెచ్చిపెట్టుటల్.

ఉ. జాతియు నీతియు న్జగువు • సంధ్యలు నింద్య మటంచుఁ బుచ్చి దు
ర్జాతులఁ గొల్చు టొక్కటె శ•రణ్యముగాఁ దలపోసి యాత్మవి
ద్యాత తవైదుషీభవ స•మంచితకీర్తిని పీటఁబుచ్చి మో
హాతురులై ధరామరు ల•యారె తొలంగిరి ధర్మపద్ధతిన్.

ఉ. యాగము లుజ్జగించి యడి•యాసల మున్గుచు రేఁబవల్లు ను
ద్యోగము లాత్మభోగము ల•ధోగతిమార్గము లంచు గొంచకన్
జోగులఁ జేయు కామముఖ • చోరసమర్పితచిత్తవృత్తులై
వ్రేగగుచున్నవారు పృథి•వీసురు లిక్కలి భూపురంధ్రికిన్.

సీ. అక్కట ! దోసముగూర్చు • నడ్డబొట్టిడుచుండు, వా యని అంకెలు • వేయువారు
బాగాయె ! నిట్టులు • పంగనామము దిద్దఁ, బాడియే యని వాదు • లాడువారు
అద్దిరా ! సమసెనే ? • అంగార మక్షత, లంచుఁ దీండ్రించి గ•ర్జించువారు.
మాయురే! తిలకంబు •మలినంబు గడియించు, నలికంబు లగునని•పలుకువారు
గలిగి బొట్లకు జుట్లకుఁ•గట్టులకును, బోరుచున్నారు మాత్సర్య•పూర్ణు లగుచు
దయయు సత్యంబు శౌచంబు•దలఁపఁబోరు, అఘనిధానంబు కలిప్రవా•హంబు ముంప

మ. కలునంగళ్లను గుత్తకు న్గొనుట కు•వక్క-స్వాజ్యము ల్వెట్టి మూ
ర్ఖులఁ బోరించి ధనంబుఁ గైకొనుట యో•గ్గున్ లగ్గుఁ జింతింపకే
వెలుచ న్బల్లెలఁ బట్టణంబులను గా • ఫీటీదుకాణంబులన్
నిలుపన్ నాటక మాడువా [illegible] ప్రవృత్తు లిలన్

సీ. శాంతంబు శమియింప♦శమమ స్తమింపఁగా, బ్రాహ్మణ్యంబు దాస్యంపు♦బ్రదుకుఁగనియె
నిక్రమక్రమ మెల్ల ♦ వక్రతఁ బొల్పడ, క్షాత్రంబు దాఁబోయి ♦ క్షమనుగొనియె
గోరక్షణము కృషి ♦ గూడఁ దార్మాలుగాఁ, వైశ్యత్వ మడుగంటె ♦ వలనుదప్పె
దాస్యంపు నడవళ్లు ♦ తప్పుదారులఁ బట్ట, శూద్రతాగరిమంబు ♦ చూరఁబోయె.
నేవి వర్ణంబు లెచ్చటికి ♦ కేఁగె వృత్తు లెవ్వ రధికులు నిశ్చయ ♦ మెవఁడు జెప్పుఁ?
సృష్టి యంతయుఁ బాపభూ♦యిష్ఠమగను గాననయ్యెడి కలికాల♦కైతవమున.

చ. తరుణులు భర్త లన్నలును ♦ దమ్ములు నొండొరుఁ బోరి యాత్మ నె
బ్బెరికము మాని వ్యాజ్యము ల ♦ పీల్లను జేయుచు కోర్టుకెక్కుటల్
బిరుదుల నాడిగంబులను పెంపువహింపఁ దలంచి స్వీయసో
దరుల నడంగఁ ద్రొక్కుటలుఁ ♦ దాఁకెనె భారతభూమి నిక్కలిన్.

చ. ఉడుగవు మారిసంకటము ♦ లోషధు లీయవు సత్ఫలంబు లె
ప్పుడు గఱవుల్ గలంచెడిని ♦ పోయెను చక్కని సంప్రదాయముల్
వెడగులు మందులై ప్రబలి ♦ వీఁగుచు నుండిరి యైకమత్యము
న్మడిసె ధరిత్రి నెట్టికసు♦మాలపుఁ గాలమొ శ్రీహరీ హరీ!

మ. తమవస్తు ల్దమ వేషభాషలను స♦ద్ధర్మంబు దేశంబులన్
దమభావంబుల జాతినీతులను మం♦దప్రజ్ఞులై త్రోసి, య
న్యమతాదర్శము నూతఁగాఁగొని యస♦హ్యంబైన కర్మంబులన్
దవులన్ సాగెను గా జనంబు విపరీ♦తంబౌ కలివ్యాప్తిచేన్.

మ. తమ విజ్ఞానధనంబు పాడటిన వ్య♦ర్థంబౌచు జాతీయచి
హ్నము లస్తంగతమైన మేల్కొలపు వి♦ద్యల్గూలినన్ సుంత స్వాం
తములన్ జింత వహించి సిగ్గుపడ రి ♦ ద్ధాత్రీజను ల్జాతి మ
ర్మము ధర్మంబును దీఱఁ దీఱుటయె కా ♦ మానంబు బ్రాణంబునున్.

మ. అవనిన్, "మాలలు మీరు, మాదిగలు మీ ♦ రానే సమీపింపఁ 'బొం
డవలన్ దూరముగా" నటందు రొగి వా ♦ రాంగ్లేయము స్వేచ్ఛ, క్రై
స్తవులై రాఁగ సలాముల న్నలిపి హ♦స్తస్పర్శనం బిచ్చి వా
చవులన్ గొల్పెడి విందుబెట్టెదరు వా♦త్సల్యం బి దెట్లబ్బెనో!

చ. అరయ ధనంబు నౌకరియు ♦ నాంగిలము న్గలవారె పెద్దలన్
సరసు లుదారు లత్యధిక ♦ శాంతులు సత్కులజాతు లంచొగిన్
బరఁగుచు నున్నవారు ఋజు♦పద్ధతి వైదికధర్మనిష్ఠ బం
ధురకులగోత్ర గౌరవయు♦తు ల్మతిమాలినవార లిక్కలిన్.

ఉ. ఆయువు లల్పముల్ చెడుగు ♦ నబ్బెసము ల్గొఱలేవు, ఎంచ దు
ర్జ్ఞేయపువర్తనంబు, విప♦రీతపు జేష్టలు, రిత్తతర్కముల్
చేయు గుణంబు, న్యాయము ని ♦ సీయని నిందయొనర్చు బుద్ధియున్
బాయనివై జనంబులకుఁ ♦ బట్టువడెన్ గలిప్రేరణంబునన్.

మ. దివికిన్ బ్రాఁక, వసుంధరన్ దిగుగ, నెం♦తే ద్రవ్యమున్ దోయఁ గై
తవపున్ బుట్టువు నొంది మానవులకున్ ♦ దర్కింప నాసన్నమృ
త్యువులో నాఁగఁ దనర్చి గర్జిడుచున్ ♦ ధూమధ్వజాటోపముల్
రవలిన్ గొల్పఁగ మాయయంత్రములు నా♦రా దాపురించె న్గలిన్.

మ. కరుణాసాంద్రుఁడు గాంధినాముఁడు జగ♦త్కల్యాణసంపాదనో
ద్ధురభావాన్వితుఁ డాతఁ డెట్లనియె సం♦తోషంబుతో నట్ల యి
ద్ధరణిన్ భారతు లాచరించెదరు గా♦తన్ వేదమార్గంబు పం
కరము న్గాంచక యుండుగాత ప్రజ వి♦జ్ఞానంబుపై గ్రాలుతన్.

Spinning Class at the Sabarmati Ashram



సబర్మతీ ఆశ్రమములో నూలు వడకుటను నేర్చుట

The Weaving Hall at the Sabarmati Ashram



సబర్మతీ ఆశ్రమములోని నేత శాల

ధర్మమే జయము - అహింసయే పరమసిద్ధాంతము

మల్లెల లక్ష్మీ నరసింహ రాయ శర్మ గారు.

శ్లో. యదాయదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత । అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజా మ్యహమ్
పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతామ్ । ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే.

ప్రతియుగంబందు పరమేశ్వరుం డుద్భవించును. ఆమహానుభావుం డుద్భవించు కాలంబు సమీపింపలేదు. సమీపింపఁబోవుచున్నది. మహాత్ములే పరమేశ్వరస్వరూపమని విశ్వసింపనగును. కొన్నికొన్ని సమయములలో వృక్షములందును పర్వతశిఖరాగ్రములందును స్వభావజముగా అగ్ని జనించి తన్నాశంబుగల్గించునట్లు ఘోరపాపకర్మంబులే వృద్ధియై ప్రజాక్షయంబులకు కారణంబు లగుచున్నవి. కొన్నికొన్ని దేశములయందు పానీయంబులకు నీరంబులు లేక ప్రజ లపరిమితమగు కష్టములపా లగుచున్నారు. దయామయుడగు భగవానుఁడు మన కెన్ని సౌకర్యముల దయచేసినను వానింగానక దుర్గమమార్గంబులం బడి అనేకములైన విపత్తులపా లగుచున్నాము. నిఖిలచరాచరభూతనిర్మాణుండైన భగవానుఁడు ప్రప్రథమున సూర్యుని సృష్టించెను. ప్రపంచములో మిక్కిలి ప్రకాశమానమైన పదార్థము సూర్యుఁడు. గొప్ప అగ్నిగోళమువలె ప్రాతఃకాలమున నతడుదయించి తనధర్మముపూర్తిచేసి దివసావసానకాలమున నస్తమించును. నిశానాథుండైన చంద్రుడును నక్షత్రములును రాత్రియంతయు వెన్నెల నిచ్చి అదృశ్యము లగుచున్నవి. అనంతకోటిసంవత్సరంబులనుండి ఇట్లు జరుగుచున్నది. ప్రత్యక్షదైవంబులగు సూర్యచంద్రాదులు బోధించు నుపదేశవాక్యంబులు మనచెవి నాటవు. సర్వాంతర్యామి యగు పరమేశ్వరుని జ్ఞానవాక్యంబులు అసహ్యకరంబు లగుచున్నవి. తొల్లి శిబిహరిశ్చంద్ర బలి ప్రముఖులు తమ సత్యవాక్యపారీణతచేతనె గదా కష్టముల కోర్చి జయంబంది తమఖ్యాతినలుదిశల ప్రవర్తింపఁజేసిరి?

పిపీలికాది బ్రహ్మపర్యంతము వ్యాపించియున్న చిత్కళయే పరబ్రహ్మ మనఁబడును. అట్టిపరబ్రహ్మమును అట్టి నిరామయస్వరూపమును అట్టి నిష్కలంకాత్మను మాయామూర్ఖాగ్రహణముచే దెలిసికొనజాలక మూఢులమై మూర్ఖచిత్తులమై ప్రవర్తిల్లుచున్నారము. నిఖిలజగత్సృష్టికర్త యగు పరమేశ్వరునిచే సృష్టింపబడిన జీవజంతుసముదాయంబులయందును మానవుడు శ్రేష్ఠుడు. అట్టి మహోత్కృష్టమైన పదవి ఆదయామయునిచే మానవజాతికి ప్రసాదింపబడినది. ఆ దయామయునకు భేదభావంబులు లేవు. ఆజగద్రక్షకునకు జరామరణంబులు లేవు. ఆ స్వయంభువునకు రూపాది దుర్వికారంబులు లేవు. నిరాకారుడై నిరంజనుడై నిశ్చలచిత్తుడై నిర్వికల్పుడై సదా ప్రాణుల యోగక్షేమంబు లారయుచుండును. ఆమహామహుడు ప్రతి జీవునకు బుద్ధిబలమును ప్రసాదించియున్నాడు. ఆబుద్ధిబలంబుచే తిరిగి సాన్నిధ్యంబును జేరగల మహాశక్తియు దయచేసియున్నాడు. అయినను దురేచ్ఛాసక్తులై పాపకర్మంబుల నొనర్చుచున్నారు. అయ్యో! ఎన్ని జీవులు హింసింపబడుచున్నవి. సృష్టిలోగలఎన్ని పరమాణువులు నశింపజేయబడుచున్నవి. ఇట్లొనర్చుట మహాదోషము. ఇట్టి మహాదోషమునకు ప్రాయశ్చిత్తము లేదు. ఎంత దుష్కృతము ఆచరింపబడునో అంతయు అనుభవించియే తీరవలయును.

విద్య యనఁగా పుస్తకజ్ఞానము కాదు. బహువిషయగ్రహణమును కాదు. తనలోనుండు అంతరాత్మప్రసాదమును వెలిపుచ్చి అద్దానికి తగినశిక్ష యొనర్చుటయే. అట్టి విద్యయే ప్రపంచమునకు అత్యంతోపకారకము. ఏవిద్యచే మన అంతరాత్మ లింతవఱకు నుభయ కారాగారవిముక్తములు గాకపోయెనో, ఏవిద్యచే మన సంఘదోషంబులు దినదినాభివృద్ధి గాంచుచుండెనో, ఏవిద్యచేమనపూర్వాచారములు నశించెనో, అట్టి పాశ్చాత్యవిద్యలు మనభారతదేశంబునకు హితంబులు గావు. మన అంతరాత్మకు స్వేచ్ఛ ఎప్పుడు కల్గునో అప్పుడే మనసంఘదురాచారములు అన్నియు నశించును. అప్పుడే

మనము మనభగవానుని ప్రియవాక్యంబుల నాకర్ణింప గల్గుదుము. అహింసావ్రతోన్ముఖుల మగుటకు మన అంతరాత్మను ప్రబోధింపవలయును. సూర్యచంద్రాదులు నక్షత్రంబులు మొదలగునవి మనప్రత్యక్షదైవంబులు. అవి రాత్రిందివంబులు భగవానుని సేవ జేయుచు అమ్మహామహుని దివ్యవాక్యంబుల మనచెవి నాటు చున్నవి.

పండువెన్నెలలో సయితము మధురగానంబుల బాడుచు సత్యమే జయ మనియు ధర్మమే ఆచరణీయ మనియు అహింసయే పరమసిద్ధాంతమనియును నిరాడంబరమే మానవధర్మజీవన మనియు నొక్కి-నొక్కి- వక్కాణింపుచున్నవి. ఇన్నెన్నిదినంబులు సహింపగలడు? తన కూర్మిబిడ్డలహింసలు ఆతడు గాంచుట లేదా? నిరీక్షించు చునే యున్నాడు. కావున నోమహాశయులారా, నా మనవి చిత్తగించి వేగమే మన సహోదరబృందంబుల సత్కార్యాచరణమతులుగా జేయుడు. త్వరపడుడు త్వరపడుడు. విరామము లేదు. భగవానుని కృపా పాత్రుల మగుటకు ఇదియేసమయము. ఇట్టి మంచి తరుణము దొరకబోదు. పరోపకారబుద్ధి మీ మనంబుల నిశ్చలతగా నిల్పుడు. ధర్మమాచరించుటయే పురాణో మని భావించి తదాచరణంబునకే ప్రయత్నింపుడు. మన ఆత్మలకు స్వేచ్ఛ నొసంగి తదాజ్ఞానువర్తులరై మీ మీ భ్రాతృజనంబులకు మార్గదర్శకులు గండు. సాధుహృదయులు, నిరపేక్షకులు, నిరాడంబరవర్తనులు, నిశ్చలచిత్తులు, నిష్కాములు, మహాత్ములని యెంచబడుదురు. అట్టివారే దేశసేవాపరాయణత్వమునకు తగియుందురు. అట్టివారినే భగవానుడు ప్రేమించును. అట్టివారే అమ్మహామహుని కరుణకు పాత్రులగుదురు.

మహాత్మా గాంధీ సందేశములు

ఎన్. రామమూర్తిగారు

"గాంధీమహాత్ముని-ఘన యుపదేశముల
కడు వేడ్కతో నొందుడీ-జనులార మీరు, కడు॥
సర్వజనసంస్తూయమాన మ-ఖర్వశాంతనికేతనమును-
పర్వనాయకభోగదము రిపు-గర్వనిర్మూలంబు నగు —శ్రీ గాంధీ

అవనిమర్త్యుల నేచు-ఆర్తిదొలగగ జేయ-నసహాయ మనుమంత్రము
అవనిజనులెల్లరును దానిని-యంతరంగములందు నిడుకొని-
యసందర్భపురనుల జేయుట-శాసక్తిని జెందబోకుడు —గాంధీ

తొల్లిమంత్రంబుల-నెల్ల పాలనజేయ-నుల్లమని కట్టడ-లెల్ల జేసిరి మునులు-
కల్లగా దీమంత్రమునకు-తొల్లి కట్టడ లనవసరములు-
చల్లనగు దౌర్జన్యరహితమె- కొల్లగా నుండినను జాలు —గాంధీ

ఇట్టిసులభమంత్రం బికదొరకగాబోను అట్టిమిమ్మందరిని-పట్టి చెప్పగనేల-
ఇట్టిమంత్రము గొనక నుండిన-యట్టి మన మందబుద్ధు వంట
కట్టియలకై కల్పతరువును- గొట్టినట్టి [illegible] —గాంధీ

ఎత్తెఱుంగక మన-చిత్తముల నన్నిటిని-మొత్తముగానుంచక-రిత్తవడితిమియయ్యో
ఇత్తఱిని మన మందఱము నొక-మొత్తమై యామంత్ర మెడఁదల
హత్తికొనగా జేసి నడచిన-రిత్తవడు మన యాపదలు —శ్రీ గాంధీ.

మనమేలుకొఱకే యా-మహాత్ముడు హిందూ-మహమ్మదీయ స-మ్మత మొనరించెను-
ఎందుకిదియని తెగడకను మన-మందఱము మహమ్మదీయుల
యందు సోదరభావ ముంచిన-జెందెదమ యానందమును —శ్రీ గాంధీ.

స్వదేశవస్తువుల-ముదముతో గొనక - విదేశవస్తువుల-వెలయించినా
ఆలిగతి నారయక యే వెల-యాలిఁ బొందియు పెక్కు-విధముల
చాలడబ్బును గోలుపోయిన-కూళతో సరి మనము కూడ —శ్రీ గాంధీ.

రాటముంచుడియంచు-చాటిచెప్పుచునుండె-ఏటికి మహాత్ముని-మాట లనక మనము
రాటముల నెలకొల్పి వానికి-చేటకులమై పాటుపడినను-
హాటకచేలునిచే వలువల-కోటి ద్రౌపది గొనుట కెన —శ్రీ గాంధీ.

తల్లివిడిచినట్టి-పిల్లలవలె మన-మెల్లనొందెడి శ్రమ-లెల్లద్రుంపగడంగి
ఎన్నివిధములనైన నెరు లే-మన్న నూరక నుండి జడియక
నున్న కోర్కె ఫలించు నని మన-కెన్నొసారులు దెల్పె —శ్రీ గాంధీ.

మద్యపానంబనెడి-విద్య నడచి నిర్భేద్యమనస్కులకు-సాధ్యులమై యుండుడనె-
మద్యపాననిషేధ మొనర్ప-సాధ్యమగు నిహపరసుఖంబులు
వధ్య మౌధనవ్యయము మన మా-సాధ్యులగుదుము శత్రులకు —శ్రీ గాంధీ.

ఉద్యోగస్థులమను దురుద్దేశములచేత-బద్దులమై చెడుట ని-బద్దియని తల్చనిచో-
ఎద్దులచే వ్యవసాయ మొనర్చి-కొద్దితృణ మాహార మొసగియు
దద్ద కృషికుడు సస్యసమితిని-రద్దుజేయక గొనుట కెన —శ్రీ గాంధీ.

జాతీయభాషాతను-జాతులకు గఱపక రోతతో సరియా పరజాతీయభాష నేర్పిన-
వీతమా స్వభాషగణనా-తీతమై పరభాషత్వరమున
చేతి మోద్దుల మనశిరస్సుల-కాతతముగ నొసంగు సుడి. —శ్రీ గాంధీ.

కోర్టులలో న్యాయంబు కొదువలేకుండు నని కుతుకంబుతోడ నాకోర్టులకు జనగూడి
న్యాయస్థానములనక యవి య-న్యాయస్థానములని మెరుంగుడి
మోయగల ధనమెల్ల గొనియెడి-మాయజనులకు ఇండ్లు సుడి —శ్రీ గాంధీ.

భారతసూనులమై యభాగ్యులమైయుంట-బాగు లేదని మీలో భావించరయ్యయ్యో-
భరతభూమియె బహువిధంబుల-భాగ్యదాయక మైయుండియు
పరులచే నది చిక్కియుంటచె-భాగ్యహీనుల మైతి మిల —శ్రీ గాంధీ.

న్యాయమను ధనువం దన-హాయంబను శరముంచి-కాయమున శాంతంబను కవచంబును ధరి
న్యాయధనువును ధైర్య మనియెడి-నారిచేతను యెక్కు-వెట్టిఎసన [యించి-
హాయబాణముతోడ గొట్టిన-మాయమగు మన స్వతంత్రవైరి —శ్రీ గాంధీ.

గ్రీకు నాటక యుగము

పాలకోడేటి వేంకటరామ శర్మ గారు

గ్రీకునాటక యుగ మనగా గ్రీసుదేశమందలి ఏథెన్సునగరము వైభవదశయందుండి మహాబలవంతు లగు పారసీకదండయాత్రలను అరిగట్టిన పెరికిల్సు కాలము. ఇది క్రీస్తుకుపూర్వము 500-వ శతాబ్ది. మఱియొక గ్రీకునాటకయుగము కలదు. ఆయుగము అలెగ్జాండ్రియా పట్టణము మెసిడోనియనురాజుల కాలములో ప్రాముఖ్యము వహించిన కాలమున బడుచున్నది. అది సుమారు క్రీస్తుకుపూర్వము నాల్గవశతాబ్ది.

హిందూదేశమున నాటకయుగ మొకటి పాణినికి పూర్వముననే కలదు. భరతనాట్యశాస్త్ర మనెడి నాటకవిమర్శన మొకటి క్రీ. పూ. ఐదవశతాబ్దముననో ఆఱవశతాబ్దముననో రచింపబడెను. అదియునుగాక కంసవధ బలిబంధఃము మొదలగు విషాదనాటకములు పాణిని తనవ్యాకరణశాస్త్రమునందు పేర్కొనియున్నాడు. అక్కాలములో హిందూరాజ్యములు ఇప్పటి పరిషియాదేశమువఱకు వ్యాపించి యుండుటయేగాక ఆసంతతివారే యగు నార్యరాజులు అస్సేరియా మొదలగు రాజ్యములకు చక్రవర్తులుగా నుండి ఆర్యవిజ్ఞానమును ఇప్పటి పడమటి ఆసియాఖండమునంతను వెదజల్లిరి. మఱియు హిందూరాజులు కొందఱు పారసీకరాజులకు కప్పములు చెల్లించుచు యుద్ధసమయముల సైన్యసహాయమును చేయుచుండిరి. అదియుఁగాక బౌద్ధమతము నెమ్మదిగా పెక్కువిధముల పడమటిదేశములందు వ్యాపించుచుండెను. అందువలన చాల సౌన్నత్యదశయందుండిన పారసీకరాజుల పట్టణములందుల సభలందును నాటకకళాకౌతూహలమును ప్రోత్సాహపరచు హైందవపండితులుగాని వారి యనుచరులుగాని యుండక పోరా?

ఆకాలమందు మధ్యధరాసముద్రతీరము గ్రీకులచే ఆవరింపఁబడి యుండెను. పారసీకదేశపునాగరకతను వారు పూర్తిగ సంగ్రహించియుండిరి. వారిలోను పండితులు పామరులు గలరు. ఆపండితులు పారసీకరాజులసభలలో నుండుటచే వారు పెక్కు విషయములను గ్రహించిరి. అట్టులు గ్రహించినకళలలో నాటక మొకటి. ఆరాజులలో హిందూజ్ఞానపు ఆధిక్యమును గ్రీకుపండితులు కొనియాడిరి. తక్షశిల మొదలగు పట్టణములసంగతి వారికి తెలియును.

అట్టిసమయములో పారసీకులకును గ్రీకులకును ఘోరయుద్ధము సంప్రాప్తమాయెను. మహమ్మదీయులు కాన్స్టాంటునోపిలు నాక్రమించుకొన్న యనంతరము యూరపుఖండమంతయు నూతనోజ్జీవముతో అంధకారయుగము నెట్లు పారద్రోలి నూతనయుగము ప్రారంభింపఁజేసెనో, అటులే పారసీకులు ఆసియాఖండమందలి గ్రీకులను పారద్రోలిన వెంటనే ఏథెన్సునగరమున నూతనభావములు అంకురించెను. దేశాభిమానమునకుఁ దోడు కళాభిమానము వృద్ధియై, ఏథెన్సునగరము మహా వైభవముతో తులదూగుచున్న పారసీకదేశము నెదుర్కొనగలిగెను. అట్టిసమయమున గొప్పయోధులు పండితులు కళాభిమానులు ఏక దృష్టితో తమదేశమునకు సేవజేయఁదొడఁగిరి.

ఆకాలమందు వృద్ధికివచ్చిన కళలలో నాటకము ప్రాముఖ్యము వహించెను. పండితులు నాటకములద్వారా జ్ఞానమును వెదజల్లుచుండిరి. అధికారులు నాటకకర్తలకు పోటీపరీక్షలు స్థాపించి ప్రోత్సాహము జూపుచుండిరి. వారిమతము నాటకములద్వారా ప్రతిఫలించుచుండెను. మతమే నాటకము. మతవిషయికము లగు సంగతులు నాటకమును పోషించుచుండెను.

అయిరోపాఖండవాసులు నాటకరంగమును థియేటరందురు. మనకు రామాయణమహాభారతము లెట్టి పురాతనగ్రంథములో, అట్లే హోమరునిచరిత్రలు గ్రీకుదేశస్థులకు ముఖ్యగ్రంథములు. బహుపురాతనములు. బౌద్ధునిశిష్యు లగు మంఁదగుల్యాన, ఉపతిష్యులయెదుట నాటకమాడగా బౌద్ధులు చూచిరటులు బౌద్ధపురాతనగ్రంథమందు చెప్పబడుటయేగాక వత్తు నాటకసంఘ మనెడి పదములు మహాభారతరామాయణాదిగ్రంథములం దెట్లు గలవో, అట్లే ఈ హోమరుచరిత్రలలో నొకచో గ్రీకునాటకమునను ముఖ్యాంగ మగు కోరస్సను గుర్తు గలదు. కాని ఇది ఒక నాటకబీజమే. అట్టి బీజములు పెక్కులు కలియుటచే నాటకము పూర్తిగ నగుచున్నది. గ్రీకుథియేటరు పురాతనమయినది. ప్రథమమున యిది నోసస్సుఅనువానిచే కట్టింపబడెను. ఇది ఒకహాలు. ఏవిధమైన విందులైన వింతలైన ఆనందించుటకు కట్టినమందిరము. తరువాత నాటకము లందు ఆడబడుచుండెను. ధర్మరాజునకు మయుని మందిరము ఎట్లు ఉపయోగకారిగ నుండెనో, గ్రీకుపురాతనమందిరము కూడ నటువంటి విషయములనే ఉపయోగపడెను. తదనంతరము నాటకబీజములను అసంపూర్తిగ కూర్చి నాటకపితామహుఁ డని పేరు పొందినది తెప్సిసు. ఇందు ప్రథమకోరస్సు యీరెండింటి సంభాషణలు గలవు. ఇట్టి సంభాషణలు మన పురాణములందు పెక్కుచోటుల గానగు. కాని కోరస్సు అనునది సుద్దులవంటిది. కోరస్సు అనగా పల్లె సాధారణముగా మనదేశమందలి పల్లెటిగ్రామములందు మనము గాంచుచుందుము. సుద్దులు పాడునపుడు పలువురుగూడి పాడుదురు. నాయకుడు ఒకప్రక్కను, ఇతరులు మఱొకప్రక్కను దారి కడ్డముగ నిల్చి బడి నాయకు డొకపల్లవిని పాడగా దానికి సహచరులు మరొకపల్లవితో సమాధానము నిచ్చెదరు. ఇది నాటకబీజముల కలయికయందు ప్రాముఖ్యవస్తు. ఇట్టిదియే తెప్సిసు వర్ణించిన పల్లవి. అది నాటక మెట్లగును? అయినను గ్రీకునాటకములకు ఈతనిని మూలపురుషునిగా భావించి

ఈనాటకబీజములు ప్రతిజాతియందును గలవు. కాని బీజములన్నియు పొందుపరచి నాటకమును రచించినకవి గొప్పజ్ఞాని. దేశనాగరికతను బట్టి యీబీజముల కలయిక యేర్పడును. అట్లు విజ్ఞానభావము అంకురించినది పెరికిల్సు కాలము. ఈకాలమందు ముగ్గురునలుగురు కవులు ప్రధాననాటకకర్తలుగ భావింపఁబడిరి. అనేక నాటకములు అక్కాలమున రచింపబడెను. అనేకకవులు వెలసిరి. ఆకవులలో ముఖ్యులు ఏయిస్కిలిసు యూరిపిడిసు సోఫావిల్సు అను ముగ్గురు విషాదాంత నాటకరచనయందు ఘనతకెక్కిరి. అరిస్టోఫేనిసు అను నాతడు సాటిర్సు అనబడు విమర్శనమృదంత నాటకరచనయందు ప్రఖ్యాతి వడసె. కాని గ్రీకురంగమనగా విషాదాంతనాటకరంగమే కాని మృదంత నాటకరంగము గాదు. విషాదాంతనాటకములే కళాసమృద్ధత గలిగి యుండెను. ఏయిస్కిలిసు సత్యముగా గ్రీకునాటకపితామహుడు. ఈతడు గొప్పకవియును, మంచి యోద్ధయును. గ్రీకుపరిషియను యుద్ధములో నీతడు పోరెను. అప్పటికి యూరిపిడిసు చాల పిన్నవాడు. సోఫుకిల్సు బాలుడైనను అప్పటికి యుద్ధభావములను బాగుగ గ్రహించి యుండెను. ఒకబహుమానపరీక్షయందు సోఫుకిల్సు, ఏయిస్కిలిసు నోడించి కీర్తిగాంచెను. వీరిద్దఱు నాటకములందు పాత్రలను వృద్ధిగావించినను ప్రాతగాథలనే నాటకరూపముగ మార్చుచుండిరి. కాని యూరిపిడిసు అట్లుగాక కథ నల్లగలశక్తినిగూడ జూపెను. కథాచమత్కృతిని బాగుగ పరిశీలించెను. ఈతడు నాటకకర్తలలో నెల్లను ఘనుడైనను అప్పటి పరీక్షకు లగు న్యాయవేత్తలు ఈతని కెన్నడును బహుమతి నీయలేదు. కాని తుదకు దేశమును వీడిపోవలసినవాఁడాయెను. కళానైపుణ్యమున - కథాచమత్కృతి - నూతన భావములను వ్యాపింపజేయుటయందును అక్కాలమందు ఈకవిని మించినవాడు లేదు. యూరిపిడిసు రచించిన నాటకములు షేక్సుపియరు నాటకములవలె, బహుజనానందకరములుగ నుండినను సులభశైలిని రచింపబడి కళాసంపూర్ణత గలిగినను పరీక్షాధికారులు వీటిఘనతను గ్రహింపజాలరైరి.

వీరినాటకము ఎట్టిదో మన మాలోచింతము. నాటకమునకు ప్రధానసోపానము కోరస్సు లేక పల్లవి. కాని యీముగ్గురుకవులు ఈ కోరస్సును మూఁడు తీరుల సమర్థించిరి. కోరస్సు అనగా నేదియో యిదివరలో ఒకమోస్తరుగా చూపియుంటిని. ప్రారంభమునుండి తుదివఱకు కోరస్సు రంగస్థలమును వీడ నేరదు. అనగా రంగస్థలమందు మార్పులేదు పాత్రలు వచ్చుచు పోవుచునుండును. కాని రంగస్థలము మాత్రము మారదు. ఏయిస్కిలిసు, సోఫుకిల్సులు, కోరస్సును ఒకపాత్రగానే భావించి యితరులతో అన్నివిషయముల ముచ్చటించుటకు నిర్ధారణ గావించిరి. కాని యూరిపడిసుని కోరస్సు పాత్రలతో సంబంధము కొద్దిగాగలిగి వారినడతలను విమర్శించి జ్ఞానివలె న్యాయములు పలుకుచుండును. ఇట్లు కోరస్సును ఈకవులు వివిధవిధముల సమర్థించినను, వారు తమ కవిత్వశక్తిని యీకోరస్సును సృష్టించుటయందే వ్యయపరచిరి. అందువలననే నాటకకర్తలభావములు వారివారి కోరస్సులచే వెల్లడియగుచుండును. కోరస్సు గ్రీకుకవుల హృదయము. అట్టి కోరస్సును కునాటకమునుండి యూడబెఱికినయెడల తొండములేనియేనుగువలె మొదలులేని చెట్టువలె నిర్జీవమై యుండును.

గ్రీకునాటకమే మత మని చెప్పితిమి. అనగా నాటకబీజములకు ఖ్యాధారములు మతవిషయకకర్మలు నిబంధనలు మొదలగునవి జపము కర్మము న్యాయము పాపము శిక్ష మొదలగు విషయములను, గురించి గ్రీకులకు గల భావములు నాటకములద్వారా తెలియనగు. యుద్ధము చావు మొదలగునవి నాటకరంగస్థలమున జరుగగూడదని నియమము గలదు. కాని యిట్టిసంగతులు తెలియజేయుటకు హిందూ నాటకములందలి ఆకాశవాణివలె దూత యొకడు గలడు. దూతప్రవేశము నాటకకళయందలి ముఖ్యవిషయములలో నొకటి. పూర్వులు చేసిన పాపము వంశపారంపర్యముగా వచ్చుననెడి గ్రీకున్యాయము ప్రతి నాటకమందును స్పష్టముగా కానఁగు. గ్రీకునాటకము నృత్యము, పంటలు ఫలించుటకు చేయబడు మతాచారకృత్యములనుండి పుట్టెన పెక్కురువిమర్శకుల యభిప్రాయము. ఆడుగులతో ఆడుటయేగాక అన్ని అవయవములచేతను భావములను తెలియజేయవలెను. పంట యను నది దేవుడు. అతనిమరణము మన చావువంటిదే. అతని పునర్జన్మమునకై ప్రార్థనలు నృత్యములు సలుపవలెను. అట్లుచేయనియెడల ఘోరమగు కఱవు ప్రాప్తమగు నని వారినమ్మకము. డైనోసియసునుగూర్చి చేయు కర్మలన్నియు నిట్టివియే. అట్టిసమయములో ఆడుటకు నాటకము ఉపయోగపడుచుండెను. అట్టినాటకమెట్లుండవలెను ?

కోరస్సు ముఖ్యము. దూత కావలయును. మరణవార్త చెప్పుటకు ఉదూత కావలయును. శృంగారరస ముండుటకు వీలులేదు గదా. యుద్ధము, ఆపద అట్టివే మనకు గలవు గాన విచారరసము నాటకమునకు ఒకభావము. ఒకపుడు సౌఖ్యముగూడ గలుగును గాన ఆనందరసముగూడ నిందు మిశ్రమమగును. దేవునిపునర్జన్మము వైభవము. కాని యిట్టి చిక్కులనుండి వదలించుకొనుట మనుష్యునితరము గాదు గాన దేవసంబంధముచే గాని యీచిక్కులు వదలుట కష్టము.

ఇట్లు గ్రీకునాటకములకు ముఖ్యాంగము లేమన (1) కోరస్సు లేక పల్లవి (2) దూత (౩) దైవసంబంధము (4) యుద్ధమరణములు రంగస్థలమున గానరాకుండుట (౫) పాత్రలు స్వల్పముగా నుండుట (6) రంగస్థలము మాఱకుండుట (7) కాలపరిమాణము యిరువదినాలుగుగంటలకు లోపుగ నుండుట (8) కథాకల్పన చమత్కృతిగా నుండవచ్చును గాని కథలో కథ గానరాకుండుట :—యివి ముఖ్యవిషయములు.

ఈగ్రీకునాటకములు యూరపునకు చేసిన యుపకారము ఇంతంతయని చెప్ప నలవికాదు. అరిస్టోటిలు వీటిని ఆధారపఱచుకొని నాటకవచన ఎట్లుండవలెనో విమర్శనమొకటి వ్రాసెను. రోమునాటకకర్తల కాధారము కొంతవఱకు నిదియే. షేక్సపియరు వీటిని అనుసరించి పెక్కుమార్పులు గావించెను. అందువలననే యీకవి, నాటకకర్తలలో కెల్లను ప్రధానుడు. షేక్సుపియరువంటి సుప్రసిద్ధకవులు యూరిపిడిసు మొదలగు గ్రీకునాటకకర్తలకు జోహారు లొనర్చియుండ గ్రీకునాటకకర్తల మహిమను వేఱుగా చెప్పవలయునా ?

బాలికలు-వృద్ధవివాహములు

వేమరాజు వేంకటరావు గారు.

మగఁటిమి సడలిన ♦ ముదుసలికైనను, పెండ్లిమాట వచింప ♦ పేర్మిగాదె
కుష్ఠురోగముచేత ♦ దుష్టుడైయున్నను, బాల నిత్తుమటన్న ♦ పరము గాదె
చిల్లిగవ్వయు లేక ♦ యల్లాడుచుండిన, పిల్లఁ గూర్తు ననంగఁ ♦ బ్రియము గాదె
బహుసతీనాథుఁడై ♦ పరఁగెడువానిని, కన్నెఁ గైకొనుమన్న ♦ నెన్ను గాదె
విద్యావిహీనుఁడై ♦ వింతగాజీవింప, వనితఁ గైకొనుమన్న ♦ వరముగాదె.
సతులవరుసఁ దెలుప ♦ సంతోషమడుగరే? చిన్నికన్నెపొత్తు ♦ నెన్నుమంచు
కలిగి యుండవలదె ♦ ఘనతసర్వాతలను? కామరోగ మెవని ♦ కానరాదు.

సీ. తొంబదియేండ్లతో ♦ తులఁదూఁగువానికి, కన్నియబాము లే♦కరణిఁ దెలియు
పెద్దరోగముచేత ♦ పీడింపఁబడువాఁడు, బాలసౌఖ్యంబు లే♦భాతి నరయు
బహుసతీనాథుఁడై ♦ బహుశ్రమపడువాఁడు, రమణితలంపు లే♦రీతిఁ గాంచు
యిల్లుగుల్లగనుండు ♦ ప్రల్లదుఁడగువాఁడు, వనితకష్టంబు లే♦విధము జూచు
అయ్యో, తలిదండ్రులార ♦ మీబాలికా, స్థితుల నరయరయ్య! ♦ తీర్పరయ్య
స్వవరుగోరువరము ♦ భావింపరయ్యయో ♦ తండ్రు లనుట మిమ్ము ♦ దారుణంబు.

సీ. చీకి కూలఁగఁబోవు ♦ చిన్నగుడిసెలలోన, నుద్భవంబైరి వి♦శుద్ధఘనులు
చీమలుపోసిన ♦ చెనఁటికలుఁగులలోన, జన్మించినార లా♦జన్మగురులు
ఎండి కూలఁగఁబోవు ♦ చెట్టులు నెలవుగా, ప్రభవించినారలు ♦ పరమధనులు
తిండినెఱుకలేక ♦ మండుకొండలపైన, స్థావరమూర్తులే ♦ సత్యనదులు
వారు నేర్పిన విద్యలే ♦ వాసికెక్కె, వారు నేర్పినధర్మాలు ♦ వసుధనిలిచె
వారు కీర్తి ధరిత్రిని ♦ బంధులైరి, వారుజారినజారి నే ♦ వాఁడనీతి
గాని బాలవిధవ ♦ కాంతు మరొకసారి, పొందసర్వా మనుట ♦ పూజ్యమకట
మగువసుఖములన్న ♦ మానసంబొల్లదు, ఏటిపశువు లయ్య ♦ బోటు లకట.

సీ. చిన్నిబాలసుఖము ♦ జూడగా రోయుట, బాలవితంతుల ♦ బాపమయ్య
మతమందులేనివి ♦ మతికొన్నికల్పించి, ధనహీనలను ద్రొక్క ♦ ధర్మమయ్య
విద్య నేర్పుటఁ గొప్ప♦వింతగా జెప్పుచు, వనిత బానిసఁజేయ ♦ ఘనతయయ్య
తగుకాలమందున ♦ తగునాథుఁ బడయఁగా, ఘోరమంచును జెప్ప ♦ కార్యమయ్య.
పుత్రికలుపుత్రులకునీడు ♦ గాదటయ్య ? వారిసుఖములు మనలకు ♦ పరములయ్య
అట్టియెడ పుత్రిక నడంప ♦ నర్హమయ్య ? తల్లిదండ్రులు మనకివి ♦ చెల్లఁదగునె.

సీ. పుత్రికాసౌఖ్యముల్ ♦ పుణ్యంబుగాఁ దోఁప, దాని సౌఖ్యములేల ♦ పూనఁదగదు
పుత్రిజీవితమెల్ల ♦ పూజ్యంబుగాఁ జేయ, విద్యాప్రదానంబుఁ ♦ జేయరాదె
మంచియౌవనమందు ♦ మన్మథుగోరఁగా, స్వీయనాథు గ్రహణ ♦ జేయదగదె?
బాలవితంతుల ♦ బాములఁబాపఁగా, నూత్నసద్విభులకు ♦ నొసఁగరాదె
పుత్రికాధనంబు ♦ పూజ్యంబుగాదయో! తండ్రులగుటమీకు ♦ ధర్మమగునే
స్వయములాభమన్న ♦ సుతలాభమగునయ్య, తండ్రులార ! మతవితండ్రులార.

సీ, అన్యోన్యమనురాగ ♦ మన్నిఁట నొప్పఁగా, వరజాల మొసఁగదే? ♦ స్వయమువరము
భాగ్యాభివృద్ధిని ♦ భాసిల్లఁగాఁజేయ, వరజాల మొసఁగదె ♦ స్వయమువరము
నవకళాభాసులౌ ♦ నందను లలరఁగా ♦ వరజాల మొసఁగదే? ♦ స్వయమువరము
సంసారరంగంబు ♦ సౌఖ్యాబ్ధి జేల్పఁగా, వరజాలి నొసఁగదే? ♦ స్వయమువరము
దంపతులసౌఖ్యరాశికి ♦ ధాత్రివోలె, భాగ్యసుఖ మిచ్చును♦స్వయామువరము
సర్వసౌభాగ్యభద్రంబు ♦ సాధిధింబు ! వనితభాగ్యంబు, పురుషుల ♦ వాంఛితంబు.

సీ. ధర్మంబుబోధించి ♦ దానివృద్ధిగఁ జేయు, దేవసంభవులు భూ♦దేవులార
ధర్మంబు రక్షించి ♦ ధాత్రి నలరఁబ్రోచు, కర్మసంభవులు స♦క్షాత్రులార
ధర్మంబువ్యాపింప ♦ తగువృత్తిఁగాఁ బూను, వీర్యసంభవులు స ♦ ద్వైశులార
ధర్మంబు వృత్తిగా ♦ తగనుసరించెడి, శూరసంభవులు స♦చ్ఛూద్రులార
మతమునందు లేని ♦ మర్యాదలేలొకో? పుత్రికలసుఖంబుఁ ♦ బూన రకట
ధర్మ మరయరయ్య ♦ తగుస్వయంవరములు, బుద్ధిశాలురార ♦ పూజ్యులార.

బ్రాహ్మణ బ్రాహ్మణేతర సమ్మేళనము

పొన్నాడ కృష్ణమూర్తి గారు

బ్రాహ్మణులు స్వార్థపరులయి పూర్వకాలమునుండియు ప్రభువులను చక్రవర్తులను లోఁబరచుకొని, సర్వాధికారములను బొంది, విద్వాంసులయి, మతము పేరిటను గూడ సర్వోన్నతులయి, బ్రాహ్మణేతరుల నున్నతస్థితికి రానీయక అణఁగఁ ద్రొక్కిరని బ్రాహ్మణేతరులలోని హూణవిద్యాధురంధరు లగు నాయకులు మనచెన్నరాజధానియం దీయుద్యమమును లేవఁదీసిరి. ఈ యుద్యమపక్షమునకు న్యాయపక్ష మనుపేరు పెట్టి యుద్యమవ్యాప్తికై యాంగేయాంధ్రములయందు దైనికపత్రికలను గూడ నడపుచున్నారు. వీరు బ్రాహ్మణులగురించి తీవ్రమగు నిందావాక్యముల నుపయోగించుచుందురు.

బ్రాహ్మణు లాదికాలమునుండియు మతరాజకీయ సాంఘిక వ్యవస్థలయం దధికులయి, యున్నతస్థాన మాక్రమించుకొని యున్నమాట వాస్తవము; ఎందుచేత ననఁగ బ్రాహ్మణు లింతవఱకు నాధిక్యము సంపాదించి యన్నిటియందును ముఖ్యముగ సంఘమునందు నున్నతస్థానమునం దుండుటచే నీసమ్మేళనబాధ్యత వారియం దెక్కువగ నుండక మానదు. బ్రాహ్మణేతరసోదరులును బ్రాహ్మణులయందలి లోపములను గోరంతలు కొండంతలుగ గణించి ద్వేషభావ మూనక వారిని తమ పూర్వులవలెనే ఆదరణబుద్ధితోఁ జూచి - మనకందఱి కెక్కుడవసరమగు దేశమాతయొక్కయు జాతీయతయొక్కయు క్షేమమునందు బుద్ధినిలిపి పరమేశ్వరుని స్మరించి, యీభేదోద్యమమును చాలించి, యైకమత్యము కలిగి యుండవలసిన తరుణ మాసన్నమైనది.

వెనుక నేను హిందూమహమ్మదీయ సమ్మేళనమునుగూర్చి యొక వ్యాసము వ్రాసి యాంధ్రపత్రికలయందుఁ ప్రచురింపించి యున్నాను. అందు విభేదకారణములం దెలిపి వానిని సవరించుకొను పద్ధతుల సూచించియున్నాను. ఇప్పుడు హిందూమహమ్మదీయులు మైత్రి కలిగి యున్నారు. ఈ బ్రాహ్మణబ్రాహ్మణేతర సమస్య యంతకన్న నెక్కువ చిక్కయినది కాదు. ఉభయులును హిందువులే. మతాచారాదులం దేకాభిప్రాయులు. ఉభయపక్షములందలి ప్రధాననాయకులును కలసి ఉభయులను చీలదీయు నంశములను సవరించుకొనినఁ జాలును. బ్రాహ్మణేతరుల కోరికలు ముఖ్యముగ నివి- 1. ఉద్యోగములు 2. శాసనసభలు 3. విద్య 4. వర్ణాధిక్యమును గుఱించినవై యున్నవి. బ్రాహ్మణున కుద్యోగము ప్రధానవృత్తి కాదు. తపోవిద్యలు బ్రాహ్మణునకు ప్రధానవృత్తిగా భారతాదిగ్రంథములు శాసించుచున్నవి. విద్య యనఁగ హూణభాషాదిలౌక్యవిద్యలు కావు. ఆధ్యాత్మవిద్య ("అధ్యాత్మవిద్యా విద్యానాం" భగవద్గీత అ ౧౦. శ్లో ౩౨. మఱియు బ్రాహ్మణకర్మనుగూర్చి కూడ భగవద్గీతయం దిట్లున్నది.

> "శమో దమ స్తప శ్శౌచం క్షాంతి రార్జవ మేవచ,
> జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజం"
> (అ ౧౮ శ్లో ౪౨)

ఇట్టి స్వచ్ఛందజీవనమున కవకాశ మియ్యదు కనుకనే బ్రాహ్మణునకు కొలు వసర్వ్యమని మనపూర్వులు శాసించియున్నారు.

ఇంతకు పూర్వము బ్రాహ్మణులు లౌక్యవిద్యాదక్షులై యుద్యోగములయం దుండి విద్యావిహీనులును అజ్ఞానులు నగు బ్రాహ్మణేతరులగు ప్రజాసామాన్యమును నిరంకుశాధికారముగ పాలించుచుండుటచేతనే బ్రాహ్మణేతరపక్ష మేర్పడినది. కావున బ్రాహ్మణులు లౌక్యవిద్యాభ్యాసమును విరమించి యుద్యోగము లన్నిఁటిని మన బ్రాహ్మణేతరసోదరులకే విడిచిపెట్టుట ధర్మము. ఇందుచే శాసనసభ్యత్వములకు కూడ బ్రాహ్మణులు నిలువఁబడక బ్రాహ్మణేతరసోదరులకే వాటిని లభింపఁజేయుటను గూర్చి వేఱుగ నుడువవలసిన యావశ్యక ముండదు. ఇక మిగిలినది వర్ణాధిక్యము. దీనినిగూర్చి విమర్శించుట కీ చిన్న వ్యాసమున చోటు చాలదు. అది ప్రత్యేకవ్యాసముగ నుండవలసి యున్నది. అయినను కమ్మవారిలో కొందఱి వలె బ్రాహ్మణేతరసోదరు లెవరైన నుపనయనసంస్కారములఁ బొంది వేదవేదాంగపారంగతులై వైదికకర్మదీక్షితులుగ గాఁగోరి రేని బ్రాహ్మణులు వారికోరిక తీర వారియందు శిష్యవాత్సల్య ముంచి పనిచేయుట ధర్మము.

బ్రాహ్మణేతరులు బ్రాహ్మణులయం దీర్ష్యయును ద్వేషమును కలిగియున్నారను వారి భావముతో నే నేకీభవింపఁ జాలను. వా రట్టి భావముల కలిగియుండిన ట్లంగీకరించినను పై విధులను మనమనుసరించి పని సల్పితి మేని, బ్రాహ్మణేతరసోదరులకు మనయం దంకురించిన యీర్ష్యాద్వేషములు అంతరించిపోక తప్పదు.

ఉద్యోగములును పౌరోహిత్యమును మాని బ్రాహ్మణు లెట్లు కుటుంబపోషణఁ జేసికొనఁగలఁ డని బ్రాహ్మణులలో కొంద ఱడుగ వచ్చును. బ్రాహ్మణధర్మము భోగైశ్వర్యప్రసక్త మగునది కాదు. భోగపరాయణత్వము మాని యింద్రియజయ మలవరచుకొని మితాహారులు కావలెను. ఇందుచే బ్రాహ్మణుల కాధ్యాత్మికచింతనమునకు వీలుకలిగి తపశ్శక్తిసంపన్నుఁడయి భూదేవుఁ డనిపించుకొని తొల్లిటి యున్నతగౌరవమును సంపాదించుకొనఁగలుగును. ఏనాఁడు బ్రాహ్మణులు భోగైశ్వర్యాసక్తు లయి స్వధర్మమగు బ్రాహ్మకర్మను విడిచి- స్వచ్ఛందజీవనమునకు తిలాంజలి నొసంగి- పారతంత్ర్యపంకనిమగ్నులైరో, ఆనాఁడే బ్రాహ్మణత్వముఁ గోల్పోయి దేశము నధోగతికిఁ దెచ్చిరి. భోగపరాయణత్వము లేక మితజీవనపరుఁడైనచో బ్రాహ్మ

ణునకు వ్యయభారము చాలవఱకు తగ్గిపోవును. పూర్వకాలమునందు వలె బ్రాహ్మణుఁడు శిలోంఛవృత్తులచే నీకాలమున జీవింపజాలఁ డన్నను వ్యవసాయము వాణిజ్యము మొదలగు స్వతంత్రవృత్తులచే కుటుంబమును పోషించుకొనవచ్చును. బ్రాహ్మణుఁ డెప్పు డాడంబర రహితజీవనుఁడై స్వార్థత్యాగియై తపశ్శక్తిసంపన్నుఁ డగునో యప్పుడే దేశము నిజమగు స్వరాజ్యసుఖ మనుభవింపఁగలదు. బ్రాహ్మణుని తొల్లిటిగౌరవమును నిలువబడును. బ్రాహ్మణులు తమమేలంతయు బ్రాహ్మణేతరుల నున్నతస్థితికిఁ దెచ్చుటయందే కలదని విశ్వసింపవలయును.

ఇఁక బ్రాహ్మణేతరులకును గూడ నొకసంగతి నివేదింపవలసి యున్నది. వారును వినశ్వరమగు భోగైశ్వర్యములందును నుద్యోగముల యందును కేవలము నిమగ్నులై కృషిసల్పక తమదృష్టిని యాధ్యాత్మిక చింతనమునకును దేశక్షేమమునకునుకూడ మఱలించి తమస్వార్థత్యాగము చేతను సమదృష్టిచేతను ఆత్మోన్నతిని బడసి శాశ్వతసౌఖ్యస్థితికి దీక్ష బూను టావశ్యకము. బ్రాహ్మణేతరులు తమోగుణసంజనిత నిద్రావస్థనుఁడి మేల్కాని ప్రస్తుతము రజోగుణ ప్రకల్పితాడంబరపటాటోపమునం దున్నారు. దైవకటాక్షమున నచిరకాలమునందే సత్యమును గ్రహించి సాత్వికవృత్తి నవలంబించి- నిరాడంబరజీవనాభ్యాసులై- యాధ్యాత్మిక చింతాతత్పరులై-సర్వసములై-మనభరతవర్షమును పూర్వపు మహోన్నత దశకుఁ దెచ్చి కృతయుగమును మఱల బ్రతిష్ఠింపవలయును.

భరతవర్షమున బ్రాహ్మణులును బ్రాహ్మణేతరులును గూడ సత్వర స్వరాజ్యము నాకాంక్షించుచున్నారు. కాని యది యావేశవృత్తివల్లను కపటతాంత్రికములవల్లను లభించునది కాదు. అట్లు లభించినను స్థిరముగ నిలువజాలదు. అందువలన నుపయోగమును నుండదు. స్వార్థత్యాగ చేతను ఐకమత్యముచేతను నాత్మబలముచేతను దానిని తప్పక పొంద వచ్చును. కాఁబట్టి యుభయులు నెన్నఁ డేకీభవించి కృషిసల్పుదురో నాఁడు తప్పక హిందూదేశము స్వరాజ్యమును బడయఁగలదు. వెనుకటి సంగతులఁ ద్రవ్వక యన్యోన్యప్రేమపూరితులై మీరందఱొకటిగ మీరు కృతకృత్యు లగుదురు.

పై విషయముల నస్పృశ్యులుకూడ గమనింపవలసి యున్నది. వారిసంఘ మింకను చాల వెనుకబడి యున్నది. శుచియనవా [illegible] కెఱుఁగనే యెఱుఁగరు. వారు తక్కినవారికన్నను నధికశుచివంతు లైననేకాని యితరులతో కలసికొనలేరు. వారియం దిపుడు బుద్ధిమంతులు బయలుదేఱి సరియగు మార్గాన్వేషణము సేయుచుండుట శుభసూచకము. నిమ్నజాతుల విషయమై జరుగవలసిన పని కత్యావశ్యకమైనది. పాలకులును వారికృషికి సహాయభూతు లగుచున్నారు. వారి యందు త్రాగుడును అవాచ్యము నసహ్యకరము నగు నీచసంభాషణమును పూర్తిగ తొలఁగిపోవలెను. మాంసాహారవర్జితు లైరేని వా రతివేగము ముందునకు రాఁగలరు. ముఖ్యముగ నిమ్నజాతులు తమయభివృద్ధి [illegible] కృషియందే గలదని పూర్తిగ విశ్వసింపవలెను. వీరికులస్థులగు చొక్కమేళుఁడు కనకదాసు మొదలగువారు శుచివంతులై, యద్వేషులై పరమ భక్తాగ్రేసరు లయి బ్రాహ్మణులచేఁగూడ పూజలం బడసిరి. ఈకీలకము తెలిసికొని పనిచేసిరేని వీరి యస్పృశ్యత పటాపంచలై పోవును. బ్రాహ్మణులు బ్రాహ్మణేతరులుకూడ వీరికి బోధించి నైరీతిని వీరిని శుచివంతులఁ జేసి తమదరిఁ జేర్చి యాదరింపవలెను.

ఉచితమైన సామ్రాజ్యకాంక్ష

కంధా భీమశంకరము గారు బి. ఏ. (ఆనర్సు)

దూరమున నున్న బంగారు । తీరములను
నింగి కెగయు దిగ్విజయాబ్ధి । పొంగిపొరలి
ఇచ్చటను మనలోన । హెచ్చుచుండు
రాత్మలకు నోగిరము లేమి । నడలు జనులు
మీదు శాస్త్రంబు వృథ । మీదు కళయు
మీజయము వృథ వృథయగు । మీయశంబు
ఎడప మేథాదరిద్రము । హృత్పిపాస
వన్యపు టెడార్ల హాహారవంబు సెలఁగ

అపయశ మధర్మ మజ్ఞాన । మను నడవుల
మీదు విజిగీష కిచ్చోట । లేదె నెలవు
క్షాత్రమే లేదె యశమిచ్చు । కార్యములకు?
లెండు! గెలువుఁడు! భుజశక్తి । యుండునపుడె
మీదునడుమనె విడిసిన । మీవిరోధి
గణము గెలిచి నిర్మింపుఁడు । మనుజచిత్త
మం దనశ్వర సామ్రాజ్య । హర్మ్యవరము

లేఖన ప్రమాదము

పారనండి రామశాస్త్రి గారు

ప్రసవా రిప్పుడు లిపులనుబట్టి, కాలము నూహించుచు దానిని బట్టి యొకవిషయమును నాకాలము నాఁటి దని నిశ్చయింప యత్నించుచున్నారు. ఇఁక నీలిపిభేదమువలన నొక యక్షరమును వేఱొకదానిఁగా భావించి దానికి సంబంధించినట్లు కొన్ని కార్యములను కల్పించుచున్నారు. ఇది సరియైనదే యని నిశ్చయింపరాదు. పోలికలెట్టివారికిని గొన్నిచోట్ల భ్రమమును కలుగఁజేయఁగలవు. మొదట నొకరి ప్రమాదమువలనఁ బిమ్మటివారు భ్రమపడఁగా దానిం జూచి యాపిమ్మటివారు వారిభ్రమమునే ప్రమగాఁ దలఁచి దానివలన కార్యములను జేయఁగలరు. కంఠధ్వని జ్ఞాపనముకొఱకు లిపి యేర్పడినది. ఇది యన్నిభాషలలోను గలదు. ఒక్కభాషలోనే యనేక విధములగు లిపులు నుండును. సంస్కృతమున నాగరాక్షరములు వేఱు. ఆంధ్రద్రావిడాద్యక్షరవ్యక్తులు వేఱు. వీనిలో నొక్క జాతిలిపి యైనను లేఖకులను బట్టియు లేఖ్యములఁ బట్టియు లేఖనసాధనములఁ బట్టియుఁ గొంచెము కొంచెము భేదిల్లుచుండవచ్చును. ప్రకృతమున నాంధ్రలిపిలో కవర్గీయానునాసికము "ఙ" కార మిట్లుండును గదా. ఇది "నఙ" "తఙ" ఇత్యాది కేవలస్థలములలోను "దిఙ్నాగ" "వాఙ్ముఖ" ఇత్యాదిసంయోగస్థలమందును స్పష్టముగానను నాసికధ్వని కలదయి యే వినఁబడుచున్నది. "జ్ఞాన" "జ్ఞాతి" ఇత్యాది సం గములోను ననునాసికోచ్చారణమే వినఁబడుచున్నది. వ్రాఁతలలో మాత్ర మిచ్చట చవర్గీయము (ఞ) కారముగాఁ గాన్పించుచున్నది. ఇచట మనయుచ్చారణము తప్పా? వ్రాఁత తప్పా? "యజ్ఞ" "రాజ్ఞి" ఇత్యాదులలో వ్రాఁత సరిగాను నుచ్చారణము తప్పయినట్లును గానవచ్చును. అట్లుగాక యీ "జ్ఞ" అనునది ప్రత్యేకాక్షరమా? అయినచో వర్ణసమామ్నాయములో వేఱొకయక్షరముగాఁ జేర్కొనఁబడినదా? అట్లు లేదు. దీనిని సంయోగముగానే యందఱును భావించుచున్నట్లు మాత్రము కాన్పించుచున్నది. అయినప్పుడు వేని సంయోగము అనువిచారము మాత్రము చేయఁబడినట్లు కానరాదు. ఈసంయోగములో మొదటిది కవర్గీయానునాసికము. ఙ కార మిట్లే వ్రాఁతలలోఁగూడ పూర్వ ముండియుండును. ప్రాచీనవిద్వాంసు లట్లే భావించియున్నట్లును గానవచ్చుచున్నది. జ్ఞాపకము ధ్వనియట్లుండఁగా తిక్కనసోమయాజి దీనికి 'క' కారమును విశ్రమాక్షరముగాఁ బెట్టి భారతము శాన్తిపర్వము ౪-వ ఆశ్వాసము ౨౯౯ "క జ్ఞానము కేవలకృప న జ్ఞానికి నుపదేశవిధి బ్రకాశము సేయన్ అనుచోటను జ్ఞానంబువడయుటకు వాఙ్మానసములు సునియమములుగావింతురు" ౯ ఆశ్వా ౯౦ అను చోటను దెలియఁజేసి యున్నాఁడు. వీనిలో మొదటి యుదాహరణమును మాత్ర మప్పకవి యిచ్చియున్నాఁడు. సోమయాజినాటి కుచ్చారణములోను వ్రాఁతలలోఁగూడ నసందిగ్ధముగా నున్నది. "ఙ" కారమునకు "క" కారమును నాయన విశ్రమముగాఁ బెట్టుటయు నప్పకవి దాని నొప్పికొనుచుఁ దననాటికి వ్రాఁతలో మాత్రము 'ఞ' కారమువలెఁ గాన్పించుటచే నది యొక 'విశేషవళి' యని చెప్పవలసివచ్చుటయు స్పష్టము. అట్లు చెప్పుటకు కారణము తనకు పూర్వపు ఛందోగ్రంథములందలి భ్రాన్తియేయై యుండును. ఇకనిచట నిది విచారణీయము. ఈ 'ఙ' కారము 'ఞ' కారముగా వ్రాఁతలోని కెట్లు వచ్చెనని విచారింతము. తాటాకులపైని గంటములతో వ్రాయుకాలమున నొకరు క్రొవ్వాడిగలదానితో వ్రాయునప్పుడు 'ఙ' కారమునకు కంఠస్థానమందుండు నడ్డుగీత— దీనిని బెట్టుటకుఁ దాటాకు చిదుగునని తిన్నఁగఁ బెట్టక కొంచెము క్రిందికిని మీఁదికిని వంకరచేసి '్ర' ఇట్లు పెట్టఁగాఁ బిమ్మటివా రొకరు దానిం జూచి యావంకర నట్లేయుండ

వలయునేమో యని తలఁచి దానిని మఱికొంత స్ఫుటముగాఁజేసి వ్రాయుటలో మీఁదిబొట్టునుఁ గలియఁగా నది 'జ' కారమునకు కంఠస్థానమం దుండు కొమ్ము '్ర' వలె నేర్పడి యుండ నప్పటినుండి యందఱి వ్రాతలలోను నట్లే పడియుండవచ్చును. దీనింజూచి యప్పకవి 'జ్ఞ' సంయోగములోని మీఁది యక్షరమును తాలవ్య 'జ' కారముగా భావించి యప్పకవీయము 3 ఆశ్వాసము ౫గి "జ్ఞి" విజ్ఞానమునకు - అను దీనిలో సంస్కృతవ్యవహార మధ్యావసానంబుల ద్వితీయసరళమునకు"అని సరళమును కల్పించి తాలవ్యకంఠ్యములకు విశ్రమము సంగీకరింప కొని దానికి తద్భవవ్యాజవిశ్రమ మని యొకవ్యా మును కల్పించి లక్షణమును జెప్పినాడు. ఓహో వ్యా మెన్నికల్పనలనైనఁ జేయించునుగదా? వ్యాజవిశ్రమ మన్న టకంటె విశ్రమవ్యాజ మన్న మేలేమో? పూర్వకా మున "జ్ఞ" కార మిట్లె వ్రాతలలోఁగూడ నుండియుండును. "ర్వ" దీనినే "వ౯" ఇట్లును వ్రాయుచున్నారు. ఉచ్చారణముమాత్రము సరిగానేయున్నది. "జ్ఞ"ను ఇట్లే వ్రాతలో వ్యత్యాసము నొంది యుండును.

స్యాలకస్మృతి

బండారు తమ్మయ్యగారు

అన్నా! యీశ్వర! యెంతచేసితివి ◆ శైవాచారసద్భక్తి సం
పన్నన్ శ్రీశరణార్థివంశకరు న◆మ్మన్నాఖ్యు, మత్స్వైలకున్
గ్రస్నన్ ముప్పదియేండ్లు నిండని యెల◆ప్రాయంబునన్ మ్రింగితే
యన్నా! నీజఠరాగ్ని యింకయునఁ జ◆ల్లాఱుంగదా దీనితోన్.
తే. కరుణ యేకోశమందును ◆ గానరాక, నిలువునను జాతిగుండెవై ◆ నీవు మిగుల
నలరుటనె పో శిలారూప◆ములను నిన్ను, నుర్విజను లెల్లఁ బూజించు◆చుందు రభవ.

సీ. హరికథాకథన చా◆తురియందు నీయంత, వాఁడు లేఁడను కీర్తి ◆ వడసినావు
కర్ణపేయంబైన ◆ గానమాధురిచేత, నెల్లర మదుల హ◆రించినావు
కోరినగ్రంథాళిఁ ◆ గూర్చుచు నాదు భా,షాశ్రయంబునఁ దోడు ◆ సలిపినావు
శ్రీనాథకవిగుణ ◆ శీలముల్ గీర్తింపఁ, గోర్కెమైననుఁ బురి◆కొల్పినావు
గీ. ఇట్టి నీగుణగణముల ◆ నెల్ల స్వప్న,వార్తలుగఁ జేసి శరణార్థి ◆ వంశచంద్ర
అమ్మనాఖ్య! నన్నీవియో ◆ గాబ్ధిముంచి, ముప్పదవయేట శతవర్ష◆పూర్తిఁ గంటె!
సీ. కాశినాథునివంశ ◆ కలశాబ్ధిచంద్రుండు, నాగేశరాయఁ డ◆నంతగుణుఁడు
పరమభక్తినిసోము ◆ బసవపురాణంపుఁ, బరిశుద్ధముద్రణ◆కరణమునకుఁ
దివిరె ననెడివార్తఁ ◆ దెలిపినంతనె పూర్వ, ముద్రితప్రతి నొందు ◆ మోద మలరఁ
బంపి శీఘ్రమె తాళ◆పత్రప్రతులఁగూడఁ, బడసి పంపెద నంచు ◆ వ్రాసినాఁడ
తే. వకటు! యామాట జరుపకే ◆ యన్నృతహాది, వై మతిపడిదినాలకే ◆ యస్తమించి
తోర! యాగ్రంథమును జూచి◆యలరునంత, వఱకయిన నుంపఁడాయె నిన్◆బసవఁడైన.
చ. అరసి యలభ్యకావ్యనిచ◆యంబులఁ గూర్చ నిజామురాష్ట్ర సం
చరణము నాతికాలమున ◆ సల్పఁగ నెంచితి మింతలోనె నిన్
హరణ మొనర్చెనే విధి మ◆దాశయముల్ విఫలంబు సేసి; స
త్కరణము లెన్న విఘ్నకలి◆తంబు లటన్న బుధోక్తి తప్పునే.
తే. నీవు వసియించుకతమున ◆ నిడదవోలు, నిడుదయామ ముదంబును నాకు ◆ నించుచుండె
నట్టిదే నేఁడు నినుఁ బొట్టఁ ◆ బెట్టుకొనుటఁ, గాలుప్రోలయి తోఁచి శో◆కంబు నించె.
తే. శతిమఁ దైనను గరుణాత్మ◆కలితుఁడైనఁ, నొక్కఁడే గాక మఱి వేఱె ◆ దిక్కు లేమి
నవ్యయానందమును నీదు◆నాత్మ [illegible] ఘనసీయఁగ గాలుతు శం◆కరుని శివుని.

భిషగ్వరుఁడు

నారాయణం కేశవాచార్యులు గారు

ఎల్లదేశములందును ఎల్లకాలములందును వైద్యవృత్తి మిక్కిలి గౌరవ మైనది. "వైద్యో నారాయణో హరిః" అను నార్యోక్తి ననుసరించి 'భిషగ్వరుని' విజ్ఞానముయొక్క తరతమాది భేదముతో ‘సూక్తి’ బనిలేదు. రాజులకు వైద్యముజేయు వైద్యులును గలరు. కుగ్రామములలో వైద్యముజేయు వైద్యులును గలరు. శ్రీమహారాజులచే వారల ఆస్థానమునందుండు రాజవైద్యు లెట్లు గౌరవింపబడుదురో, అటులనే కుగ్రామములో వైద్యముజేయు వైద్యులును చికిత్సబొందు రోగులచే గౌరవింపబడుదురు. కనుక వైద్యవృత్తి సదా గౌరవ భాజనమై యున్నది. రోగులలో కొందఱికి వైద్యులయందు మిక్కిలి నమ్మకమును, కొందరికి భయమును కొందరికి భక్తియు గలిగియుండుట లోకవిదితము. కావుననే, వైద్యులపలుకులకు ప్రజలు వ్యతిరేకులు కాజాలరు. ఇందుకు తార్కాణముగ ‘భిషగ్వరుఁడు’ చికిత్సయందు పొందు కొన్ని ఫలములు దెలియుచున్నవి.

శ్లో. క్వచిదర్థః క్వచిన్మైత్రీ క్వచిద్ధర్మః క్వచిద్యశః,
కర్మాభ్యాసః క్వచిచ్చేతి చికిత్సా నాస్తి నిష్ఫలా.
భిషగ్భూషణే ౧ అధ్యాయః.

మఱియును వైద్యులు మంచిజ్ఞానవంతు లైనచో ప్రజలను సరియైన మార్గమున నడిపింపగల శక్తిగలవాఁగుదురు. వైద్యపదమున కర్థమేమి? ‘విద్’ అనగా దెలిసికొనుట దెలిసికొనినవారు వైద్యులు అని అర్థము దేలుచున్నది. కాన అట్టి ‘వైద్యుని’ యందు రోగికి మంచినమ్మకమును గౌరవము (మర్యాద) నుండినచో, నారోగి సిద్ధిజెందును.

శ్లో. ఏతా న్నోపచరే ద్వైద్యో బహూ న్దోషా నవాప్నుయాత్.
న స సిద్ధ్యతి వైద్యస్తు గృహే యస్య నపూజ్యతే.

కాబోవునది ప్రజాయత్తమగు చక్కని పరిపాలనము. భిషగ్వరులలో, నైకమత్యముండి సోదరభావముతోఁ బనిజేసినచో తమకును సంఘమునకును దేశమునకును ఎంతటి ఘనకార్యమునైన జేకూర్పగలరు.

కనుక వైద్యవృత్తి నవలంబించు ప్రతిభిషగ్వరుఁడును తనచే చికిత్సపొందు ‘రోగుల’ యొక్క బాధలను మాత్రము తొలగించుటయే గాక బీదలగు రోగులయొక్క బాధలనుగూడ తొలగించి వారియందు ద్రవ్యాపేక్షఁ బెట్టుకొనక ప్రేమపూర్వకముగ బనిచేసినచో ఇహపర సౌఖ్యములు బడయగలరు.

పూర్వమునుండియు మనదేశమునందన్ని శాస్త్రములకన్నను ఎక్కువగా మూలఁబడిపోవుచున్నది ఆయుర్వేదము. ప్రకృతమున కొంత కాలమునుండియు ఆయుర్వేదాభిమానులు కొందఱు మాత్రము దాని నుద్ధరింపఁ బూనుకొనుచున్నను- పాశ్చాత్యవైద్యముకన్న వెయ్యిరెట్లధిక గుణ మొసగుశక్తి మన ఆయుర్వేదీయౌషధములయందు గాన్పించుచున్నను- దీర్ఘకాలమునుండియు మన ఔషధముల ప్రభావము దెలిసికొనజాలక పాశ్చాత్యవైద్య డాంబికములచే జనసామాన్యమునకు మన ఆయుర్వేదమునందలి గౌరవము తగ్గినది. గతంబేమన-

"క ఏదేశపు మానవులకు
నాదేశపు మందె తప్ప నన్యము హితమిం
కేదియుఁ గాదను నాయు
ర్వేదము వచనమున మనసుఁ బెట్టు కుమారా!"

కనుక ప్రజలను ‘ఆరోగ్యభాగ్యుల’ను జేయుట ‘భిషగ్వరుని విధియైనచో’ వారందఱికిని ‘భిషగ్వరుఁడు వారి జీవితమం దంతయు మఱువరాని మేలుజేసిన వాఁడగుటకు సందేహమేమి? ఆకారణమును బట్టియే "దేశము నాగరకతఁ జెందుచుండిన కొలఁదిని’ భిషగ్వరుఁడు శుక్లపక్షచంద్రునిపగిది దినదినాభివృద్ధిని గాంచు"నని గ్లాడ్‌స్టన్ అను ఒక పాశ్చాత్యమహనీయుఁడు జెప్పియున్నాఁడు.

ప్రజలకు వైద్యవిద్య నభ్యసించు కుతూహలము లేకుండుటచే, సంఘాభివృద్ధికి భంగకరములగు దురాచారములు నెలకొనుచున్నవి. కావున ప్రజలకు ముఖ్యముగ వైద్యజ్ఞానమును ప్రజ్వలింపజేయు విద్య నభ్యసింప వీలగు సదుపాయములు కల్గింప శాసననిర్మాణసభ్యులు ముఖ్యముగ యోచింపవలయును. అందులకు ప్రభుత్వమువారును చేయూత నొసంగవలయును.

గతవత్సరము ప్రభుత్వమువారు దేశీయవైద్యవిధానమును నభివృద్ధిజేయుటకు నియమించిన సంఘమువారు వారినివేదికను తయారుగావించుటలో దేశీయవైద్యు లందఱికి నెంతటి మహోపకార మొసగెదరో జూడవలసియున్నది.

అయితే దేశీయ వైద్యవిధానసంఘ కార్యదర్శిగారగు డాక్టరు శ్రీనివాసమూర్తి బి ఏ.బి.యల్.ఎం.బి.సి.యంగారు తయారు గావించిన నివేదిక ప్రభుత్వమువా రామోదించినచో పాశ్చాత్యవైద్యమువలె ఆయుర్వేదవైద్యమునకును ఔన్నత్యము కలుగునని వదంతిగ నున్నది. అదియునుంగాక మదరాసునందొక ఆదర్శకళాశాల నొకటి ప్రభుత్వమువారు నెలకొల్పవలయు ననియు నందులకు ప్రభుత్వమువారు వత్సరమునకు ఒకలక్ష యేబదివేల రూప్యములను గ్రాంటు నివ్వవలయుననియుఁగూడ వారి నివేదికయందు వ్రాసియున్నారు కనుక ఆయుర్వేదమునకు జయమో అపజయమో బడ్జెటుతీర్మానమపుడు స్పష్టమగును.

ఇక గిల్ బర్టు స్లేటరు గారు గతవత్సరం మదరాసు శాసననిర్మాణ సభలో, ఉపపాదించిన తీర్మానము సభ్యులచే నేకగ్రీవముగ ఆమోదింపబడినది. ఆ తీర్మానము ననుసరించి ఆయుర్వేద వైద్యులకు తగు సౌకర్య మొసంగుట- బిరుదముల నిచ్చుట- దేశీయవైద్య విధానము నభివృద్ధిపరచుట- దేశీయవైద్యులకు ప్రత్యేకముగ శాసననిర్మాణసభలలో కొన్ని స్థానము లొసంగుట మొదలగునవి గావించి దేశీయవైద్యులకు ప్రభుత్వమువారు తప్పక ప్రోత్సాహ మొసంగవలయునని ఘంటాపథముగ జెప్పిన డాక్టరు గిల్ బర్టు స్లేటరు గారు ప్రశంసార్హులు. డాక్టరు గారు మన దేశీయులు కాకున్నను, ఆయుర్వేదమునం దాదరణలేని మనసభ్యులవలె గాక, మిక్కిలి ప్రశంసార్హముగ ప్రవర్తించినందులకు వంద్యులు. ఈవిషయమునందు మన దేశోద్ధారకులగు మనమంత్రి వులయొక్క ఆదరణ ఆయుర్వేదమునం దేరీతిగ నుండునో, తెలిసికొను సమయము సమీపించుచున్నది.

ఏది యెట్లున్నను సాధారణముగ ఆయుర్వేద వైద్యవిద్యవృద్ధి రాకుండుటకు కొన్ని కారణములు గలవు. అవియెవ్వియన ఎల్లప్పుడు "భిషగ్వరుఁడు వైద్యవృత్తియందె తన బుద్ధిని వినియోగించును గా వైద్యవిద్యాభివృద్ధికి కావలయుమార్గములు ఆతనికి కాన్పింపవు. కావు సజ్జనులగు సర్వజనులందరు వైద్యవిద్యనభ్యసించువిధానము మనసంఘసౌఖ్యనిర్మాణమునకు ప్రథమసోపానమని మమ్మాటికి జ్ఞాపకముంచుకొ జేసిన వారమగుదుము.

బమ్మెర పోతరాజస్మృతి

తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారు

శ్రీమద్బమ్మెర పోతనాహ్వయ! యశ । స్సీమంతినీ కాము! శ్రీ
రామస్వామి పదారవింద భజనా । ప్రహ్లాద! రాజద్గుణో
ద్దామా! కేసన పుత్ర! ధీర సుకవీం । ద్రా! దివ్యచారిత్ర! నీ
సామర్థ్యం బెఱిఁగింప నల్పకయినన్ । శక్యంబె ముమ్మాటికిన్.

మ. బళిరే! నీపదకోమలత్వమును నీ । పాండిత్యమున్ నీ విని
ర్మల నారాయణపాదభక్తియును నీ । మాధుర్య పాకంబు నీ
లలితంబైన పదప్రయోగము రసా । లంకారచాతుర్యమున్
దలఁపన్ వేఱొక సత్కవీంద్రునకు ల । బ్ధంబౌనె? నిక్కంబుగన్.

సీ. ఘనపండితోత్తము । లని మెచ్చి శీర్షంబు లూఁచుచందంబున । నొక్కచోట
సత్కవిప్రకరంబుఁ । జదివి సెబా సంచు నుల్లాసపడురీతి । నొక్కచోట
పౌరాణికశ్రేణి । పరికించి యిది పురా ణోత్తమం బనునట్టు । లొక్కచోట
భక్తాగ్రగణ్యులు । బఱియించి హరిభక్తి జిక్కి చొక్కెడు । లీల నొక్కచోట
గీ. నాంధ్రదేశీయులెల్ల రా । హాయనంగ, భాగవతసత్పురాణంబు । భవ్యశయ్యఁ
దెనుగుఁజేసిన నిన్నుఁ గీ । ర్తింపఁ దరమె? బుధనుతివిరాజ! బమ్మెర । పోతరాజ.

ఉ. నన్నయ తిక్కనాది కవి । నాథు లనేకులు సంస్కృతంబునం
దున్న పురాణరాజముల । నొప్పుగ వ్రాసిరి తెన్గుబాసయం
దెన్నఁగ నాంధ్రభాగవత । మీవు రచించితి వాపురాణముల్
విన్నను వైన మీ మృదు క । విత్వవిధేయత [illegible] నే?

సీ. పాఱుఁబోతునకైనఁ । బౌరుషం బొదవు నీ, సంగ్రామవర్ణనల్ । జదువుచున్న
రహి నపుంసకుఁడైన । రమణులఁ గోరు నీ శృంగారవర్ణనల్ । జేరివిన్న
గటికివానికినైనఁ । గఱఁగుఁ జిత్తంబు నీ కరుణారసార్ద్రిస । త్కథలఁ గన్న
నజ్ఞానియైన ది । వ్యజ్ఞానరాశియై, పొదలు యుష్మద్భక్తి । బోధ నెన్న
గీ. క్షితి భవద్విరచిత భాగ । వతపురాణ, రత్నమున కెద్దిసాటి పు । రాణకోటి
మాన్యచారిత్ర ! కేసన । మంత్రిపుత్ర! సద్యశస్సాంద్ర ! పోతరా । ట్సత్కవీంద్ర !

సీ. అనఘ ! నీకావ్యక । న్యామోహితాత్ములై, నీ చెంత కరుదెంచి । నిఖిలనృపులు
షడ్రసోపేత భో । జనముఁ బెట్టెద మన్న, గూడ దంచంబలి । గ్రోలినావు
పసిడిమేడలలోన । వసియింపుఁ డీ రన్న, నెప్పక పాకలో । నుండినావు
పట్టుపుట్టంబులఁ । గట్టఁబెట్టెద మన్న, గాదని పేలిక । ల్గట్టినావు
గీ. యెన్ని శుల్కంబు లొసఁగెద । మన్న నీ చ, మానవున కిచ్చెదనె నాదు । మాన నీయ
కావ్యకన్య నటంచు స । ద్గుణుల గోరి, చెలగి శ్రీరామమూర్తి కి । చ్చితివి బళిర !

చ. వినుతకవీంద్ర ! కొందఱవి । వేరులు గాకవు లందఱుం దలాఁ
తృణికుఁ డటంచు మిమ్ములనుఁ । జాటిరి దానఁ గొఱంతగల్గునే !
ఘనతర గంధసింధురము । గ్రామమునం బయనం బొనర్చుచో
శునకము లన్నియున్ మొఱుఁగు । చో గజరాజున కేమి లోటగున్ ?

సీ. పాపనాశన మిహ । పరసౌఖ్యదము, భాగవతపురాణంబు భ । వద్రచితము
నీయిష్టదైవంబు । నిఖిలేశ్వరుం డగు, రఘుకులాభరణుఁడు । రామమూర్తి
మదినెంచ నీబావ । మఱంది సర్వకళాన, నాథుఁడై వెలయు శ్రీ । నాథసుకవి
కవిశిరోమణి యనం । గణుతికెక్కినయట్టి, మల్లన్న నీదు కు । మారకుండు
గీ. బళిర నీవంటి సత్కవి । ప్రవరు గన్న, యాంధ్రమాత యదృష్ట మే । మనఁగవచ్చు
వసుధ నేతల్లి గాంచె నీ । వంటి కొమరు, భూరిగుణధుర్య బమ్మెర । పోతనార్య !

సీ. ఆంధ్రకవిశ్రేష్ఠు । లందఱు నిన్గవి, సార్వభౌముఁడ వంచు । సన్నుతింప
వ్యాకరణాచార్య లోకచూడామణి, వని తత్కళావిదుల్ । వినుతిఁ జేయ
తర్కశాస్త్రజ్ఞులు । తార్కికోత్తముఁ డవ, టంచు నిన్నెంతయు । నభినుతించ
స్థిరభక్తి వేదాంత । జిజ్ఞాసువులు మహా, వేదాంతివని నిన్ను । వేడుచుండ
గీ. పరమ భక్తుఁడవని భక్త । వరులు గొల్వ, జగతి హాలికవృత్తి స్వ । చ్ఛందజీవ
నం బొనర్చిన నిను వర్ణనం బొనర్పఁ, బుడమి నెవఁడోపు బమ్మెర । పోతరాజ !

తామరతైలము
రాజా రాణి గుర్తు గల చక్కని డబ్బి 1-కి అణాలు 6 మాత్రమే
6 తంబుశెట్టివీధి, మద్రాసు. అమృతాంజనం డిపో, 109, ఫ్రేరిరోడ్డు, బొంబయి.

మానవవిధి

కావ్యనిధి చెలికాని లచ్చారావు గారు

ప్రాపంచికసృష్టి యంతయుఁ జరాచరాత్మకంబు లయిన జీవనిర్జీవప్రతిమలతో ద్వివిధంబై యొప్పుచున్నది. అందుఁ దగు పాషాణాద్యచేతనపదార్థములు నిర్జీవము లనియు, పశుపక్ష్యాది మానవప్రభృతులు సచేతనములు జీవపదార్థము లనియుఁ జెప్పంబడుచున్నయవి. ఏతాదృశసమవాయములో నెల్ల మానవుఁ డధికతముఁడయి ప్రాదుర్భవించుచున్నాఁడు. తా నట్లు ప్రాదుర్భవించియు మృత్యుదంష్ట్రపదంశము కాకుండ నుండనోపఁడు. 'జాతస్య మరణం ధ్రువం' ప్రపంచకమునందు బొడమెడి జీవరాశి యంతయు నెప్పుడో యొకప్పుడు నశించుట స్వాభావికమై యున్నయది. అట్లయినను, మనుజుఁడుమాత్రము తనజీవితకాలములో స్వాత్మేతరప్రాణికోటికంటె నత్యధికం బగు జ్ఞానసంపదచే నవాచ్యసౌఖ్య మనుభవించుచు నిత్యానందుఁడై వఱలఁగలఁడు. మానవునియందు జ్ఞానాధికతావిశేష మొకటి కానంబడుచున్నది. తాదృశహేతుమూలముననే "దుర్లభో మానుషో దేహః దేహినాం క్షణభంగురః, తత్రాపి దుర్లభం మన్యే వైకుంఠప్రియదర్శనః" అని మానవజన్మంబే జీవన్ముక్తికి సాధనభూత మని యుద్ఘోషింపఁబడుచున్నది. ప్రాపంచకమున పిపీలికాదిబ్రహ్మపర్యంతము గల జీవకోటియేగాక 'యద్దృశ్యం తన్నశ్య' మని గుర్తెఱుంగనోపు. మానవుఁడు స్వకృతపుణ్యపాపఫలంబులం బట్టియే స్వేతరరూపంబు పొందునటులు జడపదార్థములు గూడ వినిమయము లగుచుండుట లేదా? చూడుఁడు — జల మావిరిగాను, అగ్ని బొగ్గుపులుసుగాలిగాను మాఱుచుండుట మనకుఁ బ్రత్యక్షప్రమాణంబై యున్నది. మానవుఁడు మృతిఁ బొందిన పదపడి నిజసుకృతదుష్కృతములమూలముననే స్వర్గనారకసుఖదుఃఖంబుల నందుచున్నాఁడు. మఱియు నిహలోకంబున సౌఖ్యసంపదలతోఁ దులఁదూఁగువారు పుణ్యులుగను, పంగ్వంధబధిరమూకాది దుర్గుణోపేతులై కఠోరదారిద్ర్యాదినీచదశల నందువారు పాపిష్ఠులుగా నగుదు రని పరిగణింపఁబడుచుండుట మనకు ప్రత్యక్షదృష్టమై యున్నది. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాదులచే నఁగా, త్వక్చక్షుః, శ్రోత్ర జిహ్వాఘ్రాణంబు లనెడు జ్ఞానేంద్రియములచేఁ దెలిసికోఁబడు ప్రత్యక్షప్రమాణంబులకు భౌతికశాస్త్రం బనియు, నింద్రియముల కగోచరంబై యనుమానాస్పదమై ప్రత్యక్షప్రమాణములకు లోఁగని జీవాత్మపరమాత్మస్వర్గనరకాద్యుల బోధించు శ్రుతి, స్మృతి, పురాణేతిహాసాదులకును, యుక్తి, యాప్తవాక్యము మొదలగువాని మిగుల నాదరించువానికి నాధ్యాత్మికశాస్త్రంబు లని పేరిడిరి. ఈయది "బ్రహ్మ సత్యం జగ న్మిథ్యా, సర్వం కల్పితం బ్రహ్మ" యని పరమార్థమును బోధించుచున్నయది. లోకమంతయు నీపరోక్షాపరోక్షద్వివిధసిద్ధాంతములచే నిండియున్నది. ప్రతిపదార్థము ప్రత్యక్షానుభవమునకు [illegible] యుటు దుర్లభము. యుక్తిచేతను శాస్త్రప్రమాణాదులచేతనుగూడ గ నింపవలసినదై యుండును. కేవలము 'తాఁ బట్టినకుందేటికి మూడే ళ్లను వితండవాదము తగదు. "పర్వతో వహ్నిమాన్" కుతః "యత్ర ధూమ స్తత్రాగ్నిః" పొగ యున్నతావున నగ్ని కల దని విశ్వసించు లాగున, రాజానుమతింబట్టి శాస్త్ర(లా)విధి చొప్పున, కృతప్రమా నకు శిక్ష విధింపఁబడుచున్నది. నాకు శిక్ష విధించినరా జెవ్వఁడు? శాస్త్రకారుఁ డెవఁడు? కనఁబఱుపుఁడు. నేను వారలతో వాదించె ననఁ జెల్లునా? ఎన్నో వత్సరములక్రిందట గతించినవార లిప్పుడు నీయులా? విశ్వసింపవలయును. లోకము సముద్ధరింపవలెను. భౌతిక శాస్త్రశోధనము లన్నియు నింద్రియగోచరంబులు. ఆధ్యాత్మికశాస్త్ర బోధన లనుమానంబులు అతీంద్రియములు నైయున్నయవి. పాశ్చాత్యు భౌతికము నెక్కుడాధారముగాఁ గైకొనుచున్నారు. వారు ప్రత్యక్ష విలువగలదిగా భావించుచున్నారు. తాత్కాలికసౌఖ్యంబు లపేక్షించు చున్నారు. అనంతసౌఖ్యమునందు లక్ష్య మదృశ్యము. హిందువు లనం సౌఖ్యప్రాప్తికై వెదకుదురు. తాత్కాలికసౌఖ్యమునందు వారి శ్ర తక్కువ. వారు కాలము క్షణికం బని యెప్పటికప్పుడే నిర్వ దురు. మఱియు భవితవ్యము కాకమానదు. సర్వము దైవమే యని పా మార్థికచింతతోఁ గాలము గడపుచుందురు. ఈ విషయమును గ్ర చియే వివేకానందస్వామి భారతీయులు భౌతికాధిక్యమును పాశ్చా త్యులు ఆత్మీయశక్తిజృంభణయందును శిక్షితు లగుచోఁ బ్రపంచమున కెంతయేని మేలు కలిగియుండు నని నుడివియుండె; నిట్టి పరస్పర గ్రహణంబున నూతననిర్మాణంబు లేర్పడి లోకకల్యాణంబున కెంతయు దోడ్పడును గదా. పాశ్చాత్యులు నైజశక్తిపరాభవము చూచికొని యుచు గర్వోపేతులై తాత్కాలికసుఖాయత్తులై కాని, యగ్రదృష్టియందు దాసక్తి చూపుట లేదు. ఇతరులబుద్ధివైభవమును జూడక నిజశక్తియుక్తులపై నాధారపడి యాత్మబుద్ధి కభేదంబును నర్థకము నగుయుద్ధప్రభృతి మారణోపాయంబులం దుపయోగించుచుండి తదీయదృక్పథ మిట్టిసంకుచితబుద్ధులకుఁ బ్రాభవ మగుచుండెను. నేఁటి జర్మనీసమరాదులవలన నేతదనర్థముల గ్రహింపఁజొచ్చిరి. మహా రవీంద్రనాథుని, శాస్త్రజ్ఞుఁడగు జగదీశ చంద్రుని గౌరవింప లిడిరి. జర్మనీదేశము హిందువుల గౌరవించుచున్నది. అమెరికా తీయులమానసశాస్త్రమున కర్హత నొసంగుచున్నది. ఇంత యేల! పాశ్చా త్యులు ఆధ్యాత్మికసంపదఁ జూచి యచ్చెరువు నొందుచున్నా ప్రాచ్య పశ్చిమదేశీయుల పరస్పరాక్షేపణములందుఁ బ్రాచ్యుల వైరాగ్యమువలనఁ బ్రాచ్యులును పాశ్చాత్యుల కర్మయోగ వల్లన పాశ్చాత్యులును తమతమ యుత్కృష్టతను దెల్పుకొనుచున్నా

పరోక్షమున భారతీయవైరాగ్యమునకుఁ దగిన ప్రతిఫల మేది కలదో వక్కాణింప బలవన్నిదర్శనములు కన్పట్టవు. పశ్చిమవాసులకు భౌతిక విజ్ఞానఫలము ప్రత్యక్షముగాఁ గానఁబడుచున్నది.

అంతమాత్రమున మిన్న గాదు. హిందువులధర్మబలము గానను వారిది పశుబలము గాను పరిగణింపఁబడుచున్నది. ఈ రెంటికిని భౌతికాధ్యాత్మికములు, జీవుఁడు కలఁడని యొకటి, సర్వేంద్రియవ్యాపారములే జీవుఁడని మఱియొకటియుఁ గలవు. ఉభయంబునందు భేదభావ మున్నప్పటికి నవినాభావసంబంధము కలదు ఈ యుభయము సృష్టి స్థితి లయ కారణంబులకుఁ గారణభూతం బగు నొండొకమహాశక్తి కల దనియు సద్దానిచే నీలోకము ప్రతిపాదింపఁబడుచున్న దనియు నంగీకరింపఁబడుచున్నది. ఏది లేకున్నను లోకము నిలుచుట దుస్తరంబే. దేవుఁడు లేఁడనిన, పాలకుఁడు లేనిరాజ్యమువలె శిక్షాభీతి లేమింజేసి యరాజకంబై దుష్కృతప్రావృతంబై లయమందు, కలఁ డన్నమాత్రమున, ప్రమాదము లేదు. పైశిక్షకుఁ డొకఁడు కలఁ డనఁ బ్రపంచకమెల్ల భయభక్తులతో నుండుట గాక మానవులు పొందవలసిన సౌఖ్యసంపదలఁ బొందుదురు. కావునఁ బారమార్థికచింత ముఖ్యవిధియై యున్నది. ఈజీవరాశియంతటిలోను మానవునియందు వాక్కు మేధావిశేషత, పరిశీలనాశక్తి, స్వాతంత్ర్యము మొదలగు గుణరాజంబులు పెక్కు లుండుటంజేసి మానవజీవితము సౌఖ్యప్రదముగాఁ జేసికొనుట కనువగుచున్నది. ఈ సాధన సంపత్తి యుండుటచేత నీజన్మంబు సర్వోత్కృష్టంబుగా శ్లాఘింపఁబడుచున్నది.

“పునర్విత్తం పునర్మిత్రం పునర్దారా పునర్మహీ, సర్వేషాం పునరావృత్తి ర్న శరీరం పునః పునః” లోకంబున నేదియైన సాధింప నలవడును గాని మానవదేహముమాత్ర మట్లలవడదు. “దుర్లభో మానుషో దేహః దేహినాం క్షణభంగురః” మానవశరీర మతిదుర్లభ మైనను జీవుఁడు క్షణభంగురుఁ డని చెప్పఁబడుచున్నది. కాఁబట్టి మానవునియందు నావిర్భూతమైయున్న దివ్యశక్తులఁ బ్రజ్వలింపఁజేసి నిత్యాఽనిత్యవస్తువివేకంబు కలిగి మానవజన్మమందే పరమానందపదవి నొందు సాధనం బాలోచించి కృతార్థత నొందవలయు. మఱియు మానవుఁడే యిహలోకంబున కాధారభూతుం డని యెఱింగి యుషఃకాలముననే యుత్థితుఁ డైనవెంబడి ప్రతిమానవుఁడు దైనందినమును లోకమువిషయమై తాఁ బాటుపడి యొనర్చుపరోపకారాదిమహాకృత్యంబులఁ బరిగణించుచు దినచర్యలను లిఖించుట ముఖ్యకర్తవ్య మని యెఱుంగనగు.

తన్నుఁ దాఁ దెలిసికొని లోకంబునకుఁ దనకు నుండెడిసంబంధము గ్రహించి మసలవలయు. మానవునియందు వివిధరూపములైన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాది మాయాశక్తులును శమ, ద, మోపరతి, తితిక్షా, శ్రద్ధా సమాధానాది గుణశక్తులును గలవు. వీనిలో నొండొంటికిఁ బరస్పరమైత్రి కల్ల. మానవుఁడు స్వాత్మబుద్ధివిశేషముచేత నీయింద్రియంబుల కెల్ల నధికారి యయినమనస్సును లోఁబఱచుకొనవలయును. మానవుఁ డేకర్మ మొనరించినను బరిశుద్ధమయినదిగాను సద్దానఁ దనకును లోకమునకును శ్రేయ మొనగూడునదిగాను కనుఁగొనుచుండవలయును. తాత్కాలికసుఖప్రాప్తికై మనస్సును బోనిచ్చిన నొకప్పుడు సౌఖ్య మలవడినను పెక్కనర్థంబులకుఁ దావలం బగును. స్వార్థత్యాగబుద్ధితో సంచరించువాఁ డుత్తముఁ డనఁబరఁగు. లోకత్రయవంద్య మగుభగవత్ప్రేమకుఁ బాత్రుఁ డగును. మంచిని సంపాదించుట సామాన్యపశుధర్మ మనియు మంచితనమే స్వభావముగాఁ గలిగియుండుట యుత్కృష్టగుణం బనియుఁ ‘మార్టినో’ మహనీయుఁడు నుడివియున్నాఁడు. మానవునిశక్తి ‘నిజేచ్ఛ’ పారమార్థికచింత యంతయు భగవదనుగ్రహమునకు నాతనిదరిఁ జేరవలె నని దృఢసంకల్పము కలిగినేని మానవునివిశ్వాసము నిబిడీకృతమై ధీరత నంది భౌతికప్రపంచకమును వదలి యాధ్యాత్మికప్రపంచకమున వ్యవహారముచేయుటకు మొదలిడు స్వాత్మకాఽహంకారాదిశత్రుగుణంబుల భస్మీపటలముచేసి మహారాజువలె సంచరించు. మాయలేనిపసిపిల్లవలె నిష్కళంకహృదయుండై నిత్యసంతోషియై ఘోరారణ్యమధ్యమమున భయంకరములైన ప్రతిధ్వనులకు జంకక మసలు కేసరికిశోరమువలె నడయాడును. ఎట్టి మాలిన్యముచేనైన నలుచి వడయక బంధింపఁబడక స్వేచ్ఛగా విహరించుమలయమారుతమువలె నిర్మలమైనమనస్సు కలిగియుండు. పంకిలకలితంబగు కమలంబువోలె నిజహృదయము మాలిన్యము లంటక నిశ్చలమై పరిశుభ్రమై వికసించు ఇట్టిమానవులే తమగమ్యస్థానం బగుపరంధామునిఁ జేరఁగలరు. ఇట్టిమానవులే యాత్మపరిశుద్ధులై లోకపూజ్యులై యిహపరసౌఖ్యానందపరవశులై వర్ధిల్లి నిత్యానందసౌఖ్యంబు గాంచుచుఁ బ్రవర్ధిల్లుచుందురు. సద్విద్యాగోష్ఠి, సజ్జనసాంగత్యము, పారమార్థికచింత, స్వార్థత్యాగము, జితేంద్రియత్వము, సర్వసోదరభావత్వము, అహింస, సముచితభాషణము, సత్యము, పితృ, మాతృ, గురుదైవభక్త్యాదులు కలిగి వర్తించువాఁడే ధన్యుఁడు. మఱియు మానవుని కుండవలసిన విధ్యుక్తధర్మములను గ్రహించి శ్రుతిస్మృత్యాదులయందు విధించినరీతిఁ గర్తవ్యాకర్తవ్యముల నెఱింగి యనుభవస్థులనుండి గ్రహించి తదుక్తరీతిని స్వశక్త్యనుసరణంబుగ కర్మల నాచరింపవలయు. కర్తవ్యంబులందుఁ బ్రవృత్తియు, నకర్తవ్యంబులందు నివృత్తియుఁ గలిగి వర్తింపవలయు. ప్రవృత్తికి ధర్మశాస్త్రము, నివృత్తికి వేదాంతశాస్త్రము ముఖ్యములు. ప్రవృత్తికి రాగము, నివృత్తికి ద్వేషము నిమిత్తంబులు. మఱియు సదాచారమువలన బాహ్యశుద్ధియుఁ బరమేశ్వరప్రీతికరమైన సత్కర్మానుష్ఠానమువలన చిత్తశుద్ధియుఁ గలుగఁజేసికొనవలయు. ఇందు కర్మలు అనియతఫలకంబులు (ధర్మార్థకామములను గోరుబుద్ధితో నాచరించునవి) అని ద్వివిధంబు. నిషిద్ధకర్మంబులు పాపచర్యలు త్యజింపవలయు. పరస్త్రీపరధనాపహరణము దుర్వ్యసనాసక్తియు దుస్సంసర్గము కన్యావరశుల్కంబులు మొదలుగాఁగల దుష్కార్యంబులనుఁ బరిత్యజింపవలయును.

ధర్మవిరుద్ధ మైన ధర్మార్జనమును అర్థవిరుద్ధ మగు ధర్మమును ధర్మార్థవిరుద్ధమైనకామమును జేయదగదని చెప్పఁబడుచున్నది. మాతృపితృ గురు దైవభక్తులు గలిగి సత్య, జ్ఞాన ఆర్జవ, సమత్వ, సంతోష శౌచ, దాన, ఉత్సాహ, సాధుసంగ, ఆస్తికత్వ, దయా, ధర్మ, శాంతి, క్షమాది సద్గుణములు గలిగి దేశక్షేమ మెఱిఁగి స్వశక్త్యుచిత మైన త్యాగ

భోగములతో వర్తింపవలయును. మఱియు మానవుని సుఖదుఃఖములకును బంధమోక్షములకును మనస్సే ప్రధానకారణంబై యొప్పు. మనస్సు వ్యాకులితమై నిరుత్సాహమైనప్పు డెట్టికార్యంబునైనఁ జేయ నసమర్థుఁడై యుండు. అది యుత్సాహవంతమై యున్నప్పుడు ధైర్యంబుచేఁ బ్రజ్ఞగలిగి సకలకార్యంబు లొనరింప సమర్థుండై యుండు. ఉత్సాహంబున మనోబలంబు విజృంభించి యెంతెంతఘనకార్యంబులైన గోటిమీటునఁ జేయ నగును. శతయోజనాయతం బగుసముద్రంబును వాయునందనునిచేత లంఘింపఁజేసినది యుత్సాహబలంబని శ్రీమద్రామాయణంబున వినియుంటిమి గదా. మహారథుం డగుకర్ణుని రణరంగంబున మరణింపఁజేసినది శల్యసారథ్యనిరుత్సాహ మని మహాభారతంబువలనఁ దెలిసికొని యున్నాము గదా. ఉత్సాహ మింతంత బలవంతమైన దని చెప్ప నశక్యము గాన మనస్సు నుత్సాహప్రోత్సాహనిమగ్నతయం దుంచు జతనంబు సముచితము. అక్కతంబుననె యెంతధనసంపన్నుఁడైనను మహారాజైనను మానసోల్లాసము గల పేదవానికంటె యధస్థితుఁ డగుచున్నాఁడు. ఇఁక మనుజుని కన్ని విధముల దుర్బలత్వము కలుగఁజేయునది కోపంబు. ఇయ్యది మొట్టమొదట రజోగుణంబున నుద్భవించి తమోగుణమువలన వృద్ధిఁగాంచును. ఈకోపంబు క్రమక్రమంబుగా రోషంబుగాను, రోషంబు క్రోధంబుగాను, త్రివిధంబుగా మాఱును. ఇయ్యది ముదిరెనేని మనుజుండు కోపఘూర్ణితమానసుండై బంధుమిత్రుల, పండితపామరుల, సాధుసజ్జనుల, ఆలుబిడ్డల - పాపపుణ్యంబు లారయక వికృతాకృతిని గలిగించి మంచిచెడ్డ లరయనీక మిగుల దుర్భరవ్యథలపాలు చేయును.

కాన నిట్టి దుర్మరణ, దుర్మద, క్రోధ, వ్యాధి, ముదురకుండ తమ సత్త్వగుణౌషధంబుచే నిగ్రహింపఁజేయుట సుహృల్లక్షణంబు.

మనుజునకు లోకానుభవజ్ఞానము, ఆత్మజ్ఞానము అను రెండును నావశ్యకంబులై యున్నవి. ఇందు కేవలము పొత్తములవలనను, విద్వత్సహవాసమువలనను పరులనుండియుఁ దాను గ్రహించుజ్ఞానముకంటె లోకానుభవజ్ఞానము. ఇట్టిజ్ఞానమె మఱపునొందక కలకాలము నిలిచి లోకోపకారము మొదలగు నితరగుణములకు తోడ్పడును. వీనియొండొంటికి నవినాభావసంబంధము కలదు. సర్వేశ్వరుండు సృజించిన లోకంబునందు ప్రాణికోటి లన్నిటికన్న మనుజునకు బుద్ధివిశేషత యధికము. కావున మానవుఁడు వివేకపరిశీలనాదులచే యుక్తాయుక్తములను కార్యాకార్యములను బరిశీలించి యయుక్తము లగు కార్యములను బరిత్యజించి మెలంగుట విధియై యున్నది.

మనుజునియం దార్భవించియున్న బుద్ధిని విద్యావివేకాది లోకానుభవ ప్రభృత్యధికగుణసంపత్తిసాధనలచేఁ బ్రేరేపించి వికసింపఁ జేసినకొలఁది నెంతెంత ఘనకార్యములనైనఁ జేయఁగలఁడు. నీటిమీఁద ఆవిరివలన ఓడలను భూతలమున బండ్లను నడుపుచున్నాఁడు. వాయుపథమున విమానములను తీగలేనివార్తలను నడపుచున్నాఁడు. ఇఁక యేల? తుదకు ప్రాణంబులు సైతము పోయఁగలఁడు. మనుజునిబుద్ధి అత్య[illegible]మైనది అని మనవారలే గాక పాశ్చాత్యతత్త్వజ్ఞులు నుడివియున్నారు. తదనుగుణముగా (లేత్సు) అను విధానమున ప్రాణములు పోయినట్లు వైద్యులు తలఁచినతరువాతఁగూడ మరల నూపిరి యాడునట్లు చేయు పద్ధతి జపానువా రెన్నోయేండ్లనుండి యెఱింగి యున్నట్లును [illegible] పాశ్చాత్యులలో ఎస్ ఎర్ మ్ గ్లక్లాను గారు వీరినుండి నేర్చికొని ప్రయోగించినట్లును, మనము వార్తాపత్రికలమూలమున తెలిసికొని యున్నాము. మఱియు బ్రేజిలుదేశపు యువజనుఁడును, శాస్త్రవేత్తయు [illegible] 'అక్టోవో ఫెలిక్స ఫెడ్రో' అను నతఁ డొకవిధానము కనిపెట్టి [illegible] బొగ్గువంటి కారునలుపు గల నీగ్రోలను తెలుపువారుగా మార్చివేయుచున్నాఁడు గదా. ఇన్ని గుణములు గలిగియు మనుజుఁడు లోకోపకారమును శక్తికొలఁదిఁ జేయవలయు ననుటయే జన్మమున కధికఫలము పరమావధి యని తెలియఁదగును. ఇఁక వీనియన్నిటికన్న దేవుఁడు గలఁడనునమ్మిక ప్రధానంబు. ఇయ్యదియే యాస్తికత్వ మనఁబడు. మనుజుఁడెయ్యదియేని కార్యంబు తలపెట్టినపుడు నద్దాని నెఱవేర్ప [illegible] సలిపి సఫలమనోరథుఁడైనపుడు అయ్యది న్యాయైకమైనదై, యది [illegible] వేనిచో విచారము మనమునం దిడుకొని 'దైవము కలఁడా' యని దై[illegible]మును దూఱఁజనదు. కొన్నికార్యంబు లప్రయత్నముగ సిద్ధించు[illegible]యుఁ గొన్ని యెంత ప్రయత్నించినఁ గాకపోవుటయుఁ జూడ [illegible] ప్రారబ్ధవాసనాప్రతిబంధకములవలన లభింపనట్లును స్పష్ట మగుచున్నది. ఇఁక భగవంతునియెడల శంకింప ననవసరంబు గదా! పూర్వజన్మకృత పుణ్యపాపకర్మలంబట్టి యవి నడచుచుండును - మఱియు నీ శుభాశుభంబులు ప్రారబ్ధకర్మవలననే సంభవించు నని స్థిరపఱచుకొని యుపేక్షింపఁజనదు. స్వశక్త్యనుసరణముగ పౌరుషము (మానవత్వము)నఁ జేయవలయు. అట్లు కానియెడల పౌరుషముకన్న బలమయినప్రారబ్ధము ప్రతిబంధక మైనటులు భావింపవలయు. కార్యసిద్ధి యైనయెడల పౌరుషమునకు దైవము తోడ్పడినటు లెంచవలయు. సర్వమును దైవాధీనముగా తలంచి వర్తింపవలయును. తనవిధిప్రకారము తాను సంచరింపవలయును. తనకార్యంబు తాత్కాలికముగ సఫలీకృతము గానుండినను, [illegible]మెన్నఁటికైనను కలుగకపోదని దృఢవిశ్వాసంబున వర్తింపవ[illegible] ఐనను కాకపోయినను అట్టి దృఢవిశ్వాసంబే యాత్మానంద[illegible] వెలయును. 'ఆనందో బ్రహ్మ' యనునది గ్రహించునది. ఇట్లు స[illegible]బును భగవంతునిపై భారము మోపి సత్కర్మానుష్ఠానపరు లగు[illegible] లోకంబున గౌరవప్రపత్తులు గలిగి సంసారబంధవిముక్తు లగు[illegible] పరమేశ్వరానుగ్రహంబునకు పాత్రులై నిత్యానందపదవి గాం[illegible] నిరంతరసుఖులై వఱలుదురని గ్రహించి మానవవిధి నిర్వర్తించి సుఖు[illegible]లయ్యెదరు గాక.

బాలికాలీలలు

శిఖరము కోటేశ్వర గుప్త గారు

ఏనెక్క లచ్చి నీయిల్లు మాడుత్తాను । అమ్మగారూ లెంగ డంచుఁ బిలుచు
నేను వెంకమ్మను నీళ్లు చేత్తానంచు । నిటునటుఁ జేతు లాడించు వంగి
బుచ్చమ్మగద నేను పొట్టున్నదే యింక । చెరుగు బాగాయని చెప్పుమనును
తోటకూరా తెత్తి చేటలో వెలతేండి । యీయుఁ గాసుకు నంచు నేగుదవ్వ
తల్పుమూయర మడిదాల్తు నేనంచు లోపలి కేగి వేఱొండుబట్టఁ గట్టు
వంట సీరాముల వడ్డిస్త ఊచోండి । బువ్వతిందు రనును ముద్దుగాను
అప్పడాలను జేసి యవి కాల్చి నెయి రాచి । తాతప్రక్కన పెట్టుతానె యనును
కూర్చుని నేలపైఁ గూరలేరగఁ దల్లి । మాయుఁ జీరయనుచు వేయుఁబీట
తొడలపై బొమ్మల నిడుకొని ముద్దాడు । పాలుపోయును జోలపాట చెప్పు
తెలవాఱ మేల్కని తలముద్దు చెయిముద్దు । బుగ్గముద్దని తమ్ము ముద్దులాడు
ఎందుకురా తండ్రి యేడ్వకు మూస్తాను । నేనంచుఁ దమ్ముని నిద్రపుచ్చు
చూలుకుపోతాను చూడండి యని చేతఁ బట్టి । పుస్తకముల బయటి కరుగు
జాబు రాత్తాను పెంచలు కాతమీ యని । యడిగి యున్నను వ్రాయఁ దొడగు నెమ్మి
నన్ను పట్టూ రాండి నాతోన పరుగెత్తి । ఒం టు త్రీయని ముందు నోడు నెలమి
ఊయని కూయుచు నూరికి పోతాను । వచ్చింది రైలని వడిగ నడుచు
పిక్కాయలను చూచి పేరంటకిని రాండి । బిడ్డ కారతి యని వెట్టు బొట్టు
తలనొప్పి చలి యని తప్పు చాలువయని । పండుకొనును జాపపైన నొదిగి
తండ్రి ధామముఁ జేరఁ దాఁగాంచి పవళించు । పలుకరించిన లేవ వలదను నగి
రామరాం సీతరాం రామంచు హస్తముల్ । తట్టుచును భజించుఁ జుట్టుతిరిగి
బుట్ట కెలం దాల్చి చెట్టుమ్రోల న్నిల్చి । పూలుదెచ్చును ద్రుంచి పూజకొఱకు
తలిసేయుఁ బరికించి తనయాట బావిని । నిలిపి పూజసలుపు నలకుల గొని
సారిగమా యంచు జాలుగా నుడువుచు । వీణె వాయించును వ్రేళ్ల జరిపి
మందు తీచోండి నూరుందని చెయిసూచి । లేడిడాక్టరు నాట నాడుకొనును
గొట్టమెటుల వేసికొందు నొంచను గద । మొట్టి యన్న యనును ముక్కుసూపి
చీట్లు పెట్టి కరానఁ బట్లువట్టి బిఱాన । రెండు బేస్తు లనుచు లెక్కసెప్పు
ఎంతనేర్చితివిర యిదియేమి యరెయరే । యని వింత కేకల ననుకరించు
అలుకవచ్చిన వేళ నబ్బబ్బ యిది యెంత । రగళర యం చార్చు రట్టుగాను
బాబు కోపముసేయఁ బసిబిడ్డ కద నేను । నిది న్యాయమా యనుఁ గసురఁ గరుణ
తినవీడి యూరికిఁ జన నవ్వ లేకున్న । నెట్లుందు నిట నంచు నేడ్వసాగు
పేరంటమున కేగ వారు బువ్వకుఁ బిల్వ । నిదె సొమ్ము డ్రెస్సుందె మెట్టులనును
ఒక్కపనిం జేయ వొకమాట వినవని । గద్దలించును నింటిపెద్దవోలె
బువ్వతింటిరి మీరు పొండి కోటుకు నంచు । హెచ్చరించును దండ్రి ముచ్చటగును
మాయమ్మ యని చీఱ నాయనా తొడపైన । పండుకొమ్మని చేర్చుఁ బజ్జకలరి
గృహము లో నెవరేని భేదంబుతో నున్న । నవ్వు నవ్వూ యనుం దండఁ జేరి
అలిబలిగా నాడుఁ గలకల నవ్వును । చెండాడు దుముకును జిందుద్రొక్కు
చిలుకపలుకులు పలుకును జెలువ మమర । సంతసము గూర్చు చూపఱచింతఁ బాపు
రెండుమూడేండ్ల బాల్యంబు నిండకమును । రాజరాజేశ్వరీబాల రమ్యశీల.

శ్రీమదాదిశంకరులు ఆంధ్రులే

కర్లపాలెం వేంకట నారాయణప్ప గారు

పరశురాములవారు దశరథరామునిచేఁ బరాభూతుఁడై తపస్సు చేసికొనుటకు పశ్చిమసముద్రతీరమునకేగెను. అక్కడ స్థలము లేకపోవుటచేతఁ బశ్చిమపర్వతముమీఁదనుండి సముద్రముపై పునకఁ దన గండ్రగొడ్డలిని విసరివేసెను. అప్పుడు పశ్చిమసముద్రమునుండి మలయాలదేశమనఁబడెడు కేరళదేశ ముద్ధరింప బడెను. ఆహిక్షేత్రమునుండి యాయనతోఁగూడ బ్రాహ్మణులు వచ్చిరి. ఒకానొకసమయమం దాబ్రాహ్మణులందఱు వీరితోఁ బోట్లాడి లేచి తమ పూర్వదేశమునకుఁ బోయిరి. ఆకారణముచేత మలయాలదేశమునందు బ్రాహ్మణులు లేకపోయిరి అప్పుడు పరశురాములవారు బెస్తవారికి ననఁగాఁ జేపలుపట్టువారికి జందెములు వేసి బ్రాహ్మణులను జేసెను. పరశురామస్మృతి వ్రాసి యార్యబ్రాహ్మణులకు నుండెడు నాచారములకంటె భిన్నాచారముల నేర్పఱచి (మగవారికి ముందు జుట్టుండుటయును, ఆడువారికి రవికలులేకుండుటయును, మొదలైనవి) ఇంకను గొన్ని కట్టుదిట్టములుచేసి తా నాదేశమునందే తపస్సుఁ జేసికొనుచుండెను. మఱికొంత కాలమున కీబ్రాహ్మణులు పరశురాములవారికి నొకయపరాధము చేసి తిరస్కరించిరి. అనంతరమందు పరశురాములవా రాబ్రాహ్మణులను తిరిగి బెస్తలగునట్లు శపించెను. అప్పటినుండియును నామలయాలదేశమం దార్యబ్రాహ్మణులు గాని, మఱియొకజాతిబ్రాహ్మణులు గాని లేకుండిరి.

అనంతరమందు కొంత కాలమునకు కదంబవంశములోని మయూరవర్మ గోదావరీతీరమందలి యహిక్షేత్రమునుండి యార్యబ్రాహ్మణులను కేరళదేశమునకుఁ దీసికొని పోయెను. వీరలే మలయాళదేశమందలి యిప్పటిబ్రాహ్మణులు. వీరిలోనుండియే శ్రీ శంకరాచార్యస్వాములవారుద్భవించిరి. అహిక్షేత్రమునుండి వెళ్లిన బ్రాహ్మణులు భట్టాచార్యులశిష్యులు. కదంబవంశ మొక చారిత్రియరాజవంశము.

పైదానివలన మలయాలదేశ మనఁబడెడు కేరళదేశము సముద్రమునుండి యుద్ధరింపఁబడినట్లును, ఆదేశమందు బ్రాహ్మణులు లేకపోఁగా గోదావరీమండలమునుండి యార్యబ్రాహ్మణు లక్కడకు తీసికొనిపోఁబడినట్లును మనము గ్రహింపవచ్చును.

పైనిఁ జెప్పఁబడిన మయూరవర్మ యొక చారిత్రియపురుషుఁడు. అహిక్షేత్ర మాంధ్రదేశములోని గోదావరీతటమందున్న పిఠాపురమునొద్ద నుండెడు సర్పపురమే (=సర్పారము). సర్పపురమాహాత్మ్యము బ్రహ్మకైవర్తపురాణములో వర్ణింపఁబడియున్నది. ఈమాహాత్మ్యమును అభినవవాగనుశాసనుఁ డనియును, కవిసార్వభౌముఁ డనియును మహాప్రసిద్ధిగాంచిన కూచిమంచి తిమ్మకవిశ్రేష్ఠు లాంధ్రీకరించి యశఃకాయు లైరి.

అహిక్షేత్రము తూర్పుదేశమందలి యొక రాజ్య
మనశివరామ్ ఆప్టే గారి యింగ్లీషు— సంస్కృత నిఘంటువున
వ్రాయఁబడియున్నది. భట్టాచార్యులవారే భట్టపాదాచార్యులవా
భాట్టుఁడు, లేక కుమారిలభట్టు. మలయాలదేశమునకుఁ దీసికొని
బడిన బ్రాహ్మణులు భట్టాచార్యులశిష్యు లగుటంజేసి, యాంధ్రు
భట్టపాదాచార్యులవా రాంధ్రులే యని యాంధ్రులచరిత్ర మొద
గ్రంథములయందు వ్రాయఁబడి యున్నది భట్టపాదాచార్యుల
శిష్యులలో ఆంధ్రులు మాత్రమె గాక యితరదేశీయులు గూడ
వచ్చును. కాని భట్టపాదాచార్యులవారి కాలములోనే శ్రీమచ్ఛం
చార్యులవా రద్వైతమతమును స్థాపించిరి. భట్టాచార్యులవారికా
లోనే శ్రీశంకరాచార్యులవారికి నవ్యవహితపూర్వమునం దుండిన
పాములవారిశిష్యులలో ఆంధ్రులు తప్ప నన్యులుండ నేరరు.
స్వల్పకాలములో నాదినములలో, రయిళ్లు, టప్పాలు, తంతులును
గనుక, నితరదేశములకు భాట్టమతము వ్యాపించుటకు వ్యవధి లేదు
పాదాచార్యులవారి కాలముననే మయూరవర్మ బ్రాహ్మణులను
కొనిపోయెను. అట్లు కానియెడల భట్టాచార్యులవారిని వారిమ
యమందు దర్శించిన శ్రీశంకరాచార్యులవారు భట్టాచార్యులవారి
లలోనుండి యుద్భవించుట సంభవింపదు. భట్టాచార్యులవారి
మలయాలదేశమునకు వెళ్లిన చాలకొద్దిదినములకే వీరిలోనుండి
చార్యులవా రవతారమెత్తిరని వ్రాయఁబడియున్నది. భట్టపాదాచా
వారును శ్రీమచ్ఛంకరాచార్యులవారును ఏకకాలమువా రయినట్లు
చున్నారు.

శంకరవిజయమునందును శ్రీకళ్యాణానంద భారతీస్వా
వారిచే వ్రాయ బడిన భారతవర్ష సంగ్రహచరిత్రమందునుగూడ
చ్ఛంకరాచార్య స్వాములవారియొక్క దర్శనానంతరమే భట్టా
చార్యులవారు నిర్యాణముఁ జెంది గని వ్రాయఁబడియున్నది.

ఈపైని వ్రాయఁబడినదానిని బట్టి మలయాలదేశమందలి బ్రా
ణులును వారిలోనుండి యవతరించిన శ్రీమచ్ఛంకరాచార్యులవా
ఆంధ్రు లని స్పష్టపడును. ఇందువిషయమై యితరులగు పండి
వ్రాసినదాని నుదాహరించుచున్నాను.

“దక్షియండియావర్ణములు, తెగలు” అను గ్రంథము.

ఈగ్రంథము ఏడుసంపుటములు గలిగి మద్రాసు దొర
వారిచేఁ బ్రచురింపఁబడినది. మలయాలదేశబ్రాహ్మణుల
యిట్లు వ్రాయఁబడినది.

"బ్రాహ్మణులయొక్క లిఖితములైన కొన్నిగ్రంథములలో కదంబవంశములోని మయూరవర్మకాలములో ఆంధ్రబ్రాహ్మణులు కొంతమంది దక్షిణకన్నడమునకు తీసికొనిపోఁబడిరి."

పైగ్రంథమందు, నంబూతిరిబ్రాహ్మణులను గుఱించిన శీర్షికను చూడుము. మఱియును పీఠికలో చూడుము.

పైగ్రంథమందె యిట్లు వ్రాయఁబడియున్నది.

(2) "బ్రాహ్మణుల కాలగణనము ప్రకారము, మయూరవర్మ క్రీస్తునకుపూర్వము ౪౫౧౯—౪౪౧౯ సంవత్సరములవఱకు రాజ్యము చేసెను."

(3) "బ్రాహ్మణులు" అను శీర్షికక్రింద నీవిధముగా వ్రాయఁబడెను.

"దీనితర్వాత (పరశురాముని శాపానంతరము) కదంబవంశములోని మయూరవర్మ, అహిక్షేత్రమునుండి తూలుబ్రాహ్మణులను తీసికొనివచ్చువఱకు ఆదేశమందు బ్రాహ్మణులు లేరు."

(4) ప్రస్తుతమందున్న తూలుబ్రాహ్మణులను మయూరవర్మ తీసికొనివచ్చినట్లు చెప్పుటయందు సాంప్రదాయికపరంపరాకథ లన్నియును ఏకీభావమును వహించుచున్నవి.

(5) "ఉత్తరకన్నడము మండలము (జిల్లా) లోని బనవాసి యొక్క (ఇందు రాజ్యముచేసిన) కదంబవంశమునకు మూలపురుషుఁడు "మయూరవర్మ" యని శాసనములు చెప్పుచున్నవి.

(6) "గోదావరితీరమందున్న అహిక్షేత్రమునుండి బ్రాహ్మణులు తీసికొనిరాఁబడినట్లు చెప్పఁబడుచున్నారు."

(7) "నంబూతిరీలు- వీరిసాంప్రదాయికకథలు మయూరవర్మ వఱకును పోవును."

(8) "మయూరవర్మచేత బ్రాహ్మణులు తీసికొనిరాఁబడినప్పుడు వారు భట్టాచార్యులవారి శిష్యులుగా నెంచఁబడిరి. కాని పడమటితీరమునకు వీరు వచ్చినవెంటనే, మలయాలదేశపు వేదాంతగురు వగు శంకరాచార్యులవారి సిద్ధాంతముల నంగీకరించిరి."

(9) ఆగ్రంథమందే అయిదవసంపుటములో సుబ్రహ్మణ్య అయ్యరుగా రిట్లు వ్రాయుచున్నారు.

కేరళమాహాత్మ్యములో వ్రాయఁబడిన దంతకథాపరంపర, (రెడిమను) నంబూతిరీలను, అహిక్షేత్రమునుండి వచ్చినట్లుగాఁ జెప్పును. "ఇక్కడనుండి పరశురాముఁడు తాను క్రొత్తగానుద్ధరించిన దేశములోనికి బ్రాహ్మణులను తీసికొనిపోయెను." అని వ్రాసిరి.

ఈకథ లన్నియును, కేరళమాహాత్మ్యము, కేరళోత్పత్తి యను సంస్కృతగ్రంథములనుండి గ్రహింపఁబడెను.

ఈ పైప్రమాణవాక్యములనుఁబట్టి, మలయాలదేశమందు బ్రాహ్మణులు లేనప్పుడు, ఆంధ్రదేశమునుండి వారు తీసికొనిపోఁబడిరనియును, వెంటనే వారిలోనుండి శంకరాచార్యులవా రుద్భవించి రనియును గ్రహింపవచ్చును.

ఈపైదానియందు ముఖ్యవిషయములు (౧) కేరళదేశము సముద్ధరింపఁబడుటయును, (౨) ఆంధ్రదేశమునుండి మలయాలదేశమునకు బ్రాహ్మణులు తీసికొనిపోఁబడుటయును, వెంటనే వారిలోనుండి శ్రీమచ్ఛంకరాచార్యులవా రుద్భవించుటయును, అయియున్నవి.

(౧) కేరళదేశము పరశురాములవా రుద్ధరించి రని యిదివఱకే వ్రాసియున్నాను. దేశము లప్పుడప్పు డుద్ధరింపఁబడుచుండునని భూగర్భశాస్త్రవేత్తలు చెప్పుచున్నారు. పశ్చిమభూభాగము సహ్యాద్రి, శేషాచలము మొదలైనవి శ్రీమహావిష్ణువు యజ్ఞవరాహ రూపమున సముద్ధరించెనని మనపురాణములయందును, శ్రీ వేంకటాచలమాహాత్మ్యమునందును వర్ణింపఁబడి యున్నది. హిమాలయపర్వతముమీఁదను, పశ్చిమపర్వతములమీఁదను, సముద్రమందుండెడు, నత్తగుల్లలు, చిప్పలు మొదలైనవి దొరకుచుండుటచేత నవి సముద్రమునుండి పైకివచ్చినవి యని శాస్త్రవేత్తలు, చెప్పుచున్నారు. మఱియును, అట్లు పైకివచ్చుటచేతనే పూర్వము సముద్రమయముగా నుండెడు ఉత్తరహిందుస్థానము గంగాసింధుమైదానము పైకిలేచి భూభాగమైనదనియును, ఆఫ్రికాను, ఇండియాను కలిపెడు భూభాగము సముద్రములో మునిఁగిపోవుటచేత, నాఫ్రికాకు ఇండియాకును సంబంధము తెగిపోయిన దనియును వారు చెప్పుచున్నారు. కాఁబట్టి యీ పశ్చిమపర్వతభాగము అనఁగా కేరళదేశము పైకి వచ్చినమాట సత్యము.

(౨) ఒకదేశమందు బ్రాహ్మణులు లేనప్పుడు మఱియొకదేశమునుండి బ్రాహ్మణులు తీసికొనిపోఁబడుటయును సహజమే. గౌడదేశమందు (బెంగాలులో) బ్రాహ్మణులు లేకుండినప్పుడు బ్రాహ్మణుల నితరదేశమునుండి తెచ్చి రనియును వారే యిప్పటిబెంగాలులోని బ్రాహ్మణు లనియును చెప్పుచున్నారు. నాలుగువంశములబ్రాహ్మణులను తీసికొనివచ్చిరఁట.

(1) ముఖోపాధ్యాయుఁడు (2) బంధోపాధ్యాయుఁడు (3) చతుర్థోపాధ్యాయుఁడు (4) గంగోపాధ్యాయుఁడు — పేర్లు గల కుటుంబములు.

ఈపైవారు శ్రోత్రియులుగా నుండినపు డానామములనె నిల్పుకొనిరి. లౌకికులు (1) ముఖర్జి (2) బనర్జీ (3) చతుర్జి (4) గంగూలి యని పిలువఁబడిరి. అనంతరమందు వారికివారికి గలిగినబిరుదులనుఁ బట్టి వేఱు వేఱుకుటుంబములవారైరి.

(1) రాయి (2) విద్యాసాగర్ (3) సర్వాధికారి. (4) నియోగి మొదలైవి.

మయూరవర్మ భట్టాచార్యులవారును శ్రీశంకరాచార్యులవారును సమకాలికులుగాఁ గనఁబడుచున్నారు. శ్రీమదాచార్యులవా రాంధ్రులని నేనొక్కరుండనే వ్రాయుటలేదు. ఆంధ్రమహాసభవారిచే ప్రచురింపఁబడిన 'ఆంధ్ర ప్రచలనము' అను చిన్నిగ్రంథమున- ప్రథమాంధ్రసభ

యనంతరమందు కాఁబోలును ప్రచురింపఁబడినది.—మఱికొన్ని దంతకథలును, వైవిధమున నే చెప్పుచున్నవి.

ఒకదేశమునుండి మఱియొక దేశమునకు బ్రాహ్మణులుగాని, మరియొకరు గాని వెళ్లినపుడు తమజాతిత్వమును వెంటనే కోలుపోరు. కొన్ని నూఱులయేండ్లు గడచి తమ వేషభాషాదులను, తమదేశమునుగూడ మఱచిపోవుట తటస్థించినప్పుడు మాత్రమే యనేకశతాబ్దములయనంతరమందు నూత్నదేశీయులుగాఁ బరిగణింపఁబడవచ్చును. అట్లు మఱచిపోకుండుటకు దృష్టాంతములుగా నీక్రిందివానిని గ్రహింపవచ్చును.

(1) ఇప్పుడాంధ్రదేశమందున్న ద్రావిళ్లు, అఱవదేశమునుండి వచ్చి యాంధ్రదేశమందు కాఁపురమున్నను వారిపూర్వపునామముచేతనే పేర్కొనఁబడుచున్నారు. వారియందు ద్రావిడాచారములు కొన్ని కనుపట్టుచునేయున్నవి.

(2) మహారాష్ట్రదేశమగు విదర్భదేశము(బేరారు=బీదరు)దేశమునుండి రెడ్లప్రభుత్వకాలములో (౧౩-౧౪ అనంతరకాలములో) నాంధ్రదేశమునకు వచ్చి నిల్చిపోయిన విదర్భజులు (అనఁగా వెలినాటి వైదికులు) తమభాషను దేశమును మఱచిపోయినను, వారి భాషాచిహ్నములు కొన్ని, వారిభాష పూర్వము మహారాష్ట్రభాష యనియును, వారు మహారాష్ట్రులనియును చెప్పుచునేయున్నవి.(ఈవిషయమై నేను గ్రంథమొకటి వ్రాసినాను. అదియు నింకను ముద్రింపఁబడలేదు.)

(3) దక్షిణదేశమునకుఁ బోయిన ఆంధ్రులు ఇంకను తమయాంధ్రత్వమును మఱచిపోలేదు.

త్యాగరాజుగారిని యాంధ్రుఁడనియే యెన్నుచున్నాము. ఈ మహనీయుఁడు సంగీతమందు మహావిద్వాంసుడుగదా.

కాఁబట్టి శ్రీమచ్ఛంకరాచార్యులవారు కేరళదేశమందు జననమొందినను వారాంధ్రులే యని నిస్సందేహముగాఁ జెప్పవలెను.

(4) మతవ్యాపనము; దిగ్విజయము.

శ్రీ కళ్యాణానంద భారతీస్వాములవారిచేత వ్రాయఁబడిన "భారతవర్షసంగ్రహచరిత్రము" నం దిట్లు వ్రాయఁబడియున్నది.

పరమహంసపరివ్రాజకాచార్యవర్యసామ్రాజ్యము

"అఖండవేదమూర్తియననొప్పు కుమారిలభట్టునకు నంత్యదివసంబున బ్రహ్మవిద్య నుపదేశించి, తత్క్షణమునుండి యఖండతేజంబున బ్రహ్మవిద్యావైభవంబును సహస్రముఖంబుల బోధచేసి భారతవర్షమునఁ బ్రజ్వరిల్లిన జైన బౌద్ధాది వేదబాహ్యమతంబుల డెబ్బదిరెంటిని ధ్వంసము గావించి వైదికధర్మమునఁ బ్రసరించిన దురాచారములఁ ద్రోసిపుచ్చి యాసేతుశీతనగమధ్యదేశము దమదిగ్విజయంబుచేఁ బవిత్రముచేసి జగద్గురుండోయను యశమును దిగంతములకు నాచంద్రతారకముగా కోటిసూర్యులతేజంబుపగిది విజృంభింపఁ జేసిన పరమేశ్వరమూర్తి యగు శ్రీశంకరభగవత్పాదాచార్యులు షోడశకలాపరిపూర్ణుండగుపున్నమచందురునిబోలె షోడశవర్షపరిమితవయస్కులై కుమారిలభట్టుయొక్క యాశ్రమమున నఖండయశమును బడసె."

ఈవిషయమును జైనవిజయ మిట్లు వక్కాణించుచున్న

"పశ్చాత్ పంచదశేవర్షే శంకరస్యాగతేసతి, భట్టాచార్యకుమా
దర్శనంకృతవాన్ శివః."

లోకశంకరుండగు నీమహామహునిచరిత్ర మేరికిని నిం నొకవింత గాదు. మహామహుండగు శంకరుండు కోటికిని మధ్యను, సకలదేశంబులందును మూర్తీభవించియుండుట భారతవర్షమున నాసేతుహిమాచలము ప్రతియడుగున నఖండ వైభవంబున ప్రకాశించుచుండ నామహాపురుషునిగూర్చి గ్రంథ రముఁజేయ యత్నించుట హాస్యాస్పదము, కావున నామహా యొక్క సామాన్యవిషయములను అత్యద్భుతకార్యముల నటుంచి ప్ర తపు చరిత్రోపయుక్తమగు విషయముల మాత్రము సూచించు వారము. ఇట్టి మహాకార్యముల నాచరించిన మహాపురుషుఁడీ శరీరమున జనించి భారతవర్షమును బావనముఁ జేసినకాల మత్యల్ప అద్దాని బుధు లిట్లు ప్రశంసించుచున్నారు.

"అష్టవర్షే చతుర్వేదీ, ద్వాదశే సర్వశాస్త్రవిత్,
షోడశే కృతవాన్ భాష్యం, ద్వాత్రింశే మునిరభ్యగాత్.

లోకశంకరునిచారిత్రమంతయు బుధు లీముప్పదిరెండు లలో సంగ్రహముఁజేసిరి. ఈమహానుభావుఁడు కేరళదేశమున గా యను నగ్రహారమున నఖండవేదమూర్తి యగు శివగురునిపుత్రుఁ ఈయన కలి 2593-వ సంవత్సరం బగు (3102—2593=509 క్రీ ర్వము) నందనసంవత్సర వైశాఖ శుక్లపంచమీ భానువారమున పు నక్షత్రమున ధనుర్లగ్నమున నవతరించె. ఈవిషయమును ప్రా విజయ మిట్లు ప్రశంసించుచున్నయది.

"తిష్యేప్రయా ౧త్యనల, ౨సేవధి, ౩బాణ, ౪నేత్రే
యోనంధనే దినమణా వుదదద్భభాజి,
రాధేదితేరుదు వినిర్గతమంగలగ్నే,
వ్యాహూతవాన్ శివగురుః సచ శంకరేతి.

౧. అగ్ని=3. ౨. సేవధి=శంఖాదినవనిధులు=౯. 3. బా
౪. నేత్ర=౨. చివరనుంచి మొదటికి ౨౫౯3.

కలి 2593-వ వత్సరమున నవతరించి యైదవవత్సరమునఁ పనయనుండై యెనిమిదివత్సరములవయస్సు వచ్చువఱకు నా ముల నధ్యయనముగావించి సర్వకర్మసన్న్యాసంబు గావించి నర్మ బున నమలేశ్వరక్షేత్రంబున నుత్కృష్టతమంబగు నాశ్రమంబున విద్యాపీఠమును నెలకొల్పియున్న శ్రీగోవిందభగవత్పాదుల య సందర్శించి వారికడ నాలుగుసంవత్సరములలో సకలశాస్త్రముల సించి యనుజ్ఞవడసి పండ్రెండవ సంవత్సరము పూర్తియైనది మొ నాలుగువత్సరములలోన బ్రస్థానత్రయభాష్యముల రచియించి నాఱవ సంవత్సరము మొదలు ముప్పదిరెండవ వత్సరమువఱకుఁ గల నాఱువత్సరములును భారతభూమినంతయుఁ దమపాదపద్మముల వాగమృతధారలతోడను బవిత్రముఁ జేసె. బౌద్ధాది వేదబాహ్య

డెబ్బదిరెండింటిచే భారతవర్షమున బయలు వెడలిన యధర్మవిప్లవాయువులను బరిశుభ్రముజేసి నేటివఱకు నఖండయశంబున మూర్తీభవించియున్న వైదికధర్మవృక్షంబులను బ్రహ్మవిద్యావనంబులను బ్రతిష్ఠఁజేసెను. ఈమహానుభావుని యుద్యమంబున పద్మపాద, హస్తామలక, తోటక, సురేశ్వరాచార్యాది మహానుభావులు పదునలువురు కృతకృత్యులై నేటికి నఖండయశమును బడసియున్నవారు. మహాశయుండగు శ్రీశంకరభగవత్పాదులు సాంగోపాంగముగ నాలుగువేదముల గ్రహించి యట్టివేదములతత్త్వమును సుకరముగ లోకమునకు వెల్లడియగునటు లప్రతిహతంబులగు గ్రంథరాజముల రచియించి యవ్వాని మహాశయులును బరమహంసపరివ్రాజకులునగు శిష్యులకు బ్రవచనంబు సేయుచు భారతవర్షంబున దిగ్విజయము గావింప నెంచి బయలువెడలి తమ యఖండవిద్యావైభవంబుచే సకలరాష్ట్రీయప్రభువులను సకలవిద్వాంసులను దమశిష్యులనుగా గైకొని యఖండసామ్రాజ్యాధిపత్యమునువహించి వైదికధర్మప్రతిష్ఠకై చేసినయేర్పాటు లేవి యన:—

వైదికధర్మాసక్తులును, తద్ధర్మపరిపాలకులు నగు ప్రభువులు లేమిచేఁ గద యిదివఱకు వైదికధర్మము క్షీణించె. అట్టికొఱఁతను బూర్తి చేయఁ గ్రొత్తవిధమున భారతవర్షీయరాజ్యాంగతంత్రమును సంస్కరించె. కలియుగమునకుఁ బూర్వమునను కలియందు 1050 సంవత్సరముల వఱకును క్షత్త్రియులు పరిపాలనము గావించుచుండెడివారలుగదా. వారలు వైదికధర్మవిదులును, తదాసక్తచిత్తులు నగుటంజేసి సర్వవిధముల ధర్మసంగ్రహమార్గముల ననుసరించుచు నావశ్యకమైనపుడెల్ల కాలములయందు నగ్రగణ్యులగు బ్రాహ్మణులవలన ధర్మమును గుర్తెఱిఁగి ప్రవర్తించుచుండెడివారలు. దానంజేసి బ్రాహ్మణులు తాటస్థ్యమున నుండి తమతమ కార్యముల యథోచితముగఁ జేసికొనుచు గాలమును గడపుచుండెడివారలు. ప్రస్తుతమునన్నో యట్టిపరిపాలకులులేనిచో దేశ మధోగతిని జెంద సిద్ధముగానున్న కాలమున నట్టిదుస్స్థితిని తొలగింపఁ బరిపాలనాధికారమును బ్రాహ్మణులు వహించునట్లుచేసిరి. అదెట్టులనిన ప్రజల యోగక్షేమములఁ గరసి దండనాధికారమును, రాష్ట్రీయప్రభువులకు సర్వవిధములఁ గార్యనిర్వాహకత్వమున జ్ఞానమును, బ్రదర్శించుబాధ్యత బ్రాహ్మణులయందు నునిచె. బ్రాహ్మణులయినను గృహస్థులైనచో రాగద్వేషాదులతో నొప్పియుండుటచే నకలంకముగ నిష్పక్షపాతబుద్ధి జనించుట దుర్ఘటము. కావున వైదికధర్మరక్షణతంత్రమును నడుప నిరీహులును, నిష్కాములును, విద్వాంసులును నగు పరమహంసపరివ్రాజకులను నిలిపి, వారల యాజ్ఞానుసారముగ రాష్ట్రీయప్రభువులు పరిపాలించునటులు నియమించి యొక్కొక్క రాష్ట్రీయప్రభువున కొక్కొక్క పరమహంసపరివ్రాజకాచార్యుని గురువుగ నేర్పఱచి, వారలయాస్థానమునందుండునట్లు శాసించె. అట్టిశాసనమునకు సాక్ష్యముగ నించుమించుగ బ్రతిప్రభునగరమందును నొకరాజగురుమఠమును, రాజగురువును, నేటివఱకును నుత్తరదేశమున గొంతవఱకుఁ జూడగలము. ఈరాజగురువులందఱును దమకు సన్నిహితమగు పీఠస్థానముననుండి యవసరమగు కార్యనిర్వాహకతను గుర్తెఱుంగ భారతవర్షమున వైదికధర్మ[illegible] దుర్గంబులో యననొప్పు నైదుమహాపీఠంబుల పరమహంసపరివ్రాజకాచార్యుల కాకరముగనుండునట్లు ప్రతిష్ఠించె. అవెవ్వి యన:—

(1) కలి 2611 నకుసరియైన క్రీ॥ ము॥ 490-(౪౯౦) సాధారణసంవత్సర మాఘశుక్ల సప్తమియందు ద్వారకాక్షేత్రమున హస్తామలకాచార్యుల యాధిపత్యముక్రింద బ్రతిష్ఠింపఁబడిన శారదాపీఠము.

(2) కలి 2616 నకు సరియైన క్రీ॥ ముందు॥ 485 (౪౮౫) రాక్షససంవత్సర పుష్యపూర్ణిమయందు, తోటకాచార్యుల యాధిపత్యముక్రింద బదరికాశ్రమమున బ్రతిష్ఠింపఁబడిన జ్యోతిర్మఠము.

(3) కలి 2617 నకు సరియైన క్రీ॥ ము॥ 484 (౪౮౪) నలసంవత్సర వైశాఖశుద్ధ దశమియందు పద్మపాదాచార్యుల యాధిపత్యముక్రింద శ్రీజగన్నాథక్షేత్రమునఁ బ్రతిష్ఠింపఁబడిన గోవర్ధనమఠము.

(4) కలి 2618 నకుసరియైన క్రీ॥ ము॥ 483 (౪౮3) పింగళసంవత్సరపుష్యపూర్ణిమయందు తుంగభద్రాతీరమున శృంగగిరి క్షేత్రమున సురేశ్వరాచార్యుల యాధిపత్యముక్రింద, బ్రతిష్ఠింపఁబడిన శారదాపీఠము.

(5) కలి 2620 నకు సరియైన క్రీ॥ ము॥ 480(౪౮౦) సిద్ధార్థినామసంవత్సర వైశాఖపూర్ణిమయందుఁ గంచిక్షేత్రమునఁ దమకు వాసయోగ్యముగా నుండఁ బ్రతిష్ఠించిన కామకోటిమఠము.

ఈ యయిదుమఠము లటుండ నెచ్చటెచ్చట బౌద్ధాదిమతస్థానములుండెనో యచ్చటచ్చట నాబౌద్ధుల పరాభవించి వారలస్థానములయందుఁ బరమహంసపరివ్రాజకులను దుర్మతములు ప్రబలకుండునటులు గాపాడ నియమించె. రాజగురుస్థానంబులును, నితరస్థానంబులును, సామాన్యపీఠములు. పైనుదాహరింపఁబడిన యైదన్నో యధికారపీఠములు. ఇట్టియైదుపీఠములయాజ్ఞల ననుసరించి సర్వజనులు వర్తింపవలయు నను శాసనముచే పరమహంసపరివ్రాజకాచార్యవర్యుల సామ్రాజ్యాధిపత్యమును క్షత్త్రియపరిపాలనస్థానమున నెలకొల్పి, అందులకుఁ దగునియమములను జక్కఁగ నుపదేశించి వ్యవహరింపఁజేసి ప్రతిగ్రామమునందును పీఠశాసనానుసారముగ ధర్మమును బ్రవర్తింపఁజేయ పరిషత్తులను, సభాపతుల నేర్పఱిచె. నేటికిని నవ్వానియొక్క ఛాయలు వ్యవహారమునందు నిలిచియేయున్నవి. ఇట్టి గ్రామపరిషత్తులను, నగరపరిషత్తులను విమర్శింపఁ బర్యటనయతులయందు భారమునిచ్చి, వారలు వత్సరమున నెనిమిదిమాసములుచేయు విశ్వరూపయాత్రయం దక్కడక్కడ వ్యవహారములఁ బ్రత్యక్షముగఁజూచి పీఠములకు నివేదింప నియమించె. ఇట్టి పర్యటన యతులన్నో - బౌద్ధాదివంచకయతులవలె స్వచ్ఛందముగఁ జరింపకుండ - వైదికధర్మప్రయుక్తసన్న్యాసంబును యథావిధిపీఠములకడ దీసికొని వర్తింపవలయు నని శాసించె. ఇట్లు పలువిధంబుల బౌద్ధాధికమతంబులదుర్ణయముల వారించి సన్న్యాసధర్మమును యథావిధిగఁ బ్రతిష్ఠించి వైదికధర్మసామ్రాజ్యమును నఖండయశమునఁ బ్రతిష్ఠించి యప్రతిహతంబును, నఖండమును నగు నేకచ్ఛత్రాధిపత్యముతోఁ గలి 2625 నకు సరియైన క్రీ॥ ము॥ 477=(౪౭౭)వ సంవత్సరమున వారు బ్రహ్మలోకమున జేరిరి. అది మొదలుగ మహమ్మదీయశకము భారతభూమి

యందుఁ బ్రవర్తించునటుల నాజగద్గురుండగు శ్రీశంకరభగవత్పాదులచేఁ బ్రతిష్ఠింపఁబడిన వైదికధర్మసామ్రాజ్యమున భారతభూమి సర్వవిధముల బరిపాలనము చేయఁబడియె. ఇట్టిసామ్రాజ్యచిహ్నము నేఁటివఱకును భారతభూమియందు నిలిచియుండుటచేత నక్కాలమునఁ బరమహంస సామ్రాజ్యము వర్తిల్లె నని యాధునికచరిత్రకారులుగూడ సుకరముగ గ్రహింపవచ్చును. కావున నాటంగోలెననఁగా కలి 2625 నకుసరియైన క్రీ॥ మ॥ 477 (౪౭౭) వ సంవత్సరమునుండి నేటివఱకు నవిచ్ఛిన్నముగ శ్రీశంకరభగవత్పాదపరంపర యభివృద్ధినొందుచు భారతవర్షచారిత్రమును వేనోళ్ల బ్రకటించుచున్నయది. పైనుదాహరింపఁబడిన యైదు మహాపీఠములును ప్రధానస్థానములుగను, రాజగురువులమఠము లుపస్థానములుగను, రాష్ట్రీయప్రభువులు కార్యనిర్వాహకప్రముఖు నించుమించుగ కలి 4302 నకుసరియైన క్రీస్తునకు వెనుక (శకా 1200 (౧౨౦౦) సంవత్సరములవరకును భారతవర్షమంతయును నఖం మగు పరమహంసపరివ్రాజకాచార్యసామ్రాజ్యముచే నకలంకముగఁ బ పాలింపఁబడెనని నిస్సందేహముగఁ జెప్పనగును. ఇట్టి యఖండసామ్రా మున రాష్ట్రీయప్రభువులచరిత్ర మంతరించినదని యోజించుట గూ నొక యవివేకంబ. ఇక్కాలమున పీఠపరంపరయందుఁ గ్రమముగ సామ్ర జ్యమును జేసికొనినవారలనామములు పీఠములయందు నిరంకుశముగ కె కొలుపఁబడియేయున్నవి. గ్రంథవిస్తరభీతిచే నట్టిపీఠపరంపర నిప్పు నుదాహరించుటు విరమించితిమి.

రాటపు గీతికలు

సోమంచి సూర్యనారాయణశర్మ గారు

శీలమును గాపాడు నెనఁగున్-శ్రీలఁ గడు నీ మేలిరాటము
నూలువడుకుము నూలువడుకుము-ప్రాలుమాలక సోదరీ
కాటకంబుల దాటుటకు నిదె-మేటిసాధన మింక సందియ
మేటికని మాటికిని పెద్దలు-చాటుచుండిరి సోదరీ
పారతంత్ర్యముఁ బారద్రోలియు-భారతావనిఁగావఁ బ్రబలా
ధార మీరాటంబె యనుచు-న్నారు ధీరులు సోదరీ
నల్లవారల నుద్ధరింపఁగ-నిల్లిదే సాధనమటంచుఁ బ్ర
ఫుల్లచంద్రుఁడు చేయు బోధలు-తెల్లమయ్యెనె సోదరీ
కదురు చల్లగ నున్నచో నేఁ-గదలుతును గోల్కొండ నని యొక
ముదిత మును పాడెనఁట యర్థము విదితమయ్యెనె సోదరీ
శుక్రశిష్యుల జఱచు నాహరి-చక్రమే యీరాటచక్రము
అక్రమముఁగు విక్రమంబుల-నడఁచివేయును సోదరీ
కదురుకవ్వము లాడుచుండెడు-సదనమున నేవేళ నిందిర
కుదురుకొను నను సూక్తిభావముఁ-గూర్మి నెఱుఁగుము సోదరీ
అల్పముగఁ దలఁపకుము నీ యిల-వేల్పు రాటము భద్రరీతిని
నిల్పి భారతమాతృయశమును-నిల్పఁ దివురుము సోదరీ
ముతుకనూ లని కొతుకకుము నీ-వతిప్రశస్తపుసరణి నేర్పుతో
సతము పనిచేసిన వడుకనే-రుతువు శీఘ్రము సోదరీ
తెలివితేటలు పూన్కి కరకౌ-శలముఁ బలువురు గాంచి యలరఁగ
నెలవు వడుకుము [illegible] విడు మీఁక-నలసబుద్ధిని సోదరీ

సాంఘికదురాచారములు

తల్లాప్రగడ వెంకటేశ్వర రావు గారు

ఏదేశముగాని, యత్యున్నతదశలో నున్నది యనగా, నాదేశపు ప్రజలు యావన్మంది, యెల్లపుడు సంతుష్టాంతరంగులై, యెట్టి యిడుమలబడక, తమజీవితమునందలి నిజార్థమును తెలిసికొని, కాలము గడుపుచుండుటయే యని యర్థము. ఎప్పుడు వా రసంతుష్టులై మెలగుచు, కష్టములపాలై, ధర్మవిదూరు లగుచుందురో యప్పుడే, నాదేశము మిగుల హీనస్థితియం దున్నదని వేరుగ చెప్ప నవసర ముండదు. ప్రాచీనకాలమందు ఋషులు, జాతులను, కొన్ని సంఘములుగా విభజించి, ప్రతిసంఘమునకు, కొన్ని నియమముల నేర్పరిచి, యానిబంధనలకు వ్యతిరేకముగ ప్రవర్తించినయెడల సంఘమునుండి బహిష్కరించుచు వచ్చుచుండిరి. మఱియు వా రానిబంధనలను నాయా కాలానుసరణి నేర్పరచిరి. వానిని మనము యీకాలమునకు సరిపడులాగున, మార్చుకొననియెడల, సంఘమునకే ముప్పువాటిల్లు సూచనలు కనుపట్టుచున్నవని చెప్పకతీరదు. ఇప్పుడు, మనము మనసంఘమున నుండు దురాచారము లేవియో, యిప్పు డవి మార్చుటకు గలకారణము లెట్టివో మార్చిన కెట్టి యవకాశము లైనకలవో లేవో, యించుక విచారించుట మనకర్తవ్యము. అందులో ముఖ్యమగు వాటిని యీక్రింద పొందుపరచుచున్నాఁడను:

బాల్యవివాహములు

చాలకాలమునుండి మనమీ ఘోరపాతకమునకు నొడిగట్టుచున్నామని వ్రాయ సాహసించుచున్నాఁడను. ఏదేశమునకుగాని, యేజాతికిగాని, యేకుటుంబమునకుగాని, స్త్రీలవలననే, ప్రతిష్ఠ గాని యప్రతిష్ఠ గాని సంభవించుట తథ్యము. వారు శక్తిస్వరూపిణులు. అట్టి స్త్రీలను మనమే దుర్మార్గదారులకు త్రిప్పి, మనపూర్వపుస్త్రీల ఔన్నత్యమునకు భంగము తెచ్చినవార మగుచున్నారము. పలుతావుల మనము కనిపెట్టున దేమన, నీబాల్యవివాహమువల్ల, భార్యాభర్త లిరువుర కన్యోన్యప్రేమాతిశయములు లేకపోవుటయే. కారణ మేమన, వారి చిన్నవయస్సు నందే, అనగా, భర్తయన నెవరో, భార్యాభర్త లిరువురకుండు సంబంధ మెట్టిదో, తెలియకమునుపే, వివాహములు చేయుట సంభవించుటయు, వయోవిద్యారూపములయం దిరువురు హస్తిమశకాంతము పోలిక గలిగియుండుటయు యిత్యాదిగాగల కారణములు సమకూడుచున్నవి. ఇందువలనవారు తమధర్మపథమునుండి పతితు లగుట సంభవించుచున్నది. ఇదియునుగాక, దీనివిషయమై, పత్రికలమూలమునను, కరపత్రములమూలమునను, ప్రచురణ జరిగియు కొందఱువ్యక్తులకు స్వానుభవమునకు వచ్చియు, దేశభాగమున చాలవరకు, యీదురాచారఫలితమును గాంచియు, యింతవరకు సోదరు లాచరణకు తీసికొనిరాక పోవుట కడుశోచనీయము.

స్త్రీలకువిద్య

ఈ విషయముపై పలువురు పలువిధముల నభిప్రాయములకు లోనయి, వారికి తోచినరీతిగా దీని నాచరణలోనికి తీసికొనివచ్చుచున్నారు. స్త్రీల కెట్టి విద్య కావలె ననియే ప్రశ్న. వారివిద్య యెప్పుడును, ముందువారు జరుపబోవు ఆశ్రమమునకు తగురీతి నుండవలె నని నాయభిప్రాయము. పురుషులమగు మనము, విద్య నభ్యసించి (ప్రస్తుతవిద్యావిధానమునందు లోపము లున్నప్పటికిని) ఒకప్పుడు గాకపోయిన, మరొకప్పుడైనను, మన ఆదర్శకపురుషులను జ్ఞప్తికి తెచ్చుకొని, వారి ననుసరించుటకు ప్రయత్నింతు మనుట సత్యము. అటులే స్త్రీలుకూడ తమపూర్వపుస్త్రీలవర్తనములను మనస్సునం దిడుకొని, తమ ఆశ్రమధర్మమును నెఱవేర్చుకొనెద రనుట వాస్తవము. కనుక నీతిదాయకమగు విద్య వారికి గఱపవలసియున్నది. భగవంతుని దృష్టికి నందఱు సమానులు. వారివారి కర్మానుగుణముగ మరల జన్మము లెత్తుచుందురు. అందుకొఱకై తమజీవితమునందలి యథార్థమును తెలిసికొని ప్రతిమానవుడును ప్రయత్నింపవలసియున్నది. తమలోనణగియున్న జ్ఞానతేజస్సును, విద్యయనుదానిచే వృద్ధిచేసి, కర్మకు గడంగవలసియున్నది. ఇదియే పశువులకును, మనకు నుండు భేదము. సోదరీతుల్యలగు మనస్త్రీలకు విద్య రానియెడల వారుకూడ, పశువులు పక్షులు మొదలుగాగల తిర్యగ్జంతువులతో సమానమేకదా! కాన వారివిద్యకై తగురీతిని మనము ప్రయత్నింపవలసియున్నది.

కట్నములు

భారతావనియందలి ప్రజలు చాలవఱకు ప్రతివిషయములోను వ్యామోహమునఁబడి తాము మోసపోవుచున్న సంగతికూడ గుర్తెఱుంగరుకదా! ఈదేశమున, నందులో ఆంధ్రావనియంతటను, కట్నమనెడి మహాపిశాచము కొంతకాలమునుండి స్థిరస్థాయియై, ప్రజలను ఒకకొననుండి, పిప్పి పీల్చివేయుచుండ, సామాన్యులందఱు దానివాతబడి, చివరకు తినుటకుతిండికూడ లేక, అల్లల్లాడుచుండ, కనివినియు, నాయకులును, సంస్కర్తలుకూడ, తమకు గాదన్నట్లు, మౌనముద్రను దాల్చియుండుట, కడు శోచనీయముగ నున్నది. బహుశః సంస్కర్తలందఱు ఏకోన్ముఖులై! దేశమున, సంపూర్ణస్వాతంత్ర్యము కలిగినగాని, తమసమస్యలు ఫలోన్ముఖమునకు రావని తలచి, తదభిలాషులై, పని చేయుచుండవచ్చును గాని, సంపూర్ణమగు హక్కు కలిగినను, దీని కొకశాసన మవసరము లేదు. ఇది ప్రతివ్యక్తికిని సంబంధించిన విషయముగాన వారివారి మనస్సులు పరివర్తనము నొందిన చాలును. ఈకాలమున విదేశవస్త్రమునందు, వ్యామోహ మెటులు తగ్గుచున్నదో, యటులనే,

కట్నములందును వ్యామోహము తగ్గుననుటలో నాశ్చర్యముండబోదు. అందులకై ప్రజలకు తగు రీతిని ప్రబోధము అవసరమై యున్నది.

ఈ కట్నమనెడి మాట తలఁచుకొనిన గుండె ఝల్లుమనుచున్నది. దీనినిగురించి వివరించుట అనవసరము. అయినను, ఒక చిన్న సంగతి జూచెదము. సాధారణుఁడగు మానవుఁడొకఁడు, ఏతాలూకా ఆఫీసులోగాని లేక మరి యేయితరడిపార్టుమెంటులో గాని, ఒక గుమాస్తాగా నుండి నెలకు 35,40 లు తెచ్చుకొనుచుండె ననుకొందము. ఇతనికి ఇదితప్ప మరియేయితరఆస్థులుగాని లేవని తలపుఁడు. ఈ కఱవు కాలములో, ఈ స్వల్పపుసొమ్ముమీద ఆధారపడి ఉదరపోషణము గావించుకొనుటయే మిగుల కష్టతరముగ నుండును. ఇటులుండ, మానవ ప్రకృతి గాన, ఈతనికొక ఆడశిశువు కలిగినయెడల అంతటినుండి ఏమని తలపోయును? "ఈ శిశువునకు క్రమేణ వయస్సు రాగలదు. పదిసంవత్సరములు వచ్చుసరికి వివాహము చేయవలెను గదా! మనము కట్న మేమియు నియ్యలేము. ఏమాత్రమయినా అథమము 500-0-0 అయినా యిచ్చినగాని సామాన్యుఁడయినా రాడు. ఇది ఎటులు పొసగును దైవమా!" యని కుందసాగును. అంతటినుండి తాము ఒకపూట తిండిమానియో, లేక, ఒకప్రక్క కాల్చుకొనియో కొంతసొమ్ము సేవ చేయసాగును. ఇటుల ఎన్ని సంవత్సరములు కష్టపడిన అతనియొక్క యిక్కట్టు లీడేరును? అతనిజన్మ మంతయు యిటుల సాగవలసినదేనా! దేశీయులారా! మన కీ చిన్న విషయము చాలదా! అనేకసంసారములు ఈకట్నములవలన దివాలా తీయుచున్నవి. అదియును గాక, యీ వివాహములలో నింకను, దుర్వ్యయములు మానుటలేదు. ఇదియంతయు మనసంఘమునకుండు స్వయంకృతాపరాధమేయనినమ్మెదు. ఎందుకు మీర లీదుర్వ్యామోహమున బడియెదరు? ఎవరైనను సరే, నేను యిప్పటినుండి కట్నము నియ్యను" యని ప్రతిజ్ఞ జేసికొనవలయును. ఇతరు లెవరైనా, తిరుగ నిట్టిదుర్వృత్తిలో పడుచుండినయెడల వారి ఇట్టిపనిలోనికి దిగకుండనట్లుగా బోధించవలెను. అప్పటికీ వినని యెడల బహిష్కరణాయుధము ప్రయోగించవలెను. తప్పదు. ఇప్పటికైనను మేలుకొనుడు! ఆంధ్రమహాజను లందఱు మహాసభలు, రాష్ట్రీయ సభలు జరిపినచోటుల నెల్లడను, రాజకీయవిషయములతోపాటు యీ సాంఘికసమస్య ముఖ్యముగా జర్చింపఁ ప్రార్థిస్తుయున్నాఁడను.

దీనసంరక్షకుఁడు

పొన్నలూరి నరసింహము గారు

ధనముం గూర్పఁగ నెంచి కొంద ఱిల యే♦ధర్మంబులన్ జేయకన్
తనవారంచును పేదలంచును దయా♦దాక్షిణ్యము ల్వీడి తీ
రని కష్టంబులఁ బెట్టి లోకు లతిచి♦త్రం బంద వే దుఃఖభా
జనమౌ ద్రవ్యముఁ గూర్తు రెందులకొ? కృ♦ష్ణా! దీనసంరక్షణా.

మ. 'బలవంతుండను నే' నటంచు మదిలో ♦ భావించి గర్వంబునన్
యిలలో నందఱి నన్నిమార్గములఁ దా ♦ హింసించు దుష్టాత్ముఁ డెం
దులకు న్గాక దురంతకష్టములఁ బొం♦దు న్గాన శాంతంబుమై
తల నే వాల్చి మెలంగ మే లిల ముకుం♦దా! దీనసంరక్షణా.

మ. అనఘా! యంగవిహీనులై నిరతమున్ ♦ యత్యాపద నొంది కూ
డును గుడ్డన్ గడియింపలేక నతిగో♦డుం జెందు నాపేదలం
గని కారుణ్యము మీఱ శక్తికొలదిం♦గా సత్వరం బిచ్చు బు
ద్ధిని నాకిమ్ము సతమ్ము సత్కృపను తం♦డ్రీ! దీనసంరక్షణా.

మ. వరదా! దుష్టులమైత్రిఁ జేయకను నీ♦వారిం సదా చేరి ని
ద్ధర సత్కార్యము లాచరింప నతిశ్రద్ధన్ నాద సద్ధర్మముల్
జరుపంగా నిడు మంచిబుద్ధి యని యాసన్ ♦ వేఁడుచున్నాఁడ నీ
కరుణన్ నా పయిఁ జూపవే భువనర♦క్షా! దీనసంరక్షణా.

మ. ధనవంతుం డెది చేసినన్ యదియె స♦త్యంబంచు మోమోటమిన్
జనముల్ వాకొనుచుండ్రు లోకమునఁగృ♦ష్ణా! దాని నేనేకొన
ధనహీనుం డొనరించినన్ గని మహా♦దర్పంబునన్ యోర్వలే
కను శిక్షింతురు పాడియే? కుజనశి♦క్షా! దీనసంరక్షణా.

అమృతాంజనము
అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవివంటిది.
చక్కని డబ్బీలో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే] [6, తంబుశెట్టి వీథి, మద్రాసు

The Panchama Association - Ellore



ఏలూరు ఆదిమాంధ్రసంఘము

M. & S. M. Head Office New Buildings-Madras



మదరాసు రైల్వే నూతన ప్రధానకార్యాలయము-చెన్నపురి

Esplanade Row - Madras



ఎస్ప్లనేడు రో - చెన్నపురి

The Andhra Youngmen's Association, Kharagpur



ఖరగపురము ఆంధ్ర యువజనసంఘము

జాతీయవిద్యావిధానము

పోతాప్రగ్గడ నరసింహం గారు

ఉ. చెప్పఁగలేము హిందువులు । చేసినకర్మ మదేమొ సర్వదా
ముప్పదిమూఁడుకోట్ల సుర । పుంగవులన్ భజియించునట్టి యా
ముప్పదిమూఁడుకోట్ల జనమున్ । వశులై రొక యేడుకోట్లకున్
గుప్పున దోమకుత్తుకను । గుంజరయూధము చొచ్చు కైవడిన్.

ప్రజలయందు వైరములను రూపుమాపి, ఐక్యభావమును గల్పించి, వర్తకవ్యాపారముల వృద్ధిపఱచి, పాలనశక్తుల బెంచి, అగత్యములగు మత, సాంఘిక, రాజ్యాంగార్థికవిషయములను నిర్ధారణ చేయునదియే జాతీయవిద్య. దేశీయులభౌతికనైతికాధ్యాత్మికసంపత్తును పెంపొందించునదియే జాతీయవిద్య. సృష్టివైచిత్ర్యముం జూచి బెగడొందక, ఇంద్రియగ్రహణప్రపంచమే యథార్థమని మోసపోక, నిర్మలజ్ఞాననయనంబున సర్వంబును ఆత్మమయంబుగ నెఱుంగుచు, యోగాభ్యాసముచే నానారసభరితమైన విశ్వరూపంబు లోనం గనుంగొను దివ్యసామర్థ్య మీ ఆర్యభూమియందుఁ గాక యొండెడ వెలయలేదు. అట్టి ఆర్యవిజ్ఞానమును స్వస్థానమందు పునరుద్ధారణ జేయుటయు నవనాగరకతయందలి ముఖ్యాంశములతోడ సమన్వయముం జేయుటయు జాతీయవిద్యయొక్క ప్రథమప్రయత్నము. ఇటులు నూతనముగ నేర్పుజ్ఞానము పూర్వసందర్భముతోడ వికటము గాకుండ జూపవలయును. పాశ్చాత్యవిజ్ఞానము పంచేంద్రియవ్యాప్తము. రాగరసప్రధానము. వాంఛలను నింపి పెంపుఁజేయునది. విశ్వమును గెల్చి వశీకరణముం జేయనెంచు గొప్పశక్తి కలది. భగవంతునికొఱకు బహిఃప్రపంచమును శోధించు మహాపౌరుషము గలది. నెమ్మది విశ్రామము మౌనము మున్నగు సుగుణములకిక్కడ చోటు లేదు. ఆర్యవిజ్ఞానము శాంతిరసప్రధానము. ఇంద్రియనిగ్రహమున జ్ఞాననయనంబున విశ్వమంతయు మానససంకల్పముగ నెఱింగినది. భక్తిరసంబున సృష్టియందలి మాధుర్యముం గ్రోలినది. చిత్తశుద్ధిచే నాత్మజ్ఞానముం బడసి నిశ్శ్రేయసపరమానందమును గుర్తెఱింగినది. ఇట్టి ద్వివిధపరిజ్ఞాన సమాశ్రయము, జాతీయవిద్యాలయములయందు చూపట్టవలయును. ప్రస్తుత మక్కడక్కడ స్థాపింపబడిన జాతీయకళాశాలలలో ననేకమంది యుపాధ్యాయు లనర్హులుగ నున్నారని వ్రాసినందులకు మన్నింతురుగాక. విద్యాబోధనము మహత్తరమగు కార్యములలో నొకటి. పారమార్థికచింతతో నీఘనకార్యమునకు దొడంగిన బోధకుడే బోధకుడు. అట్టి గురుసమ్ముఖమునఁ బఠించినశిష్యునకు లభించిన విద్యయె విద్య. గురుశిష్యుల మనంబులు కళంకరహితములై యుండునపుడె బోధనామహాకార్యము సఫలమగును. విద్యాబోధనాసమయము ఆత్మతో నాత్మ సంభాషించుపవిత్రసమయము. ఇట్టిసమయమున గురుశిష్యులలో చేరి మనంబుగాని హేయమగుతలంపులకు లోనయ్యేనేని యీపవిత్రకార్యమునకు విఘ్నము గలుగును. శిష్యుని మనోనేత్రమునకెపుడును గురువుయొక్క విద్యాసంపత్తి లోతు తెలియని మహాసముద్రమువలె మహాకారమును దాల్చియుండవలెను. ప్రాచీనగురుశిష్యసాంప్రదాయము జ్ఞప్తికి రావలె. బాలకుని మనఃకుసుమమును వికసింపజేయుట తన ముఖ్యధర్మమని యితడు గుర్తెఱుంగవలయును. భారతజాతీయజీవనము చిరకాలము నిద్రావస్థం దగుల్కొనినది. కళలు తేజోహీనములై క్షీణించినది. కళలు జీవపోషకములు. కళావికాసమే సౌందర్యము ప్రకృతిసౌందర్యమయము జాత్యభ్యుదయమునకు, చిత్రలేఖనము వర్ణలేపనము, జీవకళలు, తత్పునర్వికాసప్రకాశ మాశ్యకము. అదియు జాతీయవిద్యలో నొకఅంగము. హిందూదేశముయొక్క ప్రాచీనౌన్నత్యము సంస్కృతభాషామూలకముగ తెలియుచున్నది. సంస్కృతభాష సూర్యప్రభవలె శాశ్వతమై ప్రకాశమానమై వెలుఁగుచున్నది. హిందూదేశమున ప్రపంచోత్పత్తిస్థితుల నభివృద్ధికి దెచ్చుటకుగూడ తపఃప్రభావిలసితులు బహుళప్రయత్నములు గావించిరి. ఋషు లైహికాముష్మికబోధకులుగా నుండిరి. సంస్కృతభాషావిషయము లిప్పుడు సర్వప్రపంచపర్యటనము సల్పుచున్నవి. బుద్ధిబలము గలవారి కది కామధేనువువలె ఫలించుచున్నది. హిందూదేశమునకును సంస్కృతభాషకును అవినాభావసంబంధము తత్కారణముచే సంస్కృతము జాతీయవిద్యావిధానములో ముఖ్యాంగముగ నుండవలెను. సార్వజనికభాష హిందీయును, మాతృభాష ఆంధ్రభాషయును, విధాయకము లగుటచే జాతీయకళాశాలలలో, ముఖ్యముగా నేర్పవలెను. సాధ్యమగునంతవఱకు కళాశాలలు, పత్తనములమధ్య నుండక సుప్రసిద్ధము లగు నదీతటములను విశాలమగు ఆరామములలో నిర్మింపఁబడి అభిరమ్యములుగ నుండవలయును.

విద్యావిషయమైన యోకద్వయములును యూరపుఖండమున చాలవరకు దృప్తికరముగనే పరిష్కరింపబడినవి. కారణము అక్కడ పాలకులు పాలితులు ఏకజాతీయులు. ఇక్కడనన్నో పాలకులు విజాతీయులు. తత్కారణముచేతనే ప్రస్తుతప్రవిద్యావిధానము ఆర్యజాతిని మధ్యయుగంబునాటి హీనసత్వముకంటె నధోగతిలోనికి దెచ్చుచున్నది.

ప్రపంచమంతయు పశ్వావస్థలో నుండినప్పుడు ధనాగార మని జగద్విఖ్యాతిని గాంచిన భారతవర్షము నేడు చిన్నయినుపముక్కకు పరుల నాశ్రయింపవలసివచ్చెను. భరతఖండమునందు సహజసంపదలకు లోటు లేదు. బొగ్గుగనులు లోహపుగనులు వజ్రపుగనులు బంగరుగనులు గలవు. అటవీపదార్థములు గలవు. జలాశయములు గలవు. కాని వానివికాసము బాగుగ జరుగుటలేదు. భరతఖండమునందలి కర్మకారులకు వంశానుగతంబైన నైపుణ్యము గలదు. కర్మకారులు సామాన్యముగ పాశ్చాత్యదేశములందువలె భోగపరాయణులు గాక నిగ్రహగుణశీలురు. జనులకు వంశానుగతంబైన కర్మకౌశలము గలదు. ప్రజలయందు విశిష్టమైన కర్మకౌశలమును దేశవికాసమునకు వినియోగపడునటులు పనిపూనుట ముఖ్య ధర్మము. ఆర్యావర్తమును తొల్లింటియౌన్నత్యమునకు దీసికొని రావలెనన్న మన బాలురకు నిజమైన దేశచరిత్ర నందజేయవలెను. ఏచరిత్రములు, భారతజాతీయహృదయమును బహిర్గతము గావించుచున్నవో ఆచరిత్రములనే జాతీయకళాశాలలవారు సంపాదింపవలెను. అట్టి గ్రంథరాజములు భారతభాగవతరామాయణము లని ప్రఖ్యాతి గాంచినవి. తద్గ్రంథములను బోలిన యుత్కృష్టగ్రంథము లెందును కానరావు. రుద్రమదేవి, మీరాబాయిలచారిత్రముగాని రసపుత్రుల శౌర్యధైర్యవీరోద్రేకములు గాని రాణాప్రతాపసింగునుగూర్చిగాని శివాజినిగూర్చిగాని, ఆధునికచరిత్రబోధకగ్రంథములలో నొకవాక్యమైనను చెప్పకుండుట కడుచోద్యము. మతోద్ధారకుల మహాప్రబోధముచేత పతివ్రతాశిరోమణుల పాదధూళిచేత కవిశిఖామణుల కవితానైపుణ్యముచేత వణిక్సంఘాగ్రేసరుల వాణిజ్యనైపుణ్యముచేతను, విశ్వమున కంతకును దిగ్భ్రమను గల్గించిన భారతవర్షము నేడు ప్రతినిత్యము. జ్యూసెస్సు, నెపోలియన్, షేక్సుఫియర్, టాలస్టాయి విక్టోరియాల నామములనే స్మరించు, పుత్రులను గనుట పూర్వజన్మకృతఫల మనవలెనో మరేమనవలెనో దెలియకున్నది. పాశ్చాత్యఖండముల చరిత్రములు చదువవలసినదే. అందు తప్పులేదు. కాని తనమాతృదేశచారిత్రమును విపులముగా వల్లెవేయుచు దానిప్రక్కను అన్యదేశీయులచరిత్ర పఠించుట బాగు. జాతీయకళాశాలలలోని తరగతులుగూడ ప్రభుత్వపు కళాశాలలవలె నాలుగు ప్రాకారములమధ్య బంధింపబడుట వెగటుగ దోచును. బాహువీర్య మభివృద్ధిచేయు, శరీరవ్యాయామము ప్రస్తుతము స్థానభ్రష్టమైయున్నది. అరగంట నడచిన, ఆయాసము. పావుగంట పరుగెత్తిన [illegible] పోదుము. పుస్తె - పుడక - పూస, అమ్మి, ముష్టి నష్టి యెత్తి [illegible] చేరి పట్టణవాసకాపురము చేసి, యిల్లుగుల్లచేసి, భోగులెల్ల జోగులగుచున్నారు. ప్రస్తుతవిద్యావిధానములో మన హిందూ మతమునకు స్థానము లేకుండుటచే, ఆకార్ఖానాలలో తయారైన, యువకుల [illegible]రకు, తన్మతమునందు గౌరవము నమ్మకము శూన్య మగుచున్నది.

జాతీయకళాశాలలలో చిత్తహస్తంబులవృత్తులకు సంయోగము గల్పించువిద్య నొసంగవలెను. చేతికిని, కంటికిని, మనస్సునకును [illegible]నంబగు శిక్ష నొసంగెడు విద్యయె మనకు సరియైనది. ఇట్టివిద్యవలన ధైర్యము - సాహసము - నూతనస్థితిగతులనుండి జయము గైకొనుటకు గావలసిన సద్యస్సంసిద్ధత - కుశాగ్రబుద్ధి మున్నగు సుగుణములు తిరిగి విజృంభించును. పట్టువిడువక యెదిరించుచున్న జాతీయవి[illegible] విధాన మంతయు దేశభాషలలో జరుగవలెనుట కెట్టి అభ్యంతర ముండనేరదు. అది సర్వజనాంగీకృతమే. జాతీయకళాశాలలు ప్రా[illegible]కాలపు గురుకులవాసపు పద్ధతి నవలంబింపవలెను. గురువునకును శి[illegible]నకు నెక్కువ సంబంధ ముండవలెను. గురువు కేవలము దనయుపదేశములచే శిష్యునకు బోధించుటయే గాక, స్వార్థత్యాగాది గుణములచే శిష్యునకు ఆదర్శకుడుగ నుండవలెను. జాతీయకళాశాలలకు [illegible]నంతవరకు మానవసంబంధములయొక్క విలసనమున కవకాశ ముండవలెను. ప్రస్తుతము నాగరికత వృద్ధినొందుచున్న స్థలములు పురా[illegible]హాసప్రసిద్ధరంగంబులకు దూరంబులై వెలసియున్నవి.

వేయేల? అడుగంటి పోయిన ఆర్యమతమును - దగ్ధమైపో[illegible] దేశచరిత్రమును - పటాపంచలై పోయిన పరిశ్రమలను - [illegible] పోయిన దేహపటుత్వమును - బూడిదపాలైన భౌతికవిద్యను - [illegible] పాతాళమున కరిగిన ఆధ్యాత్మికజ్ఞానమును - పునరుద్ధారణచేసి [illegible] తొల్లింటి ప్రతిభను కాపాడుట భారతీయుల ధర్మము బలహీన[illegible] భూస్థలిని స్థానము లేదని గ్రహించి జాతీయవిద్యావిధానమును స్థా[illegible]మున కందుబాటుగ నుండునట్లు చేయ దేశీయులందఱును ప్రా[illegible]

తామరతైలము
తామర తీట దురద మొదలగువాటికి మంచి మందు
డబ్బీ 1-కి వెల అణాలు 0-6-0 మాత్రమే డజను 1-కి రూ 4-0-0 మాత్రమే
109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి. అమృతాంజనం డిపో, 7 తంబుశెట్టి వీధి, మద్రా

జిహ్వ

తల్లాప్రగడ సూర్యనారాయణ రావు గారు

జిహ్వా నీకేల వచ్చె ♦ నీచేటు కాల
మేది చూచిన బాపంబు ♦ నీది కాదె?
పాపముల కన్నిటికి ♦ నీవె ప్రోది వౌదు
ఇంద్రియోద్రేకమే గదా ♦ యొసఁగఁజేయు
పాతకము లెన్నిటి నయినఁ ♦ బాలుగొనఁగ.
నీవు పాల్గొనకుండిన ♦ నేడనుండి
గలుగు నుద్రేక మింద్రియ♦గ్రామములకు
తిన్న తిండియె కాదె యు♦ద్రేకమునకు
నింద్రియ ప్రాభవమునకు ♦ హేతు వరయ
నియమ మాహారమున గల్గి ♦ నెగడు నెడల
నింద్రియమ్ముల కుద్రేక ♦ మెసఁగు నొక్కొ?
కంటి కగపడినది యెల్ల ♦ పంటనూదఁ
దలఁతు వే మిది ♦ ప్రీతి యొదవినఁ జాలు
క్షుత్తుతోఁ గూడఁ బనిలేదు ♦ క్రూరముగను
బట్టి తిందువు పడఁగొట్టి ♦ ప్రాణివితతి
నేడఁ గన నీదుకోర్కె ♦ చెల్లించుకొఱకె
జగతి యత్నము లన్నియుఁ ♦ జరుగుచుండు.
పశువితతి మాట యట్లుండ ♦ ప్రాజ్ఞులైన
బుద్ధిజీవులు గూడను ♦ శుద్ధిబద్ధ
మించుకంతయు లేకుండ ♦ నెసఁగుచుంద్రు
పశువులే మేలు ♦ వీరలభంగి గనిన
కడుపు నిండిన నవి ♦ యొండుఁ గదలఁబోవు.
దినములును హాయనములును ♦ దిండికొఱకె
పడఁగ నేరవు తిప్పలు ♦ బహువిధముల
కడుపు నిండిన నవ్వి ♦ సుఖంబు గాఁగ
గాఢముగ నిద్రపోయెదుఁ ♦ గదలకుండ
నెపుడు లభియింపకుండిన ♦ నపుడు పడెడు
బాధయే తప్ప నితరంపు ♦ బాధ లేదు.
ఐహికసుఖంబు లయ్యవి ♦ హాయిగాఁగఁ
బొందు చుండెదుఁ; బొందవు ♦ ముందుబాధ
యొదవుదానితో సంతుష్టి♦నొందుచుండి
మనుజు లటుగాదు ♦ తిన్నగఁ దిండి దినక
యున్న వేళలఁ గూడను ♦ నున్నయంత
సకలబాధలు పడుచుంద్రు ♦ సంతరింప
రేపటికి దాఁచియుంచంగ ♦ రేపుమాపు
దేవుఁడిచ్చినదానితో ♦ దృప్తిపడక
దేహసౌఖ్యంబులకు వేఱె ♦ తెన్ను గనక
కృత్రిమోపాయములను ♦ భజియింపరెన్నొ.
వానికోసము పడరాని ♦ పాట్లుపడుచు
నైహికముగూడ లేకుండ ♦ నలరుచుంద్రు
పరసుఖముమాట చె♦ప్పంగవలెనె యింక
దాని తలఁపైన జొరనీరు ♦ మానసమున
అంగముల నెల్ల ♦ నీవు గుహ్యాంగకమును
పాపకర్మలలో నెల్లఁ ♦ బాపకర్మ
లందునను నీవు ప్రథమ♦గణ్యవు నిజంబు
వినదియుఁ గానిదియుఁ గూడ ♦ నారగించి
యఘములకుఁ ద్రిప్పుచుందు ♦ గుహ్యాంగకమును
గట్టుదిట్టములకు నీవు ♦ కట్టువడిన
నైహికాముష్మికములును ♦ నమరుగాదె
ఆధియును వ్యాధియును♦గూడ నైనయపుడు
కానియపుడును దినుటచే ♦ కాదె గలుగు
రోగులందఱు నిను ♦ ముందు గాన నందు
లావునలమును నీనోటు ♦ నట్టె గొట్టి
నీటితో నిన్ను సరిఁబెట్ట ♦ రోటు! ఇంక
మంతరింపంగ జేయఁగ ♦ నాడనాడ
గాలితో నిన్ను గడతేర్చ ♦ గాంత్రు ముక్తి.

మోహినీతైలము

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది 5 తులముల సీసా 1-కి 0-12-0

అమృతాంజనము డిపో. బొంబాయి లేక మదరాసు

రక్తభ్రమణ సిద్ధాంతము

శ్రీ రంగం సంగమేశ్వర శాస్త్రి గారు

మనుష్యశరీరమందు రక్తముయొక్క భ్రమణమును గురించి ఆయుర్వేదవిద్వాంసులలో కొందరికి భిన్నాభిప్రాయమున్నట్లు కనబడుచున్నది. వీరిలో కొందఱు రక్తమునకు చలనమే లేదనియు, చలించునది వాయువుమాత్రమే ననియు మఱికొందఱు రక్తమునకు చలనము గలదుగాని భ్రమణము లేదనియు అభిప్రాయపడుచున్నారు. ఇప్పటి పాశ్చాత్యతంత్రములనుబట్టి రక్తమునకు చలనమును, భ్రమణమును గలవని సర్వసమ్మతము. రక్తచలనభ్రమణములను గురించి ఆయుర్వేదతంత్రాభిప్రాయములను కొంచము విమర్శింతము:
(1) రక్తముయొక్క పూర్వరూపము రసము అనబడును. ఈ రసోత్పత్తిని గురించి సుశ్రుతమం దిట్లు వ్రాయబడియున్నది.

“సమ్యక్పరిణత స్యాహారస్య య స్తేజో భూతస్సారః పరమసూక్ష్మ స్స రస ఇత్యుచ్యతే. తస్య హృదయం స్థానం సహృదయా చ్చతుర్వింశతి ధమనీ రనుప్రవిశ్య కృత్స్న శరీరం ఆహారహ స్తర్పయతి వర్ధయతి ధారయతి యాపయతి జీవయతి చ”

బాగుగా పక్వమగు ఆహారమునుండి మిక్కిలి సూక్ష్మమును, తేజోవంతమును నగు ఒక సారము కలుగుననియు ఈ సారము రస మనబడుననియు, ఈరసమునకు హృదయము ముఖ్యస్థానమనియు, నీరసము హృదయమునుండి 24 ధమనులను ప్రవేశించి సర్వశరీరమందును వ్యాపించి తర్పణ వర్ధన ధారణాది కృత్యములను జరుపుననియు పై వాక్యములు చెప్పుచున్నవి.

ఆహారము జీర్ణకోశ (కోష్ఠ) మందు పక్వమయి రస మగును. చలనము లేనియెడల కోష్ఠమునుండి హృదయమునకును, హృదయమునుండి ధమనులకును, వీనినుండి సర్వశరీరములకును నెట్లు పోవును? చలనకారణము వాయు వన్నను రసచలనము ఒప్పుకొనక తీర గదా? (2) “రసగతౌ-అహరహ ర్గచ్ఛతీతి రసః” ఈవ్యుత్పత్తిబట్టి రసమునకు చలనము సిద్ధము. (3) “సఖల్వాప్యో రసో యకృత్ప్లీహానౌ ప్రాప్య రాగ ముపైతి॥ శ్లో॥ రంజితా స్తేజసా త్వాపః శరీరస్థేన దేహినాం, అవ్యాపన్నాః ప్రసన్నేన రక్త మిత్యభిధీయతే”॥

జలభూయిష్ఠమగు నారసము యకృత్ప్లీహాలకు పోయి యెర్రబడును. శరీరములో తిరుగుచుండగా రససంబంధమగు నీరు ప్రసన్నమగు శరీరసంబంధమగు తేజస్సుచేత. నెర్రగా చేయబడి రక్త మనబడును. అనగా శరీరములో రసము పోవుచుండగా కొంత యెర్రబడుచు యకృత్ప్లీహాలలో చేరినప్పుడు బాగుగా నెర్రబడునని భావము. ఇందువలన రసము పోవుచూనే కొంత యెర్రబడుచు యకృత్ప్లీహాలలో చేరినప్పుడు బాగుగా నెర్రబడునని భావము. ఇందువలన రసము పోవుచునే రక్తముగా మారుచుండు ననుటచేత నిట్లు మారుచుండు రక్తమునకు చలన స్పష్టముగదా? రసమునకు యెల్లప్పుడు గతిచెప్పుచు యకృత్ప్లీహాలలో యెర్రబడు ననుటచేత అక్కడనుండి పోవుననియు భావించుట సాహసము. (4) “సఖలు త్రీణి త్రీణి కళా సహస్రాణి పంచదశకా ఏకైకస్మిన్ ధాతా వవతిష్ఠతే ఏవం మాసేన రస శ్శుక్రో భవతి”.

ఈరసము రక్తాదిధాతువులయందు 3015 కళలు- అనగా సుమారు 5 దినములు (600 కళలు ఒకదినము) ఒక్కొక్కదానియందు నుండును. ఈ ప్రకారము సర్వదా గమనస్వభావము గల యీరసము రక్తాది ఉత్తరధాతువులుగా మారుచు ఒకమాసములో శుక్రముగా మారును. (5) “రక్తం వర్ణప్రసాదం మాంసపుష్టించ కరోతి” రక్తము శరీరమునకు వర్ణమును, మాంసమునకు పుష్టిని కలుగజేయును. ఈ రెండుకర్మలను జేయుటకు రక్తమునకు శరీర మంతటను వ్యాప్తి యుండవలెను.

(6) “యస్మా ద్రక్తం వినా దోషై ర్నకదాచిత్ ప్రకుప్యతి తస్మా త్తస్యాయథాదోషం కాలం విద్యాత్ప్రకోపణే”॥

వాతపిత్తకఫములతో కలిసియే రక్తము ప్రకోపించును గాని దీనికి ప్రత్యేకముగా ప్రకోపము కలుగదు. అని పైవాక్యసిద్ధాంతము.

“ఏవం దోషాః కదాచి దేకశః ద్విశ స్సమస్తా శ్శోణితసహితా వా అనేకధా ప్రసరన్తి తద్యథా; వాతః పిత్తం, శ్లేష్మా, శోణితం, వాతపిత్తే వాతశ్లేష్మాణౌ, వాతశోణితే, పిత్తశ్లేష్మాణౌ, పిత్తశోణితే శ్లేష్మశోణితే వాతపిత్తశోణితాని, వాతశ్లేష్మశోణితాని పిత్తశ్లేష్మశోణితాని, వాతపిత్తకఫశోణితా నీత్యేవం పంచదశధా ప్రసరన్తి”.

“వాత పిత్త కఫ శోణితములు ప్రత్యేకముగాను, రెండేసిగాను మూడేసిగాను, అన్నియుకలిసి శరీరమందు ప్రసరించును” రక్తమునకు చలనము లేనియెడల ప్రకోపప్రసరము లుండుట ఎట్లు? ఈ కారణములచే రక్తమునకు శరీరమందు చలనము ఒప్పుకొనకతీరదు.

ఇటుపిమ్మట రక్తభ్రమణమును గురించి విచారింతము.

(7) “విసర్గా దానవిక్షేపైః సోమసూర్యానిలా యథా ధారయంతి జగ ద్దేహం కఫ పిత్తానిలా స్తథా”॥

సూర్యుడును, చంద్రుడును, గాలియు (అనగా ఉష్ణమును శీతమును గాలియు) ఎట్లు బలమును, నీటిని తీసికొనుట, విడిచిపెట్టుట, పంచిపెట్టుట, అనుపనులను చేయుచు జగత్తును కాపాడుచున్నవో

అట్లే పిత్త కఫ వాయువులు శరీరమును కాపాడుచున్నవి. భూమధ్యరేఖాప్రాంతములనుండి ధ్రువప్రదేశములకు ఉష్ణవాయువును, ధ్రువప్రదేశముల నుండి భూమధ్యప్రదేశములకును శీతవాయువును ఎల్లప్పుడును వీచుచుండుటకు ఈవిసర్గాదాన విక్షేపశక్తులే కారణములు. సాముద్రభౌమవాయువులకును నీశక్తులే కారణములు. వర్షకాలపు వృష్టికిని, ఈ శక్తులే కారణములు. సముద్రపునీటిని శీతోష్ణములను ప్రపంచమందు పంచిపెట్టి కాపాడుట యీశక్తుల ప్రయోజనము. ఇట్లేవాత పిత్త కఫములు అనగా వాయు, ఉష్ణ, శీతములు పైని చెప్పిన మూడుశక్తుల చేతనే, శీతోష్ణవాయువులను రసాదిధాతువులను, శరీరమం దంతటను ఎల్లప్పుడును వ్యాపింపజేసి కాపాడుచుండును. పైశక్తులవలన ప్రపంచమందు, అహోరాత్రపరివర్తనమును, ఋతుపరివర్తనమును, అయనపరివర్తనమును కలుగుచున్నవి. శరీరమందు ఉష్ణ శీతవాయు రస, రక్తాది పరివర్తనములు (పరిభ్రమణములు) కలుగుచున్నవి. ఇది సార్వకాలికము.

(8) "యేనౌజసా వర్తయన్తి ప్రీణితా స్సర్వదేహినః, లియద్రుతే సర్వభూతానాం జీవితం నావతిష్ఠతే, యత్సార మాదౌ గర్భస్య యోసౌ గర్భరసా ద్రసః, సంవర్ధమానం హృదయం సమావిశతి యత్పునః"—

చరకము ఏయోజస్సులేనిది సమస్తభూతములును జీవించలేవో, ఏది మొదట గర్భముయొక్క సారమో, ఏది గర్భరసములవల్ల మొదట రసధాతువుగా నుండునో, ఏది హృదయమును పోషించుచు తిరిగి వచ్చి హృదయములో ప్రవేశించుచుండునో అని పైదానికి అర్థము. దీనివలన కూడ రసాదిధాతుభ్రమణము స్పష్టముగా సూచింపబడుచున్నది. అన్యత్సర్వధాతుప్రమాణమునకు అన్నధాతువులకును ప్రమాణము.

(9) "మాసేన యాతి శుక్రత్వం అన్నం పాకక్రమాదిభిః సంతతం భోజ్యధాతూనాం పరివృత్తిస్తు చక్రవత్" (అష్టాంగహృదయము)—

అన్నము పాకక్రమముచే రసాదిధాతువులుగా మారుచుతుదకు ఒకమాసమునకు శుక్రముగా మారును. ఎల్లప్పుడును రసాదిధాతువులకు చక్రమువలె పరిభ్రమణము కలుగుచునే యుండును.

ఇంకను భావప్రకాశయందును దీని వ్యాఖ్యయందును ధాతుభ్రమణమును సూచించు ప్రమాణము లనేకములు గలవు. ఇట్టి ప్రమాణము లనేకము లుండగా రక్తభ్రమణము ప్రాచ్యతంత్రసమ్మతము కాదనియు కేవల పాశ్చాత్యతంత్రవేద్య మనియు చెప్పుట మిక్కిలి సాహసము. ధన్వంతర్యాది గ్రంథకర్తలును ఉభయసిద్ధాంతవేత్తలును నగు బ్రహ్మశ్రీవల్లంపల్లి భైరవమూర్తిగారును శ్రీయుత మహామహోపాధ్యాయగణనాథసేను గారును రక్తభ్రమణసిద్ధాంతము ప్రాచ్యతంత్రములయందు పాశ్చాత్యతంత్రములు పుట్టుటకు ముందు పెక్కు వందల సంవత్సరములకు-పూర్వమే స్పష్టముగా స్థిరపఱుపబడిన దని తమయభిప్రాయమును తమగ్రంథములయందు తెలిపియున్నారు. మాత్సర్యమును విడిచి మాధ్యస్థము నవలంబించు మహాత్ములకు అతివిస్తరవిమర్శన మనగత్యము.

ఆదర్శపురుషుఁడు

డి. చంద్రశేఖరయ్యా గారు

అంతర్మహాధ్వాను । లబ్ధిఘోషంబు
మీఁటి తాఁకుచు వచ్చె । మ్రియుల ఁజంపముల;
ప్రకృతి యానంద బా । ష్పముల నర్పించె;
లోకబాంధవుఁ డూర్ధ్వ । లోకంబునుండి
తల యూఁచి మానవ । ధర్మసామ్రాజ్య
పట్టాభిషేకార్థు । పరమావతార
మానందముగఁ గని । యాశీర్వదించె;
సురపుష్పవృష్టి భా । సురముగఁ గురిసె;
సంత గాఢతమిస్ర । మధ్యంబునందు
దీపదర్శనమట్లు । దీనహృద్వర్త
నాజ్ఞానతిమిరంబు । నరికి భంజించు
లోకాయతమతంబు । లుత్తరబుఁ జేయు
జ్యోతిగాన్పడె నమ్మ । చూడరే మహితు.
గాంధీమహాయోగ । ఘనత నేమందు
దేశదేశమునను । దివ్యప్రబోధ
మును జేసె నమ్మహా । త్ముని బోధనములు;
ప్రణయానుబంధ 'ప్ర । పంచమధ్యమున
నుద్దీపనంబుగ । 'యోగిసామాన్య
జనుల సామ్యంబుగఁ । జను నేది పరమ
మైత్రి స్వార్థత్యాగ । శాత్రవహరణ
కార్యంబులకు నేది । కల్పవృక్షంబు;
అమితసంసారాంబు । రాశిమధ్యమున
నుల్లోలకల్లోల । ములఁ జిక్కి పార
మొరదఁగా లేక వ్యా । మోహ మరమచును

భ్రమియించు చిత్త మా।ప్యాయన మొంది
తరియింపఁ జేయు స।త్తారకం బేది?
యట్టి శాంతియె సుమ్ము । పరమావలంబ
నము గాని యన్యోన్య । ఘర్షణమతిని
చెడిపోకుఁడీ యని । చెప్పెఁ గదమ్మ;
నిద్రాణమైయున్న । నిఖిలభారతము
వాక్యపటహధ్వని । వర్తింపఁ జేసి
యాత్మీయ బలవిశ్వా।సనము నేర్పించె;
"ఆత్మవ త్సర్వభూ।తాని" యటంచు
సర్వజీవుల నొక్క । సమభావమునను
ప్రేమైకజీవనప్రీతి । బోధించె;
ఆత్మరాజ్యమె (స్వ) రాజ్య।మగుఁగాని యొందుఁ
దాన యమ్ముడువోయి-। ధర యెల్లఁ గల్గ
నేమి భావ్య మటంచు । నెఱిఁ జెప్పె నమ్మ;
అస్పృశ్యు లొక్కరు । ధరణిఁ గల్గుదురె
పరమాత్మఁ డొక్కండ । పరఁగ నాతనిసు
తులు గారె మానవు । లేల భేదంబు;
మాత్సర్యమును వీడి । మహితాత్ము లగుచుఁ
జేచేయి కలుపుఁడీ । శివ మగు మీకు;
నిస్లాముమత మన । నిలుకడఁ గల్గి
పరమాత్మనైక్యంబుఁ । బడయుట గాని
స్తోత్రమాత్రము గాదు । సంస్కృతిఁ జూడ
"సర్వధర్మాన్ త్యజ్య" । యను వాక్యమునకు
నించుక భేదంబు । లేదు యోజింపఁ;
గావున హిందూ మ।హమ్మదమతస్థు
లార. సాంఘికభావ । లలితాత్ము లగుచు
భారతవర్షంబు । ప్రాచీనఘనతఁ
దారసిలం జేయుఁ । డారహి మీఱు;
శాంతియు దాంతియు । స్వావలంబనము
గాని మార్గము వేఱు । గాదు మీకిపుడు;
మానినీమణులార । మహితకార్యంబు
వేచి యున్నది యిల్లు । విడిచిరం డిపుడు
పాశ్చాత్య నాగరి । కాశ్చర్యమాన
సులయి చెడి రిపుడు । నూవె మీపతులు
వారిఁ బురస్కరిం।పను నింక మీరు
ముందంజ వేయుఁడు । ముదమున ఖాది
వసనములనె తాల్పుఁ।డా సతతంబు;
రాట్టముల నిజస్వా।రాజ్య గీతంబు
మధువులు చిందఁ బా।డుదము రం డిపుడు;
సుతులార! సతులార! । సోదరులార!
మాతృదైవము కమ్ము । పితృదేవు డగుము
ఆచార్యదేవుఁడ।వగు మను వాక్య
సంతతి విపులార్థ । జాలంబు దెలిసి
పరమాత్ము నింపారు । పట్టపురాణి
భారతీస్వాతంత్ర్య । ప్రాలంబమాలఁ
బరహస్తములనుండి । పాఱఁ జేయుదము
లెండు రండని చెప్పె । లెం డమ్మలార!

భీతిలేని ప్రశాంత।వీరుం డితండు
స్వాతంత్ర్య వినువీథి । ద్యోతకంబైన
మూర్తి దాల్చు ప్రతిజ్ఞ । మాని యితండు;
దేశ మన్యాధీన । దీనమై యుండఁ
గృష్ణజన్మస్థానకీర్తి । స్వాతంత్ర్య
మరయ సత్యంబున । కయి ప్రాణమాన
ధనముల నర్పింత । మని వచియించు
నార్యధర్మాధ్వరా।ధ్వర్యుం డితండు;
సతిసుతులను వీడి । సంపద వీడి
మానావమానముల్ । మమతలు వీడి
మానవసేవయే । మాపతిసేవ
యటు గాక ముక్తుండు । గాఁడంచుఁ దెల్పి
యట్లె తా వర్తించి । యరిగె బంధనము
నకు 'సత్యమేవహి । నానృతం జయతి'
యని గుణకంధి మ।హాత్ముఁడు గాంధి
జయ భారతీపుత్ర । జయ ధీపవిత్ర
జయ పుణ్యచారిత్ర । జయ శుభగాత్ర
జయము లోకోత్తర । జయ లోకతార
జయ దీనమందార । జయ శాంతవీర
జయజయ జయదేవ । జయ గాంధిదేవ!

పంచలింగాలు

చింతా దీక్షితులు గారు, బి. ఏ., ఎల్. టి.

ఒక్కకాలమున నాంధ్రదేశమం దున్న పుణ్యతీర్థములలో వాసికెక్కిన పుణ్యతీర్థములు పంచలింగాలు. కృష్ణానదీతీరమున కొండలనడుమ నున్న అయిదు గ్రామములలో వెలసిన అయిదు లింగముల కీపేరు వచ్చినది. సంగమేశ్వరము, సిద్ధేశ్వరము, కపిలేశ్వరము, సోమేశ్వరము, మల్లేశ్వరము అని అయిదు గ్రామములు. ఇందు మొదటిమూడు గ్రామములు ఇంగ్లీషురాజ్యములో నున్నవి. కడపటి రెండు గ్రామములు నైజాము రాజ్యములో నున్నవి. ఇందు కపిలేశ్వరము మాత్రము కృష్ణానదీశాఖ యగు భవనాశీతీరమున నున్నది. ఒక్కొక్కప్పుడు భవనాశి పొంగి సమీపగ్రామముల తన నీరములచే ముంచివేయుచుండును. కపిలేశ్వరదేవాలయము కూడ నెన్నిమాఱులో భవనాశిలో మునిగిపోయినట్టు గ్రామస్థులు చెప్పుదురు.

ఒక్కకాలమున నీదేవాలయము లన్నియు ఆంధ్రుల భక్తికి లక్ష్యములై యుండినవి. మహారాజులపూజ లందినవి. నేడు చూచువారు లేక, కొన్నింటికి పూజారులు సయితము లేక శిథిలస్థితియం దున్నవి.

తపస్సు జేసికొనుట కనువగు తావులయందు, కొండలనడుమ, ప్రశాంత మెల్లకాలముల తాండవించు కాననములకడ నీ దేవళము లలరారుచున్నవి.

హంపీ విరూపాక్షప్రాంతములందు శిథిలస్థితి నొందియున్న కొన్ని దేవాలయముల గాంభీర్య మివ్వియు పొడసూపుచున్నవి.

దేశభక్తిపరాయణు లగు ఆంధ్రు లందఱు హంపీ విరూపాక్షస్వామిదర్శనమును తప్పక చేసికొనుచుండు విధముననే నీపంచలింగముల దివ్యదర్శనమును గావించి కృతార్థు లగుదురు గాక!

స్కాందపురాణాంతర్గత మగు శ్రీశైలఖండమున నీ పంచలింగముల మాహాత్మ్యము వర్ణింపబడినట్లు తెలియుచున్నది.

కర్నూలువద్ద రైలు బండి దిగి యాత్రికులు నందికొట్కూరు గ్రామమునకు బండి కట్టించుకొనవలెను. అచ్చట విశ్రమించి మరల రెండెద్దులబండిమీద సంగమేశ్వరము పోవచ్చును. కర్నూలునకును నందికొట్కూరునకును సుమా రిరువది మైళ్లదూరము. నందికొట్కూరునకును సంగమేశ్వరమునకును సుమారు 15 మైళ్లదూరము. బాటలు సరిగా లేకపోవుటచే ప్రయాణము కొంచెము కష్టముగానే యుండును. సంగమేశ్వరము పొలిమేర భవనాశి కలదు. అచ్చటనే యది కృష్ణవేణితో సంగమించుచున్నది. దీనిని దాటగనే సంగమేశ్వరము.

౧. **సంగమేశ్వరము:**—ఒకతట్టున ఎత్తైనకొండ గలదు. పర్వతపాదమున సంగమేశ్వరగ్రామ మున్నది. గ్రామమునకు కొన్నిగజముల దూరమున దేవాలయమున్నది. ఒకదిక్కున కృష్ణానది సర్వదా ప్రవహించుచుండును. ఒకదిక్కున భవనాశి కృష్ణను గలియుచున్నది. మధ్య దేవాలయమున్నది. ఈగ్రామమునకు కొలదిదూరములో నున్న చిన్నసంగమేశ్వరముకడ తుంగభద్రానది కృష్ణను గలియుచున్నది. ఇచ్చో కృష్ణ కొండలను మలుపుదిరిగి పోవుచున్నది. భవనాశి వచ్చి కృష్ణను కలిసి అడ్డముగా నున్న కొండను పడద్రొబ్బి, నదీగమన మవ్యాహతముగ జేసినట్లు చెప్పుకొందురు. శాఖల నన్నిటిని తనలో జేర్చుకొని కృష్ణానది కొండను దాటలేక అచ్చో నిలిచియుండెనట. అప్పుడు భవనాశి వచ్చినదట. వచ్చి "మీరిచ్చట నిల్చితి" రే మని ప్రశ్నించినదట. "ఈపర్వతము మా గమనమును నిరోధించినది. కుందు (కుంజేరు) వచ్చువఱకు మే మిచ్చట నిలిచి తరువాత కొండను ద్రొబ్బుదుము" అన్నదట. అప్పుడు భవనాశి "కుందు కుండెడు తెచ్చిన నెంత, తేకున్న నెంత, ద్రొబ్బు కొండను ద్రొబ్బు" మన్నదట. అప్పుడు భవనాశియౌద్ధత్యముచే పర్వతము దారి విడిచినదట! ఇది జానపదులందు వాడుకలో నున్న యితిహాసము.

ఇచ్చట నొక్కచో కొలిమిరాళ్లు విశేషముగా లభించుచున్నవి. పూర్వ మొకప్పు డిచ్చో కొలుములు పెట్టి యినుపపని చేయువారట. సంగమేశ్వరమున నున్నలింగము ధర్మరాజు ప్రతిష్ఠచేసినట్లు వాడుక. అది దారులింగమని కూడ వాడుక. కాని దారువును బోలిన మలచనిశిలాలింగమే యిప్పుడు చూడనగును.

తొలుత ధర్మరాజు శిలాలింగమును ప్రతిష్ఠజేయ నుద్దేశించి భీముని దానిని దే బంపెనట. భీముడు సకాలమునకు రాలేకపోగా ధర్మరాజు సమీపమున నున్న వేపచెట్టును కొట్టించి దారులింగమును ప్రతిష్ఠ చేసెనట. పిమ్మట పెద్దశిలాలింగమును భీము డెత్తుకొని వచ్చి ప్రతిష్ఠ జరిగిన సంగతి విని కినిసి దానిని కృష్ణలో పడునట్లు విసరెనట. నేటికిని అది కృష్ణలో తటమునకు కొంతదవ్వున కొంచెము ఒరగి నిలిచియున్నది. ధర్మరాజు తమ్ముని నోదార్చి దారులింగమును కొల్చుటకు ముందు భక్తులందఱు భీమలింగమును కొలుతురని చెప్పెనట. ఆరీతినే నేటికి సైతము భక్తులు భీమలింగమును పూజించినపిమ్మట నే దారులింగమును గొల్తురు.

సంగమేశ్వరదేవాలయమున రెండు శిలాశాసనములు గలవు. ఒక్కటి మండపస్తంభముపై చెక్కబడియున్నది శా॥ శ॥ 1485 సంవత్సరమునాటిది. రెండవశాసన మొకపెద్దబండపై చెక్కబడి యున్నది. ఆబండ క్రిందబడియున్నది. ప్రతాపరుద్రకాలమునాటి దీశిలాశాసనము కావచ్చును. పర్వతమునకు క్రిందిభాగమున రాతితేరని జనులు పేర్కొనునట్టొకదేవాలయము గలదు. దేవాలయముపై చక్కనిశిల్పకళ చూడనగును. దేవాలయములో, కప్పురాతిపై గూడ శిల్పము మనోహరముగా

నున్నది. చక్కనిరాతితో నాలయము నంతయు నిర్మించిరి. గోడలు రెండుతట్టుల కీర్తిముఖములపై నిల్చియున్నట్లు చూపబడినవి. ఆకారణముచేతనే కాబోలు జనులు ఈ ఆలయమును రాతితే రందురు. చక్రములు భూమిలో పూడియున్నట్లు గూడ జెప్పుదురు. చక్కగా చెక్కబడిన విగ్రహము లెన్నో గల్గి ఈ ఆలయము చూచుటకు మనోహరముగ నున్నది. ఆలయమున ప్రతిష్ఠింపబడినలింగ మున్నతముగా నున్నది. దీపారాధనము గాని, పూజలు గాని నే డందు జరుగుచుండుట లేదు.

ఈ యాలయమునకు కొలదిదూరములో వేఱొక యాలయము గలదు. ఇందు వేర్వేఱుగదులలో వేర్వేఱుచక్కనివిగ్రహము లమర్చబడియున్నవి. ఒక్కచో శ్రీరామపట్టాభిషేకమును వ్యక్తపఱచు విగ్రహములు గలవు. శ్రీరాముడు, (ధనుర్ధరుడు) లక్ష్మణుడు, సీత, ఆంజనేయులు—అన్నియు సుందరమైన విగ్రహములే. వేరొకచో శంఖచక్రగదాధారి యగు విష్ణువిగ్రహమును, ఇంకొకచో వేంకటేశ్వరుడును, శివుడును. ఇంకొకతట్టు బొంకమగు సరస్వతీ విగ్రహమును గలవు. ఆంధ్రులశిల్పచాతుర్య మిచ్చో గొంత కాననగు. ఇందలి సరస్వతీ విగ్రహము మల్లేశ్వరమం దున్న సరస్వతీవిగ్రహమును బోలియున్నది. దీనినిబట్టి పంచలింగాలలో విగ్రహముల జెక్కిన శిల్పు లొక్కరే యని తోచుచున్నది.

ఈవిగ్రహములకు నేడు పూజలు లేవు. ఈగ్రామమం దున్న పురాతనదేవాలయములను, కర్నూలు పురవాసులును, చతుర్థాశ్రమమును స్వీకరించినవారు నగు శేషావధానులుగారు చందాలమూలమున ధనమును వసూలు చేసి బాగుచేయుచున్నారు.

౨. సిద్ధేశ్వరము:— సంగమేశ్వరమునకు సుమారు మైలు దూరమున సిద్ధేశ్వర మున్నది. కృష్ణానదీతీరము నంటి పర్వతపాదమును చుట్టిపోవలెను. నది యిచ్చో మిక్కిలి విశాలముగా నున్నది. ఎల్లయెడల నల్లని పెద్దపాషాణములు నీటినుండి పైకి కాన్పించుచుండును. నున్నగా నున్న కొన్నిబండల నిక్కడివారు పాళెముబండ లందురు. కొన్ని బండలపై సీతాదేవి తన చీరల నారవేసికొనినట్లు ఆనవాళ్లను జూపుదురు. త్రోవలో కొండపై కామాక్షీదేవాలయము కలదు. లోపల నెప్పుడు చీకటి. దీపముతో పట్టపగలు లోనికి ప్రవేశింపవలయును. ఈప్రాంతముల విశ్వామిత్రుడు తపస్సుచేసెనట.

సిద్ధేశ్వరము సంగమేశ్వరమువలెనే చిన్నగ్రామము. ఆలయము కూడ చిన్నదే. ప్రాచీనశాసనములు లేవు. శిల్పము లేదు. ఆప్రాంతముల సిద్ధులమఠము లుండెడి వని చెప్పుదురు.

సిద్ధేశ్వరలింగము పెద్దది. చేతడి. ఉన్నతముగా నున్నది. రెండుపూటల పూజలు జరుగుచున్నవి.

3. సోమేశ్వరము:—సిద్ధేశ్వరమున కద్దరి సోమేశ్వరము గలదు. ఇది నైజామురాజ్యములో నున్నది. కృష్ణానదిని అరిగెలపై దాటి సోమేశ్వరమునకు పోవలయును. ఇచ్చట కృష్ణానదీజలములందు మొసళ్లు మెండుగా నున్నవి. వెదురుపేళ్లతో గుండ్రముగా పెద్దబుట్టవలె నల్లి అడుగున చర్మములతో గుట్టి దానిని తెడ్లతో నదిపై నడిపింతురు. దీని 'అరిగ' యందురు.

సోమేశ్వరుని యాలయము చాల పెద్దది. కడు శిథిలస్థితి నున్నది. గ్రామముమధ్య నున్న దీయాలయము. గుడిలో అన్నివైపుల లింగములును నందులును గలవు. కాని ఒక్కసోమేశ్వరలింగమునకు మాత్రమే పూజలు జరుగుచున్నవి. తంబళవా డొక్కడు పూజారి.

ఇక్కడ ఒక పురాతనశిలాశాసన మున్నది ఎవరో క్షత రాజులు' వ్రాయించినది. శాసన మున్న శిలను ఒక స్తంభమువలె బోటుగా పెట్టినారు. దానికి నాల్గువైపుల వ్రాత యున్నది.

స్తంభములపై శిల్పము బాగుగా నున్నది. చూడదగినది ఇట్టి అందమైన పెద్దదేవాలయము గ్రామముమధ్య నుండియు శిథిలస్థితియందుండుట కడుశోచనీయము. ఒకగుడికడ కొలిమి పెట్టి పనిచేయుచున్నారు కొందఱు కమ్మరవాండ్రు. ఎట్టియాలయమున కెట్టిస్థితులు వచ్చినవో!

౪. మల్లేశ్వరము:— ఏటి కావలగడ్డ సోమేశ్వరమునకు సుమారుమైలు దక్షిణముగా నున్నది. ఆలయము రెండుకొండలనడుమ నున్నది మల్లేశ్వరగ్రామ మాలయమునకు కొంతదవ్వున నున్నది. ఈ గ్రామము నైజామురాజ్యములో నున్నది.

ఆలయము పెద్దది. మల్లేశ్వరుడు స్వయంభువు. ఒకరెడ్డి ప్రతిదినము వచ్చి దీపారాధనము చేసి పూజచేయుచుండును. సోమేశ్వరదేవాలయమువలెనే యీదేవాలయమును ఒకప్పుడు మిక్కిలి ప్రసిద్ధికెక్కి యాత్రస్థలమైనట్లును మహారాజులచే మన్ననల బడసినట్లును తోచుచున్నది. మల్లేశ్వరున కెదురుగా పార్వతీవిగ్రహము గలదు.

దేవాలయములో అగస్త్య లోపాముద్రల విగ్రహములు గలవు. ఇచ్చట అగస్త్యుడు తపస్సు చేసికొనెనట. ఈలింగము నాతడే ప్రతిష్ఠచేసినట్లు గూడ చెప్పుదురు.

ఒక్కచో చక్కని వాణీవిగ్రహము కలదు. లోన కప్పునాల్గు నటరాజవిగ్రహమును చుట్టును అష్టదిక్పాలకవిగ్రహములును చెక్కి యున్నారు సంగమేశ్వరమునందువలెనే.

ఒకగోపురముమీద చిన్నగుహ ఏర్పాటైయున్నది. గుహ త్రికోణము.

ఆలయమునిండ ఎన్నో లింగములు నందులు కలవు. వేనికిని పూజలు లేవు.

స్తంభములపై చెక్కడములును పునాదిపైభాగమున ఆలయము చుట్టును గల చెక్కడములును సుందరముగా నున్నవి. ఆంధ్రుల శి చాతుర్యమును చాటుచున్నవి.

సమీపమున నున్న కొన్ని దేవాలయములు కడుశిథిలస్థితిలో నున్నవి.

ఒక్కచో రంగస్వామి శేషశాయియై యుంటు [illegible] నల్లనిరాతితో చెక్కిన విగ్రహము చెక్కుచెదరక యున్నది.

ఇచ్చట నాలుగుప్రాతశాసనము లున్నవి. సూర్య చంద్ర వృషభ చిహ్నితములు. ఒకటి పూర్తిగా అస్పష్టము. ఒకటి మంటపము దూల మురాతిపై నున్నది. రెండు క్రింద పడియున్నవి. ఒక చిన్నముక్క అరుగుయిటికల నొకటి యైయున్నది.

ఈ రెంటికిని నాల్గువైపుల జెక్కియున్నారు. పచ్చళ్లు నూరుటచే శాసనములబండ లఱిగిపోవుచున్నవి!

ఆలయమున కెదురుగా కొంచెముత్తరముగా చక్ర తీర్థమున్నది. కృష్ణానది యిచ్చట సుడితిరుగుచుండును. యాత్రికు లిచ్చట స్నానమాచరించి కృతార్థు లగుదురు. ఆలయముచుట్టును కొండలు. అడవి. ఆలయమునకును ఏటికిని నడుమ ఒక్క పెద్దద్వారము నిలిచియున్నది. ఎందుల కచ్చట దానిని నిర్మించిరో తెలియదు. మహారాజులు తులాభారమును జూచుకొనుటకిట్టిద్వారముల నుపయోగించువా రని వినికి.

౫. కపిలేశ్వరము:—— సంగమేశ్వరమునకు సుమారు నాలుగుమైళ్లదూరమున భవనాశిగడ్డ నున్న దీగ్రామము దేవాలయము చిన్నది. శిథిలస్థితిలో నున్నది. లింగము పలకలుగా నున్నది. స్వయంభువు ఎక్కువ మహాత్తు కలదట. ఈదేవునకు మడిమాన్యము లున్నను పూజాదుల జేయువా రెవ్వరును లేరు. ప్రాచీనాంశము లేమియు లేవు. తరుచుగా భవనాశి వఱదలుగా పారివచ్చి దేవళమును ముంచుచుండుటచే నచ్చటి విశేషము లంతరించి యుండవచ్చును. మహర్షులు తపస్సుచేసి కృతార్థత నొందిన ఈపుణ్యక్షేత్రములు, మహారాజు లాదరించిన ఈ పుణ్యక్షేత్రములు, ఆంధ్రుల కైహికాముష్మికసౌఖ్యము లొసంగిన ఈ పుణ్యక్షేత్రములు నేడు కాలమహిమచే చూచువారు సైతము లేక స్మరణీయము లగుచున్నవి. ఈదేవుళ్లమాన్యము లేమైనవో, ఎవ్వ రనుభవించుచుండిరో కనుగొనువా రైన లేరు. శిథిలము కాకుండ నాపుటకు దొరతనమువా రైన పూనుకొనలేదు.

ఆంధ్రుల ప్రాచీనౌన్నత్యమును చాటుచు ఆంధ్రుల చరిత్రను కొంతవఱకు దెలుపు నీదేవాలయములను, పుణ్యక్షేత్రములను ఆంధ్రు లాదరింతురు గాక!

వసంతకుసుమములు

అధికార్ల సూర్యనారాయణరావు గారు బి. ఏ., బి. ఎల్.

డెస్డెమోనా ఒథెల్లోతోడ:——

వెన్నెలల నీఁగి చంద్రుఁడు ♦ వెల్లనాయె.
కాంచుచుండఁగనే రేయి ♦ కదలిపోయె.
మిగుల శ్రమఁ జెంది శోషిల్లి ♦ మేను వ్రాలె.
జాల మీలీల నొనరించి ♦ తేల నాథ?
రమ్ము! నిదురింపు మోయి ప♦ర్యంకమందు
చల్లగాలులు నెమ్మేనఁ ♦ జల్లుదాన.
వలపుబాసలతో జోలఁ ♦ బాడుదాన.
చాలు! నింకను జాలంబు ♦ మేలె నాథ?
రావొ! కన్నులఁ గోపంబు ♦ రగిలె నేల?
మందహాసచంద్రిక లేల ♦ మాయ మయ్యె?
అనలభయదరోషారుణ ♦ మాయె నేల?
భానుమండల మట్లు నీ♦వదనసీమ?
ఆతెఱంగున నయనంబు ♦ లరుణరుచులఁ
దిరుగువేళల నరిభయం♦కరుఁడ వీవు:
సఖుఁడ! రక్ష్యంత యేని దో♦షమ్మెఱుంగ!
కాని భయ మొందు నేలొకో ♦ మానసంబు!
ప్రియుఁడ! నీయధరంబు కం♦పించుచుండె
మరణదండన మతులు ♦ పలుకుచుండె
దాసియెడ నేఁడు సహజమౌ ♦ దయ తొలంగి
ప్రళయరుద్రుఁడ వైతేల ♦ ప్రాణనాథ?
తలఁపులెట్టివి నీమదిఁ ♦ గలఁచుచుండె?
ఒడలు నేఁడేల యీరీతి ♦ వడఁకుచుండె?
కోమలాంగముఁ గాల్చెడు ♦ కోపమెల్ల
దాసిపైఁ గాదనుచు నెంచు♦దాన నాథ!
నీదుశత్రునియెడల నే ♦ నెనరుఁ జూప,
నించుకేనియు నీయాజ్ఞ ♦ మించి నడువ;
ఆఁగుమాఁగుము నాథ! భ♦యంబుఁగొలుపు
రీతిఁ గాలుఁడ వౌచు వ♦ర్తించె దేల?
మఱచినాఁడవె నీప్రేమ ♦ మఱచినావె
పరుల నొల్లక నిన్నె చే♦పట్టు టెల్ల?
చెలి నెఱుంగవె! సుంతేని ♦ కలుష మెఱుఁగ
వధయె నున్మది బలికాదు ♦ ప్రాణనాథ
శాంత మొందుము ప్రాణేశ! ♦ చంపకయ్య
నను మహాకాననంబుల ♦ కనుపు మోయి!
వేఁడుదాన నీరేయి జీ♦వింపనిచ్చి
దేవ! నీలేమ రేపు వ♦ధింపు మోయి!

రేపు వధియింపవద్దు. యీ•రేయి వద్దు.
ప్రాణవల్లభ ! ఒకజామెం • బ్రతుకనిమ్ము !
అంగు మొకసారి - పరమేశు • నాత్మలోన
సంస్మరించెద - నీశ్వరా • శరణు శరణు !

* * *

ఓదార్చుబంధు లెవరు ? :—

తెగిన మంగళసూత్రమో ? • మిగిలియున్న
మోము దురదృష్టరేఖలో ? • మూలమూల
నడఁగిపోయిన ప్రేమంపు • టలలగతులో
పతి గతించిన నోదార్చు • బంధు లెవరు ?
మేన జ్వాలలగొను మాన•సానలంబో ?
కాలి యాశ లొక్కుమ్మడి • రాలుగతియొ ?
ఆఱియాఱని పాడు ప్రాణాల నిగురో ?
పతి గతించిన నోదార్చు • బంధు లెవరు ?
చీఁకటులు ముంచు లోకమో • చింతఁజివికి
కన్నె వాసిన ప్రకృతిశా•పంబో వగచి
యెంత వేఁడిన దయరాని • యీశ్వరుండో ?
పతి గతించిన నోదార్చు • బంధు లెవరు ?

* * *

ప్రణయ వేదాంతము :—

కనుము జానకి ! సెలయేఱు • కలియునదిని
నదులు సాగరంబులఁ జేరఁ • గదలుచుండు
స్వర్గవాయువు లేనాఁడు • సంగమించు
విపులమై తీయనైన సం•ప్రీతితోడ.
లోకమున నొండ దేదియు • నేకతముగ
సకలవస్తుప్రపంచంబు • నొకటితోడ
నొక్క టైక్యము చెందుచు • నందు దైవ
నిర్మితంబగు ధర్మంబు • నెక్కొనంగ.
చెలియ ! మన పట్టు లైక్యంబు • చెందరాదె !
చుంబన మొసర్చు నఫలంబు • లంబరమును
భంగ మొండొంటితో నంటి • కౌఁగిలించు
రమణుఁ గెలిపూవుగారవం • బమరఁ జూచు;
భాను సందీప్తి జగమునఁ • బర్వియుండు
చంద్రకిరణముల్ ముద్దిడు • సాగరముకు
ముద్దు లివి యన్ని యేటికే • ముద్దుగుమ్మ !
నీవు నన్నట్లు ముద్దిడి • కావకున్న.

* * *

భూలోకస్వర్గము :—

నీవలపుపల్కు కి•న్నెరుల గానంబు
నీమోవి తేనె ది•వ్యామృతరసము
నీప్రేమ దివిజగం•గా ప్రవాహంబు
నీరత్నములనవ్వె • పారిజాతంబు
నీతీపిముద్దులే • నిఖిలసౌఖ్యంబు
నీకౌఁగిలింపులే • యింద్రభోగంబు
నీనిత్యప్రణయంబె • నిర్జరత్వంబు
నాజానకీ ! నీవె • నాదుస్వర్గంబు.

* * *

తుదిమొదలు :—

చదలపక్షినై రెక్కల • చాఁచిచాఁచి
ఆకసవ్యాప్తి కంతంబు • నరయనైతి ;
అబ్ధి మీనంబునై యీఁదు • లాడియాడి
కడలినీటికి పారంబు • గాననైతి ;
ధరణి జానకీవిభుఁడనై • తలఁచితలఁచి
వలపుకలిమికి తుదిమొదల్ • తెలియనైతి.

అమృతాంజనము
గొప్పవారిచే వేలకు వేలు యోగ్యతాపత్రములు పొందినది
వాయువునొప్పులకు వజ్రాయుధము, బాధల కన్నిటికి రామబాణమువంటిది
అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవివంటిది.
చక్కని డబ్బీలో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే] [6, తంబుశెట్టి వీధి, మద్రాసు

అత్రిమహర్షి - కారాగృహము

పా. శేషాచలార్యుడు గారు

కం. దుష్టుల దౌష్ట్యమణంపగ, శిష్టులనై శిష్ట్యములను సెప్పగ నిష్టా, నిష్ట వివేచన సేయుదు; గష్టము దీర్పంగజాలు కారాగృహముల్.

అత్రిమహర్షి కారాగృహవాసము అత్యంతప్రబోధప్రద మగుట వలన ప్రకృత మిచ్చట విచారణ సేయబడుచున్నది ఈవిషయమున నీక్రిందిమంత్రము ప్రథమమున జూడ యోగ్యము.

ఋషిం నరా వంహసః పాంచజన్య
మృచీసా దత్రిం ముంచథో గణేన
మినంతా దస్యో రశివస్య మాయా
అను పూర్వం వృషణా చోదయంతా.

ఋగ్వే. ౧. ౧౧౭. ౩.

అర్థాత్ - దుష్టశత్రువులయొక్క కుటిలత్వములను తెలిసికొనుట ఆకుటిలనీతిని పరాజయము జేయుట శత్రువులను క్రమముతో పారద్రోలుట శత్రువుల జైలునుండి పంచజనులకు హితకర్త యగు ఋషిమహాత్ముని మరియు ఋషిస్నేహితులను విడిపించివేయుట ఇది బలముగల నాయకులయొక్క ప్రశంసనీయ మైన కర్మమై యున్నది. పై మంత్రమువలన నీక్రిందిమాటలు స్పష్టమగుచున్నవి.

“అత్రిమహాఋషి” పంచజనులకు హితకార్యములు జేయుచుండెను. వారితోకూడా ననేకులు సజ్జను లుండిరి. అశుభమును కోరెడి శత్రువులు అత్రిమహాఋషిని వారియనుచరులను కారాగృహమునం దుంచిరి. అత్రిమహాఋషిని కారాగృహమం దుంచుటకు కారణము వారు పంచజనుల హితముకొఱకు కార్యములు జేయుచుండెను. మరియు అది అశుభశత్రువులకు అభీష్టము లేకయుండెను. దీనివలన “అశుభశత్రువులయాధీనము అయిదుగురు మహాపురుషులై యుండిరి. అథవా, అయిదుగురుమీద వారి రాజశాసన ముండెను. మఱియు నశుభ శత్రువుల యాధీనములో సంపూర్ణశాసనాధికార ముండెను. అన్యథా అత్రిమహాఋషిని కారాగారమునకు పంపుట సంభవమైయుండెను'' అని స్పష్టమగుచున్నది.

అత్రిమహాఋషియొక్క సర్వజనహితకారకతవలన నశుభ శత్రువులకు భయోత్పన్న మగుచుండెను. కాబట్టి వారు స్నేహితుల సమేతముగ అత్రిమహాఋషిని జైలునందు బందుజేసి యుండిరి.

చివరకు సామర్థ్యముగల నాయకుల ప్రయత్నములవలన నశుభ శత్రువుల కుటిలనీతియొక్క జ్ఞాన మందరకు నాయెను. అనగా తెలిసెను. తరువాత నాశత్రువులను పారద్రోలి సర్వజనహితకారి యగు నత్రిమహాఋషిని [illegible] బంధముక్తు జేసిరి.

“బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు మరియు నిషాదులు వీరు పంచజను లగుచున్నారు. వీరియం దత్రిమహాఋషి యుత్పన్నమై యుండెను ఎవరు సంపూర్ణజనత్వముకొఱకు హితము జేయుటకు ప్రయత్నము జేయుచుండిరో వారు. కాబట్టి రాక్షసులు వారిని వారిస్నేహితులతో సహా పట్టుకొని జైలునం దుంచియుండెను.

ఈకారాగారము నూరుద్వారములతో యుక్తమైయుండెను. మఱియు ఋషికి కష్టముగుకొఱకు కారాగారముయొక్క నాలుగువైపులను తుషాగ్ని రగులజేయుచుండిరి. ఈకారణమువలననే వేడి యుత్పన్న మగుచున్నదో, దానివలన ఋషికి మిక్కిలి క్లేశము జేయుచుండెను. ఇవన్నియు రాక్షసుల రాజనీతి. మఱియు నిటువంటి కష్టములను సహించుచు ప్రజలయున్నతి కొఱకు ప్రయత్నములు జేయుచుండిరి. ఈవిషయమున నీక్రింది మంత్రము జూడయోగ్యము.

భద్ర మిచ్ఛన్త ఋషయః స్వర్వి
ద స్తపో దీక్షా ముపసేదు రగ్రే
తతో రాష్ట్రం బల మోజశ్చ జాతం
తదస్మై దేవా ఉపసంనమన్తు (అథర్వవే. కాండ ౧౯.౪౧.౧.)

ఆత్మజ్ఞానులకు ఋషులు సంపూర్ణజనత్వముయొక్క మంచి గోరుచున్నటువంటి వారలై ఏప్రయత్నము జేయుచున్నారో, దాని వలన రాష్ట్రప్రయత్నము, మఱియు సంఘశక్తి యుత్పన్న మయ్యెను. ఈ మంత్రమునందు ఋషులప్రయత్నముయొక్క యేవర్ణన యున్నదో దానిని మనము పూర్వమంత్రమునందు జూచియే యున్నాము. అత్రి ఋషి ఋషిస్వాభావానుకూలముగ జనత్వమునకు మంచిజేయుటకు ప్రయత్నము జేయుచుండెను. మఱియు అసురులు తమయాసురీస్వభావానుకూలముగ వారికి విరోధము జేయుచుండిరి. ఈప్రకారముగ నిది అసురులకును ఋషులకును నొకవిధమైన యుద్ధముమాత్రమై యుండెను. ఆత్మజ్ఞానులుమాత్రమే యీప్రకారమైనయుద్ధము జేయగలుగుచున్నారు. యోగీశ్వరు డైన శ్రీకృష్ణభగవానుడు శ్రీభగవద్గీతతో ఆత్మజ్ఞానోపదేశము జేసినతరువాతనే అర్జునునియొక్క మోహము దూరమయ్యెను. మఱియు నాయన యుద్ధముజేసి ధర్మక్షేత్రమునందు విజయప్రాప్తిని జేసెను. శ్రీవసిష్ఠమహాఋషి శ్రీరామచంద్రునకు ఆత్మజ్ఞాన మిచ్చిన తరువాతనే రామచంద్రుడు రాక్షసులతో యుద్ధముజేసి యశస్సంపాదన జేసెను. ఈప్రకారముగ అథర్వవేదమునందుకూడా కాండ

వలసివచ్చెను. మఱియు బ్రాహ్మబలమునకు విజయ మయ్యెను. ఈ ప్రకారముగ నసురుల మఱియు దస్యుల యొక్క క్రూరమైన అత్యాచారములతో ఋషులయొక్క క్షమ మఱియు శాంతియుతాస్త్రముతే నడచుచుండెడును. చివఱకు శాంతి బ్రహ్మాస్త్రమునకే విజయ మగుచుండెను.

ఈ ప్రకారముగ విచారము జేయుటవలన నత్రిమహాఋషి నటన యొక్క స్వరూపము మఱియు వానివిరోధుల విరోధముయొక్క స్వరూపము ధ్యానమునందు వచ్చెను. మొదట నొకమంత్రము జూపియున్నది. "జేనివలన నత్రిమహాఋషి ప్రయత్నమువలన "గాస్త్రబలము. మఱియు ప్రతాప" ముత్పన్నమగుకల్పన స్పష్టమై యున్నదో" అది ఆమంత్రముతో నీభావముయొక్క సంగతి తగిలించుటవలన ఋషులమహత్వము ధ్యానమునందు రాగలుగుచున్నది. ఈవిషయమును నధికముగ స్పష్టము జేయుటకొఱకు నీక్రింది మంత్రమును జూడుడు.

> అత్రి మను స్వరాజ్యమగ్ని ముక్థాని వా వృధుః
> విశ్వా అధిశ్రియో దధే ॥ఋగ్వే. ౫. ౭. ౯.

అత్రి శత్రువులను భక్షణజేయువాడు, మఱియు స్వారాజ్యానుకూలప్రయత్నము జేయువాడు; అగ్నిసమానముగ తేజస్వి.

ఎవడు అత్తా అర్థాత్ భక్షణజేయువాడగుచున్నాడో, వానిని "అత్రి" అని జెప్పుచున్నారు. ఇచ్చట శాంతిపూర్ణ అనత్యాచార బ్రాహ్మయుద్ధములో శత్రుభక్షకుడు అర్థాత్ వారిని పూర్ణపరాభూతులను జేసినవాడెవడై యున్నాడో వానిపేరు అత్రియైయున్నది.

ఇప్పు డేమంత్రము పైన వ్రాసియున్నానో, దానియం మము, అత్రియేయై యున్నది. ఏల యన అగ్నియును ఋషియై యున్నాడు. మఱియు తపస్వీ. మఱియు నసురుల పారదోలువాడై యున్నాడు. అగ్నియే రాక్షసులను తినుచున్నా తపస్వియై యున్నాడు. ఏలయన వాడు స్వయంతపించుచున్నా అగ్నిగుణములను జూడుడు.

> వైశ్వానరో దస్యు మగ్ని ర్జఘన్వాన్ ఋగ్వే

"వైశ్వానరాగ్ని దస్యులను హననముజేయుచున్నాడు"

ఇట్టి ప్రభావశాలియగు అత్రి మహాఋషి యెవరు అ రావచ్చును. ఇది సమాధానము.

> అయం స దేవో అప్స్వన్తః సహస్రమూలః పు
> రుశోకో. అత్రిః య ఇదం విశ్వం భువనం జజాన॥
> అధవే. కాం. ౧౩. ౩.

జలమునందు విద్యమానుడై, అనేకమూలములతో యు మఱియు వివిధశక్తులతో సంపన్నుడై యున్నాడో, మఱియు సంపూర్ణభువనమును నుత్పత్తి జేయుచున్నాడో వా సంపూర్ణ జగదుత్పత్తి జేసెడి దేవుడుకూడా అత్రియై యున్నా ఇట్లే జెప్పబడియున్నది. అసురులు ఘాతుకభావముతో జగ దేవునకు విరోధము జేయుచున్నారు. కాని చివరకు అసురుల భవము దేవునకు విజయ మగుచున్నది.

శాణసంఘర్షణము

దిడుగు వేంకటనరసింహారావు గారు

జన్మమొందితి ధూళిధూ◆సరములందు
గాక కాంతిహీనపు మట్టి◆గడ్డలందు
గాక, మినుకుమినుకని గుప్త◆కళలతోడ
వెలుఁగుచుండు నమూల్యంపు ◆ శిలలయందు.
రాలలోఁ బుట్టితిని సాన◆రాయిపైఁ.
నల్గుచుంటి నిప్పుడు దాన ◆ నవమణులమొ
వజ్రతేజమొ వైడూర్య◆ప్రభయొ నీల
కాంతియొ ప్రవాళతయొ నాకు ◆ గల్గకున్నె
చిత్రమగు కుతూహలమె హృ◆ద్వనజమందు
గల్గుటను సానఁబట్టెడు ◆ కాలమందు
కొంత యొఱపిడి గల్గిన ◆ వెఱ్ఱియుప్పు
బుట్టఁ బడబోను కారంపు ◆ బుట్టఁబడను
కాని కొన్నిపట్టుల నన్ను ◆ నేనె మఱచి
ఎగిరి పడియెద నొఱపిడి ◆ హెచ్చి యుప్పు
కుండనో నేతినో చింత◆పండునందో
పంచదారనో మజ్జిగ◆బానయందో
విన సాన నించుక నల్గి◆నట్టికతన
గలుగు కాంతిలేశమె తళుకు◆తళుకు మనుచు
దాగఁజూచెదు నన్నింటి ◆ దాగనీక
బయలుపఱచి యాంత్రికునకు ◆ బట్టియిచ్చు
కాన నప్పుడప్పుడు బద్ధ◆కాన నేను
[illegible] పై నుండి తొలఁగినం ◆ గాని నిగళ

కాలముల సర్వదా యది ♦ గల్గ జేయు
నొఱపిడిం బొందుచునె యుంటి ♦ నోర్పుతోడ
అందుచే రాయిగా వచ్చి♦నట్టి నేను
మఱల రాయిగనే వచ్చు♦మాట కల్ల
వజ్రమగు దశ పట్టినం ♦ బట్టకున్న
కడఁక గను ముత్తియమొ మాని♦కంబొ ధ్రువము
రాత్రులను యాంత్రికుఁడు వెఱ ♦ రాలతోడ
నన్ను హేమపేటికను బం♦ధనము జేయు
నపుడు నే వజ్రతకు జేయు ♦ యత్నములను
దలఁచుకొని పొందుచుందు సం♦తసము మదిని

* * * *

కాని యది యేమి చిత్రమో ♦ కాని కొన్ని
వేల చిఱునవ్వుటలలలో ♦ తేలి తేలి
రత్న మగువాంఛ లేల యీ♦రాల కందు
ఇటుల నొఱపిడి బడు కర్మ ♦ మేమి యందు
ప్రకృతితేజంబుతో తృప్తి♦పడగ రాదొ
అన్ని రాలు వజ్రము లగుట ♦ కలవి యగునొ
కానిచొ తాము మాత్రమే ♦ లేనిపోని
వజ్రతావాంఛ లీరాలు♦ పడుట లేల
ఇటుల నేను లోలో నెంచు♦ వెటఁగి యెట్లొ
సాన వాఁడు రెల్లెక్కుఁడు ♦ నలిగి దివ్య
ప్రభలలో ధగధగ వెల్గు ♦ వజ్ర మొండు
పల్కఁగరొ ఆత్మజ్యోత్స్నలం ♦ బల్కె నిట్లు.
"ఎల్ల రాలు వజ్రము లౌట ♦ నిపుడు గాదు
ఎల్లరాలు వజ్రములుగా,♦ వే వేళ
కాన క్రమత వజ్రపు ♦ గోడ గట్టవలయు
కీటు లెల్ల నొక్కట లేచు♦ వేటిమాట
అన్నిరాలు వజ్రములు గా♦కున్న నేమి
అన్నియును రాలుగనె యుంట♦కన్న కొన్ని
వన్నె వజ్రంబులై తక్కి♦యున్న రాల
నన్ని దమ తేజమున ముంచు♦చున్న తప్పా!"

* * * *

అటుల స్వీయ ప్రభారాశి♦యందు నన్ను
ముంచుటనె మానవార్త లం♦పించు నట్టి
వజ్రమూర్తిసాన్నిధ్య ప్ర♦భావమునను
క్షణికసంశయమేఘముల్ ♦ సమయుచుండు
ఒఱపిడికి కొంత యలవడి ♦ యున్న శిరము
సానఁ బడి నల్గుటకు నంత ♦ సంశయింప
దిపుడిపుడె సానఁబడుచున్న ♦ యితరదేహ
భాగములు తాలిమిని కష్ట♦పడుట కోడు
దాన నా దేహ మెల్లను ♦ దాచియుంచి
శిరమె యాంత్రికు దృష్టిని ♦ జేరునట్లు
బహుళయత్నంబుల నొనర్చ ♦ వాంఛ లప్పు
డపుడు నామాట వినక న ♦ న్నాక్రమించు
శిరము బహిరంగముగ ప్రద♦ర్శించి యుంచి
కష్టపడ నేరమి నొకింత ♦ కాంతియేని
గలుగ కల్లాడు దేహభా♦గముల దాచి
వజ్ర మన్పించుకొను దుష్ట♦వాంఛ లొదవు.

* * * *

కాని నేఁ జేర్కొనిన దివ్య♦కాంతి యుతపు
వజ్రరాజంబె మరల నన్ ♦ బల్కరించి
కాయకాంతి లేని శిరంపు ♦ కాంతి వ్యర్థ
మనుచు తనసర్వకాంతుల ♦ నట్టె చూపు.
"పైఁడిపూఁత లక్కఱలేక ♦ వన్నె వన్నె
యంబరపు ముడతలఁ జేరు ♦ నవసరముల
బడక బూదినైనను వెల్గు ♦ స్వప్రకాశ
మందు మీ బూటకపు వెల్గు ♦ లందనేల"
ఆమహావాక్యముల విని ♦ నంత నేను
మూలలం దాగుటలు మాని♦ ముందు కేగి
యాంత్రికుం డెట్టు లొఱసెడి ♦ నట్టులెల్ల
నలుగ సంసిద్ధమౌదు నా♦నందమునను
వజ్రరాజ మాక్రియ దాగు ♦ వాంఛ లణచ
ఈ క్రియను స్వప్రభయె పట్టి ♦ యిచ్చుచుండె.
శిరము దేహంబు నొఱపిడిం ♦ జెందుగాని
ఇంక రాయిగనే యుండు ♦ వేటిమాట
రాయిదశ పోయి తేజంపు♦రాయి నైన
మీద ప్రియతమశిల లగు ♦ మీదు దివ్య
సన్నిధికి నరుదెంతు నా♦సమయమందు
కౌగిలు లొసంగుఁ డీరత్న♦కాంతితోడ.

తామరతైలము
తామర, తీట, గజ్జికి మంచిమందు. డబ్బి 1-కి అణాలు 6 మాత్రమే.
109, ఫ్రేరిరోడ్డు, బొంబయి అమృతాంజనము డిపో, 6, తంబుశెట్టి వీధి, మద్రాసు.

హైందవ రాజకీయకక్షలు

కందుకూరి ఈశ్వరదత్తు గారు, బి. ఏ.

జనసామాన్యమునందు విద్య ప్రసరించిన కొలందిని, నాగరకత దినదినాభివృద్ధిఁ గాంచినకొలఁదిని దేశమునందు మాతృసేవాదీక్షాపరాయణు లగు మేధావంతు లుద్భవించినకొలఁదిని, అభిప్రాయభేదంబులు జనించి, బుద్ధిమంతులు తమతమ యాదర్శనిర్వహణార్థమై నూతనమార్గములఁ బట్టుదురు. 'పుఱ్ఱెకొకబుద్ధియు జిహ్వకొకరుచియు' ననికదా పెద్దలు వక్కాణింతురు! జనుల యభిప్రాయములందు భేదములు కలిగి నూతనసంచలన మొక్కటి కలుగుట - ఏకాభిప్రాయము కలుగువారు కక్షలుగా నేర్పడుట - ప్రతికక్షయు దేశకల్యాణమే యాదర్శముగఁ బెట్టుకొని దానిని కొనసాగించికొనుటకు వేఱువేఱు పథములఁ జనుట - మొదలగునవి నాగరకతఁ జెందిన పశ్చిమదేశవాసులయొక్క రాజ్యాంగతంత్రములయందు ప్రధానవిషయము లయ్యెను. రాజనీతియందుఁ గల కక్షలను రాజనీతిశాస్త్రవేత్తలు నిరసింపరు. కక్షలు లేని రాజనీతి ఆవిరిలేనియంత్రము. ఆత్మలేని శరీరము.

పరహస్తగతమైన మన మాతృదేశమునందు స్వాతంత్ర్యరహితులమైన మనకు రాజకీయకక్షలు గూడనా? యను విచారమునకు కారణము లేదు. స్వాతంత్ర్యవిహీనుల మైన మనము సత్వరస్వరాజ్యసిద్ధికై పాటుపడవలయును గదా! దానికొఱకే కదా దేశభక్తులు మార్గాన్వేషులై తమకుఁ దోచినంతవఱకు వివిధమార్గములఁ జూపుచున్నారు! అందువలననే దేశమునందు రాజకీయకక్షలు నేర్పడినవి.



కక్షలయుత్పత్తి - దేశీయమహాజనసభ.—పందొమ్మిదవశతాబ్ది పూర్వఖండమునందు విద్యాధికులును దేశభక్తియుతులు నగు మనపూర్వులయం దొకవిధమైన సంచలనము కలిగి దేశ మముకొఱకు ప్రభుత్వమువా రొనరింపవలసిన కార్యముల మంచిచెడ్డలను వారికి తెలుపుచుండుట కొకచోటఁ గూడుటకు వా రుద్దేశించి 1885 వ సంవత్సరము డిశంబరు మాసమున బొంబాయినగరమందు భారతదేశప్రముఖులు కూడిరి. అప్పుడు కలిసికొనినవారలలో హ్యూమ్, సుబ్రహ్మణ్యయ్యర్ బోనర్జీ ముఖ్యులు. ఇదియే దేశీయమహాజనసభా వృత్తాంతము. దానిచరిత్ర మనకు ప్రస్తుత మనవసరము. కాని యప్పటి నుండియును హైందవరాజకీయచరిత్రమునందు నూతనశక మారంభమైనది.

దేశీయమహాజనసభాదర్శము లేక మతము అంగీకరించి, ప్రతి సంవత్సరము సభయం దొనర్పఁబడిన తీర్మానములనే కొనసాగించుటయందు నిమగ్నులైనవారు కాంగ్రెసుపక్షమువారు. ఈపక్షమువారు దేశమునం దధికసంఖ్యాకులు. జనసామాన్యమునందు గౌరవము కలవారు. దేశీయమహాజనసభకు స్వరాజ్యమే యాదర్శము. బ్రిటిషు సామ్రాజ్యాంతర్గతమా కాదా యనునది స్పష్టముగా నేర్పఱుపబడలేదు.

శాసనసభాబహిష్కారములు.—1922 వ సంవత్సరము కాంగ్రెసు గయానగరమునందు సమావేశమైనప్పుడు కాంగ్రెసునందు రెండుకక్షలు పుట్టినవి. శాసనసభాబహిష్కారవాదులు మొదటి కక్షకుఁ జెందినవారు. వీరినాయకుఁడు రాజగోపాలాచారి. వీరు మహాత్మ గాంధిగారి సిద్ధాంతముల నసిధారావ్రతముగ నాచరణములోనికిఁ దేవ నను పట్టుదల కలవారు. ముఖ్యముగా బార్డోలీ తీర్మానములే వీరి యాదర్శములు.

శాసనసభాప్రవేశవాదులు.—గయా దేశీయ మహాజనసభాధ్యక్షుఁడైన దాసు వీరి నాయకుఁడు. వీరిసంఖ్య స్వల్పము. వీరు శాసనసభలయందు ప్రవేశించి ప్రభుత్వవిధానమును భగ్నపరచుటయే వీరి యుద్దేశ్యము. కాని 'స్వరాజ్య' పత్రికయొక్క కలకత్తా విలేఖకుఁడు తెలిపినటులు వీరిలోనే సుమారు పదికక్ష లున్నవి. ఈ కక్షలవారు సత్వరస్వరాజ్యసిద్ధిని కోరువారలే. రెండు తెగలవారును దౌర్జన్యరహిత సహాయనిరాకరణావలంబకులే! కాని కార్యనిర్వహణమునందు అభిప్రాయభేదము లున్నవి. ఇది దేశకల్యాణమునకుఁ జనించెనో విధ్వంసమునకు వచ్చెనో ప్రస్తుతము చెప్పలేము. దాసు అల్పసంఖ్యాకులైన తమయొక్క యభిప్రాయముల నధికసంఖ్యాకులైన మొదటిపక్షమువా రంగీకరింపనిచో కాంగ్రెసునకు బదులుగా నింకొకసభను నిర్మించి

Sarasvata Maha Sabha



సారస్వత మహాసభ

Pachiappa Hostel Che'p.t, Madras



పచ్చయప్ప విద్యార్థివసతిగృహము - చెన్నపురి

Andhra Patriots who suffered imprisonment



స్వరాజ్యాశ్రమ వాసముచేసిన ఆంధ్రదేశభక్తులు

Sriyut Pappu Appayya Dasu



Sriyut Dasu Lakshmi Narayana



Sriyut Arkatu Lakshminarasu

Sriyut Duvvuri Lakshminarayana



కాంగ్రెసునుండి వెడలిపోయెద నని హైందవలోకమును భయపెట్టుచున్నాడు. ఈ రెండుపక్షములవారికిని అతివాదు లన్న నామ మున్నది. కాని వీరిని సహాయనిరాకరణావలంబకు లనియే పిలువవలెను. హైందవ రాజకీయ నిఘంటువునం దతివాదనామము నిటుపైని కొట్టివేయవలెను.

మితవాదులు:—మితవాదులు అతివాదులు అను బిరుదనామములు మననాయకులకు ఆంగ్ల-హైందవపక్షమువా రొసంగినవి. 1907-వ సంవత్సరమున జరిగిన సూరతుకాంగ్రెసునం దీకక్షలేర్పడినవి. లోకమాన్యతిలక్, లజపతిరాయి ప్రభృతు లప్పటినుండియును సభయందడుగిడుట మానికొనిరి. మితవాదినాయకు లొనరించు తీర్మానములును సభాదర్శములును అతివాదినాయకులకు నచ్చలేదు. ప్రభుత్వమువారితో సరససల్లాపము లతివాదినాయకులకు నచ్చలేదు. అతివాదనాయకులు కాంగ్రెసునుండి చీలిపోయిరి. మితవాదులు వారికి కాంగ్రెసునందు ప్రవేశము లేకుండ జేసిరి. తిరుగ లక్ష్మణపురపుకాంగ్రెసునందు రెండుకక్షలును సమ్మేళనము గావింపఁబడెను. బిసెంటు హైందవరాజకీయరంగమునందు ప్రవేశించిన తరువాత రెండు తెగలవారికిని రాజీనామాను కుదిర్చెను. కాని యచిరకాలములోనే రెండు తెగలవారును చీలిపోవలసి వచ్చెను. యుద్ధానంతరము ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన రాజ్యాంగసంస్కరణశాసనము కలహమునకు బీజమయ్యెను. మితవాదులు ప్రభుత్వమువా రిచ్చినదానితో సంతసించెద మనిరి. అతివాదులు చట్టము సర్వరబాధ్యతాయుతప్రభుత్వమునకు మార్గదర్శికా దనిరి. పంజాబుహత్యలును, ఖిలాఫత్ సమస్యయును అతివాదనాయకుల దృక్పథ మారించెను. నిరంకుశప్రభుత్వ మంత మొందవలె నని వీరు పట్టుపట్టిరి. మితవాదులు కాంగ్రెసునుండి చీలిపోయిరి. మఱియొకసభను స్థాపించిరి. శ్రీనివాసశాస్త్రిగారు వీరికి నాయకులైరి. క్రొత్తచట్టముప్రకారము శాసనసభలలో ప్రవేశించి ప్రభుత్వమువారితో సహకార మవలంబించి వారిమన్ననల నందవలయు నని పూనికొనిరి. అదియే వీరి ప్రధానమతము. వీరును స్వరాజ్యము (అధినివేశముల రాజ్యాంగపద్ధతి) కావలయునందురు. వీరికి బ్రిటీషు సంబంధమే పరమావధి. కాని సర్వేరస్వరాజ్యసిద్ధి మాత్రము కాదు. వీరిసంఖ్య స్వల్పమైనను మతభేదములు మెండు. మితవాదులలోఁ జెప్పఁదగిన గాంధీమహాత్ముఁడు పంజాబు ఖిలాఫత్ సమస్యల పరిష్కారార్థమై భారతీయులకు సహాయనిరాకరణమంత్రమును, సాత్త్వికనిరోధమును బోధించెను. ఆసేతుహిమాచలము ఆబాలగోపాల మామంత్రమునే స్వీకరించెను. వెంటనే గాంధియనుజ్ఞచొప్పున అతివాదు లందఱును సహాయనిరాకరణ మవలంబించిరి మితవాదులసంఖ్య తగ్గిపోయెను. గాంధీయనుచరుల బలమును జూచి ప్రభుత్వమువారును, వారి స్నేహితులగు మితవాదులును బెంగఁగొందఁ జొచ్చిరి. దౌర్జన్యరహిత సహాయనిరాకరణము కాంగ్రెసుయొక్క మత మాయెను. మితవాదులు ప్రభుత్వమువారితో సహకార మవలంబించి సహాయనిరాకరణమును రూపుమాపుటయందు తోడ్పడి చివఱకు 25000 మంది భారతీయులను గాంధీమహాత్ముని చెఱసాలలకు పంపించిరి. మీఁదుమిక్కిలి మితవాదనాయకులు వింతచర్యల నారంభించిరి. మద్రాసునగరమున మూఁడవమితవాదిసభ కధ్యక్షత వహించుచు శ్రీచింతామణిగారు తమయుపన్యాసమున "నతివాదులు తమసభకు దేశీయమహాజనసభానామము తీసివేసికొని, తమ (మితవాది) సభకే యానామ మొసంగిన సమంజసముగ నుండు"నని వింతయభిప్రాయమును వెలిపుచ్చిరి. 1921 వ సంవత్సరము ఏప్రిల్ మాసమున బొంబాయినగరమందు లాలా లజపతిరాయిగారు ఉపన్యసించుచు మితవాదినాయకులయవస్థ నిట్లు నిరసించెను: "దురదృష్టవశమున మితవాదులు రాజకీయముగ నాత్మహత్యఁ జేసికొనిరి. ప్రస్తుతము రెండే కక్షలున్నవి: 1 సహాయనిరాకరణావలంబులు, 2 పరిపాలకవర్గము. మితవాదులు పరిపాలకవర్గముతో మగ్నులౌటచే వారినిగూడ నట్లే పరిగణింపవలయును. మితవాదులు వందమంది యుందురో లేదో చెప్పలేము. కాని వీరిమతము నేయిలలపామువంటిది. వీరిలో వీరికి అభిప్రాయభేదములు చాల కలవు.

పరిపాలకవర్గము:—హిందూదేశమునందలి పరిపాలకవర్గముయొక్క యాదర్శ మేదియో నిశ్చయముగ జెప్పలేము. కొంతకాలమైన తరువాత దేశము దేశప్రజలకే యిచ్చి వారినే రాజ్యతంత్రము నిర్వహించుకొను మని చెప్పి తమసంబంధము వదలుకొని పోవుట కొందఱి యభిప్రాయము. వీరు మిగుల అల్పసంఖ్యాకులు. దైవసంకల్పమువలన భారతభూమి ఆంగ్లదేశములపాలఁ బడిన దనియు, వారలే యీ భరతభూమిని ఆచంద్రతారక మనుభవించి ప్రజలను తమ చేతులలో నుంచుకొనఁదగినవా రనియుఁ గొందఱి యభిప్రాయము. వీరలే యధికసంఖ్యాకులు. అడుగడుగునకును హైందవాభ్యుదయమున కడ్డువచ్చి విఘ్నము తలపెట్టుచుందురు. సీమయందు సిడెన్హామ్ ప్రభృతులును, మనదేశమునందు సివిల్ సర్వీసు ఉద్యోగస్థులును ఈవర్గమునకుఁ జెందినవారు. హైందవపరిశ్రమాభ్యుదయమునకుఁ గాని, విద్యాభివృద్ధికిని గాని, వ్యక్తిస్వాతంత్ర్యమునకును ఆత్మగౌరవమునకును భంగకరమైన యాయాశాసనము రద్దుచేయుటకుఁ గాని, ఉన్నతోద్యోగముల హైందవయువకుల కిచ్చుటయందుఁ గాని, భారతీయులను సైన్యమునందుఁ జేర్చుకొనుటయందుఁ గాని, వీరు విముఖులు. ఆర్థికస్వాతంత్ర్యమున కొప్పరు. వీరిబలమే హైందవాభ్యుదయమునకును, హైందవజాతీయతకును ప్రతిబంధకముగా నున్నది. వీర లొనరించు మహోపకార మింకొకటి యున్నది. పరరాజ్యములందలి ప్రజలకు హిందూదేశమును గుఱించియు నందలి ప్రజలను గుఱించియు, విపరీతమైన సంగతులు కల్పించి సత్యమును గప్పిపుచ్చుచు ప్రచారముకూడ సల్పుచున్నారు. వీరి విపరీతప్రచారమును రూపుమాపి యితరదేశములందలి ప్రజలకు నిజమైన పరిస్థితులఁ దెలియఁజేయుటకు దేశీయమహాజనసభ పూనుకొనవలయు నని హార్నిమన్ మొదలైనవారు సహిత మభిప్రాయపడుచున్నారు. దేశీయమహాజనసభ ప్రతిసంవత్సరమును గొందఱు ప్రతినిధులఁ బరదేశములకుఁ బంపించి యాదేశములందలి ప్రజలకు బ్రిటిషుప్రభుత్వమును గూర్చి; హైందవాకాంక్షితములఁ గూర్చి ఉపన్యాసము లిప్పించుచుండిన మిగుల బాగుండెడిది. హైందవాదర్శములు ఫలోన్ముఖములు గానంతఁగ పరిపాలకవర్గమువారు సైంధవులవలె నడ్డుపడి నిలుచున్నారు ఇంకను నెంతకాల మిట్లు పానకములోని పుల్లలవలె నడ్డువచ్చెదరో!

ఆంగ్ల-హైందవవర్గము:—వీర లెప్పుడును పరిపాలకవర్గముప్రక్క నుండి తాళమువైచుచుందురు. వారొనర్చునది సమర్థించుచు వారికి వాక్సాహాయ్యము చేయుటయే వీరి ప్రధానమతము. వీరు జన్మస్థలమును వదలి, యీదేశమునకు వచ్చి, డబ్బు పెట్టుబడి పెట్టి యిచ్చటనే స్థిరనివాసము లేర్పఱచుకొని, వర్తకమునందును పరిశ్రమలందును ప్రధానస్థానము నాక్రమించికొనియున్నారు. అస్సామునందలి తేయాకుతోఁటలు వీరియాధీనము. దక్షిణదేశమునందలి కాఫీతోఁటలు వీరి యధికారములోనివి. కోలారుబంగారుగనులు వీరివశమునం దున్నవి. కలకత్తా జూట్ యంత్రములు పంచదారకర్మాగారములు, ఇతరములగు బొగ్గుగనులు వీరిస్వంతము. పరిశ్రమలు హిందూదేశమున హీనదశయం దున్న సంగతి సర్వజనాంగీకృతము. హిందూదేశమునందలి ప్రజలు కెండుపంతులు వ్యవసాయమువలన జీవించువారు. పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వమువారి చేయూఁత తక్కువ. వీరు లక్షలార్జించి ప్రతిసంవత్సరమును స్వదేశమునకుఁ గొనిపోవుచున్నారు. వీరు ప్రాబల్యము సంపాదించి రాష్ట్రీయశాసనసభలయందును సామ్రాజ్యసభలయందును ప్రాతినిధ్యము గోరి సంపాదించి ప్రభుత్వమువారిపక్షముననే పని చేయుచుందురు. వీరు ముఖ్యముగా హైందవార్థికస్వాతంత్ర్యమున కొప్పరు. బ్రిటిషు పరిపాలకు లవలంబించిన యనిర్బంధవ్యాపారమే వీరికి లాభకరమైనందున సంరక్షణసిద్ధాంతమున కొప్పుకొనరు. ముఖ్యముగా వీరి యభీష్టములనే ప్రభుత్వమువారు నెఱవేర్ప సంకల్పించుకొందురు. రాజ్యాంగస్వాతంత్ర్యమునకుఁ గూడ వీరు పరాఙ్ముఖులు. పరిపాలకవర్గమువారి యాశయములును వీరి యభిప్రాయములును కొంచెమించుమించుగా నొక్కటియే యని చెప్పనగును.

బిసెంటుపక్షము:—"పువ్వుఁబోఁడులహృదయంబు లెవ్వఁ డెఱుఁగు? క్షణక్షణముల్ జవరాండ్రచిత్తముల్" అని శ్రీనాథుఁడు పెద్దన్న చెప్పినట్లు జ్ఞాపకము. బిసెంటుపూర్వచరిత్ర మెఱింగినవారికి ప్రస్తుతస్థితి సుబోధమే. ఈమె 1914 సం॥రము అంతమున హైందవరాజ్యాంగరంగమునందు ప్రవేశించి దేశమునందు స్వరాజ్యసమితులఁ గూర్చి, న్యూ ఇండియా పత్రికాధిపతియై దేశమునం దొకవిధమైన యాందోళనము సల్పెను. అప్పుడు భారతప్రజలందఱును ఈమె హైందవులపాలిటి భాగ్యదేవత యని యభిప్రాయపడి ఈమెకు సహాయ మొనర్చిరి. జాతీయవాదులకు మితవాదులకు రాజీ కుదిర్చి రెండుపక్షముల హైందవులకు కాంగ్రెసు సభామంటపమున కలియునట్లు చేసెను. ఇంతలో నీమె పెంట్లండు ప్రభువుగారి యాగ్రహమునకుఁ బాత్రురా లయ్యెను. భారతీయులు గొప్ప యాందోళనము గావించి యామెను కారాగారవిముక్తఁగా నొనరించి, వెంటనే దేశీయమహాజనసభాధిపత్య మొసంగిరి. వంగదేశజులు మాత్రము బిసెంటుగారి యంతరంగము పూర్తిగా నెఱింగినవా రగుటచే నీమెయాధిపత్యమునకు శంకించిరి. కాని కలకత్తాసభ జయప్రదముగ కొనసాగినది. తరువాత రాజ్యాంగసంస్కరణము విషయమై మితవాదులతోను ప్రభుత్వమువారితోను ఏకీభవించి, సహాయనిరాకరణోద్యమనిరసనమే ప్ర మతముగాను గాంధీమహాత్ముని దూషించుటయే కార్యముగాను చేయుచున్నది. ఈమె మొదటస్థాపించిన స్వరాజ్యసమితులు కాంగ్రెసు మతము గ్రహించి పనిచేయుటచేతను, ఈమెయనుచరులలో పెక్కండ్రు కాంగ్రెసుపక్షములో కలసిపోవుటచేతను, హైందవజాతీయస్వా కక్ష యను నూతనకక్ష కధినాయకురా లయ్యెను. ప్రస్తుతము ఈ నొకపిచ్చి పట్టుకొని శోధించుచున్నది. మితవాదుల రాజనీతియం గాని, కాంగ్రెసు ఆదర్శమునందుఁ గాని, యీమెకు భారతభూ మోక్షము గోచరము కాలేదు. కనుక నీమె హైందవనాయకుల సభ నొకచోఁ గూర్చి, వారి అందఱి యభిప్రాయానుసారముగా హైందవ రాజ్యాంగతంత్ర మొకటి తయారుచేసి, దానిప్రకారముగా ప్రభుత్వమువారిని ప్రస్తుతపరిపాలనాక్రమ మంతయును మార్పుఁడని కోరుచు ఈమె కీవిషయమై సహాయముచేయుట కనుచరులు కలరు. మద్రా నందు శివస్వామిఅయ్యరుగారును, బొంబాయియందు యమునాదాసు ద్వారకాదాసుగారును ముఖ్యులు. కాని ఈ సభోపయోగ శూన్యమని మితవాదులు సయితము తలంచుచున్నారు. ఈవిషయమై బిసెంటు ఢిల్లీకిపోయి హైందవసామ్రాజ్యశాసనసభ్యులఁ గొందఱిని వలలో వేసికొని యింకను ఈవిషయమై కృషి సల్పుచున్నది. ప్రస్తుతము ఈమె నడుపుచున్న న్యూఇండియాపత్రికకు 600 లేక 700 చందాదారు లున్నారు. న్యూఇండియాపత్రికకు మొదట 7000 వఱకు చందాదారు లుండెడివారఁట. దీనినిబట్టియే ప్రస్తుతము బిసెంటుగారికి మునందు గల పలుకుబడి ప్రస్ఫుటము.

ఇండిపెండెంటు పక్షము:—దీనిని బొంబాయినగరమందు నూతనముగా మహమ్మదాలీ జిన్నా మొదలగువారు స్థాపించి ఈకక్షయొక్క యాదర్శము లేవో ఈపార్టీకిఁ జెందినవాఁ పూర్తిగా తెలియదు. దౌర్జన్యరహితసహాయనిరాకరణ మన్న దలకెక్కదు. సహాయనిరాకరణమునకుఁ బూర్వము కాంగ్రెసు మెట్లుండెనో దానినే యనుసరింపఁగోరెడివారు. ఈకక్షవారు వాదులతో జేరరు. మితవాదులకును సహాయనిరాకరణావలంబకులకు మధ్యమార్గము ననుసరించెడివారు. వీరి యాదంత మేమో యాందోళన మేమో యేరికిని పత్రికల మూలముగా తెలియుట నామరూపములు లేకుండ నడుగంటునవి కదా యిట్టికక్షలు!

జస్టిస్ పార్టీ:—ఈపార్టీ ముఖ్యముగా మద్రాసు ధానికిఁ జెందినది. కొంచెము బొంబాయిరాజధానియందుఁ గూడ చూపుచున్నది. ఈపార్టీకి బ్రాహ్మణేతరసంఘ మొక్కటియే మూల బ్రాహ్మణులు బ్రాహ్మణేతరసంఘమున కంతకు నొనరించిన మహా లోపములను అపకారములను దొలఁగించి బ్రాహ్మణేతరసంఘాభ్యు యమునకై పుట్టినకక్ష. వీరినాయకుల యుపన్యాసములందును వీరి ప కలయందును వీరిసభలయందును బ్రాహ్మణదూషణము నిండియుండును. ఈపార్టీకి కీర్తిశేషులును దేశభక్తిపరాయణులు నైన డాక్టరు నాయ

గారు పితరులు. బొంబాయిలో కొల్హాపూర్ మహారాజుగారు పట్టుగొమ్మ. శ్రీత్యాగరాయశ్రేష్ఠిగారు శంకరాచార్యులవారు. బ్రాహ్మణులు శాసనసభలలో నధికసంఖ్యాకులుగ నున్నారనియు నుద్యోగములలో బ్రాహ్మణేతరసంఖ్య చాల తక్కువ యనియు, దీనికంతకును బ్రాహ్మణులదగ్గఱ నున్న మాయలమారితనమే ప్రధానకారణ మనియు నూహించి, పట్టుదలయే కాని పరమార్థ మెఱుంగకుండ బ్రాహ్మణులకెందును మోక్షము కలుగకుండ జేయవలెనని భగీరథప్రయత్నములు సల్పుచున్నారు. ప్రత్యేకసంఘప్రాతినిధ్యము గోరి మద్రాసుశాసనసభయందు మిగుల నధికారముగలకక్షగా నున్నారు. నిజముగా ప్రత్యేకసంఘప్రాతినిధ్యము కావలసినవారు బ్రాహ్మణులు. వోటర్లలో నూటికి తొంబదిమంది బ్రాహ్మణేతరులే. ధనవంతులును వారే. కొన్నియేండ్లకు బ్రాహ్మణప్రతినిధులు శాసనసభయందు లేకుండ పోవచ్చును. వీరు ప్రభుత్వపక్షావలంబకులు. సహాయనిరాకరణమునందు బ్రాహ్మణేతర జనసామాన్యమే పట్టుదలతో పనిచేసి ప్రభుత్వమువారిని గడగడ వడంకఁజేసినది. స్వదేశవస్త్రధారణము త్రాగుడు మానుట అస్పృశ్యతానివారణము మొదలగునవి బ్రాహ్మణేతరసంఘాభ్యుదయమునకు మార్గములైనను బ్రాహ్మణేతరసంఘనాయకుల మని చెప్పుకొనెడివారు మాత్రము వీనిని గ్రహింపక మానిరి. గాంధిమహాత్మునిచే ప్రభుత్వవిధ్వంసమునకై కొనితేఁబడిన సహాయనిరాకరణమునందలి సూత్రము లగుటచేత తాము ప్రభుత్వపక్షావలంబకు లగుటచేత తా మిట్టివి సమర్థింపరు. బ్రాహ్మణేతరసంఘకక్ష అని పేరుపెట్టినను దాదాపు వేయిశాఖలు గల బ్రాహ్మణేతరసంఘ మంతయును దీనిలో తావులేదు. నిమ్నజాత్యుద్ధరణమునకు నిజముగా వీరు పాటుపడినది తక్కువ. ఈమధ్య చెన్నపురియందు ఆదిద్రావిడులకును మిగిలిన బ్రాహ్మణేతరులలోని వారికిని జరిగిన కలహములలో బ్రాహ్మణేతరసంఘ నాయకులు ఆదిద్రావిడులపై నెట్టి యాగ్రహమును జూపిరో పత్రికలను జదివినవారికి తెలియును.

మద్రాసుశాసనసభలో నిమ్నజాత్యుద్ధరణమునకై ప్రభుత్వమువారిచే స్థాపింపఁబడిన లేబర్ డిపార్టుమెంటు నెత్తివేయుటకు బ్రాహ్మణేతరనాయకులే తీర్మానము పెట్టిరి. కందస్వామిచెట్టిగారు మంత్రులగు రామారాయణింగారిపై దెచ్చిన యభియోగముకథ పూర్తిగా నెఱింగినవారికి బ్రాహ్మణేతరసంఘనాయకులు తత్సంఘాభ్యుదయమునకై చేయుచున్న ప్రయత్నము లెట్లున్నవో తేటపడగలదు.

ఈమధ్య రాజమహేంద్రవరమునందు శ్రీత్యాగరాయశ్రేష్ఠిగారి యధ్యక్షతను గోదావరీమండలబ్రాహ్మణేతరసభలో గావింపఁబడిన తీర్మానముల జదివినచో ఆనాయకుల దృక్పథము గోచరించును.

భావి పరిస్థితులు:—అన్యహస్తగత మగు దేశములందు రాజకీయకక్షుల బాహుళ్యము దేశకళ్యాణమునకు మార్గము లేదు. కీర్తిశేషులైన బ్రైస్‌దొరగారు తమ మోడరనుడిమోక్రసీస్ అను గ్రంథమునందు పరాధీనదేశములందు రాజకీయకక్షుల బాహుళ్యము నిరసించెనని చెప్పినాడు. అట్టి కక్షులే బయలుదేరినయెడల ననర్థములు మెండు. అందు కొన్ని ఇవి:—(౧) దేశాభ్యుదయమునకై యందఱికిని గావలసిన ప్రధానసమస్య కొనసాగదు. అభిప్రాయ భేదములు మెండుగా కలిగి యొకకక్షతో మఱియొకకక్ష కలహమాడుచున్నచో కాలమంతయు కలహములకే వినియోగపడి ప్రధానకార్యము వెనుకఁబోవుచుండును. (౨) ఒకకక్షయం దొకకక్ష కనుమానము కలిగి చివఱకు దేశకళ్యాణమునకై గాక దేశ విధ్వంసమునకై మార్గమేర్పడును. (౩) ఇట్టికక్షులు మెండుగా నున్నయెడల దేశమునందలి పాలకులకు చులుకనై సంఘీభావము మెప్పటికైనను కలుగదు. (౪) ప్రభుత్వము ఒక కక్షను లోబఱచుకొని పరస్పరము కలహము ద్వేషము పుట్టించెదరు. ఇట్టి యనర్థము లెన్నియో కలవు. కాన హైందవులందఱు నేకీభవించి, సత్యాగ్రహస్వరాజ్యమునకై యాందోళనము కావించి దేశాభ్యుదయమునకై కంకణము కట్టుకొనినయెడల స్వారాజ్య మఱచేతి మాణిక్య మగును. దేశమునం దధికసంఖ్య కలిగి హైందవజనసామాన్య మంతయుఁ జేరిన కాంగ్రెసుపక్షమే ముఖ్యపక్షము కాగలిగి ప్రతివాదును కాంగ్రెసు ఆశయముల కొనసాగించిన స్వరాజ్యము తనంతటనే వచ్చును.

ఇండిపెండెంటు కక్ష:—ఈకక్ష నూతనముగా బయలుదేరినది. బొంబాయినగరమునందు మహమ్మదాలీ జిన్నా సర్ డిన్షా పెటీటు మొదలగువారు దీనిని స్థాపించిరి. కాని ఈకక్షయొక్క యాదర్శము లేవో ప్రస్తుతము ఈపార్టీకి చెందినవారెవరో పూర్తిగా తెలియదు. సహాయనిరాకరణావలంబన మన్న వీరికిని దలకెక్కదు. సహాయనిరాకరణమునకు పూర్వము కాంగ్రెసుమత మెట్లుండెనో దానినే అనుసరించెడి యుద్దేశ్యముకలవారు. ఈకక్షవారు మితవాదులతోఁ జేరరు. వీరు మితవాదులకును సహాయనిరాకరణావలంబకులకును మధ్యమార్గము ననుసరించెడివారు. అదియుఁగాక ప్రస్తుతము వీరి యుదంత మెట్టిదో, చేసెడి యాందోళన మెట్టిదో యేరికిని బత్రికల మూలముగా దెలియుట లేదు కక్ష యడుగంటిన దేమో!

జస్టిస్ పార్టీ:—ఈపార్టీ ముఖ్యముగా మద్రాసురాజధానికిఁ జెందినది. కొంతవఱకు బొంబాయిరాజధానిలోఁ గూడ వ్యాపించినది. ఈపార్టీకి ఒకబ్రాహ్మణేతరసంఘమే చేరినది. బ్రాహ్మణులు బ్రాహ్మణేతరసంఘమున కొనరించిన వనుకొనెడు లోపములను అపకారములను దొలగించి బ్రాహ్మణేతరసంఘ మభివృద్ధిలోనికి దెచ్చుటయే ప్రధానమతముగల కక్ష. వీరినాయకులకును వీరిపత్రికలకును బ్రాహ్మణులను దూలనాడుటయే మతము, ప్రభుత్వపక్షావలంబకులు. సహాయనిరాకరణ మన్న చాల నిరసించెడివారు. ఈపార్టీకి కీర్తిశేషులైన నాయర్‌గారు ప్రతిష్ఠాపకులు.

జ్యోతిష విచారణము

సోదరి శ్రీమతి సూర్యమణి దేవి కవయిత్రి గారు, మాడుగుల

సచ్చిదానందస్వరూపుం డయి యూహాతీతమును అగోచరమును నగు స్వరూపమును గలిగి లోకాధారమూర్తియై యొప్పుచుండెడు పరమేశ్వరుండే పరబ్రహ్మము. అట్టిదియే కాలము. అట్టికాలమును దెలిసికొనుటయే జ్యోతిషము. "జ్యోతి" యనఁగా (ఆకాశమునందు) వెలుఁగునది. అదియే సూర్యుఁడు. ఆసూర్యుని తేజస్సే తక్కిన గ్రహములును, నక్షత్రములు నై వెలుంగుచున్నవి. ఈ సూర్యుఁడు అష్టమూర్తులలో ప్రధానుఁడు. తక్కిన చంద్రాదిగ్రహములును అష్టమూర్తులలోనివే. ఇట్టిసూర్యుఁడు ధ్రువమండలము నాధారము చేసికొని లోకముల యోగక్షేమములకొఱకు తన స్వరూపంబును ద్వాదశవిధంబులుగ విభజించి వసంతాదిఋతువుల నానాకాలవిశేషములయందుఁ గలుగఁజేయుచు జ్యోతిశ్చక్రాంతర్వర్తియై స్వకీయ తేజఃపుంజదీపితాఖిలజ్యోతిర్గణంబులు గలవాఁడై ద్వాదశరాసులయందు నొకసంవత్సరంబుగ సంచరించుచుండును. అట్టి ఆదిపురుషుని గమనవిశేషకాలమును లోకులు - అయనర్తు మాస పక్ష తిథ్యాదులచే వ్యవహరించుచుందురు. చంద్ర కుజ బుధ గురు శుక్ర శని రాహువులు అష్టమూర్తులలోనివారు. అందు రాహువు తక్కఁ దక్కినగ్రహములు సూర్యు ననుసరించి- సూర్యునకు పైన ధ్రువునకు దిగువ- నుందురు. అనఁగా భూమికి 91430000 మైళ్ల దూరమున సూర్యమండలమును, సూర్యమండలమునకు పైన లక్ష యోజనంబులదూరంబున చంద్రుండును, చంద్రునకు మూఁడులక్షల యోజనంబుల దూరంబున శుక్రుండును, శుక్రునకు రెండులక్షల యోజనంబుల దూరంబున బుధుండును, బుధునకు రెండులక్షలయోజనంబుల దూరంబునఁ గుజుండును, కుజునకు రెండులక్షలయోజనంబుల దూరంబున గురుండును, గురునకు రెండులక్షల యోజనంబుల దూరంబునశనియును, సూర్యునకు దిగువ సూర్యు ననుసరించి పది వేలయోజనంబుల దూరంబున అపసవ్యంబుగ రాహువును సంచరించుచుందురు. కేతువుగూడ సూర్య చంద్రాదులవలె శుభాశుభఫలముల నిచ్చుచుండఁగా అష్టమూర్తులలోఁ జేర్చి చెప్పకపోవుటకు కారణ మేమన? రాహు కేతువులు మొదట నొకస్వరూపము గలవారు. ఆ స్వరూపము రాహు వనియే చెప్పఁబడెను. కారణాంతరమున శ్రీమహావిష్ణువుచే ఖండింపఁబడిన రాహువుయొక్క శిరస్సును రాహు వనియును, కంఠము మొదలధఃకాయమును కేతు వనియును వ్యవహరించుచున్నారు. "సర్వస్య గాత్రస్య శిరః ప్రధాన"మ్మను నార్యోక్తి ననుసరించి రాహువు అష్టమూర్తులలోనివాఁడుగ చెప్పఁబడెను. రాహు కేతువులు మొదట నొకరూప మగుటచేతనే రాహువు అంశాధికుం డైన కేతువు అంశాధికుం డగు. వీరిరువురిలో నొకరికంటె నొక రెక్కుడును అంశాధికులు గారు. కనుక కేతువును అష్టమూర్తులలో చేర్చి చెప్పపోయినను రాహు కేతువు లొకటి యగుటవలన రాహువును చెప్పినారు. వీ రిరువు రొకరికొకరు సమసప్తములు నుందురు.

రవ్యాదిగ్రహంబు లన్నియు ద్వాదశరాసులలో సంచరించుచుండును. రవి యొకరాశియందు ముప్పది దినములును, చంద్రుఁడు రెండుదినముల పదునైదు ఘడియలును, కుజుఁడు నలువదియైదు దినములును, బుధుఁడు పదునెనిమిదిదినములును, గురు వొకవత్సరంబును, శుక్రుఁ డిరువదియెనిమిదిదినములును, శని ముప్పదిమాసములును, రాహు కేతువులు పదునెనిమిదిమాసములు నుందురు. బుధుఁడు సూర్యుని కొకరాశికంటె నధికముగ వదలి యుండఁడు. శుక్రుఁడు రెండు రాసులకు ముందుగా గాని వెనుకగాఁ గాని శీఘ్ర మందగమనంబుల సూర్యు ననుసరించి యుండును. అధికముగ వదలియుండఁడు. ఈ ద్వాదశ రాసులును ఇరువదియేడు నక్షత్రములవలన నేర్పడినవి. ఈ ఇరువదియేడు నీశ్వరస్వరూపములే.

మేషాదిద్వాదశరాసులకును రవ్యాదిగ్రహములకును మనుష్యులకును గల సంబంధ మేమి యనిన? మేషాదిద్వాదశరాసులు కాలపురుషుని యంగములు. అందు మేషము శిరస్సు. వృషభము ముఖము. మిథునము [illegible] కర్కాటకము హృదయము. సింహము

కన్య కటి. తుల నాభి లింగమధ్య ప్రదేశము. వృశ్చికము లింగము. ధనుస్సు ఊరువులు. మకరము జానువులు. కుంభము జంఘలు. మీనము పాదములును. రవి ఆత్మ. చంద్రుఁడు మనస్సు. కుజుఁడు శక్తి. బుధుఁడు వాక్కు. గురువు జ్ఞానము. శుక్రుఁడు ఇంద్రియసుఖము. శని దుఃఖము. రాహువు ప్రతాపము. వీనికి కారకులై ద్వాదశ రాసులయందు సంచరించుచు పూర్వజన్మసంచిత శుభాశుభఫలముల నిచ్చుచుందురు. గ్రహముల గుణరూపములను బట్టి మనుష్యులగుణరూపములు గలుగుచున్నవి. సూర్యాదిగ్రహములయొక్కయును నక్షత్రములయొక్కయును కిరణప్రసారములచేతను కాంతిచేతను వీక్షణాదులచేతను చీఁకటి వెన్నెలలచేతను కాలగతిచేతను శీతోష్ణములచేతను జీవకోటియు ఓషధులును వృక్షాదులును సస్యాదులును మంచి చెడ్డ వృద్ధి క్షయములును గలిగి పుట్టుచు గిట్టుచున్నవి.

సర్వమయుండును కాలపురుషుండు నైన యీశ్వరునిఁ దొలుత లగధుఁడు పరాశరుఁడు గర్గుఁడు బ్రహ్మ సూర్యుఁడు వ్యాసుఁడు వసిష్ఠు ఆర్యభటుఁడు అత్రి కాశ్యపుఁడు నారదుఁడు మరీచి మనువు అంగిరసుఁడు యవనుఁడు భృగువు జైమిని బృహస్పతి రోమకుఁడు పైలవుఁడు భాస్కరుఁడు శౌనకుఁడు మొదలగు మహర్షులు తెలిసికొని లోకోపకారార్థము సిద్ధాంత జాతక ముహూర్త ప్రశ్నభాగములను నాల్గుభాగములు సూత్రప్రాయముగా రచించిరి. అప్పటిమహర్షుల దివ్యజ్ఞానము గ్రహతారాములవఱకే వ్యాపించియుండెను. కనుకనే వారందఱును గొప్పహోరాశాస్త్రవేత్తలయి యుండిరి. హోరాశాస్త్రము లన్నియును మహర్షులు వ్రాసినవే. వీని ననుసరించి తరువాతిమహాకవులు సంస్కృతమున ననేక గ్రంథములు రచియించిరి. అవియును తాళపత్రములలో వ్రాయుటవలన శిథిలమై పోఁగా మిగిలినవానిలోఁ గొన్నిటిని ఇటీవల కొందఱు మహనీయులు ముద్రింపించిరి.

జ్యోతిశ్శాస్త్రము వేదాంగములలో ప్రధానాంగమై యున్నది.

"శ్లో. శబ్దశాస్త్రం ముఖం జ్యోతిషం చక్షుషీ శ్రోత్ర
ముక్తం నిరుక్తంచ కల్పః కరౌ
యాతు శిక్షాస్య వేదస్య సా నాసికా పాద
పద్మద్వయం ఛంద ఆద్యై ర్బుధైః."

జ్యోతిశ్శాస్త్రము వేదమునకు నేత్రమని చెప్పియున్నారు. "సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్" అనునట్లు సర్వేంద్రియములకు నేత్రము లెట్లు ప్రధానమో వేదమునకు జ్యోతిషము నట్టిదియే.

"శ్లో. యథా శిఖా మయూరాణాం నాగానాం మణయో యథా,
తథా వేదాంగశాస్త్రాణాం జ్యోతిషం మూర్ధ్ని స్థితమ్."

అని చెప్పఁబడియున్నది. వైదికకర్మములకన్నింటికిని జ్యోతిశ్శాస్త్రజ్ఞాన మావశ్యకము. కనుకనే దీనిని వేదాంగముగ గ్రహించిరి.

ఇట్టి జ్యోతిషము, సిద్ధాంతము జాతకము ముహూర్తము ప్రశ్నభాగము లని నాలుగుభాగములుగ విభజింపఁబడియున్నవి. ఈ నాలుగుభాగములకు సిద్ధాంతభాగము ఆధారమయి యున్నది. ఈనాలుగుభాగములును స్వల్పసంఖ్యాకులచే అభ్యసింపఁబడుచున్నవి. సిద్ధాంతభాగము తెలియక జాతకభాగము మాత్రమే అభ్యసించి వ్రాసిన ఫలము లు ఎలుకలసాముద్రికమువలె బుజు విచ్చును.

సిద్ధాంతభాగమువలన గ్రహగతులు గ్రహస్ఫుటములు తిథి నక్షత్ర యోగ కరణ త్యాజ్య గ్రహయుద్ధ సమాగమ గ్రహణాది కాలపరిమాణజ్ఞానమును జాతకభాగమువలన జాతకునియొక్క పూర్వజన్మకృత సుకృత దుష్కృతములవలన భూతభవిష్యద్వర్తమానములలోఁ గలుగు ఆయుర్దాయాది ద్వాదశశుభాశుభఫలములును ముహూర్తభాగమువలన తా మాచరించు కార్యము లెట్టివేళలయం దాచరించిన నిర్విఘ్నంబుగ నెఱవేఱునో అట్టికాలమును ప్రశ్నభాగమువలన తమ కోరిక లెట్లు పరిణమించునో అదియును తెలిసికొననగును.

జ్యోతిశ్శాస్త్రమునందు నమ్మకము భరతఖండమునుండి చీనా బాబిలోనియా కాల్డియాదేశములకును అక్కడనుండి ఈజిప్టుదేశమునకును వ్యాపించెను. జ్యోతిశ్శాస్త్రమును బలరాముఁడు గ్రీసుదేశమున వ్యాపింపఁజేసెను. గ్రీసుదేశమునుండి ఆశాస్త్రము యూరపుఖండమం దంతటను వ్యాపించెను. ఇట్లు జ్యోతిశ్శాస్త్రము భరతఖండమునుండి ప్రపంచమందలి యితరభాగములకు వ్యాపించెను. జ్యోతిశ్శాస్త్రమే కాక గణితశాస్త్రమును మతమును మొదట భరతఖండమునుండియే యితరదేశములకు వ్యాపించెను. ఏష్యాఖండమే కాక పాశ్చాత్యదేశములును ఇండియానుండియే శాస్త్రజ్ఞానమును మత

మును పొందినవి. బీజగణితము రేఖాగణితము హైందవులే కనిపెట్టిరి. అరేబియాదేశస్థులు హైందవులయొద్ద జ్యోతిశ్శాస్త్రము నేర్చుకొనిరి వీరేకాక మహమ్మదీయులుకూడ జ్యోతిశ్శాస్త్రము నిజమని నమ్మియుండిరి. ఇట్టి సర్వజనసమ్మతం బైనయీజ్యోతిశ్శాస్త్రమునకుమాతృదేశమైన మన భరతఖండమునందు నవనాగరకులు మెండై పూర్వజ్ఞానములను తలపెట్టకపోవుటవలన జ్యోతిషవిద్య నానాటికి క్షీణదశ నొందినది. కొందఱు జ్యోతిష్కులు సద్గురువునొద్ద నీశాస్త్ర మభ్యసింపక యే- అభ్యసించినను పూర్ణముగ నభ్యసింపక యే-శాస్త్రపరిశోధన చేయకపోవుటచేతను, ఎవరైనను వారి జన్మపత్రికలనుజూపిన ధనాపేక్షచే అందలిపాపఫలములను శుభఫలములుగ చెప్పుచుండుటవలన నీజ్యోతిష్కులు చెప్పిన శుభఫలములు ఋజువీయకపోయినవి. ఇందుచే సర్వోత్తమంబగు నీజ్యోతిశ్శాస్త్రమును విశ్వసింపకయున్నారు. ఈ శాస్త్రమును సద్గురువునొద్ద పూర్తిగ నభ్యసించి శాస్త్రపరిశోధనము చేయగలవారు సరియయిన జననకాలఘటికలు జాతకమును చక్కఁగఁ జూచి గ్రహబలాబలముల నరసి చెప్పిన ఫలములు తప్పక జరుగును. ఇత్యాది గ్రంథావలోకనంబుచేతను అనేక జాతకములు చూచుటచేతను మా యనుభవమువలనను జెప్పఁబడినది. ఇట్టి జ్యోతిశ్శాస్త్రమును పురుషు లభ్యసించి స్త్రీలకు సహితము చెప్పించి వారి అజ్ఞానాంధకారమును బాపి సుజ్ఞానవతులను జేయవలయును.

ప్రస్తుతము స్త్రీలు చదువనేకూడ దనియును చదివిన ప్రయోజనము లేదనియును చదివిన అనేకములు చిక్కులు తటస్థించు ననియును స్త్రీలు గృహకృత్యములు చేసిన చాలుననియును మనపూర్వపుస్త్రీలు చదువుకొని ఉద్యోగములు చేసి జీవించిరా యనియును స్త్రీల కేమి యమునను స్వాతంత్ర్య మీయరా దనియును కొందఱు మహనీయులు వాదించుచున్నారు. స్త్రీలకు విద్యక్కఱ దనుట కేవలము హాస్యాస్పదము. స్త్రీ పురుషునియొక్క అర్ధశరీర మగుటవలన కొంతభాగమునకు విద్యనిచ్చి కొంతభాగమునకు విద్య లేనియెడల శకటమున కొక ప్రక్క బలమైనయెద్దును రెండవప్రక్క బలహీన మైన యెద్దును పూన్చిన శకటమును నడిపించిన నెటులు నడచునో అట్టులే ఈసంసార మనుశకటమును నడచును. విద్య యనునది స్త్రీలకుదుఃఖమును పురుషులకు సుఖమును కలుగఁజేయునది గాదు. విద్యావతులయినస్త్రీలు తమసంతతిని విద్యావంతులను జేయుటకు ప్రోత్సాహపరచుచు గుణవంతులుగను ఆరోగ్యవంతులుగను జేయుచుండుటను, విద్యావిహీనలగు స్త్రీలు తమసంతతివారి యయుక్తమార్గప్రవర్తకు లైనను మరల్పలేక యేవిషయములోను యుక్తప్రవర్తకులను చేయఁజాలకుండుటను స్త్రీలు విద్యనేర్చుకొనుటవలని ప్రయోజనమును సూచించుచున్నది. చిక్కులు తటస్థించుట వారిబుద్ధివలనఁగాని విద్యవలన నెంతమాత్రమును గాదు. ఖరకరకిరణముల సోఁకి హిమం బెట్లు కరఁగిపోవునో అటులే విద్యవలన అజ్ఞానాంధకారమువలనఁ గలుగు దుశ్చేష్టలు పోయి సుజ్ఞానవతు లగుదురు. కావున దేశసేవాతత్పరు లగు సోదర సోదరీమణులారా! పరబ్రహ్మమును గుర్తెఱుంగుటకు సోపానం బైన యీ యద్వితీయ జ్యోతిశ్శాస్త్రము ప్రతివిషయమునను ప్రతివారికిని ముఖ్యావసరము. ఇట్టి సర్వజనోపయోగమగు జ్యోతిశ్శాస్త్రమును ప్రతివారును ఆదరించి అభ్యసించి అభివృద్ధిలోనికిఁ దెచ్చెద రని విశ్వసించుచున్నాను.

అమృతాంజనము

వాయువు నొప్పులకు వజ్రాయుధము. తలనొప్పుల మాన్పును.

చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 అణాలు మాత్రమే. అన్ని షాపులలోను దొరకును.

109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి. అమృతాంజనం డిపో, 7 తంబుశెట్టి వీధి, మద్రాసు

వేదాంత సాంఖ్యము

కార్చర్ల శ్రీనివాస రావు గారు

శ్లో. అపశ్యతాం హి యద్భానం ప్రపంచం భాతి సత్యవత్, ప్రపశ్యతాం హి యద్భానం ప్రపంచం యాతి శూన్యతాం
తత్పూర్ణం నిర్వికారంచ వందే నారాయణం సదా, వేదాన్తం గణితం చాపి సంబద్ధ్య కథయా మ్యహమ్
వేదాన్తసాంఖ్య శాస్త్రాఖ్యం వేదవ్యాసగురో ర్మతం, తన్నిర్విఘ్నసమాప్త్యర్థం వన్దేహం విఘ్ననాయకం
శృణు వక్ష్యామి తే విద్వన్ గణితం మోక్షసాధనం, గణితజ్ఞైః ప్రయత్నేన చింతనీయం సమాహితైః
ముముక్షు ర్మోక్ష మాప్నోతి జిజ్ఞాసు ర్జ్ఞానవాన్ భవేత్, వేదాన్తసాంఖ్యశాస్త్రేణ భక్తా స్స్యు శ్ఛిన్నసంశయాః.

దేనినైన నొక యిష్టాంకమును అదేయంకెచేత నెన్నిసారులైనను గుణించుటవలన వచ్చిన లబ్ధమునకు ఘాతాంక మని పేరు. దీనినే ఆంగ్లభాషయందు ఆ యిష్టాంకముయొక్క పవర్ అని చెప్పుదురు. ఎట్లన, 6 × 6 × 6 × 6 × 6=7776. ఇక్కడ నిష్టాంకము 6. అయిదారులను మధ్యమధ్య గుణకారసంజ్ఞల నుంచి మొదటియారులను రెండవ 6 చేతను గుణించి యాఫలమును మూడవ 6 చేతను తరువాత నాల్గవ 6 చేతను, పిమ్మట అయిదవ 6 చేతను గుణింపగా వచ్చిన ఫలము (7776) ను 6 యొక్క ఘాతాంకమని చెప్పుదురు. రెండు 6 లను పుచ్చుకొని గుణింపగా వచ్చినఫలమును అనగా 36 ను ద్విఘాతాంకఫల మనియు, మూడు 6 లను పుచ్చుకొని గుణింపగా వచ్చిన ఫలము ననగా 216 ను త్రిఘాతాంకఫల మనియును ఇట్లే 1296 ను చతుర్ఘాతంకఫల మనియును, 7776 ను పంచఘాతాంకఫల మనియును చెప్పుదురు. 6 ను ఇన్నిసారులు పుచ్చుకొనగా వచ్చిన ఫలమును సూచించు 2, 3, 4, 5, అనుసంఖ్యలను వ్రాయుటలో 6 ను మొదలు వ్రాసి దాని ప్రక్కను కుడి వైపున కొంచెముపైగా వ్రాయుదురు.

ఎట్లన:—6^4 అనగా 6 ను నాలుగుసారులు పుచ్చుకొని గుణింపగా వచ్చినఫల మని సూచించును. ఇన్నిసారులు పుచ్చుకొనగా వచ్చినఫల మని సూచించు సంఖ్యను గణితపరిభాషలో ఘాతసూచి యని గాని ఘాతప్రకాశ మనిగాని చెప్పుదురు. గుణింపబడు సంఖ్యను మూలసంఖ్య యని చెప్పుదురు. ఈసందర్భములో నొక సంగతి చెప్పవలసి యున్నది. ఏమనగా:—

$$6^5=6 \times 6 \times 6 \times 6 \times 6=7776$$
$$6^4=6 \times 6 \times 6 \times 6 \quad =1296$$
$$6^3=6 \times 6 \times 6 \quad = 216$$
$$6^2=6 \times 6 \quad = 36$$
$$6^1=6 \quad = 6$$

ఇక్కడ 6 యొక్కఫలము, 6^5 యొక్కఫలమును 6 చే ననగా మూలసంఖ్యచే భాగించినయెడల వచ్చును. 6^3 యొక్క ఫలము, 6^4 యొక్క ఫలమును మూలసంఖ్యచే భాగించిన వచ్చును. అనగా ఘాతసూచిలో ఒకటిని తీసివేసినయెడల నైదాని ఫలమును మూలసంఖ్యచే ఒకమాఱు భాగింపవలెను. కనుక 6^1 యొక్క ఫలము, 6^2 యొక్క ఫలమును మూలసంఖ్యచే భాగింపగా వచ్చును. అనగా 36 ను 6 చే భాగించిన 6 వచ్చును. కనుక ఘాతప్రకాశము 1 యైనయెడల మూలసంఖ్య మార్పులేక మూలసంఖ్యగనే యుండును. దీనిని బట్టి 6^0 యొక్కఫలము, 6^1 యొక్క ఫలమును, 6 చే భాగింపగా రావలెను. అనగా మూలసంఖ్యను మూలసంఖ్యచే భాగింపవలెను. అనగా 1 వచ్చును. కనుక మూలసంఖ్య శూన్యము గాకుండ నేదైనను ఘాతప్రకాశము శూన్యమైనయెడల ఫలము 1 యే యగును. ఇక్కడ మూలసంఖ్య శూన్యముగాక మఱి యేయితరసంఖ్య యైనను అనుటవలన 1 అనుసంఖ్యకు కారణమైన సంఖ్య వ్యావహారికములో వాడబడు ఏకాద్యంకములు గాక గణితమాత్రప్రసిద్ధమైన పూర్ణాంకముగూడ గావచ్చును. వేదాంతశాస్త్రమందు పూర్ణమనగా సర్వవ్యాపియైన నిరాకార నిర్వికార సత్యజ్ఞానానందస్వరూప మని తెలియజేయును. ఈ పూర్ణస్వరూపము సర్వప్రపంచమునకు ఎట్లు కారణ మగుచున్నదో అటులే గణితములో పూర్ణ మశేషమైన అంకప్రపంచకమునకు గారణ మగుచున్నది. కనుక వేదాంతశాస్త్రమందు పూర్ణశబ్దమును అర్థముచేసికొనుటలో నెట్టిభావన చేయవలెనో అట్టిభావననే గణితశాస్త్రములోను పూర్ణశబ్దమునకు గూడ జేయవలెను. ఈ పూర్ణమునే యాంగ్లభాషలో ఇన్ఫినిటీ- అనగా అనంతమని చెప్పుదురు. ఈపూర్ణశబ్దమును భావనచేయుటలో ‘అణోరణీయాన్ మహతో మహీయాన్, అను ఉపనిషద్వాక్యార్థమును శ్రీకృష్ణభగవానులు అర్జునునకు సమాధిస్థితియం దున్నవానిలక్షణమును బోధించుసందర్భములో నుత్తరగీతలయందు చెప్పబడిన శ్లోకముల యర్థమును ఈశావాస్యములో చెప్పబడిన ‘పూర్ణమదః పూర్ణ మిదం’ అనువాక్యముయొక్క అర్థమును బహుజాగ్రత్తతో గమనింపవలెను. ఈవిధముగనే వేదాంతపరిభాషలో మాయయను పదమును సంఖ్యాశాస్త్రపరిభాషలో శూన్యమను పదమును ఒకటే యర్థమును బోధించుచున్నది. కనుక శూన్యమును మాయగా భావింపవలయును. ఇట్లు వేదాంతశాస్త్రము గణితశాస్త్రమను రెండుశాస్త్రములలో మానవుని పరమావధిని గ్రహించుట కుపయోగించు

రెండుసమానపదము లేకభావనలో ఒకటేయర్థమును బోధించుటకు సమర్థములగుచుండగా పురుషుం డాశాస్త్రముల నభ్యసించుటకు సమాన ప్రయోజనమే పరమావధి యనుట సమంజసముగా నుండును గాని యా రెండుశాస్త్రములకు సంబంధ మేమియు లేదనుట యుక్తియుక్తము కాదు. బుద్ధికుశలతను గూడ సూచింపదు. మానవుడు క్రొత్త శాస్త్రములను కనిపెట్టుటవలన గలుగు లాభము లేకపోవుటయే గాక మానవజన్మమందలి యుత్కృష్టతగూడ కనపింపదు. హిందువులయొక్క ప్రతిశాస్త్రము పరమావధినే కలిగియున్నదని భరతవర్షమునందు బుట్టి భారతీయుల పరమావధులను సాంప్రదాయములను బాగుగ గుర్తెఱిగి యొకశాస్త్రమునైన నభ్యసించిన ప్రతిమానవుడును గ్రహింపకపోడు. ఇతరదేశీయులు కూడ నిట్టి యాదర్శమునే మనస్సునం దుంచుకొని శాస్త్రముల నన్నిటిని నభివృద్ధికి తెచ్చెదరుగాక.

వేనవేల సోదరజీవులను క్షణకాలములో నామరూపములు లేకుండ జేయుసమర్థత కలిగిన యంత్రములను కనిపెట్టుటయందు వినియోగించు కాలమును బుద్ధిబలమును ద్రవ్యమును శరీరశక్తిని మానవుడు పరమావధిని చేరుటకు సులభమార్గములను కనిపెట్టుటయం దుపయోగించెదరు గాక. ఈ పూర్ణమే సత్పదార్థము. ఇది రూపము లేని దగుటవలన పూర్ణమునకు రూప మని చెప్పబడు వృత్తమును వ్యావహారికములో బోధకొఱకు కల్పితమని తలంపవలె ననుట లోకవిదితము. ఈయర్థమునే

'అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచతే',

యను వాక్యము బోధించుచున్నది. మానవుడు తన మనోభావములను తెలియజేయుటకు ద్వైతభావమును సూచించు వాక్కు ముఖ్యసాధనమై యున్నది. పూర్ణస్వరూపమైన అద్వైతపరబ్రహ్మతత్త్వమును బోధించుటలో ప్రశ్నోత్తరముల కట్టివాక్కుయొక్క సహాయ మనివార్యము. కేవలాద్వైతబోధయందు మౌనమే శరణ మని దక్షిణామూర్త్యవతారమే ప్రకటించుచున్నది. అందులకు నిదర్శనముగా

'చోద్యంవా పరిహారో వా క్రియతాం ద్వైతభాషయా
అద్వైతభాషయా నైవ చోద్యం నాపి తదుత్తరం'

అని కూడ శాస్త్రములు ఘోషించుచున్నవి. పరబ్రహ్మ నిరాకారు డగుటవలనను ప్రకృతికి స్వతంత్రస్థితి లేకపోవుటవలనను ప్రకృతికి పరబ్రహ్మమే యాశ్రయ మగుటవలనను పూర్ణమునకు సంజ్ఞయగు వృత్తము ప్రకృతిసంజ్ఞ యనుట యసందర్భము కాదు. సత్యదూరమును కాదు. సిద్ధాంతమునకు విరోధమును లేదు. ఈప్రకృతి రెండు విధములు- మాయయనియు నవిద్యయనియు. ఈ రెంటికిని శూన్యమనియే వ్యుత్పత్త్యర్థము. మాయయనునది శుద్ధసత్త్వప్రధాన. అవిద్య యనునది మలినసత్త్వప్రధాన. పైనుదాహరించినఘాతము మూడువిధము లని నేను వ్రాసిన 'శ్రేఢీవ్యవహారము' అను గ్రంథమునందు ఆంగ్లభాషలో విపులముగ వ్రాయబడియున్నవి. అవి యేవియనగా వికోచమనియును సమమనియును సంకోచమనియును మూడువిధములు. వికోచమనగా—సంఖ్యా వృద్ధియగుచు వెళ్లుట, సమ మనగా—వృద్ధిక్షయములు లేకయున్నది యున్నట్లుండుట. సంకోచమనగా—తగ్గుచు వెళ్లుట. అది యెట్లనగా:—

$$(6<)^4=6\times7\times8\times9$$

$(6=)^4=6\times6\times6\times6$ మనము సాధారణముగా వ్రాయు 6^4 అను అర్థము నిచ్చునదియే.

$$(6>)^4=6\times5\times4\times3$$

ఈ సంజ్ఞలను బట్టి మాయావిద్యలకు గల భేదమును కనిపెట్టవలయును. ఎట్లనగా:—

$$(6<)^4=6\times7\times8\times9$$

$$(6>)^3=6\times7\times8=\frac{6\times7\times8\times9}{9}=\frac{(6<)^4}{6+4=}$$

$$(6<)^2=6\times7=\frac{6\times7\times8}{8}=\frac{(6<)^3}{6+-1}$$

$$(6<)^1=6=\frac{6\times7}{7}=\frac{(6<)^2}{6+2-1}$$

$$(6<)^0==\frac{(6<)^1}{6+1-1}=\frac{6}{6}=1$$

ఇటులనే

$$(6>)^4=6\times5\times4\times3$$

$$(6Z)^3=6\times5\times4=\frac{6\times5\times4\times3}{3}=\frac{(6>)^4}{6-4+1}$$

$$(6<)^2=6\times5=\frac{6\times5\times4}{4}=\frac{(6>)^2}{6-3\times1}$$

$$(6>)^1=6=\frac{6\times5}{5}=\frac{(6>)^2}{6-2\times1}$$

$$(6>)^0=\frac{(6>)^1}{6-1+1}=\frac{6}{6}=1$$

పైన $(6=)^0=1$ అని ఋజువుపరుపంబడెను. చూచితిరా పూర్ణ ఘాతముయొక్క విశేషము !

$$(6<)^0=1\,;\ (6=)^0=1\,;\ (6>)^0=1$$

ఇక్కడ 6 నుండి 1 యెట్లు వచ్చినదో గణితశాస్త్రరీతిని ఋజువైనను భావనాతీతముగనే యున్నది. తరువాత :—$(6<)^1=6$, $(6=)^1=6$, $(6>)^1=6$) ఇక్కడ 6 ఆయినగనే యుండి వికోచసంకోచములయొక్క భేదము వ్యక్తము గాక సమత్వమే స్పష్టమగుచున్నది.

$(6<)^2=6\times7$; $(6=)^2=6\times6$; $(6>)^2=6\times$

ఇక్కడ నన్నిటి ఫలభేదముచేత త్రివిధఘాతములు పూర్తిగ వ్యక్తమగుచున్నవి. ఘాతము భావనాతీత మగు ప్రథమావస్థయందు పూర్ణ మగు ప్రకృతిలో సరిపోవుచున్నది. సమత్వమే స్పష్టమగు ద్వితీయావస్థయందు శుద్ధసత్త్వప్రధానయగు మాయతో సరిపోవుచున్నది. కేవల సమత్వమే గాక వికోచసంకోచములుగూడ వ్యక్తమగు తృతీయావస్థయందు మలినసత్త్వప్రధానయగు నవిద్యతో సరిపోవుచున్నవి.

వికోచసమసంకోచసంజ్ఞ లను మూటిని కలిపి వ్రాయుటవలన నేర్పడిన షట్కోణ మవిద్యకు సంజ్ఞయగును. మూడు గుణములు వ్యక్తములు నవస్థ గనుక త్ర్యంకసంజ్ఞ కలదియగును. షట్కోణమందలి కోణము లవ్యక్తమైనయెడల దీర్ఘవృత్త (0) మేర్పడును. గనుక దీర్ఘవృత్తము మాయకు సంజ్ఞ యగును. ఒకగుణమే వ్యక్తమగు నవస్థగనుక ఏకాంకసంజ్ఞ కలదియై యగును.

(i) 6+6+6+6=24 (ii) 7+8+5+4=24.

ఇచ్చట రెండింటిలోను గూడ సంకలనము స్పష్టమగుచున్నది. అయితే మొదటిదానియందు సంఖ్యాసమత్వ ముండుటవలన నాలుగార్లని చెప్పవచ్చును. నాలుగార్లనునది గుణకారమును తెలియజేయును. గనుక గుణకారము సంఖ్యాసామ్యవ్యవస్థయందు గలిగిన సంకలనముయొక్క రూపాంతర మని చెప్పవచ్చును. రెండవదానియం దంకభేద ముండుటం బట్టి యట్లు చెప్ప వీలు లేదు. కేవలసంకలన మనియే చెప్పవలయును. కాబట్టి సంఖ్యాసామ్యవ్యవస్థను తెలియజేయు గుణకారము శుద్ధసత్వప్రధానయగు మాయకును విషమాంకప్రధాన యగు సంకలనము మలినసత్వప్రధాన యగు నవిద్యకును సరిపోవును. వేదాంతశాస్త్రమందును గణితశాస్త్రమందునుగూడ స్వయంసిద్ధము లని చెప్పదగు నిన్ని విషయము లిట్లు సాదృశ్య మున్నందున ఆరెండుశాస్త్రములకు సంబంధము విస్పష్టముగ గాన్పించుచున్నది. ఇట్టిసంబంధమును స్థిరపఱచుటకు ఈ దిగువ నిచ్చిన రెండుయంత్రములను జూడుడు. మొదటియంత్రము:—



ఈయంత్రము కాకినాడలో వెలువడు ఆర్యప్రభ యను పత్రిక యొక్క 2వ సంపుటము 1,2,3, సంచికలలో యంత్రమహత్తను శీర్షికక్రింద జూడుడు. 2, 3, సంచికలలో యీయంత్రము ద్వారా మనము తెలిసికొనదగు చాల గణితవిశేషములు మాత్రము చెప్పబడి యున్నవి. ఈయంత్రమునకు 'సదాశివ' యంత్ర మను నామ మీయ బడెను. ఈయంత్రమువలన తెలిసికొనదగు మఱియొక ముఖ్యవిశేష మేది యనగా—

షట్కోణమందలి వికోచకళలను బ్రహ్మఖండ మనియును సమ యగు కళలను విష్ణుఖండమనియును సంకోచకళలను శివఖండమనియును నూహింపవలయును. సమస్తజీవులలో నుత్కృష్టుడైన మానవునిదేహమందు మైన చెప్పబడిన త్రిమూర్తుల భాగములను చూడనగును. అది యెట్లనగా వికోచమును తెలియజేయు ఆపాదకటిపర్యంతమును బ్రహ్మఖండ మనియును, సమసంజ్ఞను తెలియజేయు కట్యాదిభుజపర్యంతభాగమును విష్ణుఖండ మనియును సంకోచమును తెలియజేయు తదూర్ధ్వభాగమును శివఖండ మనియును నెఱుంగునది. ఇట్టి విభాగము మానవుని నీతిమార్గము బోధించుచున్నది. ఎట్లనగా బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు ముఖ్యలక్షణములు స్వకుధర్మశృంగారవైరాగ్యములు. ఈలక్షణములను సులభముగా జ్ఞాపకముంచుకొనుటకు నీతిశాస్త్రసారాంశములను ఈదిగు వను శ్లోకరూపమున నిచ్చుచున్నాడను:—

శ్లో. స్వకుధర్మశ్చ శృంగారో వైరాగ్యం తద్గుణాః ఖలు
ధర్మమార్గ విభాగాశ్చ పశ్యే న్మూర్తిత్రయే క్రమాత్.
నీతిశాస్త్రస్య బీజాని హ్యేతాన్యేవ న సంశయః
సర్వా నవయవాం శ్చాపి సృష్టిస్థిలయాత్మకాన్.
శిష్టా యథార్థం గృహ్ణంతు యథాదేవం యథాగుణం
త్రిమూర్తీనాంచ ధర్మాంస్తు యథాభాగం సమన్వయేత్.
ప్రథమం ధాతృఖండేచ తృతీయం శాంభవే తథా
సమన్వయే ద్యథా ధర్మం తథానీతా సమాచరేత్.
నాతిక్రమ్యచ వైరాగ్యం స్వకుధర్మం తథైవచ
మధ్యస్థత్వాచ్చ శృంగారం భుంజీయా ద్బుద్ధిమా న్నరః.

ఈయంత్రమునందలి వేదాంతవిశేషములను తెలిసికొనుట కీదిగువ నిచ్చిన యమాయక యంత్రముకూడ నవసరముల ఆయంత్రమును వేయవలసినవిధానము 'సదాశివ' యంత్రమందలి చతుర్భుజాంకములు— అనగా 1, 6; 2,3) 6 యొక్క గుణావయవములు (ఫ్యాక్టర్సు)— గనుక మాయాత్మకము లనియు నట్టిమాయను తొలగింపవలయునన్న ప్రతికోణాంకము నుండి తీసివేయవలయుననుటయును పరిధిమీదనున్న యంకములన్నియును సంకలనమువలన వచ్చినవి గనుక యవిద్యాత్మకము లనియును ఆయవిద్యను తొలగింపవలయు నన్న ప్రతియంకమునుండియును 3 తీసివేయవలయుననుటయును విస్పష్టమైన స్వయంసిద్ధి విషయములే. ప్లెయిన్ ఎగ్జియమాటిక్ ఫాక్ట్సులు. ఏలయన 'మహావాక్యదర్పణము'లో నీభావమునే ధ్రువపరచు రెండుశ్లోకముల నిచ్చట పొందుపరచుచున్నాను.

శ్లో. శైవాలమాత్రాపనయేపి పాణేః కార్యప్రయత్నో నతు తోయసిద్ధ్యై
తస్మిన్న పేతే స్వయమేవ తోయం శుద్ధం ప్రసన్నం విషయత్వమేతి
అవిద్యయా కల్పితనామరూప వ్యపోహ ఏవ ప్రయతేత విద్వాన్.
న. బ్రహ్మబోధే తదపోహమాత్రా ద్బ్రహ్మావభాతి స్వయమేవ
సాక్షాత్.

ఈశ్లోకములను బట్టి పైయంత్రములో మాయావిద్యలను తొలగించినయెడల శుద్ధపరబ్రహ్మము నిలిచియుండవలయును. అట్టి యంత్రమేది యనగా—



ఈయంత్రమునకు పైనచెప్పిన సంగతులనుబట్టి దానివలన మనము తెలిసికొను విషయములనుబట్టి నారాయణపరబ్రహ్మయంత్ర మను సార్థకనామము నిచ్చెదము. ఈరెండుయంత్రములలో రాసులను పుచ్చుకొనుటలో నాద్యంతస్థాననిర్ణయమును విపర్యాసముగా చేయవలయును. మొదటియంత్రములోని యంకములను సవ్యముగను. రెండవయంత్రములోని యంకముల నపసవ్యముగను పుచ్చుకొనవలయును. ఎట్లన మొదటి యంత్రములో పరిధిమీది యంకములను, 7854 అని పుచ్చుకొను నెడల రెండవదానిలో పరిధిమీది యంకములను 1254 అనియును దాని కను గుణముగ చతురశ్రముమీది యంకములను 0215 అనియును పుచ్చుకొనవలయును. ఈయంత్రములు బోధించుసంగతులను తెలిసికొనుటకు కి దిగువ నిచ్చిన పథకమును బట్టి యామూలాక్షరములకు పైపంక్తిలోని యంకములను గ్రహింపవలయును.

		*			*			*	
1	2	3	4	5	6	7	8	9	0
క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ
ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న
ప	ఫ	బ	భ	మ					
య	ర	ల	వ	శ	ష	స	హ		
అ	ఇ	ఉ	ఋ	ఌ	ఏ	ఓ	ఐ	ఔ	

మనసంఖ్యానీకమునకు మూలాంకములు 10 గనుక పదేసి యక్షరము లొక్కొక్క పంక్తిలో నీయఁబడినవి. అట్లు 5 వర్గములలో 4 వర్గములు రెండుపంక్తులలో సరిపోగా మిగిలిన పవర్గాక్షరము లైదును మూడవపంక్తిలో నీయఁబడినవి. అంతస్థములు ఊష్మములు నాల్గవ పంక్తిలో నీయఁబడినవి మాహేశ్వరసూత్రములలో నిచ్చినవరుసప్రకార మచ్చుల 5-వ పంక్తిలో నిచ్చుటమైనది. హల్లులతోఁగూడిన యచ్చుల కేమియును విలువలేదు. ప్రత్యేకాచ్చులకు హ్రస్వదీర్ఘప్లుతాదిభేదములను పాటింపక మూలాక్షరముల యంకములను పుచ్చుకొనవచ్చును. సంయుక్తాక్షరముల కక్షరాంకయుతిని పుచ్చుకొనవలెను. ఎట్లన 'బ్ర'యను సంయుక్తాక్షరమునకు (బ=3;ర= 2గనుక బ్ర=3+2) అని పుచ్చుకొనవలయును. అట్లు కలిపినపిమ్మట రెండంకములసంఖ్య వచ్చెనేని యారెండంకములను మొత్తము చేయవలయును. ఎట్లనః-హ్మ యను సంయుక్తాక్షరమునకు హ=8; మ=5 గనుక) 13 వచ్చును. 13 అనునది రెండంకములసంఖ్య కనుక హ్మ యనుదానికి 1+3=4 అని పుచ్చుకొనవలయును. సమానార్థకములైనవివిధమాత్రుకములు గలశబ్దములను పుచ్చుకొనునపుడు ప్రతిశబ్దములోని యక్షరాంకయుతిని దీసికొనవలయును. ఆ మొత్తములు సరిపోయినయెడల సమానార్థకత్వము స్థిరపరుపవచ్చును. ఎట్లన నారాయణ =0+2 1+5=8; జ్ఞాన=8+0+0=7హాగ=8 గలుగ నా మూడు పదములకు సమానార్థత్వము సిద్ధింపజేయవచ్చును ఈయంత్రములయొక్క వేదాంతార్థములను తెల్పుటకు నాచే రచింపబడిన 'వేదాంతసాంఖ్యాంకశాస్త్రము'లోని శ్లోకముల నీదిగువ నిచ్చుచున్నాడను.

శ్లో. ఉత్పాదయ ద్యత్ర ఎనోతి బుద్ధిం నారాయణాధిష్ఠిత శైవయంత్రం
జీవేశ్వరైక్యం ప్రకటీకరోతి బ్రహ్మాత్మకం తద్గణితంచపుర్వే,
"సదాశివా (7854) ఖ్య యంత్రాత్మన్ పరికల్పితరూపవన్,
బాలో హ్యేతేన యంత్రేణ జానాతి త్వాం సమాహితః

శ్లో. నారాయణ (215) పరబ్రహ్మ(1254) యంత్రబోధికరూపవాన్
ఏతద్యంత్రం స్మరన్ మూఢో జ్ఞానమాప్నోతి నాన్యథా
చతురశ్రభుజభ్యాం హి బ్రహ్మఖండం శివస్య చ
శైలాంకం(7)చాపి భూతాంకం(5)జాయేతే ఇతి దృశ్యతాం.
తస్మాదేకో భుజ స్రష్టా ద్వితీయ శ్శాంభవో భవేత్,
చతుర్భుజే ప్రపశ్యేత స్రష్టాం లఘుకారకం.
పితా(16) భవతి స్రష్టాచ యతో జన్మ దదాతి నః
గురు(32) ర్భవతి శంభుశ్చ మోక్షదాతృత్వహేతునా.
చతుర్ముఖస్య సంఖ్యాంక (4) మష్టమూర్తే(8)స్తథైవచ
షట్కోణేన ద్వితీయేన స్పష్టం భవతి ధీమతః
పితా(16)సిలోకస్యచరాచరస్యత్వమస్యవిశ్వస్యగురు(32)ర్గరీయాన్,
త్వమేవభర్తా(48)స్య ఖిలస్య సృష్టే స్త్వమేవ శివ్యః(57)ఖలుజీవ
(84)రూపః.
త్వమేవమాతా(56) ఖలు శక్తి (57)రూపా తథైవమాయా(51)
త్వమేవ త ఖలు శూన్య(51)రూపా
స్యాం త్రిగుణాత్మికాయా మనేకరూపైః పరికల్పితోసి
త్వమేవ మూర్తిత్రయరూపధారీ-త్వమేవ నారాయణ(0215)
శబ్దవాచ్యః
త్వమేవ జ్ఞానం (8) ప్రణవం (75) త్వమేవ త్వమేవ వ్యాసః
(57)ఖలు వేద (48) రూపః
త్వమేవ పూర్ణం గణితేహ్యనంతే త్వమేవ సాక్షా త్పరబ్రహ్మ
(1254)రూపః
త్వమేవ మశ్చేతిత యంత్రమూర్తి స్త్వమేవ యంత్రంచ
సదాశివా(7854)ఖ్యం

అవిచ్ఛిన్నం పరబ్రహ్మ (1254) ఛిన్నే ప్రకృతి రష్టధా
అవిచ్ఛిన్నేన పూర్ణస్య హ్యేకత్వం ప్రతిపాద్యతే.
తస్మిన్బ్రహ్మణ్యహో భాతి మాయా (51)చ త్రిగుణాత్మికా
శక్తి (57)రూపాచ విచ్ఛిన్నా రజస్సత్వతమోగుణైః
తద్బ్రహ్మ శక్తిరూపేచ విచ్ఛిన్నే ప్రతిబింబితం.
నామ్నా రూపేణ వైబద్ధం స్త్రీపుంభేదేన మోహితమ్
తన్నామ జీవ (84) ఇత్యాహు రూపం షట్కోణమేవచ
షట్కోణయుగళా జ్జీవ హ్యేకత్వం శివ్య (57)జీ (84)యోః

అథాహం శబ్దవిచారః

సద్రూపోచ్ఛ్వసనా త్సృష్టి ర్నిశ్వాసా జ్జగతో లయం
ఉచ్ఛ్వాససంజ్ఞికం సస్యార్ధం నిశ్వాస స్సమీరితః
ఉచ్ఛ్వాసం వ్యక్త మిత్యాహు రవ్యక్త మపరం భవేత్
ఉభయో ర్వర్ణయో స్తస్మా ద్యోగా దర్థం విచార్యతాం

అవ్యక్తం వ్యక్తతాం యానం హంసశబ్దేన సూచితం.
తస్మాద్ద్వై బ్రహ్మణః ప్రాజ్ఞై ర్యానం హంస ఇతీరితం
స ఇత్యత్ర విశేషో స్తి జ్ఞాతవ్య స్తత్వదర్శిభిః
సవ్యక్తః కేవలో నస్యా దవ్యక్తే వ్యక్తగర్భితః
తచ్ఛబ్దేనచ సంబంధా దవ్యక్తమపి సూచయన్.
స్యా న్నానుకరణం సాక్షా ద్ధంస త్ప్రాజ్ఞై ర్నగృహ్యతాం
హంసఏవ విపర్యాసా త్సోహం భవతి నాన్యథా
సోహం కథ మితి ప్రశ్నే హ్యజ్ఞానం మూలకారణం
బ్రహ్మైవాస్మీతి వాక్యేన యద్జ్ఞాన మతిగమ్యతే
అహంశబ్ద విచారేణ తద్జ్ఞాన మతి బుధ్యతే,
అవిద్యాయా మకారస్తు నిషేదార్థక ఏ వహి
అజ్ఞానావృతహంరూప మహ మిత్యభిధీయతే
హంస్వరూపో గురు ర్జ్ఞేయో హ్యకారాచ్చ నిషేధితః
గురు ర్నారాయణః ప్రోక్త శ్శిష్యో జీవ ఇతిస్మృతః
జ్ఞానహం గురుపిత్రాది శబ్దా నారాయణార్థకాః
అవిద్యాకల్పితాకార శ్చాహం శిష్య ఇతీరితః
తస్మా జ్జీవం గురుం విద్యా దవిదా ప్రతిబింబితం
అహంశబ్దవిచార స్స్యా ద్గురుశిష్యైక్యబోధకః
సోహంబ్రహ్మే(7854)తివాక్యేన జీవబ్రహ్మైక్య ముచ్యతే
సోహం శివ(7854) స్తథైవ స్యాచ్ఛివజీవైక్యబోధకః
బుద్ధి ర్హంసేతి హంసేతి హ్యాదౌ సంసృతికారణం
తస్మా త్సర్వ మహంస్నేతి హంస మేవేతి నిశ్చను
అక్షరాంకస్వరూపో హ మితి ధ్యేయం బుధై స్సదా.
అనేనైవ ప్రకారేణ వృత్తి ర్బ్రహ్మాత్మికా భవేత్

పైన చూపిన యంత్రములను దానివలన మనము గ్రహింపవలసిన గణితవేదాంతసంబంధములైన విశేషములను మీరు చూచియుంటిరి గదా. ఈయంత్రములు దైవనిర్మితశాసనములు గాని వినోదార్థమై మనుష్య కల్పిత గణితచమత్కృతులు గావని చెప్పకతప్పదు. బుద్ధిమంతులు ప్రస్తుతము వివాదములో నున్న కొన్ని చరిత్రాంశముల విషయమైకూడ వీనిని బట్టియే సందేహనివృత్తిని చేసికొనవచ్చును. అవియేవియనగా సంస్కృతము దేవభాష. దేవభాషయన కేవలముదేహమే యాత్మ యనుకొను మానవుల శరీరాలంకరణపోషణసంబంధమైన భావముల నొండొరులకు వ్యక్తీకరించుకొనుట కవసరమైన మనుష్యకల్పిత సంజ్ఞలనదగు శబ్దసముదాయముగాక శబ్దశక్తికిని స్వరశక్తికి ననుగుణమగు ధర్మములుగలిగి శరీరికి దేహాత్మభేదజ్ఞానమును నిత్యానిత్యవస్తువివేకమును వానివలన కలుగ వలసిన వైరాగ్యాది సుగుణసంపత్తిని ప్రసాదించి యిహపర సాధనమై మానవుని పరమావధికి చేర్ప సమర్థతకలిగి నాశరహితు డైసర్వ రూపియగు భగవంతుని శక్తులయొక్క రూపాంతరము లని చెప్పదగు బీజాక్షరములయొక్క సార్థకప్రస్తారరూపమైన భాష. అట్టిభాష మనకెట్లు వచ్చెను? భగవంతుడు జగత్సృష్టిని సంకల్పించి తన శక్తి రూపమగు ప్రకృతిగుణములను సృష్టిస్థితిలయములను ఒనరించుటలో మానవుని యం దుత్కృష్టత నుంచఁదలంచి యట్టిమానవుని దైవాంశ సంభూతునిగ జేసి తనలో నైక్యమగుటకు తాను జ్ఞానస్వరూపుం డగుటంబట్టి జ్ఞానమును మోక్షసాధనముగ జేసి తిరిగి యట్టి జ్ఞానమునకు భక్తికర్మములను సాధనములుగ జేసి యీయుపసాధన ముల క్రమముగ సాధించుటకు తగిన శరీరావయవముల నిచ్చి యట్టి జ్ఞానసంపాదనమునకు వ్యక్తప్రపంచసంబంధమై త్రైగుణ్యవిషయము లైన వేదవేదాంగములను అనంతశాస్త్రములనెడు శాఖల నిర్మించి యట్టి శాఖలుగల వృక్షమునకు తా నవ్యక్తరూపమూలముగ నుండి జ్ఞానమే మోక్షసాధన మగుటం జేసి జ్ఞానవృక్షఫలమును మానవునకు నిషేధింపక యాఫలమును నరునకు ప్రసాదింపఁ దలంచి తాను వేదవ్యాసాదిమహా మంత్రద్రష్టల శరీరంబులతో నవతరించి బ్రహ్మజిజ్ఞాస కుచితమైన సంస్కృతభాషను నరునకు ప్రసాదించెను. కనుక సంస్కృతభాషను మాటలాడువా రామంత్రద్రష్టల సంతతివారే (2) గణితము బ్రహ్మజిజ్ఞాసకు తగినరూపముతో సంస్కృతభాషతో కూడ భగవంతునివలన మనకు ప్రసాదింపబడినదే గాని యితరదేశములనుండి మనకు వచ్చినది కాదు (3) మనుష్యునకు పదివ్రేళ్లుండుటవలన దాశమికసంఖ్యానీకము మనుష్యకల్పిత మని చెప్ప గొందఱు సాహసించుచున్నారు. కాని యది సరికాదు. మానవునకు దైవకల్పితములగు వ్రేళ్లు పది యుండుటచే దాశమికసంఖ్యానీకము దైవకల్పితము గాని మనుష్యకల్పితము గాదని రూఢి పడగలదు. ఇట్టిసంగతులను మానవులు నివృత్తపాతబుద్ధితో గ్రహించి సత్యాన్వేషణమం దాసక్తితో జ్ఞానసంపాదనముకొఱకు పాటుపడుదురుగాక.

అమృతాంజనము
వాయునొప్పులకు వజ్రాయుధము, బాధల కన్నిటికి రామబాణమువంటిది
చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే]
[6, తంబుశెట్టి వీధి, మద్రాసు.

జగజ్జనని సావిత్రీదేవి

పొన్నలూరి సూర్యనారాయణశర్మ గారు

వెలవెల నౌచుఁ దారకల । వజ్జ్వలు పల్చనఁగా విరాజిలం
దెలతెల నౌచుఁ బ్రాగ్దిశను । దీప్తులు పొల్పు వహించుచుండఁగాఁ
గలరవముల్ విహంగముని । కాయము సేయఁ బ్రపంచ మెల్లఁ జా
డ్యులకు నితాంతమోదమును । గూర్చెఁ బ్రభాతమునందు సాంద్రతన్

సీ. తమ్మిమొగ్గలనుండి । తగవచ్చు పరిమళ,మ్ములతోడ భృంగముల్ । వెలయుచుండ
భ్రమరగానముల సం।పదలు వీచులవిందు, నొనరించు మలయవా।యువులు నడవ
మలయమారుతహతిఁ । జలియించు కిసలయ, సంతాన మెట్టనో । చంచ మొందఁ
బల్లవంబులమీఁదఁ । బ్రాఁకెడు హిమబిందు, సందోహములఁ గాంతి । గ్రందుకొనఁగఁ
తే. గడుఁ బ్రశాంతమై ప్రకృతియొక్కఁడను లేని, యొక యపూర్వసౌందర్యంబు। నొందియుండ
నాదు మానసకమలంబు।నకు వికాస, మెంతగఁ గల్గెనో వివరింప । నెట్లు గలుగు?

తే. కొలఁకుజలముల స్నానము । సలిపి సంధ్య,వార్చి సవితృదేవునకుఁ దర్పణము విడిచిఁ
ఋషుల స్మరియించి కౌతుక।హృదయుఁ డగుచు, జపము చేసితి మనమున । శక్తికొలఁది.

తే. సకలజగముల లోచనో।త్సవము సేయు, సాంజలులు విప్రు లతిభక్తి । నన్నుతింప
సలత్రిమూర్తులు దనయందు । నలరుచుండు, భానుదేవుండు మొదటఁ గ।న్పడఁగ నయ్యె

సీ. ముత్తియంబులజాలు । నొత్తివేయఁగఁ జాలు, కమనీయకాంతి యొక్కట వెలుంగఁ
బగడంపుజాలుతో । జగడింపఁగా జాలు, కమ్రంపుఁ గాంతి యొక్కటఁ జెలంగ
బంగారపున్ డాలుఁ । జెంగింపఁగాఁ జాలు, పటుసౌమ్యకాంతి యొక్కట మలంగ
నీలంపు నికరంపు।జాలు నేలఁగఁజాలు, గాఢసాంద్రదీప్తి యొక్కట మెలంగ
తే. రజతధవళిమఁ బోర నోర్వంగఁ జాలు, కమ్రతమదీప్తిగూడ నొక్కట వెలుంగ
నద్భుతంబుఁ బ్రమోదద।మైన రూపు, భానుమండలమందుఁ గ।న్పట్టె నాకు.

తే. పంచశీర్షంబులును బది। బాహువులును, గనులు పదునైదు గలిగిన । కమ్రమూర్తి
విమలమణిదీప్త ఘనకిరీ।టములఁ దాల్చి, యామె యప్పుడు నాకుఁ బ్ర।త్యక్ష మయ్యె.

మ. వరదానం బభయంబునుం గశయు శుభ్రంబౌ కపాలంబు న
త్సరసీజంబులు శంఖచక్రగదతో।త్రంబుల్ గరశ్రేణులం
దరుదారన్ ధరియించి హారముల నొయ్యం దాల్చి యావచ్చు నుం
దరి గాయత్రియ కాక యెవ్వరు జగ।త్త్రాణైకదీక్షాస్థితిన్.

ఉ. ఆమహనీయమూర్తిఁ గని । సాంజలినై యిటులన్ నుతించితిన్
"మామకబుద్ధుల న్నెవఁడు మాటికి । బ్రేరణచేయుచున్ నభ
స్సీమ వెలుంగు; నట్టి సర।సీభవమిత్త్రుని తేజ మీవ! త
ల్లీ! మముఁ బ్రోచి కోర్కులు ఫలింపఁగఁ జేయఁగదమ్మ భారతీ!

తే. ఓజము సహంబు బలమును । భ్రాజ మీవ, వేల్పులకు ధామ మీవ దే।వీమతల్లి!
విశ్వ మీవ కదమ్మ సావిత్రిదేవి, యో సరస్వతి గాయత్రి! । యోషదంబ!

చ. మఱచితి మమ్మ నిన్ను గరి।మం బరదేవత లిత్తురంచు; హృ
త్సరసిజపీఠ నిన్ విడిచి స్రగ్గితి మమ్మ । మహోగ్రపాపపుం
బురదను జిక్కి; జ్ఞాన మది।పోయెను మాకు మదీయ పాపము
ల్విరియఁగఁ జేసి కోర్కులు ఫలింపఁగఁ జేయఁగదమ్మ భారతీ.

మ. క్షమియింపంగదవమ్మ మమ్ముదయతో । సావిత్రి! మాడెందపుం
గమలంబుల్ వికసింపఁ జేయఁ గదవే । గాయత్రి! మద్వాంఛలన్
సమకూర్పంగదవమ్మ కౌతుకముతో । జంద్రార్ధచూడామణీ!
సము లెవ్వారు! సరస్వతీ! జనని! భా।స్వన్మండలాధ్యాసినీ!

సీ. విశ్వంబు నిర్మించు । వేదమతముఁ బాసి, కొరలి యన్యములఁ జిక్కితిమి తల్లి!
విశ్వప్రపంచంబు । వెలయించు నినుఁ బాసి, కొరలి యన్యులకుఁ జిక్కితిమి తల్లి!
విశ్వ మునకు వెల్గు । విధి యుంచు నినుఁ ద్రోసి, కిల్బిషంబులకుఁ జిక్కితిమి తల్లి!
విశ్వగానము మేళ।వించు నినుం ద్రోసి, మతిహైన్యమునకుఁ జిక్కితిమి తల్లి!

తే. అంధకారావృతస్వాంతు।లైన మమ్ము నకట! పరులకుఁ బరతంత్రు।లైనమమ్ము
నాస లడుగంటి మూర్ఛిల్లు।నట్టి మమ్ము నరసి కృపఁ బ్రోవు మమ్మ! గా।యత్రిదేవి.

మ. కలుషంపుం బుఖులంపు వెల్వడెడు భృం।గశ్రేణిచందాన ని
ర్మల నీలచ్ఛవులై యపాంగములఁ జేరంజాలు నీలంపుఁ జూ
డ్కులతో విశ్వముఁ బేర్మికైఁ గనెడు నీ।కుర్మ మ్రొక్కువాఁడన్; సము
జ్జ్వలమానీంద్ర హృదంబుజాసని! । రమా! సావిత్రి! నిన్ గొల్చెదన్.

శా. సావిత్రీజననీ! త్వదీయతను తే।జస్స్ఫూర్తి గంభీరపుం
భావమ్మున్ మృదుళత్వమున్ సరసతా।బద్ధంబు శాంతత్వమున్
ఠీవిన్ హర్షణమున్ జెలంగఁ గనుచుం।టిన్ విశ్వవిశ్వంభరా
దేవీ! పీఠమునందు నెల్లెడల దృ।గ్దీప్తుల్ విడంబింపఁగన్.

ఆ. హృదయకమలమందు । బ్రీతిమై వసియించి, జ్ఞానదీప్తి నొసఁగు । జ్ఞానమూర్తి!
నీమకతన విప్ర।నిచయంబు బ్రాహ్మణత్వంబు నొందుచుండుఁ । దథ్యముగను.

క. నిన్ను జపింపక విప్రుల।మన్నను మాన్యుల మటన్న వది యొక్కటిగా
సన్నద సరస్వతీ! మ । మ్మున్నతపదమ్మునకుఁ జేర్పు మో గాయత్రీ!

శాంతినికేతనము-విశ్వభారతి *

యలమంచిలి వెంకట్రామయ్యా చౌదరి గారు

ఆశ్రమోత్పత్తి.

ఒకనాటి సంధ్యాకాలమందు, పక్షులు గూళ్లకేగుసమయమందు రవీంద్రనాథ ఠాకూరుగారి తండ్రి మహర్షి దేవేంద్రనాథ ఠాకూరు గారు రాంపూరునుండి వచ్చుచుండ మార్గమధ్యంబున ప్రార్థనాసమయం బయ్యెను. అప్పుడు మహర్షి అనతిదూరమునం దున్న ఆమ్లవృక్షముల తోపునం దొకచెట్టుక్రిందస్థానము నలంకరించి, సూర్యాస్తమయమును వీక్షించుచు, తపస్సునందు నిమగ్నుడయ్యెను. అం దాయన దైవసంబంధమైన యానందముపొందుచుండ సూర్యాస్తమయ మయ్యెను. ఇంతలో పలువైపులనుండి తమోమండలము క్రమ్మెను. కాని ఆయన దైవధ్యాన నిమగ్నుడై యుండెను. ఆరాత్రి యంతయు మేల్కాంచియుండెను. సూర్యోదయ మగుచున్నతరి మహర్షి సూర్యనమస్కారంబు లొనర్చి ఆస్థానమును వీడిపోయెను. ఆనాటినుండి ఆస్థలము మహర్షికి పవిత్రస్థానం బయ్యెను. కొన్నివేళలందు మహర్షి అక్కడ కేగి దైవప్రార్థన చేయుచుండెడివాడు. ఆసమయములందు ప్రాపంచకవిషయములను మఱచి పరమాత్మునితో లీనమగుచుండెడివారు. ఆస్థలము నెక్కుడుగ ప్రేమించుటచేత అక్కడొక చిన్నవనమును నిర్మించి దానియందు ప్రయాణికులవిశ్రాంతినిమిత్తమై ఒకగృహమును ఒకదేవాలయమును చలువరాతితో నిర్మించెను. ఆదేవాలయమునం దేవిధమైన విగ్రహమును లేదు. ఆయాశ్రమమునందు జీవహింస మొదలైన దుష్కృత్యములు నిషేధింపబడెను. మహర్షి స్వర్గారోహణ చేయకపూర్వమే ఆశ్రమముయొక్క సమస్తకార్యములు సమాప్తిచెందెను. మహర్షి వృద్ధాప్య మంతమందు ఆయన కడసారిపుత్రుడైన రవీంద్రనాథఠాకూరు తండ్రి నిట్లడిగెను. “నేను చిన్నబాలురకు పాఠములు బోధించు నిమిత్తమై ఇందొక పాఠశాలను నిర్మించుటకు నాజ్ఞపొందుటకు వచ్చియుంటిని.” అందులకు మహర్షి సంతోషపూర్వకముగా సమ్మతించి ఈమంత్రమును నుపదేశించెను. “It is an absolute death to depart from this life, without realising the Eternal Truth of life” కాలానుసారముగా బోధ దేదీప్యమానముగ జరుగుచుండె. ఆకాలమున ఆశ్రమమందు జాతి మత వర్ణ భేదము లేమియును లేవు.

ఆయన బాలురను వెంట తీసికొని వనమునందు సంచారము చేయుచు, సృష్టియొక్క వైచిత్ర్యమును వారికి చూపించుచు, పాఠములను బోధించుచుండెడివారు. పూర్వకాలపు ఋషులు నేవిధముగా విద్యను శిష్యులకు గఱపుచుండెడివారో అదేవిధముగా ఈయన తనయొక్క బాలురకు సువిద్యను బోధించుచుండెడివారు. వారు ప్రాతఃకాలముననే లేచి ఆశ్రమముయొక్క సమస్తకార్యములను నిర్వర్తించి, పూజకొఱకు పుష్పముల నిమిత్తమై వనమునకు పోవుచుండెడివారు. అప్పుడు ఆశ్రమమునందు విస్తారముగా జింకలును మయూరంబులును ఇంకామొదలైన అడవి జంతువులతోను నిండి దానియొక్క శోభను ప్రకాశింపజేయుచుండెను. అవి యాశ్రమమునందు నిర్భయముగా సంచారము చేయుచు కొన్నివేళలయందు మహర్షి యాశ్రమమునకు వచ్చుచుండెడివి. ఈబాలురు వానితో ఆడుకొనెడివారు.

ఇట్లు మహర్షి రేయింబవళ్లు ఆమ్లతరుచ్ఛాయయందు దైవప్రార్థన చేయుచుండెను. ఆస్థలమునకు ననతిదూరమున బందిపోటుదొంగలు మొదలైన అడవిజాతులవారు నివసించుచుండెడివారు. వారిలో నాయకుడు ప్రతిదినము మహర్షిని చూచుచుండెడివాడు. ఏసమయమందు చూచినప్పటికిని ఆయన ఒకేస్థానము నలంకరించియుండెడివారు. అందుచే నాచోరుడు ఆస్థానముక్రింద బంగారు ధనము దాచియుంచెనని యూహించి మహర్షిని హత్య నొనరించుటకు నిశ్చయించుకొనెను. కాని ఈనాయకుడు మహర్షిని క్రూరస్వభావపుదృష్టితో సమీపించినంతనే ఆయన తపోధనమువలన లభించిన తేజస్సును శాంతిమును నిర్మలతయును, చోరుని భావమును మార్చివైచెను. చోరుడు పశ్చాత్తాప మొందెను. మహర్షి యాచోరుని అత్యానందముతో నాశీర్వదించి కౌగలించుకొనెను. ఆనాటినుండియు నాచోరుడు ఆయనప్రియశిష్యుడయ్యెను. శాంతినికేతనము నిర్మించుటకు ఇదియొక మూలకారణము.

అటుతరువాత నీయాశ్రమము నిర్మించినస్థలముయొక్క జమీందారు తనంతటతానే వచ్చి మహర్షిపాదములమీద నొరిగి “నేను మీయాశ్రమమునకు సంబంధించిన స్థలమును, దానిని ఆవరించియున్న వనములను మీ కొసంగుచున్నా న” నెనును. దీని వైశాల్యము సుమారు నాలుగువందల యెకరము లుండును. అప్పుడు ఈయాశ్రమము తరుచ్ఛాయలతోను, పలువిధములైన కుసుమంబులతోను అనేకవిధములైన అడవిజంతువులతోను నిండి దానియొక్క శోభను వసంతునివలె దేదీప్యమానంబుగా ప్రకాశించుచుండెను. ఇట్టితరి మహర్షి దైవప్రార్థన చేయుచుండగా, శాంతినికేతనము అను మాట జ్ఞప్తికివచ్చి, తన యాశ్రమమున కా పేరుంచుటకు తలచెను. నాటినుండియు శాంతినికేతనమనఁ బడుచుండెను.

---

* ఈ యాశ్రమము కలకత్తాకు నూరుమైళ్లదూరమందు బోల్‌పూర్ స్టేషన్‌కు రెండుమైళ్లదూరములో నొక పెద్దవనమందు నిర్మింపబడియున్నది. దానియందొక ప్రక్క “విశ్వభారతి” స్థాపింపబడియున్నది. విశ్వభారతి ఉత్తరవిభాగ మనియు ఆశ్రమము పూర్వవిభాగమనియు

మహర్షి దేవేంద్రనాథఠాకూరు గారి స్వర్గారోహణానంతరము ఆయన తపస్సొనరించిన స్థలమునం దొక స్మారకచిహ్నము నిర్మింపబడెను. ఆమార్బిలురాతిమీద మహర్షియొక్క స్వహస్తముతో నొకపవిత్రమైన మంత్రము నిట్లు లిఖించియుండెను. ఆశ్రమవిద్యార్థులు తరుచుగ సాంధ్యవేళలయందును, నిండుపున్నమసమయముల యందును, ఆస్థలమున కేగి దైవప్రార్థన చేయుచుందురు.

విశ్వభారతి ఆదర్శము

మహర్షియొక్క విశ్వజనైక్యాశయము ననుసరించి రవీంద్రనాథ ఠాకూరుగారు విశ్వభారతిని స్థాపించిరి హిందూదేశమునందు విద్యయును చిత్రకళలును సంపూర్ణముగా నాశన మొందినవని ఆయన అనుభవమువలన తెలిసికొని తిరిగి వాని నన్నిటిని పునరుద్ధారణచేయుటకు దీనిని నిర్మించిరి. ఐకమత్యముతోడను చిత్రకళావిద్యల నిపుణత్వముతోడను ఒకరికొకరు విద్యావ్యాసంగములను మార్చుకొనుచు పాశ్చాత్యుడు భారతీయు డను వైషమ్యము లేకుండ, మానవకోటియంతను ఏకముచేయుటయే దీనియొక్క ప్రధానోద్దేశ్యము. ఈరెండుఅర్ధగోళముల భావములయొక్క కలయికచేత వచ్చుసారాంశమును గ్రహించుటయే విశ్వభారతి విద్యార్థులయొక్క కర్తవ్యమై యున్నది. ఇది మత సాంఘిక సాహిత్య చరిత్ర శాస్త్ర కళావిద్యలయు కృషులయొక్కయు, బుద్ధ జైన ఇస్లాం సిక్కు క్రీస్తు మొదలైన జాతులయొక్క అన్యోన్యసంబంధమును గలుగజేసి వారివారియొక్క జాతి మత వర్ణ వైషమ్యములను నిర్మూలింపజేసి, యుక్తమైన విద్యను గఱపుటకిది కేంద్రస్థానమై యున్నది. ఈవిధముగా భారతవర్షము దానియొక్క పూర్వస్థితికి రాగలదనుట కొంతమాత్రమును సందేహము లేదు. అదేవిధముగా పాశ్చాత్యులుకూడ అంధకారమునుండి విముక్తులై అన్యజాతి సంపర్కమును పొందుదురు.

ఆశ్రమవిద్యార్థులు ప్రాతఃకాలమున లేచినతోడనే శ్రీరవీంద్రనాథఠాకూరుగారి పాటలను పాడుచుందురు. అటుపిమ్మట స్నానము మొదలైన కృత్యములను నిర్వర్తించి, వారివారి చిత్రాసనములను వెంట తీసికొని దైవప్రార్థననిమిత్తమై అరఘంటుసేపు వారివారి ప్రియమైన స్థలముల కేగుదురు. ఘంటకొట్టినతోడనే వచ్చి వలయాకారముగా చుట్టి, ఉపనిషత్తులలో నొక పవిత్రమైన మంత్రమును మహర్షి వల్ల ఎంచబడినదానిని గానముచేయుదురు. అటుపిమ్మట నల్పాహార మిచ్చినతోడనే వారివారి తరగతులలోనికి వెళ్లుదురు. తరగతులు వృక్షచ్ఛాయలక్రింద నేర్పాటుచేసిన రాతిసోపానములమీద జరుగును. ఉదయము సాయంకాలముకూడ నదేవిధముగా జరుగును. సంధ్యవేళ తిరిగి అరఘంటసేపు దైవప్రార్థన యుండును. రాత్రివేళ ఉపాధ్యాయులు బాలురకు పాఠములయందు తెలియనిచోట్ల సాయపడుచుందురు. ప్రతి వసతిగృహమందును ఇద్దఱుపాధ్యాయు లుందురు. ఈ బ్రహ్మచర్యాశ్రమమందు పదిస వత్సరముల వయస్సు మించని బాలురనుమాత్రమే చేర్చుకొందురు. ఈబాలురకు హిందూదేశచరిత్రయు భూగోళశాస్త్రమును పదార్థవిజ్ఞానశాస్త్రమును ప్రకృతిశాస్త్రమును బీజగణితము అంకగణితము రేఖాగణితము చిత్రలేఖనము—హిందీ సంస్కృతము గుజరాతి బెంగాలి మరాటి హిందూస్థాని ఫ్రెంచి జర్మన్ ఆంగ్లము పాలి సంగీతము (హిందీ - బెంగాలి ఇంగ్లీషు) మొదలైన వానిని బోధించుదురు. సామాన్యముగా గవర్నమెంటు పాఠశాలలయందు చెప్పుచున్న విద్యకును ఈవిద్యకును అపారమైన భేదము కలదు. ఇక్కడి ఉపాధ్యాయులు బాలుర సహజమైన బుద్ధికుశలతకు ఎక్కువతోడ్పాటు చేయుటయే వారియొక్క ముఖ్యోద్దేశ్యము. సతీశచంద్రరాయిగారు ప్రథమమున ఆశ్రమవిద్యార్థులను వెంట తీసికొని వనమునందు సంచారము చేయుచు, బెంగాలీ ఇంగ్లీషు మొదలైనభాషలను బోధించుచు సృష్టియొక్క వైచిత్ర్యమును చూపించుచు, వారికి విద్యయందు రుచి పుట్టించిరి. ఆ తీర్థము నేటివఱకును అనర్గళముగా విద్యార్థులయందు ప్రవహించుచున్నది.

విశ్వభారతి విద్యావిధానము

భాషలయందు హింది బెంగాలి హిందుస్థాని గుజరాతి మరాటి సింధి పాలి సంస్కృతం ఇంగ్లీషు ఫ్రెంచి జర్మన్ రష్యన్ పరిషియన్ చైనీస్ గ్రీక్ టిబెటిన్ మొదలైనవి బోధింపబడును. హిందూదేశచరిత్ర చిత్రకళలు సంగీతము కూడ బోధింపబడుచున్నవి. ప్రొఫెసర్ వింటర్నీస్ సహాయమువలన కొందఱు విద్యార్థులు హిందూదేశ పూర్వచరిత్రపరిశోధనమును కూడ గావించుచున్నారు.

వ్యవసాయపు శాఖ

ఈవ్యవసాయపు శాఖ ఆశ్రమమున కొకమైలుదూరమున పెద్దతోటయందు నిర్మింపబడియున్నది. ఇక్కడ వ్యవసాయము చేయుటకు సులభమార్గములను బోధించుదురు. చెట్లను ఎట్లు పెంచవలసినదియు, ఏయేచెట్టుకు ఏయేఎరువు వేయవలసినదియు ఏకాలమందు పంటకుచీడపట్టునో అది ఎట్లువచ్చునో భూమి సారవంత మని గ్రహించు టెట్లో మొదలైన విషయములను గురించి దానియొక్క ప్రధానోపాధ్యాయుడైన అమెరికాదేశపు హెల్మర్ట్సన్ గారు బోధింతురు.

తామర తైలము
రాజా రాణి గుర్తు గల చక్కని డబ్బి 1 కి అణాలు 6 మాత్రమే
6 తంబుశెట్టివీధి, మద్రాసు. అమృతాంజనం డిపో, 109, ఫ్రేరిరోడ్డు, బొంబయి.

నవయుగారంభము

వాశేటి నరసింహస్వామి గారు

శ్లో. యదా యదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత, అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం, ధర్మసంస్థాపనార్థాయ సమ్భవామి యుగే యుగే.

అను భగవంతుని వాక్యము వ్యర్థము కానేరదు.

ఏలయన నిప్పటి ప్రభుత్వము వారి చర్యలను బట్టి చూడ నీకాలమందు స్వామి అవతరింపక తీరదు అని తోచుచున్నది. అదిగాక యీకాలము యుగసంక్రమ కాలమని కొందఱు జ్యోతిష్కులు తెలియజేయుచున్నారు. వారి పలుకులు రిత్త యని త్రోసిపుచ్చరాదు. ప్రతియుగాంతమందును కొంత కదలిక యున్నట్టు పురాణములవలన కనుగొనుచున్నాము. కృతయుగాంతమందు గాని, త్రేతాయుగాంతమందు గాని లేక శ్రీ కృష్ణమూర్తి అవతరించిన ద్వాపరాంతమందు గాని యుద్ధములు జరిగి ప్రజాక్షయము చాల కలిగి యున్నది. అలాగుననే గడచిన ఐరోపా సంగ్రామమును బట్టి చూచిన నీకాలము యుగాంతరకాల మనవచ్చును.

చతుర్యుగములలోను కృతయుగము 4800 దివ్య సంవత్సరము లనియు, త్రేతాయుగము 3600 దివ్యసంవత్సరము లనియు, ద్వాపరము 2400 దివ్యసంవత్సరము లనియు కలియుగము 1200 దివ్యసంవత్సరము లనియు పంచమవేద మగు భారతమందు సూచింపబడి యున్నది ఒక దివ్యసంవత్సరము 360 మానవసంవత్సరములకు సమానము గనుక నీయుగపరిమితి సురమానముగాని నరులమానము కాదు. కనుక మానవయుగముల పరిమితి భారతములో చెప్పబడినపరిమితి గాక వేఱుగా నుండకతీరదు. కనుక మానవకలియుగాంతరమందు ప్రళయము రా నవసరము లేదు. ఏల యనగా ప్రళయము దివ్యకలియుగాంతరమందు వచ్చునని భారతమందు చెప్పబడియున్నది. పైయంశములను గమనించినచో యుగములు రెండువిధములుగ నున్న వనియును దివ్యయుగముల పరిమితి మానవయుగముల పరిమితికంటెను హెచ్చుగా నుండుననియును తెలియుచున్నది.

కాలమానమును బట్టి చూడ మానవకృతయుగాంతరమునందు మానవత్రేతాయుగము, తదనంతరము మానవద్వాపరము తరువాత మానవకలియుగముల రాక మానదు. కనుక నొక దివ్యయుగమున ఎన్నియో సార్లు మానవయుగములు తిరుగును. అదిగాక మానవకలి యుగపరిమాణము సుమారు 5000 సంవత్సరము లని నిర్ధారణచేసియున్నారు శ్రీకృష్ణమూర్తి క్రీస్తుముందు 3000 సంవత్సరముల క్రిందట జన్మించెనని జ్యోతిష్కులు తెలియజేసిరి. తిలకుమహాశయుడు కూడ దానినే వక్కాణించెను. గనుక నిప్పటికి శ్రీకృష్ణమూర్తి జన్మించి 5000 సంవత్సరము లయినది. రెండవభారత యుద్ధ మనెడు ఐరోపా మహాసంగ్రామము లక్షలకొలది ప్రజల నశింపజేసినది. 1919 సంవత్సరములో పంజాబునందు జనులు చాలమంది మడిసిరి. కఱవు బాధచే హిందూదేశమందును ఇతరదేశములందును చాలబాధ కలిగినది. జాడ్యములు ప్రబలినవి. లోకములో నేమూల చూచినను విచారమే కనబడుచున్నది. ఇంతకంటె వేఱె ప్రళయము రా నవసరము లేదు. గనుక కొందఱు జ్యోతిష్కులు చెప్పినట్టు సిద్ధార్థినామసంవత్సర ఆషాఢ బ 30 తో ఈ యుగము అంతమొందెనని చెప్పవచ్చును. ఇకముందు రావలసిన యుగమేదో ఆలోచనీయమై యున్నది. కాలమానముబట్టి మానవకృతయుగము రావలసియున్నది. అందులకు నిదర్శనములుగూడ కనిపించుచున్నవి. పరమవేదాంతియగు రవీంద్రుడు లోకమునంతయు ఏకీభవింపజేసి బోల్పూరునందు విశ్వవిద్యాలయమును స్థాపింప నుద్దేశించి నాడు. ఆతడసామాన్యుడు. అతడు తలపెట్టిన కార్యము సఫలము కాకతీరదు. ఈ విశ్వవిద్యాలయము అభివృద్ధి పొందు సూచనలు కూడ గలవు. హిందువులు మహమ్మదీయులు పార్సీలు మొదలగువా రందఱు ఏకీభవించి యీవిశ్వవిద్యాలయమునకు సహాయము చేయుచున్నారు. కనుక నీవిద్యాలయమువలన పాశ్చాత్త్యులకు మనకు స్నేహము బలపడుచున్నది.

ఒక్క రవీంద్రుడేగాక అరవిందుడుకూడ ప్రకాశించుచున్నాడు. అతడు ఆధ్యాత్మికశక్తిని వినియోగించి మానవకోటినంతటిని ఆధ్యాత్మికములో మునుంగ జేయుచున్నాడు. ఇక ముందు ఒక గొప్ప మతము లేచి లోకమునందు గల ప్రజల నందఱిని ఆమతస్వీకరింప చేయును. ఆమతమందు ముఖ్యసూత్రము "ఆధ్యాత్మికము" అందువలన జ్ఞానము ప్రేమ దేశభక్తి మాతృభక్తి దైవభక్తి మొదలగు సుగుణములు మనుష్యులలో వృద్ధి చెందును. అట్టి మతోద్ధారకుడై యుండుటకే అరవిందుడు ప్రయత్నించుచున్నాడు. అట్టి ప్రయత్నము సఫలమగుటకు దేవుని సదా మనము ప్రార్థింపవలయును.

లోకోత్తమపురుషుడని ప్రసిద్ధి చెందిన మహాత్ముడు యీ నవనాగరకతాపిశాచమును తొలగద్రోయు ప్రయత్నములు చేసినాడు. అందులో జయముకూడ పొందెనని చెప్పవచ్చును. ఏలయన గాంధిమహాత్ముడు భారతహృదయమునం దవ్యక్తముగ నున్న ఆధ్యాత్మికసాధనమునే అసహాయోద్యమస్వరూపమునను సువ్యక్తము చేసి భారతభూమియందును తదితరరాజ్యములందును, సుస్థిర శాంతిని స్థాపించుటకు బూనుకొనెను. భారతహృదయస్వభావము నెఱుగని పాశ్చాత్యులకును, స్వదేశీయులకును గాంధిమహాత్ముని భావములు విపరీతములుగ దోచుచుండును గాని మహాత్ముని శక్తి నెఱిగిన పాశ్చాత్యులు సహితము అతనిని లోకోత్తమపురుషునిగా నెన్నుకొనిరి. కారాగృహమునందు జన్మమొంది- వేణునాదమును పూరించుచున్న- శ్రీగోపాలకృష్ణునివలె మహాత్ముడు కారాగృహభీతి లేక ధర్మనాదమును దిగంతములందు పూరించుచు విశ్వసమ్మోహమును కలిగించుచున్నాడు. మహాత్ముడు ధర్మవిజయస్థాపనమునకు ఘోరమైన ధనుర్ధారణమును వదలి సౌమ్యమైన చరకధారణమును నాదేశించుచు-నవయుగధర్మసంస్థాపనమును చేయుచున్నాడు. కనుక అట్టి సత్యమును ఎల్లయెడల వ్యాపించుచుండునట్టియు, "ఆత్మవత్సర్వభూతాని"యను నార్యోక్తి గమనింపజేయునట్టియు, "శాంతము భూషణము" అని తనకర్మచేత స్పష్టపఱచుచుండునట్టియు, కలియుగప్రహ్లాదుడైన గాంధిమహాత్ముని ప్రయత్నము విఫలము కాజాలదు.

ప్రస్తుతకాలమందు హిందూదేశములో నేమి పాశ్చాత్యదేశములలో నేమి ప్రజ లందఱు స్వేచ్ఛను వాంఛించుచున్నారు. స్వేచ్ఛగలుగుట సామాన్యవిషయము గాదు. స్వేచ్ఛగలుగుటకు త్యాగ మవసరము. అట్టిత్యాగము మహాత్ముని యుద్యమమువల్ల కలిగినది. ప్రజలందఱు త్యాగులై ధనార్జనమును విడచి చెరసాలలందు కష్టపడియైనను ధర్మమును సాధించుటకు బూనుకొనిరి. అట్టిదీక్ష గలిగినచో ఆధ్యాత్మికస్వేచ్ఛను కూడ పొందగలము. పరదేశస్థులు కూడ త్యాగధర్మమును వెల్లడిచేయుచున్నారు. మేక్స్వీనియను ఐర్లండు దేశస్థుడు. 72 దినములు కారాగృహములో నుపవసించి తుదకు పరమపద మొందెను. ఆండ్రూసు స్టోక్సు మొదలగువారు కూడ ప్రజల స్వేచ్ఛకొఱకు పాటుపడుచున్నారు. మహాత్ముని యుద్యమమందు అహింస ముఖ్యసూత్రమై యున్నది. మనోవాక్కాయకర్మములందు అహింసయే సూత్రమై దీక్షతో పనిచేసిన అకాలీలు జయము పొందిరి. దొరతనమువారు చెఱపెట్టుటకు విసుగు చెంది సదరుపద్ధతిని మార్చుకొనిరి. అకాలీలకు జయము చేకూరినది. పశుబలరూపకమైన దొరతనమును తనవశము చేసికొనిన సత్యాగ్రహశక్తిమహిమ మెల్లరకు తేటతెల్లమయ్యెను. కనుక నిప్పుడు ప్రజలందఱు " సత్యమే జయ మను " నార్యోక్తిని కర్మవలన నిరూపించుచున్నారు.

మన సనాతనధర్మ సూత్రములలో పంచములనెడు వారు లేరు. నాల్గుజాతులనే వేదములు భగవద్గీతలు, మొదలగు గ్రంథములు నిరూపించినవే గాని పంచములను పేర్కొనలేదు. అందువలన పంచమజాతి ఇటీవల నుద్భవించె నని యూహింపవచ్చును. ఇందుకు కారణము వారి ఆచారములే గాని వేఱుగావు. వారి దురాచారములను మహాత్ముడు పారద్రోలి అస్పృశ్యతను తొలగించు ప్రయత్నములు చేయుచున్నాడు. కనుక నిప్పుడు సనాతనధర్మస్థాపనము జరుగుచున్నది. ప్రతివారును ఆర్యుల ధర్మములు పరమాత్మకృష్టము లని తలచి, నిర్వహించుచున్నారు. ఆవుపేడ పిండి ముగ్గులు నమలులోనికి వచ్చినవి. సంధ్యావందనము గాయత్రీజపము మొదలగు శిష్టాచారములను బ్రాహ్మణులు ఆచరించుచున్నారు. దేశమునందు నశించిన వృత్తులు మఱల మొలకలెత్తుచున్నవి. ప్రతిమానవుడును పరశక్తిని అపేక్షింపక స్వశక్తిమీదనే ఆధారపడుచున్నాడు. బ్రాహ్మణులకు పూర్వపు ఔన్నత్యము రానున్న దేమో యని తలచుటకు అవకాశములు గలుగుచున్నవి. సంస్కృతము భాషమైనది. అందువలన వేదాంతతత్వము విశదము కాగలదు. దాన ప్రజలకు ముక్తి గలదు.

కలియుగాంతమై కృతయుగము ప్రవేశించినను ఏల ప్రపంచమునందు అశాంతి ప్రబలియున్న దని కొందఱు ప్రశ్నింపవచ్చును. మాసమునందు శుక్ల కృష్ణపక్షము లని రెండుపక్షములు కలవుగదా! కృష్ణపక్షము అమావాస్యతో ముగిసి శుక్లపక్షము పాడ్యమితో ప్రవేశించునుగాని ఆనాడే మనకు చంద్రుడును వెన్నెలయును కనబడుట లేదు. రెండవనాడు చంద్రుడును ప్రథమమున కనబడుచున్నాడు. మనకు ఆనాటిమొదలు పౌర్ణమివఱకు అభివృద్ధిచెంది, పౌర్ణమినాడు గుండ్రముగా ఎక్కువైనకాంతితో ప్రకాశించుచున్నాడు. ఆలాగుననే కలియుగము అంతమైనను తద్వాసన కొంత కాలమువఱకు నుండును. అందువలననే కృతయుగము ప్రవేశించినను అశాంతి ప్రబలియున్నది. ఈ అశాంతి, క్షామము వగైరాబాధలన్నియు కొలదిసంవత్సరములలోగా నశింపక తీరదు. తెలుగుమానము ప్రకారము సప్తగురులు పోయినయెడల ప్రజలు సుఖవంతులై యుందు రని తెలియుచున్నది. ఈపైయంశముల బట్టి కూడ ఆభావమే వెల్లడి యగుచున్నది. ఇదిగాక యీ యుగసంక్రమకాలమందు 14రు ప్రవక్తలు వచ్చెద రని కొందఱుజ్యోతిష్కులు తెలియజేయుచున్నారు. ఆయంశమునుగూర్చి విచారింపవలసియున్నది గాని గ్రంథవిస్తరభీతిచే నిపుడు చేయజాలకున్నాను.

భారతీయప్రబోధము

క్రొత్త వేంకటసుబ్బరాయగుప్తగారు

అనుదినంబును సేవ । కావృత్తినే చేయు, మంచు బోధించెడి । యన్నలార
గాంధిత్రోవను నడువ । గా వద్దు మీరంచు, ప్రజలకు బోధించు । భ్రాతలార!
శాసనసభలకు । జనిఁయు నచ్చో మాట,లాడంగ నేరని । యన్నలార!
జాతీయవాదుల । న్జయిలుల కంపగా, దలలూపు హైందవ । తనయులార!
గీ. హిందుదేశమునం దుద । యించి మీరు, భారతీయులమని ఖ్యాతి । వడసియుండి
భారతీయోద్యమంబును । పాడుజేయ, దలఁచుటది పాడిగాదంచు । దెలుయుఁడికను.

సీ. చదువుసంధ్యలు నేర్చి । జన్మస్వాతంత్ర్యంబు, విడనాడఁబూనెడి । విబుధవరులు
నాగరకులమంచు । నగరవాసము చేయ, బూని పల్లెలవీడు । పుణ్యమతులు
చీటికిమాటికి । చెచ్చెర కోర్టులెక్కి, వ్యయప్రయాసలు చెందు । వ్యర్థమతులు
బ్రాహ్మణులే మన । పాలి దయ్యము లంచు, నూరూర జెప్పెడి । ఊర్జితులును
గీ. మొందమొందలో జనియించి । రింకమీద, నట్టివారెల్లరికి జ్ఞాన । మలవడగను
బోధచేయంగ భారత । పుత్రులార, బయలుదేరుడి మీరు లో । భ్రాతలార!

సీ. ఉదరపోషణముకై । నుద్యోగ మనుచేర, బానిసీలైనట్టి । బాబులార!
కోర్టులపై ధనము । కొల్లబెట్టు మటంచు, పల్కుచుండెడి న్యాయ । వాదులార!
పరదేశవస్తువుల్ । విరివిగా దెప్పించి, ధనవ్యయంబును జెందు । తండ్రులార!
నాగరీకంబంచు । నారసిల్కులు గట్టి, మురియుచునుండెడి । బుడుతలార!
గీ. ఇంకనైనను మీమతం । బెల్ల వీడి, గాంధిమతమును గైకొని । ఘనమటంచు
ఖద్దరుధరించి స్వేచ్ఛకై । పెద్దగాను, కృషినొనర్పుడి భారత । కృషికులార!

చరిత్రరచనము - దానిలాభములు

వంగూరి సుబ్బా రావు గారు

దేశచరిత్రము, జాతిచరిత్రము, సంఘచరిత్రము, కులచరిత్రము, జీవితచరిత్రము, వాఙ్మయచరిత్రము, భాషాచరిత్రము, శబ్దచరిత్రము నని చరిత్ర లనేకవిధములుగ నుండును. పుట్టి పెరిగి నశించు పరిణామావస్థగల ప్రతి స్థూలమగు నణువు మొదలు, కేవలసాంకేతికనామములచే ప్రకృతిలో నుద్భవించు దేశ భావ కావ్యాది సమస్తపదార్థములకు జరిత్ర మున్నది. మనము తెలిసికొనుచున్నను, తెలియకుండ నుపేక్షచేసినను ప్రతియణువునకు జరిత్ర మున్నది. మనము వ్రాసికొన్నను వ్రాయకున్నను జరిత్ర మున్నది. కవిత్వము మొదలగు చిత్రకళలు మానవసృష్టము లయ్యు కవిబ్రహ్మసృష్టిలోని కావ్యప్రపంచమునందు గూడ గవిచరిత్రము, కావ్యచరిత్రమును గూడ నున్నది. ఒకమహాత్ముని పవిత్రజీవితము కొన్నివేలయేండ్లక్రింద దేశోపకారజనకమై విరాజిల్లి ముగిసి విస్మృతమై యుండినను, ఆమహాత్ముని భావములు చర్యలు తలంపులు మనజాతి కుపకార మొనరించి జనసామాన్యమునందలి నడవడుల మార్చి మనజాతిచరిత్రమునందు లీనమై యున్నది. ఆతని చరిత్రమే పురాణమునందు గాని యేకావ్యమునందు గాని వర్ణన నొందక యుండవచ్చును. దేశకాలపాత్రముల ననుసరించి యామహాత్ముని చరిత్రము విస్మృతమై యుండవచ్చును. కాని సత్యముగ నామహాత్ముడొనర్చిన చర్య లోకమునందు జలనము గలిగించినది యైనచో నది యెప్పటికైన బహిర్గతము కాకమానదు. సామాన్యమానవుల భావనలు తలంపులుగూడ జాతియందిమిడి మరణము లేకయుండుట తప్పదు. చలింపజేయు భావములను నవి మంచివా చెడ్డవా యను విచారణము కూడ నవసరము లేదు. చెడ్డవైనను మంచివైనను ఆభావములు చావకుండ జీవించియుండి జాతిచరిత్ర కంగములై యుండును. భావములు స్వల్పములై, బీదవైనయెడల నవికూడ నమరత్వము నొందును గాని యవి స్ఫుటముగ ద్యోతకము గాక చిన్ననక్షత్రములవలె నైన నుండక మానవు. ఒక్క యుదాహరణము జూపి యింతకంటె నాభావము వెల్లడింప బ్రయత్నించెదను.

అణువునకు గూడ జరిత్ర మున్నదంటివి కదా యది యెట్లు? దానిచరిత్రము తెలిసికొనుటవలన నేమి ప్రయోజన మున్నది? దానికై లోకములో బుద్ధిమంతు లెందరో తమ నిశితమైన బుద్ధిని రాత్రింబవళ్లు వ్యయ మొనర్చి కష్టపడి బుద్ధిని నిరుపయోగ మొనర్పనేల అని మీరు నను ప్రశ్నింపుడు. నేను చెప్పున దేమనగా? ఒకయణువుచరిత్రము రచియించుట కష్టసాధ్యము కావచ్చును. వ్రాసిన ప్రయోజనమును మనకిప్పు డప్రస్తుతమును నిరుపయోగమును గావచ్చును. అయినట్లు కనబడవచ్చును. కాని యది పరిశోధించి వ్రాయుటకు బ్రయత్నించినవానిది సత్ప్రయత్నమే. కాని ఖండింపదగిన చెడ్డప్రయత్నము మాత్రము కానేరదు. అగమ్యగోచరము లైనను దుస్సాధ్యము లైనను కష్టసాధ్యము లైనను మానవుడు వానికొఱకు బ్రయత్నించుట చెడ్డపనిమాత్రము కాదు. ఏమందురా? అవాఙ్మానసగోచరమని మనపెద్దలు నిరూపించిన బ్రహ్మపదార్థము మనకు దొరకు ననియే శంకర రామానుజాది మతకర్తలు తలంచిరా? అది దొరకునది కాదని వారే యంగీకరించినారు. కాని యాత్మవిచారణము ప్రతివ్యక్తికి నవసరమనినారు. అట్లే యొకయణువుచరిత్రమును మనము కష్టసాధ్యమైనదని విడుచుట వేలు. దానికై ప్రయత్నించుట వేలు. ప్రయత్న మెప్పటికైన జయమొందవచ్చును. ప్రయత్నము జయప్రద మగునా కాదా యని లెక్కలు వేసికొని దానిని సాధింప గోరుటకు గర్మవాదు లంగీకరింపరు. కర్మవాదులతో మన కేల యందురా? ప్రపంచమునందు మానవశక్తి కతీతమైన యేఘనకార్యమైనను మనము చూచినంతవఱకు చివరఫలితము నొందినవారిచేతనే యారంభము కాలేదు. ఒకవేళ నట్టి యాదర్శము నందిన యదృష్టశాలి కలడనుకొందము. ఆతడయిన విజయమును గణితము వేసికొని దానిపై బ్రయత్న మారంభింపలేదు. అప్రయత్నముగ అనుభవజ్ఞానముచేత శాస్త్రజ్ఞానసహాయముననే ప్రతిఘనకార్యమును నెగ్గినది. మనమాట యటుంచుడు. అంతగా సరియైన యాస్తికబుద్ధిలేక భౌతికశాస్త్రాభిమానులై పట్టుదలతో ప్రకృతిని జయించెద మని కంకణము కట్టుకొని తమసర్వస్వము దానికై యర్పించు పాశ్చాత్యుల జూడుడు. వారు కనిపెట్టితి మనకొనుచున్న విద్యుచ్ఛక్తి యోనమాలతరగతిలో నున్నారు. ఆ శక్తియనిన నేమియో దానివలన నింక నెన్ని పనుల జేయింపవచ్చునో వారికి దెలియదు సరికదా దాని యాదియెట్లు తెలిసినదో కూడ సరిగ జెప్పలేరు. యవి పదియేండ్లక్రిత ముద్ద మనము దుస్సాధ్యము. నేడది క్రీడావిశేషమై పోయినది. వీనికొఱకెందఱు ప్రయత్నించినారు. ఎందఱు ప్రయత్నించుచున్నారు. ఎందఱు మరణించినారు. ఎందఱు మరణించుచున్నారు. ఇదివఱకు గలిగిన యభివృద్ధినే గమనించినచో నింక నొక్కత్రుటికాలములో మానవులు ఖేచరులై పోవుదు రని తోచుచున్నది. గరుడపక్షిని బోలు విమానారూఢుడగుటనే శ్రీవిష్ణువు గరుడగమనఖేచరుడా? ఇదివఱకున్న పదునాల్గులోకములకు బదులుగా వాయునగరములుకూడ వచ్చునని యూహింపవచ్చును. ఒక జప్లినుపై వ్యవసాయమారంభించి యాజెప్లినుకు కావలసిన పెట్రోలు మొదలగు పదార్థములు భోజనపదార్థములు వృక్షములు నందే సృష్టించుకొనుచు మానవుడు తన సంసారముతో ఖేచరుడై భూమియే పాడుపడుదినములు తెచ్చునా యని మనము భయపడవలసివచ్చు

దినములు రాకపోవు. అప్పుడు జెప్పిన పురములు అందే వివాహములు సంతానములు ఇఁక భూమితో నవసర మేమున్నది? సృష్టిలో జరుగుచున్న మనకండ్లయెదుటి యీమార్పు మహాదారుణ మైనది. సృష్టికిఁ బ్రతిసృష్టికి భౌతికముగ మన మెంతయో దూరమున లేమని తోఁచుచున్నది. కావున నొక ఘనకార్యము మనము సాధించుటకు సత్ప్రయత్నమే సదారంభము. అట్లే వేమనవంటి యొక మహనీయుని చరిత్రము వ్రాయుటకుఁ బ్రయత్నించుట యొక నేరము కాదు. మొట్టమొదట సంపూర్ణజీవితచరిత్రము వ్రాయలేకపోవుట యొకబుద్ధిలోపము కాదు. కడచిన వ్రాఁతలకంటెం దా నధికవిషయములు వ్రాయఁగలుగుట పెద్ద విశేషము కాదు. కాని యాచరిత్రసౌధమున కొక్కొక మెట్టు కట్టిన వారెల్ల ధన్యు లనక తప్పదు.

పరమాణువుచరిత్రము

ఇన్నిమాటలు చెప్పుచున్నాను గాని మీకు వాగ్దాన మొనరించిన పరమాణువు చరిత్రము సాధ్యమా? ప్రయోజనమా? అను విషయములు చెప్పక యాలసించుచున్నాను. మీ రొకనాఁడు గోదావరినదికి పోయి తళతళలాడునట్టి యొకయణువునుజూచి పైకెత్తుదు రనుకొందము. అది దానివెంట మఱికొన్ని సూర్యకాంతిలో ప్రజ్వలితములై కనిపించి మీదృష్టి నాకర్షింప మీరు కేవలవినోదార్థ మది పైకెత్తి యొక కాగితమునఁ జుట్టి యింటికివచ్చితి రనుకొందము. అది యేఖనిపదార్థమో మీకుఁ దెలియదు. ఖనిజమో గైరికమో లోహమో మీకుఁ దెలియదు. దాని చరిత్రము మీకుఁ దెలియవలయునని కుతూహలము కలిగినది. గోదావరినది పర్వతములు గనులు అరణ్యములు దాటివచ్చుచున్నది. దానిప్రవాహముతో నా పుణ్యస్రవంతి యనేకపదార్థములఁ దెచ్చుచున్నది. మలినములు నున్నవి. పునీతములు నున్నవి. మంచివియు నున్నవి. చెడ్డవియు నున్నవి. వానిమాట యటుండుఁడు. చందనతరువునందున్న పాము తోనే దానిని వ్రేళ్లతోఁ గ్రుంగద్రోసి తెచ్చుచున్న గోదావరీ స్రవంతి నాచందన గంధమునకు మెచ్చనులేము. ఈకాకోదర విషానలములకు నిందింపనులేము. మంచిచెడ్డలసమ్మేళనమే సృష్టిధర్మము. ఆవిచారణ మటుంచి వృక్షజములగువస్తువులు, జంతుజములగు పదార్థములు మన కట్టివని తెలియును గావున వానిని విడిచి, సులభముగా నేమి యని విచారింపనివారికిఁ దెలియకుండ నుండునట్టి యిసుకనే విచారింతము. గోదావరి పొడుగున చెట్లు చేపలు ఆకులు అలము కొమ్మలు ఈకలు మొదలగువానివలె వఱదతో దేలివచ్చిరాక, యంతర్వాహినితో వచ్చి యెల్లప్పుడు నాస్రవంతి నాశ్రయించి సముద్రమునఁ గలియుచున్న నీయిసుక నదీగర్భ మేమి పదార్థము? ఎట్లువచ్చినది. ? ఎక్కడకుఁ బోవుచున్నది ? అని లోతుగ విమర్శించిచూచి భూగోళశాస్త్రజ్ఞులది ఖనిజ గిరిజ జంతుజమని. కాఁబోలు నిర్ణయించిరి. ఈపరిజ్ఞానముతో - ఈశాస్త్రజ్ఞులమాటలయందు విశ్వాసముతో మీరు కాగితమునఁ జుట్టి తెచ్చిన యిసుకరేణువుల చరిత్రమును గనుఁగొనుటకుఁ బ్రయత్నించెదముగాక! "గోదావరి ప్రవహించుకొండలలోఁ గొన్ని తెల్లఱాళ్లకొండలో-స్ఫటికపుకొండలో-యుండియుండవలయును. అట్టిఱాళ్లు కొండలు నది యొరిపిడిచేఁ గొన్ని యణువుల రాల్చినది. అవి యీయిసుకతిప్పకుఁ జేరినవి. కావున నీయిసుక దొరకిన స్థలమునకుఁ బైన మనము ప్రయాణ మొనరించినచో నీకు స్ఫటికపు ఱాళ్లకొండ దొరకక మానదు" అని బుద్ధివిశేషము గల మీరు తలంచితిరి. ఈమాట ప్రసంగవశమున మీపుత్రునితోఁ జెప్పితిరి. అతఁడు పడుచువాఁడగుట మఱునాఁడే బయలుదేరి గోదావరీ ప్రవాహమున కెదురు బయలుదేరి పాపి కొండవఱకు నడిచిపోయి, యింక నడువలేక యచ్చట నున్న యొక పాలఱాతికొండఁ జూచి యిదియే స్ఫటికపు ఱాళ్లకొండ యని నిర్ణయించి తిరిగివచ్చెను. అది మీమనుమఁడు చూచి యాపాలరాయిలె దొరకినరజను తళతళలేదని యొకపడవ తీసికొని బయలుదేరిపోవ మీపుత్రునకు నీళ్లరాపిడిచేసిన ప్రకాశము హెచ్చినదని వాదించెను. కాదని మీమనుమఁడు మఱి నూఱుమైళ్లు పైకిఁబోయి, పాపికొండల కావల నొకఱాళ్లగని నదియొడ్డునఁ గనుఁగొనివచ్చి యాఱాళ్లఁ బరీక్షింపఁజేయ నది వజ్రములగని యయ్యెను. ఒకయణువుచరిత్రకై మీరుప్రయత్నింప నది మీమనుమని కోటీశ్వరత్వమునకుఁ గారణమైనది. మీమనుమని కోటీశ్వరత్వమునకు మీమొదటి యూహలే బీజములై స్ఫటికపు ఱాళ్లకు బదులు వజ్రములు దొరకినవి.

ఇట్లే మీలో నొకచరిత్రకారుఁ డాంధ్రులు 200 యేండ్లనుండి యెట్టిదుస్తులు నేసిరి. ధరించిరి. సైనికులు చొక్కాయిలు తొడుగుకొనువారా? లేదా? ఎట్టివి? వారిరాజ్యాంగధర్మము లెవ్వి? అని ప్రయత్నించి యేదో బొంతవంటియతుకులచరిత్రము వ్రాయ ననుకొనుఁడు. దాని ననేకులు బుద్ధిమంతులు చదివి, వారికిఁ దెలిసిన సత్యములసాయమున గ్రంథాధారముల బలమున సవరించి మఱియొక గ్రంథము వ్రాయుదురు. అది యే పదిమంది వ్రాయుసరి కొక మహాగ్రంథము కావచ్చును. కావున మనపూర్వుల గ్రంథములు మన కాధారము లగుచున్నట్లే, యిప్పుడు దొరకుచున్న యాధారములతో మన మిప్పుడు వ్రాయుచున్న గ్రంథములు మనసంతతివారి కక్కఱకు రావచ్చును. కావునఁ జరిత్రరచనము ప్రయోజనకారి కావచ్చును. అగును.

చరిత్రప్రయోజనము

అనేకులు పండితు లీకాలమున నేమనుచున్నారనఁగా? "సుమతిశతక మెవ్వఁడువ్రాసిన నేమి? ఏకాలమున వ్రాసిన నేమి? ఏకులమువాఁడు వ్రాసిన నేమి? దానియందలి పద్యములు ప్రతియాంధ్రుఁడును జదువుకొనవచ్చునే? అర్థభావములు గ్రహింపవచ్చునే? వ్రాసినవాఁడు కవియా! కాదా? యను విచారణ ముండవలెఁగాని, గ్రంథవిమర్శన ముండవలెఁ గాని కవి వైదికుఁడా? నియోగియా? బ్రాహ్మణుఁడా? అబ్రాహ్మణుఁడా? అని విచారణ మేల? కలహమున కాకరము. ఒకకవి క్రీ. శ. 1200-'800 నడుమవాఁ డన్న లాభ మేమి? ఆఱువందల సంవత్సరముల యంగ వేసిన చరిత్ర మేమిప్రయోజనము? పోతన్న యొంటిమెట్టవాఁడైననేమి? ఓరుఁగల్లువాఁ డైననేమి? ఇన్నిబండ్లగ్రంథము లీ యనవసర విషయములపై నేలవ్యర్థము చేయవలయును? అనిప్రశ్నలవర్షము గురియించి కవుల చరిత్రమునఁగాఁ దెలియుని- తెలిసికొనుటకు వీలులేని గుణకుల కాలనిర్ణయాదులకై యేల వెచ్చింపవలెను? అని యిద్దఱున్న

కవుల చరిత్రముల గర్హించి కవికావ్యవిమర్శనము లింతకంటెఁ బ్రయోజనకరము లని చరిత్రకారులకు హితబోధ కొందఱు మెల్లఁగా, కొందఱాగ్రహముతో, కొందఱు సత్యముగఁ గొంద ఱసత్యముగ వారివారి యభిప్రాయముల వెల్లడించుచున్నారు. ఈ మాటలు చెప్పువారు బుద్ధిలేనివారు కారు. పెద్దలే. పండితుల మనుకొనువారే. విద్యాశేఖరులే. శర్మాభిధానులే. దేశలాభము నపేక్షించి గ్రంథములు వ్రాయుచున్నామని తలంచు మహాత్ములే! వారికి మనకవులచరిత్రము లపహాసజనకములుగఁ గనఁబడుచున్నవి. ఏమి చేయుము? ఎల్లరకు నీ వాదము వినఁగనే సత్యమైన ఖండనముగనే కనఁబడును. కాని మనము కొంచెము లోతుగా విమర్శించుకొందము. మనకుఁ గావలసినది సత్యము. ప్రయోజనము. ఈ రెండును గవుల చరిత్రములందు స్థల కుల కాలనిర్ణయాదులయం దున్నవా? ఉండిన నేవి? అని చూచుకొందము.

సత్యము

మనలోఁ జాలమంది యసత్యవాదుల మైనను సత్యప్రియులము. మానవుని యాదర్శము సత్యము కనుఁగొనుట తెలిసికొనుట ప్రయోజనపఱచుకొనుటయుఁ గదా! కావున సత్యము తెలియువఱకును సత్యమును దెలిసికొనవలయునని పెనగులాడుట ధర్మమే కాని ధర్మవిరుద్ధము కానేరదు. అదియే పరమధర్మమని కూడ మన పెద్దలు నిర్వచించియుండిరి. సత్యము తేలునా లేదా యను ప్రశ్నలు మనవి కావు. సత్యము తేల్పఁ బ్రయత్నమే మనది. అదియే పరమప్రయోజన మని యెంచి, యహంకారము విడిచి జితేంద్రియుఁడై జాతి కుల స్థలాభిమానముల విడిచి తనపనిసంతృప్తికొఱకు తన సంతతివారి యభివృద్ధికొఱకు సని చరిత్ర వ్రాయఁగలవాఁడే చరిత్రకారుఁడు. అహంభావముచే సత్యమునకు దూరమైనచరిత్రము వ్రాయువాఁడు కాఁడు. కావున సత్యప్రియులందఱును జరిత్రప్రియులు కాకతప్పదు. మన చరిత్రము మనము వ్రాసికొనలేము గనుక మానవలయునను చరిత్రప్రియులు కానివారే చరిత్రములైన నసత్యముగఁ జూతురా? అట్లయిన సంపూర్ణతనొందని చరిత్రము లన్నిను వారు సర్వనాశన మొనర్చెదరా? ఆంగ్లేయులు వ్రాసిన చరిత్రము లన్నియు సమగ్రములా? జీవితమంతయు ధారవోసి వ్రాసిన విన్సెంటుస్మిత్ ప్రాచీనహిందూదేశచరిత్రమును, మఱియొకరు రోముచరిత్రమును సమగ్రములు కావే? ప్రతిదినము క్రొత్తవిషయముల పరిశోధకులు త్రవ్వుచున్నారే! ప్రతిదినము చరిత్రసిద్ధాంతములు మాఱుచున్నవే! కావునఁ జరిత్రము లనవసర మనవచ్చునా? మన విజ్ఞానము చరిత్రమువలననే యనేకవిషయములకు సాయపడి ప్రకాశమాన మగుచున్నది.

స్థలనిర్ణయము

ఒకకవిచరిత్రప్రయోజనమును గుఱించియే నే నీవ్యాసమునం దెక్కువగఁ జర్చించెదను. ఈనడుమ నేను వేమనచరిత్రమును బ్రకటించి స్థలనిర్ణయ మొనరించితిని. అంతట దత్తమండలములవారు నెల్లూరివారు గుంటూరివారు గోదావరివారు తమ తమ పత్రికలలో వేమన మావాఁడు మావాఁ డని తగవులాడఁ జొచ్చిరి. ఈ తగవులు స్థలాభిమానముచే ముదిరి యసహ్యజనకము లగుమాట సత్యమే! ఇవి వాంఛనీయములు కాకపోయినను నివార్యములు కావు. వీనినిఁ జూచి, కవుల కాకరమైన యీస్థలనిర్ణయాదులు వాంఛనీయములు కావని చరిత్రరచనమునందలి యానందమును జవిచూడ భాగ్యములేని మహాపండితులు చరిత్రరచనమే యనవసర మనుచున్నారు. ఇది ధర్మమా? అగ్ని యున్నచోటనే పొగ లేచును. పొగబాధ పడలేక యగ్నిని హేయభావముతో జూచుట నీతియా? కావున స్థలనిర్ణయప్రయోజనమును జూపెదను. కవిత బుద్ధిమంతుల సొమ్ము. కొన్ని పవిత్రస్రవంతులజలములఁ గ్రోలిన మేధావంతు లుదయించెద రని మనకు నమ్మకము లున్నవి. గొప్పమేధావంతుల స్థలనిర్ణయము వలన నట్టిస్థలములఁ దెలిసికొనవచ్చును. వానియందలి గౌరవము పవిత్రతను గోరి మన మచ్చటకు యాత్రలు పోయి, యకారణబంధువు లగు కవులయెడ నాజాతి తన కృతజ్ఞతను జూపవచ్చును. కేవలభావసంబంధమైన యీ ప్రయోజనములే గాక కావ్యము చదువుకొని దాని నర్థము చేసికొనుటకును కవిస్థలనిర్ణయ మవసరము.

కావ్యము శబ్దార్థసంప్రతీకరణము. శబ్దములు చదివి యర్థముచేసికొని భావముల గ్రహించి రససిద్ధిచే నానందము నొందవలెను. శబ్దము కావ్యమునకు శరీరమువంటిది. దానియర్థము మండలము మండలమునకు మాఱుచున్నది. మాండలికములగు శబ్దములు అన్వయములు వేఱుపడుచున్నవి. అవి తెలిసినఁగాని కవిగుణదోషములు తెలియవు కృష్ణాప్రాంతములయందు "చెప్పంపు" అను జాతీయమగు క్రియ ప్రభావతీప్రద్యుమ్నకర్త వాడిన గుణమును బ్రశంసింపవలసిన వ్యాఖ్యాత, దానినే క్త్వార్థకేకారసంధి యని దోషముగా గోదావరీమండలమునఁ దీర్మాన మొనరించెను. 'పడద్రొబ్బు' ప్రయోగ మొకచోట బూతు. పోతన్నగారికి రసప్రకటనమున కవసరమైన సాధన మైనది. కావునఁ గావ్యమునందలి కొన్ని శబ్దముల విశేషార్థములే గాక కవిహృదయమును దెలియఁజేయు మాండలికములు గ్రాంథికవాదులకు ననివార్యముగఁ బడకమానవు. అట్టివానిఁ దెలియవలె నన్న నాకవి పుట్టి పెరిగి వసియించిన స్థలము నెఱిఁగి తీరవలెఁగాదా?

కులనిర్ణయము

ఇందువలన నేకులమునందు మేధావంతు లుదయించిరి? దానికిఁ గారణము లున్నవా? తక్కినవా రేలవిద్యాభివృద్ధి నొందరైరి? ఆంధ్రవాఙ్మయము నూటికిఁ దొంబదిపాళ్లు నియోగులే నిర్మించుటకుఁ గారణము లేమి? అని చర్చించుకొనుటవలన నెన్నియో సిద్ధాంతములు సత్యములు బయలుదేఱును. కులాభిమానముచేఁ జర్చలు ననివార్యములే. కాని కేవల వ్యక్తిగతదూషణములు నింద్యము లైనను వాదుల యుక్తిప్రయుక్తులు చరిత్రకర్త కుపయోగకరములుగనే పరిణమించును. అట్టివాదులు చరిత్రకర్తలు కారు. వాదులు న్యాయాధిపతులు గారు. దేశములోఁ బుట్టిన కవుల్లు దస్తావేజులు నోట్లు తప్పక పుట్టినవన్నియు న్యాయస్థానమున కెక్కునా? ఏదో వైచిత్ర్యమున్నవే వచ్చును. అట్టివాని విమర్శించి న్యాయముతీర్చుట న్యాయాధిపతిపని. ఉభయపక్షముల న్యాయవాదుల యుక్తిప్రయుక్తులను న్యాయనిర్ణయమునకుఁ

దోడ్పడునే కాని యవి న్యాయాధిపతిజడ్జిమెంట్లు కావు. మనవారి న్యాయవాదులయుక్తి ప్రయుక్తుల గడబిడలే చరిత్రలనుకొని, సత్య చరిత్రములే యనవసర మనుచున్నారు. చరిత్రలు జడ్జిమెంట్లవంటివి. ఇఁకఁ గులనిర్ణయప్రయోజనము చూతము. మాండలికము లగు శబ్దజాల మున్నట్లే భాషలోని స్వరము ఉచ్చారణము హ్రస్వ దీర్ఘ గురు లఘుస్వరూపములు అర్థభేదములనుఁగూడ మాఱుచున్నవి. అవి మండలమునకు జాతికి కులమునకుఁ గూడ మాఱుచున్నవి. బ్రాహ్మణోచ్చారణమునకు కమ్మవారి యుచ్చారణకు కోమటియుచ్చారణమునకు భేద మున్నది. మనము సాధారణముగా నుచ్చారణమునుబట్టి జాతిని నిర్ణయింపఁగలము. ఇట్లే భాషలో - దానివాక్యక్రమములో - శబ్దజాలములో - అర్థభేదములో - కులక్రమముగ స్వల్పముగనైన మార్పులు చూపవచ్చును. "అవుపోసన" శబ్దము మావైపున జనసామాన్యమునందు గర్భాధాన మనునర్థమున వాడుకలో నున్నది. ఇది బ్రాహ్మణులలో వేఱర్థమున నున్నది. ఈశబ్దమే బ్రాహ్మణకవి వాడినప్పు డొక యర్థము బ్రాహ్మణేతరకవి వాడినప్పు డింకొకయర్థము నీయఁడా? కావున సత్యనిర్ణయమునకే గాక, కవివిద్య పరిస్థితులు వీనినిఁ దెలిసికొని యవి కవి కెట్టిభావము లుదయింపఁ గారకములైనవి అవి తనకుల నందలి యేయేపరిస్థితులలోనుండి, తనయనుభవముల లోకమున కీయఁగలిగెనని సత్యమైన కావ్యాత్మను దెలిసికొనఁగోరు పండితులకు సాయపడును.

కాలనిర్ణయము

వేమన్నపద్యములే సుమతిశతకమున నున్నవి. శ్రీనాథుని వర్ణనలే పెద్దన్న యనుకరించెను. ఇం దెవరు దొంగ? ఎవరు దొర? ఎవఁడు సత్కవి? ఎవఁడు భావ భాషాచౌర్యముల నొనరించెను? అని తెలిసికొనవలదా? సత్కవి యెవ్వఁడో వానినే పూజింపవలదా? అశ్వఘోషుని బుద్ధచరిత్రము కాళిదాసునికిఁ బూర్వపుదే యైనచో రఘువంశము బుద్ధచరిత్రముకంటె ఘన మైన దనవచ్చునా? భావ సమాసములు వాక్యక్రమము వీనిదొంగతనము నటుంచుఁడు. భావచౌర్యముగతి యేమి? మేము కవిని గౌరవింపము. కావ్యగతమైన కవితాపదార్థమునే గౌరవించెద మందురా? మంచిది. శబ్దముల యర్థముకూడఁ గాలానుగతమై యున్నది. శబ్దములయర్థము కాలానుసారము మాఱుచు వచ్చినది. నన్నెచోడుఁడు "కంపు" అను శబ్దము, 'సువాసన' యనునర్థమున వాడెను. 'కమ్రమగుచు మల్లెకంపు నిచ్చు'' అని యొకకవి వాడె ననుకొందము. మల్లెపూవేమి, కంపుగొట్టుటయేమి కవి పిచ్చివాఁ డనమా? అంతట నే ముద్రాపకుని పండితుడో "కమ్రమగుచునుల్లి కంపుగొట్టు'' అని సంస్కరించును. అంతట వ్యాఖ్యాత "ఉల్లికంపు'' సందర్భములేకుండ వర్ణించినాఁడు. కవిదాని యతికొఱకు "కమ్రమగుచు'' అని యొక యనవసరశబ్దమును వాడె నిది పాదపూరణము. పడికట్టురాయి" అని నిర్ణయింపవలసినదా? మన మాకవికాలము నెఱిఁగినచో నప్పటి కా శబ్దమునకు 'సువాసన' యను నర్థమున్నట్లు గ్రహించి ఆ శబ్దచరిత్రముచే నా ప్రయోగము మంచిదనియే తలంచి, ఏయుపమాలంకారసహాయమునన్నో దాని భావమును గ్రహించినప్పుడే కాదా కావ్యానందము పూర్తిగా దొరకుచున్నది. కవికాలనిర్ణయము వారియెడ మన కృతజ్ఞతను జూపు జయంతివార్షికోత్సవములకే గాక యాకాలమునందలి చరిత్రసాయమున రాజకీయ మత సాంఘిక స్థితులఁ దెలిసికొని కావ్యానందమును బొంద వీ ల్లున్నవి. కావునఁ గాలనిర్ణయ మన్నిఁటికంటెఁ బ్రధానము. అదియే పరమప్రయోజనము కాకపోయినను దానిని బ్రయోజనములలో నొకటి యనక తీరదు. కవిస్థలము కులము కాలము వీనిజ్ఞానము కావ్యవస్తువును సులభముగాఁ బొందుటకు సాధనములుగా మనవారు చేసికొనలేక వాని ప్రయోజనమును గూడ సందేహించు దుస్థితిలో నుండుట శోచనీయమైన విషయము. కావ్యవిమర్శనమునకు రుచిభేదమునుబట్టి విమర్శకుని కావ్యస్వరూపపరిజ్ఞానమునుబట్టి మార్పులుండును. ఒకనికిఁ దిక్కన్నకవిత నచ్చి, యింకొక పండితునికిఁ బోతన్న శబ్దాలంకారములు ప్రీతి. ఒకనికి నాచనసోముఁడు సర్వజ్ఞుఁడు. ఇంకొకనికి శంభుదాసుఁడు స్వస్వతంత్రుఁడు. ఒకనికి రాఘవపాండవీయ మిష్టము. ఇంకొకనికిఁ బ్రబంధరాజము పదును కావలెను. కావునఁ గావ్యవిమర్శనము నభివృద్ధినిఁ గోరు స్వాతంత్ర్యప్రియుఁడు సహజప్రతిభ గల పండితుఁడు శాసనముగ నంగీకరింపఁడు. విద్యార్థికూడఁ దనకై పెద్దపండితుఁడు వ్రాసియుంచిన వివరములే తీసికొనవలెఁ గాని, సిద్ధాంతముల నల్లెవేయరాదు. వెటీవిమర్శనము వర్ణించిన బి. ఏ. లును, మల్లినాథసూరివ్యాఖ్యానవిమర్శనముల వర్ణించిన ప్రాంతపండితులును గూడఁ బండితులు కాలేదు. వానిని పండితు లనుకొనుట కొసపెట్టి పని. అట్టి పండితులు లోకమున కనవసరము. నీటికొలఁది తామరవలెఁ గావ్యమునందలిరసానుభవము నొంది విమర్శనముల సాగించు సాహిత్యప్రియులకు కవిచరిత్రమునందలి తెలిసినంతవఱకు వివరము లవసరము కాని కావ్యగుణదోషములపట్టిక లవసరము కాని సిద్ధాంతములు కానేరవు. నేఁటివఱకు ఘనుఁ డనిన శ్రీహర్షుని పాలిండ్లవర్ణనమును జూచి యొక పండితుఁడ ననుకొను బుద్ధిమంతుఁ డాతని బుద్ధిహీనునిగాఁ జేసివేయఁ బ్రయత్నించి తానే బుద్ధిలేనివాఁ డైనట్లు కావ్యవిమర్శనము చరిత్రముకంటెఁ బ్రధాన మనుకొనుట తప్పు. చరిత్రము సాక్ష్యముగ నుండవలెను. విమర్శనమున ననఁగా సిద్ధాంతములకు దేశకాలపాత్రల ననుసరించి మార్పులుండును. కావ్య విమర్శన మొనరించువాఁడు శ్రీహర్షుని కాలము - అప్పటి పరిస్థితులు గమనింపవలెను గాని యిప్పటి యే క్రైస్తవధర్మములనో ఆధారముచేసికొని శృంగారము దూష్యమని ఖండించి, యిదియే ఘనకార్యమనుకొనుట తెలివిమాలినపని. శృంగారరసమే కానిండు. మఱియొక రసమే కానిండు. కావ్యము రససమంజసమా యని పరీక్షకుని కార్యము కాని రస ముచితమా? కాదా? యను విచారణము కాదు. కావునఁ జరిత్రప్రయోజనమును మఱవకుందు రని, దానిని నిరసించువారికి ప్రత్యుత్తరముగ నిది వ్రాసితిని.

గాంధీ మహాత్ముని ప్రశంస

రాజా మంత్రిప్రగడ భుజంగరావు గారు

వాసి నెపంగి నా।నాసస్యసాఫల్య, ముదము నొసంగు । పెన్నదులతోడ
లలితప్రసూన ప।ల్లవఫలామోదంబు, వెలయించు కాననా।వళులతోడ
నుచిత శీతోష్ణ సౌ।ఖ్యోల్లాసములఁ గూర్చు, నమితమనోజ్ఞ శై।లములతోడ
రజతకాంచనదివ్య।రత్నరాసులతోడఁ, గనులు పండువుసేయు । గనులతోడ
గీ. సంతతాష్టాంగయోగ ని।ష్ఠాగరిష్ఠు లై యఘంబులఁ ద్రుంచు సం।యమములతోడ
సకలరోగ నివారణౌ।షధులతోడ డంబుమీఱెను భరతఖం।డంబునందు.

చ. భువనజనంబు పాపపరి।పూర్ణత స్రుక్కెడువేళ భక్తబాం
ధవుఁ డగు నాపరాత్పరుఁ డు।దాత్తదయాగుణసత్యశౌచవై
భవముల లోకదైన్యగతిఁ । బాప మహాపురుషావతారుఁడై
యవని జనించుచుండును గ।దా యనివారత కార్యదీక్షచేన్.

మ. అల రామానుజ బుద్ధ శంకరులు మ।హమ్మద్ క్రీస్తు వాషింగుట
న్ను లినెన్ టాలుసుటాయి రోమెనురోలాం।డున్ మున్నుగాఁ గల్గు పూ
జ్యులు పెక్కండ్రిల నీశ్వరాం।శమునఁ దేజోమూర్తులై పుట్టి యి
మ్ముల నాముష్మికమార్గ మైహికపథం।బుం జూపి రక్షింపరే?
మ. అరయం దొల్లిటివారి పో।క ని।రూఢాన్యాత్మతత్త్వావలో
కరతిం గాంచి తదీయమార్గ మిహలో।క ప్రక్రియాసాధ్యమై
పరఁగన్ రెంటికి నైక్యము న్నెరపి విద్వ।న్మాన్య చాతుర్యబం
ధురుఁడౌ గాంధిమహా।శయుం డిల మహా।త్ముండంట యాశ్చర్యమే!

క. కీర్తింపఁదగిన యుత్తమ, వర్తనలం । దీనలోకవాత్సల్యమునం
బూర్తిగ నీతఁడు మారట, మూర్తిం గను క్రీస్తుఁబోలె । భువి నలరారున్.
సీ. తనయందు నహితవ।ర్తనులైన జనులందు, మిత్రభావముతోడ । మెలఁగు టొకటి
ప్రభువునందైనను । బ్రజలయందైనన, క్రమచర్య లున్నఁ బో।కార్చు టొకటి
ఇతరులు తన్నెంత । హింసించుచుండిన, రెచ్చి పైఁబడక సై।రించు టొకటి
అతులిత దుస్తరో।ద్యమముల నైన సా, త్త్వికనిరోధమున సా।ధించు టొకటి
గీ. శత్రుదౌర్జన్య మధ్యాత్మ।శక్తి సమయఁ, జేసి వారల లజ్జింపఁ।జేయు టొకటి
దూరదర్శన మొకటి క్రీ।స్తునకుఁ బోలె, గాంధికినిగూడ నైసర్గి।కములు గావె.

ఉ. ప్రోదినెసంగు సాత్త్వికని।రోధము దుర్దమసాధనక్రియల్
పాదుగ నిల్పు నీపశుబ।లంబు నెదుర్పఁగఁజాల దందురే

మో దయమాలి రక్కసుఁడు ము న్నతిదుర్ణయము ల్పొనర్పఁ బ్ర
హ్లాదుఁడు గెల్చెఁగాదె! పదిలంబగు నిర్భరశాంతిసంపదన్.

చ. తలకొను నీర్ష్యతో సవతితల్లి వచించు కఠోరవాక్యముల్
ములుకులభంగి గాడ, మనముం జలియింపఁగ నేకశాంతి సం
ధిల వనభూముల న్నియమదీక్షఁ దపం బొనరించి యాధ్రువుం
డలఘుతరోన్నతిం దనరు నవ్యయ దివ్యపదంబుఁ జెందఁడే.

చ. క్రమగతిఁ జాంపిరాను, కెయినానగరంబుల దక్షిణాఫ్రికా
ప్రముఖము లైన దేశముల వారల సాత్త్వికశక్తి దేఁపి ని
త్యము ననివార్యధైర్యసముదారులఁ జేసి మనోరథంబు ల
బ్రముగ ఘటించి మించి జయపత్రముఁ గాంచె మహాత్ముఁ డెంతయున్.

చ. పదపడి యాతఁడే బలము భారతివర్షమునందుఁ గూడ న
భ్యుదయము నందఁ జేసి విజయోన్ముఖుఁడై యెసలారు నిప్పు డే
సదమలశక్తి నెంతరభసంబున వెల్వడఁజేయ నంత శీ
ఘ్రదశ లభింప నేర్తురు స్వరాజ్యపదంబు ముదంబునం బ్రజల్.

క. ఆతని నిర్మలసూక్తులు ఖ్యాతము లగు దూరదర్శియంత్రంబులుగా
నీతటి భారతపుత్రుల, చేతోదృక్కుల స్వరాజ్యచిహ్నము దోఁచెన్.

శా. భావాతీతకుశాగ్రబుద్ధియును, దీవ్యద్దైవసద్భక్తి, వి
ద్యావైశద్యము, దేశసేవయును, స్వార్థత్యాగమున్, ధర్మకా
ర్యావిర్భూతనయంబునున్, స్వజనసౌహార్దంబు, దీనావన
ప్రావీణ్యంబును గల్గు ధీరుని చరిత్రం జెప్పఁగాఁ జెల్లదే?

చ. తతగుణసాంద్రుఁ డైన సముదారుని గాంధి తపఃప్రభావ మా
యతగతి సర్వలోకహృదయంబులయందలి యాత్మశక్తి ను
న్నతి వెలుఁగంగఁ జేసిన విధానము నాత్మ నెఱింగి పాలకుల్
వెతలఁ దొలంగఁ జేసి సరవిన్ ఘటియింపఁదగున్ స్వరాజ్యమున్.

ఉ. ధారుణి లోకబాంధవవిధానము ప్రస్ఫుటమై నటింప దు
ర్వారపరోపకారము నిరంతరమున్ బొనరింపఁ జూచు నా
ధీరుని శాంతిశాసన మతిక్రమణం బొనరింపఁ బోక మా
భారతపుత్రు లెల్లఁ బ్రతిభన్ గడియింపఁదగున్ స్వరాజ్యమున్.

చ. స్తుతమతియైన శాంతిగుణశూరుని గాంధిమహాత్ము సాత్త్విక
వ్రతము ఫలింప, శాంతులగు భారతపుత్త్రుల కోర్కె దీర, మా
నితనయకోవిదాంగ్ల ధరణీధవచిత్తములం గరంచి సాం
ప్రతము పరాత్పరుండు భగవానుఁ డొసంగెడుతన్ స్వరాజ్యమున్.

మన ఆదర్శము

పంగనామముల వేంకటకృష్ణారావు గారు, బి. ఏ.

సృష్టియందు మానవుఁడు జంతువులకన్న నెక్కువ యని యనుచున్నాము. మనస్సు గలవాఁ డగుటచే మానవుఁ డనుచున్నాము. (మనుః సంతతివాఁడు కావున మానవుఁ డనియు నందురు.) అయిన జంతువులకు మనస్సు లేదా? యని యడుగవచ్చును. పాశ్చాత్యులు మొన్నటివరకును జంతువులకు మనుష్యునికి గల 'బుద్ధి' లేదనియే భావించిరి. కాని యిటీవల తత్త్వశాస్త్రజ్ఞులు శాస్త్రపరిశోధనవలన జంతువులలోఁగూడ గలదనియు నది మానవునియందు వ్యక్తమైనట్లు వ్యక్తముకాక దాఁగియున్నదనియు నూహింపమొదలిడిరి. ఇఁక వృక్షజాతిని పాశ్చాత్యులు (అచేతనములు)గ తలంచిరి. కాని మనదేశీయుఁడు శ్రీజగదీశచంద్రవసు వృక్షజాతియందు చైతన్యమున్నటులు నిదర్శనముల జూపినపిదప వారీభావమును మార్చుకొనుచున్నారు. శ్రీజగదీశచంద్రవసు తెల్పినటుల యీసత్యము ననేకయేండ్లక్రిందట మనపూర్వులు—ఆర్యులే యోగదృష్టివలన కనుగొనిరి. వృక్షజాతియందే కాదు - నిర్జీవములగు జడపదార్థములందును, పాశ్చాత్యతత్త్వశాస్త్రజ్ఞులు 'వస్తువులు' అను వానియందునుగూడ చైతన్యము ముడివడియున్నదని యామహానుభావులు చూచిరి. కావుననే వారు జగత్తంతయు నొక్క చైతన్యరూపమనిరి. ఈచైతన్యమే సర్వేశ్వరునియొక్క యంశము. సత్తు, ఆనందము ఈతని యితర అంశములు. సర్వేశ్వరుఁడు సచ్చిదానందమూర్తి. సత్ ఉండుటయే. ఉండుట యెందులకు? ఆనందముకొఱకు. ఉండుటలోనేయానందమా? ఉండుటలో నానందము. కాని భగవంతుఁడు సత్‌మాత్రమే కాదు. తన్ను దా వెదకుకొనుచున్నాఁడు. తన్ను దా దెలిసికొనుట యన నేమి? తన్ను తా మఱచిపోయెనా? అతఁడేమి మూఢుఁడా? కాదు. తెలిసికొనుట యేమో దృష్టాంతమును గైకొందము. ఒక చిత్రకారుని మనమునం దేదో తోఁచును. ఇది యాతని కాహ్లాదము కల్గించును. కాని యీ యాహ్లాద మాతని భావము బాహ్యరూపము దాల్చినగాని పరిపూర్ణత జెందదు. చిత్తరువు చిత్రకారుని మనమునం దున్నదాని ప్రతిబింబము. భగవానుఁడును పరిపూర్ణుఁడయ్యును, అనంతుఁడయ్యును, ఆనందమయుఁడయ్యును తన ఆనందపరిపూర్ణతకై రూపమును దాల్చుచున్నాడు. జగత్తంతయు నాతని వివిధరూపముల ప్రదర్శింపయత్నించుచున్నది. జీవు లన్నియు నాతని యంశములే. ఒక్కఁడగు నాతఁడు వివిధరూపముల దాల్చెను. ఇందువలన నాతని కేకొఱఁతయు లేదు. ఏలయనఁగ నిది యంతయు నాతని లీల, ఆతని మాయ యనియు ననవచ్చును. కాని 'మాయ' యన మిథ్య కాదు. భగవంతుఁడు జగత్తునందు రూపములను పొందుటవలన భ్రమించుచున్నాఁడని గాని కలఁగుచున్నాఁడని గాని యనరాదు. ఆతఁడు సర్వజ్ఞుఁడు. ఆతని జ్ఞానశక్తిచేతనే ఆతఁ డనేకస్థలముల అనేకవిధముల అనేకకాలములందు వ్యక్తమగుచున్నాఁడు. కావున మాయ అనుటకన్న లీల యనుట మంచిది. ఇదియే సృష్టిస్థితిలయములతోఁ గూడిన జగన్నాటకముయొక్క రహస్యము. అంతయు నాతనిలీల. ఈ లీలకు ఆద్యంతములు ఆనందము. తనంతతాను పరిపూర్ణుఁడగు పరమేశ్వరుఁడు సృష్టి, స్థితి, లయకారణుఁ డని తెల్పితిమి. ఇఁక యీసృష్టియందలి జీవులకును ఆతనికిని సంబంధ మేమి? జీవులన్నియు నాతని యంశములంటిమి. ఐన జీవుల స్వభావమునకును ఆతని స్వభావమునకును భేద మేమి? జీవులును పరిపూర్ణులా? కాదు. ఏజీవిగాని దైవాంశసంభూతమయ్యును అనేకజన్మము లెత్తినగాని అనేకదేహముల జొచ్చినగాని, అనేకకర్మము లాచరించిన గాని పరిపూర్ణత జెందదు - పరమావధిని జెందదు - పరమాత్మను పొందదు. పరమాత్మమును పొందుటయన పరమాత్మ జీవునికి భిన్నముగా నున్నాఁడనుట కాదు. జీవ మన ప్రకృతిచే కట్టబడిన ఆత్మయే.

ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున! తిష్ఠతి
భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా.

హృదయమునందు పరమాత్మ యుండనేయున్నాఁడు. కాని పూర్తిగ వ్యక్తము కాలేదు. ఈశ్వరునిదైన దివ్యభావమును పొందుటకే జీవు లనేకజన్మము లెత్తుచున్నవి. రాయి, మొక్క, క్రిమి, జంతువు, మనుష్యుఁడు, దేవతలు - వీనియందు క్రమముగా దేవస్వభావము వ్యక్తమగుటకు యత్నించుచున్నది. చైతన్య మంతకంతకు వికాసము గాంచుచున్నది. జీవ మంతకంతకు విముక్తి జెందుచున్నది. రాయిలో చైతన్యము జడత్వమున బడియున్నది. వృక్షజాతియందు ప్రాణరూపమున వ్యక్తమగుచున్నది. జంతువులందు ప్రాణరూపమునను ముఖ్యముగ బాహ్యేంద్రియరూపమునను వ్యక్తమగుచున్నది. మృగములందు మనస్సున్నను తెరమఱుగున నున్నట్లుండి వాటిజీవితమును నడుపుచున్నది. కావుననే పాశ్చాత్యతత్త్వశాస్త్రజ్ఞులు జంతువుల నడవడిక (Instinct) వలన ననుచున్నారు. మనుష్యునియందు ప్రాణము, మనస్సు, బుద్ధి (అంతఃకరణయందము)-వీటిరూపమున చైతన్యము వ్యక్తమగుచున్నది. కాని మనస్సు మాత్రమే సామాన్యమానవులయందు వికాసము గాంచినది. మానవులందు విశుద్ధబుద్ధి యింకను అరుదు. కొలదిమందిలో మాత్రము పూర్తిగ వికసించినది. బుద్ధికి అతీతమగుశక్తు లింకను మనయందు నిద్రించుచునేయున్నవి. బుద్ధి మన కింకను అందరాని స్వర్గమును జూపి సామాన్యమానవజీవితము నెడల నసంతృప్తి కల్గించి ఆశయమును రవుల్కొల్పుచున్నది. మననిజస్వభావ మిది కాదనియు మనయం దనంతశక్తి నిబిడీకృతమై యున్నదనియు ఈజీవితము

మనదివ్యస్వభావముయొక్క వికృతరూపమనియు సాధ్యమగునంత శీఘ్రముగ మన మాదివ్యభావమును సమీపించి మన జీవితమంతయు ఆదివ్యభావస్వరూపముగ మార్చుకొనవలె ననియు, నిదియే పరమోత్కృష్ట ధర్మమనియు, ఆదర్శమనియు బుద్ధిరూపమున మనయందు సర్వదా వసించు పరమేశ్వరుఁడు పల్కుచున్నాఁడు. ఇంద్రియములను, మనస్సును సంయమించి చూచువారి కీసత్యము గోచరించును. ఇఁక నీయాదర్శనమును పొందుటకును ఆగురుఁడే సాధనముల జూపించును.

తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్,
దదామి బుద్ధియోగం తం యేన మా ముపయాన్తి తే.

మన కీపదవి లభించుట యోగముమూలముననే ఇక్కలికాలమున కుచితమైనదియు, సులభమైనదియు నగు యోగసాధన శ్రీకృష్ణభగవానుఁడు గీతలలోఁ దెల్పియున్నాఁడు.

ఈయోగసాధన ప్రస్తుతపరిస్థితులలో చేయవలెను. బాహ్యపరిస్థితులు పూర్వపువి మరలి రావు. ఎంతక్లిష్టముగా కనఁబడినను యీ ఆధునిక పరిస్థితులు మనల నిర్బంధింపఁజాలవు.

పాశ్చాత్యులు మానవుని సౌఖ్యమునకును సదుపాయమునకును ఉపయోగపడునట్లు బాహ్యప్రకృతిని వశపఱచుకొనఁజూచిరి. గృహములు, వస్తువాహనములు, వేషములు చిత్రచిత్రములుగ మార్చఁజూచుచున్నారు. సౌఖ్యము నొనగూర్చు అద్భుతయంత్రముల నెన్నియేని కల్పించుచున్నారు. కాని యివేవియు నిశ్చలానందము నియ్యఁజాలవు. తాత్కాలికమగు హర్షమును మాత్ర మియ్యఁగల్గును. శాంతి, ఆనందము బాహ్యస్థితిగతులు మాఱినంతమాత్రమున గలుగవు. మానవప్రకృతియే మార్పు చెందవలెను. పాశ్చాత్యప్రపంచము అనేకవత్సరములుగ, శతాబ్దములుగ భౌతికప్రపంచములో నాటలాడుచు కాలము గడపినది. సుఖదుఃఖముల ననుభవించినది. ఇప్పుడిప్పుడే దృష్టిని లోపలకుమరల్చుచున్నది.

ఆర్యు లన్ననో తమలో ప్రకృతిని వశపఱచుకొనఁజూచిరి. సుఖదుఃఖములను విడిచి నిత్యానందమును వెదకఁజొచ్చిరి. వర్తమానమందును, భవిష్యతునందును మానవకోటి తమపూర్వు లందఱియొక్క విజ్ఞానసముదాయమును పొంది వారి యనుభవముయొక్క లాభము నొంది భ్రాతృభావముతో ఆత్మస్వరాజ్యమునకును సామ్రాజ్యమునకును, భూలోకస్వర్గమునకును పాటుపడుదురు గాక!

మహాత్ముని సంకీర్తనము

అద్దేపల్లి కుటుంబరావు గారు

నీపైని కోపించు । పాపతముల పట్ల, కరుణారసముఁ జూపి । గ్రాలినావు
నినుఁ దూలనాడినఁ । నీచతములయెడ, సొరిది శాంతరసంబుఁ । జూపినావు
నిను సన్నుతు ల్సేయు । జనులతోడుత నీశ్వ, రేచ్ఛయంచును నెలఁ । విచ్చినావు
నిజనందనులయెడఁ । ప్రజయెడ నొకభంగి, కృపఁజూపి సతము ర।క్షించినావు
గీ. భళిర నినుబోలు మహనీయుఁ । బ్రతిదినంబు, దలఁచినంతనె దురితము । ల్దొలఁగి సుఖము
చేకుఱు ననంగ నిఃలోనఁ । జిత్రమేమి, ధీనిధీ! శాంతమూర్తి గాం।ధీమహాత్మ!

సీ. ఏయూరఁ జూచిన । నీయుద్యమము సాగి, వర్ధిల్లు ననెడి సం।భాషణంబె
ఏవీథిఁ జూచిన । దైవసముఁడు గాంధి, యనుచు భాషించు స।జ్జనగణంబె
ఏపల్లెఁ జూచినఁ । నీపటంబు ల్వీథి, వీథి నూరేగించు । విబుధగణమె
ఏయింటఁ జూచిన । నీయువతిని నిన్ను, పూజించి పాడెడి । పూవుఁబోండ్లె.
గీ. పలుకు లేక వేయునేల నీ । ప్రాభవంబు, నిండె నీయాంధ్రదేశాన । నిశ్చయముగ
బళిర నీదగు మహిమంబు । వశమె పొగడ, ధీనిధీ శాంతమూర్తి గాం।ధీమహాత్మ!

తురుష్కజాతీయ పునరుద్ధరణము

వె. వేం. కృ. రావు గారు

శ్వేతజాతులచే నిన్న మొన్నటివఱకు "యూరపు దేశపు రోగి" యని పరిహసింపబడుచున్న తుర్కీరాజ్యము నేడు వారెల్లరిచే మహోన్నతరాజ్యాంగసభలకు పిలువఁబడి, మన్ననల నొందుచు తనమాట చెల్లించుకొనుచున్నది. దీని కంతకును కారణ మేమి? ఐరోపాప్రాంతపు నేషియాదేశములో (అనగా ఆసియా మైనరులో) తురుష్కులకును, గ్రీకులకును జరిగిన యుద్ధమునందు ఈశ్వరధర్మప్రేరిత మగు నవతురుష్కము తన మానప్రాణములకై చూపిన యనన్యసామాన్యపరాక్రమమును తుదకు గాంచిన యఖండవిజయమును ఇందులకు గారణములు. లాసేనుసభయందలి చర్యలు తురుష్కవిజయమువలన తుర్కీకి జేకూరిన యున్నతపదివిని తత్ఫలముగా తుర్కీయెడల నైరోపారాష్ట్రముల దృక్పథమునందు గలిగిన మార్పును విశదము చేయుచున్నవి. ఇట్టి యపూర్వపరిణామమునకు కారకుఁడెవరు? ఘాజీముస్తాఫా కెమల్ పాషాయే!!

ఈ మహావీరుని పేర్కొనని తురుష్కజాతీయ పునరుద్ధరణచరిత్ర నిజముగా రాముడు లేని రామాయణము ట్లుండును. ఈధీరోదాత్తుని పవిత్రనామము తుర్కీదేశచరిత్రయందు మాత్రమే కాదు మానవలోకచారిత్రమునందు-స్వర్ణాక్షరములతో లిఖింపబడు ననుటకు సందియము లేదు. యోధులలో యోధుఁడు. రాజ్యాంగవేత్తలలో రాజ్యాంగవేత్త. దేశోద్ధారకులలో దేశోద్ధారకుఁడు. ఈ సార్థకజన్ముని చరిత్ర ప్రజానాయకుల కెల్ల నాదర్శప్రాయము. ప్రపంచమున నూతనశకకర్తలలో నొకఁడగు నీ మహనీయుఁడు సుమారు నలువదియేండ్లక్రిందట సలోనికాలో నొక బీదకుటుంబమున జన్మించెను. దేశకాలాది బంధములు సామాన్యులకే కాని యిట్టి యసామాన్యప్రతిభాశాలురకు వర్తింపవు; ఆ కారణమున నితడు తన యందున్న యమోఘశక్తివలన త్వరలోఁ బ్రాముఖ్యమునకు రాగల్గెను. ఈతడు తన రణవిద్యాభ్యాసమునంతను తన జన్మభూమియందే స్వీకరించినను స్వప్రతిభావిశేషమున నెపోలియనువంటి ప్రపంచయోధాగ్రేసరులతో సరిసమానుఁడయ్యెను. ఐరోపామహాసంగ్రామమునందు 1915 వ సంవత్సరములో నితడు గల్లిపొలీలో తురుష్కసేనలయం దొకభాగమునకు నాయకుఁడుగా నుండి చూపిన రణకౌశలమే బ్రిటిషువారి కచ్చట సంభవమైన పరాజయమునకు గారణము.

కెమాల్ "ఆదర్శప్రాయుఁడగు సేనాధిపతి" యని ఆతనిక్రింద పనిజేసిన ఒక జర్మను సైనికోద్యోగి చెప్పుచున్నాఁడు ఆతడు కెమాల్ అధీనమం దున్న కొన్ని తురుష్కసేనలలో గల లోపములను సవరించుటకై జర్మను ముఖ్యసేనాధిపతిచే నియమింపబడినవాఁడు. మఱియొక సేనానాయకుఁడైనచో నితరులు సైనికవిషయములందనకు సలహానిచ్చుటయా యని యాతని నిరసించి, వెనుకకు బంపియుండును: కాని కెమాల్ అతనిని బహుగౌరవమున నాదరించి, యాతని సలహాలను బాగుగా నాలోచించి తన సేనల నాప్రకారము సంస్కరించెను.

ఐరోపా సంగ్రామమునందు తనదేశము జర్మనీపక్షమును జేరుట ఈరాజనీతికోవిదున కిష్టము లేదు. అయినను ప్రభునాజ్ఞను శిరసావహించి, తన వీరధర్మమును అప్రతిమానవిధముగ నెరవేర్చి, శూరాగ్రేసరుడనిపించుకొనెను. ఇతడు ధైర్యశాలి యనుటకంటె, ధైర్యమే ఈపురుషరూపమును దాల్చెనని చెప్పనొప్పును. గల్లిపొలీలో ముఖ్యసేనాధిపతి కార్యస్థానమును, బసలును శత్రువులకు గానరాకుండునట్లు చెట్లచాటునను పొదలమాటునను ఏర్పాటు చేయబడియుండగా కెమాలు తన గుడారము నొక కొండప్రక్క నాంగ్లఫిరంగుల కెదురుగా వేయించుకొనెను. నలువైపులను గుండ్లు రివ్వున నెగురుచుండెను. కాని యం దొక్కటియు నీ దివ్యశక్తిసంరక్షితుని తాకజాలదయ్యెను! అథమము మూడుసారులైనను శత్రువుల గూఢచారులతని ప్రాణముల గొనుటకు ప్రయత్నించిరి. అందొకసారి యాతని గడియారముగుం

డును నెట్టివేసెను. ఎల్లప్పుడు నజేయ మగు నొక యదృశ్య విధి ఈమహాపురుషున కెట్టిహానియు గలుగనీయుట లేదు.

ఒకనాటిరాత్రి ఆకస్మికముగా గురిసిన పెనువానచే దురుష్కకందకములు నీటితో నిండి సైనికులు కొట్టుకొనిపోవుచున్నప్పుడు ఈధీరోదాత్తుడు తనప్రాణమును దృణప్రాయముగా నెంచి, పొంగి పొరలుచున్న వరదలలో కురికి తన సహచరుల ప్రాణముల రక్షించెను. చదరంగపు పెత్తులలోని కాయలవలె ననుచరులను స్వప్రయోజనార్థము వినియోగించి పిదప నదృష్టదేవతయొక్క కటాక్షవీక్షణముల కొప్పజెప్పు ప్రజానాయకు లితనిని జూచి యుదారవర్తనమును నేర్చుకొనదగును.

ఐరోపా సంగ్రామాంతమునుండియును మాతృదేశగౌరవ సంరక్షణకై యీపుణ్యచరిత్రుడు చేయని సాహసమును పడని శ్రమయును లేవని చెప్పిన నతిశయోక్తి కాజాలదు. జాతీయ లక్ష్యమగు నిజదేశస్వాతంత్ర్యమును నితడు దుస్సాధ్యములగు నాదర్శములచేతను, నాచరణయోగ్యములు కాని నీతులచేతను బంధింపక, తన శత్రువులమార్గములనే వారికంటె ప్రశస్తతరముగ నుపయోగించి, యనివార్యము లగు స్వపరజనుల కష్టనష్టముల కణుమాత్రమును జలింపక వీరుడై రణరంగమున రక్తవాహినులలో నీదులాడి తన జీవితోద్దేశమును సాధించెను. ఇట్టి మహనీయులేకదా అవతారపురుషులు!

కెమల్ పాషా రణనీతియం దెంత కుశలుడో రాజనీతియందుగూడ నంత కుశలు డనుటకు రుషియా ఇటలీ ఫ్రాన్సుమున్నగు మహాదేశముల సానుభూతి నతడు సంపాదించిన విధమే సాక్షి. లాయిడుజార్జి మంత్రి యొక్క పతనమునకు గూడ నింగ్లాండునం దీ ధీశాలి జరిపించిన ప్రచారమే కారణ మని లోకులు చెప్పుకొనుచున్నారు.

పూర్వాచారపరాయణు లగు తురుష్కులయం దీతడు గలిగించిన ప్రబోధమునకు యుద్ధసమయమున తురుష్కస్త్రీ లొనర్చిన యమూల్యసేవయే తార్కాణము. సామాన్యస్త్రీలు తపాలా తంతి మొదలగు పౌరశాఖలయందును, ధనికురాండ్రు సైనికులకు నాహారాది సదుపాయముల నందిచ్చుటయందును గృషిసల్పిరి. ఇంతయేల? మాతృదేశమునకు పరిపూర్ణవిజయము చేకూరువఱకును తురుష్కస్త్రీలు విశ్రాంతి నొందలేదు. తమ పురుషుల విశ్రాంతి నొందనీయలేదు. ఆహా! ఇట్టి వీరమాత లున్ననాడే కదా జాతికి గౌరవమును, దేశమునకు స్వాతంత్ర్యమును జేకూరును!

స్త్రీల నెట్లాదరింపవలయునో ప్రాచ్యులకు తెలియదనియు, తామే స్త్రీస్వాతంత్ర్యప్రియులమనియు దంభోక్తులు పలుకు పాశ్చాత్యజాతులెల్ల తమస్త్రీలకు ప్రభుత్వమునం దెన్నికహక్కు నిచ్చుట కిప్పటికిని జంకుచున్నారు. ప్రబుద్ధతురుష్కము మెసమ్. డీచ్. ఖానమ్‌వంటి విదుషీమణికి తన ప్రభుత్వమునందు మంత్రిపదవి నిచ్చి పాశ్చాత్యనాగరక ప్రభుత్వముల కెల్ల బుద్ధిసెప్పుచున్నది. తురుష్కజాతియందు కెమాల్ పాషా చేసిన ఆమూలాగ్ర సంస్కారమున కీ యొక నిదర్శనమే చాలును.

ఉపసంహారము

'ఇంతకును తురుష్కపురుషులును, స్త్రీలును ధర్మబద్ధులై యహోరాత్రము లేక దీక్షగా నాత్మసంరక్షణార్థము కృషిసల్పినారు. కనుకనే కెమాల్ పాషా విజయమును జేకూర్పగల్గెను. అట్లుకాక విద్యాధికులును ధనవంతులునగు ప్రజలు గౌరవశూన్యులై పరాశ్రయమును గోరు పురుషులుగను, స్వార్థాలంకారమునే ప్రధానముగా నెంచి సంచరించు స్త్రీలుగను నున్నయెడల, కెమాలేమి చేయును? ఈశ్వరు డేమిచేయును? అట్టివారిగతి యధోగతిరా. లాసేను సంధిసభయొక్క పర్యవసాన మేమగునో ఫలం బేమి కానున్నదో మనుష్యమాత్రులకు తెలియదు కాని ఆఫ్ఘనిస్థానమునం దేమి ఈజిప్టునం దేమి తుర్కీయం దేమి ముసల్మానులయందు గలిగిన ప్రబోధమును జూడ, భూమిపై సర్వమానవసౌభ్రాత్రమును నెలకొల్పుటకు తురుష్కజాతి మరల నుత్కృష్టదశయందుండుట ఈశ్వరసంకల్పమైనట్లు తోచును. ధర్మమే జయమొందుగాక!

అమృతాంజనము
చక్కని డబ్బీతో సీసా 1-కి 0-10-0 అణాలు మాత్రమే. అన్ని షాపులలోను దొరకును.
109, ఫేరిరోడ్డు, బొంబాయి. అమృతాంజనం డిపో. 7 తంబుశెట్టి వీధి, మద్రాసు.

గాంధిశకము

వింజమూరి భావనాచార్యులు గారు

ఆద్యంతములు లేని కాలములో కొంతకాలమయినను మనము తెలిసికొనక తీరదు. అట్లు తెలిసికొనుటకుగాను కాలమందు మధ్యమధ్య హద్దు లుండవలయును. ఆహద్దుకు పూర్వమిన్ని సంవత్సరముల క్రింద లేక దరిమిలా నిన్ని సంవత్సరములకు దర్వాత ఫలానిసంగతి జరిగినదని వాడుకొనుచుందుము. ఆహద్దు నిర్ణయించుకొన్నప్పుడు ఏదో జగద్విదితమయిన సంగతిని సూచించెదము. లేదా యొక జగద్విఖ్యాత పురుషుని బేర్కొని ఆయన పేరితో శక మని వాడుచున్నాము. సృష్ట్యాది, కలియుగాది, క్రీస్తుశకము, మహమ్మదీయశకము, శాలివాహనకశకము, విక్రమార్కశకము, కేరళశకము మొదలగున విట్టివియే!.

శకంపురుషులు.

రాజ్యస్థాపనలోగాని మతప్రవర్తనములోగాని ప్రాముఖ్యము బొందినవారిని శకపురుషులుగ భావించుచున్నాము. గాని రాజ్యస్థాపకు లందఱును లేక మతప్రవర్తకు లందఱును శకపురుషులుగా భావింపబడుటలేదు. అట్లు భావించుటకే వీలు లేదు. అట్లు భావించునెడల శకసంఖ్యయపరిమితమై గందరగోళ మగును. కాబట్టి శక పురుషు లరుదుగనేయుందురు. శకపురుషలక్షణ మిదమిత్థమని చెప్పుటకు వీలులేదు కాని యిదివఱకుండు శకపురుషులనుబట్టి యేకారణముచే వారి కీపదవి లభించినదో చెప్పుట దుస్సాధ్యము కాదు. అయిన నా కారణము లన్నియు నిందు వివరించుట యవసరము లేదు. ప్రస్తావవశముగ స్థాలీపులాకన్యాయముగ కొన్ని మాత్ర మించుక విన్నవించెదను.

సృష్ట్యాది

ఈ ప్రపంచ మెప్పుడు సృష్టింపబడినని కనుగొను ధాఖలా లేమియు లేవుగాని ఏలెక్కనుబట్టియో లేక యేకారణమునుబట్టియో వివిధదేశస్థులు పలువిధములుగా సృష్ట్యాదికాలమునకు పరిమితి యిచ్చుచున్నారు. క్రైస్తవులు సృష్టి సుమారైదు వేలసంవత్సరముల క్రింద జరిగిన దని భావించుచున్నారు. ఇది బైబులునుబట్టి తేల్చిన సంవత్సరముల లెక్క. అయితే యీలెక్కయెంతమాత్రము సరిగాదని శాస్త్రజ్ఞులు ఏకగ్రీవముగ జెప్పుచున్నారు. హిందూదేశస్థులు చెప్పు కాలపరిమితి కూడ కాకులలెక్కవంటిదే యనవచ్చును గాని వారు చెప్పుప్రకారము సృష్టి యనేకలక్షలసంవత్సరముల క్రింద జరిగినట్లు చెప్పుట సమంజసముగ నున్నది. హిందువులు కాలమును యుగములుగ భావించి యాయుగముల కనేకలక్షలసంవత్సరముల పరిమితి నేర్పరచి అట్టియుగము లనేకలక్షలు గడచినగాని సృష్ట్యంతము కాదని చెప్పుచున్నారు. అయిదు వేల వత్సరముల క్రిందట కలియుగము ప్రవేశించినట్లు వారి పంచాంగములలో గణించుచున్నారు. ఈ కలియుగాదిని శ్రీకృష్ణనిర్యాణమని భారతాదిగ్రంథములలోనున్నది. చిరకాలమునుండి నాగరకత గలిగియున్న హిందువుల లెక్కయే నిజమైయుండిన నుండవచ్చును. కలియుగాదిని సృష్ట్యాది యని యూధులు భావించియుందురు.

క్రీస్తుశకము

బైబిలుగ్రంథమును జదివినవా రందఱు ఏసుక్రీస్తు మహాపురుషుడని యొప్పుకొనక తప్పదు. ఆయనమతము భారతీయులకు దృప్తినిజేయ దగినది కాకపోయినను స్వల్పకాలముక్రింద నాగరకతను బొందిన యాటవిక జాతులకు నింతకంటె తృప్తి గలుగజేయు మత మింకొకటి లేదనినను అనవచ్చును. ఇప్పు డామతావలంబకులలో బహుమంది క్రీస్తుమతస్థులని చెప్పుటకు దగిన వారు కాకపోయినను క్రైస్తవులందఱును క్రీస్తు యాజ్ఞప్రకారము ప్రవర్తింతురేని భూలోకము స్వర్గలోకమే యగును.

క్రీస్తుమతస్థులని పేరుబెట్టుకొన్న వారినడత యెట్లున్నను ఆయన శాంతము, భూతదయ, స్వార్థత్యాగము అనిర్వాచ్యములు. ఆయన శిలువ మీదనిర్భయముగ బ్రాణమువిడుచుటజూచి యప్పటియధికారవర్గమువారే యాయన మహాపురుషుడని యెంచసాగిరి. ఈమత మిప్పుడు జనసామాన్యములో 5-వ వంతువారిచే నంగీకరింపబడుచున్నది. కాని నిజముగా నాచరణమునందు క్రైస్తవులుగా నుండువారు స్వల్పసంఖ్యాకులే యయి యున్నారు. ఆంగ్లేయులు జర్మనులు మొదలగు యూరోపుఖండ వాసులు పేరునకు క్రీస్తువు లయినను జీవహింసకు వెనుదీయుట లేదు. ఈమహనీయుని యవతార మిప్పటికి 1922 సంవత్సరముల క్రిందట గలిగినది. క్రీస్తుశక మీమహనీయుని పేరనె పరగుచున్నది. కాని దీనిని స్థాపించినది క్రీస్తు మరణించిన 600 సంవత్సరములకై యున్నది. దరిమిలా 400 సంవత్సరములవరకు నది వ్యాప్తి కాలేదు. క్రీస్తు పుట్టినదే యబద్ధ మని చెప్పువా రిది యొక నిదర్శనముగ నూహించుచున్నారు.

మహమ్మదీయ శకము

మహమ్మదీయమతస్థాపకు డగు మహమ్మదుగారు సుమారు 1350 సంవత్సరములనాడు అరేబియాదేశములో జన్మించి యప్పటికి క్రూరజంతువులవలెనుండు అరేబియాదేశస్థులందు దైవభక్తిని బురికొల్పి మహోపకారముచేసిన మహానుభావుడు. వీరిమతము బహుదేశములందు వ్యాపించి యున్నది. వీరు శత్రుబాధ తప్పించుకొనుటకు మక్కానుండి మదీనాకు పారిపోయినారు. దీనికి హిజీరాయని పేరు. వీరిశకము నాటినుండియే లెక్కింపబడి పలుదేశములలో మహమ్మదీయులవల్ల వాడబడుచున్నది.

శాలివాహనశకము
విక్రమార్కశకము

శాలివాహన విక్రమార్కశకములు హిందూదేశమందు కొన్ని భాగములలో వాడబడుచున్నవి. కాని క్రీస్తుమహమ్మదీయులశకములకున్నంత ప్రాముఖ్యము వీనికి లేదు. వేయిసంవత్సరముల పయి కాలమునుండి పరదేశస్థులకులోబడి దాసప్రాయులగనున్న భరతఖండవాసులు తమ్ముదాము మఱచి వేషభాషాదులలో మార్పు జెందుచుండుటచే వారిశకములు నామావశిష్టములైనవని చెప్పవచ్చును. మఱియు, నీశకపురుషులు చేసిన మహాశా

ర్యములు చరిత్రాత్మకముగ విపులతను బొందలేదు. వీరివంశములా లేవు. వీరు చేసిన ధర్మశాస్త్రములుగాని మఱి యేఘనకార్యములుగాని కనుపించుటలేదు. వీరు మతవ్యాపకులా కారు పరదేశస్థులను పారద్రోలుటలో వీరు కనబరచిన శూరత వీ రాకాలములో జేసినధర్మములు, వీరిని శకపురుషులుగ జేయుటకు హేతువు లయి యుండవచ్చునుగాని, యీ రెండుశకములకు నంతరము మిక్కిలితక్కువ. దీనికి కారణమేమో చెప్ప శక్యముకాదు. విక్రమార్కుని శాలివాహనుడు చంపి తాను శకపురుషుడయినట్లు గాధలున్నవి. యవి యెంతవరకు నిజమో చెప్పజాలము. ఏది యెటులున్నను ఈశకములు భరతఖండములో నెక్కడనో యొకమూల నడగియున్నవి. కలియుగాబ్దములు బహు సంఖ్యాకములయి నందున నవి నిత్యవ్యవహారములకు బనికిరావు.

క్రొత్తశకమవసరమా?

పూర్వము భరతఖండము పలుదేశములు గలిగి వేలువేలు రాజులకు లోబడి భిన్నభావలు కలిగియుండుటచే వారివారి యిష్టానుసారమేదో యొకవిధమయిన కాలపరిమితిని గణించుచుండెడివారు. ఒకదేశస్థునితో మఱియొకదేశస్థుని కంతగా సంబంధములేదు. వ్యవహారములలో నటుండ నిత్యనైమిత్తిక కర్మలలో గూడ భేదముండెడిది. కర్మానుష్ఠానములలో నెటు లున్నను దైనికవ్యవహారములలో మాత్ర మొక్క కాలగణితియే యవసరము. ఇప్పటి స్థితులనుబట్టి దేశ మంతటికి సామాన్యభాష యెట్టి యవసరమో సామాన్యపంచాంగముకూడ నట్టి యవసరమే. ప్రస్తుతమున నాంధ్రులు వాడునది చాంద్రమానము. వింధ్యోత్తరదేశమునందు బార్హస్పత్యమానము. ద్రవిడదేశమందు సౌరమానము. మళయాళమునందు కేరళశకము. బంగాళాలో మరియొకశకము. ఒకదాని సంవత్సరాదితో మరియొకదానికి సంబంధము లేదు. ఆంధ్రుల సంవత్సరాది చైత్రశుద్ధ పాడ్యమి. మార్వాడీ గుజరాతీల సంవత్సరాది ఆశ్వీజ బహుళ అమావాస్య. ద్రవిడుల సంవత్సరాది చిత్రనెల ౧-వ తేది. ఇట్లే యొకదేశ సంవత్సరమునకు మరియొక దేశసంవత్సరమునకు సంబంధములేదు. ఇదివ్యవహారములో ననేకచిక్కులుగ నున్నది. నా నలువదిసంవత్సరముల ప్లీడరీ యుద్యోగానుభవములో ననేకచిక్కులు కనిపెట్టినాను. ఇందు కొక దృష్టాంతము. తెలుగుదేశమునందు వర్తకుడు చాంద్రమాన మాసములను తేదీలను వాడుటచే తాను తిరుచునాపల్లికి సరకులు పంపినప్పుడు వైశాఖ శుద్ధ పంచమీ గురువారమునాడు ఖర్చువ్రాసినా డనుకొందము. ఈ సరకులను వైతిరుచనాపల్లివర్తకుడు ఏదోయొక అరవమాసం యేదో తేదిన జమ కట్టుకొనును. వీరు లెక్కలు చూచుకొనునప్పుడు - వానిలెక్క వీనికి వీనిలెక్క వానికి - తెలియదు. అప్పుడు క్రీస్తుశక మేగతి! వారివారి తేదులకు సమానమయిన క్రీస్తుశకపుతేదీలను చూచి వారివారి లెక్కలు పరిష్కరించుకొనవలసివచ్చును. మనము ధరించు వస్త్రాదికమునిమిత్తము పరదేశములపై నాధారపడునట్లే మనలెక్కలు పరదేశశకములమీద నాధారపడవలసిన గతి వచ్చినది. మన బాలురకు నాంగ్లేయమాసములు గరపుచున్నామే గాని మన దేశీయమాసములను గరపుటలేదు. ఇప్పుడు దేశమున కంత నొకభాష నేర్పుటకు నెట్లు ప్రయత్నించుచున్నామో దేశమంతట ఖద్దరువస్త్రములనుదాల్చుట కెట్లుయాతురతతో నున్నామో అట్టిప్రయత్నము - అట్టియాతురత- దేశైకశకస్థాపనయందును కర్తవ్య పకమునం దుంచుట భారతీయులందరికి విధియై యున్నది.

క్రొత్తశకమునకు నారంభముగా నుండదగిన జగద్విఖ్యాత కార్య మిప్పుడేది?

సృష్ట్యాదినుండి యితర జంతువులమాట యటుండ మానవుని [illegible] తము భగవదిచ్ఛకు వ్యతిరేకముగ నున్నదనక తీరదు. భగవంతుడు మానవ జాతిని సృష్టించకపూర్వమే యితని యాకలి తీర్చుకొనుటకు దివ్యమైన ఫలాదులు - చక్కని ధాన్యములు- త్రాగుటకు తియ్యని నీరు- తిరుగుటకు రమ్యమయిన బయళ్లు-చలిదీర్చుకొనుటకు వస్త్రాదికముల కుపయోగపడు ఉన్ని-దూది నార- ఆకులు-వంటచేసికొనుటకు నిప్పు - ఉచ్ఛ్వాస నిశ్వాసములకు చక్కని గాలి-అవసరమయిన యుష్ణము-మరింక నెన్నియో సృజించియున్నారు. వాని ననుభవించి తమ కాలమును గడుపుకొనుటకు బదులు వారి కిచ్చిన బుద్ధిని దుర్వినియోగపరచి యొకరి నొకరు హింసించుట కారంభించినారు. కుక్కలు తమలో తాము పోట్లాడి విస్తరించుకొన్నట్లు మనుష్యులు సయితము తమలో తాము పోట్లాడి యెన్ని మంచిపదార్థములనో పోగొట్టుకొనుచున్నారు. వేదములలోను పురాణములలోను ఇతిహాసములలోను చరిత్రలలోను యుద్ధములనుగురించి వర్ణనలుగలవు.

ఈయుద్ధములలో జయకాంక్ష కోరుచు పోట్లాడు జనము సేకరించి మంచి మారణాయుధములను బోగుచేసి యొకరి నొకరు హింసించుకొని మడియుచున్నారు. దేవదానవ యుద్ధము మహాభారత యుద్ధము-రామరావణయుద్ధము- నెపోలియను యుద్ధములు- మహమ్మదు గజని దండయాత్రలు మహమ్మదు తాగ్లకుహింసలు- ఇంగ్లాండు స్కాట్లండు యుద్ధములు- హిందూదేశములోని సిపాయి కలహము-యూరోపు మహాయుద్ధము-నిన్న మొన్న జరిగిన గ్రీసు టర్కీయుద్ధము-ఇక నెన్నో జరిగిన జరగనున్న యుద్ధములలో చేయునది తాము చచ్చుటయు నెదుటి వారిని జంపుటయు నేకదా?

ప్రకృతిశాస్త్రజ్ఞులు తమ తెలివితేటల నుపయోగించి చేసిన క్రప్పుఫిరంగులు ఆకాశవిమానములు బాంబులు యుద్ధములలో జన నాశమును దగ్గించుటకు సాధన మగునని దలంచిరి గాని యవి యన్ని యడియాసలయినవి. ఇందులకు దృష్టాంతము జర్మనుయుద్ధమే. ఇట్టి యుద్ధములు ముందు జరగునెడల సుందోపసుందయుద్ధములో నిద్దరు నశించినట్లు జనమంతయు నశించి ప్రపంచము నిర్మానుష్యమయిన కావచ్చును. ఐరోపాయుద్ధమందు జయము బొందిన యాంగ్లేయులు ఫ్రాంసువారు మొదలగు స్నేహరాజ్యములవారు తమ బలముచే ప్రపంచములో యుద్ధములవల్ల మరణములు లేకుండ చేయగలుగుదుమని [illegible] మురియుచున్నారు గాని యది వట్టి కల్ల. టర్కీ గ్రీకుయుద్ధము నా[illegible] గలిగిరా? లేదు. ముం దాపగలుగుటయు సంతే! నిప్పు నీరుచే నార్ప బడునుగాని నిప్పు నిప్పుచే నారదు. అట్లే ద్వేషమును ద్వేషముచే [illegible] లేదు. శాంతముచే ద్వేషము హరించును. కాబట్టి యికముందు యుద్ధ[illegible] మన దేశ[illegible]చే జయించుటకుబదులు శాంతమే జయించవలెను.

మును తీసికొందము. భరతఖండముపై చిరకాలమునుండి పరదేశవాసులు దండెత్తి నానాబాధలను గలుగజేసిరి. ఈబాధలను తప్పించుకొనుట కనేకయుద్ధప్రయత్నములు చేసియుంటిమి. దానివలన కలిగిన ఫలిత మేమి ? జననాశనముచే మఱింత బలహీనులమైనాము. ప్రస్తుతపరిపాలకులుగనున్న యాంగ్లేయుల ప్రభుత్వము సరిగలేదని జనులకు తోచినప్పుడు వారిని కాన్పూరు మొదలగుచోట్ల గొంతులు కోసినారు. ఆంగ్లేయుల నడంచగలిగిరా ? లేదు. బంగాళావిభాగముతగాదాలో బాంబులను తయారుచేసి హింసించుటకు బ్రయత్నించినారు. జయించగలిగిరా? లేదు. ఏమికారణము? మనము హింసచేయదలంచినాము కనుక బ్రభుత్వమువారును హింసచేసినారు. తెల్లవారికి లోబడ్డ దేశములు జపానుకు లోబడ్డ కొరియా మొదలగు అన్ని యస్వతంత్రదేశముల గతియు నిట్టిదియే. ఆచంద్రార్కము దేశముల గతి యింతేనా? ఎప్పటికైన విముక్తియున్నదా? అట్లున్నయెడల సాధన మేమి ? ఈ ప్రశ్నల కన్నిటికి నొక్కటియే జవాబు. అదేది ? అహింసతో కూడిన అసహాయము. (Non-Roulett, Non co-operation) ముమ్మాటి కిదియే. ఈ యుద్యమము జయము పొంద గలుగు ననుటకు నిప్పుడు ప్రభుత్వమువారు పడుచున్న కల్లోలమే సాక్షి. అకాలీలజయమే సాక్షి. అన్నిటికంటె ప్రథమసాక్షి అసహాయోద్యమ మంత్ర ముపదేశించి జగద్గురు గాంధిగారిని చెరసాలలో నుంచుటయే సాక్షి.

వెంటనే గాని యెప్పటికైనగాని బలహీనమగు జాతులు శాంత స్వభావులగు జాతులు. క్రూరుల బారినుండి విడదలగుటకు సిద్ధౌషధ మిదియే. ప్రపంచములో నందరిలోను బలవంతులమని విఱ్ఱవీగు నాంగ్లేయ ప్రభుత్వమువారితో నిప్పటికి 18 మాసములనుండి పోరుచున్నాము. అనేకకోట్ల క్రప్పుఫిరంగులు వాయువిమానములు విషవాయువులతో బోరాడిన జర్మనులతో యుద్ధము చేయుట సులభముగ దలంచిన యీ మహాబలులగు నాంగ్లేయులు మనతో శాంతయుద్ధము చేయలేక తహతహ పడుచున్నారు. ప్రపంచమునకు నూతనమార్గము దొరికినది. ఈ సంగతి జగద్విఖ్యాతమయిన సంగతి యనుటకు సందేహము లేదు. ఈ యుద్యమమంత త్వరలో జగమంతటు వ్యాపించిన యుద్యమ మింకొక్కటిలేదు. కాన నది ప్రపంచమునకు నొక శకారంభము. దీని కేమి పేరుపెట్టెదము ?

గాంధిశకము.

ఈ మహామంత్రోపదేశకు డైన జగద్గురు మహాత్మగాంధిగారే యీ శకాధిపతి. ఈ మహామహుని దివ్యచరిత్రము విపులముగ వ్రాయుట చర్వితచర్వణమువంటిది. కండ్లు గలవారిలో సూర్యు నెఱుగని వారెట్లులేరో వివేకముగలవారిలో వీరి నెరుగనివారు వీరి చరితామృతమును గ్రోలనివారట్లేలేరు. ప్రపంచములో జీవించియున్న వారిలో వీ రగ్రగణ్యు లని ప్రాజ్ఞులంద ఱొప్పుకొనుచున్నారు. చరిత్రలలో దెలసినంతవరకు బ్రపంచములో బుట్టిన మహనీయులలో వీ రొక్క రనుట నిర్వివాదాంశము. యేసుక్రీస్తుపై రాజద్రోహము బోధించిన ట్లభియోగము వచ్చినప్పుడు వారు తా మా నేరము చేసితిమని యొప్పుకొనలేదు. కాని వీ రట్లుకాదు. మనుష్యులు చేసిన శాస్త్రప్రకారము నేరముచేసితి మనియు శిక్షార్హుల మనియు వా రొప్పుకొని శాస్త్రము విధించునంతవరకు శిక్షను విధింపుడని కోరిరి. వా రీశిక్ష నెందుకు పొందిరి ? హిందూదేశముయొక్క విముక్తికొఱకే కాకుండ ప్రపంచమం దన్ని జాతుల స్వాతంత్ర్యముకొఱకు అన్ని జాతుల స్వరాజ్యస్థాపనకు. కనుక నే వీరిని జగద్గురు వని చెప్పవలసియున్నది. “యదా యదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత, అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం” అని భగవద్గీతలలో జెప్పిన యవతారములలో మహాత్ము డొక యవతార మనవచ్చును. కాబట్టి నూతనశకమునకు గాంధిశక మని పేరుపెట్టుదము.

ఈ వ్యాసములోని 7 వ పేరాలో నుదాహరించిన ప్రయోజనములే గాక యీ క్రింది ప్రయోజనములు కూడ గలవు.

ఈ శకమును స్థాపించుటవల్ల బ్రయోజనమేమి ?

(అ) ఈ శకము ప్రపంచమునకంతయు నుపయోగించును.

(ఆ) వీరియందు మనదేశమునకు గల గౌరవము వేయి విధముల చాటును.

(ఇ) వీరి పేరు ప్రతిదినమున దినచర్యలో నుచ్చరింపబడుచుండుటచే ఆయన సర్వదా జ్ఞాపకమునకు వచ్చి యాయనయుద్యమము సర్వదా జనుల మనఃపీఠము నలంకరించును.

(ఈ) ఈ యుద్యమమందు బ్రజలలో నుత్సాహము హెచ్చును.

(ఉ) ఈ మహామహుని పవిత్రనామము వీరి పవిత్రోద్యమము చరిత్రాత్మక మగును.

(ఊ) సుగుణసంపత్తిని తరుచు దలంచుచుండుటచే జనుల గుణములయందు మంచిమార్పు గలుగును.

(ఋ) వీరు మనకు చేసిన మహోపకారమునకు మన కృతజ్ఞతను జూపినవార మగుదుము.

మహాత్మాగాంధిగారు కారాగృహప్రవేశమయిన 1922 సంవత్సరము 18 మార్చి తేది యీశకారంభము. కాబట్టి 1923 సంవత్సరం ది

ఈశకము నుపయోగించు టెట్లు?

17 మార్చితో ప్రథమసంవత్సర మంతమగును. ఆ సంవత్సరం 18 తేది ద్వితీయ సంవత్సర ప్రారంభము. కాబట్టి ప్రథమ సంవత్సరమందు 365 దినములుండును. ఇంగ్లీషు ఫిబ్రవరి నెలలో 29 రోజులున్నపుడు గాంధి సంవత్సరములో 366 దినములుండును. 1924 సం॥ ఫిబ్రవరికి 29 రోజు లున్నందునను ఆనెల గాంధిశక 2 సంవత్సరములో చేరును గనుకను ఆ సంవత్సరం 366 రోజులు కలిగియుండును. ఇంగ్లీషు ఫిబ్రవరు నెలలో 17 తేదీ లగాయతు గాంధిసంవత్సరం 12 వ నెలలో ననగా “తత్వమసి” మాసమువందు చేరును గనుక ఫిబ్రవరినెల కెన్ని రోజులుండునో దాని కన్నిరోజులే యుండును. ప్రతి యింగ్లీషు మాసము 18 తేది గాంధిమాసము 1 వ తేది గాను తర్వాతి నెల 17 తేది ఆ నెలాఖరు తేదిగా గణించునది.

మాసములపేర్లు వానికి నిర్ణీతమయిన దినములు

1. స్వరాజ్యమాసము	3౧	మార్చి నెల	18	తేదిన ఆరంభించి
2. శాంతిమాసము	3౦	ఏప్రిల్	18	ఏప్రిల్ 17
3. భక్తిమాసము	3౧	మే	18	తేదితో అంత
4. చరకమాసము	3౦	జూన్	18	మగును
5. అహింసమాసము	3౧	జూలై	18	
6. సత్యసమమాసము	3౧	ఆగస్టు	18	
7. ప్రేమమాసము	3౦	సెప్టంబరు	18	
8. భూతదయమాసము	3౧	అక్టోబరు	18	
9. తృప్తిమాసము	3౦	నవంబరు	18	
10. ధైర్యమాసము	3౧	డిశెంబరు	18	
11. స్వార్థత్యాగమాసము	3౧	జనవరి	18	
12. తత్త్వమసిమాసము	౨౮	ఫిబ్రవరి	18	

ఈమాసము లేమి సూచించును?

మొదటిమాసం స్వరాజ్యంనిమిత్తం శిక్షనుబొందుట యనగా స్వ రాజ్యసదన ప్రవేశమును 4 వ మాసం ఖద్దరును 1 వ మాసం బంధవిమోచనమును తక్కిన మాసములు మహాత్మా గాంధిగారి సుగుణములను సూచించును.

ప్రార్థనము

స్వరాజ్యస్థాపనకై నేను చేసిన చేయుచున్న కృషి స్వల్పము. గాంధిమహాత్ముని శిష్యులలో బోల్చినయెడల నేను కించిజ్ఞుడను. అయినను నా మనస్సాక్షి పురికొల్పుటచే నేను దీనికి ప్రార భకుడ నగుభాగ్యము నాకు లభించినది. ఈయుద్యమము దీపమువంటిది. నేను దీపము చేతబట్టుకొని మోయువాడను. వెలుగు నిచ్చునది దీపముగాని మోయువాడు కాడు. మోయువానిగుణములు విమర్శించుట యనవసరము గాన దీని నందర వలంబించెదరని ప్రార్థించుచున్నాను.

రెండవసంవత్సరం
గాంధిశక
పంచాంగము

రుధిరోద్గారి సంవత్సర చైత్ర శు ౧ రోజు ౧౯-౨3 సంవత్సరము మార్చి ౧౮ తేది యనగా గాంధిశక ౨-వ సంవత్సరమున కారంభము. ఆదియే సంవత్సరాది.

ఆశాపిశాచము

రామదాసు గారు

ఎంతటిదానవే గడుసరీ మము సిల్గుల నెన్నొ బెట్టి యా
వంతయుఁ దృప్తిఁబొంద వహహా । నినుగెల్వఁగ యోగికైన గో
రంత వశంబె యాత్మసమరంబును గూర్తువు నిన్ను గొల్చినన్
వంతలు దప్ప వెవ్వరికి । వారిజగర్భునకైన తృష్ణగో.

ఉ. త్యాగము సున్న ధర్మము నధర్మమునుం బరికింపనీయ వు
ద్యోగమొ పాపచింతను నెదో క్రియ నీహ ఫలింపఁజేయుటల్
భోగము సున్న రాగ మసఁ । బోయిఁక నిర్వరియింపఁజేసినన్
చాఁగిలి మ్రొక్క జేసెదవు । సర్వజనాళికి కార్యసిద్ధికిన్.

ఉ. నీవొక దయ్యమన్న నది । నిక్కము నిక్కము కాక యుండినన్
దేవుఁ డొసంగువారి గని । తృప్తి వహింపక యన్యకాంక్షచే
జీవము బాముగూర్చి । చెడుచేతల నాత్మ నెఱుంగ లేక నీ
కైవసమై త్రపారహితుఁడై చరియించును యెల్లవేళలన్.

సీ. మేరు వొసంగిన । మేలుమే లనుచుండు, కాసు నిమ్మన్నచోఁ । గసరుచుండు
దేశసేవ యటన్న । చూచెద మనుచుండు, పరుల కుపకృతి యనఁ । బలుకకుండు
నీచ మటన్నచో । నేచక్కి యనుచుండు, ధనప్రాణముల కొంకి । మనుపుచుండు
మోక్ష మటన్నను । మోము విర్చుచునుండు, పరమ పాపమ్మని బిట్టు । పల్కుచుండు

గీ. కోరెనా దేనినైన నేకొలదికైన, వశముచేయక స్వాంతమ్ము । వశము కాదు
నీవు పట్టినవారికో । నీరజాక్షి, ఆశ నిజము పిశాచ మే । మన్నగాని.

Sriyut Sarvabhuta Dayal Anjaneya Dass

శ్రీయుత సర్వభూతదయాళు ఆంజనేయ దాసు

Sriyuta Satavadhanis Chella Pilla Venkatasastry and Kasi Krishnachary



శ్రీయుత శతావధానులు చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
కాశీ కృష్ణాచార్యులు

Sriyut Jinwala, Rangoon

శ్రీయుత జిన్వాలా, రంగూను

Canon Rev. D. Anantham, Bezwada



క్యానన్ రివరెండు
ధన్వాడ అనంతం, బెజవాడ

Vidwan K. Seshasastry A. V. S.

విద్వాన్ కే. శేషశాస్త్రి ఏ. వి. ఎస్.

Sriyut Babu Moti Lal Roy

శ్రీయుత బాబూమోతీలాలు రాయి

Professor Hanumad bhakta
Belluri Narasimharao



్రొఫెసరు హనుమద్భక్త బెల్లూరి నరసింహరావు

Temple Main Tower at Yelamarru Village
Gudivada Taluq, Kristna Dt.



గుడివాడతాలూకాలోని
యెలమర్రు గ్రామమునందలి గాలిగోపురము

Arya Vysya Chowltry; Kshemeswaraghat,
Benares city



కాశీలో క్షేమేశ్వరఘట్టమునందలి ఆర్యవైశ్యసత్ర

Artist Simhachelam

చిత్రకారుడు సింహాచలం

Sarada Vilasa Readingroom, Antervedipalem

శారదావిలాస పఠనమందిరము, అంతర్వేదిపాలెం

Late
Tata Venkata Ramanayya

కీ॥ శే॥ తాతా వెంకటరమణయ్య

శిశుకల్పనాశక్తి

కె. హెచ్. వి. యస్. నారాయణ గారు, బి. ఏ., యల్. టి.

చిన్నపిల్లల చిత్తవృత్తులు చిత్రములుగా నుండు నని తల్లిదండ్రులకే గాక శిశువులతో నేపాటిసంపర్కముగలవారికైనను తోపక మానదు. శిశువు లెక్కువగ నూహాప్రపంచమందే వసించి దానినే వారి యానందమునకు నాధారము చేసికొనుటచే వారు సుషుప్త్యవస్థయందున్న వారివలె నుందురు. వారిచేష్టలు పలుకులు వీనిమూలమున ఈయంశము మనకు గోచరించును. ఇందు వివాదాంశ మెంతమాత్రము లేదు. వారి చిత్తవృత్తులు వివిధగతుల మెలంగుటచే నవి మనపరిశీలనమునకును ఆలోచనమునకును ఆస్పదములుగ నున్నవి.

ఒకపిల్ల యొరులు తీయువఱకును కూర్చుండబెట్టిన చోటనే కూర్చుండియుండును. ఇంకొకపిల్ల తనతల్లి విసుగుకొనునంతటి యల్లరి చేయును. వేఱొక పిల్ల గంతులు వేయకుండ కొంతసేపయిన నుండలేదు. మఱొకపిల్ల వసపోసిన పిట్టవలె వాగుచునే యుండును. కొందఱేడ్వకుండ నుండనే యుండరు. ఇకకొందఱు ఎంత నలిపినను నవ్వుచునే యుందురు. వేఱొకకొంద ఱెప్పుడు తీక్ష్ణముగ యోచించుచుందురు. మఱికొందఱు ఆటపాటల మఱిగి బువ్వమాటయే మఱచి తల్లిపిలచినను 'రాను, పో' అనుచు నాటలదృష్టినే యుందురు.

ఇట్టిభేదములు కానవచ్చినను ప్రతిశిశువు నూహాప్రపంచమందు కొంతకాలమయిన నుండక మానదు. కాని కొందఱికీయూహ మిక్కుటముగ నుండి కొన్నియేండ్లవఱకును నుండును. సామాన్యముగ శిశువులు తాము చూచుచున్న వస్తువులను యథారూపముగ గ్రహింపరు. పిట్టకథలను వినినప్పుడును చిత్తరువులను చూచినపుడును వారి యందలి యూహలువిజృంభించి వారి నానందమున మునుగునట్లు చేయును. ఈశైశవస్వభావము కొన్నిపట్టుల యేండ్లువచ్చినవారియందును గాంచనగును. వారి యెడల నుండు ఇట్టి శైశవస్వభావమును చూచి 'కుఱ్ఱతనము' 'పిల్లాటలు' మొదలగు మాటలను కొందఱు వాడుచుండుట మన కెఱుకయే.

బాహ్యప్రపంచమునకును ఊహాప్రపంచమునకును సంబంధము లేకపోలేదు. బాహ్యప్రపంచజ్ఞానము ఊహాప్రపంచజ్ఞానమున కాధారమయి యున్నది. ప్రపంచమందలి వస్తువులను వాని గుణములను మేదస్సు పంచేంద్రియములమూలమున గ్రహించుచున్నది. ఇట్టిగ్రహణశక్తి మేదస్సునకు మాత్రమే కలదు. దీనికే ఆలోచనశక్తి కూడ గలదు. శిశువులకు జన్మకాలమున మేదస్సున నూహాపోహము లేవియును లేక శుభ్రఫలకమువలె నుండును. బాహ్యప్రపంచము పంచేంద్రియములు మేదస్సునివి ప్రతిశిశువునకు సమానము లయి యుండుటచే జననకాల మాదిగ కొంతకాలమువఱకు వారి యూహలు ఒకేరీతిగ నుండు నని మన మనుకొనవచ్చును. కాని లోకానుభవము వేఱురీతిని చూపట్టుచున్నది.

సమానవయస్సు గల పిల్లలను దీపావళినాఁడు బాణసంచాను గాల్చుచోట నిలువఁబెట్టినచో నొకపిల్ల బాణముఁ ఢామ్మని ప్రేలినతోడనే అమితానందమును బొంది గంతులు వేయును. ఆశబ్దమును వినినతోడనే గుక్కపట్టి యేడ్వ సాగును మఱొకతె. కాని యీపిల్లకు మతాబుల గాల్చిన పట్టరాని సంతోషము. వీనివైపున కయిన మొదటిపిల్ల చూడక ఢామ్మని శబ్దించు బాణములనే చూచుచుండును. జట్కాబండి పోవుచో దానిని చూచు పిల్లలలో నొకడు గుఱ్ఱము వడిగా పోవుటను చూచి యాశ్చర్యపడును. ఇంకొకడు ఆకుపచ్చని కప్పుపై వేయబడిన చిత్రమునే అవలోకించుచుండును. వేఱొకడు చక్రభ్రమణమును దిలకించుచు దాని శబ్దమునే వినుచుండును. ఒక్కొకబాలున కొక్కొక్క యింద్రియము సాత్మ్యముగ నుండును. ఆ యాయింద్రియములద్వారా బాలురు జ్ఞానమును త్వరలో గ్రహింపగలరు.

మేఘములను జూపి మూడేండ్లవయస్సుగల పిల్లల నిది యేమి యని యడిగినచో వారు పొగ యనియు జెండా యనియు బూచివాఁడనియు వివిధనామముల ప్రయోగించి చెప్పుదురు. ఇటుల నొకేవస్తువు పిల్లల యందు వేర్వేఱు భావములను అపేతులను ఊహలను జనింపఁజేయుచుండును.

అయినను పిల్లలందఱకును సామాన్యముగ ప్రీతిని గలుగఁజేయునవి అనేకము లున్నవి. 'అనఁగా ఒకరాజు ఆరాజు కేడుగురు కొడుకులు' ఈకథను ఎన్నిమారులు చెప్పినను శ్రద్ధగా విని-చీమచెప్పు జవాబువద్దకు వచ్చుసరికి నవ్వకుండ నుండగలిగిన పిల్లను నేను జూచియెఱుగను. ఈచిన్నకథలో నెన్నో భావప్రదర్శనము లిమిడియున్నవి. ఎన్నియో వేర్వేఱు ఊహలను త్వరితముగా పుట్టించు విషయము లిందున్నవి. రాజుతో ప్రారంభమయి చీమతో అంతమయినది ఈకథ. ఈమధ్య ఎన్ని వస్తువులు కార్యములు గుణములు ప్రదర్శింపబడినవో! ఎక్కువ విషయముల గ్రహించు నభిలాష పిల్లలకుండుటచేత వారు ఒకదానిమీద నేబుద్ధిని నిలుపలేరు. వేర్వేరు విషయముల నొకదానివెంట నొకటి ప్రదర్శింపబడుటచేత వానిని బాలుడు చులుకుగా గ్రహించును. ఈ చులుకుదనమే కుతూహలము పుట్టుటకు కారణము.

శిశువుల యూహలు వారు గ్రహింపబోవు వస్తువుల తత్వమును బట్టియే గాక వారివారి నైజగుణములనుబట్టికూడ నుండును. ఇట్టి స్వభావము కొంతవరకు పైతృకమైయుండును. ఇంతియేగాక నేదైన నొక వస్తువును శిశువులు చూచినపుడు తత్కాలమున వారిమనస్సునందే యేయూహలు ఆక్రమించియుండునో వానినిబట్టికూడ ఆవస్తువుల గుణములను వారు గ్రహింతురు. వయస్సువచ్చినవారియెడలగూడ నై

విషయములు వర్తించును. అర్ధరాత్రివేళ వీథివెంబడి హోరని వర్షము కురియుచున్నపుడు హరిశ్చంద్రనాటకమును జూచి యింటికి వచ్చుచున్నవానికి దూరముననున్న మ్యునిసిపల్ దీపము కొఱవిదయ్యమువలె కనబడవచ్చును. ప్రియమిత్రునిరాకకై నిరీక్షించుచు కూర్చునియున్నవానికేమాత్రము తలుపుచప్పుడయినను తనస్నేహితుడే వచ్చెనని యనుకొనును గదా! కొందఱుబాలురు సుందరమై యాహ్లాదకరమగు వస్తుచయముతోనే దినమంతయును నాడుకొనుచు నానందించుచుందురు. మఱికొందఱు సాధారణముగ చీమమొదలగువానిని హింసించుటయం దాసక్తి గలిగియుందురు.

పిల్లలయం దన్నిటికంటెను ఎక్కువఅద్భుతముగ మనకు గనిపించునది వారి కల్పనాశక్తి. దానినే కవిత యనవచ్చును. "ఏనాడీశ్వరుడు ప్రపంచమును నిర్మింప సంకల్పించెనో ఆనాడే కవిత్వ ముద్భవించినది." ఆకవితాశక్తి మెండుగానున్న శిశువులయందు దేవుడు రూపునంది యున్నాడని చెప్పుట యుచితమే కదా!

శిశువులకు వారి చుట్టుపట్టులనుండు వస్తువులనుగూర్చి నేర్చుకొనవలయునను కాంక్ష మెండు. మనకు చెప్పుటకు ఓపిక శిశుమనోవృత్తిని గ్రహింప శక్తియు నుండవలయునే గాని శిశువులు 'అదియేమి, ఇదియేమి?' అని విసుగు విరామములేక ఆశ్చర్యమును ప్రకటించు చూపులతో ప్రశ్నించుచునే యుందురు. ఇంద్రియములద్వారా యెఱుకపడు వస్తుసముదాయమును గుఱించి నేర్చుకొను కాంక్షతోపాటు క్రొత్త వస్తువులను వెదకికొను కాంక్షకూడ నెక్కువగ కలుగును. అందుచేతనే పిల్లల యింద్రియము లెక్కువచుఱుకుగా నుండును. ఇంతియేగాక నొక యింద్రియముచే నెఱిగినదానిని మఱియొక యింద్రియముమూలమున నెఱుగవలయుననికూడ వారు ప్రయత్నించుచుందురు. చూచినవాని నెల్లను తాకబోదురు తాకినవానిని రుచిచూడబోదురు. డక్కా నొకదానిని మన చేతిలోనుండులను పిల్లలె చూచిన దాని నందికొన చేతుల జాచును, తనచేతుల బట్టికొని నోట బెట్టుకొనును. పిదప చేతతట్టిగాని నేలపై గొట్టిగాని శబ్దమును వినజూచును. వయస్సు వచ్చినకొలది లోకవ్యవహారములయందు తగిలియుండుటచేత మనమున నిట్టి కోరిక యడుగంటును. పసిపిల్లలకు లోకమునం దన్నియు సమానమైన యాశ్చర్యమును గొల్పును. ప్రతివస్తువు పిల్లలవాంఛను తీర్చుటయందు వారి కుపయోగించును. కనుక నవి యన్నియును వారికి చెలికాండ్రే. వాని నన్నిటిని శిశువు ప్రేమించును. రాను రాను ఐహికోపయోగమును బట్టి వాని వేఱుచేయ నుపక్రమించును.

కవియందు ప్రజ్వలించుప్రేమ శిశువులందు నిష్కళంకమై తనరుచున్నది. క్రమక్రమముగా పరవస్తువులనుండి ప్రేమను తొలగించి తన్ను దా ప్రేమించుకొన నేర్చుకొనును. ప్రేమపూరితము లగు హృదయములు గల యిట్టిశిశువుల చుఱుకుదనమును గ్రహించి యానందించు మహాభాగ్యమును విడనాడి అల్లరిచేయుచు రను మిషచే వారి నెత్తుకొని యాడించుటకై నిరంతరము దాదులకు ఒప్పగించు తలిదండ్రులను జూచిన జాలి పుట్టకమానదు.

శిశువు వస్తువులను గ్రహించునపుడు వానిలో వాని కేదేని సంబంధ ముండిన దాని శీఘ్రముగ కనిపెట్టును. ఒకవేళ సంబంధ మంతగా లేకపోయినను దానిని కొంతవఱకు కల్పించుశక్తికూడ శిశువునకు కలదు. ఇట్టిశక్తి శిశువునకు నైజమయియుండవచ్చును. లేక యావశ్యకతను బట్టి యది గలుగవచ్చును. పరస్పరసంబంధముగల వస్తుచయమును జ్ఞప్తియందుంచుకొనుట, అట్టిసంబంధము లేనివానిని గ్రహించుటకంటె మిక్కిలి సులభము. ఇంతియేగాక ఏదేని ఒకవస్తువును తెలిసికొనినపిమ్మట దానికి సంబంధించినవానిని గ్రహించుట సులభము. గనుక అట్టిసంబంధమును కలుగజేసి యయినను లోకమందలి పదార్థముల నొకదానివెంబడి నొకదానిని తెలిసికొన శిశువు ప్రయత్నించును. పెద్దఉల్లిపాయను చూచి అది బొంగరమని తలచి త్రిప్పుచుందురు. ఉసిరికకాయలతో పిల్లలు గోటీయాట నాడుదురు. వస్తువుల యాకారమందలి పరస్పరసంబంధమునుబట్టి వానిగుణములందును అట్టిసంబంధము గల దని యూహించును శిశువు. బ్రహ్మజెముడుపొదను జూచిన నది జడిసికొనును. దీనియందు క్రౌర్యభావము శిశువునకు స్పష్టపడునేమో!

క్రొత్తవస్తువు నేదేని మనము చూచినపుడును దానియందు ఇదివఱకు మనము చూచియున్న వస్తువును బోలియుండు భాగమే మనమనస్సునకు మొదట తట్టును. పిమ్మట తదితరభాగములు పొడగట్టును. అట్టులనే శిశువులయందును కానివస్తువులందలి వ్యత్యాసమును పరికించుశక్తి శిశువుల కంతగా లేకుండుటచేత పలువస్తువులను వారు ఒక్కపేరితోనే పిలుచుట తటస్థించును.

శిశువు లెఱిగియుండు వస్తువులు కొన్నియే యై యుండును. కాన అది క్రొత్తగా గ్రహింపబోవు వస్తువునకును పూర్వ మెఱిగియున్న వానికిని సులభముగ సంబంధ మేర్పఱుపగలదు. వయసు వచ్చుకొలది శిశువు గ్రహించినవస్తువులసంఖ్య హెచ్చుచుండును గాన ఇట్టిపోలికలను కనుగొనుట అంతగ సాధ్యము కాకుండును.

శిశువులకు వస్తువులలో కొన్ని వాని యాకారముచేతగాని, రంగుచేతగాని రుచిచేతగాని ఇంపుగొల్పి వారిమనముల నాకర్షించును. వానిని కుతూహలముతో ప్రథమదర్శనముననే గ్రహింతురు. ఇట్టివానితో సంబంధము కల్పించి మిగిలినవానిని గ్రహించును. వస్తుజ్ఞానము వృద్ధియగుటకు ఇది యొకమార్గము.

ఇట్లు గ్రహించిన క్రొత్తవస్తువులకు వచ్చియురాని మాటలలో పేళ్లు పెట్టినపుడు శిశువు తా నిదివఱకు గ్రహించిన యేవస్తువులో ఇట్టిపేర్ల మెండుగ నుండునో దానిపేరనే నూతనవస్తువును పిలుచును. ఇట్టిపేళ్లు చాలవఱకు మిక్కిలి యుచితముగ నుండును. కవులు వర్ణనలలో ఉపయోగించు నలంకారములు తమంతటతామై అప్రయత్నముగ శిశువుల పలుకులందు వెలువడుచుండును. సంధ్యాసమయమందు ఆకాశమందున్న మబ్బుల రంగును చూచి జేగురుమన్ను అని పిల్ల నుడివి యెవ రచ్చట దానినుంచిరో యని యోచించును.

మూడునాలుగేండ్లవయసు గల్గినపిల్ల ప్రాతవస్తువునకును క్రొత్తగ చూచిన వస్తువునకును భేదమును గమనించి యీరెండువస్తువులు నొక

టేకా వనియు క్రొత్తది ప్రాతదానిని పోలియున్నదని గ్రహించి ఉపమాలంకారమును ఉపయోగించి మాట్లాడుచుండును. తెలుగు అక్షరములలో 'అ ఆ' లను తొట్టిపడవలని పిల్లలు పిలుచుట కలదు. కొంతకాలమయినపిమ్మట 'అ ఆ' లు తొట్టిపడవలవలె నున్నవని చెప్పుదురు. కొన్నివస్తువులను సంజ్ఞలను జంతువుల పిలుచునట్లు పేళ్లుపెట్టి పిలుచుటయుకలదు 'ఒ ఓ' లను కొంగలనియు, 'ఋ' అను అక్షరమును రైలుబండియనియు కొందఱు పిల్లలనుట వినియుందుము. 'ఱ' ను 'బండిఱ' అనుటకు కారణ మూహింపవచ్చును.

తరగతులుగా వస్తువులను విభజించి యేర్పఱచు నవస్థ తరువాతిది. ఒక్కొకప్పుడు శిశువులు కనిపెట్టు పోలికలు మిక్కిలి దుడుకుగా నుండును. నక్షత్రముల జూచి దేవునికుంపటినుండి వచ్చు నిప్పుకణములని ధైర్యముగా చెప్పుట శిశువుయొక్క గుండెనిబ్బరమును చాటించి మన కాశ్చర్యమును గొల్పదా! వర్షముకురిసి వెలిసినపిమ్మట చెట్లయాకుల నుండి నీటిబొట్లు కారుటచూచి చెట్లు ఏడ్చుచున్నవని శిశువు భావించి కరుణరస ముట్టిపడుచూపులతో దానివైపు దృష్టి నిల్పి చెట్టుయొక్క విచారమునుబాపు తలంపుతో ఏల యేడ్చుచున్నదని ప్రక్కనున్నవారి నడుగుట గలదు.

అర్థాలంకారములే కాకుండ శబ్దాలంకారముల సయితము పెక్కుమంది శిశువు లుపయోగింతురు. ఇతరులు వాని నుపయోగించిన గ్రహించి యానందింతురు. పదములమాదిరి పదములగూర్చి సందర్భానుసారము ప్రయోగించుశక్తికూడ వారికిగలదు 'దాయి దాయి రావే!' అన్నపాటలో 'వెండిగిన్నె తేవే' అని తల్లి చెప్పుచుండగా మూడేండ్లపిల్లయొకతె 'మొండిచేట తేవే' అని చెప్పి నవ్వెను. వెండిగిన్నెకంటె మొండిచేటయే ఆపిల్ల తఱుచు చూచుచుండుటచే గాబోలు నట్లనెను! 'మంగళహారతీయవే' అని పాటం బాడుచుండగా మజ్జిగనమ్మువనిషి లోనికివచ్చుటను జూచి 'మజ్జిగనా డడుగోనే' అని వెనుకపాటతో కలిపిపాడెను మూడుసంవత్సరములు గడచినపిల్ల.

మత్తకోకిల కవిరాజవిరాజితము తరల మొదలయిన వృత్తముల మనము చదువునపుడు పిల్లలతిజాగ్రత్తతో వానిని వినుచు సక్రమముగ లయవేయుచు దల నూచుచు కనుపాపల కదల్చుచు నృత్యము చేయుటకూడ కలదు. కొన్ని అక్షరములధ్వని పిల్లల నెక్కువగ నాకర్షించును. 'లాంతరు' అనుటకు బదులు 'తీంతరు' అనుట కొందఱు పిల్లలకు సులభముగ కనిపించును. కొందఱు 'చీకటి' కి 'చీటకి' అందురు. అట్లు కాదని ఎంతచెప్పినను ఆపదములనే యుపయోగింతురు. ఎందుచేతనో!

కీచుపిట్ట యని వినుగుచేత నొకపిల్లను పిలిచిన అది ఎంతయో సంతసించి ఆమాటనే తఱుచుగా కొన్నిరోజులవఱకు ఆనందముతో ఉచ్చరించుచుండుట నే నెఱుగుదును. 'కీచు కీచు' యని ధ్వని ఈపదమున నుండుటయే దీనికి కారణమయి యుండనోపు.

ఊహాప్రపంచమందలి త్రోవలు కొన్ని మన కగమ్యగోచరములని మన మొప్పుకొనక తప్పదు. ఒకమనిషియొక్క పేరును మనము వినినప్పుడును పుస్తకములందు చదివినపుడును వానియాకారము మనమనస్సునకు స్ఫురించును. కాని యందఱికిని ఒకేవిగ్రహము స్ఫురింపక పోవచ్చును. శిశువులయం దింతకంటెను వైపరీత్యములు పొడగట్టును. శబ్దముల వినిన రంగును రంగును చూచిన రుచియును రుచినిబట్టి భావమును శిశువుల మనస్సులకు తోచునని వారివిషయమయి తలపోసినవా రెఱుగకపోరు. పూర్వవస్తువుతోసంబంధము కలుగజేయు శక్తియే యిట్టి యూహలకు కారణ మయి యుండవచ్చును.

ఒక్కొకప్పుడు శిశువులందు కల్పనాశక్తి మితిలేనిదయి యుండి వారల భ్రమింపఁజేయును. ఒకపిల్ల ఆర్ద్రపురుగును చూచి దానిరంగు. కచ్చెరువంది ఆనందాబ్ధిని మునిగి భ్రమించి దాని నోట వేసికొనెనట.

ఇట్లు ఊహాప్రపంచమందు విచ్చలవిడిగసంచరించు శిశువులజూచి మనమే యానందమును బొంద, స్వయముగా ననుభవించు శిశువులయానందమునకు మేరయుండునా? వారికి వయసు వచ్చినకొలది ఐహికబంధము లెక్కువయి బిగువగును. వారినిఊహాప్రపంచమునుండి తొలగించి ధనము కీర్తి సౌఖ్యము – వీనిసంపాదనమందె వారిమనస్సును లగ్నము చేయించును. బ్రదుకుతెరువుల వెదకుటయందు ఇచ్ఛ యెక్కువగును. కఠినమైన ప్రపంచవ్యవహారముల నెఱిగి వానినాచరించు వారలతో సాంగత్య మెక్కువైనకొలది శైశవమునందలి కల్పనాశక్తి క్షీణించును.

అమృతాంజనము
వాయువు నొప్పులకు వజ్రాయుధము. తలనొప్పుల మాన్పును.
అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవివంటిది.
చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 అణాలు మాత్రమే. అన్ని షాపులలోను దొరకును.
అమృతాంజనం డిపో,
109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి.
7 తంబుశెట్టి వీధి, మద్రాసు.

బాలెంతరాలు

సాహిత్యసరస్వతి సీరిపి ఆంజనేయులు గారు

మాసము లైదు కాలగతి । మాసెను జీవిక చెల్లె నక్కటా! వ్య
త్యాసము చేసెఁగాక రుజ; । యాతన లన్నిటినిన్ సహించి, నీ
కోసము కాదె ప్రాణములఁ। గూడ భరించుట యింతదవ్వ, నా
యాస నిరాశ యయ్యె; జగ।మంతయు శూన్యమకా సుతాగ్రణీ!

మ. పదుమూఁడేఁడులు నిండె నేగృహిణి నై । ప్రార్థింపఁగా లేదు నె
మ్మది నెక్కింతియు నేని సంతతికినై; । మాకుఁ బ్రియం బొప్ప నీ
వె, దయాతత్పరతఁ గుమారు నిడి, మొ।తే మోదమున్ గొల్పి, యా
పద నొందించి, హఠాత్తుగా నిసుఁగుఁ జే।పన్ బాడియే దైవమా!

చ. అనుచుఁ బ్రసూత యోర్తు, భవ।నాంతరమందలి శయ్యపై సతీ
జనసముదాయమధ్యమున । సంతతదుఃఖపరీతచిత్త యై
తనువును జేర్చి, రోగమును । దాపము హెచ్చుకొలంది సైఁచి, లో
న నెసఁగుఁ బుత్రశోకము న।ణఁచుకొనంగ నశక్త యయ్యె, హా!

క.వి. అలజడి నొందకు । మమ్మరో! నీకది । యత్యశుభమ్మన । కాస్పదమా
గలుగదె సంతు సుఖమ్మగ నుంచినఁ । గాలము మించెనె? । కష్టములన్
దలఁచి వగర్పక । తాళికనొందు మ।తమ్మె హిత మ్మని । ధర్మకథా
వళులను దెల్పిరి । వారిజనేత్రలు । వారికిఁ దోఁచిన । వైఖరితోన్.

మ. ఉపచారమ్ములు సల్పువారు సతి కెం।తో శక్తియుక్తిన్, గుమా
రుపయిన్ నెక్కొను భ్రాంతిఁ బోనడఁచువా।రున్, బోలమున్ గాంచఁ బ
థ్యపదార్థమ్ములఁ గూర్చువారును, నితాం।తాయాసమున్ దీర్చి తీ
వ్రపరీతాప మడంచువారు నయి, చెల్వల్ పొల్చి రప్పట్టునన్.

ఉ. మానిని వారిసేవఁ గొన । మానెను; వీడదు ప్రేమ పట్టిపై;
పూనదు ధైర్య; మౌషధము । ముట్టదు; లంఘణవృత్తి నుండియుఁ
దా నెలుఁగెత్తి బిట్టఱచు; । ధారగ రాల్చును శోకబాష్పముల్;
సూనునిఁజూడ నెంచుఁ; దన । చూడ్కిని నెల్లెడలన్ వెలార్చుచున్.

క. కనుఁగొని యాచర్యల నె, మ్మనమున భీతియును జింత । మల్లడిఁగొన 'నీ
వనితామణి మనఁ గల్గునె?', యనుచు వితర్కించి రచటి । యతివలు కడిఁదిన్.

తే. తెవులు హెచ్చిల్లె, నలఁతయుఁ।దీవ్రమయ్యెఁ, గంఠనాళము శ్లేష్మయు।క్తముగ మాఱె,
మాట లడఁగెను, దృష్టియు।మాంద్యమయ్యెఁ, దలఁపు వేఱయ్యె, నసువులఁ।దొలఁగెనింతి.

తే. కన్నతల్లికి సంతుపైఁ । గల్గు కూర్మి, యగును బ్రాణాధికం బట్టు । లగుట, మాత
జీవములనైన లీల వర్జింపఁ గలదు; గాని గర్భశోకాబ్ధినిఁ । గడవ లేదు.

తే. పుత్రశోకాగ్నిఁ గ్రాఁగుట । పోలునొక్కొ! మాత కేనియుఁ బిత కేని । మర్త్యులెందు
నీశ్వరాదేశము నతిక్ర।మించువారె? స్వప్నగతి లోక మగుట విచార మేల?

శవవహనము

మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ గారు

"అనాథప్రేతసంస్కారాత్ కోటియజ్ఞఫలం లభేత్" అను న్యాయానుసరణముగా శవవాహకత్వము ముఖ్యాచరణీయ మని శాస్త్రములు చెప్పుచుండ, నీ కాలమున నియ్యది ముఖ్యముగ బ్రాహ్మణాదిజాతులలో కొన్నిచోట్ల నిరాకరింపఁబడి యెంతటి స్వచ్ఛ పురుషకళేబరమైనను సంస్కారమునకు వాహకులు లేక మిక్కిలి ప్రయాసపడుటయే కాక కొన్ని సమయములం దన్యజాతులవారిచే సంస్కరింపఁబడుచు వచ్చుచున్నది. ఈ విషయము జూడ వాహకత్వ నిరాకరణావలంబులలో ప్రప్రథములు బ్రాహ్మణులు. వాహకత్వావలంబులలో ప్రప్రథములు మహమ్మదీయులు. తక్కినవారన్న మధ్యములుగఁ జెప్పవచ్చును. ఈకృత్యమును కొందఱికి నిరాకరింపవలె నని ముఖ్యాభిప్రాయము లేకున్నను - వాహకులు నక్షత్రదర్శనపర్యంతము ఆశౌచమునుబట్టి యుపవాస ముండి యజ్ఞోపవీతముల ధరింపనిది భుజింపగూడ దని శాస్త్రనిబంధన ముండుటచే నట్లు చేయుటకు మనస్కరింపక బద్ధకించి సోమరులై కొందఱును వియ్యపువారైనచో వియ్యపుబిడ్డు వియ్యపువారు మోయగూడ దను మిష పెట్టుకొని కేవల వియ్యపువారైనను వారి కెంతయో దూరస్థులైనను తొలంగిపోయి కొందఱును తప్పించుకొనుచున్నారు. పెండ్లిండ్లలో వియ్యపువారమని విఱ్ఱవీగి పెద్దపీటలు వేయించుకొని గౌరవము లంది భుజించు వియ్యపువారు ప్రేత కిది తప్ప వేఱొండు సేవ చేయుటాలనట్టియు వాహకులకై యిబ్బందిపడునట్టియు సమయమున సాయపడుటకు బుద్ధిపుట్టక పనికి రామని చెప్పి జాఱుకొనుచున్నారు. వాహకత్వమును నిరాకరించిన మోమోటమి వచ్చు నని యెంచి యావైపునకైన పోకయును పోయినను సమయమునకు ముఖము తప్పించుచు కొందఱును తప్పించుకొను చున్నారు. సమయమున నుండియు నిరాకరించుచు కొందఱును తొలగుచున్నారు. ఇందువలన లోకమునఁ గల్గుచుండిన యిబ్బందు లట్లుండ మీదుమిక్కిలి అశాస్త్రీయముగ నన్యజాతులవారే వీరిని తిట్టుచు మోసికొనిపోవుటయును తటస్థించుచున్నది. ఇయ్యది వారికిఁ బ్రత్యుత మయ్యును వీక్షించి మిన్నకుండుటయును గల్గుచున్నది — ఈఘోరనిరాకరణము ముఖ్యముగ విషూచికాదివ్యాధిపీడితశవములపట్ల జరుగుచున్నది. ఇట్టివేళలందు దీనులును శ్మశానబాంధవులును నగు నంత్యజాతిసోదరులే దిక్కగుచున్నారు. వారి కట్టి ప్రాణభీతియు లేదట, వీరికిఁ గలదట, పై వ్యాధులు వీరికన్న వారికే సులభముగ రాగలవు. అట్టియెడ నేమి యెఱుంగని పంచములకుఁ గల ధైర్యసాహసము లెన్నియో యెఱుంగుదు మన్న వీరి కేల నుండరాదో? స్వమతములం దభిమాన మెంత యుండినను వైషమ్యము వచ్చినప్పుడు మాత్రము ఈ విషయమును విడనాడి స్వచ్ఛమగు నుత్తమజాతికళేబరములను పంచములపాలు చేయుచు పాతకమున కొడిగట్టుచున్నారు. ఇట్టి యంటువ్యాధి కలుగని శవముల పట్లను నిరాకరించుటకు ఉపవాసయజ్ఞోపవీతధారణాదులు ముఖ్యకారణములు. ఇంతమాత్రమున తమమతమునబుట్టి తమతో సమానముగానుండి చనిపోయినవానివిషయమై యిట్లు చేయుటధర్మమా? శాస్త్రకారులుగూడ ప్రతివిషయమునను నిబంధనల నేర్పఱచియు నిక్కాలమున నబలమనస్కులు పుట్టగలరనియెంచి ధర్మములకు ధర్మసూక్ష్మముల నేర్పఱచినారు.—

పైని చెప్పినరీతిని ఉపవాసాశౌచాదుల బట్టవలసియుండినను నిజమగు దుర్బలు లట్లుండలేనిచో ఆజ్యాపోశనము చేసి యజ్ఞోపవీతముల ధరించి భుజింపవచ్చు నని ధర్మసూక్ష్మము నేర్పరిచినారు. ఇది యెఱింగియు నిరాకరించు మహానుభావులు కొందఱు గలరు. ఈ కాలమున మతోద్ధారకుల మని బయలువెడలి మతవిషయముల బోధించుచు కర్మాచరణకై పాటుపడుచుంటిమని చెప్పికొను సంస్కర్తలు కూడ నెన్నియో చెప్పెదరు. కాని యెఱింగియున్న సంగతినే యెత్తికొనరు. అక్కటా వారికైన ఈ నీచదశ తొలగింప మనసు రాదయ్యెను.

ఈ వాహకత్వ నిరాకరణోద్యమము రమారమి 30 యేండ్ల క్రిందట నెక్కుడు వ్యాప్తముగ నుండెడిది. ఇప్పుడో మిగుల కర్మఠులు కాకున్నను ఈ కాలపు యువకులు కొందఱు నీచకృత్యములకు పాల్పడక వాహకత్వ మన భుజమిచ్చుచున్నారు. ఇది యెంతయు సంతోషకరము. కాని యింకొక దురభ్యాసము కలదు. ఎద్దియన, నెవ్వడైన బుద్ధిమంతుడు పాల్పడియుండినచో శవమున కట్టి సంబంధబాంధవ్యు లున్నను చేరక ప్రప్రథమముననే వీనిపాలఁ బడుదురు. ఇది యెట్టి చిత్రమో చూడుడు - మృతినొందినవానికి సంబంధులు ముఖ్యముగ నిల్చి అట్లు లేనిచో నితరుల కాశింపవలసినది కాని ముందే యొరులపైఁ బడుట యధర్మము. దైవ మెల్లరకు నొకడే. సంచిత ప్రారబ్ధంబు లందఱికిని నొకటే. రానున్నది రాకమానదు. సంస్కరణ యన నిదియే. ప్రథమమార్గము కాన నీసాహసమె యెల్లరు పూని మహమ్మదీయాదులవలె శవవాహకత్వమున నభిముఖులై నడిచి నెరవేర్చి కృతకృత్యు లగుదురు గాక!

తామరతైలము

తామర, తీట, గజ్జికి మంచిమందు. డబ్బి 1-కి అణాలు 6 మాత్రమే.

109, ఫ్రేరిరోడ్డు, బొంబయి
అమృతాంజనము డిపో,
6, తంబుశెట్టి వీధి, మద్రాసు.

రాణీ సారంధ

యడ్లపాటి వేంకటసుబ్బారావు గారు

వదినరో పలికిన ♦ బంగారమమ్మ
పాటపాడెద నన్న ♦ పలుకకుండెదవు
మాటాడకుండుటే ♦ మనసాయె నీకు
మాయన్న యీరాత్రి ♦ వఱలి రాడంచు
ఊరక చింతతో ♦ నుండెద వేల
వచ్చును లేవమ్మ ♦ వసటు పొందకుము
అని శీతలాతోడ ♦ హాస్యంబులాడు
సారంధ అటుచూచి ♦ సంభ్రమ మొదవ
"అన్నయ్య! ఇది యేమి! ♦ అర్ధరాత్రమున
తడిసిన వస్త్రాల ♦ తత్తఱంబునను
అస్త్రహీనుడ వగుచు ♦ నరుగుదెంచితివి
అని పల్కు చెల్లెలి నట్టె ♦ తాఁ జూచి
"అరులపాలను బడె ♦ నస్త్రశస్త్ర
నది దాటి వచ్చితి ♦ నాప్రాణభీతి"
అనియెడు సోదరు ♦ ననిరుద్ధు గాంచి
భావతీక్షత్వమున ♦ వదనపద్మమున
అరుణకాంతులు గ్రక్క ♦ నాత్మగౌరవము
దీపింప సారంధ ♦ దిగ్గున లేచి
"వంశమర్యాదను ♦ పాడుచేసితివి
సార్థకనామంబు ♦ చట్టుచేసితివి"
అని తీక్ష్ణదృష్టుల ♦ నతనిపైఁ బఱప
సిగ్గున తల వంచి ♦ "చెల్లెలా! నేఁడు
జీవితాంతముదాక ♦ స్వప్నహాలోన నుండు
వేదపాఠము నాకు ♦ వినిపించినావు"
అని చెప్పుచును నేగె ♦ అంధకారమున.

* * *

"వంశమర్యాదంచు ♦ పడిపోయె నేల
నాప్రాణకాంతుని ♦ నడిరాత్రి యిట్లు
తూలనాడుచు నిల్లు ♦ తొలఁగి పోవఁగను
చేసితి నీ విట్టి ♦ స్థితిలోన నుండ
హృదయపేటికయందు ♦ హృదయేశు నునిచి
కాపాడకుందువే ♦ కనకంబువోలె
పల్లకిలో నుంచి ♦ భద్రమ్ముగాను"
అనుచును శీతల ♦ అశ్రుల రాల్ప
శాసనాక్షరముల ♦ సారంధ పలికె
"ఇటువంటి స్థితిలోన ♦ నే నుండునెడల
హృదయము ఖడ్గాన ♦ వ్రీలగాఁ జేతు
పల్లకిలోన నే ♦ ప్రాణంబు గొందు"
"ప్రేయసీ! సారంధ! ♦ ప్రియ మొల్కుచుండి
పూర్ణిమాచంద్రునిఁ ♦ బురుడించుచుండు
నీముద్దుముఖ మేమొ ♦ నే మాఱఁ జూడ
మేఘావృతం బైన ♦ మిహిరాంశువోలె
దీనభావంబును ♦ తెలుపుచు నుండె
చిఱునవ్వు పెదవుల ♦ చెలువంబు బాసె
కురులంటు దువ్వవు ♦ కోమలతనువు
రమ్యభూషలచేత ♦ రాణింప నీవు
పూఁబోణి ఢిల్లీన ♦ బుంధేలునందు
నీవు కాంచినయంత ♦ నిస్తులసుఖము
కాంచగా నుండమి ♦ కారణ మేమి"
"కారణమడుగంగ ♦ కారణ మేమి?
ఓర్ఛాపురంబున ♦ నుంటి రాణిగను
తప్పక ఢిల్లీని ♦ దాసిగా నుంటి
జాగీరుదారుని ♦ జాయ నే నైతి
సుల్తాను నాడించు ♦ శూరులు మీరు
సుల్తానుచే నిప్డు ♦ జోకొట్టఁబడిరి
బుంధేలుసింహంబు ♦ బోనులోఁ జొచ్చె
సంతోష మేరీతి ♦ చవిచూడఁ గలను
చిత్తసంక్షోభంబు ♦ చేకూరె నాకు"

* * *

పచ్చని తోరణాల్ ♦ బావుటా లెగుర
ప్రజల యానందంబు ♦ పిల్లటిల్లంగ
జీరజు దుర్గంబు ♦ చిందులుద్రొక్క
స్వాతంత్ర్యభావంబు ♦ నాహ్యాళి సలుప
సారంధముఖమున ♦ సంతోషరేఖ
తాండవించుమ భావ ♦ దర్పమ్ము తెలుప
రాణివాసమ్మును ♦ రమణి గ్రహింప
చంపతురాయఁడు ♦ స్వస్థానమందు
సింహాసనంబున ♦ చెలఁగుచునుండె
బుంధేలుఖండంబు ♦ పొంగుచునుండె
"సారంధ ముందు నీ ♦ సలహాను గొనక
ఏపనిగాని నే ♦ నెప్పుడు చేయ
చంబలునదియొద్ద ♦ చేరియున్నట్టి
ఢిల్లీశు సేనను ♦ ధీకొనలేక
మొహియుద్దీను మురాదు ♦ ముఖ్యులు నన్ను
శరణంబు వేడిరి ♦ సాహాయ్యపడఁగ
ఏమిచేయఁగవచ్చు ♦ నీస్థితియందు
నన విని సారంధ ♦ యాలోచ నేల
ప్రాణంబులను గూడ ♦ వదలుచునైన
శరణాగతులను ర♦క్షణచేయవలయు
బుందేలువీరుల ♦ పూతరక్తంబు
చంబలునదియందు ♦ చేరంగవలయు
శరణాగతత్రాణ ♦ సంసిద్ధమందు

ప్రవహించు బంగళేలు ◆ రక్తవాహినులు
బిరరహాదములౌచు ◆ పేరెక్కవలయు
నూనూఁగుమీసాల ◆ నూత్న యౌవనులు
నిమ్మపండును మీఁద ◆ నిలుపఁగాఁ జాలు
మెలికలుతిరిగిన ◆ మీసాలవారు
కాలసర్పముఁ బోలు ◆ గడ్డాలవారు
ఎత్తైనభుజముల ◆ నింతంతవారు
ఆజానుబాహుల ◆ నలరెడు వారు
వెడఁదయౌ రొమ్ముల ◆ పేరెక్కువారు.
ఈటెలపోటుల ◆ హెచ్చైనవారు
కరవాలసాముల ◆ కగ్గైనవారు
విల్లునమ్ముల ధాటి ◆ పేర్వాసివారు
కొమరొప్పు పైఠాణి ◆ గుఱ్ఱాలవారు
బుంధేలువీరులు ◆ పుడమి మీనినట్లు
రణరంగకౌతుక ◆ రాగంబు వెడల
ఉత్సాహవాక్యముల్ ◆ యుక్తుల వెడల
తమదు ప్రతాపముల్ ◆ తాఁ జాటుకొంచు
చంపతురాయఁడు ◆ సైన్యంబు నడుప
మొహియుదీనుని సైన్యమును గూడికొంచు
కదలిరి ఘణఘణ ◆ కదనరంగమున

* * * *

పోరు ఘోరం బాయె ◆ పుడమిపైఁ బడిరి
ఇరుపక్షములవారు ◆ నెంతయో మంది
కాలుసేతులు పోవ ◆ కడు నేడ్చువారు
పొట్టప్రేవులు వెళ్ల ◆ పొరలెడివారు
తలగత్తిపోటుల ◆ తారాడువారు
చంపవచ్చిన వారి ◆ చరణంబులంటి
బ్రతిమాలియుఁ గా భంగ ◆ పడుచుండువారు
లేవఁగశక్తియు ◆ లేశంబు లేక
హృదయరోషంబున ◆ హెచ్చగుతమిని
పటుపటు యనుచును ◆ పండ్లను కొఱికి
హుంకార మొనరించి ◆ యూపిరివిడిచి
వీరశయనంబున ◆ వెలిఁగెడివారు

* * * *

ఎవ రిది చెప్పుమా? ◆ ఈసేన చూడ
ఆపత్తు దప్పింప ◆ అడ్డమై నిల్చి
చక్రవర్తిని త్రోలి ◆ జయము చేకూర్చె
దళనాయకుం డెంత ◆ ధైర్యవంతుండో
స్వల్పసైన్యముతోడ ◆ వైరుల దాఁకె
ఆహా! ఏమని చెప్ప ◆ ఆతనిశక్తి
సైన్యంబు పురికొల్పి ◆ శత్రుమధ్యమున
వెనువీఁకకే గల్పె ◆ వింతయౌ రణము.
నవయౌవనముతోడ ◆ నగుమోముతోడ
అడుగొ వచ్చుచునుండె ◆ ఆశౌర్యమూర్తి
అని రాజు తలపోసి ◆ అటు చూచునంత
పురుషవేషము దాల్చి ◆ పొలుపొందు పొలఁతి
నమ్రతఁ దలవంచి ◆ నవ్వుము నిలిచె
ప్రేయసి సారంధ ◆ ప్రియ మార చూచి
చంపతురాయండు ◆ చకితుండు నాయె.
ఢిల్లీపురాంగన ◆ ఠీవితో వచ్చి
ఔరంగజీబుని ◆ హస్తంబు పట్టె
చంపతురాయండు ◆ జాగీరు వడసె
బారాహజారిత్వ ◆ పదవిని పొందె
సింహంబుబోనులో ◆ చిక్కెను మరల
సారంధముఖమున ◆ సంతోష మెడలె

* * * *

"అమ్మ గుఱ్ఱంబును ◆ ఆ వలీఖాను
బలవంతమున లాగె ◆ పలువురిలోన
ఒక్కండ నౌటను ◆ ఊరకయుంటి"
అని చెప్ప సుతుఁడిట్లు ◆ ఆననంబందు
రోషారుణరుచులు ◆ రూఢవిక్రాంతి
పర్వుచునుండంగ ◆ బాలునిఁ జూచి
"గుఱ్ఱంబు పోయిన ◆ కొద లేదు కాని
నినుఁజూడ దుఃఖమ్ము ◆ నిలువెల్లఁ గ్రమ్మ
బుంధేలువీరుల ◆ పూజ్యరక్తంబు
నీదునాళంబుల ◆ నిస్తేజ మాయె
శౌర్యహీనుండవై ◆ చానయువోలె
చానతో చెప్పంగ ◆ చనుదెంచినావు
కరవాల మేమాయె ◆ కరమున నీకు
చవిచూపకుంటివి ◆ సహజమౌ శక్తి"
అని పురుషాకృతి ◆ నశ్వంబు నెక్కి
కరవాల మొలనుండి ◆ గ్రక్కునదీసి
వీరనికాసంబు ◆ వెను వెంట రాఁగ
దర్బారు చేరంగఁ ◆ దరుణి తా వడలె

* * * *

"ఖానుగారూ! మీరు ◆ కడుశౌర్యధనులు
పసివాని బెదరించి ◆ పలువురు గూడి
గుఱ్ఱంబు హరియించి ◆ కులుకుచున్నారు
రణభూమియందును ◆ ప్రాణావసాన
స్థితిలోన మీ రుండ ◆ చిక్కె నా కిదియు
నాసొత్తు దీనిని ◆ న్యాయంబు దప్పి
దౌర్జన్యవృత్తితో ◆ తాఁకసిల్లితిరి
బుంధేలురక్తంబు ◆ పొరలుచునున్న
వీరనారీమణి ◆ వెఱవఁగాఁ బోదు
రక్తపాతంబున ◆ రవ్వంతయైన
చలియింపఁగాఁబోదు ◆ సారంధరాణి
ఖానుఁడు అశ్వంబు ◆ క్రమ్మఱనీయ
ననుచును చెప్పంగ ◆ నటులైన నింక
రక్తధారలై దాని ◆ రప్పించు ననుచు
కరవాలములు తీసి ◆ కడఁకతో నున్న
బుంధేలువీరుల ◆ పూనిక మాన్పి
ఔరంగజీ బిట్లు ◆ అతివతో ననియె
"అశ్వంబు నిప్పింతు ◆ అందుకు మీరు
చెల్లించు వెల యెంతొ ◆ చింతింపవచ్చు"
అన విని సారంధ ◆ అణుమాత్రమైన
చలియింప కిట్లనె ◆ సాహస మొప్ప

“వెల యింత యనుచును ◆ భీతిల్లనేల
జాగీరు మన్సబుల్ ◆ సర్వంబు విడుతు
రాజ్యంబు విడుతును ◆ ప్రాణంబు విడుతు
ఆత్మగౌరవమున ◆ నన్నియు విడుతు
ఆత్మగౌరవము మా ◆ కాధ్యాత్మికంబు
దానికొఱ కింతైన ◆ ధారవోసెదను”

* * * *

ధిక్కారముఁ బొంది ◆ తీండ్రించుచున్న
ఔరంగజీబుని ◆ ఆహవదళము
ఓర్ఛాపురంబున ◆ ఊర్జితశక్తి
ముట్టడిచేసెను ◆ మూడువారములు
ఎన్నిరా సారులు ◆ నిట్టిసేనలను
ముప్పుతిప్పలు పెట్టి ◆ పోఁద్రోలినట్టి
చంపతుసింహంబు ◆ జ్వరబాధచేత
మంచంబుపట్టెను ◆ మనసు వేధింప
శత్రుధాటియు చాల ◆ జ్వలిత మౌచుండె
కోటగోడలు వెసఁ ◆ గూలునటంచు
హృదయమందున నెంచి ◆ ప్రేయసి కనిరొ
“జాగీరు మన్సబుల్ ◆ సర్వంబు పోవ
చింత లేశంబును ◆ చేర్పంగనైతి
ప్రజలనిప్పుడు గావ ◆ పటుశక్తిలేమి
పరితాపహృదయంబు ◆ పగులుచునుండె
శృంఖలాబద్ధత ◆ చెఱసాలయందు
ఏరీతి నుందును ◆ హీనపుబ్రతుకు
దుర్గంబు వీడిన ◆ లోఁడివారలను
అరివీరకరవాల ◆ మాహుతిగొనఁగ
ఈప్రాణ ముండిన ◆ నేమిఫలంబు
విశ్వాసపాత్రులై ◆ ప్రేమచేఁ గొలుచు
భటసంఘ మే నెట్లు ◆ పాయంగ నేర్తు”
అనుచును చింతించు ◆ ప్రాణేశు చూచి
సారంధ నీరీతి ◆ సలహాను నిచ్చె
“అరినాయకుండు మీ ◆ అనుచరులందు
మిత్రభావంబున ◆ మెలఁగున యేని
హృదయశాంతిని మీరు ◆ కేచోటు విడిచి
ఉండఁగలరని నే ◆ నూహించుదాన
అది సానుకూల మౌ ◆ నటుల నేఁ జేతు”

* * * *

సారంధ! అటుచూడు ◆ సైన్యంబు లవిగో
మనల వెంటాడుచు ◆ మాసక వచ్చె
వాగ్దత్తముఁ వీడి ◆ వచ్చుచున్నారు
ఈమాత్రమున కీవు ◆ ఇచ్చితి గాదె
పుత్రుని ఛత్రసాల్ ◆ పురుషసింహంబు
వార్తవు గొనిపోవ ◆ వాని నే పంచి
అరులచేతులలోన ◆ నప్పగించితివి
బుందేలులక్ష్మిని ◆ పొందఁగా వాఁడు
అర్హుఁ డటంచును ◆ అలనాటి యుంటి
ఆశ లన్నియు నాకు ◆ అడుగంటిపోయె
అరణ్యమధ్యాన ◆ అందలమందు
పరిపంధిచేతుల ◆ బంధింపబడుదు
నాకండ్లముందర ◆ నాసతీమణిని
నీచులు బంధింప ◆ నేనోపఁజాల
సమయ మేతెంచెను ◆ సారంధ నీకు
వీరనారీమణి ◆ పేర్వాసి గాంచ
సతిపతిధర్మంబు ◆ సలుపఁగావలయు
హృదయేశు కోరిక ◆ నీడేర్పవలయు
అవమానభారంబు ◆ నందగాఁ జాల
నేఁ గౌరవమును నీ ◆ వీయవలయు
కడకోర్కె చెల్లించి ◆ కడు ధన్య వగుము
ఇచ్చెద వను నాస ◆ నెఱిగింతు నీకు
శూరమూర్తి వటుచు ◆ చూడ్కులు దెలుపు
హృదయము ఖడ్గాన ◆ వ్రీలఁగఁ జేయు
పల్లకిలోన నే ◆ ప్రాణంబు గొనుము
శత్రులు నను బట్టు ◆ సమయంబులోనె
నీదు కరవాలంబు ◆ నిర్భీతితోడ
నావక్షమందున ◆ నాట్యంబు సలుప
వేగమే పూనుము ◆ వేఁడెద నిన్ను”
అన విని సారంధ ◆ అశ్రులు రాల్చి
“హా, నాథ! ఇది యేటి ◆ అన్యాయ మకట!
ఎందైనఁ గంటిరే ◆ ఈరీతి పతిని
విగతజీవుని చేయు ◆ వెలఁదిని భువిని
మన్మనోగతముల ◆ మాన్యంబు నగుచు
యౌవనసౌఖ్యంబుల ◆ కాటపట్టగుచు
ప్రేమవిస్ఫూర్తికి ◆ ప్రియధామ' మౌచు
సంతోషగరిమకు ◆ సహచర్య మగుచు
పొలుపొందు వక్షంబు ◆ పొడుతు నెట్లు!”
అనుచుండు నంతలో ◆ అరివీరచయము
తోడి బుందేలుల ◆ త్రుంచుచు వేగ
ప్రభువును పట్టంగ ◆ వచ్చుచుండ
“చూచెద వేల నే ◆ సుదతి నీ విపుడు
మానంబు నీ పాడ ◆ మనసు లేదేమె
వంశమర్యాద కా◆పాడంగ రాదొ”
అనుచును తనుఁ జూచు ◆ ప్రాణేశు చూచి
“శీతలా ఆనాఁడు ◆ చీకటిరాత్రి
నీతోడి పంతంబు ◆ నెఱవేర్ప నేఁడు
సమయ మేతెంచెను ◆ జాగేల” ననెడి
దారుణవాక్యముల్ ◆ తన నోట వెడల
ప్రాణేశుహృదయాన ◆ రక్తంబు వెడలె

* * * *

చిఱునవ్వుముఖసీమ ◆ చెలఁగుచునుండ
చంపతు గాయని ◆ చక్షుద్వయంబు
ముకుళించులోపల ◆ పుణ్యచారిత్ర
వీరనారీమణి ◆ వెలఁదుల మిన్న
సారంధనిజఖడ్గ ◆ సంసర్గ మంది
ప్రాణకాంతుని దివ్య◆పాదాబ్జముఖువు
మొలకనవ్వులతోడ ◆ ముద్దునఁ గ్రోలె.

పుష్పాంజలి

ఉపవేదములు — గ్రంథసూచిక

మానవల్లి-రామకృష్ణ కవి గారు, ఎం. ఏ.

మనుష్యుఁడు నేర్చుకొనఁదగిన దంతయు వేదములలోనే కల దనియు నది యనాదియై ప్రత్యక్షాది ప్రమాణముల కతీతమై స్వతః ప్రమాణసిద్ధ మని మనయార్యులెల్ల నంగీకరించియుఁ దదర్థవ్యాఖ్యావివరణ రూపములుగా బహుగ్రంథములు బహుముఖములుగా వెలువడియు నున్నవి కదా. ఉపవేదములు షడంగములు విద్యలు కళలు మొదలుగా విద్యావిభాగములు పెక్కులు గానవచ్చుచున్నవి. ఈచిన్న వ్యాసమున నుపవేదము లేవో వానిలో నేయే గ్రంథములు మనకు లభించునవి గలవో యించుక విచారించెదము. ఒక్కయుపవేదమునైన లోనఁ గలవిషయముల నెత్తి యాంధ్రమునఁ గ్రోడీకరించి వ్రాసినను వేయిపుటలైనఁ దప్పక పట్టును. ఇందు గ్రంథములపేరులు మాత్రమే సూచించినను స్థలసంకోచము నిక్కముగాఁ గలుగవచ్చును. ఋగ్యజుస్సామాథర్వణముల మథించి బ్రహ్మ నాలు గుపవేదముల సృజించెనఁట.

> “ఆయుషం ధనుషం చైవ గాంధర్వం చార్థమేవచ
> సర్వలోకోపకారార్థ ముపవేదానృగాదయః”

అని యామలాష్టకతంత్రమునఁగలదు. ఆయుర్వేదము ధనుర్వేదము గాంధర్వవేదము అర్థవేదము అని నాలుగు. వీనిలో నర్థవేదస్థానమునఁ గొందఱు స్థాపత్యమనియు(శిల్పము) తంత్రమనియుఁ బఠించెదరు. ప్రపంచహృదయమునఁ బైనాలుగింటినే తద్గ్రంథకర్త పేర్కొనియె. ఆయుర్వేద మన వైద్యశాస్త్రము. ధనుర్వేదము విలువిద్య. గాంధర్వము సంగీతనాట్యములఁ బ్రతిపాదించునది. అర్థవేదము ద్రవ్యసంపాదనరక్షణక్రమముల నెఱింగించు నర్థశాస్త్రము. ఈ నాలుగింటిలో నొక్కొకటియుఁ జతుర్వేదముల సార మని గ్రహింపవలయు. గాంధర్వమునుగూర్చి భరతుఁడు—

> “జగ్రాహ పాఠ్యం ఋగ్వేదాత్సామభ్యో గీతమేవ చ
> యజుర్వేదా దభినయం రసానాథర్వణాదపి.

అని పాత్రసంభాషణాదుల ఋగ్వేదమువలనను, అభినయకరణాంగహారవేషరచనాదుల యజుర్వేదమువలనను, గీతతాళధ్రువాదు లగు స్వరకాలమానవిశేషమును సామవేదమువలనను, భావరసముల నథర్వవేదమువలనను బ్రహ్మ గ్రహించి గాంధర్వవేదమును లోకమున నవతరింపఁ జేసెనని చెప్పుచున్నాఁడు. ఇట్లే తక్కిన యుపవేదముల విభాగము చతుర్వేదసంభూత మని తెలుపవలసి యున్నది.

ఈయుపవేదకర్తలు మహర్షులు పెక్కండ్రు గలరు. వారిగ్రంథములు పెక్కులు పేరులేకయుఁ గొన్ని నామావశిష్టములుగా నశించినవి. కొన్నిమాత్రమే లభించుచున్నవి. మొట్టమొదట బ్రహ్మ సృష్టింపఁగా నాలుగును గలసి లక్షగ్రంథపరిమాణమే కలదియయ్యె. గ్రంథమనఁగా 32 అక్షరములపరిమితి గలపంక్తి. ఆయుర్వేదము ముప్పదియాఱువేల గ్రంథముగా బహువిషయములు నిర్ణయించునట్టిది బ్రహ్మచేతను బిదప నలుబదినల్వురు ఋషులచేతను వివిధగాఁ గూర్పఁబడియె.

> ఆయుస్త్రింశత్సహస్రం స్యా ద్గ్రంథస్య పరిసంఖ్యయా
> యత్రైవ హి ప్రదృశ్యన్తే పిణ్డోత్పత్త్యాదిలక్షణమ్.
> ఆయుర్నిర్ణయాధ్యాయః ప్రకృతిజ్ఞానమేవ చ
> నాడీధాతునిదానం చ వస్తుదోషనిరూపణమ్.
> శారీరగుణవిజ్ఞాన మౌషధోత్పాదనక్రమః
> గజాశ్వ నర రోగాది చికిత్సాకరణక్రియాః
> రసాగ్ని మూలికా రక్తపాకరేఖక్రమాత్మనామ్
> నిదానం షట్చికిత్సానాం వ్యాధేర్గుణనిరూపణం
> పూర్వాపూర్వాఘవిజ్ఞానం కర్మదోషప్రదర్శనమ్
> ఏవమాదీని భూయాంసి సంత్యాయుషి సహస్రశః
> ప్రత్యక్షఫలకో నృణా మాయుర్వేదః ప్రదర్శితః

అగర్భాధానపిండోత్పత్తిమరణము గలుగు శరీరాభివర్ధనక్షయ లక్షణములును ఆయుర్నిర్ణయము వాతపిత్తశ్లేష్మాది ప్రకృతియుఁ గాలస్వరూపమును నాడీధాతువుల తత్త్వమును భోజ్యానుభోగ్యవస్తువుల గుణాగుణములును, కాలవయోభ్యాస సాహచర్యాచారభోజనాదుల గలుగు శారీరవికారములును ఔషధకరణవిధియు గజాదిమృగవైద్యమును రసాదుల యౌషధయోగములును పుటభేదములును మూలికాజ్ఞాన తత్వం గ్రహ క్రమములును రసాదులచే లోహముల రాగాభివర్ధనమును ఔషధపాకక్రమమును వ్యాధిలక్షణములను జన్మాంతరకర్మదోషముల నెఱింగి తత్తద్వ్యాధిచికిత్స నుపదేశించుటయు మొదలుగాఁ బెక్కు విషయము లాయుర్వేదమునఁ గలవు. ఇం దాయుర్వేదసూత్రము (వేదభాగము)ను, చరకసుశ్రుతభేళకృతము లగుసంహితలును, వృద్ధవాగ్భట ద్వితీయవాగ్భటుల యష్టాంగసంగ్రహహృదయములును శార్ఙ్గధరబసవరాజీయాదుల ప్రకరణగ్రంథములును సహస్రములు గలవు. ఇవి యెల్లరకు విదితమే. కావున నించుక దుర్లభ్యము లగువాని గుఱించి కొంత వచించెదము.

కైలాసకారక మను మూలికావిచారగ్రంథము మంథానభైరవతంత్రములోనుండి గ్రహింపఁబడినది. ఇందు మూలికల సిద్ధౌషధీ, దివ్యౌషధీ మహౌషధీ రసౌషధీ విభాగములు సూచింపఁబడియె. సిద్ధౌషధులు దేహలోహవేధల కుపయుక్త మగు రసమును సద్యోమరణమున భస్మీకరించునట్టివి లోకమున ముప్పదిరెండే కలవఁట.

> “రక్తస్నుహీసోమలతా రుదంతీ కృష్ణచిత్రకమ్”

నాలుగుపలకల యెట్టిజెముడు, చంద్రకళలతో వృద్ధిక్షీణములఁ జెందు సోమలతయు నడవిసెనగయు, నల్లనిచిత్రమూలము మొదలగు ముప్పదిరెండింటి లక్షణములుఁ బ్రయోగములు నిందుఁ గలవు.

సిద్ధరసార్ణవము రససాధనమును లోహసాధనమును రసాయనౌషధకరణసేవాక్రమమును విస్తరముగా నెఱింగించు సంగ్రహగ్రంథము. దీని నతినిపుణముగాఁ బరీక్షించిన రసతత్త్వ మంతయుఁ దెల్ల మగు. ఇందు నిప్పును జూచిన నావిరియై పోవునట్టి రసాగ్నుల రెంటికిఁ బరమ మిత్ర మగు కాంచనమును నిత్యద్రవరూపమునకుఁ దెచ్చి సోమానల యంత్రమున రసకాంచనములఁ బొసఁగించినచో నగ్నికి రసము పాఱిపోండు నని సూత్రరూపముగా నొకయంశము చెప్పఁబడినది. ఇట్టి రసవాదవిద్యకు మూలభూతముగ సకలధాతులోహములకును "రాగములు" (units of energy which radiates light) గల వనియు నేని వేని కెన్ని గలవో వివరించి యొకదానినుండి మఱియొకటికి రాగములు మార్చు తెఱంగు చెప్పి లక్షరాగములు గల రసమునకు వజ్రాది ధాతువుల రాగసంఖ్య నెక్కించి "సారణ" యనుమార్గము నుపదేశించి సిద్ధరసమును దేహలోహవేధకు సిద్ధు లుపయోగింతు రని చెప్పఁబడియె. రసరత్నాకర మనుపంచఖండాత్మక మగుగ్రంథము నిత్యనాథసిద్ధునిచే రచింపఁబడియె. ఇందు సామాన్యముగా రసలోహధాతువుల స్వరూపమును భస్మీకరణవిధానమును బ్రథమ మగు రసఖండమునఁ జెప్పఁబడియె. ఈ భాగముమాత్ర ముత్తరదేశమున ముద్రిత మయ్యె. రెండవది యగు రసవాదఖండము 19 ఉపదేశములతో రసమునకుఁ బదునెనిమిదిసంస్కారములును, సకలలోహములను నిత్యద్రవీకరణ భస్మీకరణ విధానములను భూమిలో నెచ్చటెచ్చటనో లభించు రక్తస్నుహి మొదలగు సిద్ధౌషధుల లక్షణములును స్వర్ణముక్తాప్రవాళ పద్మరాగకరణ ప్రకారములును వివరింపఁబడి మనోహరముగా నుండును. రసాయనఖండము మూఁడవది. దీనిలో దేహమును దీర్ఘజీవిగాఁ జేసికొనుటకు నౌషధసేవాక్రమములు గలవు. రసేంద్రఖండమున బసవరాజీయ చింతామణి గ్రంథములలోని సకల రసలోహధాతు మిశ్రౌషధములఁ జేయు ప్రకారములును నైదవది యగు సిద్ధఖండమున సకలమంత్రములును నింద్రజాల చిత్రౌషధ విషయములును గలవు. ఈయైదుఖండములును లభించుచున్నవి. మంథానభైరవతంత్ర మను నద్భుతగ్రంథము సంపూర్ణముగా లభింపకున్నను సుమారు 10 వేలగ్రంథము చిక్కుచున్నది. దీనిలో నష్టీకరణవిశ్రాంతియు రసాయనవిశ్రాంతియు "ఆనందకంద" మను పేర వెలయుచున్నందున నీగ్రంథమును రసానందకంద మనియు నానందకంద మనియుఁ జేర్కొందురు. మంథానభైరవుఁడు చిరంజీవు లగు ముప్పదిరెండుసిద్ధులలో నొక్కఁ డని హఠయోగప్రదీపికలోఁ బరిగణింపఁబడియె. ఇతఁడు శ్రీశైలప్రాంతములఁ దపస్సు చేయుచుండఁగా సింహళాధీశ్వరుఁ డగుమహేంద్రుఁడు శ్రీముఖములఁ బంపి పిలిపించి సింహళద్వీపమున (అనూరాధపురమున?) గొప్ప ధర్మవైద్యశాల మృగమనుష్యసంపాతమున కనుకూలముగా నిర్మించి దానిపై మంథానభైరవున కధికార మేర్పఱచి ప్రతిదినము రోగులస్థితిఁ బరీక్షించుచుండె నని సింహళచరిత్రమున నున్నది. కావున నితఁడు క్రీ-శ-200 ప్రాంతములవాఁడు. ఇతనిమహాతంత్రము రసవాదమునకు రసాయనమునకు వైద్యలోకమునకును గామధేనువువంటిది. అత్యద్భుతముగాఁ బ్రక్రియావిషయము సంపూర్ణముగాఁ జెప్పఁబడినది. రసాష్టాదశసంస్కారములు సకలలోహధాతుస్వరూపమారణములును ఓషధీసత్త్వములు రసాయనసేవాక్రమములు సిద్ధౌషధు లగు సోమలతాదులసేవాక్రమములు గంధకల్పాద్యద్భుతరసాయనప్రయోగములును మనుష్యుని నిత్యచర్యావిధానము. దీర్ఘాయుర్విధానమును కాకిణీస్త్రీకరణోపచారవిధియు మొదలగునవి పెక్కులంశములు వివరింపఁబడియున్నవి. ఈగ్రంథసహాయముచేత సిద్ధరసార్ణవము రసరత్నాకరము రససారము రసరత్నసముచ్చయము మొదలగుగ్రంథములలోని రహస్యములు పూర్ణముగా నన్వయింపవ

ధాతువాదమున సుమారు వేయిగ్రంథముమాత్రమే లభించు ధాతుకల్ప మనుభాగము రుద్రయామళతంత్రము తంజాపురపుస్తకభండారమునను లండన్‌నగరగ్రంథభండారమునను సులభముగా లభించుచున్నది. దీనిలో సకలధాతువులు ఇంగిలీకము, మనశ్శిల తాళకము మొదలగువాని చిత్రప్రయోగములు గలవు. ఖండకాపాలికము (నేత్రచికిత్స) కల్యాణకారకము మొదలగు మంచిప్రకరణగ్రంథములలో వ్యాధులతోడనే నిత్యకృత్యాదులకు వలసిన యౌషధములు చేసికొను మార్గములు వివరింపఁబడియుఁ గలవు. సుప్రసిద్ధములగు మహాగ్రంథములఁ జెప్పక విడిచితిమి. ఈయాయుర్వేద మెనిమిదికాండములుగా ఋషులు విభజించిరి.

"రసేశ్వరంతు ప్రథమం వాసస్పత్యం తతఃపరమ్
తృతీయం గుణపాకాఖ్యం శారీరం తుర్య ముచ్యతే
వ్యాధితత్త్వపరిజ్ఞానం పంచమం చ రసాయనం॥
రుజ్నిదానం క్రియాకాండ మాయుర్వేదే ప్రకీర్తితే"

అని సూచింపబడియె.

అర్థవేదము II

అర్థసంపాదనరక్షణక్రమముల నుపదేశించునది యర్థవేదము. ఇందు రాజధర్మమును నర్థార్జనరక్షణక్రమములను గలసి బ్రహ్మ లక్షయధ్యాయములుగాను రుద్రుఁడు 6000, స్కంధుఁడు 25000, ఇంద్రుఁడు 12000, వాల్మీకి 6000, బృహస్పతి 3000, శుక్రుఁడు 1000, అధ్యాయములుగా గ్రంథములు రచించిరఁట. భయంకరములగు నీ పెద్దగ్రంథములు తిన్నఁగా భుజింప నవకాశము చాలని మన కాలమునకు రాక నశించిపోయినవి. వీనిని సంగ్రహించి భారద్వాజుఁడు 700 అధ్యాయములలోను, గౌరశిరుఁ డనుముని 500 అధ్యాయములుగాను, వ్యాసులు 300 అధ్యాయములుగా నర్థశాస్త్రములు రచించిరఁట. ఇవియుఁ బైవానిగతియే చెందినవి. అర్థవేదము సంగ్రహరూపముగాఁ బది నాలుగువేల శ్లోకములతో రచింపఁబడినది. అందుఁ బెక్కువిషయములు నిరూపింపఁబడినవి.

"చతుర్దశసహస్రాణి హ్యర్థవేదః ప్రమాణతః
యత్రైవాష్టాదశాధ్యాయాః సంతి ప్రత్యేకసిద్ధిదాః

కల్పాధ్యాయో రసాధ్యాయః ప్రయోగాధ్యాయ ఏవ చ
ధాతుధ్మానక్రియాధ్యాయో రత్నాధ్యాయస్తథైవ చ
త్రపుసీసజయాధ్యాయో లోహాధ్యాయస్తతః పరమ్
మాషావృల్లోణితగరాధ్యాయో వాదజయస్తతః
హేమసంపాదనాధ్యాయః సిద్ధాధ్యాయోఽఖిలార్థదః
మాలికాశోధనాధ్యాయః పుటాధ్యాయో మహత్తరః
నాగార్భచంద్రికాధ్యాయో యోగాధ్యాయోఽర్థదాయకః
కాలపాకక్రియాధ్యాయః సంభిన్నాధ్యాయ ఏవ చ
నిక్రియాకరణాధ్యాయ ఏతే సర్వార్థదాయకాః”

అని యామళతంత్రమున నున్నది (ఇందు నాగార్భములం జంద్రిక యనునది దోషము) వీనిలోఁ బెక్కు విషయము లాయుర్వేదమున రసతంత్రమునను జేర్చుకొనిరి. కావున నర్థవేదము క్షీణించి ధర్మార్థశాస్త్రరూపములుగా సంగ్రహింపఁబడియె. రెండును నర్థరక్షణక్రమమే చెప్పును. అం దర్థశాస్త్ర మను నామముతోనే రాజనీతి ప్రధానముగాఁ జెప్పఁబడియె. శుక్ర బృహస్పతి విశాలాక్ష బాహుదంతి భీష్మోద్ధవ చాణక్య ప్రభృతులు విస్తరముగా రచించిన రాజనీతిశాస్త్రములలోఁ జాణక్యుని కౌటిలీయము మాత్రమే లభించుచున్నది. బార్హస్పత్యసూత్రము లని యిటీవల ముద్రితమైనదియు, లఘుచాణక్యసూత్రము లను గ్రంథమును సామాన్యములైనవి. యాధునికము లని మా యభిప్రాయము. శుక్రబృహస్పతుల గ్రంథములకు శుక్రనీతిసారమనియు, బార్హస్పత్యనీతిసారమనియుఁ జాణక్యుని కౌటిలీయమునకుఁ గామందకకృతనీతిసారమును సంగ్రహగ్రంథములు గలవు. ఇవి యన్నియు నాంధ్రభాషలోఁ బూర్వమే తెనిఁగింపఁబడియున్నను మనకు లభింపవయ్యె. 1884 క్రీ. శ. లో రచింపఁబడిన తెలుఁగు కామందకము మాత్ర మున్నది. బార్హస్పత్యము రుద్రదేవుఁడు తెనిఁగించె నని తోఁచుచున్నది. ఈ గ్రంథములలోని పద్యములు సుమారు వేయింటిని గూర్చి మడికి సింగన సకలనీతిసమ్మతము రచించెను. (అది ముద్రితమై యాంధ్రపత్రికా కార్యాలయమున లభించుచున్నది.) శుక్రనీతిసార మూలము ననుసరింపక యథేచ్ఛనక్కుకముగాఁ గలగూరగంపవలె నున్నది. బార్హస్పత్యమున గజాశ్వాదిశాస్త్రములును ధనుర్వేదమును గలసియున్నవి. కౌటిలీయము కేవలము రాజనీతిని దెలుపును. ఇది పదునైదధికరణములుగా 180 అధ్యాయములలో రాజవిద్యావినయ గృహాత్మరక్షణములును, అధ్యక్షులవిధానమును (దుర్గము పట్టణములు కప్పము సుంకము కోశము శాసనము గోవులు గజాశ్వములు భోజనశాల ముద్ర మొదలగు విషయములపై నధికారు లధ్యక్షులు) వ్యవహారస్వరూపమును దత్పరిష్కారమును, రాజ్యములో నుండు సంతశ్శత్రుశోధనము, సేవకాదిపరిపాలనవిధి, ప్రజాసంపత్తును, దేహసంపత్తును, యానాసనసంశ్రయణద్వైధీభావసంధివిగ్రహస్వరూపములును; ప్రజాపురుష సేనామిత్రరక్షణవ్యసనము, దండయాత్రాక్రమము, యుద్ధప్రకారము, సంఘవిధియు, బలవజ్జయోపాయక్రమము, దుర్గలాభోపాయము, ఇంద్రజాలమాయాక్రమములును వరుసగా వివరింపఁబడినవి. దీనిపైఁ బ్రభామతి యను ప్రా[illegible] టీకయును, [illegible] మాధవమిశ్రయజ్వ నయచంద్రికయు, భట్టస్వామి ప్రతిపదపంచికయు వ్యాఖ్యానములుగా రచించిరి. వానిలోఁ గొంతకొంతభాగములు లభించుచున్నవి. భిక్షుమాధవులవ్యాఖ్యానములు మంచివి. భట్టస్వామిది హీనరచనము. అయినను దీనిని ద్రవిడులును గేరళులును దమతమభాషలలోనికి ననువదించికొనిరి. (ఇన్ని వ్యాఖ్యలలోఁ గౌటిలీయము నాంధ్రీకరింప మాకు నభిలాషయుఁ జాపల్యముఁ గలుగఁగా నేదో యొకరీతిగా దాని నడపుచున్నాము.) ఆంధ్రభాషలోఁ గేవలము కావ్యము మాత్రమే వృద్ధిపఱచి తక్కిన వాఙ్మయాంగముల నాంధ్రులు వదలిరని పెక్కండ్రు తలంచుచున్నారు. ఆంధ్రులకెల్ల గీర్వాణభాషయుఁ దెనుఁగున గ్రాంథికభాషయుఁ దుల్యస్థానములై యున్నందున వస్తునిర్వచననిష్కృష్టికిని బహుదేశవ్యాప్తికి ననుకూల మగు సంస్కృతమును విషయపరిశోధనధర్మతత్త్వనిరూపణములకు సాధకభాషగాను, హృదయమును గరఁగించు రసభావములఁ బ్రత్యక్షపాంచాలాదీకుల నెత్తిచూపి చదివించుటకనుకూల మగు మాతృభాష యగు తెనుఁగును గావ్యభాషగాను మనవా రాదరించిరి. అయినను మనుమంచిభట్టు, గోకర్ణుఁడు, మల్లన్న, యెల్లన్న, దామరాజు సోమన్న, గోవిందన్న మొదలగువారు క్రమముగా హయగణిత భరత సంగీతశాస్త్రములను శకుంతలాపరిణయకర్త యగు కృష్ణకవి ధనుర్విద్యావిలాసమును రచించియున్నారు. 1400 క్రీ. శకమునకుఁ బూర్వమే యర్థశాస్త్రప్రబంధములు తెనిఁగింపఁబడియె. చాణక్యసప్తతిని భద్రభూపాలుఁడు నీతిశాస్త్రముక్తావళి పేరను, బార్హస్పత్యమును రుద్రదేవుఁడు నీతిసార మను పేరను, శివదేవయ్య పురుషార్థసారమనియు, రచించినవి గాక నీతిభూషణము (ఆంధ్రక్షేమేంద్రుని) ముద్రామాత్యము నీతితారావళి మొదలగునవియు నుండినవి.

ధనుర్వేదము III

ధనుశ్శబ్దము వింటికి రూఢమైనను ముక్తము అముక్తము ముక్తాముక్తము యంత్రముక్తము - అను చతుర్విధ ప్రహరణముల వర్తించుచు ధనుర్వేదము శత్రుదండరూప మగు సమస్తప్రయోగసామగ్రితత్త్వమును బ్రతిపాదించును. అది యిరువదివేల శ్లోకములతో నీశానసంహిత యను పేరితో శివునిచేఁ బార్వతి కుపదేశింపఁబడియె. అందు—

వింశత్సహస్రమానస్తు ధనుర్వేదోఽపి కీర్తితః
యస్మిన్ నిగద్యతే సర్వలోకతత్త్వం వరాననే
బలాపాదనకాధ్యాయః స్థానాధ్యాయః ప్రమర్దనమ్,
ఖాతికాపాదనాధ్యాయః సంధివిశ్లేషణం తథా
అశ్రమోర్జ్జీవనోఽధ్యాయః శ్రమప్రాప్తే హి లక్షణమ్
ఆయుధగ్రహణం శిక్షాక్రమ స్తత్పరికీలనమ్
సన్నాహ స్థాన చలన మపసవ్యస్థితిక్రమః
ఆశ్లేషావాంతరాలంబ హస్తాటన పటుక్రియా
ముష్టిబంధ స్థానబంధో ధృష్టతాపాదనం తథా
సంగ్రామవిద్యావిజ్ఞానం సర్వాయుధవిలంఘనమ్
సూత్రాధ్యాయః పరీక్షా చ పాదపాయూపఘట్టనమ్
[illegible]

(విలుంఠనం మోటనం చ భ్రమణం పరిశీలనమ్
ఆయుగ్జ్ఞానం మోహనం చ భిన్నముల్లాసితం తథా)
చాపాదిలక్షణజ్ఞాన మస్త్రాణాం కరణం తథా
అస్త్రమంత్రపరిజ్ఞానాధ్యాయో, మదపనిర్గమః
ఏవమాద్యా ధనుర్వేదే విద్యాః సంతి సహస్రశః

అను నిరువదితొమ్మిదియంశములు విస్తరింపఁబడియె. ధనుర్వేదసూత్రములు పరశురామకృతములై శాండిల్యభాష్యవివృతములై కేరళదేశమున లభించుచున్న వని తెలియుచున్నది. అది నాలుగుపాదములు గలది ప్రథమము దీక్షాపాదము. రెండవది సంగ్రహపాదము. మూఁడవది సిద్ధిపాదము. నాల్గవది ప్రయోగపాదము. ధనుశ్శబ్దము సర్వప్రహరణముల వర్తించు. అది ముక్తాదిచతుర్భేదకము. ముక్త మనఁగాఁ జక్ర వజ్ర వలయ శక్తి తోమర కుంత పాషాణాదికము. అముక్త మనఁగా నంకుశ పాశ క్షురికా అసి గదా ముసల దండాదికము. ముక్తాముక్త మనఁ బాశ వాగురా రజ్జు వలయాదికము. యంత్రముక్త మనఁ జాప శతఘ్నీ కల్యక మంజుషా ర్కవర్ణాదికము. మనశాస్త్రానుసారముగా సర్వశస్త్రములలో ధనువు శ్రేష్ఠము. వింటియంగములు బాణము అర్ధచంద్రము శిలీముఖము నారాచము మోచకము మొదలగునవి. అస్త్రము మంత్రాక్షరప్రతిలోమపఠితమై యధిదైవతప్రేరితమై యుండును. మంత్ర దేవతాభేదముల ననుసరించి, బ్రాహ్మ్యము ప్రాజాపత్యము వైష్ణవము శైవము ఐంద్రము వారుణము ఆగ్నేయము వాయవ్యము సౌమ్యము (చంద్రదైవతకము) ఆదిత్యము దౌర్గము (దుర్గాదైవతకము) గాణేశ్వరము (వినాయకాధిదైవతకము) స్కాందము శాక్తేయము యాక్షము రాక్షసము నాగము గారుడము గాంధర్వము పైశాచము పైత్రము (పితృదైవతకము) పార్థివము ఆప్యము (జలాధిదైవతకము) తైజసము పావనము నాభసము (ఈ కడపటియైదును బంచభూతములఁ గ్రమముగా స్తంభింపఁజేయునఁట). సాముద్రము పార్వతము గాయత్రము త్రైష్టుభ మానుష్టుభము మొదలగునవి (కడపటిమూఁడును ఛందోదైవతకము లగుమంత్రములు ప్రయోగములుగాఁ గలవి.) ఈయాయుధశిక్ష కధికారులు క్షత్రియులును బ్రాహ్మణులును దదనుయాయులును నగుదురు. రథగజతురగపదాతులె వాని కధికరణములు. ఈసూత్రపాఠమునఁ బ్రథమపాదమున ధనుర్వేదాభ్యాసమునకు దీక్షాభిషేకశకునమంగల్యకరణాదికము వివరింపఁబడియె. రెండవది యగుసంగ్రహపాదమున సకలాస్త్రశస్త్రముల సంగ్రహవిధియు మూఁడవది యగుసిద్ధిపాదమున సంగ్రహించిన యస్త్రములకుఁ బునఃపునరభ్యాసమున మంత్రదేవతానియమజప హోమోపాసన క్రియలును విస్తరింపఁబడియె. మంత్రదేవత సకళ యనియు నిష్కళ యనియు నిరుదెఱంగులం బరఁగు. అదియు చేతనావత్త్వము, ఇచ్ఛావిగ్రహత్వము, యష్టవ్యత్వము, తుష్టిమత్త్వము, ఫలదాతృత్వము, అను నైదుగుణములు గల దని పూజాహోమోపాసనాదుల సాధకులు నడపుదురు. షోడశోపచారములచే సిద్ధదైవత మిచ్ఛాఫలదానముచే సాధకుఁ డస్త్రప్రయోగము నొనర్చుట నాల్గవపాదమున విస్తరింపఁబడియె. శ[illegible]

గ్రహామునకు ధనుర్వేదమున నియమముగలదు—సామదానభేదములకసాధ్యుఁడయి దుర్వినీతుఁ డగుపురుషునిఁగాని, బహుప్రజాసంక్షుభితార్థము తత్పాతకునిఁగాని, దేశకాలావస్థోచితముగాఁ గర్తృకరణశక్తి కనుగుణముగా నాపత్కాలమునను, సర్వదా ధర్మరక్షణమునను, దండము విధేయ మని శాస్త్రజ్ఞులు గ్రహించిరి.

ఈధనుర్వేదమున ముక్తాముక్తాదిచతుర్భేదములు గాక నియుద్ధ మని పంచమభేదమును దరువాతి శాస్త్రజ్ఞులు గ్రహించిరి. తద్భేదములన్నియు మల్లయుద్ధములలోఁ బ్రయోగింపఁబడునవి నాచనసోమనాథాదులు యుద్ధప్రక్రియల నుత్తరహరివంశాదుల వర్ణించియుండుట యెల్లరకు విదితమేగదా.

ధనుర్వేదదైవతస్వరూపమంత్రముల వైశంపాయనుఁడు తననీతిప్రకాశికలో నిట్లుపవర్ణించుచున్నాఁడు.

"చతుష్పాచ్చ ధనుర్వేదో రక్తవర్ణశ్చతుర్ముఖః
అష్టబాహుస్త్రినేత్రశ్చ సాంఖ్యాయనసగోత్రవాన్
వజ్రం ఖడ్గో ధనుశ్చక్రం దక్షిణే భుజమండలే
శతఘ్నీ చ గదా శూలం పట్టిసం వామబాహుషు
ప్రయోగకోటీరయుతో నిత్యాంగో మంత్రకంచుకః
ఉపసంహారవ్యాదయః శస్త్రాస్త్రోభయకుండలః
అనేకవల్గితాకారభూషణః పింగళేక్షణః
జయమాలాపరివృతో వృషారూఢ స్స ఉచ్యతే.

అని స్వరూపప్రతిపాదనానంతరము—

తన్మంత్రం చ ప్రవక్ష్యామి వైరిజాలనికృంతనం
ఆత్మసైన్యస్వపక్షాణా మాత్మన శ్చాభిరక్షకమ్
ఆదౌ ప్రణవముచ్చార్య నమ ఇత్యక్షరే తతః
వ శేతి భగపూర్వంతు ధనుర్వేదాయ చోచ్చరేత్
మాం రక్ష రక్షేత్యుచ్చార్య మమ శత్రూన్ వధేతిచ
భక్షయేతి ద్విరుచ్చార్య హుం ఫట్ స్వాహే త్యథోచ్చరేత్.
అహమేవ ఋషిశ్చాస్య గాయత్రీచ్ఛంద ఉచ్యతే
మహేశ్వరో దేవతాస్య వినియోగోఽరినిగ్రహే
ద్వాత్రింశద్వర్ణకమనుం వర్ణసంఖ్యసహస్రకైః
జపిత్వా సిద్ధిమాప్నోతి రిపూంశ్చాత్యధితిష్ఠతి,

అని మంత్రలక్షణము నుపదేశించెను. ముక్తాదిభేదములు గాక ధనుర్వేదము మతాంతరముగా—

ఆధానం చైవ సంధానం విమోక్షః సంహృతిస్తథా
ధనుర్వేదశ్చతుర్ధేతి వదంతీతి పరే జగుః

అని బాణము నెత్తుటయు ఎక్కుపెట్టుటయు తెగగొని యేయుటయు లక్ష్యవేధము అని నాల్గుక్రియల నుద్యోతించువిభాగములు గల వని కొందఱు ఊహింతురు. మఱికొందఱు శస్త్రము ప్రతిశస్త్రము అస్త్రము పరమాస్త్రము-అని చతుర్విధముగా విభజించిరి. వసిష్ఠసంహితయు సారంగధరుని వీరచింతామణి కోదండచతుర్భుజము కోదండమండనము హరిహరచతురంగము రాజవిజయము వైశంపాయనునీతిప్రకా

శిలయు నిప్పుడు మనకు లభింపఁగలవు. పరశురామసంహిత రాజవిలాసము భోజునిధనుస్సంహిత, ఈశానసంహిత విశ్వామిత్రసంహిత లోహార్ణవము లోహరత్నాకరము మొదలగునవి యుత్సన్నము లయ్యె. సోమేశ్వరుని యభిలషితార్థచింతామణిలోను, కెళదిబసవేంద్రుని శివతత్త్వరత్నాకరమునను, వీరమిత్రోదయభాగ మగులక్షణప్రకాశమున, దైవజ్ఞవిలాసమున రాజనీతిఖండమునను, అగ్నిపురాణమునను, విష్ణుధర్మోత్తరమునను ధనుర్వేదమును గుఱించి విస్తరించు నధ్యాయములు గలవు. ఇవి యన్నియు మనకు లభించునవియే. శుక్రనీతిలో గజాశ్వ రాజనీతిఖండములుగాక ధనుర్వేదము విస్తరముగాఁ జెప్పఁబడియె. అందు యవక్షారగంధకాదిమిశ్రిత మగు నస్త్రబాణక్రమములు యంత్రముచ్యములు వర్ణింపఁబడియె. ఖడ్గాది నానాయుధలక్షణము లద్భుతముగా వివరింపఁబడియె. ఉదాహరణముగా నీపంక్తిఁ జూడఁదగును. ఖడ్గమును బ్రశంసించుచు జమదగ్నికి శుక్రాచార్యుఁడు—

అసిరేవ పరం శస్త్రం స్వహస్తే నిత్యశోఽక్షయమ్
అమోఘాకారసదృశం సర్వశస్తు క్షయప్రదమ్
ఉత్తానే వాథ కుబ్జే వా బలే సాచీగతేఽపి వా
సంవిష్టే చోపవిష్టే చ ఖడ్గ ఏవ పరాయణమ్
సంకటే చ విషమే గిరిదుర్గే నిమ్నగర్తసికతాస్థగితే వా
కంటకద్రుమవృతేఽపి చ దేశే ఖడ్గ ఏవ శరణం జమదగ్నే
క్షితౌ రథే వాజిని కుంజరే వా గృహే ద్రుమే నాగరకే ప్రమాదే
సర్వత్ర సర్వస్య చ భార్గవేంద్ర పరాయణం స్యాదసిరేవ నిత్యమ్
ధనురిహ శరపాతా దేవ వై హంతి శత్రూన్
దహతి రిపుసమూహం వాజివహ్నిర్జవేన ।
సుభటకరగతస్తు క్షిప్రమభ్యాసమాత్రే
శమయతి రిపుసేనాం పాతయోగేన ఖడ్గః
మతంగజస్థో రథవాజిగో వా శరక్షయే శస్త్రగణక్షయే చ
సమస్థితో వా విషమస్థితో వా నరోఽసినా మర్దయతీహ సర్వాన్.

అని సంగ్రహశ్లోకములు పఠించెను. గదను వర్ణించుచు—

"గదాలక్షణం వక్ష్యతే సమాహితో నిబోధ. తత్ర పంచాశదంగుళాయామా శ్రేష్ఠా. చత్వారింశదంగుళాయామా మధ్యమా. త్రింశదంగుళాయామా నికృష్టా భవేదితి త్రివిధా గదా బుధైరుపదిష్టా. పలానాం సహస్రముత్తమాయా శతాన్యష్టౌ మధ్యమాయాష్షట్శతాని కనిష్ఠాయా ఇతి గదాయాః త్రివిధం గౌరవం భవతి. యస్తు బలదర్పితః సమర్థగౌరవో దేవదేవవరాధిష్ఠితః స తాం గృహ్ణాతి తస్య ముక్తస్య చ దోషాః సంభవేయుః తథా యా గదా లఘీయసీ భవతి న సా సంగ్రామే యుద్ధవిశారదైః ప్రశస్యతే తస్మాత్సమా సర్వేషాం ప్రశస్తా భవతి. యా హి ప్రతిచారే ప్రహారే చారికాసురసంచారమోక్షా సమేత్యభిధీయతే, త్ర్యస్రా వృత్తాశ్రిర్వా సుగాత్రా వ్రణరహితా సువిహితా ప్రియదర్శనా కర్తవ్యా, గ్రహే (పిడి) దశాంగులాయామా దశాంగులపరిణాహశ్చ త్రయాణాం పురుషాణామ్ మూలతః సుద్రవ్యాణి పద్మగర్భోపమా పూర్ణచంద్రోపమా వా గ్రహమూలం చిత్రైశ్చిత్రితం భవతి. మూలాగ్రా విశిష్టా చతురస్రా మధ్యమా, తాలమూలాకృతి ర్నికృష్టా భవతి. తప్తకాంచనపట్టైర్వా బహుచిత్రికరూపై ర్మూలమధ్యాగ్రబంధనై ర్విచిత్రీకృతా గదా శ్రేష్ఠా భవతి సర్వశస్త్రేషు. సా హి క్రియావిధా వపుష్మత్త్వా ద్బలవత్త్వాచ్చ సుఖయోగా భవతి నానాచిత్రై రలంకృతా సర్వేభ్యః శస్త్రేభ్యశ్చాక్షయ్యా, సా హి గదా శస్త్రజ్ఞైరాయుధవరేత్యభిధీయతే. గదను గుఱించి రాజవిజయమున సంగ్రహముగా—

"పంచాశదంగులో దండో దళేష్వాశ్చాంగుళా గదా
దళాని షోడశైవ స్యుః కలశోఽంగుళిమాత్రకః"

అని సంగ్రహింపఁబడియె.

శుక్రనీతిలో శక్తి యను నాయుధమునకు లక్షణ మిట్లు చెప్పఁబడినది.

వత్స జమదగ్నే శృణు యన్మాం త్వం పరిపృచ్ఛసి. ఉత్తమా మధ్యమా కనిష్ఠా చేతి తిస్రః శక్తయో భవంతి. తాసాం దండశ్చతుర్విధో వైణవః దారుమయో దండమయ ఆయసశ్చేతి, సుస్నిగ్ధత్వం నిర్వ్రణత్వం పూజితత్వం చేతి దండగుణాః స్యుః, తాసు పంచహస్తా ఉత్తమా, మధ్యమా ద్వివితస్తిహీనా. త్రివితస్తిహీనా త్వధమా భవంతి. తాసాం కక్షాద్వయోపఘటితలక్షణముభయతః ఫలద్వయం భవ" (ఫల మనఁగా ఖడ్గపురేకు), హస్తమాత్రమతితీక్ష్ణం. కాయభేదేన సమర్థమతిఘనం, తచ్చ నిస్త్రింశాకారం కార్యం సంక్షిప్తమధ్యభాగం భవతి. మధ్యఫలమితరాభ్యాం కక్షాఫలాభ్యాం యుక్తం శ్రితం వా భవతి. తచ్చ ద్వివిధం మూలయుక్తం మూలాశ్రితముఖయుక్తం చేతి, తచ్చ దండే పత్రభాగాదిచిత్రాన్వితం నాగబంధైర్బధ్నీయాత్. అధోత్తమాయాః శక్తేః ఫలాగ్రేణ శతపలవర్ధితం గౌరవం భవతి. మధ్యమాయాస్త్వశీతిపలం కనిష్ఠాయాః షష్టిపలమితి శక్తిలక్షణముక్తం.

ఈయుదాహరణధోరణి గనుఁగొన్న శుక్రనీతిమూలగ్రంథ మంతయుఁ బ్రాకృతమునఁగాని మాగధీభాషనో గాథారూపమున రచింపఁబడియుండు నని తోఁచుచున్నది. పైపంక్తులలోని యర్థచ్ఛేదమును గమనించి మాగధికి మార్చినచో సులభముగా గాథారూపము నొందుచున్నది. గాథ యనఁగాఁ బ్రాకృతమాగధీభాషలలో నార్యావృత్తము వంటిది. ఇది కందపద్యమునందలి రెండవ నాల్గవ పాదముల కొనలో రెండు మూఁడు మాత్రలు తగ్గినట్టి యొకానొక జాతిపద్యము.

గాంధర్వేదము IV

1. ధర్మసంరక్షణవ్యాజంబున లోభకౌటిల్యంబులె నీతిపథంబులని యుపదేశించి పితృపుత్రభ్రాతృమిత్రులయందేని విశ్వాసంబు చొనుపనీయక శత్రుభావంబు నెలకొల్పి కఠోరహృదయులం గావించు నర్థశాస్త్రంబుగాని, జుగుప్సాభీషణంబును నిత్యసన్నిపాతగ్రస్తంబును నగు నియ్యొడలు పంజరమునుబలె దెఱచిచూపి సౌందర్యాభిమానంబులఁ బాయఁబెట్టించి వీతరాగులం జేయునాయుర్వేదంబుగాని, చతురుపాయములలో దండంబ పరమక్షేమంకర మనియు సకలపాతకసంక్షాళకము ("రణరంగజయం బఖిలదోషరాశిం గడుగున్") అనియు నేర్పి ప్రజ్ఞాదేహధనసర్వస్వంబు మంటను నీటను గలపింపఁజాలి మహామారి

కంటెను వేయింతలు వికటభీషణవేషంబున బ్రజ్వలించుచును శ్వేదంబు గాని, దర్శనీయకైలాసోద్యానంబుల నేకాంతసుభగుండగు పరమశివుచే నవిచ్ఛిన్నానురాగభావబంధురంబుగ నుపదేశంబు నొందిన పార్వతీదేవికి సుకుమారకళలై, నందనవనసౌరభంబులకు సహచారంబుం గల్పించి దేవేంద్రుకొలువులోని మహర్షులనయినను సాలభంజికలవలె బొమలెత్తి నిలుపంజాలిన యూర్వశీప్రభృతులకు ముల్లోకంబుల విజయించి తెచ్చు మచ్చునందునై, మురళీనినాదమధురం బగుయమునాసైకతంబునం గృష్ణుని భువనమోహనరూపంబు చూచుచు శివమెత్తి మదనోన్మాదమదవిభ్రమంబుల శుకాదులనైన భ్రమింపంజేయ నాడిన గోపికాజనంబునకు జీవనామృతంబును నైనగాంధర్వవేదమున కీడు రాంగల దని యెవ్వరు తలంతురు? ఇట్టిగాంధర్వంబు నృత్తగీతవాద్యభేదంబుల మూండుతెఱంగుల భరతనారదాదిబహుప్రస్థానవిస్తీర్ణమై, సౌరాష్ట్ర మాళవ లాట కాశ్మీర కర్ణాటాంధ్ర మగధ వంగోత్కల ద్రవిడరాజులచేతనె యుపలాలితంబై పరరాజధాటికి నిలువంజాలక స్వస్వరూపవిశేషంబులం బాసి శాస్త్ర మొకపథమున, నభ్యాసము వేఱొకత్రోవను, ఉపదేశము మఱియొక్కమార్గమునను బోవుచుండ బవిత్ర మగుగంగాప్రవాహమువోలెం ద్రిపథగాప్రభావంబై రానురాను నిమ్నపదవిం ద్రొక్కుచుం బాతాళమున నడుగంటుచున్నది. అహో భారతీదుర్విలాసము! యామళాష్టకతంత్రమున—

గాంధర్వవేదః షట్త్రింశత్సహస్రగ్రంథసమ్మితః
యత్ర సప్తస్వరోత్పత్తికథనం పరికీర్త్యతే
వీణాతంత్రం కలాతంత్రం రాగతంత్ర మనుత్తమమ్
మిశ్రతంత్రం తాళతంత్రం గీతికాతంత్రమేవ చ
లాసికోల్లాసికాతంత్రం మేళతంత్రం మహత్తరమ్
జాతిగ్రహాలయస్థానం మార్గాంగప్రక్రియా క్రియా
కాలజ్ఞానం వాద్యవల్లీ త్రిభిన్నాధ్యాయ ఏవ చ
తురంగ రతిసారంగ సింహలీలావిజృంభణం
అంగహార ప్రవిక్షేపాధ్యాయ స్సంక్షోభణక్రియా,
ఏవమాదీని గాంధర్వవేదే సంతి సహస్రశః

అని 36000 శ్లోకపరిమితి గల యుమామహేశ్వరసంహిత సూచింపంబడియె (తంత్ర మనంగా విద్య - షష్టితంత్ర మనంగా నఱువది విషయములు విశదీకరింపంబడిన సాంఖ్యశాస్త్రము.)

2. తంత్రము లని చెప్పంబడినవానిలో శైవ, వైష్ణవ, పాశుపత, వైఖానస, శాక్తేయ, యామళాదితంత్రములు పెక్కులు గలవు. వానిలోం బరస్పరమతభేదములు గలవు. తంత్రములలో సకలవిద్యాప్రశంసలు వచ్చుచుండును. గాంధర్వము శైవశాక్తేయయామళతంత్రములలో సాధారణముగా వర్ణింపంబడి నృత్తగీతవాద్యములలోం గొన్నిటికిం బ్రాముఖ్యము చూపంబడును. యామళతంత్రములు ముప్పదిరెండింటిలో—

ఏకోనవింశం వీణాఖ్యాతంత్రం లక్షప్రమాణకమ్
నాద బ్రహ్మానందసిద్ధి ర్యేన సిద్ధ్యతి వై నృణామ్
[illegible]

నిషాదాదిస్వరోత్పత్తి ర్గీతోత్పత్తేర్హి లక్షణమ్
రాగాణాం భేదకథనం రాగకాలానుకీర్తనమ్
ధ్వనిప్రభేదకథనం మిశ్రామిశ్రానువర్ణనమ్
తాళశ్రుతిలయాదీనా ముద్భవ శ్చోపవర్ణనమ్
చతుర్విధానాం వీణానాం లక్షణం తంత్రి (?) లక్షణమ్
కిన్నరస్వరయంత్రాదిలక్షణం మేళలక్షణమ్ (కిన్నెర, స్వర మండలము లనునవి వీణలు)
షడ్గీతాదిప్రకథనముత్పత్తిస్థానవర్ణనమ్
ఏవమాదీని కీర్త్యంతే యస్మిన్ తంత్రే సహస్రశః

అని పందొమ్మిదవది యగు వీణాతంత్రము లక్షగ్రంథపరిమితమై సంగీతశాస్త్రము సంపూర్ణముగా వివరింపంబడిన గ్రంథమంట. తొమ్మిదవది యగు కళాసారతంత్రమున రసభావనాట్యనాటకలక్షణ కావ్య శాస్త్రాదివిషయములు గలవందురు. పదునెనిమిదవది చండీశ్వరతంత్రము—

అష్టాదశం లక్షమానం చండీశ్వరమతాహ్వయమ్
యత్రానేకవిధానాం తు విద్యానా ముపవర్ణనమ్
నానానాటకవిద్యానా మలంకారానువర్ణనమ్
సంగ్రామవిద్యా బేతాళవిద్యా లోకాద్భుతావహా
సూదవిద్యా చ గాంధర్వవిద్యాశ్చర్యవిధాయినీ
వీణావేణుమృదంగానాం తాళనర్తనయో రపి
విద్యా సంగీతవిద్యా చ సర్వశ్రోత్రమనోహరా
చిత్రకర్మకరీ విద్యా చిత్రార్థస్య విధాయినీ
చిత్రాభాసా లేఖనికా విద్యాదృశ్యవిధాయినీ
రసవాదకరీ విద్యా విద్యా ధాతుజయావహా
పరకాయావేశకరీ సర్వాశ్చర్యవిధాయినీ
నానావిధానాం గంధానా మాకర్షణవిధాయినీ
జనయిత్రీ నరాంగేషు విద్యా సంమోహకారిణీ
ఏవమాద్యా మహావిద్యాః కథ్యంతే యత్ర కోటిశః

అని యందు గాంధర్వచిత్రలేఖనమాయేంద్రజాలవిద్యలు గలవంట.

3. ఇరువదెనిమిదవ త్రోతాళతంత్రమున

"త్రోతాళనామకం తంత్ర మష్టావింశం సలక్షకమ్
యస్మిన్ భరతసర్వస్వం సాక్షాచ్ఛివముఖోద్గతమ్
లక్షణం తాళభేదానా మంగళోన్మానలక్షణమ్
మార్గక్రియాంగజాతీనాం కలాగ్రహలయోద్భవః
ధ్రువాదిసప్తతాళానాం తద్భేదానాం చ లక్షణమ్
వైనాయకానా మైశానాం వాగ్భవానాం చ లక్షణమ్
అన్యేషాం తాళకోటీనాం దేశీయానాం చ లక్షణమ్
చచ్చత్పుటాదితాళానాం శివాగమభువాం తథా
విధా త్రిభిన్నలీలానాం యస్మిన్ తంత్రే ప్రకీర్త్యతే"

అని నాట్యతాళవిషయములు మాత్రమే లక్షగ్రంథమున వర్ణింపంబడెనంట. ఈతంత్రగ్రంథము లేవియు మనకు లభింపవయ్యె. అను [illegible]

మన కివియెల్ల నబద్ధపంచాంగములోనివర్జ్యము లని తలంచుసాహసము జనింపఁజాలదు. శాక్తేయతంత్రములలో నుడ్డీశమహోదయ మను గ్రంథమున శివపూజాఘట్టమున వాద్యలక్షణము లానుషంగికముగా వర్ణింపఁబడియుండుట మనకు లభించుచున్నది. అందు

ప్రథమం తాళనిలయం ద్వితీయం ఝల్లరీ తథా
పంచమం భేరివిజ్ఞానం షష్ఠంతు తిమిలా తథా
సప్తమం తు హుడుక్కా చ తథాష్టమనిడక్కికా
నవమం డమరుకం చైవ దశమం మురవం తథా
ఏకాదశోఽంగులిస్ఫోటో ద్వాదశం వీణికా తథా
ఆలావణిస్తథా వాద్యం త్రయోదశమతః పరమ్
చతుర్దశం చ సంప్రోక్తం జ్ఞేయం శావః హస్తకమ్
పంచాదశక ముద్యంతం విద్యా ద్ఘోషవతీ తథా
షోడశం బ్రహ్మకంశాళమేతై రధ్యాయషోడశైః
క్రమేణ వాద్యవిజ్ఞానం విస్తరేణ వదామి తే

అని పదునాఱువాద్యలక్షణములు పదునాఱధ్యాయముల నిప్పుడు లభించుచున్నవి. అవి తంత్రిమునడుమ వచ్చుచున్నవి. గ్రంథకర్త యొక్కటికి విస్తరముగా దత్కారణప్రయోగవిధుల నిచ్చియున్నాఁడు. జ్ఝరి నాలుతెగలుగా వర్ణించి—

ఇతి పరమవిధానం విస్తృతం జర్ఝరీణాం
ప్రతి ఖలు వివిధానాం వాద్యభేదాన్ నిశమ్య
నరకతినిలయే వా దేవగేహే మనుష్యే
సురమునిహితవాద్యం విశ్రుతం మంగలోఽయమ్॥

అని నారదమతానుసార మని ముగింపఁబడియె. ఇట్లే తంత్రములు లేకుండె నని చెప్పుట సాహసము.

గాంధర్వవిద్యలో ప్రస్థానములు పెక్కులు గలవు.
"సదాశివస్య శివయో గౌర్యాచలం వాసుకేః
వాగ్దేవ్యా అపి నారదస్య చముసేః కుంభోద్భవ వ్యాసయోః
శిష్యాణాం భరతస్య"

అనినందికేశ్వర ఉమామహేశ్వర వాసుకి సరస్వతీ నారదాగస్త్యవ్యాసమతములు గల వని శారదాతనయుఁడు పేర్కొనియె. ప్రస్థానభేదములుగా-నందీశ్వర దుర్గా యాష్టిక దత్తిల నారద భరతమతము లాఱును మనకుఁ గొంత తెలియుచున్నవి. నందీశ్వరసంహిత 350 సంవత్సరములకుఁ బూర్వము తంజాపురీరఘునాథునివఱకు లభించియుండె. నేఁడు గానరాదు. దానిలోనిసార మగు "ఔమాపతము" భరతనారదాదిమతములకు విలక్షణముగా నున్నది. ఆరఘునాథుఁడు సంగీతసుధలో—

"సమీక్ష్య నందీశ్వరసంహితాం తామాలోక్యశాస్త్రం భరతప్రణీతమ్
గ్రంథం బృహద్దేశ్యభిధం మతంగముని ప్రణీతం నిపుణం విలోక్య
విచార్య తాం యాష్టికసంహితాం చ జ్ఞాత్వాంజనానందనసంహితాం చ
ఉమాపతేరాధునికస్య తంత్రముద్వీక్ష్య నందీశమతానుసారి
సంగీతసారం సమవేక్ష్య విద్యారణ్యాభిధశ్రీచరణప్రణీతమ్
నిశామ్య సంగీతకచంద్రికాఖ్యాం కృతిం చ భట్టాదిమహాధవస్య
శ్రీశార్ఙ్గదేవేన కృతాం చ సప్తాధ్యాయీం తథా లక్ష్మవిరోధి. ష్యామ్
(సప్తాధ్యాయీతి సంగీతరత్నాకరః).
ఏనాం స్ఫుటీకర్తు మిహ ప్రవృత్తా తా బ్రాహ్మణౌ కేశవకల్లినాథౌ
టీకాద్వయేనాపి కృతా న తాభ్యాముపబోధితా స్పష్టపదార్థభేదా"

అని నందీశమతమున కుమాపతి (1350 క్రీ. శ) రచిత మగు నౌమాపతము సంగ్రహరూప మని యేర్పడును. ఇది 40 అధ్యాయములలో నతిసంగ్రహవిషయకముగా లభించుచున్నది. వైసుధలో వేరొకన్న మతంగుఁడు బృహద్దేశి యను నద్భుతగ్రంథమును రచించెను. దానిలో 6 పరిచ్ఛేదములుగా 500 గ్రంథము గలభాగము మాత్రమే యనంతశయనమున లభించుచున్నది. అందు స్వరోత్పత్తిశ్రుతిభేదములనిర్ణయము మాత్రము కలదు. శిష్టభాగములభించు నేని లోకమునకుఁ జాల మేలగు. మతంగుఁడు ప్రాయశః భరతమతానుసారి. యాష్టికమతసారము 200 శ్లోకములలోఁ గానవచ్చుచున్నది. నారదమతమునకు నారదశిక్ష యను సామవేదశిక్ష గలదు. నారదసంహిత మాకు లభించినది కాదు. బృహన్నారదీయపురాణమునను నారదోపనిషత్తునను నారదమతసార మీఁబడియు. సంగీతమకరందము నారదప్రోక్తముగా ముద్రింపఁబడినది. దానిని నారదమతసారముగా నెవ్వఁడో తన్నామమున నే రచించియుండును. ఏలయనఁగా గీతదోషములు వివరించుచు "మహామహేశ్వరేణోక్తః సదోషో గాయకాధమః" (IV పాదము-39 శ్లో.) అని మహామహేశ్వరాచార్యాభినవగుప్తుఁ (1000 క్రీ. శ) దగ్గ్రంథకర్త స్మరించుచున్నాఁడు. ఈగీతదోషములు చక్కఁగా వివరించినవారు భోజాభినవగుప్తులే యని శారదాతనయుఁడు—

ముదితం చ ద్రుతంచైవ దోషాః సప్తైవ గీతిజాః
ఈదృక్స్వరూపం భోజాద్యైః స్వప్రబంధేషు వర్ణితమ్
భట్టాభినవ గుప్తార్యపాదై రేతత్ప్రదర్శితమ్
మయాపి శారదీయాఖ్యే ప్రబంధే సుష్ఠు దర్శితమ్

అని చెప్పెను. నారదశిక్షకు నాచార్యశుభంకరుఁడు సుందరమైనవ్యాఖ్య రచించె. ఈరెండును దన్మతమును జక్కఁగా నెఱుఁగుటకు మనకు లభించుచున్నవి. రాగసాగర మను పేర దత్తిలనారదసంవాదరూపముగా నొకగ్రంథము కలదు. అది సుమారు 200 సంవత్సరముల నాఁటి దనియుఁ దన్మతముల వ్యక్తీకరింప నుసార్థ్యము చాల దనియు మాయభిప్రాయము.

సంగీతరత్నాకరకారుఁడు భరతమతమును సాధారణముగా నవలంబించినను దుర్గాదత్తిలమతములును గొంత గ్రహించె. గీతవిభాగమున

"శుద్ధా చ భిన్నాచ తథైవ గౌడీ స్యాద్వేసర స్తత్ర భవేచ్చతుర్థీ
సాధారణీ పంచమికా తు గీతి ర్దుర్గామతజ్ఞైరితి పంచధోక్తా
ఆశ్రిత్య దుర్గామతమేవ సమ్యక్తాః శార్ఙ్గదేవేన తు పంచధోక్తాః
తిస్రస్తు తా యాష్టికసంమతాః స్యుః భాషైవ శార్దూలమతే తు గీతిః"

అని రఘునాథుఁడు వివిధమతములు చెప్పి శార్ఙ్గదేవుఁడు దుర్గామతమును గ్రహించె నని తన దశధావిభాగమును తెలకొల్పెను. శార్దూలమత మనఁగాఁ గోహలీయమతమునకు నామము. కోహలుఁడును శార్దూలమునియు సంవాదము సలిపినట్లె కోహలీయము నడచుచున్నది.

2. వైమతములలోనెల్లఁ గాలపరీక్షకు నిలచి విద్వాంసులు చేయాడినది భరతప్రస్థానమే. బ్రహ్మవలన భరతుం డెఱింగి గాంధర్వమంతయు నృత్తగీతవాద్యవిభాగముగా రెండుగ్రంథముల ద్వాదశసహస్రగ్రంథముగాఁ బెద్ద దొక్కటియు షట్సహస్రి యనుచిన్న దొక్కటి రచించె. అందు పెద్దది యిప్పుడు కానరాదు. శారదాతనయుఁడు—

"నాట్యవేదాచ్చ భరతాః సారముద్ధృత్య సర్వతః
సంగ్రహం సంప్రయోగార్హం మనసా ప్రార్థితం వ్యధుః
ఏకం ద్వాదశసాహస్రైః శ్లోకైరేకం తదర్థతః
షడ్భిః శ్లోకసహస్రైర్యో నాట్యవేదస్య సంభవః
భరతై ర్నామతస్తేషాం ప్రఖ్యాతో భరతాహ్వయః"

అని రెండువిధగ్రంథముల నుపయోగించెను. శారదాతనయుఁడు క్రీ. శ 1150 లో నుండినవాఁడు. క్రీ. శ 1200 కాలమున నుండిన బహురూపమిశ్రుఁడు తనదశరూపవ్యాఖ్యలో—అంకావతార మను సంధిస్వరూపమును వర్ణించుచు

"సమాప్యమాన ఏకస్మిన్నంకేఽన్యార్థస్య సూచనమ్
సమాప్యతే హి నాట్యజ్ఞై రంకావతార ఇష్యతే

ఇతి ద్వాదశసాహస్రీకారః, యథా మాళవికాగ్నిమిత్రే ప్రథమాంకావసానే" అని యుదాహరించినందున 1200 క్రీస్తుశకమువఱకు వృద్ధభరతము పఠనములో నుండె నని తోఁచుచున్నది. భరతశిష్యుఁడు కోహలుఁడు భరతునిగ్రంథమున స్థూలముగాఁ జెప్పఁబడిన పదునొకొండంశములఁ బెంచి యవాంతరభేదసహస్రములు గల్పించి పదుమూఁడు విషయంబులఁ బెద్దగ్రంథము రచించె నని వ్యాఖ్యాతలు చెప్పుచున్నారు. సుమారు 200 సంవత్సరములపూర్వము కోహలీయము సంపూర్ణముగా లభించుచుండె. మన కందుఁ దాళాధ్యాయముమాత్రమే చిక్కినది. భరతకోహలమతము లల్పభేదములు గలవైనను నేకప్రస్థానసమ్మతములు. ప్రాచీనుఁడు నఖకుట్టకాచార్యుఁడు నాట్యశాస్త్రము రచించె నందురు. అది యుత్సన్నమయ్యె. బహురూపమిశ్రుఁడు తోటక మనురూపకవిశేషము నాటకములో నంతర్భూత మని "తథాతోటకస్యాపి నఖకుట్టాదిభిర్నాటకాంతర్భావేనైవ లక్షణముక్తమ్, 'దివ్యమానుషసంయోగస్తోటకం నాటకానుగమ్' ఇతి నఖకుట్టః" అని యుదాహరించె. ఈవిషయమునే ప్రశంసించుచు శారదాతనయుఁడు "దివ్యమానుషసంయోగో యత్రాంకైరవిదూషకైః। తదేవ తోటకం భేదో నాటకస్యేతి హర్షవాక్" అని హర్షునిమతము పేర్కొనుటచే హర్ష నఖకుట్టు లొక్కరా యని సందియము కలుగవచ్చును. బ్రహ్మమత మని భరతప్రస్థానము కంటెఁ బ్రాచీనమైనది యొకటి గలదు. వరరుచికాలమునకు బ్రహ్మమతమే ముఖ్యము. భరతుఁడును బ్రహ్మమతము నుదాహరించె.

భరతమతంబె యడుగంటక నిలచియున్నందునఁ దన్మతావలంబకము లగుగ్రంథములలో గొన్నింటి విచారింతము. భారతీయమునకు రాహుళకుఁ డను బౌద్ధుఁడు (200 క్రీ. శ 400 ?) భిన్నవృత్తశ్లోక మగు కారికారూపముగ నొకవృత్తియు శ్రీహర్షదేవుఁడు (క్రీ. శ 400 ?) ఆర్యాప్రాయముగ శ్లోకకారికయు, భట్టలొల్లటుఁడును (650 క్రీ. శ), మయూరునిపుత్రుఁ డగుశంకుకుఁడును (670 క్రీ. శ), కాంచీపురమహేంద్రవిక్రమునియాస్థానకవిరత్నము రుద్రటాచార్యుఁడును (621 క్రీ. శ). ఉద్భటుఁడును (800), ఘంటకుఁడును (?), హృదయదర్పణ మనుపేర భట్టనాయకుండును (929 క్రీ), ప్రౌఢవ్యాఖ్యలు రచించిరి. ఇవి యన్నియుఁ జాలభాగము నశించినవి. అభినవగుప్త (100 క్రీ. శ) వ్యానజీవ (1020) భాష్యములుమాత్రమే పూర్ణముగా లభించుచున్నవి. భరతునినాట్యశాస్త్రము సర్వసులభముగా నాబాలగోపాల మర్థమగుచున్నట్లు తోఁచినను లభించినవ్యాఖ్యలతోఁ జదివినప్పుడుమాత్ర మది సుదుర్గ్రాహ్య మనియుఁ గేవలసంప్రదాయవిద్యమానబహుప్రఘట్టకం బనియుఁ దచ్ఛాస్త్రజ్ఞులకు సైతము స్ఫురింపకమానదు. భారతీయమున క్రమముగా నాటకరంగస్థలనిర్మాణక్రమము కరణాంగహారనిరూపణము రసభావస్వరూపము చతుర్విధాభినయలక్షణము ఛందోభాషాలంకారరామణీయకము దశరూపకవిధానము భారత్యాదివృత్తిసంయోగతత్త్వము వేషరచనయు పాత్రపరస్పరోపచారప్రకారము గీతతాళధ్రువాసంమేళనవిధియుఁ జక్కఁగా వివరింపఁబడియె. కోహలుఁడు వీనిలో నొక్కొక్కటియుఁ బెంచి యవాంతరభేదములఁ గూర్చి విస్తరించె. నందికేశ్వరుఁడు వివాహపట్టాభిషేకదేవతోత్సవాదుల మంగళమగునృత్తసరణి విస్తరించి భిన్నప్రస్థానకముగా భిన్నపరిభాషాబంధురంబుగ రచియించె. ఉదాహరణముగా నంది చెప్పిన ప్రేంఖణము పేరణి కుండలి జక్కిణి శ్యామల దంపతిక మొదలగుపదియు భారతీయమునఁ గాన రావు, ఇవి యన్నియు నధునాతనపక్కిళోద్భూతము లని మాయభిప్రాయము.

"కుండలీ భోగవత్యాం తు కల్పితా మాండకర్ణినా
అయోధ్యాయాం కృతా పూర్వం పేరణిర్వాయుసూనునా।
ఘూర్జరీద్వారవత్యాం తు కల్పితా బాణకన్యయా॥
కాళికాయాః కృతేజాతా మంగేనైవ జక్కిణీ"

ఇత్యాది లక్షణోత్పత్తియుఁ, జిందునుగుఱించి (చిందులు ద్రొక్కుట యని యాంధ్రభాషాజాతీయము)

"మృదంగకరటాకాంస్యతాళకాహళవాదకైః॥
వాద్యమానేషు వాద్యేషు ప్రతిప్రహరణాదిషు
రుద్రాక్షాభరణైః శస్త్రక్షతభూతిత్రిపుండ్రకా
శివైకతత్పరా భక్తా నరా నారీజనోఽథవా
శ్రేణీభూతాః ప్రమోదేన గాయంతశ్చంద్రశేఖరమ్
అంగైర్వ్యస్తోచితైః పాదైర్లాస్యాంగగతిసంయుతైః।
అన్యోన్యాభిముఖీభూయ ద్విధాభూతాః కదాచన

కదా చిన్మండలీభూతా యుక్తిభిర్బహుభంగిభిః
శివోత్సవేషు కర్తవ్యం నృత్తమేతచ్ఛివప్రియమ్
కరతాళయుతోపేతైర్వాద్యైర్వక్త్రభవైః సహ
పాదైర్లలితలాస్యాంగైశ్చారిభిర్గతిభిస్తథా
గీతాభినయనోపేతైర్ద్విపదైశ్చిందుసంజ్ఞకైః
చిందునృత్తమితి ప్రోక్తమిదం ద్రవిడవల్లభైః" అన్నట్లు వైలక్షణము చెదరకుండ నాఁడును నేఁడును బాండ్యకవాటక మగు పయణిమలమీఁదఁ గుమారస్వామియెదుట నాడిపాడినభక్తజనులకు శివ సాయుజ్యము ముహూర్తమాత్రమేని యీఁజాలినయీనృత్తవిశేషమును"

కల్యాణకటకే పూర్వం భూతమాతృమహోత్సవే
సోమేశః కౌతుకీం కాంచిద్భిల్లీవేషముపేయుషీమ్
నృత్యంతీమథ గాయంతీం స్వయంప్రేక్ష్య మనోహరమ్
ప్రీతో నిర్మితవాంశ్చిత్రం గొండిలీవిధమద్భుతమ్
తతో భిల్లీ మహారాష్ట్రైర్గొండిలీత్యభిధీయతే"

అనునట్లు చాళుక్యసోమేశ్వరుఁడు (1129 క్రీ. శ) కల్పించెనన్నగొండ్లి (కుండలీభేదము) నృత్తమును మొదలుగా నవాంతరభేదములు నంది పరిగ్రహించి వెలయించెనని యూహింపఁదగియున్నది. ఆంధ్రరాజులసభలలో నీనవీనప్రస్థానమే యెక్కువ యాదరింపఁబడియెననుటకుఁ దత్పారిభాషికపదములు వాడుకభాషలో నోట మెదగుచుండుటయె సాక్ష్యము. వాఁగడము—

పిశాచవానరాదీనాం వేషచేష్టానుకారకమ్
వికృతైరాననోష్ఠాక్షికుక్షివాక్చరణాదిభిః
వితాళం వికృతం నృత్తం హాస్యకృద్వికటం విదుః
కైశ్చిద్వాగడమిత్యుక్తం హాసకానాం ప్రసిద్ధితః"

అని వికృతచేష్టా సూచక మగు శబ్దమును పాటుపాటు, కోలాటము (వీరరసవ్యంజకము), గొండ్లి, చిందులు మొదలగుపదములు కావ్యములలో సాధారణము లయ్యె.

"సర్వంసహాకాంత పేరణము సూప"
"ఉబ్బొంతలూఁగెడునుదయాస్త గిరులచే సాకాళలక్ష్మి కోలాటమాడ'
"కమలసంభవుఁడు పెక్కణమొనర్ప," అని సోముఁడును
"ఏకసక్కముగనాడు నేదైననొకమాట పాడు సొయ్యనపాట పాటుపాట"
"ఉఱుమచప్పుళ్ళకును. బిల్లఁదొరులమ్రోఁత" (జక్కణీలక్షకము).
"గొండ్లి యాడించుచున్నారు గొరిగపడుచు"
"మత్తల్లీమహానృత్యముల్" అని శ్రీనాథుఁడును మొదలుగా నెల్లరు గ్రహించిరి.

ఇట్లు గీతినృత్తతాళముల మూఁటను నవనవోన్మేషప్రతిభావిలాసమునకు భారతీయ మందక పోవుటచే విచిత్రతాళపరంపరలును మూఁటిసమ్మేళనమునఁ బ్రబంధవిశేషములును లెక్కలేక జన్మించినవి. కావున భారతీయము కేవలము జ్ఞానాభివృద్ధికేకాని ప్రథమశిక్షకుపయోగింపదని తోఁచుచున్నది. అభినవగుప్తవాఖ్యతో రసభావాధ్యాయవివరణము మహాప్రౌఢమై విద్వదాదరణీయమై యున్నది. దానినే యాలంకారికులెల్ల నాధారముగాఁ గొని తమతమబుద్ధివైచిత్రిని బ్రకటించిరి. భారతీయామృతసరస్సునుండి తీసినపిల్లకాలువల నించుక పరిగణింతము.

గీతస్కంధమున నాగార్జునునిగ్రంథభాగము ప్రాచీనమైనది (క్రీ. శ. 100) లభించుచున్నది. క్రీ. 1000 కిఁ దరువాతిగ్రంథములలో నభినవగుప్తునిభరతవ్యాఖ్య నిరుపమానమై యతిప్రౌఢమై బహుప్రస్థానపరీక్షకంబై యున్నది. అతనినాట్యలోచనము లభించినదికాదు. త్రిలోచనునినాట్యలోచనభాగము దొరకును. పార్థవిజయ మను నద్భుతనాటకము రచించినత్రిలోచనుఁడే దీని రచియించియుండిన నిది రాజశేఖరునకుఁ (900 క్రీ. శ.) బూర్వగ్రంథ మగును. ఇది నృత్తమునే ప్రతిపాదించుచున్నది. క్రీ. శ. 1120 లో చాళుక్యసోమేశుఁ డభిలషితార్థచింతామణిలో నృత్తవాద్యప్రబంధలక్షణముల విస్తరించి సుష్ఠువుగా విరచించె. 1220 ప్రాంతములఁ ద్రివిధగాంధర్వముఁ బ్రతిపాదింపఁ గలసంగీతరత్నాకరమును శార్ఙ్గదేవుఁడు రచియించె. ఇతఁడు కర్ణాటరాజగు సింగణునిసభలో గాయకరత్నము. దీనిపై సంగీతకౌస్తుభ మను నల్పవ్యాఖ్యయుఁ, గల్లినాథుని ప్రౌఢవ్యాఖ్యయుఁ గలవు. 1160 ప్రాంతములఁ గాకతీయరుద్రదేవునిసభాలంకార మగువీరభల్లటదేశికుఁడు నాట్యశేఖరము రచించెనఁట. అది యిప్పుడు గానరాదు. నాట్యసంగీతగ్రంథకారులలోఁ బెక్కండ్రు సన్న్యాసులు శైవాచార్యులు అస్ఖలితబ్రహ్మచారులు శాక్తేయులు నగుట విచిత్రముగానున్నది. క్రీ. శ. 1236 ఆనందవర్షమునం గాకతీయగణపతిదేవుని గజసైన్యాధిపతియు బావమఱఁదియు నగు జాయసేనాపతి నృత్తరత్నావళి యని యెనిమిదిపరిచ్ఛేదముల మార్గదేశీరీతులరెంటను నృత్తలక్షణము పూర్ణముగా రచించె. ఇది లభించుచున్నది. 1300 కాలమునఁ బార్శ్వదేవుఁడు జైనకర్ణాటకవి సంగీతసమయసారమున గీతస్కంధమునే మార్గదేశీరీతుల వివరించెను. ఇతఁడు భోజసోమేశ్వరాదులఁ జాల ననుసరించె. 1230 కాలమున భల్లాళరాజగు ప్రతాపచక్రవర్తిజగదేకమల్లునిచే సంగీతచూడామణి నృత్తగీతాధ్యాయములు పుష్కలముగా వాద్యలక్షణము న్యూనముగాను రచింపఁబడియె. 1200 (?) కాలమున మగధేశుఁ డగుకుంభకర్ణనరేంద్రుఁ డద్భుతముగా సంగీతరాజ మను పేరఁ ద్రివిధగాంధర్వమున నన్నిమతములఁ గ్రోడీకరించి 17000 గ్రంథముగాఁ గూర్చెను. అందు 12000 మాత్రమె లభించును. కాని నృత్తాధ్యాయము గానరాదు. 1220 (?) కాలమునఁ జాళుక్యహరిభూపాలుఁడు సంగీతసుధాకరమును శ్రీరంగమున నాడువేశ్యలకొఱకు రచియించినగీతనృత్తాత్మకలఘుగ్రంథము దొరకును. 1340 (?) కాలమున నష్టావధానవిఖ్యాతుఁ డగుసోమనార్యుఁ డను నాంధ్రుఁడు నాట్యచూడామణియనుపేర గీతనృత్తముల నవీనప్రస్థానకముగా విరచించె. ఇతఁడె నాచనసోముఁడా యని సందియము కలుగుచున్నది. 1360 ప్రాంతమున విద్యారణ్యులు సంగీతసారము రచించిరి. ఆది ప్రాచీనగ్రంథములలోని దోషములను విరోధములను బరిహరించి విలక్షణముగా రచియింపఁబడియుండు నని తెలియుచున్నది.

"నిరూపితా లక్షణతో వివిచ్య రాగాశ్చతుః షష్ట్యధికం శతే ద్వే
కర్ణాటసింహాసనభాగ్యవిద్యారణ్యాభిధశ్రీచరణాగ్రణీభ్యః"
సంగీతసుధ.

మాకు లభించినసంగీతసారము లఘువిషయకమై వైలక్షణ్యమందుఁ గానరాకున్నందున విద్యారణ్యులనిబంధ మింకను వెదకవలసియే యున్నది. 1420 కాలమున దేవణభట్టను విద్యానగరాస్థానపండితుఁడు సంగీతముక్తావళి యని నృత్తగీతలక్షణముల సామాన్యరూపముగా రచించె. ఆకాలముననే శ్రీనాథవామనభట్టాదులకుఁ జేయూఁతయై రసికసార్వభౌముఁ డగుపెద్దకోమటివేమన సంగీతచింతామణి యన నృత్తగీతలక్షణగ్రంథము రచించె. అది యిప్పుడు ననంతశయనమున లభించుచున్నది. ఈకాలముననే రేచెర్లవంశమణి యగుసింగయ్యమాధవేంద్రునిసభాలంకార మగునాంధ్రకవి గౌరన లక్షణదీపిక యనుపేర సంగీతభాగమును జిత్రవిషయకముగాఁ గూర్చినది కలదు. 1350 (?) కాలమున దామిరాజుసోమన భారతీయమంతయుఁ దెనిఁగించినట్లు కానవచ్చుఁ గాని యది సంపూర్ణముగా లభింపదయ్యె. 1500 (?) ప్రాంతమునఁ గర్ణాటసంగీతమునకు భిన్నప్రస్థానముగా నాసికప్రాంతవాసి యగుపుండరీకవిఠ్ఠలుఁడు నర్తకనిర్ణయ మని నృత్తగీతాధ్యాయముల రమణీయముగాఁ గూర్ప నౌత్తరీయులు దానిఁ జేయూఁతగాఁ గొనిరి. వీణావాదనమున కుపకారిగాఁ గర్ణాటరామరాయలయాస్థానభూషణ మగురామామాత్యుఁడు స్వరమేళకళానిధి యని సంగీతలక్షణమె చక్కఁగా వివరించె. మేళవిషయమున దోషపరిపూరిత మని గ్రహించి దీనిని తంజాపురిరఘునాథునిశిష్యుఁ డగువేంకటమఖి యను మీమాంసకుఁడు తనచతుర్దండిప్రకాశికలోఁ గఠోరముగాఁ దిట్టినను రామామాత్యునిమేళలక్షణమే నిర్దుష్ట మని సంప్రదాయజ్ఞులు చెప్పుదురు. 1600 కాలమున నహోబలుఁడు సంగీతపారిజాత మనుపేర నిర్దుష్టముగ గీతభాగమును లఘురూపమున వివరించె. ఇతఁడు రామామాత్యుని మేళలక్షణముల సమర్థించుచుండును.

1620 ప్రాంతమున "సుజ్ఞానజనకుం" డనుబిరుదము వహించిన తంజాపురీరఘునాథరాజు నాశ్రయించి తత్సభలో సంగీతసాహిత్యముల సామరస్యముఁ జూపి యచ్చరలకేవలగాంధర్వకౌశలముఁ బరిహసింపఁ జాలుమధురవాణి, రామభద్రాంబ, రంగాజి మొదలగుభోగినీజనుల పుట్టుమైలను గడిగివైచి వారికిఁ గీర్తిసౌరభముఁ దేఁజాలినగాంధర్వవిద్యాధిదేవత చోళదేశమును నిజపీఠముగాఁ జేసికొని త్యాగరాజాదుల యపూర్వగీతగమకములకు ననువాదినీయంత్రములసైతము స్ఫురితకంపితములఁ దేలింపఁజాలె ననుట యచ్చెరువుకాదు. అట్టిరఘునాథుఁడు రచించినసంగీతసుధ యనునిరుపమానగ్రంథములో నాల్గధ్యాయములు మాత్ర స్వరశ్రుతిరాగప్రబంధలక్షణములు గలవి లభించుచున్నవి. నృత్తాధ్యాయములు లభింపవయ్యె. శాస్త్రలక్షణరహస్యములు తెలియఁగో వారు దీనిఁ జదువక మానరు. ఇందు భిన్నప్రస్థానముల మతవిశేష లును వివరింపఁబడియె. లక్ష్య లక్షణవిరోధములఁ దీర్చి శ్రుతిరాగస్వరూపము నొక్కమాఱు వినినంత మనసులో నాటుకొనున ట్లీరాజవి యతిస్పష్టముగా విషయవిమర్శము చేయుచుండును. 1640 లో నితని శిష్యులలో నొక్కఁ డగు మహామీమాంసకుఁ డని కీర్తి గన్న వేంకటమఖి తన చతుర్దండిప్రకాశికలో వీణాలక్షణమును శ్రుతిస్వరూపరాగస్వ మేళనము నూతన ఫక్కికగా విశదీకరించె. రఘునాథవేంకటమఖు లి వురు క్రొత్తవీణల సృష్టించి వాడుకలోకిఁ దెచ్చిరి.

ఓఢ్రదేశపురాజులు శాస్త్రసాహిత్యములందే కాక సంగీతమున గ్రంథరచన పోషించిరి. భట్టశుభంకరుని నారదశిక్షావ్యాఖ్యయు, సం సంగీతదామోదరమును, (పర్లాకిమిడి) గజపతినారాయణదేవుని సం నారాయణమును, కలాంకురనిబంధమును, సంగీతసరణియు మొదల యోఢ్రులభారతీసేవను బ్రకటించుచున్నవి. ఇవియన్నియు నేకప్రస్థా నగాములై చాలలోఁతునకు దిగక సామాన్యముగా గాంధర్వప్రక్రి నెత్తిచెప్పఁజాలు.

ఈశాస్త్రావతారక్రమము నించుక యవధరించి చూచిన మొ సౌరాష్ట్రమున జనించి కర్ణాటచాళుక్యరాజుల చల్లఁజూపుల నె యాంధ్రరాజు లగుకాకతీయరెడ్డివిద్యానగరతంజాపురీరాజులకరు మున సౌభాగ్యము వహించి భావరసగర్భితము లగుక్షేత్రయపదా విచిత్రవైఖరిం గూర్చునంధ్రభాషతోడనె యేకసఖీత్వము గన్నగాం ధర్వవిద్య యాంధ్రులగర్వాభిమానములఁ బురికొల్పుననుట యేమి య మంజసము! ఇట్టిదివ్యవిద్యనుగూర్చి యాకాశవిమానగామి భూమండల మీఁదిపైనునుపుఁ జూపించినట్లు శాస్త్రగహనంబుఁ జొరక వాద్య సోఁకేనేని ముకుటభంగ మగునేమో యని వెఱచుచుఁ బత్రికలలో స ము సంకోచ మయ్యె నని మిష చూపి మాయజ్ఞానమును గప్పిపు కొనుటకు మమ్ము విజ్ఞులు క్షమింతురు గాక.

ఈయుపవేదముల నాలుగింటికి నాలు గంగవేదములు స్థ గలవు.

"ఆయుః శిల్పం జ్యోతిషాఖ్యో ధాతుద్యోతస్తు వై క్రమాత్"

అందు శిల్పధాతుద్యోతములగుఱించి మతభేదములును గ్రంథ మములును స్థలాంతరమున వివరించెదము.

అమృతాంజనము

వాయువు నొప్పులకు వజ్రాయుధము, బాముల కన్నిటికి రామబాణమువంటిది

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే] [6, తంబుశెట్టి వీథి, మ

శ్రీ నగరాజకుమారికా పరిణయము *

బ్రహ్మశ్రీ పండిత పురాణం సూర్యనారాయణ తీర్థులవారు

౧. ఓం శ్రీమాతా.

క. శ్రీమాత! మణిద్వీప, స్వామిని! కామేశ్వరమ్మ! ◆ చయ్యన నన్నున్
జామాతఁగ, జేయుము గిరి, భూమీశున కీవివాహ ◆ పుణ్య దినములలోన్.

౪. ఓం చిదగ్నికుండసంభూతా.

ఉ. జీతము బత్తెముం గొనక ◆ చెప్పినచొప్పున వెట్టి చేయుచుం
డే తనధర్మ మంచు విధి ◆ యించితి మాత! చిదగ్ని కుండసం
భూతఁ జేసి యాపలుకు ◆ పూర్తిగఁ జూపితి చూచుచుంటి నా
చేతములోన నెప్డును వ ◆ సించుచు నాపొనరించుచుండుబల్
చేఁత లొకప్పుడైన "ఇది ◆ చేసితి నియ్యది యా" మ్మటంచు నిన్
కాతరతానిదానముగఁ ◆ గంపము నొందుచు వేఁడికొంటకై
చేతులు దోయిలింపమిని ◆ చెప్పుట యెందుల కన్ని యైనత
ర్వాతను వేఁడుచుంటి నల ◆ పర్వతరాజహృదగ్ని కుండసం
భూత సుధీవినీత ననుఁ ◆ బూర్తిగ నమ్మినయెమ్మెలాఁడి నా
కై తనచిత్తమున్ తనువు ◆ కాన్కగఁ బట్టినదిట్టరాలు నా
చేతములోన నుండెడి ◆ విశేషము లన్నియుఁ జూచుకొన్న ద
బ్బో! తనవంటిదంట యగు ◆ బోటె లభించుటె పున్నె మంచు నా
చేతము నమ్మునట్టులుగఁ ◆ జేసిన భాసురగాత్రి నైజమా
చేతమురీతి యందలివి ◆ శేషములన్ సరినారె కాక త
న్మాతసమేతమున్ నిరవ ◆ మానము గాఁగ నెఱుంగునట్లు ప్ర
ఖ్యాతము చేసినట్టి "దహ ◆ హా! ఇటువంటికృతార్థ యుండునే
యీతలిరాకుఁబోణిహృద ◆ యేశ్వరుఁ డీశ్వరుఁ డంట! ఈవిధిన్
మాతయుఁ దాతయుం గలిసి ◆ మంచిదె యందురుగాక వెంటనే
యీతరుణిం దదీశ్వరున ◆ కీతరుణమ్మున నిచ్చి పెండ్లి వే
చేతురుగాక" అంచుఁ దన ◆ చెల్లెలిపిండును చెల్మికత్తెలున్
"నాతొలిపట్టి కిట్టిలల ◆ నామణి కట్టిమగండు గల్గ నా
ధాత లిఖించునే? యిది య ◆ థార్థమొ స్వప్నమొ? నిక్కమైనచో
నాతొలుబాములందలి య ◆ నంతతపమ్ము ఫలించినట్లుగాఁ
జేతములోన నెంచుదున ◆ శ్రీహరి కూఁతుమనోరథమ్ముఁ ద
త్తాతమనమ్మునన్ నిలిచి ◆ తప్పక తీర్చును గాత" మంచుఁ ద
న్మాతయు నంతరంగముల ◆ మాటికి నెంచఁగఁ జేయుచున్న దా
భీతకురంగనేత్ర నిఁకఁ ◆ బెండిలికూఁతుఁగఁ జేసిపెట్టు మిం
తే తలితల్లి! నిన్నడుగ ◆ నెంచిన దీ వొనరింపఁ దగ్గదిన్.

౭. ఓం చతుర్బాహుసమన్వితా.

ఉ. బాహులు రెండు గల్గియు నె ◆ బాసన నిచ్చెద రెల్లరున్ జతు
ర్బాహులు గల్గి వెల్గు నినుఁ ◆ బ్రాంజలినై యిటు వేఁడుచున్న నా
దాహము నెట్లు తీర్చెదవొ? ◆ తల్లిరొ! మెల్లఁగ దానితండ్రి దు
ర్మోహముఁ బాపి నాహృదయ ◆ మోహిని గేహిని నెట్లు దెచ్చెదో?

౯. ఓం క్రోధాకారాంకుశోజ్జ్వలా.

ఉ. క్రోధము పేరియంకుశముఁ ◆ గొండొకచేత ధరించునంబ! ఆ
భూధరరాజకన్యకత ◆ పోవిధికై నను బాలిఁ దాల్చి నీ
క్రోధమిషాంకుశమ్మనను ◆ కుంజరతుల్యుఁడు దానితండ్రికిన్
బోధముఁ బుట్టఁజేసి తన ◆ పుత్త్రిని దెచ్చి యొసంగఁజేయుమా!

౧౨. నిజారుణప్రభాపూరమజ్జద్బ్రహ్మాండమండలా.

ఉ. ఖండితభండ! తన్వరుణ ◆ కాంతిమహాపరివాహమందు బ్ర
హ్మాండము లన్నియున్ మునుఁగు ◆ నట్టు లొనర్చి తనర్చునంబ! ఆ
కొండలరాజుగారి పెద ◆ కూఁతురు మాఁడవకన్నతోడిబల్
పండితురాలు "నన్నుఁ దమ ◆ భార్యఁగ ధుర్యఁగ నార్యపుత్త్ర! కై
కొందురు వంత యేల? తమ ◆ కోసము దాఁచినయట్టినామదిన్
గుండయుఁ బిండిగాఁ జితుకఁ ◆ గొట్టుచు అట్టడి చేయుచున్నవా
రండి! దయామయా! 'అబల' ◆ అంచయినన్ కనికార ముంచి నే
బొండువిచారమున్ విడిచి ◆ యొప్పుగ ధైర్యము సాహసమ్ముఁ గై
కొం డిఁక దేవి మీకు నను ◆ కూలమె కావున నెట్టులేని మీ
భండనపాండితిం దెలిపి ◆ భండపురాతనుఁ డాదిగైనయా
దుండగులన్ ప్రియా! మనకు ◆ ద్రోహముచేయుచునుండుగండలన్
గం డడఁగించి పట్టమును ◆ కట్టుకొనం డిటు చిత్తగింపుఁ డి
యుండె యొసంగుదాన నిది ◆ యొక్కఁడె సేయదె పెక్కుకోటు లె
న్నండు తమర్ తృతీయనయ ◆ నమ్మును నాకు నొసంగి లోన "స్త్రీ
మండలిలోన సర్వగుణ ◆ మాన్యవు క" మ్మని యాశిషమ్ము కా
కుండినచో—అమోఘవర ◆ మో దయచేసితిరో వినుండి య
న్నండెచుఁడీ నిజమ్ముగ మ ◆ నమ్మును మీకు నొసంగికొంటి "నె
న్నండును తీసికో" నని మ ◆ నమ్మున నమ్మెఁడు మీకుఁ జిత్తమున్
పండువుగాఁగ నిచ్చుకొని ◆ బాపురె! మాజనకుండు మూర్ఖుఁడై
యుండెలుగాఁగఁ గోసి వధి ◆ యింపఁదలంచిన—అట్లె చేసికో
నిండు శరీర మింకొకని ◆ కిచ్చెదనే? అది వట్టిమాట; కా

---

* (బ్రహ్మశ్రీ పండిత పురాణం సూర్యనారాయణతీర్థులవారిచే రచింపఁబడిన వైప్రబంధములోని రెండవభాగమగు "ఈశ్వరాక్రందనము—లేక—ఫాలనేత్రాధ్యాయము" లోని కొన్ని పద్యములు ఇందు ప్రకటింపఁబడినవి. ఈ యాశ్వాసము శ్రీలలితాసహస్రనామములతో సంపుటితము.

నిండు మదీయమౌ ప్రతిన ◆ యీజననమ్మునఁ గాకయున్న వే
ఱొండగు జన్మమందయిన ◆ నొప్పరికింపక మీక భార్యనై
యుండెద మీరు నన్మతివ◆కుండుఁడు నే మిము నమ్మికొంటి నో
పండితదర్శనీయ! కవి◆వంద్య విభూ!” అని మాటఁ దెల్పుచున్
నిండినమామకీనరస◆నీరధిలోనికిఁ గాలు జాటియో
ఒండెను బుద్ధిపూర్వముగనో ◆ పడిపోయి “ఒహో! శఠుండు కా
ముం డిటు ద్రోసివైచె” నని ◆ మున్గుచుఁ దేలుచ గట్టుమీఁదఁ గూ
ర్చుండి తపస్సు చేసికొను◆చుండెడినన్ తనరాగవార్ధిలో
నుండి మఱెన్ని జన్మముల ◆ కొడ్డున కెక్కఁగ నాకు వీలు గా
కుండెడునట్లు—అట్లు తన ◆ ఓరిమి నీరముచేయు నిక్షుకో
దండునితోడ నేకమయి ◆ తాఱుచు డగ్గఱి ముందు వెన్కలన్
కొండొకరైనఁ జూడ కతి ◆ కోపముతోఁ బడఁద్రోసె నందు; దా
గుండెది కాకయుండునొకొ ◆ గట్టుల ఱేనికిఁ బుట్టినట్టి నా
దుండి యెటైన దాని నిటఁ ◆ దోడ్కొని రమ్మల దానిగుబ్బలన్
కుండలమీఁదఁ బండుకొని ◆ కొంచెము తెప్పిటి యీఁదుకొంచు నే
వెండియు-ఒడ్డు చేరఁదున ◆ వేగమ తోడ్కొని రమ్ము; చెల్లరే!
తండిరి బుద్ధిపూర్వముగ ◆ దాని నొసంగుట కెట్లు నిచ్చగిం
పండ! శఠుండు వానియెద ◆ బండ గదమ్మ! కరంగు నెట్టు లా
చండికి నీవ యెట్లయిన ◆ సాహసధైర్యము లీయవమ్మ! నా
దండఁ గలట్టిపాశమున ◆ దానిని గట్టిగఁ గట్టుమమ్మ! నా
యండకు వచ్చునందనుక ◆ నంకుశముం దగిలించి లాగు మే
దుండగు లడ్డువచ్చినను ◆ తుందునుకల్ పొనరింప నిక్షుకో
దండముఁ బూవుటమ్ములును ◆ దానికిఁ గన్పడునట్లు పట్టుకో
చండిరో! నీవ కొంచె మిటు ◆ శాంతము వీడినఁగాని వట్టిదీ
నుండన యైననాదగుమ◆నోరథ మెట్టులు పూర్తియౌను; వే
దండము లమ్మ! నీశుభప◆దమ్ములకున్ మదరాతివర్గమున్
దండనపాలు చేయవలె ◆ దానికి నాకును కిన్క తీఱఁగన్
కొండికనాఁటనుండి నినుఁ ◆ గొల్చుచునుండెడి పూర్వకాలభ
క్తుండను నిన్నె నమ్మికొని ◆ గొంతెమకోరిక కోరియుంటి? నా
యండజయాన నా కొసఁగు ◆ మప్పటినుండియు నీకు మేము బల్
పండువు చేయుచుండెదము ◆ పాడుచునుందుము నీజయాంకముల్.

33. ఓం కామేశ్వరప్రేమరత్నమణిప్రతిపణస్తనీ.

తే. గీ. అమ్మ! కామేశ్వరునకు స్త◆నమ్ము లిచ్చి
యతని ప్రేమను పుచ్చుకొ◆న్నట్టిదాన
వచ్చలాపాంగ నాయొద్దఁ ◆ బుచ్చుకొన్న
ప్రేమకున్ దాని స్తనము లి◆ప్పింపుమమ్మ!

౮౦. కరాంగుళినఖోత్పన్ననారాయణదశాకృతిః.

క. ఎన్నఁ గరాంగుళినఖరో,
త్పన్న శ్రీహరిదశావ◆తారవు తానో
వెన్నునిపదిరూపు లొక్కొక,
చన్నునఁ జూపింపఁ జాలు జాణ సుమమ్మా!

౮౫. ఓం శ్రీమద్వాగ్భవకూటైకస్వరూపముఖపంకజా.

శా. శ్రీమద్వాగ్భవకూటముఖ్యవిలస◆చ్ఛ్రీమన్ముఖాంభోరుహా!
శ్రీమాతా! ఇఁకనైన నాపయిని నీ◆చిత్తమ్ము రానిచ్చి వే
శ్రీమల్లోచనఖంజరీటవిలస◆చ్ఛ్రీమన్ముఖాంభోజ నా
రామన్ సఖ జతగూర్చి తన్మదనసా◆మ్రాజ్యమ్ము నేలింపుమా!

౯౬. ఓం అకులా.

క. అకుల వయిన కామేశ్వరి!,
సకలము నీ కెఱుక విధివ◆శమ్మున భార్యా
వికలత గలిగిన నా కా,
సకలన్ సకలేందుముఖిని ◆ సరగునఁ దెమ్మా!

౧౪౦. ఓం నిష్కళా.

క. నిష్కళ వగు కామేశ్వరి!
దుష్కర్మం బైనను మద్వా◆ధూపితమొగ మా
నిష్కళ మగునట్టులుగా,
నిష్కృతిఁ గావింప దాని◆నిం దేవమ్మా!

౧౪౭. ఓం నిరాశ్రయా.

క. దేవి! నిరాశ్రయ! నీవలె,
నా వెలఁదియు నేనునన్ ని◆రాశ్రయులము మ
మ్మా వన్యోన్యాశ్రయులను,
గావించి యొసంగుమా! అ◆ఖండసుఖమ్మున్.

అమృతాంజనము
వాయువు నొప్పులకు వజ్రాయుధము. తలనొప్పుల మాన్పును.
అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవివంటిది.
చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 అణాలు మాత్రమే. అన్ని షాపులలోను దొరకును.
109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి. అమృతాంజనం డిపో, 7 తంబుశెట్టి వీధి, మద్రాసు.

ఆయుర్వేదము

కందుకూరి వేంకటసుబ్బరావు గారు

పొత్తిళ్లఁ బొరలున◆ప్పుడె బూచియన్నఁబా, బన్న జంకని హృద◆యంబుఁగలిగి
చిననాఁడె పసిబాలు◆రను జేర్చి శల్యాల, బొమరిండ్ల శిశుపోష◆ణము వెలార్చి
జననాదినుండి జీ◆ర్ణింపఁ జేది యెఱుఁగక, బుద్ధిచే రసపాక◆ముల నెఱింగి
తనుశలాకలువాడఁ ◆ దలకిరీటముదాల్చి, సంతోషమున వాజి ◆ సంగ్రహించి
గీ. తాత యగుబ్రహ్మ యెనిమిది ◆ చేతులెత్తి, యలరి వేదోక్తి నాశీస్సు ◆ లందఁజేయ
నవతరించెను ఘనపుణ్య ◆ మా యనంగ, క్షితిని వైదికవైద్యల◆క్ష్మిలలామ.
సీ. వేదవిద్యాగంధ ◆ విపుల సువాసిత, గృహరాజములు పుట్టి ◆ నిండ్లు గాఁగ
శిల్పగాన ధనుర్వి◆శేష సరస్వతీ, త్రయ మెన్నఁ జెల్మిచే◆డియలు గాఁగ
సకలదిగ్దేశ రా◆జస్థానమందిరా, వరణమ్ము లవి యాట◆పట్లు గాఁగ
సర్వచరాచర ◆ సంరక్షణ ప్రభా, ప్రదవృత్తి జన్మ సా◆ర్థకము గాఁగ.
గీ. నర్తన మొనర్చి యమ్లాన◆కీర్తి పుష్ప, మాలికలు భారతాంబకుఁ ◆ గీలుకొల్పఁ
గలిగిన దినమ్ము లాకనాఁడు ◆ వెలసియుండె, నతులగతి నార్యవైద్య◆విద్యావణికిని.
గీ. వనవిహార మొనర్చు నా◆భారతికిని, స్వర్ణపాత్రను రసవిశే◆షముల నింపి
యాది నాతిథ్య మొసఁగె నా◆గార్జునుండు; నాఁడె మొదలు స్వదేశంబు ◆ వీడుటకును.
గీ. తిరిగెను నరేబియా యెల్లఁ ◆ దిరిగెనంత, నెసఁగు నీజిప్తు గ్రీకును, ◆ నిటలియును, నయి
రోపయును స్వేచ్ఛను బ్రపంచ ◆ మోపినంత; తిరుగదే! కాలచక్రంబె ◆ తిరుగుచుండ.
సీ. ద్రవిడదేశము మాటఁ ◆ దలఁప నగస్త్యవై, ద్యముదప్ప వేఱుమా◆ర్గమును గనదు
కేరళంబున్న ని◆క్షేపమ్ముగా వాగ్భ, టము నిల్పి యెట్లొ కా◆లమున గడుపు
ఓఢ్రదేశము పలు ◆ కొక్కటే కలదు లం, ఖనమొక్కఁడే గతి ◆ గాఁగనుండు,
పశ్చిమదేశభా◆వమ్ము గాంచిన మాకు, శమనచికిత్సయే ◆ చాలుననును,
గీ. ఆంధ్రదేశముమాట వే◆ఱడుగనేల? బసవరాజీయ మొకఁడె దై◆వంబు గాఁగ
నూఁగసలాడుచునుండెన◆య్యో! తలంపఁ, బురిటిలోఁ దల్లిగతియించు ◆ బుడుతలగతి,
చ. అనుపమచాకచక్యమున ◆ యంత్రసుశస్త్రశలాలకలన్ వినా
తనఘనకర్మలం జకిపి ◆ ధారుణికంతకుఁ గ్రొత్తదారిఁ జూ
పిన వరభారతీయులకు ◆ బిడ్డలమై, ములుగ్రుచ్చుకొన్నఁ దీ
యను గరణమ్మొకండయిన ◆ నారయ నేరనివారమైతిమే?
సీ. కాసారమున నోష ◆ ధీసారమును రువ్వి, నీరునింకింపఁగా ◆ నేర్చువారు
మణికట్టునకు దార◆మును గట్టి నాడీ వి, శేషప్రచారంబుఁ ◆ జెప్పువారు
కడవరంధ్రమునుండి ◆ వెడలువారిప్రవా, హమ్మును నొకమాత్ర ◆ నాపువారు
కనికరోగికిఁ దగ్గ ◆ ఘనమూలికాబంధ, మల్లాడునట్లుగా ◆ నరయువారు
గీ. అంత్యదశలోన గుడగుడ ◆ లాడువాని, నైన నోరారఁ బల్కించి ◆ యలరువారుఁ
బూర్వ ముండిరి యీభార◆తోర్వి నను భి, షక్ప్రశంస విన్న మనఃప్ర◆శాంతి మనకు.
సీ. ఇది చరకాచార్యుఁ ◆ డుదయించి వెలసిన, పంజాబుదేశమా? ◆ బాగుబాగు!
ఇది దివోదాసున◆రేంద్ర ధన్వంతరి, వారణాసీపురంబా? సె ◆ బాసు!
ఇది వాగ్భటాచార్యుఁ ◆ డుదయించి ప్రబలిన, సింధుప్రదేశమా? ◆ చెప్పసిగ్గు!
ఇదివల్లభాచార్యపదధూళి ◆ రాలిన, యాంధ్ర ప్రదేశమా? ◆ యనఁగ రాదు!
గీ. ఇవె భరతఖండమంచు ◆ వచించునెడల, బధిర పంగ్వంధ కష్టరా◆వమ్ము లేల?
ఘోరతరమృత్యు దేవీవి◆హార మేల? సత్త్వజాతీయ భావంబు ◆ చావనేల?
గీ. కడచినది యెద్దియో చాల ◆ గడచిపోయెఁ, జరిగి తొల్లింటియాయుర్గ◆రిమ దిరుగు
కాలచక్రమ్ము నంతనఁ ◆ గాంచ నగును, బెడఁగుకొమ్మన్న నేనున్న◆ జెడెడిదేమి?

సీ. మెస్మరీజము నేఁడు ◆ మేము కన్పెట్టితి, మంచువల్కుఁ దలఁ బం◆కించి మించి
ఆవిరిచే వైద్య ◆ మారసెఁ గూని యో, హా! యన్న వెచ్చ ◆ నిట్టూర్పుడించి
ప్రతిపదార్థమును ద్రా◆వకము దీయుట నేఁడు, పాడమెగా యన్నఁ◆దుప్పునను నుమిసి
సర్జరి గనిపెట్టఁ ◆ జాలినారము ప్రజ్ఞ, తెలిసెనే యన్నఁ గ◆త్తి జళిపించి.
గీ. యుఱుకనున్నది యెయ్యెడ ◆ కుఱుకఁగలరు? చాలు నిఁక, నాయుర్వేద◆శక్తి నెంచి
తన్మహారాధనోద్యుక్త◆తన్మయు లయి, మాతను భజింపుఁడు! ◆ పదాభిమానులార!
గీ. ఆదిమానిసుభాషిత ◆ మరసియేని, యాధునిక మహాత్మసుబోధ ◆ మరసియేని
విమలదేశీయవైద్యముం ◆ బ్రీతిఁ గొనుఁడు, మానధనులార! భ రత◆సూనులార!
సీ. కల్గుఁగాక! స్వదేశ◆కాసారమున వైద్య, శాస్త్రాంబుజము ◆ లఖల్ జనులుగాఁగ
నాట్యమాడునుగాక! ◆ నయభిషగ్ఘంసరు, కుక్కలును రోగులుఁబయోం◆బులును గాఁగ
వర్తిలుఁగాక! సం◆పద్వ్యోమధీవాయు, వుఖిలప్రకృతికంధ◆రము గాఁగ
ఆఱకుండునుగాక! ◆ రైకమత్యప్రదీ, పంబవజ్ఞత తిమి◆రంబు గాఁగ
గీ. వేగ లగియించుగాక! న◆వీనభాగ్య, భోగ్యరాజ్యాంగ లక్ష్మీవి◆భుత్వసత్త్వ
సత్వరస్వరాజ్య ప్రమో◆దత్వసాత్వి, కత్వ మా పరబ్రహ్మ ముఖ్యమ్ము ◆ గాఁగ.

అభిసారిక

ఏ. వి. నరసింహము పంతులు గారు

గగనభాగం బెల్ల ◆ ఘనపంక్తి గ్రమ్మ
నెగడుచుఁ జీకువాల్ ◆ నీలిమల్ గ్రక్కఁ
గొనకొని విహగముల్ ◆ గూండ్లను జేరి
మొనసి ఱెక్కలలోన ◆ ముక్కులఁ జొన్పి
మంజుళాలాపముల్ ◆ మఱచి కూర్కంగఁ
గుంజరవిభ్రాంతి ◆ కుంజముల్ గూర్ప
నెఱకుఁ బ్రాఁకెడి సరీ◆సృపముల తతులు
సరసర మసిరొడి ◆ సవ్వడుల్ నింప
ఘూకాళి యులివుల ◆ గుండియల్ వ్రీల్ప
సోఁకుమూఁకలభాతి ◆ స్థాణముల్ దోఁప
బిఱ్ఱుబిఱ్ఱున గాలి ◆ బిట్టు వీవంగ
మిఱ్ఱుపల్లంబులఁ ◆ మేరలు నెడఁగ
వ్రేళ్ల మెట్టెలనంత ◆ వేశంబ యూడ్చి
కాళ్లయందెలఁ దీసి ◆ కడియముల్ వీడ్చి
చెచ్చెరఁ గుచ్చెలల్ ◆ జీరాడనీక
కచ్చియ బిగియించి ◆ కదలకయుండ
పదిలంబుగాఁ జెక్కి ◆ పయ్యెద కొంగు
నెదలోన భావజు ◆ నెలమితో నమ్మి
లలిఁ దనపాదప◆ల్లవముల నేల
మెల్లఁపుమై నిడుచు స◆స్మేరాననాబ్జ
గాఢాంధకారమై ◆ క్రాలెడి రేయి
గాఢానురాగసం◆గతి నీయిహమ్ము
నాకమ్ముగా మార్ప ◆ నాయకుఁ జేరి
మేకొని మొవలులో ◆ మెఱపుచందమునఁ
దమి కాఁగలేక చి◆త్తము దత్తరిల్ల
గమనమాంద్యముఁ గూర్చి ◆ కడు తల్లడిల్లి
తనవారి కనుఁబ్రామి ◆ తలఁ కెద మాని
వనవాటి కలఁగూర్చి ◆ వల్లభుఁ దలఁచి
క్రమ్మిన మోహాంధ◆కారంబుకంటెఁ
జిమ్మచీఁకట్లివి ◆ చెట్టలేయంచు
ఘనవేణి పికవాణి ◆ కంతునిరాణి
కెనయైనసుశ్రోణి ◆ యిగురాకుఁ బోణి
యభిరామగతులతో ◆ సందందుఁ బొంచి
యభిసరించెడి నొక్క ◆ యతివ రాగమున
ఝిల్లీనినాదముల్ ◆ చెవుల నగల్ప
వల్లీచయంబులు ◆ పాదముల్ వెనఁగ
లేమావిగున్నల ◆ లేఁత మంజరులు
భామ చెక్కిలి సోఁకి ◆ భావముల్ రేఁపఁ
కుంజపుంజమ్ములు ◆ కోకను లాగి
కుంజర గామిని ◆ కోర్కులు వెంచ
భ్రాంతమహామదిలాఁగ ◆ బలువలంకులకుఁ
గాంతుని దెసగూర్చి ◆ కాళ్లవిలాగ
బెళ్కుచూపులఁజూచి ◆ బెగడి దా నిలిచి
పుల్కుపుల్కునఁ జూచి ◆ పోవ నుంకించు
నిట్టూర్పులందలి ◆ నెగడు వేఁడిమికి
బిట్టుగాఁ గెమ్మోవి ◆ పీటలు వాఱి
సవరణాసంకేత ◆ స్థలమును గూర్చి
చివచివ నేగెడి ◆ జిగురాకుఁబోణి

చిత్రపటముల వివరణము

డాక్టరు చివుకుల శ్రీరాములుగారు:—౧౮౯౬-వ సంవత్సరం జూను నెల ౧౮ వ తేదీని జన్మించిరి. కొంతకాలము హూణ భాష నభ్యసించిరి. ౧౯౦౭ సంవత్సరములో వందేమాతరమను గీతమును పాఠశాలలో పాడినందున ప్రధానోపాధ్యాయుడు స్కూలునుంచి తీసివేసెను. తరువాత తిరిగి ఆయుర్వేదమందు కొంత పరిశ్రమచేసి తదాదిగా దేశసేవకుడై సామాన్యజీవనము జేయుచు కొంతకాలము ఉపాధ్యాయవృత్తిలో నుండి మహాత్ముని సందేశము రాగానే ఆవృత్తిని వదలి రేపల్లెతాలూకాకనగాలగ్రామములో జాతీయపాఠశాలను స్థాపించి కాంగ్రెసుప్రచారము చేయుచు మహాత్ముడు చెన్నపురిరాగానే కడపజిల్లాలో వారి నాహ్వానించుటకు రాష్ట్రీయసంఘమువారిచే అచ్చటికి పంపబడి ఆ జిల్లాను నిద్రనుండి మేల్కొల్పి వారిని ప్రత్యేక రైలునందు రప్పించి ౨౮-౯-౧౯౨౧ ఆహ్వానముకాగానే ౨౯-౯-౨౧ ఆ జిల్లాధికారిచే ౧౦౮ సి. పి. సి. ప్రకారము సన్మానింపబడి ౧౪-౧౦-౧౯౨౧ నుండి ౧౩-౧౦-౧౯౨౨ వఱకు. ఒక వత్సరము సామాన్యఖైదు వేయగా సెక్యూరిటీ యియ్యక ధైర్యముగా చెఱసాలకు వెళ్లి అచ్చట అనగా శ్రీ కృష్ణజన్మస్థానములగు రాయవేలూరు, కడలూరు జైళ్లందు విశ్రాంతి పుచ్చుకొనుచు, శ్రీ భగవద్గీతకు పద్యకావ్యమును, రాఘవేంద్రశతకమును శ్రీ కృష్ణజన్మస్థానమను నవలయును వ్రాసి సురక్షితముగా నిల్లుచేరి యేమియు జంకక తిరిగి దేశసేవకు ధైర్యముతో నిలబడి పనిజేయుచున్నారు.

అయ్యంకి వేంకటరమణయ్యగారు:— వీరు బెజవాడ వాస్తవ్యులు. దేశసేవానిరతులు. ఆంధ్ర గ్రంథాలయాభివృద్ధికిని బాలభటోద్యమమునకును చాల పనిచేసిరి. గ్రంథాలయపత్రికను ముద్రాలయమును నెలకొల్పిరి. బెజవాడలో రామమోహన గ్రంథాలయమును గూర్చి చాల శ్రద్ధగా పనిచేయుచున్నారు.

బెల్లంకొండ రాఘవరావుగారు:—వీరు నర్సారావుపేట తాలూకా పమిడిపాడు గ్రహారీకులు. అసహాయోద్యమములో అద్భుతముగా పనిచేయుచున్న యువకులు.

గోగినేని, రంగనాయకులు చౌదరిగారు:—గుంటూరు జిల్లా నిడుబ్రోలుగ్రామవాస్తవ్యులు. వీరు 1920 సం॥ ఆగస్టునెలలో ఇంగ్లాండుదేశము వెళ్లిరి. అచట ఆక్సఫర్డ్ యూనివర్సిటీయందు విద్య నభ్యసించిరి. దేశసేవాకుతూహలులై మేంచెస్టర్ లివర్‌పూల్ మొదలగు పట్టణములకు వెళ్లి రాజకీయ, ఆర్థిక, పారిశ్రామికవిద్యలను చదువుచున్నారు. వీరు కొలదికాలములో మన హిందూదేశము రానున్నారు.

కల్లూరు సుబ్బరాయులుగారు:—వీరు అనంతపుర మండలమున అసహాయోద్యమము ప్రారంభించిన దాది కడుశ్రద్ధతో పనిచేసి రెండుసార్లు కారాగృహమునకు బోయివచ్చినవారలు. ఇప్పటికిని ప్రజాసేవ జేయుటకు సంసిద్ధులై కాంగ్రెసు ఆదేశానుసారము పనిజేయుచుండువారు.

దువ్వూరి బాలకృష్ణమూర్తిగారు:—వీరు గోదావరి మండలవాసులు. ఆంధ్రదేశమున వ్యవసాయశాఖలో డిప్యూటి డైరెక్టరుగ నుండి వ్యవసాయ విషయములకు తేటతెనుగులో కీర్తనల రూపమున ప్రచురించి రయితుల పురోభివృద్ధికి చాల పాటుపడినవారు. ప్రస్తుతము కోయంబుత్తూరు వ్యవసాయ కళాశాలలో వ్యవసాయశాస్త్రజ్ఞుడుగ బనిచేయుచున్నారు.

పత్రి అనంతరావుగారు:—వీరి వయస్సు 21 సంవత్సరములు. కాపురము గుంటూరుజిల్లా సాతులూరు. పొన్నూరులో 144 సెక్షను అతిక్రమించిన 10 మందిలో వీ రొకరు. 26-1-22 తారీకున గుంటూరులో వర్కింగు కమిటీ సభకు వెళ్లినపుడు అక్కడ వీరిని అరెస్టుచేసి ఆరాత్రి నర్సారావుపేట తీసికొనివచ్చి 27-1-22 తారీకున జామీనుకోరగా నియ్యనందున ఒకసంవత్సరము కఠినశిక్షను వీరు పొంది శిక్ష పూర్తిగా అనుభవించి వచ్చినారు.

గంపలగూడెంకుమారరాజా శ్రీ కోటగిరి వెంకటకృష్ణారావుగారు:—శ్రీవారు ఆంధ్రరాష్ట్రమున జమీందారులు. వెలమవారు. వీరు మాతృభాషా పాండిత్యసంపన్నులు. కవిపుంగవులు. నిరుపమానదేశసేవాధురీణులు. అసహాయోద్యమమహానాయకులు. దేశసేవకుగాను ప్రభుత్వ ప్రశంసను బడసి కృష్ణజన్మస్థానమున తప మొనర్చివచ్చి ద్విగుణీకృతోత్సాహముతో మరల దేశసేవ చేయుచున్నారు.

మఠం బాలసుబ్రహ్మణ్య గుప్తగారు:—వీరు ఆర్యవైశ్యులు. వీరి నిశ్చయస్వభావమును గంభీర వాగ్ధాటియు నిరుపమాన రాజభక్తియు సుప్రసిద్ధములు. వీరు కృష్ణజన్మస్థానమున కేగిరి.

శ్రీ జగన్నాథ భూపతి దేవవర్మగారు:— శ్రీవారు వడ్డాది రాజ్యాధిపతులగు శ్రీ విజయ వీరప్రతాప వీరవర వీర శ్రీ జగన్నాథభూపతి దేవవర్మ మహారాజుంగారి పౌత్రులు. శ్రీ గోపాల భూపతిదేవవర్మ గారి జ్యేష్ఠపుత్రులు. విశాఖపట్టణముజిల్లా మాడుగుల నివాసులు. వీరికి సంస్కృతము, ఆంధ్రము, ఒరియా, ఉరుదు భాషలలో గొప్ప పాండిత్యముగలదు. జగన్నాథభూపతీయంబను అశ్వలక్షణమును, వ్యాయామశాస్త్రమును గద్యరూపమున రచించిరి. వైద్యము, అథర్వణవేదము, మంత్రప్రయోగవిధానము, గారుడము, శిల్పశాస్త్రము, ద్వాత్రింశత్యాయుధప్రయోగసరణి, నాళికాస్త్రప్రయోగము, అగ్నిబాణవిద్య, మల్లవిద్య, వ్యాయామక్రీడ, మొదలగువిద్యల నభ్యసించిరి. మాడుగుల ఫిర్కాసంఘమునకు వీ రధ్యక్షులు. దేశభక్తుడను మహావీరుడు (‘వారియల్ పేట్రియట్’) అని స్వరాజ్యపత్రికచే బహూకరింపబడిరి.

వైద్యరత్న గూడూరు వేంకటశేషకవిగారు: గుంటూరు మండలములోని వేజండ్ల గ్రామవాసులు. శైవబ్రాహ్మణులు. వీరికి ఆయుర్వేదమందపారమైన పాండిత్యము గలదు. అనేకులు వీరి యౌషధాలయమందు తీఱనివ్యాధులను మాన్పుకొని ఆరోగ్యవంతు లయిరి, అనుచుండిరి. మరియు వీరు సుప్రసిద్ధాంధ్రపండితులు. వీరు కొన్ని నాటకముల రచించిరి. వీరి కథారసము చాల రసవంతముగ నుండును.

ఇట్టికాల సూర్యనారాయణగారు:—తెనాలిలో ప్లీడరుగా నుండి, మహాత్మునిసందేశానుసారము 1921 సం॥రపు ప్రారంభ

మందు వృత్తిని వదలివైచి, కాంగ్రెసు ప్రచారము చేయుచుండిరి. పన్నుల నిరాకరణ సందర్భమున 2-2-22 లగాయితు 1-8-22 వఱకు జామీను శిక్షనుక్రింద విడిఖైదు విధింపబడిరి. వీరు తెనాలిజాతీయవిద్యాలయమునకు కార్యదర్శిగా నుండి పనిచేయుచున్నారు.

దోమా వేంకటస్వామిగుప్త గారు:—వీరు వైశ్యులు శతావధానులు. చాల పతకములను బడసిరి.

భట్టిప్రోలు సూర్యప్రకాశరావు గారు:—వీరు అసహాయోద్యమము నవలంబించిన ఆంధ్ర ప్రముఖులు. ఉద్యమమును గుఱించి వీరు రాష్ట్రమునం దంతటను సంచరించి గంభీరోపన్యాసముల నొసంగి ప్రభుత్వమువారి దృష్టి నాకర్షించి శ్రీ కృష్ణజన్మస్థానమున కేగిరి.

శ్రీ కట్టికనేని కళ్యాణరావుగారు:—వీరు వెలమవారు, జమీందారులు. దేశసేవానిరతులు. అసహాయోద్యమము నవలంబించి దీక్షతో పనిచేయుచున్నారు.

విద్వాన్. కే. శేషశాస్త్రిగారు:—వీరు ఆఖిల ఆంధ్ర వైద్యసమ్మేళనాధ్యక్షులు. ఆయుర్వేదరత్న, విద్వాన్. ఎ. వి. ఎస్. గారు. ఆయుర్వేద కలానిభూషణేత్యాది బిరుదములు గలవారు, శృంగేరి.

ప్రొఫెసర్ బెల్లూరి నరసింగరావు హనుమద్భక్త గారు:—వీరు మాధ్వులు. ఈయన బొబ్బిలి హైస్కూలులో వ్యాయామోపాధ్యాయులు. వాయునిరోధముచేసి మహాకష్టసాధ్యము లగు పనులను చూపుదురు. ప్రత్యవయవమును కదలించుశక్తి గలదు. ప్రతి కండరమును నడిపించుశక్తి గలిగియున్నారు

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారు:—వీరు తిరుపతి వేంకటకవు లను పేరితో అత్యధికవిఖ్యాతి వహించి తొలుదొలుత ఆంధ్రరాష్ట్రమున తమ నిరర్గళ ఆశుధారావాహినిని ప్రవహింపజేసిన కవివృషభులలో నొక్కరు. భారతామ్నాయమునంతను దృశ్యప్రబంధములుగా రచించిరి. పెక్కుగ్రంథరాజముల రచించిరి. కింకవీంద్రఘటాపంచాననాది పెక్కుబిరుదములను గడించిరి.

కాశీ కృష్ణాచార్యులుగారు:—వీరు మాధ్వ లనబడు సద్వైష్ణవులు. గొప్పవిద్వాంసులు. ఉభయభాషాకోవిదులు. మహాకవులు. పెక్కుగ్రంథములను వ్రాసిరి. శతావధానులు. గుంటూరువాస్తవ్యులు.

కోలాచలం సీతారామయ్యగారు:—వీరు కృష్ణామండలమందలి ఉయ్యూరు గ్రామవాసవ్యులు. బ్రాహ్మణులు. పండితకుటుంబమువారు. మహావ్యాఖ్యాత యని పేరొందిన మహామహోపాధ్యాయ మల్లినాథసూరివంశీయులు. బందరు పాఠశాలయందు మెట్రిక్యులేషన్ చదివిరి. అనంతరము కొంత కాలము మదనపల్లి కళాశాలయందును, అడయారు జాతీయవిద్యాలయమందును శ్రీమతి అనిబిసెంటమ్మగారి విద్యార్థివేతనముతో బి యస్. సి అను పట్టమును బడసిరి. పిమ్మట అమెరికా సంయుక్తరాష్ట్రములందలి 'చికాగో' నగర విశ్వవిద్యాలయమున ప్రవేశించిరి. వీరు ప్రవేశించి విద్యాభ్యాసము మొదలుపెట్టిన కొలదిమాసములలోనె, చికాగో నగరమందలి గొప్పగొప్ప దైనికపత్రికలు, వీరి బుద్ధికుశలతను ప్రశంసించినవి.

పులవర్తి వేంకట్రాయశర్మగారు:—వీరు అండ్రంగి గ్రామవాస్తవ్యులు. అండ్రంగి గ్రామచరిత్రాగ్రంథకర్తలు. అండ్రంగిస్వవృద్ధి సంఘ కార్యదర్శులు. అండ్రంగి పరపతిసంఘాధ్యక్షులు. శ్రీ వేంకట కృష్ణ పుస్తకభాండాగార కార్యదర్శులు. అండ్రంగి గ్రామ కాంగ్రెసు సంఘ కార్యదర్శులు. శ్రీ గోదావరిజిల్లా కాంగ్రెసుసంఘసభ్యులు. ఆయుర్వేదవైద్యులు.

కళా. వేంకటరావుగారు, బి. ఏ:—(గుజరాతువిద్యాపీఠము) కోన సీమవాస్తవ్యులు. వయస్సు 23. తాలూకాలో వీరికి మంచి గౌరవమును పలుకుబడియు గలవు. పిన్ననాటినుండియు జాతీయోద్యమములో పనిచేసికొనుచున్నారు. విజయనగరములో "స్వసంఘ" కార్యదర్శిగా నుండి చాలపాటుపడి పనిచేసిరి. మ్యునిసిపలు ఎన్నికలలో పాల్గొని మంచి ప్రతిభ గడించిరి. ఆంధ్రవిద్యార్థిమహాసభవారి వక్తృత్వ పోటీలో ప్రథమబహుమతిగా బంగారు పతకము సంపా కాంగ్రెసు ఆజ్ఞప్రకారము బందరు నోబిలుకళాశాలనుండి. బి. ఏ. క్లి యరు క్లాసు వదలివేసి, నాటినుండియు గోదావరిజిల్లాలో విరివిగా ప్రచారము సల్పిరి. మంచిరాజకీయశాస్త్రపరిజ్ఞానము కలదు. పన్ను నీయవల దని బోధించినందులకు ఒక సంవత్సరము కఠినశిక్ష ననుభవించి 16-12-22 తేదిని బయటకు వచ్చిరి. ద్విగుణీకృతోత్సాహముతో పనిచేయుచున్నారు.

ఆత్మకూరి గోవిందాచార్యులుగారు:—వీరు యవాదులు. ఆంధ్రప్రముఖులలో నొకరు. హూణ సంస్కృత విద్య నభ్యసించిరి. ఆంధ్రవిద్యాపారంగతులు. అవధానులు, పశ్చిమగోదావరిజిల్లాయందు వీరు ప్రబోధము గావింపని పల్లె యొకటియైన లే తాము నిరంతరాయమానముగ చేయుంబవల్ల జిల్లాయందు గా ప్రబోధమునకు ప్రభుత్వమువారిచే నొక సంవత్సరము కఠినశి 31-1-1922వ తేదీని బహుమానము పొందిరి. అసామాన్యదేశభక్తి అనుపమానాత్మబలసంపత్తితో కారాగారమున ప్రాణాపాయస్థితి మిదిమాసములు ప్రభుత్వమునకు జామీనొసంగక శయ్యాగతులై మాంసాదుల నర్పించి శల్యగతప్రాణులై ప్రభుత్వమువారిచే కడ చెఱనుండి విడుదలచేయబడినధీరస్వాంతులు. శాంతమూర్తులు. మహా నియందును అసహాయోద్యమమందును వీరికి నిరుపమాన గాఢవిశ్వాస గలదు. వీరు మహాత్ముని యుద్యమమును సక్రమమార్గంబున నడిపించు నాయకులు.

కాళ్లకూరి-నృసింహంగారు:— వీరు ఆర్వేలనియోగి బ్రాహ్మణులు. వయసు సుమారు 52. కృష్ణాజిల్లా భీమవరంతాలూకా కోపల్లెగ్రామవాస్తవ్యులు. 1881లో కరిణీకమును ప్రారంభించిరి. వీరి కా గ్లభాష రాకపోయినను పల్లెటూరివారి అభివృద్ధికై మొదటినుండియు పనిచేయుచున్నారు. తాలూకాలో గ్రంథాలయములను గ్రామసభ ములను 1890 మొదలు స్థాపించి కీ॥ శే॥ గంజాం వేంకటరత్నంపంతులు (కాకినాడ, డాక్టరు బి. పట్టాభిసీతారామయ్యగారి మామగారు)గారి రాజకీయరంగమునకుదించి గోదావరిజిల్లాసంఘము సేర్పఱచిరి. చాలసా కాంగ్రెసుసభలకు వెళ్లిరి. 30 ఏండ్ల క్రితమే కరణములసంఘము స్థాప చిరి వీరు రాజకీయరంగమున పనిచేయగూడదని కలక్టరు వ్రాయగా 1900 సంవత్సరమున కరిణీకమును వదలివేసిరి. తదాదిగా నేటివరకు దేశసేవ చేయుచున్నారు. వీరి కసహాయోద్యమముపట్ల సధికమగు సా భూతి కలదు.

Printed and Published By K. NAGESWARA RAO, at the Andhra Patrika Press, No. 7, Thumbuchetty Street, G. T. Madras.



Mylapore Ladies' Recreation Club   స్త్రీలసభ సాంవత్సరికోత్సవము - మైలాపూరు

శ్రీ క్రియాశక్తి యొడయరు ధర్మగ్రంథాలయము - ధర్మవరము

The Ramakrishna Students' Home, Mylapore



రామకృష్ణవిద్యార్థిగృహము - మైలాపూరు

AMRUTANJAN
A SOVEREIGN REMEDY
AMRUTANJAN
Best Indian Pain Balm
Amrutanjan Depot
BOMBAY

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

అన్నిచోట్లను విక్రయింపబడును

AMRUTANJAN
A SOVEREIGN REMEDY
AMRUTANJAN
Best Indian Pain Balm
Amrutanjan Depot
BOMBAY

AMRUTANJAN DEPOT
BOMBAY

SOLD EVERYWHERE

AMRUTANJAN

(THE BEST INDIAN PAIN BALM)

AMRUTANJAN DEPOT, BOMBAY & MADRAS.



ఉగాదిసంచిక

ఆంధ్రపత్రిక

ANDHRAPATRIKA

REGISTERED No. M. 1092.

1924-25

PRINTED AND PUBLISHED BY
K. Nageswara Rao, Proprietor, Andhra Patrika Press
6 & 7, Thumbu Chetty Street, George Town, Madras.

MAHATMA GANDHI



మహాత్మా గాంధి

విషయానుక్రమణిక

ముఖపత్రము—విషయసూచిక - పంచాంగము 1-32
ప్రస్తావన—పత్రికాధిపతులు 33-43
గాంధిమహాత్ముని నిర్బంధ విమోచనము 44
విహంగవిమానము—వేంకట పార్వతీశ్వరకవులు 45-48
వందనము—(పద్యములు) వేంకటపార్వతీశ్వరకవులు 49
రక్తాక్షి—(పద్యములు) బుర్రా బాలకృష్ణశాస్త్రిగారు 50-51
గాంధిమహాశయప్రశంస—(పద్యములు) గార్లదిన్న సుబ్బారావుగారు 52
సాహిత్యవిమర్శనస్వభావము—సేపూరి లక్ష్మీనరసయ్యగారు ఎం. ఏ. 53-58
ఆశంసము—(పద్యములు) వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 59
ఉచితవేషము—క్రొత్తపల్లి సూర్యరావుగారు 60-66
అన్యాపదేశము—(పద్యములు) మక్కపాటి వేంకటరత్నముగారు 66
పెద్దనార్యునియుదంతము—మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు 67-70
తిక్కనసోమయాజిస్తుతి—(పద్యములు) పొన్నలూరి సూర్యనారాయణశర్మగారు 71
ఆత్మశక్తులు—ఆర్య సుఖదేవవర్మగారు 72-73
శ్రీకృష్ణదేవరాయలు—(పద్యములు) జంధ్యాల వేంకటశివకవులు 74
ఆంధ్ర సారస్వతము - హాస్యరసము—ఆంధ్ర శేషగిరిరావుగారు 75-80
వేణువు—(పద్యములు) శృంగారకవి సర్వారాయడుగారు 80
వసుచరిత్రము - చంద్రికాపరిణయముల కథావస్తునిర్మాణము—శ్రీ శేషాద్రిరమణకవులు 81-89
కావ్యరచన—(పద్యములు) తాపీ ధర్మారావుపంతులుగారు బి. ఏ. 90
చైత్యన్యస్వరూపసిద్ధాంతములు—పారనంది జగన్నాథస్వామిగారు ఎం. ఏ., ఎల్. టి. 91-93
ప్రబోధము—(పద్యములు) వేంకట శేషేశ్వరులు 94
ధర్మశాస్త్రము - మహామహేంద్రజాలము—పారనంది రామశాస్త్రిగారు 95-96
విశిష్టాద్వైతసిద్ధాన్తము—మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు 97-107
మకరసంక్రమణము—(పద్యములు) వడ్డాది సుబ్బారాయుడుగారు 107
నన్నయభారతమందలిఛందోవిషయములు—గిడుగు వేంకటసీతాపతిగారు బి. ఏ. యల్. టి. 108-117
ఈశ్వరప్రార్థనము—(పద్యములు) గోదావరి సత్యనారాయణగారు బి. ఏ. 117
వృత్తములు - మనుష్యులు—పార్నంది సత్యనారాయణమూర్తిగారు 118-120
3౮ వ దేశీయమహాజనసభ - కాకినాడ—ఆహ్వానసంఘాధ్యక్షులగు కొండ వెంకటప్పయ్యపంతులుగారి స్వాగతోపన్యాసము 121-126
,, మౌలానామహమ్మదాలీగారి అధ్యక్షకోపన్యాసము 126-176
,, తీర్మానములు 177-179
అఖిలభారతఖద్దరుప్రదర్శనప్రారంభోత్సవము - కాకినాడ—ఆచార్య ప్రఫుల్లచంద్ర రేగారి యుపన్యాసము ... 180-186
అఖిలభారతస్వచ్ఛందసేవకులమహాసభ - కాకినాడ—శ్రీయుత జవహరి లాలు నెహ్రూగారి యుపోద్ఘాతనము ... 186
అఖిలభారతహిందీసాహిత్యసమ్మేళనము—కాకినాడ, శ్రీయుత కాశీనాధుని నాగేశ్వరరావుగారి యాహ్వానసంఘాధ్యక్షకోపన్యాసము 187-188
,, శ్రీయుత బాబురాజేంద్రప్రసాదుగారి అధ్యక్షకోపన్యాసమునందలి భాగములు 189-191
అఖిలభారతకిలాఫతుమహాసభ - కాకినాడ—మౌలానా షౌకతాలీగారి అధ్యక్షకోపన్యాసము 191-192
యావద్భారతగ్రంథాలయమహాసభ - కాకినాడ—శ్రీయుత జయకరుగారి అధ్యక్షకోపన్యాసము 192
భారతదేశీయసంఘసంస్కరణమహాసభ - కాకినాడ—సర్ టి. సదాశివయ్యరుగారి అధ్యక్షకోపన్యాసములోని భాగములు 193-199

అఖిలభారతవిద్యార్థిమహాసభ - కాకినాడ—శ్రీయుత దేశబంధు చిత్తరంజనదాసుగారి అధ్యక్షకోపన్యాసము ... 199
అఖిలభారతఐచ్ఛికభటప్రథమమహాసభ - కాకినాడ—శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి అధ్యక్షకోపన్యాసము 200-?
అఖిలభారతగ్రంథాలయప్రదర్శనము - కాకినాడ—శ్రీయుత న్యాపతి సుబ్బారావుపంతులుగారి అధ్యక్షకోపన్యాసము
అఖిలభారతవిశ్వకర్మమహాసభ - కాకినాడ ... ... 202-..
అఖిలభారతమహిళామహాసభ - కాకినాడ—మాతా కస్తూరిబాయి గాంధిగారి అధ్యక్షకోపన్యాసము 204-205
ఆంధ్రభజగోవిందము—(పద్యములు) బాలకవి తుమ్మల సీతారామమూర్తిచౌదరిగారు 205-206
మహాకవి రవీంద్రుడు—తణికెళ్ల వీరభద్రుడుగారు ఎం. ఏ. 207-208
దేవాలయములు, దేవస్థానపు స్కీము—నల్లూరి సూర్యనారాయణరావుగారు 209-216
అశ్రుపాతము—(పద్యములు) జంధ్యాల వేంకటశివకవులు 217-220
గీర్వాణభాషాప్రచారము—మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు 220
స్వప్నలోకము—(పద్యము) చింతలపూడి శేషగిరిరావుగారు 221-224
కుబేరలక్ష్మి—కనుపర్తి వరలక్ష్మమ్మగారు 225-226
శరద్రాత్రి - నాయకాన్వేషణము—(పద్యములు) కొణిదెన బాలకృష్ణయ్యగారు 227-232
వేమన—కాలనిర్ణయము—బండారు తమ్మయ్యగారు 233-234
పసిరిమొగ్గలు—(గేయము) అడివి బాపిరాజుగారు 235-239
కవితాస్వరూపము—యనమండ్ర నారాయణమూర్తిగారు బి. ఏ. 239
రాటము—(పద్యములు) భూతపురి నారాయణస్వామిగారు 240-242
డా. ఆచార్య పప్పు పార్వతీశంగారు ఎం. ఏ., శ్రీగాంధిఆంధ్రజాతీయమహావిద్యాలయము—ఏలూరు 243
ఆనందము—పొక్కులూరి లక్ష్మీనారాయణగారు 244-248
బ్రహ్మచర్యము—(పద్యములు) కొట్టావులపల్లి రామమూర్తిగారు 249-250
మనుచరిత్రము - స్ఖాలిత్యములు—యడ్లపాటి వేంకటసుబ్బారావుగారు 250
పరిణామగీతి—(పద్యములు) తురగా వేంకటరామయ్యగారు 251-253
అథర్వణవేదము—యన్. కే. వేంకటేశంగారు ఎం. ఏ., ఎల్. టి. 253
దివ్యగానము—(పద్యములు) సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు 254-255
నాగార్జునాచార్యుడు—దువ్వూరి జగన్నాథశర్మగారు 256-257
మాలాపంచరత్నాలు—(పద్యములు) మంగిపూడి వేంకటశర్మగారు 258-260
రాజ్యాంగతంత్రమున పక్షాభిమానము—అత్తిలి సూర్యనారాయణగారు 260
ఉషఃప్రబోధము—(పద్యములు) పెనుమర్తి వేంకటరత్నంగారు 261-264
శాసనావళి—సి. ఆర్. కృష్ణమాచార్యులుగారు 265
భీష్ముడు (౧) బ్రాహ్మణయోధుడు(౨)—(పద్యములు) వెలగపూడి దాసయ్యచౌదరిగారు 266-269
ప్రాచీనభారతసమరతంత్రము—డి. యన్. శర్మగారు 270-271
శ్రీరామస్మరణామృతము—(పద్యములు) జనమంచి సీతారామస్వామిగారు 272-273
శిశుక్రీడాపరత్వము—కొప్పర్తి నారాయణమూర్తిగారు బి. ఏ., ఎల్. టి., సాహితీసమితిసభ్యుడు 274
వర్షము—(పద్యములు) శృంగారకవి సర్వారాయడుగారు 275-277
వర్ణవికాసము—చిల్లరిగె శ్రీనివాసరావుగారు 278
స్మరణ—శ్రీమాన్ బాలకవి ధూపాటికొండమాచార్యులుగారు 280-282
జాత్యభిమానము—కొండిపర్తి వీరభద్రాచార్యులుగారు 283
శారదాతారావళి—విద్వాన్ కట్టి కామేశ్వరశాస్త్రిగారు 284-285
భక్తిమార్గము—వారణాసి లక్ష్మీనారాయణశాస్త్రిగారు 286-287
యజ్ఞములు—వెదురుమూడి రామలక్ష్మీనరసింహారావుపంతులుగారు బి. ఏ. 288-289
ఉంటరికాపుకన్నె (గేయము)—అధికార్ల సూర్యనారాయణరావుగారు బి. ఏ., బి. యల్. 290

వైద్యగ్రంథములు—ఒకభిషగ్వరుఁడు 291-292
కాలధిక్కృతి—(పద్యములు) నోరి నృసింహశాస్త్రి బి. ఏ., సాహితీసమితిసభ్యుఁడు 293
రసము - రసాయనము—కామఋషి మృత్యుంజయశర్మగారు 294-297
కాకినాడ - కాంగ్రెసునం దెత్తిన యఖిలభారతీయస్వరాజ్యపతాకము—(పద్యములు) చాగంటి విశ్వపతిశాస్త్రిగారు ... 297
ఇంపీరియల్ ప్రిఫరెన్సు - భారతదేశమునకు లాభకరమా?—కందుకూరి ఈశ్వరదత్తుగారు బి. ఏ. 298-300
ఆయుర్వేదసంస్కరణము—ముదిగొండ బుచ్చయ్యలింగశాస్త్రిగారు 301-304
కాలప్రభావము—దుర్గమహాంతి సీతారామశర్మగారు 304
ఆరోగ్యసాధన—బొల్లాప్రగడ సుందరగోపాలరావుగారు 305-306
చిత్రపటములవివరణము 306-308
ప్రకటనలు ... ...

చిత్రపటములవిషయానుక్రమణిక

మహాత్మ గాంధి - రంగులచిత్రపటము.

"జెండా" ఊరేగింపు, కాకినాడ; గాంధినగరము, కాకినాడ; ౩౮ వ జాతీయమహాసభ - సింహద్వారము, కాకినాడ. ౧

దేశీయమహాసభాస్వచ్ఛందసేవకులు, కాకినాడ; శ్రీమతికస్తూరి బాయి గాంధిగారియుపన్యాసము, కాకినాడ; ఖిలాఫతుమహాసభామంటపము, కాకినాడ; ౩౮ వ జాతీయమహాసభ- ఖద్దరుగుడారము, కాకినాడ. ౨

ఆదిమాంధ్రులభజనసంకీర్తనము, కాకినాడ; గాంధినగరము, కాకినాడ; హిందూస్థానసేవాదళసభ్యులు, కాకినాడ; ౩౮ వ జాతీయసభాయువతీసేవాబృందము, కాకినాడ. ౩

స్వరాజ్యధ్వజారోహణము, 'కాకినాడ; దేశీయమహాసభమందిరము, కాకినాడ; ఖద్దరు నిర్మాణవిధానము బొంతలకోడూరు నంపలి ఖాది ఆశ్రమనివాసులప్రదర్శనము, కాకినాడ; బందరు ఆంధ్రజాతీయకళాశాలవారి పారిశ్రామికప్రదర్శనము, కాకినాడకాంగ్రెసు. ౪

స్టాన్లి బాల్డ్విను గారు (వెనుకటి ప్రధానమంత్రి); రామ్సేమాక్డనాల్డుగారు, (ఆంగ్లదేశ ప్రధానమంత్రి); డబ్ల్యు. ఆడమ్సను, స్కాట్లెండు సెక్రెటరి; హెచ్. హెచ్. స్లిస్సరు, సొలిసిటరుజనరలు; జె. ఆర్. క్లిన్సు, కామన్సు సభోపనాయకుడు; నీలుబక్సుటను, బ్రిటిషు వ్యవసాయమంత్రి; వి. హార్టుషారన్, బ్రిటీషు పోస్టుమాస్టరుజనరలు; పి. హేస్టింగ్సు, అట్టర్నీజనరలు; ఫిలిప్ స్నోడను, బ్రిటీషు ప్రభుత్వకోశాధికారి; ఆర్థరు హెండరుసను, హోం సెక్రెటరీ; లార్డు షెమ్సుఫర్డు, నౌకాదళాధిపతి; పారమూరు ప్రభువు, కౌన్సిలు ప్రెసిడెంటు; జె. హెచ్. థామసు, కాలనీలమంత్రి; హాల్డేను ప్రభువు, లార్డు ఛాన్సలరు. ౫

ఆంధ్రయువజనసంఘము, ద్వితీయవార్షికోత్సవము, ఖరగపురము; శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయము, హైదరాబాదు; శ్రీగాంధి జాతీయవిద్యాలయోపాధ్యాయులు, ఏలూరు, శ్రీయుత ఆచార్యగిద్వానిగారు. ౬

శ్రీగాంధి ఆంధ్రజాతీయవిద్యాలయవ్యాయామశాల, ఏలూరు; శ్రీగాంధి ఆంధ్రజాతీయవిద్యాలయములోని విద్యార్థులు, ఏలూరు; శ్రీగాంధిఆంధ్రజాతీయవిద్యాలయము, ఆయుర్వేదౌషధశాల, ఏలూరు; నారాయణవరం బోర్డుస్కూలు, బాలబాలికలు, ఉపాధ్యాయులు; శ్రీగాంధిఆంధ్రజాతీయవిద్యాలయకర్మాగారము, ఏలూరు. ౭

దేశీయమహాసభాధ్యక్షుని ఊరేగింపు, కాకినాడ; ఆదిమాంధ్రుల ఖాదినేతపరిశ్రమము, కాకినాడకాంగ్రెసు ఖాదిప్రదర్శనము; హిందీమహాసభ - కాకినాడ. ౮

శ్రీయుత జయంతికామేశంపంతులుగారు; శ్రీయుత పరమాత్ముని నరసింహయ్యగారు బి. ఏ., బి. యల్, ౧౪ వ నియోగిమహాజనసభాగ్రాసనాధిపతి; శ్రీయుత కరవదిరామకృష్ణరావుగారు;బి.ఏ.; కీ. శే. బ్రహ్మశ్రీ కొట్ర లక్ష్మినారాయణశాస్త్రిగారు; కీ. శే. ముత్తరాజు సుబ్బారావుపంతులుగారు; ఆంధ్రవిద్యావాచస్పతి, కావ్యనిధి, బ్రహ్మశ్రీ కొట్ర శ్యామలకామశాస్త్రిగారు; శ్రీయుత నేపూరి లక్ష్మీనరసయ్యగారు, ఎం. ఏ., ఆంధ్రపద్మశాలి; శ్రీయుత దుగ్గిరాల రాధాకృష్ణమూర్తిగారు; శ్రీయుత జే. వి. కృష్ణారావుగారు; శ్రీయుత జే. వి. నారాయణగారు; శ్రీయుత సముద్రాల వేంకటరామాచారిగారు; శ్రీయుత మొటపర్తి వేంకటనారాయణగారు. ౯

సర్. డి. యం. దలాలుగారు, ఇండియా హైకమిషనరు; సిడ్నీ వెబ్బుగారు; లెఫ్టినెంటు కర్నల్ వైకౌంటు గోషన్గారు; నూతన

మద్రాసు గవర్నరు; కీ. శే. లెనినుగారు- రష్యానాయకుడు; గతిం చిన మాక్డొనాల్డుసతి; ముస్తాఫా కెమల్ పాషా, సతీమణి; చిచరన్, రష్యాజనరల్; ౧౦

శ్రీయుత వాసిరెడ్డివేంకటసుబ్బదాసుగారు; శ్రీయుత సూర్య దేవర సంజీవరాయణంగారు; కీ. శే. కావ్యనిధి చెలికాని లచ్చారావు గారు; కీ. శే. పండిత వంగూరి సుబ్బారావుగారు; కలకత్తా విద్యా ర్థులు; శ్రీయుత సబ్బారపు అప్పలస్వామిగారు; శ్రీయుత కాం డ్రేగుల రామచంద్రరావు , కాంగ్రెసుపత్రికాసంపాదకులు. ౧౧

కీ. శే. ముత్త జు శివకామయ్యగారు బి. ఏ., యల్. టి; శ్రీయుత బుద్ధరా అచ్యుతరామరాజుగారు; శ్రీయుత అన్సారల్ జమాన్ గారు; శ్రీ యుత దేశముఖ; శ్రీయుత మోహనలాల్ పాం డ్యాగారు; శ్రీయుత మాలానా సయ్యద్ మవులా సాహెబ్; శ్రీయుత సుందరలాలుజీ; శ్రీయుత దండు నారాయణరాజుగారు, బి. ఏ., బి. యల్; శ్రీయుత వల్లభబాయిపటేలుగారు; శ్రీయుత పండిత సంతానముగారు; శ్రీయుత డాక్టరు వరదరాజులునాయుడు గారు; శ్రీయుత ఆచార్య గిద్వానీగారు. ౧౨

మాలానామహమ్మదాలీ; దేశభక్త కొండ వేంకటప్పయ్యపం తులుగారు; శ్రీయుత బులుసు సాంబమూర్తిగారు; మాలానా షౌక తాలీ. ౧౩

నాగపూరు స్వరాజ్యపతాకసంరంభము; స్వరాజ్యపతాక యోధులు, నాగపురము విజయానంతరము. ౧౪

శ్రీశారదాసమాజ చతుర్థవార్షికోత్సవము, సమాజభవన శంకు స్థాపనము, 1923, అనంతపురము; శారదానికేతనము బాలికలు నూలు వడుకుట, శారదానికేతనము బాలికలు, కుట్టుపనిచేయుట, గుంటూరు; ప్రథమకవి పుస్తకభాండాగారము, 1924, గాంధిఆశ్రమము, వేముల వాడ; గోపాలకృష్ణ పుస్తకభాండాగారము, ఒంగోలు; వేంకటేశ్వర ఆయుర్వేదకళాశాల, బెజవాడ. ౧౫

శ్రీయుత లక్ష్మణసింగుగారు; శ్రీమతి సుభద్రాదేవిగారు; డాక్టరు సయ్యదుమహమ్మదుగారు; డాక్టరు హార్డికరుగారు; శ్రీయు తులు: హాంబల్ కర్ గారు, హార్వేగారు, జయేంద్రప్రసాదుగారు; శ్రీయుత గాంధిదాసు కాళ్లకూరి కృష్ణమూర్తిగారు; శ్రీయుత మోతీ లాల్ ఘోషుగారు, శ్రీయుత నోరిరామశాస్త్రిలుగారు; శ్రీ సీతారా మాంజనేయ నాటక సమాజ సభ్యులు, ఏలూరు; ౧౬

హిందీబాలికాపాఠశాల, కాకినాడ; హిందీబాలికాపాఠశాల, శ్రీమతి కస్తూరిబాయిగారు, కాకినాడ; గ్రంథాలయమహాసభ, కాకినాడ. ౧౭

శ్రీ బాలసరస్వతీ ఆంధ్రభాషానిలయము, చామర్, గోలిగుడ, హైదరాబాదు; ఆంధ్రవిద్యార్థులు, 1923—24, పచ్చయప్పహాస్టలు, చెన్నపురి, కాంగ్రెసు వైద్యాలయము, కాకినాడ. బొంబాయిజాతీయ వైద్యకళాశాల, కాకినాడ; నాగపురమునకు వెళ్లిన ఏలూరుసత్యా గ్రహులు; ౧౮

ఆంధ్రపత్రికా కార్యాలయమున దొరకు అమూల్యగ్రంథములు
సత్యవత్యుపాఖ్యానము—పద్యకావ్యము. కవిత్వము కడురసవంతమై ముద్దులుమూట గట్టుచున్నది. కల్పనలు మెండు. 1.0.0
ఈగ్రంథమును జేపట్టిన పాఠకుల కొకపద్యమేని వదల మది జనింపదు 0.4.0
శ్రీ గురుబోధామృతము అను వేదసారగ్రంథము. భక్తిపాటలు, శ్రీమతి కట్టమంచి తిరుమలమ్మ వ్రాసినది. 0.12.0
తత్సమచంద్రిక వెల 1.0.0 | సటీక ఆంధ్రశబ్దచింతామణి 2.4.0
తిలక్ మహాశయుని జీవితము సంపూర్ణోపన్యాసములు—(మా. సత్యనారాయణశాస్త్రి విరచితములు) 0.6.0
హిందీబాలశిక్ష (తెనుగు తెలిసినవారందఱు స్వయముగా హిందీనేర్చుకొనుటకు అనుకూలమగునట్లువ్రాయబడినది. 0.6.0
హిందీ మొదటివాచకము ,, వెల 0.8.0
హిందీ తెలుగు పాకెట్టు డిక్షనరీ వెల 1.0.0 | సంగీతశమంతకమణి
ఆంధ్రోద్యమము—మొదటి అయిదు ఆంధ్రమహాజనసభల ఆహ్వానసంఘాధ్యక్ష అధ్యక్షోపన్యాసములు తీర్మాన 1.8.0
ములు చిత్రపటములు కలిగినది. 0.4.0
శ్రీరామవిజయం నాటకము 0.8.0 | శారదాంబ-స్త్రీధర్మబోధి నాటకము 1.4.0
ఆరాధనవిధి 0.4.0 | ఆత్మజిజ్ఞాసాసంఘము 0.8.0 | శబ్దకౌముది 1.0.0
శ్యామాసుందరము—(రంపయుద్ధమునకు సంబంధించిన నవల) 0.12.0
నవచోళచరిత్ర—తొమ్మండ్రు శైవభక్తుల కథలు గలది ద్విపద 1.8.0
మనశ్శరీరములపై పరిసరముల ప్రభావము 0.12.0 కవిత్వతత్త్వ విచారము
పోస్టు. ఖర్చులు ప్రత్యేకము ఆంధ్రపత్రికా కార్యాలయము,
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

శ్రీ శివాభ్యాం నమః

శ్రీరక్తాక్షి సంవత్సర సిద్ధాన్త పంచాంగం

శ్లో॥ శ్రీకల్యాణగుణావహం రిపుహరం దుస్స్వప్నదోషాపహం । గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదానతుల్యం నృణాం ।
ఆయుర్వృద్ధిద ముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం । నానాకర్మసుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్॥

ఆంధ్రపత్రిక

దినపత్రిక

చందా సం॥కు	రు. 24-0-0
,, 6 నెలలకు	,, 12-0-0
,, 3 ,,	,, 6-4-0
,, 1 ,,	,, 2-2-0

వారపత్రిక

చందా సం॥కు	రు. 4-0-0
సంచిక సహా	,, 5-0-0
ప్రత్యేకసంచిక	,, 2-0-0

అమృతాంజనము

లోకప్రసిద్ధి జెందిన
దివ్యామృతము.
సకలవిధములైన
తలనొప్పుల మాన్పును.
శరీరమున కలుగు అన్ని
నొప్పులకు సంజీవివంటిది.
అన్ని మందులదుకాణముల
లోను దొరకగలదు.
నెల బుడ్డి 1-కి రు. 0-10-0

ఈ పంచాంగము
శ్రౌతశైవమార్గప్రవర్తకులును జ్యోస్యుల వంశార్ణవ పూర్ణశశాంకులు నగు
బ్రహ్మశ్రీ మల్లయారాధ్యులవారి పుత్త్రులును - బ్రహ్మశ్రీ, కుప్పా వేంకటకృష్ణశాస్త్రిగారు,
యీ. నాగేశ్వరశాస్త్రులవారి ప్రియశిష్యులును నగు
కనకయ్యాసిద్ధాంతిగారిచే గణింపబడి
ఆంధ్రపత్త్రికా ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

ఫలితాంశము

ఈ సంవత్సర చైత్ర వైశాఖమాసములయందు అచ్చటచ్చట ఖండవృష్టియు గాడ్పులును కలుగును. జ్యేష్ఠాషాఢ మాసములయందు అత్యంతవాయువులతో కూడిన యెండలుకలిగి కించిత్సస్యోపయోగ వర్షము కలుగును. శ్రావణ భాద్రపదములయందు కొన్ని స్థలములయందు మధ్యవృష్టియు కొన్నిస్థలములయందు సువృష్టియు కలుగును. ఆశ్వీజ కార్తీకములయందు సస్యోపయుక్త సువృష్టియు కలుగును. పశునాయకుడు బలరాముడు అగుటచే పశువులు తృణసమృద్ధి గలిగియుండును. కృష్ణధాన్యములు చక్కగా ఫలించును. చందన అగరు కస్తూరి ముత్యము పగడము రక్తవస్త్రములకు ధరలు గలిగియుండును. సుగంధవస్తువులు నిర్గంధవస్తువులు ఫలపుష్పము లభివృద్ధిగలిగియుండును. శ్రావణ శుద్ధ ౧౫ లు సంపూర్ణ చంద్రగ్రహణమున్ను మాఘ శు. ౧౫ లు త్రిపాదాధిక చంద్రగ్రహణమున్ను కలుగును. మార్గశిర శు ౧౨ లు ప్రభృతి పుష్య శు ౧౧ ల పర్యంతం గురుమౌఢ్యమున్ను జ్యేష్ఠ బ ౧౧ లు ప్రభృతి ఆషాఢ శు ౯ ల పర్యంతం శుక్రమౌఢ్యమున్ను పునః ఫాల్గుణ బహుళ ౭ లు ప్రభృతి ఆవత్సరాంతం శుక్రమౌఢ్యమున్ను కలుగును. కార్తిక బ ౪ లు పుష్కరవాహినీ పుష్కరప్రవేశము కలుగును. వర్షము పాకతూము తరియును. పంటలు ఐదువీసముల కెక్కుడు ఫలించును. క్రూరగ్రహాధిపత్యములు యెక్కువ కలుగుటవల్ల జనులు చోర అగ్నిస్ఫోటకాది యీతిబాధలుకలిగియుందురు. పరస్పర వైరములు ప్రబలియుండును.

స్వస్తి సర్వేజనాః సుఖినోభవంతు శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీగురుభ్యోనమః.

అబ్దత్రయవివరణం । అస్మిన్ దేశే లోకవ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః. శేషాచలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః. వింధ్యస్యోత్తరదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః. సర్వత్ర గురూదయవర్షం గ్రాహ్యం. చాంద్రమానేన అయం రక్తాక్షినామ సంవత్సరః. సౌరమానేన యేత త్సవంత్సర చైత్ర శుద్ధ ౮ అష్టమీ పర్యంతం రుధిరోద్గారినామ సంవత్సరః తదుపర్యబ్దాంతం రక్తాక్షినామ సంవత్సరః బార్హస్పత్యమానేన ధాతనామ సంవత్సరః. గురూదయవశాదబ్దప్రభృతి పుష్య శు ౧౧ ఏకాదశీ పర్యంతం వైశాఖాబ్దః. తదుపర్యబ్దాంతం జ్యేష్ఠాబ్దః. అస్య సమస్తకల్యాణగుణభాజనస్య శ్రౌతస్మార్తనిత్యనైమిత్తిక కామ్య కర్మానుష్ఠానక్రియా తంత్రజ్ఞాన వ్యవహార హేతుభూతస్య శ్రీ రక్తాక్షినామ సంవత్సరస్య సృష్ట్యాదిగత సౌరాబ్దాః ౧౯౫ కో ౫౮ లక్ష. ౮౫ వేల ౨౫ కల్యాదిగతాబ్దాః ౫౦౨౫, శాలివాహన శకగతాబ్దాః ౧౮౪౬ ప్రభవాదిగతాబ్దాః ౫౭ హూణశకాబ్దాః 1924-25 ఫసలి ౧౩౩౩-౩౪ హిజరి ౧౩౩౪ అస్య రక్తాక్షినామ సంవత్సరస్య అద్యబ్రహ్మణః సౌరసిద్ధాంతమార్గేణ పరమాయుషః శతార్ధం గతం. అనంతరం ప్రథమవర్షే ప్రథమమాసే ప్రథమదివసే అహ్ని త్రయోదశఘటికాః ద్విచత్వారింశత్ విఘటికాః గతాః.

అస్య రక్తాక్షినామ సంవత్సరస్య రాజాది నిర్ణయః

రాజా=శనిః
మంత్రీ=రవిః
సేనాధిపః=శనిః
సస్యాధిపః=బుధః
ధాన్యాధిపః=చంద్రః
అర్ఘాధిపః=శనిః
మేఘాధిపః=శనిః

రసాధిపః=శుక్రః
నీరసాధిపః=కుజః
పురోహితః=బుధః
పరీక్షకః=కుజః
గణకః=గురుః
గ్రామపాలకః=శనిః
దైవజ్ఞాధిపః=శుక్రః
పశునాయకః=బలభద్రః

అస్మిన్నబ్దే తమోనామకో మేఘః మేఘః వాయవ్యదిగ్భాగే మేఘస్యోత్పత్తిః. మేఘ ఫలం॥ శ్లో॥ అనిలే వాయుమేఘశ్చ మహాఘోరం మహాభయం । ఫలంతి సర్వధాన్యాని - వాయు మేఘస్య లక్షణం - యేకాఢక పరిమితవృష్టిః - తత్ఫలం - యేకాఢకే సువృష్టిః ఆఢకప్రమాణం॥ శ్లో॥ షష్టియోజనవిస్తీర్ణం శతయోజన మాయతం ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే। శ్లో॥ దశభాగాః సముద్రేషు డగ్భాగాః పర్వతేషుచ భూమౌతుభాగాః శ్చత్వారః వాసవేన వినిశ్చితాః॥

అథవర్ష ధాన్యాదయో లిఖ్యంతే

వర్షం ౭ ధాన్యం ౫ శీతం ౯ తృణం ఉష్ణం ౧ మారుతం ౭ ప్రజావృ ౧౫ ప్రజాక్షయః ౧౫ రాజవిద్వేషం ౧౧ ఉగ్రం ౫ పుణ్యం ౫ పాపం ౫ వ్యాధయః ౫ తదుపశమనం ౩ ఆచారం ౭ అనాచారం ౫ జన్మాని ౧౧ మరణాని ౫ దేశోపద్రవః ౧౩ దేశస్వాస్థ్యం ౧౩ చోరభయం ౯ చోరనాశః ౩ అగ్నిభయం ౭ తచ్ఛాంతిః ౩ దుష్టనిగ్రహః ౭ శిష్టపరిపాలనం ౧౧ సుఖం ౭ దుఃఖం ౭ మహోత్పాతః ౧౧ క్షుత్ ౧౩ తృష్ణా ౫ నిద్రా ౧ ఆలస్యం ౯ ఉద్యోగః ౧ శాంతిః ౧ క్రోధం ౯ డంభః ౯ మిత్రత్వం ౭ మిత్రభేదః ౫ రసనిష్పత్తిః ౭ ఫల నిష్పత్తిః ౧౧ ఉత్సాహః ౧౩ అతివృష్టిః ౧౫ అనావృష్టిః ౧౩ శలభబాధా ౩ మూషకబాధా ౭ శుకబాధా౧౩ స్వచక్రభయం ౯ పరచక్రభయం ౫ జ్ఞానం ౫ అజ్ఞానం ౩ కాపట్యం ౫ నిష్కాపట్యం ౯ ధార్మికత్వం ౧౭ అధార్మికత్వం ౧ సత్యం ౧౫ అసత్యం౧౩ దయ ౧౫ నిర్దయ ౯ విశ్వాసః ౩ అవిశ్వాసః ౧ న్యాయః ౭ అన్యాయః ౭ కామం ౧౯ లోభం ౧౭ మోహం ౫ మదం ౧౭ మాత్సర్యం ౧౩ భోగం ౭ మనోవేదనా ౧౧ భయం ౧౫ ద్వేషం ౧౯ శౌర్యం ౧౭ ప్రతిష్ఠ ౧౫ అప్రతిష్ఠ ౭ సస్యవృద్ధిః ౯ తన్నాశః ౫ పశువృద్ధిః ౭ తన్నాశః ౧౧ అశ్వవృద్ధిః ౧౧ తన్నాశః౫ గజవృ ౩ తన్నాశః ౯ మేషకవృ ౫ తన్నాశః ౩ మత్కుణవృ ౭ తన్నాశః౫ కుక్కుటవృ౭ తన్నాశః పిపీలికావృ ౧౧ తన్నాశః ౫ వృశ్చిక వృ ౧౩ తన్నాశః ౧౩ మక్షివృ ౯ తన్నాశః ౩ పక్షివృ ౯ తన్నాశః ౩ శుకవృద్ధి ౫ తన్నాశః ౩ గోమాయువృ౩ తన్నాశః ౩ ఉష్ట్రవృ ౧౧ తన్నాశః ౫ ఛాగవృ ౯ తన్నాశః ౧౧ శ్వానవృ ౯ తన్నాశః ౧౫ మహిషవృ ౩ తన్నాశః ౯ మృగవృ ౧౧ తన్నాశః ౧౫ గోవృద్ధిః ౩ తన్నాశః ౯ వృకవృ ౧౫ తన్నాశః౩ మూషకవృద్ధిః ౧౯ తన్నాశః ౧౭ వ్యాఘ్రవృ౫ తన్నాశః౧౭ భల్లూకవృ ౧౩ తన్నాశః ౧౭ సర్పవృ ౧౧ తన్నాశః ౧౫ గార్దభవృ ౧౯ తన్నాశః ౧౭ ద్రుమవృ ౧౫ తన్నాశః ౧౫ విప్రవృ ౧ తన్నాశః ౧౧ క్షత్రియవృ ౧ తన్నాశః ౫ వైశ్యవృద్ధి ౧౧ తన్నాశః ౭ శూద్రవృ ౩ తన్నాశః ౧౧ మ్లేచ్ఛవృ ౭ తన్నాశః ౫ సంకరవృ ౧ తన్నాశః ౫ వజ్రం ౧౫ వైడూర్యం ౩ మరకతం ౫ మాణిక్యం ౫ గోమేధికం/ ౧౧ పుష్యరాగం ౩ ఇంద్రనీలం ౧౧ ప్రవాళం ౧౧ మౌక్తికం ౯ సువర్ణం ౭ రజతం ౯ తామ్రం ౧౩ కాంస్యం ౧౧ లోహం ౩ అయోవృ ౧౫ సీసం ౩ త్రపు ౫ విద్యుత్ ౮ శిలావర్షం ౬ ఘనగర్జితం ౪.

అథ సంవత్సరఫలాని లిఖ్యంతే

చాంద్రమానాబ్దఫలం——శ్లో॥ రక్తాక్షివత్సరే సస్యవృద్ధిః వృష్టి నుత్తమా। ప్రేక్షంతే సర్వథాన్యోన్యం రాజానో రక్తలోచనాః ఫలం అబ్దప్రభృతి ఆవత్సరాంతం.

సౌరమానాబ్దఫలం

శ్లో॥ ఆహవేని హతాః సర్వే భూపాలాగ్రస్తథాజనాః। శేషా తత్రజీవంతి రుధిరోద్గారివత్సరే. ఇదంఫల మబ్దప్రభృతి చైత్రశుద్ధ ౮ పర్యంతం - తదుపర్యబ్దాంతం రక్తాక్షినామ సంవత్సరఫలం [illegible] మేవోక్తం. బార్హస్పత్యమానేన । ధాతృనామ సంవత్సరఫలం. శ్లో॥ ధాత్రీధాత్రీవలోకానామభయాచ ఫలప్రదా। ధాత్రబ్దే ధరణీనాథా

అమృతాంజనము బాములకన్నిటికి రామబాణమువంటిది

పరస్పర జయోత్సుకాః॥ గురూదయాబ్దఫలం॥ శ్లో॥ గురూదయవశాత్ వైశాఖాబ్దఫలం॥ శ్లో॥ వైశాఖే ధర్మనిరతాః రాజాన స్స్వప్రజాభృశం। నిష్పత్తి స్సర్వసస్యానాం అధ్వరోద్యుక్తచేతసః। ఇదంఫలం అబ్దప్రభృతి - పుష్య శుద్ధ ౧౧ ల పర్యంతం - తదుపర్యబ్దాంతం జ్యేష్ఠాబ్దఫలం॥ శ్లో॥ జ్యేష్ఠాబ్దే ధర్మమార్గస్థాః పీడితా శ్చనృపాఃపరైః। వృక్షగుల్మలతావృద్ధిః భవేత్సస్య వినాశనం॥ ఇదంఫల మావత్సరాంతం.

అథ రాజాదీనాం ఫలాని లిఖ్యంతే.—శ్లో॥ మహార్ఘ మత్యల్పతరాచవృష్టిః అధర్మయుక్తామనుజాఃశువృత్తాః - తేనీచకర్మ స్వపిసంచరంతి। మ్లేచ్ఛాదికానాం సుఖమబ్దపే శనౌ - ఇదంఫలం సౌరాష్ట్ర విదర్భదేశయోః ప్రశస్తం.

మంత్రిణః రవేఃఫలం॥ శ్లో॥ రాజ్ఞామన్యోన్యవైరత్వ మనావృష్టిస్తు సంగరం అధర్మ నిరతామర్త్యాః భాస్కరస్యచ మంత్రితః. ఇదం ఫలం పౌండ్రకళింగదేశయోః ప్రశస్తం।

సేనాధిపతేః శనేఃఫలం - శ్లో॥ అధర్మిణోః నృపాస్సేనాహీనాః పాపకృతోనరాః। పరస్పరం క్షోభకృచ్చ సేనాధిశే శనైశ్చరే॥ ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం॥

సస్యాధిపతేః బుధస్యఫలం॥ శ్లో॥ మధ్యవృష్టి ర్మందసస్యం। మేఘావాతేన పీడితాః। త్రాసంతి మనుజాన్నిత్యం। బుధేసస్యాధిపేసతి॥ ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం॥ ధాన్యాధిపతేః చంద్రస్యఫలం॥ శ్లో॥ బహుక్షీరప్రదాగావః। సర్వేవ్యాధి వివర్జితాః। సుభిక్షం చమహద్వర్షం - చంద్రేధాన్యాధిపేసతి। ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం। అర్ఘాధిపతేః శనేఃఫలం॥ శ్లో॥ వృష్టిస్తు మధ్యార్ఘప తౌశనౌచేత్ ఆతంక చోరాగ్నియుతా మహీస్యాత్ భయం భవే, దన్నసమృద్ధిరల్పాకృష్ణాని ధాన్యాని ఫలంతి భూమౌ, ఇదంఫలం ఆంధ్రదేశే ప్రశస్తం॥ మేఘాధిపతే శ్శనేఃఫలం॥ శ్లో॥ మధ్యసస్య మనర్ఘంచ। ఖండవృష్టిస్తు జాయతే। కృష్ణధాన్యసమృద్ధిశ్చ। మందే మేఘాధిపేసతి। ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం రసాధిపతేః। శుక్రస్యఫలం॥ శ్లో॥ సుగంధవస్తూని సితేరసేశే నిర్గంధవస్తూ.నిరసాధికాని। క్షారాణి సర్వాణిచ కందమూల ఫలాని పుష్పాణి బహూనిచస్యుః॥ ఇదంఫలం కొంకణ మగధ దేశయోః ప్రశస్తం। నీరసాధిపతేః కుజస్యఫలం॥ శ్లో॥ చందనాగరు కస్తూరీ ప్రవాళం రక్తవాససాం। అర్ఘవృద్ధ్యై ప్రజాయంతే। భౌమే నీరసనాయకే.ఇదంఫలం మాళవదేశే ప్రశస్తం॥ పురోహితస్య బుధస్యఫలం॥ శ్లో॥ పౌరోహిత్యే. యథాసౌమ్యే। బుద్ధియుక్తాః పురోహితాః। ప్రజానాంసుఖ మత్యంతం రాజాన స్సుఖసంచయాః॥ పరీక్షకస్య కుజస్యఫలం॥ శ్లో॥ చోరాగ్నిశస్త్రబాధాచ ఫలితారక్తజాతయః॥ రక్తద్రవ్య సమృద్ధిస్స్యాదిత్ పరీక్షేయభూసుతే। గణకస్య గురోఃఫలం॥ శ్లో॥ గణకేతు సురాచార్యే గణకాస్సౌమ్యబుద్ధయః। నరాణాం సుఖమత్యంతం ద్విజాశ్చాధ్వరతత్పరాః॥ గ్రామపాలకస్య శనేఃఫలం॥ శ్లో॥ ఈతిభీతి యుతా లోకాః చోరబాధా సమాకులాః ఫలంతి కృష్ణధాన్యాని మందేచే గ్రామపాలకే। దైవజ్ఞస్య శుక్రస్య ఫలం॥ శ్లో॥ నీతియుక్తా స్సదావి ప్రాఃసర్వకర్మసమన్వితాః। రాజామంత్ర విచారజ్ఞో దైవజ్ఞే భృగునందనే। పశునాయకస్య బలభద్రస్య ఫలం॥ శ్లో॥ సువృష్టి స్సర్వదేశానాం.। తృణసస్యసమృద్ధయః॥ మధ్యదేశే సుభిక్షంచ। రామ శ్చేత్పశునాయకః॥ ఇమాని పురోహితాదీనాం ఫలాని సకలదేశేషు ప్రశస్తాని॥

అథ ఆర్ద్రాప్రవేశ కాలఫలాని లిఖ్యంతే— ఏతత్సంవత్సర జ్యేష్ఠ బ ౯ సహిత మందవాసరె ధనిష్ఠా నక్షత్రే విష్కంభనామ యోగే। కాల వాకరణే సూర్యోదయాదిపంచదశ ఘటికా పంచాశద్విఘటికానాం భోగసమయే। ఘ ౧౯-౯౦ భానోరార్ద్రానక్షత్రే ప్రవేశత్వాత్ తత్ఫలాని లిఖ్యంతే॥ తిథిఫలంః పంచమ్యాంశుభ దంభవేత్; వారఫలం; మందే మందఫలంవిదుః;॥ గ్రంథాంతరే-క్రూరవారే అర్ఘనాశః; నక్షత్రఫలం వాసవర్క్షేతుః ధరణీసంపూర్ణఫలదాయినీ। యోగఫలం; విష్కంభే జలసంపూర్ణం॥ కరణఫలం। కౌలవే వృష్టికృత్సదా; కాలఫలం దివార్ద్రాసస్య నాశాయ; గ్రంథాంతరేః పూర్వాహ్ణకాలే జగతోవిపత్తిః మధ్యందినే చాల్పతరాచ వృష్టిః; భరణ్యాది షణ్మండలఫలం। భరణ్యాది షణ్మండలే చంద్రమసః షష్ఠమండలే విద్యమానత్వాత్ క్షేమంభవతి।

మేషసంక్రాంతి ఫలాని లిఖ్యంతేః ఏతత్సంవత్సరచైత్ర శుద్ధ ౭ సహిత మందవాసరే సూర్యోదయాద్యేకపంచాశ ఘటికా చతుశ్చత్వారింశ ద్వి ఘటికాభోగసమయే। భానోర్మేషరాశౌ ప్రవేశత్వాత్ తత్ఫలంః కాలఫలం॥ శ్లో॥ రాత్రౌ సస్యాభివృద్ధి స్స్యాత్ క్షేమారోగ్యం సుభిక్షకృత్॥ గ్రంథాంతరే॥ నిశి ప్రవృద్ధిః; వారఫలం॥ మందవారే స్వల్పవృష్టిః॥ పక్షాంతరే। శని కుజ రవివాసరే తు దుర్భిక్షః; అథ ఫలచతుష్టయ విచారః॥ జ్యేష్ఠ శుద్ధ ౧ ప్రతిపద్యుక్త భౌమవార ఫలం॥ శ్లో॥ సుభిక్షయుద్ధాయుధభీతికృచ్చ లోకాస్సదాన్యోన్య నృపాశ్చ కృద్ధాః। దగ్ధం పురగ్రామవనా నగాంశ్చ జ్యేష్ఠాది భూసూనుదినే మునీంద్రాః॥ ఆషాఢ శు ౯ యుక్త సోమవార ఫలం। అతివృష్టిః ఆషాఢ శు ౯ యుక్త స్వాతీనక్షత్రఫలం॥ ఆషాఢే శుక్లపక్షేతు నవమీస్వాతిసంయుతా। వాయుస్సర్వత్రసంవాతి భూమౌబీజం నవాపయేత్. తత్కృష్ణపక్షరోహిణీయుక్తైకాదశీఫలం। ఆషాఢే కృష్ణపక్షేతు రోహిణ్యేకాదశీ యుతా। మధ్యవృష్టి ర్మందసస్యం మధ్యార్ఘం ధరణీతలే॥ ఏతత్ఫలచతుష్టయం చాంద్రమానేన ప్రశస్తం

కుజచారః॥ అస్మిన్నబ్దే ఉదయనక్షత్రాపేక్షయా। ద్వాదశే నక్షత్రే కుజస్య వక్రత్వం సంభవత్వాత్ తద్వక్రం అశ్రుముఖం నామ భవతి॥ శ్లో॥ ద్వాదశైకాదశే ధిష్ణ్యే దశమేవా ప్రదీపకే। వక్రమశ్రుముఖంనామ। రసవృష్టి వినాశనం। కుజచారః। వైశాఖ శు ౧ ప్రభృతి। వైశాఖ బ ౧౨ ల పర్యంతం శ్రవణనక్షత్రే కుజస్యస్థితిః। చైత్ర శు ౭ ప్రభృతి వైశాఖ శు ౧ ల పర్యంలెం ఉత్తరాషాఢా నక్షత్రే కుజస్యస్థితిః। మార్గశిర బ 3 లు ప్రభృతి పుష్య శు ౧౧ ల పర్యంతే ముత్తరా భాద్రానక్షత్రే కుజస్యస్థితిః॥ శ్లో॥ స్వాతిషిత్రేచ

అమృతాంజనము దురదను తొలగించును

శాద్రేచ ప్రాజాపత్యోత్తరాసుచ । సంచరన్ జలదాన్హంతి భౌమ స్సంవర్తకానపి॥

అథ బుధచారః॥ శ్లో॥ పౌషాషాఢ శ్రావణవైశాఖే ష్వింద్వజ స్సమాఘేషు దృష్టో శుభాయ జగతాం। శుభఫల కృత్వ స్తగ స్తేషు॥ శ్లో॥ ఇషోర్జమాసయో ర్వహ్నిశత్రు దుర్భిక్షకారకః । ఉదితః శ్శైశిజో నృణాం ఇతరేషు శుభప్రదః. చైత్ర బ ౧౩ లు పశ్చాదస్తమితః । వైశా శు ౧౩ లు ప్రాగుదయం । జ్యేష్ఠ బ ౪ లు ప్రాగస్తం । ఆషాఢ బ ౮ లు పశ్చాదుదయం శ్రావణ బ ౧౧ పశ్చాదస్తం । భాద్రపద శు ౧౩ లు ప్రాగుదయం । ఆశ్వీజ బ ౨ లు ప్రాగస్తం కార్తిక బ ౪లు పశ్చాదుదయం మార్గశిర బ ౭ లు పశ్చాదస్తం పుష్య శు ౯ ప్రాగుదయం మాఖ శు ౧౨ ప్రాగస్తం ॥

గురుచారః—అబ్దప్రభృతి కార్తిక బ ౩ ల పర్యంతం వృశ్చిక రాశౌస్థితః తత్ప్రభృత్యావత్సరాంతం ధనుషిస్థితః। శ్లో॥ మందోద్ధతానాం భూపానాం యుద్ధే జనపదక్షయః అతుష్టావృష్టిరత్యుగ్ర డాంబరం కిట కేగురా॥ శ్లో॥ జీవేచాపగతేభీతి రీతి భూపభయం మహత్ । అతుష్టావృష్టి రత్యుగ్రా పీడాని స్యాఃక్షితీశ్వరాః.

అథ శుక్రచారః—జ్యేష్ఠ బ ౧౧ లు పశ్చాదస్తం ఆషాఢ శు ౫ లు ప్రాగుదయంగతః ఫాల్గుణ బ ౭ ప్రాగస్తంగతః॥ శ్లో॥ ఉదయాస్తమయం యాతి శుక్లపక్షే యదాభృగుః। గజాశ్వ రాజపుత్రాణాం శోణితం పిబతే మహీ॥ శ్లో॥ ఉదయాస్తమయం యాతి కృష్ణ పక్షే యదాసితః । గజాశ్వ రాజపుత్రాణాం వృద్ధిం స కురుతేన్వహం॥ శుక్రః పునర్వసూనక్షత్రే అస్తమితః ఆర్ద్రానక్షత్రే ఉదితః; తత్ఫలం శ్లో॥ శాద్రభాది చతుర్థేతు ఉదయేచాస్తగే భృగా విప్రపీడా ప్రజాయంతే సస్యవృద్ధిః ప్రజాయతే పునః;పూర్వా భాద్రానక్షత్రే అస్తమితః॥ శ్లో॥ ధనిష్ఠాపంచ ఋక్షేషుభార్గవేహో దయాస్తగే;నృపాణాం ఆవహం ప్రాహుః సస్యవృద్ధిః ప్రజాయతే॥ జ్యేష్ఠేమాఖె మార్గశిరేనభస్యే కార్తిక్యాం చేద్భార్గవస్యోదయాస్తౌ।సూర్యేందోర్వా శ్చేచ్చోపరాగోత దాసీం వృష్టేర్నాశం పూర్వమాహు ర్మునీంద్రాః, సౌమ్యాత్ శుక్రో దయే తాపం॥

శనిచారః అబ్దప్రభృతి భాద్రపద శు ౨ పర్యంతం చిత్రానక్షత్రే వక్రగత్యాచ ఋజుగత్యాచ శనిఃస్థితః. తత్ప్రభృతి పుష్య బ ౩ ల పర్యంతం స్వాతినక్షత్రే స్థితః. తత్ప్రభృతి వత్సరాంతం విశాఖానక్షత్రే స్థితః. ఆవత్సరాం తంతులా రాశౌశనిః స్థితః॥ శ్లో॥ త్వష్ట్రుగోర్కి లేఖన స్త్రీ జనచిత్రజ్ఞ భాండహృత్ స్వాత్యర్కి జన్యా తదూతన టమాగధదేశ హృత్ ద్వైదైవగోర్కి మాంజిష్ఠ లాక్షికాసుంభ సస్యహా॥ శ్లో॥ ధటస్థితే భానుసుతేసువృష్టి స్ససస్యాభివృద్ధి స్సుఖినోజనాశ్చ కౌసుంభ లాక్షారస కుంకుమాద్యాః నృత్తోపజీవి ప్రకటాశ్చనష్టాః త్రినక్షత్ర సంచారఫలం శ్లో॥ ఏకర్క్ష చరోవర్షాత్ శుభదోద్వి భగతశ్చ మధ్యమఫలదః త్రిభగతకథమ ఫలాది సకర తనయోపి నిర్దిష్టః.

అథ గురుశుక్రమౌఢ్య నిర్ణయః మార్గశిర శు ౧౨ లుః భానువాసర ప్రభృతి పుష్య శుద్ధ ౧౧ ల పర్యంతం గురుమౌఢ్యః జ్యేష్ఠ బ ౧౧ శుక్రవాసర ప్రభృతి ఆషాఢ శు ౫ ల పర్యంతం శుక్రమౌఢ్యః పునః ఫాల్గుణ బ ౭ లు ప్రభృతి ఆవత్సరాంతం శుక్రమౌఢ్యః శేషామాసాః శుద్ధాః.

[మకరసంక్రాంతి నిర్ణయః క్రియతే]

ఏతత్సంవత్సర పుష్య బ ౩ యుక్త భౌమవాసరే మఖానక్షత్రే ఆయుష్మాన్యోగే బవకరణే సూర్యోదయాది సప్తవింశతి ఘటికాఘు ౨౭-౦ భోగసమయే భానోః మకరరాశి ప్రవేశత్వాత్ తత్ఫలం శ్లో॥ త్రిశీర్షంద్విముఖం చైవ పంచవక్త్రం త్రినేత్రకం లంబకర్ణం దీర్ఘదంతం లంబభ్రూ దీర్ఘనాసికం॥అష్టబాహుం ద్విపాదంచ వికృతం కృష్ణవర్ణకం స్త్రీపుం రూపం సువిజ్ఞేయం సంక్రాంతే ర్నరలక్షణమ్ - అస్యపురుషస్య మహోదరనామధేయః తత్ఫలం। చోరనాశః; బిల్వోదకస్నానం. స్నానఫలం మహాభీతిః; శ్వేతవస్త్రధారణం - తత్ఫలం ఆరోగ్యం; - కస్తూరీ గంధలేపనం - పణ్యస్త్రీణామరిష్టం, - మాణిక్యాభరణధారణ ఫలం-మణినాశః - పున్నాగ పుష్పధారణ ఫలం యశోహానిః; సువర్ణపాత్రే అన్నభక్షణ ఫలం సువర్ణపాత్ర ఫలం - దుర్భిక్షః; - రాజవిద్వరం; - అన్నఫలం - దుర్భిక్షంభయదం - నారికేళఫలభక్షణ ఫలం - మహార్ఘం - శ్వేతచ్ఛత్ర ఫలం - సదారోగ్యం - ఖింద్ర



ఆయుధధారణంక్షుద్భయం; - సింహవాహన ఫలం - మహద్భయం; కించిత్స్థల చేష్టా - అశుభం నివిష్టావస్థాఫలం అర్ఘవృష్టి వృద్ధిదః - పూర్వాదిగ్యానం - ఉద్దేశానాం అరిష్టం ప్రకారాంతరే. దక్షిణదిగ్యానం - ఉద్దేశేషు రాజవిద్వరంతత్ఫలం కృష్ణపక్ష ఫలం॥ శ్లో॥ కృష్ణపక్షే యదాపుష్యే మకరస్థేదివాకరే సుభిక్షం క్షేమ మారోగ్యం జంతూనా మభయప్రదం - తిథిఫలం - సుఖం - వారఫలం- భయం వ్యాధిదుర్భిక్ష తస్కరైః భయం - కాలఫలం - శూద్రారిష్టం లగ్నఫలం - చంచలం - ముహూర్తఫలం - మహార్ఘం రాజపీడనం నక్షత్రఫలం - దక్షిణదేశానామరిష్టం - యోగఫలం - శుభఫలప్రదం కరణఫలం - క్షుద్భయం॥ శ్లో॥ సంక్రాంతి పురుషోధార్య వర్ణద్రవ్యం నవృద్ధిదం-తస్మాత్సర్వప్రయత్నేన వర్ణద్రవ్యం నివృత్తయేత్.సంక్రాంతి పురుషోత్పత్తికాలే స్నానదానాదికం కార్యం. ఏవ మాలోక్య నిర్దిష్టఫలం తృణాది సర్వసస్యాంతం పంచాంశాధికం ఫలం భవతి॥

అమృతాంజనము వాత నొప్పులకు వజ్రాయుధము

అథపుష్కర నిర్ణయః క్రియతే:—కార్తిక బ ౪ లు మంద వాసరే సూర్యోదయాది ఏకవింశతి ఘటికా చతుర్దశ విఘటికానాం భోగ ౨౧ ౧౪ సమయే సర్వమునీనాం - పుష్కరవాహినీ ప్రవేశః॥

అథగ్రహణకాల నిర్ణయః క్రియతే:—ఏతత్సం వత్సర శ్రావణ శుద్ధ ౧౫ లు గురువాసరే - ధనిష్ఠానక్షత్రే కేతుగ్రస్త సోమోపరాగః సంపూర్ణగ్రాసః । పింగళవర్ణః। ఆగ్నేయస్పర్శః వాయువ్య నిమీలనం ఈశాన్యోన్మీలనం । నైరుతి మోక్షః। అస్తమయాది స్పర్శకాల ఘటికా విఘటికాః ౧౪ ౨౦ నిమీలనకాల ఘటికా విఘటికాః ౧౭-౧౨



మధ్యకాలఘటికా విఘటికాః ౧౯-౫
ఉన్మీలనకాలఘటికా విఘటికాః ౨౦-౫౦
మోక్షకాలఘటికా విఘటికాః ౨౩-౩౩
బింబాదర్శనకాలఘటికా విఘటికాః ౩-౩౮
ఆద్యంత పుణ్యకాలః ౯-౧౩

గ్రహణమాసఫల ॥ శ్లో॥ మాఖ ఫాల్గుణ చైత్రేషు జ్యేష్ఠ శ్రావణమాసయోః - సర్వగ్రాసోర్క ఇందుర్వా రాజరాష్ట్రవినాశనం - అయన ఫలం ద్విజాదీనాం అరిష్టం గ్రాసఫలం॥ శ్లో॥ సర్వగ్రస్తౌ చంద్రసూర్యౌ క్షుద్వ్యాధ్యగ్ని భయప్రదౌ ధనిష్ఠానక్షత్రే గ్రహణ సంభవాత్ మాహేంద్ర మండల ఫలం॥ శ్లో॥ మహేంద్రమండలే గ్రస్తే గ్రహణం చంద్రసూర్యయోః। రాష్ట్రం సుభిక్షమత్యర్ఘం ప్రజానాం సుఖదం భవేత్. పర్వఫలం - ఇంద్రపర్వం - సస్యవినాశః - రాజ్ఞాం కలహప్రదం - వర్ణఫలం - దుర్భిక్షం ధనిష్ఠానక్షత్రజాతానాం మకరకుంభ మేష వృషభమిథున కటకరాశిషు జాతానాం ధనిష్ఠానక్షత్రే గ్రహణసంభవో పీడాకరత్వాత్ యథావిధిశాంతిః కర్తవ్యా। ప్రకారాంతరేణ మకర తులామిథున కుంభరాశి జాతానాం యథావిధిశాంతిః॥ శ్లో॥ జన్మ సప్తాష్టరిష్ఫాంక దశమస్థే నిశాకరే। దుష్టరిష్ట ప్రదోరాహుః జన్మర్క్షే నిధనేపిచ। యన్నక్షత్రగతో రాహుః గ్రసతే శశి భాస్కరా। తజ్జాతానాం భవేత్పీడా యేనరాః శాంతి వర్జితాః॥ శ్లో॥ సూర్యస్య సంక్రమోవాపి గ్రహణంచంద్ర సూర్యయోః। యస్య త్రి జన్మనక్షత్రే తస్య రోగో ధవామృతిః॥ శ్లో॥ త్రిజన్మనక్షత్రం నామ। జన్మనక్షత్రంచ తస్య పూర్వోత్తరక్షతం చ త్రి జన్మనక్షత్ర మితిజ్ఞేయం। కేచిదభిప్రాయః జన్మదశమ ఏకోనవింశతి తారాఇతి ॥ శ్లో॥ త్రిషడ్దశాయోపగతం నరాణాం శుభ ప్రదంస్యాద్గ్రహణం రవీందోః॥ ద్విసప్తనందేషు చమధ్యమంస్యాత్ శేషేష్వనిష్టం కథితం మునీంద్రైః ॥ జన్మరాశిర్నామజన్మ కాల చంద్ర స్థితరాశి రితిప్రాజ్ఞైః జ్ఞేయం నతు జన్మలగ్నమితి శ్రాద్ధవిషయే భోజనవిషయేచ దివాతృతీయ యామపర్యంతం సావకాశః.

అథపునః మాఖ శు ౧౫ భానువాసరే ఆశ్లేషానక్షత్రే రాహుగ్రస్త చంద్రోపరాగః। ఏకాదశాం శాధికకించిన్న్యూన ద్వాదశాంశ గ్రాసః।కృష్ణవర్ణః-ఆగ్నేయస్పర్శః నైరుతి మోక్షః సూర్యాస్తమయాది



స్పర్శకాల ఘటికా విఘటికాః ౨౦-౯
మధ్యకాల ఘటికా విఘటికాః ౨౩-౫౪
మోక్షకాల ఘటికా విఘటికాః ౨౭-౩౪
ఆద్యంత పుణ్యకాల ఘటికా విఘటికాః ౭-౨౫ ఏతస్మిన్ మాసే గ్రహణసంభవ విషయ మాస ౧౦ శ్రావణమాస గ్రహణే లిఖితత్వాత్ విజ్ఞైః తత్ర ద్రష్టవ్యం - వర్ణఫలం= చంద్రసూర్యోపరాగేతు కృష్ణవర్ణేన సంయుతా। శూద్రారిష్టం మహార్ఘంచ। అతివృష్టి ర్నిరంతరం। అయనఫలం - సౌమ్యాయనే - విప్రభూపాన్ హంతి। గ్రాసఫలం॥ శ్లో॥ త్రిపాదగ్రస్త సూర్యేందోః। అనావృష్టిర్భవే ద్ధ్రువం వారుణమండల ఫలం॥ శ్లో॥ వారుణే సర్వ జంతూనాం క్షేమం రాజ్ఞామ శోభనం ఇంద్రపర్వ ఫలం సస్యవినాశః - రాజ్ఞాం కలహప్రదంచ ఆశ్లేషానక్షత్ర జాతానాం కటక సింహ్వాతులా వృశ్చికధనుర్మకరరాశి జాతానాంచ॥ ప్రకారాంతరేణ - కటక సింహ్వా వృషభ జాతానాంచ। పునః ధనూరాశి జాతానాంచ। యథావిధిశాంతిః కర్తవ్యా। భోజనవిషయేచ శ్రాద్ధాదివిషయశ్చ పూర్వవత్ నిస్సందేహః॥ అథ చాంద్రార్ఘాః చైత్ర వైశాఖ జ్యేష్ఠ భాద్రప దాశ్వీజ పుష్య మాఖ ఫాల్గుణ మాసేషు సమార్ఘః। ఆషాఢ కార్తికమాసయోఃఅత్యర్ఘః శ్రావణమార్గశిర మాసయోః శూన్యార్ఘః. అథ సౌరార్ఘవిచారః. మేష వృషభ కటక సింహ మాసేషు శూన్యార్ఘః। మిథునకన్య తుల వృశ్చికధనుర్మకర కుంభ మాసేషు సమార్ఘః మీనే అత్యర్ఘః॥

అథ కందాయఫలాని లిఖ్యంతే

అ	భర	కృ	రోహి	మృ	ఆ	పున	పుష్య	ఆశ్లే
౨	౫	౦	౩	౬	౧	౪	౭	౨
౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧
౪	౨	౦	౩	౧	౪	౨	౦	౩
మ	పుఫ	ఉఫ	హ	చి	స్వా	విశా	అనూ	జ్యే
౫	౦	౩	౬	౧	౪	౭	౨	౫
౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧
౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦
మూ	పూషా	ఉషా	శ్ర	ధ	శత	పూభా	ఉభా	రేవ
౦	౩	౬	౧	౪	౭	౨	౫	౦
౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧
౩	౧	౪	౩	౦	౩	౧	౪	౨

అమృతాంజనమునకు సాటి వేరొకటి లేదు

శ్లో॥ ఆదిశూన్యే మహావ్యాధిః మధ్యశూన్యే మనోవ్యథా ।
అంత్యశూన్యే ఫలంస్వల్పం త్రిశూన్యే నిష్ఫలంభవేత్॥
విష మేత్వర్థలాభంస్యాత్స మేతు సమతాభవేత్ ।
శూన్యే శూన్యత్వ మాప్నోతి కందాయస్య ఫలం విదుః॥

అథ ఆదాయవ్యయా.

మేష వృశ్చికయోః ౧౪-౧౪ వృషతులయోః ౮-౮ మిథున కన్యయోః ౧౧-౫ కటకస్య ౫-౫ సింహస్య ౮=౧౪ ధనుర్మీనయోః ౭-౮ మకరకుంభయోః ౫-౭ సర్వస్య ఆదాయః ౫౩ వ్యా౫౬

అశ్వన్యాదీనాం సంవత్సరఫలాని లిఖ్యంతే.

అశ్వ	పుష్య	స్వాతి	ఉత్తరాషాఢానాం	రాజపూజ్యం
భర	ఆశ్రే	విశా	శ్రవణానాం	యుద్ధం
కృత్తిక	మఖ	అనూ	ధనిష్ఠానాం	భూషణం
రోహి	పూఫ	జ్యేష్ఠ	శతభిషాణాం	రోగః
మృగ	ఉఫ	మూల	పూర్వాభాద్రాణాం	ఆయుష్యం
ఆర్ద్రి	హ	పూషా	ఉత్తరాభాద్రాణాం	అర్థలాభః
పున	చిత్త	అభిజత్	రేవతీనాం	మనస్తాసం

అథ రాజపూజ్యావమానాని

	రాజపూజ్యం	అవమానం.		రాజపూజ్యం	అవమానాం
మేషస్య	౩	౬	తులాయాః	౨	౫
వృషభస్య	౬	౬	వృశ్చికస్య	౩	౭
మిథునస్య	౭	౭	ధనుషః	౬	౭
కటకస్య	౫	౭	మకరస్య	౭	౪
సింహస్య	౧	౫	కుంభస్య	౫	౪
కన్యాయాః	౪	౫	మీనస్య	౧	౨

అథ వర్ష యోగాశ్చ తద్భంగాశ్చ లిఖ్యంతే

చైత్రమాసే రవి బుధ గురు శుక్ర శనీనాం దహన వాయు చండ నాడిషు సంచారః కుజస్య జలనాడి సంచారః పురఃశుక్రవశాచ్చ బుధ శుక్రయోః మధ్యే యేకో వక్రీ యేకో ఋజుగమనాచ్చ అత్యంత వాయు సహిత ఖండవృష్టిః తత్రతత్రభవతి.

వైశాఖమాసే రవి బుధ శుక్ర శనీనాం చండవాయు దహననాడిషు సంచారః బుధ శుక్రయోః సుధా నీరసనాడ్యోః సంచారః బుధ శుక్రయోర్మధ్యే యేకోవక్రీ యేకోఋజు గమనాచ్చ అత్యంత ఆతప సహిత పశ్చిమ వాయుః తస్మాత్ తత్రతత్ర స్వల్పవృష్టి ర్భవతి

జ్యేష్ఠమాసే రవి బుధ గురు శనీనాం వాయుదహన చండ నాడిషు సంచారః తన్మధ్యేక్వచిత్కాలే రవి బుధయోః నీరసనాడీ సంచారః కుజ శుక్రయోః సుధాజల నీరసనాడిషు సంచారః పురః శుక్ర వశాచ్చ బుధ శుక్రయోర్మధ్యే యేకో వక్రీ యేకోఋజు గమనాచ్చ తన్మధ్యేకుజచలన వశాచ్చ అత్యంత పశ్చిమవాయు సహిత క్రూరాతపో క్వచిద్దేశేవ క్వచిద్దేశే సామాన్య వృష్టిశ్చభవతి.

ఆషాఢమాసే గురుశన్యో ర్వాయుదహన నాడిషు సంచారః కుజ రవి శుక్ర బుధానాం జల మేఘ నీరస సుధా నాడిషు సంచారః తన్మధ్యే క్వచిత్కాలే బుధ శుక్ర సంయోగః శుక్రోదయశ్చ క్రూరగ్రహాణాం సౌమ్య నాడిషు సంచారః సత్యేపి శుక్రః తదుదయకాలే వక్రగతత్వాత్ సర్వదేశేషు సామాన్య వృష్టిశ్చ సస్యోపయోగశ్చ భవతి వాయు రాతపసహిత ఇతిజ్ఞేయం.

శ్రావణమాసే కుజ బుధ గురు శుక్రాణాం సుధా మేఘ జల వాయు నీరసనాడిషు సంచారః గురు శన్యోః వాయుదహన నాడిషు సంచారో భవత్యపి తన్మధ్యే కుజ చలనవశాత్ మధ్యవృష్టి ర్భవతీతివాచ్యం.

భాద్రపదమాసే గురు శన్యోః వాయు నాడీ సంచారః తదితరగ్రహాణాం మేఘ జల అమృత నాడిషు సంచారవశాత్ బుధ శుక్రయోర్మధ్యే యేకోవక్రీ యేకో ఋజు గమనాచ్చ సువృష్టిః.

ఆశ్వీజమాసే కుజ బుధ శుక్రాణాం సుధా జల నీరస మేఘ నాడిషు సంచారః బుధస్యక్వచిత్కాలే దహనవాయు నాడిషు సంచారః క్వచిత్కాలే జల నీరస నాడీషు సంచారః రవేః. కించిల్ కాలే నీరసనాడి సంచారః కించిత్ త్కాలేదహన వాయు నాడిషు సంచారః గురుశన్యోః వాయు నాడిసంచారః తన్మధ్యే శన్యస్తమయాచ్చ శుక్రస్య పూర్వ దిశి మఘాపంచకసు యోగవశాత్ వృష్టి ప్రతిబంధక కారణా సత్యేపి కేషాంచిత్ సుయోగవశాత్ సువృష్టిః భవతి.

కార్తీకమాసే రవి బుధ గురు శనీనాం వాయు చండదహన నాడిషు సంచారః కుజ శుక్రయోః మేఘ జల నాడిషు సంచారః తన్మధ్యే శనే రుదయ వశాచ్చ శుక్రస్య మఘాపంచకయోగ బలాచ్చ దేశభేదేన సువృష్టి ర్భవతి.

మార్గశిర పుష్యమాసే వ్యాపిక్వచిత్ యోగబలాత్ వర్షయోగ మస్తీతి అవగంతవ్యం

అథ దేశారిష్టయోగాః.

వత్సరాది మారభ్య చైత్ర బ ౯ ల పర్యంతం గురు శుక్రయోః సమసప్తక దోషః ఆశ్వీజ బ ౨ ల ప్రభృతి కార్తిక శు ౧౦ ల పర్యంతం బుధ మంద సంయోగ దోషః ఆశ్వీజ బ ౪ ప్రభృతి కార్తిక బ ౪ ల పర్యంతం రవి మంద సంయోగదోషః పుష్య శు ౧౫ ల ప్రభృతి మాఖ శు ౯ ల పర్యంతం గురు శుక్రయోః సంయోగదోషః ఫాల్గుణ బ ౪ ల ప్రభృతి ఆవత్సరాంతం కుజ గుర్వోః సమసప్తకదోషః శేషా ఫలాని లిఖ్యంతే॥ శ్లో॥ యదారసౌరి సురరాజమంత్రిః యద్యేకరాశౌ సమసప్తకేవా అవంతిలంకా పురిమధ్యదేశే క్షుధాభయం శస్త్రభయం నరాణాం॥ శ్లో॥ రవిమందావేకరాశౌ నృపాణాం కలహంభవేత్, బుధ మందావేక రాశౌ దుర్భిక్షం వ్యాధిపీడనం॥ యద్యేకరాశౌ గురు భార్గవౌచేత్ గుర్వోః కళత్రేచ భృగుస్తు వక్రీ । సిద్ధం హియుద్ధం మహా జాధిపానాం వృష్టే ర్వినాశం సముపైతి తద్వత్ మాఖ శు ౧ ప్రభృతి ఫాల్గుణ ౮ ల పర్యంతం కుజశన్యోః సమసప్తకదోషః॥

అమృతాంజనము

రామానుజీయ శ్రీవైష్ణవ తిరునక్షత్ర దినాని.

చిత్రి నెల	అశ్విని	మేషం	వడుగనంబి గారి తిరునక్షత్రం
	కృత్తిక	మేషం	కొయ్యకొండార్ తిరు
	ఆర్ద్రి	మేషం	యెంబెరుమానార్ తిరు
	పునర్వసు	మేషం	మొదలియాండాన్ తిరు
	,,	మేషం	చక్రవర్తితిరుమఖనార్ తిరు
	చిత్త	మేషం	మధురకవుల తిరు
	హస్త	డిటో	తేవప్పెరుమాళ్ తిరు
వైయ్యాశి	స్వాతి	వృషభమాసం	అళహసింగర్ తిరు
	స్వాతి	డిటో	పెరియతిరుమంనంబి తిరు
	విశాఖ	డిటో	నమ్మాళ్వార్ తిరు
	అనూ	డిటో	పెరియభట్టర్ తిరు
ఆని నెల	స్వాతి	మిథునమాసం	పెరియాళ్వార్ తిరు
	అనూ	డిటో	నాథమునుల తిరు
ఆడి నెల	పూష	కటకమాసం	శ్రీ ఆండాళ్ తిరు
	ఉత్తరాషాఢ	డిటో	ఆళ్వందారు తిరు
	,,	డిటో	పుండరీకాక్షులు తిరు
ఆవణి నెల	రోహిణి	సింహమాసం	శ్రీ కణ్ణక తిరు
పెరటాశి	విశాఖ	కన్యామాసం	తిరుమలనంబి తిరు
	శ్రవణం	డిటో	వేదాంతదేశికుల తిరు
	శ్రవణం	డిటో	తిరువేంగడముడయాన్
	పుబ్బ	కటకమాసం	యదుగిరి నాచ్చియార్
అల్పిశి	కృత్తిక	తులామాసం	కూరకులోత్తమదాసన్ తి
	మూల	డిటో	మనవాళ మహామునులు తిరు
	పూషా	డిటో	సేనముదలియాళ్వార్ తిరు
	శ్రవణం	డిటో	పొయిఘయాళ్వార్ తిరు
	శ్రవణం	డిటో	పిళ్లలోకాచార్యర్ తిరు
	ధనిష్ఠ	డిటో	పూథత్తాళ్వార్ తిరు
	శతభిషం	డిటో	పేయాళ్వార్
కార్తిక నెల	కృత్తిక	వృశ్చికమాసం	తిరుమంగయాళ్వార్ తిరు
	కృత్తిక	డిటో	నంబిళ్ల గారి తిరు
	రోహి	డిటో	తిరుప్పాణియాళ్వార్ తిరు
మార్గళి	జ్యేష్ఠ	ధనుర్మాసం	తొండరడిప్పొడియాళ్వార్
	జ్యేష్ఠ	డిటో	పెరియనంబి తిరు
తై నెల	పున	మకరమాసం	యంబార్ తిరు
	మఖ	డిటో	తిరుముడిళయాళ్వార్
	హస్త	డిటో	కూరత్తాళ్వార్
మాశి	మృగ	కుంభమాసం	తిరుకచ్చినంబి తిరు
	పున	డిటో	కులశేఖరాళ్వార్
	రోహి	డిటో	నంబెరుమాళ్లు
పంగుని	పుష్య	మీనమాసం	యతిరాజ సంపత్కుమారర్
	ఉత్తర	డిటో	శ్రీరంగనాచ్చియార్
	రేవతి	మేషమాసం	పెరియ పెరుమాళ్ తిరు

ఇతి తిరునక్షత్ర నిర్ణయః

శ్రీమాధ్వపుణ్యదనాని

చైత్ర శు ౨ వేదవ్యాస తీర్థానాంపు
శు ౬ కవీంద్ర తీర్థానాం పుణ్యదినం
౧౩ సత్యవ్రత తీర్థానాం పుణ్య
బ ౩ వాగీశతీర్థానాం పుణ్య
బ ౧౩ సత్యవిజయ తీర్థానాంపు
వైశాఖ శు ౩ విద్యాధి రాజతీర్థానాం పుణ్యదినం
జ్యేష్ట శు ౩ సత్యసంధ తీర్థానాంపు
బ ౨ సత్యపూర్ణ తీర్థానాంపు
బ ౩ రఘువర్య తీర్థానాంపు
ఆషాఢ శు ౯ సత్యాధిరాజ తీర్థానాంపు
బ ౫ శ్రీజయ తీర్థానాంపు
శ్రావణ శు ౧ రాఘవేంద్ర తీర్థానాంపు
శు ౭ సత్యవర తీర్థానాంపు
భాద్రపద శు ౧౦ సత్యేష్టకామ తీర్థానాం పుణ్యదినం
బ ౩౦ మాధవతీర్థానాంపు
ఆశ్వీజ శు ౭ సత్యపరాయణ తీర్థానాంపు
కార్తిక శు ౧౦ సత్యవర తీర్థానాంపు
శు ౧౧ వేదనిధి తీర్థానాంపు.
బ ౩ విద్యానిధి తీర్థానాంపు
బ ౧౪ పద్మనాభ తీర్థానాంపు
మార్గశిర శు ౧౧ సత్యనిధి తీర్థానాంపు
శు ౧౨ రఘునాథ తీర్థానాంపు
పుష్య శు ౧౨ రఘూత్తమ తీర్థానాంపు
బ ౬ సత్యకామ తీర్థానాంపు
౭ నరహరి తీర్థానాంపు
బ ౧౪ విద్యాధీశ తీర్థానాంపు
బ ౩౦ పురందరదాస తీర్థానాంపు
మాఖ శు ౯ మధ్వనవమి ఆనంద తీర్థానాంపు
ఫాల్గుణ శు ౨ సత్యబోధ తీర్థానాంపు
శు ౪ వ్యాసరాజస్వామిపు
౬ సత్యవ్రత తీర్థానాంపు

పంచాంగశ్రవణఫలం.

యశ్శృణోతి మధు శుక్లపక్షకే వర్ష నాథ సచివాదికం ఫలం, ప్రాప్నుయాద్దురిత- ముక్త విగ్రహః - ఆయు రర్థ మతులం యశస్సుఖం, కన్యావనీ కాంచన దిగ్గజానాం - గవాం సహస్రం సరతం ద్విజేభ్యః, దత్వా ఫలం యల్లభతే మనుష్య స్తత్తత్ఫలా న్యబ్దఫలాని శృణ్వన్. రాజా మంత్రీ సస్యనాథో రసానా మీశాస్సార్థం స్వామినో నీరసానాం అర్ఘాధీశః కించ మేఘాధినాథో దద్యుశ్శ్రేయః శృణ్వతాం తత్ఫలాని.

అమృతాంజనము అన్ని నొప్పులకు సిద్ధౌషధము

శంకుస్థాపనాది ముహూర్తములకు శుభమైన తిథివారనక్షత్రములను తెలియజేయు చక్రము

ముహూర్తముల పేరు.	తిథులు.	వారములు.	నక్షత్రములు.	లగ్నములు.	విశేషవిధులు.
శంకుస్థాపనం	౩-౫-౭-౧౧-౧౩	బు-గు-శు	రో-మృ-హ-రే-అనూ-ఉఫ-పుష్య శ్ర-పున-ధ-శ-అశ్వ-స్వా	వృ-కర్కా-కుం-మీ	చతుర్థశుద్ధిః
గృహప్రవేశం	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉఫ-స్వాతి అనూ-శ్ర-ధ-శత	వృష సింహ-వృశ్చికుం మీ-క-ధ-మి	అష్టమ, ద్వాదశశుద్ధిః
నిషేకం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-రో-ఉఫ-హ-స్వా-అనూ-మూల ఉషా-శ్ర-శత-ఉభా	వృ-మి-కర్కా-సిం తు-ధను-కుం మీ	లగ్నశుద్ధిః
గర్భాధానం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	రో-ఉఫ-హ-స్వాతి-అనూ-ఉషా-శ్రవ శత-ఉభా-ధని-మృగ	వృ-మి-క-సిం-తు ధను-కుంభ	లగ్నశుద్ధి-సప్తమమందు పాపగ్రహములు లేకుండుట సర్వవర్జ్యముగా
పుంసవనం	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వ-రో-మృగ-పు-పుష్య-ఉఫ-హ-చి స్వా-అనూ-మూల-ఉషా-శ్రవ-ధ-శత ఉభా-రే	మ-ధ-మి మీ	నవమశుద్ధిః-మూడవ మాసం
సీమంతం	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	ఆ-మం-గు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉఫ-హ-చి స్వా-అనూ-మూ-ఉషా-శ్ర-ధ-శ-ఉభా-రే	మే-ధ మీ	౪-౬-౮ మాసములు-నవమ శుద్ధిః
జాతకర్మ	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	రో-ఉభా-ఉషా-స్వా-పున-శ్ర-ధని-శత అశ్వ-హస్త-పుష్య-అనూ	వృష-తు-మి-క ధను-మీన-కటక	అష్టమశుద్ధిః
నామకరణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-ఉత్తరాత్రయం స్వా-పున శ్ర ధ-శ-హస్త-పుష్య-అనూ	వృష-తు-మి-కన్యా ధను-మీన కటక	అష్టమశుద్ధిః
డోలారోహణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-ఉత్తరాత్రయం-పున హ-చి స్వాతి-వి-అనూ	వృ-మి కర్కా-కన్య-తు-ధను-మీ	౧-౩-౫ మాసములు శుభం అష్టమశుద్ధిః
అన్నప్రాశనం	౨-౩-౫-౭-౧౧ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ శత-రే	వృ-మి-కర్కా-క-తు ధను-మీ	పురుషులకు ౬-౮-౧౦ మాసముల యందును స్త్రీలకు ౫-౭-మాసములు, శుభం, దశమశుద్ధి, లగ్నమందు పాపగ్రహములు లేకుండుట
కర్ణవేధః	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-మృ-పుష్య-హ-చి-స్వాతి-అనూ శ్ర-ధ-శ-రే-ఆర్ద్ర-ఉత్తరాత్రయం	వృ-మి-కర్కా-క తు-ధ-మీ	౬-౮ మాసముల యందు శుభం అష్టమశుద్ధిః
కేశఖండనం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-మృ-పున-పుష్య-హ-చి-స్వా-శ్ర ధ-శ-రేవతి	వృ-మి-కర్కా-క-తు-ధ-మ	ఉత్తరాయణం - పూర్వాహ్ణం
అక్షర స్వీకారము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-పున-పుష్య-హ-చిత్త-అనూ శ్ర-ధ-రేవతి	మే-కర్కా-తు-మ	ఉత్తరాయణం, ౫వ సం॥ అష్టమశుద్ధి, సూర్యుడు చర స్థిరరాసులయం దుండగా
విద్యారంభః	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	ఆ-సో-బు-గు-శు	అశ్వ-మృ-ఆర్ద్ర-పున-పుష్య-ఆశ్రే పూర్వాత్రయం-హ-చి-స్వా-అనూ-మూల	మే-కర్కా-తు-మ	అనధ్యయనములను విడిచి పెట్టవలెను. శాస్త్రవిద్యాభ్యాసమునకు-ఆది-మంగళ వారములు-శుభం
ఉపనయనం	౨-౩-౫-౭ ౧౦	బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-శ్రవ-ధ-శత	పాపగ్రహములు కేంద్రమందు లేకుండ నుండు లగ్నము	అష్టమశుద్ధి-లగ్నమందు పాపగ్రహములు లేకుండుట-పూర్వాహ్ణము

అమృతాంజనము సిద్ధామృతము ప్రతియింట నుండదగినది

ముహూర్తముల పేరు.	తిథులు.	వారములు.	నక్షత్రములు.	లగ్నములు.	విశేషవిధులు.
వివాహం	౨-౩-౫-౭-౧౦-౧౩	బు-గు-శు	రో-మృ-మ-స్వా-హ-అనూ-శ్ర-రే ఉత్తరాత్రయం-మూల	వృ-మి కర్కా-కన్య-తు-ధను-మీ-మే	సప్తమ శుద్ధిః
కంచుకధారణం	౨-౩-౫-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వ-పున-పుష్య-ఉత్తిరాత్రయం-హస్త చి-స్వా-అనూ-శ్ర-రే	వృ మీ-కర్కా-క-తు-మ కుం-ధ	పూర్వాహ్ణమందు శుభము
నవవస్త్రధారణము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	బు-గు-శు	అశ్వ-ఉత్తరాత్రయంహ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధ-మి-మ-కుం	తృతీయశుద్ధిః
ప్రయాణం	౨-౩-౫-౭-౧౦-౧౩	సో-బు-గు-శు	మృ-అశ్వ-పుష్య-పున-హ-అనూ-శ్ర మూల-ధ-రేవతి	మే-వృ-కర్కా-తు-ధను-మీనం-మకరం	పంచమశుద్ధిః-వారశూల-తిథిశూల నక్షత్రశూలలు కల దిక్కులు వదలిపెట్టవలెను.
కూపారంభః	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	రో-పుష్య-ఉత్తరాత్రయం-హ-అనూ-శ్ర శత-ధ-రేవతి	కర్కా-వృ-మీ-మ	తూర్పు-ఈశాన్య-ఉత్తర దిక్కులయందు ఉత్తమము
బీజావాపమునకు	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	సో-బు-గు-శు	రో-హ-చి-స్వా-పున-పుష్యమి-ఉత్తరాత్రయం మూల-ధ-రే	వృ-మి కర్కా-కన్య తుల-ధను-మీనం	శుభగ్రహదృష్టిగల లగ్నము శుభమైనది

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు వదలిపెట్టవలెను. పంచకరహితము కావలెను. చంద్రతారాబలయుక్తముగా నుండవలెను. పాపగ్రహములు అనగా రవి - చంద్ర - కుజ - రాహు కేతు - క్షీణచంద్ర - పాపయుతబుధులు - లగ్నమునకు - ౩-౬-౧౧ స్థానములయందున్ను శుభగ్రహములగు గురు - శుక్ర - పూర్ణచంద్ర పాపయుతము కాని బుధుడు వీరలు లగ్నమునకు, ౧-౨-౪-౫-౭-౯-౧౦-౧౧ ఈ స్థానములయందును ఉండిన శుభము. చంద్రుడు పాపుడైనను శుభుడైనను లగ్నమునందు నుండకూడదు.

పంచకరహితము చేయువిధము

శుక్లప్రతిపత్తు మొదలు తిథి సంఖ్యయును, ఆదివారముమొదలు వారసంఖ్యయును, అశ్విన్యాదిగా నక్షత్ర సంఖ్యయును మేషాదిగా లగ్న సంఖ్యయును గలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ౧ మిగిలెనేని మృత్యుపంచకము. ౨ మిగిలెనేని అగ్నిపంచకము. ౪ మిగిలెనేని రాజపంచకము. ౬ మిగిలెనేని చోరపంచకము. ౮ మిగిలెనేని రోగపంచకము. శేషసంఖ్యలు శుభమయినవి.

మతాంతరముగా తిథిసంఖ్య శుక్లపక్షములో శుక్లప్రతిపత్తు నుండియు కృష్ణపక్షములో కృష్ణప్రతిపత్తు నుండియు గణించుట కలదు. మార్తాండగ్రంథరీత్యా గత తిథులను లగ్నసంఖ్యను కలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ముందు చెప్పిన ప్రకారముగా చూచుకొనుట కూడ గలదు. ధ్రువకము కలుపుట శాస్త్రసమ్మతము కాదు.

తామర తైలము

తామర, తీట, గజ్జికి మంచిది. డబ్బి 1-కి 0 . 6 0 మాత్రమే

రాజారాణి గుర్తుగల తామరతైలము పూతినాశకములగు చాల మంచిమందుతో తయారు చేయబడి ప్రఖ్యాతిగాంచినది. అనేక యేండ్లనుండి యున్న తామర నాలుగైదు సారులు రాచిన తోడనే పోయినదని వేలమంది మాకు వ్రాసియున్నారు. దీని రాచిన మంటయుండదు. చర్మము నలుపెక్కదు.

దంతచూర్ణము

పండ్ల పోటుకు తీపులకు మంచిపొడుము. చక్కని డబ్బీ 1-కి 0—2—0

ఈ దంతచూర్ణముతో పండ్లు తోముటవలన చిగుళ్లనుండి రక్తము స్రవించకుండును. నోట దుర్గంధము లేక యుండును. పండ్లు ముత్యములవలె తెల్లగా నుండును. అనేకులవల్ల ప్రతిరోజు వాడబడుచున్నది.

అమృతాంజనము డిపో, బొంబాయి లేక మదరాసు

సూర్యునియొక్క ఉదయాస్తమయ కాలములు

నెలలు.	తేది	ఉదయం ఘం	ఉదయం ని	అస్తం ఘం	అస్తం ని	నెలలు.	తేది	ఉదయం ఘం	ఉదయం ని	అస్తం ఘం	అస్తం ని
ఏప్రియల్ ౧౯౨౪	౧	౬	౪	౬	౧౪	అక్టోబరు	౧	౫	౫౯	౫	౫౫
	౧౦	౫	౫౭	౬	౧౫		౧౦	౬	౦	౫	౪౪
	౨౦	౫	౫౦	౬	౧౭		౨౦	౬	౨	౫	౩౮
	౩౦	౫	౪౪	౬	౨౦		౩౦	౬	౫	౫	౩౩
మే	౧	౫	౪౪	౬	౨౦	నవంబరు	౧	౬	౬	౫	౩౧
	౧౦	౫	౪౧	౬	౨౨		౧౦	౬	౧౦	౫	౩౦
	౨౦	౫	౩౮	౬	౨౬		౨౦	౬	౧౫	౫	౨౮
	౩౦	౫	౩౬	౬	౨౬		౩౦	౬	౨౧	౫	౨౯
జూన్	౧	౫	౩౬	౬	౩౦	డిశెంబరు	౧	౬	౨౨	౫	౨౮
	౧౦	౫	౩౬	౬	౩౨		౧౦	౬	౨౭	౫	౩౦
	౨౦	౫	౩౭	౬	౩౫		౨౦	౬	౩౨	౫	౩౫
	౩౦	౫	౩౯	౬	౩౭		౩౦	౬	౩౫	౫	౩౬
జూలై	౧	౫	౪౦	౬	౩౭	౧౯౨౫ జనవరి	౧	౬	౩౧	౫	౪౬
	౧౦	౫	౪౨	౬	౩౭		౧౦	౬	౩౫	౫	౫౫
	౨౦	౫	౪౬	౬	౩౬		౨౦	౬	౩౭	౬	౦
	౩౦	౫	౪౮	౬	౩౨		౩౦	౬	౩౮	౬	౫
ఆగస్టు	౧	౫	౪౯	౬	౩౧	ఫిబ్రవరి	౧	౬	౩౮	౬	౫
	౧౦	౫	౫౧	౬	౨౭		౧౦	౬	౩౫	౬	౧౧
	౨౦	౫	౫౩	౬	౨౨		౨౦	౬	౩౩	౬	౧౪
	౩౦	౫	౫౫	౬	౧౪		౨౮	౬	౨౬	౬	౧౬
సెప్టెంబరు	౧	౫	౫౬	౬	౧౪	మార్చి	౧	౬	౨౬	౬	౮
	౧౦	౫	౫౬	౬	౮		౧౦	౬	౧౬	౬	౧౦
	౨౦	౫	౫౭	౬	౫౬		౨౦	౬	౧౨	౬	౧౨
	౩౦	౫	౫౮	౫	౫౨		౩౦	౬	౪	౬	౧౫

అమృతయోగములు

ఆ॥ రో-ఉత్త-ఉత్తరాషాఢ-ఉత్తరాభాద్ర-హస్త-రే-శ్రవ-మూల

సో॥ మృగ-స్వాతి-రేవతి-పున-శ్రవ.

మం॥ రోహి-మూల-అశ్వ-ఉఫ-ఉషా-ఉభా.

బు॥ పూషా-పూఫ-పూభా-కృ-ఉఫ-ఉషా-ఉభా.

గు॥ అశ్వ-పుష్య-స్వా-మ.

శు॥ మూ-హ-రే-అశ్వ-అనూ-స్వా-ఉఫ-ఉషా-ఉభా.

శ॥ మ-స్వా-కృ-రో-శత.

మరణయోగములు

ఆ॥ అనూ-జ్యే-మ-విశా-ధని.

సో॥ విశా-కృ-మ-పూభా-ఉషా.

మం॥ శత-ఆర్ద్ర-విశా-పూభా.

బు॥ ధని-మూల-రే-అశ్వ-హ.

గు॥ మ-రో-శత-ఆర్ద్ర-విశా-పూఫ.

శు॥ పుష్య-రో-జ్యే-శ-అ-మ.

శ॥ ఉఫ-హ-చి-ఉషా-పూభా-ఉభా-రే.

రాహుకాలం మొదలైనవి.

సూర్యోదయము 6 ఘం॥ లు అయ్యే దినములకు.

వారములు.	రాహుకాలం. మొదలు	రాహుకాలం. వరకు	గుళిక కాలం. మొదలు	గుళిక కాలం. వరకు
	ఘం.	ఘం.	ఘం.	ఘ.
ఆదివారము	4½	6	3	4½
సోమవారము	7½	9	1½	3
మంగళవారము	3	4½	12	1½
బుధవారము	12	1½	10½	12
గురువారము	1½	3	9	10½
శుక్రవారము	10½	12	7½	9
శనివారము	9	10½	6	7½

ఆంధ్రపత్రిక:—దినపత్రిక చందా సం॥ నకు రు 24-0-0 ఇంగ్లీషు భాషాజ్ఞానము లేని ఆంధ్రుల కమూల్యమైన వార్తాపత్రిక, విదేశస్వదేశములలో జరిగిన వార్తల నన్నిటిని గలిగియుండి · ఇంగ్లీషు పత్రికలసారాంశమును పూర్తిగా ప్రచురించును. ఈ పత్రికను చదువువారు ప్రపంచజ్ఞానమును అత్యధికముగ వృద్ధి చేసికొనుచున్నారు.

CUTS

అమృతాంజనము

అన్నినొప్పులకు పరమామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోట్ల బాపును, పార్శ్వపునొప్పులబారదోలును.

వనమూలికలచే హిందూదేశమందు తయారుచేయబడు మంచిమందు.

109, ఫ్రేరిరోడ్డు, బొంబాయి అమృతాంజనం డిపో,7 తంబుశెట్టివీధి, మద్రాసు.

LUMBAGO

అమృతాంజనము పక్షవాతమునకు పరమౌషధము

రజస్వలా తిథిదోషములు.

పాడ్యమియందు మహాపాపియును, విదియయందు పుత్రవతియును తదియయందు సౌఖ్యవతియును చవితియందు వృషలియును, పంచమియందు శుభప్రదురాలును, షష్ఠియందు వికృతసంచారిణియును, సప్తమియందు శుభప్రదురాలును, అష్టమియందు వికృతసంచారిణియును, నవమియందు విశేషకష్టవతియును, దశమియందు పుత్రవతియును, ఏకాదశియందు శుచిర్భూతురాలును, ద్వాదశియందు పరులను దూషించునదియును, త్రయోదశియందు పుత్రవతియును, చతుర్దశియందు కోపియును, పూర్ణిమయందు దుష్టవిచారిణియును, అమావాస్యయందు దుష్టచారిణియును అగును.

రజస్వలా నక్షత్రపాదగండములు.

భరణి-ఆశ్లేష-పుబ్బ, పూషా, పూభాద్రలయొక్క 1-వ పాదము భర్తృగండ మనియు, 2-వ పాదము పుత్రనాశనమనియు, 3-వ పాదము ధననాశనమనియు, 4-వపాద మశుభమనియుచెప్పబడినది. మరియు కృత్తిక, ఆర్ద్రా, ఆశ్లేష, పున, మఖ, జ్యేష్ఠా యీనక్షత్రములయొక్క 1-వ పాదము మంగళప్రద మనియు, రెండవపాదము 2 మంచి భోజన మనియు,3,4 పాదములు యథావిధి శాంతియనియు, చెప్పబడియున్నది. కృ-మఖ-ఆర్ద్ర-పునర్వసు యీ మొదలగునక్షత్రములయందును, ఆదివారము, మంగళవారము, శనివారములయందున్నూ దుష్టకాలములయందున్నూ దుష్టతిథ్యాదులయందున్నూ దుష్టయోగములయందున్నూ రజస్వల అయినయెడల శాంతి జరుగవలెను.

ప్రసూతి తిథిగండ విభాగములు.

శ్లో॥ కృష్ణపక్షే చతుర్దశ్యాం ప్రసూతిఫల మశ్నుతే । చతుర్దశ్యాంతు షడ్భాగం ప్రథమేనచ దోషకృత్ । ద్వితీయే పితరంహంతి తృతీయే మాతరంతథా । చతుర్థే మాతులం హంతి పంచమే వంశనాశనం। షష్ఠేచైవ శిశుంహంతి శాంతిం కుర్యా ద్యథావిధిః॥ తా. అనగా, కృష్ణపక్షమం దైన చతుర్దశిగడియలు ఆరుభాగములు చేయవలయును. అందు 1 భాగమునకు దోషములేదు. 2 భాగమునకు పితృగండము. 3 భాగమునకు మాతృగండము. 4 భాగమునకు మేనమామ గండము. 5 భాగమునకు వంశనాశనము. 6 భాగమునకు శిశుగండము.

ప్రసూతి జ్యేష్ఠానక్షత్ర దశగండములు.

శ్లో॥ జ్యేష్ఠాదౌ జననీమాతా ద్వితీయే జననీపితా। తృతీయే జననీభ్రాతా శిశుమాతా తుర్థకం। పంచమే ఆత్మనాశాయ,షష్ఠే గోత్రక్షయం భవేత్ । సప్తమే చోభయకులం అష్టమే జ్యేష్ఠభ్రాతరం నవమే శ్వశురం హంతి దశమే పితరం హరేత్ ॥

పదిభాగములకు ప్రత్యేకగండములు.

1 భాగము తల్లియొక్క తల్లికిని, 2 భాగము తల్లియొక్క తండ్రికిని, 3 భాగము తల్లియొక్క అన్నకును, 4 భాగము శిశువుయొక్క తల్లికిని, 5 భాగము శిశువునకును, 6 భాగము శిశువుయొక్క గోత్రజులకును 7 భాగము, ఉభయకులములకును, 8 భాగము శిశువుయొక్క అన్నకును, 9 భాగము మామకును, 10 భాగము తండ్రికిని గండములని తెలియవలయును.

మరణమునకు ద్విపాది త్రిపాది నక్షత్రములు దుష్టతిథ్యాదులు.

రో, కృత్తిక, మృ, పున, ఉత్తర, చిత్త, విశా, ఉషా, భరణి యీ నక్షత్రములయందు, మృతిపొందినతావున 3 మాసములవఱకు దీపము పెట్టుటకాని మనుష్యసంచారము గాని చేయగూడదు. ధని, పూభా, ఉభా, రేవ, శత యీ నక్షత్రములందు మృతిబొందిన తావున 5 మాసములవరకు దీపము పెట్టుట కాని మనుష్యసంచారము కాని చేయగూడదు. ౧-౬-౧౧-౧౩-౧౪-౨-౭-౧౨ యీ ౮ తిథులయందును - శుక్ర - శని - ఆది - మంగళవారములయందును, మరణము సంభవించినయెడల దోషకర మయినది.

క్షౌరమునకు యోగ్యనక్షత్రములు, తిథులు, వారములు.

పూషా, పుష్య, పున, రేవ,హస్త,శ్రవ,మృగ,ధని,అశ్వ, చిత్తలు. జ్యేష్ఠ, స్వాతి, శతభిషం ఈ నక్షత్రములయందును సోమ-బుధ-గురు వారములందును విదియ తదియ పంచమి సప్తమి యీతిథులయందును క్షురకర్మ ప్రశస్తము.

వారశూలలు.

ఆదివారము శుక్రవారము పడమరకు, సోమవారము శనివారము తూర్పునకు, మంగళవారము బుధవారము ఉత్తరమునకు, గురువారము దక్షిణమునకు వెళ్లగూడదు.

సుశకునములు.

ఒకరాజు, ఇద్దరు బ్రాహ్మణులు, వేశ్య, సపుత్రికాస్త్రీ, ఏనుగు, గుఱ్ఱము, తెల్లనియెద్దు, ఆవు, గోమయము, ఉద్ధృతమృత్తిక, ధౌతవస్త్రరజకుడు, మంగళధ్వని, మండెడి నిప్పు, దీపము, జలపూరితకుంభములు, కల్లు, మాంసము, రక్తము, భక్ష్యములు, మిత్రులు, చెఱకుకట్టలు, తేనె, తాంబూలము, శస్త్రము, అలంకారములు, బంగారము, వెండి, రాగి, అద్దము, అక్షతలు, జెండా, చామరము, గొడుగు, గరిక, దర్భ, రథము, వృద్ధుడు, చందనము. తెల్లనిపువ్వులు, పాలు, పెరుగు, నెయ్యి, అన్నము, శంఖము, గోరోచనము, ముత్యములు, ఆరోహహయము శుభవాక్యములు, బ్రహ్మచారి, గురువు, దైవజ్ఞుడు, పద్మములు, లాజలు, తెల్లధాన్యము, గేదె, కోడి, కాకి, భరద్వాజము, నెమలి, ముంగిస, మేకపోతు ఇవి మార్గయాయికి దక్షిణముగ వెళ్లిన సర్వార్థసిద్ధి ॥ తుమ్మెద, ఒంటె, ఆడకుక్క, చిలుక, పిచ్చిక యెడమభాగమున వెళ్లిన శుభము.

అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్ని నొప్పులకు సంజీవివంటిది.
వెల బుడ్డి 1-కి 0 10-0 మాత్రమే. అమృతాంజనము డిపో, 6, 7 తంబుశెట్టివీధి, మద్రాసు
అమృతాంజనము అన్ని నొప్పులకు సిద్ధౌషధము

దుశ్శకునములు.

తాను ప్రయాణమునకు పట్టుకొని పోయెడి వస్త్రాదికము భూమియందు పడుట, కఠినవార్తలను, భయవార్తలను వినుట, గుమ్మము చూరు తగులుట, నీరసముగనుండుట, భోజనము జేసివెళ్ళుమని నిర్బంధించుట, ప్రయాణము వెళ్లునప్పుడు వెనుకకుపిల్చుట, పిచ్చివాడు, శత్రువు, ఘాతకుడు, దుష్టుడు, బోడివాడు, దిగంబరి, సన్యాసి, దొంగ, తైలాభ్యంగుడు, మలినుడు, జాతిభ్రష్టుడు, త్రాడు చేతిలో కలవాడు, గర్భిణీస్త్రీ, వంధ్య, నల్లయెద్దు, పాము, కప్ప, చెవులపిల్లి, పంది, తొండ, తోలు, మలిన వస్త్రములు, ఎముకలు, ఊక, అమేధ్యము, రాళ్లు, ఉప్పు, నూనె, తెలకపిండి, నువ్వులు, మినుములు, రోదనము, మజ్జిగ, ధూమాగ్ని, ప్రత్తి, ఎఱ్ఱని పువ్వులు, బెల్లము, గోక్షుతము, నపుంసకుడు, ఈ శకునములు కార్యప్రతిబంధకములు.

సుస్వప్నఫలములు.

మేడయును, పర్వతమును, రథమును, గజమును ఎక్కినట్లు, గుఱ్ఱమును, ఆందోళికమును చూచినట్లు; ప్రభువులతో మాట్లాడినట్లు, చంద్రసూర్యులను చూచినట్లు; అమేధ్యములో పడినట్లు, తెల్లని వస్తువుల చూచినట్లు, తనకు వివాహమైనట్లు, శరీరమంతయు పసుపు అయినట్లు అలంకారములు ధరించినట్లు, తాను మృతిపొందినట్లు, ఫలములు పుష్పములు ఒకరికిచ్చినట్లు, విద్యాధ్యయనము చేసినట్లు, తాను గంగాస్నానము చేసినట్లు, దేవతలను గోవులను ఎడ్లను రక్తమును చూచినట్లు, పరులగృహము కాలినట్లు ఇత్యాది స్వప్నములు గలిగిన శుభము ద్రవ్యలాభము గలుగును.

దుస్స్వప్నఫలములు.

సర్పము మొదలయిన క్రూరజంతువులు, నువ్వులు నూనె, ఆముదము, ఎముక, ప్రత్తి, నిప్పు, ఇనుము, మురికినీళ్లు, పడినగృహములు చూచినట్లు, సముద్రమం దున్నట్లు, జలమధ్యమం దున్నట్లు, బురదయందు మునిగినట్లు ఖైదైనట్లు అవయవములు ఖండించినట్లు ప్రవాహమున కొట్టుకొని పోయినట్లు, మృతవార్త విన్నట్లు తనకుటుంబములో చనిపోయినట్లు, గ్రహణస్పర్శ చూచినట్లు, విధవను చూచినట్లు తనకు రోగమువచ్చినట్లు, వైద్యుని చూచినట్లు, ఔషధసేవచేసినట్లు, ఇత్యాది దుస్స్వప్నము లయ్యెనేని దరిద్రము, ద్రవ్యహాని, ఆపదయును కలుగును. తెలివివచ్చినపిమ్మట నొక మహామంత్రము ౧౦౮ సార్లు ఉచ్చరించిన యెడల ఆదోషము పోవును. మంత్రం-సహస్రపరమాదేవి॥ అను మహామంత్రము ఉచ్చరించి పచ్చనిగరిక తీసికొనివచ్చి యీమంత్రోచ్చారణ వల్ల తనశిరస్సునందు ధరించుకొని గజేంద్రమోక్షపారాయణమైనను, పంచాక్షరీమహామంత్ర మైనను, నారాయణాష్టాక్షరీ మంత్ర మైనను, జపము చేసినట్టు యిన దుస్స్వప్నదోషము నివారణమై పోవును.

గండపురుషస్థితి.

గండపురుషుడు కార్తిక-ఆషాఢ-ఫాల్గున-వైశాఖ మాసములయందు ఆకాశమునను-మాఘ-భాద్రపద-చైత్ర-ఆశ్వయుజమాసములలో పాతాళమునను, జ్యేష్ఠ-శ్రావణ-మార్గశీర్ష-పౌష మాసములలో భూమియందును ఉండును. రజస్వల - ప్రసూతి మొదలగునవి సంభవించినపుడు శాంతి కలిగినయెడల గండపురుషుడు భూమియందుండెనేని దోషప్రాబల్య మగుటచే విశేష శాంతి. మిగతకాలములలో దోషము సామాన్యము.

వార దుర్ముహూర్తములు.

ఆ సో మం బుధ గురు శుక్ర శని
ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ
౨౬ - ౨౮ - ౧౬ - ౧౫-౬-౮-౧౯-౭౬-౧౧-౧౨-౬-౮ । ౧-౨
౩-౨౪-౪౩। ౪౪ ౨౩-౨౪-౧౬-౧౫-౩ - ౪

బల్లి పాటువలన సంభవించెడు శుభాశుభములు.

శిరస్సున కలహము-ముఖమునందు బంధుదర్శనము - కనుబొమలనడుమ రాజానుగ్రహము - పైపెదవిని ధనవ్యయము - క్రిందిపెదవిని ధనలాభము - ముక్కుచివర రోగము, కుడిచెవియందు దీర్ఘాయువు-ఎడమచెవియందు వర్తకలాభము - నేత్రములయందు ఖైదు - గడ్డమున రాజదండనము-నోటియందు భయము-కంఠమున శత్రుహాని - కుడిభుజమున ఆరోగ్యము-ఎడమభుజమున స్త్రీసంగమము-కుడిముంజేతియందు కీర్తి - ఎడమ ముంజేతియందు రోగము - స్తనయుగ్మమున దోషము - ఉదరమున ధాన్యలాభము - రొమ్మునను నాభియందును ధనలాభము-ప్రక్కలందు సుఖము-పాదములయందు ప్రయాణము - వీపున శుభము-గోళ్లయందు ధనవ్యయము-లింగమున దారిద్ర్యము-జుట్టుకొనను మృత్యువు. ఈ ప్రదేశములయందు తొండ ప్రాకినను ఫల మిట్లే.

ప్రసూతివిషయమై తిథ్యాదిగండములు.

అమావాస్యా ప్రతిపత్తులయొక్క సంధియందును పంచమీ షష్ఠీయొక్క సంధియందును దశమీ ఏకాదశులయొక్క సంధియందును పూర్ణిమా ప్రతిపత్తులయొక్క సంధియందును ౹ రెండుగడియల కాలము తిథిగండ మనంబడు. కటకసింహములయొక్క సంధికాలమందును వృశ్చిక ధనుస్సులయొక్క సంధికాలమందును మీన మేషములయొక్క సంధికాలమందును అరగడియ కాలము లగ్నగండ మనబడును. రేవతి అశ్వినులయొక్క సంధికాలమందును ఆశ్లేషా మఖలయొక్క సంధికాలమందును జ్యేష్ఠామూలలయొక్క సంధికాలమందును ఎనిమిదిగడియలు నక్షత్రగండ మనంబడును. ఈ గండకాలముల యందు జనించిన శిశువులకు శాస్త్రోక్తరీతిగా శాంతి జరుగవలెను. దుష్టనక్షత్రముల యందు జనించినయెడలను శాంతి విస్తృతముగా చేయవలెను. గండత్రయమందు జనించిన శిశువు జీవించుట దుర్లభము.

తామర తైలము:—తామర, తీట, దురద మొదలగువాటికి మంచిమందు
డబ్బీ 1 కి వెల అణాలు 0-6-0 మాత్రమే. డజను 1-కి రూ 4-0-0 మాత్రమే

అమృతాంజనము అనేక పర యోగ్యతాపత్రములు పొందియున్నది

ఆనందాదియోగములు

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని	ముహూర్తరాజః
అశ్వి	మృ	ఆశ్రే	హ	అనూ	ఉషా	శ	ఆనందం-ద్రవ్యలాభః
భర	ఆ	మ	చి	జ్యే	అభి	పూ.	కాలదండం-విఘ్నః
కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	ధూమ్రాక్షం-హానిః
రో	పు	ఉఫ	వి	పూ	ధ	రే	ప్రజాపతిః-కార్యసిద్ధిః
మృ	ఆ	హ	అ	ఉషా	శ	అ	సౌమ్యః-ధనవ్యయః
ఆ	మ	చి	జ్యే	అభి	పూ	భ	ధ్వాంక్షం-విఘ్నః
పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	ధ్వజం-రాజ్యలాభః
పు	ఉఫ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సం-లక్ష్మీలాభః
ఆశ్రే	హ	అనూ	ఉషా	శ	అ	మృ	వజ్రం-కలహః
మ	చి	జ్యే	అభి	పూ	భ	ఆ	ముద్గరం-మరణం
పూ	స్వా	మూ	శ్ర	ఉభ	కృ	పున	ఛత్రం-రాజ్యలాభః
ఉఫ	వి	పూ.	ధ	రే	రో	పు	మిత్రం-కార్యసిద్ధిః
హ	అనూ	ఉషా	శ	అ	మృ	ఆశ్రే	మానసః-శ్రీలాభః
చి	జ్యే	అభి	పూ	భ	ఆ	మ	పద్మం-కార్యహానిః
స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	లంబం-భోజనలాభః
వి	పూ	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతం-ద్రవ్యనాశః
అనూ	ఉషా	శత	అ	మృ	ఆ	హ	మృత్యుః-హానిః
జ్యే	అభి	పూ	భ	ఆ	మ	చి	కారణం-కార్యహానిః
మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	సిద్ధి-కార్యసిద్ధిః
పూ	ధ	రే	రో	పు	ఉఫ	వి	శుభం-శుభకార్యసిద్ధిః
ఉషా	శ	అ	మృ	ఆశ్రే	హ	అనూ	అమృతం-స్త్రీసన్తోషం.
అభి	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలం-భోజనహానిః
శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	గదా-అశుభం
ధ	రే	రో	పు	ఉ	విశా	పూ	మతంగం-స్వర్ణలాభః
శ	అ	మృ	ఆశ్రే	హ	అనూ	ఉషా	రాక్షసం-క్లేశం
పూ	భ	ఆ	మ	చి	జ్యే	అభి	చరం-దుర్వార్తాశ్రవణం
ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	శ్రే	స్థిరం-కార్యసిద్ధిః
రే	రో	పు	ఉఫ	విశా	పూ	ధ	వర్ధమానం-అతిశయలాభః

జీర్ణరసాయనము

26 మాత్రల డబ్బీ వెల రూ 1 4 0.

అజీర్ణముచలన భుజించిన వస్తువులు రక్తమునకు సరిగా మారవు. అజీర్ణము మిగిలిన రోగములకు కారణము. దీనివలన జీర్ణకోశములందు రసస్రావము క్రమముగ తగ్గి దుర్బల మేర్పడి ఆయువు క్షీణించును.

1. ఆకలి లేకపోవుట. 2. అగ్నిమాంద్యము, 3. మలబద్ధము, 4. కడుపులో శూల, 5. అరుచి, పుల్లిత్రేపులు, 6. వికారము, గుండెలలోను రొమ్ములోను మంట, బరువు, 7. తలనొప్పి, తలదిమ్ము, 8. చిక్కిపోవుట. 9. జ్వరము, 10. వెన్నుపూస మీదను ప్రక్కలను గూళ్ళలోను పోటు, ఆయాసము మొదలగునవి : ఈ గుణము లన్నియు నొకసారియే కనబడుచున్నను అజీర్ణము వీటికి ప్రధానకారణము. అజీర్ణలక్షణములు కనిపించిన వెంటనే జీర్ణరసాయనము మాత్రలను సేవించిన జీర్ణశక్తి హెచ్చును; మలబద్ధము మానును. రక్తము పుష్టిజెందును. ఆకలి హెచ్చును.

అమృతాంజనము డిపో, 6 తంబుశెట్టివీథి, మద్రాసు.

అమృతాంజనము డిపోవారి దివ్యౌషధములు

	రు.అ.
దంతచూర్ణము, పండ్లుతోముటకు	0- 2
జీర్ణరసాయనపు మాత్రలు, అజీర్ణమునకు	1- 4
దంతశూలహారి, పండ్లపోటుకు	0- 8
వజ్రగుళికలు,ధాతుపుష్టికి	1- 0
జ్వరహారి, జ్వరములకు సీసా 1-కి	0-12
మూలశంకకు తైలము, డబ్బి 1-కి	0-12
తేలుమందు, తేలు కాటుకు సీసా 1-కి	0- 8
నేత్రాంజనము, కంటివ్యాధులకు	0- 6
కలరామాత్రలు, వాంతిభేదులకు	0- 4
గజ్జికితైలము, గజ్జి చుండులకు డబ్బి 1-కి	0- 8
వాముకర్పూరము సీసా 1-కి	0- 6
పేలకు మందు సీసా 1-కి	0- 4
తామరతైలము,తామర, తీటకు	0- 6
కుష్టుకు తైలము డబ్బి 1-కి	0- 4
సుంతిద్రావకము సీసా 1-కి	1- 0
కఫహారి శీతగట్టు దగ్గులకు	1- 4
కఫహారిచూర్ణము, దగ్గు ఉబ్బసములకు డబ్బి	0- 8
వాయువుపోట్లకు మందు	1- 0
సుందరితైలము, ముఖకాంతికి	0- 8
పగుళ్లకు తైలము, శీతపగుళ్లకు	0- 6
కర్ణశూలహారి, చెవిపోటుకు	0- 6
జులాబిమాత్రలు, మలబద్ధమునకు	0- 8
జంతువాతహారి, ఎమిడికలకు	0- 8
కుసుమారిమాత్రలు, కుసుమవ్యాధులకు	1- 0
మోహినీతైలము, వెంట్రుకలు పెరుగుటకు	0-12
రోమహారి, వెంట్రుకలు ఊడుటకు	0- 8
ఉబ్బసమునకు మందు సీసా 1-కి	1- 0
కస్తూరిమాత్రలు, పెద్దవి, మంచివి 50-కి	0- 0
సుఖభోగి మాత్రలు	1- 0
సుఖభోగి తైలము, పుండ్లకు	1- 0
విరేచనములకు మాత్రలు డబ్బి 1-కి	0- 8
గ్రహణిమాత్రలు డబ్బి 1-కి	0- 8
శిరోవేదన మాత్రలు, తలనొప్పులకు	0-12
శగకు ద్రావకము సీసా 1-కి	1- 0
ఆదిపచ్చి కాన లేక జున్ను తులము 1-కి	3- 8
గోరోజనము మొదటిరకము ,, ,,	10-0
కుంకుమపువ్వు ,, ,, ,,	3- 0
పచ్చకర్పూరము ,, ,,	3- 0
,, రెండవరకము ,, ,,	1- 0
రసకర్పూరము ,, ,,	0-10

అమృతాంజనము అన్ని చోట్ల దొరకును

గౌరీపంచాంగం కాలము ౧-కి ౩½ ఘడియ. ఘంట ౧ నిమిషం ౩౦.

పగటి ముహూర్తములు.

వారాః	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	ఆదా	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు.

వారాః	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
౪	రోగం	ఉద్యో	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

నవగ్రహములు ద్వాదశస్థానములయం దుండునపు డిచ్చుచుండెడి గోచారఫలములను తెలియజేయు చక్రము

గ్ర	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨
రవిః	స్థానచలనం	భయః	సంపత్	మానభంగం	భయః	శత్రుక్షయం	దేహపీడ	రోగః	భయః	లాభః	ఆరోగ్యం	వ్యయః
చంద్రః	సౌజన్యం	వ్యయః	లాభం	రోగం	కార్యనాశః	ధనం	లాభః	వ్యయః	వ్యాకులః	లాభః	సుఖం	దుఃఖః
కుజః	భేదః	వ్యయః	లాభం	శత్రుపీడ	రిపుభయం	ధనలాభః	కలహః	భయః	వ్యయః	చలనం	లాభం	రోగం
బుధః	బంధః	లాభః	వ్యయం	శత్రుభయం	దరిద్రం	భూషణం	వ్యసనం	సంతోషః	దుఃఖం	శుభం	సుఖం	వ్యయః
గురుః	గమనః	ధనలాభః	ఆపత్	నాశనం	సంపత్	క్లేశః	ఆరోగ్యం	హానిః	ధనాగమనం	హానిః	సంతోషం	పీడా
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభః	మానహానిః	క్లేశః	భయః	ధనలాభః	హానిః	సౌఖ్యం	లాభః
శనిః	అఫలః	హానిః	సంపత్	కుక్షిరోగం	బుభుక్షు	లక్ష్మీః	రాజదండం	దుఃఖః	రోగః	జాడ్యం	లాభః	క్లేశః
రాహుః	భయః	కలహః	సౌఖ్యః	మానహానిః	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యుః	సంతాపం	కలహం	లాభః	హానిః
కేతుః	భయః	విరోధః	సుఖం	మానహానిః	ధనక్షయం	సుఖం	భీతిః	హానిః	కలహం	విరోధం	ధనాగమః	హానిః

జ్వరహారి

సీసా 1-కి వెల రూ 0-12-0. వి. పి. సహా రూ. 1-0 0

జ్వరము శరీరమునందు రక్తభేదము రక్తగతి భేదమువలన గలుగును. సాధారణముగా నీటి, గాలి, స్థలపు మార్పువలనను దేహమునకు గాలివలనను జ్వరము వచ్చును. జ్వరహారిని అయిదుపూటలు సేవించిన పట్టువిడుపుజ్వరములు, చలి పురాణజ్వరములు మొదలగు సమస్తజ్వరములు మానును; ఆకలి హెచ్చును; మలబద్ధము మానును; రక్తశుద్ధి యగును; కొద్దిదినములు సేవించిన శరీరము యథాస్థితిజెంది ఆరోగ్యము గలిగియుండును.

వలయువారు:—**అమృతాంజనం డిపో,**

6 తంబుశెట్టివీథి, మద్రాసు.

లేక 109 ప్రేరిరోడ్డు, ఫోర్టు బొంబాయి.

భారతి చందా

సంవత్సర చందా	రూ	6 0	0
అర్ధసంవత్సరము	,,	3 0	0
విడిపత్రిక	,,	0 10	0

☞ ప్రస్తుతము పోస్టలు రూల్సు ప్రకారము 0-2-0 రిజిస్టరుచార్జి, 0.1 0 తపాలు చార్జి అధికమగుచున్నది కాన ముందుగ మణియార్డరు పంపిన ఈఖర్చు తగ్గును. వీ. పీ. లు పంపినచో సొమ్ము మాకు ఒక్కొక్కప్పుడు ఆలస్యముగ చేరుటయు పత్రికలు పంపుట ఆలస్యమగుటయు సంభవించును.

మాదిరిపత్రిక గోరువారు అణాలు 0 10 0 స్టాంపులు పంపిన పంపబడును. ఉచితముగ పంపజాలము. మాదిరిపత్రిక తెప్పించుకొన్నతర్వాత చందాదార్లుగ చేరినయెడల ఆ సొమ్ము మినహాయించుకొని తక్కిన సొమ్ము మాత్రము పంపవచ్చును.

మేనేజరు, భారతి,
తపాలపెట్టె నెంబరు 212 మద్రాసు.

అమృతాంజన మను సిద్ధామృతము ప్రతియింట నుండదగినది

ఏప్రిల్ నెల

పంగుని నెల

[illegible]

చిత్తిరై నెల

5	౨౪	౧	శ॥ శుక్ల. ప్ర౧౭-౧౦ అశ్వి౬౦-౧౦ వై౯-౫౭ బవ౧౭-౧౦ నాగ౧౮-౨౭ ద్వితీయతిథిః యోగకాలః దక్షిణశృంగోన్నత చంద్రోదయః చాంద్రసంవత్సరాదిః తైలాభ్యంగస్నానం నింబకుసుమభక్షణం నూతన వస్త్రధారణం వసంత నవరాత్రారంభః ప్రపాదానం భు౩-౦చ౦
6	౨౫	౨	ఆ॥ ద్వి౨౦-౫౪ అశ్వి౦-౧౦ వి౩౦-౨౩ కా౨౦-౫౪ దివి౨౬-౭ రవౌ రవిః ౩-౧౭ అహః ౩౦-౩౭ శూన్యతిథిః రావే [భు౩-౯చ౧ రంజాన్ నెల
7	౨౬	౩	సో॥ తృ౨౫-౧౪ భర౫-౫౦ ప్రీతి౩౧-౧౬ గర౨౫-౧౪ రా౭-౧౨ ఉత్తమమన్వాదిః ఆందోళన తృతీయా సౌభాగ్య గౌరీవ్రతం శివడోలోత్సవః భు౩-౧౭చ౨
8	౨౭	౪	మం॥ చ౨౯-౫౨ కృ౧౧-౪౪ ఆయు౩౨-౧౯ భ౨౯-౫౨ దివా౨౫-౧౩ త్యాప్రతి౨౫ భు౩-౨౫చ౩
9	౨౮	౫	బు॥ పం౩౪-౩౦ రో౧౭-౪౪ సౌ౩౩-౨౫ బవ౧-౫౦ శేషః౦-౧౩ రా౨-౧౯ రేవతి రవిః౨౭-౧౭ అహః౩౦-౪౭ మత్స్య [జయంతిః భు ౩-౩౩
10	౨౯	౬	గు॥ ష౩౭-౫౩ మృ౨౩-౩౫ శో౩౪-౧౭ కౌ౬-౫౦ తా౧౫-౪౧ దగ్ధ మృత్యుయోగా భు౩-౪౧చ౫
11	౩౦	౭	శు॥ స౪౨-౩౯ ఆర్ద్ర౨౭-౫౯ అతి౩౪-౪౭ గర౧౦-౫౪ త్యాజ్యాభావః భు౩-౪౯చ౬
12	౩౧	౮	శ॥ అ౪౫-౪౭ పున౩౩-౪౧ సు౩౪-౪౧ భ౧౫-౫౭ ౧౦రా౨౪-౭ ఆశ్వ ౧ ప్రథమచరణే పుంపుంనక్షత్రే పూర్ణజలరాశౌ రవిః౫౧-౪౪ అహః౩౦-౫౦ భవాన్యుత్పత్తిః అశోకాష్టమి భు౩-౫౭చ౭
13	౧	౯	ఆ॥ న౪౭-౫౭ పుష్య౩౭-౩౦ ధృ౩౩-౫౬ బా౧౬-౩౩ త్యాజ్యాభావః విషువత్పుణ్యకాలః పునఃప్రభృతిద్వాయామాః స్మార్తానాం శ్రీరామజయంతిః సౌరసంవత్సరాదిః భు౦-౨చ౮
14	౨	౧౦	సో॥ ద౪౭-౪౭ ఆశ్లే౪౦-౧౧ శూ౩౨-౯ తై౧౭-౯ ది౧౦-౫౩ పంచకే-వే-అమృతయోగః ధర్మరాజదశమి భు౦-౯చ౯
15	౩	౧౧	మం॥ ఏ౪౭-౨౭ మ౪౧-౪౨ గం౨౯-౩౧ వ౧౭-౩౫ ది౧౦-౫౬ రాత్రాం సర్వేషామేకాదశీ విష్ణుడోలోత్సవః భు౦-౧౬చ౧౦
16	౪	౧౨	బు॥ ద్వా౪౬-౫౫ పూఫ౪౨-౦ వృ౨౫-౫౫ బ౧౭-౪౧ ది౧-౪౭ రా౨౭-౪౨ ఆశ్వ ౨ రవిః౧౬-౪౦ అహః౩౧-౦ విష్ణోః దమనోత్సవః భు౦-౨౪చ౧౧
17	౫	౧౩	గు॥ త్ర౪౪-౫౬ ఉఫ౪౧-౪ ధృ౨౧-౨౦ కా౧౫-౩౦ శేషః౩-౩౭ త్యాప్రతి-౫౬ రవే అనంగత్రయోదశీ ప్రదోషః భు౦-౩౧చ౧౨
18	౬	౧౪	శు॥ చ౪౦-౭ హ౩౯-౧ వ్యా౧౫-౫౦ గ౧౨-౭ వి౧-౧౧ రా౨౬-౫౬ త్యాప్ర౩-౪౭ శక్రాం అనధ్యయనత్రయం శివస్య దమనోత్సవః భు౦-౩౯చ౧౩
19	౭	౧౫	శ॥ ○ పూ౩౫-౧౧ చి౩౫-౫౫ హ౯-౨౯ భద్ర౭-౪౪ శేషః౧-౪౭ రా౧౭-౨ ఆశ్వ ౩ రవిః౪౧-౯ అహః౩౧-౪ అన్వాధానం రౌచ్యకమన్వాదిః దమనపూజా స్త్రీణాం చంద్రదర్శనం మహాచైత్రీ చిత్రవస్త్రదానం భు౦-౪౭చ౧౪
20	౮	౧౬	ఆ॥ కృష్ణ ప్ర౯-౨౫ స్వా౩౨-౧౩ వజ్ర౦౨-౨౭ సిద్ధి౫౨-౧౯ నా౨౯-౨౫ రా౧౪-౯ వృషభాయనగతో రవిః౭-౨౭ [అహః౩౧-౭ యోగకాలః భు౦-౫౫చ౧౫
21	౯	౧౭	సో॥ ద్వి౨౩-౧౭ విశా౨౭-౫౨ వ్యతి౪౬-౫౨ గ౨౩-౧౭ ౨౬-౨ తిథిద్వయం కేవే భు౧-౩చ౧౬
22	౧౦	౧౮	మం॥ తృ౧౬-౪౯ అనూ౨౩-౧౯ వరీ౩౭-౪౬ భ౧౬-౪౯ రా౫-౭ భు౧-౧౦చ౧౭
23	౧౧	౧౯	బు॥ చ౧౦-౨౦ జ్యే౧౭-౪౭ ప౩౦-౪౫ బా౧౦-౨౦ త్యాజ్యాభావః ఆశ్వ౪ రవిః౭-౪౬ అహః౩౧-౧౦ భు౧-౧౮చ౧౮
24	౧౨	౨౦	గు॥ పం౪-౪౭ షష్ఠ్యం౫౩-౫౨ మూల౧౪-౩౩ శి౨౩-౪ తై౪-౪౫ ౨౬-౫౬ ది౧౦-౫౦ రా౫-౫౫ అవమా దగ్ధయోగః శ్వేత [వరాహ కల్పాదిః భు౧-౨౬చ౧౯
25	౧౩	౨౧	శు॥ స౫౩-౭ పూషా౧౦-౫౪ సి౧౫-౫౪ భ౨౫-౪౪ వి౯-౫౬ భు౧-౩౪చ౨౦
26	౧౪	౨౨	శ॥ అ౯-౬ ఉషా౭-౦ సౌ౯-౨౨ బా౨౧-౧౨ ది౧౭-౪౧ భర౧ చరణే స్త్రీపున్నక్షత్రే పాదజలరాశౌ రవిః ౩౪-౦ అహః౩౧-౧౭ అనధ్యయనం భు౧-౪౧చ౨౧
27	౧౫	౨౩	ఆ॥ న౪౬-౧౧ శ్రవ౬-౫౫ శు౩-౩౭ శుభ్ర౫౪-౪౩ తై౧౭-౪ ౨ది౧౫-౪౭ రావే అమృతయోగః భు౧-౪౯చ౨౨
28	౧౬	౨౪	సో॥ ద౪౪-౯ ధని౫-౧౭ బ్ర౫౪-౪౨ వ౧౫-౨౩ ది౨౩-౨౬ కేక్రాం అమృతయోగః భు౧-౫౭చ౨౩
29	౧౭	౨౫	మం॥ ఏ౪౪-౧౪ శత౫-౪౫ ఐం౫౨-౫౭ బా౧౪-౧౬ దివి౨౨-౧౧ సర్వేషామేకాదశీ మృత్యుయోగః భు౨-౫చ౨౪
30	౧౮	౨౬	బు॥ ద్వా౪౪-౪౬ పూభా౭-౨౨ వై౪౯-౫౧ కా౧౩-౫౪ రా౧-౭ భర౨ రవిః౦-౨౬ అహః౩౧-౨౪ శవే భు౨-౧౨
1	౧౯	౨౭	గు॥ త్ర౪౬-౪౦ ఉభా౧౦-౧౬ వి౪౯-౧౦ గ౧౫-౪౨ రా౧౦-౪౭ ప్రదోషః భు౨-౨౦చ౨౬
2	౨౦	౨౮	శు॥ చ౪౯-౩౨ రేవ౧౪-౫౯ ప్రీతి౪౯-౦ భద్ర౧౭-౬ త్యాజ్యాభావః అనధ్యయనత్రయం మాసశివరాత్రిః శివసన్నిధౌస్నానం అమృత సిద్ధయోగః భు౨-౨౭చ౨౭
3	౨౧	౨౯	శ॥ ● అమా౫౩-౧౩ అశ్వి౧౭-౫౫ ఆయుర్౯-౨౪ చతు౨౧-౨౪ దిన-౭ రా౧౩-౩౬ భర౩ రవిః౨౭-౧౬ అహ ౩౧-౯ [అన్వాధానంపిండపితృయజ్ఞః కర్తరిప్రవేశః కూర్మకల్పః భు౨-౩౬చ౨౮

ర	బు	శు	
కే	శు౭ మేషే రవిః శు ౨౫కళే కుజః బా మిథునే శుక్ర		
			రా
కు	గు	శ	

కుజ, బుధచారా
శు౭గు ఉషా౧కుజః ౩-౨౦
శు౧౨బు ఉ౨కుజ౩౭-౨౦
కృ౩శుం ఉషా౩కుజ౯-౨౦
బ౧౦సో ఉషా౪కు౨౨-౧౨
శు౪శుం అశ్వ౩బు౨౦-౧౨

శు౬గు అశ్వ౪బు౨౨-౧౪
శు౭శ భర౧బు౩౬-౫౦
శు౯ఆ భర౨-బు౫౯-౨౬
శు౧౧మం భ ౩బు౧౭-౧౫
శు౧౪శు భర౪బు౪౦-౩౪
బ౨సో కృత్తి౧బు౩౬-౧౭

బ౯ఆ బు॥ వక్రారంభః౩౫-౨౦ [బుధః౧-౫౦
బ౧౩లు గు పశ్చాదస్తమితో
బ౩౧శ భరబువక్రీ౧౭-౨౫
గురుచారః-శుక్రచారః[౧౧
శు౭శ గు వక్రాంభః౧౬-

బ౩౦శ జ్యే౩వక్రీగు౧౩-౧౫
శు౪మ రో౧గు౨౭-౧౧
శు౭శు రో౨శు ౫-౧౬
శు౧౦సో రో౩శు౧౬-౧౧
శు౧౨గు రో౪శు ౨౭-౧౨
బ౧ఆ మృ౧శు౩౭-౧౫

బ౫గు మృగ౨శు౭-౧౦
బ౯ఆ మృగ౩శు౫౦-౧౦
బ౧౩గు మృ౪శు౩౧-౨౦
శనిచారః-బ౧౦సో చిత్రవక్రీ
౫౭-౧౧ రాహుకేతుచారా
శు౭శుమ౨రాశికే౧౪-౧౫

శ్రీరక్తాక్షి నామ సం॥ వైశాఖమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౬ కల్యాది ౫౦౨౫ హూణ 1924

4	౨౨	౩౦	ఆ॥శుక్ల ప్ర౫౬-౨౯భ౨౪-౨౩సౌ౫౦-౧౭కిం౨౫-౨౨రా౨౫-౫౧త్యాప్ర౪-౨౪రక్రాం రా వేయాగ కాలః భు౨-౪౩
5	౨౩	౩౧	సో॥ద్వి౬౦-౧౦కృ౩౦-౧౬శో౫౧-౨౭బా౨౯-౪౭ శేషః ౧-౪౩ సవేత్రి ద్యుస్పృక్ దక్షిణశృంగోన్నతచంద్రో దయః భు౨-౫౧చ౩౦ [జంయంతిః భు౨-౫౯-చ౧షవ్వాల్
6	౨౪	౧	మం॥ద్వి౨-౫రో౩౬-౧౭అతి౫౨-౩౩కౌ౨-౫౮ది౧౪-౧౭రా౨౦-౯భ౪౪౪రవిః ౫౪-౫౨ అహః ౩౧-౩౨ పరశురామ
7	౨౫	౨	బు॥తృ౬-౨౯మృ౪౨-౧౪సుక౫౩-౪౦గర౬-౩౯త్యాజ్యాభావః త్రేతాయుగాదిః అక్షతృతీయా సంపద్గౌరీవ్రతం కరకప్రదానం వుదకుంభదానం భు౩-౭చ౨
8	౨౬	౩	గు॥చతు౧౦-౫౩ఆర్ద్ర౪౭-౪౭ధృ౫౪-౨౩భ౧౦-౫౩ది౫-౧౧శంకరజయంతిః భు౩-౧౪చ౩
9	౨౭	౪	శు॥పం౧౪-౩౮పున౫౨-౪౩శూ౫౪-౩౨బా౧౪-౩౮ది౨౦-౧౫భు౩-౨౨చ౪
10	౨౮	౫	శ॥ష౧౭-౩౬పుష్య౫౬-౪౬గం౫౪-౦తై౧౭-౩౬ది౧౪-౪కృత్తికా ప్రథమచరణే పుంపుంనక్షత్రే నిర్జలరాశౌ రవిః ౨౨-౨౪అహః౩౧-౩౮వృద్ధారుశిలాకర్మాణి వర్జనీయాని భు౩-౩౦చ౫ [నస్యాయం భు౩-౩౮చ౬
11	౨౯	౬	ఆ॥స౯-౩౬ఆశ్లే౯-౪౮వృ౫౨-౩౫వ౯-౩౬ది౩౦-౨౨అష్టమితిథిః కేవే భానుసప్తమి గంగోత్పత్తిః అనధ్యాయ
12	౩౦	౭	సో॥అ౨౦-౨౭మఘ౦-౧౦ధ్రు౫౦-౧౪బవ౨౦-౨౭ది౩౦-౩౯కువే రాక్రాం భు౩-౪౫చ౭
13	౩౧	౮	మం॥న౨౦-౬మ౧-౨౧వ్యా౪౬-౫౩కౌ౨౦-౬ ది ౨౧-౩౨ కృత్తి ౨ వృషభే రవిః ౫౮-౪అహః ౩౧-౪౨ వైష్ణవానాం శ్రీరామజయంతిః భు౩-౫౩చ౮
14	౧	౯	బు॥ద౧౭-౩౦పూ౧-౫౫హర్ష౪౨-౩౩గ౧౭-౩౦ది౯-౪౨హారపద పుణ్యకాలః పుదయాత్ప్రభృతిప్రహరద్వయ పర్యంతం ద్వాపరయుగాంతః భు౦-౧౯
15	౨	౧౦	గు॥ఏ౧౫-౪౨ఉఫ౧-౧౭హా౫౮-౩౬ వజ్రం ౩౭-౧౫ భ౧౫-౪౨ ది ౨౨-౨౫ సర్వేషామేకాదశీ అమృతయోగః భు౦-౯చ౧౦
16	౩	౧౧	శు॥ద్వా౧౧-౪౬చి౫౬-౪౦సిద్ధి౩౧-౫బా౧౧-౪౬ది౯-౩శక్రాంప్రదోషః పరశు రామద్వాదశి భు౦-౧౮ [౩౧-౫౦ అనధ్యాయ నత్రయః న్నసింహజయంతిః భు౦-౨౬
17	౪	౧౨	శ॥త్ర౬-౫౦స్వా౫౩-౩వ్య౨౪-౧౧తై౬-౫౦ది౯-౪౩కృత్తి౩రవిః౧౮-౪౮అహః
18	౫	౧౩	ఆ॥ ○ చతు౧-౧౨వివ్యం౫౩-౩౮విశా౪౮-౫౨వగ౬-౪౬వణి౧-౧౨విష్క౫-౫౮రా౨౬-౧౮త్యాప్ర౩-౪౨వ్యాసపూర్ణి మాదధ్యన్నవ్యజనదానాని అన్వాధానం శ్రీణాం చంద్రదర్శనం రవే కే-వె భు౦-౩౫చ౧౩
19	౬	౧౪	సో॥కృష్ణ ప్రతి౮-౨౩అనూ౪౪-౯ పరి౮-౫౭ బా ౨౧-౪౦ శేషః ౧-౪౮ త్యా ౩-౪౨ రా ౨౫-౧౮ యోగ కాలః భు౦-౪౩చ౧౪
20	౭	౧౫	మం॥ద్వి౪౧-౪౮జ్యేష్ఠ౩౯-౨౪శివ౧-౩౬సిద్ధి౫౧-౪౬తై౧౫-౫౭ శేషః౦-౫౦కృ౪రవిః ౪౭-౨౬ అహః ౩౧-౫౪ భు౦-౫౨చ౧౫
21	౮	౧౬	బు॥తృ౩౫-౯మూ౩౫-౨౪సా౪౫-౬వణి౮-౪౦ది౩౧-౪౦రా౨౫-౫౪ త్యాప్ర ౩-౪౪ మిధునాయన గతోయనం ౧౪-౧౫అహః౩౧-౫౮పార్థివకల్పాదిః భు౧-౧చ౧౬ [ఆరాధన భు౧-౯చ౧౭
22	౯	౧౭	గు॥చతు౯-౪౧పూషా౩౧-౩౩శుభం౩౭-౫౧బ౨-౪౧శేషః౧-౩౨రా౧౮-౩౪ శ్రీముదిగొండ శంకరారాధ్యులవారి
23	౧౦	౧౮	శు॥పం౨౪-౩౪ఉషా౨౮-౨౪శు౩౧-౧౨తై౨౪-౩౪రా౬-౧౧భు౧-౧౮చ౧౮
24	౧౧	౧౯	శ॥ష౨౦-౯శ్ర౨౬-౨౦బ్ర౨౫-౯శ్రవణ౨౦-౯రా౪-౧ తిథిద్వయం రోహిణిచరణే పుంపుంనక్షత్రే ఆర్ద్ర బ రాశౌ రవిః౧౬-౨౪అహః౩౧-౫౯కుక్రాం భు౧-౨౬చ౧౯
25	౧౨	౨౦	ఆ॥స౧౭-౨౬ధని౨౫-౧౭ఐం౨౦-౨౪బవ౧౭-౨౬రా౧౧-౨౦శక్రాం భానుసప్తమి అనధ్యాయనద్వయం భు౧-౩౫ [భు౧-౫౨చ౨౦
26	౧౩	౨౧	సో॥అ౧౫-౩౪శత౨౫-౨౫వైధ౬-౨౩కౌ౧౫-౩౪రా౯-౪౭భు౧-౪౩చ౨౧
27	౧౪	౨౨	మం॥న౧౫-౦పూభా౨౬-౯విష్క౧౩-౨౫గర౧౫-౦రా౯-౯రో౨రవిః౪౫-౩౬అహః౩౨-౦ శవేత త్రిరాత్ర
28	౧౫	౨౩	బు॥ద౧౫-౩౫ఉభా౨౯-౨౨ప్రీతి౧౧-౨౨భ౧౫-౩౫త్యాజ్యాభావః భు౨-౧చ౨౩
29	౧౬	౨౪	గు॥ఏ౧౭-౯రేవ౩౩-౧౭ఆయు౧౦-౧౫బా౧౭-౯ది౨౧-౬అమృతయోగః సర్వేషామేకాదశీ భు౨-౯చ౨౪
30	౧౭	౨౫	శు॥ద్వా౨౦-౪౭అశ్వ౩౭-౩౫సౌ౫౪-౪౦తై౨౦-౪౭ది౨౬-౯త్రయోదశితిథి ప్రదోషః భు౨-౯చ౨౫
31	౧౮	౨౬	శ॥త్ర౨౩-౩౯భర౪౨-౫౫శో౧౦-౧౫వణ౨౩-౩౯ది౩-౪౨రోహి౩రవిః౧౫-౨౪అహః౩౨-౪ శూన్యతిథిః అనధ్యాయ చతుర్దశ్యం మాసశివరాత్రిః భు౨-౨౮చ౨౬
1	౧౯	౨౭	ఆ॥చతు౨౭ ౪౭కృ౪౮-౪౪అతి౧౦-౩౪వ౨౭-౪౭ది౧౫-౪౯భు౨-౩౬చ౨౭ [యోగః అన్వాధానం భు౨-౪౫చ౨౮
2	౨౦	౨౮	సో॥●అమా౩౨-౧౫రో౫౪-౪౮సు౧౨-౧౨చం౧౦రా౦-౪౩రక్రాం అమాసోమవారవ్రతం పిండపితృయజ్ఞః పద్మక



కుజచారః	బుధచారః	బ౨మం బుధ వక్రత్యాగః	బ౧౨శు జ్యే ౨ వక్రీ గు	శు౧౨శుఆర్ద్ర౪శు౯-౧౨
శు౧ఆ శ్రవణ౨౧-౧౮	శు౫శు భ౩ వక్రీబు౨౫-౧౨	౪౨-౧౫	౩౫-౧౮	బ౪గుపున౧శు౨౬-౧౪
శు౬శ శ్రవణ౨౧-౩౪	శు౧౦ బు భ ౨ వక్రీ బు ౧౧-౩౧	బ౯ మ భ ౩ బుజ్వే బు ౪౧-౧౫	శుక్రచారః	బ౧౧గు పున౨శు౩౯-౧౨
శు౧౨శు శ్రవణ౫౫-౧౧	శు౧౩ శ ప్రాగుదయం బు ౧౬-౧౨	బ౧౩శ భరబు౨-౪	శు౧ఆ ఆర్ద్ర౧శు౫౨-౧	శని రాహు కేతు
బ౫శు శ్రవణ౩౪-౫		శుక్రచారః	శు౪గు ఆర్ద్ర౨శు౪౬-౧౧	చారానస్తి
౧౩శ ధని౩-౧౬			శు౧౨సో ఆర్ద్ర౩శు౪౧-౧౪	

శ్రీరక్తాక్షినామ సం|| జ్యేష్ఠమాస తిథివారాదయః శాలివాహనశకం౧౮౪౬కల్యాదిగం౫౦౨౫హూణ1924

జూన్ నెల

వైకాశి నెల

ఫసలి ౧౩౩౩ అమర్దాద్

ఆని నెల

3	౨౧	౯	మ||ప్ర౩౬-౯వృ౬౦-౧౦ధృ౧౩-౧౦కిం౪-౧౫ది౧౦-౧౯రోహి౪రవిః౪౪-౨౫అహః౩౨-౨యాగకాలఃభు౨-౫౪
4	౨౨	౩౦	బు||ద్వి౪౦-౪౬మృ౦-౪౦శూ౧౪-౧౬బా౮-౪౦కౌ౨౩-౪౬బౌద్ధకల్కి జయంత్యౌ చంద్రోదయః సమశృగః సోపపదం భు౩-౨చ౩౦
5	౨౩	౩౧	గు||తృ౪౪-౩౧ఆర్ద్రి౬-౬గం౧౫-౨తై౧౨-౫౩రా౬-౨౪రంభాగౌరీవ్రతం భు౩-౧౧చ౧జికాజు
6	౨౪	౧	శు||చ౪౭-౪౬పున౧౧-౪వృ౧౫-౩౫వ౧౬-౧౫రా౦-౨౮భు౩-౯చ౨
7	౨౫	౨	శ||పం౪౯-౪౬పుష్య౧౫-౩౪ధృ౧౫-౧౧బ౧౮-౪౪రా౧౭-౯మృగశిరా౧ప్రథమచరణే పుంన్న పుంసకనక్షత్రే అర్ధజలరాశౌ రవిః౧౪-౩౫అహః౩౨-౬అగస్త్యాస్తమయః౧౪-౨౫భు౩-౨౮చ౩
8	౨౬	౩	ఆ||ష౫౦-౪౧ఆశ్రే౧౮-౪౫వ్యా౧౪-౦కౌ౨౦-౨౭రా౧౭-౪౨కుపే కేవే అరణ్యగౌరీవ్రతం భు౩-౩౬చ౪
9	౨౭	౪	సో||స౫౦-౨౨మఖ౨౦-౫౨హ౧౧-౫౪గ౨౦-౯రా౯-౫రాక్రాం మరణయోగః భు౩-౪౫చ౫
10	౨౮	౫	మ||అ౪౮-౪౬పూఫ౨౧-౩౯వ౮-౫౧భ౯-౩౧రా౭-౨౨మృగ౨రవిః౪౪-౪౧అహః౩౨-౮అనధ్యాయః భు౩-౫౩
11	౨౯	౬	బు||న౪౬-౦ఉఫ౨౧-౧౬సి౪-౪౫వ్య౫౫-౧౩బా౧౭-౧౬రా౯-౩౫భు౪-౨చ౭
12	౩౦	౭	గు||ద౪౨-౯హ౯-౪౪వ౫౫-౦తై౧౪-౦రా౬-౪౨పాపహర దశమి భు౪-౧౦చ౭
13	౩౧	౮	శు||ఏ౩౭-౩చి౧౭-౧౦పరి౭-౯వ౯-౩౪ది౩౦-౨౦శక్రాం సర్వేషామేకాదశి నిర్జలైకాదశి భు౪-౯చ౯
14	౧	౯	శ||ద్వా౩౧-౯స్వా౧౩-౩౩శి౩౯-౫౫బ౪-౨౬ది౨౬-౩౭మృ౩మధునేరవిః౧౫-౩౫షడశీతి పుణ్యకాలః పరేషోడశ ఘటికాః అహః౩౨-౧౦శని ప్రదోషః కూర్మజయంతిః రామలక్ష్మణద్వాదశి భు౪-౨౭చ౧౦
15	౨	౧౦	ఆ||త్ర౨౫-౫౯-౪౦సి౩౨-౦తై౨౫-౫ది౧౮-౫౧తిథిద్వయం కుపే కేవే అనధ్యయన చతుష్టయం భుం-౭చ౧౧
16	౩	౧౧	సో||చతు౧౮-౩౧అనూ౫-౧౦సా౨౪-౨[illegible]౧౮-౩౧ది౧౮-౬పూర్ణిమాతిథిః అన్వాధానం స్త్రీణాం చంద్రదర్శనం భుం-౧౮చ౧౨
17	౪	౧౨	మ|| ○ పూ౧౧-౫౭జ్యే౦-౩౫మూ౫౫-౨౭శు౧౬-౧౧బ౧౧-౫౭రా౨౦-౭ మృ౪ రవిః౪౫-౧౮ అహః౩౨-౧౩ భౌచ్యకమన్వాదిః వృషభపూజ వట సావిత్రీవ్రతం యాగకాలః భుం-౨౮చ౧౩
18	౫	౧౩	బు||కృ ప్ర౫-౩౪ద్వి౫౩-౫౩పూషా౫౨-౨శు౧౮-౧౬కా౫-౩౪ ది౧౮-౨౬ అవమా భుం-౩౮చ౧౪
19	౬	౧౪	గు||తృ౫౪-౨౬ఉషా౪౮-౪౪బ్రం-౫౮ఐం౫౩-౨వ౨౭-౭ది౧౦-౫౬ రా ౨౬-౪ త్యాప్ర౩-౫౦భుః-౪౮చ౧౫
20	౭	౧౫	శు||చ౫౦-౨శ్ర౪౬-౨౧వై౪౭-౫౫బ౨౨-౧౪శేషః ౨-౧౦ రా౨౩-౫౨ రావే భుం-౫౮చ౧౬
21	౮	౧౬	శ||పం౪౬-౫౪ధని౪౫-౩వి౪౨-౯కా౧౮-౩౧త్యాజ్యాభావః ఆర్ద్రా౧ప్రథమచరణే స్త్రీస్త్రీనక్షత్రే నిర్జలరాశౌ రవిః౧౫-౫౦కటకాయనగతోరవిః౪౨-౩౭అహః౩౨-౧౬కుక్రాం కేక్రాం భు౧-౮చ౧౭
22	౯	౧౭	ఆ||ష౪౪-౭శత౪౪-౫౬ప్రీతి౩౮-౪౧గ౧౫-౫౭ది౩-౩భు౧-౧౮చ౧౮
23	౧౦	౧౮	సో||స౪౪-౧౪పూభా౪౬-౦ఆయు౩౫-౩౧భ౧౪-౩౬ది౧-౧౨శవే మరణయోగః భు౧-౨౮చ౧౯ [భు౧-౩౮చ౨౦
24	౧౧	౧౯	మ||అ౪౪-౪౪ఉభా౪౮-౧౭సౌ౩౩-౯బా౧౪-౯ది౧౦-౫౪ఆర్ద్రా౨రవిః౪౬-౨౪అనధ్యాయః అహః ౩౨-౧౪
25	౧౨	౨౦	బు||న౪౬-౨౩ రే౫౧-౨౧శో౩౨-౩తై౧౫-౩౩ది౯-౪౯భు౧-౪౮చ౨౧
26	౧౩	౨౧	గు||ద౪౯-౩అశ్వ౫౫-౫౫అతి౩౧-౩౬వ౧౭-౪౩రా౧౨-౫౬భు౧-౫౮చ౨౨
27	౧౪	౨౨	శు||ఏ౫౨-౪౦భ౬౦-౧౦సు౩౧-౫౦బ౨౦-౯ది౨౨-౧౦పశ్చాదస్తం శుక్రః౫౩-౧౫శుక్ర మౌఢ్యారంభః రావే సర్వేషామేకాదశి భు౨-౮చ౨౩
28	౧౫	౨౩	శ||ద్వా౫౬-౩౯భ౧-౨౨ధృ౩౨-౩౬కా౨౪-౩౭రా౨-౧౨ఆర్ద్రా౩రవిః౧౬-౫౨అహః౩౨-౧౨భు౨-౧౮చ౨౪
29	౧౬	౨౪	ఆ||త్ర౬౦-౧౦కృ౭-౪శూ౩౩-౪౧గ౨౮-౫౩రా౧౮-౫౨త్రిద్యుస్పృక్ ప్రదోషః భు౨-౨౮చ౨౫
30	౧౭	౨౫	సో||త్ర౧-౨౬ రో౧౩-౪గం౩౪-౫౬వ౧-౨౬ది౨౮-౨౮అనధ్యయన చతుష్టయం మాసశివరాత్రిః భు౨-౩౮చ౨౬
1	౧౮	౨౬	మ||చతు౫-౩౪మృ౯-౨వృ౩౬-౪శ౫-౩౪రా౧౦-౨ఆర్ద్రా౪రవిః౪౭-౩౬అన్వాధానం అహః౩౨-౧౦భు౨-౪౮
2	౧౯	౨౩	బు|| ● అమా౯-౪౭ఆర్ద్ర౨౪-౪౫ధృ౩౭-౧నా౯-౪౭రా౨౫-౧౦త్యాప్ర౪-౨౧వక్రాం యాగకాలః పిండపితృయజ్ఞః భు౨-౫౮చ౨౭

	బు	ర	శు
కే	శు ౧౨ మిథునే శు౧౩ కుంభేకు		
కు	శు౩ వృషభే బు బ ౭ మిథునే బు		రా
	గు	శ	

కుజచారః

శు౫శధని౨కు౨౧-౧౫

శు౧౩ఆ ధని౩కు ౫౫-౧౨

బ౧౦గు ధని౪కు ౨౨-౩౦

బుధచారః

శు౧మం కృ౧బుధః౨౩-౧౦

శు౩గు కృ౨బుధః౩౨-౧౨

శు౬ఆ కృ౩బు౪-౧౩

శు౧౦గు రో౧బు౧౬-౧౮

శు౧౨శ రో౨బు౧౮-౧౨

శు౧౪సో రో౩బు౨౦-౧౮

బ౧బు రో౪బు౨౨-౧౬

బ౪శు మృగ౧బు౨౦-౧౫

ప్రాగస్తం బు౩౨-౧౪

బ౬ఆ మృగ౨బు౧-౧౮

బ౭సో మృగ౩బు౫౧-౪

బ౯బు మృగ౪బు౪౦-౧౨

బ౧౧శు ఆర్ద్ర౧బు౩౦-౧౬

బ౧౩ఆ ఆర్ద్ర౨బు౨౧-౧౨

బ౧౪మం ఆర్ద్ర౩బు౧-౪

బ౩౦బు ఆర్ద్ర౪బు౫౧-౧౨

గురుచారః

బ౯బు జ్యేష్ఠ౧వక్రీగు ౯-౧

శుక్రచారః

శు౬ఆ శుక్ర వక్రారంభః ౩౫-౧౧

బ౬ఆ పు౧వక్రీ శు౩౯-౧౧

బ౧౧శు పశ్చాదస్తం శు

౫౩-౧౫ [౩౩-౧౨

బ౧౩ ఆ ఆర్ద్ర౪ వక్రీ శు

శనిచారః [౩౫-౧౭

బ౧౩ ఆ శ వక్రత్యాగః

రాహుకేతు చారౌ

శుద్ధ౧౧శు మఖ౧రాహుః

ధని౩కేతుః౧౬-౧౧

శ్రీ రక్తాక్షినామ సం॥ ఆషాఢమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౬ కల్యబ్ద ౫౦౨౫ హూణ 1924

3	౨౦	౨౮	సు॥ శు ప్ర ౧౩-౩౦ పున ౨౯-౫౬ వ్యా ౩౭-౨౨ బ ౧౩-౩౦ శేషః ౧-౪౧ రా ౧౯-౮ ఉత్తరశృంగోన్నత చంద్రోదయః షడశీతిముఖః ౧౨-౫౦ భు ౩-౮చ౨౯
4	౨౧	౨౯	శు॥ ద్వి ౧౬-౩౧ పుష్య ౩౪-౨౨ హ ౩౭-౮ కా ౧౬-౩౧ త్యాజ్యాభావః భు ౩-౧౮చ౧ జీ హేజు
5	౨౨	౩౦	శ॥ తృ ౧౮-౩౩ ఆశ్రే ౩౭-౫౧ వ ౩౬-౯ ౧౮-౩౩ దివి ౮-౧౪ పునర్వసూ ౧ ప్రథమచరణే స్త్రీ పురుషనక్షత్రే పాదజలం రాశౌ రవి ౧౮-౨౦ అహః ౩౨-౮ కుపే కేపే భు ౩-౨౮చ౨
6	౨౩	౩౧	ఆ॥ చ ౧౯-౩౦ మఖ ౪౯-౦ సి ౩౪-౧౨ భ ౧౯-౩౦ వి ౯-౧ పంచమీతిథిః రాక్రాం మరణయోగః భు ౩-౩౮చ౩
7	౨౪	౧	సో॥ పం ౧౯-౧౪ పూఫ ౪౦-౫౮ వ్య ౩౧-౧౭ బా ౧౯-౧౪ దిం-౨౫ రా ౨౬-౫౨ త్యా ౪-౦ షష్ఠీతిథిః ప్రాగుదయం శుక్ర ౩౬-౧౮ శుక్ర మౌఢ్యనివృత్తిః స్కందపంచమీ భు ౩-౪౮చ౪
8	౨౫	౨	మం॥ ష ౧౭-౪౩ ఉఫ ౪౧-౦ వ ౨౭-౨౩ తై ౧౭-౪౩ శేషః ౨-౫౨ పున ౨ రవిః ౪౮-౩౦ అహః ౩౨-౬ కుమార షష్ఠీ భు ౩-౫౮
9	౨౬	౩	బు॥ స ౧౫-౧౫ హ ౩౯-౫౧ ప ౨౨-౩౦ వ ౧౫-౧౧ రా ౨౬-౫౪ త్యాప్ర ౩-౪౩ భు ౪-౮చ౬
10	౨౭	౪	గు॥ అ ౧౧-౧౧ చి ౩౭-౧౮ శి ౧౬-౪౪ బ ౧౧-౧౧ శేషః ౨-౪౩ రా ౧౮-౨౮ శక్రాం మరణయోగః భు ౪-౧౮చ౭
11	౨౮	౫	శు॥ న ౬-౨౧ స్వా ౩౪-౧౦ సి ౧౦-౯ కౌ ౬-౨౧ రా ౧౫-౧౮ చాక్షుష మన్వాదిః శాకవ్రతారంభః భు ౪-౨౮చ౮
12	౨౯	౬	శ॥ ద ౧-౨౭ వ్యం ౫౩-౩౯ వి ౩౦-౫౧ సా ౩-౩౭ శు ౫౨-౨౨ గ ౧-౨౭ వ ౨౬-౪౯ రా ౨౭-౫౫ పున ౩ రవిః ౯-౧౦ అహః ౩౨-౩ అపమాస్మార్తానామేకాదశీ శయనైకాదశీ గోపద్మవ్రతం భు ౪-౩౮చ౯ ద్వాదశీ భు ౪-౪౮చ౧౦
13	౩౦	౭	ఆ॥ ద్వా ౪౭-౫౪ అను ౨౫-౫౪ శు ౪౭-౧౮ బ ౨౧-౧౨ రా ౬-౪౧ దగ్ధ మృత్యుయోగా వైష్ణవానామేకాదశీ వాసుదే
14	౩౧	౮	సో॥ త్ర ౪౧-౧౪ జ్యే ౨౧-౧౦ బ్ర ౩౯-౧౬ కా ౧౪-౩౫ త్యాజ్యాభావః ప్రదోషః భు ౪-౫౮చ౧౧
15	౧	౯	మం॥ చ ౩౪-౪౧ మూ ౧౬-౪౧ ఐం ౩౧-౨౬ వ ౩ దిగ ౨-౯ రా ౭-౨౪ పుష్య కటకే రవిః ౪౯-౩౮ అహః ౩౨-౧ అనధ్యయనత్రయం వింశత్ ఘటి కాత్పరం దక్షిణాయన పుణ్యకాలః భు ౫-౮చ౧౨
16	౨	౧౦	బు॥ ○ పూ ౨౫-౫౫ పూ ౧౨-౩౫ వై ౨౩-౫౯ ౨-౫౫ ది ౩౧-౨౫ అన్వాధానం వ్యాసపూజ శివశయనం కోకిలావ్రతం మహాషాఢీ యతీనాం చా. కాలః భుం-౨
17	౩	౧౧	సు॥ కృ ప్ర ౨౩-౪౨ ఉషా ౬-౨౧ ౭-౪ కౌ ౨౩-౪౨ ది ౧౮-౪౦ తిథిద్వయం యాగ కాలః చాతుర్మాస్య ద్వితీయా భుం-౧౨చ౧౪
18	౪	౧౨	శు॥ ద్వి ౧౯-౨౨ శ్ర ౬-౨౫ ప్రీ ౧౦-౫౪ గ ౧౯-౨౨ ది ౧౬-౧౨ రా వే భుం-౨౩చ౧౫
19	౫	౧౩	శ॥ తృ ౧౬-౭ ధ ౫-౫౩ ఆయు ౫-౩౪ భ ౧౬-౭ ని ౨-౪౬ పుష్యమీ ౧ ప్రథమచరణే పుంన్నపుంసకనక్షత్రే పాదజలరాశౌ రవిః ౨౧-౧౨ శుక్రాం కేక్రాం భుం-౩౩చ౧౬
20	౬	౧౪	ఆ॥ చ ౧౪-౫౭ శత ౪-౨౩ సౌ ౧-౨౦ శో ౫౬-౨౧ బా ౧౪-౫౭ ది ౨౦-౪౦ భుం-౪౪చ౧౭
21	౭	౧౫	సో॥ పం ౧౩-౧౪ పూభా ౫-౧౬ అతి ౫౫-౧౦ తై ౩-౧౪ ది ౩౦-౪౮ వే భుం-౫౫చ౧౮
22	౮	౧౬	మం॥ ష ౧౩-౪౦ ఉభా ౭-౧౮ సు ౫౩-౪౫ వ ౧౩-౪౦ రా ౬-౫ పుష్య ౨ రవిః ౫౦-౨౦ అహః ౩౧-౫౭ భు ౧-౫చ౧౯
23	౯	౧౭	బు॥ స ౧౫-౧౩ రే ౧౦-౨౭ ధృ ౫౩-౧౧ బ ౧౫-౧౩ త్యాజ్యాభావః సింహాయనగతో రవిః ౧౭-౧౪ అహః ౩౧-౫౬ శుక్ర సావర్ణికమన్వాదిః అనధ్యయనద్వయం భు ౧-౧౬చ౨౦
24	౧౦	౧౮	గు॥ అ ౧౭-౫౧ అశ్వ ౧౪-౩౭ శూ ౫౩-౧౮ కౌ ౧౭-౫౧ ౩-౫౬ రా ౯-౩౫ భు ౧-౨౬చ౨౧
25	౧౧	౧౯	శు॥ న ౨౧-౨౩ భ ౧౯-౨౬ గం ౫౪-౯ ౨౧-౨౩ రా ౨౦-౫౭ శూన్యతిథిః రావే భు ౧-౩౭చ౨౨
26	౧౨	౨౦	శ॥ ద ౨౫-౨౫ కృ ౨౫-౧౫ వృ ౫౬-౬ భ ౨౫-౨౫ త్యాజ్యాభావః పుష్య ౩ రవిః ౨౦-౨౦ అహః ౩౧-౫౨ దశమీతిథిః భు ౧-౪౭
27	౧౩	౨౧	ఆ॥ ఏ ౨౯-౪౦ రో ౩౧-౮ ధృ ౫౬-౧౬ బా ౨౯-౪౦ ది ౬-౧౪ ౪౦ సర్వేషామేకాదశీ భు ౧-౫౮చ౨౪
28	౧౪	౨౨	సో॥ ద్వా ౩౪-౨౭ మృ ౩౭-౮ వ్యా ౫౭-౭ కౌ ౨-౦ త్యాజ్యాభావః భు ౨-౮చ౨౫
29	౧౫	౨౩	మం॥ త్ర ౩౮-౨౮ ఆర్ద్ర ౪౨-౫౩ హ ౫౮-౨౬ ౩ దిం ౧౧ పుష్య ౪ రవిః ౫౦-౨౦ అహః ౩౧-౪౭ ప్రదోషః భు ౨-౧౮
30	౧౬	౨౪	బు॥ చతు ౪౨-౯ పున ౪౮-౨౩ వ ౫౯-౧ భ ౧౦-౯ ది ౧౫-౪౧ మాసశివరాత్రిః అనధ్యయనత్రయం భు ౨-౨౯చ౨౭
31	౧౭	౨౫	గు॥ ● అమా ౪౫-౨౧ పుష్య ౫౨-౫౭ సి ౮-౫౨ చతు ౩-౪ ది ౫-౫౪ క్రాం అమృతసిద్ధయోగా అన్వాధానం పిండ పితృయజ్ఞః భు ౨-౪౦చ౨౮

			రా-కే బు
కు-కే	శు౧౪ కటకే రవిః శు౮ కటకే బుధః బ౧౦ సిం బు		రా
	గు	శ	

కుజచారః బ౨శు కుజ వక్రారంభః ౪౮-౧౫ బుధచారః శు౨శు పున౧బు౩౫-౧౪ శు౪ఆ, పున౨బు౨౨-౧౨	శు౬మం పున౩బు౯-౮ శు౮గు పున౪బు౧-౦ శు౯శు పుష్య౧బు౩౯-౧౪ శు౧౨ఆ పుష్య ౨బు ౨౯-౧౧ శు౧౪మ పు౩బు౧౯-౧౪	బ౧గు పుష్య౪బు ౧౪-౧౧ బ౩శ ఆశ్రే౧బు౧-౧౪ బ౬ఆ ఆశ్రే౨బుధ౫౨-౧౨ బ౯మ ఆశ్రే౩బు౪౨-౧౪ బ౮గు ఆశ్రే౪బు ౩౭-౧౧ పశ్చాదుదయం బు౧౫-౧౧	బ౧౦ఆ మఘ౧బు౩౯-౧౧ బ౧౨సో మ౨బు౨౭-౧౨ బ౧౪బు మ౩బు౩౬-౧౫ గురుచారః నాస్తి శుక్రచారః శు ౫ సో ప్రాగుదయం శు ౩౬-౧౮	శు౭బు ఆర్ద్ర౨వక్రి శుక్ర ౧౨ బ౧గు ఆర్ద్ర౧శు౪౬-౧౫ బ౧౦ శ శుక్ర వక్రత్యాగః ౪౭-౧౧ శని రాహు కేతుచారో నాస్తి

అమృతాంజనము అన్ని నొప్పులకు సిద్ధౌషధము

	1		౧౮		౨౬	శు॥శుక్ల ప్ర౪౭-౩౧ఆశ్లే౫౬-౨౧-వ్యతీ౮-౯కిం౧౬-౨౬ ది ౨౬-౪౬ కువే కేవే మృత్యుయోగః యాగకాలః భు౨-౫౦చ౨౯ [౨౦-౧అహః౩౧-౪౨రాత్రాం వృత్తరశృంగోన్నత చంద్రోదయః భు౩-౧చ౩౦
	2		౧౯		౨౭	శ॥ద్వి౪౭-౩౫మఘ౯-౨౦వ౫౬-౨౦బా౧౭-౨౨౨౭-౫౦ఆశ్లేషాప్రథమచరణే శ్రీ శ్రీ నక్షత్రే పాదజలరాశౌరవిః
	3		౨౦		౨౮	ఆ॥తృ౪౭-౨౫పూఫ౬౦-౧౦ప౫౩-౯తై౧౭-౬౨జ౧౯-౪౬భు౩-౧౧చ౧ మొహరం
	4		౨౧		౨౯	సో॥చ౪౨-౪--పూఫం-౯-శి౪౯-౪౭వ౧౨-౪౪జ౧౭-౯నాగచతుర్థీ భు౩-౨౨చ౨
	5	ఆడి నెల	౨౨		౩౦	మం॥పం౪౪-౨౧-ఉఫ-౦-౩౭-హ౯-౧౪సి౪౫-౧బ౧౫-౪౦ది౨౧-౧౨ఆశ్లే౨రవిః౪౯-౩౦అహః ౩౧-౩౩ దగ్ధ యోగఃభౌమవ్రతారంభః నాగపంచమీ గరుడపంచమీ భు౩-౩౨చ౩
	6		౨౩		౩౧	బు॥ష౪౦-౩౨-చి౫౨-౪౦సా౩౯-౧౭కా౧౨-౧౭-జ౧౯-౨౭శక్రాంసూర్యషష్టీ భు౩-౪౩చ౪
	7		౨౪		౧	గు॥స౩౫-౪౫-స్వా౫౪-౯శు౩౨-౫గ౭-౧౩ దిం౧౦-౫౫ భు౩-౫౩చ౫
ఆగష్టు నెల	8		౨౫		౨	శు॥అ౩౦-౬-వి౫౦-౩౪శుభం౨౫-౪౧భ౩-౯ది౭-౩౪రా౨౭-౧౭త్యాప్ర౩-౪౨కువే కేవే దూర్వాష్టమి మహాలక్ష్మీ వ్రతం అనధ్యాయః భు౪-౪చ౬ [ద్వయందగ్ధయోగఃభు౪-౧౪చ౭
	9		౨౬	ఫసలి ౧౩౩౩ మెహర్ నెల	౩	శ॥న౨౪-౫-అనూ౪౬-౧బ్ర౧౭-౧౦కౌ౨౪-౫౪శేషః౩-౧౦రా౨౨-౨౬ఆశ్లే ౩రవిః౧౭-౪౦అహః౩౧-౯- తిథి
	10		౨౭		౪	ఆ॥ద౧౨-౨౪జ్యే౪౧-౩౧ఐం౧౦-౬గ౧౨-౨౪శేషః-౨-౪౦ఏకాదశీతిథిః దధివ్రతారంభః భు౪-౨౫చ౭
	11		౨౮		౫	సో॥ఏ౧౦-౫౧-మూ౩౬-౫౨వై౨-౩వి౫౧-౫౭భ౧౦-౫౧బా౧-౪౬రా౨౨-౪౪సర్వేషామేకాదశీ భు౪-౩౫చ౯
	12		౨౯		౬	మం॥ద్వా౪-౨౫ఏష్యం౫౩-౫౧పూషా౩౨-౪౪ప్రీ౪౬-౨౬బా౪-౨౫కౌ౨౬-౫౫శేషః-౨-౫౦రా౨౦-౨ఆశ్లే ౪ రవిః౪౨-౪౦అహా-౩౧-౨౪అవమాప్రదోషః విష్ణోఃపవిత్రార్చనం దామోదరద్వాదశీ- భు౪-౪౬చ౧౦
	13		౩౦		౭	బు॥చతు౫౩-౦ఉషా౨౯-౫ఆయు౩౯-౨౨౫౨౫-౪౨రా౨-౧౩అనధ్యయనత్రయం శివపవిత్రార్చనంవరాహజయంతిః భు౪-౫౬చ౧౧ [గ్రహణం భు౫-౨చ౧౨
	14		౩౧		౮	గు॥ ○ పూ౪౭-౩౨-శ్ర-౨౬-౧౫సౌ-౩౩-౨భ౨౧-౨ రా ౪-౩౪ రావే అన్వాధానం హయగ్రీవోత్పత్తిః చంద్ర
	15		౩౨		౯	శు॥కృప్ర౪౫-౨౧ధని౨౪-౨౫శో౨౨-౩౦బా౧౨-౧౧రా౧౦-౪౨యాగకాలః భు౫-౧౨-చ౧౩
	16		౧		౧౦	శ॥ద్వి౪౩-౧౫-శత-౨౩-౪౩-అతి౨౨-౫౪తై౧౪-౧౭ రా ౭-౩౩ మఖాప్రథమ చరణే శ్రీనపుంసక నక్షత్రే పాదజలరాశౌరవిః౧౬-౫౪అహః౩౧-౧౭ హాఃపదపుణ్యకాలః పరేషోడశఘటికాః కృతయుగాంతఃచాతుర్మాస్య ద్వితీయా అశూన్యశయనవ్రతం భు౫-౨౭చ౧౪
	17	ఆవణి నెల	౨		౧౧	ఆ॥తృ౪౨-౩౪-పూభా౨౪-౧౪సు౯-౧౨వ౧౨-౫౦రా౧౨-౩౭శౌవే భు౦-౨
	18		౩		౧౨	సో॥చ౪౨-౪౬ఉభా౨౫-౫౭ధృ౧౬-౩౭బ౧౬-౩౭రా౨౬-౧౩త్యాప్ర౪-౧౨ భు౦-౧౨చ౧౬
	19		౪		౧౩	మం॥పం౪౪-౯-రే౨౭-౫౧శూ౧౪-౫౭కౌ౧౩-౩౨శేషః౧-౩౬మఖా౨రవిః ౪౪-౫౦అహః ౩౧-౧౦అగస్త్యోదయః౪-౧౭దగ్ధయోగఃభుం-౨౭చ౧౭
	20		౫		౧౪	బు॥ష౪౬-౫౪అశ్వ౩౨-౪౨గం౧౪-౭గ౧౪-౭ది౨౨-౭రా౨౨-౩౧మృత్యుయోగః భు౦-౩౯చ౧౭
	21		౬		౧౫	గు॥స౫౦-౨౨-భ౩౨-౩౩-వృ౧౪-౩భ౧౭-౩౭శేషః౩-౦౪వేభు౦-౪౯చ౧౯
	22		౭		౧౬	శు॥అ౫౪-౨౬-కృ౪౩-౫౨వృ౧౪-౩౨బా౨౧-౩౦ది౧౦-౯ దగ్ధయోగఃస్మార్తానాం శ్రీకృష్ణజయంతిఃభు౧-౦చ౨౦
	23		౮		౧౭	శ॥న౧౭-౧౪-రో౪౭-౧౭వ్యా౧౧-౨౧తై౨౬-౪౧ది౨౬-౧౪మఖా౩రవిః౧౨-౧౦ అహః ౩౧-౭ కన్యాయనగతో రవిః౩౯-౧౦ అమృతసిద్ధయోగః వైష్ణవశ్రీకృష్ణజయంతిః భు౧-౧౧చ౨౧
	24		౯		౧౮	ఆ॥ద౬౦-౧౦మృ-౫౫-౩హ౧౬-౩౬వ౩౧-౨౩-ది-౪-౭త్రిద్యుస్పృక్ భు౧-౨౧చ౨౨
	25		౧౦		౧౯	సో॥ద౩-౫౧ఆర్ద్రౌ౬౦-౧౦వ౧౨-౪౧భ౩-౫౧ది౧౭-౯భు౧-౩౨చ౨౩ [భు౧-౪౩చ౨౪
	26		౧౧		౨౦	మం॥ఏ౭-౩-ఆర్ద్రౌ౦-౫౧-సి ౭-౩౩బా౭-౩ రా౨-౩౧మఖా౪ రవిః ౩౯-౪౦అహః ౩౧-౨ సర్వేషామేకాదశీ
	27		౧౨		౨౧	బు॥ద్వా౧౧-౩౧పున౬-౧౬వ్య౯-౯తై౧౧-౩౧ది౨౨-౫౨ప్రదోషః భు౧-౫౩చ౨౫ [భు౨-౪చ౨౬
	28		౧౩		౨౨	గు॥త్ర౧౪-౪౧పుష్య౧౭-౪వ౯-౭వ౧౪-౪౧రా౧౪-౪అమృతసిద్ధయోగః మాసశివరాత్రిః అనధ్యయనచతుష్టయం
	29		౧౪		౨౩	శు॥చ౧౨-౩-ఆశ్లే౧౪-౫౫ప౧౭-౨౧శ౧౨-౩రా౧౫-౨౧కువేరాక్రాంకేవే మృత్యుయోగః భు౨-౧౫చ౨౭
	30		౫౧		౨౪	శ॥ ● అమా ౧౭-౧౨-చ౧౨-౪౪శి౧౬-౪౩నా౧౭-౧౨రా౨-౧౫పూర్వఫల్గునిప్రథమచరణే శ్రీ శ్రీ నక్షత్రే నిర్జలరాశౌరవిః౨-౫౦అహః౩౦-౫౪అన్వాధానంపిండపితృయజ్ఞఃఅగ్నిసావర్ణిశమన్వాదిఃభు౨-౨౫చ౨౮

			శు
కు-కే	బ౨సింహేరవిః బ౧౦మకరే వక్రీ కు బ౧కటకే రా మకరే కేతుః		ర
			బు-రా
	గు	శ	

కుజచారః
కు౧౧సోధని౩వకు౪౭-౧౫
బ౧౦అ ధని౨వకు౪౫-౧౧
బుధచారః
కు౧కు మఖ ౪బు౫౧-౧౪
కు౪సా పూఫ ౧బు౫-౧౨

కు౬బు పూఫ౪బు౨౦-౧౧
కు౯శ పూఫ౩ బు౧౧-౧౪
కు౧౨మపూఫ౪బు౨౧-౧౪
బ౧కు ఉఫ౧బు౫౧-౪
బ౯ శ బుధ వక్రారంభః
౧౫-౧౧

బ ౧౧ మం పశ్చాదస్తం
బు౪౭-౧౪
గురుచారః
కు ౧ కు గురు వక్రత్యాగః
౩౩-౧౫

శుక్రచారః
కు౧కు ఆర్ద్రౌ ౨ బుజీవ్యకు
౪౬-౧౫
కు౯శ ఆర్ద్రౌ౩కు౪-౧౪
బ౧కు ఆర్ద్రౌ౪కు౧౪-౧౨
బ౬బు పున౧కు౧-౫

బ౧౦అ పున౨కు౫౨-౧౫
బ౧౩గు పున౩కు౩౧-౧౪
శనిచారః నాస్తి
రాహుకేతుచారా
బ౧కు ఆశ్లే ౪రాహుః
ధని౨కేతుః౧౪-౧౧

శ్రీరక్తాక్షినామ సం॥ భాద్రపదమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౬ కల్యాది ౫౦౨౫ హూణ 1924

31	౧౬	౨౫	ఆ॥శు ప్ర౧౮-౧౦పూఫ౯-౨౪సి౧౪-౦బా౮-౧౦రా౬-౩౬గక్రాంవుత్తరశృంగోన్నత చంద్రోదయః యోగకాలః
1	౧౭	౨౬	సో॥ద్వి౧౭-౨ఉఫ౯-౫౦సా౧౦-౩౭కౌ౧౭-౨రా౯-౪౯ భు౨-౪౭చ౧సఫర్ [శైవమాసవ్రతం భు౨-౩౫చ౯
2	౧౮	౨౭	మ॥తృ౧౪-౩౧హా౯-౫శు౬-౧౦గ౧౪-౩౧రా౭-౩౦పూఫ౨రవిః౩౪-౫౦ షోడశోమావ్రతం వినాయకచతుర్థీ హ తాళక స్వర్ణగౌరీవ్రతం బలరామజయంతిః తామసమన్వాదిః సామవేదినా ముపాకర్మ భు౨-౫౭ చ౨
3	౧౯	౨౮	బు॥చ౧౦-౫౧చి౧౭-౧ శుభ్రం-౦-౩౪బ్ర-౫౪-౫భ౧౦-౫౧ ది౩౦-౨౩. రుషిపంచమీ-భు౩-౮చ౩
4	౨౦	౨౯	గు॥పం౬-౨స్వా౧౪-౧౬ఐం-౪౭-౧౮బా౬-౨ది౨౭-౨౫ శక్రాంసూర్యషష్ఠీ భు౩-౧౮ చ౪ [౩-౨౯ చ౫
5	౨౧	౩౦	శు॥ష౦-౪౩విశ్యం౫౩-౪౮వి౧౦-౩౫వై౩౯-౩౯తైం-౪౩ది౧౯-౫౩ షవే-శేవే అముక్తాభరణసప్తమి అపమా భు
6	సింహ ౨౨	౧	శ॥అ౪౭-౫౭అనూ౬-౨౦-విష్క౩౧-౪౦-భ౨౧-౧౨ది౯-౧౬పూఫ౩రవిః ౧-౩౦-రావేజ్యేష్ఠాష్టమిఅహః౩౮-౪౦
7	౨౩	౨	ఆ॥న౪౧-౨౨-జ్యే౧-౪౬మూ౫౫-౧౦ప్రీ౨౩-౧౬బా౧౪-౪౦రా౨౨-౩౫నందనవమీ భు౩-౪౯చ౭ [భు౩-౩౯చ౬
8	౨౪	౩	సో॥ద౩౪-౫౮పూషా౫౨-౪౪ఆయు౧౫-౩౫-తై౮-౨౪ది౯-౧౬ గజలక్ష్మీవ్రతంక్షీరవ్రతారంభః భు౪-౦ చ౮
9	౨౫	౪	మ॥ఏ౨౯-౩ఉషా౪౮-౫౪సౌ౮-౦వ౨-౬ది ౧౧-౩౦రా౨౭-౫౧పూఫ౪రవిః౨౭-౪౦అహః౩౦-౩౨ సర్వేషామేకా దశి పరివర్తనైకాదశి భు౪-౧౧చ౯
సెప్టెంబరు 10	౨౬	౫	బు॥ద్వా౨౩-౪౭శ్ర౪౫-౫౦శో౦-౩౩అతి౫౩-౩బా ౨౩-౪౭ త్యాప్ర ౩-౪౮ శేషః౨-౧౧ రా ౨౪-౫౭ ప్రదోషః శ్రవణద్వాదశీవామనజయంతిః ఆశ్వ లాయనోపాకర్మ ఆమలకద్వాదశి భు౪-౨౧చ౧౦
11	౨౭	౬	గు॥త్ర౯-౨౬-ధ౪౩-౪౫సు ౪౮-౧ తై ౯-౨౬ త్యాజ్యాభావః తిథిద్వయం శుక్రా కేక్రాంరావే అనధ్యయనచతుష్టయం భు౪-౩౨ చ౧౧
12	౨౮	రబ్బిలావల్ ౭	శు॥చతు౧౬-౧౦శత౪౨-౪౮ధృ౪౩-౧౨వ౧౬-౧౧ది౧-౨౮రా౨౮-౨౮ ఉత్తర ఫల్గునీ ౧ ప్రథమచరణేస్త్రీపురుషనక్షత్రేపూర్ణజలరాశౌరవిః ౫౩-౨౬ అనంతపద్మనాభవ్రతం అన్వాధానం శవే భు౪-౪౩ చ౧౨
13	౨౯	౧౩౪౩ ౮	శ॥○ పూ౧౪-౮పూభా౪౩-౨శూ౩౯-౧౮బ౧౪-౮ శేషః౨-౨ యాగకాలః ఉమామహేశ్వరవ్రతం ఆపస్తంభోపా కర్మ మహాలయ పక్షారంభః-భు౪-౫౩చ౧౩
14	౩౦	౯	ఆ॥కృ ప్ర౧౩-౧౩ఉభా ౪౪-౨౯గం౩౬-౪౪-కౌ౧౩-౧౩ది౭-౩౮ భు౫-౪ చ౧౪
15	౩౧	౧౦	సో॥ద్వి౧౩-౩౬-రే౪౭-౫వృ౩౪-౧౬-గ౧౩-౩౬-ది ౧౫-౪౭ భు౫-౧౬ చ౧౫
16	౧	౧౧	మ॥తృ౧౫-౯-అశ్వ౫౦-౪౨ధృ౩౩-౪౩భ౧౫-౯రా౯-౫౨ ఉఫ౨కన్యాయాంరవిః౧౮-౫౦అహః౩౦-౧౮ షడశీతి పుణ్యకాలః సంక్రమణాత్పరతఃషోడశఘటికాఃఅమృతసిద్ధయోగఃబృహత్యుమావ్రతం భు౫-౨౬ చ౧౬
17	౨	౧౨	బు॥చ౧౭-౪౫భ౫౫-౨౫వ్యా౩౩-౫బా౧౭-౪౫వి౧౬-౩౫ పంచమీతిథిఃభరణీమహాలయః భు౦-౭చ౧౭
18	౩	౧౩	గు॥పం౨౧-౧౪కృ౬౦-౧౦హ౩౩-౨౪-తై౨౧-౧౪ది౨౮-౧౩ శూన్యతిథిః చంద్రషష్ఠీ భు౦-౧౭చ౧౮
19	౪	౧౪	శు॥ష౨౫-౨౨కృ౦-౫౨వ౩౪-౯వ౨౫-౨౨రా౧౪-౩౩ఉఫ౩రవిః౪౩-౫౦అహః౩౦-౧౪ భు౦-౨౮చ౧౯
20	౫	౧౫	శ॥స౨౯-౫౪రో౬-౪౫సి౩౫-౧౧బ౨౯-౫౪సి౨౨-౯ అమృతసిద్ధయోగః భు౦-౩౮చ౨౦
21	౬	౧౬	ఆ॥అ౩౪-౩౧మృ౧౨-౪వ్య౩౬-౮బా౨-౧౨రా౫-౩౪సూర్యసావర్ణికమన్వాదిః మధ్యాష్టమిరుద్రాష్టమి వ్యతీపాత మహాలయఃఅమృతయోగః భు౦-౪౮చ౨౧
22	కన్యా ౭	౧౭	సో॥న౩౮-౫౬ఆర్ద్ర౧౮-౩౫వ౩౭-౧౨తై౭-౪౪ రా౨౧-౧౬అవిధ్వనవమిశక్రోద్ధాపనం భు౦-౫౮చ౨౨
23	౮	౧౮	మ॥దశ౨-౫౨పున౨౪-౧౦ ప౩౭-౪౭వ ౧౦-౫౮రా౧౫-౪౬ ఉఫ౪రవిః౮-౧౫ తులాయనగతోరవిః ౩౪-౮అహః ౩౦-౪ భు౧-౮చ౨౩
24	౯	౧౯	బు॥ఏ౪౬-౧౨పుష్య౨౯-౬శి౧౭-౫౦బ౧౮-౫౨త్యాజ్యాభావః సర్వేషామేకాదశి భు౧-౧౯చ౨౪
25	౧౦	౨౦	గు॥ద్వా౪౮-౪౮ఆశ్లే౩౩-౧౧సి౩౭-౨౧కా౧౬-౫౨ది౩-౧౪ యతీనాంమహాలయః భు౧-౨౯చ౨౫
26	౧౧	౨౧	శు॥త్ర౯-౯మఖ౩౬-౯సా౩౫-౪౩గ౯-౨౮ది౪-౪౫రా౨౬-౧౦హస్తాగ్రప్రథమచరణౌస్త్రీ:స్త్రీనక్షత్రేపూర్ణ జలరాశౌరవిః౩౨-౧౫కలియుగాదిఃగజచ్ఛాయా-అహః౨౯-౫౮అమృతయోగఃగజగౌరీవ్రతం భు౧-౩౯చ౨౬
27	౧౨	౨౨	శ॥చ౫౦-౨పూఫ౩౮-౧౨శు౩౨-౧౨భ౯-౯-శేషః౧-౬రా౨౬-౩౩అనధ్యాయత్రయంమాసశివరాత్రిః [illegible]శస్త్ర హతానాంమహాలయః భు౧-౫౦చ౨౭
28	౧౩	౨౩	ఆ॥● అమా౪౮-౫౦-ఉఫ౩౯-౧శుభ్రం౨౯-౫౪చ౯-౨౨శేషః-౦-౩౪రా౨౯-౫౫పిండపిత్రుయజ్ఞః అన్వాధానం మహాలయఅమావాస్య భు౨-౦చ౨౮

	బ౩ సింహే రవిః		రా-కు
కే-కు	శు౧కటకేశుక్రః		ర-బు
	గు	శ	

కుజచారః [౧౫-౧౧ కు౧౩గు ప్రాగుదయంబు

బ ౭ శ కుజ వక్రత్యాగః	౫౧-౧౫	బ౧౨గుపూఫశబు౨౫-౧౧	శు౫గు పుష్య౧శు౪౮-౧౧	బ౧౧బుఆశ్లే౩శు౫౦-౧౧
బుధచారః	బ ౨ సో బుధ వక్రత్యాగః	బ౩౦ ఆ ఉఫ౧బు౩౫-౧౪	శు౯ఆ పుష్య౨శు౨౭-౧౧	బ౩౦ఆ ఆశ్లే౪శు౩-౧౧
కు౧అపూశవక్రీబు౫౪-౧౧	౨౮-౧౧	గురుచారః	శు౧౩గుపుష్య౩శు౪౭,౧౦	శనిచారః
కు౫గుపూఫ౩వబు౫౧-౧౨	బ ౭ శ పూఫ ౩ రుజ్వీ బు	బ౮ఆ జ్యేష్ఠ ౨ బుజ్వీ గు	బ౮ఆ పుష్య౪శు౨౬-౧౧	శు ౩ మం స్వాతీ ౧ రుజ్వీ
కు౧౧మపూ౨వబు౪౩-౧౨	౪౭-౧౪	౧౦-౧౪ శుక్రచారః	బ౫గుఆ శ్లే౧ శు౨౮-౧౧	శనిః౧౩-౧౪
		కు౧ఆ పున శకు౧౫-౧౪	బ౮ఆ ఆశ్లే ౨శు౩౮-౧౧	రాహుకేతుచారౌ నాస్తి

29	౧౪	౨౪	సో॥శుక్ల ప్ర౪౬-౨౩హ౩౮-౯బ్ర౨౫-౩౧కిం౧౭-౩౧శేషః ౩-౪౯ త్యా౩-౫౮-రా౨౮-౫హస్తా ౨రవిః ౫౬-౦ రక్రాం యాగకాలః దేవి నవరాత్రారంభః కలశస్థాపనం దౌహిత్రకకృతమహాలయః షడశీతిముఖః ౩౭-౨౦ అహః౨౯-౫౨భు౨-౧౦చ౨౯ [ఉత్తరశృంగోన్నతచంద్రోదయః క్షీతిద్వితీయ్యా భు౨-౨౧చ౩౦
30	౧౫	౨౫	మం॥ద్వి౪౨-౪౬చి౩౬-౫౫ఐం౨౦-౧౧బా౧౪-౩౦శేషః ౧-౫౦ త్యాప్ర ౩-౫౩ రా ౨౦-౧౫ అహః ౨౯-౫౨
1	౧౬	౨౬	బు॥తృ౩౭-౬స్వా౩౪-౬వై౧౪-౧తై౧౦-౨౮ రా౧౭-౨౬శుక్రాం స్తనవృద్ధిగౌరీవ్రతం భు౨-౩౧చ౧ రబ్బీలవల్
2	౧౭	౨౭	గు॥చ౩౨-౩౭విశా౩౦-౩౩విష్క౭-౪ప్రీ౫౨-౨౭వణ౫-౨౬రా౧౦-౧-కువేకేవే భు౨-౪౧[లలితావ్రతం భు౨-౫౨
3	౧౮	౨౮	శు॥పం౨౬-౩౩అనూ౨౬-౨౨ఆయు౫౧-౩౭బా౨౬-౩౩రా-౨౯హస్తా౩రవిః౧౯-౪అహః౨౯-౫౦ రావేవుపాంగ
4	౧౯	౨౯	శ॥ష౨౦-౧౦జ్యేష్ఠ౨౧-౫౧సౌ౪౩-౨౬తై౨౧-౧౦త్యాజ్యాభావఃతిథిద్వయంమరణయోగఃభు౩-౨౨చ౪
5	౨౦	౩౦	ఆ॥స౧౩-౪౩మూ౧౭-౧౫శో౩౫-౧౭వణ౧౩-౪౩ది౧౩-౩౩రా-౪౩ అనధ్యయ సద్యయంభానుసప్తమి సరస్వతీ పూజా కాళికాష్టమిదుర్గాష్టమి భు౩-౧౨చ౫[స్వారోచిషమన్వాదిఃదుర్గాబలిఃసువాసినీపూజాభు ౩-౨౨చ౬
6	౨౧	౧	సో॥అ౭-౨౩పూషా౧౨-౫౧అతి౨౭-౨౬బవ౭-౨౩రా౧-౪౭హస్తా౪రవిః ౪౧-౪౯ అహః ౨౯-౪౪ మహానవమీ
7	౨౨	౨	మం॥న౧-౨౯యెమ్యం౫౪-౨౪ఉషా౭-౫౩ సు ౧౯-౫౬కా౧-౨౯ ది ౧౭-౨౧ అవమాసోపపదంవిజయదశమి శమీ పూజారాజ్ఞాంపట్టాభిషేకః కలశోద్వాసనం ద్విదళవ్రతారంభః భు౩-౩౩చ౭
8	౨౩	౩	బు॥ఏ౫౧-౫౭శ్ర౫-౩౯ధృ౧౩-౧౦వణ౨౪-౧ది౧౫-౩౫స్మార్తానామేకాదశి భు౩-౪౩చ౮
9	౨౪	౪	గు॥ద్వా౪౮-౩౫ధని౩-౧౮శూ౭-౫బ౨౦-౧౫ ది ౨౦-౫౪ తుక్రాంరావేకేక్రాం వైష్ణవానామేకాదశి పద్మనాభ ద్వాదశి గోద్వాదశి భు౩-౫౩చ౯ [౪-౮అహః౨౯-౩౬ శనిప్రదోషః అమృతయోగః ౪-౪చ౧౦
10	౨౫	౫	శు॥త్ర౪౬-౩౪శత౨-౩గం౧-౫౨వ౭-౫౫-౨౦కా౧౭-౩౭ది౧౮-౧చిత్రాగచరణేస్త్రీపుంనక్షత్రేపాదజలరాశౌరవిః
11	౨౬	౬	శ॥చతు౪౫-౪౭పూభా౧-౫౯ధృ౫౪-౯గర౧౬-౧౨వి౨౬-౨౬రవేఅనధ్యయనత్రయం భు౪-౧౪చ౧౧
12	౨౭	౭	ఆ॥ ○ పూ౪౬-౧౭ఉభా౩-౧౦వ్యా౫౧-౫౫భద్ర౧౬-౨౪రా ౪-౪౪ అన్వాధానంకౌముదీపూజా ఆగ్రయణం స్త్రీణాంచంద్రదర్శనం భు౪-౨౪చ౧౨ [భు౪-౩౪చ౧౩
13	౨౮	౮	సో॥కృష్ణప్ర౪౭-౫౮రేవ౫-౩౧హ౫౦-౩౬బా౧౭-౭రా౨౮-౪౯చిత్రా౨రవిః ౨౫-౫౪అహః౨౯-౩౦ యాగకాలః
14	౨౯	౯	మం॥ద్వి౫౦-౪౧అశ్వి౯-౦వజ్ర౫౦-౬తై౧౯-౨౦శేషః౨-౩౯ త్యాప్ర౪-౧౧రా౫-౭మరణయోగః భు౪-౪౫చ౧౪
15	౩౦	౧౦	బు॥తృ౫౪-౧౫భ౧౩-౨౨సిద్ధి౫౦-౯వ౨౧-౭రా౧౬-౩౯దగ్ధయోగ॥ చంద్రోదయోమావ్రతం భు౪-౫౫చ౧౫
16	౩౧	౧౧	గు॥చ౫౮-౪౧కృ౧౮-౩౭వ్య౫౦-౪౬బ౨౬-౨౫ త్యాజ్యాభావః చిత్రా౩తులాయాంరవిః ౪౭-౧౮ అహః ౨౯-౨౪ భు౫-౬చ౧౬ [త్రిద్యుస్పృక్ విషువత్పుణ్యకాలః వుదయప్రభృతి యామద్వయపర్యంతం భు౦-౩చ౧౭
17	౧	౧౨	శు॥పం౬౦-౧౦రో౨౪-౨౦ వ ౫౭-౪౦ కా ౩౦-౫౨ ది ౨-౨౬ రా ౧౦-౧౯
18	౨	౧౩	శ॥పం౩-౧౨మృ౩౦-౧౭పరి౫౨-౪౨తై౩-౧౨రా౨౩-౯ భు౦-౧౩చ౧౮
19	౩	౧౪	ఆ॥ష౭-౫౫ఆర్ద్ర౩౬-౧౬శివ౫౩-౩౭వ౭-౫౫ త్యాజ్యాభావః భు౦-౨౪చ౧౯
20	౪	౧౫	సో॥స౧౨-౨౬పున౪౧-౫౭సిద్ధం౫౪-౧౬బ౧౨-౨౬ది౪౯-౩చిత్త ౪ రవిః ౭-౧౬ అహః ౨౯-౧౬భు౦-౩౪చ౨౦ [భు౦-౪౫చ౨౧
21	౫	౧౬	మం॥అ౧౬-౨౯ పుష్య౪౭-౭ సా౫౪-౨౬ కా౧౬-౨౯ ది౨-౩౧ నవమీతిథిః
22	౬	౧౭	బు॥న౧౯-౫౨ఆశ్లే౫౧-౩౦శు౫౩-౫౭గర౧౯-౫౨ది౨౧-౨౭శూన్యతిథిభు౦-౫౫
23	౭	౧౮	గు॥ద౨౨-౧౭మఖ౫౪-౫౩శు౫౨-౩౮భ౨౧-౫౨ది౨౩-౧౧ స్వాతిప్రథమచరణే స్త్రీస్త్రీనక్షత్రేపూర్ణజలరాశౌ రవిః ౨౯-౪౨ అహః౨౮-౧౦ వృశ్చికాయన గతోరవిః ౫౩-౩౪ భు౧-౬చ [సర్వేషామేకాదశి భు౧-౧౬చ౨౪
24	౮	౧౯	శు॥ఏ౨౩-౩౭పూఫ౫౭-౭బ్ర౫౦-౨౫ బా ౨౩-౩౭ ది ౧౫-౩౮ ఏకాదశీతిథి
25	౯	౨౦	శ॥ద్వా౨౩-౪౪ఉఫ౫౮-౯ఐం౪౭-౧౨తై౨౩-౪౪ది౧౫-౨౬ ద్వాదశితిథిః శనిప్రదోషః యమదీపంభు౧-౨౭చ౨౫
26	౧౦	౨౧	ఆ॥త్ర౨౨-౩౬హస్త౫౭-౫౬వై౪౩-౦వణ౨౨-౩౬ది౪౯-౫స్వాతీ౨రవిః ౪౮-౫౪అహః౨౯-౪నరకచతుర్దశిస్నానం చంద్రోదయకాలేకర్తవ్యం భు౧-౩౮చ౨౬ [భ్యగనస్నానంఅన్వాధానం భు౧-౪౯-చ౨౭
27	౧౧	౨౨	సో॥చతు౨౦-౧౩చి౫౬-౯విష్క౩౭-౪౯శ౨౦-౧౩ ది ౧౭-౨౭ తిథిద్వయం దీపావళిః నరకచతుర్దశి స్వాత్యే
28	౧౨	౨౩	మం॥ ● అమా౧౬-౪౧స్వా౫౩-౫౭ప్రీతి౩౧-౪౫నాగ౧౬-౪౧ది౯-౫౪యాగకాలః పిండపితృయజ్ఞః ఘూర్జరాణాం సంవత్సరాదిః కేదారవ్రతం భు౧-౫౯చ౨౮

	బ ౪ తులాయాం రవిః ౭ కుంభే కుజః కు ౩ కన్యాయాం బు బ ౭ తులాయాంబుధః శు ౩ సింహే శుక్రః బ ౧౪ కన్యాయాంశుక్రః		
			రా-కు
కే-శు			బు
	గు	శ	ర

కుజచారః
కు౭సో ధని౩కు౫౩-౧౧
బ౪గుధని౪కు౪౦-౧౫
బ౧౨శ శత౧కు౨౪-౧౫

బుధచారః
కు౩బుఉఫ౨బు౧౦-౧౧
కు౫కుఉఫ౩బు౪౩-౧౧
కు౭సోఉఫ౪బు౧౭-౧౪

కు౧౧బు హ౧బు౫౧-౧౫
కు౧౪శ హ౨బు౨౫-౧౪
కు౧౫అహ౩బు౫౭-౧౧
బ౨మం హ౪బు౨౯-౧౫
ప్రాగస్తం బు౫౭-౧౪
బ౪గు చిత్త౧బు౨౪-౧౧
బ౫శు చి౨బు౪౩-౧౫
బ౫శు ౨చిబు౪౩-౧౫

బ౭సోచి౩బు౪౦-౧౧
బ౯బు చి౪-బు౨౬-౧౫
బ౧౦బుస్వా౧-బు౨౯-౨౦
బ౧౩ఆ స్వా౨బు౨౩-౧౨
బ౩౦మ స్వా౩బు౧౭-౧౧

గురు-శుక్రచారః
కు౧౫ఆ జ్యే౩గు౩౭-౧౪
[illegible]

కు౬శ మఖ౨శు౧-౧౪
కు౯మం మ౩శు౪౬-౧౪
కు౧౩శు మ౪శు౫౧-౧౨
బ౧సో పూఫ౧శు౫౧-౧౪
బ౩బు పూఫ౨శు౫౭-౧౧
బ౫శుపూఫ౩శు౫౫-౧౧
బ౭మం పూఫ౪శు౪౭-౧౧
బ౧౧శు ఉఫ౧శు౪౧-౧౪

బ౧౪సో ఉ౨శు౩౪-౧౧

శనిచారః [౧౫-౧౦
కు ౭ సో పశ్చాదస్తం శ
కు౧౫శు స్వా౨శ౩౭-౧౧

రాహుకేతుచారః
బ౪గు ఆర్ద్రే౩రాహుః
ధని౧కేతుః౫౬-౧౪

శ్రీరక్తాక్షినామ సం॥ భాద్రపదమాస తిథివారాదయః [illegible] 1924

సెప్టెంబరు నెల

ఆవణి నెల · పురటాశి నెల

ఫసలి ౧౩౩౩ భాద్రపద నెల

31	౧౬	౨౫	ఆ॥శు ప్ర౧౮-౧౦ పూఫ౯-౨౪ సి౧౪-౦ బ౧౮-౧౦ రా౬-౩౬ శుక్రాంవుత్తరశృంగోన్నత చంద్రోదయః యోగకాలః
1	౧౭	౨౬	సో॥ద్వి౧౭-౨ ఉఫ౯-౫౦ సా౧౦-౩౭ కా౧౭-౨౯-౪౯ భు౨-౪౭ చ౧ సఫర్ [శైవమాసవ్రతం భు౨-౩౫చ౩౦
2	౧౮	౨౭	మ॥తృ౧౪-౩౧ హ౯-౫ శు౬-౧౦ గ౧౪-౩౧ రా౭-౩౦ పూఫ౨రవిః౩౪-౫౦ షోడశోమావ్రతం వినాయకచతుర్థీ హ తాళక స్వర్ణగౌరీవ్రతం బలరామజయంతిః తామసమన్వాదిః సామవేదినా ముపాకర్మ భు౨-౫౭ చ౨
3	౧౯	౨౮	బు॥చ౧౦-౫౧ చి౧౭-౧ శుభ్రం-౦-౩౪ బ్ర-౫౪-౫ భ౧౦-౫౧ ది౩౦-౨౩ ఋషిపంచమీ-భు౩-౭ చ౩
4	౨౦	౨౯	గు॥పం౬-౨ స్వా౧౪-౧౬ ఐం-౪౭-౧౮ బా౬-౨ ది౨౭-౨౫ శుక్రాంసూర్యషష్ఠీ భు౩-౧౮ చ౪
5	౨౧	౩౦	శు॥స౦-౪౩ ఏవ్యం౫౩-౪౮ వి౧౦-౩౫ వై౩౯-౩౯ తైం-౪౩ ది౧౯-౫౩ కువే-కేవే అముక్తాభరణసప్తమి అనమా భు [౩-౨౯ చ౫
6	౨౨	౧	శ॥అ౪౭-౫౭ అనూ౬-౨౦-విష్క౩౧-౪౦-భ౨౧-౧౨ ది౧౯-౧౬ పూఫ౩రవిః ౧-౩౦-రావేజ్యేష్ఠాష్టమి అహః౩౬-౪౦ [భు౩-౩౯చ౬
7	౨౩	౨	ఆ॥న౪౧-౨౨-జ్యే౧-౪౬ మూ౫౫-౧౦ ప్రీ౨౩-౧౬ బా౧౪-౪౦ రా౨౨-౩౫ నందనవమీ భు౩-౪౯చ౭
8	౨౪	౩	సో॥ద౩౪-౫౮ పూషా౫౨-౪౪ ఆయు౧౫-౩౫-తై౮-౨౪ ది౯-౧౬ గజలక్ష్మీవ్రతంక్షీరవ్రతారంభః భు౪-౦ చ౮
9	౨౫	౪	మ॥ఏ౨౯-౩ ఉషా౪౮-౫౪ సౌ౮-౦ వ౨-౬ ది ౧౧-౩౦ రా౨౭-౫౧ పూఫ౪రవిః౨౭-౪౦ అహః౩౦-౩౨ సర్వేషామేకా దశి పరివర్తనైకాదశి భు౪-౧౧చ౯
10	౨౬	౫	బు॥ద్వా౨౩-౪౭ శ్రవ౪౫-౫౦ శో౦-౩౩ అతి౫౩-౩ బా ౨౩-౪౭ త్యాజ్య ౩-౪౮ శేషః౨-౧౧ రా ౨౪-౫౭ ప్రదోషః శ్రవణద్వాదశి వామనజయంతిః ఆశ్వ లాయనోపాకర్మ ఆమలకద్వాదశి భు౪-౨౧చ౧౦
11	౨౭	౬	గు॥త్ర౯-౨౬-ధ౪౩-౪౫ సు ౪౮-౧ తై ౯-౨౬ త్యాజ్యాభావః తిథిద్వయం శుక్రా కేక్రాంరావే అనధ్యయనచతుష్టయం భు౪-౩౨ చ౧౧
12	౨౮	౭	శు॥చతు౧౬-౧౦ శత౪౨-౪౭ ధృ౪౩-౧౨ వ౧౬-౧౦ ది౧-౨౭ రా౨౮-౨౭ ఉత్తర ఫల్గునీ ౧ ప్రథమచరణే స్త్రీపురుషనక్షత్రేపూర్ణ జలరాశౌరవిః ౫౩-౨౬ అనంతపద్మనాభవ్రతం అన్వాధానం శవే భు౪-౪౩ చ౧౨
13	౨౯	౮	శ॥ ○ పూ౧౪-౮ పూభా౪౩-౨ శూ౩౯-౧౮ బ౧౪-౮ శేషః౨-౨ యోగకాలః వుమామాహేశ్వరవ్రతం ఆపస్తంభోపా కర్మ మహాలయ పక్షారంభః-భు౪-౫౩చ౧౩
14	౩౦	౯	ఆ॥కృ ప్ర౧౩-౧౩ ఉభా ౪౪-౨౯ గం౩౬-౪౪-కా౧౩-౧౩ ది౭-౩౮ భు౫-౪ చ ౧౪
15	౩౧	౧౦	సో॥ద్వి౧౩-౩౬-రే౪౭-౫౭ వృ౩౪-౧౬-గ౧౩-౩౬-ది ౧౫-౪౭ భు౫-౧౬ చ ౧౫
16	౧	౧౧	మ॥తృ౧౫-౯-అశ్వ౫౦-౪౮ ధృ౩౩-౪౩ భ౧౫-౯ రా౯-౫౨ ఉఫ౨కన్యాయాంరవిః౧౮-౫౦ అహః౩౦-౧౮ షడశీతి పుణ్యకాలః సంక్రమణాత్పరతఃషోడశఘటికాఃఅమృతసిద్ధియోగఃబృహత్యుమావ్రతం భు౫-౨౬ చ ౧౬
17	౨	౧౨	బు॥చ౧౭-౪౫ భ౫౫-౨౫ వ్యా౩౩-౫౦ బా౧౭-౪౫ వి౬-౩౫ పంచమీతిథిఃభరణీమహాలయః భు౦-౭ చ౧౭
18	౩	౧౩	గు॥పం౨౧-౧౪ కృ౬౦-౧౦ హ౩౩-౨౪-తై౨౧-౧౪ ది౨౮-౧౩ శూన్యతిథిః చంద్రషష్ఠీ భు౦-౧౭చ౧౮
19	౪	౧౪	శు॥ష౨౫-౨౨ కృం౦-౫౨ వ౩౪-౯ వ౨౫-౨౨ రా౧౪-౩౩ ఉఫ౩రవిః౪౩-౫౦ అహః౩౦-౧౪ భు౦-౨౭చ౧౯
20	౫	౧౫	శ॥స౨౯-౫౪ రో౬-౪౫ సి౩౫-౧౧ బ౨౯-౫౪ వి౨౯-౯ అమృతసిద్ధియోగః భు౦-౩౮చ౨౦
21	౬	౧౬	ఆ॥అ౩౪-౩౧ మృ౧౨-౪ వ్య౩౬-౮ బా౨-౧౨ రా౫-౩౪ సూర్యసావర్ణికమన్వాదిః మధ్యాష్టమిరుద్రాష్టమి స్త్రీపాక మహాలయఃఅమృతయోగః భు౦-౪౮చ౨౧
22	౭	౧౭	సో॥న౩౮-౫౬ ఆర్ద్ర౧౮-౩౫ వ౩౭-౧౨ తై౭-౪౪ రా౨౧-౧౬ అహిర్గ్నవమిశక్రోద్ధాపనం భు౦-౫౮చ౨౨
23	౮	౧౮	మ॥ద౪౨-౫౭ పున౨౪-౧౦ ప౩౭-౪౭ వ ౧౦-౫౮ రా౧౫-౪౬ ఉఫ౪రవిః౮-౧౫ తులాయాసగతోరవిః ౩౪-౮అహః ౩౦-౪ భు౧-౮చ౨౩
24	౯	౧౯	బు॥ఏ౪౬-౧౨ పుష్య౯-౬ శి౧౨-౫౦ బ౭౪-౫౨ త్యాజ్యాభావః సర్వేషామేకాదశి భు౧-౯చ౨౪
25	౧౦	౨౦	గు॥ద్వా౪౮-౪౦ ఆశ్లే౩౩-౧౧ సి౩౭-౨౧ కా౧౬-౫౨ ది౩-౧౪ యతీనాంమహాలయః భు౧-౧౯చ౨౫
26	౧౧	౨౧	శు॥త్ర౪౯-౯ మఖ౩౬-౯ సా౩౫-౪౩ గ౯-౨౮ ది౪-౪౫ రా౨౬-౧౦ హస్తా౧ ప్రథమచరణౌ స్త్రీ స్త్రీనక్షత్రేపూర్ణ జలరాశౌరవిః౩౨-౧౫ కలియుగాదిఃగజచ్ఛాయా-అహః౨౯-౫౮ అమృతయోగఃగజగౌరీవ్రతం భు౧-౨౯చ౨౬
27	౧౨	౨౨	శ॥చ౫౦-౨ పూఫ౩౮-౧౭ శు౩౨-౧౭ భ౯-౯-శేషః౧-౬ రా౨౬-౩౩ అనధ్యయనత్రయంమాసశివరాత్రిః శస్త్ర హతానాంమహాలయః భు౧-౫౦చ౨౭
28	౧౩	౨౩	ఆ॥● అమా౪౮-౫౦-ఉఫ౩౯-౧ శుభ్రం౨౯-౫౪ చ౯-౨౨ శేషః-౦-౩౪ రా౨౯-౫౫ పిండపిత్రుయజ్ఞః అన్వాధానం మహాలయఅమావాస్య భు౨-౦చ౨౮



కుజచారః [౧౫-౧౧ బ౭ శ కుజ వక్రత్యాగః బుధచారః శు౧ఆపూ౪వక్రీబు౫౪-౧౧ శు౫గుపూఫ౩వబు౫౧-౧౨ శు౧౧మపూ౨వబు౪౩-౧౨	శు౧౩గు ప్రాగుదయంబు ౫౧-౧౫ బ౨ సో బుధ వక్రత్యాగః ౨౮-౧౧ బ ౭ శ పూఫ ౩ ఋజ్వీ బు ౪౭-౧౪	బ౧౨గుపూఫ౪బు౨౫-౧౧ బ౩౦ ఆ ఉఫ౧బు౩౫-౧౪ గురుచారః బ౮ఆ జ్యేష్ఠా ౨ ఋజ్వీ గు ౧౦-౧౪ శుక్రచారః శు౧ఆ పున [illegible]	శు౫గు పుష్య౧శు౪౮-౧౧ శు౯ఆ పుష్య౨శు౨౭-౧౧ శు౧౩గుపుష్య౩శు౪౭,౧౦ బ౧ఆ పుష్య౪శు౨౬-౧౧ బ౫గుఆశ్లే౧ శు౨౮-౧౧ బ౮ఆ ఆశ్లే ౨శు౩౮-౧౧	బ౧౧బుఆశ్లే౩శు౫౦-౧౧ బ౩౦ఆ ఆశ్లే౪శు౩-౧౧ శనిచారః శు ౩ మం స్వాతీ౧ ఋజ్వీ శనిః౧౩-౧౪ రాహుకేతుచారౌ నాస్తి

నవంబరు నెల

29	౧౩	౨౪	బు॥శుక్లప్ర౧౨-౧౦విశా౫౦-౩౧ఆయు౨౪-౫౯బవ౧౨-౧౦దిం౭-౯రా౩౦-౫౯కేవేపుత్రరత్నంగోస్నతచంద్రోదయః బలిపాడ్యమి ఆకాశదీపారంభః యమద్వితీయా భు౨-౧౦చ౯ కార్తికస్నానప్రారంభః ౨౪-౬౯ శేషః౩-౩౪రా౩౦-౩౭త్యాజ్యప్ర౩-౪౨స్వాతీ౩౭విట-౩౪ అహః
30	౧౪	౨౫	గు॥ద్వి౬-౪౮అనూ౪౬-౨౬సౌ౧౭-౨౮కౌ౬-౪౮ భు౨-౨౦చ౧ రబ్బిసాని ౨౮-౫౬త్రిలోచన గౌరీవ్రతం భు౨-౨౦చ౧
			౩-౫౫౫ర౧-౦ శేషః౩-౫౪అమావాసచతుర్థీ మరణయోగః భు౨-౩౧చ౯
31	౧౫	౨౬	శు॥తృ౧-౦యేష్ఠ౫౩-౩౧శ్యే౪౧-౫౫శో౯-౩౫౫ర౧-౦ శుక్ర౧=౩౫బవ౨౧-౧౫రా౪-౪౨-౯ ౩౦-౩౬త్యాజ్యప్ర౩-౪౨ భు౨-౪౧చ౩
1	౧౬	౨౭	శ॥పం౪౮-౧మూల౩౭-౧౬అతి౧-౨౬సు౫౧=౩౫బవ౨౧-౧౫రా౪-౪౨-౯ శేషః౩-౨౦రా౨౨-౩౫-స్వా౪౭విః ౨౮-౫౨ అహః
2	౧౭	౨౮	ఆ॥ష౪౧-౪౭పూషా౩౨-౪౭ధృ౪౫-౭కౌ౧౪-౧౭౯-౫౨ శేషః౩-౨౦రా౨౨-౩౫-స్వా ౪౭విః ౨౮-౫౨ అహః ౨౮-౫౦భు౨-౫౨చ౪
3	౧౮	౨౯	సో॥స౩౫-౫౮ఉషా౨౮-౪౨షూ౩౬-౨౭గర౧౦-౨౭౯-౧౮సావిత్రకల్పః మరణమృత్యుయోగా భు౩-౨౫౫
4	౧౯	౩౦	మం॥అ౩౦-౫౪శ్ర౨౫-౧౭గం౩౦-౨౩భద్ర౩-౨౭రా౬-౧ గోష్టాష్టమి అనాధ్యాయః భు౩-౧౩చ౬
5	౨౦	౧	బు॥న౨౬-౪౪ధని౨౨-౪౩వృ౨౪-౨కా౨౬-౪౪రా-౧౧-౩౫రావేకే క్రాంకృతయుగాదిఃవిశా౧-ప్రథమచరణే శ్రీ నపుంసకనక్షత్రే అర్ధజలరాశౌరవిః౬-౫౩అహః౨౮-౪౦భు౩-౨౩చ౭
6	౨౧	౨	గు॥ద౨౪-౧౩శత౨౧-౫౪ధృ౯-౧౦గర౪-౧౩రా౮-౯తుక్రాం శవే భు౩-౩౪చ౮
7	౨౨	౩	శు॥ఏ౨౧-౪౪పూభా౨౦-౫౩వ్యా౧౩-౫౭భద్ర౨౧-౪౪రా౧౬-౨౫యేకాదశీతిథిః సర్వేషామేకాదశీవృద్ధానైకాదః భు౩-౪౪చ౯
8	౨౩	౪	శ॥ద్వా౨౧-౫౮ఉభా౨౧-౪౬హ౧౦-౨౦బా౨౧-౫౮రా౨౪-౬-శనిప్రదోషః యోగీశ్వరద్వాదశిస్వాయంభువమన్వాదిః చిలుకద్వాదశి క్షీరాబ్ధిమహోత్సవః ప్రదోషః భు౩-౫౫చ౧౦
9	౨౪	౫	ఆ॥త్ర౨౧-౪౦రేవ౨౩-౯౯వజ్రం౭-౪౦తై౨౧-౪౦ త్యాజ్యాభావః విశా౨రవిః౫-౧౪అహః ౨౮-౩౬ తులసీప్రతిష్ఠాపనం వైకుంఠచతుర్దశి భు౪-౫చ౧౧ [దర్శనం భు౪-౧౬చ౧౨
10	౨౫	౬	సో॥చ౨౩-౨౭అశ్వ౨౭-౩౬౬-౩౫వణ౨౩-౨౭వి౧౬-౮౨రా౨౪-౮-చతుర్దశీతిథిః జ్వాలాతోరణం స్త్రీణాం చంద్ర
11	౨౬	౭	మ॥౦పూ౨౬-౧౭భర౩౧-౧౬వ్య౫-౩బవ౨౬-౧౭త్యాజ్యాభావః అన్వాధానంధాత్రిపూజావ్యాసపూజా భు౪-౨౬
12	౨౭	౮	బు॥కృష్ణప్ర౩౦-౦కృ౩౬-౧౨వర౫-౨కౌ౩౦-౦ది౩-౪౬విశా౩ర౨౩-౨౬అహః ౨౮-౩౦౪వేమాగకాలః భు౪-౩౭
13	౨౮	౯	గు॥ద్వి౩౪-౨౨రో౪౧-౫౬పరి౫-౪తై౨-౧౦ది౨౦-౩రా౨౮-౫౦చాతుర్మాస్యద్వితీయా భు౪-౪౭చ౧౫
14	౨౯	౧౦	శు॥తృ౩౯-౬మృ౪౭-౫౪శివ౬-౦వణ౬-౧౫శే౧-౨౪త్యాజ్యప్ర౪-౨౪మరణయోగః భు౪-౫౮చ౧౬
15	౧	౧౧	శ॥చ౪౩-౫౭ఆర్ద్రా౫౩-౪౩సిద్ధం౬-౫౫బవ౧-౨౬ది౧౦-౫౪విశా౪వృశ్చికే రవిః౪౧-౧౫అహః ౨౮-౨౪ హరిపదపుణ్యకాలఃమధ్యాహ్న ప్రభృతి పుణ్యకాలః త్రేతాయుగాంతః భు౫-౯చ౧౭
16	౨	౧౨	ఆ॥పం౪౮-౩౪పున౯-౪౫సా౭-౪౭కౌ౧౬-౧౭ది౨౬-౪౬భు౦-౪చ౧౮
17	౩	౧౩	సో॥ష౫౨-౪౨పుష్య౬౦-౧౦శు౮-౨౬గం౨౦-౩౭ది౨౧-౩౧భుం-౧౫చ౧౯
18	౪	౧౪	మం॥స౫౬-౯పుష్య౪-౫౨శు౮-౩౭భ౨౪-౩౦రా౧౧-౮అనూ౧రవిః౫౮-౪౩ అమృతయోగః భు౦-౨౬ [కేవేఇంద్రసావర్ణికమన్వాదిః అనాధ్యాయః భు౦-౩౭
19	౫	౧౫	బు॥అ౫౮-౪౬ఆశ్లే-౨౪బ్ర౮-౧౭బా౨౭-౧౮రా౧౨-౫౨అహః౨౮-౧౮క్రాం
20	౬	౧౬	గు॥న౫౯-౪౦మఖ౧౨-౫౭ఐం౭-౮తై ౯-౯రా౫-౩౮భు౦-౪౮చ౨౨
21	౭	౧౭	శు॥ద౬౦-౧౦పూ౧౫-౨౫వై౫-౧౧వణ౩౦-౪౨౫-౯త్రిద్యుస్పృక్ భు౦-౫౯
22	౮	౧౮	శ॥ద౦-౮ఏవ్యం౫౯-౨౬౧౬-౪౦విష్కు౨-౧౩ప్రీతి౫౬-౧౩భ౦-౮రా౯-౨౨ అనూ౨రవిః ౧౫-౫౩ అవమాధనురాయనగతోరవిః ౪౦-౩౨ స్మార్తానామేకాదశి భు౧-౧౦చ౨౪ [సిద్ధయోగః భు౧-౨౧చ౨౫
23	౯	౧౯	ఆ॥ద్వా౫౬ - ౪౫హ౧౬-౪౩ఆయు౫౩ - ౩౮కా౨౭ - ౪౭రా౮-౮అహః౨౮-౧౨వైష్ణవానామేకాదశి అమృత
24	౧౦	౨౦	సో॥త్ర౫౩-౯చి౧౫-౩౫సౌ౪౭-౧౪గర౨౪-౪౮౦-౫౩కుమ్భప్రదోషః యమదీపం భు౧-౩౨చ౨౬
25	౧౧	౨౧	మం॥చతు౪౮-౩౩స్వా౧౩-౨౩శో౪౧-౪భద్ర౨౦-౯ది౨౬-౩౯అనూ౩రవిః శక్రాంమాసశివరాత్రిః అనధ్యాయ త్రిః కృష్ణాంగారక చతుర్దశి భు౧-౪౪చ౨౭
26	౧౨	౨౨	బు॥ అమా౪౩-౫విశా౧౦-౧౪అతి౩౩-౪౨చతు౧౫-౪౮ది౯-౩౩ అహః౨౮-౪ అన్వాధానంపిండ పితృయజ్ఞః భు౧-౫౫చ౨౮



కు	బ౪వృశ్చికే౪కు ౧౦వృశ్చికేబుః ౧౪ధనుషిబుః సనుషి గుబ ౧౦ తులాయాం శు		రా
కే			
	గు	శ-బు	శు

కుజ-బుధచారౌ

కు౪శ శత౨కు౫౩-౫

కు౧౨శ శత౩కు౪౧-౪

బ౪శ శత౪కు౩౫-౧౫

బ౧౦కు పూభా౧కు౩౭-౫

కు౨కు స్వా౪బు౧౧-౧౪

కు౪శ విశా౧బు౫-౧౨

కు౬ఆ విశా౨బు౯-౧౫

కు౮మం విశా౩బు౫౩-౪౦

కు౧౦గు విశా౪బు౪౭-౧౧

కు౧౨శ అనూ౧బు౪౧-౧౪

కు౧౪సో అనూ౨బు౯-౪

బ౧బు అనూ౩బు ౪౬-౫౦

బ౩కు అనూ౪బు౪౬-౨

బ౪శ పశ్చాదుదయం బు ౫౦-౩

బ౫ఆ జ్యే౧బు ౪౨-౧౫

బ౭మం జ్యే౨బు ౫౭-౧౨

బ౧౦కు జ్యే౩బు౧౨-౪

బ౧౨ఆ జ్యే౪బు౨౪-౧౨

బ౧౪మం మూ౧బు౩౯-౪

గురు చారః

కు౨గు జ్యే౪కు౨౨-౧౪

బ౪శ మూ౧గు౨౧-౧౪

శుక్రచారః

కు౨గు ఉష౩శు ౨౫-౧౪

కు౬ఆ ఉష౪శు౧౩-౧౨

కు౯బు ఉ౧శు౩-౧౫

కు౧౧కు ఉ౨శు౫౪-౧౨

కు౧౪సో ఉ౩శు౩-౧౨

బ౩గు ఉ౪శు౩౦-౨

బ౫ఆ చి౧శు ౧౬-౧౪

బ౮బు చి౨శు౩-౧౨

బ౧౦కు చి౩శు౫౦-౧౧

బ౧౩సో చి౪శు౩౭-౧౨

శని చారః

కు౩శ స్వా౩శ౨౪-౧౨

బ౬సో ప్రాగుదయం శ ౩౩-౧

రాహుకేతుచారౌ నస్తః

డిసంబరు నెల

ఫసలి ౧౩౩౪

27	౧౩	౨౩	గు॥శు॥ప్ర౩౭-౧౮అనూ౬-౧౧సు౨౬-౦కిం౧౦-౨౦దిగ౯-౧౧రక్రాం రావే యోగకాలః భు౨-౭చ౪౯
28	౧౪	౨౪	శు॥ద్వి౩౦-౪౭జ్యే౧-౫౭మూ౫౫-౩౪ధృ౧౭-౪౨బా౪-౧౮రా౨౫-౪౨అనూరవిః౪౯-౩౦అహః౨౮-౭ఉత్తరశృం గోన్నత చంద్రోదయః భు౨-౧౮చ౩౦
29	౧౫	౨౫	శ॥తృ౨౪-౩౦పూషా౫౨-౪౫కర్మ౯-౪౦గ౨౪-౩౦దిగ౯-౩౬భు౨-౯చ౧జమాదీలవల్
30	౧౬	౨౬	ఆ॥చ౧౮-౧౭ఉషా౪౮-౩౧గం-౯వృ౫౭-౨౩భ౧౮-౧౭ది౧౦-౨౦రా౯-౪౯తిథిద్వయం భు౨-౪౦చ౨
1	౧౭	౨౭	సో॥పం౧౨-౪౫శ్రేశ౪౫-౫ధృ౫౨-౪౪బా౧౨-౫౫శేషః౧-౪౩రా౨౬-౨౩అమృతసిద్ధయోగః స్కందషష్ఠీ శీతఘ్న దానాని భు౨-౫౧చ౩ [మిథు౩-౨చ౪
2	౧౮	౨౮	మ॥ష౭-౩౬శ్రవి౪౨-౯వ్యా౩౯-౨౨తై౭-౩౬రా౩౧-౩౨జ్యేష్టా రవిః౫-౫౪ అహః౨౮-౪రావేక్రాం మిత్రసప్త
3	౧౯	౨౯	బు॥స౩-౩౫శత౪౦-౨౪హ౩౩-౩౩వ౩-౩౫శేషః౩-౯రా౨౮-౯త్యాజ్యప్ర౩-౫౬ శవే అనధ్యాయః బుధాష్టమి భు౩-౧౩చ౫ [యోగః ప్రళయకల్పః భు౩-౨౪చ౬
4	౨౦	౧	గు॥అం-౩౭పీయ్యం౫౭-౪౪పూభా౩౯-౩౯వ౨౮-౯బం-౩౭బా౨౭-౨౨ శేషః ౦-౯ శుక్రాం అవమా మరణ
5	౨౧	౨	శు॥ద౫౭-౩౨ఉభా౪౦-౨౩సి౨౪-౩౯తై౨౭-౫౬ది౩-౫౭జ్యేష్టా౨రవిః౨౨-౧అహః౨౮-౩భు౩-౩౬చ౭
6	౨౨	౩	శ॥ఏ౫౮-౪౫రే౪౨-౧౦వ్య౨౧-౪౫గ౨౮-౪ది౧౧-౧౬స్మార్తానామేకాదశీ భు౩-౪౭చ౮
7	౨౩	౪	ఆ॥ద్వా౬౦-౧౮అశ్వ౪౫-౧౨వగ౯-౩౮బ౩౦-౭రా౬-౩౯పశ్చాదస్తం గురుః౪౦-౧౨కరు మాఢ్యప్రారంభః దగ్ధ యోగః త్రిస్పృక్ వైష్ణవానామేకాదశీ మత్స్యద్వాదశీ భు౩-౫౮చ౯ [భు౪-౧౦చ౧౦
8	౨౪	౫	సో॥ద్వా౧-౨౫భ౪౯-౧౧.౧౮-౪౩బా౧-౨౫౧౦-౪౮జ్యే౩రవిః౩౭-౫౦అహః౨౮-౨ ప్రదోషః హనుమద్వ్రతం
9	౨౫	౬	మ॥త్ర౪-౫౫కృ౫౪-౬శి౧౮-౧తై౪-౫ ది ౨౧-౩౬ అశ్వత్థవున చతుష్టయం పాషాణచతుర్దశీ దత్తాత్రేయజయంతిః
10	౨౬	౭	బు॥చతు౮-౫౯రో౫౯-౩౮సి౧౮-౧౯వ౮-౫౯రా౯-౬ స్త్రీణాం చంద్రదర్శనం భు౪-౩౨చ౧౨ [భు౪-౨౦చ౧౧
11	౨౭	౮	గు॥ ○ పూ౧౨-౨౫మృ౬౦-౧౦సా౧౮-౪౭బ౧౨-౨౫ది౧౪-౪౬జ్యేష్టారవిః౫౩-౫౦మృత్యుయోగః అహః౨౮-౦ అన్వాధానం భు౪-౪౨చ౧౩
12	౨౮	౯	శు॥కృ ప్ర ౧౭-౧౯ఆర్ద్ర-౨౭శు౧౮-౪౦ తై ౧౭-౧౯ రా ౧-౧౨ శూన్యతిథిః యోగకాలః భు౪-౫౫చ౧౪ [భు౫-౬చ౧౫
13	౨౯	౧౦	శ॥ది౨౨-౨౫ఆర్ద్ర౧౧-౩౬శు౨౦-౨౬వ౨౨-౨౫ రా ౧౬-౩౦ ద్వితీయ్యాతిథిః
14	౩౦	౧౧	ఆ॥తృ౨౬-౪౨పు౧౭-౨౭బ్ర౨౧-౯బ౨౬-౪౨రా౧౧-౧౫భు౫-౧౭చ౧౬
15	౧	౧౨	సో॥చ౩౦-౫౩పుష్య౨౨-౫౩ఐం౨౧-౩౦కౌ౩౦-౫౩ రా ౯-౨౩ మూలా ౧ ధనుషీ రవిః ౯-౩౨ అహః ౨౭-౫౬ సంక్రమణాత్పరతః షోడశఘటికాః షడశీతిపుణ్యకాలః ధనుర్మాసారంభః భు౫-౨౮చ౧౭
16	౨	౧౩	మ॥పం౩౪-౧౭ఆశ్లే౨౭-౩౫వై౨౧-౯ స౨-౪౪ శేషః ౧-౪౨రా౩౧-౩౩ రాక్రాం కేవే దగ్ధయోగః భుం-౯-౧౮
17	౩	౧౪	బు॥ష౩౬-౪౧మఖ౩౧-౨౩వి౨౧-౨౩స౫-౩౫శేషః౩-౪౪రా౨౪-౨౫భుం-౨౦చ౧౯
18	౪	౧౫	గు॥స౩౮-౦పూఫ౩౪-౮ప్రీ౧౮-౩౮ధ౭-౨౫రా౨౪-౪౦మూ౨రవిః౨౪-౫౦అహః౨౭-౫౫త్రిస్పృక్ కాః భు౨-౩౦
19	౫	౧౬	శు॥అ౩౮-౬ఉఫ౩౫-౪౪ఆయు౧౬-౧౮బా౮-౮రా౨౮-౫౬త్యాజ్యప్ర౪-౧దగ్ధయోగః అనధ్యాయః కాలభైరవాష్టమి భుం-౪౧చ౨౧
20	౬	౧౭	శ॥న౩౬-౫౪హ౩౬-౬సౌ౧౨-౪౫తై౭-౨౫శేషః౦-౫౨౧౨-౭-౫౨వవే దగ్ధ మృత్యుయోగా భుం-౫౩చ౨౨
21	౭	౧౮	ఆ॥ద౩౪-౨౫చి౩౫-౧౦శో౭-౫౦వ౫-౨౮రా౨౮-౪౭మూ౩రవిః ౪౦-౨౦అహః౨౭-౫౪భు౧-౪చ౨౩
22	౮	౧౯	సో॥ఏ౩౦-౪౯స్వా౩౩-౧౦అతి౨-౧౭సు౫౩-౪౯బ౨-౫౯ రా ౧౮-౩౩ మకరాయనగతోరవిః౪-౫౦ అహః ౨౭-౫౨శక్రాం సర్వేషామేకాదశీ భు౧-౧౫చ౨౪
23	౯	౨౦	మ॥ద్వా౨౬-౧౩విశా౩౦-౧౯ధృ౪౯-౨౦తై౨౬-౧౩రా౧౧-౩౭ద్వాదశీతిథిః ప్రదోషః భు౧-౨౫చ౨౫
24	౧౦	౨౧	బు॥త్రి౨౦-౫౦అనూ౨౬-౨౬శూ౪౧-౮వ౨౦-౫౦రా౧౧-౩౧మూ౪రవిః౫౫-౩౦అహః౨౭-౫౪తిథిద్వయం రావే మాసశివరాత్రిః భు౧-౩౮చ౨౬
25	౧౧	౨౨	గు॥చ౧౪-౫౩జ్యే౨౨-౯గం౩౩-౨౬౧౪-౫౪త్యాజ్యభావః అన్వాధానం భు౧-౫౦చ౨౭ [భు౨-౧చ౨౮
26	౧౨	౨౩	శు॥ ● అ౮-౩౮మూ౧౭-౩౬వృ౨౪-౪౫నా౮-౩౮ది౩-౫౪రా ౧౧-౫౧ వక్రా యోగకాలః పిండపితృయజ్ఞః

శు	బ౪ధనుషి రవిః శు౧౨మీనే శు		రా
కే	బ౪వృశ్చికే శుక్రః		
బు-గు	ర	శు శ	

కుజ బుధచారౌ	శు౫సోమూ౩బు౧౦-౧౪	గురుచారః	శు౬మం స్వా౩శు ౩౬-౧౫	
శు౨శు పూభా౨కు౨-౧౨	శు౮గు మూ౪బు౧౦-౫	శు౪ఆమూ౨గు౩౫-౧౪	శు౧౦శు స్వా౪శు౧౨-౬	బ౧౩బుఅనూ౩శు౫-౧౪
శు౭బు పూభా౩కు౧౭-౧౨	శు౧౨ఆపూషా౧బు౩౦ ౨	శు ౧౨ ఆ పశ్చాదస్తం గు	శు౧౨ఆవిశా౧శు౪౬-౧౨	శనిచారః
శు౧౨సోపూభా౪కు౫౫-౨	బ౩ఆబు వక్రారంభః౫౮-౪	౪౦-౧౨	శు౧౪బు విశా౨శు౨౧-౧౪	శు౨శుస్వా౪శనిః౪౩-౪
బ౩ఆ ఉభా౧కు౪౭-౧౨	బ ౭ గు పశ్చాదస్తంబు	బ౪సో మూ౩గు౭-౫౪	బ౨శవిశా౩శు౨-౧౨	రాహుకేతుచారౌ
బ౮శుఉభా౨కు౧౭-౧౨	౩౦-౨౫	శుక్రచారః	బ౪సోవిశా౪శు౪౧-౨	బ౮శుఆశ్లే౨రాహుః
బ౧౪గుఉభా౩కు౪౬-౧౫	బ౧౦అ మూ౪వబు౨౭-౧౧	శు౧గుస్వా౧శు౨౪-౧౧	బ౭గు అనూ౧శు౩౧-౪	శ్రవ కేతుః౪-౧౫
శు౨శుమూ౨బు౧౦-౧౨	బ౩౦శుమూ౩వ బు౫౮-౪	శు౪ఆస్వా౨శు౧-౫	బ౧౦ఆఅనూ౨శు౨౨-౧౨	

శ్రీరక్తాక్షినామ సం॥ పుష్యమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౬ కల్యాది ౫౦౨౫ పుణ 1925

1925 సం॥ జనవరి నెల	మార్గళి నెల తై నెల	బహుమన్ నెల ఫసలి ౧౩౩౪ ఇస్ఫందియార్ నెల	
27	౧౩	౨౪	శ॥శుక్ల ప్ర౨-౪౮ ఏవ్యం౫౩-౪౬ పూషా౧౩-౪ వృ౧౬-౩౪ బ౨-౫౮౨ బా ౨౬-౫౩ రా ౩-౩౨ అహః ౨౭-౫౬ అవమా వుత్తరశృంగోన్నత చంద్రోదయః భు౨-౧౨చ౨౯
28	౧౪	౨౫	ఆ॥తృ౫౦-౫౬ ఉషా౮-౪౭ వ్యా౮-౩౫ తై౨౪-౨౮గ౧౮-౯ పూషా౧ రవిః౧౦-౫౦ భు౨-౨౩చ౧ జమాదీసాని
29	౧౫	౨౬	సో॥చ౪౫-౫౦ శ్ర౫ ౧హ౧-౧౨ వజ్ర౫౨-౪౧ వణ౧౮-౨౦ ది౧౪-౩౧ కే క్రాం అమృతసిద్ధయోగః భు౨-౩౫చ౨
30	౧౬	౨౭	మం॥పం౪౧-౪౨ ధని౨-౩౪ శత౫౭.౫౪ సి౪౭-౪౭ బ౧౩-౪౧ ది౯-౨౭ దగ్ధయోగః భు౨-౪౬చ౩
31	౧౭	౨౮	బు॥ష౩౮-౫౪ పూభా౫౮-౯ వ్య౪౨-౩౨ కౌ౮-౧౦ ది౧౫-౩౯ పూషా౨ రవిః౪౩-౩౦ అహః ౨౭-౫౮ భు౨-౫౭చ౪
1	౧౮	౨౯	గు॥స౩౭-౮ ఉభా౯-౯ వ౩౮-౧౪ ౮-౪౯ ౨౨-౫ శుక్రాం భు౩-౮చ౫
2	౧౯	౩౦	శు॥అ౩౬-౫౮ రే౬౦-౧౦ ప౩ ౫౬ భ౭-౮ రా౨-౨౩ అమృతసిద్ధయోగః అమృతయోగః అనధ్యాయం భు౩-౨౦చ౬
3	౨౦	౧	శ॥న౩౬-౯ శే౧-౨౭ శి౩౨-౫౭ బా౭-౪౮ రా౨౫-౨౫ పూషా౩ రవిః౪౧-౧౮ అహః ౨౮-౦ దగ్ధయోగః భు౩-౩౧చ౭
4	౨౧	౨	ఆ॥ద౪౦-౦ అశ్వ౩-౪౮ సి౩౧-౮ తై౮-౫౪ రా౧-౨౧ భు౩-౪౨చ౮
5	౨౨	౩	సో॥ఏ౪౩-౯ భ౭-౩౯ సా౩౦-౨౮ వ౧౧-౩౨ రా౨౧-౫౯ ప్రాగుదయం గురుః౧౦-౪ సర్వేషామేకాదశీ వైకుంఠైకాదశీ శ్రీరంగక్షేత్రే ద్వారదర్శనమహోత్సవః రైవతమన్వాదిః గురుమౌఢ్యనివృత్తిః భు౩-౫౪చ౯
6	౨౩	౪	మం॥ద్వా౪౭-౨ కృ౧౨-౯ శు౩౦-౨౫ బ౧౫-౩ రా౨౭-౫౫ పూషా౪ రవిః౫౭-౦ అహః ౨౮-౨ కూర్మద్వాదశీ భు౪-౫చ౧౦
7	౨౪	౫	బు॥త్ర౫౧-౪ రో౧౭-౪౫ శు౩౦-౫౪ కా ౯-౨౧ శేషః ౦-౧౮ రా ౫-౦ ప్రదోషః భు౪-౧౬చ౧౧
8	౨౫	౬	గు॥చతు౫౬-౯ మృ౨౩-౧౩ బ్ర౩౧-౪౧ గ౨౪-౧ రా ౧౮-౨౫ మృత్యుయోగః అనధ్యయన చతుష్టయం భు౪-౨౭చ౧౨
9	౨౬	౭	శు॥ ○ పూ౬౦-౧౦ ఆర్ద్ర౨౯-౩౨ ఐం౩౨-౩౬ భ ౨౯-౦ త్యాజ్యాభావః త్రిదిన స్పృక్ అన్వాధానం షడశీతి ముఖారవిః౩౨-౫౦ చిదంబరక్షేత్రే ఆర్ద్రాదర్శన మహోత్సవః భు౪-౩౯చ౧౩
10	౨౭	౮	శ॥పూ౧-౨౧ పున౩౫-౩౦ వై౩౩-౨౧ బ౧-౨౧ ది౨-౩౩ రా౯-౧౬ ఉషా౧ రవిః ౧౧-౪౬ అహః ౨౮-౫ యాగకాలః భు౪-౫౦చ౧౪
11	౨౮	౯	ఆ॥కృ ప్ర౫-౫౫ పుష్య౪౧-౫౫ విష్క౩౩-౫౦ కా౫-౫౫ శేషః ౧-౪౩ త్యాజ్య౪-౨౨ భు౫-౧చ౧౫
12	౨౯	౧౦	సో॥ద్వి౯-౫౫ ఆశ్రే౪౫-౫౯ ప్రీ౩౩-౪౯ గ౯-౫౫ ది౧౫-౪౫ రా క్రాం భు౫-౧౨చ౧౬
13	౧	౧౧	మం॥తృ౧౩-౨౪ మఖ౫౦-౮ ఆయు౩౩-౧౪ భ౧౩-౨౪ ది౧౮-౩ ఉషా౨ మకరే రవిః౨౭-౦ అహః ౨౮-౬ ఉత్తరాయణ పుణ్యకాలః కూష్మాండ దానాని భు౫-౨౪చ౧౭
14	౨	౧౨	బు॥చ౧౬-౧౫ పూఫ౫౩.౯ సౌ౩౧-౪౯ బా౧౬-౧౫ వి౧౧-౮ భు౦-౬చ౧౮
15	౩	౧౩	గు॥పం౧౭-౨౧ ఉఫ౫౫-౫ శో౨౯-౩౦ తై౧౭-౨౧ ది౧౧-౩౮ షష్ఠీతిథిః కవే భు౦-౧౬ చ౧౯
16	౪	౧౪	శు॥ష౧౬-౫౪ హా౫౫-౪౫ అతి౨౬-౩౪ వ౧౬-౫౪ ది౧౬-౧౭ ఉషా౩ రవిః౪౨-౪౦ అహః ౨౮-౧౦ తిస్రోష్టకాః భు౦-౨౭
17	౫	౧౫	శ॥స౧౫-౩౪ చి౫౫.౭ సు౨౧-౫౮ బ౧౫-౩౪ ది౧౫-౩౨ అనధ్యయనద్వయం భు౦-౩౮చ౨౧
18	౬	౧౬	ఆ॥అ౧౩-౩ స్వా౫౩.౨౧ ధృ౧౬-౪౫ కౌ౧౩-౩ ది౮-౪౩ అమృతయోగః భు౦-౪౯చ౨౨
19	౭	౧౭	సో॥న౯-౨౩ విశా౫౦-౩౩ శూ౧౦-౪౨ తై౯-౨౩ ది౬-౪౨ రా౩౧-౩౬ ఉషా౪ రవిః౫౮-౨౦ అహః ౨౮-౧౨ శుక్రాం భు౦-౫౯చ౨౩
20	౮	౧౮	మం॥ద౪-౪౪ ఏవ్యం౫౪-౩౫ అనూ౪౬-౫౫ గ౩-౫౦ వృ౫౨-౩౭ భ౪-౪౪ శేషః ౩-౪౩ రా ౩౧-౪౭ కు-భాయన గతో రవిః ౨౨-౪౦ అవమా స్మార్తానామేకాదశీ భు౧-౧౦చ౨౪
21	౯	౧౯	బు॥ద్వా౫౩-౨౦ జ్యే౪౩-౭ ధృ౪౭-౨౫ కా౨౬-౧౪ శేషః ౩-౪౩ వైష్ణవానామేకాదశీ భు౧-౨౧చ౨౫
22	౧౦	౨౦	గు॥త్ర౪౬-౫౪ మూ౩౮-౧౬ వ్యా౪౦-౧౦ గ౨౦-౮ రా౬-౧ ప్రదోషః భు౧-౩౧చ౨౬
23	౧౧	౨౧	శు॥చతు౪౦-౩౬ పూషా౩౩-౩౧ హ౩౧-౫౩ భ౧౩-౪౮ ది౦.౧౫ రా౨౩-౫౬ శ్రవణ౧ రవిః ౧౩-౪౮ అహః ౨౮-౧౪ మాసశివరాత్రిః అనధ్యయనత్రయం భు౧-౪౨చ౨౭
24	౧౨	౨౨	శ॥ ● అమా౩౪-౩౨ ఉషా౨౯-౫ వ౨౪ ౧౦ చతు౭-౩౨ నా౧౨-౧౬ పిండపితృయజ్ఞః అన్వాధానం భు౧-౫౩చ౨౮

కు			
కే	బ౩మకరే రవిః శు౧౫ధనుషి శు		రా
గు-ర బు	శు	శ	

కుజ-బుధచారాః			శుక్ర-శనిచారాః	
శు౬ బుఉభా౪ కు౧౦-౪	శు౯ శ ప్రాగుదయంబు ౩౨-౧౨	బ౧౨బు పూషా౧బు౩౬-౧౪	శు౧శ అమా౪శు౧౫-౧౪	బ౧ఆ మూ౨శు౫౨-౧౪
శు౧౧సో రే౧కు౯-౪	శు ౧౩ బు బుధవక్రత్యాగః ౪-౧౨	బ౩౦శ పూషా౨బు ౩౭-౧౨	శు౪సో జ్యే౧శు౫౫ ౧౨	బ౪బు మూ౩శు౨౭-౩౫
శు౧౫శ రే౨కు౫౦-౫	బ౩మ॥ మూ౩బు జ్యేబు ౩౦-౧౨	గురుచారః	శు౭గు జ్యే౨శు౩౫-౧౪	బ౭శ మూ౪శు౩౧-౪
బ౬శు రే౩కు౧౧-౪	బ౮ఆ మూ౪బు౩౭-౧౨	శు౪సో మూ౪గు౪౮-౧౧	శు౧౦ఆ జ్యే౩శు౧౫-౧౨	బ౧౦మ పూషా౧శు౫౧-౧౧
బ౧౨బు రే౪కు౯-౧౨		శు౧౧సో ప్రాగుదయం గు ౧-౬	శు౧౨మం జ్యే౪శు౫౫-౧౧	బ౧౩గు పూషా౨శు ౫-౧౦
శు౬బు మూ౨వబు౫౧-౧౪		బ౩మ పూషా౧గు ౩౫-౧౬	శు౧౫శు మూ౧శు ౧౨-౧౦	బ౩మం విశా౧శ౫౪-౧౨
				రాహుకేతుచారా నస్తి

25	౧౩	౨౩	ఆ॥శుక్ల ప్ర౨౭-౫౨శ్రి ౫-౧౫సి౧౬-౨౭కిం౧-౪౫రా౬-౩౦ఉక్రాం కుంక్రాంయాగకాలః భు౨-౪చ౨౯
26	౧౪	౨౪	సో॥ద్వి౨౪-౧౬ధని౨౨-౫౨వ్యా౧౦-౨౭కా౨౪-౧౬రా౧౧-౩౪.శ్రీ౨రవిః౩౦-౪అహః౨౮-౨౪శవేరావే వృత్తరశ్యం గోన్నతచంద్రోదయః భు౨-౧౪చ౩౦
			[రజబుసెల
27	౧౫	౨౫	మం॥ తృ౨౦-౨౪శత౧౯-౫౬వ౩-౩౮పు౨౫౪-౦౫ ౨౦-౨౪ రా ౭-౧౪ తిథిద్వయంమృత్యుయోగః భు౨-౨౫చ౧
28	౧౬	౨౬	బు॥చ౧౭-౪౪పూభా౧౮-౪౮శు౫౨-౧౨శ్రద౧౭-౪౪రా౧౪-౨౪ వరదపంచతిలచతుర్థీ సోపపదం భు ౨-౩౬చ౨
29	౧౭	౨౭	శు॥పం౧౬-౧౪ఉభా౧౮-౫౨సి౪౮-౩౬బా౧౬-౧౪రా౨౧-౭ శ్రవ౩రవిః౪౬-౭అహః౨౮-౨౪.మదనపంచమి వసం
30	౧౮	౨౮	శు॥ష౧౬-౦రేవ౨౦-౮సా౪౭-౫౮తై౧౬-౦త్యాజ్యాభావః అమృతసిద్ధయోగః భు౨-౫౭చ౪ [తోత్సవః భు౨-౪౭
31	౧౯	౨౯	శ॥స౧౭-౯అశ్వ౨౨-౩౮శు౪౪-౧౬వ౧౭-౦జ౧౨-౩రా౧౯-౩౯అష్టమితిథిః షట్క్రాంరథసప్తమి వైవస్వతమన్వాదిః సూర్యచంద్రవ్రతం అభోజ్యార్కవ్రతం భు౩-౮చ౫ [తర్పణం భు౩-౧౯చ౬
1	౨౦	౩౦	ఆ॥అ౧౯-౧౧భర౨౬-౧౩శు౪౩-౧౧బవ౧౯-౧౧రా౩౦-౮త్యాజ్య౮-౧౮శూన్యతిథిఃఅమృతయోగః॥భీష్మాష్టమిభీష్మ
2	౨౧	౧	సో॥న౨౨-౧౯కృ౩౦-౪౨బ౪౩-౧౨కౌ౨౨-౧౯శేషః౨-౫౦శ్రవణరవిః౨-౯ అహః౨౮-౩౨ నవమీతిథిః రవేకేవే
3	౨౨	౨	మం॥ద౨౬-౧౭రో౩౫-౯ఐం౪౩-౩౫గర౨౬-౧౭డి౧౪-౧౪రా౨౨-౯భు౩-౪౧చ౮ [భు౩-౩౧చ౭
4	౨౩	౩	బు॥ఏ౩౦-౯మృ౪౧-౪౬వై౪౪-౨౦భ౩౦-౯ త్యాజ్యాభావః సర్వేషామేకాదశీ భీష్మైకాదశీ భు౩-౫౨చ౯
5	౨౪	౪	గు॥ద్వా౩౫-౩౮ఆర్ద్ర౪౭-౫౫విష్కం౪౫-౧౩బవ౩-౧౩కౌ౪-౫౨ధని ౧ రవిః౧౯-౬అహః౨౮-౩౮భీష్మద్వాదశీతిల ద్వాదశీ వరాహద్వాదశీ సోపపదం భు౪-౩చ౧౦
6	౨౫	౫	శు॥త్ర౪౦-౩౦పున౫౩-౪౮ప్రీతి౪౬-౮కౌ౮-౫౭డి౨౦-౪౬అమృతయోగఃవరాహకల్పాదిః ప్రదోషః భు౪-౧౪చ౧౧
7	౨౬	౬	శ॥చతు౪౫-౭పుష్య౫౯-౩౪ఆయు౪౬-౫౨గర౧౨-౫౨వి౧౫-౪౩ అనధ్యయనత్రయం భు౪-౨౪చ౧౨
8	౨౭	౭	ఆ॥○పౌర్ణ౧౦ఆశ్లే౦-౧౦సౌ౪౭-౭భద్ర౧౭-౬రా౫-౩౦ధని౨రవిః౩౬-౦అహః౨౮-౪౪రవేరాక్రాంఅన్వా ధానంవ్యాసపూర్ణిమస్త్రీణాంచంద్రదర్శనంచంద్రగ్రహణం భు౪-౩౫చ౧౩
9	౨౮	౮	సో॥కృష్ణప్ర౫౨-౨౫ఆశ్లే౪-౯శో౪౬-౪౭బా౨౦-౪౫౭-౫౪ యాగకాలః భు౪-౪౬చ౧౪
10	౨౯	౯	మం॥ద్వి౫౪-౪౩మ౮-౪౭అతి౪౫-౪౪తై౨౩-౩౧రా౧-౯ కేవేమరణయోగః భు౪-౫౮చ౧౫
11	౩౦	౧౦	బు॥తృ౫౫-౯పూఫ౧౨-౪సు౪౩-౪౭వణ౨౫-౧౧రా౧-౫౬ ధని౩కుంభరవిః౫౩-౯అహః౨౮-౫౦భు౫-౮చ౧౬
12	౧	౧౧	గు॥చ౫౫-౩౭ఉఫ౧౪-౧౦ధృ౪౦-౫౧బవ౨౫-౩౬రా౬-౨౮మహాపదపుణ్యకాలఃఉదయప్రభృతి యామద్వయపర్యం తం కలియుగాదిః భు౦-౧చ౧౭
13	౨	౧౨	శు॥పం౫౪-౧౦హస్త౧౫-౪౫శూ౩౬-౫౬కా౨౪-౪౬రా౬-౮ భు౦-౧౦ చ ౧౮
14	౩	౧౩	శ॥ష౫౧-౨౬చి౧౪-౪౬గం౩౨-౬గ౨౨-౪౧డి౨౮-౨౬ మరణయోగః భు౧-౯
15	౪	౧౪	ఆ॥స౪౭-౩౭ స్వా౧౩-౧౮ వృ౨౬-౧౬ భద్ర౧౯-౨౭ది ౨౬-౪౪ ధని ౪ రవిః ౧౦-౩౪అహః౨౯-౫౮ త్రిస్పృష్టకాః భుం-౨౯చ౨౦
16	౫	౧౫	సో॥అ౪౨-౪౪విశా౧౦-౯ధృ౧౯-౪౬బా౧౫-౮డి౨౦-౧౫౪వేక్రాం అనధ్యయనం భుం-౩౮చ౨౧
17	౬	౧౬	మం॥న౩౭-౮అనూ౭-౨౬వ్యా౧౨-౪౬తై౯-౩౬డి౨౦-౩౦రావేభుం-౪౭చ౨౨
18	౭	౧౭	బు॥ద౩౧-౧జ్యే౭-౨౩మూ౫౫-౪౩హ౪-౪౧వజ్ర౫౧-౪౪వణ౪-౮రా ౨౬-౯ శత౧రవిః౨౮-౨౦అహః౨౯-౪మీనాయనగతోరవిః౫౨-౫౨భు౧-౫౬ చ౨౩
19	౮	౧౮	గు॥ఏ౨౪-౪౦పూషా౫౪-౧౬సిద్ధం౪౮-౨౦బా౨-౪౦డి ౨౧-౧౧ యేకాదశీతిథిః సర్వేషామేకాదశీ అమృతయోగః భు౧-౫౨చ౨౪
20	౯	౧౯	శు॥ద్వా౧౮-౨౦ఉషా౫౯-౪౬సా౪౦-౧౧తై ౧౮-౨౦డి౧౨-౪౬రా౩౦-౧త్యాజ్య ౩-౪౪ తిథిద్వయం ప్రదోషః [మాసశివరాత్రిశ్చ భు౧-౨౩చ౨౬ భు౧-౧౪చ౨౫
21	౧౦	౨౦	శ॥త్ర౧౨-౧౭-శ్ర౪౫-౪౪వ౩౨-౨౫వ౧౨-౧౩శేషః౨-౪౯రా౨౬-౧౪శత౨రవిః౪౬-౯కేకా మహాశివరాత్రిః
22	౧౧	౨౧	ఆ॥చ౬-౪౫ధని౪౨-౨౪ప౨౫-౯ శకు ౬-౪౫ రా౩౦-౩౪ శవేరావే ద్వాపరయుగాదిః అన్వాధానం అమాతిథిః [కాలః పిండపితృయజ్ఞః భు౧-౪౧చ౨౮ భు౧-౩౨చ౨౭
23	౧౨	౨౨	సో॥ అమా౨-౦ఎవ్వ్యం౫౫-౪౧శత౩౯-౫౬శవ౧౮-౩౪నా౨-౦ శేషః౩-౨౯-రా౨౬-౨౯సంక్రాం అమా యాగ

కు			
	బ౩కుంభే రవిః శు౧మేషే కుజః ౯మకరే బుధః ౯మకరే శుక్రః బ౧౧ కుంభే బు		రా
ర-కే			
బు-శు గు		శ	

కుజచారః
శు౧౭ అశ్వ౧శు౩౯-౧౨
శు౨౪ అశ్వ౨శు౪౮-౧౪
శు౧౩శు అశ్వ౩శు ౨-౧౨
బ౩బు అశ్వ౪శు౧౨-౧౩
బ౯సో భర౧శు౨౪-౧౫
బ౧౩శ భ౨శు౩౪-౧౫

బుధచారః
శు౩మం పూషా౩బు ౭-౧౨
శు౫గు పూషా౪బు ౩-౧
శు౭శ ఉషా౧బు౧౫-౪
శు౯సో ఉషా౨బు౨౩-౫
శు౧౧బు ఉషా౩బు౨౯-౪
శు౧౨గు ప్రాగస్తబు౩౦-౧౪
శు౧౩శు ఉషా౪బు౨౬-౧౦
శు౧౫ఆ శ్ర౧బు౨౩-౫
బ౨మం శ్ర౨బు౧౮-౫
బ౪గు శ్ర౩బు ౧౪-౫
బ౬శ శ్ర౪బు౮-౧౬
బ౭ఆ ధ౧బు౫౮-౪
బ౯మం ధ౨బు౫౧-౪
బ౧౧గు ధ౩బు౪౧-౧౨
బ౧౩శ ధ౪బు౩౨-౧౧
బ౧౫సో శత౧బు౨౩-౧

గురుచారః
శు౪బు పూషా౨గు౧౯-౧
బ౫శు పూషా౩గు౨-౪

శుక్రచారః
శు౧ఆ పూషా౩శు౩౮-౧౨
శు౪బు పూషా౪శు౧౫-౫
శు౬శు ఉషా౧శు౫౨-౨
శు౯సో ఉషా౨శు౩౩-౫
శు౧౨గు ఉషా౩శు౧౨-౧౫
శు౧౪శ ఉషా౪శు౫౫-౪
బ౨మం శ్ర౧శు౩౦-౨౪
బ౫శు శ్ర౨శు౯-౫
బ౭ఆ శ్ర౩శు౪౮-౪
బ౧౦బు శ్ర౪శు౩౭-౧౨
బ౧౩శ ధని౧శు౬-౧౨
బ౧౫సో ధని౨శు౪౫-౧౪

శనిచారః నాస్తి

రాహుకేతుచారౌ
బ౧౧గు ఆశ్లే౧రా
శ్ర౩కే-౫౩-౬

శ్రీరక్తాక్షినామ సం॥ ఫాల్గుణమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౬ కల్యాది ౫౦౨౫ హూణ 1925

24	౧౩	౨౩	మ॥శుద్వి౫౫-౫పూభా౩౮-౩౧సి౧౨-౪౩బా౨౫-౫౭త్యాజ్యాభావః సమశృంగచంద్రోదయః భు౧-౫౦చ౨౯
25	౧౪	౨౪	బు॥తృ౫౩-౩౨ఉభా౩౮-౫౯సా౭-౫౧తై౨౪-౩౦వి౨-౨౫శత౩రవిః౫-౨అహః౯-౧౬దగ్ధయోగః భు౧-౫౯చ౧
26	౧౫	౨౫	గు॥చ౫౩-౩౫రే౩౯-౨౫శు౩-౫౭వ౨౩-౪౫వి౮-౫౨ శాంతచతుర్థి భు౨-౮చ౨ [షాబాన్ నెల
27	౧౬	౨౬	శు॥పం౫౪-౪౫అశ్వ౪౯-౩౬శు౧-౨బ్ర౫౭-౪౬బ౨౪-౧౦బా౧-౫౯భు౨-౧౭చ౩ [భు౨-౨౬చ౪
28	౧౭	౨౭	శ॥ష౫౬-౩౫భర౪౪-౫౭ఐం౫౭-౪౪కౌ౨౫-౩౫వి౬-౫౦-శత౪రవిః౨౩-౫౦అహః౯-౨౦శుక్రాం మరణయోగః
1	౧౮	౨౮	ఆ॥స౬౦-౧౦కృ౪౯-౧౬వై౫౭-౨౬గ౨౮-౩౬వి౧౭-౬శవేకేక్రాంత్రిద్యుస్పృక్ భానుసప్తమీ భు౨-౩౫చ౫
2	౧౯ మాశి నెల	౨౯	సో॥స౦-౨౮రో౫౪-౨౩వి౫౭-౪౩వం-౨౮రా౩-౨౧అనధ్యయనద్వయం భు౨-౪౪చ౬
3	౨౦	౩౦	మం॥అ౪-౧౫మృ౫౮-౫౬ప్రీ౫౯-౨౮బ౪-౧౫౯-౪౦పూభా౧రవిః౪౩-౧౦అహః౯-౨౮భు౨-౫౩చ౭
4	౨౧	౩౧	బు॥న౮-౩౮ఆర్ద్ర౬౦-౧౦ఆయు౫౯-౯కౌ౮-౩౮వి౨౩-౧౨భు౩-౨చ౮
5	౨౨	౧	గు॥ద౧౩-౨౦ఆర్ద్ర౬-౧౦సౌ౬౦-౧౦గ౧౩-౨౦రా౯-౫౨భు౩-౧౧చ౯
6	౨౩	౨	శు॥ఏ౧౮-౪పున౧౨-౧౨సౌ౦-౩౦భద్ర౧౮-౪రా౪-౩౯ద్వాదశీతిథిః సర్వేషామేకాదశీ భు౩-౨౦చ౧౦
7 మార్చి నెల	౨౪	౩ ఆర్డిబెహిస్త్ నెల ౧౩౩౪	శ॥ద్వా౨౨-౪౩పుష్య౧౭-౫౭శో౧-౪౦బా౨౨-౪౩రా౨౩-౭పూభా౨రవిః౨-౫౫అహః౯-౩౬శూన్యతిథిః శని ప్రదోషః నృసింహద్వాదశిఆమలకపూజా-భు౩-౨౯చ౧౧
8	౨౫	౪	ఆ॥త్ర౨౬-౨౬ఆశ్లే౨౩-౧అతి౧-౪౭తై౨౬-౨౬రా౨౫-౪౫ భు౩-౩౮చ౧౨
9	౨౬	౫	సో॥చతు౯-౩౦మఖ౨౭-౪౦సు౧-౪౩వ౯-౩౦రా౯-౨౦కామదహనంఅనధ్యయనత్రయం భు౩-౪౭చ౧౩
10	౨౭	౬	మం॥○పూ౩౧-౩౫పూఫ౩౧-౧౧ధృ౧-౭శకు౫౮-౩౬బ౦-౩౮రా౨౦-౨౦పూభా౩రవిః౨౨-౫౦అహః౯-౪౦ అన్వాధానం బ్రహ్మసావర్ణికమన్వాదిః వసంతోత్సవః హోలికోత్సవః శ్రీణాంచంద్రదర్శనం భు౩-౫౬చ౧౪
11	౨౮	౭	బు॥కృప్ర౩౨-౩౦ఉఫ౩౩-౩౭గం౫౭-౦బా౨-౧౧రా౨౫-౨౩యోగకాలః భు౪-౫చ౧౫
12	౨౯	౮	గు॥ద్వి౩౨-౧౧హ౩౪-౫౧వృ౫౩-౩౨తై౨-౩౯రా౨౫-౧౧చాతుర్మాస్యద్వితీయా భు౪-౧౪చ౧౬
13	౧	౯	శు॥తృ౩౦-౩౫చి౩౪-౫౦ధ్రు౪౯-౦వ౧-౫౨రా౧౮-౪౩పూభా౪మీనేరవిః౪౩-౨౦ అహః౯-౫౦ మధ్యాహ్నప్రభృతిషడశీతి పుణ్యకాలః బ్రహ్మకల్పః భు౪-౨౩చ౧౭
14	౨	౧౦	శ॥చ౨౭-౪౬స్వా౩౩-౩౭వ్యా౪౩-౩౧బా౨౭-౪౬ వి ౧౭-౧౫ అమృతయోగః భుం-౨చ౧౮
15	౩	౧౧	ఆ॥పం౨౩-౫౧విశా౩౧-౨౦హ౩౭-౧౧ తై ౨౩-౫౧ రా ౧౦-౫౬ శువేశ్రాం భుం-౧౧చ౧౯
16	౪	౧౨	సో॥ష౧౯-౫౯అనూ౨౯-౨౦వ౩౦-౭క౧౯-౫౯రా౧౧-౧౫తిథిద్వయంతిస్రోష్టకా భుం-౨౦చ౨౦
17	౫	౧౩	మం॥స౧౩-౩౪జ్యే౨౪-౧౫సి౨౨-౩౬బ౧౩-౩౪త్యాజ్యాభావః ఉభా౧రవిః౪-౧౦ అహః౯-౫౭ ప్రాగస్తం శుక్రః ౫౬-౧౫ శుక్రమౌఢ్యారంభః అనధ్యయనద్వయం భుం-౨౯చ౨౧
18 పంగుని నెల	౬	౧౪	బు॥అ౭-౧౨మూ౯-౪౮వ్య౧౪-౩౭కౌ౭-౧౨వి౧౬-౬ రా ౧౨-౨ భుం-౩౮
19	౭	౧౫	గు॥న౦-౩౯ఏ౫౯-౧౬పూషా౧౫-౧౪కన౬-౨౯పరి౫౧-౩౪గ౦-౫౯వ౨౬-౨రా౩-౪౩అవమా భు౦-౪౭చ౨౩
20	౮	౧౬	శు॥ప్రఏ౭-౦ఉషా౧౦-౪౩శి౫౦-౨౨బ౨౧-౨౩వి౨౦-౨ఉభా౨రవిః౨౫-౩౦మేషాయనగతోరవిః ౫౦-౨౨ అహః౩౦-౨-స్మార్తానామేకాదశి భుం-౫౬చ౨౪
21	౯	౧౭	శ॥ద్వా౪౨-౩౦శ్ర౬-౩౫సి౪౩-౮కౌ౧౫-౨౧వి౧౬-౦వైష్ణవానామేకాదశి భుం-౫౮చ౨౫
22	౧౦	౧౮	ఆ॥త్ర౩౭-౪౭ధని౩-౬సా౩౬-౧౫గ౧౦-౧౧వి౨౦-౧౭ ప్రదోషః భు౧-౬చ౨౬
23	౧౧	౧౯	సో॥చతు౩౩-౫౮శత౦-౨౫పూభా౫౮-౧౩శు౩౦-౮భ౫-౪౮వి౫-౫౬ఉభా౩రవిః౪౭-౨౦అహః౩౦-౮అనధ్యయనత్రియంమాస శివరాత్రిః భు౧-౧౪చ౨౭
24	౧౨	౨౦	మం॥●అ౩౧-౧౬ఉభా౫౭-౫౮శుబ్రం౨౫-౧౪చతు౨-౧౪వి౨౧-౫౧అన్వాధానంపిండపితృయజ్ఞః భు౧-౨౨చ౨౮ శ్రీక్రోధనామసంవత్స॥ చైత్రమాసతిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౭ కల్యాది౫౦౨౬ హూణ 1925
25	౧౩	౨౧	బు॥శుక్లప్ర౯-౪౬రే౫౮-౪౧బ్ర౨౧-౩౬కిం౦-౦-౩౧వి౨౮-౯యోగకాలః చాంద్రవత్సరాదిః భు౧-౩౦చ౨౯

	కు		
ర-బు	బ౩ మీనే రవిః బ౪వృషభే కుజః జ౧౩మీనే బు ౪ కుంభే శుక్రః బ౧౩ మీనే శు		రా
శు-కె			
గు		శ	

కుజచారః
జ౪గు భర౩కు౪౫-౧౪
జ౮మం భర౪కు౫౬-౧౨
జ౧౪సో కృ౧కు౭-౧౦
బ౪శ కృ౨కు౨౫-౪
బ౯గు కృ౩కు౨౭-౧౫
బ౩౦మం కృ౪కు౩-౧౫

బుధచారః
జ౩బు శత౨బు౧౪-౨౦
జ౫బు శత౩బు౫-౧౫
జ౬శ శత౪బు౫౧-౧౬
జ౭సో పూభా౧బు౪౨-౪
జ౯బు పూభా౨బు౩ ౪-౧౫
జ౧౦గు పూ౩బు౨౬-౧౦
జ౧౩ఆ పూభా౪బు౮-౨౦
జ౧౫మ ఉ౧బు౧౫-౧౪
బ౨గు ఉభా౨బు౧౩-౫
బ౪శ ఉభా౩బు౧౧-౫
బ౬సో ఉభా౪బు౧౩-౫
బ౮బు రే౧బు౧౫-౫
బ౧౧శు రే౨బు౩౪-౧౫
బ౧౩ఆ రే౩బు౫౦-౫

గురుచారః
జ౭సో పూషా౪గు౨౦-౫
౧౩ఆ ఉషా౧గు౪౬-౧౨

శుక్రచారః
జ౪గు ధని౩శు౨౮-౪
జ౭ఆ ధని౪శు౭-౧౨
జ౮మం శత౧శు౪౬-౧౫
జ౧౧శు శత౨శు౨౫-౧౦
జ౧౪సో శత౩శు౪-౧౫
బ౧బు శత౪శు౪౩-౧౨
బ౪శ పూభా౧శు౨౨-౧౫
బ౬సో పూభా౨శు౨౫-౧౪
జ౭మ ప్రాగస్తంశు౫౬-౧౫
బ౯గు పూభా౩శు౪౦-౧౫
బ౧౩ఆ పూభా౪శు౨౭-౧౨

శనిచారః
జ ౧ మం శని ప్రకారంభః
౧౮-౫
రాహుకేతు చారౌనస్తః

Moulana Muhammad Ali



మౌలానా మహమ్మదాలీ

Srijit Desabhakta Konda Venkatappayya Pantulu Garu



దేశభక్త కొండ వేంకటప్పయ్య పంతులుగారు

Moulana Shoukat Ali



మౌలానా షౌకతాలీ

Srijit Bulusu Sambamurti Garu



శ్రీయుత బులుసు సాంబమూర్తిగారు

ఓం

ఓన్నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే,
నిర్మలాయ ప్రశాన్తాయ దక్షిణామూర్తయే నమః.

ప్రస్తావన

శ్రీమన్మహాదేవుని విశ్వలీలాతాండవమునం దొక చాంద్రమానాబ్దము గతించినది. అద్య బ్రహ్మకల్పమునందు ద్వితీయపరార్థమునందు౧౯౫౫౮౮౫౦౨౫ సౌరమానాబ్దములు గతించినవి. కలియుగమునందు ౫౦౨౫ ఏండ్లు గతించినవి. శాలివాహనశకాబ్దములు ౧౮౪౫, క్రైస్తవశకాబ్దములు ౧౯౨౩, హిజ్రీశకాబ్దములు ౧౩౩౮, గాంధియుగాబ్దములు ౨ ముగిసినవి. ప్రభవాదిచాంద్రమానాబ్దములు ౫౭ గడచినవి. రక్తాక్షి యుదయించినది. పరమేశ్వరుని విశ్వలీలాతాండవవిహారమునందు మాయాపరిచ్ఛిన్నమైన సంసారప్రవృత్తి ప్రత్యక్ష మగుచున్నది. ఆ మాయాప్రవృత్తి నాత్మసంస్కారమున కనురూపముగను జీవజాలము లుపభోగించుచు సంసారయాత్రను జేయుచు గమ్యస్థానమును జేరుచున్నవి. చిత్రవిచిత్రము లైన ప్రకృతిస్వరూపములు మహాసమ్మోహమును గలుగజేయుచున్నవి. ఈ మహాప్రపంచము రాగులకు మోహమును యోగులకు మోక్షమును సమకూర్చుచు విశ్వకల్యాణమున కాధారముగ నున్నది. ఈ పరమార్థమునే పరిపరివిధములను భక్తులు భజించుచున్నారు. కవులు వర్ణించుచున్నారు. గాయకులు పాడుచున్నారు. పండితులు ప్రశంసించుచున్నారు. శిల్పులు చిత్రించుచున్నారు. జ్ఞానులు కనుగొనుచున్నారు. యోగు లనుభవించుచున్నారు. ఈనిత్యానుభవమును ప్రపంచమునకు వ్యక్తముచేసి యుద్ధరించుటకు మహానుభావులు చేసినప్రయత్నములు గతసంవత్సర కావ్యకళాదులచరిత్రములయందు గోచరం బగుచున్నవి. సకలదేశములందును కావ్యకళాశాస్త్రములందు నూతన భావాంకురములు వికసించుచున్నవి. ఆధిభౌతికవిభవారాధనమునందు లగ్నమైన ప్రపంచదృష్టి యాధ్యాత్మికభావమునకు మరలుచున్నది. పశుబలారాధనతత్పరము లైన పాశ్చాత్యజాతులందు సయితము ధర్మజిజ్ఞాస యుదయించినది. ధర్మమూర్తియైన గాంధిమహాత్ముని ధర్మోపదేశములందు పాశ్చాత్యాభిమానులకు సయితము విశ్వాసము గలుగుచున్నది. భారతదేశవిమోచనము నిమిత్తమున గాంధిమహాత్ము డుపదేశించిన పరమధర్మము శ్రీకృష్ణుడు పార్థుని నిమిత్తమున నుపదేశించిన గీతాధర్మమువలె ప్రపంచోద్ధరణమునకు దోడ్పడుటకు పరమేశ్వరుడు వర్తమానసంవత్సరమునం దనుగ్రహించుగాత!

రక్తాక్షి
వత్సరము

అరిష్టదాయకము లైన ఇకారాంతవర్షసప్తకమునందును రుధిరోద్గారి గతించినది. రక్తాక్షి యుదయించినది. ఈ గుడివర్షములందు కాళయుక్తికి శుక్రుడు, సిద్ధార్థికి కుజుడు, రౌద్రికి రవి, దుర్మతికి శని, దుందుభికి బుధుడు, రుధిరోద్గారికి రవియును, ప్రభువులై, మహాసంక్షోభమును గలుగజేయుచున్నవిధమును ప్రపంచచరిత్రము విశదము చేయుచున్నది. ఇకారాంతసంవత్సరములందు కడపటి సంవత్సరమైన రక్తాక్షిసంవత్సరఫలమైనను భగవదనుగ్రహమువలన శుభదాయకముగ నుండుటకు ప్రపంచము పరితపించుచున్నవిధమును సకలరాజ్యచరిత్రములును చెప్పక చెప్పుచున్నవి.

రక్తాక్షిసంవత్సరమునకు శని ప్రభువు, సేనాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి, గ్రామపాలకుడు; ఫలము:—అధర్మము, అల్పవృష్టి, నీచకర్మాసక్తి, నీచవృత్తి, సంక్షోభము, కృష్ణధాన్యసమృద్ధి, చోరబాధ; రవి మంత్రి; ఫలము:—యుద్ధము, రాజవైరము, అధర్మము;

బుధుడు సస్యాధిపతి, పురోహితుడు; ఫలము:-- మధ్యవృష్టి, మందసస్యము, ప్రజాపీడ, పురోహితుల సూక్ష్మబుద్ధి; చంద్రుడు ధాన్యాధిపతి; ఫలము:— క్షీరసమృద్ధి, సుభిక్షము, ఆరోగ్యము, సువృష్టి; శుక్రుడు రసాధిపతి, దైవజ్ఞాధిపతి; ఫలము:— పుష్పసమృద్ధి ఫలసమృద్ధి, సుగంధవస్తుసమృద్ధి, రాజనీతివిచారము, కర్మాభివృద్ధి, నీతివ్యాపనము; కుజుడు నీరసాధిపతి, పరీక్షకుడు; ఫలము:— చందనాగరుకస్తూరీప్రవాళాభివృద్ధి. చోరాగ్నిశస్త్రబాధ; గురువు గణకుడు; ఫలము:—సౌమ్యబుద్ధి, సౌఖ్యము, సదాచారము; బలభద్రుడు పశునాయకుడు; ఫలము:—సువృష్టి, తృణసస్యసమృద్ధి, సుభిక్షము. సంవత్సరమునకు సామాన్యఫలము:—

శ్లో. రక్తాక్షివత్సరే సస్యవృద్ధి ర్వృష్టి రనుత్తమా,
ప్రేక్షన్తే సర్వదాఽన్యోన్యం రాజానో రక్తలోచనాః.
శ్లో. ఆహవే నిహతా స్సర్వే భూపా రోగై స్తథాజనాః
తథాఽపి తత్ర జీవన్తి రుధిరోద్గారివత్సరే.

రక్తాక్షి సంవత్సరమునకు సంరంభము, సంక్షోభము, విప్లవము సామాన్యఫలములుగ నున్నను సౌమ్యఫలబీజములను సయితము గ్రహబలము సూచించుచున్నది. ఈ సంవత్సరమునకు రాజైనశని రవిసంయోగమును బొంది ప్రపంచమునకు శాంతిని గలుగజేయుటకు భగవంతు డనుగ్రహించుగాక.

సంచికలు

పదునాల్గవసంవత్సరాదిసంచికను సకాలమున ఆంధ్రప్రపంచమునకు సమర్పించుట కనుగ్రహించిన యాంధ్రమహాజనులకును భగవంతునకును వందనముల నర్పించుచున్నాను. సాధారణసంవత్సరాదిని ప్రారంభమైన సంచికల ప్రచురణము క్రమవికాసమును బొందుచున్నవిధమును పదునాల్గు సంచికలవీక్షణము విశదము చేయుచున్నది. ఆంధ్రపత్రికల చరిత్రమునందు సంవత్సరాదిసంచికలు నవయుగారంభమును విశదము చేయుచున్నవి. పందొమ్మిదవ శతాబ్దాంతమునందు లోకకల్యాణమున కవతరించిన నవశక్తికి మంగళహారతులను సమర్పించుట కాంధ్రహృదయము దోడ్పడుచున్నవిధమును సంవత్సరాదిసంచికలయందలి వ్యాసములు పద్యములు పటములు విశదము చేయుచున్నవి. స్వదేశోద్యమముతో నారంభమైన నూతనోత్సాహము స్వధర్మానుష్ఠానమునందు పరిణామము నొందుచున్నవిధమును నాంధ్రభావప్రపంచచరిత్రము విశదముచేయుచున్నది. ఆంధ్రులదృష్టి బాహ్యసాధనల నుండి యాంతరంగికసాధనములకు మరలిన విధమును భావప్రపంచము విశదముచేయుచున్నది. ఈ ధర్మవికాసమును సంవత్సరాదిసంచికలయందలి వ్యాసములు విశదము చేయుచున్నవి. దేశకాలపాత్రస్థితిగతుల కనురూపమైన ధర్మప్రతిష్ఠాపనమున కనుకూలముగను సంవత్సరాదిసంచికలస్వరూపస్వభావాదులును పరివర్తనమును బొందుచున్నవిధమును గతసంచికలవలె రక్తాక్షిసంచికయును విశదముచేయుచున్నది.

కాంగ్రెసు సంచిక

గత సంవత్సరమునం దాంధ్రరాష్ట్రరాజ్యాంగచరిత్రమునం దొకనూతనఘట్టము నిర్మితమైనది. ముప్పదెనిమిదవదేశీయమహాసభ ఆంధ్రరాష్ట్రమునందలి కాకినాడపురమునందు మొదటిసారి గూడినది. ఈ యపూర్వసమావేశమునకు సంబంధించిన విషయము లీసంచికయందు ప్రాముఖ్యమును బొందినవి. లక్షలకొలదిప్రజలు కాకినాడయందు జాతీయతీర్థయాత్రను జేసి నాయకులను సందర్శించి కృతార్థులైరి. కాకినాడయందు గూడినసభల యుదంతమును నాయకులయుపదేశములును నిందు జేర్పబడినవి. దేశభక్త వేంకటప్పయ్యపంతులు మౌలానా మహమ్మదాలి రాజేంద్రప్రసాదు జవాహరిలాలు నెహ్రూ చిత్తరంజనదాసు జయకరు సదాశివయ్యరుగారులు మొదలగువారి యుపన్యాసములును చిత్రపటములును నిందు జేర్పబడినవి. ఈ వ్యాసములకు దోడుగ వాఙ్మయమునకును రాజ్యాంగాదులకును సంబంధించినవ్యాసములును భావభరితములైన పద్యాదులును జేర్పబడినవి.

చిత్రపటములు

కాంగ్రెసు సమావేశమైన గాంధినగరమునకు సంబంధించిన ఛాయాపటము లీసంచికయందు ప్రచురమును గాంచినవి. జాతీయమహాసభ గూడిన పెద్దడేరా పటము ప్రదర్శనము

నకు సంబంధించిన పటములు సయితము గలవు. గతసంవత్సరస్వరాజ్యసంరంభమునందు నాగపురపుపతాకసంరంభమునకు ప్రాముఖ్యము గలిగినది. స్వరాజ్యపతాకవిజయమునకు లక్ష్యముగను గాంధీనగరమునందు వేలకొలది సేవకుల సమక్షమునను జేయబడిన స్వరాజ్యధ్వజారోహణపటము ముద్రింపబడినది. నాగపురము సత్యాగ్రహపతాకసంరంభమునందువిజయమును బడసిన శాంతియోధులపటములును రంగములపటములును జేర్పబడినవి ఆంధ్రదేశమునకు సంబంధించిన యితరపటములును నెప్పటియట్లు ముద్రింపబడినవి కార్మికనాయకుడును ప్రధానమంత్రియును రామ్సే మెగ్డొనాల్డునిపటము, తురుష్కరాజ్యాధిపతి కెమెలుపాషా పటము, కార్మికనాయకులపటములు ఇతరమైనపటములు గలవు.

శాంతమూర్తియైన గాంధిమహాత్ముని పటములు ముఖపటమును ప్రథమపటముగను ముద్రింపబడినవి.

ముఖపటము

ముఖపటమునందు శస్త్రచికిత్సానంతరము తీసిన రూపమును మొదటిపటమునందు శ్రీకృష్ణజన్మస్థానమునకు బూర్వాకారమును నిరూపింపబడినవి. ఈరూపములందు సయితము మహాత్ముని మహాత్యాగము సువ్యక్తంబగుచున్నది. లోకకల్యాణమునకు పునర్జన్మమునెత్తిన మహాత్మునిరూపసందర్శనము నామస్మరణము పావనకరములు. మహాత్ముని విమోచనమును నారోగ్యమును జాతీయహృదయము నావరించిన నిశ్చేష్టత కుత్తేజనమును గలుగజేసినవి. దేశమునందంతటను నూతనోత్సాహము విజృంభించుచున్నది. ఆంధ్రులు వారి భక్త్యుత్సాహములను విశదముచేయుటకు దేశకైంకర్యమునకు లక్షరూప్యములను పూజానిధిని సమకూర్చి గాంధిమహాత్మునకు సమర్పించుటకు నిర్ణయించిరి. ఆంధ్రమహాజనులు కృతనిశ్చయులై యథాశక్తిని పూజానిధికి కానుకలను సమర్పించి స్వధర్మనిర్వాహణమును జేసి పరమేశ్వరానుగ్రహమునకు పాత్రులగుదురుగాత!

ప్రపంచప్రవృత్తి

ప్రపంచపరిస్థితుల అయోమయస్థితిని యూరపు రాజ్యముల పరిస్థితులు విశదముచేయుచున్నవి. ఫ్రాన్సు ప్రబలస్థితియందున్నను జర్మనుపిశాచమును తలచి భయపడుచున్నది. గతసంవత్సరమునందు రూరుప్రాంతము నాక్రమించుకొని యర్బుదముల ద్రవ్యమును వ్యయము చేసినది. వ్యయమున కనురూపమైన ప్రయోజనము ఫ్రాన్సునకు సమకూడక పోయినను జర్మనీస్థితి కపారమైన నష్టము గలిగినది. జర్మనీని విభజించుటకు ఫ్రాన్సు చేసిన ప్రయత్నములు నిరర్థకములైనవి. విభాగపక్షావలంబనులకు సంప్రాప్తమైన పరాభవము సకలదేశములందును దేశద్రోహులకు గుణపాఠమును నేర్పుచున్నది. జర్మనీయందు విభాగపక్షావలంబనులకు దారుణమరణావమానములు శరణ్యములైనవి. అయినను ఫ్రాన్సునకు జ్ఞానోదయము గలుగలేదు. జర్మనీని యధోగతియందుంచుటకు ఫ్రాన్సు చతుర్విధోపాయములను వినియోగించుచు మిత్రభేదాదిదుస్తంత్రముల నవలంబించుచున్నది. ఆ తంత్రములన్నియును ఫ్రాన్సున కాత్మవిశ్వాసమును గలుగజేయుటకు నిరుపయోగముగ నున్నవి. ఫ్రాన్సు తనకు మించిన మహాసైన్యములను సంరక్షించుచు నాత్మనాశనమును జేసికొనుచున్నది. ఫ్రాన్సుపక్షమునందు గల రాజ్యములును, యుద్ధసన్నాహములను జేయుచు యూరపు రాజ్యములు, 1927 వ సంవత్సరమునందు తిరిగి సంగ్రామదావానలమును వ్యాపింపజేయుటకు సిద్ధమగుచున్న విధమును రాజ్యములస్థితి విశదముచేయుచున్నది. ఫ్రాన్సుదేశము నష్టపరిహారము మినహామీదను జేయుచున్న బీభత్సమున కాద్యంతములు గనుపింపకున్నవి. నష్టపరిహారసమస్యను నిర్ణయించుట కేర్పడిన యుపసంఘనిర్ణయములను పోయిన్కేరి ప్రభుత్వము నిరాకరించుట నిశ్చయము.

నష్టపరిహారమునకు జర్మనీ 2,25,00,00,000 సవరనుల నిచ్చుటకును గ్రేటుబ్రిటను అమెరికాకీయవలసిన సొమ్మునుమాత్రము తీసికొని శేషించినదానిని ఫ్రాన్సు మొదలగు దేశముల కిచ్చుటకును బ్రిటీషుప్రభుత్వ మంగీకరించినది. బ్రిటీషుప్రభుత్వము అమెరికాకు 4,60,00,00,000 డాలరుల అసలు మొత్తమును 6,50,59,65,000 డాలరుల వడ్డీని 62 ఏండ్లయందు చెల్లింపవలయును. ప్రతియేటను బ్రిటీషుప్రభుత్వము 18,00,00,000 డాలరులను

అప్పునకుగాను చెల్లించుచున్నది. ఎవరిసంగతి యెటులున్నను ఫ్రాన్సుదేశముమాత్రము తనభాగమునకు 130,00,00,000 సవరనులు గావలయునని కోరుచున్నది. జర్మనీ నష్టపరిహారము మొత్తమంతయును150,00,00,000 సవరనులకు మించగూడదని. ఘోషించుచున్నది. మొత్తము విషయమై సమాధానము కుదిరినను ఇచ్చెడి విధానమునందును హామీయందును ఫ్రాన్సు తనపట్టును విడువకున్నది. యూరపురాజ్యములసంగ్రామబీజములను ఫ్రాన్సు పెంచి పోషించుచున్న విధమును నష్టపరిహార సమస్యయును ఫ్రాన్సురాజ్యనీతియును విశదము చేయుచున్నవి. ఈమహోపద్రవమునుండి యూరపురాజ్యములను ప్రపంచమును నుద్ధరింపవలసినభారము కార్మిక ప్రభుత్వముమీద గలదని రాజ్యాంగపరిస్థితులు విశదము చేయుచున్నవి.

కార్మిక ప్రభుత్వము

బ్రిటీషురాజ్యాంగతంత్రమునందు దైవానుగ్రహమువలన నపారమైన పరివర్తనము గలిగినది. బాల్డ్విను ప్రభుత్వపు నిర్లేపత్వము ప్రజాహృదయమునం దసంతృప్తిని గలుగజేసినది. ఎన్నికలయందు సంయుక్తప్రభుత్వము పరాజయము నొందినది. కన్సర్వేటివ్రులసంఖ్య 346 నుండి 259 కి తగ్గినది. కార్మికులసంఖ్య 144 నుండి 187 కిని లిబరలులసంఖ్య 11 నుండి కిని 147 పెరిగినది. లేబరు లిబరలుపక్ష సంయోగమువలనను కార్మిక ప్రభుత్వము బ్రిటీషు రాజ్యాంగమునం దదృష్టవశమునను నేర్పడిన. సంగ్రామసమయమునందు దేశద్రోహిగ బరిగణింపబడి నిర్బంధములకు బాలైన రామ్సే మెగ్డొనాల్డు మహాశయునకు ప్రధానమంత్రిపదవి నధిష్ఠింపగలభాగ్యము గలిగినది. ఈయదృష్టము భారతభూమికి బ్రయోజనకరము గాక పోయినను లోకశాంతికైనను ప్రయోజనకరమగునని రాజ్యాంగపరిస్థితులు విశదముచేయుచున్నవి. కార్మిక పక్షము సోవియటు రుష్యాతో సమాధానమును జేసికొనినది. తురుష్కులతో జేసిన లాసేను ఒడంబడిక నామోదించినది. ఫ్రాన్సుదేశముతోను జర్మనుదేశముతోను సమాధానమును జేయుటకు బ్రయత్నములను జేయుచున్నది. స్వస్థలవిషయములందును సమ్మెకట్టులందును కార్మికసమస్యలందును సమాధానముల నేర్పాటు చేయుటకు బ్రయత్నములను చేయుచున్నది. బలహీనమైన కార్మికపక్ష మీ స్వల్పకాలమునందు జూపినసాహస ధైర్యములు రాజ్యాంగపరిజ్ఞానము సంస్తవనీయములు. బ్రిటీషుమంత్రివర్గమునందు విద్యాసంపన్నులు మానధనులు తత్త్వజ్ఞులు నున్నను బలీయమైన సామ్రాజ్య సంస్కారము స్వధర్మనిర్వహణమునకు ప్రతిబంధకముగ నున్నది. ఫ్రాన్సుదేశమును సమాధానపఱచుటయందు జూపెడి పరిజ్ఞానము కార్మిక ప్రభుత్వపుప్రతిష్ఠను వ్యక్తము చేయుగలదు. కార్మిక ప్రభుత్వము యూరపురాజ్యాంగ సమస్యలయం దెంత యుదారస్వభావమును గనబఱచినను భారతరాజ్యాంగసమస్యపట్లను మౌనమును నిరాదరణమును జూపగలవిధమును స్వల్పకాలానుభవము విశదముచేసినది.

భారతీయుల నిరాశ

రాజ్యాంగరంగమునందు కార్మిక మంత్రివర్గ ప్రవేశము భారతీయనాయకుల హృదయములం దాశాంకురములను వికసింప జేసినది. ఉదారాశయములను దెలిపిన రామ్సేమెక్డొనాల్డుగారును వారి యనుచరులును నూతనరాజ్యమును స్థాపించుటకు దోడ్పడుదు రనునాశ గలిగినది. మహాగౌరవనీయులు శ్రీనివాసశాస్త్రిగారును సామ్రాజ్య శాసనసభ్యులును కార్మికమంత్రులకు స్వస్తివాచకములను సమర్పించిరి. కాని యీయాశలన్నియును నిరాశలైనవి. కార్మికపక్షమునకు కర్నలు వెజివుడునుగాని హాల్డేను ప్రభువునుగాని భారతరాజ్యాంగమంత్రినిగ నియమించుటకు ధర్మప్రతిపత్తి గలుగలేదు. అజ్ఞాతుడైన సర్ సిడ్ని ఓలివియరు మంత్రిపదవిని స్వీకరించిరి. ఓలివియరు ప్రభువుగారి భావములు భారతహృదయమునందు నిరాశను బలపఱచినవి. ఓలివియరుగారు నిరాశాసందేశమును చల్లగను వెల్లడిచేసిరి. సంస్కరణశాసనమును ప్రస్తుతము పరిశోధించుట యసంభవమని మంత్రి సమర్థించి బ్రిటీషురాజ్యాంగశీలమును విస్పష్టముచేసెను. ఓలివియరు ప్రభువుగారి ప్రసంగము

సహాయమంత్రి రిచార్డ్సుగారి వ్యాఖ్యానములు నిరాశను గలుగజేసిన విధమును భారతరాజ్యాంగప్రవృత్తి విశదముచేసినది. ఓలివియరు ప్రభువు రిచార్డ్సుగారు లేమి చెప్పినను చెప్పకపోయినను రాజ్యాంగసంస్కరణశాసనమును విమర్శించుట మాత్రము ప్రస్తుత మసంభవ మని విశదమైనది. వ్యక్తులయుదారాశయములును పక్షముల సిద్ధాంతములును భారతరాజ్యాంగముల వాసనలతో సంకుచితములు గాగల విధమును కార్మికపక్ష ప్రవర్తనము విశదముచేసినది. అయోమయమును దారుతుల్యమును నైన భారతరాజ్యాంగవిధానమునందు ప్రకాశము ప్రవేశించుట కవకాశములు లేవని ౧౯౧౭ వ సంవత్సరమునందు మాంటేగుగారు ప్రతిపాదించిన సిద్ధాంతమే వర్తమానకాలమునందు స్థిరతరముగ నున్నదని యనుభవము విశదముచేసినది. అధికారాసనమునందు శ్రీరాజా రామారాయణంగారు కూర్చున్నను, సర్ మాల్కం హెయిలీగారు కూర్చున్నను, రీడింగు ప్రభువుగాని ఓలివియరు ప్రభువుగాని కూర్చున్నను ప్రయోజనము సమానమని విశదమైనది. అధికారసాహచర్యము భ్రమరకీటకన్యాయమునందు బరిణమించెడి విధమును అనుభవము విశదము చేసినది. ఈ యనుభవమే అసహాయయోగాభ్యాసమునకు గారణమైనది. స్వరాజ్యపక్షనాయకుల యనుభవమునయితే మీసత్యమును విశదము చేయుచున్నది. భారతదేశమోక్షము భారతీయుల యధీనమునందు గలదను సత్యము తిరిగి వెల్లడియైనను నాయకుల దృష్టిమాత్రము పార్లమెంటునుండియును శాసనసభలనుండియును మరలకుండుట విచిత్రముగ నున్నది. నిరంకుశవిధానమునకు సహజమైనఫలము గలుగునపుడు సంభ్రమమున కవకాశము లేకపోయినను నిరంతరమైన ఆశాభంగము సహజముగ విభ్రమమును గలుగజేయుచుండును. గతసంవత్సరకాంగ్రెసుచరిత్ర సంభ్రమకారణములను విశదము చేయుచున్నది.

శాసనసభా ప్రవేశము

గయాకాంగ్రెసు త్రివిధబహిష్కారమును సమర్థించినను దాసు పక్షమువారు వారిపట్టును నెగ్గించుకొనుటకు విశ్వప్రయత్నములను జేసిరి. నిర్మాణకార్యవిధానమునందు లగ్నము గావలసిన శక్తిసామర్థ్యములు ఖండనమండనములకు వినియోగపడినవి. పత్రికలదృష్టి ప్రజలదృష్టి దాసు రాజగోపాలాచార్యులుగారల భావవిమర్శనమునందు లగ్నములై నిర్మాణవిధానమునందు లగ్నము కాకుండెను. ప్రవేశవాదులు బహిష్కారవాదులు ప్రచండమైన వాక్కలహముతో గాలయాపనము చేసిరి. ప్రయాగసమాధానము నాగపురము సమాధానము గాలహరణమునకు సాధనములైనవి గాని సంయోగమునకు సాధనము గాలేదు. బొంబయి సమావేశమునందు ప్రత్యేకసమావేశ మవసర మని నిర్ణయింపబడినది. ఆ నిర్ణయమున కనురూపముగను డిల్లీయందు సెప్టెంబరు మాసాంతమునందు ప్రత్యేకమహాసభ గూడినది. ఆ మహాసభయందు త్రివిధబహిష్కారపురస్కృతమైన అసహాయోద్యమ సిద్ధాంతము పునః ప్రతిపాదితమైనను మతనైతికవిధమైన ప్రతిబంధకములు లేనివారు సభ్యులుగ బ్రవేశింపవచ్చుననియును ఎన్నికలయందు పాల్గొనవచ్చుననియును నిర్ణయింపబడినది. ఆనిర్ణయము స్వరాజ్యపక్షాశయమును సఫలముచేసినను దేశమునందు శాంతి గలిగి ప్రజలదృష్టి నిర్మాణకార్యవిధానమునందు లగ్నము గాలేదు. ఢిల్లీసమావేశానంతరము ప్రజలదృష్టి ఎన్నికలయందు లగ్నమై నిర్మాణవిధానము నామమాత్రావశిష్టముగ నిలిచియుండెను. ఎన్నికల యనంతరము కాకినాడయందు గూడిన భారతజాతీయమహాసభయందు ప్రజలదృష్టి నిలిచినది. కాంగ్రెసు చరిత్రమునందు నిశ్చేష్టాకరమును వివాదగ్రస్తమును విచారకరమునైన గతసంవత్సరచరిత్రము అసహ్యాకరమైన ఘట్టముగ నుండగలదు.

ఈ పరమవిషాదకరమైన ఘట్టమునందు నాగపురపుసత్యాగ్రహము మహాజ్యోతివలె బ్రకాశించుచున్నది. శ్రీయుత జమ్నాలాలు బజాజుగారి

పతాక విజయము

నాయకత్వము క్రిందను నాగపురమునందు జరిగిన స్వరాజ్యపతాకసంరంభమును విజయమును ప్రజాభ్యుదయము నావహిం

చిన స్వరాజ్యానుతాపమును విశదము చేయుచున్నవి. వేలకొలది యువకులు పరమోత్సాహముతో స్వరాజ్య పతాక సంరక్షణమునకు నిర్బంధమును స్వీకరించిన విధము స్వాతంత్ర్య సంరంభమునందు పవిత్రఘట్టముగ నుండగలదు. బోర్సదు అపరాధపుపన్ను నిరాకరణ విజయమును గతసంవత్సరచరిత్రమునందు గణనీయాధ్యాయముగ నున్నది. ఈయుభయ విజయములకు శ్రీయుత వల్లభబాయి పటేలుగారి శాంతము సామర్థ్యము గారణములు. అకాలీజట్టుల ప్రశాంతవిజయమును నొక ముఖ్య ఘట్టమును దెలుపుచున్నది. ఈ విషమ పరిస్థితులందు ధీరులైన ఆలీసోదరుల ప్రవేశము శాంత్యుత్సాహములకు గారణంబైనది.

కార్యవాదులు

కార్యవాదులైన ఆలీసోదరుల విమోచనములు విషాదాయత్తమైన ప్రజాహృదయమునం దుత్తేజమును గలుగజేసినవి. రాజగోపాలాచార్యుల పక్షమువారు కార్యభారమును ఆలీసోదరులవశముచేసి వారియాజ్ఞలను పాలించుట కంగీకరించిరి. మౌలానా మహమ్మదాలీగారు ఢిల్లీయందలి రాజీతీర్మాన మంగీకృతమగుటకు గారకులు. శ్రీయుత వల్లభబాయిపటేలు, జమ్నాలాలుబజాజు, గంగాధరదేశపాండె, దేశభక్త వేంకటప్పయ్య, డాక్టరు కిచలుగారులు మొదలగు నాయకులు కార్యభారమును మహమ్మదాలిగారి యధీనము చేసిరి. సామదానాద్యుపాయములను కాంగ్రెసు పక్షమువారిని స్వరాజ్యపక్షపురాజీకి మహమ్మదాలిగారొప్పిదముచేసిరి. వరదాచార్యులు, సుందరలాలు, శ్యామసుందరబాబుగారులవంటి బహిష్కారవాదులు రాజీతీర్మానమును ప్రతిఘటించినను మధ్యస్థపక్షముయొక్కయు మహమ్మదాలిగారియొక్కయు బలవంతమువలనను రాజీతీర్మాన మంగీకరింపబడినది. కాంగ్రెసుపక్షమువారెన్నికలయందు ప్రతిఘటనప్రస్థానమును జేయుటకు విరమించిరి. స్వరాజ్యపక్షమువారికి సభాప్రవేశప్రస్థానమును జేయుట కవకాశములు గలిగినవి. దేశబంధు చిత్తరంజనదాసుగారు విజయయాత్రను జేసి స్వరాజ్యపక్షమున కుత్తేజమును గలుగజేసిరి. అక్టోబరు నవంబరు డిశంబరుమాసములందు ప్రజాదృష్టి యంతయును ఎన్నికలయందు లగ్నమైనది. యథార్థముగను గతసంవత్సరమంతయును వ్యర్థమైన వాదప్రతివాదములతో గడచినది. తిలకుస్వరాజ్యనిధి ఖద్దరునిర్మాణము కాంగ్రెసుసంఘములు మూలబడినవి. కాకినాడ కాంగ్రెసు కాంగ్రెసుజీవనమునందు గలిగిననిశ్చేష్టతను దొలగించి నూతనోత్సాహమును గలుగజేసినవిధమును దేశచరిత్రము విశదము చేయుచున్నది.

కాకినాడ
కాంగ్రెసు

ముప్పదియెనిమిదవ భారతజాతీయమహాసభ కాకినాడయందు జయప్రదముగ జరిగినది. ఆలీసోదరుల నాయకత్వము విజయమునకు శుభసూచకముగ నుండెను. ఢిల్లీరాజీకి కారకుడైన మహమ్మదాలిగారు కాకినాడయం దారాజీని సమర్థించుట యవసరమైనది. శ్రీయుత రాజగోపాలాచార్యులుగారికిని, దేశబంధు చిత్తరంజనదాసుగారికిని, గొప్పకలవరమునకు గారణంబైన విషయముపట్లను సమాధానము కుదిరినది. ఉభయులును అసహాయయోగసిద్ధాంతమును పునఃప్రతిపాదనమును జేయుటకును ఢిల్లీరాజీని సంరక్షించుటకును నంగీకరించిరి. ఈయపూర్వసంయోగము కాకినాడకాంగ్రెసువిజయమునకు దోడ్పడినది. ఉభయనాయకులును నిర్ణయించినతీర్మానమును కాంగ్రెసు ఆమోదించి వివాదమునకు మూలమైన కలహబీజముల నంతరింపజేసినది. కాంగ్రెసు అసహాయోద్యమధర్మబద్ధమైనను స్వరాజ్యపక్షస్థితి కవకాశము గలిగినది. రెండుపక్షములయందును నతివాదులకీరాజీతీర్మాన మసంతృప్తిని గలుగజేసినను సామాన్యముగ నీతీర్మానము సంతృప్తిని గలుగజేసినది. ఈస్నేహపరిస్థితి కాంధ్రుల సౌజన్యము మూలమని కాకినాడకాంగ్రెసుపరిస్థితులు విశదముచేసినవి. రాజీవిషయమునందువలె నితరవిషయములందును కాకినాడకాంగ్రెసుసమావేశము పరిగణనీయముగ నున్నది. లక్షలకొలది ప్రజలు ఖద్దరుబట్టలను గట్టుకొని కాంగ్రెసుయాత్రను జేసి యానందించిరి. పరమోత్సాహముతో నాయకులయుపదేశముల నాలకించిరి. గాంధినగరము, ఖద్దరుగుడారము, స్వరాజ్య

ధ్వజారోహణము, నగరసంకీర్తనములు, భజనలు, సేవాబృందములు, వివిధసభలు, ఖద్దరుప్రదర్శనము, నాయకులయుపదేశములు ప్రజలయుత్సాహము కాకినాడ సమావేశమున కనిర్వచనీయమైనశోభను గలుగజేసి కాంగ్రెసుప్రతిభను వెల్లడిజేసినవి. కన్నులుగలవారి కీయుదంతము జ్ఞానోదయమును గలుగజేయుటకు జాలియున్నను కన్ను లుండియును జూడనివారిని జూచునటులు చేయుట బ్రహ్మకైనను తరముగాదుగదా!

స్వరాజ్య పక్షము

ఎన్నికలయందు స్వరాజ్యపక్షమునకు గొంత విజయము గలిగినది. మధ్యరాష్ట్రములందు స్వరాజ్యపక్షమునకు పూర్ణవిజయము గలిగినది. డాక్టరు ముంజీ రాఘవేంద్రరావుగారుల నాయకత్వముక్రిందను మధ్యరాష్ట్రములందు ప్రతిష్టంభనము పూర్ణముగ నవలంబింపబడినది. ఆర్థికశాసనమును నితరశాసనములను శాసనసభ నిరాకరించినది. సర్ ఫ్రాంకుస్లయిగారు ప్రజాయత్తశాఖలను స్వాధీనము చేసికొని నిరంకుశాధికారము నుపయోగించుచున్నారు. వంగరాష్ట్రమునం దెన్నికలయందు స్వరాజ్యపక్షమునకు పూర్ణమైన విజయము గలుగకపోయినను నితరపక్షము వారి సాహచర్యమువలనను గొంతవడి ప్రతిష్టంభనతంత్రము సాధ్యమైనది. నిరాకృతమైన యార్థికభాగములను లిట్టను ప్రభువు పునరుద్ధారణము చేసి స్వరాజ్యపక్షమును బెదిరించుచు ప్రభుత్వవ్యవహారములను నిరాటంకముగ నడుపుచున్నాడు. సామ్రాజ్యశాసనసభయందు స్వరాజ్యపక్షమునకు పూర్ణమైన విజయము గలుగకపోయినను నితరపక్షముల సహాయమునను పండితమోతీలాలునెహ్రూగారు ప్రతిష్టంభనప్రస్థానమును నిపుణముగ జేయుచున్నారు. స్వరాజ్యస్వాతంత్ర్యపక్షముల సంయోగము బలము నొసంగినది. ప్రభుత్వమునకు పూర్ణమైన పరాజయము గలిగినది. రాజ్యాంగసమస్యను నిర్ణయించుటకు నాయకులసభాసమావేశ మావశ్యకమను తీర్మానమును శాసనసభ ప్రతిపాదించినది. ఆర్థికశాసనమును శాసనసభ పండితమదనమోహనమాలవీయగారి నాయకత్వము క్రిందను నిరాకరించినది. నిర్బంధశాసనముల నుపసంహారము చేయవలయునను తీర్మానమును ప్రభుత్వము చతుర్విధోపాయముల ప్రతిఘటించినను సభ యంగీకరించినది. భారతప్రభుత్వ మితరసందర్భములందును పరాజయమును బొందినది. ఈపరాజయ పరంపరలు ప్రజాధికారబద్ధమైనప్రభుత్వమునకు ప్రతిబంధకములుగాని నిరంకుశప్రభుత్వమునకు ప్రతిబంధకములు గావు. గవర్నరుజనరలు తలచినపుడెల్లను శాసనములను సమర్థించుట కధికార మొసంగెడిశాసనము నిర్మింపబడినది. స్టేటుకౌన్సిలు సహాయముతో నార్థికశాసనము శాసనరూపమును దాల్చినది. కె. వి. రంగస్వామి అయ్యంగారు మినహాశేషించినవారందఱును రాజప్రతినిధివ్యవహారము నామోదించిరి. రాజ్యాంగసంస్కరణములు సమకూర్చిన స్వాతంత్ర్యము మితవాదులకు స్వరాజ్యపక్షమువారికి ప్రపంచమునకు విశదమైనది. స్వరాజ్యపక్షము తలచిన ప్రతిష్టంభనతంత్ర మసాధ్యమని విశదమైనది. భారతప్రభుత్వ మక్షయముగను నిరంకుశాయుధములను వినియోగింపగలవిధము విశదమైనది. రాష్ట్రీయశాసనసభలయందును ప్రభుత్వములు పరాజితములైనను నిరాటంకముగను నిరంకుశాధికారము సాగుచున్నది. చెన్నరాష్ట్రమునందు ప్రజాప్రతినిధులైన మంత్రు లధికారులప్రాపకమువలనను రాజ్యయాత్రను, జీవయాత్రను జేయుచున్నారు. మంత్రులయధికారము మిథ్య యని మద్రాసుశాసనసభావ్యవహారములును నితరరాష్ట్రముల సభావ్యవహారములును విశదముచేసినవి. అయినను సంస్కరణములను పట్టుకొని పెనగులాడదలచినమహాశయులెందఱో గలరు. స్వరాజ్యపక్షమువారి కనుభవమువలన సంస్కరణముల ప్రయోజనము గోచరంబైనది. ఈపరిజ్ఞానము క్రొత్త గాకపోయినను భారతీయులకు విభ్రాంతిని గలుగజేసినది. ఈసంరంభప్రస్థానమునందు స్వరాజ్యవాదుల కర్తవ్య మగ్రాహ్యముగ నున్నది. నిరంకుశప్రభుత్వ మెంతకాల మీవిధమునను ప్రవర్తించునదియును కాలము విశదముచేయుగలదు. నిరంకుశవిధానమునకు ప్రతీకార మసహాయయోగముగాని సహాయవిధానము గాదని యధికారహృదయము విశదముచేసినది.

సంస్కరణముల ప్రయోజన మెట్లున్నను అధికారహృదయము నిరంకుశదుర్గమునందు సుప్రతిష్ఠితముగ నుండగలవిధము విశద మైనది. నిరంకుశదుర్గభేదనము స్వశక్తివలన సాధ్యము గాగలదనియును పరాపేక్షవలన సాధ్యము గాదనియును విశదమైనది. ముప్పదికోట్ల భారతీయులు స్వశక్తిని వినియోగింపగలవిధమును నిర్ణయించుటయె నిరంకుశాధికారదుర్గమును భేదించుటకు సాధనము.

సక్రమ సంరంభము

స్వరాజ్యపక్ష మవలంబించిన ప్రతిరోధకవిధానము పరివర్తనవిధాన మనియును సక్రమసంరంభవిధానము గాదనియును ప్రతిపక్షు లాక్షేపించుచున్నారు. ఆర్థికశాసనమును తిరస్కరించుట సక్రమసంరంభమార్గముగాని పరివర్తనవిధానముగాదని రాజ్యాంగపరిజ్ఞానము విశదము చేయుచున్నది. ఆదాయమును వ్యయమును నిరంకుశప్రభుత్వము నిర్ణయించుచున్నది. ఆనిర్ణయములందు స్వల్పమైన మార్పులను జేయుటకు నిరంకుశప్రభుత్వ మంగీకరించునుగాని విశేషమైన మార్పులను జేయుట కంగీకరింప దని యిప్పుడున్నవ్యవహారము విశదముచేసినది. అధికారు లాడించునటు లాప్రహసనమును సామ్రాజ్యశాసనసభాసభ్యు లాడుట యోగ్యమో ఆత్మగౌరవమున కనురూపముగ ప్రవర్తించుట యోగ్యమో ప్రాజ్ఞులు నిర్ణయింపవలసియుందురు. హెయిలీగా రాడించెడియాట నాడుటయును పాడించెడిపాటను పాడుటయును నాత్మగౌరవమును నిర్మూలము చేసినవి. ప్రజలసంకల్పములను నిరాకరించెడి ప్రభుత్వమును పోషించుట యధర్మముగాని ధర్మముగాదు. ప్రజాశయములకు బ్రతికూలమైన ప్రభుత్వమునకు బోషణమును నిరాకరించుట సుప్రసిద్ధమైనరాజ్యధర్మమని రాజ్యనీతికోవిదు లంగీకరించుచున్నారు. ఆ సుప్రసిద్ధధర్మమునే ప్రజాప్రతినిధు లవలంబించి స్వధర్మనిర్వహణము చేసిరి. ప్రజాభిప్రాయ మీయాచరణమున కనుకూలముగ నున్నవిధమును ప్రజాభిప్రాయము విశదముచేయుచున్నది. దీనికి ప్రతీకారమును నిర్ణయించి ప్రజలసానుభూతిని బడయుట యధికారుల ధర్మము. అధికారులు స్వధర్మనిర్వహణమును జేయునప్పుడు భగవంతుడు స్వధర్మ నిర్వహణమునకు బూనుకొనగలడు. స్వరాజ్యపక్షమువారు ముందేమి చేయదలచినదియును నాయకులు నిర్ణయింపగలరు. కాని కార్యవిధానమును నిర్ణయింపవలసిన భార మధికారము గల ప్రభుత్వముమీద గలదు గాని ప్రతిఘటనమునకు బూనికొనిన ప్రజాప్రతినిధులమీదను లేదని రాజ్యధర్మానుభవము విశదము చేయుచున్నది. బ్రిటీషురాజ్యాంగచరిత్రమునందును నితర రాజ్యాంగచరిత్రములందును నార్థికశాసననిరాకరణము సక్రమప్రతిఘటనముగను నంగీకరింపబడుచున్నది. ఇతర రాజ్యాంగములందు సక్రమమైనసాధనము భారత రాజ్యాంగమునం దేల పరివర్తనమార్గముగను బరిగణింపవలయునో తెలియకున్నది. ప్రజాప్రతినిధు లార్థికశాసనమును నిరాకరించి స్వధర్మమును నిర్వహించిరి. భావి పరిణామము భగవదధీనమునందు గలదు. స్వధర్మనిర్వహణమే ప్రజలకర్తవ్యము. నాయకులు గాంధిమహాత్మునితో సంప్రతించి కార్యవిధానమును నిర్ణయించుటకు బూనుకొనుచున్నారు. ప్రభుత్వహృదయమునం దేవిధమైన సంచలనమును గలిగినట్టులు గనిపింపదు. ఈవిషమపరిస్థితులందు నాయకులును ప్రజలును స్వధర్మనిర్వహణమును జేయుటకు మహాత్యాగమును జేయవలసిన యవసరము గలుగుచున్నది. అధికారులును నాయకులును ప్రజలును స్వధర్మపరాయణులై దేశాభ్యుదయమునకు దోడ్పడుటకు భగవంతు డనుగ్రహించుగాక!

భారతీయులకు స్వదేశమునందు సంప్రాప్తమైన తిరస్కారమే పరదేశములందును తీవ్రముగ సంప్రాప్తమగుచున్నది. కెనియాసమస్య యథాస్థితియం దున్నది.

భారతీయుల పరదేశస్థితి

తెల్లవారు భారతీయులను ప్రతిఘటించుటకు గట్టిపట్టును పట్టుచున్నారు. దక్షిణాఫ్రికాయందు భారతీయులను వెడలగొట్టవలయునను సంకల్పము తీవ్రాకారమును దాల్చుచున్నది. గూడెముల శాసనమును జేసి భారతీయుల నవమానించి బహిష్కరించుటకు స్మట్సుప్రభుత్వము పూనుకొనినది. జనరలు స్మట్సుగారు వెనుక నంగీకరించినసమాధాన మిపుడు

Ramsay Macdonald, Prime Minister



రామ్సే మాక్డ్నాల్డుగారు (ఆంగ్లదేశ ప్రధానమంత్రి)

Mr. Stanley Baldwin



స్టాన్లి బాల్డ్వినుగారు, (వెనుకటి ప్రధానమంత్రి)

W. ADAMSON.

డబ్ల్యు. ఆడమ్సను
స్కాట్లెండు సెక్రటరీ

H. H. SLINCER.

హెచ్. హెచ్. స్లిన్సరు
సొలిసిటరు జనరలు

J. R. CLYNES.

జె. ఆర్. క్లిన్సు
కామన్సుసభోపనాయకుడు

NEOL BUXTON.

నీలు బక్స్టను
బ్రిటిషు వ్యవసాయమంత్రి

V. HART SHORN.

వి. హార్టుషార్న
బ్రిటీషుపోస్టుమాస్టరుజనరలు

P. HASTINGS.



పి. హేస్టింగ్సు
అట్టర్నీ జనరలు

PHILIP SNOWDEN

ఫిలిప్ స్నోడను
బ్రిటీషు ప్రభుత్వపు ఖజానాధికారి

ARTHUR HENDERSON

ఆర్థరుహెండరుసను
హోంసెక్రటరీ

LORD CHELMSFORD

లార్డు చెమ్సుఫర్డు
నౌకాదళాధిపతి

LORD PARMOOR

పారమూరుప్రభువు
కౌన్సిలుప్రెసిడెంటు

J. H. THOMAS

జె. హెచ్. థామసు
కాలనీలమంత్రి

LORD HALDANE

హాల్డేనుప్రభువు
లార్డుఛాన్సలరు

నిరుపయోగమైనది. భారతీయుల హక్కులను గాపాడుటకు శ్రీమతి సరోజినిదేవిగారు చేయుచున్న ప్రయత్నములు నిరుపయోగములుగ నున్నవి. స్టేటుకౌన్సిలునందు సర్ నరసింహేశ్వర శర్మగారు ప్రభుత్వపక్షమునను చేసిన దైన్యసమర్థనము ప్రభుత్వహృదయమును విశదముచేయుచున్నది. శర్మగారి కధికారపదమునందు గల యభిమానము భారతీయులగౌరవమునందు లేదని వారిప్రసంగము ప్రవర్తనము విశదముచేసినవి. అధికారపదస్వీకారముతో దేశాభిమానమునకు భ్రమరకీటకన్యాయము సంప్రాప్తమగుట భారతరాజ్యాంగములదుర్విపాకమునకు నిదర్శనముగ నున్నది. స్వస్థలమునందును పరస్థలములందును పుట్టుగతులు లేని భారతీయులస్థితి పరమదౌర్భాగ్యులకు సయితము రోషావేశమును గలిగించుట సహజము. దక్షిణాఫ్రికాస్థితిగతులు ప్రబలమైన కార్యవిధానము నపేక్షించుచున్నవని గాంధిమహాత్ముడు ప్రకటించెను. గాంధిమహాత్మునియుపదేశానుసారముగను భారతీయులు ప్రవర్తించి స్వదేశమునందును పరదేశములందును నాత్మోపలబ్ధిని బడయుదురుగాత!

వర్తమానపరిస్థితులందు స్వరాజ్యసంరంభమునందు విజయయోగసిద్ధికి నిర్మాణవిధానము శరణ్యముగ నున్నది. ఈవిషయమై గాంధిమహాత్మునియాదేశమును కాంగ్రెసు నిర్ణయమును సమాదరణీయములుగ నున్నవి. దేశమునందు ప్రజాహృదయమునందు స్వరాజ్యాభిలాష గలిగినను అభిలాషకనురూపమైన యనుతాప ముదయింపలేదని యథార్థమైన పరిస్థితులు విశదముచేయుచున్నవి. నిర్మాణకార్యవిధానమునందు ముఖ్యాంగమైన ఖద్దరునందు విశ్వాసము లేనినాయకులెందఱో గలరు. గతసంవత్సరమునందు ఖద్దరువ్యాపనము వెనుకంజ వేసినది. రాటములు మగ్గములు మూలపడినవి. ఖద్దరుధారణమునందు ప్రజల కభిమానము తగ్గినది. దేశమునందంతటను హిందూమహమ్మదీయులకు సంయోగము శిథిలమైనది. కలహకారణములు వ్యాపకమును బొందినవి. ఉత్తరహిందూస్థానమునం దేదోప్రాంతమునం దుఃఖయసంక్షోభమూలమును గల విశేషములు తెలుచుగను ప్రత్యక్షమగుచున్నవి. అంటరానితనమును నివారించుటకు దగిన ప్రయత్నములు జరుగుటలేదు. తిలకుస్వరాజ్యనిధికి కానుకలను సమర్పించుటయందు సయితము ప్రజలు తగినయుత్సాహమును జూపుట లేదు. మీదుమిక్కిలి స్వరాజ్యసిద్ధివియోగమును శంకించెడి మహనీయులును గలరు.

నిర్మాణ విధానము

ప్రజాస్థితి యిటులుండగా, అధికారనిరంకుశత్వము నిరాటంకముగ వృద్ధిని బొందుచున్నది. వంగదేశమునందు విప్లవనిందారోపణమునకు యువకులు గూఢకారణములకు నిర్బంధము ననుభవించుచున్నారు. దేశబంధు, చిత్తరంజనదాసు మొదలగు వంగనాయకులకు సయితము నిర్బంధవాసము గలుగ నున్నదని వార్తలు వెడలుచున్నవి. రాజకీయసాంఘికవిప్లవముల నేరము డాంజే, సింగారువేలుసెట్టి గారులు మొదలగువారిమీదను నారోపింపబడినది. నిర్బంధశాసనప్రయోగ మన్నిప్రాంతములందును నారంభమైనది. ఆంధ్రదేశమునందు జగ్గన్నశాస్త్రిగారిమీదను, భట్టిప్రోలు సూర్యప్రకాశరావుగారిమీదను అధికారపీక్షణము ప్రసరించినది. అధికారకరుణాకటాక్షము దేశమునందంతటను వ్యాపించుననుటకు సూచనలు గలవు. పాపము విల్లింగ్డనుప్రభువుగారి కీపర్యాసమయమున విరామము గలుగుట సంతాపకరము. జలియనువాలాబాగుహత్యలతరువాత నైదేండ్లు గతించినను జెయిటోవధలు ప్రభుత్వహృదయము మాఱనివిధమును విశదము చేయుచున్నవి. బ్రిటీషుప్రభుత్వమునకు మారణాయుధప్రయోగమే శరణ్య మని జెయిటోయుదంతము విశదము చేయుచున్నది. అధికారులనిర్బంధవిధానము వ్యాపకమును బొందుచున్నను ప్రజలప్రశాంతస్థితి మహాత్మునియోగసిద్ధికి శుభలక్షణముగ నున్నది. అకాలీయోధులు- మహాశూరులైన అకాలీయోధులు- ప్రభుత్వదౌర్జన్యమునకు జెయిటోయందును నితరసందర్భములందును నాత్మసమర్పణము చేసి శాంతధర్మవిజయమార్గమును లోకమునకు బ్రదర్శించిరి. ఈవిషమదశయందు సయితము తమవృత్తులను విసర్జించినమహానుభావులు

నిరంకుశత్వము

దేశదాస్యవిమోచనమునకై యాత్మసమర్పణమును జేసి పాటుపడుట భావివిజయమునకు శుభలక్షణముగ నున్నది. ఈశుభస్థితియందు దైవానుగ్రహమువలనను గాంధిమహాత్మునివిమోచనము గలిగి ప్రజానాయకులహృదయములందు నూతనోత్సాహము ప్రబలుచున్నది. ఆయుత్సాహము వర్తమానసంవత్సరమునందు కార్యరూపమును దాల్చి ప్రజాభీష్టసిద్ధికి దోడ్పడుటకు భగవంతు డనుగ్రహించుగాత!

గాంధిమహాత్ముడు

పరమేశ్వరానుగ్రహమువలనను గాంధిమహాత్మునకు గొప్పగండము తప్పినది. కర్నలు మేడకుగారు మహాత్ముని మృత్యుముఖమునుండి రక్షించిరి. మహాత్ము డిపుడు సముద్రతీరమునందుగల జుహుగ్రామమునందు విశాంతి ననుభవించుచున్నాడు. క్రమముగ రాజకీయవిషయముల నవగాహనమును జేసికొనుచు నాయకులతో సంప్రతింపును జేయుచున్నాడు. శ్రీయుతులు దాసు నెహ్రూ, లజపతిరాయి, రాజగోపాలాచార్లు, వల్లభబాయిపటేలుగారులు మొదలగునాయకులు భావికర్తవ్యమువిషయమై మహాత్మునితో సంప్రతించుచున్నారు. దేశదృష్టి నిపు డాకర్షించుచున్న శాసనసభలవిషయమునను అకాలీలవిషయమునను మహాత్ముడు తీవ్రమార్గమును నిర్ణయించునని నమ్ముట కవకాశములులేవు. శాసనసభలవిషయమునను ఆరంభశూరత్వము ముగిసినది. ప్రథమరంగము ముగిసినది. రెండవరంగ మారంభమగుటకు వ్యవధి గలదు. స్వరాజ్యపక్షమువారివిధానమును మహాత్ముడు నిర్ణయింపజాలడు. గాంధిమహాత్ముడు స్వరాజ్యపక్షమువారిని కాంగ్రెసు పక్షమువారిని వారిదృష్టినినిర్మాణకార్యవిధానమునందు లగ్నము చేయుడని కోరుట సహజము. కాని నాయకులయుపన్యాసములందుగల విశ్వాసాదరణములు కార్యవిధానందు గలుగకుండుట సంతాపకరము. జెయిటోయాత్రల విషయమై అధికారులు తీవ్రవిధానము నవలంబించుదురని వదంతులు వ్యాపించుచున్నవి. అకాలీలసంరంభము వారి జన్మస్వత్వమునకు సంబంధించినను కాంగ్రెసుసంబంధ మెంతవరకు గ్రాహ్యమో గాంధిమహాత్ముడు నిర్ణయింపవలయును. గాంధిమహాత్ముడు వర్తమానసంవత్సరాదినుండియును నవజీవనయగు యంగుఇండియాపత్రికాసంపాదకత్వమునుస్వీకరించునటులు తెలియుచున్నది. దక్షిణాఫ్రికాసమస్య మహాత్మునకు సంతాపమును గలుగజేయుచున్నది. ఆసమస్యవిషయమై తీవ్రమైనయాచరణ మత్యంతావసరమని మహాత్ము డిదివరకె తెలిపియున్నాడు. మహాత్మునియారోగ్యము సంపూర్ణముగ కుదుటబడుటకు మూడుమాసము లైనను గావలసియున్నను మహాత్ముడు కాలహరణము చేయక కార్యరంగమునందు వెంటనే ప్రవేశింపదలపడుచున్నాడు. వర్తమానసంవత్సరము దుర్ముఖిసంవత్సరమువలె స్వరాజ్యసంరంభమునందు ప్రముఖముగ నుండుటకు శుభసూచనలు గలవు. అధికారుల నిర్బంధములు ప్రజానాయకులత్యాగము విశేషముగ వ్యాపకమును బొందుట సహజము. కార్మికప్రభుత్వము స్వరాజ్యాందోళనము నాపుటకును స్వీయప్రతిష్ఠను సంరక్షించుకొనుటకును రాయలుకమిషను నియమించి యాశాంకురములను వికసింపజేయవచ్చును. ఈసంకులపరిస్థితులం దాంధ్రకర్తవ్యము వివిధరంగములందును దుర్భరముగ నుండగలదు.

ఆంధ్రుల కార్యభారము

ఆంధ్రోద్యమారంభముతో వివిధరంగములందును నాంధ్రుల కార్యభారమధికమైనది. ముఖ్యముగను రాజకీయరంగమునం దాంధ్రులకార్యభారమధికతరమైనది. నిరంకుశప్రభుత్వవిధానమునం దాంధ్రులకు వ్యక్తిత్వము గలుగకపోయినను స్వరాజ్యవిధానమునం దాంధ్రులకు వ్యక్తిత్వముగలిగి కార్యభారము దుర్భరమైనది. ఆంధ్రమంత్రులు లబ్ధావకాశములను నిర్బంధములకు వినియోగించిరి గాని దేశవికాసమునకు వినియోగింపలేరు. ఆంధ్రమహాసభకధ్యక్షతనువహించిన రాజారామారాయణంగా రాంధ్రరాష్ట్రసమస్యనే మఱచిపోయిరి. వారియవకాశములను నిర్బంధములకు వినియోగించిరి. విద్యాంగమంత్రి సర్ పరశురామపాత్రోగారును విశ్వవిద్యాలయవిషయమును వెనుకబెట్టిరి. పరిశ్రమాంగమంత్రి సర్ కూర్మా వెంకటరెడ్డినాయుడుగారునిండలతో గాలమును గడిపిరి. అధికారులదృష్టి యూం

ధ్రోద్యమ విషయమునను మందగించినను ప్రజాదృష్టి పరిస్థితుల కనురూపముగను వికసించినది. ప్రజల యాదరణపోషణమువలన నాంధ్రవ్యక్తిత్వము వికసనమును బొందుచున్నది. ఆంధ్రమహాజనులు జాతీయవిద్యాపోషణమునందును వాఙ్మయకళాపోషణమునందును స్వధర్మనిర్వహణమును జేయుటకు యథాశక్తిని బాటుపడుచున్నారు. ఆంధ్రదేశమునందు గల జాతీయవిద్యాలయము లేయితర రాష్ట్రమునందును లేవు. కీర్తిశేషులు కోపల్లి హనుమంతరావు పంతులుగారు స్థాపించిన యాంధ్రజాతీయకళాశాల యాంధ్రుల ప్రతిభను భారతభూమియందు వ్యాపింపజేసినవి. ఆంధ్రదేశము భాగ్యవంతమైనదేశము గాకపోయినను జాతీయవిద్యాలయములను గ్రంథాలయములను గానసమాజములను నాటకసమాజములను పోషించుచున్నది. అసహాయోద్యమప్రస్థానమునం దాంధ్రనాయకులును యువకులును ముందంజవేసి స్వధర్మనిర్వహణమును జేసి యధికారుల ధిక్కారములకును ప్రజలమన్నలకును బాత్రతను గడించిరి. వృత్తులనువిసర్జించి దేశసేవకాత్మసమర్పణముచేసిన న్యాయవాదులు న్యాయమూర్తి కూట్సుట్రాటనుగారి కటాక్షవీక్షణములకు బాత్రులై గాంధిమహాత్ముని ప్రశంసలకు బాత్రులైరి. విద్యను చాలించినవిద్యార్థులు కష్టములననుభవించుచున్నను దేశసేవను జేయుచున్నారు. ఆంధ్రచిత్రకారులు రెండేండ్లు చిత్రకళాప్రదర్శనమును జయప్రదముగ నిర్వహించిరి. నిర్మాణవిధానమునకు ముఖ్యాంగమైన ఖద్దరునిర్మాణవ్యాపనమునం దాంధ్రదేశమునకు భారతభూమియందు ప్రతిష్ఠగలిగినది. పత్రికానిర్వాహకులు గ్రంథకర్తలు ప్రచారకులు విజ్ఞానవ్యాపనమును జేయుచున్నారు. ఆంధ్రులు ౩౮ వ భారతజాతీయమహాసభను కాకినాడయందు జయప్రదముగ నిర్వహించి భారతసోదరుల ప్రశంసలకు బాత్రులైరి. కాకినాడయందు గాంధినగరమున గూడినమహాసభలు సర్వతోముఖమైన యాంధ్రుల యుత్సాహమును విశదముచేసినవి. కాంగ్రెసునకు రూ. ౧,౫౦,౦౦౦లు వసూలైనవి. ఖద్దరుధారణ మాచార్యప్రఫుల్లచంద్రరేగారి ప్రశంసను బడసినది. ఆంధ్రస్వచ్ఛందసేవకులు స్త్రీపురుషులు ధర్మనిర్వహణమును జేసి నాయకుల ప్రశంసలను బడసిరి. ఆంధ్రుల కార్యనిర్వహణాసక్తి వారిభారమును వర్తమానసంవత్సరమునందు ద్విగుణీకృతము చేయుచున్నది. గాంధిమహాత్ముడు రాటమునందే దేశమునకు తరణోపాయముగలదని ప్రకటించుచున్నాడు. ఖద్దరుబోర్డు ఖద్దరునిర్మాణవ్యాపకమునకు ధనము నపేక్షించుచున్నది. ప్రచారకులు స్వరాజ్యప్రచారమును జేయుటకు ద్రవ్యము గావలసియున్నది. కార్యనిర్వాహకసంఘము గాంధిమహాత్మునకు లక్షరూప్యముల పూజాద్రవ్యమును సమర్పించుటకు నిర్ణయించినది. మూడు నాలుగు మాసములలో గాంధిమహాత్ము డాంధ్రదేశసంచారమును జేయుట సంభవము. ఆంధ్రులు వారికార్యదీక్షను భక్త్యుత్సాహములను గనబఱచుటకు శుభసమయము సంప్రాప్తమగుచున్నది. ఆశుభసమయమునందు సకలజనులకును యథాశక్తిని భారతమాత నారాధించుట కవకాశములు గలవు. ఆంధ్రలోకము యథాశక్తిని లబ్ధావకాశములను సఫలముచేసి యాత్మోపలబ్ధిని బడయుటకు శ్రీకృష్ణపరమాత్మ డనుగ్రహించు గాత!

తామరతైలము
రాజా రాణి గల చక్కని డబ్బీ 1 కి అణాలు 6 మాత్రమే
అనేకయేండ్లనుండి యున్న తామర నాలు గైదుసారులు రాచినతోడనే మాయమగును
అమృతాంజనం డిపో, బొంబాయి లేక, మదరాసు

మహాత్ముని నిర్బంధవిమోచనము

దామరాజు పుండరీకాక్షుఁడుగారు

"బయట పడినావె భారతభాగ్యమూర్తి!
ఘనకృపామూర్తి మోహనగాంధిమూర్తి"
కాలవశుఁడైన రామభూపాలుపగిది,
విధివశుండౌ హరిశ్చంద్రవిభునిభంగి,
ధర్మమునఁ గట్టువడియున్నధర్మరాజు
మొదలుగాఁగల పాండవపుత్రులట్లు,
సత్యమె జయించునను ధర్మసరళి నెఱిఁగి
సాత్త్వికుండైన క్రీస్తు సచ్చరితుమాడ్కి,
కానికాలంబునకుఁ జిక్కి ఘనయశుండు
ధీరుఁడై నీకనులముంచె దివికిఁ జనిన
బాలగంగాధరునిసాటివాఁడ వగుచు,
కర్మవశమునఁ జెఱసాలఁగాంచి మరల
బయట పడినావె భారతభాగ్యమూర్తి
ఘనకృపాసాంద్ర! మోహనగాంధిచంద్ర!
అడవిలో రాక్షసుల రాముఁ డణఁచినట్లు
జైలులో మృత్యుదేవత సాగనంపి
ధరణి శ్రీరామరాజ్య మేర్పఱచుకొఱకు
సత్య మెద నమ్మి స్వేచ్ఛాప్రసాది వగుచు
బయట పడినావె భారతభాగ్యమూర్తి!
ఘనకృపాసాంద్ర! మోహనగాంధిచంద్ర!
బంధములఁ జిక్కి నీతపోబలముచేత
దాస్యరణమును లోనుండి తఱిమివేసి
స్వచ్ఛమగు దేహమున నేఁడు స్వేచ్ఛ గాంచి
బయట పడినావె భారతభాగ్యమూర్తి!
ఘనయశస్సాంద్ర! మోహనగాంధిచంద్ర!
లంకలోపలఁ జొచ్చి శ్రీరాముప్రతిభ
గొంతవడిఁ దెల్పి కార్యానుకూలుఁడైన
ఆంజనేయుం డనఁగఁ జిత్తరంజనుండు
రాజ్యవర్గంబుఁ జొచ్చి నీ ప్రతిభఁ జూపి
పలువిధంబుల నీకుఁ దోడ్పడుచునుండ
బయట పడినావె భారతభాగ్యమూర్తి!
ఘనకృపాసాంద్ర! మోహనగాంధిచంద్ర!
భర్త నెడఁ బాసి ధైర్యంబుఁ బాయకుండ
నెమ్మదిఁ దపం బొనర్చు సీతమ్మవోలె
భారతీయస్వరాజ్యసౌభాగ్యలక్ష్మి
నిన్నుఁ బాసి తపించుచు నున్నకతన
జయజయధ్వానముల పునర్జన్మ మెత్తి
బయట పడినావె భారతభాగ్యమూర్తి!
ఘనకృపాసాంద్ర! మోహనగాంధిచంద్ర!
రామరాజ్యసౌభాగ్య మేర్పడనికతన
అంధకారంబునం దయోధ్యాపురంబు
మునిఁగి కళకాంతు లుడిగినపోల్కి నేఁడు
నాయకుని నిన్నుఁ బాసి హైందవధరిత్రి
అంధకారమయమయి యల్లాడుచున్న
తరుణమున నీప పూర్ణవత్సలతఁ జూపి
బయట పడినావె భారతభాగ్యమూర్తి!
ఘనయశస్సాంద్ర మోహనగాంధిచంద్ర!
రాక్షసాధములైన ఘోరమగుతపముఁ
జేసి వాంఛాఫలంబు నాసించి యుండఁ
బరమయోగీంద్రుఁడవు భదపదుఁడ వీవు
కల్మష మసంగ నెఱుఁగని ఘనుఁడ వీవు
కల నయిన మనోవాక్కాయకర్మలందు
హింసయు, నధర్మ మెందు సహింపనట్టి
శాంతమూర్తివి, రెండేండ్లు సాత్త్వికమునఁ
జేసినతపంబు పుష్పవికాస మగుచు
పంట పండదె భారతభాగ్యమునకు
జయము చేకూరదె స్వరాజ్యసాధనమున
ఘనయశస్సాంద్ర! మోహనగాంధిచంద్ర!



విహంగవిమానము

వేంకట పార్వతీశ్వర కవులు

క. లలితకుహూకలరవమా! అల వనరమయింటివిం దగు కవివరమా!
అలరు వసంతునిరాకం, దలఁపించెడి నీకు స్వాగతము! కోకిలమా!

ప్రస్తావము

వసంతాభ్యుదయ మైనది. శిశిరశకలనగు ప్రకృతి చిత్రచిత్రముగ సింగారించుకొని చిగురుగేలెత్తి జీవలోకము నాహ్వానించుచుండెను. వనరమామాధవుల వైవాహికశుభసమయమున నఖిలజగంబును నానందప్రపూర్ణమై యుండెను. అప్పుడు విహంగవిమానము నుండి వివిధస్వరములతో విశ్వగీతములు వినవచ్చుచుండెను. ఆమధురస్వరము లప్రయత్నముగ శ్రవణగోచరములై యంతరంగమునఁ బ్రతిధ్వనించి యనేకసంకల్పముల నంకురింపఁ జేయుచుండెను. ఆభిన్న స్వరముల యేకీభావమే వసంతగానము. ఆభిన్నప్రకృతుల సముత్సాహసమీకరణమే వసంతకల్యాణమహోత్సవము. సమస్తబంధుమిత్రపరివారసమాకీర్ణం బగు నాకల్యాణమండపమే విహంగవిమానము.

జగముచుట్టమగు వసంతుని పెండ్లికి బంధువులుగాఁ జేరనివా రెవ్వరును లేరు. ఆతని కందఱును జుట్టములే. కాని, వారందఱును దమలోఁ దాము పరస్పరబంధులు మాత్రము కారు. అందు సజాతీయులును, విజాతీయులును, శత్రులును, మిత్రులును, సములును, విషములును గూడ సమావేశులై యుండిరి.

పురోహితుఁడగుపూర్ణకాముఁడు పుష్పాక్షతలను జల్లుచుఁ బవిత్రప్రణయమంత్రములను బఠనము సేయుచుండెను. వధూవరుల ప్రథమావలోకనసమయమునఁ బరస్పరహృదయములే కాక ప్రకృతి యంతయును బులకించి పోయెను. ఆయానందములో నాటలు, పాటలు, వింతలు, వినోదములు, ముద్దులు, ముచ్చటలు జరిగిపోవుచుండెను.

కొందఱు రసజ్ఞులు పెండ్లిపాటల నాలకించుచుండిరి. కొందఱు విచక్షణులు పెండ్లి వేడుకలఁ దిలకించుచుండిరి. కొందఱు సమర్థులు పెండ్లిపనులలోఁ బాల్గొనుచుండిరి. కొందఱు ముగ్ధులు ప్రకృతిచిత్రములకు ఱిచ్చపడుచుండిరి. కొందఱు విదగ్ధులీశ్వరవిలాసములకు మెచ్చుకొను చుండిరి. కొందఱు వాచాలురు తర్కవితర్కములలోఁ దత్త్వమును మఱచిపోవు చుండిరి. కొందఱు క్రియాశూన్యులు లోకాభి రామాయణమున నిమగ్నులగు చుండిరి. ఇట్టి యనేకభిన్నప్రకృతుల భిన్నభావము లన్నియు నీపెండ్లివేడుకలలో నలక్షితములై యుండెను.

భావప్రపంచమున విహరించు పరమహంసల నవలోకించుచున్న యొకకవికులభూషణుఁ డప్పుడు పర్ణకుటీరాంగణమునఁ గూర్చుండి ప్రణయగానమునకు శ్రుతులను సవరించుకొను చుండఁగా నెలమావిచిగురుజొంపమునం దూఁగుచుఁ దూఁగుచు వసంతకోకిల పంచమ

స్వరంబున "కుహూ! కుహూ! కుహూ!" అని పాడఁ దొడంగెను. ఆపల్లవిలోఁ బ్రమదావన మంతయుఁ బల్లవితమయ్యెను. ప్రసవమంజరు లన్నియును బరిమళించెను. ప్రకృతి యంతయును బరవశమైపోయెను. భావగానలోలుఁ డగుకవి యప్పుడు.—

ప్రసవరస మానునెల దేఁటిపాటకంటె
ఫలరసముఁగ్రోలు రాచిల్కపల్కుకంటెఁ
గనరుజివురాకుఁ గసిగాటు గాగ్రసించు,
మత్తకోకిలరవ మింత మధురమేమొ?

అని భావింపఁ దొడంగెను.

ప్రదేశము—మధువనము.

ప్రవేశము—రసాలశాఖపైఁ జిలుక, గోరవంక.

చిలు— (మెడ జిక్కించి) ఆహా! ఏమి యీయమృతగానము!

గోర— ఔను. అది యీఫలరసము కంటెను మధురముగా నున్నదే! కాకులలోఁ బెరిగినదానికిఁ గల కంఠ మెట్లువచ్చినదో?

చిలు— ఎక్కడఁ బెరిగిననేమి, ఎవ్వరు పెంచిననేమి? అది దాని జన్మస్వత్వమే కాదఁటే!

గోర—అక్కా! నీకుమాత్రము కళాలాపత్వము జన్మస్వత్వము కాదా?

చిలు— ఇదియెట్లు? పలుకులు నేర్చినంతమాత్రమునఁ బాటలు పాడఁగలమా? మన మిరువురమును గలాలాపలమే కాని కలకంఠుల మెట్లగుదుము?

గోర-మనముకూడ దానివంటి పక్షులమే గదా! ఆపాట మన మేల నేర్చుకొనఁగూడదు?

చిలు— అది సహజముగఁ బుట్టవలయునే గాని నేర్చుకొనిన వచ్చునది కాదమ్మా!

గోర—మనము మాత్రము రసజ్ఞులము గామా? కోకిల నాశ్రయించినచో మన కీరహస్యము బోధపడునేమో?

చిలు—కోకిల కెవ్వరివలన బోధపడినది? మనకు సహజముగా రసానుభవమేగాని, రాగగరిమ యెక్కడిది?

గోర— ఫలరసము మాని మనముకూడఁ బల్లవసేవనముం గావించిన నేమగునో?

చిలు—సోదరీ! పువ్వులలో మసలినంతమాత్రమునఁ దేనెటీఁగ తేఁటి కాఁగలిగినదా? ఊరక యాసపడి చిగురుమేయుట కారంభించినచో నొగరుబిగువుచే మనకున్నపలుకుబడికూడఁ జెడిపోవును. కష్టపడి ప్రయత్నించినంతమాత్రమున మనము కలకంఠులము కాఁగలమా?

(కోకిలమరల మృదుస్వరముతో కుహూ! కుహూ! కుహూ!)

(గోరవంక తత్తరముతో ఱెక్కలనప్పళించుచు మెడఁ గుంచి పైకిఁ జూచుచు నటునిటుఁ దిరుగుచుండును.)

చిలు— (కిలకిల నవ్వుచూ) సోదరీ! ఈ యావేగ మంతయు నేమే!

గోర— అక్కా! వినఁబడలేదా? ఆకోకిల మనలను బిలుచుచున్నది!

చిలు—చెలీ! ఎంతవెఱ్ఱిదానవే! అది మనవంకఁ జూడనైనఁ జూచినదా? పలుకరించినట్లు- పరాకుఁ దెలిపినట్లు- ప్రత్యుత్తర మిచ్చినట్లు- ప్రబోధించినట్లు- బహుభావములు దానిపాటలోనే యున్నవి.

గోర—అక్కా! నీమాటలు నిజమేనే! చూడుము! తమ్ముఁ బలుకరించినట్లుగా దెసలుమాఱుపలుకు చున్నవి.. తమకుఁ బరాకుఁ దెలిపినట్లుగాఁ దరుణవల్లికలు పల్లవాంచలముల సవరించుకొను చున్నవి. తమకుఁ బ్రత్యుత్తర మిచ్చినట్లుగాఁ బక్షిసంతతు లన్నియును బ్రతివాదముఁ జేయుచున్నవి. తన్నుఁ బ్రబోధించినట్లుగాఁ బ్రకృతి యంతయును దన్మయమగుచున్నది. ఆహా! ఒక్కపాటలోనే యిన్నిభావములా?

చిలు — అదియే బహుజన్మతపఃపరిపక్వమగు ప్రతిభ! అట్టి యమృతవృష్టిచేతనే జీవచైతన్యమంతయు నానందవిలసితమగుచుండును. అట్టి యమృతప్రభచేతనే జీవలోకమంతయు నాలోకరమణీయ మగుచుండును.

గోర— ఆకోకిల నిట్లు పాడుమన్నవా రెవ్వరే!

చిలు—అది యొక్కరికొఱకుఁ బాడుటలేదు. ఉత్సాహము పొంగి పొరలినప్పు డది యూరక పాడుకొనుచుండును. దాని కెట్టికోరికయును లేదు.

గోర—లేకేమి? మన మందఱము నిట్లుమెచ్చుకొను చుంటిమి గదా! వన మంతయు నిట్లానందకందళితమగుచున్నది గదా! దెసలన్నియు నిట్లు ప్రతిధ్వనించుచున్నవి గదా: జగమంతయు నిట్లభిముఖ మగుచున్నది గదా! లోకమును మోహింపఁ జేయుటకుఁగాకున్నచో గోకిల కీపాట యేల?

చిలు—సోదరీ! నీవు పొరఁబడుచున్నావు. కొమ్మ లెవ్వరి మెప్పుకొఱకుఁ బల్లవించుచున్నవి? తెమ్మెర లెవ్వరి

మెప్పుకొఱకు వీతెంచుచున్నవి? పువ్వు లెవ్వరి మెప్పుకొఱకుఁ బరిమళించుచున్నవి? ఫలము లెవ్వరిమెప్పుకొఱకు ఫలించుచున్నవి? ఆనందోచ్ఛ్వాసముచే నగుచుండు దీనింగూర్చి యనుభవజ్ఞు లభినుతించుచుందురు. రసజ్ఞులు రంజిల్లుచుందురు. కోకిలపాటకూడ నట్టిదే.

గోర — అక్కా! నీవు కవిత్వమునుగూర్చి ప్రశంసించినట్లు ప్రశంసించుచున్నావే!

చిలు — కాదా మఱి! హృదయమును రసమయముగఁ జేయుపలుకుపొందికయే కవిత్వము.

(కోకిల — కుహూ! కుహూ! కుహూ!)

చిలుక — గోర — (ఆనందపారవశ్యమునందును.)

కవిపరమానందముతో

సీ. ఆనందమయవసంతారామమోహన
దివ్యతేజంబుపై దృష్టి నిలిపి
ఆనందరాగరసామోదపల్లవ
మృదులపీఠంబుపై మేను నిలిపి
ఆనందరసతరంగాయితనవసుధా
మధురభావంబులో మనసు నిలిపి
ఆనందగుప్తమంత్రాధారపావన
ప్రణవనాదంబులోఁ బాట నిలిపి
అఖిల మానందపారవశ్యమున మునుఁగ
వాస్తవానందతన్మయత్వంబుఁ గాంచి
చల్లగా రాగవల్లరుల్ పల్లవింపఁ
గోయిలా! హాయిగాఁ బాడు కోఁగదమ్మ!

కోకిల — కుహూ! కుహూ! కుహూ! —

గోర — (పకృతిస్థమై స్మృతినభినయించి) అక్కా! ఈమధురగానమునకు లోక మంతయు నిట్లు మైమఱచి పోవుచుండఁగాఁ దనబిడ్డగా నెంచి పెంచికొన్న కాకి యీకోకిలనెట్లు తన్నివైవఁగలిగినదో?

చిలు — దాని కారసజ్ఞత యెక్కడిది! పుఱుగులను బొడిచికొని తినుపులుగునకుఁ బువ్వులపరిమళ మెట్లు తెలియును?

("తురుతురుతురుతురుతుర్" అను ధ్వనియగుచున్నది.)

గోర — (ఉలికిపడి) ఇది యేమి? ఈయనంతసుఖస్వరమునఁ గ్రిందినుండి యేదో యపస్వరము వినఁబడుచున్నది!

చిలు — అది యేదో కఠినవక్త్రమునుండి వెలువడిన కఠోరస్వరమువలె నున్నది.

("ఠక్ ఠక్ ఠక్" అను ధ్వనియగుచున్నది.)

గోర — (భయముతో) అక్కా! ఎవ్వరో చెట్టుఁ గొట్టుచున్నట్లున్నది!

చిలు — (ఆలోచించి) తెలిసినది. భయములేదు. ఈ వికృతచేష్టలు వడ్లంగిపిట్టవని తోఁచుచున్నది.

గోర — (క్రిందివంకఁ జూచి) ఔనే! తన యినుపముక్కుతో నది యాతరుస్కంధమును టక్కుటక్కు మని పొడుచుచున్నది. చూడుము!

చిలు — (పరికించి) ఫలవృక్షములను బగులఁగొట్టుటయే దానిపని.

గోర — ఈశుభసమయమున నిది యెంతరసభంగము చేయుచున్నది!

చిలు — అచ్చటికిఁ బోయి దాని నెట్లయిన మరలింతము రమ్ము.

(చిలుకయు, గోరవంకయు నెగిరి క్రిందికొమ్మపై వ్రాలుచున్నవి.)

వడ్లంగిపిట్ట — (చప్పుడు విని తల పైకెత్తి) ఓహో! చిలుకా గోరింకలవలెనున్నారు.

గోర — వలె నుండుట యేమి? మేము చిలుకా గోరింకలమే!

వడ్లం — మీయంతటి రసజ్ఞత నాకు లేదనియా వునీ నేనన్నమాటకుఁ బ్రత్యాఖ్యానముఁ జేయుచున్నావు?

చిలు — నీకు రసజ్ఞత లేదనియా? నీచేష్టలు —

వడ్లం — (అర్ధోక్తియందే) నాచేష్టలు మీరేమని గ్రహించితిరి?

గోర — రసభంగములుగా నున్నవని —

వడ్లం — ఓహో! తెలిసినదానివలెరసము రసమనుచున్నావు! రసస్థానమేదియో నీ వెఱుఁగుదువా?

గోర — ఎఱుఁగ కేమి? పాటలో రసమున్నది- పలుకులో రస మున్నది.

వడ్లం — ఆలాగా? వానికి మూలము?

గోర — చిగురులో రస మున్నది. పువ్వులో సర మున్నది. పండులో రసమున్నది.

వడ్లం — అంతేనా? మఱి యెచ్చటను లేదా? సరే. వానికి మూలము?

గోర — రసజ్ఞునిహృదయములో రసమున్నది.

వడ్లం— ఆఁగు మాఁగుము! గోరింకా! నీవొక్కసారిగాఁ గప్పగంతులు వైచుచున్నావు. వానికి మూలకారణమగు కేంద్రస్థానము ఇప్పుడు నేను నిలిచియున్న చోటే! ఇందేమైన రస మున్నదేమో యనియే నేను పరీక్షించుచుంటిని.

గోర— ఏమైన నగపడినదా?

వడ్లం— ఇంతవఱకు నాకేమియు నగపడలేదు.

గోర— (నవ్వుచు) ఇది మూలచ్ఛేదప్రయత్నముగాని, రసగ్రహణప్రయత్నముగాదు.

వడ్లం— చెట్టున లేనిరసము చిగురున కెక్కడ నుండి వచ్చును? వెఱ్ఱిదానా! తత్త్వజ్ఞానములేని పాండిత్యముతోఁ దప్పులు దిద్దవచ్చితివా?

గోర— అలాగా? అట్లయినచో నీతలకు మించిన శక్తి ముక్కున కెట్లు వచ్చినది?

చిలు— (సాధుభావముతో వడ్లంగిపిట్టం గాంచి) అన్నా! ఈ శుష్కతర్కములవలన నేమి ప్రయోజన మున్నది? కోయిల హాయిగాఁ బాడుచున్నది. ఒక్కింతసేపు నిశ్శబ్దముగా నుండి యానందింపరాదా?

వడ్లం— ఆహా! ఏమి యీచిలుకపలుకులు! మ్రానుగోయిలమాట చిగురుగోయిలపాటపాటిది కాకపోయె నేమి?

చిలు—వాదము వల దంటిని గాదా?

వడ్ల— వాద మక్కఱలేదు గాని వస్తుతత్త్వమును గ్రహింపవలదా?

గోర— (విసుఁగుతో) నీవిందు గ్రహించిన దేమి? రంధ్రాన్వేణమే గాని నీకు రసగ్రహణశక్తి యేదీ? ఎంత పట్టిపాకులాడినను, ఎంతపొట్టు పొట్టుచేసినను, నీబ్రదుకింతే.

చిలు— అన్నా! రసజ్ఞులపని యిదిగాదు. అమృతతరంగమాలికాఖేలనమున కానందింపక యడుగున నేమున్నదో త్రవ్వఁగోరుట యవివేకము కాదా?

గోర— ఔను, అమృతఫలముల నాఁగింపవలయును గాని, గిల్లి గింజలను లెక్కించుటవలన నేమిప్రయోజనము?

వడ్లం — (కోపముతో) అమృతము, రసము, హాయి, యని మీరేమేమో కొసవెఱ్ఱిమాటలు చెప్పుచున్నారు. గ్రుడ్డినమ్మకమేగాని గుణాగుణపరిశీలన మక్కఱలేదా?

చిలు — దేనిగుణాగుణములను దానినిబట్టియే గ్రహింపవలయును. పనసతొనలరుచి పైపెచ్చులను నమలిన నెట్లు తెలియును?

వడ్లం — సరే. ప్రకృతమును విమర్శింతము. కోయిలపాట హాయిగా నున్న దంటిరిగదా! ఎట్టిదా హాయి?

చిలు—సకలజీవహృదయములను రసమయములుగాఁ జేయుమధురభావము లందు మూర్తీభవించి యున్నవి.

వడ్లం—సరిసరి! ఈమాటలవలన నాకేమి బోధపడినట్లు? పెండ్లిపాటయా? వసంతపుఁబాటయా?

చిలు—నీకెట్లు తోఁచుచున్నది?

సడ్లం—ఏమియుఁ దోఁచుట లేదు. ఒక్కటే పొలిపాటవలె నున్నది.

గోర— మధురకోకిలగానము మ్రానుగోయిల కెట్లు రుచించును?

వడ్లం— (కోపముతో) మర్యాద నతిక్రమించి మాటాడుచున్నావు!

గోర—ఉన్నమాట యన్న నులుకేల?

నడ్లం — (కోపముతో) అలాగా? ఇందెక్కువతక్కువలు నీవేమి గ్రహించితివి?

గోర— గ్రహింపకేమి? చిదుకఁబొడిచిచెట్లుఁదొలుచుదానవు నీవు—పాటపాడి చిగుళ్లను బెట్టించున దది.

వడ్లం— (అసహ్యభావముతో) నోరుమూయుము! గట్టిగ మాటాడుచున్నావు.

గోర—నీ యినుపముక్కుకంటె, నీటెక్కుటెక్కులకంటె నా మాటలు కఠినముగానున్నవా?

(వడ్లంగిపిట్ట కోపమును బట్టఁజాలక గోరవంకను బొడువఁజూచుచుండఁగా గాలిపాటున రసాలఫలము జారి పడినచప్పుడగును.)

"తురుతురుతురుతురు తుర్రో!"

అని వడ్లంగిపిట్ట యెగిరిపోవును.

చిలు—గోర—(యథాస్థానమున కెగిరిపోవును.)

కోకిల—కుహూ! కుహూ! కుహూ!

కవి

చివురు దినుము! పాడుము! మఱి
చివురులు వెట్టింపు మలరఁ జేయుము వనమున్,
సవనవగీతాచాతురి
మిన్నుల మరల మరలఁ బాడుమీ! కోకిలమా

వందనము

వేంకట పార్వతీశ్వరకవులు

శ్రీమూర్తి తనమూర్తి చిత్తగించెడివేళ, సిద్ధసంకల్పంబు చెందువేళఁ
జిన్మయాకాశంబు చిత్రితం బగువేళఁ, బంచభూతములు నర్తించువేళఁ
బద్మజాండంబులు ప్రసవంబు లగువేళ, బహురూపములు కానఁబడెడువేళఁ
బ్రవిమలానందంబు ప్రకృతి కబ్బెడివేళ, నఖిలంబునకుఁ బురుడైనవేళ
వేయుచేతుల సృష్టి గావించువేళ, నన్నియును దానయై దేని నంటుకొనక
విశ్వకారణమూర్తియై వెలుఁగుచుండు, వరదుఁ డగు వేదనిధికి మా వందనములు!

సీ. ఘోరశార్దూలముల్ కుయివెట్టునడవిని, మృగకదంబములకు మేపు సూపి
ఆఁకొన్న బకములు పైకొన్నకొలఁకునఁ, జిఱుచేపలకు మనుతెఱఁగు సూపి
ఖరనఖశ్యేనముల్ తిరుగునాకసమున, వరకపోతములకుఁ దెరువుసూపి
దారుణామయములు దరికొన్న జగమునఁ, బొదలుజంతువులకు బ్రదుకు సూపి
సకలజగములఁ బ్రణయైకశాసనమునఁ, బాలనము సేయు జగదేకపాలకునకు
భక్తచింతామణికి సార్వభౌమమణికిఁ, బ్రేమమయజీవమణికిఁ బ్రణామశతము!

సీ. భూతజాలంబు లుప్పొంగి పోవుచు నుండ, భువనంబు లణువులై పోవుచుండ
గగనభూచరసృష్టి గగ్గోలుపడుచుండ, రవిచంద్రతారకల్ రాలుచుండ
భవరంగమున నాశపటము జాఱుచు నుండ, హాహావిరావంబు లగుచు నుండ
జీవచైతన్యంబు చివికిపోవుచు నుండ, నఖిల మేకార్ణవం బగుచునుండఁ
బ్రకృతిదుస్సహ మగునట్టి ప్రళయవేళ, నఖిలసంక్షోభముం గాంచి యవధిఁ గాంచి
తన్నుఁ దాఁ గాంచి యానందతాండవమున, మగ్నుఁడగు నీశ్వరునకు నమశ్శతంబు!

సీ. కరుణామృతము వోసి పరమాదరమున లాలించి నిత్యంబుఁ బాలించుతల్లి
ప్రేమామృతము చిల్కి ప్రియతమపథము రూపించి నిత్యంబుఁ జూపించుతండ్రి
జీవామృతం బిచ్చి చిరతరారోగ్య మందించి నిత్యంబు సంధించువెజ్జు
జ్ఞానామృతము సూపియానందవార్ధిఁ గీలించి నిత్యంబుఁ దేలించుగురువు
నగుచు జీవుల నిత్యంబు ననుసరించి, వేయుగన్నులఁ గని మేలు సేయుచుండు
సర్వలోకాశ్రయుండైన సర్వమయుని, వత్సలత్వంబునకు నభివాదనములు!

సీ. హాలాహలమునైన నరచేత నిమిడించి, యారగింపఁగ నోపునట్టిశక్తి
అశనిపాతమునైన నడుగుదప్పక నిల్చి, తలయెత్తి యెదిరింపఁ గలుగుశక్తి
కాలపాశమునైనఁ బూలమాలికవోలెఁ, దేజరిల్లఁగఁ జేయు దివ్యశక్తి
ప్రళయానలమునైనఁ బండువెన్నెలవోలెఁ, బరిణమింపఁగఁ జేయు భవ్యశక్తి
సాధువులకుఁ గటాక్షించు సర్వశక్తి, సర్వసమవర్తి శాశ్వతసత్యమూర్తి
సర్వభూతదయాపరచక్రవర్తి, చరణకమలంబులకు నమస్కారశతము!

రక్తాక్షి

బుర్రా బాలకృష్ణశాస్త్రి గారు

దుష్టసప్తకప్రఖ్యాతదోషమునను
గాఢమా నడుమంత్రపుఁ గల్మిచేత
స్వాశ్రయగ్రహపటుబలోచ్చయముచేత
కాలముం గర్మముం దోడు గలిగియుంట
నొకరి కొక్కరు తీసిపో కుక్కు మిగిలి
యుఱక లోకాల వేధించుచుందు రకట!
ఎంతకాలము మీయాట లిట్లు సాగు;
ఉచ్చనీచలు శాశ్వత ముండఁబోవు
అప్పు డటు రుధిరోద్గారి వై తివిగద!
ఇపుడు రక్తాక్షివైన మా కేమిభయము?

* * * *

సహజదుర్ధర్ష దుర్మార్గసరణి నీది
సహజనిశ్చలసహనానుసరణి మాది
పటునిరంకుశనిస్తంద్రఫణితి నీది
ప్రబల ధర్మానుగతతపఃఫణితి మాది
జగము పుట్టెను బుట్టె మీసప్తకంబు
ఎన్నిమాఱులు రావు నీ నిట్లు దవిలి
ఎంతగా మేము నిన్ సహియింపలేదు!
దయయు దాక్షిణ్యమును లేదు తలఁచికొనినఁ
బేళ్లకుం దగురీతినే వెడలుచుండు
వర్తనముకూడ, నింక మాప్రార్థనములు
చాలు; నీదయ చాలును; చాలు ఫలము;
ఇపుడు రక్తాక్షివైన మా కేమిభయము?

* * * *

అవును రక్తాక్షి వాడు వేమైన నాడు
వంతమాత్రాన భయపడ మమ్మ మేము.
ఎన్నినాళ్లుందు; వర్షమాత్రేచ్ఛచేత
నిపుడు భుజకీర్తు లొదవె నం చెంచఁబోకు
మల్లకాలయుక్తి చనె; సిద్ధాద్రి గడచె;
రాద్రి పోయెను; వెడలె దుర్మతియు నటులె;
దుర్మతి యడంగ నంత దుందుభియు మ్రోసె;
జనెడి నదె రుధిరోద్గారియును గలంగి
ఉట్టి కట్టుక వీరెల్ల నూఁగినారె!
వట్టియపకీర్తిమాత్రమే వచ్చెఁగాని
యలిగి యిదమిత్థ మని చేయఁగలిగినారె?
గోళములు గోళము లొఱసికొనెనె యెచట?
ద్వాదశాదిత్యమండలప్రభలు గాని
జంతువిహ్వాలదశనివర్షములు గాని
గలిగి యీభూతసృష్టిని గలఁచివైచు
ప్రళయములు వచ్చెనా వీరిపాలనమునఁ?
గూటికిని గుడ్డకును లోటు గూర్చు టొకటి
భూమి కదలించి దేశాలఁ బూడ్చు టొకటి
చేయవలసిన దేదియో చేసినావు
నుదిరి బ్రహ్మాండభాండమం దొక్కమూల
నే రవంతయొ మాఱుటయెల్ల సహజ;
మీవు చేసెడి దేమున్న దింకమీఁద
పూర్వవర్షము లంతేఁగాఁ బోడిచె నపుడు
ఇపుడు రక్తాక్షివైన మా కేమిభయము?

* * * *

కర్మఫలభోక్త వై నింగి గఱచునపుడు
కలుషవృత్తికి మార్పును గలుగఁబోదు
ధర్మశాంతప్రయుక్త సన్మార్గయాయి
ప్రబలదుర్దశ సిగపూవు వాడకుండ
నెప్పటికి నొక్కరీతినే వృద్ధిపొందు;
నెన్నికష్టాలు వచ్చిన నేమి? మదిని
ధర్మము జయించు ననుమాట తథ్యమె కద!
మించి కీర్త్యపకీర్తులే మిగిలి యుండు;
తనువులును సంపదలు శాశ్వతములు గావు;

వహ్నికణములు నామహూపాలు గ్రక్క
హృదయ మమృతమయం బయి గదిరెనేని
వారిమూర్తుల సత్కీర్తివనిత యంత
నమలమోదంబుతోడ స్వర్ణాక్షరముల
పేరుపేరున వ్రాయు దిగ్భిత్తులందు
నన్నియును నీవె నెమ్మది నరసికొనుము
చెప్పవలసిన దంతయుఁ జెప్పినాను
ఎట్లు మెలఁగెదో చూడు నీయిష్ట మింక
నీవు రక్తాక్షివైన మా కేమిభయము?

* * * *

ఒక్కసంగతి జ్ఞాపక ముంచుకొనుము
దుష్టసప్తకమున కెల్లఁ దుదివె నీవు
అదె సమీపంబుననె ప్రభవాదు లుండి
రీవు పోయినఁ గృతయుగ మేర్పడుఁ గద!
ఈరవంత కాలంబు సహింపలేమె!
వచ్చుచుంటివిగాని యీ ప్రక్కఁ గంటె
దినదిన ప్రవర్ధితమహాదివ్యతేజ
మూనినవసంతభానునిపోల్కి నదిగో
ధర్మసంస్థాపనాచార్యతరణి వచ్చె
బహుళసందేహవీచికాపటము నెఱలి
శాంతవారిధి స్వేచ్ఛగా సాగసాగి
అటునిటుం దూఁగుచలనంబు నాఁపివైచి
స్వగతదుర్జయ్య మగు జనశక్తితోడ
సిద్ధనిజమనస్సంకల్పసిద్ధితోడ
భంగముల్ దాటి దరిఁజేర వచ్చుచుండె
నిపుడు రక్తాక్షివైన మా కేమిభయము?

* * * *

ఎపుడు నీకును దయకుఁ జుక్కెదురు గాదె!
దయయు సత్యంబు శాంతంబు ధర్మసహన
మార్గసంచార మూని దుర్మదవిఘాత
విజయశంఖంబు పూరింప వెఱఁగుపడక
"నేను రక్తాక్షి నింక న న్నెఱుఁగఁ జేతు"
ననుచు గర్జనచేయుదు వబ్దహాతక!
ఏమనందగు నీకు సిగ్గింత లేదొ?
ఎట్లు పూర్వాపరజ్ఞాన మెగసెనొక్కొ?
గమ్యముం జేర ధర్మమ్ముఁ గదలనీక
సకలభేదమ్ము లొక ప్రక్కఁ జదిమిపెట్టి
యేకఫలకాంక్ష జగములు నేకమయ్యె
ఎన్నిమార్గాలఁ బట్టిన నింతయైన
శాంతభంగంబు గాకుండ సంచరించి
ధర్మభంగంబు గాకుండఁ దలఁపుఁబట్టి
సత్యభంగంబు గాకుండ సంప్రతించి
శీలభంగంబు గాకుండ సిద్ధపఱచి
నిష్కలంక ప్రభావమ్ము నిగ్రహించి
ధైర్యకవచంబు రక్షణోద్యతముగాఁగ
నీకుఁ దానెంతఁ గలదు? యీపోఁ లేమి?
ఈబెదర్పు లదేమి? యీకృతి యదేమి?
ఏమి తలపెట్టి వత్తువో యెఱుఁగరాదు;
జంకుమాత్రము విడువదు స్మరణఁ దగుల;
శాంతిజోత్సాహధైర్యముల్ చాలగల్గు
నింక రక్తాక్షివైన మా కేమిభయము?

అమృతాంజనము
వాయునొప్పులకు వజ్రాయుధము
చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 మాత్రమే అన్ని షాపులలోను దొరకును.
బొంబాయి అమృతాంజన డిపో మదరాసు

గాంధిమహాశయప్రశంస

గార్లదిన్న సుబ్బారావు గారు

గాంధిమహాత్మ! దేశమునకై శ్రమనొంది, సహింపరాని ని
ర్బంధముఁ బొందితే! యెటులు బాధలఁ గుందుచునున్నవాఁడవో
బాంధవపుత్రమిత్రులకు భార్యకుఁ గల్గిన నీదుప్రేమసం
బంధ మటుండఁగా, భరతమాతృసముద్ధరణైకకార్యధా
రంధరమూర్తివై తగి, స్వరాజ్యముఁ బొందఁగ నెంచుచున్ దయా
సింధుఁడవై జనంబులకుఁ జేప్పడుబాధల నూడ్చి సౌఖ్యమున్
సంధిలఁజేయఁగాఁ దలఁచి జానపదస్థితబంధురావివే
కాంధతమిస్రమెల్లఁ జనునట్లు ప్రబోధ మొనర్చి ఖద్దరే
బంధువు, మోక్షదం బనుచుఁ బల్లెలయందును బట్టణాలలో
బంధురరీతిఁ జెప్పి, యెటువంటిదియైన విదేశజాంబరం
బుం ధరియింపఁగా మనకుఁ బోలదటంచు నుపన్యసించి, నీ
వుం ధరియించితే యటుల పోలనిబట్టను దివ్యవస్త్రసం
బంధము వీడి, నీదగుప్రభావము నేమన! నీదుకార్యసౌ
గంధపరంపరల్ దెసలఁ గ్రమ్మెను, విస్తృతమైన నీ యశో
గ్రంథము వ్రాయనేర్తునె? స్వరాజ్యమహీజమునందు నాద్యమా
స్కంధము నీవె కావె? కలకాలము శ్రీహరి నిన్నుఁ బ్రోవుతన్.

సీ. నీవు జనించిన పావనహైందవ, భూమియే యవతారభూమిగాఁగ
నాజన్మమును నీకు నావాసమగుకాఱ,గీ మెన్నగా జన్మగృహము గాఁగ
సకల భారతపుత్రసముదాయ మాత్మీయ,జనమైన యాదవజనము గాఁగ
నతిశయముగ స్వరాజ్యాకాంక్ష గల జన,తండముల్ ప్రియులైన పాండవులుఁగ
నీ కెదురై మది నీబోధ మొప్పని, వారలే కుమతులౌ కౌరవులుఁగ
సరయంగ నెహురూ మహమ్మదాలీ ప్రభృ,తులు విదురాది భక్తులును గాఁగ
సత్యదయాశాంతసాహసాద్యున్నత,గుణములు మెఱమెచ్చు గోపికలుఁగ
దేశహైన్యారాతిఁ ద్రెవ్వ నేయఁగఁ గొన్న, రాటమే భయదచక్రంబు గాఁగ
సొంతయేల్బడిఁ బొందఁ జింతించుటమె ధరా,భారంబు హరియించు పనియుఁగాగ
నీ సన్నిధం గడు భాసిల్లుదేశీయ,సభ సుధర్మాహ్వాయ సభమె కాఁగ
వైస్రాయితో నీవు భాషించినవిధంబు, ప్రజలొప్పు రాయబారంబు గాఁగ
ఖద్దరుదాల్చుటే కామ్యసిద్ధియటంట, జగతి గీతోపదేశంబు గాఁగ
దర్శనమాత్రాన దాసుఁడై యేవాఁడుఁ, జనుట యమానుషశక్తి గాఁగ
ప్రజలకై నీవెప్డుఁ బడు వంతలెల్లను, భక్తులకై పడు పాటుగాఁగ

గీ. గలిగి, యద్భుతమహిమచే వెలసి, ధాత్రి, సపరకృష్ణావతారుండ వనెడునుడికి
నర్హుఁడౌ నిన్ను జనులు 'మహాత్ముఁ'డనెడి, బిరుద మెంత? ఘనతయెంత? వెల యదెంత?
యిట్టి నీకచ్యుతుం డాయు విచ్చుఁగాక, యెట్టకాలంబు నారోగ్య మిచ్చుఁగాక
తొట్టినట్టి వెతల్ గూలఁ ద్రోయుఁ గాక, పట్టినతలంపు లిలఁ దుదముట్టునట్లు
గట్టిగాఁ బేర్మి నిన్నుఁ జేపట్టుఁగాక, గాంధిశుభనామ! నయగుణగ్రామసీమ
సర్వదేశాభిరామ! విసారకీర్తిసోమ! ధృతిధామ! భారతసుతలలామ.

సాహిత్యవిమర్శనస్వభావము

సేపూరి లక్ష్మీనరసయ్యగారు, ఎం. ఏ.,

విమర్శన మనఁగా జక్కఁగా విచారించుట యని యర్థము. కావున సాహిత్యము విమర్శించువానికి గొప్పప్రతిభ, అనుభవ ముండవలెను. కవిత్వము విచారించునపుడు, కవియొక్క భాషాజ్ఞానము, ప్రాపంచికవివేకము మానవజీవితగ్రహణశక్తి పక్వానుభవము గుర్తింపవలసి యున్నది. కావున విమర్శకుఁడు కవిగాకపోయినను గవిసమానుఁడు గావలయును. అట్లుగానిచో కవిభావగీతికలను గుర్తింపఁజాలఁడు. ఎటులైనను గవిత్వవిమర్శన కవిత్వమువలెనే పవిత్రమైనది. అందుచేత దానికిఁ దగినంత గౌరవ మున్నది.

ఆంధ్రవాఙ్మయమున నూతనభావచారిత్రికశాస్త్రీయవిమర్శన లేకుండుట భాష కెంతయు లోపము. ఇదివఱలో వ్రాసిన విమర్శకులందఱు లక్షణగ్రంథములను బట్టియే వ్రాసియున్నారు. మనవాఙ్మయమున లక్షణగ్రంథములకు స్థాన మున్నది గాని విమర్శనయందు వానికిఁ గల గౌరవస్థానము మలినమై యున్నది.

సంస్కృతాంధ్రములందుఁ బెక్కు లక్ష్యలక్షణగ్రంథము లున్నవి. వాని వ్యుత్పత్తిని గుఱించి యించుక విచారింతము. భాషకుఁ బూర్వము సాహిత్యము లేనట్లు, సాహిత్యమునకుఁ బూర్వము విమర్శన లేదని యందఱికిని దెలిసిన విషయమే. కావున లక్షణగ్రంథము లన్నియు నింతయో యంతయో సాహిత్య మేర్పడినతర్వాతనే బయలుదేఱినవి. కవులస్వభావము కడు చిత్రమైనది. దానిని గ్రహించుటకుఁ బండితపామరు లర్హులు. కాని భాషాలోపముచేఁ బామరులు భావపూరితములగు కొన్ని యుద్గ్రంథములను, వానియందలి యున్నతభావములను, గ్రహింపలేక పోవుదురు. సాహిత్యము "విశ్వశ్రేయస్కరమైనది." కావున నందఱానందింపవలసినవిషయమే. అందుచేఁ గావ్యము దురవగాహము కాఁగూడదు. ఒకప్పుడు భాషాజ్ఞానము ప్రజలయందనేకకారణాంతరములచే క్షీణించుటచేఁ గొన్ని యుత్తమగ్రంథములు జనసామాన్యమున కర్థము కాకుండఁబోవచ్చును. అప్పుడు ప్రజలు సాహిత్యమునందిచ్ఛగలవారైనను గ్రంథములలోనిభావములు తెలిసికొను నుత్సాహము కలవారైనను, భాషాకాఠిన్యమునకు వగచి, వెనుకకు నీడ్చుమనముతో నాయాగ్రంథకర్తల నిరసించుచుఁ బోవుట గలదు. అట్టియెడ నెవరు నిందింపవలసినవారో తెలియదు. ప్రస్తుతపుకాలమే నిందిత మని తలంచుట యుక్తము.

కవులు తమ కుచిత మని తోఁచినశైలిలోను, దమ కలవాటగుశైలిలోను గవిత వ్రాయునాచారము కలవారు. వారు ప్రపంచముకొఱకు బద్ధులై, స్వాతంత్రమును జంపుకొనరు. కావుననే "నిరంకుశాః కవయః" అందురు. కవి కొక్కొక్కకాలమున నొక్కశైలిపై నలవాటు పడియుండును. ఇందులకు దృష్టాంతముగఁ గవిసార్వభౌముఁడగు శ్రీనాథమహాకవి వ్రాసినశృంగారనైషధములోని యీక్రింది పద్యముఁ దీసికొనవచ్చును.

"చ. పనిగొని నారికేళఫలపాకమునం జవిరైన భట్టహ
ర్షుని కవితానుగుంభములు సోమరిపోతులు కొంద ఱయ్య లో
నని తలయూఁప నేర రచియట్టిద లేజవరాలు చెక్కు గీ
టిన వసవల్చుబాలకుఁడు డెందమునం దలరంగ నేర్చునే."

ఈపద్యమువలనఁ గవులఁ బట్టి రసవిదులు నడచుకొను నలవాటు గలవారని తోఁపదు. ఈ కారణముచేఁ గాలవశమునఁ గొన్నిసాహిత్యగ్రంథములు సామాన్యపండితపామరులకుఁ గూడ నర్థము కాకుండఁ బోవచ్చును. అట్లు మార్పులు వచ్చునపు డాయాగ్రంథములవిలువ చెడును. చెడనీయక యుంచుటకొఱకు వ్యాఖ్యానములు కావలసివచ్చును. లక్ష్యలక్షణములను దెలుపు వ్యాఖ్యానములే చివరకు లక్షణగ్రంథము లైనవి. కావున లక్షణ

గ్రంథము లన్నియు నంతకుఁ బూర్వ మున్న వాఙ్మయస్వభావమును దెలుపుచరిత్రలేశములుగఁ బరిగణింపఁదగినవి. ఆవలికాలమువారు దానినె యనుసరించి యుండిరేని కవితాశిల్ప మంతరించి యుండునేమొ? అరిస్టాటులను Aristotle గ్రీకుతత్త్వకవిత్వశాస్త్రజ్ఞుఁడు తనకుఁ బూర్వ ముండిన మంచిగ్రంథముల నన్నిటిని బరిశీలించి వానిలక్షణముల నొకగ్రంథముగా 'Poetics' వ్రాసెను. అతనికిఁ దర్వాత వచ్చినవా రాగ్రంథమునే మూలాధారముగాఁ దీసికొని యాగ్రంథములోనిలక్షణములకు విరుద్ధము లేకుండునట్లు గ్రంథములు వ్రాసిరి. పిదప నట్లు విరుద్ధము లేవైనను గలగ్రంథములు బనికిరానివిగాఁ ద్రోసివేసిరి. అటులే మనలక్షణగ్రంథములుకూడ బయలుదేఱి యుండును.

లక్షణగ్రంథములకట్టుబాటులకు లోఁబడని గ్రంథములయం దెంతరస మున్నను, భావ మున్నను, మన లాక్షణికులు బహిష్కరించిరి. అంతియగాని యేభావస్వరూపము బహిరంగముచేయుటకో, ఏరసస్వరూపము వెల్లడిచేయుటకో, లేక, తమకుఁ గల భాషాస్వాతంత్ర్యము వెల్లడించుటకో యటులు కవులు తమకుఁ బూర్వమున్ననియమముల జవదాఁటియుందు రని తర్వాతిలక్షణగ్రంథకర్త లూహింపకపోవుటయే మనసాహిత్య మభివృద్ధి నొందకుండుటకుఁ గారణ మైనది. ఇందులకుఁ బ్రబలనిదర్శనము కేవలభావకవి యనఁదగు వేమనకు నాంధ్రసాహిత్యమునఁ బ్రాచీననియమానుసారు లుచితమగుస్థాన మొసఁగకపోవుటయే.

గ్రంథ మెంతరసవంతముగ నున్నను, "శూద్రుఁడు రచించిన శ్రావ్యము గా" దనుకట్టుబాటుగూడ నప్పకవి చేసియున్నాఁడు. సాహిత్యమునకు గ్రంథములు ప్రధానములా, గ్రంథకర్తలజాతి ప్రధానమా యని ప్రాచీనలక్షణగ్రంథకర్తలూహింపకపోవుట మిక్కిలి విచారకరము.

లక్షణగ్రంథములకట్టుబాటులు కవుల ననేకవిధములఁ బీడించెను. స్వతంత్రశీలురగుకవు లాకట్టుబాటులకు లోఁబడలేక విడువలేక కడకు జవదాఁటిరి. కావుననే యట్టికవులకవితలో గుణము చాల కానవచ్చుచున్నది. ఇట్టిస్వతంత్రకవులలో కనుపర్తి అబ్బయామాత్యుఁ డొకఁడు. ఇతఁడు తన"కవిరాజమనోరంజనము"లోఁ దన యభిప్రాయము నిట్లు చెప్పికొనియున్నాఁడు:

ఉ. " చెల్లు నటంచు నొక్కకవి చేసినలక్షణ మొక్కఁ డివ్వలకా
జెల్లమి జేసి తా నొకటి చెప్పఁగ లక్షణవిస్తరంబు సం
ధిల్లుటఁ గావ్యశంక లవనిం దఱు చయ్యె రసజ్ఞులార......".

రసార్థియై యీకవి లక్షణములకట్టుబాటులఁ జాలవఱకు జవదాఁటి కృతార్థుఁడయ్యెను.

సాహిత్యమునకు సహాయపడినంతవరకు లక్షణగ్రంథము లుపయోగకరములు; కాన నాటంకపడినప్పుడు వానిని దీసివేయవలసివచ్చును. ఏలన మనకు సాహిత్యమే ప్రధానము. అయిన మనము పూర్ణముగా లక్షణగ్రంథములను నిరసింప వీలులేదు. అవియు నొకప్పుడు సాహిత్యమునకు సహాయములుగా నుండినవి. మరియు నొకవిధమగులక్షణములు గల ప్రాచీనసాహిత్యగ్రంథములను బరిచయము చేసికొనుట కవి సహాయపడును.

ఐనను లక్షణగ్రంథములు మనకుఁ బూర్ణాధారములు కావు. అవియే యాధారములు కానియెడల నింకే యాధారములు సాహిత్యమునకుఁ గలవని పాఠకు లడుగవచ్చును. ఆధారములు లేకపోలేదు. సాహిత్యము భావముతోఁ గూడినది. భావరహిత మైనప్పు డది తనపనిని మానుకొన్నదని యనవచ్చును. కావున భావమును విమర్శించుటకు భావపరిపూర్ణతయే కావలయును. అట్టిభావపరిపూర్ణముతో విమర్శింపఁబడిన విమర్శనలు భాషకావశ్యకములు. రసస్వరూపమును, భావస్వరూపమును, లక్షణగ్రంథములు, ప్రాచీనవ్యాఖ్యానములు బోధించుట లేదు. కాన వానిని విమర్శనవాఙ్మయమున నొకతెగఁ బరిగణించి ప్రధానస్థానము భావవిమర్శమున కీయవలయును.

పాశ్చాత్త్యులయందు విమర్శనము నూతనవికాసముఁ జెంది యున్నది. మనదేశమునం దన్ననో యది జన్మించినదే కాని, యభివృద్ధిఁ జెందినది కాదు. ప్రస్తుతము పాశ్చాత్త్యులయం దున్న విమర్శనవిభాగములను గూర్చి యించుక ముచ్చటింతము. ఇతరవిషయముల నేమియు బాటింపక గుణాగుణములను స్థూలదృష్టితోఁ

ప్రశంసించి బాగోగులను మాత్రమే చివరకు విచారించి, కావ్యముపైని తీర్పుఁజెప్పువిధ మొకటి. దీనిని బాగోగుల తీర్మానపు విమర్శన మని యందము. (Judicial Criticism) ఈ తెగవిమర్శకులకు లక్షణగ్రంథములే ప్రమాణములు గాని, వీరికి నూతనభావవికాస మందికది కాదు. నూతనవిషయము లట్లు విమర్శనలోనికిఁ దేఁబడనందున ఆసాహిత్యమునకు నష్టము కలిగినది. కావున నీవిషయమే వదలి కావ్యమునందలి గుణాగుణములను మాత్రమే సూక్ష్మబుద్ధితో విచారించి యీకావ్యమునందీయీగుణము లున్నవి, వేఱొకకావ్యమునం దాయాగుణము లున్నవని యొక్కొక్క కావ్యము నాకావ్యపు సూత్రములతోఁ బరిశీలించు టర్హ మని నిశ్చయించి కొందఱు " అనుమేయ విమర్శన " (Inductive Criticism) కొఱకై వాదించి యున్నారు. ఆవాద మెంతయు బ్రశంసనీయమే. లక్షణబంధితులవిమర్శనలోని కాఠిన్యముఁ జూచినవారి కీయనుమేయవిమర్శనకన్న వేఱుమార్గము లే దని తోఁపక పోదు. అయిన నీమార్గమునఁ గూడఁ గొంతకొఱఁత గలదు ఇందు విమర్శకునివ్యక్తి బొత్తుగా నగపడదు. అంతియ గాక కావ్యము సర్వజనరంజక మైనది లేనిది తేటపడదు. అందఱు పండితు లైనయెడల సదృష్టవిషయములతోఁ గాలము పుచ్చఁగలరు. గాని సామాన్యజనుల కవి సుబోధములు కావలయు నన్న నుపసంహార ముండితీరవలయును. ఏవిషయము మనము విచారించినను నది మంచిదా ? చెడ్డదా ? యని చర్చించుచుందుము. అటులే కావ్యములందుఁగూడ విచారింపవలసి యున్నది. కావున ననుమేయపద్ధతిప్రకారము మన కేదియుఁ దేలదు. ఉపసంహారము లేనందున విమర్శన చివరమాత్ర మాశాభంగకరముగా నుండును. ఏకావ్యమునైనను మనము చదివి యానందింపవలసినదియే. అట్టియెడ ననుమేయవిమర్శనప్రకార మానందమునకుఁ గొంతలోపము వచ్చును. కావునఁ బూర్వపుఁబద్ధతికిని ఈనూతనపద్ధతికిని మధ్యమార్గమే మనపద్ధతిగా నవలంబించిన మంచిమార్గమునఁ బోయినవార మగుదుము. దీనినే చారిత్రిక(Historical) విమర్శన మందురు. అనుమేయపద్ధతిప్రకార మొక గ్రంథమును గొంతవఱకు విమర్శించి ఆధునికప్రాచీనవర్తమానముల కెంతవఱకు నిదర్శనముగా నాగ్రంథ మున్నదో తెలిపి కావ్యమందలి గుణదోషములను వెల్లడించు నుపసంహారముతో నిది ముగింపఁబడును. అభివృద్ధి నెందఁదగిన ప్రతివాఙ్మయమున కిట్టివిమర్శనలే చాల నవసరములు.

ఆంధ్రమున నూతనభావకావ్యములు చాలినన్ని లేవని మనమందఱ మెఱుంగుదుము. నూతనభావకావ్యము లేవన, లక్షణగ్రంథముల ననుసరించి నాయికానాయకలను జిత్రింపక ప్రబంధసంప్రదాయముల దృష్టిపథమున నుంచికొని యష్టాదశవర్ణనములతో నొకయచ్చునఁ దీసిన ప్రతిబింబపటములవలె సృజింపక నూతనభావములతోఁ బక్వవివేకముతో పాత్రముల సహజధర్మములకు ననుకూలములగు పోకడలతో నలరుకావ్యము లని చెప్పవచ్చును. నూతనమార్గము లన్నఁ బూర్వనాగరికులకు నచ్చదు. ఒకవేళ నెవ్వరైన నట్టిత్రోవల నేగినచో సమకాలికులు వారిని ఒత్తిమొత్తి విడుతురు. కావుననే చేమకూర వేంకటపతి " విజయవిలాసము " లో " ఏగతిని రచించుచున్న సరికాలమువారలు మెచ్చరే కదా" యని చెప్పియున్నాఁడు. సమకాలికులపీడ చాలబలమైనది. సమకాలికులు తఱచుగాఁ బ్రాచీనవాఙ్మయముకంటె నాధునికవాఙ్మయము వెనుకఁబడిన దను విశ్వాసముతో నుందురు. కాన రసోత్తరములైనను, ఆదర్శప్రాయములైనను సమకాలికులగ్రంథములలోని స్వారస్యము వారు గ్రహింపఁజాలరు. కావున సమకాలికులకంటె రాఁబోవుయుగమువారే నూతనభావకావ్యకర్తలకు సహకారు లని తలంపవలయును. సత్కావ్యములగుణములను గాలమే వెల్లడింపఁగలదు. భవభూతి గూడ సమకాలికులయొత్తిడికిఁ దాళలేక కాఁబోలు " మాలతీమాధవీయము " లో ,, గ్రంథము బాగులేదనువారికొఱ కిది వ్రాయఁబడలేదు. కాల మనంత మైనది. ప్రపంచము విశాల మైనది. నాసమానధర్ముఁడు పుట్టకపోఁడు. అట్టివానికొఱకే వ్రాయుచున్నాను. " అని సమాధానము చెప్పికొని యున్నాఁడు.

మనము పురాణములలో మునిఁగి ప్రబంధములలోఁ దేలుచున్నాము. ప్రబంధములనుగుఱించి శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారివిమర్శనఁ జదివినవారికి వేఱుగ వ్రాయవలసియుండదు. ప్రబంధరచన వేలము వెఱ్ఱి యాఁగిపోయినతరువాత వేఱేవిధమైన కావ్యములు చాలినన్ని యాంధ్రవాఙ్మయమున బయలుదేఱలేదు.

ఇప్పు డింకొకవిషయము గమనింపవలసియున్నది. మనవారు నిబంధనలకు నెక్కువగా లోఁబడువారు. పుక్కిటిశాసనములకును నితరనైతికశాస్త్రములకు నెట్లు లోఁబడిరో యట్లే యేదో యొకవిధముగా వ్రాయఁబడిన లక్షణగ్రంథములనే ప్రమాణమునుగా నెంచిరి. ఇప్పటికి నేవిషయమునందైన నొకచర్చ వచ్చెనేని తప్పైనను, ఒప్పైనను పూర్వగ్రంథమునే ప్రమాణముగా నెంతురు. ఈయలవాటువలన వారు పూర్వగ్రంథములం దెంతయభిమానము గలవారో తెలియనగును. రఱలకు యతిప్రాసలు చెల్లవందుము. అట్లు చెల్లిన భాష కేమి లోపము వచ్చునో చెప్పువా రరుదు. కాని యతిమాత్రము కూడదనువారు మెండు. కొంచెము స్వరభేదమే యొప్పనిమనవారు నూతనమార్గముల నొప్పనే యొప్పరని చెప్పవచ్చును. ఒకప్పుడు "అర్జునపరాభవ"మనునాటకము నేను చదువుచుండ, సంస్కృతసాహిత్యముగలపండితుఁడొకఁడు నాయొద్దకు రాఁగా, నేనానాటకగుణాగుణములను గుఱించి యెంతోయుత్సాహముతో ముచ్చటింపఁబోవ, నాతఁ డానాటకనామము మూఁడు నాలుగు సారు లుచ్చరించి యేగ్రంథమునకైనఁ బరాభవము లేక విఘ్నసూచన గల్గునామము గ్రంథనామమై యుండఁగూడ దని శాసింపఁబడియుండ నిట్టి గ్రంథనామ మిడుట పొరబాటని చెప్పెను. పండితులపూర్వలాక్షణిక విశ్వాస మెంతవఱకుఁ దెచ్చినది. సంస్కృతభాషలో "కంసవధము," "ఊరుభంగము" "శిశుపాలవధ" లోనగు విషాదాంతనామములతోఁ బెక్కు గ్రంథము లుండుట యాపండితుఁ డెఱుంగఁడు కాఁబోలు. లక్షణగ్రంథనామముల నిషేధించెనే గాని యుత్తమకవులానియమములనుల్లంఘించిరి. ప్రతిభాషయం దిట్టి స్వాతంత్ర్యము కవులకుఁ గలదు. పండితులాలక్షణగ్రంథములనుబట్టియే ప్రాఁకులాడుచుందురు. కాని లక్ష్యవివేకముతోఁ భాషాప్రపంచము దర్శింపలేరు. ఇదియే మనవిమర్శనమునకు వేరుపురుగై కావలసినంత సాహిత్యముఁ బాడుచేసినది.

ప్రస్తుతము దీనిని విరమించి మనచర్చకు వత్తము. సాహిత్యము విశ్వమునకు జెందియుండుటవలనఁ దానిని పెక్కునిబంధనలవలనఁ జెఱుపఁగూడదు. భావనాశక్తి యేమార్గము చూపునో యామార్గమునఁ బోవుటే కవుల కుచితము.

ఆంధ్రమున విమర్శనగ్రంథములు పెక్కు లేవని వేఱుగా జెప్పనక్కఱలేదు. శ్రీ రామలింగారెడ్డిగారు నూతనభావవిమర్శనమునకు మార్గదర్శకులు. ఇటీవల నప్పుడప్పుడు వెలువడుగ్రంథములపీఠికలయందుఁ గొంత నూతనవిమర్శనసూచన లగపడుచున్నవి. పూర్వపుఁబద్ధతులను మాని నూతనకల్పిత కావ్యములు వ్రాసినవా రరుదు. వీరిలో రాయప్రోలుసుబ్బారావుగారు కొంతవఱకు నూతనమార్గావలంబనముఁ జేసిరి. శ్రీ శేషాద్రిరమణకవులు "ప్రణయిని"లోఁ జక్కనిభావములను నూతనపుఁబోకడలతో వ్రాసిరి. "ఊహాగానము"కూడ నీతీరుగ వ్రాసినగ్రంథములలోనిదే. ఇట్లే కొన్నిహాస్యగ్రంథములు తదితరములు కనఁబడుచున్నవి. కాని, విశేషముగాఁ గానఁబడవు. కావుననే ఆంధ్రసాహిత్యము ప్రపంచసాహిత్యమునకు వెనుకఁబడియున్నది. ఈకొఱంత కొలఁది కాలములోనే తీరు నని యెంచెద.

ఇప్పుడు "సాహిత్య" మన నేమో కొంత చర్చింతము. ప్రపంచమునం దనేకవిధము లగు గ్రంథము లున్నవి. అవి యన్నియు సాహిత్యగ్రంథములుగా నెంచఁదగునా? అట్లన్నిటిని సాహిత్యగ్రంథములుగా నెంచను వీలుపడదు. ఉత్తమగ్రంథములుమాత్రమే సాహిత్యములోఁ జేర్పఁదగినవి. ఉత్తమగ్రంథములను వేఱుదీయుట సామాన్యమైనపని గాదు. "లోకో భిన్నరుచిః" అనునట్లు ఒకరికి నుత్తమగ్రంథముగాఁ దోఁచినది మఱియొకరి కట్లు తోఁపదు. కావున నన్నియు నుత్తమగ్రంథములుగానే యెంచవలసివచ్చును. అప్పుడు మనమార్గ మేదియో

తెలియకుండును. కావున నుత్తమగ్రంథమును వర్ణింతము. విషయమును బట్టియు, విషయవిచారణను బట్టియు సర్వజనుల కభిరుచి గలిగించుచు స్వరూపమువలన నానందము కలుగఁజేయునదియే యుత్తమగ్రంథము.

“సీ. శబ్దసంస్కార మెచ్చటను జాఱఁగ నీక
పదమైత్రి యర్థసంపదలఁ బొదలఁ
దలఁపెల్ల నక్లిష్టతను బ్రదీపితము గాఁ
బునరుక్తిదోషంబుపొంతఁ బోక
యాకాంక్షితసుపూర్తి యాచరింపుచును శా
ఖాచంక్రమక్రియ గడవఁ జనక
ప్రకృతార్థభావంబు పాదుకో నడఁకుచు
నుపపత్తి యెందు నత్యూర్జితముగ
తే. గీ నొకటఁ బూర్వోత్తరవిరోధ మొందకుండ
దత్తదవయవవాక్యతాత్పర్యభేద
ములు మహావాక్యతాత్పర్యమునకు నొనరఁ
బలుక నేర్చుట బహుతపఃఫలము గాదె.”

ఉత్తమగ్రంథము పైవిధముగ నుండవలయు నని పింగళిసూరకవి చెప్పియున్నాఁడు. సంస్కృతకవులుగూడ “రమణీయములగు శబ్దార్థములు ప్రతిపాదించునదియే కావ్యమనియు” “రసాత్మకమగు వాక్యమే” కావ్యమనియుఁ జెప్పియున్నారు. కావ్యమునకు రసము జీవము. రసమును పాత్రౌచితినిబట్టి జాగరూకతతోఁ గాపాడినవాఁడె కవితాశిల్పమునఁ గృతార్థుఁడు. శ్లేషలు, శబ్దాలంకారములు, గర్భకవితలు రసము వెదజల్లఁ జాలవు. కవులకుఁ గల చిత్రనిర్మాణశక్తి వెల్లడించును. రసవిషయమునఁ బాత్రపోషణమున రచనాసౌష్ఠవమున నెన్నుకొనఁదగిన కార్యమె విమర్శనీయము. దానిని దలఁచిననే యమృతము లభించును. కావున నట్టిగ్రంథమునకును మానవజీవమునకును రసస్వరూపమునకుఁ జేరిక కలదు. వీనికి భిన్నమగునవి సాహిత్యములోఁ జేరవు. ఇది లోకానుభవముచే గ్రహింపఁదగినది. ఇట్టిగ్రహణశక్తి లేనిచో బజారులెక్కలజాబితాకూడ సాహిత్యములోనికిఁ జేర్పవలసియుండును. కావ్యస్వరూపవిషయములో రసికులకు భిన్నాభిప్రాయము లుండును. అయిన నుత్తమస్వరూపమును నడకవలననే గుర్తింపవచ్చును. దీనిని నిర్ణయించుటకు రాచికులు కావలెను. మానవజీవము ప్రపంచమునం దంతయు నొకటే. అలవాటులు భేదించును. కాని స్వభావము మాఱఁజాలదు. కావున సాహిత్యము ప్రపంచమం దంతట నొకవిధమే.

సాహిత్య మిట్టిదైనప్పుడు జనసామాన్యమునకు సాహిత్యపరిచయ మబ్బుట దుస్తరము కాకపోయినను, విశ్రాంతిలేకయో, ప్రపంచభాషలు రాకయో యందఱికి సాహిత్యవాసన దొరకకపోవచ్చును. ఒకభాషయందుఁ బాండిత్యమున్నవారికి వేఱొకభాష రాకపోవచ్చును. ప్రస్తుతము మన మాంగ్ల (పాశ్చాత్య) సాహిత్యము తెలిసికొనవలె నన్న నాభాష నేర్చుకొనవలసివచ్చును. అట్టియెడ నాభాషాసాహిత్యవిమర్శనఁ జదివి భాషావాసన లేనిసమయమున సాహిత్యవాసన కలుగఁజేసికొనవచ్చును. ఇట్టిసమయములందు విమర్శనలు తోడుపడును. విమర్శనయందు మాతృకలోనిభావములు కొన్ని తేటపడకపోవచ్చును. భాషామార్దవము పోవచ్చును. కాని యావిమర్శనలు సాహిత్యపరిచయమందుఁ దోడుపడకపోవు. విశ్రాంతిలేనివారికిఁగూడ విమర్శనలు తోడుపడుచునే యుండును.

వాఙ్మయమునకు విమర్శన తోడుపడురీతి తెలిసికొన్నతర్వాత విమర్శనము వాఙ్మయమున నేభాగ మలంకరించునో చూచెదము. కావ్యవిమర్శనకుఁ బూనుకొన్నవాఁడు కవిసమానుఁడని వ్రాసియున్నాము. లేనిచో కవిభావములు గ్రహింపఁజాలఁడు గదా! విమర్శకునిలక్షణములను కొన్ని గమనింతము.

విమర్శకుఁడు గొప్పయనుభవశాలియుఁ బాండిత్యము కలవాఁడు కావలెను. రాచికుఁడును గూడఁ గావలెను. నిష్పక్షపాతియు, విశాలహృదయుఁడు గావలెను. భాషాజ్ఞానము లేనియెడల కవి భాషాచమత్కారము గుర్తింపలేక కొంతభావముగూడఁ బోఁగొట్టును కావునఁ గవి కున్న లక్షణములన్నియు విమర్శకున కుండవలెను. ఒకప్పుడు విమర్శకుఁ డివి యన్నియుఁ గలవాఁడయ్యు నొకరి కవిత్వము విమర్శించుతఱి నది లేదు. ఇది లేదు. ఇది అనవసరము, అది యవసరము, అని మొదలు పెట్టి కవితాపరిశ్రమ మెఱుఁగక ఖండించుచుఁ బోవచ్చును. ఇక

కష్టము కవియే యెఱుఁగును. కావునఁ గవిత్వవిమర్శకులలోఁ గవియే శ్రేష్ఠుఁడు. కవులు విమర్శకు లైన నీ విమర్శకుల కొకదోషముకలదు. తా మేది కష్టమని తలఁచి వ్రాయలేకపోదురో దానిని వేఱొకకవి వ్రాసిన యెడల నెంతో యానందించి యాకవిని శ్లాఘింతురు. లేక తాము వ్రాసినదానికన్న నెక్కువ రసముతో వ్రాసి వన్నెఁబెట్టినయెడల నసూయతోఁ జూతురు. ఎప్పుడైనను గవి కవికి జ్ఞాతికావునఁ గవివిమర్శనయందు దూషణభూషణములలో నేదైననొకటి యెక్కువగా నుండును. కావుననే విమర్శకుఁడు కేవలము కవి గాక పైని బేర్కొన్న లక్షణములు గలిగియుండవలయును.

అట్టివ్యక్తి వ్రాసినవిమర్శకుఁగూడ వ్యక్తి కలుగును. విమర్శకునిభావసూచనలు పోకడలు శైలి నడక ఇవి యందగపడును. విమర్శకునిభావములు మనము గుర్తింపవచ్చును. విమర్శము గద్యములో రచించినను గద్యముకూడఁ గావ్యమునకుఁ బనికివచ్చును. విమర్శకుఁ డొకవిధమైనవాఙ్మయమును మన కిచ్చినవాఁడగును. విమర్శకుఁడు కవివలెనే పృథగ్ఖ్యాతత్వము గలవాఁడు. ఆతఁ డొకవిధమగువ్యాఖ్యానము వ్రాయువాఁడు; కనుక నతని వ్రాఁతలుకూడ విలువగలిగియుండును. కావున విమర్శకుఁడుగూడ సాహిత్యమం దొకభాగము. అందుచేత విమర్శనచరిత్ర వాఙ్మయచరిత్రయం దొకభాగమై యున్నది.

ఆంధ్రవాఙ్మయమున విమర్శనగ్రంథములు తక్కువగా నున్న వని యిదివఱకే తెలిసికొంటిమి. ఉన్నవానిలోఁ గొన్ని కేవలము దోషవిమర్శనములు. ఇందుల కుదాహరణములు "ప్రసన్నరాఘవవిమర్శనము" "పూర్వశాకుంతలావిమర్శనము" "కవితావిమర్శనము." రెండవతెగవి. పాక్షికవిమర్శనములు (అవేవన, వసుమనుచరిత్రల విమర్శము, దీనిఖండనము, శ్రీనాథచరిత్రముఁ బోలు గ్రంథములు) ఇప్పుడిప్పుడే యాంధ్రమునఁ గొన్ని నూతన సాహిత్యగుణదోష విమర్శనలు వెలువడుచున్నవి. కవిత్వతత్త్వవిచారము అలంకారతత్త్వవిచారము పింగళి సూరనార్యుఁడు, వసుచరిత్రవిమర్శముఁ బోలు గ్రంథములాంధ్రవిమర్శన వాఙ్మయమునకుఁ గ్రొత్త మార్గములు చూపుచున్నవి. అనతికాలములో నిట్టిగ్రంథములు వెలువడి విమర్శనకొఱంతఁ దీర్చి సాహిత్యమున కుత్సాహము గలుగఁజేయునని యెంచెద.

విమర్శమునకుఁ బూనుకొనకమునుపు సాహిత్యమన నేమో గ్రహించి, లక్షణగ్రంథముల నెంతవఱకు వాడవలయునో వితర్కించి, కవియొక్క చరిత్రము నేర్చి, భాషాపోషణము పాత్రపోషణము గమనించి, ఔచితి రసము గుణము దేశకాలస్థితులు పరికించి, నిష్పక్షపాతబుద్ధితోను విశాలభావములతోను, బ్రపంచమానవజీవనవివేకముతోను విమర్శమునకు బయలుదేఱవలెను. ఆంధ్రసోదరు లట్టివిమర్శములు విరివిగా వ్రాసి యాంధ్రమహాకవులగుణముల వెల్లడించుటకుఁ బ్రాలుమాలరేని పాశ్చాత్యవాఙ్మయములలో దేనికిని మనమాతృభాష దక్కువ కాదు. అట్టి శుభావసరముకొఱకు వాఙ్మయము ప్రతీక్షించుచున్నది.

తామరతైలము

రాజా రాణి గల చక్కని, డబ్బీ 1 కి అణాలు 6 మాత్రమే

నెం. 6, తంబుశెట్టి వీధి, మద్రాసు అమృతాంజనం డిపో, నెం. 109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబయి

ఆశంసనము

వేటూరి ప్రభాకరశాస్త్రి గారు

శ్రీరాస్తా మఖిలప్రపంచవలయే స్వాతంత్ర్య ముజ్జృంభతాం
నిత్యానందసమృద్ధి వృద్ధిమహితం మానుష్యకం వర్ధతామ్,
సత్యజ్ఞానమహామహోవితరణే ఉహాయా ఇహా యాస్యత
స్వామిన్! సర్వజగద్గురో! విజయతాం సర్వత్ర తే స్వాగతమ్.

మ. కనఁగాఁ దొల్లిటివెల్లనిర్ణయము లిక్కాలమ్మునన్ దల్లక్రిం
దనఁగా మార్పడు టేర్పడెన్, భువనకళ్యాణంబు చేకూరనుం
డె నటంచుం గనుఁగొంచు నుంటి; మిట సందేహంబులే దింక నీ
వనురక్తాక్షివిగాఁగ మాఱెదవు రక్తాక్షీ! సమీక్షింపఁగన్.

చ. తఱి గుఱుతింపఁగాబడె సుదర్శనమూర్తి యొకండు మర్త్యమం
దెఱుకయుఁ బారతంత్ర్యమున నేవయుఁ గొల్పఁగ జన్మమందె నన్
తెఱఁగది; తత్ప్రయోజనము తీఱెను, మీఱెను మోక్షకాంక్ష, య
క్కఱ యిది చక్కఁదీర్పఁ బాడకట్టఁగదే జగదేకనాయకా!

ఉ. పంచసహస్రముల్ కడవఁపైఁ గలివట్రిలు, ధర్మముల్ పటా
పంచలఁగున్, బ్రచండమగుఁ బాప, మటంచును దొంటి వాక్ ప్రసం
గించినవార్త లిప్డు తలక్రిందగుఁగాత జగద్గురూ! ప్రజా
సంచయ ముద్ధరింప నవతారము తారు పరిగ్రహింపఁగన్.

శా. భూకంపంబులు పెల్లుమీఱెనవి శేషో మాషో యేమేమొ చీ
కాకుల్ దాకొననుండఁబోలు నని వైక్లబ్యంబు మాకేటి, కో
లోకాధీశ్వర! మీకృపాజలధి కల్లోలంబులం దోఁగుచున్
శ్రీకైవల్యపదాభిలాషమున మాచిత్తం బుదాత్తంబుగాన్.

ఉచితవేషము

క్రొత్తపల్లి సూర్యరావుగారు

ఉ. కాలమాఱునై జమునఁ గాని సమర్థులులేరు మార్పనే, కాలమునం దెఱుంగక వికారపువేషములెల్ల నన్యవి
ద్యాలలితుల్ ధరింతురు విధాతలె వీ రటులాచరించినం, గాలము పెట్టిపెట్టి తలకాయలు వేయక మాఱుచున్నదా?

ఉ. నవ్వెదువారిఁ గాంచియు ననాదరభావముఁ జూపి వారిఁగే, నవ్వఁదలంతు రజ్ఞు లొకనాఁడును గాలము దానమాఱునే
చివ్వకుఁ గాఱుద్రవ్వెదరు చేసినతప్పును నొప్పుసేయఁగా, నెవ్వియొ కొంటెయుక్తు లాలయింతురు కాలము దానమాఱునే?

క. కలికాల ధర్మమనుచును, దలబిఱుసున గర్హ్యాకార్యతతి నొనరింపం,
దల మగు ముగ్గురు నలువురు, కలఁకుల కర్భకులు పుట్టఁగాఁ జేయుదురో?

గీ. తోఁకలేని నక్కతో సామ్య మబ్బించు, కొనఁగఁ జూతు రకట! కుమ్మరెల్లి
గుడిసె యెక్కినంతఁ గుంభినీధవు రాణి యగునె? నొసటి వ్రాలనర్థమగునె?

వెంకటపతిరావు జల్లిసీమలో సంపన్నులగు నిడసనమెట్ల వారిచిన్నవాఁడు. రైలుబండి గోదావరిజిల్లాలో లేనప్పుడు రాజమహేంద్రవరములోఁ జదువు చాలించిన పిమ్మట వకీలు పరీక్షకని స్టీమరుమీఁదఁ జెన్నపట్టణము తండ్రి పంపఁదలఁచెను. మీనాక్షి స్టీమరెక్కుటకై కాకినాడవచ్చి యక్కడ రెండుమూఁడు దినములకుఁ దగిన కాయలు, పండ్లు. మజ్జిగ, మంచినీరు పోసికొనుటకుఁ గళాయిగిన్నెలు కొని ప్రయాణసన్నాహము చేయుచుండఁగా వేంకటేశ్వరులునాయఁడను విద్యార్థి తోడు పడియెను.

రావు—నాయఁడుగారు! మూఁడవనాఁటికిఁగాని చేరలేము. ఈనాఁడిక్కడ భోజనముచేసి బైలుదేఱుదుము. ఎల్లుండిభోజనమున కక్కడఁ జేరుదుము. నడుమ నెక్కనాఁడు ఆమూఁకలో స్నానముచేయకుండ మైలతిండి తినలేము. పస్తుపడియుండుట మేలా? కాని కూఁడుదిని ప్రాయశ్చిత్తముచేసికొనుట మేలా?

నాయఁడు—నేను సముద్రప్రయాణములో నేమైనఁ దలత్రిప్పు వాంతులు కలిగెనా పుక్కిలించుటకుమాత్రము నీళ్లచెంబు తెచ్చుచున్నాఁడను. నే నేకాదశీవ్రతమే చేసెదను.

రావు—కాలము మాఱుచున్నదనిన దానియంతట నది మాఱవలసినదేగాని కానికూళ్లు దిని మనము మార్చుచున్నామని యెట్లు చెప్పవచ్చును?

నాయ—"పథి శూద్రవ దాచరే" త్తని యాపద్ధర్మముగాఁ జూడవలయును.

రావు—శూద్రులు మీరే ముక్కు బిగించుకొని కూరుచుందు మనుచుండ నేనా? మానాయనగారియొద్ద నబద్ధ మాడఁజాలను. నాలుక బంగారుతీఁగతోఁ గాల్తనను.

నాయ—మాతండ్రిగారు మీతండ్రిగారి శిష్యులే.

రావు—అక్కడ రెండేండ్లు పట్టనవాసము. ఏమో విద్యకై యెంత!

నాయ—ఆవిద్యకై యెఱిఁగియు నూతిలోఁ దిగఁబడుట.

రావు—పోనిండు, ఏమి చదువు? వందలకొలఁది తండ్రి పంపుచుండఁగా నాయనకుఁ దృప్తిగాఁ జదివితేఁజన యెడల లాభ మున్నదిగాని. ఏమో!—"పట్టణే పాద మాచార"మ్మనియెట్లుండునో! ఉభయభ్రష్టులము కాఁగూడదు.

నాయ—మీరు కుటుంబముతో బైలుదేఱరాదా, వంటపూటిండ్లదరిద్రము వదలును.

రావు—స్థాయిపడినతర్వాత-

నాయ—మీరు పరీక్షయైనతర్వాత హైకోర్టులోనే పనిచేయవచ్చును.

రావు—చీరకుఁగండెమొదలు. ఇంకను స్టీమరెక్కలేదు. ఎప్పటిమాటయో!

నాయ—ఎంత సేపు? కన్నులు మూసికొనిన నింతలో వచ్చును. ముందు రైలుకూడ వేయుదురు,

రావు—చూచికొందముగాని, మీవలెనే నేనును దండుగవస్తువులేవియుఁ గొనను. ఈసారి ప్రయాణ మెట్లుండునో చూచెదను. "శ్రీకృష్ణం" దగ్గఱకు వెళ్లి టిక్కెట్టు కొనుట యెక్కడనో, యెప్పుడు బైలుదేఱునో, హాళ్విలసనుకంపెనీలో మామేనబావ యున్నాఁడు, విచారించి వచ్చెదము.

నాయ—మంచిపేరు; మనవారు భక్తి రస ముట్టిపడ సీకస్టమునకు శ్రీకృష్ణమని పెట్టినారు. మాయూర నొకఁడు బాబూ "దొరలు తమమతముతోఁబాటు దేశములో నూనెకూడ, కిరస్తానీనూనె దీపముల కింటింటఁ బ్రవేశపెట్టినా" రన్నాఁడు.

రావు—స్టీమరు మీనాక్షియఁట.

ఇట్లనుకొని కృత్యములన్నియు నెఱవేర్చుకొని యథాకాలమున యథాయోగ్యముగాఁ బొగయోడ యెక్కినారు. చెన్నపురిచేరినారు. రావుగారి తండ్రిగారు ముందుగా వ్రాసినయుత్తరముచొప్పున నిదివఱకే పట్టనములో నివాసము కుదుర్చుకొని వకీలుగానున్న సుబ్బరావుగారనునొకరు సేవకు నొక్కని సముద్రపురేవునకుఁ బంపెను. వెంకటపతిరావును గనిపెట్టి బండిమీఁద నింటికి సేవకుఁడు తీసికొనివచ్చెను, రెఁడుమూఁడుదినములు సుబ్బరావుగారుపచరించి న్యాయశాస్త్ర కళాశాలలోఁ బ్రవేశపెట్టిరి. బుద్ధిమంతుఁడు. ఏ విషయమైన గ్రంథమైనను "మంచినీళ్లప్రాయము." ఒక బస యిల్లు కుదుర్చుకొని స్నానసంధ్యాద్యనుష్ఠానములు తీర్చికొనుచు వేళకుఁ బూఁటకూళ్లయింట భుజించుచు కళాశాల కేగుచు రెండేండ్లు గడపినాఁడు. పరీక్షలైనవి. గెల్చినాఁడు. అప్పటికి బెజవాడ మీఁదుగాఁ జెన్నపురి కినుపదారిపడినది. సుబ్బరావు పంతులుగారి సహాయమున రావుకు హైకోర్టులో నొక యుద్యోగము దొరికినది. "రెండుసంవత్సరము లీపనిలో నుండుము. నీకు నచ్చకపోయినయెడల వకీలు పనిలోనికి దిగవచ్చును. కోర్టు వ్యవహారములు తెలిసికొనుచుండు" మని సుబ్బరావుగారు వేంకటపతిరావునకు చేసిన యుపదేశము సమ్మతమై తండ్రిగారి యనుమతిపైఁ గొలువు చేయుచుండెను. బెజవాడవఱకుఁ బడవలమీఁదను, అక్కడనుండి రైలుమీఁదను వెంకటపతిరావు భార్యను కూఁతును తండ్రిగారు తీసికొనివచ్చి దిగఁబెట్టి కొన్నిదినములక్కడనుండి వెళ్లిరి. విద్యార్థిదశ విడిచి, రావుగారుద్యోగియై సీమాజామాలతోఁ బ్రక్కను గూరుచున్నక్రొత్తవానివాసనకై ముక్కుమూసికొని జట్కాబండిలో కోర్టుకు వెళ్లుచుండిరి. కొన్ని నెలలనాఁటికి పదిగంటలకు భోజనముచేసి వెళ్లి మరల సాయంకాలమువఱకు పచ్చిమంచినీరయినను గొనక పనిచేయుచుండుటచే శరీరము శుష్కించినది. వైద్యునకుఁ జూపించెను. "భోజనములో వ్యత్యాసము కలిగినది. మధ్యాహ్నము ఫలాహారము చేయుచుండుము. బట్టనములలో సహజమయిన వేఁడికిఁ దోఁడు మనుష్యుల వేఁడి యొక్కటి యెక్కుడు. ఏదియైన నాహారము పుచ్చుకొనవలయు"నని డాక్టరుగారు చెప్పిరి.

రావు—నాకలవాటు లేదు. ఆచారము కుదరదు. కోర్టులో నందఱలోను దినలేను.

వైద్యు-ఔషధప్రాయముగా నంగీకరింపవలయును.

రావు—మానాయనగారు వినినఁ గోపగింతురు. వాస్తవముగ, నాకే మనస్కరింపదు.

వైద్యు—నేనొకటి చెప్పెదను. రెండు చిన్న పెసరట్లు కాగితములోఁ జుట్టఁబెట్టుకొనిపోయి, యొంటిగంటవేళఁ గొళాయిదగ్గఱ నెవ్వరును జూడకుండ నోటిలో వేసికొని యిన్నినీళ్లు త్రాగుచుండుఁడు. దీనిలోఁ దప్పులేదు. శరీరమును గాపాడుకొనవలయును.

రావు—చిల్లరతిండి నాకుఁ బడదు. తడిగుడ్డ కట్టుకొని తినుటకుఁ జాలినంతకాలము లేదు. అయినను, జేబులోఁ బెట్టుకొనివెళ్లిన దానికి మడియేమి?

వైద్యు—ఏదో, చూడవలయును. నామందువలననే గుణమీయదు. మీరుకూడఁ గొంత—

రావు—సరే చూచెదను. పెసరట్టులో నంటు లేదు. ఎంగిలికాదు.

వైద్యు—కొన్నినాళ్లు సరిపుచ్చుకొనుఁడు. మనస్సమాధానము ముఖ్యము.

ఇంటికివచ్చి వేంకటపతిరావుగారు తలగట్టి పండుకొన్నారు. "ఎట్లురా!" యని దీర్ఘవిచారము చేసినారు. భార్య చెప్పినమాటలపైఁ గోర్టు సమీపములో నిల్లుచూడఁబోయెను. దినమునకు రెండు పెసరట్లు చేసికొని యున్నచోటనే యుండుటకంటె నీ క్రొత్తయిల్లు లెక్కయెక్కుడుగా నగపడెను. కోర్టు సమీపమున బాడుగ లెక్కువ. ఒకప్పుడు తండ్రిగారు క్రిందటినెలకంటె వర్తమానమాసమున నేల వ్యయ మెక్కుడుగానైనదని యడుగునేమోయని భయము. వీని నన్నిటిని విచారించి రహస్యముగాఁ గోర్టులో నట్టుముక్క "ఫలహారము"నకే యొడంబడియెను. ఒక్క యట్టు పరగడుపునఁ దినుట కూడ మంచిదని భార్య చెప్పెను. అపుడపుడు తాను వంట చేసికొనవలసివచ్చినపుడు స్వయంపాకముతోపాటు పెసరనిప్పటి చేసికొనలేక కోర్టు దగ్గఱ నయ్యరు హోటలులోఁ గొన మొదలుపెట్టెను. కొన్నినాళ్లకు భార్య నేల శ్రమపెట్టవలయును. బ్రాహ్మణుఁడే చేసి యమ్ముచున్నాఁడని అయ్యరుగారి యుంపుడు కత్తె లేక పనికత్తె రుబ్బిన పిండి రొట్టెలకే సమ్మతించెను. జందెములు వేసికొన్న పిల్లల చేతఁ జేయించి అయ్యరుగా రంగడిమీఁదఁ గూర్చుండి యమ్మువానినే కొనఁజొచ్చెను. తండ్రిగారు నూఱు రూపాయలు జీతమైనదని విని స్వర్గస్థులైరి. అప్పటికిఁ బెద్దపెద్దల సహవాస మబ్బినది. సభలలోనికి వెళ్లవలసివచ్చినది. పఱిగవాటుగ సంఘ ఫలాహారములు- తోఁటవిందులు- శీతకాలములో రాత్రి తడిగుడ్డకట్టుకొనలేక పట్టుపంచె చుట్టఁబెట్టుకొనుట- అరటియాకులు ప్రియముగానున్నపుడు, పగలు పరాకునఁ బనివానిచేఁ దెప్పించుట మఱచినపుడు, వెండికంచములో కొంచెము తలనొప్పి వచ్చిననాఁడు చొక్కాయ చేతులుమీఁది కెగఁదీసికొని- రామారావుగారి స్నేహ మబ్బినప్పటినుండి- తండ్రిగారి మరణము- గొప్పయుద్యోగము- అయ్యరుల సహవాసము- దొరగారి దర్శనము చేయుటకు బంగ్లాకు వెళ్లినపుడు సచేలస్నానమెందుకు? కోర్టులోఁ బ్రక్కబెంచి మీఁది సాహెబుగారిని ముట్టుకొనిన బట్టలే కావా? భోజనమువేళ స్నానము తప్పదుగదా! చలిదికంటె నూరుఁగాయ, బట్టలకంటె యజ్ఞోపవీతములకుఁ బెట్టుట యేల? నిత్యము సాయంకాలము కపాలేశ్వరుని గుడిలో లెంపలు వేసికొన్నఁ జాలును. సర్వ ప్రాయశ్చిత్తము. ఇట్లని కొంతకాల మాలోచనలు జరగినవి. మన యీ యనాచారశరీరము దేవుని, దేవునిగుడిని మైలపఱుచునని రాత్రి పదిగంటల వఱకు దీపముకడఁ గచ్చేరీ కాగితములు చూచుకొనుట మొదలిడెను. వేఁడిలో వేఁడి యింటికి వచ్చినది మొదలు భోజనము వఱకుఁ గాగితములు చూచుకొనకున్న భోజనమైన తర్వాత బద్ధకమఁట—"సాహెబు! నిన్న మునిస్వామి దులిపినాఁడు గాని, నీవు రాత్రి దుప్పటి దులిపినట్లు లేదు. నిద్రపట్టలేదు. దానికిఁ దోడు తాయి కాఁగులో నీళ్లు నిండుగాఁ బోయలేదు- చెమటపట్టినది. పెసరట్లకంటె రీడింగు బిస్కట్టులు బలమని జోన్సుగారు చెప్పి యొకటిచ్చినారు; రుచిగానున్నది. రేపటినుండి పెసరట్లుమానెదను." అని యట్లు చేయసాగెను. రుచియెట్లున్నను జేబులో బిస్కట్టులవలన నూనె పట్టుకొనదట. పదిసంవత్సరముల నాఁటి కిట్టి వేదాంతము పూర్ణముగా ముదిరినది. ఉద్యోగము బడాయించి రెండువందలు జీతమైనది. అమ్మగారికిరుగు పొరుగు వారల స్నేహముచే బీచి షికారునకు బండి కొనుమని కోరికొన బుద్ధిపుట్టెను. కొనినంతనె, తన కూఁతురు ముచ్చటలకని తాను సాయంకాలముల వాహ్యాళి. తర్వాత సముద్రము నొడ్డునకు నిత్యమును షికారులకుఁ బంతులుగారి హృదయమున నుత్సాహాంకురము పొడమెను. మెట్టుపై మెట్టు. పట్టనాచారములు కానలసినన్ని యలవడినవి. కట్టుబట్టతోఁ గొళాయియొద్ద స్నానమంటఱకు నసహ్యముపుట్టి స్నానములకుఁ గదికట్టించుమని యింటి యజమానికి జాబు వ్రాసి కట్టించుకొనిరి. బూట్సులు, నైటుక్యాపులు, కోట్లు, ప్రొయ్యి యలుకుకొనఁ జంపిగుడ్డ-బూట్సు తుడిచి కొనుటకుఁ గంతగుడ్డ కఱవు. కాఫీ వడియగట్టుటకు జేబురుమాళ్లు కొఱతలేదు. నూలుగుడ్డ మందునకు లేదు. ఆచారము సన్నగిల్లు నప్పటికి సంధ్యావందనమునకు సమయముకూడ దొరకుట లేదు.

వైదిక బ్రాహ్మణులతో మాటలాడుటకు-తండ్రి తద్దినము తిథియొకటి రెండుదినములు ముందుగాఁ దెలిసికొనుటకు-తీరుబడి కనఁబడుటలేదు. వారి పంచాంగములో తండ్రిగారి తిథి వచ్చు నెలకాగితము లుండనేయుండవు- బైండరు వంద్యుఁడు. కూఁతునకుఁ బెండ్లి యీడువచ్చినది. బ్రహ్మదేవునివలె నొక్కసారి నాల్గుదిక్కులు వెదకెను. ఈసమయమునకు శాఖాభేదము పాఱిపోయినది. ఏదియెట్లు పోయినను-మఱచి పోవుదమని యెంత కష్టపడినను సందెముక్క చిన్నతనములో నేర్చికొనినది గనుక, పంతులుగారు సందెవార్చినను మానినను డక్కామొక్కీలకాఁగి తలకెక్కి విడువలేదు. దులిపి దులిపి విడిచినాఁడు-నిర్లక్ష్యము చేసినాఁడు. తర్వాత "నేను సంధ్యావందనము చేయనినాఁడు దొరగారు నాపైఁ గోపగింపలేదు. తిన్నయన్నము రాత్రి బాగుగా జీర్ణమైనది. మడికట్టుకొనక తినినపుడుగూడ నెలనెలకు జీతము ముట్టుచునేయున్నది." అని రావుగా రుపన్యాసములు మొదలు పెట్టిరి.

"కొన్ని నాళ్ళలో రంగూను డిస్ట్రిక్టు మునసబుగా వేయించుకొందును. ఈలోపునఁగుమారిక పెండ్లి చేయుట మంచిది. ఏనాఁడైననుసరియే, నియోగియేయని నియమము లేదుగాని వైదికులు, నియోగ ప్రభువులని- నకారగుళ్ళని విరసముగాఁ జూచుచున్నారు. అట్టి బ్రహ్మిగాళ్ళకు బలిగ్రద్దలకు నే నెట్లు బిడ్డనిచ్చెదను. నిజముగా నాకు నియోగపు సీటులేదు. చదివిన వైదికికి ఛాందసమును లేదు. నేను దొరటోపీ పెట్టుచున్నానని దుఃఖపడు వీరు మీఁద నెన్ని కల్పింపలేరు." అని వృత్తాంతపత్రికలలో విద్యార్థులకై వెదకసాగెను. ఏ బ్రాహ్మణ బాలుఁడు బి. ఏ. ప్యాసయినాఁడో యని మార్కులు లెక్కవేయుట, పిల్లకునచ్చవలెను, తల్లి చూచుకొనవలయునని యెవ్వరినో యొక విద్యార్థిని రాత్రిపూఁటఁ దమయింటికిఁ దీసికొని వచ్చుచుండుటచే రాత్రిభోజనము గురుత్వము చూపెను. తన మనస్సునకుఁ దగినవాఁ డన్యశాఖవాఁడున్నను నియోగులపిల్ల వానినే చూడుఁడని భార్య నిక్కచ్చి చేయుటచే నీవే చూచికొమ్మని యామె కాభారము వదలి పెట్టెను. నియోగుల పిల్లవాఁడు బి. ఏ కాకపోయినను సరియే మేమే చదువు చెప్పించెదమని యమ్మగారే శ్రద్ధపట్టినది. బీచిలో సాయంకాలము బసచేయుచు వంట బ్రాహ్మణుని ఫలహార మక్కడికే తెచ్చున ట్లానతియిచ్చెను.

ఎఱ్ఱమిల్లివారు పల్లెటూళ్ళలోనున్న నియోగులలో నతినైష్ఠికులు, సంపన్నులు. సోమయాజులను నెఱ్ఱమిల్లివారి చిన్నవాఁడు క్రొత్తగాఁ చెన్నపట్టణము బి. ఏ చదువుటకు వచ్చెను. నెలయైనది. ఏదిచూచినను సోమయాజి కద్భుతముగాఁ గనఁబడుచుండెను. తంబుశెట్టివీథిలోఁ గాపురమున్న సోమయాజులు స్నేహితుల మూలమునఁ బంతులుగారి భార్యకుఁ దెలియవచ్చెను. రాజమహేంద్రవరము స్నేహితుఁడొకఁడుకూడ "సోమయాజిగుణవంతుఁడు బ్రహ్మచారి యని రావుగారి కింటినెంబరుతోఁగూడ జాబు వ్రాసెను. కొందఱు మధ్యవర్తులు సోమయాజిని సర్. రామస్వామి మొదలియారుగారి సత్రములోనికిఁ దీసికొని వచ్చిరి. రావుగారు, సతీమణియు మార్గస్థులవలె వచ్చి చూచిరి. నచ్చినది, మఱునాఁడు సోమయాజులుతండ్రిగారికుత్తరమువ్రాసిరి. ముహూర్త నిశ్చయము చేసిరి. పెండ్లికందఱును వచ్చిరి. పెండ్లి జరగుచున్నది. తక్కినవర్ణన లెందుకు? కన్యాధారవేళ. రాత్రి దీపముచాటున-పగలు నిద్రబద్ధకము-చూడవచ్చిన యిరుగు పొరుగు మగనాండ్రు- బంధువులు- వీరిలో నెవ్వరిని జూచుటకు సోమయాజులు సిగ్గుచే నొకరీతిగా మొదటినాఁడుండెను. రెండవనాఁడు మనస్సులో నేదో యాలోచన పుట్టినది. తెగలేదు. పసుపు నలుగులు, బంతులాటలు జరుగుచున్నవి. వియ్యపు మర్యాదలలో లోపము లేదు. సదస్య మాత్రము బాగుగా జరుగలేదు. నాలుగవనాఁటికిఁ బెండ్లికొడుకున కూహ కుదురకతలనొప్పి పట్టుకొన్నది. శరీరములో జబ్బేమియు లేదు. నాఁటిరాత్రి యూరేగింపునకు నేను రాలేనని చెప్పెను. ఎన్నియో రూపాయలు వెట్టి కట్టించిన విమానము వ్యర్థమైనది. స్నేహితులు, తండ్రి, అన్నగారు బుజ్జగించిరి. బందుగులు బతిమాలిరి. వైద్యుఁడు చేయిచూచి కొంచెము బద్ధకముగా నున్నదిగాని జబ్బులేదని చెప్పెను. నాగవల్లి స్నానము చేయుమనిన నేను స్నానముచేయలేనని స్పష్టముగాఁ జెప్పెను. ఏమియుఁ దోఁప దనునేగాని కారణము

తెల్పఁడు. మామగారు వచ్చి, "అబ్బాయి! ఏమిది? ఏలనీ కింత విచారము? కాసులు హరినల్లభదాసుగారియొద్ద లేకపోయినవి. రేపటికిఁగాని మొలత్రాడు సిద్ధము కాదు. సమయమునకు రాలేదని నాకే బిడియముగా నున్నది." అని మెల్లఁగ నోదార్చెను. "అయ్యో! నే నట్టివాఁడను గాను. నా కాతలంపే లేదు. మీ రిట్లు తలంప వలదు. మీరీ కించ మనస్సునుండి తొలఁగించుకొనకున్న నాకు మఱింత తోఁపదు. కొంచెము తల దిమ్ముగానున్నది. వేఱొకటియు లే"వని మామగారితో, నాయన ప్రస్తావనకుఁ దగినట్లుగానే కొంత తెనుఁగున, గొంతయింగ్లీషున సమాధానము చెప్పెను.

అత్తగారు ప్రక్కను సోమయాజి యక్కను బెట్టుకొని వానికి వినఁబడునటులు, "మా కేమి మూడనున్నదో తెలియదు. పెండ్లిలోనే రోగమా! చేతిలో నేమియు లేదని వైద్యుఁడు చెప్పును. ఇంగ్లీషు చదువుకొను కుఱ్ఱవాండ్ర వింతరోగములు. ఇంతకు మాకుఱ్ఱదాని యదృష్ట మెట్లున్నదో? అదేమి పాపమో? యిక్కడ నెవ్వరును లేదుగద! నన్నుఁ జూడఁగానే సిగ్గుపడి తలవాంచి యూరకుండును. నాకుఁ గొడుకుతో సమానుఁడు. "అమ్మా! నీవు వెళ్ళి నీతమ్మునితో నాగవల్లి నాలుగుగడియలు నెట్లయిన జరపించుమని బతిమాలి లేవఁ దీయవలయును. ఈ నాలుగు గడియలు పదిమందికి సంతోషముగానుండు"మని చెప్పుము. పెండ్లితిండి, నిద్ర లేకపోవుట, పొగలోఁ గూర్చుండుట, అన్నియు సమకూరినవి. నెత్తిన చమురుపెట్టి స్నానము చేయించితిమా కొంత తలనొప్పి యణఁగ వచ్చునని లేచివచ్చునట్లు చేయు" మని కోరుచుండెను.

అక్కకు సమాధానము చెప్పఁడు. అత్తగారి మాటలు వినఁబడుచున్నంతసేపు మతిపోవుచున్నది. మీరు వెళ్లి మీపనిచూడుఁడు. నేనుగుదురుపెట్టి లేపెదనని సంజ్ఞచేసి యక్క తమ్మునియొద్దికి వచ్చి ప్రక్కలోఁ గూర్చుండి- "తమ్ముఁడు! నీ కింత పెంకిపట్టు కూడదు." అని 'యుత్తరజందెములు' యజ్ఞోపవీతములలో నుండి చిక్కువాపుచు "మాకు సిగ్గుగానున్నది. అమ్మలక్కలు నవ్వుచు ముచ్చటలు నచ్చటలు లేవని మమ్ము వెక్కిరించుచున్నారు. నాన్న విచారించుచున్నాఁడు. అమ్మ, రాత్రి శనివారమని వంకపెట్టి తిండితినక కన్నీరు పెట్టుకొనుచున్నది. పెండ్లిలో శుభమల్లె. నీవట్లు వారట్లు. నీకిష్టము లేకున్న నాకీసంబంధము వలదని మొదట నేల చెప్పఁగూడదు? ఆవిషయము కాదందువా లోపము లేమో చెప్పుము. చెప్పుట కిష్టము లేనిచో మాటలాడక స్నానమునకు లేచిరమ్ము. పెండ్లిపీఁట వేసినారు. పాటలు పాడుటకు, పెండ్లికూఁతురు చెలిమికత్తెలు వచ్చియున్నారు. ఒక్కగంటలో గబగబ కానిమ్మని పురోహితునితోఁ జెప్పెదను. మధ్యాహ్నము నీయిష్టము. అన్నియును భోజనములకు ముందే ముగించి స్నానములు చేసి భోజనములు చేయుదమని మామగారు చెప్పుచున్నారు. నాగవల్లి పట్టుపెట్టుచున్నారు. నేను రాఁగూడదు, నీవు లేచి వెళ్లి పీఁటమీఁదఁ గూర్చుండుము. గంభితముగాఁ బదిమందికి నిబ్బంది లేకుండ జరగనిమ్ము. తర్వాత నీవు- నీయత్తగారు- మామగారు. మీయిష్టము. మీబావ యీమైలులో వచ్చెదరు. ఆయన నెఱుఁగుదువుగదా! ఇంగ్లీషుదొరలని, చెన్నపట్టనము వారియల్లుఁడని, వేళాకోళములు చేయుదురు." అని చేయిపట్టుకొని లేవఁదీసెను. "ఉ, నాగవల్లి నిష్ఠురము నాకేల" యని సోమయాజి లేచెను. "మానాయన మానాయన"యనితల్లి వచ్చి చేయి ముద్దుపెట్టుకొనియెను. అత్తగారు, "వదినా! తలమీఁద నూనె చక్కఁగా నినుకునట్లుగా రాసి దబ్బున నీళ్లుపోసి తీసికొనిరండు-" రంగనాయకీ! భవానీ! "పాట్టుగ ళ్లెల్లాం అపరం ఆగట్టుం-" ఇప్పుడు పాటలు పద్దెములు వద్దు. తర్వాతచూచుకొందము. కోడలా! పిండిజోతులు చేసి వెండిబిందెలకుఁ బసుపుఁగొమ్ములు కట్టించుము. ఓహో! నీవువద్దు. నేను జేయించెదను." అని టక్కుటక్కున నాలుగుమాటలాడి యావలకుఁ జనియెను. రావుగా రెవ్వరిని మాటలాడవద్దని సంజ్ఞచేసి తన పనిమీఁద నుండెను.

నాగవల్లి జరిగినది. భోజనములైనది. సోమయాజి పండుకొనియెనుగాని నిద్రపట్టలేదు. మనస్సు పద్నాల్గు భువనములు తిరిగివచ్చినదికాని, అత్తగారి నిదివఱ కెక్కడనో చూచినట్లు జ్ఞాపకము. అంతలో నేదియో సందేహము,

Sir D. M. Dalal, Indian High Commissioner

సర్ డి. యం. దలాలుగారు, ఇండియా హైకమీషనరు

Mr. Sydney Webb



సిడ్నీ వెబ్బుగారు

Lt. Colonel Viscount Goschen,
The New Governor of Madras



లెఫ్టినెంటు కర్నల్ వైకౌంటు గోషెన్ గారు
నూతన మద్రాసు గవర్నరు.

The Late Lenin, President, Russian Republic

కీర్తిశేషులగు లెనినుగారు, రష్యానాయకుడు

The Late Mrs. Macdonald

గతించిన మాక్డనాల్డు సతి

Madam and Mustapha Kemal Pasha

ముస్తఫా కెమల్ పాషా, సతీమణి

Chicherin, as a Russian General

చిచర్ణ రష్యాజనరల్

ఒరుల కెవ్వరికిం దెల్పఁడు. తంబుచెట్టివీథిని తన బసకుఁ బోఁదలఁచెనుగాని పెండ్లివారి యంపకములు కాలేదు. తలిదండ్రు లింటనే యున్నారు. ఇట్టిసంగతి తెలిసికొని స్నేహితులు వచ్చి "నిన్నీవీథివారు, పెంకివాఁడని యత్తవారిని బాధించువాఁడని యనుచున్నారు. ధైర్యముగా నలుగురితోఁ గలసిమెలసి యుండు"మని బోధించిరి. విధిలేక యతఁడట్లే యుండెను. మనుగుడుపులలో నొకనాఁటి సాయంకాలము గుఱ్ఱపుబండ్లమీఁదఁ బెండ్లివారిని సముద్రపుటొడ్డునకుఁ దీసికొనిపోఁదలంచిరి. (సోమయాజి, పెండ్లికూఁతురు, అత్తమామలు నొకబండిలో సోమయాజి తలిదండ్రులు, కూఁతురు, అల్లుఁడు మొదలైనవారు రెండు మూఁడుబండ్లలోఁ గూర్చుండెదరు.) సోమయాజికిఁ దలదువ్వి పువ్వులు ముడిచి నాఁడుకుట్టించిన క్రొత్త పట్టుకోటు దొడిగి యత్తమామయంచుల క్రొత్త పంచెలు కట్టించిరి. పెండ్లికూఁతురు దొరలపిల్లవలె పట్టు గౌను బ్రాహ్మణులపిల్లవలె బంగారునగలు రత్నముల చౌకట్లు - అద్వైతభావముగా నుండెను. రావుగారు పంట్లము, కోటు, సాయంకాలపుటోపి ధరించి, సాహెద్దొర గారైరి. ఆయనభార్య కొర్నాడు పట్టుచీర, దానికిఁ దగిన అవికె, యాభరణములతో స్వచ్ఛ బ్రాహ్మణ గృహిణి నని రుజువుచేయుచుండెను. తొందరలో బల్లమీఁదఁ బెట్టి యల్లునికిచ్చుట మఱచిపోయిన సరిగకుళ్లాయి నొకచేత ఫలాహారములు పెట్టె నొకచేతఁ బట్టుకొని వంటబ్రాహ్మణుఁడువచ్చి పెట్టె నమ్మగారి కాలుదగ్గఱఁ బెట్టి కుళ్లాయిని సోమయాజి కిచ్చెను. బండ్లు నడిచినవి. పెద్దయినుపవంతెన యొద్ద బండ్లు నిలచినవి. ఒక్కొక్కరిని దింపి వేంకటపతి రావుపంతులుగారు వియ్యమువారికిఁ జిత్రములు చూపి చెప్పుచు వారాశియొడ్డుపులినతలమున రాజహంసివలెఁ బ్రక్కను గృహిణి నడచుచుండ నందఱను వెంటఁగొని నడయాడుచుండెను.

సోమయాజితలంపుల కపుడు మరల సమయము వచ్చినది. ఆలోచనకు దిగినాఁడు. ముఖము వికసింపఁ దొడఁగినది. 'ఆఁ! దొరకినది.' రెండవగొడవలో మరల మఱతునేమో యని గట్టిగ జ్ఞప్తికిఁ దెచ్చుకొని, "సరిసరి" యని తనలోఁదాను సమాధానపడి యానందమున నత్తమామలతో, నడుమ నడుమఁ దల్లిదండ్రులకుఁ, దానెఱిఁగినంతవఱకు నేవియో చెన్నపురి వార్తలు దెల్పుచుండెను. ఇంటియొద్ద నేమియుఁ దోఁపక గదా సర్వసాధారణముగా నందఱును సాయంకాలము బీచికి షికారుపోయెదరు. పెండ్లివారికందఱకు సోమయాజినిగాంచిన నమితానందమయినది. సోమయాజి మనస్సులో నుద్భవించిన సందేహకళంక మాయిసుకతిన్నెలలో లీనమై పోయినది గదా! కొంతసేపుండి దీపములు వెలిఁగించుచున్నపుడు బండ్లుకట్టించి రావుగారు రెండుమూఁడు క్రొత్తవీథులు ద్రిప్పి తీసికొని వెళ్లవలయునని తెచ్చిన ఫలాహారము లుపయోగముచేయించి మెల్లఁగా నందఱను సంతసముతో గృహమునకుఁ దెచ్చిరి.

ఇన్నియవస్థలకుఁ బాల్పడిన సోమయాజిహృదయ మిప్పటికి మీ కెవ్వరికిఁగాని తెలిసినదా! తెలియలేదను కొందును.

సోమయాజి క్రొత్తగాఁ జెన్నపురమువచ్చిన 7-8 నాళ్లలో నొకనాఁడు స్నేహితులతో బీచికి వచ్చెను. అతనికదియే ప్రథమము. ఏదిచూచినను వింతగా నుండెను. అన్నివింతలకంటె వింత-యొకదొరగారి చేయిపట్టుకొని యొక్క బ్రాహ్మణస్త్రీ సైకతప్రదేశమున విహరించుట. అద్భుతమునకు మేరలేకపోయెను. ప్రతిదినము సాయంకాలములయం దక్కడ జరగువినోదములు చెలికాండ్రు చెప్పఁగా మఱింత యద్భుతము కలిగెను. పెండ్లిలోఁ - దనయత్తగారి నిదివఱకెక్కడనో చూచినట్లు లోలోన నాడుచున్నది. ఎక్కడఁ జూచినాఁడో! యెట్లు చూచినాఁడో! మాత్రము తలంపునకు రాలేదు. ఆలోచన యెక్కుడైన కొలఁది "నీమె యానాఁడు దొరగారి చేయిపట్టుకొని యిసుక తిన్నెలలో విహరించిన యామె" యని పొడకట్టి యభిమానము ముంచుకొని వచ్చినది. "ఇట్టియామెకూఁతురా నాకుభార్య" యని దుఃఖము కలిగెను. అందఱకు నిబ్బంది కలిగెను. బుద్ధిమంతుఁడు-ఊహకుదరని సగముసగముతొందరమాటల నితరుల నేమని యడుగును? గుట్టు బైటఁ బెట్టలేదు. ఈనాఁడు బీచిషికారులో

మామగారు దొరవేషము. అత్తగారు బ్రాహ్మణ వనిత - వీరిద్దఱిసమావేశము చూడఁగనే వెనుకటి సంశయమునకు సమాధానము తనలోఁ దనకే కలిగి యానందముప్పతిల్లినది. కలికాలముగదా! కాలమునకుఁ దగిన వెఱ్ఱి వేషముగదా యిది. ఉచితవేషము లేకపోవుట యెన్ని యిక్కట్టులకు మూలము కాఁబోయినదోగదా! యని చక్కఁగాఁ జర్చించుకొనియెను. త్వరపడి తనకుఁ గలుగు సందేహముల వాస్తవము కనుఁగొనకుండ నెల్లవారికిఁ దెల్పి యపకీర్తి పాలగువారీదినములలోఁ గొంద ఱుందురుగదా! తొందరపడఁగూడదని ధనవంతుల యల్లుఁడగుటకంటెఁ జక్కనిచుక్క యిల్లాలైనదను దానికంటె నెక్కువయానందముం బొందెను. ఇందునుగుఱించియే పెద్దలు

గీ. తగినవేషంబుఁ దనుతాన పొగడుకొనమి
నొచ్చియును గీడు పలుకమి యిచ్చి పగవ
కునికిఁ దనకెంత.....................
...................................నడవడి యొప్పఁజేయు.

అని నుడివినారుగాని దాని నెందో మహాసముద్రమువంటి చేటభారతములోఁ బడవైచిరి. నాకుఁ బద్యము పూర్తిగా రాలేదు. అన్నింటికి క్షమింపుఁడు.

నాయఁడుగా రేమైనారని యడిగెదరా! ఆయన యిక్కడిచిత్రము లన్నియుఁ గనిపెట్టుచు నింటికి వ్రాసిన యుత్తరములు గలవు. దానిలో వారిసంగతి వచ్చును చూచుకొందము.

అన్యాపదేశము

మక్కపాటి వేంకటరత్నము గారు

భ్రమరి! నీకాశ్రయంబును బ్రణయనిభృత
మమృతనిధియగు పుష్పరాజమును విడిచి
తనువు బడలంగఁ బ్రబలనై దాఘవేళ
నొంటి నెచ్చోటి కేగుచు నుంటి విపుడు.

గీ. భృంగమా! మధు వానెడి వేడ్క నీవు
మదిమదిని నన్ను గదియఁ గోరెదవు గాని
పిదప నా కగుచేటు నెమ్మదిఁ దలంచి
గుణము గ్రహియించి నను జాలిఁ గన విదేల?

గీ. హా! లతాపుత్రి! పుష్పిణివై ననీదు
ప్రాయమును విలసనము నేలపాలు గాఁగఁ
బ్రాపు నెడఁబాపి నిను గీడుపఱచి నట్టి
యదయుఁడగుసృష్టికర్త నేమనఁగలాఁడ!

గీ. నవనవవిలాససంపదల్ నవసిపోవు
మధువు చెడిపోవు బుష్పముల్ మాడిపోవు
గాని మామకమానసాకర్షణంబు
రమ్యవల్లీ! త్వదీయసౌరభము చెడదు.

గీ. ప్రణయమాధుర్య రసకదంబముల నసఁగి
స్నిగ్ధసుకుమారగతి వికసించి దెసల
సరళసౌరభములు వెదఁ జల్లుచుండు
రమ్యసుమమంజరుల నేల రాల్చు నౌర!
కాలపవమానుఁ డదియేమి కారణంబొ?

పెద్దనార్యుని యుదంతము

మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు

ప్రబంధ కవులలో గరిష్ఠుఁడని పేర్కొనఁబడు నితఁడు విశేష ప్రతిభాశాలులై వన్నెకెక్కిన యాంధ్ర మహాకవులలో నొకఁడు. శ్రీ కృష్ణదేవరాయని మనం బాకర్షించిన విద్వత్కవిరత్నములలో నితఁ డొకఁడు. తొల్లి సరస ప్రబంధకర్తల పరిగణనావసరంబున రాయల యాస్థానములోని యష్టదిగ్గజములని భాషాభిమానుల పొగడ్తగాంచిన కవిగ్రామణులలో నితఁడొకఁడు. పేక్కేల? పెక్కుబాసల నేర్చియుఁ ద్రిలింగభాషాసుధారసాస్వాదనంబున నానందపరవశుఁడై "దేశభాషలందుఁ దెలుఁగు లెస్స" యనిన కర్ణాట భూకాంతుఁడగు నాంధ్రభోజునిచే "ఆంధ్రకవితాపితామహా!" యని పిలువఁబడి సరివారిలో మెప్పువడసిన కవిశిరోమణి యితఁ డొక్కఁడే. అట్టి యీ కవితల్లజుఁడు తన జీవితకాలమంతయు నొక్క మనుచరిత్రమునకే నెచ్చపెట్టక యెన్నోకృతులు వ్రాసియుండు ననుట కల్లగాదు. కాని వానిలో నెల్ల నొక్క హరికథాసారము మాత్రము నామమాత్రమున నానంద పెట్టుచున్నది. తక్కిన వానిపేరయిన వినరాకపోవుట యాంధ్రదేశము దుర్దశయే కాని వేఱుగాదు. ఇతఁడు తనపోషక ప్రభుని చిత్తవృత్తి ననుసరించి పెక్కుసమయంబుల లెక్కకు మిాఱిన చాటుకృతులు సమయసందర్భోచితంబులు స్వభావమధురంబులుగాఁ జెప్పి యాతని మెప్పించుచు వచ్చెనఁట. వానిలోఁగూడ వాడుకలోనున్న యేవో రెండుమూఁడు దక్కఁ దక్కినవి లెక్కకు రాకపోవుటయు భాషయొక్క భాగ్యహీనతయే యనవచ్చును. ఎవరిభావము కవితాప్రతిమకు జీవమో యెవరిభాషణము భాషాంగనకు భూషణమో యెవరివ్రాత లోకంబునకుఁ జేయూఁతయో యట్టి వారిపలుకులకలిమియే వాగ్దేవికిఁ గలిమి. దానిలేమియే లేమిగదా? మృతజీవుఁడగు నీతని జీవకవిత్వము కొంత నిర్జీవమగుట చిత్రముగాని యాహంకారదూరుఁడగు నీతని చరిత్రమును దెలుప మనుచరిత్రము దోడ్పడకపోవుట చిత్రము గాదు.

వాస్తవ మరయఁ దొల్లిటివారిచరిత్ర మనఁగా వారికులగోత్ర జననీజనకాదుల నామములును వారి దినచర్యయును గాదు. ఇఁక నేమనఁ జదువరుల కానందమునో విచారమునో శాంతినో శౌర్యమునో యిహమునో పరమునో బోధించుచు హృదయంబు గరగించునట్టివారి జీవితకాలములోని ఘనకార్యములే లోకారాధ్యు లగునట్టివారి యుత్తమచర్య లపుడు గాదిపుడుగా దెపుడైనను మఱచినను మఱపునకు రాక వ్రాయకున్నను వ్రాతలై వినకున్నను వీనులవిందై శాశ్వతము లగు ననుట నిక్కము. అట్టివారుగానిచో వారి చరిత్రములు పెద్దభారతమంత గ్రంథములయినను లోకము వానినిఁ దలక్రిందిడింప్లుగానైనఁ జేయనొల్లదు. కావునఁ బెద్దనార్యుని నిజోదంతము పూర్తిగాఁ దెలియలేదని వగవఁబనిలేదు. ఆతనియావచ్చరిత్రమునకు నతని యాంధ్రకవితామహాబిరుదుమే చాలునని సంతసించి లభ్యమయినంతలో నతనిచరితముం దెలిసికొందము.

వంశనివాసాదులు

పెద్దనార్యుఁడు నందవరవంశమున జన్మించినవాఁడు. ఇందుల కీతనిగద్యములోని "నందవర పురవంశోత్తంస" యనెడు విశేషణమే ప్రమాణము. దేశమునుబట్టి వెలనాటివారు వేగినాటివారనివచ్చినట్లే వీరికి గ్రామమునుబట్టి నందవరమువారని వ్యవహారముగలిగినది. ఈనందవరము "కర్నూలుజిల్లా నంద్యాలతాలూకా బనగాలపల్లి జమీను"లోనున్నది. ఈగ్రామమును దీనింబట్టివచ్చిన పై వంశమునుగూర్చి చౌడేశ్వరీవిలాసమనునొక ప్రాచీనద్విపదకావ్యము సవిస్తరముగాఁ దెలుపుచున్నది. చౌడేశ్వరీవిలాసము శేక చాముండావిలాస మనుపేర నెవరో యతిప్రాచీనులొకసంస్కృతగ్రంథమును రచియించినట్లును దానిని, కోట నారాయణకవి తెలిఁగించినట్లును దానివలననే తెలియుచున్నది. దేవీమహిమను తెలుపు నందలికథ యిపుడు విశ్వాసపాత్రము గాకపోయినను బ్రకృతాంశమగు నందవరవంశమును గూర్చి తెలిసికొనుట కదియే యాధారమగుటచే దానినుండి సంగ్రహించి యించుక వ్రాసెదను.

పాండవవంశ వివర్ధనుండగు జనమేజయుని పుత్త్రపౌత్త్రపరంపరలో నుత్తుంగభుజుఁడను రా జొకఁడుండెను.

అతనికి నందుఁడు లేక నందనుఁ డను నొక పుత్త్రుఁ డుండెను. ఈనందునిగూర్చి లోకంబున నొకచాటుశ్లోకము విదితమై రమ్యమైన యొకచిన్నకథను దెలుపుచున్నది. చదువరుల కింపుగా నుండును గావున దాని నిం దుదాహరించెదను.

ఉత్తుంగభుజుఁడు పుత్త్రవతియగు తనధర్మపత్ని యెడ ననాదరముఁ జూపి వేశ్యాలంపటుఁడై యుండెనఁట. అట్లు కొంతకాలము చనినంత నొకవణిజుఁ డమూల్యమయిన రత్నహారమును విక్రయింపఁ దెచ్చి దానిని రాజాంతఃపురంబునకుఁ బంపెనఁట. దానింగని యారాణి మక్కువపడియు రాజు కొనియీయఁడని యెఱిఁగి తన యొద్ద రొక్కము లేమికి వగచి యక్కఱలేదని త్రిప్పి వేయుచున్నంత నామె ప్రియదాసి "అమ్మా! అమ్మ వచ్చినవస్తు వేదయిన నెంత వెలయిచ్చియైనను విలుచుట రాజకులంబున నాచారము. అట్టిచో మనసునకు నచ్చిన మణిహారము నూరక పోఁగొట్టుకొన నగునా? చేత సొమ్ము లేకున్నచోఁ గ్రయధనమున కొకయేఁడు గడువు పెట్టి యావర్తకుని మరల రమ్మనవచ్చును. ఇంతలో దేశకాలస్థితినిబట్టి యీవణిజుఁ డైనఁ జావవచ్చును. లేదా? రాజుగారిబోగముది చనిపోవచ్చును. కాదా? రాజుగారే పోవచ్చును. దానంజేసి మననందుఁడు రాజు గావచ్చును" అని సమ్మతిపఱచి యారతనాలసరము గొనిపించె నఁట. పైయర్థము గర్భితముగా నున్న శ్లోక మిది.

ఉత్తుంగభుజనాశో వా, దేశకాల గతోఽపి వా
వేశ్యావణిగ్వినాశో వా, నందో రాజా భవిష్యతి”

ఈనందుఁడు తనపేరఁ బరఁగిన పూర్వోక్తనందవరము రాజధానిగా దేశము నేలుచు నొకతఱి, దైవయోగంబున సారెసారెకు గంగాస్నాన మొనరించి వెంటనే తిరిగివచ్చునట్టి శక్తి నొసంగు మంత్రరాజము నొకయతి యుపదేశింప నతం డొక సూర్యోపరాగదివసంబున భార్యాసహితుఁడై కాసి కేగి జాహ్నవీమజ్జనాదికం బాచరించి కాలకర్మవశంబున నమ్మంత్రము బలహీనము గాఁగా విచారించుచు నత్తరుణమునఁ జాముండికాపూజ లొనర్చివచ్చు కాశీనివాసులు నాశ్వలాయనసూత్రులు శ్రీవత్సాది త్రయోదశగోత్రులు వేదశాస్త్ర పురాణాదివేత్తలు నగు నేనూఱుగురు బ్రాహ్మణులఁ గాంచి ప్రాంజలియై వారికిఁ దనదశ విన్నవింప, వారు మరల నట్టిమంత్ర ముపదేశించిరి. అందుల కతఁడు సంతసించి మణికర్ణికాఘట్టమునఁ దనరాజధానియగు నందవరమును శాశ్వతాగ్రహారముగా ధారాపూర్వకముగా వారికిఁ దానము చేసి తనపురంబున కరుదెంచెను. అంతఁ గొంతకాలంబునకుఁ గాశిలోఁ గఱవు సంభవింప నయ్యయిదు వందలయిండ్లవైదికులును దమకు ధారాదత్తమయిన నందవరమునకు వచ్చి నందరాజును సందర్శించి పూర్వదానవృత్తాంత మెఱింగించిన నతఁడు దెలిసియుఁ దెలియనియట్లు నటించి "మీకిచ్చిన దానమునకు సాక్షిని జూపెదరేని యిప్పుడు నందవరము మీకు విడిచిపెట్టెద" నని బదులు చెప్పెను. అందుల కావిప్రులు కుపితులై వెంటనే కాశికివచ్చి చౌడాంబికం గొనియాడి, యనుగ్రహించి బ్రాహ్మణీరూపమును దాల్చిన యామెను నందవరమునకుఁ దోడ్తెచ్చిరి. రాజును భయభక్తివినయంబులు ముప్పిఁగొన నిలువెడలి యెదురువచ్చి పురంబు వెలుపల నున్న యద్దేవి చరణకమలంబుల కెఱఁగి నీదర్శనలాభంబున కిట్లు పన్నితి నని విన్నవించి మన్నింప నున్నతులొనర్చి యాక్షణంబ వారికి నందవర మిచ్చి సకుటుంబముగా వారాణసికిఁ బోయి యందు నివసించె. అంత దేవియుఁ బదుమూఁడుగోత్రంబుల ధరామరులకును దగినరీతిని వృత్తులు పంచియిచ్చె. వారును జౌడేశ్వరిని గులదేవతఁగా, నారాధించుచు నంతటినుండి నందవైదికు లనఁబరఁగిరి. వారే క్రమముగ నందవరికులు నందవరీకులు నని వ్యవహరింపఁబడుచున్నారు. పైనివ్రాసిన యంశంబులకును వీరు నందవైదికులే కాక నందవరికనియోగులు గారనుటకును నాంధ్రచౌడేశ్వరీవిలాసమునుండి కొన్నిపంక్తు లిం దుదాహరించెదను.

“ఈరీతి వృత్తులు నేనూఱు సేసె,
వారిజోద్భవ వంశవార్ధిచంద్రులకుఁ
గాశికావల్లిఁ గడనుంచి యపుడు,
వాసికెక్కిరి [3] నందవైదికులనఁగ
ఆవేళ నొకవిప్రుఁ డార్వేలకులుఁడు
దుగ్గ నప్పయ వచ్చి తోడనే నిలిచి
అంబవెంబడి మీరు నరుదెంచునపుడు

---

(1) ఈదానమును దెలుపు సంస్కృత చౌడేశ్వరీ విలాసములోని శ్లోకము “విలంబినామాంకిత భవ్యవత్సరే సూర్యోపరాగే మణికర్ణికాయామ్, మహీసురేభ్య శ్శుభ మగ్రహారం నందో దదౌ నందవరం మహీశః” (2) ఈగ్రంథము 1891 లో బల్లారి న్యాట్రల్ ప్రెస్సులో ముద్రింపబడెను. (3) ఈపద మీగ్రంథమునఁ బెక్కుమాఱులు ప్రయోగింపబడినది.

వెంబడి వచ్చితి వేదాఢ్యులార !
నా కొకవృత్తిచ్చి న న్నాదరించి
మీ కులంబునఁ గల్ప మేరతోనుందు”
నని యాతఁ డీరీతి నాడువాక్యములు
విని యంతటను జూచి విప్రు లిట్లనిరి
మానక నిన్నిట్లు మాకులంబునను
గలపము గావునఁ గావలసినది
పొలమైన ధనమైనఁ బొందుగాఁ గొనుము,
మలపడఁ గులమున మఱిచేరనీము.”

నందవరమును నందవైదికులను గూర్చి పైనివ్రాసినవిషయము ధరణిమధ్యరాయ కవిప్రణీతమగు నందవైదిక చరిత్రమునఁగూడ గానవచ్చుచున్నది. విషయమొక్కటియే కావున గ్రంథవిస్తరభీతిచే నందలిపద్యములిం దుదాహరింపనైతిని. ఈనందవరికులు కాలక్రమమున నత్యభివృద్ధికి వచ్చి జీవనోపాధులు చాలక కర్నూలు మండలమందే కాక, అనంతపురము, బల్లారి, కడపమండలములలోఁగూడ విశేషముగా వ్యాపించి వేదాధ్యయనాది కర్మనిరతులు గాక జీవయాత్రకై లౌకికవృత్తి నవలంబించి యార్వేలవారికంటె హెచ్చుగా గ్రామాధికారపదముల నాక్రమించుచు వచ్చినట్లు తెలియుచున్నది. ఈమండలములలో నిప్పటికిఁగూడ నియోగివైదికభేదము వాడుకలో లేకపోవుటచేతను, ఆకాలములో నెల్లెడల గ్రామకరణములుగా నున్నయార్వేలవారు దమనామంబుల తుద నమాత్యపదము గలిపికొనుట చూచుటచేతను గ్రామకరణముల కిది బిరుదనామమని తలంచి కాఁబోలు నందవైదికులుగూడఁ గొంద ఱాకాలంబున నమాత్యపదముపయోగించికొనినట్లు కనఁబడుచున్నది. ఇందులకు మనుచరిత్రగద్యములోఁ గానవచ్చు చొక్కయామాత్య శబ్దమే నిదర్శనము. దీనింజూచి భ్రమసి కొందఱు “పెద్దనార్యుఁడు నందవరీకనియోగిబ్రాహ్మణుఁడు అని వ్రాసిరి. కాని పైనివ్రాసిన నందవైదికచరిత్రమును బట్టి యావ్రాఁత నిరాధారమని తోఁచకపోదు. ఇదియుఁగాక పెద్దన దానశాసనములలో నెల్ల నతనితండ్రి పేరు చొక్కరాజనియే యుండుటచే లేఖకు లెవరో మనుచరిత్ర గద్యములో నాతనినామమున కమాత్యపదము దగిల్చిరని యూహింపవలసివచ్చుచున్నది. అట్లుగాక, పెద్దనయే వ్రాసియుండునని యూహించుట సరియైనదే యైనను, దనతండ్రి గ్రామకరణమగుటచే నతఁ డట్లువ్రాసియుండును.

కాని, యమాత్యపదము నియోగిత్వమున రూఢమనియుఁ దాము నియోగులమనియుఁ దెలిపికొనుటకుఁ బెద్దన యుపయోగింపలేదని విశ్వసింపవచ్చును. ఈవిషయముంగూర్చి యనంతపురమండలములోని నందవరికులను గొందఱి నడుగఁగా, వారు “మాపూర్వులు చిరకాలముగా లౌకికవృత్తి నవలంబించి జీవించుచు వచ్చుటచే మేము లౌకికులమని మాలోఁ గొందఱు చెప్పెదరుగాని తొలుత మేము నందవైదికులమే మాదేశములో నార్వేలవారికి మాత్రమే కాక మాకు నియోగులనెడి వ్యవహార మెన్నఁడును లే”దని చెప్పిరి. [1] ఇఁక దీనింగూర్చి వ్రాయనేల ?

పెద్దనార్యుని జన్మస్థానముఁగూర్చి సరియైన యాధారమేదియుఁ గానరాదు. “బల్లారిప్రాంతమందలిదూపాడుపరగణాలోని దోరాలగ్రామ మీతని జన్మస్థలమని కవుల చరిత్రయు, “దూపాటిసీమలోని ద్రోణాదుల’ యీతని వాసగ్రామ మని కవిజీవితమును దెల్పుచున్నవి. కాని యీరెండునుగూడ సరిగా లేవు. “దూపాడు” జాగీరుగా నున్నది. కాని ‘పరగణా, సీమ’ యనెడిపేరున లేదు. ఇది కర్నూలుమండలములో మార్కాపురముతాలూకాలోనిది కాని బల్లారిప్రాంతమందలిది గాదు. ఈదూపాడు జాగీరులో దోరణాల యనుగ్రామము గలదుగాని ‘దోరాల, ద్రోణాదుల’ యనుగ్రామములు గానరావు. దీనంగూర్చి ‘కర్నూలు మాన్యాలు’ అను గ్రంథ మిట్లుచెప్పుచున్నది.

“ప్రతాపరుద్రీయకృతి నాయకుఁడగు వీరప్రతాపరుద్రమహాదేవరాజు శ్రీశైలయాత్రకై వచ్చి యక్కడినుండి స్వదేశనిరీక్షణకుతూహలమునఁ దూర్పుగా బయలువెడలి కంబముమీఁదుగా వచ్చి గండికోట దర్శించి పదపడి కొచ్చెర్లకోటకు విచ్చేసి తత్ప్రాంతమందలి యడవిని ఛేదింపఁజేయ, నందు ‘దూపాడు’ అనెడి చిన్నపల్లె యొకటి గానవచ్చె ప్రతాపరుద్రుఁడు దాని నొకపెద్దగ్రామముగా నొనర్చి యందుఁ జుట్టుపట్టుల నున్నకొన్ని గ్రామములను చేర్చి దూపాడుజాగీ రనుపేరుపెట్టి దాని ననుమకొండనివాసియగు శ్రీనాథరాజునకు నొసంగెను.

---

(1) నందవరము గ్రామకరణము వెంకటసుబ్బయ్యగారుగూడ దమగ్రామములో నున్నశాసనాదులంబట్టి కూడ ‘నందవరీకులు వేదాది విద్యలు నేర్చినవారు. వైదికులు. వీరు యుధిష్ఠిరశకము ౩౦౧౭ లో నందవరాగ్రహారమునకు వచ్చిరి.’ అని, 29-9-1917 నాఁటొక జాబువ్రాసిరి.

అది యిపుడు కర్నూలుజిల్లా మార్కాపురముతాలూకాలో నున్నది.

ఈదూపాడుజాగీరులోని[1] 'దోరణాల' గ్రామముమన కవి మొదటినివాసగ్రామము. పెద్దనార్యుఁ డాశ్వలాయన సూత్రుఁడు. ఋక్శాఖీయుఁడు. వాసిష్ఠగోత్రుఁడు. ఈతని తండ్రి చొక్కరాజు. ఇతఁడు తనగోత్రమును వ్రాసికొనక పోవుటచేతను, ఇపుడున్నకొంద అల్లసానివారు శ్రీవత్స గోత్రులగుటచేతను, బెద్దనార్యునిది శ్రీవత్సగోత మని భ్రాంతిగలుగవచ్చునుగాని యితఁడు వ్రాయించినకరాచి సీమలోని యన్నూరుశాసనము[2]నుబట్టి యితఁడు వాసిష్ఠగోత్రుఁ డయినట్లు తెలియుచున్నది.

తక్కిన యీకవివృత్తాంతమును, కృతివిమర్శనమును గవులచరిత్రమువలన దెలియుచున్నవి గావున వాని నిందుఁ దెలుపఁ బనిలేదు. కాని యొక్కయంశమును గూర్చి మాత్రము తెలుపవలసియున్నది.

“అచటఁ బుట్టిన చిగురుకొమ్మైనఁ జేవ.”

అనుపద్యమందలి చిగురుశబ్దమునకు వ్యాఖ్యాతలు గూడఁ బ్రమాదవశంబున నేదేదో యర్థమువ్రాసిరి. దత్తమండలములలో “చిగురుచెట్టు” అనియొకచెట్టు గలదు. దానికిఁ జేవగలుగుట దుర్లభము. అది వంటకట్టెలకు మాత్రమే తఱచుగా నాదేశమున నుపయోగింపఁబడును. పెద్దన యామండలములోనివాఁ డగుటచే దీనిని మనసులో నుంచుకొని యాపురమునఁ బుట్టినచిగురుచెట్టుకొమ్మగూడఁ జేవగలిగియుండు ననెడిభావమును దెలుపుటకై చిగురుకొమ్మ యని ప్రయోగించెను. ఇపు డచ్చటివారు దానిని సిగిరిచెట్టని వాడుదురు. ఇక నిట్టి ప్రయోగములు కొన్ని గలవు. వానిని మఱియొకప్పుడు వివరింతును.

నే ననంతపురములో నున్నపుడు పెద్దనార్యునిపై వృత్తాంతము వినియున్నాను. విన్నసంగతి ప్రకటింపక పోనేల యని యిపుడు ప్రకటించితిని. మఱియు నిప్పటి కొందఱు నన్నయార్యుఁడు నియోగి యనిసాధించుటకై ప్రయత్నించుచున్నట్లుగాఁ బెద్దనార్యుఁడు వైదికుఁడని సాధించుటకై యిది వ్రాసినదిగాదు. నా కట్టిభేద మిసుమంతయు లేదు. అట్లు సాధించుటవలన నాకుగాని యితరులకుఁగాని కలుగులాభము లేదు. క్రొత్తకథ. కొంచెము చిత్రముగానున్నదిగదా యని ప్రకటించితిని. ఇదే నా మనవి.

---

(1) 'అల్లసానిపెద్దన్నగారు దోరణాలకాపురస్తులు' అని దోరణాలగ్రామకరణము వెల్దండ నరసయ్యగారు 28-9-1917 తేదిని నాకొకజాబు వ్రాసిరి. దానిని పెద్ద ఆర్వీడుగ్రామములోని వెంకటకృష్ణయ్యగారు బలపఱచిరి. (2) ఈశాసనము 633, బి. 1915. ఎపిగ్రాఫికల్ రిపోర్టు, 1916, మదరాసులో నున్నది.

తామర తైలము

రాజా రాణి గల చక్కని డబ్బీ 1 కి అణాలు 6 మాత్రమే

నెం. 6, తంబుశెట్టి వీధి, మద్రాసు   అమృతాంజనం డిపో,   నెం. 109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి

తిక్కనసోమయాజిస్తుతి

పొన్నలూరి సూర్యనారాయణశర్మ గారు

నరులెల్లన్ నుతియింత్రు తిక్కనకవీంద్రా! నిన్నిలన్ "నానృషిః
కురుతే కావ్య" మటంచు; సత్య మది; నీకుం గల్గె మార్గంబు
స్వర్గరసాధోభువనంబులందుఁ; బరివారం బెన్న నందందు స్థా
వరముల్ జంగమముల్; త్వదీయమగు నైశ్వర్యంబు సామాన్యమే?
శా. సర్గంబు ప్రళయంబు లెన్ని సనినన్ శాంతిం బ్రసాదించు నీ
మార్గంబుల్ గడు శాశ్వతంబు లయి నైర్మల్యంబుతో నొప్పెడున్
దుర్గంబుల్ సరసుల్ వనుల్ దరువు లెందున్ బ్రాణులుం గల్గి నీ
సర్గంబుల్ ప్రళయంబులం జెడవు విశ్వాతీతవైజ్ఞానికా! ౨

సీ. అంతరిక్షమున గాఢాంధకారముతోడ
నీలమేఘంబులు ప్రేలుచుండఁ
దెరనుండి వెలువడు తెలివవేసములట్లు
సౌదామినులు మింట సౌరుసేయఁ
బ్రబలివీచెడు సమీరణతరంగములందు
నాసార మందందు నలమికొనఁగఁ
బొదలతోఁ దరులతోఁ బుడమియంతయు సమ
స్థితినున్నయట్లుగాఁ జెలువు మెఱయ
నడచు నభిసారికలును హంతకులుఁ బురము
వెడలుచుండియుఁ బురికిని నడచుచుండి
చోరులును నిన్నుఁ గానఁగా నేరరనిన
నీనిగూఢత నెంత వర్ణింతు సుకవి! ౩

సీ. గిరిశృంగములనుండి పరువిడు సెలయేళ్ల
లీలారవంబు లాలింతు వీవు;
అంబుజముకుళంబులందు డాఁగిన భృంగ
సంతానగాన మాలింతు వీవు;
కాననంబుల హంసక శ్రేణి యొనరించు
వింతరహస్య మాలింతు వీవు;
అంతఃపురమునందు యౌవతయువతుల
లీలోక్తులెల్ల నాలింతువీవు;
వేయిపల్కు లిఁకేల? యీవిశ్వమందు
నీదుచెవిఁ జేరనట్టిది లేదుసుమ్ము;
సకలలోకంబులందలి సకలవిషయ
సంతతులు నీశ్రవణకుహరాంతికములు. ౪

సీ. స్థావరజఙ్గమాత్మకవిశ్వమును లోన
వెలి జూడఁగల్గు నీవీక్షణములు;
చూడ్కికి మదికిని జొరరాని పదమందుఁ
బరిసర్పితములు నీపదతలములు;
సకలలోకములకుఁ జైతన్య మొదవించి
విలసింపఁజేయు నీ పలుకుగములు
నవరసంబులయందు నవనవరీతులఁ
బచరించుచుండు నీభావగతులు;
బళిర కవిచంద్ర! విబుధసంభావనీయ!
నీదులీలలు వర్ణింప నేర్పుగలదె?
నీదుకావ్యామృతాబ్ధిలో నిరుపమాన
మోదమున మున్గితేలెడిబుధులకెల్ల. ౫

సీ. భర్గజటాజూటపరినిర్గళద్గాంగ
ఝరముతోఁ దులఁదూఁగు సరసధార
వాణీకరాబ్జుల వ్యారూఢవీణాని
నాదంబుఁ బురుడించు నవ్యగీతి
యమృతపారావారహారి సారాభంగ
భంగశీకరపాకభవ్యసుఖము
కలికిమిన్నల యపాఙ్గప్రసారములట్లు
లలితమోహనరచనలబెడంగు
నీదుకావ్యంబుఁ బఠియింప నిశ్చయముగ
తెలియు నెవ్వానికైన నెవ్వేళనైన
నీవలనఁగాదె కవితయు నిల్చియుండె;
నవరససరోజహంస తిక్కకవివతంస! ౬

చ. ప్రకృతికి జీవితంబునకు బంగమువైచెడు జీవితంబునన్
వికృతియొకింత గల్గినను వీడ్వడఁజేయక దానితోడనే
ప్రకృతిని మార్చుచుండెదవు భావము సర్వము సర్వవేళలన్,
సుకముగ నుండునట్లెదురు సూచుచునుండెదు తిక్కకవీశ్వరా!

చ. కులికెడునట్లు, తాపమునఁ గుంతనమొందెడునట్లు, భీతిచేఁ
దలఁకెడునట్లు, మోదమునఁ దార్కొనునట్లు, హిమానిఁగంపనం
బులఁజనినట్లు, నిర్వికృతిపూర్ణత నొప్పినయట్లు దోఁచు నీ
విలసితనవ్యకావ్యములు వేడుకమైఁ బఠియించుచుండఁగన్. ౭

మ. కవియైపుట్టుటయబ్ర; మందు బుధుఁడై కావ్యం బొనర్పంగ విం
త విశేషంబగు; నందునన్ సకలహృద్యస్థేమచాతుర్యతా
వివిధత్వంబునఁ గైతసెప్ప టరుదౌ విశ్వంభరన్; గోవిద
స్తవనీయోన్నతకావ్య! నిన్నుఁ బురుడించంజాల రెవ్వారలున్. ౮

ఆత్మిక శక్తులు

ఆర్య సుఖదేవ వర్మ గారు

గీ. తాను వసియింపఁ బ్రేమతో దైవమిడిన, మందిరమ్మగు దేహమ్మునందు నుండు
యంత్రముల గూర్చి యెఱుఁగని యజ్ఞుఁడెట్లు, కడుసుఖమ్ముగ వసియింపఁగలఁడు మనస.

మన కెన్ని శక్తులుగలవు? వాని నెట్లు వికాసమునకు దేవచ్చును? అను నీ విషయముల మానవుఁడే విచారింపఁగలఁడు. కావున నీ మానవజన్మ మన్నిఁటి కంటె నుత్తమోత్తమము. గనుక నెవఁడు తన దైనిక జీవనక్రమమును బట్టి తనశక్తుల వికాసమును, క్షీణతయుఁ గనుఁగొనఁజాలఁడో, యట్టివాఁడు తన యోగ్యత నెంత మాత్ర మభివృద్ధిపఱచుకొనఁ జాలఁడనుట నిర్వివాదాంశము. ఏవర్తకుఁడు తనవ్యాపార వ్యవహారములకు సంబంధించు లెక్కలను ప్రతిదినము జూడక, లాభమును సంపాదించు నుపాయముల నన్వేషింపకుండునో, యట్టివాఁడు దివాలా తీయుటకుఁ జాలకాలము పట్టదనుట నిక్కముగదా. ఏరాజు తనరాజ్యము నుత్తమ మార్గమున శాసింపక, తన చతురంగ బలమును వృద్ధిపఱచు నుపాయముల వెదుకఁడో, అట్టివానిశక్తి క్షీణించి రాజ్యము చెల్లాచెదరై పోవుననుట నిర్వివాదాంశము. ఈవిషయమే ప్రతివ్యక్తికిఁ గూడఁ నన్వయించుచున్నది. కాఁబట్టి, ప్రతిమనుష్యుఁడు తనసమస్త శక్తులనిశ్చిత జ్ఞానమును, వికాస మార్గమును పోషక శక్తులను, ఘాతకశక్తులను, ఇంద్రియములను స్వాధీనపఱచు కొను సాధనాంతరములను ముఖ్యముగా దెలిసి కొనవలసియున్నది.

వీనిని విచారించుటకుఁ బూర్వము మన శక్తుల స్వరూప విజ్ఞానమును దెలిసికొను టత్యంతావశ్యకము. మనలోపల రెండు విధములైన శక్తులుగలవు. వానిలో మొదటిది- ఆత్మికశక్తి. రెండవది - ప్రాకృతిక శక్తి. ఈ యాత్మిక శక్తి ప్రాకృతిక శక్తితోఁ జేరి తన ప్రభావమును వెల్లడిచేయుచుండును. ప్రతియవయవమున దూరి జరుగవలసిన కార్యముల నెల్ల జేయుచున్న మన యాత్మికశక్తి కెంత పరిమాణము గలదో, విచారింపవలసియున్నది. సామాన్య దృష్టితో వివేచన చేసితిమేని మన శక్తి కడు నల్పమనియు, దీర్ఘముగ నాలోచించితిమేని ఆశక్తియే యపారమై యున్నదని విస్పష్టమగుచుండును. ఉదాహరణమున కొక గోధుమగింజను పరీక్షింతము. దీనిలో నిమిడి యుండెడు శక్తిని బరిశీలింపుఁడు. ఈ గోధుమగింజను యోగ్యమైన భూమిలోనాటి, యుత్తమమైన యెరువును వేసి, కావలసినంత నీరును భద్రముగ రక్షించితిమేని, యొకసంవత్సరములోపల నా విత్తనము వలన రమారమి 200 విత్తనములను బడయఁగలము. ఈ రెండు వందల విత్తనములను మరల వెదజల్లితిమేని, యొక్కొక్క దానికి రెండువందల విత్తనములు చొప్పున పండగలవు. ఇవ్విధముగ నేడెనిమిది సంవత్సరములు చేసితిమేని, కోటాన కోటి విత్తనములు సమకూరగలవు.

పాఠకులారా! చూచితిరా! ఒకగోధుమగింజలో నెంతటి యపారమైన శక్తిగలదు. ఈ శక్తి యొక్కొక్కబీజమందు విద్యమానమైయున్నది. ఒకబీజమందొక వృక్షమును మాత్ర ముద్భవించు శక్తియేగాక యనేక వృక్షములను బుట్టించునట్టి యపారమైన శక్తిగలదు. ఒక్కొక్క బిజమందెంతటి శక్తి నింపబడి యున్నదో, యూహింప శక్యమా? ఎవని యగాధమగు శక్తిసామర్థ్యముచే నీబీజముత్పన్నమై యున్నదో, అట్టివాని శక్తిసామర్థ్యము లెంతయగాధములై యున్నవో, యూహింప మఱెంత దుస్సాధ్యముగదా! ఇఁక మన బీజరూపమగు వీర్యమును గుఱించి యాలోచింతము. ఒకవీర్యపు బిందువుచే మానవశరీర మేర్పడుచున్నది. ఇంతటి గొప్ప శక్తి యావీర్యపు బిందువునందు గలదుగదా. ఎవరు స్థిరవీర్యులో, ఋతుగాములో, అట్టిదంపతులకు సంతానము తప్పక లభించును. తద్విరుద్ధముగ ప్రవర్తించువారి వీర్యము వ్యర్థమగుటయే గాక, భావిసంతానోత్పత్తి బీజములు సయితము నశించి పోవును. సారాంశ మేమన:— ఒక విత్తనమున కెంతటి శక్తిగలదో, అట్లే వీర్యపు బిందువునం

Swarajya Flag Bearers after Nagpur Victory



స్వరాజ్య తాకయోధులు, నాగపురము విజయానంతరము

Procession of the National Flag, Nagpur



నాగపూరు స్వరాజ్యపతాకసంరంభము

దద్భుతమగు మానవసృష్టి బీజములు దాగియున్నవి. పాఠకులారా! చూచితిరా! వీర్యపు బిందువులోని యపార శక్తిసామర్థ్యమును! ఈరహస్యమును మన పూర్వ ఋషులు చక్కగా దెలిసియుండుటం జేసిమన క్షేమమునకు సంబంధించు నట్టి ఋతుధర్మములను (అనఁగా గృహస్థాశ్రమ మందుండు నప్పటికిని నింద్రియ లోలుఁడు గాక ఋతుగామియై యుండు నట్టి సూత్రములు.) శాస్త్రములందు వ్రాసిపెట్టియున్నారు. ఈయింద్రియనిగ్రహమునకై మనపూర్వులు యోగాభ్యాసాది ప్రయోగములను సాధించి, తన్మూలమున అద్భుతమగు నింద్రియ వికాసమును బడసిన శ్రీకృష్ణాదుల సచ్చరిత్రములే తార్కాణములై యున్నవి. చదువరులారా! ఇంద్రియ నిగ్రహపు మహిమ నింకనైన గ్రహింపగల్గితిరా! లేదా! ఇట్టి మహత్తరమగు శక్తిని పాడుచేయువారి నేతరగతిలోఁ జేర్చవలయునో, మీరలే యూహించుకొనుఁడు. ఎప్పుడు మానవుఁడు తన సుప్తశక్తులను వికాసపఱచునో, అప్పుడే వాని వికాసక్షేత్ర మపారమై యుండును. దీనికి, నియమానుకూల్యమైన యాచరణమే మూలసాధనమై యున్నది. ఆనియమములవలన హాని గల్గుటయే గాక, వానిశక్తులు గూడ వికసింపవు. ఈ జ్ఞానకర్మేంద్రియముల విలక్షణమగు శక్తిని విచారించుచు మానవుఁ డాశ్చర్య సముద్రమున మునుగుచున్నాడు. కావుననే, గీతయ దిట్లు చెప్పఁబడియున్నది, "ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన మాశ్చర్యవ ద్వదతి తథైవ చాన్యః; ఆశ్చర్యవచ్చై వ మన్యః శృణోతి శ్రుత్వా ప్యేనం వేదన చైవ". గీత. 2. 29. అనఁగా కొందఱు దేహమును కడు నాశ్చర్యకరమైన దృష్టితో విలోకించు చుందురుగాని, దాని యందలి యద్భుత శక్తులను మాత్రము కనుఁగొనలేరు. ఇంతటి విలక్షణమగు శక్తిగల నీ దేహోపయోగ మెఱింగినవారు మిక్కిలి యరుదు. చూడుఁడు. మనముఖమం దద్భుతమగు వక్తృత్వ శక్తిగలదు. ఈ వాక్శక్తి మిక్కిలి ప్రబలమైయున్నది. ఇది యొండొరుల మధ్య ప్రేమానురాగ ముత్పన్నము జేసి మైత్రిని కుదురించగలదు. లేదా, మిత్రులయందు ద్వేషాగ్నిని ప్రజ్వలింపఁ జేసి కలహములను పుట్టించగలదు. ఇంతియగాక, నేటి, దైనిక-వార- మాసికవృత్తాంత పత్రికలును, నుత్తమోత్తమములైన గ్రంథరాజములును, వక్తృత్వాదిసమస్తములును శబ్దసృష్టియొక్క యావిష్కారములై యున్నవి. మానవుని శక్తి శబ్దరూపమున నొకచోట సమకూరు చున్నది. ఇది యొకానొకప్పుడైనను మిక్కిలి యుపయోగకరమై యుండగలదు. ప్రతియొకఁడును మాట్లాడుచుండునుగాని, శబ్దములద్వారా వెలువడుచుండు నట్టి తనశక్తి నెఱుంగు వాఁడు మిక్కిలి యరుదు గదా! వాక్శక్తిని వ్యర్థముచేయకూడదను భావ మెఱింగిన మనపూర్వఋషులు మౌనముదాల్చి మునివర్యులై యుండిరి. గనుకనే వారు పలికిన ప్రతిపలుకు వేదవాక్యమైయుండెను. అయితే, నేఁడు శబ్దవృష్టి గురియుచుండినను, వాని ప్రభావమెంత మాత్రమును గానరాదు. కారణమేమి? ఆవాక్శక్తియందు సంయమ శక్తి బొత్తిగా లేదనుటయే. ఇక చెవిలోని శ్రవణశక్తిని విచారింతము. ఇదిగొప్పది. దీనివలననే శిష్యుడు గురువులనుండి విద్యను గ్రహించగలఁడు. అదిహృదయమున జేరి తన ప్రభావము స్థిరపఱచును. సుసంస్కారమునవలనఁ నతఁడు యోగ్యుఁడై శ్రేష్ఠుఁడగును. కుసంస్కారమువలన చెడిపోవును. కనుక, కర్ణేంద్రియముల శక్తిగూడ మిక్కిలి ప్రబలమైయున్నది. ఇవ్విధముగనే, నాసికయందలి ప్రాణశక్తి జీవనమొసఁగు చున్నది. నేత్రములలోని దర్శనశక్తి సృష్టిదర్శనమును జేయించుచున్నది. ఇట్లు నానావిధములైన ఇంద్రియముల శక్తులు వేర్వేరు విధముగ తమ యద్భుతశక్తులను ప్రకటించుచున్నవి. సజ్జనులారా! ఇట్టి గొప్పశక్తులు మనరోమరోమములందు సయితము నిండియున్నవి. కాఁబట్టి ప్రతివారును ధర్మానుకూల్యముగ ప్రవర్తించి, తమయం దిమిడియుండు నద్భుత శక్తులను వికాసపఱచి, యౌన్నత్యమును బడసి కృతకృత్యులగుదురు గాక!

శ్రీ కృష్ణదేవరాయలు

జంధ్యాల వేంకటశివకవులు

రక్షించె నెవ్వఁ డార్తత్రాత యగుటచే, శరణొందు దుర్బలసమితి నెల్ల
శిక్షించె నెవ్వఁ డక్షీణబలుండౌట, సాధుబాధకులైన శాత్రవులను
పోషించె నెవ్వఁ డమోఘకృపుండౌట, దైన్యంబువాపి బీదలగు జనుల
భూషించె నెవఁడు మనీషివరుండౌట, దిగ్దంతులైన సుధీనిధులను
అట్టి రాజాధిరాజవిఖ్యాతబిరుదుఁ, డనుపమగుణాంబురాశి మహామహుండు
ఆంధ్రకవితాయుతుండు విద్యాధికుండు, భూమిపాలుండు కృష్ణరాట్పుంగవుండు.

సీ. నావాడ ముఖదేశనాథులు కప్పమ్ము, లను గొంచు ద్వారమ్ములను వసింప
గేయప్రబంధఫక్కిని వందిమాగధుల్, జయబిరుదావళుల్ సదువుచుండ
నష్టదిగ్గజములైనట్టి పెద్దనముఖ, కవివరుల్ కృతులఁ గాన్కలను నొసఁగ
నిరుప్రక్కలను నన్నె నింపుచుఁ గత్తుల, చేఁబూను భటుల సుశ్రీ చెలంగ
గీ. సకలరాజన్యమస్తకస్థగితపద్మ, రాగమణికాంతిపుంజనీరాజితాంఘ్రి
జలజుఁడై సింహపీఠిని కొలువుదీర్చు, కృష్ణరాయలప్రాభవ మెన్నఁ దరమె?

మ. ఉదయాహార్యము ముట్టడించె, నటుపై నోహో యనన్ గొండవీ
టిఁ దగన్ బట్టికొనెన్, బదంపడిని దాడిం జమ్మిలోయాఖ్య, నా
పిదపన్ గొట్నము, బొట్టునూరు, నటుపై వేగన్ హరించెన్ జయా
స్పదుఁడై మీఱినకృష్ణరాయల కిలన్ సా టెవ్వరంచున్ మదిన్. (?)

చ. అల సురభాషఁ బ్రోచెను మహామహుఁడై యలరారుభోజుఁ డ
ట్టుల మనతెల్గుబాసను గడుంగడుఁ బ్రోచెను, విద్దెలోనఁ బె
ద్దలయిన పెద్దనాదులను దద్దయుఁ దన్పుచుఁ గృష్ణదేవరా
యల కెనరారు లోకమున నంచు జనుల్ గొనియాడ నిచ్చలున్.

శా. ఏలోకమ్మున నున్నవాఁడొ మృతుఁడై యీయాంధ్ర దుఃఖమ్ముఁ దా
నాలోచింపక యే సమస్తకకుబబ్జాస్యాశిరోదేశస
ల్లీలాకల్పితమాత్తికాయితయశోలీనస్వరూపమ్ముచే
నీలోకమ్మున నున్నవాఁ డనుచు నూహింపుండు చేతమ్మునన్.

ఆంధ్రసారస్వతము - హాస్యరసము

ఆండ్ర - శేషగిరిరావుగారు

నవ్వు జనింపఁ జేయునది హాస్యము. అది ఆనందప్రదము. ఆనందమారోగ్యదాయకము. హాస్యము నవరసములలో నొకటి. అపారమగు ఆంధ్రసారస్వతమున హాస్యరసము చాలఁగొలఁది. మృగ్యమని చెప్పుటకూడ సాహసముకాదేమో! శృంగారరస మేమిపుణ్యమొనరించెనో కాని ఆంధ్రకవిపుంగవులచే నదిగన్న మన్ననలో సహస్రాంశమైన మిగిలినరసములు నోఁచియుండలేదు. మనసారస్వతమున నున్నంత పిచ్చిగాఁ బచ్చిగా సుకుమారశృంగారప్రబంధములు మఱియేసారస్వతమున నుండవు. ముచ్చటకుఁగాని మచ్చునకుఁగాని కన్నుపొడుచుకొని చూచెద మన్నను ఆంధ్రవాఙ్మయమున కేవలహాస్యరసప్రధానమైన గ్రంథమొక్కటియుఁ బ్రబంధయుగమందుఁ బొడసూపలేదు. ఆంధ్రకవితల్లజుల కెల్లరకు శృంగారరసప్రవంతిలో 'మునుఁగానాం, తేలానాం' తో సరిపోయినది. పుణ్యకాలము కాస్తయు-చిల్లపెంకులలోఁ జింతామణు లన్వేషింప దొరకొనినట్లు ఆంధ్రప్రబంధములం దౌషధప్రాయముగనైన హాస్యరస ముపలబ్ధమగు నేమో తడుముల్లాడుదము.

భారతము నవరససంపోషిత మని కదా పండితనిర్వచనము. అట్టి భారతమునందుసయితము గాలించిచూచిననే ఒక్కటిరెండుతావుల తప్పిజాటి హాస్యముండినట్లు గుర్తింపనగును. ప్రథమాంధ్రమహాకవి యగు నన్నయభట్టారకుఁడు హృద్యమగుహాస్య మక్కడక్కడ చిలుకరించియున్నాఁడు. ఈతనిహాస్యము చదివినవెంటనే మనమునకుఁ దట్టి, కడుపు చెక్కలుచేయునంత అతిగాక సరళమును సరసమునునై మందహాసజనకముగా నుండును. 'నలుని తిలకించితిరా?' యని సార్థవాహులను దమయంతి ప్రశ్నింపఁగా వారు:—

క. నలుఁ గాన మివ్వనంబున
గల వెప్పుడు కాంతు ముగ్రకరులను సింహం
బుల బుభుక్షంబుల నిదిమ
ర్త్యుల కవిషయ మాతపంబు దూఱదు దీనిన్. —అరణ్యపర్వము.

అని చెప్పి రనుటలో నెంతటి చమత్కారహాస్యము! అర్జునుఁడు ద్రుపదుని గట్టి తనకాళ్ల ముందర నుంచ, ద్రోణుఁడు మహారాజుం గాంచి.

క. వీరెవ్వరయ్యా, ద్రుపదమ
హారాజులె? యిట్లుకృపణు లయి పట్టువడన్
వీరికి వల సెనె? యహహా! మ
హారాజ్యమదాంధకార మదివా సెనొకో! —ఆదిపర్వము.

అని మొగము తగులనైచినట్లు చేసినదెప్పిపొడుపులు చదువరుల కెంతయైన ఆహ్లాదము సంపాదించును.

కవిబ్రహ్మ యగు తిక్కనసోమయాజి హాస్యరసపరిపోషణము లెస్సగాఁ జేయలేదని నాతలంపు. ఉత్తరగోగ్రహణవర్ణనాసందర్భమున హాస్యరసప్రయోగమున కెంతయేని అవకాశము కలదు. కాని యీఘట్టమున ఏకవియు నిజమైనహాస్య ముపయోగింపనేరఁడు. ఎట్లందురా? ఉత్తరుఁడు పిఱికిపంద. ఆతనివచనములు సొఱకాయ కోఁతలని చదువరులకు విదితము. అట్లగుటనే పాఠకులమనములు హాస్యమునకై తలుమఁబడవు. నాచనసోమనాథుఁడు సరసహాస్యప్రయోగమున దిట్ట. నారదునకుఁ 'గయ్యమన్న సంభావనఁ గన్నరీతి' నుండునని వర్ణించియున్నాఁడు. ఇట్టి తేలికహాస్యము మనగ్రంథములందుండుట అరుదు. ఈయుగపువాఁడే యగు గౌరనమంత్రి-'హరిశ్చంద్రోపాఖ్యానమందలి కాలకౌశికవీరబాహువర్ణనలో మనోరంజకమగు హాస్యము కలదు.

ఈనాఁటి కవులలో శ్రీనాథుఁడు మేలుచేయి హాస్యరసప్రయోగమునకు. జామాతయగు శివునిపైఁ గోపము పెట్టి యాతని విశేషగుణములను హిమవంతుఁ డెట్లుగాఁ దీసికొనెనో చమత్కారముగా వర్ణింపఁబడినది పరీక్షింపుఁడు.

సీ. తలమీఁది చదలేటి దరిమీలఁ దిన జేరు
కొంగలు చెలఁగి కొంగొంగు రనఁగ
మెడఁదన్ను పునుకల నిడుపేరు లొండొంటిఁ
బొరిఁబొరిఁ దాఁకి బొన్బొణుగు రనఁగఁ
గట్టినపులితోలు కడకొంగు సోఁకి యాఁ
బోతుతత్తడి చిట్టుబుట్టు మనఁగఁ
గడియంపుఁబాములు కకపాలలో నున్న
భూతి మైఁజిలికిన బుస్సు రనఁగఁ
తే. దమ్మిపూఁజూలి పునుకకంచమ్ము సాఁచి
దిట్టతనమున బిచ్చము 'దేహి' యనుచు
వాడవాడల భిక్షించు వాఁడుగాని
యిట్టిదివ్యాన్నములు మెచ్చునే శివుండు.

హరవిలాసము.

విసువుచేఁ గల్గిన ఈవిరోధభావములు పాఠకుల కెంతయైన నవ్వుబుట్టింపఁజేయును. వడ్డనసమయమందు జరిగిన ఈ చమత్కారమును జూడుఁడు:—

తే. ఓమె యేమె యిదేమేమె లేమ యేమె
మేఘపుష్పంబు దేవంచు మేలమాడ
మేమె మేమేలు దలచయ్యో మేలు మేలు
'మేఁక మేఁక'న సభవారు మిగుల నగిరి.'— శృంగారనైషధము.

శ్రీనాథునిది రుచికరమగుహాస్యము. సరళహాస్యరసప్రయోగమున శ్రీనాథుఁడు చతురుఁడు. ఈతని గ్రంథములందు హాస్యము చిప్పిలుపద్యములు తఱచు. చాటువులందును చక్కనిహాస్యము సవదరించి యున్నాఁడు. భారతిమంపలి ఉత్తరకుమార ప్రజ్ఞలు తిలకించి- అనుకరించి-పల్నాటివీరచరిత్రమునందు శ్రీనాథుఁడు తంబళకొమ్మయ్య డచ్చీలు చూపించినాఁడు. కాని యవి శ్రీనాథునకు హాస్యరసప్రయోగకుశలత్వమునం దావగింజంతయు అధికకీర్తిగౌరవములు దేనేరవు సరికదా మీఁదుమిక్కిలి ఆతనికున్న కుశలత్వమునే కుంచించునంత అసభ్యములుగ నున్నవి. శ్రీనాథునిదని అనుమానాస్పదమగు ప్రతీతిగల 'క్రీడాభిరామ' రూపకమందలి హాస్యము తరిచినకొలఁదిని ఆభాసపాత్రముగ నున్నది. ఏది యెటులున్నను, (గ్రుడ్డిలో మెల్ల మేలనునట్లు) చమత్కారహాస్యరసప్రయోగమునందు శ్రీనాథుఁడాంధ్ర ప్రబంధకవిసార్వభౌముఁడే. సరససరళ హాస్యమున కీతని గ్రంథములందును చాటువులందును ఉపలబ్ధములగు నన్ని ఉదాహరణములు మఱియే ఆంధ్రకవిగ్రంథములందును అనుపలభ్యము లనుట సత్యమునకుఁ గాసంతయు దూరముకాదు.

శ్రీనాథుని యనంతరమునుండి ప్రబంధములు జడవాటి ఓరీ పాతమువలె నెడతెఱిపిలేకుండ వర్షించినవి. ఈప్రబంధములందు హాస్యము 'కొత్తిమిరిప్రాయముగ' నైన లేదు. ఆంధ్రలోకమున అంధపరంపరముగా తెన్నాలి రామలింగనిగూర్చి హాస్యకథలు పెక్కుజనాదరణముపడసి విశేషవ్యాప్తిలో నున్నవి. రామలింగఁడు హాస్యకవిజాణయని జనశ్రుతియేకాని ఆతని 'పాండురంగమాహాత్మ్యము' లోఁ బ్రౌఢకవిత్వమేకాని కేవలహాస్యరసప్రధానములగు పద్యములు చత్వారము లేనివారికైనను గానరావు. దూష్యశృంగారము చిప్పిల్లు పద్యములన్నియు శ్రీనాథుని మెడఁ గట్టుట ఆంధ్రకవిపండితులకు వృద్ధాచారమైనట్లే మోటుసరసమును, ముతకహాస్యమునుగలకథలు తెన్నాలి రామలింగనికి ముడిపెట్టఁబడుచున్న వని నా నిశ్చితాభిప్రాయము. 'పాండురంగ మాహాత్మ్యము'లోని 'నిగమశర్మయెత్తుగడలు' మంచ హాసజనకములని ప్రతిపక్షులు రామలింగని వెనుకవేసికొనివచ్చి సర్దుబాటు చేయవచ్చును. హాస్యకవితాధురంధరుఁడని ఆంధ్రప్రపంచమున అపారయశముగాంచిన తెన్నాలి రామలింగనికి 'నిగమశర్మయెత్తుగడలు' పిసరంతైన యశోగౌరవము లాపాదింపవని అట్టివారికి నాచేయుథమనవి. 'నిగమశర్మ యెత్తుగడలలో' నిజమైన హాస్యము మఱుఁగుపడియే యున్నది.

ప్రౌఢకవిమల్లన 'రుక్మాంగదచరిత్ర'లో సంభావన బ్రాహ్మణులకు వికారనామము లొసంగి లక్కచరకపు హాస్యము వాడియున్నాఁడు. 'నిరంకుశోపాఖ్యాన'మను రసవత్ప్రబంధము రచించిన కందుకూరి రుద్రకవి హృదయంగమమగు హాస్యము పోషించి యున్నాఁడు:—

చ. కలశపయోధిమీఁదఁ దరఁగల్ మఱి హోయని మ్రోయ వేయుఖం
గల తలపాన్పుపాము బుసకొట్టఁగ నేగతి నిద్రచెందెదో
యలసతఁ దండ్రి! చీమ చిటు కన్నను నిద్దుర రాదు మాకు నో
బలవదరీదరీకుహర భాస్వదరీయదరీదరీహరీ!
—శతకము.

'చీమ చిటుక్కుమంటే మాకు నిద్ర రాదుగదా, అట్టిస్థితిలో క్షీరసాగరమునుండి నిరంతరము వెల్వెడలు ఉత్తుంగతరంగమాలికల హోరులో - తలపాన్పుపాము కస్సుబుస్సులలో - నీ కెట్లు సుప్తి గల్గును?. యని సందేహనివారణార్థము బాలునివలెఁ గవి విష్ణుమూర్తి నడుగుచున్నాఁడు. ఇంతటిహాస్యము అనుభవైకవేద్యమేకాని వివరించి చెప్పఁజాలము. దేవతాపరమైన యిట్టిహాస్యము నిర్వాహకమగుట సర్వజనసమ్మతము. సర్వవిధముల శ్లాఘాపాత్రమును. ఈకాలపువారగు సారంగు తమ్మయ్య చెదలువాడ మల్లయ్య అనుకవులు తమగ్రంథములందు ఉండీఉండనట్లుగా హాస్య ముపయోగించిరని చెప్పుకొని సంతోషింపవచ్చును. ఆంధ్ర ప్రబంధములందు హాస్యరసాస్వాదనమునకుఁ గడఁగుట ఏరుపిడకలలో హీరమణు లారయుటే.

'అసలే సోమిదమ్మ,అందులో వేవిళ్ల'నినట్లు, ఇంతవఱకు నంజుకొనుటకైన చాలీచాలనట్లుగా నున్న హాస్యరసమునకు మఱియొక రోగము తగిలినది. పచ్చిబూతులే హాస్యరసపరిపోషణమునకు ముఖ్యపరికరము లను దురభిప్రాయము ఈనాఁటి ఆంధ్రకవులలోఁ బ్రాపువాటినది. చంద్రరేఖావిలాపము, కవిచౌడప్ప, వేణుగోపాల, రామలింగేశశతకములు చవిఁజూచిన వారలకుఁ బైవిషయ మనుభవయుక్తమగును. కుంటికిఁ గూనతోడైనట్లు రానురాను బూతులు హాస్యరసంపోషణమునకు అవశ్యపరికరము లని దురభిప్రాయపడుటయటుండ వానిని సుగుణములుగాఁ గూడఁ బరిగణించిరి. అట్లునట్లనే జగ్గకవి 'బూతులకా బూర్ణుఁడ' వని కృతిపతి తన్నుగ్గడించిన ట్లాడంబరముగాఁ జంద్రరేఖావిలాపమునఁ జెప్పికొన్నాఁడు. బూతులయుంగ యగు నాకావ్యనాటకములందు హాస్యనిర్వహణమునకై విదూషకుఁడను ప్రత్యేకపాత్ర ననుసంధించుట.

ఇఁక చాటుధారల నెత్తికొందము. తెలుఁగు చాటువులలో సాత్త్వికమును, సరసమును, సరళమును- నగు హాస్యము చిలికి చిమ్ము పద్యరత్నములు పరశ్శతములుగా నున్నవి. ఈక్రిందిచాటుధార నారయుఁడు.

క. మీరుం బోగ ద్రాగుదురా!
వారిజభవ! వామదేవ! వైకుంఠ హరీ!
ఓరీనారద! వినురా
యీరేడుజగంబులందు నిది ముఖ్యమురా!

'మీరుగూడఁ బోగ త్రాగుదురా?' యని నారదులవారు బ్రహ్మవిష్ణుమహేశ్వరులను బ్రశ్నించినాఁడట. బ్రహ్మమానసపుత్రుఁడు సృష్టిస్థితిలయకారులను నెంతటి ఉత్కృష్టవిషయమును

గూర్చి పృచ్ఛించినాఁడు! వా రాతనితో 'ఈరేడుజగములలోఁ బోగాకు ముఖ్యమనిరఁట. ఆహా! ఎట్టి చమత్కారహాస్యము. హాస్యరసమున కవధియో యనిపించుచున్న దీపద్యము. అసలుకుమించిన కొసరుఁ దినుసకందమునుఁ గనుఁగొనుఁడు. శివుఁ డద్రిశయనించుటకు, విష్ణువు శేషశాయియగుటకు, రవిచంద్రులు మింట నుంటకుఁ, గారణము మీకుఁ దెలియునా? తెలియకున్న ఈపద్యము చదివి తెలిసికొనుఁడు బాగుపడియెదరు.

క. శివుఁ డద్రిని శయనించుట
రవిచంద్రులు మింటనుంట రాజీవాక్షుం
డవిరళముగ శేషునిపైఁ
బవళించుట నల్లి బాధ పడలేక సుమీ!!

మర్యాదకు మఱియొకటి చిత్తగింపుఁడు. చాకలివానిపైఁ జమత్కారముగాఁ జెప్పఁబడిన దీ దిగువగీతము.

ఆ. వె. చాఁకివానితోడ జగడాలు పడలేక
సిరి గలాఁడు పట్టుచీర గట్టె
శివుఁడు తోలుగప్పె సీ యని మది రోసి
భైరవుండు చీర పాఱవైచె.

బూతులమాట పఱచితిమేని చంద్రరేఖావిలాపము నిజముగా హాస్యరసప్రబంధరాజము. ఇందలి హాస్యము చాలవఱకు సంఘదురాచారతిరస్కారప్రతిపాదకము. ఈర్ష్యచేతనే యనుకొనుఁడు జగ్గకవి యీగ్రంథము రచియించినది. ఎట్లైననేమి దీనిని వెల్వరించి ఆంధ్రసారస్వతమున నూతనమార్గగామియైనాఁడీతఁడు. అనుకరణమునకవులకు గోణముకట్టుటాది గలగుణమేదైనను ఏలొకో చంద్రశేఖావిలాపమునకుఁ బ్రతిబింబములు బయలుదేఱలేదు. అది మనయదృష్టమే. ముప్పదియేండ్ల అమ్మాయి యగు చీపికన్నులచంద్రి నలువదియేండ్ల అబ్బాయియైన చిడుముపొక్కుల సింగరాజును వలచి-వలపించి-వలలోవైచికొనుటయే ఇందలి ఇతివృత్తము. ఇం దపూర్వవిషయ మొకటి కలదు. వీరభద్రతెంబళికి నరసింగార్యనంబి వాక్రుచ్చినపఁట యీవృత్తాంతము ఆంధ్రకవులు కనివినియుండని విచిత్ర మిది. దేవాలయపుటర్చకులు విధ్యుక్తవిధుల విడిచి పడుపుముచ్చట్లతోఁ గాలక్షేపము చేయుచుండెడి రని కదా దీనితాత్పర్యము. తమకాలమునాఁటిజనతాస్థితిని గావ్యదర్పణములందుఁ బ్రతిఫలింపఁజేయుట ప్రతిభావంతులగు కవుల చమత్కారము. ఇట్టివిషయములు మనసారస్వతమునం దరిది; అపూర్వము. మొన్న మొన్నటి బొబ్బిలిచరిత్రముకూడ నారదుఁడే ఇంద్రునకు నివేదించినట్లు రంగరాయ చరిత్రమునఁ గలదు. ఇదిఎంత అసంభవముగా నుండునో పాఠకమహాశయులే యూహించుకొందురు గాక! జగ్గకవి ఈపూర్వవిషయప్రతిపాదనమునందు విశేషప్రతిభాప్రాగల్భ్యముఁ జూపి సంఘదురాచారము చమత్కారముగా నాగరికముగాఁ బనివాని తనముతోఁ జేసియున్నాఁడు. కవికాలమునాఁటికే పూర్వపుఁగట్టుబాట్లను బాసి దేశమునందు గౌరవము గోల్పోయిన బ్రాహ్మణసంఘమును గవి ఒకానొక పాత్రముచే నెట్లు తిట్టించినాఁడో.

క. ఓం భూలు చేసికొంచును
జంభంబులు గొట్టుకొంచు జనమతి నశుభా
రంభము లరయుచుఁ దిరిగెడి
దంభపువిప్రునకు నీకుఁ దగ దిది చనుమా.

సంఘవిషయకమును, అట్లయ్యు అబాధకమునునగు నిట్టిచమత్కారహాస్యము పరిపోషించిన జగ్గకవిబుద్ధివైశద్య మసదృశము. అపారము. విశేషించి శ్లాఘాపాత్రము.

హాస్యరసపోషణమునకు బూతులే ప్రధానము లని యూహించిన కవిచౌడప్ప సయితమొక్కొక్కచోఁ బ్రసాదమైనహాస్య ముపయోగించియున్నాఁడు. మచ్చునకు

క. ఆడినమాటలు దప్పిన
గాడిదకొడు కంచుఁ దిట్టఁగా విని మదిలో
వీఁడా కొడు కని యేడ్చెను
గాడిదయును కుందవరపు కవిచౌడప్పా.

అను దానిని చేకొననగును. ఇందలిహాసము మనోహరమై ఇంపు నింపుచున్నది. పిండిప్రోలు లక్ష్మణకవి మొదలగువారు శ్లేషకవిత్వము స్వార్థమునకు, శత్రుదూషణతిరస్కారములకు వాడుకొన్నట్లే అడిదము సూరకవి, కూచిమంచి తిమ్మకవి, జగ్గకవి, ఇత్యాదు లితరుల హాస్యమును తమకుఁ గిట్టనివారలను తిట్టుటకుఁ బనిముట్టుగా నుపయోగించిరి. నిదర్శనముగా రామలింగేశ కుక్కుటేశ్వరశతకములను బరిశీలింపనగును.

అధునికయుగమందలి హాస్యరసపరిపోషణము విమర్శింపఁదొరఁకొనుటకు మున్ముందు భామకలాపములు, చాటువులు, శతకములు మన సందర్శనమును విమర్శనమును వాంఛించును. పగటిభాగవతులు అసభ్యమైన హాస్యమునకుఁ బుట్టినిండ్లు. 'గొల్లకలాపము' వినిపించు వేశ్యాంగనలవెనువెంటఁ దప్పక విదూషకుఁ డొకఁడుండును. ఇట్టివిదూషకులు చెప్పు హాస్యము సాధారణముగాఁ బచ్చిబూతులతోఁ దెప్పలు తేలుచుండును. పామరజనసమ్మతమగునుగాని ఈబూతుహాస్యము నాగరికులకు, రసికులకు, అనిష్టజనకమై, హేయమై, భావించుటకుఁ గూడ నాభాసపాత్రమై జుగుప్సాకరమై యుండును. పప్పులోఁ బచ్చివిరియపుఁగాయ కొఱికించినట్లు నిద్రాదేవికిఁ దమదేహముల ధారాదత్తము చేసిన ప్రేక్షకులలోఁ జులుకుపుట్టించుటకుఁ గల్పింపఁబడి యుండును ఈహాస్యము. ఇట్లగుటనే కాఁబోలు తన ప్రబంధమునకు సాదృశ్యము గానే కవులును కృతిఁజెప్ప నేరరని తన్నుమిన్నగా శ్లాఘించుకొన్నాఁడు. 'హాస్యకవిజాణ' యనిరఘునాథరాయల పేరోలగమందును 'కొంటె కోణంగి'యని ఆంధ్రపండితప్రకాండులచేతను మెండుగా గొండాడఁబడుచున్న కవిచౌడప్ప యేమనెనో—

క. పదినీతులు పదిబూతులు
పదిశృంగారములు గల్గు పద్యముల సభం
జదివినవాఁడే యధికుఁడు
గదరప్పా కుందవరపు కవిచౌడప్పా.

క. నీతుల కేమి యొకించుక
బూతాడక దొరకు నవ్వు పుట్టను ధరలో
నీతులు బూతులు లోక
ఖ్యాతులురా కుందవరపు కవిచౌడప్పా.

బూతాడఁగూడదనువారిని దలవాఁచ చీవాట్లు పెట్టి వారినో రెట్లీతడు నొక్కనో చూచితిరా.—

క. బూతు తెగడుదురు తమతమ
తాతలు ముత్తాత మొదలు తరతరములవా
రేతీరున బూతెఱఁగిరి
ఖ్యాతిగ మఱికుందవరపు కవిచౌడప్పా!

కంటిరా? 'పదిబూతులు సభలోఁ జదివినవాఁడే యధికుఁడఁట-బూతాడక నవ్వు పుట్టదఁట-బూతులులోక ఖ్యాతులఁట'—పాపము! ఇది కేవలము కాలదోషము. నీతిబాహ్యవర్తనము నెడ సామాన్య జనములకు దోఁకుపుట్టించుట కిట్టిబూతు లావశ్యకమని వారూహించిరి కాబోలు. ఈ రోగము మన ఆంధ్రమునకే పట్టలేదు. సంస్కృతమునకును గల అంటురోగమే. ప్రతాపరుద్రీయమందలి హాస్యరసలక్ష్యములు తిలకించినవారికి నావచనములందలి సత్యము సకలము విదితమగును. ఇంకను అనుమానము వీడనివారు కాళిదాసప్రహసనమని నామాంతరముగల లంబోదరప్రహసన మొక్కసారి చిత్తగించిన నిజము తేటతెల్లమగును. 'తీఁటగల భాగ్యశాలికిఁ' గ్రింది కందమందలి సమాచార మనుభవ పునరుక్తమే.

క. తీఁటగల భాగ్యశాలికి
నీటుఁగలుగు గోళ్లు వేఁడినీళ్లు లభింపన్
దాటించి ఒఱుక సాగినఁ
దీటయె దేవేంద్రపదవి తిరముగ జగతిన్.

ఇందలిహాస్యము నిరుపమానముగదా! 'నానాఁటికిఁ దీసికట్లు నాగంభట్లూ' అన్నసామెత చతురతగాఁ బద్యమందిమిడ్చి ఎట్లు హాసము కలుగఁజేసెనో అరయుఁడు.

క. ఏనాఁటి యగ్రహారమొ
మానాఁటికి కండ్రికాయ మాపని దీరన్
మీనాఁడు మాన్యమాయెను
నానాఁటికిఁదీసి కట్లు నాగంభట్లూ!

అబాధకములును అతిసుకుమారసుందరములునునగు నిట్టి హాస్యపుఁజాటువులు, పుంఖానుపుంఖములుగాఁ 'దాలీదళసంపుటములందు' మూలమూలల మూల్గుచు ప్రకాశమును ప్రజాదరణమును నిరీక్షించుచున్నవి.

శతకముల నొకటి రెండింటి మన మీసందర్భమున సమీపించి పరామర్శింపవలయును: హాస్యరసాన్వేషణపరులమై మనలో విశేషప్రచారముగల 'వేణుగోపాల కుక్కుటేశ్వర రామలింగేశ్వర' శతకములుముతకహాస్యముతో జుగుప్సాకరములగు బూతులతో నిండియుండి రసికుల కేహ్యపాత్రములైయున్నవి. 'మూర్ఖహృద్భయభాగ్యాగళశూలమో' యన రచింపఁబడిన 'చంద్రశేఖరశతకము'నందు రుచ్యమగు హాస్యము కలదు. తమాషాకథలు గ్రామ్యభాషలోఁ జెప్పుచుఁ గవి యిందు హాస్య ముజ్జీవింపఁజేయును. మాదిరికి నొక్కటి.

ఉ. సంగితకాడ పాడకికె సాలిచు నీవదిపాడినందుకున్
యింగిత మెంచి నేను మరి యిన్నదుకున్ సరిపోయె వింటివా
అంగుస నే తలూపినటి అప్పుకు తంబుర యీడ పెట్టిపో
ఒంగుడు బాపనాడ యని పల్కును మూర్ఖుఁడు చంద్రశేఖరా!

ఈహాస్యమున కాధారము 'నీవుపాడినందులకు నేను విన్నందుకు సరిపోయింది, పైఁగా నేను తలఊఁపినందుకు తంబురా యిచ్చిపో' అనెడిసామెత. ఇట్టివింకను ఆశతకమునఁ బెక్కులున్నవి. విస్తరభీతిచే నీవిషయ మింతటితోఁ గట్టిపెట్టి ఆధునికయుగహాస్యరసస్వభావపరిపోషణపరీక్షణమునకుఁ గలమున కనుజ్ఞ నిత్తము.

ఆధునికయుగారంభముతో నాంధ్రభాషాయోష కదృష్టప్రరేఖ బయలుపడినదని జనవాక్యము. ఈయుగమున తొలుదొల్త స్మరింపవలసినవారు వీరేశలింగము పంతులు. ఆంధ్రభాషాపురోభివృద్ధినాలించి మనసారస్వతమున నూతనమార్గముల నవలంబించి పలుత్రోవలు ద్రొక్కిన పంతులువారు సంఘదురాచార తిరస్కారప్రతిపాదకమగు హాస్యమును నెలకొల్పనుద్యమించిరి. నూతనపథమగుట వీరియుద్యమమెంతయు నభినందనీయమైనను నిది ఆంధ్రభారతికి అంగవికారము దెచ్చిపెట్టెనే గాని అలంకార మొడఁగూర్పలేదు. వీరిగ్రంథములలో హాస్యరసప్రధానములైనవి ప్రహసనములు. అభాగ్యోపాఖ్యానము, సత్యరాజపూర్వదేశయాత్రలు మొదలగునవి. వీరిప్రహసనములు సంఘదురాచారదూషణమునకు వ్రాయఁబడినవని ఇంతకుముందే నివేదించియున్నాను. దూషింపఁబడిన దురాచారములు ద్రుంగుడుపోయిన తోడనే వీనివ్యాప్తి తగ్గును. మఱియు నిట్టివి సర్వజనామోదకములు గావు. అట్లగుట వానికి సారస్వతమున బలుకుఁబడియు చిరస్థాయిత్వము లేదన్నమాట. స్టీలు ఎడిసను వ్రాసిన సాంఘికవ్యాసము లాంగ్ల సంఘసంస్కరణాభివృద్ధి యొనర్చినట్లు వీరిగ్రంథము లాంధ్రసంఘసంస్కరణ మొనర్పలేదు. వీరిప్రహసనములకు 'విశ్వశ్రేయమును విశ్వవ్యాపకమును' లేమి నుత్తమకృతులలోఁ జేరవు. పంతులవారి 'అభాగ్యోపాఖ్యానము' బూతులులేని 'చంద్రరేఖావిలాఘము'నకు అచ్చుబొమ్మ. ఇందువీరు వికృతాకారములును వికారచేష్టలును వర్ణించుటచే హాస్య ముజ్జీవింపఁ బ్రయత్నించిరి. కాని ఇది సర్వోత్కృష్టమైన హాస్యము కాదు. సత్యరాజపూర్వదేశయాత్రలందలి హాస్యముకూడ నీకుదిటిలోనిదే.

పంతులవారి ప్రహసనము లాదర్శములుగ నిడుకొని చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు కొన్ని ప్రహసనములు రచియించిరి. సంఘాచారములందలి విపరీతములను వింతయైన ఆచారములను వినోదచర్యలుగా మార్చి, వెక్కిరించి, సంఘదురాచారములను వెలార్చుటే వీరిఆశయమైనను ఈప్రహసనములు వ్రాయఁబడునప్పటికే ప్రాతపడి భ్రష్ట

పట్టిన సాంఘికాచారములను కెక్కరించి వెక్కిరించుటచే నివి ఆంధ్రజనాదరణమును బడయలేదు. జనాదరముఁ బడిసినను వీరి ‘వినోదము’లందు సయితము స్వతస్సిద్ధమును నవ్యమును నగు హాస్యము యిల్ల. వీరి నాటకములందుఁగూడ సర్వోత్కృష్టమైన హాస్యము నాస్తి. విదూషక పాత్రలు వచించు హాస్యవచనములు జనపరంపరముగా ముదుసళ్లనోళ్ల నుండి వెల్వడుచుండు సామాన్యహాస్యవచనములే. వీరినాటకములలోఁ జతురచంద్రహాసమున కొంచెము మెఱుఁగైన హాస్యము కలదు.

సంఘువిషయములఁగూర్చి అబాధకములగు చమత్కారకావ్యములు వ్రాసిన ఆంధ్రకవులలో దాసుశ్రీరాములుగా రగ్రణ్యులు. వీరి ‘తెలుగునాడు’ లోనిది తేలికయైన హాస్యము. మచ్చునకై.

ఉ. లేవరు లెండు లెండనిన లేచినవా రయినం దటాలునం
పోవరు పోవుచుఞ్ నిలిచి ‘పోదుము-పోదుము త్రోయకుం’డటం
చీవరుసందు గేస్తు నలయింతురు పెండిలిలో సదస్యసం
భావననాఁడు చూడవలె బాపన సాముల సాము లన్నియుఞ్.

అనునది చేఁగొనవగును. ఇట్టి లలితరమ్యహాస్యమున కెంతయేని తావుకలదు. ఆంధ్రసారస్వతమున.

ఈసందర్భమున తిరుపతివేంకటకవులను మన మెన్నఁటికిని మఱవరాదు. శ్రీనాథుని తరువాత, అతనికంటె మిన్నగా విరివిగా హాస్యముపయోగించి ప్రబంధములు రచించినవారు ఆంధ్రకవీశ్వరులలో వీరే. శత్రుతిరస్కారమునకు హాస్య మాయుధముగ నెడపదడప నుపయోగించిన వారే యయ్యు వీరు పలుతావుల మనోహరహాస్య రససంపోషణమొనర్చి ఆంధ్రభారతికి అలంకారములను ఆరోగ్యమును చేర్చి కూర్చినారు. ఉదాహరణముగా రెండుమూఁడు పద్యరత్నములు చేకొననగును.

మ. ఒకయేగానికిఁ జిన్నికుఱ్ఱనికి నాయుష్కర్మ చేయించి దా
నికినై కాని యొసంగి ‘తక్కసగముఞ్ దెమ్మన్న’ ‘నాచేత లే
దొకటా!’ నాఁగను క్షౌరపుంగృతికిఁదా నంగీకృతిం జొప్పు లౌ
భ్యకులాయమ్మగు ముద్దరాలి చరితం బాలించితే తిర్పతీ.

ఉ. గారెల పిండివంటకయి కాంతుఁడు కాంతను బృచ్ఛసేయ నా
సారసనేత్ర వ్రేలొకటి చయ్యనఁజూపి ‘యిదొక్కఁ డున్నదా
ధార’ మటన్న సామెతగ … … … … గీరతము.

శ్రీబాలజనైకవేద్యమ్ములగు నిట్టికథలుసంభాషణశైలికి మిక్కిలి సమీపమగుశైలిలోఁ జెప్పి మందహాసము కల్గించుటయే వారిప్రతిభ. అదియే వా రొనర్చు చమత్కారము. ఇట్టి వినోదకథలఁ జొప్పించి హాస్య ముజ్జీవింపఁ జేయుటయేకాక-‘వైదిక చాదస్తము’-‘కుండలలోఁ బాండిత్యము’ ‘యంబ్రహ్మ’ ‘కొండుభొట్లుకుఁ బరీక్ష’-‘గడేకారు’-మొదలగు నవ్వుతాలిమాటలతో లలితహాస్యము పోషించియున్నారు. ప్రబంధములలో నింతసొంపుగా నింపుగా హాస్య ముపయోగించిన వారు మఱి ఆంధ్రకవులందు లేరు. ఈవిషయమున శ్రీనాథుఁడు గూడ వీరికిఁ దీసికట్టే.

‘ప్రతాపరుద్రీయము’-‘కన్యాశుల్కము’-‘వరశుల్కము’- ఈ మూఁడును హాస్యరసప్రధానములగు ఆంధ్రనాటకరాజములు. ఇవి ఆంధ్రజనాదరణము బడసినవి. అయినను వీనియందలిహాస్యము సర్వోత్కృష్టమనుపాపమునకు నే నొడిఁగట్టఁజాలను. సులభసుందరగ్రాంథిక భాషనడుమ స్వరయుక్తమగు గ్రామ్యభాషను తురకవష్టినిఁ జొన్పి మాటలాడించి నవ్వించుటయే ప్రతాపరుద్రీయమందలి హాస్యము. తెలుగుముక్కలతో వచ్చిరాని ఇంగ్లీషు ముక్కలు గుచ్చెత్తి దొర్లించి పాత్రలచే మాట్లాడించిహాసప్రహాసముల జనింపఁ జేయుట కన్యాశుల్కమునందలి నవ్వునకుఁ గారణము. అరవ తెలుఁగువలన వరశుల్కనాటకమున హాస్యము పోషింపఁబడినది. మూఁడు నాటకములలోఁ గూడ హాస్యము గ్రామ్యభాషవలనను, ‘నానాభాషలసంకర సోమయాజుల’ కలగాపులగపుఁ దెలుఁగువలనను కలుగుచున్నది. అంతియే కాని గ్రంథకర్తల రచనాసామర్థ్యముచేఁగాని, హాస్యరసప్రవీణతచేఁగొని, ప్రజ్ఞాచమత్కారముచేఁగాని కల్గుటలేదని ఘంటాపథముగ వాకొని వాదింపవచ్చును.

హాస్యరసతారాపథమున శుక్రతారరై, ఆంధ్రసారస్వతమున హాస్యరసక్షామమును బోద్రోలిన పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులువారిని హాస్యరసవిషయక మగు నీవ్యాసమున నింత వఱకుఁ దలపెట్టకుండుట మహాపాతకము. పంతులవారు హాస్యరసప్రయోగమున కూలంకషప్రజ్ఞాధురీణులు. హాస్యరసమును సర్వతోముఖముగ వాడియున్నారు. ఈవిషయమున వారు చొఱబాఱని దారులు లేవు. నాట్యముచేయని సారస్వతరంగములు లేవు. వారుముట్టని విషయములు లేవు. వారెత్తికొనని ప్రస్తావనలు లేవు. హాస్యరసవిషయమున వారన్నియు నుచ్ఛిష్టము గావించి వదలివేసిరి. ఇకముం దాంధ్రకవులెవరు హాస్యరస ముపయోగించినను బంతులుగారి ననుసరించుటయే యగును. వీరిహాస్యరసమును విభాగించి విమర్శించుట తలకు మీఱినపని. అయినను ఆంధ్రసారస్వతపురోభివృద్ధి నుపలక్షించి నాయోపినకొలఁది విభాగించి విమర్శింప యత్నింతును. నవ్వు జనింపఁ జేయుటకు మార్గములు తలవెంట్రుకలన్ని. అందు ముఖ్యమైనవి చేకొని పరామర్శింతము. గ్రంథమునందు వచ్చుపాత్రములు చేయుకార్యములచే హాసము జనింపఁజేయుట యొకమార్గము. ఈమార్గమును వీరు ‘కంఠాభరణము’-‘సరస్వతి’ నాటకములందుఁ ద్రొక్కియున్నారు. గ్రంథకర్తవచనరచనాచమత్కారముచే, కలగాపులగపుఁ దెనుఁగుచే నవ్వించుట వేఱొకమార్గము. ఇట్టిది వీరిగ్రంథములందు సర్వత్ర సాధారణముగాఁ గానిపించుచునే యుండును. ఒక నిదర్శనము. వంటలవాఁడనై పొట్టల నెట్టెట్టో గడుపుచున్నాననుటకు బదులు-‘అసావాదిత్యో బ్రహ్మ!’ఉన్నట్లుండొకతిరుగుడుగా ‘మహానసాంతర చిత్రాన్నదధ్యోదనరచనాసమర్థుఁడనై’ యున్నా ననుటచే నెవనికి నవ్వురాదు? సంఘదురాచారములఁ బరిహసించి హసింపఁజేయుట యింకొకమార్గము. ఇది వీరి ‘సాక్షి’ వ్యాసరాజములందుఁ గావలసినంత ప్రతిపక్షులపైఁ బగదీర్చికొనుటకు వారిగ్రంథములఁ బరిహాసపాత్ర

ములుగఁజేసి నవ్వించుట వేఱొకమార్గము. ఇది వీరి 'విమర్శాదర్శ విమర్శాదర్శము'న కాననగును. ఈప్రతిపక్షదూషణ విషయిక హాస్యము మనకు ఆదిమము సూరకవి, కూచిమంచిసోదర కవులు నేర్పినది. దీనినే వీరేశలింగముపంతులు కొక్కొండవారిపైఁ బ్రయోగించి ఆధునికయుగమున ఇట్టిహాస్యప్రయోగమునకుఁ బితామహులైనారు. ఈవిషయమున అతికిఁ బరుగిడక మోతాదుగా నుండినందులకు లక్ష్మీనరసింహారావు పంతులుగారు స్తుత్యులు. సర్వతోముఖమగు వీరిహాస్యము ప్రత్యేకించి విపులముగా విమర్శింపవలయునే గాని ఇట్టి చిన్నివ్యాసమున అంటీ అంటనట్లుగా నాపామాషీగా తాఁకి వదలవలసినదికాదు.

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిని మఱియొక్కసారి స్మరించినఁగాని ఈవ్యాస ముపసంహరించుటకు నామనస్సొప్పదు. రూపకములందలి వీరిహాస్యము రుచిరమును, లలితమును, నవీనమును గాకపోయినను వీరినవలలయందు సర్వోత్కృష్టము - సర్వజనాహ్లాదకరమునగు హాస్యము తాండవించుచుండును. ఆంగ్లకవిశేఖరుఁ డగు ఛార్లెస్సు డికెన్సువలె వీరు నవలలందు తేలికహాస్యము నెడనెడ వాడి చదువరుల డెందమున కమందానందము సంధానింతురు. వర్ణనలయందును సంభాషణలందుం హాస్యరసము మేళవించి పండితకోటిని మెప్పించుటయే వీరిప్రతిభ. వీరి 'హేమలత'— 'రామచంద్రవిజయము'— 'రాజరత్నము'—లందు రుచిరము, లలితము, నవీనము, నగుహాస్యరసము సదృశముగాఁ గూర్పునేర్పుతోఁ బోషించియున్నారు. వీరి-'గణపతి' హాస్యరసమున కవధి. లక్ష్మీనరసింహద్వయ మాంధ్రసారస్వతమునకు హాస్యరసాలంకారములు సంపాదించుటలో నాంధ్రులకృతజ్ఞతకుఁ బాత్రులు. వారిగ్రంథములను తెఱచు చదివి, అందలి ఆనందరసాస్వాదనసౌఖ్యలహరిలో మనమోలలాడుచుండుటయే వారికి మన మొనర్చు ప్రతికృతి.

నిర్దుష్టము, నిరుపమానము నగు హాస్యరస గ్రంథరాజములతో లక్ష్మీనరసింహద్వయ మాంధ్రభారతికి నివాళు లొసంగుచుండ డబ్బుకక్కుర్తికై కొందఱు 'తగుదునమ్మా'యని హాస్యరసగ్రంథరచనల వ్రేలు పెట్టి ఆంధ్రభారతికి వికారరూప మాపాదించుచున్నారు. ఆంధ్రసారస్వతపురోభివృద్ధి నభిలషించువారి కిట్టి 'చిల్లరవాఙ్మయనిర్మాణము' చిచ్చుఱపిడుగు తెఱచినట్లుగా హృదయవేదన కల్గించును. ఇట్టి గర్హ్యహాస్యగ్రంథములు వ్రాయుట హాస్యరసబాల్యావస్థను దెల్పునుగాని పరిపక్వస్థితినివెల్లడిచేయఁజాలదు. ఈహాస్యము రానురాను బూతులలో దిగుచు, జగ్గకవికాలమును దలఁపించుచు, ఏమిచెప్పుదుం గురునాథా' అనిపించుచున్నది. ఈ 'చిడుముపొక్కుల సింగారము'. ఈ 'చిల్లరవాఙ్మయము' సత్వరముగా మొదలంట పెకల్చుకొనకుండిన చోఁ బెచ్చుపెరిఁగి ఆంధ్రసారస్వతమునంతను బచ్చుముసాఁ డొనర్చును. హాస్యరసమను పేరితో ఆంధ్రసారస్వతమహావృక్షమునకు వేరుపురుగుగానున్న ఈ 'రైలువాఙ్మయము' నూకనుచ్చువలె విడిపోయి మాడిపోవుటకు ఆంధ్రులు తపస్సు ధారవోసి లబ్ధమనోరథులై ఆంధ్రభారతి ఉపలాలన లందికొని ఉత్తంసు లగుదురుగాక!

వేఁకువ

శృంగారకవి సర్వారాయఁడుగారు

దీకొని కొక్కురో యనుచుఁ దేఁకువఁ గూయఁగ సాగెఁ గోళ్లుఁ లోఁ
దాఁకిన బత్తి మేల్కొలుపు తానము లార్యులు పాడుచుండి, రెం
తే కమలానుమోదములఁ దేలిన వాయువు వీచుచుండె, ఘం
టాకలనాదము ల్ఘణఘణస్థితి మ్రోగుచు నిప్పడెం గడుం,
గాకులు కావుకావు మని గాఢతరధ్వనిఁ గూయఁజొచ్చెఁ బెన్
గేకలఁ బిల్చుచుం జని రొగిం బనిపాటుల కేఁగువారు, కన్
చీకటి మాయఁగాఁ దొడఁగెఁ, జీపురుగట్టలచప్పు డెల్లెడన్
బ్రాఁకె, బుడుంగు, బుడ్గు మనుభాండనినాదము నిండె, జవ్వనుల్
వాకిళు లూడ్చి ముగ్గులిడువారలు, కొందఱు నీళ్లబిందెలన్
జేకొని పోవువారు, కొని చెచ్చెరఁ దెచ్చెడువారు, పిల్లలన్
వేఁకువయయ్యె లెండనుచు నిద్దురలేపెడువారు, నైరి; యాఁ
గాకని లేచి బైటికి, షికారునకుం, జనువారు, పుల్లలన్
గైకొని పల్లుదోముకొనుగాణలు, తోఁచిరి; స్నానసంధ్యలన్
మేకొని చేసి నెన్నుదుటినిండ విభూతిని బూసి వైదికుల్
ప్రాకటకార్యులైరి; యిటులుం దనరారి నిశాంత మెంతయున్
శ్రీకరమై విధాతృనవ సృష్టికి నాది యిదంచుఁ దెల్పెడున్॥

వసుచరిత్రము - చంద్రికాపరిణయముల కథావస్తునిర్మాణము

శ్రీ శేషాద్రి రమణ కవులు

తెలుఁగుభాషలలోఁ బ్రబంధయుగము పినవీరభద్రుని శాకుంతలముతో మొదలు పెట్టఁబడిన దని కొందఱు, అల్లసాని పెద్దనార్యుని మనుచరిత్రముతో మొదలు పెట్టఁబడినదని మఱికొందఱు, శాసించియున్నారు. దూర మాలోచించితి మేని శ్రీనాథమహాకవి శ్రీహర్షునికృత మగు నైషధము నాంధ్రీకరించుటతో నారంభింపఁబడె నని మావిశ్వాసము. పెద్దనార్యుఁడు శృంగారనైషధమును దృక్పథమునం దుంచి మనుచరిత్రమును రచించెను. పినవీరభద్రుఁడు నామసామ్యము సైతము గ్రహించి శృంగారశాకుంతలము ప్రబంధ ఫక్కిలో విరచించెను. తరువాతికవులందఱు, తమతమ గ్రంథములలో శ్రీనాథుని శైలి సైతము తలఁదాల్చి సాంస్కృతికజటిలమగు భాషలోఁ గవిత వ్రాయసాగిరి.

ప్రబంధయుగమునఁ దలసూపిన గ్రంథములలో నెన్నుకొనఁదగినది వసుచరిత్రము. ఏతద్గ్రంథకర్తయగు రామరాజభూషణుని ప్రశస్తి మెఱుంగనిరసవిదు లుండరు. శ్రీకృష్ణదేవరాయ మరణానంతరము సదాశివరాయలను నామమాత్రమునకు రాజును జేసి యాంధ్రరాజ్యచక్రమును ద్రిప్పినరామరాజు నీరామరాజభూషణకవి కృత్యాదికములచే రంజింపఁజేసి సత్కారము లొందినటులు వసుచరిత్రమునఁ గలదు. ఇంతియగాక విద్యానగరపతనానంతరము తిరుమలదేవరాయలు రాజధాని పెనుగొండకు మార్చుటయుఁ బిమ్మట నతనికుమారుఁడగు వేంకటపతిరాయలు మహమ్మదీయులచేఁ బరాభూతుఁడై చంద్రగిరిదుర్గము చేరుటయు వసుచరిత్రమునఁ జెప్పఁబడుటచే వసుచరిత్రము రామరాజునంత్యకాలమున వేంకటపతిరాయలరాజ్యారంభమునందు(అనఁగా క్రీ.శ ౧౫౬౦ మొదలు ౧౫౮౦ వఱకు గ్రంథరచన మొనరించుచు,) ప్రసిద్ధుఁడగు రామరాజభూషణునిచే రచింపఁబడెనని చరిత్రకారులు విశ్వసించుచున్నారు. రసభావములయందు శ్లేషయమకాదులయందు నద్వితీయమగు వసుచరిత్రమునకుఁ బిమ్మటఁ బెక్కు ప్రతిబింబకావ్యములు బయలువెడలెను. అట్టివానిలో మొట్టమొదటిది చంద్రికాపరిణయము.

కావుననే చంద్రికాపరిణయమునకు వసుచరిత్రమునకు నెక్కుడు సంబంధము గలదు. చంద్రికాపరిణయమును జటప్రోలుసంస్థానపరిపాలకుఁడును రేచెర్లగోత్రీయుఁడునగు సురభిమాధవరాయకవి రచించెను. ఈమాధవరాయకవి అళియరామరాజునలన సంస్థానపుసనదు నొందెను. మాధవరాయకవిపుత్రులు గోలకొండనవాబగు అబ్దుల్ హాసను కుతుపుషా (తానీషా) వలన ఫసలి ౧౦౬లో (క్రీ: శ ౧౬౫౦) సంస్థానపుసనదు నొందియున్నారు. ఇవియన్నియు సమన్వయించితిమేని మాధవరాయకవివర్యుఁడు భట్టుమూర్తికి సమకాలికుఁడై వసుచరిత్రమును స్వయముగఁ జూచి పఠించి ఆనందించి యావలచంద్రికాపరిణయమును రచించినట్టు లూహింపవచ్చును. సురభివంశచరిత్రకారు లుదాహరించిన ఈక్రింది

"చ. సురభికులామలాబ్ధిఁ బొడసూపినమాధవరాయచంద్రుఁడా
సరసపదార్థరంజనము సత్కవిహృద్యముగాఁగఁ జంద్రికా
పరిణయముఁ రచించె నది భావ్యము నీవసుచర్య చూడఁగాఁ
బరఁగెనిగూఢవృత్తి నటువర్తిలె నీకును మూర్తినాముఁడే!"(?)

అను పద్యమువలన జంద్రికాపరిణయము రచించినటులు గూడ స్పష్టమగుచున్నది. మాధవరాయకవి కాలనిరూపణము చేయుటలోఁ బలువురు పొరపడి యింక నాథునికుఁడని చెప్పియున్నారు. ఆచరిత్రాంశము లన్నియు మానిజామురాష్ట్రాంధ్రకవులచరిత్రములో విరళముగాఁ జర్చింపఁబడును. జటప్రోలు చెంతనున్న బట్టుపల్లియే రామరాజభూషణుని నివాసస్థలమనియు నీయుభయకవులు పరస్పరపరిచయముగలవారని సైతము కానొకరు వ్రాసియున్నారు. ఎటులైననుమల్ల

భూవిభునకు భర్తృహరిసుభాషితము నంకితముగా నొసంగిన ఎలకూచిబాలసరస్వతి, మాధవరాయలు, రామరాజభూషణులు సమకాలికు లనుటలో సాహసము లేదు. వసుచరిత్రమును జూచి మాధవరాయలు పలుమాఱు పఠించి యట్టిశైలితో నేదేని గ్రంథరాజము రచింపవలయునని సంకల్పించి చంద్రికాపరిణయమును వ్రాసియుండును. కావుననే చంద్రికాపరిణయములోనిపద్యములు వసుచరిత్రకథాంశములోని పద్యముల యనుకరణమును చాటుచుఁ గొన్నిచోటుల సారహీనములుగ నున్నవి. మాధవరాయకవి చంద్రికాపరిణయమును వసుచరిత్రమువంటి శ్లేషగ్రంథముగ నొనర్ప నెంచెను. కాననే పరస్పరసాదృశ్యము నెలకొనినది.

ఇంతవఱకుఁ గవికాలము సమకాలికులు కవినివాసవిశేషము మాత్రమె చర్చించితిమి గాని చంద్రికాపరిణయము కేవలకవితాగ్రంథమా, కథాగ్రంథమా, సాహిత్యగ్రంథమా యనునంశమును జర్చింపలేదు. ప్రబంధయుగమును స్మరించునపుడు కవికాలనిరూపణముతోఁ దృప్తినొందక ఔచితీపోషణము రసవిశేషము కథాకల్పనము గూడ విమర్శించుట యుక్తము. చంద్రికాపరిణయమునఁ గథాకల్పన మెటులున్నదో యందలి ముఖ్యకథాంశముల కేగ్రంథము మాతృకయో స్వతంత్రభావములపట్ల నీకవి యెంతవఱకుఁ గృతార్థుఁడయ్యెనో తెలిసికొందము. ఇంతవఱకు మనము చంద్రికాపరిణయమునకు వసుచరిత్రమునకుఁ గల కథాసంబంధమును జర్చింపలేదు. వర్ణనసందర్భములలోఁ గలసామ్యములఁ దెలిసికొంటిమి. కథాకల్పనమున నీ యుభయగ్రంథములకుఁ గలసామ్యము తెలిసికొందము. ముందు వసుచరిత్రమే జనించిన దగుటచే నందలి కథాంశమును బరిశీలించి పిమ్మటఁ జంద్రికాపరిణయమును బఠింతము.

వసుచరిత్రము కేవలము లక్ష్యగ్రంథము. అందుఁ గవితాపరికరములు చాలినన్ని లేవు. శబ్దాలంకారములు, శ్లేష, వైదగ్ధ్యము, వర్ణననైపుణ్యము, పదాడంబరము మాత్రమె కానవచ్చును. ప్రతిపద్యము నూతనభావమును వెల్లడించును. రసము వెదఁజల్లును. భాషామాధుర్యము తేటపఱచును. కాన, యాపద్యరత్నములు కథాసూత్రముతో గ్రుచ్చ వీలుపడదు. భట్టుమూర్తి సాహిత్యరసపోషకుడు - సంగీతసాహిత్యనిధి. వసుచరిత్రములోని ప్రతిపద్య మాయంశమునే వెల్లడించును. సాహిత్యరసపోషకునకు రసపోషణమున నేమి కొఱంత? భట్టుమూర్తి సాహిత్యసముద్రము మథించి పద్యరత్నములను బ్రోగుచేసెను. సానఁబట్టెను. క్రొత్తమెఱుంగులు వెలయించెను. లాభ మేమి? సారస్వతపీఠము పాలించుభారతికి రత్నములరాశి నొసంగెఁ గాని కథాసూత్రమున వానిని నందచందములతో గ్రుచ్చఁజాలకపోయెను. కవితాశిల్పమునకుఁ గథావస్తువు ప్రధాన మని రామరాజభూషణుఁ డెఱుంగనివాఁడు కాఁడు. అతఁడె వసుచరిత్రమునందు

ఉ. "కేవలకల్పనాకథలు కృత్రిమరత్నము లాద్యసత్కథల్
వావిరిఁ బుట్టురత్నము లవారితసత్కవికల్పనావిధా
నావహపూర్వవృత్తములు సానలుదేరినజాతిరత్నముల్
కావున నట్టిమిశ్రకథగా నొనరింపుము నేర్పు వెంపునన్."

అని చెప్పియున్నాఁడు. కళాపూర్ణోదయమువంటి కల్పనాప్రబంధముల భట్టుమూర్తి యామోదించువాఁడు కాఁడు. కథావస్తువు స్వల్పముగాఁ గల్గి సమయోచితవర్ణనములతోఁ గథావిస్తరముతో నున్నవగు మనుచరిత్రాదులపై గౌరవబుద్ధి కలవాఁడు. కాని వసుచరిత్రములో నతఁడు క్రొత్తత్రోవఁ ద్రొక్కెను. స్వల్పకథాంశమును వర్ణనములతో విస్తరింపఁజేసి చిత్రకల్పనములు కవితాశిల్పములు శ్లేషచిత్రములు సమకూర్చి కథావస్తువు నిర్జీవము గావించి పూర్వనియమములు చాలవఱకు జవదాఁటెను. వసుచరిత్ర మాఱాశ్వాసముల ప్రబంధము. ఇందు రమారమి 850 పద్యములు కలవు. సగముపద్యములు వర్ణనాంశముల క్రిందఁ బోయి యుండవచ్చును. మిగిలినసగములోఁ గూడఁ గ్రంథాంశము కొలఁదిగ నున్నది. వసుచరిత్రములోఁ గవి తనశిల్పమును జూపినాఁడు గాని, కథానిర్మాణశక్తిని జూపలేదు. వసుచరిత్రమునందలి కథాంశముపై రసవిదు లింతవఱకంతగా బుద్ధిఁ బోనిచ్చి యుండరు. అందలికథకు జీవకళ లేమియే దీనికి హేతువు. నైమిశములో శుకశౌనకా

దులు సూతుని గాంచి "యేరాజు దేవచిహ్నములతో భూమిం బాలించెనో తెలుపు" మన, నాతఁ డా శ్రోతలకు వసుచరిత్రముఁ జెప్పనారంభించెను.

అధిష్ఠానపురపాలకుఁడు వసురాజు. ఈతఁడు తన పురిచెంతఁ బ్రవహించు శుక్తిమతిని గోలాహలపర్వతము అడ్డగింపఁగాఁ గినిసి దానిని గోట మీటి దూరముగఁ బాఱఁదోలెను. తరువాత నా శైలమును గేళిశైలముగ శుక్తిమతిని గేళీసరస్సుగ నుపయోగించుకొనెను. ఇంతలో వసంతము వచ్చెను. వసంతసందర్శనమునకు రాజు చెలికాండ్రతో వనముల కరిగెను. ఇది ప్రథమాశ్వాసములోఁ గలముఖ్యకథ.

ఇఁక ద్వితీయాశ్వాసమునను దృతీయాశ్వాసమును. వసురాజు వనములోఁ బ్రవేశింప విదూషకుఁడు వనమును వర్ణించి దాని గొప్పతనము రాజున కెఱింగించునంతలో నెటనో యొకమనోహరగానము వినవచ్చెను. రాజా గానమ్మెటనుండి వచ్చెనో కనుఁగొనుమన నర్మసఖుఁడు మెల్లగనేగి మణిభిత్తికలలోఁ బ్రతిబింబమును దర్శించి యువతి యొకతె పాడుచున్నటులు దెల్పి యామెసౌందర్యము రాజున కెఱింగించెను. రాజు మోహముగొని నర్మసఖునిసహాయముతో నచటి కేగి చాటుననుండి వారిని దర్శింపసాగెను. నర్మసఖుఁడు జపివేషము వేసికొని యాసతుల నెలవున కేగి శ్లేషతోఁ దన వృత్తము నెఱింగించి మంజువాణివలన నాగాన మొనర్చిన బాల గిరికాదేవి యనియు నామె శుక్తిమతికోలాహలుల పుత్త్రి యనియు శుక్తిమతిని బంధముక్తనుగావించి కోలాహలుని గోట మీటుటచే నింద్రుఁడు వసురాజునకు విమానాదిక మిచ్చెననియుఁ జెప్పెను. మాయాజపి యాగంతుక విషయములఁ జెప్పునటులు నటించి వసురాజును గిరిక చెట్టఁబట్టఁగలఁ డనెను. ఆమె ప్రేమపారవశ్య మెఱింగి చెంత నున్న వసురాజును జేరఁబిలువ గిరిక సిగ్గువడెను. ఈసమయమునఁ దల్లి పిలువనంపుటచే గిరిక వెడలిపోయెను. వసురాజు మోహముచే మన్మథదూషణముతోఁ గాలము గడపసాగెను.

చతుర్థాశ్వాసము:— గిరిక మోహముతో నవస్థపడుచున్నంతలో జెలికత్తెయగు మంజువాణి యాకాశయానములో వసురాజునొద్ద కేగి యదృశ్యాకారముతో వసురాజును దర్శించెను. అతఁడు మోహావస్థలో నుండ, మంజువాణి యటఁ గల మణిపుత్త్రికలలోఁ దానొకతెయై నిలిచెను. వసురాజుమోహోక్తులు విని యతఁడు మూర్ఛిల్లినతఱిఁ దాఁదెచ్చిన గిరికాహారము వసురాజుకంఠమున నలంకరించెను. వసురాజు హారస్పర్శమువలన మిగుల మోహావస్థలో నుండఁగా నపుడు మంజువాణి ప్రత్యక్షమై గిరికావృత్తాంతముఁ దెల్పి వీడ్కొని, "యతనివలన ముద్రిక నొంది తిరిగి వచ్చితిననియు" "నిన్ను వసురాజు వరించు" ననియు గిరికకు నెఱింగించి యామెను దృప్తిపఱచెను.

పంచమాశ్వాసము:—ఇంద్రుఁడు కోలాహలుని దర్శింపరాఁగా నాతఁడు తనపుత్త్రియగు గిరికను జూపెను. ఇంద్రుఁ డామెను వసురాజునకిమ్మన నాతఁ డామోదించెను. పెండ్లి నిశ్చయ మగుటచేఁ బేరంటమునకు మైనాకుఁడు హిమవంతుఁడు మేరుమందరరోహణాచలాదులు వచ్చిరి. ఇంద్రుఁడు వసురాజునొద్ద నీవార్తఁ దెలిపెను. గిరికను శృంగారించుటతో నాశ్వాసము ముగిసినది.

షష్ఠాశ్వాసము:—ఇందుఁ గథాంశము లేదు. రాజపుత్త్రుఁడు పెండ్లి కేగుచుండఁ బురకాంతలు మేడ లెక్కి చూచిరి. పెండ్లిసంరంభము మధుపర్కములు కట్నములు మున్నగువానితో వివాహము యథాశాస్త్రీయముగ ముగిసినది. కోలాహలుఁడు కూఁతును బుజ్జగించి యత్తవారింటికిఁ బంపెను. అధిష్ఠానపురప్రజలు పెండ్లికుమార్తెను జూడనార్భాటపడుటతో గృహప్రవేశముతో సంభోగవర్ణనముతోఁ గథాంశము గట్టెక్కినది.

ఇది వసుచరిత్రములోని కథాసంగ్రహము. నర్మసఖుఁడు రెండవయాశ్వాసములో వచ్చెను. కాని ప్రయోజనము శూన్యముఁ జేసి యాతని. గ్రంథకర్త యదృశ్యుని గావించియున్నాఁడు. వసురాజుతో నీతఁడు గృహప్రవేశము గావించి కథారంగమునుండి యంతర్ధానమయ్యెను. వసురాజుపరాక్రమాదులు కవి ప్రథ

మాశ్వాసములోఁ జాలవఱకుఁ జెప్పెను. అంతతోఁ దృప్తినొందక మంజువాణిచే మరలఁ జెప్పించెను. మంజువాణి చెప్పుటలో విమానము నింపనివలనఁ బొందిన విశేషాంశ మొక్కటి మాత్రము కలదు. దానిని బ్రథమాశ్వాసములోఁ గవియే చెప్పినను, బ్రథమాశ్వాసములోని వసురాజువృత్తాంతము మంజువాణిచేఁ జెప్పించినను, గథకుఁ బునరుక్తిదోషము తొలంగియుండెడిది. భట్టుమూర్తి సాహిత్యరసపోషక చక్రవర్తి గాని కథానువర్తి కాఁడుకదా!

ఇట్లు స్వల్పప్రసక్తులు పురస్కరించికొని గిరికా వర్ణనము సైతము మూఁడుమాఱులు ప్రత్యేకస్థలములలోఁ గావింపఁబడి యున్నది. మంజువాణి సామాన్య కాంత. ఈమె యాకాశగమనము గావించుటయు నదృశ్యాకారముగ వర్తించుటయు, మానవధర్మమునకు వ్యతిరేకము. వసురాజునకు విమానయానశక్తిఁ దెలుపుటకుఁ బ్రబంధము నిర్మింప సాహసించిన యీగ్రంథకర్త మంజువాణిశక్తిసామర్థ్యములను నుగ్గడింపక పోవుటకు హేతువు మృగ్యము. స్వల్పప్రయాణముతోఁ జేరఁదగిన విశాలాపురము మంజువాణి యాకాశయానముతో నేగుటలో విశేషము కానరాదు. స్వల్పఫలమునకై కామరూపముఁ జిత్రాకారధారణముఁ జేసితి నని మంజువాణి చెప్పికొనుటఁ జూడ గిరికాదేవి నూఱడించుటకై యట్లు మృషావాదము గావించుచున్నదేమో యని స్ఫురింపఁదగినంత గొప్పగ నున్నది.

నదులు పేరటాండ్రుగను శైలరాజములు పెండ్లిపెద్దలుగనువచ్చిరి. ఈయస్వాభావికకథ యమృతమువంటికవితతో సంగత మగుటచే నిర్జీవములగు పాత్రములు చాలవఱకు సజీవములైనవి కాని కథాదోషముచేఁ బాత్రపోషణము కొఱతవడినది. కోలాహలపర్వతుఁడు శుక్తిమతియుఁ గలసికొనిరని మనము సొంతమాటలతోఁ జెప్పికొనినచోఁ బ్రకృతివిరుద్ధమగు నీసంబంధ మేమి యని తోఁచును. కాని యాకథాంశమును బఠించుతఱినిమాత్ర మాసందేహము తోఁపఁజాలదు! సాహిత్యరసపోషకునియమృతవాణియం దాశక్తి యున్నది. ఆశ్లేషలుగూడ సందర్భశుద్ధిగ నుంటచే గ్రంథము చేత నున్నంతవఱకుఁ గథాంశము నడుచుచున్నటులె కనపించును. ప్రత్యేకముగఁ గథాంశమును విడఁదీయుదుమేని నంద చందములు లేక యస్థిపంజరమువలెఁ గానవచ్చుచుండును. ఈ లోపమునకుఁ గథాంశమే కాక రామరాజభూషణుఁడు గూడఁ గొంతవఱకు బాధ్యుఁడు కాకపోఁడు.

ఆఱవయాశ్వాసమునఁ గథాంశము తక్కువ యన నేల? లేనే లేదు. పెండ్లిసంరంభములు వర్ణించుటతోనే కడచిపోయినది. నాటకబీజముల నీప్రబంధములో భట్టుమూర్తి కొలఁదిగఁ బెట్టెఁ గాని వానికిఁ బ్రయోజనము కల్పింపఁజాలఁడాయెను. నర్మసఖప్రవేశము ఆశ్వాసారంభమున నుంచుట నాటకములలోఁ జూడనగును. ఇంతియెగాక విదూషకుని వేషధారణము యవనికావసరము విమర్శించిన నాకాలమున నాటకరచనముపైఁ గల కవుల యభిమానము కొంచెమేని వెల్లడికాకపోదు.

ఇఁక బ్రకృత మనుసరింపవచ్చును. వసుచరిత్రమున కావల నెన్నియో ప్రబంధములు బయలువెడలినవి. తఱచుగా నన్నిటియందుఁ గథాంశ మింతియే-రాజవర్ణనము వేఁటకేగుట ఒక సుందరిని గాంచి మోహించుట విప్రలంభశృంగారము మన్మథదూషణము చంద్రదూషణము రాయబారములు పెండ్లివర్ణనము ఇంతతోఁ బోక యంతఃపురమునకు నింకఁ జొరవఁ జేసికొని పడకటింటికి మనకవు లేగి యుగాంతరమునాఁటి యాదంపతుల గుట్టు బయటవేయుదురు. ప్రబంధములు చాలవఱకు వసుచరిత్రములోని వర్ణనములకుఁ గవితాచమత్కారములకుఁ గథాంశములకుఁ బ్రతిబింబము లగుటచేతనే యొకదానిని జూచి మఱియొకదానిని జూడ నవసరము లేకపోవుట తటసించినది.

ఈదోషము చాలవఱకుఁ గవులు సమకాలికులగుటచేఁ జంద్రికాపరిణయమునకు సైతము సంభవించినది. కవి మిగుల వ్యక్తిగలవాఁడగుటచేఁ గథకుఁ గొన్ని నూతనరంగముల నెలకొల్పి స్వతంత్రమార్గములను దీసెను గాని వర్ణనములలో మాత్రము వసుచరిత్రములోని పోకడల మఱచిపోఁజాలఁడయ్యెను. గిరికాదేవియుఁ జంద్రి

కయు నొకరి కొకరు ప్రతిబింబములె. ఇరువురు నొకవిధ మగు వాఙ్మయసామగ్రితోఁ బోఁతపోసిన చిత్రరూపములె. గిరికాసంబంధముఁ గుదుర్పవచ్చిన యింద్రుఁడు, చంద్రికాసంబంధము నిశ్చయించిన కుముదుఁడుగను, కోలాహలుఁడు క్షణదోదయమహారాజుగను, నర్మసఖుఁడు నర్మసఖుఁడుగను, వసురాజవసంతసందర్శనయాత్ర సుచంద్రునిజైత్రయాత్రగను, బోల్పవచ్చును.

కాని చంద్రికాపరిణయములోనిస్వతంత్రకథాంశములనుమాత్ర మీకవి వెలితిపఱుపలేదు. శాండిల్యాగమము వసంతుని తపోభంగప్రయత్నము, గంధర్వుని సింహరూపధారణము, చంద్రికాస్వయంవరరాజవర్ణనము, స్వతంత్రకథాంశములు. ఇందు మాధవరాయకవి చాల వఱకుఁ గ్రొత్తబాటలఁ దీర్చి రసపోషణమునకుఁ జాల పాటువడెను. వసంతతపోభంగము గావించుటకు మన్మథుఁడు కోకిలలు శారికలు తుమ్మెదలు మొదలగుబలముఁ గొని వచ్చెను. వసంతుఁడు మలయమారుతుఁడు దేవవేశ్యలు సహజసంరంభముతో నేతెంచిరి. మునితపస్సు సామాన్యప్రయత్నములతో భంగము కాదయ్యెను. శక్తిలోపములు లేక యందఱు పాటుపడిరి. వసంతుఁ డొకవిధముగను మలయానిలుఁ డింకొకవిధముగను దాడి వెడలిరి. అపుడు మన్మథుఁడు గావించినసంగ్రామము ప్రశంసాపాత్రమైనది. ఇట మన్మథుఁడు ప్రబంధకవులు చిత్రించిన నిర్జీవుఁడగునసంగుఁడు కాఁడు. శూరశిరోమణి యగు వెలమవీరుఁడు. తీర్చిన పంచశరుఁడు. ఈతని సంగరసంరంభము శ్రావ్యము మనోహరము నై యున్నది.

వసంతమన్మథాదులు సంగ్రామము నిశ్చయించి వసంతునియాశ్రమమునొద్ద కేఁగ నిశ్చయించిరి. విరోధి నెలవు గనిపట్టివచ్చుట కొకవేగులవాఁడు కావలయును గదా! ఇందులకుఁ దగినవాఁ డెవఁడు?

చ. గురుజవశక్తి వచ్చి యొకకోయిలవేగరి తద్వసంతభూ
సురతిలకాశ్రయం బిడిసి చుమ్మని తెల్పఁగఁ గంతుఁ డందు ని
ర్జరసతితో నిజాప్తవరజాలముతో వసియించె. ...

కోకిలవేగరితోడ్పాటుచే మన్మథుఁడు వసంతముని వనములో దండు విడిసెను. మన్మథునిచెలికాఁడును సేనానాయకుఁడునగు వసంతుఁడు మునివనము నంతయు నాక్రమించుకొనెను. ప్రతిపక్షకోటిలోనివారగు జాబిల్లి, ఆమని, గాడ్పు, అంచ మిగులఘాతుకకృత్యమునకుఁ దలపడి మునిని బలిమిమై ముట్టడించిరి.

సీ. శైత్యవత్కరకుంతచటులధారారేఖ
శమి నేత నాటించెఁ జలువమిన్న
తళుతళుక్కన వేగ జళిపించి మావిక్రొం
దళపుఁగత్తిని మాని నఱికె సురభి
కదుఁ జంచరీకసంఘము క్రోయు ఘనజాల
కంబులనతి మొత్తె గడుసుగాడ్పు
కటురజోగ్నికణాళి గ్రమ్మఁ జెంవొవమంచు
తిత్తుల మునిఁ గప్పె హత్తి యంచ.

ఇటు లెంతనిర్దయతోఁ దీవ్రభావముతోఁ దలపడినను శాంతికవచధారియగు మునిధైర్యము తఱుఁగదాయెను. ప్రయత్నము వ్యర్థమగుటచే మారునకుఁ గోపము వచ్చి, "చననినవాగ్రహస్ఫురణముతోఁ బరితేజితాబ్జముకుళాస్త్రపరంపర" నించెను. ఆశరములు మునిపేరెదఁ దాఁకి పరాగము సించెను. భక్తికవచపుధూళివలె నది యుండెను. మన్మథుఁడు తన ప్రయత్నము వ్యర్థమగుటకుఁ గినిసి "పూమొగ్గనేజను తద్వక్షమున గుప్పునం బొడిచె." అంతతో నూరకుండక నిర్దయాత్ముఁడై "నూతనపలాశదళం బను బాఁకుదారచేఁ జలమున నయ్యతిన్ నఱికె సారససాయకవీరుఁడు." మన్మథుఁ డొనరించుపశుబలప్రదర్శనము ఆత్మబలశాలి యగు వసంతమహామునియెడ ఫలశూన్యమయ్యెను. ముని బాధనొందఁ డాయెను. అప్పుడు చంద్రచందనపవమానులను బ్రేరేచి

కం. "నడచి యళిఘంటికాధ్వని
యడరఁ బరాగాగ్నికణచయంబులు వెడలం
గను నను రాగసుమ మను
బెడిదంబగు శక్తి వైచె భీకరలీలన్."

శక్తిప్రయోగము గావించెను. ఇది తిరుగు లేని దివ్యాస్త్రము. సాధారణాయుధము లశక్తములగుటచే మన్మథుఁడు నారాయణాస్త్రమువంటి శక్తిని బ్రయోగించెను. అళిఘంటికలు మ్రోఁగుచుండఁ బరాగాగ్నికణములు మిన్నుముట్టుచుండఁ బ్రయోగించిన యీబంధూకపుష్పశక్తి విశ్వభయంకరముగ నుండెను. అదియు

నిష్ఫలమయ్యెను. మాఱుఁ డంతతో నూఱక యుండక, "మానితపారిజాతసుమనఃకలికాగద కేలనెత్తి యమ్మౌనిని మోఁదెను." గదాయుద్ధమునకుఁ గంజశరుఁడు పోటరియై మునిపైకి దుమికెను. వసంతమహాముని సాత్త్వికనిరోధము నారంభించెను. మన్మథుని ప్రయత్నము మంటఁ గలసెను. ఐనను శక్తి యున్నంతవఱకుఁ బ్రయత్నించుట విధి గావునను, వివిధాయుధములలో నొకటియేని పనిచేయదాయెను. విశ్వాసముచేతను మరల సంగరోన్ముఖుఁ డయ్యెను. వెంటనే యొరనుండి యాయుధమును బెఱికెను. "చెల్వగు గేదఁగి ఱేకుఁ జక్కటారంది యనూనరోషగతి నమ్మునిఁ గ్రమ్మె మరుండు— మాన్యభుజాబలరేఖ హెచ్చఁగన్." అప్పటికి నతని ప్రయత్నము ఫలవంతము గాలేదు. క్రోధము తీఱలేదు. ఫలరహితుఁడై వేల్పులమొగ మిఁక నెటులు చూడఁగలఁడు? తనసర్వస్వమును వినియోగించి మరుఁడు గెలువ నెంచెను. ప్రయత్నము విఫలమగుకొలఁది నుత్సాహము, క్రోధము మిక్కుటమయ్యెను. కడపటి ప్రయత్నము గాఢమైనది. దీనితో మన్మథుఁడో మౌనియో కృతార్థుఁడై తీరవలసినదే.

చ. సరసబలంబు గొల్వ సుమసాయకుఁ డంతటఁ బోక మౌని డా
సి రమణ మొగ్గయాన్ గుదియఁ జేకొని మొత్తి ప్రవాళశిఖన్ మహా
పరశువుఁ బూని వే యడిచి బాగగు మంకెనవంకిఁ బట్టి ప
ల్లవములఁ గ్రమ్మి యార్చె హిమధాముఁడు గన్గొని మెచ్చ నయ్యెడన్.

గద, గండ్రగొడ్డలి బాకు మూఁడింటిని వెంటవెంటనే ప్రయోగించి నానావస్థలు పడుచుఁ దపోభంగము చేయలేక యింకను బ్రయత్నింపఁబోవుతఱి నాసంగ్రామములో మన్మథునటు లుండుమని చిత్రరేఖ శృంగారించికొని యాటపాటలతో నట్టహాసము చేయసాగెను. ఈ యదను గనిపెట్టి మన్మథుని గవివర్యుఁడు మాటుపఱచెను. ఇది యొకవిధమగు నౌచితి.

మన్మథ ప్రయత్నములు సంగ్రామధర్మముఁబగమార్చి కవి చూపిన శక్తి మనోహరముగ ననన్యముగ నున్నది. ఈకవి వసుచరిత్రమును లక్ష్యమునం దుంచుకొనక స్వాతంత్ర్యమార్గముననె పోయి యుండెనేని వాఙ్మయమున నొక యమూల్యగ్రంథరత్నము లభించునదియె గాని, ప్రతిబింబకావ్య మగుటచే మన కొకకృత్రిమరత్నము లభించినది. ఈ మాధవరాయకవి వ్యాకరణతర్కశాస్త్రములలో నభినివేశము గలవాఁడు. నిరర్గళమగు కవితాధార గలవాఁడు. ఐన ఫల మేమి? వసుచరిత్రము బలుమాఱు చదివి యందలి పద్యములఁ గంఠస్థముఁ జేసికొని యట్టి భావములతో మఱియొక గ్రంథము వ్రాయ సంకల్పించుటచే నాయనుకరణపద్యములు తృప్తికరముగ లేవు. స్వాతంత్ర్యమును జంపుకొనుట యాత్మవంచనముగదా? ఆత్మవంచనమునకు సాహసించినచో నన్నియు విషమించును. కాన స్వతంత్రపద్యములకుఁ గలశైలిధారాళము. శబ్దపుష్టి, రచనామాధురి, స్వభావసౌకుమార్యము, ననుకరణపద్యము లెడఁ గానరాదు. భట్టుమూర్తికి శ్లేషకవిత సహజమైనది. అతని దృక్పథము ముందు శ్లేషశబ్దములు తాండవించుచుండును. ఎట్టి దుర్ఘటకథాంశమునైన శ్లేషలతో నలంకరించి యందచందములఁ గూర్పనేర్పు గలదు. తక్కినకవుల కట్టిరచనము స్వభావసిద్ధము కాకపోవుటచే గావ్యమున రచనవ్యత్యాసములు తెలుచుగాఁ గానవచ్చుచున్నవి. చంద్రికాపరిణయమున వర్ణనాంశము లొకశైలిలోఁ గథాంశములు వేఱొకశైలిలో నున్నవి. దూరదృష్టిలేనివా రిందు నేచొక్కనామాత్యునో చొప్పింతురు గాని, బాగుగా నాలోచించినచో ననుకరణకవితకు సహజకవితకుఁ గలభేదము మాత్ర మాయాఘట్టములలో ద్యోతకము కాఁగలదు. ఇది యనుభవరసికులు దక్క తదన్యులు గ్రహింప వీలులేదు.

చంద్రికాపరిణయములో మనోహరములగు భావములుగల పద్యములు పెక్కులు కలవు. స్వాతంత్ర్యభావము లీకవికిఁ జాలినన్ని కలవు. అనుకరణదృష్టి వసుచరిత్రముపై నేల యుంచెనో తోఁపదు. ఆంధ్రవాఙ్మయములో సుప్రసిద్ధకవు లనేకు లీయనుకరణపిశాచమునకుఁ దమ యుత్తమోత్తమగ్రంథముల బలి యొసంగియున్నారు. ఇట్టి దురాచారము పదునేడవ శతాబ్దారంభమునుండి వ్యాపించి భాషాప్రపంచమును క్షీణపఱచి క్షీణపఱచి యిప్పటికిఁ జాలవఱకు శాంతించినది. మన్మథుఁ డొనరించిన ఘోరసంగ్రామభాగము మాధవరాయకవి రసోత్తర

ముగ వర్ణించెను. ఇట్టివర్ణనములె స్వతంత్రములైనవి మఱికొన్ని యున్న వసుచరిత్రముకంటెఁ జంద్రికాపరిణయము గౌరవము సంపాదించునదె గాని మాతృక యగుటఁ బ్రకృత మర్హస్థానము వసుచరిత్రమునకీయకతప్పదు వసుచరిత్రమున ధారాశుద్ధి పదప్రయోగ ప్రయోజనము చాలినంత గలదు. అందలిశ్లేషలు భట్టుమూర్తి మెరవునకుఁ దెచ్చినవి కావు. ఆతనిపవిత్రమేధస్సునుండి బయలువెడలిన విద్యుత్కాంతులు. కథాప్రణాళిక చాలినంత లేకున్నను ప్రతిపద్యమున నొకశిల్పము కలదు. కావున పిల్లవసుచరిత్రములు సంస్కృతీకరణములు బయలువెడలినవి. చంద్రికాపరిణయము వసుచరిత్రమువంటి స్వతంత్రశ్లేషగ్రంథము కాదు. మనుచరిత్రమువంటి కథాప్రాముఖ్యగ్రంథము కాదు. వసుచరిత్రముతెగలోఁ జేరిన శిల్పకావ్యమని చెప్పవచ్చును.

వసుచరిత్రమునఁ గల వర్ణనములన్నియుఁ జంద్రికాపరిణయములోఁ దూఁచినటులు గలవు. వసుచరిత్రములో వసంతమును దర్శింప వసురాజేగినటులు కలదు. చంద్రికాపరిణయములో సుచంద్రుఁడు తమిస్రదానవుని జంప బయలువెడలినటు లున్నది. వసుచరిత్రము ద్వితీయాశ్వాసము వసురాజనర్మసఖుల వనప్రవేశముతోఁ నారంభింపఁబడినది. చంద్రికాపరిణయములోఁ గూడ నటులె సుచంద్రనర్మసఖుల ప్రవేశముతో ద్వితీయాశ్వాస మారంభింపఁబడినది. ఇరువురు నర్మసఖులు నభేదముగ వనమును బరిమితపద్యములలో నొకే విధముగ వర్ణించిరి. వసంతశోభ దర్శింప వినోదార్థముగ నేతెంచిన వసురాజుద్యానసందర్శనములతోఁ గాలక్షేపముఁ జేయుట యుక్తముగ నున్నది. మునులబాధల వారింప శాండిల్యునియాజ్ఞ తలఁదాల్చి బయలువెడలిన సుచంద్రుఁడు వసురాజుతోఁ బోటిపెట్టికొని యతనితో సరిగఁ గాలక్షేపముఁ జేయుట కథాసంవిధానమునకు బాధకము. సుచంద్రునితోఁ గుముదుఁడను దేవసంభూతుఁ డొకఁడు చంద్రికాసౌందర్యము విరివిగ వర్ణించి తెలిపెను. అంతఁ బోక తనవిమానముపైఁ జంద్రికయున్నతావునకు సుచంద్రుని గొనిపోవ నాయమను జూచి మరల సుచంద్రుఁడు దీర్ఘముగ వర్ణించెను. ఈయంశము వసుచరిత్రములోని నర్మసఖుఁడు గిరికాదేవిని వర్ణించుటకు వసురాజు గిరికాదేవిని జూచి వర్ణించుటకు సరియగు ప్రతిబింబము. గిరికాదేవి రాజకుమారుని మోహాగ్నిలోఁ ద్రోచి తల్లి వర్తమాన మంపుటచేఁ బోలేక పోలేక పోయినది. ఇటఁ జంద్రికాపరిణయములోఁ గూడ నంతియ. పిమ్మట మోహావస్థలోనుండి తెప్పిఱిల్లి సుచంద్రుఁడు పూర్వాంశము మఱవక తమిస్రదానవునిపై కేగి వాని మడియించెను. మొదటనుండి వెంట నంటియున్న నర్మసఖుఁడు మధ్య యదృశ్యమయ్యెను. పాప మీనర్మసఖుఁడు సుచంద్రునితోఁ గుముదుఁడు పరిచయము చేసికొనువఱకుఁ గనిపించి యామహారణ్యమున నదృశ్యమైనాఁడు. మరల వానిగతియే తెలియదు. వసుచరిత్రములోని నర్మసఖుఁడు మెల్లగా నిల్లుచేరినాఁడు. ఈనర్మసఖునిగతి యేమాయెనో నేఁటివఱకు మనకుఁ దెలియరాదు.

ఇంతవఱకు మూఁడాశ్వాసములలోని కథను బరిశీలించితిమి. నాలవయాశ్వాసమంతయు యమకకవిత్వము. గ్రంథమంతయు నొకశైలి. యీయాశ్వాస మంతయు నొకశైలిగ నున్నది. ఇందు ధారాశుద్ధిగాని ధారాసౌకుమార్యముగాని కూర్పుబింకము గాని కానరాదు. దుర్ఘటములగు యమకములు నిర్వహింపఁబడినవి. వసుచరిత్రములో గతానుగతిగ వచ్చినవర్ణములన్నియుఁ గ్రోడీకరించి ప్రబంధమర్మములఁ గాపాడుటకై యీయాశ్వాసము కల్పింపఁబడినటులు దోఁచుచున్నది. ఇందుఁ గథాంశము లేదు. రాజమోహము కొంతసేపు; చంద్రికమోహము మఱికొంతసేపు. ఇరువురిప్రకృతులు మోహము ప్రవర్తనము బాధాభినయము నొక్కతీరైనదియె. వసుచరిత్రములో రాజు వనవిహారము చేయునప్పుడు వచ్చిన వసంతమునకుఁ బ్రతిబింబము మాధవరాయ కవివర్యుఁడు జ్ఞాపకముంచుకొని నాలవయాశ్వాసమునఁ బ్రసక్తి కల్పించుకొని యేకరుపుపెట్టెను. పూలు గోయుట వనవిహారము జలక్రీడలు మన్మథపూజ కేళీవనప్రవేశము సూర్యాస్తమానము వెన్నెలవచనము చంద్రమన్మథపవమానదూషణము సూర్యోదయము శిశిరోపచారప్రదర్శనము

లోనగు ప్రబంధసంప్రదాయములకె ప్రత్యేకించి యీ యాశ్వాసము వినియోగింపఁబడినది. ఇవియన్నియు నైనపిమ్మటఁ బ్రధానకథాంశము పంచమాశ్వాసమునఁ గొంత చేర్పఁబడినది. స్వయంవరభేరి మ్రోఁగింపఁబడెను; రాజకుమారు లందఱు సభావేదికల నలంకరించిరి. క్షణదోదయుని ప్రార్థనముచే గౌరీదేవి స్వయంవరాగతరాజలోకమును వర్ణింప నేతెంచెను. రాజలోకమును బార్వతి వర్ణించినపిమ్మట సుచంద్రునిఁ జంద్రిక వరించెను. పార్వతి క్షణదోదయున కొకదివ్యమంత్రమును గటాక్షించెను. క్షణదోదయుఁడు తన పూర్వపుణ్యము ఫలించిన దని యానందించి యారాత్రికె వివాహ లగ్నము నిశ్చయించెను.

తుదియాశ్వాసము షష్ఠాశ్వాసము. ఇందుఁ జంద్రికాభ్యంగస్నానము అలంకారములు చేయుట వివాహమండపమునకుఁ దెచ్చుట. సుచంద్రునకు నిటులె జరిగినవి. స్త్రీలే రాజు నలంకరించిరి. రాజును సందర్శించుటకుఁ బౌరాంగనలు మిగుల నార్భాటములు చేసిరి. ఇది యంతయు వసుచరిత్రమున జరిగినదియె. తుదకు వివాహము సన్నెకల్లు త్రొక్కించుట పెండ్లిపెద్దలు దీవించుట తండ్రి తనయకు బుద్ధులు చెప్పుట యుచితవిధముగా నెఱవేఱిన పిమ్మట మగనితోఁ బెండ్లికుమార్తె యత్తవారింటికిఁ జేరెను. మఱలఁ బౌరాంగనలు పెండ్లికుమార్తెను జూడ సంరంభములు చేసి కొంతవఱకుఁ గృతార్థలైరి. సాయంకాలమునకు నిషేకముహూర్తము. రహఃక్రీడాగృహప్రవేశము. చంద్రికలజ్జాప్రచరణము సుచంద్రుని శృంగారక్రీడాప్రదర్శనములతో దాంపత్యధర్మములతోఁ గథ గట్టెక్కినది. మనము ప్రకృతాంశములోనికి వచ్చితిమి. ఈయంత్యాశ్వాసము చాలవఱకుఁ గథాంశమంతయు వసుచరిత్రమునకు చాయగనే యున్నది. ఇందు స్వాతంత్రభావములు కొన్నిచోటులలోఁ గలవు. కాని కథాంశము కథాకల్పము భట్టుమూర్తి పాడిపాడి విడిచిన దగుటచే నిందు జీవకళ చాలవఱకు మఱుఁగుపడియున్నది. భట్టుమూర్తికృతిలోఁ గథాంశమునకంటె సాహిత్యమునకె ప్రధానస్థాన మీయఁబడినది. వర్ణనములలో సహజములు చాలవఱకుఁ దక్కున. అప్రతిమానమగు వసుచరిత్రకల్పనము మాధవరాయకవిహృదయమును దన్మయము గావించి యాతనిచే నట్టి యుత్తమోత్తమగ్రంథమును మఱియొక దానిని వ్రాయించినది. ఎంత ప్రతిబింబకావ్యమైనను జంద్రికాపరిణయమునఁ గవితాచౌర్యము గాని భావచౌర్యముగాని లేదు. రామరాజభూషణునిపోకడలు మాధవరాయకవి సార్వత్రికముగ ననుసరించి కథాకల్పనమునకుఁ బ్రాముఖ్యము తొలఁగించెను.

చంద్రికాపరిణయము—ఆంధ్రవాఙ్మయమున నుత్తమగ్రంథము. వసుచరిత్రమున కగ్రస్థానము, ద్వితీయస్థానము చంద్రికాపరిణయమునకు నొసంగవలయును. చంద్రికాపరిణయమె మాతృక యనియు వసుచరిత్రమె ప్రతిబింబకావ్యమనియు వాదించువారుండరు. వసుచరిత్రమునం దున్నన్ని యమూల్యభావములు సహజమగు శ్లేషకవిత చంద్రికాపరిణయములోఁ గానరాదు.

చంద్రికాపరిణయములోని శైలి మూఁడుతెఱంగులఁ గానవచ్చుచున్నది, ఇది యంతయు వ్యత్యస్తములగువిషయములఁబట్టి వచ్చినదె కాని వేఱు కాదు. సహజముగ నడుచు కథాంశమున మాధవరాయప్రభువర్యునిశైలి శరత్కాలజీవనదివలె సమవేగముగ గంభీరముగ నిర్మలముగఁ బ్రవహించుచుండును. ఇట్టిశైలికీ పద్యము నిదర్శనము గాఁగలదు.

“సం. అని ముని శాపమిచ్చిన భయంబు మనంబున నిండి యుండ న
య్యనఘునిపాదపద్మముల నయ్యెడఁ జయ్యన వ్రాలి భక్తిచే
కొని యిటులంటి నో నియమికుంజర! మీరు గతాగసుండనై
నను నను బ్రోవరయ్య కరుణాసదనంబగు మానసంబునన్.

అనుకరణభాగమున నన్వయక్లిష్టము, అప్రయుక్తపదప్రయోగము, పరుషపదఘటనము తఱచుగాఁ గానవచ్చుచుండును. ధారాళమగు శైలి కొఱఁతపడి యుండును. చూడుఁడు.

ఉ. అలతఱిఁ దద్గిరీంద్రతటికాంచనకాంచనమాలతీలతా
వలయలతాంతకాంతతరవాసనవాసనవానిలాళికిన్
మలయువిభుండు వేడ్కఁ దనమానసమానసముజ్జ్వలాత్మ సే
వ్యలఁగని పల్కె స్వర్ధునిసుమజీవనజీవనభేదనోక్తికన్.

ఉచితముగా వాడుడు !

ఆలశ్యము చేయవద్దు!!

ప్రొఫెసరు జేమ్సుగారి

ఎలెక్ట్రోటానిక్ మాత్రలు

రూఢీయైన నివారిణి



అన్ని నరసంబంధమైన వ్యాధులు, నిద్ర లేమి, శుక్ల నష్టము, జ్ఞాపకము లేకుండుట. మెదడు అలసట జెందుట, చదువుటకు లేక వ్యాపారము చేయుటకు శక్తిలేకుండుట, సాధారణమైన బలహీనము, చిన్నవయస్సునందే బలహీనముగానుండుట పురుషత్వము క్షీణించుట, అమితముగా పనిచేయుటవలన, దురుసడతవలన గలిగిన దుర్గుణములు మున్నగునవి నిస్సందేహముగా కుదురును.

ఉద్యోగస్థులు, విద్యసంబంధమైన పనులు చేయునట్టివారు, మతాచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, న్యాయవాదులు, గుమాస్తాలు, వ్యాయామసంబంధము గలవారు, వ్యాపారులు, మెదడు సంబంధమైన పనులుగలవారు మొదలగువారికి ప్రాణసమానమైన వస్తువు లిందు కలిసి యుండుటచే ఆయువును హెచ్చుజేయును. అమితముగా పాటుపడుటచే కలిగిన నరముల దుర్బలత్వము ముసలితనముచే కలిగిన నపుంసకత్వము, మొదలగునవి ఈ గుళికలను సేవించుటచే అద్భుతముగా కుదిరినవి.

అన్నిరకముల అస్వాభావికమైన స్రవణములు తప్పక కుదురును. సున్నితమైన దేహమునకు మంచి పటుత్వము నిచ్చును. మెదడు సంబంధమైనపనులు, లేక యితరపనులు వీటిచే కలిగిన పురుషత్వ లోపమును తప్పక పోగొట్టి మంచి బలమును కలిగించును.

"మీరే ఉపయోగించి ఒప్పుకొనుటయే" మిక్కిలి శ్రేష్ఠమైన యోగ్యతాపత్రిక, తరువాత దానిని నమ్ముటకు వీలుండును. మీకు నమ్మకముగా చేరుటకై రు 0-4-0 తపాలాబిళ్లలను పంపిన 2 దినములకు సరిపడు ఎలెక్ట్రో- టానిక్ ముత్యముల పొట్లమును రిజిస్టర్డు పార్శలుద్వారా !మీరు పరీక్షించుటకై పంపబడును

40 గుళికలుగల బుడ్డి 1-కి ధర రు 2—6—0 3 బుడ్లకు ధర రు 6—0—0

మర్యాదగల అన్నిదుకాణములందు దొరకును, లేనిచో తక్షణమే దయచేసి మాకు నేరులో వ్రాసిన పంపెదము. సోల్ ఏజంట్లు:—**ఆంగ్లో ఇండియన్ డ్రగ్గు అండు కెమికల్ కంపెనీ,**

స్పెషల్ డెస్కు ఏ నెం 155, జుమ్మామసీదు, బొంబాయి.

వజ్రములు

న్యాయమైన ధరప్రకారము టోకుగాను, చిల్లరగాను విక్రయించబడును. మఱియొకచోటికి పోవుటకు మునుపు మావద్దకు రాగోరెదము.

బాపలాల్ అండు కో

డైరక్టు ఇంపోటర్లు, టోకు, చిల్లర వజ్రముల వర్తకులు
89 టంకశాలవీథి, పార్కుటౌను, మద్రాసు

హెడ్ ఆఫీసు బొంబాయి.



గవర్నమెంటువారిచే ఆమోదింపబడిన పాఠశాల.

మోటారును నడుపుటకు, మెకానిజమ్ మొదలగునవి ప్రత్యేకముగా నేర్పబడును.

శ్రీరామ్ మోటారు పాఠశాల
నెం 1/28, మూకర్ నల్లముత్తువీథి,
మద్రాసు.

Sri Saradasamajam, Fourth Annual Meeting and Laying of foundation stone, Anantapur.

శ్రీ శారదాసమాజ చతుర్థవార్షికోత్సవము, సమాజభవన శంకుస్థాపనము. 1923. అనంతపురము

Saradanikethanam Girls,
Spinning yarn, Guntur.



శారదానికేతనము బాలికలు, నూలువడుకుట, గుంటూరు

Saradaniketanam Girls, Needlework,
Guntur.



శారదానికేతనము బాలికలు, కుట్టుపని చేయుట, గుంటూరు

Prathamakavi Pustaka Bhandagaramu, 1924, Gandhi Asramamu, Vemulavada.

ప్రథమకవి పుస్తకభాండాగారము, 1924. గాంధి ఆశ్రమము, వేములవాడ

Gopalakrishna Library, Ongole.



గోపాలకృష్ణ పుస్తక భాండాగారము, ఒంగోలు

Venkateswara Ayurvedic College, Bezvada.



వేంకటేశ్వర ఆయుర్వేదకళాశాల, బెజవాడ

శ్లేషకవితల చతుర్థాశ్వాసము భేదించుట చాల కష్టము. సాధారణపండితుల కాపద్యములు దురవగాహము లని తెలుపుట సాహసము కాఁజాలదు. ఈయాశ్వాసమంతయు నారికేళపాకములో నిమిడియున్నది. శ్రమ చేసి భేదించినఁగాని రుచి తెలియదు. శైలి పరిశీలించిన నీవిషయము స్పష్టము కాఁగలదు.

మ. శరజద్వేషి నిశాకధూటీ వరణేచ్ఛకా రాఁగ మున్మున్నె బల్
త్వరఁ గాలోపధి కారు లూనునవచంద్రజ్యోతిరాశీలస
త్పరివర్ణ్యస్వకవర్ణనిర్ణిహతచంద్రజ్యోతిరాశీలస
ద్గరిమం బెంపయి దోఁచెఁ బ్రాచిఁ పదాతత్వీట్కులం బయ్యెడన్.

మనుచరిత్రమువలెఁ జంద్రికాపరిణయము కథాప్రధానమైనది కాదు. కథాప్రధానముగఁ బ్రబంధములు వ్రాసి సమయోచితములుగ వర్ణనముల నిమిడ్చినచో వాఙ్మయమున కట్టికృతులు చాల సహాయకారు లగును. సాధారణముగ జనసామాన్యమునకు మనుచరిత్రమువలె వసుచరిత్రమును నింక నాతెగలోని యితరకావ్యములును రుచింపక పోవుట కందుఁ బఠనార్హమగు కథాభాగము లేకుంటయె ముఖ్యహేతువని చెప్పవచ్చును. వసుచరిత్రము బయలు వెడలినపిమ్మట నాంధ్రవాఙ్మయమున గొప్ప మార్పు కలిగెను. ప్రబంధకవు లందఱు నాశైలియందు నానియమములయందుఁ దన్మయులై యట్టికావ్యములే రచింపసాగిరి. ఈ యుగారంభమున బయలు వెడలిన దగుటచేఁ జంద్రికాపరిణయమునందుఁ బెక్కు గుణములు కలవు. రామరాజభూషణుఁడు సాహిత్యమున సంగీతమున సామర్థ్యము గలవాఁడు. మాధవరాయప్రభువర్యుఁడు సాహిత్యముననే కాక శాస్త్రములయందుఁగూడ నఖండపరిశ్రమకలవాఁడగుటఁ జంద్రికాపరిణయ ముత్తమోత్తమగ్రంథ మనఁదగియున్నది. వసుచరిత్రము ననుకరింపనిచో చంద్రికాపరిణయము వాఙ్మయమునఁ బ్రధానస్థానము నొందునదియే.

చంద్రికాపరిణయము కథాగ్రంథము కాదు. కవితాగ్రంథముకాదు. సాహిత్యగ్రంథము. ఇందు సాహిత్యపరిక్రమము లెక్కువ గలవు. ప్రాచీనప్రబంధముల నెంతవఱ కనుకరణసంబంధము గలదో విమర్శింపనగును గాని యిందు నౌచితి పాత్రపోషణ విమర్శింపఁదగిన యవకాశము లేదు. కాన నాప్రసక్తి మానితిమి.

ఇట్టియుత్తమగ్రంథము మిగులఁ జక్కఁగ వ్యాఖ్యతో ముద్రింపించి పాఠకలోకమున కుచితముగ నందించుచు శ్రీ శ్రీ శ్రీ రాజా సురభి వేంకటలక్ష్మారావు వారికి పండితజనాభేద్యమగు నీకృతికి సమీచీనవ్యాఖ్య వ్రాసి యలరించిన విఖ్యాతయశులగు అవధానము శేషశాస్త్రి గారికి నాంధ్రప్రపంచము కృతజ్ఞతచూపు టావశ్యకము.

అమృతాంజనము
వాయువునొప్పులకు వజ్రాయుధము
పంచభాషచీటి చూచి కొనిన మోసము గలుగదు
చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 మాత్రమే అన్ని షాపులలోను దొరకును.
బొంబాయి అమృతాంజనండిపో మదరాసు

కావ్యరచన

తాపీ ధర్మారావు పంతులుగారు, బి. ఏ.

గరిమను దేశగౌరవ మఖర్వ పరాక్రమవైభవంబులన్
బరఁగెడివేళ, నయ్యెలలపై సుఖముండి, కృతుల్రచింపఁ "గ
ప్పురవిడె మాత్మకింపయిన భోజన మింక నదేది యేదియో
దొరకినఁ గాదె" యంచు నొకదొడ్డ కవీశుఁడు సెప్పె నప్పరో!

వరమది; యట్లువ్రాయు విభవంబు నదృష్టవశంబునన్ గణిం
చిరి మనవారు గొందఱు విశేష వివేక విలాసు; లందఱి
ప్పురుసునఁ దూఁగుటయ్యెలల భాగ్యము నందఁ బొసంగు టెట్టు? లే
వెరపున లాఁతి సత్కవులు వెల్వడఁ గాంతు రుదారభావముల్?

అరయు రసజ్ఞపాఠకుల నాముదుకొండు వరింప, నొక్కఁ"డీ
ధరణి విశాల, కాలము తుదం గన నట్టిది, భావసామ్య మొ
క్కరుఁడునుఁ గల్గఁడే? కృతినిఁ గాంచి ముదంబును బొందనేటివా
రరుసము నందకున్నఁ జనె" యంచు రచించె రసాంచితంబుగాన్.

ఒరులిది విందురా యనెడు నూహ మెఱుంగక, పొంగి, తానుగాఁ
బొరలి, హృదంతరాన నెడముం గనఁ జాలక, వెల్లిఁ గొంచు, వే
పురు వలదన్న నాఁగక, గుబుల్కొనఁ బాఱు మనోనుభావముల్
దొరకక, చెప్పు టెట్టులని తొంటి కవీశులు సాటఁ గూడదే?

పరువపు శాద్వలంబు, నొకపజ్జ మనోహర రావ మొప్పవేఁ
బరువిడు కొండ వాఁగును, సువాసనలన్ వెదచల్లు చల్ల తె
మ్మెరలును, సంజకెంపు జిగి మించు నభంబు, విహంగ గీతముల్,
దొరకక చెప్పు టెట్టులని తొంటి కవీశులు సాటఁ గూడదే?

పరిసర మందు నంబునిధి, భంగ పరంపర పైఁ జెలంగ బం
ధురగతి మ్రోఁగు సానువులునుం, బరిసర్పిత చంద్రకాంతి, శీ
కరభర వాతపోతమును, గ్రందు రవంతయు లేని కాలమున్
దొరకక చెప్పు టెట్టు లని తొంటి కవీశులు సాటఁ గూడదే?.

సరసిజ సౌరభంబును గిసాల కషాయితరాగరాగియౌ
పరభృతమున్, మహాప్రకృతి పావన మూర్తిఁ గనంగఁ జాలు ప్ర
స్తరరచితాసనంబు, నెఱసంజ సుఖంబు, మరుత్కిశోరముల్
దొరకక చెప్పు టెట్టు లని తొంటి కవీశులు సాటఁ గూడదే?

విరిసెడి పెక్కువన్నియల వీవనవా నపరాళి వింత బం
గరు చెలువట్టు లగ్రమునఁ గ్రాల, విహంగమకూజితంబు లం
బరమునఁ బర్వఁ బార్శ్వముల, స్వైర విహార వినోదసైరికో
త్కరపటుగీతి చాల వెనుకన్ విన వచ్చుచు నుండు సుస్థితుల్
దొరకక చెప్పు టెట్టు లని తొంటి కవీశులు సాటఁ గూడదే?

సిరినిజు నవ్వేలున్, వలపు సేఁతలు, వన్నెలు, చిన్నెలున్ మనో
హారముగఁ గొన్ని వర్షము లనంతము లం చనుకొంచుఁ గాంచి, యీ
శ్వర కృప వింత రూపునఁ బ్రసన్నతఁగాంచిన యంత, నవ్వియున్
విరవిర నిట్టె మాయమయి, విన్నదనంబునుఁ గూర్ప, నింట సుం
దరియు సుతాదులుం దమమనంబుల నున్నఘనార్తి మ్రింగి, దు
ర్భర పరితాప ఘోరవిధిఁ బాసెనొ లేమిడి నేటినుండినా
నరుదగు నోర్పుతోడ దరహాసము సేయుచుఁ దన్నుఁ జూచుటల్
దొరకక చెప్పు టెట్టులని తొంటి కవీశులు సాటఁ గూడదే?

పోరిఁగొను నాఁకటం బొరలు పుత్త్రులబావ్వ నిరుద్ధ దృష్టులం
బరపుచు నెత్తి యూరడిలఁ బల్కెడు సాధ్వినిఁ జూచి చూడన
ట్లరసి, నిజార్తి విస్మరణ, నాథునికిం బగు లేమి నెంచఁగా
దొరకక చెప్పు టెట్టు లని తొంటి కవీశులు సాటఁ గూడదే!.

గరువముఁ గోలుపోయి, విధి కట్టెఁడి సేఁతలఁ దొంటి పొంకముం
దొరఁగి, విలూన భూషయు, విదూషిత తేజయునై, క్షుదార్తితోఁ
బరభవ మంది కుందు నొక భాగ్య విహీననుఁ గాంచి నంతనే
పోరఁజన కుండఁగా నచిరపూర్వపరిస్థితులందు దాని సు
స్థిరవిభవంబు, శేముషియు, దేశము, గీర్తియు నొక్కటన్ హృదం
తరమునఁ బర్వు చుండ, నయనంబుల బాష్పము లూఁటలూరఁ,గా
తర మతి "దేవదేవ, భయదంబులు నీ చెయిదంబు" లంచు, మే
గరుపడ నెంచు భావమును, జ్ఞానము, బుద్ధి, వివేక సంపదల్
దొరకక చెప్పు టెట్టు లని తొంటి కవీశులు సాటఁ గూడదే!

కరువలి వానకుం జడిసి కట్టెదుటం బొడనూపు నొక్కని
బ్బరమగు నమ్మకంబు గలపట్టునఁ దాఁ దల దాఁచి, "యద్దిరా!
శరణము నిచ్చె నీశుఁ"డని సంతసమందుచు నందు నుండ, ని
ష్ఠురముగ, నచ్చటే, శ్రుతి కఠోర వినంబునఁ, బెద్ద పిడ్గు చె
చ్చెరఁ బడి, వాని నొక్కనినె చిత్రవధం బొనరించి, యాతికే
తర విషయంబు లింతయినఁ దాఁకక యుంచుటఁ గాంచి, సాసన
బ్బురముగ వ్రేలుఁ బెట్టి జివముం గని, యాపరమేశు లీలలన్
దరవినయంబు లొప్పఁగ మనంబున నెంచెడు సన్నివేశముల్
దొరకక చెప్పు టెట్టులని తొంటి కవీశులు సాటఁ గూడదే!

చైతన్యస్వరూపసిద్ధాంతములు

పారనంది జగన్నాథస్వామి గారు, ఎమ్. ఏ., ఎల్. టి,

ప్రాచీనదేశసిద్ధాంతములో ఆత్మమనస్సులు రెండు భిన్న పదార్థములు. పాశ్చాత్యుల శాస్త్రములో వస్తుతః రెండూ ఒకటేకాని, వ్యాపారములవలన భిన్న రీతుల విచారణీయము లగుచున్న వని చెప్పవచ్చును. ఈ ప్రపంచమునంతను చేతనాచేతనములుగ విభజించి, చైతన్యమునంతను ఒకేపదార్థముగ నిరూపించి చైతన్యముయొక్క భిన్నావస్థలు పరిణామక్రమములో వ్యక్తమగుచున్నవని అన్నిమతములు అంగీకరింపకతీరదు. మనుష్యునిలో వ్యక్తమైన చైతన్యస్థితిని రెండు భిన్నపదార్థములుగ పరిగణించుటకంటె, ఒకేవస్తువుగ నిరూపించుట ఎక్కువ శాస్త్రీయముగ తోచుచున్నది. ఆవస్తువుయొక్క వివిధవ్యాపారములకు వివిధనామము లుంచుట బాగుగానే యున్నదికాని, ఆనామములను వస్తువు లని భ్రమపడుట సంభవించుచుండును. ఈ చైతన్యముయొక్క స్వరూపము వివిధావస్థలు, ఈ వ్యాసములో క్లుప్తముగా విచారింతము.

మనుజుని జాగ్రదవస్థలో వ్యక్తమగుచున్న చైతన్యమే పూర్ణమైన చైతన్యమనిన్ని, తదితర చైతన్యావస్థ మరొకటి లేదనిన్ని నిద్రలో ఈచైతన్యము నిర్వ్యాపారమగుననిన్ని మొన మొన్నటివరకు తలుస్తూఉండిరి. ఈ సిద్ధాంతము శాస్త్రములలో మారినా, సామాన్యులలో ఇంకనూ నాటేఉన్నది. నిద్రలో ఇంద్రియము లన్ని వ్యాపారము లేనివి అగుటచేత, ఇంద్రియములద్వారానే బాహ్యప్రపంచజ్ఞానము కలుగవలెనుకాబట్టి, చైతన్యమునకు నిద్రలో స్థితివ్యవహారము లుండవు. ఈసూత్రమును అనుసరించి జాగ్రచ్చైతన్యము, నిద్రాచైతన్యము అని రెండింటిగ చైతన్యమును విభజించుచుండిరి. ఈసిద్ధాంతమునకు కొంచెము పర్యాయముగా నిద్రాచైతన్యమునకు లీనచైతన్య మని పేరుపెట్టి, నిద్రలో చైతన్యము లీనమై యుండునని చెప్పినారు. వారైనా ఈలీనచైతన్యమునకు ఏప్రత్యేకవ్యాపారమును కల్పించియుండలేదు.

లీనచైతన్యముయొక్క విశేషము స్మృతి, ఏకాగ్రతలలో చక్కగ వ్యక్తమగుచున్నదని త్వరలో చాలా మంది గ్రహించినారు. ఇదివరకు కలిగిన అనుభవము జాగ్రచ్చైతన్యమునకు వచ్చినప్పుడు ఆవృత్తికి స్మృతి అని పేరు. ఈవ్యాపారమును చక్కగ విమర్శిస్తే, మూడు అవస్థలు కనబడును. అనుభవజననము, అనుభవస్మృతి, జననస్మృతికాలములకుమధ్య ఆఅనుభవముయొక్కస్థితి. ఈస్థితి లీనచైతన్యము. జననమైనతరువాత ఆ అనుభవము సంస్కారరూపమున లీనమైయుండి, స్మృతికాలమున తిరిగి జాగ్రదవస్థకు వచ్చుచుండును. ఇది లీనచైతన్యముయొక్క ఒకవిధమైన వ్యాపారము.

ఏకాగ్రతను పరీక్షించినచో మరొక విశేషము వ్యక్తమగును. ఏయొక్క నిమిషమందైనను అనేకేంద్రియములు పనిచేస్తూ ఉండును. కాని ఆవృత్తులన్నిటిలో దేనియందో ఒకదానియందు ఏకాగ్రత ఉండును. మిగిలినవన్నీ లీనములగును. ఎట్లన, నేనీవ్యాసమును వ్రాయుచున్నప్పుడు నానేత్రములు చూచుచుండును; నేను వ్రాయుచుండు అక్షరమేకాక మీది అక్షరములు, కలముయొక్కరంగు క్రింద కాగితముపై ఉన్న మచ్చ, వ్రాస్తూ ఉన్న బల్ల ఆకారము, చుట్టుప్రక్కలవస్తువుల ఆకారము, ఇవన్నీ కొద్దిగనో, గొప్పగనో దృగ్గోచరము లగును. ఆ ఇంద్రియవృత్తులకు సంబంధించిన మనోవృత్తు లుండితీరును. ఆవృత్తులన్నీ నా ఏకాగ్రతలోనికి చేరలేదు. అవి అందుచేత లీనము లైనవి. ఇట్లు నేత్రేంద్రియము ఎట్లు లీనచైతన్యమునకు సామగ్రిని చేర్చునో ఆలాగే యితరేంద్రియములు కూడా చేర్చును. లీనచైతన్యమునకు

చేరిన ఇవన్నీ ఒక్కరీతిగా ఉండవు. వాటిలీనత ఎక్కువ తక్కువగా ఉండును. ఈ ఎక్కువ తక్కువ వాటి ప్రసరించినమనస్సుయొక్క ఏకాగ్రతను పట్టి ఉండును. ఏవృత్తులు ఆకాలమున మనస్సున ఎక్కువగా నాటినవో, ఏవి ఏకాగ్రతలోనున్న వృత్తికి సంబంధించినవో, అవి తక్కువలీనములు అగును. ఏవి తక్కువలీనము లగునో అవి స్మృతికాలములో సులభముగా జాగ్రదవస్థకు వచ్చును.

ఈ సిద్ధాంతమే చాలాకాలమువరకు సర్వాంగీకృతమై యుండెను. నిద్రావస్థ, లీన, అలీనము లనెడి జాగ్రదవస్థ, ఇవి చైతన్యముయొక్క స్వరూపము లని మనశ్శాస్త్రజ్ఞు లందరూ సిద్ధాంతీకరించి యుండిరి. ఇట్లుండగా మనస్సంబంధమైన నూతనసామగ్రి కొంత జిజ్ఞాసకు వచ్చినది. వ్యక్తమైయున్న పంచేంద్రియములద్వారానే అనుభవమునంతా సంపాదించగలము ఒకరికి తిరిగి తెలియజేయగలము అనేసూత్రమునకు విరోధముగా నుండు సంగతులు అనేకములు సందర్భించినవి. వాటికి టెలిపథీ అని పేరు పెట్టినారు. దూరస్థు లిద్దరు ఉత్తరములు మొదలైన ఏసాధారణమార్గమున కాకుండా, బాహ్యేంద్రియముల సహాయము లేకుండా, ఒకరి కొకరు ఒకసంగతిని తెలియబరచుకొనగలరు. ఇప్పుడు బాహ్యచైతన్యము ప్రవర్తించలేదు గదా. ఆలాగే ఒకవ్యక్తి యోగనిద్రలో ప్రవేశించి, అతడు జాగ్రచ్చైతన్యములో ఎరగని సంగతిని చెప్పుట; ఒకవ్యక్తిని అట్టినిద్రలో ప్రవేశపెట్టగా అట్టి సంగతులను చెప్పుట; జాగ్రదవస్థలో వాటినిగురించి ఎట్టి ప్రశ్నలు వేసినా, ఎంత ప్రయత్నము చేసినా, వాటి అనుభవము ఏమిన్ని లేకుండుట; ఈ విధమైనవాటికి హిప్నాటిజము అని పేరుపెట్టినారు. ఇట్టి సంగతుల పరీక్షవలన లీనచైతన్యస్వరూపవిషయమై సిద్ధాంతము మారవలసివచ్చినది.

లీనచైతన్యమును రెండుసోపానములుగ విభజించినారు. ఒకరకము సులభముగ, సాధారణముగ, జాగ్రచ్చైతన్యప్రయత్నములవలన జ్ఞప్తికి రాగలిగినవి; ఎట్టిప్రయత్నము చేసినా, జాగ్రచ్చైతన్యప్రభావము ఉన్నంతసేపు స్మరణకు రాకున్నవి, అసాధారణపరిస్థితులలో వచ్చుచున్నవి రెండోరకము. వీటినిబట్టి చైతన్యమునకు వచ్చుటకు, రాలేకపోవుటకు ఒకద్వారమును దాటిరాగలిగి యుండవలె నని ఒకరూపకమును కల్పించి శాస్త్రజ్ఞులు వర్ణించుచుందురు. చైతన్యద్వారమును దాటగలిగేవి, దాటలేనివి, అని రెండువిధముల ఆలీనచైతన్య మున్నదని సిద్ధాంతము ఏర్పడినది. ఈభేదములకు కారణము ఏకాగ్రతాతారతమ్యములని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. ఎందుచేతననగా అసాధారణపరిస్థితులలో వ్యక్తమగుచున్నవి ఒకప్పుడు అనుభవములోనికి వచ్చియున్నట్లు ఇతరరుజువులు కనబడుచున్నవి. కాని జాగ్రదవస్థలో స్మృతికి రాకుండా ఉన్నవి. జాగ్రచ్చైతన్యములో ద్వారము దాటిరాలేకపోవుట, రోగనిద్రలో వచ్చుచుండుటను పట్టి చూడగా, ఈబాహ్యచైతన్యముకంటె ఆలీనచైతన్యము ఎక్కువ సంపద కలదిగా తోచుచుండును. ఏకాగ్రతలోనికి వచ్చుఅంశము ఒకటైనపుడు, దానిసమయమున లీనచైతన్యమునకు చేరుచున్న సామగ్రి ఇంత అంత అని చెప్ప తరము కాదుగదా. ఈలీనచైతన్యముయొక్క వ్యాపారములను ఆత్మజిజ్ఞాసాసంఘము వారు (Psychic Research Society)* పరీక్షిస్తూ ఈసిద్ధాంతమును స్థాపిస్తూ ఉన్నారు.

ఇంతవరకు చెప్పినదానిని సంగ్రహించినచో చైతన్యముయొక్క భిన్నరూపములను తెలియజేయుటకు ఈ క్రింది పటీని తయారుచేయవచ్చును:—



ఈ రెండు లీనచైతన్యములు వాటికిసందర్భించిన పరిస్థితులలో జాగ్రత్ స్థితికి రాగలిగినవే. ఏరూపమున

---

*ఈసంఘము వారిపనిని, ఈ టెలిపథీ, హిప్నాటిజము, వ్యాపారములను వర్ణిస్తూ, ఆత్మజిజ్ఞాస, లేక "శరీరము విడిచినతరువాత ఆత్మస్థితి" అనే పేరుతో నేను వ్రాసినపుస్తకము ఆంధ్రపత్రికా కార్యాలయమున దొరుకును.

పూర్వఅనుభవములోనికి వచ్చినవో, ఆరూపముననే తిరిగి అనుభవమునకు ఆలీనచైతన్యముల మనోవృత్తులు రాగలవు. అందుచేత ఇవి చైతన్యములో ఉన్న వేకాని, చైతన్యమునకు అతీతములు కావు.

ఇట్లుండగా మరొకవిధమైన చైతన్యమును అంగీకరించక తీరినది కాదు. సర్వాంగీకారము పొందియున్న పరిణామసూత్రము ననుసరించి చైతన్యపరిణామమును పరీక్షించుటచేత మనుజుని మనోనిర్మాణములో జంతుసంబంధములైన భావములు, వాంఛలు, మొదలైన మనోవృత్తులు వాసనారూపమున లీనములైయున్నట్లు కనుగొనినారు. ఏవాంఛలు జంతువులు నిరాటంకముగ తీర్చుకొనుచున్నవో, వాటిని మనుజుడు బహిరంగముగ అ[illegible]చించలేకున్నాడు; ఆలాగని అవి వానిమనస్సు [illegible] నుండి తొలగిపోలేదు. ఏభావములు, చర్యలు అస[illegible] కుటుంబములలో నిర్దుష్టములో, వాటిని నాగరికులు నిర్మూలము చేయలేకున్నా బహిరంగముగ ప్రకటింపలేకున్నారు. ఇట్టివన్నీ పరంపరలో వాసనలుగా పిల్లలలో వ్యక్తమగుచున్నట్లున్ను, వాటిని సాంఘికనియమములచే అణిచివేయ యత్నిస్తూ ఉన్నట్లున్ను శాస్త్రజ్ఞులు కనిపెట్టినారు. ఆభావములను; ఆవాంఛలను, తెగదీయ నాగరికులు, ముఖ్యముగ నీతిపరులు యత్నించుచున్నారు. వీటి ఉనికి బాలుల మనస్సుకూర్పులోనే కాకుండా పెద్దవారి మనస్సు కూర్పులోకూడా ఉన్నట్లు మరొకవిధమున ఇటీవల మనశ్శాస్త్రజ్ఞులు కనుగొనుచున్నారు. ఉన్మాదము, అస్థిరత, మతివిభ్రమము, దయ్యముపట్టుట, గ్రహబాధ, ఈ మొదలైనపేర్లతో వ్యవహారములో ఉన్న (Risteria and Merotic disorder) మనస్సంబంధమైన రోగముల పరీక్ష ఇటీవల ఎక్కువైనది. ఆ జబ్బులకు శారీరకచికిత్స ఎంత చేసినా రోగనివృత్తి లేకుండెను; మనశ్చికిత్స చేయవలెనని ప్రయత్నించుటలో చెప్పసిగ్గగు వాంఛలు ఆరోగులను బాధిస్తున్నట్లు స్పష్టమైనది. ఏవో కొన్నివాంఛలు ఉన్నట్లున్నూ, ఆవాంఛల సంగతి సూచించుటకైనా జంకుచున్నట్లున్నూ, ఏవో కొన్నికొన్ని చెప్పినా సాక్షాత్తుగా చెప్పక ఏదోవిధముగా సూచిస్తూ ఉన్నట్లున్నూ, పచ్చిబూతు ఉచ్చరించుటకు నాగరికుడు ఎంత సిగ్గుపడునో అంతకంటె ఎక్కువ సిగ్గుతో ఉన్నట్లున్నూ— ఈమొదలైన సంగతు లనేకములు తెలిసినవి. అట్లే స్వప్నముల స్వభావమును తెలుసుకొన ప్రయత్నించిన పరీక్షకులుకూడా ఆలాగే చెప్పుచున్నారు. ఏవాంఛలు జాగ్రత్ స్థితిలో మనోవ్యాపారములోనికైనా రాలేవో అవి ఒకొక్కప్పుడు మారువేషముతో స్వప్నములోనికి వచ్చి కొంత ప్రకారాంతరతృప్తిని పొందిపోవుచున్నవని వారి మతము. ఈవాంఛలు, ఈ వాసనలు, బాహ్యచైతన్యమునకు ఎన్నడు రాజాలవు. అవి చైతన్యాతీతములైన లీనచైతన్యములు.

ఈ పరీక్షలవలన చైతన్యస్వరూపనిరూపణ మారవచ్చినది. మనకు జాగ్రత్ స్థితిలో వ్యక్తమయ్యే వృత్తు[illegible]ండా జాగ్రత్ స్థితికి ఎన్నడూరాలేని వాసనా[illegible]వృత్తులు, మనోవృత్తులున్నూ ఇంకా అనేకములు ఉన్నవనిన్నీ, మనస్తత్త్వజ్ఞులు వాటిపరీక్ష చక్కగ చేయనిది అనేకవ్యాపారముల స్వభావమును సమన్వయించలేదనిన్నీ తెలిసినది. మనుజుని వ్యాపారమును పరీక్షించినపుడు అనేకవ్యాపారములకు చాలా చిన్నచిన్నవాటికి ఉచితమైన కారణములను నిరూపించలేకున్నామని అందరికి తెలిసినవిషయమే. ఈకారణములు లీనచైతన్యములో ఒకచోట ఎక్కడో జన్మ పొందుతూఉన్నవి. సాధారణలీనచైతన్యములోనివైనపుడు వాటిని కనుగొన శక్యమగును. అసాధారణలీనచైతన్యములోనివైనపుడు ఈ బాహ్యప్రయత్నము చాలకున్నది. అతీతలీనచైతన్యమైనపుడు తెలుసుకొనుటకు ప్రత్యేకసాధనసామగ్రి చక్కనిశాస్త్రీయకుశలత కావలసివచ్చుచున్నది. ఈచైతన్యమును నిరూపించుటకు ఉద్యుక్తమైయున్న మతమునకు ఇంగ్లీషులో Psycho-Analysis *అనిపేరు. ఈ సూత్రమును సిద్ధాంతముగ అంగీకరించినా, ఈమతముయొక్క సిద్ధాంతముల విషయమై ఇంకా చర్చ జరుగుచున్నది.

[illegible]రకము లీనచైతన్యముతోకూడా మూడురకముల చైతన్యము, ఒకరకము జాగ్రచ్చైతన్యము సిద్ధమైనవి.

---

* ఆత్మజిజ్ఞాస అను పేరుతో Psychic Research గురించి వ్రాసినట్లు, ఈ Psycho Analysis గురించి ఒక చిన్న పుస్తకము వ్రాయవలెనని కుతూహలము ఉన్నది.

ప్రబోధము

వేంకటశేషేశ్వరులు

బాలుడవు కాగలాడవు ప్రథితవంశ,
జాతుడవు నీదుతాతముత్తాత లేప
థంబు ద్రొక్కిరో దానినే తలపుమయ్య
ధర్మసూక్ష్మ మియ్యదియె హైందవకుమార!

పాడిపంటల కేతల్లి పట్టుగొమ్మ
అనుపమాద్వైత సిద్ధాంతమునకు జన్మ
భూమి భారతమాత వాపోవుచుండ
తగునె నిదురింప నీకు హైందవకుమార!

వేషభాషల జూచియె వెఱ్ఱిఁబడక,
మేల్మిరూపంబు గల్గిన మేడిపండు
పురుగులకు పుట్టినిల్లనుబుద్ధితోడ
తత్త్వము గ్రహింపుమయ్య హైందవకుమార!

ధర్మ మేమూల దాగెనో ధర్మనృపుల
కెట్టియిక్కట్టు గల్గెనో యెఱుగరాదు
నే డధర్మంబు ప్రబల కన్నీరువిడచు
తల్లి నొకసారి గనుము హైందవకుమార!

కలవు నీగేహమం దనర్ఘమ్ములైన
రత్నరాసులు వానిపై భ్రాంతివదలి
వెలకు కొఱగానిన త్తగుల్లలను గోర
దగునె యోజింపుమయ్య! హైందవకుమార!

పావురంబును గొట్టుదుర్భ్రాంతి గలిగి
క్రిందనున్నట్టిపాము గుర్తింపలేని
బోయవలె మోసపోక సద్బుద్ధి గలిగి
తగినటు లొనర్పుమయ్య హైందవకుమార!

యుగమహాత్వ్యమ్మునన్ జేసి యోగ్యులకు నా
కింతకష్టంబు ప్రాప్తించు నంతమందు
ధర్మమే గెల్చు నిద్ది సత్యమ్ము; నీ వ
ధైర్యమందకుమయ్య! హైందవకుమార!

అన్యవస్తువులందు నీ కాస వలదు
నీకు కల్గినదానితో దృప్తి జెంది
దేశసౌభాగ్య మూహించి తిరుగుమయ్య!
తగ వెలుంగుట మేలు హైందవకుమార!

పాపభూయిష్ఠమయ్యె విశ్వమ్ము; న్యాయ్య
మన్నశబ్దంబె వినిపింపదయ్యె; నన్నృత
మెక్కుడయ్యె; కృతఘ్నత్వ మెల్లదిశల
దానమై చుట్టుముట్టె హైందవకుమార!

అవయవంబులు శుష్కించె శవముపోలె
భరతమాతకు చైతన్యబలముతగ్గె
నామయమ్ము గాదది మనోవ్యాధి గాని
తగినమం దిడుమయ్య! హైందవకుమార!

ధర్మపరిపాలనాసంవిధానమందు,
పేరుగొనినట్టి క్షత్రియ వీర్యమెల్ల
నేటి కథా త్రమయ్యె... చింతింపనేల?
దప్పునే కర్మఫలము హైందవకుమార!

సోదరులయందు ద్వేషము జూపకయ్య!
శత్రువిచ్ఛేదయోగ్యమా సంఘబలమ
హత్వ మూహింపుమయ్య! అన్యాయ్యమందు,
దగులనీకయ్య! మనము హైందవకుమార!

ధర్మశాస్త్రము - మహా మహేంద్రజాలము

పారనంది రామశాస్త్రి గారు

ఇదివఱకాంధ్రపత్రికలో “నింద్రజాల”మని యొకపుస్తకము ప్రకటింపఁబడుచున్నది. దానిని వినుటయేకాని చూడలేదు. దీనిలో జర్మనీగారిడి, యోగదృష్టి, హస్తలాఘవము, ఇంగ్లీషు ఇంద్రజాలము, మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, అమెరికావారి చీట్లు, పేకతమాషాలు, విచిత్రవినోదవిద్యలు, గలవట. ఇంతే కాక మనుష్యుని మాయముచేయుట, మామిడిచెట్టును బుట్టించుట, జీవముతో సమాధియగుట, శరీరములేని తలకాయచేత మాటలాడించుట, భూమిపైని గజముఎత్తున గాలిలో మనుష్యుని నిరాధారముగ నిల్పుట, మొదలగు విచిత్రము లనేకములు గలవట. ఇట్లే ధర్మశాస్త్రములలో మహామహేంద్రజాల గ్రంథములు బయలువెడలుచున్నవి. వానిలోను ననేకవిచిత్రములు గలవు. హిందూగారిడి. హిందువుల కర్మలను దారుమారుచేయుట, విలక్షణదృష్టి, హస్తలాఘవము అనగా పూర్వ ధర్మశాస్త్రములలోని పాఠములను, పూర్వపువ్యవస్థలను మాయము చేయుట, హిందువుల యింద్రజాలము, తంత్రశాస్త్రము అనగా కల్పనాశాస్త్రము, యంత్రములు, ఇప్పటి హిందూపండితుల యభిప్రాయపు చీట్లు, గృహ్యసూత్రములతమాషాలు, లేనివారికధికారమును కల్పించు వినోదవిద్యలు, గలవు. ఇంతియకాక యొకజాతిని మాయముచేయుట, లేని కర్మలను బుట్టించుట, జీవన్న్యాసమును సమాధినొందించుట, విషయ మెఱుగనివారిచే నెఱిగినట్లు మాటలాడించుట, ఎఱిగినవారికి వాగ్బంధ మొనర్చుట, లోకమందు నిరాధారముగ మనుష్యులను నిల్పుట, నవీనములను పురాణములుగాను, పురాణశ్లోకములను మంత్రములుగాను దెలుపుట, మంత్రములను, “మంత్రములు కావ”ని చెప్పుట, అప్పటికి హాజరులేని గ్రంథముల నాధారముగాఁ జెప్పుట, హాజరైనప్పుడు దానిలో లేదుగాని మఱియొక గ్రంథములో నున్నట్లు చెప్పుట, ఉన్న పుస్తకములలోని గ్రంథభాగమునకుఁ గ్రొత్త వ్యాఖ్యానమును కల్పించి ప్రాతదానిలో చేర్చి “ప్రాత వ్యాఖ్యానమే” యని భ్రమింపఁజేయుట, అర్హులయశ్రద్ధను, ననర్హుల శ్రద్ధను శ్లాఘించుట, అయాజ్యయాజనము, అనధ్యాప్యాఽధ్యాపనము, అసత్ప్రతిగ్రహములను, లోకానుగ్రహములుగా జెప్పుట, “సంస్కరణ” శబ్దమునకు సహజమయిన యర్థమును దుడిచివైచి, యపార్థమును కల్పించుట, చాతుర్వర్ణ్యవిభాగము గుణకర్మచే నయినదేయని “చాతుర్వర్ణ్యం మయా సృష్టంగుణకర్మవిభాగశః” అను దాని కభిప్రాయము, జెప్పుట “జన్మనాజాయతే శూద్రః కర్మణాజాయతేద్విజః” అను దానికి బ్రాహ్మణుఁడు పుట్టినప్పుడు శూద్రుఁడేయనియు, నుపనయన కర్మచేత ద్విజుఁడగుననియు నర్థముఁ జెప్పి శూద్రునకుఁగూడ నుపనయనాధికారమున్నదనియు, నది పుంస్త్వములేనివానికి క్రియలేని గర్భాధానసంస్కారమట్లు ద్విజత్వములేనివానికి, వేదమంత్రములులేని, యుపనయన సంస్కారముండ వచ్చునని సమర్థించుట, పూర్వధర్మశాస్త్రకర్తలగు మహర్షులచే నిర్ణయింపఁబడిన “స్మార్త” సంకేతమును మాపి యట్టివానికి “పురాణోక్తకర్మ” లను క్రొత్తసంకేతమును కల్పించుట, వ్రాత్యతలేనివారికి వ్రాత్యత కల్పించి, దానికై ప్రాయశ్చిత్తముకల్పించి, దానికై గృహ్యసూత్రముల కన్యార్థములను కల్పించుట, ఐహికప్రయోజనకర్మల, నాముష్మికప్రదములుగా జెప్పుట, అర్థార్జనమును ధర్మార్జనమనుట, పామరులను భ్రమింపఁజేయుట, మున్నగునవి కలవు. ఇంకను ప్రాయశ్చిత్తపు తమాషాలు చూడఁదగినవి. ప్రాయశ్చిత్తముకొఱకు, పాపము సంపాదించి దానివలన, పతితులయినట్టివారు, విషాదమును, లజ్జను బొందుటకు బదులు సంతసించునట్లుచేయు సమ్మోహనశక్తి. దీనికట్టి యింద్రజాలమైనఁ జాలునా? ఒకగ్రామమున నొక పెద్దనాయఁడు తనకుమారుని కుపనయనసంస్కారముచేత బూతునిగాజేసితి నని సంతసింపగలఁడే కాని, తనతండ్రితాతలు మొదలగు ధనవారినందరి నధోగతిపాలుచేసినట్లు తెలియఁజాలఁడు. ఇది మహా మహేంద్రజాలముగాదా? ఇంకను జూడుఁడు. చూచినకొలదిని విషాదమునకు బదులువినోదమే కలుగవచ్చును. పూర్వధర్మశాస్త్రములలో మహర్షులు పాపములలోన బుద్ధికృతములకే ప్రాయశ్చిత్తముకాని బుద్ధ్యకృతములకును పుణ్యకర్మలకును ప్రాయశ్చిత్తములేదనియుఁ జెప్పియున్నారు. కొందఱుమాత్ర మల్పపాపములకు బుద్ధికృతములకు నంగీకరించినారు. బ్రహ్మహత్యాది మహాపాతకములకు బుద్ధికృతములకు మరణాంతముదక్క వేఱుప్రాయశ్చిత్తము లేదనియే యేకకంఠముగా నందఱును జెప్పియున్నారు. “శ్లో. అకామతః కృతేపాపే ప్రాయశ్చిత్తంవిదుర్బుధాః, కామకారం కృతే ప్యాహు రేకే శ్రుతినిదర్శనాత్.” అని మనువు. దీనిలో “ఏకే” యనుటలో మతాంతరమందస్వరసతను దెలిపియున్నాడు. “శ్లో. ప్రాయశ్చిత్తీయతాంప్రాప్య దైవాత్పూర్వకృతేనవా, నసంసర్గం వ్రజేత్సద్భిః ప్రాయశ్చిత్తేకృతేద్విజః.” దీనిలోఁగూడ “దైవాత్” అనుపదముచేత ననిచ్ఛాకృతములకే చెప్పియున్నాడు. ఇక బ్రహ్మహత్యవిషయమున “అధ్యాయము ౧౧ శ్లో. ౭౨ “బ్రహ్మహాద్వాదశసమాః” అని యారంభించి హంతృభేదమును, జాతిని, జెప్పక సామాన్యముగా నారంభించి “శ్లో. ౮౨ వఱకు ద్వాదశవార్షిక వ్రతమధ్యకృత్యములను జెప్పి “శ్లో. ౮౨ లో “శ్లో. “సమాప్తేద్వాదశేవర్షే బ్రహ్మహత్యాం వ్యపోహతి” అనిచెప్పి “శ్లో. ౮౯ లో” ఇయం విశుద్ధిరుదితా ప్రమాప్యాఽకామతోద్విజం, కామతోబ్రాహ్మణవధేనిష్కృతిర్నవిధీయతే” అనియు, బుద్ధికృత బ్రహ్మహత్యకు “నవిధీయతే” అనియే చెప్పినాడు. ఇచట అవిధీయమాన మనగా ననిర్దేశ్యము. “మరణాంతమనిర్దేశ్యం” అను

పరిభాష చేతను, "భృగ్వగ్నిపతనాదృతే" అను నితరమహర్షుల వచనము చేతను, మరణాన్తప్రాయశ్చిత్తము సిద్ధించుచున్నది. యాజ్ఞవల్క్య మహర్షి "శ్లో. ప్రాయశ్చిత్తైరపైత్యేనో యదజ్ఞానకృతంభవేత్" అనియే చెప్పుచున్నాడు. పరాశరీయమందు "తథాచమనుః" ఇయంవిశుద్ధిరుదితా ......కామతో బ్రాహ్మణవధేనిష్కృతిర్నవిధీయతే" బోధాయనోఽపి "అమత్యాబ్రాహ్మణంహత్వా...ఋషయోనిష్కృతింతస్యవదంత్యమతిపూర్వకే;మతిపూర్వంహతేతస్మిన్నిష్కృతిర్నోపలభ్యతే" స్మృత్యంతరం "యఃకామతో మహాపాపంనరఃకుర్యాత్కథంచన,నతస్యనిష్కృతిర్దృష్టాభృగ్వగ్నిపతనాదృతే" శాతాతపోఽపి "అకామకృతే ప్రాయశ్చిత్తం కామకృతేత్వాత్మానమవసాదయేత్;" మధ్యమాంగిరా ఆహ "ప్రాణాన్తికంచయత్ప్రోక్తం ప్రాయశ్చిత్తంమనీషిభిః,తత్కామకారవిషయం విజ్ఞేయంనాత్రసంశయః;" విజ్ఞానేశ్వరముని "గురూణామప్యధిక్షేపో వేదనిందాసుహృద్వధః, బ్రహ్మహత్యాసమంజ్ఞేయం అధీతస్యచనాశనం"...అనశనేనకర్శితోఽగ్నిమారోహేదితి;" ఇదంచమరణాన్తి ప్రాయశ్చిత్తం కామకారవిషయం; "యథాహమధ్యమాంగి[illegible] కామతో మహాపాపం నరఃకుర్యాత్కథంచన, నతస్యశుద్ధిర్నిర్దిష్టా [illegible]గ్వగ్నిపతనాదృతే"; హేమాద్రి "జ్ఞానతఃకరణేత్వంగిరాః" యః[illegible]తో మహా...భృగ్వగ్నిపతనాదృతే"; దేవలుడు "యత్న్వాదనభిసంధాయ పాపంకర్మసకృత్కృతం, తస్యేయంనిష్కృతిఃప్రోక్తా కర్మవిద్భిర్మనీషిభిః" విధేః ప్రాథమికాదస్మాద్ద్వితీయేద్విగుణంభవేత్, తృతీయే త్రిగుణం కృచ్ఛ్రం చతుర్థే నాస్తి నిష్కృతిః, అభిసంధికృతే పాపే సకృద్వానేహ నిష్కృతిః."; గౌతముడు. ౨. "అగ్నౌ సక్తిర్బ్రహ్మఘ్నః త్రిరవచ్ఛాతస్య; ౩. లక్ష్యంవాస్యాజ్జన్యే శస్త్రభృతాం. ౪. ఖట్వాంగకపాలపాణిర్ద్వాదశసంవత్సరాన్ స బ్రహ్మచారీ భైక్షాయగ్రామంప్రవిశేత్కర్మాచక్షాణః" అని ద్వాదశవార్షికమునకే తుల్యవైకల్పికముగా మరణాన్తమును జెప్పియున్నాడు. ఆపస్తంబుడు "ఏతేనైవవిధినోత్తమాదుచ్ఛ్వాసాచ్చరేన్నాస్యాఽస్మిన్ లోకే ప్రత్యాసత్తిర్విద్యతే కల్మషంతునిర్హణ్యతే" వ్యా "ఉత్తమఉచ్ఛ్వాసః ప్రాణవియోగః తస్మాచ్చరేత్...అశ్వమేధాఽవభృథాదిషుసంభవత్స్వపిఅస్యాఽస్మిన్ లోకే జీవితే ప్రత్యాసత్తిశ్శుద్ధిర్నాస్తీత్యర్థః" కల్మషంతునిర్హణ్యతే తస్యపుత్రాదిభిస్సంస్కారాదికర్తవ్య ఇతిభావః" అని ద్వాదశవార్షికమునకే అనగా నకామకృతబ్రహ్మహత్యా ప్రాయశ్చిత్తమునకేతుల్యవైకల్పికముగా మరణాన్తమును జెప్పినాడు. ఔశనసస్మృతి "బ్రహ్మహత్యాంసురాపానం స్తేయంగుర్వంగనాగమం. కృత్వాచైవం మహాపాపం బ్రాహ్మణఃకామమోహితః, కుర్యాదనశనంవిప్రః పుణ్యతీర్థేసమాహితః, జలేవాప్రవిశేదగ్నౌ ధ్యాత్వాదేవంకపర్దినం. నహ్యన్యానిష్కృతిర్దృష్టామునిభిఃకర్మవేదిభిః;" ప్రాయశ్చిత్తేందుశేఖరను "మహాపాతకేషుబ్రహ్మహత్యాదిషుప్రాయశ్చిత్తం" "తత్రబ్రాహ్మణత్వప్రకారకజ్ఞానపూర్వకంమారణం కామనయాబ్రాహ్మణవధేమరణాదేవశుద్ధిః. తచ్చాత్మనోఽగ్నిప్రవేశనేన, భృగుపతనేనవా, అథవా బ్రహ్మహత్యాపాపశుద్ధ్యర్థం బాణలక్షీభూతోఽయమితిజానతాం ధనుర్ధృతాంగృహాభూమాస్వేచ్ఛయాలక్ష్యభవనేన" ఇట్లు మహర్షులందఱు మొరలిడుచుండ వారిమొర లెవ్వరికిని వినఁబడనట్లుచేయుచున్న "ద్విగుణంబుద్ధిపూర్వకే" అను నొక యంగిరోవచనమును దెచ్చి దానిచేత మహాపాతకములకును రెండేసి ప్రాయశ్చిత్తము లున్నవనుచు, నవి పాతకుల యిచ్ఛానుసారముగ నుండవచ్చుననుచు, నందువారికి దమపాపము పోవలయునని కోర్కి యున్నచో, మరణాన్తికము జేసికొనవచ్చునట. పాపముపోనక్కరలేక సవ్యవహార్యతకొఱకు మాత్రము కోర్కియున్నచో ద్విగుణప్రాయశ్చిత్తముచేత, నది వారికి సిద్ధింపవచ్చునట. మరణాన్తికమునకే ద్విగుణప్రాయశ్చిత్తము పర్యాయమట. పాపులకు రెండు కోర్కులు నుండరాదా? ఈద్విగుణప్రాయశ్చిత్తము శాస్త్రీయమే యైనచో రెంటిని, నేల చేయఁజాలదు?. కానిచో నొక్కదానినైన నెట్లు చేయఁగలదు?. ఇది పారిభాషికము గాఁబోలు. పోనిండు. చూచితిరా యీయంగిరోమహర్షియే యీకల్పనఁ దననెత్తినిఁ బెట్టుదురేమో? యని భయపడియే "బాబులారా! నేనట్లు చెప్పలేదు. నేను జెప్పిన ద్విగుణప్రాయశ్చిత్త మితర పాపవిషయముగాని, మహాపాతకవిష[illegible]గాద"ని రెంటికి నుదాహరణముగ విజ్ఞానేశ్వరమందు "[illegible]ంయదకామానాం కామాత్తుద్విగుణంభవేత్" తథా, మ్లేచ్ఛైర్నాగ[illegible]ద స్త్వజ్ఞానాత్తుకథంచన, కృచ్ఛ్రత్రయంప్రకుర్వీత జ్ఞానేతు ద్విగుణంభవేత్" అనియు, హేమాద్రియందు "శ్లో. యఃకామతో పాపం నరఃకుర్యాత్కథంచన,నతస్యశుద్ధిర్నిర్దిష్టాభృగ్వగ్నిపతనాదృతే" అనియు మొరఁబెట్టుచున్నను, నాతనిమొరనుగూడ వినక "నీవట్లెచెప్పినావ"న్నట్లాతనింగూడ వ్యామోహమొందించునట్లు చేయఁగల యీ మహామహేంద్రజాలమహిమ తెక్కినవారి కెట్లుచేయదు?. ధర్మశాస్త్రమందు సామాన్య విశేషభావమును చూడనేరాదట. "ద్విగుణంబుద్ధిపూర్వకే" అని యున్నది గావున ద్విగుణ మనగా "బుద్ధియైనస కదా" అన్నప్పుడుమాత్ర మట్లు కాదట. విశేషవిధినకు కావలయును: "అకామతఃకృతేపాపే ప్రాయశ్చిత్తంనకామతః" అనువచనమున కర్థము అకామకృతపాపవిషయమునఁ జెప్పఁబడిన ప్రాయశ్చిత్తము కామకృతపాపవిషయమునఁగాదని" యట "ద్విగుణంబుద్ధిపూర్వకే" అను దానికి మాత్రము అబుద్ధికృతపాపమందుఁ జెప్పఁబడిన ప్రాయశ్చిత్తమే బుద్ధికృతమందు"ద్విగుణ"మని చెప్పుకొనవలయునట. ఓహో యేమి సమన్వయ చాతుర్యము. ఏమిపాండిత్య స్వాతంత్ర్యము.. కాని యది యట్లుండనిండు. అబుద్ధికృతపాపస్థలీయప్రాయశ్చిత్తమునకు, బుద్ధికృతస్థలమందు ప్రాప్తియెట్లు? ప్రాప్తిలేక నిషేధముండునా? శాస్త్రకర్తలట్లు చేయుదురా? కర్తలేకాదు శాస్త్రసమయ మెఱింగినవారైన, నట్లుచెప్పదురా?. అదేమైనను "ప్రాయశ్చిత్తంన" అనుదానికి "ప్రాయశ్చిత్తము లే" దనియేస్మృతిమూలకర్తలు,వ్యాఖ్యాతలునందఱుఁ జెప్పియున్నారు, "న"దానికి "కాద"ని యపూర్వకల్పనఁ జేసినను, లేదన్న నేమి; కాదన్న నేమి, సిద్ధించినదెద్ది?. అభావమేకదా, ఈమహామహేంద్రజాల మన్యులనేకాక, తన కర్తలనుగూడ వ్యామోహమొందింపఁ గలిగియున్నది. అచ్చట ప్రతియోగితాఽవచ్ఛేదక మెద్దియో తెలిసికొన్నచో నీకల్పనకే యవకాశ ముండకపోవును.

విశిష్టాద్వైతసిద్ధాంతము

మేడేపల్లి వేంకటరమణాచార్యులు గారు

వన్దే వేదాన్తకర్పూర చామీకర కరణ్డకమ్, రామానుజార్య మార్యాణాం చూడామణి మహర్నిశమ్.
చిదచిత్పరతత్త్వానాం తత్త్వయాథార్థ్యవేదినే, రామానుజాయ మునయే నమో మమ గరీయసే.

పూర్వకాలమందు న్యాయవైశేషికములు, పూర్వోత్తర మీమాంసలు, సాంఖ్యయోగములు మొదలగు షడ్దర్శనములు ఋషులచే సూత్రరూపముగ రచింపఁబడినవి. దురవగాహములగు వాని తాత్పర్యార్థమును జిజ్ఞాసువులకు స్పష్టముగాఁ దెలియఁ జేయుటకు మఱికొందఱు ఋషులు వృత్తిగ్రంథములను వ్రాసిరి. ఎట్లనఁగా; జైమినీయమున కుపవర్ష వృత్తి, బాదరాయణీయమునకు బోధాయనవృత్తి, పూర్వమీమాంస కర్వాచీనులగు భాట్టప్రాభాకరులు వ్రాసిన వివరణము, ఉత్తరమీమాంసకు భర్తృగౌడపాదప్రభృతులు రచించిన వృత్తులు కలవు. ఉత్తరతంత్రమునకు శంకరాచార్యాదు లతిస్వతంత్రముగా వ్యాఖ్యానములను వ్రాసిరనుసంగతి దార్శనికగ్రంథములను జదువుచున్న పాఠకమహాశయులకు వేఱుగాఁ జెప్ప నవసరము లేదు. కాని విశిష్టాద్వైతమతావలంబులగు పూర్వాచార్యులందఱు నార్షమగు బోధాయనమునే సంరక్షించుకొనుచు వచ్చిరి. ఈ యంశమునే శ్రుతప్రకాశికాచార్యులవారు శ్రుతప్రకాశికావతరణికయందు "పరమర్షిప్రణీతాని వ్యాఖ్యేయాని, తేషాం చ మహర్షిప్రణీతాని వ్యాఖ్యానాని సన్తి చేత్తాన్యేవానుగోద్ధవ్యాని, న హ్యనృషేస్స్వాతన్త్ర్యమర్హత్వమ్, ఋషే రభిప్రాయ మృషిరేవ స్వతో వేదితు మర్హతి" అని వ్రాసియున్నారు. ఇట్టిబోధాయనవృత్తి కాలక్రమమున నశింపఁగా ద్రమిడ, గుహదేవ, టంక, భారుచి ప్రభృతులగు నాచార్యు లార్షమగు నీబోధాయనమతమునే భాష్యము లనియు, వార్త్తికము లనియు బహుగ్రంథములను రచించి సంరక్షించి వృద్ధినొందించిరి. ఆకాలమం దీమతము బోధాయనీయమత మనియు వృత్తికారమత మనియు సముచ్చయవాదిమత మనియుఁ గొంతకాలము వ్యవహరింపఁబడెను. పిదపఁ గొంతకాలమున కనఁగా శంకరాచార్యాదుల కాలమం దీమతము భాగవతమతమని వ్యవహరింపఁబడినట్లు గ్రంథప్రామాణ్యమువలననే కానవచ్చుచున్నది. శంకరాచార్యులు సూత్రభాష్యములో ద్వితీయాధ్యాయ ద్వితీయపాదములో నున్న "ఉత్పత్త్యసమ్భవాత్, న చ కర్తుః కరణమ్, విజ్ఞానాదిభావే వా తదప్రతిషేధః, విప్రతిషేధాచ్చ" అను సూత్రములభాష్యములో "తత్ర భాగవతా మన్యన్తే, భగవానే వైకో వాసుదేవో నిరంజనజ్ఞానస్వరూపః పరమార్థతత్త్వమ్" ఇత్యాదివాక్యములయం దీవైష్ణవులను భాగవతులని వ్యవహరించెను. ఆకాలమునాఁటికి భగవద్రామానుజమును లవతరింప లేదు. వా రీవిభూతిలో నవతరించిన తరువాత నాథముని యామునాచార్యులవారి కాలమున కొకరీతిగా నున్న యీమతమునకు దగిననియమములను సిద్ధాంతములను నేర్పఱచి చక్కఁగా దేశమం దంతటను వ్యాపింపఁజేసిరి. అందువలననే యీమతమునకు రామానుజమత మని పేరు కలిగినది. కాని యీమతమునకు విశిష్టాద్వైతమని పేరున్నట్లు మూలప్రమాణగ్రంథములయందును గానరాదు. అభిజ్ఞులు కొందఱు "విశిష్టం చ విశిష్టం చ విశిష్టే, తయో రద్వైతమ్ విశిష్టాద్వైతమ్" అనఁగా సూక్ష్మచిదచిద్విశిష్టమ్ - స్థూలచిదచిద్విశిష్టమ్ - బ్రహ్మ. ఈ రెండింటికి నద్వైతము విశిష్టాద్వైత మని సమర్థించిరి.

ప్రమాణనిరూపణము

ప్రమేయజ్ఞానము ప్రమాణాధీనము గావున ముందుఁ బ్రత్యక్షాది ప్రమాణములు నిరూపింప బడుచున్నవి. ప్రమాణ మనఁగాఁ బ్రమాకరణము. యథావస్థితవ్యవహారమున కనుగుణమగు జ్ఞానము ప్రమయనం బడును. అట్టిప్రమకు సాధకమయినది గావున ప్రమాణమని చెప్పఁబడును. ఈ విశిష్టాద్వైతసిద్ధాంతమందుఁ బ్రత్యక్షమనియు, ననుమానమనియు, శబ్దమనియుఁ బ్రమాణములు మూఁడు. వానిలో సాక్షాత్కారిప్రమాకరణము ప్రత్యక్షము. ఇది సవికల్పకము, నిర్వికల్పకము నని రెండువిధములు. వానిలో గుణము, జాతి మొదలగువానితోఁ గూడిన ప్రథమగోవ్యక్తిని బ్రత్యవమర్శతో గ్రహించుట సవికల్పకము. గుణజాత్యాదులతోఁ గూడిన యొకగోవ్యక్తిని మొట్టమొదటఁ జూచినపుడు కలిగెడుజ్ఞానము నిర్వికల్పకము. స్మృతి, ప్రత్యభిజ్ఞ మొదలగునవి ప్రత్యక్షమం దంతర్భూతములు. ఈమతమం దభావము భావాంతరము గావునఁ బ్రత్యక్షాన్తఃపాతి; ఘటప్రాగభావ మనఁగా మృదవస్థ; ఘటధ్వంసము కపాలావస్థ, ఈరెండును పుణ్యపురుషులయం దుండు ప్రతిభావిశేషమును బ్రత్యక్షములోనివియే. "యథార్థం సర్వవిజ్ఞాన మితి వేదవిదాం మతమ్" అని సిద్ధిత్రయమందు యామునాచార్యులవారు సాధించినట్లు భ్రమాదిప్రత్యక్షజ్ఞానము సైతము యథార్థము.

1. అఖ్యాతి 2. ఆత్మఖ్యాతి 3. అనిర్వచనీయఖ్యాతి 4. అన్యథాఖ్యాతి మొదలగుఖ్యాతులను ఖండించి వీరు సత్ఖ్యాతిపక్షమును స్వీకరించిరి. సత్ఖ్యాతి యనఁగా జ్ఞానవిషయసత్యత్వము. శుక్తికయందు రజతభ్రాన్తి యితరవాదులకు భ్రాంతియయినను పంచీకరణప్రక్రియచే సర్వభూతములు సర్వభూతములయం దుండుటవలన శుక్తికె

యందు రజితాంశమున్నది గావున నిది భ్రాంతి కాదు. యథార్థమే. రజితాంశలు స్వల్పముగా నుండుటచే రజితవ్యవహారము లేదు. శుక్త్యంశబాహుళ్యమువలన శుక్తియనియే వ్యవహరింపఁబడును. ఈయంశమునే భాష్యకారులు శ్రీభాష్యమం దిట్లు సాధించియున్నారు. "సూత్రకారోఽపి భూతానాం త్రిరూపత్వం తథావత్, త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వా దితి తేనాభిధా భిదా" సూత్రకారులు సైతము పృథివ్యాది భూతములు మూడాకారములు గలవి యని "త్ర్యాత్మకత్వాత్తుభూయస్త్వాత్." (3-1-2) అనుసూత్రమందుఁ జెప్పియున్నారు. "సోమాభావేచపూతీక గ్రహణం శ్రుతిచోదితం, సోమావయవసద్భావా దితి న్యాయవిదో విదుః" యజ్ఞముచేయునపుడు సోమలత లభింపనియెడల పూతీకతీగయొక్క ముక్కలను గ్రహింపవలెనని శ్రుతియే విధించుచున్నది. అట్లు విధించుటకుఁ గారణము పూతీకమున సోమలతావయవము లుండుటయే యని మీమాంసకులు చెప్పుచున్నారు.

శ్లో. వ్రీహ్యభావేచ నీవారగ్రహణం వ్రీహిభావతః,
తదేవ సదృశం తస్య యద్వద్ద్రవ్యైకదేశభాక్.

వడ్లులేనియెడల నీవారధాన్యములను గ్రహించుట నీవారధాన్యములలో వడ్లయొక్క అవయవము లుండుటవలన సంభవించుచున్నది. కావున నేవస్తువు ఏవస్తువుయొక్క అవయవములతోఁ గూడియున్నదో ఆవస్తువు ఆవస్తువుతో సదృశమయినది. స్వప్నగతు లగు వారిచే మాత్ర మనుభావ్యము లగునవియు, స్వప్నముండువఱకు నుండునవియు నగు పదార్థములను ఆయా ప్రాణుల పుణ్యపాపానుగుణముగా భగవంతుఁడే సృజించుచున్నాఁడు. కావున నివియు సత్యములే యని సూత్రకారులు "సంధ్యే సృష్టిరాహహి, నిర్మాతారంచైకేపుత్రాదయశ్చ, మాయామాత్రంతు కార్త్స్న్యేనానభివ్యక్త స్వరూపత్వాత్ (3-2-1-2-3) అను నీ మొదలగు సూత్రములచే సమర్థించియున్నారు.

తెల్లగానుండు శంఖము పచ్చగాఁ గానవచ్చుటలోఁ గారణమేమనఁగా: నేత్రమునందుండు పిత్తపదార్థముతో సంయుక్తములయిన నేత్రరశ్ములు మనము శంఖమును జూచునపుడు శంఖముతో సంయుక్తము లగుచున్నవి. అపుడు శంఖగతధావళ్యము నేత్రరశ్ములయం దుండు పీతిమచే నభిభూత మగుటంజేసి మనకుఁ గానరాదు. కాఁబట్టి యట్టిసమయమున నది బంగారపుపూఁత పూసిన శంఖమువలెఁ గానవచ్చును. నేత్రమునందుండు పిత్తపదార్థముగాని పీతవర్ణముగాని అతి సూక్ష్మముగా నుండుటంజేసి చుట్టుప్రక్కల నున్నవారికిఁ గనఁబడదు. అయితే అవి అతిసూక్ష్మములైనను తన నేత్రములయం దుండునవి యగుటవలన పిత్తరోగము గలవానికి మాత్రమే కానవచ్చును. సమీపమందుండునట్టి పీతవర్ణమును నిరంతరము చూచుటచేఁ గలుగు సంస్కారవశమున దూరముగానుండు పదార్థములయందలి పీతవర్ణమును గూడ జూచుట కీనయనరశ్ములు సమర్థము లగుచున్నవి. జపాకుసుమసన్నిధియందు స్ఫటికమణి యెఱ్ఱగాఁ గానవచ్చును. ఈజ్ఞానముకూడ సత్యమే. మరుమరీచికయందుఁ బొడము జలజ్ఞానము పైనఁజెప్పఁబడిన పంచీకరణప్రక్రియచే సత్యమని సమర్థింపఁబడినది. ఒకదిక్కునందు దిగంతరముండుటవలనను, అవచ్ఛేదకము లేకుండ దిక్కని వేఱుగా నొక పదార్థ మంగీకరింపఁబడక పోవుటవలనను, దిగ్భ్రమకూడ యథార్థమే. ఇట్లు ద్విచంద్రజ్ఞానము, దర్పణాదులు ముఖమును తెలియజేయుట, అలాత చక్రము మొదలగునవి కూడ నీమతమందు యథార్థములే.

అనుమాన నిరూపణము

అనుమితియను తెలివిం బుట్టించునది యనుమానము. అట్టి తెలివి పుట్టుటకు లింగజ్ఞానము సాధనము. అట్టి జ్ఞానమునకు ముఖ్యవిషయము సాధ్యము. అది యున్నట్లు భావింపఁబడుస్థలము పక్షము. పర్వతముపై ధూమమును జూచినవాని కచట వహ్ని యుండునని జ్ఞానము కలుగును. అదియే యనుమితి. అందు సాధ్యము వహ్ని. పర్వతము పక్షము. ధూమము లింగము. అయినను ధూమమును జూచినవారందఱు వహ్ని యుండునని యెఱుఁగరు. అందువలన ధూమ మున్నదని తెలిసికొనుట చాలదు. ధూమ మున్నచోట్ల వహ్నియుండు నని తెలిసికొన్నవాఁడు కొండమీదఁ బొగఁ జూచి వహ్ని యున్నదని యూహించును. పొగ యున్నచోట్ల నెల్ల నిప్పుండునని తెలిసికొనుటయే వ్యాప్తిజ్ఞాన మనఁబడును. వ్యాప్తి అన్వయవ్యాప్తి యనియు వ్యతిరేకవ్యాప్తి యనియు రెండు తెఱఁగులు. వానిలో హేతువున్నచోట్ల సాధ్యముండుట అన్వయవ్యాప్తి. సాధ్యము లేనిచోట హేతు వుండకపోవుట వ్యతిరేకవ్యాప్తి. ఇట్టి రెండువ్యాప్తులకు దృష్టాంత ముండవలెను. పొగయున్నచో నెల్ల నిప్పుండుననుటకు వంటయిల్లు దృష్టాంతము. అది అన్వయదృష్టాంతము. అదియే సపక్ష మనంబడును. నిప్పులేనిచో ధూమ ముండదనుటకు హ్రదము దృష్టాన్తము. దానికి వ్యతిరేకదృష్టాన్త మ పేరు. అదియే విపక్షము. నిశ్చితసాధ్యము గలది సపక్షము. నిశ్చిత సాధ్యాభావము గలది విపక్షము. ఈయనుమానము తనకుం దా యూహించినది స్వార్థానుమానము. మఱియొకండు ప్రయోగించు వాక్యములచేఁ దాను తెలిసికొని యూహించినం బరార్థానుమానము. అట్టివాక్యమునకు న్యాయమని పేరు. దానికిఁ బ్రతిజ్ఞా హేతూదాహరణోపనయనిగమంబులని పంచావయవంబు లుండును.

ఉదాహరణము "కొండమీద నిప్పుగలదు. పొగ యున్న గాన. పొగయున్నచోట్లనెల్ల నిప్పుండును. వంటయింటియందువలె. ఇందు నట్టిపొగ యున్నది. కావున నిందు నిప్పుగలదు. ఈయవయవము వరుసగా ప్రతిజ్ఞాదులని యెఱుంగునది. సాధనంబులవలె దోచియు సాధకంబులుగాని హేతువులు. హేత్వాభాసములు. అవి సవ్యభిచారము, విరుద్ధము, సత్ప్రతిపక్షము, అసిద్ధము, బాధితములని అయిదు విధములు. ఉపమానమని మఱియొక ప్రమాణము గలదు. ఇది యనుమానమం దంతర్భూతము. అర్థాపత్తి, తర్కము, వాదము, జల్పము, వితండ, ఛలము, జాతి మొదలగునవికూడ ననుమానాంతర్భూతములు.

శబ్దప్రమాణము

ఆప్తుడు కానివానిచేఁ జెప్పఁబడని వాక్యమువలన గలుగుజ్ఞానమునకు సాధనమైనది శబ్దప్రమాణము. కారణదోషములగు భ్రమవిప్ర మాదులు శ్రావకప్రత్యయము లేని వాక్యమైనను ప్రమాణమని చెప్పు

వచ్చును. “యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై” అను శ్రుతిచే చెప్పిన భగవంతుఁడు సృష్ట్యాదియందు పూర్వపూర్వక్రమవిశిష్టములైన వేదములను స్మరించి చతుర్ముఖుని కుపదేశించును గావున వేదము నిత్యమనియు నపౌరుషేయ మనియు సిద్ధమైనది. కావున దీనికి గారణదోషములు, బాధకప్రత్యయమును లేవు. “ఆమ్నాయస్య క్రియార్థత్వా దానర్థక్య మతదర్థానామ్, తద్భూతానాం క్రియార్థేన సమామ్నాయః” “దృష్టో హి తస్యార్థః కర్మావబోధనం నామ”

అను పూర్వమీమాంసాన్యాయము ననుసరించి, “ఇంద్రం యజేత, యూపేన పశుం బధ్నాతి, ఆహవనీయే జుహోతి,” ఇత్యాది వేదవాక్యముల కన్నింటికి కార్యపరత్వమందే ప్రామాణ్యముగాని “సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ, య స్సర్వజ్ఞ స్సర్వవిత్, పరాస్య శక్తి ర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియాచ” ఇత్యాదిస్వరూపనిరూపకధర్మప్రకాశకములు నిరూపితస్వరూపధర్మప్రతిపాదకములు నగుశ్రుతులచే బోధింపఁబడు సిద్ధవస్తువగు బ్రహ్మమందుఁ బ్రమాణములు కావనియు నొకవేళ ప్రమాణ మయినచో “ఉపాసీత, ద్రష్టవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః” ఇత్యాద్యుపాసనావిధులకు శేషభూత మయి బ్రహ్మ కన్వయ మని సమర్థించిరి. కాని “నీతండ్రి సుఖముగా నున్నాఁడు. నీకుఁ బుత్రుఁడు జన్మించెను. ఆయేటియొడ్డునఁ బండ్లు నమ్ముచున్నారు” అనునిట్టి సిద్ధవస్తుబోధకములగు లౌకికవాక్యములకుఁ గూడ బోధకత్వము కనఁబడుటవలనను, బాలురకుఁ దలిదండ్రులు “వీఁడు మామ, ఇది అక్క, వీఁడు అన్న” అని వ్రేలితోఁ జూపించి తత్తత్సిద్ధవస్తుబోధకములగు శబ్దములను బ్రయోగింపఁగాఁ గాలక్రమమున వాండ్రు వారిని దెలిసికొన శక్తిఁగలవారగుటవలనను సిద్ధవస్తుబోధకతాశక్తి వేదశబ్దములకుఁ గూడ సంభవించుచున్నది. కావున నప్రామాణ్యశంక లేశమును లేదు. దృష్టఫలప్రదర్శనముచే నదృష్టము లగు స్వర్గాదులు ఫలముగా గల సాధనములయందుఁ బ్రవృత్తినిఁ బుట్టించును గావున శ్యేనయాగాదులను బోధించువాక్యములకుఁ గూడఁ బ్రామాణ్యము కలదు. కావున వేదమంతయుఁ బ్రమాణమే. ఇట్టివేదము కర్మభాగమనియు బ్రహ్మభాగమనియు రెండువిధములు. వీనిలోఁ గర్మభాగము భగవదారాధనపరము. బ్రహ్మభాగము భగవంతునిస్వరూపరూపగుణవిభూతులను దెలుపును.

పూర్వోత్తరమీమాంసల కైకశాస్త్రత్వ

సమర్థనము

పూర్వోత్తరమీమాంసలు రెండు నొక్కశాస్త్రమే అని “సంహిత మేత చ్ఛారీరకం జైమినీయేన షోడశలక్షణేనేతి శాస్త్రైకత్వసిద్ధిః” (ఈ బ్రహ్మమీమాంస జైమినిసంబంధి యగు షోడశాధ్యాయములతోఁ గూడిన శాస్త్రముతోఁ జేరియున్నది. కావున శాస్త్రమొక్కటియే యగుట సిద్ధించును) అనువాక్యముచే నీయర్థమును బోధాయనుఁడే తెలియఁజేసియున్నాఁడు. ప్రతిపాదింపఁబడు విషయములకు భేద ముండుటనుబట్టి షట్క భేదంబు నధ్యాయ భేదంబును గలిగినట్టే పూర్వోత్తరమీమాంసలకు భేదము గలిగినదిగాని స్వతః భేదము లేదు. “అర్థైకత్వా దేకంవాక్యమ్” (అర్థ మొక్కటి యగుటవలన వాక్య మొక్కటియే యగును) అను న్యాయమునుబట్టి ప్రతిపాద్య మొక్కటియగుటవలన భాగద్వయాత్మకమగు వేదమంతయు నొక్కటియై యుండుట ఉపపన్నము. ఏలయన; “వేదై శ్చ సర్వై రహ మేవ వేద్యః,” “సర్వే వేదా యత్పద మామనన్తి” ఇత్యాదిశ్రుతిస్మృతిప్రమాణములచే నది బ్రహ్మపరమై యున్నది. వేదార్థవిచార మనుగతమై యుండుటవలన మీమాంసాద్వయము నొక్కశాస్త్రమే అనుట కాటంకము లేదు. కర్మబ్రహ్మవిచారములు రెండు నొక్కశాస్త్రమే అయినయెడల నారంభమందు “అథాతో వేదార్థజిజ్ఞాసా” అని సాధారణార్థ మేల ప్రతిజ్ఞాతము కాలేదు? “అథాతో ధర్మజిజ్ఞాసా” అని పూర్వభాగమునకు సంబంధించినదియే యేల ప్రతిజ్ఞచేయఁబడినది?” అని అంటివేని చెప్పెదను వినుము. “అథాతో బ్రహ్మజిజ్ఞాసా” అనునదియే ఉభయభాగములకు సాధారణమగు ప్రతిజ్ఞ యని తెలిసికొనుము. కర్మవిచారము బ్రహ్మమీమాంసాతృతీయాధ్యాయమందలి చతుర్థపాదములో సంగతమై యున్నది. అది బ్రహ్మవిచారమం దంతర్భవించినను దానిని వేఱుచేయుట ఉపపన్నము. ఎట్లన; న్యాయశాస్త్రమందు నిగ్రహాంతర్భూతము లగు ఛలము, జాతి మఱియొక ఆహ్నికమందు వేఱుగాఁజెప్పఁబడినవి. ఇందువలనఁ దేలినఫలిత మేమనఁగా నర్థక్రమమువలన బ్రహ్మమీమాంసాతృతీయాధ్యాయచతుర్థపాదమందుఁ గర్మవిచారము చేయుట యుక్తముగా నున్నది. కాని సుకరముగాఁ దెలియుటకొఱకు మొదటనే కర్మవిచార మారంభింపఁబడినది. ఈరీతిగాఁ గర్మబ్రహ్మభాగములు రెండింటికి నసాధారణార్థప్రతిజ్ఞలు రెండును వేఱువేఱుగాఁ జేయఁబడఁగా సాధారణార్థప్రతిజ్ఞ అర్థాత్సిద్ధమగును. సాధారణార్థము ప్రతిజ్ఞాతమయినను అసాధారణార్థము వేఱుగాఁ బ్రతిజ్ఞ చేయఁబడవలెను. పూర్వమీమాంసకు మొదట ధర్మజిజ్ఞాస ప్రతిజ్ఞాతమైనను “అథాత శ్శేషలక్షణమ్,” “అథాతః క్రత్వర్థ పురుషార్థయో ర్జిజ్ఞాసా” అని అవాంతరముగా మఱికొన్ని అసాధారణార్థప్రతిజ్ఞలు చేయఁబడినవి. అందుచేఁ బూర్వోత్తరభాగములు రెండింటికి నసాధారణార్థము ప్రతిజ్ఞ చేయుటచేఁదవనుగలసాధారణార్థ మార్గముగాఁ బ్రతిజ్ఞ చేయఁబడినది యగు ననునభిప్రాయముతో “అథాతో ధర్మజిజ్ఞాసా” అనియే ప్రతిజ్ఞచేయఁబడినది. కాని “వేదార్థజిజ్ఞాసా” అని ప్రతిజ్ఞ చేయఁబడలేదు. లేక “అథాతో ధర్మజిజ్ఞాసా” అనియే ఉభయభాగసాధారణప్రతిజ్ఞ యని చెప్పెదము. ధర్మమనగా సలౌకికశ్రేయస్సాధనము. అది సాధ్యధర్మ మనియు సిద్ధధర్మ మనియు రెండువిధములు. సిద్ధధర్మము భగవంతుఁడు. “యే చ వేదవిదో విప్రా యే చాధ్యాత్మవిదో జనాః, తే వదన్తి మహాత్మానం కృష్ణం ధర్మం సనాతనం” అని మహాభారతవచనము. “ద్రవ్యక్రియాగుణాదీనాం ధర్మత్వం స్థాపయిష్యతే, తేషా మైంద్రియకత్వేఽపి న తాద్రూప్యేణ ధర్మతా.” (ద్రవ్యక్రియాగుణాదులకు ధర్మత్వము స్థిరపఱుపఁబడుచున్నది. అవి యింద్రియగోచరములైనను, ఆరూపముతో వానికి ధర్మత్వము లేదు.

ద్రవ్యాదు లున్నను క్రియలు ప్రధానముగాఁ గలిగియుండుటవలనఁ బూర్వభాగము సాధ్యధర్మమును జెప్పునది. ఉపాసనములు నుపాసనాంగము లున్నను బ్రహ్మ ప్రధానముగాఁ గలది. కావున నుత్తరభాగము సిద్ధధర్మపరమై యున్నది. అందువలనఁ బ్రథమప్రతిజ్ఞ ఉభయభాగ విచారమునకుఁ బొదుపుగా నున్నది. ధర్మశబ్దము సాధ్యధర్మవిషయ మగుట ప్రసిద్ధము. కావున నదియే బుద్ధిస్థమగుటవలనను, పూర్వభాగమందు జెప్పబడినది యగుటచే మొదటిది యగుటవలనను ధర్మజిజ్ఞాసాపదముచేఁ బ్రతిజ్ఞ ఉపపన్న మగుచున్నది. సిద్ధధర్మము సాధారణ ప్రతిజ్ఞచేతనే అర్థముగాఁ బ్రతిజ్ఞాతమైనను బహుగ్రంథవ్యవధానము గలిగియుండుటచే శబ్దముచే బోధింపఁబడదను శంకను పరిహరించుటకు "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అని మఱల ప్రతిజ్ఞ చేయబడినది. జన్మాదిసూత్రముచే దానిలక్షణము చెప్పఁబడినది. కావున నీరీతిగాఁ బూర్వోత్తరమీమాంస లొకటే శాస్త్ర మని సమర్థింపఁబడినది. కాని పూర్వభాగ మార్గమందుఁగూడ సిద్ధధర్మరూపుఁ డగు భగవంతుఁడు సకలకర్మలచే నారాధ్యుఁ డగుటచే నతఁడే ప్రధాన ప్రతిపాద్యుఁ డని తెలియవచ్చుచుండఁగాఁ బూర్వభాగము సాధ్యధర్మప్రధానమని చెప్పుట పైనుదాహరింపఁబడినవచనముతో విరోధింపదా యని పలుకుదువేమో? పూర్వోదాహృతవచనమందున్న వేదవిచ్ఛబ్దము పూర్వభాగ మెఱింగిన వారిని జెప్పుచున్నది. "గోబలీవర్దన్యాయముగా "విష్ణునామా స వేదేషు వేదాన్తేషు చ గీయతే" అనుదానితో నేకార్థతను గలిగియున్నది. కర్మ అప్రధానమని ప్రతిపాదించుటలో విరోధము లేకపోలేదు. కర్మ ప్రధానమని ప్రతిపాదించుట జైమిని కిష్టమే గాని "రాజపురుషుఁడు" అను షష్ఠీతత్పురుషసమాసమందు సమాసతాత్పర్యమును బట్టి రాజున కెట్లు ప్రాధాన్యము కలదో అట్లనే వాస్తవముగాఁ బ్రాధాన్యము పరబ్రహ్మమునకే. రాజపురుషుని కెట్లు ప్రాధాన్యమో అట్లే శాబ్దముగాఁ గర్మకుఁ బ్రాధాన్యము. పూర్వభాగమందుఁ గర్మ భగవదారాధనరూప మని తెలియచేయఁ బడలేదు. ఆయంశము నచట దెలియఁజేయుట అనవసరము. ఎట్లన; కర్మలు పరదేవతానిరపేక్షముగా నంతముగల స్వర్గాదిఫలముల నిచ్చునని శ్రుతిస్మృతులు తెలియఁజేయుచున్నవి. "యో హ వా ఏతదక్షరం గార్గ్య విదిత్వా అస్మిఁల్లోకే జుహోతి యజతే తప స్తప్యతే బహూని వర్షసహస్రాణ్యంతవ దేవాస్య భవతి," "అహం వా సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభు రేవ చ, న తు మా మభిజానన్తి తత్త్వే నాత శ్చ్యవంతి తే" అందువలనఁ బరదేవతానైరపేక్ష్యరూపమగు ప్రాధాన్యము కర్మకుఁ గలదు. కావునఁ బూర్వభాగమందు గర్మకు మొదటఁ బ్రాధాన్యము తెలుపఁబడినది. ఆకర్మ పరమాత్మారాధనరూప మని వెనుకనుండి తెలియఁబడఁదగిన దనుటచే విరోధము లేదు. కాఁబట్టి ప్రతిజ్ఞ ఉపపన్నమై యున్నది.

కావున శాస్త్రైక్యము సరిపోయినది. ఆలోచింపఁగా జైమిని కర్మబ్రహ్మమీమాంస లొకటే శాస్త్ర మని చెప్పకపోయినను బాదరాయణుఁ డారెండిటి నేకశాస్త్రముగా నంగీకరించి బ్రహ్మసూత్రములను రచించెను.

భాగద్వయాత్మకమగు నిట్టివేదము ఋగ్యజుస్సామాథర్వణములని నాలుగువిధములు. ఇది మరల మంత్రమనియు నర్థవాదమనియు విధియనియు మూఁడువిధములు. కర్మప్రయోగంబులోఁ ఫలసిద్ధికై యుచ్చరింపఁబడునది మంత్రము. విధినిషేధవిషయముల ప్రాశస్త్య నింద్యత్వంబులం దెలుపువాక్యము అర్థవాద మనంబడును. ఇట్లు సేయవలయు నిట్లు సేయఁగూడదనియుం జెప్పునది విధి: అది అపూర్వవిధి, పరిసంఖ్యావిధి, నియమవిధియని మూఁడువిధములు. వానివివరణము మీమాంసార్థప్రకాశిక, లౌగాక్షి మొదలగు గ్రంథములలోఁ జూడ కానవలయును.

ఇట్లు ప్రమాణములను నిరూపించి ప్రమేయమును గూర్చి యిఁకఁ జెప్పఁబోవుచున్నాము.

ఈ రామానుజదర్శనమందు చిత్తు, అచిత్తు, ఈశ్వరుఁడు నని మూఁడు తత్త్వములు. ఈవిభాగము, "భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా" అను శ్వేతాశ్వతరశ్రుతిమూలముగా గలిగినది. దీనిలో భోక్త యనఁగా జీవుఁడు. భోగ్యమనఁగా నచిత్తు. ప్రేరిత ఈశ్వరుఁడు.

"సర్వం ఖల్విదం బ్రహ్మ" అని జగద్బ్రహ్మలకు సామానాధికరణ్యముచే బ్రహ్మమొక్కటియే తత్త్వ మనియు, "స దేవ సోమ్యేద మగ్ర ఆసీ దేక మేవాద్వితీయమ్." ఇత్యాదులచేఁ దత్త్వమొక్కటియే యనియుఁ జెప్పఁబడియుండఁగాఁ దత్త్వములు మూఁడనుటకు హేతువేమి యని యంటివేని, జాతివ్యక్తి, గుణిగుణము, ధర్మిధర్మము లెట్లు ప్రకారప్రకారి భావాపత్తిచే నపృథక్సిద్ధములై యొక్కటిగాఁ గానవచ్చుచు స్వరూపభేదముచే ననేకములై యున్నవో అట్లనే ప్రకారియగు నీశ్వరుఁడు ప్రకారములగు చిదచిత్తులు నొకతీరుగాఁ గలిసి తత్త్వమొక్కటియే యన్నట్లున్నవి. స్వరూపభేదముచే ననేకములై యున్నవి. "అనేన జీవే నాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి । తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్ । యస్యాత్మా శరీరం యస్య పృథ్వీ శరీరం" ఇత్యాదిశ్రుతులచే నీశ్వరునికిఁ జిదచిత్తులకు శరీరశరీరిభావము తెలియఁజేయబడుచున్నది. "దేవదత్తో గచ్ఛతి" ఇత్యాదులయందు "దేవదత్తపిండవిశిష్టఆత్మా గచ్ఛతి" యని యర్థమగుచున్నది. దేవదత్తాదిపదసంకేతము శరీరమునకుఁ గాని తద్విశిష్టమగు నాత్మకుఁ గాదు. అయినను "శరీరవాచకపదానాం శరీరిపర్యంతాభిధానమ్" అను న్యాయముచే శరీరవాచకపదములు శరీరిని బోధించునవి. కణాద కృతవైశేషికశాస్త్రము. తృతీయాధ్యాయము. 13 సూత్రము. "దేవదత్తో గచ్ఛతి యజ్ఞదత్తో గచ్ఛతీత్యుపచారాచ్ఛరీరే ప్రత్యయః". "యద్యపి దేవదత్తత్వం శరీరవృత్తి ర్జాతి స్తేన దేవదత్తో గచ్ఛతీతి ముఖ్య ఏవ ప్రయోగః, యథార్థ ఏవ చ ప్రత్యయః యద్యపి దేవదత్తత్వం శరీరవృత్తిర్జాతి స్తేనదేవదత్తో గచ్ఛతీతి ముఖ్య ఏవ ప్రయోగః; యథార్థ ఏవ చ ప్రత్యయః దేవదత్తపదం తదవచ్ఛిన్నాత్మ న్యస్త్వేతి" (ఉపస్కారము) ఈయర్థముచే

భగవద్రామానుజముని వేదార్థసంగ్రహమం దిట్లు ప్రతిపాదించి యున్నారు "అశ్రుతవేదాన్తాః పురుషా స్సర్వే పదార్థా స్సర్వే జీవాత్మానశ్చ బ్రహ్మాత్మకా ఇతి న పశ్యన్తి. సర్వశబ్దానాం చ కేవలేషు తత్తత్పదార్థేషు వాచ్యపర్యవసానం మన్యన్తే. వేదాన్తవాక్యశ్రవణేన బ్రహ్మకార్యతయా తదన్తర్యామికతయా సర్వస్య బ్రహ్మాత్మకత్వంసర్వశబ్దానాంతత్తత్ప్రకారసంస్థితబ్రహ్మవాచిత్వం చ జానన్తి. నన్వేవం గవాదిశబ్దానాం తత్తత్పదార్థవాచితయావ్యుత్పత్తి ర్బాధితా స్యాత్ నైవమ్; సర్వే శబ్దాః అచిజ్జీవవిశిష్టపరమాత్మనోవాచకాః, ఇత్యుక్తం, నామరూపే వ్యాకరవాణీ త్యత్ర; తత్ర లౌకికాస్తు పురుషా శ్శబ్దం వ్యవహారంతః శబ్దవాచ్యే ప్రధానాంశస్యైవ పరమాత్మనః ప్రత్యక్షాద్యపరిచ్ఛేద్యత్వాత్ వాచ్యైకదేశభూతే వాచ్యపరిసమాప్తిం మన్యన్తే వేదాన్తశ్రవణేన హి వ్యుత్పత్తిఃపూర్యతే; ఏవమేవ వైదికా శ్శబ్దా స్సర్వే పరమాత్మపర్యన్తా న్స్వార్థా న్బోధయన్తి; వైదికా ఏవ సర్వే శబ్దాః ఆదౌ వేదతోఽద్ధృత్య పరేణైవ బ్రహ్మణా సర్వపదార్థా న్పూర్వవ త్సృష్ట్వా తేషు పరమాత్మపర్యంతేషు పూర్వవన్నామతయా ప్రయుక్తాః; తథాహ మనుః (1-21) "సర్వేషాం తు స నామాని కర్మాణి చ పృథక్పృథక్; వేదశబ్దేభ్య ఏ వాదౌ పృథక్సంస్థా శ్చ నిర్మమే" సంస్థాః—సంస్థానాని, రూపాణీతి యావత్; ఆహ చ భగవా న్పరాశరః, "నామ రూపం చ భూతానాం కృత్యానాం చ ప్రపంచనమ్, వేదశబ్దేభ్య ఏ వాదౌ దేవాదీనాం చకార సః". శ్రుతిశ్చ: సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్" సూర్యాదీ న్పూర్వవ త్ప్రకల్ప్య నామాని చ పూర్వవ చ్చకారేత్యర్థః; ఏవం జగద్బ్రహ్మణో రనన్యత్వం ప్రపంచితమ్. (వేదాన్త మెఱుంగనివారు సకలపదార్థములు సర్వజీవాత్మలు బ్రహ్మాత్మకము లని యెఱుంగరు. ఆయాయి పదార్థములను జెప్పు సకలశబ్దములకు నాయాయి యర్థములయందే శక్తియని తలంచుచున్నారు. గురుముఖముగా వేదాన్తవాక్యముల యర్థమును దెలిసికొన్నవారు జగ మంతయు బ్రహ్మకార్యమగుటవలనను, జగమునకు బ్రహ్మ అంతర్యామిగా నుండుటవలనను, సర్వము బ్రహ్మాత్మక మనియును, సర్వశబ్దములు వానివానిని ప్రకారముగా గలిగియున్న బ్రహ్మమునే చెప్పుననియును దెలిసికొందురు. ఇట్లయినచో నియతము లగు నాయాయి యర్థములను జెప్పు ఘటము పటము గోవు మొదలగు శబ్దములవ్యుత్పత్తికి బాధకాదా? అందువేమో అట్లు కాదు. వినుము చెప్పెదను. శబ్దము లన్నియును అచిత్తు, జీవుఁడు విశేషణములుగాఁ గలిగియున్న పరమాత్మనే చెప్పు నని నామరూపవ్యాకరణశ్రుతిచేఁ జెప్పఁబడినది. శబ్దములను ప్రయోగించుచుండెడు లౌకికులు ప్రధానాంశ మగు పరమాత్మ ప్రత్యక్షాదిప్రమాణములకు గోచరింపనివాఁ డగుటవలన శబ్దముచేఁ జెప్పఁబడు నర్థముయొక్క ఏకభాగమందే దానియర్థమంతయుఁ బరిసమాప్త మని తలంచుచున్నారు. వేదాంతవాక్యశ్రవణముచే జ్ఞానము పూర్ణమగును. ఈ రీతిగానే వైదికశబ్దములుకూడ పరమాత్మపర్యంతమగు తమయర్థమును బోధించుచున్నవి. మొట్టమొదట బ్రహ్మవైదికశబ్దములవలననే సర్వపదార్థములను మునుపటివలెఁ జేరుపెట్టెను. మనువుకూడ దనస్మృతియందు ప్రథమాధ్యాయము- 21 శ్లోకములో "బ్రహ్మ సర్వపదార్థములయొక్క రూపములను నామములను. కర్మలను వేదశబ్దములనుండియే సృజించెను." ఈ యర్థమునే (బ్రహ్మసూత్ర ప్రథమాధ్యాయ తృతీయపాదమం దున్న దేవతాధికరణములో 27 సూ.) "శబ్ద ఇతి చే. న్నాతః ప్రభవాత్ ప్రత్యక్షానుమానాభ్యామ్" అను సూత్రముచే బ్రహ్మసూత్రకారుఁడు కూడఁ బ్రతిపాదించెను. ఇట్లు ప్రకారప్రకారిభావముచేఁ జడచిత్తులకు బ్రహ్మకంటె స్వరూపమును బట్టి భేదము, విశిష్టవేషమును బట్టి ఐక్యమును శ్రుతులు చెప్పుచున్నవి. "క్షరం ప్రధాన మమృతాక్షరం హరః", క్షరాత్మా నావిశతే దేవఏకః" — ప్రకృతి క్షరము, జీవుఁ డమృతాక్షరము, ప్రకృతిజీవుల నిద్దరి నొకదేవుఁడే ఆయాయి కార్యములయందు నియమించుచుండును. ఇచ్చటఁ బ్రధానమునుఁ దనకు భోగ్యముగా గ్రహించుచున్నందున హరశబ్దముచే జీవుఁడు చెప్పఁబడుచున్నాఁడు. జీవునికి నాశము లేనందున అమృతమనియు, స్వరూపపరిణామము లేనందున అక్షరమనియుఁ జెప్పఁబడుచున్నాఁడు. "వ్యక్తావ్యక్తం భరతే విశ్వమీశః" ప్రకృతి జీవాత్మకమగు నీవిశ్వము నీశ్వరుఁడు భరించుచున్నాఁడు. ఇచటఁ బ్రకృతిజీవులు ధార్యులు. ఈశ్వరుఁడు ధారకుఁడు. ఇందువలన భేదము బోధింపఁబడుచున్నది.

"సకారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః"-ఆయీశ్వరుఁడు జగత్తునకుఁ గారణము. ఇంద్రియముల కధిపతి యగు జీవునికిఁ బ్రభువు. ఆయీశ్వరునికిఁ గారణముగాని యధిపతిగాని యింకొకఁడు లేఁడు. ఈశ్రుతిలోఁ బరమాత్మకు నీశితృత్వము జీవుల కీశితవ్యత్వము చెప్పఁబడియుండుటచే జీవేశ్వరులకు భేదము చెప్పఁబడెను. "ప్రధానక్షేత్రజ్ఞపతి ర్గుణేశః" ప్రకృతికిని జీవులకును ప్రభువు. సత్త్వరజస్తమోగుణములకు నియామకుఁడు. ఈశ్రుతిచేఁ గరణాధిపాధిప శబ్దము వివరింపఁబడినది. "పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతమ్" పరమాత్మ విశ్వమునకుఁ బతియును, జీవాత్మల కీశ్వరుఁడును, నిత్యుఁడును మంగళస్వరూపుఁడును వినాశము లేనివాఁడు నగుచున్నాఁడు. ఈశ్రుతి పరమాత్మకంటె మఱియొకయీశ్వరుఁడు లేఁడనియు, జగత్తంతయు నీశ్వరునికి శేషమనియు, దానికిఁ బరమాత్మ శేషియనియు నిట్టిభేదమును నిరూపించుచున్నది. ఇచ్చటి పతిశబ్దము శేషివాచకముగాని రక్షకవాచకము కాదు. పతిశబ్దము శేషియందు రూఢము. శేష శేషిలక్షణము ముందు వివరింపఁబడును.

"జ్ఞాజ్ఞౌ ద్వా వజా వీశా నీశౌ"-జన్మరహితులగు జీవేశ్వరులలో నొకఁడు సర్వజ్ఞుఁడు. మఱియొకఁడు కించిజ్జ్ఞుఁడు. ఒకఁడు నియన్త, మఱియొకఁడు నియామ్యుఁడు. ఈశ్రుతి కించిజ్జ్ఞత్వసర్వజ్ఞత్వాదులచే జీవేశ్వరులకు భేదమును దెలుపుచున్నది. "నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్"- నిత్యులు చేతనులు నగు ననేకజీవులకు నిత్యుఁడును,చేతనుఁడును నొకఁడైన యీశ్వరుఁడు కర్మఫలముల నిచ్చుచున్నాఁడు. ఈశ్రుతి జీవేశ్వరుల కుత్పత్తిప్రళయములు లేవనియు, జీవులకుఁ గర్మఫలభోక్తృత్వమును,

ఈశ్వరునికిఁ గర్మఫలదాతృత్వమును, అనుభిన్నధర్మములు గలవా రని బ్రతిపాదించుచున్నది. "భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా"- భోక్తయగు జీవుఁడు, భోగ్యమగు ప్రకృతిని, ప్రేరకుఁడైన పరమాత్మను దెలిసికొని ముక్తినొందును. ఈశ్రుతి జీవప్రకృతిపరమాత్మలకు భోక్తృ భోగ్యనియంతృత్వములచేత భేదమును బోధించుచున్నది.

"తయో రన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్న న్నన్యో అభిచాకశీతి"—జీవేశ్వరులలో నొకఁడైన జీవుఁడు కర్మఫలము ననుభవించుచున్నాఁడు. వేఱియొకఁడైన యీశ్వరుఁ డాకర్మఫలము ననుభవింపకయే ప్రకాశించుచున్నాఁడు. ఈశ్రుతియందు జీవేశ్వరులకుఁ గర్మఫలభోక్తృత్వాభోక్తృత్వములచే భేదమున్నదని తెలుపుటయే కాక యీశ్వర స్వరూపము దోషాసంస్పృష్టమని కూడ బోధింపఁబడుచున్నది. "పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్ట స్తత స్తే నామృతత్వ మేతి" జీవాత్మను పరమాత్మను వేఱుగాఁ దెలిసికొని యట్టిజ్ఞానముతోఁ గూడిన వాఁడై ముక్తినొందునని యీశ్రుతి చెప్పుచున్నది. ఇట్టిశ్రుతులు వందల కొలఁది యున్నవి. గ్రంథవిస్తరభీతిచే వాని నన్నింటి నిచట వ్రాయ లేదు. స్మృతివచనములుకూడ నీయర్థమునే ప్రకటించుచున్నవి. ఎట్లన; "భూమి రాపో ఽనలో వాయుః ఖం మనోబుద్ధి రేవచ, అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతి రష్టధా" "అపరేయ మిత స్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్, జీవభూతాం మహాబాహో! య యేదం ధార్యతే జగత్ (గీత 7 అ 5 శ్లో 6) భూమి, ఉదకము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు లోనగు నింద్రియవర్గము, మహత్తత్త్వము, అహంకారము, అను నెనిమిది భేదములు గలిగి ప్రపంచమున కుపాదానకారణమైన ప్రకృతి నాసంబంధమైనది. దీని కపర ప్రకృతి యని పేరు. దీనికంటె విలక్షణమగు మఱియొకప్రకృతి కలదు. దానినిఁ బరాకృతియనియు, జీవుఁడనియుఁ దెలిసికొనుము. దానిచే నీయచేతనజగమంతయును ధరింపఁబడుచున్నది. ఇట్లెనిమిదివిధములుగా నున్న ప్రకృతి నాసంబంధ మయినదని శ్రీకృష్ణభగవాను లర్జునుని కుపదేశించుటచేఁ గారణదశయందును బ్రకృతిజీవపరమాత్మలకు భేదము సిద్ధించుచున్నది. "సర్వభూతాని కౌంతేయ! ప్రకృతిం యాన్తి మామికాం; కల్పక్షయే పున స్తాని కల్పాదౌ విసృజా మ్యహమ్. (గీత 9 అ7 శ్లో) ప్రళయకాలమందు స్థావరజంగమాత్మకములగుసర్వభూతములు నాశరీరమయిన ప్రకృతియందుఁ బ్రవేశించుచున్నవి. మరల సృష్టికాలమందు వానిని సృజించుచున్నాను. "ప్రకృతిం స్వా మవష్టభ్య విసృజామి పునఃపునః। భూతగ్రామ మిమంకృత్స్న మవశం ప్రకృతే ర్వశాత్". (గీ 9 అ 8 శ్లో) నాసంబంధమైన ప్రకృతి నెనిమిదివిధములుగాఁ బరిణమింపజేసి గుణత్రయాత్మకమయిన నాప్రకృతికి లోబడియుండు చతుర్విధభూతములను సృష్టికాలమందు మాటిమాటికి సృజించుచున్నాను. "మ యాధ్యక్షేణ ప్రకృతి స్సూయతే సచరాచరం। హేతు నానేన కౌంతేయ! జగద్ధి పరివర్తతే" (గీ. 9 అ-10) ప్రకృతి నన్నధ్యక్షునిగా పొందినదయి చరాచరప్రపంచమునుసృజించుచున్నది. ఇందుచేతనే జగత్తు మాఱుచున్నది. "ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభా వపి" (గీ-13-20) ప్రకృతి జీవుఁడు అనాదు లని తెలిసికొనుము. ఈవిధముగా సర్వావస్థలయందు భోక్తృభోగ్యరూపములతో నున్న చిదచిత్తులు పరమాత్మకు శరీరమనియు నియామ్యములనియుఁ బరమాత్మకంటె బృథక్స్థితి లేనివనియుఁ బరమాత్మ చిదచిత్తులకు నాత్మగ నున్నాఁడనియు మఱి కొన్నిశ్రుతులు ప్రతిపాదించుచున్నవి. " యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా మంత రో యం పృథివీ న వేద। యస్య పృథివీ శరీరం, యః పృథివీమాతరో య మయ త్యేష త ఆత్మాం తర్యా మ్యమృతః । య ఆత్మని తిష్ఠన్ ఆత్మనో ఽన్తరో య మాత్మా న వేద; య స్యాత్మా శరీరం, య ఆత్మాన మంతరో య మయతి, ఏష త ఆత్మా న్తర్యా మ్యమృతః" ఎవఁడు జీవునియందున్నవాఁడై జీవునిలోపలనుండునో యెవనిని జీవుఁ డెఱుఁగఁడో ఎవనికి జీవుఁడు శరీరమో ఎవఁడు జీవునిలోపల నుండి యాజీవుని నియమించుచుండునో అతఁడు వినాశము లేనివాఁడు.

ఇట్లు బృహదారణ్యకోపనిషత్తులోని అంతర్యామిబ్రాహ్మణమంతయు నీయర్థమునే చెప్పుచున్నది. సుబాలోపనిషత్తులో "యః పృథివీ మన్తరే సంచరన్, యస్య పృథివీ శరీరం, యం పృథివీ న వేద" అని యారంభించి "యో క్షర మన్తరే సంచరన్ య స్యాక్షరంశరీరం య మక్షరం న వేద, యో మృత్యు మన్తరే సంచరన్ యస్య మృత్యు శ్శరీరం యం మృత్యు ర్న వేద, ఏష సర్వభూతాంతరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః" అన్తః ప్రవిష్ట శ్శాస్తా జనానాం సర్వాత్మా. సర్వాత్మకుఁడైన పరమాత్మ సకలజనులయొక్క హృదయమందుఁ బ్రవేశించి శాసకుఁడైయున్నాఁడు. ఈ శ్రుతియును జీవేశ్వరులకు శరీరశరీరిభావమును బోధించుచున్నది. సగుణశ్రుతులు, నిర్గుణశ్రుతులు, భేదశ్రుతులు, అభేదశ్రుతులు, ఘటకశ్రుతులునని శ్రుతు లైదువిధములు. వీనిలో ఘటకశ్రుతులు భేదశ్రుతులకు నభేదశ్రుతులకు గలవిరోధమును దొలఁగించి యేకార్థత్వమును సమర్థించుచున్నవి. ఈప్రకారము సర్వావస్థలయందును చిదచిత్తులను శరీరముగాఁ గలవాఁడై యున్నందునఁ బరమాత్మయే కారణదశను కార్యదశను బొందియుండి, సృష్టికిఁ బూర్వమందు సూక్ష్మరూపమును, సృష్టికిఁ బరమందు స్థూలరూపమును ధరించి జగదాకారముతో నిలిచియున్నాఁడు. "స దేవ సో మ్యేద మగ్ర ఆసీ దేక మే వాద్వితీయమ్; త దైక్షత బహుస్యాం ప్రజాయే యేతి, త త్తేజో ఽసృజత"ఇత్యాది శ్రుతులు కార్యకారణదశలను బొందిన ప్రపంచము పరమాత్మయని నిర్దేశించుచున్నవి. "తద్ధేదం తర్హ్య వ్యాకృతీ మాసీ త్తన్నామరూపాభ్యాం వ్యాక్రియత" అనుశ్రుతి సృష్టికిఁ బూర్వ మీప్రపంచకముయొక్క నామరూపములు వ్యక్తములు గాకుండెననియు సృష్ట్యనంతరమందు నామరూపములతో నీప్రపంచకము వ్యక్తమయ్యెననియుఁ గావునఁ గార్యావస్థనొందినవాఁడును, కారణావస్థనొందినవాఁడును, స్థూలసూక్ష్మ చిదచిద్వస్తుశరీరకుఁడైన పరమాత్మయే అయినందునఁ గార్యకారణములకు భేదము లేదనియు, నందువలనఁ గారణవిజ్ఞానముచేఁ గార్యవిజ్ఞానము కలుగుచున్నదనియుఁ దెలుపుచున్నది.

అచిత్తు హేయమనియు నీశ్వరస్వరూప ముపాదేయమనియుఁ దెలిసికొనుటకు ముందు జ్ఞాత ఆవశ్యకుఁడు గావున చిదుపక్రమోద్దేశ ముపపన్నమగుచున్నది.

వీనిలో నాత్మస్వరూపము దేహేంద్రియమనఃప్రాణబుద్ధుల కంటె విలక్షణము, అజడము, ఆనందరూపము, నిత్యము, అణువు, అవ్యక్తము, అచింత్యము, నిరవయవము, నిర్వికారము, జ్ఞానాశ్రయము, ఈశ్వరునికి నిత్యనియామ్యము, శేషము, ధార్యము నగుచున్నది.

1. అజడమనఁగా స్వయంప్రకాశమానము దీపము దీపాంతర నిరపేక్షముగా స్వవ్యవహార హేతువయినట్లు ప్రకాశాంతరనిరపేక్షముగా స్వవ్యవహార హేతు వగుట. ఇందుకు "హృద్యన్తర్జ్యోతిః పురుషః, అత్రాయం పురుష స్స్వయంజ్యోతి ర్భవతి, ఆత్మా జ్ఞానమయో ఽమలః" ఇత్యాదిశ్రుతులు ప్రమాణము.

2. ఆనందరూపమనఁగా;— "అనుకూలం సుఖం దుఃఖం ప్రతికూల మితి స్థితేః, స్వాత్మా స్వ స్యానుకూలో హీ త్యాత్మసాక్షిక ఏవ సః" అన్నట్లు తనకుఁ దా నెల్లపుడు సుఖరూపమై యుండుట. "నిర్వాణమయ ఏవాత్మా, జ్ఞానానందమయ స్త్వాత్మా," ఇత్యాదిశ్రుతిస్మృతులచే నాత్మయొక్క ఆనందరూపత్వము స్పష్టమగుచున్నది.

3. నిత్యమనఁగా నెల్లపుడుండునది. ఆత్మ యెల్లకాలమున్నవాఁ డైనచో "ప్రజాపతిః ప్రజా అసృజత," "యతో వా ఇమానిభూతాని జాయన్తే," "యతః ప్రసూతా జగతః ప్రసూతీ తోయేన జీవా న్వ్యససర్జ భూమ్యామ్" ఇత్యాదులచే నాత్మకుఁ జెప్పఁబడు జననమరణము లెట్లుపపన్నములగును. అని శంక రాఁగా నా శ్రుతివచనములచేఁ జెప్పఁబడు జన్మమనునది దేహసంబంధముగాని మఱియొండు గాదు. మరణమనఁగా దేహవియోగము. ఆత్మ నిత్యుఁ డైనచో సృష్టికి ముందీశ్వరుఁ డొక్కఁడే యుండెనని చెప్పఁగూడ దంటివేని "ఒకఁడుగా నుండుట యనఁగా నామరూపవిభాగశూన్యుఁడై యుండుట. కావున నట్లు చెప్పవచ్చును. సంహారదశయం దాత్మ లేనియెడల నీశ్వరుని కుపాదానత్వము సిద్ధింపదు. అకృతాభ్యాగమ (చేయనికర్మకు ఫలప్రాప్తి) కృతవిప్రణాశములు (చేసినకర్మలు నిష్ఫలములగుట) సంభవించును. "న జాయతే మ్రియతే వా విపశ్చిత్," "నిత్యో నిత్యానాం," "ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభా వపి," "నత్వే వాహం జాతు నాసమ్" అని ఆత్మనిత్యత్వప్రతిపాదకము లగు శ్రుతిస్మృతులు వేనవే లున్నవి.

ఆత్మ అణువగుటయెట్లు? హృదయప్రదేశమునుండి బయలువెడలి వెళ్లునదియు, వచ్చునదియు నై యుండునని నిర్దిష్టమగు శాస్త్రము చెప్పుటచే నాత్మ యణువుకావలయును. 'హృది హ్యే వాయమాత్మా' అని హృదయమందుండునది యనియు, "తేన ప్రద్యోతే నైష ఆత్మా నిష్క్రామతి" చక్షుషో వా మూర్ధ్నో వా అన్యేభ్యో వా శరీరదేశేభ్యః" అని ఉత్క్రమణమును, "యేవై కే చాస్మా ల్లోకా త్ప్రయంతి చంద్రమస మేవ తే సర్వే గచ్ఛంతి," అని గమనమును, "తస్మా ల్లోకా త్పున రేత్య స్మై లోకాయ కర్మణే." అని ఆగమనమును శాస్త్రము చెప్పుటచే నాత్మ అణువు విభు వైనయెడల నీ చెప్పిన క్రియలలో నొకటియును సంభవింపదు. సూత్రకారులును, "ఉత్క్రాంతిగత్యాగతీనామ్" అను సూత్రముచే నాత్మాణుత్వమును సాధించెను. "ఏషోఽణు రాత్మా చేతసా వేదితవ్యః," "వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ, జీవో భాగ స్సవిజ్ఞేయః" "ఆరాగ్రమాత్రో హ్యవరో ఽపి దృష్టః" "స్వరూప మణుమాత్రం స్యాత్ జ్ఞానానందైకలక్షణమ్" ఇత్యాది శ్రుతిస్మృతులచే నాత్మాణుత్వము సంప్రతిపన్నము. ఆత్మ అణువై హృదయమందుమాత్ర మున్నయెడల "పాదే మే వేదనా, శిరసి సుఖమ్" అని శరీరమం దంతటను గలిగెడుసుఖదుఃఖముల నది యెట్లనుభవింపగలదనఁగా;-మణి, సూర్యుఁడు, దీపము మొదలగు కాంతిగలవస్తువు లొక్కచోట నుండునవి యైనను, వానికాంతి దూరముగాఁ బ్రసరించునట్లు ఆత్మ హృదయప్రదేశమందుమాత్ర మున్నను, దానిధర్మమగుజ్ఞానమంతటను వ్యాపించుటచే శరీరమం దంతటను గలుగు సుఖదుఃఖముల ననుభవించుటకుఁ బ్రతిబంధకము లేదు. ఈయంశమును "గుణాద్వా లోకవత్" అను సూత్రముయొక్క భాష్యమందు శ్రీభాష్యకారు లిట్లుపపాదించియున్నారు: "ఆత్మా స్వగుణేన జ్ఞానేన సకలదేహం వ్యాప్యావస్థితః ఆలోకవత్ యథామణిద్యుమణిప్రభృతీనా మేకదేశవర్తినా మాలోకో ఽనేకదేశవ్యాపీ దృశ్యతే తద్వత్ హృదయస్థ స్యాత్మనో జ్ఞానం సకలదేహం వ్యాప్య వర్తతే" ఈయంశము బృహదారణ్యకమందుఁగూడ వక్కాణింపఁబడినది. "ప్రజ్ఞయా వాచం సమారుహ్య వాచా సర్వాణి నామా న్యాప్నోతి, ప్రజ్ఞయా ఘ్రాణం సమారుహ్య ఘ్రాణేన సర్వా న్గంధా నాప్నోతి, ప్రజ్ఞయా చక్షు స్సమారుహ్య చక్షుషా సర్వాణి రూపా ణ్యాప్నోతీత్యాది. సౌభరివలె నొకఁ డేకకాలమం దనేకదేహములను బరిగ్రహింపఁగలిగియుండుట జ్ఞానవ్యాప్తిబలముచేతనే అని యెఱుంగవలయును.

5. అవ్యక్త మనఁగా ఛేదనాదియోగ్యము లగు ఘటపటాదివస్తువు లేప్రమాణములచే వ్యజ్యమానము లగుచున్నవో ఆప్రమాణములచే నాత్మ తెలియఁబడదనుట. ఆత్మ—మానసజ్ఞానగమ్యము గాని ఇంద్రియకజ్ఞానవిషయము కాదనుట.

6. అచింత్యమనఁగా నచిత్సజాతీయమని తలంచుటకు వీలు లేక యుండుట.

7. నిరవయవ మనఁగా—విజ్ఞానఘనః, విజ్ఞానమయః,ఇత్యాది శ్రుతులు చెప్పినట్లు జ్ఞానైకాకార మగుటచే నచిద్వస్తువువలె నవయవసమూహరూప మయినది కాదు.

8. నిర్వికార మనగా "అమృతాక్షరం హరః, ఆత్మా శుద్ధో ఽక్షరః" అన్నట్లు అక్షరశబ్దవాచ్య మగువస్తు వగుటవలన క్షణక్షరణస్వభావము గలదియగుటచే క్షరశబ్దవాచ్యమగు నచిత్తువలె వికరించుట లేకుండ నెల్లప్పు డేకరూపమై యుండునది యని యర్థము.

9. జ్ఞానాశ్రయ మనగా జ్ఞానమున కునికిపట్టై యుండుట. జ్ఞానమనగా దనయునికిచేఁ దన కాశ్రయమయినవస్తువును చేరియుండి స్వపరవ్యవహారములకు హేతువై యుండెడు నొకయాత్మధర్మము. దీనినే యీమతస్థులు ధర్మభూతజ్ఞానమని వ్యవహరించెదరు. దీని కాత్మ

ఆశ్రయమై యుండుట యనగా దీపము ప్రభయు రెండును తేజో ద్రవ్యములయి యున్నను దీపము ప్రభ కాశ్రయమై యున్నట్లు ఆత్మ జ్ఞానస్వరూపమైనను స్వధర్మమగు జ్ఞానమునకుఁ దన్ను విడిచి పృథక్ స్థిత్యుపలంభములు లేకుండ తా నాధారమై యుండుట. "అథ యో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా, న పశ్యో మృత్యుం పశ్యతి, విజ్ఞాతార మరే కేనవిజానీయాత్, జానాత్యే వాయం పురుషః, ఏష హి ద్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మంతా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః" ఇత్యాదిశ్రుతులచే నాత్మయొక్క జ్ఞాతృత్వము, సిద్ధమగు చున్నది. కర్తృత్వభోగ్యత్వములు రెండును జ్ఞానావస్థావిశేషము లగుటచే నాత్మ జ్ఞాత యని చెప్పుటవలననే యివి రెండును సిద్ధించు చున్నవి. "హేయోపాదేయతా జ్ఞానమూలం జ్ఞాతృత్వ మాత్మనః, తత్ప్రహాణోపాదానచికీర్షాకర్తృతాశ్రయా" ఆత్మయొక్క జ్ఞాతృత్వము ఇది విడువఁదగినది యిది స్వీకరింపఁదగినది అని తెలిసికొనుటకుఁ గారణ మయినది. ఆత్మయొక్క కర్తృత్వము ఆయాయి విషయములను వదలుట, స్వీకరించుట—వీని విషయమై కలిగెడు ఇచ్ఛకుఁ గారణ మయినది అన్నట్లు ఆత్మయొక్క జ్ఞాతృత్వము హేయోపాదేయముల నెఱుంగుటకుఁ గారణ మయినది. హేయములను విడుచుట చేతను, ఉపాదేయములను స్వీకరించుటచేతను కలిగినచికీర్ష కర్తృత్వము మూలముగాఁ గలది. కర్తకే కదా చికీర్ష పుట్టును. ఈచికీర్ష జ్ఞానము యొక్క అవస్థావిశేషము. దానితోఁ గర్తృత్వమునకు గల సంబంధము నుద్దేశించి కర్తృత్వము జ్ఞానావస్థావిశేషమని ఔపచారికముగాఁ జెప్పఁ బడుచున్నది. లేనియెడల గర్తృత్వ మనునది క్రియాశ్రయత్వము గావున దానిని జ్ఞానముయొక్క అవస్థయని ముఖ్యముగాఁ జెప్పఁగూడదు. క్రియయనునది జానాతి, ఇచ్ఛతి, ప్రయతతే కరోతి అని జ్ఞానచికీర్షా ప్రయత్నానంతరభావియగు ప్రవృత్తియగుటచే నట్టిప్రవృత్తి కాశ్రయ మయి యుండుట కర్తృత్వ మనుటచేతను దానిని జ్ఞానముయొక్క అవస్థావిశేషమని చెప్పుటకూడ నౌపచారికమే. భోక్తృత్వ మనగా భోగమున కాశ్రయమై యుండుట. భోగమనఁగా సుఖదుఃఖరూపమైన అనుభవజ్ఞానము. అదియు జ్ఞానముయొక్క అవస్థావిశేషము. దాని కాశ్రయమైనదానిని జ్ఞానముయొక్క అవస్థావిశేష మని చెప్పుటచే నదియు నౌపచారికముగఁ జెప్పఁబడినది యగును. ఇట్లు జ్ఞాతృత్వమునకును వీనికిని గలిగినసంబంధాతిశయముచే దానితో నైక్యముగఁ జెప్పఁ దగియుండుటచేతనే జ్ఞాతృత్వమును జెప్పినపుడు కర్తృత్వభోక్తృత్వములుకూడ సిద్ధించుచున్నవనుట కాటంకము లేదు.

ఆత్మకు సహజముగనుండు కర్తృత్వము లేదనియుఁ, బ్రకృతికే కర్తృత్వమనియు, వాదించుసాంఖ్యుడు ప్రత్యవస్థితుఁ డగుచున్నాడు. కఠవల్లియందు "నజాయతే మ్రియతే వా విపశ్చిత్" అని ప్రారంభించి "హంతా చేన్మన్యతే హంతుం హత శ్చేన్మన్యతే హతం, ఉభౌ తౌ నవిజానీతో నాయం హంతి న హన్యతే" అని ఆత్మకు హననాదిక్రియలయందుఁ గర్తృత్వము నిషేధించుటవలనను, గీతలలోఁ సర్వేశ్వరుఁడు తానే. "నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాను పశ్యతి। కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే। ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః। అహంకారవిమూఢాత్మా కర్తాహ మితి మన్యతే "పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే" అని చెప్పుటచేత నీరీతిగా నధ్యాత్మశాస్త్రము నాత్మ అకర్తయనియుఁ బ్రకృతి గుణములకే కర్తృత్వమనియుఁ జెప్పుటచేతఁ గర్తృత్వము ప్రకృతికిఁ గాని ఆత్మకు లేదనియు నాత్మకు భోక్తృత్వముమాత్రమే యున్నదనియు సాంఖ్యుఁడు వాదించుచున్నాఁడు.

ప్రకృతికే కర్తృత్వ మొప్పి ఆత్మకుఁ గర్తృత్వము లేదన్నచో విధినిషేధరూపమగు శాస్త్రమునకుఁ దా నధికారి యనియు దానికి లోఁబడి నడవవలసియుండుట, విహితనిషిద్ధకరణప్రయుక్తసుఖదుఃఖరూపఫలభోక్తృత్వము కుదురదు. చేతనుఁడు కర్త కానిచో శాస్త్రమునకు వైయర్థ్యము ప్రసక్తమగును. "శాస్త్రఫలం ప్రయోక్తరి" "కర్తా శాస్త్రార్థవత్త్వాత్" అనికదా న్యాయము? "స్వర్గకామో యజేత," "ముముక్షుః బ్రహ్మోపాసీత," ఇత్యాది శాస్త్రవిధులు స్వర్గమోక్షాదిఫలభోక్తనే కదా కర్తనుగా నియోగించుచున్నది. అందువలన ఫలభోక్తయగువాఁడే కర్తయయి యుండవలెను.

సాంసారికప్రవృత్తియందుఁ జేతనునకున్న కర్తృత్వము స్వరూపప్రయుక్తము కాదు. అది ఔపాధికము. శాస్త్రార్థవత్త్వముకొఱకగు కర్తృత్వ మాత్మధర్మ మని గ్రహింపవలెను. కర్తృధర్మము లగు జ్ఞానేచ్ఛాప్రయత్నములు భగవదధీనములై యుండుటవలనను, ఆజ్ఞాదులు భగవదనుమతి లేకుండఁ గ్రియాహేతువులు కాఁజాలకపోవుట వలనను, చేతనుని కర్తృత్వ మీశ్వరాధీనము. ఈయంశమును "పరాత్తు తచ్ఛ్రుతేః" అను సూత్రముయొక్క భాష్యమందు శ్రీభాష్యకారు లతినిపుణముగా సమర్థించియున్నారు. గ్రంథవిస్తరభీతిచే నిచట నావిషయ మంతయును వ్రాయుట కవకాశము లేకపోయినది. చేతనుని బుద్ధిమూలమగు ప్రయత్నము నపేక్షించి యీశ్వరుఁ డనుమతి యొసంగుటచేఁ దత్క్రియానిబంధనమగు పుణ్యపాపములు చేతనునికే చెందుచున్నవి. చేతనుని కర్తృత్వము పరమాత్మాయత్త మన్నచో విధినిషేధవాక్యములకు వైయర్థ్యము సంభవింపదా యని పలికితి వేని "కృతప్రయత్నాపేక్షస్తు విహితప్రతిషిద్ధా వైయర్థ్యాదిభ్యః (2 అ. 3 పా) అనుసూత్రభాష్యమందు ఆవైయర్థ్యము పరిహరింపబడినది. ఎట్లనఁగా నీచేతనుఁ డొనర్చుప్రథమప్రయత్నము నపేక్షించి యీశ్వరుఁడు వీనినిఁ బ్రవర్తింపఁజేయును. ఎట్లన; సకలచేతనులకు స్వభావసిద్ధముగా జ్ఞాతృత్వ ముండుటచే సామాన్యముగాఁ బ్రవృత్తినివృత్తియోగ్యత్వ ముండనే యున్నది. ఇట్టి స్వరూపమును నిర్వహించుట కీశ్వరుఁ డంతరాత్మగా నున్నాఁడు. ఉదాసీనుఁడై యున్న పరమాత్మ పూర్వవాసనారూపమగు చేతనుని విధినిషేధప్రవృత్తులయం దనుమతియు ననాదరము గలవాఁడై విహితములయం దనుగ్రహమును నిషిద్ధములయందు నిగ్రహమును జేయుచుండును. స్వానుగ్రహరూపమగు పుణ్యమునకు ఫలమగు సుఖమును, నిగ్రహాత్మకమగు పాపమునకు ఫలమైనదుఃఖము నాయాయిచేతనుల కొసంగుచుండును.

Sjt. Lakshman Singh garu



శ్రీయుత లక్ష్మణసింగుగారు

Sreemati Subhadra Devi garu



శ్రీమతి సుభద్రాదేవిగారు

Dr. Syed Mahammad



డాక్టరు సయ్యాదు మహమ్మదుగారు

Dr. Hardikar



డాక్టరు హార్డికారుగారు (జెంచి)

Mr. Hambulkar, Mr. Halve,
Mr. Jayendra Prasad



హాంబల్ కర్ గారు; హాల్వేగారు,
జయేంద్రప్రసాదుగారు

Gandhi Das
Kallakuri Krishnamurthy garu

గాంధిదాసు కాళ్లకూరి కృష్ణమూర్తిగారు

Sjt. Motilal Ghosh



శ్రీయుత మోతిలాల్ ఘోషుగారు

Sjt. Nori Ramasastri Garu

శ్రీయుత నోరి రామశాస్త్రులుగారు, ఆయుర్వేదభూష

Members of the Sree Sitharamanjaneya Nataka Samajam, Ellore

శ్రీ సీతారామాంజనేయనాటకసమాజసభ్యులు, ఏలూరు

ఈ యర్థమునే పూర్వాచార్య లొక శ్లో రూపముగా సాధించియున్నారు. "ఆదా వీశ్వరదత్తయైవ పురుష స్స్వాతంత్ర్యశక్త్యా స్వయం తత్తత్ జ్ఞానచికీర్షణ ప్రయతనా న్యుత్పాదయ న్వర్తతే, తత్రో పేక్ష్య తతో నుమత్య విదధ త్తన్నిగ్రహానుగ్రహౌ తత్తత్కర్మఫలం ప్రయచ్ఛతి తత స్సర్వస్య పుంసో హరిః" (సర్వేశ్వరుఁడు సర్వప్రవృత్తులయందు చేతనుని ప్రథమప్రయత్నము నపేక్షించి ప్రవర్తింపఁ జేయుచుండును. చేతనుని అశాస్త్రీయప్రవృత్తులయందుపేక్షఁజేయుచు శాస్త్రీయప్రవృత్తులయం దనుమతించుచు నాయాయివిషయములయందు నిగ్రహానుగ్రహములను జూపుచు నాయాయికర్మఫలముల నిచ్చుచుండును. ఇట్లైనచో "ఏష హ్యేవ సాధు కర్మ కారయతి. తం యమేభ్యో లోకేభ్య ఉన్నినీషతి ఏష హ్యేవా సాధు కర్మ కారయతి, తం య మధో నినీషతి." (ఉత్కృష్టలోకమునకు గొనిపోవుకోరికతో నొకనిచే మంచిపనిఁ జేయించుననియు నధోలోకమందుఁ బడవేయుతలంపుతో నొకనిచే నసత్కర్మఁ జేయించుననియుఁ జెప్పు నీశ్రుతి యెట్లు సంగచ్ఛమానమగునని ప్రశ్నింతువేని యిది సర్వచేతనసాధారణము కాదు. ఎవఁడైతే భగవద్విషయమం దత్యంతానుకూల్యము గలవాఁడై ప్రవర్తించునో అట్టివాని ననుగ్రహించుచు భగవంతుఁడే స్వప్రాప్తి కుపాయములైనసత్కర్మలయందు రుచిపుట్టించును. ఎవఁడైతే భగవద్విషయమం దత్యంతవిరోధముగలవాఁడై ప్రవర్తించునో అట్టివాఁడు తనకు దూరమగునట్లు సంతతము దుష్కర్మలఁ జేయించును. సర్వేశ్వరుఁ డీయర్థమును గీతలలో స్వయముగా వక్కాణించియున్నాఁడు. "తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకం, దదామి బుద్ధియోగం తం యేన మా ముపయాంతి తే" "తా నహం ద్విషతః క్రూరా న్సంసారేషు నరాధమాన్, క్షిపా మ్యజస్ర మశుభా నాసురీ ష్వేవ యోనిషు." కావున అనుమంతృత్వము సర్వసాధారణమనియును ప్రయోజకత్వము విశేషవిషయమనియు నెఱుంగవలెను.

ఆత్మ—జ్ఞానమున కాశ్రయమై యున్నయెడల "విజ్ఞానం యజ్ఞం తనుతే, జ్ఞానస్వ రూప మత్యంతనిర్మలం పరమార్థతః" అని దీనిని జ్ఞానమని శ్రుతులెట్లు వ్యవహరించుచున్నవి? అని పలికితివేని చెప్పెద వినుము. జ్ఞానము స్వాశ్రయమునకు స్వయంప్రకాశక మయి యున్నట్లాత్మయును జ్ఞాననిర్వ్యపేక్షముగాఁ బ్రకాశించుటచేతను దీనికి జ్ఞానము సారభూతగుణ మగుటచేతను స్వరూపనిరూపకధర్మ మగుటచేత నిట్లు చెప్పవచ్చును.

ధార్యమగుట యనఁగా-"ఏష సేతు ర్విధరణః లోకానా మసంభేదాయ, ఏత త్సర్వం ప్రజ్ఞానే ప్రతిష్ఠితం, ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః", ఇత్యాది శ్రుతులయందుఁ జెప్పఁబడిన ట్లీశ్వరుఁడు సకలచేతనాచేతనములను గుఱించి యెల్లపుడు ధారకుఁడై యుండును. ఈశ్వరుని నిత్యేచ్ఛాకార్యమైన సంకల్పము లేనపుడు తనసత్తకు హాని కలుగున ట్లుండుట.

శేషమై యుండుట యనఁగా:—చన్దనకుసుమతామ్బూలాదులవలె నీశ్వరుని కిష్టవినియోగార్హమై యుండుట. చన్దనకుసుమతాంబూలాదులు తమ కని యుండు నొకయాకారము లేనివై తమ్ము నుపయోగించువారి కిష్టమువచ్చినట్లు వినియోగపఱచుకొనుటకుఁ దగియున్న విధమున నీయాత్మయుఁ జేతనమై యున్నను స్వప్రయోజనగంధము లేకయే తనయొక్క స్వరూపస్వభావవైలక్షణ్యముల నన్నిటిచే శేషియగు శ్రీమన్నారాయణుని కతిశయకరమై కావలసినట్లు వినియోగపఱచుకొనుటకుఁ దగియుండుట. "యథేష్టవినియోగార్హం శేషశబ్దేన కథ్యతే, ఈశ్వరేణ జగత్సర్వం యథేష్టం వినియుజ్యతే, పరగతాతిశయాధానేచ్ఛ యోపాదేయత్వ మేవ యస్య స్వరూపం స శేషః, పర శ్శేషీ," అని శేషశేషిలక్షణము. "య స్యాస్మి పత్యుర్న తమన్తరేమి, దాసభూతా స్స్వత స్సర్వే హ్యాత్మానః పరమాత్మనః స్వోజ్జీవనేచ్ఛా యది తే స్వసత్తాయాం స్పృహా యది, ఆత్మదాస్యం హరే స్స్వామ్యం స్వభావం చ సదా స్మర" ఇత్యాదిశ్రుతిస్మృతులచే నీ శేషశేషిభావము చెప్పఁబడుచున్నది.

ఇట్లు చిత్తు నిరూపించినతరువాత నచిత్తు నిరూపింపఁబడుచున్నది.

అచిత్తనఁగా చైతన్యమున కాధారము కానివస్తువు. శ్రుతిలోనుండు భోగ్యశబ్దముచేఁ జెప్పఁబడునది. ఇది జ్ఞానశూన్యము. వికారాస్పదము. వికారమనఁగా మృత్తు ఘటరూపమును బొందినట్లు మఱియొకయవస్థ నొందుట. ఇది శుద్ధసత్త్వమనియు, మిశ్రసత్త్వమనియు సత్త్వశూన్యమనియు మూఁడువిధములు. వీనిలో శుద్ధసత్త్వ మనునది రజస్తమోగుణములకలయిక లేని కేవలసత్వము, నిత్యము, జ్ఞానానందజనకము, కర్మచేఁగాక, కేవలభగవదిచ్ఛచే విమానగోపురమండపప్రాకారాదిరూపముగాఁ బరిణమించునది.- నిరవధికతేజోరూపము, నిత్యముక్తేశ్వరులచేఁ గూడ నింతపరిమాణము గలది యని పరిచ్ఛేదింప నలవిగానిది. దీనిని గొందఱు జడమనియు మఱికొంద ఱజడమనియు వ్యవహరించెదరు.

మిశ్రసత్త్వము—సత్త్వరజస్తమస్సులను మూఁడుగుణములతోఁ గూడినదియై చేతనులజ్ఞానమున కాకరమై, విపరీతజ్ఞానజనకమై, నిత్యమై, ఈశ్వరునికిఁ గ్రీడాపరికరమై, ప్రకృతి, అవిద్య, మాయ యను నామములతో వ్యవహరింపఁబడునది చిద్విశేషము. మహత్తు అహంకారము మొదలగు వికృతులను దననుండి పుట్టించునది గావున "మూలప్రకృతి రవికృతిః" అను సాంఖ్యకారికోక్తి ననుసరించి దీనికిఁ బ్రకృతి యని పేరు. జ్ఞానవిరోధియగుటచే నవిద్య యనఁబడును. విచిత్ర సృష్టికారిణియగుటచే మాయ యనంబడును. ఈప్రకృతి విభక్తతమస్సనియు నవిభక్తతమస్సనియు అక్షరమనియు గొన్ని యవస్థల నొందియుండును. సత్త్వరజస్తమోగుణములవైషమ్యముచే నిది మహత్తు, అహంకారము, పంచతన్మాత్రలు, ఏకాదశేంద్రియములు, భూతపంచకము నను నిరువదిమూఁడు తత్త్వములను బుట్టించును. వానిలో సత్త్వగుణము "తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశక మనామయం, సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ, (గీ-14-6) అన్నట్లు నిర్మలమైన దగు[illegible]నే జ్ఞానజనకము, ఆరోగ్యజనకము. సుఖమందు జ్ఞానమందు నాస

త్తిని గలిగించును. "రజో రాగాత్మకం విద్ధి తృష్ణా సంగసముద్భవమ్" అన్నట్లు రజోగుణము రాగతృష్ణాసంగములను కర్మసంగమును బుట్టించును. "తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినాం, ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత! (గీ-14-8) అన్నట్లు తమోగుణము ప్రాణులకుఁ బ్రమాదాలస్యనిద్రలను గలిగించును. ప్రకృతి వలనఁ బొడము ప్రథమవికారము మహత్తు. ఇది బుద్ధి. దీనివలన వైకారికము, తైజసము, భూతాది యని మూడువిధములగు నహంకారము పుట్టుచున్నది. అహంకార మభిమానహేతు వైనది. వీనిలో వైకారికాహంకారమునుండి పదునొకం డింద్రియములు పుట్టినవి. భూతాద్యహంకారమునుండి శబ్దతన్మాత్ర, దీనినుండి ఆకాశము, స్పర్శతన్మాత్ర దీనినుండి వాయువు, రూపతన్మాత్రయు, ఇందునుండి తేజస్సు, రసతన్మాత్రయు, దీనినుండి జలము, గంధతన్మాత్రయు దీనినుండి పృథివియును బుట్టినవి.

సత్వశూన్య మనఁగా—కాలము ఇది నిత్యమై యీశ్వరునికిఁ గ్రీడాపరికరమై శరీరమై యుండును.

ఈశ్వరుఁడు

సర్వేశ్వరుఁడు, సర్వశేషి, సర్వకర్మసమారాధ్యుఁడు, సర్వకర్మఫలప్రదుఁడు, సర్వాధారకుఁడు, సర్వకార్యోత్పాదకుఁడు, సర్వశబ్దవాచ్యుఁడు, సర్వజ్ఞుఁడు నగువాఁ డీశ్వరుఁడు. ఇతఁడే జగత్తున కుపాదాననిమిత్తసహకారికారణుఁ డగుచున్నాఁడు. సూక్ష్మచిదచిద్విశిష్టవేషముచే నుపాదానకారణము, సంకల్పవిశిష్టవేషముచే నిమిత్తకారణము, కాలాదుల కంతర్యామిగా నుండుటచే సహకారికారణము. కార్యరూపముగా వికరించుటకు దగినవస్తు వుపాదానము. కార్యరూపముగాఁ బరిణమింపఁజేయునది నిమిత్తము. కార్యోత్పత్తి కుపకరణమగు వస్తువు సహకారి. ఇట్లు శ్రీమన్నారాయణుఁడే త్రివిధకారణ మని విశిష్టాద్వైతవేదాంత ముద్ఘోషించుచున్నది. న్యాయయుక్తము లగు వేదాంతివాక్యములను బాగుగ విమర్శించినయెడల శ్రీమన్నారాయణుఁడే జగత్కారణ మని స్థిరపఱుపబడుచున్నది. ఎట్లంటేని; "తదైక్షత బహుస్యామ్" అను శ్రుతిలోఁ జెప్పఁబడిన యీక్షాపూర్వక మగుసృష్టి యచేతనమగు ప్రకృతి కుపపన్నము కాదు గావునఁ బ్రకృతి జగత్కారణము కానేరదు. ఛాందోగ్యమందు సదాకాశప్రాణశబ్దవాచ్యములకు జగత్కారణత్వము ప్రతీయమాన మగుచున్నది. వాజసనేయకమందు బ్రహ్మవాచ్యము కారణమని ప్రతీయమాన మగుచున్నది. సర్వశాఖాప్రత్యయన్యాయముచే సత్తు, ఆకాశము, ప్రాణము, బ్రహ్మ, ఆత్మ మొదలగు సామాన్యశబ్దముల కేకవిషయత్వము ప్రతిపాదింపవలసి యుండఁగా ఛాగపశున్యాయముచే సామాన్యశబ్దములకు విశేష మగు బ్రహ్మయందు బర్యవసానము చెప్పవలసి యున్నది. మరల నీబ్రహ్మశబ్దవాచ్యునికి "ఆత్మా వా ఇద మేక మే వాగ్ర ఆసీత్, నాన్యత్కించన మిషత్" ఇత్యాద్యైతరేయశ్రుతిలోఁ జెప్పబడిన ఆత్మశబ్దవాచ్యునియందుఁ బర్యవసానము కలుగఁగా నీయాత్మశబ్దవాచ్యుఁ డెవఁడు? ఇంద్రుఁడా? అగ్నియా? ఉపాస్యుఁడని ప్రసిద్ధిగాంచిన సూర్యుఁడా? సోముఁడా అని సంశయము కలుగఁగా నీదేవత లందఱు కర్మవశ్యులు, పరిమితైశ్వర్యులు నని శ్రుతులలోఁ జెప్పఁబడుచుండుటచే వీరు జగత్కారణభూతులు కాఁజాలరు. శ్వేతాశ్వతరమందు "ఏకో హి రుద్రో న ద్వితీయాయ తస్థుః, య ఇమాన్ లోకా నీశత ఈశనీభిః," అని రుద్రునికిఁ గారణత్వము చెప్పఁబడినది. అథర్వశిఖయందు "రుద్రుఁడే సర్వాత్మకుఁ డనియు, తైత్తిరీయమందు "హిరణ్యగర్భస్సమవర్తతాగ్రే" అని హిరణ్యగర్భుఁడు జగత్కారణ మనియు గనఁబడుచున్నది. కాని యాయాయిశబ్దములచేఁ బ్రసిద్ధముగా వ్యవహరింపఁబడు రుద్రచతుర్ముఖాదులు జగత్కారణము కారు. ఏలయన; "యో బ్రహ్మాణం విదధాతి పూర్వమ్," తత్ర బ్రహ్మా చతుర్ముఖో ఽజాయత", "ప్రజాపతిః పుష్కరపర్ణే సమభవత్", "హిరణ్యగర్భం పశ్యత జాయమానమ్", అని అనేకశ్రుతులయందు శ్రీమన్నారాయణునిచే సృజింపఁబడినవాఁ డనియు, "న బ్రహ్మా నేశానః", "బ్రహ్మాదిషు ప్రలీనేషు", అని సంహరింపబడువాఁ డనియు బ్రహ్మ చెప్పఁబడుచున్నాఁడు. అట్లనే రుద్రుఁడుకూడ "నారాయణాద్రుద్రో జాయతే" "బుద్బుదా త్త్ర్యక్షః శూలపాణిః పురుషో ఽజాయత", సంవత్సరే కుమారో ఽజాయత, తం ప్రజాపతి రబ్రవీత్, కుమార కిం రోదిషీ?సో ఽబ్రవీత్, అనపహతపాప్మా ఽహ మస్మి," ఇత్యాదిశ్రుతులచే రుద్రుఁడు సృజింపబడినవాఁడనియు, ననపహతపాపుఁడనియుఁ జెప్పఁబడుచున్నాఁడు గావున జగత్కారణము కానేరఁడు. కావున శివ శంభు శంకర మహాదేవాదిశబ్దము లన్నియు "యాని నామాని గౌణాని విఖ్యాతాని మహాత్మనః" అన్నట్లు గౌణవృత్తిచే భగవత్పరములుగా సమన్వయింపఁబడినవి. కూరనాథప్రణీత శ్రీ వైకుంఠస్తవమందు "ఆత్మేశ్వరోఽసి న పరోఽస్తి త వేశ్వరోఽన్యో విశ్వస్య చాసి పతి రస్య పరాయణంచ, నారాయణాచ్యుత పరస్త్వమి హైక ఏవ బ్రహ్మాదయోపి భవదీక్షణలబ్ధసత్తాః. సర్వశ్రుతివ్యనుగతం స్థిర మప్రకంప్యం నారాయణాహ్వయధరం త్వమి వానవద్యమ్, సూక్తం తు పౌరుషమశేషజగత్పవిత్రం త్వా ముత్తమం పురుష మీశ ముదాజహార. యన్మూలకారణ మబుధ్యత సృష్టివాక్యై ర్బ్రహ్మేతి వా సదితి వాత్మగిరాధవా తత్, నారాయణ స్త్వితి మహోపనిష ద్బ్రవీతి సౌబాలికీ ప్రభృతయో ప్యనుజగ్ము రేనామ్". అని. చెప్పినట్లు మహోపనిషత్తు, నారాయణోపనిషత్తు, సుబాలోపనిషత్తు, మైత్రాయణీయము, పురుషసూక్తము, నారాయణానువాకము, అన్తర్యామిబ్రాహ్మణము మొదలగువానియందు శ్రీమన్నారాయణుఁడే పరమకారణ మనియు, సర్వవాచ్యుఁ డనియు, జగచ్ఛరీరకుఁ డనియు, మోక్షప్రదుఁ డనియు నుపపాదింపఁబడుచున్నది.

బ్రహ్మ యొక్కటియే సత్యము. అది నిర్గుణము, తద్వ్యతిరిక్తమగు జ్ఞాతృజ్ఞేయాదివికల్పము లన్నియు బ్రహ్మయందుఁ గల్పితములు గావున మిథ్య యనంబడును. బ్రహ్మాకవిద్యచే సంసారము కలుగుచున్నది. తత్త్వమసీత్యాదివాక్యజన్యజ్ఞానము సంసారనివర్తకము. కావున నిర్విశేషచిన్మాత్రబ్రహ్మము నే వేదాంతములు చెప్పుచున్నవని యద్వైతులు ప్రతిపాదించుచుండఁగా వేదాంతములకు నారాయణునియం

డట్లు తాత్పర్యము. అతనికి సమస్తకళ్యాణగుణాత్మకత్వ మెట్లు సంగచ్ఛమానమగునని శంకించెదవేమో సమాధానమును జెప్పెద వినుము.

కారణత్వమును బ్రతిపాదించుశ్రుతులచే నారాయణుని కారణత్వముసిద్ధింపగా భేదశ్రుతులకు నభేదశ్రుతులకుఁ గలవిరోధము ఘటకశ్రుతులచేఁ బరిహృతము కాఁగా నిర్గుణశ్రుతులు హేయగుణనిషేధపరములగుటవలనను, జ్ఞాతృజ్ఞేయాది వికల్పములను బొడమించు నవిద్య యనునది యొకటి కలదని చెప్పుటకుఁ బ్రమాణము లేకపోవుటవలనను బ్రహ్మకార్యమగుజగత్తు సత్యమగుటవలనను, అవిద్యచే సంసారము కలిగిన యెడల జీవగతదోషము లన్నియు బ్రహ్మయందు సంభవించుటవలనను, అట్టి అవిద్యను దొలఁగించుటకు సాధనాంతరమొకటి కలదని చెప్పుటకు శక్యము కాకపోవుటవలనను, అద్వైతవాద మసంభావ్యము గావున నిర్విశేషచిన్మాత్రబ్రహ్మము సిద్ధింపదు.

అందువలన శ్రీమన్నారాయణుఁడే నిఖిలజగత్కారణుఁడు నిఖిలహేయప్రత్యనీకకళ్యాణగుణైకతానుఁడు, మోక్షప్రదుఁడు నని సిద్ధాంతీకరింపఁబడినది. సూక్ష్మచిదచిద్విశిష్ట మగుబ్రహ్మకారణము. స్థూలచిదచిద్విశిష్ట మగు బ్రహ్మకార్యము. కారణము కంటె కార్యము వేఱు కాదని విశిష్టాద్వైత వేదాన్త సమ్ప్రదాయము. ఈమతస్థులు సర్వజ్ఞుఁడు, సర్వశక్తియగు నీశ్వరు నంగీకరించుటవలన నిరీశ్వరసాంఖ్యమతము, మీమాంసకమతము నిరసింపఁబడినవి. పరబ్రహ్మకుపాదానకారణత్వముకూడ నొప్పుకొనుటచే నీశ్వరుఁడు నిమిత్తకారణుఁడే యని వాదించుయోగులు పాశుపతులు నిరసింపఁబడుచున్నారు. కార్యమునుగుఱించి యీశ్వరుఁ డుపాదానమునిమిత్తమునయినట్లే కర్తృత్వము ప్రేరకత్వము నియంతృత్వము అనుమంతృత్వము సహకారిత్వము, ఉదాసీనత్వము మొదలగునవి కూడ నుపపన్నము లగుచున్నవి. శరీరగతములగు బాల్యయౌవనాద్యవస్థ లేరీతిగా జీవునికంటవో అట్లే చిదచిచ్ఛరీరకుఁడగు పరమాత్మకుఁ జిదచిద్గతదోషము లెంతమాత్రమంటవు గావున నిర్వికారశ్రుతికి భంగము లేదు. శరీరలక్షణములైన ఆధేయత్వవిధేయత్వశేషత్వాదులు జగత్తునకుఁగూడ సమన్వయించుచున్నవి గావున జగచ్ఛరీరకుఁడైన యీశ్వరుఁడు తద్గతదోషాసంస్పృష్టుఁడై యున్నాఁడు.

మోక్షస్వరూపము

సకలజగత్కర్తయు, సర్వజ్ఞుఁడు, సర్వశక్తి, సమస్తకల్యాణగుణాకరుఁడు, నిఖిలహేయప్రత్యనీకుఁడు నైన పరమాత్మయొక్క అనుగ్రహముచే జీవుఁడు నివర్తితాశేషబంధనుఁడై అర్చిరాదిమార్గము ద్వారా అప్రాకృతనిత్యవిభూతి నొంది ఆవిర్భూతగుణాష్టక స్వరూపుండై నిరంతరభగవదనుభవజనితమహానందార్ణవనిమగ్నుఁడై పునరావృత్తిరహితుఁడై యుండుటయే మోక్షము. అట్టిమోక్షమునకు ముఖ్యసాధనము భగవదనుగ్రహము. దాని కుపాయము జ్ఞానధ్యానవేదనోపాసనాదిశబ్దవాచ్యమగు భక్తియోగము. ఇంతకంటె మోక్షసాధనము మఱి లేదని "తమేవం విద్వా నమృత ఇహ భవతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ" ఇత్యాదిశ్రుతులు పలుకుచున్నవి. ఈభక్తియోగమునకు యజ్ఞదానాదులు, నిత్యనైమిత్తికకర్మలు, శమదమాదులు నుపకారకములు.

మకరసంక్రమణము

వడ్డాది సుబ్బారాయుఁడు గారు

విన్నను మున్నుఁ బేదకు సుభిక్షముగా నొనరింపఁజాలు నట్
సన్నుతిఁ గన్న దీమకరసంక్రమణం; బతిఘోరపాతకుల్
సన్న మెయిం దొఱంగి, యట స్వర్గసుఖంబు ఘటిల్లు; గంజియేఁ
దిన్నగఁ ద్రావఁ జేకుఱని దీనులకుం బరమాన్నమౌ నిటన్.

ఉ. అల్లుర నత్తలిండులకు, నమ్మల యిమ్మల కాఁడుబిడ్డలం
బిల్లలతోడఁ జేర్చు, ననఁ బెద్దయె! నోళులు గట్టులేఁగలం
డ్లులపాయి సర్వమును ద్రావఁగ నిచ్చును; బందిశృంఖలల్
సళ్లఁగఁజేయు; నీమకరసంక్రమణంబు మహోమహం బహో!

చ. అరుణరుచిం గ్రసించి, తలయంట్లతెఱం బొగమంచు మించెఁ గ
న్దైరయయి పండుగం బ్రజకు నింగికిఁ బ్రాఁకు నినుండు నిండుచం
దురుఁ బురుడింప భూరుహతతుల్ సహజాతరసాలనూనమం
జరులకు దావకీలి యనుజాలిని బాష్పకణాళి రాలుపన్.

ఉ. వెల్లలు గోడలన్నిటను, వీథులమందు నెగళ్లు, నిండ్లవా
కిళ్లను ముగ్గుబ, ట్లరుఁగుఁ గ్రేవల సున్నపుబొట్లుజేగు, ఉ
త్ఫుల్లపుఁ బూసరుల్ పసుపుఁబూఁతలు ద్వారములందుఁగుంకుముల్
పల్లెలుఁ బట్టణాలుఁ గనుఁబండువు సంక్రమణంపుఁబండుగన్.

ఉ. కొమ్ములు నత్తి మెల్దిరిగి క్రొవ్వుపొటేళులుఁ జిత్రవర్ణప
ర్ణమ్ముల మేత్తనుత్రములు రమ్యశిరస్త్రము లూనతామ్రచూ
ళమ్ములు, శక్ర చీఁకటి కోలం దలఁపించుచు, గోపురికా యథే
చ్ఛమ్ము చరించు, నీమకరసంక్రమణమ్మున శౌర్యధుర్యముల్.

చ. కడచెను దద్దినాలయమఘాతుకకాలము; వచ్చెఁ బెండిలుల్
పడుగులుఁ జేయుశోభనపువాసరముల్ గలయుత్తరాయణం;
బెడలెడు నల్లభూజనుల కల్ల ఘటిల్లినకాకిరూపితం;
గడసడి డాయఁగంటి; మెఱగంటియుగాది శుభాదిఁ గావుతన్.

నన్నయభారతమందలి ఛందోవిషయములు

గిడుగు వేంకట సీతాపతి గారు, బి. ఏ యల్. టి

నన్నయకు పూర్వము తెలుఁగుకవిత్వము లేకపోలేదు; గాని, మనకు తెలిసినంతవఱకు ఆంధ్రసారస్వతమందు నన్నయ రచించిన భారతమే మొదటిగ్రంథము. గనుక, ఆంధ్రవ్యాకరణమునకున్ను, ఆంధ్రఛందస్సునకున్ను నన్నయభారతము ప్రధానమైన లక్ష్యగ్రంథము.

లోకమందలి వాడుకనుబట్టి కవులున్ను, కవులవాడుకనుబట్టి లాక్షణికులున్ను భాషకు సంబంధించిన పడికట్లు కాలానుసారముగా నిర్ణయించుకొంటూ ఉండవలసినదే కాని, ముందుగా నియమము లేర్పరచి వాటిని అనుసరించి కవులున్ను, లోకమున్ను ఉండవలె నన్నవ్యవస్థ ఎంతదొడ్డలాక్షణికు డేర్పరచినా నిలవదు. లక్షణములు కాలానుసారముగా మారకపోతే, లక్షణము లోకత్రోవా, కవి ప్రయోగములు ఒకత్రోవా కాక తప్పదు.

భాష మారుట లేదనిన్ని లక్షణములను కవులు పూర్తిగా అనుసరిస్తూ ఉన్నారనిన్ని పెడత్రోవ త్రొక్కి వాదించేవారికి, నన్నయ భారతమందలి వ్యాకరణ విషయములున్ను ఛందోవిషయములున్ను ప్రత్యేకించి చూపిస్తేనే కాని ఈ రెండువిషయములలోను కవుల ప్రయోగములు రానురాను ఎట్లు మారుతూవచ్చినవో బోధపడదు.

లోకవ్యవహారసిద్ధమైనభాషావిషయములో కవికి స్వాతంత్ర్యము తక్కువ గాని, ఛందోవిషయములో కవికి కావలసినంత స్వాతంత్ర్యమున్నది. సంగీతశాస్త్రమువలెనే ఛందశ్శాస్త్రమున్ను కళకు సంబంధించి ఉన్నది. కళానిపుణులు కొత్తమార్గములను అవలంబించి జనుల హృదయములు రంజింపజేయవచ్చును. అప్పుడు ఆమార్గములను పరిశీలించి, కొన్నిలక్షణములను ఏర్పరచి, లాక్షణికులు తమలక్షణగ్రంథములలో చేర్చుకొంటారు.

నన్నయభారతమందలి ఛందోవిషయము లన్నీ మొదట జాగ్రత్తగా పరిశీలించి, ఆంధ్రఛందస్సు నేటివరకు ఎట్లు పరిణమిస్తూ ఉన్నదో వివరించి, మధురకవితలు ఇప్పుడిప్పుడు ఎట్లు పండితులకున్ను పామరులకున్ను ఆదరణీయము లగుతున్నవో చర్చించి వ్యాసములు వ్రాయదలచినాను. ఈ విషయములలో మొదట పేర్కొన్న విషయమైనా పూర్తిగా చర్చించుటకు ఈ సంచికలో స్థలము చాలదేమో. గనుక, ముఖ్యమైన విషయములు సంగ్రహించి తెలియజేస్తున్నాను. నన్నయ యథేచ్ఛముగా చేసుకొన్న ఛందోనియమము లేవో తెలుసుకోవలె నన్నకోరికతోనే ఈవిమర్శ తలపెట్టినాను. మన కుచితమైనవి కాకున్నా ఆ నియమములనే మన మిప్పుడు పాటించవలె నన్నఉద్దేశము నాకెంతమాత్రమును లేదు. మన కిష్టమయినవే నన్నయకుకూడా ఇష్టమయినవని రుజువుచేయుటకు సంకల్పించి, అన్వేషిస్తే, సత్యము తెలుసుకొనుట కష్ట మవుతుంది.

వచనములు, పద్యములు

నన్నయభారతమందు మొదటిశ్లోకము, ఆశ్వాసాంతగద్యలు కాక 1492 వచనములు, 2497 పద్యములు ఉన్నవి. ఈపద్యములలో ఏవేవి ఎన్నెన్ని ఉన్నవో చూడండి:—వృత్తములు మొ॥ :—

శా. 18	స్ర. 1	వసంత 3	అంబురుహ 1
మ. 61	మ.స్ర. 2	స్వాగతం. 2	రథోద్ధత. 1
ఉ. 185	మానిని. 2	తోటకం. 1	మణిభూషణం. 1
చ. 241	కవిరా. 2	పద్మకం. 1	లయగ్రాహి 3
మత్త. 26	మాలిని. 7	ద్రుతవి. 1	దండకం. 1
తరల. 25	పృథ్వి. 5	వనమ. 1	మొత్తము. 591

సంస్కృతములో లేని జాత్యుపజాతిగీతాదులు:—

క. 1223	ఆ. వె. 195	ఉత్సాహ. 4	మధ్యాక్కర. 39
సీ. 251	తే. గీ. 181	తరువోజ. 12	మధురాక్కర. 1

మొత్తము 1906.

తెలుగుభాషకు ఎటువంటిపద్యములు సహజముగా అమరియుంటవో ఏవి సులువైనవో మొదలయినవిషయములు మరియొకవ్యాసములో చర్చించదలచుకొన్నాను.

నన్నయ వాడిన వృత్తములలో కొన్నింట కొన్నివిశేషములు కలవు.

పృథ్వి

నన్నయ 11 అక్షరముల తర్వాత వడి నిల్పినాడు. చూడండి. "భ్రమాకులితచిత్తుఁడై తగిలి ♦ పాఱుచున్ ముందటన్" (ఆది. 2. 163)—అప్పకవి, అనంతుడు, విన్నకోటపెద్దన, కవిజనాశ్రయకర్త ఇట్లే నియమము చేసినారు. తాతంభొట్లు 13 అక్షరముల తర్వాత వడి నియమించినాడు. పెద్దనమాత్రము సంస్కృతమర్యాద ననుసరించి 8 తర్వాత తొమ్మిదింట వడి నిల్పినాడు.

పద్మకము

నన్నయ ఎనిమిదింట వడి నిల్పినాడు. చూడండి:—"కొడుకు పల్కువిని ♦ కూడదునాకదురాత్ముఁడై" (ఆది. 6. 227) అనంతుడు, అప్పకవి మొదలయినవారు 11-వది విరామాక్షరమని నియమించినారు.

కవిరాజవిరాజితము

అప్పకవి మొదలయిన లాక్షణికులు ప్రతిచరణములోను 8-వ అక్షరము, 14-వ అక్షరము, 20-వ అక్షరము, విరామాక్షరములుగా నియమించి, ఇవి మొదటి అక్షరముతో మైత్రికలవి కావలెనని లక్షణము చేసినారు. ఈ నియమము కంకంటిపాపన మొదలయినవారు

కొందరు పాటించినారు; గాని నన్నయ, పెద్దన, జక్కన 14-వ చోటనే వడి నిల్పినారు. తిక్కన రచించిన స్త్రీపర్వములో రెండు పద్యము లున్నవి. అందులో ఒకటి నన్నయ పాటించిననియమమును, రెండవది లాక్షణికులు చెప్పిన నియమమును అనుసరించి ఉన్నవి.

మధ్యాక్కరలు

అప్పకవి మొదలయిన లాక్షణికులందరున్ను ఒక్కవిధముగానే మధ్యాక్కరకు లక్షణము చెప్పినారు. ప్రతిపాదములోను రెండు ఇంద్రగణములు, ఒక సూర్యగణము, రెండు ఇంద్రగణములు ఒక సూర్యగణము. అందరున్ను మూడవగణము తర్వాతనే వడి నియమించినారు. నన్నయ రచించిన మధ్యాక్కరచరణములలో నాల్గవగణము తర్వాత వడి కనబడుచున్నది. యుద్ధమల్లుని శాసనాక్కరలలో సైతము నాల్గవగణముతర్వాతనే వడి ఉండడముచేత పూర్వకాలములో అట్లే ఉండేవని ఊహించవలసి ఉన్నది. తిక్కన మధ్యాక్కరలు చెప్పలేదు. ఎర్రాప్రెగడ మూడవగణముతర్వాతనే వడి పాటించినాడు. మరి యేకవిన్నీ మధ్యాక్కరలు చెప్పినట్టు కనబడదు. లాక్షణికులు ఎర్రాప్రెగడ పాటించిన వడినియమమును అనుసరించి లక్షణము చెప్పినారు గాని నన్నయ పాటించిన వడినియమము గురించి చెప్పనే లేదు.

వడి విషయములోనే కాక గణములవిషయములో సైతము నన్నయమధ్యాక్కరలకున్ను లాక్షణికులు చెప్పిన మధ్యాక్కరలకున్ను భేదమున్నట్లు కనబడుతున్నది. నన్నయ మధ్యాక్కరలకు పాఠభేదములు అనేకముగా ఉన్నవి. నన్నయ ఎట్లు రచించినాడో తెలుసుకొనుట కష్టముగా ఉన్నది. అచ్చుపడ్డప్రతులు చూచినయెడల వాస్తవము ఏదో తెలియదు. పరిష్కర్తలు లాక్షణికులు చెప్పినట్లు సవరించుటకే ప్రయత్నించినారు గాని వాస్తవము తెలుసుకొనుటకు ప్రయత్నించలేదు. ఇంతకూ ఆప్రయత్నమైనా సఫలము కాలేదు. అచ్చుపడ్డ ప్రతులలో దృష్టాంతముగా వేమూరివారు ప్రకటించినది చూడండి:—

“తనదివ్యశక్తి నప్పాశముల విడిచి ◆ తన్మునినాథు (ఆది.8.112)
“నమరంగ ధర్మువు రక్షించుఁ బ్రీతి ◆ నని శత్రులందు (అర.1.225)

ఈవిధముగా కొన్నిచరణములలో గణములతీరు లాక్షణికులు చెప్పినట్లు లేదు.

కొన్నిచోట్ల చాలావ్రాతప్రతులలో ఒక్కవిధముగానే ఉన్న పాఠములు అచ్చుపడ్డప్రతులలో కనబడకపోవుటచేతను, అచ్చుపడ్డ పుస్తకములలోని పాఠములు కొన్ని “రాజు గావలె” (ఆది. 4. 175) “పూజింపుదము” (అర.2.355) నన్నయ వ్యవహారమందున్న “రాజు గావలయు, పూజింతుము” అనేప్రయోగములకు విరుద్ధముగా ఉండుటచేతను, పరిష్కర్తల పాఠములు ప్రమాణమైనవి కావని ఊహించవలసి ఉన్నది. గనుక, నన్నయమధ్యాక్కరలపై ఖరి నిర్ణయించుటకు శక్యము గాకున్నది.

ఈవిషయము కొంతవరకు విమర్శించినవారు శ్రీయుతులు చేకమళ్ల రాజగోపాలరావు పంతులుగారు, బ్రహ్మశ్రీ వఝల చినసీతారామస్వామిశాస్త్రిగారు మొదలయినవారు. నేను కొంతవరకు విమర్శించి నాయభిప్రాయములు అనంతుని ఛందోదర్పణమునకు నేను వ్రాసిన ఉపోద్ఘాతములో ప్రకటించినాను. ఈవిమర్శనము ఇంకా పూర్తి కాలేదు. “భారతి” సంచికలలో “నన్నయమధ్యాక్కరలు” అనే శీర్షికక్రింద కొన్నివ్యాసములు వ్రాయదలచినాను; గనుక, ఇక్కడ వీటిచర్చ ఇంతటితో చాలిస్తున్నాను.

సీసములు; ఆటవెలదులు; తేటగీతులు *

నన్నయభారతమందు 251 సీసములు, 195 ఆటవెలదులు, 181 తేటగీతులు ఉన్నవి. ఈ 251 సీసములలోను ఆటవెలది గల సీసములు 224; తేటగీతిగల సీసములు 27 మాత్రమే. దీనినిబట్టిచూడగా నన్నయకు తేటగీతులకంటె ఆటవెలదులపై అభిమానము ఎక్కువగా ఉన్నట్లు కనబడుతున్నది. అంతేకాదు. నన్నయగ్రంథమందు 2497 పద్యము లున్నవి; అందులో కందములసంఖ్య (1228) అన్నిటికంటె ఎక్కువ; కందములతర్వాత ఆటవెలదులసంఖ్యయే (419) ఎక్కువ.

ఈ సీసాదులలో నన్నయ కొన్ని అసాధారణనియమములు పాటించినాడని తోచి, సుమారు పదిసంవత్సరములక్రిందట పరిశోధించుటకు ప్రారంభించినాను. అంతకుపూర్వము ఈవిషయమును గురించి లాక్షణికులు, విమర్శకులు ఏమైనా వ్రాసినారేమో అని పరిశీలించినాను. కవిజనాశ్రయము, కావ్యాలంకారచూడామణి, అనంతుని ఛందోదర్పణము, అప్పకవీయము — ఈ గ్రంథములలో చెప్పిన సీసభేదములకున్ను నన్నయ రచించిన వివిధసీసములకున్ను సంబంధము అట్టే కనబడలేదు. అయితే, అప్పకవిమాత్రముసీసభేదములను పేర్కొని “సప్తవిధము లివియ; శబ్దశాసనుండు, పంచమామ్నాయ ఫక్కిలోఁ బల్కెఁ గాని, కడమకవు లాటుసీసముల్ విడిచిపెట్టి, చెలఁగి సమసీసపద్యమే చెప్పినారు.” అని వ్రాసినాడు; గాని, ఇందులో శబ్దశాసనుని (అనగా నన్నయ) గురించి చెప్పినదానికి అట్టే ఆధారము కనబడలేదు. అప్పకవి పేర్కొన్న ఏడువిధములైన సీసములలోను రెండు మాత్రమే నన్నయభారతమందు కనబడుతున్నవి:— (1) వడిసీసము; అనగా సర్వత్ర వడినియమమే కలది; (2) అవకలి వడిసీసము; అనగా సర్వత్ర ప్రాసయతినియమమే కలది.

ఈదిగువ నుదాహరించిన సీసములు అప్పకవి చెప్పిన సర్వతః ప్రాససీసమునకున్ను, అక్కిలిప్రాససీసమునకున్ను కొంతవరకు సంబంధము కలవిగా కనబడుతున్నవి; గాని పూర్తిగా అప్పకవి చెప్పినట్లు లేవు.

“సీ. పలుకులముద్దును ◆ గలికి క్రాల్గన్నుల
తెలుపును వలుద చ◆న్నులబెడంగు

---

* తెలుగుపత్రిక సం.1. సంచిక. 2. (1919-అక్టోబరు)లోను, వావిళ్లవారు ప్రకటించిన అనంతుని ఛందోదర్పణమునకున్ను, యథామూలముగా ఇప్పుడు వావిళ్లవారు ప్రకటించిన అప్పకవీయమునకున్ను నేను వ్రాసిన ఉపోద్ఘాతములలోను ఈవిషయము సవిస్తరముగా చర్చించినాను.

నలఘుకాంచీపద ◆ స్థలములయొప్పును
లలితాననేందుమం◆డలమురుచియు
నళినీలకుటిల కుం◆తలములకాంతియు,
నెలజవ్వనంబున ◆ విలసనమును
నలసభావంబును ◆ బొలుపును మెలపును,
గలుగ నగ్గిరికను ◆ దలఁచి తలఁచి
ఆ. ముదితయందుఁ దనదు ◆ హృదయంబు నిలుపుటఁ
జేసి రాగ మడర ◆ భాసురముగ
రమణతో వనాంత◆రమున రేతస్కంద
మయ్యె నవనిపతికి ◆ నెయ్య మమర ఆది. 3. 27

దీనికే వృత్తప్రాససీసమనికూడా పేరు కలదు

ఇందులో ఆటవెలదియందు నైతము ప్రాసాక్షరము సీసపాదములలోని ప్రాసాక్షరము (అనగా 'ల ') అయితేనేకాని అప్పకవి చెప్పిన సర్వతఃప్రాససీసము కానేరదు.

సీ. అంత దేవహితు ◆ లమృతంబు గానక,
యెంతయు నలిగి బ◆లీంద్రుఁ గూడి
మంతనం బుండి య◆మర్త్యులతోడిపొ,
త్తింతయ చాలు నిం◆కేల యనుచు
సంతనకట్టి యు◆త్సాహసమేతులై,
యంతంబులేని ర◆థాశ్వములను
దంతుల నమితప◆దాతుల నొడఁగూర్చి,
యంతకాకారులై ◆ యార్చి యమర
ఆ. వరులఁ దాఁకి యేసి ◆ రురుతరశరపక్ష
జాతవాతరయవి ◆ ధూతమగుచుఁ
జెదర జలదపంక్తి ◆ బెదర వజ్రాయుధు
హృదయ ముదిలకొనఁగఁ ◆ ద్రిదశగణము. ఆది 2-21.

ఇందులో ఆటవెలది మొదటిచరణమందున్న, మూడవచరణమందున్న ప్రాసాక్షరము సీసపాదములలోని ప్రాసాక్షరము (అనగా 'ంత') అయితేనేకాని అప్పకవి చెప్పిన అక్కిలిప్రాససీసము (లేక, వృత్తప్రాససీసము) కానేరదు; అయితే, అనంతుడు "వృత్తంబులకుఁ బోలె వెలయు నాల్గడుగులఁ బ్రాసముల్నిల్పి విరతులు నునుపఁ" అని చెప్పిన వృత్తప్రాససీసము కావచ్చును; గాని, లాక్షణికులు చెప్పని విశేష మొకటి ఈ నన్నయసీసమం దున్నది: పూర్వార్ధములందలి ప్రాసాక్షరము 'ంత' పశ్చిమార్ధములందున్న ఉన్నది.

అప్పకవి చెప్పిన సమసీసము, విషమసీసము, సర్వలఘుసీసము నన్నయభారతమందు లేవు. నన్నయసీసములలో వడి, ప్రాసనియమములు ఒక వ్యవస్థావిశేషమునుబట్టి ఉన్నవి; గనుక, వాటిలో ఏదిన్నీ సమసీసము కాదు. నన్నయ నాలుగు ఉత్సాహలు మాత్రమే రచించినాడు; వాటిలో రెండింటితర్వాత వచనములున్ను, రెండింటితర్వాత ఆశ్వాసాంతగద్యలున్ను ఉన్నవి; గాని, తేటగీతిగాని, ఆటవెలదిగానీ లేదు; గనుక, నన్నయ విషమసీసము రచించలేదనుట స్పష్టము.

అయితే, నన్నయ పైని చెప్పిన రెండువిధములయిన సీసములే (అనగా సర్వత్ర వడినియమమే కలవి, సర్వత్రప్రాసనియమమే కలవి) కాక, మరికొన్నివిధములైన సీసములు రచించినాడు. వీటినిగురించి లాక్షణికులెవరును చెప్పియుండలేదు. ఈసీసభేదములు ఏవ్యవస్థనుబట్టి ఏర్పడినవో చూడండి. గీతరహితమైన సీసములు నాలుగు విధములు: (1) సర్వయతిసీసములు; అనగా నాలుగుపాదములలోను, రెండుదళములందున్న వడినియమమే కలవి. (2) సర్వప్రాససీసములు; అనగా నాలుగుపాదములలోను, రెండుదళములందున్న ప్రాసనియమమేకలవి. (3) ప్రథమదళయతి ద్వితీయదళప్రాససీసములు; అనగా నాలుగుపాదములలోను మొదటిదళములందుయతినియమమున్ను ద్వితీయదళములందు ప్రాసయతినియమమున్ను కలవి. (4) ప్రథమదళప్రాస ద్వితీయదళయతి సీసములు; అనగా నాలుగుపాదములలోను మొదటిదళములందు ప్రాసయతి నియమమున్ను ద్వితీయదళములందు యతినియమమున్ను కలవి. సీసములకు చేర్చిన ఆటవెలదిగాని తేటగీతిగాని, మొదటిచరణమున్ను, రెండవచరణమున్ను ఒకపంక్తిగాను, మూడవచరణము, నాల్గవచరణము ఒకపంక్తిగాను ఉంచిచూచినయెడల, పైనిచెప్పిన నాలుగువిధములున్ను గీతములందుకూడా కనబడుతున్నవి. ఈవిషయము చాలా కాలముక్రిందట * పాడి వేంకటస్వామిగారు అముద్రితగ్రంథచింతామణిలో వ్రాసినారు. అయితే, గీతసహితమైన సీసములు ఎన్నివిధములుగా ఉన్నవో, ఏయేవిధముల సీసము లెన్నెన్ని ఉన్నవో వారు విమర్శించలేదు. అంతేకాక, వారివ్యాసములో కొన్ని పొరపాట్లు కనబడినవి. "నన్నయకవిత్వములోఁ బ్రథమదళయతిసీసములక్రిందఁ బ్రథమదళయతిగీతాటవెలఁదులు లేనేలేవు" అని వారు వ్రాసినారు. గాని, ఉన్నది; చూడండి:—

సీ. పుణ్యకర్మంబులు ◆ వొలిసిన నుర్వికి,
నేతెంచునట్టి య◆యాతివోలె

* * * *

ఆ. శార్ఙ్గమప్రియావ◆సన్నదేహుండనై
యుడిగి రథముమీఁదఁ ◆ బడితి నేను అర. 1. 191

* * * *

వీరేశలింగం పంతులుగారు ఆంధ్రకవులచరిత్ర ప్రథమభాగము (1917) పుటలు 72-74 లో చాముండికావిలాసకర్తృత్వమునుగురించి వ్రాస్తూ "నన్నయనియమమునకు కేవల విరుద్ధముగా పైసీసపాదముల పూర్వార్ధమందు ప్రాసమును ఉత్తరార్ధమందు వడిని కలవిగా నున్నవి" అని వ్రాసినారు. దీనినిబట్టి నన్నయసీసములలో పూర్వార్ధమందు ప్రాసయతిన్ని ఉత్తరార్ధమందు వడిన్నిగల సీసములు లేవని పంతులవారి అభిప్రాయమైనట్టు స్పష్టము; గాని ఇది పొరపాటు; చూడండి:

---

* వ్యాసము వ్రాసినవారు వేంకటస్వామిగారే అయినా ఈ విషయము మొదట పరిశోధించి కనుగొన్నవారు మ-రా-శ్రీ నడకుదిటి వీరరాజు పంతులుగారు అనిన్ని, ఆవిషయము వేంకటస్వామిగారు తెలియజేయక పోవటము పొరపాటనిన్ని నాకు ఇటీవల తెలిసినది.

సీ. కలహంస పలికిన ♦ పలుకులు గణియించు,
వడి దానిపోయిన♦వలన చూచుఁ

* * * *

ఆ. నందు బుద్ధి నిలిపి ♦ కందర్పబాధిత
యగుచునున్నయది ధ♦రాధినాథ. అర. 2. 26.

* * * *

నన్నయ పాటించిననియమముల వ్యవస్థ పరిశీలించినయెడల 16 విధము లయిన సీసములు ఏర్పడవచ్చును. అవి ఈదిగువ ప్రస్తరించి చూపించినాను:—

సీసముల ప్రస్తారము

1	2	3	4
సీ. యతి	సీ. యతి	సీ. యతి	సీ. యతి
గీ. యతి	గీ. ప్రాస	గీ.య-ప్రా	గీ.ప్రా-య
5	6	7	8
సీ.ప్రాస	సీ. ప్రాస	సీ. ప్రాస	సీ.ప్రాస
గీ. యతి	గీ. ప్రాస	గీ.య-ప్రా	గీ.ప్రా-య
9	10	11	12
సీ.య-ప్రా	సీ.య-ప్రా	సీ.య-ప్రా	సీ.య-ప్రా
గీ. యతి	గీ. ప్రాస	గీ.య-ప్రా	గీ.ప్రా-య
13	14	15	16
సీ.ప్రా-య	సీ.ప్రా-య	సీ.ప్రా-య	సీ.ప్రా-య
గీ. యతి	గీ. ప్రాస	గీ.య-ప్రా	గీ.ప్రా-య

ఇందుకు తెలివిడి రెండింటికి చెప్పినయెడల తక్కినవి సులభముగా తెలుసుకోనచ్చును.

(I) $\frac{\text{సీ. యతి}}{\text{గీ. యతి}}$ అంటే సీసపాదముల నాల్గింటను రెండుదళము లందును, గీతపాదముల నాల్గింటను యతినియమమే కలది.

(II) $\frac{\text{సీ. య-ప్రా}}{\text{గీ. య-ప్రా}}$ అంటే సీసపాదముల నాల్గింటను మొదటి దళములందున్ను గీతప్రథమతృతీయచరణములందు యతినియమమున్ను తక్కినచోట్ల ప్రాసనియమమున్ను కలది

ఇందులో 12, 14, 15 సంఖ్యలక్రింద చెప్పినసీసభేదములు మాత్రము నన్నయభారతములో లేవు. తక్కిన పదమూడువిధములయిన సీసభేదములున్ను కలవు. ఏయేవిధముల సీసములు ఎన్నెన్ని ఉన్న వంటే:—

(1) 158 (ఆది.1.27 మొ.); (2) 3 (ఆది II. 21 మొ.); (3) 2 (ఆది VIII. 82, అర. II. 344); (4) 3 (సభా I.46;187); (5) 3 (ఆది.1.33 మొ.); (6) 33 (ఆది.I.7) (7) 1 (ఆది. VIII. 115) ; (8) 4 (ఆది.III.115మొ.) ; (9) 16 (ఆది.I.80మొ.); (10) 5 (ఆది.III.14) ; (11) 1 (అర.I.191) ; (13) 21 (ఆది. III.50మొ.) ; (16) 2 (అర.II.26,94) మొత్తము 251.

ఆనందముద్రణాలయ.ముద్రితప్రతిలో చూస్తే 15 సీసములలో పైనిచెప్పిన నియమము ఒక్కొక్కచోట తప్పినట్లు కనిపిస్తుంది; గాని తాళపత్రప్రతులు చూచి సరియైనపాఠములు గ్రహించినయెడల నన్నయ రచించిన 251 సీసములున్ను పైని పేర్కొన్న నియమములను అనుసరించియే ఉన్నవని స్పష్టమగును. ఈపాఠములగురించి ఇక్కడ విస్తరించి వ్రాయుటకు అవకాశము చాలనందున రెండింటినిమాత్రమే వివరించి వ్రాస్తున్నాను. అర. II. 230 "ఇన్నలోపాఖ్యాన మెప్పుడు" అనే సీసము సర్వయతిసీసము కావలసినదే. కాని అచ్చుపుస్తకములో ఆటవెలది మూడవచరణము "నుతచరిత్రుఁడైన ♦ ఋతుపర్ణుఁ గీర్తింప" అని ఉండుటచేత నియమము తప్పినట్లున్నది. కాని అనేక తాళపత్రప్రతులలో "ఋజుచరిత్రుఁ" డని "ఋషిచరిత్రుఁ" డనిపాఠములున్నవి. అర. III. 162 "మతిహీనుఁ డైతిన ♦ సుతులపల్కులు" అనేసీసము సర్వప్రాసయతిసీసము కావలసినదే. కాని అచ్చుపుస్తకములో "ర్ధనము నిట్లుసేయ ♦ దగునె విధికి" అని ఉండుటచేత నియమము తప్పినట్లున్నది. కాని కొన్ని తాళపత్రప్రతులలో "జనునె విధికి" అన్నపాఠము కనబడినది.

నన్నయ (సీసములతో కలపక ప్రత్యేకించి) రచించిన తేటగీతులలోను ఆటవెలదులలోను పైని చెప్పిన నియమములు కలవు. అచ్చుపడ్డ ప్రతులు చూస్తే, వీటిలో కూడా ఒక్కొక్కచోట నియమము తప్పినట్లు కనిపిస్తుంది; గాని తాళపత్రప్రతులుచూచి సరియైనపాఠములు గ్రహించినయెడల నన్నయ రచించిన ఆటవెలదులు, తేటగీతులుకూడా సీసములవలెనే పైని చెప్పిన నియమములను అనుసరించి ఉన్నవని తేటపడును. ఇందుకు తార్కాణగా మూడు ఉదాహరణములు చూడండి:—

తే. సాక్షియును ధర్మవర్షియు ♦ సాక్ష్యవిధులు
దప్పఁగాదు తప్పినను న♦ధర్మయుక్తి
వరుణపాశసహస్రంబు ♦ వానిఁ గట్టి,
పాలు నేఁటేట నొక్కొక్కఁ ♦ డాయతముగ. సభ. 2-242.

ఇందులో మొదటిదళమందు యతినియమమున్ను, రెండవదళమందు ఒకచోట అనగా రెండవచరణమందు యతినియమమున్ను మరియొకచోట, అనగా నాల్గవచరణమందు, ప్రాసయతినియమమున్ను కలవు గనుక మీద చెప్పిన నియమము తప్పినట్లున్నది. వ్రాతప్రతులలోని పాఠము చూడండి:—

"సాక్షియును ధర్మవర్షియు ♦ సాక్ష్యధర్మ
విధులు దప్పంగఁ జెప్పిన ♦ నధమవృత్తి

అని ఉన్నది. ఇందులో మొదటిదళమందు యతిన్ని రెండవదళమందు ప్రాసయతిన్ని కలవు. పైనిచెప్పిన నియమములు నిలిచినవి.

"తే. వీనిపుట్టినపాపంపు♦వేళఁ జెక్కు-
దుర్నిమిత్తముల్ పుట్టిన ♦ నిర్ణయించి
యేను జెప్పితిఁ దొల్లియు ♦ వీనిచేత,
నెట్టుఁ గౌరవులకు నెగ్గు ♦ వుట్టు ననియు" అర. 1-49.

దీనిలో నియమముతప్పినది. వ్రాతప్రతులలోని పాఠము చూడండి. నియమము నిలిచినది. 3 వ పాదము "యేను జెప్పితిఁ దొల్లియు ♦ నితని చేత" అని ఉన్నది.

"ఆ. సైవమధేశ్వరుండు ♦ నలుఁ డప్పు డసమర్థుఁ
డగుటఁజేసి తన్ను ♦ నన్యు లెఱుఁగ
కుండ నుండుఁగాన ♦ యురుసభాంతరముల
కరిగి యిట్టు లనుఁడు ♦ వరుస మీరు" అర. 2-156

ఇది సర్వత్ర యతినియమముకలది కావలసియుండెను. అచ్చు ప్రతిలో ప్రాసనియమము నాల్గవచరణములో ఉన్నది. వ్రాత ప్రతులలో ఈ నాల్గవచరణము "కరిగి, యరిగి యిట్టు లనుఁడు మీరు" అని ఉన్నది.

ఇటువంటినియమములు నన్నయ పాటించినాడని తెలియడము వల్ల ఒక గొప్ప మేలు కలిగినది. ఈ విరామస్థలములో పాఠభేదములు కనబడినప్పుడు ఏపాఠము నన్నయ రచించినదో తెలుసుకొనుటకు కొంత అవకాశము కలిగినది. ఇందుకు దృష్టాంతముగా మరియొకటి చూడండి:—

సీ. ఆ. మునివరేణ్యు శాప♦మునఁజేసి యిప్పాట
నవయుచున్నవాఁడ ♦ నాటఁగోలె (అర. 4-119)

ఇది సర్వప్రాససీసము కావలసినది; గాని, ఆ. 4 వ చరణములో ప్రాసయతికిమారుగా యతినియమము అచ్చుప్రతులలోను, కొన్ని వ్రాతప్రతులలోను ఉన్నది. ఒక వ్రాతప్రతిలో మాత్రము, "శాపమునఁ జేసి నవసి యి, ప్పాటనున్నవాఁడ ♦ నాటఁగోలె" అని ఉన్నది. ఇదియే సరియైనపాఠమని నన్నయపాటించిన నియమవిశేష సరణిబట్టి నిశ్చయించవచ్చును. ఇక్కడఖండాఖండ ప్రాస మున్నదని ఈపాఠము విడిచిపెట్టరాదు. ఈప్రాసము నన్నయభారతమందు ఇంకా కొన్నిచోట్ల కనబడుతున్నది.

య తి

లాక్షణికు లందరిలోను యతిభేదములను ఎక్కువగా వివరించి చెప్పినవాడు అప్పకవి గనుక, అతడు చెప్పినవాటిలో ఏవి నన్నయ భారతమందు నాకు కనబడలేదో వాటిపేళ్లున్ను ఆయతులు ఎటువంటివో నావ్యాసము చదివేవారు సులభముగా తెలుసుకొనుటకై జ్ఞాపకార్థము ఒకొక్కదానికి ఒకొక్కఉదాహరణమున్ను ఈదిగువను వివరిస్తున్నాను.

1. లుప్తవిసర్గ స్వరవళులు (అ-దాసోహము)
2. ఋత్వసంబంధవళులు (కృ-ఇ)
3. ఋత్వసామ్యవళులు (కృ-మృ)
4. వృద్ధివళులు (ఇ-లౌకైక)

స్వరవళులు

5. బిందుయతులు (ంత-న)
6. తద్భవవ్యాజవిశ్రమములు (జ్ఞ-న)
7. విశేషవళులు (జ్ఞ-క)
8. అనుస్వారసంబంధయతులు (ంత-ంట)
9. అనునాసికాక్షరయతులు (ంత-ణ; ండ-న)
10. మకారయతులు (ముని-భూమి)
11. మవర్ణవిరామములు (మ-ంయ, ంర-ంహ)
12. అభేదవిరతులలో ల (ళ) డలకు మైత్రి
13. అంత్యోష్మసంధివడులు (సా-వాగ్ఘరి)
14. వికల్పవిరమణములు (న-మరున్నందనా)

వ్యంజనాక్షరవళులు

15. దేశ్యనిత్యసమాసవిశ్రాంతులు (ఉక్కు-ఐ-అ)
16. రాగమసంధివళులు (అ-జనరాంద్ర)
17. విభాగవళులు (ఇ-నాలుగేసి)
18. నామాఖండవిశ్రమములు (అ-వెంకప్ప)

ఉభయవళులు

పైని పేర్కొన్న ఉభయవళుల నాలిగింటికిన్ని నన్నయభారతమందు ఎటువంటిప్రయోగమూ లేదు. ఈదిగువను పేర్కొన్న ఉభయవళులలో నేటికి ఎటువంటిప్రయోగములు నన్నయభారతమందు కనబడవో వివరిస్తున్నాను.

(1) యుష్మదస్మచ్ఛబ్ద యతులు:—"త్రస్తాత్ముల మైన యస్మదాదులకెల్లన్" (ఆది. 2-215) అని వ్యంజనమునకుమాత్రమే ప్రయోగమున్నది; గాని, స్వరమునకు లేదు.

(2) పరరూపవిరతులు:- ఒక్క 'వేదండ' శబ్దమునకే ప్రయోగమున్నది. అది ఆదిపర్వములో (3-227) మత్తకోకిలము. "దండిశాహిత" అనేపద్యములో ఉన్నది. అయితే దానికి రెండువిధములైన పాఠములుకలవు. "వే। దండమండలచండతుండ వి♦దారణాసిభుజార్గళా" అని కొన్నిప్రతులలోను "వే। దండగండవిదారిఘోరత ♦ రాసిభాసిభుజార్గళా" అని కొన్నిప్రతులలోను ఉన్నవి. అప్పకవి 'వేదండ, సారంగ' శబ్దములకు రెండేసిపద్యములుచొప్పున ఒకటి స్వరమునకున్ను ఒకటి వ్యంజనమునకున్ను ఉదాహరించినాడు. వేదండశబ్దముక్రింద వ్యంజనమునకు ఉదాహరణముగా భీష్మపర్వములోని పద్యమున్ను, స్వరమునకు ఆదిపర్వములోని ఈపద్యమున్ను ఉదాహరించినాడు. కూచిమంచి తిమ్మకవి కూడా అచ్చుకు వడి నిలిచిఉన్న పాఠమునే లక్షణసర్వలక్షణసారసంగ్రహములో ఉదాహరించినాడు. గాని, పాఠభేదము లుండుటచేత నన్నయ ఎట్లు రచించినాడో నిశ్చయముగా చెప్పలేము; గాని, స్వరము ప్రత్యేకించవచ్చునన్న జ్ఞానము భాషాపండితులకే కాని సాధారణుల కుండదని చెప్పవలసిన పరరూపాది శబ్దములు విరామస్థలమందు వాడినప్పుడు, నన్నయ వ్యంజనమునకే కాని స్వరమునకు వడి నిల్పడని నా అభిప్రాయము. ఈ అభిప్రాయము సరియైనదని, తక్కిన ఉభయవళ్ల విషయములో నన్నయ ఎట్లు వడి నిల్పినాడో చూచినతర్వాత స్పష్టము కావచ్చును *

---

* వేదండశబ్దమునకు వ్యుత్పత్తి విమర్శించవలసి ఉన్నది. "వేదః సామవేదః అండః జననకారణం యస్య సః వేదండః సామోద్భవ ఇతి ప్రసిద్ధిః" అని అప్పకవీయములో చెప్పినట్లే కొందరుపండితులు చెప్పుచున్నారు. గాని, దీనికి సిద్ధాంతకౌముదిలో ఆకరము కనబడదు. శబ్ద

3: ప్రాదియతులు:—

వీటికి లక్ష్యములుగా ఈక్రిందను ఉదాహరించినవి నన్నయ భారతమందు కనబడుతున్నవి:—

ప్ర—ప్రాప్త (ఆది 3.141); ప్రార్థించి (ఆది. 7.15); ప్రారబ్ధ (ఆది. 7-150); ప్రారంభ (స. 1. 106, 246.)

ప్రతి—ప్రత్యక్ష (ఆది. 7. 35)

అతి—అత్యంత (ఆది. 7. 58)

అభి—అభ్యుదిత (ఆది. 3. 124); అభీప్స (ఆది. 3. 82; అర. 2. 317) అభ్యుదయ (స. 1.18)

సమ్—సమంచిత (ఆది. 1. 89); సమర్పణ (ఆది. 2. 40); సముల్ల (ఆది. 4. 39); సమీహిత (ఆది. 4. 127); సమక్షము (ఆది 6. 49); సమర్థత (ఆది. 6. 49) సమృద్ధు (ఆది. 8. 15); సమేత (ఆది. 8. 256); సముదయ (అర. 2. 282) సమగ్ర (అర. 1.359)

అప—అపేత (ఆది. 4. 20); అపార్థీకృత (అర. 1. 28)

వి—వ్యపగత (ఆది. 1. 149); స. 1. 35); వ్యాపాదిత (ఆది. 3. 117)

నిర్—నిరంతర (ఆది. 1. 72; అర. 4. 65);

ఉత్—ఉదాత్త (ఆది. 1. 10; 8. 53); ఉదగ్ర (ఆది. 7. 118; స. 1. 160; అర. 1. 305, 361).

వీటిలో వ్యంజనమునకే కాని స్వరమునకు ఎక్కడనూ వడి నన్నయ పాటించలేదు.

సమున్నత (ఆది. 3. 159); నిరర్థక (ఆది. 8. 31); నిరాగసుండ (స. 1. 184) ఈ మూడింటిలోమాత్రము స్వరమునకే వడి నిలిచియుండుటచేత ఈపాఠములు సరియైనవో కావో చూడవలసి వచ్చినది.

"ఉ. నిగ్రహమేది నన్ను ధర◆ణీవర! కూపము వెల్వరించునాఁ
దుగ్రమయూఖసాక్షిగ స◆మున్నతదక్షిణపాణిఁ జేసి"

అని వేమూరివారిప్రతి (1907) లో ఉన్నది. అందులోనే శుద్ధపత్రికలో "ఒప్పు" అనే శీర్షికక్రింద "దుగ్రమయూఖసాక్ష్యముగ ◆ నున్నత" అన్నపాఠము కనబరచినారు. ఈపాఠమే తక్కిన ప్రతులలో ఉన్నది. ఈలాగుననే 'నిరర్థక' 'నిరాగసుండ' అనేశబ్దములు గల చోట్ల పాఠభేదము లున్నవో అని చూచినాను గాని, భిన్న పాఠములు నేను చూచిన ప్రతులలో కనబడలేదు. ఇంకా మరికొన్ని ప్రతులు చూస్తే నే కాని నన్నయ ఏమి ఉద్దేశించినాడో చెప్పలేము.

'నిర్' అనే ఉపసర్గతోనున్న శబ్దములు స్వరప్రధానవడికే వాడినట్లు స్పష్టమైతే కావచ్చును. అప్పుడు,—"భారత్యమరాపగౌఘము నిరంతరసంతత" (ఆది. 1. 72) ఈచరణములో నన్నయ అఖండవడి ఉద్దేశించినట్లు స్పష్టము.

4. నిత్యసమాసవిశ్రాంతులు

అనంత (ఆది. 1. 6, 104; 5. 174; 8. 182, 196)

అనన్య (ఆది. 3. 169; 8. 141)

అనిష్టుండు (అర. 1. 132)

అనూన (సభ. 1. 43; 88; అర. 1. 360; 4. 107)

అనేక (ఆది. 3. 160; 5. 17; స. 1, 9; 2. 93)

ఈ నఞ్ సమాసములలో స్వరమునకే కాని వ్యంజనమునకు నన్నయ వడి పాటించలేదు.

నారాయణ (ఆ. 2. 22) విశ్వామిత్ర (ఆది. 4. 35; 7. 94)

సాంబు (అర. 1. 159) ద్వార (ఆది. 6. 302; స. 1. 175)

ఏకాంత (ఆది. 8. 74); సాంగ (ఆది. 4. 167.)

ఈ సమాసములలో వ్యంజనమునకే కాని స్వరమునకు వడి పాటించలేదు. 'నారాయణ' అనే శబ్దముమాత్రము "పాయక పాకశాసనికి" అనేపద్యము (ఆది. 1. 24) లో స్వరమునకు 2 వ చరణములోను, వ్యంజనమునకు 3 వ చరణములోను వడి నిలిచేటట్లు, ఉపయుక్తమైఉన్నది. అయితే, కొన్నిప్రతులలో ఈపద్యమే కనబడలేదు. (అదికనబడ్డప్రతులలో 'దానును' అనుటకు మారుగా 'వానస' వాణస' అనేశబ్దము కనబడుతున్నది) ఈపద్యము నన్నయ రచించినది కాదని కొందరంటున్నారు.

5. నిత్యయతులు

ఎందేని (ఆది: 3.85); తగఁడేని (ఆది. 6.47), శక్తుఁడేని (ఆది. 7.145) ఉండిరేని (సభ. 2.237).— వీటిలో స్వరమునకే కాని వ్యంజమునకు ఎక్కడనూ వడి పాటించలేదు.

ఉన్నేని (ఆది. 7.141)— దీనికి పాఠభేదము లున్నవి.

అచ్చుప్రతిలో "ఉన్నేనిమోఘముగాదు దిగ్ధర◆ణీరవీందు లెటుంగఁగాక" అని ఉన్నది. గనుక ఈచోట మాత్రము నన్నయ వ్యంజనమునకు వడిపాటించినాడని కొందరు అనుకోవచ్చును; గాని వ్రాతప్రతులలో "ఉన్నేని దిగ్ధర◆ణీందుభాను..."అని ఉండుటచేత ఈ నిత్యయతులలో నన్నయమతమున స్వరము ప్రధానమేగాని వ్యంజనము కాదని ఊహించవచ్చును.

కల్పద్రుమములో ఈశబ్దము లేదు. ఆప్తే సంస్కృతనిఘంటులోను, కిటెల్ కన్నడ నిఘంటులోను "వేతండ" అనే రూపాంతరము కూడా ఇచ్చినారు. ఈనిఘంటులలో 'వితండ' శబ్దము (=ఏనుగు)కూడా ఉన్నది. 'విదండ' శబ్దము ఎక్కడనూ కనబడలేదు. 'వితండ' శబ్దమునుండి 'వేతండ' శబ్దము వచ్చిఉండునేమో? 'వేతండ' శబ్దమే. 'వేదండ' శబ్దముగా మారినదేమో? తెలుగుభాషలో 'వెతకు' 'వెదకు' 'బ్రతుకు' 'బ్రదుకు' అని రూపాంతరము లున్నట్లే సంస్కృతభాషలో సైతము "కుటంగక 'కుడంగక; 'చేటక,' 'చేడక;' 'పారత' 'పారద' 'అన్తిక' 'అన్దిక;' 'కుటప,' 'కుతప,' 'కుడబ' అని రూపాంతరములున్నవిగదా. "ప్రథమ ద్వితీయయో: తృతీయచతుర్థా" అని చండునివ్యాకరణము (3-11) లో ఉన్నట్లు వేతండశబ్దము "వేదండ"ముగా ప్రాకృతములో మారి సంస్కృతభాషలోనికి వచ్చినదేమో? గల్లతటాకాది శబ్దము లెన్నో సంస్కృతము లయినవిగదా.

6. పంచమీవిభక్తివిరామము

ఇందుకు మూడుప్రయోగములు మాత్రమే కనబడినవి. యాజ్ఞోత్తములకంటె (ఆది. 2. 223); వారలకంటె (ఆది. 8. 43) ఇంతకంటెను (స. 2. 269) వీటిలో వ్యంజనమునకే కాని స్వరమునకు ఎక్కడా వడి పాటించలేదు.

7-8. కాకుస్వర; ప్లుతవిరామములు

మహిమా (ఆది. 1. 116); ఒకో (ఆది. 3. 169); కావే (ఆది. 4. 242) జన్నే (ఆది. 8, 179); మఱచితే (8. 316); క్షత్రియకులుండవే (అర. 1. 290); కాకుస్వర ప్లుతవిరామములకు లక్ష్యములుగా చూపించదగిన ప్రయోగములు ఇవిమాత్రమే నాకు కనబడినవి. వీటిలో వ్యంజనమునకేకాని స్వరమునకు ఎక్కడా వడి పాటించలేదు. వేమూరివారిప్రతిలో "మాయిద్దఱిలోనం దెవ్వరి వలతు సెప్పు♦మా" (ఆది. 8. 110) అని ఉన్నది; గాని, చాలాప్రతులలో "వలతు సెపుమ ♦ యనవుడు నా" అని ఉన్నది.

వీటినిబట్టి చూడగా, అనంత మొదలయిన నఞ్సమాసముల లోను, ఎందేని మొదలయిన శబ్దములలోను సంధికార్యము స్పష్టముగా ఉండుటచేత స్వరమునకే వడి కూర్పవలెనని‌న్ని, తక్కినవాటిలో శబ్దములవ్యుత్పత్తి తెలిసిన భాషాపండితులకే కాని సాధారణులకు స్వరము విరుగునన్నజ్ఞాన ముండదు గనుక వ్యంజనమునకే వడి కూర్పవలెనని‌న్ని నన్నయ ఉద్దేశించినట్లు కనబడుతున్నది.

అప్పకవి మొదలయిన లాక్షణికులు ఉభయవళ్లకు లక్ష్యములుగా పేర్కొన్న శబ్దములలో ఏవి నన్నయ భారతమందు కనబడుతున్నవో వాటిలో ప్రతిశబ్దమున్ను స్వరయతికో, లేక వ్యంజనాక్షరయతికో-ఏదో ఒకదానికేకాని, ఉభయవళ్లకున్ను ఉద్దేశించి నన్నయ ప్రయోగించినట్లు కనబడదు. "పాయక పాకశాసనికి" అనే పద్యము నన్నయరచించినదే అని రుజువయినా, ఈ సిద్ధాంతము నిలబడగలదనియే నానమ్మకము. ఎందుచేతనంటే, "నా|రాయణునట్లు... ధ♦రామరవంశ..." అనేచరణములోనివడి కేవలము స్వరమైత్రి కలదే కాదు; వ్యంజనమైత్రి కలదికూడాను. "నారాయణ" వంటి శబ్దములలో అనగా స్వరము విరుగునన్న జ్ఞానము కేవల భాషాపండితులకే కాని తక్కినవారికి లేని శబ్దములలో, ఆ స్వరము గల వ్యంజనమునకు మైత్రి గల వ్యంజనముకూడా వడిస్థలమందు నిలపడము నన్నయకు ఇష్టము. అంతేకాని, వ్యంజనముతో పనిలేని కేవల స్వరమైత్రి ("నారాయణ" మొదలయిన శబ్దముల విషయములో) నన్నయకు ఇష్టము కానట్లు కనబడుతున్నది. అనగా, "అటుసననీక వి♦శ్వామిత్రుఁ డనియె" (హరిశ్చంద్ర) ఇందలియతి నన్నయకుఇష్టముకాదు; గాని "సరసి|జాక్షినిజూచి వి♦శ్వామిత్రుఁ డనియె" ఈ విధమున నున్న యతిమాత్రము నన్నయకిష్టమని నా యభిప్రాయము. ఇందుకు నిదర్శనముగా నన్నయప్రయోగము చూడండి: "సుతుం| డురుతరభీమరూపుఁడు ఘ♦టోత్కచు..." (ఆది.6.232)

అంతేకాదు, వ్యంజనముతో పనిలేక, స్వరప్రధానమైనవళ్లలో సైతమువ్యంజన మైత్రి నన్నయకు ఇష్టమయినట్లు కనబడుతున్నది. ఇందుకు లక్ష్యము లనేకముగా ఉన్నవి; గాని, అన్నీ చూపించుటకు ఇక్కడస్థలము చాలదు గనుక, ఏవో కొన్నిమాత్రమే చూపిస్తున్నాను:

"శా| ర్యాలంకారు...ఘనుఁ గ♦ర్ణాఖ్యుఁ (ఆది. 6. 30)
"పా| లార్పఁగనేలనావుడు బ♦లాఢ్యుఁడు" (ఆది. 6. 213)
"ఉ| గ్రానలవగ్ధులై రని ధ♦రామర" (ఆది. 7. 21)
"ఆభర| ణావలి లలిఁ దెచ్చియిచ్చె ♦ నధికప్రీతిఁ" (స. 1. 257)
"ఇప్పు| డలుక సెడి సుచిత్తుఁ ♦ డయ్యెనొక్క (అర. 1. 208)

పాదాద్యక్షరమునకున్ను విరామస్థలమందున్న అక్షరమునకున్ను ఉచ్చారణలో మైత్రి పూర్తిగా కుదిరినప్పుడే వడినియమము సార్థకమగుతుంది. "ద్విపద. నాకవాసుల నేను ♦ ప్రార్థించినాఁడ| నాకవాసులకృప ♦ నఖిలభాగ్యములు" రెండు చరణములలోను స్వరప్రధానమైన వళ్లే ఉన్నా, రెండవచరణమందు వ్యంజనమైత్రికూడా ఉండుటచేత, శ్రావ్యత ఎక్కువయినది. ఇటువంటివడి నన్నయకు ఇష్టము గాని, మొదటిచరణములోని వడి నన్నయకు అసమ్మతమని నా అభిప్రాయము. ఉభయవళ్ల తలంపు నన్నయకులేదనే నా నమ్మకము. అఖండవడి సమ్మతించని లాక్షణికులు తెచ్చిపెట్టిన ఉభయవళ్ల ప్రసక్తి అఖండవడి వాడిననన్నయకు అనవసరము.

అఖండవడి*

కవిజనాశ్రయకర్త, సులక్షణసారము రచించిన లింగమగుంట తిమ్మకవి, కవిలోకసంజీవిని రచించిన ముద్దరాజురామన్న, లక్షణసారసంగ్రహము రచించిన చిత్రకవి పెద్దన, సర్వలక్షణసారసంగ్రహము రచించిన కూచిమంచి తిమ్మకవి, సుకవి మనోరంజనము రచించిన కూచిమంచి వెంకటరాయడు, లక్షణదీపికా కర్త అఖండవడి గ్రాహ్యమని పరిగణించి, దానికి లక్షణము చెప్పినారు. అప్పకవికి మాత్రము ఇష్టముకాకపోవుటచేత, అఖండవడి అగ్రాహ్యమన్న అభిప్రాయము కొందరికి కలిగినది. శ్రీనాథాదిమహాకవులు అఖండవడి తరుచుగా వాడినారు. అచ్చుప్రతులలో పరిష్కర్తలు తమ ఇష్టానిష్టములబట్టి గ్రంథము తారుమారుచేయుటచేత, కనబడకపోయినా, వ్రాతప్రతులలో భారతాదిసద్గ్రంథములందున్న అఖండవళ్లు కనబడుతున్నవి. అఖండవడి గ్రాహ్యమన్న సిద్ధాంతము ఏర్పడినప్పుడు ఉభయవళ్లు అనవసరముకాక తప్పదు. ఉభయవళ్లకు లాక్షణికులు లక్ష్యములుగా పేర్కొన్నశబ్దములు ఎట్లు నన్నయ తనగ్రంథమందు విరామస్థలములలో వాడినాడో చూచినతర్వాత నన్నయకు అఖండవడి ఇష్టమే అన్న నమ్మకము నాకు తోచినది. ఎందుచేతనంటే, స్వరప్రధానమైన వళ్లలో సైతము వ్యంజనమైత్రి కూర్పవలెనని‌న్ని, స్వరమునకైనా వ్యంజనమునకైనా వడికూర్పవచ్చునన్న స్థలములలో సైతము చాలాచోట్ల వ్యంజనమునకే వడికూర్పవలెనని‌న్ని కోరిన నన్నయకు వ్యంజనమైత్రి ప్రధానమైన అఖండవడి ఇష్టముకాకపోవునా?

---

* "తెలుగు" పత్రిక (సం 1. సంచికలు 9-10) లో ఈ విషయమును సవిస్తరముగా చర్చించి నేనొకవ్యాసము వ్రాసినాను.

అచ్చుప్రతులలో విడిచియున్న అఖండవళ్లు చూడండి:—

1. నలినాక్షి యందొక్క ♦ నాగకన్యక కామ,
పరవశయై వానిఁ ♦ బట్టి తిగిచి,
కొని నాగపురమున ♦ కొనరంగఁ జని...(ఆది. 8. 128)

2. యభిలాష మేర్పడు ♦ నట్లుండఁగాఁ బల్కు,
వేడ్కతో మఱుమాట ♦ వినఁగఁ దివురు
నతిఘనలజ్జావ♦నత యగు నక్కన్య,
పైఁ బడి (ఆది. 3. 37)

ఈ రెండింటిలో ప్రాసయతి కనబడుతున్నది గదా యతి విచార మెందుకని కొందరికి తోచును. పరిష్కర్తలకు అట్లుతోచినది గనుకనే దిద్దక విడిచినారు. ఈ రెండుసీసములున్ను సర్వత్ర యతి నియమము గలవి గనుక, ఇక్కడ నన్నయ ఉద్దేశించినది యతియేకాని ప్రాసయతి కాదు.

8. వీరలు దైవశక్తిఁ బ్రభ ♦ వించినవా రను టేమిసందియం
బీ రమణీయకాంతి నుప♦మింపఁగ (ఆది. 5.155)
భావిపురాతనాద్యతన ♦ పార్థివలక్ష్ములు పాండవేయు ల
క్ష్మీవిభవంబుతోడ నుప♦మింపఁగ (స. 2. 114)

ఈరెండింటిలో ఏదో ఒకటి అఖండవడి యని చెప్పకతప్పదు. ఇటువంటిది ఉభయవళ్లకు లక్ష్యముగా లాక్షణికు లెవ్వరును పేర్కొని యుండలేదు. "ఉపమించు" మొదలయిన క్రియారూపములలోని 'ఇంచుక్' ప్రత్యేకించుట కూడదన్న వాదము నన్నయకు సమ్మతమనియే నాయభిప్రాయము. ఇట్టువంటి క్రియారూపములు వాడినప్పుడు అతడు వ్యంజనమునకే వడి కూర్చినాడు. చూడండి:— పరిచరించు (ఆది.2.152) ; అనుగమింపఁగ (అర.2.305) ; బాధించి (ఆది.6.294) ; ప్రార్థించి (ఆది.7.15) గావించె (సభ.1.16); నిర్మించె (స.2.160).

4. పర్వం। బ కడుఁ మేలనఁగ శాంతి♦పర్వము వెలయుఁ. (ఆది.1.57) పర్వంబు+అ (ఏవార్థకమైనఅకారము)ఇక్కడస్వరము ప్రత్యేకించుట కూడదంటే, ఈ ఉదాహరణము అఖండవడికి లక్ష్యము కాదని చెప్పవలసి ఉంటుంది. కాని, కొంతమంది పెద్దపండితులు ఇటువంటిచోట్ల స్వరము ప్రత్యేకించుట కంగీకరించినట్లు కనబడుతున్నది. అముద్రితగ్రంథచింతామణి సం. VIII. సంచిక. 1.లో మండపాక పార్వతీశ్వరకవిగారు రచించిన మాలికలో "ఏకే మేకయినట్లు చుక్కనగుప♦ల్కే ముక్కయై" అని ఉన్నది. అందులోనే "ఇం। తేకాదా మనసోమనాథకవియం♦తేవాసి" అని వ్యంజనమైత్రి గల ప్రయోగముకూడా కనబడుతున్నది.

నన్నయభారతం వ్రాతప్రతులలో కనబడుతూ ఉన్న అఖండవళ్లు చూడండి:—

1. కొడుకుం ద్రిలోకవిజయుం
బడయుదు నని ఘోరమగు తపం బొనరింపం
దొడఁగె సురరాజు నెద్ద(=ప)లో
నిడికొని యేకాగ్రబుద్ధి ♦ నిష్ఠాత్ముండై. (ఆది. 5.120)

"నిష్ఠాత్ముండై" అనుటకు మారుగా "నేకాంతమునఁ" అని అచ్చులో మార్చినారు. "నిష్ఠాత్ముండై" అనియే నన్నయ రచించి ఉండునని దానితర్వాతి వచనములో "ఇట్లతినిష్ఠ నేకపాదస్థితుండయి" అని ఉండుటచేత స్పష్టమవుతున్నది.

2. నీవ కడు నేర్పుకాఁడవు
గావలవదు వీనిఁ గొన్నిగఱచితి మేముఁ
నీవిద్యలెల్లఁ జూపుదు
మీవీరలు నూచి మేలు ♦ మేలని పొగడఁ. (ఆది.6.33)

అచ్చుప్రతిలో "మే వీరలు" అని దిద్దినారు. ఇక్కడ "చూపుదుమే" అంటే అర్థము సరిపడదు.

3. "నూవె మనంబునఁ దలంచు♦చుండుదు నేనుఁ"(ఆది.5.135) "నూవె......సుందరి యెపుడుఁ" అని ఒకరున్ను, "నూవె...జోలవక యేనుఁ" అని దిద్దినారు.

4. "నల్లనైతోఁతెంచునట్టి తనువు" (ఆది.6. 211) అని ఒక వ్రాతప్రతిలో నాకు కనబడినది; గాని, ఇది సర్వత్ర ప్రాసయతినియమముగల సీసముగనుక ఈపాఠము సరియైనదికాదు. మరికొన్ని ప్రతులు చూడగా అచ్చుప్రతిలోని పాఠమే కనిపించినది.

'బోరన' శబ్దము "బోరు+అన" అని విడదీయుటకు అవకాశమున్నదేమో విమర్శించవలెను. 'బోరు' అనుకరణపదముగదా? ఇందు స్వరము విడదీయుటకు అవకాశమున్నదంటే, "బో।రనఁ గీర్తించిరి సంతతస్తుతి పదా♦రావంబు"లో అఖండవడి ఉన్నదని చెప్పవలెను. ఇట్లే మరిమూడుచోట్ల 'బోరన' శబ్దము విశ్రామస్థలమందు నన్నయ్య వ్యంజనమునకే వడి నిల్పి ప్రయోగించినాడు.

(చూ. ఆది. 4. 190; అర. 1. 287; 2. 29.)

యతికి సంబంధించినవి శేషములు మరికొన్ని గలవు.

"పొలుపడి నిల్చులాఁతివా ప్రాసమునకు
జాతివాకు సవర్ణమై శంక లేక
యతికిఁ బంచమవర్గాద్య మగుటఁజేసి
చెల్లదు వకారమునకు లక్ష్మీభుజంగ" అప్ప. 2. 249
"లాఁతిజాతికి వడికి నిల్పఁదగదనుచు
సూత్రమునఁ జెప్పలేదని చూడవలదు
నన్నయార్యుఁడు పంచమామ్నాయమునను
నిలుపులక్ష్యంబులకు మాఱు వలుక వశమె." అప్ప. 2. 251

దీనినిబట్టి చూడగా జాతివా లాతివాళ్లకు వడి నిల్పరాదనిన్ని నన్నయ అట్లు నిల్పలేదనిన్ని అప్పకవియభిప్రాయ మయినట్లు కనబడుతున్నది. నిల్పలేదని చెప్పినదానికి లక్ష్యము లెట్లు చూపించుటకు సాహసించినాడో తెలియకున్నది. పైని ఉదాహరించిన పద్యముల తర్వాత "భూనుతకీర్తి బ్రాహ్మణుఁడు ♦ పుట్టుఁడు" అనే పద్యము ఆదిపర్వమునుండి (1. 157) ఎత్తి, తన లక్షణమునకు లక్ష్యమైనట్లు కనబరచినాడు. "జాతివాలాతివాలకు" నన్నయ వడి నిల్పలేదని చెప్పినవాడు "భూ" లాతి "పు" లకు వడిగలపద్యము కూడా

హరించిన నేమిప్రయోజనము? ఇంతకూ జాతిలాతివాలకు వడినిల్పిన పద్యము నన్నయభారతమందు లేకపోలేదు.

సీ॥పా॥ "వేణి సరస్వతి ◆ వెన్న యైరావతి... (స. 1. 71) భారతమందు గసడదవాదేశము నిత్యమైనట్లే కనబడుతున్నది.

తిక్కనప్రయోగములు

1. ఒం। డుగడ (విరా. 1. 130); 2. ఒం। టిదిరుగు (విరా. 1. 103); 3. శ్రీ వాలింపఁగ (ఉద్యో. 1. 148)

ఎర్రాప్రెగడప్రయోగము

ఉ। ర్వి సలింపఁగ (హరి. ఉ. పు. 259)] నన్నయభారతములో ప్రాసస్థలమందుమాత్రము ఈ ఆదేశమునకు లక్ష్యములు కనబడలేదు.

వపలకు మైత్రి లేదన్న అభిప్రాయముతో కొందరు పరిష్కర్తలు "మహీ।వల్లభ తక్షకాధము నె◆పంబున..."అని (ఆది.1.125) ఉంటే, "నెపంబున" అనేశబ్దము "నెవంబున" అని మార్చి అచ్చు వేయించినారు. "నెవంబున" అనేశబ్దముయొక్క సాధుత్వమునిల బెట్టుటకు ఈపద్యమే ప్రమాణముగా చూపిస్తున్నారు. 'నెపము' అనేశబ్దము అందరికీ తెలిసినదే "ద్రుపదతనూజం" అనే పద్యములో (సభా.2.222) నాల్గవచరణము "నెపమునఁ బరిభూతయయ్యె ◆ నిష్కరుణులచేఁ" అని ఉన్నది. "వీరుఁడగు నరుని యేయున, పారశరావలులనడుమ ◆ వారింపంగా" (ఆది,7.197) ఇక్కడ దిద్ది మార్చివేయలేదు.

ఉభయవల్లు ఉండవలసినవని వాదించేవారు పంచమీవిభక్తి విరామముతోపాటు చతుర్థీవిభక్తి విరామముకూడా చేర్చుకోవలసి ఉంటుంది. నన్నయభారతమందు ఈవిభక్తిప్రత్యయము విరామస్థలమందు ఒక్కచోటనే ఉన్నది. "అనఘ మామామశకుని నా◆కైకడంగి" (స.2. 174).

"కృతవీర్యధనమెల్లఁ ◆ గ్జప్తిసేసి" (ఆది.7. 132) ఋకారరికారములకు మైత్రి కలదని లాక్షణికులు చెప్పలేదు. దీనినిబట్టి లక్షణము చేయవలసి ఉన్నది.

ప్రాస

నన్నయభారతమందు అప్పకవి మొదలయిన లాక్షణికులు చెప్పినప్రాసభేదములు కొన్నిమాత్రమే కనబడుతున్నవి. అవి ఏవంటే,

I. ఖండాఖండప్రాసములు

1. వీఁకఁ బఱతెంచి...(ఆది. 8. 200)
2. ఆపన్నగముఖ్యులఁ దన, వీఁపున (ఆది. 2. 42)

అప్పకవి వీటిని ఉదాహరించినాడు. ఇవేకాక, ఆదిపర్వమునందు అని "మత్త. తీఁగయుర్వ్యోల" అనేపద్యముకూడా ఉదాహరించినాడు; గాని, ఈపద్యము నన్నయభారతమందు నాకెక్కడా కనబడలేదు.

2. సంయుతాసంయుతప్రాసము

రేఫఘటితమునకు—"ఉ. క్షత్రియవంశ్యులై ..."(ఆది. 2. 178) కనబడలేదు. సరియైన వ్రాతప్రతులతోడ్పాటు లేకపోవుటచేతనూ, పరి

3. ఉభయప్రాసము

1. దుర్నిమిత్తముల్ పుట్టిన ◆ నిర్ణయించి (అ. 1. 49)
2. కనకగిరిం......। త్రిణయన (అర. 4. 38)

4. ప్రాసమైత్రిప్రాసము

1. ఇమ్ముగ సర్వలోక...వం। ద్యుంబరముం...(ఆది.1. 76)

—ఈపద్యమునే కూచిమంచి తిమ్మకవి తన సర్వలక్షణసారసంగ్రహమందు ఈ ప్రాసభేదమునకు లక్ష్యముగా ఇచ్చినాడు. కొన్ని వ్రాతప్రతులలో "ఇంమ్ముగ" అనే ఉన్నది. అచ్చుప్రతులలో ఇమ్ముగ అని మార్చినారు.

2. ఉ. "అమ్మునియల్లి...నుగ్రతం।బమ్మిన...(ఆది. 4. 37)
3. ఉ. "పంబినశోకభారము...।యంబుధి...(ఆది. 7.119;8.85

'పంబిన, పమ్మిన' అని రూపాంతరము లున్నవనుటకు ఇటువంటిపద్యములే ఆధారమగుటచేత వాస్తవమేదో తెలియదు 'ంబ,మ్మ' వీటిని ప్రాసాక్షరములుగా ఒకపద్యములో నిలపకూడదన్న వాదమువల్ల వచ్చినరూపాంతరములు కావా?

5. స్వవర్గజప్రాసము

డఢలకు "శా. ఏడక్షౌహిణు... । రూఢిం... (ఆది. 1. 69)

దధలకు "ఉ. కాదన...సం। బోధన...(ఆది. 2. 200)

6. ఋప్రాసము

1. గౌరవమున నిచ్చి ◆ యాఋషితోడ...(ఆది. 7. 86)
2. ఆఋషి... । చీరలు (అర. 3. 104)

7. అభేదప్రాసము

"ప్రల్లద మేది...। త్రెళ్లుచు...(స. 2. 69)

'ండ, ంద'లకు ప్రాసము అప్రశస్తమని అప్పకవి చెప్పినాడు. కాని సభాపర్వమందలి పద్యము (2. 111) ఒకవ్రాతప్రతిలోను, అహోబలపండితీయములోను ఎట్లున్నదో చూడండి:—

"ఉ. మండితసూర్యరశ్మి...ఁగట।
స్యందిసుగంధి......" మరికొన్ని వ్రాతప్రతులు చూచి ఈ పాఠములయొక్క సాధుత్వము నిర్ణయించవలసి ఉన్నది.

కొన్ని ఇతరవిషయములు

అద్రువ (ఆ.2.70; 5.128; స.1.209; అర.1.162; 4.78) నగణముగా ప్రయుక్తమై ఉన్నది. ఈవిధముగానే 'ఎడ్డ' రెండులఘువులుగా వ్రాతప్రతులలో కనబడుతున్నది. చూ. ఆది. 5. 120. "ఎడ్డలో" (సగణం) అయితే, "ఏ నొకపాపభావమున ◆ నెడ్డదలంపక..." (అర.2.214) అనికూడా కలదు. విద్రుచె, చిద్రుపలు, ఎద్రిచి మొదలయినవి ఇటువంటివే. "మొగినకేలుమొగిచి ◆ ద్రొక్కి రంత" (అర.2.102) ఇందు 'మొగిచి' అనుటకు మారుగా 'మొగిడ్చి' అని వ్రాతప్రతులలో ఉన్నది. 'అద్రువ' వలెనే 'మొగిడ్చి' నగణము.

ఇదివరకు అచ్చుపడ్డభారతప్రతులలో ఒకటయినా నిర్దుష్టమైనది

ష్కర్తలు తమ ఇష్టానిష్టములనుబట్టి మూలమునకు విరుద్ధముగా వ్రాతప్రతులలోనిపాఠములు దిద్ది అచ్చువేయించుటచేతనూ, ఇప్పుడు అచ్చుపడ్డప్రతులలో అపపాఠములు అనేకముగా కనబడుతున్నవి. లేఖకప్రమాదములవల్ల గలిగినకీడుకంటె పరిష్కర్తలు అయుక్తముగా చేసినదిద్దుపాట్లవల్ల కలిగినకీడు ఎక్కువగా ఉన్నది. కవి ఉద్దేశించిన దేదో తెలియదు. కొన్నిచోట్ల ఈ అపపాఠములు చూచి మోసపోయి నన్నయమతమునకు విరుద్ధముగా లక్షణముచెప్పడముకూడా సంభవిస్తూ ఉన్నది. స్పష్టముగా కనబడుతూ ఉన్న లేఖకప్రమాదములు మాత్రము సవరించి పాఠభేదములన్నీ చూపిస్తూ భారతమయినా యథామూలముగా అచ్చువేయిస్తేనే కాని, ప్రాచీనభాషాలక్షణము, ప్రాచీనఛందోలక్షణము పూర్తిగా తెలుసుకోలేము. ఇప్పుడు నేను వ్రాసిన విషయములు మూడు అచ్చుపడ్డ ప్రతులు, ఆరువ్రాతప్రతులు మాత్రమే చూచి వ్రాసినాను. ఇంకా మరికొన్నిప్రతులు చూచినయెడల నా యభిప్రాయములు నేను మార్చుకోవలసివచ్చునేమో? చూచినప్రతులయినా సరిగా చూడక పోవుటచేత నేను కొన్నిచోట్ల పొరపాటుపడి ఉండవచ్చును. వాస్తవమేదో తెలుసుకోవలెనన్నకోరికేకాని నేను చేసిన సిద్ధాంతమే నిలబెట్టుకోవలెనన్న దురభిమానము కలవాడను కాను గనుక, నాపరిశీలనలో లోపములున్నయెడల వాటిని కనుగొన్నవారు వెంటనే నాకు తెలియజేయవలసినదని వినయపూర్వకముగా వేడుకొంటున్నాను.

ఈశ్వరప్రార్థనము

గోదావరి సత్యనారాయణ, బి. ఎ.

శ్రీ సంధిల్లగ భారతీయులకు నక్షీణోరుసౌభాగ్యముల్
వాసిం జెందగ సంపదావళుల దుర్వారంబుగా నిచ్చి యు
ద్భాసిల్లంగ ననుగ్రహించి రుధిరోద్గారిన్ వెసన్ లోకసం
త్రాసంబున్ దొలఁగింపవయ్య పరమాత్మా! భక్తసంరక్షకా!

మ. అతివర్షంబున కొన్ని దేశముల వర్షాభావతన్ గొన్నిటన్
క్షితిసస్యంబులు నాశమయ్యె కఱవుల్ నిత్యంబు దేశస్థులన్
వెతలం బెట్టఁగసాగె తీవ్రగతులన్ వేధించె భూకంపముల్
గతసంవత్సరమందు నీదుదయ తగ్గన్ భక్తసంరక్షకా! ౨

శా. పాపంబుల్ భువి సల్పుచుందురని భావంబందు మర్త్యాళిపై
కోపం బూనుట న్యాయమా శిశువుపై క్రోధించునే మాత నీ
రూపం బెవ్వరు చూడఁగల్గుదురు చిద్రూపాత్మకా! దేవ! నీ
ప్రాపుం జూచియె కాదె నిల్చెదము దేవా! భక్తసంరక్షకా!

మ. కఱవుల్ వానలు కాటకంబులును భూకంపంబులున్ జావులున్
వెఱపుం బుట్టఁగఁజేసి భూజనుల నీవిశ్వప్రభావోన్నతిన్
నిరతంబున్ స్తుతియింపఁజేయు గరము న్నీమాయ లెవ్వారికిన్
బరికింపంగఁ దరంబుగాదు పరమాత్మా! భక్తసంరక్షకా! ౪

శా. యోగాభ్యాసగరిష్ఠులౌ మునులకు న్యోచింప దుస్సాధ్యమై
బాగై కన్నులఁ జూడరాని దయి సద్యోగీంద్రియాతీతమై
రాగారణ్యము గాల్ప దావ మగుచున్ రాజిల్లు నీరూపమున్
వేగం బిప్పుడు చూప నిండుదయ రావే భక్తసంరక్షకా!

మ. రవిచంద్రాదుల సృష్టిచేసి జగముల్ రక్షించి నిశ్శంకతో
పవలుం రేయియుగల్గునట్లు విధు లేర్పాటింతగాఁజేసి యి
బ్భువనాతీతుఁడవై సమస్తమును సమ్మోదంబుతోఁ గాచి పే
రవనీభారము దాల్చుచుందువు రమేశా! భక్తసంరక్షకా! ౬

శా. ఆపద్వేళల భీతి దోఁప నెద ధైర్యంబంతయున్ దూలఁగా
బాపాత్ముండను పాహిపాహియని నిన్ భావంబులో నెంచినన్
తాపం బార్పఁగవచ్చి ప్రోతు వహహా తథ్యంబుగా దీనర
క్షాపారీణుఁడవయ్య! నీవు జగదీశా! భక్తసంరక్షకా!

మ. ధరలో మే లిది చెడ్డ యంచు ప్రజ సిద్ధాంతంబు లెన్నెన్నియో
సరగన్ జేయుచు నుండ్రు సంతతము హ్రస్వదృష్టులన్ జూచి నీ
యురుదృష్టిన్ సకలంబు లోకహితమై యొప్పారు నీసేవకుల్
చరితార్థుల్ గద భూమిపైని భువనేశా! భక్తసంరక్షకా! ౮

శా. భోగంబు ల్పైనుమాయ లంచు మది సంపూర్ణంబుగా నమ్మి స
ద్యోగాభ్యాసము సల్పి నిన్నుఁగన నుద్యోగింత్రు పుణ్యాత్మకుల్
భోగాయత్తమనస్కు లెన్నడును నిన్ బూజింపగానేర రో
యోగీంద్రేశ్వర! భ్రాంతచిత్తములతో నోభక్తసంరక్షకా! ౯

మ. ధనసందోహము వస్తువాహనములున్ దారాసుపుత్రాదులున్
మన సింపారఁగఁ గల్గెనంచు భువిలో మత్తిల్లి దర్పంబునన్
నిను ధ్యానింపక గ్రుడ్డియై బధిరుఁడై నిత్యంబు స్వార్థార్థియై
దనివిం జెందును మూఢుఁ డెప్డు జనవంద్యా! భక్తసంరక్షకా!

వృక్షములు, మనుష్యులు

పార్నంది సత్యనారాయణమూర్తిగారు

మనుష్యులవలెనే, వృక్షములుకూడ, నాహారమును స్వీకరించి, రూపపరిమాణములందు మార్పుల నొంది సంతానాభివృద్ధిని జేయుచున్నవి.

మనుష్యులు తమకు గావలసిన వస్తుసంపాదనకు సంచారమును జేయుచున్నారు. వృక్షములు, చలింపకయే యాహారసంపాదన జేయునట్లు భగవంతు డనుగ్రహించియున్నాడు.

వృక్షములను మనుష్యులతో పోల్చినపుడు, వానియంగములకును, మనుష్యాంగములకును, గల సమానత్వమునుగూర్చి, తెలిసికొనుటకు ప్రయత్నింపవలెను. ఇంతవఱ కట్టి ప్రయత్నములనుగూర్చి ప్రకటింపనందున నేనందులకు పూనుకొంటిని. ఇందెంతవఱకు కృతకృత్యుడనైతినో పాఠకులే నిశ్చయింపగలరు.

అంగనిర్మాణము

1. చర్మము=పట్ట, మనకు చర్మమువలెనే వృక్షకోటికి పట్ట యుపయోగించుచున్నది.

2. కండరములు = కాష్ఠనాళపుంజము, (బెండు పదార్థము) మనలో కండరమువలె వృక్షములం దివి యుపయోగించును.

3. నాడులు = కాష్ఠనాళపుంజములందలి వర్థకావ 8 (ఇది ఈణమునకు పైభాగమున గలదు) మనలో నాడీమండలము చేయుపనిని వృక్షములం దిది చేయును.

4. అస్థిపంజరము=కాష్ఠభాగము (చేవ), మనకు నెముకలెట్లుపయోగపడుచున్నవో యటులె వృక్షములందు చేవ యుపయోగపడుచున్నది.

5. గుండెకాయ=ఆకుభాగము, శరీరపోషణకు గావలసిన రక్తమును హృదయము శరీరమంతటికిని బంపునటులె, ఆకులు వృక్షపోషకరసమును వృక్షభాగమంతటికిని బంపుచుండును.

6. నెత్తురుగొట్టములు= ఈణములు. మనలో ధమనులు, సిరలు, కేశనాళికలు, రక్తమును తీసికొనిపోవునటులు వృక్షములలో వేళ్లనుండి వచ్చినయాహారము సిద్ధాహారముగా మాఱుటకు నాకులలోనికి తీసికొనిపోవుటకును, ఆకులలో తయారైన పోషకరసమును ఆయా భాగములలోని కిచ్చుటకును, ఈణములను గొట్టములు గలవు.

7. రక్తము=పోషకరసము, మనశరీరమునందు రక్తమున్నట్లు వృక్షములందు. పోషకరసముండి మనలో రక్తముచేయుపనిని చేయును.

8. ఆహారము=వేళ్లనుండివచ్చునాహారము, మనకువలెనే వృక్షములకుకూడ ఘన, ద్రవపదార్థము లవసరము. ఆపదార్థములను వేళ్లు సంపాదించును.

9. ధాన్యకొట్టములు = కాండము, సంవత్సరమందు వేరువేరు ఋతువులలో పండుధాన్యాదులను మనము సంగ్రహించుకొని యవి పండనికాలమందైనను మనయవసరముకొలది వానినుపయోగించుకొను విధమున వృక్షకోటి యాకులలో తయారై వచ్చిన యాహారము యొక్కువైన దానిని కాండమం దుంచుకొని యాకులు రాలిపోయి యాహారము తయారుకాని సమయమున సంగ్రహించుకొనిన యాహారమును యుపయోగించుకొనుచుండును.

10. చేతులు=వేళ్లు, మన మాహారము సంపాదించుకొనుటకు చేతుల నెట్లుపయోగించుచున్నామో యటులే వృక్షముల వేళ్లు ఆహారసంపాదనకొఱ కుపయోగించుచున్నవి.

11. గోళ్లు = మూలరక్షణములు, మనకు గోళ్లెట్లుపయోగించుచున్నవో యటులే, వృక్షములయొక్క వేళ్లకొనలయందు గల మూలరక్షణము లుపయోగపడుచున్నవి. అవి యరిగిపోయిన మరల పుట్టుచుండును.

12. కాళ్లు=వేళ్లు, సంచరించుటకు మనకు కాళ్లెట్లుపయోగపడుచున్నవో యటులనే వృక్షములవేళ్లు కొంతదూరమువఱకు నాలుగు దిశలకు వ్యాపించి యాహారము సంపాదించుటకును; వృక్షభాగములను భరించుటకును నుపయోగించును.

13. జీర్ణాశయము=ఆకుభాగము, మనము తీసికొనిన యాహారము ఆహారనాళముద్వారా జీర్ణాశయములోనికిపోయి కొన్ని రసములసహాయమున జీర్ణమై రక్తముగామాఱి, శరీరపోషణ కుపయోగించు విధముననే వేళ్లనుండి వచ్చునాహారము గొట్టములద్వారా ఆకులలోనికి పోయి జీర్ణసాధనరసములవంటి, సూర్యకిరణవాయుసహాయమున, పోషకరసముగా తయారై వృక్షపోషణ కుపయోగించుచున్నది.

14. నోరు=ఆకులు, వేళ్లు, మనకు నోరుపయోగించునట్లు, వృక్షములకు ఆకులు, వేళ్లు, నుపయోగించుచున్నది.

15. శ్వాసకోశములు=ఆకులు, వేళ్లు, మనశ్వాసకోశము లెట్లు వాయువును గ్రహించి రక్తమును శుభ్రపఱచుచున్నవో యటులేవృక్షములందలియాకులు వాయువును గ్రహించి పోషకరసమును తయారుచేయుచున్నవి. వేళ్లుకూడ వాయువును పీల్చుకొనును.

16. ముక్కురంధ్రములు=ఆకులలోని రంధ్రములు (స్టోమేటా) మన ముక్కురంధ్రములు ఉచ్ఛ్వాస, నిశ్వాసములు జరిగించునటులాకులలోని రంధ్రములు గాలిని పీల్చుట ప్రాణవాయువును విడుచుట జరిగించుచున్నవి.

17. చర్మమందలి సూక్ష్మరంధ్రములు=కాండమునందలి రంధ్రములు, మనచర్మమునందువలెనే వృక్షములకు కాండముపై రంధ్రములు గలవు. అవి గాలిని పీల్చుటకు మాత్రము కొంతవఱ కుపయోగపడుచున్నవి. నీటెనిగూడ విడుచును.

18. బాహ్యావయవములు=ఆకులు, చర్మము, శ్వాసకోశములు, ప్రేగులు, మూత్రపిండములు మనలో బాహ్యావయవములలో ముఖ్యముగా గణింపబడుచున్నవి. వృక్షములలో నీయవయవము లన్నియును జేయుపనుల నాకులు, కాండము జేయుచున్నవి. (గాలివిడుచుట, నీటెని వదలుట)

19. టిస్యూలు=కణములు, మనశరీరమందలి వేఱువేఱు భాగములందు నేడువిధము లగు టిస్యూలు (అణువులు) చేరియున్నట్లే వృక్షములందుకూడ కొన్నివిధములగు కణములు గలవు.

20 ఇంద్రియములు=మనకువలెనే వృక్షములకుకూడ, నిద్ర, సుఖము, భయము, బాధ మొదలగు నింద్రియజ్ఞానము గల దని పరిశీలించి ఒకపండితవర్యుడు పత్రికలలో ప్రచురించెను. దిరిసెన, సీమఖర్జూరము మొదలగు వృక్షములయాకులు రాత్రులయందు ముడుచుకొని నిద్రించుచున్నట్లుండును. కొన్నిచెట్ల యాకులపై చేయివేసిన భయపడునట్లు ముడుచుకొనిపోవును. మనుష్యునిశరీరమునం దనేకము లగు నవయవములు చేయుపనులను వృక్షములయందు ఆకులే చేయవలసి యున్నందున భగవంతు డొక్కొక్కవృక్షమునందు వేలకొలదియాకులను ప్రసాదించియున్నాడు. అట్లు ఎక్కువగా నాకు లుండనియెడల నిన్నిపనులు ఒకటిరెండాకులు చేయుట కష్టము గదా?

ఇంతవఱకు మనుష్యునియొక్క యవయవములకును వృక్షాంగములకును గల సమానత్వమునుగూర్చి తెలిసికొనినారము. ఇటుపై సంతానాభివృద్ధినిగూర్చి మనుష్యులతో నెంతవరకు పోల్పవచ్చునో తెలిసికొందము. ప్రారంభశరీరశాస్త్రము మాత్రమే తెలిసికొనినవారు దీనిని గ్రహించుటకు అవకాశ ముండదు. కనుక గర్భోత్పత్తినిగూర్చి తెలిసికొని పిమ్మట దీనిని జూడ ప్రార్థితులు.

సంతానవిషయములో సమానత్వము

1. అవయవసౌష్ఠవము= పుష్పదళములు, సువాసన, స్త్రీపురుషులకు గలుగు సంపర్కసందర్భమున. పురుషులమనస్సు నాకర్షించునది స్త్రీగదా! అట్లాకర్షించుటకు స్త్రీయొక్కసౌందర్య మెటులు కారణమగుచున్నదో యావిధముగనే పుష్పదళములు శోభాయమానమై సువాసనగలిగి సంపర్కకారణములగు కీటకాదుల నాకర్షించుచున్నవి.

2. పురుషాంగము=కేసరములు. ఇవి గర్భోత్పత్తికి హేతువులగు సూక్ష్మబీజములను (పుప్పొడిని) తమయం దుంచుకొని యవసరసమయమున తిత్తులనుండి బయటకు వచ్చునట్లు చేయును.

3. స్త్రీయంగము =కీలము, (అండాశయము) గర్భాశయమందలి యండములు గర్భధారణకు తగుయోగ్యత నొందుసమయముల దీని యగ్రమందలి దిమ్మెనుండి యొకవిధమయిన జిగటపదార్థము (రజస్సు) స్రవింప కీటకాదులచే తీసికొనిరాబడిన పుప్పొడి దానియందంటుకొని నాళముగుండా గర్భాశయములోనికి పోవును.

4. గర్భకోశము=అండకోశము—ఇందులో అండములు గలవు. ఆయండములలో స్థూలబీజము లుండును. మనుష్యులలో మాసమున కొకయండము గర్భకోశమునకు పై నిరుపార్శ్వములందు గల బీజములనుండి రజోరక్తముద్వారా వెలువడి (అరుదుగా రెండింటినుండి రెండండములు వెలువడుట గలదు. అప్పుడే కవలపిల్లలు గలుగుదురు) సంపర్కసందర్భమున సూక్ష్మబీజసంపర్కముచే పిండముగా మాఱును. పుష్పములం దట్టియండములు కొన్ని గర్భకోశమునందుండి సూక్ష్మబీజ (పుప్పొడి) సంపర్కము తమయందలి స్థూలబీజములకు కలుగగానే యంకురములుగ (విత్తనములు) మాఱును.

5. పిండము, అంకురము, మనుష్యులలో పురుషసంబంధమగు సూక్ష్మబీజము. ఋతుసమయమున వెలువడి మార్గమందుండిన యండమందు, సూక్ష్మరంధ్రములగుండా ప్రవేశించి స్థూలబీజముతో జేరి పిండముగా మాఱునటులు పుష్పములో. సూక్ష్మబీజములు (పుప్పొడి) కీలమందలి గొట్టముద్వారా అండాశయములో ప్రవేశించి, అందులోనుండు నండమునందలి సూక్ష్మమార్గమున బ్రవేశించి, అందుండు స్థూలబీజముతో జేరి, యంకురముగా మాఱును. మనుష్యులలో సాధారణముగా నొక్కసంతానమే కలుగుచుండగా వృక్షములం దిన్నిబీజములు కలుగుటకు కారణ మేమని సందేహమును పొందవలదు. సాధారణముగా మనుష్యులు, కొన్ని జంతువులు, పక్షులు తమ యాహారముకొఱకు వృక్షములం దాధారపడునట్లు చేసిన భగవంతు డట్లధికసంతానమును వృక్షముల కీయకుండిన నెట్లగును?

6. పిండవృద్ధి = అంకురవృద్ధి, మనుష్యులలో గర్భమందలి పిండము, నాభిమార్గమున తల్లి తీసికొనిన యాహారమును స్వీకరించి క్రమాభివృద్ధి నొంది జన్మించువిధమున నండాశయమందలియంకురము తల్లితో సమానమగు వృక్షములోని పోషకరసమును పువ్వుయొక్క తొడిమనుండి బీజబంధకతంతువులద్వారా స్వీకరించి యభివృద్ధి నొంది కాయనుండి. వేడిమి మొదలగువానిచే విడబడి భూమిపై బడును. (కాయలు పండి రాలునంతవఱకు మనము వాని నుంచక తీసివేయుచున్నాము.)

7. స్తనములు=అంకురదళములు, అంకురచ్ఛదనము, జన్మించిన శిశువును పోషించుటకు స్తనములను భగవంతుడు కలిగించినట్లే వృక్షములం దంకురపోషణకు నంకురదళములను నంకురచ్ఛదనమును కలిగించియున్నాడు.

8. స్తన్యము=పప్పుపదార్థము, పిండిపదార్థము, శిశువు జన్మించుసరికి స్త్రీలలో స్తన్యము కలిగించి కొంతకాల మాశిశువును తల్లిచే పోషింపబడునట్లు చేసినదేవుడు వృక్షములలో మొలక యాహారమును సంపాదించుకొనునంతవఱకు నంకురదళములలోను నంకురచ్ఛదములోను నొకవిధమైనపప్పు, పిండిపదార్థములను కలిగించి యంకురము పోషింపబడునటులు చేసియున్నాడు.

సంతానము కలుగకుండుట

స్త్రీ, పురుషులరక్తములు, పరస్పరాకర్షణ లేకుండిన, సన్నిహితసంబంధము లయినను, ఉభయులలో నొకరు రోగయుక్తులై సంతానబీజములు చెడినవారై యుండినను, ఉద్దేశపూర్వకముగా నాబీజములను చెడగొట్టుకొనినను, గర్భస్రావకారణములను కలిగి యుండినను, సంతానము కలుగదు. ఆవిధముగానే పుష్పములయందు నాత్మసంపర్కముచేతను స్త్రీయంగమందు కీలము లేకుండుటచేతను చీమలు మొదలగువానిచే నాయంగము కొఱికివేయబడినను, పురుగుపట్టి చెడగొట్టబడినను, పుష్పము కాయగా మాఱకుండును.

సత్సంతానము

మనుష్యులు జ్ఞానముగలవారగుటచే సత్సంతానము నొందుటకు తగు నంశములను తెలిసికొని యాప్రకారముగా ప్రవర్తించుచు యోగ్య సంతాన మొందగలరు. ఆవిధముగ ప్రవర్తించుటకు తగునట్లు మన శ్రేయఃకాము లగుమనపూర్వు లనుభవపూర్వకముగ కొన్నిగ్రంథములను వ్రాసి మనము వానిని తప్పక యనుసరించుటకు గాను వానిని ధర్మములుగా జెప్పి యతిక్రమించినవారు కులదూరు లగుదురనియు నరకగాము లగుదురనియు శాసించియున్నారు.

వధూవరు లొకేవిధ మగురక్తము కలవారైనయెడల నట్టివారికి సంతానమే కలుగదనియు, కలిగినను, (కొంతభేదము గలవారికి) శిశువు లాయుర్వృద్ధిబలాదులను కలిగి యుండ రనియు, వారిచే చెప్పబడినశాస్త్రములు మనకు బోధించుచున్నవి.

ఆకారణముచేతనే సంబంధములను జేయునపుడు పితృమాతృపక్షముల కొన్నితరములవఱకు యోచించి చేయుచుందురు. వృక్షములట్టియంశములను దెలిసికొని ప్రవర్తించుటకు వీలులేకుండుటచేతను భగవంతు డొక పుష్పమునందుండు స్త్రీపురుషాంగము లేకకాలమున పక్వము గాకుండునట్లును కేసరములకంటె కీలము పొడవుగా పెరిగియుండునట్లును (ఆత్మసంపర్కము కాకుండునట్లును వేఱువేఱు పుష్పములందలి స్థూలసూక్ష్మబీజములకు సంబంధము కీటకాదులచే కలుగునట్లు పరసంపర్కము) జేసియున్నాడు.

మనలో కొందఱు బుద్ధివిశేషముగలవారమని గర్వించి పూర్వులు విధించిననియమముల నతిక్రమించి మేనమామకుమారితలను, మేనత్తకూతుండ్రను, యక్కచెల్లెండ్రపిల్లలను, పినతండ్రి, పెదతండ్రిబిడ్డలను (మహమ్మదీయులలో నీయాచారముగలదు) వివాహ మొనర్చుచున్నారు. మఱియు పరిపూర్ణతనొందని యవయవములు గలపిల్లలకు గర్భాధానము నేర్పఱచుచున్నారు.

అట్టిస్త్రీపురుషులకు రక్త మొక్కవిధమైనదగుటచే పరస్పరాకర్షణశక్తి లేనిదై యుండును. కాబట్టి వారలు దాంపత్యసుఖమును గాని సంతానమును గాని పొందక విచారించుచుందురు. సంతానమొందినను సత్సంతానముగానందున కొందఱు దుఃఖించుచుందురు. ప్రసవసమయమున కొందఱు మృత్యువువాత పడుచుందురు.

ఈ విషయములో మనుష్యులకంటె వృక్షకోటియె భగవదాజ్ఞ ననుసరించి సత్సంతానము నొందుచున్నదని చెప్పవచ్చును.

వలసపోవుట

మనుష్యులలో కుటుంబము అభివృద్ధినొందినకొలఁది జీవనోపాధికొఱకు వేఱువేఱు స్థలములకు బోయి ప్రత్యేకముగా నుండునట్లు వృక్షకోటికూడ తమసంతానము తమదగ్గఱనే యున్నయెడల జీవనోపాధి కవకాశముగా నుండదని విత్తనములను వ్యాపింపజేయుచున్నవి. ఇట్టివ్యాప్తి మనుష్యులు, జంతువులు, పక్షులవలనను, వాయువుచేతను, నీటిప్రవాహసహాయమున జరుగుచుండును.

ముగింపు

వృక్షకోటియందుగల ఈవిచిత్రసృష్టివిధానమును దెలిసికొని పరమేశ్వరలీలావిలాసమును వేనోళ్ల శ్లాఘించి సాధ్యమగునంతవఱకు వృక్షకోటికి హానిచేయకుందురని పాఠకులను హెచ్చరించుచు విరమించుచున్నాఁడను.

పరిశీలనచే అధికాంశముల నెఱిగించువారికి కృతజ్ఞుడ నయ్యెదను.

అమృతాంజనము

వాయునొప్పులకు వజ్రాయుధము

వంచభాషచీటి చూచి కొనిన మోసము గలుగదు

చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 మాత్రమే అన్ని షాపులలోను దొరకును.

బొంబాయి అమృతాంజనండిపో మదరాసు

The Flag Procession, Cocanada



“జెండా” ఊరేగింపు, కాకినాడ

The Gandhi Nagar, Cocanada



గాంధీనగరము, కాకినాడ

The Main Entrance to the Congress Pandal, Cocanada


THE 38th
INDIAN NATIONAL CONGRESS
COCANADA

3౮-వ జాతీయమహాసభ - సింహద్వారము, కాకినాడ

౩౮-వ దేశీయమహాజన సభ — కాకినాడ

ఆహ్వానసంఘాధ్యక్షులు లగు కొండ - వెంకటప్పయ్య పంతులుగారి స్వాగతోపన్యాసము

శ్లో. నిత్యం నిరావృతి నిజానుభవైకమాన మానం దధామ జగదంకురబీజ మేకమ్
దిగ్దేశకాలకలనాదిసమస్తహస్త మర్దానహం దిశతు శర్మ మహా న్మహో వః.

శ్లో. యథాతథాపి యః పూజ్యో యత్రతత్రాపి యోఽర్చితః
యోఽపివా సోఽపివా యోఽసౌ దేవ స్తస్మై నమోఽస్తుతే.

ఆర్యులారా, ప్రతినిధు లగు సోదరసోదరీమణులారా!

ఆంధ్రదేశీయుల పక్షమున తమ కెల్లరకు హృదయపూర్వక మగు స్వాగత మొసంగుచున్నాను.

ఈ దినము ఆంధ్రదేశచారిత్రమునం దద్వితీయముగ పరిగణింప దగినది. భారతదేశ స్వాతంత్ర్యసంపాదనాబద్ధకంకణులును, త్యాగమూర్తులు నగు తమకు, సన్మానసత్కారము లొసంగెడి మహాభాగ్యము ఆంధ్రదేశమునకు నేటికి లభించినది.

ప్రసిద్ధమగు ప్రాచీనభారతవర్ష యితిహాసమునందు ఒకకాలమున ఆంధ్రులు ప్రధానస్థానము వహించి, తచ్చారిత్రమునకు వన్నె దెచ్చిరి. క్రీస్తుశకమునకు సమారమి మున్నూరు సంవత్సరములకు పూర్వమే కృష్ణాతీరమున (ధరణికోట) ధాన్యకటకమును రాజధానిగా జేసికొని పూర్వపశ్చిమసముద్రతీరముల రెంటిమధ్య నున్న రాష్ట్రము నంతయు పరిపాలనము చేయుచు క్రమక్రమమున తమరాజ్యమును ఉత్తరహిందూస్థానమున వ్యాపింపజేసి మగధదేశము నాక్రమించి సామ్రాజ్యమును స్థాపన గావించి పాటలీపుత్రమునందు నన్నూరు సంవత్సరములు రాజ్యపాలన నడిపించిరి. మఱియును లోకప్రసిద్ధము లగు తక్షశిల నలంద మొదలగు విశ్వవిద్యాలయములవలెనే ప్రఖ్యాతమైన విశ్వవిద్యాలయమును ధాన్యకటకమునందే ప్రతిష్ఠాపనజేసిరి. ఇచ్చటి బౌద్ధస్తూపము చిత్రవిద్యావైపుణ్యమునం దనన్యమగుటచేత అందలి ప్రధానశిలాచిత్రములు లండనుపట్టణమునందలి ప్రశస్తవస్తుప్రదర్శనశాలకు గొనిపోబడి యున్నవి.

తురుష్కరాజ్య ప్రాబల్యకాలమునందు సహితము ఆంధ్రులు విజయనగరసామ్రాజ్యమును స్థాపించి, చిరకాలము భారతీయ నాగరికతను పోషించిరి. ఆంధ్రమండలములు ఆంగ్లేయప్రభుత్వమునందు జేరిన పిదప, ప్రజాభ్యుదయము లెక్కింపబడక, ఆంధ్రులు అన్యభాషాప్రజలతో కలుపబడి పరిపాలింపబడుటచే, ఆంధ్రవ్యక్తిత్వము బొత్తిగా మఱుగుపడిపోయెను. కాని వంగరాష్ట్ర విభజన కాలమున, అఖిల భారతదేశమునందు వ్యాపించిన జాతీయోద్యమప్రభావముచే, మేల్కాంచి, జాతీయాశయముల దేశమున వ్యాపింపజేయుటయే గాక, జాతీయతను దృఢపఱుప, భారతదేశమునందు భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణమునకై యను "ఆంధ్రోద్యమము" కొనసాగించిరి. దేశీయమహాసభవారిచే ఆసూత్ర మంగీకరింపబడుటకై, ప్రయత్నము గావించి, ఆంధ్రదేశమును ప్రత్యేక రాష్ట్రముగ పరిగణింపవలెనని కోరిరి. ఆ ప్రయత్నమందు కీర్తిశేషు లగు లోకమాన్య తిలకుమహాపురుషు డొనర్చిన సహాయము కృతజ్ఞతాపూర్వకముగ స్మరింపదగినది. ఆ ప్రయత్నము వలన కాంగ్రెసు వ్యవహారములందు, ఆంధ్రదేశము ప్రత్యేకరాష్ట్రముగ నంగీకరింపబడెను. అప్పటినుండియు ఆంధ్రుల ప్రత్యేకవ్యక్తిత్వము ప్రకటించుటకు కొంత యవకాశము కలిగినది. తర్వాత, అసహాయోద్యమ ప్రారంభమునందే విశాలహృదయమును, దూరదృష్టి గల గాంధీమహాత్ముడు భాషాప్రయుక్తరాష్ట్ర సూత్రమును స్వరాజ్యప్రాప్తికి ప్రధానసోపానముగ గ్రహించి, భి.వ. ననుసరించి రాష్ట్రవిభాగము గావించి, ఆయారాష్ట్రముల ప్రత్యేకవ్యక్తిప్రాబల్యమున కవకాశము కలిగించెను. అట్లు చేయుట అన్ని రాష్ట్రములవారును భారతజాతీయతాభివృద్ధికి తమ తమ వ్యక్తిప్రాబల్యము ననుసరించి యథాశక్తి దోహదము గావించిరి. దానిం బట్టియే నేడు ఆంధ్రదేశమునకు, తోడిరాష్ట్రములవారి నందఱి నాహ్వానము కావించి, సన్మానించు భాగ్య మబ్బినది.

ఆంధ్రదేశమునందు ఈగోదావరిమండలము సుప్రసిద్ధమైనది. ఈ మండలము గోదావరీజలములచేత పావనమై, రసవంతమై, ధనధాన్యసమృద్ధిచేత నొప్పారుచున్నది. ఆంధ్రచాళుక్యవంశ రాజులలో యశోవంతుడును, ఆంధ్రభాషాపోషకుడు నగు రాజరాజనరేంద్రుడు ఇక్కడకు సమీపముననున్న రాజమహేంద్రవరమును రాజధానిగా జేసికొని, ఈదేశమును పాలన చేయుచుండెను. ఆంధ్రకవిపుంగవుడును, ఆంధ్ర మహాభారతకర్తయు నగు నన్నయభట్టారకుడు రాజరాజనరేంద్రునికే ఆగ్రంథము నంకితము జేసెను. అటుపిమ్మట పలువురు రాజవరులు, కవిశ్రేష్ఠులు, మహావిద్వాంసులు, వేదవేదాంగకోవిదులు తమతమ చారిత్రములవలన ఈ మండలమునకు వన్నె దెచ్చిరి. మఱియు సంఘసంస్కర్త, వివేకవర్ధనీ పత్రికాసంపాదకులు, కవీశ్వరుడు నై అనేకములగు ఆంధ్రగ్రంథములు రచించి, ఆంధ్రవాఙ్మయము నభివృద్ధి జేయుటయేగాక ప్రకృతమున ఆంధ్రదేశమున వెంపొందియున్న పారహితైక జీవితాశయముల నంకురింపజేసిన కందుకూరి వీరేశలింగకవి ఆ

రాజమహేంద్రవరమునందే తన జీవితమునంతయు గడపెను. ఇప్పటికిని ఈ మండలము ఐశ్వర్యమునందువలె విద్యాసంపదలందును సహితము వన్నె గాంచియేయున్నది. ఇట్టి మండలమున ఆంధ్రదేశమునంతకును పుర రాజ మని చెప్పదగిన కాకినాడపట్టణమున అపూర్వమగు ఈ మహాసభను సాగించుట ఈ మండలగౌరవమునకు తగియే యున్నది. ఇందుగూర్చి ఈ మండలవాసుల - అందు ముఖ్యముగ ఈ పురవాసుల యుత్సాహము గణనాతీతము.

ఈ మహాసభాసమావేశభారమును వహించుట మా కిది ప్రథమమగుటచేతను, ఇంతవరకు పేర్గాంచిన కలకత్తా, బొంబాయి మున్నగు రాజధాని పట్టణములందువలె సౌకర్యములు సమకూర్చుట మాకు సాధ్యము కాకపోయినను హృదయపూర్వకముగ ఆదరణ నొసంగుటయందు దేనికిని వెనుదీయువారము కామని వక్కాణింప సాహసించుచున్నాను. కావున సత్కారవిధులందు మావలన కలుగు లోపముల సహించి, దయతో మన్నింప వేడుచున్నాను

ఈమహాసభ ఎంతవైభవముతో సమావేశమైనను లోకపూజ్యుడును, ఉత్కృష్టభారతీయుడును అసహాయోద్యమసారథియు నగు గాంధిమహాత్ము డిచ్చటలేమి కొరంతదీర్చుట యసాధ్యము. భరతఖండమును దాస్యమునుండి విముక్తిజేయుటకై, ఇదివర కెన్నడును కని విని అసహాయోద్యమమున నిరుపమానమగు అహింసాతత్త్వముతోడ సంధించి, ముప్పదియాఱు సంవత్సరముల కాలమునుండి దేశీయమహాసభా ప్రయత్నములు సాధింపజాలని యాందోళనము కొనసాగించి, ఆసేతుహిమాచలము దేశమందంతట స్వారాజ్యకాంక్షను ప్రజ్వలింపజేసిన మహాశయుడు, ఇపుడు ఎఱవాడ చెఱసాలయందు బద్ధుడైయుండుట మన యసహాయతను ప్రకటించుచున్నది.

1921 వ సంవత్సరమున, ఆయన గావించిన యుపదేశము శిరసావహించి, పలువురు దేశనాయకులు ఆయనతోడ నడచుచు ఉద్యమము సాగించిరి. ఉద్యమము సముచితముగ ప్రయోగించినయెడ జయము చేకూరునని బాలురకు సయితము తేటపడునంతటి స్పష్టమైన దగుటచేత, అనుకొనినట్లు జయము సమకూడకపోవుట అనుష్ఠానయుతమే కాని, సిద్ధాంతలోపము గాదని యొప్పుకొనక తప్పదు. గాంధిమహాత్ముడు ప్రజోత్సాహము గమనించి, స్వారాజ్యము సంవత్సరములోపల సాధ్యమగు నని వక్కాణించి యుండిరి. అది నేడు దూరమైపోవుటకు ప్రజలలో పట్టుదలయు, దీక్షయు, ఉద్యమతత్త్వగత్త్వమును లేకపోవుటయే కారణము.

గాంధీమహాత్ముడు కారాగృహబద్ధుడైనపిదప మహోద్యమము మొక్కపోయినది. ప్రముఖులలో తర్కములు బయలువెడలినవి. కొందఱు శాసనసభాప్రవేశము గావించి, ప్రతిష్టంభములు చేయుట కర్తవ్యమని వాదింప మొదలిడిరి. మఱికొందఱు దానికి ప్రతిఘటించి, పూర్వమువలెనే యుద్యమము సాగించి శాసనోల్లంఘనమునకు ప్రయత్నములు చేయవలయునని పట్టుబట్టిరి. ఇట్లు రెండుసంవత్సరముల కాలము వాదప్రతివాదములతో వ్యర్థమయ్యెను. ఎట్టులో ఢిల్లీపట్టణమున, శాసనసభాప్రవేశాభిమానుల కెడమిచ్చుచు, అసహాయోద్యమమందలి విశ్వాసమును మరల ప్రకటించి, నిర్మాణకార్యక్రమమునకు కంకణబద్ధులై గడంగవలయునని తీర్మానము గావించుటయ్యెను. కాని మొత్తమునకు శాసనసభల యెన్నికల యావేశమున మరి యే యితర పనులు సాగించుట కవకాశము కానిపింపదయ్యెను. శాసనసభాప్రవేశమున కెడమిచ్చుటతోడనే ప్రజాదృష్టి శాసనసభలపై ప్రసరించెను.

ఇప్పటికి శాసనసభల యెన్నిక లన్నిప్రాంతములను ముగిసినవి. ముందు జరుగవలసిన కార్యమును గూర్చి మరల తర్కములు ప్రారంభమైనవి. శాసనసభాప్రవేశయత్నము సాగినంతవరకు జయప్రదముగ నున్నదని స్వరాజ్యపక్షమువారు సంతసించి, ముందు శాసనసభలలోని కార్యక్రమమును ఈ మహాసభలో నిర్ణయించుకొని, ముందు నడువవలయునను అభిలాషలు సూచించుచున్నారు. శాసనసభల కిష్టమైనవారు పోవచ్చు నన్నంతమాత్రమునసే, ఇదివరకు ఉద్యమమునందు విశ్వాసము లేనివారు కొందఱు, స్వరాజ్యపక్షమువార మని పేరిడికొని తక్కిన కార్యక్రమమును నిరసించి, కొన్నిచోట్ల ప్రతిహాతముగ సహితము పనులు గావించుచుండుటచేత, మరల బహిష్కారత్రయమూలకమగు అసహాయోద్యమమును సంపూర్ణముగ నవలంబింతుమని తీర్మానించుట యావశ్యకమని తక్కినవా రభిప్రాయపడుచున్నారు. ఢిల్లీసభలో, శాసనసభాప్రవేశమున కెడమిచ్చుట మాత్రమే గాని, తక్కిన కార్యక్రమ మంతయు సంపూర్ణవిశ్వాసముతోడ నెఱవేర్పవలయుననియే, తీర్మానము గావింపబడినది. అందులకు భిన్నముగా కొందఱు నడచుచుండుట మిక్కిలి శోచనీయము.

దేశవిముక్తికి అసహాయోద్యమమే శరణ్య మని యింతవరకు నమ్మి పనిజేయుటయ్యెను. చేసినదానికి ఫలము చేకూరలేదని యసంతృప్తితోడ నుద్యమమునే త్యజించుట మిక్కిలి యయుక్తము. ఇది యిరుపక్షములవా రంగీకరించునదియే. కాని యుద్యమమును సంస్కరింపవలయు నను అభిప్రాయము గలవారు కొందఱు, ఉన్నదియున్నట్లే సాగింపవలయు ననువారు కొందఱు నుండుటచేత, కర్తవ్యము నిర్ణయము గాక, కార్యసాధన కడ్డుగలుగుచున్నది. శాసనసభాప్రవేశ కార్య మింతటితోడ తీరినది గాన, దాని జోక్యము మాని తక్కిన కార్యక్రమమును ఉభయపక్షములవా రేకముఖమున సాగించుట యుక్తము. ఢిల్లీలో నిర్ణయమైన దిదియే. శాసనసభలలో సభ్యులుగ జేరినవారు వారికి తోచినమార్గమున, ఆ సభా కార్యములను గుణించి, వారిలో వారు నిర్ణయించుకొనెదరు గాక! మరల ఈ సభ వారికి ఆ జోక్యము కలిగింపకుండుట యుచితము. లేకున్న వాదప్రతివాదములు ప్రబలి, మరల కార్యక్రమము నిలిచిపోవుటకు కారణము కలుగును.

మరియును, బహిష్కారత్రయమును పునరుజ్జీవితము గావింపవలయునా? సంస్కరింపవలయునా? లేక త్యజింపవలయునా? యను సమస్య పలువురచే చర్చింపబడుచున్నది. అసహాయోద్యమమునందలి ఈభాగము, దేశమునందు అనుష్ఠానమున వెనుకబడినదగుటచేత, నామమాత్రముగ నున్నందువలన జనులలో నుద్యమముపట్ల గౌరవము నశింప

చున్న దని కొందఱ అభిప్రాయపడుచున్నారు. ఈవిషయమున వలసినంత సానుభూతి ప్రజలు చూపలేదనుట నిశ్చయమే గాని, సంఖ్యయందల్పములైనను, మహాప్రబలము లైన అనుష్ఠానదృష్టాంతము లుండుటచేత నవి యుద్యమగౌరవమును కాపాడుటయే గాక ప్రజలయం దుత్సాహము సహితము పూరింప సమర్థములై యున్నవి. భారత దేశనాయకులలో సుప్రసిద్ధు లగు పండిత మోతీలాలు నెహ్రూ, దేశబంధుదాసు మొదలగు వారివలెనే, ౧౯౨౧ వ సంవత్సరమున పలువురు వృత్తిత్యాగము గావించి జీవితసౌఖ్యముల నిరసించి, శ్రీ గాంధీ మహాత్ముని సందేశమునే యాదల నిడికొని దేశముక్తికై పాటుపడుటకు సంసిద్ధులైనవారనేకులు కుగ్రామప్రాంతములలో సైత ముండిరి. ఇప్పటికిని అనేకులు కలరు. కొలదిమందియైన అట్టి అనుష్ఠానసంపన్నులుండుట అవసరము. వారివలన ముందెప్పటికైనను మరల నుద్యమము తీవ్రరూపము ధరించుట కవకాశము కలుగును. ఎప్పటికైన, ముప్పదికోట్ల ప్రజలును గాంధీతత్త్వావలంబకు లగుట యసంభవము.

బహిష్కారత్రయమును విసర్జించినపిదప, అసహాయోద్యమము అడుగూడిన పాత్రమే యగును. కాని బహిష్కారత్రయమును ప్రజలు బాగుగా నవలంబింపలేదు. కాన వదలివేయవలయు ననుటయు క్రమముగాదు. ఏదియోయొక్క సంవత్సరముపాటు ఏకొందిమందియో సాగించిన బహిష్కారత్రయమూలక మగు అసహాయోద్యమప్రయత్న ప్రభుత్వమును దద్దరిల్ల జేసినది, నూటయేబది సంవత్సరములనుండి వేయబడిన ఆంగ్లేయ ప్రభుత్వపునాదులు గడగడ వడంకసాగినవి. భూగర్భమునకు సయితము వేళ్లుప్రాకిన ఈప్రభుత్వమహావృక్షము మహోద్యమప్రవాహముచేత నల్లలనాడినది. ఆ యాందోళన ప్రభావమును మఱచు టెట్లు? ఎందఱో వృత్తులవదలి, ఎందఱో చెఱసాలల కేగి, ఎన్నియో శ్రమల కోర్చి, ఎంతయో ద్రవ్యము వ్యయపెట్టి, ఎన్నియో ప్రాగల్భ్యములు పలికి ఇప్పుడు వెనుకబడుట వెట్టితనము గాదా? పుణ్యశ్లోకుడు లోకవిఖ్యాతుడు నగు శ్రీ. గాంధీమహాత్ముడు చెఱసాలయం దుండగనే, మనమిట్లు ప్రవర్తించుట సంతాపకరమగు విషయము.

మరియు, అసహాయోద్యమకర్త యగు గాంధీమహాత్ముని యశస్సు దశదిశలను వ్యాపించినది. ఆయన బోధించిన అసహాయోద్యమతత్త్వము పరదేశవాసులలో ప్రముఖులు కొందఱు శ్లాఘించినారు. యుద్ధములుచేసి, రక్తపాతము గావించి, హింసామూలకముగ రాజ్యసత్త్వములకై ఘోరముగ పోరాడిన పాశ్చాత్యులలో సైతము, ఈ అహింసాతత్త్వమును సంపూర్ణముగను, అసహాయవాదమును భాగికముగను అనుష్ఠేయ మను సంకల్పముల పురికొల్పినది. మనసోదరులు, రణశూరులు, భారతవీరులు నగు అకాలీలు మన మితవాదసోదరులకు సంశయాస్పదముగ గన్పట్టిన దౌర్జన్యరహిత మగు అసహాయోద్యమ సత్యమును ప్రకటితము గావించిన శాంతిమూర్తులు, మరల ఆ మార్గముననే, తమహక్కుల గాపాడుకొనుటకై ప్రభుత్వముతో శాంతిసమరమునందు ఈ ముహూర్తముననే డీకొనుచున్నారు. ఇట్టి సమయమున ఉద్యమము నశించినదని చెప్పవచ్చునా? అట్లు చెప్పుట ప్రతిపక్షుల సాంప్రదాయము. అసహాయోద్యమమునకు సమాధికట్టి, దానిపైన శిలాశాసనము చెక్కించుకాలము వచ్చినదని రష్ బ్రూకు విలియంస్ ఇప్పటికి షుమారు రెండు సంవత్సరముల క్రిందటనే వ్రాసియుండెను గాని, యిది కేవలము పైకి చెప్పెడి మాటయే. ఉద్యమ మింకను బ్రతికి యున్నదని ప్రభుత్వమువారు నమ్ముచునే యున్నారనియు, దాని నణచివేయుటకు నిదురలేకుండ నిరంతరము చింతామగ్నులై యున్నారనియు, స్పష్టమగుచున్నది. ఉద్యమము తాత్కాలికముగ నిద్రాణము జెందియున్నంత మాత్రమున, అంతరించినదని యూహించుటపొరబాటు. నాయకులలో దృఢనిశ్చయమును, ఏకభావమును చిగురెత్తినయెడల ప్రజలలో నుద్యమోత్సాహము పొదలుట కారంభించును. అసహాయోద్యమ గభీరనాదమును పాంచజన్యమున పూరించి బ్రహ్మాండము నింప గలిగిన మహానాయకుడు మరల కనబడినయెడల మాలమాలల నుండి సహితము ప్రజలు ఇప్పటికిని వేలకొలదిగ వెంబడించెదరు.

కావున నిరాశచెందక శంకలు మాని రెండుపక్షములవారును దేశమున ప్రబోధము మొదలిడి, అసహాయోద్యమాందోళనమునకు పునాది యగు నిర్మాణకార్యక్రమమునందు సర్వప్రయత్నములను ప్రకృతము కేంద్రీకరింప జేయవలయును.

నిర్మాణకార్యక్రమము

స్వరాజ్యపక్షమువారు శాసనసభలపై మాత్రమే లక్ష్యముంచక నిర్మాణకార్యక్రమమునందు దృష్టి నిలిపి సంపూర్ణవిశ్వాసముతో పనిచేయుదురుగాక! వివిధాభిప్రాయములు నాయకులలో నున్నంత కాలము కార్యసాధన కడ్డుపాట్లనేకములు కల్గుచునే యుండును. నిర్మాణ కార్యక్రమ విషయమున, నాయకులును ప్రజలును ఏవిధమగు భిన్నాశయముల కెడమీయక, 1921-వ సంవత్సరమున గాంధీమహాత్ముని నాయకత్వముక్రింద నడచినరీతిని ఐకమత్యముతో తీవ్రముగ పనులు సాగింపవలయును. ప్రజాహృదయము సంపూర్ణముగ నాకర్షింపగల మహానాయకుడు గాంధీమహాత్ముడు తప్ప మరియొక్కరు లేరనుట నిశ్చయమైనను, దేశమునందు మరికొందఱు ప్రజ్ఞావంతులును, త్యాగస్వరూపులు నగు నాయకులు కలరు. వారు ఐకకంఠ్యమున శాసించిన మార్గమున దేశము నడచుటకు సంసిద్ధమైయుండు ననుటకును సందియము లేదు. ఒక్క శాసనసభావిషయమై కొందఱకు భిన్నాభిప్రాయములుండిన నుండుగాక! అసహాయోద్యమమునందు వారందఱు నిడు నమ్మకము వెల్లడించు దీక్షాపరులై, తదనుసారమగు కార్యక్రమమున ముందంజ వేసినయెడల, అడుగుదప్పక వారు నడచినత్రోవను నడచుటకు వేనవేలు ప్రజలు నడుముగట్టికొని యున్నారని చెప్పుట యత్యుక్తిగాదు.

నిర్మాణకార్యక్రమము నెఱవేరుటకు ఉత్సాహపూర్వక మగు ఏదియో యొకకారణ ముండినగాని సాధ్యముగాదని కొందఱి యభిప్రాయము. స్వరాజ్యకాంక్షకంటె ఉత్సాహప్రేరకమగు కారణము నిర్ణయించుట శక్యముగాదు. స్వరాజ్యమే భారతవర్ష మిప్పుడు కాం

క్షీంచుచున్నది. ఇదివఱకెట్లున్నను ఇప్పుడు రాజకీయశాఖలవారందఱును స్వరాజ్యసంపాదన అత్యంతావశ్యకమని గట్టిగ వక్కాణించుచున్నారు. ఈ సమయమున భారతజాతిని లోకమున పరిగణించువారు లేరు. భారతీయుల నితరదేశములలో నుండనీయక, కష్టములను అవమానములను కల్పించుచున్నారు. మన యిప్పటి పరిపాలనకర్తలు, ఆంగ్లేయ పరిపాలనకర్తలైనను తమవశములో నున్న రాజ్యములలో సహితము భారతీయుల గౌరవస్వత్త్వముల కాపాడుటలేదు. కెనియాలోని భారతీయులనుగూర్చి, బ్రిటిష్ పార్లమెంటువారొనర్చిన తీర్మానము అన్యాయముగ వారి స్వత్త్వములను నిరసించుటయే గాక, భారతలోకమునంతయు నవమానితము జేసినది. ఆ తీర్పును పునర్విమర్శింపవలెనని మన మితవాదనాయకు లొనర్చిన ప్రయత్నములు వ్యర్థము లయ్యెను. ఆ సందర్భమున అధినివేశములమంత్రు లొనర్చిన ప్రసంగములవలన మనకు స్వరాజ్యము లభించువరకును శ్వేతజాతులతోడ సమాన స్వత్త్వముల కర్హత యంగీకరింపబడదని స్పష్టమైనది. ఇంటగెలిచి, రచ్చగెలువుమన్నట్లు మనదేశమున మనకు స్వరాజ్యము లేనంతవరకు మన మాటలు పాటించువా రుండరు. ఒకజాతికి లోబడినవారు స్వతంత్రులగు పరజాతులతో సఖ్యత నొడగూర్చుకొను టెట్లు? సమానత్వము బడయు టెట్లు! కేవలము మన ఆత్మగౌరవము కాపాడుకొనుటకైనను స్వరాజ్యమే సాధనము, సర్వానర్థములను బాపుటకును స్వరాజ్యమే సాధనము. మరియును ప్రభుత్వమువారు ప్రజాభిప్రాయముల సరకుగొనక, మితవాదులనుగాని, జాతీయవాదులగాని, యొక్కరీతిని మన్నించుచు, నానాటికి నిరంకుశత్వము ఎక్కుడైనందున ప్రభుత్వవిధానము ప్రజలకు దుర్భరమగుచున్నది. మీదుమిక్కిలి వారి లోపముల నిర్భయముగ నెన్నినప్పుడు సంస్కరణశాసనము రద్దుజేయుదుమని బెదరించుచున్నారు. సంస్కరణశాసనము నిష్ప్రయోజనమని మొదటినుండియు నుద్ఘోషించుచుండుటచేతను, మితవాదులు మొదలగు వారిని మనలనుండి విడదీయుశాసనమే గావున దానిని మరల ఉపసంహారము గావించుటకంటె నుత్కృష్టమైన కార్యము లేదని మనము సంతసించెదము. ఇప్పటి కన్ని రాజకీయశాఖలవారికిని తెలియవచ్చినందున, స్వరాజ్యము సత్వరముగ సంపాదించుట యావశ్యకమని అందఱు నుడువుచున్నారు. స్వరాజ్యకాంక్ష మనమనస్సుల దృఢముగ నాటుకొని ప్రతిరక్తనాళమునందు ప్రవహించి, హృదయకోశము నావరించి సర్వాంగములందు జాజ్వల్యమానమగు ఉద్రేకము గల్గించుటచేత, అందుకొఱకు జేయు సర్వప్రయత్నములకు ఉత్సాహము కల్పించును. తాత్కాలికావేశములు నిజమైన ఫలసాధకములు కానేరవు. నిండు యోజనపై కార్యక్రమము నిర్ణయించుకొని, శాంతమనస్కులై కార్యమునకు గడంగుట కార్యసాధకుల కర్తవ్యము.

నిర్మాణకార్యక్రమమునందు ఈ సమయమున మిక్కిలి కఠిన సమస్యగా నేర్పడిన హిందూమహమ్మదీయసఖ్యతావిషయమును మున్ముందు పరిష్కరింపవలసియున్నది. అది లేనిదే స్వరాజ్యప్రాప్తియసంభవమగుటచేత అన్ని కార్యములు కట్టిపెట్టియైనను, అట్టిసఖ్యత నొడగూర్చుటకు సర్వప్రయత్నము లొనర్చుట యావశ్యకము. ఈసమయమున ఉత్తరహిందూస్థానమున మిక్కిలి క్లిష్టమై, మహావిపత్తులకు గారణమగుచున్నది. ఈ కలహకారకులు ఘోరదుష్కార్యముల నొనర్చి మతధర్మము పేరిట స్వధర్మములను త్యజించుచున్నారు. ఇట్టి మతదురభిమానమును నాయకు లగువారు మహాపాతకమని ఖండించి, అట్టిభావముల నిర్మూలము గావించిననేగాని ఈ విపత్తుల వారించుటకు శక్యము గాదు. మత విషయకము లగు ఆచారములయెడ, అన్యోన్యగౌరవము సహనము లేకపోవుటచేత, ఈ కలహములు సామాన్యముగ బయల్పడుచున్నను, ఆర్థికాదికము లగు కారణాంతరములు సహితము అచ్చటచ్చట కలవని యూహింపవచ్చును. ఇట్టి కారణముల సంపూర్ణముగ, నిష్పక్షపాతముగ విమర్శ గావించి, వానిని తొలగించుటకు తగిన ప్రయత్నములను వెంటనే చేయుట యవసరము. దేశమునందు పేర్గాంచిన నాయకులు పలుకుబడి గలిగిన స్థానిక నాయకులతో సంప్రతించి, ఆయాస్థానికములగు పరిస్థితులను చక్కబెట్టుటకు దృఢప్రయత్నముల గావింపవలయును. ఈ సందర్భమున అజ్మీరులో డాక్టరు సయ్యద్ మామూదు మొదలగు నాయకులు ఉభయసంఘములలో సఖ్యత నొడగూర్చుటకు జేసిన ప్రయత్నములు శ్లాఘ్యములు. మరియును ఉభయసంఘములవారును ఒండొరుల స్వత్త్వముల నిరసింపక, ఐక్యముతో ప్రవర్తించునట్లు ఆయాసంఘనాయకులు తమ తమ సంఘములలో గాఢమగు ప్రబోధము గావించి, దిట్టమగు కట్టుబాట్లను గావించుట కర్తవ్యము. మహమ్మదీయులము హిందువులము, క్రైస్తవులము, పార్శీలము అను ప్రత్యేక సంఘభావముకంటె మన మెల్లము భారతీయులము అను విశాలభావము ప్రజలయందు వ్యాపింప జేయుట మిక్కిలి యావశ్యకము. కాని ప్రత్యేకసంఘములలో, ఆయా సంఘ నాయకులు తగు సంబంధముల కల్పించుకొని, వారి ముఖ్య సంస్థలయందన్నిటను పాల్గొనుచుండిననేగాని అట్టి ప్రబోధము గావించుట కవకాశముండదు. అంటియునంటక దూరదూరముగనుండు నాయకులు వారెంత గొప్పగొప్పవారైనను వారియందు జనులకు లక్ష్యముండుట సాధ్యపడదు. ఖిలాఫతునందు మహమ్మదీయనాయకు లెట్టి శ్రద్ధవహించుచున్నారో, హైందవనాయకులు హైందవసంస్థలయం దట్టి శ్రద్ధనే వహించి, వానిని యుక్తమార్గముల నిర్వహింపనియెడల నిపుడు గల్గియున్న దుస్థితుల దొలగించుట దుష్కరము. జాతీయసమాఖ్య నివేదించుట కేర్పడిన ఉపసంఘము, వారి నివేదికయందు ఈసమస్యనుగూర్చి తగిన యేర్పాట్లు సూచించెదరని నమ్ముచున్నాను. ఈసభవారు వానిని విమర్శించి, తగినమార్పులతో నంగీకరింతురు గాక! కాని సూచనలెంత యుత్కృష్టము లైనవియైనను కార్యాచరణమువలన గాని అవి సాఫల్యముగావు. కాన నాయకులందఱు ఇందువిషయమున దృఢప్రయత్నముల గావించి, ఉభయసంఘములకును సఖ్యత దేశమునందంతట పెంపొందింతురు గాక!

వివిధప్రాంతములవారి సంయోగమునకును, జాత్యైక్యత బలపఱచుటకును సామాన్యభాష యవసరమన్న విషయ మెల్లరంగీకరించినదే. ఇట్టి భాష హిందీయేయని యందఱంగీకరించియున్నారు. కాని కాంగ్రెసు కార్యము లాభాషామూలకముగ సాగింపవలయునని తేల

చున్నది. ఇందువలన, హిందీ తెలియనివారు అన్యప్రాంతీయులతో చక్కగ వ్యవహరించుటకును కాంగ్రెసుకార్యములందు పాల్గొనుటకును, ఆ భాషను సత్వరము నేర్చుకొనవలయుననుట చెప్పకయే యూహింప దగియున్నది.

నిర్మాణకార్యక్రమమునందలి తక్కిన యంశములలో అస్పృశ్యతానివారణయు ఖద్దరు నిర్మాణమును అత్యంతావశ్యకము లైనవి.

ఖద్దరు నిర్మాణ మన్నిటిలోను సుకరమైనదైనను దానియందు తగినట్లు వ్యాపకము చేయలేకపోవుట విచిత్రముగ నేయున్నది. ప్రజలలో లక్ష్యము లేకపోవుటయును ఉద్యమము కొంత తగ్గిపోవుటయును దీనికి కారణములు. మరల నుద్యమము ఉత్సాహముతోడ ప్రారంభమైనయెడల, ఈకార్యమును జనులు తీవ్రముగ నెఱవేర్పగలరు. ఖద్దరు వ్యాపకమునకు ఈక్రింద నుదాహరించిన మూడువిషయములు అత్యంతావశ్యకములు.

౧. ప్రతిరైతును తనభూములలో తనకుటుంబమునకు ప్రతిసంవత్సరమునకు కావలసినంతమట్టుకైనను ప్రత్తి పండింపవలయును.

౨. ప్రతి కుటుంబ యజమానియు తనకుటుంబమునకు ప్రతివత్సరమునకు వలసినంత దూది ముందుగ పంటకాలమునందే నిలువ జేసికొనవలయును.

౩. ప్రతియింటను ఒక్కరాట్నమైన నుంచి, దానిమీద తమ కుటుంబమునకు కావలసిననూలు వడుకవలయును.

ఇట్లయిన దేశమున వస్త్రములకు కొఱతయుండదు. కొలదికాలములోనే భరతవర్షమంతయు ఖద్దరువస్త్రమునే ధరింపగలదు. అభ్యాసము జేసినకొలది సన్నవస్త్రములకూడ తయారుజేయుట దుస్సాధ్యముకాదు. కావున సన్నవస్త్రములపై అభిమానము గలవారికి సహితము కొలదికాలములోనే అవి లభ్యమగుటకు సందియ ముండదు. వస్త్రముల ధరల హెచ్చుతగ్గులు ప్రజలను బాధింపజాలవు. విదేశవస్త్రములతోడ పోటీయు నుండబోదు. ఒక ఈ ఖద్దరునిర్మాణకార్యమును దేశము సంపూర్ణముగ నెఱవేర్చినయెడల స్వరాజ్యము సాన్నిధ్యమున నున్నదనియే చెప్పదగును. ఖద్దరునందు విశ్వాసములేనివారింకను దేశమందున్నయెడల సబర్మతీ మహర్షి స్వరూపమును స్మరణకు దెచ్చుకొని, చెఱసాలయందు ప్రవేశించినప్పుడు భారతీయుల కాయన యొసంగిన సందేశమును గమనింపవలయును.

అస్పృశ్యతా నివారణవిషయమున దక్షిణహిందూస్థానమందు పూర్వాచార పరత్వము ఆటంకము కలిగించుచున్నది. తీవ్రాందోళన కలిగించిననే గాని అది జయప్రదము గాజాలదు. ఈ సమస్య తీరనంతవరకును, స్వరాజ్యసిద్ధి దుస్సాధ్యమే.

కాంగ్రెసు సంస్థా నిర్మాణము

కాంగ్రెసు సంఘములనిర్మాణము లేనిది ఎట్టిపనులనైనను సాగించుట యసాధ్యము. పలుచోట్ల ఈ సంఘములు నామమాత్రావశేషముగ నున్నవి. ప్రచారకులకు తగిన సహాయప్రోత్సాహములు లేకపోవుటచే కార్యనిర్వహణము వెనుకబడిపోయినది. గ్రామసంఘములు స్వరాజ్యసౌధమునకు పునాదు లగుటచే, గ్రామసంఘ నిర్మాణముకంటె ప్రధానమగుకార్య మొక్కటుండబోదు. పట్టణవాసులకంటె గ్రామవాసులలో రాజకీయప్రబోధము తీవ్రముగ జరుపవలసియున్నది. ఈ భరతవర్షమునందు పట్టణప్రజలకంటె పల్లెటూళ్లప్రజలే బహుసంఖ్యాకులుగ నున్నారు. వీరియాశయములు, వీరియుత్సాహము వీరి త్యాగము, వీరి పట్టుదలలమీదనే భారతదేశాభ్యుదయ మాధారపడియున్నది. భారతదేశస్వరాజ్యమునకు వారే నిర్మాణకర్తలు. కావున పల్లెటూళ్లలో కాంగ్రెసుకార్యములు విరివిగ సాగించి, ప్రబలము గావింపవలెను. అందుకు ప్రచారకులలో ప్రధానులు కొందఱు పట్టణములందుకంటె గ్రామములలో నివాస మేర్పఱచుకొని కాంగ్రెసు కార్యవిధానమును పల్లెలలో సాగించుట యవసరము. పల్లెటూరి జనులలో మహోద్యమముపట్ల భక్తివిశ్వాసములు ప్రబలి, ఉత్సాహము మహాప్రవాహమువలె పొంగి పొరలినప్పుడు, పాశ్చాత్యవ్యామోహమునందు మునిగియున్న పట్టణవాస్తవ్యులు త్వరలో మేల్కాని, ముందంజ వేయ బ్రయత్నింతురు. మరియును స్వరాజ్యనిధి సమకూర్చుటకు గ్రామములలో తగినంత ప్రబోధము దుస్సాధ్యమగుచున్నది. స్వరాజ్యసంపాదనార్థమై జరుగుచున్న యాందోళనము ఇంచుక దీర్ఘకాలము నడువవలసియుండుటచే, ప్రచారకులకు వలయు ద్రవ్యసముపార్జనకు స్థిరమగు ఏర్పాట్లు కొన్ని ముఖ్యగ్రామములలో నేర్పడవలసియున్నది. దేశీయమహాజనసభా కార్యములు ప్రభుత్వకార్యములవలెనే, సరియైన కట్టుబాటుతో నడపుట యావశ్యకము. అందుకు ధనమును కార్యనిర్వహణదక్షులును కావలయును. వివిధప్రాంతములందు జరుగవలసిన కాంగ్రెసు కార్యములు నడపుటకు బాధ్యతవహింపగలవారు కొందఱను నియమించుట మిక్కిలి యవసరము. వారిలో యావద్భారత కార్యములపట్ల భారము వహించువారు కొందఱు, ఆయారాష్ట్రప్రాంతముల కార్యభారమును వహింపగలవారు మరికొందఱును ఏర్పడవలయును. ఇట్టివారిలో ద్రవ్యసహాయముతోడ నావశ్యకము లేక యుండువారు కొందఱుండినను మరికొందఱకు అట్టిసహాయ మొనర్చిననేగాని వారి జీవయాత్ర గడపుటకు సాధ్యము గాదు. అట్టివారికి వారివారి యవసరము ననుసరించి ద్రవ్యసహాయము చేయుటకు తగినధనము సమకూర్చి, వారలమూలకముగ కార్యక్రమము నడిపింపవలయును. స్వరాజ్యప్రయత్నము కొంతకాలము గాఢముగ అన్నిప్రాంతములలో నడపిననేగాని సాఫల్యమగుటకు అవకాశము కలుగనేరదు. కావున నిట్టి నియామకముల రాబోవు సంవత్సరము మట్టుకైనను అఖిలభారత సంఘమువారు గావించి, అందుకు వలయుధనము సమకూర్చి, సూచనలు రాష్ట్రములవారికి చేయుట కర్తవ్యము. ఆయారాష్ట్రములవారును తమతమ రాష్ట్రములలో జేరిన వివిధ మండలములందును ఇట్టి ఏర్పాటులనే జేయుట యవసరము. ఇట్టి కార్యనిర్వాహకుల నియామకము దేశీయమహాసభా కార్యములలో ప్రధానవిషయముగా అంగీకరించిననేగాని, ఉద్యమమును పటుత్వముతో నడపుటకు సాధ్యముకాదు. ఇన్నిటికిని, ప్రధాననాయకు లగువారు గావించు

త్యాగము ప్రబోధము లొసగువానివలన దేశము మరల నుత్సాహపూరితమై కార్యసాధనకు గడంగవలసియున్నది.

ఈ మహాసభాసమావేశమునకు మౌలానా మహమ్మదాలీగారు అధ్యక్షత వహించుట మనభాగ్యము. వీరు మాతృదేశ సేవాపరతంత్రులగు మహనీయులలో అగ్రగణ్యులు. దేశహితైకదీక్షతో వీరును, వీరి యగ్రజులగు మౌలానా షౌకతాలీగారును, చేసినకృషి జగద్విదితము. మౌలానా మహమ్మదాలీగారు కామ్రేడుపత్రికా సంపాదకులుగ నుండి ప్రభుత్వమువారి యక్రమచర్యల, నిరంకుశ ప్రవర్తనముల నిర్భయముగ ఖండించుచువచ్చినకతన, పెక్కుకష్టములపాలైరి. అసహాయోద్యమ ప్రచారమునందు గాంధీమహాత్ముని యనుయాయులై వీరు చేసిన సేవ, తదుద్యమము కెంతయు ప్రోద్బలము కలిగించెను ప్రభుత్వమువారు వీరిని తిరుగ నిర్బంధించిరి. వీరి విడుదల ప్రజలయం దధికోత్సాహము పుట్టించెను. వీరి రాక దేశమునం దాశాజనకమయ్యెను వీరు కారాగృహము వదలినది మొదలు కాంగ్రెసు కార్యభారము వహించి కాంగ్రెసునందును, ఐకమత్యమును శాంతియు సంస్థాపించుటకు వీరు కృషి సల్పుచున్నారు. హిందూమహమ్మదీయ సఖ్యతావశ్యకమును గూర్చి ప్రబోధించుటకు, వీరును, వీరి జ్యేష్ఠభ్రాతయు, దేశమునందంతట సంచరించుచు, శాంతిసందేశము నిచ్చుచున్నారు. ఈ కాంగ్రెసుమహాసభ యాలోచింపదగిన యంశము లేవియు లేవనియు, ఈ సభకేమియు ప్రత్యేక ఉద్దేశము లేదనియు కొంద అనుచున్నారు కాని, ఈ మహాశయుని నేతృత్వమున, దేశమునందు కాంగ్రెసు కార్యముల భంగపరచి, జాతీయసౌభాగ్యాపేక్షకుల కెల్లరకు దుఃఖజనకమైనవి యగు హిందూ మహమ్మదీయ వైషమ్యముల పారద్రోలి, ఐకమత్యమును సంస్థాపించి, జాతీయోద్యమ ప్రవాహము ననర్గళముగ సాగింపజేయ గల్గితిమేని మన మొక యుత్కృష్ట కార్యమును సాధించినవార మగుదుము.

వీరి తల్లిగారగు బీయమ్మగారి సేవాపరతలను మనము మరువజాలము. వార్ధక్యమందున్నను, దేశమునం దన్నిభాగముల దిరుగుచు, అసహాయోద్యమ సూత్రముల బోధించుచుండిరి. దేశసేవాదీక్షచే వీరు పర్దా పరిత్యజించుట అసహాయోద్యమ చారిత్రమునందు సువర్ణాక్షరముల ప్రస్ఫుటముగ లిఖింపదగిన అసాధారణ ఆత్మత్యాగము. ఇట్టి సతీమతల్లిసుపుత్రులు సభాసమాలోచన కధ్యక్షులుగ నుందురు. వీరిసందేశము ఉద్యమమునందు నూతనోజ్జీవము, నూతనోత్సాహముల పురికొల్పి, ద్విగుణీకృతోత్సాహులజేసి గాంధిమహాత్ముడు మన సాన్నిధ్యమం దుండగ కల్పించిన ఆశల సఫలీకృత మొనర్చునట్లు కార్యాచరణకు మనల బ్రోత్సహింపగలదు.

ఇక మీ కాలము వ్యర్థముచేయక మౌలానా మహమ్మదాలీగారి నధ్యక్షపదవి నలంకరింప బ్రార్థించుచు, మీకెల్లరకు హృదయపూర్వక స్వాగత మొసంగుచున్నాను.

వందేమాతరమ్

మౌలానా మహమ్మదాలీగారి అధ్యక్షోపన్యాసము

మిత్రులారా! సోదర సేవకులారా!

జాతీయ మహాసభ కధ్యక్షత వహించిన మహనీయులందరును, సోదర భారతీయు లేభారతీయున్నకైన నొసంగగల మహోన్నత గౌరవమును తమకు ప్రసాదించినందులకు వందనము లర్పించుట యాచారమైయున్నది. అట్టిపదవి నలంకరించుటకు తమ కర్హత లేదనియు, అంతకు పూర్వ మీపీఠ మధిష్ఠించినవారితో తామెంత మాత్రమును సరిరామనియు చెప్పుటకూడ నాచారమే. ఆపలుకు లాయా యధ్యక్షుల వినయ సౌశీల్యముల ప్రకటించుటంజేసి, కేవలము లాంఛనమాత్రములని చెప్పజనదు. నేనును చర్విత చర్వణముగ నామాటలనే వచించుచు, వానినింకను నిస్సారము లొనర్పబూనుట, నావినయ సంపత్తిమూలమున కాదు. రెండుసంవత్సరముల క్రిందట, నేను చెఱసాలకేగుటకు కొంచెము ముందుగ కొన్ని రాష్ట్రసంఘములు కాంగ్రెసు సభాధ్యక్ష పదవికి నానామమునుకూడ సూచించినవి. అప్పుడు నేనాపదవి నంగీకరింప జాలనని విన్నవించి, నాకు (నానామమును సూచించుట వలన) గల యాశ్చర్యమును కొంతవరకైనను వెల్లడింపగల స్థితియందుంటిని. కాని ఈపర్యాయము విధివశమున నాకట్టియవకాశ మణుమాత్రమును లేక పోయెను. నేనుచెఱసాలనుండి విముక్తినొందిన వెంటనే, ఇచ్చటి సన్మానసంఘము తాము కొలదిదినములలో సమావేశమై నా యెన్నికవిషయమై వివిధరాష్ట్రములును గావించిన తీర్మానములను స్థిరపరుపనుంటిమని నాకు తంతినంపిరి. అట్టితరుణమున నైనను, నాయసంగీకారమును తెలిపియుందును. కాని, ఢిల్లీమహాసభకు కారణభూతములైన పరిస్థితులను బట్టియు, ఆమహాసభలో నేర్పడిన సందర్భములను బట్టియు, నేనీ యధ్యక్షపదవి నంగీకరింప కుండుట యొకింత అధర్మమగు నేమోయని సంశయించితిని.

నేనీపదవి నలంకరింపబూనుట మిగులసాహసకార్యము. నాభయసంశయములకుగల కారణమొకటి మీకెల్లరకును తెలిసియే యుండును. నాకు కాంగ్రెసుతోడి సంబంధము నిన్న మొన్నటిది. నేను కాంగ్రెసుకు మొట్టమొదట ప్రతినిధిగా వచ్చినది 1919-వ సంవత్సరముననే. అప్పుడైనను నేను క్రమపద్ధతిని సభాకార్యములందు పాల్గొనలేదు. ఐరోపా సంగ్రామ కాలమున కడపటి నాలుగు సంవత్సరములను మాసోదరు లిరువురము రాజకీయ నిర్బంధితులమై, అమృతసరసభనాటికి 'బేటూలు' చెఱసాలనుండి విముక్తులమైతిమని తమలో కొందరికి తెలిసియే యుండును. విముక్తినొందినంతనే, ఏకాయెకి, భారతీయరక్తముచే పునీతమైన అమృతసరస్సున కేగితిమి. అప్పటికే కాంగ్రెసుసభ ప్రారంభమయ్యెను. మేము సక్రమముగ ప్రతినిధులమగుటకు వీలులేకపోవుటచే అమృతసరపౌరులు దయాపూర్వకముగ మమ్ము తమ ప్రతినిధులుగ నంగీకరించిరి. మరుసటిసంవత్సరము నాగపుర మహాసభకు మేము క్రమపద్ధ

తిని ప్రతినిధులమై వచ్చితిమి. నేటివరకును అట్లు రాలిగిన దొక్క నాగపురమునకే. నాకుపూర్వ మీ యధ్యక్షపీఠము నధిష్ఠించినవారెల్లరును, తమజీవిత మంతయు కాంగ్రెసు సేవకై ధారవోసిన ధీరులు. కావున కాంగ్రెసు వ్యవహారములందు కేవలము పసిపాపడ నగు నేను, ఈ యప్రతిమాన గౌరవమును నాకొసంగినందులకై కృతజ్ఞతా పూర్వక వందనములర్పించుట లాంఛనమాత్రమెట్లగును ?

ఏమహామహుడు నావలె నిటీవలనే కాంగ్రెసు రంగమున ప్రవేశించియు నాయకాగ్ర గణ్యుడయ్యెనో; ఇచ్చట సమావేశమైన సదస్యులెల్లరు నెంత వెదకినను ఏమహామహుని దివ్యస్వరూప మిచ్చట కానరాదో; ఆమహాత్ముని సాహచర్యభాగ్యము (నేను కాంగ్రెసునందు ప్రవేశించిన) ఈ స్వల్ప కాలమునందు నాకబ్బుటయే ఈ నా ప్రస్తుత పదవి కొకింత యర్హతగలిగించి యుండవచ్చును. నేను మొదట 1919-వ సంవత్సరమున ప్రతినిధినై కాంగ్రెసును సందర్శించిన నాటనుండియు ఆమహాత్ముడే ప్రజాహృదయము నాకర్షించి, కాంగ్రెసునందు ప్రథమగణ్యుడయ్యెను. మునుపటికన్నను నేటి పరిస్థితులలో నాయన నాయకత్వము మనకత్యావశ్యక మగుచున్నది. అట్టిస్థితిలో, ఆయన యెడ భక్తి విశ్వాసములం దేరికిని తీసిపోక పోయినను, శక్తిసామర్థ్యముల యందల్పుడ నగు నావంటివాడాయన స్థానమాక్రమించుకొని, నేటి సభా కార్యముల నిర్వహించుటయే దైవసంకల్పమైనచో,

“ఉత్తములు గతించుటంజేసి, మేముత్తములమైతి”

మని నుడివిన అరబ్బీదేశ కవిపుంగవునివలె నేనును చింతించుట తప్ప నేమియు చేయజాలకున్నాను.

మహాత్ముని నిర్బంధమునకు ముఖ్యకారకుడైన యాతడు, మహాత్ముని “బ్రతికి యుండగనే భూస్థాపితము” కావించుటవలన ప్రజలలో నాయన జనింపజేసిన మహాశక్తి యణగి పోవునని యాశజెందినను, నేనుమాత్రము మహాత్ముడెటుల సజీవుడై యున్నాడో అటులనే ఆ నవీనశక్తియు నింకను సజీవముగనున్నదని నిశ్చయముగ నమ్ముచున్నాను.

మిత్రులారా! దైవముపై భారమువైచి, తాముతప్పక తమ దయారసమును నాపై వర్షించెదరని నమ్మి, నేనీయుత్తమస్థానము నలంకరింపగల యర్హత కొంచెమైనను ప్రసాదింపగల యా మహాశక్తిని నేడాహ్వానించుచున్నాను.

మిత్రులారా! అమృతసరస్సు, కలకత్తా, నాగపురము, అహమ్మదాబాదు మహాసభలకు సభాధ్యక్షులుండినను, ఏమహనీయుడు ప్రధాన పురుషుడై మిమ్ములనడిపించెనో, ఆ మహనీయు డొక్కడే మిమ్ముల నేడు నడుపదగినవాడు. మన సేనాని యుద్ధరంగమున పటువడి శత్రువులచే జిక్కియున్నాడు. ఆయనలేని లోపమును దీర్చగలవా రెవ్వరు? నేనన్ననో, మీ ప్రేమాతిశయమువలన సామాన్య సైనికవర్గమునుండి నాయకత్వమువహింప నాహ్వానింపబడినవాడను. ఈసభా నిర్వాహణమునందును, కాంగ్రెసు నిబంధనల ననుసరించి నే నధ్యక్షపదవియందుండ వలసిన సంవత్సరపర్యంతమును, అట్టి ప్రేమాతిశయమే నాపై చూప వేడెదను.

అధ్యక్షుని కార్యభారము

ఒక్కవిషయమున మాత్రము మీకు నేను వాగ్దానమొసగవలసియున్నది. అందులకు నాకెట్టి సంకోచమును లేదు. నాజీవితమంతయు పోరాటమునందే గడపితిని. నాసహజవ్యగ్రోత్సాహమును, తీక్ష్ణతయు నాపోరాటములందు ప్రదర్శించుట నాకలవాటు. మీరు నన్నధ్యక్షునిగ నెన్నుకొనుటచే, నాస్వేచ్ఛకు భంగమువాటిల్లినది. మరెందునకు కాకపోయినను, నాస్వేచ్ఛకొరకైనను, ఈసభ కధ్యక్షత వహించు మహాభాగ్యమును సంతసముతో విడనాడి యుందును. ఎట్లున్నను, నాకు క్రొత్తయైన శాంతిస్థాపన కార్యభారము నాపైనబడినది. ఈలోకమున సమరమునకన్న వాంఛనీయ మెద్దియైన నున్నచో, అయ్యది శాంతియేనని, నావంటి సంగ్రామాభిలాషి సైత మొప్పుకొనక తీరదు. కావున శాంత్యైక్యముల నెలకొల్పుటకై నేను పోరాడు నవకాశమును వదలుకొంటిని. అందులకు చింతింపను. అధ్యక్షపదవియందుండి, నాశక్తికొలది మీకు సేవయొనర్చుటకై ఏతెంచితినేకాని, బానిసల యజమానివలె నధికారమూనుటకు కాదు. ఇట్టి రాజకీయసంఘముల యాచారము ననుసరించి, నేటి మహాసభను నాయధ్యక్షకోపన్యాసముతో నుపక్రమించుటలో, నిరంకుశాధికారివలెగాక, సేవకునిభంగి మెలంగదలచితిని. మీరు వివిధ విషయములను చర్చించి నిర్ణయించుటయందు నేను తోడ్పడెదను. కాలయాపనకును, దేహమనోబలముల దుర్వ్యయమును కాకుండ, నిర్దుష్టములైన నిర్ణయములను కావించుటకై మీతోడిసేవకుడ నగు నేను నాశక్తికొలది తోడ్పడెదను. ఆ నిర్ణయములన్నియు మీయవియే అయి యుండవలెను నాయవి కాకూడదు. మీరును, నేనును సంప్రతించి కావించిన తీర్మానములైన నైయుండవలెను.

మహాత్ముని యప్రతిమాన వశీకరణశక్తినిగూర్చి మనవి చేసియుంటిని. కొలదిమంది ఆయనచే సమ్మోహితులు కాకుండ తప్పించుకొన యత్నించినను, వారల కది దుస్సాధ్యమయ్యెనని మన మంగీకరింపక తప్పదు. స్వకీయాభిప్రాయములను విడనాడి, మహాత్ముని యభిప్రాయములనే యవలంబింపవలసినదని ఆయన ఎవ్వరిని కోరియుండలేదు. అది యాయన యభీష్టమును కాదు. ఆయనతో శీఘ్రముగను, హృదయ పూర్వకముగను, నేకీభవించిన యనుచరులు పలువు రాయన కార్యక్రమమునందు సంపూర్ణ విశ్వాసముచేగాక, కేవలము మహాత్ముని యందలి భక్తిచేతనే ఆయన ననుసరించితిమను విషయమును గ్రహింపజాలక పోయిరి. మహాత్ముడు చెఱసాలకేగుటకు పూర్వ మీవిషయమును గుర్తించి, మిగుల చింతించెనని నాకు తెలిసినది. మహాత్ముని జనవశీకరణశక్తి నాకు లేదని చెప్పుటకు సైతము నాకర్హతలేదు. కావున, నేపక్షమున మీసమ్మతుల నొసంగినను, జాగరూకతతో పరిశీలించి, బాధ్యతల గుర్తెరిగిగాని యొసంగరాదని మనవిజేయుచున్నాను. ప్రాముఖ్యవిషయములగూర్చి నేనొసంగు నభిప్రాయములు మీకు రుచింపవేమోయని వెరగొంది మిన్నకుండినచో, నావిధ్యుక్త ధర్మమును నెఱవేర్ప జాలకుందును. ఇంతియకాక, నేనట్లొనర్చుట ప్రజాస్వామిక సిద్ధాంతములకు విరుద్ధముగ నుండును. అటులనే, సభాధ్యక్షుని సంత

సింపజేయుటకై ప్రతినిధులు స్వకీయాభిప్రాయముల వెలిబుచ్చుటకు స్వాతంత్ర్యము నొసంగకుండుటయును; ఏకొలదిమంది సానుభూతినో బడయుటకై, అధికసంఖ్యాకుల నోళ్ళు కట్టివేయుటయునుకూడ ప్రజాస్వామికము నపహాస్యస్థితికి తేగలవు.

కాంగ్రెసు సమావేశము

కత్తులకు తావుకాదు

అయినను, భారతీయులు ఆరువేలమంది ప్రతినిధుల నెన్నుకొని నదియు, మనమెల్లరమును నానాదిశలనుండియు కాకినాడ పట్టణమునకు ప్రయాణ మొనర్చినదియు, మన మిల్లుబయలు దేరకపూర్వమే మనహృదయముల నావరించియుండిన యభిప్రాయముల ననుసరించి యేదైన, నొకపక్షమున సమ్మతుల నొసంగుటకు కాదు. పారశీక కవివరుడు 'ఓమరు' జెప్పినట్లు "వచ్చినత్రోవనే మరలపోయినచో," మనకుగాని యొరులకు గాని, యెట్టి మేలొనర్చినవార మగుదుము ?

మనమిచ్చటకు బయలుదేరక పూర్వము మనకుగల యభిప్రాయములను, మన సోదర ప్రతినిధులతో సరిపోల్చి జూచి మార్చుకొనకపోతిమేని, యీ ప్రయాణమంతయు వృధయగును. వ్యయప్రయాసలు నిష్ప్రయోజనములు.

మనభావములు దోషభూయిష్ఠము లని మనము సంపూర్ణముగ దలంపకపోయినను, మనకన్న వివేకులును, అనుభవశాలురును నగు పెద్దల యభిప్రాయముల గౌరవించుటచేగాని; ప్రత్యేకవ్యక్తులు మనకన్న నధికులు గాకపోయినను, ఒండొరుల సంయోగముచే నేర్పబడిన బహుజనాభిప్రాయము నాదరించుటచేగాని; మన యభిప్రాయముల మార్చుకొనుట మన కెంతయు గౌరవప్రదముగాని లజ్జాస్పదము గానేరదు. ఒరుల దృఢ విశ్వాసముల గౌరవించుటలో నే నేరికిని దీసిపోవను. కాని ప్రతియభిప్రాయమును మనస్సాక్షి ప్రేరితమని దలంచుట పాడిగాదు. ఈసందర్భమున సుప్రసిద్ధరాజనీతివిశారదు డగు 'క్రాముమెల్లు' నుడివినవచనములు నా సిద్ధాంతమును బలపరచుచున్నవి. ఆయన యెల్లపుడును, తన యనుచరులతో "నొకవేళ మీరే పొరబడితిరేమో యను సంగతి మరువవలద"ని జెప్పుచుండువాడట.

ఆత్మనిగ్రహము

ప్రతినిధులు సర్వవిషయముల తమ యభిప్రాయములను యథేచ్ఛగ వెల్లడింపగల స్వాతంత్ర్యము గలదు. తమ మదికిదట్టిన తీర్మానముల నుపపాదింపవచ్చును. ఇతరు లుపపాదించినతీర్మానములకు తమ యిచ్చవచ్చినన్ని సవరణల నుపపాదింప వచ్చును. ఎన్నిమారులైనను సమ్మతుల లెక్కింపవలెనని గోరిన గోరవచ్చును. కాని యితరుల యభిప్రాయముల బాటింపక, వారల కష్టసుఖముల గమనింపక, దుర్దశనంది మనో వైకల్యమున గుందు భారత జాతి క్షేమమును సరకుగొనక యీ యధికారముల చెలాయింపబూనినచో కార్యభంగమగును. సభాస్థలిని చేరినపుడు, ప్రజల యుత్సాహము శిక్షణ శూన్యమై నిగ్రహ విరహితమై యుండుట శోచనీయమని వాపోవుచు, నిష్కళంకముగ వారల సరళశాంత స్వభావములే వారలను గొంతవరకైనను రక్షించెనని మహత్ముడు జెప్పుచుండెడివాడు.

జనసామాన్యమునకు, ఆత్మనిగ్రహ శిక్షణాదులలవడ జేయగల నాయకులు ప్రతినిధులే కావున, వారల (ప్రతినిధుల) నిగ్రహ శిక్షణములు ప్రజలసద్వర్తనమునకు ఆధారభూతము లగుచున్నవి. ఇంతకన్నను ముఖ్యమగు విషయ మింకొకటిగలదు. మన యభిప్రాయము లెంత దృఢతరమైనను, వానిని వెలిబుచ్చుటలో దుశ్చింత పరదూషణల కవకాశ మొసంగు పాక్షికభావముల నవలంబింపకుందుము గాక. మన నాయకోత్తముడు లోకమందెల్లెడ నహింసాసందేశమును జాటియున్నాడు. మన వాక్కులయందైనను, దౌర్జన్యమును దరిజేరనీయని యా మహనీయుని శిష్యులమైయుండియు, మన మిత్రసత్తములయెడ నైనను అహింసా సూత్రమును బాటింపజాలకుండుట హాస్యాస్పదము. నే నెన్నటికిని, ప్రజోత్సాహమును జల్లార్చి ఉదాసీనభావమును బెంపొందింప నిచ్చగింపను. మనకు గావలసినది శిక్షణము. మృతిగాదు. యంత్రమును ద్రిప్పుటకు యావిరి యెట్లావశ్యకమో యటులనే, జాతీయ పురోవృద్ధికి నుత్సాహ మావశ్యకము. కాని యయ్యావిరి క్రమమార్గమున నడిపింపవలయును. దీనికి సంబంధించినదే రాజధర్మము. మనయది భిన్నసిద్ధాంత సంఘర్షణ వలన జనించిన సంగ్రామము దక్క వేరొండు గాదు. కావున శాంతిస్థాపనకొఱకైనను మన సిద్ధాంతముల విడనాడజాలము. కాని, నేటి స్థితినిబట్టి మనతో ప్రతివిషయమున నేకీభవింపజాలకపోయినను, మనవలెనే నిశ్చల జాతీయ వాదులైనవారిని కూడగట్టుకొనుటకై యెట్టి త్యాగమైనను గావింప సంసిద్ధులమై యుండవలయును. మన నాయకోత్తముడు రాజకీయరంగమును ఆధ్యాత్మిక మొనర్చి, పవిత్రవంతము గావించుటవలన మన యుద్యమము యుత్కృష్టమయ్యెను. కావున నీతిబాహ్యమైన రాజకీయ జీవనము మనల నెంతమాత్రమును సంతృప్తిపరచజాలదు. కాని రాజకీయరంగమున సామాన్యముగ యుత్కృష్ట వాంఛితములు చేకూరక పోవచ్చును. మన జీవితమంతయు నున్నదానితో తృప్తినొంది గడుపవలసి వచ్చుచున్నది. అట్లగుటచే ఉత్తమ వాంఛితము లభింపనంతమాత్రమున యొక్కింత తక్కువస్థితి నంగీకరించుట కట్టి యభ్యంతరమును నుండరాదు. ఏలన అట్లంగీకరించుటవలన దేశీయులలో పలువురను మనలో గలుపుకొని విజయపథమున జరియింపగలుగుదుము. బానిసత్వమును నిర్మూల మొనర్చి స్వాతంత్ర్య విజయమును బడయవలసియుండ, ధర్మవేగమె మన కొదవిన దుర్నయముల పటాపంచలు గావించి, ధర్మసంస్థాపన మొనర్పవలసియుండ స్వపక్ష విజయమునకై పెనగులాడుటనుచితము.

మిత్రులారా! కలహపూర్వకమైన యీ యుపోద్ఘాతమునకు నన్ను మన్నింపుడు. అట్లొనర్చుట మీకును నాకునుగూడ శ్రేయోదాయకమని నమ్మితిని. ఇంక నుపక్రమింతము.

ముసల్మానులకును, కాంగ్రెసు సభాసంస్థకును గల సంబంధము

సైనికవిప్లవము: ముసల్మానులపై యేతత్ఫలితములు

కాంగ్రెసు మహాసభతోడ నాకుఁగల్గిన సంబంధము నిన్న మొన్నటిదేయని నుడివియుంటిని. నాకేకాదు. కాంగ్రెసుసభ నా సంఘమునకుగూడ క్రొత్తయె. ఆసంఘముయొక్క రాజకీయ జీవితము సంగ్రహముగా నిచ్చుట యొక్కింత ముచ్చటింపఁగలసియున్నది. అట్లు ముచ్చటించుటవలన, నేడు మనల గలవర పెట్టుచున్న విషమసమస్య సుగ్రాహ్యమగును. ౧౮౮౫ సంవత్సరమున హైందవ నాయకులు కొందరు ఆంగ్లేయ ప్రముఖుల సాయంబుగొని, అఖిలభారత జాతీయ మహాసభను ప్రతిష్ఠాపిత మొనర్చినపుడు, ఎవరో కొందరుదప్ప భారత భూమిని వసియించు మహమ్మదీయు లెవ్వరును నీ యుద్యమమున బాల్గొనలేదు. పాశ్చాత్య విద్యా సాంప్రదాయముల ననుసరించి విద్యాభ్యాస మొనర్చిన మహామహులచే ప్రారంభింపబడిన యీయుద్యమమున, పాశ్చాత్యవిద్యాసంస్కారము లేమింజేసి, నా మహమ్మదీయ సోదరులు బాల్గొను సర్వాత గల్గకపోయినను, వారల రాజకీయ భావములు ఏ రాజకీయోద్యమమునకైన భంగము వాటిల్లజేయునవియై యుండెను. వారలకు హైందవ రాజ్యమును పాలించు భాగ్య మడుగంటినను యంతరింపలేదు. ఇందువలన పాశ్చాత్య విద్యాపద్ధతులు వారలకు మరింత హేయమయ్యెను. 'ప్లాసీ' యుద్ధ కాలమునుండి సైనిక విప్లవము దనుక యీ నూరు సంవత్సరముల కాలమునను, చల్లచల్లగా ఎవ్వరికిని తెలియకనే హైందవ రాజ్యపాలనము మహమ్మదీయుల హస్తతలములనుండి జారిపోయెను. భారతవర్ష మాంగ్లేయుల వశమయ్యెను. అయినను నూతన రాజ్యాభిషిక్తులు నాగరికతా విజ్ఞాన సంపదలందు దమకు సరిరారని ముసల్మానులు దలంపక మానరైరి. ఒక్క శతాబ్దమిట్టి అయిష్టాద్వేషములు పెరిగి పెనుగాలులై ౧౮౫౭ సంవత్సరమున నొక్క పెట్టున భారతవర్షము నూగులాడింప జొచ్చెను. ప్రథమమున నియ్యది హైందవ సైన్యములకు సంబంధించి కలకత్తానగర ప్రాంతమున నుద్భవమైనను కలహక్షేత్రమగు డిల్లీనగరమునను తత్పరిసరప్రాంతములను ఆంగ్ల పరిపాలనమనిన గర్హించువార లెల్లరును కలహకారులతో గలసిపోయిరి. మత రాజకీయ వ్యవహారములు సమ్మిళితమై యభేద్యమయ్యెను. ఆంగ్లేయులకే విజయము చేకూరునను నాశ లెవ్వరకును జనింపకమున్నె మహమ్మదీయు లెందరెందరో తమ కొదవు నాపదల దలంపక యీ కలవరమున నాంగ్లేయులకు తోడ్పాటొసంగిరి. కాని కలవర మడంగినంతనే ఆయా ప్రాంతముల వసియించు మహమ్మదీయ యున్నతవంశ సంజాతులే ఆంగ్లేయ క్రోధానలమునకు గురియై మహాకష్టము లనుభవించిరి. పరాసు మహావిప్లవము పరాసురాజ్యమందలి ఉత్తమ సంజాతుల ప్రాభవ మడంచినట్లే నీ సైనిక మహాకలవరమును మహమ్మదీయ సామంతుల యౌన్నత్య మంతరింపజేసెను. భీభత్సమున నంతగా గాకపోయినను, నీ విషయమున సిపాయివిప్లవము పరాసు విప్లవమును బోలియున్నదని చెప్పిన నింకతిశయోక్తి లేదు అట్లు విభవమును గోల్పడియైశ్వర్యహీనులైన యుత్తమవంశ సంజాతులు తమకింక రాజ్యాధికారము మరల జేకూరు నను నాశల వీడిరి. అయినను నూతన పరిపాలకుల యాచార విజ్ఞాన సాంప్రదాయముల గర్హించుచు, వాని పరిచయము నభిలషింపక దూరమున దొలగిజనిరి, మహమ్మదీయ రాజ్యాంగ క్షేత్రములుగూడ విప్లవరంగములైన వత్సరముననే, కలకత్తా బొంబై చెన్నపట్టణముల ప్రతిష్ఠింపబడిన విశ్వవిద్యాలయముల గరుపబడు విద్యావిధానమున బాల్గొన వారిచ్చగింపరైరి. అందుచే విప్లవ ప్రారంభమైన ముప్పది వత్సరములకు, పాశ్చాత్య విద్యాభ్యాస మొనర్చి పాశ్చాత్య పద్ధతుల ననుసరించి ప్రతిష్ఠించిన రాజకీయోద్యమమున నా మహమ్మదీయ సోదరులు పాశ్చాత్య విద్యా సంపర్కము లేమింజేసి పాల్గొనజాలకపోయిరి. కాని అఖిలభారత జాతీయ మహాసభ 'భారత' 'జాతీయ' యను బిరుద నామంబులు సార్థకము జేసికొనుటకు మహమ్మదీయ సోదరు లిందు బాల్గొనుట యవసరమయ్యెను.

సయ్యదు అహమ్మదుఖాను కాంగ్రెసు ఉద్యమమున బాల్గొనరాదని ప్రతిఘటించుట

కాంగ్రెసు మహాసభకు, మహమ్మదీయులుగూడ ప్రతినిధులుగ బంపుటకు ప్రయత్నములు సల్పకపోవలేదు. కాని ఆట్టి తరుణమున మహమ్మదీయ లోకమున పాశ్చాత్యవిద్యా సంస్థాపకుడని బిరుదు నందిన సయ్యదుమహమ్మదుఖాను రాజకీయరంగమున బ్రవేశించి ౧౮౮౭ వత్సరమున డిసెంబరు ౨౮ వ. తేదీని లక్ష్మణపురమున నొక్కటియు, ౧౮౮౮ సంవత్సరమున మార్చి ౧౬వ దినమున మీరటు పట్టణమున నొక్కటియు రెండు మహోపన్యాసములగావించి, ముసల్మానుల కాంగ్రెసు మహోద్యమమున బాల్గొనరాదని యుద్బోధించి యట్టిప్రయత్నముల వారించెను. ఈ యుపన్యాసముల విమర్శించుట యొకకష్ట కార్యముగాదు ఏలనన, రాజకీయ వ్యవహారములయం దభిరుచిగల నేటిమహమ్మదీయులు విశ్వసింపని హేత్వాభాసము లెన్నియో యందుగలవు. సయ్యదు మహమ్మదుఖానువలె వాదప్రతివాదముల నారితేరినవారి నోటనుండి సహజముగ వెలువడుగొన్ని అవాచ్యంపు బల్కుల నాధారముగ గైకొని యాతడు హిందూమహమ్మదీయైక్యతకు విరోధియని వాదించు వారిలో నేనొక్కడను గాను.

ఆయన వ్యతిరేక భావమేల వహించెను?

సయ్యదు అహమ్మదుఖానుగారు తమ యుద్యోగమును చాలించుకొనిన పిమ్మట స్వసంఘోద్ధరణకై యుద్యమమును ప్రారంభించినను ఆయనకు మహమ్మదీయాభిమానమేకాక భారతీయాభిమానమును, నిశ్చలదేశభక్తియు నున్నటుల ననేక యుపన్యాసముల వలన వెల్లడికాగలదు. భారతజాతీయైక్యతయం దాయన కెక్కుడు విశ్వాసము. తన హిందూస్నేహితుల నాతడెంతగ ప్రేమించినదియు, ఆయనను స్వయముగ నెరింగినవారెల్లరకును విదితమే. కొందరాయన కారోపించినసంకుచితభావములే యుండినచో నదియెట్లు సాధ్యమైయుండును,

సింపజేయుటకై ప్రతినిధులు స్వకీయాభిప్రాయముల వెలిబుచ్చుటకు స్వాతంత్ర్యము నొసంగకుండుటయును; ఏకొలదిమంది సానుభూతినో బడయుటకై, అధికసంఖ్యాకుల నోళ్ళు కట్టివేయుటయునుకూడ ప్రజాస్వామికము నపహాస్యస్థితికి తేగలవు.

కాంగ్రెసు సమావేశము

కత్తులకు తావుకాదు

అయినను, భారతీయులు ఆరువేలమంది ప్రతినిధుల నెన్నుకొని నదియు, మన మెల్లరమును నానాదిశలనుండియు కాకినాడ పట్టణమునకు ప్రయాణ మొనర్చినదియు, మన మిల్లుబయలు దేరకపూర్వమే మనహృదయముల నావరించియుండిన యభిప్రాయముల ననుసరించి యేదైన, నొకపక్షమున సమ్మతుల నొసంగుటకు కాదు. పారశీక కవివరుడు 'ఓమరు' జెప్పినట్లు "వచ్చినత్రోవనే మరలపోయినచో," మనముగాని యొరులకుగాని, యెట్టి మేలొనర్చినవార మగుదుము ?

మనమిచ్చటకు బయలుదేరక పూర్వము మనకుగల యభిప్రాయములను, మన సోదర ప్రతినిధులతో సరిపోల్చి జూచి మార్చుకొనకపోతిమేని, యీ ప్రయాణమంతయు వృథయగును. వ్యయప్రయాసలు నిష్ప్రయోజనములు.

మనభావములు దోషభూయిష్ఠము లని మనము సంపూర్ణముగ దలంపకపోయినను, మనకన్న వివేకులును, అనుభవశాలురును నగు పెద్దల యభిప్రాయముల గౌరవించుటచే గాని; ప్రత్యేకవ్యక్తులు మనకన్న నధికులు గాకపోయినను, ఒండొరుల సంయోగముచే నేర్పబడిన బహుజనాభిప్రాయము నాదరించుటచే గాని; మన యభిప్రాయముల మార్చుకొనుట మన కెంతయు గౌరవప్రదముగాని లజ్జాస్పదము గానేరదు. ఒరుల దృఢ విశ్వాసముల గౌరవించుటలో నేనేరికిని దీసిపోవను. కాని ప్రతియభిప్రాయమును మనస్సాక్షి ప్రేరితమని దలంచుట పాడిగాదు. ఈసందర్భమున సుప్రసిద్ధరాజనీతివిశారదు డగు 'క్రామువెల్లు' నుడివినవచనములు నా సిద్ధాంతమును బలపరచుచున్నవి. ఆయన యెల్లపుడును, తన యనుచరులతో "నొకవేళ మీరే పొరబడితిరేమో యను సంగతి మరువవలద"ని జెప్పుచుండువాడట.

ఆత్మనిగ్రహము

ప్రతినిధులు సర్వవిషయముల తమ యభిప్రాయములను యథేచ్ఛగ వెల్లడింపగల స్వాతంత్ర్యము గలదు. తమ మదికిదట్టిన తీర్మానముల నుపపాదింపవచ్చును. ఇతరు లుపపాదించినతీర్మానములకు తమ యిచ్చవచ్చినన్ని సవరణల నుపపాదింప వచ్చును. ఎన్నిమారులైనను సమ్మతుల లెక్కింపవలెనని గోరిన గోరవచ్చును. కాని యితరుల యభిప్రాయముల పాటింపక, వారల కష్టసుఖముల గమనింపక, దుర్దశనంది మనో వైకల్యమున గుందు భారత జాతి క్షేమమును సరకుగొనక యీ యధికారముల చెలాయింపబూనినచో కార్యభంగమగును. సభాస్థలిని జేరినపుడు, ప్రజల యుత్సాహము శిక్షణ శూన్యమై నిగ్రహ విరహితమై యుండుట శోచనీయమని వాపోవుచు, నిష్కపటముగ వారల సరళశాంత స్వభావములే వారలకు గొంతవరకైనను రక్షించెనని మహాత్ముడు జెప్పుచుండెడివాడు.

జనసామాన్యమునకు, ఆత్మనిగ్రహ శిక్షణాదులలవడ జేయగల నాయకులు ప్రతినిధులే కావున, వారల (ప్రతినిధుల) నిగ్రహ శిక్షణములు ప్రజలసద్వర్తనమునకు ఆధారభూతము లగుచున్నవి. ఇంతకన్నను ముఖ్యమగు విషయ మింకొక్కటిగలదు. మన యభిప్రాయము లెంత దృఢతరమైనను, వానిని వెలిబుచ్చుటలో దుశ్చింత పరదూషణల కవకాశ మొసంగు పాక్షికభావముల నవలంబింపకుండుటయు గాక. మన నాయకోత్తముడు లోకమందెల్లెడ నహింసా సందేశమును జాటియున్నాడు. మన వాక్కులయందైనను, దౌర్జన్యమును దరిజేరనీయని యా మహనీయుని శిష్యులమైయుండియు, మన మిత్రసత్తములయెడ నైనను అహింసా సూత్రమును పాటింపజాలకుండుట హాస్యాస్పదము. నే నెన్నటికిని, ప్రజోత్సాహమును జల్లార్చి ఉదాసీనభావమును బెంపొందింప నిచ్చగింపను. మనకు గావలసినది శిక్షణము. మృతిగాదు. యంత్రమును ద్రిప్పుటకు యావిరి యెట్లావశ్యకమో యటులనే, జాతీయ పురోవృద్ధికి నుత్సాహ మావశ్యకము. కాని యయ్యది క్రమమార్గమున నడిపింపవలయును. దీనికి సంబంధించినదే రాజధర్మము. మనయది భిన్నసిద్ధాంత సంఘర్షణ వలన జనించిన సంగ్రామము దక్క వేరొండు గాదు. కావున శాంతిస్థాపనకొఱకైనను మన సిద్ధాంతముల విడనాడజాలము. కాని, నేటి స్థితినిబట్టి మనతో ప్రతివిషయమున నేకీభవింపజాలకపోయినను, మనవలెనే నిశ్చల జాతీయ వాదులైనవారిని కూడగట్టుకొనుటకై యెట్టి త్యాగమైనను గావింప సంసిద్ధులమై యుండవలయును. మన నాయకోత్తముడు రాజకీయరంగమును ఆధ్యాత్మిక మొనర్చి, పవిత్రవంతము గావించుటవలన మన యుద్యమము యుత్కృష్టమయ్యెను. కావున నీతిబాహ్యమైన రాజకీయ జీవనము మనల నెంతమాత్రమును సంతృప్తిపరుపజాలదు. కాని రాజకీయరంగమున సామాన్యముగ యుత్కృష్ట వాంఛితములు జేకూరక పోవచ్చును. మన జీవితమంతయు నున్నదానితో తృప్తినొంది గడుపవలసి వచ్చుచున్నది. అట్లగుటచే ఉత్తమ వాంఛితము లభింపనంతమాత్రమున యొక్కింత తక్కువస్థితి నంగీకరించుట కట్టి యభ్యంతరమును నుండరాదు. ఏలన అట్లంగీకరించుటవలన దేశీయులలో పలువురమనలో గలుపుకొని విజయపథమున జరియింపగలుగుదుము. బానిసత్వమును నిర్మూల మొనర్చి స్వాతంత్ర్య విజయమును బడయవలసియుండ, వేగమె మన కొదవిన దుర్నయముల పటాపంచలు గావించి, ధర్మసంస్థాపన మొనర్పవలసియుండ స్వపక్ష విజయమునకై పెనగులాడుటనుచితము.

మిత్రులారా! కలహపూర్వకమైన యీ యుపోద్ఘాతమునకు నన్ను మన్నింపుడు. అట్లొనర్చుట మీకును నాకునుగూడ శ్రేయోదాయకమని నమ్ముతిని. ఇంక నుపక్రమింతము.

ముసల్మానులకును, కాంగ్రెసు సభాసంస్థకును గల సంబంధము

సైనికవిప్లవము: ముసల్మానులపై యేతత్ఫలితములు

కాంగ్రెసు మహాసభతోడ నాకుఁగల్గిన సంబంధము నిన్న మొన్నటిదేయని నుడివియుంటిని. నాకేకాదు. కాంగ్రెసుసభ నా సంఘమునకుగూడ క్రొత్తయె. ఆసంఘముయొక్క రాజకీయ జీవితము సంగ్రహముగా నిచ్చుట యొక్కింత ముచ్చటింపఁగలసియున్నది. అట్లు ముచ్చటించుటవలన, నేడు మనల గలవర పెట్టుచున్న విషమసమస్య సుగ్రాహ్యమగును. ౧౮౮౫ సంవత్సరమున హైందవ నాయకులు కొందరు ఆంగ్లేయ ప్రముఖుల సాయంబుఁగొని, అఖిలభారత జాతీయ మహాసభను ప్రతిష్ఠాపిత మొనర్చినపుడు, ఎవరో కొందరుదప్ప భారత భూమిని వసియించు మహమ్మదీయు లెవ్వరును నీ యుద్యమమున బాల్గొనలేదు. పాశ్చాత్య విద్యా సాంప్రదాయముల ననుసరించి విద్యాభ్యాస మొనర్చిన మహనీయులచే ప్రారంభింపబడిన యీయుద్యమమున, పాశ్చాత్యవిద్యాసంస్కారము లేమింజేసి, నా మహమ్మదీయ సోదరులు బాల్గొను నర్హత గల్గకపోయినను, వారల రాజకీయ భావములు ఏ రాజకీయోద్యమమునకైన భంగము వాటిల్లజేయునవియై యుండెను. వారలకు హైందవ రాజ్యమును పాలించు భాగ్య మడుగంటినను యంతరింప లేదు. ఇందువలన పాశ్చాత్య విద్యాపద్ధతులు వారలకు మరింత హేయ మయ్యెను. 'ప్లాసీ' యుద్ధ కాలమునుండి సైనిక విప్లవము దనుక యీ నూరు సంవత్సరముల కాలమునను, చల్లచల్లగా ఎవ్వరికిని తెలియక నే హైందవ రాజ్యపాలనము మహమ్మదీయుల హస్తతలములనుండి జారి పోయెను: భారతవర్ష మాంగ్లేయుల వశమయ్యెను. అయినను నూతన రాజ్యాభిషిక్తులు నాగరికతా విజ్ఞాన సంపదలందు దమకు సరిరారని ముసల్మానులు దలంపక మానరైరి. ఒక్క శతాబ్ద మిట్టి అయిష్టాద్వేషములు పెరిగి పెనుగాలులై ౧౮౫౭ సంవత్సరమున నొక్క పెట్టున భారతవర్షము నూగులాడింప జొచ్చెను. ప్రథమమున నియ్యది హైందవ సైన్యములకు సంబంధించి కలకత్తానగర ప్రాంతమున నుద్భవమైనను కలహక్షేత్రమగు ఢిల్లీనగరమునను తత్పరిసరప్రాంతములను ఆంగ్ల పరిపాలనమనిన గర్హించువార లెల్లరును కలహకారులతో గలసిపోయిరి. మత రాజకీయ వ్యవహారములు సమ్మిళితమై యభేద్యమయ్యెను. ఆంగ్లేయులకే విజయము చేకూరునను నాశ లెవ్వరకును జనింపకమున్నె మహమ్మదీయు లెంద రెందరో తమ కొదవు నాపదల దలంపక యీ కలవరమున నాంగ్లేయులకు తోడ్పాటొసంగిరి. కాని కలవర మడంగినంతనే ఆయా ప్రాంతముల వసియించు మహమ్మదీయ యున్నతవంశ సంజాతులె ఆంగ్లేయ క్రోధానలమునకు గురియై మహాకష్టము లనుభవించిరి. పరాసు మహావిప్లవము పరాసురాజ్యమందలి ఉత్తమ సంజాతుల ప్రాభవ మడంచినట్లే నీ సైనిక మహాకలవరమును మహమ్మదీయ సామంతుల యౌన్నత్య మంతరింపజేసెను. భీభత్సమున నంతగా గాకపోయినను, నీ విషయమున సిపాయివిప్లవము పరాసు విప్లవమును బోలి యున్నదని జెప్పిన నిందతిశయోక్తి లేదు అట్లు విభవమును గోల్పడియైశ్వర్యశూన్యులైన యుత్తమవంశ సంజాతులు తమకింక రాజ్యాధికారము మరల జేకూరు నను నాశల వీడిరి. అయినను నూతన పరిపాలకుల యాచార విజ్ఞాన సాంప్రదాయముల గర్హించుచు, వాని పరిచయము నభిలషింపక దూరమున దొలగిజనిరి, [illegible] మహమ్మదీయ రాజ్యాంగ క్షేత్రములుగూడ విప్లవరంగములైన వత్సరముననే, కలకత్తా బొంబై చెన్నపట్టణముల ప్రతిష్ఠింపబడిన విశ్వవిద్యాలయముల గరుపబడు విద్యావిధానమున బాల్గొన వారిచ్చగింపరైరి. అందుచే విప్లవ ప్రారంభమైన ముప్పది వత్సరములకు, పాశ్చాత్య విద్యాభ్యాస మొనర్చి పాశ్చాత్య పద్ధతుల ననుసరించి ప్రతిష్ఠించిన రాజకీయోద్యమమున నా మహమ్మదీయ సోదరులు పాశ్చాత్య విద్యా సంపర్కము లేమింజేసి పాల్గొనజాలకపోయిరి. కాని అఖిలభారత జాతీయ మహాసభ 'భారత' 'జాతీయ' యను బిరుద నామంబులు సార్థకము జేసికొనుటకు మహమ్మదీయ సోదరు లిందు బాల్గొనుట యవసరమయ్యెను.

సయ్యదు అహమ్మదుఖాను కాంగ్రెసు ఉద్యమమున బాల్గొనరాదని ప్రతిఘటించుట

కాంగ్రెసు మహాసభకు, మహమ్మదీయులుగూడ ప్రతినిధులుగ బంపుటకు ప్రయత్నములు సల్పకపోవలేదు. కాని ఆట్టి తరుణమున మహమ్మదీయ లోకమున పాశ్చాత్యవిద్యా సంస్థాపకుడని బిరుదు నందిన సయ్యదుమహమ్మదుఖాను రాజకీయరంగమున బ్రవేశించి ౧౮౮౭ వత్సరమున డిసెంబరు ౨౮ వ. తేదీని లక్ష్మణపురమున నొక్కటియు, ౧౮౮౮ సంవత్సరమున మార్చి ౧౬వ దినమున మీరటు పట్టణమున నొక్కటియు రెండు మహోపన్యాసములగావించి, ముసల్మానుల కాంగ్రెసు మహోద్యమమున బాల్గొనరాదని యుద్బోధించి యట్టిప్రయత్నముల వారించెను. ఈ యుపన్యాసముల విమర్శించుట యొకకష్ట కార్యముగాదు ఏలనన, రాజకీయ వ్యవహారముల యందభిరుచిగల నేటిమహమ్మదీయులు విశ్వసింపని హేత్వాభాసము లెన్నియో యందుగలవు. సయ్యదు మహమ్మదుఖానువలె వాదప్రతివాదముల నారితేరినవారి నోటనుండి సహజముగ వెలువడుగొన్ని అవాచ్యంపు బల్కుల నాధారముగ గైకొని యాతడు హిందూమహమ్మదీయైక్యతకు విరోధియని వాదించు వారిలో నేనొక్కడను గాను.

ఆయన వ్యతిరేక భావమేల వహించెను?

సయ్యదు అహమ్మదుఖానుగారు తమ యుద్యోగమును చాలించుకొనిన పిమ్మట స్వసంఘోద్ధరణకై యుద్యమమును ప్రారంభించినను ఆయనకు మహమ్మదీయాభిమానమేకాక భారతీయాభిమానమును, నిశ్చలదేశభక్తియు నున్నటుల ననేక యుపన్యాసముల వలన వెల్లడికాగలదు. భారతజాతీయైక్యతయం దాయన కెక్కుడు విశ్వాసము. తన హిందూస్నేహితులనాతడెంతగ ప్రేమించినదియు, ఆయనను స్వయముగ నెరిఁగినవారెల్లరకును విదితమే. కొందరాయన కారోపించినసంకుచితభావములే యుండినచో నదియెట్లు సాధ్యమైయుండును,

మహమ్మదీయు లెన్నటికిని రాజకీయ జీవనమున పాల్గొనరాదని ఆయన నిశ్చయించెనను నిందారోపణకూడ సరియైనదిగాదు. నేనుదహరించిన రెండుపన్యాసము లందును సోదర మహమ్మదీయుల నమ్మించుటకై ఎట్టివాదనల గావించినను, మహమ్మదీయు లప్పటికింకను రాజకీయ రంగమున ప్రవేశింపరాదని ఆయన తీర్మానించుటకు గల ముఖ్యకారణములు రెండనితోచుచున్నది. భారత ప్రభుత్వాధికారము మహమ్మదీయులనుండి తొలగి, ఆంగ్లేయుల హస్తగతమగుటచే, తమ పదవి నాక్రమించుకొనిన వారిని తెగనాడుటకన్న మహమ్మదీయులకు సంతోషకార్యము వేరొకండులేదని ఆయనబాగుగ నెరుగును. అట్లొనర్చుట మహమ్మదీయుల కెంతె సులభమైనను, శాంతి ప్రదమగు కాంగ్రెసు ఉద్యమమునకు భంగము వాటిల్లుననియు నాతనికి తెలియును. ఖానుగారు రాజకీయవిషయములలో స్వసంఘీయులను వెనుకకులాగుటకుగల ప్రథమకారణ మిదియే. రెండవకారణమును అంతముఖ్యమైనదే. మహమ్మదీయులు తమసంఘము నుద్ధరింప దలచినచో, ముందుగ విద్యావంతులు కావలెను. కాని, తమకొరకొక ప్రత్యేక విద్యాలయమును, నిర్మించి, ప్రభుత్వ సంస్థాపనలలో వలెగాక సామాన్య విద్యతోపాటు మతవిద్యసహిత మొసంగినను కూడ, మహమ్మదీయులకు పాశ్చాత్యవిద్యపై నభిమాన ముదయింపజేయుట సులభసాధ్యము కాకుండెను. ఉద్రేకరహితమైన, విద్యావిధాన నిర్మాణకార్యమున పాల్గొనుటకన్న, "కాఫరుల" ప్రభుత్వమును, నిందించుటయే మహమ్మదీయుల కెక్కుడు సులభమును, ఉల్లాసకరమును నగుటచే, వారట్లొనర్చుదు రేమోనని ఆయన భీతిల్లెను. అందువలన, రాజకీయ జీవనమెంత యాకర్షవంతమైనను, తాత్కాలిక ప్రయోజనరహితమగుటచే, మహమ్మదీయుల కార్యదీక్షయంతయు నావంకకు మరలకుండ నాయన సర్వప్రయత్నముల గావించెను. కార్యము ముగిసినపిమ్మట, మంచిచెడ్డలను పరిశీలించుట సులభమే. అందువలననే గతించినవారి చర్యలను మనము విమర్శించి వంకలుదీర్ప సాహసించుచున్నాము. అట్టి విమర్శన దృష్టితో పరికించినను, సయ్యదు అహమ్మదుఖానుగారి భావము సమంజసమైనదనియే చెప్పవలసియున్నది. ఆయన పలికిన వాక్యములు కొన్ని అసలే పలుకకుండిన నెక్కువ బాగుండెడిదేమోయని నాకుతోచినను, మహమ్మదీయులయొక్కయు, భారతభూమియొక్కయు శ్రేయోభిలాషు లెవరైనను సరే, ఖానుగారు మహమ్మదీయుల నడపిన మార్గమునకన్న విశేషము భిన్నముగ సంచరించియుండరని నే నొప్పుకొనవలసియున్నది.

మహమ్మదీయ సంఘమునకు నాయకత్వము వహించి, వైపద్ధతిని నిర్ణయించిన ఖానుగారియెడ స్వసంఘీయులగు మహమ్మదీయులలో సైతము విశేష సంఖ్యాకులకు సదభిప్రాయము లేకుండెననుసంగతి మనము గమనింపవలెను. ఆయన 'ఖొరాను' గ్రంథము నన్వయించుటలో తీవ్రహేతువాదముల నవలంబించెను. మహమ్మదీయ మతసిద్ధాంతముల కెట్టిసంబంధమును లేకపోయినను, చిరకాలానుగతములై ప్రజామోదమును వడసి పూర్వాచారపరాయణులలో పలువుర నావేశించియున్న మూఢవిశ్వాసములను, దురాచారములను, ఆయన తీవ్రముగ ఖండించెను; కావుననే పలువురు స్వమతస్థు లాయనను ద్వేషించుచుండిరి. లక్షలకొలది ఆయనను తిట్టిరి. నిందల నారోపించిరి. చాలకాలమువరకును, ఆయన స్థాపించిన అలీఘరు కళాశాలయనిన, భక్తిపరులైన మహమ్మదీయుల కసహ్యముగ నుండెను. ఇటిస్థితియందు సైతము, రాజకీయ విషయములలో మాత్రము మహమ్మదీయు లందరును నేకగ్రీవముగ నాతని నాయకత్వ మంగీకరించిరి. ఆయన కేవలకుతర్కములను, రాజకీయ పన్నాగములను, ప్రయోగించియుండినచో నంతమహిమ గలిగియుండునా? కావున, ఖానుగారి పలుకుబడికి ముఖ్యకారణమాతని పద్ధతియందలి ప్రాశస్త్యమేయని నా నమ్మకము.

అలీఘరు కళాశాల స్థాపించినపిమ్మట ఇరువది సంవత్సరముల వరకును, మహమ్మదీయులకు రాజకీయజీవనము గాని, అంతగ చెప్పదగిన రాజకీయ సంస్థలుగాని లేవు. ఒకవేళ కాంగ్రెసుకోర్కెలెవ్వియైనను సఫలమైనచో మహమ్మదీయుల కపకారము జరుగునని ఖానుగారికి గాని, ఆయన బ్రిటీషుమిత్రులకుగాని—వీరమాట వేరుగ చెప్పనేల—తోచినవెంటనే, 'మహమ్మదీయ స్వత్వసంరక్షక సంఘము'నకు చెందిన తన స్నేహితులను, అందు ముఖ్యముగ తనకళాశాల నిర్వాహకులను, సమావేశపరచి ఏదోయొక తీర్మానము కావించెడి వాడు. ఆతీర్మానము 'పయనీరు' పత్రికయందును, ఖానుగారి స్వకీయవార పత్రికయందును ప్రకటింపించెడి వాడు. ఆదినములలో మహమ్మదీయుల రాజకీయ జీవన మింతకన్న నేమియు లేదు.

తన మిత్రులగు సర్కారుద్యోగసుల కీపద్ధతి మిగుల రుచించెననియు, వారి కసమ్మతమగు వేరొకపద్ధతి నవలంబించినచో తన కళాశాలకును విద్యాసనకును సర్వవిధముల నాటంకముల కలుగజేయుదురనియు, ఆయన బాగుగ నెరిగి యుండెనని నే నంగీకరించెదను. కొందరు రాజకీయవిమర్శకు లాతని కారోపించిన దాస్యభావ మాతనియందు లేదని, నేనాతని స్వభావమును బాగుగ పరిశీలించి స్పష్టముగ చెప్పగలుగుచున్నాను. స్వతంత్రభావపూరితు డగు ఖానుగారి కీసమయానుకూల ప్రవర్తనమైనను సంపూర్ణముగ నంగీకారమైయుండి యుండదు.

౧౯౦౭ వ సంవత్సరములో, మహమ్మదీయ మహాసభ సంస్థాపనమూలమున వారి రాజకీయజీవనమున నూతనశక మారంభమైనకొలది దినములకే, అలీఘరు కళాశాలా విద్యార్థులు సమ్మెకట్టుట సంభవించెను. పోలీసుభటులు కళాశాలయందొక విద్యార్థితో కలహించిన సందర్భమున, ఆంగ్లేయులగు కళాశాలాధ్యక్షుడును, పండితులును, పోలీసువారి పక్షమూనుటయే, ఈ సమ్మెకు కారణము. దాదాపుగ నాసమయముననే, ఖానుగారి జ్ఞాపకార్థము కళాశాలలో ప్రతివత్సరమును జరుగు "సంస్థాపక స్మారక వర్ధంతి" వచ్చెను. నాటి యుత్సవమునకు, స్వర్గీయుడైన సంస్థాపకునిగూర్చి నేను కొన్ని పద్యముల 'నుర్దూ' భాషయందు వ్రాసితిని. విద్యార్థుల యాత్మగౌరవమునకును, పరదేశీయుల దురభిమానము నడంచుటకవసరమగు త్యాగమును చేయగల మన ధైర్యమునకును నిదర్శనమైన యాసమ్మె వ్యవహారమునుగూర్చి ముచ్చటించుచు, ఖానుగారియాత్మ నుద్దేశించి ఇట్లంటిని.

"మాకిట్టి 'అల్లరి' నంతయు నేర్పినది నీవే. నీవు ప్రారంభించితివి. మేము పూర్తి కావించితిమి.

ప్రధానవిరోధి

సయ్యదు అహమ్మదుఖానుగారి స్వభావమును సిద్ధాంతములు నిట్టివే యని దెలంపవాడ నేనొక్కడనే గానని చెల్పుటకు, పెక్కునిదర్శనములు గలవు. చిత్రమగు నొకసంభాషణ మిచ్చట చేర్కొనియెద. నాసోదరు డింకను ఉద్యోగి పదవి నందుండిన కాలమున నొకానొక తరుణమున, వృద్ధుడగు నొకయాంగ్లేయ యుద్యోగి నాసోదరు నవలోకించి "భారతవర్షమున ఆంగ్లప్రభుత్వమునకు ప్రబల విరోధి యెవ్వరని తలంచెదవు?" అని ప్రశ్న జేసెను. అందులకు నాసోదరు డేదియో వచియింపుచుండ వారించి యా యుద్యోగి, "కాదు, కాదు, ఆంగ్లరాజభక్తాగ్రగణ్యుడనిపించుకొనుచున్న సయ్యదు మహమ్మదు ఖానుదక్క ఆంగ్లేయప్రభుత్వమునకు ప్రబలవిరోధి వేఱొక్కడుగాదని" వచించెను. ఆతని పల్కుల కచ్చెరువంది అయ్యది వాస్తవముగా నేరదని నాసోదరుడు వాదింపుచుండ, మరల నాయుద్యోగి, 'హారో' 'వించెస్టరు' (సీమరాజ్యమందలి పట్టణములు) నగరములందు విద్యాభ్యాసమొనర్చు విద్యార్థుల వలెనే విద్యాభ్యాస మొనర్చుచు, వారివలెనే జీవనము గడపుచు, వ్యాయామ పరిశ్రమముల వారికైన నవలీల నోడింపగల అలీఘరు విద్యార్థులు, సీమనుండి యిచ్చటికరుదేరు తెల్లయుద్యోగులకు వశవర్తులై సేవలొనర్తురని దలంచుచుంటివా? అదికల్ల. షాకతల్లీ! హైందవరాజ్యమున ఆంగ్లేయపరిపాలనకు అంత్యకాలము దాపరించుచున్నది. విశ్వాసపాత్రుడగు సయ్యదు అహమ్మదుఖానే నేడు ఆంగ్లేయ పరిపాలనకు ప్రధాన విరోధి" అనెను.

మనలో పెక్కండ్రవలె యీసీమ యుద్యోగియు, ఆంగ్లేయ పరిపాలకులచే ప్రతిష్ఠింపబడిన పాఠశాలలో గరుపబడు విద్యావిధానమువలన జనించు యరిష్టముల గుర్తింపజాలడయ్యెను. విద్యావిధానప్రాబల్యముచే తప్పక జనించు యసంతుష్టినే యాతడు జూడగల్గెను. ధనశూన్యమయ్యును ఉత్తమాదర్శములకాకరమైన విద్యాలయ మొకవంక జెన్నారుచుండ, (నేటికి మూడువత్సరముల క్రిందట, నాపూర్వ విద్యాలయమిట్టి పరిణామము జెందెను) ఆంగ్లపరిపాలకులపోషణ మందుచు, జాతీయాదర్శ విరహితమై, శ్రీమంతుల యాదరణకే పాత్రమై, యసంఖ్యాకులగు యుపాధ్యాయ విద్యార్థులతో నిండియుండు ప్రాతవిద్యాలయమింకను నానగరమున బెంపొందుచుండ "నీయాంగ్లప్రభుత్వప్రధాన విరోధి" దనపోరాటమున జయము గాంచెనని గర్వింపజాలను. ఆతని విద్యార్థి సంతతులు. ఆంగ్లప్రభుత్వమునకు జోహారు లొనర్పకుండ మెలంగ గల్గునంతటి యుత్కృష్టదశ యచిరకాలముననే భారతభూమికి గల్పింప కృషిసల్పకపోయినను, యాతడు స్వమతాభిమానులగు మహమ్మదీయులను, దేశాభిమాన పూరితులగు భారతీయులను, తయారుజేయుట నభిలషించె ననియు, యయ్యదియె యాయన లక్ష్యమనియు, నేను దృఢముగ వక్కాణింపగలను.

అలీఘరు కళాశాల: మహమ్మదీయ మహాసభ

భారత భూమియందలి ముఖ్య రాజధానీనగరములలో దాదాపు ముప్పది సంవత్సరముల క్రిందట విశ్వవిద్యాలయము స్థాపనమయ్యెను. దేశమున నూతన జాతీయజీవన నిర్మాణకాలముకూడ నీముప్పదివత్సరములే! అట్టి కాలముయొక్క యవశ్య పరిణామముగ భారత జాతీయ మహాజనసభా సంస్థయు బయల్వెడలెను. ౧౮౫౭ సంవత్సరపు విప్లవమున ముఖ్యరంగమగు భూభాగమందు, తనమతస్థులకొఱకై సిపాయి కలవరము జరిగిన యిరువదివత్సరముల లోపలనే యొక మహమ్మదీయ కళాశాలను స్థాపింపగలుగుట సర్ సయ్యదు అహమ్మదుఖానుగారు చేసిన మహత్కార్యము. మరల సరిగ ముప్పదివత్సరములకే, ప్రభుత్వ'విశ్వవిద్యాలయ సౌకర్యములను పొంది తత్ఫలితమగు రాజకీయ విజ్ఞానోదయమున పాల్గొనజాలని ముసల్మానుల కొఱకు నూతనరాజకీయసంస్థ యొకటి స్థాపింపబడెను. కాలానుగుణములగు పరిణామములు కల్గుట ప్రకృతి నియమమేకదా! మరియు ౧౯౦౬ సంవత్సరాంతమున ఢక్కాపట్టణమున జరిగిన మహమ్మదీయ మహాసభనుస్థాపించినవారిలో ముఖ్యులు సయ్యదు అహమ్మదుగారి స్వంతకళాశాలలోని విద్యార్థులగుటకూడ సకారణముగ నున్నదనియే తోచుచున్నది.

ఈనూతన మహాసభాస్థాపనము భారతదేశము నందలి మహమ్మదీయుల రాజకీయ జీవనమున నూతన శకమును సృజించెను. అప్పటికి కొన్నిమాసములకు పూర్వము త్వరలో రానున్న మింటో మార్లేసంస్కరణముల సందర్భమున, మహమ్మదీయుల కోరికలను అప్పటి రాజప్రతినిధియగు మింటో ప్రభువుగారికి నివేదించుటకు రాయభారమొకటి తరలెను. రాయభారముయొక్క నివేదికము "ప్రేరణ" వలన జరిగినదని చెప్పుట, యుద్ధకాలమున కొందరు పత్రికాసంపాదకులన్నట్లు "ఇప్పుడేమియును ప్రమాదము లేదు" ప్రభుత్వమువారు హైందవ విద్యావంతుల కోరికలను త్రోసివేయజాలరనుట నిశ్చయము. కావున యలవాటుచొప్పున కొన్నివత్సరములవరకు భారతీయుల పోరు చల్లార్చి వారినోళ్లు కట్టుటకు కొన్ని సంస్కరణములను బిచ్చము పెట్టుటకు సిద్ధముగనుండిరి. పూర్వమొక కాలమున నైర్లండునందు న్యాయాధికారి విచారణ కాలమున నొకఖైదీని. "నీపక్షమున వాదించుటకు న్యాయవాది యెవ్వడైనను న్నాడా?" యని యడుగ వాడు తన యుద్దేశ్యమును దాచక, "అట్లు లేకపోయినను విచారణ సంఘమున నామిత్రులు కలర"ని బదులుచెప్పెనట' ఆఖైదీయెట్టిస్థితియందుండెనో యాకాలమున భారతదేశమునందలి మహమ్మదీయులస్థితి యట్లుండెను. కాని అప్పటికి ప్రభుత్వమునందు మహమ్మదీయులకు గల్గుమిత్రులు, రహస్యముగ, నితరులవలెనే వారినికూడ తగిన న్యాయవాదులను కుదుర్చుకొనుడని పురికొల్పిరి. ఆప్రేరణ యెట్టిస్థలమునుండి వచ్చినను ఆపర్యాయము మహమ్మదీయపక్షము బాగుగా వాదింపబడెనని చెప్పుట కెట్టి యభ్యంతరమును లేదు. అందరకును సామాన్యముగ దేశభాగములనుబట్టి నియోజకవర్గము నేర్పరచు పూర్వపు పద్ధతిలో, ముసల్మానులకు సరియైనట్టియు తృప్తికరమైనట్టియు, ప్రాతినిధ్యము లభించినదని చెప్పుటకు వలనుపడదు.

మరియు మహమ్మదీయులు ప్రథమమునుండియు తమకు కావలెనని వాదించుచున్న ప్రత్యేక ప్రాతినిధ్యము మంచిదికాదని వాదించువా రందరును అట్టిప్రాతినిధ్యము హిందూమహమ్మదీయులకుండు అభిప్రాయ భేదములయొక్క ఫలితమె కాని, వాని కదికారణము కాదని జ్ఞప్తియం దుంచుకొనవలయును.

ప్రత్యేక నియోజకవర్గము జాతీయైక్యత

మహమ్మదీయులకు అధికార వర్గమునందుగల మిత్రులు ప్రత్యేక నియోజకవర్గ స్థాపనము అచిరకాలమున హిందూ మసల్మానుల యైక్యతకే తోడ్పడునని యప్పటికి కొంచెమైనను కనుగొనలేకపోయిరి. భారతీయులకు యెంత సంకుచితముగనైనను ప్రాతినిధ్యము నొసంగుట కిదియే ప్రథమపర్యాయము. అట్టిసందర్భమున బ్రిటిషుపాలనా ప్రారంభము నుండియు నున్నరీతిగ హిందూ ముసల్మానులింకను విముఖులుగను అప్పుడప్పుడు పరస్పర కలహముల సల్పుకొనువారుగనే యున్నయెడల, సామాన్య నియోజకవర్గ స్థాపన ముభయజాతులకును ముఖ్యయుద్ధ కారణమై వారల కదివరలోనున్న భేదములను మరింత వృద్ధిపొందించి యుండును. ప్రతియభ్యర్థియు 'స్వసంఘ సంరక్షణము'ను మిషతో విమతస్థులయెడ తనకు నందరికంటె యెక్కువగనున్న ద్వేషము నూతగా చేసికొని, తన సోదరమతస్థులను తనకే వోట్లనియ్యమని కోరి యుండును. ఈపద్ధతి దోషభూయిష్ఠముగుటయేగాక దానిచేత యెన్నికలయందు రెండుజాతుల పరిస్థితులును నసమానములగుటచే అట్టి యెన్నికల ఫలితములు రెండు మతములవారికిని హానికరములుగా పరిణమించి యుండేవి. ఏలనన తన ప్రతినిధి నెన్నుకొనుటలో సఫలత నొందలేని సంఘము జయమొందిన విరోధిసంఘము నెడ తప్పక యసూయా పూరితమై యుండియుండును.

రెండు సంఘములకును నేర్పడిన భేదములు సాంఘిక, లేక, మత సంబంధమైన వగుటచే ఎన్నికల సమయమున వివిధరాజకీయాభిప్రాయ ప్రాబల్యమున కవకాశము లేకుండెడివి. జాతివైషమ్య మెక్కువగా నున్నకాలమున, ప్రత్యేక నియోజకవర్గముచే నెన్నుకొనబడు ప్రతినిధులుకూడ, తప్పక శత్రుజాతియెడ సుప్రసిద్ధా సూయాగ్రస్తులై యుందురని నాకు తెలియకపోలేదు. కాని ప్రత్యేక నియోజకవర్గముల నేర్పరచుట జాతివైషమ్యములను తగ్గించుటకు కారణమైనది.

వివిధమత సమ్మేళనము

మహమ్మదీయులకు ప్రత్యేకసంఘ ప్రాతినిధ్యము నొసంగవలెనను చర్చలో నేనుకూడ సంపూర్ణముగ పాల్గొంటిని. కాని ౧౯౧౦ సంవత్సరమున నూతన శాసనసభల యెన్నికలలో మహమ్మదీయుల హక్కులు ఆచరణ రూపమున స్థిరపడినవెనుక, భారతదేశ రాజధాని యగు ఢిల్లీనగరమునుండి దేశమునందలి రాజకీయాందోళనములలో మహమ్మదీయులు తగునట్లు పాల్గొనుటకు సహాయకారిగ నుండుటకై వారపత్రిక నొకదానిని సంపాదింప నిశ్చయించితిని. తాత్కాలికావసరములకొరకు ప్రయత్నించుటలో నప్పుడప్పుడు సంఘమునందలి భిన్న వ్యక్తులకు సంఘర్షణములు తప్పక జరిగినను, మహమ్మదీయులు తమ ప్రత్యేకావసరములను సకల భారత జాత్యవసరములతో సమన్వయము చేయవలయునను భావమును పురికొల్పుటకు మిక్కిలి శ్రమపడితిని. మతమన్న పడిచచ్చు ననేకకోట్ల జనసంఖ్యతో నిండియుండియు, భిన్న భిన్నములగు నంతర్జాతులును, మతములును, సంఘములును గల భారతదేశమునందు, యీ మతవైషమ్యముల బరిమార్చి సర్వమత సమన్వయమునకు గడంగుట భగవన్నిర్దిష్టమైన కార్యమని నానమ్మకము. ౧౯౧౪ సంవత్సరమున, అనగా నే నింకను నాక్స్ఫర్డునుంచి వచ్చి రెండు సంవత్సరములు గాకమునుపే, మహమ్మదీయ విశ్వవిద్యాలయ స్థాపనమును గూర్చి కొంచెము జంకుతోనైనను విస్పష్టముగ ముచ్చటించితిని. అప్పుడు నేను చెప్పిన దీక్రింద వివరించుచున్నాను:

“అన్నిమతములవారును కలసి యొకపరుని(విదేశప్రభుత్వమును) ద్వేషించుట యను కారణమున దక్క మరియేయితర నూతనశక్తిచేనైన నీ భరతఖండమునందలి ప్రజలందరును నొక్కటిగ బంధింపబడినచో, హిందూదేశమనునది వ్యక్తిత్వములేని యొక భూభాగముయొక్క నామమైపోవచ్చును. అట్లు కానిచో నీదేశమున సర్వమత సంయోగమైన కావలెను.” భరతఖండమందలి యన్నిమతములందును భిన్నత్వమును పెంపొందించు బీజములున్నవని తెలిసియు, దేశమునందలి నమ్మకము, ఆశ, సంపూర్ణ స్వాతంత్ర్యేచ్ఛయు చూడ, నైకమత్య బీజములుకూడ కలవనునమ్మకము నాకు కలిగెను. మతములందలి సిద్ధాంతభేదములు కేవల మతసంయోగమునకే యవకాశము నొసంగుచున్నవి కాని, మరి యొక విధమైన మతసమ్మేళనమున కవకాశమున్నట్లు తోచదు. కాని నేననువదించిన యుపన్యాసభాగమున చెప్పినట్లు, యీసిద్ధాంతభేదములు స్థానికములును, జాతీయములును గాక, మతసంబంధములయినవి. ఇరువది సంవత్సరములనుండియు నెల్లప్పుడును, నమెరికా సంయుక్తరాష్ట్రములకంటె మహత్తరమైనట్టియు, పవిత్రమైనట్టియు, నాధ్యాత్మిక లక్షణములు గలిగినట్టియు, నొకమత సంయోగము నే లక్ష్యముగా నుంచుకొని యుంటిని. మరియు ప్రస్తుత రాజకీయజ్యోతిష్కులు, హిందూ మహమ్మదీయ విభేదములు ప్రాచీనకాలమునందువలె నిప్పుడుకూడ పెంపొందగలవని భావిఫలమును సూచించినప్పుడుకూడ నేనాలక్ష్యమును మరువక దృష్టిపథమునందుంచికొని యున్నాను. ఈలక్ష్యమును కార్యరూపముగ నొనర్చుటకే నావారపత్రికను ప్రారంభించి దానికి సార్థకముగ “కామ్రేడ్” అని నామకరణ మొనర్చితిని. ‘కామ్రేడ్’ అన సర్వజనమిత్రమును, నిష్పక్షపాతియును నని యర్థము.

సోదరులారా! నాపత్రికయొక్క ప్రథమ సంచికయందు నే నప్పుడువ్రాసిన యుపోద్ఘాతవాక్యముల ననువదించుట కేవల మప్రస్తుతమని తలంపకుడు, తత్కాలమున భారత భూమియందు రేగియున్న రాజకీయాందోళనముచే, సంశయాత్మకమును, ప్రాపంచికవిషయ నిమగ్నమునగు ప్రపంచమునకు నామనోగతభావములను తేటతెల్లముగ నాప్రధానవ్యాసము తెలుపుటకు సహజముగ సంకోచించితిని. కాని ఉన్నతభావ పరంపరలకులోనగు ప్రతివారికిని, నాకుగల భావోన్మాదమే, ఆదర్శముతే; తప్పక నేర్పడియుండును. ౧౯౧౧ వ సంవత్సరము ౧౪ వ జనవరి తేదీన నేనిట్లు వ్రాసితిని.

"భారతభూమి యైకమత్యము కల్గియున్నదనుమాటను మేము విశ్వసించము. ఏలన, యట్లేయున్నయెడల, యీ సంవత్సర కాంగ్రెసు మహాసభాధ్యక్షుని శ్రమపెట్టి అన్యదేశమునుండి తీసికొను నవసర మేల? మృష్టాన్న స్మరణమాత్రమున బుభుక్షాపూర్తి కానేరదు. సర్వభక్షణాశక్తిగర్భిత వ్యాపారమునకు అభిమానార్ద్రిత దేశభక్తియొక్క వైఖరిని ప్రతిపాదించు నింద్రజాలమందు ప్రజ్ఞావైశిష్ట్యముగల ఛాందసవృత్తి మాపట్లకు మరింతనైరస్యము కలదు.

"మిథ్యాఫలవంచితములై నేత్రానందమాత్రముచే తృప్తినొందజాలక క్షుత్క్షామపీడితులై చింతనొందు విహగములమాడ్కి"

మిథ్యానిష్కముల తళుక్కుగాంచి కాంచనభ్రాంతి తప్పించుకొన నేరని మనవారు కొందరుకూడ నటువలెనే శ్రుతితర్పణమందియు హృత్స్వేదననుభవింతురు. కాని మనకు ప్రేమాస్పదుడయ్యు ఎక్కువగ భీతిల్లజేయువాడును మనమునమ్మజాలని వాడును ఎవర నిన, వ్యవహార ప్రజ్ఞావిరహితుడగు కేవల లక్ష్యమూర్తియే. అంగ్లకవివరుండగు బైరనునుగూర్చి "యత్యంత ప్రతిభాశాలియయ్యు మీమాంసకు గడంగినప్పుడు మాత్రము శిశుప్రాయుడని' జర్మనుమహాకవియగు గొటే వచించియున్నాడు. అఖండలక్ష్యసంపన్నుడయ్యు నోర్మిలేని వానిని మనముకూడ నీరీతిగనే గణింతుము. బుద్ధివైకల్యమునందిన యీదేశమునం దైకమత్యోన్ముఖమైన లక్ష్యప్రతిపాదనము నుద్యమించిన యత్నపరంపరలు సముదితములును, అసముదితములును లెక్కకు మిక్కిలిగ నిష్ఫలములగుటచే మరియొకయనాలోచితమగు యత్నము నిష్ఫలమైనచో అందునగూర్చి స్వల్పముగ నైనను సానుభూతిని చూపజాలకున్నాము. తునిగిన గాజుపెంకులను గోదుతో సంధింపజూచి వైముఖ్యతచే విసికించు యత్నభంగమునకు వగజెంది విముఖి యగుచుండు వస్తుతత్త్వమును నిందింపజూచు దుర్నయమునకు మాత్రము మనము లోనుగాజనము. అనగా స్థితిగతులను ధీరులమై యెదుర్కొందుము. ప్రత్యక్షస్థితిని గమనింతుము. ఎట్టి వికారాకృతిని వహించియున్నను, ఆదరణపాత్రము కాకపోయినను, ప్రత్యక్షస్థితిని యథాతథముగ గమనింతము. అవశ్యములగు వ్యవహార యాథార్థ్యములు తృణీకరింప జూచుట నయహైన్యతను దెల్పుచున్నది. ఐకమత్యమున కాటంకము కాజాలి లోతుగా పాతుకొన్న పట్టుదలను, భేదప్రతిపాదకము లగు నాశయప్రాబల్యములను నిష్కపటరీతి గమనించుచు, యైకమత్యసాధనమునందు ప్రధానమైన పదముగా నెంచదగును. నేటిక సంభారముల సేకరించినను, రేపనుమాటను మరువజనగు.

"హిందువులును మహమ్మదీయులును, పరస్పరానుకూల్యతలేక గాని పరస్పరవిరుద్ధముగగాని కార్యసిద్ధి నూహించినచో సభాభ్రష్టత్వము జెందుటయే గాక యధోగతిపాలగుదురని మా యభిప్రాయము.

మార్గమున కడుజాగరూకతతో నడుగిడుచుండవలయును. అధునికార్యావర్తస్థితికి సాదృశ్యము నొందగల స్థితివిశేషము ప్రాచీన, లేక ప్రస్తుత, చరిత్రముల నెందు గాన్పించదు. పురావృత్తము (చరిత్ర) పునరావృత్తి నొందదు. దానిలోకమున కింకనుమార్గద్యోతకమగుచున్నది. మనలనుకూడ శ్లాఘించ సమర్థమై యున్నది. భారతీయధర్మసందేహము లించుమించు నానారాజ్యధర్మసందేహముల వంటివి. అయినను యూరపు ఖండాంతర్వర్తులగు నయకోవిదులును వదాన్యులును నైతము జాత్యభిమానచోదితములై స్వార్థపరత్వమునకై తాండవించు యుద్ధజాలముల దగుల్కొనియున్నప్పటికిని, దండనీతిని వారింప నింకను నిరాశ జెందక రణాధిష్ఠాన దేవతయొక్క సింహాసనమున శాంతికన్యకను నెలకొల్పి వెనుదీయక యున్నస్థితియందు, భారతజాతీయ భవిష్యత్తునుగూర్చి మనము నిరాశ జెందజనునా? సమధర్ములగు నాల్గుకోట్ల జపానుదేశీయులచే సమ్మానింపబడు నత్యంతార్ద్రిత దేశభక్తియు నిశితజాత్యభిమానావేశవిజృంభణమును వర్తమానమున మనభావక్షేత్రములందు మన మంకురింపజేయంజాలక పోవచ్చును. అయితే కనడా రాజ్యమందు వర్తించుచున్న యైక్యసంపదను నెలకొల్పుట దుస్సాధ్యము కానేరదు. ఇత్యాది రసలాలసచే కాని, కల్పనాచమత్కృతిచే కాని శోభితమగుగాంధర్వపరిణయము కాకపోవచ్చును. పరస్పరానుకూల్యతలో నుద్భవిల్లిన వైవాహిక సంబంధము నిరసింపదగినది కాదు. రసికవాగ్వ్యాపారము వీడి వివేచనాసహితమైన నీరసవచోభణితినే యనుసరింతము. రసాధిష్ఠానదేవత శుభలేఖార్థములను నిరాకరింపకుండ ననుగ్రహించుగాక! ఇదియును సులభమార్గము కాదు. కాకపోయినను భారతీయ సంతానమున కాదరణపాత్రమును నిరంతరస్థానయోగ్యమునై విలసిల్లుచున్నది

* "ఓ ! ఐకమత్యమా!!"

క. వచ్చెదవు నరుల కైక్యం
బిచ్చెద విక జాతిజాతి నేర్పడ కూర్మిన్
గ్రుచ్చెదవు; మాకుగతి యిక
చిచ్చునఁ జేరుటయె, జాగు చేసిన వెనుకన్."

స్నేహితులారా? మూడు సంవత్సరముల క్రిందట నేను లక్ష్యముగా నుంచికొనిన యాదర్శముయొక్క యసంపూర్ణాకారము నైనను సందర్శించుభాగ్యము లభించెను. ఆయాదర్శమును మనము తలంచినంత సంపూర్ణముగ పొందజాలకపోతిమను మాటను మన మొప్పుకొనక తప్పదు. ఇట్టి పరిస్థితులకు ముఖ్యకారణము లెవ్వియో జంకులేకుండ నిష్పక్షపాతబుద్ధితో మన మాలోచింపవలసియున్నది. అట్లు చర్చించుటకు పూర్వము వెనుకనుండి నేను వివరించుచున్న నా ప్రథమ ప్రతికాప్రయత్నకాలమునాటి పరిస్థితులకు మరలివత్తును.

---

* "Thou wilt come, join men, knit nation unto nation;
" But not for us who watch to-day and burn.
" Thou wilt come; but after what long years of trial,
" Weary watching, Patient longing, dull denial!"

ముసల్మానులు

విదేశ వ్యవహారములు

నేనుతలచిన ట్లన్ని శాసనసభలలోను, ప్రజాశయములనే వాదించుటలో పరస్పరసాహాయ్యము చేసికొనుట కభ్యంతరము లేనట్టి హిందూ ముసల్మానులనే యీప్రత్యేక నియోజకవర్గము సభ్యులుగా నెన్నుకొనెను. అట్లయ్యు దేశమునందు సంఘములలో పరస్పరభేద మడుగంటక పోయెను. పాశ్చాత్యజాతులు ముసల్మానులయెడ చూపు దౌర్జన్యమువలనను, నాదౌర్జన్యము భారతదేశమునందలి ముసల్మానులలో గావించిన భావోద్రేకమువలనను, పరిస్థితులలో నకస్మాత్తుగ నొక నూతనవర్తనము కలిగెను. మహమ్మదీయేతర దేశభక్తులలో నిప్పటికిని, విదేశ మహమ్మదీయుల పరిస్థితులు హైందవ మహమ్మదీయులలో కలుగజేసెడి భావపరివర్తనము నెడల ననంగీకారమును చూపువారలున్నారు. కాని కొంచె మాలోచించినయెడల నేనిప్పుడు వచించిన పరిస్థితులలోని క్రొత్తమార్పు, హిందూదేశమునందలి మహమ్మదీయుల దృష్టిని స్వదేశ వ్యవహారములనుండి నిస్సంశయముగ కొంతవరకు మరల్చినను, యీవిదేశీయ ప్రభుత్వమును నమ్మిన లాభము గలుగుననెడి చిరకాలానుగతమైన మహమ్మదీయుల నమ్మకమును నిర్మూలింపతోడ్పడెను. ఇట్లు చేయుటచే భారతజాతీయైక్యము మిక్కిలి యభివృద్ధియయ్యెనని చెప్పుట కభ్యంతరము లేదు.

౧౯౧౧ సంవత్సరమునందలి పరిస్థితులు

భారతదేశమునందలి యన్నిమతసంఘములయొక్క సంయోగావశ్యకతనుగూర్చి నాకు గల యభిప్రాయములను ప్రచురించుటకు 'కామ్రేడు' పత్రికను నిర్ణయించితిని. ప్రపంచమునం దెచ్చటనున్నను ముసల్మానుల యెడల సానుభూతిని చూపవలయుననుట, మహమ్మదీయ మతసిద్ధాంతములలో ముఖ్యమైనను, అట్టిసానుభూతి కేమాత్రము భంగకరముకాకుండ స్వదేశాభిమానమును సాధించుటలో హిందూ దేశమునందలి మహమ్మదీయులకు సాయముచేయుటకు నాపత్రిక నిర్ణయింపబడినది. నేను ప్రథమమున పత్రికాసంపాదకత్వమునకు గడంగినప్పుడు నాస్వదేశమునకు బయటనుండు వ్యవహారములు నాదృష్టినంతయెక్కువగా నాకర్షించునని తలంచనయితిని. ఈజిప్టుదేశమునందలి యప్పటి పరిస్థితులంత సంతృప్తికరముగా లేనిమాట వాస్తవమే! ఇంత కాలమునుండి యైరోపా ఖండలిరాజ్యములలో నొక్కయింగ్లాండుతోనే మనకు సంబంధముకలదు. అట్టిపరిచితమైన యింగ్లాండు దేశము, టర్కీ పరిషియాలయందు క్రొత్తగ సాహసముగస్థాపింపబడిన రాజ్యాంగ సంస్కరణములయెడ ప్రథమమునసానుభూతియున్నట్లు చాటియు తరువాత మనమనుకొనునంతటి శ్రద్ధను చూపకపోయెను. మనరాజకీయ దృష్టిలోనికి వచ్చిన రెండవదేశము రష్యాదేశము. నూరుసంవత్సరముల క్రిందట ఫ్రాన్సుదేశమునకు జరిగిన సంపూర్ణాపజయకాలమునుండియు రష్యా యైరోపా ఖండమునందలి రాజ్యములలో మిక్కిలి బలము కలదని ఎంచబడుచుండెను. మరియు నాసియా ఖండమందుకూడ నంతకంటె బలము సంపాదింప వలయునని ప్రయత్నించెను. ఇట్లున్నంతకాలము రష్యా మానవజాతికి ప్రబలశత్రువనియు, వంచుచే నారాజ్యము నోడించి తత్ప్రియత్న భాగము గావించుటయే, యింగ్లాండుయొక్క పవిత్ర కార్యమనియు పాలకులు మనకు బోధనములు గావించిరి. కాని జపానుదేశముయొక్క సత్వరాభ్యుదయమును, తూర్పున దానికి గలిగిన సంపూర్ణ జయమును, నితర ప్రాచ్యదేశములను సగర్వముగ తలలనెత్తి తిరుగుటకు ప్రోత్సహించుటయే గాక, రష్యాదేశస్థితిగతులలో సంపూర్ణములైన మార్పులను గలుగజేసెను. రష్యాను సంపూర్ణముగ జయించిన జపానుదేశమిప్పుడును వెనుకనుకూడ నింగ్లాండునకు మిత్రదేశమయ్యే యుండెను. అయినను రష్యా పూర్వ మొకప్పు డున్న గర్భశత్రుస్థానమునుండి తొలగి రష్యా యింగ్లాండుదేశములకు సంపూర్ణ మైత్రి సమకూరెను. ఈ కారణములచే సమీప ప్రాచ్య రాజ్యాంగవ్యవహారములలోకూడ మార్పులు కలిగెను. పరిష్యాలో బహిరంగముగ నిరంకుశత్వమును చూపుటయేగాక యసంఖ్యాకములగు యుద్ధసంకేశములను పంపనుద్యుక్తమైన రష్యాయెడల యభిప్రాయములు మారెను. టర్కీయందుకూడ చిరకాలానుగతమైన ట్యూటన్ స్లావు విరోధము నూతన బలముతో తలసూపి తుదకు ఫ్రాంసు మిత్రమండలి, బాల్కను రాష్ట్రమిత్రవర్గమునకును వైరముగా పరిణమించెను. సమీప ప్రాచి మరియొకమారు యూరపునందలి రాజ్యాంగవైరము యొక్క కేంద్రస్థానమయ్యె.

ఇంతకాలమువరకును, బాల్యమునుండియు మహమ్మదీయ రాజ్యములయెడ నింగ్లండును మిత్రముగను, రష్యాను శత్రువుగను పరిగణింప నలవాటు పడిన హైందవ మహమ్మదీయులలో నీపరిస్థితులు కొంతకలవరముకలిగించెను. కాని భారతదేశమునందలి హిందూమహమ్మదీయ విభేదములు వారప్పటికి గమనింపవలసిన ముఖ్యవిషయములుగ గన్పట్టెను టర్కీ, పరిష్యా పరిస్థితులు దూరస్థలములగు విషయములుగ నుండె, పరస్పర వైషమ్యముల కలన కలిగిన భావోద్రేకము, భారతదేశమునందలి హిందూ మహమ్మదీయ విభేదములే కొంపలుమునుగు గొప్ప యంతర్జాతీయ విషయములనుగా జేసెను.

వ్యవహారములు సరిగా నేనుసూచించినంత యుత్సాహకరముగా పరిణమించలేదు. ౧౯౧౧ సంవత్సరము మహమ్మదీయ రాజ్యములపట్ల ధూమకేతువయ్యెను. టర్కీ పరిష్యా మొరాకో దేశములందలి నూతన రాజ్యాంగ సంస్కరణముల యాచరణము విఘ్నపరంపరాహతమై తుదకు వాతావరణముమారి తుపాను చెలరేగెను.

ఢిల్లీదర్బారున చేయబడిన రాజ ప్రకటన

హిందూదేశమునందలి మహమ్మదీయులపట్లకూడ ౧౯౧౧ సంవత్సర మెవ్వరు సూచింపజాలనంత యపకారి యయ్యెను. తత్సంవత్సరాంతమునకు కొన్ని దినములకు బూర్వము చక్రవర్తిగారు ఢిల్లీలో నొక విపత్సూచకమగు ప్రకటనమును గావించెను. తానాసంవత్సరమున పట్టాభిషిక్తుడనైతినని స్వయముగ వచ్చి నిండుపేరోలగమున తెలియజేయుటయే దర్బారుయొక్క యుద్దేశ్యమని పైకి కనపట్టెను. "అట్లు

రాజు తనస్వదేశమును వీడివచ్చుట బ్రిటిషు ఆచారమునకును, రాజ్యాంగవ్యవహారపద్ధతికిని దూరమైన పెద్దత్రోవయని" యందరిచె నంగీకరింపబడెను. ఈ యాచార నూతనత్వమును, భారతప్రజలకేగాక రాష్ట్రీయప్రభుత్వములకుకూడ తెలియకుండ తత్సందర్భమున ననుసరింపబడిన రహస్య ప్రవర్తనమును, సమర్థనీయము లనియే చెప్పవచ్చును. ఏలన యీరాజప్రకటనము, భారతదేశమునందు బ్రిటిషురాజ్య ప్రారంభము నుండియు ప్రకటింపబడినవానిలో నుదాత్తతమమై యున్నది. మరియు నా ప్రకటనమే చేయబడకముందు, ప్రభుత్వము నెడల ప్రబలమైన యసూయను పుష్టింప సమర్థమైనట్టియు; విశాలవ్యాప్తమై యణగద్రొక్కుటకు దుస్సాధ్యమైనట్టియు, నాందోళనము నెట్లు శమింపజేయవలెనో యను బహిరంగచర్చ యీ యాందోళనము నపాకముగ చేసి యుండును. ఆప్రకటనమునందలి యంశములలో రెండు మిక్కిలి ముఖ్యమైనవి లార్డుకర్జను బంగాళీలయెడ చిరకాలమునుండి తనకున్న పగదీర్చుకొనుటకు గావించిన బంగాళా విభజనమును రద్దుకావించి పునస్సమ్మేళనము చేసి, ప్రాచ్యపశ్చిమభాగములను కలిపినవెనుక బీహారు ఒరిస్సాలను ప్రత్యేక రాష్ట్రముగ మార్చుట మొదటిది. కలకత్తానుండి ఢిల్లీకి రాజధానిమార్చి పరోక్షముగా బంగాళమును శిక్షించుట రెండవది. ఈ రెండువ్యవహారములను, ప్రభుత్వమువారు చేసిన కాల స్థల పద్ధతుల మరచి, పరస్పర సంబంధము లేని రెండు ప్రత్యేక విషయములుగ పరిగణించినయెడల రెండును నాకు సమ్మతములేయని నేను 'కామ్రేడు' పత్రికలో వ్రాసియుంటిని. ఈబంగాళాసమ్మేళనము ౧౯౦౫ సంవత్సరమున జరిగియుండవలసినది. రాజధాని మార్పు ౧౮౫౮ సంవత్సరమున జరిగియుండవలసినది. కర్జన్ మిడిల్టన్ ప్రభువులు త్వరపడి తప్పుగావించిరి. హార్డింజి క్రూప్రభువులు జరిగిన తప్పునకు తీరికగ పశ్చాత్తాపపడుచుందురు. ఆప్రకటనమునందలి యన్ని వ్యవహారములలోను ఢిల్లీని రాజధానిగా జేయుట మిక్కిలి ముఖ్యమైనదనియు, రాజధానిమార్పుయొక్క ఫలితముగ మాత్రమే బంగాళా పునస్సమ్మేళనము జరిగెననియు, బంగాళీయుల యభిప్రాయములను తృప్తి నొందింపజాలు ప్రత్యేక విషయములగలవ బంగాళీలు సంతృప్తి నొందుదురని ప్రభుత్వమువారు తలచిరనియు, రాజధానిమార్పునకు విరుద్ధముగ కొందరు బంగాళీలు చెప్పు నభ్యంతరములకు బంగాళా సమ్మేళనము ప్రతిఫలముగ నొసంగబడెననియు, రాజ ప్రకటనమువలనను భారతప్రభుత్వమునకును నిండియా కార్యదర్శికిని జరిగిన యుత్తరప్రత్యుత్తరములవలనను తెలియగలదు. తూర్పు బంగాళమునందలి యార్థికములైన చిక్కులు, అస్సామును బంగాళముతో ముడిపెట్టుటవలన గలుగు నష్టములు, రాజసాహే ఢాక్కాలమధ్య ప్రయాణాది సౌకర్యలోపములు, మొదలగు నంశములు, 'నిశ్చితవిషయము' న నిశ్చితము గావించుటలో కారణములగుటకు తగియుండినను, భారతప్రభుత్వ మిండియా కార్యదర్శికి వ్రాసిన యుత్తరములో వీనిలో నొక్కటియైనను పేర్కొనినట్లు గాన్పింపదు. ఆయుత్తరమున, ౧౯౦౫ సంవత్సరమున చేయబడిన బంగాళావిభజనము తత్కర్తలకు గల రెండభిప్రాయములను సఫలము గావించెనని వ్రాయబడెను. అందిట్లున్నది.

"మిక్కిలి భారమైన బంగాళాపాలనమును సులభము చేయుటయెగాక, తూర్పుబంగాళమునందలి మహమ్మదీయులకు యిదివరకు ననుభవింపని కొన్ని సౌకర్యముల నందుటకు వీలుగలిగెను."

కాని భారతరాజధానిని తన రాజధానిగా చెప్పుకొను గౌరవమును బంగాళము కోల్పోయెను. అంతియెగాక భారతప్రభుత్వమును సమీపమునుండి విమర్శించుటకును, దానికి నిరంతరము నొత్తిడి కలిగించుటకును, సౌకర్యములను కూడ కోల్పోయెను యూరపు ఖండముయొక్క విదేశ రాజ్యాంగ వ్యవహారములలో "లాభాలాభములు సమానములుగా నుండవలెన"ను సూత్రము పలుమారు మన కనుభవైక వేద్యమగుటచే మనకు దానియెడల సంపూర్ణమైన జుగుప్సకలిగినది. ఆసూత్రానుసారముననే యీజిప్టుతో నింగ్లాండు తనయిష్టము వచ్చినట్లు ప్రవర్తించు నధికారమునకు ప్రతిఫలముగ ఫ్రాంసునకు మొరాకో యొసంగబడెను. అట్లె యిటలీదేశమునకు ట్రిపోలీదక్కెను. తదనుసారముననే జర్మనీ అగాడిర్ నందు దురాశాప్రేరితమైన యాక్రమణమును గావించెను. ఈపాడుసూత్రము భారతదేశముయొక్క పరిపాలనా వ్యవహారములలోనికికూడ మెల్లగ ప్రవేశించినది. ఇండియా ప్రభుత్వమువారొక మారిట్లు వ్రాసిరి:—

"తూర్పుబంగాళము, అస్సాము, బంగాళా విభజనమువలన నిస్సంశయముగ లాభమునందినవి. రాష్ట్రమునందలి ప్రజలలో నధిక సంఖ్యాకులగు మహమ్మదీయులు రాజభక్తిగలిగి సంతృప్తులై యున్నారు. కాని రెండురాష్ట్రములందును భూస్వాములందరును బంగాళీలే! వారే యధిక సంఖ్యాకు లుద్యోగములందున్నారు. దేశవ్యవహారములలో కూడ వారికే పలుకుబడి యెక్కువగకలదు. అట్టిబంగాళీల యసంతృప్తి యథాప్రకారముగ బలవత్తరముగనే యున్నది"

ఆకాలమున నే నిట్లు వ్రాసితిని:—

"దేశభక్తి గల్గినట్టియు, తృప్తులైనట్టియు, నొక సంఘమునందలి వారి కొలదియాస్తులను బలాత్కారముగ దొంగిలించి, యసంతృప్తులైనట్టియు, రాజభక్తి విహీనులైనట్టియు, మరియొక సంఘమునకు బలవంతముగ కట్టిపెట్టుటకంటె సులభకార్యమేమున్నది." మహమ్మదీయుల కంతటి దురాశయేలేదు. దురాశలేనపుడు ప్రతిఫలములేకపోవుట రాజనీతిలోనిసుప్రసిద్ధసూత్రమేకదా?

రాజప్రకటనవలన మహమ్మదీయ రాజకీయ వ్యవహారములలో గలిగిన మార్పులు

నేను 'కామ్రేడ్' పత్రికలో "మహమ్మదీయులు సర్కారువారి నిర్ణయము నంగీకరింపవలెననియే మాయభిప్రాయమని వ్రాసితిని. కాని, వారి కన్యాయము జరిగినదని చెప్పక తీరినదికాదు. వంగదేశ విభజనకు పూర్వము వారికెట్టి యిబ్బందు లుండినను, బలహీనులకు సహజమైన యోరిమితో వానినన్నిటిని సహించి మిన్నకుండిరి. వంగదేశ విభజన కావలయునని యాందోళన కావించినది వారు కాదు. విభజనవలని లాభమును పొందుటకు వారర్హులే యైనను, అది వారికి తల్లవన్ని

తలంపుగ ప్రాప్తించిన వరమయ్యెను. వారిస్థితి బాగుపడ నారంభించెను. దానితో వారియాశలును వాంఛలునుకూడ వృద్ధినొందెను. నడమంత్రపుసిరి దాపురించిన వారందరి వలెనే మహమ్మదీయులును ఒక్కొకప్పుడు గర్విష్ఠులై పింఛము విప్పుకుని తైతక్కలాడు నెమళ్ళవలె సంచరించిరని కూడ నంగీకరింపవచ్చును. కాని కైపెక్కినవానిని తాత్కాలికానందము వలెనే, ఈనూతనస్థితి విశేషకాలముండలేదు. అకస్మాత్తుగను, నతి తీవ్రముగను పతనము సంభవించెను. స్వాతంత్ర్యమును బడసిన బానిసలను మరల విక్రయించినట్లయ్యెను. పగసాధించుట యనిన ప్రతివారికిని మహదానందమేకదా! బానిసలను మరల తమయజమానుల కొప్పగించినంతనే యజమానులు కొరడాలను పాదరక్షలను నధికముగ ప్రయోగించినందులకు యజమానుల నేమనగలము? తూర్పుబంగాళమునందు మహమ్మదీయులు పాలకుల పక్షము వహించిన తోడి దేశీయులతో పోరాడిరి. ఇట్లు ప్రయోగింపబడిన మహమ్మదీయులగతి తుదకేమయ్యెను? దేశీయులతో పోరాటమింకను సాగించుట చిక్కగానున్నదని పాలకులు గ్రహించినంతనే, అతిత్వరితముగ సంధిచేసికొని, తమకంతవరకును తోడ్పాటొనరించిన మహమ్మదీయులను తోడిదేశీయుల యాగ్రహమునకు గురిజేసి విడనాడిరి. ఇటుల 'రాజభక్తి' పరుల కన్యాయము కావించి వారు గాబట్టుకొనిన హక్కులను నశింపజేసి; 'సంతృప్తి' యను మహాపాతకమున కొడిగట్టుకొనినవారిని శిక్షించిన నీచవింతద్రోహమునకన్న నీచమైన సందర్భము ప్రపంచ చరిత్రయందు గాంచుట కష్టము. రాజప్రకటన కావింపబడిన వెనువెంటనే నేను ఆరాష్ట్రపతియగు సర్ చార్లెసు బెయిలీగారిని (ఈయన నిప్పుడొకమూలకు త్రోసినారు) సందర్శింప నేగినపుడు సింహప్రభువును, సర్ వినోద మిత్తరును నగుపడి రాజప్రకటనగూర్చి నాయభిప్రాయమేమని యడిగిరి. "వంగదేశపు హిందువులకు సంబంధించినంత వరకును 'కొంతలాభము కొంతనష్టము'; "బలశీలురును రాజభక్తియుతులును" నగు బేహారు ప్రజలకు 'కేవలము లాభము'; తూర్పుబంగాళపు మహమ్మదీయులకు 'కేవలము నష్టము'; మహమ్మదీయుల రాజభక్తికిని బహుమానముగ కావలసినంత పరాభవము జరిగెను" అని చెప్పితిని. పరాభవమధికమై అజీర్ణపుశాధమాత్రము రాకుండు గాకయని నెమ్మదిగ నాలో నేను ప్రార్థించి వెడలిపోతిని. అంతకు కొంచెము పూర్వము దర్బారు సమయముననే నేనతిత్వరితముగ రాజప్రకటనను చదువుచుండ నాప్రాతస్నేహితుడును సి. ఐ. డి. అధికారియు నగు సర్ చార్లెసు క్లీవులాండు గారు నన్ను పలుకరించిరి. పత్రికాధిపతుల శిబిరములో ప్రకటన ప్రతులను పంచిపెట్టుచుండిన యుద్యోగివద్దనుండి మొట్టమొదట నొకప్రతిని సంపాదించినవారిలో నేనొకడను. క్లీవులాండు గారు నన్నుగూర్చి "ప్రకటనలో మీకుగాని నాకుగాని ఏమైన బహుమతికలదా"యని 'చమత్కారముగ నడుగ నాకోపము నణచుకొనజాలక "నాకేమియు లేదుగాని మీకుమాత్రము చేతినిండ పనికలుగగలదు"ని యంటిని. నాజ్యోతిష మబద్ధమైనదని ఎవ్వరనగలరు?

మిత్రులారా! మహమ్మదీయుల రాజకీయ పురోగమనమునం రాజప్రకటన ప్రాధాన్యమును వహించుటచే,దీనివిషయమై నేనింత విపులముగ చెప్పవలసి వచ్చినది. సోదరదేశీయులనుండి తమ్ముకాపాడుకొనుటకై మహమ్మదీయు లెంతకాలము విదేశీయ ప్రభుత్వమును నమ్ముకొనియుందురో, అంతవరకును నిట్టిద్రోహములు జరుగుచునేయుండునని, వారికి స్పష్టముగ తెలియుట కింతకన్న నేమికావలెను స్వదేశ, విదేశ వ్యవహారములందెందును ప్రభువుల తోడ్పాటును నమ్మియుండరాదని మహమ్మదీయులు గ్రహించిరి. ఒకవేళ నంత మహత్తరత్యాగమును కావింపకయే, సోదరదేశీయులతో పొత్తుగలుపుకొని, శాశ్వతశాంతియు, సౌహార్దమును సంపాదింపగలుగుదుమేమోయని వారాలోచింప నారంభించిరి.

స్వరాజ్యము మహమ్మదీయ మహాసభవారి లక్ష్యమగుట

మహమ్మదీయ మహాసభ ఎన్నడును హిందువులకుగాని, కాంగ్రెసుకుగాని, వ్యతిరేకమైన సంస్థాపన కాకపోయినను; దేశమునందలి ఇతర సంఘములతో చెలిమియు సహకారమును పెంపొందించుట వారియుద్దేశములలో చేరియుండినను; వంగదేశ విభజన విషయమై యాందోళన తీవ్రముగనుండిన దినములలో ప్రారంభింపబడిన దగుటచే సహజముగ ప్రత్యేకసంఘ ప్రయోజనముల సంరక్షణయు, రాజభక్తియు మహమ్మదీయమహాసభోద్దేశములలో జేర్పబడెను. ఢిల్లీ ప్రకటనమైనపిమ్మట నొకసంవత్సరమునకు, మహాసభాకార్యనిర్వాహకవర్గము సభాధర్మసులు మార్పుకావలెనని సూచించుచు, నూతనలక్ష్యమునందు "భారతవర్షమున కనువగు స్వపరిపాలనము"నకు ప్రధానస్థానమొసగిరి. తరువాత మార్చినెలలో జరిగిన మహాసభా సమావేశములో నీమార్పు ఆమోదింపబడెను. ఇందునుగూర్చి నేనిట్లు వ్రాసితిని:

"మహమ్మదీయుల నూతనలక్ష్యము మార్గమధ్యమందలి విశ్రమస్థానమువంటిది. అచ్చటనుండి పరికించినచో, వారిగమ్యస్థానము స్పష్టముగ కాన్పింపగలదు."

నేటి మహమ్మదీయుల యభిప్రాయములు సక్రమముగ బోధపడుటకై, జాతీయవాదులెల్లరును, మహమ్మదీయులైనను, యితరులైనను, నేనాదినములలో 'కామ్రేడు' పత్రికకు వ్రాసిన వాక్యములను జాగ్రత్తగ పరిశీలింప గోరెదను:—

"స్వపరిపాలనా సంపాదన, పాలకులు పరిపాలనావిధానమునందు కావించు సంస్కరణములమీదగాని, పాలకపాలితుల యన్యోన్యసంబంధ విశేషముమీద నైననుగాని, సంపూర్ణముగ నాధారపడియుండదు. ఆత్మవికాసముయొక్క అవశ్యపరిణామమే స్వపరిపాలనము. కాని భారతవర్షమింకను సంపూర్ణముగ నాత్మవికాసమును పొందలేదు. పరస్పర విరుద్ధములైన ప్రయోజనములు, మతములు, సంఘములవారెల్లరును, భారతవర్షమునకు భౌతికాకార మొక్కటైనటులనే, ఆత్మకూడ నొక్కటియే నని గ్రహింపవలెను. ఇంతమాత్రమే చాలదు. మానవ శరీరమునందు వివిధావయవములుండినను, మానవుని మానసిక, నైతిక ప్రవృత్తు లెప్పటికప్పుడు మార్పుచెందుచుండినను, తన ప్రత్యేక వ్యక్తిత్వము ననుభవించిన రీతిగనే, భారతీయ ప్రజలెల్ల

Hoisting of Swaraj Flag, Cocanada



స్వరాజ్యధ్వజారోపణము, కాకినాడ

The Congress Pandal, Cocanada



దేశీయమహాసభామందిరము, కాకినాడ

Weaving Exhibition of the Khadi Asrama, Bontala Kodur, Cocanada



ఖద్దరునిర్మాణవిధానము - బొంతలకోడూరునందలి ఖాది ఆశ్రమనివాసుల ప్రదర్శనము, కాకినాడ

The Industrial Demonstration made by the Andhra Jatheeya Kalasala, Machilipatnam, at The Cocanada Congress



బందరు ఆంధ్రజాతీయకళాశాలవారి పారిశ్రామిక ప్రదర్శనము, కాకినాడ కాంగ్రెసు

రను తమ యైక్యతను గుర్తించినచో, నిక స్వరాజ్య సంపాదనమును బ్రతిఘటింపజాలిన వారీ భూలోకమున నెవ్వరును లేరు. కాని తమ రాజకీయ లక్ష్యమును నిర్ణయించుటకు జాగరూకతతో మెలంగుడని మేము బోధించినటులనే, జాతీయ పునర్నిర్మాణపద్ధతులందు సైతము కేవలము పరుల ననుకరింపరాదని హెచ్చరించుచున్నాము. భారతవర్షమున జాతీయైక్యతకు భంగకరముగ కన్పట్టు చిన్నచిన్న సంఘములను నశింపజేయుటవలన గాక, వాని ప్రాబల్యమును, ఆవశ్యకతను నంగీకరించుటవలననే, రాజకీయ సమ్మేళన మేర్పడగలదు. భారతజాతీయ నిర్మాతలకు తగిన లక్ష్యమును సూత్రప్రాయముగ చెప్పవలసినచో, అమెరికా సంయుక్తరాష్ట్రము లంగీకరించిన, "భిన్నత్వమున నేకత్వము" అనునదియే యుత్తమోత్తమముగ గాన్పించుచున్నది.

మహమ్మదీయులు: విదేశ వ్యవహారములు.

విదేశ వ్యవహారములలో ౧౯౧౧ సంవత్సరారంభమున, మహమ్మదీయుల సంతాప మధికమయ్యెను. గతించిన సంవత్సరమంతయు తమకష్టము లెట్టులైనను గట్టెక్కునని యాశగొనియుండిరి. అది నెరవేరలేదు. సరిగదా, వైపెచ్చు సంవత్సరప్రారంభమునాటికంటె సంవత్సరాంతమున కెక్కుడు విషమస్థితు లేర్పడెను. ౧౯౧౧ సంవత్సరశరత్కాలమున ట్రిపోలీదేశము నిటాలియనులు అన్యాయముగ దోచుకొనిన సందర్భమున, మహమ్మదీయుల కంతర్జాతీయ ధర్మముల యెడ గల విశ్వాసము క్షీణించెను. వారికిది మిగుల సంతాపకారణ మయ్యెను. ఆ విశ్వాసము సంపూర్ణముగ నడుగంటుటకు పర్షియాదేశమున రషియావారి చర్యలును, ఇంగ్లీషువా రందుల కొసంగిన యర్ధాంగీకారమును విశేషముగ తోడ్పడెను. ఈ రెండు సందర్భములందును పాశ్చాత్యుల రాజ్యకాంక్ష దుస్సహములగు హింసలకును, దురాగతములకును, కారణభూత మయ్యెను. ట్రిపోలీ సుక్షేత్రములోని ఘోరహత్యలెవ్వరు మరువగలరు? కర్బెలా రణరంగమందలిదుర్గతియొక్క వర్ధంతినాడు పారశీకసంవత్సరోత్సవము జరిగెను. నాడు జరిగిన ఘోరములును, అందు ముఖ్యముగ, ఉత్తరపారశీకమున ప్రధానమతాచార్యులై, "తన విజ్ఞానము, సత్ప్రవర్తనము, పరమతసహిష్ణుత లోనగు గుణగణముచే మహోన్నతగౌరవ మనుభవించిన" 'షేకత్ ఇస్లాము' బిరుదాంచితుడగు పుణ్యపురుషుని యురిదీయుటయు మరచు టెట్లు? మహమ్మదీయుల మనస్సంతాపము నింకను వృద్ధిచేయగల విషయము లింకను కావలసియుండినచో, ఇటాలియనులు మిగుల పవిత్రమగు 'కాబా' పై నాకాశవిమానముల దాడిసాగించెదమని బెదరించుటయు, 'మెషాదు'ను రషియావారు ముట్టడించి, ఫిరంగులు కాల్చుటయు, ఆపనిని పూర్తిగావించెను. (పారశీక దేశమునందు కొంతకాలమునుండి పారశీకులయెడ స్నేహభావ మూనుటచే దేశమునుండి వెడలగొట్టబడిన) షూస్టరుగారు లండను నగరమున 'పారశీకసంఘము' చే నొసంగబడిన విందుసందర్భమున నిట్లు నుడివెను:—

"నాకు గలిగిన కష్టమును నేను పాటింపను. కాని, అంతర్జాతీయ వ్యవహారములలో క్రైస్తవమత నియమములు వర్తింపవని మహమ్మదీయులు కనుగొనుటచే నొందిన కోపాతిరేకమును గూర్చి నాకుగల సానుభూతిని వ్యక్తపరుపక పోయినచో, కేవలము మోసకారి నగుదును."

పైవాక్యములెంత సత్యములు! ౧౯౧౨ సంవత్సర శరత్కాలములో ప్రారంభమై, ఒకప్పుడు ౫౦౦ సంవత్సరములనుంచి స్థావరముగ నున్న తురుష్కులను ఐరోపాఖండమునుండి తరిమివేయునట్లుగపడిన బాల్కనుయుద్ధము ప్రారంభ మయ్యెను. అందలి యనుభవములు మహమ్మదీయుల కోపానలమును మరింత ప్రజ్వలింప జేసెను.

భారతవర్షమునందలి మహమ్మదీయుల
భావములు మార్పునొందుట

౧౯౧౧ సంవత్సరమాదిగ, తురుష్క, పారశీక-మొరాకో రాజ్యముల శత్రువులపట్ల యాంగ్లేయుల ప్రవర్తనము, హైందవ మహమ్మదీయుల కుపితులనొనర్చి, ఆంగ్లేయ పరిపాలనయెడ విముఖుల నొనర్చివైచెను. ఈకారణమున, భారతవర్షమున నాంగ్లేయులకును మహమ్మదీయులకును గల పూర్వపు గౌరవస్నేహ భావములకు భంగమువాటిల్లెను. పరిపాలనమున గుందు ప్రజాళికసాధారణ మగు ధైర్యసాహసములతో వార లాంగ్లేయపరిపాలనమును విమర్శింపజొచ్చిరి. ఆకాలమున నింగ్లాండుదేశమున బరిపాలనా కార్యముల నిర్వహించు నతివాదులపై భారతవర్షమునందలి తెల్లయుద్యోగులు గినుకదాల్చినను అట్టి ఆంగ్లప్రభుత్వచర్యలనుగూర్చియే విమర్శనల జేయసాహసించు, భారతీయులగాంచి, యనుమానాస్పదులైరి. 'కామ్రేడు' పత్రికపై తేబడిన యభియోగము, యిప్పుడంతరించిన ముద్రణశాసన మెంతహాని యొనర్పగలదో, భారతీయులకు సువ్యక్తమొనర్చెను.

తురుష్కదేశమునుండి యరుదేరిన కరపత్రమును స్వాధీమొనర్చుకొనుటకే 'కామ్రేడు' పత్రికపై యాయభియోగము దేబడెనని మీ రెల్ల రెరింగినవిషయమే. మాసిడోనియా రాజ్యమున బాల్కను రాష్ట్రపాలకు లొనర్చిన ఘోరహత్యలవర్ణించుచు నాబాల్కను రాజ్యమును నిర్జింప క్రైస్తవుల తోడ్పాటునకై యీ కరపత్రమూలమున నాంగ్లేయుల వేడుకొనిరి. 'కామ్రేడు' పత్రికా విచారణ యింకను ముగియలేదు. ఇంతలో కాన్పూరుపట్టణమున జరిగిన విషయములు ముసల్మానుల మరింత కుపితుల నొనర్చెను. కాన్పూరు నగరమున నొక చిన్న మసీదులోని యొక పార్శ్వమును బడగొట్టుటయు ముసల్మానులాగ్రహపూరితు లగుటయు మున్నగునవి సంభవించెను.

ఇక్కారణమున, నెవ్వరికిని నుపకారిగాక హైందవమహమ్మదీయులం గలవరింపజేయు విదేశరాజ్యాంగపద్ధతులను, హైందవపరిపాలనాయైఖరులను, విడనాడుడని బ్రిటిషుపరిపాలనాధికారుల వేడుకొనుటకై నేనును, ఆతరుణమున మహమ్మదీయ మహాజనసభాకార్యదర్శియు, గలసి యింగ్లాండు రాజ్యమునకు బయనమైతిమి.

ఇక్కార్యమున మేము గొంతవరకును విజయమును గాంచితిమి. అంత నొక్క సంవత్సరములో, ప్రపంచమంతయు గల్లోలపరచిన మహా

విషయములు సంభవించెను. ఐరోపామహాసంగ్రామము రేగుటయు, తురుష్కసామ్రాజ్యము ఆంగ్లేయదేశమునకు శత్రుపక్షమున జేరి సమర మొనర్చుటయు, తత్కారణమున లార్డుహార్డింజినొద్దకు భారతీయ మహమ్మదీయు లంపిన రాయబారము ఫలరహిత మగుటయు సంభవించెను.

సంగ్రామ ప్రారంభము; భారతవర్షమున మహమ్మదీయ సంచలనము

జర్మనుమహాయుద్ధము ప్రారంభమయినతోడనే ౧౯౧౪ సంవత్సరము ఆగస్టు 12 తేదిని నేను నా 'కామ్రేడు' పత్రికయందు వ్రాసిన వ్యాసమున, బ్రిటీషుపరిపాలకులకు జోహారు లొనర్పజాలని మహమ్మదీయ విద్యాధికుల యభిప్రాయముల వ్యక్తపరచితినని దలంచెదను. అందిట్లు వ్రాసితిని:—

“భారతీయులలో వివేకవంతులింకను కలరు. వారలు ప్రభుత్వమునకు సేవలొనర్చెదమని యార్భాటములు జేయక ప్రజలలో వారికి గల పలుకుబడిని వినియోగించి పరిపాలకులచిక్కుల తగ్గింపజూతురే గాని వృద్ధియొనర్ప బ్రయత్నింపరు. భారతవర్షమున బ్రస్తుతస్థితియందు బ్రిటిషుసామ్రాజ్యముతోడి సంబంధ మత్యంతావశ్యక మని విశ్వసింతురు. వారలు సద్భావప్రేరితులని చెప్పుటకు వేరొండు నిదర్శన మేమి గావలయు?

ప్రభుత్వ విమర్శకులు స్వలాభాపేక్షితులయ్యు, “చిత్తము మహాప్రభో” యను నామమాత్ర రాజభక్తుల కంటె విశ్వాసపాత్రులు.

తురుష్క-పారశీక, మొరాకో, రాజ్యములతోడిసంబంధములలో ఇంగ్లాండుదేశము, భారతీయ మహమ్మదీయుల యభిప్రాయముల గౌరవించినను గౌరవింపకున్నను; మొన్నటి మహాసంగ్రామమున తురుష్కుల ప్రవర్తనమును గూర్చి సార్వభౌముని యమాత్యులు నుడివిన నుడువులు, సమంజసమైనను గాకపోయినను, పరస్పర విరుద్ధములైనను గాకున్నను, ఆస్ట్రియా రాజ్యము బాస్నియా హెర్జిగోవినా రాష్ట్రములలోను, యిటాలియా రాజ్యము ట్రిపోలిపైని రాష్ట్రములోను, సంధిసూత్రముల మంటగాల్చినతరి యాంగ్లేయులచర్యలు సంధిసూత్రములు పరమపవిత్రములని వారొనర్చిన ప్రకటనలకు విరుద్ధములైనను గాకపోయినను; ట్రిపోలిబాల్కను రాష్ట్రముల, స్తన్యపానమొనర్చు పసిగ్రుడ్డులను, నిస్సహాయులగు యబలాసంతతులను, వృద్ధాప్యమున నడువనేరక మంచమున బడియుండు ముదుసలి జనంబులను, హత్యల గావించిన యుదంతమును వినిన, వారల యంతరాత్మల వేదన, జనించినను జనింపకున్నను; యేకసామ్రాజ్యముననే వలసరాజ్యపాలకులు, శ్వేతేతరులగు, సోదరపౌరులపై నెరపు బరిపాలనము, సరసమైనను గాకపోయినను; తల్లిరాజ్యము తన యధికారమంతయు వినియోగించి, వలసరాజ్యాధికారులు గావించు దుర్నయంబు వారించినను, వారింపజాలక “నేనేమియు జేయజాలనని, గాళ్లుజాచినను”; హక్కు-బాధ్యతల క్రమవిభాగముకొరకును, తమ రాజ్యంపు భారతీయులొనర్చు యాందోళనమును, భారతీయ నిరంకుశ ప్రభుత్వము స్నేహభావముతో వీక్షించినను అసూయాగ్రహభావములతో వీక్షించినను; వంగదేశ విభజనాందోళన సందర్భమున వారల రాజభక్తికి దగినట్లు వారల గౌరవించినను, వారల స్వామిభక్తిని ధృణీకారభావముతో ద్రోసిపుచ్చినను; వారల పుణ్యక్షేత్రముల పవిత్రతయు, వారల పూజ్యతయు, ఎల్లెడల గౌరవించినను, గౌరవింపక, బ్రతిష్ఠాపిశాచమును, సంతృప్తిచేయుట, కప్పుడప్పుడు బలివెట్టినను; యీసందర్భము లెవ్వియు బరికింపకయే, మన ప్రకృతస్థితిని బరికించి, భారతజాతీయ వికాసమునకు ఆంగ్లేయరాజ్యరక్షణ మావశ్యకమని తలంచి స్వాతంత్ర్యాభిలాషులవలె మే మాంగ్లేయరాజ్యమునకు హృదయపూర్వకముగ, రాజభక్తిపరాయణులమై మెలంగెదము. ఆంగ్లరాజ్యము, జర్మనురాష్ట్ర నావికాదళమును భస్మీభూత మొనర్చి యైరోపా ఖండమునకు స్వారాజ్యాధికారమును బట్టముకట్టుకొనినను; అట్లుగాక, తద్రాజ్యముయొక్క (ఆంగ్ల) బ్రహ్మాండనావికాదళమంతయు, ఉత్తరసముద్రములో మునిగి మటుమాయమైపోయినను, (Leige) లీజి లండనునగరముల ముట్టడించుచు, తద్రాజ్య (ఆంగ్ల)సైన్యంబులన్నియుహతమైనను, మేముచలింపక విశ్వాసపాత్రులమై యిట్లే మెలంగెదము. ఇంగ్లాండు రాజ్యమునకు మాయవసరము లేకపోయినను, నారాజ్యముతో మా కవసరము లేదు. రాజ్యాంగ వ్యవహారములలో ఛాందసముగాక, పవిత్రతను విశ్వసింపుచు, శాంతి ప్రబలియున్న కాలమున భారతవర్షమునందలి నిరంకుశ రాజ్యాధికారవర్గముతో వివాదమునకు గడంగితిమి. యుద్ధసమయమున అంటకలహము సమసిపోవలయును! వివాదము లంతరింపవలయును.

“అనాలోచితముగ, మా కడనే శూన్యమగు సమరోత్సాహము నితరులలో జనింపజేయజాలక పోయినను మేమును, మాకు వశవర్తులగు వారలును సంబంధించినంతవరకు, పాలకులు భయముదక్కి గుండెలపై జేతులువైచి కొనుడని ధైర్యము గరపెదము. రాష్ట్రపాలకులను మండలాధికారులను, అటుండనిండు. పౌరసంక్షోభము నడపవలసిన యెడ క్షుద్రగతుక భటులకైన తోడ్పడి వారికి వశవర్తులమై మెలంగెదము. ఇంతకంటె అధికముగ చెప్పజాలము. తక్కువ యొప్పుకొనజాలము. ఇత్యాదియే మాసిద్ధాంతము. దీని నెన్నడును విడనాడజాలము.”

మిత్రులారా! కామ్రేడు పత్రికలోని నాదీర్ఘవ్యాసభాగములచే మిమ్ముల విసిగించియుందును. నాయుద్దేశము నెఱుంగదరని మీరు నన్ను దప్పక మన్నింతురు. ఎట్టి అన్యాయములకును, నిరంతర నిర్లక్ష్యములకును గురియైనను మేమెట్టి సహనమును బ్రదర్శించితిమో దెల్పుటకును భారతవర్షమున వసించుచు మహమ్మదీయు లెట్టి సద్భావములగ్గి మెలంగిరో లోకమునకు జాటుటకును, యీవ్యాసభాగము నిందు వివరించితిని.

టర్కీపట్ల భారతీయ మహమ్మదీయుల భావము

టర్కీయుద్ధరంగమున ప్రవేశించుటకు పూర్వము, ప్రభుత్వప్రేరణవలనను వారిద్వారాను కీర్తిశేషులైన తలాట్‌పాషాగారికి యుద్ధప్రవేశమును గూర్చి బహుజాగరూకతతో నాలోచించి దిగవలయునని

డాక్టరు అన్సారీగారితో కలసి నేను తంతివార్త నంపితిని; లండను టైమ్సు మొదలగు పలుకుబడిగల పత్రికలయొక్క దుష్టములగు బెదరింపులచే టర్కీ యుద్ధమున ప్రవేశించుట తప్పని సరియగుసమయమున కూడ "టర్కీయొక్క కర్తవ్యమును" గూర్చి నాచే వ్రాయబడినట్టియు, దీర్ఘమయినట్టియు, ఆంగ్లపత్రికా సంపాదకులచే మెచ్చుకొనబడి తమపత్రికలయందనువదింపబడి నట్టియు, టైమ్సునందలి వ్యాసమునకు ప్రత్యుత్తరమైనట్టియు, 'కామ్రేడు'నందలి వ్యాసముచేత, హైందవమహమ్మదీయులు తమవిదేశీయప్రభుత్వమునకు సహాయముచేయుటకెంతవరకు సిద్ధపడిరో తెల్లముకాగలదు. విపులదీర్ఘాలోచనముచేసి తేల్చినట్టియు, ముసల్మానులకు తమనిశ్చితతీర్మానముగా చేసికొనుడని సలహా నిచ్చినట్టియు నా వ్యాసమునందలి యభిప్రాయముల నిందు బొందుపరచుచున్నాను:

"నిజమైన దేశభక్తులందరును, హక్కులకొరకధికారవర్గముతో తమరుసల్పు నాందోళనాధ్యాయమును కట్టిపెట్టి దానివయిపున కిప్పటిలో దృష్టిని మరల్పజాలరు. మనమనుభవించు నిబ్బందులును, మనము కోరుచున్న సంస్కరణములును నెట్టివైనను, యింతకంటె తగినసమయముకొరకై వేచియుండగలవు.

"మన సమస్తకోరికలును తీర్చబడినను అనగా మనము కోరు షరతులను సమ్మతించుచు మనకు మహమ్మదీయ విశ్వవిద్యాలయ మొసంగబడినను, పత్రికాశాసనము రద్దుచేయబడినను, యింకయేల— సంపూర్ణస్వాతంత్ర్యము లొసంగబడినను, నిప్పుడిట్టివిషయములకు తరుణము కాదని ప్రభుత్వము వారియెడల నమ్రముగ నివేదించి యట్టి సంస్కరణములను వందనములతో నిరాకరింపవలసియున్నది. శాంతికాలమే సంస్కరణముల నిచ్చిపుచ్చుకొనుటకు తగిన కాలము. మనము రష్యాదేశమునందలి పోలులవంటివారము కాము! మనకు లంచముపెట్ట నవసరము లేదు!"

'మార్నింగుపోస్టు'యొక్క కలకత్తావిలేఖరి వంటివానికికూడ నట్టియుద్దేశ్యము సమంజసముగానే గన్పట్టెను. అయినను, యీవ్యాసమును వ్రాసినందులకే నా 'కామ్రేడు' పత్రికా ముద్రాశాలయొక్క ధరావతును కోల్పోవుటయు, తత్ఫలితముగ నాపత్రిక నాపివేయుటయు తటస్థించుట చిత్రము!! అట్టి సందర్భముననే యింగ్లండునందలి ప్రసిద్ధవారపత్రికలలో నొకటియగు 'న్యూస్టేట్సు మను' పత్రిక "భారతదేశమున రాజభక్తిని ప్రోత్సహించుట"యను పరిహాసగర్భితమగు శీర్షికతో వ్రాసిన ప్రధానవ్యాసమున యిండియా ప్రభుత్వమును తీవ్రముగ ఖండించెను. టర్కీతో యుద్ధము సాక్షాత్తుగ సంభవించినప్పుడు, భారతీయ వార్తాప్రచురణసంఘముయొక్కయు, రూటరుయొక్కయు, ప్రతినిధియొకడు ఢిల్లీలో నాతో సంభాషించి, తరువాత మరియొకమాఱు కలసినపుడు రాజప్రతినిధియును సంభాషణము నాపత్రికలలో ప్రచురించుటకు పూర్వమే చదివి యానందించిరని నాతో చెప్పెను. టర్కీతో నింగ్లాండునకు యుద్ధము తటస్థించినను, భారతీయ మహమ్మదీయుల రాజభక్తినిలిచియే యుండునని నేను వెనుక పత్రికలో వ్రాసియుంటిని. ఇప్పుడుకూడ నావిశ్వాసము గట్టిగ నిల్చియే యున్నదని సంభాషణమునందు తెల్పితిని. భారతదేశముయొక్క శాంతిని కాపాడుటకు గాను, ఆత్మలను భగవదర్పణము చేయుచు యుద్ధమున మాత్రము ప్రభుత్వమునకు సాయము చేయవలయునని నేను ముసల్మానులను కోరితిని. పరస్పరము పోట్లాడుకొనుదంపతుల సంతానముయొక్క స్థితితో వారిస్థితిని పోల్చితిని.

"తల్లిదండ్రులలో న్యాయాన్యాయము లెవ్వరివైనను, ఎల్లప్పుడు దానివలన నిబ్బంది వచ్చునది సంతానమునకే కదా."

మహమ్మదీయుల "రాజభక్తి"యొక్క పరిమితి.

ఈ సంభాషణమునందును, 'కామ్రేడు' పత్రిక యంతరింపక పూర్వము వ్రాయబడిన యంత్యవ్యాసమునందును కూడ, బ్రిటను చేసెను తన్మిత్రులచేతను, మహమ్మదీయమతమును గూర్చియు, తత్పవిత్రక్షేత్రముల గూర్చియు చేయబడిన పవిత్రవాగ్దానములపై, ముసల్మానులు సంపూర్ణవిశ్వాసము కలిగియున్నారని గట్టిగ చెప్పితిని. అరేబియాదేశముపై దండెత్తగూడదనియు, పవిత్రక్షేత్రములపై స్వతంత్ర మహమ్మదీయరాజ్యముయొక్క యధికారమున కెట్టి భంగమును కలుగగూడదనియు నేను నొక్కి వక్కాణించితిని. మతరాజభక్తులలో వారి రాజభక్తియే మాకు కావలయును గాని, వారి మత మెట్లైనను మాకు జోక్యము లేదని, మన మహమ్మదీయేతరప్రభుత్వమువారభిప్రాయమే పడుచో, భారతీయ ముసల్మానుల యీ మాత్రపు కోర్కెలనైనను పాటింపవలదా? ప్రతివాడును ఏవిషయముల రాజాజ్ఞకు లోబడవలయునో, యేవిషయముల దైవాజ్ఞకు లోబడవలయునో తెలిసి ప్రవర్తింపవలయు నను క్రీస్తునాజ్ఞలను తప్పక భారతీయ ముసల్మానులు నిర్వర్తింతురని చెప్పి నా సంభాషణమును పూర్తి చేసితిని. వార్తాపరీక్షాధికారి తమ మతమునందాసక్తి గల క్రైస్తవుడయ్యు, మిగిలినవార్తనంతయు నున్నదియున్నట్లుంచి, యేసుక్రీస్తునాజ్ఞగలభాగమును మాత్రమే కొట్టివేసెనని, యాసంభాషణమును వ్రాసికొనిన ప్రసిద్ధపత్రికాప్రతినిధి నాకు తెలియజేసెను. దూరదర్శియగు నాయధికారి మతముకంటె రాజ్యాంగమే ప్రధానమని తలంచెగాన, రాజునెడల కర్తవ్యమును వారికి తెలిపినయెడల, వారికి మతముపట్ల చూపవలసిన కర్తవ్య మెక్కడ జ్ఞప్తికివచ్చునో యని భయపడెను కాబోలు!

ముస్లిము మతతృణీకారము; వారి హక్కులయెడ నిరసనము

అచిరకాలముననే నేను చెప్పినట్లు జరిగెను. మనయెడల వారిచే చూపబడిన కృతఘ్నతయొక్క చరిత్రము కేవలము మొన్న మొన్నటిదగుటచే దానిని విపులముగ తెల్పుట యనావశ్యకము. యుద్ధకాలమున ఖలీఫాపైనను, మతరక్షణకొరకై పోరాడువారిపైనను యుద్ధముచేయుచున్న మన ప్రభుత్వమునకు, తమ మతధర్మములకు విరుద్ధమైనను కూడ, భారతీయ మహమ్మదీయులు సాయముచేయవలని

వచ్చెను. సిరియా, పాలెస్తీనా, మెసపొటేమియా, భాగములుగాగల 'జజీరతుల్ అరబ్' దేశము, తమ మతధర్మానుసారముగ నెన్నడును మహమ్మదీయేతర పాలనమునందుండునట్లొప్పుకొనకుండుట విధియైనను, బ్రిటనుచేతను తన్మిత్రులచేతను నది యాక్రమింపబడి, వారిమతకర్తయొక్క యంత్యాజ్ఞావిరుద్ధముగ నిప్పటికిని విదేశీయ పాలనముననే యున్నది. మతకర్తయొక్క వంశీయుడును మహమ్మదీయమత పాలకుడును నగు ఖాలీఫా యధీనమునుండి. మహమ్మదీయు పవిత్ర క్షేత్రము లపహరింపబడెను. ఆ క్షేత్రములు కేవలభవనములవలె చిన్నవికావు. విశాలదేశభాగములు. ఖాలీఫాయే వానికి ధర్మానుసారముగ పాలనకర్త. వానిలో నత్యంతపవిత్రములగు మెక్కా, మెదీనా, జెరూసలెమను మూడు పవిత్రనగరము లిమిడియున్నవి. ఈనాటికిని వాని నాక్రమించి పాలించి కాపాడునవకాశము ఖాలీఫాగారికి కలుగకపోయెను. ఖాలీఫాగారి రాజ్యము విచ్ఛిన్నముచేయుటయు, అందలి భాగములపై మహమ్మదీయేతరపరిపాలనమును విధించుటయు, విమత రాజ్యముల యొత్తిడిచే, టర్కీని తనస్వమతమును రక్షించుకొనజాలనంత బలహీనము జేయుటయు, తమవిధ్యుక్తధర్మము లని మిత్రమండలిలోని రాజ్యములన్నియు గొంతెత్తిచెప్పినవి. అట్లనిన కోరినవారిలో తుదివరకును బొత్తుగ నిర్దయతో వాదించిన దొక్క బ్రిటనుదేశమే.

రణధర్మములకును శాంతిధర్మములకును కూడ విరుద్ధముగ తాత్కాలికసంధియైనతరువాతకూడ పైని చెప్పిన నిరంకుశవిధానము నమలులోనికి తెచ్చుటలో గ్రీసుదేశ మింగ్లాండుచే నియమింపబడిన ప్రతినిధియయ్యెను. లాసేనుసంధిలో యిస్మతుపాషా గారికి మిత్రమండలివారందరునుకూడ విఘ్నముల గల్పించినను ఈ విషాదకరమగు చరిత్రయొక్క తుదివరకును ఘాజీముస్తఫా కమాల్ పాషాగారి కింగ్లాండే ముఖ్యప్రతికక్షి. మహమ్మదీయేతరులచే బలవంతముగ నాక్రమింపబడినట్టియు పరిపాలింపబడుచున్నట్టియు దేశములందలి మహమ్మదీయులకు స్వయంనిర్ణయాధికారమును నిరాకరించుట మొదలగు పరోక్షసాధనములచే కూడ మహమ్మదీయప్రజలును రాజ్యములును శిక్షింపబడిరి. పరిస్థితులిట్లుండ శాంతిసభయందు ప్రాతినిధ్యము లేకపోవుటచేతను, మిత్రమండలిసమావేశములో ప్రాతినిధ్యమున్నను ప్రతినిధులనబడువారు నిజమైన ప్రజాప్రతినిధులు కాకపోవుటయునుగాక పత్రికాశాసనము, హిందూదేశరక్షకశాసనము, 1818 సంవత్సరపు 3వ సూత్రమును, ఇవిచాలక దేశమునందు కొన్ని భాగములలో నీపైవానికి తోడుగ సైనికశాసనమును నుపయోగించుట మొదలగు హేయములయినట్టియు భయంకరములైనట్టియు నిరంకుశాయుధములచే భారతమహమ్మదీయాభిప్రాయముల నణచుటకు ప్రయత్నములు సలుపబడెను.

కాలము పునస్సమ్మేళనమునకు తగియుండెను

మహమ్మదీయ రాజ్యముల యెడలను, ప్రజలయెడలను దానిచే జూపబడిన విరోధమునకు ఫలితముగ దానికొరకన్ని విధముల త్యాగము గావించినను నీవిదేశమహమ్మదీయేతర ప్రభుత్వముయొక్క సహాయసానుభూతులపై యాధారపడియుండుట పొరబాటనియు, తమకు నిజముగ సహాయసానుభూతులు వలయుచో హిందూదేశమునందలి సోదరమతసంఘములతో న్యాయమైనట్టియు శాశ్వతమైనట్టియు సంధి చేసికొనవలయుననియు, భారతీయమహమ్మదీయుల యభిప్రాయములు మారెనని మున్నె విన్నవించితిని. తూర్పుబంగాళమునందలి మహమ్మదీయుల యెడల చూపబడిన ద్రోహముచేత పైయభిప్రాయములే నిజమైనవని స్థిరపడిపోయెను అంతియెగాక మరల హిందూమహమ్మదీయమైత్రియలవడుటకు తగినకాలము తటస్థించెను.

వివాహశ్చ వివాదశ్చ సమయోరేవ శోభతే

యనునట్లు వ్యవహారములందును, మైత్రియందును, పరిణయమునందును, బాంధవ్యమునందును, యెవ్వరెవ్వరు కలియనున్నారో వారివారికి భేదములు తక్కువగను, సామ్యము లెక్కువగ నుండుట యవసరము. రాజకీయమున కూడ ఈసూత్రము వర్తించుచున్నది. సంపన్న, దరిద్రులయొక్కయు, బాలవృద్ధులయొక్కయు, పండితపామరులయొక్కయు,కలయిక,సంభవమేయైనను,సర్వేసర్వత్రకన్పట్టువిషయము కాదు. ఒక్కతరమునకుపూర్వము బలవంతులను దుర్బలులను నొకకాడిన కట్టి నడపుటకును ప్రతిఘటించుట సయ్యదుఅహమ్మదుఖాను గారిసహజదూరదర్శిత్వమును చాటుచున్నది.మింటో-మార్లేసంస్కరణములనుగూర్చి చర్చింపబడుచున్నకాలమున, రాజ్యాంగవ్యవహారములలో ముఖ్యముగ కావలసిన స్వపక్షనిర్వాహణదీక్షను కొంత సంపాదించిరి. ట్రిపోలీయుద్ధము సంభవించినదాదిగ వారు ప్రభుత్వముయొక్క నిర్బంధవిధానమును ప్రతిఘటింపవలసియే వచ్చెను. భారతభూమియందలి మహమ్మదీయ సంఘము, తనకంటె రాజకీయవ్యవహారములయందు ముందంజవేసిన సంఘములతో కలసికొనుట కీమహత్కాలమున బహుపట్టుదలతో శ్రమపడి దాదాపు వానితో కలసికొనగలిగెనని చెప్పుటలో నాకు నాస్వసంఘమును పొగడుకొను నుద్దేశ్య మెంతమాత్రమును లేదు.

కలయిక

మేము నిర్బంధితులమై యుండ, నేనును నాసోదరుడును సూచించిన ప్రకారము, 1915 సంవత్సరమున మహమ్మదీయమహాసభ బొంబాయి నగరమున సమావేశమాయెను. ఇచ్చటనే ఆసంవత్సరము కాంగ్రెసు మహాసభయు జరుగనుండెను.

చిరకాలము కాంగ్రెసు వ్యవహారములలో బాల్గొనినధీరుడు, మజురల్ హాకుగారీ మహమ్మదీయమహాసభకు మహావైభవముతో నధ్యక్షుడయ్యెను. ఈతడు, మహమ్మదీయ మహాసభాసంస్థాపకులలో చేరెన్నికగన్నవాడు. మహమ్మదీయులందరును, ముప్పదిసంవత్సరముల క్రిందట సయ్యదు మహమ్మదుఖాను చెప్పిన మార్గముననే నడచుచు కాంగ్రెసు మహోద్యమము పట్ల, వైమనస్యమును చాటుచున్నను, ఈతడు మాత్రము ధీరుడై కాంగ్రెసునే యనుసరించియుండెను. కాంగ్రెసు, మహమ్మదీయ, మహాసభల ప్రముఖుల రావించి యొక్కచో సమావేశ మొనర్చి, యుభయకక్షులకును మైత్రి సమకూర్చుటకై యొకసభగావింప మహమ్మదీయసంఘముచే నీతడనుజ్ఞాతుడయ్యెను. జిన్నా

గారి ప్రేరేపణయు, సభాధ్యక్షుని బలసత్వములును, మహమ్మదీయుడై సుప్రసిద్ధ దేశభక్తాగ్రగణ్యుడైన, మౌలానా హజరతు మోహినీ గారి అకుంఠితధైర్యసాహసములును, అన్నియు గలసి, యీయుభయకక్షులకును, నైకమత్యమును నొనగూర్ప తోడ్పడెను. ఈ కలయికయే, యితిహాసప్రసిద్ధ మగు, లక్ష్మణపుర యొడంబడికకు గారణభూతమై చెన్నారెను.

మహమ్మదీయ సంఘాభ్యుదయ మెంతత్వరితగతిని బెంపొందెనో, యొకానొక మహమ్మదీయవిమర్శకుడు గావించిన హాస్యరసపూరిత మగు నీక్రింది విమర్శనలబట్టి సుబోధక మగును:—"బొంబాయినగరమున జరుగనున్న అఖిలభారతజాతీయమహాజనసభ కధ్యక్షుడును, వంగదేశీయుడును నగు లార్డుసింహాగారును, పరిసరరాష్ట్రమగు బీహారునందు వసించుచు సోదరన్యాయవాది యగు, మహమ్మదీయమహాజనసభ కధ్యక్షుడును నగు మజురల్ హక్కు గారును, నొక్క రైలుబండి మీదనే బొంబాయి నగరమునకు బోవుచుండుట తటస్థించెను. ఆట్లిద్దరును గలసి బొంబాయికి బయనమొనర్చుచు, పోల్చిచూచుకొనుటకై వీరలొండురులు తమ యధ్యక్షకోపన్యాసముల, యడిగి తీసికొని పొరబాటున నెవరి యుపన్యాసముల వారు మరలదీసికొనమరచిరట అంతట విధివశమున మజురల్ హకు గారు, నిశితవాగ్జాలపూరిత మగు వంగదేశీయుని యుపన్యాసము తనమహమ్మదీయ సభాస్తారులకు జదివెనట. నిరంతరరాజభక్తిపరాయణు డగు మజురల్ హకు గారి రసవిహీనమై యుత్సాహభావశూన్యమైన యుపన్యాసమును సింహాగారు తనప్రతినిధులకు జదివి వినిపించెనట."

బొంబాయిసమ్మేళన మెట్టి యనివార్యమగు భావిపరిణామములకు గారణభూతముగా నుండెనో, ఆంగ్లప్రభుత్వమున కీపట్టున గోచరించెను. ఇట్టి శుభసూచనలతో ప్రారంభమయిన మహమ్మదీయ మహాసభను ఏతత్సభాకార్యనిర్వాహకులు రహస్యముగ ముగింపవలసి వచ్చెను. ఈవిషయము ఇతిహాసప్రసిద్ధము. కాంగ్రెసు మస్లిము మహాసభ లంతటనుండియు ప్రతివత్సరమును, నొక్కచోటనే సమావేశమై, సంపూర్ణసంయోగభావములతో కార్యనిర్వహణ మొనర్ప దొడంగెను. భావిఫల మనివార్యము. ఈ సందర్భము ప్రభుత్వమువారలు ముందే గ్రహించి యుందురు. అహమ్మదాబాదునగరమున కాంగ్రెసు మహాసభాధ్యక్షపీఠము నధిష్ఠింపవలసిన తరుణమున ఏతత్సభాధ్యక్షుడు, ఆలీపూరు కారాగృహమున బంధింప బడియుండ ఆసంవత్సరమే మస్లిము మహాసభాధ్యక్షపదవి నలంకరించిన, ఏతత్సభాధ్యక్షుడు తన యధ్యక్షోపన్యాసకారణమున సార్వభౌమునితో రణముదలపెట్టె నను నెపంబున; విచారింపబడి, న్యాయవిచారణసంఘము (జ్యూరీ) ఆత డట్టి దోషము నొనర్పలేదని నిర్ణయించినను, రాజద్రోహ మొనర్చెనని శిక్షితుడై అహమ్మదాబాదు కారాగృహమున బందీయయ్యెను. బంగాళమునందును తదితరప్రాంతములందును, చిత్తరంజనుడు స్వరాజ్యపక్షమునకు దిగ్విజయము జేకూర్చుచుండ, హజరతు మోహినీ మహాత్మునితోబాటు యెర్వాడచెరసాలలో నిర్బంధావాస మనుభవించుచుండెను. ఇంతియకాక, ఖైదీలు నేరములుచేయుటకు అవకాశములు దక్కవగనున్నను, హజరతు మోహినీ గారెట్లో తనశిక్షను ద్విగుణీకృత మొనర్చుకొని, యిదివరలో జ్యూరీ గావించిన పొరబాటును సవరించి, గౌరవప్రదుడై, మహమ్మదీయసంఘమున కెంతయు, గీర్తిసంధాయకుడయ్యెను.

నిఖిలభారతీయక్షేమమును మహమ్మదీయులు గుర్తించుట

నిరంతరమును విదేశపరిపాలకుల తోట్పాడునకే యాసింపక, సోదరసంఘములపై నపోహల దరిజేరనీయక మహమ్మదీయ సంఘముల క్షేమమును బరిరక్షించుటతోడనే యంతయు దీరిపోవలేదు. భారతీయులకును, భారతవర్షమునకును గావింపబడు యన్యాయపరంపరల జూచి, మహమ్మదీయులు, యుపేక్షవహించినయెడల వారలు, మానవాతీతులయినను గావలయు, పశుప్రాయులైనను గావలయు. ఆంగ్లేయ దొరతనము, ప్రజల కొదవినకష్టముల నెప్పుడో యొకప్పుడు, నివారింపక పోరని తమనాయకులింతవరకును నుద్బోధించియుండుటచే, మహమ్మదీయులు, "తొందరయేల, నిదానించి చూచెదముగాక" యనుసిద్ధాంతము నవలంబించి, చిర కాలము నిదానించిరి. కాని వారు జూచినదేమి? భారతీయులకుజరిగిన యన్యాయపరంపరలు, దుష్టశిక్షణ మొనర్చినదియు లేదు. దుర్ణయము లొనర్చినవారిని బశ్చాత్తప్తుల జేసినదియును లేదు. ఎట్టకేలకు వారలయోరిమి దరిగిపోయెను. ప్రతివత్సరమును మహమ్మదీయులు తండోపతండములుగ కాంగ్రెసు సభ్యులుగ జేరిపోవనొడంగిరి.

ఇయ్యది యెంతయు శుభసూచకము. ఏలనన మహమ్మదీయులిప్పుడు, స్వల్పములగు ప్రత్యేకసంఘశ్రేయములనే గాక నిఖిలభారతక్షేమమును బరీక్షించుటగూడ వారివిధ్యుక్తమేయని, వారలుగుర్తింప నారంభించిరి. మహమ్మదీయు లంతమాత్రమున, భారతీయులు గాకపోలేదని వారలు, మునుపటికంటె నెక్కువగ గుర్తింపసాగిరి. కలకత్తా, బొంబాయి, ఢిల్లీనగరములలో జరిగిన భారతీయ మహాసభలు "జాతీయ" బిరుదునామమును సార్థకముజేసికొనెను. ముప్పది సంవత్సరముల క్రిందట తాత్కాలికావసరములబట్టి కాంగ్రెసు మహాసభకు బోగూడదని సయ్యదు అహమ్మదుగారు గల్పించిన యాటంకముల సంపూర్ణముగ దెగనాడి 1919 సంవత్సరమున అమృతసరమున గావింపబడు కాంగ్రెసు మహాసభకు బోవుడని మహమ్మదీయ జనసంతతుల బురికొల్పిన మహాపుణ్యము డయ్యరు సేనానికి దక్కెను. అమృతసర కాంగ్రెసుమహాసభ యట్లు భారతజాతీయవికాసమును బ్రకటన మొనర్చెను. డయ్యరుసైనికభటులు విడిచిన తుపాకిగుండ్లు హిందూమహమ్మదీయ విభేదములను బాటింపలేదు, మహమ్మదీయులకంటెను రాజభక్తిపరాయణులగు మనసిక్కువీరులుగూడ హిందూమహమ్మదీయులతోబాటు తమరక్తధారలచే నమృతసరపుణ్యభూమిని దడిపి రక్తసిక్త మొనర్ప భగవాను డుద్దేశించెను.

మహాత్ముని యాగమనము

జలియన్వాలాబాగునందు ప్రజ లనుభవించినకష్టము లనాహూతములు; సంతోషముతో ననుభవించినవి కావు. పిమ్మట పాలనకర్తలు

పాంచాలమున సైనికశాసనమును బ్రయోగించి బీభత్సపరిపాలనమును నెరపి తద్రాష్ట్రప్రజలభయభ్రాంతులజేసి నిశ్చేష్టితుల నొనర్చివైచినట్లు గాన్పించెను. కాని అందరును గలసి బాధల ననుభవించుట వలన పాంచాలదేశీయులకు జాతీయమతాభావములు స్ఫురించెను.

ఇందులకు విషాదమొందినది యొక్క పాంచాలరాష్ట్రమే గాదు. దేశారాధకు లెందరో పాంచాలదేశమునకు బోవదొడంగిరి. ఈమహాసందిగ్ధకాలమున జరిగిన యితిహాసప్రసిద్ధ మగు విషయము మహాత్ముని యోగమనము. వారలు సయితమిది ప్రసిద్ధమగు విషయ మని యొప్పుకొందు రని నానమ్మకము. మీకెల్లరకును, ప్రపంచమున తక్కటి రాజ్యములలోని ప్రజలకును, మహాత్ముని యద్భుతకథనము తెలసియే యుంటచే మరల నిచ్చట వివరింప నవసరము లేదు. భారతవర్షమున న్యాయముగల్గనిచో, భారతభూమికి స్వరాజ్యము లభింపనిచో, ఖండాంతరముల వసియించు హైందవులకు న్యాయము గల్గునని తలంచుట వెర్రియని మహాత్ముని దక్షిణాఫ్రికా యనుభవములవలననే యీతనికి దెల్లమయ్యెను. దీనియర్థము బ్రిటీషు సామ్రాజ్యముతోడి సంబంధము దెగిపోవలయుననిగాదు. ఎవనియోరిమి ప్రశంసాపాత్రమయ్యెనో అట్టిమహాత్ముడేగాక, అంతసహనము గలదని చెప్పుకొననేరని నావంటి యాతని యనుచరులుగూడ కడపటి నాలుగువత్సరముల నుండియును మహాకష్టము లనుభవించుచుండినను, భారతవర్షమునకు దగినస్వరాజ్యము బ్రిటిషుసామ్రాజ్యముతోడి సంబంధమునకు విరుద్ధము కాదని యిప్పటికిని నమ్మెదరు. కాని బ్రిటీషు పరిపాలకుల హృదయము మార్పునొందవలయును. వారలు పూర్వ మొనర్చిన యకార్యములకు ప్రాయశ్చిత్తము చేసికొనవలయును. మహాత్ముడు మాతృదేశమునకు దిరిగివచ్చినది నిక్కువముగ దాస్యబంధనములనుండి భారతభూమిని దప్పించుటకే.

కాని మహాత్ముడు విశ్వసించినట్టియు తనసోదరదేశీయుల కుపదేశించినట్టియు మార్గములు రాజకీయములే. ప్రధానమైన పాశ్చాత్యఖండమున రాజకీయము లని పిలువబడునట్టివి కావు. మానవకళ్యాణమునకే యవతరించిన మహాప్రవక్తలకు వలెనే యీ యనకును తత్వశాస్త్రజిజ్ఞాసకై విభాగ మెట్లున్నను జీవితము నిశ్చయముగ భిన్నభావసమ్మేళనము. ఆయనదృష్టియందు మతరాజకీయములు పరస్పరవిరుద్ధములుగావు.

క్రీస్తుయూదులును: సమానపరిస్థితులు

అతడొనర్చిన యుపదేశములబట్టియు ఆతడనుభవించిన కష్టములబట్టియు మహాత్ముని క్రీస్తుతో బెక్కండ్రు పోల్చుచున్నారు కానియీ యుపమానము పలువురు గుర్తించినదానికంటె నింకను జాలదూరము వర్తించును. క్రీస్తు యూదుడై జన్మించెను. వాని యనుచరులందరును ఆతడు దావీదువంశమున జన్మించిన దేవదూత యనియు, అంతరించిపోయిన యూదుల స్వాతంత్ర్యాధికారముల మరల వారికి జేకూర్ప నవతరించెననియు యాతనిని శ్లాఘింప దొడంగిరి. సమేరియా రాజ్యమున వసియించిన దశజాతులకథనమువలన పాపపరిణామధర్మము విదితమయ్యెను. పెద్దకాల మీజాతులు దుష్కృత్యములగావించి ధర్మగ్లాని యొనర్చుటచే తత్పాపఫల మనుభవించిరి. ఇయ్యది యితిహాసరంగమున జరిగిన గొప్ప విషాదకథనము. క్రీస్తు జన్మింపక పూర్వ మేడువందల సంవత్సరముల క్రిందట నీదశజాతులను అస్సీరియా రాష్ట్రముచే బరాభూతులై హతముగావింపబడిరి. హతశేషులు చెల్లాచెదరైరి.

ఈ పాపపరిణామసూత్రము మరల నూటపాతిక వత్సరములకు బిమ్మట, పాపకృత్యము లొనర్చుటలో వీరికి దీసిపోవని జూడియా ప్రజల విషయమునగూడ నిక్కమయ్యెను. బాబిలోనియా దేశాధీశ్వరుడగు, 'నెబుకాడ్నజారు' నృపాలుడు, సోలమనుచే నిర్మింపబడిన దేవాలయమును విధ్వంసమొనర్చి యూదుల బందీలగాగొని దేశభ్రష్టుల గావించెను. అప్పటినుండియు యూదులు పగదీర్చుకొనుటకును, వీగిపోయిన స్వాతంత్ర్యాధికారముల మరల సముపార్జించుకొనుటకును దలంపుగొనిరి. 'కైరసు' విజయమువలన వారల యాసలు ఫలించిన ట్లగపడెను. దేవాలయ పునర్నిర్మాణము ప్రారంభమయ్యెను. దావీదువంశజన్ముడైన, జెరుబ్బాబిలు, వారల కెన్నటికైన స్వాతంత్ర్యసంపాదన మొనర్చి కీర్తిగాంచునని యాతనిపై యాశబెట్టుకొనిరి. దావీదువంశము, జెరుబ్బాబిలుతో పునర్జీవితమై; దేవదూత జ్యోతిషము నిజమయ్యెనని తలంచిరి. కాని యాకాలమున దేవదూత జ్యోతిషము ఫలింపలేదు. జక్కరయా సింహాసన మధిష్ఠించినంతనే జెరుబ్బాబి లదృశ్యుడయ్యెను. ఆతడేమయ్యెనో తెలియదు. ఆతడెన్నడును గిరీటము దాల్పలేదు. ఆతడు పితరుల సింహాసన మధిష్ఠింపలేదు. యూదులిక నెన్నండును సాతంత్ర్యసౌఖ్యము ననుభవింప నీశ్వరు డనుగ్రహింపలేదు. కాని గ్రీకులును, రోమనులును, రాజ్య మేలినంతకాలమున, యూదులు తమ యాశల వీడలేదు. గ్రీకు రోమక నాగరికతలు, మహావైభవముతో ఆసియాఖండమునకు వెడలినప్పుడు, యూదులకు మరల ఆశలు చిగిర్చెను. న్యాయాధికారియై పగదీర్పునని, యూదులు దేవదూత నెంతయు బ్రేరేపించిరి. పరిభవచింతానలముచే క్రాగి, దురభిమానప్రేరితులైన యీ యూదులలో జనించిన క్రోధాగ్నిని జల్లార్చుటకై ప్రపంచమంతయు నల్లలాడింపగల యొక మహావిప్లవము, ఒక పునరుద్ధారణ, మావశ్యకమయ్యెను.

రోమకసామ్రాజ్యమునుండి యొకవిధముగ స్వాతంత్ర్యమును సంపాదింపగలిగిన "హెరాడ్" ఏసుక్రీస్తు జననమొందిన సంవత్సరప్రాంతముననే చనిపోయెను. ఆతని ముగ్గురుకుమారులును ఆంగ్లేయుల పరిపాలనక్రిందనున్న మన "రాజా" లస్థితిని బోలి, రోమనులకు సామంతులైరి. ఏసుక్రీస్తు బాల్యమునందు రోమచక్రవర్తియగు "అగస్టసు" యెరూషలేము పట్టణపాలకుడైన "ఆర్కెలాసు"ను పదభ్రష్టుని గావించినపిమ్మట, స్వపరిపాలనాఛాయ యైన లేకుండ నశించెను. అంతటనుండియు సామ్రాజ్యప్రతినిధిచే పరిపాలింపబడు సిరియారాష్ట్రమునందు "జూడియా" యొక అంతర్భాగమైపోయెను. క్రైస్తవమతచరిత్రయందు ప్రసిద్ధిగాంచిన "పాంటియస్ పైలాటు" లోనగు పరిపాలకులు పలువురు రోముపక్షమున నధికారము నిర్వహించుచు ముఖ్యవిషయములలో సిరియాను పాలించు రాజప్రతినిధికి లోబడి వర్తింపవలసిన

తమపాలనయందున్న ప్రజలలో, నిరంతరము ప్రజ్వరిల్లుచుండిన మహానలమును చల్లార్ప విశ్వప్రయత్నము లొనర్చుచుండిరి. యూదుల మత ఆవేశమువలన రగుల్కొల్పబడిన యశాంతి యాకాలమునందంతటను యెరూషలేము పట్టణమును కలవరపఱచుచునే యుండెను. తమప్రాణములనైన సరకుజేయని మతావేశపరులు ప్రతిదినమును రోమకపతమును నిర్మూలింపవలెననియు, హెరడ్ ప్రభువుల కాలములో యూదు మతమునకు విరుద్ధముగ నెలకొల్పబడిన చిత్రకళానిర్మాణముల ధ్వంసము గావింపవలెననియు యత్నించుచునే యుండిరి. "సమారిటను"లు కూడ నిట్టియుద్యమములచే నావేశింపబడి యుండిరి. యూదుల సిద్ధాంతములకు వ్యతిరేకముగ ప్రవర్తించినవారి నెల్లరను సంహరించుటయే తమ ధర్మమని విశ్వసించి, అందులకు సంసిద్ధులైయుండిన "జెలోట్సు" "సికారియై"యను రహస్యహంతకులును బయలుదేర నారంభించిరి. వీని యన్నిటికంటెను ఏసుక్రీస్తునకు సంబంధించినయుద్యమ మొకటి యుండెను. అందుప్రధానుడు "గలీలియా" వాస్తవ్యుడగు "జూడసు" విదేశీయ ప్రభువులచే పన్నుల విధించుటకుపయోగింపబడుటకై ప్రారంభింపబడిన జనాభ పద్ధతి ప్రజలకెల్లరకును ఏహ్యముగ నుండెను. క్రైస్తవ శకము ౬ వ సంవత్సరమున నేర్పాటు గావింపబడిన జనాభావలన విదేశీయప్రభుత్వమునెడ గల మతవిద్వేషము మరింత ప్రబలి దేశమునందల్ల కల్లోలము కాజొచ్చెను. యూదుల ప్రతిభాన్వితకార్యములకెల్ల పుట్టినిల్లనదగు నుత్తరప్రాంతమునందు విప్లవము ప్రారంభమయ్యెను. ఫ్రెంచి చరిత్రకారుడగు "రెనాన్" చెప్పినట్లులు, "ఎల్లరును నొకమహత్కాల ముదయింపనున్నదని విశ్వసించిరి. మతగ్రంథములకు వివిధములైన విపరీతార్థముల కల్పించి తమకుగల యాశలనన్నిటిని ధ్రువపఱచుకొనసాగిరి. ధర్మాత్ములకు శాంతిని ప్రసాదించి, భగవన్నిర్దిష్టకార్యమును శాశ్వతముగ సఫలమునొందింపనున్న, భావిరాజ్యస్థాపనాసూచనలును విధానములునుకూడ ప్రాతనిబంధనగ్రంథములందలి ప్రతిపంక్తియందును వారికి గన్పట్టినట్లయ్యెను."

ఏసుక్రీస్తు గావించిన నైతికపరివర్తనము

ఏసుక్రీస్తు తనమతబోధను ఉపక్రమించుసమయమునకు ప్రపంచపరిస్థితుల పరికించి, సంస్కరణసాఫల్యమునకై నేమార్గము నవలంబించి, యెట్టిసాధనముల నుపయోగింపవలెనో ముందుగ నిర్ణయించుకొనవలసియుండెను. పశుబలప్రయోగము అన్నిసందర్భములందును త్యాజ్యమని ఏసుక్రీస్తు రూఢిగనమ్ముటచే, అహింసాతత్త్వమునందే సంపూర్ణవిశ్వాస ముంచెనని, క్రైస్తవమతాచార్యులు బోధించుచున్నారు. నేనట్లు దలపను. దేశకాలపాత్రములబట్టి యప్పటికి దౌర్జన్యపద్ధతుల నవలంబించుట యసంభవమని ఆయన తలంచినందువలననే ఆయన అనిరోధపద్ధతిని చేపట్టెనని నమ్ముచున్నాను.

అనగా, పశుబలమును ఆత్మసమర్పణచే నిర్జింప నిశ్చయించెను. అటుతరువాత కర్బలా రణరంగమున 'హుస్సేను' సైత మటులనే గావించినను ఉభయులకు భేదమేమన హుస్సేను పాణితలమున ఖడ్గము ధరించియే మరణించెను. క్రీస్తుచేసికొనిననిర్ణయమునుగూర్చి మనయభిప్రాయ మెట్లున్నను 'జూడస్'వంటి ఆనాటి కేవలరాజకీయసంస్కర్తలకును నాతనికిని మూలసూత్రమునందే గొప్ప భేదమున్నసంగతి నిశ్చయము. ఆనాడు ప్రజాసామాన్య మవలంబించుచున్న రాజద్రోహ పద్ధతులు నిష్ఫలములని జూడస్ చరిత్రవలన ఆతనికి స్పష్టమయ్యెను. "నారాజ్యమీయిహలోకమునకు సంబంధించినది కాద"ని యేసుక్రీస్తు చెప్పినప్పుడు ఆతనియుద్దేశ మేమి? సైతానును (అనగా ఈలోకపు రాజును) సైతానుసాధనములచే చంపదలపలేదని దీనిభావము. ఆయనపద్ధతులు "యీలోకసామాన్యపు" పద్ధతులు కావు. కాని, అంతమాత్రముచే నాతడు "పారలౌకికు"డని చెప్పుటకును వీలులేదు. దానిభావ మేమనగ, ఆతడీలోకసామాన్యపద్ధతి నవలంబించువాడు కాడని మాత్రము అర్థము. ఆతడుతన జీవితారంభమందే రాజకీయవిప్లవకారుడుగ మారుటకెంతయో ఉద్రేకముండెను. కాని ఆతడాయుద్రేకమునకు లొంగక దానిని జయించెను. ఆతడు గావింపదలచిన విప్లవము నైతికవిప్లవము గాని రాజకీయవిప్లవము కాదు. కాని, పాప మాతనికి "విప్లవకారుల" యవస్థ మాత్రము తప్పినదికాదు. అప్పుడు రాజ్యాధికారిగనున్న "పైలాటు" గారి యుత్తరువుప్రకారమే మాతనిని సిలువపై వేసిరి. ఈక్రూరతవేయునప్పుడాతనిని పరిహసించుటకై ఆతనికి "యూదులరాజు" అనుబిరుదమునిచ్చిరి. పైకి ఇది పరిహాసాస్పదవాక్యముగ గాన్పించినను, ఇది నిజముగ ఆ రోమక్ అధికారియొక్క అనుమానములను సూచించుచున్నది. స్వతంత్రమనగ అన్నిటికంటెముందు సత్యము ఆత్మపారిశుద్ధ్యములుండితీరవలెనని క్రీస్తుయొక్క మతము. "రెనాన్" అను ఫ్రెంచి చరిత్రకారుడు తనకాలమునకు సరిపోయినమనిషి యని నాతాత్పర్యము. ఆతనికి అన్నిటికంటె బాహ్యావసరములే చాల ఎక్కువైనవి. తక్కినవన్నియు దానిముందర తీసి దూరముగ పెట్టవలసినదే. "దేవునిమాట" నని చెప్పుకొనుచు ప్రతివిషయమందును మతాధికారమే యుండితీరవలెనని చెప్పు యేసుక్రీస్తు సిద్ధాంతము రెనాన్ గారి కెంతమాత్రమును బోధపడదు. అయినను ఆతడు తెల్పిన యీక్రింది సారాంశముతో మాత్రము నేనేకీభవించుచున్నాను. "గాఢమగు దేశాభిమానియు, నిశితమగు ప్రజాస్వామికవాదియు నగు యేసుక్రీస్తు తనకాలమందున్న లౌకికోద్యమప్రవాహము నడ్డగింప యత్నించియుండడు కాని, రాజకీయము అప్రధానమైనదని చెప్పుటలో ఆతడు లోకమునకు ప్రకటించినదేమనగ:—సర్వమునకు ఒక్కదేశమేకాదు; పౌరు డౌటకంటె మానవమాత్రుడగుట మనకు చాలప్రధానమైనది; ఉన్నతమైనది." శత్రువులపై పగదీర్చుకొనవలెనని ఇస్రాయేలీయులు లోలోనమండుచుండిరి. కాని పగదీర్చుట మనపనికాదు. ఇది భగవంతుని కర్తవ్యము. దెబ్బకు దెబ్బ కొట్టవలెనని చెప్పువారికి యేసుక్రీస్తుచేసిన బోధయేమనగ:— ఎవరైన నీచెంపమీదకొట్టినచో, ఆతనికి నీ రెండవ చెంపను కూడ అందియ్యుము.

ఇంతవఱకు పరదేశస్థుడగు క్రూరప్రభువునుగూర్చి చెప్పబడెను. ఇక, తనస్వదేశస్థుని గూర్చి చెప్పెదను. స్వీయుడగు తన దుర్జనునకు లోనై, పరప్రభువులందలి భయముచే పరప్రభువుల యాశ్రయమున

సుంకముల వసూలుచేయు నౌకరియైపోయిన తనస్వదేశస్థుడగు యూదుడుకూడ యేసుక్రీస్తుయొక్క అపారమగు ప్రేమసముద్రమందు హాయిగ పాల్గొనన్నాడు. త్యాగకష్టానుభవములచే స్వాశక్తి సంపన్నతయు, హృదయనైర్మల్యముచే పశుబలోద్ధ్వంసమును సిద్ధించుననుమాట అనాదినుండియును ప్రథమమానవసంతానమగు ఆబెల్, కెయినులనాటినుండియు—వచ్చుచునే యున్నది. కాని, యీసిద్ధాంతము క్రీస్తుకాలపు పరిస్థితుల కెంతయో యెక్కువగ తగియుండుటచేతను, ఆతనియుపదేశములలో యీభాగముమాత్రము కొంచెమువివరముగ మనకిప్పటికిని మిగిలియుండుటచేతను యీనాటి క్రైస్తవులును, తదితరులును కూడ, దీనినొక విచిత్రముగ—ఒక్క యేసుక్రీస్తు మాత్రమే చెప్పినదానినిగ—తలంచుచున్నారు.

ఏసుక్రీస్తు—గాంధి

ఏది యెట్లున్నను, మహాత్మాగాంధికూడ ఈవిచిత్రాంశమునే బోధించెను. కాని, సర్వవిధముల ఆయేసుక్రీస్తునే పోలిన యీకాలపు మానవుని పరమదుష్టునిగ భావించుటయు,—సర్వవిధముల శాంతిదూతను బోలి లౌకికవ్యవహారములందు అద్వితీయముగ పాటుబడుచున్న వానిని శాంతికి భంగకారుడని శిక్షించుటయు—నను నీరెండుపనులు క్రైస్తవ ప్రభుత్వముపాలనే పడెను. క్రీస్తు రాకపూర్వము "జూడియా" దేశములో నెట్టిపరిస్థితు లుండెనో, గాంధిమహాత్ముడు రాకపూర్వము హిందూదేశపు రాజకీయపరిస్థితులుకూడ సరిగ ఆస్థితినే పోలియుండెను. పూర్వము జూడియాదేశస్తులకు యేసుక్రీస్తు ఎట్టిమందు చెప్పెనో, యీనాడు గాంధిమహాత్ముడుకూడ భారతదేశపు రోగముల కుదుర్చుటకై వెదకులాడుచున్న వారికి సరిగ అట్టిమందునే చెప్పెను. కష్టసహనమువలన ఆత్మపరిశుద్ధత, రాజ్యభార నిర్వాహణకై నైతికసాధన, స్వరాజ్యసంపాదనకు ముందు ఆత్మశిక్షణ.—యిది మహాత్ముని ముఖ్యసిద్ధాంతము—ఇది మహాత్ముని గాఢవిశ్వాసము అహమ్మదాబాదు కాంగ్రెసుసభతో మహోన్నతపద మలంకరించిన ఆమహాద్భుతవత్సరమందు నివసించు భాగ్యమబ్బిన మానవులు గాంధిమహాత్ముడు అంతలేని ప్రజాసమూహములమనోవాక్కర్మములం దనతికాలములో నెంతటి మహాద్భుతపరిణామముల నొనర్చెనో కండ్లార చూచియుండిరి.

మహాత్ముడు - సత్యాగ్రహము

గాంధిమహాత్ముడు యిండియాగవర్నమెంటుతో ప్రత్యక్షసంబంధము గలిగియుండెను. అనేకసార్లు వైస్రాయికి సలహాచెప్పెను. బ్రిటిషు గవర్నమెంటు దక్షిణాఫ్రికాలో కష్టదశయందున్నప్పుడు గాంధిమహాత్ముడు యిండియాలో—ఉచితముగ—సైన్యమునకు శిపాయిలనుచేర్చి వారికి సహాయముచేయుచునేయుండెను. అహింసామహాతత్త్వస్వరూపమేయైన యీమహాత్ము డిట్లు రక్తపాత మొనర్చు శిపాయిలను తయారుచేయుచుండుట చూడగ చాలమందికి ఆశ్చర్యము గలిగెను. కాని, యింతరాజభక్తిగలిగిన పౌరుడు—గవర్నమెంటున కింతటి దగ్గరచుట్టమైనవాడు—గవర్నమెంటు చేసిన యొకానొక చట్టమును ధిక్కరింపక తప్పినదికాదు. యుద్ధారంభమందు యిండియాయొక్క ప్రభుభక్తినిగూర్చి యెంతయో కృతజ్ఞతను జూపుచుచేసిన బ్రిటిష్‌వారి ప్రకటనలను చదివినవారెవరును యుద్ధానంతర మాకృతజ్ఞతయొక్క పరిణామ మీరౌతుల చట్టరూపముదాల్చునని కలలోనైన తలంచియుండరు.

భారతరాజ్యాంగమందు భారతీయుల కెక్కువభాగ మిచ్చెదమని పైకిజెప్పెడి సంస్కరణప్రణాళిక యొకటి ఆలోచనలో నుండెను. ఇదిగో! ఈచేతితో భారతకి నెక్కువస్వాతంత్ర్య మియ్యబోవుచున్నామని యొకమూల పైకి మాటలుచెప్పుచుండగనే రెండవచేతితో నిదివరకే దిగ్బంధన మొనర్పంబడియున్న కొంచెపు స్వాతంత్ర్యములనుగూడ త్వరత్వరగ నపహరించుచుండెను. ఆ ౧౯౧౯ సం॥ ఏప్రిల్ ౧౪ వ తేదీని నేనును నా యన్నగారును చింద్వారా ప్రవాసమునుండి అప్పటికి నాల్గుసంవత్సరముల క్రిందట మాస్వాతంత్ర్యము నపహరించిన దేశసంరక్షణశాసనము నుల్లంఘించి జైలునకు పోవ నుద్యుక్తులమై యీక్రిందివిధముగ వైస్రాయి గారికి వ్రాసితిమి.

“ఇప్పుడు యుద్ధము ముగిసినది. కాని దానివలన బుట్టిన క్రౌర్యముమాత్ర మింకను యథేచ్ఛగ చరింపుచునే యున్నది. భుజబలముకంటె నెక్కువ న్యాయమైనట్టి పద్ధతిపై ప్రపంచగతిని నిర్ణయించుటకై పారిసుపట్టణమందు సమావేశమైనవారు ప్రజాసేవకులే గాని ప్రజలపై యజమానులు గారని ఒకమూల మహాగంభీరవాక్యముల బ్రకటించుచు నింకొకమూల భారతప్రజలు తమ చావుబ్రతుకులకు సంబంధించినవిషయములనుగూర్చి వారు నోరెత్తి చెప్పుటకైనను వీలులేకుండ ఆటంకపరచుచున్నారు. మానోటికి వేసిన తాళము నింకను తీసివేయక పోవుటయేగాక భగవంతుడు వాగింద్రియము ననుగ్రహించిన ముప్పదిమూడు ప్రాణికోట్లయొక్క నోళ్లను బంధించుటకై గవర్నమెంటువారొక చెప్పనలవిగాని నిరంకుశ రీతిగ నిప్పుడు నిర్మింపబడిన రౌలతు చట్టమువల్ల న్యాయపరిపాలన మంతమొంది తత్‌స్థానమున క్రౌర్యమే రాజ్యముచేయును.

భారతదేశమం దున్న ప్రతిజాతిని ఈ చట్టము బాధించునదైనను, ముఖ్యముగ ముసల్మానులే దీనికి ముందుగ ఆహుతియగుదురు. “ముద్రణశాసనము” వల్ల బాధ నొందినది ముఖ్యముగ ముసల్మానులే. ఏ ఒంటికొట్లలోనో, యే మురుగుడలంకలలోనో, న్యాయవిచారణ గాని, విడుదలయాశ గాని లేక జైళ్లలో ప్రగ్గుచున్న దురదృష్టవంతు లగు బంగాళాయువకులను మినహాయించినచో “దేశసంరక్షణ-శాసనము” వల్లకూడ నెక్కువగ బాధ నొందినది ముసల్మానులే. “అధికారవర్గము చేతికి రాక్షసబలము నిచ్చినను పరవాలేదు, వారుదానిని రాక్షసబుద్ధితో నుపయోగింపరు. అని-పాపము!—లేని ఆశను తెచ్చిపెట్టుకొని ఆశించువారికికూడ మా స్వానుభవము నొక్కసారి చూచినచో వారిని బాధించుచున్న యీపిచ్చిభ్రమ తొలగిపోగలదు. గవర్నమెంటువారీచట్టమును “జాగ్రతగ, విచక్షణతో” నుపయోగింతురనుట యెట్లో మాకు బాగుగ తెలియును. నేర [illegible]

చెప్పక, "విచారణాధికారులు" చాటున రహస్యముగ కూర్చుని చేయు ఈ నగుబాట్ల "విచారణ" యెట్లుండునో మాకు స్వానుభవవిదితమే. ఒకన్యాయచట్టముగాని, సూత్రముగాని లేక అడ్డగోలుగ ప్రోగుచేయబడిన రహస్యపు సాక్ష్యముతో, వ్యవహారమును నడపుచు, నలుగురి మొగమును చూడజాలని రహస్యపు రిపోర్టులను తయారుచేయుచు, ఇంత శ్రమపెట్టి తుదకు నిరపరాధి యని త్రోసివేయుచు, కూర్చుండు ఈ "విచారణాధికారులను మేము బాగుగ నెఱుగుదుము. స్వానుభవముచే నిన్ని సంగతుల నెఱిగినమా కీవిషయమై గట్టిగ మాట్లాడుట కధికారము గలదు. కావున ఈచట్టము విషయమై మేము చెప్పునదేమనగ:— ప్రపంచమందు అయిదవవంతు మానవకోటిని ధర్మేతరమార్గముల శిక్షించుటకై యేర్పడినచట్టమే యీ క్రూరనిరంకుశచట్టమని మా నిశ్చయాభిప్రాయము.

సత్యాగ్రహమును ప్రారంభించిన తత్క్షణమే రౌలతుబిల్లుల యొక్క సంపూర్ణస్వభావమును గాంధిమహాత్మునకు తెలియజెప్పిన వారము మేమే; ఆభాగ్యము మాకే అబ్బినది. ఆసహాయోగోదయము యొక్క ప్రథమదశ యిదియే. ఢిల్లీ, అమృతసరము, లాహోరు, అహమ్మదాబాదు, తదితర గుజరాతుప్రాంతములలో జరిగిన విషయములు తదుపరి వచ్చినవి. "నేను చేసినతప్పు హిమాలయపర్వతమంతయెత్తు ఉన్నదను మహాత్మునివాక్యమును గవర్నమెంటువారును, తదనుచరులును ప్రపంచమునకు చాటించుచున్నారు. కాని, ఆకాలమందు మహాత్ముడీ రీతిగ దేశస్వాతంత్ర్యసంరక్షణార్థమై ప్రజాశక్తుల నన్నిటిని ఐక్యమొనర్పక ఊరకున్నచో, ఆత డొనర్చిన తప్పు హిమాలయపర్వతశిఖరములకంటె నింక నెత్తుగ దాటిపోయెడిది. కాని, యీసంగతిని ఒప్పుకొందమను సరళస్వభావము వారి కెవరికిని నున్నట్లు గన్పట్టదు.

మహాత్ము డొనర్చిన "హిమాలయమంతటితప్పు"—ఎంత యెక్కువగ చూచుకొన్నను—ఏమిటిది? ప్రజలలో నెంతవఱకు ఆత్మనిగ్రహము కలదో, యెంతవఱకు సాధనకలదో,—సరిగా అంచనావేసికొనలేకపోయెను.—అంతియేగాని, అంతకెక్కువతప్పు లేదు. కాని మహాత్ముడు రౌలతుచట్టము నెదిరింపక ఊరక కూర్చుండియున్నచో ఆత డొనర్చినపాపమునకు మితియే లేకుండెడిది. ఎన్నిప్రాయశ్చిత్తము లొనర్చుకొన్నను దానిని వదలించుకొనలేక పోయెడివాడు. క్రోధోద్రేకపూరితులైన ప్రజాసమూహములయొక్క దౌర్జన్యమునంతను త్రాసులో నొకప్రక్క నుంచుడు; ఈబిల్లులవల్ల మనజాతిపై బడవేయనెంచిన మహానాస్యమునకు మాఱుమాటాడక తలయొగ్గుటలో గల పిఱికితనమును త్రాసులో రెండవప్రక్క నుంచి చూడుడు.

ఇట్టి దౌర్జన్యమందు నాకెంతటి అసహ్యమున్నను నేను త్రికరణశుద్ధిగ చెప్పునదేమనగ:—శుద్ధస్ఫటికాకృతియగు ఆమహాదేవుని సింహాసనమునెదుట నే నావిచారణదినమందు ఈ దౌర్జన్యమువలన కలిగిన పాపమునంతను నెత్తిపై వేసికొని నిలుచుండగలను గాని, అంత పిఱికితనముగ దాస్యమునకు తలయొగ్గుట యను అవాచ్యపు పాపమునకు మాత్రము నేనాదేవుని యెదుట సమాధానము చెప్పజాలను.

ఇట్లు చెప్పుటలో నాఱుదీర్ఘవర్షములు కఠినశిక్ష ననుభవించితీఱవలయునని శాసించిన న్యాయాధికారియెదుట మననాయకు డెప్పుడు తనతప్పునొప్పుకొనెనో యప్పటికి నాల్గువర్షములకు పూర్వపు పరిస్థితులగూర్చి మాటలాడుచున్నాను. ఆమహనీయుడు "నేను నిప్పుతో చెల్లాటము చేయుచున్నాను" అనుటయేగాక "నేనట్లుచేయనేచేసితిని. నన్నిప్పుడే వదలినను ముందుకూడ నట్లే చేయగలను" అనికూడ సెలవిచ్చెను. కేవల ముపయోగించినపద్ధతులనే గాక తుదివఱకుకూడ ఆయన యేసుక్రీస్తునే యనుకరించెను. ఏమైననుసరే! తా నొనర్పగంకణము కట్టికొనినపనిని చేయనుద్యుక్తుడయ్యెను. దానివలన తనకు మరణదండన విధింపబడు నను భయముకూడ తనకర్తవ్యమునుండి యాయనను మరల్పజాలక పోయెను.

దౌర్జన్యరాహిత్యము

దౌర్జన్యరాహిత్యసూత్రముపై నావంటివారి యభిప్రాయమును గూర్చి మరల కొంచెము ముచ్చటింతును. నేను దుర్మార్గము నెట్టిదైనను యెదిరింపకూడదను ధర్మమును నమ్మక్రైస్తవుడనుగాను. అధిక సంఖ్యాకులగు క్రైస్తవులును క్రైస్తవరాజ్యములు కూడ నిట్లే నమ్ముచు ధర్మములో గాకపోయినను నాచరణములో నాతో నేకీభవించినారు. ఈరాజ్యములకును, ప్రజలకును మొన్న జరిగిన యైరోపాసంగ్రామము, తమమతధర్మమగు దౌర్జన్యరాహిత్యసిద్ధాంతమును ఆచరణమునం దుంచుటకు మంచియవకాశమును కల్పించెను. కాని యొక్కరాజ్యమైనను ఆసూత్రము నాచరణమునకు తెచ్చుకొనలేక పోయెను. యుద్ధము చేసి ధర్మమును సాధించుటె పాప మని మనస్సాక్షి కల్గి, నమ్మినదానినెల్ల నాచరణమునం దుంచుకొనుచున్న కొందఱు క్రైస్తవులు "దొంగలని హేళనముచేయబడి పరిహాసాస్పదులై తుదకు దేశద్రోహు లని శిక్షింపబడిరి. అంతియగాక ప్రతిదేశమునందలిమతసంఘములును, తమతమజాతీయపతాకముల నాశీర్వదించి ధర్మయుద్ధమునకై తరలునపు డెట్లు పంపబడుదురో తమసైనికుల నట్లు పంపిరి. తుదిమతకర్తయగు మహమ్మదు దేవు డాయన (నాశీర్వదించుగాక!) యొక్క యనుచరుడను నిజమైన ముసల్మానుడనునైన నేను యుద్ధముచేయుట తప్పనియే నమ్ముచున్నాను. యుద్ధముకంటె నింకను గొప్పతప్పు లున్నవనికూడ నమ్ముచున్నాను. కొరాను "మతవ్యవహారములలో బలవంతము లేద"ని చెప్పుచున్నది. ఏలన మతవిశ్వాసములకును, దౌర్జన్యములకును సామాన్యధర్మము కాదు. రెండును భిన్నాధికరణములను కలవి. కాని యొకమహమ్మదీయునకు యుద్ధము తప్పనిసరియగునపుడు, శత్రువునకు దౌర్జన్యమే మార్గమగునపుడును, నేను మహమ్మదీయుడను, మహమ్మదుయొక్క యనుచరుడనైనను వెనుదీయక దానిసాధనముచేతనే వాని నెదిరించి వానియాయుధముచేతనే వానిని శిక్షించుట యవసర మని తలంచుచున్నాను. శత్రువు దౌర్జన్యమునే సాధనముగాగ్రహించి ఆయాయుధమునే నాపై ప్రయోగింప సమకట్టినయెడల వానికెదురెత్తుగ తగ్గింపకుండను నాపకుండను నెంతదౌర్జన్యమును చూపగల్గుదునో యంతయును చూపి నామతమును నేను రక్షించుకొందును.

కొరానుచెప్పినట్లు శత్రు "వస్త్రసన్న్యాసము చేసినపుడు" నాకత్తినికూడ నొరలోపెట్టుకొని తీరవలయును. కొరానుధర్మానుసారముగ యుద్ధముచేయుట పాపకార్యమే. కాని పరమతపీడనము యుద్ధముకంటె పాప కార్యముగాన, యుద్ధసాధనములతో దాని నాపి వేయవచ్చును. మతపీడన మాగిపోయి, ప్రతివానికిని భగవదనుగ్రహమును సంపాదించుటకు ప్రయత్నముచేయు స్వాతంత్ర్యము లభించినప్పుడు యుద్ధముకూడ నాగిపోవలయును. ఇదియె మహమ్మదీయమతమున దౌర్జన్యముయొక్క పరిమితి యని నాయభిప్రాయము. ఇంతకంటె నెక్కువ దౌర్జన్యము నుపయోగించుట భగవదాజ్ఞోల్లంఘనమే యగును. నేను గాంధీమహాత్మునితో కలిసి పనిచేయుట కొప్పుకొంటిని. ఆయనతో కలిసిపనిచేసినంతకాలము ఆత్మరక్షణమున కైనను దౌర్జన్యమార్గము ననుచరింపక పోవుటయే మాయిద్దరికిని జరిగినయొడంబడిక. నేనుస్వబుద్ధిప్రేరితుడనై యీయొడంబడికను చేసికొనుటకు మూడుకారణములు కలవు. మనము దౌర్జన్యమునకు గడంగకుండగనే జయము నొందగలమనునది మొదటిది. 32 కోట్ల జనసంఖ్యగల దేశము దౌర్జన్యమునకు గడంగుట యపకీర్తికరమగుట రెండవది. దౌర్జన్యముచే వచ్చిన జయము భారతదేశమునందలి యుద్ధకుశలు లగు జాతులే సంపాదించిన దగుటచేతను, నట్టిజాతులకును సామాన్యప్రజలకును నుండు నంతరములు ప్రపంచమునందలి యన్నిదేశములందుకంటె ఈ దేశమున నెక్కుడుగ నుండుటచేతను ఆజయ మన్నిజాతులును కలిసి ప్రయత్నించి పొందని దగుట మూడవకారణము. మనము కోరు స్వరాజ్యము సర్వజనానుభవనీయము కావలయును. మరియు నందరుప్రజలయొక్కయు బుద్ధిపూర్వకమగు త్యాగముచే పొందగలిగినది కావలయును. అట్లే కాకపోయిన తద్రక్షణకు మరల యుద్ధకుశలు లగు జాతుల సాహాయ్యము కోరుట యవసరమగును. అట్లెన్నడు నుండరాదు. స్వరాజ్యము అల్పసంఖ్యాకుల యత్యధికత్యాగముచే గాక, అధికసంఖ్యాకుల పరిమితత్యాగముచే సంపాదితమై యుండవలయును. దౌర్జన్యవిరహిత అసహాయోగమున నిర్మాణాత్మకకార్యముయొక్క స్వరాజ్యసంపాదనాశక్తిపై నాకు సంపూర్ణమైన విశ్వాసము గలదు. గాన నాకు దౌర్జన్యమునే పట్టుకొని వ్రేలాడునవసరము లేదు. ఈకార్యక్రమముచే మనము సత్వర స్వరాజ్యసంపాదనమున విఫలుల మైనను, బుద్ధిపూర్వకముగను సంతోషముతోను కష్టముల ననుభవింపగలుగు శక్తి, దౌర్జన్యమే యుపయోగింపవలసి వచ్చుకాలమునకు తగిన క్రమశిక్షణము నొసంగగలదని నాకు తెలియును. మనఃపూర్తిగ నాచరణమునం దుంచియు, తదాచరణమున నవశ్యములగు స్వల్పత్యాగములకు ప్రజల నలవాటుపరచియు, పనిచేసినయెడల తత్కార్యక్రమము భగవదనుగ్రహముచే మనలను విఫలీకృతమనోరథుల జేయజాలదు.

స్వరాజ్యసంపాదనమున జాతియొక్క కర్తవ్యము

ఈమాత్రపు స్వల్పత్యాగములను చేయజాలని యస్మద్దేశీయులను "యుద్ధమునకు వెడలు సైనికు డెంతటి త్యాగమునకు సంసిద్ధుడగుచున్నాడో యాలోచించితిరా?" యని యడుగుచున్నాను. బైబిలునందు చెప్పినట్లు "మిత్రునికొరకు ప్రాణత్యాగముచేయుటకంటె నధికమగు ప్రేమ మానవుడు చూపజాలడు." 15 లక్షలభారతీయసోదరులు తమకెంతమాత్రమును సంబంధములేనివిషయమున ప్రాణముల నొసంగుటకు యుద్ధమునకు వెడలిరి. భారతజాతీయతయని మిన్నునకు పొగడుకొనుచున్న మనము అసహాయోద్యమఫలితముగ చేయవలసిన స్వల్పత్యాగములు చేయ వెనుదీయవలయునా? మనము చేయుచున్నపని, నిజముగ మనము చేయవలసియున్న కార్యములో నొక లేశమైయున్నది. స్వరాజ్యము కరతలామలకమై లభించిన వెనుక యుద్ధభటుడు చేయవలసిన త్యాగముకంటె నెక్కుడుత్యాగము చేయవలసి యున్నది. ఒకధర్మమునకొరకై బలియగుట మనమనుకొనునంతటి కష్టకార్యము కాదు. సర్వకాలములందును, సర్వదేశములందునుకూడ నట్లు త్యాగము చేయువారలుండిరి. ఒకప్పుడు మిగులక్షుద్రవిషయములకైకూడ త్యాగమాచరించుట సంభవించుచున్నది. ఒక యాదర్శముకొరకై బలియగుట యంతకఠినకార్యము కాదు. ధర్మనిర్వాహణముకొరకై జీవించి కష్టించి తన్నిర్వాహణమున వచ్చుకష్టముల ననుభవించుట అంతకంటె కష్టతరమైన కార్యము. ఇప్పుడు మనము పడుకష్టముయొక్క పరిణామము భారతదేశమును స్వర్గతుల్యముగ చేసి ధర్మసంస్థాపనము చేయుటగాన యది కష్టతరమగు కార్యము.

అసహాయవాదులదౌర్జన్యము; తత్ప్రతికక్షులదౌర్జన్యము; అందలిభేదము

నాహృద్గతాభిప్రాయము లిట్లుండుటచే, దేశమును కల్లోలవిప్లవములపాలుచేయుటయే యసహాయవాదులకృత్య మని మనకు మనప్రతికక్షు లాపాదించు సాహసమునకు నే నచ్చెరువందుచున్నాను. దౌర్జన్యపక్షమునుండి తమ్మును గాపాడుచున్న మనము దేశమునందంతటను దౌర్జన్యరాహిత్యమునుగూర్చి పూచీపడవలయునట! ఎవరు మనవద్దనుండి యిట్టివాగ్దానమును కోరుచున్నారు? తమచేతనే జలియన్వాలాబాగునందు వధింపబడిన పసికూనల రుధిరధారలచే సిక్తములైన వారిహస్తము లింకను నారలేదు. ఇప్పటికి వారు పశ్చాత్తప్తులైనచిహ్నములు గానరావు. మనమిప్పటికి తత్పాపకారులను శిక్షింప నేలేదు. ఇట్లు వారుచేసినట్టియు కండ్లకు కట్టినట్లగపడుచున్నట్టియు ద్రోహమును, చౌరీచౌరాయందును బొంబాయియందును జరిగిన దౌర్జన్యమునకు మనఃపూర్వకముగ సంపూర్ణబాధ్యతను మన నాయకాగ్రగణ్యుడు వహించుటతో పోల్చినయెడల అసహాయోగులయొక్కయు, నిర్దయులైన తత్ప్రతికక్షులయొక్కయు నైతికశక్తిలోనిభేదము తేటతెల్లము కాగలదు. చౌరీచౌరాహత్యలకు నేనే కారకుడనని చెప్పిన మహాత్మునియొప్పుదల వాక్యముల నీక్రైస్తవప్రభువులు ప్రపంచమునకు చాటుచున్నారు. కాని సెంటుపీటరు మాల్కనుయొక్క చెవిని కోయుటకు కారణము యేసుక్రీస్తు పర్వతముపై చేసినమతబోధ యని యందురు కాబోలు!

చౌరీచౌరావంటి విషాదకరములగు సందర్భముల బరీక్షించినప్పుడు, చేసినదుష్కార్యములనే గాక, నిరోధింపబడిన దౌష్ట్యమును కూడ పరిశీలించుట యావశ్యకము. అసహాయోద్యమారంభమునుండియు

భారతీయజనులకు గల్గిన భావోద్రేకము, భారతదేశచరిత్రమున నభూతపూర్వమైయున్నది. ఉద్రేకపూరితమైన జనసమూహము కోపముచే చేయు రక్తపాతమునుగూర్చి చింతించుటగాక, యింతస్వల్పరక్తపాతముతో భారతదేశముయొక్క పౌరుషము పునరుజ్జీవన మొందినందులకు సంతసింపవలసియున్నది. కోట్లకొలది ప్రజలు స్వాతంత్ర్యరక్షణకొరకై ప్రేరేపింపబడి, గాంధీమహాత్ముల నాయకత్వము క్రిందనున్నంత శాంతిపూరితులైయున్న మరియొకయుదాహరణము ప్రపంచమున లేదనుట నిస్సంశయము. ఇట్టిసందర్భములే క్రౌర్యమున కాటపట్టైన యైరోపాఖండమునందలి దేశములలో జరిగినయెడల రక్తప్రళయమే జరిగియుండును. అట్టి ప్రళయము భారతదేశమున జరుగకుండుటకు గాంధిమహాత్మునను వారి యనుచరులే ముఖ్యకారణము.

సహకారము

దౌర్జన్యరాహిత్యమునుగూర్చి చర్చించుచు, ప్రధానవిషయమును మరచితిని. ఇప్పుడు మరల కథాంశమునకు వచ్చెదను. అమృతసరమహాజనసభలో నుపపాదింపబడిన ప్రధానతీర్మానము సంస్కరణములగూర్చియే. ఆ మహాసభ జరిగి, ఇప్పటికి నాలుగువత్సరములేనైనను, ఈ విషయమున గావింపబడిన చర్చలలో శాసనసభాప్రవేశకర్తృనాయకుడగు దేశబంధు దాసుగారును, మదీయ గురువర్యుడగు స్వర్గీయ లోకమాన్యుడును, శాసనసభాప్రవేశమున కెంతమాత్రము నంగీకరింపలేదనియు, మహాత్ముడే యాతీర్మానమున కొకసవరణ నుపపాదించెననియు, నెరింగినచో చాలమంది కాశ్చర్యము గల్గును. రాజప్రకటనమున గావింపబడిన వాగ్దానానుసారముగ సంస్కరణములను ఫలోన్ముఖమునకు దెచ్చుటకై యధికారవర్గముతో సహకారమొనర్ప, కాంగ్రెసు సభాముఖమున ప్రజల బురికొల్పుటకై మహాత్మునిచే నొకసవరణ యుపపాదింపబడెను. ఏపక్షమును తమపట్టునువీడలేదు. ఇట్టితరుణములందు, మామూలుగా జరుగునట్లు విషయనిర్ధారణసభయందు గావింపబడు చర్చలవలన కాంగ్రెసు మహాసభా కార్యక్రమము, నిలిచిపోవ దొడంగెను. కాంగ్రెసుమహాసభ యెంతకును ముగియదయ్యెను. మీతో నిదివరకే మనవిచేసినట్లు నేను కాంగ్రెసు వ్యవహారములలో పాల్గొనుటకదియే ప్రథమము. క్రొత్తవాడనైనను, నేనొనర్చిన కార్యము ఆకర్షణీయమై ప్రాముఖ్యమయ్యెను. నాసోదరుడును, నేనును, చిత్తరంజన, లోకమాన్య, మహాత్ములకు మువ్వురకును, నంగీకారమగు మార్గమునొండు కనుగొనవలయునని ప్రయత్నించితిమి. ఎట్టకేలకు కృతార్థులమైతిమి. "బాధ్యతాయుతపరిపాలనమును సత్వరముగ సముపార్జించు నుద్దేశముతో వీలగునంతవరకును సంస్కరణచట్టమును వినియోగించుకొనవచ్చునని యీసభాస్తారులు దలంచుచున్నా"రని, బిపిన్‌చంద్రపాలు డొకసవరణ నుపపాదించెను. నేను దానిని బలపరచితిని. అంతటితో కాంగ్రెసుసభ వాతావరణము ప్రశాంతమయ్యెను. వాదప్రతివాదము లుడిగెను. "సంపూర్ణ బాధ్యతాయుతప్రభుత్వమును త్వరలో స్థాపించుటకై వీలైనంతవరకును, యీ సంస్కరణముల కొనసాగింపవచ్చునని యీసభవారు నమ్ముచున్నా"రని యుపపాదింపబడిన తీర్మానమును ఉభయకక్షులవారును నామోదించు మనిరి. భారతవర్షము బాధ్యతాయుతప్రభుత్వమునకు తగియున్నదనియు, రాజకీయసంస్కరణములు అసంపూర్ణములనియు అసంతృప్తికరము లనియు ఆశాభంగకరము లనియు, స్వయంనిర్ణయసూత్రముల ననుసరించి బాధ్యతాయుతప్రభుత్వమును స్థాపించుటకై పార్లమెంటుసభ వేగమే ప్రయత్నములు సల్పవలయు ననియు, మున్నగు షరతులతో దాసుగారొకతీర్మానము నుపపాదించిరి. ఈతీర్మానమును కాంగ్రెసు మహాసభ యంగీకరించెను. మహాత్ముడును, నాతనిసహచరులును, అమృతసరస్సునందుగూడ ప్రభుత్వముతో సహకారమొనర్చుటకు సంసిద్ధముగా నుండిరని తెల్పుటకే యీవివరముల నిచ్చుట ముచ్చటించితిని. ఇప్పటి పరిస్థితులు విపరీతముగ మార్పు జెందినను, నేను చాలకాలము నాసోదరుల నెడబాసి చెరసాలయం దుండియుంటచే నీమార్పు నా కచ్చెరువు గలిగించెను. అంతటనుండియు హిందూమహమ్మదీయు లొకరియెడ నొకరు శత్రుత్వమును పాటించుట మానిరి. ప్రత్యర్థులమనియైన దలంచుకొనరైరి. వారంతట నుండియు, సోదరులును సహచరులునై మెలంగజొచ్చిరి. ఆచారదూరమై ఆర్భాటసహితమై తైలనష్టియై ఫలశూన్యమైన యుపన్యాసపరంపర లంతమొందెను. కాంగ్రెసు తీర్మానములు నిక్కువముగ తీర్మానములే యనియు, ప్రజలు వాని నాచరించుటకై తీర్మానించుకొని రనియును దెల్పుటకై యొకవిధమగు పట్టుదల ప్రజల నావహించెను. మరియు నికముందు దైవమునకుదక్క మానవమాత్రునకు భీతినొంది భారతీయులేకార్యమును జేయ నొల్లరని తెల్లమయ్యెను. ఈవిపరీతపరిణామము, నన్నాశ్చర్యనిమగ్నుని జేసి, నేనమృతసరస్సున నుపన్యసించుచుండ నొకానొక సోదరపౌరుని పద్యపాదమును జ్ఞప్తికి దెచ్చెను. ఆపద్యమున నిట్లు వచియింపబడియుండెను:—"మద్యపాత్రము మరల దిరిగి వచ్చుసరికి యొకశతాబ్దము గడచినట్లుండెను. మద్యవిక్రయశాలను వీడునపుడు మాకు ప్రపంచమంతయు మార్పు జెందినట్లుండెను."

సహకారమునువీడి సహాయనిరాకరణము నవలంబించుట

ఇంతవరకును ప్రజల ప్రవర్తనలోను భావప్రపంచమునందును జనించిన మార్పులనే వివరించితిని. ఇంతేగాక వారల రాజతంత్రము గూడ ఆకస్మికముగ మార్పుజెందెను. అమృతసరస్సున ప్రజల నధికారులతో సహకారము సల్పుడని ప్రేరేపించిన మహాత్ముడే, ప్రథమమున సహాయనిరాకరణవాది యయ్యెను. రాజకీయవ్యవహారముల నిట్లు మార్పునొందించినదేది? యుద్ధసమయమునను ముఖ్యముగ ౧౯౧౮ సంవత్సరాంతమున తాత్కాలికసంధి గావింపబడిన పిమ్మటను ప్రభుత్వము నెడ నాయభిప్రాయములుగూడ మార్పుజెందె నని యొప్పుకొనక తప్పదు. ఈప్రభుత్వమువలన కేదియో లాభమొనగూర్చునని యాశల బెనంగి, ౧౯౧౮ సంవత్సరాంతమునను వెనుకటి ౧౯౧౧ సంవత్సర ప్రారంభమునను 'కామ్రేడు' పత్రికలలో నేను వ్రాసిన వ్రాతలను మరల నిప్పుడు జదువుచుండ రూపనాశనమైన యొకకళేబరముయొక్క శల్యములను బరికించుచుండినట్లుండును. ప్రభుత్వముతో సహకార మొనర్చు విషయమున ౧౯౧౯ సంవత్సరము డిసంబరుమాసమువరకును మహాత్మునకును లోకమా

న్య దేశబంధులకును మధ్యస్థముగా నుంటిని. చివరకు కాంగ్రెసుసభ కూడ ఈస్థానమునకే వచ్చిచేరెను. అప్పుడుకూడ ప్రభుత్వముతో నట్టిసహకారము సాధ్యమగుననునాశ నాకంతగా లేకుండెను. మహమ్మదీయుల (సర్కారుతో) సహకార మెట్టి విపరీతపరిణామమునకు గారణభూతమగునో నాకు విశదమయ్యెను. అమృతసరవీథులందును-ప్రజలుపొట్టనే ప్రాకినవీథులు-జలియన్వాలాబాగునందును మానియన్వాలాభవనమందును జరిగినదురంతములు అధికారుల దురాగ్రహమువలన జనించి యొకదానికింకొకటి సంబంధములేని సంభవములు గావనియు ఈదుర్ణయపరంపరలు విదేశీయ నిరంకుశప్రభుత్వములకు దప్పక కలుగుచుండు వ్యాధిచిహ్నములనియు నేను దృఢముగనమ్మితిని. ఈరోగము అట్టిరాజ్యాంగపద్ధతితోనే పుట్టుచుండుననియు అట్టిపద్ధతి మారనంతవరకు యట్టిసంభవములు మరల మరల జరుగుచునే యుండుననియు పరిపాలకుల హృదయములు సంపూర్ణముగ మార్పునొందనగాని ప్రభుత్వము జలియన్వాలాబాగుపరంపరలే యగుచుండు ననియు నేనెరింగితిని. నూతన శాసనసభల ప్రారంభోత్సవము సల్పుటకై కన్నాటు ప్రభువు భారతవర్షమున కరుదెంచిన తరుణమున "జరిగినదేదో జరిగినది, జరిగినది మరచిపొండు మన్నింపు" డని వాక్రుచ్చెను. నేను మన్నించుటకు ఇదివరకును సిద్ధముగా నుంటిని. ఇప్పుడును సంసిద్ధముగా నున్నాను. కాని మరచిపోవజాలను.

మరచిపోవను. మరచిపోవుటయన మేల్కొన్నవారలు మరల నిద్రించుటయే యగును. నిజతత్త్వమును దెలిసికొనుటకుబూర్వము కనుచుండు రమ్యమగు కలలనే మరల గనుచుండుట యగును. అప్పటికింకను మహాత్ముడు యథార్థమును గ్రహింపలేదు. ఆయనలో మార్పు తర్వాత జనించెను. అమృతసరసభ ముగిసినపిదప చాలరోజులవరకును, ఇంగ్లీషువారు పశ్చాత్తాపపడుచుందు రనియే ఆయన యాశించుచుండెను. ఖిలాపత్తుయొక్క స్వాతంత్ర్యగౌరవములను, పునరుద్ధరించి "జజీరతుల్ ఆరబ్బును" వీడిపోయి, పంజాబుదురంతములకు తగిన ప్రతీకార మొనర్తురనికూడ యాశగొనెను. అయ్యది కేవలము ఆశయే గాదు. సంపూర్ణవిశ్వాస మనజెల్లును. ఇదియె యాయన కింతవరకును ధైర్యము గొల్పెను. ఆయనకుగూడ భ్రాంతివిచ్ఛేదమయినతోడనే ఆయన కార్యక్రమమును తయారుచేయుటలో ఇంగ్లీషువారు సద్భావప్రేరితులని దానెన్నడును నమ్మజాలనని సూచించినపుడు, మేముకూడ ఈయన తీవ్రముగా బోవుచుండెనని తలంచితిమి. అందుల కాయన "నూతనముగ మార్పుజెందినవాడ నగుటచే మరింత యుద్రేకపూరితుడనైతి" నని తెల్పెను. ఖిలాపత్తు రాయబారుల ద్వారా ఇంగ్లాండునకు సందేశ మంపినపుడు, నారాయబారులు ప్రధానమంత్రియగు లాయడు జార్జిగారిని దర్శించి విఫలమనోరథు లయినప్పుడును, యింగ్లాండుదొరతనమువారి కంపబడిన కడపటి రాయబారమట్లు ఫలరహిత మైనప్పుడును, ఇక దరఖాస్తులతో లాభములేదని తేలినప్పుడును, పంజాబు దురంతములు, పొరపాటున జరిగెనని త్రోసివేసినప్పుడును, నిరపరాధులగు భారతపుత్రుల హతముగావించిన హంతకునకును, దుర్ణయముల "పారపొటు"ని సమర్థించి ఆయుధభటులచే పరివృతుండై హాయిగగులుకుచుండు యధికారికిని, నిజుపేదలగు హైందవుల కష్టార్జితమునుండి పెన్షనుల నిచ్చినప్పుడును, మహాత్మునకు సహకారమునందు విశ్వాస మడుగంటెను.

సహాయనిరాకరణము

సహాయనిరాకరణమును గూర్చి విశేషముగ పలువురు చెప్పియున్నారు; పలువురు వ్రాసియున్నారు. అట్టి స్థితియందింకను దానిభావము తమకు బోధపడలేదని మనవిరోధులును, కొందఱు మనమిత్రులు సయితము అనినపుడు, నే నీయుపన్యాసమువలన వారినితృప్తిపఱుపజాలను. కావున సహాయనిరాకరణ మనిన నేమియో క్లుప్తముగ చెప్పి వదలివేసెదను—పాపమును మన మెదుర్కొనజాలకపోయినను అధమపక్షము దానికి సహాయముచేయకుండనైన నుండవలెను. సహాయనిరాకరణసిద్ధాంత మిదియే. సహాయనిరాకరణోద్యమమున కవశ్యముగు త్యాగపరంపరలం గావించుటకు భారతజాతి సంసిద్ధమైనచో, ప్రస్తుతవిదేశీయప్రభుత్వము స్తంభించి పోవునను మాట వాస్తవము. అట్టిఫలితము కలుగవచ్చునని మన మెఱుగుదుము. కాని కేవలముఅందు కొఱకే మనము కృషి సలుపుటలేదు. మనయుద్యమము విధ్వంసమునకే యేర్పడినదని దానినామమునుబట్టి తోచుచున్నను, నిజముగ నట్టిదికాదు. విధ్వంసమునకన్న నిర్మాణమే దానిముఖ్యోద్దేశమై యున్నది. ప్రత్యక్షముగ నితరులను స్తంభింపజేయునుద్దేశము దానియందు లేదు; మనశక్తియే స్తంభించియుండుటచే మనయశక్తతను పాఱదోలుటకై సర్వయత్నముల సల్పుట ప్రధానవిషయము. సహాయనిరాకరణకార్యక్రమమందలి ప్రతివిషయమునకును విధ్వంసముతోపాటు బలవత్తరమైన నిర్మాణవిధికూడ గలదు. మననిర్మాణశక్తి యెట్లు విజృంభింపజేయుదుమో, దానినిబట్టియే మన జయాపజయములు నిర్ణయమగును. కాని విధ్వంసకార్యమును మానివేసి, అనగా, ప్రభుత్వమువారు తమ శాశ్వతకళ్యాణమునకును మన వినాశమునకును తోడ్పడుటకై నిర్మించిన సంస్థాపనల నన్నిటిని మన మింకను నుపయోగించుకొన దలంచినచో, మనకు జయమునులేదు, అపజయమును లేదు. మనజాతి కేవలము నశించిపోవును. ఒకవేళ ప్రభుత్వమును స్తంభింపజేయుటయే మన ప్రత్యక్షోద్దేశమైనను ఉత్తమనైతికధర్మమునకు వ్యతిరేకము కాదు. నాటి ఏసుక్రీస్తు నేటి మహాత్మాగాంధిగారల ప్రేమతత్త్వమునకు సైతము వ్యతిరేకము కాదు. మరియు అట్లు ప్రభుత్వమును స్తంభింపజేయుట తప్పకసాధ్యమనికూడ నేను నమ్ముచున్నాను. మిత్రులారా! నేను కారాగృహవాస మనుభవించుచుండిన ప్రథమ దినములలోనే మనదేశపు చెఱసాలలలో గన్పట్టు సహకారపద్ధతుల గమనించి యాశ్చర్యమున మునిగితిని. మాసమునందంతను సక్రమముగ ప్రవర్తించిన ఖైదీలకు ప్రతిమాసమునకును కొన్నిదినములు ఖైదు తగ్గింపబడును. ఈ పద్ధతి ప్రతిఖైదీకిని వర్తించును. కాని జైలు ఉద్యోగులకు నమ్మకము గలిగించి వారిదయను సంపాదింపగలిగిన ఖైదీలు కొందఱు ప్రతిమాసమునకును తమఖైదునం దెక్కువరోజులు తగ్గింపును పొందుటయేగాక కాపలాదారుగను ఓవరుసీర్లుగను ఉద్యోగములను సంపాదింపగలుగు

దురు. వారు ఖైదునం దున్నంతకాలమును ఇంకను అనేకములైన సౌఖ్యముల ననుభవింతురు. చెఱసాలయని వ్యవహరింపఁబడుస్వాతంత్ర్యద్వారమును జొచ్చినవారు పలువు రీసభాస్థలి నలంకరించి యున్నారని నమ్మెదను.

జీతములు పుచ్చుకొని పనిచేయు మామూలు 'వార్డరు' లతోపాటు, రాత్రివేళల గస్తీతిరిగి చెఱసాలను గాపాడుచుండు నీఖయిదీ వార్డరుల పనివిశేషమును వారెల్లరను (చెఱసాలకేగిన మిత్రులు) బాగుగ నెఱుంగుదురు. జీతము పుచ్చుకొను వార్డరులు కొద్దిమందియును సాధారణముగ సుఖనిద్ర ననుభవించుచునో, లేక కునికిపాట్లు పడుచునో, రాత్రి గడపుచుందురు. అసలు పనియంతయు చేయుచుండు ఖైదీ వార్డరులు, రాత్రి ప్రతి అరగంటకును జైలునాలుగుమూలలు ప్రతిధ్వనించుచున్నట్లు 'అంతా సురక్షితముగ నున్నదని' కేకలువేయుదురు. ఖయిదీ లీప్రకారము సేవఁజేయుచున్నంతవఱకును, జీతము పుచ్చుకొను వార్డరులు నిష్కల్మషహృదయులైనవారివలె హాయిగ నిద్రపోవచ్చును. మిత్రులారా! ఇదియే సహకారపద్ధతినిగూర్చి నే జెప్పదలఁచిన నీతికథ. మనము మనస్వాతంత్ర్యమును గోల్పోయినాము. మనవలెనే స్వాతంత్ర్యరహితులైన మనదేశీయులు కొందఱు సర్కారుకు తోడ్పడుట వలన, మనల నణఁచిపెట్టుటకు వీలగుచున్నది. ప్రభుత్వమున కీవిధముగ తోడ్పడుచున్న మనదేశీయుల కెవ్వియో కొన్ని స్వల్పసదుపాయము లున్నటులగపడినను, నిజమునకు వారును మనవంటి బానిసలే మనతోడి బానిసలు భారతవర్ష మను నీవిశాలకారాగారమున నెల్లదిశలనుండియు "అంతయు సురక్షితముగ నున్నదని యభయమిచ్చుచు కేకలిడుచున్నందున నేగదా, మనయజమానులగు స్వల్పసంఖ్యాకులైన విదేశీయులు హాయిఁ విశ్రాంతిగైకొనుచు నిద్రింపఁగలుగుటు! ఈ రెండుస్థితులకును గల భేద మొక్కటిమాత్ర మున్నది. మామూలు చెఱసాలలో వార్డర్లుగను ఓవరుసీరుగను నుండి తమతోడిఖయిదీల నణఁచిపెట్టియుంచినఖయిదీలు, తక్కిన ఖయిదీలకన్న కొంత త్వరితముగ బంధవిముక్తుల మగుదు మని యాశ గలదు. కాని మనసహకారవాదస్నేహితులన్నో, మనవంటి బానిసలగుటయే గాక మనకన్న ముందుగ విడుదల నొందఁగలమనుతృప్తినైన ననుభవింపఁజాలరు ఇ కొక చిత్రము. వీరు దాస్యము ననుభవించుచున్నామను జ్ఞానమైనను లేక, తమ్ము బంధించుసంకెలలఁ జూచుకొని మురిసిపోవుచున్నారు.

నేను చెఱసాలలో వ్రాసినట్లు;

"వెట్టివాడా! నాకై చింతింపకుము. నీ దాస్యమును గూర్చి విలపింపుము.— నీవు దివ్యాభరణ మని దేనిని చూచుకొని సంతసించుచున్నావో, అదియే నీకు శృంఖల మగుచున్నది."

మహమ్మదీయుల కొక ధర్మసందేహము

మిత్రులారా! సిపాయివిప్లవము నాటి నుండి నేఁటిసహాయనిరాకరణశకమువఱకును గల చరిత్ర నంతయు నింతవిపులముగ చర్చించి, మీకును నాకునుగూడ విసుగుగలిగించితినని తలంచుచున్నాను. పూర్వ చరిత్ర వివరించుటలో నాయుద్దేశ మొకటి గలదు. మీపై నిరంకుశాధికారము నే వహింపఁజాలను. అయినను మీ తోడ్పాటు నాశించుచున్నాను. మహాత్మునికిఁ గల ప్రతిభ నాయందు లేదు. మిమ్ము సమ్మోహితుల జేయవలెనను వాంఛగాని అందుకు వలయు వశీకరణశక్తిగాని నాకు లేవు. నాజీవితకాలమునం దర్ధభాగము శ్రమపడి తప్పుత్రోవల సంచరించి, చివరకు కావించుకొనిన సిద్ధాంతములను మీకును తెలిపి జెప్పవలెనన్న, మనకు పూర్వము అనేకతరములవారి యనుభవమును బట్టి కూడ నాయుద్దేశముల యాథార్థ్యము వెల్లడికాఁగలదని రుజువుచేయుట కంటె వేఱుపద్ధతి కలదా? ప్రత్యక్షానుభవమే మన విజయచిహ్నము. ఏలయన మనల బాధించిన అస్త్రసముదాయమే అనుభవము. అఱువది వత్సరములనుండియు జరిగిన చరిత్రాంశములనుబట్టి నా సోదరమహమ్మదీయు లనుసరింపవలసిన మార్గమునుండి వారిని త్రిప్పివేయవలెనని ప్రబలయత్నములు సలుపఁబడుచున్నవి. కావున నీసందర్భమున వారి యనుభవమే వారికి పరమప్రమాణమని హెచ్చరించుచున్నాను. సహాయనిరాకరణోద్యమము నిష్ఫలమైనదని యొప్పుకొందము. మహమ్మదీయేతరులగు సోదరదేశీయులతోడిసహకారము కేవలము అసంభవము బూటకము వెట్టియే, అనుకొనుఁడు. (వాదమునకై తప్ప నేను దీనినంగీకరించుట లేదు.) అటులైనను సహాయనిరాకరణము కాక వేఱుమార్గమును మనము సూచింపవలెను గదా! ఈవిషయమున నాసోదరమహమ్మదీయులు నా మార్గమునే యనుసరింప నక్కఱలేదు.-నాకే వారు మార్గదర్శకులు కావచ్చును. మనవిదేశీయయజమానులపట్ల సహాయనిరాకరణమును,తోడిబానిసలతో సహకారమును అసంభవములైనచో వేఱుమార్గమేమి చూపెదరు? తక్కినసంఘములతో సమానులమగుటకును ముందునకుసాగి వృద్ధినొందుటకు బదులు వెనుకకు నీడువవలెనా? విదేశీయులగు ప్రభువులతో సహకారమును నెరపి పూర్వమువలె మహమ్మదీయేతర ప్రజలతో పోరాడుదమా? అట్లొనర్చినచో ట్రిపోలీ బాల్కనుయుద్ధముల పిమ్మటను వంగదేశవిభజన రద్దుకావింపబడిన సందర్భమునను జరిగినదానికన్న నెక్కుడు న్యాయము మనకు గలుగఁగలదను నాశయున్నదా? లేదు. లేదు. స్నేహితులారా! ఆయధ్యాయము ముగిసినది. మరల నావంక చూడఁజాలము. విదేశీయులపట్ల సహాయనిరాకరణము, స్వదేశీయులతో సహకారమును తప్ప మీకుగాని నాకుగాని వేఱుమార్గము లేదు. లేనిదాని విషయమై చర్చించి కాలహరణ మొనర్ప నేల?

మాంటాగూగారి రాజీనామా; దాని ప్రముఖత

లాసేనుసంధి యైన తరువాత మన కసంతృప్తికారణమే లేదని చెప్పుచున్నారు. ఒకటిన్నర సంవత్సరములు దాదాపు ఏకాంతశిక్ష ననుభవించినందుచే ప్రపంచవ్యవహారములతో నాకు సంబంధము లేకపోయెను. ఆకారణమున నా సంధి యెట్లుసంభవించెనో నాకంటె మీకే బాగుగ తెలిసియున్నది. నే నింకను కారాగృహమున నున్నకాలమున చేసికొనబడిన "సెవర్సు" సంధిని మార్చవలెనను ప్రయత్నసందర్భమున జరిగిన విషయములన్నిటినిగూర్చి కొంతవఱకు ఆకాలమున ప్రకటింపబడినప్రాతవార్తాపత్రికల నుండి తెలిసికొనగలిగితిని. మంత్రివర్గ

సహితములైన రాష్ట్రీయప్రభుత్వములయొక్క సలహా గొని, కేంద్రప్రభుత్వమువా రిండియా మంత్రిగారికి పంపిన సుప్రసిద్ధమైన తంతివార్తను మీరెఱిగియే యున్నారు. అందు మహమ్మదీయ క్షేత్రములపై ఖాలీఫాగారి పరిపాలనముతప్ప, 'జజీరతుల్ అరబ్'ను ఖాళీచేయుటను గూర్చి ముచ్చటింపకయే పోయిరి. అందుచే వారు మహమ్మదీయాశయములను తృప్తిపఱుపకపోవుటయేగాక మహమ్మదీయ మతధర్మముల నైనను పాటింపకపోయిరి. ఇండియాప్రభుత్వమువారు "భారతదేశము యొక్క కోరికలను సంపూర్ణముగ సంతృప్తిచేయుట యసంభవము కావచ్చునని మాకు తెలియు"నని వ్రాయుచు, జజీరతుల్ అరబ్ నుగూర్చి తమరెత్తుకొనలేదని గట్టిగా కాకపోయినను మొత్తముమీద నొప్పుకొనినారు. ఛేంబర్‌లేనుగారు మాత్రము తురుష్కుల ప్రియమిత్రుల కోరికలనుకూడ నివి మించినవి" యని చెప్పుటకు సాహసించిరి. అట్లియ్యనట్టితంతివార్తయొక్క ప్రకటనమువలన ప్రపంచమునం దంతటను గొప్పకలవరము కలిగెను. ఇండియామంత్రి రాజీనామా నియ్యవలయునని ప్రధానమంత్రి బలవంతముచేసెను. ఆరాజీనామాను శ్రీ చక్రవర్తిగారు "దయతో నంగీకరించిరి." అనగా మాంటాగూగారు నీచముగ పదభ్రష్టుడుగా చేయబడెను. పార్లమెంటున యూనియనిస్టు కక్షులలో నధికసంఖ్యాకులు ఛేంబర్‌లేనుగారి ప్రకటనమును, స్వాగతమును సూచించు గంభీరకరతాళధ్వనులతో గ్రహించి" రని రూటరు ప్రకటించెను. "భారతదేశ గర్భశత్రువులుసంపూర్ణానందముచే నొడలు మఱచిరి" అని రూటరు మఱల వ్రాసెను.

"మాంటాగూగారి రాజీనామాను ప్రకటించినప్పటి కరతాళముల ప్రతిధ్వని యెన్నడును వినియుండలేదు. యూనియనిస్టుల స్థానమునుండి బయల్వెడలినను దీర్ఘ మగుటచే సార్వజనీనముగ కనబడెను. కొందఱుద్రేకపూరితులు చేతిరుమాళ్లనుగూడ విసరిరి." స్వపరిపాలనము విదేశీయప్రభుత్వము దాన మియ్యవలయునను నభిప్రాయమునే యిప్పటికిని నమ్ముభారతీయులలో, కార్మికపక్షము అధికారపదవికి వచ్చినయెడల తమ కేమోతవ్వి తలకెత్తుదు రను నమ్మకము కలదు. ఈ పక్షము యొక్కయు మాంటేగూగారి స్వంతపక్షముయొక్కయు అప్పటి యభిప్రాయము నీక్రిందివాక్యముచే రూటరు తెలియజేసెను. "లిబరలు లేబరు పక్షములవారు మూకీభావముతో ప్రకటనమును శాంతముగ గ్రహించిరి."

ఇందుచే నాపక్షములవారికి కూడ మాంటేగుగారి రాజీనామా సాక్షాత్సమ్మతము కాకపోయినను, అసమ్మతము కాదని తేలుచున్నది. ముసల్మానులకును బ్రిటనుదేశమునకు మధ్యనుండు తగాదాలను సంతృప్తికరముగ పరిష్కరించుటలో మహమ్మదీయనాయకుల కున్నంత పరితాపము ప్రభుత్వమువారికికూడ కలదని యిప్పుడువారుచెప్పవచ్చును. "ఇండియాప్రభుత్వము బ్రిటిషు ప్రభుత్వముయొక్క బహుదూరస్థమైన సేవకప్రభుత్వముమాత్రమే యగుటచే, ఇట్టి సందర్భములు నెట్లు ప్రవర్తింపవలయునో యావిధిని సూచించుట" లార్డు కర్జన్‌గారి "కసహ్యకరముగ" కన్పట్టుచుండ మన కట్టిపరితాపమువలన నేమి ప్రయోజనము కలదు? పాపము, మాంటాగూగారు తన్ను మన్నించి వదలివేసిరిగదా యని సంతసించుచుండ నాయనను శిక్షించుటకు కొంచెము పూర్వము లార్డుకర్జన్‌గారు వైమాటను వ్రాసిరి. "డెన్షావీ" నగరమునొక్కతప్పునకే రెండుశిక్షణములున్నవని మాంటాగూగారికి తెలియదు కాబోలు! లార్డుకర్జన్‌గారి న్యాయస్థానము మాంటాగూవంటి నేరస్థులను మన్నించివదలక, అదే నేరమునకు బెదరించియు శిక్షించియు తప్పక రెండు శిక్షలను వేయగల దని తెలియదు కాబోలు! ప్రభుత్వముతో సహాయనిరాకరణమును, మనలో పరస్పరసహాయమును. ననునీ రెండు పద్ధతులుకూడ రుచింపని మితవాద మహమ్మదీయసోదరులలో నొక్కడైనను బ్రిటిషువారు భారతీయమహమ్మదీయులభావములను లేశమాత్రమైనను నాదరించె నని గుండెపై జేయివేసికొని చెప్పగలడా? ౧౯౦౫ సంవత్సరమున బంగాళావిభజనసందర్భమున మహమ్మదీయుల మిత్రుడనని బజాయికొట్టిన వెనుకటి వైస్రాయిగారు, (కర్జను) ౧౯ వత్సరముల తర్వాత ఖిలాఫతును భగ్నముచేయుటచే మనకు కలిగిన సంతాపమునుగూర్చి యేమి చెప్పెనో చూడుడు. మాంటాగూగారికి ఆయన వ్రాసినయుత్తరములో నిట్లు వ్రాసెను: "ఈ సందర్భమున హిందూదేశము చేసినట్టియు, చేయుట కనుమతి ఒసంగబడినట్టియు సంరంభము నాకర్థమగుటలేదు. ముసల్మానుల వ్యవహారములలో, భారతదేశాభిప్రాయమే ఎల్లపుడును, సిద్ధాంతము" కేంబ్రిడ్జియందు తన నియోజకవర్గము నెదుట మాంటాగూగారీ క్రింది విధమున నుపన్యసించిరి:—

"సెవర్సుసంధియందు ఇండియాప్రభుత్వమువారుకూడ పాల్గొనిరి. ఆసంధిచే శాంతియే నెలకొల్పబడినయెడల యిండియాప్రభుత్వము భక్తితోదాని ననుసరించెడిది. నే నెల్లప్పుడును తలచినట్లుగనే శాంతిస్థాపనము కానప్పుడు వారు దాని మార్పగోరిరి. తమదేశములందు నాసంధిచే శాంతిభంగము కల్గునెడల తా మూరకుండురా యని కనడా, దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, దేశములను ప్రశ్నించుచున్నాను." ఆయధినివేశరాజ్యములందు స్వపరిపాలనము కలదనియు, తన రాజీనామా తరువాతకూడ నుద్యోగమునే పట్టుకొని వ్రేలాడుచున్న రీడింగుగారి పరిపాలనమందున్న దేశమున నట్టి స్వపరిపాలనము లేనే లేదనియు పాపము మాంటాగూగారు మఱచిరి కాబోలు ! ఏవిదేశప్రభుత్వము సెవర్సుసంధిసందర్భమున తన స్వల్పసిఫారసులను సంపూర్ణముగను బహిరంగముగను, తృణప్రాయముగను నిరాకరించెనో, అట్టి ప్రభుత్వముయొక్క యొత్తిడివలన, కొన్ని శతాబ్దములనుండి అశ్రుతపూర్వుడగు మహానాయకుని నాలు వత్సరములు కారాగృహమున నుంచిన దీ యస్వతంత్రమగు నిండియాప్రభుత్వమే! డాక్టరు సప్రూగారుకూడ భారతదేశమునకును, అధినివేశ రాజ్యములకును గల యీ భేదమును సామ్రాజ్యసమావేశ సందర్భమున మఱచిపోయెను. మనవలెనే యొకప్పుడు కోరికలన్నియు నిరాకరింపబడిన యైర్లండుదేశ ప్రతినిధి శ్రూగారి కప్పుడు జ్ఞాపకము చేయవలసివచ్చెను. మాంటాగూగారు తన కేంబ్రిడ్జి యుపన్యాసమున వాదించిన దానినే మాంటాగూగారితో మనము వాదించితిమి. కాని మాంటాగూగారు దేనిని వాదించి నిష్ఫలమనోరథులైరో యట్టివాదనను చేసినందుల కిండియాప్రభుత్వము వా రనేక విధముల శిక్షించిరి. అప్పుడు మాంటాగూగారు మనయెడల సానుభూతిని చూపి

చున్నారని నాతో చెప్పిన మిత్రులు ఆసానుభూతి యిప్పుడెంత యసమర్థమైనదియు తెలిసికొనగలరు. మాంటాగూగారు బర్తరఫు చేయబడక పూర్వము కనీస మూడుమారులు వారికి రాజీనామా నిచ్చుట కవకాశములు కలిగెనని నేననేకమారు లభిప్రాయముపడితిని. నాయభిప్రాయములు నిజమనియే మాంటాగూగారి యీ క్రింది వాక్యములు తెలియజేయుచున్నవి. "నేననేకమారులు రాజీనామానియ్య బ్రయత్నించితిని. తమకు చేయబడిన పవిత్రవాగ్దానము తృణీకరింపబడెననియు పునరావృత్తిరహిత మయ్యెననియు భారతీయ ముసల్మానులకు తెలియజేయుట కిష్టములేక నేననుమానించితిని." తుట్టతుద కాయన రాజీనామా యివ్వనేయిచ్చెను. ఇప్పుడాయన ప్రభుత్వవర్గమున లేకపోవుటయేగాక కామన్సుసభలో సభ్యుడుగాగూడ లేడు. ఇంతకంటె మనయాశయములను పునరావృత్తిరహితముగ కోల్పోతిమని వేఱె దృష్టాంత మేల ?

మిత్రులారా ! వస్తుతత్త్వమున కాలము మించలేదు ! భగవదనుగ్రహముచేతను మనహృదయపూర్వకైకమత్యముచేతను మనము మన యాశయములను పూర్తిచేసి తీరుదము ! లేదా తత్ప్రయత్నమున ప్రాణము వీడుదము !

ఇంగ్లాండు, లాసేనుసంధి

వెనుక నేను చెప్పినవిషయములన్నియు ౧౯౨౨ సంవత్సరము నాటివి. మనయభిప్రాయములను తగినట్లాలోచింతుమని మనకు వాగ్దానమొసంగబడెను. ఇంతలో తురుష్కులతిధైర్యముతో బ్రిటిషువాగ్దానముల సరకుగొనక తమశక్తిపైనను భగవత్కటాక్షముపైనను నాధారపడి బ్రిటనుయొక్క నిర్ణయప్రతినిధిని గ్రీసును సముద్రమున బడవైచిరి. అప్పుడీవ్యవహారమునుగూర్చి యింగ్లాండుయొక్క యభిప్రాయ మెట్లుండెను ? ఆసందర్భమంతయు నాకంటె మీకే యెక్కువగ తెలియును. అందుచే దానిగూర్చి కాలయాపన మొనరింపను. ఇంగ్లాండు యుద్ధరంగమున జయింపబడి రాజనీతి యను పేరుగల కుతంత్రములచే యుద్ధఫలములను టర్కీ కందకుండ జేయవలయునని ప్రయత్నించెను. ఇచ్చటకూడ స్వసహాయనిపుణులైన తురుష్కులకు విధిసాహాయ్యము సమకూరెను. లాసేనుసంధి తురుష్కులెంత రణశూరులో యుద్ధము చేయుటలో యంతరాజనీతికోవిదులని స్పష్టీకరించెను. లాసేను సంధి యెట్లు సందర్భపడెనో లార్డుకర్జను చెప్పినమాటల నాలోచింతము. టర్కీనుండి త్రేసుదేశమును ఏషియాయందలి తురుష్కుల గృహములనుకూడ దోచుకొనుడని గ్రీకుల నింగ్లీషువారుద్బోధన చేసిరి. ఒకకాలమున కాన్‌స్టాంటినోపిల్ పట్టణమును గ్రీకులస్వాధీనము చేయవలయునని ప్రయత్నించిరి. కడచీ విచారణతరువాత తనపుత్రులను ఫిరంగులపాలు చేయుటకు నిరాకరించిన భారతదేశమును నమ్మజాలక విజయులగు తురుష్కులపైన యుద్ధము చేయుటలో నధినివేశరాజ్యములను సహాయము చేయుడని కోరి విఫలమనోరథులైరి. అట్లొనర్చిన బ్రిటిషువారిప్పటికైనను పశ్చాత్తప్తులైనట్టి సూచనము కన్పట్టుచున్నదా ! సెవర్సువంటి యొడంబడికలకును లాసేను సంధికిని నుండు కారణములందలి భేదమును కర్జనుగారీక్రింది విధమున సామ్రాజ్యసమావేశమున సెలవిచ్చినారు. "ఇదివఱలో యుద్ధానంతరము చేసికొనబడిన యొడంబడికలన్నియు జయమునొందిన జాతియొక్క బెదరింపులచే జరిగినవి. జయము నొందిన రాజ్యములన్నియు చేరి యపజయము నొందిన రాజ్యములు లేకుండగనే వారికి చెప్పకుండనే వారి షరతులను నిర్ణయించి వారిని శిక్షించుట యాచారమై యున్నది అంతయు సిద్ధముచేసినతరువాత నేరస్థునకు శిక్షను తెలియజేయుటయు వాడప్పుడు మామూలుప్రకారము లబలబలాడుటయుకూడ నాచారము. అట్టి పరిస్థితులలో సెవర్సు సంధిషరతులు తయారుచేయబడి నిర్ణయింపబడెను. కాని టర్కీ ప్రతినిధు లాషరతుల నొప్పుకొననే లేదు. లాసేనునందు పరిస్థితులు మరియొకలాగుండెను. అచ్చట టర్కీకూడ యన్నిరాజ్యములతో సమాన ప్రతిపత్తులుగలిగి సంధికి గడంగెను. సంధియందలి ప్రతిషరతును వారితో చర్చించు నావశ్యకత యుండెను. కత్తిని చూపుటచే గాక చర్చచేతను వాదముచేతను, రాజీచేతను వారి నొప్పింపవలసి వచ్చెను."

లాస్సేన్ సంధిని కర్జనుప్రభువు సమర్థించెను. మిత్రమండలియొక్క కుటిలరాజనీతిని గొనియాడెను. ప్రధానములేమైనను అంత ప్రాణావసరములు కాని విషయములను గూర్చి గట్టిపట్టుబట్టి సంధిసభను విచ్ఛిన్నము చేసి, మరల యుద్ధము తెచ్చిపెట్టుటకు మిత్రమండలివారి రాజనీతి సమ్మతింపలేదని కర్జనుప్రభువు చెప్పుచున్నాడు. ఈ వైయంశమునుగూర్చి విమర్శించుచు ఒక భారతీయపత్రిక—తురుష్కులయెడ అంతసానుభూతి గలదని ప్రసిద్ధివడయని ఒకానొక పత్రిక యీ క్రింది విధముగ వ్రాసెను:

"యుద్ధము చేయుటకు ఇష్టములేని కారణమున నెమ్మదిగ, జాగ్రతగ సంధిచేసికొనుటయే వివేకమనుకొను రాజనీతి యెన్నడును ప్రశంసాపాత్రము గాజాలదు. కర్జనుప్రభు విట్లు చెప్పుచున్నాడు. మిత్రమండలివారికి యుద్ధముచేయుకోరిక లేదని తురుష్కులకు బాగుగ తెలియును. అయినను తమలోని యతివాదు లెప్పుడును యుద్ధమునకు కాలుద్రవ్వు నుద్రేకములో నుండుటచే తురుష్కులే చాల భయపడుచుండిరి. నిజముగ సంధికై యాశించు తురుష్కనాయకుల కోర్కెలు యెంతవఱకు దేశములోని అతివాదులయొక్కయు, జాతీయవాదులయొక్కయు దుర్నివార్యమగు మహోద్రేకము నాపగలవో మిత్రమండలివారికి నిశ్చయముగ తెలియదు." కర్జనుప్రభువు చెప్పిన యీవాక్యములనుబట్టి తేలినసారాంశ మేమనగ:— తురుష్కులు కేవలము కత్తిపోటుచేతనే తమ కోర్కెల నెరవేర్చుకొనిరని సిద్ధించుచున్నది. లాస్సేన్‌సభలో పాలకపాలితులపదవులు తలక్రిందయ్యెను. లాస్సేన్ వద్ద సంధిషరతులను నిర్ణయించినవి తురుష్కులే. వీరు నిర్ణయించిన షరతులకు మిత్రమండలివారు యుద్ధానంతర మిదివఱకు జరిగినసంధులలో వైచేయి నున్న మిత్రమండలివారు ఒప్పుకొనక తప్పినది కాదు...... వేయేల లాస్సేన్‌లో కత్తి త్రిప్పినవారు తురుష్కులే; మిత్రమండలివారు గొణుగుకొనుచు విధిలేక తలయొగ్గవలసి వచ్చెను. చాలమంది యీ సంధిని తీవ్రముగ ఆక్షేపించిరి. ఈ ఆక్షేపణకు సమాధానము చెప్పుచు

కర్జనుప్రభు విట్లు చెప్పెను: ఈ "ఆక్షేపించువారు కేవల నిష్కళంక హృదయులని చెప్పుటకు వీలులేదు; అప్పటి పరిస్థితులలో నింతకంటె మంచిసంధి యింకొకటి యుండజాలదు."

లాస్సేన్ సభలో తురుష్కులు కొంత సంపాదింపగలిగిరి. ఎట్లు సంపాదింప గలిగిరి! తురుష్కులకు న్యాయము చేయుదు మను మంచి బుద్ధి యింగ్లీషువారికి పుట్టుటవల్ల కాదు. ఖిలాఫతువిషయమై భారతీయ ముసల్మానులకు గల గౌరవ భావమును, మత విశ్వాసములను మన్నింపుదు మను భావము యింగ్లీషువారికి కలుగుటవల్ల కాదు. ఇది గాక, మీదుమిక్కిలి యింగ్లీషువారికి తురుష్కులపై బహిరంగముగ ప్రబలమైనద్వేష మున్నప్పటికిని, యిస్లాము మతవిశ్వాసములందు యింగ్లీషువారి కెంతనిరాదరణ యున్నప్పటికిని—తురుష్కులు లాస్సేనునందు జయమొందగలిగిరని ప్రపంచమునకు మరియొకమాఱు తెలియవచ్చెను. లాస్సేనునందు కర్జనుప్రభువు ఇంకొకమాఱు కర్రత్రిప్పెడివాడే; కాని, పాపము!— కఱ్ఱ తనచేతిలోనుండ నింకొకనిచేతిలోనికి పోయెను!

నే నింతవఱకు బుద్ధిపూర్వముగ, కేవల మొక్కమహమ్మదీయాశయములనుగూర్చియు, ఖండాంతరములం దున్న తమసోదరమతస్థులయెడ తమకు గలసానుభూతిని గూర్చియు మాత్రమే చర్చించితిని. లాస్సేన్ సంధిసభవల్ల మన జాతీయవ్యవహారము లన్నియు పూర్తిగ పరిష్కారము కాలేదు. భరతఖండస్థులగు సమస్తజాతులవారికి సామాన్యధర్మముగ వర్తించు జాతీయాశయములన్నియు సంతృప్తికరముగ నెఱవేఱలేదు. ఇవి నెఱవేఱకపోవుటయే గాక, ముసల్మానులకు ప్రత్యేకముగ సంబంధించిన మతవిషయికమగు "జిజరత్-ఉల్-ఆరబ్"కూడ యీలాస్సేనుసంధివలన పూర్తిగ పరిష్కారము కాలేదు. కాని, యేది యెట్లున్నను, భారతీయు లెల్లరకును సమానముగ వర్తించు జాతీయాశయములే ప్రత్యేక మహమ్మదీయాశయములకంటె చాల నెక్కువగనున్నవి. లాస్సేన్ సంధివల్లగలిగిన ఫలితమంతయు ఒక్కటె గలదు:— తురుష్కులు తమస్వరాజ్యమును పోగొట్టుకొనలేదని యీసంధిసభ ప్రపంచమునకు చాటినది. నూటయేబదిసంవత్సరములకు పూర్వము మనస్వరాజ్యము పోయినదని ప్రకటించితిమి, తురుష్కులుకూడ అట్లే తమ స్వరాజ్యముపోయినదని యికకొద్దిలో ప్రకటించెడివారే. కాని యీసంధిసభ వచ్చి తురుష్కులు తమస్వరాజ్యమును పోగొట్టుకొనలేదని చాటినది. ఖిలాఫతు సంఘములు కోరినమతములును, అందు ముఖ్యముగ "జజిరత్—ఉల్—ఆరబ్"నకు సంబంధించిన మతాశయములును సంతృప్తికరముగ నెఱవేఱక యింతవఱకట్లే నిలిచియున్నవి. ఒకవేళ, యివన్నియు సంతృప్తికరముగ పరిష్కారమైనను ముసల్మానులు గవర్నమెంటుతో సహాయనిరాకరణమును మానుకొందురా? తక్కిన భారతజాతులతో సహకారమును మానుకొందురా? మహమ్మదీయేతరసోదరులవల్ల మనఃపూర్వకముగ అంతసహాయమును పొంది కూడ, మహమ్మదీయు లిప్పుడట్లుచేసినచో నింతకంటె అవాచ్యమును, సిగ్గుమాలినదియునగు మిత్రద్రోహ ముండబోదు. ఇదియొకసంగతి.

ఇక రెండవ సంగతి యేమనగ:— భారతీయముసల్మానులు తురుష్కులకును, అరబ్బులకును, స్వరాజ్యము రావలెనని ఒకమూల యెంతో యాతురపడుచు, మరియొకమూల తమసొంతస్వరాజ్యము విషయమై బొత్తిగ చూచుకొనుటయే లేదని దీనివల్ల రుజువుకాగలదు. దీనినిబట్టి, "ఉట్టికెక్కనెలేనమ్మ స్వర్గానికెక్కగలదా?" యనుసామెత వీరికి తప్పక వర్తించును.

సహాయనిరాకరణముగాక వేఱొకభయంకరమగు గత్యంతరము

మిత్రులారా! మీకు మరల చాలశ్రమ నిచ్చుచున్నానుగాబోలు. అయినను దీనికొక కారణము వచ్చినది. అందుకు నన్ను మన్నింతురుగాక. ముసల్మానులు ఇంగ్లండుతో సహాయనిరాకరణము మానుకొనవలసినదని కొందఱు చెప్పుచున్నారు. కాని, వారికి నేను చెప్పునదేమనగ:—

మన మిదివఱకు యింగ్లండుతో చేసిన సహకారమువల్ల కలిగిన విషాదానుభవములయొక్క ఫలితముగ మన మిక వారితో సహకారము చేయగూడదని విధిలేక నిర్ణయించుకొంటిమి. మన మిప్పు డిట్టినిశ్చయమునుండి మరలుటకు పూర్వము నిజపరిస్థితుల నొకసారి పరికించి చూడుడని కోరుచున్నాను. బ్రిటిషు సామ్రాజ్యమందు భారతదేశముకూడ యింగ్లండు అధినివేశములతోపాటు సరిసమానమగు భాగస్వామిగా నంతవఱకు—భారతరాజ్యము ఆఱువేలమైళ్లదూరమందున్న బ్రిటిషు గవర్నమెంటుకు లోబడి దానికి ఉపాంగమై యున్నంతవఱకు—యిండియా గవర్నమెంటువారు చాలమంచివారని సంపూర్తిగ రుజువుచేసినను మేముమాత్రము వారు దయాదాక్షిణ్యములతో సంతృప్తి చెందజాలము. మన మాట నిశ్చయము; ముమ్మాటికి నిశ్చయము. పరప్రభుత్వమునకు భక్తిజూపుటయేగాక, మానవుడు భక్తిచూపవలసిన విషయము లింకను పెక్కులు గలవు. భారతీయముసల్మానులు తమదైవమునకును, తమమతప్రవక్తకును భక్తిజూపిన కారణముచే వారీగవర్నమెంటునకు ద్రోహము చేసిరను నెపమున—మమ్మును కరాచీలో శిక్షించినట్లు—శిక్షించుచున్నంతవఱకు—మామతప్రవక్త తననిర్యాణకాలమందు మాకు విధించిన భగవన్నియమమునకు విరుద్ధముగ మా యిస్లాముపుణ్యభూములు మహమ్మదీయేతరులచేతులలో నున్నంతవఱకు — దౌర్జన్యరహిత సహాయనిరాకరణము గాక, మా కింక మరియొక్కటే గత్యంతరము కలదు. మిత్రులారా! ఆ భయంకరమగుగత్యంతరము యుద్ధ మొక్కటే! మన పద్ధతిని నిరసించువారిలో చాలమంది గవర్నమెంటనిన భయపడి చచ్చుబానిసలైయె యున్నారు. అదిగాక యేమాత్రము త్యాగముకూడ చేయుటకిష్టపడనివారగుటచే, వారాభయంకరమగు గత్యంతరమును గూర్చి కలలోనైన తలంపజాలరు. కావున మనపద్ధతులను మార్చుకొనవలెనను మాట మనచెవికిక సోకనీయకుడు.

మహమ్మదీయేతరులతో మహమ్మదీయులసహకారము

ఇంగ్లండుతో సహకారము చేయకపోయినచో, నిక మనమహమ్మదీయేతరులతోకూడ సహకారము చేయ నవసరములేదని యర్థమగునా!

The Procession held in honour of the Congress President, Cocanada

దేశీయమహాసభాధ్యక్షుని ఊరేగింపు, కాకినాడ

Weaving Industry of the Adi-Andhras, Cocanada



ఆదిమాంధ్రుల ఖాదీ నేతపరిశ్రమము, కాకినాడ కాంగ్రెసు ఖాదీ ప్రదర్శనము

The Hindi Mahasabha, Cocanada



హిందీమహాసభ - కాకినాడ

హిందూమతమందు గాఢమగుభక్తి గల ఆగాంధిమహాత్ముడు యిస్లాము మతమునకై పాటుపడుటవల్ల జైలునకు పోయెను. ఆ మహాత్ముడట్లు జైలునకుపోయినపిమ్మట అట్టివాని తోడిమతస్థులతో మనమిప్పుడు సహాకారముమానుకొనవలసినంత అవసరమేమి గలిగెను? హిందూముసల్మానుల కిప్పుడున్న సంబంధము సరిగ రెండుసంవత్సరములక్రింద నున్నట్లు లేదని నాకు తెలియును. ఏ ఒక్కజాతిగాని కేవలము నిర్దోషి యనియు, తప్పంతయు రెండవజాతిదే యనియు నిజమగు దేశభక్తు డెవడయిన చెప్పగలడా? మిత్రులారా! కుతంత్రమునందు నాకు నమ్మకము లేదు. అందులో రహస్యతంత్రమునందు నాకు బొత్తుగ నమ్మకము లేదు. కాని కేవలము "ఉభయత్ర దోష మున్న"దను మాటను మాత్రముచెప్పి యీ సమస్యను త్రోసివేయుటకు నేను నిష్టపడను. మలబారు, ముల్తాను, ఆగ్రా, సహారన్‌పూరు మున్నగు ప్రదేశములలో మన దురదృష్టవశమున మహాసంతాపకరము లగు ఘోరకృత్యములు జరగెను. ఈ యుభయజాతులలో నెవరియం దేదోష మున్నదో కనుగొనుటకై జాతీయపంచాయితీ నొకదానిని నిర్మించుటకు నేను పూర్తిగ సమ్మతింతును. ఈ ఘోరకృత్యములవల్ల నెక్కువగ బాధనొందిన జాతివారుమాత్రమే గాక తదితరజాతివారుకూడ బాధ నొందినట్లు వారేఒప్పుకొందురు. తామేతప్ప తక్కినజాతివారు బాధనొందలేదని ఎవరును (బాగుగా బాధనొందినవారు కూడ) చెప్పజాలరు. కాబట్టి సరియైన విచారణలేకుండ నేరమునంతను ఒక్కజాతినెత్తిమీదనే వేసి, దానినే నిందించినందువల్ల ఫలితమేమియు నుండదు. అది న్యాయముకూడ కాదు. ఉభయసంఘములనుండి సరియైన ప్రాతినిధ్యముతో నొక విచారణసంఘము నేర్పఱచుటకు నేను ఢిల్లీలో నెంతమాత్రమును వెనుదీయ లేదు. కాని యిట్టి విచారణసంఘమువల్ల సరియైన ఫలితమెప్పుడును నింతవఱకు లభించియుండలేదు. దానికి కారణముల నేనిట వివరించుట అనవసరము. ఏదియెట్లున్నను, మనకు రెండుసంగతులు మాత్రము స్పష్టముగ గన్పట్టుచున్నవి. ఈ ఉభయసంఘములలో దోషమెవరిదని మనమిచ్చట విచారించుచుండగ గవర్నమెంటు కోర్టులు ఊరకుండవు. వానిపనుల నవిచేయుచునే యుండును. గవర్నమెంటు కోర్టులలో ప్రమాణముమీద నిజమో, అబద్ధమో సాక్ష్యమిచ్చివేసిన పిమ్మట మనజాతీయ విచారణసంఘమువల్ల నిజమును తేల్చుట చాలకష్టమగును. అదిగాక గవర్నమెంటుకోర్టులలో సాధారణముగా అనుమానరహితమని చెప్పుటకు వీలులేని యేసాక్ష్యాధారమువల్లనో — కొందఱు దోషులుగ నెంచబడి శిక్షింపబడినపిమ్మట ఉభయసంఘములకును సమాధానము కుదుర్చుట బహుకష్టమగును; ఏలయనగ.—తప్పు ఎవరిదో కనుగొనుటకంటె కూడ ఉభయసంఘములకును పొత్తుకలుపుటయే చాల అవసరమై యున్నది.

దివ్యౌషధము

ఇక కర్తవ్యమేమి? ఒకపక్షముయొక్క వాదమునుమాత్రమే యొప్పుకొనుట సమంజసము కాదు. మరియు నట్లుచేయుట, ఎవరిపక్షము విచారణయేలేక నిరాకరించితిమో వారియందు రాజీకిని మార్పునకును కావలసిన మనోధర్మమును కుదుర్పజాలము. వెంటనే యాచరింపవలయునని నేను నొక్కిచెప్పుచున్న ప్రతీకారము అన్నిటికంటె కార్యకారి. మఱియు నీవిషయమును ఢిల్లీయందు కూడిన యుపసంఘము చర్చించునపు డీపద్ధతినే సిఫారసుచేసిరి. హిందూమహమ్మదీయ వైషమ్యముల పరిణామములుగా నెచ్చటెచ్చట నల్లరులు జరిగెనో యచ్చటికి నెల్లవెళ్లి విచారణచేయుటకొక యుపసంఘమేర్పరుపబడి, యందున సభ్యులుకూడ నిర్ధారణమైనతరువాత, కొంతచర్చ జరిగినపిమ్మట అందు నాయకులభావములలో మంచిమార్పు కొంత కలుగుటచే, నీపద్ధతి నంతను రద్దుపఱచుటకు సిద్ధమైతిమి. రెండువత్సరములకు పూర్వముచేసినట్లు వెనుక జరిగిన విషయముల మఱచి పరస్పరము హృదయపూర్వక సహాయముచేసికొని స్వరాజ్యము సంపాదింపవలె నను నుద్దేశము జనించెను. మహాత్ము డెట్టియైక్యతను బోధించి యాచరించెనో యాయైక్యదేవతాదర్శనభాగ్యము మరల నిరుపక్షముల నాయకులను పొందగలిగిరి. పక్షజయములనొందుట నీచమనియు, మఱల తోచెను. కాని యొకస్వల్పకారణముచే భేద ముద్భవిల్లి రెండు సంఘములును విడిపోయెను. సోదరులారా! ఐక్యదేవతాపునర్దర్శనము లభించునట్లును యీమాఱు తద్దేవతాకటాక్షము వెనుకటివలె తాత్కాలికము గాకుండునట్లును, భగవంతు డనుగ్రహించుగాక! అంతియెగాదు! జాతీయైక్యము మూలమున కలుగు స్వాతంత్ర్య దర్శనములును, తదైక్యమును, మనశ్చక్షుస్సునకు నెదుట కనబడుగాక. అట్టియైక్యమునకు ముందు దాస్యసంబంధముగల్గి సుఖముగ గన్పట్టు సర్వము అకుహనాసౌందర్యములను వీడి శాశ్వతనాశమును పొందగలదు.

ద్వేషకారణముల తుచ్ఛత్వము

అట్టి ప్రాముఖ్యవిషయములు అలంకారయుక్తమగు వాగాడంబరముల వలన పరిష్కరింపబడ వని నమ్ముడు. హిందూ మహమ్మదీయ సమస్య, అత్యంత—అత్యంతయేకాదు—ప్రాణావసరమైనసమస్యయైనను, హిందూ మహమ్మదీయైక్యతకు భంగము కలిగించుకారణములు మిక్కిలి తుచ్ఛములు. అన్నిటికంటె ఈకారణముల తుచ్ఛత్వమునకే నేను సిగ్గుపడుచుంటిని. ఈ కారణము లెంత తుచ్ఛములైనను, వానివలన కలుగుచున్న అనర్థముల దలంచినప్పుడు సంపూర్ణబాధ్యతాయుత స్వపరిపాలనమునకు మనకర్హతలేదని మనశత్రువులు మనపై మోపు నపవాదములకు, సమాధానము చెప్పజాలకున్నాము. నా సోదర మానవుల ఆరాధనాపద్ధతుల నెన్నండును, పరిహసించు వాడను గాను.

రాజవీథిలోనికి వంగియున్న రావికొమ్మను నఱికి, యొకగజము త్రోవ నాక్రమించినందువలన గలిగినట్టిగాని, ప్రార్థనలు జరుగుచుండగా ప్రార్థనాలయముల యెదుట (మసీదులయెదుట) మృదంగములు, తప్పెట్లు మున్నగువానిని వాయించుటవలన గలిగినట్టిగాని, యల్పసంతుష్టికై మతరాజకీయ సంపాదనాప్రయత్నముల భగ్నమొనర్చ సోదరదేశీయులును స్వార్థులును గలరని తలంచినపుడు నేను మిగుల దిగులుపడుచుందును. మంచి చెడుగుల గుర్తింపలేక, యింత యవివేకశూన్యులమైతిమేని, మర్మమువిడిచి యట్లే యొప్పుకొందము. స్వాతంత్ర్యమునాటు

నింక దలంపకుందము. సామ్రాజ్యబహిర్గత స్వరాజ్యము మాటయటుండనిచ్చి, సామ్రాజ్యాంతర్గత స్వరాజ్యమునూటనైనదలంపవద్దు. కెనియాకును మనవంటి బానిసలకును సంబంధ మేమి? మనకును కెనియాకును సంబంధమేమి? వాని గుజ్జుపుసాలలో స్థానమునకైన నర్హత లేనప్పుడు సార్వభౌముని ప్రాసాదమున స్థానమునకై పెనగులాడ నేల? మహమ్మదీయ పవిత్ర క్షేత్రము బహిరంగనర్తనశాలలకును, విలాసమందిరములకును, నిలయమైన మన కేల? మహమ్మదీయపవిత్రస్థానములలోకెల్ల మహాపవిత్రమైన మెక్కాపుణ్యభూమిని బరిరక్షింప నేర్పడిన నూతనపాలకుడు సామ్రాజ్యదౌరతనముచే బోషింపబడుచు దుర్బలుడై, సామ్రాజ్యప్రదర్శనములోని యాటబొమ్మగాగాక, భగవానుడు దన్ను మానవుని గా సృజియించెననుమాట నెఱుంగక, తన్ను దామఱచినప్పుడు తన పూర్వికుల సింహాసనమునుండి ద్రోసివేయబడి, పదభ్రష్టుడైన మనకేమి? ఆమలకాళ్వర్థ వృత్తములును వాయిద్యములలో గూడిన యుత్సవములును దప్ప నన్యములు మనదృష్టికి గాన్పింపనియెడల మన కాంగ్రెసుసభలును, ఖిలాఫతు సభలును, కేవలము హాస్యాస్పదములు. "ఇంక విరమింతేము, హాస్యప్రదర్శనములవలన ప్రయోజనము లేదు" బాల్యచేష్టల కింక స్వస్తిజెప్పెదము. తత్క్షణమే వెనుకకుమరలి, మన బాగును మనము గుర్తించుకొనుటకై యింకేటనుండియు బాటుపడెదము బానిసజాతి కదియే చేయదగినపని. స్వాతంత్ర్యనామమును వృధాగాకళంకభూయిష్ఠ మొనర్పవద్దు. మన యొప్పుదలచే మనవైరులు చెప్పిన మాటలనే బలపఱచెదము. ప్రాచ్యమత ప్రవక్త లెవ్వనిగూర్చి పక్షపాతరహితులై మన కుద్బోధించియుండిరో, అట్టిభగవానుడు, మనల స్వపరిపాలన కనర్హులజేసి, ఐరోపాఖండమున వసియించు శ్వేతముఖులకే యట్టి యర్హత యొసంగి, భారతవర్ష పరిపాలనము ఆచంద్రార్కము వారలకే పట్టముగట్టి, మానవకోటిలో నైదవవంతు ప్రజల కన్యాయము జేసెనని యొప్పుకొందము. ఆధ్యాత్మికపరులగు, మనపూర్వీకులగూడ నపకీర్తిపాలు గావింప నిచ్చగింపమేని, పక్షపాతరహితుడగు భగవానుని దూషింప నిచ్చగింపమేని, మన యాదర్శముల సఫలమొనర్చుటకై పరివర్తన మొందెదము. ప్రజాసంతతుల నడుగంటజేయక యుద్ధరింతము.

ద్వేషమూలము

జనసామాన్యముయొక్క హీనస్థితినిగూర్చి చెప్పితిని గాన, వారినిగూర్చి యింకొకమాటకూడ చెప్పవలసియున్నది. గవర్నమెంటు విశ్వవిద్యాలయములలో నొసంగబడువిద్యను విమర్శించుచు నేనును ౧౯౦౮ సం॥లో వ్రాసినవ్రాతలు ఇప్పటికిని నిజముగనే యున్నవి. ఈరోజున కూడ "మూఢత్వమనునది అల్పవిద్యావంతులనే మదోన్మత్తుల జేయుచున్నదిగాని అమాయికులును, విద్యాహీనులు నగు జనసామాన్యమును కాదు" మనమతచందుండు నభిమానించేగాదు మనము పరమతస్థులతో కలహించుట, మనలోనుండు స్వాతిశయము, తుచ్ఛస్వార్థమువల్లనే మనమిట్లు కలహించుచున్నాము. మహాత్ముని యాగమనమువల్ల ఈచిన్నచిన్న "రాజ్యము" లన్నియు నశించినవి. అంతయు నేకముగ ఒక్కటే అఖండమగు "రాజ్యము" స్థాపింపబడెను. ఈ అఖండరాజ్యమునకు ప్రధానసేవకుడుగ నుండుకీర్తి ఆమహాత్మునకబ్బెను. కాని సమసింహాసనముల గోల్పోయిన యీ పిల్ల "రాజులు" ఒక్క అఖండమగు జాతీయపతాకముక్రింద దేశసేవ చేయుదమనుబుద్ధి వీరికి గట్టిగ కలుగలేదు; అందుచే వారు లోలోపల గొణుగుకొనుచు నేయుండిరి. కానిమహాత్ముడును వారిప్రధాన అనుచరులును, బయటనున్నంత కాలము ఈచిల్లరరాజులు తిరుగుబాటుచేయుటకు ధైర్యములేక ఊరకుండిరి. వారికి భారతదేశమందు రెండే గత్యంతరములుండెను. పరరాజ్యమునకు బానిసలై ప్రజలచే బహిరంగముగ చీవాట్లయినను తినవలెను; లేదా లోలోన గొణుగుకొనుచు మెదలకుండ జాతీయోద్యమమునం దైన నుండవలెను. కాబట్టి వారు వీనిలో రెండవదానినే యవలంబించిరి. కాని, మహాత్ముడు ఎరవాడజైలునకు పోగానే, వీరు మరల తలలెత్తిరి. కాని, ఆయున్నతస్థాన మలంకరించుటకు వీరికి సమర్థత లేకపోవుటచే, వీరు జాతీయోద్యమమును నాశనముచేసి తమతమ "చిన్న రాజ్యముల"ను తిరిగి స్థాపించుకొనుటకయి వీరు శాఖాభిమానములను, యీర్ష్యలను నిరంతరము—బహిరంగముగ కాకపోయినను—పరోక్షముగనయిన పురికొల్పిరి. మహాత్ముని యాగమమునకు పూర్వము అనేకపిల్లకాలువలు—కొన్ని చిన్నవి, కొన్ని పెద్దవి—దాదాపు ఒకేదిశకు ప్రవహించుచుండెను; ఈకాలువలలో చిన్నపడవలు నడచుచుండెను. కాని మహాత్ముడు రాగానే, యివన్నియు నేకమై ఒక్కమహానదియై గంభీరధ్వానముతో సాగరసంగమ మొనర్చుటకయి ప్రవహించుచుండెను. ఈపిల్లకాలువలన్నియు ఆమహానదికి ఉపనదులయ్యెను. విశాలమగు ఈ గంగాప్రవాహముపై బలిష్ఠమగు నౌకయొకటి నడచుచుండెను. ఈనౌకను ఉత్సాహవంతులగు నావికులు నడుపుచుండిరి; ఈ నావికుల కందఱకును మహాత్ముడు నాయకుడుగ నుండెను. ఈనావపై జాతీయపతాక యెగురుచుండెను. మహాత్ముడు జైలునకు పోయిన తరువాత అల్పమానవులగువారికి గలిగిన అల్పబుద్ధి లేమనగా:—ఈపెద్దనావను తీసివేసి, చిన్నచిన్న పడవలను జేయవలెనని వీరు సంకల్పించిరి. కాని మహాగంభీరధ్వానముతో సాగరసంగమ మొనర్పబోవు యీమహానదియురవడికి ఈచిన్ని పడవలు నిలువనేరవు. కావున వారు ఈప్రకృతినే తలక్రిందు చేయదలచిరి. అనగా, ఈమహానది చీలి వెనుకకుపోయి, చిన్నచిన్న పిల్లకాలువలుగ ప్రవహింపవలెనని వీ రాజ్ఞాపించిరి. కాని, ప్రకృతిని వీరు నిరోధింపజాలరు. గంగాప్రవాహమును వెనుకకు మరల్పదలచుట నిష్ప్రయోజనమని యెంతటిమూర్ఖునకైనను తెలియును. ఈకాంగ్రెసు మహాసభ పేరిటను, భారతజాతి యంతటి పేరిటను, వేయేల సర్వనియామకుడగు ఆ భగవానుని పేరిటను, నే నీయల్పాశయులగువారికి హెచ్చరించి చెప్పునదేమనగ:—మీ రెంత తన్నులాడినను మీరు జయింపలేరు. మీరు పన్ను కుతంత్రములను భారతజాతి యుపేక్షింపజాలదని యెఱుంగుదురుగాక.

సహనము, భ్రాతృవాత్సల్యపూరితమగు ఆత్మార్పణము

మిత్రులారా! రాజకీయరంగమందుకూడ నేరస్థులను దండించుట నిరుపయోగముకాదు. కాని రాజకీయవిభేదముల నే నిదివఱకు చెప్పి

నట్లు ఒక్కటే తిరుగులేని మందుకలదు. అందరుకూడ గతంనాస్తి యనుకొని వెనుకటిదానినంతను మఱచిపోయి ఒకరినొకరు 'కన్నిచ్చుకొనవలెను. అందరిలోను ఇట్టిభావము పుట్టునట్లు చేయుటయే దీనికి తగిన మందు. కాని, ఇది ఒక్కటియే చాలదు; సంతాపకరములగు నిట్టిసక్కృత్యములిక వివాద జరుగకుండ వారింపవలె నన్నచో కలహకారణములను తొలగింపవలెను. అన్ని విషయములలోను సదా ఒకరీతిగ నుండవలెనని మనము తరుచుగ బట్టుబట్టుచుందుము. ఇట్లు పట్టుబట్టువారు ఒక్కసామండులేగదు; విశాలహృదయులగువారిలోకూడ చాలమంది యిట్టే పట్టుబట్టుదురు. దేశములో చెదరిపడియున్న నానారకపు మతసిద్ధాంతములనన్నిటిని కలిపి ఒక్కముద్దగ చేసి పెట్టవలెనని మతసంస్కర్తలు యత్నించిరి. కాని యిది చాల అపాయకరమైనసంగతి. అక్బరో గాని ప్రతిమత సంస్కర్తయు నిట్లే చేసెను. అన్నిమతములలో నుండియు కొంచెము కొంచెముగ తీసికొని ఒకచోట చేర్చి దానిని కలిపి ఒక క్రొత్త మతముగ చేసినచో నిది అందరికిని సమ్మతముగనుండునని వారు తలచిరి. ఈరీతిగ ఐకమత్యము, సమానత్వము సిద్ధించునని వారూహించిరి. కాని సర్వమతముల నిముడ్చుకొనగల యిట్టిమెత్తనిమతమువల్ల ప్రపంచమందు శాంతియు ఐకమత్యమును వెంపొందినట్లు చరిత్రయందెచ్చటను లేదు. మీదు మిక్కిలి యిదివఱకు కలహించుచున్న మతములలో నిదికూడ నింకొకటి కాజొచ్చెను. అందుమూలమున నిదివఱకున్న విభేదములు మతింతయెక్కువయ్యెను. సదుద్దేశములతో ప్రారంభింపబడిన యీ మతసంస్కరణము లిట్లు నిష్ఫలములగుటవల్ల తుదకు ప్రజలు గత్యంతరము లేక పరమతసహనము నేర్చుకొనక తప్పినది కాదు. సహనమనగ ఉపేక్ష కాదు; దృఢవిశ్వాసము లేకపోవుట కాదు. స్వమతమందు మనకున్న గాఢవిశ్వాసముతోపాటు మనజీవితమం దిదికూడ నింకొక గట్టితత్త్వమై యున్నది. కేవలము పరస్పరవిరుద్ధాభిప్రాయములు గల తనతోడిదేశీయునితో ఒకానొక అమెరికను దేశస్థుడు చెప్పినమాటలకంటె నే నీవిషయమై యెక్కువగ విప్పి చెప్పజాలను. ఆతడు చెప్పినమాట లివి:

“నీవు చెప్పిన ప్రతిఅక్షరముతో నేను తీవ్రముగ వ్యతిరేకించుచున్నాను. కాని, నీ కామాటలు చెప్పుటకు సంపూర్ణమైనహక్కు గలదని నేను వాదింతును; అట్టి నీ హక్కును నిలువబెట్టుటకై నా శరీరములో నెత్తురుచుక్క ఉన్నంతవఱకు పోరాడి తీరుదును.' మిత్రులారా! ఇది! నిజమైన సహన మనగ నిది! మతస్వాతంత్ర్యమున కెప్పుడైన భంగము కలిగినచో, తద్రక్షణార్థమై ముసల్మానులు పోరాడియైన తీరవలెనని విధించు కొరాను గ్రంథము సహనమునుగూర్చి యీరీతిగ చెప్పుచున్నది.— “నీకు నీ మతము, నాకు నామతము.” మన మీ సూత్రముపై నడచుట కంగీకరించుచు, అన్నిమతములకు సామాన్యధర్మములుగ నున్నవానిని సదాయెత్తిచెప్పుచు, అన్నిమతములకువర్తించు ఆధ్యాత్మిక సంపత్తిని గ్రహించుచు, మనము వ్యవహరించినచో ఈ లోకమందు కలహమేయుండదు. ఎల్లెడలను శాంతియు, హాయియు, రాజ్యము చేయును.

ఈతత్త్వమును ప్రస్తుతపరిస్థితులకు వర్తింపజేయుట

నేడు భారతవర్షమందు నానాజాతులమధ్య నున్న పరిస్థితులకీ సూత్రమును వర్తింపజేసి చూతము.

ఉదాహరణ:— పబ్లికు రోడ్లవెంట మేళతాళములతో ఉత్సవము చేసికొనుటకు వీలున్నప్పుడు,- ఉచితరీతిని దైవారాధన మొనర్చుకొనుట లోనగు తన సహజహక్కునకు భంగము కలుగనంతవఱకు ముసల్మానులెవరును హిందువులయొక్క గాని తదితర మహమ్మదీయేతరులయొక్క గాని ఉత్సవములను అడ్డగింపరాదు. ప్రాణమునకు గాని, శరీరమునకు గాని హాని లేకుండ పొడుగుపాటికర్రను ఎత్తుగ వీధులవెంట ఉత్సవముతో తీసికొనిపోవుటకు వీలున్నప్పుడు, మహమ్మదీయేతరులెవరును అట్టి యుత్సవమును అడ్డగింపరాదు.

ఈ యుత్సవములు శాస్త్రసమ్మతము లగునో కావో సందేహాస్పదము. అయినను నట్టి యుత్సవములు చేసికొనుచుండగ మధ్య త్రోవలో నడ్డమువచ్చిన చెట్టుకొమ్మలను కొట్టివేయుటకు దాని యజమానుడంగీకరించి తీరవలెనని ఉత్సవము చేసికొనుచున్న మహమ్మదీయులు పట్టుబట్టుట కెట్టిహక్కును లేదు. అందు ముఖ్యముగ ఆచెట్టు అతని స్థలములో నుండి అతని సొంతఆస్తి అయినప్పుడును, ఆతడు దానిని పూజ్యభావములో చూచుకొనుచున్నప్పుడును, మహమ్మదీయు లట్లు పట్టుబట్టుట కట్టిహక్కును లేదు. ఆచెట్టునందాతనికి పూజ్యభావమేర్పడుట సహేతుకమో, నిర్హేతుకమో మనము చర్చింప నవసరములేదు. అది మనపనికాదు. పారశీకులు అగ్నిని పవిత్రమైన దానినిగ నెంచి పూజింతురుగాక. పూజ్యమైన యాయగ్నిహోత్రములో చుట్టను గాల్చి, దాని నపవిత్ర మొనర్పరాదని పారశీకులు తలంతురుగాక. అయినను, బహిరంగప్రదేశములలో చుట్ట కాల్చకూడదనుచట్టము లేనంతవఱకు పారశీకేతరులు వీథులలో చుట్టకాల్చకూడదని పారశీకులు నిర్బంధింపరాదు. అదే రీతిగ, జంతువులను చంపుట చట్టవిరుద్ధము కానంతవఱకు, తనతిండికొఱకో యితరులకొఱకో, బలియర్పణాదులకొఱకో, ప్రత్యేక మాజంతువునెడ క్రౌర్యమును ప్రకటించువిధమునగాక సామాన్యరీతిగ నెవ్వడైన కోడినో, ఆవునో, పందినో, తదితరజంతువునో చంపినప్పుడు పొరుగింటివాడు వచ్చి తానది సహింపజాలననియు, యేప్రాణియు చంపబడగూడదనియు, తాను గోవును తల్లితో సమానముగ జూచుకొందుననియు, అసహ్యకరమగు పందిమాంసమును తినుట తనకు గిట్టదనియు, తన మతరీత్యా జంతువుల నింకొక రీతిగ చంపవలసియుండు ననియు లోనుగా గల కారణములచే అభ్యంతరపెట్టగూడదు. కాని యీసందర్భమందు మన మింకొక విషయమును మాత్రము గుర్తింపవలెను. ఆ చంపబడు జంతువు ఆ చంపువానిదే యైయుండవలెనుగాని, తన పొరుగింటివాని నుండి బలాత్కారముగ లాగికొనినది కాగూడదు. కాని నా హక్కును నేను స్వేచ్ఛగ వినియోగించుకొనుచుండగ, దానిని చూచి రెండవవాడు సహింపగలస్థితి—అయ్యో!—మనదేశమున కింకను రాలేదు. పైపెచ్చు మనలో చాలమంది ఇదినాహక్కు అని చెప్పుచు, తమ పొరుగువారికి ఇబ్బంది కలుగజేయుద మనుసంకల్పముతోనే వారా హక్కును వినియోగించుచున్నారు. తప్పక పొరుగువారికి నిబ్బంది కలుగజేయు విధముగనే వారా హక్కును వినియోగించుచున్నారు. మతనిబంధనలందు చెప్పబడినరీతిగ నేవారైన ఉత్సవములు చేసికొనుచుండగ తదితరమతస్థులు దానిని చూచి వెక్కిరించుటయు, కొందఱు

తమ ఉపాసనామందిరములలో ప్రార్థనలు చేసికొనుచుండగనో, లేక యేమతకర్మ జరుగుచుండగనో యితరులు వచ్చి డప్పులతోడను, తదితర జంత్రములతోడను ఒక్కనిసంగీతముగాక బుద్ధిపూర్వకముగ మహారణగొణధ్వనిని జేయుచు లోపల జరుగుకర్మకు భంగము కలిగించుటయు, హిందువులకు పవిత్రములగు చెట్లకొమ్మలను వీథిపై వ్రేలాడుచున్న వానిని, నిర్హేతుకముగ కొట్టివేయుటయు; అందు ముఖ్యముగ కేకింతలు గొట్టుచు నరికివేయుటయు చుట్టపొగను ఫకీరుని మొగముమీద గాని, శిక్కు మొగముమీదగాని వదలుటయు; అల్లరికొఱకు జైనుల కెదురుగ అనేక ప్రాణికోట్లను చంపుటయు; ఆవులను మెడలో పూలదండలువేసి హిందువులున్న వీథులగుండ ఊరేగించి కసాయిదుకాణమునకు తీసికొనిపోవుటయు; లేక హిందువులు చూడకుండ తప్పించుకొనలేని ప్రదేశములలో గోవులను చంపుటయు;—మొదలుగాగల అనేకయకృత్యములు సంఘములమధ్య పట్టుదలలు ప్రబలినపుడు తఱుచుగ జరుగుచుండును. ఇట్లు క్రోధము రగుల్కొను పనులు చేయుటచేతను, పొగరుబోతుతనముగ నితరులను జూచి కేకింతలు గొట్టుటచేతను పరుషభాషణములు బయల్వెడలును. దానిమీద చేతులుకలిసి గ్రుద్దులాటలోనికి దిగును. దీనివల్ల తఱుచుగ ప్రాణనష్టముకూడ సంభవించును.

వీనితో నెగ్గుటెట్లు?

ఇటువంటి విషయముల నన్నిటిని సమగ్రముగ పరిష్కరించి శాంతిని గాపాడగల సమర్థమైనచట్ట మొక్కటియు గానరాదు. వీని కన్నిటికిని పూర్తిగవర్తింపగల "జాతీయపు టొడంబడిక" నాకేదియు గానరాకున్నది. ఇతరప్రపంచము జూచి మనలను నవ్వినను సరే యనుకొని ప్రతి చిన్నవివరమును, ప్రతి చిల్లర తగాయిదాను ఒక్కదానినైన వదలిపెట్టకుండ దానిలో నిఱికించి, పెద్దభారతముగ చేయుదమన్నను నాకట్టి "యొడంబడిక" యేదియు గన్పట్టకున్నది. కాబట్టి దీనికి నాకొక్కటే మంచిమందు గన్పట్టుచున్నది. ఎవరి హక్కులను వారు చక్కగ వినియోగించుకొనుటకు తగిన సరియైన వాతావరణమును కల్పింపవలెనని నేను మరల నొక్కిచెప్పుచున్నాను. ప్రధానమగు కలహకారణములను గుర్తించి, ఆయాసంఘములకు చెందిన నాయకుల నొక సమాధానమునకు రప్పించి, ఆకలహకారణముల తొలగింపజేయవలెను. ఈపని నిర్వహించుటకు కాంగ్రెసువంటి జాతీయసంస్థకు సాధ్యముకాగలదు. ఈపనిని కాంగ్రెసు చేసితీరవలెను. కాంగ్రెసుమహాసభ యిట్టి నాయకులద్వారా ప్రజాభిప్రాయమును చక్కగ తనవైపునకు త్రిప్పుకొనుచు, ప్రజలలో నెట్టియకృత్యములు జరుగకుండ జాగ్రత్తగ కాపాడుకొనుచు, ధైర్యమును ఆత్మవిశ్వాసమును గోల్పోవకుండ నుండవలెను. మరియు నింకొక విషయములోకూడ కడుజాగరూకతగ నుండవలెను. ఏసంఘమునగాని తనహక్కులను వదలుకొనుమని కోరగూడదు. ఇప్పటి పరిస్థితులలో నిట్లు చేసినచో, అది తనకు మించిన త్యాగము కావచ్చును. స్వరాజ్యమే మనయాదర్శము; అది కొద్దిలో మనకు లభింపగలదు; అయినను దానిని మన మింకను పొందవలసియున్నా మనుమాటనుమాత్రము మరచిపోగూడదు. స్వరాజ్యము మనకు పూర్తిగ హస్తగతమగువరకు, గవర్నమెంటువలె ప్రజలను నిర్బంధించుటకు మన కేమియు అధికారముద్ర లేదు. మనము కేవలము ప్రజలను బ్రతిమాలుకొనుటచేతను, ప్రోత్సహించుటచేతను, మనము స్వయముగ చేసి చూపించుటచేతను మాత్రమే ప్రజలచేత పనులను చేయింపవలసి యున్నది. రేపు మనకు స్వరాజ్యము వచ్చినప్పుడుకూడ, వారికి తగిన ప్రతిఫలము చూపకుండ తమహక్కులు వదలుకొనితీరవలెనని గొప్పగొప్పప్రజాసంఘములను మనము జయప్రదముగ నిర్బంధింపజాలము. అట్లు నిర్బంధించుట న్యాయముకూడ కాదు.

గోహత్య.

ప్రస్తుతము విచారణీయాంశములో గోహత్య యొకటి. నాహిందూసోదరుల దృష్టిలో గోవు యెంతపవిత్రమైనదో నేనెఱుగుదును. గోవును రక్షించుటకై మానాయకు డెంత తాపత్రయపడెనో నాకంటెను నా సోదరునికంటెను యెక్కువగ తెలిసినవారెవరైనను న్నారా? అంతటి స్వార్థరహితబుద్ధితో ఖిలాఫతు ఉద్యమమును నడిపించిన మానాయకుని మహోదారబుద్ధి కేవలము అతీతమైనది. తాను ముసల్మానుల గోవును—అనగ ఖిలాఫతును— సంరక్షింప సమకట్టితినని ఆమహాత్ముడే చెప్పుచుండెడివాడు. తానిట్లు చేసినచో, దానికి ప్రతిఫలముగ మహమ్మదీయులు తనగోవును సంరక్షింప నుద్యుక్తులగుదురని యాతడుద్దేశించెను. దయకు ప్రతిఫలము దయయేగాక వేరొండులేదని తమ మతగ్రంథములనుండి నేర్చుకొనిన మహమ్మదీయులు తాను చేసినదానికి ప్రతిఫలముగ తనగోవును సంరక్షింప బూనుదురని ఆమహాత్ము డాశించెను. గోవునందు మహాత్మునకున్న ప్రేమను ఈరీతిగ వ్యక్తపఱచెను. ఖిలాఫతు మహమ్మదీయులకు గోవని మహాత్ముడు మనోహరరీతిగ వర్ణింపకముందే మాయిరువుర సోదరులమెన్నడును గోవును చంపగూడదని శపథము చేసికొంటిమి. అప్పటినుండి మాయింటిలో నౌకరులుకూడ గోమాంసమును తినుటనుమానివేసిరి. మాతోడిమతస్థులనుకూడ యిట్లు చేయుడని ప్రోత్సహించుట మావిధిగ పెట్టుకొంటిమి. నేనుగాని, మా అన్నగారుగాని యెప్పుడును గోవును వధింపలేదు. కాని, మేకలను బలియిచ్చితిమి; యేదోయొక జంతువును బలియిచ్చుట మామతవిధియై యున్నది. ఈరీతిగ మనము చాలవరకు పనిచేయవచ్చును. హిందూమహమ్మదీయైక్యత యేర్పడిన యీమూడునాలుగు సంవత్సరముల యనుభవమునుబట్టి స్వరాజ్యము రాకముందే గోవధను నామమాత్రావశిష్టముగ తగ్గించివేయవచ్చునని తెలిసికొంటిని.

ఆహారమునకై సాధారణముగ సంవత్సరముపొడవునను జరుగు గోవధపూర్తిగ నిలిచిపోవలెనని నాకెంతయో గట్టికోర్కె గలదు. కాని, అది యింతత్వరలో నిలిచిపోవలెనని నేను ఆశించుకోర్కె యిప్పటిలో నెరవేఱునట్లు నాకు గోచరమగుటలేదు. ఎక్కువ ఖరీదుగలమాంసమును కొనుక్కొనగల మహమ్మదీయులు సాధారణముగ గోమాంసమును తినరు. కాని, పట్టణములలోనుండు పేదమహమ్మదీయులకు అదే ప్రధానమైన ఆహారముగానున్నది. రోహిలాదేశమధ్యమునుండి

వచ్చిన నేను, వా రిప్పటిస్థితిలో గోమాంసభక్షణము మానుకొనుట యెంతకష్టమో యెఱుగుదును. "ధాన్యముతో ధాన్యము కలుపుకొని తిను" మనుష్యులను చూచినప్పుడు పఠాను మనుష్యుడు ఆశ్చర్యపడక మానడు. "మాకు మాంస ముండితీరవలెను; చివరకు కుక్కమాంస మైన సరే మాకుండితీరవలె"నని రాంపురపు హాస్యగాండ్రు చెప్పుదురు. ఒకప్పుడు రాంపురసంస్థానములో, బ్రిటిష్ మునిసిపాలిటీలలో చేసినట్లు మాంసపు దుకాణములనన్నిటిని' మూసివేసి, ఒక్కచోట నే పెద్ద మాంసపు మార్కెట్టును పెట్టిరి. దీనివల్ల ప్రజలందరికిని మాంసము సప్లయిచేయుట బహుకష్టమయ్యెను. సప్లయి చాలనందువల్ల పోటీ యెక్కువయ్యెను. ఈ తరగతిమహమ్మదీయుల విషయములో మాత్రము ప్రస్తుతస్థితిలో ఆర్థికముగ తప్పనిసరి యగుచున్నది

ఈ సందర్భములో గోవధను మాన్పుటకొక్కటే మార్గము గలదు. ఇప్పుడు తక్కిన మాంసము బహు యెక్కువ ఖరీదునకు అమ్మబడుచున్నది. సామాన్యులు కొనుక్కొనుటకు వీలులేనంత ప్రియముగ నున్నది. కావున ఈ మాంసపు ధరను తగ్గించి గోమాంసమునకును, తక్కిన మాంసమునకును ఖరీదులోగల తారతమ్యమును తగ్గింపవలెను. అసలే పేదపడియున్న యీదేశములో ఏసంఘముయొక్కగాని జీవన విధానమును యెక్కువ ఖరీదు గలదానినిగ జేయుటకు నేను అంగీకరింపను. అన్ని సంఘములకంటె మా ముసల్మాను సంఘము కడు పేదసంఘ మని యెల్లరంగీకరించిన విషయమే. కావున వారివిషయములో కూడ జీవితముయొక్క ఖరీదును యెక్కువ జేయజాలము. ఇచ్చట నింకొక విషయమును చెప్పకతప్పదు. ఎక్కువ ఆవులు హిందువులకే కలవు; అవి పాలిచ్చుట మానివేసిన తరువాత యజమానులాగోవులను అమ్మివేయకుండ తమవద్దనే యుంచుకొన్నచో గోవధ యిప్పటికంటె చాల తగ్గిపోవును. మన మిప్పటికైనను గొఱ్ఱెలు, మేకలు, మొదలగు వానిని వృద్ధిచేసి గోవును సంరక్షింపవచ్చును. మన స్వరాజ్య గవర్నమెంటులలో ఆదాయవ్యయనిర్ణయ మొనర్చుకొన్నప్పుడు మిలిటరీ ఖర్చులోనుండి చాలవఱకు తగ్గించి యీపనికై వినియోగింపవచ్చును. అప్పుడు మన కీపని చాల తేలికయగును. అయినప్పటికి స్వరాజ్యము వచ్చువఱకు కనిపెట్టుకొనియుండక యీరోజునుండికూడ గోమాంసభక్షణ మానివేయవలసినదని నా సోదరమతస్థులను వినయపూర్వకముగ ప్రార్థించుచున్నాను. స్వరాజ్యము వచ్చినపిమ్మట మానివేసినచో అప్పు డది త్యాగమనిపించుకొనదు. భారతదేశమందున్న వివిధసంఘములు సాంఘిక రాజకీయ వ్యవహారములందు స్వీయధర్మమైన సమష్టికుటుంబతత్త్వమే యాదర్శముగ నుండవలెనుగాని యింగ్లీషువారనుష్ఠించుచున్న పోటీపద్ధతి పనికిరాదు. ఒకవేళ మనదేశములోని వివిధసంఘములకు పోటీయుండవలసినచో అది పరస్పరసహానమందును, ఆత్మార్పణమునందును మాత్రమే యుండవచ్చును. తనకెంతయో ప్రియమైన హక్కులను గాఢముగ నాటుకొన్న భావములను ఏసంఘమువారు సోదరసంఘములకొఱకై భారతవర్షముయొక్క శాంతైక్యతలకొఱకై యెక్కువగ వదలుకొందురో ఆసంఘమువారే తుట్టతుదకు అందరికంటె యెక్కువ అజేయు లగుదురని నామతము.

ప్రాతినిధ్యమునందును పరిపాలనమునందును వివిధమతములయొక్క భాగనిర్ణయము

వివిధమతవైషమ్యములకున్న ముఖ్యకారణమును గూర్చియు, విద్యావంతులగువారు తమస్వార్థములకొఱకు వాని కపార్థములు కల్పించి యెట్లు దుర్వినియోగము చేసినదియు తమకు వివరించియున్నాను. వైషమ్యములకు గోవధయు సంగీతముతో నూరేగింపులు మొదలగు విషయములు మాత్రమే కారణములు కావు. స్థానికములును రాష్ట్రీయములును అఖిలభారతీయము లగు సంస్థలలోని ప్రాతినిధ్యమును ఉద్యోగము లనుభవించుటలోని హెచ్చుతగ్గులును పరస్పరవైషమ్యములకు మూలకారణములై యున్నవి. ఈవిషయములలో సామాన్యజనులపై నేరము మోపుట సమంజసము కాదు. మంచివిగాని చెడ్డవిగాని స్వార్థములను పతిరక్షణమనుమిషక్రింద నిట్టిపరిస్థితులకు ముఖ్యకారణములగుచున్నవి. ఇందువలన గలిగెడి యన్యాయము ఎక్కువ సమర్థతయనియు నెక్కువ విద్యావిషయికములైన యోగ్యతలనియు సమర్థింపబడుచున్నవి. ఎవరు దీనిని సమర్థించుచున్నారో వారే విదేశీయాధికారులిట్టి మిషలు కల్పించినప్పుడు దయాశూన్యముగ ఖండించుట చూడ మిక్కిలి యాశ్చర్యముగానున్నది. ఇట్లు పదవు లాక్రమించినవారు తామందరికంటె ననుభవముకలవారమను నపోహను పోగొట్టుకొననంతకాలము అల్పసంఖ్యాకుల తెలివి ప్రజాశేయముల నెట్లు కాపాడగలదో నాకు తెలియకున్నది. వీరు విశాలహృదయులై దేశభక్తితో పాటుపడవలయు నుద్దేశ్యములుకలవారు కావంతకాలము ఒక్కసంఘమువారియొక్క విద్యాధిక్యత యితరసంఘములవారి కుపద్రవకారణముగ తోపకమానదు. ఒకప్పుడుద్దేశ్యముమంచిదే యైనను ననుమానమునకు కారణమగుచున్నది. సోదరులారా! ఇది వెనుకటి తరమువారు చేసిన యన్యాయఫలముగ ననుభవించుచున్న ప్రారబ్ధము. అనవసరముగ కోపపడకుండుమనము దాని ననుభవించితీరవలయును. వర్తకమునవలె రాజకీయమునందుకూడ పలుకుబడిని సంపాదించుకొనవలసి యున్నది. అందుచే ప్రజల నాకర్షించుటకై చేసెడి ప్రగల్భములకంటె కార్యాచరణమును తత్ఫలితముగా వచ్చులాభములును కాలక్రమమున మనకు పలుకుబడి నియ్యగలవు. అల్పసంఖ్యాకులు గల సంఘములు అధికసంఖ్యాకులు గల సంఘములు చేసిన యాహ్వానముల ననుమానముతో చూడక వారితో కలసి పనిచేసిన యెడల స్వతంత్ర స్వరాజ్య సంపాదనమార్గమున చాలదూరము నడచియుందుము. కాంగ్రెసను సామాన్యరంగస్థలమున కందరకును మన యుద్దేశ్యములు దేశభక్తిపూరితము లని చాటుటకు మంచియవకాశము నొసంగుచున్నది. ఆలస్యమైనను పలుకుబడిని సంపాదించ నిది మన కేమియు చేయజాలము. అకారణమైన యనుమానములకు కోపపడుటయు అట్టి యనుమానములు కలవారినోళ్లను మూసి వారికి మనపై లేని నమ్మక మున్నదని చెప్పుచు మోసము చేయుటయు మంచిపనికాదు. శాసనసభలకు వెడలవలెనని తీర్మానించుకొనిన మనవారిని, అధికారివర్గమువారిని కూడ మనకొసంగబడిన స్వల్పశాసనాంగసంస్కరణముల నిచ్చుటకు బలవంతపెట్టిన లక్నో యొడంబడిక యిప్పటికి బహుసంతృప్తి

పఱచియుండవచ్చును. ఒకవేళ తృప్తిపఱుపక పోయినను మనమందఱము ను జాతీయాదర్శముగా నుంచుకొనిన స్వరాజ్యముకొఱకు ప్రయత్నించి త్వరలో సంపాదించుటకు మనల నింకను పురికొల్పవచ్చును. అప్పుడు మనము ప్రాతినిధ్యము గల యన్ని సంస్థలందును వివిధసంఘము లనుభవించు భాగలబ్ధములను నిర్ణయించుకొనవచ్చును. సోదరులారా! ఇంకను కొంతకాలమునఱకు ప్రత్యేకనియోజకవర్గము లేకుండ నెగ్గలేమని నేను మానించుచున్నాను. కాని యల్పసంఖ్యాకులగు సంఘము వారు అట్టి యేర్పాటు లనవసరమను కాలము వచ్చునపుడు మిక్కిలి సంతోషింపగలనని నొక్కి చెప్పుచున్నాను. ఆర్మీనియాయను పేరుగల టర్కీ దేశము యొక్క తూర్పుభాగమునగల క్రైస్తవ సంఘములనుగూడ భారతీయ దేశమునందలి పద్ధతిని నెలకొల్పవలయునని నేను గట్టిగా వక్కాణించితిని. అందుచేత నా హృద్గత నిజాభిప్రాయములను మీరు బాగుగా తెలిసికొనగలరు.

ప్రత్యేకనియోజకవర్గసిద్ధాంతమును వదలివేయుటకు పూర్వము రెండుపనులు చేయవలయును. అల్పసంఖ్యాకమగు సంఘము తన యిష్టమువచ్చిన భారతీయుని ప్రతినిధిగా నెన్నుకొనుస్వాతంత్ర్యముగలిగి యుండుట మొదటిపని. ఏదినమున నొకమహమ్మదీయేతర సంఘము నన్ను తమప్రతినిధిగా నెన్నుకొనునో యాదినమును నాకు మిక్కిలి గౌరవప్రదమని భావింతును. నేనునమ్మకముతో వోటునిచ్చుటకు ఖిలాఫతు కొఱకు ఘోరయుద్ధమొనర్చిన శ్రీగాంధిమహాత్ముడుగాక మఱియొక మహమ్మదీయుడు గానరాడు!

క్రమముగ పరిస్థితులలో కొంతమంచిమార్పు కలిగినవెనుక ప్రత్యేకనియోజకవర్గము బదులు సంయుక్తనియోజకవర్గము లేర్పాటు సేయుట రెండవపని. మార్లేసంస్కరణములు చర్చింపబడు కాలమున కొన్నితావుల సంయుక్తనియోజకవర్గము నుండనిచ్చి కొన్ని సభ్యత్వములను కోల్పోవుటకంటె సభ్యులసంఖ్య యల్పమైనను ప్రత్యేకనియోజకవర్గమును కోరుట క్షేమకరమని వాదించు శ్రీసయ్యదు అమీరాలీగారిని ప్రతిఘటించితినని మీలో గొందఱకు తెలియును. సంఘములందలి పరస్పరవైషమ్యములనుగంటినకొలది క్రమముగ ప్రత్యేకనియోజకవర్గములచేత నెన్నుకొనబడు సభ్యులసంఖ్యను తగ్గించి సంయుక్త నియోజకవర్గపు ప్రతినిధులసంఖ్యను హెచ్చింపవచ్చును. తుదకు ప్రతినిధులందఱను సంయుక్తనియోజకవర్గముచే నెన్నుకొనబడునట్లు చేయవచ్చును. ఇట్లే యుద్యోగముల విషయమునగూడ సంఘప్రాతినిధ్యము నిచ్చుటకంటె సామాన్యముగ యోగ్యతనే ముఖ్యముగా గొనుపద్ధతి నవలంబింపవలయును.

కొన్నిస్థలములలో చర్చింపబడు విషయము లల్పములైనను ప్రజలుద్రేకపూరితులగుటకవకాశము లుండుటచే స్థానికసంస్థలప్రాతినిధ్య విషయములలో పైసందర్భములను తప్పక నాలోచింపవలయును. మ్యునిసిపల్ సభ్యత్వముల విషయములలో పంజాబునందున రెండు సంఘములకును వచ్చిన వైషమ్యములకు పైనచెప్పిన విషయములే కారణములని యుదాహరింప విషాదకరముగ నున్నది. తలచినపుడు జలియన్వాలాబాగును, హైందవులు కడుపులమీద ప్రాకింపబడినవీథియు నిజముగ పంజాబురాష్ట్రమందలివా యని యాశ్చర్యపడుచుందును. ఎంతలో నారాష్ట్రము తనకు కలిగిన యవమానమును మఱచెను.

సంకుచితదృష్టి

ఈ యుపన్యాసమునందలి అథమభాగమున ౧౯౦౪ సంవత్సరమున నేనిచ్చిన మఱియొక యుపన్యాసమునందలి భాగము ననువదించుచు అందఱకు సమానమగు శత్రువు నొకని నెదిరించుట యను సూత్రముపై కేవల మాధారపడి దానివలననే సంఘముల కైక్యము ప్రాప్తగల దనుట పొరపాటని చెప్పితిని. పంజాబున సైనికశాసనోపయోగ కాలమున జరిగిన దురంతములనుగూర్చి యొకగాథ పాడినదే పాడుచుండుటచే నైక్యము ను కుదుర్చుకొనగలమని పిచ్చినమ్మకము కలవాడను కాను. మంత్రివర్గము చేయుపనులయెడల నసమ్మతిని చూపు కాలమునను, కష్టకాలమందును, ఎక్కుమారులు సంయుక్త ప్రభుత్వములెన్ని సృష్టికాలేదు! ఎన్నికల జయము చేకూరిన వెంటనేగాని, మొదటిదినములోనే ఎన్నిభగ్నము కాలేదు? మనము పొందదలంచినస్వరాజ్యము సంపాదింపవలెనన్నను దానిని నిల్పుకొనవలెనన్నను, బాధానుభవసాహచర్యము గాక మఱియొక బంధనముచే నన్నిసంఘములకు నైక్యము కుదురవలయును. హిందూమహమ్మదీయులకునుండు పరస్పరవిభేదములను గోరంతలనుకొండంతలుగ చేయు మహానుభావులకు నేనొక్కవిషయము జ్ఞాపకముచేయవలయును. ఆరెండుసంఘములవారును పరస్పర మొకరినొకరు పెట్టినబాధలు జలియన్వాలాబాగులో అందఱును చచ్చినంతవఱకు కాల్చినను జనరలు డయ్యరుయొక్క నిశ్చయముకంటెను, జనుల కొకవీథిలో పొట్టలతో ప్రాకించిన జాతీయావమానముకంటెను క్రూరములైనవియా? ఉత్తరదేశస్థులమైన మేము దృష్టిసంకోచమునకు లోనైయున్నామనియు, కాలము గడచినకొలదిని వెనుక గడచినదానిని క్రమముగ మఱతుమనియు నాయభిప్రాయము. తుదకు ప్రస్తుతము పడుబాధలు కొలదికాలముక్రిందట పడిన భయంకరములైన బాధలను సంపూర్ణముగ మఱపించుచున్నవి. ప్రతిసంఘమును తమయెదుటి సంఘము చేతిలో పడిన బాధలను మాత్రమే జ్ఞాపకముంచుకొని తానితరసంఘములను పెట్టినబాధలను మఱచుట యంతకంటె విషాదకరము!

పోకిరీజట్లు

నేనిప్పుడనేకసంఘములనుగూర్చి మాటలాడితిని. ప్రజలలో కల్లోలములు పుట్టినప్పుడు ఇతరులకు బాధ కలుగజేయునది సంఘములు కావు. ఇండియాప్రజలలోనున్న పోకిరీజట్టులే శాంతిప్రియులగువారికి బాధ కలిగించుచుందురు. ఈ పోకిరీలు ఏసంఘమునకును చెందరు. వారిది ప్రత్యేకమొకసంఘము. వారికేమి దొరకినను సంతసమే. యుద్ధసమయమున పాంచాలరాష్ట్రమునందలి కొన్ని జిల్లాలలో మహమ్మదీయపోకిరీలవలన శ్రీమంతులగు హిందువులు బాధల నొందినపుడు, లాలాలజపతిరాయిగారు అమెరికాదేశమున ప్రవాసమనుభవించుచు వ్రాసిన వ్యాసము నాకు బాగుగ నచ్చినది. అప్పటికి పరస్పరసంఘములనాము

లు విజృంభించునేమో యనుభీతి వ్యాపించెను. కాని లజపతిరాయిగారు మాత్రము హిందువులు ధనికు లగుటచే బాధింపబడిరి గాని, హిందూ ధర్మము నవలంబించుటచే కాదని సత్వరముగ బోధించిరి. ధనికులకును నిర్ధనులకును గలవైరమే గాని, హిందూమహమ్మదీయుల భేదము కాదు. ఈరెండుసంఘములేగాక, మధ్యనుండి మనపోరాటముల చూచి సంతసించు పరాయివారు (విదేశప్రభువులు) న్నపుడు మనమీసందర్భమున ముఖ్యముగ గమనింపవలసి యున్నది. ఉత్తరహిందూస్థానమున మతవిద్వేషములు ప్రారంభమైనపిమ్మట, రవీంద్రనాథకవివర్యు లందునుగూర్చి అనేకపర్యాయములు మాటలాడి యున్నారు. కాని వారి యుపన్యాసములను పత్రికలలో చదివినప్పుడు ఆయనగారే ౧౯౧౭వ సంవత్సరమున బీహారురాష్ట్రమునం దింకను ఘోరమగు విషయములు.

గోహత్యా సందర్భమున బుద్ధిపూర్వకముగ సలుపబడినపుడు వ్రాసినదానిని వారే మఱచిపోయినారా యను సంశయము కలిగినది. కవీశ్వరులు రైలుబండిలో బ్రిటీషు సైనికోద్యోగితో కలసి ప్రయాణము చేయుచుండిరి! ఆ యుద్యోగి భారతీయాశయములను పరిహసించుచు "ఏమండీ! వేలువేలుమతములవారు ఒకరితో నొకరు కలహించుచు, మధ్యశాంతిస్థాపనకై అప్పుడప్పుడు మమ్మును నాసైనికదళమును పిలిపించుకొనవలసినస్థితియం దుండి, మీ భారతీయులు స్వరాజ్యము పేరెత్తుటెందుకు?" అనెను. మనబాధలు జూచి సంతసించువారున్నారను విషయమును కవిగారాసమయమున జ్ఞప్తికి తెచ్చుకొని, సైనికోద్యోగి కందులగూర్చి తెలియజెప్పెను. బ్రిటీషువారు రాకపూర్వ మీతగాయిదాలు లేకుండెనా అని యుద్యోగి మరల నడుగ, కవిగారది వాస్తవమేయని యొప్పుకొనుచు, అప్పటికిని భేద మొకటిగలదని వెంటనే బోధించిరి. బ్రిటీషువారు రాకపూర్వమును హిందూమహమ్మదీయ పోరాటములుండెను. కాని, అందువలన శాశ్వతశత్రుత్వ మేర్పడక, అచిరకాలముననే సమాధానము కుదురుచుండెను. కోపము చల్లారినతక్షణమే, మనమందఱమును మంచికో చెడ్డకో కలసి యొకదేశమున నివసింపవలసి యుంటిమనియు, ఏదోవిధముగ స్నేహభావమును సంపాదింపనిచో జీవితమంతయు దుర్భరముగ నుండుటచే సత్వరముగ పొత్తు కలుపుకొని ద్వేషభావమును పోద్రోలుటయే సమంజసమనియు, గ్రహించుచుండిరి. కాని మూడవవారైన విదేశప్రభుత్వము వచ్చినప్పటినుండియు, అట్టి పోరాటము లధికమై అట్టి కలయికలు అపురూపమై పోయెను.

"యీసా" యొక్క చేయి; "జేకబ్" యొక్క స్వరము.

కుటుంబములో భార్యాభర్త లిరువురేగాక, మధ్య మూడవది అత్తగారుకూడ నున్నచో తమ కెంతఘోరముగ నుండునో భారతదేశస్త్రీలకును, యూరపుదేశపు పురుషులకును బాగ తెలియును. కుటుంబములో అత్తగారు స్థిరముగనుండు వ్యక్తియగుటయే గాక, కుటుంబచక్రమంతయు ఆమె యొక్క తెరయే త్రిప్పుచుండును. ఇట్టిస్థితిలో ఆసంసారముయొక్క పొందిక యెట్లుండునో వేఱుగ చెప్పనక్కఱలేదు. అది గాక యింతకంటె ఘోరమైనసంగతి యింకొకటి యున్నది:—అత్తగారికి రెండుహోదాలున్నవి. ఆమె భార్యాభర్త లిరువురికిని మాతృస్థానమందున్నది. అందుచే, సందర్భానుసారముగ నిరువురిని ఓదార్చుచుండును లేదా ఒకరిని ఓదార్చి, రెండవవానిని చీవాట్లు పెట్టుచుండును. అందుచే భార్యాభర్తలకు పొత్తుకలియక "ఎవరికి వారు విడిగ నుండిన, బాగుండునురా" యనిపించుచుండును. కాని రెండుముఖములు గల యీ అత్తగారి మాయలకు లోబడకుండ వివేకముతో నున్నచో యీ కుతంత్రములు మనల నేమియు చేయజాలవు. అవి మనకు నవ్వును మాత్రము పుట్టించును. హిందువునకు కోపము వచ్చునట్లుగ మహమ్మదీయుడు గోవును చంపినప్పుడు గాని, లేక ప్రార్థనజరుగుచుండగ మసీదు ముందునుండి హిందువు లెవరైన మేళతాళములతో ఊరేగినప్పుడు గాని మనమేమి చేయుచున్నాము? ఒకరి గొంతుకల నొకరు నఱుకుకొనుటకు పరుగెత్తుచున్నాము. కాని యీసందర్భమున మనమొకసంగతిని మాత్రము మఱచిపోవుచున్నాము; ఏమనగా:—

గవర్నమెంటువారెవరైన. మహమ్మదీయు నొకని ఏ రాజద్రోహనేరముక్రిందనో శిక్షింపదలచినప్పుడు అతనిని పట్టియిచ్చుటకు మన మహమ్మదీయులే యెందఱు బయలుదేఱుట లేదు? అట్లే హిందువులను బట్టియిచ్చుటకై హిందువులే యెందఱు బయలుదేఱుట లేదు? ఈసందర్భములో ఉభయసంఘములును ఒకేతరగతిలో నున్నవి. ఎంత చండాలపుపనినైన చేయుటకు సిద్ధముగనున్నవారు ఉభయసంఘములలోను గలరు; ఇది మనకష్టానుభవైకవేద్యమే. ఒక మహమ్మదీయుడు తనసోదరమహమ్మదీయునే—వేయేల తనమహమ్మదీయసంఘము నంతటినే—హింసించుటకు సిద్ధముగ నున్నప్పుడు ఇక హిందువును మనలను హింసించినాడని యావేశపడనేల? అయ్యా! అసలునిజము అదికాదండీ! పోకిరీలవలెనే ద్రోహులుకూడ ప్రత్యేక మొక్కసంఘమునకే చెంది యుండలేదు. వారు ఉభయసంఘములలోను నున్నారు. వారిది ప్రత్యేకమొక తెగ. ధనమదాంధులు ఒక్క యింగ్లండులోనే గాక ప్రపంచమంతటను గలరని లేబరు (కార్మిక) కక్షివారు చెప్పినమాటలు మీరెఱిగియే యుందురు. అట్లే ద్రోహులు అన్నిసంఘములలోను నున్నారు. వీరినందరిని మనమంతకంటె యెక్కువగ ఖండింపవలసినదే. ఏమహమ్మదీయుల్లో రాత్రివేళ హిందూదేవాలయములో గోమాంసము వేసియో, విగ్రహములను పగులగొట్టియో దాని నపవిత్ర మొనర్చు ననుకొనుడు. కాని తక్కినమహమ్మదీయసంఘమంతయు (హిందూసంఘమువలెనే) యేపాపమెఱుగక పోవచ్చును. అట్లే యేహిందువుడో మసీదులో పందిమాంసము వేసియో కొరాను పాడుచేసియో దుర్మార్గ మొనర్చు ననుకొనుడు. కాని తక్కిన హిందూసంఘమంతయు కేవలము నిరపరాధము గావచ్చును.

దీనికంటె స్పష్టమగు నుదాహరణ మింకొకటి గలదు. మంత్రి మహమ్మదీయుడైనచో మహమ్మదీయుల కెక్కువయుద్యోగము లియ్యవచ్చును. హిందువుడైనచో హిందువుల కెక్కువపక్షపాతము జూపవచ్చును. వారేకులమువారైనను వారు పరప్రభుత్వమునం దంతర్భాగములై యున్నారనుట స్పష్టము. చేతులు "యీసా" చేతులే, కాని గొంతుమాత్రము "జేకబ్" గొంతుకయై యున్నది. తమ్యారు, ఒడయ కులపేఘనల నింకను నిలిపివేయవలసియున్న రాష్ట్రప్రజలు, తమజాతి

లను ఖూనీలుచేసినవారికి తమసొమ్మునిచ్చితీర్చవలెనని నిర్బంధించుగవర్నమెంటుతో సహాకారమొనర్చుటకు సిద్ధముగనున్నారు. కాని, తమ పొరుగువారును, తమతో సమానముగ స్వప్టముగ ననుభవించిన వారును నగు వారితో మాత్రము సహాకారము మానుకొనుచున్నారు. ఎందువల్లః ఇతర సంఘమునకు చెందిన మంత్రియెవడో యొకడు తనసంఘము వారికి, యీసంస్కరణమువల్ల తనచేతికివచ్చిన యేయల్పాధికారమును బట్టియో, యే తుచ్ఛమగు పక్షపాతముననో, తన కిష్టములేని విధమున చూపించెనట ! ఈకారణముచే ఆసంఘముతో తాము సహాకారము మానుకొందురట ! అట్లయినచో సహాయనిరాకరణ మనగ నేమో నాకర్థమగుటలేదు. ఇప్పుడే యుద్యోగముల మానుకొనుమనుట కొంచెము కష్టమని తెలిసియుండియు, ఉద్యోగములు రాజీనామాయిచ్చిన వారిని కాంగ్రెసు బాహాటముగ ఆహ్వానించుచున్నది. గాని కాంగ్రెసు మనుష్యులమని చెప్పుకొనువారిలో కొందరు, సహాయ నిరాకరణమును గూర్చి గాంధిమహాత్ముడు తమకు చెప్పినదంతయు మరచిపోయిరి. ఎందువల్ల ఎవడోమంత్రి తనసంఘమువానికి నెక్కువగ నేవోయల్ప యుద్యోగపదవుల నిచ్చెనట ! ఇట్లు చెప్పిన మంత్రి నాస్వమతస్థుడైనచో నాపరితాపమునకు మితియేలేకుండెను. అదిగాక యిట్టియల్ప యుద్యోగములు తమకు రాలేదనుయేడ్పు నాస్వమతస్థులనుండి వచ్చినచో, నాకప్పుడు గలుగుసిగ్గు వైనగలిగిన పరితాపమునకంటె వెయ్యిమడుగు లెక్కువగ నుండును. ఒకప్పుడు మాస్వమతస్థులుకొందఱు ముల్తాను మశీదులో పగిలిపోయియున్న పాత్రలను, గోడమీదనున్న గీట్లను హకీంఅజ్మల్ ఖాన్ సాహెబుగారికి చూపించి "ఇదిగో! హిందూదేవాలయములు పాడైపోయినచో, మన మశీదులుమాత్రము పాడుకాలేదా"యని యతికి ప్రతిగచెప్పినప్పుడు తన కెంతటి సిగ్గుబాటును అవమానమును గలిగెనో అజ్మల్ ఖానుగారు నాతో చెప్పిరి. వారికి త్వరలో సంపూర్ణారోగ్యము గలుగుగాక యని మనమందరము ప్రార్థింతము.

వివేకురాలియొక్కయు అవివేకురాలియొక్కయు నీతికథ

ఈవిషయమై హిందువుల యుద్దేశ్యములు, మంచివికావనియే తలంచియుంటినేని దీనినెన్నండును నేను ముచ్చటించియుండను. నేనిట్లు జేయుటకు గారణ మేమన మహమ్మదీయుల భావసంచలనముకత్తమని నేను నమ్మజాలను. ఈ యుభయపక్షములును ఈతుచ్ఛభావములకు లోనైనవియే. మహమ్మదీయులు మెరుగైనను హిందువులనుగూర్చి వచియించియుండను.

ఏలయన ఒకసంఘములోని వ్యక్తి వేఱొక సంఘములోని వ్యక్తులను మందలించుటవలన లాభము లేదను సంగతి అనుభవముకలన నే నెరుంగుదును. ఆపని వారలకే వదలివేయవలయును. ఒకేపట్టణమున ఒకేచోటను వసియించు చిన్నబాలురు కలిసి యాడుకొనుచు యల్పవిషయములలో తగువులాడుకొనుచుండుట యెన్నిమాఱులు మనము చూచియుండలేదు? ప్రతిబాలుడును తనతల్లియొద్దకు బరువెత్తి తక్కుటియాటకాండ్ర దుర్మార్గకథనమును తనసద్గుణసంపత్తి జాలిగలుగునట్లు వర్ణించుచుందురు. వివేకురాలగు తల్లి వానియందేలోపమున్న దని తన కుమారుని జీవాట్లుపెట్టును. తన తనయు డింకను కొండెములుచెప్పుట మానకుండు నెడల స్నేహపాత్రులుగాని పిల్లలతో నాడుకొనవలదని యామె వానికి హితముజెప్పును. పిల్లలకందరకును సామాన్య ఆటభూమి యగు నావీథికి బోవలదని యాజ్ఞాపించును. సద్గుణగరిష్ఠులగు మనబాలుడొంటరిగా నుండవలసి వచ్చును. కొద్దికాల మెడబాటుతో, తప్పు తోడిబాలురది కాదని తలంపసాగును. రెండుమూడురోజు లయినతరువాత వారల సంపూర్ణముగ దోషరహితుల నొనర్చివేయును. మరల తనతోడిబాలురతో నాడుకొననిమ్మని తనతల్లి నడిగి యామె యంగీకారమును బడయును. తాను మంచివాడననియు, తోడివారలు చెడ్డవారనియు, తోడిబాలురపై దోషముల నెన్నవలదని మందలించి తల్లి పిల్లవానికి బుద్ధులుచెప్పి మరల వారలతో నాడుకొనబొమ్మనును. శాంతిగూర్చుట కియ్యదియే మార్గము. వివేకురాండ్రగు తల్లులను, అవివేకురాండ్రగు తల్లులనుగూడ జూచియుంటిని. బహుళః రెండవతరగతి వారలసంఖ్యయే యెక్కువగనుండును. అవివేకురాండ్రగు తల్లులు తమ తనయులు తోడిబాలురతో తగవులాడి సానుభూతికిని తోడ్పాటునకును తమయొద్దకు బరుగెత్తివచ్చినప్పుడు తమ చిన్నతనయుల కొదవిన కష్టములకు విచారపూరితలై కన్నీరుపుచ్చెదరు. కొంతతడ వట్లు విచారించి సక్రోధలగుదురు. వారలకు విషాదముతొలగి క్రోధ మంకురించును. పిమ్మట వారలు తక్షణమే యాదుష్టబాలుని తల్లియొద్దకు బోయి యామె తనయుడొనర్చిన దుశ్చేష్టలను తమ ప్రియసుతుల కొదవిన కష్టములను నేకరువుపెట్టుచు యామె తన తనయునికి సరియగు బుద్ధులు గఱపలేదని నిందింప నారంభింతురు. అందుల కాతల్లి ఫిర్యాదుజేసినబాలుడు పెద్దదుష్టుడనియు ఐనను అది వాని తప్పు కాదనియు, ఆపిల్లవానిని పోషించు తల్లితప్పే యనియు బదులు జెప్పును. తగవులాట ప్రారంభమగును. ఉభయకక్షులును తిట్టుకొన నారంభింతురు. ఉభయపార్శ్వములనుండియు దూషణశరజాలములు గురియుచుండును. ఇరుప్రక్కలను నేడుతరములవఱకును తిట్టుదిననివారుండరు. అంతట మగసైన్యము రంగస్థలిని బ్రవేశించును. ఆతడును అంతవివేకశూన్యుడును అంకటి దురభిమానప్రేరితుడును నైనయెడల, దూషణశతఘ్నుల విడువ నారంభించును. వైరిపక్షముయొక్క మర్యాదకు మంట గాల్చును. ఈరణగొణధ్వని విని యెదిరిపక్షసహాయసైన్యము యుద్ధభూమి నతికినతోడనే యాతడు వాగ్యుద్ధమున సంధిగోరును. కాని యెదిరిపక్షవీరుడు కార్యశూరు డగుటచే తిన్నగ శత్రువీరుని తల పగుల నేయును.

అంతటితో నాపోరాట మంతరించు నెడల ఈపట్టణభాగ మదృష్టముజేసికొనినదే కలహకారులగు నాబాలకద్వయము ఒకరిభుజముల మీద నొకరు చేయివైచికొని, రక్షకభటులు తమ తల్లిదండ్రులను నడిపించుకొని పోవుచుండ తాము మాత్రము ఉప్పట్లను, బంతులాటను ఆడుకొనుటకై నడచిపోవుటయె యిందలివిచిత్రము. వివిధకక్షులకొనరించు అంతఃకలహములు, (నేనప్పుడప్పుడు గావించినట్లై) స్వపక్షసదుద్దేశముల బ్రకటించుకొనుటవలనగాని, నిష్కపటమై నిష్పక్షపాతమగు బుద్ధితోడ నుభయకక్షులకును మధ్యవర్తి గానుండుటవలనగాని, దీరవనియు, స్వపక్షదూషణకు గుఱియగుటయే యట్టియంతఃకలహముల దీర్చుట కుత్తమమార్గమనియు, ననుభవమువలన విదితమయ్యెను. ఈవిషయమున

నాకును నాసోదరునకును విశ్వాస ముదయించుటచేతను, నేను స్వపక్షదూషణకు బాల్పడియుండుటచేతను నిక్కమైన దేశభక్తుని ధర్మమును నిర్వర్తించుటకు నే నర్హత సంపాదించుకొంటినని నాకు సంతుష్టి గల్గుటయేగాక రెండుపక్షములకును సమాధానము కుదురునను నాశలు జనించుచున్నవి. వివిధకక్షుల మిత్రులకును, నేనీ రాజకీయ సాధకముల సిఫారసు జేయుచున్నానని వేఱే జెప్పనక్కఱలేదు.

సంఘటనము

నాయుద్దేశము నింతతడవు విప్పిచెప్పినబిమ్మట సంఘటనమును గూర్చి వేరే వచింపవలసియుండునని తోచదు. నే నీయుద్యమము నెన్నడును దూషింపలేదు. ఎవ్వరేని యట్లుదలంపక విరుద్ధభావములతో నుండిరేని వారలు పొరపడియుందురు. లేకున్న, సందర్భవశమున నే నాడిన మాటలనుగాని నేనిచ్చిన యుపన్యాసములనుగాని యితరులు పొరపాటుగా జెప్పిన విని యపోహపడియుందురు. ఇయ్యది కేవలము నాహిందూసోదరులకు సంబంధించిన విషయము. సంఘటన మావశ్యకమని వారలు తలంచునెడల నావిషయమున దమ యిష్టమువచ్చినట్లు చేసికొనుటకు వారలకు స్వేచ్ఛ నొసంగవలెను ప్రతిసంఘమును, తనకు అవసరమనితోచు సాంఘిక సంస్కరణముల గావించుకొనుటకు హక్కు గలదు. అస్పృశ్యతను దొలంగించుటకును అంత్యజుల తక్షణమె, సంఘమున జేర్చుకొనుటకును ఈ సంఘటనము నిర్మాణమయ్యెనేని, కాంగ్రెసువాదినగు మహమ్మదీయునిగను గూడ మిగుల సంతసించెదను.

హిందూమతమున కొదవిన నస్పృశ్యతాకళంకమును దొలగించుటకు యావచ్ఛక్తిని వినియోగింపవలెనని నాగపురకాంగ్రెసునందు ప్రతినిధుల హెచ్చరించినప్పుడును నిమ్నజాతులయెడ జూపబడు నిరాదరణ విషయమున హిందూమతము సంస్కరింపబడుట వాంఛనీయమను నుద్దేశమును బెంపొంద జేయవలయునని మతగురువుల వినయపూర్వకముగ వేడుకొనినప్పుడును, ఈ సమస్య కాంగ్రెసు మహాసభయొక్క ప్రత్యక్ష సానుభూతిని బడసెను. ౧౯౨౧ సంవత్సరాంతమున స్వరాజ్యవాంఛకు, అస్పృశ్యతానివారణ మొక నిదర్శన మని మహాత్ముడు నిర్దేశించెను. హిందుమతమున నావశ్యకమగు సంస్కరణముల గావింప, పూర్వాచారపారీణులకు నిలయము లగు హిందూమతసంఘములు సంకల్పించుకొనునెడల, ఆవిశాలహృదయుని, నాతని యనుచరులను సంతోషభరితుల జేయును.

కాని యీవిషయము చాలకాలమువఱకు జరుగకయే యుండెను. మలబారులో జరిగిన విషాదసంభవములు దవ్వుల నున్న పాంచాలహిందువుల నాగ్రహపూరితుల జేసినపిమ్మటను, ముల్తాను పట్టణమున వసియించు హిందువులు శిక్షణశూన్యు లగు మహమ్మదీయమూకల ద్వేషానలమునకు గుఱియై వంతలనొందినపిదపను,- ఈ సంస్కరణమును గడుదీక్షతో గొనసాగింప మొదలిడిరి. ఈసందర్భము లే భారతజాతీయైక్యతకై పరితపించువారలకు విషాదము గలిగించును. ఏలయన నూతనస్థాపితమగు నైకమత్య మింకను బలీయము కాలేదని వారలెఱుంగుదురు. విఱిగి ఔషధచికిత్సనుండి, యప్పుడే కట్లువిప్పబడిన యవయవమునకు, మోయలేని బరువు నెత్తజనదు. ప్రతియుపోహను ప్రతివదంతిని నిజమని నమ్మకపోయినను, వేగమె తొలగింపబడకపోయినయెడలగాని, నిజముకాదని రుజువు కాకపోయినయెడలగాని, దానివలన కల్గుహానిని మాత్రము చులకన చేయజనదు. నిమ్నజాతులను హిందూసంఘమున జేర్చుకొనుట మాత్రమే అస్పృశ్యతానివారణోద్దేశముగాదనియు, ముందుగ జరుగబోవు పోరాటములలో నిమ్నజాతులను హిందువులకు సహాయులుగ జేసికొనుటకే యీ యస్పృశ్యతానివారణోద్యమము బయలుదేఱెననియు, కొందఱు మహానుభావులు వదంతులు పుట్టించుచున్నమాట వాస్తవము. "దౌర్జన్యరాహిత్యము అసహాయోద్యమతీర్మానమున ముఖ్యభాగ మగుటచే, దానిని ముఖ్యముగ గమనింపవలసిన" దనియు; వాక్క్రియల యందు దౌర్జన్యరాహిత్యము ప్రభుత్వముపట్ల నెంతయావశ్యకమో ప్రజలలో నొండొరులయెడగూడ నంతియే యవసరమనుసంగతి, ప్రజలకు దెలియజెప్పవలయుననియు, దౌర్జన్యభావములు నిజమగు ప్రజాస్వామ్యతత్త్వమునకు విరుద్ధమగుటయే గాక, సహాయనిరాకరణోద్యమప్రణాళికలోని తక్కటి యంశముల యాచరణనుగూడ భంగము గల్పించు ననియు, మహాత్ముని యనుచరుల కుద్బోధించియుండ, ఇట్టి పరిస్థితులు వారికి సంతాపకారణము గాకుండునా! అస్పృశ్యతాకంటకమును నిర్మూలించుటలో దౌర్జన్యమునకు గడంగి, యిదివఱకున్న దౌర్జన్యమును మఱింత వృద్ధి యొనర్చితిమని మనల లోకము నిందించునెడల, మహాత్ముని హృదయము పరితపింపదా? మిత్రులారా! వారల కొదవిన కష్టముల నివారించుటకే నిమ్నజాతులతో చెలిమిజేయనగును. ఇతరులకు బాధకల్గించుటకుగాని, మనకుగల్గిన బాధలకై నితరులపై పగదీర్చుకొనుటకుగాని వారలతో మైత్రి యొనర్పకుడు.

సంఘటనోద్యమముయొక్క యింకొక లక్షణ మేమనగా:— వ్యాయామసాధనయం దెక్కువగ అభిలాషను గలిగించెను. ఇదంతయు మంచిదే. మనభారతప్రజలలో నెవరినుండియైన స్తబ్ధతయు, పిఱికితనమును వీడిపోయినచో, మనము సంతోషింపవలసినదే. కాని, దీనిలోగూడ భావశుద్ధి గావలసియున్నది. క్రిందటి సెప్టెంబరులో ఢిల్లిలో జరిగిన హృదయపూర్వకమగు చర్చవల్ల అన్నిసంఘముల యువకులకును పనికివచ్చు "ఆఖేడా"లు నిర్మించుట తనకును సమ్మతమే యని పండితమదనమోహనమాలవ్యాగారు లోకమునకు ప్రకటించుటకు అవకాశ మేర్పడెను. ఇందుకు నాకు చాలసంతోషమైనది. మఱియు ధనప్రాణాదులయొక్కయు—చెప్పుటకు నాకు విచారమగుచున్నది—సోదరీమణుల మానముయొక్కయు సంరక్షణార్థమై సామాన్యమగు స్థానికపౌరభటదళము నొకదానిని నిర్మింపవలెనను తమ మొదటియుద్దేశమును గూడ మాలవ్యాగారు ప్రకటించిరి. తనయుద్దేశము ఒక్క హిందూసభచేతనే నిర్వహింపబడుటచే, అది అన్నిమతములను బంధింపజాలదను ఉద్దేశముతోనే మాలవ్యాగారు తమతీర్మానమును సవరించి, హిందూభటదళమును నిర్మించుటకు సమ్మతించెను.

కాంగ్రెసువారేర్పఱచిన సమాధానకమిటీయొక్క సంఘటనము

హిందూనాయకులతో పూర్తిగ నేకీభవించుచు, "హిందూ మహమ్మదీ యైక్యసంఘము" వారు ఈవిషయము లన్నిటిపై కొన్ని తీర్మానములను కాంగ్రెసు సభకు శిఫార్సుచేసి పంపిరి.

ఈ తీర్మానములను కాంగ్రెసు తక్షణమే యంగీకరించినది. కావున వానిని మనమాచరణయం దనుష్ఠించునట్లు చూడవలసియున్నది. ఐకమత్యమునకు భంగము గలుగకుండ నివారించుటకై మనము మొట్టమొదట ప్రతిజిల్లా కేంద్రస్థానమందును జిల్లా కాంగ్రెసు కమిటీల యాజమాన్యముక్రిందను, ఖిలాఫతుకమిటీలు హిందూసభలు బాధ్యతగల యితరస్థానికసంఘముల సలహాతోడను, మిశ్రమసంఘములను ఏర్పఱచి జిల్లాలయం దంతటను శాంతిభద్రతలను కాపాడవలెను. ఇట్టి శాంతిభద్రతలకు భంగము గలిగించు నేసందర్భమైన తటస్థించినచో దానివల్ల కలుగు చెడుగును తగ్గించుటకై వీరుయత్నింతురు; సత్వరమును సంతృప్తికరమును నగు సమాధానమును కుదుర్చుదురు. ఎవరికైన క్రోధోద్రేకము గలిగినప్పుడు వారు తగిన నిగ్రహముతో వర్తించుటకై పురికొల్పుదురు. తమయిబ్బందులను తీర్చుకొనుటకై తమంతట తామే దెబ్బలాడకుండ ఈకమిటీలవద్దకు వచ్చి చెప్పుకొనునట్లు చేయుదురు. అప్పటినుండియు కొన్ని జిల్లాలలో కాంగ్రెసుకమిటీలు పనిచేయుటయే మానివేసినవనియు కొన్నిచోట్ల కాంగ్రెసులో పనిచేయువారే సంఘములమధ్య కలహముల పెంచుటలో నాయకత్వము వహించిరనియు వినుటకు నాకెంతయో సంతాపమును దుఃఖమును గలిగించెను. కావున జిల్లాకమిటీలు చేయు పనిని తనిఖీ చేయుటకై తనిఖీబోర్డులను కొంతకాల మేర్పఱుపవలసి యుండును. అసలు జిల్లాకాంగ్రెసు కమిటీలే లేనిచోట యీ తనిఖీ బోర్డే తత్స్థానమున పనిచేయుచుండును. ఇట్టిస్థిరమైన రాష్ట్రీయ బోర్డును భారతీయ సమాధానబోర్డును అవసరమని నాకుతోచుచున్నది. ఇట్టిబోర్డులే యిదివఱకున్నచో సంతాపకరములగు కొన్ని కలహములు జరుగకుండ పోయెడివేమో. మన మెంతజాగ్రతపడినను తప్పకజరిగితీరు సంఘట్టనములనుగూర్చి దరియాప్తుజేసి ముందుగ తెలిసికొనుటకుగూడ ఈబోర్డు లుపయోగపడవచ్చును. అవసరమైనచో దీనినిబట్టి నేరమెవరిదో తెలిసికొనుటకుగూడ అవకాశముండును. మన మీయేర్పాటుల నన్నిటిని చేసికొని సిద్ధముగనుందుము; ఇట్టి పోకిరీతనమును రూపుమాపి శాంతిభద్రతలను, అంతర్జాతీయసౌహార్దమును నెలకొల్పుటకు మనము బద్ధకంకణులమై యున్నామని ప్రజలకు తెలియగనే, యిట్టి తగాదాలన్నియు మాసిపోవును. ఈ తగాదాలను తీర్పవలసిన అవసరమే మనకు తగ్గిపోవును.

"పౌరభటదళము"

దేశమందంతటను కాంగ్రెసుయొక్క స్థానిక సంఘములు తమ యాజమాన్యముక్రింద పౌరభటదళముల నేర్పఱుపవలసినదని ఢిల్లీకాంగ్రెసు తీర్మానించినది. ఈదళములలో అన్నిమతములవారు చేరవచ్చును. శాంతిభద్రతల గాపాడుటయు తదితర పౌరధర్మముల నెఱవేర్చుటయు యీదళములయొక్క విధి.

ఇంతియగాక, స్థానిక కాంగ్రెసు సంఘములు ప్రజలలో దేహపరిశ్రమయం దభిరుచిని వృద్ధికావించి వారికెల్లవిధముల దోడ్పటునట్లు తీర్మానింపబడెను. ఈవిధముగ మనదేశీయులు స్వసంరక్షణ మొనర్చుకొన సమర్థులు కాగలరు. కొన్ని కులములవారు స్వంతముగ 'అఖేడా'లను పెట్టుకొని రని వినియున్నాను గాని, కాంగ్రెసు సంఘములు కాంగ్రెసు పక్షమున పౌరభటవర్గములను, 'అఖేడా'లను నేర్పఱచుటకు తగినసావకాశము కలిగినటు లగపడలేదు. అజమీరునందుమాత్ర మొక దేహపరిశ్రమపాఠశాల గలదు. అందలి విద్యార్థులు కొందఱు ఢిల్లీకాంగ్రెసుకు వచ్చియుండిరి. వారి శరీరసౌష్ఠవమును జూచి సంతసించితిని, అంతకన్నను, వారిసుహృద్భావమున కానంద మొందితిని, స్థానికముగ నేర్పడిన హిందూమహమ్మదీయకలహములలో, తమ తమ సంఘముల పక్షమున చేరి పోరాడుడని వారి నెంత వేడినను, వా రట్లు కావింపక శాంతిధర్మము నే యారాధించిరట. ఈవిషయ మెఱింగినవారెవరైనను, జాతీయైక్యత శాంతిస్థాపనములను కాపాడు విషయమున కాంగ్రెసు సంస్థలకు పలుకుబడి లేదని చెప్పసాహసించెదరా? మన అర్జునలాలుసేఠీ, మౌలానా మొయినుద్దీను, మిర్జాఅబ్దుల్ కాదరుబేగు గారలవంటి సత్పురుషు లెచ్చటనుండినను, అచ్చటనెల్ల శాంతియొనగూడునని మనము విశ్వసింపవచ్చును. ఒకవేళ నశాంతి ప్రబలినను, సాధ్యమైనంత త్వరితముగ యథాప్రకారము శాంతి నెలకొల్ప వీలగును. ఐచ్ఛికభటదళముల నేర్పఱచుటకై డాక్టరు హార్డేకరుగారు కృషిసల్పుచున్నందుల కెంతయు సంతసించుచున్నాను.

మిత్రులారా! నేడు నేనీ కాంగ్రెసుసభాధ్యక్షత వహించుచుండినను, నిజముగ 'హార్డేకరు' గారి స్థానమున నేను నిలిచి పనిచేసినచో నాకెక్కుడుత్సాహకరముగనుండును. మనదేశమునందు ప్రజలు గుంపులుగ చేరినపుడు మిగుల శాంతముగనే ప్రవర్తింతురు. కాని వారి నింకను శాంతముగ నుంచవలెనన్నను, లేక యిప్పటికన్న విశేషముగ సుశిక్షితులొనర్పవలెనన్న, పౌరభటవర్గము లెంత యుపకరించునో సర్కారువారు గ్రహించి యున్నచో, ఐచ్ఛిభటులవైనను, వారిని సమకూర్చు నాయకులవైనను, విపరీతములైన క్రిమినలు చట్టముల నుపయోగించియుండరు. దేశమున శాంతిభద్రతల వ్యాపింపజేయుటను గూర్చి సర్కారువారికి నిజముగ సదభిప్రాయ ముండినగదా పైయాలోచనలు వర్తించుట. ఈవిషయమున నాకొకింత స్వలాభాపేక్షయు కలదు. నిరంతరము ప్రయాణముచేయుచు అసంఖ్యాకములగు బహిరంగసభల కేగుచు, దురదృష్టవశమున ననేకపర్యాయములు ఊరేగింపు టుత్సవములతో నాహ్వానింపబడుచుండు నావంటివానికి, సాధారణముగ నిల్లుకదలనివారికంటె పౌరభటవర్గప్రయోజనము బాగుగ తెలియగలదు. ఒక్కొక్కప్పుడు నాగౌరవార్థము ఊరేగింపు టుత్సవములు జరుగుచుండగనే, ఎవరియుత్తరక్రియలందు వారు పాల్గొన వీలులేదను సంగతిని మఱచి ఆపట్టణమందలి ఐచ్ఛికభటవర్గమునకు నేనే నాయకత్వము వహించి వారిని నడిపింప నువ్విళ్లూరుచుందును.

మనపోకిరీల గౌరవభావములు

సంఘటనోద్యమమును వదలుటకు పూర్వము మనస్త్రీల గౌరవరక్షణమునుగూర్చి యొకమాట చెప్పెదను. ఇది నాభార్య చెప్పినదే గాని నాసొంతమాట కాదని యొప్పుకొనుచున్నాను. ఆమె 'ఆల్మోరా' పట్టణమున హిందూస్త్రీలధికముగ నుండిన యొక మహిళాసభయం దుపన్యసించుచుండెను. ఆల్మోరాయందు మహమ్మదీయులు మిగుల స్వల్ప సంఖ్యాకులు. అట్టి ప్రదేశమున నొకవేళ మహమ్మదీయులపై ద్వేషముచే వారిని హింసింప నొకయల్లరి ప్రారంభమైనచో తన్నును తన కుమార్తెను మానభంగము కాకుండ కాపాడుటకు తన పురుషబంధువు లెవరును లేనియెడల తప్పక మొట్టమొదట కాన్పించిన హిందువును— అతడు పోకిరీయైనను సరే—'అన్నా'యని పిలిచి, తన్ను తన పిల్లలను కాపాడుమని వేడియుండుననని నాభార్య చెప్పెను. హిందూదేశమందలి పోకిరీలకు సైతము స్త్రీల మానసంరక్షణముపట్ల నున్న లక్ష్యభావములు కలవని యామెవిశ్వాసము. భారతదేశమం దెచ్చటనైనను సరే, ఆప్రకారము విపత్తుననుండి కాపాడుమని వేడుకొనిన సోదరియొక్క మొఱ నాలకింప నేరని పోకిరీలు విశేషముగ నుందురని తలంపను. మిత్రులారా! ఆఱుగుండ్ల తుపాకులు వ్యర్థమైనపుడుకూడ, కేవలము విశ్వాసమువలన దుడుకుతనమును జయింపగలము. కావుననే, మనకన్న మనుజస్వభావమును బాగుగ గుర్తెఱిగిన షేక్స్పియరుమహాకవి ఇట్లు చెప్పెను:

“చెడుగునందు సైతము మంచితనముయొక్క ఛాయ కాన్పించును.” మనలో పరస్పర విశ్వాసమును పురికొల్పి, తమ విశ్వాస బలిమిచే మనలో నీచాతినీచులగు వారియందు సైతము “మంచితనపుఛాయలు” వృద్ధినొందింప తోడ్పడుదురు గాక యని నాసోదరీమణులను ప్రార్థించుచున్నాను.

శుద్ధి

హిందూమహమ్మదీయుల స్నేహభావమును చెడగొట్టిన మఱియొక యుద్యమము 'శుద్ధి'. 'ప్రబోధకమత' మనిన నాకు గౌరవము కలదు. 'ప్రబోధకమత'మనగా సత్యమును వ్యాపింపజేయుటయు నమ్మకములేనివారికి నమ్మకము పుట్టించి వారిని మనలో కలుపుకొనుటయు, పవిత్రధర్మము లని యుద్ఘోషించుమతము లని నాయభిప్రాయము. “మాక్సుమూలరు” పండితుని యభిప్రాయముకూడ నిదియే. సత్య మని మనసార నమ్మినదానిని మనోవాక్కాయ కర్మములందు వ్యక్తపఱచుటయు, ప్రపంచమునందలి ప్రతిజీవికిని తనసత్యసందేశమును చాటి తాను నమ్మినదానినే మానవులందఱును నమ్మిననేగాని తృప్తినొందజాలకుండుటయు, ప్రబోధకుని లక్షణములు. క్రైస్తవ, బౌద్ధ మహమ్మదీయ మతములు ప్రబోధక మతములు (Missionary religions) యూదుల పారశీకుల హిందువుల ధర్మము లట్టివి కావని సాధారణముగ నెంచబడుచున్నది.

హిందూమతమునుగూర్చి నా యసంతృప్తి కారణ మిదియే. అలహాబాదులో 1907 సంవత్సరమున నుపన్యసించుచు హిందూమహమ్మదీయులలో భేద మిట్టిదని చెప్పితిని:—

“మహమ్మదీయులు కావించిన గొప్ప నేరమేమి? ఏదో చప్పిడి భోజనము తనవద్ద నుంచుకొని మహారాజార్హమని దానిని పొగడుచు ప్రపంచమందలి యెల్లజనులు తనపదార్థములనే రుచిచూడవలెనని బలవంతముగనైన వారినోట గ్రుక్కుదురనియే గదా! హిందువులన్ననో, తమపాకశాస్త్రపాండిత్యమునకు గర్వపడుచు ఎవ్వరికిని తెలియకుండ చాటుగ వంటయింట చేరి తోడిమానవులనీడయైన తమభోజనమునకు సోకకుండ ఒకకబళమైన నీయక భుజించుచున్నారు.”

నే నీ విషయమును కేవలము పరిహాసముగ చెప్పియుండలేదు. తనమతముతో నిట్టివైపరీత్య ముండుటకు సమాధాన మేమి యని నే నొకపర్యాయము మహాత్మ గాంధీగారి నడిగితిని. హిందువులును తక్కిన మతములవారివలెనే మతప్రబోధ మేల చేయరని పరితపించిన నేను, నేడు నాహిందూసోదరులు చూపుచున్న మతవ్యాపకదీక్షను నిరసింతునా? అట్లొనర్చుట స్వవచనవ్యాఘాతము కాదా?

ఇంతకన్న నొక ముఖ్యవిషయము కలదు. మల్కానా రాజపుత్రులు నిజముగ మహమ్మదీయమతసిద్ధాంతముల నేమియు నెఱుగక హిందువులే యని అందఱును తలంచునట్లు ప్రవర్తించుచుండ, తమతోటి మహమ్మదీయు లీస్థితిని గమనించి వారి నుద్ధరింపవలసిన బాధ్యతను గూర్చి బలవంతముగనైన హెచ్చరిక యొనర్చినందులకు శుద్ధిసంస్కర్తలపట్ల మహమ్మదీయులు కృతజ్ఞులై యుండవలదా! మహమ్మదీయమతమునుగూర్చి యజ్ఞానమున మునిగిపోవుటయేగాక, మహమ్మదీయాచారములనైనను సక్రమముగ నిర్వహింపని లక్షలకొలది తోడి మహమ్మదీయుల స్థితిని వీరు గుర్తింపకుండ నేల యుపేక్ష వహించిరి.

ఉభయమతములవారును స్వీయమతముల బోధించుటకును అవలంబించుటకును సంపూర్ణస్వేచ్ఛ యుండవలయును. ప్రపంచమున వేర్వేఱు విజ్ఞానసాంప్రదాయములు కలవు. ప్రతి సాంప్రదాయమును వ్యాప్తి నొందించుటకే సర్వప్రయత్నములును జరుగగలవు. ఉత్తమమార్గములలో నేది యుత్తమమో మనబుద్ధిచాకచక్యమువలన గ్రహించి నిర్ణయించుకొనవలసిన స్థితియం దున్నాము. ఒకానొక ధర్మము ననుష్ఠించువారిని ధ్వంస మొనర్చుటవలన నాధర్మమును నశింపజేయు విపరీతపద్ధతిని— నిష్ఫలపద్ధతిని మన మవలంబింప గోర్కె లేదు. స్పెయిను దేశమునందలి (మతమున వేఱుసిద్ధాంతముల నమ్మువారిని హింసించుటకై ఏర్పడిన) “ఇంక్విజిషను' పద్ధతులవంటివి రూపనాశన మొందినవని నమ్మెదను. భేదాభిప్రాయములు గలవారిని చంపి, భేదాభిప్రాయములనే చంపదలచువా రుండబోరు. నేటికాలమున నభివృద్ధిమార్గము వేఱు. ప్రత్యక్షముగ, శాంతముగ, మనమతమునం దితరులను జేర్చుకొనవచ్చును గాని, బుద్ధిపూర్వకముగ విచక్షణ గావించి మతమును మార్చుకొనవలసినదే గాని, బలవంత మెచ్చటను పనికిరాదు, మలబారునందు కొందఱుద్రేకపూరితులగు మాపిళ్లాలు, హిందూమతసూచకమగు జుట్టును బలవంతముగ గొఱిగించి, మహమ్మదీయ మతములో కలుపుకొనినట్లు చెప్పబడినమతవ్యాపకపద్ధతిని జూచి నిజమగు మహమ్మదీయు డెవ్వడైనను సంతసింపగలడా? ఐహికము లగు వాంఛ

లను పురికొల్పి మతమునందు చేర్చుకొనుటకూడ, భగవంతునిదృష్టి యందింతకన్న నుత్తమము కాదు.

జమీందారులును, షాహుకార్లును, హెచ్చుసంఖ్య గల చుట్టుప్రక్కప్రజలును, వైరీతిగ బలవంతము పెట్టిరని యొకపక్షమువారును అట్లు జరుగలేదని ఎదిరికక్షివారును వివాదపడుచున్నారు. జాతీయైక్యత కిది మిగుల భంగకరము. ఆర్భాటసహితము ఉద్రేకజనకము నగు (బహుసంఖ్యాకుల మొత్తముగా కలుపుకొను) పద్ధతిని వీడవలయునను తీర్మానమును ఏస్వల్పవిషయమున గలిగిన కోపములవలననో, మంటగలిపిరి. అందువలననే డిల్లీకాంగ్రెసులో నియమింపబడిన హిందూసమాధానసంఘమువారొక ముఖ్యతీర్మానమును సూచించిరి. వానినే కాంగ్రెసు ఆమోదించెను. 'శుద్ధి' యుద్యమములవలనను అందులకు వ్యతిరేకముగ బయలుదేఱిన యుద్యమములవలనను గలిగిన చిక్కులనుగూర్చి విచారించుటకును బలవంతము భయము అక్రమపు యొత్తిడి లోనగువాని ప్రయోగించి కేవలము మతోద్ధారకోద్దేశమునకు వ్యతిరేకముగ ప్రవర్తించినట్లు ఏయేప్రదేశములనుండి ఆరోపణలు వచ్చెనో ఆప్రదేశముల స్వయముగ వీక్షించి, అట్టివిక ముందెన్నడును జరుగకుండునట్లొనర్చుట కెట్టిచర్యలవసరములో సూచించుటకును; ఒకసంఘమేర్పాటు కావలెనని తీర్మానింపబడెను. పాశ్చాత్యదేశములందు ప్రతిరాజకీయకక్షివారును తమగౌరవముపట్ల నెక్కుడభిమానమును చూపుచు—లేని యభిమానమునైన నటించుచు—నుందురు. శాసనసభలో "అక్రమపు వర్తనచట్టము" అను పేరిట లంచములు మొదలైన దురాచారముల మాన్పుటకై చట్టములను కావించెదరు.

మన యుద్యమము ఆధ్యాత్మికమైనదని విఱ్ఱవీగుచుండుమనము, మనగౌరవమును నిలువబెట్టుకొనుటకై మిగుల నభిమానపూరితులమై యుండవలెను గదా. కేవలము చట్టముమూలమున జేయజాలకపోయినను, ఆచరణమందైనను; కాంగ్రెసువంటి జాతీయసంస్థ తనపలుకుబడిని వినియోగించి సర్వసంఘములును కొన్ని నియమములను పాటింపవలెనని విధింపవలెను. ఉభయపక్షులవారును, ముందు పది సంవత్సరములకు రానున్న జనాభాలెక్కలను దృష్టియందిడుకొని, (మా సంఘములో ఎక్కువమంది గలరని చూపుటకు) పనిచేయుచున్నారే గాని భగవంతుని మాత్రము మఱచిపోయినారు. అట్టి సందర్భములలో నాకు విసుగుజనించి, మన పూర్వీకులు తలలను లెక్కపెట్టుటకు బదులు (అనగా సమ్మతులను తీసికొనుట) తలలను నఱుకుటచే తమ వ్యవహారములను పరిష్కరించిన మహాత్ముల మెప్పుడు మరలి వచ్చునాయని పరితపించుచుందును.

లోగొనుటలేక మార్చుట

రావిచెట్టు ఉసిరికచెట్లు ఊరేగింపులను గూర్చిన పోరాటములు చిలిపివి. సాంఘిక పరిస్థితులను సరిగ సవరింపనిచో తగాదాకు కారణభూతముగాగల విషయ మొకటి యేర్పడును. ఇదేదనగ, హిందూసంఘము నిమ్నజాతుల తమలో త్వరగ నిముడ్చుకొనలేకపోయినచో వారు మతాంతరులై పోవచ్చును, ఇదివఱకే క్రైస్తవమిషనరీలీపనిని చురుకుగ చేయుచున్నారు. దానికై వారినెవరు నేమియు ననరు. కాని మహమ్మదీయ మిషనరీలు బయలుదేఱినచో హిందువులందఱును తత్క్షణమే గగ్గోలు పెట్టుదురు. మంచిపలుకుబడి గలిగినట్టియు ధనికుడైనట్టియు పెద్దమనిషి యొకరు నిమ్నజాతులను కలుపుకొనుటకై నాకొకమార్గమును చెప్పెను. హిందూనాయకులతో నొకయొడంబడిక చేసికొని దేశము ననేకభాగములుగ విభజించి కొన్నిభాగములలో మహమ్మదీయులును మఱికొన్నింటిలో హిందువులును పనిచేయుచు సంవత్సరములో గాని అంతకెక్కువ కాలములో గాని తినమతములోనికి నెంతమంది నిమ్నజాతులను ఇముడ్చుకొనుటకు గాని లేక తీసికొనుటకు గాని వీలుండునో అట్టి అంచనాలను తయారుచేయవలెను.

ఈసంఖ్య, ఆయాసంఘముల వారు తెచ్చుకొనగల సొమ్ముమీదను, ప్రచారకులమీదను ఇదివఱకు నిముడ్చుకొన్న సంఖ్యమీదను ఆధారపడియుండును, ఈరీతిగ నిమ్నజాతులను తమలో నిముడ్చుకొనుటకు ఉభయసంఘములకు చక్కని స్వేచ్ఛ యుండును. ఈమార్గమును మాహిందూసోదరు లెట్లు గ్రహింతురో చెప్పజాలను. అయినను నేను మనఃపూర్తిగ, నిర్మలమగు మనస్సుతో ఈసిక్కమును తాత్కాలికముగ వారి యెదుట ప్రసాదించుచున్నాను. నేను చెప్పుచున్న దేమనగ: బరోడా సంస్థానములో నున్న "కాళీపరజులను" మధ్యరాష్ట్రములలో నున్న "గోండులను" చూచితిని. వారిస్థితిజూచినచో మనమందఱమును సిగ్గుతో తలవంచుకొనవలసినదే. అది మన కెంతయు అవమానకరముగ నున్నది. వారిని హిందువులు తమలో నిముడ్చుకొనకపోయినచో, నితరులు ఇముడ్చుకొందురు, ఇముడ్చుకొని తీరవలెను. అప్పుడు పూర్వాచారపరాయణులగు హిందువులుకూడ వారిని అంటరానివారినిగ చూచుట మానుదురు. మతాంతరులు కాగనే వారేమో తమాషాగా మాఱిపోయినట్లు గన్పట్టుదురు అట్లయినచో, వారు మతాంతరులగుట కిది యెక్కువ ప్రోత్సాహము నిచ్చుటలేదా ?

పత్రికలకర్తవ్యము

నేనింకొకమాట చెప్పునదేమనగా:—మతాంతరులనుగ చేయుటలో అందఱకును సుహృద్భావము ప్రబలుట అన్నిటికంటె నెక్కువైనట్టియు, తిరుగులేనట్టియు దివ్యౌషధమని మరల నొక్కిచెప్పుచున్నాను. కాని, యీసుహృద్భావము పత్రికలకున్నదో లేదో చెప్పజాలను. ఇప్పుడు మనదేశములో కొన్నిచోట్ల నున్న పత్రికల హద్దుపద్దు లేక పాక్షికదృష్టితో పనిచేయుచున్నవి. నేనుకూడ పత్రికాధిపతినే; పత్రికాస్వాతంత్ర్యసంపాదనకై పాటుబడుటలో నేనుకూడ కొంత కష్టమనుభవించితి ననుసంగతి తమకు తెలిసియే యుండును. పాపము:—గతించిపోయిన ముద్రణశాసనముక్రింద పెట్టబడిన ప్రధానమైన కేసులో నేనుకూడ ప్రధానపురుషుడుగ నుండు గౌరవము—అది గౌరవమేయైనచో—నాకు లభించినది. ఈనక్కను లేవగొట్టినది నేనే; కాని దానిని చంపివేయుకాలమందు నేను లేకపోయితిని. ఈపైనిర్బంధములు కొన్ని పోయినవి గనుక మనమే యిప్పుడు యెక్కువనిగ్రహముతో పనిచేయవలసిన యవసరము చాల గలదు. కాని, పంజాబులోని దేశ

భాషాపత్రికలను చూడగ, కాంగ్రెసువారందఱును కలిసి దానిని సర్దుబాటు చేయనిచో, నిరంకుశాధికారులొనర్చిన ఆడిక్కుమాలినచట్టము మరల సమాధిలోనుండి లేచివచ్చిన బాగుండునురా యనిపింపగలదు! ఆచట్టము మరల బ్రతికివచ్చినచో, దానిని వినియోగించుటకై పంజాబు పత్రికలలో అధికారులకు అవకాశము దొరకుననిగాదు; ఏలయన, పీనల్ కోడ్డు ౧౫౩ ఏ- శెక్షనుక్రింద నేరమును, ౧౨౪ ఏ- సెక్షను క్రింద నేరమును అధికారవర్గమువారిదృష్టిలో సమానములు కావు.

ప్రెస్సు ఇప్పుడు గతించిపోయినను పీనల్ కోడ్డును, శివిలు కోర్టులును గవర్నమెంటుకు చాలును. ఈకోర్టులలో గవర్నమెంటుచేత పెట్టుబడి పెట్టబడిన ఉద్యోగస్థులు తమకు గలిగెనని చెప్పిన యవమానములకై ప్రతిఫలమును పొందగలరు. కాని ప్రజలకొక్కరికే దిక్కులేదు. కాని ప్రజల నిట్టి దిక్కులేనిస్థితిలో నుంచకుండ రక్షించుట మనపనియై యున్నది. క్రిందటి సెప్టెంబరులో ఈపత్రికల విషయమై యొక తీర్మానమును కాంగ్రెసుకు శిఫార్సు చేయవలసినదని "హిందూ-మహమ్మదీయైక్య" సంఘమును ప్రోత్సహించినవాడను నేనే. భారతదేశమందలి పత్రికలకన్నిటికిని నొక హెచ్చరికపత్రమును పంపించునట్లు వర్కింగుకమిటీని ఆజ్ఞాపింపవలసినదని మేము కాంగ్రెసును కోరితిమి. అందలి విషయము లేమనగ:—

వివిధసంఘముల పొందికకు సంబంధించిన విషయములను చర్చించునప్పుడు బహునిగ్రహముతో ప్రవర్తించుట అత్యావశ్యకము. మఱియు ఈనానాసంఘముల తగాదాలను వివరించునప్పుడును వానిమీద వ్యాఖ్య వ్రాయునప్పుడును చాలనిగ్రహము జూపుట అత్యవసరమని హెచ్చరింపవలెను. భారతవర్షముయొక్క అత్యుత్తమ క్షేమమునకుభంగకరమై వివిధసంఘములకు పరస్పర ద్వేషమును పెంపొందించునదైనట్టి ధోరణి నవలంబింపవద్దని వారిని నాపత్రికలలో ప్రార్థింపవలెను. ప్రతిరాష్ట్రమందును, చిన్నకమిటీ యొకటి యుండవలెను; సంఘములమధ్య కలహమును పురికొల్పగల యేవిషయమునైన నేపత్రికయైన ప్రకటించుచున్నట్లయిన అట్టిపనిని మానుకొనవలసినదని యాకమిటీవారాపత్రికను ప్రార్థింపవలెను. సుహృద్భావముతో చెప్పిన యీమాటలను ఆపత్రిక వినకపోయినచో, దానిని బహిరంగపఱుపవలెను.

అప్పటికిని వినకపోయినచో ఆఖరుకు కాంగ్రెసువారందఱును ఆపత్రికను బహిష్కరింపవలెనని ప్రకటింపవలెను. ఈతీర్మానమును కాంగ్రెసు ఆమోదించినది. కాని దాని నింకను ఆచరణలో బెట్టుటకు కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమునకు తీరిక దొరకలేదు కాబోలు. హిందూమహమ్మదీయైక్యతను పునరుద్ధరించుటకు మన మిదిగాక యింకొకపనికూడ చేయవలసియున్నది. అది చాల అవసరము. కాంగ్రెసు క్రింద శాశ్వతముగనుండి పనిచేయుటకు తగినసిబ్బంది నేర్పాటు చేయవలెను. ప్రతిరాష్ట్రములోను ప్రతిజిల్లాలోను నిట్టి సిబ్బంది యుండితీరవలెను. కాంగ్రెసులో నట్టితీర్మానములను ప్యాసుచేసి గౌరవముగ సొమ్ము పుచ్చుకొనకుండ పనిచేయుకార్యనిర్వా [illegible] చేసిన లాభము లేదు. జీతమిచ్చి శాశ్వతముగ కాంగ్రెసుక్రింద పనిచేయు సిబ్బందిని తగినంతమందిని ఏర్పాటుచేయవలెను.

మిత్రులారా! మొన్న ఢిల్లీలో చేసినవానినే నేనిప్పు డిక్కడ మరల నేకరువుపెట్టి మిమ్ము విసిగించుచున్నానే గాని నే నిప్పుడు క్రొత్తగ చెప్పబోవుసంగతు లేమియు లేవని మీరనుకొందురు కాబోలు. ఇదివఱకు మనము చేసినతీర్మానములను గట్టిగ కొనసాగించుటకు మనము కంకణము గట్టుకొన్నచో మన కిప్పుడు క్రొత్తగ కావలసిన విశేష ముండనక్కఱలేదు.

ప్రస్తుతపరిస్థితులు మమ్మును సంతృప్తుల జేయజాలవనియు నైకీభావము గల్గియుండుటకు సంకల్పించుకొంటి మనియు, ఢిల్లీసభలో మనము లోకమునకు ప్రకటింపగల్గితిమి. దీనితో వాతావరణము గొంతవఱకును జల్లబడెను. అదియొకాదు. జాతీయవైషమ్యముల నడంచుటకు ప్రతిక్రియలు గూర్చితిమి.

కాని దానినాచరణలోనికి దెచ్చుటకు మాకింకను సావకాశము లభింపలేదు. మన మింతవఱకును ఢిల్లీతీర్మానమును బరీక్షించుటయందును, వాక్యార్థము జేయుటయందును, విమర్శించుటయందును, చాల కాలము గడిపితిమి. కాంగ్రెసువాదులలో జాలమంది ఎన్నికల (శాసనసభ) తొందరలో నుండిరి. జాతీయైక్యతను బునరుద్ధరించుట వేఱొండు మార్గముల నవలంబింపక పోవునెడల నిదివఱకే యవలంబించిన పద్ధతుల నాచరణలో బెట్టుట కార్యనిర్వాహకవర్గముయొక్క విధియై యున్నది. కాని మీరలందఱును సంకోచరహితులై వారికి తోడ్పాటు నొసంగినగాని శాశ్వతఫలితము నొసంగు కార్యము నెద్దానిని వారలు చేయజాలరు. నిక్కముగ, మీరలే బలీయులగు మీకార్యనిర్వాహకులు. ప్రారంభమగు నూతనవత్సరమున మీ యాజ్ఞల నిర్వర్తించుటకు మీచే నియోజితుడనైతిని. కాన మీయాజ్ఞల నిర్వహణమున మీ సేవకునికి తోడ్పాటొసంగెదరుగాక యని మిమ్ము వేడుచుంటిని.

ఈ పరిస్థితుల గుర్తించి కర్తవ్యమునకు గడంగెదరుగాక యని పత్రికానిర్వాహకులకందఱకును, హృదయపూర్వకమగు విన్నప మంపుకొనుచున్నాను. పత్రికాసంపాదకుడనగు నాకు, ఆశాభంగము గల్గింపకుందురుగాక. ఈమధ్య నేను బీజపూరునకు బోయినపుడు, తొలిసారి విఖ్యాతమగు గోపురమును దర్శించితిని. అద్భుతమగు కట్టడమును గాంచి నావలెనే యచ్చెరువొందుచున్న యొకమిత్రుడు గొప్పతనమునకై విఖ్యాతిగు ఐరోపాఖండమున నెచ్చటనైన, గోల్ గుమ్మాదు వంటి ప్రతిధ్వనించుమహాభవనము లెచ్చటనైన గలవా యని, మెల్లని కంఠస్వరముతో నన్నడిగెను. అంతటి మెల్లనికంఠస్వరముతో మాటాడినను, ఒకమూలనుండి యొకమూలకు నామిత్రుని పలుకు లంతే విస్పష్టముగా వినబడుట మిక్కిలి యద్భుతవిషయము. ఒకమాఱు పల్కిన, తొమ్మిదిసారులు ప్రతిధ్వనించుట మఱింతద్భుత మయ్యెను. నామిత్రుడు బీజపూరుపట్టణపు బూర్వవైభవమును దలంచుకొనుచు నొక్క త్రుటికాలమున తన్మయుడయ్యెను. తన మహమ్మదీయపూర్వులబుద్ధి వైభవమునకును పనితనమునకును సగర్వుడయ్యెను. కాని యూరపు

ఖండమున ప్రతిధ్వనించు భవనము లింతకంటెను నద్భుతము లని మరల మెల్లని కంఠస్వరముతోనే బదులు చెప్పినతోడనే యాతడు తెల్లపోయెను. ఐరోపాఖండమునందలి ప్రతిధ్వనించుగృహములు పత్రికా కార్యాలయము (నాల్గవశాఖ) లని నేను నుడివితిని. పత్రికానిర్వాహకునియేకాంతమందిరమున రహస్యముగా విడిచిన యెట్టియనృతంపుమాట యైనను ఖండఖండాంతరములకు వినఁబడునట్లు ప్రతిధ్వనించును. పిమ్మట నయ్యదియే సహస్రసంఖ్యాకుల నోటినుండి వెలువడి మహాధ్వని యగును. వాస్తవము నెవ్వరును వినిపించుకొనరు. అసత్యధ్వానములచే ప్రపంచమును మాఱుమ్రోయించుట యెంతసులభమో సత్యగర్జనలచే ప్రతిధ్వనింపఁజేయుటకూడ నంతసులభమే. భారతవర్షమునం గల పత్రికాకార్యాలయములు సత్యమును ప్రతిధ్వనించుభవనములు కానున్నవో, అసత్యమును మాఱుమ్రోఁగించు గృహములు కానున్నవో, యదియే నిర్ణయించుకొనవలయును.

స్వరాజ్యము - అన్యదేశీయులదౌర్జన్యము

హిందూమహమ్మదీయసమస్యనుగూర్చి ముచ్చటించుట విరమింపక పూర్వము నే నొక్కమాట చెప్పి విరమించెదను. స్వరాజ్యము చేకూరునెడల భారతవర్షము హైందవమహమ్మదీయులమతవాంఛల నన్నిటినిదీర్చి వారల సంతృప్తులఁ జేయునని నేను వక్కాణించుచున్నాను. స్వరాజ్యము సర్వరాజ్యము. అందఱురాజ్యమును స్వరాజ్యము స్వధర్మమిమిడియున్నది. ప్రాచ్యదేశమున నట్లె యుండవలయును. ఢిల్లీనగరమున మొగలాయి సింహాసనమును ముసల్మానులే యధిష్ఠింప నవసరము లేదు. తురుష్కమహాసామ్రాజ్యము సింహాసనవిహీన యై ప్రజాస్వామ్యముగఁ బరిణామ మొందుట మనము చూచియేయుంటిమి. మహమ్మదు సంతతివారగు ఖలీఫాలు ప్రజాసేవకులై ముప్పది వత్సరములు సత్పరిపాలన మొనర్చిరి. వారల దలంచి యేమహమ్మదీయుఁడు గర్వపడఁడు? నాగరిక ప్రపంచమున చాలభాగము మహమ్మదీయమతమును వ్యాపించెను. అప్పటికిఁ గనిపెట్టఁబడిన ప్రపంచములోని అన్నిఖండములలోను మహమ్మదీయసామ్రాజ్యము విస్తరిల్లెను. కాని తరువాతి మహమ్మదీయ విజయములును, తరువాతి సామ్రాజ్యవిజృంభణములును మహమ్మదీయులకు మొదటి ముప్పది వర్షములలోఁ జేకూరిన విజయపరంపర లంత ప్రశంసాపాత్రములు గావు. బైజాంటైను ఐరానియను సామ్రాజ్యములనుండి యరుదెంచిన రాయబారులు తమతమయేలికల నిరంకుశాధికారములనుగూర్చి బడాయిగొట్టుచుండ, మహమ్మదీయ రాయబారి తమ యేలికను తామే నియోజించితిమనియు ఈశ్వరధర్మమును ద్రోసిపుచ్చునెడ, తత్క్షణమే యాతని పదభ్రష్టుని జేసెద మనియు సగర్వముగఁ బలికినదీకాలముననే. దైవభీతిగలట్టియు, శౌర్యవంతులైనట్టియు తురుష్కులు హతాశులై ఓటముఁ జెందుటకు సిద్ధముగానున్నపుడు విజయమును బడయుట వృథగాదు. విజయానంతరమున అనివార్యములుగ గల్గు కార్యములు దీరినపిమ్మట ఈశ్వరసహాయమును గొని 'ఓమయైడు' 'అబ్బాసైడు' సామ్రాజ్యవైభవముల గాక రాజులు లేనికాల మగు ఖిలాఫతుకాలము నాఁటివైభవములనే మరల నెలకొల్పెదను.

ఖలీఫాకును తక్కటి మహమ్మదీయరాష్ట్రములకును గల సంబంధము లెట్లు నిర్ణయింపబడవలయునో యా విషయమును గూర్చి నాకు కొన్ని యభిప్రాయములు గలవు. కాని ముచ్చటించుట కిది సమయము గాదు.

భౌతికవిషయములలో పరిపాలకుఁ డెవఁడైనను, ఈశ్వరుని ప్రభుత్వముదప్ప వేఱొకని ప్రభుత్వము లేదనియు, ఆయనను సేవించుటకే మన మాజ్ఞాపింపఁబడితి మనియు, గుర్తించునెడల తమ మతవాంఛల నన్నిటిని దీర్చుకొనఁగలరని నామహమ్మదీయసోదరులకు నేను మనవి చేయుచున్నాను. అన్ని మతములలో వలెనే మహమ్మదీయమతము నందుగూడ, ప్రతిమహమ్మదీయుడును తప్పక చేయవలసిన కార్యములు గొన్నియు, తప్పకచేయదగని కార్యములు గొన్నియుఁ గలవు. ఈ చేయదగిన పనులకును, చేయదగని పనులకును మధ్యవిశాలమగుభూమి గలదు. అందాతడు దనయిచ్చవచ్చినతెఱంగున విహరింపవచ్చును.

చేయఁదగినకార్యముల చేయవలదని గాని, చేయఁదగని కార్యముల చేయవలసినదనిగాని యాజ్ఞాపించుమనుష్యమాత్రునికి వశవర్తులై ముసల్మానుఁ డెవ్వఁడును మెలంగఁజాలఁడు. అట్టిమానవుఁడు, తనకుటుంబము లోనివాఁడైనను, పరిపాలకుల లోనివాఁడైనను, యజమానునకుఁ జెందినవాఁడైనను, స్నేహితుఁడైనను, విరోధియైనను, మహమ్మదీయుఁడైనను, మహమ్మదీయేతరుఁడైనను సరే మతేతరవిషయములందు మహమ్మదీయుల రాజ్యాధికారమునకు భంగము రాకుండునంతకాలము అట్టి రాజ్యాధికారము ఖలీఫా చేతియం దుండు నంతకాలము, మహమ్మదీయులు మహమ్మదీయపాలనకు లోఁబడినను మహమ్మదీయేతరులపాలనకు లోఁబడినను సరే విచక్షణ లేదు. మహమ్మదీయులు గోరునది తమ మతవిషయములందు తమధర్మముల నిర్వర్తించుటకు స్వేచ్ఛయే. మహమ్మదీయనృపాలుఁడైనను సరే, ఖలీఫాయైనను సరే, యీశ్వరునికి జోహారు లొనర్పవలదని శాసించునెడల, అట్టి ఆజ్ఞల నుల్లంఘింపవలెను. మహమ్మదీయప్రభువున కొసంగఁజాలనిది మహమ్మదీయేతర ప్రభువుల కొసంగఁజాలము. ఏలయన, అయ్యది ప్రభువున కొసంగబడునది గాదు; ఈశ్వరుని కొసంగవలసినది. ఇట్టి విషయములో స్వరాజ్యస్వధర్మ ప్రభుత్వమునకు, హృదయపూర్వక మగు భక్తివిశ్వాసముల నెందులకు జూపఁగూడదో నాకుఁ దెలియకున్నది.

భారతీయమహమ్మదీయుల సహాయమును గొని ఆఫ్ఘనిస్థాన ప్రభువగు అమీరుగారు హిందూదేశముపై దండెత్తువచ్చును అనవసరమగుభయమునకు కేవలము పిఱికితనమును భీతియునే కారణములు. వానిని గెలువవలెనని ధైర్యముపూని యాత్మనిగ్రహము వహింపవలయును. జవాహరలాల్ గారు "స్వరాజ్యప్రాప్త్యనంతరము మనపై కెవరువత్తురో చూత"మని చెప్పినవాక్యములు చదివినపుడు నాహృదయమున నానందము జనించెను. అట్లే జరిగినయెడల నిజముగ నెవరు వచ్చినను మనకు భయము లేదు. 150 వత్సరముల దాస్యానుభవముతరువాత కష్టపడి స్వాతంత్ర్యమును సంపాదించినవారి చేతులలోనుండి దానిని లాగికొనుట సామాన్యకార్యము కాదు. అట్లు దండెత్తివచ్చునది హిందువైనను మహమ్మదీయుఁడైనను వాని నెదుర్కొనవలసి వచ్చినయెడల నెవరిని మీరి

ప్పుడు గౌరవించితినో అట్టినేను నాయథాశక్తి పోరాడుటకు సంసిద్ధుడనై యొక సైనికపదవి నాక్రమించుకొనుటకు సిద్ధముగా నున్నాను. నేనెన్నటికిని మిమ్ముల ద్రోహముచేయను.

ఆఫ్ఘనిస్థానము

1921 సంవత్సరమున నేను చెన్నపురిలో నిచ్చిన యుపన్యాసము అధికారివర్గముచే మిక్కిలి రాజద్రోహపూరితమని తలంపబడుచున్నది. అందు బెటూలు చెఱసాలనుండి నేనును నాసోదరుడును కలసి వైస్రాయి గారికి వ్రాసిన యుత్తరములో నేవిషయముల వ్రాసితిమో సరిగా నవియే చెప్పబడినవి. ఆ యుపన్యాసము ఆఫ్ఘనిస్థానమునందుఁగూడ గౌరవపాత్రము కాలేదు. మనము పలుమారు వారికి మనపై దండెత్తివచ్చు నభిప్రాయ మున్నదనుట విని వారికి కొంచెము కోపము కూడ వచ్చియుండుట వింతకాదు. ఆఫ్ఘను అమీరుగారు విదేశీయసాహాయ్యము లేకయే తనరాజ్యమందు కట్టుబాట్లను చేయుటయు ఉన్న శక్తులను వినియోగ పఱచుకొనుటయు జరిపించుట వినినయెడల మనకు ఆఫ్ఘనువారు దండెత్తుట యనునభిప్రాయమే యుండకుండును. ఆయనకును ఆయనప్రభుత్వమునకును ఉన్న కాలము తనదేశమునందలి వ్యవహారములకొఱకే సరిపోఁగలదు. భారతదేశముపై దండెత్తి జయించుట యెట్లను విషయమునకు కాలముచాలదు. ఆఫ్ఘనిస్థానము దండెత్తివచ్చిన నిట్లు చేయుదమని నేనుచెప్పినయూహాచేత నే వారికింతకోపము వచ్చినయెడల అట్టివిషయము చర్చించుటకు నా కెంతకష్టముగ నుండవచ్చును? నేను మహమ్మదీయుడ నగుటచే నాభారతీయత్వమునకు హానిరాలేదు. అట్టిచో తమదేశ మెంతబలహీన మైన దైనను విదేశీయరాజుయొక్క ముట్టడికి లోనై సులభముగ కబళింపఁబడుననుకొనుట మనజాతి కెంత యవమానమో మీరే యూహింపుఁడు?

"నాల్గవవారు నన్నే కొట్టగలరు"

సోదరులారా! మనప్రస్తుతస్థితిని పోల్చుటకు సరిపోయిన యొక కథను చెప్పుచున్నందులకు క్షమింపుఁడు. ఆకథావక్త యెవ్వడో కాని నిశ్చయముగ మనకాలమునాఁటికి మిక్కిలి ప్రాచీనకాలమున వఱలినవాఁడు. ఏలన కోమటి పిటికివాఁడని చెప్పెను. నావైశ్యస్నేహితులు నన్ను మన్నింతురుగాక. ఈకాలమున వైశ్యులనుగూర్చి యట్లు చెప్పుటకు వీలులేదు. ఏలన ఇటీవలికాలమునందలి భారతీయనాయకులలో నత్యుత్తమధైర్యశాలియగు గాంధిమహాత్మునను ఆయనముఖ్యానుచరులలో నొకడై ఆయనకు ప్రియమైనవాఁడగు సేఠ్ జమ్నాలాలుబజాజీగారును వైశ్యులే. శ్రీబజాజిగారిని నేను "నావైశ్యస్నేహితు"డని పిలుచుచుందును. ఒక కాలమునందు నల్గురుబాటసారులు మార్గమధ్యమున కలసి నిర్భీతికొఱకై యందఱను కలసినడుతుమని నిర్ణయించుకొనిరి. ఒకనాఁడు సాయంకాలమున వారు బందిపోటుదొంగలచే పట్టుబడినవారు వారివద్దనున్న వస్తువులనన్నిటిని ఇండని బలవంత పెట్టిరి. అప్పుడు దొంగలుకూడ నల్గురే యని తెలిసికొనిరి. వారిలో నొకరాజపుత్రుఁడు తోడిపఠానులతో దొంగలలో నెల్ల బలవంతుని తాను కడతేర్పగలనని రహస్యముగ ననెను. పఠానుస్నేహితుఁడు ప్రత్యుత్తర మొసంగుచు తరువాతిబలవంతునితో పోరి గెలువఁగలనని చెప్పెను. మధ్యవయస్సుననున్న మూడవవాఁడు బ్రాహ్మణుఁడుగావున "మూడవవాని నేను క్రిందపడవేయగలనని చెప్పెను. అంతట నాల్గవవాడు నన్నే కొట్టగలడ''ని వాక్రుచ్చెను. అట్టిశక్తి తాను మొదటవలె నొక్కనితోగాక యిద్దఱితో పోట్లాడవలసివచ్చునని బ్రాహ్మణుఁడు వెనుదీయుటకు నిశ్చయించుకొనెను. పఠానుడుకూడ ముగ్గురతో పోరాడవలసియుండునని వెనుకకు తగ్గెను. రాజపుత్రుఁడుకూడ నలుగురతో పోలేనందున దొంగలకు లోబడెను. మిగిలిన ముగ్గురును ఒక్కొక్క డొక్కొక్కని గెలువగలరని యెంతధైర్యములోనుండెనో నాలవవాఁడు నాలవదొంగ నన్నుఁగొట్టగలడని అంతనమ్మకముతో నుండుటచే నింతమూఁడెను.

ధైర్యమును, నమ్మకమును నుండవలెను

సోదరులారా! ఇప్పుడు వైశ్యుఁడే మననాయకుఁ డగుటచే, యుద్ధము మొదలిడుటకు పూర్వమే యపజయ మొందెదమను నభిప్రాయమును వీడుటకు తగినసమయము రాలేదు. ఇటీవల నిద్దఱు వృద్ధులును నొకయువకుఁడు నగు అరబ్బులు జరూసలెములో నున్న బీర్ మహమ్మదీయ దేవాలయములను బాగుచేయుటకై ధనము సేకరించుటకు ప్రభుత్వముయొక్క యనుమతితో రాయబారముగ వచ్చియుండిరి. వీరు ముగ్గురును హిందూదేశముపై దండెత్తివచ్చుచున్న అరబ్బుసేనలోని ప్రథమభాగ మని తమ రహస్యవిలేఖరిచే తెలుపఁబడెనని యొక ఢిల్లీ వార్తాపత్రిక వ్రాసెను. ఇట్లు భయపెట్టుటచే, స్వరాజ్యమును సంపాదింపజాలము. ఇదియే మనకున్న కొంచెమునుకూడ కోల్పోవుటకు మార్గము. ఈవ్యవహారములు చూడ బైబిలునందలి, యూదులకు భగవంతుడిచ్చినశాపము జ్ఞప్తికి వచ్చుచున్నది.

తురుష్క సందేశము

ఇపుడు మహమ్మదీయులకు రెండువిధములైన కర్తవ్యములు కలవు. వారు భారతీయులేగాక వారు భారతదేశీయస్వాతంత్ర్య సంపాదనముకొఱకు పాటుపడుట వారికర్తవ్యము. భారతదేశ మొక్క హిందువులదే కాదు. అందువలన నట్లు జరుగుట యసంభవమైనను, నొకవేళ హిందువులు తత్సంపాదనమునకు వలసినత్యాగమును చేయుటకు వెనుదీసినను, మిగిలిన భారతీయులందఱు సాహాయ్యము లేకయే తామొక్కరే స్వరాజ్యమును సంపాదించెదమని చెప్పి పాటుపడుట వారికర్తవ్యమైయున్నది. వారుమహమ్మదీయులగుటచేఁగూడ వారు స్వరాజ్యసంపాదనముకొఱకై పాటుపడవలయును. పారీసునందును, స్విట్జరులండునందును, రోమునందును తురుష్కుల గొందఱను నేను గలసితిని. మహమ్మదీయు లక్షసంఖ్యాకులుగల సేనలను తమపై పోరాడుటకు పంపినను, వారి పరాజయము తరువాత వారికి సంధిసౌకర్యములు కలుగఁజేయుటకు రాయబారము నంపుట వారి కత్యాశ్చర్యమును గొల్పెను. తురుష్కులకత్తులకు గాని జర్మనులఫిరంగులకుగాని భయపడని భారతీయమహమ్మదీయులలో చాలమంది యుద్ధకందకము లను కత్తులబోనులలో

కారాగృహము లన్నను భయపడుదురని పరస్పరవైరుధ్యమును విప్పి చెప్పితిని. అదివిన్నంతనే నాతురుష్కస్నేహితు లట్లైన తమకు నానున్న నెలలు సంవత్సరము లుండ ధైర్యమున్నను, పోలీసువానికట్టియున్నను, దాస్యమును రాకుండజేయుటకు పూర్వము, వెంటనే యోడలో భారతదేశమునకు వెడలి స్వదేశదాస్యశృంఖలావిచ్ఛేదనము గావింపుమని నన్ను హెచ్చరించిరి. వా రిట్లనిరి:—

“టర్కీయందును, జలసంధియందును నింగ్లాండునుజయించితిమి. పాలస్తీనాలోను, మెసపొటేమియాలోను మాకమిక్కిలి యొత్తిడి కలుగఁజేయుచున్న మీభారతీయసేనలను మే మాపఁజాలకున్నాము. మీరు స్వతంత్రులై, ఖలీఫాసేనలతో పోరాడుటకు మహమ్మదీయులు లాగికొని పోఁబడుటకు వీలులేకున్నయెడల టర్కీయును ముసల్మాను మతమును క్షేమముగా నుండగలవు. మీస్వదేశమున స్వాతంత్ర్యమును సంపాదించుట మాకును మీకునుగూడ క్షేమకరము. మీహిందూసిక్కుసోదరులు తమకొక్కరికే స్వరాజ్య మవసరమనియు మీకొఱకై యవసరము కాదనియు తలంపకుందురుగాక! వారి నంతసంపూర్ణదాస్యమున నుంచుటకే మనలను బాధింపవలె నని ప్రయత్నించుచున్నది.”

ప్రాచ్యరాజ్యసమ్మేళనము

సోదరులారా! నాహిందూసోదరనాయకు లనేకులు ఇతర ప్రాచ్యరాజ్యములతో కొంతసంబంధము కలుగఁజేసికొనుటకు ప్రయత్నించుచున్నారని వినుటకు సంతసమగుచున్నది. వారిరాజకీయాభిప్రాయము ఉత్తుంగహిమాలయశిఖరములను గభీరసముద్ర వైశాల్యమును దాటి వెలికినడచినది. ప్రతిప్రాచ్యముయొక్క స్వాతంత్ర్యము స్వస్వాతంత్ర్యసంపాదనమునకు సాయముచేయగలదనియు వానినన్నిటిని సమ్మేళనము చేయవలయు ననియు నభిప్రాయపడుచున్నారు. అమృతసరములో గాంధిమహాత్ముఁడు ఖిలాఫతు సమస్యతో నేకీభవించినపుడు ఈయభిప్రాయమునకు పునాదివేసెను. హిందువు లిట్లు ప్రాచ్యరాజ్యసమ్మేళనముకొఱకు పాటుపడుచుండ మహమ్మదీయులు మహారాన్పూరులోని యల్లరులు స్మర్నాయందలి రంగములతో పోల్పవచ్చునని చెప్పెడి యొక పత్రికావిలేఖరియొక్క వాక్యముల గొని హిందువులతో సహకార మొనర్పకుండుట బహుచిత్రము! ఇంతకంటె హాస్యాస్పదమును, నసంభవమును, వేఱొకటి కానరాదు! ఈ రుష్కు లీపోలికను వినినయెడల మనలనుగూర్చి యెక్కువగ కృతజ్ఞతఁ బూనుదు రనుకొనుట పొరపాటు.

ముసల్మానుల యంత్యప్రశ్న

మహారాన్పూరులో హిందువులే యెక్కువబాధల ననుభవించిరి. కాని యీమహారాన్పూరు అల్లరులను సహాయనిరాకరణమును సహకారమునకు వచ్చు కారణముగఁగూడ చెప్పెదరు. వారి నొక ప్రశ్న యడుగుచున్నాను. “ఇట్టి యకారణమైన బాధలను బ్రిటిషు ప్రభుత్వముండఁగనే ముసల్మాను లనుభవింపలేదా?” ఇదియే నాప్రశ్న. అప్పుడు మండలపాలకుడు హిందువా, లేక యసహాయోద్యమమునందు పాల్గొనుచున్న మహమ్మదీయుఁడా? తుద కప్పటిన్యాయాధికారి ముసల్మానుడా కాడా? ఆయన సంఘదూరుడై తననాయకత్వమును గోల్పోయి విదేశీయప్రభుత్వముతో సహకార మొనర్పలేదా? ఇవి మూడును ప్రత్యేక ప్రశ్నలు కావు. అంతయు నొక్కటే ప్రశ్న. ప్రభుత్వమువారును వారికి సహాయముచేయువారును, మహారాన్పూరునందలి మహమ్మదీయుల సంరక్షింపఁజాలనపుడు, అట్టి సహకారము నింకను సార్వజనికముచేయ ప్రయత్నము లొనర్చిన నంతకంటె వారు సురక్షితముగ నుందురని పూచి యెక్కడ కలదు? ఇదియే ప్రశ్న! నే నంత యాగిన నీప్రశ్నమునకు ప్రత్యుత్తరము రాదని నాకు నమ్మకము కలదు.

అవి యట్లుండ, ముసల్మానుల పవిత్రక్షేత్రములు మహమ్మదీయేతరుల పాలనముననే యున్నవి. తప్పక నైదు మాఱులు భగవద్ధ్యానము నొనరించు ప్రతిమహమ్మదీయుఁడును పవిత్రమైన (కాబా) మెక్కానగరమువైపునకు తిరుగుచున్నాఁడు. నేను బీజపూరు చెఱసాలలోనున్నకాలము నాహృదయమున కొకవిషయము తట్టి యొక్క ప్రశ్నమును పద్యమున వ్రాసితిని. దానికింక నెవ్వరును ప్రత్యుత్తర మిచ్చియుండలేదు.

“మనము ప్రతిదినమును ధ్యానించుటకే కాబావైపునకు తిరుగుచున్నాము. అట్టి కాబానగరము శత్రుహస్తమైనందుల కాయనకు మన మేమని ప్రత్యుత్తరము నొసంగగలము?”

యుద్ధానంతర సదృశ్యములు

సోదరులారా! హిందూమహమ్మదీయసమస్యనుగూర్చి నే నెంత చెప్పఁగలనో యంతయును చెప్పితిని. ఇంతవిపులమైన చర్చచేతను మనలో మనకు పరస్పరసహకారముయొక్కయు విదేశీయప్రభుత్వములసహాయముయొక్కయు నావశ్యకతనుగూర్చి నేను వారిహృదయముల నమ్మింపలేకపోయినయెడల నేనే యోడిపోయినట్లొప్పుకొనవలసియున్నది. ఒక్కవిషయము మాత్రము నిశ్చయము. ఇప్పు డింతకాలస్యమున హిందువులనుండి మహమ్మదీయులుగాని మహమ్మదీయులనుండి హిందువులుగాని తప్పించుకొనఁజాలరు.

హిందువు లెవ్వరైన నట్టియుద్దేశము గలవారున్న నట్టితరుణము, 1200 సంవత్సరములక్రిందట సింధుదేశమున మహమ్మద్ ఖాసీ మడుగిడినదే వెడలిపోయినదని నమ్మవలెను. అప్పుడు ముసల్మాను లల్పసంఖ్యాకులు. ఇప్పుడున్నవో యేడుకోట్లవఱకు వారిజనసంఖ్య వృద్ధియైనది. ఒకవేళ ముసల్మానులకుకూడ నట్టియభిప్రాయమే యున్నయెడల వారికిగూడ తరుణము పోయినది. ఆసేతుహిమాచలము వారేకచ్ఛత్రముగా నేలినప్పుడొక్క హిందువైన లేకుండ నాశనము చేయవలసియుండును. ఒకపారశీకసామెత చెప్పినట్లు యుద్ధానంతరము మరల పోట్లాడుకొనవలసివచ్చిన నెవరిచెంపలు వారు కొట్టుకొనవలసియున్నది. ఒకరినొకరు నశింపజేయ లేనప్పుడు ఒకరి కొకరు సహాయముచేసి వైమనస్యములను పరిష్కరించుకొనుటయే ముఖ్యావసరము. కావున మహమ్మదీయులు స్వరాజ్యసంపాదనము స్వార్థముకొఱకు మాత్రమే కాక

The Volunteers of the Cocanada Congress



దేశీయమహాసభాస్వచ్ఛంద సేవకులు, కాకినాడ

Srimati Kasturibai Gandhi Addressing the Ladies' Conference, Cocanada



శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారి యుపన్యాసము, కాకినాడ

The Khilafat Pandal, Cocanada



ఖిలాఫతు మహాసభా మంటపము, కాకినాడ

The Khaddar Pandal of the 38th Indian National Congress, Cocanada



౩౮-వ జాతీయమహాసభ - ఖద్దరుపందిరము, కాకినాడ

శ్రుతివిరోధమునకని హిందువులకనుమానము పోగొట్టవలయును. హిందువులుతమ యధికసంఖ్యాకత్వమును మహమ్మదీయుల దాస్యమునకొఱకుపయోగించుట లేదని వ్యక్తీకరింపవలయును. ప్రత్యేకముగ నన్నడిగిన, ప్రస్తుత దాస్యమును వీడి విదేశీయుడుగాక హిందువు ఖామందుగాగల దాస్యము నొప్పుకొనుటకు సంసిద్ధుడనై యున్నాను. ఏలయన నిట్టిమార్పువలన 25 కోట్ల నాదేశీయులదాస్యమునైన నడ్డగించినవాడ నగుదును. వారు కూడ దాస్యముననున్నా రనిన, పాశ్చాత్యసామ్రాజ్యము మనపై నవిచ్ఛిన్నముగ పారుచున్నదనియే కదా యర్థము! 1916 వ సంవత్సరమున మననాయకాగ్రేసరుడైన కీ॥ శే॥ బాలగంగాధరతిలకుగారితో మహమ్మదీయులకు సౌకర్యము లెక్కువగ నొసంగుచున్నారని తెల్పినపుడు ఆయన “మన మెన్నటికి వారి కెక్కువ యీయజాలమని” చెప్పినవాక్యముల నెంతయర్థమును దూరదృష్టియు గలదు! హిందువులు నైక్యమును తలపెట్టకుండగనే హిందూమహమ్మదీయమైత్రిని చెప్పుట దౌర్బల్యసూచకమని నాతో చెప్పు ప్రతివానికిని “హిందువులతో వ్యవహరించునపుడు దౌర్జన్యమనునదియే లే”దని నేను ప్రత్యుత్తరమియ్యవలసియున్నది. దుర్బలులే యితరులకు దుర్బలులుగ కనబడుటకు భయపడుచుందురని నమ్మవలసియున్నది. ఏసమస్యను సంపూర్ణముగ పరిష్కరింపనిమన మేమియును చేయజాలమో యట్టివిషయము మాటలతో విరమించుచున్నాను.

కౌన్సిలు ప్రవేశము

ఢిల్లీలో ప్రత్యేకకాంగ్రెసుసభ శాసనసభాప్రవేశమును పరిష్కరించుటకై సమావేశమైనను, అచట చర్చింపవలసినప్రధానవిషయము హిందూమహమ్మదీయైక్యతయే యై యుండెను. నేనిప్పుడు విశేషభాగము హిందూమహమ్మదీయైక్యతనుగూర్చియే చెప్పితిని. కారణమేమనగ:—అది ప్రధానమైనవిషయ మగుటయేగాక రెండవదియగు శాసనసభాసమస్య మన అదృష్టమువల్ల నిప్పు డంతరించినది. ఢిల్లీలో నాప్రార్థనమీద కాంగ్రెసుసభ శాసనసభలపై ఆంక్షను తీసివేసి, మతసంబంధమైనట్టిగాని మనస్సాక్షిసంబంధమైనట్టిగాని అభ్యంతరములు వారులేని అప్పుడు జరిగినయెన్నికలలో వోట్లియ్యవచ్చుననియు, శాసనసభలకు నిలువవచ్చుననియు అనుజ్ఞ నొసంగినది. మఱియు మూడుసంవత్సరముల క్రింద అంతజయప్రదముగ జరిగిన శాసనసభాబహిష్కారప్రచారమును నిలిపివేయవలసినదని కూడ ఢిల్లీ కాంగ్రెసు చెప్పినది. ఎన్నికలు పూర్తియైనవి. సంవత్సరకాలమునకు పైగా మనపని నంతను పాడుబెట్టి మనలో సహనమును పోగొట్టి నానాభ్రష్టము చేసిన యీసమస్యను తిరిగి రేపుటవల్ల ప్రయోజనమేమియు నుండదని నాబుద్ధికి తోచుచున్నది. త్రివిధబహిష్కారమునుగూర్చి నాకెక్కువ పట్టుదల యున్నది. వానినిగూర్చి నేను ఢిల్లీవిషయనిర్ధారణసభలో తీవ్రముగ—మాస్వరాజ్య పార్టీ స్నేహితులు చెప్పినట్లు అతితీవ్రముగ కూడ—మాట్లాడితిని. నాకిప్పటికిని ఆయభిప్రాయములే యున్నవి. అవసరమని నాకుతోచినచో, నిప్పుడుకూడ నేనంతతీవ్రముగనే మాటాడుదును. దేశాభ్యుదయమునకును కాంగ్రెసుయొక్క పురోగమనమునకు నిది తోడ్పడునని నాకుతోచినచో, నేను తిరిగి అంతతీవ్రముగనే యీరోజు నకూడమాటాడుటకు సిద్ధముగనున్నాను. కాని యిప్పు డట్టియవసరమున్నట్లు నాకు నచ్చలేదు. స్వరాజ్య పార్టీవారి యభిప్రాయములును నాకునచ్చలేదు. అదిగాక ఏమాత్రము దేశాభిమానముగల భారతీయుడైనను దేశీయమహాసభనుండి చీలిపోవునట్లు చేయగల యేఒక్కమాటయు నానోటినుండి జాఱగూడదని నేనునిశ్చయము చేసికొంటిని. వేయేల! కీర్తిశేషులగు మార్లే గారు చెప్పినమాటలను నేనేయిప్పుడు చెప్పుచున్నాను:—“మితవాదులను దరికి చేరదీయుము.” భారతీయులకు తాను చేయగల న్యాయమునే తనదేశీయులుకూడ చేయవలసినదని హెచ్చరించుటలో ధైర్యమును చాకచక్యమును చూపినవాడు మార్లేప్రభువు. మొన్న తటస్థించిన వీరిమరణముచే ప్రపంచ మిట్టివానినొకని గోల్పోయెను.

మితవాదులు; సామ్రాజ్యసభ

క్రిందటి యెన్నికలవిషయమై నేను సాక్షికదృష్టి వహింపను. వోటు అధికారము బహుసంకుచితముగ నుండుటచే, జాతియొక్క నిర్ణయ మీయెన్నికలవలన సిద్ధింపజాలదు. కాని అన్నిటికంటె నెక్కువ నిశ్చయముగ తేలినవిషయమేదైన నున్నచో అది ఒక్కటే గలదు; ఏమనగ:—భారతవర్ష మిక నెన్నడును తనపరిపాలకులతో సహకార మొనర్పదు. సహకార మొనర్చుటకు తిరస్కరించుచున్నది. మనము మొన్న నాలుగుసంవత్సరములక్రింద నేయభిప్రాయములలో నుంటిమో, యిప్పుడట్టి యభిప్రాయములలో నున్న కొందఱు దేశీయులకు గల భ్రమ వీడుటకై యీమధ్య ననేకసందర్భములు తోడ్పడెను. ఖండాంతరములందలి భారతీయుల స్థితినిగూర్చి సామ్రాజ్యసభలో జరిగిన చర్చలు లోకమందంతటను బాహాటముగ బ్రచురింపబడినవి. ఇవన్నియు విన్నతరువాతకూడ, ఈయల్పమైనయెరకై యాశించుచేప బుద్ధిహీనమైన చేపయై యుండవలెను. లక్షా అఱువదివేలమంది భారతీయులున్న దక్షిణాఫ్రికా బిర్రబిగిసియున్నది. కెనియా మొదలగు “క్రౌను” కాలనీల విషయములోనే యేమి చేయుటకు చేతగాక స్వతంత్రరాజ్యముల అంతరంగిక విషయములలో మేమేమిచేయుటకు మాకు మొగతనము లేదని స్పష్టముగ ఒప్పుకొనక యేదోతుచ్ఛమగు తీర్మానము నొకదానినిచేసికొన్న సామ్రాజ్యప్రభుత్వమువారు తమ తీర్మానము నిప్పుడు రద్దుపరచుకొందు రను ఆశలేదు. తన తుచ్ఛతీర్మానమును రద్దుచేసికొనుటకు చేతగాక “మరల మీసంగతి యింకొకసారి వినెద”మని చెప్పినది. ఇక తక్కిన వలసరాజ్యములు “సానుభూతిని” చూపుచున్నవట! “సానుభూతి”కేమి తక్కువ! దానికి దమ్మిడియైనను ఖర్చులేదు. అయినను అది చూడబోయి నను “కొమగటామారు” ఓడకు సంబంధించిన 1100 భారతీయుల విషయములో ఆ “సానుభూతి” కూడ సున్నదైనది. నూఱుమందిమాత్రముకూడ లేని కెనడాలో కొంచెము బాగుగనున్నది. డాక్టరుసప్రూగారు మనభారతీయులవిషయమై సామ్రాజ్యసభలోచేసిన ఉద్రేకపూరితమగు సేవకు నేను సంపూర్ణమైన విలువనిచ్చుచున్నాను. వారు పొందిన జయము సంపూర్ణమైనదే. కాని మొదటినుండియు వారిసమ్యస్థానము బహు తక్కువగ నుండెను. కావున వారుపొందినజయము మాకు—వారికివలె ఆతాకుతుతగలనిమాకు—వేడిపుట్టింపలేదు. మా కిది చల్లగనే—చప్పగనే—కన్పట్టెను.

ఈసందర్భమున నాకొకకథ జ్ఞాపకము వచ్చుచున్నది. నాస్నేహితుడొకడు చాలధనమువచ్చు ఉద్యోగమునువదలివేసి బి.ఏ ప్యాసైన మహమ్మదీయు డెవఁడును ఇదివఱకు చేయని విధముగ క్రొత్తత్రోవ ద్రొక్కి బొంబాయిలో కమిషన్ యేజెంటుపనిపట్టుకొనెను. అతఁడు నాకొకరోజున కనిపించి బహుఉల్లాసముతో నావద్దకువచ్చి తనకాదినమున నూటికి నూఱురూపాయలు లాభమువచ్చినదని చెప్పెను కాని కొంచెము నేను వివరముల నడిగితిని. అతఁడాదినమున డజను జపాను పేపరుకట్టలనమ్మెనట. తనకువచ్చిన నూటికి నూరులాభము తనఆఫీసు అద్దెకు సరిపోదట! అనేక సంవత్సరములు కొట్టుకొనఁగ కొట్టుకొనఁగ తుదకు 1921 లో ఖండాంతరముల భారతీయులకు సమానస్థానము నొసంగుట వాంఛనీయమను భావము నంగీకరించుచు సామ్రాజ్యనాటకప్రదర్శనముల నన్నిటిని నడపించుఅధికారియైన స్మట్సు సేనాని అసలు ప్రధానపాత్ర లేకుండ ఈ నాటకమును ఆడించెను. అట్లయ్యును తనకువచ్చిన నూటికి నూఱులాభమును చూచుకొని మురియవలసినదని మనభారతదేశము నడుగుచున్నారు. పోనీ అది చూడబోయినను ఆలాభము మనకింకను చేతికిరాలేదు. రెండుసంవత్సరములైన తరువాత మరల దానికొఱకై సామ్రాజ్యసభలో పోరాడవలసివచ్చెను. ఈ బేరముయొక్క స్వభావమునుగూర్చి అనుమానములు పుట్టెను. సొమ్ము ఇచ్చివేయుట అవసరమా లేక వాంఛనీయమా యను అనుమానము పుట్టెను. ఈ సందర్భమందు అసలు బేరమునే రద్దుచేయవలసినదని స్మట్సుసేనాని కోరెను. ఈయేజెంట్లిద్దఱిలో సమాధానము కుదరలేదు. స్మట్సుసేనాని భారతదేశమునకు ఆంతరంగిక స్నేహితుడను క్రొత్తవిశేషము నొకదానిని యీయిద్దఱి యేజంట్లలో నొకఆయన కనిపట్టెను. ఈయన కనుగొన్న క్రొత్తవిషయము కొలంబసు కనుగొన్న క్రొత్తవింతకంటె నెక్కువగ నున్నది. ఈ యేజంట్లకు ఇట్లు సమాధానము కుదురకపోయినను, భారతవర్షమునకు మరల అదృష్టము తోడయ్యెను. మనకు మరల నూటికి నూఱులాభములు వచ్చెను. ఈలాభము మనచేతికి ఇప్పటిలో వచ్చు ఆశ యేమైన నున్నదేమో స్వయముగ కనుగొని వచ్చుటకై ప్రతిభాగస్వామివద్దకు వెళ్లుట కొక "ఓడసంఘము" బయలుదేఱును. ఇది మన కిప్పుడు వచ్చినలాభము. డాక్టరు సప్రూగారి ట్రావెలింగు యేజంట్లలో కొందఱు నిరుద్యోగపు పెద్దలు ఉన్నారు. వారికి "జాన్ బుల్, సన్సు అండు కో"వారి భాగస్వాములతో ప్రత్యక్షముగ వ్యవహారము జరుపుకొను గొప్ప గౌరవము లభింపఁగలదు.

వచ్చినలాభము నేనేమోతగ్గించి చెప్పుచున్నాననే అనుమానము లేకుండ, "ఇండియా, అండ్ కామన్వెల్తు" అను సంపాదకీయ వ్యాసముయొక్క తుదిభాగమందు టైమ్సుపత్రిక బహుశ్రమపడి తేల్చిన సారాంశము నిట వివరించుచున్నాను: "బ్రిటిషు గవర్నమెంటుయొక్కయు, ఖండాంతరములందలి అధినివేశరాజ్యములయొక్కయు, ప్రతినిధులు చూపిన సానుభూతియు, సుహృద్భావమును, సమష్టిసామ్రాజ్యమందు భారతదేశమునకు గల భాగమునుగూర్చి వారు త్రికరణశుద్ధిగఁజూపిన మెప్పును—ఇవన్నియు ఒకయెత్తు. తదితరభాగస్వాములతో భారతదేశము స్వయముగ రాయబారములు నడుపుకొనుహక్కు ప్రత్యక్షముగ నంగీకారమగుట యింకొకయెత్తు, రెండవదానికంటె మొదటిది తీసిపోదు. నిజమే, డాక్టరు సప్రూగారును, వారిరాచతోడును కలిసి భారతవర్షమునకు "తదితరభాగస్వాములతో స్వయముగ రాయభారము నడుపుకొను హక్కుయొక్క ప్రత్యక్షాంగీకారమును" సంపాదించుకొని వచ్చినమాట వాస్తవమే. కాని యీబేరము ఎప్పుడు ముగియును? సొమ్ము మనచేతిలోనికి యెప్పుడు వచ్చును? అది యెంత మొత్తముండును?

చక్కఁగ సకాలములందు సామ్రాజ్యసభలు ఒకదానివెంట మఱియొకటి తప్పక జరుగుచునేయుండును; సందేహము లేదు. ఒక్కొక్కసభయందు భారతదేశపు పరాధీనదశ అంతకంత కెక్కువగ లోకమునకు ప్రకటితమగుచునే యుండును. కాని సామ్రాజ్యాధికారపు పొరలు భూగర్భమందలిమట్టిపొరలవలె దట్టముగ మననెత్తిమీఁద అంతులేకుండ నానాఁటికి పెరిగిపోవుచున్నప్పుడు మానవస్వభావము ఎంతకాలము ఓరిమితో ఆశపెట్టుకొనియుండగలదు? సామ్రాజ్యమందు మనము పొందుచున్న చీమనడకయభివృద్ధిచూచి యెంతమితవాదియైనను సంతృప్తిఁ జెందఁజాలఁడు. మనకు కనీసపు న్యాయమును గలుగఁజేయుటకై యింగ్లండునకు అంతులేని గడువు నియ్యగల ఉదారుఁడు "లిబరల్సు"(ఉదారులము)అని చెప్పుకొనువారిలో గూడ లేరు. అందులో ముఖ్యముగ తప్పుడు విద్యాపద్ధతివల్ల మనదేశములోని పుంస్త్వము, పౌరుషము నానాఁటికి క్షీణించిపోవుచున్నదనువిషయము వారికి ప్రతిదినము ప్రత్యక్షముగ గోచరించుచున్నప్పుడు—గోచరించితీరవలసియున్నప్పుడు—ఎవ రింక ఓపికపట్టఁగలరు?

మనకు వీడినంత సంపూర్తి మనమితవాదులకు గూడ భ్రమ వీడినప్పుడుకూడ మనము పరిష్కరింపవలసిన విషయ మింకొకటి యుండియే యున్నది. అప్పుడు "వీరెంతవఱకుపోవుటకు సిద్ధముగనున్నారు!" సహాయనిరాకరణతత్త్వము మొదటినుండియు "అత్యధికసంఖ్యాకుల అత్యల్పత్యాగము"నే కోరెను. గాంధియుగానంతరము "అత్యల్పత్యాగ"మనఁబడినది తత్పూర్వయుగమందు సాధారణముగ "అత్యధికత్యాగ"మనఁబడినదానికంటె చాల ఎక్కువయై యుండవచ్చును. కాని పరిమితత్యాగతత్త్వమువలన స్వరాజ్యము రానూరాదు; వచ్చినను నిలవనూ నిలువదు. డాక్టరు సప్రూగారిపద్ధతి బాగున్నదనియే యనుకొందము; కాని దాని ననుష్ఠించుటకు దానిలో నేమున్నది? కేవలము తీర్మానములు, పిటీషనలు, ఖండనలు మిక్కిలియెక్కువగ చేసినచో ఆఖరుకు ఒక దినపు హరతాళము! ఇంతేనా! అంతయు నింతేయైనచో యీవెఱ్ఱిరాజకీయమును కట్టిపెట్టిపోదము. ఎవరిపూర్వజులు "రన్నిమీడ్" రణరంగమందు స్వాతంత్ర్యమును సంపాదించిరో, యెవరిపూర్వజులు "బాస్టిలీ" కోటను నేలమట్టము చేసి స్వాతంత్ర్యమును సంపాదించిరో అట్టివారికి రాజకీయముతో చెర్లాటలాడుటకు చెల్లిన చెల్లుగాక! కాని మనమన్ననో యింకను స్వాతంత్ర్యపట్టాను (మ్యాగ్నకార్టాను) సంపాదించుకొనలేదు; "హక్కులబిల్లు"ను సంపాదించుకొనలేదు; కావున రాజకీయముతో—పాశ్చాత్యదేశస్థులవలె—మనమిప్పుడు చెర్లాటములాడుటకు నింకను వీలులేదు. మనముచాలకాలము "పీనల్ కోడ్డు"ను మించిపోకుండ

యోచించెడివారము "డైసీ" మొదలగు రాజ్యాంగవేత్తల గ్రంథములందలి విషయములను గూర్చి మాటలాడినచో మనము చాలపైకి వచ్చితిమని మన మిప్పుడు తలంచుచున్నాము. కాని మనభావము లీమెట్ల నన్నిటిని దాఁటిపోయి వీనికతీతమగు చారిత్రాంశములను గమనింపవలసి యున్నదనువిషయము మఱచితిమి. మితవాదులు చాల తెలివిగలవారని నేనుఒప్పుకొందును; కాని తెలివిమాత్రము చాలదు; దానికి వెనుక శక్తి యుండవలెను. ఇదే ప్రధానమైనది. పరప్రభుత్వమునుండి తనదేశమునకు స్వాతంత్ర్యమును సంపాదించిన ప్రతిమానవుడును అపరిమితమగు బాధ్యతను వహింపవలసియుండెనని ప్రపంచచరిత్ర చాటుచున్నది. అట్లే తానుకూడ తనదేశ విముక్తికై అపరిమితమగు బాధ్యతను వహింపవలసి యుండు నని ప్రతిమితవాదియు గట్టిగ గ్రహించినచో చాలును. అంతయు సరియగును. అతనికి కాంగ్రెసుమహాసభయే తగినస్థానమగును. వెనుకటియలవాటువల్ల అతడు మొట్టమొదట నెమ్మదిగ నడచునుగాక. స్వరాజ్యపార్టి నాయకులు తా మెంతదూరమైనను పోవుటకు సిద్ధముగ నున్నా మని చెప్పుటచేతనే నేను వారిని కాంగ్రెసులోనుండి తఱిమివేయుటకు నిష్టపడలేదు.

బార్డోలీ, స్వరాజ్యపార్టీ

స్వరాజ్యపార్టీలో చాలమంది యీరోజువఱకు తామిదివఱకు కష్టపడి సంపాదించుకొన్న పాశ్చాత్యమనస్తత్వమును వదలకుండ నిలుపుకొన్నమాట వాస్తవమే. అందుచేత వారు పార్లమెంటరీచర్చలకును వాదప్రతివాదములకును తఱుచుగడంగుచుందురు స్వసంరక్షణార్థమునైతము దౌర్జన్యమును ప్రయోగింపుదమను భావమునే మనఃపూర్తిగ వదలివేసిన వీరు తమనోటికి చప్పగనున్న బార్డోలీ విధానమును కొంచెము రుచికరముగ చేసికొనుటకై వాగ్యుద్ధ మను మసాలా కావలెనని కోరుచున్నారు. మనభారతీయులయొక్క జీవితవిధానమందు సంపూర్ణమగు గొప్ప మార్పును చేయుటయేగాక, ఆర్థికదాస్యమునుండి మనలను తప్పించి అసంఖ్యాకములగు మేళ్లను చేకూర్చ సమర్థమైన రాటముయొక్క ప్రభావమును వారిలో చాలమంది పూర్తిగ గ్రహింపలేదు. గాంధిమహాత్ముడు దేశమును స్వరాజ్యద్వారమువద్దకు తీసికొనివచ్చి ఆకస్మికముగ నిలిపివేసిన తోడనే దేశమందు జనించిన నిరుత్సాహముయొక్క మూర్తీభావమే యీస్వరాజ్యపార్టీయై యున్నది. స్వరాజ్యద్వారముచెంతకు చేరిన తరువాత, సమష్టిశాసనోల్లంఘనముద్వారా ఆతలుపును పగులగొట్టి లోనికిపోవుట వివేకము గాదని మహాత్ముడు ప్రకటించెను. మఱియు శత్రువుమీదికి కవ్వించుచు పోవుపద్ధతిని నీకమానివైచి మన కాపుదల మీద మనముండవలెననియు మహాత్ముడప్పుడు ప్రకటించెను. ఇదంతయు ప్రజాసమూహముల నిజతత్త్వ మెఱుంగనివారికి ఓటమిగఁ దోఁచెను. అందుచే నిరుత్సాహము గలిగెను. ఆనిరుత్సాహముయొక్క స్వరూపమే యీస్వరాజ్యపార్టీ. కరాచీజైలునుండి బీజపూరుజైలునకు పోవుమధ్యత్రోవలో బార్డోలీలో నేను మహాత్మునితో చెప్పినట్లు అతఁడొనర్చినమార్పు తనబలమునే సూచించును గాని, బలహీనతను సూచింపదు. ఆయన యింకొక కొద్దిరోజులు బయటనుండినచో, ఈ యుద్యమస్వరూపమునంతను పూర్తిగ మార్చివేసెడివాఁడు. బార్డోలీయొక్క మొదటి నిరుత్సాహపు దెబ్బనుండి ప్రజలు తెప్పిరిల్లక పూర్వమే ఆయన జైలునకు పంపఁబడెను. ఆయనను ప్రేమించువారు కోట్లకొలఁది ప్రజలున్నను ఆయనయెడబాటుచేకలిగినబాధ ప్రతివారికినున్నను, బార్డోలీ కార్యక్రమమునకు ప్రాణముపోయగలవారెవరును లేకపోయిరి. మఱియు మహాత్ముని దుష్టునిగ భావించి చెఱసాలలో నుంచుటవలన ప్రభుత్వమువారు ప్రజలచేతులలో పెట్టిన ఆయుధమును పూర్తిగ వినియోగింపగలవారును దొరకలేదు. చౌరాచౌరీయుదంతమైనపిమ్మట దౌర్జన్యరహితమైన సమష్టిశాసనోల్లంఘనము సాధ్యము కాదని నిరుత్సాహవాక్యముల జెప్పినవారిమాటలను వినుటలో మహాత్ముడు సరియైనపనిచేసెనో లేదో నేనిప్పుడు చెప్పజాలను. కాని గాంధిమహాత్ముని చెఱసాలలో వేసిన తత్క్షణమే దౌర్జన్యరహితమైన శాసనోల్లంఘనము సాధ్యమయ్యెడిదని నాదృఢవిశ్వాసము (నేనే యున్నట్లయిన) నేనప్పుడు నానాయకుని మాటనైన తిరస్కరించి గవర్నమెంటు నాచేతి కందిచ్చినయవకాశము (ఆయుధము) నాధారము చేసికొని గవర్నమెంటుతో పోరాడి యుందును. వైద్యునకు జబ్బుగనున్నప్పుడు మా అన్నగారు చెప్పినట్లు— ఆవైద్యునేమందువేసికొననియ్యరు మహాత్మాగాంధిని చెఱసాలలో ఒడవేసినప్పుడు (బొంబయిగవర్నరు చెప్పినట్లు బ్రతికియుండగనే పూడ్చినప్పుడు)మన మాతని దౌర్జన్యరహితతత్త్వమును మన్నించిన చాలియుండెడిది. శాసనోల్లంఘనమునుకూడ నిలిపివేయవలసిన దని ఆయన చెప్పిన మాటను పాటింపనవసరముండదు. మన మిట్లు చేసియున్నచో అసలు స్వరాజ్య పార్టి పుట్టియుండక పోయెడిదేమో!

కాంగ్రెసునకును, స్వరాజ్యపార్టీకిని నికముందుండఁబోవు సంబంధము

స్వరాజ్యపార్టీయొక్క యుత్పత్తినిగూర్చి మన కెట్టియభిప్రాయములున్నను అట్టిపార్టీయొకటి యున్నదనువిషయమును మఱచిపోవుటకు వీలులేదు. ప్రారంభదశలో అది కొద్దిగనే యుండెను. కాని, "శాసనోల్లంఘనకమిటీ"వారి సంచారమువల్ల ప్రజలయొక్క దృష్టినిర్మాణవిధానమునుండి మరలి, మనయువకులలో యుత్సాహవంతు లగువారిని చాలమందిని శాసనసభాప్రవేశవాదులలోనికి దింపెను. ఈ కమిటీ పర్యటనమువలన మనలో అత్యుత్తములగువారియొక్క కాలమును దృష్టియు శక్తియు దానిక్రింద ఖర్చుపడెను నిర్మాణకార్యక్రమము చక్కఁగ కొనసాగుచు, యువకులందఱును తమ కాలమునంతను దాని కొఱకే వినియోగించి యున్నయెడల యీశాసనసభాప్రవేశవాదులస్థితి యెట్లుండెడిదో మన మిప్పు డూహించుట నిష్ప్రయోజనము; అట్లూహించుట భావికర్తవ్యనిర్ణయమున కేమైన తోడ్పడవచ్చును. అదిగాక, శాసనసభా బహిష్కార ప్రచారమును నిలిపివేయుచు ఢిల్లీలో చేసిన తీర్మానమే గయలో చేసియున్నట్లైన, మా స్వరాజ్య పార్టీవా రింక నెంతయెక్కువగ ఎన్నికలలో జయమొందెడివారో యూహించిచూడుఁడని యిటు నాస్వరాజ్యపార్టీ స్నేహితులు నన్ను హెచ్చరించుచున్నారు.

దానికి నేను చెప్పుసమాధాన మొకటి యున్నది. అది నాయొక్క అహంభావముమీఁద నాధారపడియున్నది. నేనే గనుక గయలోనుండి అంతవివేక మని చెప్పుటకు వీలులేని పద్ధతిని తమరు అనుసరింపవద్దని వారిని బతిమాలుకొని యున్నచో, అసలు స్వరాజ్య పార్టీ యనునది పుట్టియుండెడిదేమో యూహింపుఁడని నేను వారి నడుగుచున్నాను. కాని, ఇవన్నియు నిప్పుడు వట్టిగాలిలోని యూహాలు. స్వరాజ్య పార్టీ యనునది యీరోజున నున్నది. ఆపార్టీ యందు నానారకములగు తత్త్వములున్నను, అది యీరోజున సంఖ్యయందు బలముగనే యున్నది; అది తన నాయకాగ్రణియొక్క సుగుణసంపత్తియందుగూడ మొదటి నుండియు బలముగనే యున్నది. అదిగాక, అన్నిటికంటె నింకొక్క విశేషమేమనఁగ:—అది తనస్వీయమైన మతనైతికబాధ్యతమీఁద శాసన సభలకు పోవచ్చునని డిల్లీతీర్మానము అనుజ్ఞనిచ్చెను. అది ఎన్నికలకు వెళ్లినది. తనకు ప్రతిపక్షమందున్న యపారశక్తులనుబట్టియు, తనశక్తులను కూడదీసికొనుటకు తనకున్న బహుకొద్ది కాలమునుబట్టియు, తన పార్టీలోనున్న యత్యుత్తము లగువారు ఎక్కువకాలము శిక్ష ననుభవించుటచే ఎన్నికలకు నిలుచుటకు వీలుకలుగకపోయినందున గలిగిన యిబ్బందినిబట్టియు— చూచినచో స్వరాజ్యపార్టీ యెన్నికలలో చాల జయము పొందెననియే చెప్పవచ్చును. అది గాక, వోటర్లజాబితాలు బహులోపభూయిష్టముగ నుండెను. ఏలయనఁగ, మూడుసంవత్సరముల క్రింద మితవాదులుతప్ప తక్కినవా రెవరును వాని మొగమే చూడలేదు. మొన్న స్వరాజ్యపార్టీలో చేరినవారుకూడ ఆఖరువఱకు స్వరాజ్య పార్టీలో చేరుదమా వద్దా యనియు, ఎన్నికలకు నిలుతమా వద్దా యనియు డోలాయమానమానసులరై యుండిరి. వోటర్లలో చాల మంది తమకు వోట్లిమ్మని యడిగిన వ్యక్తులకు వోట్లనియ్యక కాంగ్రెసునకేయిచ్చిరి. అది గాక యింకొకరహస్యము, ఎవరితోను చెప్పవద్దు సుమండీ గాంధిమహాత్మునకే వోట్లనిచ్చిరి! ఈసంగతి విన్నప్పుడు మనస్నేహితులలో చాలమందికి గాఢమైన విచారము కలుగవచ్చును. గాంధిమహాత్మునినామము నట్లు దుర్వినియోగము చేయుట పాప మని తలంచువారును గలరు.

అట్టివారియందు నాకు చాల సానుభూతిగలదు. అట్టిరాజకీయ పద్ధతులకు నేను సమ్మతింపను. కాని ఆప్రకారముగ ప్రజలు వోట్లిచ్చి పంపిన అభ్యర్థులు తత్ప్రతికక్షులకంటె మహాత్మునకు బహుదగ్గఱలో నున్నారను విషయముమాత్రము మనము జ్ఞాపకముంచుకొనవలెను. అది గాక యీఅభ్యర్థులలోనే మహాత్మునివెక్కిరించువారుకూడ గలరు. నవనాగరికతాభివృద్ధి నొందుచున్న యీరోజులలో స్త్రీలుకూడ దూరముగ పాఱవేసిన పనికిమాలిన రాటమును తీసికొనివచ్చి అదే మోక్ష మిచ్చునని నమ్మకొను యీ వెఱ్ఱి యలౌకికమహాత్ముని చూచి పరిహసించువారుకూడఁ గలరు. అధికారధూర్వహులతోడను యుద్ధకాలమందు అమెరికనులంతవారికే పంగనామములు పెట్టిన రీడింగువంటి వైస్రాయి తోడను వ్యవహరింపవలసియుండఁగ ఇట్టితప్పులను అవకతవకలను చేయు యీఘాంధసుడు తమ కెక్కడ దొరకెరా యనుకొనువారుకూడ గలరు. తమ ఎన్నికలలో మహాత్మునియొక్క నామమాహాత్మ్యము వీరికి స్వానుభవగోచరమై యుండును. తమ కెంతటితెలివితేట లున్నను మహాత్మునియనుచరులగు ప్రజాసామాన్య మిచ్చు సాహాయ్యముమీఁద నే శాసనసభయందు తనయొక్క బలాబలములు నిలిచియున్న వని వారికి గోచరించియుండును. ఎన్నికలలో వీరికి గలిగిన యీ స్వానుభవము చాల విలువదైనది. స్వరాజ్యపార్టీ నాయకులు తాము జయమొందిన సందర్భమందు మే మనుకొన్నరీతిగనే వారు చూపినఁ సుహృద్భావము, నిగ్రహము, ఔదార్యము నిజముగ ప్రశంసాపాత్రములు. ఇవి కాంగ్రెసున కెంతయు నమూల్యములగు ధనములు. వారిస్కీమునందు వారి కున్నంత నమ్మకము మనకు లేనిమాట వాస్తవమే. నిర్మాణ కార్యక్రమము గాక శాసనసభలే స్వరాజ్యమును తెచ్చిపెట్టునను భావము ప్రజలమనస్సులలో నెచ్చటనైన దాఁగియున్నచో నొకమూల దానిని తీసి పాఱవైచుచు ఇంకొకమూల తమయిష్టమువచ్చినట్లు చేసికొనుటకు స్వరాజ్యపార్టీవారికి సంపూర్ణస్వాతంత్ర్య మిచ్చుచు, వారికి జయమగుగాక యనికూడ మనము కోరుచుండవలెను. మనము డిల్లీలో శాసనసభాబహిష్కార ప్రచారపు హక్కును అమలుజరుపుకొనకుండ ఊరకుంటిమి. అంతమాత్రముచే మనతత్వమును వదలుకొనలేదు. ఈరోజునగూఁడ వదలుకొనము. స్వరాజ్యపార్టీవారు కౌన్సిలులలో చేయవలసినపనిని నడపించుబాధ్యతను మనము వహించుట కంగీకరించినచో అప్పుడు మనతత్వమును వదలుకొన్నట్లగును గాని అంతవఱకు కాదు. ఈబాధ్యతను మన మంగీకరింపజాలము. నిర్మాణకార్యక్రమమునకు స్వరాజ్యపార్టీవారు మనవలె తగినంత కాలమును వినియోగపరుపజాలరు.

అయినను, బాధ్యత గల స్వరాజ్య పార్టీనాయకులు తమశక్తి వంచనలేక మనకు సహాయముచేయుటకు ఉద్దేశించియున్నారని నాకు పూర్తిగ నమ్మకము కలదు. యీరీతిగ వారు కౌన్సిలులలో తమయొక్క బలమునుకూడ వెంపొందించుకొన నుద్దేశించియున్నారు. వారెప్పుడైన నిఁకముందు శాసనసభలను విడిచి రావలసివచ్చినచో మన సంయుక్త ప్రయత్నములవల్ల నాయానియోజకవర్గములలో నప్పటికి గావింపఁబడియుండుపని యెట్లుండును? “వారు వెళ్లిపోయినప్పుడు ఒకకుక్కకూడ మొఱుఁగలే”దని అధికారవర్గమువా రనకుండ నుండుటకు వీలేర్పడును. వారు కౌన్సిళ్ళలో పడినశ్రమవల్ల స్వరాజ్యము లభించినచో, దానిని నేనుమాత్రము వద్దనను. కాంగ్రెసుప్రతిష్ఠను నిల్పుటకై శాంతియు, సుహృద్భావమును, ఐకమత్యమును డిల్లీలో అవసరమైనచో, ఆప్రతిష్ఠను మఱింత హెచ్చుచేసి నిర్మాణకార్యక్రమమును కొనసాగించుటకు మన కీరోజున అవి మఱింత యెక్కువగ కావలసియున్నవి.

నిర్మాణకార్యక్రమము

ఈకార్యక్రమమందలి యభిమానముచేతనే, నేనప్పుడు ఢిల్లీలో మన తగాదాల నేదోవిధముగ పరిష్కరించుకొని తీరవలెనని అంతపట్టు పట్టితిని. చాలరాష్ట్రములలో ఒకసంవత్సర మంతయు వృథాగా పరస్పరము నిందించుకొనుటలతో పాడయిపోయెను; మహాత్మునివిడుదల కేవలము పిటీషనులవలన గాక మనస్వకృషివలనఁ గావలసియున్నది.

అట్లయినచో, ఆయన హృదయపూర్వకముగ నమ్మిన నిర్మాణవిధానమును మరల కొనసాగించుట అత్యవసరము. మహాత్ముఁడు చెఱసాలకు వెళ్లినతరువాత దేశ మెంత భ్రష్టమయ్యెనో నే నప్పుడు పూర్తిగ తెలిసికొనలేదు. "మీ రేమిపనులు చేసినా"రని నే నడిగిన ప్రశ్నలకు నాకు వచ్చిన కొన్ని జవాబులవలన నే నే కారణముచేనైన నేమి దేశములో నెంతమాత్రమును పని జరుగలేదని నాకు తెలిసెను. పనిచేసిన గుజరాతువంటి రాష్ట్రములు లేకపోలేదు. ఈపనియొక్క గౌరవము నామిత్రులు శ్రీయుత వల్లభాయి పటేలుగారికిని మహాత్ముఁడు వెనుక నుంచి పోయిన యనుచరులకును చెందుచున్నది. విద్యావిషయమై వారు చేసినంత పనిని ఏయితరరాష్ట్రములు చూపజాలవు. గుజరాతురాష్ట్రమే లేకపోయినచో, తక్కినరాష్ట్రములలో తయారైన ఖద్దరు అమ్మకము గాక చాలకాలము నిలిచిపోయెడిదే. మహాత్మునిగొప్పతన మేమనగ, ఆయన గుజరాతుదేశముయొక్క స్వరూపమునంతను మార్చివేసెను; అంతియే గాక, భారతదేశముయొక్క స్వరూపమునుకూడ ఆయన మార్చివేసెను. ఆయన యేరాష్ట్రమునుకూడ అదివఱకున్నట్లుగ ఉంచకుండ మార్చివేసెను. గుజరాతులో నింకొక విచిత్రమైనసంగతి జరుగఁబోవుచున్నది.

మహాత్ముఁడు చెప్పిన అత్యున్నతపదవియే కావలె నన్నచో ఏ ప్రాంతమును శాసనోల్లంఘనమునకు సిద్ధముకానే కాదనుకొను వారికి ఆశ్చర్యము గలిగించుపనిని గుజరాతు దేశ మిప్పుడు చేయఁబోవుచున్నది కాని గుజరాతు - చూపిన నిదర్శనము ప్రజల నంతగ నాకర్షింపలేదు. కాని, మనము స్వాతిశయముతో కన్నులు మూసికొని యుండఁజాలము.

ఒక నౌకాదళములో ఆఖరుపడవ యెంత నెమ్మదిగా నడచునో నౌకాదళమున కంతటికికూడ అంతవడియే యుండును. మననౌకాదళములో నెమ్మదిగ నడచుపడవలు అయ్యో!—చాల ఉన్నవి. కాని, భగవదనుగ్రహమువలన అవియన్నియు సముద్రయానమునకు పనికివచ్చునవిగనే యున్నవి. డిల్లీకాంగ్రెసు అయినతరువాత "మార్పు వద్ద"ని చెప్పుపార్టీలో వారొకరు "యంగు యిండియా" పత్రికలో వ్రాసినవానికంటె నేనిప్పుడు "మార్పువల"దను నాస్నేహితులయెదుట ఎక్కువ గట్టివిమర్శనాసిద్ధాంతములను ప్రసాదింపఁజాలను.

"కేవలతర్కహేతువాదములకు పరిమితిగలదు. అవి దాటజాలనిమెట్టు. ఎచ్చటనో యొకచోట తాఁకుచున్నది. కొన్నితీర్మానములు కార్యాచరణవంటివి. అవి హేతువాదమున కతీతములైనవి. హేతువాదమువలన నమ్మకము పుట్టింపఁజాలనపుడు ప్రత్యక్షానుభవమే మనకు గుణపాఠముల నేర్పగలదు. మన మట్టిసందిగ్ధావస్థలో పడితి మని గుర్తింపగలిగితిమి. ఒకసంవత్సరపర్యంతమును వాదనలగావించి గావించి తక్కినపనులన్నియు కట్టిపెట్టుటచే మనకు స్వోత్కర్షయు ఎందుకును పనికిమాలిన సంతృప్తియు నధికమయ్యెను. స్వరాజ్యపక్షమువారికి మాధ్యక్షులకు మహమ్మదాలీగారికి మాత్రమె గాక మనవంటి మార్పునొల్లని శుద్ధఅసహాయవాదులకు సయితము పరీక్షాసమయ మేతెంచెను. నిజపరిస్థితులెంత విషమించినను వానిని గమనించుట మనవిధి. కలకత్తా ప్రత్యేకకాంగ్రెసు నాఁటినుండియు గాంధిసిద్ధాంతము సర్వత్ర అజేయమై యుండెను. అందువలన గాంధిశిష్యులకు మనము ఎప్పటి కప్పుడు యోచనాశూన్యత కార్యదీక్షారాహిత్యమునను లోపములకు లోనగుదుమను భీతియే కలుగుచుండెను. అపజయ మందుటకు నొకవిధముగ శుభావహము. మనలో సత్యమే యున్నయెడల అపజయఫలితముగ నాత్మపరీక్ష కావించుకొని మరల ధైర్య మవలంబింపగలుగుదుము. అట్లుగాక కేవలము స్తబ్ధులుగ నుండుటకును ప్రత్యక్షనిదర్శనముల జూచినపిమ్మట నైనను మనయభిప్రాయముల మార్ప నిచ్ఛగింపకుండుటకును మాత్రమే గాంధిసిద్ధాంతముల నుపయోగింపదలచితిమేని మనగురూత్తముని నిజశిష్యులముకానేరము. ఆయన ప్రపంచమునకు చాటినదివ్యసందేశమును కాపాడ నసమర్థులము. ప్రత్యక్షనిదర్శనమే పరమప్రమాణము."

నిజమే, ప్రత్యక్షానుభవమే తప్పక పరమప్రమాణము; సత్యమైనట్టియు నిశ్చితమైనట్టియు ప్రమాణము. మిత్రులారా! మీరును నేనును స్వరాజ్యవాదులును మార్పునంగీకరింపజాలనివారును ఎల్లరును ప్రత్యక్షనిదర్శనములచే పరీక్షింపబడుదుము. మనయోగ్యత లందువలన తేలగలవు. కావున నే కార్యాచరణకు గడంగు డని సందేశము నొసంగుచున్నాను. ఇది చెప్పుట సులభమే గాని చేయుటమాత్రము కష్టమైన సందేశము. అందువలన పనిచేయువారికన్న వంకలపెట్టు వారధికముగనున్నారు. సక్రమముగ కార్యనిర్వహణ మొనర్చుటచే గలిగిన మహదానందము పనిలేని విమర్శనములవలన సిద్ధింపజాలదు. కవిత్వమునందలి సృజనశక్తిని గూర్చి యొక సంస్కృతకవీశ్వరుడు చెప్పినట్లు "గొడ్డురాలికి ప్రసవవేదనానుభవ మెట్లు లేదో అట్లే నూతన శిశుసందర్శనానందమును స్పర్శసౌఖ్యమును గూడ అనుభవైకవేద్యములు కావు." వేదనాఫలితముగనే భారతవర్షము స్వాతంత్ర్యపునర్జీవితము నొందఁగలదు.

బర్డోలీకార్యవిధానము నెఱవేర్చితీరవలెను

మనమిప్పు డేమిచేయవలెనని మీరు నన్నడుగవచ్చును. పలువురచే నపహసింపఁబడిన బర్డోలీకార్యవిధానముకన్న నుత్తమమైనది వేఱొకటి లేదని నేను దీర్ఘాలోచనాఫలితముగ ప్రత్యుత్తర మిచ్చుచున్నాను. మన కార్యవిధానమందు కష్టపరంపరలు వచ్చుటచే నొకదానివెనుక నొకటిని విడనాడినచో మన మెప్పటికిని నేపనియు చేయజాలము. అసహాయోద్యమము విఫలమైన దని పలువురు చెప్పుదురు. దీనిభావ మేమి? వారో మనమో లేక ఉభయులమో మనలక్ష్యమునకు తగిన త్యాగమును జేయజాలకపోతిమి.

మహాత్మునికార్యవిధానము సులభసాధ్య మని ఇదివఱకే చెప్పియుంటిని. తమవృత్తిలో మరల ప్రవేశింపవలసి వచ్చినదని న్యాయవాదులును వ్యాజ్యము వేయకతప్పినది కాదని కక్షివాదులును, పిల్లవానిని మంచిపాఠశాలకు పంపకుండు టెట్లని తలిదండ్రులును అనుచున్నారుగదా. సర్వసామాన్యుఁడైన యొక యుద్ధభటుఁడు ఎట్టి త్యాగమును గావింప సంసిద్ధుఁడై యున్నాఁడో మీరు జ్ఞప్తియందుంచుకొనరాదా!

ఖద్దరుపని: స్త్రీలు

కద్దరుగుడ్డనైనను కట్టజాలనివారినిగూర్చి మన మేమనుకొనుటవలనను ప్రయోజనములేదు. అట్టివారైనను, దేశభక్తిశూన్యు లనిగాని,

స్వార్థపరులని గాని చెప్పవలనుపడదు. మాంద్యమువలనను ఆలసత్వమువలనను నట్లున్నారు. వారిమాంద్యమును పోగొట్టవలసియున్నది. అట్లు చేయగల సమర్థులు భారతనారీమణులకన్న నెవ్వరు గలరు ? ఎవ్వ రెట్లు మార్పు జెందినను, మనస్త్రీలుమాత్రము గాంధిమహాత్మునియున్న తాదర్శములను విడనాడలేదు. మహాత్మునకును, భారతజాతికిని, తమకును, శ్రేయోదాయకమగుమార్గమునే వా రనుసరించుచున్నారు. జమ్నాలాలు బజాజ్, మగనలాలు గాంధి, ఛగనలాలు గాంధీ గార్లవంటి అనుభవశాలుర సహాయసంపత్తితోడను, గుమాస్తాలు, లెక్కదారులు మొదలగువారి తోడ్పాటుతోడను, ప్రతిరాష్ట్రమునందును, మండలమునందును స్త్రీలే కద్దరు నిర్మాణకార్యమును సంపూర్ణముగ తమస్వాధీనము చేసికొని నిర్వహింప గలరు. పురుషులు కారాగృహముల కేగుచుందురు. కాని, స్త్రీలు మాత్రము సర్వదా తమ కద్దరుపనిని జయప్రదముగ కొనసాగించుచుండవలెను.

తక్కిన శాఖలనుగూడ చక్కనిస్థితియం దుంచవలెను. కద్దరు తరువాత జాతీయవిద్యాశాఖ ప్రాముఖ్యమైనది. యావద్భారతజాతీయ విద్యాసంఘమును నిర్మింపుడని నేను బెజవాడలో తగినంతపట్టు పట్టకపోతినని చింతించుచున్నాను. ఇప్పుడైనను యావద్భారతదేశమునకును, ప్రతిరాష్ట్రమునకును, విద్యాసంఘము నేర్పఱచి మనబాలబాలికల విద్యావిధానమును మనము నిర్వహింపవలయును. అన్నిశాఖలను గూర్చియు ప్రత్యేకప్రత్యేకముగ చెప్పనవసరములేదు. బార్డోలీవిధానమునందలి ప్రతియంశమును అవశ్యాచరణీయమే. కాని మనము 1921 సంవత్సరములో నవలంబించినపద్ధతినే తిరిగి యవలంబింపవలయును. అనగా సంవత్సరమునందలి వేర్వేఱు సమయములలో, వేర్వేఱుశాఖల యభివృద్ధికై ప్రత్యేకకృషి సలుపవలెను.

ధనము

ధనములేనిది వృథావాగ్వాదమంతయు వ్యర్థమగును గాన, సంవత్సరమంతయు మనము శ్రద్ధవహించి ప్రయత్నములన్నియు కేంద్రీకరించి పనిచేయవలసినది ధనసంచయము. మహాత్ముని కార్యక్రమమువలననే మనము యరవాడచెఱసాలయొక్క తాళపుచెవిని తయారుచేయ గలమనియు, నేపనియు ధనములేనిదే చేయజాలమనియు, దేశము విశ్వసించినయెడల వలయుధనము నీయకమానదు. ఎప్పుడో నిర్ణీతకాలమున మనము కోరు చందాలు పెద్దవిగాక, అల్పమైనను బీదలకుకూడ తమశక్తికొలదిని సహాయముచేయుట కనువగుధనసేకరణోపాయములచే జాతీయకోశమును నింపవలయు. అప్పుడప్పుడు బీదవాడు దానముచేయుటకువీలగునట్లు తత్కాలము వసూలుచేయబడు చందారూపము మొదలగు ననేకవిధముల ధనమును సంపాదింపవలయును. ఇంతియగాక వోటర్లసంఖ్యకు సరిపోవు కాంగ్రెసు సభ్యుల నొక్కవిసరున చేర్చుటకు తగినయేర్పాట్లు చేయవలయును. మనము పట్టుదలతో పనిచేసినయెడల నొకకోటిరూప్యంబులు సేకరించుట యొకకష్టము కాదు.

కార్యదర్శులు, శాశ్వతోద్యోగులు

ధన మెంతయవసరమో మహాత్ముని కార్యక్రమమును సాధించుటకు వీర్యవంతమైనయొకసంస్థ యంతయవసరము. సంపూర్ణముగ వేతనములులేని జనసమూహము చేయబడిన ఫలపూర్తియగుట దుర్లభము. ఒకజిల్లాలోని యొకభాగమునకు చాలని సంఖ్యగలయుద్యోగియులతో నింతవిశాలదేశమున నింతకాల మింతపనియెట్లుజరిగెను. మిక్కిలియాశ్చర్యకరము. ఇప్పుడు విషమమైన పరిస్థితులు తటస్థించినవి. అర్హతగలిగి నమ్మకముగల ప్రచారకులు జాతీయసేవకు కావలసియున్నారు. అట్టివారెక్కువమంది మనకులేరు. సంపూర్ణముగ దీనియందు ప్రవేశించినట్టియు, అసహాయోద్యమముచే కొన్నివిధముల నష్టమునొందినట్టియు వకీళ్ళగుంపొకవైపు కలదు. వారుకూడ మన ముపయోగించుకొన నిశ్చయించినయెడల వద్దనువారు కారు. ఈ రెండువిధముల పరిస్థితుల నాలోచించి విషయములను బాగుగా పరిశీలించి విధినిర్ణయముచేయవలసియున్నది. మన ప్రచారకులకు ప్రస్తుతపద్ధతుల ననుసరించి యత్యంతావసరములగు వేతనముల నొసంగి పనిచేయబడియున్నది. కాని యాప్రచారకులు మన కిదివఱలో సంపూర్ణత్యాగముచేసి జాతికొఱ కన్నివిధముల పాటుపడినవారుగా నుండవలయును. ఒకతరమున సంపూర్ణత్యాగశీలురచే నిర్వహింపబడిన కార్యము మరియొకతరమున దొంగలచే పనిచేయబడవచ్చును. కాని యెంతటిత్యాగశీలురైనను జీవించియున్నంతకాలము అన్నవస్త్రములు కోరుదురుగదా!

తిండిపోతులు గోరుదానికంటె అత్యధికమగుధనమును దీసికొనుచున్నను నవలలోవర్ణించిన ఆలివరుట్విస్టులవలె విజాతీయసేవకులుచాలదు చాలదని వాపోవుచుండుటజూచుచుంటిమి, "హైందవ సివిలు సేవకులు", హైందవులునుగారు సివిలియనులును గారు; సేవకులును గారు; కాకపోయినను ప్రపంచములో నేప్రాంతముననను నింతగొప్పజీతములుగొను ఉద్యోగియులు లేరు. ఈయుద్యోగులు ప్రపంచములోనిదేశములలో కెల్ల బీదదగు నీదేశమునుండి ధనములాగి పీల్చిపిప్పిచేయుచున్నారు. తక్కటియుద్యోగస్థులకు ధనగ్రహణాదికార్యముల మార్గదర్శకులగుచున్నారు. ఎన్నిమాఱులు జీతములు హెచ్చించినను వెంటవెంటనే అయ్యో జీతములు చాలవని ముఱ్ఱులిడుచునేయుందురు. అయినను వీరలే జాతీయసేవకుల కళంకవర్తనులని నిందింతురు. దేశారాధకులకు అల్పవేతనముల నొసంగ కాంగ్రెసుసభకు సిఫారసుచేయునెడల సీమయుద్యోగులును వారల వెనుక తాళము వేయు పత్రికానిర్వాహకులును ఈ నిష్కళంకసేవకులను తూలనాడెదరు. వేలకొలది జీతముల గొనువారలు నూర్లకొలది జీతములగొనువారలపై నధికారముజేతురు. ఇయ్యది నిత్యమును జరుగుచున్నపనియే దానిని గూర్చి మనముచింతింప నవసరములేదు.

ఇయ్యదియే కాంగ్రెసు గావింపవలసిన ముఖ్యవిషయము. కాంగ్రెసుకార్యముల సంవత్సరము పొడుగునను నిర్వర్తించుటకు ఉత్తమసంస్థల నిర్మాణమొనర్చుటకై ప్రయత్నముల సల్పవలయును. సాధ్యమగునెడల డిల్లీవంటి మధ్యప్రదేశమున జాతీయకార్యదర్శి నొక్కని నెలకొల్పవలయును. అట్లే రాష్ట్రములందును జిల్లాలందును కార్యదర్శి

కార్యాలయముల స్థాపింపవలయును. ఇచ్చట జేయవలసినకార్యముల వివిధశాఖలగా విభజింపవలయును. కార్యనిర్వాహకవర్గములోని సభ్యులు మధ్యప్రదేశమున నైనను అవసరమగునెడల ఎచ్చటగావింపబడినను సభకు హాజరగువారలుగా నుండవలయును. ఈసంస్థలలో జరుగుచున్న పనిని తనిఖీచేయుచుండవలయును. మొదటినెల గడచినపిదప ఆదాయమునకంటె వ్యయము ఎక్కువకాగూడదు. ఇంగ్లాండుదేశమున రక్షణసైన్యము క్రొత్త ప్రదేశములకు ప్రచారకుల పంపునప్పుడు వారల కొకవారమునకు భోజనవసతులకు సరిపోవుధనమునిచ్చి పంపెదరు. ఆవారమురోజులలో వారలు రాబోవువారమున భోజనవసతులకు గావలయుధనము నార్జింపవలయు. పిమ్మట వారలు కేంద్రసంస్థకు ధనము సముపార్జించి పంపవలయును. కాంగ్రెసు సభ్యుల జేర్చుటకుబోవు మనప్రచారకులయెడ నిట్టిమార్గము నొక్కదాని నవలంబింప వలయును. ఇట్టిసంస్థల నొక్కసారి నిర్మించునెడల దేశమున మరల సంచలనముగలుగునని నాకు విశ్వాసము గలదు.

అప్పుడు 1921 సంవత్సరములో జరిగిన పనికంటె 1924 సంవత్సరములో నెక్కువపని చేయగలుగుదుము. ఇప్పటికిని, 1924 సంవత్సరమునకును ఒక్క గొప్పభేదము గలదు. అప్పుడు కాంగ్రెసు కార్యముల నడిపించుటకు మహాత్ముడు బయట నుండెను. ఆయన నేడు మనకు గానరాకుండినను ఆయన లేనిలోపమే ద్విగుణీకృతశక్తితో మనల కార్యాచరణకు గడంగునట్లు చేయవలయును. సిలువ లేక పోయిన క్రైస్తవమతమును, కెర్బాలా విషాదము లేని యెడల మహమ్మదీయ మతము ఎట్లు పెంపొందగల్గును? మన సిలువవలన మనము సంపూర్ణ మగులాభమును బడయలేదు. కారాగృహమున బంధింపబడియున్న యామహానాయకునియందు వాత్సల్య మేమైన మీకు గల దేని, మిత్రులారా! యిప్పుడైనను కార్యాచరణకు గడంగుడు. ప్రజాసంతతుల మనకు తోడ్పాటొసంగుటకు హెచ్చరించి మహాత్ముని సహస్రసంఖ్యాకులగు నాతని యనుచరులను బంధించియుంచిన బాస్టేలు కారాగృహమును విధ్వంస మొనర్చి భారతవర్షమునకు దాస్యవిముక్తి గల్గింతము.

సిక్కులును, నభారాజ్యాధీశ్వరుడును

సిక్కుసోదరుల దృష్టాంతము మనకు గలదు. వారలధైర్యము మనస్థైర్యము అన్నిటికంటెను వారలదౌర్జన్యరాహిత్యము, నాకనూయపుట్టించుచున్నది. నభాసంస్థానాధీశ్వరుడు, పదభ్రష్టుడయ్యెను. నభామహారాజును రాజ్యములోనికి రానీయకుండ జూచుటకు దాను దృఢసంకల్పము చేసికొంటినని విదేశీయప్రభుత్వాధికారి చేసినప్రకటన యందలిమాటలు దైవదూషణగ నున్నవి. మహారాజుగారితరఫున నేను వాదించుటలేదు. కాని యిదిమాత్రము నిశ్చయము. వారిని నిందించువారందఱు చెప్పుమాట నిజమయినను ఆయనయొక్క లోపములను గుఱించి ఆయన పదభ్రష్టుడు కాలేదు. ఆయనయొక్క సుగుణములకు ఆయన పదభ్రష్టుడాయెను. నేనుగూడ ఒక హిందూదేశపు రాజుయొక్క పాలనలోని వాడను. ఇంకను అనేకమయిన హిందూదేశపు సంస్థానములయొక్క యనుభవము నాకు గలదు. హిందూదేశపు సంస్థానములలో రాజకీయసంస్కరణములు జరుగవలయునని కోరునట్టి అనేకమంది స్నేహితులు నన్ను సమీపించుచుండెడివారు. కాని, హిందూదేశపు రాజ్యములు ఇండియాయొక్క తక్కినభాగముల కంటె దేశక్షేమాభిలాషులకు అది ప్రస్తుతము ప్రమాదభూయిష్ఠముగా గన్పట్టుచున్నను, అవి మనవి యని వారితో చెప్పి అప్పటికప్పుడు వారిని ఆపుచుండెడివాడను.

ఒకసారి హిందూదేశమునకు స్వరాజ్యము వచ్చినయెడల ఆశ్చర్యయుక్తమగు శీఘ్రకాలములో స్వదేశరాజ్యములన్నియు మారునని నేను చెప్పితిని. ఈ రాజ్యమువచ్చులోగా స్వదేశసంస్థానాధీశుల యొక్క అనుమానములను రెచ్చగొట్టకలదు. వారియొక్క కష్టములను గ్రహించినట్లుగా తెలియజేయు ప్రతిఅవకాశమును మనము ఉపయోగింపవలయును. ఈ అన్యదేశనిరంకుశత్వమునుండి వారుగూడ బాధపడవలయునని మనము గ్రహించినారము. అని వారికి మనము తెలియజేయవలయును. ఇదియంతయు మనపద్ధతిగా ఉండవలయునని చెప్పుచుండెడివాడను. కాని ఆచెప్పుకాలమందు సర్కారువారు మన కింత త్వరగా అవకాశమును కలుగజేసెదరని నేనెఱుగను. కాబట్టి యిప్పుడు మనకట్టి అవకాశము వచ్చినది. కాని మనము దానిని ఉపయోగించుకొనవలయును. దానిని ఉపయోగించుకొనుటలో మనమతముయొక్క క్షేమమును మనము ఉపయోగించుకొనినవార మగుదుము. విదేశనిరంకుశత్వపు బరువునుండి స్వేచ్ఛను పొందుటకు స్వమతస్థులయెడ ఆయన సానుభూతిని ధైర్యముతో చూపి వారిపవిత్రమయినగురుద్వారములను సంస్కరించుటకు చేసినప్రయత్నమునకయి నాభారాజుగారు కొంతవఱకయినను బాధపడెను. సర్వకాలమును ఇండియాస్వదేశరాజులందరు తమకు లోబడియుండవలయునని కోరు నిరంకుశ ప్రభుత్వమునకు వ్యతిరేకముగా నిలువబడిన యొక స్వదేశసంస్థానాధీశునికి సహాయము చేయుటకు ధైర్యమును కలిగినటువంటి సిక్కులు వారెంతయో బాధపడుచున్నారు నేనిదివఱకు చెప్పినట్లుగా గురుద్వార ప్రబంధక కమిటీవారిని, అకాలీదళమును న్యాయవిరుద్ధములగు సభలుగా గవర్నమెంటువారు చెప్పుట అది ఆసంస్థలకు గాని సిక్కుసంఘమునకు గాని ప్రత్యేకముగా కలిగిన అపాయకరమగుదెబ్బ కాదు. యావత్తు దేశమునకు వేసిన సవాలు. ఈసవాలు మనము ఒప్పుకొనక పోయినచో జీవింపదలచిన ప్రతిసంఘమును యీప్రకారముగానే చూడబడును. అప్పుడు మనము ఆలోచింపవలసినది యీదశ యెవరికి కష్టములు వచ్చునా యనియే.

శాసనోల్లంఘనము

పొల్లుమాటల సానుభూతియే కాకుండ మన సిక్కుసోదరులకు సహాయము చేయుటకు మన మిదివఱకే నిశ్చయించుకొంటిమి. కాని దానికంటె కొంచెమెక్కువగ కావలయును. మహాత్మగాంధిగారి అరస్టుదగ్గరనుండి రాష్ట్రపు మొత్తముమీద శాసనోల్లంఘనము చేయుటకు మనకు అవకాశము కలిగియుండలేదు. కాని శాసనోల్లంఘనము సులభమైనవిషయము కాదను విషయము మనము మఱపగూడదు. అంతు

లేనిబాధలను పొందుటకు మనము సిద్ధముగానుండవలెను. ౧౯౨౧ సం॥లో జరిగినంతమాత్రమయినను నిర్మాణకార్యక్రమము ఈ సంవత్సరమున జరుగలేదు. కాబట్టి దేశ మెంతబాధను పొందుటకు సిద్ధముగానున్నదో తెలిసికొనుటకు కష్టముగా నున్నది. మనము తిరిగి నిర్మాణకార్యక్రమము ద్విగుణీకృతశక్తితో మొదలుపెట్టినయెడల శాసనోల్లంఘనము సాధ్యముమాత్రమేకాదు. ఢిల్లీలో ఏర్పాటుచేయఁబడిన శాసనోల్లంఘనకమిటీవారు విశేషఫలచరితమగుపనిచేయుటకుశక్తిగలిగియుందురు. ఎందుకనగా స్వరాజ్యము మనము సంపాదించుటకు పూర్వము శాసనోల్లంఘనము చేయవలయుననిమాత్రము మనము అంగీకరింపవలెను. దీనివిషయమై యేమియును పొరవడవలదు. త్యాగమున కేమాత్రమును వెనుదీయఁగూడదు. స్వాతంత్ర్యసంపాదనకై ధైర్యముగా నిలిచి జయిలునకు పోయివచ్చిన నాస్నేహితులకు ముఖ్యముగా ఈ విషయమును చెప్పుచున్నాను.

ఆపనినే మరలఁ జేసినయెడల మరల కారాగృహవాసమునకుఁ బాల్పడెదమనుభీతిచే అట్టిపనినిమరల జేయుటకు వెనుదీయువారేని అట్టివారు మనకు పనికిరారని ఘంటాపథముగాఁ జెప్పుచున్నాను. తొలిసారి కారాగృహవాసము వారలయెడ నిరర్థకమయ్యెను. అట్టివారలీ యుద్యమమున బ్రవేశింపకయుండవలసినది. ప్రవేశించి తిరిగి శిక్షింపబడినంతనే విదేశప్రభువుల క్షమాపణ వేడుకొనియుండవలసినది. ఈబాధలన్నిటికిని లోనయి పిమ్మట పశ్చాత్తాపబడుటకంటె తెలివితక్కువ వేఱొకటి యుండఁబోదు. నేను బీజపూరుజయిలులో నుండినప్పుడు ఇట్లు వ్రాసియుంటిని. "పాపము చేయకుండుటకంటె పాప మెద్దియైనకలదేని, అయ్యది శిక్షింపఁబడినపిమ్మట చేసినదానికై వగపు చెందుటయే."

స్వాతంత్ర్యమునకు దగ్గఱిమార్గము

నెచ్చెలులారా! కడుదీర్ఘమగు కార్యక్రమమును మీయెదుటఁ బెట్టితిని. మీ కియ్యది చప్పచప్పగా నున్నయెడల నేనేమియును చేయజాలను. స్వాతంత్ర్యమునకు రాజమార్గములేదు. దగ్గఱిత్రోవయొక్కటియేగలదు. అది యెద్దియన మృత్యుసదనమునకు బోవుటయే. అరుచియైన పదార్థమునకు రుచి కల్గించునది యేదియన మహాకార్యముల సాధించుటకయి ప్రాణములర్పించుటయే. మనకార్యనిర్వాహకవర్గములోని సభ్యులందఱును ఒక్కనాఁడు ప్రాణము లర్పించుటకు సంసిద్ధులగుదురేని స్వరాజ్య మొక్కసంవత్సరములో తప్పక సమకూర్చెదనని చెప్పసాహసించుచున్నాను. వారితీర్మానము కేవలము మామూలువ్యర్థపదసంకలితము కాక సభ్యులదృఢసంకల్పమును సువ్యక్తము చేయగలయును.

అట్టి సంకల్పమును, అఖిలభారతసంఘ సభ్యులే పూనునెడల స్వరాజ్య మొక్కమాసములో బడయగలము. కాన నెచ్చెలులారా! స్వరాజ్యము మనచేతులలో నున్నది. మీరందఱును దేశమాత కేకఁబెట్టినప్పుడు మీప్రాణము బలిదాన మొసఁగుటకు సంసిద్ధు లగునెడల ఈరోజుననే స్వరాజ్యము స్థాపింపఁగలము. మన మిందులకు సంసిద్ధులము గాకుంటిమేని ఉత్సాహశూన్యమై చప్పచప్పగానున్నదని బార్డోలికార్యక్రమమును త్రోసిపుచ్చితిమేని కాంగ్రెసు సభాలక్ష్యమును మార్చుటకై చర్చించుట నిరర్థకము. కార్యాచరణకై నడుములబిగింతము. అవసరమయ్యెనేని, మాతృదేశ స్వాతంత్ర్యసిద్ధికై ప్రాణముల నర్పింప గంకణము గట్టుకొనెదము. ఒక్కవత్సరమట్లు నిష్కళంకమగు కార్యాచరణకు గడంగిచూచెదము. సంవత్సరాంతమున ఈప్రభుత్వము మన నాయకశ్రేష్ఠుని బిలువనంపి పశ్చాత్తాప మొందకపోవునెడల స్వరాజ్యమును ప్రసాదింపకపోవునెడల ఈశ్వరసాక్షిగా నొక్క క్షణకాలమైనను ఆలసింపక స్వాతంత్ర్య ధ్వజము నెత్తెదము. ప్రజాస్వామ్యమును వివిధమతసమ్మేళనము బ్రకటించెదముగాక. మిత్రులారా, మీయొద్ద సెలవుగైకొనుచున్న సభాధ్యక్షుఁడప్పుడు అచ్చటచ్చట నాలెడనుమానింపఁబడినట్లు బ్రిటిషు సామ్రాజ్యమున కాతని బంధించు బంధనముల ద్రెంచివేయుటకిచ్చగింపకపోఁడు. ౧౯౨౧ సంవత్సరమున మనమొక్క సంవత్సరకాలము నిర్ణయమొనర్చితిమి. ప్రభుత్వమునకుగూడ నొక్కవత్సరమే గడు వొసంగితిమి. కాని యీయొడంబడికలో మనము నెఱవేర్పవలసిన షరతును నెఱవేర్పలేము. మనము గాంచిన అసంపూర్ణకార్యములకు ప్రతిఫలముగ స్వరాజ్యము గోరజాలము. నాగపురకార్యక్రమమునకు మరలుదము లెండు. ఈశ్వరునిపై భారమువైచి మనకు ధైర్యస్థైర్యములను పట్టుదలయు వివేకము నొసంగుగాక, యని యీశ్వరుని ప్రార్థించుచు నాయకశ్రేష్ఠుఁడు నిరూపించిన కార్యక్రమమును నిర్వర్తింప మరల మొదలుపెట్టెదము. మన మాయనకు దగిన యనుచరులమే యగుదుమేని పోయినస్వాతంత్ర్యమును మరల నెలకొల్పెదము; విజయసిద్ధికై యొనర్చుప్రార్థనగాగాక, విజయమును బడసినకతి గావించు జయధ్వానముగా 'మహాత్మాగాంధికిజై' యనుశబ్దముల గావింతము.

మహాత్మ గాంధికి జై.

తీర్మానములు.

నాయకులమరణము

(1) దేశమునకు అమూల్యమగు సేవచేసిన శ్రీయుత యస్, కస్తూరిరంగఅయ్యంగారు, బాబు అశ్వినీకుమారదత్తుగార్ల మరణములకు కాంగ్రెసుమహాసభవారు చింతిల్లుచున్నారు.

రోగపీడితులై యున్నను అవమానకరమగు షరతులతో కూడిన స్వాతంత్ర్యమును అంగీకరింపక, కారాగృహమునందు రోగముతో పలుబాధల ననుభవించుచు హరదేవు నారాయణసింగుగారు, పండిత ప్రతాప నారాయణవాజపేయి గార్లు మరణించిరి. వీరిమరణమునకు కాంగ్రెసుమహాసభవారు చింతిల్లుచున్నారు.

జాతీయఒడంబడిక

(౨) డిల్లీ కాంగ్రెసు సమావేశమున నియమింపబడిన ఉపసంఘమువారిచే తయారుచేయబడిన జాతీయఒడంబడికపై ఆ ఉపసంఘమువారు ప్రజాభిప్రాయములను గైకొని తమ సంపూర్ణనివేదికను యావద్భారత కాంగ్రెసుసంఘమువారికి 1924 మార్చి 31 వ తేదిలోగ పంపవలెను. ఉపసంఘసభ్యులలో నొకరగు సర్దారు మెహతబుసింగుగారు ప్రస్తుతము కారాగృహమునం దుండుటచే వారిస్థానమున సర్దారు అమరుసింగుగారు ఉపసంఘసభ్యులుగ నియమింపబడిరి.

త్రివిధబహిష్కరణము

(౩, కలకత్తా, నాగపూరు, అహమదాబాదు, గయ, డిల్లీ కాంగ్రెసుమహాసభలయందు ఆమోదింపబడిన అసహాయోద్యమతీర్మానములను ఈసభవారు ఆమోదించుచున్నారు.

డిల్లీమహాసభయందు శాసనసభాప్రవేశ విషయమై ఒక తీర్మానము ఆమోదింపబడుటచే, కాంగ్రెసువారి త్రివిధబహిష్కరణవిధానమునందు మార్పు కలిగినదేమోయని కొందరు సందేహించుచుండుటచే ఈ కాంగ్రెసుమహాసభవారు త్రివిధబహిష్కరణమును ఆమోదించుచు బహిష్కరణవిధానము మారకూడదని తీర్మానించుచున్నారు.

ఈత్రివిధబహిష్కరణ విధానమే కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమమునకు ఆధారముగ నుండవలెను. బార్డోలి కార్యక్రమమును సంపూర్ణముగ కొనసాగించి, శాసనోల్లంఘన ప్రయత్నములకు సంసిద్ధులై యుండవలయునని కాంగ్రెసుమహాసభవారు దేశీయులను ప్రోత్సహించుచున్నారు. త్వరలో ఈ ఉద్దేశములు సఫలమగు విధమున రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములు పనిచేయవలెను.

స్వచ్ఛందసేవకులు

(4) కాంగ్రెసువారిచే నిర్ణయింపబడిన జాతీయ కార్యక్రమము కొనసాగుటకు ప్రజలు క్రమశిక్షపొందుట అవసరము.

యావద్భారత కాంగ్రెసుసంఘమువారి ఉత్తరువులకు లోబడి పనిచేయుటకు సంసిద్ధులైయుండు క్రమశిక్షపొందిన దేశసేవకు లుండుట అవసరము. కావున యావద్భారతస్వచ్ఛందసేవకులసంఘము స్థాపింపబడినందులకు కాంగ్రెసుమహాసభవారు సంతోషించుచున్నారు.

కాంగ్రెసు డిపార్టుమెంటులు

(౫) నిర్మాణకార్యక్రమము సంపూర్ణముగ కొనసాగుటకు ఒక్కొక్కపని చేయుట, ఒక్కొకప్రత్యేకశాఖ నేర్పరచుట అవసరము. ఇట్లు కాంగ్రెసుకార్యక్రమమును కొనసాగించుటకు ప్రత్యేకశాఖల నేర్పరచు విషయమై కాంగ్రెసు సంఘమువారు యావద్భారత కాంగ్రెసు సంఘమువారికి త్వరలో సలహాలు పంపవలెను. జీతములపుచ్చుకొని పనిచేయు ప్రచారకుల నియమించుట, ఒక్కొక్కశాఖకు కేంద్ర,రాష్ట్రీయ, స్థానికసంఘముల నియమించుట మున్నగు విషయములకు సంబంధించిన సంపూర్ణకార్యవిధానమును కార్యసంఘమువారు తయారు చేయవలయునని కోరడమైనది. అవసరమైనచో కొన్ని మార్పులతో ఈకార్య విధానమును ఆమోదించి, దానిని అనుసరించి పనిచేయుటకు యావద్భారత కాంగ్రెసు సంఘమునకు అధికారమియ్యబడినది.

కెన్యా

(౬) కెన్యాయందలి భారతీయులపట్ల తమకుగల సానుభూతిని కాంగ్రెసు మహాసభవారు ప్రకటించుచున్నారు. భారతదేశము స్వరాజ్యము పొందినగాని విదేశములందు భారతీయు లనుభవించుచున్న అక్రమములు కష్టములు అంతమొందవని కాంగ్రెసుమహాసభవారి అభిప్రాయము. అయినను కెన్యాయందలి భారతీయుల పరిస్థితులను పరిశీలించి, అధికారుల అక్రమములను ప్రతిఘటించుటకై సలహాయిచ్చుటకు, కెన్యాయందు జరుగనున్న భారత కాంగ్రెసు సభకు శ్రీమతి సరోజిని నాయుడు, జార్జిజోసఫుగార్లు కెన్యాకు పోవలయునని తీర్మానింపబడెను.

సిలోను కార్మికులు

7. సిలోనునందలి దక్షిణ ఇండియా కార్మికుల పరిస్థితులను పరిశీలించి ఒకనివేదికమును కాంగ్రెసు కార్యసంఘమువారికి పంపుటకు ఈ క్రింద పేర్కొనబడినవారిని ఉపసంఘముగ నియమించుటకు కాంగ్రెసు మహాసభవారు తీర్మానించుచున్నారు.

ఎం. ఎ. అరుళానందం, ఎ. వి. డయిసు, పెరియసుందరం, ఎల్. ముద్దుకృష్ణను గార్లు.

విదేశములందలి భారతీయులు

(8) బ్రిటిషుసామ్రాజ్యమునందలి దేశములందు భారతీయులు ఎన్నియో అవమానములకు పాలగుచుండుటచే ఆదేశములకు భారతీయులను కూలీలుగ పంపుట సంపూర్ణముగ ఆపు విషయమై ప్రజలు ఆలోచింపవలయు నని కాంగ్రెసుమహాసభవారు సలహా ఇచ్చుచున్నారు. ఈ విషయమై వివరములను పరిశీలించి యావద్భారత కాంగ్రెసుసంఘమువారికి త్వరలో ఒక నివేదికమును పంపుటకు కార్యసంఘమువారిని కోరడమైనది.

అకాలీల సంగ్రామము

(9) శిరోమణి గురుద్వార ప్రబంధకసంఘము అకాలిదళములను అణగద్రొక్కుటకై ప్రభుత్వమువారు గావించుచున్న ప్రయత్నములు దౌర్జన్యరహితసంగ్రామమును కొనసాగించుటకు సంఘముల నేర్పరచుకొను హక్కు భారతీయులకు లేకుండునట్లు చేయుటకై కావింపబడుచున్న ప్రయత్నములని కాంగ్రెసుమహాసభవారు ప్రకటించుచున్నారు. ఈ విధమున స్వాతంత్ర్యోద్యమమునే అణగద్రొక్కుటకు ప్రభుత్వమువారు యత్నించుచుండుటచే సిక్కులకు తోడ్పడుట అవసరము. హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, పార్సీలు, భారతీయులందరు సిక్కులు గావించుచున్న పోరాటమునకు ధనసహాయము మనుష్యుల సహాయ మొసగి అన్నివిధముల తోడ్పడవలయునని కాంగ్రెసు మహాసభవారు కోరుచున్నారు.

సత్యాగ్రహసంఘము

(10) శాసనోల్లంఘన ప్రయత్నముల గావించుటకు డిల్లి కాంగ్రెసుమహాసభయందు నియమింపబడిన సత్యాగ్రహసంఘము రద్దు చేయబడినది. ఈ సంఘమువారు చేయవలసిన పనులను కాంగ్రెసు కార్యసంఘమువారు చేయుచుందురు.

వినాయక దామోదరు సవర్కారుగారు

(11) ఇంకను వినాయక దామోదర సవర్కారుగారు నిర్బంధమునం దుంచుటను కాంగ్రెసుమహాసభవారు ఖండించుచున్నారు. సవర్కారుగారియెడల తమకు గల సానుభూతిని వారికుటుంబమువారికి కాంగ్రెసువారు తెలియజేయుచున్నారు.

ఖద్దరుబోర్డు

(12) యావద్భారత ఖద్దరుబోర్డును స్థాపించుటకు తీర్మానించడమైనది. ఈ క్రింద పేర్కొనబడినవారు బోర్డుసభ్యులుగ నుందురు.

సేతు జమనలాలు బజాజుగారు (అధ్యక్షులు) వల్లభభాయి పటేలు, మగనులాలు గంధి, శివశంకరు జగజీవనుజ్యవేరి, వెల్లినప్పడు బెల్గామువాల్ల, షౌకతాలిగార్లు (సభ్యులు); శంకరలాలు బాంకరుగారు (కార్యదర్శి). యావద్భారత కాంగ్రెసుసంఘమువారికి లోబడి భారతదేశమునందంతటను, ఖద్దరు కార్యక్రమమును కొనసాగించుటకు ఈబోర్డువారికి అధికారమియ్యబడినది. అవసరమైనచో అప్పుచేయుటకు కూడ వీరికి అధికారమియ్యబడినది. బోర్డుసభ్యులు మూడుసంవత్సరములు అధికారమునం దుండెదరు. సంవత్సరమున కొకపర్యాయము లెక్కలను నివేదికమును బోర్డువారు యావద్భారత కాంగ్రెసు సంఘమువారికి పంపవలెను. ఖద్దరు కార్యక్రమమునకు ఈబోర్డు కేంద్రసంఘముగ నుండును. రాష్ట్రీయ కాంగ్రెసు సంఘములవారిచే స్థాపింపబడిన ఖద్దరు డిపోలపై వీరికి అధికారముండును. రాష్ట్రీయకాంగ్రెసు సంఘములతో కలసి బోర్డువారు అవసరమైనచోట్ల ఖద్దరు డిపోలను స్థాపించెదరు.'

కాంగ్రెసు నిర్మాణముసవరణలు

(13) కాంగ్రెసు నిర్మాణమునందు ఈక్రింది సవరణలు గావింపబడెను.

ఆర్టికలు 2 (ఎ) 'క్రిస్తుమసు సెలవులు' అను మాటలకు బదులు 'డిసంబరు కడపటివారము' అని యుండవలెను.

(బి) అధికసంఖ్య గల రాష్ట్రీయ కాంగ్రెసు సంఘముల కోరిక మీదను లేక యావద్భారత కాంగ్రెసు సంఘమువారు స్వయముగనైనను కాంగ్రెసు మహాసభను సమావేశపరుపవచ్చును. యావద్భారత కాంగ్రెసు సంఘమువారు స్వయముగ కాంగ్రెసు మహాసభను సమావేశపరచుటకు హాజరైన సభ్యులలో మూడింట రెండు వంతుల మంది కాంగ్రెసు మహాసభ ప్రత్యేక సమావేశమును ఆమోదింపవలెను. ఎచ్చట మహాసభ జరుగవలెనో యావద్భారత కాంగ్రెసుసంఘమువారే నిర్ణయించెదరు.

ఆర్టికలు (3) ఇండియను నేషనలు కాంగ్రెసు నిర్మాణమునందు ఈ క్రింద పేర్కొనబడినవి చేరియుండును. (1) జాతీయమహాసభ (2) యావద్భారత కాంగ్రెసుసంఘము (3) రాష్ట్రీయ కాంగ్రెసు సంఘములు (4) జిల్లాకాంగ్రెసు సంఘములు (5) సబ్ డివిజనులు, తాలూకాతహశీలు, ఫిర్కా, ఇతర స్థానిక కాంగ్రెసుసంఘములు. (6) కాంగ్రెసువారిచే అంగీకరింపబడిన విదేశములందుండు కాంగ్రెసు సంఘములు. (7) కాంగ్రెసు సన్మానసంఘము.

విద్యాభివృద్ధికిని, ప్రచారము సలుపుటకును పైసంఘములు ప్రత్యేకమహాసభను జరుపవచ్చును.

ఆర్టికలు (5) పంజాబు సరిహద్దురాష్ట్రములు ఒక రాష్ట్రముగ నుండును. ఈసవరణకు అనుగుణమగు విధమున ఆర్టికలునందలి ఇతర భాగములు సవరింపబడవలెను.

ఆర్టికలు (6) (సి). రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారిచే తయారుచేయబడిన నిబంధనల ననుసరించి కాంగ్రెసుసంఘములు సంవత్సరమున కొకపర్యాయము రాష్ట్రీయ కాంగ్రెసుసంఘసభ్యుల నెన్నుకొనెదరు.

(డి). నవంబరు 30 వ తేదిలోగ రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములు తమ నివేదికమును యావద్భారత కాంగ్రెసు సంఘమువారికి పంపెదరు.

(ఇ) రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారిచే ఏర్పరుపబడిన గడువులోగ కాంగ్రెసు చందా చెల్లింపనివారు ఎన్నికలయందు పాలుగైకొనగూడదు.

ఆర్టికలు (7) నాలుగణాల చందా సంవత్సరము జనవరి 1 వ తేది ప్రారంభమై డిసంబరు 31 వ తేదితో అంతమొందును.

ఆర్టికలు (13) (బి) సాంవత్సరిక సమావేశమున నియమింపబడు ఆడిటరుచే యావద్భారత కాంగ్రెసుసంఘమువారి లెక్కలు సంవత్సరమున కొక పర్యాయము ఆడిటుచేయబడును. అవసరమైనచో రాష్ట్రీయ

కాంగ్రెసుసంఘముల లెక్కలను పరిశీలించుటకు ఈ ఆడిటరుకు అధికార ముండును.

(సి) రాష్ట్రీయ కాంగ్రెసుసంఘముల లెక్కలు సమముగ ఆడిటు చేయబడుచుండుటకు యావద్భారత కాంగ్రెసుసంఘమువారు తగువిధమున ప్రయత్నించుచుండెదరు.

ఆర్టికలు 19. పేరా 1. ఇందులో 3౯,కి బదులు "360" అని యుండవలెను.

పేరా 7. ఈ పేరాకు బదులు ఈక్రిందిపేరా చేర్పవలెను.

రాజీనామావల్లను మరణమువల్లను మరి ఇతరకారణములవల్లను యావద్భారత కాంగ్రెసు సంఘమున ఏర్పడు ఖాళీలు, రాష్ట్రీయ కాంగ్రెసుసంఘమున ఏర్పడు ఖాళీలు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘముల వారిచే భర్తీచేయబడుచుండును.

8 వ పేరాలో 15 కు బదులు 30 యుండవలెను. ఈ పేరా కడపట ఈ క్రిందివాక్యములను చేర్పవలెను:—సభను సమావేశపఱచుటకు తీర్మానింపబడిన పిమ్మట రిక్విజిషను కోరిన విషయములే కాక ఇతరవిషయములను కూడ కార్యక్రమమునందు చేర్పవచ్చును. కాని సంపూర్ణ కార్యక్రమము ముందుగ సభ్యులకు పంపబడవలెను.

యావద్భారత కాంగ్రెసు సంఘమునకు కోరము 50 గ నుండును

ఆర్టికలు 24:—సాంవత్సరిక సమావేశము ముగియగనే యావద్భారత కాంగ్రెసు సంఘమువారు సమావేశమై తమలో 9 మందిని ఎన్నుకొనెదరు. ఈ తొమ్మిదిమంది, అధ్యక్షుడు, కార్యదర్శులు, కోశాధ్యక్షులు కాంగ్రెసు కార్యసంఘసభ్యులుగ నుందురు. వీరు అన్ని విషయములందును యావద్భారత కాంగ్రెసు సంఘమునకు బాధ్యులై యుందురు.

ఆర్టికలు 29:—కాంగ్రెసు మహాసభయందు కార్యక్రమము ఈ క్రిందివిధమున జరుగును.

(ఎ) విషయనిర్ధారణసంఘమువారిచే ఆమోదింపబడినతీర్మానము.

(బి) 25 మంది ప్రతినిధులు ఒకతీర్మానమును అధ్యక్షునకు వ్రాసిపంపవచ్చును. ఈ తీర్మానముపై విషయనిర్ధారణసంఘమువారు ఆలోచించెదరు. విషయనిర్ధారణసంఘమున మూడింట ఒకవంతు సభ్యులైనను ఈ తీర్మానమును ఆమోదించిన మహాసభయందు ఈతీర్మానమును చర్చకు తెచ్చుటకు అధ్యక్షుడు అనుమతి ఇయ్యవచ్చును.

ఆర్టికలు 31:—ఎన్నికల తగాదాలను పరిష్కరించుటకు 12 మందిని యావద్భారత కాంగ్రెసు సంఘమువారు ప్రతిసంవత్సరము ఎన్నుకొనెదరు. ఈ 12 మందిలో తగాదాపడియున్న రెండుపక్షములవారు ఇద్దరిని పేర్కొనెదరు. కాంగ్రెసు అధ్యక్షుడు మూడవవానిని పేర్కొనెదరు. ఈముగ్వురు ఎన్నికతగాదాలను తీర్చెదరు.

ఆర్టికలు 33:—కాంగ్రెసు కార్యక్రమము సాధ్యమైనంతవఱకు హిందుస్థానియందు జరుపవలెను. ఇంగ్లీషు, ఆయాప్రదేశములందలి దేశభాష ఉపయోగింపబడవచ్చును.

కార్యదర్శులు

14. కడచిన సంవత్సరము పనిచేసిన కార్యదర్శులకు వందనములర్పింపబడెను.

అధికారసభ్యులు

15. ఈక్రింది అధికారులు రాబోవు సంవత్సరమునకు నియమింపబడిరి.

కార్యదర్శులు:—పండిత జవహరిలాలు నెహ్రూ, డాక్టరుకిచ్లు, గంగాధరరావు దేశపాండిగార్లు.

కోశాధ్యక్షులు:—వేల్జిలక్ష్మీనప్పు, కేశవశంకరు జగజీవనుజశేం గార్లు.

ఆడిటరు:—మెసర్సు సి. హెచ్. సోపరివాల అండు కంపెని.

అమృతాంజనము
వాయువునొప్పులకు వజ్రాయుధము
పంచభాషచీటి చూచి కొనిన మోసము గలుగదు
అన్ని షాపులలోను దొరకును.
చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 మాత్రమే
బొంబాయి అమృతాంజనండిపో మదరాసు

అఖిలభారత ఖద్దరు ప్రదర్శన ప్రారంభోత్సవము - కాకినాడ

ఆచార్య ప్రఫుల్లచంద్ర రే గారి మహోపన్యాసము

ఆంధ్రదేశాంతర్భాగమున అఖిలభారత ఖద్దరుప్రదర్శన ప్రారంభోత్సవమును జరుపు గౌరవము నాకొసంగ మీరు దయతో నన్నాహ్వానించినపుడు, అచట సమావేశమైన వివిధరాష్ట్రప్రతినిధు లందరకును రాటము ఖద్దరునుగూర్చి నాభావములను వెలిబుచ్చుటకు మహదవకాశము గల్గెనని సంభావించితిని.

నిర్మాణకార్యక్రమ స్తంభనము

ప్రప్రథమమున నేను ఒక విషయమునకై గల్గిన మనోవేధను దెలుపవలయును. దాని నిప్పుడే బైటికి చెప్పెదను. ఖద్దరు ఖద్దరు అని నోటితో అనుటలో మాత్రము సరిపోవుచున్నది. రాటమును గూర్చి ఉపేక్షయు పరాభూతియు యెక్కువగుచున్నది. ఇకను నిర్మాణకార్యక్రమమువిషయము మొత్తముమీదగూడ నష్టేయున్నది. శాసనసభల వోటింగుగోలలో రాటముయొక్క మృదుమధురగానముమణిగిపోయినది. ఈసందర్భమున నాకుగల్గిన వేధ యింతింత గాదు. మరల వెనుకటి మందబుద్ధి ఉపేక్షాభావములు ఆవహించుటనుజూడ ఆత్మవిషణ్ణమును జెందుచున్నది. మన మహానాయకుడు గాంధిమహాత్ముడొసంగిన అద్భుతసందేశము నాయకత్వము అన్నియును పిచ్చిగోలలతోను అల్లరులతోను సమసిపోవుచున్నవి. నేను చెప్పునది విశదముగ జెప్పెదను. రాజకీయనాటకము లాడువారితోను, భావోద్రేకులతోను నా కెట్టికలహమునులేదు. ఈభావోద్రేకమును నాటకమును ప్రజల ఉత్సాహమును పురికొల్పుటకు మంచివియే కాని ప్రజలు నిరాటంకముగ అవిచ్ఛిన్నముగ కార్యనిర్వహణమును జేయకుండిరేని ఈనాటకము లన్నియు వేళాకోళములై దేశభక్తునకు నష్టమును, శత్రువునకు సంతోషమును గల్గుచుండును. దేశముయొక్కస్థితి చూచుసరికి నానోటినుండి యిట్టిమాటలురావలసివచ్చెను. నిర్మాణకార్యక్రమము దాదాపు అంతయు స్తంభించిపోయినది. ఇప్పటికి సంవత్సరన్నరనుండియు, అదేముఖ్యవిషయమగునటుల శాసనసభాప్రవేశవిషయమును గూర్చి పూర్వాపరములను ఒకచేతీరున లాగుచుండిరి. ఇకను రాటము ఖద్దరు జాతీయపాఠశాలలు, అస్పృశ్యత, పంచాయితీలు, గ్రామసంఘనిర్మాణములు యివన్నియును ఒకమూలజేరెను. అవియన్న వెక్కిరింపుభక్తి గల్గి నెమ్మదిగ మూలకు ద్రోసిరి.

ఏమి యీపతనము?

1921 నుండియు యేమియీపతనము? శాసనసభలలోనికిపోయి ప్రతిష్టంభ అసహాయమును జేయుపని పటుతరమైనదా కాదా యను స్వల్పవిషయమును గూర్చి తగాదాలు పడుటకేనా, విద్యార్థులు వేలకొలదిమంది పాఠశాలలనుండి బయటికి వచ్చినదియు, పిల్లలు, పెద్దలు, స్త్రీలు, పురుషులు ఒకరికన్న నొకరు ముందుకుజని జేయిలుకు తీర్థయాత్రాస్థలమని జనినదియు, దేశనాయకులు యిదువఱకెప్పుడును గాననివిధమున ఊపు ఊపినదియు యిందుకేనా? దేశము స్వాతంత్ర్యపు ఆకలితో గొట్టుకొనుచు యీవృధాచర్చలుగాక జీవదాయకమగు పదార్థమును గోరెను. అదృష్టవశాత్తు యిట్టి సందిగ్ధసమయమునకు ఒకలోకోత్తరనాయకుడు సంభవించెను. ఆయన మాటలప్రోగుగాదు. ఆయన మోక్షము నొసంగునట్టి మార్గమును సంకుచితమై క్లిష్టమైనదానిని చూపెను. ఇప్పుడా నాయకుడు మనలోలేడు. అందుకని మనము ఆమార్గమును తప్పుదమా? మోక్షమార్గము సులభమైనది గాదనియు, మంగలకత్తివలె పదునైనదనియు, దానిని పొందుట కష్టమనియు, అంపభివృద్ధి గాంచుట కష్టమనియు ఉపనిషత్తులు చెప్పుచున్నవి. ఐతే మిత్రులారా, యిది యొక్కటియే మార్గము. మరియొకటి యేదియును లేదు.

నాహృదయమందలి ఆవేగమువలన నేను వలయుదానికన్న తీవ్రముగ మాటాడియుండవచ్చును. కాని నేను బెంగాలులో నిర్మాణకార్యక్రమవిషయమును జూడ నాహృదయము అత్యంతశోకావిష్టమాయెను. ఇతర రాష్ట్రములందు ముఖ్యముగ మీ ఆంధ్రదేశమున పరిస్థితులు ఇంతకన్న నెక్కువ ఆశాజనకములుగ నుండవచ్చును. తోటనాయకుడు జాగ్రత్తగ త్యాగముతో వేసిన చిన్నబీజము నాటుకొని అకువేసి పెద్దదైన మహావృక్షము గావచ్చును.

గృహరాట్నము

దేశము అనుష్ఠింపవలసిన నిర్మాణకార్యము నందలి వివిధాంశములలో, గాంధిమహాత్ముడు ముఖ్యమని నొక్కిచెప్పినదియు, ప్రజల ఆర్థికసౌభాగ్యమునకు అవసరమును ముఖ్యము నగునదియు విశ్వానుసరణీయము నని రాటమును గూర్చి చెప్పబడెను. ఎంతదుర్బలుడైనను, ప్రతివాడును, స్త్రీపురుషులు అందరును నిత్యాదాయమునకు బాగా డబ్బుచేర్చుకొనునుపాయ మేది? ప్రతివారును తమకు అవసరముగ కావలసినవాని నన్నిటిని సమకూర్చుకొనుటలోనే ఆ ఉపాయముగలదు. అందుకు మార్గము అందర అందుబాటులోను సులభముగ నున్నది. గృహరాట్నముకన్న యీ కావలసినవాని నన్నిటిని సమకూర్చుమార్గ మేది గలదు? ఎంతటి దుర్బలస్త్రీ యైనను దాని నుపయోగింపగలదు. ఎంతటి బీదవాడైనను దానిని సంపాదించుకొనగలడు. లేదా తయారుజేసికొనగలడు. బాగుచేసికొనగలడు. దానివలన జనసామాన్యము మొత్తముమీద సంపాదించుకొనుదాని కిబ్బడి ఆదాయము వచ్చును. పోనీ దానివల్ల డబ్బురూపమునసే అక్కర లేదన్న కాపువానియింటికి కావలసిన గుడ్డల ఖర్చంతయును గిట్టును. అంతియగాక యింకను మిగులునుకూడాను. ఇది తప్ప మరి యేమార్గమును లేదు. వ్యవసాయము గలదుకాని దానితో కాపు

వాని కాలవ్యవధి యంతయును తీరదు. శక్తితగ్గదు. ఇంతవరకు పురుషుల మాట జెప్పితిని. ఇకను స్త్రీలు సంవత్సర మంతయును. కొంతకాలమును నూలు వడుకుటకు వినియోగింపవచ్చును. ఆనూలు కుటుంబమునకు కావలసిన గుడ్డలకు సరిపోవును. తర్కవిచారణచేసి చూచినను యిదియే పటుత్వముగ గాన్పించుచున్నది. స్వానుభవమునుబట్టి ఈసందర్భమున ఒకటి జెప్పెదను. కూల్నాకరువులోను, ఉత్తరబెంగాలు వరదలప్పుడును సహాయము జేయుటకు యీరాటమునే ప్రవేశబెట్టితిమి. సిద్ధాంతమునందేగాక ఆచరణయందు దీసత్యము దెలిసెను. రైతుకు మరియొక జీవనోపాయ ముండినయెడల ఒకసంవత్సరము పండనంతమాత్రమున అయ్యో యెట్లాయని భయపడనక్కరలేదు. మేము రాటమును దూదిని యిచ్చి నూలువడుకుటను ప్రవేశబెట్టినపుడు బీదకాపులు స్త్రీపురుషు లందరును దానిఫలితముల గాంచి అది దైవదత్త మని భావించిరి.

కొన్ని స్వల్పసంఖ్యలు

కొన్ని స్వల్పసంఖ్యలు చూచినయెడల నే నీవిషయమై యేమాత్రమును అతిశయోక్తి జెప్పనటులు దెలియగలదు. భారతీయునకు సంవత్సరమునకు మొత్తముమీద నెంతయాదాయము వచ్చును? నౌరోజీ, డిగ్బీ, రోమేశదత్తు గారలు యీవిషయమును పూర్తిగచర్చించిరి. కర్జను ప్రభువువారితో గూడ నీవిషయమై చర్చించిరి. బ్రిటిషుప్రభుత్వము క్రింద అత్యంతక్షేమము నొందుచున్న భారతీయునకు ఒక్కొక్కనికి సంవత్సరమునకు సహా 30 రూపాయలు వచ్చునని చెప్పగల్గెను. కావున యీలెక్కవిషయమై సంశయింప నక్కరలేదు. రాజప్రతినిధి వేసిన యీలెక్కప్రకారమే రోజుకు ఆదాయము అణా కాని వచ్చును. రాటమువలన యీ యాదాయమునకు నెంతచేరునో చూచెదము. రోజుకు రాటము 8 గంటలు త్రిప్పినయెడల బాగా వడుకగలవాడు రోజుకు 2 అణాలను సంపాదింపగలడు. మనము లెక్కలో జాగ్రత్తగనుండి పనిజేయు గంటలు తగ్గించినను, తయారుతగ్గినను, రోజుకు ఆదాయము యిబ్బడియగు ననుటకు యేమాత్రమును సందియములేదు.

నేనీ విషయమై యెక్కువగ జెప్పనక్కరలేదు. సంఖ్యలు జూచినచో సంగతు లన్నియు దెలియగలవు. మఱియొక విషయమునుగూడ జ్ఞాపక ముంచుకొనవలయును. నూలువడుకు పనిదానికి మాత్ర మది యుండదు. అందరును దానిని గృహపరిశ్రమముగ నుపయోగించునెడల అది యితర స్వల్పగ్రామపరిశ్రమలకు ఆధారముగ నుండును. గ్రామమంతయును రాటమును పనిజేయు నెడల నేతమగ్గముగూడ త్వరగ పనిజేయుచుండును. దానితోబాటు రంగులు వేయువానికిని వడ్రంగికిగూడ పనిదొరకును. సత్యమును జూచి యెడల నూలువడుకుటయే గ్రామజీవితమునకు ప్రధానపరిశ్రమము. గ్రామమునకు కావలసిన వస్తుజాలమును సమకూర్చుటకును స్వాధీనమై యుండునటుల జేయుటకును యీపరిశ్రమకన్న వేరొకటిలేదు.

ఖద్దరు - పటుతరపరిశ్రమము.

ఈ పరిశ్రమవలన ధైర్యసాహసములును చురుకుదనమును స్వయంసహాయమును అలవడి గ్రామములందు నూతనజీవితము యేర్పడి యిప్పుడు నెమ్మదినెమ్మదిగ ఆవేశించుచున్న వినాశమునుండి తప్పించుకొనవచ్చును.

ఈసంఖ్యలను వ్యక్తులవిషయమున గాక దేశము నంతకును వర్తించునటుల లెక్కజూచునెడల దీనిఫలితము మరింత యెక్కువగ గాన్పించును. భారతదేశీయజనసంఖ్య 32 కోట్లప్రకారము జూచినను కర్జను ప్రభువులెక్కప్రకారము సంవత్సరమునకు 960 కోట్లరూపాయలు ఆదాయమువచ్చును. జనసంఖ్యలో 4వ వంతు రోజుకు రెండుగంటలు వడికినను సంవత్సరాదాయము 90 కోట్లుమెక్కువగును. ఇదంతయు నూలునేతవలనగూడ గాక ఒక్కవడుకుట వల్లమాత్రమే. ఇందు యింకను వడ్రంగులు కమ్మరులు మున్నగుపనివారల ఆదాయముగూడ చేరదు. ఇందువలన విదేశములకుబోవు 60 కోట్లు 70 కోట్లమొత్తము మనదేశములోనే యుండి, దేశము భాగ్యవంతమై, సగము మాడినట్టి బీదకాపుల జీవరక్తము బలపడును.

కొందరీసంఖ్యలవైపరీత్యమును జూచి వెకాకోళము జేయవచ్చును. అట్టివారిని పాపమనిమాత్ర మనవలయును. వారలకుండు సంకుచితభావాదర్శములతో యీపరిశ్రమయొక్క మహాద్భుతఫలితములను వారు గ్రహింపజాలరు. ఈజాయింటు స్టాకుకంపెనీలు, ట్రస్టులు, మున్నగునవి గూడ వానికి సరిరావు. ఇట్లు విశ్వానుసరణీయమైన యెడల, నీపరిశ్రమము చాల పటుతరమైనది కాగలదు.

విభాగసమస్య

విభాగసమస్య చాల ముఖ్యమైనది. ధనము బైటికెక్కడికి పోకుండ దేశములోనే ఒకచోట నుంచువిషయమైన యెడల, ఆపనిని పెద్దపెద్ద కంపెనీలు యేయెలెక్ట్రికుపవరుమిల్లులనో బెట్టి పనిజేయవచ్చును. కాని యీధనవిభాగమునకు మిల్లులును యితరకంపెనీలును చాలవు. మిల్లులు లాభముల దీయునేగాని వానిని పంచిపెట్టజాలవు. వస్తునిర్మాణముకన్న పంచిపెట్టుట తక్కువ అవసరమైనదికాదు. మనదేశములో అదృష్టవంతులగు మిల్లుయజమానులు విపరీతలాభముల గొట్టి బలియుచుండినయెడల, లక్షలకొలదిమంది మాడునపుడు మనకు వచ్చులాభమేమి? ఇందువలన ధనభాగ్యములలో అసమానత్వ మేర్పడును. ఆకలి, పనిలేకుండుట మున్నగునవి మరింతఘోరముగ గాన్పించును. ఇప్పుడున్న క్లిష్టసమస్యకు తోడు మరియొకసంగ్రామము ఒక తరగతికిని మరియొక తరగతికిని సంభవించును. దీనినిబట్టి నేను చెప్పునది పెద్దరకపుపరిశ్రమలన్నియు అణచివేయవలెనన్నను ఆపని జరుగదు. ఐతే అంత అపాయకరముగ నుండని మార్గములవలన అట్టిఫలితమే చేకూరు నెడల అది నిజముగా మంచిదే. ఇట్టివిభాగకార్యము రాటమును ప్రవేశపెట్టిన యెడల దానియంతట నదియే జరుగును. ఈవిషయమునే గాంధిమహాత్ముడు చక్కని వచనములలో నిట్లుచెప్పెను. “వర్షము జేసినటుల మనుష్యుడు యెంత తెలివిగ పనిజేసినను నీరు భూమి యంతను పర్వునటుల జేయజాలడు. దానికి ఇరిగేషను శాఖగాని పూర్వాచారచట్టములుగాని, పరీక్షగాని, నీటితీరువగాని యేమియు అక్కరలేదు. అంతయును సులభముగ నెమ్మదిగ జరుగును. అవి పరిపూర్తి బొందెనేని దానివిష

అఖిలభారత ఖద్దరు ప్రదర్శన ప్రారంభోత్సవము - కాకినాడ

ఆచార్య ప్రఫుల్లచంద్ర రే గారి మహోపన్యాసము

ఆంధ్రదేశాంతర్భాగమున అఖిలభారత ఖద్దరుప్రదర్శన ప్రారంభోత్సవమును జరుపు గౌరవము నా కొసంగ మీరు దయతో నన్నాహ్వానించినపుడు, అచట సమావేశమైన వివిధరాష్ట్రప్రతినిధు లందరకును రాటము ఖద్దరునుగూర్చి నాభావములను వెలిబుచ్చుటకు మహదవకాశము గల్గెనని సంభావించితిని.

నిర్మాణకార్యక్రమ స్తంభనము

ప్రప్రథమమున నేను ఒక విషయమునకై గల్గిన మనోవేధను దెలుపవలయును. దాని నిప్పుడే బైటికి చెప్పెదను. ఖద్దరు ఖద్దరు అని నోటితో అనుటతో మాత్రము సరిపోవుచున్నది. రాటమును గూర్చి ఉపేక్షయు పరాభూతియు యెక్కువగుచున్నది. ఇకను నిర్మాణకార్యక్రమమువిషయము మొత్తముమీదగూడ నట్లేయున్నది. శాసనసభల వోటింగుగోలలో రాటముయొక్క మృదుమధురగానముమణిగిపోయినది. ఈసందర్భమున నాకుగల్గిన వేధ యింతింత గాదు. మరల వెనుకటి మందబుద్ధి ఉపేక్షాభావములు ఆవహించుటనుజూడ ఆత్మవిషణ్ణమును జెందుచున్నది. మన మహానాయకుడు గాంధిమహాత్ము డొసంగిన అద్భుతసందేశము నాయకత్వము అన్నియును పిచ్చిగోలలతోను అల్లరులతోను సమసిపోవుచున్నవి. నేను చెప్పునది విశదముగ జెప్పెదను. రాజకీయనాటకము లాడువారితోను, భావోద్రేకులతోను నా కెట్టికలహమునులేదు. ఈభావోద్రేకమును నాటకమును ప్రజల ఉత్సాహమును పురికొల్పుటకు మంచివియే కాని ప్రజలు నిరాటంకముగ అవిచ్ఛిన్నముగ కార్యనిర్వహణమును జేయకుండిరేని ఈనాటకము లన్నియు వేళాకోళములై దేశభక్తునకు నష్టమును, శత్రువునకు సంతోషమును గల్గుచుండును. దేశముయొక్కస్థితి చూచుసరికి నానోటినుండి యిట్టిమాటలురావలసివచ్చెను. నిర్మాణకార్యక్రమము దాదాపు అంతయు స్తంభించిపోయినది. ఇప్పటికి సంవత్సరన్నరనుండియు, అదేముఖ్యవిషయ మగునట్టుల శాసనసభాప్రవేశవిషయమును గూర్చి పూర్వాపరములను ఒకచేతీరున లాగుచుండిరి. ఇకను రాటము ఖద్దరు జాతీయపాఠశాలలు, అస్పృశ్యత, పంచాయితీలు, గ్రామసంఘనిర్మాణములు యివన్నియును ఒకమూలజేరెను. అవియన్న వెక్కిరింపుభక్తి గల్గి నెమ్మదిగ మూలకు ద్రోసిరి.

ఏమి యీపతనము?

1921 నుండియు యేమియీపతనము? శాసనసభలలోనికిపోయి ప్రతిష్టంభ అసహాయమును జేయుపని పటుతరమైనదా కాదా యను స్వల్పవిషయమును గూర్చి తగాదాలు పడుటకేనా, విద్యార్థులు వేలకొలదిమంది పాఠశాలలనుండి బయటికి వచ్చినదియు, పిల్లలు, పెద్దలు, స్త్రీలు, పురుషులు ఒకరికన్న నొకరు ముందుగజని జేయిలుకు తీర్థయాత్రాస్థలమని జనినదియు, దేశనాయకులు యిదివఱకెప్పుడును గాననివిధమున ఊపు ఊపినదియు యిందుకేనా? దేశము స్వాతంత్ర్యపు ఆకటితో గొట్టుకొనుచు యీవృథాచర్చలుగాక జీవదాయకమగు పదార్థమును గోరెను. అదృష్టవశాత్తు యిట్టి సందిగ్ధసమయమునకు ఒకలోకోత్తరనాయకుడు సంభవించెను. ఆయన మాటలప్రోగుగాడు. ఆయన మోక్షము నొసంగునట్టి మార్గమును సంకుచితమై క్లిష్టమైనదానిని చూపెను. ఇప్పుడా నాయకుడు మనలోలేడు. అందుకని మనము ఆమార్గమును తప్పుదమా? మోక్షమార్గము సులభమైనది గాదనియు, మంగలకత్తివలె పదునైనదనియు, దానిని పొందుట కష్టమనియు, అందభివృద్ధిగాంచుట కష్టమనియు ఉపనిషత్తులు చెప్పుచున్నవి. ఐతే మిత్రులారా, యిది యొక్కటియే మార్గము. మరియొకటి యేదియును లేదు.

నాహృదయమందలి ఆవేగమువలన నేను వలయుదానికన్న తీవ్రముగ మాటాడియుండవచ్చును. కాని నేను బెంగాలులో నిర్మాణకార్యక్రమవిషయమును జూడ నాహృదయము అత్యంతశోకావిష్ట మాయెను. ఇతర రాష్ట్రములందు ముఖ్యముగ మీ ఆంధ్రదేశములో పరిస్థితులు ఇంతకన్న నెక్కువ ఆశాజనకములుగ నుండవచ్చును. తోటనాయకుడు జాగ్రత్తగ త్యాగముతో వేసిన చిన్నబీజము నాటుకొని ఆకువేసి పెద్దదైన మహావృక్షము గావచ్చును.

గృహరాట్నము

దేశము అనుష్ఠింపవలసిన నిర్మాణకార్యము నందలి వివిధాంశములలో, గాంధిమహాత్ముడు ముఖ్యమని నొక్కిచెప్పినదియు, ప్రజల ఆర్థికసౌభాగ్యమునకు అవసరమును ముఖ్యము నగునదియు విశ్వానుసరణీయము నని రాటమును గూర్చి చెప్పబడెను. ఎంతదుర్బలుడైనను, ప్రతివాడును, స్త్రీపురుషులు అందరును నిత్యాదాయమునకు బాగా డబ్బు చేర్చుకొనునుపాయ మేది? ప్రతివారును తమకు అవసరముగ కావలసినవాని నన్నిటిని సమకూర్చుకొనుటలోనే ఆ ఉపాయముగలదు. అందుకు మార్గము అందర అందుబాటులోను సులభముగ నున్నది. గృహరాట్నముకన్న యీ కావలసినవాని నన్నిటిని సమకూర్చుమార్గ మేది గలదు? ఎంతటి దుర్బలస్త్రీ యైనను దాని నుపయోగింపగలదు. ఎంతటి బీదవాడైనను దానిని సంపాదించుకొనగలడు. లేదా తయారుజేసికొనగలడు. బాగుచేసికొనగలడు. దానివలన జనసామాన్యము మొత్తముమీద సంపాదించుకొనుదాని కిబ్బడి ఆదాయము వచ్చును. పోనీ దానివల్ల డబ్బురూపముననే అక్కర లేదన్న కాపువానియింటికి కావలసిన గుడ్డల ఖర్చంతయును గిట్టును. అంతియగాక యింకను మిగులునుకూడాను. ఇది తప్ప మరి యేమార్గమును లేదు. వ్యవసాయము గలదుకాని దానితో కాపు

వాని కాలవ్యవధి యంతయును తీరదు. శక్తితగ్గదు. ఇంతవరకు పురుషుల మాట జెప్పితిని. ఇకను స్త్రీలు సంవత్సరమంతయును కొంతకాలమును నూలు వడుకుటకు వినియోగింపవచ్చును. ఆనూలు కుటుంబమునకు కావలసిన గుడ్డలకు సరిపోవును. తర్కవిచారణచేసి చూచినను యిదియే పటుత్వముగ గాన్పించుచున్నది. స్వానుభవమునుబట్టి ఈసందర్భమున ఒకటి జెప్పెదను. కూల్నా కరువులోను, ఉత్తరబెంగాలు వరదలప్పుడును సహాయము జేయుటకు యీరాటమునే ప్రవేశబెట్టితిమి. సిద్ధాంతమునం దేగాక ఆచరణయందుం దీసత్యము దెలిసెను. రైతుకు మరియొక జీవనోపాయ ముండినయెడల ఒకసంవత్సరము పండనంతమాత్రమున అయ్యో యెట్లాయని భయపడనక్కరలేదు. మేము రాటమును దూదిని యిచ్చి నూలువడుకుటను ప్రవేశబెట్టినపుడు బీదకాపులు స్త్రీపురుషు లందరును దానిఫలితముల గాంచి అది దైవదత్త మని భావించిరి.

కొన్ని స్వల్పసంఖ్యలు

కొన్ని స్వల్పసంఖ్యలు చూచినయెడల నీవిషయమై యేమాత్రమును అతిశయోక్తి జెప్పనటులు దెలియగలదు. భారతీయునకు సంవత్సరమునకు మొత్తముమీద నెంతయాదాయము వచ్చును? నౌరోజీ, డిక్బీ, రోమేశదత్తుగారలు యీవిషయమును పూర్తిగచర్చించిరి. కర్జను ప్రభువారితో గూడ నీవిషయమై చర్చించిరి. బ్రిటిషుప్రభుత్వము క్రింద అత్యంతక్షేమము నొందుచున్న భారతీయునకు ఒక్కొక్కనికి సంవత్సరమునకు మహా 80 రూపాయలు వచ్చునని చెప్పగల్గెను. కావున యీలెక్కవిషయమై సంశయింప నక్కరలేదు. రాజప్రతినిధి వేసిన యీలెక్కప్రకారమే రోజుకు ఆదాయము అణా కాని వచ్చును. రాటమువలన యీ యాదాయమునకు నెంతచేరునో చూచెదము. రోజుకు రాటము 8 గంటలు త్రిప్పినయెడల బాగా వడుకగలవాడు రోజుకు 2 అణాలను సంపాదింపగలడు. మనము లెక్కలో జాగ్రత్తగనుండి పనిజేయు గంటలు తగ్గించినను, తయారుతగ్గినను, రోజుకు ఆదాయము యిబ్బడియగు ననుటకు యే మాత్రమును సందియములేదు.

నేనీ విషయమై యెక్కువగ జెప్పనక్కరలేదు. సంఖ్యలు జూచిననే సంగతు లన్నియు దెలియగలవు. మఱియొక విషయమునుగూడ జ్ఞాపక ముంచుకొనవలయును. నూలువడుకు పనిదానికి మాత్ర మది యుండదు. అందరును దానిని గృహపరిశ్రమముగ నుపయోగించునెడల అది యితర స్వల్పగ్రామపరిశ్రమలకు ఆధారముగ నుండును. గ్రామమంతయును రాటమును పనిజేయు నెడల నేతమగ్గముగూడ త్వరగ పనిజేయుచుండును. దానితోబాటు రంగులు వేయువానికిని వడ్రంగికిగూడ పనిదొరకును. సత్యమును జూచి యెడల నూలువడుకుటయే గ్రామజీవితమునకు ప్రధానపరిశ్రమము. గ్రామమునకు కావలసిన వస్తుజాలమును సమకూర్చుటకును స్వాధీనమై యుండునటుల జేయుటకును యీపరిశ్రమకన్న వేరొకటిలేదు.

ఖద్దరు - పటుతరపరిశ్రమము.

ఈ పరిశ్రమవలన ధైర్యసాహసములును చురుకుదనమును స్వయంసహాయమును అలవడి గ్రామములందు నూతనజీవితము యేర్పడి యిప్పుడు నెమ్మదినెమ్మదిగ ఆవేశించుచున్న వినాశమునుండి తప్పించుకొనవచ్చును.

ఈసంఖ్యలను వ్యక్తులవిషయమున గాక దేశము నంతకును వర్తించునటుల లెక్కజూచునెడల దీనిఫలితము మరింత యెక్కువగ గాన్పించును. భారతదేశీయజనసంఖ్య 32 కోట్లప్రకారము జూచినను కర్జను ప్రభువులెక్కప్రకారము సంవత్సరమునకు 960 కోట్లరూపాయలు ఆదాయమువచ్చును. జనసంఖ్యలో 4వ వంతు రోజుకు రెండుగంటలు వడికినను సంవత్సరాదాయము 90 కోట్లు యెక్కువగును. ఇదంతయు నూలు నేతవలనగూడ గాక ఒక్కవడుకుట వల్లమాత్రమే. ఇందు యింకను వడ్రంగులు కమ్మరులు మున్నగుపనివారల ఆదాయము గూడ చేరదు. ఇందువలన విదేశములకుబోవు 60 కోట్లు 70 కోట్లమొత్తము మనదేశములోనే యుండి, దేశము భాగ్యవంతమై, సగము మాడునట్టి బీదకాపుల జీవరక్తము బలపడును.

కొందరీసంఖ్యలవైపరీత్యమును జూచి వేళాకోళము జేయవచ్చును. అట్టివారిని పాపమనిమాత్ర మనవలయును. వారలకుండు సంకుచితభావాదర్శములతో యీపరిశ్రమయొక్క మహాద్భుతఫలితములను వారు గ్రహింపజాలరు. ఈజాయింటు స్టాకుకంపెనీలు, ట్రస్టులు, మున్నగునవి గూడ వానికి సరిరావు. ఇట్లు విశ్వానుసరణీయమైన యెడల, నీపరిశ్రమము చాల పటుతరమైనది కాగలదు.

విభాగసమస్య

విభాగసమస్య చాల ముఖ్యమైనది. ధనము బైటికెక్కడికి పోకుండ దేశములోనే ఒకచోట నుంచువిషయమైన యెడల, ఆపనిని పెద్దపెద్ద కంపెనీలు యేయెలెక్ట్రిక్కుపవరుమిల్లులనో బెట్టి పనిజేయవచ్చును. కాని యీధనవిభాగమునకు మిల్లులును యితరకంపెనీలును చాలవు. మిల్లులు లాభముల దీయునేగాని వానిని పంచిపెట్టజాలవు. వస్తునిర్మాణముకన్న పంచిపెట్టుట తక్కువ అవసరమైనది కాదు. మనదేశములో అదృష్టవంతులగు మిల్లుయజమానులు విపరీతలాభముల గొట్టి బలియుచుండినయెడల, లక్షలకొలదిమంది మాడునపుడు మనకు వచ్చులాభమేమి? ఇందువలన ధనభాగ్యములలో అసమానత్వమేర్పడును. ఆకలి, పనిలేకుండుట మున్నగునవి మరింతఘోరముగ గాన్పించును. ఇప్పుడున్న క్లిష్టసమస్యకు తోడు మరియొకసంగ్రామము ఒక తరగతికిని మరియొక తరగతికిని సంభవించును. దీనినిబట్టి నేను చెప్పునది పెద్దరకపుపరిశ్రమలన్నియు అణచివేయవలెనన్నను ఆపని జరుగదు. ఐతే అంత అపాయకరముగ నుండని మార్గములవలన అట్టిఫలితమే చేకూరునెడల అది నిజముగా మంచిదే. ఇట్టివిభాగకార్యము రాటమును ప్రవేశపెట్టిన యెడల దానియంతట నదియే జరుగును. ఈవిషయమునే గాంధిమహాత్ముడు చక్కని వచనములలో నిట్లుచెప్పెను. "వర్షము జేసినటుల మనుష్యుడు యెంత తెలివిగ పనిజేసినను నీరు భూమి యంతను పర్వునటుల జేయజాలడు. దానికి ఇరిగేషను శాఖగాని పూర్వాచారచట్టములుగాని, పరీక్షగాని, నీటితీరువగాని యేమియు అక్కరలేదు. అంతయును సులభముగ నెమ్మదిగ జరుగును. అవి పరిపూర్తి బొందెనేని దానివిష

యమై ఆలోచింపనక్కరయే లేదు. రాటమునకు గూఢ అట్టిపర్వణ విభాగశక్తియే గలదు. బహుసులభముగ లక్షలకొలది ఇండ్లలో భాగ్య ముండునటుల జేయును."

రాటపువిలువ

రాటమువల్ల కలుగు అమూల్యమగులాభ మొకటియున్నది. ధనమును సమముగ పంచిపెట్టును. ఆర్థికదుర్దశను అంతమొందించుటకు ప్రబలసాధనము. రాటము భారతదేశమునకు క్రొత్తది కాదు. వ్యవసాయము వెనుక వడకుటయే భారతదేశ పరిశ్రమలయందు అనాదినుండి అగ్రస్థానము నాక్రమించియున్నది నూరుసంవత్సరములకు పూర్వముకూడ గ్రామములందలి ప్రతిగృహమునందును రాటములుపయోగింపబడుచుండెను రాటము లేని గృహము అరుదుగనుండెనో ఎంతమందికి లాభకరముగ నుండెనో తెలుపుటకు 1798-1814సంవత్సరములందు భారతదేశపు ఆర్థిక పరిస్థితులను గురించి డాక్టరు ఫ్రాన్సిస్ బుకననుగారు ప్రకటించిన నివేదికమునందలి కొన్ని భాగముల నీదిగువ నుదహరించుచున్నాను:—

"పాట్నా బిహారుజిల్లాల జనసంఖ్య 3364420. వీరిలో 230426 మంది దినమునకు కొన్నిగంటలకాలము రాటముపై నూలు వడకుచుండిరి. సగటున సంవత్సరమున కొక్కొక్కరు రూ 7-2-9 సంపాదించుచుండిరి. వడకిననూలు ధర రూ 2367277/. ప్రత్తిధర 1286272 రూప్యములు పోను 1081005 రూప్యములు మొత్తముమీద లాభము కలుగుచుండెను.

షహబాదు జిల్లాయందు వడకుట ప్రధానపరిశ్రమగ నుండెను. 159500 మంది స్త్రీలు సంవత్సరమునకు 2258000 రూప్యముల విలువ గల నూలును వడకుచుండిరి. ప్రత్తివెలపోను ఒక్కొక్కగృహమునకు కొంత ఆదాయమైనను ఏర్పడుచుండెను. (ఆకాలము 22 లక్షలు ఈ కాలము కోటిరూప్యములతో సమానముగ నుండునని గ్రహింపవలెను.)

భగల్పూరుజిల్లా జనసంఖ్య 2019900. స్త్రీలు 160000 మంది వడకుచు సంవత్సరమునకు 4½ రూప్యములు సంపాదించుకొనుచుండిరి.

గోరకపూరు జిల్లాలో 175300 మంది స్త్రీలు సగటున సంవత్సరమున కొక్కొక్కరు రూ 2-2-0 లాభమును సంపాదించుకొనుచుండిరి.

దినజారుజిల్లాలో ఉన్నత తరగతులకు చేరిన స్త్రీలు కూడ వడకుచుండెడివారు. బ్రాహ్మణస్త్రీలుకూడ విరామసమయములందు వడకుచుండిరి. 8 లక్షలమంది స్త్రీలు సంవత్సరమునకు సగటున ఒక్కొక్కరు మూడురూప్యముల సంపాదించుకొనుచుండిరి.

పూర్ణియజిల్లాలో వడకుట గౌరవమగు వృత్తిగ పరిగణింపబడుచుండెను. జిల్లాయందలి స్త్రీలందరు విరామసమయములందు వడకుచుండిరి. జనసంఖ్య 2304380.

తూర్పుమైసూరునందు బ్రాహ్మణులు తప్ప మిగతజాతులకు చేరిన స్త్రీలందరు ప్రతివారము నూలుకొని వడకి అమ్ముచుండెడివారు. కోయంబుత్తూరు జిల్లాలో వ్యవసాయుల కుటుంబములకు చేరినవారందరు చక్కగ వడుకగలవారు.

నేతగాండ్రు

నేతగాండ్ర సంఖ్యకూడ అధికముగనుండెను. పాట్నా బీహారు జిల్లాలయందు 750 మగ్గములుండెను 540000 రూప్యముల విలువగల గుడ్డలు ప్రతిసంవత్సరము తయారగుచుండెను. లాభము 81400 రూప్యములు. ఒక్కొక్కమగ్గమున సగటున 108 రూప్యములు లాభముకలుగుచుండెను. ఒకమగ్గమునకు ముగ్గురు పనివారున్న చాలును. మొద్దుగుడ్డలు నేయువారికి మగ్గమునకు 34 రూప్యములలాభము కలుగుచుండెను.

షహబాదు జిల్లాలో 7950 మగ్గములుండెను. భగల్పూరు జిల్లాలో పట్టుబట్టలు నేయబడుచుండెను. 3276 మగ్గము లుండెను. ఒక్కొక్కపనివారికి సగటున 46 రూప్యములు లాభము వచ్చుచుండెను. ఈ జిల్లాలో పట్టుగుడ్డలు నేయుటకు కాక నూలుగుడ్డలు నేయుటకు 7279 మగ్గము లుండెను. సగటున ఒక్కొక్క పనివానికి 2 రూప్యములు లాభము కలుగుచుండెను.

గోరకపూరు జిల్లాలో 5434 నేతగాండ్ర కుటుంబములుండెను. 6174 మగ్గములుండెను. ఒక్కొక్క మగ్గమునకు సంవత్సరమునకు 88 రూప్యముల ఆదాయము కలుగుచుండెను.

డంగరుపూరు జిల్లాలో వడుకు ప్రత్తిపేక నూలుతో గుడ్డలు నేయబడుచుండెను. నెలకు ఒక మగ్గమున 20 రూప్యముల వెలగల గుడ్డలు తయారగుచుండెను. 800 మగ్గములు ఈ జిల్లాయందుండెను.

తూర్పుమైసూరునందు నేతగాండ్రు దినమునకు 4 అణాలు సంపాదించుకొనుచుండిరి.

ఈ లెక్కలపై వ్యాఖ్యాన మొనర్చుట అనవసరము. ఈ విధమున నేతగాండ్రు విరామసమయములందు నూలువడుకు స్త్రీలు దేశపు ఆదాయమును కోట్లకొలది రూప్యములు అధికము చేయుచుండిరి. అందరు నూలువడకుచుండుటచేత భారతదేశమునుండి గుడ్డలు విదేశములకు ఎగుమతి చేయబడుచుండెను. ఈ విషయమై మహాత్ముడు చెప్పిన విలువగలమాటలను ఈ దిగువ నుదహరించుచున్నాను.—

ప్రతిగ్రామమునందును, నగరమునందును, జిల్లాయందును, వాటివాటి అవసరములకు కావలసినంత నూలుగుడ్డలు తయారగుచుండెను. ఈ కారణమువల్ల రైల్వేఖర్చులు, కమీషను వర్తకుల దోపిడి లేకుండెను. ఇట్టి పరిస్థితులు ఈ కాలమున ఏర్పడుటకు వీలులేకుండిన విదేశవస్త్రములను బహిష్కరించి ఈదేశమునందు తయారగు గుడ్డలు దేశమందంతయు సమముగా వ్యాపించునట్లు పనిచేయవచ్చును.

మహాత్ముని అద్భుతవాదము

ఈసమస్యను తనసహజ సుందరవాక్యములతో మహాత్ముడు ఈక్రిందివిధమున వివరించెను:—

మిల్లుగుడ్డలకు బదులు నేతగుడ్డల నుపయోగింపవలెనని నేను బోధించుచు అభివృద్ధికి ఆటంకము కలుగజేయుచున్నానని నన్ను కొందరు ఆక్షేపించుచున్నారు. మిల్లులను అణగద్రొక్కవలయుననుట నాయు

ద్దేశముకాదు. భారతదేశమునం దొక్కొక్కనికి సగటున 13 గ॥ గుడ్డ కావలెను. భారతీయులకు మొత్తముమీద కావలసినగుడ్డలలో సగము నంతుకూడ మిల్లులు తయారుచేయుటలేదు. భారతదేశమున ప్రత్తిపంటమాత్రము సమృద్ధిగ నున్నది. లక్షలకొలది ప్రత్తిమూటలు ప్రతిసంవత్సరము జపానుకు లంకాషైరుకు ఎగుమతి చేయబడుచున్నవి. చేతితో వడికి గుడ్డలునేయుటకు మనకు సామర్థ్య మున్నను విదేశములకు ప్రత్తిని ఎగుమతిచేసి వస్త్రములను దిగుమతి చేయుచున్నారు. వ్యవసాయమునకు తోడుగ మరియొకవృత్తి భారతీయుల కుండుట అత్యవసరము. నూతన యంత్రసామగ్రులవల్ల ఈప్రాచీనరాటపు పరిశ్రమ అంతమొందినదని చెప్పుటయందు సత్యములేదు ఈస్టుఇండియా కంపెనీవారు దురద్దేశముతోడను అక్రమపద్ధతులతోడను ఈపరిశ్రమను అణగద్రొక్కిరి. మిల్లు పరిశ్రమాభివృద్ధికి భంగము కలుగని విధమున రాటపు పరిశ్రమకూడ వృద్ధిచెందవచ్చును. ఈప్రాచీనపరిశ్రమ మరల సుస్థాపితమొనర్పబడిన విదేశములకు పోవుచున్న కోట్లకొలది రూప్యములు మనదేశమునందే నిలచియుండును.

గంగను గంగోత్రికి నెట్టగలమా ?

ఆక్షేపించుటకు వీలులేనివిధమున స్పష్టముగా సహేతుకముగ మహాత్ముడు తనకార్యక్రమమును సమర్థించెను. కాని ఈ కార్యక్రమమును ఆక్షేపించువా రెంతమందో యున్నారు. ఈ కాలమున విద్యుచ్ఛక్తి స్టీముయంత్రాలయములు అధికముగ ఉపయోగింపబడుచుండగ రాటమును నమ్ముకొనుట అవివేకమని కొందరు అభిప్రాయపడుచున్నారు. ఆధునికపద్ధతుల నంతమొందించి ప్రాచీనపరికరముల నుపయోగింపనెంచుట నాగరికతకు భంగము కలుగజేయుట యని కొందరు చెప్పుచున్నారు. రాటము యంత్రములతో పోటీచేయజాలదనియు ఇతరదేశముల చరిత్ర తనవాదమును నివర్శించుచున్నదనియు గంగను గంగోత్రికి నెట్టజాలమనియు తంతివార్తలు టెలిఫోనులు, రైలుమార్గములు, విద్యుచ్ఛక్తికాలమును సంపూర్ణముగ మార్చుచుండ పిచ్చిభ్రమలకు లోనగుట అవివేకమని కొందరు నిరసించుచున్నారు.

ఆక్షేపణలు అధికముగనున్నను నావిశ్వాస మెంతమాత్రము క్షీణించుట లేదు. ప్రతివాదములు బలవంతములైనవేగాని ప్రతిపక్షులు పరిస్థితులను సమముగ గ్రహించుటలేదు. నాకట్టి పిచ్చిభ్రమలు లేవు. ఆధునికయంత్రాలయములను పొగగొట్టములను అంత మొందింపవలయునని నేను కోరుటలేదు. నాపూర్వచరిత్రవల్ల నాకు పాశ్చాత్యనాగరికతయందును, పాశ్చాత్యయంత్రముల పట్లను ద్వేషము లేదని మీరు గ్రహింపగలరు. నేను 8 సంవత్సరములు ఇంగ్లాండునం దుంటిని. బెంగాలునందు పాశ్చాత్య నాగరికతకు చేరిన ఒకపరిశ్రమ వ్యాపింపజేయుటయందు అధికముగ పాటుపడియుంటిని. దేశీయు లుపయోగించుసబ్బునుబట్టి ఆదేశపు నాగరికతను సూచించుననియు దేశమునందు, తయారగు గంధకధృతి ఆదేశపుపరిశ్రమాభివృద్ధిని సూచించుననియు జర్మనీ శాస్త్రజ్ఞుడు లీబిరు నూరుసంవత్సరములకు పూర్వము చెప్పియుండిరి. విదేశములందు తయారగు సబ్బులతో పోటీచేయు సబ్బులను తయారుచేయు వంగరాష్ట్రమునందలి యంత్రాలయములకును నాకును కొంత సంబంధమున్నది. బెంగాలు కెమికలు ఫార్మాస్యూటికలు వర్క్సు కంపెనీని స్థాపించినవారిలో నేనొకడను. ఈకంపెనీవారు అధికముగ గంధకధృతిని తయారు చేయుచున్నారు. ఈ కారణములవల్ల పాశ్చాత్యనాగరికతను నేను ద్వేషించుటలేదని స్పష్టమగుచున్నది. కావున రాటముభారతదేశమునకు ఆర్థికముగ మోక్షము నొసగునని చెప్పునప్పుడు యంత్రములవలని లాభమునుకూడ గుర్తెరిగి చెప్పుచున్నానని మీరు అంగీకరింపవలెను.

ఇది మిల్లులపై దండయాత్ర కాదు

ఈసందర్భమున మహాత్ముడు కూడ నిట్లువ్రాసెను:—

“నేను అభివృద్ధికి ఆటంకము కలుగజేయుచున్నానా? యంత్రములకు బదులు రాటములు మగ్గము లుపయోగింపబడవలయునని కోరుచున్నానా? రైలుబండ్లకు బదులు యెద్దుబండ్ల నుపయోగింపవలయునని కోరుచున్నానా? యంత్రాలయముల నంతమొందింపవలయునని కోరుచున్నానా? పలువురు ఇట్టి ప్రశ్నలు నన్ను అడుగుచున్నారు వారికి తగువిధమున ప్రత్యుత్తర మిచ్చెదను.

యంత్రాలయము లంతమొందిన నేను చింతింపను. అది గొప్ప దురవస్థయని నేను తలంపను. కాని యంత్రాలయములందు తయారు అగు గుడ్డలకు తోడుగ రాటములు మగ్గముల సహాయమువల్ల గుడ్డలు తయారు కావలయుననియు విదేశములకు పోవుచున్న కోట్లకొలది రూప్యములు భారతదేశమునందలి బీదకుటుంబములయందు నిలచియుండవలయుననియు నేను కోరుచున్నాను. భారతీయులందరు తమ విరామకాలమున రాటములపై వడుకుటకు సంకల్పించుకొనిన గాని నాయుద్దేశము నెరవేరదు”.

వడకుట-సంసారధర్మము.

రాటము ఆర్థికముగ లాభకరము కాదనియు యంత్రములతో పోటీచేయజాలదనియు వాదించుట అప్రస్తుతము. యంత్రాలయములందు అధికముగ తయారగు గుడ్డలతో ఖద్దరుగుడ్డలు పోటీచేయవచ్చునని కూడ చెప్పజాలము. ఇదియొక వ్యాపారము కాదు. ప్రతియింటి దొడ్డియందును ప్రత్తిని పండించి ఆప్రత్తిని ఆయింటివారు వడికి, గ్రామమునందలి నేతగానికి స్వల్పమగుకూలి ఇచ్చి ఆనూలును గుడ్డగ తయారుచేయించి ఆగుడ్డలను ఆకుటుంబమువా రుపయోగింపవలెను. ప్రతిదినము మనము అంగళ్లయందు అన్నము కూరలు మున్నగునవి కొనుటలేదు. ఇంటియందు వంటచేసికొని భుజించుచున్నాము. మనకు కావలసిన ఆహారమును మనమెట్లు స్వయముగ తయారుచేసికొనుచున్నామో అట్లే కుటుంబమునకు కావలసిన గుడ్డలను కుటుంబమువారు తయారు చేసికొనవలెను. ప్రత్తిని కూడ కొనకూడదు. ఇంటిదొడ్డియందు కుటుంబమునకు కావలసిన ప్రత్తిని పండించుకొనవలెను. ఆహారము ఎట్లు తయారుచేసికొనుచున్నామో అట్లేధరించుకొనుటకు గుడ్డలుకూడ తయారుచేసికొనవలెను. ఈకార్యక్రమమును ఆక్షేపించుట కెవ్వరును సాహసింపరు. ప్రతిపక్షుల ఆక్షేపణలన్నియు ఈకార్యక్రమమునకు అనువర్తింపవు.

కాని ఈవిధమున ప్రతిగృహమునందు జరుగుట అసాధ్యము. కొంతమంది ఇతరవృత్తులయందుండి ఈ వృత్తిని అవలంబింపజాలకపోవచ్చును. కొన్నిగృహములందు నూలు అధికముగ తయారు కావచ్చును. ఈనూలుతో తయారు అగు గుడ్డలు ఇతరులు కొనవచ్చును.

అందరు వడుకవలయునని కాంగ్రెసువారు కోరుచున్నారనికొందరు ఆక్షేపించుచున్నారు. లండనునందు ప్రకటింపబడు 'నేషను' పత్రిక ఇట్లు వ్రాసెను. — "రాటమును వ్యాపింపచేయుట వెనుకకుపోవుటయగును. గంటకాలములో సులభముగ యంత్రములు చేయతగిన పనిని వదలి లెక్కలేని విద్యావంతులు, శ్రమపడవలయునని కోరుట విపరీతముగ నున్నది." కాని ఎల్లరు వడుకజాలరను అంశమును ఖద్దరు కార్యమును ప్రతిపాదించినవారు అంగీకరించియేయున్నారు.

బీదలకు మోక్షము

అందఱు వడుకవలయునను వాదమును కొంతవరకు ఆక్షేపింపవచ్చును. ఒక క్రొత్తఉద్యమము వ్యాపింపవలయుననిన చదువుకొన్నవారు ఆయుద్యమమునందు పనిచేసినగాని సామాన్యజనులు అనుసరింపరు. విద్యావంతులు చేయుపని గౌరవకరమైనదనితలచి సామాన్యులు వారు చేయునట్లు చేయుదురు. కావుననే ప్రారంభమున విద్యావంతులు అందరు వడుకవలయునని మహాత్ముడు కోరెను. కాని నిజముగ ఈరాటము నుపయోగింపవలసినవారు గ్రామములందలి వ్యవసాయదారులు, పనివారు. వారికి వ్యవసాయమువలన వచ్చుఆదాయముస్వల్పము. పంటలు సమముగ పండకున్న కడుపునిండ కూడుదొరకుట దుర్లభమగును. లక్షలకొలది బీదలకు ఈరాటము ఆర్థికముగ మోక్షము నొసగును.

దేశమునందంతయు గొప్పమార్పు కలుగవలసినపుడు పనివారియొక్కయేగాక యజమానులయొక్క దృష్టికూడ మారుట అవసరమని ఆర్థికశాస్త్రజ్ఞుడగు జాను స్టూవర్టు మిల్ గారుచెప్పియుండిరి.

నష్టమైనను స్వదేశిగుడ్డలనే కొనవలెను

ప్రతిగృహమునందును రాటముధ్వని వినబడుచుండి, నేను సూచించిన విధముననే గృహమునకు కావలసిన గుడ్డలు ఆగృహమువారే తయారు చేసికొనుచున్న, గుడ్డల వెల విషయమై ఆలోచించుట అనవసరమగును. విదేశవస్త్రములపోటీ, అధికమగుధరలు మున్నగు ఆక్షేపణ లన్నియు అప్రస్తుతము లగును. తమగృహములందు తమకు కావలసిన వస్త్రములను తయారుచేసికొన జాలనివారు కొంత దేశభక్తిని చూపవలెను. దేశీయపరిశ్రమలపట్ల సానుభూతి చూపవలెను. మన ప్రభుత్వము జాతీయప్రభుత్వము కాదు. దేశీయ పరిశ్రమలను వృద్ధిచేయవలయు నని వారి కెట్టి ఉత్సాహములేదు. ప్రభుత్వమిట్లుండుటవలన మనము దేశక్షేమమును కోరుచు ఈదేశమునందు తయారగు గుడ్డలనే ఆదరింపవలెను. 1905 సంవత్సరమున వాగ్దాన మొనర్చిన విధమున నష్టమైనను స్వదేశవస్త్రములనే ధరించుటకు సంకల్పించుకొనవలెను. దీనితోపాటు స్వదేశిగుడ్డలు అధికముగ తయారై వెల అధికము కాకుండునట్లు పనిచేయవలెను. ఇట్లు చేయకున్న రాజకీయోద్రేకము ననుసరించి ఏర్పడు ఖద్దరుఅభిమానము తాత్కాలికముగ నుండునేగాని శాశ్వతముగ నుండబోదు. ఇష్టమున్నవారు యంత్రములను స్థాపింపవచ్చును. వారిప్రయత్నముల నాక్షేపించువారెవ్వరు నుండరు. కాని మిల్లులను స్థాపించుటవల్ల ఆర్థికసమస్య తృప్తికరముగ పరిష్కరింపబడదు. ధనవిభజనము సమముగ జరుగదు. మిల్లులను స్థాపించుటకు అధికముగధనము కావలెను. ఇది ధనవంతులకు సంబంధించినపని. నిజముగ ఈఆర్థికసమస్య అంతమొందవలయుననిన రాటమే సాధనము. ఏవిధముగ నాలోచించినను రాటముతప్ప వేరుసాధనము కనబడుటలేదు.

గ్రామములకు మరలుడు

మిత్రులారా! మీరిపుడు, యీపురాతనరాటము, చూడగానే అనుకొనునట్లు నిస్సారమగు ఆర్థికసంపద కాదని నాతో నేకీభవించెదరని తలంచెదను. ఏదో మధ్యయుగమునాటి ప్రాత వస్తువని లెక్కలేకుండ తీసి పారవేయుటకు వీలులేదు. ఆర్థికవేత్తలు నిర్భయముగనుండు కాలము పోయినది. మాంచెస్టరునందలి ఆర్థికసిద్ధాంతులు వెనుకటివలె వారి సిద్ధాంతములందు నిరంతరాయముగ విజయమును గాంచుటలేదు. మహామహా ఆర్థికవేత్తలే యీ ఆర్థికశాస్త్రము సరియైనది గాదనియు, చాలవరకు సాంఘికశాస్త్ర మనియు, ప్రపంచములో వివిధభాగములందలి సాంఘిక పరిస్థితులు మారుచుండుటతో నదియు మారుచుండుననియు కనుగొనిరి. పారిశ్రామికవిప్లవపు మొదటిమెరపులో, కూలిఖర్చు తగ్గుటయు, కార్మికసామర్థ్యమునుపవిత్రములని తలంచినవి అనుమానగ్రస్తము లాయెను. మనుష్యుని మ్రింగివేయు యంత్రసామగ్రి యీ 20 వ శతాబ్దమునందు సిద్ధాంతరూపకమునైనను మనుజునకు యజమానుడుగ గాక సేవకుడాయెను. ఈయంత్రములవలన గల్గువిసుపుతనము, మొద్దుతనము, తెలివిలేకుండ యేదో త్రిప్పుట మున్నగు నవన్నియు కనుగొనబడెను. "మనుష్యుడున్నాడు, అతని వైపుమరలుడు, గ్రామములకు మరలుడు" అనుమాటయే వినబడుచున్నది. గ్రామములందు కుటుంబమధ్యమున శాంతముగ పనిజేయు గ్రామస్థునియొక్క వ్యక్తిత్వము, శాంతారోగ్యకార్యమానసములను ఇప్పుడు ఆర్థికవేత్తలుగూడ ఎక్కువ గాన్పించెను. పారిశ్రామిక దేశమగు ఇంగ్లాండులో గూడ 41 సంవత్సరముల క్రిందనే జోసెఫు చేంబర్లేను గారు '3 ఎకరములకును ఒక ఆవుకును' ప్రతినిధిగ నుండెను. నేనీవాక్యములను వ్రాయునపుడు బాల్డ్విను ప్రధానమంత్రి గృహపరిశ్రమలను గూర్చి చెప్పినమాటలు జ్ఞప్తికి వచ్చుచున్నవి. ఆయన యేమి చెప్పెనో వినుడు.

"ప్రజలను పల్లెలలో నుంచుటయేగాక, అచటనుండు చిన్న పురాతనపరిశ్రమలు కమ్మరి, రాటము, మాదిగవారల పరిశ్రమలు నాశనముగాకుండ జూచుటకుగూడ ప్రభుత్వమువారుఆలోచించుచున్నారు."

ఇంగ్లాండులోనే గొప్ప గొప్ప రాజనీతిజ్ఞులు విజ్ఞానవంతులు అట్లు ప్రోత్సహించునపుడు, గృహపరిశ్రమల సంస్కారముగల భారతదేశమున కవి యెంత అవసరమో వేరుగ చెప్పవలయునా? మన సాంఘిక ఆర్థికములకు యెక్కువగ వర్తింపని ఆర్థికాభివృద్ధి సిద్ధాంతములయందున్న గుడ్డిభక్తితో అంతయును పోగొట్టుకొనజాలము.

The Adi-Andhra Bhajan Party, Cocanada



ఆదిమాంధ్రుల భజనసంకీర్తనము - కాకినాడ

The Gandhi Nagar, Cocanada



గాంధి నగరము - కాకినాడ

Members of the Hindustan Seva Mandal, Cocanada



హిందూస్థాన సేవాదళసభ్యులు - కాకినాడ

Lady Volunteers of hte Congress, Cocanada

౩౮-వ జాతీయసభా యువతీసేవాబృందము - కాకినాడ

మనకండ్లయెదుట గాన్పించుచున్న యీ ఆర్థికవిపత్తునే రామ్సే మాక్డొనాల్డుగారు గ్రహించి తమయొక్క 'భారతప్రబోధము' అను గ్రంథమునం దిట్లు వ్రాయుచున్నారు: —

"అభివృద్ధిమార్గమున జరుగు నంశము లగుటచే భారతార్థికమునం దిట్టిమార్పు జరుగవలెనని చెప్పబడెను. ఇదియే పాశ్చాత్యులు మూర్ఖాంధతతో జేయుసిద్ధాంతము. సంఘనిర్మాణమున విచ్ఛిత్తి గల్గినగాని మోక్షము గలుగదను మాయలో మనమున్నాము. వెనుకటిరోజులలో సంఘజీవనమునందు వివిధప్రయోజనములు అన్యోన్యాంశమునుగ జేయు నిర్మాణమొకటి యుండెడిది. ప్రథమమున దేశమునకు మారకము ముఖ్యమైనది. కాసును వెల్తు గలదు. డబ్బును అప్పిచ్చువాడని నిరసించినను ఆయన సంఘమునందు అవసరమాయెను. ఇప్పుడది అంతయును పోయినది.వ్యవసాయదారునకు ఎక్కువపని గల్గినది.ఆయనదేశము పండిన పంటకు మంచిడబ్బు వచ్చును. తనకు కావలసినవాని యన్నిటికిని రూకలనే యిచ్చును. ఆర్థికజాతియంతయు విచ్ఛిన్నమైనది. ఒకపని కింకొకపని మారకము పోయి కొనుక్కొనవలసి వచ్చెను. పండినపంట తీసికొనిపోగా దానిఖరీదుమాత్రము మిగులును. ఈదరలు మారుచుండును. డబ్బు అప్పిచ్చునాతనికి ఇప్పుడు సంఘప్రయోజనము పోయి యితరుల పైబడి తినవలసివచ్చెను.కుయుక్తుల కాపిటలిసమువలన అది విదేశీయమగుటచే ఇండియాలో మంచివానికైనను వినాశ మగుచుండెను. పాశ్చాత్యాభివృద్ధిమార్గములు ప్రాచ్యదేశాభివృద్ధిమార్గములు గావు. వెనుకటి పరపతిపద్ధతు లన్నియు తలక్రిందై, కాటకరక్షణోపాయము లన్నియు పోయి వెనుకటి ఆర్థికమంతయు వినాశనమై, యీవినాశనమునుండి అభివృద్ధి వచ్చునని సంతోషించి ఆనందించుచుండుట యేమాత్రమును మంచిది గాదు"

నిరాఘాటపారిశ్రామికము

ఇట్టి హెచ్చరిక యెప్పుడును గావింపబడలేదు. భారతదేశము సజీవమై యుండవలెనన్న ఈ మాటల నసత్యము జేయ వీలులేదు. స్వాభావికముగ అభివృద్ధి జెందిన పాశ్చాత్యదేశమునందుగూడ యంత్రములప్రతిభ విజయవంతము గాలేదు. అట్టితరి వానిని ఇండియాలో తెచ్చి పాతినపుడుమాత్రము విజయమందునా? అమెరికా చూడుడు. ఈ మధ్యనే న్యూయార్కుపట్టణమందు ఆ యంత్రములమధ్య పాడుగాలి పీల్చు' వలన పనిజేయువారల పిల్లలు మామూలు బరువుకన్న 15 పౌనులు తక్కువున్నటుల చదువుచుంటిని. ఇల్లులేక, వాకిలిలేక, డబ్బులేక జనసామాన్యము నిరాఘాటమగు పారిశ్రామికము ననుసరించుచున్నది. మరియొక్క వైపున ధనవంతులు అధికారముతో సంతోషము ననుభవించుచు నెవరైనను సరే తమయుత్తరువుప్రకారము సంచరించునట్లు చేయుచు, స్వప్రయోజనముల గడపుకొనుచున్నారు. ఇట్టిమహాసంఘర్షణ ముదయించుటచేతనే మార్క్సిజము, లెనినిజము, బోల్షివిజము తలయెత్తి నాగరకత నంతను వమ్ముజేయునట్లు భయపెట్టుచున్నవి.

ఈ విషయము నిరాతంకముగ యథేచ్ఛముగ పోవుచుండెనేని భవిష్యత్తు ఘోరముగ నుండును. ప్రపంచము యథాస్థితిని బొంది సౌమ్యముగ నుండవలెనన్న, ఈ ప్రకృతి విరుద్ధముగను, మానవవినాశకరముగ నుండు విషయములన్నియు రూపుమాయవలయును. దాని కెట్టి జీవితసౌందర్యభాగ్యమును లేదు. అది యంతయు నిస్సారముగ నున్నది. సౌందర్యాభిరుచిని బట్టి చూచిన అది కుంశవ్యమే యగును.

ఆధునిక నాగరకత

ఆధునిక నాగరకతను గూర్చిన యీ విషయము డాక్టరు ఆర్. ఆస్టిన్ ఫ్రీమనుగారు చక్కగ వర్ణించుచు ఆధునికనాగరకత వికారమునకును, చేతిపనుల అద్భుతమహిమకును బోల్చిరి. ఆయన యీ యింటివద్ద వడుకు గుడ్డను గూర్చియే వ్రాయుచు నిట్లు వ్రాసెను.

"యంత్రములమీద చౌకగ తయారై రెండుమూడేండ్లు మన దుస్తులను గాక స్వయముగ ఇంటివద్ద వడికి నేసిన గుడ్డలను సగము జీవితము గడపువాడు ధరించునెడల ఒక పురాతన పరిశ్రమ పునరుద్ధరింపబడును. జాతీయవస్త్రసంస్కరణమును అనుభవములోకి దెచ్చుటనుగూర్చి చాల చెప్పవలసియున్నది. మనము కొనునట్టివన్నియు నేపరిస్థితులలో తయారగుచున్నవియో వాని నన్నిటిని తెలిసికొనవలయును. అప్పుడు నోరువాయిలేక ఫ్యాక్టరీ పనివలన తయారగు వస్తువులందుకన్న చేతితో జేసిన వస్తువును జూచినపుడు సంతోష మెక్కువగును. ఇప్పుడు మనస్సులు ఒకఫక్కికి అలవడినవి. దానికి తగినవస్తువులున్నవి. అవి ఒకదాని కొకటి తగ్గిపోయినవి."

ఇంగ్లాండు భారతపరిశ్రమల చంపినవిధము

భారతపరిశ్రమలకు రక్షణ నొసంగకుండ, ఇంగ్లాండు వానిని అణచివేయుటకు శక్తినంత నుపయోగించెను. ఇండియాకు ఇంగ్లాండు చేసిన అపాయమునంతను వివరింప గష్టముగ నుండును.

భారతదేశపు నేతగాండ్రకును చిత్రకారులకును గావించిన దురంత అన్యాయములను వివరించుచు పట్టును చుట్టువారల బొటనవ్రేళ్లు తెగగొట్టి చుట్టుటకు వీలులేకుండ జేసినటుల బోల్టుగారు దెలుపుచున్నారు. విల్సను చరిత్రకారుడు వ్రాయుచు "నిందాశ్చర్య మేమియు లేదనియు; విదేశపు ఉత్పత్తిదారులు రాజకీయఅన్యాయసాధనముల ప్రయోగించి సమానశక్తులతో పోటీ జేయువానికి ఊపిరాడకుండ జేసి" రని వ్రాసెను.

విద్యావంతుల కొక విజ్ఞప్తి

"లాంకషైరు మూలముగ మనదేశము నీచమై నిరాధారమై పోయినపుడు ఇంకను అచటి గుడ్డలను దెప్పించియే ధరించెదరా?" యని నేను భారతవిద్యావంతుల నడుగుచున్నాను. విదేశపు విలువగుడ్డ మనశరీరముపయి బరువుగ నుండలేదా? నే నిట్లు మాటాడుట లాంకషైరుపై ద్వేషమువలనగాక, మీరు విద్యావంతులు విదేశీయుల గుడ్డలను తెప్పించక పోయిన యెడల లక్షలకొలది మందికి అన్నము

పుట్టినను ప్రేమతో నిట్లు మాటాడితిని. ఇందువల్ల మన పారిశ్రామిక ఆర్థిక రాజకీయ జీవిత మందు నూతనయుగము ప్రవేశించును.

మహాత్మునకు వినుతి

మిత్రులారా! నే నింతటి దీర్ఘోపన్యాసము గావించి మీకు కష్టము గలుగజేసినందుకు క్షమింపవలెను. మనస్సున కొక విషయము కష్టము గలుగ జేసినపుడు ఆపుకొనుట కష్టము. ఎన్నియో విషయములు బయలుదేరును. నేను చెప్పినది చాలవరకు అనవసరమే. ఏలనగా నాకన్న నెక్కువగ మాటల చేత నేగాక జీవితాదర్శమువలన నమ్మహాత్ముని జూచి దాని సత్యమును నమ్మిన మీ యెదుట నేనింతగ జెప్ప నక్కరలేదు. ఆశుష్కశరీరుడు ఖద్దరుఅంగవస్త్రమును ధరించి, మౌనగాంభీర్యముతో భారతదేశమంతయు ప్రబోధము గాంచునటుల జేసెను. ఆయన విధించిన ఆదర్శముల బొందుటకు ఎంతటి కష్టముల నైన బొందునటుల జేసెను. అట్టి మహాత్ముని ప్రబలవిన్నపమునకు నా స్వల్పమాత్రము విన్నపమును తోడు జేసెదను.

నేను ముగించునప్పటికి నాదృష్టియంతయు ఆ ఎరవాడ జెయిలులో ఇనుపఖడ్డీల వెనుక నున్న భారతమహాత్ముని దివ్యపరిశుభ్రాత్మపై బోవుచున్నది. ఆయన భారత మోక్షమార్గము నాలోచించి బోధించి దీపించెను. ఆయన భౌతికశరీరము అచ్చటనున్నందులకు మనము దుఃఖమును బొంది సిగ్గుపడవలయును. ఐనను ఆత్మ మనతోనే యుండి యెప్పుడు మనము మందమతిలో బడిపోయినను లేవనెత్తుచుండును. ఆ ఆత్మదివ్యాదర్శము మనలను స్వాతంత్ర్యమార్గమున దీసికొని పోవుగాక! మనము అట్టి ఆదర్శపురుషుని నుచితముగ ననుసరింతుము గాక!

గాంధిమహాత్మకు జెయ్.

అఖిలభారత స్వచ్ఛంద సేవకుల మహాసభ - కాకినాడ

శ్రీయుత జవహరిలాలు నెహ్రూగారి యుద్బోధనము

అధ్యక్షుడగు జవహరలాలు నెహ్రూగా రుపన్యసింపుచు మాతృదేశముయొక్క దాస్యబంధములను తొలగించి విముక్తి యొనర్చుటకును, భారతదేశమునకు సేవయొనర్చుటకును అధికముగునర్హతను సంపాదించుట ఎట్లు? అనునదియే ప్రస్తుతసమస్యయనినుడివెను. "స్వాతంత్ర వీరులముగా నిచ్చట సమావేశమైతిమి. వీరులవలె మనము కార్యశూరతను గన్పరుపవలెను గాని మాటలతో సంతృప్తినొందరాదు. స్వాతంత్ర్యదేవతయొక్క పీఠమువద్ద బలియగుటకు సిద్ధముగ నున్న గొప్పస్వచ్ఛంద సేవకదళమును మన మేర్పరుపవలెను. భారత స్వాతంత్ర్య సంపాదనోద్యమమునకు దౌర్జన్యరాహిత్యమే పునాది. అందుచే భారతదేశమున కుపయోగమగు సేవ నొనర్పగోరు స్వచ్ఛందసేవకసంఘములు దౌర్జన్యరాహిత్యమును మూలసూత్రముగా నంగీకరించుట యవసరము."

క్రమశిక్షణావశ్యకత

భారతదేశములోని స్వచ్ఛందసేవకదళముల పుట్టుకనుగురించియు అభివృద్ధిని గురించియు, ప్రభుత్వమువారి సేవకసంఘములను చట్టవిరుద్ధములుగా నిర్ణయించినపుడు ప్రజ లొసగిన ప్రత్యుత్తరమునుగురించియు నుడువుచు, జాతీయోద్యమమునందు వివిధవిషయములందు విజయముగాకపోయినందువలన గాన్పించులోపములను, నాగపురవిజయము పూర్తియొనర్చెనని అధ్యక్షుడు నుడివెను. "వేలకొలది భారతీయ యువకులు ధైర్యముతో బాధల నెదుర్కొని కష్టముల భరించిన విషయమును మీరెరుగుదురు. అవసరమైనపుడు పిలుపుదగిలినతోడనే ఇంకను వేలకొలది ముందునకు వచ్చెదరనుటకు కెట్టి సందియమును లేదు. మనస్వచ్ఛందసేవకులలో క్రమశిక్షణ మెంతశూన్యముగనున్నదియు, అట్టిస్థితివలన నిదివరకు మనయుద్యమమునకు ఎంతనష్టము గలిగినదియు మనకందరకును దెలియును. ఇది స్వచ్ఛందసేవకుల తప్పుగాదు. క్రమశిక్షణను కవాతును నిర్లక్ష్య మొనర్చి మనశక్తినంతను ఉద్బోధనలందును, విజ్ఞాపనలందును వెచ్చించుట మనతప్పు. క్రమశిక్షయు తరిఫీతును గలిగి సైనికులవలె పనిజేయువారు అవసరమా, లేక ధైర్యవంతులుగ, తరిఫీతులేనివారును బాధల నోర్చి జెయిళ్లకు వెళ్లగలవారు అవసరమాయను ప్రశ్నను మన మిప్పుడు పరిష్కరించుకొనవలెను. తరిఫీతును, క్రమశిక్షయు గల దళము నే సంపాదించుటకు మనము ప్రయత్నింపవలెనని నాదృఢాభిప్రాయము. అట్టిశిక్షణ లేనిది, మనప్రయత్నములును సాహసధైర్యములును సఫలములు గాజాలవు."

నిర్మాణసూచనలు

తరిఫీతును, క్రమశిక్షయుగల స్వచ్ఛందసేవకులనుండి కొంతమందిని నిర్మాణకార్యక్రమమునకును కొంతమందిని శాసనతిరస్కారమునకు నిర్ణయింపవలెను. వీరుబాధ్యతాయుతమగు కార్యమునకు నియమింపబడక పూర్వము, కాంగ్రెసు స్వచ్ఛందసేవకుని ప్రమాణమును గైకొనవలెను. కాంగ్రెసు నాయకులనుండి పూర్తియగుసహాయము లేదని స్వచ్ఛందసేవకోద్యమము జయప్రదము గాజాలదు. ఈయుద్యమము ప్రత్యేకముగా నున్నయెడల రెండుశాఖలవారికిని పరస్పరసంఘట్టనోపద్రవము గలుగు నవకాశము గలదు. అందుచే నీయుద్యమము కాంగ్రెసునకు లొంగియుండవలెను. అఖిలభారత జాతీయోపసంఘమువారు ఈయుద్యమమును సరిగ నడపుటకు ఒకవిధానమును నిర్ణయింపవలెను. రాష్ట్రీయకాంగ్రెసుసంఘము లాయారాష్ట్రములలో స్వచ్ఛందసేవకసంఘము నేర్పరచి నడపుచుండవలెను. అంతేగాని రాష్ట్రీయసంఘము కంటె తక్కువ సంఘము లెవ్వియు సైనికసంఘవ్యవహారములలో జోక్యమును పుచ్చుకొనరాదు. వివిధరాష్ట్రములలోని సైనికసంఘముల యన్నిటియందును సహకారము నెలకొల్పుటకు గాను అఖిలభారతస్వచ్ఛంద సైనికపరిపాలనాసంఘ మొకటి యుండవలెను. ఈ సంఘమువారు కాంగ్రెసు వర్కింగు కమిటీవారిసూచనలప్రకారము పనిజేయుచుండుదురు.

అకాలీలయొక్క నిజమగు బలము వారి క్రమశిక్షణమునందే ఇమిడియున్నది. స్వచ్ఛందసేవకసంఘములవారు వారియాదర్శమును గమనించి అందువలన లాభము నందవలెను. చీకటిరోజులు గడచినవి. తిరిగి పని ప్రారంభింపబడుచున్నది. ఇంకను కొన్ని అపజయములు గాన్పించుచుండవచ్చును. కాని దేశముకొరకు పోరాడుటకు ప్రారంభించుటకు ఒక్క శుభశకునమైనను జాలును.

అఖిలభారత హిందీ సాహిత్యసమ్మేళనము-కాకినాడ

ఆహ్వాన సంఘాధ్యక్షులు లగు శ్రీయుత కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారి ఉపన్యాసము

హిందీసాహిత్యసమ్మేళనముయొక్క విశేషాధివేశ సందర్భమునందు ఆంధ్రరాష్ట్రపక్షమున తమకు స్వాగతంబు నొసంగగల భాగ్యము గలిగినందులకు సంతసించుచు నేను మీకీపురమునకు స్వాగతంబు నొసంగుచున్నాను. హిందుస్థానిభాషకు నిలయమైన ప్రయాగక్షేత్రమునకును దక్షిణాపథమునందు గల కాకినాడకును విశేషాంతరము గలదు. కాకినాడ సామాన్యమైనక్రొత్తపట్టణము. కాశీగయాప్రయాగలవలె పుణ్యక్షేత్రము గాని ప్రాచీనపట్టణము గాని కాదు. ఈ సామాన్యపురమునందు సంపన్న గృహస్థులైన తమకు సదుపాయములను గల్పించుట దుర్లభము. పదార్థాభావమువలన లోపములు గలిగినను మా సంకల్పము సత్కారముగ గ్రహించి మా లోపములను మన్నింపుదురుగాక. దేశభాషావ్యవహారములం దుత్తరభాగమునకును దక్షిణదేశమునకును భేదమున్నను అనాధిసిద్ధమైన భారతసంస్కారము భారతదేశమును బలవంతమైన భౌతికపాశములచేతను గాక ధర్మయుక్తమైన జ్ఞానపాశముచేతను బంధించుచున్నది. విశాలదృష్టిగల మహర్షులు విజ్ఞానపాశముచేతను భారతవిభాగములను బంధించి విశాలమైన భరతఖండమునందు భావైక్యమును గల్పించిరి. సంస్కృతభాష వేదశాస్త్రములు పురాణాగమములు మతాచారములు సమానప్రయోజనములు నానాప్రాంతములందుగల భారతహృదయములను బంధించుచున్నది. భాషలు వేరైనను భావములు సమానమైనపు డన్యోన్యవిశ్వాసము సులభము. వంగ మహారాష్ట్ర ఘూర్జర కర్ణాటకాంధ్రాదిభాషలు వేరైనను సామాన్యసంస్కారము భేదభావము నంతరింపజేయుచు సహజబాంధవ్యమును పోషించుచున్నది. సామాన్యసంస్కారము గల ప్రజలకు సామాన్యభాషాప్రయోగము సుకరముగనున్నది. సామాన్యసంస్కారమును లేని ప్రజలకు సామాన్యభాషాప్రయోగము దుష్కరముగనుండును. సామాన్యసంస్కారము గల భారతప్రజలకు స్వదేశీయమైన హిందుస్థానిభాషను నేర్చుకొనుటయందుగల సౌకర్యములు విదేశీయమైన యాంగ్లభాష నభ్యసించుటయందు గలుగవు. సామాన్యసంస్కారమునకు దోడుగ భాషాబాంధవ్యమును హిందుస్థానిభాషను భరతఖండమునకు సామాన్యభాషనుగ జేయుటకు దగియున్నది.

ఈ యనుకూలపరిస్థితులను వినియోగించి హిందీసాహిత్యప్రచారమును హిందీభాషాప్రచారమును జేయుటకు 1910 వ సంవత్సరమునందు పండితమదనమోహన మాలవీగారియధ్యక్షత క్రిందను కాశీనగరమునందు గూడిన హిందీసాహిత్యసమ్మేళనసభ నేడాంధ్రదేశమునందు గూడుట విచిత్రముగ దోచును. ఈ విచిత్రమునకును నితరవిచిత్రములకువలె గాంధిమహాత్ముడు గారణభూతుడు.

హిందీసాహిత్యసమ్మేళన ముపక్రమించిన కార్యమును గాంధిమహాత్ముడు సహజపరిణామమును బోధించెను. హిందుస్థానిభాష భారతభూమికి సహజముగ సామాన్యభాషయై యున్నది. ఈ భాష సులభముగను దేశమునందంతటను తెలియుచున్నది. వీరైనను నీభాషను విజ్ఞానలాభమునకు గాకను నుద్యోగలాభమునకు నేర్చుకొనుచున్నారు. నిరంతరము స్వదేశప్రయాణమున కాంగ్లేయులు సంసిద్ధముగనున్నపుడు ఆంగ్లభాషకును విజ్ఞానమునకును వ్యాపకము గలుగదు.

7 కోట్ల మహమ్మదీయులును '0 కోట్ల హిందూస్థానులును 8 కోట్ల యితరులును.....కోట్ల ప్రజలు గ్రహింపగలరు. ముప్పది కోట్ల ప్రజలయందును 25 కోట్ల ప్రజలకు సామాన్యముగ దెలిసిన హిందుస్థానిభాషను భారతరాష్ట్రభాషనుగ భగవానుడె చేసెను. బ్రిటీషుప్రభుత్వము కోట్లకొలది రూప్యములను వ్యయముచేసి 150 ఏండ్లు పాటుపడియును 100 కి 9 మంది మాత్రమె ఆంగ్లభాషను నేర్చినవారు గలరు. ముప్పదిమూడు కోట్ల భారతీయులందు 25 కోట్ల ప్రజలకు హిందుస్థానిభాష సహజముగ నర్థమగుచున్నది. నాలుగువందలేండ్లు భరతఖండమును బాలించిన మహమ్మదీయసోదరుల కీభాష మాతృభాషవలె నున్నది. ఇంకను 1000 ఏండ్లు గడచినను ఆంగ్లభాష ఎన్నటికిని రాష్ట్రభాష గాజాలదు. ఆంగ్లేయులు భారతభూమిని భాగ్యభోగముల కేర్పడిన పాడియావునుగ జూచుచున్నారుగాని ధర్మారాధనమున కేర్పడిన ధర్మక్షేత్రముగ జూచుటలేదు. సంచులనుగట్టి యాంగ్లభాషను రాష్ట్రభాషను జేయుటకు జేసెడి ప్రయత్నములన్నియును నిరర్థకములై భారతబంధనమునకు దోడ్పడుచున్నవి. పాశ్చాత్యసంసర్గము భారతజీవనప్రవాహమును సంకుచితము చేసినది. భాషయందును భావములందును విజ్ఞానమునందును స్థితిగతులందును పరాధీనస్థితి యేర్పడినది. మనలక్ష్య మంతయును మనకు దెలియని విదేశీయభాషమీదను విదేశీయ సంస్కారమునందును నిలిచి మనబ్రతుకే దుర్భరమైనది. మిల్టను బైరనాదులమీదను గల యభిమానము మహానుభావులైన పోతనతులసీదాసాదులమీదను లేదు. ఇల్లు ఒళ్లు గుల్లలై ఇరువదేండ్లు శ్రమపడి సాధించినభాషయును విజ్ఞానమును నాత్మోద్ధరణమునకు గాకను ఆత్మబంధనమునకు దోడ్పడుచున్నది. పరాధీనస్థితిని ప్రతిక్షణమును సంస్మరింపజేయుచు, దురారాధ్యములైన భాషాసంస్కారము లాత్మోద్ధరణమునకు దోడ్పడుట దుర్లభము. దేశోద్ధరణమున కాత్మసమర్పణము చేసిన లోకమాన్యతిలకు లోకమాన్యుని గాంధిమహాత్ముని మహాపరాధులనుగ నిర్ణయించిన సంస్కారమాత్మోద్ధరణమునకు నిరుపయోగము. ఈసత్యమును బాగుగ గ్రహించిన గాంధిమహాత్ముడు హిందీభాషను రాష్ట్రభా

పుట్టునను ప్రేమతో నిట్లు మాటాడితిని. ఇందువల్ల మన పారిశ్రామిక ఆర్థిక రాజకీయ జీవిత మందు నూతనయుగము ప్రవేశించును.

మహాత్మునకు వినుతి

మిత్రులారా! నే నింతటి దీర్ఘోపన్యాసము గావించి మీకు కష్టము గలుగజేసినందుకు క్షమింపవలెను. మనస్సునకొక విషయము కష్టము గలుగ జేసినపుడు ఆపుకొనుట కష్టము. ఎన్నియో విషయములు బయలుదేరును. నేను చెప్పినది చాలవరకు అనవసరమే. ఏలనగా నాకన్న నెక్కువగ మాటల చేత నేగాక జీవితాదర్శమువలన నమ్మహాత్ముని జూచి దాని సత్యమును నమ్మిన మీ యెదుట నేనింతగ జెప్పనక్కరలేదు. ఆకృశశరీరుడు ఖద్దరుఅంగవస్త్రమును ధరించి, మౌనగాంభీర్యముతో భారతదేశమంతయు ప్రబోధము గాంచునటుల జేసెను. ఆయన విధించిన ఆదర్శముల బొందుటకు ఎంతటి కష్టములనైన బొందునటుల జేసెను. అట్టి మహాత్ముని ప్రబలవిన్నపమునకు నా స్వల్పమాత్రము విన్నపమును తోడు జేసెదను.

నేను ముగించునప్పటికి నాదృష్టి యంతయు ఆ ఎరవాడ జెయిలులో ఇనుపఖడ్డీల వెనుక నున్న భారతమహాత్ముని దివ్యపరిశుభ్రాత్మపై బోవుచున్నది. ఆయన భారత మోక్షమార్గము నాలోచించి బోధించి దీవించెను. ఆయన భౌతికశరీరము అచ్చటనున్నందులకు మనము దుఃఖమును బొంది సిగ్గుపడవలయును. ఐనను ఆత్మ మనతోనే యుండి యెప్పుడు మనము మందమతిలో బడిపోయినను లేవనెత్తుచుండును. ఆ ఆత్మదివ్యాదర్శము మనలను స్వాతంత్ర్యమార్గమున దీసికొని పోవుగాక! మనము అట్టి ఆదర్శపురుషుని నుచితముగ ననుసరింతుము గాక!

గాంధిమహాత్మకు జెయ్.

అఖిలభారత స్వచ్ఛంద సేవకుల మహాసభ - కాకినాడ

శ్రీయుత జవహరిలాలు నెహ్రూగారి యుద్బోధనము

అధ్యక్షుడగు జవహరలాలు నెహ్రూగా రుపన్యసింపుచు మాతృదేశముయొక్క దాస్యబంధములను తొలగించి విముక్తి యొనర్చుటకును, భారతదేశమునకు సేవయొనర్చుటకును అధికమగు నర్హతను సంపాదించుట ఎట్లు? అనునదియే ప్రస్తుతసమస్యయని నుడివెను. "స్వాతంత్ర్య వీరులముగా నిచ్చట సమావేశమైతిమి. వీరులవలె మనము కార్యశూరతను గన్పరుపవలెను గాని మాటలతో సంతృప్తినొందరాదు. స్వాతంత్ర్యదేవతయొక్క పీఠమువద్ద బలియగుటకు సిద్ధముగ నున్న గొప్పస్వచ్ఛంద సేవకదళమును మన మేర్పరుపవలెను. భారత స్వాతంత్ర్య సంపాదనోద్యమమునకు దౌర్జన్యరాహిత్యమే పునాది. అందుచే భారతదేశమున కుపయోగమగు సేవ నొనర్పగోరు స్వచ్ఛందసేవకసంఘములు దౌర్జన్యరాహిత్యమును మూలసూత్రముగా నంగీకరించుట యవసరము."

క్రమశిక్షణావశ్యకత

భారతదేశములోని స్వచ్ఛందసేవకదళముల పుట్టుకనుగురించియు అభివృద్ధిని గురించియు, ప్రభుత్వమువారి సేవకసంఘములను చట్టవిరుద్ధములుగా నిర్ణయించినపుడు ప్రజ లొసగిన ప్రత్యుత్తరమునుగురించియు నుడువుచు, జాతీయోద్యమమునందు వివిధవిషయములందు విజయముగాకపోయినందువలన గాన్పించులోపములను, నాగపురవిజయము పూర్తియొనర్చెనని అధ్యక్షుడు నుడివెను. "వేలకొలది భారతీయ యువకులు ధైర్యముతో బాధల నెదుర్కొని కష్టముల భరించిన విషయమును మీరెరుగుదురు. అవసరమైనపుడు పిలుపుదగిలినతోడనే ఇంకను వేలకొలది ముందునకు వచ్చెదరనుట కెట్టి సందియమును లేదు. మనస్వచ్ఛందసేవకులలో క్రమశిక్షణ మెంతశూన్యముగ నున్నదియు, అట్టిస్థితివలన నిదివరకు మనయుద్యమమునకు ఎంతనష్టము గలిగినదియు మనకందరకును దెలియును. ఇది స్వచ్ఛందసేవకుల తప్పు గాదు. క్రమశిక్షణను కవాతును నిర్లక్ష్య మొనర్చి మనశక్తినంతను ఉద్బోధనలందును, విజ్ఞాపనలందును వెచ్చించుట మనతప్పు. క్రమశిక్షయు తరిఫీతును గలిగి సైనికులవలె పనిజేయువారు అవసరమా, లేక ధైర్యవంతులుగ, తరిఫీతులేనివారును బాధల నోర్చి జెయిళ్లకు వెళ్లగలవారు అవసరమా యను ప్రశ్నను మన మిప్పుడు పరిష్కరించుకొనవలెను. తరిఫీతును, క్రమశిక్షయు గల దళము నే సంపాదించుటకు మనము ప్రయత్నింపవలెనని నాదృఢాభిప్రాయము. అట్టిశిక్షణ లేనిది, మనప్రయత్నములును సాహసధైర్యములును సఫలములు గాజాలవు."

నిర్మాణసూచనలు

తరిఫీతును, క్రమశిక్షయుగల స్వచ్ఛందసేవకులనుండి కొంతమందిని నిర్మాణకార్యక్రమమునకును కొంతమందిని శాసనతిరస్కారమునకు నిర్ణయింపవలెను. వీరుబాధ్యతాయుతమగు కార్యమునకు నియమింపబడకపూర్వము, కాంగ్రెసు స్వచ్ఛందసేవకుని ప్రమాణమును గైకొనవలెను. కాంగ్రెసు నాయకులనుండి పూర్తియగుసహాయము లేదని స్వచ్ఛందసేవకోద్యమము జయప్రదము గాజాలదు. ఈ యుద్యమము ప్రత్యేకముగా నున్నయెడల రెండుశాఖలవారికిని పరస్పరసంఘట్టనోపద్రవము గలుగు నవకాశము గలదు. అందుచే నీయుద్యమము కాంగ్రెసునకు లొంగియుండవలెను. అఖిలభారత జాతీయోపసంఘమువారు ఈయుద్యమమును సరిగ నడపుటకు ఒకవిధానమును నిర్ణయింపవలెను. రాష్ట్రీయకాంగ్రెసుసంఘము లాయా రాష్ట్రములలో స్వచ్ఛందసేవాసంఘము నేర్పరచి నడపుచుండవలెను. అంతేగాని రాష్ట్రీయసంఘముకంటె తక్కువ సంఘము లెవ్వియు సైనికసంఘవ్యవహారములలో జోక్యమును పుచ్చుకొనరాదు. వివిధరాష్ట్రీయములలోని సైనికసంఘముల యన్నిటియందును సహకారము నెలకొల్పుటకు గాను అఖిలభారతస్వచ్ఛంద సైనికపరిపాలనాసంఘ మొకటి యుండవలెను. ఈ సంఘమువారు కాంగ్రెసు వర్కింగు కమిటీవారిసూచనలప్రకారము పనిజేయుచుందురు.

అకాలీలయొక్క నిజమగు బలము వారి క్రమశిక్షణమునందే ఇమిడియున్నది. స్వచ్ఛందసేవకసంఘములవారు వారియాదర్శనమును గమనించి అందువలన లాభము నందవలెను. చీకటిరోజులు గడచినవి. తిరిగి పని ప్రారంభింపబడుచున్నది. ఇంకను కొన్ని అపజయములు గాన్పించుచుండవచ్చును. కాని దేశముకొరకు పోరాడుటకు ప్రాణ [illegible] ఒక్క శుభశకునమైనను జాలును.

అఖిలభారత హిందీ సాహిత్యసమ్మేళనము-కాకినాడ

ఆహ్వాన సంఘాధ్యక్షులు లగు శ్రీయుత కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారి ఉపన్యాసము

హిందీసాహిత్యసమ్మేళనముయొక్క విశేషాధివేశ సందర్భమునందు ఆంధ్రరాష్ట్రపక్షమున తమకు స్వాగతంబు నొసంగగల భాగ్యము గలిగినందులకు సంతసించుచు నేను మీకీపురమునకు స్వాగతంబు నొసంగుచున్నాను. హిందుస్థానిభాషకు నిలయమైన ప్రయాగక్షేత్రమునకును దక్షిణాపథమునందు గల కాకినాడకును విశేషాంతరము గలదు. కాకినాడ సామాన్యమైనక్రొత్తపట్టణము. కాశీగయాప్రయాగలవలె పుణ్యక్షేత్రము గాని ప్రాచీనపట్టణము గాని కాదు. ఈ సామాన్యపురమునందు సంపన్న గృహస్థులైన తమకు సదుపాయములను గల్పించుట దుర్లభము. పదార్థాభావమువలన లోపములు గలిగినను మా సంకల్పము సత్కారముగ గ్రహించి మా లోపములను మన్నింతురుగాక. దేశభాషావ్యవహారములం దుత్తరభాగమునకును దక్షిణదేశమునకును భేదమున్నను అనాదిసిద్ధమైన భారతసంస్కారము భారతదేశమును బలవంతమైన భౌతికపాశములచేతను గాక ధర్మయుక్తమైన జ్ఞానపాశముచేతను బంధించుచున్నది. విశాలదృష్టిగల మహర్షులు విజ్ఞానపాశముచేతను భారతవిషయాంగములను బంధించి విశాలమైన భరతఖండమునందు భావైక్యమును గల్పించిరి. సంస్కృతభాష వేదశాస్త్రములు పురాణాగమములు మతాచారములు సమానప్రయోజనములు నానాప్రాంతములందుగల భారతహృదయములను బంధించుచున్నది. భాషలు వేరైనను భావములు సమానమైనపుడన్యోన్యవిశ్వాసము సులభము. వంగ మహారాష్ట్ర ఘూర్జర కర్ణాటకాంధ్రాదిభాషలు వేరైనను సామాన్యసంస్కారము భేదభావము నంతరింపజేయుచు సహజబాంధవ్యమును పోషించుచున్నది. సామాన్యసంస్కారము గల ప్రజలకు సామాన్యభాషాప్రయోగము సుకరముగనున్నది. సామాన్యసంస్కారమును లేని ప్రజలకు సామాన్యభాషాప్రయోగము దుష్కరముగనుండును. సామాన్యసంస్కారము గల భారతప్రజలకు స్వదేశీయమైన హిందుస్థానిభాషను నేర్చుకొనుటయందుగల సౌకర్యములు విదేశీయమైన యాంగ్లభాష నభ్యసించుటయందు గలుగవు. సామాన్యసంస్కారమునకు దోడుగ భాషాబాంధవ్యమును హిందుస్థానిభాషను భరతఖండమునకు సామాన్యభాషనుగ జేయుటకు దగియున్నది.

ఈ యనుకూలపరిస్థితులను వినియోగించి హిందీసాహిత్యప్రచారమును హిందీభాషాప్రచారమును జేయుటకు 1910 వ సంవత్సరమునందు పండితమదనమోహన మాలవీగారియధ్యక్షత క్రిందను కాశీనగరమునందు గూడిన హిందీసాహిత్యసమ్మేళనసభ నేడాంధ్రదేశమునందు గూడుట విచిత్రముగ దోచును. ఈ విచిత్రమునకును నితరవిచిత్రములకువలె గాంధిమహాత్ముడు గారణభూతుడు.

హిందీసాహిత్యసమ్మేళన ముపక్రమించిన కార్యమును గాంధిమహాత్ముడు సహజపరిణామమును బోధించెను. హిందుస్థానిభాష భారతభూమికి సహజముగ సామాన్యభాషయై యున్నది. ఈ భాష సులభముగను దేశమునందంతటను తెలియుచున్నది. వీరైనను నీభాషను విజ్ఞానలాభమునకు గాకను సద్యోగలాభమునకు నేర్చుకొనుచున్నారు. నిరంతరము స్వదేశప్రయాణమున కాంగ్లేయులు సంసిద్ధముగనున్నపుడు ఆంగ్లభాషకును విజ్ఞానమునకును వ్యాపకము గలుగదు.

7 కోట్ల మహమ్మదీయులును '0 కోట్ల హిందూస్థానులును 8 కోట్ల యితరులును......కోట్ల ప్రజలు గ్రహింపగలరు. ముప్పది కోట్ల ప్రజలయందును 25 కోట్ల ప్రజలకు సామాన్యముగ దెలిసిన హిందుస్థానిభాషను భారతరాష్ట్రభాషనుగ భగవానుడె చేసెను. బ్రిటీషుప్రభుత్వము కోట్లకొలది రూప్యములను వ్యయముచేసి 150 ఏండ్లు పాటుపడియును 100 కి 9 మంది మాత్రమె ఆంగ్లభాషను నేర్చినవారు గలరు. ముప్పదిమూడు కోట్ల భారతీయులందు 25 కోట్ల ప్రజలకు హిందుస్థానిభాష సహజముగ నర్థమగుచున్నది. నాలుగువందలేండ్లు భరతఖండమును బాలించిన మహమ్మదీయసోదరుల కీభాష మాతృభాషవలె నున్నది. ఇంకను 1000 ఏండ్లు గడచినను ఆంగ్లభాష ఎన్నటికిని రాష్ట్రభాష గాజాలదు. ఆంగ్లేయులు భారతభూమిని భాగ్యభోగముల కేర్పడిన పాడియావునుగ జూచుచున్నారుగాని ధర్మారాధనమున కేర్పడిన ధర్మక్షేత్రముగ జూచుటలేదు. సంచులనుగట్టి యాంగ్లభాషను రాష్ట్రభాషను జేయుటకు జేసెడి ప్రయత్నములన్నియును నిరర్థకములై భారతబంధనమునకు దోడ్పడుచున్నవి. పాశ్చాత్యసంసర్గము భారతజీవనప్రవాహమును సంకుచితము చేసినది. భాషయందును భావములందును విజ్ఞానమునందును స్థితిగతులందును పరాధీనస్థితి యేర్పడినది. మనలక్ష్య మంతయును మనకు దెలియని విదేశీయభాషమీదను విదేశీయ సంస్కారమునందును నిలిచి మనబ్రతుకే దుర్భరమైనది. మిల్టను బైరనాదులమీదను గల యభిమానము మహానుభావులైన పోతనతులసీదాసాదులమీదను లేదు. ఇల్లు ఒళ్లు గుల్లయై ఇరువదేండ్లు శ్రమపడి సాధించినభాషయును విజ్ఞానమును నాత్మోద్ధరణమునకు గాకను ఆత్మబంధనమునకు దోడ్పడుచున్నది. పరాధీనస్థితిని ప్రతిక్షణమును సంస్మరింపజేయుచు, దురారాధ్యములైన భాషాసంస్కారము లాత్మోద్ధరణమునకు దోడ్పడుట దుర్లభము. దేశోద్ధరణమున కాత్మసమర్పణము చేసిన లోకమాన్య తిలకు లోకమాన్యుని గాంధిమహాత్ముని మహాపరాధులనుగ నిర్ణయించిన సంస్కారమాత్మోద్ధరణమునకు నిరుపయోగము. ఈసత్యమును బాగుగ గ్రహించిన గాంధిమహాత్ముడు హిందీభాషను రాష్ట్రభా

వనుగ జేయుటయందు గల యవసరమును గ్రహించి కార్యాచరణమునకు బూనుకొనెను. కాంగ్రెసువ్యవహారములందు నిరాటంకముగ నేలుచున్న యాంగ్లభాషను దిగద్రోచి హిందీభాషను సింహాసనము నెక్కించి దాని కగ్రస్థానము నొసంగి, భారతజాతీయజీవనమునందు నూతనశకమును నిర్మించెను. జాతీయ జీవనిర్మాణము స్వల్పసంఖ్యాకులైన యాంగ్లవిద్యాసంభవులనుండి బహుసంఖ్యాకులైన ప్రజాముఖమును జేరినది. దేశమునం దంతటను హిందీభాషాభ్యాసముమీద నభిలాష గలిగినది. హిందీసాహిత్యవ్యాపనమునకై కంకణమునుగట్టుకొనిన సాహిత్యసమ్మేళన నిర్వాహకులు చెన్నపురియందు కేంద్రకార్యాలయమును స్థాపించి దక్షిణప్రాంతమునందు హిందీప్రచారమునకు దోడ్పడినవిధమును నాంధ్రదేశమునందలి హిందీప్రచారము విశదము చేయుచున్నది. హిందీప్రచారమున కాంధ్రదేశమునందు ప్రభుత్వావలంబనము గాని ప్రజాదరణము గాని విశేషముగ లేకపోయినను యువజనోత్సాహము వలనను ప్రచారకులయుత్సాహమువలనను ముఖ్యముగ శ్రీయుతులు హరిహరశర్మ హృషీకేశశర్మగారల పూనికవలనను హిందీప్రచార మతిశీఘ్రగతిని వ్యాపించినది. ఆంధ్రదేశమునందు వ్యాపించిన విధమునను ద్రవిడకర్ణాటకదేశములందు వ్యాపింపలేదు. హిందీసాహిత్యసమ్మేళనమువారు చెన్నపురియందలి కేంద్రస్థానముద్వారా చేసినసహాయము మాంధ్రదేశమునందు హిందీప్రచారవ్యాపనమునకు గొంత దోడ్పడినది. అందుల కాంధ్రులపక్షమున కృతజ్ఞతను దెలుపుచున్నది. ముందును హిందీ సాహిత్యసమ్మేళనమువా రాంధ్ర హిందీ కార్యాలయమునకు పూర్వమువలెనే సహాయము జేయుదురని నమ్ముచున్నాను. ఆంధ్రదేశమునందు హిందీప్రచారము స్వయంసహాయముమీదనే యాధారపడియున్నది. ప్రజల విరాళములే ఈయుద్యమము నింతవరకును బోషించినవి. ముందును నీయుద్యమము నధికతరోత్సాహముతో నాంధ్రులు పోషింపవలసి యుందురు.

ఆంధ్రయువజనులందు హిందీ ప్రచారముపట్ల గల యభిమానమే ఈవిశేషాధివేశనమునకు కారణము. భరతఖండమునందలి సహజమైన భాషాప్రయుక్తరాష్ట్రవిభాగములను బ్రిటీషు ప్రభుత్వ మధ్వాన్నము చేసి దేశభాషలను శుష్కింపజేసినది. మూడు నాలుగు దేశభాషలు కలిసియున్న రాష్ట్రమునం దేభాషకును పోషణము లేక అన్ని భాషలును క్షీణించినవి. రాజకీయపరిజ్ఞానము గల కాంగ్రెసు దేశమునందలి సహజమైన భాషాప్రయుక్త భాషావిభాగములను నవలంబించి ప్రజాజీవనమున కుత్తేజము గలుగ జేసినది. ప్రజలు మాతృభాషాముఖమునను వ్యవహారక్రమమును నడుపగల విధము బోధ్యమైనవి. అన్ని వ్యవహారములకును నాంగ్లభాషయె సాధన మను వెట్టిభావ మంతరించినది. ఆంధ్రదేశము నొక కాంగ్రెసు ప్రాంతముగను నంగీకరించుటవలననె ఆంధ్రదేశమునందు కాకినాడయందు కాంగ్రెసుగూడుటయును హిందీ సాహిత్యసమ్మేళనము గూడుటయును సాధ్యమైనవి. ప్రత్యేకస్థితివలనను రాజకీయవ్యవహారములందుగలిగిన ప్రయోజనములను సఫలము చేయుటకు గాను హిందీ ప్రచారమునకు ప్రాంతిక కార్యాలయమును స్థాపింప వలయు నను సంకల్పము గలిగినది. ఆంధ్రదేశమునందు ప్రాంతిక కార్యాలయమును స్థాపించుటవలన హిందీ ప్రచార మధికవేగముగ జరుగుట నిశ్చయము. ప్రత్యేకవ్యక్తిత్వము గలిగి స్వయంపోషణమున కర్హమైన ప్రాంతములందు ప్రత్యేకకార్యాలయములను నేర్పఱచుటయును వ్యవహారధర్మము. అసంబద్ధకార్యాలయమును పోషించుటకు హిందీసాహిత్యసమ్మేళనము కొంతసహాయమును జేసినను భారమంతయును నాంధ్రులమీదనె యుండు నని యాంధ్రులు గ్రహించి పాటుపడవలసియుందురు.

హిందీప్రచారమును జేయుటయందు సాహిత్యసమ్మేళనమువిషయము కొన్ని సంశయములు గలుగుచున్నవి. హిందీసాహిత్యవ్యాపనమునకును హిందీవ్యాపనమునకును సన్నిహిత సంబంధ మున్నను రెండు విధములైన వికాసములును నుత్తరప్రాంతములందువలె దక్షిణప్రాంతములందు సాధ్యము గాదు. ఆంధ్రదేశమునందు హిందీప్రచారము వ్యవహారార్థమవసరమగుచున్నది గాని సాహిత్యవ్యాపనార్థమవసరమగుట లేదు. సాహిత్యము మాతృభాషయైన ఆంధ్రభాషాముఖముననె జరుగవలసియున్నది. ఈలక్ష్యమును దిగద్రోయుట వలనను గలిగిన యనర్థపరంపరలను ఆంగ్లభాషాప్రచారము విశదముచేసినది. ప్రజలయందు సహజరీతిని విజ్ఞానవ్యాపనము దుర్లభమైనది. ఆయనర్థజాలములందు తిరిగి చిక్కుపడకుండుటకై ఆంధ్రదేశమునందలి హిందీప్రచారకార్యాలయము శ్రద్ధను వహింపవలయును.

హిందూమహమ్మదీయ సమ్మేళనమునకును భారతజాతీయైక్యతకును స్వధర్మనిర్వహణమునకును స్వాధీనస్థితికిని సాధనమైన హిందీ ప్రచారవిషయమై మహాసభయందు విషయాన్వేషణము చేయబడి సాధనలు నిర్ణయింపబడును. గాంధి మహాత్ముడు జాతీయవిద్యకు రాటము, హిందీ మూలాధారములని చెప్పియుండెను. మహాత్ముని నిర్భంధకాలమునను వారియుపదేశములనాచరించుచు మన ధర్మమును నిర్వహించి దేశమోక్షమునకు పాటుపడుట మనవిధిగ నున్నది. దేశభక్తుడును త్యాగమూర్తియును విద్యాసంపన్నుడును నైన శ్రీయుత సేట్ జమ్నాలాలు బజాజు గారి యాధిపత్యము క్రిందను హిందీ సాహిత్యసమ్మేళనసమావేశము జయప్రదముగ జరుగుటకు భగవంతుని వేడుచు ఆంధ్రదేశపక్షమునను మాస్వాగతంబును గైకొని లోపభూయిష్ఠమైనను భక్తియుక్తమైన యాతిథ్యమును స్వీకరించి మమ్ము కృతార్థులను చేయుటకును మిమ్ములను వేడుచున్నాను.

భారతవర్షమున ఏకజాతీయత ఏర్పడవలెననిన ఏకభాషయు ఏకలిపియునుగూడ నుండుట యవసరము. ఏలిపిలో అన్నిశబ్దములను సరిగా వ్రాయవీలగునో ఆలిపియే ఏకలిపిగా నుండదగినది. అట్టి లిపి నాగరీలిపి యొక్కట్టియే యని నా అభిప్రాయము. హిందువులు సంస్కృతముతో పాటు ఉరుదుభాషను ముసల్మానులు ఉరుదుభాషతోపాటు హిందీ సంస్కృతమును (నాగరీ) అభ్యసించి భాషాప్రచార మొనరించి హిందీ ఉరుదుభాషల నభివృద్ధినొందింపవలెనని గాంధి మహాత్ము డాదేశించెను. దక్షిణాపథమున నివసించుచున్న మనము హిందీ సంస్కృతభాషల నభ్యసించుటకు నాగరీలిపినిగూడ నభ్యసించి మేలుబడయవలెను. ఇష్టమున్నవారు ఉరుదుభాషనుగూడ నభ్యసింపవచ్చును.

శ్రీయుత బాబూ రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షోపన్యాసములోని భాగములు

ప్రపంచమునందలి భిన్నభిన్నము లగు రాష్ట్రములయును, జాతులయును చరిత్రమును చూచినచో రాష్ట్రీయతకును భాషాసాహిత్యములకును ఘనిష్ఠమగు సంబంధ మున్నట్టులు తోచును. ఇట్లుండుట సహజము కూడ. ఏమనగా రాష్ట్రీయతలో నేమి జాతీయతలో నేమి ఐక్యమనునది ప్రధానమగు నంగము. ఇయ్యది ఎంత వ్యాపకత్వముతో నున్న నంతటిస్థిరత్వము రాష్ట్రీయతలో కలుగును. ఈ ఐక్యములలో గూడ తక్కిన యన్నిటికిని భాషైక్యమే మూలకందము. రాష్ట్రీయతానిర్మాణ సాధనము లగు భిన్నభిన్నవ్యక్తులు తమతమభావములను పరస్పరము వెల్లడించికొనగల్గిన నే భాషైక్యమునకు సార్థకత గల్గును. ఈ మహాకార్యమును సాధించుకొనుటకై ఏకభాషావశ్యకత అవసర మగుచున్నది. సాహిత్య మన నేమనుకొంటిరి? మనుష్యజాతియొక్క ఉన్నతాత్యున్నతమును సుందరాతిసుందరమును అగు భావగుచ్ఛమే సాహిత్యము. ఈ గుచ్ఛమునందిమిడియున్న బాహిరమగు సౌందర్యము ఆంతరమగు సౌగంధ్యము మనస్సులను మోహింపజేయుచున్నది.

భావము తత్త్వవేచనమును, ఉన్నతపథము నలంకరింపనంతవఱకును ఆజాతి వివృద్ధి నొందజాలదు. ఎప్పుడీరెండును ఉన్నతపథము నందగలవో అప్పుడు తద్వికాస మాజాతియొక్క సాహిత్యరూపముననే యుండగలదు. కనుక నేజాతియొక్కగాని రాష్ట్రముయొక్కగాని విజృంభణముతోపాటు ఆజాతియొక్క గాని రాష్ట్రముయొక్క గాని సాహిత్యము కూడ ఉన్నతిని విజృంభణము నొందుట స్వాభావిక మగుచున్నది. ఇట్లే సాహిత్యముయొక్క అవనతికూడ తజ్జాతియొక్క గాని తద్రాష్ట్రముయొక్క గాని పతనస్థితిపై నాధారపడియుండును.

ఉదాహరణమునకై ఇతరప్రమాణము లేల? భరతవర్షముయొక్క చరిత్రను తీసికొనుడు. మహాభారతము రామాయణము ఉపనిషత్తులు మున్నగునవి మనదేశ మత్యున్నతస్థితి నొందిననాడు వ్రాసినవే కదా. బౌద్ధులయొక్క రాజ్యము భరతవర్షమున ఆమూలాగ్రము వ్యాపించి వారియొక్క ప్రభుత్వ గౌరవాదులు ఖండాంతరములకు సైతము ప్రాకిననాడు పాలిభాషయును పాలీసాహిత్యమును వారి సామ్రాజ్యముతోపాటు నిరవధికమగు నౌన్నత్యము గడించుచు వెలుగ సాగినది. బౌద్ధయుగమునాటి చరిత్రము నెఱింగిన సుప్రసిద్ధ చారిత్రకుడు డాక్టరు రీజు డేవిడ్సు ఏమనినాడో వినుడు—"రాజనైతికస్థితితోపాటు, భారతవర్షమునందు భాషాప్రాభవముయొక్క కేంద్రము కూడ మార్పు నొందుచువచ్చినది. తొలుదొల్త ఆ కేంద్రము పంజాబునందును ఆపైని కోసలమునందును ఆ పిమ్మట మగధదేశమునందును ఉండెడిది. చివరకు సంస్కృతభాషయే సమస్తభారతవర్షమునకు ఏకభాషగా నున్ననాడు కూడ పశ్చిమభారతమునందు—(అనగా భరతఖండముయొక్క పశ్చిమప్రాంతములయందు) ఆయా ప్రాంతీయములగు భాష లున్నట్టులు తెలియుచున్నది." మఱియును డాక్టరు డేవిడ్సు అభిప్రాయము ననుసరించి బౌద్ధయుగము భారతీయసాహిత్యముపాలిటికి ఒక స్వర్ణయుగము. బౌద్ధమతముయొక్కయును బౌద్ధసామ్రాజ్యముయొక్కయును అవనతికి పిమ్మట వైదికమతమును వైదికజాతియును మరల తలయెత్తుటతోపాటుగా సంస్కృతభాషయును తత్సాహిత్యమును కూడ మరల విజృంభించినట్లు పొడగట్టును.

భారతీయచారిత్రకపండితులలో మిక్కిలి ఖ్యాతి వహించిన డాక్టరు భండార్కారు కూడ వ్రాసినారు గదా—"బౌద్ధధర్మము కొంచెమంత తలవాల్చగనే బ్రాహ్మణమతము మెల్లగా విజృంభింప సాగినది. అంతదనుక పాళీభాషద్వారా నిర్వర్తితమగు కార్యమంతయును అది మొదలుకొని సంస్కృతభాషద్వారా నిర్వర్తితము కా సాగినది. ఆకాలపు సంస్కృతభాషయొక్కయును ప్రాంతీయములగు దేశభాషలయొక్కయును చరిత్రమును గమనించినచో రాజనీతియొక్క ఆక్రమణస్థితి గోచరింపగలదు. క్రమక్రమముగా భారతవర్షమునందు మరల హిందూమతము రెండవమారు స్థాపితమై గుప్తవంశ్యులగు రాజుల ప్రభుత్వము ఏర్పడిన పిమ్మట సంస్కృతసాహిత్యమునకు గూడ మంచి దినములు వచ్చి పునర్విజృంభణము కలిగినది. మహాకవి కాళిదాసు భట్టబాణుడు మున్నగు కవిపుంగవుల యావిర్భావసౌభాగ్యము ఈ విజృంభణము గల్గిన ఫలితమే!"—అని.

"గుప్తరాజుల రాజ్యపాలనమున—అనగా దాదాపు క్రీ. 300–600 వఱకు గల కాలమున—అర్థాత్తు నాలుగయిదు శతాబ్దులలో—అన్ని విధములగు క్షేత్రములందును అత్యధికముగా మనోవికాసస్థితి గలిగినట్టి సమయము. ఈ కాలమును విదేశరాజ్యచరిత్రలతో పోల్పవలసి వచ్చినచో ఆంగ్లచరిత్రమునందలి ఎలిజబెత్తు కాలముతో పోల్పదగియున్నది. భారతవర్షమున కాళిదాసమహాకవియొక్క ప్రతిభయెదుట—ఇంగ్లండులో షేక్స్పియరు నెదుట తక్కిన కవులవలెనే—భారతవర్షపు ఇతరకవు లందఱును నిస్తేజస్కు లగుచుండిరి. కాని ఎలిజబెత్తు నాటి సాహిత్య మెట్టులు షేక్స్పియరు లేకున్నను ఉన్నతకోటికి జెందియుండెడిదో, అట్లే భారతవర్షమునందు కూడ కాళిదాసుని గ్రంథములు మిగులక పోయినప్పటికిని, ఇతరకవులగ్రంథము లైనను సాహిత్యదృష్టిని ఆకాలపు అపూర్వసృష్టిశక్తిని రూపింపగల్గియే యుండెడిది. మృచ్ఛకటిక ముద్రారాక్షసములు కూడ ఈనాటివే యందురు."

ఇక హర్షవర్ధనునిరాజ్యము ఒకవైపు హిమాలయము మొదలు చేసికొని నర్మదానదీప్రాంతములు ఘూర్జరదేశము సౌరాష్ట్రదేశము వఱకును విస్తృతి నొందినది. సుప్రసిద్ధ చీనాయాత్రికుడు హ్యూయను త్సాంగు హర్షవర్ధనుని రాజ్యవ్యవస్థాదులను మిగుల ప్రశంసించుటయే గాక మిక్కిలి ధర్మాత్ముడగు రాజశేఖరుడనియును పొగడియున్నాడు. హర్షవర్ధనుడు మున్నగు గుప్తవంశీయులగు రాజులు కేవల మొక్క ఉత్తరభారతవర్షమునే గాక దక్షిణమున చిట్టచివరవఱకు గూడ తమ రాజ్యమును వ్యాపింపజేసిరి. హర్షవర్ధనుడు కేవలము అద్వితీయుడు. చక్రవర్తిగా మాత్రమే గాక స్వతఃప్రజ్ఞాధికుడగు కవిగాను దార్శనికుడుగాను విఖ్యాతి గన్నవాడు. ఆయన వ్రాసినవ్యాకరణములు నాటకములు మున్నగున వెన్నియో నేటికిని లభించుచున్నవి. "ఉ[illegible]

సోపి ననిర్యాతి బాణో హృదయవర్తిని" —అన్న ప్రఖ్యాతికి గుఱియై— గద్య కావ్యప్రపంచమును కాదంబరీరూప కాదంబినీమాలికచేత నలంకరించిన బాణభట్టు మన యీ హర్షవర్ధనుని ఆస్థానకవియే! ఈ విధముగానే హిందీసాహిత్యముయొక్క చరిత్రమును పరీక్షించినను కూడా— చంద్రవరదాయియొక్క కావ్యరచనము హిందూచక్రవర్తియు నందూ మతప్రాణమును అగు పృథ్వీరాజుయొక్క సమయమునను, భూషణకవియొక్క సమ్మానము శివాజీచక్రవర్తియొక్క కాలమునను జరిగినట్టులు కన్పట్టును. కేవలమును ఒక్క హిందీభాషాచరిత్రమే గాక, భారతవర్షమునందలి ఇతరములగు ప్రాంతికభాషలయొక్క స్థితిగతులను పరికించినప్పటికిని ఎచ్చట ఏప్రాంతములలో ఏభాషను మాటలాడుజనులలో రాష్ట్రీయభావము ప్రబుద్ధమై యుండినదో, అచ్చట ఆ ప్రాంతపు ఆ భాషలవారి సాహిత్యమే ఉన్నతశిఖరము నొందినట్టులుగా గూడ కనిపింపక తప్పదు. ప్రస్తుతపు బంగాళీ మరాటీ గుజరాతీ భాషలయొక్క సాహిత్యవివృద్ధియే ఈ వైసిద్ధాంతమునకు ఉదాహరణముగా నుండి సాహిత్యముయొక్క అభ్యున్నతికిని రాష్ట్రీయభావములకును అన్యోన్యము ఘనిష్ఠమగుసంబంధము కలదని తేటపఱుపగలుగుచున్నవి. ఈ విషయమును ధ్రువపఱచుటకు యూరపుఖండముయొక్క సాహిత్యచరిత్రము గూడ ప్రబలమగు ప్రమాణము కాగలదు.

[పిమ్మట గ్రీసు ఫ్రాంసు మున్నగు విదేశసంబంధములగు సాహిత్యచరిత్రల వికాసస్థితి చర్చింపబడినది. స్థలాభావమున దాని నిట పరివర్తింపమైతిమి.]

* * * *

నేను మీయొక్క అమూల్యమగు సమయమునంతను విదేశేతిహాసముల నుదాహరించి రాష్ట్రీయతాసాహిత్యములకు గల ఘనిష్ఠమగు సంబంధమును రూపించుటకై వినియోగించితిని. ఇప్పుడు మనము దేశోద్ధారమునకును స్వరాజ్యప్రాప్తికిని నై అతిమహత్తరమును పవిత్రతమమును అగు సంగ్రామమునందు తగుల్కొని యున్నాము. కాని నా మనవి యేమనగా ఐక్యములేని రాష్ట్రీయత వ్యర్థప్రయత్నము. మఱియును రాష్ట్రీయత ఏకత రాష్ట్రీయహృదయమునందు తననంతదాను సర్వసాధారణమగునట్టి భాషద్వారా తన భావములను వెల్లడింప గోరుచున్నది. నేడు భారతవర్షమునందు అనేకభాషలు వ్యవహరింపబడుచున్నవి. మూడేసిక్రోసుల కొక్కొక్క భాష చొప్పున మాఱుచున్నదన్నను అతిశయోక్తికాదు. అందునను - ముఖ్యములగు ప్రాంతీయభాషలని ప్రసిద్ధిని గడించినవియును, దినదినమును (ప్రాచీనగ్రంథములు మాత్రమే గాక) అనేకగ్రంథములు, క్రొంగ్రొత్తగ విరచింపబడుచున్నవియు నగు బంగాళీ మరాటీ గుజరాతీ అఱవము తెలుగు కన్నడము మలయాళము పంజాబీ సింధీ అసామీ ఉరియా మున్నగున వెన్నియో గలవు. ఈప్రాంతీయభాషలు ఆయా ప్రాంతవాసుల అసాధారణమగు ప్రేమకు పాత్రము లనుటకూడ నిజమే. కాని హిందీభాషను రాష్ట్రభాషనుగా జేయుటకు యత్నించుట యనగా రాష్ట్రీయములును అంతఃప్రాంతీయములు నగు కార్యములను నిర్వహించుటకై సర్వవ్యాపియును సర్వజనసాధారణమును అగునట్టి భాష యొకటి యుండవలయు ననుటయే గాని, ఆయాప్రాంతములందలి జనుల ప్రేమకు పాత్రములైన ప్రాంతికభాషలను లోపింపజేయుట గాని వాని స్థానమునందు హిందీ భాషకు పట్టాభిషేకము చేయుట గాని ఎంతమాత్రమును గాదు. ఎవ్వరికైనను ఒకవేళ ఇట్టి అభిప్రాయమున్న దనుకొన్నను అది సర్వదా అసంభవము. ఏమనగా బంగాళీ సుందరమగు తన వంగసాహిత్యమును విడువజాలదు. గుజరాతీ తన గుజరాతీసాహిత్యమును కూడను. ఇట్లే తక్కినభాషలు గూడను. అయితే ఒకమాట మాత్రము నిజము అది భరతవర్షమున కంతటికిని ఏదో యొకభాష ఏకభాషగానుండనిది రాష్ట్రీయకార్యములు చక్కగా నెఱవేఱజాలవు అనుటయే. ఇప్పటికి ముప్పది యెన్మిదేండ్లకు పూర్వము దేశీయమహాజనసభ ఏర్పఱచినప్పుడు అప్పటి నాయకులు కేవలముఆంగ్లేయము నే మధ్యస్థభాషగా చేకొనగల్గిరి. నాడు మొదలు నేటివఱకు అఖిలభారతవర్షీయములగు రాష్ట్రీయకార్యముల నిర్వహించుపట్ల ఇంతదనుక ఆంగ్లమే చాలవఱకు ఉపయోగింపబడుచు వచ్చినది ఆంగ్లభాషద్వారానే మనదేశముయొక్క రాజకీయభావములు ఆంగ్లభాషాభిజ్ఞులలో ప్రచారమునకు తేబడినవి. మఱియును భారతవర్షమునందలి నవశిక్షితుల సంఘమునందు రాష్ట్రీయభావమును ఆవిర్భవింపజేసిన పుణ్యము నిజముగా నాంగ్లభాషకే దక్కినది. కాని భారతవర్షమునందు ఆంగ్లభాషాశిక్షితులసంఖ్య నేటికికూడ నూటికి ఆయిదార్గుఱకన్న నెక్కువ కన్పట్టదు. కారణ మేమనగా రాష్ట్రీయజీవ ప్రవాహము ఈకొలదిమందివఱకే ప్రసరించి ఆగిపోవుచున్నది. పోనీ, ఆంగ్లమే సమస్తభారతవర్షమునకు ఏకభాషగా ఎప్పటికైన గాగల దేమో యనుకొందమన్నచో ఆయాశ నిరాశయే! రాష్ట్రీయభావములు భారతవర్షమునందు సర్వే సర్వత్ర - ప్రతి భారతీయుని హృదయమునందు - వాడు ధనికుడైనను దరిద్రుడైనను - స్త్రీయైనను పురుషుడైనను పిల్లలైనను పెద్దలైనను సరియే - సరిసమానముగా వ్యాపింపజేయవలసియుండుట అవసరమగునేని - సర్వసాధారణముగా వాడుకకు రాగల యిట్టి ఏకభాషయుండుట అత్యంతము ఆవశ్యకము. పోనీ, ఈ ఏకభాషాజ్ఞానము ఆంగ్లమునకే ఇత్తమనుకొన్నను —నూటయేబదేండ్లకుపైగా ఆంగ్లపాలనము స్థాపింపబడియున్నను, తొంబదేండ్లకుపైగా ఆంగ్లవిద్యాశిక్షణము దినదినము బలాత్కారముగా త్రాగింపబడుచున్నను, ఇప్పటికి నూటికి ఏ యైదార్గురో ఆంగ్లమును జదువను వ్రాయను నేర్చుకొనగల్గి రన్నచో—ఆంగ్లేయభాష భారతవర్షపు ఏకభాషగా నుండుటకు సర్వదా అర్హత గడించుట అసంభవ మని స్పష్టమగుచున్నది కదా! కాబట్టియే మనము దేశభాషల నాశ్రయింపవలసి వచ్చినది.

* * * *

హిందీ ఆయాప్రాంతికములగు భాషలయొక్క స్థానమును ఆక్రమింపజాలదని వెనుకనే చెప్పియుంటిని. దానిని (అనగా హిందీని) సమస్తమగు దేశముయొక్కయును తదంతరప్రాంతీయములయొక్కయును వ్యవహారములపట్టుల వాడవలయును. భరతవర్షమున కంతటికిని

రాష్ట్రభాషగా నుండదగినయోగ్యతగలదు. తక్కినప్రాంతికభాష లెన్ని యున్నను నిజమునకు అవి ప్రాంతికభాషలు మాత్రమే. ఈ ప్రాంతిక భాషలయొక్క సాహిత్యము చాల నుత్కృష్టమైన దనుటయును, ప్రాచీనమైన దనుటయును ప్రస్తుత కాలమునందు వానికి గల గౌరవము ఉత్తమమైన దనియును నేను ఒప్పుకొందును. కాని వాటి ప్రచారము ఆయాప్రాంతములందు మాత్రమేగదా. ఇక హిందీ అన్నచో ఉత్తర భాగము .విహారప్రాంతము సంయుక్తరాష్ట్రములు రాజపుత్రసంస్థానములు మధ్యపరగణాలు పంజాబు- ఈ దేశములలోనేగాక సింధు గుజరాతి మహారాష్ట్రము మున్నగు దేశములందున్న జనులందఱికిని చక్కగా తెలిసినభాష. పెద్దపెద్దపట్టణములు మంచిమంచివ్యాపారస్థానములు తీర్థస్థానములు మొదలగు నన్నిచోట్లను హిందీని అర్థము చేసికొని మాటలాడ గల్గుచున్నారు. ఇకను కేవలము దక్షిణదేశమునందు మాత్రము ఇది వ్యాపింపలేదు. రాష్ట్రీయ కార్యములందు నిమగ్నతను వహించి ఆసాము మొదలుకొని జెకోబాబాదావఱకును గల ముఖ్యముఖ్యస్థానముల నన్నిటిని పూనావఱకును, ఢాకా మొదలుకొని నేను తిరిగితిని. అన్నిచోట్లను హిందీలోనే సంభాషించితిని. నేను చూచిన ప్రదేశములలోగల జనులందఱును నాభావములను చక్కగా నర్థము చేసికొనిరి. స్త్రీల సమావేశములలోకూడ నేను ప్రసంగించితిని. నా భావముల నన్నిటిని వారి మనస్సుల కెక్కినట్టులు కన్పెట్టితిని.

హిందీభాషాసాహిత్యము చాల ప్రాచీనమైనది. సుందరతమమును గౌరవపూర్ణమును నైనది. ఈ విషయమై నేను ప్రత్యేకముగా చెప్పవలసినదేదియును లేదు. గత అధినివేశములు సభాపతుల సంభాషణాదులను తాము పఠించినచో హిందీసాహిత్యమునందు గల చారిత్రకగ్రంథముల నొకమాఱు వీక్షించినచో దీనియొక్క ప్రాచీనతయును మాధుర్యమును గాంభీర్యమును చిత్తమునకు రాగలవు.

* * * *

మనకు రాష్ట్రీయతను నిర్మించుటకును దేశమునందు ఐక్యమును నెలకొల్పుటకును ఏకభాష మిక్కిలి యవసరము. దేశముయొక్క ఉద్ధరణము ఈ రాష్ట్రీయతపైనను ఐక్యముపైనను ఆధారపడియున్నది.

అఖిలభారత కిలాఫతు మహాసభ - కాకినాడ

మౌలానా షౌకతాలీగారి అధ్యక్షోపన్యాసము

మౌలానా షౌకతాలీగారు, తానొకపెద్ద ఉలేమాపండితుడు గాకున్నను, రాజకీయవేత్త గాకున్నను, ఈసంవత్సరము సభకు అధ్యక్షునిగ నెన్నుకొనినందులకు ప్రత్యేక సంతోషకృతజ్ఞతలను దెల్పిరి. సామాన్యముగ మహమ్మదీయుల భావమానసముల గ్రహించుటలో, తనసోదరమతపండితులలో, తనకన్న నెక్కువ తెలిసినవారు లేరని ఆయన చెప్పెను.

బ్రిటిషుప్రభుత్వము

అంతట ఆయన బ్రిటిషుప్రభుత్వమునెడల మహమ్మదీయులకు గల భావమునుగూర్చి మరల మరల చెప్పెను. “ప్రతిమహమ్మదీయునకును ఇప్పుడు గ్రేటుబ్రిటనునుగూర్చి తెలిసినది. ప్రపంచములో నేభాగమునందైనను సరే మహమ్మదీయునివద్దకు బోయి ఇస్లామునకు పెద్ద శత్రువెవరని అడిగిన గ్రేటుబ్రిటను ఇంగ్లీషువారనియే ప్రత్యుత్తరము వచ్చును." షౌకతాలీగారింకను ఉపన్యసించుచు ప్రభుత్వమువారు కిలాఫతు నాయకులందరనున్న వారి హిందూప్రోత్సాహకులనున్న నిర్బంధింపవచ్చును, లేదా చంపవచ్చును. కాని వారు కిలాఫతు సదుద్యమమును మాత్రము చంపజాలరు. (హర్షధ్వనులు) అట్టిప్రయత్నము లన్నియు సామ్రాజ్యవిచ్ఛిన్నమునకు దారిదీయును. “అన్నిసామ్రాజ్యములును ప్రపంచములోని భాగ్యము లన్నియుగూడ పవిత్రస్థలములపై యెదురు దిరిగి ఒకఅంగుళము ఒక కక్ష్యాంతరమైనను తాళజాలవని నేను మరల చెప్పుచున్నాను. బ్రిటిషుప్రభుత్వము విదేశాంగవిధానమును ప్రాచ్య విధానమును మార్చుకొని సంస్కరించుకొనవలెను. లేకున్నయెడల మహమ్మదీయున కెవనికిగాని శాంతమానస ముండదు. నేను ప్రభుత్వమునకును సామ్రాజ్యమునకును విరోధినని బహిరంగముగ జెప్పుచున్నాను. ప్రభుత్వమువారు వెనుకకు మరలవలెనని నేను చెప్పునపుడు ఆప్రభుత్వమునకు కాలకూటవిషము నొసంగకుండ బ్రిటిషుసామ్రాజ్యము రక్షింపబడి జాతీయాస్తిక్యమేర్పడుటకై మంచిసలహా నిచ్చుచున్నానని చెప్పెదను.”

ద్వేషము లేదు ప్రేమయే

షౌకతాలీగారింకను ఉపన్యసించుచు తనకును తనసోదరునకును ఇస్లాముపై ప్రేమలేదనియు, వారు దేశభక్తులు గారనియు ప్రభుత్వమువారునిందించుచు వారికి బ్రిటిషువారియెడ ద్వేషముమాత్రము గలదందురని చెప్పిరి. ఈసందర్భమున ఆయన ఓపియం. ఆఫీసరుగ 17 ఏండ్లు పనిజేసినట్లును, ఆయనసోదరునకును బ్రిటిషువారియెడ ప్రేమ గలదనియు ఎన్నెన్నియో విషయములు చెప్పెను. ఆయనజాతివారు గూడ మొన్న మొన్నటివరకును బ్రిటిషువారియెడ అమితభక్తిగల్గి హిందువుల హక్కుల నణచివేసి యితర మహమ్మదీయదేశముల బానిసలుగ జేయుటలో సహాయముగూడ జేసిరి. అటుల భక్తిగల మహమ్మదీయులే యిపుడు బ్రిటిషువా రెట్టివారో కనుగొనిరి. ప్రభుత్వకార్యనిర్వాహకసభ్యులుగ నున్న మహమ్మదీయులు సర్ మహమ్మదు షాఫీ, సర్ అబ్దుల్ రహిమాన్ మున్నగు వంటివారలకు గూడ వారిహృదయాంతరాళములందు కిలాఫతువాంఛితములతో సంపూర్ణాంగీకారము గలదని ఆయన నిశ్చయముగ జెప్పెను.

జజైరతులు అరబు

షౌకతాలీగారింకను నుపన్యసించుచు జజీరతులు అరబును మహమ్మదీయులకు వదలివేయవలెనని కోరెను. బ్రిటిషువారు ప్రాచ్య

దేశములోని యూరోపియను ప్రభుత్వములతోగాని, మహమ్మదీయ ప్రభుత్వములతోగాని స్నేహభావముతో లేరనియు మహమ్మదీయ దేశముతోనైనను యుద్ధము జేయవచ్చిన భారతమహమ్మదీయులు ప్రతిరోధించెద రనియు, ఆయన ఇంకను హెచ్చరించెను.

ఆఫ్ఘనిస్థానము

ఆయన ముఖ్యవిషయముగ ఆఫ్ఘనిస్థానముమాట చెప్పి బ్రిటిషు వారు యిదివరలో లంచములకు దిగి ఆఫ్ఘనులను బనీతిపరుల జేసిరని నిందించిరి. సరిహద్దులందు కోట్లకొలది వృధాగా పాతిపెట్టబడెను. ఆఫ్ఘనుల యిండ్లును స్త్రీలును పిల్లలును హతము జేయబడెను. సరిహద్దుపాలనావిధాన మంతయును మార్పు గావలయును. ఆఫ్ఘనులతో నెట్టిక్లోక్యము గలుగకుండ స్వతంత్రముగ జీవించునటుల వదలివేయవలయును. ఆసమస్య యెంతటిబెదిరింపులతోగాని యుద్ధముతోగాని పరిష్కారముగాదు. ప్రభుత్వమువారు ఆఫ్ఘనిస్థానమునకు శాంతిస్థాపకులగు దాసు, మహమ్మదాలీగారలు మున్నగు కాంగ్రెసునాయకులను పంపిన వారు శాశ్వతమిత్రత్వము నెట్లు చేకూర్చెదరో చూడవలయును. ప్రక్కనున్న మహమ్మదీయ రాజ్యముతో పోరాటము వచ్చినపుడు అందు బ్రిటిషుసిపాయిలే, బ్రిటిషుధనాగారమునుండి ఖర్చుతోనే పోరాడవలెనని ఆయన విశదము జేసెను. (హర్షము)

కిలాఫతు ఉద్యమము

ఆగాఖానుగారి లేఖను ప్రచురించుటవలన ఫలితముగ నీమధ్య వచ్చిన కిలాఫతువివాదమునుగూర్చి చెప్పుచు ఆయనకు మీర్ అసదు ఆలీగారియొక్కయు ఆగాఖానుగారియొక్కయు చిత్తశుద్ధియందు సంకోచ మేమియు లేదనియు, సహనముతో నుండి ఆలోచింపవలెననియు గోరిరి. కిలాఫతునుగూర్చి విశదము జేయుటకు వారిరాయబారము అంగోరాకును, యితరస్థలములకును పోనున్నది. ఆగాఖానుగారు వ్రాసినట్టి వ్రాతలు సరియైనవైనను భారతమహమ్మదీయుల భావములను వారు గమనింపకపోవుటవలన భంగకరముగనే యుండును. బ్రిటిషు వారు ఏమేమో ఆశపెట్టుటవలన అరబ్బులు అత్యాశాపరులైరని ఆయన భావము. అరబ్బులయెడ మహమ్మదీయులకు ప్రేమ గలదని హామీ జేయుచు పవిత్రస్థలములు ప్రపంచములోని మహమ్మదీయులందరకును జెందియున్నవని ఆయన ప్రకటించెను. ఐతే కిలాఫతుఉద్యమము విజయవంతముగ ముగియుటకు వారు మరల పైకిలేచి పనిజేయుచుండవలెననియు, యిప్పుడు మరల ప్రబోధము గాంచుచున్న ఉత్సాహమునుజూచి, యిదివరకుకన్న దేశమును యెక్కువగ ప్రబోధము గాంచుటకు నాలుగు నెలలు చాలునని యు ఆయన చెప్పెను. పనిజేయుట కిప్పుడే నిజమైన అవకాశము గలదు. ప్రచారకులు కావలయును. వారు తమ శక్తినంతను యీపనికే ధారపోయునటుల వారిని కిలాఫతునిధినుండియే పోషింపవలెను. శత్రువులు నిరాధారముగ, నిష్ఫలవినియోగము గూర్చి జేయువిమర్శనములవల్ల విధి నిర్వర్తనమునుండి వెనుదీయరాదు.

సంగతాన్ శుద్ధి ఉద్యమములు

జాతివిద్వేషముల గూర్చి చెప్పుచు సంగతాను, శుద్ధి ఉద్యమములు యీసమయమున రావలసినవి కావని జెప్పి మహమ్మదీయులు వానివలన అనవసరముగ ఉద్వేగమును బొందిరని విచారించి జమైతులు ఉలేమావారుగూడ అందుకొంతవరకు పాల్గొనినందులకు చింతను దెల్పిరి. ఏమైనను సరే, వారు కిలాఫతుప్రశ్ననుండి వేరువిధముగ తమశక్తిని త్రిప్పరాదు.

గోహత్యను సంపూర్ణముగ మానివేయుటయే మంచిదని ఆయన వ్యక్తాభిప్రాయము. కాని జాతీయప్రభుత్వ మేర్పడి ఒకటియో రెండో కోట్లను వెచ్చించి మేకలసంఖ్య వృద్ధియగునట్లుచేసి గొఱ్ఱెమాంసము ధరతగ్గునటుల జేసిననే యిది సాధ్యము కాగలదు.

తుదకు ముగించుచు తమమతస్థులు మరిపవిత్రస్థలములు స్వాతంత్ర్యము బొందుటకై పనిజేయవలెనని విజ్ఞప్తి జేయుచును, బ్రిటిషు ప్రభుత్వము అమెరికా ఐర్లాండు దేశములందువలె అంతయు పోక ముందు వెనుకకు మరలవలె ననియు విజ్ఞప్తి చేసిరి.

యావద్భారత గ్రంథాలయమహాసభ - కాకినాడ

శ్రీయుత జయకరుగారి అధ్యక్షోపన్యాసము

పదిసంవత్సరములనుండి చక్కగ వృద్ధిచెందుచున్న ఆంధ్రగ్రంథాలయోద్యమకార్యవిధానమును పరిశీలించుటకు నాకు అవకాశ మేర్పడినందులకు సంతసించుచున్నాను. ఆంధ్రదేశమున నేను కొంచెముగ పర్యటన మొనర్చినను ఆంధ్రగ్రామములు తమప్రాచీనసహజసౌందర్యము కాపాడుకొనియున్నవి. పాశ్చాత్యనాగరికతాభివృద్ధివల్ల ప్రస్తుతము గ్రామములసౌందర్యము అంతరించుచున్న కాలమున ఆంధ్రులు తమగ్రామముల సౌందర్యము కాపాడుకొనుచుండుట ప్రశంసనీయము. ఆంధ్రుల ప్రాచీనసాంప్రదాయములు నాగరికత విజ్ఞానము వారి గ్రంథాలయోద్యమమునందు ప్రకటింపబడినవి. ఆంధ్రగ్రంథాలయోద్యమము ప్రాచీనపద్ధతుల ననుసరించి అవసర మగు పాశ్చాత్యపద్ధతులనుకూడ కొంతవరకు అనుసరించెను. ఆంధ్రగ్రంథాలయము కేవలము పుస్తకభాండాగారముగ లేదు. ఆయా గ్రామములందు సాంఘిక రాజకీయ మత వాఙ్మయ విషయములందు సదభిప్రాయములను కలుగజేయుటకు ఈగ్రంథాలయములు యత్నించుచున్నవి. కొన్ని గ్రంథాలయములవారు సాంఘికసేవ చేయుచున్నారు. మరికొందరు పోటీపందెముల నేర్పరచుచున్నారు. ఈవిధమున సంపూర్ణాభివృద్ధి గాంచునట్లు ప్రయత్నించిన యస్. వి. నరసింహారావుగారికి ఇతరులకు వందనము లర్పించుచున్నాము.

మహారాష్ట్రమునందు కూడ గ్రంథాలయోద్యమము వ్యాపించుచున్నది. 120 ప్రతిష్ఠాపన లున్నవి. ఇతరరాష్ట్రములందు ఇట్టి ఉద్దేశములతోనే కొందరు పనిచేయుచున్నారు. చెన్నపురియందు జరిగిన యావద్భారతగ్రంథాలయమహాసభ ప్రథమసమావేశమున తీర్మానింపబడిన విధమున యావద్భారత గ్రంథాలయసంఘమును స్థాపించుట అవసరము.

భారతదేశీయ సంఘ సంస్కరణ మహాసభ - కాకినాడ

శ్రీయుత దివానుబహదరు సర్ టి. సదాశివ అయ్యరుగారి అధ్యక్షోపన్యాసములోని కొన్ని భాగములు

ప్రియమగు సోదరీమణులారా, సోదరులారా!

నన్నీ మహాసభ కధ్యక్షత వహింపుడని కోరినందులకు నేను మీకెల్లరకును కృతజ్ఞుడను. బొంబాయియందీమధ్య డాక్టరు అనిబెసెంటుగారి యధ్యక్షత క్రింద సమావేశమైన సంఘప్రచారకులసమావేశమునందువలె పెద్దవిషయములనుగాక, హిందూసంఘములోని ప్రస్తుతపు ఆచారములకు సంబంధించిన సంస్కరణములను చర్చించుటకే ఇట్టి సభ లుద్దేశింపబడినవని నేను తలంచుచున్నాను "భారతదేశీయ" సంఘసంస్కరణమహాసభ యను పేరు కొంత అపార్థముల కవకాశ మిచ్చును. మన మహమ్మదీయ క్రైస్తవసోదరుల, సోదరీమణుల సంఘములందలి లోపములనీ సమావేశములందు చర్చించుటయే లేదు. ఒకవేళ వారిలో సుప్రసిద్ధులగు హిందువులు క్రైస్తవులు ఈ మహాసభకు సానుభూతి గలిగి వచ్చి యుండినను, ఉపన్యసించినను గూడ మనము వారి లోపములను గూర్చియు వారి దురాచారముల గూర్చియు మాటలాడుట అధికప్రసంగముగ వారు భావింతురేమో యనియు నేను తలంచుచున్నాను. కనుక "అఖిలభారత హిందూసంస్కరణ మహాసభ" యను పేరు ప్రస్తుతపుపేరుకన్న పెద్దదిగ నుండినను, అపోహల కవకాశ మీయకుండవచ్చును.

మన కార్యక్రమము

ఈ సందర్భములలో మనపని స్పష్టమైనది. ౧. హిందూకులములు ౨. హిందూస్త్రీల యభ్యున్నతి. ౩. ఆహార, పానీయముల శుచిత్వము, హిందూదాంపత్యము. ౪. ఉన్నతకులములని వ్యవహరింపబడెడు సంఘములవారి విదేశాటనము. ౫. హిందూనిమ్న జాతులు. వారు దేవాలయములోనికి ప్రవేశించుట.

ప్రస్తుతపు కులములు పోవలెను.

నేను మొట్టమొదట కులములనుగూర్చి ముచ్చటించెదను. ఈ విషయమై కఠినభాష నుపయోగించినయెడల మీరు నన్ను మన్నింతురుగాక! తీయని మృదు వచనములు జడమతుల మాంద్యమునుండి పురిగొల్పజాలవని ఆరంస్ట్రాంగు అను ఆంగ్లేయుడొకడు చెప్పియుండెను. పురుషసూక్తమునుబట్టి యాలోచించునెడల, కులము మానవాళిని అధ్యాత్మికదృష్టివంకకు త్రిప్పుటకు మారుగ, మనము మతమును ద్రవ్యార్జనసాధనమునకై రొట్టెల క్రిందికి లాగితిమో విదితమగుచున్నది. విమర్శనజ్ఞానముతో పలువురు బైబిలులోని ప్రాతసిద్ధాంతములను కొన్నిటిని మార్చిరి. అయినను బైబిలునకు విలువ ఆల్పైయున్నది. అట్లుండుటయే గాక, నవీనశాస్త్రపరిచయమునుబట్టి చదువను చదువను బైబిలువంకను ఎక్కువగ పూజించుచున్నారు. ఈదేశమునందు ఆంగ్లేయవిద్య నభ్యసించిన భారతీయులు హేతువాదమునకు చెల్లనిపండితుల యభిప్రాయములనే తలల కెక్కించుకొనియుందురు, మనజాతికే విమర్శనాధిక్యత తక్కువ. మనము ప్రశ్నలు చర్చలు, సూక్ష్మభేదములందుమాత్రము కాలమును గడపుదుము. ప్రస్తుతపుకులములపద్ధతి కఠినమైనది. ప్రాతకాలపుది. నేటిపరిస్థితులకు సరిపోవునదికాదు. నేడు ఆచరణలో నున్నట్టి పద్ధతిపోవలెను. మొదట మహనీయుడు వైవస్వతమనువు స్థాపించిన కాలమున ఆకులాచారములవలన అనేకశతాబ్దములవరకును సంఘమునకు లాభకరముగ నుండెను కాని ఆకులాచారములు నేడు సంఘమునకు అభ్యంతరములై సంఘాభివృద్ధిని వక్రతపరచుచున్నవి. బ్రాహ్మణ శూద్ర నామములు ఇప్పుడేమాత్రమును బ్రాహ్మణుని, శూద్రుని లక్షణములనుగాని, వృత్తులనుగాని సూచించుటలేదు. నేడు హిందువులను బ్రాహ్మణులని శూద్రులని ప్రత్యేకముగ వ్యవహరించుట వికృతమైనది. ఆబ్కారికంట్రాక్టరులు, తప్పుసాక్ష్యమిచ్చువారు, సేద్యముచేయువారు, వర్తకులు, ధనస్వాములుగను, శూద్రులలో ప్రభుత్వకార్యనిర్వాహకసభ్యులు, రాజులు జమీందారులు గురువులు మన ది. బ. వేంకటరత్నంనాయుడుగారు, బాబు భగవాన్దాసు సర్ జె సి. బోసుల వంటి బోధకులును గలరు. బీదవారికి అప్పిచ్చి వారిని కొల్లగొట్టి వారి కుటుంబములను నిర్మూలముగ గావించెడి బ్రాహ్మణులను కొందరను నెరుంగుదును. అబ్రాహ్మణులే అద్వైతము, అహింస, అనునీతులను చెప్పుచుందురు. ఈనిజమగు వర్ణసంకరము కేవల రక్తసంకరమునకన్నను నీచమైనది. హిందూసంఘమున మతబోధకులుగ ప్రసిద్ధిజెందిన కేశవచంద్రసేను, వివేకానంద, సర్ జె. సి. బోసు, సర్ పి సి. రే, గాంధియోగి, ప్రొఫెసరు వేంకటరత్నం, రామలింగస్వామియోగి, బాబుభగవాన్దాసు మున్నగు మహనీయులు జన్మతః బ్రాహ్మణేతరు లైనపుడు బ్రాహ్మణేతరులలో ఏకొలదిమంది మాత్రమే అట్టివారుందురని వాదించుట వ్యర్థప్రసంగముగ నుండును. మనము కలియుగమునం దున్నాము. మానవులపరిణామము ననుసరించి మన సంఘాచారములను సవరించుకొను చుండవలెను. నాలుగు యుగములందును, ఆయాపరిస్థితులనుబట్టి భగవంతుడే తన యాకృతిని తనదేహమును మార్చుకొనె నని మన మెరుంగుదుము. కలియుగమునందు జపతపములను గావించుటకు జన్మతః శూద్రుడైనను అనర్హుడు కాడని ఉత్తరరామాయణమునుబట్టి మనము స్పష్టముగ గ్రహించుచుంటిమి. బ్రాహ్మణత్వమునకు ఋజుప్రవర్తనయేగాని పుట్టుకయును, సంస్కారమును వేదపఠనమును గావని మహాభారతము తెలుపుచున్నది. మనువు చెప్పినదేమి? "విద్యావిహీనుడైన బ్రాహ్మణుడు కొయ్యయేనుగు తోలుజింక, వంటివాడు. బ్రాహ్మణుడు విద్య నభ్యసించి మతబోధయందు కాలము గడుపక ఇతరవృత్తులందు ప్రవేశించె నేని ఆ జన్మమునందే, బ్రాహ్మణత్వమునకు అనర్హుడు.

శూద్రుడు పుట్టుకవలన బ్రాహ్మణుడును, బ్రాహ్మణుడు ప్రవర్తనమువలన శూద్రుడును అగుచున్నారు. ఈక్రమమే క్షత్రియునికిని, వైశ్యునికిని గూడ అన్వయించును. ముఖ్యముగ తారతమ్యము గావించునది ప్రవర్తనగాని పుట్టుకగాదు." బ్రిటిషు మదరాసు రాజధానియందు నిజమగు బ్రాహ్మణులని వ్యవహరింపదగిన వారు ఒకవందమంది యైనను, కలరని నాకుతోచదు. స్వదేశసంస్థానములు గాక, బ్రిటిషు మదరాసురాష్ట్రమున సుమారు 3 కోట్ల ముప్పదిలక్షల మంది హిందువులు ఉన్నారు. వారిలో జన్మతః 1 కోటి అర్ధలక్షలమంది బ్రాహ్మణులున్నారు. వృత్తిబట్టి 1½ లక్షమంది బ్రాహ్మణులు ఉన్నట్లు మదింపువేయబడినది. కాని వీరిలో వంటవారు, దేవాలయములలో చాకిరి చేయువారు, పురోహితులు, తాము చదువు మంత్రముల యర్థముల తెలిసికొనక అక్రమముగ నుపయోగించెడి పంచాంగపు బ్రాహ్మణులు, భిక్షమెత్తుకొను వారు గలరు. ఉపాధ్యాయులలో జీతమునకై కాలముగడపువారు ప్రాథమికవిద్యాలయములందలి యుపాధ్యాయులు గలరు. వీరిని తక్కువతరగతి వైశ్యులనుగ పరిగణింపదగును. బీదరికమునందే యుండవలెనని ప్రతిజ్ఞగైకొని ఏపదిదినముల పోషణకన్న నెక్కువపదార్థములను సేకరించుకొనినవారు, అట్టిస్వార్థత్యాగపరులు, సేవాపరాయణులు సుమారు వందమందికన్న ఎక్కువలేరు. ఈ వందమందిలోను అనేకులు జన్మతః బ్రాహ్మణులు.

జన్మయా, ప్రవర్తనయా?

మన మందరమును మొదటిలేక స్వాయంభువమను సంతతివారము. ఒకమనువువెంబడి మరియొక మనువు పరంపరగ వచ్చుచు ప్రత్యేక జాతిని ఏర్పరుచుకొనుచుండెను. మనము ఆర్యులము. ౭-వ లేక వైవస్వతమనువు సంతతి వారము. చైనా, బర్మా, జపానులం దుండెడి జాతుల ఆదిస్థాపక ఆదిపురుషుడు చాక్షువమనువునుండి వచ్చినవాడే ఈ వైవస్వతమనువు. కనుక మనమందరమును మానవులము, ఒకేరక్తము, మన నాళములందు ప్రవహించుచున్నది. కులము మొదటలేదని పురాణములయందే స్పష్టము గావింపబడినది. ఈ కులము అవసరమునుబట్టి మొదట త్రేతాయుగమునం దారంభమయ్యెను. కలియుగమునందు మానవుని నిజకులమును కనుగొనుటకు స్వభావము, జ్ఞానము, వృత్తినే ఆలోచింపవలెనని మధ్యకాలపు మహనీయులును సిద్ధాంతీకరించుచుండిరి. ప్రస్తుతకాలమున మదరాసురాజధానిలోని హిందువులనేకులు స్వభావమును బట్టియు, వృత్తిని బట్టియు వైశ్యులు. వారిని బ్రాహ్మణులని గాని శూద్రులనిగాని పిలుచుట చోద్యముగ కన్పించును. వైశ్యులము కాబట్టి మనకు ఉపనయనమును, గాయత్రి గలవు. మొదల్యారులు, పిళ్లేలు. నాయడులు, కమ్మలు, రెడ్లు, అయ్యర్లు, అయ్యంగార్లు రావులు, ఆచార్యులు అందరును చాలవరకు వైశ్యులే. అయినను కోమట్లలోనివారికి గూడ వైశ్యులని వ్యవహరించుకొనుట కధికారము లేకుండునటుల కొందరు బ్రాహ్మణనామధారులు సన్యాసులని వ్యవహరింపబడెడు వారిచే శ్రీముఖముల బంపునటుల చేయుచున్నారు.

మదరాసు హిందువులు శూద్రులని వ్యవహరింపదగినవారు 3 కోట్ల 8 లక్షలలో 2 కోట్లమంది యున్నారు. శూద్రుడనుపదమునకు ఒక గొప్ప అర్థమును, ఒకతక్కువఅర్థమును గలవు. స్పష్టమైనభక్తితో కొలుచువాడు శూద్రుడని గొప్పభావము. ఎట్టిగురువును నిష్కల్మషస్వతంత్రాలోచనము లేక దేహదార్ఢ్యము ననుసరించిన పనులను చేయువాడు శూద్రుడని తక్కువభావము. అట్టిశూద్రులు ప్రస్తుతము చాల కొలదిమంది మాత్రమే యున్నారు. నేను పైన ఒకచోట చెప్పినటుల హిందువులనేకు లిప్పుడు, కులమును బట్టియేమైన వైశ్యులు. నామిత్రులు వి. గోవిందపిళ్లై (తిరువనంతపురం రిటైర్డుజడ్జి) సర్ శంకరనాయరుల వంటి వారిని శూద్రులని వ్యవహరించుట అసహ్యము, అవమానకరము. తిరువాన్కూరు కోర్టులలో సాక్ష్యమిచ్చుటకు ఎవరైన నాయరులు వచ్చినపుడు, వారు బ్రాహ్మణులముందు శూద్రులుగ భావింపబడుచున్నారు. నిమ్నజాతులలో ననేకులు స్వభావము, వృత్తినిబట్టి వైశ్యులుగ పరిగణింపబడ దగినవారు ఉన్నారు. మదరాసు సెన్ససు రిపోర్టును బట్టిచూడ, ౧౦౦౦ మంది పంచములలో ౩౨౦ మంది భూస్వాములుగను రయితులుగను నున్నారు. ఈ ౩౨౦ మందియు గాయత్రీమంత్రము నేర్చుకొనుట కర్హులు. భాగ్యమువలన నైతికాభివృద్ధి కడ్డుకలుగవచ్చునని ఏసుక్రీస్తు చెప్పియుండెను. భాగ్యవంతులందు కన్న బీదవారియందు నిమ్నజాతులయందు సుగుణములను వెదకుటకు ప్రయత్నింపవలెనని సి. ఎఫ్. ఆండ్రూసు గారు తెలిపియుంచిన యభిప్రాయముతో నేను ఏకీభవించుచున్నాను. మానవసంఘాభివృద్ధికి నాలుగుకులములును అవసరమనుట నిర్వివాదాంశము. ఒక్క కృతయుగమునందుమాత్రమెట్టిభేదములును లేక వేలకొలది సంవత్సరములకాలము సుఖముగ గడచెను. నాలుగు కులములకును ముఖ్యముగ నుండెడి గుణములు నాలుగు గలవు. వానిని అన్నిటిని జనసముదాయలాభనిమిత్తమై యుపయోగింపవలెను. రాజసము అధికమై, ఆస హెచ్చైనపుడు ఆయాకాలమునకు దగినట్లు ఒక్కకులము అవకాశములను గైకొని ఇతరకులముల నణచుటకు ప్రయత్నించుచుండును. ఈకలియుగమునందు, పోరాటములు, పోటీలు ఎక్కువగ నుండునపుడు సహకారము, సమానత్వముమీద నాధారపడెడి ఒకేకుల ముండవలెను. కలియుగమునందు రెండేరెండు కులము లుండవలెనని తమిళయోగిని అవ్వయారు చెప్పెను. స్వార్థత్యాగము గావించువారు ఇతరుల కొసగువారు ఒకకులము. రెండవకులమువారు తక్కువకులము. స్వలాభపరులు, భోగులు. భారతదేశమున లక్షలకొలది సన్యాసనామధారు లున్నారు. వారిలో ననేకులు గంజాయి, నల్లమందు, సారాయి, మున్నగుదురభ్యాసములకు లోనై తక్కువ కులమునం దుండదగినవారు. వీరు తమ మాంద్యమును వదలి భారతదేశమునకు లాభకరముగ నుండునటుల చేయుట మనకర్తవ్యము. ప్రస్తుత ముండు వందలకొలది భేదములు ధర్మసూత్రముల నాధారపడి యుండుటలేదు. చాలవరకును అవి సంఘవైకల్యమును సూచించును. స్వార్థపరులు స్వార్థరహితులు ధర్మమార్గావలంబనులు అధర్మప్రవర్తకులు అను రెండు తెగలకే గుర్తింపదగును.

ఈ కులములను గూర్చి ఇంతదూరము చర్చించినందులకు మీరు నన్ను క్షమింతురు గాక. హిందూసంఘములోని దురాచారము లన్నియు నీకులభేదములపైననే ఆధారపడియుండును గావున దీనిని పరిష్కరించిన గాని అనాచారములు తొలగవను నుద్దేశ్యముతో నే నట్లు చేయవలసివచ్చెను.

హిందూస్త్రీలు

నేను సూచించిన అయిదు ముఖ్యాంశములలో హిందు స్త్రీల నుద్ధరించుట రెండవది. వ్యవసాయము కూలిపనిచేసి జీవించు కుటుంబములలో స్త్రీలుకూడ పనిచేయవలసినవారగుటచే నితరతరగతుల వారికన్న వారిలో పురుషులకును స్త్రీలకును సమానమగు స్వాతంత్ర్యము లున్నవి. విద్యావిషయములందును, సాంఘికవిషయములందును, ఆధ్యాత్మిక విషయములందును పురుషులతోబాటు స్త్రీలుకూడ అభివృద్ధిగాంచుట యవసరము. కేవలము పురుషులఅభివృద్ధివల్లనే మన కోరికలన్నియు నీడేరజాలవు. స్త్రీలు అన్నివిధముల నభివృద్ధిగాంచుట సంఘమునకే లాభకరమగును. ఉత్తర హిందూస్థానమున వాడుకయం దున్న ఘోషాపద్ధతి అంతమొందవలెను.

బాల్యవివాహము

బాల్యవివాహమును గురించి మార్గరెటు కజిన్సు సతి ఈక్రింది విధమున వ్రాసియుండెను:—బాలికలు రజస్వల కాగానే వారిని తల్లులుగ మార్చుచు సంసారభారమును తలకు చుట్టి విద్యావిషయములందు గాని మరి ఇతరవిషయములందు గాని వృద్ధిగాంచుటకు అవకాశమియ్యకుండుట విపరీతముగ నున్నది. పది పండ్రెండు సంవత్సరములు నిండగానే బాలికలు పాఠశాలలకు పంపబడరు. అదిమొదలు రజస్వల అగునంతవరకు ఇంటియందు ఖైదువలె నుంచబడుదురు. వంటచేయుట తప్ప మిగిలిన ఎట్టివిద్యయందు ఆబాలికలకు శిక్ష ఇయ్యకూడదు. కొన్నికొన్ని కుటుంబములలో బాలికలు చదువుకొనుట సంగీతము నేర్చుకొనుట తప్పుగ భావింపబడుచున్నది. గడపదాటి వెలుపలకు పోగూడదు. దేహపరిశ్రమ ముండదు. ఎవరో మొద్దుబాలికలుతప్ప ఇతరులు ఎట్టి విపరీత నిర్బంధములవల్ల ఉత్సాహహీనులై క్రమముగ వివేకము సూక్ష్మబుద్ధి లేనివారయ్యెదరు. మతము పేరుచెప్పి పౌరులు హింసింపబడుచున్న విధముననే పాతివ్రత్యమను పేరిట హిందూమహమ్మదీయస్త్రీలు అణగద్రొక్కబడుచున్నారు. దేశాభివృద్ధికి కాని జ్ఞానాభివృద్ధికి గాని ఎట్టి అవకాశము లేదు. చదువుటకు అవకాశముండదు. ఇతరులతో మాటాడుటకు అవకాశములేదు. కడకు శుభ్రమగుగాలిని పీల్చుటకుగూడ వీలు లేదు. జీవితమునందు అనుభవములవల్ల జ్ఞానము పొందుటకు అవకాశము లేక ఎట్టి స్వాతంత్ర్యములేక వ్యర్థమగువిధమున జీవితములను గడపుచుందురు. సిగ్గువల్లను భయమువల్లను పీడింపబడుచు, పరిచయములేని భర్తనుకూడి స్త్రీలు, వంశోద్ధారకమగు ప్రథమగర్భమును దాల్చుచున్నారు."

పురుషులు స్త్రీలకు తోడ్పడుట అనవసరము.। కాని వారిని అనవసరముగ పీడింపక వారి అభివృద్ధివిషయమై కొంత సానుభూతి చూపిన చాలునని వివేకానందగారు చెప్పియుండిరి. శాంతము, ఓర్పు, తుదవరకు ఉత్సాహము పట్టుదల మనస్త్రీలకు సహజగుణములుగ నున్నవి. క్షమ, స్మృతి, ధృతి, ఇవి స్త్రీలయందు మూర్తీభవించి యున్నవని భగవద్గీతయందు 10 వ అధ్యాయమున శ్రీకృష్ణుడు చెప్పియుండెను.

వివాహసమస్య

ఒకభర్తకు ఒకభార్యయుండుట ఈకాలమునకు అన్నివిధముల ఉన్నతాదర్శమై యున్నది. విద్యాభ్యాసము ముగించిన యువకుడు స్త్రీలకు కావలసినవిద్య పొందిన యువతిని పెండ్లాడుట శ్రేష్ఠమగు వివాహము. వంశమును వృద్ధిచేయుట దేహమును ఆత్మను పరిశుభ్రముగ నుంచుకొనుట ఇవి ధర్మబద్ధమగు పుణ్యకార్యములు. పురుషులు స్త్రీలు భిన్నదృష్టులు గలవారగుటచే వారిరువురును కలసి సాంఘికఆధ్యాత్మిక మతవిషయక సంసారధర్మములను నిర్వహించుట వివాహముయొక్క ముఖ్యోద్దేశము. ఇంద్రియసుఖములు ధర్మవిరుద్ధములు కావు. స్త్రీలు పురుషులు సమానహక్కులు బాధ్యతలు గలవారై సంసారధర్మమును గ్రహించుటను వివాహకార్యము సూచించుచున్నది. పూర్వకాలమున మహాత్ములు వీరులు సంపూర్ణవిద్యావంతులగు స్త్రీలకు పుట్టియున్నారు. పురుషుని గర్వమువల్లను స్వార్థపరత్వమువల్లను స్త్రీలు అణగద్రొక్కబడుచున్న ఈకాలమునందు ఒక్కవీరునినైనను మనము చూచుట లేదు. ఈ విపరీతపరిస్థితులకు కారకులు మనమే అగుటచే ఈ విపరీతఫలితముల నంతమొనరించుశక్తి మనకున్నదని ఆనిబిసెంటుగారు చెప్పియుండిరి. ఇదంతయు కర్మఫలితమని దురభిప్రాయపడుట తప్పు. ఈ విషయమై సర్.జానువుడ్రాఫ్ గారు చెప్పినమాటల నీదిగువ నుదాహరించుచున్నాను.—"పురుషులు స్త్రీలు మహాశక్తి గలవారు. వారికిగల సంకల్పబలము ననుసరించి వారిశక్తి వికసించుచుండును. మన మెట్లుండవలయునని సంకల్పించుకొనెదమో అట్లే మనముండగలము. మనము మహాశక్తియం దొకభాగమని ప్రతివారు గ్రహించిన అద్భుతమగు ఫలితము ఏర్పడును."

వివాహమంత్రములందు వరుడు కన్యను ఈక్రిందివిధముగ బోధించును:—

"గృహమునకు అధికారిణిగ నుండుటకై నీవు నీ గృహమునకు పొమ్ము. గృహాధికారిణి యగుటచే మతధర్మముల కొనసాగింపుము. మన మిరువురము గలసి ఏడడుగులు నడుచుటచే మనమిరువురము సంసారమునందు భాగస్థులమైతిమి. నిన్ను విడిచి నేను నన్ను విడచి నీవు వేఱుగనుండుటకు వీలులేదు. మన మిరువురము కలసి యుండెదము. అన్యోన్య ప్రేమతో అన్యోన్యమైత్రితో కష్టసుఖములను కలసి అనుభవించుచుండెదము."

ఆహారము, పానీయము, దాంపత్యము

ఇది మూడవ విషయము. స్వల్పమగు ఆల్కహాలుతో కూడిన మద్యము పాశ్చాత్యులకు అపరిశుద్ధమగు పానీయము కాజాలదు. కాని అనాదినుండి మద్యమును నిషేధించుచున్న కుటుంబమునకు చేరిన మహమ్మదీయునకు అది అపరిశుద్ధమగుపానీయ మగును. ప్రాచీనకాలమునుండి

మద్యపానమును నిషేధించినబ్రాహ్మణుల కది అపరిశుద్ధమగుపానీయము. అపరిశుద్ధమగు పానీయములను మత్తుకలుగజేయు గంజాయి, నల్లమందు, వీటిని ఋగ్వేదమునందలి మంత్రములు నిషేధించుచున్నవి. పొగాకు కూడ అపరిశుద్ధమైనదే. దేహమునందు తమోగుణమును వృద్ధిచేయునది అపరిశుద్ధమైనదిగ గ్రహింపవలెను. ప్రాణాధారమునకును ప్రాణబలమునకును గాక కేవలము జిహ్వేంద్రియచాపల్యమునకు తిను ఆహారమే అపరిశుద్ధమని చెప్పవలసియున్నది. రజోగుణమును వృద్ధిచేయుపానీయము కొంతవఱకు అపరిశుద్ధమైనదనియే చెప్పవలసియున్నది.

పైని వివరించిన సూత్రములను ఆధారముగగైకొని శుభ్రమగు ఆహారమును పానమును గ్రహించుచు దేహమును శుచిగనుంచుకొనుట అవసరము. ఆహారవిధానమునందు అకస్మాత్తుగ మార్పు కలుగజేసిన ఇబ్బంది కలుగును. మద్యపానమునందలివిషమును వెలుపలికి తఱిమివేయుటకై దేహమునందలి శుభ్రమగు రక్తము ప్రయత్నించుచుండును. మద్యపానము అధికమైన రక్తముచేయవలసిన యీపని మరింత అధికమై దేహదార్ఢ్యమునకు వినాశకరమగును. ఇంతేకాక ఆధ్యాత్మికవినాశమునకు ఆధారభూతమగు రక్తనాళముల పటుత్వమును మద్యపానము క్షీణింపజేయును. రాజయోగము నభ్యసింపదలచినవారు మద్యమును సంపూర్ణముగ విసర్జింపవలెను. ద్విజులు (బ్రహ్మక్షత్రియ వైశ్యులు) తెలియక మద్యము రుచిచూచిన నైన నూతన యజ్ఞోపవీతములను ధరించవలయునని మన ధర్మశాస్త్రమునం దున్నది.

దృష్టిదోషము

ఆహారవిషయములందుకూడ ఈసూత్రములే అనువర్తించును. మాంసశాకాహారములందేవి అపరిశుద్ధములో మనధర్మశాస్త్రమునందును ఇతర స్మృతులందును వివరింపబడినది. ఉల్లిపాయలు మున్నగునవి తమోగుణమును, మిరపకాయలు మున్నగునవి రజోగుణమును వృద్ధిజేయును. సత్త్వగుణప్రధానులు, రజోగుణప్రధానులు, తమోగుణ ప్రధానులు ఇష్టపడు ఆహారము భగవద్గీతయందలి 17 వ అధ్యాయమున వివరింపబడినది. పాసిపోయిన ఆహారము చల్ది ఆహారము తమోగుణమును వృద్ధిచేయును. శుభ్రమైనవియు, రుచితోగూడి నవస్తువులు సత్వగుణమును వృద్ధిచేయును. భక్తితోను ప్రేమతోను ఇయ్యబడుఆహారము శక్తిగలుగజేయును. తనపై భక్తిగలశూద్రసేవకునిచేతి ఆహారమును బ్రాహ్మణుడు భుజించుట తప్పుకాదు. దక్షిణదేశమున ఆచరణయందున్న దృష్టిదోష సిద్ధాంతము శాస్త్రసమ్మతము కాదని చెప్పవలసియున్నది. ఈ ఆచారము వివిధసంఘములందలి విభేదములను అధికముచేయుచున్నది. పూర్వాచారపరాయణులగు బ్రాహ్మణులకన్న కొంతమంది ఆంగ్లేయు లెంతయో పరిశుభ్రముగ నుందురు. పూర్వాచార పరాయణులగు బ్రాహ్మణులు కొందఱు అపరిశుద్ధమగుదుర్వాసనతో కూడిన నీటితో ముఖప్రక్షాళన మొనర్చుకొని స్నానముచేసి వీధులయందొకవంక మడిగపోవుచుండుట ఆశ్చర్యము కలుగజేయుచున్నది

ఇవన్నియు మతసాంప్రదాయముల భావార్థమును గ్రహింపక కేవలము కర్మకాండతో తృప్తిపడుటవల్ల కలుగు అనర్థములు. క్రియమీద దృష్టియేగాని ఫలితముపై దృష్టిలేదు. స్నానముచేయుట ముఖ్యముగ పరిగణింపబడుచున్నది. కాని దేహశుచి ప్రధానముగ భావింపబడుచున్నది. మతాచారములు సాంప్రదాయములు ఇట్లు విపరీతముగ వ్యాపించుటను పూర్వమునుండియు భక్తులు ఖండించుచుండిరి. దేవాలయములందు దృష్టిదోషముగాని పంక్తిదోషముగాని లేదు. దేవునికి నివేదింపబడిన ఆహారము ఇతరజాతులవారిచే స్పృశింపబడినను పరిశుద్ధమైనదిగనే పరిగణింపబడుచున్నది. పైన సూచించినవిధమున మతాచారములు విపరీతముగ అవలంబింపబడకుండుటకై వట్టిపద్ధతులు ఏర్పడినవి. దేవాలయములం దాచరణయందున్న పద్ధతిని గృహములందుగూడ అవలంబించుట తప్పుకాదు. వైష్ణవులందు ఈ వైపరీత్యము అధికముగ నున్నది.

ప్రార్థనకొఱకు పాశ్చాత్యులు ఆదివారమును ప్రత్యేకించినారు. ఆదివారము నాటి భక్తి శనివారము కడపటివఱకు జీవితమును ప్రోత్సహించుచు పుణ్యప్రవర్తనమునకు మార్గదర్శిగనుండవలయునను ఉద్దేశముతో ఈ ఆచారము ఏర్పడినది. కాని ఆదివారమునకు ఇతరవారములకును సంపూర్ణముగ భేదముండవలయునని కాని ఇతరవారములందు తప్పు చేయవచ్చునని గాని ఉద్దేశము కాదు ఇట్లే దేవాలయములందు అవలంబింపబడు పద్ధతులు మనకు ఆదర్శములు. గృహమునందుకూడ అవలంబింపదగినవి కాని వేఱు లేదు

ఇతరవర్ణములవారిచ్చు ధనమును పుచ్చుకొని ఆహారము తిను బ్రాహ్మణుడు, ధనమిచ్చువారుచూచిన దృష్టిదోషమేర్పడునని తలచుట విపరీతముగ నున్నది. పరస్పరప్రేమవల్లను భగవన్నామోచ్చారణవల్లను వ్యక్తులు తమ పవిత్రతను కాపాడుకొనవచ్చును.

దాంపత్యము

స్త్రీపురుషసంబంధ పవిత్రతను గురించి కొంత చెప్పుట అవసరము వ్యభిచారము ౨ విధములు. కామముతో పరస్త్రీని చూచుట కూడ వ్యభిచారమగుచున్నది. మనసునందు వ్యభిచారచింత గలుగుట కూడ ఒక విధముగ వ్యభిచారమని క్రీస్తు చెప్పినారు. స్త్రీపురుషసంబంధములందు పవిత్రత కాపాడుకొనవలయుననిన శుభ్రమగు ఆహారము పానము గ్రహించుట, తగువిధమున దేహదార్ఢ్యమును కాపాడుకొనుట, స్పృష్టేంద్రియములపట్ల గౌరవభావ ముంచుకొనుట అవసరము. కామోద్రేకమును అణచుకొనుటకు శక్తిలేనపుడు వివాహమాడుట శ్రేష్ఠము. వివాహ ఉద్దేశమును ముందే వివరించితిని. కొన్ని తిథులయందు దంపతుల సంయోగమును మనశాస్త్రములు నిషేధించుచున్నవి. భార్య గర్భము దాల్చినపిమ్మట స్త్రీపురుషసంబంధము విసర్జనీయము, "స్వస్త్రీగమన మపి పరిసంఖ్య"అని చెప్పబడినది. [illegible]మునందు సూచింపబడిన జీవబలి, సురాపానము, స్త్రీపురుషసంబంధములు అపూర్వవిధులు కావు. కేవలము పారిసంఖ్యవిధులు. ఉద్రేకమును ప్రతిఘటింప శక్తిలేని మానవులకొఱకు ఈవిధులు ఏర్పరుపబడినవి కామమును అణగద్రొక్కుటకు వీలులేకుండిన, దుర్వ్యాపారమువలన మానవుడు అధోగతిపాలు గాకుండుటకై వివాహపద్ధతి ఏర్పఱుపబడినది. కొంతమంది

తమజ్ఞానమును దుర్వినియోగ మొనర్చి కేవలము తుచ్ఛమగుఇంద్రియసుఖమును సంపూర్ణముగ అనుభవించుటకు ప్రయత్నించుచుందురు. ఇట్టివారు జంతువులకన్న అధములు. జంతువుల కొక కాల ముండును.

పడుపువృత్తి

సంఘమందలి దుష్ప్రవర్తనములు ప్రపంచమునందలి అన్ని దేశములందును అధికమగుచున్నవి. హిందూసంఘమున వ్యభిచారమే వృత్తిగాగలజాతి యొకటియున్నది. ఈసమస్యక్లిష్టమైనది. ఇట్టి విషయములను మఱుగునందుంచుటవల్ల లాభము కలుగదు. ఈవిషయములను ప్రస్తావించుటకూడ తప్పనికొందఱు అభిప్రాయపడుచున్నారు. దేహదార్ఢ్యమును శుచిత్వమును కాపాడుట కేర్పడిన ఉపనయనము బ్రహ్మచర్యజీవితము ప్రస్తుతము నిష్ప్రయోజనమై కేవలము క్రియాకలాపముతో ముగియుచున్నది. సంఘమునందలి ఈలోపములు దోషములు అంతమొందించుటకు శక్తినియ్యవలయునని భగవంతుని కోరుచున్నాను. ఈ విషయమై ఎట్టిసలహా ఇచ్చుటకు నాకు శక్తిగాని అనుభవముగాని లేదు. సాంఘికదుర్వ్యాపారముల తీవ్రతను తగ్గించుటకు వ్యభిచారమే వృత్తిగ నుంచుకొను జాతి నొకదానిని ఏర్పఱుచుటవల్ల లాభముండునని పూర్వము కొందరు అభిప్రాయపడిరి. ఏవగింపు గలిగించు ఈసూచన నిష్ప్రయోజనమని అనుభవమువల్ల స్పష్టమగుచున్నది. దక్షిణఇండియాలో కొంతమంది భోగమువారు తమవృత్తిని విడనాడి వివాహము చేసికొనుటకు యత్నించుచున్నారు.

ప్రస్తుత మిట్టివివాహములు అధికముగ జరుగుచున్నవి.

డాక్టరు గోరుగారి చట్టము ననుసరించి ఇట్టి వివాహములు చట్టసమ్మతము లగుచున్నవి. భోగముజాతివారు బాలికలను దత్తుతీసికొనుటను కొంతవఱకు నిషేధింపవలెను. ఇట్టి సదుద్దేశముతో ఎవరైనను ఒకబిల్లు నుపపాదింప నుద్దేశించిన పూర్వాచారపరాయణు లందఱు గొల్లని గోలపెట్టెదరు. రజస్వలావివాహమును చట్టసమ్మతి మొనర్ప గౌ॥ శాస్త్రిగారు యత్నింపగ మతసాంప్రదాయములు ధ్వంసముచేయబడుచున్నవని పూర్వాచార పరాయణులు గొప్ప ఆందోళన మొనర్చిరి.

పూర్వాచారములనుండి తప్పించుకొనుట కష్టముగ నున్నది.

ఈ విషయమై ఈశ్వరచంద్ర విద్యాసాగరు డిట్లుచెప్పెను:—

“ఆచారమా! నీబలము అద్వితీయమైనది. నీశక్తికి అంతులేదు. శాస్త్రప్రమాణముకన్న నీకు ఎక్కువ అధికారమున్నది. క్రమము అక్రమము అను విచక్షణ నీకు లేదు. ఆచారము శాస్త్రమునకు విరుద్ధముగ నున్నను ఆచారమే పూర్వమగుచున్నది. మతసాంప్రదాయములను తిరస్కరించినవారు ఆచారబద్ధులైనంతమాత్రమున సంఘమునందు గౌరవింపబడుచున్నారు. శాస్త్రములగౌరవము అంతమొందినది. సోదరులారా! ఈవైపరీత్యమును అంతమొందింప మీరు ప్రయత్నింపవలెను. శాస్త్రములను ఆధారముగ గైకొనుడు. చాలకాలమునుండి ఆచరణయందున్న చెడువాడుకలను అంతమొందింపుడు. ఈ ఆచారములవల్ల మనము తప్పుదారులయందు ప్రవర్తించుచున్నాము. భర్తృవిహీనలపట్ల కటికమనస్కుల మగుచున్నాము. యుక్తాయుక్తవిచక్షణ లేక పుణ్యపాపపరిశీలనము లేక ఇట్లు ఆచారమునకు దాసులమై యుండుట హేయము.

విదేశప్రయాణము

హిందువులప్రాచీనచారిత్రను, ఋగ్వేదమునందలి ఓడప్రయాణములవర్ణనలను, అరేబియా, సిరియా, పర్షియా దేశములకును భారతదేశమునకుగల వ్యాపారసంబంధమును, చదువువారికి, హిందువులలో ముఖ్యముగ వైశ్యులు ఓడప్రయాణముల చేయుచుండిరని స్పష్టముగ విదితము కాగలదు. విదేశములందు సంచరించిన సోదరవైశ్యులను నేటి వైశ్యులు వెలిబెట్ట జూచుట విపరీతముగనున్నది. విదేశములు మోటుస్థితిలో నుండినపుడు, నాగరకులగు హిందువు లచ్చటకు వెడలి కొన్నిదినము లుండి నివాస మేర్పరుచుకొనుట ఏవగింపబడుచుండెను. పూర్వకాలమున హిందూరాజు లనేకులు సముద్రముల దాటి దిగ్విజయయాత్ర సల్పుచుండిరి. శ్రీకృష్ణభగవానుడుకూడ తన మనోహరమగు ద్వారకానగరమును సముద్రమధ్యమున కట్టించుకొని ఆరోగ్యవసతుల నన్నిటిని ఒప్పి యుండునటులు ఏర్పాటుచేసెను. ఎవరైన ఆయనను చూడవలసినచో, వారు సముద్రమును దాటవలసి యుండెను. బ్రాహ్మణోత్తములట్లే చేయుచుండిరి. ఒక్కశిశుపాలుడుమాత్రము శ్రీకృష్ణుడు సముద్రమధ్యమున నివాస మేర్పఱుచుకొని సంరక్షించుకొనినందులకు ఆయన నాక్షేపించెను. మోటువిదేశములకు బోయి శాశ్వతమగు నివాసముల నేర్పరుచుకొనిన కొన్ని ఆర్యకుటుంబములు తమవ్యక్తిత్వమును, తమనాగరకమును పోగొట్టుకొనినందున, మధ్యకాలమున సముద్రప్రయాణము నిషేధింపబడెను. ఇప్పుడు ఇంగ్లాండు, అమెరికా, జపానుమున్నగు విదేశములందు భారతదేశమునందు కొన్ని కొన్ని భాగములందు నాగరకత హెచ్చుగ నున్నది. గతశతాబ్దమధ్యమునుండి సుమారరువది సంవత్సరముల క్రిందటివఱకును, వివేచన లేనియువకులకు విదేశములకు వెడలుటవలన జాతీయతకు విశిలత్వము గలుగునను భయముండెను. కాని ఇప్పుడావిధముగ భయపడవలసినయవసరము లేదు.

మీదుమిక్కిలి కొంతకాలము దేశమును విడిచి విదేశములకు వెడలినయెడల, భారతీయుల దేశాభిమానము హెచ్చుననియు తలంపవచ్చును. గాంధి మహాత్ముడే విదేశములందు కొంతకాలము నివసింపకయుండిన, ఆయన ఇంతటి దృఢమగు దేశభక్తుడై యుండజాలడనియు నేను తలంచుచున్నాను. విదేశములందుండుటవలన హిందువులలోని యుపసంఘములకే యైకమత్యము గలిగినటుల, హిందువులును, మహమ్మదీయులును భారతక్రైస్తవులును, కలిసి ఏకభావమున పనిచేయుదురు. ఏకోద్దేశ్యము ననుష్ఠించినగాని, ఒకేవిధముగ కార్యమునుసాధించుటయందు విదేశములందు జాత్యాధిక్యతభావమును గలిగియుండినపుడు ఆ భావములను ఎదుర్కొనుటయందుగాని జాతీయ ఐకమత్యము అభివృద్ధియగుచునే యుండెను. విదేశములందు కూడినవివిధమతస్థులకును అన్యోన్యమతసమానభావము, ఏర్పడెను. భారతీయులు విదేశములందు కూడి మన భారతమాతనుగూర్చి సంస్మరించుకొనినపుడుగాని, స్వదేశమునకు ప్రయాణము కావలెనను అభిలాష జనించినపుడుగాని, జాతి, మతభేద

ములు స్ఫురింపకుండెను. వంటపాత్రలను ముట్టరాదు, కపటాచారములు, అంటరానితనము మున్నగునవి విదేశయాత్రలవలన పోవును. విదేశప్రయాణము, మన పవిత్రదేశమునందలి భాగములకు వెడలుట మనమనోవికాసమునకు, మానవాళియెడ ప్రేమ మున్నగు గుణములకు తోడ్పడును. మనయువకులు విద్యార్థులు జపాను, అమెరికా, ఇంగ్లాండు దేశములకు బోయిరేని దేహకష్టము నెడల వారి కుండెడి నిర్లక్ష్యభావము మాఱిపోవును.

విదేశప్రయాణముల గావించినందులకు సంఘబహిష్కరణము గావించుట ఈకాలమున ఆత్మవినాశకరముగ నుండును. వివేకానందస్వామిని మలబారు దేవాలయమునుండి వెడల నడిపినపుడు "ఈభాగము ఉన్మత్తులనివాసస్థాన మని నే నూహింపనైతి" నని చెప్పెను. సర్ శంకరనాయరుగారు ఇంగ్లాండుకు వెళ్లినందున, ఆయనను మలబారు దేవాలయములలోనికి రానీయరు. భగవత్ప్రేరణగల మహనీయు డెవడైన విదేశములందు సంచరించి భారతదేశమున ప్రచారము గావించునపుడు, హిందువు లాయనను బహిష్కరించి వెడలగొట్టుదురా! ఇట్టి వైపరీత్యము లంతమొందుగాక! ఒక దేశమునుండి మఱియొక దేశమునకు ఎట్టినిర్బంధములేక జనులు పోవుచుండుట తప్పని కొందరు వాదించుచున్నారు. ఆఫ్రికా, ఆస్ట్రేలియా అమెరికా దేశములందు శ్వేతజాతులవారు భారతీయుల రాకను నిషేధింపవచ్చును. కాని అన్నివిషయములందును జెమర్చుము ప్రకటించుట భారతీయుల లక్షణము. నాకు రాజకీయ విషయములందు అధికముగ అనుభవములేదు. కాని దక్షిణాఫ్రికాయందు భారతీయులపట్ల ఆంగ్లేయులు అన్యాయముగ ప్రవర్తించుచున్నారని చెప్పి దక్షిణాఫ్రికా శ్వేతజాతులవారిపట్ల భారతీయులు అన్యాయముగను క్రమముగను ప్రవర్తించుట రాజకీయధర్మమైనను నే నాపద్ధతిని ఎంతమాత్రము ఆమోదింపను. 'పుణ్యభూమియగు భారతఖండము ఒక ప్రత్యేకప్రదేశము కాదు. దేవీస్వరూపము. ఆదేవికి అందరిపట్లను అవ్యాజమగు ప్రేమ గలదు. శ్వేతజాతులవారైనను భారతదేశక్షేమముకోరు ఆండ్రూసు, నివేదిత, బెసాంటు మున్నగువారిపై భారతమాతకు అధికమగు ప్రీతిగలదు. ఇట్టివా రీదేశమునం దుండుట అన్నివిధముల భారతదేశమునకు లాభకరము. కావున నే దేశవృద్ధి గాంచవలయుననియు, క్రమక్రమముగ ప్రపంచమునందలి అన్నిజాతులవారికిని ఐకమత్యము కుదురునట్లు భగవంతు డనుగ్రహించుగాక యని ప్రార్థించుచున్నాను.

నిమ్నజాతులు

ఇంక నిమ్నజాతులవిషయమై కొంత చెప్పెదను. దివ్యజ్ఞానసమాజస్థాపకులలో నొకరు నిమ్నజాతుల అభివృద్ధికి నధికముగ పాటుపడుచుండిరి. మానవులలో కడపటి తరగతులకు చేరిన జాతులవారిని సంరక్షించుట, అభివృద్ధికి దెచ్చుట పరమేశ్వరారాధన యగుచున్నదని క్రీస్తు చెప్పెను. మహమ్మదుప్రవక్తకూడ ఇట్లే చెప్పియుండెను. క్రైస్తవ మహమ్మదీయ మతగురువులు, ఆర్యసమాజ, బ్రహ్మసమాజములకు చేరినవారు, ఇతరసేవకసంఘములు నిమ్నజాతులయభివృద్ధికి నధికముగ పాటుపడుచున్నారు. నిమ్నజాతులకు విద్యగరపి వారితో కలసియుండుటవల్ల వారు వృద్ధిచెందెదరని నా మిత్రుడొకడు చక్కగ సలహా ఇచ్చియుండెను. ఎన్నియోతరములనుండి వారిట్లు అణగద్రొక్కబడియుండుటచే వారి కిప్పుడు మనసత్సంకల్పములందెట్టి విశ్వాసము లేకున్నది.

వ్యక్తుల పవిత్రతను కాపాడుకొనుట యావశ్యకము కాని పవిత్రత చెడిపోవునను భయముతో సూర్యోదయము మొదలు మరల సూర్యోదయమువఱకు ప్రతిమనుష్యునకు దూరముగపోవుచు ఒకటే పిచ్చి భ్రమయే యుండుటవల్ల పవిత్రత క్షీణించునే గాని వృద్ధిజెందదు. అపవిత్రులగు ఇతర స్త్రీలను తాకగూడదని స్త్రీలు చీరకొంగులను దగ్గరకు లాగుకొనెదరు. బ్రాహ్మణులు వీథులందుపోవుచు మాలవారిని చూచిన కసరి దూరముగ పొమ్మనిచెప్పెదరు. ఇదంతయు తమపవిత్రతను కాపాడుకొనుటకు చేయుపనులు కాని ఇట్లు చేయుట వల్ల వారు తమకోపము, సహనభావము లేకుండుటను ప్రకటించుచున్నారు. కోపము సహనభావము లేకుండుట మిగుల అపవిత్రమగు గుణములని వారు గ్రహించుటలేదు. బ్రాహ్మణులు బ్రాహ్మణేతరులు నిమ్నజాతులను అలక్ష్యముచేసి పాపకర్మ మొనర్చియున్నారు. ఇందులకు పరిహారముగ వారు నిమ్నజాతులను వృద్ధికి తేకున్న భారతజాతి వృద్ధిచెందజాలదు. పూర్వాచారపరాయణులగు హిందువులు క్రైస్తవులను మహమ్మదీయులను తాకుటకు సంశయింపరు. కాని సంపూర్ణవిద్యావంతులును శుచిపవిత్రతగలిగి బ్రాహ్మణులను పోలియుండునట్టి తియ్యతెగకు చేరినవారిని దేవాలయముల సమీపమునకుగూడ రానీయరు. దేవాలయములందు దేవతలు ఇట్టిచర్యను ఎంతమాత్రము ఆమోదింపరని నేను నమ్ముచున్నాను.

సాంఘికసంస్కరణము

సాంఘికసేవ అవశ్యమనియు సంఘసంస్కరణ నిషిద్ధమనియు కొందఱు చెప్పెదరు. కాని యీరెంటికిని ఎట్టిభేదము లేదు. యజ్ఞము, దానము, తపస్సు అన్నివర్ణములవారు చేయవలయునని శ్రీకృష్ణుడు భగవద్గీతయందు చెప్పెను. మానవులకన్న అధికమగుశక్తి గల దేవతలకు చేయబడు పూజావిధియజ్ఞము. తోడివారికిని తమకన్న తక్కువతరగతులవారికిని చేయుసహాయము దానము. ఆత్మనిగ్రహము ఆత్మాభివృద్ధి కొరకు చేయబడుసాధనము తపస్సు. అగ్రజాతులకును అంత్యజాతులకును సేవజేయుటకు ఈ ధర్మములు చెప్పబడినవే గాని వ్యక్తుల ప్రత్యేకలాభములకు గాదు.

నిమ్నజాతుల నుద్ధరించుట స్త్రీలను అభివృద్ధికి తెచ్చుట విద్య సంపూర్ణముగ వ్యాపించునట్లు చేయుట బ్రాహ్మణుల ధర్మము. దేవాలయాధికారుల ధర్మము మఠాధిపతుల ధర్మము. మఠాధిపతులు దేవాలయాధికారులు తమవద్దనున్న ధనమును సద్వినియోగ మొనర్చి ఇట్టి లాభకరమగు పనులు చేయకుండుట గొప్పతప్పు. నిమ్నజాతులయందు తెలివిగలవా రనేకులున్నారు. వారిని అణగద్రొక్కుట దేశమునకు అనర్థదాయకము.

నిమ్నజాతులవారికి హిందూసంఘమునం దెట్టిహక్కులు లేవు. దేవాలయములలోనికి వారు పోగూడదు. ఇట్టి పరిస్థితులలో విద్య

పొందిన నిమ్నజాతివారు హిందూసంఘమునందుండుటకు ఇష్టపడుటలేదు. హిందూమతమును కాపాడుటకు మతాచారములను కాలానుగుణముగ మార్చవలెను. నిమ్నజాతులనుభవించుచున్న అక్రమములను అంతమొందించుటయేగాని ఇతరమతములవారు హిందూమతమునందు చేరి హిందువులనిపించుకొనుటకు గూడ అవకాశమేర్పడవలెను.

నిజమగు మతశక్తి ఎంత క్షీణించునో మతాచారములు సాంప్రదాయములపై పట్టుదల అంతఅధికమగును. క్రీస్తుపుట్టుటకు పూర్వము యూదులెట్లుండిరో హిందువు లిప్పుడట్లున్నారు. హిందూ పురోహితులు ధర్మమును బోధించు పురుషులుగారు మతాచారములను నిర్వహించు యంత్రములుగ నున్నారు. శాస్త్రముల భావార్థము ఎవ్వరు గ్రహించుటలేదు. ఆడంబరములతో గూడిన ఆచారములకు ప్రాముఖ్యమియ్యబడుచున్నది. నిజమగు ధర్మము, నిజమగుభక్తి, నిజమగు సత్ప్రవర్తనము కనుపడుటలేదు. సాంప్రదాయక, ప్రాచీనాచారములు నిరంకుశముగ నున్నవి.

ఈ ఆచారపిశాచము ప్రేమ సత్యమును మ్రింగివేయుచున్నది. కావున నిజముగ సంఘమును సంస్కరింపవలయుననిన అర్థములేని ఈ సాంప్రదాయములను అంత మొందించి మానవ సౌభ్రాతృత్వము ఆధారముగ గైకొని నూతన సాంప్రదాయములను స్థాపించుట అవసరము.

ముగింపు

హిందువులందు సంఘసంస్కరణమునకు పాటుపడవలయునని కోరుచున్నారు. కొంతవరకు అస్పృశ్యత దృష్టిదోషము మున్నగు దురభిప్రాయములు అంతమందినవి. ఈ సందర్భమున భారతసమాజము వారు చేయుచున్న కృషి ప్రశంసనీయము. ఈ సమాజమువారు ఆంగ్లేయులను కూడ తమసమాజమునందు చేర్చుకొనుచున్నారు.

యువకులసహాయము అత్యవసరము. పునర్జన్మసిద్ధాంతము లను నమ్ముచున్నాను. కృతయుగము రానున్నది. యువకులు ఈకాలమున ఆధ్యాత్మిక నైతిక విషయములందు ఉన్నతాదర్శములు గలవారైయున్నారు. యువకులయందు ఈసంస్కరణాభిలాష వృద్ధిగాంచవలెను. అప్పుడుగాని మన ప్రయత్నములు విజయముగాంచవు. భగవంతుడు మన ప్రయత్నములకు తోడ్పడు గాక!

అఖిలభారత విద్యార్థిమహాసభ - కాకినాడ

శ్రీయుత దేశబంధు చిత్తరంజనదాసుగారి అధ్యక్షోపన్యాసము

చిత్తరంజనదాసుగారు అధ్యక్షస్థానమునుండి యుపన్యసించుచు, పాశ్చాత్యులు భారతదేశమును విజ్ఞానరూపమున జయించిరని నుడివినందులకు చింతను దెలిపెను. మన మెప్పుడు మాటలాడుకొనుచున్నను మనదేశీయాదర్శములను గురించి చింతించుకొనుటకంటె అవమానకరమగు విషయము మరియొకటి లేదు. పాశ్చాత్యుల స్వయంనిర్ణయముయొక్క అర్థమేమాత్రమును నిజమైనది గాదు. వారి విజ్ఞానమనుసరించి అది నిజము గావచ్చును. ప్రతిజాతియు, తనకు సరిపడుసూత్రములను దానే నిర్ణయించుకొని, తనలోనిశక్తి నభివృద్ధిపరచుకొనునట్లుండవలెను. “ఆంగ్లదేశములోని కామన్సుసభ, నిరంకుశాధికార స్వభావులసభ. ఇప్పటికిని గూడ పరాసు శాసనసభ నిరంకుశాధికార స్వభావులసభయే. కార్మికులు సమ్మెకట్టినయెడల ప్రభుత్వసైనికులు వారిని తుపాకులచే కాల్చి చంపెదరు. ఇది స్వతంత్రమా? స్వరాజ్యమా! జాతియొక్క ఆత్మపరిజ్ఞానమును క్రమక్రమముగా నభివృద్ధిపరచి దానిననుసరించి స్వరాజ్యమును ఏర్పరుపవలెను. ఇందులకన్నితరగతులవారిని, అన్ని మతములవారిని, పల్లెటూరివారిని పట్టణవాసము వారిని అందరను దగ్గరకుదీసికొని రావలెను. కాని ఈశక్తియంతయు నొకచోట కేంద్రీకరింపబడరాదు. ఇప్పటికే కాంగ్రెసునందు ఇట్టికేంద్రీకరణ మధికముగ జరిగెనని తలచుచున్నాను. ప్రతివానికిని స్వాతంత్ర్యముండవలెను. నాకు స్వాతంత్ర్యముగావలెను. భారతజాతీయమహాసభయేమైనను ఒక కేంద్రసంఘముక్రింద నణగద్రొక్కబడియుండుటకు నే నంగీకరింపను. మనము ప్రతివిషయములోను భారతీయులముగానే యుండవలెను.” అసత్యసూత్రములకును, విదేశీయాదర్శములకును మనము మోసపోవరాదు. మనస్సు చుట్టును ఆవరించియుండు అసత్యవిషయములన్నిటితోడను అసహకారము నవలంబించిననే మనస్సు అభివృద్ధియై నిర్మాలిన్యము నందగలదు. అదేవిధముననే ఒకజాతిగూడ ఆజాతినణచివేయు శక్తులన్నిటితోడను అసహకార మవలంబింపవలెను. జాతి అభివృద్ధినందిననేతప్ప దానివలన మానవజాతి కుపయోగముండజాలదు. భగవంతుడు మనకొసగిన హక్కును వదలుకొని మనలను బ్రిటిషువారియధీన మొనర్చుకొనిననేతప్ప బ్రిటిషుప్రభుత్వముతో మనము సహకార మొనర్పజాలము. దేనితో సహకారమొనర్చుటవలన నాయభివృద్ధికి భంగకరముగనుండునో అట్టిశాసనసభలను ఇతరసంస్థలను భగ్నమొనర్చుటకు నే నుద్దేశించితిని. నిరంకుశాధికారవర్గమును నాశనమొనర్చుటయె దేశమునెదుట ముఖ్యమగు నిర్మాణకార్యమని నేను తిరిగి నుడువుచున్నాను. తమ పుత్రులు పాఠశాలను వదలివేసిరను కారణముచే వారిని గృహములనుండి వెడలనడచిన తలిదండ్రులను బెంగాలునందు నే నెరుగుదును. అట్లు తమ పిల్లలను గృహములనుండి వెడలగొట్టిన తల్లిదండ్రుల చర్య అవమానకరము. నాకండ్లార గాంచియు నట్టిచర్యల నాపజాలకపోవుట నాకవమానకరము. (ఇచ్చట దాసుగారికండ్లనుండి శోకముచే కన్నీరు దొరలెను.)

అసహకార మొనరించుటకు మీకు ధైర్యములేనియెడల అసహకార మొనర్చినవారికి సహాయ మొనర్పుడు. మీకు రెండుకబళముల ఆహార ముండునెడల నొకకబళమును వారికొసగుడు. మీరు కళాశాలలో నుండియును, దేశసేవ యొనర్చుటకు మీకు చాల సదుపాయములు గలవు. మీరు గ్రామములకు జని ప్రజలకు బోధింపవచ్చును. నూలువడుకుటను, నేయుటను వారికి నేర్పుడు. ఈవిధముగా నిశ్శబ్దముగా పనిజేసి స్వరాజ్యసంపాదనకు మీరు దోడ్పడగలరు.”

అఖిలభారత ఐచ్ఛికభట ప్రథమ మహాసభ - కాకినాడ

ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి ఉపన్యాసము

రాష్ట్రసేవామండల సోదరులారా!

రాష్ట్రసేవా మండలసభ్యులను మిమ్ము ఈపురాతనప్రఖ్యాతి భూమి కాహ్వానించుటకు పరమానంద మగుచున్నది. కాకినాడరేవు బ్రిటిషువారి వ్యాపారమువలన సృష్టింపబడిన దైనను ఆంధ్రదేశమునందు పురాతన సాంప్రదాయములు ఆర్యవిజ్ఞానమయములగున వెన్నియో గలవు. మీకు, నవ్యభారతనిర్మాతలకు, స్వాగత మొసంగు భారము నాకన్న నెక్కువ అర్హులగు వారలపైబడిన బాగుండెడిది. మీకీ గాంధినగరమున స్వాగత మిచ్చుటలో నూతన జీవితమునకును మహాద్బాధ్యతలకును స్వాగత మొసంగు చున్నాము. ఈ నిరాడంబరశాంత నిర్మాణముల జూడ మహాత్ముని సేవాకష్టానుభవాదర్శములు సత్యాగ్రహులకు స్ఫురణకు రాగలవు.

సోదరులారా! మీరు సందిగ్ధ కాలమునం దున్నారు. జీవిత తరంగములు అతివేగముగ చలించుచున్నవి. సాంఘిక మత రాజకీయ ఆధ్యాత్మిక పురోభివృద్ధి ప్రపంచము నంతను మార్చివేయుచున్నది. నూతనాదర్శములును జీవితధర్మములును బయలుదేఱుచున్నవి. బోల్షివిసము కమ్యూనిజము సోషలిజము కమ్షరియాలిజము, ఫాసిస్టిజము, మిలిటారిజము ఇవన్నియును, మానవప్రకృతిని. వినాశముజేయు రోగ చిహ్నములు కొన్నిమాత్రమే.

పైనున్న దేవతలు ప్రస్తుతస్థితిగతులు మార్ప ప్రయత్నించుచుండగా క్రిందనున్న ఉపగ్రహములు వెనుకటిస్థితిగతులనే నిలువబెట్టుటకు వెఱ్ఱిప్రయత్నముల జేయుచున్నారు. ప్రపంచమహా సంగ్రామ సమయమున జేసిన మహాత్యాగములును బాధానుభవమును మానవహృదయమును మార్పలేకపోయెను. సాంఘిక, మానసిక, రాజకీయ మతాధిక్యమువడి తగ్గలేదు. ఐరోపీయజాతులు వెనుకటి ఆటనే ఆడుచున్నారు. శ్వేతజాతి రాజకీయసంస్థమూలమునం దూగులాడుచున్నను వారి ఆధిక్యస్వాతిశయమువలన లక్షలకొలది మందికి అమితదుఃఖము గలుగుచున్నది. ఎవరియిల్లు వారు చక్కబెట్టుకొన జాలని వారు ఇతరుల యిల్లు చక్కబెట్టజాలరు. ఆత్మక్షేమము, అతిశయము మాత్రమే వారిభావముల నాక్రమించి యుండును. వారు చేయుపనులు మానవస్వత్వముల కపాయముజేయుచు బాధలగల్పించుచుండును. కండ్లు మూసికొని స్వాతిశయముతో అధికారమును పూజించుచుండుటచేతనే దానివలని భయోత్పాతమును ప్రపంచము తప్పించుకొనుటకు నూతన భావమును, నూతన కార్యాచరణమార్గములును ఆచరణలోనికి వచ్చెను. పాశ్చాత్యదేశము స్వాతిశయముచే బాధపడుచుండ ప్రాచ్యదేశము దుఃఖముచే బాధపడుచున్నది.

శ్లో॥ అసౌ మయా హతశ్శత్రుర్హనిష్యేచాపరానపి ।
ఈశ్వరోఽహమహంభోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ॥

పశుబలము భౌతికవాంఛల నారాధించుటవలన ప్రపంచము అనురక్తిపాలిత మాయెను. భగవద్గీతలో జెప్పినటుల సైతాను పరిపాలనము ఆత్మవికాసమునకై సంతోషించి నిజమగు ధర్మమును తల క్రిందు జేసెను.

“యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత; అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం”

మనమందరమును పూజించు మహాదేశభక్తుడు లోకమాన్యతిలకు దీనిని తుదిసందేశముగ దేశమున కొసంగెను.

దేశమును నిర్ణీతప్రదేశమున జేర్చుటకై మననాయకుడు, మిత్రుడు, తత్వవేత్త, గాంధిమహాత్ముడు ఈలోకమాన్యుని సందేశమును ఆచరణలో బెట్టెను. శాంతి స్వాతంత్ర్యములకు నిజమగు మార్గముగ దౌర్జన్యరహిత అసహాయసాధనను మహాత్ముడు మనకు జూపెను. ఈయైచ్ఛికభటమహాసభ యీనూతనసాధనవలన గల్గినదే. ఈ సాధనభరతవర్షమును అసురులపాలిటినుండి తప్పింపగలదు. మీరు సత్యాగ్రహులుగనుండి పొందినపరీక్షలును, లోలత్వములును జూడ భారతమాత మహాసంరంభమునందలి సంకెలలనుండి విముక్తిబొందుటకు నుంచి శిక్ష బొందినసత్యాగ్రహసైన్య ముండుట అవసరమని దెలియగలదు.

ఈసంరంభముయొక్క అతిశయమును జూడ, సుశిక్షితయోధుడగు అర్జునునకు మహావిఖ్యాతకురుక్షేత్రసంగ్రామరంగమున గల్గినట్లే నిరాశ కల్గును. అర్జునుడు లోలోన నెంతయో సంతాపము నొంది తుదకు శ్రీకృష్ణుని ఆజ్ఞను అనుసరించి విధినిర్వహణమున విజయుడాయెను. మనల నిపుడు తీవ్ర అసమానపరిస్థితు లెదుర్కొనినవి. మనలో మనకు తగాదాలును, పైనిర్బంధములును మనయథావిధికృత్యములను గూడ స్తంభింపజేసినవి. మనము చేయుపనుల కాటంకముగల్గినపుడు మనస్వాతంత్ర్యవాంఛ ముందుకు పోవుటకు ఏమియును తోచకుండజేయును.

జాతీయమహాసభ, పక్షవిభేదములు

మన భారతదేశీయమహాసభయందు పక్షవిభేదములు గల్గినవి. బార్డోలీ నిర్మాణకార్యక్రమము అట్లే నిలిచియున్నది. మార్పు కావలెనను వారును వద్దనువారును నింకను వాక్సంరంభము సల్పుచున్నారు. హిందూమహమ్మదీయులకును బ్రాహ్మణబ్రాహ్మణేతరులకును విభేదము లెక్కువగుచున్నవి, ప్రతిసంవత్సరమును వఱదలు కఱవు ప్లేగు కాటకమువలన వేనకు వేలమంది హతమగుచున్నారు. త్రాసడెక్కువగు



Hindi Girls' School, Cocanada హిందీ బాలికాపాఠశాల, కాకినాడ

Hindi Girls' School. Present: Srimati Kasturi Bai Gandhi హిందీ బాలికాపాఠశాల. శ్రీమతి కస్తూరిబాయిగారు, కాకినాడ

Libraries, Conference, Cocanada



గ్రంథాలయ మహాసభ, కాకినాడ

చునేయున్నది. అస్పృశ్యత సంఘస్వాతంత్ర్యమున కాటంకముగ నున్నది. ఎంతటిధైర్యవంతుడైన ఈఅంతఃపరిస్థితులజూడ విషణ్ణుడైపోవును. వాని కేమాత్రమైన ధైర్యముండి ఆనియున్నయెడల పైనిర్బంధములతో అవి కాస్తయునుపోవును. వేనవేలమంది కాంగ్రెసు ప్రచారకులు అన్యాయసూత్రములచే నేదో ఒక కారణము పెట్టి కారాగారములం దుంచబడిరి. గాంధిమహాత్ముడు, పరమశాంతమూర్తి, శాంతి సత్యాగ్రహములపై ప్రేమ గనుపరచినందులకు దయమాలి శిక్షించిరి. సంస్కరణములు, ద్వంద్వప్రభుత్వము, మంత్రిపదవులు అధికారవర్గమునకు బలమొసంగెను. ఇదివరకుకన్న సంస్కరణములు వచ్చినపిదప నిర్బంధము నెక్కువాయెను. స్వర్గమునుండి ఊడిపడిన సివిలుసర్వీసు ఇండియా ప్రభుత్వముపై ధ్వజమెత్తుచున్నట్లు రాయలుకమిషనుసాక్ష్యమునుబట్టి తెలియుచున్నది. భారతస్వాతంత్ర్యము నిరోధించు ఉక్కుచట్టమే అనేకసంవత్సరములు పాలించుచుండునని లాయిడుజార్జిగారు ఉన్నదున్నట్లు చెప్పిరి. ఇట్టికష్టపరిస్థితులలో స్వరాజ్యసంగ్రామము దీర్ఘకాలము జరిగి కష్టముగనేయుండును. అందువిజయమునుగాంచుటకు మన జాతీయమూలములను స్థిరపరచుకొనుటకు కాలమువచ్చినది.

స్వరాజ్యము మనప్రయత్నములవల్లనే రావలెనని మహాత్ముడు చెప్పెను. స్వరాజ్యమును దేవతలుగాని అధికారవర్గముగాని ఒక పారితోషికముగ నొసంగుట ఊడిపడునదిగాదు. ప్రజలు భరతమాతసేవకై జీవితమును అర్పణచేసిరేని స్వరాజ్యముసులభముగ రాగలదు. రాజకీయములను ఆత్మలాభముల సంపాదించుటకై వినియోగించుస్థితినుండి సత్య ఆధ్యాత్మికస్థితికి మహాత్ముడు లేవనెత్తెను. 'మూన్నాళ్లముచ్చట' బలముపోయినది. సేవాత్యాగముల కాలము ప్రారంభమైనది. ఈనూతనశిక్షవలన చాలమంది కాంగ్రెసువాదులు భయపడి పారిపోయినను మాతృభూమిసేవకై జీవితముల నర్పించిన సత్యాగ్రహులసైన్యమేర్పడినది. పూర్వానుభవమును బట్టిచూచిన నెన్నెన్నియో తెగలవారుండు కాంగ్రెసు వాదులనుండి అనేకస్వభావములు, వయసులు గలవారుండుటవలన, ఒకేరకపు సత్యాగ్రహసైన్యమును యేర్పరచుట సాధ్యము గాదనియు, వాంఛనీయముగూడ గాదనియు తలంపబడెను. దేశమంతటను ఐచ్ఛికభటనిర్మాణములు బాగుగ పనిజేయువానిని సృష్టించుటకు సమయ మాసన్నమైనది.

ఐచ్ఛికభటులు

ఐచ్ఛికభటులెన్నెన్నియోపనులు జేసెదరని మహాత్ముడు వారిపై నెంతయో ఆశగల్గియుండెడివాడు. ఈ ఉద్యమము దేశమున కుపయోగకరముగనుండునటుల వారు ఆత్మశిక్షణముబొంది అహింసకు బద్ధులైయుండవలెనని ఆయన కోరెను. కొందరు కాంగ్రెసువాదులు శిక్షణమునందు కొంత తగ్గింపవలెనని కోరిరి గాని, మహాత్ముడు అందువలని యుపద్రవమును కనుగొని దానికి లొంగకపోయెను. మహాత్ముడు చేసిన పని మంచిదని బొంబాయి, మద్రాసు చౌరీచౌరాలోని విషయములు తెల్లముచేసెను. సహనములేక లోతుపాతులు దెలియని విమర్శకులు మహాత్ముని దుర్బలుడని నిందింపవచ్చును. కాని ఆయన ధీరకార్యమును గుర్తెరిగినవారు [illegible] దుర్బలత్వముచేత [illegible] మహాత్ముడు స్పష్టముగ గనుగొనియే [illegible] మహాత్ముడు సత్యాగ్రహ సంరంభమును [illegible] నాయకులే మహాత్ముని గొప్పతనమును గ్రహింపలేకపోవుట విచారణీయమే. ఈవిషయమై యింకను యెక్కువచెప్పు లాభమేమియును లేదు. మనప్రస్తుతకార్యము దేశము స్వరాజ్యమును శాంతన్యాయమార్గముల బొందునట్లు చేయుటయే.

ఐచ్ఛికభటులయొక్కయు తన్నిర్మాణములయొక్కయు లోపములను చౌరీచౌరాదురంతములు వెల్లడిజేసెను. వీరల సుగుణసంపత్తిని నాగపూరు పతాకసంరంభమును అకాలీవిజయమును వెల్లడిజేసెను. విజయవంతమగు సంరంభములందు గూడ యీసభాకార్యదర్శి హార్డీకరుగారు చెప్పినటులు ఐచ్ఛికభటులు అహింస త్యాగములపై శిక్షణమును బొంది పనిచేయవలయును.

ఐచ్ఛికభటోద్యమము పాశ్చాత్యసైనికపద్ధతినుండి వెలువడినది. సైన్యములో జేరవలెనను నిర్బంధము నొల్లని స్వతంత్ర దేశములలో ఐచ్ఛిక సేవాపద్ధతి అనుసరింపబడును. పరాధీనదేశములగు ఇండియావంటి దేశములలో యీఐచ్ఛికశిక్షణముగూడ సాధ్యముగాదు. కారణము విదేశీయులకు ప్రజలయందు విశ్వాసములేదు. భారతదేశీయుల మహాసభ ప్రారంభమునుండియు ఐచ్ఛికభటులు జాతీయోద్యమమునకు అఖండసేవనుజేయుచుండిరి. స్వయంసహాయము, దౌర్జన్యరాహిత్యమగు అసహాయోద్యమము కాంగ్రెసు విధానమైనపుడు ఐచ్ఛికభటనిర్మాణములు పూర్తిగ మార్పుజెందెను. అసహాయోద్యమతరంగము మిన్నుముట్టి వేలకొలదిమంది కాంగ్రెసు కిలాఫతు ఐచ్ఛికభటులుగజేరి దేశమునకు అఖండసేవ సల్పిరి. కాని దౌర్జన్యరహిత అసహాయోద్యమమునకు మూలాధారమగు సత్యాగ్రహసిద్ధాంతమును ఐచ్ఛికభటులు గ్రహింపజాలకపోయిరి. సత్య, అహింస, త్యాగములను ఆచరణలో బెట్టుటకు ధైర్య, సహనములు గావలయును. సురాసురుల సంగ్రామమునందు తుదకు విజయము సురలకు గల్గినను అసురులే యింకను ప్రపంచమునందాధిక్యమును గల్గియున్నారు. పశుబలమునకును, ఆత్మబలమునకును భోగకష్టానుభవములకును ప్రాచీప్రతీచీ సంస్కారములకును ఆధిక్యమును గూర్చిన సంరంభమునందు భారతపుత్రులు పురోగాములుగ నుండగలరు.

మహాత్ములు స్వార్థత్యాగమును సత్యాగ్రహమును సల్పి పశుబలమును జయించిన దివ్యాదర్శము మనకు గాన్పించుచునే యున్నది. మహాత్ముని శుష్కశరీరమును ఎఱవాడ జెయిలులో బంధించినను ఆయన ఆత్మ ప్రపంచమంతను మానవకారుణ్యాతిశయమును చాటెను. నేడు ప్రపంచమునందు మహాత్ముడుత్తమపురుషుడై పరగుచున్నాడు. ఆత్మశాశ్వతవిజయముల నుద్ఘోషించును. లోకమాన్యునిసందేశము మహాత్ముని ఆదర్శనమునందు ప్రతిఫలించుచున్నది. కాని యింకను కష్టకాలములును తీవ్రపరీక్షలును రానున్నవి. ఇంకను నెందరో వాజపేయులును అకాలీలును యీ మహాసంరంభమున విజయము బడయుటకై

త్యాగములసల్పి బాధానుభవమును గాంచవలయును. మహాత్ముడు కష్టములబొంది విజయమార్గమును జూపెను. ఇచటనున్న సత్యాగ్రహులు చాలమంది మహాత్ముని ఆదర్శమును త్యాగకష్టానుభవముల బొంది ధర్మమును నిర్వర్తింప సంసిద్ధులుగ నున్నారు. మీలో చాలమంది అసహాయోద్యమమువలన కష్టముల బొందిరి. ఉద్యమస్వరూపము మారినది. ఉద్యమముయొక్క భౌతికమూలము అధ్యాత్మిక మూలముగ మారినది. ఆత్మనాస్తిత్వము, ఆత్మలాభము మున్నగు భౌతికాదర్శములు, ఆత్మసమర్పణము, నాశనము క్రిందకు మారినవి. సత్యసత్వములకై వేలకొలది మంది అర్పణ గావించుకొనిరి. మీ అనుభవమును దేశముయొక్క అవసరమునుబట్టి చూడ జాతీయ ఐచ్ఛికదళ నిర్మాణము జాతీయశాశ్వత మూలములపై నుండవలయునని తెలియగలదు.

దివ్యదత్తమగు స్వరాజ్యమునకు మహాత్ముడే ప్రపంచమునకు మార్గముజూపెను. భారత సంస్కారమునుబట్టి సత్యాగ్రహముద్వారా ఆదర్శనమును జేరగలము. జైన, బుద్ధ, దధీచి, అర్జున, భీష్మాది మహాపురుషు లుద్భవించిన యీపురాతన సంస్కారభూమియందు వేలకొలది మంది సత్యాగ్రహులు పుట్టగలరు. ఆత్మనిగ్రహము, ఆత్మరాహిత్యము, ఆత్మత్యాగమే మోక్షమునకు నిజమగుమార్గములు. ఈదివ్యగుణములును, మంచిశిక్షణ నిర్మాణములతో నలవడవలయును. గాంధిమహాత్మునితో సమకాలికులముగ నుండి మన భవిష్యత్తునకు ఆయననాయకత్వమున పాటుపడునంతటి అనుగ్రహము మీకు గల్గినది. యౌవనమునందే కార్యోత్సాహముండి ఆశయుండిన జీవితమునకు వసంతాగమముగ నుండును. నవ్యభారతనిర్మాణము భారతమాతయోధు లనందగు మీచేతులలోనే గలదు. శ్రీకృష్ణుడు చెప్పినటుల మీరే దైవరాజ్యపుత్రులు. గాంధిమహాత్ముడు ఆదైవరాజ్యమునకు త్యాగకష్టానుభవముల ద్వారా మార్గమును జూపెను. మేల్కొనుడు, నిర్మాణముల గావింపుడు, మాతృభూమి పిలుపు ననుసరించి పనిచేయుడు, మహాత్ముని ననుసరింపుడు.

శ్లో॥ దైవీ సంపద్విమోక్షాయ నిబంధాయాసురీ మతా
మాశు ద్విసంపదం దైవీ మనుజాతోసి భారత॥

సుప్రసిద్ధదేశభక్తుఁడగు శ్రీయుత పండిత జవహరిలాల్ నెహ్రూ గారి నాయకత్వమున ఈ సభ విజయము ఒడయునటులు భగవంతుడు ఆశీర్వదించుగాక!

అఖిలభారత గ్రంథాలయ ప్రదర్శనము-కాకినాడ

శ్రీయుత న్యాపతి సుబ్బారావు పంతులుగారి అధ్యక్షోపన్యాసము

మన రాజధానియందు గ్రంథాలయోద్యమమును బెజవాడలో శ్రీయుతులు నరసింహశాస్త్రి గారును. అయ్యంకి వేంకటరమణయ్యగారు మున్నగువారుప్రారంభించిరి.అఖిలభారత పుస్తకభాండాగార ప్రథమసమావేశము మద్రాసులో 1919లో జరిగెను. నేడు రెండవసభ ఇచట జయకరుగారి అధ్యక్షతను జరుగుచున్నది. ఈయుద్యమము జాతీయాభ్యుదయమున కెంతయు లాభకరమైనను, బలమగుసాధనమైనను దాని ప్రాముఖ్యమును ప్రజలు చక్కగ గుర్తింపలేదు. ఉత్సాహముతో ప్రజలు దానిని సాగించుటలేదు. ఈయుద్యమముయొక్క ఉద్దేశ్యము ప్రతివానిని ధీమంతునిగజేసి బుద్ధి వికాసమును కలుగజేయుటయే యని అందరకును తెలిసినవిషయమే. స్త్రీపురుషులకును వృద్ధులకు, యువకులకు, పిల్లలకు అన్ని తెగలవారి కిది యుపయోగించును: వీరి జీవితములు సుఖప్రదముగ జేయబడును. అట్లు చేయుటకు ప్రయత్నించును. గ్రంథజాలమే గొప్పకు ఆలవాలము. ఇచటనే వివేకము జ్ఞానము, పూర్వులు గడించిన విజ్ఞానము గ్రంథములందు కేంద్రీకృతమై యున్నది. కొంతకాలమైన, పుస్తకభాండాగారములో గొప్పవారిచెంత కలసి యుండగలము. తరతరములనుండి సంపాదింపబడిన మన పెద్దల జ్ఞానమునకు మనమే వారసులము. దానిని మనమువినియోగించుకొననిచో అది మన తప్పు. మనతోడివారందరకును విద్యాగంథమును వెదజల్లి ప్రబోధమును కలిగించి వికాసము కలుగజేయుట మనవిధి.

ఈయుద్యమమును పాశ్చాత్యులు అత్యుత్సాహముతో నడుపుచున్నారు. పాశ్చాత్యదేశములందు ప్రతిపల్లెయందును ఈయుద్యమమే. గ్రంథాలయములన్న పుస్తకములు ఒకమూలబడియుండు స్థానము లనుకొను కాలము పోయినది. అచట బుద్ధివికాసమునకు జాతీయజీవనమునకు ఆకరములైనవి. ప్రతిదేశపువారును ఊరిలో గొప్పపుస్తకభాండాగారము లున్నవని ఉప్పొంగుచున్నారు. బ్రిటిషు చిత్రవస్తు ప్రదర్శనాలయమున 2000000 పుస్తకము లున్నవి. కరపత్రములు మున్నగునవి ఇంకొక 5000000 గలవు. వాషింగ్టన్ లో 2500000 గ్రంథరాజములున్నవి. భాండాగారము విలువయే 2 కోట్ల రూప్యములు. పన్ను వేయదగు సొత్తుమీద పౌను 1-కి ఒక పెన్నీ పన్నును పుస్తకభాండాగారమును నెలకొల్పుటకు పురపాలక స్థానికసంఘమువారు విధించునిబంధనలు గలవు. 1900 సంవత్సరమున గ్రేటుబ్రిటనుకును, యునైటెడ్ స్టేట్సువారికిని కీ॥ శే॥ ఆండ్రు కార్నిజిగారు పుస్తకభాండాగారము భవనములను ఒసగి ఈ యుద్యమమున కెంతయు ప్రోద్బలము నొసగిరి. 1910 లో ఇంగ్లాండునందు 2000000 మంది పుస్తకములను ఎరవు తీసికొనెడివారు. ఇందులో నూటికి 59 గురు పురుషులు. నూటికి 41 మంది స్త్రీలు. ఇందులో నూటికి 48 మంది 20 ఏండ్లకు లోపుగను నూటికి 32 మంది 20 ఏండ్లకు పైబడినవారు గలరు. ఇంటి దగ్గర చదువుకొనుటకు వీరు 60.0000 పుస్తకములను గొంపోవుదురు.

యునైటెడ్ స్టేట్సు

లో పుస్తకభాండాగారములను నెలకొల్పుటకు వ్యక్తులెవరో చాలమంది లక్షలకొలది ధనమును ఇచ్చిరి. ఇచట దివ్యముగ పనిజేయు

చున్నవి. ఎంతయోడబ్బు పెట్టుబడిగలను. యునైటెడ్ స్టేట్సులో పురపాలకసంఘములందు గ్రంథాలయములు జూపినపురోవృద్ధి ప్రపంచములో ఇంకొకచోట లేదు. కొన్ని రాజ్యములయందు అనుభవము గల కొంతమంది వ్యక్తులను నియమించి స్థానికగ్రంథాలయభాండాగారములను స్థాపించి ప్రోత్సహించునటుల జేసెదరు. ముఖ్యముగ ఇది పట్టణములందును, గ్రామములందును జరుగును. ప్రభుత్వకోశమునుండి కొంత విరాళమునుగూడ ఇచ్చుట కధికారమున్నది. సాధారణపుస్తక భాండాగారములే గాక సందేహము నివారణజేసికొనుటకు కొన్నిగ్రంథాలయములున్నవి. ఎఱువిచ్చు గ్రంథాలయము లున్నవి. ఎన్నియో గ్రంథాలయములున్నవి. మతము, న్యాయశాస్త్రము, పురాతనవస్తుపరిశోధనము, వైద్యము, ప్రకృతిశాస్త్రము మున్నగు విషయముల నన్నిటిని తెలిసికొనుటకు వీలగు గ్రంథాలయములు గలవు.

ఈయుద్యమమును వ్యాపింపజేయుటకు ప్రత్యేకసంఘములుగలవు. గ్రంథాలయములందు సహాయకులుగ పనిజేయువారిని పరీక్షించి పట్టముల నొసగెదరు. గ్రంథాలయములనుగూర్చి ఎన్నియో పత్రికలున్నవి. ఈయుద్యమము శీఘ్రముగ వ్యాపించుచున్నది. ముఖ్యోద్దేశ్యము ఉపన్యాసములు, ప్రదర్శనములు, వినోదములు, సభలమూలముగ జ్ఞానమును వెదజల్లుటయే.

పాశ్చాత్యదేశములం దీయుద్యమవ్యాపకమును జూచితిమేని మన మెంత వెనుకబడినారమో గ్రహింపగలము.

పూర్వము మన గ్రంథము లన్నియు వ్రాతలో నేయుండెను. తక్షశిల నలంద విక్రమశీల ఓదంతపురి విశ్వవిద్యాలయములకు జేరియుండెను. ఆసియాఖండమునుండి విక్రమశీలకు, ఓదంతపురికి చాలమంది పోవుచుండెడివారు. ఇవిగాక మతపీఠములందును దేవాలయములందును గ్రంథాలయము లుండెడివి. ఇందులో ముఖ్యముగ వేదాంతతత్వమును మతవిషయములనుగూర్చి వ్రాసిరి. లోకులుగూడ కొందరు గ్రంథాలయములను స్థాపించిరి. ప్రభువులచే పోషింపబడు గ్రంథాలయములలో తంజావూరు గ్రంథాలయము ఇంకను పేరుగాంచుచున్నది. అమూల్య గ్రంథము లెన్నియో ఇందు గలవు. ఇందులో కొన్నిగ్రంథములపేర్లు మనకు తెలియనే తెలియవు. 17, 18 శతాబ్దముల ఆంధ్రవచనవాఙ్మయము ఇంతవరకు తెలియదు.

ఆధునిక పద్ధతుల నవలంబించి తన రాజ్యములో గ్రంథాలయమును స్థాపించినవారిలో మొదటివారు బరోడా గయిక్వారుగారు. ఆయన కేంద్ర గ్రంథాలయము జిల్లా గ్రంథాలయములను గ్రామ గ్రంథాలయములను సంచారక గ్రంథాలయములను స్త్రీలకును పిల్లలకును ప్రత్యేకభాగములను ఏర్పాటుజేసిరి. మనము గూడ ఈప్రాంతములందు మంచి ప్రారంభమును జేసినారము. కాని అనధికారవిధానము ననుసరించితిమి. నాళము కృష్ణారావుగారు ఆయన మిత్రులును గలసి 20 ఏండ్లకు పూర్వము రాజమహేంద్రవరమున స్థాపించిన గౌతమీగ్రంథాలయ మున్నది. అందు 15000 సంపుటము లున్నవి. 400 మంది సభ్యు లున్నారు. ఇందులో 50 మంది స్త్రీలు గ్రంథములను ఉపయోగించుకొనుచున్నారు. మొన్ననే కే. వి. ఎస్. రామచంద్రరావుగారి ధర్మమాయని 6000 రూప్యములను గ్రంథములను కొనుటకు విరాళము నొసగిరి. ఇచట కాకినాడలో కీ. శే. పోలవరం జమీందారు కొచ్చర్లకోట ఆర్. వి. కృష్ణారావు బహదరుగారు దానముచేసిన గొప్పగ్రంథాలయమున్నది. కీ॥ శే॥ చెలికాని లచ్చారావుగారు 'ఆంధ్ర పరిశోధకమండలి' అను వ్రాతప్రతుల గ్రంథాలయమును స్థాపించిరి. వీరు ఒకపత్రికను గూడ ప్రకటించిరి. అందులో ఇదివరకు వెలికిరాని గ్రంథము లన్నిటిని గూర్చి వ్రాయుచున్నారు. ఈగ్రంథాలయములో తెలుగు సంస్కృతగ్రంథము లెన్నియో గలవు. జిల్లా గ్రంథాలయములకు వావిళ్ల రామస్వామిశాస్త్రి కొమార్లు తమదగ్గర ప్రకటింపబడి గ్రంథములెన్నిటినో దానము జేసినందుల కెంతయు వంద్యులు. 1911 లో ఆంధ్రదేశగ్రంథాలయ సంఘము స్థాపింపబడెను. బెజవాడలో కేంద్రగ్రంథాలయము మేర్పరుపబడెను. దీనిని రామమోహన గ్రంథాలయ మనెదరు. తెలుగుదేశమున గ్రంథాలయోద్యమమును స్థాపించుటయే దీనియుద్దేశ్యము. ఈయుద్యమము ప్రజలలో ప్రాకుటకు మనమిత్రులు బెజవాడలో మాసపత్రికను ఆంధ్రమున ప్రకటించుచున్నారు. వివిధతరగతుల ప్రజలకు అనేకశాఖల నేర్పరచిరి. దీనివలన గ్రంథాలయలాభములను తెలియజేయుచున్నారు. తెలుగుదేశములో చాలచోట్ల గ్రంథాలయములను స్థాపించుచున్నారు. ఈప్రదర్శనము చిన్నదే అయినను ఉద్యమముగొప్పను జూపుచున్నది. ఈయుద్యమమును మీరందరును గ్రహించి మీ గ్రామములందును, పట్టణములందును గ్రంథాలయములను స్థాపింపుడని కోరుచున్నాను.

మోహసీతైలము
కండ్లకు చలువచేయును
వెండ్రుకలను పెంచి నిగనిగలాడించును
5 తులములు నూనెగల సీసా 1-కి అణాలు 12 మాత్రమే
స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది
అమృతాంజనం డిపో, నెం. 109, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబయి
నెం. 6, తంబుశెట్టి వీధి, మద్రాసు

అఖిలభారత విశ్వకర్మ మహాసభ - కాకినాడ

పీటరు జావిట్కిన్సగారి ప్రారంభోపన్యాసమునందలి భాగములు

ప్రియజనులారా!

ఈ అఖిలభారత విశ్వకర్మ ద్వితీయమహాసభయం దుపన్యసించు గౌరవము గల్గినందులకు నాకు చాలసంతోష మగుచున్నది. ఇయ్యది అఖిలభారత విశ్వకర్మ మితవాదిసంఘ యాజమాన్యమున జరుగుచున్న రెండవ విశ్వకర్మమహాసభ. ప్రథమమహాసభ రెండు సంవత్సరముల క్రింద పూజ్యులగు గాంధిమహాత్ముని అధ్యక్షతను జరిగెనని దెలియు చున్నది. ఈ విశ్వకర్మసంఘముయొక్క యుద్దేశము భారతదేశపు చేతిపనుల నుద్ధరించుటయే. ఈ ఉద్యమము విజయము గాంచుట చాల అవసరము. ఇందువలన భారతదేశమే గాక ప్రపంచమంతయు గూడ అనాగరకతలో పడిపోకుండ జేయవచ్చును.

ప్రష్యామహాసామ్రాజ్య మొకనాడు విఖ్యాతమై శక్తిమంతముగ నుండినది. ఇపుడెట్లు క్షీణించి వినాశమైనదియు మీ రెరిగియే యున్నారు. దానికి ముఖ్యకారణమేమో యెవరికిని దెలియదు. అది కత్తులచేత గాక స్వదేశపరిశ్రమ నుపేక్షజేయుటచేతనే కల్గెను.

ఎనిమిది సంవత్సరముల ఆదేశముయొక్క క్షీణము ప్రారంభమైనపుడు దిగుమతి ఆగిపోయెను. ఆ దేశములో పనిజేయుచుండిన పారిశ్రామికయంత్రములు యెదోయొకమర పోవుటవలన పనిజేయక ఆగిపోయెను. ఆ పోయినభాగము లచట దొరకవు. అన్నియును విదేశములందే చేయబడును.

ప్రజలిపుడు నూలువడుకుటను, నేతను, తోలుపనును జేసి చెప్పులు చేయుటను మరచిపోయిరి. దేశములో కావలసినంత ఉన్ని, దూది, తోళ్లు కండ్లయెదుట కనబడుచుండగా, వారు వేలకొలదిమంది గాక లక్షలకొలదిమంది కృశించిపోవుచుండిరి. దేశములో నెంతయో అన్నముండగా లక్షలకొలదిమంది మాడిచనిపోవుచుండిరి. కారణము, యింతవిలేవని గర్వపడు ఆధునికపు రాకపోకల సాధనములు పనిచేయక పోయెను. ఒక చిన్నవంతైన యెక్కడనో పాడై యంత్రముయొక్క ముఖ్యభాగము పోవుటవల్లనో నాశన మేర్పడెను. ఇప్పుడు భారతదేశఆర్థికస్థితిగూడ ప్రష్యా నాశముగాకముందువలెనే యున్నది. అట్టి ఘోరవినాశము మనల నావరించుటకు ముందే యిప్పుడే పురాతనపు స్వల్పమగు చేతిపనులను చిత్రకళలను అభివృద్ధిచేసి ప్రోత్సాహము జేయవలయును.

ఆధునికనాగరకతను రుచిచూచిన పిదప వెనుకటినిరాడంబర జీవితమునకు నడంగుట గష్టమే. ఈ ఆధునికనాగరకత మహాపాపము. నేను చెప్పునది నమ్ముడు. నేను దానిని రుచిచూచితిని. నేను ఏమి చెప్పుచున్నానో నాకు దెలియును. మొదలు మిమ్మునుచూచి కొందరు నవ్వి వెక్కిరించెదరు. కాని దానిని లక్ష్యము చేయవద్దు. గాంధి మహాత్ముడు చెప్పిన దానిని వినుడు. అపుడు మీరు నవ్వుటకే పని యుండదు. అదియే చాల మంచిది.

నిరాడంబరజీవితమునకు నడంగుట యనగా అనాగరకముగ నుండుట గాదు. పురాతన విశ్వకర్మనాగరకమును అనుష్ఠింపుడనియే కోరుచున్నాను.

మీరు (విశ్వకర్మలు) పురాతన హైందవ నాగరకనిర్మాతలే గాక ప్రపంచనాగరక నిర్మాతలని చెప్పవలయును. మీరు మానవులకు అనాగరకత పోగొట్టబట్టియే గాంధిమహాత్ముడు మిమ్మును ప్రపంచము మరల ఆ అనాగరకతలోనికి బోకుండ నుద్ధరింపుమని కోరెను.

మీరు (విశ్వకర్మలు) ఇపుడు 4 కోట్లమంది యున్నారు. భారతదేశమునందున్న దేవాలయములను ఇతర పూజాస్థలములను మీరే నిర్మించితిరి. పూర్వము మీరు భారతదేశమునందు బంగారు వెండి, రాగి, కంసాలిపనులును, దంతపుపనులును కొయ్యచెక్కడపు పనులును, శిల్పమును, వడ్రంగమును, ఇతర చిత్రకళావిన్యాసములను జేసితిరి. ఆచిత్రకళాప్రకృతిభావము మీయందే గలదు. కాని అవి నిద్రాణమై యున్నది. ఇపుడు కావలసినది దానిని మేల్కొల్పుటయే. ఈ అఖిల భారత విశ్వకర్మమహాసభ యుద్దేశ మయ్యదియే. భారతదేశమంతయును ప్రపంచమంతయు గూడ మీకు తోడ్పడుగాక. చిత్రకారుడు ఏదో యొక దేశమునకే గాక ప్రపంచమంతకును సంబంధించినవాడు. భగవంతుడు మిమ్ము నాశీర్వదించుగాక!

శ్రీయుత ఆచార్య ప్రఫుల్లచంద్ర రే గారి అధ్యక్షోపన్యాసము

గోదావరిజిల్లా కాకినాడ పురమందిరమున 1928 డిశెంబరు 29వ తేదిని జరిగిన అఖిలభారత విశ్వకర్మమితవాది ద్వితీయమహాసభ కధ్యక్షత వహించిన సర్. పి. సి. రాయి గారి అధ్యక్షోపన్యాసమునుండి యీ క్రిందిభాగములు మాకు ప్రచురణార్థ మంపబడినవి:—

సోదరులారా, మిత్రులారా, భారతదేశ పరిశ్రమలవలన మన దేశ నాగరికతకును, మిగిలిన ప్రపంచనాగరకతకు గూడ అమితమగు లాభములు గల్గెను. ప్రపంచనాగరకతకు తోడ్పడినవారిలో గ్రీకుల పిదప విశ్వకర్మలనే చెప్పవలయును. ఎల్లోరా, తిరునల్వేలీ, మధుర గుహాలందుగల చిత్తరువుల జూచినయెడల భారతదేశపు చేతిపను లెంతవర కభివృద్ధిగాంచినదియు తెలియగలదు. విశ్వకర్మల విజ్ఞానమున కివి నిదర్శనములు గావా? మద్రాసులో గూడ విశ్వకర్మలు చేతితో జేసిన పను లెన్నియో గలవని నేను విందును. ప్రపంచమంతయును. యాత్రి

చేసినవారు మనదేశములో తాజిమహలు నిర్మాణమును జూచి ఆశ్చర్యమును దెల్పెదరు. అది ప్రపంచములోని అద్భుతములలో నొకటిగ పరిగణింపబడుచున్నది. నేను వలువలు తయారగు బెంగాలునుండి వచ్చితిని. ఈవలువ లెంతయో పలుచనగనుండి సాయంత్రము వేసికొనినది మఱునాటి యుదయమునకు గాన్పింపకుండును. ఇపుడు అన్ని చేతిపనులు చచ్చిపోయినవి. భారతదేశమునకు స్వరాజ్యము నిచ్చినయెడల తన విషయమును తాను జూచుకొని దేశీయమగు చేతిపనుల నభివృద్ధిచేసికొని యుండెడిది. బ్రిటిషు ప్రభుత్వమువారు ఇంగ్లాండు కాపిటలిస్టుల లాభములను మాత్రమే గమనించుచుండిన మహాదోషము.

ఇదివరలో భారత ప్రభుత్వముయొక్క హోంమెంబరుగ నుండిన సర్ విలియం విన్సెంటుగారు బ్రిటిషు ప్రభుత్వము ఇండియాకేమిచేసినదియు నిర్ణయించుస్థితిలో నున్నారు. ఏమియును జేయలేదని ఆయన అంగీకరించెను. మించిపోయినదానికి పరితపించి లాభమేమియును లేదు. మనకు మనస్వంత అభివృద్ధిమార్గ ముండవలయును. వెండి బంగారు రాగిపనుల జేయు కంసాలులును, కమ్మరులును, వడ్రంగులును, కొయ్యచెక్కడపు పనుల జేయువారును, శిల్పులును, నేతగాండ్రును, రంగులువేయువారును అందరుగూడ భారతదేశీయనాయకుల ప్రోత్సాహమును బొంద నర్హులై యున్నారు. ఆర్థికముగ నెన్నికష్టము లున్నను మీరు మీపూర్వవృత్తులనే అనుసరించియున్న విషయము చాలమంచిది. భారతదేశమంతటను వృత్తివిద్యాలయముల నిర్మించి విదేశీయాక్రమణలేకుండ యీదేశీయులే ధనమును సేకరించునట్లు శిక్ష నేర్పుట చాల అవసరము.

భారతవస్త్రాధిక్యము

భారతదేశములో చేతితో జేసిన వస్తువులను బ్రిటిషు యూరోపియను వస్తువులతో పోల్చి చూడుడు. ఈదేశపు వస్తువులు చాలకాలము మనును. విదేశములవస్తువులు పైమెరుపు మాత్రమే కావున సోదరులారా, కాలమును గమనింపుడు. గాంధిమహాత్ముని అనుచరులలో నొకడై అల్యూమినియము పరిశ్రమాభివృద్ధి కెక్కువపని జేసిన జీవనలాలుగారిని మీ రెఱుగుదురు. ఆయనకు ఇంగ్లీషుచదువు రాకున్నను వ్యాపారము ఎట్లుచేయుచున్నాడో చూడుడు. ఆయనవ్యాపారము దేశమంతటను వ్యాపించినది. ఎక్కడకు పోయినను ఆయనవస్తువులు గాన్పించును. ఆయన నిజముగా గాంధిమహాత్మునిశిష్యు లనవలయును. ఆయన కలకత్తా, బొంబాయి, మద్రాసు, రంగూనువంటి పెద్దపట్టణములలోనే గాక, రాజమహేంద్రవరం, కాకినాడ, బెజవాడ, మూర్షిదాబాదువంటి చిన్నపట్టణములలో గూడ ఏజెంట్లను నియమించెను. ఆవస్తువుల అధిక్యమును కొనువారే అంగీకరించిరి. ప్రదర్శనముల జేసి మీవస్తువుల ప్రదర్శించుటకును, మీపరిశ్రమలవలన తయారగు వస్తువుల నమ్ముటకును మార్గముల జూడవలయును.

విశ్వకర్మలు ఆదరసానుభూతికిని పాత్రులై యున్నారు. విశ్వకర్మలకు మంచిరోజులు వచ్చుచున్నవి. శిల్పిసోదరులారా! వెంటనే మీపారిశ్రామిక నిర్మాణము వేరుగ నుండవలసిన అవశ్యకతను సందేహింపనక్కరలేదు. మీరు సహకార పరపతిసంఘముల వంటిదాని నిర్మింపవచ్చును.

నేడు నాకెన్నియో పను లుండుటవలన వ్యవధి కొలదిమాత్రమే యున్నది. మీసందర్శనము గలిగినందులకు కృతజ్ఞుడను. నేను బెంగాలులో చేతిపనుల అభివృద్ధియందు కొంతవరకు పనిజేయుచున్నాను. నేను నామిత్రుడు పండిత గానాల రామమూర్తిగారి కోరికపై మీకార్యక్రమమునందు పాల్గొన నంగీకరించితిని. భగవంతుడు మిమ్ము నాశీర్వదించుగాక! నేనింతటితో విరమించుచున్నాను.

అఖిలభారత మహిళా మహాసభ - కాకినాడ

మాతా, కస్తూరిబాయి గాంధి అధ్యక్షోపన్యాసము

ప్రియసోదరీమణులారా!

మనము భారతస్త్రీలము. మనదేశముయొక్క గౌరవస్వాతంత్ర్యసౌఖ్యములను మరల సంపాదించుటకు నేమిపనిజేయవలయునో మిమ్మును కలిసికొని ముచ్చటించుటకు నేడు నాకవకాశ మిచ్చినందులకు వందనములర్పించుచున్నాను. మనమాతృభూమ్యుద్ధరణకై మనసోదరులు ధైర్యముతో వేరువేరు మార్గములను బనిజేయుచున్నారు. ఐతే ప్రియసోదరీమణులారా! మనము తల్లికూతుళ్లము. మన మందరమును పెద్ద మొదలు చిన్నవరకును సహాయము జేయవలెనని కోరునని మఱువజనదు. కావున మనమందరమును ఏకమై యీమహదాదర్శమును నెరవేర్చుటకు సవినయముతో చిత్తశుద్ధితో విశాలహృదయముతో పనిజేయవలయును,

సీత, ద్రౌపది, మీరాబాయి, నూర్జహాను, చందుబీబీ మున్నగు ధీరనారీమణులను, ఝాన్సీలోనున్న ధీరవనితలక్ష్మివంటి స్త్రీలనను, తల్లిరైన భారతమాత యీ యుగమునం దట్టికూతుళ్లను గనుట మానెనని చరిత్ర ముద్ఘోషించునంతటిసిగ్గును దెప్పింపకుడు.

కావున మనము, పరమాత్మ మనకొసంగిన శక్తినంతను వినియోగపరచి సత్యవిజయమునకై హృదయ మానసపూర్వకముగ ఆత్మపరిపూర్ణముతో కార్యార్పణము జేయుదుముగాక!

కార్యసాధనములు

నేను ఉత్తరమునుండి దక్షిణమునకును, తూర్పునుండి పడమరకును దేశమంతటను తిరిగితిని. ఎక్కడికిపోయి చూచినను సోదరీమణులందరునుయేజాతివారైనను యేమతమువారైనను యీయాదర్శముకొరకే తహతహలాడుచుండిరి. మనము యీ ఆదర్శమును చేరుటకు పనిజేయు [illegible]

జాతీయ విద్య

మొదట నేను విద్యావిషయమై చెప్పెదను. తల్లులే విద్యావిహీనులుగ నుండిన చిన్నవారలమాట యేమి చెప్పవలెను. ప్రతిరోజును ప్రతిగంటయును పెద్దవాళ్లనుజూచియే పిల్లలు పరిశుభ్రమును, ధైర్యమును, స్వయంసహాయమును, దేశభక్తిని నేర్చుకొందురు.

ఇంటివద్ద తల్లి పెంపునుబట్టియే పిల్లలనడవడి యేర్పడుచుండును. నేడు మనదేశములో సత్య, గౌరవశీల లోపములు గాన్పించుచున్నయెడల ఆలోపము మనదే. తన్నివారణోపాయము మన చేతులలోనే గలదు. ఆత్మశరీరమానసములు అభివృద్ధి గాంచుట కవకాశములేని సోదరీమణులందరకును మనము సహాయము జేయవలయును. మన బాలికలకు గూడ నట్టి యవకాశము మొసంగవలయును.

మనము మన జాతీయవిద్యాలయములకు బలమునొసగి వానిని పనిజేయించి మనపిల్లలకు మంచివిద్య చేకూరునటుల జూడవలయును. గాంధి, జాతీయవిద్యపై నంతయెక్కువపట్టుదలతో జెప్పినది యెందులకో యని మీరు చాలమంది ఆశ్చర్యపడుచుండవచ్చును. ప్రభుత్వపాఠశాలలు బానిసలను తయారుజేయు ఫ్యాక్టరీలు తప్ప మరేమియును గావని ఆయన తెలిసికొనెను. సోదరీమణులారా, నేను ముఖ్యముగ మీకొకటి జెప్పగోరుచున్నాను. మీ కుమార్తెలు కుటుంబములో మగవానిపై ఆధారపడకుండునటుల గౌరవముగ జీవనాధారమును సంపాదించుకొనునటుల యేచేతిపనులో నేర్పి సాధన మేర్పరుపవలయును. భారతదేశము చాలబీదదేశము. శక్తినంతను వృధాచేయజాలదు. వేలకొలదిమంది విధవలు ఏమిచేయుటకును పనిలేక సోమరులై పరాధీనులై యున్నారు. ఈస్త్రీలు ఉపాధ్యాయినులుగను, నర్సులుగ నుండునటుల నేర్పి పల్లెలలోను పట్టణములలోను వారిసోదరీమణులకు సహాయము జేయునటుల జేయవలెను.

గ్రంథాలయములు

నేను ఆంధ్రదేశమునకు వచ్చినప్పటినుండియు యీదేశములో మీరు స్త్రీలుచేసినపని నాకు అద్భుతముగ గాన్పించుచున్నది. మీరాష్ట్రములో 500 గ్రంథాలయము లున్నవనియు, స్త్రీలు వానినిబాగుగ నుపయోగించుచున్నారనియు వినుటకు చాల సంతోషముగ నున్నది. ఈగ్రంథాలయములు మీ సాంఘిక మానసిక, రాజకీయ కార్యములకు కేంద్రస్థానము లగునని నేను నమ్మెదను.

అస్పృశ్యతానివారణము

హిందూసోదరీమణులు మహమ్మదీయ సోదరీమణులకును, మానవస్వత్వములు తిరస్కరింపబడిన దురదృష్టవంతులకును సహాయము చేసి వారికున్న స్వాతంత్ర్యమును సఫలపరచెదరని నేను కోరుచున్నాను. వారు నీచముగ అధోగతియందుండుట మనకు లజ్జాకరము. వారలను వైదొలగియుంచుట మన బలహీనము. వారిని మాదిగవాండ్రుగను బహిష్కరించితిమేని మనము భారతీయులము ప్రపంచదృష్టిలోగూడ నట్లే యుందుము. మనకును వారికినిగూడ తండ్రియగు భగవంతునికొరకు వారి నుద్ధరించెదముగాక! వారొకవేళ సోమరులుగ నున్నను, కార్యాచరణయందలిసంతోషమును లాభమును వారికి బోధించుట మీవిధియై యున్నది.

ఖద్దరు ప్రచారము

ఇచట నూటికి 80 మంది ఖద్దరును ధరించుటజూడ సంతోషమగుచున్నది. దీనిని జూచిననే మీరు ఖద్దరుయొక్క ఆధ్యాత్మిక, ఆర్థిక ప్రాముఖ్యమును కనుగొంటిరని తెలియగలదు. భారతదేశమునందితర రాష్ట్రములుగూడ మిమ్మును జూచిన నేర్చుకొనునని నమ్ముచున్నాను. మీరు ఆంధ్రదేశమునందు అందరును ఇంకను ఎక్కువప్రయత్నములజేసి యీదేశములో ఖద్దరుగట్టని స్త్రీగాని, పిల్లగాని లేదని చెప్పగలస్థితి రావలయును.

త్యాగము - కష్టానుభవము

ఈవారము కాకినాడయంతయు కార్యనిమగ్నమై యున్నది. మీరు నాయకుల నెందరనో చూచితిరి. కాని మనము ధర్మరాజ్యమును సంపాదింపవలెనన్న బుద్ధిపూర్వకముగ స్వార్థత్యాగమును జేయ సిద్ధముగనుండవలెనని జ్ఞాపకముంచుకొనవలయును. మీరాష్ట్రము గం|| దువ్వూరి సుబ్బమ్మగారివంటిస్త్రీని జాతీయోద్యమమున కర్పించినందుల కభినందించుచున్నాను. ఆమె రెండుసారులు సంవత్సరం సంవత్సరం శిక్షబొందెను. కాని మీ రింకను కష్టముల బొంది త్యాగమును గావించి ఆదర్శమును జేరవలయును. మీరు కష్టములను సంతోషముతో భరించెదరని నాకు దెలియును. ఒకవేళ అధైర్యమువచ్చునెడల ప్రాణము పోవుటకును సహనముతో ధైర్యముతోనుండి దేశమునకు ప్రాణము లర్పించిన వాజపేయి గారిని స్మరణకు దెచ్చుకొనుడు. మన అహింసాసైన్యమునందు ధైర్యముగల సిపాయీలలో ఆయన ఒకడని మన మెప్పుడును స్మరించుచుండవలయును.

సోదరీమణులారా, తుదకు ముగించుచు నేనొకటి జెప్పెదను. మన కార్యక్రమము విజయమందుటవలన మనము స్వరాజ్యమును పొందుటయేగాక ఆచంద్రార్కమును కీర్తికాయులమై పశుబలము జయింపజాలదనియు ఆత్మశక్తియే జయింపగలదనియు మానవకోటి కంతకును దెలుపగలమని మనసునం దిడుకొనవలయును.

వందే మాతరం

ఆంధ్ర భజగోవిందము

బాలకవి తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు

అరరే! యెంతవివేకహీనుఁడవు లోకాధారు గోవిందునిన్
గరుణాసాగరు సంస్మరింప వకటా! కాలుండు నీప్రాణముల్
సరగన్ దీయుచునున్న కాలమున లేశంబైన నిన్నీ "డుఃకృఞ్
కరణే" పాఠము రక్షసేయ దిది నిక్కంబోరి మూఢాత్ముఁడా!

ఉ. విత్తము సేకరింపవలె వేలకువేలను కోర్కె మాని నీ
చిత్తమునన్ దురాశలఁ జేరఁగనీక సుబుద్ధి గల్గి నీ
వృత్తముచేత లబ్ధమగువిత్తము కాసయినన్ సహస్రమం
చత్తినవేడ్క నెంచుకొనుమా! వినుమా! యనుమాన మేటికిన్.

చ. పొలఁతుకగబ్బిగుబ్బలను పొక్కిలిఁ గన్గొని మోహవార్ధిలో
పలఁ బడఁబోకు పోకు మిఁక బాగుగ వానినిఁ జీము నెత్తురుల్
గలిగినకండలంచుఁ బొడగాంచినవేళల మాటిమాటికిన్.
దలఁచుము పైమెఱుంగులకు దాసుఁడవై చెడిపోకు మజ్ఞుఁడా!

మ. నలినీపత్రపయఃకణంబుగతిఁ బ్రాణం బస్థిరత్వంబు, మ
ర్త్యులు తృష్ణామయపీడితాత్ములగుచున్ దుఃఖాబ్ధినిర్మగ్నులై
తెలివిం గోల్పడి దారిఁగానకఁ గడున్ దేహాభిమానంబుతో
నిల వర్తింతురుగాని సౌఖ్యపడువా రెవ్వార లూహింపఁగన్,

ఉ. వేలకువేలు మానవుఁడు విత్తము నార్జనసేయువేళలం
దాలును బిడ్డలున్ హితులు నందఱు నాదల మోయుచుందు ర
య్యాలును బిడ్డలున్ హితులె యర్థముఁ గూర్పఁగలేక వృద్ధుఁడై
కాలముఁ బుచ్చువేళఁ బొడగాంచరు పిల్చినఁ బల్క రక్కటా!

ఉ. బొందిని బ్రాణవాయువులు పొల్పుగ నుండెడునంతదాఁక ని
న్నందఱుఁ గూర్మిమై గుశలమా? తమకంచునఁ బృచ్ఛసేతు రో
మందుఁడ! నీవు చావఁగనె మక్కువఁజూపినపెండ్లమైన నీ
యందపుమేనుఁ జూడ భయమందు నసహ్యమునందు నెంతయున్.

ఉ. కాసొకవేయిగాఁ దలఁచి కల్లలుఁ బొల్లులుఁ గూసి సొమ్ముఁ బే
రాసను గూర్పనేల? విను మర్థమనర్థము సౌఖ్యమందునన్
లేశముఁ గానరాదు సుమి విత్తముగల్గినయట్టివారి కా
రా! సుతుఁడైన సంతతభయప్రదుఁడేగద యెంచిచూడఁగన్.

చ. చెడుగుడులాడఁ బాడఁగనుఁ జిన్నతనంబున నాస, లందపుం
బడఁతులతోడఁ గూడ నెలప్రాయమునం దభిలాష లంత వృ
ద్ధుఁడయిన పిమ్మటన్ విషయదుఃఖములన్ గృశియించు నింక నె
ప్పుడు మనుజుండు బ్రహ్మపదపూజ నొనర్చి తరించుఁ జెప్పుమా

శా. దారాపుత్రులు మిత్రు లెవ్వరుఁ విచిత్రం బూహసేయంగ సం
సారం బంతయు భ్రాంతికల్పితము నిస్సారంబు సంబంధు లె
వ్వారున్నారలు? నేనెవండ? నిటురా నేకారణం? బెవ్వరీ
దారాపుత్రులుమిత్రు లంచు మదిలోఁ దర్కించినన్ మేలగున్.

శా. రాగత్యాగముగల్గు సత్పురుషమిత్రత్వంబునన్ దానిచే
వేగన్ గల్గును మోహనాశనము భావింపఁగ నిర్మోహతన్
బాగై నిశ్చలమై విశుద్ధమగు తత్త్వజ్ఞానసంప్రాప్తియుఁ
దాఁగల్గించునుగాదె శాశ్వతసుఖోద్యన్ముక్తి భక్తాళికిన్.

ఉ. కాయపటుత్వమెల్లఁ జెడఁ గామవికార మదెట్టులుండుఁ బా
నీయము శుష్కమైనతటి నిల్చునె చెఱ్వునట్టినామ? మా
దాయము బోవ సేవకులుఁ దగ్గర యుందురె? తత్త్వవేత్తగాఁ
బాయకయున్నె సంసరణబంధము? డెందమునం దలంపఁగన్.

ఉ. 'భోగము భాగ్యమున్ సతులుఁ బుత్త్రులు మిత్రులు నిత్యమంచు నీ
వీగతి మోసపోకు మిది యెల్లనుగల్ల యటంచు వానిపై
రాగము మాని విశ్వపరిత్రాతను సత్యసౌఖ్యదాయకున్
బాగుగ నమ్మి కొల్వుము శుభంబగు, నన్యవిచార మేటికిన్.

చ. శిశిరవసంతకాలములుఁ జిత్రకరంబగు సందె వేకువల్
నిశలుఁ బవళ్లునుం దిరుగు నిత్యము నాయువుఁ దీఱుఁగాని యో
కృశమతి! నిన్నుఁ గ్రమ్ముకొని కేరుచునుండినకోర్కె గాడుపుల్
భృశముగ నుండుఁగాని చలియింప వొకింతయు నేమివింతయో?

మ. ధనసంపాదనఁ జేయుకోరికయె హృద్యంబయ్యె నాకార! దీ
నిని మానందగునంచు నింతవఱకున్ నీకెవ్వరున్ జెప్పరో
ఘనసంసారసమాహ్వయాబ్ధిఁ గడవంగన్ లోకము ల్మాఁటు, స
జ్జనసాంగత్య మొకండె నావ యగుచున్ సాయంబుఁ జేయుంగదా.

ఉ. కావిమెఱుంగుదోవతులఁ గట్టినబోడులు జోగులు న్మనల్
భూవలయంబున న్నిరతమున్ దిరుగాడుచునుంద్రు గాని స
ర్వావృతుఁడైన బ్రహ్మము నహా! కనఁజాలరు పొట్టకూటికై
యీవిధి దంభవేషముల నెత్తెడువారి కదెట్లుచేకుఱున్.

చ. ముదుసలివాఁడె మేను, శిరము న్నెరసెం గద ముగ్గుబుట్టటుల్
దొడదొడనూడె దంతములు తుండము బోసిగ నుండె వృద్ధుఁడై
యడుగిడలేక దండమును హస్తమునం గొనె నూఁతకోలగా
నిపుడును తృష్ణ నిప్పటికి వెంగలిమానిని యేమి సెప్పుదున్.

ఉ. ముందట నగ్ని వెన్కను నభోమణి గడ్డమునందు జానువుల్
పొందుగ రాత్రులందు నిడ పూటను బూటకు బిచ్చమెత్తి చే
తం డిని చెట్లనీడల సతంబుఁ దపం బొనరించువానినై
నం దలఁ బట్టియాడ్చును వినమ్రునిఁ జేయును తృష్ణ భూసురా!

శా. గంగాసాగరయాత్రలన్ సలిపినన్ గాంగేయదానంబు లు
ప్పొంగన్ భూసురకోటికిచ్చిన వ్రతంబుల్ పెక్కు గావించినన్
సాంగోపాంగముగా శ్రుతిస్మృతుల నభ్యస్తంబు గావింప నె
బ్భంగిన్ దత్త్వవివేకహీనునకు లబ్ధంబౌను మోక్షం బిలన్.

ఉ. ఆలయసీమలందు సొబగా తరుమూలములందు నిల్చుచున్
నేలను నిద్దురింపుచును నెమ్మి మెయిలన్ బులితోలుఁ గట్టి ని
ర్మాల మొనర్చి రాగముల భోగములన్ ద్యజియించి బ్రహ్మమున్
జాల భజించునట్టి జటిసౌఖ్యము వాకొన శక్య మెట్లగున్.

ఉ. యోగివరేణ్యుఁడైన నిల నుత్తమభోగివరేణ్యుఁడైనఁ జా
రాగవిహీనుఁడైన ఘనరాగసమేతుఁడు నైన నిత్యమ
య్యాగమవేద్యు సర్వసుగుణాఢ్యు ననంతు నకల్మషున్, బరున్,
బాగుగఁ జిత్తమం దిడిన బ్రహ్మపదంబునఁ జేరకుండునే.

ఉ. గీతలలోపలన్ వెలయుకీలు నెఱింగినవాఁడు, స్వర్ధునీ
పూతజలంబుఁ ద్రావినసుపుణ్యుఁడుఁ గేశవనామకీర్తన
ప్రీతుఁడుఁ బ్రేతనాయకవిభీషణముద్గరమున్ దలంచఁడా
భీతిల నేల? నయ్యమునిబింకము సాగునె వానిముందటన్.

చ. పలుమఱు జన్మమెత్తుటయుఁ బల్మఱుఁ జచ్చుట మాతృకుక్షిలోఁ
బలఁ బలుమాఱు సొచ్చుటయుఁ బాపపుసంసృతిలబ్ధముల్గదా
తెలియుము కర్మబంధములఁ ద్రెంపి సుఖించెడుమార్గ మిందుకై
జలజభవాండపూరితపిచండు ముకుందుని సేవఁ జేయుమా!

ఉ. యోగనిరోజితాత్ముఁడగు యోగివరేణ్యుఁడు సందుగొందులన్
మూగినయట్టిపేలికల బొంతలు గుట్టుచుఁ బుణ్యదుష్కృత
త్యాగ మొనర్చి బాలునివిధంబునఁ జిత్తవికారికైవడిన్
బాగుగ నిత్యమోదమున భాసిలుచుండు జగంబులోపలన్.

ఉ. ఎవ్వఁడ వీవు? నే నెవఁడ? నెచ్చటినుండియు వచ్చినార? మీ
యవ్వయు నయ్య, యెవ్వరని యాత్మఁ దలంచిన స్వప్నతుల్యమై
నివ్వెరగొంగదయ్యా! యిది నీ విఁక బంధవిముక్తినొంది యా
కవ్వడినేస్తగాని పదకంజయుగంబును బూజసేయుమా!

ఉ. అందఱిలోపలన్ వెలయునట్టిమహాత్ముఁడు విష్ణువొండె యీ
చంద మెఱింగి భేదములఁ జంపియు భూతదయార్ద్రబుద్ధిచేఁ
బొందుము మోక్షసౌఖ్యములఁ బుట్టుట గిట్టుట: గట్టిపెట్టు మో
మందుఁడ! నీవు నే ననెడిమత్సర మేటికి మాటిమాటికిన్.

ఉ. లోపలిశత్రుషట్కమును లొంగగఁజేసినపుణ్యుఁ డాత్మస
ద్రూపముఁ గాంచి ధన్యుఁడగు రూఢిగ నట్లొనరింపలేనియా
పాపుఁడు కాలకింకరులబాధలఁ బొందుచుఁ బుట్టిగిట్టుచున్
శ్రీపతిఁ జేరుమార్గమును జేరఁగలేఁ డతఁ డెన్నినాళ్లకున్.

శా. గీతానామసహస్రము న్నిరతమున్ గీర్తింపుమా, శ్రీపతిన్
జేతోవీథి నఖండభక్తి వెలయన్ సేవింపుమా, సజ్జన
వ్రాతస్నేహముచేతఁ బూతమతివై వర్ధిల్లుమా, దీనసం
ఘాతంబున్ ధన మిచ్చి సాఁకు, మివె సత్కార్యంబు లుర్వీస్థలిన్.

*ఉ. వైరులమీఁదఁ గోపమును బాంధవమిత్రకుమారకోటిపైఁ
గూరిమిఁ జూపుచుండుటయుఁ గూడదు కూడదు సర్వమీశ్వరా
కారమె, సంధివిగ్రహవికారవిదూరుఁడవై మెలంగు మీ
దారిఁ దొలంగినన్ భవశతంబునకున్ గడతేఱలే వికన్.

ఉ. రోగము లుద్భవిల్లునని రోయక మాయకుఁ జిక్కి కామినీ
భోగము లిచ్చగించెదవు భూసుర! మృత్యువు తప్పఁ దిట్టిదు
ర్యోగమటం చెఱింగియు నయో! దురితాచరణేచ్ఛమాన వీ
త్యాగము లేక ముక్తికలదా? యిలలోపల నెట్టివారికిన్.

శా. ప్రాణాయామ మొనర్చి పిమ్మటను బ్రత్యాహారమున్ జేసి ని
త్యానిత్యంబులచర్చ సల్పి జపయుక్తాత్మాంతరంబందు మో
క్షానందప్రదుఁడైన బ్రహ్మమును నీవాలోకనన్ జేయు మ
జ్ఞానారణ్యమునందుఁ జిక్కకుము మోహావేశతన్ దుర్మతీ!

మ. తొలుతన్ సద్గురుపాదసేవ సలుపన్ దోడ్తోడ నద్దానిచేఁ
గలుగున్ సంసృతిపాశమోక్ష మిది నిక్కం బంత యుష్మద్విని
ర్మలహృద్రంగమునం గనంబడు జగన్మాన్యుండు దేవుండు ని
శ్చలచిత్తంబున బోధితాంశములపై సాగింపుమీ యత్నమున్.

---

* ఈ పద్యము మొదలు నాలుగు తుదపద్యములు వేమూరు వెంకటకృష్ణమసెట్టి ఆండు సన్సువారిచేఁ బ్రకటింపఁబడిన శ్రీశంకరాచార్య విరచితమగు లక్ష్మీనృసింహస్తోత్రగ్రంథాంతమున శ్రీమదాచార్య విరచితములై ప్రస్తుత పరిశోధనలవలన లభించిన భజగోవిందశేషశ్లోకము లని “ మోహముద్గరశేష ” మను పేరఁ బ్రకటించిన శ్లోకచతుష్టయమున కాంధ్రీకరణము.

తామరతైలము
రాజా రాణి గల చక్కని డబ్బీ 1 కి అణాలు 6 మాత్రమే
బొంబాయి
అమృతాంజనం డిపో,
మదరాసు

మహాకవి రవీంద్రుడు

తణికెళ్ల వీరభద్రుడుగారు ఎమ్. ఏ.

[రవీంద్రునివాక్యము లీవ్యాసమం దాంధ్రీకరింపబడినవి. ఒకభాషలోని యుత్తమవాక్యములు మఱియొకభాషలో వ్రాయుటయందును; కవిసార్వభౌమునిగీతముల నల్పుడు భాషాంతరముచేయుటయందును రసనష్టము కాకతప్పదు. పండితులు-మన్నింతురుగాక.]

ప్రస్తుతమున ప్రపంచమందలి కవులెల్లరిలో నుత్తముడని ఘనతవహించిన హైందవుడగు రవీంద్రు డాధునికయుగమందలి లోకపురుషులలో నొకడు. కవిత్వవిషయములో నతనిని "సర్వజ్ఞుడని" పిలువవచ్చును. ఆతని నాటకములును, గీతములును, కథలును, లేఖలును, వచనమును, కావ్యమును నవయుగసారస్వతమునకు నూతనోజ్జీవము గల్పించినవి. రసభరితములగు గీతముల రచించుటయం దాతనికళాకౌశల మద్భుతము. సృష్టి చిత్రముల వర్ణించుటయందును, ప్రకృతికిని మానవజీవితమునకు గల చెలిమి సూచించుటయందును నాతని ప్రజ్ఞ యసమానము. తనమాతృభాష కాకపోయినను నాంగ్లమం దతనికి గల రచనాకౌశల మపారము. ఆతనిని కవిగాయకుడని చెప్పినపుడు, పనిలేక వీథులవెంబడి తిరుగుచు, వెఱ్ఱిమొఱ్ఱిపాటలను బాడునాదర్శరహితుడని కాదు. అత డాధునిక యుగమందలి "కవివీరుల"లో నగ్రగణ్యుడు. మహాకవులందఱును "శూరుల"నియు లోకోద్ధారకులనియు గతశతాబ్దమం దొక యాంగ్లమహనీయుడు నొక్కి చెప్పుచుండెను. ఏపురుషుని వర్ణించినను, ఏకాలము వర్ణించినను, బాహ్యప్రపంచము వీడి మానసవీథిని జేరి, వారివారి యాదర్శములను గనుగొని వానితత్త్వమును బోధించుట కవికర్తవ్యమయియున్నది. వేలుత్రిప్పి ద్వారము దెఱచి యుగముయొక్క మానసగృహమును జొరనిచ్చి, దానియం దతీతమైన పదార్థ మేదిగలదో దానిని సంగ్రహించి యారసమును గ్రోలుటకు సమర్థత నీయగల కవీశ్వరుడే కవిశూరుడను బిరుదమున కర్హుడు. సారస్వతము సృష్టియొక్క ప్రతిబింబమును జూపును. అనగా పరమరహస్యమును వెల్లడిచేయును. ప్రతిక్షణమందును, మానవజీవితమను నాటకము మనయెదుట బ్రదర్శింపబడుచున్నది. కాని మనకు నేత్రములుండియు చూచుటలేదు. చెవులుండియు వినుటలేదు. కాబట్టి [illegible]నిది రహస్యమయినది. నిత్యమును బ్రదర్శింపబడు నీ మానవనాటకములోని ముఖ్యాంశములను దీసి, వానికి గళను జేర్చి, చక్కని యాకృతి నిచ్చి మనహృదయమాలిన్యమును ద్రోసివైచి, మనల నున్నతపదవికి దేగలిగిన కవియే మహాకవియనబడును. ఆధునిక యుగమందలి కవులెల్లరిలోను రవీంద్రు డీశతాబ్దతత్త్వమును బాగుగా నెఱింగినవాడు. లోకమందలి దేశములన్నియు నేసమస్యచే బీడింపబడుచున్నవో గ్రహించి దైవికాదర్శములేని జీవనము నిరర్థకమని దేశదేశములకును బోధించుచున్న మహాశయుడు. పక్షు లుదయమున దమగూండ్లను విడిచి యొక చెట్టుమీదనుండి మఱియొక చెట్టుమీదికి బోవుచు, నేలాగున కొంతసేపొక కొమ్మమీదను మఱికొంతసేపు మఱియొక కొమ్మమీదను గూర్చుని పాడుచుండునో, ఆవిధముననే యీగంభీరమగు హైందవపక్షి ఇంగ్లాండునుంచి అమెరికాకును అమెరికానుండి జపానునకును దన సందేశమును గొంపోయి కావ్యగీతములు పాడుచుండును. దినమంతయు బాటుపడినపక్షి సాయంతనమున గూటికి జేరినట్లుగా, నొకదిగ్విజయయాత్ర సలిపిన పిదప తిరిగి శాంతినిలయమగు స్వగృహమునకు జేరుచుండును. ఈకవి కెట్టి యున్నతాదర్శమున్నదో యాతనిమాటలే సాక్షి:-

మహాప్రభూ, నాచేష్టలన్నిటి యందును నిన్ను జూపింపవలయుననియే నాముఖ్యోద్దేశము……………

లోకులు నాకృతులన్నిటి యందును నీప్రతిబింబమునే చూచెదరు……………………………

కవివాక్యములనుండి యెవరికి రుచించినయర్థమును వారు తీయుదురు; కాని, నాపరమార్థము సదా నిన్నే సూచించును.

ఇదియే రవీంద్రుడు తన గీతములందు బోధించు తత్త్వము. దీనిని బోధించుటకే తాను లోకయాత్ర సల్పుట. ఒకసందర్భములోనాతడు వర్ణించినరీతిని, తాను

సార్వభౌముని టపాజవానట. లోకపాలకుని వార్తను వీధి వీధికిని యింటింటికిని గొంపోవుటకై. తాను నియమింపబడి యుండెనట. రవీంద్రుని కవిత్వము భక్తిరస ప్రధానము. అతని "గీతాంజలి" మన హిందూదేశమందే కాక పాశ్చాత్య ఖండములయందును మెప్పువడసి పశ్చిమవిద్వాంసులు చేయజాలిన మహోన్నత గౌరవమునకు (నోబిలు పెజు) పాత్రమైనది. ఇది యీకవి తన భావగీతములను పుష్పములతో బరమేశ్వరునికి సమర్పించినపూలహారము. ఈగీతములయందు మానవహృదయము పరమాత్మముతో నైక్యమగుటకు నెట్టివిధమున బరితపించుచున్నదో చక్కగా వర్ణింపబడినది. సదా పరమేశ్వరునిధ్యానించుచుండుభక్తుడు భగవంతుడుతనకు బ్రత్యక్షమగుటకు ముందు తల్లడిల్లువిధమును, ఆతని యత్నములును, ఉత్సాహమును, ఒకానొకసమయమందు జనించు నాశాభంగమును, వివరముగా వర్ణింపబడినవి. ఈదిగువ వాక్యములనుండి యీ మహాభక్తుని యాందోళన మెటులున్నదో చూడనగును. నా శరీర ప్రాణములను దుద కతనిచేతిలో నప్పగింపవలెనని యాతనికి ప్రేమ మెప్పుడయినను గలుగునాయని వేచియుంటిని.

నీవే నాకోరిక. నీవు తప్ప నాకు వేరుకోరిక లేదని నాహృదయము ప్రతిక్షణమందును జపించునుగాక. నా దృష్టిని మరల్చు నితర కోరికలన్నియు నసత్యములును నిస్సారములును కదా !

పరమాత్మా! నాశరీరమును హరించి నీవే నాసర్వమని సూచింపగలిగిన స్వల్పభాగమును మాత్రమే నిలుపుము. ఏ ప్రక్క తిరిగినను నీస్పర్శమునే యనుభవించుటకును, ప్రతి క్షణమందును నీసన్నిధికివచ్చి నా ప్రేమను సమర్పించుటకును సమర్థత నిచ్చు కొలదిభాగమును మాత్రమేవిడిచి, నామానసమును హరింపుము.

ఈ పరమభక్తునికి పరమేశ్వరుడు ప్రభువు, తండ్రి, సోదరుడు, మిత్రుడు. ఏయే సమయములం దెట్టి యుత్సాహము జనించునో దానిని వేర్వేరుచోట్ల నీరీతిని వర్ణించి యున్నాడు.

మహాప్రభూ! గానామృతమును ద్రాగి యున్మత్తుడనయి, పరిపాలకుడవగు నిన్ను మిత్రుడాయని సంబోధించుచుంటిని.

రాజుల కెల్లరకును రాజగు నీమహారాజాధిరాజెవ్వడని యాశ్చర్యపడుచుంటిని. రారాజా! నేను నీయెదుటనే నిలువబడితిని.

అన్నా! నా సోదరులలో ముఖ్య సోదరుడవు. నా యార్జనమును సంతోషముతో నీతో బాల్గొనెదనురమ్ము.

నీవే నాతండ్రివి. నీపాదములకు సాష్టాంగ ప్రణామంబుల నాచరించుచున్నాను.

అమ్మా! నీమెడ నలంకరించుటకు నాకన్నిటి బిందువులతో నొక ముత్యాలహారమును గూర్చితిని. దయయుంచి స్వీకరింపుమా!

ఈవిధముగా నీభక్తాగ్రేసరుడు భగవంతుని సంబోధించి యున్నాడు. పరమేశ్వరుడు పరిపూర్ణుడు, సర్వగుణుడు, ఏక్షణమం దేయే గుణములు భక్తుని మనస్సునాకర్షించెనో, ఆయా మానసస్థితు లీ యాకారములను దాల్చినవి. మానవుడు గంభీరమగు సృష్టివైచిత్ర్యములను దిలకించునపుడు, అఖిల ప్రపంచ సార్వభౌముని కవి కాన్పించును. ఆకాశమునుండివర్షమునుగురిపించి సృష్టియంతకును జల్లదనమిచ్చుచు పరిపాలకుడు తన కరుణారసమును వెదజల్లునపుడు, చిరునగవుగల ముఖముతో ప్రేమతో నిండిన చేయి జాపి, 'నాయనా' యని పిలిచి హృదయమును గరిగించు కన్నతల్లి జాపకము వచ్చును. మనపవిత్రగ్రంథ మగు భాగవతమందు మనుష్యుడు లోకమం దేయేయానందముల నపేక్షించునో, ఆయా సౌఖ్యము లన్నియు భగవద్ధ్యానముచే బొంద వచ్చునని వర్ణింప బడినది. శ్రీకృష్ణుడు తా నొకనాటిరాత్రి యకస్మాత్తుగా వేణుగానము సలుప ప్రారంభించినపుడు, గోపికలందఱును గీతమార్దవముచే హృదయములు చలింప, తమతమగృహకృత్యములను సేవలను వదలి యర్ధరాత్రమం దా మహాగాయకుని వెదుక మొదలిడిరి. తమతమ భర్తలను దలిదండ్రులను బిడ్డలను వదలి తనకై పరుగిడుట ధర్మమాయని పరిపాలకుడు వారిని బ్రశ్నింప వారిచ్చిన ప్రత్యుత్తరమేమి?

ఉ. పతుల న్బిడ్డల బంధుల న్సతులకు న్బాటించుటే ధర్మ ప
ద్ధతి యా నంటివి దేహధారిణులకు న్ధర్మజ్ఞ! చింతింపుమా
పతిపుత్త్రాదికనామమూర్తి వగుచు న్భాసిల్లునీయందు, ద
త్పతిపుత్త్రాదికవాంఛల న్సలిపి సంభావించు టన్యాయమే!

ఈ గీతములయందు మానవమనస్సు పడు పరితాపము స్పష్టముగా వర్ణింపబడినవి. ఒక ప్రేమగల చక్కనియువతి తన ప్రాణేశ్వరునిరాక కెదురు చూచుచు, తన ప్రియుని హస్తముల నడుమనిమిడి సమస్తప్రాపంచికబాధలను మఱచి మహానందము ననుభవించు తరుణముకొఱకు కుప్పి

ఘ్లూరుచున్నట్లు మానవహృదయము పరమేశ్వరుని స్పర్శమునకై పరితపించుచున్నది. అట్టి మిక్కుటమగు నాశతో నిండియుండిన ప్రాణికోరిక చెల్లింపబడనపు డా ప్రాణికి నిరుత్సాహమును నాగ్రహమును జనించుటలో నేమి యాశ్చర్యము కలదు? ఈపరిస్థితి నీదిగువ వాక్యములలో కవి వర్ణించి యున్నాడు.

“నిన్ను కలిసికొనవలెననుకోరికతో జీవించియుంటిని. కాని యా సమావేశమింకను లభింపలేదు. క్రూరుడనై నీయాకారమును నానేత్రములకు గనబడకుండ దాచికొనెదవేల? ప్రభూ! రాత్రియంతయు గడచినది. కాని నీప్రియదర్శనము కానేలేదు.

అతడు లేచి లేచి హృదయేశ్వరుని దర్శనాభావముచే జనించిన నిరాశలో మునిగియున్నపు డాతనిమానసము దిలకింపుము.

నీవు నీముఖము జూపింపక, నన్ను పూర్తిగా వదలివేసిన యెడల, నీదీర్ఘములగు వర్షకాలపు దినముల నెట్లు గడపగలను?

మిత్రమా ! నాకు నీవే దిక్కు. ప్రాణప్రియా! నాయింటి తలుపులు తెఱచియే యున్నవి. స్వప్నమువలె క్షణములో నదృశ్యము కావలదను నా విన్నప మాలకింపుము.

నాకీరాత్రి నిద్రపట్టుట లేదు. క్షణ క్షణమునకును ద్వారముతీసి చీకటివైపు జూచుచుంటిని.”

ఈవిధమున వేచి వేచి విసిగి తుద కీచందమున మొఱ్ఱవెట్టుచున్నాడు.

“ఒకదినము వెనుక మఱియొకదినమునడచుచున్నది. కాని నీదర్శనము లభించుటలేదు. హృదయపాలకుడా ! ఇక వేచియుండజాల.”

రవీంద్రుడు గీతాంజలియందుమానవప్రాణి యనంతమయినదిగా వర్ణించియున్నాడు. మొదటిగీతమందే యీ యుత్తమతత్త్వము సూచింపబడినది.

“నీవు నన్ననంతునిగా జేసితివి. నాయందు నీకట్టి దయకలదు. దుర్బలమగు నీపాత్రములోని జలమును బారబోసి యెప్పటికప్పుడు తిరిగి నీటితో నింపుచుంటివి.”

మనుష్యుని జీవిత మాతనిమరణముతో నంత మొందదనియును, ఆత్మ శరీరము క్షీణింపగనే తిరిగి వేఱొక గృహము నిర్మించి కొనుననియు మన నమ్మిక. కావ్యములందు సాధారణముగా మానవజీవితము, అనగా, మనుష్యుని చర్యలును, ఆశయములును వర్ణింప బడుచున్నవే కాని యాతని చరిత్ర ముగిసి శరీరమదృశ్య మయిన వెనుక నాతనిజీవి కేమి వాటిల్లునో కవీశ్వరులు వర్ణింప యత్నింపరు. మృత్యువనగా నెవ్వరికయినను భయంకరమైనదియు దురూహ్యమైనదియు నగుసమస్య. ఎంత వేదాంతులయినను మృత్యువును తలపగనే భయకంపితులు కాకమానరు. ఆంగ్లవాఙ్మయమందు మానవజీవితములోని నవరసములును వర్ణింపబడినవి. కాని యంధకారమగు మృత్యుదేశముగూర్చి వర్ణించినవారుకాని దాని పేరు తలపనుత్సాహము జనించినవారు కాని కానరారు. ఆదిపురుషుని సృష్టినిగురించి యుత్తమగ్రంథమును రచించి, సూర్యమండలము, చంద్రమండలము, తారామండలము మొదలుగాగల లోకములతో గూడిన సర్వబ్రహ్మాండమును సయితము వర్ణింప గలిగిన మిల్టను మహాశయునకు మృత్యురహస్యము తెలియలేదు సరికదా భయముకలిగినది. స్వర్గలోకమందలి నందనోద్యానమునందు,

కల్పవృక్షమును కలివృక్షమును కలిసి జంటగానున్నవి. అనగా మృత్యువు జీవితమున కంత సమీపముగానుండును—మృత్యువనగా నేమో కాని, ఏమయినను సరే, మొత్తముమీద నేదో యొక భయంకరమైన శక్తి యని చెప్పుటకు సందేహములేదు.

ఆంగ్లదేశమందలి కవులలో నగ్రగణ్యుడై జగద్విఖ్యాతిగాంచిన నాటకకర్తయై మానవ జీవితపటములోని ప్రతియంశమును నైపుణ్యముతో చిత్రించి, భూమినుండి యాకసమువంకను నాకసమునుండి భూమివంకను జూచినంతనే సృష్టినంతను వశముచేసికొన గలిగిన యాంగ్లకవి సార్వభౌమునకు మృత్యువనగా నెవ్వరును బూర్తిగా తెలిసికొనని దేశమట. ఆదేశమునుండి యెప్పుడును ఒక్కబాటసారి యయినను దిరిగివచ్చి మన కాచిత్రములను వివరింపలేదట. ఈ నాటకకర్తయొక్క ముఖ్య గ్రంథమందు కథానాయకుడు పరమ ధర్మాభిలాషి.. అతడు లోకమందలి యధర్మమునుజూచి విసుగుజెంది, జీవించుటయా మానుటయా యని తనలో తాను చాలసేపుతర్కించుకొనుచుండెను. ప్రాణముబాసి ప్రాపంచక బాధలను దొలగింపవచ్చునని తీర్మానించెనుగాని ప్రాణము పోయిన వెనుక నేమిజరుగునో తెలియకపోవుటచే గలిగిన భయము మనో

నిశ్చలతను గదలించెనట. కడపటి యంకమందు విషప్రయోగమున మరణ మాసన్న మగుటచే విచారనిమగ్నుడయి చెంత నిలువబడిన మిత్రుని యొక్కయు, ధర్మమునకై స్వార్థత్యాగియయిన తన్ను జూచి యచ్చెరువొందు దిదృక్షులగు మానవకోటియొక్కయు సెలవు గైకొని తన జీవితార్థమును లోకమునకు బోధింపమని గోరుచు ప్రాణము పైకిపోవు సమయమున కనులుమూసి యతడు "ఇటుపైని యంధకారము" అని పలికెను. అనగా ధర్మనిరతుడగు నీయువకునికేకాక యాతని సృష్టికర్తయగు కవిపుంగవుని కాతరుణమున మానవజీవితానంతర మంధకారముగా దోచెనని చెప్పుట యతిశయోక్తి కాదు. కాని మృత్యువ్రను గురించి మన హైందవకవి చెప్పిన వాక్యములు వేరుపద్ధతిగానున్నవి. నాటకమందు ప్రథమాంకమందు బ్రారంభింపబడిన కార్యములు పంచమాంకమందు సఫలము లగును. అవి పూర్ణత్వమును బొందును. మృత్యు వటులనే జీవితమునకు గడపటి యంకము వంటిదట. అతని యుత్సాహ మీదిగువ వాక్యములవలన తేటపడును.

చావు బ్రతుకులు కవలపిల్లలు. నాకు జీవితమందుత్సాహ మున్నది. కావున మృత్యువు నందును నభిమానముకలదు. చంటిపిల్లవాడు పాలుత్రాగుసమయమున దల్లి కుడి స్తనమునుండి తప్పించి నపుడు బిగ్గరగా నేడ్చును. కాని యుత్తర క్షణమే ఎడమవైపు స్తనము నోటికి తగులగా నూరకుండును.

అనగా ప్రాణి యీ లోకమునుండి బలాత్కారముగా లాగబడినప్పుడు ధుఃఖించును. కాని వెంటనే రెండవలోకమును జూచి సఖ్యపడును. కాని మనుష్యుడు తాను లోకయాత్ర సల్పిన కొలదిని ప్రాపంచక మాలిన్యమెక్కువగును. రవీంద్రునికి దానెప్పుడు లోకద్వారము దాటెనో జ్ఞాపకములేదు కాని యొక్క మాటమాత్రము తెలియునట. వయస్సు ముదిరినకొలదిని దైవిక తేజమునకు దూరుడగును.

నాపేర బిలువబడు ప్రాణి యీ చీకటికొట్టులో దుఃఖించుచున్నది. నేనతిశ్రద్ధతో కోటగోడవలె నీగోడను కట్టుచున్నాను. ఈ గోడ వృద్ధియయి ఆకాశము వైపు పెరిగినకొలది, నల్లనిదాని నీడలో నా నిజరూప మానాటి కానాడు హరింపబడగా, నంతకంతకు నాకది యదృశ్యమగుచున్నది.

మనము పెరిగినకొలదిని యైహికబంధములు హెచ్చుచుండును. మనుజుడు మిక్కిలి శ్రమపడి యైశ్వర్యమును సంపాదించునేకాని తుదకు దన 'ఖజానాకొట్టులో' తానే ఖైదీగా పట్టుబడె ననుమాట గమనింపడు. ఈ యథార్థమునే, యొక తత్త్వజ్ఞుడు చిత్రముగా వర్ణించెను. మానవుడు స్వాతంత్ర్యముతో బుట్టును; కాని యినుప గొలుసులతో దన్నుదానే బంధించుకొనుట యాశ్చర్యము.

గీతాంజలి యాధునికయుగమందు రచింపబడిన భక్తిరసప్రధానములగు గ్రంథములలో నుత్తమమయినది. అదియొకమతగ్రంథమని చెప్పవచ్చును. దీనియందు సర్వజనసమ్మతమైన మతమే వర్ణింపబడినది. నిజమతాభిమాని హృదయనైర్మల్యము కరుణారసము దైవభక్తి కలవాడయి యుండును. నిజభక్తుడు తనలోపములను గ్రహించి మనోవాక్కర్మములందు నిర్మలతకు యత్నించుచుండును. భగవంతునియందు భారమువైచి సదా పరమపురుషుని నామసంకీర్తనము గావించుచుండును. నిజభక్తునివలె రవీంద్రుడు తన యైహికలోపములను రూపుమాపు మని సర్వవేళలయందును జగదీశ్వరుని ధ్యానించుచుండును.

తండ్రీ! నాఋణము లెన్నియో కలవు. నాలోపములు మిక్కుటముగా నున్నవి. నాలో నేను పడుచున్న లజ్జకు బరిమితిలేదు.

ప్రభూ, ఖండింపుము. ఖండింపుము. నాహృదయదౌర్బల్యమును ఖండింపుము. పేదలను విసర్జింపకుండగను, బలోన్మత్తులకు వంగి సలాములుచేయకుండగను మనోనిశ్చలతను బ్రసాదింపుము.

సాధారణముగా భక్తులు పాపభూయిష్ఠమగు నీ ప్రపంచమును జూచి యసహ్యపడి, తమకు గూడ పాపమంటునేమో యను భయముచే లోకమును వీడి, యడవులలో నివాసముచేసికొని జపించుచుందురు. కాని యట్టి యేకాంతపద్ధతి మనయాధునికకవివర్యునికి రుచింపదు. అతనికి మనము నిత్యమును జూచు ప్రకృతియంతయు బరమాత్ముని యాకారమైయున్నది.

ఆహా నేనెంత ధన్యుడను ప్రపంచమను నీ మహాతీర్థమునకు బరమేశ్వరుడు న న్నాహ్వానించెగదా!

ఐహిక పాపభీతిచే నరసమూహములకు దూరముగా నివసించు సన్న్యాసులను జూచిన రవీంద్రునికి మిక్కిలి నిరసన. వారు తీర్థపునాటి వినోదము చూచుటకు బోవుచ

విలువగల జరీబట్టలను ధరించిన పిల్లవాడు పడునవస్థలో నుందురు. అట్టి వేషధారియగు బాలుడు తనతోడి మిత్రులతో నాటలలో పాల్గొని యానందింపగలడా? వాని రాజదుస్తులు ప్రతిక్షణమందును వాని కాటంకము కలుగ జేయవా?

తల్లీ! మానవ ప్రపంచమందలి పవిత్రధూళి నిన్నంటకుండ జేసి, సామాన్య జనసమూహమను మహోత్సవమందు బాల్గొనుట కాటంకము గలిగించినయెడల వీనితో నెగ్గుటెట్లు? ధగధగ మెఱయుచున్న నీవిలువదుస్తులవలన నెంతమాత్రమును బ్రయోజనము లేదుసుమా!

ఏలయన, లోకమందు కడుబీదలను, లోకవర్జితులును ఎవ్వరుకలరో వారియందే యీశ్వరుని పాదములు మోపబడియున్నవి.

లోకమందు కడుబీదలును, లోకవర్జితులను ఎవ్వరు కలరో వారి వేషముతోనే యీశ్వరుడు సంచరించుచుండును.

లోకమందు కడుబీదలును లోకవర్జితులును ఎవ్వరు కలరో వారి సమూహములందే యీశ్వరు డెప్పుడును నివసించుచుండును.

ఓసన్న్యాసీ! నీ మంత్రములను జపమాలను గట్టిపెట్టుము. దేవాలయములో నొకమూల చీకటిలో నేకాంతముగా గూర్చుండి నీ ధూపదీపాదుల నర్పించుట తగదు.

పరమేశ్వరుని దర్శనముకావలెనన్న, నెంటనే ఆలయము విడచి, దినమంతయు కష్టపడి నెమ్మదిగా దనపొలమును దున్నుకొనుచుండు కృషీవలుని కడకు బొమ్ము. దినమంతయు నెండలో నిలచి రాళ్లు పగులగొట్టుచు బాటను సరిచేయుచుండు కూలివానిని సందర్శింపుము.

కాబట్టి యెంత నీచమయినను లోకమందలి ప్రతిప్రాణియు పరమాత్మ్మని ప్రతిబింబమైయున్నది. అనేకముతో నిండియున్న నీ జగన్నాటకమందు ఏకమగున దేది కలదో దాని స్పర్శాసౌఖ్యమును వీడకుమా. అను వాక్యము రవీంద్రుని కావ్యసారాంశమయియున్నది.

కాబట్టి రవీంద్రుని భావగీతములయందు ప్రేమయే మానవుని జీవితమునకు ముఖ్యాధారమయినదిగా బోధింపబడియున్నది అనేకత్వములో నుండి యేకత్వమును గ్రహింపవలయుననియే యా మహనీయుని సందేశము. గీతాంజలి యాంగ్లభాషలో రచింపబడిన యుత్తమమత గ్రంథమని సూచింపబడినది. అది మొదట బంగాళా భాషయందు రచింపబడియున్నను ఆంగ్లమునకు గూడ మార్చబడినది. నిజముగా నాంగ్లభాషలోనికి భాషాంతరము కానియెడల పాశ్చాత్య విమర్శకులకు నది తెలిసియుండదు. అది నోబిలు ప్రైజు సంపాదించియుండదు. బంగాళాభాషయందు రవీంద్రునిస్థాన మున్నతమైనదన్న మాట యటుండనిచ్చి యాంగ్లసారస్వతమునకు నీ హైందవ కవివర్యుడుచేసిన మహోత్కృష్టమైన యుపకారము గమనింపవలెను. రవీంద్రుని భావగీతములేకాక యతని వ్యాసములును లేఖలును కథలును నాటకములును నూతనాంగ్లసారస్వతమున కెంత వన్నె దెచ్చినవో చెప్పనలవికాదు. ముఖ్యముగా గీతాంజలివలన భక్తిరస ప్రధానమగు గ్రంథము పాశ్చాత్యభాషలలో గూడ హృదయ రంజకముగా రచింపవచ్చునని స్పష్టమయినది. ఆంగ్లకావ్యములలో గాఢమయిన భగవద్భక్తి వర్ణింపబడినట్టి యుత్తమ గ్రంథములు లేవనియే చెప్పవచ్చును. నాటకకర్తలకు చక్రవర్తియనదగు షేక్స్పియరు మానవ నాటకములోని చిత్రవిచిత్రములన్నింటిని అతిరమ్యముగా వర్ణించె నన్నమాట నిజము. గూఢమగు మానవ హృదయమును జొచ్చి రహస్యముల నన్నింటిని వెల్లడి చేసినమాట నిజము. మనుష్య జీవితములోని సుఖదుఃఖములను వివరముగా మనకు స్పష్టీకరించినమాట వాస్తవము. అతని నాటకమందు ధర్మాధర్మములకు గల సంగ్రామము జూపబడినమాట సత్యము. జీవిత మనుష్యసమస్య చర్చింపబడినదేకాని భగవత్సమస్య యంతగా గాన్పింపదు. నిరంతరము పరమేశ్వరుని ధ్యానించుచుండు ప్రహ్లాదుని వంటి భక్తుడు ఆంగ్ల సారస్వతమంతయు వెదకినను కానరాడు. అందుచేతనే రవీంద్రుని గీతము లాంగ్లమునకు నూతనోజ్జీవమును గల్పించినవి. అనగా గీతాంజలియందు బూర్వఖండముయొక్క జీవితతత్త్వము పాశ్చాత్యులకొఱకై పశ్చిమభాషలో నమర్చబడినదని చెప్పుటకు సందేహము లేదు.

రవీంద్రుని కావ్యములలో బాల్యమును వర్ణించిన గీతములు మిక్కిలి మధురములయినవి. అతని సారస్వతమందు బాలుడు ముఖ్యాధికారియై సంచరించుచుండును. పసిబాలుని మృదుశరీరమును చంద్రనంకబోలు ముద్దులొలుకు ముఖమును, వాని చిత్రపుటూహలును రమ్యపు చేష్టలును ఆనందదాయకములును భావగర్భితములు నయియున్నవి. ఆంగ్లభాషయందలి కావ్యములలో బాల్యవర్ణ

నము ఇటీవల వఱకును లేదనియే చెప్పవచ్చును. ఎక్కడనయినను ఉపమానముక్రింద బాలుని గురించి సూచన చేయబడవచ్చును. కాని బాలుడు కథానాయకుడయిన గ్రంథములు కానరావు. వర్డ్సువర్తు కాలమునాటివఱకును చిన్ని బాలుని జీవితార్థమును గ్రహించి బాల్యముయొక్క భూతభవిష్యత్తులను మానవజీవితమునకు బాల్యము బోధింపగల సందేశమును సరిగా నేయాంగ్ల కవివరుడును వర్ణించియుండలేదు. బాల్యమును మనోహరముగా వర్ణించిన యాంగ్లగ్రంథములలో రవీంద్రుని "చంద్రవంక" ముఖ్యమయినది. గీతాంజలియందు బాల్యతత్త్వము సూచింపబడినది. రవీంద్రుని చిన్నకథలయందు ముఖ్యముగా బాలుడే కథానాయకుడయి యున్నాడు.

రంవీద్రునికి లోకమంతటియందును నతిసౌందర్యము కలదియయి చూచినంతనే ప్రేమను స్ఫురింపజేయునది చంటిబిడ్డ. ఎవ్వరయినను చంటిపిల్లవాడు తనదుస్తులను శరీరమును మకిలచేసికొనుటచే నసహ్యముగానున్నాడని పలికిన పక్షమున రవీంద్రుని కత్యాగ్రహము రాగలదు. తన ముఖమును సిరాతో పూసికొనినాడని పూర్ణచంద్రుని జూచి యెవ్వరయిన నేవగించుకొందురా? బాలురకు బ్రకృతితో సయ్యాటములాడుట మిక్కిలి ప్రీతి. వా రెప్పుడును చెట్లు చేమలు, గట్లుకాలువలు కలచోటుల దిరుగనిచ్చినయెడల నానంద పరవశులయియుందురు. మనము నిత్యమును జూచుచున్న ప్రపంచమును మనుష్యులును వారికి నూతనమగు చిత్రాకారముగ గాన్పింతురు. చిన్నిపాపలకు మనవీథులలోనుండు దీపములకును నాకాశమునందు నక్షత్రములకును నెంతమాత్రమును భేదము కాన్పింపదు. 'చంద్రవంక'యందలి చిన్నబాలుడు తల్లితో దన ప్రగల్భముల జెప్పుచు "అమ్మా, ఎవ్వరికిని యెంతమాత్రమును దెలియని యేదేశముకలదో అక్కడకు నేపోవలెను" సప్తసముద్రములను బదమూడు మహానదులను దాటగలను. అని ప్రతిజ్ఞ చేసెను. ప్రాపంచకవ్యవహారమందు మనకు నియమములును నిబంధనలును గలవు కాని బాలునికి నేదేశమందు తర్కశాస్త్రము, లోకవ్యవహారికనిబంధనలను గాలిపటములవలె నెగరవేయునో, ఆదేశ ముత్సాహమును గలుగజేయునట. ప్రకృతికిని బాలురకును గల చెలిమి యెంతచిత్రముగానుండునో యీదిగువ చరిత్రను బట్టి స్పష్టమగును.

రాయచరణుడు తన ప్రభువు కుమారుడగు చంటిపిల్లవానిని సెలయేటి యొద్దకు దీసికొనివెళ్లెను. అతను వేఱుపనిమీద నుండగా నీపసిపాపడా సెలయేటిగానము విని యానంద పరవశుడయి దానిని సమీపించెను. ఎందుకన అల్లరి పిల్లలగు నదీకన్యలు తమ విచిత్రమగు పాటతో వానినిబిలిచి తమ నాట్యరంగమునకు గొంపోయిరట. చూచినంతనే మనల భయకంపితులజేసి తాకినంతనే ప్రాణమును హరింపగలుగు సముద్రతరంగములు బాలురకు నర్థములేని చిత్రమగు పాటలను బాడుచుండును. తల్లి తన చంటిబిడ్డనుయ్యెలలో బండుకొనబెట్టి యూగించునపు డల్లిబొల్లి పాటలను బాడుటలేదా.

రవీంద్రుని యభిప్రాయమున బాలుడనగా బ్రేమవాడు తన తల్లికానందము. ఆనందమేల? యామెకు బ్రాణము. ఆమెయొక్క హృదయ ప్రతిబింబము. ఈపసిబాలుని చరిత్రమెట్టిదో యతడెందు నిమిత్త మీలోకయాత్ర సల్పుచున్నాడో యీదిగువ వాక్యములు స్పష్టీకరించును.

ఈచంటిబిడ్డడు కుప్పలుగా బడియుండిన బంగారమును రాసులుగానుండిన ముత్యములునుగల ధనికుడయ్యు పేదబిచ్చగానివలె నీ మర్త్యలోకము దిగియున్నాడు. అతడు కారణములేకయే వచ్చెనా? కాదు. జగన్మాతయొక్క ప్రేమధనమును యాచించుటకుగదా యీముద్దులొలుకు చిన్నదిగంబరభిక్షుకుడు తాను కేవలము నసహాయుడయినట్లు నటించుట.

మాతాపుత్రులదయిన యీదిగువ సంభాషణము దిలకింపుడు:—

అమ్మా. నన్నెక్కడ గనుగొంటివి?

నాయనా, నీవు మొదటనుండియు నాహృదయమందు వాంఛగా దాగి యుంటివి. భూలోకమను తీవ్రనదీ ప్రవాహమున దేలిపోవుచున్న నీవు నాహృదయమడ్డురాగా జిక్కికొంటివి. అందఱివాడవగు నీవు నావాడవయితివి. నీవు నన్ను దాటిపోయెదవను భయముచే హృదయమున జేర్చి నొక్కి గట్టిగా బట్టుకొంటిని, ఆహా! అబల నగు నాకోమల హస్తముల నడుమ నమూల్య మగు లోకధనమును బంధింప గలిగినదియే యింద్రజాలము!

ఈవిధమున బాల్యవర్ణనము రవీంద్రుని కావ్యమందు భావగర్భితముగాను నసమానముగాను నున్నది.

అనేక స్థలములయందు మాతాపుత్రుల యనురాగము వర్ణింపబడినది కాని యిట్టి వర్ణన మతీతము. ప్రేమయే బాలుని సందేశము. దానిని బోధించుటయే యీకవివరుని ప్రథమోద్దేశము. ఒకప్పుడు తల్లి తనయాత్మ ప్రతిబింబమగు కుమారుని యద్భుతచేష్టలను జూచి యాశ్చర్యపడి తనివితీఱక "కన్నవాడా" లోకులందఱును నీముఖమును జూతురుగాక, చూచి లోకమందలి సర్వాంశముల యథార్థతత్త్వమును గ్రహింతురుగాక. నిన్ను బ్రేమింతురుగాక. ప్రేమించి తమతోతాము గాఢానురాగులయి మెలంగెదరుగాక, అని యానందపరవశయయి పలికినది. ఇదియే రవీంద్రుని సందేశము. ఇట్టి యథార్థమునే పూర్వమొక మహాపురుషుడు బోధింపయత్నించి యాప్రయత్నమందు బ్రాణత్యాగము చేసెను.

లోకయాత్ర సల్పుమహాజనులారా యొక చిన్నవార్త, గమనింపుడు. మీరందఱును బాలురవలెనుండుడు. వారిపద్ధతి నవలంబింపనియెడల మీకు స్వర్గలోకమందడుగిడుట కర్హత లేదు.

ఆంగ్లసారస్వతమందు బాల్యవర్ణనము నూతనపదతియయినను మన హైందవ సారస్వతమున బ్రాచీనము నాటినుండియు కావ్యగౌరవము నందినది. రామాయణ భారత భాగవతాది కాలములనాటినుండియు బాల్యవర్ణనము మనకు సాంప్రదాయమైనది. పుత్రులకొఱకు తల్లిదండ్రులు పరితపించుట, వారి నిమిత్తమై మహాతపము లొనరించుట, పుత్రులబడసిన వెంటనే సమస్తక్లేశములు నదృశ్యములయ్యెనని యుప్పొంగుట, ఒకవేళ పుత్రవియోగము కలిగినయెడల శోకాబ్ధిలో మునిగి యడుగంటుట మొదలగునవి మన హైందవ సారస్వతమునకు వింతగాదుకాని యాంగ్లసారస్వతమందు నూతనాంశములని చెప్పవచ్చును. శ్రీరాముని బాల్యచేష్టలును, లవకుశుల యద్భుతకృత్యములును, భరతుని విచిత్రపరాక్రమమును ధ్రువుని తపస్సును ప్రహ్లాదుని పరమభక్తియు మొదలగు నెన్నియోచరిత్రలు హైందవ కవిపుంగవుల మనముల నాకర్షించి నవీనకాలమందు సయితము గ్రంథకర్తలకు మార్గదర్శకములయి లక్షలకొలది హైందవులకు ముక్తిదాయకములుగా నున్నవి. వేయేల మన యుత్తమ మతగ్రంథమగు భాగవతమందు లోకపాలకుడు తాను పసిబాలుని యవతారము స్వీకరించినట్లున్నదికదా. సమస్త లోకములకు చక్రవర్తియగు శ్రీకృష్ణుని బాల్యక్రీడలు వర్ణించిన కవియే మన హిందూకవు లందఱికిని సార్వభౌముడని చెప్పవచ్చును. పరమేశ్వరుడు బాలుడగుటచే నాతని వింత క్రీడలను వైష్ణవభక్తులందఱును చదివి యానందించి, పరిపరివిధముల యత్నించుచుండిరి. శ్రీకృష్ణుడు పసిపిల్లలందఱివలెనే పాలు, మీగడ, వెన్న మొదలగువానియందు మిక్కిలి ప్రీతికలవాడట. చిన్నికృష్ణునికి వీనియందు గల యభిమానము మిక్కుటమగుటచే వీని భక్తులందరు నితనికి నవనీతచోరుడను బిరుదము నిచ్చిరట. క్షీరము మానవకోటికి ప్రాణము. నవనీతము క్షీరసారము. దాని మృదుత్వము వర్ణనాతీతము. సృష్టి యంతటిలోను మిగుల మెత్తనిది. మానవహృదయమును హరించిన శ్రీకృష్ణుడు పరమబాలుడగు నవనీతచోరుడేల కాడు?

రవీంద్రుడు నవీన శకమందలి కవిపుంగవులలో నగ్రగణ్యుడని మొదటనే సూచింపబడినది. భక్తిరసప్రధానమగు గ్రంథమును రచించి ధన్యత్వమును బొందిన పరమభాగవతోత్తముడు. ముక్తిని బొందుటకు బ్రేమయే ముఖ్యసోపానమని యాతని యభిప్రాయము. మనము చూచు పదార్థములన్నింటికంటెను మహత్తరమైన దేదికలదో దానిని మఱువవలదను సందేశమును ప్రతిగీతమందును బోధించుటయే యాతని ముఖ్యోద్దేశము. ఈకవి వాక్యముల నెవరికి రుచించినట్లు వారర్థము చెప్పవచ్చును గాని యాతని మాటల పరమార్థము సదాదీనినే సూచించును. ప్రపంచమందలి నానాదేశములందును మహాపురుషులే యున్నతాదర్శములకై పాటుపడుచు తమ యావచ్ఛక్తిని ధారవోయుచుండిరో యట్టి మహత్తరమైన యాదర్శములనే యితడు కావ్యరూపమున జనసమూహమునకు జూపుచున్నాడు. అందఱికంటె నితనికి యొక ఘనత కలదు.

ఇతడు పూర్వ ఖండమును బశ్చిమ ఖండమును సంఘటనము గావింప యత్నించు మహనీయులలో నుత్తముడు. పాశ్చాత్యుల సంఘతత్త్వము మనకును, మన జీవితసారము పాశ్చాత్యులకును బోధించి, యీరెండు శక్తులును సమావేశమయిన యెడల లోకమునకు మహోపకారము కలుగగలదని నమ్మిన మహాశయుడు. పశ్చిమశాస్త్రము హైందవ తత్త్వమును రెండు మహానదులను సాగరసంగమము గావించి విశ్వభారతియను బుణ్యక్షేత్రము నిర్మించిన పూజ్యుడు. తనదేశము పరదేశ మను

భేదములను బాటింపక సమదృష్టితో జూడగల్గిన విశాలహృదయుడు. ధనమదాంధులగు పాశ్చాత్యుల దుర్మార్గమును ఖండించునపుడు నయితము తనదేశమెట్టి సాంఘికదాస్యముచే బీడింపబడుచున్నదో మఱువక యాదాస్యమును బరిమార్పవలెనని దినదినమును ఘోషించు నిష్పక్షపాతబుద్ధిగల లోకైకహితుడు. ఎన్నటికైనను జ్ఞానమను నిర్మల జలపూరితమగు హిందూనది పూర్వాచారమను నెడారిలోజిక్కి దారితప్పి యదృశ్యము కాకుండ రక్షింపుమని సదా జగతీశ్వరుని బ్రార్థించు దేశభక్తుడు. మనుష్యులేమి, దేశములేమి, యాత్మను గోల్పోయిన వెనుక నైహికైశ్వర్యములన్నియు నిష్ప్రయోజనములని లోకమునకు జాటుచున్న హైందవయోగశాస్త్రబలముచే నేమి, ధనబలముచే నేమి, రాజ్యముబలముచే నేమి, యున్మత్తులయి కండ్లుగానక విఱ్ఱవీగుచుండు పశ్చిమగోళవాసులకు నిజతత్త్వమును బోధించి దైవికాదర్శములేని జీవనము నిరర్థకమని తమవార్తలకు దేశదేశములకు బంపుచు లోకోద్ధారకులయిన హిందుమహాపురుషులు ముగ్గురిలో నొకడు. శాస్త్రప్రపంచమందును, కావ్యప్రపంచమందును రాజకీయ ప్రపంచమందును దైవికాదర్శము నెలకొల్పి, ధర్మదేవతను బ్రతిష్ఠాపన చేయుటయే యీ హైందవ త్రయము లోకమునకు జేసిన మహాసేవయై యున్నది. సకలశాస్త్ర పారంగతుడయి ప్రకృతి రహస్యములనెల్ల గ్రహించి సృష్టికి శిరోభూషణమగు మానవునియందేకాక, మనము కాలిక్రింద నిర్లక్ష్యముతో నడుగద్రొక్కు పనికిరాని మొక్కయందు నయితము ప్రాణమున్నదనియు, దానికిని మనవలెనె సుఖదుఃఖములున్నవనియు బ్రత్యక్ష నిదర్శనములజూపి, యొక్క మహాశక్తియే సమస్త పదార్థములందును బ్రవహించుచున్నదని బోధించు శాస్త్రజ్ఞాని యొకడు. ఎల్లప్పుడును బరమాత్ముని నామసంకీర్తనము గావించుచు ప్రతి చిన్న పదార్థమందును, నోరెఱుగని పసిబాలునియందు నయితము పరమేశ్వరుని ప్రతిబింబమునే చూపి, యనేకముతో నిండియున్న యీ ప్రపంచమందు శాశ్వతమై లోకాతీతమగు నొక్కటి యగునేదికలదో దానిని దేశదేశములకు బోధించు భక్తిపరాయణుడగు కవిగాయకుడొకడు. ధర్మనిరతియందపరహరిశ్చంద్రుడయి,అహింసాతత్త్వమను తారకమంత్రపటిమను తన మనోవాక్కర్మములచే లోకమందు వెదజల్లుచు, వేణుగానముచే బదియార్వేల గోపికల మనముల నాకర్షించిన శ్రీకృష్ణునివలె మానవకోటి మనముల హరించి జగన్మోహనుడయి ధర్మసంస్థాపనము నిమిత్తము పరమ విరాగియై రాజిల్లు తేజస్వియొకడు. ఆధునికయుగమందు హైందవులగు మనము నైతికతత్పరులగు మన ప్రాచీనుల నిర్మలజీవితమునకు దూరులమై, శారీరమానస నైతికబలములు క్షీణించి పాశ్చాత్య మోహపాశమునఁజిక్కి యెంపమాపుల వెనువెంటదిరుగుచున్న కాలమున, తమ యాదర్శములచేతను, తమ వాక్యములచేతను, తమ చేష్టలచేతను తమదైవిక సందేశమును వ్యాప్తి జేసి లోకోద్ధరణమునకై సమకట్టిన జగదీశుడు, రవీంద్రుడు, కరుణాసాంద్రుడు అను లోకారాధ్యులగు త్రిమూర్తులను గన్న భారతమాత లోకమాత యనుటకు సందియమేమి?

అమృతాంజనము

వాయునొప్పులకు వజ్రాయుధము

పంచభాషచీటి చూచి కొనిన మోసము గలుగదు

చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 మాత్రమే అన్ని షాపులలోను దొరకును.

బొంబాయి అమృతాంజనండిపో మదరాసు

Sree Balasarasvati Andhra Bhasha Nilayamu, Chaman, Gouliguda, Hydrabad. (Deccan)

శ్రీ బాలసరస్వతీ ఆంధ్రభాషానిలయము, చామన్, గౌళిగుడ, హైదరాబాదు

Andhra Students 1923—24, Pachayappa's Hostel, Chetput, Madras



ఆంధ్రవిద్యార్థులు, 1923-24 పచ్చయప్ప హాస్టలు, చెన్నపురి

Congress Dispensary, Cocanada

కాంగ్రెసు వైద్యాలయము, కాకినాడ

Bombay National Medical College, Cocanada Congress


THE BOMBAY NATIONAL MEDICAL COLLEGE AMBULANCE CORPS

బొంబాయి జాతీయ వైద్యకళాశాల, కాకినాడ

Nagpur Satyagrahis of Ellore

నాగపురమునకు వెళ్లిన ఏలూరు సత్యాగ్రహులు

దేవాలయములు

వల్లూరి సూర్యనారాయణరావు గారు

౧

మనదేశములో దేవాలయము లేనిగ్రామమే లేదు. అట్టిగ్రామ మేదైన నున్నయెడల, అక్కడ మంచి తీర్థముకూడ తీసికొనగూడదని పెద్దలు చెప్పుదురు. సాధారణముగా ఈ దేవాలయములకు భూములమీదగాని ప్రజలవలనగాని వచ్చువరుంబడి అర్చకుని జీవనమునకును నిత్యనైవేద్య దీపారాధనలకే చాలదు. ఇప్పుడిప్పుడు కొన్ని జిల్లాలలో దేవాలయపుభూములు బాగుగా ఫలించుచుండుటచేత అనేకదేవాలయములకు సాలునకు వేయి మొదలు పదివేల రూపాయిలవఱకు ఆదాయము వచ్చుచున్నది. కాని, యిది యంతయు పూర్వకాలములో వలెనే, తామే అనుభవింపవలయు నని అర్చకులవాదన. ఇవి దేవునివిగాని అర్చకులసర్వీసు యీనాములు కావనియు అటులైనయెడల భోగమువాండ్రు, భజంత్రీలు, స్వస్తివాచకులు మొదలగు స్వామినౌఖర్లకు పట్టాలిచ్చినట్లే వీరికిని పట్టాల నిచ్చియుందు రనియు, దేవునినిత్యనైవేద్యధూపదీపారాధనఖర్చులలో అర్చకుని భూతాది ఖర్చులు చేరే యున్నవనియు నిటీవల హైకోర్టువారు తీర్మానించియున్నారు. అర్చకుడు లేనిదే దేవునికి అర్చనయే జరుగదుగనుక, నితనికి ప్రత్యేకించి సర్వీసుమాన్యములు ఎక్కడనోగాని వేఱుగా నీయబడియుండలేదు. కాబట్టి అర్చకుని కుటుంబమువారు స్వామివారి అయివజులోనుండియే జీవింపవలెను. కాని యీ అయివజు ఎంత వృద్ధియగుచున్నను, అంతయు తమ కుటుంబములకే వినియోగించి దేవాలయము దుస్థితిలో నుంచుటయు, ఉత్సవములు మొదలగునవి సరిగా జరిపింపకపోవుటయు తటస్థించుటచేత స్వామివారి యీనాములను అర్చకులనుండి లాగుకొని వారిభూతాదికి నెలజీతముల నిచ్చుటకు కోర్టువారు, నూతన ట్రస్టీలను ఏర్పఱచుచున్నారు. సి॥ ప్రొ॥ కోడ్డు సె. 92 క్రింద దేవాలయముల మేనేజిమెంటు విషయమై స్కీములు ఏర్పడుచున్నవి. ఇదిగాక యీ యర్చకులకుటుంబములు తామరతంపరగా పెరిగినపుడు స్వామివారి యీనాములను విభాగించుకొని, అంతయు తమ జీవనోపాధికే వినియోగించుకొనుటచేత, కోవెల మరమ్మతులు, యీనాముల మరమ్మతులు, ఉత్సవములు, మొదలగునవి నిలిచిపోవుచున్నవి గనుక నిట్లు పంచుకొనగూడ దనియు ఒకటి రెండు చిన్నకుటుంబములకు సరిపడునట్లుగానే జీతముల నేర్పాటుచేయవలసినదనియు కోర్టులు తీర్పుల నిచ్చుచున్నవి. తక్కినకుటుంబ మెంబర్లు ఇతర కోవెలలోగాని మరియొకచోటగాని ఉద్యోగములు సంపాదించుకొన వలసినదేగాని, స్వామివారి భూములమీద జలగలవలె అంటి యుండరాదు. అర్చకులు మంచిసంస్కారు లైనకొలది వీరికి జీతములు వృద్ధిచేయబడి, గొప్పకోవెలలకు తీసికొనబడుదురు.

తమ పూర్వులకంటె, నిప్పటివారికి దైవభక్తి కొఱవడుటవలననో, లేక, మనలోని నవనాగరికులకు రూపోపాసన రుచింపకపోవుటచేతనో లేక కొందఱు అర్చకుల సమర్థతాదుష్ప్రవర్తనలవలననో యీ దేవాలయములను, ప్రజలు త్రొక్కిచూడకున్నారు. ఇవి శిథిలములగునపుడు తూష్ణీంభావమును వహించుచున్నారు. ఉత్సవములు మొదలగువానికి విరాళముల నొసగకున్నారు. కాబట్టి కనీసము అర్చకునికి రు. ౨౧ లు నెలజీత మిచ్చి నిత్యనైవేద్య దీపారాధనలకు నెలకు రు ౧౫ లు ఏర్పఱచినయెడల దేవాలయముల మరమ్మతులకును ఉత్సవములకును సొమ్ము మిగులకపోదు. ఇట్టి దేవాలయములకు స్కీముల నేర్పాటు చేయించుకొన్నయెడల స్వామివారికి వచ్చు అయివజును, ఏయే కార్యములకు నెంతెంత ఉపయోగింపవచ్చునో ట్రస్టీద్వారా నిబంధనలను చేసెదరు. ఈ నిబంధనలను, అప్పటప్పటి సంగతిసందర్భములనుబట్టి ప్రజలు కోర్టువారిచేత మార్పించుకొనవచ్చును. ట్రస్టీని తీసివేయింపవచ్చును. లెక్కలను తనిఖీ చేసికొనవచ్చును. వానిని ప్రచురింపించవచ్చును. లెక్కకాపీలను బడయవచ్చును. ఇట్టి సౌకర్యములు కలుగజేసినను గ్రామస్థులు తమ దేవాలయపు వ్యవహారములను తామే చక్కగా జరిపించుకొన జాలనియెడల వీరు స్వహరి

పాలన కెట్లర్పవలు? సుమారు నూటయేబది రూపాయలు ఖర్చు పెట్టినయెడల శాశ్వతముగా ఒక స్కీము నేర్పాటు చేసికొనవచ్చును.

ఈ స్వల్పమొత్తమును గూడ ఖర్చు పెట్టజాలరనియు, జాగరూకతతో ట్రస్టీల నడతనుగుఱించి పైతనిఖీ చేయరనియు పౌరజీవనజ్ఞానము మన పల్లెటూరివారి కింకను పట్టువడలేదని ప్రతితాలూకాకును, జిల్లాకును కమిటీల నేర్పాటుచేయుటకు, మన మద్రాసుశాసననిర్మాణసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టినారు. దీనిలో మఱికొన్నిమార్పులు చేసి, చర్చకు శీఘ్రకాలములోనే తీసికొని వచ్చెదరు. ఈ బిల్లు ప్యాసయినయెడల మన స్కీములక్రింద నేర్పడిన ట్రస్టీలు, కోర్టులకు బదులు, ఈ కమిటీల కుత్తరవాదులై యుందురు. ఈ కమిటీలు కోర్టుల పైతనిఖీకి లోబడియుండవలెనుగాని కార్యనిర్వాహక శాఖకు లోబఱుచుట మంచిది కాదని నా యభిప్రాయము. కమిటీలకును, ట్రస్టీకిని, ప్రజలకును మధ్య నంకురించు తగవులు పిటీషనులమీద కోర్టులు పరిష్కరించినయెడల, వారితీర్పులు తృప్తిగనుండుటయు త్వరలో స్వల్పఖర్చుతో న్యాయమును పొందుటయు ఆయాగ్రామ ప్రజాభిప్రాయమును శీఘ్రముగ కనుగొనుచుండుటయు తటస్థించును. ట్రస్టీలమీద పైతనిఖీకి గ్రామకమిటీల నేర్పఱుచుటయే మంచిది. శాఖోపశాఖలతో గవర్నమెంటు డిపార్టుమెంటుగా మన దేవస్థానములను మార్చుటవలన నెంతమాత్రము లాభము లేక పోగా ప్రజాస్వపరిపాలనమునకు ఆటంకముకూడ కలుగఁజేయును. ప్రస్తుతస్థితిగతులలో వోట్లు ఎన్నికలకంటె గ్రామస్థులు కోర్టుల మూలముననే తమ కమిటీమెంబర్లను నామినేటుచేయించుకొనుట యుచితము.

పెదతిరుపతికివలెనే ద్వారకాతిరుమల సింహాచలము, కోటప్పకొండ, పొన్నూరు, శ్రీశైలము, అంతర్వేది, కోటిఫలి, ద్రాక్షారామము, ఆకిరిపల్లి, అన్నవరము మొదలగు ప్రసిద్ధ దేవాలయములకుకూడ స్కీముల నేర్పాటు చేయవలెను. విజయనగరము, పిఠాపురము, మైలవరము, నూజవీడు, బొబ్బిలి, వెంకటగిరి మొదలగు సంస్థానాధీశులు ట్రస్టీలుగా నున్న దేవాలయములకు కూడ స్కీముల నేర్పాటుచేయనియెడల వారేవిధముగ స్వామివారి అయివజును వెచ్చించుచున్నారో జనుల కెట్లు తెలియగలదు? పూర్వపుజమీందారు లిచ్చిన యీనాముల అయివజును భగవత్కైంకర్యపరులు ప్రతిదినము ఇచ్చు కానుకలను, వీ రెట్లు వినియోగించుచున్నారో ప్రజలకు తెలియవలసినదివిధి. ఈజమీందారులకు, తమ తాబేదారులగుండా కొన్ని దేవాలయములను స్వయముగా మేనేజి చేయుచున్నారు. వీరు తమ క్రింది యుద్యోగస్థులమీద నమ్మకముంతురు గాని ప్రజలకమిటీలమీద వీరికి విశ్వాసము తక్కువ. కాబట్టి, ఆయాచోట్ల ప్రజలు స్వల్పముగ ఖర్చుచేసి, యీగొప్పదేవాలయములకు కూడ త్వరలో స్కీముల నేర్పాటుచేసికొనవలెను. వీనినిబట్టి హైందవమతము విజ్ఞానము పెంపొందింపవచ్చును. పాశ్చాత్యదేవాలయములవలె మనవికూడ మంచిసంస్కారులచేత మేనేజి చేయబడుచు, ప్రజల ఐహికాముష్మికసుఖములకు తోడ్పడగలవు. సంగీతము, స్వస్తివాచకము, హరికథాకాలక్షేపములు, నాటకములు, వేదాంతబోధ, పురాణపఠనము, సంస్కృతపాఠశాలా స్థాపనము, మొదలగునవియెన్నియో మతసంబంధమైన కార్యములకు స్వామివారి అయివజును ఉపయోగింపవచ్చును. ఈ విషయములో ఉచితముగ కొందఱు న్యాయవాదులైనను ప్రజలకు తోడ్పడినయెడల నిజమైన జాతీయజీవనమునకు సహకారులగుట కెట్టి సందేహము లేదు. నానావిధమైన మన పూర్వపు శాస్త్రములు, కళలలోని విజ్ఞానమునకు ఆధునిక విషయములను జేర్చి పూర్వపు పరిభాషాపదములతో గ్రంథములను రచియింపించి నిజమైన జాతీయవిద్యను వ్యాపింపఁజేయవచ్చును. మన విదేశప్రభువులు వారి మతవ్యాపనకు మనసొమ్ము ఖర్చుచేయుచున్నారుగాని మనమతవ్యాపనకు ఒక్క దమ్మిడియైనను వారీయరు. కాబట్టి యీకాలములో, దేవాలయముల అయివజును, మనమతమునకును జాతీయవిద్యకును ఖర్చు పెట్టుకొనుట శాస్త్రసమ్మతము న్యాయమునై యున్నది. ప్రస్తుత బిల్లులో తగిన సవరణలు, మన ప్రతినిధులచేత చేయించి, దేవాదాయములను, శుంఠలగు అర్చకులచేతులలోనికి గాని, ప్రజాహితకరములైనను తక్కిన కార్యముల కుపయోగించుటకు కార్యనిర్వాహక శాఖవారి చేతులలోనికి గాని పోనీయక మన మతజాతీయ విద్యావ్యాపనకే ఖర్చు పఱునట్లు చేయుట మనవిధి.

దేవస్థానపు స్కీము

దావా దేవాలయమునకును దాని ఆస్తులకును ఒక్కరే ట్రస్టీగా నుండవలెను. చాతుర్వర్ణములలోచేరి మేజరై మనోదార్ఢ్యముగల యే మగవాడైనను ట్రస్టీగా నుండవచ్చును. అతను, దేవాలయమున్న గ్రామములోని కాపరస్తుడుగ గాని దానికి అయిదుమైళ్లలోపుగా నున్న యితర గ్రామనివాసిగ గాని యుండవచ్చును. నెలకు యేబది రూపాయీల అయివజు వచ్చేవాడుగ గాని లేక తనవంతుకు రెండువేల రూపాయీలకు తక్కువ కిమ్మతు కాని స్థిరాస్తి కలవాడుగ గాని యుండవలెను. ఆయన యిన్సాల్వెంటుగగాని నీతిబాహ్యమైన నేరమునకు శిక్షింప బడినవాడుగగాని యుండగూడదు.

2. పైనచెప్పిన యోగ్యతలుగల ట్రస్టీ తా నేర్పడిన తేదీ లగాయతు మూడు సంవత్సరములవరకు ఆపదవిలో నుండవచ్చును. ఆ గడువు కాలమైన తరువాత తిరిగి ఆయననే కోర్టువారు ఏర్పరుచుచుండవచ్చును.

3. ట్రస్టీ చనిపోయినపుడుగాని మరియే ఇతర కారణముల చేతగాని ట్రస్టీపదవి ఖాళీ అయినపుడు దేవాలయమం దభిమానము గలవా రెవరైనను పిటీషను పెట్టి కోర్టువారిచేత నూతనట్రస్టిని యేర్పరుచుకొనుచుండనలెను.

4. స్వామివారి చరస్థిరాస్తులన్నియు ట్రస్టీ కోర్టువారి సహాయముతో స్వాధీనముచేసికొని దేవునితరఫున మేనేజి చేయుచుండవలెను.

5. స్వామివారికి వచ్చు ఆదాయమును, వాటికొరకు చేయు వ్యయమును కనపరచు లెక్కలను యెల్లపుడు ట్రస్టీ సరిగా నుంచవలెను. కోర్టువారు కోరినపుడు వానిని హాజరు పెట్టుచుండవలెను. దేవాలయమం దభిమానముగలవా రెవరైనను తడవకు రెండేసిరూపాయీలు దాఖలుచేసి ట్రస్టీ యుంచిన లెక్కలను చూచుకొని కాపీలు తీసికొనవచ్చును. తనకు అప్లికేషనుతో ఆ సొమ్మును దాఖలుచేయగానే వారమురోజులలోగా ట్రస్టి లెక్కలను కనుపరచి కావలసిన కాపీల నీయవలెను.

6. సంవత్సరముల కొకసారి ట్రస్టీ, కోర్టువారి వలన నియమింపబడు ఒక ప్రత్యేక ఆడిటరుచేత, లెక్కలను తనిఖీ చేయించుకొనవలెను. ఆడిటరుకు స్వామివారి యెస్టేటునుండి యేబదిరూపాయీలకు మించకుండ ఫీజు నీయవచ్చును.

7. స్వామివారి అయివజులోనుండి అర్చకునిజీతమునకును నిత్యపూజావిధానమునకును, ఉత్సవములకును, గుడి మరమ్మతులు మొదలగువానికిని, అవసరమైనంత వరకు, సొమ్మున్నంతవరకు, ఖర్చు పెట్టుచుండవలెను.

8. నిత్యపూజయు, మామూలుగా జరుగు మాసోత్సవ సంవత్సరోత్సవములును పండుగలును, ట్రస్టీ యథావిధిగా జరిగించుచుండవలెను. ఆదాయమును బట్టి వానిని వృద్ధిపరచవచ్చును.

9. అర్చకుని జీతమునకును, నిత్యపూజా విధానమునకును, ఉత్సవములకును ఖర్చు పెట్టిన తరువాత దేవాలయము మరమ్మతులకును నూతన కట్టడములకును స్వామివారి అయివజులోనుండి వ్యయపరుచు చుండవలెను.

10. సంవత్సరాది పండుగదినమున గ్రామములో ముందుగా దండోరా వేసి స్వామివారి సన్నిధానమున గత సంవత్సరపు ఆదాయవ్యయముల స్టేటుమెంటును ట్రస్టీ బహిరంగముగా చదువవలెను. దానికాపీని 15 దినములవరకు దేవాలయములో కట్టుటయే గాక మరియొక కాపీని కోర్టువారికి పంపవలెను.

11. అర్చకుడు ట్రస్టీయొక్క అదుపాజ్ఞలలో నుండవలెను. ప్రస్తుతము అర్చకత్వము చేయుచున్నమనిషికి నెల 1-టికి కనీసము రు 15 లు నౌఖరీ చేసినందుకుగాను, జీతము ఏర్పాటు చేయబడును. అతని విద్యనుబట్టియు, నడతనుబట్టియు, దేవుని ఆదాయమునుబట్టియు, ఈ జీతమును వృద్ధిచేయవచ్చును.

12. దేవాలయమును, ప్రొద్దున 8 ఘంటలు మొదలు 12 ఘంటలవరకును సాయంత్రము 6 ఘంటలు మొదట 9 ఘంటలవరకును తెరచియుంచవలెను. పర్వదినములలోను మరి కొన్నిదినములలోను, ట్రస్టీ ఆజ్ఞప్రకారము ఎక్కువకాలము తెరవవచ్చును.

13. స్వామివారికోవెలనుగాని దాని ఆస్తులనుగాని ట్రస్టి తాకట్టుపెట్టకూడదు; విక్రయించకూడదు. స్వామివారిభూములను కోర్టువారియంగీకారము లేనిదే అయిదు సంవత్సరములకంటె నెక్కువ కాలమునకు కవుళ్లు నీయకూడదు. కోర్టువారి సాంక్షనులేనిదే ట్రస్టి యెప్పుడును అప్పులను చేయకూడదు.

14. సంవత్సరారంభముననే స్వామికి సుమారుగా రాతగిన ఆదాయమును కావలసిన ఖర్చులను తెలియజేయు పట్టీనిన్ని (బజెట్టు) నిత్యపూజకును ఉత్సవములకును చేయదలచిన ఖర్చులపట్టీనిన్నీ (దిట్టము)కోర్టులో దాఖలు చేసి, వారి సాంక్షను ముందుగా తీసికొనవలెను.

15. స్వామివారిభూములమీదను, ఇతరాస్తులమీదను రావలసిన శిస్తులు అద్దెలు వగైరాలు వసూలు చేసి ఆ మొత్తములోనుండి దేవస్థానపు పనులకు ట్రస్టి ఖర్చుచేయుచుండవలెను. నిత్యపూజకును ఉత్సవములకును వస్తురూపముగగాని లెక్కరూపముగగాని అర్చకునకు కోర్టువారు సాంక్షనుచేసిన దిట్టముప్రకారము ట్రస్టి యీయవచ్చును. అవసరమని తోచినపుడు ట్రస్టి ఒక గుమాస్తాను బంట్రోతును పెట్టుకొనవచ్చును.

16. దేవాలయమునకు ప్రస్తుతము మిక్కిలి అవసరమైన మరమ్మతులను, ట్రస్టి కొంతకాలము ఉత్సవములను ఆపివేసి యైనను తక్షణము మొదలుపెట్టి చేయించవలెను.

17. ఎప్పుడుగాని ట్రస్టి తనచేతిలో రెండువందల రూపాయిలకంటె హెచ్చుమొత్తమును నిలవయుంచుకొనకూడదు. కోర్టువారిచేత అంగీకరింపబడిన బ్యాంకులో మిగిలిన మొత్తమును యెప్పటికప్పుడు వడ్డీకి డిపాజిట్టు చేయుచుండవలెను. కోర్టువారి సాంక్షను తీసికొని స్థిరాస్తిని కొనుచుండవచ్చును.

18. దేవాలయమునందభిమానము గలవారెవరైనను తగిన కారణములను కనుపరచి కోర్టులో పిటీషనుపెట్టి, ట్రస్టీని తొలగించవచ్చును.

19. ఈస్కీములో అవసరమని తోచినపుడెల్లను, దేవాలయమందభిమానముగల వారెల్లరు, మార్పులను కోర్టువారిచేత చేయించుకొనవచ్చును. ఈదావాలో చేయబడినడిక్రిని ట్రస్టీయే కాక వారిలో నెవరైనను అమలు జరిగించుకొనవచ్చును. ఈ స్కీముకు సంబంధించిన పిటీషను లన్నియు, ఈడిక్రి అమలులో పెట్టినట్లెంచబడును.

20 పైనవ్రాసిన నిబంధనలలో "కోర్టు"అనుశబ్దము యీడిక్రిని ప్యాసుచేసిన కోర్టునకును, యీకోర్టును తీసివేసినయెడల, యీదేవాలయముమీద జూరిసుడిక్షను గల మరియొక కోర్టుకును కూడ, అన్వయించును.

అశ్రుపాతము

జంధ్యాల వేంకటశివకవులు

అగ్నివర్షంబు గురియు సూ◆ర్యకిరణముల
భువన మెల్లను భస్మమై ◆ పోవునపుడు
కరుణచే నిలువెల్లను ◆ గరఁగి నీవు
జలదరూపంబుఁ దాల్చి వ◆ర్షంబు కురిసి
పృథ్వికంతకు జీవనం ◆ బిచ్చుచుందు
వటుల నాహృదయంబు ని◆రంతరోగ్ర
తాపమున భస్మముం జెందు ◆ తఱి నెఱింగి
కనుల నిరతాశ్రుధారను ◆ గలుగఁజేసి
చల్లపఱచెదు మామక◆స్వాంత మీవు
పరమలఘుతరోద్వేగ వై◆వశ్య మంది
సురతరశరీరధారి కుం◆జరవరమ్ము
క్షుబ్ధతఁ జెందుచుండుటఁ ◆ జూచి నీవు
గండముల మదజలమును ◆ గార్పఁజేసె
దంత నయ్యది మరల స్వా◆స్థ్యమ్ము నొందు,
అటుల నామనమున శాంత ◆ మడఁదు ప్రకుపి
తాంబుధిఁ బడు నావవి◆ధంబు నాదు
దశయుఁ గడుశోచనీయమై ◆ తనరుచుండ
నశ్రుపాతంబుఁ గూర్చెద ◆ నంత నేన
నంతశాంతిసామ్రాజ్యమ్ము ◆ నధిగమింతు.

—పూదేనెనుండి.

గీర్వాణభాషాప్రచారము

మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు

శ్లో. యాదేవీ సకలప్రపంచకలనా వ్యాపారధీరా పురో,న్నిద్రాక్షీంద్రియలోకనేన సకలం దృష్ట్వాప్య నిద్రామగాత్
సాగీర్వాణ సరస్వతీ భగవతీ ప్రాప్య ప్రచోదం నిరా, యాసాక్షీణకటాక్ష మద్య పునరప్యాలోకయ త్వాదరం.

పండితమ్మన్యమాన్యులారా !

ప్రపంచమ్మున నానాదేశమ్ముల ననేకప్రకారమ్ముల విస్తరిల్లియున్న భారతీపురంధ్రీమణికి నాదినుండి నేటివరకును నవిచ్ఛిన్నంబగు ప్రచారవిచారము కొదువలేక జరుగుచున్నయది. యేయే దేశమ్ముల నేయే భాష యాదరణీయమైయున్నదో అద్దియె విశాలంబుగ విస్తరిల్లి నానాముఖంబుల నద్వితీయమై విరాజిల్లుచున్నయది. ఏదేశంబులనేని నాదరణీయమగు దేశీయవిద్య నిరంకుశంబుగఁ బ్రభుత్వ మొనరించినను గీర్వాణభారతీసతి మాత్రము పూజ్యమానయై సర్వత్ర నివాస మేర్పఱచుకొని సుస్థిరయై నిరాకులయై నిరంకుశయై యనవద్యయై నానాగుణమణిఖచితసింహాసనారూఢయై దివ్యదృష్టుల నెల్లెడలం బ్రసరింపఁజేయుచుఁ దన సామ్రాజ్యపాలనాపద్ధతుల నప్రమత్తయై యున్నదనుమాట నిరుత్తరము. ఇట్లు తాను వాఙ్మయసామ్రాజ్యపట్టభద్రయై తనకృపాకటాక్షనిక్షేపంబున కనేకులఁ బాత్రులుగాఁ జేసి తదీయవాచాసుధామధురధారాసారంబున నిత్యాభిషిక్తయగుచు జేగీయమానయై నిత్యప్రబోధంబున మేలుకాంచియుండెను. ఆయమ కంఠీరాయము లంపరింపకుండ భాషోద్ధారణచణులగు భూరమణులు తమసర్వస్వమును భారతీసతీతిలకమున కర్పించి యేలోటును గాంచకుండ దండధరులపగిది నిండుకొల్వున పండితగంటిమి నుండఁ జేసిరి. పండితమండలము నఖండపాండితీభూషాలంకృతముం జేసి శుండాలమండలంబుల నూఁగించిరి; గీర్వాణవాణీసతికిఁ దనవైభవముఁ గ్రీఁగంట నొక్కింత నిక్కినిక్కి చూడఁ జిరునవ్వుదయించెను; ఆనంద మంకురించెను; గర్వము చిగురొత్తెను. మేను పులకరించెను; ముఖరాగ మతిశయిల్లెను. ఆనందబాష్పములు ప్రవహింపసాగెను. చిట్టచివరకు నొక్కచో నుండఁజాలక దిక్కుల కెగయ నాట్య మాడసాగెను. పాప మాయమ్మకేమియుఁ దెలియదు కాఁబోలు; మీఁగాళ్లమీఁది చూపు చూచుకొనుచు ముందుచూపు గానక తనవైభవమునఁ గాసంతయైన లోటుమాట నోటరాదని తలంపసాగెను. దేశభాషాయోషలయుఁ దనకు మాతయగు నాయమకుఁ దనదేశంబున నమందంబున విందొనరించుచుఁ దన పుట్టుకకగు ఋణమును దీర్చికొన మెల్లమెల్లన నుద్యమించుచుండి తల్లివైభవమునకుఁ దోడ్పడి ప్రోత్సహించుచుండెను. ఇట్లు తా నమందానందసమేతయై పండితమండలీ మండితయై నిండుపేరోలగంబునఁ జిరకాలము నిరాయాసంబునఁ బ్రొద్దుపుచ్చుచుండెను. యుగములు గతించినవి. లక్షలు, వేలు, నూర్లు, వత్సరములు వెనుకఁబడినవి. తన కించుకంతయు నకించనత్వము పొడగట్టినది కాదు. పదుల సంఖ్యలోనికి వచ్చెను. రానురా నీకాలమాయమపాలిటికి అంతకంత కాసన్నభూగామియగు కింకరుఁడయ్యె. అయ్యో. యెంతలో నెంతవైపరీత్య మదయించెనో గదా! పాపము!

> "కస్యాత్యంతం సుఖ ముపనతం దుఃఖ మేకాంతతో వా।
> నీచై ర్గచ్ఛ త్యుపరిచ దశా చక్రనేమిక్రమేణ"

అనినట్లు దేవతాజనంబునకుఁ గూడ దశాపరివర్తనము తప్పదయ్యె; రానురాను వార్ధక్యము ముదిరెను. సంచారము నిలువఁజొచ్చెను. వణఁకు పుట్టెను. తనకుమారికలు తనయట్ల మినుచూపు పచరింపఁ జొచ్చిరి. ఆలంబన మొసంగువారు కనుచూపుమేరకుఁ గానరారైరి. ఎందునుం బోవఁజాలక మూలనఁ గూర్చుండు కాల మావిర్భవించె. ఇట్లు దైవవిధి యెంతతప్పుత్రోవ నడచినను, "స్వభోగ మాప్నోతి నభోగభాగ్జనః" అనినట్లు భాగ్యోదయయగుటఁ దనకిట్టికాలమునఁ బ్రాచీనపండితమండలి యండయయ్యె. ఇఁక ముందుమార్గము విచారములో నుండెను. చింత లతిశయిల్లెను. తన్నాదరించుటకు భూపాలు రొడంబడకున్నను పాపము కొందఱు పేదసాదలు మాత్రము తమ్ము విడనాడలేదు. ఘనవంతు లావంకకుఁ దలఁద్రిప్పరైరి. ముద్రణాలయంబులు దేశీయభాషాపరవశంబులై ముద్రించిన బీరువ లలంకరించనా యని తన్నెత్తిపొడవసాగెను. శ్లోకములు కప్పుకొననా యని ఇంగ్లీషుబాలు రెగతాళి నేయసాగిరి. వారిని జూచి మనశ్రోత్రియ కుమారులును గనుసైగఁ జేయ మొదలిడిరి. పాప మాయమకు నేఁడు నేఁడు బహిస్సంచార ముడిగిపోయినది. శ్రోత్రియగృహస్థులు తమకుమారుల నేమనఁజాలక పెదవు లవరించుచుండిరి. ఆవాగ్దేవికి దిగ్విజయయాత్రకుఁ బయలు వెడలినప్పుడీయాంధ్రదేశమునకు వారశూలతగిలెనా యని నేటికిఁ జింతగల్గె "అత్యుచ్ఛ్రియః పతనహేతుః", అని తాను దన్నుంగానని వారలఁ, గన్నుగీటుచునే యుండెను. మనయాంధ్రసోదరులు "దూరపుకొండలు నును" పనినట్లు విదేశభాషాసేవకు శక్తియున్నవఱకుఁ జరుగిడసాగిరి. సారము గనుఁగొనిరి. కడకుఁ గ్రొత్తయొకవింత యన్నట్లు కన్యాదాతలు సయితమపూర్వరీతిఁ దమకూఁతునకు నింగ్లీషునం దక్షరకుక్షియయిన వాఁడు కావలెనని వెదుక నిశ్చయించిరి. ప్రాత యొకరోఁత యనియు వినఁగలిగితిమి. పులిని జూచి నక్క వాతఁబెట్టుకొనినట్లు లశేష

జనంబునకును గతానుగతికత్వమే యలవడెను. కొంతకాలమున కేమయ్యెను? ఇంగ్లీషునందక్షరకుక్షి చాలునన్నందులకు స్కూల్ ఫైనల్ ప్యాసువరకు సాంత్వ పెట్టిరి. అదిమాని బి. ఏ. యని నేర్చిరి. అది యంతరించి, ఎల్. టి., వారికిఁ దోపట్టెను. అదిమఱచి ఐ. సి. యస్. దాపుఁజేరిరి. కట్టకడ కందుత్తీర్ణులయినను బనిలోఁ జేరినవాఁడే కావలెననిరి. నేఁడునేఁడు మనవారికి ''స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః' అను గీతావాక్యము స్మృతిపథము నలంకరించెను. ఆర్యోక్తి సత్యమ్మనివారు లోలోన లెక్కిడుకొనుచుండిరి; ''ఇతోభ్రష్టస్తతోభ్రష్టః'' అనినట్లయినందున స్వధర్మాశ్రయంబునకుఁ గ్రాపుల వంకఁజూచి కంటఁ దడిపెట్టలేకుండిరి. ఈనాఁటికిని తన్నాశ్రయించిన ప్రాచీనఛ్ఛాందసపుత్రులెక్కడనో యొక్కప్రక్క రిక్కరిక్కలాడ నెప్పుడో యొక్కప్పుడాది భారతి కనుఱెప్పలు పులపాడుచునే యుండెను. కాని యింతవఱకును మనవారు పూర్వమత్సరమున నాదెసకుఁ గనుచూడ్కి నిగుడ్చరైరి. విద్యార్థిసోదరు లనుభవజ్ఞులై యుంట విరక్తులై యుండం జూచి తల్లిదండ్రు లర్థము ప్రాణము పోఁగొట్టుకొని యయ్యో యని చింతిలుచున్నను నివాపోదకమందు మాత్రము దృఢాశయులై యుండిరి. రానురా నీరీతి నచిరకాలముననే యవతారభేదము గన్పట్టెను. ఇఁక మన యాంధ్రవాణీసేవకులు చిటికెలపందిరి వైచుచు గోడలేని చిత్తరువు వ్రాయ నుత్సుకులైరి. చిన్నప్పుడు బడిలోఁ జదివిన రెండక్షరములకు రెండువాఙ్మయపత్రంబులం ద్రిప్పి యొకటిన్నర చరిత్రగ్రంథముల వ్రేలుపెట్టి పత్రికలనుండు ప్రచురణంబులఁ జూచి తాము గూడ నొకగ్రంథము వ్రాసి ప్రచురణము చేయవలయునని గ్రంథమువ్రాయ సమకట్టిరి. గీర్వాణశబ్దమమరమందున్నదని వినికిడి. రచనయందుశబ్దమే త్రోవ నడుచుచున్నదో తెలియదు. గణములు ప్రమథగణములు. యతులు కాషాయదండధరులు. ఎట్లో పూర్తిచేసిన నదెట్టిగ్రంథమోయనిన ''సంక్షిప్తసంగ్రహలఘుగుప్తకలి వినోదసారమంజరి'' యని బయలువెడలును. కవికులతిలకు లెవరో కలివినోదమను గ్రంథము వ్రాయుట; అందుఁ దమపాండిత్య మిఱికించి. తకమిక చేసి సంక్షేపించి సంక్షిప్తకలి వినోదమని. యొకఁడు; దానిని సంగ్రహించి సంగ్రహకలి వినోదమని మఱియొకఁడు; లఘూకరించి, గుప్తార్థ బోధమని. ఇన్నిఁటికిని సారమని, అందులో మంజరియని. ఆంధ్రమని అభినవమని, వేఱువేఱు నామంబుల నెట్టకేలకు "సంక్షిప్తసంగ్రహ లఘు గుప్తకలి వినోదసారమంజరి" యని ముగింతురు. తరువాత కొందఱు తమనామముల నిరికించుచుందురు. అట్లున్నను టెక్స్టుబుక్కులు చేయవలయునను వారి ప్రయాసమునకు రైల్ పోస్టల్ డిపార్టుమెంటువారియాదాయమె తార్కాణము. చేసినదంత యెట్టిపులగమో తెలియరాదు. చేయునది భాషాసేవ. పోనిండు 'ఎవరికివారే యమునాతీరే' యనుకొందమన్న మనసంక్షిప్తకవులు తమకర్థముగాకున్నఁ బండితసార్వభౌముల నిందఁ జేయమొదలిడిరి. రచనలు కటువులు. పదములు గొంట్లు. అర్థము గాంభీర్యము. తలపగులఁగొట్టుకొనినం దెలియరాదు. భావము నిగూఢము. అని పలుపలు తెఱంగుల వ్రేలుపెట్టి చూపుచుందురు. పిండికొలఁది రొట్టెయను పశ్చాద్బుద్ధి యామేధాప్రపంచమునఁ దోఁపట్టదయ్యె. గీర్వాణభాషాసేవకులం జూచి తమపాండితీగరిమచే ''ముక్కుక దేవుఁడు వరమీయుచుండ నేలాప్రయాస''మని పళ్ళనవ్వులు నవ్వయత్నించుచుండిరి; కాని తమ కలివినోదము కలివినోదమని యెన్నరుగదా! తాఁజెడ్డకోఁతి వనమెల్లఁ జెఱచెనన్నట్లు తమశక్తినిఁ బ్రకటించుచుండిరి. గాని గీర్వాణసరస్వతీ ప్రసంగము నెత్తరైరి. ఎంతవింతయో గదా! ఈరీతి నంతకంతకు క్షీణదశ నొందుచున్న గీర్వాణభాష నుద్ధరించుటకు నొక్కరైనను దల నిక్కబెట్టరైరి. మనకు సంస్కృతభాష యెంత యుపయోగమో తెలియకుండిరి. రహస్యము లెందున్నవి? ఎటనుండి వచ్చెను? ఇతిహాసము లెక్కడ? చరిత్రాంశము లెందు? భగవత్సాయుజ్యమునకుఁ ద్రోవఁ జూపునదేది? కొంచెము వెనుక దృష్టినుంపుదము. ముద్రణాలయంబులు రాకమున్న నీవిద్యాధనమును మనపూర్వు లేరీతి గుప్తపఱచి యంకురము చెడకుండ మనకు కటాక్షించిరో యదియే యావిద్యయందున్న గౌరవమును సూచింపుచున్నయది గదా? క్రమముగ ముద్రితములు గూడ నయ్యెను. బ్రదికియున్నకాలమున నాదివాగ్దేవి నలుగురిలో మేటియగుట నాయమకే గౌరవమొసంగి ముద్రణంబునఁ బుటలలంకరింపఁ జేసిరి. నేఁటి కెందులకుఁ గొఱగాకుండ నాయమ నేదో పదిలో పదునొకండవదిగా నెన్నుకొని యత్యనాదరము చూపుటకు నాభాషాసేవకులు లేకుండుటయే కారణమగుచున్నయది. పాప మాదేవి వెఱ్ఱికాలమునాఁటిది. ఈచిత్రకాలపుఁ జిత్రముల నెఱుంగదు గదా! దళసరికాగితములపై నాసగొనెనా? కిత్తానారబైండు కావలెననెనా! ఫుల్ కాలికో కోరెనా? వెఱ్ఱితల్లి పుట్టినట్లున్నఁ జాలుననుకొనెను; ఈదేశంబే యాయమ కచ్చుఁబాటు గాకుండెనుగాని వంగదేశంబునఁ దానును సాటివారిలో మేటియై దేశభాషాయోషకు హెచ్చరికగనే యుండెను. తానును గాలఁపుఁ జిత్రముల నొక్కరికన్న మిక్కుటముగనే చక్కఁజేయుచున్నది. తానే యాదేశంబున సామ్రాజ్యదీక్షవహింప వంగభాషాయోషపై దాడివెడలుచున్నది. అచిరకాలంబుననే కృతకృత్య కాఁగలదు. కూపకూర్మన్యాయమున మనవా రించుక యాలోచించరుగాని, ఆదేశమున గీర్వాణభారతీవిజయము నాలకింపుఁడు. ఏమి గ్రంథములో? ఏమివ్యాఖ్యానములో! ఏమిరచనలో! ఏమిపరీక్షలో! సర్వము కరతలామలకములు. పురోభివృద్ధికరములు. ఇఁక మనవారి వ్యాఖ్యానములో విచారింతము. తార్కికుఁడో, వైయాకరణియో, మీమాంసకుఁడో, వ్రాయఁబూనుదురు. అందుఁ దమపాండిత్యము తమతమవిద్యలయందుఁ జటపట లాడింతురు. వారికిఁ దెలియదు. చదువువారికంతకుఁ దెలియదు. చెప్పువారికి మొదలే తెలియదు. వ్యాఖ్యానము చేయుగ్రంథమెందుం గూర్చియో? విద్యార్థులకా గ్రంథంబున నేది ప్రయోజనమో, ఎంతకావలయునో, ఎట్లువ్రాయవలయునో వారివాగ్ధోరణిలోఁ గానరాదయ్యె. నాటకములలో వ్యాకరణపటిమ. తర్కపాండితీప్రకర్షత. మీమాంసవాదములు. అసలు నాటకమునందలి రహస్యప్రసంగములు బయలుపడుటసున్న. తర్కవ్యాకరణ మీమాంస ప్రసంగము నాటకములలో నెంత ప్రాచుర్యముగా వచ్చునో తెలియనగును. ఇటు మనవారు మొదటినుండియు దిగ్బంధన మొన

రించుచునే యుండిరి. పాఠకుల కుత్సాహముదయించు మార్గములుడిగినవి. ఈపాపకాలమునందుఁ దలంచువారలే లేరు. నూటికొక్కఁడున్న స్వాంతకృషి కవకాశము గానరాదు. ఇట్లంతకంతకు నశింపఁజొచ్చె. మఱియు మనవారి కెప్పుడుజూచినను జిగీషయె పాండిత్యమునకు ఫలమని తలఁపుగలిగెను. తన్ను మించువారుండరాదను శపథము. తనకుఁ దోఁచిన రహస్యములు ప్రచురించిన సర్వుల కవి తెలియునేమో యను నొకభయము. తానవి చెప్పిన నొరుఁడు నేర్చుకొనిపోవునేమో యను నొకశంక. ఈరీతిఁ బూర్వమునుండియు గీర్వాణవిద్యాపాఠకుల రహస్యచర్యలు నేఁటివరకును. "అవశ్యం పిత్రాచార" మని పండితులును వదలఁదలఁపక నింతవరకుఁ దెచ్చిరి. సర్వము సంపూర్ణము కావచ్చినది. ఎట్టి జిగీష కనిపెట్టిరోగాని శబ్దములు చదువు బాలుని రామశబ్దమునకు షష్ఠీవిభక్తి "రామేషాం" అనియూ సర్వశబ్దమునకు "సర్వాణా" మనియా యని ప్రశ్నలు, ఏమి ప్రశ్నలో! బాలునిచెడఁగొట్టుట తప్ప వేఱుఫలము గానరాదు. మేఘసందేశము చదువుకుఱ్ఱని 'ఆషాఢస్య ప్రథమదివసే.' యనుస్థలమునఁ బూర్వపక్షముచేసి యాతనికిఁ దెలియకుండఁ జేయుటయెగాక పిమ్మటఁ గాళ్లపైఁ బడినను నాతనికిఁ జెప్పకుండుటయు పిమ్మట నాతఁ డందేముండెనో మనగురువు చెప్పలేదని యామొనటివాని చేరుటయు, అచ్చట వాని పాండిత్యము పల్లవగ్రాహిపాండిత్యమైయుంటయు విద్యార్థి రెండర్థముల జెడిపోవుటయు సిద్ధించుచున్నది. ఇట్లనేక ప్రకారములఁ దిమ్మని బ్రహ్మని, బ్రహ్మని దిమ్మనిజేసి మూలచ్ఛేదపాండిత్యులగుటయుఁ గనుచున్నారము. ఇంత యసూయ మఱొకవిద్యయం దున్నట్లుతోపదు. హూణవిద్యార్థులలైకమత్యము. పండితుల భాషాసేవాప్రచారము చూచిన నసూయ కాదరువున్నదేమో విచారింపుఁడు. వృద్ధికి వచ్చువారి మార్గమది; మనవారి మూలచ్ఛేదకమార్గ మిది. ఇంతమాత్రమయిన గతశేషులగు పండితులున్నంతవరకే. ఆపైన ఆకాశమే. ఇన్ని కారణములచేతను, మఱికొన్ని యితరకారణములచేతను, సంస్కృతమంతరించుటకు మూలమయినది. జ్ఞానార్కునకు రాహుకాలము డగ్గరించినది. అజ్ఞానతమఃపటలము లావరింపఁ దొంగిచూపులు చూచుచున్నవి. ఇట్టికాలమునఁ గర్తవ్యాంశమాలోచించి జగంబున కీకీడు విడిదీసి పురశ్శ్రేయోభివృద్ధికిఁ దోడుపడవలసిన భారము. పండిత సమాజముపై నొరగుచున్నది. నిన్న నేఁడు మన కట్టెదుటఁ బుట్టిన హిందీభాషా కుమారి యెంతలోపల గణ్యతకెక్కెనో లెక్కిడుదము. తప్పటడుగులు వేయుకాలముననే దేశమునంతయుఁ ద్రిప్పివేసి పెక్కండ్ర సేవకులఁ దన ప్రక్కకుం ద్రిప్పికొనినది. సభలకెక్కినది. దేశీయమహాసభ నలంకరించినది. విజయశంఖధ్వాన మొనరించుచున్నది. తనసేవకులకు స్వర్ణపతకంబుల దిగవేయుచున్నది. అనేకుల నుపన్యాసకులఁ జేసినది. ఏండ్లకుఁ జిన్నదియైనను మహాత్మునియాశీఃపాత్రమయినది. ఇఁక నాయమదీర్ఘాయువునకు గండము లుండఁబోవు. ఈచిన్ని బాలకింతలోపల నింతయైశ్వర్య మబ్బుటకు మహాత్ముని యసూయావిరహితంబగు శాంతోద్యమంబే కారణంబు; మహాత్ముని మనోనైర్మల్య మీహిందీకుమారి ప్రచారమున మనకుహా ప్రపంచమునఁ దోఁపట్టకమానదు. మనపండితమండలి కంతటి యౌదార్యమున్న గీర్వాణవాణీతిలక మింతటిదురవస్థపాలుగాక తానెంత విజృంభించియుండునో యెన్నిసభల కెక్కునో యెండఱు నుపన్యాసకులఁ జేయునో! అట్టిభాగ్యము మనయాంధ్రజననికి బొత్తిగఁ గానరాదయ్యె. మనవారల యసూయ యెట్టిదో విచారింతము. అనేకులు జిగీషాపరతంత్రులై దేశాంతరములఁ బడరాని పాట్లుపడి యొక్కయక్షరము నేర్చుకొని తమకుఁ బ్రతి మఱియొకఁ డుండరాదని తమపాండిత్యప్రకర్ష చూపించి తమ్మెదుర్కొనిన పండితు నోడించి తామగ్రగణ్యులైయుండఁ దలంతురే గాని కడకేమిగానున్నది గానరైరి. ఎట్టకేలకు-మూగియో సంగియో నెట్టియో యగుట. లేకున్నఁ బ్రాణంబుల విడనాడుట. ఏలయింత యసూయ జనింపవలయును? విద్యానాశనమునకేగదా? తామార్జించిన విద్యాధనమును లోకమునఁ బంచిపెట్టి యందున్న రహస్యాతి రహస్యములఁ బైటంబెట్టి దానివలన నేల చిరతరయశఃకాయమును సంపాదింపఁ దలంచరాదు! వైదేశికు లాదిభారతి నాశ్రయించి తత్కృపాపాత్రములై తదీయవరప్రసాదమున అణోరణీయంబులగు రహస్యంపు సంగతులఁ గనిపెట్టలేదా? విద్యుచ్ఛక్తిఁజేత పట్టలేదా? జిగీషమానిన నేది కాదు! దానిని వ్రతముగ నాచరించుచున్న మనపండితులమార్గ మద్వితీయమైనది. ఎట్లయిననేమి? ఆదిసరస్వతికి గ్రహచారము మందగించినది. "విధా శిరస్థే కుటిలే కుతః శ్రీః" యనినట్టు లాయమకు దైవగతి మారిపోయినది. కడకు ముగియవచ్చినది. ముగిసినది. నాళ్లన్నియు నేకమయినవి. సర్వత్ర స్తంభించినది. ఇఁక ముందుగతి యెద్ది? కర్తవ్యమేమి? ఎద్ది? ఎద్ది మనకావశ్యకము? ఎదిచేసిన మనయుద్యమము నెరవేరును? ఎట్లు మనయాంధ్రావనిమండలము గీర్వాణవాణీ కృపాపాత్రము కాఁగలదు? అని యించుక దీర్ఘాలోచనము సేయుదము. మనగీర్వాణభాషాసేవకులలో ముఖ్యముగ వాచాప్రచారము నుపయోగింప నుద్యమించువారు గానరారు. ఏమున్నను. "అంతర్గడుగుడాయతే బహిర్వక్తుంనశక్యతే" యన్నట్లుండును. తాము గ్రంథమునుజూచినప్పుడు తక్క మఱి యితరకాలములనాభాష నుపయోగింప నార్జించినవారుకారు. ఇదియొక త్రోవ నలిగినది. మనపండితసాంప్రదాయములో నయితము శిష్యులకు బోధించునపుడు గూడ నిదియె పద్ధతి యయ్యెఁగాని యాశ్రయించిన భాష నుపయోగపఱచి శిష్యునకు భాషాపరిచయము గలుగునట్లుచెప్పుట యడుగంటినది. ఇదియెంత దురాచారమో చూడుఁడు. ప్రారంభమునుండియు సర్వకాల సర్వావస్థలను దాని నభివృద్ధిచేసికొనుటకుఁ దదీయవ్యవహారమే యుపయోగించుచుండిన నంద సమాన్యమగు వాచాధోరణి గలిగియె యుండెడిది. ఆ పద్ధతి నెట్టివైచిరి. ఇట్లు చేయుటచే నేమగును? చదివినవి యుద్గ్రంథములు. సంస్కృతోపన్యాసమనిన మానముద్ర లేదు. ప్రాపంచికవిషయములలోనన్న పచ్చిబూతులు. ఇట్లు నానాఁటికి నశింపనయ్యెను. ఇదిగాక నెవఁడేని కొంచెము మాటాడిన మనశ్రోత్రియగృహస్థులే పండ్లిగిలింతురు. 'మునుపే ముక్కిడి, పైనఁ బడిసె' మన్నట్లు దీనివలన మఱి కొంత ముఖపిధానమయ్యె. పుట్టుచెడుగలన్నియు దీనికే పుట్టెను. ఇతరభాషలలోఁ బూతము. ప్రారంభించిన దాదిగ నాభాషనే వ్యవహరించుచు, [illegible]న్నప్పటినుండియు నొకవిధమగు వాగ్ధోరణి

గలుగుచున్నది. మనవారి కిదిలేదు. కనుకనే భాష యెన్నివిధముల సంతరింపవలయునో అన్నియు మనవారికిఁ దోఁపట్టెను. కొఱంత లేదు. ఇఁక గర్తవ్య మూహింతము. ఇంగ్లీషు-హిందీభాషలలోవలె సంస్కృతమున బాలురదగ్గఱనుండియు భాషాభివృద్ధి గలుగుటకుఁ దగిన గ్రంథసామగ్రి తఱుగు. ప్రథమపాఠకులనుండి యొకరెవరి కెంతెంతవరకు భాషాపరిచయముగలుగునో యట్టిరచనలు లేవు. ఎక్కడనేనుఁగు నెక్కడవలె లేపెన్నఁ బాడవారిగావలెనన్నట్లు గ్రంథము లున్నవి. అందునను రెండు శబ్దములు కాగానె రఘువంశము పాఠము. చదువుగ్రంథమునకు విద్యార్థికెంత జ్ఞానముండవలెనో తెలియదు. గుడ్డిపాఠము. అంతకంటె బాలబోధనమునకు సులభములగు గ్రంథములా? సున్న. సోపానశ్రేణివంటి గ్రంథపంక్తి గానరాదు. పండితసమాజము ఖండనముపై ఖండనములే గాని ముఖ్యోపయోగమార్గము నెవరును కుద్యమించకపోయెను. కనుక, అట్టిగ్రంథసంపాదనము ప్రథమప్రయత్నము.

గీర్వాణవిద్యార్థి ప్రతివాఁడును మొదలిడినదిమొదలు తా నాభాషయందే యెక్కుడభ్యాసము చేయుచుండిన ధారాళముగ భాషాపరిచయము కాఁగలదు. దేశికులెల్లరును సమసన్నిధినుండు విద్యార్థుల కెల్లరకును నీమార్గము శిక్షించి తాము భావార్థములయందు గైర్వాణీభాషనే యుపయోగించి పాత్రాపాత్రవిచక్షణతో ననుగ్రహించుచుండిన నచిరకాలములో విద్యార్థు లభివృద్ధికి రాఁగలరు. ఇట్లు చేసిన ననేకులకు శ్రుతపాండిత్యమును గుదురగలదు? అనేకు లుత్సుకులు కాఁగలరు. ఇది ముఖ్యమని పౌనఃపున్యముగాఁ బండితప్రపంచమునకు నమస్కారాంజలి. ప్రతిగృహస్థసాత్రుఁడును సమపుత్త్రుల నీరీతిఁ జదివించి ఇహపరలోకములకు బంధుగులై గీర్వాణభాషోద్ధారకు లౌటకు యథాశక్తి ప్రయత్నించుట రెండవప్రయత్నము.

ఆంధ్రదేశమున ననేకులు మాతృభాషాసేవ మహాశయు లనవరతము నవిచ్ఛిన్నముగ మాతృకీర్తియుత బద్ధావధానులైయున్నారు. గాన నిఁక నావిషయమై మనమంత ప్రోత్సహింపనలసినది కానరాదు. "ప్రకృతిం మనుసరామః." యనుదము. ఇప్పుడు గీర్వాణ భాషాదీపిక యంతరింపనున్నది. స్నేహపదార్థ మింకిపోయినది. అద్దాని నుద్ధరింప ప్రయత్నించి యద్దీపికాప్రభల మున్నువలె దేశంబున వెలిగించుట కర్తవ్యాంశము. ఇప్పటికిని అక్కడక్కడ గీర్వాణసభలు రిక్కరిక్కలాడుచునే యున్నవి. చదివినవారిని బరీక్షించుటకేగాని చదువనివారి గతి నాలోచింపను గాదు. పోనీ యాసభలలోనైన గీర్వాణవిద్యాప్రచారమా? తదుద్ధరణమా? దానినిగూర్చిన యుపన్యాసములా? పరీక్షలందుమా? కొమ్ములుతిరిగిన పండితులు తల్లక్రిందులగుచున్నారు. వారు పరీక్షలలోఁ దలక్రిందులౌదురా? భాషోద్ధారణ మొనర్తురా? అన్నియు సున్న. గాన భాషోద్ధారణమున కుద్యమించిన సభలవిగావు. ఇఁకఁ గాలేజీలా? ఆదిభారతి యేత్రోవనఁ బారిపోవునో. దిక్కులఁ బ్రచరించునో యేమో యని ముందే యష్టదిగ్బంధన మొనరించిరి. మన కళివినోదపండితులు రచించిన సంగ్రహాత్సంగ్రహములే పాఠ్యగ్రంథములుచేసిరి. అన్నిఁటను వ్రేలుపెట్టుటకు మాత్రము రకమున కొక పాత్తము పాఠ్యమగును. కడకు పాండిత్యమెంతనిన తర్కము చూచినాను. వ్యాకరణము బాగున్నది. సాహిత్య మున్నది. ఇవెందున్నది? ముఖములందా? గ్రంథములందా? యని యీవ్యాసపాఠకులు సంశయింతురు. ప్రాణ ధారవోసినను బరీక్షావారిధి తరించుట దుస్తరము. ఇందుచే నుత్సాహముగఁ జదువుప్రయత్నము లస్తమించెను. పాఠకులు ముందంజవేయఁ జాలకుండిరి. గాన నెవ్వియు భాషోద్ధరణమునకుఁ దోడ్పడవయ్యెను. అయిననిఁక శరణ్యమేద్ది? యని యూహింతము. మనయాంధ్రదేశీయపండితమాన్యు లనేకస్థలముల సభలంజేసి యాదుద్ధారణమార్గ ముపన్యసించి పూర్వమాత్సర్యమంతరింపఁజేసి శ్రద్ధాళువులై సదయహృదయులై యాబాలగోపాలము తేటతెల్లముగఁ దెలియున ట్లీయుద్యమమును బ్రోత్సహింపవలసినట్లు వారిపై నీభారము నైచుచున్నారము. బాలురకును బోధపడంగల గ్రంథముల రచించి యందున్న రహస్యములఁ బైలుపఱచి వానియుపయోగము నుద్ఘోషించి వాఙ్మయసేవయొనర్చి ప్రపంచమునకు సహాయ మొనరింపవలయును. వారు వీరనక యెల్లరకును నభివృద్ధికాములై యచ్చటచ్చటఁ బరీక్షాస్థానము లేర్పఱచి యందుఁ బాఠకుల కుత్సాహముదయించు నుపాయము లాలోచించి సర్వుల నుద్బోధించి యజ్ఞానతిమిరంబును బారఁదోలి జ్ఞానాదిత్యుని రాకకెదురుచూచుచు గీర్వాణ సరస్వతికి నిత్యప్రబోధమగునట్లు మేల్కొల్పి ఇహపరలోకములకునాప్తులై కీర్తిగడించుట తృతీయప్రయత్నము.

ఇఁక నీభారార్థమును మనవిచేసి విరమించుచున్నాఁడ.

శా. ఆదిన్ వాఙ్మయసేవ, పిమ్మటఁ దదీయాలోచనా మార్గ, మ్మా, పైఁ దత్సంస్కృతభారతీకరుణ, యాపైఁ దత్ప్రచారంబు, నా,
మీఁదన్ దివ్యరహస్యవేదనము, నామీఁదన్ సదాముక్తిసౌ, ఖ్యాదిప్రాప్తియుఁ గల్గుఁ బండితవరేణ్యశ్రోత్రియులారా! తుదన్.

మ. అనుమం బ్రాంజలినామనే మనవి సేయన్ గర్హితంగాన మీ, రనపాయస్థితి నీప్రచారమును జేయన్ దీక్షనుం బూని నేం,
టను యుక్తిజ్ఞులరై ప్రజాళికి "స్వయం తీర్ణ్వాపరాన్ తారయే", త్తను నీతిం గనుగొంప"వేడెద సమస్తాంధ్రీయులారా! యిదన్.

స్వప్నలోకము

చింతలపూఁడి శేషగిరిరావు గారు

తీవ్రతరకార్యభార సందీప్తిచేత
నలసియుంటను సాయంతనంపువేళఁ
బోతిఁ జేరఁగ నొకసికతాతలంబు
మేని శ్రమఁబాపు మందసమీరుఁ డనుచు
ఉత్తరీయంపుఁ గొంగుపై నెత్తిగిలుచుఁ
జేయితలగడగాఁ జేర్చి చేరఁబడియుఁ
జిత్తమలరఁగ సృష్టివైచిత్ర్యమెల్లఁ
గాంచుచుంటిని కన్నుల కఱవుదీర.
పక్షిసంతతు లాకాశపథములోన
నర్ధచంద్రాకృతిని దాల్చి యరుగుచుండ
నాకసంబను పందిలి నంటియున్న
కంబములులేనియాకు తోరణములట్లుఁ
గానిపించుచునుండె శృంగారమొప్ప
నన్నిదిశలను నిశ్శబ్ద మావరించెఁ
గాని శ్రవణపుటంబుల నానుచుండెఁ
గూకలిడుచున్న సంద్రంపుఘోష కొంత.
అట్టులాశ్చర్య సాగరమందు మునిఁగి
కన్నులరమోడ్చి కునుకుచుఁ గలనుఁగంటి
దాని కలరూపెఱిఁగింతు నే నొకింత:—
చటులకంటక క్షితిజాతసంయుతంబు
కఠిన సముపేతపాషాణ కలుషితంబు
విపినమృగరాజగర్జనభీకరంబు
నగుచుఁ గన్పట్టు మార్గమధ్యంబుఁ బట్టి
యేగుచుంటి నదేడకో యెఱుకలేక.
అట్టు కతిపయకాలంబు చెట్టు చేమ
పుట్టగుట్టలఁ గాంచుచుఁ బోయినంత
దృష్టికిం దోఁచెఁ దైలపుం దివ్వెయొకటి.
సరియె! కాఁబోలునిదిజనాశ్రయమటంచు
జేరి యటకుఁ బథశ్రమఁ దీరఁ దలఁచి
కంటి నిదురను స్వప్నలోకంబునందె.
స్వప్నమందలి నిదురలో స్వప్నమొకటిఁ
గాంచుచుంటిని వినుఁడి యొకించుకంత.
కన్నుమూసినయుత్తరక్షణమునందె
తపసి యొక్కఁడు నాకుఁ బ్రత్యక్షమయ్యె.
నిమ్మహామహు వెన్నంటి యేగుచుంటి
గమ్యతలమునుఁ గాంతు మన్గాంక్షకతన.
ఆతఁడట్లు హుటాహుటి నరుగుచుండి
చేరె నపుడపుడె పటకుటీర మొండు.
అట్టు లాఋషి యదృశ్యమగుడు నేను(?)
వచ్చిచేరియుఁ దద్గృహప్రాంగణమున
నిలచి చూచితిఁ గకుబంతనిచయమెల్ల
అన్నియుం బర్ణశాలలే యచటఁగలవు
కాని యొండొంటిమధ్యను గానఁబడియె
బాలతృణ పూరితంబగు బయలుకొంత
అరరె! ధన్యతఁబొందె నా యక్షియుగము
చూచి తోకమునిపల్లెను జూడ్కులలర
నని మదీయ భాగ్యంబు నే నట్లుపొగడి
కొనుచు వింతలారయు వేడ్క కొంతగలుగఁ
బోతి వేఱొక్క మునివాటి పొంతకంత
వ్యాఘ్రహరిణంబు లొక్కెడ నాడుచుండె
నొకట గజకేసరుల్ చేరెఁ బ్రకటితముగ
నిరత మన్యోన్య వైరమే నెగడుగాని
యిట్టి సఖ్యభావంబు లవెట్లుగలిగె
ననుచుఁ జింతించుచుఁ సాగి తవలికింక
అతులదీర్ఘంపుకుశసమూహంబుపైన
నారనైచిన నార్ద్రవల్కలములెంతొ,
గనులపండువు సల్పెను మనము పొంగె
నంత నింకొక్కఋష్యాశ్రమంబుఁ జేరఁ
గడుపునిండుగ నివ్వరికంకులెల్ల
మేసి మృగశాబకంబులు మృగమువెంటఁ

బర్ణశాలకవాటంపుఁ బ్రక్క కేగ
నట్టె చూచితి ననిమిషత్వంబు నొంది
తల్లిబిడ్డలప్రేమ సూత్రమ్మువంక.
అంత నావల నొక కుటీరంబుఁ జేర
నతులస్వచ్ఛంపు జలపూరితంబులైన
పాత్రలంబట్టి పూదీవెపొదిళులకుఁ
గోరి మునికన్యకాళియు నీరమెత్తి
వెనుకకుందిర్గి చూచుచు వెడలుచుండె
నాలవాలమ్ములం బక్షిజాల మహహా!
పీల్చుచుండుట నీరమ్ము బెదరిబెదరి.
ఇంక ముంగలగలయాకుటింటికేగ
నొక్క దేశికునొద్దను బెక్కుమంది
కూడి మునిబాలకాళియుఁ బాడుచుండె
సామగానంబు విమలసచ్ఛాత్రనియతి.
అదిర! ధన్యంబులయ్యె శ్రోత్రంబులంచు
వేత యొక పర్ణశాలకు వెడలినంత.
సామగానంబుమించిన శబ్దమొండు
శ్రావ్యముగ వినఁబడియె నాశ్రవణములకు.
రమ్యతరమైన యిద్ది యారాట్నగాన
మనుచు గ్రహియించి చేరువ కరిగినంత.
మున్ను బ్రత్యక్షమైనయామునియె యిచట
చరకమును ద్రిప్పుచున్నట్టి సరణిఁ దోఁచె
కాయమతి బలహీనమై కానఁబడియె
చాయ చామన చాయయా చాడ్పునుండె
బ్రాయమరువదిఁ మించని భంగిఁదోఁచెఁ
బోసినోరను బుద్ధియే పొడమె నాకు
గాని ముఖమండలంబునఁ గానఁబడియె
బహుళతరమైన సాత్వికభావమంతొ
యట్టి పురుషాగ్రగణ్యుని చుట్టుఁ జేరి
చెంతమునివరుల్ గొందరాసీనులైరి
వీరి కమ్మహాభాగుఁడు ప్రేమసూత్ర
సరణిఁ గాఁబోలు బోధన సలుపుచుండె
సహజమౌ మృదుమధుర వాగ్జాలమందు
అట్టులాతని వాగమృతంబుఁ గ్రోలి
హర్షసూచకభంగి నయ్యాశ్రితాళి
చఱచి కరతాళపుంధ్వనుల్ సలిపినంత
తత్తరిల్లుచు లేచియు నుత్తరీయ
మ్ముఁ విదల్చి మిగులఁ బ్రొద్దుఁబోయె నంచు
మోముఁదుడిచికొనుచుగృహోన్ముఖుఁడనైతి
సంతసించుచు గనినట్టి స్వప్నమునకు.

అమృతాంజనము

వాయునొప్పులకు వజ్రాయుధము

పంచభాషచీటి చూచి కొనిన మోసము గలుగదు

చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 మాత్రమే అన్ని షాపులలోను దొరకును.

అమృతాంజనండిపో, బొంబాయి లేక, మద్రాసు

కుటీరలక్ష్మి

కనుపర్తి వరలక్ష్మమ్మ గారు

౧

కార్తికమాసము ప్రారంభమై పదునాల్గుదినములైనది. సుధాకరుఁడు దినదినము కళాభివృద్ధి నందుచుఁ దనసాంద్రశీతల కిరణములచే జగజ్జనుల గడగడ వణకింపుచున్నాఁడు.

దివ్యసౌధములలో గాలి చొరకుండ గవాక్షములను తలుపులను బిగించుకొని యున్ని చొక్కాయలు తొడిగికొని పచ్చడములఁగప్పుకొని తనువును విశ్వమును మఱచి గుఱ్ఱులుపెట్టి నిద్రవోవు ధనాఢ్యులకు శీతకాలమంతసౌఖ్యమైనకాలము లేదు. కాని విక్కటంపుచలిలో నొడలు నిండ బట్టలేక దట్టమైన కొంపలేక నల్లాడు బీదజనులస్థితి మాత్రము హృదయవిదారకముగ నుండును.

పేదలు సాధులు పథికులు నలమటించెడు నాశీతరాత్రివేళ రామలక్ష్మి కప్పుకొంతవోయిన చుట్టుగుడిసెయందుఁ దనయిరువురుబిడ్డల నొకతాటియాకులచాపపై నిరుప్రక్కలఁ బరుండపెట్టుకొని "అమ్మా చలే" యని బిడ్డలరచినప్పుడెల్ల "నాచిన్నియన్నలారా! నన్నుఁ గట్టిగా గౌఁగిలించుకొనుడు. ఈప్రపంచములో మీ కున్నధనమెల్ల నీ నిర్భాగ్యపుతల్లి యొక్కతయే గదా?" యని కన్నీ రోడ్చుచు డగ్గుత్తికతోఁ బల్కుచు నవ్వారిగా వెడలుచున్నకన్నీటిధారల పైటపేలికల నద్దుకొనుచు నాగభీరశీతరాత్రిని వేగించుచుండెను. రాత్రి మూఁడుగంట లతిక్రమించినది. హోరు మని యీదరగాలి యెక్కువైనది. గోడ కొత్తిగిలి పరుండినరామలక్ష్మికిని యామె బిడ్డలకును చంద్రుఁ డభిముఖుఁడైనాఁడు. చల్లనియాచంద్రకిరణములు రామలక్ష్మిమీఁదను నామె యిద్దరుబిడ్డలమీఁదను సోకినవి. ఆయీదరగాలి కాచంద్రకిరణప్రసారమునకు చలి మిక్కుటమైనది. చలిబాధకు తాళలేక రామలక్ష్మి చిన్నకొమారుఁడగు రంగఁడు "అమ్మా! చలే" యని పెద్ద కేక పెట్టెను. "కేక వేయకు నాయనా" యని రామలక్ష్మి యాబిడ్డను దగ్గరకు లాగఁబోయినది. బిడ్డయొడలు కొయ్యవలె గట్టిగాఁ జేతికిఁ దగిలినది. అంత రామలక్ష్మి "అయ్యో! బిడ్డ కొయ్యలాగున్నాఁడే"మని యాతురతతో "రంగా, రంగా" యని రెండుమాఱులు గట్టిగా పిలచినది. రంగడు పలుకలేదు. రామలక్ష్మిగుండె లవిసిపోయినవి. "అయ్యో నాయనా! పలుకవేమిరా?" యని రామలక్ష్మి పెద్దగ నేడ్వసాగినది. తల్లి రోదనమునకుఁ బెద్దకొమారుఁడగురాముఁడుగూడ మేల్కాని "అమ్మా! యెందు కేడ్చుచున్నా?" వనెను. "నాయనా! తమ్ముఁడు బిగిసికొనిపోయినాఁడు. మాటలేదు. ప్రాణమున్నట్లు లేదురా" యని రామలక్ష్మి యేడ్చుచుఁ జెప్పినది. ఇఁక నేమున్నది? తల్లి బిడ్డ లిద్దరు "రంగా రంగా" యని గొల్లున గోలెత్తినారు.

వీరిరోదనమునకు నిరుగుపొరుగుల నున్నవారి కెల్లరకు మెలఁకువ వచ్చినది. పాపము! రామలక్ష్మి యెందులకో యేడ్చుచున్నదని యందఱు పరుగెత్తుకొనుచువచ్చి "రామలక్ష్మి! యెందు కేడ్చుచున్నా?" వనిరి. "నాయనలారా! సంస్థానమువంటి సంసారము చితికిపోయి కడుపుకూటికిఁగూడ కష్టపడుచున్నను, వేలకువేలు సంపాదించుమగఁడు పోయి యల్లాడుచున్నను, యిద్దరుపలుసులను బెట్టుకొని బ్రతుకవలయు ననుకొంటిని. వీరే నాభాగ్య మనుకొంటిని. ఆయదృష్టము లేకుండ దేవుడు కన్నులఁ గంపకొట్టినాఁడు. కడుపునఁ జిచ్చుపెట్టినాఁ" డని రామలక్ష్మి రంగనిఁజూపి రోదనముచేయుచు చెప్పినది. "అయ్యో పాప" మని యందఱు రంగనియొద్దకుఁ బోయి పట్టి చూచిరి. "ఏమున్నది? కొయ్య!" చిన్నబిడ్డగుణమేమొ! రక్షచేసిన తెలివి వచ్చు"నని కొంద ఱనిరి. "ఏడేండ్లబిడ్డకుఁ జిన్నబిడ్డగుణమేమి"యని కొంద ఱామాట నాక్షేపించిరి. "ఆఁ! రావచ్చును. పదిరెండేండ్లవఱకు చిన్నబిడ్డగుణము వచ్చుట కల"దని కొందఱు సమాధానము చెప్పిరి. "అట్లయిన జుట్టులో రక్షచేయుద"మని యొకరు మోమునఁ జుట్టు నంటించఁబోవుచుండ నింతలో నొకముసలివాఁడు వచ్చి "యాబిడ్డకు రక్షచేయుచున్నా రెందులకు? మీకు మతి పోయినదా? ఒకవంక హోరుమను యీదర గాలి; ఒకచెంప జిల్లుమని శీతకట్టు; పున్నమవెన్నెల; చల్లనిచాప; అడుగున ప్రక్కబట్టలేదు; పైనకప్పుకొనుబట్టలేదు; ఈరాత్రి చలియత్యధికముగా నున్నది; పాపము శీతగాలికి బిడ్డ బిగిసికొనిపోయినాఁడు. రక్ష వలదు. శిక్షవలదు. రెండు తాటాకులు మంటవేసి బిడ్డశరీరము కాపుచేయుఁడు తెలివి వచ్చు"నని చెప్పెను. ముసలివాఁడు చెప్పినమాట నిజమని యందఱు నిశ్చయించిరి. వెంటనే నిప్పుచేసి యఱచేతులతో బిడ్డయొడలు కాఁచిరి. అట్లొక్క పదినిముసములు కాపుచేయ పిల్లవానిశరీరము మెత్తపడెను. మఱి పదినిముసము లట్లే చేయ పిల్లవాఁడు కొంచెము కదలెను. అంద ఱానందముతో "రామలక్ష్మి! నీ బిడ్డ బ్రతికినాఁడేడువవల"దని యాఱడించిరి. ఇంకఁ గొంచెము సేపునకు "అమ్మా! వేడిగా నున్నదేమే" యనుచు రంగఁడు కనులు తెఱచెను. "నా చిట్టితండ్రీ! బ్రతికితివా?" యని రామలక్ష్మి పట్టరానియానందముతో కుమారు నాలింగన మొనర్చుకొనెను.

౨

వేంకటస్వామి పితృపితామహుల కాలమునుండియు రంగు లద్దకమే వృత్తిగా గలవాఁడు. వేంకటస్వామి తండ్రియగు రామస్వామియు నాతనితండ్రి యగు వీరాస్వామియు జీవితులై యున్నకాలమునందు వారివ్యాపారము చాల కొద్దిపాటిదై యుండెను. వా రెప్పుడు కోస్తాబేరము చేసి యుండలేదు. తమ గ్రామమునందలి వర్తకు

లిచ్చిన నూలునకును వస్త్రములకును రంగు లద్ది మరల నావర్తకులకే యొసంగు నేర్పాటుతో వారు వ్యాపారము చేసిరి. రంగులనుగూడ వారు తమ గ్రామవర్తకులయొద్దనే కొనుచుండిరి. వారి వ్యాపార మింత సౌమ్యముగ నుండుటను బట్టి కొంచెమో గొప్పయో లాభము వచ్చుటయే గాని యపారము లగు వ్యాపారనష్టములు వారికి తగులకుండెను. పాడిపంటలతో నొప్పి కలిగినకాఁపురమను ప్రతిష్ఠతో వారికాఁపుర మొండెను.

తండ్రి మరణించు నప్పటికి వేంకటస్వామి యిరువదేండ్లయువకుఁడు. తమగ్రామమందలి వైశ్యయువకులతోఁగూడ సమీపపురమునందుఁ బ్రవేశతరగతి చదువుచున్నాఁడు. తండ్రి మరణింపగనె యేకపుత్రుఁడగు వేంకటస్వామిచదు వాఁగిపోయినది. తండ్రివ్యాపారభార మాతనిపైఁ బడినది. వైశ్యయువకుల సాంగత్యమువలన గలిగిన వాణిజ్యప్రియత్వముతోడను నాంగ్లభాషాభ్యాసమువలన గలిగిన స్వాతంత్ర్యభావములతోడను వేంకటస్వామి కులవృత్తి నారభించెను. వేంకటస్వామి వ్యాపారములో చేయిపెట్టగనె గ్రామవర్తకులయొద్ద రంగులుకొని వస్త్రములు పుచ్చుకొని రంగు లద్ది మరల వర్తకుల కొసంగి వా రిచ్చెడుడబ్బు గైకొనెడి కూలిపాటుపద్ధతి వేంకటస్వామికి రుచింపలేదు. బొంబయినుండి తానే స్వయముగ రంగులను బట్టలను తెప్పించి వేరువేరురంగుల నద్దించి యింపుగొల్పెడి తీరైనచుక్కలను తీగలను నంచులను వేయించి తెలుఁగుసీమయందలి నలుదిక్కులకేకాక బొంబాయి హైదరాబాదు రంగూను సింహళము మున్నగు పరరాష్ట్రములకు గూడ నెగుమతిచేసి లాభము గడించవలె నని వెంకటస్వామికి బుద్ధిపుట్టెను. వెంటనే వెంకటస్వామి కొన్నివేలు ఋణముతెచ్చి చేటుపాటు నెఱుగని యౌవనంపు టుత్సాహముతో బొంబాకియివెల్లి రంగులు బట్టలు వచ్చు నేర్పాటు చేయ సమకట్టెను. “నీవు చిన్నవాఁడవు; వర్తకములోనిమాయ మర్మము లెఱుగవు. ఇట్టి ఘనవ్యాపారములు వర్తకజీవులగు నావైశ్యులకే తగును గాని మనకుఁ దగవని బంధుమిత్రు లెన్నివిధములఁ జెప్పినను వేంకటస్వామి కప్పు డున్నవ్యాపారకాంక్షలోఁజెవి దూరలేదు. బొంబాయికివెల్లి వేంకటస్వామి బట్టలదిండ్లను రంగులను వచ్చునేర్పాటు జేసి యందుకొఱ కాయావర్తకులకుఁ గొంత సొమ్ము ధరావతు నిచ్చి వచ్చెను. బొంబాయి వెళ్లివచ్చిన తరువాత వేంకటస్వామి వ్యాపారకాంక్ష మఱింత ప్రబలమైనది. అచ్చటి వర్తకుల కుబేరసంపద యాతని మఱింత మోహమున ముంచినది. ఐశ్వర్యవంతుఁడను కావలెనన్నచో విరివియైన వ్యాపారము సేయుటకన్న వేఱు మార్గము లేదని యాతఁడు నిశ్చయించెను.

వేంకటస్వామి బొంబాయినుండి రాగానే గ్రామము వెలుపల నున్న తమకాలీదొడ్లలో పెద్దపాకలు వేయించి బందరు నెల్లూరు కాకినాడ మధుర మున్నగు పట్టణములనుండి చక్కనిరంగుల నద్దుటయందును చుక్కలు కట్టుటయందును, సొగసైన యంచులను కమ్ములను వేయుటయందును నిపుణులైన పనివారల రప్పించి బొంబాయి నుండి వచ్చినరంగులతో వస్త్రములతో వ్యాపారము సాగించెను.

ఒక్కసంవత్సర మగునప్పటికి వేంకటస్వామిగారి రంగుబట్టలు దేశమంతట ప్రసిద్ధి కెక్కినవి. “చిఱిఁగి ముక్కలైనను చెన్నుమా యని వన్నె తగ్గని పక్కారంగులు, సన్ననిబట్టలు, సరసమైనధరలు” అను పత్రికలలోని పెద్దపెద్దప్రకటన లాతనిపేరును మఱింతవ్యాప్తిపఱచినవి. అనేకవస్తువులు పత్రికలయందుఁ బ్రకటించినయోగ్యతకుఁ దగియుండవు. కాన పత్రికాప్రకటనములన్న లోకులకు విశ్వాసము లేదు. కాని వేంకటస్వామిగారిరంగుబట్టలు పత్రికలయం దెంతదృఢముగఁ బ్రకటింపఁబడెనో యంతమంచివిగనేయుండెను. మాయరంగులు విపరీతపుధరలు యిత్యాదికుటిలక్రియలు లేకుండ నుండెను. అందువలననే ప్రజలకును వర్తకులకును గూడ యాతనియందు విశ్వాసము కుదిరినది.

అతనిఋజువర్తనమే యాతనికి లాభము చేకూర్చినది. వేంకటస్వామి తెచ్చినఋణము తీఱిపోయినది. తొలుదొల్త వేంకటస్వామి వ్యాపారారంభమునుజూచి వెక్కిరించినవారు ముక్కుపై వ్రేలిడికొని యక్కజపడున ట్లాతనివ్యాపారము శుక్లపక్షచంద్రునివలె దినదినాభివృద్ధిని గాంచినది.

3

పదిసంవత్సరము లీరీతి నేకఫక్కితో వ్యాపారము సాగినది. వేంకటస్వామి అండు సన్సు, వారిరంగుబట్టలు జగత్ప్రఖ్యాత మైనవి. అయిదువేలఋణపురూకలతో “నష్టము సిద్ధము నష్టము సిద్ధము” అను ప్రజాశీర్వాదముతో నారంభించిన వేంకటస్వామివ్యాపారము, ప్రాంతప్రాంతమునందలి పల్లెపట్టణములఁ బ్రాకిపోయినది. ప్రతిసుందరాంగి తనువునను, ప్రతివిలాసపురుషునిశరీరమునను వేంకటస్వామి గారి రంగుబట్టలే రాణించినవి.

వ్యాపారము కూడివచ్చిన విత్తమున కేమి కొదువ? వేంకటస్వామి సకలైశ్వర్యశోభితుఁ డైనాఁడు. అతని పురాతనపు పెంకుటిల్లు మూడంతస్థులదివ్యసౌధ మైనది. పట్టుసోఫాలు, నిలువుటద్దములు, పట్టెమంచములు, తూఁగుటుయ్యెలలు, బల్లలు, కుర్చీలు, వెండిపాత్రలు, బొంబాయి చెన్నపురి మున్నగు పట్టణములనుండి తెచ్చిన వింతవింతలైన విలాసవస్తువులు మున్నగుసంపద్విలాసనాగరిక పుపరికరములతో వేంకటస్వామిమేడ నిండిపోయినది. గృహశోభయే యింతయైశ్వర్యవిరాజితమై యుండ నిఁక భార్యాబిడ్డల యలంకారములను గూర్చి వేఱ నుడువ నేల?

వేంకటస్వామి ఇప్పుడు పెద్దషాహుకారు. అతని విశాలమైన కచ్చేరిసావడిలో యిద్దరు గుమాస్తాలు యెప్పుడు పెట్టెలను ముందుపెట్టుకొని కూర్చుండి వ్యాపారసంబంధములగు వ్రాతకోఁతల నిర్వహించుచుందురు. వేంకటస్వామి వ్రాతబల్ల యొద్ద కుర్చీలోఁగూర్చుండి గుమాస్తాలడిగినవ్యవహారవిషయములకుఁ దగినయుత్తరములఁ నిచ్చుచు తన్ను జూడవచ్చిన పెద్దమనుష్యుల నుచితరీతి సత్కరించి సంభాషింపుచు తన్ను సందర్శింపవచ్చిన యాచకబృందములయథోచితదక్షిణలఁదనుపుచుఁ గాలమును గడుపుచుండును. పలుకుబడిని బట్టియు భాగ్యమునుబట్టియు నిటీవల కొన్నిస్థానికాధికారములు వేంకటస్వామికి లభించినవి. అయాచితే

ముగాఁ దనకు లభ్యమైన యధికారపదవులను మిక్కిలి ప్రజాసమ్మతముగ నిర్వహింపుచు వేంకటస్వామి ప్రజాగౌరవమును బడయుచుండెను.

రామలక్ష్మి వేంకటస్వామికిఁ దగినపత్ని. వారిద్దరు మేనత్త మేనమామబిడ్డ లగుటఁబట్టి కాబోలు వారిద్దరకు స్వభావమునందుగూడ సామ్యమున్నది. వేంకటస్వామి యెంతఋజువర్తనుడో, రామలక్ష్మి యంతఋజువర్తన గలది. వేంకటస్వామి యెంతసరళవర్తనుఁడో రామలక్ష్మి యంతసరళప్రవర్తనము గలది. వేంకటస్వామి యెంతదయాధర్మశీలుఁడో రామలక్ష్మి యంతదయాధర్మశీల.

అన్నాతురుల కేయింట నన్నము దొరకకున్నను, రామలక్ష్మి యింట దొరకును. శిశువుల కేయింటఁ బాలలభ్యమైనను రామలక్ష్మి యింట బొజ్జనిండును. రామలక్ష్మియింట బానలతో పాడి. వచ్చినవారికెల్ల రామలక్ష్మి లేదనకుండ మజ్జిగ పోయించును. అన్నివర్ణములవారు, ఒకమజ్జిగయే గాదు, ఉదయము లేచినది మొదలెన్నియో విధముల సహాయమును రామలక్ష్మివలనఁ బడయుచుందురు. ఈరీతి నాలేఁబ్రాయపు దంపతులు తులలేని సిరిసంపదలచేతను, ఇంతటి సంపదయున్నను గర్వముచే ప్రలోభముచే మొక్కవోని సుగుణసంపదలచేతను పౌరుల కత్యంతప్రేమాస్పదులై విరాజిల్లుచుండిరి.

౪

మఱి రెండువత్సరములు గడచినవి. ౧౯౧౪ సంవత్సరము వచ్చినది. ఐరోపాలో ఘోరమైన సంగ్రామ మారంభమైనది. సూది గుండీ మొదలయిన ప్రతిచిన్నవస్తువునకుఁ గూడ పరదేశములపై నాధారపడియున్న హిందూదేశములోఁ బ్రతివస్తువునకు ధర పెరిగిపోయినది. ముఖ్యముగా జర్మనీలోఁ దయారగు రంగులకును మాంచెస్టరు, లాంకషైరు పట్టణములలో తయారగు వస్త్రములకును విపరీతముగా ధరలు పెరిగినవి. రూపాయి కాఱుగజము లమ్మిన మల్లుగుడ్డ యొక్కగజ మైనది. ముప్పదిరూపాయ లమ్మిన రంగుపీపా మూఁడువందల రూపాయ లైనది.

పెద్దపెద్దవ్యాపారములలో వివిధాంతరములు లేవు. వచ్చిన భోగి, పోయినజోగి. రెండేపద్ధతులు. ఈరెంటికిని తాళుకొని నెట్టుకొని నిలువబడే సమర్థతను గలిగియుండవలెను. వేంకటస్వామి యాకస్మికముగా సంభవించిన ఈధరలప్రమాదము విని నిశ్చేష్టుఁడైనాఁడు. మూఁడుసంవత్సరములవఱకు నొకేధరలకు రంగుబట్టలను నందిచ్చునట్లు బొంబయివర్తకులకు వేంకటస్వామి పూచీపడియున్నాఁడు.

వర్తకు లందునిమిత్తము వేంకటస్వామికి ధరావతుసొమ్మునుగూడ చెల్లించియున్నారు. కాని రంగు ఎంతప్రియపుధరలకుఁ గొన్నను వేంకటస్వామి వెనుకటిధరలప్రకారమే రంగువస్త్రములను వర్తకులకుఁ జెల్లించి తీరవలెను. ఈ స్థితిఁ దలఁచినప్పుడు వేంకటస్వామి గుండె గుభేలు మన్నది. కాని యిట్టి ఒప్పందలలె బట్టలవర్తకులవల్ల తానుగూడ పొందియుండుటచే రంగు లెక్కువధరలకు గొన్నను బట్టలు పూర్వపుధరలకే వచ్చునుగదా. లాభము లేకపోయినను నష్టము లేకుండ వ్యాపారము సాగవచ్చునని వేంకటస్వామి కొంతధైర్యము పొందెను. ఎప్పటియట్లు వ్యాపారము సాగుచుండెను.

కాలము ప్రతికూలముగా నున్నప్పుడు అనుకొనిన విషయము లనుకొనినట్లు జరుగవు. వేంకటస్వామి రంగు లొక్కటియే గదా నేను ప్రియముగఁ గొనవలసినది. బట్టలు పూర్వపుధరలకే వచ్చును కదా యనుకొనెను గాని రంగులధర యనుకొనినదానికంటె యనేకరెట్లధికమైనప్పుడు అతని వ్యాపారము నష్టము లేకుండ నేరీతి సాగును? మహాద్రవ్య ప్రవాహమునందు యథేచ్ఛముగా విహరింపుచున్న వేంకటస్వామి వర్తకపుటోడకు క్రమక్రమముగా నవరోధ మారంభమయ్యెను. సంగ్రామతీక్ష్ణాతపము నానాటికి విజృంభించుచుండ ధనవాహిని యింకకెట్లుండును? జలము కొంచెమైన పడవ యేరీతి నడచును? కొన్నిమాసములనుండి వేంకటస్వామి మనసున మనసు లేదు. ఒకటేవిధముగ దీర్ఘాలోచనము చేయుచున్నాఁడు.

ఈదెబ్బతో వేంకటస్వామి యధఃపాతాళమునకుఁ ద్రొక్కఁబడినట్లే యని యాతని యౌన్నత్యమునుజూచి సహింపలేని ప్రతిపక్షులానందింపుచున్నారు.

పాపము! వేంకటస్వామి కెంతకష్టము వచ్చినదని యాతని శ్రేయోభిలాషు లగుమిత్రులు విచారింపుచున్నారు.

శివుఁడు తనవాఁడైన చిల్లర దేవుళ్లతో నేమి పని? కాని శివుఁడే ప్రతికూలుఁడైనాఁ డిప్పుడు వేంకటస్వామికి.

వేంకటస్వామి తెలివితేటలు గలమనిషి. వ్యాపారమర్మము లాతఁ డెఱిఁగినట్లు కోమటియైన యెఱుఁగనో యెఱుఁగఁడో యని భావింపవలసినంతవాఁడు.

విదేశరంగులవ్యాపకముచే నశించిపోయిన నీలిమందు ఉత్పత్తిని రంగులు లేక సంకటపడుచున్న యీతరుణమునందు పునరుద్ధరించుటచేత కొంచెము లాభముండునేమో యని వేంకటస్వామి కొకయూహ దోఁచినది. ఈరంగుమూలమున దనయద్దకపు వ్యాపారము నిరంతరాయముగ సాగింపవచ్చునేమోయని వేంకటస్వామి యాలోచించినాఁడు. సరేననుకొనినాఁడు. పూనుకొనినాఁడు. కాని యెన్నియెత్తు లెత్తినను యెన్నిపాట్లుపడినను వేంకటస్వామి వ్యాపారమునకుఁ బూర్వపుపోడిమి రాలేదు.

౫

వైశాఖమాసము సగముచెల్లినది. ఎండలు బహుతీక్ష్ణముగా నున్నవి. నాలుగుగంటలైనను బయట మొగమును బెట్టనీయుట లేదు. మంటలఁ గ్రక్కుచున్నది నాఁటియెండ. నిప్పులఁ జెరుగుచున్నది నాఁటిగాడ్పు. ఇట్టి భయంకరపుటెండలతో వేగుచున్న యొక్కనాఁటిపగలు మూఁడుగంటలవేళ సుందరమైన తనసౌధమునందు తనపడకటిగదియందలి ద్వారములకును గవాక్షములకును వట్టివేళ్ల తడికలను గట్టించి యెడతెగకుండ చల్లనినీళ్లచేఁ దడిపింపుచు వానినుండివచ్చు శీతలసమీరములకు హాయిహాయియనుచు కూజానీళ్లతో గ్రుక్క దడుపుకొనుచు తాళవృంతముతో స్వేదనివారణము చేసికొనుచు వేంకటస్వామి తనపట్టెమంచ

ముపైఁ బరుండి యెద్దియో యాలోచింపుచుండెను. రామలక్ష్మి తత్సమీపముననే చిటిచాపపై. నైదేండ్లవాఁడగు పెద్దకొమరుని నిద్రపుచ్చి రెండేండ్లవాఁడగు చిన్నకొమారుఁడు నిద్రపోకుండుటచే నెండలోనికి పోకుండ నొడిలో గూర్చుండబెట్టుకొని ముద్దులాడుచుండెను.

ఇంతలో నెవరో గబగబ మేడ మెట్లెక్కి లోనికి వచ్చుచున్నట్లు చప్పుడయ్యెను. ఎవరువచ్చుచున్నది చూచుటకై రామలక్ష్మి బిడ్డను చంకనిడుకొని లేచి నిలువబడెను. ఆలోచనాధీనచేతస్కుఁడై యున్న వేంకటస్వామికూడ యాసడికిలేచి మంచముపైఁ గూర్చుండెను.

ఇంతలో ఆమనిషి రానేవచ్చినాఁడు. భోరుభోరున నేడ్చుచు "అయ్యా మనయద్దకపుకొట్లకు నిప్పు ముట్టుకొన్నది. భయంకరముగా మండుచున్న" దన్నాఁడు. "ఆఁ-ఆ-ఆ-గోరుచుట్టుపై రోకటిపోటా?" యని వేంకటస్వామి పఱుపుమీఁద నొఱిగినాఁడు. అయ్యో! యని రామలక్ష్మి నేలఁ గూలినది.

ఉచితశైత్యోపచారములచే నిర్భాగ్యురాలగు రామలక్ష్మి యసువులు నిలిచినవి! భాగ్యశీలుఁడగు వేంకటస్వామి యసువు లెగిరి పోయినవి!

నడికప్పు నంటఁబెట్టిన మల్లుతానులదిండ్లు నూలుదిండ్లు రంగుబట్టలదిండ్లు దొంతరలు తీర్చిపెట్టిన రంగుపీపాయీల సహితముగా భగభగమని మిన్ను నంటెడుమంట లెగసి యద్దకపుకొట్లు భస్మావశేషమైనవి. ఎంతటివిషాదసంఘటనము. .

-"అయ్యో! అర్థము ప్రాణము ఒక్కమారే పోయినదే" యని రామలక్ష్మి యొక్కతయే గాదు—గ్రామమంపలి యాబాలగోపాల మొక్కవిధము విలపించినారు. మానవుని భోగభాగ్యములును ప్రాణముఁగూడ యెంతక్షణభంగురమో వేంకటస్వామిజీవితము వెల్లడించినది. ఐహికైశ్వర్యములను గాంచి గర్వించెడి మందమతు లీవృత్తాంతమును జూచి కన్నులు తెఱచెదరుగాక.

౬

రావలసినబాకీ లున్నవి. ఇయ్యవలసిన బాకీ లున్నవి. చేబదులుగా యిచ్చినవియున్నవి. వ్రాఁతమూలకముగాఁ దెచ్చినవియున్నవి. చెల్లించినధరావతు లున్నవి. చెల్లించుకొనవలసినవి ధరావతు లున్నవి. దేశమంతట నీవిధముగా వ్యాపారమును వలనుపఱచినట్లుపఱచి వేంకటస్వామి జీవము వదలినాఁడు.

అనాథ, అబల. భర్తృవిహీన దుఃఖముతో భాగ్యవినాశనదుఃఖముతో నల్లాడుచున్నది. పాపము! రామలక్ష్మి యేమిచేయగలదు? తనయులఁ జూడబోయినఁ గన్నులుతెఱవని పసిపాపలు. వేంకటస్వామి యాస్తికి రక్షకు లెవరు?

బొంబాయివర్తకు లతి తెగువగలవారు. వేంకటస్వామి చచ్చినవారముదినములకే వచ్చి తట్టఁబుట్ట బయటవేసినారు. అసూర్యంపశ్యయగు రామలక్ష్మిని యామెముద్దుబిడ్డలతోగూడ ముంగిలి కీడ్చినారు. తోఁటలమీఁదను ధొడ్లమేడలమీఁదను మిద్దెలమీఁదను దండయాత్ర సాగించినారు.

ఈభీభత్సప్రదర్శనములో రామలక్ష్మికి "నా" యన్నవారు లేకపోయినారు. అదియేమి పాపమో? వేంకటస్వామికి రామలక్ష్మికిఁగూడ తల్లిదండ్రులుగాని తోడబుట్టినవారుగాని లేరు. రామలక్ష్మికి సవతి యన్న యొకఁడున్నాఁడుగాని యాతఁడు కర్షకుఁడు. వ్యాపారవ్యవహారము లెఱిగినవాఁడు కాఁడు.

ఇరుగునఁ బొరుగున దాఁచినసామాను లక్కడేయంతర్ధానమైనవి. బంధువులయింట దాఁచిన నగలు నాణ్యాము లక్కడే యంతరించినవి. ఆయాచకబృందము, ఆమిత్రవర్గము, ఆబంధుబలగము! యేమయిరో? ఒకరు వాకిలిలోనికి వచ్చి పలుకరించువారు లేరు. ఈవిపత్సమయములో మొదటినుండి వేంకటస్వామి యొద్దనుండిన బాపనగుమాస్తాలు చేఁజిక్కినసొమ్మును కబళించుటయే గాక వేంకటస్వామి యాస్తిపాస్తులజాడలుచెప్పి ఋణదాతలలనఁ బారితోషికముల నందిరి. స్వామిద్రోహమన్న నిట్టిదియే గదా?

పర్యవసాన మేమి యన? రామలక్ష్మి యామెయిద్దఱుబిడ్డలు తప్ప వేంకటస్వామికి సంబంధించిన దేమియు మిగులలేదనియే చెప్పవచ్చును. ఆతనిభాగ్య మెంతత్వరితముగ నభివృద్ధి నందెనో యంతకు లక్షరెట్లు త్వరితముగ నశించిపోయినది.

ఇట్లు సర్వము వమ్మైపోవ చేత రాగిడబ్బు లేక రామలక్ష్మి యల్లాడుచుండ నొక్కసత్యసంధుఁడు రూపాయిలు మూటగట్టుకొని వచ్చి "యమ్మా! నీపెనిమిటి నాకొమారుని వివాహమునిమిత్తము డబ్బు లేక కటకటం బడుచుండ నైదువంద లప్పునిచ్చెను. ఆమహనీయుఁడు నావల్ల ఋణపత్రమునైన వ్రాయించుకొనలేదు గాని నేనుమాత్రము దానిని ఋణముగానే పరిగ్రహించితిని. ఆయన యుండఁగానె యీపైకమిచ్చుప్రాప్తము నాకు లేకపోయినది. కాని నీకాఁపుర మిప్పుడు చితికిపోయినది. కాని యీయవసరకాలమున నారూక లెవ్విధముననైన సాయపడినచో ఆయన చేసినయుపకారమునకు నాకృతజ్ఞతను గొంతయైనఁ జూపినవాఁడ నగుదును. అని వడ్డితోఁగూడ నైనయెనిమిది వందలు రామలక్ష్మిచేతఁ బెట్టెను. రామలక్ష్మికి రావలసిన యనేకబాకీలలో వచ్చినసొమ్ము యీయెనిమిదివందలే. రామలక్ష్మి యాసొమ్మును దనకు రావలసిన ఋణపుసొమ్ముగా గాక మహాదానముగాఁ బరిగ్రహించెను.

తనచేఁజిక్కిన యా యెనిమిదివందలలో రామలక్ష్మి యొకనూరు రూప్యముల కొక చిన్నస్థలమునుగొని మఱియొక నూరు రూప్యముల కొకపూరిగుడిసెను యింటికి గావలసిన చెంబు, తప్పెల, పప్పు, బియ్యము కొనుక్కొని యాకుటీరములోఁ బ్రవేశించెను. మిగిలినరూక లొకసజ్జనుని నమ్మికొని యాతనిచేతఁ బెట్టెను.

౭

ఐరోపా మహాసంగ్రామ కారణమున హిందూదేశమున నన్నవస్త్రాదుల కేర్పడిన మహాక్షామమువలన బీదలు పడ్డయలజడి యింతయంత కాదు. రూపాయకు మూఁడుసేర్ల గింజలతోఁ బొట్టగడుపుకొనుటయే కష్టమైన జనులకు బట్టగూడకొనుట మహాదుర్భరమైనది.

పేలికలుకట్టినవారు, చాపలు చుట్టినవారు, పట్టాలు కట్టుకొన్నవారు నైన బీదజనులు మహాయాతన ననుభవించిరి.

ఈదుర్భరస్థితిలో మహాభోగము లనుభవించిన రామలక్ష్మియు నామె బిడ్డలును అనుభవించిన కష్టములు గణనాతీతములు. ఇద్దరు బిడ్డలును తల్లియు తినవలసినప్పుడు మహాకరువు దినములలో నాల్గురూకలున్నను యెన్నాళ్లు వచ్చును. అతిగారాబముగాఁ బెరిగిన పిల్లలు అన్యక్తులు. అదికావలె నిదికావలెనని తల్లిని పీడింతురు. పాపము రామలక్ష్మి కన్నీళ్లతో; "నాయనా మన కవి లే"వని బతిమాలి చెప్పును.

రామలక్ష్మి సుకుమారి; యభిమానవతి; ఇతరులచే జేయించుకొనుటయే గాని తాఁ జేసి యెఱుఁగదు. ఇతరులకుఁ దాఁబెట్టుటయే గాని తా నితరుల నడిగి యెఱుఁగదు. అట్టిమానవతి యితరులను యాచించుట యెంతకష్టము. అయినను కానికాలము వచ్చినది. కడుపు ఘన మెఱుఁగదు. లేమి సిగ్గెఱుఁగదు. ఏపాటయినపడి తన్ను తన బిడ్డలను కాపాడుకొని తీరవలెను. రామలక్ష్మికడనున్న నారువందల రూప్యములతో నొకటిన్నర వత్సరము గడచినది. అప్పుడా రామలక్ష్మి పూవు లమ్మిన యూర కట్టె లమ్మెనన్న సామ్యమున నేదో యొకపాటుపడవలసి వచ్చినది. రామలక్ష్మి యిప్పుడు గత్యంతరము లేక సంజచీకటిలో యిద్దరు ముగ్గురు గృహిణులయిండ్ల కేఁగి "యమ్మా మీకు పిండివిసరిపెట్టెదను. రెవికలు కుట్టిపెట్టెదను. నాచేత నేదైన నీలాటిపని చేయించుకొని నన్నును నాబిడ్డలను కాపాడుఁ"డని ప్రార్థించెను. పాపము రామలక్ష్మి యైశ్వర్యమును గండ్లారఁ జూచిన యాగృహిణులకు రామలక్ష్మి వేఁడికోలు జాలిఁ గలిగించెను. అట్లే యని వారు సమ్మతించి తమపనులను రామలక్ష్మి కిచ్చి చేయించుకొనుచుఁ దగుమూల్య మిచ్చుచుండిరి.

రామలక్ష్మియు నామెబిడ్డలయు గుడ్డలుగూడ చిఱిగి పేలికలై పోయినవి. గుడ్డలుకొనుటకు రామలక్ష్మియొద్ద డబ్బేది? భుక్తిగడచుటయే దుస్తరముగ నుండ వస్త్రము లెట్లువచ్చును? పైపెట్టు కార్తీకమాసారంభమునఁ గురిసిన విపరీతపువాన గాడ్పులకు రామలక్ష్మి గుడిసెమీఁది యాకులు కొన్ని యెగిరిపోయినవి. కప్పించుటకు రామలక్ష్మికి సామర్థ్యమున్నదా? పాపము అందువల్లనేగదా రామలక్ష్మిబిడ్డ యట్లుబిగుసుకొనిపోయెను. పాఠకులారా! ప్రథమ ప్రకరణవృత్తాంతముజ్ఞాపకము లేదా?

౭

రామలక్ష్మితనయుఁడట్లుబిగుసుకొనిపోయిన మరునాఁటి యుదయము రామలక్ష్మి పెందలకడనే లేచి బిడ్డలిద్దరకింతయన్నము వండి పెట్టి రాత్రి జరిగినవృత్తాంతమును బిడ్డలు కప్పుకొనుట కొక్కగుడ్డముక్కయైన లేని తమదురవస్థను దలపోయుచు ‹‹బిడ్డల కొక్కదుప్పటినైన కొనవలెనన్న నాకడ యెఱ్ఱని యేగాని లేదు. కొనకపోయిన నీమాయచలికి బిడ్డలయసువులు దక్కునట్లు లే"దని దుఃఖింపుచు లేని సత్తువతో కూలిపిండి విసరుచుండెను.

కూలికి నాలికిఁ బోవ యభిమానించి చేయుపనియే కాని పిండి విసరుట యెంతకష్టమైనపని? మఱియు దానివలన వచ్చుకూలిగూడ యత్యల్పమే! బలహీనురాలగు రామలక్ష్మి యుదయముమొదలు సాయంత్రమునకు విసరినను రెండు శేర్లగింజలకన్న నెక్కువ విసరలేదు. రెండుశేర్లకు కూలి యొక అణా. రవికకుట్టినఁగూడ నంతయే కూలి; సాదారవిక కర్థణా; గుండీరవిక కణా; చిన్నచొక్కాయ కణా. అహోరాత్రములు పనిచేసినను దినమునకు రెండణాలకన్న నెక్కువ రాదు. మూఁడుఅణాలరాబడియైన లేదు. మూఁడుకడుపులు నిండవలెను చూడుఁడు! ఎంత దుఃఖస్థితియొ?

రామలక్ష్మి యట్లు తలపోయుచుఁ బిండివిసరుచుండ వీథి నేదియో డప్పు గొట్టినట్లు సడియయ్యెను. రామలక్ష్మి తనదుఃఖములో నాడప్పువాని హెచ్చరిక యెట్టిదో గమనింపలేదు. అంత వాకిట నాడుకొనుచున్న రామలక్ష్మి బిడ్డ లిరువురు "అమ్మా-కాగితం-కాగితం-నేను దెచ్చుకొన్నాను-నేను దెచ్చుకొన్నా"ననుచుఁ జెరియొకకాగితమును చేతఁబట్టుకొని గంతులువేయుచుఁ దల్లియొద్దకు వచ్చిరి. ఎట్టి దుస్థితిలోనైనను బిడ్డలముఖసందర్శనము తల్లులకు సంతాపనివారకమేగదా! సంతోషముతో వచ్చినబిడ్డలను జూచి రామలక్ష్మి యొకింత యానందముతో "రంగా! నీ కాగితము నాకుఁ జూపవా? నేను నీకు అమ్మను గాదూ" యని లాలనతోఁబలికెను. "అన్నయ్య యివ్వరాదేమి?" అని రంగఁడు బుంగమూతి పెట్టుకొని కాగితమును గుండెలకదుముకొని ముద్దుగాఁ బలికెను. "ఇదిగో అమ్మా! నాకాగితము ముందుగా చదువు" మని రాముఁడు తల్లిచేతిలో తనకాగితమును పెట్టెను. అయితే నా కాగితమును ముందుగాఁ జదువుమని యలిగినరంగఁ డన్నకాగితమున కడ్డుపడెను. రంగని రమణీయపు చెయిదములకు సంతోషితస్వాంతయై రామలక్ష్మి రంగని నక్కునఁ జేర్చి "రంగా! యెంత కొంటెవురా" యని తనివిదీర ముద్దాడెను.

రామలక్ష్మికి చక్కగాఁ జదువువచ్చును. కొడుకులు తెచ్చిన ప్రకటనకాగితములను జదివి - ఈ గృహలక్ష్మి నాదారిద్ర్యనివారణకేమయిన తరణోపాయ మగునేమో యనుకొనెను.

౮

అది ౧౯౨౧ సంవత్సరము. ఆంధ్రదేశమున సహాయనిరాకరణోద్యమము మహావిజృంభణస్థితిలో నున్నది. ఎక్కడచూచిన ఖద్దరు సంఘములు! ఎక్కడ చూచిన నేతపరిశ్రమాలయములు! ఎక్కడచూచిన మధుపాననిషేధప్రయత్నములు! ఎక్కడచూచిన జాతీయపాఠశాలలు! ఎక్కడచూచిన స్వదేశీసంతలు! సభలు! ఏయింట చూచిన రాటములు! కదుళ్లు, పేవులు, యేకులు, ప్రత్తి, ఎక్కడవిన్న నిదే ముచ్చట.

దేశవ్యాప్తమైన యీయుద్యమము రామలక్ష్మిగ్రామములో మాత్రము ఎందుకుఁ బ్రవేశింపదు? ఆగ్రామములోఁగూడ నొకజాతీయోపసంఘము స్థాపింపఁబడినది. ఒకజాతీయపాఠశాల పెట్టఁబడినది. ఒక్క ఖద్దరుపరిశ్రమాలయము నెలకొల్పఁబడినది. ఆపరిశ్రమాలయమువారే రాటమును గూలికి వడుకువా రెల్ల మాకుఁ దెలియఁబఱచిన రాటమును యేకులను ఇంటికి మేమే తెచ్చియిచ్చి వడికిననూలునకు వీసెకు రూపాయి పావలాకూలి నిచ్చి తీసికొని పోవుదుమనియు, ఆసుగూడఁ బోసి వచ్చినవారికి మఱి యొకపావలా యెక్కువకూలి నిచ్చెద మనియు,

నూలుసన్నమునుబట్టికూడఁ గూలి హెచ్చు యివ్వఁబడుననియు, నూతనముగా నూలువడుకుటను నభ్యసించువారికి మాస్వంతమనిషిని బంపి నేర్పించెదమనియు, మానుషముగా గృహములందే యుండి 'జీవనము చేయఁదలఁచు పేదసతీమణుల కీరాటము కొంగుబంగారమనియు, పెరటి కల్పక మనియు నూరంతట చాటించిరి. ఆవిషయములనే చిన్నకాగితపుముక్కలపై నచ్చొత్తించి యూరంతట పంచిరి. మనరామలక్ష్మి తెచ్చినది యాప్రకటనకాగితములనే. రామలక్ష్మి యాకాగితములను జూచి పగలెల్ల పాటుపడినను నాకు బేడడబ్బులకన్న నెక్కువ వచ్చుట లేదు. ఈరాటము వడుకుటవల్ల నామాత్రము రాకపోదు. మఱియు నీరాటమును వడుకుట మొదలుపెట్టితినేని యింటింటికిఁ బోయి గింజలు తెచ్చి పిండివిసరి మళ్లీ వారికిచ్చి వచ్చు శ్రమకూడ తీరిపోవును. అంతి యేకాక యేరాత్రియో శ్రమపడి మఱి వీసెఁడు యేకులు వడుకుదునేని రెండుబట్టలు గూడ నేయించుకొనవచ్చును. కాన ప్రయత్నించిచూచెదను గాక! అని రామలక్ష్మియీరీతి యోచించి యొకకాగితపుముక్కపై తాను రాటమును వడుకుటను నేర్చుకొన సిద్ధముగా నుంటిని గాన నేర్పుమనిషిని రాటమును యేకులను పంపఁ బ్రార్థించెదనని వ్రాసి రామునిచేతఁ బరిశ్రమాలయమున కంపెను.

మఱునాటియుదయము రాటమును ఏకులను తీసికొని రెడ్డి కోటమ్మ రామలక్ష్మికుటీరమున కేతెంచెను. రామలక్ష్మి యాస్త్రీ యొద్ద పదిదినములు రాటమువడుకుటను నేర్చుకొనెను. రాటముపై చేయివేసిననాఁడె రామలక్ష్మికి దారము తీయుట వచ్చెను. పదిదినముల యభ్యాసములో రామలక్ష్మికి వడుకుటలో మంచి కౌశల మేర్పడినది. పరిశ్రమాలయమువారు రామలక్ష్మి వడకినసన్నినూలును చూచి సంతసించి "అహమ్మదాబాదులో దేశీయమహాసభా సందర్భమున జరుగు ఖద్దరుప్రదర్శనమున మీనూలును ప్రదర్శించెదము గాన ఈరెండుమాసములును చక్కనినూలును తీయుటకుఁ గృషి సల్పు"డని కబు రంపిరి. రామలక్ష్మి యుత్సాహముతో రాటమును వడుకుటను సాగించెను. పరిశ్రమాలయమువారు రామలక్ష్మినూలున కెక్కువ మూల్య మిచ్చి తీసికొనుచుండిరి. బిడ్డల నిద్దరను జాతీయపాఠశాలలలో చదువుకొనుట కంపి ఆ యింట నాయింట గింజలు తెచ్చి పిండివిసరుశ్రమ తీరిపోవుటచే రామలక్ష్మి నిరంతర మింట గూర్చుండి విధివిరామము లేక నూలు తీయుచుండెను.

౧౦

నాఁడు పండువులలోకెల్లఁ గడపండువగు సంక్రాంతిపండుగ మన తెలుఁగుసీమలో సంక్రాంతి పండుగ చాల సంతోషప్రదమైనది. సంవత్సర మెల్ల పాటుపడిన కృషీవలుఁడు పంట నింటికిఁ జేర్చి తన పాటుఫలమును కన్నులార జూచి యానందించునది యీ పండుగ సమయముననే, అన్ని పండువులలో యన్నమునకే మనసుపడెడు పేదజనులు కడుపు నిండ భుజించునది. యీ పండుగకే వేలు గలవాఁడు మొదలు కూలివానివఱకు సంతుష్టితో నుండునది. సంక్రాంతి పండుగ దినముననే సన్నపుపూఁతలతో కావివోరులతో పసుపుకుంకుమలతోఁ బచ్చనితోరణములతో నతిరమణీయరంగవల్లులతో ప్రతి గృహము నిత్యకళ్యాణముగ నుండునట్లు చేయునది సంక్రాంతిపండుగ; భాగ్యవంతునిమొదలు బడుగువానివఱకు సంతుష్ట హృదయముతో సముదితోత్సాహముతో నాచరించునది సంక్రాంతిపండుగ. ప్రకృతి లక్ష్మియొక్క యనూనసౌభాగ్యము నసమాన సౌందర్యమును గనులారఁ జూచి యానందించు శుభదినము సంక్రాంతిపండుగ; ఈ పండువు సౌభాగ్యము బస్తీలలోకన్న పల్లెటూరులలో నెక్కువగఁ గాన్పించును. గృహములన్నియు కళకళలాడుచున్నవి. ప్రజలెల్ల రుత్సాహముతో నున్నారు. ఏదెసఁ జూచినఁ బండుగసొంపు గానవచ్చుచున్నది కాని మన రామలక్ష్మి కుటీరముమాత్ర మెప్పటివలెనే యున్నది. ఆ కప్పుపోయిన గుడిసెయే! ఆ జీర్ణచేలములే! ఎట్టి మార్పులేదు. ఉదయము తొమ్మిదిగంటలైనది. రామలక్ష్మి రాటమును త్రిప్పుకొనుచున్నది. చిన్నవాఁడగు రంగఁడు తల్లివీఁపు నానుకొని "అమ్మా నాకుఁ గ్రొత్తచొక్కా కుట్టించవటే? మనయింట్లో పండుగచేయవటే," యని మారాము చేయుచున్నాఁడు "రంగ నాన్నా! రాటమున కడ్డురాకు" మని రామలక్ష్మి వానిని బతిమాలుచున్నది. కుఱ్ఱఁడు వినఁడు. "ఏ పండుగకు అప్పచ్చులు చేయవు. క్రొత్తచొక్కాలు కుట్టించవు. అందఱు కుట్టించుకొన్నా"రని రంగఁడు పెద్దపెట్టున యేడువ సాగినాఁడు. పాపము! రామలక్ష్మికి దుఃఖ మాగలేదు. పూర్వపుస్థితి యొక్కమారు జ్ఞప్తికి వచ్చినది. పెనుగాలికి మహాసముద్రమువోలె యామె హృదయము యొక్కమారు సంక్షోభించినది. సాగరతరంగములవలెఁ బొరలి పొరలివచ్చు దుఃఖమును ఆవేదనను ఆఁపుకొనలేకపోయినది. కన్నీరు కాల్వలుఁ గట్ట రామలక్ష్మి యొక్కమాఱు కుమారు నాలింగనమొనర్చుకొని "నాయనా నే నేమిచేయుదును.? మీ రడుగవచ్చునప్పటికి నా చేతు లిట్లు తలక్రిందైనవి. అయ్యో? మీతండ్రి జీవించియుండఁ బిన్న దినమని తల్లిదండ్రుల పేర్వెట్టి ఈ పండుగనాఁ డెంతమంది బ్రాహ్మణులకు దక్షిణలు! ఎంతమంది బ్రాహ్మణులకు వస్త్రదానము! ఎంతమంది బీదల కన్నసంతర్పణ! ఎంతమంది బీదలకు వస్త్రబహుమానము! పొరుగూళ్లనుండిగూడ మీతండ్రి యిచ్చు సంభావన కాశపడి బ్రాహ్మణులు గుంపులుగ వచ్చెడివారు. ఆ బ్రాహ్మణాశీర్వాదఫల మేమయ్యెనో? ఆ వస్త్రదానఫల మేమయ్యెనో? ఆ యన్నదానఫల మేమయ్యెనో? ఆ ధనదానఫల మేమయ్యెనో? ఆ నెఱిదాత బిడ్డలకు నేఁడొక్క చొక్కాగుడ్డ లేదు; ఒక్క అప్పచ్చిముక్క లేదు; ఆ మహారాజు పుట్టుభోగి; కావుననే యాయన కట్లు జరిగిపోయినది. దారిద్ర్య మాయన యనుభవించునేమో యనియే భగవంతుఁడాయనను చిటికెలోఁ దీనికొనిపోయినాఁడు. మంచివాని చావు మరణకాలమందుఁ దెలియు నన్నట్లు మరణమే యా యుత్తమపురుషుని యోగ్యతను వెల్లడించుచున్నది. ఆ బంగారుగని నిర్భాగ్యుల మగు మనకు దక్కునా? నాయనా! పూఁటకు గంజిలేనిమనకుఁ బిండివంటలు క్రొత్తవస్త్రములు యేరీతి వచ్చు"నని రామలక్ష్మి పెద్దపెట్టున విలపించెను. తల్లితోపాటు రంగఁడుగూడ విలపించెను. పాప మాతల్లిబిడ్డల నూరడించువా రెవ్వరు?

Sjt. Jayanti Kamesam
Pantulu Garu



శ్రీయుత జయంతి కామేశంపంతులుగారు

Sjt. Paramatmuni Narasimhayya Garu B.A.,B.L.



శ్రీయుత పరమాత్ముని నరసింహయ్యగారు బి.ఏ.,బి.ఎల్.
౧౪ వ నియోగిమహాజనసభాగ్రాసనాధిపతి

Sjt. Karavadi Ramakrishna Rao
Garu, B.A. Usmania.



శ్రీయుత కరవది రామకృష్ణరావుగారు
బి. ఏ., ఉస్మానియా

Late Brahmasri Kotra
Lakshminarayana Sastri Garu

కీ. శే. బ్రహ్మశ్రీ, కొట్ర
లక్ష్మీనారాయణ శాస్త్రి గారు

Late Muttaraju Subbarao Pantulu Garu, M.A.



కీ. శే. ముత్తరాజు సుబ్బారావు పంతులుగారు, ఎం.ఏ.

Brahmasri Kotra
Syamala Kama Sastri Garu

ఆంధ్రవిద్యావాచస్పతి, కావ్యనిధి,
బ్రహ్మశ్రీ, కొట్ర శ్యామలకామశాస్త్రిగారు

Sjt. Sepuri Lakshminarasayya Garu, M. A., Andhra Padmasali



శ్రీయుత సేపూరి లక్ష్మీనరసయ్యగారు ఎం. ఏ., ఆంధ్రపద్మసాలి

Sjt. Duggirala Radhakrishnamoorti garu



శ్రీయుత దుగ్గిరాల రాధాకృష్ణమూర్తి గారు

Sjt. J. V. Krishnarao Garu

శ్రీయుత జే. వి. కృష్ణారావు గారు

Sjt. J. V. Narayana Garu



శ్రీయుత జే. వి. నారాయణ గారు

Sjt. Samudrala Venkataramachari Garu

శ్రీయుత సముద్రాల వేంకటరామాచారి గారు

Sjt. Motaparthi Venkatanarayana Garu

శ్రీయుత మొటపర్తి వెంకటనారాయణ గారు

౧౧

అట్లు రామలక్ష్మి పతిని దలఁచి భాగ్యమును దలఁచి బిట్టు వాపోవుచుండ లోని కెవ్వరో వచ్చుచున్నట్లు సడి యయ్యెను. రామలక్ష్మి యాసడినివిని దుఃఖమాపుకొని కన్నులుఁదుడుచుకొని తొంగిచూడ వారు దమగ్రామజాతీయోపసంఘాధ్యక్షుఁడును బరిశ్రమాలయాధికారియునైన సీతారామయ్యగారని స్పష్టమయ్యెను. ఆయనతోఁగూడ రామలక్ష్మి పెద్దకొమారుఁడును మఱియొక పెద్దమనిషికూడ నుండిరి. రామలక్ష్మి వారిని జూడఁగనె తన జీర్ణంపుపైఁట చెఱఁగును రెండుబుజముల సవరించి కప్పుకొనుచు లేచి యిట్టి పెద్దమనుష్యులు తన కుటీరమున కేతెంచినప్పుడు చాపముకైన వేయఁజాలని తన పేదతనమునకు లోలోనఁ గుందుచు నవనతమస్తకయై గోడకొత్తిగిలి నిలువఁబడెను. సీతారామయ్యగారు రామలక్ష్మిని జూచి "అమ్మాయీ! నీవు వడికిననూలును అహమదాబాదు దేశీయ మహాసభా ఖద్దరు ప్రదర్శనమున కంపితిమి. వివిధరాష్ట్రములనుండి వచ్చిననూళ్లలో నెల్ల నీనూలు మిక్కిలి సన్ననిదిగ నాణ్యమైనదిగఁ బరీక్షకులు నిర్ణయించిరి. ప్రశస్తమైననూలును వడికినవారి కివ్వనిశ్చయించిన ప్రథమబహుమానము నూటపదునాఱురూపాయలు నీకొసంగిరి. అన్నిప్రాంతముల నూలును బ్రదర్శించినప్పుడు వానిలో నెల్ల నీనూ లుత్తమబహుమానమును బడయుటచే వడకిన నీకేకాక, ప్రదర్శించిన మాపరిశ్రమాలయమునకే గాక, మన తెలుఁగుదేశమునకే యసమానఖ్యాతి వచ్చినది. మనఆంధ్రదేశమున కీబహుమానము లభ్యమైనందులకు మానయాంధ్రు లెల్లరు సంతోషనిమగ్నులగుచున్నారు. ఇదిగో బహుమానరూప్యములు గైకొనుమని సీతారామయ్యగారు పలుక, ఒక్కనిముసముక్రిందటఁ దన తీవ్రదారిద్ర్యమునకుఁ గన్నీరు మున్నీరుగా విలపించుచున్న రామలక్ష్మికి బిడ్డ ఆవురని యేడ్వఁగనే యాదరించి పాలిచ్చుమాతృదేవతవోలె నయాచితముగ లభ్యమైన బహుమానమున కమందానందకందళితహృదయారవిందయై రామలక్ష్మి దోయిలిపట్టి యాబహుమాన మందుకొనుచు "బాబూ! మహాత్ముఁడు నుడివినట్లు నిజముగా నీరాటము కుటీరలక్ష్మి సుమండీ!" యనెను

శరద్రాత్రి - నాయకాన్వేషణము

కొణిదెన - బాలకృష్ణయ్య గారు

అయ్యారె! మూలనున్నమము నర్ధనిశీథిని వేణుసంజ్ఞచే
నొయ్యనఁ జేరఁబిల్చి, యిపు డోయదునందన! మోసగించి మా
నెయ్యము వీటఁబుచ్చఁదగునే? యెటులేగితో; వేగ డాయరా
వయ్య! కటాక్షముంచగదవయ్య! కనుంగొనుమయ్య! బంధురన్.

చ. అజలలు వీరటంచుఁ బరిహాసమ యార్తశరణ్య! నీవ కా
ద బలము సర్వజంతులకు? ధర్మమ నమ్మినవారి నిట్లు వే
డబమున కాననంబునఁ దటాలున వీడి చనంగ? రావె వే
గ బదులుపల్కవే! సతులఁ గాంచి దయామతి నాదరింపవే!

సీ. ఆకులైనచలింప వడెభూజములఁజూడు;కాళిందిఁదరఁగలుగల్లుటుడిగె
జాబిల్లి దివినుండి జరుగఁడు గాంచుమీ; వేగు రేపనెడివివేక మెడలె
ప్రకృతి యశ్రులు రాల్చి పరితపించెడిఁ గను; హిమకణంబులు తీవ
[గముల జాఱె
వేధోండమెల్ల వెల్వెలనయ్యెఁదిలకింపు, భూతజాలంబులపోక లడఁగె
గీ. ననఘ! నీవిరహం బిట్టు లన్నిటికిని
జీవి తేచ్ఛలఁ బోఁగొట్టి చేవఁ దొలఁగఁ
బెట్టె; వే వచ్చి చేపట్టి పెంపనయ్య!
భక్తపాలనశీల! గోపాలబాల!

శా. ప్రోడుల్ వేఁజిగురింప, న్నాలగమి మోము ల్సాచి యాలింప, మా
వాడన్ గోపనితంబినీమణులు వహ్వా! యంచుఁ బ్రేమింప, నీ
వీడన్ మంజులవంశనాళమును నిష్టే కావ మ్రోయించి. తా
రా! డాఁగం జనసేల నోయి? యదుబాలా! వేణుగానప్రియా

మ. అలవంశీకలనాద మాధురి, మహాత్మా! మార్గమున్ జూపఁగా
సలుపన్ జాలితి మింతదాఁక నెవియో శక్త్యానుసారంబు, నే(?)
డెలమిన్ పిల్లనగ్రోవితోడఁ జనియెందే నీవు దాఁగుంట, మా
తెలువుల్ మాటలెగాక; కార్యసరణిన్ దీర్ప న్సమర్థంబులే?

చ. జలజలమంచు నశ్రువులు జార్చుచు, నీవిరహంపుటార్తియు
మ్మలికముఁ బెంప నెంతొసుకుమారపు లేఁదలిరాకువాతెఱల్
చలనము నొంద నద్దెసలు జాలిగ నిన్నె తలంచి చూచుచున్
గొలిచెడితీవఁబోండ్లఁ గనుఁ గొమ్మ, రయమ్మున రమ్మ, మాధవా!

మ. పనిగా నెన్నివిధంబులన్ దెలిపినన్ బాటించి నాబోధలన్
వినరున్ జేయరు నేకమై మనరుచూ నీ రంచుఁ గోపించి నీ
యనుకంపామతి మానిపోవఁ దగదయ్యా; ర మ్మహో! విశ్వమో
హనసంగీతకళావినోద! మముఁ గార్యారంభులన్ జేయఁగన్.

మ. దొరవై మాసకలేప్సితంబు లిడఁ దోడ్తో నుండి కాపాడ నె
ల్లరకుం బున్నెపుమేల్మిత్రోవలను లీలం జూపి పోషింప, న
బ్బురమా స్వేచ్ఛ నొసంగి దైన్యము నొగిం బోకార్పదిక్కెంచునో
మురళీనాదవినోద! నమ్మితిమి, మమ్ముం డాసి భాషింపవే.

ఉ. ఏయిరవాడ నేమిపని? యెందుల కందు వసించె దక్కటా!
యీయపరాధ మెవ్వరిది? యేటికి మమ్ముఁ గలంతు వన్న? మా
చాయను జూడుమన్న! యిది సాధుతనంబె తలంపు మన్న! నీ
మాయలమారిచెయ్దములు మాని నటింపఁగదన్న! యాదవా!

సీ. పూతనా స్తనదుగ్ధపూరంబు జీర్ణంబు, గాకుంట మందులకై యరిగితో?
శకటాసురాదులఁ జక్కాడినశ్రమంబు, వాయవిశ్రాంతికై పోయినావో?
గోగోపగోపికాకులములఁ బలుగోల, పడలేక విసుగెత్తి వెడలినావో?
కంసాదిశూరుల హింసింపఁదగువిద్దె, లిక నేర్వనగునంచు నేఁగినావో?
ఎచట నున్నావో? మ మ్మిప్పు డేమి సేయు
మనెదొ? యెప్పుడొ నీరాక మరల మమ్ముఁ
గలయఁ? దెల్పుము మోహనాకార! ధీర!
భక్తపాలన! కృష్ణ! గోపాలకృష్ణ!

ఉ. చిక్కనిపండువెన్నెల నిశీథిని మర్వఁగఁ జేయ, హాయిగా
నిక్కడి సైకతస్థలుల నేము సుఖింపఁగఁ జల్లగాలిలో
నొక్కెడ వాచు నట్టడవి నోడక నీసాదరిండ్లఁ జీఁకటిం
జిక్కి శ్రమంబు నొందఁ జనఁ జెల్లునె? మోహనకృష్ణ! పిన్నవై.

చ. వనటఁ గలంగి మాకుఁగ నవాచ్యపుబాధల నొంది కంది యా
తనలకు దోసిలొగ్గు టరుదా! నినువంటి జగత్కుటుంబికిం
బనిగఁ దనంతఁ గష్టములఁ బాల్గొని బిడ్డలఁ బ్రోదిసేయఁడే
జనకుఁడు? నట్ల నీకు సహజంబ కదా శ్రమ కోర్చుటల్ ప్రభూ!

సీ. ఓతమాలమ! నిల్చెనో నీదుక్రీనీడ, లోన మాకూర్చెడిప్రాణసఖుఁడు?
ఓరసాలమ! దెల్పుమా రయంబున నేఁడు, గనరానిమా నేస్తకానిజాడ?
వంశమా! నీసహవాసంబునకు వచ్చె, నో వివరింపవే మావిభుండు?
పున్నాగమా! తొంటిపోల్కె నీపై నెక్కి, యున్నాఁడె? మాచిన్ని మన్నె ఱేఁడు?
కానవా నీవు మ మ్మేలు ఘనుని వకుళ
మా! యశోకమ! కంటివా? మందహాస
చంద్రికాసూచిశారదచంద్రవదను?
భారతీయాప్తబంధుఁ గృపాళుఁ గృష్ణు.

ఉ. తిన్ననివాఁడు పల్కులను దేనియ లొల్కెడివాఁడు, హింసకుం
గన్నులుమూయువాఁడు, దయగల్గినచల్లనిచూపువాఁడు, పే
రెన్నికఁ గన్నవాఁడు, మము నెన్నఁడు బాయనివాఁడు, డాఁగెనో
పున్నమచందమామ! యెటుపోయెనొ యాతనిజాడఁ జూపుమా.

సీ. తనయాన మీఱమంచని నాథునకుఁ దెల్పఁ, బోవ నిద్దురమాని లేవవమ్మ!
బాసఁ దప్పమటంచుఁ బలుక మాస్వామికి సరగ మాంద్యము మాని సాగవయ్య!
మాతప్పులను గావుమని మాగురునితోడఁ, దెలుప సేవించుకొ నిలువుమన్న!
నీకుఁగా సర్వంబు నిరసించిరని ప్రభు, నరసి చూపెడుగనుల్ దెఱవుము చెలి!
గీ. ఓయమున! యోయి మారుత! యోవధూళి?
ఓసిపద్మిని! మావాని యొడలిచాయ,
ఘనబలంబును, నెమ్మోము కనులసొగసు
నరయ మీరలె మేటిమట్టాలు గాన. 15

మోహినీతైలము

వెండ్రుకలను పెంచి నిగనిగలాడించును కండ్లకు చలువచేయును

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది. 5 తులములు నూనెగల సీసా 1-కి అణాలు 12 మాత్రమే

నెం. 6, తంబుశెట్టి వీధి, మద్రాసు అమృతాంజనం డిపో, నెం. 109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబయి

వేమన - కాలనిర్ణయము

బండారు తమ్మయ్యగారు

అక్షరాస్యులగునాంధ్రులలో వేమనయోగీంద్రుని పేరెఱుంగనివాఁడును, ఆతని పద్యములలో నొక్కటయినఁ గంఠస్థముగానివాఁడును నుండనేరఁడనుట యతిశయోక్తికాదు. శతకవాఙ్మయములో వేమనశతకమునకు, సుమతిశతకమునకు నున్నప్రచారము మఱి వేనికిని గానరాదు. వేమన పాండితీసంపన్నుఁడు గాక పోయినను నాతనికవితాప్రతిభ నిరుపమానమై సర్వంకషమయినది. ఆతనిపద్యములు నీతులకు నిధానములు. మతసాంఘిక దురాచారములకు మహోగ్రకుఠారములు. ఈ మహాకవి చరిత్రమును బరిశోధించి పుస్తకరూపమున నూతనముగా వెలయించి కీర్తిశేషులయిన శ్రీ వంగూరి సుబ్బారావుపంతులుగా రాంధ్రలోకమునకుఁ జిరస్మరణీయులు.

శ్రీ సుబ్బారావుగారి సిద్ధాంతములు కొన్ని కేవల మూహలపై నాధారపడియున్నవి. వేమన స్థలనిర్ణయము, కులము, కుటుంబముఁగూర్చి సుబ్బారావుగారి సిద్ధాంతములను శ్రీ వేమూరి విశ్వనాథశర్మగారు సారస్వతానుబంధములలో విమర్శించియున్నారు. సుబ్బారావుగారు తలంచినట్లు వేమన కొండవీటిరాజవంశమునకుఁ జెందినవాఁడు గాక కర్షకకుటుంబమునకుఁ జెందినసామాన్యపు రెడ్డి యనియు, ఆతని జన్మస్థలము కొండవీడు గాక నెల్లూరుజిల్లా పొదిలి తాలూకా మూగచింతల యనియు, ఆతనితలిదండ్రులు కర్నూలు జిల్లా మార్కాపురము చెంతనుండిన కటారుపల్లెలోఁ గొంతకాల ముండియుందురనియు, కొండవీడునందుఁగూడ వేమన కొంతకాలము నివసించియుండుననియు, ఆతఁడు సిద్ధిపొందినతావు శ్రీసుబ్బారావుగారు తలంచినట్లు కడపజిల్లాలోని కటారుపల్లె కాదనియు దానిని సరిగా నిర్ణయించు నాధారములు లేవనియు శ్రీవిశ్వనాథశర్మగారి విమర్శనముయొక్క సారాంశము లయి యున్నవి. వేమన పద్యములను బట్టియుఁ గొన్ని పూర్వకవిస్తుతులనుబట్టియు శ్రీసుబ్బారావుగారు వేమన కాలనిర్ణయమును జేసి యాతఁడు క్రీ. శ. 1412 సంవత్సరమునఁ బుట్టి క్రీ. శ. 1480 సంవత్సరమున మరణించి యుండునని సిద్ధాంత మొనర్చిరి. శ్రీవిశ్వనాథశర్మగారీనిర్ణయమును గూర్చి యంతగాఁ జర్చింపక దానినొకవిధముగా నంగీకరించిరి. కాని యీకాలనిర్ణయములోఁగూడ శ్రీసుబ్బారావుగారు కొన్ని భ్రమప్రమాదములకు లోనయిరని యే నాయభిప్రాయము.

“ఇతఁడు 17 వ శతాబ్దమువాఁడయి యుండునని బ్రౌనుదొరగారనిరి; ఇప్పటికి 300 సంవత్సరములక్రితమువాఁడై యుండునని క్యాంబెలుదొరగారు వ్రాసిరి. ఇప్పటి కైదువందలనలువదిసంవత్సరములక్రితమువాఁడని పూర్ణయాచార్యులు తమ టీకలో వ్రాసిరి. వీరి ననుసరించియే కాఁబోలు తక్కినగ్రంథకర్తలును దలయొకవిధమునఁ గాలనిర్ణయ మొనరించిరి. కాని వారట్లు నిర్ణయించుటకుఁ దగిన యుపపత్తులను జూపరైరి. వాడుకకథలపై నాధారపడినమాటలే గాని యిదివఱకీతనికాలనిర్ణయము 1920 వఱకును కాలేదు” అని వ్రాసి, శ్రీ సుబ్బారావుగారు 1920 సంవత్సరములో జరిగిన వేమనజయంతినాఁడు శ్రీయుత కే. వి. లక్ష్మణరావు పంతులుగారు పైగ్రంథములను బరిశీలించి వ్రాసిన వ్యాసభాగము నుదాహరించి, తుదకు శ్రీలక్ష్మణరావుగారు వేమనపద్యములందలి తురకపదములను బట్టి తురకల ప్రభుత్వ మాంధ్రదేశమున రెడ్లప్రభుత్వము పోయినతరువాతనే సాగినది కావున నితఁడు 15 వ శతాబ్దమునకుఁ బూర్వుఁడు కాఁడనుట స్థిరమనియుఁ, దరువాత నెంతకాలమునకుఁ బుట్టెనో తెలియదనియు, వ్రాసిరనియు, అందుపైఁ దా మొనర్చిన కాలనిర్ణయమును లక్ష్మణరావుగారికడఁ దెల్పినప్పుడు కాలముసరిగ నున్నదని వారుకూడఁ సంతసించిరనియు, లిఖించిరి.

వేమన కాలనిర్ణయ మొనర్చుటకు వేమనశతకమునందే తగిన నిదర్శనములు కొంచె మున్నవని శ్రీ సుబ్బారావుగారు మునుముందు “పరఁగ రాయనికులు బాచనిధన మెల్ల, బట్లపాలు కవుల పాలు తలఁప, నొనర హీనజనుని ధనము దాయాదుల, పాలు జారకాంత పాలు వేమ!” అను పద్యము నుదాహరించి యీ నామముగలవారు పలువురున్నందున నిం దుదాహరింపఁబడిన భాస్కరుఁ డెవఁడయి యుండునని కొంతచర్చ సలిపిరి. అది యనవసరము. నెఱదాతయై ధనము బట్లపాలు చేసి బాచఁడను ముద్దుపేరితో నిప్పటికిని బట్టు కవులస్తుతులందు స్థిరజీవియై యున్న రాయనభాస్కరుఁ డొక్కరుఁడే. ఆతఁడు కొండపల్లిలో మంత్రిగానుండి యనవేమారెడ్డిచే నగ్రహారాదుల నందినవాఁడు. అనవేముని యనంతరము కొమరగిరి రెడ్డికాలములో నాతని మఱది కాటయవేమునియొద్ద మంత్రిగానుండినట్టు లోకచాటుపద్యమును బట్టి తెలియు రాయనభాస్కరుఁడు గూడ నీతఁడే యైయుండిన నుండవచ్చును. ఈతఁడు క్రీ. శ. 1380. 1400 ప్రాంతముల నుండినవాఁడు. కృష్ణదేవరాయల యనంతరము గూడఁ గొందఱు రాయన భాస్కర లున్నందున వేమన కృష్ణరాయలకుఁ బూర్వ మున్నట్టు లాధారములున్నఁ గాని యాతఁడు పైపద్యములో 1381 ప్రాంతమున నున్న రాయని భాస్కరునే పేర్కొనెనని చెప్ప వీలు లేదని వ్రాసి శ్రీ సుబ్బారావుగారు వేమన కృష్ణదేవరాయలకుఁ బూర్వముండె ననుటకుఁ గొన్ని యాధారములను జూపిరి. వానిని ముం దుదాహరించి చర్చించెదను. ఏది యెట్లున్నను బైపద్యము వేమన వ్రాసినదే యని యంగీకరించినను దానిని బట్టియే యాతని

కాలనిర్ణయ మొనర్చి యాతఁడు రాయనిభాస్కరుని కాలమునఁ గాని యాతని యనంతరము సమీపకాలములోఁ గాని యుండెనని చెప్ప వీలు లేదు. భాస్కరునికీర్తి యప్పటికి నిప్పటికి నిలిచియున్నదే. కావున వేమన యీ భాస్కరుని యనంతరము చాలకాలమునకు వెలసినప్పటికిఁ గూడ నీ పద్యమును జెప్పి యుండవచ్చును. వేమన కృష్ణరాయలకుఁ బూర్వుఁడనుటకు శ్రీ సుబ్బారావుగారు చూపిన యాధారము లివి.

(1) ఎడపాటి ఎఱ్ఱాప్రెగ్గడ మల్హణచరిత్రమునందలి యీ క్రింది పద్యములు.

ఉ. ఇట్టి మహాప్రధానపరమేశ్వరమూర్తివి గాన నీవు చే
పట్టితి, మేలు చుండి పురపాలక! కాశనమంత్రిచంద్ర! ము
న్గట్టిగఁ గృష్ణరాయజనకాంతున కీయక దాఁచినట్టి యా
రట్టడిరైన యెఱ్ఱకవిరాజితమల్హణ కావ్యకన్యకన్.

చ. వినతు లొనర్తు నాంధ్రసుకవిప్రభు నన్నయభట్టుఁ దిక్కయ
జ్వను శివదేవు భాస్కరుని జక్కన నాచనసోము సర్వదే
వుని భవమూరు వేము నలపోతనఁ బిల్లలమఱ్ఱి వీరభ
ద్రుని శరభాంకు వీరకవిధూర్జటిఁ గేతన భట్టబాణునిన్.

(2) నిమ్మ లక్ష్మణకవి తన కంచి యేకామ్రలింగ శతకములో "భీమ వేమానంత బిరుదుకవుల" అని కవిస్తుతిలో వేమనను జేర్కొనుట.

(3) క్రీ. శ. 1590—1620 ప్రాంతముననుండిన పింగళి యెల్లనార్యుఁడు తోభ్యచరిత్రములో

సీ. భక్తిమై రేణుక ప్రముఖోత్తము నుతించి,
మాయదేవాహ్వయు మహిమఁ బొగడి
చెలఁగి యథావాక్యముల నన్నమయగారి
భజియించి మ్రొక్కిడి పాలకుఱికి
సోమన్నగారిఁ బ్రస్తుతిచేసి ప్రియమంది
శివదేవముఖనవకవుల నెంచి
గణపతిదేవుని ఘనత సన్నుతిచేసి.
వేమనఁ గీర్తించి విమలమతిని
గీ. వ్యాస వాల్మీకి కాళిదాసాదిఘనుల
నన్నపార్యునిఁ దిక్కన యజ్వ నెఱ్ఱ
ప్రెగడ ధూర్జటిఁ బోతన భీమకవిని
జెలఁగి శ్రీనాథముఖకవి శ్రేణిఁ దలఁచి.

(4) 15, 16 శతాబ్దమునవాఁడని చెప్పఁబడు శివయోగీంద్రుఁడు రచించిన 'అన్యవాద కోలాహలము'లో

"వేమయ్య నేకాంత రామయ్య బల్లేసు, మల్లయ్య నల్లయ మడి భజించి" అని వేమయ్య భజింపఁబడుట.

(5) క్రీ. శ. 1681 ప్రాంతమువాఁడయిన తురగా రామకవి నాగర ఖండమందలి యీ క్రిందిపద్యములో వేమనను నుతించుట,

సీ. ప్రాచేతసుఁ బరాశరకుమారుఁ గాళిదా
సు మయూరు భవభూతిఁ జోరు దండి
బాణు ధనంజయు భారవి జయదేవు
భాసుని శ్రీహర్షుఁ బ్రవరసేను
మల్హణు, బిల్హణు, మాఘు, మురారిని
క్షేమేంద్రు, వటుమూలు, సోమనాథు
శివతత్త్వ, శివదేవుఁ, జిన్మయు భవమూరు
శరభాంకు, రాజశేఖరుని, వేము
గీ. నన్నపను, దిక్కమఖిఁ, బ్రబంధపరమేశు,
సాధు, నాథర్వణాచార్యు, జంద్రమౌళి
భాస్కరుని, నల శ్రీనాథభట్టు, భీము,
సోము, నమరేంద్రుఁ, దలఁతు నుత్సుకత నాత్మ.

ఈపద్యములలో నుదాహరింపఁబడినవేముఁడు మనవేమనయేనా యని నాసందేహము. ఇందుఁగూర్చి చర్చింపకపూర్వము మనము ముందుగా రెండు ముఖ్యవిషయములను విచారింపవలసియున్నది. పూర్వకవులు వేమనకవితాప్రతిభను గుర్తించి తమకవిస్తుతిలోఁ జేర్పఁదగినవానినిగ నాతనిని గణించిరా యనునది మొదటివిషయము. వారట్లు గణించిరని నేఁదలంపను. శ్రీసుబ్బారావుగారే తమ గ్రంథపీఠికలో నేఁటివిద్యాధికులు, ఆంగ్లమానససంభవులయినట్లు మన ప్రబంధకవులు సంస్కృతమానస సంభవులయిరని చెప్పుచు "వాఙ్మయమున వేమన్న స్థానము" అను శీర్షిక క్రింద నీక్రిందివాక్యములు లిఖించిరి.

"నేఁటి యాంగ్లమానససంభవులను విద్యాధికులవలె నాకాలమందున్న సంస్కృతమానస సంభవులగు ప్రబంధకవులతో నీతనికిఁ బోలిక లేదు. వారిప్రపంచము వేఱు. ఈతనిది వేఱు. వారిది పాండిత్య ప్రదర్శనము." "రాజానుగ్రహము, గుఱ్ఱము కోకలు అగ్రహారము, కీర్తి, ప్రౌఢకవియను ధక్కా"–ఇవి వీరి యాదర్శములు. వేమన్నకవి గౌరవమెఱుఁగును. తాను గవినని యెఱుఁగును. తనకు సంస్కృతము రాదని తెలియును. కవులను ప్రసిద్ధిగలవారు తన్నుఁ గవియనరని సంపూర్ణముగఁ దెలియును. కాని యాతఁడు కవిగా నుండవలె నను కోరికకంటె యోగిగా నుండవలెనని కోరినవాఁడు."

కాఁబట్టి సంస్కృతమానస సంభవులయిన పైకవీశ్వరులు సంస్కృతభాషాపాండిత్యము లేని మనవేమనను గవిగా గణించి యాతనిని తమపద్యములలో నుతించి రనుట కవకాశము లేదు. శ్రీవీరేశలింగము పంతులుగారివంటి యాధునికకవిశ్రేష్ఠులే వేమనను గవిగా గణించి తమకవిచరిత్రములో నాతనికి స్థానమొసంగఁజాలకపోయిరి. ఇఁకఁ బూర్వప్రబంధకవులమాట చెప్ప నేల? ప్రబంధకవులు వేమనను గవిగా గణింపక పోయినను వారిలో శైవులైనవా రాతనిని మహాశివభక్తునిగాఁ దలంచి యాదృష్టిలో నయిన నాతనిని దమకావ్యములందు నుతించిరా యనునది రెండవవిషయము. వేమన వీరశైవమతప్రాశస్త్యమును గుర్తించి, "ఆఱుమతములపయి నధికమైనమతము, లింగమతముకంటె లేదుజగతి." "వీరశైవమార్గ విధము లెఱింగియు బ్రహ్మవిద్యమీఁదఁ బరఁ

గనేని, చెలఁగి పులినిబట్టు సింగపుఁ బిల్లయా" ఇత్యాది పద్యములలో వీరశైవమును, "క. భవదూరుఁడు శరభాంకుఁడు, శివశీలుఁడువేయు గోటి సిద్ధేశ్వరుఁడుర్, శివభృత్యుఁడు వటుమూలుఁడు, శివమయ చిన్మయుఁడు సోమ శేఖరగురుఁడుర్." అను పద్యమునఁ బురాతనవీరశైవులను నుతించినను మొత్తముమీఁద నాతని పద్యములను బట్టి చూడ నాతఁడు కేవల వీరశైవుఁడగునా యని నా సందేహము. శ్రీ సుబ్బారావుగారు "కావున మన వేమన్నకవికూడ శైవమతాభిమానియే యైనను వీరశైవుఁడు కాఁడు. వేమన్నచరిత్ర ద్విపదకావ్య మాతఁడు కేశవభక్తుని పుత్రుఁ డనుచున్నది. అయినను వేమన్న యాతనివాక్యములచే నద్వైతి. ప్రవర్తనచే, వాక్కుచే, మనస్సుచే నాతఁడు ద్వైతి. పూర్వసంస్కారమో బాల్యసంస్కారమో యను శైవమునందలి యభిమానమును మాత్రము విడిచినట్లు కనఁబడదు" అని వ్రాసి మఱియొకసందర్భమున "నాతనిమతము కేవలాద్వైతము గాక శివాద్వైతమో, యద్వైత శైవమో యగు నని లిఖించిరి. వేమన వీరశైవుఁడయినను గాకపోయినను శైవకవీశ్వరు లాతనిని మహాశివభక్తునిగా గణించి తమ గ్రంథము లందు నుతించిరనుట కవకాశములు లేవు. (వీరభద్రవిజయములో బమ్మెరపోతన తన గురుఁడయినయివటూరి సోమనాథునిగూర్చి వ్రాయునపుడు సోమశేఖరుఁడనికూడ వాడియున్నందున, పై "భవదూరుఁడు" అను పద్యమందలి "సోమ. శేఖరగురుఁడు" ఆతఁడేయై యుండుననియు, వేమన పోతన లిరువురుగూడ నొక్కగురువు శిష్యులనియుగూడ శ్రీ సుబ్బారావుగారు వ్రాసిరి. వేమన పదునేనవ శతాబ్దమువాఁ డనుటకుఁ బ్రబలాధారము లున్నప్పుడే యీయూహ నిలువనేర్చును గాని లేనిచో నిలువనేరదు. సోమశేఖరునకు గురువిశేషణమును జేర్చినమాత్రమున వేమన యాతనియొద్ద నుపదేశమందిన శిష్యుఁడని తలంప నవసరము లేదు. పాల్కురికి సోమునియనంతర మెప్పటికో వెలసిన పిడుపర్తి సోమనాథాదులు తమ గ్రంథములలో నాతనిని సోమగురుఁడని వ్రాయుచువచ్చిరి.)

ఇఁక శ్రీ సుబ్బారావుగారు దాహరించిన పై పద్యములను గూర్చి క్రమముగా విచారింతము.

1. ఎడపాటి ఎఱ్ఱాప్రగ్గడ యుదాహరించిన కృష్ణరాయఁడు విద్యానగర ప్రభువగు కృష్ణదేవరాయఁడే యని యెట్లు చెప్పఁగలము? కృష్ణదేవరాయల కాలమువాఁడగు ధూర్జటి తరువాత పద్యములోఁ బూర్వకవిస్తుతిలోఁ జేరియుండుటచేఁ గూడ నీ విషయము శంకింపఁ దగియున్నది. ఏది యెట్లున్నను రెండవ పద్యములో నుదాహరింపఁ బడినవేముఁడు మనవేమనయనుట కవకాశము లేదు. అందుఁ జేర్కొనఁ బడిన సర్వదేవ భవదూరులవలె శివకవిగఁ గాని, నన్నయ తిక్కనాదులవలెఁ బండితకవిగఁ గాని సంస్కృతమాన సంభవుఁడయిన యెఱ్ఱాప్రెగ్గడ మనవేమనను గణించియుండఁడు కదా! ఇందలి భవదూర శబ్దము వేమనకు విశేషణమని సుబ్బారావుగారు తలంచిరి. అదిపొరపాటు. ఇవి వ్యస్తపదములు. భవదూరుఁడు వేఱు. వేముఁడు వేఱు. ఇరువురుకూడ మనవేమనకంటె వేఱయిన మహాశివభక్తులు కాఁదగును.

2. ఏకామ్రలింగశతకకర్త పేర్కొనిన వేముఁడు వేములవాడ భీమకవివలె బిరుదు (ఉద్దండ) కవులలోఁ జేరినవాఁడని యాపద్యమువలన వ్యక్తమగుచున్నది. ఆతఁడు మనవేమన యే యని తలంచు టెట్లు? భీమకవి మున్నగువారివలెఁ బాండితీసంపన్నుఁడు గాకపోయినను, తనపద్యములలోఁ బలువురను బలువిధములఁ దిట్టినకారణముననే వేమనబిరుదుకవులలోఁ జేరునా? ఇది విచారణీయము.

3. ఎల్లనార్యుని సీసపద్యములో మొదటి నాలుగుపాదముల లోను పేర్కొనఁబడినవారు కేవలకవులు గారు. వారు వీరశైవమతాచార్యులు, మతోద్ధారకులు, మహాశివభక్తులు నై యున్నారు. కావున వారిలోఁ గీర్తింపబడినవేమన మనవేమనకవి యనవీలు లేదు. కేవలకవిస్తుతి యెత్తుగీతిలోనే యారంభమైనది. దానిలోఁ బ్రథమపాదమున సంస్కృతకవులు, తరువాతి పాదములలో నాంధ్రకవులు నుతింపఁబడిరి.

4. అన్యవాద కోలాహలకర్త శివయోగీంద్రుఁడే యనుట కాధారములు లేవు. దానిని రచించినవాఁడు పిడుపర్తి సోమనాథుఁడని కొందఱు వ్రాసిరి. అదియు యథార్థమని చెప్ప వీలు లేదు. ఈ విషయమై "పిడుపర్తి సోమనాథకవి అన్యవాదకోలాహలకర్తయా?" అను శీర్షికతో సారస్వతానుబంధములో నేనువ్రాసినవ్యాసమును జూడుఁడు ఇంతకు నీశతకపద్యములోఁ జేర్కొనఁబడినవేమయ్య మనవేమన కాఁజాలఁడు. అం దుగ్గడింపఁబడిన తక్కినవారివలెనే యాతఁడు బసవపురాణాదిగ్రంథములలో వర్ణింపఁబడినపురాతన వీరశైవులలో నొకఁడు. అతఁడు చేట్లవేమయ్య కావచ్చునని నాతలంపు. ఈ వేమయ్య చరిత్రము పండితారాధ్యచరిత్రములో వర్ణింపఁబడినది. "ఈవేమన్న శివభక్తులలోనివాఁడై యుండును." అని శ్రీ సుబ్బారావుగారుకూడ ఫుట్‌నోటు (Foot note) లో శంకించిరి.

5. నాగరఖండమందలి సీసపద్యములో మొదటినాలుగుపాదములలోఁ జేర్కొనఁబడినవారు కేవలము గీర్వాణకవులును, శైవ గీర్వాణకవులు నైయున్నారు. కావున వారిలోఁ జేర్పఁబడినవేముఁడు గీర్వాణభాషాపాండిత్యము లేని మనవేమన కాఁజాలఁడు. ఈ పద్యములో నాంధ్రకవిస్తుతి యెత్తుగీతిలోనే యారంభమైనది. ఈ పద్యములం దుదాహరింపఁబడిన వేముఁడు మఱి యెవఁడయి యుండును? పురాతన వీరశైవులలో బెలిదేవవేమనారాధ్యుఁ డొకఁడు పండితారాధ్యచరిత్రమున వర్ణింపఁబడినాఁడు. ఆతఁడు శాపానుగ్రహసమర్థుఁడు; కవియు నఁట. బసవేశ్వర పండితారాధ్యులకు సమకాలీనుఁడగు నొక బెలిదేవ వేమనారాధ్యుఁడుకూడ నున్నట్లు పండితారాధ్యచరిత్రమువలనఁ దెలియుచున్నది. పాల్కురికి సోమనాథుని గురువుయొక్క తాతకూడ బెలిదేవ వేమనారాధ్యుఁడే "పేరెన్నఁబడిన శ్రీ బెలిదేవవేమ, నారాధ్యులను పరమారాధ్యదేవు, మనుమని శిష్యుండు..." అని సోమనాథుఁడు చెప్పికొనినాఁడు. ఈ మువ్వురు నొక్కపురుషుఁడే యైనఁ గావచ్చును. రెడ్డిరాజులు తమపేరును వేమన యను వీరశైవమతాచార్యుని నామమును బట్టి ధరించియుందురని శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు శృంగార శ్రీనాథములో వ్రాసిరి. పైనిజెప్పిన వేమనా

రాధ్యుఁడే యీ మతాచార్యుఁడా? ఈ వేమనారాధ్యుని శ్రీ సుబ్బారావుగారుకూడ వేఱొక సందర్భమున "వేమన రసవాదము" అను ప్రకరణములోఁ జేర్కొని యాతని సంతతివారు మొన్నటివఱకుఁ గవులై యున్నట్లు కవులచరిత్రము సాక్ష్యమిచ్చుచున్నదని వ్రాసిరి. కావునఁ బై కవిస్తుతిలోఁ జేరిన వేమన యీ బెలిదేవవేమనారాధ్యుఁడుగాని యాతని వంశములోఁ జేరిన మఱియొక వేమన కాని కావచ్చునని నా యభిప్రాయము, ఈ చెప్పిన కారణములచేతఁ బై పద్యములఁబట్టి శ్రీ సుబ్బారావుగారు చేసిన వేమనకాల నిర్ణయము సరికాదని యూహింపవలసి వచ్చుచున్నది. పూర్వులు వేమనను యోగిగా గణించినట్లు కవిగా గణింపనందునఁ బూర్వకావ్యములు మనకు వేమనకాల నిర్ణయమున నుపకరింపవనియే నా నిశ్చయము. "ఇట్లే ప్రసన్నాంజనేయ శతక కర్తయగు నరసింహదాసు మొదలగు నలుగురు కవులు వేమన్నను బొగడియుండిరి" అనికూడ శ్రీ సుబ్బారావుగారు వ్రాసిరి. ప్రసన్నాంజనేయ శతకకర్త శతకాంతమున "మంగళము యోగివేమన్న గురుఁ డెలుంగు" అని వ్రాసియున్నాఁడు; ఈయోగి వేమన మనవేమనయే కాఁదగును. ఈ శతకకర్త వేమన శిష్యుఁడయి యుండును. ఇట్లే తక్కినమువ్వురుకూడ నైయుండవచ్చును. వీరు సుప్రసిద్ధులు కానందున వీరి కాలనిర్ణయ మొనర్చుటకంతగా నాధారములు లేవు. కావున వేమనకాలనిర్ణయమునుబట్టియే వీరి కాలములఁగూడ నిర్ణయింపదగియున్నదే గాని వీరి శతకములఁబట్టి వేమన కాలనిర్ణయ మొనర్చ నవకాశములు లేవు. ఇఁక వేమన కాలనిర్ణయమున కాతని పద్యములే ముఖ్యశరణ్యములు కాఁదగియున్నవి. శ్రీ సుబ్బారావుగారు లిఖించినట్లు వేమనశతకము వ్రాసినగ్రంథముగాక (వేదమువలె) వ్రాయనిగ్రంథ మయి యున్నది. "వేమనచెప్పినది వేదము" అనుసూక్తి యీవిషయమునుబట్టికూడ సార్థకమగుచున్నది. తనకుఁదోఁచినభావముల నెప్పటికప్పుడు వేమన పక్షివలెఁ బాడుచుఁ బోయెనేగాని వాని నాతఁడు గ్రంథరూపమున వ్రాసినట్లు కానరాదు. పైఁగా వేమన శిష్యప్రశిష్యులు వేమనకంకితముగా వ్రాసిన పద్యములుగూడ రానురా నీపద్యసముదాయములోఁ జేరియుండును. వేమనపద్యము లేవియో యాతనిశిష్యులపద్యము లేవియో సరిగా నేర్పఱచుట దుస్తరము. కాఁబట్టి పలుప్రక్షిప్తములతోఁ గూడిన వేమనపద్యములను బట్టి యాతని కాలనిర్ణయ మొనర్చుట ప్రమాదరహితమయిన మార్గము గాకపోయినను వేఱుదారి లేనందున నదియే శరణ్యమగుచున్నది. వేమనపద్యములందలి తురకపదములను బట్టి శ్రీలక్ష్మణరావుగారు సెలవిచ్చినట్లు వేమన క్రీ. శ. 15 వ శతాబ్దము తరువాతివాఁడనుటకు సందేహము లేదు. నేనీవ్యాసమును వ్రాయుచుండఁగా శ్రీవేటూరిప్రభాకరశాస్త్రిగారు సారస్వతానుబంధములో "వేమనయోగిదేశకాలములు" అను శీర్షికతో వ్రాసినవ్యాసమును జూచుట తటస్థించినది. శ్రీశాస్త్రిగారు "ప్రాకటముగ నిట్టి లోకములో గంటు, పల్లిముత్తఁ డెన్నఁ బరమగుణుఁడు; అన్నదానమునను. హరపూజచేతను, హరుని గాంచె లోన నరసి వేమ" అనుపద్యమునఁ బ్రాతవ్రాఁత ప్రతులలోఁ గొన్నిటియందు "గంటుపల్లి" కిమాఱు "గుంటుపల్లి" యని యున్నదనియు, మఱియు నీపద్య మర్థసందర్భము పొసంగునట్లుగా నందు "పరఁగ రాయనికులు బాచనిఘనమెల్ల..." అను పద్యమునకుఁ దరువాతనే యున్నదనియు, గుంటుపల్లె ముత్తామాత్యుఁడు శా. శ. 1545 (1623 ఎ. డి.) లో మృతిచెందినట్లు చాటుపద్య మున్నందున వేమన యాతనికాలములో నుండినట్లు నిస్సంశయముగాఁ జెప్పవచ్చుననియు వ్రాసిరి. ఈపద్యము ప్రక్షిప్తము గాని, వేమనశిష్యులు చెప్పినది గాని గాక వేమనస్వయముగాఁ జెప్పినదే యని యంగీకరించినను దానినిబట్టియే వేమన ముత్తనామాత్యుని కాలములో నున్నట్లు తలంపరాదని నా యభిప్రాయము. రాయని భాస్కరుని ప్రశస్తిని బట్టి వేమన యాతని యనంతరము చిరకాలమున కాతని నెట్లు పేర్కొనెనో యట్లే ముత్తనామాత్యునిఁగూడ నాతని యనంతరము వెలసినప్పటికిఁ గూడఁ బేర్కొనియుండవచ్చును. అన్నప్రదాతలు, నెఱదాతలు నగు పుణ్యాత్ములు స్థిరకీర్తులగుటచే నేకాలములందును గీర్తింపఁబడుచునే యుందురు. కొన్ని పద్యములను బట్టి వేమన క్రీ. శ. 1623 తరువాతనే యుండెననుట కవకాశ మేర్పడుచున్నది. "శ్లో. అవసరపతితా వాణీ గుణగణరహితాపి వహతి పరమోదం; రతిసమయే యువతీనాం భూషాహానిశ్చ భూషణం భవతి." అను పండితరాయల శ్లోకమునకు వేమనపద్యములలో నీక్రిందియనుకరణ మున్నది.

"గీ. ప్రస్తుతంపువేళఁ బద్యంబుచదివినఁ
దప్పు లున్న మిగులనొప్పియుండు
వెలఁది (పణఁతి) సురతవేళ బిత్తరై (ప్రౌఢయై) యుండదా
విశ్వదాభిరామ వినురవేమ!"

వేమన క్రీ. శ. 1412-1480 వఱకు నుండినట్లు తాము తలంచుటచే శ్రీసుబ్బారావుగారు పండితరాయలే వేమన ననుసరించినట్లు వ్రాసిరి. పండితరాయ లాంధ్రదేశమున జన్మించినను ఢిల్లీశ్వరుసభయందుఁ గవీశ్వరుఁడుగానుండి యుత్తర హిందూస్థానమందే కాలము గడపినవాఁడు. ఆంధ్రభాషాప్రచారము లేనియాదేశమున నుండిన గీర్వాణకవీశ్వరుఁడు వేమన తెలుఁగుపద్యమును విని దానిని సంస్కృతీకరించెనని తలంచుట యసంగతము. పండితరాయలు మొగలు చక్రవర్తియగు షాజహాను (క్రీ. శ. 1628-1658) నాస్థానమందుండినవాఁడు. ఆంధ్రదేశమున నాతనిగ్రంథములకు వ్యాప్తికలిగినతరువాతనే పైశ్లోకార్థమును విని వేమన తెలుఁగుపద్యమును జెప్పియుండుననితోఁచుచున్నది. శ్లోకమును బద్యమును బరిశీలించి చూచినప్పుడు మొదటిదానినిబట్టి యే రెండవది వెలసినట్లు కనఁబడును. మఱియు "షేకు సైదు మొగలు చెలఁగుపఠానులు, తురకలు దొరతనము తొలుతఁ జేసి, రాఁగ రాఁగవిడిచి రౌతులై కొలిచిరి, విశ్వదాభిరామ! వినుర వేమ!" అను పద్యమునుబట్టి వేమనకాలము నాఁటికి మహమ్మదీయుల ప్రభుత్వముకూడ క్షీణదశకు వచ్చినట్లు స్పష్టమగుచున్నది. మొగలుచక్రవర్తియగు ఔరంగజీబు (క్రీ. శ. 1658-1707) అనంతరమే మహమ్మదీయప్రభుత్వమున కిట్టిదశ గలిగినది. కావున వేమన క్రీ. శ. 1650, 1700 ప్రాంతమున జన్మించి యుండుననుట సమంజసముగ నుండునేమో

యని తోఁచుచున్నది, "క. నందన సంవత్సరమునఁ, బొందుగఁ గార్తీకశుద్ధ పున్నమనాఁడున్, వింధ్యాద్రిసేతు బంధన సందున నొక వీరుఁ డేలు సరగున వేమా!" అను పద్యమును వేమన తన్నుద్దేశించియే చెప్పియుండునని దానిని బట్టి కొంద ఱాతఁడు జన్మించినది నందన సంవత్సరమై యుండునని తలంచుచున్నారు. ఇది సందేహాస్పదము. మఱియు వేమన శార్వరి సంవత్సర చైత్ర శుద్ధ నవమినాఁడు సిద్ధిఁబొందెనని యాతనిభక్తులు తలంచుచున్నారఁట. దీనికిఁ గూడ సరియగు నాధారములు లేవు. ఇవి నిజమే యైనచో వేమన క్రీ. శ. 1652 సంవత్సరమున జన్మించి 1720 సంవత్సరమున మరణించియుండు నని తలంపవచ్చును.

మహాశయులారా! వేమన కాలనిర్ణయమునకుఁ దగుమార్గము లన్నియు నయోమయములుగ నున్నవి. నా యభిప్రాయములు సరియైనవేయని నేను చెప్పఁజాలను. శ్రీ సుబ్బారావుగారివంటి పరిశోధకు లిదివఱకు నిర్ణయించినకాలము భ్రమప్రమాద మూలకమని తోఁచుటచే నీవిషయమును విశేషజ్ఞు లింకను బరిశోధించి సత్యమును దేల్తురను విశ్వాసముతోనే నీవ్యాసమును వ్రాసితిని. విజ్ఞులు క్షమింతురుగాక!

పసిరి మొగ్గలు

అడివి బాపిరాజు గారు

పాపాయి:— ౧

పాపల కెల్లా పాపాయైన
పాపా యనెడు ప్రణవా మైన
పాల సముద్రుడు చేతుల తోడా
మజ్జా ఖయ్యాల జోలల వూప
ఎట్టి వారికి తెలియందండీ
సృష్టి రూపం బందిన నవ్వూ
చిన్న కెంపులా పెదవ్రల వెలగా
చేతిని పాదం చేరగ బట్టీ
చూత ఫలంనా బుణుకుచు తానూ
తొనల రూపమున దేహం బెల్లా
ద్యుతుల సీనుచు వోరయుచు నుండా
నిన్నే నీవు తెలియ నట్టుగా
మిన్ను రంగునా బొజ్జ బాబువై
కన్నుల లోనా ప్రేమ కాంతులూ
అన్ని దిక్కులా వ్యాపింపంగా
అంతులు లేని పాపా యైన
పాపల కెల్లా పాపా యైన
పాపాయి వచ్చీ రాని కబురులా
ఆడుకొందము రమ్మా! రమ్మా !
పాడు కొందమూ పాపాయి రమ్మా!

తారలు:— ౨

తమ్ముడ ! ఒక సా రిట్లా రా
తమ్మా మొగమూ పై కెత్తా
మినుకూ మినుకూ చుక్కలు రా
కనుగొంటీవ అవి యెవరంచున్
వాడీ పోయిన పువ్వులనే
దేవుడు చుక్కల చేయును రా

జోల:— 3

ఏడవకు ఏడవకు వెఱ్ఱి చిన తల్లి
ఏడిస్తె నీ కళ్లు నీలాలు గారె ! ॥ హాయి ॥
లలల లలల లల హా యీ !
హాయి వాఇంటికే పోయి వద్దామా
అందెల్లు బేడీలు తెచ్చు కుందామా
అందెల్లు బేడీల అంగలా ధ్వనులూ
అడుగడుగు ముసినవ్వ అమ్మాయి అంకం॥హాయి॥
ల ల ల ల ల ల ల ల పిల్లీ !
పిల్లీ పిల్లీ పిల్లలకు తల్లీ
పెట్టవే అమ్మాయి పట్టు జడ గంటా
పట్టు జడ గంటలూ పైడి నాగరమూ
కట్ట కాసుల పేరు కంటెగల వన్నె ॥ హాయి ॥
ల ల ల ల ల ల ల ల మఱ్ఱీ!
మఱ్ఱి చెట్టూ క్రింద తొఱ్ఱ నాగన్నా
నాగన్న బువ్వలకు నాలు గప్పాలు
అప్పాలు చాలునే అమ్మాయి కెప్పుడూ
ఆవు పాలా బువ్వ లాకళ్లు తీరు ॥ హాయి ॥
ల ల ల ల ల ల ల ల దాయి!
దాయి దాయి రావె దాయిల్లు పోవే
తర్లి వస్తాడు మా తల్లికే మొగుడు
మగడు వచ్చీ కట్టు మంచి మూర్తాన
మంగళ సూత్రంబు మాలచ్చి మెడలో ॥హాయి॥

౪

చిన్ని చిన్ని గోరూ వంకా లెన్ని చేరీ యున్నాయొ
గన్నెరు పూలా మొగ్గాలన్ని గుత్తూ లున్నాయి
పూలా పూలామంచూగుల్లూ ముత్యాల వెలుగూలయితే
మొలా చేరూచిన్నిపాపలు బాలా చంద్రా రేఖాలయిరి

కవితాస్వరూపము

ఒక ప్రసంగము

యనమండ్ర నారాయణమూర్తి గారు, బి. ఏ.,

చిరకాలము క్రిందట మీరాబాయి రచించినశాంతభక్తిరసప్రధానములగు కీర్తనలును, అఖండవైరాగ్యద్యోతకములగు లోకోక్తులును నేటివరకు నుత్తర హిందూస్థానమందు బండితపామరసామాన్యముగ సత్యాదరముతో స్మరింపబడుచున్నవి. మీరాబాయి పరమభాగవతోత్తమురాలగు నొకయుదయపుర మహారాజ్ఞి. ఈమె కాలనిర్ణయమును జీవితవృత్తాంతమునుగూడ పలువురు పలువిధములుగ జెప్పుచున్నారు. కొందరామెభర్త కుంభమహారాణాయనియు, జిన్ననాటనుండి సతీపతులిరువురును గవితాప్రియులనియు, యౌవరాజ్యావస్థయందంతటను కావ్యరచనయే వ్యసనముగా గాలము గడపిరనియు వయసు మీరి యధికారము రుచించినకొలది కుంభునికవిత శృంగారరసాయత్తమై ప్రసంగము రాజసప్రధానమైనదనియు, మీరాబాయి కృతియు, నభిరుచియు, జేష్టలుగూడ నుత్కటభక్తివైరాగ్యమయములుగాజొచ్చెననియు జెప్పుచున్నారు. రానురాను వారికిం గారణకైతవములచే సంభవించిన పరస్పరవియోగమున కాదినిశ్చయబీజ మీవైమత్యమే అయి యుండవచ్చును. ఏది యెట్లున్నను రసైకమూలమై, స్వభావానుకరణప్రధానమైన కావ్యరచనకు గుంభుని, ధర్మప్రతిష్ఠాపనము, పరతత్త్వప్రతిపాదనము, స్వభావసంస్కరణమును బ్రధానాశయము గాగల రచనకు మీరాబాయిని బ్రతినిధులుగ జేసి యీప్రసంగము రచింపబడినది.

పాత్రములు:—

[౧. కుంభుడు—ఉదయపురయువరాజు. ౨. మీరాబాయి—తద్ధర్మపత్ని. రంగము—ఉదయపురరాజధానియగు చితోడ్ నగరమందు యువరాజు భవనోద్యానవనము.

కాలము:—వసంతదివసాంతము. ప్రవేశము:—కుంభుడును మీరాబాయియును లతాగృహప్రాంతమున జంద్రకాంతోపలవేదిపై బఱచిన తెల్లపట్టుఫరుషుపై ముఖాముఖిగ గూర్చుండిరి. పుస్తకములును లేఖనోపకరణములు నందంద జెదరియుండును.]

మీ:—అట్లే యయినచో "విశ్వశ్రేయః కావ్యం" అనువిధి యేలకలుగవలయును?

కుం:—ఆహ్లాదమకన్న శ్రేయమేమి? కవిత కాహ్లాదజనకత్వమే ముఖ్యాశయము. సమస్తశాస్త్రములకును, విద్యలకును, సమస్తసద్వ్యాపారములకుంగూడ.

మీ:—ఎక్కడి కాయాహ్లాదమునకు? మితియు మేరయు లేని యాహ్లాదము ప్రమాణ మెట్లు కాగలదు? కిరాతునకు జీవహింస యాహ్లాదము. ప్రాకృతజనంబునకు మృగముల కట్లే యుదరపోషణమును దన్నిమిత్తమన్యార్థప్రాణభంగము నాహ్లాదము; లోభికి స్వకీయసుఖహింసాకరమైన ద్రవ్యసంగ్రహము; సంసారికి విషయసంగము; సన్న్యాసికి సంగత్యాగము; కావ్య మిందఱకు నిన్నివిధములగునాహ్లాద మెట్లు కలిగించును? ఇంతియ గాక కేవలసుఖలోభత కామభోగేచ్ఛవంటి దౌటను పామరలక్షణమగును గాని యుత్కృష్టకావ్య మాన మెట్లు కాగలదు?

కుం:—వానిలో సదసద్విభేదము లేదా? ఏట్టి యుత్కృష్ట సుఖము మహాకావ్యఫలము కాగలదో అట్టిసుఖమే లెక్క. తదితరము కావ్యప్రశంసయందు దురూహ్యము. సహృదయరంజనమే కావ్యమూలము. రసవిహీనులును బ్రాకృతులును గవితావిమోద్వాసితులుగా దలంపుము.

మీ:—మహాప్రభూ! మీ రానతిచ్చునదియే కవితాతత్త్వ మయ్యెనేని బామరులగతి యేమి? వారి కాహ్లాదము గలిగించుకృతులో కృతులు కావయ్యె; సత్కావ్యములయం దట్టివారి కాహ్లాదముకలుగ దయ్యె. శ్రేయోభివృద్ధి రసజ్ఞులకే యని నిర్దేశించినచో 'విశ్వశ్రేయః' అనువాక్యము సార్థక మెట్లు కాగలదు.

కుం:—ప్రేయసీ! భ్రాంతివిడిచి చక్కగా బరికింపుము. సంగీతసాహిత్యాదిరసప్రధానవిద్య లన్నిటికి బండితపామరభేదము లేక విశ్వము రంజింపజేయుసామర్థ్యము కలదు. "శిశు ర్వేత్తి పశు ర్వేత్తి" యనుపరమార్థమునిరర్థకమేనా? కావ్యప్రాణమైనరసమునకు బ్రాణము స్వభావానుకరణము. అన్నచో భగవత్సృష్టికి బ్రతిసృష్టి జేసి కృతికర్త విశ్వకర్తయై విశ్వహితుడై భూజనంబుల వాసికెక్కు.

మీ:—విశ్వరంజకుడైయని యానతిండు. విశ్వహితకారిత్వము దానికి బైమెట్టు. ఇందులకై సామాన్యకవులు యత్నింపనేరరు. ఉన్నది యున్నట్లు వర్ణించుట విశేషమే యగుగాక! అందు సరసవిరసవిభేదము లున్న నుండుగాక! కాని యట్టిభేదమును జాలదు. యథావద్వస్తువర్ణన మెంత రసవంతముగా జేసినను మహాకవి కానేరడు. స్వభావసిద్ధములగు వర్ణనాంశములును విభావాద్యౌచిత్యమును వ్యంగ్యప్రధానమై రసోచితాలంకారమయమగుశైలియును గర్ణరసాయనమగు పదరచనయుఁ గవితకు ముఖ్యలక్షణములే; కాని వానితో సంతుష్టినొందిన రసకవిత్వ మనిపించుకొనును. శబ్దాద్యలంకారములతో నింద్రజాలము విరచించెనేని చమత్కారకావ్య మనిపించుకొనును. కాని తాము మునుమున్న వాక్రుచ్చిన సదసద్వస్తువివేచనమును బరమార్థప్రతిపాదనమును జగత్తి

త్త్వనిరూపణమును, మహాకావ్యోద్దేశ్యములు. వీనిమూలముననే విశ్వశ్శ్రేయము సమకూడును. ఇట్టి కవిత్వమే సరసవిరస తారతమ్యముల నెంచక పండితపామరసామాన్యముగ భోగింపదగు మహాభాగధేయము. రసకవిత్వమునకు రసావాప్తియే పరమావధి. నీతిబోధయు దుర్నయతిరస్కృతియు, ఆస్తిక్యసిద్ధియు మహాకావ్యఫలంబులు.

కుం:— ఇహిహి!! ఈపాటిదానికి గావ్యము లేల? రసభావాలంకారము లేల? ఛందోనియతి యేల? నీతి మంచిదనియు, దుర్నీతి కూడదనియు రెండుముక్కలు చెప్పిన జాలదా? శృంగారాదిమహారసములు వెల్లివిరియుటకన్న గవిత కవధి యే మున్నది? ధర్మాధర్మవివక్ష కావ్యములపని కాదు. పరమార్థవిచారము వలయునేని వేదాంత మభ్యసింతుము గాక! వానప్రస్థమునకు బోదుముగాక! చాలదేని నొక్కమాఱు సన్న్యసింతుము గాక!

సీ. చేవను చిగురించు, సింగంబు వలపించు
దినవచ్చు దైత్యుని బ్రణతుజేయు
భవము హృద్యవిలాస వనకేళి యనిపించు
నార్తుని నలరించు నర్థి నించు
భువన మర్మిలి దారమున జక్కగవగూర్చు
నితవున నోలలాడించు మనసు
జగదంతరంగమూ సామరస్యము దెల్పు
జుట్టరికము గల్పు సురనరులకు
నెత్తి పడదు విరులు విరిబోండ్లు రంగమ్మ
రసము సొమ్ము, తీవి, రాజసమ్ము,
నంటిబొమ్మ కొసగు మానుష తేజంబు
కవిత పట్టిచుదుక కఱకు గురువె?

మీ:—ఏలినవారు కవిసార్వభౌములు. తాము సెలవిచ్చినదానికన్న ప్రమాణము లేదు. నాయెఱింగినది రసావేశ ముత్కటమైనప్పు డప్రయత్నముగ నజ్ఞాతముగను దమంతన వచ్చు రెండుముక్కలాత్మనందముకొఱ కల్లుకొనుటయే. నాకు లక్షణశాస్త్రముతో బని లేదు. కాని మొన్న శ్రీదర్బారువా రనుగ్రహించిన పండితసభలో శివనారాయణపండితు లుపన్యసించినశాస్త్రార్థమును సవిస్తరముగా విని లక్ష్యలక్షణసమన్వయము చేసికొని కొన్నియంశములు మనస్సున బట్టించుకొంటిని. ధర్మాభినివేశము లేని రసపోషణము శవాలంకరణమువోలె నిష్ప్రయోజనము. నిత్యానిత్యవస్తువివేకమునకుం గొఱగాని లోకానుభూతియే నిరర్థక మన్నచో గవికల్పితలోకానుభూతి మాట సెప్పనేల? నిరర్థకమే గాదు. దుర్భరము. పీడాకరము. ఏరసమైనను ధర్మానుసారిగ బుష్టియైనదే హితకారి. తద్వ్యతిరేకము భగవదుద్దిష్టమైన లోకస్థితికి బ్రతికూలమై యమంగళదాయకమగును. చెల్లెలిపై వలపును తల్లిపై బరాక్రమమును మహారసములగు శృంగారవీరము లెంతవెల్లివిరిసిన నేమి శ్రేయోదాయకములు కానేరవు సరిగదా! తమ రానతిచ్చిన యాహ్లాదమునకుం గూడ బాహ్యములై జుగుప్స పుట్టించును. శాస్త్రలోకజ్ఞానము కవిత కుపాంగము. కవితాహర్మ్యారోహణమునకై లోకజ్ఞానము సోపానము. ఆహ్లాదము మిషముగాని యాశయము గాదు. ఆహ్లాదమను వలపన్ని కవిభూజనులహృదయములం జట్టి విశ్వోపయుక్తముగా సంస్కరించును.

సీ. సర్వభూతములందు సర్వేశ్వరు నెఱుంగు,
తనయందు సర్వభూతము లెఱుంగు,
సుఖదుఃఖముల కంద కఖిలభవోల్లోల
కల్లోల మొకనాటకముగ జూచు,
డెందము గఱగించి యందు విశ్వహితంబు
ముద్రించు, విశ్వాత్మ మూర్తి నించు,
దివ్యదృష్టిని సర్వదిక్కాలముల జూచి
దేవదేవునిదయాదీక్ష జాటు,
రసికమాత్రుడె కవి?—యతిబ్రహ్మ యనుడు
ధర్మసంస్థాపకుడు జగత్త్రాత యనుడు
వానిమాటలు మంత్రముల్ వానిలో క
మమర కావ్యంబు, రీతి విశ్వాతిశాయి.

కంచుకి ప్రవేశించును:—

కం:—మహాప్రభూ, సాయంకాలము కావచ్చినది. ఆజ్ఞానువర్తినై జ్ఞాపకము మనవిచేసికొనుచున్నాను.

కుం:—ఆ, అవును. దేవీ! మహాప్రభువువారితో గలసి వాహ్యాళికి బోవలసియున్నది. పిలిపించికొనక ముందే హుజూరునకుం బోయి శలవును వేచియుంట యుక్తముగా నుండును.

మీ:— చిత్తము. రండి లేతము.

[కంచుకినిష్క్రమించును]

కుం:—(కొంతదూరము యువరాజ్ఞితో గలసి నడచి—సాలోచనముగా) ప్రాణసఖీ! ఇట్టిరమణీయరచనాధురంధరియగు ప్రకృతికన్న గవీశ్వరు లెవ్వరు? ఈయనల్పకల్పనాప్రావీణ్యము, అనంతకృతిబాహుళ్యము, అసంఖ్యాకరూపగుణవిభేదమును ఆమహాదేవి కేచెల్లును. తలపదలప.

మీ:—స్వామీ! ఒకవిధాన ప్రకృతియే మహాకావ్యము. పరమాత్మ కృతికర్త.

కుం:—ఆగు! నేజెప్పబూనినదియే యది. బ్రహ్మానంద మాశయము.

మీ:—భగవంతునికి—కవికిని నట్లే—కవియాత్మానందమునకై సృష్టియొనర్ప జగత్తునకు శ్రేయము సమకూరును. విశ్వశ్శ్రేయము కాని వ్యాపారమందు మహాకవి కానందమే కలుగదు. కవియాత్మ కేవల ప్రత్యగాత్మ గాదు; జగదాత్మయే. తనహృదయమనుమిష వెట్టి మహాకవి విశ్వహృదయముతోఁ జొక్కును; విశ్వచక్షువుతోఁ జూచును; కులజాతిమతభేదము లాతనిశుద్ధతత్త్వ మెన్నటికిం బంకిలము సేయలేవు; వేయేల? జగన్మయుండౌటను కవికి జరాచరభేదమే స్ఫురింపదు. ఏతాదృశమగు కవి నైసర్గికము తత్కవితాద్వారమున లోకమంతటికి విధియై తదాచరణము సమస్తపురుషార్థసంపాది యగును.

కుం:—కాగనే యానందము శ్రేయ మంటిని. తిరిగితిరిగి నాత్రోవకే వచ్చితివి.

మి:—కేవలేంద్రియానందముకానిచో—ఇంతియకాదు, కేవల మనోబుద్ధిగోచరమగు నానందము కానిచో, ఎంతరసాలవాలమయ్యును ఆత్మైకగోచరమై పరమార్థమూలమైనయాహ్లాదమే కావ్యాశయము.

కుం:—ప్రకృతిసాపత్యముచే నావాదము బలము చేసితివి. ఇం కొక విశేషము: ప్రకృతియందు శుభాశుభములును నయదుర్నయములును విచ్చలవిడిగ మిళితములై యుండునట్లే కావ్యమందును ఉండ బోలు నని నామతము. ప్రకృతికర్త కక్కఱలేనిధర్మోద్ధారము కృతికర్తకు మాత్రమేనా కావలయును? స్వభావసౌందర్య ప్రదర్శనమాత్రముచే గవితాసిద్ధి యగుచుండ దత్సంస్కరణముతో బని యేమి? అంత సాహసమున కెవ్వడు సమర్థుడు?

మి:—కవిస్వభావ ప్రతిబింబనము ప్రకృతిశాస్త్రముల పని కాని కవితది కాదు. ప్రకృతియందు గల నిమ్నోన్నతముల సవరించి యశుభముల నడంచి శుభములను, అధర్మముల నడంచి ధర్మమును బ్రకాశింపజేసి భగవంతునియనంతకల్యాణశీలతను సమర్థించుట కవితాసిద్ధి. ఛాయాపటమునకును చిత్రపటమునకును భేదము లేదా? ద్వంద్వభూయిష్ఠమైన సామాన్యలోకమును బ్రచురించినకవి ద్వంద్వాతీతుడును లోకపావనుడును అగు భగవంతునాశయము నిరసించినవాడే యని నమ్మెదు. అభూతకల్పనలచే సృష్టికి వన్నె నెట్టినవాడే కవి. మహాకావ్యలోకమున, దృశ్యమానలోకమునందువలె గాక, సత్యజ్ఞాన దయాశౌచాదిమహాగుణములు విధులు కావు. నైసర్గికములు అధర్మము దుర్బలము. స్వర్గము కరతలామలకము.

కుం:—చక్కఁగా జెప్పితివి! ప్రాచీనకవిత్వమం దంతటను దటాకించిన యసంభావ్యకల్పనల నన్నిటి నొక్కమాటతో సమర్థించి వైచితివి!! ఆకల్పనలవెంబడిని లోకమందు వెలసిన కృత్రిమమతములను వికృతదైవములనుగూడ సమర్థించి లోకోద్ధారము జేతువుగాక!!!

మి:— మహాప్రభూ! ఏకవిత్వమందైన నేమి, యేమతమందైన నేమి, కల్పనలు కల్పనలే. వానిపరమార్థము నిజముగాని యవి పట్టిసాంకేతికప్రాయములే. సాంకేతికములను వస్తుభ్రాంతితో బూజించుట తప్పే. కాని యవాఙ్మానసగోచరవస్తువులకు సాంకేతికము లుంచగూడదని వాదులాడుట యంతకన్న తప్పు. దేశకాలశృంఖలితములైన ప్రకృతికిని దదారాధకులకును సంభావ్యాసంభావ్యభేదములు గలవు గాని దుర్ఘటఘటనాసమర్థులును లోకోత్తరులు నగు కవిబ్రహ్మల కసాధ్యములు నసంభావ్యము లేవి?

కుం:—చాల్చాలు! ఈవాక్యార్థములింతటితో గట్టిపెట్టుదుముకాక!!

ఎఱిగియు నీవు నే నీచర్చలందు
ప్రాక్పశ్చిమములాట వాదింతు; నేటి
వనలక్ష్మిహొయలు నీవైరాగ్యమునకు
దగిననిరుత్తరోత్తరమంచు దలచి
అరయవో మాధవునవతరించుటలో
పికదూతికలు దెల్ప, నకనకల్ వదలి
వేగిరపడి లేచి, వికచాస్య యగుచు,
లేబచ్చపట్టుముస్తాబు గైసేసి
కమ్మనివలపుచొక్కపుటంతరాత్మ
నెలిపుచ్చె బసలొల్కువిరిచప్పరముల
కనుము నాథునిహార్మి కౌగిటన్ గఱగి
కుసుమహర్షాశ్రువుల్ గురిసె నందంద
గుసుమాస్త్రువిజయఘంట కోనలొత్తి మ్రోయ,
తన విందు లోకంబు కనువిందు సేయ
హృదయము నిదురింప దేని నీవేళ
నెవ్వడు పులకింప డివ్వనద్యుతికి?

మి:—పరమసాధ్వీమతల్లి భర్తృసమాగమనాకాంక్ష గనుక బులకింపవలసినదా, తన్మయముకావలసినదా! కాని యంతటితో జాలదు.

వనము, వసంతుండు, వసుధ, వారాశి,
చిగురు, చేవయు వానిసేవకై బుట్టు,
బెరుగు, జక్కడగు, నూపిరి తీయు టాది
అఖిలచరాచరవ్యాపార మెల్ల
వలపు వైరాగ్యమ్ము వాదమ్ము భేద
మావిశ్వచైతన్య సేవరై మిగులు
ఎఱిగి, యెఱుంగక, యీ విశ్వ మెల్ల
పరిపక్వమగువిశ్వపతిభోజ్యముగను
కాలభేదమె గాని కర్మ లన్నిటికి
గతియొక్కటియె విశ్వగమ్యదాస్యమ్ము
ప్రకృతిని భేదంబు బరికింప కెవడు
సము డయి వశి యయి సదయాత్ము డగుచు,
నఖిలవిశ్వము జుట్టునంతరిక్షమ్ము
లీల,విష్ణువునందు లీనమై చరము
నచరము, సదసత్తు లల్పాధికములు,
తానును, పెరవాడు, తనవాడు, వైరి,
సకల మేక మటంచు జాటించు, జొక్కు
వాడె ధీరుండు తత్త్వజ్ఞుండు వాడె
భవ్యకావ్యక్షమాపట్టభద్రుండు!!

౧ కంచుకిప్రవేశించును;

౧ కం:—మహాప్రభూ! దర్బారుశలవగుచున్నది.

కుం:—ఇదె వచ్చితిని—నెచ్చెలీ! నేభయపడినట్లే అయినది. ఈచర్వితచర్వణమందు మునిగి మహారాజాజ్ఞ మరచిపోతిని.

౨ కంచుకిప్రవేశించును;

౨ కం:—స్వామీ! పితాజీవారియాజ్ఞ యగుచున్నది.

కుం:—(వేగిరమునడచుచు) వచ్చితి, వచ్చితి.

3 కంచుకిప్రవేశించును

3 కం:—మహాప్రభూ, సర్కారువారుతొందరపడుచున్నారు. బండిలో గూర్చున్నారు. తిన్నగా తమ్మును బండియొద్దకే వేంచేయమని సెలవయినది. [అందరును తొందరగా నిష్క్రమించుచున్నారు]

రాటము

భూతపురి నారాయణస్వామి గారు

కన్నులు విప్పి లోకములు గన్గొని యబ్బురపాటుఁ జెందఁగా
మున్నొక కాలముం భరతభూమి యశశ్శరదిందు కాంతితో
సన్ననిజిల్గువల్వలఁ బ్రచారము సల్పి ప్రశస్తి కెక్కుటల్
నిన్ను వరించికాదె? జననీ! సకలోర్వి యెఱుంగు రాటమా !

ఉ. మే మొకయన్యజాతికడ మిక్కిలి దాసుల మాకతంబునన్
నీమహిమంబు గుర్తెఱుఁగనేరక నిన్నొకమూలఁ ద్రోసి, పె
న్బాములఁ జిక్కి కుందితిమి; భారతభాగ్యపురాశియైన గాం
ధీమహనీయమూర్తికృపఁ దెల్వి జనించెను మాకు నేటికిన్.

క. ఎక్కడ కదు రాడెడినో
అక్కడ కఱవుండ దనెడునార్యోక్తి సదా
నిక్కమని తెలిసె నేటికి
దిక్కయి నిలువంగరావె దీనతఁ బాపన్.

ఉ. చీర లొసంగి కౌరవులచేఁ జెడకుండఁగఁ గృష్ణనామ మే
తీరున యాజ్ఞసేనిఁ గడ తేర్చెనొ యవ్విధమీవు వస్త్రముల్
గోరినవాని మాకొసఁగి లోకములన్నియు సంభ్రమింప మా
భారతజాతిమానముఁ గృపామతి నిల్పఁగదమ్మ! రాటమా!

తే. స్త్రీలసద్గుణములు ప్రకాశింప సొంపుఁ
బెంప నన్యోన్యరాగంబు దంపతులకు
నింప గృహము స్వర్గంబు గావింపఁ జాలు
రాటమా! నిన్ను నేమని ప్రస్తుతింతు?

సీ. తళుకుబెళుకులపైని తగులంబుఁ దప్పించి
నిర్మోహసంస్థితి నెగడఁజేసి
తగనివస్తువులఁ జిత్తంబు పాఱఁగ నీక
యేకాగ్రవృత్తిని జోకపఱచి
కలఁక లేనట్టి యస్ఖలితదృష్టిని గూర్చి
యలనూత్రమందున నిలువరించి
శ్రవణపేయముఁ జేయు ప్రణవ నాదంబుచే
నానందబ్రహ్మంబు నలవరించి
జీవయాత్రకుఁ దుది ఫలసిద్ధియైన
ముక్తికిందార్చు సద్గురుమూర్తివగుచు
మించుకృప మాకు సాక్షాత్కరించినావు
రాటమా! బంధనమ్ములు రాలకున్నె?

సీ. పరులయత్నమ్ములఁ బడఁగొట్టి మోదాబ్ధిఁ
దేల్చుటఁ జండికాదేవి వగుదు
కూడుగుడ్డ కొఱలఁ గొల్వఁబోని బ్రతుకు
దెరువుఁజూపుట రమాదేవి వగుదు
స్వాతంత్ర్యగాన విస్తారమాధుర్యంబు
గ్రోలించుటజు ముద్దరాల వగుదు
కరతలామలకంబుగాఁ దోఁచి యిలస్వరా
జ్యాకృతితోడఁ బ్రత్యక్షమగుదు
డీలుపడకుండఁ ద్రిప్పఁజే కీలకంబు
సత్త్వమయినబీజం బహింసావ్రతంబు
గాంధిప్రోక్త త్రిశక్త్యాత్మకంబు నైన
రాటమా! నీవు ధర మంత్రరాజ మగుదు.

సీ. వివిధజాతులలోన భేదముల్ నశియించి
యైకమత్యంబు పెంపందుకొఱకు
హైందవజనుల మనోభీష్టసిద్ధికై
యాశీస్సు సురలచే నందుకొఱకు
భారత స్వాతంత్ర్య పరమసాధనమును
దేశజనులకు బోధించుకొఱకు
మొగి 'నహింసా పరమోధర్మ' యనుటఁ బ్ర
పంచమునందుఁ జాటించుకొఱకు
నిన్ను గాంధిమహాత్ముండు నిండుప్రేమ
కేతనముపైననుండ నెక్కించినాఁడు.
తావకము తేజ మాచంద్ర తారకముగ
నెల్లదిశలనుబఱపి వర్ధిల్లుమమ్మ!

సీ. గాంధిమహాత్ముండు కనకాసనంబున
నంచితగతిఁ బ్రతిష్ఠించియుండ
అక్షతల్ చేబూని 'యాచార్యుఁడు ప్రఫుల్ల
చంద్రుండు' పూజలు సలుపుచుండ
అతిభక్తిఁ గైదండ 'ఆలిసహోదరుల్'
వింజామరంబులు వీచుచుండ
ఆలసరోజిన్యాది లలనాశిరోమణుల్
ముత్తెంపుటారతు లెత్తుచుండ
భక్తజనములు భుజములఁ బట్టి మోయ
పార్శ్వములఁ గొల్చి పండితుల్ స్వస్తిఁ బాడ
రాటమా! దేవివై, యనురాగగరిమ
కలితవై యింటింట వెలయుమమ్మ!

శ్రీ గాంధి ఆంధ్రజాతీయ మహావిద్యాలయము—ఏలూరు

బ్రహ్మశ్రీ ఆచార్య పప్పు పార్వతీశం గారు ఎం. ఏ, బి. ఎస్. సి. (డిప్లమొ ఇన్ ఎడ్యుకేషన్, ఎడింబరో.)

శ్రీమత్పరమేశ్వరనిర్మితంబై చరాచరాత్మకమగు ప్రపంచమున మానవులు సర్వోత్కృష్టులని చెప్పకతప్పదు. మానవుల ఘనతకు వారి యసాధారణశక్తియే కారణము. స్వశక్తిచే మానవు లెట్టి కార్యములనైన సాధింపఁగలరు. మహాకవి కాళిదాసు—

శ్లో: మరుపృష్ఠా న్యుదంభాంసి నావ్యా స్సుప్రతరా నదీః
విపినాని ప్రకాశాని శక్తిమత్త్వా చ్చకార సః."

అనిచెప్పినట్లు మరుప్రదేశముల నఖాతజలప్రపూరితములుగను, పారావారములఁ బాదసంచారయోగ్యస్థలములుగను, నొనరించుశక్తి వంతులు మానవులే. ఇంతవఱ కేల? ఆర్యభారతుల యాకాశగమనము, పరకాయప్రవేశము, మృతసంజీవిని మొదలగుశక్తులు జగద్విదితములే కదా! ఆయ్యలభవిద్యద్వార్తాకథనము లార్యసంతతి కనుక్షణదృష్టాంతములై తచ్ఛక్తినిర్ణాయకము లగుటలేదా?

ఇట్టి యపూర్వశక్తి నొసంగున దేది? జ్ఞానము. ఈ విమలవిజ్ఞానమే లేక తత్త్వప్రదాయకమే విద్య యనంబడును. ఈవిద్యయే మానవుని మానవత్వప్రతిష్ఠాపకము. విద్యావిహీనున కఖిలప్రపంచ మంధకారబంధురమైయుండును. అవిద్యాతమస మాశామండలం బావరింపఁ జర్మమయాక్షిప్రసార మంతరించు నన వింత యేమి? విద్యాచక్షువో యట్లుగాక స్వతంత్రముగ నిరాఘాటమున వర్తింపఁజాలును. కాన విద్యయేఁ మానవునకు ప్రధానచక్షుర్భూతము.

“క. పలుసందియములఁ దొలఁచును, వెలయించు నగోచరార్థవిజ్ఞానములో
కుల కక్షి శాస్త్ర మయ్యది, యలవడ దెవ్వనికి వాఁడెఁ యంధుఁడు
అనునూక్తి నాలింపుఁడు. [జగతిన్."

అగుట విద్య నార్జించుటయే మనుజుని ప్రధానకర్తవ్యమని తేలుచున్నది. ఐహికాముష్మికభేదమున నీవిద్య ద్విధావిభజ్యము. అందాముష్మికవిద్య జీవితాంతమునఁ బరలోకసౌఖ్యముల నొసంగఁజాలియుండును. ఐహికవిద్య సోపానరూపమున దాని కుపకరించుచున్నది. ఐహికవిద్య చతుష్షష్టికలామయము. ఐహికవిద్యచే మానవుఁడు సక్రమాభివృద్ధిఁ గాంచి స్వతంత్రుఁడై సౌఖ్యజీవనమున నలరారుచు దేశమునకును, కులమునకు, జన్మమునకును వన్నెఁ గూర్పఁ జాలియుండును. మఱియు ధర్మప్రవర్తనమును, దేవ పితృ భక్తిని, సత్య ధర్మ క్షమా శాంతాది సద్గుణములను గల్గి తన్మూలమునఁ దుదకు విరాగియై, సంసారబంధ ముక్తుఁడై, యాముష్మిక విద్యాభిసారియై, తద్జ్ఞుఁడై, విజ్ఞుఁడై నిష్ఖేదనిరవధికానందమయకైవల్యపదంబునుగూడ నందఁజాలియుండును. ఐహికవిద్యకు లౌకికమనియు, నాముష్మికవిద్యకు వైదికమనియు నామాంతరములుకలవు. లోకస్థితిరక్షణపరాయణు లగు నరపాలురు విద్యాద్వితయమునకుఁగూడఁ బ్రోత్సాహ మొసఁగి వృద్ధిపొందించుచుండెడివారు. ఈవిద్యలు రెండును మతానుప్రాణితములు, మతవిరుద్ధముగఁ బ్రవర్తింప శక్తివంతములు కావు.

కాని యన్నిదేశములందును విద్యాస్వరూప మిట్లే యుండు ననరాదు. మన మతవిద్యాచార సాంప్రదాయము లన్యదేశీయులకు భిన్నములుగా నుండును. వారి మతవిద్యాచారసాంప్రదాయములు మనకు విరుద్ధములుగ నుండును. కాన నెవరి మతవిద్యాచారసంప్రదాయములను వారు సంరక్షించుకొనుచుఁ దన్మూలమునఁ గృతార్థ నొందవలసియున్నది. కాని దైవవిపాకమున మనదేశ మన్యాయత్తమై యుంటచేతను బరిపాలకులగు పాశ్చాత్యులు తమ మతవిద్యాచార సంప్రదాయము లీదేశమునఁ బ్రబలింప బద్ధకంకణులై యుండుటచేతను, వారు తమ విద్యాలయముల మన కొసంగువిద్య కేవలసేవకావృత్తి కుపకరించునదే యగుటచేతను, బాలకు లెప్పుడును బరిపాలకుల ననుకరించుట మానవస్వభావ మగుటచేతను, ప్రస్తుతము మనము స్వమత విద్యాచార సంప్రదాయమూఢులమై, స్వాతంత్ర్య విహీనులమై తుదకు వ్యక్తిత్వమునుగూడఁ గోల్పోవుస్థితికి వచ్చియున్నాము.

ఇట్టి సంకటస్థితియందు దేశదౌర్భాగ్యమును గమనించి తన్నివారణార్థము లోకోత్తరుండగు గాంధిమహాత్ముఁడు త్రివిధబహిష్కరణ నిర్మాణరూప మగు నసహాయోద్యమమును విజృంభింపఁజేసి దశదిశలు మారుమ్రోగునట్లు విజయశంఖధ్వాన మొనరించుట యాసేతుశీతాచల మధ్యవాసు లెల్లరకు విదితమే! అట్టితఱి భారతభూమండలంబున వివిధప్రాంతముల ననేకజాతీయవిద్యాలయ ప్రతిష్ఠాపనము లొనరింపఁబడినవి.

తత్కాలముననే పూర్వమొకప్పుడు వేఁగిదేశమునకు రాజధానియై యనంతవిభవశోభితంబై యొప్పిన వేఁగిగ్రామంబున కనతిదూరంబున నున్నట్టియు, నమితవిభవాఢ్యులును, సౌజన్యముఖరసద్గుణాలంకారులు నగు వైశ్యరత్నముల కావాసమైనట్టియు, పశ్చిమగోదావరీమండలమునకుఁ బ్రధానస్థానమైనట్టియు, నేలూరనంబడు హేలాపురంబునఁగూడ సుస్థిరముగ నుండునట్లు జాతీయవిద్యాలయము నొకదానిని శ్రీ గాంధిమహాత్ముని పేరఁ బ్రతిష్ఠింప శ్రీమోతే గంగరాజుజమీన్దారు ప్రముఖులగు పౌరశ్రేష్ఠులకుఁ గుతూహలము జనించియుండెను. తత్ఫలితముగఁ గొలఁదికాలముననే చాలధనము చందాలమూలమున నార్జింపఁగలిగియుండిరి. ఆ సమయముననే

పురుషోత్తముండగు మహాత్ముఁ డాంధ్రదేశపర్యటన మేర్పాటుచేసికొని యుండుటచే ధర్మపత్నీసమేతుఁడై యీ పురంబునకు విచ్చేసి విద్యార్థుల కక్షరాభ్యాస మొనరించి పవిత్రాశీర్వాదములతో శ్రీ గాంధి ఆంధ్రజాతీయ మహావిద్యాలయ సంస్థాపనము గావించెను. అనంతర మచిరకాలముననే పౌరవైశ్యవర్గమువా రించుమించుగ లక్ష రూప్యముల సమకూర్చి విద్యాలయమునకు మూలధనముగా నుంచి స్థిరోపాధిని గల్గించియున్నారు. తొలుత ముప్పదిమంది విద్యార్థులతోఁ బ్రారంభింపఁబడిన యీ విద్యాలయము క్రమక్రమాభివృద్ధి నొంది నేఁటికి 220 మంది విద్యార్థులతో విరాజిల్లుచున్నది.

ఇట్టి విద్యాలయమున కన్నిఁటికంటె ననుకూలస్థానము లభించియుండుట ప్రశంసార్హము. హేలాపురపట్టణమధ్యమునఁ గృష్ణావాహినీతీరమున నానావిధతరులతాదుల మధ్య దోమూతలాడు నాశ్రమశాలాసందోహ మత్యంత మనోహరంబులును, నాదర్శప్రాయంబులును, విద్యార్థుల కారోగ్యప్రదంబులును నై చూపరులకుఁ బ్రాచీనార్షకుష్ఠిలాశ్రమంబులువోలె నేత్రోత్సవం బొనరించుచున్నవి. ఇట్టి యుత్తమాశ్రమారామప్రదేశమున బాలురు తమ చిన్నిచేతులను జోడించి, 'సత్యం వద,' 'ధర్మం చర' ఇత్యాది శ్రుతివాక్యముల నెలుఁగెత్తి యుచ్చరించుచు దైవప్రార్థనాదికముల నొనరించుపట్టునను, నధ్యాపక సహితంబుగ శీతలతరుచ్ఛాయల నుపవిష్టులై, పాఠములఁ బఠించు కాలములను, నాశ్రమమునందలి స్థావరజంగమాత్మక ప్రకృతిచిత్రములఁ గాంచి చిత్రించునప్పుడును, వివిధౌషధపేషణపాచనాదు లొనరించు నప్పుడును, బలువిధములగు తంతువాయకృత్యములం దత్యుత్సాహముతో నిమగ్నులై యున్న సమయమునను, మఱియు వ్యాయామము, తరులతాదిజలసేచనము, మొదలగు నుత్సాహజనకకృత్యములందుఁ బ్రవర్తించుతఱిని బాలకులఁ గనుగొన్న, యేనిమానసమానందసుధావారాన్నిధి నోలలాడి భారతభావ్యభివృద్ధి నిశ్చితరూపమున సమన్వయింపఁ జేసికొనకుండును? ఇట్టి యాశ్రమప్రాయమగు విద్యాలయమున విద్యార్థులకును దేశమునకును సౌభాగ్యప్రదంబగు విద్య సంపూర్ణజాతీయపద్ధతులపైఁ గఱపఁబడుచున్నది.

సహజముగా దేశీయభాషామతసాంప్రదాయాదులఁ జక్కఁగ గ్రహించినపిమ్మట నన్యదేశీయముల గ్రహించుట సులభసాధ్యమగుటచేఁ బ్రాథమికవిద్యాశాఖయందు మాతృభాషకుఁ బ్రాముఖ్యత యొసఁగఁబడియున్నది. ప్రాథమికవిద్యాశాఖయందలి యాఱుతరగతులలో మొదటిమూఁడుతరగతులందును కేవలమాంధ్రభాషయే బోధింపఁబడును. నాల్గవతరగతినుండి విద్యార్థులందఱికి హిందీభాష నేర్పఁబడుచున్నది. వలయువారి కైదవతరగతినుండి సంస్కృతభాషయును, నాఱవతరగతినుండి యాంగ్లభాషయును నేర్పఁబడుచున్నవి. పిమ్మట నున్నతవిద్యాశాఖ ప్రారంభింపఁబడును. ఇందు మూఁడుతరగతులు కలవు. ఈశాఖయందు విద్యార్థు లాంధ్రము, సంస్కృతము, హిందీ, యురుదు, నాంగ్లమునను వీనిలో నేరెండుభాషలందైన నసామాన్యపాండిత్యమును నాయుర్వేదము, నేత, వడ్రము, వాణిజ్యము, మొదలగువానిలో నేదైన నొకవృత్తివిద్యయందు నైపుణ్యమును బాగుగ సంపాదింపఁగలిగియుందురు. ఈరీతి తొమ్మిదితరగతులందును నీ విద్యాలయమున విద్య నభ్యసించిన విద్యార్థి స్వతంత్రజీవనోపాధి సంపాదింపఁగలిగి జనజీవితమును ధార్మిక నైతికభూయిష్ఠముగ నొనరించుకొని దేశోపకృతికిఁ దోడ్పడఁ జాలియుండును. ఈవిద్యాలయమున నేర్పఁబడుచున్న వివిధవిషయముల సంక్షిప్తచరిత్ర మీక్రిందఁ బొందుపఱుపఁబడియున్నది.

ఆంధ్రము

విషయపరిజ్ఞానమునకు భాషాభివృద్ధి యావశ్యకము. పరభాష లెంతలెస్సగ నేర్చినను, వానిమూలమున స్వీయవిషయపరిజ్ఞానము చేకూరుట దుర్ఘటము. మఱియు బాలుర కవి స్వభావవోలె నంతగ మనోవికాసహేతుభూతములు కూడఁ గాఁజాలవు. ఏ భాషామూలమున మనతల్లులు జోలలఁబాడి శైశవమున మనల లాలించిరో, దేనితో వచ్చియురాని ముద్దుపల్కులఁ దొలుత మన యూహలఁ దలిదండ్రులకు విశదపఱచితిమో, రానురా నితరుల యూహలగ్రహించి మనయూహలు నితరులకు దేనితోఁ దెలుపఁగలిగితిమో, యట్టిమాతృభాషాజ్ఞానమే మనోవికాసదాయకమై యొప్పును. కావున నీవిద్యాలయమున మతనైతిక రాజకీయార్థికాదివిషయము లెల్ల మనదేశభాషయగునాంధ్రముననే గఱపఁబడుచున్నవి. ఇట్లాంధ్రభాషకుఁ బ్రధానస్థాన మిచ్చియుండుటచేఁ జిన్నతరగతులందు శతకములును, బ్రహ్మశ్రీ వావిలకొలను సుబ్బారాయకవిప్రణీతంబులగు నార్యకథానిధులను, నున్నతశాఖలోని తరగతులందుఁ గవిపుంగవులగు తిక్కన పోతనాదిమహాకవుల భారతభాగవతభాగములును బఠనీయగ్రంథములుగా నేర్పఱిచి నిర్దుష్టమగు మృదుమధురభాష నేర్పఁబడుచున్నది. ఇందుచే బాలురకు స్వచ్ఛమైన చక్కనిభాష వ్రాయఁ జదువ నలవడుచుండుటయే కాక వారు భారత భాగవత రామాయణాదిగ్రంథములందలి సంప్రదాయములను ధర్మములను విశ్వాసములను స్వయముగఁ గూడ గ్రహింప నవకాశము లభించుచున్నది.

సంస్కృతము

మనశ్రుతిస్మృతిపురాణేతిహాసములును, కావ్యనాటకాలంకారములును, మఱియు వివిధశాస్త్రములునుగూడ సంస్కృతభాషయందే యుండుటచేతను, మనయాంధ్రమున కది మాతృభాష యగుటచేతను, జాతీయపాఠశాలలయందు సంస్కృతభాషాబోధన మత్యవసర మనుట నిర్వివాదాంశము. కావున సంస్కృతభాషకుఁగూడఁ గొంతవఱకుఁ బ్రాముఖ్యత నీయఁదలఁచి, యీవిద్యాలయమున బాలురకు మూఁడవ తరగతినుండియు, సంస్కృతనిఘంటువగు నమరకోశము పఠింపఁజేయఁబడుచున్నది. ప్రధానముగ సంస్కృతభాష నభ్యసింపఁగోరువారి కైదవతరగతినుండియుఁ దద్భాషాభివర్ధకములగు గ్రంథములు విశేషముగ బోధింపఁబడుచున్నవి. విద్యాలయమున సంస్కృతప్రాధాన్యముగఁ దరగతు లన్నియుఁ బూర్తి చేసినవారికిఁ గావ్యనాటకాలంకారసాహిత్యమును, వలయుపాటి వ్యాకరణపరిజ్ఞానమును గలుగును.

హిందీ

భారతవర్షమున విశేషవ్యాప్తి గాంచినట్టియు, సులభగ్రాహ్యమైనట్టియు, దన్మూలమున దేశీయమహాజనసభవారిచే హిందూదేశసర్వసామాన్యభాషగఁ బరిగణింపఁబడినట్టియు, హిందీభాషకు జాతీయవిద్యాలయములం దొసఁగవలసిన ప్రాముఖ్యమునుగూర్చి వేఱుగఁ జెప్ప నవసరము లేదు. ఈభాష నాల్గవతరగతినుండియే ప్రారంభింపఁబడి ధారాళముగ సంభాషించుటకును, గ్రంథార్థముల సంపూర్ణముగఁ దెలిసికొనుటకును వలయు సామర్థ్యమొసఁగఁబడుచున్నది. ఇచ్చటివిద్యార్థులు హిందీసాహిత్యసమ్మేళనమువారి వివిధపరీక్షలకుఁ బోయి కృతార్థులగుచున్నారు.

ఉరుదు

హిందూమహమ్మదీయ సమ్మేళనమునకు దోహదముగ నీవిద్యాలయమున నురుదుభాషకూడ బాగుగ నేర్పఁబడుచున్నది. ఈశాఖ నానాఁటికి మిక్కిలి యభివృద్ధిలోనికి వచ్చుచున్నది. ఇంకను మహమ్మదీయసోదరుల ప్రోత్సాహమున వృద్ధినొందఁగలదు.

ఇంగ్లిషు

హిందూదేశమునందుఁ బ్రస్తుతము రాజభాషగా నుండుటం జేసియుఁ బలుభాషల నుండు వివిధవిషయసమన్వితములగు గ్రంథములాభాషలోనికిఁ బరివర్తింపఁబడి గ్రహింపఁదగియుండుటం జేసియు, ఖండాంతరముల విశేషవ్యాప్తిఁ గాంచియుండుటంజేసియు, జాతీయవిద్యాలయములందుఁగూడఁ గొంతవఱకాంగ్లభాష నేర్పవలసియున్నది. కావున కోరువారి కాంగ్ల మాఱవతరగతినుండి ప్రారంభింపఁబడి యాంగ్లేయగ్రంథములందలి సారమును గ్రహింపఁగలశక్తి యొసఁగఁబడుచున్నది.

ఇతిహాసము - భూగోళము

"మానవుఁడు తెలిసికొనఁదగినవానిలో ముఖ్యమైనది మనుజునిఁ గూర్చినవిషయమే" అను సూక్తియం దెంతయు సత్యముకలదు. ఈ వాక్యమునందలి మనుజశబ్దమునకు మనుష్యజాతియనియే భావము. మనుష్యజాతియొక్క పూర్వస్థితిని దెల్పునదే యితిహాసము. ప్రతిజాతియొక్క భావిదశయుఁ బూర్వపరిస్థితులపై నాధారపడియుండును. భూతకాలీనస్థితి పరిణామమే వర్తమానపరిస్థితిరూపమును దాల్చుచుండును. కావున నౌన్నత్యమును బడయవలెనన్న బ్రతిజాతికిఁ దనపూర్వస్థితిగతుల సంపూర్ణజ్ఞాన మవసరము. అట్టిజ్ఞానమును సమకూర్చు నితిహాసముయొక్క ప్రాముఖ్యమును వేఱుగఁ జెప్ప నక్కఱలేదు. ప్రతిబాలునకు స్వదేశేతిహాసము తెలిసియుండవలెను. భారతవర్షేతిహాసాధ్యయనము మనయువకులహృదయసీమల దేశాభిమానాంకురముల సుస్థిరముగ నాటఁగలదు. కావున జాతీయవిద్యాలయములందు జాతీయేతిహాస మవశ్యపఠనీయముగ నియమింపవలయును. ఈపాఠశాలయందు మనదేశముయొక్క సాంఘికార్థికరాజకీయచరిత్రలు బాలురకుఁ బ్రధానముగఁ గఱపఁబడుచున్నవి. దేశముయొక్క ప్రాచీనాధునాతనపరిస్థితిజ్ఞాన మొసంగుటయే కాక మహాపురుషుల జీవితచారిత్రములును, జాతీయోద్యమచరిత్రయు, జాతీయమహాజనసభాసంవిధానమును గూడ బోధింపఁబడుచున్నవి. మఱియు నన్యదేశీయవిషయములు కూడ వలయునంతవఱకు బోధింపబడుచున్నవి. 7వ తరగతినుండి యర్థశాస్త్రము, రాజనీతిశాస్త్రము, నభిమానవిద్యలుగ నేర్చుకొన నిచ్ఛగలవారి కీపాఠశాలయం దవకాశము కలదు. భారతవర్షభూగోళములు ప్రపంచభూగోళమునుగూడ నవీనపద్ధతుల ననుసరించి గఱపఁబడుచున్నది.

మతబోధ

మానవులు ధర్మవర్తనులై పుణ్యశీలురై జన్మసాఫల్యము నందఁగలుగుటకు దైవాంశసంభూతు లనఁదగు వివిధమతోద్ధారకులు తమ జీవితములను ధారవోసి యాయాదేశకాలపాత్రానుసరణము లగు పరిస్థితుల కనువగురీతిఁ జక్కనిమతవిధు లేర్పఱిచి యున్నారు. స్వమతాభిమానులై తమతమమతనియమములను భక్తిశ్రద్ధలతో నాచరించు ప్రజ లేరాజ్యమున నుందురో యది శ్రీరామరాజ్యమువలె సౌఖ్యావహమై యుండు ననుటకు సందియము లేదు. ప్రజలు తమమతవిశ్వాసములఁ గోల్పోయి స్వేచ్ఛానుచరులై దుర్నీతిపరులై పాపభీతిలేక సంచరించునప్పు డారాజ్యమున జనించు నశాంతినిఁ బారఁద్రోలుటకు రాజశాసనములు కఠినదండనములు మొదలగు ప్రక్రియ లేవియుఁ బ్రయోజనకరములు కాఁజాలవు. అందుచే నైతికాధ్యాత్మికవిజ్ఞానప్రదము లగు మతవిషయికవిద్యలను రాజ్యమున నెలయింపఁ జేయుట శాంతిస్థాపకకార్యపరాయణు లగు భూపాలుర విధ్యుక్తధర్మము. తొల్లి నైతికమతాదిక విద్యలయం దత్యున్నతి నహించి కర్మభూమియని ప్రసిద్ధిచెందిన పవిత్రవంతమగు మన భరతఖండ మిప్పుడు విధివశమున గర్హ్యమగు పరాధీనస్థితియం దుండుటచే పూజనీయములును బుణ్యప్రదములు నగు హిందూమహమ్మదీయాది మతము లన్నియుఁ గ్రమక్రమముగా దమ మహత్వములఁ గోల్పోయి నామమాత్రావశిష్టములు కాఁబోవు దుస్థితికి వచ్చుచున్నవనుటయం దతిశయోక్తి యెంతమాత్రము లేదు. మనకు స్వరాజ్యము లభింపఁగనే భారతీయు లెవరి మతానుసారము వారు విజ్ఞానవంతులై నీతికోవిదులై ధర్మానురక్తులై ధన్యసత్తములై వెలయఁగలుగుట కర్హములగు సాధనములు రాజశాసనానుసారము, మనకుఁ దప్పక చేకుఱఁగలవు. అంతవఱకును బాలుర హృత్సీమలందు మతవిశ్వాసబీజములు లెస్సఁగ నాటుకొనఁ జేసి వారి భావ్యున్నతికిని, దేశసౌభాగ్యమునకును దోడ్పడుట యుపాధ్యాయుల ప్రథమకర్తవ్యమని చెప్పనొప్పును. కావున నీ విద్యాలయమునఁ జిన్నతరగతులందు సైతము మతబోధనమున కనువగు నార్యకథానిధులు ప్రధానపాఠ్యపుస్తకములుగ నేర్పఱిచి సందర్భానుసారముగ భారతవిజ్ఞానము, హిందూమతధర్మములు, నార్యసంప్రదాయములు, సదాచారములు మొదలగునవి బాలురు గ్రహించులాగున నుత్సాహకరములగు సంభాషణముల మూలమున నుపాధ్యాయులు బోధించుచున్నారు. మఱియు మూఁడవతరగతినుండి మతవిద్యకుఁ బ్రత్యేకింపఁబడిన కాలమున విద్యార్థులకు స్వమతాభిమానవర్ధకము

లగు వివిధవిషయములు విపులముగ బోధింపఁబడుచున్నవి. ఇంతియకాక వివిధమతస్థాపకులును పుణ్యచరిత్రులు నగు మహమ్మదు, ఏసుక్రీస్తు, రామమోహనుఁడు, బుద్ధుఁడు మున్నగు మహనీయుల జీవితముల విద్యార్థులకుఁ జక్కఁగ విశదపఱిచి వారికిఁ బరమతసహిష్ణుత, భూతదయ, పరోపకారచింత, సర్వమానవసౌభ్రాతృత్వము మొదలగు సద్గుణము లలవడున ట్లుపాధ్యాయులు తగుశ్రద్ధఁ దీసికొనుచున్నారు. మఱియుఁ బవిత్రపర్వదినములందు విద్యార్థులు జాతీయోత్సవము లొనరించి యాత్మపారిశుద్ధ్యమును బొంది దైవమునందు మహాపురుషులందును గల తమ యవ్యాజానురాగమును సఫలపఱచుకొనుచున్నారు.

ఆయుర్వేదము

మానవుల కన్నిటికంటె నవశ్యవాంఛనీయము లగు నాయురారోగ్యముల వృద్ధిపొందింపఁ జాలి వేదప్రాయ మననొప్పు నాయుర్వేదముకూడఁ బ్రస్తుతము కృశీభూతమై యుండుటచేఁ దదభివృద్ధి యత్యంతాభిలషణీయమై యున్నది. మఱియు దీనివలనఁ బరోపకారకమగు స్వతంత్రజీవనముకూడ లభించుననుట నిర్వివాదాంశము. కావున నిదికూడ నీ విద్యాలయమునఁ బ్రధానవృత్తివిద్యగ నేర్పఁబడుచున్నది. ఇం దాయుర్వేదము శాస్త్రమూలమునను బ్రత్యక్షమూలమునఁగూడ మూఁడువత్సరములలోఁ బూర్తిగ నేర్పుట కేర్పాటు గావింపఁబడి యున్నది. ఇచ్చటినుండి విద్యార్థు లఖిలభారతాయుర్వేద పరీక్షలకును, నాంధ్రాయుర్వేద పరీక్షలకును, డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారి ప్రత్యేకపరీక్షలకుఁగూడఁ బోయి కృతార్థులగుట కవకాశము గలదు. కేవలము గ్రంథములను జెప్పుటయే కాక వివిధములగు నౌషధములుగూడఁ దయారుచేయింపబడుచున్నవి. ఈ వత్సరమున 12 మంది విద్యార్థులవఱకుఁ బైనుదహరింపఁబడిన కొన్ని పరీక్షలకుఁ బోఁజాలియున్నారు. ఈ శాఖ ఆయుర్వేదవిద్యాపీఠమంత్రి కవిరాజ శ్రీమాన్ ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యులవారిశిక్షణమునఁ దృప్తికరముగ వృద్ధి నొందుచున్నది.

నేత-నూలువడుకుట

గాంధిమహాత్ముని యాదేశములలోఁ బ్రధానస్థాన మలంకరించిన ఖద్దరునిర్మాణవృత్తి వృత్తులన్నింటిలో నగ్రగణ్యమై యున్నది. తత్పోషకముగ నీపాఠశాలయందు బాలురందఱకు నూలువడుకుట నేర్పఁబడుచున్నది. కొందఱు విద్యార్థులు మిక్కిలి చురుకుగ నాణ్యమును సన్నమునగునూలు తీయఁజాలియున్నారు. ౮ వ తరగతినుండియు నేతను వృత్తివిద్యగఁ గైకొన్న విద్యార్థులందఱు శిక్షకునిసహాయ మపేక్షింపకయె స్వయముగ నాసుపోయుట, కండెలుచుట్టుట, పడుగుతోడుట, సరిచేయుట, నేయుట మున్నగువస్త్రనిర్మాణకృత్యము లన్నియు నిపుణతతో నిర్వర్తింపఁజాలియున్నారు. ౫ వ తరగతినుండియు బాలురు కండెలుచుట్టుట మొదలగు కొన్నివస్త్రనిర్మాణకృత్యములను నేర్చినవారును బాగుగ నేయఁగలిగియున్నారు. ఇంకను జిత్రవిచిత్రము లగునంచులుకట్టుట, యద్దకములు వేయుట మొదలగు పనులన్నియుఁ గొలఁదికాలములో నేర్పఁబడనైయున్నవి.

వడ్రము

కళలలో నొకటియై స్వతంత్రజీవనము ప్రసాదింపఁజాలు వడ్రముకూడ నీపాఠశాలయందు నేర్పఁబడుచున్నది. విద్యార్థులు బీరువాలు, పెట్టెలు, నవారుమగ్గములు మొదలగునవి తయారు చేయుచున్నారు.

వాణిజ్యశాఖ

దేశమున కార్థికాభివృద్ధికరములగు వృత్తులలో వాణిజ్యము ప్రధానమైనదగుటచే నీశాఖ విద్యాలయమున నేర్పాటుచేయఁబడినది. ఇచ్చటఁ గమర్షియల్ కరస్పాండెన్సు, బుక్కుకీపింగు, టైపురైటింగు, షార్టుహాండు మున్నగునవి చక్కఁగ నభ్యసించి విద్యార్థులు వ్యాపారకౌశలము నలవఱచుకొనుచున్నారు.

చిత్రలేఖనము

మనోవికాసహేతుభూతములగు కళలలో నొక్కటియగు చిత్రలేఖనమునఁ బ్రారంభభాగము నేర్పఁబడుచున్నది. బాలురు సామాన్యముగ వృక్షములయు పశుపక్ష్యాదులయు రూపముల చిత్రింపగలిగియున్నారు. ఇంక నీశాఖ బాగుగ వృద్ధిపొందు నవకాశములు కలవు.

వ్యాయామము

“శరీర మాద్యం ఖలు ధర్మసాధన” మనునట్లు ధర్మనిర్వహణమునకు శరీరధారణపోషణములే ముఖ్యములై యున్నవి. కాన-వాని నభివృద్ధినొందించు వ్యాయామము మనుజున కత్యావశ్యకము. కాన బుద్ధిబలముతోఁబాటు విద్యార్థులకు దేహబలముకూడ నొసంగుబాధ్యత జాతీయవిద్యాలయములపైనున్నది. అందుచే జాతీయపద్ధతుల ననుసరించి యీవిద్యాలయమున బాలురకు వ్యాయామ మొసంగబడుచున్నది. ఇం దెక్కు డభిమానముగల బాలురకు సాము కుస్తీ మొదలగునవి నిపుణులగు నొకయుపాధ్యాయుని యాజమాన్యమున మిక్కిలి చక్కఁగ నేర్పఁబడుచున్నవి. ఈసంచికయందు పత్రాంతరమునఁ జిత్రింపఁబడిన వ్యాయామవిద్యార్థులదృశ్యమే యీవిషయమును విదితము చేయఁగలదు.

విద్యార్థిసంఘము

విద్యార్థులవక్తృత్వమును, విమర్శనశక్తియు, రచనాసామర్థ్యమును, విషయపరిజ్ఞానమును, భావప్రకటనాకౌశల్యమును బెంపొందించుటకై విద్యార్థిసంఘ మొకటి “ఆంధ్రసాహిత్యచర్చాసంఘ” మను పేర నెలకొల్పఁబడినది. ఇందు మత సాంఘిక రాజకీయవిషయములఁ గూర్చి ప్రతివారము నున్నతతరగతులవిద్యార్థులు విద్యాధికు లగువారి యాధిపత్యమున సభలు జరిపి చర్చించుకొనుచు ఫలము నొందఁగలుగుచున్నారు.

రాత్రిపాఠశాల

పగలు నియమితకాలమునఁ బాఠశాలయందుమాత్రమే విద్యార్థులకు విద్య గఱపవలసినబాధ్యత కలదని తలఁపక బాలుర కేరీతిని విద్య యలవడునో యారీతిని వివిధోపాయములఁ బ్రయత్నించుట యుపాధ్యాయుల విధ్యుక్తధర్మము. ఉపాధ్యాయులు పగలు పాఠబోధనమునకుఁ దీసికొనుశ్రమకంటె నాపాఠముల గట్టిపఱుచుటకై యెక్కువ శ్రమఁ గొని రాత్రులందుసైతము సమక్షమున బాలురచే శ్రద్ధగఁ జదివించుట యావశ్యకము. కావున నీవిద్యాలయమునఁ గొంద ఱుపాధ్యాయులు తరగతులందు వెనుబడియున్నవిద్యార్థులను రాత్రులయందు నియమముగ రప్పించి వారిచే శ్రద్ధగఁ బాఠములఁ జదివించి యవసరములగు విషయముల బోధించుచున్నారు. మఱియు వేకువనుగూడ సకాలమునకు విద్యార్థులనందఱిని మేల్కొలిపి విద్యాపఠనము, వ్యాయామము, స్నానాదికృత్యములు నొనరింపఁ జేసి సదభ్యాసము, క్రమశిక్షణము, నారోగ్యము బాలుర కలవడఁజేయుచున్నారు. ఇంతియ కాక గురుశిష్య నిరంతరసాంగత్యమువలని లాభములుకూడ విద్యార్థులు పొందఁగలుగుచున్నారు.

ముగింపు

ఈవిధముగ శ్రీగాంధీయాంధ్రజాతీయమహావిద్యాలయము సక్రమాభివృద్ధిఁ గాంచుచు దేశోపకారకులును, బవిత్రజీవులును, త్యాగశీలురు నగు విద్యార్థిబృందమును భారతదేశోద్ధరణమునకై సమకూర్పఁ గలిగి జాతీయవిద్యాభిమానుల మానసములఁ దనపంకకుఁ ద్రిప్పుకొనఁ జాలియున్నది. "శ్లో. దుర్జనః పరిహర్తవ్యో విద్యయాలంకృతోఽపి సన్, మణినా భూషిత స్సర్పః కి మసౌ న భయంకరః" అనుసూక్తి ననుసరించి యీవిద్యాలయము విద్యార్థులకు సత్ప్రవర్తన మలవఱుచుటయే ముఖ్యాదర్శముగ గ్రహించినది. ఇట్టి విద్యాలయములే దేశపురోభివృద్ధికి హేతుభూతములై యుండుటం జేసి వీనిని బాగుగ వ్యాప్తిఁబొందించి పోషింపవలసినబాధ్యత ధనాఢ్యులును, ధర్మశీలురు నగు దేశీయులపై నున్నది. కావున నట్టిదేశీయులు గొఱవడియున్న సంగీతము, శిల్పము, కమ్మరము మొదలగు కళలుగూడ నీవిద్యాలయమున నెలకొల్పుటకుఁ దగినతోడ్పాటు నొసంగి శ్రీగాంధిమహాత్ముని పేర నలరారు నీమహావిద్యాలయము నన్వర్థసంజ్ఞికముగ నొనరించి భావిభారతసంతతి. కృతజ్ఞతకుఁ బాత్రులై కృతార్థత నొందుదురు గాక! ఆంధ్రదేశమున నచ్చటచ్చటఁ గొన్ని జాతీయవిద్యాలయములు స్థాపింపఁబడియున్నవి. కాని వానిఁ జాలభాగము దనసహాయాభావముచేఁ గృశీభూతములై నామావశిష్టములుగ నున్నవి. అట్టివానికిఁ దగినసహాయ మింతవఱకు లభింపకుండుట మిక్కిలి విచారకరము. ఇట్టి ప్రజాహితసంస్థలు ప్రస్తుతము ప్రజాపోషణైకజీవితములే యగుట నింకనైన దేశీయులు తదభివృద్ధిమార్గముల నన్వేషించుపట్లఁ గాలహరణ మొనరింపకుందురని నమ్ముచున్నాము. మఱియు నవశిష్టములగువిద్యాలయములైన విద్యావిధానావలంబనమునను, బఠనీయగ్రంథాది నిర్ణయాబునను బరస్పరసమాలోచనముల వర్తించుచు సుస్థాపితమగు నొకయాంధ్రజాతీయ విశ్వవిద్యాలయము యొక్క యాజమాన్యమున బాగుగఁ బనిచేసి యశంబు గాంచున ట్లొనరించుటకు జాతీయవిద్యాభిమానులగు విద్వన్మణులు సత్వరముగఁ గదలుట యావశ్యకము. దేశభక్తుల కమితానందదాయక మగునట్లు శ్రీగాంధిమహాత్ముఁ డెరవాడస్వరాజ్యాశ్రమమం దొనర్చుతపము ముగించి మనకుఁ దనమానవాతీతసామర్థ్యములను గ్రియారూపమున వెల్లడింప నుత్సాహియై యేతెంచెను గావున జాతీయవిద్యాలయములు సర్వాంగసౌష్ఠవముతో నలరారుచు మహోన్నతస్థితిని దప్పక పడయఁగలవనియు నచిరకాలములో నీ విద్యాలయ మాంధ్రదేశ జాతీయవిశ్వవిద్యాలయముగ నొనరింపఁబడి తన విధ్యుక్తధర్మమును సక్రమముగ నాచరించి ధన్యత నొందునని విశ్వసించుచుఁ దచ్ఛుభసమయప్రాప్తిఁ జేకూర్పఁ బరమేశ్వరుని మనసారఁ బ్రార్థించుచున్నారము.

"శ్లో. స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః
గో బ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవంతు."

తామర తైలము

రాజా రాణి గల పక్కాని డబ్బీ 1 కి అణాలు 6 మాత్రమే

అనేకయేండ్లనుండి యున్న తామర నాలు గైదుసారులు రాచినతోడనే మాయమగును.

అమృతాంజనం డిపో, బొంబాయి లేక, మదరాసు

Andhra Young Men's Association, Second Anniversary, Kharagpur



ఆంధ్రయువజనసంఘము; ద్వితీయవార్షికోత్సవము, ఖరగపురము

Sree Krishna Devarayalu's Andhra Bhasha Nilayam, Hyderabad


SRI KRISHNA DEVARAYA
1901
TELUGU LIBRARY

శ్రీ కృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయము, హైదరాబాదు

Teachers of the Gandhi National School, Ellore, with Acharya Gidwani



శ్రీ గాంధి జాతీయవిద్యాలయోపాధ్యాయులు, ఏలూరు, శ్రీయుత ఆచార్య గిద్వానిగారు



PUPILS OF GANDHI NATIONAL SCHOOL, ELLORE

శ్రీ గాంధి ఆంధ్రజాతీయవిద్యాలయములోని విద్యార్థులు, ఏలూరు



RECREATION GROUND, GANDHI NATIONAL SCHOOL, ELLORE

శ్రీ గాంధి ఆంధ్రజాతీయవిద్యాలయ వ్యాయామశాల, ఏలూరు

AYURVEDIC DISPENSARY

శ్రీ గాంధి ఆంధ్రజాతీయవిద్యాలయము
ఆయుర్వేదౌషధశాల, ఏలూరు

NARAYANAVARAM BOARD SCHOOL



నారాయణవరం బోర్డుస్కూలు, బాలబాలికలు, ఉపాధ్యాయులు

WORKSHOP, SREE GANDHI NATIONAL SCHOOL, ELLORE



శ్రీ గాంధి ఆంధ్రజాతీయవిద్యాలయ కార్యాగారము, ఏలూరు

ఆనందము

"ఆనందో బ్రహ్మ"

పాక్కులూరి లక్ష్మీనారాయణ గారు

ఆనంద మనేక విధములు. అందు ముఖ్యము లగు కొన్నిటిని మాత్ర మిచ్చట వివరింపఁ బ్రయత్నింతును. భౌతికానందమునకు వాక్పాణిపాదపాయూపస్థలును, త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములును కేంద్రస్థానములు. ఒక్కొక్కఁడు చక్కఁగ నుపన్యసించి సంతసించును. వేఱొకఁడు తన గానమాధురికి తానే యానందాంబుధి నోలలాడును. శిల్పశాస్త్రనిపుణుఁ డగు మఱొకఁడు స్వీయకరప్రజ్ఞావిశేషంబున కలరును. ఒకతె యంచనడల మించురీతి నడచుచు తనయానమునకు తానే యానందించును. చల్లనిపిల్లగాడ్పులు మేన సోఁకిన హాయి నొందనివా రుండరు. గానమాధురీరసాస్వాదనంబు సమస్తప్రాణికోటికిని కర్ణపేయంబు. షడ్రసోపేతములగు పదార్థముల భుజించుచు మానవులు రసనాసంతుష్టి నొందుదురు. గులాబివంటిపుష్పరాజ మెట్టివాని కైన ఘ్రాణేంద్రియానందముఁ గూర్చును. నాట్యము, గానము, కవిత్వము, శిల్పము మొదలగు సకలకళాకౌశలంబువలనఁ గలిగిన యానందమున కీదశేంద్రియములును జన్మస్థానములు. ఇంద్రియసుఖమునకును మనసునకును సంబంధమున్నను మనసువలనఁ బ్రత్యేక మానందింపఁగలవిషయములు గొన్నిగలవు. అందు ఊహ (Imagination) శాస్త్రము (Science)ను ముఖ్యములు. మనము కన్నులు మూసికొని యింద్రియాతీతములగు విషయములను భావనాప్రపంచమునఁ గల్పించుకొనుచు నందలివైచిత్ర్యములకు అద్భుతానందమును బొందుట మనయనుభవములోనిదే. స్వప్నావస్థయందలి సంతోషకరములగు ప్రదర్శనము లిట్టివే. అట్టియూహాశక్తి సక్రమమార్గమున నభివృద్ధి నొందెనేని నేకాగ్రచిత్తతయు దానివలనఁ గలుగు ఫలితములును సుసాధ్యము లగును. శాస్త్రజ్ఞానవిషయమున మనసునకుఁ గలుగునానంద మది యించుకేనిఁ గలవారి కెల్లరకును విశదమే. మానవునియొక్క తార్కికజ్ఞానసంపత్తి తైలధారాతుల్యంబై నిరంతరాయమానసికప్రవాహంబునఁ బ్రతిబింబించుచు మున్నఁ బేర్కొనఁబడినయానందముల నతిత్యాగము, జాలి,దయ, క్రౌర్యము, రాగము, ద్వేషము మున్నగు సుగుణదుర్గుణములు నుద్భవించును. భౌతికానందముకంటె మానసికానందము మృదుతరమును, కష్టసాధ్యమును, అల్పమనస్కుల కతీతమును, చిరస్థాయియు నగుచున్నది.

భౌతికానందము శరీరధారుల కెల్లరకు ననుభవసాధ్యము. మానసికానందము జ్ఞానవంతులకు మాత్ర మనుభవైకవేద్యము. కాని రెండును వినశ్వరములే. అట్టి యానందానుభవానంతరమునఁ గలుగునది తత్ప్రతికూలమగుదుఃఖమే. కాని విషయానందము సుఖదుఃఖసమ్మేళనముగాని ప్రత్యేకసుఖము కానేరదు. అట్లయ్యు ధీమంతులగువా ఱెందఱెందరో భౌతికమానసికానందలోలురై దుఃఖరూపమగు శాశ్వతబ్రహ్మానందమును బొందఁ బ్రయత్నింపకున్నారు.

ఇంద్రియములకంటెను ఇంద్రియకేంద్రస్థాన మగు మనసుకంటెను విజ్ఞానఖని యై విలసిల్లు నాత్మపదార్థము దివ్యమై పిపీలికాదిసమస్తజీవరాసులయందును, ప్రకృతిసంసర్గమువలన తమోగుణాచ్ఛాదితమై "మసిపాతఁ గట్టిన మాణిక్యముపగిది" నిజరూపసంపదలను దాత్కాలికముగఁ గోల్పోయి నివృత్తిమార్గాన్వేషణంబుఁ గావించుచున్నది. ఆత్మానందముకొఱ కనేకజన్మముల నెత్తుచున్నది. ప్రకృతి కర్మబద్ధము గదా! ఆత్మ విజ్ఞానమయమును ఆనందమయము నని చెప్పఁబడియున్నది. ఆత్మానందమునకుఁ బ్రథమమున మనోబుద్ధీంద్రియములుచక్కఁ

బడినగాని యాపరికరములన్నియు మానవుని యాత్మజిజ్ఞాసాపథమునకు మరల్చి శాశ్వతానందమునకు మార్గముఁ జూపఁజాలవు.

కామక్రోధాదులఁ ద్యజించి సర్వభూతసమత్వ మనుభవించుచుఁ దనకును నిఖిలభూతములకును గల మాయావిభేదమును నిజమగునైక్యమును గుర్తించినజిజ్ఞాసు వీజన్మముననే జీవన్ముక్తుఁడై ఐహికము లగు ధనధాన్యాదిసంపదలును సురూపశోభావిశేషములును లేకున్నను బ్రహ్మానందరసైకచిత్తుఁడై తన్మయత్వము నొంది తన్నుఁ దాఁ దెలిసికొని విజ్ఞాననిధియై నిరంతరానందమున నోలలాడుచుండును. "నకర్మణా న ప్రజయా ధనేనా త్యాగే నైకే నామృతత్వ మానశుః" అనునమృతత్వమును బొందును. అట్టిస్థితియందే ప్రాణిదేహత్యాగమునందునో దానికిని సచ్చిదానందస్వరూపుఁడగుపరమాత్మకు నభేదము సిద్ధించును. దాన ననేకజన్మాంతరసంసారకారాగారబద్ధుఁడగు జీవునకు శృంఖలావిమోచనమును, శాశ్వతమగు బ్రహ్మానందమును గలుగును. ఈ యానందముమాత్ర మనంతము. సంపూర్ణదుఃఖరాహిత్యము. దీనికొఱకే హంసలును, పరమహంసలును, కర్మయోగులును, భక్తులును నిశ్చయముగ కన్నులయెదుటనే దుష్ఫలముల నిచ్చెడి దుర్గుణవర్గమును, దుర్మార్గసంసర్గమును ద్యజించి పరమస్వతంత్రులై పరమాత్మస్వరూపులును, పరమాత్మయునై బ్రహ్మానందము నొందుచున్నారు. ప్రథమమునఁ బేర్కొనఁబడిన యానందము లీబ్రహ్మానందమునెదుట ప్రచండ మగు భానుతేజమునెదుట మిణుఁగురుఁబురువుల వంటివి. మానవుఁడు సర్వకాలసర్వావస్థలయం దట్టియప్రతిమానమగు బ్రహ్మానందము నొందుటకు తాత్కాలికానందములఁ ద్యజించుట పరమకర్తవ్యము.

బ్రహ్మచర్యము

కాట్రావులపల్లి రామమూర్తి గారు

అరుణోదయస్నాన మపురూపమైపోయె, సంధ్యానమస్కృతుల్ సన్నమయ్యె
నిత్యాగ్నిహోత్రంబు నీరుగారుచునుండె, బ్రహ్మయజ్ఞము పటాపంచలయ్యె
వేదపాఠక్రియల్ వికలమై చెడిపోయె, నాత్మవిచారణం బాగిపోయె
మౌంజియు నజినంబు మటుమాయమైపోయె, పాలాశదండంబు మూలఁ బడియె
తలఁప శృంగారరసఫూరితంబులైన, నృత్తగీతవినోదప్రవృత్తితోడఁ
గాలమంతయు నూరక గడచుచుండె, బ్రహ్మచర్యమ! నీకింక బ్రదుకు గలదె?

సీ. ఆంజనేయునిఁ జేరి యసురులఁ బరిమార్చి, సీతను రాముతోఁ జేర్చినావు
గంగాసుతునిఁ జేరి కదనరంగమునందు, ఘనతరమౌ కీర్తిఁ గాంచినావు
ద్రోణనందనుఁ జేరి రూఢప్రతిజ్ఞతోఁ, బాండవేయుల గోడుపఱచినావు
శుకయోగి జతఁగూడి శుద్ధసత్త్వమహిమ, జీవకోటికి బోధఁ జేసినావు
ఇట్టి శక్తి నీయందు నిం కెంత కలదో, పలుక వశమె? శేషునికైన నలువకైన
నిన్నుఁ గొల్చెడువారికీ నిఖిలజగము, సారహీనంబుగద బ్రహ్మచర్యవ్రతమ!

మనుచరిత్రము — స్ఖాలిత్యములు

యడ్లపాటి వేంకటసుబ్బారావు గారు

ఆంధ్రప్రబంధముల కెల్లఁ మనుచరిత్రము శిరోభూషణమని చెప్పుట అతిశయోక్తి కాదు. భావవికాసము, వర్ణనాపటుత్వము, మృదుపదలాలిత్యము, చిత్రకళానైపుణ్యము, సమయవిస్ఫూర్తి మొదలగునవి, పెద్దన కవితాకన్యకు అమూల్యభూషణములు. వీనిని గుఱించి నే నిప్పుడు వివరింపఁదలఁచుకొనలేదు. దుర్ముఖిసంవత్సరాది సంచికలో "మనుచరిత్రవిమర్శనము" క్రింద వివరించియున్నాను. దుందుభినామసంవత్సర ఫాల్గుణ శు ౨ శనివారము సారస్వతానుబంధములో శ్రీయుత గాడేపల్లి అనంతరామమూర్తి పంతులుగారు మనుచరిత్రమున స్ఖాలిత్యములనుగుఱించి వ్రాయుటచేత నే నీవ్యాసము వ్రాయు ప్రసక్తి కలిగినది. వారే చివర "ఇట్లన్యోన్యవిరుద్ధములైన వ్రాఁతలుండుటకు కారణము అల్లసాని పెద్దనపొరపాటో లేక యీవిషయము ఒప్పులుగ సవరించుటకాధారము లేమైనఁగలవేమో తెలుపఁ జదువరులు ప్రార్థితులు" అని వ్రాసియున్నారు. అవి సమర్థనకు సాధ్యములే యని మనవి చేయుచు నా యభిప్రాయములను క్రింద వివరించుచున్నాను. వానిని పాఠకమహాశయులు పరిశీలింపఁ బ్రార్థితులు.

రామమూర్తిగారు కనఁబఱచిన స్ఖాలిత్యములు పెద్దన శేముషీమహిమకు కొఱఁత నాపాదించుటకు మాఱుగ పెద్దన కవితాసామర్థ్యము అనుగుణపదప్రయోగశక్తి పాత్రమనోవ్యాపారములస్వభావలక్షణవ్యక్తీకరణము మొదలగు విషయము లెన్నియో తెలియుచున్నవి.

వారు స్ఖాలిత్యము లని కనఁబఱచినవి రెండు. అందులో మొదటిది ఆంధ్రలోకమునకు చిరపరిచయమై ఖండనప్రతిఖండనముల నిగ్గుదేరి స్థాయిభావము వహించియున్నది. ఆనందవారి మనుచరిత్ర వావిళ్లవారి మనుచరిత్ర పీఠికలు ఈవిషయమున పెద్దనపొరపడినట్లు తెలుపుచున్నవి. "కుతపకాలము" "మధ్యాహ్నము" ఈ వివాదాంశమునకు మూలకారణములు. కొందఱు పెద్దన కాలనిర్ణయము చేయుటలో పొరపడె ననుచున్నారు. ప్రవరుఁడు మఱునాఁ డుదయమున వెళ్లెనని కొందఱనుచున్నారు. సాయంసంధ్యావందనాదికృత్యము లాచరించుటకుముందు పాదప్రక్షాళనసమయమున గాని మఱునాఁ డుదయమున అఘమర్షణస్నానసమయమున గాని పసరు కరఁగిపోవకుండునా? కనుక ప్రవరుఁ డాదినముననే వెళ్లెనని కొందఱనుచున్నారు. సిద్ధుఁ డారాత్రి ప్రవరునింటనే యుండి మఱుదినమున పసరు పూసివెళ్లె నని కొందఱవాదము. కాని యీవాదమున కాధారము లేదు. సిద్ధుఁడు అప్పుడే వెళ్లినటులు స్పష్టముగా నున్నది. అటులైన ఈవివాదాంశము తీరు టెట్లు? నా కొక అభిప్రాయము తోఁచుచున్నది. అది సమ్మతమైన కావచ్చును; కాకపోయిన పోవచ్చును. అదే సిద్ధాంతమని నేను సాహసించి చెప్పుట లేదు. కవిపదప్రయోగములచేతను ధ్వనిసాహాయ్యముచేతను నేనీదిగువ యభిప్రాయమును వెలిపుచ్చ సాహసించుచున్నాను. నీరు తగిలినంతమాత్రముచేత కరఁగిపోవక విశేషకాలము నీహారవారిసాహచర్యము కలిగిన కరఁగిపోయెడి పసరు లేమైననున్నవేమో యని నాతలంపు. సిద్ధుఁడు ప్రవరాఖ్యునిపాదములకు పూసిన పస రట్టిగుణము కలిగినదేమో యని తలఁచుచున్నాను. ఆపసరున కట్టిగుణమున్నటులు కొన్ని విషయములవల్ల స్ఫురించుచున్నది. అతిథిసత్కారములై భోజనములై, ప్రసంగములగునప్పటికి మూఁడుజాములు నిండిపోయి యుండును. సిద్ధుఁ డప్పుడు ప్రవరునిపాదములకు పసరుపూసెను. అప్పటికే వేళ యతిక్రమించినందునను సాయంకాలకృత్యములకు వేళ యైనందువలనను ప్రవరుఁ డాదినమున వెళ్లుటకు సంకల్పించి యుండుట సంభవింపదు. మఱునాఁ డుదయముననే వెళ్లనిశ్చయించియుండును. కావున పాదప్రక్షాళనసమయమున పాదలేపనము కరఁగిపోవునేమోయని సిద్ధుని యడుగకుండునా? అడిగియే యుండును. నీటివలన కరఁగునది కాదని సిద్ధుఁడు చెప్పియుండవచ్చును. తాను పుణ్యక్షేత్రముల సందర్శింపవలయుననిగదా ప్రవరుఁడు పాదలేపనము గ్రహించినది. పుణ్యక్షేత్రముల సందర్శించి గ్రుంకులిడకుండ నచ్చునా? అది నీటివల్ల సులభముగా కరఁగిపోవునదే యైనయెడల అప్పుడు కాలికి పూయించుకొను

టకు బదులు పసరు తీసికొని భద్రముచేసికొని యుండును. అప్పటికి ప్రవరునకు హిమాలయప్రాంతములకు వెళ్ల నుద్దేశమున్నట్లు కనబడదు. "తీర్థయాత్రవలన్ ధన్యాత్ముఁగాఁ జేయరే" అని సిద్ధుని ప్రార్థించినాఁడు. ఈ క్రింది పద్యమువలన కావలసినవి రెండు ముఖ్యవిషయములు తేలుచున్నవి.

మ. అకలంకావఘసత్త్వముల్ దెలియ మాయాద్వారకావంతికా
శికురుక్షేత్రగయాప్రయాగములు నే సేవింప నుద్దండగం
డక వేదండవరాహవాహరిపు ఖడ్గవ్యాఘ్రము మిమ్మంచుఁ గొం
డను రాఁజెల్లునె బుద్ధిజాడ్యజనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్.

మాయా ద్వారక మున్నగు పుణ్యక్షేత్రములకు వెళ్లక ఈమంచుకొండ కెందులకు వచ్చితినా యని చింతిలుచున్నాఁడు. 'మంచుఁగొండకు' అను పదప్రయోగమును గమనింప పాఠకులు ప్రార్థితులు. దీనివలన ఒకవిషయము స్ఫురించుచున్నది. పుణ్యక్షేత్రముల దర్శించునపుడు పవిత్రజలస్నాన మొనర్చుట సహజము గనుక ప్రవరుఁ డావిధముగ చేసినను పాదలేపనము పోయెడిది కాదనియు "మంచుఁగొండకు" వచ్చుటచేతనే కరఁగిపోయిన దనియు ధ్వనించుచున్నది. "బుద్ధిజాడ్యజనితోన్మాదుల్" అను పదప్రయోగముకూడ నీ యభిప్రాయమున కెడమిచ్చుచున్నది. తనకు బుద్ధిమాంద్యము కలిగినదని నిందించుకొనుచున్నాఁడు. నీహారవారిచే పాదలేపనము కరఁగిపోవునని తెలిసికూడ బుద్ధిమాంద్యముచే గలిగిన వెఱ్ఱివలన మంచుగొండకు వచ్చితి నని చింతించుచున్నాఁడు. దీనిని బట్టి నీహారవారిలో విశేషకాలము తిరిగిన కరగిపోవు నని సిద్ధుఁడే ప్రవరాఖ్యునితో చెప్పినటులు స్ఫురించుచున్నది. ఈవిషయములను వివరించి చూడగా పెద్దన పొరపడలేదనియు ప్రవరాఖ్యుఁడు మఱుదినమున వెళ్లెననియు తిరిగి యింటికి వెళ్లఁదలఁచుకొనునప్పటికి "నలినీబాంధవభానుతప్తరవికాంతస్యందినీహారకందళ చూత్కారపరంపరల్ పయిఁపయిన్ మధ్యాహ్నముఁ దెల్పుట" నిజమేననియు, ఈ విషయములను పెద్దనమహాకవి ధ్వనిప్రాధాన్యమువలనను, అర్హపదప్రయోగములవలనను పాఠకలోకము గ్రహించునటులు చమత్కారముగ దిద్దె ననియు మనవి చేయుచున్నాను.

ఇఁక రెండవ స్ఖాలిత్యమును గుఱించి విచారించెదను. వరూధిని ఒకచోట చావు లేనిదిగను మఱియొక చోట చావుగలదిగను కవి వర్ణించెనని దోషారోపణ చేసిరి. ప్రవరాఖ్యునిచే తిరస్కరింపఁబడి "మృతిలేనినాదు చెల్వింతయు శూన్యగేహమున కెత్తినదీపిక యయ్యెనక్కటా" అని విలపించినది. మాయాప్రవరాఖ్యుని చూచి "చావో యెక్కుడో నీయెడన్ బొడము వాంఛన్ భూసురగ్రామణీ" అని దీనాలాపము లాడినది. మాయాప్రవరాఖ్యుఁడు వెళ్లిపోదలఁచినపుడు "పంచత ప్రాపించి మీఁద పాపం బిడుదునో" యని భయపడినాఁడు. ఇవి అన్యోన్యవిరుద్ధములుగా పైపైని చూచువారికి కనఁబడుచుండుట వాస్తవము కాని కవిప్రతిభాశక్తి యిక్కడనే వెల్లడియగుచున్నది. ప్రథమమున తనకు చావులేదని పలికిన వరూధిని తత్త్వము వేఱు. తరువాత చావుగలదని పలికినవరూధినితత్త్వము వేఱు. తాను గంధర్వస్త్రీననియు అతిరూపలావణ్యవతి ననియు అహంభావసమన్వితురాలై ప్రవరాఖ్యుని వశపఱచుకొన గలుగుదాననని గర్వము వహించియుండెను. ప్రవరాఖ్యుఁడు విడనాడినపుడు దుఃఖములో ఆ యహంభావస్ఫురణముచేత తన యమరత్వమును నిందించుకొన్నది. ఈపట్టున కవికూడ అమానుషప్రవృత్తినిమగ్నుఁడై యుండెను. కనుక అట్లే వర్ణించెను. మాయాప్రవరాఖ్యుని దర్శనముతో వరూధినితత్త్వము మాఱినది. వరూధిని కతఁడు మాయాప్రవరాఖ్యుఁడని తెలియుటచేఁ గాదు: ఆసంగతి యామెకు తెలియదు. నిజమైన ప్రవరుఁడనియే నమ్మినది. లభింపఁడనుకొన్నవాఁడు మరల లభించుటయే చిత్తవృత్తి మార్పు చెందుటకుఁ గారణము. అదివఱకు వరూధిని కున్న అహంభావత్వము నశించినది. "ఇంతలు కన్నులుండ" అనుచు నర్మగర్భముగాఁ బలికినప్రౌఢతనము మాఱినది. తన అమరత్వమును విస్మరించినది. ప్రవరునివలె తానుగూడ మానవమనస్త్వము వహించినది. మానవప్రకృతిధోరణి ననుకరించినది. ఏవిధముగానైన ప్రవరునిమనసు కరఁగించి వానిని చేపట్టుటయే వరూధిని దృష్టి. కనుక ఏవిధముగా దీనాలాపము లాడిన వాని హృదయము కరఁగునో ఆవిధమును తలపోసినది. చావున కెత్తు వేసినది. అందుపైనైన వానికి దయకలుగదా యని ఆమె యాశ. మోహపరవశత్వమున నున్నపుడు విచక్షణాజ్ఞానశూన్యత కలుగుట సహజము. కనుక వరూధిని తన అమరత్వమును విస్మరించు టొకవింత గాదు. ఈమార్పు సహజప్రవృత్తి ననుసరించి యున్నది. మఱియొక విషయము. కవిమనోభావములు సహజపరిణామములను తాల్చుచు నుండును. విరక్తి కలిగినపుడు చావు

పెట్టుకొనుట స్త్రీజనస్వాభావికము. ప్రకృతిలక్షణముగ సహజపరిస్థితులను లోకమునకు తెలియఁజేయుట కవి దృష్టియై యున్నది. లోకస్వభావమునకు భిన్నముగ కవి ప్రవర్తింపఁజాలఁడు. లోకమును చిత్రించుటయే కవిముఖ్యోద్దేశము. కనుక ఈ సందర్భమున వరూథినిమనోభావములను చిత్రించునపుడు కవిదృష్టిలో మర్త్యవరూథినియే ప్రత్యక్షమగుచున్నది గాని అమర్త్యవరూథిని కాదు. వరూథిని చచ్చి తనకు పాపము చేకూర్చునేమో యని మాయాప్రవరాఖ్యుఁడు భయపడుట కూడ నిట్టిదే. ఇక్కడకూడ కవిదృష్టి లోకసామాన్యపద్ధతి మీఁదనే యున్నది.

పెద్దనగారి బుద్ధివైశద్యము మఱియొకచోట కాన్పించుచున్నది. ప్రవరాఖ్యుని సద్గుణములను వర్ణించుచు "సాలగ్రామము మున్నుగాఁ గొనఁడు" అని చెప్పి మాయాప్రరాఖ్యుఁడు వరూథినితో "గ్రహణసంక్రమణాదుల రాచనగర గాసువీసంబు వెడలమి గ్రాసమునకు" అని చెప్పునటులు కవి చేసియున్నాఁడు. దీనిని అన్యోన్యవిరుద్ధగుణవర్ణనమని కొంద అధిక్షేపించియున్నారు. ప్రవరాఖ్య వరూథినీపాత్రములను కడునేర్పుతో దిద్దిన పెద్దన కీస్వల్ప దోషారోపణచేయుట వింతగానున్నది. బాగుగ పరిశీలించి చూచిన ఇక్కడఁగూడ పెద్దనప్రతిభ వెల్లడియగుచున్నది. ప్రవరాఖ్యుఁడు సాలగ్రామదానము సైతము పట్టఁడని పాఠకులకు తెలియును గాని వరూథినికి తెలియదు. ఆమె నేవిధముచేనైన సమ్మతపఱచి వెళ్లవలెనని మాయాప్రవరునియుద్దేశము. తాను వరూథినిని విడువవలసివచ్చిన కారణములను చెప్పుచున్నాఁడు. వరూథినికి అందులో ఏమాత్రము అవకాశము చిక్కినను తంటావచ్చును. దాని నాధారముగఁ గొని వాని నుండునటులు నిర్బంధించును. అందుచే కవి మాయాప్రవరునిచే రాచనగరునుండి కాసువీసముకూడ వచ్చుట లేదని చెప్పించినాఁడు. మాయాప్రవరుఁడీవిషయము తెలుపలేదని యనుకొందము. అప్పుడామె మీతల్లిదండ్రులకు రాచవారసాయ ముండును లెమ్ము; నీవిక్కడనే యుండు మనిన దిక్కేది? కావున ప్రవరుని తల్లిదండ్రుల కేవిధమైన యాధారము లేనట్లు వరూథినికి నచ్చునట్లు చేయుటకు కవి ఈవిషయమును గూడ మాయాప్రవరాఖ్యునిచే చెప్పించెనేగాని అన్యోన్యవిరుద్ధగుణవర్ణన చేయవలె నని కాదు. ఈసందర్భమున పెద్దనగారి ప్రతిభాశక్తి దూరదృష్టి నేర్పు వెల్లడియగుట లేదా?

పరిణామగీతి

తురగా వేంకటరామయ్యగారు

చేరితి నాశాపర్వత - శృంగమ్ముల విహరింపఁగఁ
జూచితి మానవలోకము - సొలపులఁజూపుల లేఁతగఁ

పువ్వులవాసన లానితి - నవ్వుల తోఁటల మెలఁగితిఁ
గేరుచుఁ దేనియఁ గ్రోలుచు - మీఱితి దైవికధర్మము

కోయిలపాటలతీవల - సాయమ్మున గంధర్వుల
గలసియు వీణియతంతుల - గానము మ్రోయించి తేటి

తెలిమబ్బుల తేరులపై - నలరుచుఁ గరువలివీథుల
విహరింపుచు నాబలమే - వెలలేనిదిగాఁ దలఁపఁగ

నెదురయ్యెను గాలపురుషుఁ - డేలెడు చలిగాడ్పుబలము
కరుగసాగెఁ దేరులు నం-బరము వీఁగెఁ గండ్లఁ దిరిగె

గూలితి నొకపెట్టున సుడి-గుండమ్ములతండమ్ముల
బడలె మేను సడలె మనసు-దడఁబడుచుంటిని దేవా!

ఏలెదవో? మొసళుల పెను-నోళులలో విసరెదవో?
నీదే భారము దేవా! నిగమాలకుఁ దలపూనా!

చూపుం ద్రోవలదీపము - జూపింపుము పెనుఁజీకఁటి
తెరలనడుమ మానవుఁ డెటు-దీయును ఆనందపథము

పాడెదఁ గల్యాణగీతి - భరతమునకుఁ దగినరీతి
త్రిజగన్మోహనగానా - త్రేత నన్ను దరిఁజేర్పఁగ

రామా! రమ్మిఁక! వేంకట - రామమనోసరసిజాత
కవితాసుధఁ గ్రోలి ధన్యుఁ గావింపఁగ నీకేసరి

చంపితివా? హంతకుఁడవు - సాకితివా పాలకుఁడవు
కీర్తియు నపకీర్తియు నీ - కే వదలితి రఘునృపతీ.

అథర్వణవేదము

ఎస్. కే వేంకటేశం గారు, ఎం. ఏ., ఎల్. టి.

ప్రథమమున అనేకవేదములు ఉండినవనియు వానిని ప్రకృతము ఖిలములని వాడుచున్నా మనునది తెలిసిన విషయము. యజ్ఞయాగాదులు చేయునపుడు ప్రయోగ మంత్రములలో ఖిలమంత్రములను దండాకారముగ చెప్పుట వాడుకలో నున్నది. ప్రయోగములను నిర్ణయించిన సూత్రకారులుకూడ నామంత్రములను వేదమంత్రములుగనే యెత్తి వాడియున్నారు. ఇట్లు అనేకవేదములు ఉండినవని తెలియగా "ఋగ్యజుస్సామాథర్వాణి చ్ఛందాంసి" అని నాలుగు వేదములు మాత్రమే యెచ్చటను ప్రశంసింపబడియున్నవి. వానిలో 'త్రయీ' అని ఋగ్యజుస్సామములను మాత్రము ప్రాముఖ్యముగా నెత్తి వాడియున్నారు. మన్వాదులు ఈ మూడు వేదములను నెక్కువగ ప్రశంసించియున్నారు. అయినను గాయత్రికి నాలుగుపాదము లున్నవని వాడుకలో నున్నది. వానిలో నాలుగవపాదము మాత్రము సాధారణముగా నుచ్చరించుట అలవాటులో తప్పిపోయినది. బ్రహ్మయజ్ఞమును ప్రశంసించు కాలమునందు యజుర్వేదారణ్యకములో నాలుగు వేదములను గూడ ప్రతిదినము పఠింపవలయునని చెప్పియున్నది. అథర్వణ వేదములో అన్నికర్మలకు మూలాధారముగాను, చాల సారాంశముగాను నుండు నొకమంత్రమును మాత్రము బ్రహ్మయజ్ఞమునందు పఠియించుచున్నాము. ఈ మంత్ర పఠనము, గాయత్రికి నాలుగవపాదము ఉన్నదనే వాడుకయు, నాలుగు వేదములు ఉన్నవని శాస్త్రములలో వినిపించుటయు, వీనివలననే అథర్వణవేదము ఒక వేదమని నమ్మియున్నాము. అంతకు మించి ఆవేద మెట్టిదో, దానిలోని మంత్రములు ఏ కర్మలయం దుపయోగపడునో వాని ఫలాఫలము లెవ్వియో దానికి వేదమనుపేరు తగునో తగదో అను, ఈ విషయములనుగురించి మన మేమియు, విచారణ చేయకనే, ఇటీవల పాశ్చాత్యపండితులు వ్యాకరణశాస్త్రమును గురువుగా నమ్మి కేవల సంస్కృతజ్ఞానముమాత్రము గల పండితుల సాహాయ్యమునుమాత్రము గైకొని అథర్వణవేద మంత్రములకు అర్థమును వ్రాయబూని, కొన్నిచోట్ల సరియైన అర్థములు మరికొన్నిచోట్ల యపార్థములు వ్రాసి, వారికే అర్థముకాని మరి కొన్ని తావుల, ఆ మంత్రములు మిస్టేక్ (Mistake) అనగా ఏమిటో అవి అని వదలివేసినారు. ఈ ప్రకారముగా అర్థములు చేసి, వానితో తృప్తిబొందక, ఈ అథర్వణవేదమంత్రములు క్షుద్ర మంత్రము లనియు; నీచమైన వృత్తిగల మంత్రవేత్తలు ఉపయోగింపవలసినమంత్రము లనియు చెప్పియున్నారు. శూన్యము, ద్రోహధర్మము ఇటువంటివానికి ఇంగ్లీషులో బ్లాక్ ఆర్ట్స్ (Black Arts) అనిపేరు. ఈ మంత్రములు బహుశః ఉపయోగపడునటులు వీబరు (Weber) మ్యాక్ డానల్ (Macdonall) ప్రభృతులు వ్రాసియున్నారు. ఈ వేదము నవీనమైనదనియు, కడపటిదనియు, ఎవరో కొంద రవలంబించి పూర్తిగా పాటింపలేక పోయిరనియు, పూర్ణముగ వేదమువలె గ్రాహ్యము గాదనియు వచించియున్నారు. వారి వాక్యములు వేదవాక్యములవలె కేవల పాశ్చాత్యవిద్యావలంబులైన నవనాగరికులైన మన చరిత్రవేత్తలుగూడ పూర్ణముగ నమ్మి, బాలుర పఠనీయగ్రంథములైన హిందూదేశచరిత్రములయందును తదితరస్థలములందును ప్రకటించుచున్నారు. వీరిలో కొందఱు పాశ్చాత్యులు మనవారుగూడ వేదార్థములు వ్రాయునప్పుడు విద్యారణ్యులయిన శాయణాచార్యుల వారు వేదసంస్కృతమును కొన్నిచోట్ల అర్థము చేయజాలకపోయిరని యనుకొని తలచి వారిభాష్యమునకు ప్రతిభాష్యము వ్రాయబూనిరి. వ్రాయనిండు; వీరే నవీనవిద్యారణ్యులని యనుకొనెదము.

మఱియు అథర్వణవేదము బ్రహ్మవేదమని చెప్పబడియున్నది. ఏదో మూడు వేదములను హోత, అధ్వర్యు, ఉద్గాత వీరుముగ్గురు ఆక్రమించుకొనినదిచూచి, ఈ వేదమును బ్రహ్మకు వేదము లేకపోయనే యని చింతించి అథర్వణవేదమునకు బ్రహ్మవేదమని పేరిడిరట. ఇట్లు గూడ పండితులు వ్రాసియున్నారు. శాయణాచార్యులు అథర్వణవేదభాష్యములో, ఈవేదమునకు అథర్వాంగి

రస్సనే పేరెట్లు గలిగినదని ప్రశంసించి ఇది ఒకేవేదమనియు, ఇరువది కాండలచే సంపన్నమైనదనియు వ్రాసి, "అతఏవ సర్వసారత్వాత్ అయం వేదః శ్రేష్ఠః" అని చెప్పచు "శ్రేష్ఠో హి వేద స్తపధి జాతో బ్రహ్మణానాం హృదయే సంబభూవ" "ఏత ద్వై భూయిష్ఠం బ్రహ్మ యద్ భృగ్వంగిరసః యేంగిరసః, సరసిః, విధర్వాణస్తద్ భేషజం యద్ భేషజం త దమృతం య దమృతం తద్బ్రహ్మ" అని గోపథబ్రాహ్మణమునుండి యుదహరించి "ఏవం సారభూత బ్రహ్మాత్మకత్వాత్ బ్రహ్మకర్తవ్య పతిపాదనాచ్చ అయం బ్రహ్మ వేద ఇత్యప్యాఖ్యాయతే" అనివ్రాసిరి. కనుక నాలుగు వేదములలో అథర్వణవేదము బ్రహ్మాత్మకమైనదియు, బ్రహ్మకర్తవ్యప్రతిపాదనమైనదియు గనుక బ్రహ్మవేదమని పేరు గలిగినదని చెప్పిరి. గోపథబ్రాహ్మణములో "చత్వారోవ ఇమే వేదా ఋగ్వేదో. యజుర్వేదః సామవేదో బ్రహ్మవేదః" అనియే వ్రాసిరి. ఈ బ్రహ్మవేదము సర్వభైషజ్యమనియు, అమృతతుల్యమనియు సిద్ధమంత్రమనియుఁ గూడ తెలియుచున్నది. "న తిథిర్న చ నక్షత్రం న గ్రహో న చ చంద్రమాః । అథర్వమంత్రసంప్రాప్త్యా సర్వసిద్ధిర్భవిష్యతి" అని ఉదాహరించినారు. మఱియు స్కాందములో కమలాలయఖండమునుండి ఈఅథర్వణమంత్రముల జపమాత్రమున నభిమతఫలములు సాధితమగుచున్నవనియు చూపియున్నారు

అథర్వణవేదము ఇందువలన శ్రేష్ఠమైనవేదమనియు అథర్వణమంత్రములు క్షుద్రమంత్రములు గాక సర్వసిద్ధమంత్రములనియు తెలిసినది. ఇంతేగాక "తదేవం ఆముష్మికఫలేషు దర్శపూర్ణమాసాదిషు అయనాంతేషు త్రయీవిహితకర్మసు అపేక్షితం బ్రహ్మత్వం అనన్యలభ్యత్వాత్ అథర్వవేదైక సమధిగమ్యం ఇతిస్థితం తద్వదేవ ఐహికఫలాని శాంతిక పౌష్టికాని కర్మాణి రాజకర్మాణి అపరిమితఫలాని తులాపురుషాదిమహాదానాని చ అథర్వవేదఏవ ప్రతిపాదితాని, పౌరోహిత్యం చ అథర్వవేదేనైవకార్యం" అనిసాయణాచార్యులు విస్తరముగా వ్రాసియున్నారు. శాస్త్రోక్తప్రమాణముగూడ నిందులకు వెల్లడించియున్నారు. ఇందువలన మిగతమూడు వేదములు ఆముష్మికఫలములను ఎదురుచూచుచున్నవనియు అట్టి ఆముష్మికఫలమును గోరుచు క్రతువులను జేయువారికి సర్వైహికఫలముల నిచ్చుటకు అథర్వణవేదము ముఖ్యసాధనమని గ్రంథముద్వారా ఏర్పడినది.

కేవలము ధర్మమార్గమును అవలంబించినవారే అథర్వణవేదకర్మలను చేయఁదగినవారని అథర్వణవేదప్రయోగగ్రంథమైన కౌశికసూత్రములవలనను కేశవపద్ధతిలో చెప్పియుండు విషయములవలనను తెలియుచున్నది. కౌశికసూత్రప్రారంభములో ఆర్యధర్మమునవలంబించు మనము దేవపితృకార్యములను ఎట్లాచరింపవలయు నని ప్రథమములో చెప్పి, దర్శపూర్ణమాసక్రతువులు అథర్వణవేదమంత్రములతో చేయు క్రమమును సవిస్తారముగా సూత్రములలో వ్రాసి అట్లు యజ్ఞసంభవమైన యగ్నిని ముందుంచుకొని సకల కర్మలను చేయుటకు ప్రయోగసూత్రములను చెప్పియున్నారు. కేశవులు ఇట్లు ప్రారంభింతురు. "సంహితాధ్యయనానంతరం విధే రధికారః సంహితావిధం వక్ష్యామః శాంతికపౌష్టికాభిచారికాద్భుతాదీనికర్మాణి సంహితావిధౌ ఉక్తాని" అని ప్రారంభించుచు త్రివిధాని కర్మాణి విధికర్మాణి అవిధికర్మాణి ఉచ్ఛ్రికర్మాణి త్రిః ప్రమాణకో విధిః ప్రత్యక్షం అనుమానం శబ్దం చేతి" అని ఈప్రకారముగా వేదకర్మలకు ధర్మమార్గముననుసరించువిధమున విధులను సూచించియున్నారు. మరియొకచోట భైషజ్యకాండమునందు అన్నసంబంధముగాని కేవలకర్మసంబంధమైన వ్యాధులకు ఈ వేదమంత్రములు విధింపబడినవని చెప్పియున్నారు. "తత్ర ద్వివిధా వ్యాధయః ఆహారనిమిత్తా అన్యజననపాపనిమిత్తాశ్చ, తత్ర ఆహారనిమిత్తేషు చరకబాహటసుశ్రుతేషు వ్యాధ్యుపశమనంభవతి అశుభనిమిత్తేషు అథర్వవేదవిహితేషు శాంతికేషు వ్యాధ్యుపశమనం భవతి" అని స్పష్టముగా వ్రాసియుండుటవలన ఈ మంత్రములు శూన్యములు పెట్టి విరోధులను చంపుటకును, క్షుద్రకర్మలతో అధర్మమైన యాభిచారికప్రయోగములు చేయుటకును, ఉపయోగింపబడ లేదనియు, అట్లు ఉపయోగించుట ఈ వేదముయొక్క ఉద్దేశ్యము గాదనియు స్పష్టముగా దెలియుచున్నది. ఇట్లే కొన్ని కర్మవ్యాధులకు ఈ మంత్రములను ఉపయోగించగా దుష్టఫలములను గూడ చూచినాడను. మఱియు జాతకర్మ ఆయుష్యకర్మ, నిష్క్రమణము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, వివాహము, గర్భాధానము, పుంసవనము, సీమంతము, ఇట్టి గృహ్యసంస్కారములన్నిటికి నీ వేదమునందు అన్యవేదాపేక్ష లేకయే మంత్రములు ప్రయోగములు

గూడఁ గలవు. ఇక శాంతికర్మ పౌష్టికకర్మ రాజకర్మ వీనిలో ఈవేదమును ప్రయోగించువిధము లన్నియు చాల విస్తరముగ గాని చెప్ప నలవిగాదు. ఇప్పుడు మనము మంత్రశాస్త్రము తంత్రశాస్త్రము అని ఉపయోగించు ప్రయోగములు మంత్రములు ఇవి యన్నియుఁ బరిశీలింపఁగా, అధర్వణవేదకర్మలు కాలక్రమమున మనరాజులయొక్క పోషణ తప్పిపోయినందువలననో, అధర్వణవేదము తెలిసినపౌరోహితులు లేకపోయినందువలననో అధర్వణ ప్రయోగములు మృగ్యమై మంత్రములని తంత్రములని శూన్యములని జాలములని ఈ ప్రకారము బయలుదేఱి వానిని అభ్యసించువారియందు కనఁబడుచుండిన కొన్నికొన్ని శోచనీయములైన కృత్యములవలన ఇదియే అధర్వణవేదకర్మలు కాబోలు ననుతలంపు పుట్టి అధర్వణవేదము వేదతుల్యము గాదనియు, వేదమే గాదనియు, బ్లాక్ ఆర్ట్స అనఁగా క్షుద్రోపాసనలయందుపయోగము లగు మంత్రములు ప్రయోగములుగల యార్యులవలన గ్రహణానర్హమైన యొకగ్రంథమనియు వాడుకలోనికి పాశ్చాత్యపండితులును వారిమాటలయందే అభిమానము గల మన ఆర్యవేత్తలును అభిప్రాయముపడుట మనభరతఖండమునకును ఆర్యధర్మమునకుఁగూడ చాల హేయమని తలఁచెదను. ఇకనైన ఈ దురభిపాయమును వదలి ఆర్యులు ఈ అధర్వణవేదమును పరిశీలించి దాని విశేషములను తెలిసికొందురు గాత! అధర్వణవేదమునందలి విశేషాంశములను అనుభవములను చూచి మున్ముందు వ్రాయుటకు మహర్షులు నా కనుగ్రహింతురుగాత!

దివ్యగానము

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు

శ్రీయుత గ్రహాయ హృతసేవకభక్తజనప్రకాండపా
పాయ సమగ్రకృత్తసురవైరిజనాయ మహోదయాలవా
లాయ దురాసదాయ కమలామహిళాహృదయారవిందసూ
ర్యాయ మహామహాయ గుణరత్నగృహాయ నమో నమోఽస్తు తే.

మ. నవనీలాభ్రసమానవర్ణతనవే నానాశుభాసాదినే
అవలీలాపరిభూతసర్వరిపవే ఐశ్వర్యసందాయినే
అవితోర్వ్యాదిసమస్తలోకతతయే ఆహేయపర్యంకినే
భవతే మంగళమూర్తయే భగవతే భవ్యం పరస్మైనమః.

గీ. సాక్షిమాత్రంబ వీవు; దృశ్యము త్వదన్య
భూతమేయని, తదనన్య భూత మదియు
నని విమర్శించి తద్బుద్ధి నంత విడిచి
పొలుచుదురు చిదానందరూపులయి సతము.

మ. భవదీయప్రియమాయ దుర్గుణములన్ బంధించి జీవిన్ హరిం
చి వసువ్రాతము బాధపెట్టెను; గుణక్లేశంబుల్ విడంగొట్టి శ్రో
తువు దుర్గామృతమందు నీకృపకు నంతుం గాన మైనన్ రమా
ధవ! యోగ్యుండ పటంద్రుడు నిన్న సతిగాఁ దన్మాయనం ద్రేలొకో!

చ. ఒకపురి భక్తకాంక్షివయి యుండి భుజింపక చూచుచున్న నెం
చక భుజియించె స్వైరగతి స్వాదువుగా నితఁ డజ్ఞుఁడై యటుం
చకములు బొంది దీనతఁ ద్వదాశ్రయ మందఁగ శ్రీధరుండ వం
చ కరుణవానిఁజేయు దనఘాత్మునిఁ, గాఁ జ్యుతనామరూపుఁగాన్.

శా. ఆమత్ర్యాన మనుత్తమంబును ననింద్వర్కానలం బచ్చటం
గాముల్ కోరున దుండవంచు సుఖభోగంబొందు దొక్కండవే
భూమిన్ జ్ఞాతరహస్యు నేసుకృతి నో పొందెంతు వచ్చోటికిన్
క్షేమం గ్రమ్మఱఁ బంపవే గురుఁడు నేర్పె న్నీకు నీచాతురిన్.

మ. మనుజామర్త్యసురేంద్రముఖ్యులకుఁ దన్మాత్రజ్ఞానుసారంబు పం
చనమై నిచ్చి క్రమాదికంబులను లేశంబుల్ మహానందకో
శనిధిం గొంటివి నీవ! వారడుగ నిస్సంగుండ నిర్ముక్తుఁ గ
ర్తనుగా నేనువినా మరొండు 'నహి' మద్ధామంబు నందువున్.

మ. విరజావాహిని కగ్నిసూర్యశశభృద్విద్యుత్ప్రదేశాళికిం
బరమై నిర్భయమైన తానకమునన్ వాసించి కాఁజేయు దే
వ్వరి సర్వస్వము నో తమోఽవిరళభావస్ఫూర్తి నాశ్చర్యస
ద్దరయన్ దుఃఖము నొందఁడాయతఁడు బోధానంతరం బేనియున్.

ఉ. లేనిగుణాలు నీకుఁ దగిలించి నుతింపఁగఁ బ్రేముడింతు; లో
కానను సాకుఁ బెంచిన దొకండును లేదని యెన్నుకొందు వీ
వే నిను; నీవచఃప్రతతి యెల్లయు మిథ్య తలంప లోఁతుగా
నీనిరహంక్రియుండవను నిర్ధయశం బెటు గొంటి ప్రభూ.

మ. ఎలమిన్ నీప్రియమాయ దానసతియై యీకున్ భిదాబుద్ధినిం
గలుగంజేసి భవన్నిశాంతవిముఖుల్గా ద్వత్సజాతీయజీ
వులఁ గల్పించుచు సంశయంపఱచెడుం బోల్పార నీయునికి శ్రే
ముల కామావిళయంబు మాపు మది సమ్మోహంబు మాకిచ్చెదున్.

మ. తనుభృద్బృందములన్ గుణత్రయముచేతం గట్టి తర్వాత వే
దనముం బొందుచుఁ 'బాహిమా'మనుచుముక్తత్వంబుఁ గాంక్షించుచున్
బ్రణిపాతింపఁగ వారలం జలిపి జీవన్ముక్తులం ద్రోయు దం
తను దుర్గామృతమందుఁ గాని 'దహి'దానన్ శోక మావంతయున్

మ. స్ర. నలువారన్ సర్వకల్యాణమును భవదధీనంబుగాఁ జేసి తద్దు
ర్లలితాసారంబు కోశవ్రజము నొసఁగి వేర్పాటుఁ బొందించి తా జీ
వుల మోహం బెట్టి మాయాపురుషుఁడయితి వన్ బుద్ధి నవ్వారె తామై.
గలియన్ శ్రుత్యాప్తసద్వ్యాక్తతి ననళనులై గాంత్రుఖేదం బిదేలా

గీ. కేలు లేదు గ్రహింతువు; కాలు లేదు
పఱతు; కన్ను లేదు కనుదు; మరియు వీను
లేదు వినుదు; నిన్ జూడఁగల్గినది జ్ఞాన
దృష్టి బ్రహ్మాదులును నిన్నుఁ దెలియలేరు.

మ. స్వపదం బిత్తును భక్తకోటి కనుచున్ వాక్రుచ్చుచుం ద్వత్సమీ
పపదాపన్నులకుం దగన్ విపదభావంబుం బ్రసాదింతు వి
శ్వపతీ! వేగ నివృత్తుఁడౌను నితరస్వర్వాసులం జేరి త్వ
త్కృపణాపన్నుఁడు పంగుఁడౌటఁ బునరావృత్తుండు గాఁ డెన్నఁడున్

మ. భవదాయత్తునిఁ జేసికోఁగ నొక పుంవర్యం బ్రకృత్యాఢ్య దు
ర్భవరోగంబు నొనర్చి దుస్సహము సర్వస్వాపహారక్రియా
వ్యవసాయంబును బూని నాకెపుడు సేవం జేయుమా! లేనిచో
ధ్రువమే నీకిఁక మృత్యువంచని తదార్తుం గొందు నిర్గోల్వఁగన్

మ. కొలువం గావలె సంతతంబు ఫలముం గోరంగ రా దెప్డుఁ బ్రా
క్ఫలలేశంబను భోగ్య మన్యఫలసంఘంబున్ సమర్పింపఁగా
వలయున్; సర్వము దేవ! బాగమృతభావంబే భవత్సేవకున్
ఫల మీక్షింపమ యిట్టిసేవను నమోవాకంబు నీమాయకున్.

మ. అనువేలమ్ము ననుగ్రహింతునని యత్యంతంబు వంచించి త్వ
జ్జన బృందంబు హరించి నెట్టిన నవస్సర్వస్వసంపత్తులన్
అనలాహస్కరచంద్రమోఽద్యుతితమూహాతీతమా యెట్టి ని
ష్పునరావృత్తి పదంబులోనొ పడఁద్రోపుం ద్రోయఁగాఁ బాడియే?

సీ. మొదలింట నస్ఫుట మూర్తివై భావత్క వివిధగుణశ్రేణి విస్తరించి
వానిలోఁ దగిలించి భ్రాంతిమద్ద్విజతతిఁ బిదపఁ దద్గుణములు ద్రిదులఁ జేసి
తదుపరి పక్షపాలంబు సంధానించి యగతులు కావుట హ్లాదమొంది
తద్ద్విజశ్రేణి నంతర్గతంబుగఁ జేయువాఁడవుగాదె? యోపద్మనాభ!

గీ. ద్విజవితతి భవన్ముక్తివిధిత్స నంబు
దృష్టపూర్వంబు గాద యీపృథివియందు
నెందు శ్రుతపూర్వముం గాద యేమనంగ
వచ్చు నిన్నోరమామనోబ్జాతతరణి!

శా. పౌరాణుండవు నీవు మాయయనఁగాఁ ద్వద్భార్య నిన్నెప్పుడా
సారంగాక్షి స్పృశింప దీవలిన నిస్సంగుండవేలా! మహా
ధీరుల్ నమ్ముదు రావధూమణి ప్రసూతిం గాంచె నాయా జగ
ద్వారంబున్ భవదీయసన్నిధిమాత్రం బుండి యన్పల్కుల్.

శా. స్వైరంబై భువి సంచరించు మనమున్ సాధించి రోధించి వి
స్తారంబైన ఫలప్రదానమున నాశంబెట్టి జ్ఞానాహ్వయాం
కూరశ్రేణికిఁ గాపువెట్టి ఫలభాక్కుంజేయ కద్దానిమా
యారీతిం జడమంచుఁ ద్రోసి గ్రహియింతాలాభ మొక్కండవే.

శా. పౌరాణుండవు నీవు స్వైరవతి త్వద్భార్యాజనంబైన మా
యారామామణి త్వద్భవంబులు జడవ్యక్తుల్ 'నసౌఖ్యంహి' సం
సారం బందు జగత్ప్రభుండ వయినన్ స్వామీ! యిదంబంబు సం
సారంబందున రోసి యాశ్రితులఁ ద్వత్సాదృశ్యులం జేతు నాన్.

మ. కరుణాంభోనిధిమధ్యసంభవమహాకల్లోలమాలాపరం
పరలై పాతుకభక్తలోకజనతాపద్గ్రంథిసంభేదక
ర్తరికాబృందములైన తావకదృగంతంబుల్ ప్రసాదించి యీ
శ్వర! రక్షింపుము సైఁచి మామకదురజ్ఞానక్రియారంభమున్.

చ. సుదృగవతంస వశ్యమనసుండవు కావుట నొడ్లకుం దురా
సదుఁడవ కా తలంచి బుధసంతతి త్వత్ప్రియభక్తిసేవ సే
యుదురు; తదీయసంశ్రయణ మొప్పెనయేని దృఢంబుగా నొసం
గుదువు శుభంబు లున్నె యడిగూడనిచో ఫలలేశమేనియున్?

మధ్యాక్కఱ.

భావత్కగుణజాలబద్ధహృదులట భక్తులు ముక్త
లే? వేదనావిష్టులట సుఖాంభోధినేలా! మునిఁగిరో?
దేవేశ! ధ్యానించి నిన్నుఁ ద్వత్ప్రకృతినిఁ బొందుదురట
యేవిధి మాయదూరరో? యిదెల్ల నీయింద్రజాలంబు.

గీ. ఉన్న వెత పోద; లేని సౌఖ్యోదయంబు
రాద; తావక సాక్షాత్కరణముచేతఁ
గాన నిజరూపభవనమొక్కండె ఫలము
తెలియ కీతత్త్వమేదియో ఫలముఁ గోరి
కొలుచునట్టి యబోధులకును జివరకు
ఫల మనసుపనభ్రాంతి విలయముగద!

గీ. అఖిల భూతప్రకృతి వీవె యగుటఁ బ్రేమ
నిధివి; నీప్రేమ పాత్రుండు, నీదుసేవ
కుఁడు, సదంభ మన్యప్రేమ; క్షోణినిరుప
ధికకృపాంభోధివని నీకుఁ బ్రకటకీర్తి.

మ. యతివర్యస్మృతిబృందరజ్జుపరిణద్ధాత్మస్వరూపుండవై
యితరుల్ ముక్తినిఁ గాంక్ష సేయఁగ సతం జేలాగు నీఁబూనితో?
క్షితిఁ ద్వద్భక్తిమహాబ్ధిమగ్నవిబుధశ్రేణుల్ తరింపంగ నే
గతిఁ గల్పింపఁగఁ బూనితోయి! తెలియంగాలేము నీతత్త్వమున్.

చ. ఎఱిఁగియునుం ద్రివిక్రముఁడ వీ వనుచున్ హృదిసేల యంత్రో స
త్పురుషులు నిన్నుఁ గేమి గతిపొంది యవిద్యను దమ్ముదారలే
మఱవఁగ; నాక్రమించి హృదిమాత్రమె యుండది త్వద్వశంబుగాఁ
బఱపి త్వదీయరూపము నవారిగ మాపెదు నామరూపముల్.

ఉ. ఉన్నదియేని లోకముల కుండదు బాధము గొంచెమేని; లే
కున్నను లేదు బొత్తిగను; నున్నది యేమొయటన్నప్రత్యయం
బున్నది; కానఁ ద్వత్ప్రకృతి నొప్పుగఁ జెప్పఁగలే కుదాసులై
సన్నుతిసేయుచుంద్రు బుధసంతతి నిత్యము మోదపూరమున్.

సీ. మచ్చరంబుననైన స్మరియింపఁగా నిన్నుఁ బడయఁజేయుదువు నిర్వాణఫలము
నుచ్చరింపంగ నన్యోద్దేశమున నేని నీపేరు భవభూతి రూపు మాపుఁ
బత్త్రంబుగాని పుష్పంబుగాని ఫలంబుగానీ జలంబులుగాని మఱియు
నేలేశ మిచ్చినఁ దృప్తిని గ్రహియింతువీయకున్నను వహియింప వలుక

గీ. తావకావ్యాజకరుణా సుధాసముద్ర
మునకుఁ జెలియలికట్ట దాఁబొలుచునొక్క
క్షీరసాగరకన్యకాచిత్తపంక
జాతకోరకబాలఖద్యోతమూర్తి!

నాగార్జునాచార్యుఁడు

దువ్వూరి జగన్నాథశర్మ గారు

క. కుశలప్రణిధానదశా, విశుద్ధతేజులు; వివేకవిలసితు; లగుపు
ణ్యాశరీరులస్మరణమె దు, ర్దశలం దొలఁగించు నించుధర్మసమృద్ధిన్ —అవదానకల్పలత.

చరిత్రాత్మకమైనయాసక్తి మెండుకొనియున్నవారి చిత్తవీథులందు మహాపురుషులు సంచారమొనర్చుచుందురు. అందువలన మహాపురుషు లనఁబడువారికి మృతిఁజెంది రనునవస్థను లౌకికప్రసక్తిచేతమాత్రమే చెప్పఁదగును కాని వారు నిజముగాగతించినవారు కారు. మఱియు మహాపురుషులు సుహృదులహృదయాకాశమునం దట్లు లీలాసంచారము గలిగి స్మర్తలను తాదాత్మ్యమార్గంబున మహాపురుషులను గావింపఁగలరు? కావున మహాపురుషసంస్మరణము నెట్టివారైనను గావింపఁగల్గినవారైనచోఁ దామును సమున్నతచిత్తులు కావచ్చును. ఆర్యులు బుద్ధి నంతర్ముఖము గావించి భరతఖండముమీఁదఁ బఱచినగతకాలమువంక తమహృదయాకాశము నభిముఖము గావించిరేని అందు మహాపురుషులలో ద్యోతకపడువాఁడు నాగార్జునాచార్యుఁ డొక్కరుఁడు!

స్థలము:—

చారిత్రకులుచెప్పు సాంప్రదాయము ననుసరించి యాతని నివాసస్థలమును జేర్కొనవలయు నన్నచో సర్ ప్రఫుల్లచంద్ర రాయ్ గారు సెలవిచ్చినదానిని బట్టి ఘూర్జరదేశమందలి సోమనాథపురిదగ్గఱ డయిహాక్కగ్రామ మగుచున్నది. ఏడవశతాబ్దమధ్యమున హిందూదేశమును జూడవచ్చిన చీనాయాత్రికుఁడగు హూనుత్సాంగ వివరించిన దానిని బట్టి కోసలదేశమున కాగ్నేయమూలగా నలువదిమైళ్లదూరమందున్న "పోలోమోలోకివి" యనుపర్వతము నాగార్జునుని యాశ్రమమున్న స్థలమని తెలియవచ్చుచున్నది. త్రివిష్టపదేశమందున్న బౌద్ధగ్రంథములు నాగార్జునుఁడు నిర్యాణమందినస్థలము శ్రీశైలమని వివరించుచున్నవి. కాశ్మీరరాష్ట్రమై విరాజిల్లుచున్న రాజతరంగిణి నాగార్జునాచార్యుఁడు కాశ్మీరరాష్ట్రారణ్యమున నాలుదినములు సంచరించెనని చెప్పుచున్నది. హిందూదేశచరిత్రమును వ్రాసిన స్మిత్తుమహాశయుఁడు అమరావతి బౌద్ధస్తూపముతో నాగార్జునునికి సంబంధము దెలుపుచున్నాఁడు. నాగార్జునవిరచితమైన సిద్ధవినోదన మను గ్రంథము ఆతని నివాసప్రదేశము నీక్రిందిరీతిగా నెఱిఁగించుచున్నది.

సిద్ధనాగార్జునో నామ పురాఽసీత్ తాపసో మహాన్
శాంతో దాంతో జితాత్మా చ నియతః ప్రయతశ్శుచిః;
ఉవాస స చిరం సోఽపి రేవాతీరే మనోరమే
శాంతినికేతనే తత్ర ఆశ్రమే చిత్తహారిణి" అని

ఈతఁడు రేవాతీరమందు శాంతినికేతనమను ఒక మనోహరమైన యాశ్రమమునఁ జిరకాలము వసించెనని ఈయర్థము తెలుపుచున్నది. రేవానది నర్మదయని మనలోఁ బ్రసిద్ధి కెక్కియున్నది. కాఁబట్టి నర్మద చెంగటనుండినవాఁడని నాగార్జునుఁడు తెలిసికొనఁబడుచున్నాఁడు. ఇన్ని వ్రాఁతలను బట్టి నాగార్జునుని వాసస్థలము నిర్దేశించుటకు ఒకదాని కొకటి పోలిక లేక విస్సంప్రతి గలుగుచున్నది. ఐనను నాగార్జునుఁ డొకసిద్ధుఁడు. విశేషించి మతస్థాపనాచార్యుఁడై యుండి బౌద్ధులలో బోధిసత్త్వుఁడుగా నెన్నఁబడుచున్న వాఁడు. అందువలన దేశద్రిమ్మరియై యుండి—ఘూర్జరుఁడై యుండినట్లు కొందఱకును, కోసలేయుఁడై యుండినట్లు కొందఱకును, కాశ్మీరవాసియని కొందఱకును, శ్రీశైలేయుఁడైనట్టిగాని అమరావతీయుఁడైనట్టి కాని ఆంధ్రుఁడని కొందఱకును, ఇట్లు పల్వురకుఁ బలురీతులఁ దోఁచుచున్నాఁడు. ఇందేదియును గాదనువిమర్శకు మనము చోటీయనక్కఱ లేదు. ఏల నందురా? మంత్రౌషధసిద్ధిచే సిద్ధుఁడని తెలిసికొనఁబడుచున్నవాఁడు మహత్తరమయినపాదవిన్యాసమున నిత్యసంచారము నొందఁగలవాఁడై ఎల్లదేశములవారికిఁ దమలోని వానివలెనే విశ్రుతపూర్వుఁడుగాఁ గలఁడుకదా! కావున నట్లు నిలుకడ లేక నిత్యసంచారము సలుపఁగల సిద్ధునికి నివాసస్థలమును నిర్ణయించువాదమునకై జొరఁబడుట ఏబుద్ధిమంతుఁడును తనకర్తవ్యమని రాఁజాలఁడు. గనుక, నాగార్జుని నివాసస్థలమునుగూర్చి పైరీతిగా నెంత యేమి వ్రాసినను అది నమ్మవలసినదియే యగుచున్నది.

కులము:—

న్యాయముచేత బౌద్ధమతస్థులకుఁ గులగోత్ర సంబంధమైన యభివాదన చిహ్నముతోఁ బనిలేదు. కాని అది యిటీవలి సంప్రదాయము. మిక్కిలి సనాతనుఁడైన యమరసింహుఁడు తాను బౌద్ధసంస్థలోనివాఁడయ్యు బౌద్ధమతస్థాపకుఁడైన శ్రీబుద్ధుని వివరించు సందర్భమున నిట్లని కులగోత్ర సందర్భము లిచ్చియున్నాఁడు.

గౌతమ శ్చార్కబంధు శ్చ మాయాదేవీసుత శ్చ సః
సశాక్య సింహసర్వార్థసిద్ధ శ్శౌద్ధోదని శ్చ సః—అని

బుద్ధుఁడు గౌతమగోత్రజాతుఁడనియు, సూర్యవంశక్షత్రియుఁడనియు మాయాదేవియొక్క గర్భసంజాతుఁడనియు శుద్ధోదన మహారాజుపుత్రుఁడనియు సర్వార్థసిద్ధుఁ డని యాతనికి నామకరణము చేయఁబడెననియు సూర్యవంశమున శకులనఁబడువారి శాఖ

యందుఁ గల్గినయుత్తమపూరుషుఁడనియు నిర్వచింపఁబడియున్నాఁడు. ఈశాక్యసింహశబ్దార్థము పరిశీలింపఁగలవారిచే ధర్మశాస్త్రపరిభాష లోఁగల లిచ్ఛవిక్షత్రియులలోని ఒకశాఖవారగు శకవంశజులకుఁ జెప్పఁబడుచున్నది. లిచ్ఛవిక్షత్రియులు యజ్ఞయాగాదికర్మలను వదలి కర్మఠులగుసూర్యవంశజులనుండివేఱుపడిన,యొకశాఖవారై యున్నారు. కాఁబట్టి బుద్ధునిజన్మస్థానము లిచ్ఛవికుటుంబముగాఁ దెలియుచున్నాము. దత్తుమహాశయుఁడు నాగార్జునుని బుద్ధునిమేనమామగా నెఱుంగుచున్నాఁడు. ఇది నిజమగునేని నాగార్జునుఁడు జన్మతః సూర్యవంశములోని లిచ్ఛవిశాఖీయుఁడైన క్షత్రియుఁడని పేర్కొనఁదగియున్నది. నాగార్జునుని ప్రసంగము వచ్చినప్పుడు రాజతరంగిణి ఆతఁడొక భూమీశ్వరుఁడని చెప్పియుండినది. బుద్ధుఁడు జన్మించినకుటుంబము భూపాలకకుటుంబము. నాగార్జునుఁడాతని మేనమామయై యుండినచో రాజతరంగిణి చెప్పినట్లుగా నాగార్జునుఁడు కూడ భూమీశ్వరుఁడేయని విశ్వసింపవలసియున్నది. ఈయుదంతము నాగార్జునునికి బుద్ధునికి సమకాలమువానినిగాఁ గూడ తెలుపఁగలుగుచున్నది. ఈయంశ మిట్లుండనిండు.

శీలము:—

శివస్య ప్రియశిష్యస్స త్రికాలజ్ఞో మహామతిః
వశగా న్యధితిష్ఠంతి షట్ కర్మాణి చ ధీమతేః—అని

నాగార్జునునిగూర్చి సిద్ధవినోదనమనుగ్రంథము చెప్పుచున్నది. దీనినిబట్టి ఆమహామతి మూఁడుకాలముల నెఱిఁగినవాఁడు; మారణోచ్చాటనాదిషట్కర్మలను వశపఱచుకొని యున్నవాఁడు; మహేశ్వరునిప్రియశిష్యుఁడు అని తెలియుచున్నది. తుండి యాతనికి శిష్యుఁడని వినవచ్చుచున్నది. ఇట్టి యీనాగార్జునుఁడు గొప్పప్రవక్త యని బౌద్ధగ్రంథములు పేర్కొనుచున్నవి. శైవుఁడని వినఁబడుచున్న నాగార్జునుఁడు బౌద్ధపీఠము నధిష్ఠించినయాచార్యుఁడని సిద్ధుఁడని చెప్పఁబడుట సంశయమును గలిగించుచున్నది. హీనాయనులని మహాయనులని బౌద్ధులు రెండుతెగలుగ నున్నారు. అందు మహాయనపద్ధతికి నాగార్జునుఁడు స్థాపకుఁడు. ప్రాజ్ఞపరిమితములను మహాయన సూత్రములకుఁ గర్త నాగార్జునుఁడు. మహాయనమనఁగా నౌక ప్రాకృతికమహోదధినుండి తరించుటకు భక్తులకు ఆశ్రయమైనదియని మహాయనపద్ధతిని నాగార్జునుఁడు నెలకొల్పెనఁట! విగ్రహారాధనమున కవకాశమిచ్చుచు బుద్ధుని విగ్రహముగాఁ బూజించుపద్ధతి గల హీనాయనపద్ధతికంటె నుత్తమమైనదిగా మహాయనపద్ధతిని బౌద్ధులు భావించుచు దాని నవలంబించిరఁట! బ్రహ్మ, విష్ణు, శివ, సరస్వతి, గణేశులనఁబడు దైవతములతో ఆ విగ్రహముల శిరస్సునందు బుద్ధుని నెలకొలపి వారికి ఉపాసకులని పేరు పెట్టి · బోధిసత్త్వగణముగా హీనాయనులను వేఱుపఱచి తాను పతంజలియోగశాస్త్రఫక్కికలో తన మతమును వ్యాపింపఁజేసెనఁట! ఆర్యదేవుఁడు, అశ్వఘోషుఁడు, మున్నగువారు మహాయనపద్ధతిలోని వారే! సిద్ధనాగార్జునుఁడు శైవుఁడని సిద్ధవినోదనము తెలుపుచున్న యంశము ప్రాయశః ఆతఁడు మొదట ఉపాసకుఁడై హీనాయనపద్ధతిలోనుండి శివార్చన గావించియుండి, ఇటీవల పతంజలియోగశాస్త్రము ననుసరించి యోగసిద్ధిఁబడసి ఆ పద్ధతిని బౌద్ధులలో మహాయనమను పేరిట వ్యాపింపఁ జేసియుండెనేమోయని యూహించుట కవకాశమిచ్చుచున్నది. పుట్టుకచేత క్షత్రియుఁడైయుండి అవలంబనముచే తన కుటుంబములోని వారిచే వెలయింపఁబడిన బౌద్ధమతస్థుఁడైయుండి, పాతంజలయోగశాస్త్రాదికమును సమధికాభ్యాసము గలుగుటచే నందలి యుత్తమత్వమును దా నవలంబించిన మతములోనికిఁ బ్రవేశపెట్టుటకుఁ బాటుపడిన భూపాలుఁడయి అన్నిటిని విడిచి సిద్ధినొందిన సత్త్వమూర్తి యని యింతవఱకు నాగార్జునుని దెలియుచున్నాము. ఇఁక మీఁదనీతఁ డెప్పటివాఁడను నంశమును జర్చించెదము.

కాలము:—

టిబేటు దేశచరిత్ర కర్తయగు తారానాథుఁడు క్రీ. శ. 180-220 లకు నడుమ నాగార్జునుఁడున్నవాఁడని కాలనిర్ణయముచేయ యత్నించినాఁడు. క్రీ. పూర్వము 150 సంవత్సరములనాఁడు హిందూదేశముమీఁదికి గంగానదివఱకు దండెత్తివచ్చిన గ్రీకు మినాండరుతో మతవిషయికమైన చర్చయందు మన నాగార్జునుఁడు పాల్గొనెనని ఒక పాళీగ్రంథము చెప్పుచున్నట్లు దత్తు తెలిసికొనియున్నాఁడు. ఈయంశము వైతారానాథుఁడుచెప్పిన దానిని కాదనఁ జేయుచున్నది. స్మిత్తు మహాశయుఁడు హువిష్కునికి—కనిష్కునికి సమకాలీనుఁడై క్రీ. తరువాత 162 ప్రాంతములందు నాగార్జునుఁడుండినట్లు వివరించుచున్నాఁడు. క్రీ. తరువాత రెండవశతాబ్దాంతమునను మూఁడవశతాబ్ద ప్రారంభమునను శ్రీయజ్ఞశాతకర్ణియుండినట్లు వ్రాయుచు ఆంధ్రుల చరిత్రము నాగార్జును నాతని సమకాలీయుఁడని చెప్పుచున్నది. బుద్ధనిర్వాణానంతరము నాలుగువందల సంవత్సరములనాఁటివాఁడు కనిష్కుఁడని—క్రీ. తరువాత 78-100 సంవత్సరప్రాంతములందున్నవాఁడని, ఆంగ్లవిద్యావిశారదులు భావించుచుఁ బదింబదిగ నాగార్జునుఁ డప్పటివాఁడని నిర్ణయించుచున్నారు. బుద్ధునికిఁ బిమ్మటఁ బార్శ్వకుఁడు తత్ పీఠాధిష్ఠాతయైనట్లును · తరువాత అశ్వఘోషుఁడు పీఠస్వామి యైనట్లును ఆతనివెనుక నాగార్జునుఁడు పీఠాధ్యక్షుఁడైనట్లును, ఈ కాలము బుద్ధ నిర్వాణానంతరము 500 సంవత్సరములుకాఁదగియుండుననియుఁ గావున క్రీ. తరువాత రెండవశతాబ్దమందు నాగార్జునుఁడుండినవాఁడనియు మఱికొందఱు చారిత్రకులు వాకొనుచున్నారు. ఇట్లు పెక్కండ్రు వ్రాసిన వ్రాఁతలవలన నాగార్జునుఁడు క్రీస్తుపూర్వము రెండవశతాబ్దముమొదలు క్రీస్తుతరువాత రెండవశతాబ్దము వఱకు మొత్తము నాలుగువందల సంవత్సరములనడుమ నెప్పుడో యుండినట్లు నమ్మవలసి యున్నది. బుద్ధుని మేనమామయే నాగార్జునుఁడై యుండవలెనను గాథను నమ్మితిమేని క్రీస్తుపూర్వము అయిదవశతాబ్దము మొదలు క్రీస్తుతరువాత రెండవశతాబ్దపర్యంతముగల కాలములో నాతని కాలమును స్థిరపఱచఁ దగియున్నది. ఎట్లయినను నాగార్జునుని కాలము నిర్వివాదమైనదిగా నింతదనుకఁ దేలియుండలేదు. మన మొక రీతిగా దీనిని నిర్ధారించుట కవకాశమున్నది. అభిమన్యుఁడు కాశ్మీరరాజ్య మేలినప్పుడు నాగార్జునుని ప్రబోధమువలన కాశ్మీరరాష్ట్రి

ప్రజలు నీలపురాణోక్తమైన ఆచారములను నిరాకరించి యాగమద్వేషులయి ప్రబలిరని కల్హణుఁడు వ్రాసియున్నాఁడు. ఈ యభిమన్యుఁడు కనిష్కుని పుత్రుఁడు. అశోకుఁడు రాజ్యమేలినతరువాత జికాకుఁడు, తరువాత కనిష్కుఁడు, అతనితోఁబాటు హువిష్కుఁడు, జుష్కుఁడు, తరువాత అభిమన్యుఁడు, అటుతరువాత గోనందనుఁడు రాజ్యాధీశులైనారు. కనిష్కుఁడు మొదలగువారు శాక్యవంశజులు. భారతయుద్ధమునకుఁ బిమ్మట 2268 సంవత్సరములనాఁడు గోనందుని పరిపాలన జరిగినది. ఈనందుని తండ్రి అభిమన్యునినాఁడు మన నాగార్జునుఁడున్నాఁడు. కావున మనము ప్రస్తుతము వాడుచున్న లోకధాతువు ప్రకార మీకాల మెప్పుడో వివరించఁదగియున్నది. గణించి చూడఁగా మృగశీర్షానక్షత్రప్రాంతమందు సప్తర్షు లుండినప్పుడు నాగార్జునుఁడగుపడుచున్నాఁడు. ఇయ్యది క్రీస్తు పూర్వము 250-150 సంవత్సరముల నాఁడని చెప్పఁదగియున్నది. కృత్తికయందు సప్తర్షు లుండినప్పుడు ఆంధ్రరాజ్యమారంభమైనదని మత్స్యపురాణము వివరించుచున్నది. ఆంధ్రరాజులలోని శాతకర్ణి మన నాగార్జునునికి మిక్కిలి చెలిమిగూర్చినరాజుగాఁ జేర్కొనఁబడుచున్నాఁడు. కావున బి. సి. 250-150 సంవత్సరప్రాంతములందు నాగార్జునుఁ డున్నాఁడని నమ్మఁదగియున్నది.

వృత్తము:—

ఈతని గూర్చి ఇఁకను గొంచెము చెప్పి యీ వ్యాసమును ముగించెదను. ఈ మననాగార్జునుఁడే యేలోహము నైనను బంగారము చేయఁగలవాఁడని, ఆవిద్యను భారత భూమియందు నెలకొల్పిన రాసాయనికశాస్త్రవేత్తయని తెలియఁదగియున్నది. మఱియు శాతకర్ణిని ఏవోగుళికలు సేవింప నియోగించి చిరజీవినిజేసినట్లు బీల్ మున్నగు పాశ్చాత్యరాసాయనికతంత్రజ్ఞులు నమ్ముచున్నారు. ఈతఁడును 4-5 వందల సంవత్సరములు జీవించెయుండెనని నమ్ముటకవకాశములు సమకూఱుచున్నవి. సుహృల్లేఖ మున్నగు కావ్యములను నిర్మించియు రతిరమణము మున్నగు కామ్యగ్రంథములను నిర్మించియు ప్రాజ్ఞపరిమితాదిమతగ్రంథములను నిర్మించియు రసతంత్రముపై గొప్పగ్రంథములను వ్రాసియు పటుపన్నిమున్నగు మాలికల సాహాయ్యమున నేఁటికిని బంగారుచేయఁగల సిద్ధులమూలమునను అమరావతి శ్రీశైలమున్నగుచోట్ల నిర్మితములయిన శిలాచిత్రముల పేరుపెట్టియు నేఁటికిని, ఎప్పటికిని మనకు సంస్మరణీయుఁడైయున్న యీ నాగార్జునికి నమస్కారము.

మాలా పంచరత్నాలు

మంగిపూఁడి వేంకటశర్మ గారు

ఎండవానలందు హిమమందు నిరులందు
పగలు రాత్రి యనక పాటుపడుచు
ప్రజకు సుఖముగూర్చు పరమోపకారియౌ
మాల శివుని యక్షమాల గాఁడె?
తానె చెమట లోడ్చి ధాన్యాలు పండించి
గాదులందు జేర్చి కాపులిచ్చు
కూడు చాలనట్టి కూలికే హర్షించు
మాల దివ్యకుసుమమాల గాఁడె?
అధికబలము గలిగి యడకువచే మించి
పేదయయ్యు దొంగ వృత్తిలేక
మాయలేక న్యాయమార్గాన వర్తించు
మాల విష్ణుతులసి మాల గాఁడె?
గుడిసెలందు నుండి కుక్కిమంచములందు
పండి దుంప తూఁడు వండి తినుచు
చింపి గుడ్డ కట్టి చిత్తాన రంజిల్లు
మాల హేమపుష్పమాల గాఁడె?
ఘనత వచ్చు పనులు ధనమిచ్చు పనులును
మీఁదివర్ణములకు మీఁదు గట్టి
జీవితంబు నిత్య సేవకై యర్పించు
మాల సుగుణరత్నమాల గాఁడె?

రాజ్యాంగతంత్రమున పక్షాభిమానము

అత్తిలి సూర్యనారాయణగారు

స్వాతంత్ర్యము లయిన నానాదేశముల యందలి రాజ్యాంగప్రతిష్ఠాపనములు జనసామాన్యహృదయమున స్వరాజ్యప్రబోధమును గలిగించియు, అజాగరూకతను దొలఁగించియు, ఉద్యోగోత్సాహములను వెలిఁగించియు, క్రియాజడత్వమును రూపుమాపుచుండుట మహోపకారమై యున్నది. ప్రజాధికారముచేతనే నడుచు స్వరాజ్యములకు మూలాధారము దృఢముగా నుండవలయునన్న జనసామాన్యమున విశేషముగా విద్యావ్యాప్తి యుండకతప్ప దని యెందఱెందఱో చెప్పుచుండ వినుచుందుము. అది సత్యమే యగును; గాని, ప్రజలను విద్యావంతులనుగాఁ జేయుసాధనములలో స్వరాజ్యమునె కల్గియుండుటకంటె నెక్కుడు పటిష్ఠమైనది వేఱొకటి యుండఁబోదనుమాట మఱువఁగూడదు. ఐశ్వర్యవంతులకు వలసినన్ని విద్యాలయములు లభింపవచ్చును. జ్ఞానాధిక్య మందుటకై వారికి నానాచిత్రవస్తుప్రదర్శనములు, గ్రంథములు, నాటకములు, దేశాటనములు సుసాధ్యములయి యున్నవి. జనసామాన్యమునకో స్వరాజ్యప్రతిష్ఠాపనములే సర్వాంగశిక్షను గల్గించుచున్నవి. అవియె వారికి విశ్వవిద్యాలయములై యుపకరించుచున్నవి. స్వాతంత్ర్యశోభితము లయినరాజ్యములయందు ప్రతిపౌరునికిని దురతిక్రమణీయము లయినబాధ్యతలు గలవు; భజనీయము లయిన పరమధర్మములు గలవు. అట్టిపౌరులలో నొక్కరొక్కరును లోకహితార్థము మహత్తరములగు విషయములనుగూర్చి చర్చింపవలసి యుండును; ఉత్కృష్టప్రయోజనములను నిర్ణయింపవలసి యుండును; లక్షలకొలఁది, కోట్లకొలఁది యైనజనాళి క్షేమమును, సంతతివారి భావికళ్యాణమును, పురస్కరించుకొని యెన్నెన్నోనూతనశాసనపద్ధతులు విధింపవలసియుండును. ఎప్పటికప్పుడు దేశమునందె తలయెత్తుచుండెడి యంతస్సంబంధములను గుఱించియేకాక, యితరదేశములతో సహితము తా నెట్టి సంబంధముగలిగి మెలఁగవలయునో నిశ్చయించుకొని, యట్లు సకలనాగరికలోకముతోడను సమన్వయింపఁదగు రాజనీతిపద్ధతిని వెలయింప వలసి యుండును. స్వదేశపాలనముతోఁ దనకు సంబంధము గలుగఁ గానే లోకహితజీవనము నిత్యవిధి యగుచున్నది. లోకశ్రేయమే యేకాదర్శము, లక్ష్యము నగుచున్నది. ధర్మవిధేయుఁడై యిట్లు వర్తిల్ల నేర్చువాని కాత్మవికాస మెన్నండును వెనుకఁబట్ట నేరదు.

దేశాభివృద్ధికరముగాఁ దోఁచెడి బహువిషయములలో నలుదెసల నభిప్రాయభేదములే గాక, యవలంబింపఁ దగు విధానములలోనో యనుసరింపఁదగు మార్గములలోనో భిన్నతయేర్పడి యుక్తాయుక్తతలను గూర్చిన చర్చలు బయలుదేఱునపుడు, ధీశక్తులకు జీవకళయుఁ జాకచక్యమును గలిగి, ప్రాయికముగా స్వబుద్ధ్యతీతములు విశాలములు నయిన విషయములను బరిశీలించుటకు విశేషమైన యాసక్తి యుదయించును. అభ్యాసవశమున నిదియె స్వభావముగా సహితము రూపొందుచుండును. నిరంకుశపాలనములోఁ దా నెన్నండును గని యెఱుంగని బలిష్ఠతయు (Robustness), శక్తియు (Force), ధీవిశాలతయు విస్ఫారము లగును.

రాజ్యాంగవిషయములలో పక్ష (Party) మన నెట్టిది? స్వబుద్ధి ననుసరించి దేశహితాచరణమే దీక్షగాఁ గల్గియుండునట్టిది. కూటమి (Faction) యన నట్టిది కాదు. ప్రత్యేకముగా నొకకొందఱు వ్యక్తులకో, ప్రజాసమూహమునఁ గొన్ని శాఖలకో, యేవో కొన్ని ప్రయోజనములనె పెంపొందింపఁ బాటుపడునదే కాని, సమదృష్టితో సమష్టిసౌఖ్యాభివృద్ధి నర్థించునది కాదది. ప్రాచీనము లయిన గ్రీకు నగరరాష్ట్రముల (Greek City States) యందుండిన కూటము లిట్టివే. కొందఱి మూలముననే రాజ్యవ్యవహారములు నడుపునట్టి యభిజనులు (Oligarchs), జనసామాన్యాధిపత్యమును ప్రతిష్ఠింప నభిలషించు సామాన్యతంత్రపక్షావలంబులకు (Democrats) రాజ్యాధికారమున స్థాన మీయకుండుటయు, మఱి వీ రధికారము వహించినప్పుడు వారి కీయకుండుటయు, వాని కప్పటి ముఖ్యధర్మసూత్రము లయియుండినవి. వ్యవస్థాపకసభలో (Senate) నల్పసంఖ్యాకులయిన యభిజనులచేతనే రాజ్యాధికారము వహింపఁబడుచు వచ్చినకాలమున సామాన్యతంత్రపక్షావలంబులకును, మఱి వీరే యధికారమునకు వచ్చినపుడు వారికిని, సకలాధికారములును పదవులును బోకుండునట్లు చేయుటయే పనిగా నుండెడిది. ఇది క్రీస్తుజననమునకు ముందు రెండవశతాబ్దములోని గాథ. అయినను, అప్పటి యభిజనపక్షవాదుల యదృష్టమున, ఆకాలములో ప్రజాధికారపక్షావలంబుల మని బయలువెడలినవారును దమవలెనే దుష్టులో భ్రష్టులో లంచగొండులో యై యుండినందునను, దుర్మార్గమే శరణముగా సాధనముగా గల్గి యుండినందునను, వారిస్థితి కంతగా భంగము కలుగలేదు. చిత్తవృత్తులై కుటిలములై నికృష్టములై యుండ, మఱి యేయుద్యమము విజయ మందఁగల్గును ?

మఱి, యింగ్లండుదేశములోనో, ప్రాచీనధర్మసంరక్షకు లయిన ఉదారపక్షావలంబులయినను, 'విగ్గు' లయినను 'టోరీ' లయినను, పైకి మఱియెన్నెన్ని మాఱుపేళ్లతో బయలుదేఱువారైనను, మాఱు పన్నమాట లేక యేకరీతిగా స్వదేశక్షేమమునే లక్ష్యముగా నిల్పుకొని వచ్చుచున్నారు. అదే యారాజ్యతంత్రమునందలి విశేషము.

రాజ్యాంగవ్యవహారాదులలో నెట్టిపద్ధతు లవలంబించిన పక్షమున దేశమున కధికప్రయోజనకరమను విషయమున అభిప్రాయభేదములు కలుగుట సహజమే. కాని, యట్టిభేదములు స్వల్పకారణములనుబట్టి యెన్నఁడును గలుగరాదు. అనల్పము లయిన ధర్మభేదములున్ననే యట్టిపక్షములు వంద్యము లగుచున్నవి. ప్రబలధర్మసూక్ష్మవిభేదములే లేకయున్న, మఱి పక్షములుండ నిమిత్తమే లేదు. మఱి ఏవిధములయినయాటంకములను గల్గింపక, విదేశవస్తువులను స్వదేశమునకును, స్వదేశవస్తువులను విదేశములకును బంపుకో నిచ్చిననే దేశాభివృద్ధికరమని నమ్మువారు కొందఱును, మఱిసుంకములు విధించి రక్షణపద్ధతు లవలంబించిననే కాని స్వదేశవస్తూత్పత్తికి మహానర్థ మవునని దృఢముగా విశ్వసించువారు మఱి కొందఱును, భిన్నాభిప్రాయములు గల్గియుండవచ్చును. ఐశ్వర్యాభివృద్ధికై ప్రాచ్యమైన సామ్రాజ్యము నిల్పుకొనుటయుక్తమేయని తలపోయువారు కొందఱుండ, అట్టిది తఱుచుగా యుద్ధాదుల దింపి, వ్యసనాదుల నింపి, తీఱని నష్ట మాపాదించు ననియు—జనసంఖ్యాపాటవాదులు క్షీణించిపోవు ననియు — నైతికదోషములు హద్దుమీఱి పోవు ననియు— నమ్మి, కలదానితోనే సంతృప్తి వహించి, శాంతిపథమునఁ జనుచుండుటే భద్రప్రాప్తికి మూలమని యెన్నుచుండువారు మఱికొందఱుండవచ్చును. అభిప్రాయభేదము జనించుట కిట్టి ప్రబలనిమిత్తమున్నపుడే పక్షావలంబనము ప్రయోజనకరమును వంద్యము నగుచున్నది; లేదేని నిపతితము నింద్యము నగుచున్నది.

కేవలపక్షాభిమానములు సర్వదా దేశవినాశకరములు కాకపోవచ్చు ననుమాట సత్యమే కాని, యవి పరిశుద్ధసత్యమును, నిష్పాక్షికన్యాయమును, ఆత్మనిగ్రహమును, దయాదాక్షిణ్యములను, నిరంతరము మ్రింగివేయుచుండు ననుట యంగీకరింపక తప్పదు.

ఎవరికి యుక్తమని తోఁచుపక్షములో వారు చేరుట ధర్మమే యగును; గాని, యంతరాత్మబోధనల నతిక్రమింపకుండుట యత్యంతాభిమతమే కాని, కేవల పక్షాభిమానము దారుణదుర్గుణముల జ్వలింపఁజేయు ననుమాట విస్మరింపరాదు.. మంచియో చెడ్డయో యొక్క సామాన్యధర్మమును నిర్వర్తించుటకే పదువు రొక్కచోఁ గూడినయెడల, వారు చెప్పెడుదాని నెల్ల ప్రతిఘటించుటకే, స్వలాభార్థమే మఱి కొందఱు బద్ధకంకణులై యభిముఖముగా ప్రతిపక్షము వహించి కూర్చున్నయెడల, తా మెల్లరు నొక్కచోట నేల కూడవలసి వచ్చినదో యామాటయే మఱచిపోవుటయు, నూతనావేశము నందుంటయు, ప్రతిపక్షులనఁగానే జనించు తీవ్రవిముఖత వహించుటయు, భీకరాకృతులఁ దాల్చి, ద్వేషరోషానలము దరికొని మండఁబెట్టక మానదు. ఒక్కప్రయోజనమును గూర్చి కాని, మఱి యభిప్రాయము గూర్చి యొకానొకఁడు తానొక్కఁడై పెక్కండ్రతోఁ బ్రతిఘటించి పోరువేళ, తా నంతటిపని చేయుచుంటిఁ గదా యను గర్వాతిరేకమును, జిగీషను, ఆగ్రహాదిస్వకీయ రాగోద్రేకములను నిజముగా నణఁచిపెట్టుకొనుట-- పెట్టుకోఁగలుగుట — యెంత యసాధ్యమైన పని! మఱి, తా నొక్కఁడును గాక పదువురతోఁ గూడియె యొకపక్షమునఁ బోరుచుండఁ దటస్థించునపుడు, మఱి వారందఱిహృదయములను ఆవేశించియున్న నిష్ఠురతయు నిర్ఘృణతయు, మొండిపట్టుదలయు, అక్కసును, ఆవేగ మందక యుండవచ్చునా?

“పగవగగొన్న మార్కొనక పల్కక యుండఁగ వచ్చునే?”

ఇది యటుండ, స్వపక్షవిజయము లభించినదనఁగానే విశాలధర్మముమాట వెనుకఁబట్టి, ప్రతిఘటించుటే పోరాటముగా మాఱి, యధికారాపేక్షయు, స్వగౌరవాభిరతియు, పరపక్షనిర్మూలనదీక్షయు, జయకాంక్షయు, పిచ్చిగాఁ బోవుఁ గదా! వీనిచేఁ గల్గుతెంపరితనము, పిడివాదము, దుష్టబుద్ధి,—ఈదృశదుర్గుణపుంజభారమే కదా దేశచారిత్రయుగములోని దారుణవారణఘట్టము!

పక్షవాదములు ప్రబలిపోవునపుడు, ముందు భేదము కల్గుటకేది కారణ మనువిచారముతోఁ బ్రసక్తియే లేకపోవును. ఒక గజము నేలవిషయమే కావచ్చును; మఱి, యొకయుత్సవములో ముందెవ్వరు సాగిపోవలయు నన్న యల్పవిషయమే కావచ్చును. ఇట్టియల్పవిషయములందైనను పోరాటమే తలయెత్తినా, మఱి హఠవాదము (self-will), ద్వేషబుద్ధి (Ill-will), జిగీషారోషావేశము (The rage for victory), అవమానజనితభీతి (The dread of mortification), పరాజయభయావేశము, నివి యవి యననేల? యిత్యాదిదుర్గుణపిశాచగణము తాండవమాడఁజొచ్చి గోరంతలనే కొండంతలుగాఁ జూచి, యమ్మయో మఱేమున్నది! మనపక్షమునకును దేశమునకును మహోపద్రవము కలిగినదని బాహాటముగాఁ బ్రకటింపఁదొడఁగుటయు నౌదార్య మనుమాట వెనుకఁబట్టి ప్రతిపక్షుల యెట్టిగుణముల నైనను ప్రబలదోషములుగానే పరిగణించి చాటుచు, స్వపక్షదోషములను వంద్యగుణములుగానే నిశ్చయించి గణుతించుచు, మొండితనము మీఱిపోవుటయు సంభవించి, స్వార్థమే పరమార్థమై గర్వమే సర్వమై, గణనాతీతము లయిన గళగండములు గంతుమిగులక మానవుకదా!

ఇట్లు కేవలపక్షాభిమానముచే నలువురును బాడెడిపాటయే పరిపాటియై, గుణాగుణవిచారము కుంటువడిపోయి విమలనీతిధర్మములు విస్మరింపఁబడి సంకుచితభావములే సర్వోత్కృష్టములుగాఁ బొడకట్టును. ఈవిధముగా వివేకమే విలుప్తమైనపుడు, మానవుఁడు మఱి స్వర్గరాజ్యాధిపత్యము పడయఁగల్గినను, దాన నేమి ప్రయోజనము! అది యెంతకాలము నిలువ నేర్చును? సర్వగుణములలోను వివేకమే దివ్యగుణ మనియు, నది సంఘహృదయమున లోపించి యన్యాయమే ప్రజ్వలినయెడ, సమాజక్షేమమునకై బాహ్యాధికారము ప్రతిష్ఠింపక తప్ప దనియు సాక్రటీసుమతము ననుసరించి ‘ప్లేటో’ యను రాజనీతిశాస్త్రకారుఁడు నిర్ధారించి యున్నాఁడుకదా!

రోమకరాజ్యము—రాజ్యాంగపక్షములు

రాజ్యాంగమునందు పక్షములు బయలుదేఱిన నవి యెట్టు లుండఁదగునో తెలిసికొనుటకై, పూర్వకాలమున రోమకసామ్రాజ్యమున నవి యెట్టులుండెనో, మఱి యింగ్లాండులో నెట్లు మాఱుచు వచ్చుచున్నవో మనము గుర్తెఱుఁగక తప్పదు. మొదట రోమకసామ్రాజ్య

ములో ప్రభుజన మను నొకతరగతివారును, జనసామాన్యపక్ష మను మఱియొకతరగతివారు నుండిరి. ఈరెండుజాతులలోను మొదటివారే సర్వాధికారులై యుండ, రెండవతరగతివారు అధికారరహితు లయినందున హక్కులకై పోరాడుచుండిరి. కాని, దేశశత్రువుల నెదుర్కొనవలసివచ్చినప్పుడు మాత్రము, వారిలో వారికి పరస్పరసహాయము వెలయుచునే వచ్చెను. తమతో నేవో యభిప్రాయభేదములు నధికారభేదములు నున్నంతమాత్రమున, వారిదేశభక్తి కెన్నండును లోపము కలుగ లేదు. తర్వాత, మఱికొంతకాలమునకు వారిలో శ్రేయోదాయకముగా సమత్వము నెలకొనెను. అనంతరము దేశములోని పేదలకును సంపన్నులకును పోరాటము ఉదయించెను. అటుపిమ్మట, అధికారము వహించి యుండిన అభిజాతులకును, మఱి ఉద్యోగాదులలో లేక స్వాధికారకాంక్షగలిగియుండి 'నోవిహామినీ' లని, చెడి బ్రదికినవాండ్రని, నిన్న మొన్న తలయెత్తినవాండ్రని, తెగడుపడుచు వచ్చిన యనధికారసభ్యులకును, కయ్యములు తలయెత్తెను. వీరుభయులును ప్రాయికముగా వ్యవహారాదులలో లంచగొండులే రైయుండినను, నీతిబాహ్యులేరై యుండినను, నిశ్చయముగా నిచ్చటనే తొల్దొల్త రాజ్యాంగపక్షములు బయలుదేఱినవి. అయినను, వారి నీతిరాహిత్యమును, అధర్మపరాయణతయు, విధి ననుసరించి విషఫలములఁ గొనియే వచ్చెను. కాలక్రమమున వా రిరువురును ధర్మశూన్యులే రై, భ్రష్టత నందియుండ, జయశాలి యైనయుద్ధవీరుఁడు, బలవంతుఁ డొక్కఁడు, జూలియసు సీజరు విజృంభించి, మొదట నట్టిప్రజాస్వామిక మను స్వరాజ్యమును కూలఁద్రోసెను. ఒక్కరాజునకో, మఱియేనాయకునకో లోఁబడి యుండిరె, పైకి మాత్రము స్వరాజ్య మనుపేర పైచిన్నెలు గలిగియుండిన యొకచందమగు ప్రభుత్వమే, నిరంకుశప్రాభవమే జూలియసు సీజరు నధికారముక్రింద సాగఁ జొచ్చెను.

ఈవిధముగా స్వార్థపరత్వమే కల్గియుండి, యట్టివృత్తులే యావేశించియున్న యేపక్ష మైనను, తనతొంటియుద్దేశము నే కూల్చివేసికొని, ప్రజాస్వామికమును మూలముట్టుగా వినాశముపాలు చేయును.

మఱి ఇంగ్లాండు చరిత్రధోరణి నించుక పరిశీలింతము. పదునేడవశతాబ్దములోని రాజద్రోహపూర్వక మైన యంతఃకలహముతో, సంగ్రామముతో నొకయుద్యమము పొడసూపి కడకు రాజును దేశభ్రష్టుని జేసి యెట్టకేలకు మొత్తముమీఁద నిరంకుశరాజ్యమును నిర్మూలముచేయుటతో నది పరిసమాప్తి నందినది. ఈవిప్లవము జరగఁగానే పెద్దపెద్దవిషయములలో భిన్నాభిప్రాయములు కలుగుట సహజమై పోయినది. ఇంగ్లండులో నిట్టిభిన్నపక్షములచేత నడుచు పాలనతంత్రము మొత్తముమీఁద సరళముగానే సాగుచు వచ్చుచు, బహుతరముగా శ్రేయోదాయకముగానే పరిణమించుచున్నది.

ఏయాధారములను నిమిత్తములను బట్టి యాంగ్లదేశమున పక్షములు తలయెత్తుచు వచ్చినవో పరిశీలించిననే కాని, రాజ్యాంగవ్యవహారములలో నవి యెట్లుండుట ఫలప్రదమో, మఱి యెట్లున్న ననర్థదాయకమో నిశ్చయించుకొనుట మనదేశములో నసాధ్య మగును. మొట్టమొదట 'విగ్గు' లను పార్లమెంటుపక్షమువారును 'టోరీ' లను రాజపక్షావలంబులును వేఱుపడుటతో నచ్చట పక్షములు పొడసూపినవి. విగ్గులు పరిశ్రామికపక్షవాదులు, టోరీలు భూస్వామిపక్షవాదులు నయి యుండినందున పరిశ్రామికవాణిజ్యసంబంధము లయిన మహాయుద్ధము లెల్ల 'విగ్గు'లచే నామోదింపఁబడుచుండినవే కాని, టోరీల సమ్మతి పడయుచుండినవి కావు.

అనంతరము, రెండవభేదము మతవిషయములను వైషమ్యము లను బట్టి కలిగినది. పైఁ జెప్పిన 'టోరీ' లే 'హైచర్చి'యను పూర్వాచారపరాయణశ్రేణికి సంబంధించివా రై యుండ, 'విగులు' 'లోచర్చి' యనువారును, పూర్వసంప్రదాయము లంగీకరింపని "డిస్సెంటరు" లనెడి నూతనసంస్కారపక్షమువారు, నై యుండిరి.

తర్వాత, ప్రచండముగా పరాసీవిప్లవ మయి, తన్మూలమున ధర్మాందోళనము సకలవిషయములలోను ప్రారంభమై, యాత్మవిచారమతిశయించుటతోడనే, గ్రుక్కుమిక్కు మనక పాక్షికభేదములు మూల కొదిఁగి పోవలసిన విధి తటస్థించెను. ఇది మూఁడవయుగము. అతివాదు లయిన 'విగ్గు'లు మాత్రము, ఏ ఫాక్సువంటివాని నాయకత్వముక్రిందనో తొంటిరూపముననే దృఢముగా నిలిచి యుండఁగల్గిరి.

అటువెనుక, పార్లమెంటువిధానమును సంస్కరింప వలసిన సమస్యవిషయమై భేదములు పొడమెను. అప్పుడు 'విగ్గులు' సంస్కారసుముఖులై, 'టోరీ'లు మార్పులకు విముఖులై, పోరాటము సాగింపఁ దొడఁగిరి. పర్యవసానమున, సంస్కారపక్షమువారే విజయసిద్ధి గాంచుటయు, 1832-వ సంవత్సరములో సభ్యనియమనస్వాతంత్ర్యము ప్రజలలో నెందఱెందఱికో లభించుటయు, శాసనరూపముగా వారి యధికారార్హత నెలకొనుటయుఁ దటస్థించెను. 1867-వ సంవత్సరము రాఁగానే, యప్పు డధికారములో నుండిన 'టోరీ' పక్షమువారు వేఱొక సంస్కరణశాసనము కావించి, ప్రజాధికారమును విస్తరిల్లఁజేసిరి: ఇదియే తురీయయుగము. ఇందు, స్వదేశలాభమే వారికి ఏకలక్ష్యమైయుండెను; గాని, యంధప్రాయముగా పూర్వపద్ధతుల నంటఁబెట్టుకొని యుండుట కాదు.

ఈ యంశమునుబట్టి చూచినయెడల పక్షవాదములు అభివృద్ధికరముగా మార్పులు చెందుచుండవచ్చు నని మనము గ్రహించుకొనగును. అట్లగుటకు, సర్వపక్షములవారికన్నులయెదుట దేశహితమే ప్రధానమై, ప్రథమగణ్యమై యుండవలయుఁ గాని, స్వపక్షమువారి కేనాలు గుద్యోగాదులలో సంపాదించుకొనఁగల్గుటే పరమార్థముగా నుండరాదు.

అనంతరము ఇంగ్లాండులో నైదవయుగము ప్రారంభమైనది. అప్పుడు, ఉదారపక్షమువా రయిన 'లిబరలు' లకును, స్వేచ్ఛావాణిజ్యవాదులకును, గల్గిన పోరాటముతో నిది భిన్నత దాల్చి చండతరపక్షవాదములు బయల్వెడలినవి. భూస్వాములు ఎగుమతి దిగుమతులవిషయమున నిరాతంకముగా జరుగు వాణిజ్యము కూడదని స్వలాభపరాయణులయి ఘోష పెట్టిరి. కడకు, ఈ పోరాటమున స్వేచ్ఛావాణిజ్యవాదులకే విజయము ప్రాపించెను.

తర్వాత, ఐర్లండు దీవివారికి స్వరాజ్యము సమకూర్చు విషయమై, ఇంగ్లాండు స్కాట్లాండు దీవులతోఁ గలసియే యుందమని వాదించెడి కొందఱు గ్లాడుస్టను మహాశయుని చేతిక్రింది యుదార పక్షావలంబులు ఐర్లాండు స్వరాజ్యపక్షావలంబులతో బుజములు గలిపి మఱియొకవైపునను, నిలువఁగానే మఱి రెండు ప్రబలపక్షములు తలసూపినవి. ఇందులోఁ గొందఱు ఉదారపక్షమువార మని చెప్పుకొనువారే వెనుకంజ వేసి, వేఱుగా నిల్చిరి. ఇటీవల, ఐర్లాండును స్వతంత్రరాజ్యముగా పరిగణించినప్పటి నుండియు, నిందుననే మొదట బయలుదేఱిన యీ భిన్నపక్షములు కేవలము వాణిజ్యము విషయమైన భేదములు సూచించుటకే యన్వయింపఁబడుచున్నవి.

ఇంతలో, 18-వ శతాబ్దమునుండియు వాణిజ్యవ్యవహారములలోఁ గల్గుచు వచ్చిన విప్లవములవలనఁ బనివాండ్రకుఁ గల్గిన విపత్తులను సంక్షోభములను అడంచివేయుటకై, జీవనోపాధికి పనులు లభింపఁజేయుటకై, యందునుగూర్చినవిషమసమస్యలఁ బరిష్కరించుటకై యిప్పుడు పక్షము లవలంబింపఁబడి యున్నవి.

ఈ యంశములను బట్టి, మొత్తముమీఁద దేశమునకెల్ల లాభకరము లయిన విషయములను గూర్చియే, తాత్కాలిక పరిస్థితుల నెదుర్కొను వ్యవహారముల పరిష్కారము చేయుటకే, యాంగ్లదేశమున పక్షములు రూపొందుచుండిన వని సులభముగా గ్రహింపవచ్చును.

స్వపక్షమువారి ధర్మము లెట్టివో, వాని ముఖ్య మొగము లెట్టివో, లెస్సగా నెఱిఁగి యుండకపోయినను, పరపక్షమును పరపక్షమువారిని తెగడుచున్నంత మాత్రమున నొకనిని దనవారిలోఁ జేరినవాఁడే యని భ్రమపడుచున్నంతకాలము, పక్షవాదములకు, రాజ్యాంగవ్యవహారములలో, గురుస్థాన మిచ్చిన, ప్రయోజనము కలుగుట, వట్టిమాట. ఒండొరులలోఁ గల్గు ద్వేషాసూయాదులు, వెనుకటిమంటలు, దేశసంబంధివ్యవహారముల నడుపునపుడు పైకొనుచుండి, సామాన్యధర్మమునకే భంగము కలుగుచుండునేని, స్వరాజ్య సోపానములలో మొదటిమెట్టయిన నెక్క నేర్చినవారము కాము. సభల కెక్కి యేమి చేయవలయునో చర్చించువిషయ మెట్టిదో, దాని యుద్దేశము ఫలము నెంతవట్టు పోవచ్చునో, భావనాశక్తిబలమున నూహింపనేరనివారిలో పక్షవాదములు నిలుపుకొన్న నేమి ప్రయోజనము? ఉపన్యాసము లిచ్చిన నేమిఫలము? షేక్సుపియరు మహాకవి రచించిన నడివేసఁగినాఁటిరాత్రి నాటకములో నొక ప్రస్తావనలో ఒకఁడు "సింహపాత్రమునకుఁ గావలసిన 'పార్టు' అంతయు నీవు వ్రాసికొనియుంటివా?" యన, "లేదు బాబూ! వ్రాసిన దేమైనా ఉన్నట్లాయెనా, నాకు దయచేయండి. వల్లించడమంటే, నాకు కొంచెము ఆలస్యము అవుతుందండి." అని చెప్పఁగా, "అక్కే! ఆలాటి ప్రయత్నము ముందుగా ఏమియు చేయ నవసరము లేదు. నోటికి వచ్చినట్లెల్ల అప్పటికప్పుడే అఱవవచ్చును." అని సంభాషణము జరిగినవిధముగా, నేదో యొకప్రశ్న మడిగి, "సరియైనపద్ధతిని, సరియైనవారిని, సరియైనచోట, ఈప్రశ్నము అడిగిన, బాగుగా నుండునేమో, యన్నట్లు ఒక సమాధానము పడసి, కడకు దాని నుపసంహరించుకో వలసి యుండెడివారిని బోలు సభ్యులసంఖ్య శాసనసభలలోఁ బెరిఁగిన నేమి లగ్గు? అట్టియెడ, పక్షవాదములతోఁ బని యేమి? తక్కిన పక్షములవా రెవ్వరును మనోరథములుగా, ఆదర్శములుగా, పెట్టుకొని యుండని సమష్టిదేశధర్మమును ప్రత్యేకముగా నొకదానిని గల్గి యుండని కారణమున, బ్రాహ్మణేతరపక్షమువంటి పక్షములు నిశ్చయముగాఁ రాజ్యాంగపక్షములుగాఁ బరిగణింపఁ దగ వనియే నిర్ధారింపక తప్పదు. ఆంగ్లాదిదేశములలోఁ బక్షములు తలయెత్తుట వేఱు. అవి యపేక్షితభావముతో, నిర్దిష్టధర్మసంరక్షణార్థము బయల్వెడలినవి. పరాధీనదేశములలోఁ బక్షాభిమానము లుండుట విడ్డూరము! ఎవరికిష్టమైనపక్షమున వా రున్నారు మన కేమని మన ముపేక్షాభావమునూని యుండుటయు నసంభవమే. దురహంకారముచేఁ బిచ్చియెత్తినపక్షవాదులు, కంటఁబడువారినెల్ల కాటువేయుచునే యుందురు. ఎమర్సన్ మహాత్ముఁడు వచించినవిధముగా నట్టికాటుతో మనకును పిచ్చియెత్తిపోవును. విశ్వధర్మమునకే, ధర్మపక్షమునకే, భరతఖండమున స్థానమీయఁదగు గాని, యర్థధర్మములకును, పాక్షిక ధర్మములకును ప్రమేయమే యనుచితము. ఇది గ్రహింపఁగల్గు ధర్మపరాయణులు లేరా, నేఁడును మనయార్యావర్తమున? ఓం తత్సత్.

అమృతాంజనము
వాయువునొప్పులకు వజ్రాయుధము
పంచభాషచీటి చూచి కొనిన మోసము గలుగదు
చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 మాత్రమే అన్ని షాపులలోను దొరకును.
అమృతాంజనండిపో, బొంబాయి, లేక మద్రాసు

ఉషః ప్రబోధము

పెనుమర్తి వేంకటరత్నము గారు

అంబరవీథికావిహరణాంచితమంజువిహంగగానరా
వంబుల నీయశోమృదురవంబుల నెక్కడ మేళవించి వై
ళంబ జనంబులన్ నిదురలన్ విడఁగొట్టి పవిత్రమాతృపా
దంబులసేవఁ జేయఁగ నెనర్పు దొరంకొను మాంధ్రపుత్రకా!

సీ. గౌతమీస్రోతస్వినీతరంగాళిలో, జిలిబిలిరాగాల విలసనంబుఁ
దెలుఁగుఁ గవిత్వంపు తేటపల్కులలోన, ముసురుకొన్నట్టి సమ్మోహనంబుఁ
బలనాడువీరగీతుల లాస్య మొనరించు, బాలచంద్రునిశౌర్యప్రాభవమ్ముఁ
జెలువుఁ బాసిన యోరుగలుకోటగోడల, వలపించు కాకతీయులయశమ్ము
నొకటఁ దలపోతఁ గోష్ణబాష్పోదకములు, కనుగెలంకులసొరిది నుద్గతములగును
మఱచిపోతివి నీయశోమంజుగీతి, జ్ఞప్తి కెలయింతు, నాంధ్రయోషాసుపుత్ర!

సీ. పరువెత్తినారు కృపాణావలోకన, చలితహృద్వృత్తులై శత్రుజనులు,
వినుతించినారు నీ ఘనపరాక్రమమును, మధురగీతముల సామంతనృపులు,
ఆశ్చర్యమొందినా రనుపమశిల్పక, ళాభిజ్ఞతను గని యఖిలజనులు,
ధన్యులైనారు నీధారుణీస్పర్శచేఁ, బరదేశవాసులౌ ధరణిధవులు,
నేఁ డిటుల స్మరణమాత్రమై నెగడెఁగాని, పొగడఁదరమౌనె నీపూర్వపౌరుషాగ్ని
దహ్యమానవిరోధివితాన మట్టె, మహితచారిత్ర! శ్రీయాంధ్రమాతృపుత్ర!

సీ. కృష్ణరాయనియశోగీతికావళిఁ బాడుఁ, దుంగభద్రాంతస్తరంగమాల
కాకతీయాంధ్రుల వీఁక యోర్గలుకోట, రామణీయకమునఁ బ్రామికొనియెఁ
జాళుక్యకీర్తికన్యాలసగమనంబు, గౌతమీవీచికాపూత మయ్యె
బొబ్బిలికోటలోఁ బౌరుషజ్వలనంబు, జంగాలకతల విశ్రాంతి నొందె
వీరపలనాడుశోభావివిక్త మగుచు, నశ్రులఁ దొరంగఁ జేసెడు నక్షియుగళి
స్మృతికిఁ దెమ్ము భవత్పూర్వవితతయశము, మహితచారిత్ర! శ్రీయాంధ్రమాతృపుత్ర!

సీ. కుసుమగుచ్ఛములలోఁ గ్రొందేనెఁ జిలికించు, కవితారభటియందుఁ గమ్మదనము,
వీరాదిమానసవిదళన మ్మొనరించు, విక్రమలక్ష్మీపవిత్రపూజ
శారదాంబావిపంచీరవమ్ములఁ దార్చు, మంజులసంగీతమధురిమంబుఁ
గోటగోడలపైనిఁ గ్రొత్తందనముఁ గుల్కు, లాలితశిల్పకళాపటిమము
నెడఁదఁ దలపోసి, కాలంపుఁగడిమిచేత, దాస్యపిహితములైన చిత్తములలోన
వెల్లువగ శౌర్యబీజాలఁ జల్లుమయ్య! మహితచారిత్ర! శ్రీయాంధ్రమాతృపుత్ర!

గీ. డంబుమీఱెడి తారకాధ్వంబునందుఁ, గురిసెదరు; దేవతావళి విరులవాన
విప్రసత్తము లాశీఃపవిత్రగీతి, నాలపింతురు! శుభ మగు నాంధ్రతనయ!

శాసనావళి

సి. ఆర్. కృష్ణమాచార్యులు గారు

చెన్నరాజధాని ఆర్షవిచారణశాఖ*లో రెండు ఉపశాఖ లున్నవి. ఒకటి కేవలము పురాతనదేవాలయములు, కోటలు. మసీదులు, నిసీధులు, మున్నగు కట్టడములను వెదకి, పరిశీలించి, వానిని కాపాడుటకుగానున్ను, మఱియొకటి దేశములోని శిలాశాసనములను తామ్రశాసనములను పరిశీలించి వానిలోనిసంగతులను ప్రకటించుటకున్ను ఏర్పడియున్నవి. ఈ విచారణశాఖలు యిప్పటికి సుమారు 30 సంవత్సరములుగ చెన్నరాజధాని ప్రభుత్వమునకు సంబంధించి యుండినవి. ఈకాలమునందంతటను హిందూదేశములోని యాయారాజధానికి సంబంధించిన ఆర్షవిచారణశాఖలు ప్రత్యేకముగ నుండినవి. ఇటీవల నిరుటినుంచియు యీశాఖ సామ్రాజ్య ప్రభుత్వమునకే సంబంధించియుండునటుల నేర్పాటు చేయబడినది. ఈయేర్పాటువలన నొక మార్పుమాత్రము తటస్థించినది. ఇదివరకున్న యేటేటికిని ఆర్షవిచారణాధ్యక్షులైన ఆర్కియలాజికల్ సూపరింటెండెంటులు తమ వార్షికనివేదికల (Annual Reports)ను ప్రత్యేకముగ నాయారాజధాని ప్రభుత్వముల క్రింద ప్రకటించుచుండిరి. వీనియందు క్రొత్తగ కనుగొనబడినపురాతనకట్టడములను గుఱించినవ్యాసములును వర్ణనలును ప్రకటితము లగుచుండినవి. ఇదిగాక సర్కారువారి యాధీనములోనికిని వారి పోషణలోనికిని తీసికొనబడిన వాటికి జరిగిన జీర్ణోద్ధారములవివరమున్ను అందులకుగాను వ్యయమైన పైకములవిషయమున్ను వ్రాయబడుచుండును. పైనచెప్పబడినమార్పుయొక్క ఫలితముగ యీవార్షికనివేదికల ప్రచురణము నిలిపివేయబడినది. ఇందుకు మారుగా ప్రతిసంవత్సరమునకును హిందూదేశమున కంతకున్ను ఒకటే వార్షిక ఆర్ష విచారణనివేదిక ప్రకటించబడును. కాని శాసనోపశాఖయొక్క వార్షిక నివేదికమాత్రము మునుపటివలెనే ప్రత్యేకముగ ప్రకటింపబడుచుండును.

ప్రత్యేక శాసనోపశాఖ చెన్నరాజధానిలో మాత్రమున్నది. దక్షిణదేశములో దొరకుశాసనములసంఖ్య గొప్పది. కావుననే యిచ్చట నొకప్రత్యేకశాసనశాఖ స్థాపింపబడినది. ఈ శాఖవారిచేత సంవత్సరమునకు సుమారు ౬౫౦ శాసనములకు తక్కువలేక సంపాదింపబడి వాటిలోముఖ్యాంశములమీద ప్రస్తావనలు (Notices) యీ శాఖయొక్కవార్షిక నివేదికలో ప్రకటింపబడుచుండును. ఈకారణమున నీ నివేదిక యితరఆర్షవిచారణ శాఖలనివేదికలవలె గాక వేఱై యున్నది. ఈ విషయమును గమనించియే ఆర్షవిచారణ సర్వాధికారియైన డైరెక్టరు జనరల్ గారు శాసనశాఖయొక్క వార్షికనివేదిక పూర్వమువలె ప్రత్యేకముగనే ప్రకటించవలసినట్లేర్పాటు చేసియున్నారు. ఇది యెంతయు సంతోషింపతగిన విషయము. ఏలననగా ౬౫౦ శాసనములు పూర్ణముగా ముద్రింపబడుటకు యెన్నియో సంవత్సరములు పట్టును. దేశచరిత్రకివి యందిచ్చు సామగ్రి చాల విలువగలదై యున్నందున సద్యఃఫలముగ నీ వార్షికనివేదికలలో ప్రకటితములగు శాసనప్రస్తావన లెంతయు నుపయోగకరములు.

ఆంధ్రప్రపంచ మిటీవల జ్ఞానార్జనకై చేయు ప్రయత్నములు పలుతెఱంగులై యున్నవి. అభినవాంధ్రసారస్వతముయొక్క విలాసము లన్నివిధములను నిలసిల్లుచున్నవి. బంగారుకు పదునాఱువన్నె లెక్కిన యట్లుగా దీనికి క్రొత్తవన్నెలు పుట్టుకొని వచ్చుచున్నవి. చారిత్రకాన్వేషణాసక్తి యనూనముగ నాటుకొని మొలకలెత్తి యున్నది. ఈ సమయమున నాజ్ఞానవృక్షమునకు ఆలవాలమని చెప్పతగిన శాసనావళిలోని సారము నాంధ్రచదువరులకు నందిచ్చుటెంతయు నవసరమైన పని. శాసనశాఖయొక్క వార్షికనివేదికలోని ముఖ్యాంశములే యాంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో ప్రకటించబడుట సమంజసమేకదా! ఈ ప్రకటన మాంధ్రప్రపంచమున కభిమతమే అగునని మానమ్మకము. ఇందున మఱియొక ప్రయోజనము గలదు. పూర్వులగొప్పకట్టడములు నమూల్యవిషయములు గల శాసనములును

---

* ఆర్కియాలాజికల్ డిపార్టుమెంటు.

జనులయొక్క శ్రద్ధకున్ను మౌఢ్యజనితమైన దూషణకును దుర్వినియోగమునకును పాత్రములగుచున్నవి. ఇది యజ్ఞానాంధకారసంభవమైనను హేయస్థితిగాక వేఱొండు కాఁజాలదు. లోకసామాన్యమున కీపౌరాతనముల స్వభావములు దేశభాషలో తెలియజేయకుండుట తెలిసినవారిదోషము. 'రాజా రాష్ట్రకృతం పాపం రాజపాపం పురోహితః' యనియున్నట్లు. 'జ్ఞా న్యజ్ఞానికృతం పాపం జ్ఞానిపాపం పురోద్రష్టా' యనియు చెప్పవచ్చును. తెలియనినాడు చేయుపాపములకు తెలిసినవా డడ్డపడకుండుటచే పాపములకు బాధ్యుఁడగుచున్నాఁడు. తెలిసినవాడు చేయు పాపములకు ముందు వెనుక చూడనేర్చినవారు గర్హించ కూరకుండుటచే బాధ్యులగుచున్నారు. ఈపౌరాతనముల స్వభావము లెస్స యెఱిగియుండినచో అమరావతిస్తూపములోని విలువగలిగిన యనేక చిత్రఫలకములును శాసనపురాళ్లున్ను రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయునివలన దుర్వినియోగపడునా? కృష్ణామహానదికి ఆనకట్ట కట్టునట్టి యిప్పటి "యెంజినీరులు' వివచ్ఛలేకయు మనసున నేలాటి శంకయును లేక నిట్టియమూల్యములను పునాదులను తూములను కట్టుట కుపయోగింతురా? ఇప్పటికి నిలచియున్నవిగాక యెన్నిపురాతన శాసనములు వీటితో నశించిపోయినవో యెవ రెఱుంగుదురు? ఇదిగాక పూర్వకాలపురాజాధిరాజులు తగుమైనవారికి భూమ్యాది దానముల నిచ్చుచు ఆచంద్రార్కము శాశ్వతముగ నిలుచుగాక యని తామ్రపత్రములమీద వ్రాయించి యిచ్చియుండగా నాపత్రము లిపుడు పడుపాటులను తలచుకొనినచో తలవంపులగును. పామరులచేతికి యవి దొఱకక ముందే దారిద్ర్య నిహతులైనవీరలు కంసాలియంగడికి కొనిపోయి కరగించి కడుపార కుడుచుటకు పోయెదరు. ఆచంద్రార్కము నిలుచుగాత యని యిచ్చినదానము వానలో గలసిపోయినది. దానపట్టమును శ్లాఘనీయముగ వ్రాసిన హేమకారుని జాతివాడే యిపుడొకింతయు వెనుదీయక పత్రముల నక్షరస్థితికి కారణమూహించకనున్ను కటికివాడు మృగమును కత్తితో నఱికినట్లు రేకులను రెండుగా నులితో తునియగొట్టి కుంపటిలో వేసి కరగించు మహాపాతకము నొడిగట్టుకొనుచున్నాఁడు. దేశమున కెట్టిబుద్ధిజాడ్యమున్ను దౌర్మనస్యమున్ను జనించినవి! కరగించుకంసాలి కటికివానికంటెను కడునింద్యుడు కాడా? కటికివాడు మృగమాత్రమును వధచేసినవాడు. ఈకంసాలి యన్ననో, దానము జేసినరాజు కాలధర్మవశమున కీర్తిశేషుఁడయినను అతనివంశమును నామమును కీర్తినిన్ని ఘోషించు యీతామ్రశాసనమును రూపుమాపినపుడె రాజహత్యయును రాజుచేత దానము వడసినది దేవుఁడయినచో చారిత్రకులభావమున దేవదూషణమును లేదా బ్రాహ్మణుఁడయినచో బ్రహ్మహత్యయును చేసినవాఁడగుచున్నాడు. ఇదిగాక శాసనకర్తను శాసనలేఖకునికూడ నాశనము చేసినవాఁడగుచున్నాడు. ఇట్టి శాసనమునెడల వలసినంతగౌరవమును జనసామాన్యమునకు గలుగజేయుట ప్రతిదేశాభిమానికిని విద్యావంతునికిని ప్రథమవిధియై యున్నది. అట్టి ప్రయత్నమునకు తోడ్పడుటకుగా నీశాసనావళిసారాంశమును ప్రచురింపబూనితిమి. దీనిపఠనమువలన నాంధ్రదేశమున నిక పౌరాతనదూషణముగాని శాసనశిలానాశముగాని తామ్రశాసనహత్యగాని జరుగకుండ నుండునని నమ్ముచున్నాము.

ఇక శాసనశాఖవారు 1921-22 సంవత్సరమున జరిగించిన విమర్శనలను పేర్కొనెదము. ఈ సంవత్సరమున 808 శిలాశాసనములను వీరు సేకరించిరి. వీనిలో 665 శాసనములయొక్క సంగతులు వార్షికనివేదికలో సూచింపబడియున్నవి. ఇవిగాక 16 తామ్రశాసనములనున్ను పరిశీలించి వీనిలో విషయములను గుఱించియు వ్రాయబడియున్నది. ఈ తామ్రశాసనములలో చాల నవీనములైన వెవ్వియును లేవు. కాని యొకటి రెండు మాత్రము ముఖ్యమైనవి యున్నవి. గోదావరిజిల్లాబోర్డు ప్రెసిడెంటుగారి మూలముగా బందరుదేశీయకళాశాలకు చేరిన మహారాజరాజశ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారుపంపిన తూర్పు చాళుక్యుల రాజయినట్టియు ఇంద్రభట్టారకుడను నపరనాముఁడైన ఇంద్రవర్మమహారాజుయొక్క శాసనము నూతనచారిత్రకాంశము. ఈ చాళుక్యుల యితరతామ్రశాసనములను బట్టి చూచిన నితఁడు ఏడుదినములే రాజ్యముచేసినట్లు కనబడును. కొంతమంది యభిప్రాయము ఇతఁడు సింహాసన మలంకరించలేదనియే. అట్టి సందేహాస్పదముగానుండు విషయమున నీతామ్రశాసనము అతడు రాజ్యముచేసినందులకు గొప్పరుజువుగనున్నది. ఈ శాసనపట్టములకు తగిలించియుండు వలయమున కిమిడ్చబడిన ముద్రికమీద "త్యాగధేనువు" అని వ్రాయబడియున్నది. ఇది ఇంద్రవర్మయొక్క ప్రధానగుణమైన దానశీలమును ప్రచురించునట్టిబిరుదుగా నుండ

వలెను. భారద్వాజగోత్రీయుఁడును వాజసనేయచరణీయుఁడునైన చండిశర్మ యను బ్రాహ్మణునికి కొండనాగూరను గ్రామమును బ్రహ్మదేయముగా రాజు యిచ్చిన ట్లిందు చెప్పఁబడియున్నది. శాసనలేఖకుఁడు కనకరాముఁడు.

ఈ సుబ్రహ్మణ్యశాస్త్రిగారే మఱియొకశాసనమును పంపిరి. ఇది ప్రధానరాజవంశములకు వేనికిని సంబంధించినది గాదు. ఇది మలయములనాయకులైన సూర్యవంశప్రభువులకు సంబంధించినది. ఈ వంశమువారు దాశరథిరామునియనుగ్రహమువలన వృద్ధిచెందినట్లు చెప్పకొనియున్నారు. వీరు మద్దూరిపురవరాధీశ్వరులు. సర్పమును పట్టుకొనియుండు గరుడపక్షియును దర్పణమును వీరి ముద్రికలాంఛనములు.

కృష్ణజిల్లాలోని ఏలూరు డిప్టికలెక్టరు పంపిన మఱియొక్క చాళుక్యశాసనమున్ను కలదు. ఇది అంతిమచాళుక్యులలో నొకండగు ప్రథమకులోత్తుంగ చోళుఁడను పేరితో చోళసామ్రాజ్యసింహాసనము నలంకరించినవాని కుమారు డగు ద్వితీయరాజరాజుయొక్క శాసనము. ఈశాసనములో నితనికి 'సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజు' అను చాళుక్యబిరుద మివ్వబడియున్నది. ఇతఁడు చోళసింహాసనమున కధిపతి కాకముందు వెంగి రాజ్యమునకు రాజప్రతినిధిగా నున్నప్పుడు యీ శాసన మనుగ్రహించి యుండవలెను. శాసనముయొక్క యుద్దేశమే మన, రాజుకు ముఖ్యమిత్రుఁడగు నట్టియు సహకారియయినట్టియు సామంతరాజయినట్టియు ముమ్మడి భీము డను సూర్యవంశ ప్రభునకు వేయి గ్రామముల వేంగివిషయమున కధిపతిగ కార్యనిర్వాహకము చేయుటకుగాను ౧౨ గ్రామములను పన్నులేకఁ మన్నియనిబద్ధ మాధిపత్యముగ నిచ్చుట. రాజరాజు గంగకళింగకుంతల రాజులతో చేసిన యుద్ధములలో ముమ్మడిభీముఁడు చాల తోడ్పడి యుండెను. శాసనకర్త ముత్తయభట్టు. శాసనలేఖకుఁడు పట్టాలుడు. శాసనకాలము సుమారు క్రీ. శ. ౧౦౭౯ సంవత్సరము. శాసనములో, చెప్పఁబడిన హద్దులలో నిరవద్యపురమును ఊరు చెప్పఁబడియున్నది. ఈ నిరవద్యపురముననే తూర్పుచాళుక్యభీమునికిని, వల్లభాపర నామమగు రాష్ట్రకూటవంశపుప్రభువగు ద్వితీయకృష్ణరాజుయొక్క సేనానియైన దండెనగుండనకును యుద్ధము జరిగియుండెను.

ఈ సంవత్సరమున గంజాముజిల్లాలోని మునగవలసయను గ్రామమువద్దనున్న 'దంతవక్త్రపుకోట'యను పాడుపడినస్థలము పరీక్షచేయబడెను. ఇది ఇచ్చటిలోకోక్తిలో పురాణప్రసిద్ధుడగు దంతవక్త్రునియొక్క కోటయని చెప్పబడుచున్నది. అందులకు రూఢియైన యాధారము లెవ్వియును గానరావు. ప్రదేశముయొక్క వైఖరిచూచిన యిది పురాతనస్థలముగ నుండియుండవలెనని తోచుచున్నది. ఇపుడు నిలిచియున్నంతవరకు దీని యాకృతి యీ క్రిందివిధమున వర్ణించబడియున్నది.

కోట ప్రాకారము మంటిదేను. రాతికట్టడ మెక్కడను కానరాదు. ఇప్పటిస్థితిలో ప్రాకారము కొన్నిచోటులలో 30 యడుగుల యెత్తుండును. క్రిందిభాగమున ౪౦ మొదలు ౫౦ యడుగులవరకు మందముండును. తొల్లి దీనికి నాలుగు సింహద్వారము లుండినట్లు చెప్పుదురు. కాని యిప్పుడచ్చటచ్చట వానకు మన్ను కరగి గుంట్లు ఏర్పడియున్నవి. ప్రాకారము వట్రువముగా పోయియున్నది. దీనిచుట్టు కొలత మూడుమైళ్లకు పయిననుండవలెను. మునగవలసకు చెంతనున్న కోటభాగమున ఎఱ్ఱరాతితో చేయబడిన కొన్నివిగ్రహములు మాత్రము దొరకినవి. వీనిలో ముఖ్యమైనది కోట దుర్గవిగ్రహము. దీనికి సామాలమ్మయను పేరును గలదు. దీని పనితనమునుబట్టి యిది ౫౦౦ సంవత్సరములకంటె పూర్వకమయి యుండవచ్చును. విగ్రహములో విచిత్రాంశ మేమన కిరీటమునకు ముందుభాగమున మూడుశిరస్సులు అలంకారముగా చూపబడియున్నది.

కోటయావరణములో నచ్చటచ్చట యిటుకరాతిముక్కను కుండపెంకులు కానబడుచున్నవి. ఆదిగాక మధ్యప్రదేశమున కొన్నికొన్ని భాగములు దాదాపు ప్రాకారపు ప్రస్తుతపుమెత్తున కున్నవి. ఇవియన్నియును పురాతనజనస్థానములకు రూఢియైన చిహ్నములు. ఈప్రదేశమును త్రవ్వి పరీక్షించిన యప్పటివాసగృహములు దేవాలయము లెవ్వియైన బయలుపడుననుటకు సందేహము లేదు.

శ్రీకాకుళమురోడ్డురైలుస్టేషను నుంచి మునగవలసకు పోవుదారిలో పాండవులమిట్టయను నొక తిప్పమీద కొన్ని 'డాల్మెను' లను మండపము లున్నవి. ఇవి తిప్పమీద నమర్చబడియున్నవి. వీనికి ప్రక్కలలోను పైనను నుండురాళ్లు చెక్కరాళ్లుగాక బండరాళ్లుగనున్నవి. వీనిలో చిన్నవి పెద్దవి కూడనున్నవి. ఒకఅడుగు

యెత్తుగల డాల్మెను* మండపముగూడ నిచట నున్నది. ఇది యీ ప్రదేశముయొక్క పౌరాతన్యమును స్థాపించుచున్నది. ఇదిగాక యీతిప్పలో నొకభాగమున గుహ యొకటి యున్నది. ఈ గుహకు పైకప్పుగనుండు కొండ రాతిలో పై వాననీళ్లు లోనికి కారకుండ నుండుట కొక సన్నని కాలువ తీయబడియున్నది. ఈ కాలువగుండ వాన నీళ్లు ఒకప్రక్కకు పారిపోవుట కిది యొక పూర్వికుల యుపాయము. ఇట్టి కాలువలు దక్షిణదేశమున పూర్వపు పాండ్యరాజ్యమైన యిప్పటి మధుర తిరునల్వేలి జిల్లాలలో కొన్నిచోట్ల కనుగొనబడిన గుహలకును ఉన్నవి. ఈ గుహలలో కొన్నింటియందు రాతిలోననే పడకలున్న వాటికి తలగడలున్ను తీర్చబడియున్నవి. వీటిని అరవమునందు 'పంచపాండవ పడుక్కె'యనియు యవి యుండు కొండను 'పాండవమలై' యనియును పిలుతురు. ఇందు పూర్వపు శాసనములున్ను వ్రాయబడియున్నవి. అక్షరములనుబట్టి యివి అశోకుని కాలపుశాసనములుగగాని లేక తత్కాల ప్రాంతమునకు సంబంధించినవిగగాని యుండవలెను. వీటిభాష యింకను నిర్ణయింపబడలేదు. అది కేవలము ప్రాకృతముగ కనుపడదు. కేవల ద్రావిడముగను కనుపడదు. ఈ పురాతనగుహలను బోలుగుహ యీ పాండవమిట్టలో దొరకుటయెంతయు గమనించతగినది. ఈగుహలో పడకలుగాని శాసనములుగాని దొరకకున్నను దానిస్వభావమును కొండయొక్క పేరున్ను యీ ప్రదేశము పురాతనమని రూఢిపరచుచున్నది.

శ్రీకాకుళమురోడ్డుకు రెండుమైళ్లదూరములో నుండు సైలాడయను గ్రామమువద్ద కొండయొక్క దక్షిణపు పార్శ్వమున నొక నైసర్గికగుహ యున్నది. ఇందు ఇపుడొక శివలింగమును సంగమేశ్వరుడను నామముతో పూజచేయుచున్నారు. పరీక్షమీద యీగుహలోని పూర్వపుమూల విగ్రహము జైనవిగ్రహముగా కానవచ్చినది. ఇది నిలువబడియున్నది. ఇదిగాక గుహకు వెలుపల యిరుపార్శ్వములను రెండుజైనవిగ్రహము లున్నవి. ఈ విగ్రహములసాన్నిధ్యమునుబట్టి ఈగుహ తొలుదొలుత జైనాలయముగనుండెననుటకు సందేహములేదు. గంజాముజిల్లాలో నిప్పటికి జైనవిగ్రహములు గాని యితర చిహ్నములు గాని విశేషముగ దొరకకి యుండలేదు.

1921 సంవత్సరమున చెన్నరాజధాని ఆర్షవిచారణాధ్యక్షుడు నెల్లూరుజిల్లా కనిగిరితాలూకాలో భైరవకోన యను ప్రదేశమున కొన్నిగుహాలయములను కనుగొనియుండి వానినిగుఱించి నివేదిక వ్రాసియుండెను. అందలి శాసనములున్ను శాసనాధికారిచేత పరీక్షించబడినవి. అక్షరవైఖరినిబట్టి వీనిలో పురాతనములైనవి క్రీ. శ. 6. 7. శతాబ్దములకు సంబంధించియుండవలెను. శిల్పవైఖరియును యీయూహను బలపఱచుచున్నది. ఈ శాసనములలో నొకటి "శ్రీదామోదరేశ్వరంబు"అనియున్నది, ఈసందర్భమున నెల్లూరిజిల్లాలో కందుకూరితాలూకాలో నొకగ్రామమున దొరకిన పురాతనతామ్రశాసనమున పేర్కొనబడిన ఆనందగోత్రపుదామోదరవర్మయను రాజుయొక్క పేరు జ్ఞాపకము వచ్చుచున్నది.

విశాఖపట్టణము జిల్లాకు సంబంధించినజయపూరు ఏజన్సీలోని కొన్ని శాసనములు కూడ యీసంవత్సరమున పరీక్షచేయబడినవి. వీనిలో ముఖ్యమైనవి రెండు. నవరంగపూరుతాలూకాలో భండారిగూడయను గ్రామమునకు చెంతనుండు పొడాగడ్ అనుకొండమీద నొకపురాతన శిలాశాసనము దొరికినది.ఇది 1921-22 సంవత్సరమునపరీక్షించబడిన శాసనములన్నింటిలోను పురాణమైనది. క్రీ. శ. 5 వ శతాబ్దపు ప్రాతతెనుగు అక్షరములలోను సంస్కృతభాషలోను వ్రాయబడియున్నది, ఇందు నలవంశపురాజు భవదత్తునిపేరు చెప్పబడియున్నది. నలవంశపురాజు లుండినట్లు మన కింతవరకు చాళుక్యులశాసనములవలన మాత్రము తెలియును. చాళుక్యప్రథమకీర్తివర్మ వీరిని నాశనముచేసినట్లును వీరు తొలి చాళుక్యుల యభివృద్ధికి యాటంకముగ నుండినట్లును చెప్పబడియున్నది. ఇంతవరకును నలవంశపురాజుల స్వంతశాసనము దొరకలేదు. ఈపొడాగడ నలశాసనము చరిత్రకు నూతన సామగ్రి యగుచున్నది. భవదత్తుని కుమారుడు భ్రష్టమయి పోయిన పితృపితామహీయమైన రాజ్యసంపదను తిరుగ సంపాదించి తనతల్లిచేత నర్పించి రాజ్యమును తిరుగ నిలిపినట్లు చెప్పబడియున్నది. శాసనప్రారంభ శ్లోకమున హరిస్తోత్రము చేయబడియుండుటనుబట్టి యీరాజు వైష్ణవుడని చెప్పవచ్చును. బ్రాహ్మణులకు, యతులకు, దీనులకు, అనాథులకు అవారిగ అన్నమిడుటకు ఏర్పాటుతో నొకసత్రము నితఁడు నిర్మించినట్లు తెలియవచ్చుచున్నది.

---

* ఇదియిప్పటిమండపమువలె తీర్చినరాళ్లతో కట్టబడినదికాదు; కాని యాకృతిలో మండపము ననుకరించియుండుటచే పూర్వమండపమని చెప్పవచ్చును

ఈనవరంగపూరు తాలూకాలో ననే దొడ్రయ నుగ్రామమునకు సమీపమున నున్నయడవిలో నాగరి లిపితో వ్రాయబడిన సంస్కృతశాసన మొకటి దొరకినది. అక్షరములు క్రీ. శ. ౧౦, ౧౧ శతాబ్దములకు సంబంధించి యున్నవి. వీనిలో కావ్యాగమ స్మృతి పురాణ భరతనీతి శాస్త్రములలో ప్రవీణుఁడైన పండితాచార్య రాణక శ్రీయోగీశ్వరునిగుఱించి చెప్పబడియున్నది. విగ్రహామహాదేవియను రాణిపేరున్న కనుపించుచున్నది. ఈ పై రెండు శాసనములవలన ఏజన్సీదేశమిప్పటివలె పూర్వము మోటుభూమికాక నాగరికత కలిగినదేశమై యున్నట్లు స్పష్టమగుచున్నది. ఈ ఏజన్సీకి పశ్చిమభాగమున నానుకొని యుండు బస్తర్ రాష్ట్రము కూడ నిప్పుడు కేవలము అడవిదేశముగ కనుపించినను దాని యడవులలో పూడిపోయి యుండు దేవాలయమమూల్యకల్పవైఖరియును వానిలోనిశాసనములును యీదేశముయొక్క పూర్వపునాగరికతను విశదపఱచుచున్నది.

నెల్లూరిపురమునకూడ కొన్ని జైనవిగ్రహములు క్రొత్తగ కనుగొనబడియున్నవి. ఇందు ఒకటి వెంకటగిరి రాజాగారి కాలేజి చెంతనున్నది. ఇది నిలచియుండు విగ్రహము. తలకు పైభాగమునుండు సర్పఫణావితానమునుబట్టి యిది పార్శ్వనాథవిగ్రహమనుటకు సందేహము లేదు. మఱియొకటి యీపురములోని దండువారివీథిలోని నృసింహస్వామివారి యాలయములో నున్నది. ఇది కొన్నిసంవత్సరముల క్రిందట నొక కోనేటిని త్రవ్వుచుండగ దొఱకినకారణమున దీనికి "కోనేటిరాయి" యను పామరనామము తటస్థించినది. కాని యిది జైనుల యిరువదినాలుగుతీర్థంకరులలో నొకరి మూర్తి యనుటకు సంశయమే లేదు. విగ్రహముయొక్క వైఖరి యతిప్రౌఢముగను తేజోవంతముగను ఉన్నది. ఈ ప్రాంతమున నింతటిశిల్పచాతుర్యముగల విగ్రహము దొఱకియుండలేదు. ఇంకను యిట్టి యమూల్యములయిన పూర్వకవిగ్రహము లెన్ని మరుఁగునఁబడియున్నవో చెప్పజాలము. చదువనేర్చినవారును వ్యక్తిపరులును యిట్టి పౌరాతనములను వెదకి చూచి, కాపాడి వాని నాదరించినయెడల జ్ఞానప్రవృద్ధికి చాలతోడ్పడినవారగుదురు.

ఆంధ్రదేశమున ప్రతిగ్రామమునను ఆర్షవిచారాభిమానులు సభజేరి మాయమూల్యపౌరాతనముల మూలముల నెఱుంగ నుద్యుక్తులు కావలెను. దేశాభిమానమను సౌధమునకు తొలిసోపానము పౌరాతనముల యెడ గౌరవము. ఇది యికమీదనైన ఆంధ్రదేశమున వృద్ధిజెందునను ఆసతో నీవ్యాసమును విరమించుచున్నారము.

భీష్ముఁడు

కొలగపూడి దాసయ్యచౌదరి గారు

౧

సీ. శ్రీకరకురువంశ క్షీరాబ్ధియందున, నుడుపతివలెఁ బుట్టు వొందినాఁడు
తల్లి గంగాదేవి తనవెంటఁ గొనిపోయి, నేర్పింప విద్యల నేర్చినాఁడు
తండ్రి సౌఖ్యమునకై తనరాజ్యలక్ష్మిని, వైవాహికంబును వదలినాఁడు
కాశీశుతనయలఁ గడిమిమైఁగొనితెచ్చి, యనుజన్ములకుఁగూర్చి యలరినాఁడు
అంబవక్రపుఁగోర్కె కనిసేయుగురునితో, న్యాయంబుకై గ్రుద్దులాడినాఁడు
అవినీతవర్తనుం డతఁడెట్టిఁడైనను, శిక్షించి నీతి రక్షించినాఁడు
అతివృద్ధుఁడయ్యు దా నఖిలయోధులకును, ప్రక్కలో బల్లెమై ప్రబలినాఁడు
అంపశయ్యాగతుండై యెల్లధర్మముల్, బోధించి కీర్తిని బొందినాఁడు
గీ. పరమత్యాగియు శాంతుఁడు భక్తవరుఁడు, నతులపుణ్యుఁడు వీరుఁడు నమలగుణుఁడు
ధీవిశాలుఁడు ధీరుఁడు దేవహాని, వర్గనుతు భీష్ముఁబోల నెవ్వారు గలరు?

బ్రాహ్మణయోధుఁడు

౨

ఉ. శ్రీయుత! విప్రవర్య! గుణశేఖర! నెల్లురిమన్మసిద్ధిభూ
నాయకుదండనాథ! శరణాగతవత్సల! యోధవర్య! ద్రో
ణాయనితుల్యవిక్రమ! రణస్తుతిపాత్ర! కృపాంతరంగ ధౌ
రేయ! సురూప! సిద్ధయగరిష్ఠసుతా! రణతిక్కనాహ్వయా!

సీ. ఏప్రొద్దుఁ జూడ నీయింట వేదరవంబు, మొరయుచుండెడిరీతి నెరపినావు
ఏప్రొద్దుఁ జూడ నీయింట బ్రాహ్మణ్యంబు, ప్రేమతో భుజియింపఁ బెట్టినావు
ఏప్రొద్దుఁ జూడ నీయింట యోధులుగూడి భళియంచు నుతియింపఁ బరఁగినావు
ఏప్రొద్దుఁ జూడ నీయింటనే శ్రీదేవి, వసియింపఁ దులలేక యెసఁగినావు
మనుమసిద్ధికిఁ గూర్చినమంత్రివగుచుఁ, బ్రాజ్యముగ రాజ్యము న్గూర్చి ప్రబలినావు
ధర్మమార్గావలంబివై తనరినావు, ధీర! శ్రీబ్రహ్మకులయోధ! తిక్క! నీవు

మ. కృపుఁడున్ ద్రోణుఁడు ద్రౌణియుంబలె నసత్కీర్తిన్ గనంబోక యే
కపటోద్యోగముపొంతఁ బోవక మహాశస్త్రంబున్ దాల్చి ఘో
రపరాక్రాంతిని వైరిసేన నసిధారన్ దున్మి తూఁటాడుచున్
విపులోద్ద్యోతిత కీర్తిఁ బొందితివిగా విశ్వంబుపైఁ దిక్కనా!

చ. కదనమునందు శత్రునృపుల ఖడ్గముచే హతమార్పఁ జూచుచున్
బాదువఁగఁజూచి భీతిమెయి భోరున నేడ్చుచు వైరివీరు ల
ల్లదె యదె కత్తి కత్తి! యదె యయ్యదె డాలు! నతండె తిక్కడం!
చదవద మొంది పాఱునటు లాలము సల్పుదు ఖడ్గతిక్కనా!—

సీ. శ్రీమన్మసిద్ధిరాట్సేనలకెల్లను, దండనాథుండవై తనరినావు
ఎదిరించుహరునైన బ్రదికిపోవఁగనీని, శౌర్యంబు జగతిపైఁ జాటినావు
శరణుఁజొచ్చినయెట్టి యరినైన నరక్షించు, కరుణారసంబుచేఁ గ్రాలినావు
కాటమరాజేంద్రు ఘనతరసైన్యాళి, చెదరి దిక్కులఁ బాఱఁ జేసినావు
పలుకులందును సత్యంబు నిలిపినావు, దానములుచేసి యర్థులఁ దనిపినావు
కీర్తికన్యనువరియించి కేరినావు, ధీరశేఖర! సిద్ధన తిక్క! నీవు

ప్రాచీనభారతసమరతంత్రము

డి. యస్. శర్మగారు

ప్రపంచమునకు నాగరికత చైతన్యమువంటిది. ఇది యెల్లకళల యొక్క ప్రౌఢదశ. ఈదశవలన భారతవర్ష మత్యుచ్చంబై దృశ్యజగమును బాలించినకాల మొకటి యుండెను. జీవచ్ఛవములగు నితరభూఖండములు భారతవర్షప్రసాదమున విశ్వమానవత్వమునఁ దల లెత్తసాగెను. విశేషకాలధనధిషణాదివ్యయములు లేకుండ నొక జానపదునకుఁ గావలసియున్న సర్వసౌకర్యములను జేకూర్చుటయే భారతవర్షీయనాగరికత కుండిన నిరంకుశప్రజ్ఞ. అట్టి విశ్వపాలితమగు హైందవనాగరికత సాంఘిక, నైతిక, రాజకీయ, వైదుష్య, పరిశ్రమార్థికాదులు పెక్కువ్యవస్థలకు మాతృగర్భ మయ్యెను. వ్యవస్థలకుఁ గాలానుసరణముగ నసంఖ్యాకప్రణాళిక లంకురించెను. అందు రాజకీయసంబంధియుద్ధతంత్ర మొకటి. ఇది మనపూర్వుల ధీకాశలమును, కార్యసాధనత్వమును స్థాలీపులాకన్యాయమ్మున గుణాస్వాదులకు రుచించును.

పూర్వపురాజనీతిసంబంధమున రెండుప్రధానగ్రంథము లిప్పటికిఁ బ్రమాణములై నిలిచియున్నవి. 1 శుక్రనీతి. 2 కామందకీయము. ఈరెండును రాజనీతిపారగులైన శుక్రాచార్యునివలనను, చంద్రగుప్తునికి రాజ్యాభిషేకముచేసిన చాణక్యునిప్రియశిష్యుఁడైన కామందకునివలనను, అనుశాసితములై యున్నవి. యుద్ధవిద్యాసంబంధమున నీరెండును బహుళవివరణమును దెలుపుచున్నవి. అగ్నిపురాణమునందును, శాంతిపర్వమునందును, రాజధర్మనిరూపణములు చాలమార మాలోచింపఁబడియున్నవి. ఇవి స్మృతులందు సహితము ప్రదత్తములు. మనుశాస్త్ర సప్తమాధ్యాయమున సమరసమస్యఁగూర్చి స్థిరపఱుపఁబడియున్నది.

యుద్ధము

యుద్ధ మొకటి విశ్వమునందు నమంగళకార్యము. అతిప్రాచీనకాలమున జనులు యుద్ధస్పర్శ తగులకుండ జాగరూకులై యుండిరి. కాని దస్యులవిజృంభణ మణఁచుటకు యుద్ధ మార్యుల కావశ్యకమైనట్లు కనఁబడుచున్నది. పిదప సమరము కులవృత్తిగా మాఱిపోయినది. ఉభయపక్షములకు రాయబారములవలన సంధిపొసఁగనపుడు దుఃఖమునకు నిలయమగు భారతయుద్ధమువంటి పోరాటమును దలపెట్టక వీలు లేదు. క్రోధపౌరుషావేశితములగు రెండుమొనలు సమరముఖమున దాఁకినపుడు ఒకటి నెగ్గుటయు నొకటి వీఁగుటయు స్వతస్సిద్ధము. యోద్ధృగణము యుద్ధము సర్వోత్కృష్టపుణ్యకార్య మనియు, నీశ్వరున కది ప్రీతిపూర్వకమైనదనియు దృఢవిశ్వాసమును గలిగియుండెను. యోధుఁడు సమరప్రాంగణమున విజయకల్యాణమును వరించి జీవనపుటనంతసౌఖ్యములు భోగించుచుండెను. వీరుఁడు వీరశయనము నలంకరించిన జీవనలీలానందమున నోలలాడి స్వర్గపదవిని జూఱలాడును. సైనికుఁ డష్టమహాపాపముల మునిఁగి యున్నను, దేశారాధనమునకై తనప్రాణము యుద్ధదేవతకు బలియిచ్చి యపరసౌఖ్యము నందఁగలుగుచున్నాఁడు. మనపెద్దలు విజయలాభముఁగూర్చి యింద్రున కొనరించిన స్తవములు ఋగ్వేదమునఁ గనఁబడుచున్నవి. జనని వీరుఁడగుకుమారుని బడయుటకు నోములు చేసి తపస్సు చేయుచుండెను. క్షత్రియులది యుద్ధజీవనమయ్యు బ్రాహ్మణవైశ్యశూద్రులుగూడ నీవృత్తియం దగ్రేసరులు కాఁజొచ్చిరి. రక్షణమునకు యుద్ధవిద్య ప్రధానసాధనముగాఁ బరిగణింపబడెను. అట్టియుద్ధమును విడిచిపెట్టవలయునని యే స్మృతియు నుపదేశింప లేదు. దేశప్రాణరక్షణముల కన్యోన్యోపాయములు విఫలములైనపుడు యుద్ధసాహాయ్యమును వెదుకనగునని స్మృతిసమూహమున బ్రతిపాదింపఁబడియున్నది. యుద్ధమువలన నెల్లరకు దుఃఖము నష్టము తప్పనివైనను శాత్రవభయము పోవును. శత్రుశేష మెవరికైన ననర్థదాయకము. ఎట్టివాఁడయినను దాసత్వశృంఖలమునుండి విముక్తుండగుటకు శత్రువిజయమును జేయక తీఱదు. ధర్మశాస్త్రమునందును, అర్థశాస్త్రమునందును యుద్ధకారణములు పెక్కులు వక్కాణింపఁబడియున్నవి. కాని యుద్ధ విరువాఁగులవారిని సర్వదా మృతప్రాయులఁగఁ జేసి వేయును. సమరము తొలుత ధర్మమున నడచినను, తుద కధర్మమునకు దిగక మానదు. కావున యుద్ధ మన్యాయప్రత్యక్షపరిణామ మగుచున్నది. కాని మనము సమరకారణములను పుంఖానుపుంఖముగా నాలోచించినచోఁ, బరదారాపహరణము, పరధనరాజ్యాక్రమణము, బలవంతునివలన దుర్బలుఁడు పీడింపఁబడుట, లోనగునవి ప్రాప్తించునపుడు, యుద్ధ మత్యావశ్యకముగఁ గనఁబడుచున్నది. ఇట్టియుద్ధశబ్దకళంకమును మానుషత్వమునుండి శుభ్రపఱుపవలె నన్న విశ్వమానవసోదరత్వమును, సత్త్వగుణప్రధానమగునహింసావ్రతమును నాచరణములోనికి రావలయును. అపుడు కదా మనమహర్షులయాశ్రమములయందలి పులియు మేఁకయు బుసులాడుకొనుట యథార్థమై ప్రపంచపరిజ్ఞాననేత్రమునకుఁ బట్టియున్న యంధత్వ మొక్కలిప్తలోఁ నెగుర గొట్టి వేయును. 'సంఘే శక్తిః కలౌయుగే' యనుట సార్థకపడును. యుద్ధము మంచిదా? చెడ్డదా? యనువిషయము సందిగ్ధప్రశ్నము. కావున దీనిచర్చ తదాసక్తులకు విడిచిపెట్టుచున్నాఁడను.

యుద్ధనిమిత్తధనము

ఫలమును గాని, విజయయశస్సును గాని యర్థించుసంగ్రామమునకు ధనము మూలమై యున్నది. దుర్గనిర్మాణము, వ్యూహముల రక్షణాన్వేషణము, సైనికులసముచితసజ్జీకరణము, సమరసమయమున

Late Sjt. Muttaraju Sivakamayya Garu, B. A., L. T.



కీ. శే. ముత్తరాజు శివకామయ్యగారు, బి. ఏ., యల్. టి.

Sjt. Buddharaju Achyutaramaraju Garu

శ్రీయుత బుద్ధరాజు అచ్యుతరామరాజుగారు

Sjt. Anvarul Jaman Garu



శ్రీయుత అన్వరుల్ జమాన్ గారు

Sjt. Deshamukha



శ్రీయుత దేశముఖ

Sjt. Mohan Lal Pandya Garu



శ్రీయుత మోహనలాల్ పాండ్యాగారు

Sjt. Moulana Sayyad Moula Saheb

శ్రీయుత మౌలానా సయ్యద్ మవులా సాహెబ్

Sjt, Sundara Laljee



శ్రీయుత సుందర లాలుజీ

Sjt. Dandu Narayanaraju Garu, B.A.,B.L.

శ్రీయుత దండు నారాయణరాజుగారు, బి.ఏ.,బి.యల్.

Sjt. Vallabha Bai Patel



శ్రీయుత వల్లభబాయి పటేలు

Sjt. Pandita Santanam Garu



శ్రీయుత పండిత సంతానముగారు

Sjt. Doctor Varadarajulu Naidu Garu



శ్రీయుత డాక్టరు వరదరాజులునాయుడుగారు

Sjt. Acharya Gidwani



శ్రీయుత ఆచార్య గిద్వాని

దళముల కాహారాదిదానములు వీనినిమిత్తము, ధనము కావలయును. ఋగ్వేదాంతర్గతమునవిపులసేనాసంరక్షణమునకు సరిపడుధనముఁగూర్చి యింద్రదేవునికిఁ బ్రార్థనములుచేయఁబడియుండుట యుద్ధధనావశ్యకతను స్థిరపఱచుచున్నది. ప్రేమాకర్షణము, ఆసరణోపాయములు, ధనవ్యయమువలననే ప్రతివానికి లభించుచుండును. సామ్రాజ్యపుమూలభిత్తి రాజకోశమై యున్నది. సింహమునకు బాహువులందు బలమున్నట్లు, రాజుబలము ధనాగారమున నుండును. రా జీధనమును వెచ్చించువిధానములలో మొదటిది దుర్గనిర్మాణము, సంరక్షణము నై యున్నది.

దుర్గములు

సామ్రాజ్యకేంద్రస్థానమున దుర్గనిర్మాణము చేయవలెను. దుర్గములనేకవిధములుగ నున్నను, యుద్ధమాయలకు, మంత్రములకు లోపడనట్లు దుర్గముల నిలుపవలయును. వీనియందు ధనుర్బాణములు, మందు గుండు, అక్షయములుగా నుండవలయును. సంగ్రామతరుణమున దుర్గము రాజులకుఁ బెక్కులాభము లొసంగును. అది సేనావ్యూహములకుఁ బ్రశస్త కర్మక్షేత్రము; సమరప్రాంగణస్వరూపము. అది సైన్యములకు స్వీయ గర్భమున స్థానమిచ్చి దాఁచి యుంచును. విపక్షదళములను యుద్ధమునందు నిరుత్సాహపఱచును; సామ్రాజ్యకళ్యాణమును ఏనికుడిచేతియందుంచును. దుర్గము రాజప్రతినిధిక్రింద నుండును. వైశ్యశూద్రులు సహిత మధికారులై యుందురు. దుర్గసమాశ్రితుండగు నృపునకు నెట్టి పగతుండైనను తృణప్రాయుఁ డగుచుండును. దుర్గములోని యొక భటుఁడు నూఱుగురుపగవారితోఁ బోరాడసమర్థుఁ డగుచుండును. దుర్గము రాజునకు గుడిచేయి యయ్యు నది దుర్బలస్థితియందున్నఁ గడు బాధలు తెచ్చిపెట్టును. స్వాభావికము, కృత్రిమ మని దుర్గములు ద్వివిధములు. మనుశాస్త్రమున, మహాభారతమున స్వాభావికదుర్గవిషయము వర్ణింపబడియున్నది. అగ్నిపురాణమున శుక్రనీతియందును ఉభయ దుర్గములవర్ణనములు కలవు. నదీ, నద, సింధు, గిరి, వనములు స్వాభావికదుర్గము లనంబడు. విశ్వకర్మనియామహాకౌశలమున నిర్మింపఁబడిన దుర్గమునకంటె స్వాభావికదుర్గ ముత్తమమైనది. మానవుఁడు నిర్మించిన దుర్గము లాఱువిధములుగా నున్నట్లు యాజ్ఞవల్క్య, శుక్రనీతి, అగ్ని పురాణము, కామందకీయము, మాధవకృతపరాశరభాష్యాదులలో వివరింపబడియున్నది. 1. ధనుర్దుర్గము. ఇది యేకప్రకాండప్రాంతమును లేక ప్రత్యేకదిగమునఁ బంచయోజనాధికదూరమున నుండు నొక బయలు. శత్రుశిబరములకు వీలుపడని యర్ధవర్తులాకృతి నున్న కట్టడము. 2. మహీదుర్గము. ఇది కడువిశాలమైన బహిరంగస్థలము; అభేద్యమైయుండును. ఇందశ్వారోహకులు, రథసమూహములు క్రిక్కిఱిసి యుండును. 3. అబ్దుర్గము. ఇది చిత్తడినేలచేతగాని నీటిముంపుడు చోటుచేత గాని చుట్టఁబడియుండును. ఇది సేనాసురక్షితస్థలము. 4. వార్షదుర్గము. ఇది మొరళ్లు డొంకలు ముండ్లచే దట్టముగా నుండి చొఱనశక్యంబైన యడవిచేఁ జుట్టఁబడి యుండును. 5. నృదుర్గము. ఇది రాజమిత్రవర్గములు నలువైపుల నిండ్లుకట్టుకొని యుండుచోటు. 6. గిరిదుర్గము. ఇది పర్వతమాలచే నావృతంబై శత్రుదుర్నిరీక్ష్యం బగు రాజ్యరక్షాస్థలము. ఇది యన్నిదుర్గములలో సర్వోత్కృష్టమైనది.

రాజు ప్రత్యేకగిరిమయప్రదేశమున యుద్ధకాలమున నివసించుచుండును. మొసళ్లకు సముద్రమువలెఁ బ్రకృతిసౌందర్యవంతమగు గిరిదుర్గము నృపతికి బ్రాణరక్షణస్థానమై యుండును. దుర్గసృష్టియందు రాజు వాస్తుశిల్పకళావేత్తల బిలిపించి సముచితస్థాన మేర్పఱచుకొని, మఱి దుర్గమును నిర్మించుచుండును. దుర్గములు సాధారణముగా మరుభూములలోఁ గాని; బయలుచోట్లలో గాని, యొత్తుచుందురు. ప్రతి దుర్గము సాధారణముగా నీటితోనిండిన యగడ్తలును, రంధ్రములుగల బురుజులును ఒక్కద్వారమును గలిగియుండును.

దూత

రాష్ట్రసంరక్షణమునకుఁ గల యన్నిపరికరములలో దూత పట్టబంధనమువంటివాఁడు. రాజు తన మిత్రులనుండి కాని శత్రువులనుండి కాని, విదేశములనుండి కాని, వార్తలను దెలిసికొనవలసియున్నది. ఈ కార్యమును దూత సాధించుచుండును. కాన రాజునకు దూతహితోపదేష్ట, మంగళప్రదుఁ డగుచుండును. దూత లోకజ్ఞానము, సమయస్ఫూర్తిగ మాట్లాడునేర్పు, గలిగియుండవలయును. గూఢచారుఁ డనేకరూపములు ధరించు సమర్థతయు, గంభీరతయు, బరులవలన నెన్నికష్టములు మూఁడినను తన లోగుట్టు బయలుపెట్టకున్నటువంటియోర్మియు గలిగి, రాజభక్తుఁడై యుండును. నాటకరంగమున విదూషకుఁడు నాటకకళలతో మూర్తిమంతుఁడై యున్నట్లు దూత శస్త్రాస్త్రములపాండిత్యము కలవాఁడై రంగస్థలమున మహావీరుఁడుగ నిల్చియుండుట కలదు. రాజునకుఁ దీఁగలేనితంతి చారుఁడు. దూత యమానుషీయకార్యముల నాంజనేయుఁడగుచుండును; సందిగ్ధసమయమున సంజయుఁ డగుచుండును. పవిత్రచరిత్ర, సంపూర్ణగర్భిణి యగుసీత నకారణమున ఘోరాటవులకుఁబంపించినట్లు చేసినదుర్ముఖుని బోలి దూత వ్యవహరింపరాదు. తిమ్మర సఖండాంధ్రరాజ్యలక్ష్మిని సంపతిల్లఁజేయుటకు నతనిచారపద్ధతియే కదా మూలస్కంధము. పూర్వపురాజులీక్రమమున రాజ్యములను గాపాడుకొని, యశంబు నొందుచుండిరి.

ప్రాచీనభారతవర్షము రాజనీతిచేతను, ఆర్థికతత్త్వవిశారదులచేతను విఖ్యాతిగాంచి, యపుడు కనులు మూసికొని నిద్రావస్థయందున్న విదేశముల మంచిస్థితిలోనికిఁ దెచ్చియుండె నని, యీవ్యాసము పాఠకమహాశయులకు భారతమాతృగౌరవమును ఇంకొకసారి స్మరింపఁజేయును గాక.

శ్రీ రామస్మరణామృతము

జనమంచి సీతారామస్వామి గారు

శబరివిందుకు సాటి జగతి లే దనిపించె
మహనీయరామనామంబు గాదె
హనుమంతు నవలీల నంబుధి దాఁటించె
మహనీయరామరామంబు గాదె
అలయశోకవనంబునందు సీతను గాచె
మహనీయరామనామంబు గాదె
రావణానుజునకు రాజ్యలక్ష్మి నొసంగె
మహనీయరామనామంబు గాదె

తే. అహహ! శ్రీరామనామ మాహాత్మ్య మెన్నఁ
దరమె ధాతకైనను వానితాతకైనఁ
గాన ని న్మరగింపు మింక నను రామ!
సకలగుణధామ! లోకైకసార్వభౌమ!

సీ. భవదీయపాదాబ్జభజనచేతనె కదా
పోతన్న కబ్బెను భూరికవిత
భవదీయపాదాబ్జభజనచేతనె కదా
త్యాగయ్యకృతు లయ్యె నమృతనిధులు
భవదీయపాదాబ్జభజనచేతనె కదా
గోపన్న యయ్యె నీ కూర్మిసఖుఁడు
భవదీయపాదాబ్జభజనచేతనె కదా
రఘునాథభూపతి ప్రణుతికెక్కె

తే. నిన్ను మనసార సేవించు నిర్మలులకుఁ
జేకుఱెడు భాగ్య మేమని చెప్పఁగలను!
గాన ని న్మరగింపు మింక నను రామ!
సకలగుణధామ! లోకైకసార్వభౌమ!

ఉ. తియ్యఁగనుండుఁ దేనియలు తియ్యఁగనుండును బంచదారయున్
దియ్యఁగనుండు నిక్షువును దియ్యఁగనుండు ననంటిపండులున్
దియ్యనివట్టి వెన్నో జగతిం గల వైనను రామనామపుం
దియ్యఁదనంపుసాటి యగు తియ్యన యెందును లేదు రాఘవా!

చ. నిను నొకసారి చూచిన మునీశ్వరులైనను మోహ మంది ని
న్ననయము నట్లె చూడవలె నంచును గోరుదురంట యౌర! నీ
యనుపమరూప మొక్కపరి యైనను జూపవె నాకు రామ! ని
న్గను టిఁక నెప్పుడెప్పుడని కన్నులు కాయలుగాచె రాఘవా!

ఉ."రామపదంబుసోఁక నొకరాయి వనంబున రామయయ్యె, నా
రామమహత్త్వమిట్టిదని ప్రస్తుతిచేయవశంబె" యం డ్రహో!
నీమహనీయపాదములు నిత్యము సోఁకెడు నామనంబు దా
నేమిసుభాగ్యమొందెడినొ యింకని యువ్విళులూరు రాఘవా!

మ. "వనమందుండి శరీరరక్షణ మొనర్పన్ నన్నియోగించి, కు
ఱ్ఱని పైఁ బెట్టితివమ్మ యీభువనభారం బెల్ల; నేకార్య మె
వ్వని కెంతేసులభంబొ యంచును దలంపన్, నీవునాయందు చూ
పినదే హెచ్చుగుపక్షపాత మని తోఁపించున్గదా తల్లిరో"
అని కైకేయిని మెచ్చు నీకుఁ బ్రతియాహా నీవెగా! రాఘవా!

ఉ. ఎక్కడనెప్డు "రామ"యను నెవ్వరిపల్కను విన్నఁ దత్క్షణం
బెక్కడలేనిమోదమున నెంతయుఁ బొంగుచు, "రామ,రామ"యం
చక్కడ కేఁగి, పాడుచును నాడుచు సొక్కుచు నశ్రుధారలన్
గ్రక్కన రాల్చు పావనిముఖాంబుజ మెన్నఁడు చూతు?రాఘవా!

ఉ. అక్కఱలేదు వాహనము, లక్కఱలేదు ధనంబు, కీర్తియా
యక్కఱలేదు, జవ్వనులు నక్కఱలే దధికారయోగమా
యక్కఱలేదు, నిక్కముగ నక్కఱలే దిల నెట్టిభోగముల్
చిక్కులఁబెట్టకుండననుఁ జెంతను జేర్చినఁ జాలు రాఘవా.

శా. నీతండ్రిన్ మును సత్యబద్ధు జలుపన్ నీ వెల్లరాజ్యంబు సం
ప్రీతి న్వీడి ప్రయాణమానెడ, "నను న్నీవెంటఁ గొంపోవరే
మీతోఁగూడ వసించునప్పుడు వనంబే నాకయోధ్యాపురం
బై తన్వి న్గలిగించునం చెలుఁగరే ప్రాణేశ్వరా"యన్న యా
సీతాదేవి మహోక్తులెల్లపుడు రక్షించు న్ననున్ రాఘవా!

శిశుక్రీడాపరత్వము

కొప్పర్తి నారాయణమూర్తి, బి. ఏ., ఎల్. టీ., గారు, సాహితీసమితిసభ్యుడు

శిశువుల కందఱకు వారిపుట్టుకతోడన కొన్ని సామాన్యలక్షణము లుండును. అందు చుఱుకుదనము విశేషముగా నుండు టొకటి. ఈ కారణముచేతనే మిక్కిలి పసి శిశువులందును అవయవచలనమును చూచుచున్నాము. కొన్నివారములు పెరిగినపిల్ల యయినను కాళ్లను చేతులను కదల్చుచుండును. కాని అది కదల్పవలెనను నుద్దేశముతో కదల్పదు; దానిలో నిమిడియున్న చుఱుకుదనము పైకుబికి అవయవచలనపూర్వకముగా మనకు తెలియబడును. తనకాళ్లుచేతులు కదలుచున్న శిశువునకు మిక్కిలి సంతోషము. మన మాకదలిక కేమాత్రము ఆటంకము కలుగజేసినను అది యేడ్చుచు తనయనిష్టతను జూపును. తిరుగ ఆయాటంకమును తీసివేసినతోడనే ఏడ్పుమాని కరపాదములను విచ్చలవిడిగ కదల్చుచు ఆనందించుచుండును.

రెండు మూడు మాసములు వచ్చినపిమ్మట నోట ధ్వనిచేయుట కొంతవరకు దానికి పట్టుపడును. అప్పుడు కొన్నిహల్లులను 'త,' 'ప,' మొదలయినవానిని తఱుచుగ నుచ్చరించుచు నాడుకొను చుండును. అక్షరముల నుచ్చరించునపుడు కలుగుధ్వనివలన దాని చుఱుకుదనమును చూపుట కొకమార్గము కలుగుటచేతనే శిశు వట్టిధ్వని చేయుచుండును. ఇందు శిశువునకు నియమితోద్దేశమేమియు నుండదు.

రమారమి సంవత్సరము గడవనుండు శిశువు ఒకచోటనుండి మరియొకచోటునకు పోవ కొంతవఱకు కలవడియుండును. ఈ శక్తిని ఆధారముగ జేసికొని దానిని పలువిధముల పలుమాఱులు కదల్చియు, ఆ వస్తువును నేలపై కొట్టి అట్లు చేయుటచే కలిగిన శబ్దమున కానందించియు, నాడుకొనుచుండును. ఇప్పుడు శిశువు నవయవచలనము పూర్వమున్నంత విచ్చలవిడిగ నుండదు; దానిని కొంతవఱకు శిశువు తనవశము చేసికొని యుండును. శరీరము, కన్ను, చెవి మొదలయిన యింద్రియములు చుఱుకుగా పనిచేయుటయే యీయీడుశిశువుల కానందము. 'అక్క', 'అమ్మ', 'తాత', 'అత్త',—ఇట్టి శబ్దముల నుచ్చరించి ఆధ్వనివిని యానందింతురు. ఇదియే వారియాట.

శిశువులకు భావనాశక్తియు కల్పనాశక్తియు మిక్కుటముగ నుండి మనము గ్రహింపగష్టముగ నుండుమార్గములు వారిని సంచరింపజేయును. శిశువులందలి యిట్టిశక్తి యేమాత్రమయిన క్రియారూపమున స్పష్టపడినపు డాశిశు వాడుకొనుచున్నదని యందుము. "మేము బువ్వాలాట ఆడుకొంటాము" అని శిశువు లనుట మన మెఱిగినదే. ఇట్టి శిశువుల యాటలందు చాలవఱకు కల్పనముండును. కొంతవఱ కవి ప్రపంచముతో సంబంధించి యుండకపోవు.

శిశువుల కెవరయిన నాటల నేర్పింపవలెనా? ఒకవేళ నేర్పినను అవి వారికి రుచించునా? వారివారి యూహానుబట్టి, కల్పనాసామర్థ్యమునుబట్టి, శిశువులే యాటల నేర్పఱచుకొందురు. అవియే వారి కాహ్లాదకరముగా నుండును. శిల్పి, చిత్రకారుడు, కవి—వీరు శిల్పము, చిత్తరువు, కావ్యములమూలమున వారి 'కళ' నెట్లు చూపుదురో యట్లే శిశువులును వారియాటలమూలమున వారియందలి కళానైపుణ్యమును స్పష్టపఱతురు. వారిమనస్సున కామోదము కలుగజేయు నూహను తగురీతిని తగురూపమున జూపుటకు వారలందు మిక్కిలి పోలిక గలదు. ఆరూపములలో ఆట ముఖ్యమయినది. ఆటయందు దృష్టి నుంచి ఆడుచున్న శిశువున కింకేమియు గోచరింపదు. ఆకలికూడ బాధింపదు. తన యాటయందు తనకు తోడ్పడువస్తువులే యెప్పటికి తనస్నేహితులు, తనసర్వస్వము. తన యూహాప్రకారము ఆడుకొనుటయందే సర్వవిధముల ప్రయత్నించును.

ఎడమచేతిని దొప్పగా పెట్టి అందుండి దేనినో కుడిచేతితో తీసినట్లు నటించి చిన్న స్తంభముపై పూయుచుండ రెండేండ్లన్నరపిల్లను చూచితిని. కుంకుమబరిణనుండి కుంకుమము తీసి యొకరికి బొట్టు పెట్టుట శిశువునుద్దేశము. దీనినే పైకి ఆటరూపమున చూపుచుండెను. ఈయాట యాడునపుడు కుంకుమబరిణి లేదని తలచి ఆటను మాని వేయునా? లేక దానికై ప్రయత్నించునా? అది లేకపోవుట ఆటంకమా, లోపమా? తన కందుబాటులో నున్నవస్తువులనే తనయాటలో కావలసిన ఉపకరణములుగాను, పాత్రలుగాను భావించి తనయూహను వెల్లడిపుచ్చును. కఱ్ఱను గుఱ్ఱముగా భావించి పిల్లలాడుకొనుట గలదు. చిన్నబల్లకు తాడుకట్టి దానిని బండి యని తోలుచుందురు. రెండుగోడలమూలను ఇల్లుగా జేసికొందురు. పరిస్థితులనెల్ల వారి యాట కనుగుణముగ నుండువస్తువులుగ భావించి యాటలాడుకొందురు. ఆయాటలమధ్య ఆయాపరిస్థితులు కేవలము తామనుకొనినవస్తువులే యని గట్టినమ్మకము. ఇట్లు శిశువులు తమయాటలయందే తాము లీనమయి, పరిస్థితుల యాటంకమును వారి భావనాదార్ఢ్యముచే జయించి వానిని తోడ్పడ జేసికొందురు. ఒక్కొకపుడు పరిస్థితుల కనుగుణముగ తనయాటలు కొంతవఱకు మార్చుటయును గలదు.

ఈవిధమున భావనాశక్తిచే ప్రేరేపింపబడి రూపకప్రదర్శనమందు పాల్గొనుటకు శిశువులకు ఆటలయందుగల యమితోత్సాహమే కారణము. పిల్లి కుక్క వీనిపిల్లలకును కొంతవఱకు భావనాశక్తి యున్నప్పటికిని అవి శిశువులవలె పలుపాత్రల స్వీకరించుకొని యాడుకొనజాలవు. గుడ్డపేలికను చూచి దానితో చెలగాటలాడుట కుక్కపిల్లకును, పిల్లిపిల్లకును సహజమే; కాని కుక్కపిల్ల లింకొకజంతువువలెగాని, మనుష్యునివలెను గాని నటించి యానందింపలేవు. ఇతరమను

జులయొక్కయు, జంతువులయొక్కయు చేష్టలను జూపి వానివలె నటించుట శిశువులకే చేతనవును.

కేవలమన్యరూపధారణము శిశుస్వభావమునకు చెల్లును. గుడిలోని దైవప్రతిమ, మహారాజు, రాణి, దుకాణదారుడు, చాకలివాడు, అదియిది యననేల? ఉత్కృష్టజీవనముగలవారిని, అత్యల్పజీవనము గల వానిని, కడకు అచేతనపదార్థములరూపమునుగూడ శిశువు భావమున ధరించి యాడును. పువ్వుల నమ్ముదానివలె నొకప్పుడు కేక వేయుచు నఱచి యింటనున్న యందఱిని జేర్చి,

'పువ్వులమ్మ పువ్వులోయి!
మేలుగులాబీ పువ్వులోయి!
ఎంతో పెద్దవి పువ్వులు
బాగావిడిచిన పువ్వులు
కొనరమ్మా యీపువ్వులు.'

అని యఱచును.

ఇక కొంతసేపటికి గుడ్డలమూట నొకదాని బుజాన వేసికొని, చాకలివానివలె బట్టల నొప్పగించును. మఱియొకకొంతసేపటికి చేతుల మీదను మోకాళ్లమీదను ప్రాకుచు 'అమ్మా' 'అమ్మా' యని ఆవు లఱచునట్లు అఱచును. అట్లుచేయునపుడు దగ్గఱ మనుష్యులనుగాని వస్తువులనుగాని పొడవబోవుటయు గలదు. చిన్నచీమ యయి కుట్టబోవుట గూడ కొందఱుశిశువులందు చూచియున్నాము. మూడుసంవత్సరముల యీడుపిల్ల తనజతగాండ్రతో, “నేను నాన్నని, కచేరినుంచి వస్తానట, మీకు మిఠాయి తెచ్చిపెడతానట.” అని చెప్పుచుండగా వింటిని. శిశువులభావమున పొందుటకు ప్రపంచమం దెవ్వరుగాని, యేవస్తువుగాని అసాధ్యమైనది కాదు.

పసితనమందు పిల్లలకు వస్తుచలనమం దెట్లు ఆసక్తియు ఆనందము కలుగునో, అటులే రూపకముల ప్రదర్శించుటయందును గూడ వారు త్వరితకాలములో తమ రూపముల మార్చుచుందురు. ఆవువలె కొంతసేపు నటించిన ఆక్రియయం దుత్సాహము తగ్గి చాకలివాడుగా మాఱును. ఒకేదానిపై దృష్టి నిలిపి యుంచుట శిశువులచేత గాదు. కాని, వా రెదిగినకొలది, అయిదారు సంవత్సరముల వయసు రాను వారు దినమంతయు ఒకేరూపమున నున్నట్లు భావించుకొని, నటించుచుందురు. “అక్కా! నేను బొమ్మలను అమ్మినానే; ఆరోజున నీకిచ్చిన బొమ్మ యెక్కడ పెట్టావు?” అని యొకపిల్ల యడిగెను. ఆ పిల్లయే, “పాపాయీ, ఇవాళ నేను నీకు అమ్మని; నీకు బువ్వపెట్టి ఉయ్యాలా ఊపుతానే” అని పదినెలల పిల్లతో చెప్పుచుండెను. ఒకరోజున, ఆదినమంతయు 'పాపాయి'కి సంరక్షణ చేయుటలోనే గడపిన దాపిల్ల.

పైని చెప్పినట్లు మార్పు అనిన పసివాండ్రకు మిక్కిలియిష్టము. ఈకారణముచేతనే యయియుండవచ్చును, వారు అన్యరూపముల ధరించినట్లు భావించి నటించుట. వా రెప్పుడు రూపమును మార్చి వేఱురూపమును పొందినట్లు ఊహింతురో, అప్పుడే వారి పరిస్థితులను నూతనరూపమునందు వారి కుచితమని తోచునట్లు మాఱుచుండును. వారిభావమందు ఏదయిన పనిచేయవలెననియు, అట్లు చేయుటకు వీలుకానపుడు, ఆయా చేతల నటించుటయు మిక్కిలి పసిపిల్లలకుగూడ స్వభావమే. ఏడాదిలోపుపిల్ల దగ్గఱనున్నపాత్ర నందికొని దానిని నోటియొద్ద బెట్టుకొని అందేమియు లేకున్నను త్రాగుట నభినయించును. వర్షము కురిసి చిన్నగుంటలో, కొంతనీరు చేరినది. దానిని చూచినతోడనే చెఱువు జ్ఞాపకమువచ్చినది కాబోలు. పిమ్మట చెఱువునొద్ద బట్టల నుతుకుట స్ఫురించియుండనోపును. సుమారు మూడున్నర సంవత్సరముల పిల్ల చిన్నగుడ్డను గుంటవద్దకు తీసుకొనిపోయి దానిని ఉతుకుచున్నట్లు నటించును. పుల్లను తీసికొని మరియొక చిన్నపుల్లతో ఫిడేలు వాయించినట్లు గీయుచు ఏదియో, పాటపాడుచు నాడుకొనును.

పిల్లలకు పరులను చూచి వారిరీతులును బాగుగ గమనించి ఆ రీతుల నభినయించు శక్తియు నాసక్తియు ఎక్కువగ నుండును. పిల్లల యాటలలో చాలవఱకు అభినయ ముండునను మాట వాస్తవమే; కాని తా మట్లు అభినయించుచున్నట్లు వా రెఱిగి యుండరు. మొదట కొంత కాలమువఱకును అట్లు వారికి తెలిసినయెడల ఆటలయందలి సారమంతగ గ్రహించి వారంతగనానందింపరు. అయినను ఈసందర్భమున నింకొకటి యోచింపవలసియున్నది. గాజుల నమ్మువానివలె నటించు పిల్లవానికి వానివద్ద నిజమయినగాజులు లేవనియు, తానిచ్చునవి గాజులు కావనియు, తాను పుచ్చుకొనునవి నాణెములు కావనియు తెలియకుండునా! వయసు కొంత వచ్చినవారికి తాము ఆట నాడుచుంటిమనియు నిజమయినచేత చేయుట లేదనియు తెలియును. ఇట్టిపిల్ల లేవయిన వారితో వారే, అనగా ఒంటరిగా నాడునప్పుడు పెద్దవా రెవరయిన చూచుచున్నట్లు తెలిసినచో నవ్వి సిగ్గుపడుదురు.

పిల్లలు ఆటలాడుట వారి యానందముకొఱకే గాని ప్రదర్శనము గావించి యొరులమెప్పు వడయుటకు గాదు. తన యూహలకు సరిపోవునట్లు వస్తువుల నమర్చి యుంచి వానితో తాము సంబంధము కల్పించుకొని వానిని తమకు తోడ్పడునటులు చేసికొనుటయే వారి యానందమునకు కారణము.

చిన్నపిల్ల లిట్టి నాటకముల నాడునపుడు నియమితరంగములతో గాని యుపకరణములతో గాని వారికి పనిలేదు. కొంతమంది పిల్లలు కలిసియాడునపుడు తగుపాత్రధారు లుందురు. అట్లు లేకున్నను నాటకమున కభ్యంతరము కలుగనేరదు; ఏలన, ఒక్కశిశువే చుట్టుప్రక్కల నున్న వస్తువులలో కొన్నిటిని పాత్రధారులనుగా భావించి మఱికొన్నిటిని వలయునుపకరణములనుగా నుపయోగించి తానే సూత్రధారుడయి నాటకమంతయు జరపుకొనును. ఇట్లు ఒకేపిల్ల నాటకమంతను ఆడుటకు కల్పనాశక్తి మిక్కుటముగా కావలెను. తా నొక్కతెయే ఒకమూల కూర్చుండి రెండు పాదములు పొయ్యివలె దగ్గరగా జేర్చి దానిపై 'ఉత్తుత్తి' బువ్వను వండి 'ఉత్తుత్తి' అతిథులకు వడ్డించి

భోజన మిడుట చూచియే యుందురు. కేవలకృత్రిమచేష్టల చేయుట యొంటరిగనుండుపిల్లలకు సహజము; వీనికై ఎక్కువ భావనాశక్తియు, చుఱుకుదనము, తెలివియును కావలెను. లేకున్న అచేతనపదార్థముల తనమిత్రులగా భావించి వానితో మాటలాడుచుండుట సాధ్యమగునా!

బాహ్యప్రపంచమందు శిశువులకు కనబడని వస్తువులను పరిస్థితులను వార లూహాప్రపంచమునుండి గ్రహించి వానిలోపమును దీర్చుకొందురు. కొంతకాల మట్లు జరిగిన పిమ్మట 'ఉత్తుత్తి' ఆటలయం దాసక్తి తక్కువయి కేవలవస్తురూపములయిన బొమ్మలనే చెలికాండ్రగా చేసికొని వానితో నాడుకొనుచుందురు.

బాలురును బాలికలును బొమ్మలను తమమిత్రులవలె తలంచి మిక్కిలి ప్రేమింతురు. ఈ యవస్థయందు వారికిబొమ్మలే ప్రపంచమం దెల్ల ముఖ్యమైనవి. బొమ్మలతో నాడుచు తన్మయత్వమును జెంది ప్రపంచమునే మఱచియుందురు.

కొంతెబరువున్నచిన్న రాతిని చంకబెట్టుకొని దాని ముద్దాడుట చూచి యదియేమనిమూడుసంవత్సరముల యీడుగలపిల్లను నే నడుగ, 'పాపాయి' 'అయ్యో నీకుతెలియదా?' అని బదులుచెప్పెను. ఆరాయి నిజముగ పాపాయి యనియు తనభావనయే నిజమనియు ఆబిడ్డ కెంత నమ్మకమో. రాతిని కాలిమీద పడవేసికొనునని భయముచేత, అంగడికి బోయి చందనపుబొమ్మను, చెక్కటిబొమ్మను, కొనితెచ్చి బిడ్డ కిచ్చితిని. ఈబొమ్మను చూచుటతోడనే అధికోల్లాసము జెంది తన (రాతి) పాపాయిని గూటిలోనుంచి చందనపుబొమ్మను చేతబట్టుకొని కొంచెము సేపుమాత్రమే గంతులు వేయుచుండెను. పిమ్మట నీబొమ్మను వదలివేసి తన (రాతి) పాపాయినే చంకబెట్టుకొని తిరుగుచుండెను. శిశువులకు తా మేర్పఱచుకొనిన బొమ్మలయందే యెక్కువప్రీతి, యెక్కువ విశ్వాసము కాబోలు!

ఈ 'పాపాయి'కి ప్రాణ మున్నదనియు తన కున్నయూహాలు ఇష్టానిష్టములు, భావములు, చేష్టలు ఉండుననియే బిడ్డకు పరమ విశ్వాసము. ఆరాతిని తనబుగ్గవద్ద నిడుకొని 'నన్ను ముద్దెట్టుకో అమ్మా' అనును. తనకు నిద్రవచ్చునపుడు 'పాపాయికి' కూడ నిద్ర వచ్చునని భావించి 'పాపాయీ నిద్రవస్తుందా? బజ్జో!' అని చెప్పి దగ్గఱ నెవరయిన శబ్దము చేయుచుండిన వారిని జూచి 'నాపాపాయికి నిద్రవస్తుంది; ఇక్కడ అల్లరి చేయకండి!' అని ఆజ్ఞాపించును. 'పాపాయి'కి సౌఖ్యమును గూర్చుటకు ప్రపంచమం దెల్లరును బాధ్యులని బిడ్డ యుద్దేశము. ఆపాపాయికి నూనెపట్టించి నీళ్లుపోయును; బువ్వబెట్టును, తనప్రక్కనే పరుండబెట్టుకొనును, పాలిచ్చును, దానితోనే దినమంయు గడపుచుండును. చెలికాండ్రతో గూడ నాడునపుడును 'పాపాయి'నిగూడ నాటలో నొకరినిగా చేసికొందురు.

తనసౌఖ్యమును చూచుకొనుటకంటె, 'పాపాయికి' సౌఖ్యమును గూర్చుటయే ముఖ్యము, బిడ్డకు. తండ్రి కచ్చేరీకి పోవునపుడు, 'నాన్నా! నాపాపాయికి మితాయి తెచ్చిపెట్టు, మరచిపోకు' అని యెంతో చెప్పును. గచ్చునేలపై 'పాపాయి'కి గుడ్డలను పఱచి, పక్క నమర్చి దాని నుంచును. దానిప్రక్కను తాను వట్టిగచ్చుపైననే పండుకొనును.

ఇట్లు ప్రేమాతిశయమును జూపుచున్నను, ఒక్కొకప్పుడు 'పాపాయి'పై కసరుకొని శిక్షించుటయు కలదు. ఒకరాతిముక్కను తెచ్చి దానిని బొమ్మగా భావించి దానిని నిలువబెట్ట బ్రయత్నించినను ఆరాయి క్రిందకు పడిపోవుచుండెను.

అప్పుడు బిడ్డకు మిక్కుటమగుకోపమువచ్చి 'నువ్వు చెప్పినమాట వినవు, నిన్ను ఎత్తుకోను, పో' అని తాను లోనికి పోయెను; కాని దానితలపు ఈరాతిపైనే యున్నది కాబోలును. తిరిగి కొంతసేపటిలో వచ్చి 'ఏడవకమ్మా, ఏడవకు; ఎత్తుకుంటానులే' అని తనపశ్చాత్తాపమును వెలిపుచ్చి బొమ్మను ఊఱడించెను.

శిశువులం దెల్ల గాన్పించు నిట్టివిభ్రమమునకు వారికల్పనాశక్తి యొక్క ఉత్కృష్టతయే కారణము. బొమ్మలను నిజమయినపిల్లలవలె నూహింతురు. ఆబొమ్మలకు ఉపచారముల చేయుటయం దెక్కువ ఉత్సాహము. వెండ్రుకలులేని బొమ్మకంటె వెండ్రుకలున్నబొమ్మపై నెక్కుడు ప్రేమ. ఏలన, దానికి తలదువ్వుటకు అవకాశ మున్నది.

ఇట్టిభ్రమకు లోనయియుండు శిశువులకు, వా రాడుకొనుచున్నవి వట్టిబొమ్మలని మనము చెప్పిన వారికమితమైనకోపమువచ్చును; వారిమనస్సున కెంతయో నొప్పికల్గును; తమ్మును తమ బొమ్మలను గూడ దూషించినట్లు వారు నిజముగా దలంచి యలుగుదురు. ఒకపిల్ల 'కుక్కపిల్ల'వలె నున్నకఱ్ఱబొమ్మతో ఆడుకొనుచుండ, దాని కఱ్ఱతో జేసిరని యెవరో యనగా వినిన, దాని కెంత కోపము వచ్చెనో ఈ క్రిందిపద్యమువలన తెలియును.

అమ్మ! నే నాడుకోను చిన్నమ్మతోటి,
నాదుకుక్కపిల్లను చూసి నవ్వుతుంది.
కఱ్ఱముక్కలతో దీన్ని కట్టిరంట!
కుక్క కాదంట చూడవే! ఒక్కమాటు.
పిచ్చి పట్టింది కాబోలు పిల్ల కిప్డు!
ఇంత మంచిది యుంటుందె యెక్కడైన?
అస్తమానము నాకేసి చూస్తు ఉంది,
కళ్లు మూయనె మూయదు కాస్తయైన,
నేను లేకుంటె పాప మెంతేను సేపు,
గొల్లు మని యరుస్తుంది నాపిల్ల, కాదె?
బుల్లి దించక్క యీకుక్కపిల్ల నాది
తే దిలాంటిది చిన్నకు లేదు కాదె!
అమ్మ! నే నాడ నింక చిన్నమ్మతోటి.
కుక్కపిల్లంటె దానికి వెక్కిరింత
పట్టి లాగుతుందే దీన్ని! గట్టిగాను.
పాప మాకలి అవుతుంది పాలు దీని
కడుపు నిండాను పొయ్యవే! కన్నతల్లి!
కఱ్ఱముక్కలలో దీన్ని కట్టిరంట,

కుక్క కాదంట చూడవే, ఒక్కమాటు;
అమ్మ నే నాడ నింక చిన్నమ్మతోటి!

పైని చెప్పబడిన యింకను గొన్నియంశములకు ఈ పద్యము దృష్టాంతముగ జెల్లును.

ఇంత భ్రమావిష్టులయి సంచరించు నవస్థయందును కొన్నిక్షణములలో బొమ్మలయందు నిర్లక్ష్యభావమును జూపుటయును గలదు. ఆవరణములందు బొమ్మల నెచ్చోట నున్న నచ్చోట పారవైచి యుందురు. బొమ్మలు సజీవులు గావనియు, నాటవస్తువులనియు రానురాను శిశువు లప్పుడప్పుడు తెలిసికొందురు కాబోలు. తెలిసికొన్నను, వారీ విషయమును బాగుగ గ్రహించి యిదివఱకున్న తమయూహలను మార్చుకొనుటకు తగుకాలము కొన్ని సంవత్సరములు జరిగినగాని తటస్థింపదు. శిశువులకు ప్రప్రథమమున బొమ్మలయందు పూర్ణవిశ్వాసముండును. పదప వారనుమానపడుచుందురు గాని విశ్వాసమును పూర్తిగ పోగొట్టుకొనరు. సుమారు పది వత్సరములు గడచినపిమ్మట బొమ్మలనైజమును గ్రహించి వాని నంతగ జేర్చుకొనరు.

ప్రపంచమందలి ప్రతివస్తువునకును స్వతంత్రముగా వర్తించు శక్తి గలదనియే శిశువులయూహ. కదలుచున్న బొంగరమును ఆపుటయందు వారికుత్సాహము. ప్రాకుచున్న చీమను జూచిన దానిచలనము నాప జూతురు. కదలకుండనున్నవానిని కదపబ్రయత్నింతురు. తమ యిష్టము వచ్చినట్టుల ఇతరవస్తువులను వర్తింపజేయుటకు మిక్కిలి ప్రయత్నింతురు. అట్లు చేయగల్గిన మిక్కిలి యానందము, చేయలేకపోయిన వారు చిన్నపోయినమోముతో నుందురు. ఇతరవస్తువులను స్వాధీనపఱచుకొనుట వారి యాసక్తి.

కొంతకాలము జరిగినపిదప ఆటలయందు తోడివారితో పందెము వేసికొని వారిని గెలుచు నుద్దేశముతో వర్తించుటకు వారు మొదలిడుదురు. ఈ యుద్దేశమయినను చాలకొలదికాలముండి, ఆట ముగియకపూర్వమే క్షీణించిపోవును. ఇద్దఱు పిల్లలు పందెము వేసికొని పరుగిడుదురు. కొంతదూర మరిగిన నొకపిల్ల వెనుకబడును; అయినను ముందుపోవుచున్న పిల్ల పోవుట మానక పరుగిడుచునే యుండును. పరుగిడుటకు గెలుచు నుద్దేశము కారణమయినను, కొంతసేపయిన పిమ్మట ఈయుద్దేశము పోయి, పరుగిడుట కేవల ముద్దేశరహితమైన యాటగా మాఱును. పందెమున గెలువవలెనన్న ఆసక్తియు పూనికయు తగ్గిపోయి ఆటగా పరుగెత్తుటయందు పూనిక హెచ్చును. ఇట్టిపూనికయు తగ్గిపోయి ఆటగా పరుగెత్తుటయందు పూనిక హెచ్చును. ఇట్టిపూనికమూలమున తమ యవయవములను, చుట్టుప్రక్కల నుండు వస్తువులను శిశువులు స్వాధీనపఱచుకొను చుందురు. ఇందు వారిశక్తి హెచ్చినకొలఁది నూతనవస్తువులనుగూర్చి ఎక్కువగా తెలిసికొనవలెనని కుతూహలము హెచ్చును: శిశువులు జ్ఞానమును సంపాదించుటలో నిది యొకముఖ్యమైనమార్గ మని వేఱుగ చెప్పనవసరము లేదు.

ఇదివఱకు చెప్పఁబడిన యంశములఁబట్టి శిశువులకు ఆట లెల్లప్పుడును ఆహ్లాదకరములుగ నుండుననియు, హాస్యోపేతము లనియు తలఁచెద రేమో, అట్లుగాదు. పిల్లలకు 'బూచాడు' ఎంతభయంకరముగ నుండును! అయినను వానిని వారియాటలయందు పిల్లలు సూచించుట మానుదురా? దయ్యములు, రాక్షసులు, దొంగలు, అరణ్యము మొదలయినవి వారికి భీతిని కలిగించును. ఇట్టివానికిని ఆటలయందు తావిత్తురు. పిల్లలయందలి భావముల నేది యెక్కువగ కదల్చి యుత్సాహంగ జేయునో దానియందే వారి కాసక్తి; ఏభావము జనించినను సరియే.

అందుచేతనే దయ్యములనుగూర్చి తెల్పుపుక్కిటిపురాణములందు శిశువులకు నమ్మిక యెక్కువ. ఆటయందు 'ఆవు'గా భావింపబడిన పిల్ల పొడువవచ్చిన, నాటలోనివారు నిజముగా ఆవుపొడువవచ్చిన ఎంత భయపడుదురో, అంతభయమును పొందుదురు.

పెరుగు నమ్మువానివలె నటించుచున్నపిల్లవాడు, ఎంతయో శ్రమపడుచు, అతిజాగ్రత్తగా స్వల్పవిషయములలో గూడ వానివలెనే యాచరించుటకు ప్రయత్నించును. నెత్తిపై నున్నతట్టను పట్టుకొనుటలో నేమి, నడచుటలో నేమి, కేకవేయుటలో నేమి, ఎల్లవిషయములందును వానివలెనే చేయుట కెంతయో యోచించి వర్తించును. ఇది సులభమా? హాస్యమా? కేవల ముల్లాసదాయకమా?

పైని ఉదాహరించినవిషయము లన్నియు సామాన్యముగా ప్రతిశిశువునకును వర్తించినను, ఏయీడున శిశు వెట్టియాట లాడు ననువిషయము దానినైజమునుబట్టి యుండును.

శిశువుల చేష్టలందు మనకు అత్యద్భుతమును గొల్పువిషయము నొకదానిని చెప్పవలసియున్నది. కదలికగలప్రకృతియందలివస్తువులు తనవలెనే యాటలన్న కుతూహలము కలదనియు, తన చెలికాండ్రే యనియు, తన్ను ఆడుకొనుటకు పిలుచుచున్నవనియు భావించును. ఇట్లు భావించుట యుద్దేశపూర్వకముగ కాకున్నను, మన కెంత హృదయరంజకముగను, ఆశ్చర్యముగను ఉండునో యించుకయోచించిన చాలును. ఈ క్రిందిపద్యములు ఈ విషయమును స్పష్టపఱచుచున్నది.

అమ్మ, చూడవె ! ఆడుకొనుటకు
పిలచు చున్నవి వెళ్లివచ్చెద.

ఆకు లల్లల లాడుచున్నవి
చేతసైగల చేయుచున్నవి|| అమ్మ||

పిల్లగాలులు మెల్లమెల్లన
తాకి పోవును త్వరగ లెమ్మని|| అమ్మ||

ఆకసంబున ఆతురముగా
మెలగుచున్నది మేఘు మల్లదె ! ||అమ్మ||

చెట్టుపై నవె పిట్టలున్నవి
రమ్మ రమ్మని, రవముసేయుచు|| అమ్మ||

నాదు రాకకు నమ్మకముతో
ఎదురు చూచును ఇనుడు మింటను|| అమ్మ||

చెలువులోపలి చిన్న కెరటము
కదలుచున్నది ముదము జెందుచు॥ అమ్మ॥
ఘుమ్మ ఘుమ్మను కమ్మతావుల
పొల్చు జూపును పువ్వు లెంతయొ॥ అమ్మ॥
ఇంతమందియు ఎంతసేపుగ
వేచియుండిరో ప్రేమతోడుత ! ॥అమ్మ॥
వీని జేరక నేను మాత్రము
ఇంటనుండుట ఏల అమ్మరో? ॥అమ్మ॥

* * * * *

గాలి

నాతోడ నాడును నన్నాడనీదు
నన్ను ముట్టుచునుండు నాకంట బడదు
చెట్లచాటున నుండి చెంతకు వచ్చి
ప్రొద్దున లేపును ముద్దుల బెట్టు
పవళించు సమయాన పాడుచు విసరు
ఎండవేళను నైన నెగురుచు వచ్చు
నను జూచి పోవంగ కనులార గాను
వడవడ వణకుచు వానలో దడిసి
వెదకుచు వచ్చును బెదరించి పోవ
మేఘాల దరుమును మెట్టలపైకి
సంతోషమును గూర్చు చాలగా నాకు
పడుచు లేచుచు వచ్చు నడిరేయి నైన
భ్రాంతి పుట్టినయపుడు పాప మాగాలి
గట్టిగా దానిని పట్టుకో జూడ
మాయమైపోవును మంత్రించినట్లు!

నిజముగా జరిగిన రెండుకథల నీక్రింద చెప్పుచున్నాను. వానిని బట్టి శిశువులకు ఆటలయం దమితకుతూహల మని తెలియవచ్చును.

అయిదుసంవత్సరములబిడ్డ గంతులువేయుచు చెలికాండ్రతో నాడుకొనుచుండ, దానితల్లి ఆఆట తెలియమిచే అల్లరి యని యుద్దేశించి, "అబ్బాయీ, చూడరా, కాంతం అల్లరి చేస్తుంది" అని తన పెద్దకుమారుడు, ఇరువదిసంవత్సరముల వయసు గలవానితో ఫిర్యాదు చేసెను. ఆతడు వచ్చి బిడ్డను చేయిపట్టుకొని తాను చదువుకొను గదిలోనికి తీసుకువెళ్లి కూర్చోబెట్టి ఇంక ఎప్పుడయినా అల్లరిచేశావంటె గుంజీలు తీయిస్తాను, జాగ్రత్త. మాట్లాడకుండా అలాగ కూర్చో." అనిచెప్పి, తాను పుస్తకమును చూచుకొనుచుండెను. రెండునిమిషములు మాత్ర మట్లు కూర్చుని "అన్నా, గుంజీలుతీస్తాను, వెళ్లనిస్తావా?" అని మిక్కిలి అమాయకముగా పిల్ల అడిగెను. అన్నగారు నవ్వి, ముద్దుపెట్టుకొని, వెళ్లి యాడుకొమ్మని బిడ్డకు సెలవిచ్చెను.

నేను నాస్నేహితులు నొకయంశమునుగూర్చిచర్చించుచు గదిలో కూర్చునియుండ బిడ్డ (మూడున్నరఏండ్లది) వచ్చి అలమారులోనున్న పుస్తకాలను కదపి క్రింద వేయుచున్నది. నే నాబిడ్డపై కొంచెము కోపపడితిని. అంత నాస్నేహితుడు నన్ను జూచి, "పిల్ల అంటే నీకు యెక్కువగారాము. కొంచెము భయంచెప్పకపోతే నెత్తెక్కి తొక్కుతుంది" అని నన్ను నెపపెట్టినాడు. నే నాతని తో "ఏలా భయం పెట్టాలో నాకు తెలియకుండాఉంది. నీవు కొంచెం భయంచెప్పుమా!" అని కోరితిని. అప్పుడాతడు కళ్లు గామెడు, ముక్కుమూరెడు, మొగము బెత్తెడుచేసికొని కోపమునునటించి బిడ్డనులాగి క్రిందకూర్చోబెట్టి చేతుల ముడిపించి "అల్లరిచేస్తే తన్నేస్తాను చూడు, కదలకుండా కూర్చో"అని ఆజ్ఞాపించినాడు. పిమ్మట మేము తిరిగి వాదములోనికి దిగితిమి. బిడ్డ చెప్పినరీతిని కూర్చున్నదేగాని దృష్టిమాత్రము అలమారుపైనే యున్నది. రెండునిమిషములు కూర్చున్నట్లే కూర్చుని, "నా కాచిన్నపాత్రకం ఇయ్యవూ?" అని వ్రేలితో చూపి యడుగుచునే లేచి అలమారువద్దకు పోయినది! తనశక్తియందు హెచ్చునమ్మకము గల్గియుండిన నామిత్రుడును విరుగబడి నవ్వసాగెను.

వర్షము

శృంగారకవి సర్వారాయఁడు గారు

నెమ్మది రాతి కెల్లరును నిద్దురవోయినవేళ నాకస
మ్మిమ్ముల నిర్మలం బయి రహింప నదెంతటివింతొ?!.చీకటుల్
గ్రమ్మ దనంత వాయువులు ఘుమ్మని వీవఁగ రేచి మేఘబృం
దమ్ములు కాఱుగ్రమ్ముకొని తామరతంపర లై తళత్తళల్
గ్రుమ్మరఁ గర్ణభేదనముఁ గూర్చు సెళప్పెళ లుప్పతిల్ల గ్రీ
ష్మమ్ము నడంప దాడిగొనుచందమునం జెలరేఁగి కాయమా
నమ్మున పొట్లకాయలగణమ్మున ధారల పెల్లుగట్టి భాం
డమ్ములఁ ద్రిమ్మరించిన విధమ్మున నిమ్మహియెల్ల నించి సం
ద్ర మ్మొనరించి వెల్లువపరంపర మేలును గీడుఁ గూర్చి తా
నిమ్మకు నీరుపోసినటు నెమ్మది నుండినయంత లేచి ఖే
కమ్ములు కంఠము ల్గళిపి గాఢరవమ్ము లొనర్చజాడ హ
ర్ష మ్మొనరించె విప్రవిసరమ్ముల వేదనినాదవైఖరిన్.

వర్ణవికాసము

చిల్లరిగె శ్రీనివాసరావు గారు

వర్ణభేదమునుగూర్చి యనేకదురభిప్రాయములు ప్రబలి యున్నవి. దానినిగూర్చి చిక్కుదీసి తెలియఁబరచుటకుఁ బ్రయత్నించు ప్రతివారును మఱింతచిక్కును గల్పించి పోవుచున్నారు. మనువు ప్రధానముగ నాలుగు వర్ణములను గూర్చి చెప్పుచు సంకరజాతులు వీనినుండి క్రమ అక్రమ సంయోగమువలన గల్గినవని చెప్పుచున్నాఁడు. ఈ మాటలు కేవల రూఢములుగఁ దీసికొనిన యెడల సంఘములోను సంయోగముకంటె దుస్సంయోగ మెక్కువగ నున్నట్లు బోధపడును. మనుస్మృతియందు ఒక్క యుదాహరణ తీసికొందము. చండాలజాతి సంకరజాతి యని మనువు చెప్పినాఁడు. బ్రాహ్మణస్త్రీయందు శూద్రపురుషునికి కల్గిన సంతానము చండాలుఁ డని చెప్పియున్నాఁడు. ఈ భారతదేశమునందు ప్రస్తుతము అయిదవవర్ణము పంచములు లేక చండాలురున్నారు. మనువు చెప్పినమాటయే సత్యమనిన యెడల ఎంతమంది బ్రాహ్మణకన్యలు శూద్రసంపర్కమును పొంది యున్నారో? యోచించిచూడుఁడు. శాస్త్రనస్మృతికారకులయొక్క వచనము రూఢముగాఁ దీసికొనఁ గూడదని స్పష్టముగా కనఁబడుచున్నది. ఇట్టి వాక్యము నేబ్రాహ్మణుఁడును దనకు గౌరవముగాఁ దీసికొనఁడు. ఎక్కడనైనను ఒకటిరెండు లేక కొన్ని దుస్సంయోగము లుండిన నుండవచ్చునుగాని కేవల మొకసంఘమంతయు నటు లుదయించినదని చెప్పనొప్పునా?

ఈ వర్ణభేదమును గూర్చి స్మృతికారకులును వాఖ్యానకర్తలును దప్పుచెప్పుటటుండ నవీనవిద్యావంతులును ఈ కలవరమునకు కొంత కారకు లగుచున్నారు. ఆర్యులెప్పుడో మధ్యయేషియానుండియో మఱియెచ్చట నుండియో భారతదేశము బయటనుండి దండెత్తివచ్చినారని సిద్ధాంతమును పాశ్చాత్యులు ఈమధ్యకాలమున బయలుదేఱఁదీసినారు. ఆ పాశ్చాత్యులయొక్క శిష్యులైన మనమందఱమును కొంత తెలిసియు కొంత తెలియకయు ఆ భ్రమలో పడిపోయినాము భారతదేశములో పుట్టి యుత్తమవర్గములోనికి వచ్చుట యసాధ్యమని మనకందఱకును ఒకపిచ్చపుట్టినది. మనలను పరిపాలించువారు నేడు శీతలదేశవాసులైనందువలన ప్రాచీనకాలములో నెల్లప్పుడును శీతలదేశవాసులే వీర్యవంతులనియు అట్టివారినుండియే నాగరికత యుద్భవించినట్లును మనము భ్రమపడుచున్నాము. స్వర్గీయ బాలగంగాధరతిలకుగారు ఆర్యులయొక్క ప్రాచీననివాసము ఉత్తరధ్రువమునొద్ద నని ఋజువు చేయుటకు ప్రయత్నించినారు. ఆ ఋజువును గూర్చి ఇక్కడ విమర్శించుటకు అవసరము లేదు. అది సత్యమైనను బ్రాహ్మణనాగరికతమాత్రము ఈదేశములో ప్రబలినదని చూపింపవచ్చును. ప్రాచీనకాలములో మానవసంఘములు భూమిని అంటిపెట్టుకొని యుండక పశుపాలకవృత్తిలో నుండి యొకదేశములోనుండి ఇంకొకదేశములోనికి ప్రవహించుచుండెడివి. కావున భారతదేశమునకు బయటనుండి యేసంఘములైన వచ్చియున్నను, అదేవిధముగ భారతదేశమునుండి సంఘములు బయటకుబోవుచుండెడివి. ప్రాచీనగ్రంథములగు వేదములందు ప్రాచీనకాలమునాఁటి సమస్తనాగరికసంఘములయొక్క విజ్ఞానము నుండియుండవచ్చును. వేదములు వేదవ్యాసునిచే క్రోడీకరింపఁబడినవని కూడ మనము చెప్పుకొనుచున్నాము.

ఈ ఆర్యులదండయాత్రనుగూర్చి పాఠశాలలయందు చదువుకొనినందువలన బ్రాహ్మణులు పరదేశమునుండి వచ్చి ఈదేశీయులపై సాంఘికముగ నత్యాచారము చేయుచున్నారను నభిప్రాయము ప్రబలుచున్నది. ఈ యభిప్రాయముచే బ్రాహ్మణులు నిష్కారణముగ గర్వపడుచున్నారు. తక్కినవర్ణములవారు వారియెడల నిష్కారణముగ ద్వేషపూరితు లగుచున్నారు. ఈ యార్యులదండయాత్ర మిథ్యయని యెఱుంగుటకు నేను భారతీయులను సవినయముగ ప్రార్థించుచున్నాను.

వర్ణభేదము హిందూదేశములో ఆధ్యాత్మిక ఉత్తమసృజనమను ధర్మముమీఁద నాధారపడియున్నదని హ్యావెల్ చెప్పుచున్నాఁడు. వర్ణభేదము ఆధ్యాత్మికోత్తమ సృజనముమీఁదనే కాదు ఆధిభౌతికోత్తమసృజనముమీఁదకూడ నాధారపడియున్నదనిమనము

చెప్పవచ్చును. శరీరముఖవైఖరిలక్షణములను పరీక్షించి చూచినప్పుడు ఉత్తమకులములందు అధమకులలక్షణములును అధమకులములందు ఉత్తమకులలక్షణములును గాన్పించుచున్నవి. ఇది కేవలము అక్రమసంయోగమువలన నని హ్యావెల్ చెప్పినట్లు చెప్పుటకు వీలులేదు. ఈ యుత్కృష్టనికృష్టలక్షణములు ఒక సంఘమునందే వధూవరుల నేర్పాటుచేయుటయం దున్నది. ఎంత నీచసంఘమునందైనను జాగరూకతతో వివాహసంబంధములు జరిపినయెడల నుత్తమరూపవిలాసములు సంతానమునందు కనఁబడునట్లు చేయవచ్చును. వృక్షములందును పశువులందును సత్సంపర్కముచేత నుత్తమజాతులను బుట్టించుట లేదా? అటులే జ్ఞానముగల మనుష్యులందు తగు జాగరూకత తీసికొనినయెడల నుత్తమరూపలావణ్యములు వచ్చునట్లు చేయలేమా? చేయవచ్చును. మనుజులందును పశువృక్షములందువలెనే రూపమే కాదు ముఖ్యము; గుణముకూడ ముఖ్యమే.

ఇఁక చిత్తవైఖరిని పరీక్షించి చూచినపుడు ఉత్తమవంశసంతానములందు కొన్నిచోటుల నధమలక్షణములును అధమవంశసంతానమందు కొన్నిచోటుల నుత్తమలక్షణములును గాన్పించుచున్నవి. దీనికి కారణము కేవలము కర్మ యనియే మనవా రెంచుచున్నారు. అది కావచ్చును కాకపోవచ్చును. పూర్వజన్మ విచారణలోనికి మనము ఇప్పుడు పోఁజాలము. కాని ఈ జన్మలో మనకు తెలిసినంతవఱకు మంచిగుణములు సత్సహవాసమువలనను దుర్గుణములు దుస్సహవాసమువలనను గలుగుచున్నవని మనము చెప్పవచ్చును. సహవాసము అనగా పరివేష్టనము. మనుజుఁడు కేవలము జననీజనకులయొక్క సంతానమే కాదు; సమాజసంతానముకూడనైయున్నాడు. తనచుట్టు నున్నవారియొక్క గుణదోషములు మనుజునికి కొంతవఱకు అంటును. అయితే మనుజుఁడు వానిని కొన్నియెడల నతిక్రమింపగలడు. ఆసంగతి వేఱువిషయము. మనుజుఁడు తల్లిదండ్రులకు బుట్టి శక్తిచాతుర్యములందు తల్లిదండ్రులను అతిశయించికూడ ఒక్కొకప్పుడు పోయినటులే, సమాజసంభవుఁడైనను ఒక్కొకప్పుడు సమాజము నతిశయించికూడ పోగలఁడు. ఒక్కొకప్పుడు క్రుంగికూడ పోవచ్చును. మనుజుని విషయములో నాకారణములన్నియు నరయుట మనకు సాధ్యము కాదు. మనుజుని చిత్తమును మంచికిగాని చెడ్డకుగాని చలింపఁజేయు యావత్తు రహస్యవృత్తాంతములును మన బహిరంగమైన లెక్కలోనికి రావు.

అయితే భౌతికరూపమునందుగాని చిత్తరూపమునందుగాని మనదేశములోని ప్రాచీనకాలపు పండితులు ఉత్తమసృజనమును గూర్చి బుద్ధిపూర్వకముగా ప్రయత్నము చేసినట్లు మనగ్రంథములందు గాన్పించుచున్నది. పాశ్చాత్యదేశములో నవీనకాలమునందు ఉత్తమసృజనమును (Eugenics) గూర్చి సర్ ఫ్రాన్సిస్ గిల్టన్ అను పండితుడు విశేషముగా పరిశ్రమచేసినట్లు తెలియవచ్చుచున్నది. ఈయుత్తమసృజనమును గూర్చి మనవారలుచేసిన ప్రయత్నము పూర్తిగ కొనసాగినదా కొనసాగుటకు సాధ్యమా యనుమాట వేరు. దానిని గూర్చి నే నిప్పుడు విమర్శింప దలచుకొనలేదు. ఇట్టి ప్రయత్నమునందు చాల కష్టము లున్నవనుమాట సత్యమే. త్రాగుబోతులును రోగపీడితులును సంసారము చేయుటవలన నీచసంతానమును బడయుచున్నారు గావున నట్టివారిని సంఘము నభివృద్ధిచేయకుండ కట్టుబాటులు చేయవలెనని సర్ ఫ్రాన్సిస్గిల్టను చెప్పుచున్నాడు. ఇది పూర్తిగ కొనసాగించుట కష్టము. సందేహము లేదు. ఆసంగతి మనకు ప్రస్తుతవిషయమున కవసరము లేదు.

కాని మనసంఘములో నట్టియుత్తమసృజనమును దృష్టియందుంచుకొనియే బ్రాహ్మణులు సంఘమునుండి వేరుపడియున్నారు. వారు కొంతవఱకు మద్యమాంసనిషేధమువలన నుత్తమసృజనము సేయఁగల్గిరి. వారు సంఘములోనుండి పైనిషేధమువలన వికాసము పొందినవారమని జ్ఞాపకముంచుకొన్నంతకాలమును సంఘములో నొకశాఖగా సంఘము నంటిపెట్టుకొని వా రున్నారు. కాని వారు రానురాను తమసంబంధమును మఱచిపోయి పైనుండి అనఁగా భారతవర్షముబయటనుండి గాని బ్రహ్మముఖమునుండి గాని వచ్చినామని భ్రమపడి తమబలమును తేజస్సును గోల్పోయిరి. ఒకచెట్టుయొక్క పుష్పము దానికే జ్ఞానమున్నయెడల తనకళ యంతయు వేళ్లనుండి వచ్చుచున్న దని తెలిసియుండవలెను. చెట్టు నంటియున్నప్పుడే పుష్పముయొక్క పరిమళమును ప్రకాశమునున్నవి. చెట్టునుండివిడివడిన నది తనలావణ్యమును గోల్పోవును. ఆవిధముగనే సంఘములోని యన్నివర్ణములవారు ఒక్కపోషకరసముచేతనే పెంపఁబడుచున్నారు. ప్రస్తుతము అన్నివర్ణములవారును ఒకరితో నొకరు సంబంధ

బాంధవ్యములు మాని విడివడి యుండుటచే నొకరిపై నొకరు పరాశ్రయజీవులై యుండి యత్యాచారములు సలుపుకొనుచు పరస్పరనాశనకారకు లగుచున్నారు.

ఈయుత్తమసృజనముకొఱకు చేసిన ప్రయత్నము మనకు మళయాళదేశములో నిప్పటికిని కనఁబడుచున్నది. ఇట్టిప్రయత్నము ఒకప్పుడు మనభారతదేశమునందంతటను నుండెనని చెప్పుటకు దృష్టాంతము లున్నవి. కాని ప్రస్తుతము మన మాయాచారములను అర్థముచేసికొనలేకపోవుటచేత నది బ్రాహ్మణులు నెలకొల్పినయత్యాచారముగా గాన్పించును. మళయాళదేశములోని బ్రాహ్మణులు దానియర్థమును గ్రహింపఁజాలక తాము నాయరుసంఘమునకు భిన్నులమనియు నాయరులపై తా మత్యాచారముచేయునధికారమును సంపాదించితిమని తలంచుచున్నారు. నాయరులు నంబూరిబ్రాహ్మణులు భిన్నజాతివారై తమ్ము వశముచేసికొని యట్టిదురాచారమును దెచ్చి తమపై బలవంతముగా వేసినారనియుఁ దలంపవచ్చును. కాని ఇది యథార్థము కాదు. బ్రాహ్మణనాయరు లిద్దఱును ఒక్కజాతివారిపైన జెప్పిన యుత్తమసృజనమును దృష్టియందు పెట్టుకొని యీయాచారమును మొదట పెట్టియుండిరి. కాని రాను రాను దానియొక్క యుద్దేశము చెడిపోయినందున నది దురాచారముగా పరిణమించినది. కాని వర్ణభేదమును గూర్చి విచారించినపుడు మొదట కొన్ని నాయరుజాతియందలి యుత్తమతరగతులవారే నంబూరి బ్రాహ్మణులుగా వికాసము నొందియుండిరని మనము చెప్పవలసి యున్నది.

ఈ యుత్తమసృజనమును దృష్టియం దుంచుకొనియే సమస్తప్రాంతములలోని వారును తమతమ సంఘములనుండి యుత్తమవర్గములు అనఁగా వైశ్యక్షత్రియబ్రాహ్మణవర్ణములను వికసింపఁజేసికొనిరి. ఆ కారణముచేతనే ఒక్కొక ప్రాంతములో వేఱువేఱు వైశ్యక్షత్రియబ్రాహ్మణశాఖలు గాన్పించుచున్నవి. పంచద్రావిడబ్రాహ్మణులును పంచగౌడ బ్రాహ్మణులును ఇంకను సారస్వతచిత్పావనులును మొదలగుబ్రాహ్మణులును ఇంక ననేకనాడిభేదములున్నబ్రాహ్మణులును పరీక్షగ విచారించినయెడల తక్కువవర్ణములనుండి వికాసము పొందినట్లు గల్పించుచున్నది. ఈ బ్రాహ్మణులు ఒకప్పుడు తక్కినవర్ణములతోపాటు మద్యమాంసములు పుచ్చుకొనుచుండినట్లు మన గ్రంథములందు కాన్పించుచున్నది. అంతేకాక గొప్పప్రఖ్యాతి వడసిన బ్రహ్మఋషులును శూద్రయోనులందు పుట్టినటుల గన్పించుచున్నది. ఈ సంగతులన్నియు నిక్కడ నేకరువుపెట్టిన గ్రంథబాహుళ్యమగును.

మద్యమాంసనిషేధము మంచిదైనను, అట్టి నిషేధము పూర్తిగ తమసంఘమునందు నెఱవేఱుటకు బ్రాహ్మణులు చేసినయేర్పాటులు కడు లెస్సైనవైనను నేడు దానిరహస్యము నెఱుగనికారణమున బ్రాహ్మణులును బ్రాహ్మణేతరులును వేరువేరైరి. ఈవిధముగనే బ్రాహ్మణులు తరువాత తక్కినవర్ణములవారును పూర్వమొక్కసంఘమైనను వేరువేరుగ చీలిపోయి తమతమ వర్ణములమధ్య నభేద్యమైనగోడలను నిర్మించుకొనుచున్నారు. మన ప్రాచీనగ్రంథములను బట్టి చూడ ఒక వర్ణములోనిపురుషుడు తనకంటె తక్కువవర్ణపుస్త్రీని వివాహము చేసికొనవచ్చునని యున్నది. ఈకాలములో నంతమాత్రము అవకాశమును లేదు. రానురాను వర్ణభేదముయొక్క కాఠిన్య మెక్కువగుచున్నది గాని తక్కువగుట లేదు. దీనికి కారణము వీరందఱును ఒక్కకడజాతినుండి వికాసముపొందినామని యెఱుఁగక ఎవరి మట్టుకు వారు ఆకాశమునుండి యూడిపడితి మని యనుకొనుచున్నారు.

గుణకర్మలవలనను విద్యాధనములవలనను వచ్చువర్ణభేదము పూర్తిగ మానవజాతినుండి పోవలెనని నా యుద్దేశమును గాదు. పోవునని నాయభిప్రాయమును గాదు. కాని వ్యక్తులు తమగుణకర్మలయొక్క ఫలాఫలములను సులభముగ ననుభవించుటకు సంఘమునం దవకాశ మింతకంటె చాల ఎక్కువ యుండవలయునని నేను చెప్పుచున్నాను.

స్మరణ

శ్రీమాన్ బాలకవి, ధూపాటి – కొండమాచార్యులు గారు

నవరత్నమాల

శారదయామినీసమయచంద్రికలన్ యమునాస్రవంతికా
తీరమునందు సైకతపు తిన్నెలపై మురళీమనోజ్ఞగీ
తారవమాధురుల్ సెలప తన్మయతన్ గృహముల్ త్యజించి గో
పీరమణుల్ నిను న్వెదకి వేసరిరంట! నిజంబె? మాధవా!

సీ. నవనీలనీరదనవ్యవిలాసముల్,
తనువల్లి యెల్లెడఁ, దనరఁజేయ
రవికరోద్దీప్తమా రమ్యాంబుకమట్లు
బర్హిబర్హప్రకళల్ పరఁగుచుండ
శారదపూర్ణిమాచంద్రబింబము భాతి
వదనంబు వెలుఁగొంది వఱలుచుండ
విశ్వసమ్మోహమా వేణునినాదంబు
జగమెల్ల నిండి హర్షమునొసంగ
ఏది మఱియొకసారి వాయింపు మంచు
రాధ పలుమాఱు నిన్నుఁ బ్రార్థనము సేయ
గోపగోపీజనంబులు గోగణములు!
పారవశ్యతఁ జెందగాఁ బాడినావె!

మ. అలరుం దేనియ లానునట్టిమధుపం బాలాపము ల్మాని ని
శ్చలమై యుండ వసంతకోకిల వృథాసంగీతము ల్వీడి కే
వలమౌగ్ధ్యంబు వహింప గోపరమణీభావంబు లుప్పొంగ స
ల్లలితంబౌ మురళీరవామృతము నెల్లన్ దిక్కుల న్నింపితే!

గీ. వేణునినదంబు వినినంత వెఱ్ఱియగుచు
అల్లనాఁ డయ్యొ! రాధ! చంద్రాతపమున,
బృందలో నెల్ల నినుఁగూర్చి వెదకెనంట
మఱచినాఁడవె? యెఱుఁగవే? విరహబాధ!

సీ. వెన్నముద్దల మ్రింగ వేంచేసినప్పుడు
దొంగలలో గజదొంగ వైతి
మకరి ప్రాణము దీసి మత్తేభరాజంబుఁ
గాపాడి యార్తరక్షకుఁడ వైతి
మోహితాఖిలగోపముగ్ధలన్ దనియించి
కరుణించి రసికశేఖరుఁడ వైతి
తగ యుక్తిచేత యుద్ధమునందు దుష్టులన్
సమయించి లౌకికోత్తముఁడ వైతి

గీ. అన్నిటను నీవె! గానవిద్యాప్రవీణ!
చతురనటమూర్తి! నీ కేది సాటి గలదు!
ఆత్మకుసుమం బిదే కరుణాలవాల!
పారితోషకమయ్య! గోపాలబాల!

గీ. ఎచట నున్నావొ యెవ్వరి కేమియెఱుక
కేశవా! మాధవా! హృషీకేశ! యనుచు
ఎంత బతిమాలినను పల్కవేల కృష్ణ!
పలికినంతనె పోవునే భాగ్యమెల్ల!

గీ. చిన్నిపాపలు దోఁగాడుచున్నయపుడు
నీదురూపంబు గనుపట్టు నెమ్మనమున
వరవసంతపుకోకిలపాట వినఁగ
వేణుగానంబు వీనులవిందు సేయు

గీ. కరముశుభదంబు లీలాశుకప్రణీత
కృష్ణకర్ణామృతంబు నొక్కింత చదువ
సరిగ నీరూప మచట సాక్షాత్కరించు
వేణుగానధ్వనుల్ వినుపించు నిజము

శా. ఆపోతన్న రచించినట్టి భవదీయంబైన విన్నాణముల్
రేపున్ మాపు పఠించునట్టియెడ నీరీతుల్ మనోజ్ఞంబు నా
శాపూర్ణత్వము నందఁజేసి నిను గాంచన్ గోర్కె గల్గించి నీ
ప్రాపున్ జేరియు వేణుగీతికలకై ప్రార్థింపగాఁ జేసెడిన్.

జాత్యభిమానము

కొండిపర్తి వీరభద్రాచార్యులు గారు

జాత్యభిమాన మనఁగా నేమి? దాని స్వరూప మెట్లుండును? దీనినిర్వచనము సులభముగాదు. కాని దీర్ఘాలోచన చేసినయెడల నొకరీతిని దీనికి నిర్వచనము చెప్పవచ్చును. ఒకజాతియందలి ప్రజలను సామాన్యముగ సమష్టిప్రవృత్తికై ప్రేరేపింపగలభావము; దీనికి మూలస్థానమా ప్రజలహృదయము. కావున నొకజాతియందలి ప్రతిబాలుడును, బాలికయు జాత్యభిమానమును హృదయమున దాల్చియే జన్మించు ననవచ్చును. వా రాభావమునకు రక్షకు లగుచున్నారు. వారి హృదయపేటికయం దీదివ్యరత్నము నునిచి భగవంతుడు వారిని సంరక్షకులుగ నియమించుచున్నాడు. ఇది పిత్రార్జితమై పారంపరిగవచ్చు నిక్షేపము. దీని నన్యాక్రాంతముచేయుట కెవనికిని నర్హత లేదు. కాని దీనిని సానపట్టి మెఱుగిడి మహాప్రకాశవంతముగ నొనర్చుటకుఁ గాని, లేక దాని చుట్టును మాలిన్యమును జేర్చి తేజోవిరహితముగ నొనర్చుటకు గాని వారికి వీలున్నది. ఈ మణిరాజముయొక్క విలువకు మహిమను నెఱింగినవాడు దానిని ప్రకాశమునకు దెచ్చుటకే తానీభువిని జన్మమెత్తినటుల భావించి మెలగును. వానికంతకు మించినగమ్యమే యుండదు. కాని దాని మహిమ గోచరింపనివాడు స్వార్థపరుడై, తమోనిమగ్నుడై, దానియెడల తూష్ణీంశీలు డగును.

ఒకజాతిలో జననమందు ప్రతిబిడ్డయు నీ జాత్యభిమానమను రత్నరాజమును సంరక్షించు బాధ్యతతోడనే పుట్టుచుండును. దానిని సానబట్టి మెఱుగుపెట్టించి తేజోవిరాజితముగ నొనర్చుబాధ్యత ప్రతివానియందును సహజ మయి వెలయుచున్నది. ఒకడు మహర్ధిశాలియై సామాన్యమానవాతీతకార్యముల గావింపజాలువాడైనను, లేక సామాన్యుడై మితప్రజ్ఞతో నొప్పువాడైనను, లేక దీనుడై క్షుద్రజీవితమును గడపువాడైనను నీ జాత్యభిమానరక్షణబాధ్యత వానియందు నిలిచియే యుండును. ఆ బాధ్యత నత డెంతవఱకు నిర్వహించునా యను విషయము వేరు. బాధ్యత గలదాయనువిషయము వేరు. ఆబాధ్యతను నిర్వహించుశక్తిగాని, వసతిగాని యున్నదా యను విచారణవేఱు. బాధ్యత వానిపైన గలదా లేదా యను విచారణవేఱు. శక్తిసమర్థతలను బట్టియు, అనుకూలప్రతికూల పరిస్థితులనుబట్టియు నీబాధ్యతను నిర్ణయించుటకు వీలు లేదు.

ప్రతి నరునందును ననన్యసామాన్యమగు ప్రత్యేకలక్షణము లుండితీరును. ఆ ప్రత్యేకలక్షణములే వాని వ్యక్తిత్వమును నిరూపించుచుండును. వాని ననుసరించియే యొకని యోగ్యతను గుర్తించుదుము.

ఒకడు విశ్వాసపాత్రు డనిగాని, క్షుద్రభావుడని గాని, క్రూరుడని గాని, దయాళుడని గాని, యభిమానశీలు డనిగాని, యవాచ్యుడని గాని నుడువుటకు వాని విశేషలక్షణములే యాధారములు. ఒకానొకప్పుడు గావించిన కార్యముల బాటించి యొకని పాత్రతను నిర్ధరించుటకు వీలుండదు. తాత్కాలికముగా సంఘటిలు పరిస్థితుల ననుసరించి భీరువగు వనితయు మహాసాహసకార్యము సలుపగలదు; మహాసాహసికుడు భీరుత్వమును జూపవచ్చును. బహుకృపణుడు ఘనతరత్యాగమ్మును గావింపవచ్చును; సంతతత్యాగశీలుడు సానుభూతి జూప నోడవచ్చును. వీనిని పాటింపదగదు. ఒకనియందు స్థిరతరమై వర్ధిలు వ్యష్టిత్వలక్షణముల ననుసరించి వాని యోగ్యతను నిర్ణయింతుము. అదేరీతిని జాతులగుణములనుగూడ గణనసేయవలసియుండును. జాతు లనగా మనుజులమహాగణములే యగును. కావున నొకజాతియొక్క పాత్రతను బరిగణించునప్పు డందుండునరులయొక్క శీలమునే పాటించవలసియున్నది. అందువలననే యొకజాతియొక్క ప్రతిభను సంరక్షింపవలయుననిన నందలిజనగణమునకు సామాన్యమగు గుణరాజములను గుర్తెఱుంగుటయు, వానిని సంరక్షించుటయు ప్రధానము. ఈనాటిపసివారు ముందునాటిపౌరు లగుదురు. వారేజాతిగ నేర్పడనున్నారు. వారిభావములును వారిచైదములును జాతియొక్క భావములును చైదములును నగును. వారిశీలము జాతియొక్క శీల మగును. వారియందు స్థిరతరమై వెలయు నాచర్యాభిమానము జాత్యభిమాన మనంబడును. ఈవిచారణయందు తాత్కాలికావస్థలు జాత్యభిమానసూచకములు గావని జ్ఞాపకముంచుకొనవలయును.

నేటి భారతదేశము పూర్వకాలపు భారతదేశము కాదు. పరిస్థితులు చాలగ మారియున్నవి. వాని కనుగుణముగ పైకి దృశ్యమగు స్వరూపమునందు మార్పులు గాన్పించుచున్నవి. అయినను భారతజాత్యభిమాన మనగా నేమనియు, భారతజాతీయత యన నేమనియు విమర్శించునపుడు మనము భూతకాలమును పరిశీలింపక తప్పదు. ఆవిచారణానంతరము మాత్రమే మనము భవిష్యత్తునుగూర్చి యోజన చేయుటకు నవకాశము గల్గుచున్నది. భారతజాతిని భవిష్యత్కాలమున మహాప్రతిభావంతముగఁ జేయ నెంచితిమేని ఆనిర్మాణకార్యమునకు భూతకాలమునందు దిగంతవ్యాప్తమై వఱలినభారతాధిక్యతయే పునాది యగును.

నూటయిరువదివత్సరములక్రిందట బ్రిటిషువారు భరతదేశపరిపాలనమును సాగించిరి. ఆ కాలమున దేశీయప్రభువులు పరస్పరవైమనస్యములతో దమలో దాము పోరాడుకొనుచు, బ్రిటిషువారి సహాయమును గోరుచువచ్చిరి. ఒండొరుల సాధించుకొనుటలో నొకరు బ్రిటిషువారి సహాయమున వైరిని నిర్జించెడువారు. త్వరలోనె తమవంతు వచ్చి [illegible] మిత్రులైవచ్చిన బ్రిటిషువారిచే నిర్జితు లయ్యెడివారు.

ఇటుల బ్రిటిషు యిండియాసామ్రాజ్యము నిర్మిత మైనది. ఈ ప్రభుత్వముక్రింద ననేకపరివర్తనములు జరిగినవి. కాని ప్రజలందు భారత జాత్యభిమానము నాశము గాలేదు. బ్రిటిషురాజ్యమును సుస్థిరముగ దేశమున నాటినను, దేశాభిమానము శూన్యమై పోయినటుల గాన్పించినను జాత్యభిమానము నివురు గప్పిన నిప్పువలె నున్నదే గాని సమసిపోలేదు. దీని వెలుంగక విదేశీయప్రభుత్వోద్యోగులును, వారి యడుగులజాడ ననుసరించి దేశీయోద్యోగివర్గమును నధికారగర్వము పెంచుకొని నిరంకుశపాలనము నారంభించిరి. భారతీయుల సాధుశీలము మూఢత్వముగ భావింపబడినది. వాగ్దానములు, లాలనలు, ప్రజలను మోసగించినవి. చిరకాలనిష్క్రియతచే నిర్వీర్యులై ప్రజలు నాశము గాగలరు. కాని భగవదిచ్ఛ వేఱుగా నున్నది. అధికారులు గావింప సాగిన యవమానములు హఠాత్తుగ ప్రజలను మేల్కొలిపెను. ప్రజల దుర్భ్రమలు తొలగినవి. తమ జాతిగౌరవప్రతిష్ఠలు నష్టమై పోయె నని గుర్తించిరి. జాత్యభిమానము ప్రజ్వరిల్లినది. ఇక వారియభీష్టము ననుసరించి పరిపాలనము మారకతప్పదు. కాలరథము కదలినది. దానిని వెనుకకు నడుపుటకుగాని యాపుటకుగాని యెవరికిని శక్తిలేదు. వారు స్వేచ్ఛాస్వాతంత్ర్యములను గోరుచున్నారు. ఇది రాజద్రోహ మనిన ఫలము లేదు. వివేకము గల్గినచో రాజశాసనముల నందు కనుగుణ్యముగ సవరించి ప్రజాభీష్టము ననుసరింపవలయును. నరునిసుఖజీవనమున కేర్పడిన శాసనములు మారక, వానికొఱకే నరుడు జన్మించెనని వాదించుట వెడబదనము. కాలపరిస్థితుల ననుసరించి యాచరణయోగ్యములు గావని స్పష్టపడిన శాసనములను శాశ్వతముగ నిలుపబూని జాతీయజీవస్రవంతిని వెనుకకు నెట్టుప్రయత్నము విఫలము గాక మానదు. అందుకై పూనుకొనినవారికి భంగపాటు తప్పదు.

ప్రజలు స్వయంనిర్ణయాధికారమును దమస్వత్వముగ గుర్తించిరి. స్వపరిపాలనమును గోరుచున్నారు. ఇం దొక సూక్ష్మరహస్యమున్నది. వారు కోరునది తాము నిర్ణయించినటులు పరిపాలనము సాగవలయుననియేగాని, తాము రాజకీయోద్యోగముల నన్నింటిని బొందవలయునని కాదు. మొదటిది ప్రధానము, రెండవది అప్రధానము. కాని మొదటిదాని నిర్వహణమునకు రెండవ దనివార్యముగ నొనర్పబడెనేని నదియు తప్పదు. రెండవపరిస్థితి గల్పించుటయో, తప్పించుటయో ప్రస్తుతపు పాలకుల చేతులలో నున్నది. తాము ప్రజాప్రతినిధులుగ మాఱి వారి నిర్ణయములకు విధేయులై వర్తించుట కొడంబడిరా యుభయపక్షములకును క్షేమము.

భారతీయు లెల్లరును జాత్యభిమానజ్వలితు లయినారు. వారు అహింసావ్రతమును బూనినమాట నిజము. వారు బాధలనన్నిటిని దామే సహించుటకు నొడంబడిరనుట తథ్యము. కాని, వారు నిష్క్రియులై కూర్చుండరు. సత్యాగ్రహము నాచరింపబూని యుండిరి. సంపూర్ణస్వరాజ్యము సాధించువఱకును దీక్షను విడువరు. కొందఱు నెమ్మదిగను, మఱికొందఱు వేగముగను, నింక మఱికొందఱు తక్షణమును, స్వరాజ్యస్థాపనము గావింపగోరుచున్నారేగాని, స్వరాజ్యస్థాపనము నుపేక్షించుట కొడంబడుభారతీయు డొక్కడును లేడు. ఒకపక్షమువారు శాసనసభలద్వారమున కార్యసిద్ధి బడయనెంచుచున్నారు. ఒకపక్షమువారు శాసనసభల పేరెత్తకుండ స్వయమగు నిర్మాణకార్యక్రమమువలన సిద్ధసంకల్పులు గాజూచుచున్నారు. మఱియొకపక్షమువారు ముందుగా శాసనసభలను భగ్నముగావించి వాని పునాదులపైన నిర్మాణకార్యముల సాగింపనెంచుచున్నారు. అందఱును నేకొలది వత్సరములు గడువు భేదముల తోడనో స్వరాజ్యస్థాపనమును గావింప కృతనిశ్చయు లయియే యున్నారు. క్షుద్రములగు తృణజాతులను మాడ్చివేయు భానుకిరణజాలమే మహావృక్షముల ఫలములను సుపక్వము చేయును. భూగతమై యున్నకందమూలములను ప్రవర్ధనము గావించును. అటులనే పాలకుల తీవ్రచర్యలు, కొందఱిజాత్యభిమానమును ప్రజ్వరిలజేసి యాత్మార్పణకు సంసిద్ధులను జేయుచున్నవి; ఇకను కొందఱిదేశాభిమానము వ్యక్తము గాక వారివారి సాంసారికతాపత్రయములక్రింద మఱుగుపడియుండ, వారి బంధుమిత్రాప్తవర్గమునకు వాటిలు నాపదలవలన వారినిగూడ సిద్ధసంకల్పులనుగ నొనర్చుచున్నవి. నిర్బంధశాసనములు దేశభక్తుల నెందఱినో కార్యరంగమునకు దెచ్చినవి. అంతటికిని మూలబలము జాత్యభిమానము. ఒక్కప్రాణశక్తి యనంతరూపములు దాల్చునటులు నీజాత్యభిమానము కార్యరంగమున ననంతస్వరూపములు దాల్చి వఱలుచున్నది. అజ్ఞానముచేత పాలకులు వానికి జాతిభేదమును గల్పించుచున్నారు. ఈ కార్యము లన్నింటికిని రూపభేదమే గలదు గాని మూలస్వభావమున భేదము లేదు.

భారతీయులు తమజాత్యభిమానమును సంరక్షించుకొనుచున్నంతవఱకు, వారు దేశమాతృభక్తిపరులై వఱలుచున్నంతవఱకు, వా రహింసాసత్యవ్రతముల నిర్వక్రముగ గాచుకొనుచున్నంతవఱకు వా రజేయులై వర్ధిలగలరు? భారతీయులందు మిశ్రమైయున్న వివిధమతస్థులును, సంఘములవారును నొక్కొక్కడ విడిపోవుచుండవచ్చును, పరస్పరము పోరాటముల జరుపుకొనుచుండవచ్చును. కాని తరుణము వచ్చునెడ, దేవో యొక మహత్కార్య మాసన్నమైనప్పుడు ఏమహాత్ముడో యవతరించి వారినందఱ నైక్యము చేయగలడు. అప్పుడు త్రింశత్కోటికంఠములు నేకమై భారతమాతృస్తవము చేయగలవు. జాత్యభిమానము వారి నెల్ల బంధించియే యున్నది. వారు దానియునికిని విస్మరించుచున్నారు. దానిని కార్యరంగమున బ్రకటించుటకు ప్రబోధము మాత్రమే యవసరము. కించిజ్ఞులకు భేదములుమాత్రమే గోచరించుచుండును. అన్నిటికిని నడుమున మూలాధారమై వఱలు జాత్యైక్యభావము పర్వసమయములందుమాత్రమే దృగ్గోచరము కాగలదు. భారతసోదరులారా! నిస్పృహులు గాకుడు. ప్రబోధము గాంచుడు. మిమ్ము మీరు దెలిసికొనుడు. మీజాత్యభిమానమును బ్రకాశమునకు రానిండు. సర్వమును విజయము గాంచును.

శారదా హారావళి

విద్వాన్ కట్టి కామేశ్వరశాస్త్రి గారు

నీరక్షీరపటీరహీరశరడిండీర స్ఫుటప్రోల్లస
త్సారాశారవిహారహారిసుగుణాధారా స్ఫురత్సాధ్వలం
కారా చారుసుకీర్తిజాతివిమలాఖ్యా సల్పు నాదుజి
హ్వారంగంబున నిల్చి నిత్యరసధారాసారముల్ శారదా!

చాతుర్యాతిశయంబుచే సరసులన్ సంతోషసంపూర్ణ స
చ్చేతోయుక్తులఁ జేయుచుందువు భళీ! చింతింప నీయందు దో
షాతంకంబులు గల్గియున్నయపుడున్ సారాతిదూరుల్ నినున్
ప్రీతిన్ జూడకయున్న లోపమటవే భీతిల్లకే శారదా!

ఆయాసాతిశయాతిమాత్రపరిఖేదాత్యంతవిచ్ఛేద మై
యీయారీతి సుబంధబంధురగతి స్వాహ్లాదముం గొల్పి వే
హాయిం దేల్చును నన్ని వేళలను దా నస్పృష్టశైథిల్యమా
నీయాశ్లేషము గోరకుందురె బుధుల్ నిత్యంబు నో శారదా!

తాంతస్వాంతనితాంతకాంతమయిదాఁ దర్కింప నక్లిష్ట మ
త్యంతప్రౌఢివిగూఢమున్ ఘనవినేయంబుం బ్రతీతంబు నే
కాంతాహ్లాదము నీప్రసాదము మదిం గాదంచు వేఁ బల్కు నా
చింతాక్రాంతనరుండు ధన్యుఁడగునే చింతింప నో శారదా!

దురితప్రక్రమభంగభీషణ మనన్ దోషప్రశోషంబనన్
ఖరలోనన్ సరసుల్ నుతింప మృదుమధ్యప్రౌఢజాత్యుల్లస
త్సరసాశేషవిశేషబంధసమతాసౌఖ్యంబు లేకున్న నా
పురుషుం డెట్టుల ధన్యుఁడౌ గద సదామోదప్రదా! శారదా!

ధీమన్మాదనవిశ్రుతాతికనదుద్వేలాత్మసారంబునన్
వామాక్షీమణి తావకీనమృదువాగ్వస్తుస్ఫురద్వాసమున్
కామోపార్జిత ధీవిదగ్ధ నిరలంకారాతిరమ్యంబు నా
నీమాధుర్యము పెంపు లేడ పొగడన్ నేనేడ నోశారదా!

ఒకనాఁడైనను నిష్ఠురాక్షరము లోహో! నీయెడం గానమే
యొకనాఁడున్ శ్రుతిదుష్టవాక్యరచనాయోగంబునున్ గానమే
ఇక రౌద్రాదులయందునున్ సరళతోపేతాత్మవై యుండు నీ
సుకుమారత్వము నెన్న నాకుఁ దరమే శోభాస్పదా! శారదా!

వ్యర్థన్యూనపదంబు లెయ్యెడ నదృశ్యంబై విరాజిల్ల న
త్యర్థంబున్ విలసిల్ల భాసురములై యర్థంబు లా హా! యపు
ష్టార్థంబన్నది యెట్టులుండును భవత్సాన్నిధ్యమం దార! నీ
యర్థవ్యక్తి నుతింపఁగా వశమె సర్వార్థాస్పదా! శారదా!

హ్లాదాపాదకభాసురార్థనిచయావాప్తిప్రహృష్టాత్మ స
హృద్యాపాదితనాదమేదురితదిక్పూజ్యప్రభావేద్ధ నా
నాదేశస్పృహణీయ దివ్యతర సన్మానేద్ధసూత్కర్ష నీ
యౌదార్యంబు నుతింపఁగా వశమె సారార్థప్రదా! శారదా!

ఓజోరాజితరాజరాజమహిళా; వ్యోమస్పృశద్దివ్యవి
భ్రాజత్కీర్తి మహాజనస్తుతనిజవ్యాపారపారీణ నా
నాజాత్యంచితతాండవప్రకరణానందప్రదానేద్ధ నీ
యోజం బయ్యరె! యేజనుండు పొగడన్ యోగ్యుండగున్ శారద !

సత్యంబున్ వచియింతుఁ గన్నడు సదాసారంబె నావాక్కులం
దత్యుక్తుల్ మతిగానరావ యిఁక గ్రామ్యంబన్న నెట్లుండునో
నిత్యోల్లాసితతావకీనఘనకాంతిన్ గానకున్నన్ నరుం
డత్యంతంబు నభాజనుం డనఁగఁ దప్పా చెప్పుమా శారదా!

సిందూరస్ఫుటమూర్తి గాణఫణితి శ్రీసేవ్యమానా! సెబాష్!
మందుల్ ధీరులు నీసమాధికి నమస్కారంబులం జేసి యా
నందోద్వృద్ధి సమాధిఁ బొందుదు రిలన్ భక్తుండు తాదాత్మ్యమున్
బొందంగా నది యద్భుతంబు గుణసంపూర్ణాత్మ! యోశారదా!

ఘనదివ్యార్థము నిచ్చుమాటలె యలంకారంబులై యొప్పు నో
వనితా! నీకనుధీరులన్ గనఁగఁ దద్వాక్కుల్ సదాహీనశో
భనసారాతిశయోక్తులై మరియుఁ దా వక్రోక్తులై యుండునో
యనఘా! సంతత సద్గుణోజ్జ్వలసువర్ణాలంకృతా! శారదా!

ఘనహీనస్థితి శూన్యరమ్యవిషయాఖ్యానప్రసంగంబునం
దనఘా! నిన్నుపమానభూషితను జేయన్ సాటి లేదంచు స
జ్జనబృందంబు నుతింప భాసురయశస్సారంబులన్ గన్నదా
సునిజన్మంబె కృతార్థమయ్యెడి గదా చూడన్ సదా శారదా!

కాంతంబై సరసైకవేద్యరసమై కాంతా! యసాధారణో
దంతంబై మతి మందబుద్ధులకు వే దైన్యాకరంబైన నీ
యంతశ్శాంతి బహిఃప్రకోపనవిరోధాభాసమున్ గాంచి తా
మెంతో సంతస మొందకుందురె బుధుల్ హృద్యాభిధా! శారదా!

వేయేలా పటుసారలభ్యమయి సాధ్వీ! తా నసాధారణం
బై యర్థంబులు పెక్కులిచ్చి సతతం బానంద మొందించి స
ద్గేయంబై యిలరాజభూషణసువృద్ధిం గాంచి విఖ్యాతమౌ
నీయాశ్లేషసుఖోన్నతిన్ నిరతమున్ నేఁ గోరుదున్ శారదా!

రసముం గల్గిన వస్తువుల్ సతతమున్ రంజిల్లు నెంతేని యా
రసమున్ వీడిన జీవశూన్యసుశరీరంబట్ల తుచ్ఛంబులై
యిసుమంతైన రుచింప వట్టు లగుటన్ వీక్షించి, నీకున్ సదా
రసమే ప్రాణమటంచుఁ జెప్పిరి బుధుల్ రాజద్రసా! శారదా!

గుణముల్ గల్గిన నీరసంబులును గల్గుం గానఁగా నెండియున్
గుణముల్ వీడిన నుండవీవు మఱినీకున్ సంతతప్రోల్లస
ద్గుణముల్ శోభను దెచ్చునట్లు లగుటన్ స్తుతింటనీకున్ సదా
గుణముల్ ప్రాణము లన్న పెద్దల సువాక్కుల్ తప్పులా శారదా!

మధువుం గ్రోలిన తేంట్లచందమున ధీమంతుల్ కడుంజిత్తస
మ్మదముం బొందుదు రెద్దిగల్గ ధరకుం బ్రాణంబు తానెద్ది యె
య్యది నీవస్తువులందు నీపలుకులం దత్యంతముం గాననౌ
నదికాదే రస మారసంబు గలుగన్ హర్షింపరే శారదా!

లలితంబౌ భవదీయ శోభకును మూలంబౌ రసం బెన్నఁగాఁ
గలకాలంబును నీకు నొప్పను నలంకారంబె యౌ నన్న పె
ద్దలవాక్కుల్ నిరసించి యొక్కడను మాత్రంబే యలంకారమున్
పలుకుల్ తామెటు భూమిలో వెలసెనో భావింపవే శారదా!

ఇక్షుక్షీరగుడాదు లెంతయుమనోహృద్యంబు లై యుండినన్
వీక్షింపన్ రుచిభేదముల్ సతతమున్ పెక్కుచుఁ గన్పట్టువా
మాక్షీ! తొమ్మిదియో పదో యనఁగ సామాన్యంబు కాకున్నచో
దక్షుం డెవ్వఁడు చెప్ప నీదురసముల్ తత్సంఖ్యలున్ శారదా!

మహి నాస్వాదముచేయుచున్న కొలఁదిన్ మాధుర్యవంతంబులై
యహితుల్ సైతము మెచ్చ రిచ్చవడి యాహా! యర్థగంభీరిమా
మహితంబున్ భవదీయమున్ పొగడఁగా మాబోంట్లకున్ శక్యమే
బహిరంతస్స్ఫురదారసప్రసరమున్ పాకంబు నోశారదా!

పటుసారుల్ భళియంచు నిత్యము నుతింపన్ స్వల్పసారాళికిన్
గటువై దుర్ఘటమై వితుచ్ఛజనదుర్గ్రాహంబులై రమ్యమౌ
స్ఫుటరాజద్భవదీయపాకమహిమాభూమంబు శ్లాఘింపఁగాన్
జటులాత్ముం డిఁక శక్తుఁడౌనె రసనానాట్యాంచితా శారదా.

అతిమాత్రంబు నుతించుచుండ్రుగద వాచ్యానంతరశ్లాఘ్యమున్
మతిలో నీదగు మంజులధ్వనిని భామా! వెండియుం దావకా
ద్భుతశయ్యాసుఖపారవశ్యకలితాత్ముండైన యాధన్యుఁ డం
చితయుష్మత్పదముల్ త్యజించి తరముల్ సేవించునే శారదా!

రుచ్యంబై హృదయైకవేద్యరసమై శ్రోతవ్యమై యొప్పు నీ
వాచ్యం బయ్యది యింపునింపుగద యోవామాంగి! తా వెండియున్
వాచ్యార్థానుపపత్తి హృద్యశుభశుంభల్లక్షణాలక్షితా
శోచ్యుండౌఁగద నిన్ను వీడి నరుఁ డుచ్ఛోభాస్పదా! శారదా!

అలమోహంబు నశించు నైనను భవద్వ్యాసంగసంజాతబు
ద్ధులు మాత్రంబు వినాశమొంద విఁక వృద్ధుల్ గూడ నెల్లప్పుడున్
భళి! నీతోడ రమించుచున్న కొలఁదిన్ భామామణీ పాటవం
బులనున్ మిక్కిలి గల్గియుందురు గదా పూజాస్పదా శారదా.

అనయం బంబరభాసి దివ్యగతి వృత్తాత్యంతహృద్యంబు స
జ్జనసుశ్లాఘసువర్ణకాంతియుతమున్ సమ్మోహనాశక్తిపా
వనముం దాళసునారికేళఘనమున్ వామాక్షి నీదైనయా
స్తనయుగ్మంబును బొంపకున్న నగునే ధన్యుండు దా శారదా!

ఆహా! యేండ్లకొలంది యెంతయును నిద్రాహారముల్ మాని నే
నోహో కొల్చుచునుంటి నింక వశమం దుంకున్ భళీయంచు నే
మోహం బెంతయు నొంది ముందువెనుకల్ మోదంబుచేఁ గానకే
యూహారావళి నీకు నిచ్చితిఁ గృపన్ వీక్షింపవే శారదా!

భక్తిమార్గము

వారణాశి లక్ష్మీనారాయణశాస్త్రి గారు

గురుసంసారజనుర్జరామరణముల్ గుందింప దేహంబు దు
ర్భరమై తోఁపకమున్న హస్తచరణవ్యాపారముల్ హద్దు మీ
రి రహిం బోవకమున్న మానసలసత్క్రీడాదురూహాపరం
పరకున్ లోనయిపోకమున్న జగతిం బారత్రికాపేక్షికిన్
స్మరవైరిస్మరణంబు భావ్యము తలంపన్ నిండుప్రాయంబునన్.

మ. పొడముం దోడనె యంతరించు హృదయాంభోజంబునం దూహ లె
క్కుడుగా, సత్కులజాతలై విధవలై క్రోశించు బాలామణీ
జడవక్షోజములట్లు కాన మది నాసం జెంద కీసర్వముం
బుడమిన్ శ్రీశివచోదితంబనుట యొప్పున్ సాత్త్వికజ్ఞానికిన్.

మ. తనుకావింపఁదలంచినట్టిది సమస్తంబున్ వృథా చేయవ
చ్చును లేదా? మఱి దేనినో సలుపవచ్చుం గాని చింతింప న
య్యనఘుం డిందుధరుం డనాథునిగఁ జేయన్ లేఁడు తానుండఁగా
నని భావించి నుతించుటొప్పతని నే యాముష్మికాభ్యర్థికిన్.

శా. ఆధివ్యాధిపరీతమై యనునిమేషాపాయమై తుచ్ఛమై
క్రోధాద్యుద్భవమై మహాగహనమై క్షోణిస్థలీభారమై
బాధాసంయుతమై ముహూర్తసుఖమై వర్ధిల్లు సంసారమం
దీర్ఘార్తిన్ రుచిలేనివాఁడు తను గౌరీశాంఘ్రిసంసేవకున్.

యజ్ఞములు

వెదురుమూడి రామ లక్ష్మీ నరసింహారావు పంతులు గారు, బి. ఎ.

భూవలయమునగల మతములన్నియు నాచారకర్మబంధములు. అందు, భారతదేశ మాదినుండియు నట్టి మతధర్మాచరణయందు నగ్రీయమై యొప్పు. అట్టి హైందవదేశమున నాదినుండియు నాచరింపఁబడుచున్న మతధర్మములలో యజ్ఞము లాచరించుట యొకటి. ఉత్తమధర్మానుష్ఠానమున కెద్దాని నైన బరిత్యజించుటకు యజ్ఞమని పేరు.

రామాయణమహాభారతాది యుత్కృష్ట గ్రంథపఠనమునుండి యజ్ఞము లనునవి మనదృష్టికి మీఱిన ప్రాచీనములే కాని నవీనములు గావని నొక్కి చెప్పనగును. ఈగ్రంథములఁ జదువుటవలన నింకొక్క విషయము మనకుఁ దెలియనగును. గ్రంథములలో వేనిని జదివినను, మొత్తమునఁ గ్రత్వాచరణ క్షత్రియులయందున గనిపించుచున్నది. అచ్చటచ్చట నగ్రజన్ములు సప్తతన్తులఁ జరపినట్లున్నను, సగటున వారు, ఆదేష్టలుగ నున్నట్లు దోఁచును. కాని, యాయజూకులుగ నున్నట్లు పొడగట్టదు. అట్టి సమయమున నిప్పుడు కొందఱు బ్రాహ్మణు లీ మఖముల నేల సల్పుచున్నారో నాకుఁ దెలియదు. ఒకచో వారాచరించినను యథాశాస్త్రీయములైన యజ్ఞము లిం దెన్నిగలవో నా కెంతయు సందేహముగ నున్నది. ఒకరిద్దఱు చేయుచుండుట నేను గంటిని. వానింజూడ నాకు యజ్ఞాభిప్రాయమునకు విరుద్ధముగను దీక్షితాదిభేదజచిహ్నములఁ దగిలించుకొనుటకై చేసినట్లును గనిపించెను. నేను జూచుటయే కాక మన్మిత్రులు గొందఱు నాతోఁ జెప్పుచుండ వింటిని. వారును నా కట్టియభిప్రాయమునే యిచ్చిరి. అనఁగా దేశమునం దాచరింపఁబడు యజ్ఞములన్నియు నట్టివని కాదు. కాని మొత్తమున నట్టివనియు నెవరేకార్య మొనర్చినను పూతమతులై, ఆకర్జము సలుపవలె ననియు మదీయాభిప్రాయము.

కొందఱీయజ్ఞములను బ్రహ్మవేత్తలుగావలెననియు, మఱికొందఱు స్వవాంఛాసిద్ధికిని నాచరించెడివారు: అట్లు చేయుటలో నాయధ్వరదేవతాసంతృప్తికై జంతువులను, కొన్నిస్థలముల మనుష్యులను బలి యిచ్చుచుండిరని వింటిమి, చదివితిమి. అంబరీషుఁడు తొల్లి సవన మొకటి చేయ నెంచి తద్దేవతకు నాహుతిగా నరు నీయవలసి, కొంతధనమునకు శునశ్శేపునిఁ గొనుటయు వానిమేనమామయగు గాధినందనుండు మంత్రోపదేశమున వానిని రక్షించెననియు మనము రామాయణమునఁ జదివియున్నాము.

అయితే, మనశాస్త్రము లన్నియు నేకగ్రీవముగా "నహింసా పరమో ధర్మ"అని ఘోషించుచుండఁగా వారట్టిఘోరాఘభూయిష్ఠంబైనకర్జ మేల యాచరింపవలయునని కొందఱు ప్రశ్నింపనగును. అందులకుఁ బ్రత్యుత్తరము వెంటనే యున్నది. వారభిమతవరీతిని జంతుహింస నాయుఃసహాయమునఁ జేయక, మంత్రశక్తిచే నాజంతువున కేవిధమైన బాధయును లేకుండఁ బ్రాణమును తీసి సర్వజంతువాంఛయగుస్వర్గము నిడెడివారని పురాణేతిహాసంబులఁ జదివియున్నాము. అట్టియోగబలిమి వారియందు నుండుటచేతనే వారట్లు యజ్ఞములఁ జేసెడివారు. దానఁ దమమనోవాంఛ యీడేరుటయే గాక, నామృగముయొక్క కోర్కె—స్వర్గప్రాప్తి—లభించెడిది. కావున వారు పాపకారకులుగారు. యోగప్రాప్తిచేఁ బ్రాణముఁదీయనగునా యని కొందఱు తర్కించుకొనవచ్చును. యోగమనఁగా జితేంద్రియత, మనోనిశ్చలత, సమాధి ఈ శక్తిచే నెట్టి కార్యములనైనను సాధింపనగును. ఇందులకుఁ దార్కాణముగాఁ బ్రకృతమున "మెస్మరిస్టు" అని మీరుఁ పిలుచువారి సాధనల నక్కడక్కడఁ గాంచుచునే యున్నారు కదా! ఇది ప్రథమస్థితి. ఇదియే తమస్థితి కభివృద్ధిఁ జెందినచో నామానవుఁ డేకార్యమైనను సలుపఁగలఁడు. కావున నిందు నమ్మరాని దేదియు లేదు. అయితే మనపూర్వులు మఖము లాచరించిరని మనవారిప్పుడు కొందఱు సలిపి జంతుహింసఁ జేసి పాపము నొడిఁగట్టుకొనుచున్నారు. మంత్రశక్తిచే జంతువుల ప్రాణములఁ గష్టము లేకుండఁ దీయు సామర్థ్యము లేని వీరీయజ్ఞములఁ జేసి యేమి మోక్షమును మూటగట్టుకొనుచున్నారో నాకుఁ దెలియదు. దాన వారికిఁ గేవలము నరకప్రాప్తియే కాని ముక్తి లేదు. కావున మన మట్టివారియందు నెట్టి గౌరవభక్తుల నుంచరాదు. పూర్వికు లనుష్ఠించిరి కాన, నేనును అనుష్ఠించెదనని, తమకును, పూర్వికులకునుగల తారతమ్యముల గణింపక సవనాచరణఁ జేయువారికి ద్వైతమతసిద్ధాంతు లగు శ్రీమధ్వాచార్యులవారు నిజమృగమునకు బదులు పిండిబొమ్మను బలియిచ్చి సంతృప్తిని బొందవలయునని చెప్పిరి. ఇది యొకవిధముగ నున్నది.

శ్లో. మాంసంనజాయతే భూమ్యాం నవృక్షేన చ పర్వతే
జీవఘాతసముత్పన్నం హేయం మాంసం వ్రతార్థిభిః

అనెడి మాణిక్యమాలావచనానుసారముగా మాంసవర్జన సదాచారులయందు వర్తిల్లుచున్నది. కావున దీనికిఁ బ్రతికూలముగ వర్తించువారు దురాచారులగు చండాలురే అయినను మనవాంఛాసఫలతకై అన్యప్రాణములఁ దీయుటకు యజ్ఞకారకుల కట్టియధికారమును లేదు. కావున నట్టిజన్నముల సలుపువారలు చండాలురవలె సుసంఘము వర్జింపవలయును. అయితే యాగములఁ జేయనే కూడదా యని ప్రశ్నింపనగును. అందులకుఁ బ్రత్యుత్తరము నానాసవనవిమర్శనానంతరము చెప్పనగును.

యజ్ఞము లాఱువిధములు:— జ్ఞానయజ్ఞము, దేవయజ్ఞము, పితృయజ్ఞము, బ్రహ్మయజ్ఞము, భూతయజ్ఞము, మనుష్యయజ్ఞము.

Sjt. Vasireddy Venkatasubba Dasu Garu

శ్రీయుత వాసిరెడ్డి వెంకటసుబ్బదాసుగారు

Sjt. Suryadevara Sanjivarayanam Garu

శ్రీయుత సూర్యదేవర సంజీవరాయణంగారు

శ్రీ సీతారామైకమత్యసంఘ స్థాపకులు, అధ్యక్షులును

Late Kavyanidhi
Chelikani Latcha Rao Garu



కీ. శే. కావ్యనిధి చెలికాని లచ్చారావు గారు

Late Pandit Vanguri Subba Rao Garu



కీ. శే. పండిత వంగూరి సుబ్బారావు గారు

Calcutta Students



కలకత్తా విద్యార్థులు

Sjt. Sabbarapu Appalaswami Garu



శ్రీయుత సబ్బారపు అప్పలస్వామిగారు

Sjt. Kandregula Ramachandra Rao Garu,
Editor, 'The Congress' (Now in Jail)



శ్రీయుత కాండ్రేగుల రామచంద్రరావు గారు,
కాంగ్రెసు పత్రికా సంపాదకుడు

జ్ఞానయజ్ఞవ్యవహారికమును గూర్చి తైత్తిరీయోపనిషత్తునందు నీవిధముగాఁ జెప్పఁబడియున్నది. ఇం దాత్మ యజమానుఁడు; శ్రద్ధ యతనిభార్య; వక్షఃస్థలమే యజ్ఞవేదిక; శరీరజనితరోమములే దర్భలు; శిఖయే వేదము; శరీరమే సమిత్తు; హృదయమే యూపస్తంభము; కామమే యాజ్యము; తపస్సే యగ్ని; శాంతమే దక్షిణ; క్రోధమే పశువు; వాక్కు హోత; నేత్రమే యధ్వర్యుఁడు; ప్రాణ ముద్గాత; శ్రోత్రము త్రేతాగ్నులు; ప్రాణధారణావధియే యజ్ఞదీక్ష; మనస్సే బ్రహ్మ; యజమానునిజ్ఞానమే హోమము; అహోరాత్రములే పూర్ణిమామావాస్యలు; ముఖమే యాహవనీయాగ్ని; సంచారాదివ్యాపారములే అగ్నిష్టోమాదులు; అన్నపానములఁ గైకొనుటయే సోమపానము; ఋతువులు పశుబంధములు; చావు యజ్ఞాంతమునఁ జేయుదీక్షావిసర్జనస్నానము.

అగ్నిముఖముగను బ్రాహ్మణముఖముగను మంత్రపూర్వకముగ దేవతల కొసఁగు నాహుతులు దేవసవన మనఁ బరఁగు.

పితృదేవతలఁ గూర్చి విప్రముఖముగను, అగ్నిముఖముగను, అన్నోదకాదితర్పణముల నాచరించుటే పితృయజ్ఞము.

అతిథుల నభ్యాగతుల నాదరించుట మానవయజ్ఞము.

జంతువులఁ బలియిచ్చుట భూతయజ్ఞము.

ఈ యధ్వరమును తొల్లి మనరాజవరులు దేశక్షేమముకొఱకై బలులవలన నద్దేవతలఁ దృప్తిపఱుపఁ జేసిరని గ్రంథములఁ జదివియున్నాము. వెండియు, వా రామృగముల మంత్రశక్తిచేఁ జంపిరనియు నట్టి యజ్ఞములును స్వర్గభోగాదులకు మార్గదర్శకము లనియుఁ బెద్దలవలన వినియున్నాము. కాని నా కిం దెంతమాత్రమును నమ్మకము లేదు. దేవతలు విష్ణుతేజులు. దయార్ద్రహృదయులు. భూతదయాతత్పరులు. కావున వారెన్నఁడును జంతువుల బలియిచ్చుటచేఁ దృప్తి నొందరు. అట్లు తృప్తినొందుట భూతదయారహితమగు నసురపిశాచగణగుణము. కావున దేవతలతృప్తికై బలియిచ్చుట యన్న వారి కీర్తికిఁ గళంకమే. కావున జ్ఞానులగువారీయజ్ఞమును బరిత్యజింపవలెను. ప్రథమమునఁ జెప్పిన పంచసవనములును సదాచరణీయములు గాని, శక్తులకొలఁది, యథాశాస్త్రానుసరణి నాచరింపనగును. జ్ఞానయజ్ఞము వీనియం దుత్తమోత్తమము. ఏలయంటిరేని ఇందు బాహ్యోపకరణము లక్కరలేదు. దేహాంతమున నిస్సంశయముగా ముక్తినిచ్చును.

జ్ఞానయజ్ఞమును గూర్చి చదివినవారికిఁ బ్రతియజ్ఞమునందును కావలసిన యుపకరణములు దెల్లమగును. అందుఁ జేరనిది. *ధవిత్రము లేక, ధువిత్ర మను నుపకరణ మింకొక్కటి కలదు.

భూతయజ్ఞమును గూర్చి యొకమాటఁ జెప్పి యీచిన్నవ్యాసమును ముగించెదను.

భూతయజ్ఞ మన జంతువులను బలియిచ్చుట యని పైభాగమునఁ దెలిపితిని. ఇది కేవలము వామమార్గులఁ బోలు కుత్సితజనుల యపార్థమని కొందఱు మహాపండితు లీ విషయమునఁ గొన్నిదినములకుఁ బూర్వము సమర్థించిరి. మానవయజ్ఞమువలెనే భూతయజ్ఞ మనఁగా జంతువుల బలియిచ్చుట కాదనియు, అతిథుల నభ్యాగతుల నాదరించినట్టులే, మృగకోటిని ఆదరించుటే భూతయజ్ఞ మనియు, జిహ్వాచాపల్యముచే నా మాంసభక్షణకై మధ్యములు గొంద ఱీయపార్థమును గొనివచ్చిరనియు దానఁ బూర్వక్రతువులకుఁ బ్రకృతసవనములకు దేవతాబలులకు నుపమానముఁ దెచ్చుట దోషయుక్తము, నరకప్రాప్తి యనియు వారు చెప్పిరి: ఇదంతయు కారణయుక్తముగను నమ్మకమునకు వీలుగను నున్నది. ఇట్లు వామమార్గులచే నిత్యమును ఎన్ని సద్విషయములు, దుర్విషయములుగా మార్పఁబడుట చూచుట లేదు. కావున నీయర్థమందు దీనిని మనము గైకొనినచో, దేవసాన్నిధ్యమునకు మార్గదర్శకము లగు నీయాఱుయజ్ఞములను నిరాటంకముగఁ జేయవచ్చును.

కావున నోసోదరులారా! సవనాచరణయందు జీవహింస లేకుండఁ జూడుఁడు. యథాశాస్త్రపుఁబుంతను ద్రొక్కుఁడు. భూతదయ యను సంఘధర్మమును గౌరవింపుఁడు.

---

* ధవిత్ర మనఁగా, నిఱ్ఱితోలుతోఁ జేసిన విసనకఱ్ఱ.

అమృతాంజనము
వాయువునొప్పులకు వజ్రాయుధము
పంచభాషచీటి చూచి కొనిన మోసము గలుగదు
చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 మాత్రమే అన్ని షాపులలోను దొరకును.
అమృతాంజనం డిపో, బొంబాయి లేక మద్రాసు

* ఒంటరి కాపుకన్నె

అధికార్ల సూర్యనారాయణరావుగారు, బి. యే., బి. యల్.

అలరి చూడుము! ఒంటరిగ నట
జెలువు మీరెడు కాపుపిల్లను
పొలము గోయుచు మధురగానము
జిలుకుచున్న దదే!
నిల్వు మిచ్చట, వేగనడువుము
మెల్లగా! వరిగోయు నొక్కతె
చల్లనా కంఠమున జింతా
గీతమును బాడున్.
వినుము విందుగ కన్నెపాటను,
తనివి దీరగ గ్రోలి యలరుము,
వినుము, చల్లని లోయ యంతయు
బాటతో నిండెన్.
అలసి సొలసిన బాటసారులు
ఆలకింపగలేదు సుమ్మీ
చెలియగానము మించు తీయని
పులుగుపాటలను.
వన్నెగులుకువసంతకోయిల
నెన్నడును నాలించి యెరుగము
కన్నెపాటను బోలె ముదమిడు
గాన మొలికింపన్.
ఏరి గూరిచి పాట పాడునె
యెరుగువా రెవ్వారును లేరే?
మురువు గులికెడి ముద్దుగొంతున
ముచ్చటగ బాడున్.
చన్నకాలపుచింత లెన్నునె?
మున్నుజరిగినపోరు లెన్ననొ?
వన్నెదొరగినపూర్వగాథల
వరుస లెన్నునొకో?
దినదినము సహజముగ బరగుచు
మునుపుజరిగిన ముందురాగల
వనటతెరగులో కష్టనష్టపు
అనుభవములొక్కో?
వేనిగూరిచి పాటపాడెను?
వేనిగతులు పవిత్రమాయెను?
అటులె బాలిక పాడె పాటకు
అంతు లేనటులు!
అంతు లేనటు లామె పాడెను
సంతసంబున వరిగోయుచు
నెంతో ముదమున వినుచు నిలచితి
నట్టె ప్రతిమవలెన్.
సాటియెరుగని మధురిమము గల
మేటిగానము నాటె నాత్మను,
పాటలాధరిపాట వీనుల
సోకకుండినను!

జ్ఞానోదయము

కనులు కలకజేరంగ దర్పణమునందు
మురువుగుల్కెడి ముఖబింబ మరసినాడ
కాంచినాడను పర్వతాగ్రమును వీడి
నవనవవసంతశోభితానందవనము
మంచుతెరలు వీడగ బరికించినాడ
మహితతేజముగల భానుమండలంబు
తనువు బంధించు లోకసూత్రములు సడల
పోల్చుకొనినాడ విశ్వైకపుణ్యమూర్తి
తలపుల కఠోరరోషంబు తొలగిపోవ
చెలియరో! నీదుహృదయంబు తెలిసినాడ!

---

* వర్డ్స్వర్తుకవిరచితమగు The Solitary Reaper అను కావ్యమునకు తెనుఁగు.

వైద్యగ్రంథములు

(ఒక భిషగ్వరుడు)

పూర్వకాలమున మనదేశమున వైద్యవృత్తి మిక్కిలి ఉచ్ఛస్థితియం దుండెడిది. రాజులు వైద్యులను సన్మానించుచుండిరి. అగ్రహారాదుల నిచ్చి గౌరవించుచుండిరి. దానికి తగినట్లు వైద్యులుగూడ గొప్ప ప్రతిభతో వారికార్యములందు నిపుణులయి గౌరవమును సంపాదించుచు రాజులకు "ప్రాణాచార్యులు" గ నుండిరి. పూర్వపురాజులు వైద్యుల నెట్లు గౌరవించినదియు, వారు గౌరవార్హములగు పనులనేమేమి చేసినదియు, కొన్ని చారిత్రకవిషయములనుండి మనము గ్రహింపవచ్చును. అట్టివిషయములను దెల్పు రెండుశాసనాదులను కీర్తిశేషులయిన గోపాలాచార్లుగారు "శ్రీధన్వంతరి" పత్రికయందు నిదివఱకు ప్రకటించియున్నారు. అవి రెండును ప్రసిద్ధములే; ఆశాసనములు పరహితాచార్యున కిచ్చిన అగ్రహారదానాదులను దెలుపుచున్నవి. ఆశాసనములు రెండునుగాక శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు రచించిన "శృంగారశ్రీనాథ" మనుగ్రంథమునందు మఱి రెండుశాసనములు ప్రకటించినారు. ఈశాసనములు రెండును రెడ్డిరాజుల కాలమునాటివి. మొదటిశాసనమున రెడ్డిరాజులలో ప్రఖ్యాతుడగు పెదకోమటివేమారెడ్డి క్రీ 1440లో పరహితాచార్యునిపుత్రులును, భూలోకధన్వంతరియు నగుభాస్కరార్యునకును, రెండవశాసనమున భాస్కరార్యుని పౌత్రుడగు సింగనార్యునకును, పొన్నుపల్లి యను నగ్రహారము దానమిచ్చినట్లు చెప్పబడియున్నది.

పరహితాచార్యు డను వైద్యవరుడు, కప్పను మ్రింగుటచే, దానిఎముకలు గ్రుచ్చుకొని, బాధపడుచున్నపామునకు చికిత్సచేసి బ్రతికించినాడట! ఇట్లు చేయుటచేత "పరహిత" యను నది అన్వర్థనామముగా గూడ నేర్పడియుండును. అదిమొదలుకొని వారివంశము పరహితవంశమని పిలువబడుచుండవచ్చును. పరహితాచార్యునిపుత్రునకు భూలోకధన్వంతరి యను బిరుదుగూడ నుండిన ట్లున్నది. శాసనమునం దిట్లు కలదు:—

> "…………మండూకశల్యవ్యథితసర్పప్రాణాభిరక్షణాత్, ఆసేదుషాం పండితానాం కులే పరహితాభిధామ్।
> …………భూలోకధన్వంతరయే సతః పరహితస్యచ,
> పుత్రాయ భాస్కరార్యాయ పండితేంద్రాయ ధీమతే…"

ఈపరహితవంశమువారు అంతటిగొప్పవారయి, గొప్పకార్యములు చేసి, రాజులచే సన్మానింప బడుటయేగాక వారికీర్తి శాశ్వతముగ నెలకొనునట్లు కొన్నిఆయుర్వేదవైద్యగ్రంథముల గూడ రచించియుండవలయును. శ్రీచెన్నపురి ఆయుర్వేదకలాశాల పుస్తకభాండాగారమందు "పరహితసంహిత" యను ఆయుర్వేదవైద్యగ్రంథ మొకటి గలదు. ఈగ్రంథ మిదివఱ కెచ్చటను దొరకలేదు. ఇట్టిపేరుగల పుస్తకమున్నట్లు ఉత్తరదేశపు కవిరాజులు కొందఱు వ్రాసిరేగాని దానియాకరము దెలుపలేదు. ఆయుర్వేదకలాశాలయందున్న గ్రంథముగూడ సమగ్రముగ లేదు. రెండవయధ్యాయము నుండియు యెన్మిదియధ్యాయములతో సంపూర్తినొందినది. మొదటిగ్రంథభాగము కొంత దొరకలేదు. చివరభాగముకూడ కొంత లోపించినట్లున్నది. కౌమారభృత్యము మొదలుగా గలిగి, శల్యతంత్రము, అగదతంత్రము, గ్రహచికిత్స, యిందు విపులముగ వివరింప బడియున్నవి. చివరభాగమున కొన్ని రసాయన, వాజీకరణయోగములు కలవు. కొన్నియధ్యాయాంతములయందు "ఇతిశ్రీనాథపండితస్యకృతౌ పరహితసంహితాయాం…………"అని గద్య కలదు. ఇంతకంటె గ్రంథమునం దెచ్చటనుగూడ గ్రంథకర్తవంశాదిప్రశంస గానరాదు. గ్రంథారంభముగాని, చివరభాగముగాని దొరకినయెడల దానినుండి యేమైన కొంత బయల్పడవచ్చును.

ఈ శ్రీనాథపండితుడు పయినపేర్కొన్న పరహిత వంశములోనిపండితుడే కావలయును. పరహితవంశ్యులు తెలుగురాజులగు రెడ్డిరాజులచే గౌరవింపబడియుండుట చేత వీరు ఆంధ్రులుగానే భావింపఁబడవలసియున్నారు. వీ రాంధ్రులు గానిచో తెలుగుదేశమున నుండి తెలుగు రాజులచే సన్మానింపఁబడి అగ్రహారాదుల గైకొనుట సంభవించియుండనేరదు.

ఈపరహితసంహితగూడ, నేతద్వంశ్యులగు పండితుంచేత నేరచింపఁబడినది గావలయును లేనిచో గ్రంథముల కానామ మిడుట సంభవింపదుగదా! విషయపరిచయమునకయి అచ్చటచ్చట కొంత గ్రంథభాగము నీక్రింద జూపెదను:—

స్తన్యపానవిచారమ్:—

మాతురేవపిబేత్ స్తన్యం తదలం దేహవృద్ధయే; స్తన్యాభావేన సచ్ఛాగం గవ్యం వాతద్గుణం పిబేత్.

వ్రణరక్షణే క్రిమిదోషః:—

అరక్షయా వ్రణేయస్మిన్ మక్షికానిక్షిపే త్క్రిమీన్ తే భక్షయంతః కుర్వంతిరుజాశోఫా స్రస్రంసనాన్. సురసాది ప్రయుంజీత తత్ర ధావనపూరణే; సప్తపర్ణ కరంజార్కనింబరాజాదనత్వచః

గర్భస్రంసనలక్షణమ్:—

వస్తౌ పార్శ్వద్వయే శ్రోణ్యాం జఠరే త్యర్థవేదనాః; పరివృత్తిశ్రమో నాభిశూలం హృదయసీదనమ్; పాండుత్వంచేతి గర్భస్య స్రంసమానస్య లక్షణమ్”

తచ్చికిత్సా:—

గర్భే నిపతితే తీక్ష్ణం మద్యం సామార్థతః పిబేత్; గర్భకోషవిశుద్ధ్యర్థ మాత్మ విస్మరణాయచ.

ఉన్మాదనిర్వచనము:—

ఉన్మాదోనామ మనసా దోషై రున్మార్గగై ర్మదః; సదోషః సన్నిపాతాది విషభూతసముద్భవః. విరుద్ధదుష్టారుచిభోజనాని ప్రధర్షణాద్దేవగురు ద్విజానామ్; ఉన్మాదహేతు ర్భయహర్షభూతో మనోవికారో విషమాశ్చ చేష్టాః.

శుక్లక్షయే కారణాని:—

శుక్లంతు చింతావ్యాయామవ్యాధిభిః కర్మకర్శనాత్; క్షయం గచ్ఛ త్యనశనాత్ స్త్రీణాం చాతినిషేవణాత్.

శుక్లక్షయా ద్భయా చ్ఛోకాత్ అవిస్రంభాదసేవనాత్; అతిహర్షా దతిస్థౌల్యా త్కాలోపచయతశ్శ్రమాత్.

ఇంకను చూపఁదగినమంచిపట్లు చికిత్సాభాగమున గలవుగాని, విస్తరమగునని విరమించినాను.

ఈగ్రంథముగాక, సంస్కృతమునను, తెలుఁగునను మఱికొన్ని వైద్యగ్రంథములు గలవు. అందు కొన్ని అపూర్వములయినవి గూడ నున్నవి. వాటినన్నిటిని గూర్చి యిచ్చట విస్తరించిచెప్పుటకు స్థలము లేదు. కొన్నిటినామములుమాత్ర ముదాహరించెదను. కాశ్యపసంహిత, ఆయుర్వేదసూత్రములు, ద్రవ్యరత్నావళి, ఆనందకందము, కల్యాణకారకము, చారుచర్య, ఏకాక్షరనిఘంటు, కార్మణము, వీరభట్టీయము, వైద్యభేషజతర్కము ఇత్యాదులు.

సంస్కృతగ్రంథములుగాక తెలుఁగుగ్రంథములు గూడ చాలగలవు. ఎక్కువగా పద్యరూపమున నున్నవి. త్రిదోషములగూర్చి తెలుపు గ్రంథములు తెలుఁగున లేవు. నిదానవిషయములు అష్టస్థానపరీక్షనుగూర్చి యుండునే గాని, పంచలక్షణనిదానమునుగూర్చి తెలుపుగ్రంథములు లేవు. తెలుగున ఆయుర్వేదవాఙ్మయము పూర్తినొందించుటకయి, చికిత్సాభాగములే గాక, శాస్త్రచర్చకుఁ బూనుకొని, త్రిదోషసిద్ధాంతమును విపులముగా జర్చించుకొన్నిపుస్తకములు వచనరూపమున బయల్వెడలవలసియున్నవి. కలాశాలయందు గ్రంథముల నన్నింటిని గూర్చి వేఱొకపుడు వ్రాయదలచి యింతటితో నీవ్యాసమును ముగించుచున్నాను.

కాలధిక్కృతి

నోరి నరసింహశాస్త్రి బి. ఏ.

సాహితీ సమితి సభ్యుడు

ఊహాతీతము నీమహత్త్వము త్వదీయోదాత్తరూపమ్ము స
మ్మోహం బందగ జేయు జూచునెడ సంపూర్ణమ్ముగా, మాదృశో
భాహీనాత్ముల యల్పశక్తియె మమున్ భావించి కాపాడ లే
దా హింసింపవె కాలమా! భయదమా స్థైర్యప్రతాపప్రభన్.

నీయాజ్ఞన్ శిరసావహింత్రనిశమున్ విశ్వంభరాభారధౌ
రేయప్రాభవశాలు లెల్ల నృపులున్ లీలన్ మహేంద్రాదులన్
మాయం జేసి విచిత్రముం గనెదు నిన్వర్ణింపగా వేర నే
లా యాసృష్టి విధాతయేని భవదీయాజ్ఞానుసంవర్తిగా!

ఈవేళన్ జనసంకులం బవిరతస్వేచ్ఛామధూపాత్త మో
హావేశంబున సల్పుచుండెడి సమీకారంభముల్ నృత్తలీ
లావాద్యధ్వనిసంతతుల్ చెలగు నేడన్ విందు వచ్చోట శే
పే విస్రబ్ధవిలాసనృత్యముల ఘోషింపన్ పిశాచాంగనల్.

నీ కాఠిన్యము నీ స్వభావమువలె న్నిస్సీమమై భేదచిం
తాకార్యక్రమబుద్ధి బూనదు, సదా నైశ్చల్యసంశోభి యై
లోకక్షేమవిపక్షశిక్షణ మెటుల్ రూపించు నారీతి న
స్తోకశ్రీకరమూర్తులౌ బుధజనుల్ శోషింపగా గాంచెడిన్.

ఫుల్లంబై మృదుపత్రమై సుమధురామోదంబునై చిత్రవ
ర్ణోల్లంఘీకృతశక్రచాప మయి పొల్చుం బుష్పరాజం బక
స్మాల్లభ్యం బయినంత దాని సొబగున్ శ్లాఘించు మాత్రంబు లో
నొల్లంబోయి యపాత్తకాంతి యగు నీయుద్యత్ప్రభావంబునన్.

నీదుశ్శక్తి తిరస్కరించు తమితో స్నేహాతురుల్ రాగజో
న్మాదోద్రేకత గౌగిలించుచును ప్రేమన్ ముద్దులం గొంచు, స
మ్మోదాశ్రుల్ జడివార బూన ప్రతినల్, మోచించు గౌగిళ్లు, పెం
పేదున్ చుంబన, లింకు నశ్రులు, ప్రతిజ్ఞేచ్ఛల్ మరుద్రూపమా!

ఏమాత్రంబు భవత్ప్రతాపమహిమం బిచ్ఛావిధిం గాంచగా
లేమిం గాదు మదీయజృంభణము, స్వల్పీయంబు నాశక్తి యా,
నామాటల్ శమియించుగా కనిలసంచారంబులం, దింతలో
నేమౌనెన్ హృదయంబు నిండిన పవిత్రేచ్ఛల్ సుహృద్భావముల్?

రసము - రసాయనము

కామఋషి - మృత్యుంజయవర్మ గారు

ఆయుర్వేదవిజ్ఞానమున రసతంత్రములు ముఖ్యముగాఁ బరిశోధనీయములు. అన్నిశాస్త్రములకంటె రసశాస్త్రవిషయిక చర్చ వచ్చినప్పు డెంత తెలివిగలవానికైన తెలిసితెలియనివిషయములు వేనవేలు గలవు. గనుక రసశాస్త్రకోవిదులు నాయీసాహసమునకు క్షమించి లోపములను సవరింపవలయునని ప్రార్థించుచున్నాను. దక్షిణదేశమున రసమును విరివిగా వాడుదురు. కాని యాపద్ధతు లగస్త్య సాంప్రదాయప్రసిద్ధములై యున్నవి. ఆంధ్రదేశమున నాయుర్వేద గ్రంథములు టీకాతాత్పర్యసహిత మాంధ్రలిపియందు ముద్రింపఁబడని లోపముచేతను, ఆంధ్రవైద్యులలో నూటికి అఱువదిమందికి సంస్కృతభాషాపరిజ్ఞానము లేకపోవుటచేతను, ఆంధ్రవైద్యులకు చికిత్సాసామర్థ్యము క్షీణింపఁ జొచ్చినది. వంగపాంచాలాద్యుత్తరదేశములయందును, బొంబాయి, పూనా మొదలగు పశ్చిమప్రాంతములయందును నాగరలిపియందు రసార్ణవాది రసతంత్రములు చరకసుశ్రుతాద్యాయుర్వేదగ్రంథములును ముద్రింపఁబడుటచేత నాయాప్రాంతములయం దాయుర్వేద మభివృద్ధి నొందుచున్నది. ఆంధ్రదేశమున గ్రంథసహాయము లేకనో రససంస్కారములు తెలియకనో, కష్టమని యుపేక్షించుటవలననో, అసంస్కారణసిద్ధమైనదోషయుక్తరసమును బ్రయోగించుటవలన ననేకవిధముల నోరుపట్టి, కీళ్లు పడిపోయి, తాపమోహమూర్ఛామరణములకు రోగులు లోనగుచుండుటచే నాంధ్రలోకము రసముయొక్క పేరు విన్నంతమాత్రముననే భయపడుచున్నది. శాస్త్రీయసంస్కారణములచేత దోషరహితము చేయఁబడినవిషము లమృతప్రాయము లగును. రసము ద్రవరూపమైన లోహమై యున్నది. సృష్టిలో మొదట స్వర్ణాదిసర్వలోహములు ద్రవరూపముగా నుండి రానురాను ఘనీభవించినవి. అట్లే భూగర్భశీతోష్ణపరిస్థితుల ననుసరించి రసము కూడ ఘనీభవించి రజితమువంటిలోహ మగును. ఆకాలము మనము చూడనిది. అయినను, ఆస్థీతి కట్టు, గ్రాసములవలన రసమును ఘనీభవింపఁజేయవచ్చును. అట్లు ఘనీభవించినది రసలోహ మని పేర్కొనఁబడును. రసమును లోహరూపముగా మార్చుటకు ముందుగా నితరలోహమిశ్రమము కాకుండ శుద్ధిచేసికొనవలయును. రసమును వెల్లుల్లితో నూఱి యొకకుండలో నుంచి పైన నొకకుండ బోర్లించి గాఢముగా చీరమన్ను లిచ్చి యాఱినవెనుక మూడుయామములు క్రమాగ్నులచే వండగా నాగవంగాదిలోహపిష్టమును గ్రింద విడిచి నిర్దోషమైన రసము పైకుండకు లేచి పట్టుకొనును. అట్టి స్వచ్ఛమైన రసమును జాగ్రత్తగా దీసి నిమ్మకాయరసమునఁ గాని కాంజికమునఁగాని కడిగి చిక్కని గుడ్డలోవేసి యేడుపర్యాయములు పిండఁగా పలచఁదనము, చుఱుకు గలరసము వెలువడును. ఇది యష్టసంస్కారములు చేసిన శుద్ధరసమువలె యోగములఁ జేర్పందగును. ఇట్లే యూర్ధ్వపాతనయంత్రసహాయమువలన నింగిలీకసౌవీరములనుండి తీయఁబడినరసమును యోగములం జేర్పఁదగును. ఇట్లు సంస్కరింపఁబడిన శుద్ధరసము నొకమూసలో వేసి కోష్టియంత్రమందుంచి స్వల్పాగ్నిమీఁద పెద్దయెలుకచెవియాకురసమును పైన పోయుచుండఁగా రసము ఘనీభవించి రసలోహ మగును. దాని నెన్నిపర్యాయములు కరఁగించినను స్వర్ణాదిలోహములవలె మరల మరల నది కరఁగుచుండును. ఇది మూలికాబద్ధమగు రసలోహము. పెద్దయెలుకచెవియాకును సంస్కృతమున 'బృహదాఖుకర్ణీ' యని పిలువంబడును. నిఘంటురత్నాకరమున "రసబంధకరీ నేత్ర్యా రసాయన్యగ్నిశూలనుత్ । జ్వరం కృమీన్ వ్రణాంశ్చాఖువిషంచైవ వినాశయేత్." అని చెప్పఁబడినది. ఇది చిన్నయెలుకచెవివలెనె యుండును. కాని ఆకు లంతకంటె పెద్దవిగాను ఆకు అడుగున బూడిద చల్లిన నట్లును, యాకున కడుగున తొడిమ కలిగి యాకుపయిన మృదువైన మూఁడుముండ్లు కలిగియు నుండును. చిన్నయెలుకచెవివలెనె తీఁగె ప్రాఁకును. దీనిని హిందీభాషలో 'బడామూసాకానీ'యనియు, వంగభాషలో 'ఉన్దురకానీపానా'యనియు, మహారాష్ట్రిభాషలో 'ఉందిరకానీభోపనీ'యనియుగుజరాతిభాషలో 'ఉందరకనీ'యనియు ఫారసీభాషలో 'సతర్'అనియు, అరబ్బీభాషలో 'అజానుల్ ఫార్' అనియు, యుత్కలభాషలో 'శరదమ్' అనియు లాటిన్ భాషలో ఆయీపోమియాదేనిఫోర్మిస్ అనియు వాడుదురు. రసము మూలికాబద్ధము చేయఁబడినట్లే తామ్రాదిబద్ధము చేయంబడును గాని యారసలోహము మిశ్రమరూప మగుటచే నప్రశస్తము. ఇట్లు చేయఁబడిన రసలోహమువలన కాయసిద్ధి, యమరత్వము మొదలగు దివ్యగుణములు కలుగునని రసతంత్రములయందు వర్ణింపఁబడినది. రసము లోహరూపమైనచో నద్దానివలన దేహము లోహరూపముగా నగునని రసతాంత్రికుల నిశ్చయము. ఇట్టి రసలోహసేవ చేసి జరామరణవర్జితులై వేనవేలు పూర్వఋషులు జీవన్ముక్తిని బొందినట్లు రసేశ్వరసిద్ధాంతరసేశ్వరదర్శనములు సర్వరసతంత్రములు ఘోషించుచున్నవి. "రసస్య మనసశ్చైవ చంచలత్వం స్వభావతః; రసబంధో మనోబంధః కిన్న సిద్ధ్యతి భూతలే" స్వభావముచేత రసమనోధర్మములు చంచలమైనవి. రసబంధ మనోబంధములు సిద్ధించునెడల జీవన్ముక్తిని బొందఁగలఁ డని భావము. రసమనోబంధములవలన చిరకాలజీవులై యారోగ్యవంతులై యాధివ్యాధులు లేక యనేకజన్మములలో సాధింపందగినమోక్షమీజన్మముననే సాధింపవచ్చు నని రసేంద్రమతసిద్ధాంతమై యున్నది. "రసశ్చ పవన శ్చేతి కర్మయోగో ద్విధా మతః" రసబంధము వాయు

నిరోధము ఈ రెండును జ్ఞానప్రదములైన కర్మయోగము లని రసేంద్ర చింతామణి యందు శ్రీరామచంద్రగుహులను రసశాస్త్రవేత్తచే వర్ణింపఁబడినది. ఇట్టి రసలోహము లోహరూపముగా నుండుటవలన సేవించునప్పుడు సమగ్రజీర్ణము కానేరదు. అట్టిలోహమును స్వర్ణాది లోహములవలెనే మాఱక ప్రసిద్ధములగు మూలికలచే భేదించి భస్మము లేక సిందూరములుగా మార్చి సేవించి యాయురారోగ్యములను బొందెదరు. అవియే రసాయనములు. "యజ్జరావ్యాధివిధ్వంస భేషజం తద్రసాయనమ్." ఏది ముదిమిని వ్యాధిని నిర్మూలముచేయునో యది రసాయనము. పరిశుద్ధమగు రసమునకు సమగంధకము చేర్చి కజ్జలీకరించిన నల్లనికాటుకవంటి చూర్ణ మగును. దానిని పైడిప్రత్తిపువ్వుల రసమున మర్దించి చిన్నచిన్నమాత్రలు గావించి ఛాయాశుష్కముఁ జేసి గాజుకుప్పెలో వేసి వాలుకాయంత్రసహాయమున నాలుగుయామములు క్రమాగ్నులచే వండగా రసము గంధకజారితమై సిందూరమగును.

దీనిని సమసిందూర మందురు. పైప్రకారమే రసమునకు రెండురెట్లు, మూడురెట్లు, నాలురెట్లు గంధకము చేర్పఁబడి పాకసిద్ధములైన సిందూరములకు క్రమముగా ద్విగుణసిందూరము, త్రిపాదసిందూరము, షడ్గుణసిందూరము అని వ్యవహరింతురు. ఇట్లు గంధకజారితములైన రససిందూరములే రసాయనము లగుచున్నవి. గ్రాసవిధానము ననుసరించి యిందు స్వర్ణాదులు రత్నాదులు చేర్పఁబడి దివ్యరసాయనము లగుచున్నవి. స్వర్ణమున కెనిమిదిరెట్లు రసము రసమునకు రెట్టింపు గంధకము కజ్జలీకరించి పూర్వోక్తప్రకారము వండఁగా సిద్ధమగు రసాయనమునకు పూర్ణచంద్రోదయ మని ప్రసిద్ధము. ఇందు రసమునకు మూడురెట్లుగంధకము చేర్పబడినప్పుడు మకరధ్వజమను రసాయనమగుచున్నది. ఇందు పూర్వభాగానుక్రమణికగా మరలమరల గంధకమును జేర్చి వండినయెడల గుణోత్కర్ష కలిగి ద్విపాకత్రిపాకాది చంద్రోదయమకరధ్వజము లను దివ్యరసాయనము లగుచున్నవి. అందలి లోహములు రసగంధకహతములై దేహమందు సమగ్రజీర్ణభావమును బొందగలభస్మము లగును. ఇట్లే స్వర్ణపుష్పరసాయనము, స్వర్ణరసాయనము, కాంతవల్లభరసము, మేహవంగరాజీయము, మొదలగు ననేక రసాయనములు ప్రసిద్ధములై యున్నవి. రసము గనిలోఁ బుట్టును. గనులనుండి యీవలకు తీయునప్పుడు నాగవంగములందు కలిపి సహజచాంచల్యమును తగ్గించి బరువు గలదానిగాఁ జేయుదురు. ఇట్టిరసమునందు నాగవంగాదిద్వాదశదోషము లున్న వని రసశాస్త్రవిశారదుల వలనఁ జెప్పఁబడినది. కనుక "అతో దోషనివృత్త్యర్థం రసశ్శోధ్యః ప్రయత్నతః, శోధితో రసరాజస్తు సుధాతుల్యఫలప్రదః, దోషహీనో యదా సూత స్తదా మృత్యుజరాపహః, సాక్షా దమృత మప్యేవ దోషయుక్తో రసో విషమ్." ఇట్లాయుర్వేదప్రకాశ మను రసతంత్రమున రసమాధవునిచే వర్ణింపఁబడినది. కనుక దోషవినాశనముకొఱకు "అష్టాదశైవ సంస్కారా ఊనవింశతికాః క్వచిత్, సంప్రోక్తా రసరాజస్య వసుసంఖ్యాః క్వచి న్మతాః." అనునభిప్రాయభేదముల ననుసరించి పదునెనిమిదియు, పందొమ్మిదియు, నెనిమిదియు, సంస్కారము లెవరియిష్టానుసారము వారు చేయందగును. ఈమూడువిధములు కూడ రసతాంత్రికు లంగీకరించియున్నారు. కనుక నాక్షేపణ చేయందగినది కాదు. 1 స్వేదనమువలన తీవ్రత్వము, 2 మర్దనమువలన నమలత్వమును, 3 చారణమువలన బలకరణమును, 4 జారణమువలన బంధనంబును, 5 ద్రావణమువలన నేకత్వమును, 6 రంజనమువలన రక్తత్వమును, 7 సారణమువలన వ్యాపిత్వమును, 8 క్రామణమువలన క్రామిత్వమును, సిద్ధించును. 1 స్వేదనము, 2 మర్దనము, 3 మూర్ఛనము, 4 ఉత్థాపనము, 5 పాతనము, 6 బోధనము, 7 నియమనము, 8 సందీపనము, అనునవి యష్టసంస్కారములు. 1 అనువాసన, 2 గగనాది గ్రాస, 3 చారణ, 4 గర్భద్రుతి, 5 బాహ్యద్రుతి, 6 యోగజారణ, 7 రంజన, 8 సారణ, 9 క్రామణ, 10 వేధన, 11 భక్షణములని పదునొకండును పూర్వోక్తమగుసంస్కారము లెనిమిదియు కలిపిన పందొమ్మిది సంస్కారము లైనవి. ఈ ఊనవింశతిసంస్కారములు రససిద్ధికొఱకు రసకోవిదులు వచించిరి. అందు స్వేదనాదిదీపనాంతమువఱకుఁ గల యెనిమిదిసంస్కారములు దేహసిద్ధికొఱ కేర్పడినవి. "ఇ త్యష్టౌ సూతసంస్కారాః సమా ద్రవ్యే రసాయనే, శేషా ద్రవ్యోపయోగిత్వా న్న తే వైద్యోపయోగినః." అని వాగ్భటమున వచింపఁబడినది. ఇందులో నధఃపాతన తిర్యక్పాతనము లను రెండువిశేషసంస్కారములనుగూడఁ జేయుదురు. ఈ రససంస్కారము లెట్లు చేయందగునో యాక్రమములు గ్రంథవిస్తరభయంబున విరమింపంబడుచున్నవి. సర్వరోగనివృత్తికొఱకు స్వేదనాదిదీపనాంతరమువఱకు నెనిమిది సంస్కారములు చాలు ననియు నెంతపరిశుద్ధమైన రసమునకైన గంధకజారణ మావశ్యకమనియు శుద్ధమైనను గంధకజారితము కానిరసము యోగములఁ జేర్పం దగదనియు, మృతామృతరసములు పాకావలేహగుళికాచూర్ణాదులయందు గంధకజీర్ణమై కాని స్వర్ణాదిధాతుజీర్ణమై కాని రసాయనము లగుచున్నవనియు, అట్టిగంధకజీర్ణితమైనరసమునకు రసోపరససాధారణరసములు, ధాతూపధాతువులు, రత్నోపరత్నములు, విషోపవిషములు శుద్ధమైనవి చేర్చి నవరత్నచింతామణి, నవలోహచింతామణి, త్రైలోక్యచింతామణి, మహారాజమృగాంకము మొదలగు ననేకరసరసాయనములు కల్పించి దేహబలానుగుణ్యముగా సేవింపఁ జేసి సర్వరోగముల నిర్మూలన మొనర్పఁదగుననియు "సమే గంధేతు రోగఘ్న" అనున్యాయముచేత గంధకమిశ్రమము కానిరసము రోగహరణసమర్థము కానేరదనియు రసాయనగుణోత్కర్షకొఱకు గంధకజారణానంతరము హేమాభ్రకాది సత్వసమ్మేళనము చేసి మారణవిధిచే హతము గావించి యద్దానిని క్షేత్రీకరణపూర్వకముగా యుక్తానుపానభేదములచే రోగానుగుణ్యపథ్యయోగములు కల్పించి మండలము లేక ఆఱుమాసములు, సంవత్సరము, లేక యావజ్జీవము లేక యవకాశము వెంబడిని పౌనఃపున్యముగా సేవింపందగు ననియు, రసమాధవునిచే వచింపఁబడియెను. అందు మూర్ఛనమునుగుఱించి నిర్గంధసగంధమూర్ఛనములని రెండువిధములు వర్ణింపఁబడినవి. విషాద్యోషధీసమ్మేళనమువలన రసము నిర్గంధమూర్ఛనము చేయఁబడును. ఇందు గంధకసంపర్కము లేదు. ఇది

పరమయోగులసమ్మతమనియు పాఠాంతరభేదముచే పామరయోగిసమ్మతమనియు వర్ణింపఁబడినది. ఇఁక సగంధమూర్ఛనమున గంధకము రసమునకు చేర్పబడును అని బహిర్ధూమాంతర్ధూమనిర్ధూమము లని మూడు విధంబులు. ఇట్లు మూడైనప్పటికి 1 గంధపిష్టి 2 గంధబద్ధ 3 గంధజీర్ణ 4 సగంధకజ్జలి 5 ధాతుపిష్టి అని యైదువిధములు. మూర్ఛనజారణశబ్దములు కొంచె మర్థాంతరములు గలవి. కాచకూపి, కాచసంపుట, స్వర్ణయన్త్రములచేత నాలుగెట్లు గంధకమువలను నంతర్ధూమబహిర్ధూమభేదములచే బద్ధముచేయుటవలన రసాయనము లగుచున్నవి.

బద్ధ మనఁగా స్వాభావికద్రవత్వమును క్రమాగ్ని భేదముచేత ఘనీభూతముగాఁ గాని, భస్మరూపముగాఁగాని చేయుట. శుద్ధరసమునకు లవణమిశ్రమము గావించి యూర్ధ్వపాతనయంత్రమున , క్రమాగ్నులచే వండిన యందలిరసము పైకుండను భస్మీకరించి పువ్వువలె యంటుకొనును. ఇందు గంధకసంపర్కము లేదు. ఇట్లే నాలుగైదుసార్లు లవణమిశ్రమముచేసి వండిన నిర్దుష్టమైనభస్మ మగును. ఇట్లయిన భస్మమునకు ,గంధకమిశ్రమము చేసి విధిప్రకారము సేవించిన సర్వరోగములను బోకడచును. దీనినే కుష్తాయని యూనానీవైద్యులచే పిలువంబడును కాని కొందఱు ద్రాక్ష, తాటిబెల్లము మాటు పెట్టి గంధకమిశ్రమము గాకుండనే ;వాడుదురు. కాని యది శాస్త్రీయము కాదు. ఇంగిలీకము సౌవీరము అనునవి రసమయములే. రసగంధక, రసశంఖ పాషాణాదిద్రవ్యముల చేర్చి వండి చేయుదురు. ఇందు రసము నూర్ధ్వపాతనయంత్రసహాయమువలనఁ గాని యధఃపాతనయంత్రసహాయమువలనఁ గాని తీయవచ్చును. అట్టిరస మష్టసంస్కారములచే శుద్ధమైన రసమునకు తుల్యముగా నుండును. కాని యింగిలీకరసమున షండత్వదోష మున్నదని కొంద అనుమానించుచున్నారు. ఇంగిలీకములో నున్నప్పుడే గాని యింగిలీకమునుండి తీయఁబడిన రసమునకు షండత్వదోషము లేదని రసవిజ్ఞులయభిప్రాయమై యున్నది. కాలానుగతముగా రసతంత్రవిజ్ఞాన మభివృద్ధినొందినకొలఁది నిటీవల రసకోవిదుల రసపరిశోధనలవలన, శ్వేతాభ్రకము నీలాంజన రసాంజనా ద్యంజనపంచకము, కృష్ణాభ్రకము, రాజావర్తమణి, రత్నోపరత్నములు తాళకము మృదారు చిన్ని మొదలగు కొన్ని ఖనిజములు రసగర్భితములై యున్నవని యనుమానించి వానివానినుండి ప్రత్యేక ప్రత్యేకముగ నధఃపాతనయంత్రసహాయమువలన రసమును వేఱుచేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. వానివాని పర్యవసానములు, మార్గములు నాచే వ్రాయఁబడుచున్న రసతంత్రవిజ్ఞాన మను రసగ్రంథమున విరళముగా నుదాహరింపఁబడును. కనుక గ్రంథవిస్తరభయంబున నిందు నింతటితో విరమింపఁబడెను. రసేంద్రచింతామణి యను రసశాస్త్రమున రససిద్ధాంతప్రకరణమున "మూర్ఛితో హరతే వ్యాధిం మృతో! జీవయతి స్వయం, బద్ధః ఖేచరతాం కుర్యా ద్రసో వాయుశ్చ భైరవిః." మూర్ఛను బొందినరసము వ్యాధిని కుదుర్చును. మృతమైనరసము రోగిని బ్రతికించును. బద్ధమైనరసమువలన ఖేచరత్వాది సిద్ధులు గలుగును. అవియు దేహదార్ఢ్యము తగ్గువఱకున్న వెంద్రుకలు నరయువఱకున్న, రసభస్మమందు బుద్ధి యేలాగు పుట్టును? అనఁగా రసభస్మసేవవలన దేహదార్ఢ్యము దృఢపడునని భావము. ఎంతవరకు రసమును సేవింపఁడో యంతవఱకు రోగవిముక్తి యేలాగుకలుగును? ఈశరీరము ఏలాగున ధరింపఁబడును? అని వర్ణింపఁబడినది. లోకము రసమువలన ననేకప్రత్యవాయములు గలుగు నని పొరపాటు పడుచున్నది. సంస్కారరహితమైన యశుద్ధరసమువలన ప్రత్యవాయములు కలుగును గాని సంస్కారపరిశుద్ధమైనట్టియు నిర్దోషమైనట్టియు పవిత్రమయినట్టియు రసమువలన నెట్టిప్రత్యవాయము కలుగక జరామరణవర్జితమైన కాయసిద్ధిని కలుగఁ జేసి యాయురారోగ్యములను వృద్ధిచేయును. ఈ రసవిద్య శ్రేష్ఠమైనదియు, భుక్తిముక్తుల నిచ్చునదియు, దుర్లభమైనదియుఁ గనుక బ్రహ్మజ్ఞానసంపన్నుఁలైనప్పటికి నెవడు సంస్కారసిద్ధమైనట్టియు పవిత్రమైనట్టియు శుద్ధరసమును నిందించునో వాఁడు పాపాత్ముఁడనియు రసనింద చేసినవారితో సంభాషణమును స్పర్శయును చేయరాదనియు రసేంద్రచింతామణియందు శాసింపఁబడెను. అనఁగా నిర్దోషమైనపదార్థమును గుఱించి యపవాదములు కల్పించి వృథా నిందచేయకూడదని యభిప్రాయము. శాస్త్రీయముగా మృతమైన రసేంద్రలక్షణము "అగురు రతేజాఃశ్శుభ్రా వహ్నిస్థాయీ స్థిరో ధూమః; హేమాదిధాతుభోక్తా తత్కర్తా, స్యాన్మృతఃసూతః." అనియు, "అతేజా అగురు శ్శుభ్రో లోహహా చంచలో రసః; యదానావర్తతే వహ్నౌ నోర్ధ్వం గచ్ఛేత్త దామృతః." గురుత్వరహితమును, తేజోరహితంబును, అగ్నియందు స్థిరముగా నిలుచునదియు, తెల్లనివర్ణము కలదియు, అగ్నియందు వైచిన పొగరొత్తనిదియు స్వర్ణాదిధాతువులను గ్రసింపఁగలదియు, లోహాదులను భేదించునదియు, చాంచల్యము లేనిదియు, అగ్నిసంస్కారమువలన యూర్ధ్వగామిగాక నిలుచునదియు మృతరసేంద్రమని తెలిసికొనవలయు నని రసమాధవునియభిప్రాయము. అట్టిమృతరసేంద్రము "రసాయనం త్రిదోషఘ్నో యోగవాహ్యతి,శుక్రలః భస్మసూతోఽఖిలాతంకనాశన స్త్వనుపానతః" త్రిదోషనాశనము శుక్రవృద్ధి కలిగించి యోగవాహినియై యనుపానవిశేషములచే సకలరోగముల నిర్మూలించును. అట్టిమృతసూతము రసాయన మగుచున్నది. ఇది యిట్లుండఁగా నాంగ్లేయరసశాస్త్రవేత్తలు చేసిన రసపరిశోధనలవలన తేలిన రసౌషధము లాయుర్వేదరసతంత్రజ్ఞులయభిప్రాయమునకు చాల దూరముగా నున్నవి. పాశ్చాత్యరసౌషధములు కేవలము కొన్నికొన్ని ప్రత్యేకవ్యాధులను గుదుర్చుటకే యేర్పడినవి గాని సర్వరోగనివృత్తికొఱకును రసాయనసిద్ధికొఱకును ఏర్పడినట్లు కనిపింపవు. 1 హైడ్రార్జిరమ్‌కమ్‌క్రేటా అనఁగా గ్రేపొడరు. ఇందు రస మొకభాగము, రెండుభాగములు సీమసున్నముచేర్చి నిలువచేయఁబడును. 2 పిలూలాహైడ్రార్జిరి. అనఁగా బ్లూపిల్; 3 హైడ్రార్జిరి ఆక్సిడమ్ రూబ్రుమ్ అనఁగా రెడ్ మెర్క్యురిక్ ఆక్సిడమ్. 4 హైడ్రార్జిరి ఆక్సిడమ్‌ఫ్లావమ్- అనఁగా యెల్లోమెర్క్యురిక్ ఆక్సైడ్; 5 హైడ్రార్జిరి- పెర్‌క్లారిడమ్. ఇది మెర్క్యురిక్ సల్ఫేట్ సోడియం క్లోరైడ్ మాంగనీస్ డై ఆక్సైడులయొక్క సమ్మేళనము. 6 కాలోమెల్-అనఁగా రసభస్మము. దీనినే సబ్‌క్లోరైడ్ ఆఫ్ మెర్క్యురీ అనియు, మెర్క్యు

రైస్ క్లోరైడ్ అనియు, హైడ్రార్జిరి సబ్‌క్లోరిడమ్ అనియు పిలుతురు. ఇది మెర్క్యురస్ సల్ఫేట్ సోడియమ్‌క్లోరైడ్ కలిపి వండి చేయుదురు (7) పిలూలా హైడ్రార్జిరిసబ్‌క్లోరైడ్ కంపోజిటా అనఁగా ప్లమ్మర్సుపిల్ అందురు. (8) హైడ్రార్జిరి అయొడిడమ్ రుబ్రమ్. దీనినే అయొడైడ్ ఆఫ్ మెర్క్యురీఅనియు మెర్క్యురిక్ అయొడైడ్ అనియు, బిన్‌అయొడైడ్ ఆఫ్ మెర్క్యురీ అనియు పిలిచెదరు. దీనిని మెర్క్యురిక్ క్లోరైడ్, పొటాసియమ్‌అయొడైడ్, సమ్మేళనమువలనచేయుదురు. (9) లైకర్ అసినియాయిరెయిట్ హైడ్రార్జిరి అయొడైడ్. దీనినే డినోవన్సు సొల్యూషన్ అందురు; (10) గ్రీన్‌అయొడైడ్ ఆఫ్ మెర్క్యురి; (11) లైకర్ హైడ్రార్జిరి నైట్రేటిస్ ఆసిడస్. దీనినే మెర్క్యురిక్ నైట్రేట్ లేక, పెర్ నైట్రేట్ ఆఫ్ మెర్క్యురీ అని అందురు. (12) హైడ్రార్జిరమ్ అమ్మోనియేటమ్ అనగా అమ్మోనియా మెర్క్యురి (13) సాల్ అవెసాల్ అలెమ్‌బ్రాత్ అనఁగా అమ్మోనియా మెర్క్యురిక్ క్లోరైడ్ అందురు. ఇదే డబ్బుల్ క్లోరైడ్ ఆఫ్ మెర్క్యురీ అన్‌డ్ అమ్మోనియమ్. ఇది జలమున కలియును దీనిని దారుణమైన సవాయివ్యాధులందు సూచీయంత్రసహాయమున ప్రయోగింతురు. ఇట్లెన్నివిధముల పాశ్చాత్యరసౌషధములు అభివృద్ధిగాంచినను రసాయన ప్రసిద్ధమగు రసౌషధ మొక్కటియు నందు గన్పించుట లేదు. పాశ్చాత్యరసకోవిదు లింకను రసముతో స్వర్ణాదిధాతుసమ్మేళనము చేసి రసాయనౌషధములుగా మార్పగల యభివృద్ధికి రాలేదు.

నవరత్నములు అంజనపంచకము, స్వర్ణాదినవలోహములు మొదలగు ననేకఖనిజములయొక్క యుపయోగములు పరిశీలించి భస్మ, రస; రసాయనములుగామార్చి యనేకరోగములను నిర్మూలముచేయు ప్రజ్ఞ ఆయుర్వేదరస తంత్రజ్ఞులవలన నభివృద్ధి నొందినది. కాని, యింకను, ఈ యభివృద్ధి చాలదు. దేశకాలానుగుణ్యముగా నాయుర్వేదములను రసతంత్రములను కొంతవఱకు సవరింపవలసియున్నది. అందుకు సమర్థులైన పండితులు పరిశోధకులు కావలయును. ఈ కాలమున నాయుర్వేదమునకు ఆదరణ తక్కువగా నుండుటవలనను పాశ్చాత్య వైద్యము ప్రబలియుండుటవలనను అయుర్వేదపురోభివృద్ధికి మార్గము కనిపించుట లేదు. గతానుగతికముగా బోవునంధప్రక్రియ విడిచి పూర్వశాస్త్రములను విమర్శకులు విమర్శించి పరిశోధకులు పరిశోధించి యనుభవవిరుద్ధమైన విషయములు తీసివేసి నిదానచికిత్సాభాగంబులు సవరించుట యవసరమైయున్నది. రసతంత్రవిజ్ఞానము లేనిదే నిదానచికిత్సాజ్ఞానములు శోభింపవు. కనుక ఆయుర్వేదాభిమానులు ప్రభువులు నభిమానించుకొని రసతంత్రముల నాంగ్రలిపిలో తాత్పర్యసహితము ముద్రించి ఆయుర్వేదప్రపంచము నుద్ధరింపవలయును. అప్పు డాంధ్రవైద్యులకు రసతంత్రవిజ్ఞానము, దానివలన చికిత్సాపరిజ్ఞానము కలుగును. ఇట్టి శుభకాల మచిరకాలమున సిద్ధించుటకొఱకు శ్రీహరి నహర్నిశము ప్రార్థించుచున్నాను.

కాకినాడ కాంగ్రెసునం దెత్తిన యఖిలభారతీయ స్వరాజ్యపతాకము

చాగంటి విశ్వపతిశాస్త్రి గారు

స్వాతస్స్ఫుటసూత్ర శంకుసంకీలిత
స్తంభాగ్రవాయు నృత్యత్పటంబు
పాండునీలారుణప్రకటవర్ణత్రయ
స్ఫురితజాత్యైక్యసంశోభితంబు
స్వప్రజాదైన్యనిర్వాపణశపథసం
స్పష్టసర్వోన్నతవిష్ణుపదము
నాత్మసందిష్టశాంతాశయాకర్షిత
నైకఖండప్రజాలోకనంబు
గీ. నసహానవిపక్షవర్గభీత్యావహంబు
శ్లాఘ్యభారతస్వాతంత్ర్యలాంఛనంబు
మానరక్షణగుణచక్రమండితంబు
నఖిలభారతీయస్వరాజ్యధ్వజంబు.

ఉ. పడుకుఁడి దారమున్, సకలభారతజాతులుఁ గూడియుండుఁడీ
విడువుఁడి స్పర్శదోషమును, వేగ స్వరాజ్యము సేకుఱుంగ; నన్
నుడు లనిశంబుఁ బ్రేక్షకమనోగతులందుఁ బరిస్ఫురింప నొ
ప్పెడుఁ గనుఁడీ! త్రివర్ణముల విన్నన భారతకేతనం బదే!
గీ. పశుబలులదైనయంత్రపు బలిమికంటె
నాత్మబలుల తర్జనిబల మధిక మనెడి
సూత్రమును దెల్పు జంత్రపుశత్రువైన
రాటనంబునఁ బొలుచు భారతపతాక.
గీ. ధరణి భారతస్వాతంత్ర్యధనము, కీర్తి
ధనము, ధనముఁ బెరుఁగ విస్తార మగుచుఁ
గోట్ల కపుడు ముప్పదిమూఁడుకోట్ల ప్రజలు
పడగ నెత్తుదు రిట్లె నాధ్వజము దనరు.

శా. బాలార్కప్రతిమానరత్నరుచియుం బద్మాత్మపాదద్వయాం
కాలంకారముఁ గల్గు భూభరణశేషాహిస్ఫటం బోలి, ద్వే
ష్యాలోకోరుభయంకరంబును బ్రశాంతాత్మప్రవంద్యంబునై
క్రాలుం గావుత! భారతధ్వజ మిలం గల్పాంతపర్యంతమున్.

‘ఇంపీరియల్ ప్రిఫరెన్సు’ భారతదేశమునకు లాభకరమా?

కందుకూరి ఈశ్వరదత్తుగారు బి. ఏ.

క్రిందటి సంవత్సరము డిశెంబరు పదునెనిమిదవ తేదీని వంగదేశీయవణిక్సంఘమువారి సమక్షమున మాట్లాడుచు ‘నింపీరియల్ ప్రిఫరెన్సు’ను గూర్చి యిట్లు మనరాజప్రతినిధియైన రీడింగు ప్రభువు పల్కెను. ‘ఈపద్ధతివల్ల భారతభూమి కనేకలాభములు చేకూరును. అందు ముఖ్యముగా రాజకీయార్థికలాభములు గమనింపఁదగినవి.’*

ఈ ‘ఇంపీరియల్ ప్రిఫరెన్సు పద్ధతి’ యనఁగా నేమి? ఈసమస్య యెట్లు పుట్టినది? దీనిచరిత్ర యేమి? భారతదేశమున కుపయోగకారి యగునా? యను ప్రశ్నలను మనము విచారింపవలసియున్నది.

‘ప్రిఫరెన్సు’ అనునది రక్షణపద్ధతి (Protection)యం దొక సాంప్రదాయము. దీనియర్థ మేమన: బ్రిటిషుసామ్రాజ్యమునందలివివిధ రాష్ట్రములు, ఆయాదేశములందు తయారైన యపక్వపదార్థసంచయములే (Raw materials) గాక యంత్రకళలు, హస్తకళలు మొదలగు సర్వకళలకును, అన్యదేశములనుండి వచ్చుసరకులకన్న ప్రాముఖ్యము నిచ్చుట. ఒక యుదాహరణ మిచ్చినఁ జాలును. హిందూదేశమునకు ఇంగ్లండునుండియు, జపానుదేశమునుండియు బట్టలు దిగుమతి యగుచున్నవి. జపానునుండి వచ్చుబట్టలపై దిగుమతిపన్ను నూటికి పదిరూపాయిలు విధించినయెడల, ఇంగ్లాండునుండి వచ్చువానిపై నూటికి పదిరూపాయలకు తక్కువగా దిగుమతిపన్ను వేయవలెను. అనఁగా అయిదురూపాయిలో, ఎనిమిదిరూపాయిలో దిగుమతిపన్ను ఉండవలెను. ఇదియే యీసాంప్రదాయముయొక్క ముఖ్యోద్దేశము. ఇంగ్లాండుదేశము స్వేచ్ఛావ్యాపారపద్ధతిని అవలంబించుచున్నది. (Free Trade) ఇతరదేశములు అనగా ఫ్రాన్సు, అమెరికా, జర్మనీ, మొదలగునవి రక్షణపద్ధతి నవలంబించి, యింగ్లాండుదేశమునుండి వచ్చుసరకులపై చాల నెక్కువయైన దిగుమతిపన్నులు విధించుచున్నవి. అందుచేత బ్రిటిషుసరకులు ఆదేశములందు చలామణీయవుట లేదు. బ్రిటిషు కళలు క్షీణదశకు వచ్చుగతి పట్టినది. కళలు క్షీణించుట వలన దేశమునందు పనివారలకు పనిలేక దారిద్ర్యము పెరుఁగుట తటస్థించినది. అందుచే నశాంతి ప్రబలమయ్యెను.

ఇట్టి యవస్థలు మాన్పుటకై ఈ శతాబ్దప్రారంభమునందు జోసెఫ్ ఛాంబర్లెన్‌గారు మనము ప్రస్తుతము విచారించుచున్న సాంప్రదాయము నమలులోనికి తెచ్చినయెడల బ్రిటిషు సామ్రాజ్యమునకు క్షేమకర మని యుపన్యాసముల నీయ ప్రారంభించెను. కాని యీ పద్ధతి 1902 వ సం. నకు పూర్వమే అమలులోనికి వచ్చినట్లు కనఁబడుచున్నది. 1897 వ సంవత్సరములో కెనడారాష్ట్రము బ్రిటిషు సరకులపై తక్కువసుంకముల విధించెను. 2)

ఈ పద్ధతియొక్క ముఖ్యోద్దేశములు ఏవి?

(1) బ్రిటిషు సామ్రాజ్యమునందలి వివిధరాష్ట్రములయొక్క వర్తకవ్యాపార మభివృద్ధి గాంచుటయు, నందుచే సామ్రాజ్యమునకు లాభము కల్గుటయు.

(2) సామ్రాజ్యము బలపడుటయు.

(3) సామ్రాజ్యమునందున్న యధినివేశనములు దేశములు తమ తమరక్షణపద్ధతుల మాన నవసరము లేదు. సామ్రాజ్యములో స్వేచ్ఛావ్యాపారమును స్థాపించుటయుఁ గాదు.

(4) ఈ పద్ధతిని అవలంబింపవలెనను బలవంత మేమియును లేదు. ఆయాదేశములయొక్క పరిస్థితులను బట్టి ఆయాదేశములు ఈ పద్ధతిని అవలంబింపవచ్చును.

(5) ఇంగ్లండు వీలైనయెడల సామ్రాజ్యమునందలి రాష్ట్రముల నుండి దిగుమతియగు వస్తువులపై చాల తక్కువసుంకముల విధింపవలయును.

ఈ పద్ధతి హిందూదేశమున కుపయోగమా, కాదా యను ప్రశ్న 1903 వ సంవత్సరములో ప్రారంభమయ్యెను. అప్పటి హైందవదేశపు కార్యదర్శియైన హేమిల్టన్ ప్రభువు భారతప్రభుత్వము వారి కీక్రిందితంతివార్త నంపెను. ‘అధినివేశనముల సభయందు సపక్షకరమైన పన్నులనుగూర్చిన (Preferential Duties) తీర్మానము ఆమోదింపబడెను. ఆ తీర్మానము నాచరణలోనికిఁ దెచ్చుటయందు, మీ దేశమున కానీతి యెట్లు పరిణమించుకో వెంబనే జవాబు నీయవలెను. భాగ్యవశమున హైందవప్రభుత్వమువా రీపద్ధతికి విము

---

* "She is the only country in the Empire which does not respond to Preference. There are benefits to India Capable of easy and immediate Comprehension. Other benefits are claimed for the system, which demand and deserve close study. There are also political and other aspects as well as economic for consideration.......... Viceroy before the Bengal Chamber of Commerce 18-12-1923.

(2) The question of Imperial Preference in the British Empire first took practical shape in 1897 when Canada partly in pursuance of a liberal Tariff Policy reduced her duties on Br. Goods..................Indian Fiscal Commsision Report Page 120.

ఖులై యీక్రిందికారణములచే నాపద్ధతి మాకు పనికిరాదని ప్రత్యుత్తర మిచ్చిరి.

(1) దీనివల్ల బలవత్తరమైనలాభము లేవియు కలుగవు.

(2) ఈ పద్ధతి నవలంబించి బ్రిటిషు సరకులపై స్వల్పసుంకముల విధించుచో, నితరదేశములవారు మాదేశమునుండి వచ్చుసరకులపై పెద్దసుంకముల విధించి వర్తక వ్యాపారమునకు నష్టము కలుగఁజేయుదురు.

(3) ఈ పద్ధతి హైందవాదాయమునకు నష్టము కలుగఁజేయును.

(4) బ్రిటిషు సామ్రాజ్యమునుండి హిందూదేశమునకు దిగుమతులు నూటికి 75 వంతునను, హిందూదేశమునుండి సామ్రాజ్యములోనికి నూటికి 47 వంతునను అగుటవల్ల ఈపద్ధతి యీ దేశమునకు బొత్తిగా లాభకారి కాదు. హిందూదేశమునుండి ఎగుమతులు ఇతరదేశములకు ఎక్కువ పోవుటచేత నితరదేశములవారు, ఇండియా బ్రిటిషు సరకులకు ప్రాముఖ్యము నిచ్చినయెడల కోపముచేత ఎక్కువ పన్ను విధించినయెడల హిందూదేశ వర్తకవ్యాపారమునకు నష్టము అపరిమితముగా కలుగగలదు. బ్రిటిషుసామ్రాజ్యమునుండి దిగుమతులు ఎక్కువయగుటచేత వానిపైని దక్కువపన్నులు వేయవలసినయెడల హిందూదేశముయొక్క ఆదాయము తగ్గిపోవును.

(5) పూర్వపు అనుభవమును బట్టి చూడఁగా యిండియాయొక్క వాణిజ్యవ్యాపారసమస్యల నెప్పుడు చర్చించినను, హిందూదేశముయొక్క హితమునే ఆలోచనచేయుట లేదు. ఇంగ్లాండునందలి కొందఱీ వ్యాపారస్థులలాభమునే చూచుచున్నారు. హిందూదేశమునందలి కళలకు రక్షణ ఆవశ్యకమై యున్నను, లేదా ఇప్పుడు కోరబడినను, ఆరక్షణవిధానములు ఇంగ్లాండుదేశమునుండి యీ దేశమునకు నచ్చుదిగుమతులను బాధించును. కాని అన్యదేశములనుండి యీ దేశమునకు వచ్చుదిగుమతులను అంతగా బాధింపవు. ఒకవేళ, అన్యదేశ దిగుమతులపై, ఇంగ్లాండునుండి వచ్చుదిగుమతులపై కంటె ఎక్కువపన్నులు విధించినను, ఇండియా దొరతనమువారు పైని పేర్కొనఁబడిన రక్షణపద్ధతిని అవలంబించినయెడల లాంకషైరు వర్తకులు కాని, బ్రిటిషు ప్రభుత్వమువారు కాని, ఆ పద్ధతుల నామోదింతురని మేము తలఁపఁజాలము. కావున మాకీపద్ధతి అవసరము లేదు.

మఱల 1913 వ సంవత్సరమువఱకు దీనిప్రశంస రాలేదు. ఆసంవత్సరమున సామ్రాజ్యశాసనసభయందు గంగాధరచిట్నవీసుగారొక తీర్మానమును ప్రవేశపెట్టిరి. ఆతీర్మాన మిట్లుండెను:

"చీనాదేశముతో చేసుకొన్న ఒడంబడికప్రకారము నల్లమందు నుండి వచ్చుఆదాయము తగ్గిపోవును. గనుక, సపక్షకరమైన (Preferential) పన్నుల విధించుచో, నింగ్లాండునకును, ఇండియాకును, అధినివేశనములకును చాల లాభకరముగా నుండును."

ఈతీర్మానమునకు గవర్నమెంటు ఆర్థికసభ్యుడైన విల్సన్ దొరగారు వ్యతిరేకముగా మాటలాడుటవల్ల తీర్మానమును తీసివేసికొనవలసివచ్చెను. అనగా గవర్నమెంటువారే ఈపద్ధతికి విముఖులుగా నుండిరి.

మఱల దీనిప్రశంస 1917 సంవత్సరమునందు వచ్చెను. ఆసంవత్సరమున సామ్రాజ్యయుదాంతరంగికసభ కూడెను. ఆసభకు మనదేశమునుండి, మెస్టన్ దొరయు, సింహాగారును, బికనీరుమహారాజుగారును ప్రతినిధులుగా బోయిరి. ఆసభయందు ఈతీర్మాన మామోదింపఁబడెను. "సామ్రాజ్యమునందలి ప్రతిరాష్ట్రమును, మిత్రమండలివారివృద్ధినిగూడ గమనించుచు, సామ్రాజ్యమునందలి యితరభాగములందు ఉత్పత్తికాఁబడు అపక్వపదార్థములకు యంత్రకళలకు, హస్తకళలకు, అనుకూలములగుషరతుల నేర్పఱచి సౌకర్యమును కలుగఁజేయుట పాడియను. ముఖ్యసూత్రమును ఆంతరంగికసభవారేకగ్రీవముగ నామోదించియున్నారు."

ఈసభ జరిగినదిమొదలు ఇండియా ప్రభుత్వమువారి యాదర్శమునందు కొంచెము మార్పు కలిగినది. 1918 వ సంవత్సరమునందు తేయాకున కీ పద్ధతి యవలంబింపఁబడినది. 1919 వ సంవత్సరమునందు జంతువులచర్మములకును తోళ్లకును (Hides and Skins) ఈ పద్ధతి యాచరణలోనికి తెచ్చిరి. మనదేశమునుండి సామ్రాజ్యములోని దేశముల కెగుమతి యైనయెడల నూటికి 10 వ వంతును, ఇతరదేశముల కెగుమతి యైనయెడల నూటికి 15 వ వంతును పన్ను విధింపబడెను. ముఖ్యముగా ఈచర్మవ్యాపారమునకు రక్షణ మత్యంతావశ్యకము. సామ్రాజ్యములోని దేశములకు పన్ను తగ్గించి యెగుమతి చేసినయెడల వర్తకులకు చివరకు ఎక్కువ నష్టమే కలుగుచున్నది. ఈ దేశమునందు చర్మములను పరిశుభ్రముచేసి జోళ్లు మొదలగు వస్తువులు చేయు కర్మాగారములు తక్కువ. కాఁబట్టి చవుకధరలకు ఈచర్మములనుకొని యింగ్లాండు, అమెరికాదేశములు చక్కఁగా చర్మములచే జోళ్లు మొదలగునవి తయారుచేసి తక్కువధరల కిక్కడ అమ్ముచున్నారు. అందుచేత ఈ దేశమునందలి జోళ్ల పరిశ్రమములు మొదలగునవి అభివృద్ధి పొందుట లేదు.

మఱల నీసమస్య మొన్నమొన్న గవర్నమెంటువారిచే నియోగింపఁబడినఫిస్కల్ కమీషన్ వారి విచారణనిమిత్తమై జారీచేయఁబడినది. వారు విచారించి యీ సమస్య ప్రస్తుతము హిందూదేశమునకు వర్తింపఁజేసినయెడల విశేషలాభము లేదని తేల్చిరి. 1903 వ సంవత్సరమునకును, ఇప్పటికిని విశేషము వ్యత్యాసము లేదని కూడ వ్రాసియుండిరి. * ఈక్రిందిపట్టికవల్ల ఎగుమతి, దిగుమతులలో విశేష భేదము కలుగలేదని కనుఁగొనవచ్చును. వ్యత్యాసము లేనప్పుడు 1903 వ సంవత్సరమున గవర్నమెంటువా రిచ్చిన సరియైన ప్రత్యుత్తరమే ఇప్పుడును వర్తించును.

---

* The Government of India found in 1903 that ⅔ of the total imports came from the Br. Empire. Indian exports went preponderatingly to foreign countries. The situation in broad outline is the same.......................... Fiscal Commission Report Page 129.

ఇండియానుండి	1919	20	1920	21	1921	22
	ఎ.	ది.	ఎ.	ది.	ఎ.	ది.
(1) సామ్రాజ్యమునకు	44%	61%	43%	66%	37%	66%
(2) ఇతర దేశములకు	56%	39%	57%	34%	62%	33%

అనగా సామ్రాజ్యమునుండి దిగుమతులు హెచ్చుచున్నవి. అనగా ఇతరదేశముల కీదేశమునుండి ఎగుమతులు హెచ్చుచున్నవి. అనగా ప్రస్తుతపుస్థితి యెట్లుండెననఁగా- సామ్రాజ్యమునుండి మూఁడువంతులకు రెండువంతులు దిగుమతులగుచున్నవి. సామ్రాజ్యమునకు ఎగుమతులలో మూఁడువంతుల కొకవంతు తగుచున్నది. (1/3) ఫిస్కల్ కమీషనువారీక్రింది తమయభిప్రాయములను తమనివేదికయందు వ్రాసిరి.

(1) ఏవస్తువునకును సామ్రాజ్యశాసనసభవారియిష్టము లేనిదే ‘ప్రిఫరెన్సును’ ఇయ్యఁగూడదు.

(2) రక్షణము ఆవశ్యకమైన కళలకు ‘ప్రిఫరెన్సు’ పద్ధతిని ఇవ్వఁగూడదు.

(3) హిందూదేశమునకు నష్టము వచ్చునని తోఁచినయెడల ఈపద్ధతిని మానివేయవలెను.

కాని ప్రత్యేకనివేదికయందు హైందవసభ్యులు ఇట్టి యభిప్రాయమును వ్రాసిరి.1 “హిందూదేశమునకు సంపూర్ణ బాధ్యతాయుతపరిపాలనము వచ్చినఁగాని యీపద్ధతిని అవలంబింపఁగూడదు. హిందూదేశమునకు తనయెగుమతిదిగుమతులపై సంపూర్ణస్వాతంత్ర్యము కలిగియుండినఁగాని యీపద్ధతి పనికిరాదు. అట్టిది సంపూర్ణముగా నెన్నుకొనఁబడినశాసనసభవారి వోటుపై నాధారపడియుండును.

అదియుఁగాక మనకు అధినివేశములతో వర్తకవ్యాపారము చాల తక్కువ. ఇట్టిస్వల్పవ్యాపారమునందు ఒకరికొకరు ‘ప్రిఫరెన్సు’ చూపుటవల్ల లాభ మేమియును లేదు. ఇంగ్లండునకు ‘ప్రిఫరెన్సు’ను చూపినచోఁ గల్గునష్టముల నిదివఱకే వ్రాసితిమి.

యుద్ధానంతరము ఇంగ్లాండుయొక్క పరిశ్రమలస్థితి మిక్కిలి హీనదశయం దుండెను. రష్యాదేశముతో వర్తకవ్యాపారము లేదు. ఫ్రాన్సు రూర్ ప్రాంత మాక్రమించినది. అధినివేశములు సంరక్షణము (Protection నవలంబించెను. ఫ్రాన్సు, అమెరికాదేశీయులు బ్రహ్మాండమైన దిగుమతిపన్నులు విధించెను. జర్మనీయవస్థ వర్ణింప నలవికాదు కదా. ఇట్టి ప్రపంచస్థితిలో స్వేచ్ఛావ్యాపారపద్ధతి అవలంబించిన యింగ్లాండు దేశముయొక్క పరిశ్రమలు అడుగంటఁ జొచ్చెను. దేవుఁడా' ఇట్టిగతి ఎట్లు తప్పిపోవును? అని రాజ్యాంగవేత్తలాలోచింపఁ దొడఁగిరి. క్రిందటివత్సరాంతమందు సామ్రాజ్య ఆర్థికసభ యొకటి సమకూర్పఁబడెను. ప్రతిసామ్రాజ్యమునందలి ప్రతిరాష్ట్రమునుండియు ప్రతినిధులు ఆసభకు పోయి యుండిరి. ఇండియానుండి మన పారిశ్రామికసభ్యుఁడైనఇన్నీసుదొర ప్రతినిధిగా పోయెను. ఆ సభయందు ఇతరసమస్యలతో పాటు ఈ ప్రిఫరెన్సు పద్ధతి కూడ ఆలోచనకు పెట్టఁబడినది. అధినివేశములనుండి సరకులకు మేము ప్రిఫరెన్సు ఇచ్చెదము. మాసరకులకు కూడ అధినివేశములవారు ‘ప్రిఫరెన్సు’ ఈయవలెనని సభలో ఇంగ్లండుపక్షమున గోరఁబడెను. అధినివేశములవారీపద్ధతికి పూర్తిగానిష్టపడలేదు. ఇప్పుడు ఇంగ్లండునకు పట్టుకొన్న పెద్దచింత యేమనఁగా, తనసరకుల ప్రపంచమునం దెక్కడను చలామణీయగుటకు చోటులేదు. కనుక సామ్రాజ్యమునందున్న ఇండియా, ఆస్ట్రేలియా, కెనడాదేశము ఆమెసరకులకు ప్రిఫరెన్సు ఇచ్చినచో సామ్రాజ్యమంతయు నొకపణ్యచక్రముగా మారి తనసరకులను చెలామణీ కావించుకొనవలెనని తనభాగ్యమే తాను చూచుకొన్నయెడల ఇతరదేశములయొక్కగతి యేమి? భాగ్యవశమున ఇండియాప్రతినిధి ఈ ‘ప్రిఫరెన్సు’ మా కక్కఱలేదని చెప్పెను. అతడును వెనుకటి ప్రత్యుత్తరమే ఇచ్చెను: ఇంగ్లాండునుండి నూటికి 75 పాళ్లు దిగుమతులును, ఇంగ్లాండునకు నూటికి పాతికపాళ్లు ఎగుమతులును గనుక ఈపద్ధతి అవలంబించినచో నిండియాకు చాలనష్టమని చెప్పెను. అది గాక ముఖ్యముగా ఇంగ్లాండు, నూలు, నూలుగుడ్డలను విశేషముగా ఇండియాకు దిగుమతిచేయుచున్నది. ఆవర్తక మామె గుత్తగాఁ గొని యున్నది. ఆమె కెవరును పోటీ లేరు. పోటీయున్నచో, ఇంగ్లాండు నూలుసరకులకు ‘ప్రిఫరెన్సు’ నిచ్చి, యితరదేశముల బట్టలపై పెద్ద సుంకముల విధింపవచ్చును. మీదుమిక్కిలి అట్లు తక్కువసుంకముల విధించినచో ఇక్కడినూలు పరిశ్రమలు మఱునాఁడె అడుగంటి రూపు లేక పోవును. ఈయభిప్రాయమునే పండితకాలేగారు తమగ్రంథమునందు వ్రాసియున్నారు.2

అదిగాక ఇంగ్లండుయొక్క అభిప్రాయమేమనఁగా, ఇక్కడినుండి ఎగుమతి కాఁబడు అపక్వపదార్థసంచయముపై తక్కువపన్నులను విధింపమని. దీనియర్థమేమన హిందూదేశము బ్రిటిషువ్యాపారులకు గుత్తగా చేయుటయే. ఇట్టిప్రిఫరెన్సునే చూపినయెడల హైందవాదాయమున కెంతో నష్టము చేకూరఁగలదు. ఇదివఱకే డెబ్బదికోట్ల రూపాయిలు ఒక్కబట్టలకే హిందూదేశమునుండి యింగ్లండునకు పోవుచున్నవి. ఈ నష్టముతోపాటు ప్రిఫరెన్సును చూపినచో ఆదాయమునందు కూడ నష్టము కలుగును. ‘ ఈ చిత్రమంతయుఁ జూచినయెడల ఇదియొకగారడీగా తోఁచుచున్నది. కాని, వ్యాపారముగా తోఁచదని కాలేపండితుడువెనుక నుదాహరించినగ్రంథమునందే వ్రాసియున్నాడు.3

ఈసంవత్సరములో బొంబాయి కూడిన హైందవార్థికసభ కధ్యక్షత వహించుచు శ్రీ విశ్వేశ్వరయ్యయుకూడ ప్రిఫరెన్సు మన కెప్పుడు అనవసరము లేదనే చెప్పిరి. ఈ పద్ధతికి హైందవాభిప్రాయము ప్రతికూలమా? ప్రస్తుతము నూతనముగా వచ్చిన లేబర్ గవర్నమెంటువారీపద్ధతిని అవలంబింపరు. వారు స్వేచ్ఛావ్యాపారమతస్థులు.

ఇట్టి స్థితియందు వైస్రాయిగారు ఈ వ్యాసముమొదట వ్రాసిన విధమున పల్కుట హాస్యాస్పదముగ లేదా?

---

1 Indian Fiscal Commission Report. Minute of Dissent P. 193. The logical conclusion is that India cannot accept the principle of Imperial Preference until she has attained responsible Government to regulate her Fiscal policy by the vote of a wholly elected Legislative.

2 India and Imperial Preference in Indian Economic and Industrial Problems (Prof. Kale).

3 This is not business but Juggling' Indian Economic and Industrial Problems' (Prof. Kale).

ఆయుర్వేద సంస్కరణము

ముదిగొండ బుచ్చయ్యలింగశాస్త్రి గారు

శ్రీజగదీశ్వరనిర్మితం బగు ప్రపంచమునకు నాధారభూతంబులు వేదంబులు. వేదధర్మములు బోధపడుటకు పరమకారుణికులగు ఋషులు వేదార్థప్రతిపాదకములై ఆచారవ్యవహారములను దెలుపు స్మృతులను స్వనామకములుగా మన్వాదిస్మృతులను రచించిరి. అట్టి శ్రుతిస్మృతులు సర్వసామాన్యజనులకు బోధపడునటులు అష్టాదశపురాణములను వ్యాసమహర్షి రచియించెను. ఇందు వేదస్మృతిపురాణములలో ఆయుర్వేదము గలదు. స్మృతులన్నియు ఆచారకాండను బోధించునవి. "ఆచారాదాయుర్లభ్యతే" యనుసూత్రప్రకారము ఆయుర్వేదమునందలియారోగ్యభాగమునకు స్మృతు లాచారభాగమును వక్కాణించినవి. వాగ్భటాచార్యుడు బాహట మను వైద్యగ్రంథమును వ్రాయదలచుకొని స్మృతులయందలి దినచర్యను గ్రహించి రెండవఅధ్యాయమునకు దినచర్యాధ్యాయం బని యారోగ్యముకొఱకు ధర్మశాస్త్రమును పురస్కరించుకొని వ్రాసియున్నాడు. వ్యాసమహర్షి పురాణములయందు నీభాగమును వదలక గారుడాదిపురాణములయందు నిదానచికిత్సాక్రమములను విస్తరించియున్నాడు. వేదతుల్యములగు నాగమములయందు, కల్పములు, వ్యాధిహారమంత్రతంత్రములు వేనవేలు గలవు. కాబట్టి యుపవేదమగు నాయుర్వేదము నాలుగువేదములవలెనే స్మృతిపురాణములయందు మఱియు ఆగమములయందును జెప్పబడి యున్నది. అందుచే నాయుర్వేదము చతుర్వేదములతో సమమైనదగుటచే సంస్కరణార్హము గానేరదు

మఱియు సంస్కరణార్హ మెద్ది యనిన, ఆయుర్వేదము అష్టతంత్రములతో గూడినను మన మిపుడు రెండువిధములుగా విభజించుకొందము: ౧ శస్త్రచికిత్సావిధానము. ౨ ఔషధచికిత్సావిధానము. ఈరెంటియందును హిందూస్థానములో ఆయుర్వేదమునందలి శస్త్రవిధానము లోపించుచు నాపకులయందు నామావశిష్టమై యున్నది. విద్యలకు పూర్తిగా నాశమెప్పుడుండనేరదు. సద్యస్కాలమునందుఆంగ్లవైద్యశస్త్రచికిత్సావిధానము మనకు లేదని ఆయుర్వేదపరిపాటి లేనివారు కొందరందురు. సుశ్రుతమునందలిసూత్రస్థానము ౪౬ అధ్యాయములతో నొక్కొకసూత్రమునందు ఆంగ్లవిధానమంతయు చక్కగా వ్రాయబడియున్నది. బాగుగా విచారించినచో సుశ్రుతమునందలి సూత్రాభిప్రాయములు ఆంగ్లేయులకుగాని తదితరులకుగాని బోధపడినటులుదోచదు. అట్టిసుశ్రుతమునందలి శస్త్రవిధానమును తిరిగి మనవారు ప్రారంభించుటయె సంస్కరణ మని తలంపవలయును.

మఱియు నిదానచికిత్సాభాగమునందు శతగ్రంథములు కలవు. చికిత్సయందు దాఱితేఱిన యనుభవవృద్ధవైద్యులు గలరు. కాబట్టి ఈవిషయమునందు సంస్కరణ యనావశ్యక మని చెప్పితీరవలయును.

మఱియు కార్యక్రమమునుగుఱించి విచారింతము. మనదేశమునందు కార్యక్రమమున నిపుడు కొన్ని యేర్పాటులు జరిగినను చాలా కాలము కార్యక్రమము తప్పిపోయినది. ఇప్పటికైనను నిదానచికిత్సాభాగములే పాఠ్యక్రమమం దున్నవిగాని శస్త్రచికిత్సావిధానము మిగిలియున్నది. కాబట్టి యెంతవఱకు మనము శాస్త్రప్రకారము పాఠ్యక్రమమును నెఱవేర్పమో అంతవఱకు పాఠ్యక్రమము సంస్కరణావసరమును కోరుచునే యుండును.

మన గ్రంథముల గౌరవమును ఆలోచింపుడు. వేదతుల్యమగు ఆయుర్వేదమును జదివి సుశ్రుతాది ఋషులు చరకసుశ్రుతాదులను రచించిరి. మఱియు వాగ్భటభావమిశ్రాదులు అష్టాంగహృదయభావప్రకాశాదిగ్రంథములను రచియించిరి. ఇట్టియుద్గ్రంథములు సంస్కరణార్హము లెంతమాత్రమును గానేరవు. మనకు లోబ

ధునవి శాస్త్రములు గావు. మనలను శాసించు వేదశాస్త్రములు సంస్కరణార్హములైనచో వానికి గౌరవ ముండ నేరదు.

మనఋషిప్రణీతవైద్యగ్రంథముల నాంగ్లేయులు చదువుకొని పరిశీలించి సుశ్రుతమునందలి యంత్రములు శస్త్రములు ఈమొదలగునవి యన్నియు సాధించి యుపయోగమునకుఁ దెచ్చియున్నారు. ఈవిషయ మందఱకును దెలిసియుండుటచే మిక్కిలి వ్రాయనక్కఱలేదు.

ఆంగ్లులయొక్క పాఠ్యక్రమాదులను ఆంగ్లసాహిత్యము కుదిరినపిదప అయిదువత్సరములు చదువుదురు. పిదప నొక్కొక్కవిషయమం దొక్కొక్కరు కృతార్థులై చికిత్సల జేయుచుందురు. వారు చదువుకొనుకాలమునందు అనుభవయుక్తముగా జదువుకొనియెదరు. మన గ్రంథకర్తలచే వ్రాయబడిన గ్రంథములను జదివి ఆంగ్లవైద్యముగా మార్చుకొని ప్రసిద్ధిని గాంచిరి. వారిచదువునకు షాపులయందు విక్రయింపబడు నౌషధజాతమునకు సంబంధమును గల్గుగ జేసిరి. వారియౌషధములకు బ్రతి వారిపరీక్షలనవసరములు. వారలవైద్యమునకు ప్రభుత్వసహాయము, ద్రవ్యసహాయము, మతసహాయము ఈ మొదలగుసహాయములుగలవు. మఱియు సద్యస్కాలగుణదాయకములని ప్రసిద్ధిని జెందినవి. ఆంగ్లవైద్యునకు ఫీజుతో చెల్లు. అటులైన వారికంపెనీలలో నౌషధమును కొని తీరవలయును. ఇట్టిసౌకర్యము లుండుటచే వారిలో పదుగురువైద్యు లేకత్ర సమావేశముగా జేరినను కలతలుండ నేరవు. పరస్పరాభిప్రాయంబుల నిచ్చుకొందురు. రోగుల కానందముగా నుండును. ఆంగ్లవైద్యమునం దిట్టిసౌకర్యము లుండుటచే సంస్కరింప బడిన దని నమ్మవలయును.

ఆయుర్వేదీయుల పాఠ్యక్రమము నాలోచింపుడు. మనవైద్యులలో ప్రతివైద్యు డొకగ్రంథమును జెప్పును. అవి గురువులనొద్ద జదివినట్లుండవు. నిఘంటువులు చదువుటలేదు. ('నిఘంటునా వినా వైద్యః') యనువచనమువలన నిఘంటువు మొదట జదువవలయును. వైద్యుడు గాబోవునతడు కాళిదాసత్రయమైనను జదివితీరవలయును. పిమ్మట లఘుత్రయబృహత్త్రయములలో అవసరభాగములను జదువవలయును. మఱియు, భస్మములు, వంటౌషధములు, ఖజ్జలీయౌషధములు, లేహపాకచూర్ణాదులను అనుభవముగల గురువులయొద్ద నభ్యసింపవలయును. గురువులు చేయునిదానచికిత్సల నరయవలయును. ఈ యాయుర్వేదవిద్య కంగములుగా జ్యోతిషమంత్రశాస్త్రము లుండవలయును అపు డాయుర్వేదీయవైద్యులు ఆంగ్లేయవైద్యులతోపాటు సంస్కరింపబడినవారని తలంపవలయును. అటులుగాక ఇపుడున్న విధానమాశ్రయించువఱకు సంస్కరణ మవసర మనియే నుడువుచుందురు.

మఱియు, చదువులయందు చికిత్సలయందు, నియమము లేదు. వైద్యులయం దైకమత్యము గానరాదు. ఒకరిమందు లొకరికి నమ్మకములేవు. సత్యము లేదు. పూర్వాచారము లేదు. కష్టించుట లేదు. ఔషధములు దొరకునన్న నమ్మకములేదు. దొరకినను తా జేయనందున నమ్మకములేదు. ఈవ్యాధి నావలనగుదురునా లేదా యనువిచారములేదు. సహింపులేదు. ఇతరుల యౌషధములయందు గౌరవము లేదు. తా జేయుట లేదు. అనేకలేదులు ఆయుర్వేదీయులనుదుటయున్నందువలన సంస్కరణ మవసరము.

ఇన్నిలేదులు సంస్కరణహీనతవలన సంభవించినను దేశీయులపుణ్యలేశమువలన బీజరూపములుగా హిందూ దేశమునం దున్నవి. ఎవ్వి యన : గ్రంథములు, నిదానములు, చికిత్సలు, అనుభవశీలురగు ఆయుర్వేదవైద్యులు, ఈమొదలగునవి గలుగుటయే గాకమెవరి యౌషధములయందు వారికి నమ్మకము గలదు? బాగుచేయుదునన్న నమ్మకము గలదు. వస్తుసామగ్రి గలదు. మూలికాదులు కలవు. మనయార్యులలో చాలమందికి మనయౌషధములయందు నమ్మకము గలదు. విదేశీయౌషధములు సేవించువారికి నాయుర్వేదీయౌషధములయందు నమ్మకము గలదు. విచారణశూన్యతచే లేవనుకొన్నవన్నియు కొద్దిగానైనా గలవు. ఉన్నదనుకున్న ఆయుర్వేదవిద్య కన్నియు పరిదృశ్యమానాంగ్లేయ విధానము మాత్రము లేదని ప్రపంచానుభవమే చెప్పుచున్నది. కాబట్టి సంస్కరణాసంస్కరణలు ఆయుర్వేద

మునకు గలవు, ఈవైద్యమున కుండు అసంస్కారముల దప్పించిన సానబట్టబడినమణివలె ప్రకాశించును.

ఆయుర్వేదమునకు సద్యస్కాలసంస్కరణము

౧-పాఠ్యక్రమము
౨-శస్త్రచికిత్సావిధానము
3-చికిత్సాభాగము

౧. పాఠ్యక్రమమును ఆయుర్వేద మండలి వారు ప్రారంభించియున్నారు. అనుభవనీయులగు గురువులయొద్ద చక్కగా జదివిన జాలును.

౨ శస్త్రవిధానము: శస్త్రచికిత్సావిధానమును ప్రారంభింపవలయును. విద్యావంతులు, ధనవంతులు, ప్రజలు, వీర లందఱు అభిమానించి తగినసహాయ మొనరించిన శస్త్రచికిత్సావిధానము సాగును.

3. చికిత్సావిధానము ౪ విధములుగానున్నది. అందు మొదటిది మూలికాదిచికిత్సావిధానము. మనకు చరకసుశ్రుతాదిగ్రంథములు మూలికాచికిత్సనే బోధించుచున్నవి. అందుచే ప్రజలకు, నిజముపేదలకు అత్యంతోపయోగము; కాబట్టి విద్యార్థులకు ప్రథమమునందు మూలికావిధాన మంతయు అనుభవపురస్సరముగా బోధింపవలయును. ఈ మూలికావైద్యమునందే లేహపాక చూర్ణాదు లలవడును.

రెండవది రసవైద్యము. ఈ వైద్యము శ్రీమంతులసహాయముచే ప్రసిద్ధి జెందదగినది. ఈవిధానము గురుసాంప్రదాయములు తెలిసికొని అతికష్టముచే సాధింపదగినది. ఈ రసవైద్యమును జేయువారే వైద్యశబ్దమున కర్హులు.

మూడవది శస్త్రవైద్యము. ఇది కేవలము హైన్యదశయందున్నది. ఈ విధానము నుద్ధరించుటకు దేశీయులయనుగ్రహ ముండితీరవలయును. అనగా దేశీయు లందఱు గలసి యుద్ధరింపదగినది.

నాల్గవది, మంత్రవైద్యము. దీనినే సిద్ధవైద్య మందురు. ఈవిద్య ఆత్మసంబంధ మైనది. ఈవిద్య ఒకరిసహాయముచే రానేరదు. ఈవిద్య యుత్తమవిద్య యని వైద్యశాస్త్రాభిప్రాయము. శక్తిపాతమునకు దీనికి సంబంధము గలదు. కాబట్టి ఈవిద్య స్వంతముగా సంపాదించుకో తగినది.

ఈ విధానములన్నియు వృద్ధిబొందినయెడల ఇతర దేశీయౌషధములు చికిత్స లనవసరములు. స్వవిద్యచే దేశమున కొకగౌరవము సంభవించును. ఇట్టి యభివృద్ధికి జనపదవాసులు, పట్టణవాసులు వైద్యుల రావించి సభలు జరిపి ద్రవ్యసహాయముచే శాలలను స్థాపించి విద్యార్థులను సంసిద్ధులను జేయవలయును. మనదేశమన్నిటికి ప్రయత్నము జేయువారలకు సులభ సాధ్యమైనది. సంస్కరణములలో నిది యొక ముఖ్యవిధానము.

వైద్యులసంస్కరణ

అనుభవశీలురగువారు, వృద్ధవైద్యులగువారు అసహనపిశాచములనుపారద్రోలవలయును. ఇంచుకైనను రహస్యముగా నుంచని ఋషిసాంప్రదాయపరులమగు మనవారిలో గ్రంథములను జూపనివారు, చికిత్సలను జెప్పనివారు, అన్నియు రహస్య మనువారు, చదువుకొనుచున్న నలుగురు శిష్యులలో నొకరికి జెప్పువారు, మాయాచారము గలవారు, పరుల మందుల దూషించి తమదుమ్మును సొమ్ము జేయువారు, ఇతరవైద్యుల సహింపనివారు, పరుల యౌషధములు మారణమండూరము లనువారు, ఇట్టివారు చాలమంది గలరు. వీరలచే హిందూదేశమునందు ఉత్తమవిద్యలను జెప్పకదొంగలైపోయినారనివాడుకకలదు. ఇట్టి యపవాదమును వైద్యలోకము పోగొట్టుకొన బ్రయత్నములను జేయ ప్రారంభించిన, ఆయుర్వేదీయులు సంస్కారులగుచున్నారని యెల్లలోక మానందించును.

సంస్కరణ మనునది దోషము గాదు

ప్రతిమనుజనకు, ప్రతివస్తువునకు, ప్రతియొక దానికి. సంస్కరణ మవసరము. వేదములు స్వరయుక్తముగా నుండవలెను. విద్యలు కంఠస్థముగా నుండవలయును. మనుజులు శ్రద్ధాభక్తిధ్యానయోగములు గలవారై యుండవలయును. మణులు చెక్కబడవలయును. ఈప్రకారముగానే ఆయుర్వేదము పై జెప్పినప్రకార

ముగా సిద్ధముచేయవలయును. దేనియందైనను ఆచరణగుండున్నవన్నియు సంస్కరింపబడినవనియు, ఆచరణయందు లేనివి సంస్కారార్హము లనియు గుర్తెఱుంగవలయును. సంస్కరణశబ్ద మెప్పుడును పురోవృద్ధికి కారణము. సంస్కరణ మనవసర మనినయెడల పురోవృద్ధి కెవ్వియు రాజాలవు.

ముఖ్యవిషయము; ఆయుర్వేదీయులు నెలకొకసారిగాని, సంవత్సరమున కొకసారి గాని తమ చికిత్సానైపుణ్యమును, తమనూతనవిధానములను, గ్రంథములయందలిసువిశేషములను, నివారణ పొందిన వ్యాధులను, వ్యాధినివారకౌషధములను పత్రికాముఖంబున వెల్లడించుట ఆయుర్వేదమునకు గొప్ప సంస్కరణమని తలంపవలయును.

కాలప్రభావము

దుగ్గుమహంతి సీతారామశర్మగారు

కఠిన సంగ్రామంబుఁ గల్పించి యలజడిఁ, గూర్చియుంటివికదా కొన్నినాళ్లు
క్షుత్పిపాసలను సంక్షోభింపఁ గఱవుచే, గుండఁ జేసితికదా కొన్నినాళ్లు
అన్యోన్యవిద్వేష మంత మొందింపకఁ, గొదవఁ జేసితికదా కొన్నినాళ్లు
సహజధైర్యప్రదర్శన మొనర్పకను గూర్కానఁగఁ జేసితికదా కొన్నినాళ్లు
అక్కటా! యిన్ని తెఱఁగుల ననవరతము, దారుణాభీలవహ్ని మధ్యంబునందుఁ
ద్రోయఁబూనఁగ ధర్మమ్మొ! తులువతనమొ! అహహా! కాలమ! నీచర్యలద్భుతములు.

సీ. అశ్రాంతభోగాశ్రయంబైన దేవేంద్ర, పదవిఁ బొందఁగఁ బాటు పడఁగ లేదు
స్వర్గలోకస్థసుశర్మాసనము నధి, ష్ఠింపఁగా మదిని వాంఛింపలేదు
సకలలోకముల దక్షత మీఱఁ బాలింపఁ, దగుశక్తినిమ్మని తలఁపలేదు
కామ్యప్రదంబైన కల్పవృక్షంబు మా, పెరటఁ జేర్పుమటంచుఁ బెనఁగలేదు
కడుపునిండుగఁ గూడును గట్ట గుడ్డ, సరసముగ లభియించినఁ జాలు ననుచు
గోరి ప్రజ లెల్లరును నిన్ను దూఱుచుండ్రు, కాలమా! యెంతగతివట్టెఁ గడకు నీకు.

సీ. పాపకారణ మంచు భయ మొకింతయు లేక, పరకాంతలను బల్మిఁ బట్టలేదు
సాటివారలశౌర్యసంరంభముం గాంచి, యీర్ష్యాభరంబుచే నింకలేదు
స్వార్థభోగాభిలాషను లఁతివారల, సంపదున్నతికి నాసింప లేదు
సర్వలోకముల మాసములు లేరని గర్వ, మొప్పఁగా నెలుగెత్తి చెప్పలేదు
సాధులము; ఘోరదారిద్ర్యసాగరోర్మి, జాలమధ్యనిమగ్నవిస్తారదీన
మానసుల; మక్కటా! యింక మానఁదగదె, కాలమా! మాయెడల నింతకఠిన మూన!

సీ. అభ్రంకషంబులై యలరారుఘనధాన్య, రాసుల నెప్పుడు సరయుటలొక్కొ!
శిల్పచిత్రకళావిశేషనైపుణ్యముల్, గనులార నెప్పుడు కాంచుటొక్కొ!
అన్నోదకముల కాపన్నతం బొందక, ముదముతో నెప్పుడు మురియుటొక్కొ!
దారుణాష్టబంధనములేకను లోక, కల్యాణ మెప్పుడు కాంచుటొక్కొ!
యనుచు మానసవీథి నహర్నిశములుఁ, జింతనలు సేయుచుండ్రు వర్జితముదాత్ము
లగుచు మానవు లెల్ల రత్యాతురమునఁ, గాలమా! నీప్రభావంబుకతనఁ గాదె!

ఆరోగ్యసాధన

బొల్లాప్రగడ సుందరగోపాలరావుగారు

మంచి ఆరోగ్యము, ఉత్సాహము, సంతోషము సదా కలిగి యుండవలెనని కోరినవారు ఉదయమున లేవవలెను. లేవగనే మలవిసర్జనము చేసికొనవలెను. మలవిసర్జన మయినను కాకపోయినను లేవగనే బయటకు వెళ్లి కూర్చున్న మొదల నొకటి రెండు రోజులు కాకపోయినను మూడవరోజున తప్పక విరేచనమగుటకు ప్రారంభమగును. అటుపిమ్మట పండ్లుతోముకొని ముఖముకడుగుకొనవలెను. ముఖము కడుక్కునే కాలమందే చల్లని నీటిని పుడిసెట్లో పోసికొని అనగా అరచేయి గిన్నెవలెచేసి దానిలో పోసుకుని మొదట కుడికంటిరెప్ప తెరిచి 10 లేక 12 సారులు రెప్పలు వేయుచూ తెరచుచూ కడిగినకంటిలోని పుసులు, జిడ్డు నీళ్లలోనికివచ్చి కన్ను పరిశుభ్రముగాను నిర్మాలిన్యముగాను ఉండి రక్తప్రవాహము చక్కబడును. 10, 12 సారులు నీళ్లు క్రొత్తగా చేతిలో పోసికొనుచుండవలెను. ఒకమారు కన్నుకడిగిన నీటితో తిరిగి కన్ను కడుగరాదు. ఎడమకన్నుకూడా 10 లేక 12 సారులు కడుగవలెను. ఇట్లు చేయుటవలన కండ్లకు ఏవిధమైన జబ్బు రాకపోవుటయేకాకదగ్గిరచూపు చత్వారముకూడా రాకుండా చేయగలసామర్థ్యము ఈపనియందున్నదని నిపుణులగువైద్యులువక్కాణించి యున్నారు. కన్నులు కడుగుకొని తరువాత ముఖము కడుగుకొని, బట్టతో తుడుచుకొని, కడుపు పట్టినన్నిచల్లనినీళ్లు త్రాగవలెను. ముక్కు రంధ్రములు బాగుగాకడిగి ఒకముక్కు రంధ్రము వ్రేలితో మూసి రెండవరంధ్రముతో ముక్కులోనికి నీళ్లు, చేతిలో పోసికొని గాని గిన్నెలోపోసికొని గానిలాగుకొని నోటితో విడువవలెను. ఇదేప్రకారం రెండవ ముక్కుతోనూ చేయవలెను. ఇట్లు చేసిననెన్నటికి పడిసెము పట్టుట మొదలైన ముక్కునందలివ్యాధులు గాని గళవ్యాధులుగాని రానేరవు. ఈపనితోపాటు 'భస్త్రిక' అను హఠయోగప్రదీపికలోని యోగమును చేసిన నాసికావ్యాధులురాకపోవుటయేగాక శ్వాసకోశముబాగుపడి ఊపిరితిత్తులు స్ఫుటపడును జీర్ణశక్తి వృద్ధిచెందును. చర్మము చక్కగా పనిచేయును. అనగా చర్మమునందలి రంధ్రములయందలి మలినము పోయి చెమట మొదలగు పదార్థములు చక్కగా బయటకు వచ్చుటవలన రక్తము శుద్ధి అగును. 'భస్త్రిక' అనియు 'హఠయోగ'మనియు వ్రాయుటవలన ఈపని అసాధ్య మని చదువరులు ఎంత మాత్రము భయపడవలసిన అవసరము లేదు. తెల్లవారుజామున మంచిగాలి తగులు ప్రదేశమునకువెళ్లి కుడిముక్కు మూసికుని ఎడమముక్కుతో గట్టిగా కమ్మరివానితిత్తి యూదునప్పుడు, పాము బుసకొట్టునప్పుడు అగు శబ్దములాగు ఊపిరి లోపలికిలాగి పైకికూడా అంతగట్టిగను త్వరగాను వదలవలెను. ఈప్రకారము 5 మాట్లతో ప్రారంభించి క్రమముగా 33, 66, 100 దఫాలవరకును జేయవచ్చును. ఒకేసారి సంఖ్య హెచ్చించకూడదు. చాలనిదానముగ ఒకటిరెండు సంవత్సరములలో ఎక్కువ సంఖ్యకు రావలెను. సామాన్యముగా 6 మాసములు అయినతరువాత 33 సంఖ్యవరకూ ఒక్కముక్కుతో పీల్చుట వదలుటకు రావచ్చును. ఈప్రకారమే ఎడమముక్కుమూసి కుడిముక్కుతో పీల్చి వదలుచుండవలెను. ఊపిరిపీల్చునప్పుడు మెడను పైకి క్రిందకు, గడ్డము మెడక్రిందిగుంటకు తగులులాగున ఆడించుచుండవలెను. ముందు కుడిముక్కుమూసి ఎడమముక్కుతోను అటుపిమ్మట ఎడమముక్కుమూసి కుడిముక్కుతోను గాలి లాగి బలముగా వదలినతరువాత, రెండుముక్కులతోను గాలి మెడను పైకిఎత్తి పీల్చి మెడను వంచి ఊపిరి బలముగా వదలివేయుచుండవలెను. ఇదే పద్మాసనముగాని బద్ధపద్మాసనముగాని వేసి చేసిన భస్త్రికాయోగ మగును. లేదా నిలుచుకొని గాని నడచుచుగాని చేసిన నాసికా రంధ్రములందలి మలినముపోయి దేహారోగ్యము గానుండును.

భస్త్రికచేసి ముక్కులు శుభ్రపరుచుకున్నపిమ్మట కడుపునకు వెక్కసమగు లాగున చల్లని రాగిపాత్రలో రాత్రికాలమందు పోసి యుంచిన నీళ్లు త్రాగవలెను. ఇట్లు నీరు త్రాగి తిరిగి నిదురపోగూడదు. దీనికి వ్యతిరేకముగా నిదురపోయినయెడల ఉబ్బుజాడ్యము వెంటాడించి మరణము ప్రాప్తము కాగలదు. నీరుత్రాగుటవలన కడుపులోని పసరు తెమడ మొదలగునవి పైకి వెళ్లిపోవును. కడుపు శుభ్రపడును. నీళ్లతో కళ్లు కడుగుకొని నాసిక శుభ్రపరచి, కడుపు బాగుపరచినతరువాత ఒళ్లువంచుట, తిప్పుట సాగతీయుట మొదలగువ్యాయామములుచేసినయెడల రాత్రి నిద్రయందు రక్తనాళములయందు నిలిచియున్న విషపదార్థములకు చలనముగలిగి కొట్టుకొనిపోయి దేహారోగ్యముగానుండి జీర్ణశక్తి బాగుపడును. దేహపరిశ్రమ అయినతరువాత గుండెదడ అణగినతోడనే శరీరము చెమటతోనున్నప్పటికీ లెక్కచేయక చల్లనినీటిలో చర్మము కందులాగున ముతకతడితువాలుతో రుద్దుకొనవలెను. అటుపిమ్మట స్నానంచేసి పొడిబట్టతో తుడుచుకొనవలెను. స్నానము చేసినతరువాత ఒకఘంట అయినపిదప ఆహారము ఉద్దీపకపదార్థములు లేకుండా తీసికొనవలెను. భోజనానంతరము ఘంటన్నర అయినతరువాత దాహము త్రాగవలెను. భోజనకాలమందు నీరుత్రాగగూడదు. ఇట్లు త్రాగుటవలన జీర్ణమునకు కావలసిన కడుపులో పుట్టురసములు పలుచన అయి జీర్ణముకాక అజీర్ణము పుట్టును. ఘంటన్నరఅయినది మొదలు తిరిగి భోజనము అరఘంటకు చేయుదుమనునంతవరకూ ప్రతిఘంటకూ నీరు త్రాగుచుండవచ్చును. భోజనానంతరము కొంచెము విశ్రమించి యెండకు వెరవక ఎండలో బాగా చెమట పట్టులాగున నడచుటయో మరి తోటపనియో వ్యవసాయపుపనియో చేయవలెనుగాని మూలదూరి యెండకువెరచి యింట్లో నీడనువెదకుకొని కూర్చుండుటయే వ్యాధికికారణమగును. పైనచెప్పిన క్రియలన్నియు ప్రత్యేక ప్రత్యేకముగా చేయుటకు 5 లేక 10 నిమిషములకన్న నెక్కువ కాలము పట్టదు. సందేహము లున్న టపాబిళ్లలు పంపిగాని, స్వయంగా రాజమహేంద్రవరమునందు జా॥సూర్యకిరణ ప్రకృతిచికిత్సారోగ్యజ్ఞానాశ్రమము స్థాపించిన ప్రకృతిచికిత్సప్రోత్సాహకర్త యగు బొల్లాప్రగడ సుందరగోపాలరావును కలుసుకొనిగాని తెలుసుకోవలెను.

అమృతాంజనము
వాయునొప్పులకు వజ్రాయుధము
పంచభాషచీటి చూచి కొనిన మోసము గలుగదు
చక్కని డబ్బీతో సహా 1-కి 0-10-0 మాత్రమే అన్ని షాపులలోను దొరకును.
మోహినీతైలము
వెంట్రుకలను పెంచి నిగనిగలాడించును కండ్లకు చలువచేయును
స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది . 5-తులములు నూనెగలసీసా 1-కి అణాలు 12 మాత్రమే
అమృతాంజనం డిపో బొంబాయి లేక మద్రాసు

చిత్రపటముల వివరణము

కెమల్ పాషా:—వీరు తుర్కీ రిపబ్లికు కధ్యక్షులు. వీరి విషయము సుప్రసిద్ధము. తుర్కీరాజ్యమును పునరుద్ధరించుటకు వీరి శౌర్యసాహసములే ముఖ్యకారణమయ్యెను. వీరిసతీమణి లతీఫుహానముగారు. ఈమెశ్రీమంతుడగు నొకస్మిర్నావర్తకునికూతురు. ఈమెకు 19 ఏండ్లు వయస్సు. ఈమె మిగుల చదువరి. ఫ్రాన్సులో నీమె విద్యనేర్చినది. ఆంగ్లస్త్రీలవలె నీమె దుస్తులను ధరించును. ఈమె గొప్పసంఘసంస్కారిణి. తురుష్కజాతీయస్త్రీ ప్రబోధమున కీమెయే పునాది.

జయంతి కామేశం పంతులుగారు:—వీరి నివాసము గంజాము మండలములోని కొత్త అగ్రహారము. వీరు ఘనతవహించిన న్యాయవాదులు. స్వయముగ నపారధనము నార్జించిరి. నిరతాన్నదాత. అంధ్రకర్ణుడనివీరాంధ్రదేశమున బేరుగాంచిరి. వీరు పెక్కుచోట్ల నన్నసత్రములను గట్టించిరి. ఇతర ధర్మకార్యములను బెక్కింటి నొనరించిరి. కవీశ్వరుల నాదరించిరి. జానకీవరశతకము, రామశతకము, మొదలయిన గ్రంథములను రచియించి కవిదై వెలసిరి. వీరు 1846 వ సంవత్సరమున జన్మించి యాంధ్రదేశము నలుగడల దమకీర్తిని వ్యాపింపజేసి 1886 వ సంవత్సరమున గీర్తిశేషులైరి. వీరి దాతృత్వమునుగూర్చిననానుడికథలు పెక్కుగలవు.

శ్రీయుత జే. వి. కృష్ణారావుగారు:— వీరు బరంపురనివాసులు. వీరు కొంతకాలము మిడిల్ స్కూలు ప్రధానోపాధ్యాయులుగనుండి యసహాయోద్యమము నవలంబించిరి. వీ రాఱుమాసములు కాంగ్రెసుప్రచారకులుగా నుండిరి. 108 సెక్షనుక్రింద నాఱునెలలు కఠినశిక్షకులోనై మదరాసు కారాగృహమున నుండిరి. ఇప్పుడు గంజాముజిల్లా కాంగ్రెసు ప్రచారకులుగా నున్నారు.

శ్రీయుత జే. వి. నారాయణగారు:—వీరు తొలుత బ్రాహ్మమత ప్రచారకులుగనుండిరి. దేశాభిమానాతిశయముచేఅసహాయవాదులై కాంగ్రెసుప్రచారకులైరి. 108 సెక్షనుక్రింద నొకసంవత్సరము కడలూరునందు కారాగృహావాసము ననుభవించిరి. వీ రిపుడు 'జ్యోతి' అను వారపత్రికకు సంపాదకులుగా నున్నారు.

శ్రీయుత మొటపర్తి వెంకటనారాయణగారు:—వీరి వాసస్థానము, దెందులూరు, ఏలూరుతాలూకా. వీరు తొలుత గ్రామాధికారిగా నుండిరి. అసహాయోద్యమసందర్భమున నాయధికారమును మానుకొని దేశసేవకై పాటుపడుచుండిరి. నిమ్నజాతి విద్యాభివృద్ధికై రు 5000/-విలువగల తనయాస్తిని బందరు ఆంధ్రజాతీయకళాశాలపరముగా నప్పగించిరి. వివేకానందపఠనమందిరోద్ధారకులలో వీరొకరు. వీరు జయసంవత్సరమున జననమంది రుధిరోద్గారియందు కాలధర్మమునొందిరి,

కీ. శే. బ్ర. కొట్ర లక్ష్మీనారాయణశాస్త్రిగారు:—వీరు లక్ష్మీనారాయణీయమను శుద్ధాంధ్ర ప్రతిపదార్థ పర్యాయపద నిఘంటువు, కరప రామలింగశతకము మొదలైన గ్రంథములను రచియించిరి. బ్ర. శ్రీ. శిష్టుకృష్ణమూర్తిశాస్త్రిగారు వీరికి గురువులు మామగారును.

ఆంధ్రవిద్యావాచస్పతి, కావ్యనిధి, బ్ర. కొట్ర శ్యామలకామశాస్త్రిగారు:—వీరు బ్ర. కొట్ర లక్ష్మీనారాయణశాస్త్రిగారి తృతీయపుత్రులు. లక్ష్మీనారాయణ నిఘంటురచనమున దండ్రికి గడుంగడు తోడ్పడినారు. వీరి నివాసస్థానము కాకినాడ మండలమునందలి కొ[illegible]ము.

కీ. శే. ముత్తరాజు సుబ్బారావుగారు;— వీరు ఎం. ఏ. పరీక్షయం దుత్తీర్ణులై బందరు నోబిలుకళాశాలలో చారిత్ర కోపన్యాసకులుగ నుండిరి. వీరి స్వగ్రామము నెల్లూరు. ఆంధ్రనాటకములయందును దద్రచనమునందును వీరికి జాల నభిమానముగలదు.కృష్ణతులాభారము,రణతిక్కన, చంద్రగుప్త మున్నగు నాటకములను వీరురచియించిరి. ఉద్యోగమును నిర్వహించుచునే క్షయరోగపీడితులై వీరు1922 వ సంవత్సరమున మృత్యువాతజిక్కిరి.

కీ. శే. ముత్తరాజు శివకామయ్యగారు:—వీరు బి. ఏ. పరీక్షయం దుత్తీర్ణులై నెల్లూరులోను కావలిలోను హైస్కూళ్లలో నుపాధ్యాయులుగనుండివన్నె కెక్కిరి. నెల్లూరులోనున్న కాలమున పురమందిరమునకును ప్రోగ్రెసివుయూనియనుకును కార్యదర్శిగను,ఫండుఆఫీసు కోశాధిపతిగను ఉండిరి. మఱియును నేకఘనకార్యములయందును పాలుగొనుచుండిరి.తరువాత గుంటూరుజిల్లా ఇంటూరు లోయరుసెకండరి పాఠశాలా ప్రధానోపాధ్యాయులుగా రెండేండ్లు పనిచేసి దానిని హైస్కూలుగా మార్పించిరి. విద్యార్థుల విషయమున చాలశ్రద్ధతో బాటుపడుచుండెడివారు. వీరు తుదకు ఇంటూరునందే 30-10-1922 నాడు మృతిజెందిరి.

శ్రీయుత పండిత సంతానముగారు:— వీరి జన్మభూమి మద్రాసు రాజధాని. వీరు విద్యాసంపన్నులై పంజాబునందు న్యాయవాదివృత్తి నవలంబించి మిగుల గీర్తిని గడించిరి. సహాయనిరాకరణము నవలంబించి తమవృత్తిని బరిత్యజించి దేశసేవకు బద్ధకంకణులైరి. పంజాబురాష్ట్రీయ కాంగ్రెసుసంఘమునకు గొంతకాల మధ్యక్షులుగ నుండిరి. వీరు లాలాలజపతిరాయిగారితో రాజద్రోహమునకని కారాగృహావాసమును గొంతకాల మనుభవించిరి.

ఆచార్యగిద్వానిగారు:—పంజాబురాష్ట్రమునప్రభుత్వపు విద్యాశాఖయం దున్నతోద్యోగమును వహించియుండి అసహాయోద్యమసందర్భమున నాయుద్యోగమును వదలుకొనిరి. అదిమొదలు దేశసేవాపరాయణులైరి. గుజరతునందు జాతీయవిద్యావ్యాప్తికై మిగుల శ్రమను గైకొనుచుండిరి. అకాలీలకు సహాయముజేయుటకు వీరు బూనుకొనిరి. నాభా అధికారుల ఆగ్రహమునకు గురియై, నేడు నాభాలో కారాగృహమున నిర్బంధింతులుగ నున్నారు.

శ్రీ గాంధిదాసుకాళ్లకూరి కృష్ణమూర్తిగారు;— వీరు విశాఖపట్టణంజిల్లా పాలకొండగ్రామనివాసులు. స్వరాజ్యాందోళనసందర్భమున పదినెలలు శిక్షకులోనై రాజమహేంద్రమున కారాగృహప్రాప్తిని గాంచిరి. దేశసేవాపరాయణులై తనగాంధిదాసబిరుదమును వీరు సార్థకముగావించుకొనుచున్నారు.

శ్రీయుత, సేపూరి లక్ష్మీనరసయ్యగారు:—వీరు కర్నూలు జిల్లా నివాసులు,ఆంధ్రపద్మసాలీకులము వీరిజననముచే వన్నెగాంచినది. ఈజాతివారిలో మొట్టమొదట ఎం. ఏ. పరీక్షయందు కృతార్థులైనవారు వీరే.

శ్రీయుత సబ్బారపు అప్పలస్వామిగారు:—రాజమండ్రివీరివాసస్థానము.వీరురాజమండ్రి మునిసిపాలిటికివైసుచేరుమెమగానుండిరి.అసహాయోద్యమావలంబకులై దేశసేవచేయుచున్నారు. రాజకీయాందోళన సందర్భమున చెన్నపురిలో కొంతకాలము కారాగృహప్రాప్తులైరి. ప్రస్తుతము వీరు రాజమండ్రికార్మికపక్షనాయకులుగానున్నారు. వీరి వయసు 45 ఏండ్లు.

శ్రీయిత కాండ్రేగుల రామచంద్రరావుగారు:—వీరు రాజమండ్రినివాసులు. కాంగ్రెసుపత్రికకు రెండవసంపాదకులుగానుండిరి. బీ. ఏ. సీనియరు తరగతిలోనుండి సహాయనిరాకరణముకారణముగా చదువుమానివేసిరి. దేశసేవయే వీరికి ముఖ్యవిధియైనది. ఈనడుమనే వీరు రాజద్రోహమునకని రెండేండ్లు శిక్షనుబొంది యిపుడు జెయిలులో నున్నారు. వీరు శ్రీగజవల్లిరామచంద్రరావుగారికి బావమరిదియగుదురు.

శ్రీ దండు నారాయణరాజుగారు:— బి. ఏ., బి. ఎల్. నరసాపురముతాలూకా మొగల్తుర్రుగ్రామము వీరివాసస్థానము. నీరు క్షత్రియవంశజాతులు. ఏలూరున న్యాయవాదిగానుండి సహాయనిరాకరణముకారణముగా తమవృత్తిని చాలించుకొనిరి. అదిమొదలు కాంగ్రెసుప్రచారకులై తమదేశభక్తిని వెల్లడిచేయుచున్నారు. రాజద్రోహమును బోధించునుపన్యాసములను గావించి రని వీరిపై రాజాంగమువారు తప్పుమోపి తుదకు నిర్దోషియనియెఱిగి యభియోగమును రద్దుచేసిరి. వీరు ఖద్దరువ్యాప్తికై మిక్కిలి పాటుపడుచున్నారు.

డాక్టరు సయ్యదు మహమ్మదుగారు:—వీరు ఇండియాఖిలాపత్తు సంఘకార్యదర్శిగానుండిరి. రాజకీయాందోళన సందర్భమున వీరికి గొంతకాలము కారాగృహప్రాప్తిగలిగినది. వీరు హిందుముసల్మనుల సమ్మేళనమునకయి పాటుపడువారిలో నగ్రగణ్యులు. వీరు బీహారు రాష్ట్రమునకు జెందిన మహమ్మదీయులు

శ్రీయుత మోతిలాలు ఘోషుగారు:—వీరు అమృతబజారు పత్రికాసంపాదకులుగా నుండిరి. వీరు రమారమి యొక్క సంవత్సరముక్రిందట కీర్తిశేషులయిరి. వీరు సుప్రసిద్ధులగు జాతీయవాదులు.

Printed and Publishd by K. Nageswara Row, at the Andhra Patrika Press, No. 7, Thamu Chetty Street, G.T. Madras,

ఆంధ్రపత్రిక.

క్రోధన సం. శా. శ. ౧౮౪౭

ANDHRAPATRICA

1925 REGISTERED No. M. 1092 1926

ఆంధ్రపత్రిక

పదునాఱవ సంవత్సరాది సంచిక

క్రోధన సంవత్సరము.

ఆంధ్ర మహాజనులచే వ్రాయఁబడిన

రాజకీయ సారస్వత చారిత్రక సాంఘికాది

విషయకవ్యాసములును దేశభక్తుల చిత్రములును గలవు.

చి॥మ॥ వీరభద్రశేఖర

ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రితము; ఆంధ్రపత్రికాధిపతిచేఁ బ్రకటితము
6-7, తంబుశెట్టివీధి, జార్జిటవును, మద్రాసు.
1925-వ సంవత్సరము మార్చి 25-వ తేది

PRINTED AND PUBLISHED BY
K. NAGESWARA RAO, PROPRIETOR, ANDHRA PATRIKA PRESS.
6 & 7, Thumbu Chetty Street, George Town, Madras.



మహాత్మా గాంధి

విషయానుక్రమణిక

ముఖపత్రము—విషయసూచిక - పంచాంగము 1-28
ప్రస్తావన—పత్రికాధిపతులు 29-42
చరకాష్టకము - మంగిపూడి వెంకటశర్మగారు (ప) 42
క్రోధన - బుర్రాబాలకృష్ణశాస్త్రిగారు (ప) 43-44
,, - సాక్షి మంగపతిరావుగారు (ప) 44
క్రోధనవత్సరాభినందనము - దోమా వేంకటస్వామిగుప్తగారు (ప) 45
పూవులతోఁట - వేదము వేంకటకృష్ణశర్మగారు (గే) 45
కీ. శే. దామెర్ల రామారావుగారు 46-48
పుట్టి పెరుఁగుచు నుంటినీ భువనమందు - శొంఠి శ్రీపతి శాస్త్రిగారు (ప) 48

౧. రాజకీయము:

ముప్పదితొమ్మిదవ దేశీయమహాజనసభ, బెల్గాము - మహాత్ముని అధ్యక్షోపన్యాసము, తీర్మానములు 49-68
రాత్రి - సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు (ప) 68
మాంటేగుమహాశయునకును హిందూదేశమునకునుగల సంబంధము - మోచర్ల రామకృష్ణయ్యగారు, ... 69-71
సత్యాగ్రహి - జంధ్యాల శివన్న శాస్త్రిగారు(ప) 71
మధుమాసగీతము - పోషూరి రామచంద్రరావుగారు (ప) 72
గ్రామజీవనము - కోన వెంకటరాయశర్మగారు 73-79
పోతన - (తిరుగుబోతు) (ప) 80
అసహాయోద్యమచరిత్ర - పేరి చినవరహాలుగారు 81-85
సంకీర్తనము - సో. సూర్యనారాయణశర్మగారు (ప) 85
స్వరాజ్యసంపాదనయందు స్త్రీల విధ్యుక్తధర్మము - శ్రీమతి పులవర్తి కమలావతీదేవిగారు ... 86-88
చంద్రప్రశంస - వెలగపూడి దానయ్యచౌదరిగారు (ప) 88
అసహాయోద్యమము, పూర్వోత్తరభాగములు - భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు 89-92
చెన్నరాజధాని విషయములు - సింగంపల్లి వేంకటాద్రిగారు 93-96

౨. సారస్వత విమర్శనము:

కావ్యము: నీతి - దువ్వూరి రామిరెడ్డిగారు... 97-101
ప్రత్యక్షము - దుర్గమహంతి సీతారామశర్మగారు (ప) 102
యెంకిపాటలు - పురాణం సూరిశాస్త్రిగారు 103-107
ఆంధ్రబాలరామాయణము - ఆదిపూడి సోమనాధరావుగారు (ప) 108-113
దుర్మార్గుడు - అష్టావధాని మైనంపాటి హనుమంతరావుగారు (ప) 113
గ్రంథరచనము - కవికొండల వేంకటరావుగారు 114-115
కలి విడంబనము - మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు (ప) 116-118
కవితా ఋణవిముక్తి—శ్రీమాన్ పాతనాయక సూర్యనారాయణకవిగారు (ప) 118
ఆంధ్రపదముల యర్థవైచిత్రి - విద్వాన్ దువ్వూరి వేంకటరమణశాస్త్రిగారు 119-124
వియోగరాధిక - శ్రీ శేషాద్రిరమణకవులు (ప) 124
కవిత్వము - ఉమ్రా అలీషాకవిగారు 125-128
చిన్ననాటిప్రేమ - కలశపూడి శ్రీశైలముగారు (ప) 128
ఆంధ్రవాఙ్మయ పరిణామము - కావ్యతీర్థ మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు 129-134

నిత్యసుఖము - పొన్నలూరి నరసింహంగారు (ప) ... 134
శిశువులు - భాష - కొప్పర్తి నారాయణమూర్తిగారు ... 135-140
కృష్ణుడు - శ్రీపాద జోగి సోమయాజులుగారు (ప) ... 140
నన్నయభట్టు భారతములోనియతులు - చిలుకూరి నారాయణరావుగారు ... 141-145
వనలక్ష్మీవసంత విలాసము - నేమాన సూర్యప్రకాశకవిగారు (ప) ... 146

౩. గ్రంథవిమర్శనము:

కనుపర్తి అబ్బయామాత్యుడు - చింతలపూడి శేషగిరిరావుగారు ... 147-155
ఆత్మార్పణము - జనమంచి సీతారామస్వామిగారు (ప) ... 155
మేఘసందేశము - రావు వెంకటరావుగారు ... 156-158
ఈశ్వరారాధనము - బాలకవి అల్లంశెట్టి అప్పయ్యగారు (ప) ... 158
కవిరాజలాఞ్ఛనము - వేంకటశేషేశ్వరులు (ప) ... 159-160
శివరాత్రి మాహాత్మ్యము - బండారు తమ్మయ్యగారు ... 161-167
వ్యాజోక్తి చమత్కారము - కావ్యకలానిధి చిదంబరశాస్త్రిగారు (ప) ... 168
భాగవతప్రాశస్త్యము - నేపూరి లక్ష్మీనరసయ్యగారు ... 169-174
శ్రీపరమేశ్వరస్తుతి - విద్వాన్ కట్టి సాంబమూర్తిశాస్త్రిగారు (ప) ... 175-176
శ్రీకృష్ణుడు - గయోపాఖ్యానము - పాలకోడేటి వెంకట్రామశర్మగారు ... 177-182
శ్రీకృష్ణపరమాత్మ - రాధ - బుక్కపట్నం తిరుమల నరసింహాచార్యులుగారు (ప) ... 182-183
రామాయణ నీతిసారము - యడ్లపాటి వెంకటసుబ్బారావుగారు ... 184-188
ఆంధ్రలక్ష్మీ నృసింహస్తోత్రము - తుమ్మల సీతారామమూర్తిచౌదరిగారు (ప) ... 188-189
రామాయణము - భారతము - క్రొత్తపల్లి సూర్యారావుగారు ... 190-195

౪. కథలు

జానకీమోహనులు - "ఒకసోదరుడు" ... 196-201
భీష్మప్రశంస - మండలేముల వేంకటశాస్త్రిగారు (ప) ... 201
జీర్ణవస్త్రములు - పోడూరు రామచంద్రదావుగారు ... 202-208
ఎటులునినుమెచ్చుకొనుటరొ యెఱుఁగనమ్మ - ముక్కవిల్లి వేంకటనారాయణగారు (ప) 208
యుగములనుండి నీకొఱకు కనిపెట్టుకొనియుంటిని - అడివి బాపిరాజుగారు ... 209-211
ద్యోయానము - తాపీ ధర్మారావుగారు (ప) ... 212-214

౫. చరిత్ర

విన్నకోటపెద్దన - విద్వాన్ కట్టి సాంబమూర్తిశాస్త్రిగారు ... 215-217
వేమనకాలము - వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ... 218-220
ఎండమావులు - సాహిత్యసరస్వతి డి. ఙర్గ. శర్మగారు (ప) ... 220
తిక్కనవంశచరిత్ర - ఆంధ్ర శేషగిరిరావుగారు ... 221-226
నిజామురాష్ట్రము - పరిశోధనోద్యమము - శ్రీశేషాద్రిరమణకవులు ... 227-233
గాలిపటము - పూడిపెద్ది వెంకటరమణయ్యగారు (ప) ... 233
ప్రకృతిశాస్త్రజ్ఞుల లక్షణములు - కానూరి లక్ష్మణరావుగారు ... 234-238
విశ్వకల్యాణము - పెనుమర్తి వెంకటరత్నముగారు (ప) ... 238
ఆధ్యాత్మరామాయణకర్త సుబ్రహ్మణ్యకవి - మద్దులపల్లి గురుబ్రహ్మశర్మగారు ... 239-240
విజయనగరరాజులమతము - కుందూరి ఈశ్వరదత్తుగారు ... 241-243
అతిదుఃఖితయగు సీత - సీరిపి ఆంజనేయులుగారు (ప) ... 244
శాసనములు - చరిత్ర - మల్లంపల్లి సోమశేఖరశర్మగారు ... 245-253
కందుకూరి రుద్రకవీంద్రస్మృతి - కందుకూరి వెంకటసుబ్బారావుగారు (ప) ... 254

శాసనావళి - సి. ఆర్. కృష్ణమాచార్యులుగారు ... 255-262

ఆత్మానందము - కలచవీడు వేంకటరమణాచార్యులుగారు (ప) ... 262

డాక్టరు అప్పాద్వేదుల లక్ష్మీనారాయణగారు ఎమ్. ఏ., యఫ్. యమ్. యు. - శారద... 263-264

శబరీనిరీక్షణము - కొణిదెన బాలకృష్ణయ్యగారు (ప) ... 265-266

అష్టాదశపురాణములు - శ్రీ దై. కోటీశ్వరశర్మశాస్త్రిగారు ... 267-272

సేనాని - పంద్యారం వెంకటసుబ్బయ్యగారు (ప) ... 272

సంస్కృతసాహిత్యములో కామశాస్త్రమునకుస్థానము - పండిత పురాణం సూర్యనారాయణతీర్థులుగారు ... 273-280

భేకము - మొసలికంటి రామాబాయిగారు (ప) ... 280

౬. సంగీతము

ద్వావింశతిశ్రుతిపథకము - దువ్వూరి జగన్నాథశర్మగారు ... 281-284

ఎలమావి - టి. చలమయ్యప్రసాదరావుగార్లు (ప) ... 284

౭. వైద్యము

రసతంత్రసారము - కామరుషి మృత్యుంజయవర్మగారు ... 285-288

సనాతనాంధ్రులు - మంగిపూడి వేంకటశర్మగారు (ప) ... 288

౮. వేదాంతము

బ్రహ్మసూత్రములు లేక వేదాంతసూత్రములు - చిలుకూరి వీరావధానులుగారు ... 289-294

వరదుఁడు - ఏనుఁగు తమ్మిరాజుగారు (గే)... 295

౯. సాంఘికము

శ్రీకృష్ణాశ్రమము, పెదపాలెము - నల్లపాటి హనుమంతరావుగారు ... 296-297

పంచమవిలాపము - పురిపండా అప్పలస్వామిగారు (ప) ... 297

అస్పృశ్యమహర్షి హరిదాసు - జనమంచి సీతారామస్వామిగారు ... 298-299

మాలపిల్ల - దోమా వెంకటస్వామిగుప్తగారు (ప) ... 300

౧౦. పారిశ్రామికము

దేశీయరంగులు - వక్కలంక అచ్యుతరావుగారు ... 301-306

శ్రీవేంకటాదిత్య కవనప్రశంస - నిడుదవోలు వెంకటరమణగారు (ప) ... 306-307

౧౧. ప్రకీర్ణకము

అహింస - పెమ్మరాజు లక్ష్మీపతిగారు ... 308-312

విజయనగర సామ్రాజ్యపతనము - కానూరి వీరభద్రేశ్వరరావుగారు (ప) ... 312

బ్రహ్మదేవుని వయఃపరిమాణము - మన్నవ వెంకటకృష్ణశర్మగారు ... 313-317

కవిబ్రహ్మ - కొణిదెన వెంకటనారాయణగారు (ప) ... 317

స్వప్నములు - పారనంది జగన్నాథస్వామిగారు ... 318-320

కోయిల - పంగనామలరామచంద్రరావుగారు (ప) ... 320

దక్షిణాది తెలుగు - కొన్ని పాతఉత్తరాలు - వేమూరి విశ్వనాథశర్మగారు ... 321-323

జగత్తులోని భావపరిణామము - గాడేపల్లి సూర్యనారాయణశర్మగారు ... 324-326

ఆంధ్రపత్రిక ఉగాదిసంచికలు - సత్తెనపల్లి హనుమంతరావుగారు ... 327-330

ఆశ - సుధానిధి (ప) ... 330

చిత్రముల వివరణము ... 331-335

చిత్రముల విషయానుక్రమణిక

ముప్పదిలొమ్మిదవ భారతజాతీయ మహాసభ, బెల్గాము; మంటపసింహద్వారముయొక్క, వెలుపలివైపు, లోవైపు;—మంటపమధ్యమున వేదికపైనుండి మహాత్ము డుపన్యసించుట; ప్రతినిధుల స్నానపానాదులకై కావించిన నీటివసతులు. ౧

కెప్టను బి. శ్రీనివాసమూర్తి, ఆయుర్వేదమహాసభాధ్యక్షులు; సర్ శంకరన్‌నాయరు, భారతసంస్కరణ మహాసభాధ్యక్షులు; బాబు పీయూష కాంతిఘోషు, భారత ఆధ్యాత్మిక మహాసభాధ్యక్షులు; పండితమదనమోహనమాలవ్యా, భారతహిందూమహాసభాధ్యక్షులు; శ్రీయుత డి. కే. భరద్వాజ, ప్రచురణశాఖాధికారి, అఖిలభారతగ్రంథాలయ మహాసభాసమ్మాన సంఘాధ్యక్షులు; డాక్టరు కిచులూ, అఖిలభారత ఖిలాపత్ మహాసభాధ్యక్షులు;— శ్రీయుతబాబురాజేంద్రప్రసాదు, స్వదేశవస్తు ఖద్దరుప్రదర్శనోత్సవ ప్రారంభకులు; శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డి, అఖిలభారతవిద్యార్థి మహాసభా అస్పృశ్యతా మహాసభాధ్యక్షులు; శ్రీయుత ఏ. రామస్వామిమొదలియారు, అఖిలభారత బ్రాహ్మణేతర మహాసభాధ్యక్షులు; శ్రీయుత గంగాధర బాలకృష్ణ దేశపాండే, అఖిలభారతజాతీయ మహాసభాహ్వాన సంఘాధ్యక్షులు; దేశబంధుచిత్తరంజనదాసు, అఖిలభారతగ్రంథాలయమహాసభాధ్యక్షులు.

ముప్పదిలొమ్మిదవ భారతజాతీయ మహాసభ, బెల్గాము మహాత్మగాంధి, ఇతరనాయకులు స్వచ్ఛందసేవకదళమును దిలకించుట; జాతీయ మహాసభకు విచ్చేసిన మహమ్మదీయనాయకులు;—మూడవ అఖిలభారత గ్రంథాలయ మహాసభాప్రతినిధులు; ఖద్దరు, దేశీయవస్తువుల దుకాణములు. ౩

ముప్పదిలొమ్మిదవ భారతజాతీయ మహాసభ, బెల్గాము—ఆరోగ్యశాఖోద్యోగులు, ఆహ్వానసంఘము, సభనుజయప్రదముగా జరిపినవారు;—స్వచ్ఛందసేనాయువతీబృందము. ౪

ముప్పదిలొమ్మిదవ భారతజాతీయమహాసభ, బెల్గాము—మహాత్మగాంధి, మౌలానామహమ్మదాలీగారులు స్వచ్ఛందసేవక బృందమధ్యమున కేతెంచుట; మహాత్మగారును, ఇతరనాయకులును స్వచ్ఛందసేవకులను తిలకించుట;—బిజపూరునందలి గోల్ గుమట్; ముప్పదిలొమ్మిదవ భారతజాతీయమహాసభాస్వచ్ఛందసేవకులు, బెల్గాము. ౫

బెల్గాంకోట జంటబురుజులు; జైనదేవాలయము, బెల్గాముకోట; బెల్గాముకోటలోనున్న జైనదేవాలయముయొక్క చిత్రములుచెక్కబడినలోకప్పు;—రీజెంటుమహారాణిగారు, నూతనమహారాజుగారు, మహారాజుగారితల్లి, తిరువాంకూరు; యమ్. హెచ్, స్టాంఫర్డుసతి, శ్రీమతి వి, పాండురంగరావుగారి సతీమణి, శ్రీమతిసదాశివయ్యరుగారి సతీమణి, చెన్నపురి గౌరవవ్యాయాధికారిణులు; శ్రీమతి కోకాకృష్ణవేణమ్మగారు, కాకినాడపురపాలక సంఘసభ్యురాలు.

ఇండియన్ రివ్యూపత్రికా పంచవింశద్వార్షికోత్సవము (సిల్వరుజూబిలి), 24-1-1925, చెన్నపురి; లాలాలజపతిరాయిగారు, 4-1-1925, చెన్నపురిమకాము; విఠోభా ఆలయమునందలి రాతితేరు, హంపి—అఖిలభారతప్రాచ్య విద్వత్పరిషత్తు, మూడవ సమావేశము, చెన్నపురి; అఖిలభారతప్రాచ్య విద్వత్పరిషత్తువారిచే సన్మానింపబడిన పండితబృందము. ౭

ఆంధ్రమహాజన సభాహ్వానసంఘసభ్యులు, అధ్యక్షులు, ఆంధ్రమహాజనసభ ఆంధ్రరాష్ట్రీయ మహాసభల అధ్యక్షులు, ప్రతినిధులు, చెన్నపురి; ఆంధ్రఖద్దరుప్రదర్శనము, చెన్నపురి;—కార్యనిర్వాహక ఆహ్వానసంఘములు, ఆంధ్రవిద్యార్థిమహాసభ, చెన్నపురి; హిందు అసోసియేషన్ గ్రంథనిలయ కార్యనిర్వాహక సంఘసభ్యులు, ఇంటూరు, గుంటూరుజిల్లా. ౮

సారస్వత నికేతనము, వేటపాలెము; శ్రీ ఉ. వేం. శ్రేష్ఠిగారు సారస్వనికేతనమున కుచితముగా నొసగిన 'సుబ్బాయమహల్' భవనము, వేటపాలెము; ఉ. వేం. శ్రేష్ఠిగారిసతీమణి కమలాంబగారు, వేటపాలెము;—శ్రీయుత ఉ. వేం. శ్రేష్ఠిగారు, వేటపాలెము; బాలికాహిందీపాఠశాలయందు ప్రాథమికపరీక్షలో మొదటితరగతియం దుత్తీర్ణలైనబాలికలు; బాలికాహిందీపాఠశాల, కాకినాడపరీక్షయందు మొదటితరగతియం దుత్తీర్ణలైన బాలికలు; శ్రీమతిసమ్మశిదల దుర్గాబాయమ్మగారు, ఉపాధ్యాయిని, హిందీబాలికాపాఠశాల, కాకినాడ.

శ్రీకృష్ణాశ్రమము—దైవప్రార్థనము; ఉపాధ్యాయులు విద్యార్థులు; ఆశ్రమముయొక్క ప్రక్కవైపు; విద్యార్థులు, భోజనము;—శ్రీజెట్టి అప్పయ్యగారు, వారుస్థాపించిన ౧౦ ధర్మపాఠశాలలబాలురు; శారదానికేతనమునందలి బాలికలు, గుంటూరు. ౧౦

గౌతమీగ్రంథాలయము, ౧౯-౨౪-౨౫, రాజమహేంద్రవరము; కార్యాలయము, కార్యనిర్వాహకసంఘసభ్యులు, గౌరవకార్యదర్శులు; గాంధీహిందీమందిర గ్రంథాలయము, గుంటూరు;— స్వసంఘగ్రంథాలయము, ద్వితీయవార్షికోత్సవము, విశాఖపట్టణము; పాలకొల్లుపురపాలకసంఘము. ౧౧

అహింసాజ్ఞానప్రచారక సంఘసభ్యులు, పరిగి, హిందూపురము; శాంత్యాశ్రమము, తోటపల్లికొండలు, రాజమహేంద్రవరము;— ఆంధ్రసేవాసంఘము, రంగూను; రాత్రి ధర్మపాఠశాల, దీనపోషకసమాజము, రంగూను. ౧౨

శ్రీసీతారామ ఐకమత్యసంఘ ప్రథమమహాసభ, రాజమహేంద్రవరము; శ్రీరామబాలభక్తపుస్తకభాండాగారము, రాజమహేంద్రవరము; శ్రీబాలగణపతి గ్రంథనిలయము, పాణంగిపల్లి, రామచంద్రపు

రంథాలూకా;—శ్రీకన్యకాపరమేశ్వరీజాతీయపాఠశాల, గుంటూరు; బాలభక్తసమాజము, చతుర్థవార్షికోత్సవము, కంబాలపేట, రాజమహేంద్రవరము; శ్రీశారదాపుస్తక భాండాగారము, నాగిరెడ్డిపల్లె, కదిరి. ౧౩

కీ. శే. పసుమర్తిరామయ్యశ్రేష్ఠిగారు, ఏలూరు; శ్రీయుతపసుమర్తి విశ్వపతిశాస్త్రిగారు, కాకినాడ; శ్రీయుత పల్లె వెంకటసుబ్బరావుగారు, గుంటూరు;—శ్రీశర్మసోదరులు, సుప్రసిద్ధాంధ్రబాలగాయక వైణికశిఖామణులు; శ్రీయుత బత్తాసత్యనారాయణ పంతులుగారు. బి. ఏ., బి. యల్.; కీ. శే. ఆచంటసుబ్బరాయుడుగారు; శ్రీయుత ఆర్. సుబ్బారావుగారు. బి. ఏ. ౧౪

శ్రీమతి చిరువిూమిళ్ల రాధాబాయమ్మగారు, శాఖమూరు లక్ష్మీదేవమ్మగారు; శ్రీయుత త్రిపురనేని చలమయ్యగారు, ప్రసాదరావుగారు; సయ్యద్ అహమ్మద్ ఆలీషాఖాదర్ వలీయోగిగారు; శ్రీయుత రాజవైద్య కోలా అప్పలనరసింహదేవుగారు;—శ్రీకాంచీకామకోటి పీఠాధిపజగద్గురు శ్రీమచ్చంద్రశేఖరేంద్రసరస్వతీ శ్రీపాదులవారు, కుంభకోణము; శ్రీయుత పిసుపాటి చిదంబరశాస్త్రిగారు; శ్రీయుత తమ్మనవెంకటరత్నముగారు; శ్రీయుత నూతులపాటినరసింహచౌదరిగారు, శతశిల్పి. ౧౫

శాసనావళి వ్యాసమునకు సంబంధించిన చిత్రములు.

17. శ్రీయుత యజ్జమిల్లి నారాయణమూర్తిగారు, బి. ఏ., బి. యల్; శ్రీపి. కృష్ణమూర్తి ఆచారిగారు; పాలావఝ్ఝులలక్ష్మీనారాయణగారు. ౧౬, ౧౭

కీ. శే. దామెర్ల రామారావుగారు; శ్రీయుత వరదావెంకటరత్నంగారు; చామకూర భాష్యకార్లరావుగారు; కీ. శే. సత్యవోలా గున్నేశ్వరరావుగారు, శ్రీయుత వడ్డాదిసీతారామాంజనేయులుగారు; మదరాసు గవర్నరుగారికి రాయబార మంపుకొనిన గంజాము జిల్లాలోని జమీందారులు. ౧౮

క్రియాశక్తిమొడయరు గ్రంథాలయ నవమ వార్షికోత్సవసభ ధర్మవరము; మునిసిపలు ఖద్దరుస్టోర్సుయొక్క నూలువడుకు మందిరము; తిరుపతి; గాంధిపఠనాలయముయొక్క నూలువడుకు మందిరము, తిరుపతి;— ఆంధ్రరాష్ట్రీయసభ, చెన్నపురి ఖాధీప్రదర్శన నిర్వాహకులు, ప్రదర్శకులు, శ్రీవేంకటేశ్వ రాయుర్వేదకళాశాల బెజవాడ. ౧౯

ఆంధ్రప్రాంతీయ హిందీప్రచారక సమ్మేళనము, గుంటూరు; అమృతలూరు ఆబోతు; బాలభారతీసమాజము, ప్రథమవార్షికోత్సవము, అనంతపురము;— కీ. శే. ఎల్లేపెద్ది జానకిరామయ్యగారు, శ్రీ. పరిగి నంజుండప్పగారు, అభయమత్తార్థి, ధర్మవరము; శ్రీఅప్పాద్వేదుల లక్ష్మీనారాయణగారు, యమ్. ఏ., యఫ్. యమ్. యు.; శ్రీపాలకోడేటి వెంకటకృష్ణారావుగారు, యమ్. బి. సి. యమ్; శ్రీయుత వేదుల వెంకట్రామశాస్త్రిగారు; శ్రీయుత బోడ చిట్టెయ్యగారు, రంగూను. ౨౦

క్రోధనసంచిక వ్యాసరచయితలలో కొందఱు ౨౧, ౨౨.

శ్రీరాజామాణిక్యరావు వెంకటగోపాలరాయణంబహదర్ జమీందారువారు; శ్రీరాజా మాణిక్యారావు వెంకట మార్కండేయరావు బహద్దర్ జమీందారువారు; శ్రీరాజా మాణిక్యారావు జంగన్నారాయణం బహద్దరుజమీందారువారు; శ్రీరాజా మాణిక్యారావు వెంకట హయగ్రీవరావు బహద్దర్ జమీందారువారు; కీ. శే. పైడా చలమయ్య జమీందారుగారు; శ్రీ ఆర్. యమ్. పాత్రోగారు;—శ్రీచెలికానివెంకటనరసింహారావుగారు; శ్రీతాడిపర్తి శ్రీరామశ్రేష్ఠిగారు; శ్రీమారెళ్లపూడి పుత్రసత్యం శర్మగారు; శ్రీయుత అయ్యగారి తిరుపతిరాజుగారు; శ్రీ ఆకుండి వేంకటశాస్త్రిగారు; కీ. శే. మెండ దాలెన్నాయుడు గారు, శ్రీయుత సోంపల్లి వెంకటరమణయ్యగారు ౨౩

వి. యస్. చిన్నస్వామిగారు, బి. ఏ. కీ. శే. శ్రీగూడూరు సుబ్బయ్యగారు; బొంతలకోడూరు ఖాదీఆశ్రమమువారు, నూలువడుకుట, నేత నేయుట; - గజేంద్రమోక్షణము. ౨౪

కీ. శే. వడ్డాది తిమ్మరాజకవిగారు; కీ. శే. వడ్డాది రంగరావు; కీ. శే. పేరాల లింగరాజుగారు. శ్రీమీర్జానల్లపరాజు అచ్యుతరామరాజుగారు; కీ. శే. తాళ్లూరి చంద్రశేఖరరావుగారు, శ్రీమాచిరెడ్డి వెంకటస్వామిరెడ్డిగారు; కొందఱు వ్యాసరచయితలు.

* * *

బుద్ధా అండ్‌కో, పోస్టుభాక్సు 1248, మద్రాసు.

అన్నిరకముల ఫౌంటెన్‌పేనాలు, గడియారములు, కంటిసులోచనములు, ఇంకాస్టేషనరి సామానులు మావద్దదొరకును. తెలుగు, సంస్కృతము, ఇంగ్లీషు, హిందీభాషలలో, నాటకములు, నవలలు, స్కూల్ పుస్తకములు ఇంకను అన్నిరకములు మావద్దనున్నవి. 14 క్యారట్ బంగారు పాళీగలబుద్ధా ఫౌంటెన్ పేనా రు 3-0-0 మాత్రమే, గ్లాసు పాళీగలది. 0-12-0 మాత్రమే, ప్రసిద్ధమైన అమ్యులేట్ చలవ సులోచనము రు 5-0-0 మాత్రమే.

Buddha & Co., Post Box 1248, Madrs.

వెల స్వల్పము!   గొప్పవారిచే వేలకు వేలు యోగ్యతాపత్రములు పొందిన   ఫల మధికము!!

అమృతాంజనము

వాయువునొప్పులకు వజ్రాయుధము

పంచభాష చీటి చూచి కొనిన మోసము గలుగదు

చక్కని డబ్బితో సహా సీసా 1-కి 0-10-0 అణాలు మాత్రమే



తలనొప్పుల మాన్పును, వాయువుపోట్ల బాపును, పార్శ్వపునొప్పుల పారదోలును, పోట్ల పోగొట్టును.

అమృతాంజనము డిపో, బొంబయి లేక మదరాసు

శ్రీ శివాభ్యాం నమః

శ్రీ క్రోధన సంవత్సర సిద్ధాంత పంచాంగము

శ్లో॥ శ్రీకల్యాణగుణావహం రిపుహరం దుస్స్వప్నదోషాపహం, గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదానతుల్యం నృణామ్;
ఆయుర్వృద్ధిద ముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం, నానాకర్మసుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్.

ఆంధ్రపతిక

దినపత్రిక

చందా సం॥కు	రు. 24-0-0
,, 6 నెలలకు	,, 12-0-0
,, 3 ,,	,, 6-4-0
,, 1 ,,	,, 2-2-0

వారపత్రిక

చందా సం॥కు	రు. 4-0-0
సంచిక సహా	,, 5-0-0
ప్రత్యేకసంచిక	,, 2-0-0



అమృతాంజనము

లోకప్రసిద్ధి చెందిన
దివ్యామృతము.
సకలవిధములైన
తలనొప్పుల మాన్పును.
శరీరమున కలుగు అన్ని
నొప్పులకు సంజీవివంటిది.
అన్ని మందులదుకాణముల
లోను దొరకగలదు.
వెల బుడ్డి 1-కి రు. 1-10-0

ఈ పంచాంగము
శ్రౌతశైవమార్గప్రవర్తకులు జ్యోస్యుల వంశార్ణవ పూర్ణశశాంకులు నగు
బ్రహ్మశ్రీ పల్లయారాధ్యులవారి పుత్త్రుండును, బ్రహ్మశ్రీ, కుప్పా వేంకటకృష్ణశాస్త్రిగారు,
యీ. నాగేశ్వరశాస్త్రులవారి ప్రియశిష్యుండును నగు

కనకయ్యసిద్ధాంతిగారిచే గణింపబడి

ఆంధ్రపత్రికా ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.

ఫలితాంశములు.

ఈ సంవత్సరంబున చైత్ర వైశాఖమాసములయందు అచ్చటచ్చట ఎక్కువగాలితో కూడిన ఖండవృష్టియు, జ్యేష్ఠాషాఢమాసములయందు గాలి యెండలును ఎక్కువగానుండును. సస్యోపయోగముగ వర్షము లచ్చటచ్చట కురియును. శ్రావణభాద్రపదమాసములయందు మధ్యవృష్టియు, కొన్ని దేశములయందు సువృష్టియు కలుగును. ఆశ్వయుజ కార్తికమాసములయందు సువృష్టి కలుగును. పశునాయకుడు బలరాము డగుటచే పశువులు తృణసస్యసమృద్ధి కలిగి క్షీరప్రదములయి యుండును. రక్తధాన్యములు (యవ గోధుమ చణకాదులు) రక్తభూములు, పీతభూములు బాగుగా ఫలించును. రసజాతులకు అభివృద్ధితక్కువగా నుండును. రత్నములు, ధాన్యములు, అధికముగానుండును. ఈ సంవత్సరము పుష్య బ ౩౦ లు ౬ వీసముల సూర్యగ్రహణము కలుగును. చైత్ర శుద్ధ ౧ మొదలు జ్యేష్ఠ శుద్ధ ౬ పర్యంతమును, మరల మాఘ బ ౫ మొదలు అమావాస్యపర్యంతము శుక్రమౌఢ్యము. పుష్య బ ౧౧ మొదలు మాఘ బ ౧౩ పర్యంతము గురుమౌఢ్యము. మార్గశిర బ ౮ లు తుంగభద్రానదీ పుష్కరప్రవేశ మగును. ఈ సంవత్సరము వర్షము మూడు తూములు. పంటలు ౪ వీసములకంటె యెక్కుడుగ ఫలించును. కార్తిక బహుళ అమావాస్యనాడు స్వాతీ విశాఖలు ఆదివార సంయోగమగుటచే గాలివాన కలుగును. క్రూరగ్రహాధిపత్యములు యెక్కువ కలిగియుండుటనుబట్టి ప్రజలకు ఈతిబాధలు కలిగియుండును. రాజులు పరస్పర వైరములు కలిగియుందురు. స్వస్తి సర్వేజనా స్సుఖినోభవంతు. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.

శ్రీ గురుభ్యోనమః.

వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే, య న్నత్వా కృతకృత్యా స్స్యు స్త న్నమామి గజాననమ్. అవాచ్యాత్మ స్వరూపాయ శివభావ ప్రదాయినే, నమ స్సద్గురునాథాయ వత్సల బ్రహ్మ రూపిణే. గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః.

అస్మి న్దేశే లోకవ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః. శేషాచలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః. సర్వత్ర గురూదయవశాబ్దం గ్రాహ్యమ్. వింధ్య స్యోత్తరదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః; చాంద్రమానేన అయం క్రోధననామ సంవత్సరః. సౌరమానేన ఏతత్సంవత్సర చైత్రబహుళ చతుర్థీపర్యంతం రక్తాక్షినామ సంవత్సరః, తదుపర్యబ్దాంతం క్రోధననామ సంవత్సరః. బార్హస్పత్యమానేన ఈశ్వరనామ సంవత్సరః. గురూదయవశా దబ్దాది ప్రభృతి మాఘ ౧౩ పర్యంతం జ్యేష్ఠాబ్దః, తదాది అబ్దాంతం శ్రావణాబ్దః. అస్య సమస్త కల్యాణగుణ భాజనస్య శ్రౌత స్మార్త నిత్య నైమిత్తిక కామ్య కర్మా నుష్ఠాన క్రియా తంత్రజ్ఞాన వ్యవహారభూతస్య క్రోధననామ సంవత్సరస్య సృష్ట్యాదిగత సౌరాబ్దాః ౧౯౫, కో ౫౮ లక్షల ౮౫ వేల ౨౬, కల్యాదిగతాబ్దాః ౫౦౨౬, శాలివాహన శక గతాబ్దాః ౧౮౪౭, ప్రభవాది గతాబ్దాః ౫౮౦, హూణశకాబ్దాః ౧౯౨౫.౧౯౨౬, ఫసలి ౧౩౩౪ - ౧౩౩౫, హిజరి ౧౩౩౫, అస్య క్రోధననామ సంవత్సరస్య అద్య బ్రహ్మణః సౌరసిద్ధాంతమార్గేణ పరమాయుషః శతార్ధం గతమ్. అనంతరం ప్రథమవర్షే ప్రథమమాసే ప్రథమ పక్షే ప్రథమదివసే అహ్ని త్రయోదశఘటికాః ద్విచత్వారింశ ద్విఘటికాః గతాః.

అస్య క్రోధననామ సంవత్సరస్య రాజాదినిర్ణయః

రాజా—బుధః
మంత్రీ—చంద్రః
సేనాధిపః—రవిః
సస్యాధిపః—గురుః
ధాన్యాధిపః—కుజః
అర్ఘాధిపః—రవిః
మేఘాధిపః—రవిః
రసాధిపః—శనిః

నీరసాధిపః—బుధః
పురోహితః—గురుః
పరీక్షాధిపః—బుధః
గణకః—శుక్రః
గ్రామపాలకః—చంద్రః
దైవజ్ఞాధిపః—రవిః
పశుపాలకః—బలభద్రః

అస్మిన్నబ్దే వారుణనామకో మేఘః. మేరో ర్నైరృతిదిగ్భాగే మేఘస్యోత్పత్తిః. మేఘఫలమ్: శ్లో. ఏకార్ణవం మహాఘోరం తథా వాయు సమన్వితమ్, నైరృత్యాం వారుణం చైవం సముద్రాంతం ప్రవర్షతి. త్ర్యాఢక పరిమితవృష్టిః. తత్ఫలమ్: మధ్యవృష్టిః. ఆఢకప్రమాణమ్: షష్టియోజన విస్తీర్ణం శతయోజన మున్నతమ్, ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే. దశభాగా స్సముద్రేషు షడ్భాగాః పర్వతేషుచ, భూమాతు భాగా శ్చత్వారః వాసవేన వినిశ్చితాః.

వర్ష ధాన్యాదయః

వర్షం ౧౧ ధాన్యమ్ ౫ శీతమ్ ౯ తృణమ్ ౭ ఉష్ణమ్ ౧౩ మారుతః ౭ ప్రజావృద్ధిః ౧౮ ప్రజాక్షయః ౧౫ రాజనిద్వరః ౧౧ ఉగ్రమ్ ౧౧ పుణ్యమ్ ౫ పాపమ్ ౯ వ్యాధయః ౧౧ వ్యాధ్యుపశమనమ్ ౩ ఆచారః ౭ అనాచారః ౫ జన్మాని ౧౧ మరణాని ౫ దేశోపద్రవః ౧౩ దేశస్వాస్థ్యమ్ ౧౩ చోరభయమ్ ౧౧ చోరనాశః ౧౧ అగ్నిభయమ్ ౧౧ శమనమ్ ౩ దుష్టనిగ్రహః ౭ శిష్టపరిపాలనమ్ ౧౧ సుఖమ్ ౭ దుఃఖమ్ ౭ మహోత్పాతః ౧౧ క్షుత్ ౭ తృష్ణా ౧ నిద్రా ౧ ఆలస్యః ౯ ఉద్యోగః ౧ శాంతిః ౧ క్రోధః ౯ డంబః ౯ మిత్రతా ౩ మిత్రభేదః ౯ రసనిష్పత్తిః ౭ ఫలనిష్పత్తిః ౧౩ ఉత్సాహః ౧ అతివృష్టిః ౯ అనావృష్టిః ౭ శలభబాధా ౧౩ మూషకబాధా ౫ శుకబాధా ౧౧ స్వచక్రభయమ్ ౧౩ పరచక్రభయమ్ ౧౩ జ్ఞానమ్ ౯ అజ్ఞానమ్ ౩ కాపట్యమ్ ౧ నిష్కాపట్యమ్ ౯ ధర్మః ౯ అధర్మః ౩ సత్యమ్ ౧౧ అసత్యమ్ ౧౭ దయా ౧ నిర్దయా ౩ విశ్వాసః ౧ అవిశ్వాసః ౭ న్యాయః ౭ అన్యాయః ౧౧ కామః ౧౭ లోభః ౧౫ మోహః ౩ మదః ౫ మాత్సర్యః ౭ భోగః ౧౫ మనోవేదనా ౩ భయమ్ ౫ ద్వేషః ౭ శౌర్యమ్ ౧౨ ప్రతిష్ఠా ౧౩ అప్రతిష్ఠా ౧౫ సస్యవృద్ధిః ౫ తన్నాశః ౧౧ పశువృద్ధిః ౫ తన్నాశః ౧౧ అశ్వవృద్ధిః ౧౧ తన్నాశః ౫ గజవృద్ధిః ౩ తన్నాశః ౫ మశకవృద్ధిః ౯ తన్నాశః ౩ మత్కుణవృద్ధిః ౭ తన్నాశః ౫ పిపీలికావృద్ధిః ౧౧ తన్నాశః ౫ వృశ్చివృద్ధిః ౩ తన్నాశః ౧౩ పక్షివృద్ధిః ౯ తన్నాశః ౯ శుకవృద్ధిః ౩ తన్నాశః ౭ గోమాయువృద్ధిః ౫ తన్నాశః ౧౧ ఉష్ట్రవృద్ధిః ౨ తన్నాశః ౧౩ ఛాగవృద్ధిః ౧౩ తన్నాశః ౧౧ మక్షికవృద్ధిః ౭ తన్నాశః ౫ శ్వానవృద్ధిః ౭ తన్నాశః ౧౩ మహిషవృద్ధిః ౧౧ తన్నాశః ౭ మృగవృద్ధిః ౫ తన్నాశః ౭ గోవృద్ధిః ౧౩ తన్నాశః ౧౧ వృకవృద్ధిః ౭ తన్నాశః ౫ మూషకవృద్ధిః ౧౭ తన్నాశః ౧౫ వ్యాఘ్రవృద్ధిః ౩ తన్నాశః ౫ భల్లూకవృద్ధిః ౭ తన్నాశః ౧౮ సర్పవృద్ధిః ౩ తన్నాశః ౫ గార్దభవృద్ధిః ౭ తన్నాశః ౧౫ ద్రుమవృద్ధిః ౧౩ తన్నాశః ౧౫ విప్రవృద్ధిః ౭ తన్నాశః ౫ క్షత్రియవృద్ధిః ౧౧ తన్నాశః ౫ వైశ్యవృద్ధిః ౧౧ తన్నాశః ౭ శూద్రవృద్ధిః ౩ తన్నాశః ౯ మ్లేచ్ఛవృద్ధిః ౮ తన్నాశః ౫ సంకరవృద్ధిః ౧ తన్నాశః ౮ వజ్రమ్ ౯ వైడూర్యః ౧౫ మరకతమ్ ౩ మాణిక్యమ్ ౧ గోమేధికమ్ ౩ పుష్యరాగమ్ ౩ ఇంద్రనీలమ్ ౧౧ ప్రవాళః ౧౧ మౌక్తికమ్ ౭ సువర్ణమ్ ౭ రజతమ్ ౯ తామ్రమ్ ౧౩ కాంస్యమ్ ౧౧ లోహమ్ ౯ అయః ౧౫ సీసం ౩ త్రపు ౧౧ విద్యుత్ ౪ శిలావర్షమ్ ౩ ఘనగిరితమ్ ౨.

సంవత్సరఫలాని

చాంద్రమానాబ్దః

శ్లో. క్రోధనాబ్దే మధ్యవృష్టిః పూర్వసస్యం నతుక్వచిత్, సంపూర్ణ మితరం సస్యం సర్వే క్రోధ పరా జనాః. ఇదంఫలం అబ్దప్రభృతి ఆవత్సరాంతమ్.

సౌరమానాబ్దః

శ్లో. రక్తాక్షివత్సరే సస్యవృద్ధి ర్వృష్టి రనుత్తమా, ప్రేక్షంతే సర్వదాఽన్యోన్యం రాజానో రక్తలోచనాః. ఇదంఫలం అబ్దప్రభృతి చైత్ర బ ౪ పర్యంతం, తదుప ర్యబ్దాంతం క్రోధన సంవత్సరఫలం పూర్వమేవోక్తమ్.

అమృతాంజనము అన్ని నొప్పులకు సిద్ధౌషధము

బార్హస్పత్య మానేన ఈశ్వరాబ్దః :

శ్లో. ఈశ్వరాబ్దే స్థిరాః క్షేమ్తశాః జగదానందినీ మహీ, అధ్వరే నిరతా విప్రాః స్వస్వమార్గ రతాః పరే.

గురూదయవశాత్ జ్యేష్ఠాబ్దః :

శ్లో. జ్యేష్ఠాబ్దే ధర్మమార్గస్థాః పీడితాశ్చ నృపాః పరైః, వృక్షగుల్మలతావృద్ధి ర్భవేత్సస్య వినాశనమ్. ఇదంఫలం అబ్దాదిప్రభృతి మాఘ బ ౧౩ పర్యంతమ్, తదుపర్యబ్దాంతమ్.

శ్రావణాబ్దఫలమ్:

శ్లో. శ్రావణాబ్దే ధరా భాతి త్రివశస్పర్ధి మానవైః, మనసాభీష్టవృష్ట్యర్ఘ సస్యపుష్ప ఫలాదిభిః.

రాజాదీనాంఫలాని:

రాజ్ఞః బుధస్యఫలమ్:

శ్లో. ప్రభూతవాయు ర్ధ్వని మధ్యవృష్టి ర్గదామహామ్ ప్రోద్ధతరాజకోపః, బుధేఽబ్దనాథే ప్యపరంచ సస్యం శ్రేష్ఠంహి వృద్ధి ర్లిపిలేఖకానామ్. ఇదం ఫలం సౌరాష్ట్రవిదర్భదేశయోః ప్రశస్తమ్.

మంత్రిణః చంద్రస్య ఫలమ్:

శ్లో. సువృష్టి స్సర్వసస్యాని ఫలితాని భవంతిచ, క్షేమారోగ్యం సుభిక్షంచ జాయతే శశిమంత్రిణః. ఇదంఫలం పాండ్రకళింగదేశయోః ప్రశస్తమ్.

సేనాధిపతేఃరవేః ఫలమ్:

శ్లో. అన్యోన్యయుద్ధం ధరణీశ్వరాణా మల్పాంబుదా వారిధరాస్సవాతాః, రక్తాని ధాన్యాని ఫలంతి భూమా సేనాధిపత్యే దివసేశ్వరస్య. ఇదం ఫలం సర్వదేశేషు ప్రశస్తమ్.

సస్యాధిపతేః గురోః ఫలమ్:

శ్లో. యవగోధూమచణకాః ఫలితాశ్చభవంతిహి, పీతధాత్రీచ ఫలితా గురౌ సస్యాధిపే సతి. ఇదంఫలం సర్వదేశేషుప్రశస్తమ్.

ధాన్యాధిపతేః కుజస్యఫలమ్:

శ్లో. ఫలంతి శూకధాన్యాని బింబధాన్యాని యానిచ, రక్తభూమిస్తు ఫలితా భౌమే ధాన్యాధిపేసతి. ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తమ్.

అర్ఘాధిపతేః రవేః ఫలమ్:

శ్లో. అనర్ఘ మల్పవృష్టిశ్చ ప్రజానాం క్షుద్భయం తథా, రాజ్ఞాం పరస్పరక్రోధ స్సూర్యే అర్ఘాధిపేసతి, ఇదంఫలం ఆంధ్రదేశే ప్రశస్తమ్.

మేఘాధిపతేః రవేః ఫలమ్:

శ్లో. మహద్భయం ఫలం స్వల్పం వర్షం స్యా త్ఖండమండలే, సస్యం రక్తం సుఫలితం సూర్యే మేఘాధిపే సతి. ఇదం ఫలం సర్వదేశేషు ప్రశస్తమ్.

రసాధిపతేః శనేః ఫలమ్:

శ్లో. మధ్యవృష్టి ర్మందసస్యం రసజాతిధనక్షయమ్ మ్లేచ్ఛానాం జాయతే వృద్ధిః మందే యది రసాధిపే. ఇదంఫలం కొంకణమాగధదేశయోః ప్రశస్తమ్.

నీరసాధిపతేః బుధస్య ఫలమ్:

శ్లో. గారుత్మతాని రత్నాని ధాన్యాని వివిధానిచ, సర్వాణి వృద్ధిమాయాంతి బుధే నీరసనాయకే. ఇదం ఫలం మాళవదేశే ప్రశస్తమ్.

పురోహితస్య గురోః ఫలమ్:

శ్లో. విప్రా స్స్వకర్మనిరతాః నిరోగినో (?); గావః కామదుఘాలోకే గురౌ పౌరోహితేసతి.

పరీక్షకస్య బుధస్య ఫలమ్:

శ్లో. పరీక్షకే యదా సౌమ్యే పరీక్షా సుఖసంయుతా, ప్రజానురాగ మన్యోన్యం రాజానో నయతత్పరాః.

గణకస్య శుక్రస్యఫలమ్:

శ్లో. గణకే భార్గవే లోకే గణకాః బుద్ధిసంయుతాః, వృష్టి స్సస్యార్ఘ వృద్ధి స్స్యా త్సుఖినో సర్వజంతవః.

గ్రామపాలకస్య చంద్రస్యఫలమ్:

శ్లో. చోరహీనాధునాలోకే సత్యవాచో నృపోత్తమాః, ఫలితా వృక్షజాతిశ్చ శశాంకే గ్రామపాలకే.

దైవజ్ఞస్య రవేః ఫలమ్:

శ్లో. విప్రా స్స్వ కర్మనిరతా స్సర్వేషాం వరదా నరాః, రక్తభూమిస్తు ఫలితా రవౌ దైవజ్ఞకేసతి.

పశునాయకస్య బలభద్రస్య ఫలమ్ :

శ్లో. సువృష్టి స్సర్వదేశానాం తృణసస్యసమృద్ధయః, మధ్యదేశే సుభిక్షంచ రామశ్చే త్పశునాయకః.

ఆర్ద్రాప్రవేశ కాలఫలాని:

ఏతత్సంవత్సర జ్యేష్ఠబహుళఅమావాస్యాభానువాసరే ప్రతిపద్యుక్తార్ద్రానక్షత్రే వృద్ధినామయోగే కింస్తుఘ్ననామకకరణే సూర్యోదయాది ౩౧-౧౫ భోగసమయే భానో. రార్ద్రానక్షత్రే ప్రవేశః. తత్ఫలాని: తిథిఫలమ్-ప్రతిపద్యదిఆర్ద్రాయాం ప్రవేశ శ్శుభదో భవేత్.

వారఫలమ్:—భానువారేచ రౌద్రర్క్షే ప్రవేశః పశునాశనమ్.

(గ్రంథాంతరే)—క్రూరవారేఽర్ఘ నాశః.

నక్షత్రఫలమ్:—అనావృష్టి రనర్ఘత్వం రౌద్రర్క్షే కురుతేరవిః.

యోగఫలమ్:—వృద్ధియోగేఽభివృద్ధిస్స్యాత్.

కరణఫలమ్:—కింస్తుఘ్నే తు మహాహానిః.

కాలఫలమ్:—దివార్ద్రాసస్యనాశాయ; (గ్రంథాంతరే:) అస్తంగతార్ద్రాబహుసస్యసంపత్.

భరణ్యాది మణ్మండలఫలమ్:— భరణ్యాదిమణ్మండలే చంద్రమసః ద్వితీయమండలే విద్యమానత్వాత్ అతివృష్టి ర్భవతి. ఏతత్ఫలమాంధ్రదేశే ప్రశస్తమ్.

మేషసంక్రాంతిః—ఏతత్సంవత్సర చైత్ర బహుళ పంచమ్యా

అమృతాంజనము వాతినొప్పులకు వజ్రాయుధము

మిందువాసరే సూర్యోదయాది ఘ ౫-౨౦ భోగసమయే భానోర్మేషరాశిప్రవేశః.

తత్ఫలాని:—శ్లో. దివాచే న్మేషసంక్రాంతి రనర్ఘకలహప్రదా;
(పక్షాంతరే:) శ్లో. పూర్వాహ్ణకాలే జగతో విపత్తిః.
వారఫలమ్:—సోమవార స్సువృష్టికృత్.

జ్యేష్ఠ శు ౧ యుక్తమందవారఫలమ్:

శ్లో. జలశోషం ప్రజానాశం ఛత్రభంగో మహీపతేః; మధ్యసస్య మనర్ఘంచ జ్యేష్ఠాదౌ రవినందనే.

ఆషాఢ శు ౯ యుక్త చిత్తానక్షత్రఫలమ్: శుభంభవతి.

ఆషాఢస్య సితేపక్షేనవమీ త్వష్ట్రసంయుతా, సర్వసస్యసమృద్ధిస్స్యా త్ప్రమోదంతే నిరామయాః.

రోహిణీనక్షత్రయుక్త తత్కృష్ణపక్షైకాదశీఫలమ్:

శ్లో. ఆషాఢే కృష్ణపక్షేతు రోహిణ్యేకాదశీయుతా, మధ్య వృష్టి ర్మధ్యసస్యం మధ్యార్ఘంధరణీతలే;ఏతత్ఫలచతుష్టయం చాంద్రమానేన ప్రశస్తమ్.

కుజచారః

అస్మిన్నబ్దే కుజవక్రాభావః. రోహిణీనక్షత్ర ప్రభృతి ఉత్తరాషాఢా ద్వితీయపాదపర్యంతం ఋజుమార్గేణ సంచరతి.

తత్ఫలమ్:—శ్లో. స్వాతిపిత్రేంద్రరౌద్రాహిప్రాజాపత్యోత్తరాసుచ, సంచరన్ జలదాన్ హంతి భానుః సంవర్తకానపి. శ్రావణ శుద్ధద్వాదశీ ప్రభృతి భాద్రపద బహుళత్రయోదశీ పర్యంతం సింహరాశౌస్థితిః.

తత్ఫలమ్:—శ్లో. సింహంగతే క్షితిసుతే యది సింహభాగే శోషం న్నయే త్ప్రళయకాలమి వాంబురాశిమ్, భీమేంద్రనీలసదృశం ఘనమేఘబృందం, ఖద్యోతకైః కృపణదాన మివాంబురాశిమ్.

బుధచారః

శ్లో. పౌషాషాఢ శ్రావణ వైశాఖే ష్విందు జస్స మాఘేషు, దృష్ట శ్శుభాయ జగతాం శుభఫలకృత్వస్తగ స్తేషు. ఇషోర్జమాసయో ర్వ్యహ్ని శస్త్రదుర్భిక్షకారకః, ఉదితే శ్శశిజో నృణా మితరేషు శుభప్రదః. చైత్ర బ ౫ పశ్చాదస్తమితః. వైశాఖ శు ౮ ప్రాగుదయం గతః. జ్యేష్ఠ శు ౧౩ ప్రాగస్తమితః. ఆషాఢ బ ౪ పశ్చాదుదయంగతః. శ్రావణ బ ౫ పశ్చాదస్తమితః. భాద్రపద శు౭ ప్రాగుదయంగతః. ఆశ్వయుజ శు ౧౩ ప్రాగస్తమితః. కార్తీ బ ౧ పశ్చాదుదయంగతః. మార్గశిర బ ౩ పశ్చాదస్తమితః. పుష్య శు ౪ ప్రాగుదయంగతః. మాఖ శు ౮ ప్రాగస్తమితః. ఫాల్గుణ శు ౧౧ పశ్చాదుదయంగతః.

గురుచారః

అబ్దాది ప్రభృతి మార్గశిర బ ౪ పర్యంతం ధనుషి స్థితః. ఫలమ్: శ్లో. జీవే చాపగతే భీతి రీతి భూపభయం మహత్, అతుష్టా వృష్టి రత్యుగ్రా పీడానిస్స్వాః క్షితీశ్వరాః. తదుపర్యబ్దాంతం మకరరాశ్యాంస్థితః. ఫలమ్. శ్లో. ఆశత్రవో జనా ధాత్రీ పూర్ణా సస్యార్ఘవృష్టిభిః, వీతరోగభయా స్సర్వే మకరస్థే సురార్చితే.

శుక్రచారః

జ్యేష్ఠ శు ౬ గురువాసరే పశ్చాదుదయంగతః. మాఖ బ ౭ పశ్చాదస్తమితః. మాఖ బ ౩౦ ప్రాగుదయంగతః. ప్రథమత శ్శుక్రో మృగశిరానక్షత్రే ఉదితః. ధనిష్ఠానక్షత్రే అస్తమితః. పున శ్శ్రవణానక్షత్రే ఉదితః. శ్లో. ఉదయాస్తమయే యాతి శుక్లపక్షే యదా భృగుః, గజాశ్వరాజపుత్రాణాం శోణితం పిబతే మహీ. ఉదయాస్తమయే యాతి కృష్ణపక్షే యదా సితః, గజాశ్వరాజపుత్రాణాం శోణితం పిబతే మహీ. భరణ్యాదిచతుర్థేతుభార్గవే చోదయాస్తగే, తేజోహానిర్నృణాం సర్వే ఫలితా ధాన్యరాశయః. ధనిష్ఠాపంచకర్క్షేషు భార్గవే చోదయాస్తగే, నృపాణా మాహవం ప్రాహు స్సస్యవృద్ధిః ప్రజాయతే; జ్యేష్ఠాదిపంచకర్క్షేషు దుర్భిక్షంసర్వభూమిషు.

కృష్ణాష్టమ్యాం చతుర్దశ్యాం అమాయాంతు భృగు ర్యది, ప్రాగీశాన్యోదయే తత్ర సస్యవృద్ధిః ప్రజాయతే. జ్యేష్ఠేమాఖే మార్గశీర్షే నభస్యే కార్తిక్యాంచే ద్భార్గవస్యోదయాస్తౌ, సూర్యేందోశ్చే చ్చోపరాగ స్తదాసం వృష్టే ర్నాశం పూర్వ మాహు ర్మునీంద్రాః.

శనిచారః

అబ్దాది ప్రభృతి ఆశ్వీజ శు ౧౪ పర్యంతం వక్రగతా, ఋజుగత్యాచ స్వాతినక్షత్రేస్థితః. తత్ప్రభృతి ఫాల్గుణ శు ౨ పర్యంతం విశాఖానక్షత్రేస్థితః. తత్ప్రభృతి అబ్దాంతంవక్రగత్యా ఋజుగత్యాచ అనూరాధానక్షత్రేస్థితః. అబ్దాదిప్రభృతి మార్గశిర శు౧౨ పర్యంతం తులారాశౌసంస్థితః. తదుపర్యబ్దాంతం వృశ్చిక రాశౌస్థితః. శ్లో. స్వాత్యర్కజస్సూతధూర్తనటమాగధదేశహృత్, ద్విదైవగోర్కజమాంజిష్ఠ లాక్షకౌసుంభసస్యహా;ఘనాకాశ్మీరకం తత్ర భేదకృన్మిత్రగోర్కజః. శ్లో. తటస్థితే భానుసుతే సువృష్టి స్సస్యాభివృద్ధి స్సుఖినో జనాశ్చ, కౌసుంభలాక్షారసకుంకుమాద్యా నృత్తోపజీవిప్రకటాశ్చ నష్టాః. అలిస్థితే రోగభయం ప్రజానాం భవేత్పశూనాం మృతిరర్కపుత్రే, శ్రేణీకులానాం గణికస్యనాశో మహీపతీనా ముపజీవనం స్యాత్. శనేః నక్షత్ర సంచారఫలమ్. శ్లో. ఏకర్క్ష చరోవర్షా శ్శుభదో ద్విభగతశ్చ మధ్యఫలమ్, త్రిభగతశ్చ అధమఫలా దినకరతనయే వినిర్దిష్టః.

అథ గురుశుక్రమౌఢ్య నిర్ణయః: అబ్దప్రభృతి జ్యేష్ఠ శు౬ పర్యంతం ప్రాక్ శుక్రమౌఢ్యః. పుష్య బ ౧౧ ప్రభృతి మాఖ బ ౧౪ పర్యంతం గురుమౌఢ్యమ్. పునః మాఖ బ ౭ ప్రభృతి బ ౩౦ పర్యంతం శుక్రమౌఢ్యమ్. శేషామాసాః శుద్ధాః.

మకరసంక్రాంతినిర్ణయః

ఏతత్సంవత్సర పుష్య బహుళ చతుర్దశీ సౌమ్యవాసరే అమావాస్యా యుక్త పూర్వాషాఢా నక్షత్రే వ్యాఘాత నామయోగే చతుష్పాన్నామకరణే సూర్యోదయాది ద్విచత్వారింశత్ ఘటికా చతుర్వింశ ద్విఘటికా (౫-౨-౪౦) సమయే భానో ర్మకరరాశౌ ప్రవేశః. ఫలాని త్రిశీర్షం ద్విముఖంచైవ పంచవక్త్రం త్రిణేత్రకమ్. లంబకర్ణం దీర్ఘదంతం లంబఘ్రాం దీర్ఘ నాసికమ్, అష్టబాహుం ద్విపాదంచ వికృం కృష్ణవర్ణకం; స్త్రీ పుంరూపం సవిజ్ఞేయం సంక్రాంతే స్సురలక్షణమ్. అస్య పురుషస్య మందాకినీ నామధేయః. తత్ఫలమ్: విట్ శూద్ర భూపాలాన్ హంతి;కుంకుమోదక స్నానమ్—శుభదమ్;శుకవస్త్రధారణమ్

అమృతాంజనమునకు సాటి వేరొకటి లేదు

నృణా మరిష్ట ఫలప్రదమ్; కృష్ణాగరు గంధలేపనమ్- చండాలార్క హంతి;పాటల పుష్పధారణమ్-అశుభప్రదమ్; స్వప్నాభరణమ్-అర్ఘ నాశః; దాసపాత్రే మధుభక్షణమ్- దారుపాత్రమ్-సుభిక్షమ్; మధుభక్షణమ్-మహాహానిః; ఖర్జూర ఫలభక్షణమ్- మహార్ఘః; శూర్ప ఛత్ర ధారణమ్ - పుష్టికగమ్;అంకుశాయుధ ధారణమ్-గజానాం నాశః; అజవావానమ్-సుభిక్షకృత్; ఊర్ధ్వ ముఖ చేష్టా-దుర్భిక్ష క్షామ డాంబరాణి; సుప్తావస్థా ఫలం-ధాన్య సస్య వృష్టి నాశః; పాతాళ దిగ్యానమ్- తద్దేశ లోకానా మరిష్టమ్; ప్రకారాంతరేణపశ్చిమదిగ్యానం- తత్తద్దేశానామరిష్టమ్; పక్షఫలమ్: కృష్ణపక్షే యదా పుష్యే మకరస్థే దివాకరే, సుభిక్షం క్షేమ మారోగ్యం జంతూనామ భయప్రదమ్; తిథిఫలమ్-సస్యనాశః; వారఫలమ్: భృగ్విందు గురు సౌమ్యేషు యదా సంక్రమణేరవిః; సుభిక్షం క్షేమమారోగ్యం సువృష్టి స్సర్వసంపదః; కాలఫలమ్-రాక్షసనాశః; లగ్న ఫలమ్-అరణ్యే సంపూర్ణ వృష్టిః; ముహూర్తఫలమ్-రాజహానిః;నక్షత్రఫలమ్-ఉత్తరదేశక్షామమ్; యోగఫలమ్- పశునాశః; కరణఫలమ్-గజనాశః; శ్లో. సంక్రాంతి పురుషోధార్య వర్ణద్రవ్యం నవృద్ధిదమ్, తస్మాత్సర్వ ప్రయత్నేన వర్ణద్రవ్యం నివృత్తయేత్; సంక్రాంతిపురుషోత్పత్తికాలే స్నానదానాదికం కార్యమ్. ఏవ మాలోడ్య నిశ్చితం; తృణాది సర్వసస్యాంతం ఫలం సప్తాంశాధికం భవతి.



పుష్కరనిర్ణయః

ఏతత్సంవత్సర మార్గశిర బ ౪ శుక్రవాసరే రాత్రౌ ఘ ౪౨-౧ భోగసమయే సర్వమునీనాం తుంగభద్రానదీ పుష్కరప్రవేశః; పరేఽహ్ని ప్రభృతి స్నానదానాదికం కర్తవ్యమ్. అతిచారవశా త్పూర్వమేవ మకరరాశింగతః, వక్రమార్గేణ ధనూరాశింగతః; అస్మిన్ మాసే ఋజుమార్గేణ పునఃమకరరాశిం గతత్వాత్ అతిచారగతం గురోః కాలం పరిత్యజ్య ఇదానీం పుష్కరనిర్ణయః క్రియతే: హరితేనోక్తమ్.శ్లో. అతిచారవశాద్రాశిం యదా సంక్రమతే గురుః, మహానద్యాం నకర్తవ్యా యోగాః పుష్కరసంజ్ఞకాః. ఇతి వచన పర్యాలోచనయా ఇదానీ మేవ నిశ్చితమ్. శ్లో. ఏతస్మిన్ వత్సరే జీవే గతే రాశిద్వయం యది, స్నానదానాది సకలం కర్తవ్యం ఋజుగే గురౌ.

గ్రహణకాలనిర్ణయః

ఏతత్సంవత్సర పుష్య బ ౩౦ గురువాసరే ఉత్తరాషాఢా నక్షత్రే కేతుగ్రస్త సూర్యోపరాగః, పంచాంశాధిక గ్రాసః; కృష్ణవర్ణః, నైరృతి దిశిస్పర్శః; ఆగ్నేయదిశి మోక్షః—



	ఘ. విఘ.
సూర్యోదయాది స్పర్శకాలః	౧౧-౩౦
మధ్యకాలః	౧౪-౪
మోక్షకాలః	౧౬-౨౮
ఆద్యంతపుణ్యకాలః	౪-౪౮
ప్రకారాంతరేణ స్పర్శకాలః	౮-౨౦
మధ్యకాలః	౧౨-౩౮
మోక్షకాలః	౧౭-౧౦
ఆద్యంత పుణ్యకాలః	౮-౫౦

వర్ణ ఫలమ్: శ్లో. చంద్రసూర్యోపరాగౌతు కృష్ణవర్ణేన సంయుతౌ, శూద్రారిష్టం మహార్ఘంచ అతివృష్టి ర్నిరంతరమ్. మాసఫలమ్: పౌష్యే ద్విజక్షత్రి జనోపతాప స్ససైంధవాఖ్యాః కురుదావిదేహాః; ధ్వంసం వ్రజం త్యత్రచ మందవృష్టిః భీతించవింద్యా దసుభిక్షముక్తమ్. అయన ఫలమ్: సౌమ్యాయనే విప్రభూపాన్ హంతి. మాహేంద్రమండలఫలమ్: మాహేంద్రమండలే గ్రస్తే గ్రహణం చంద్రసూర్యయోః, రాష్ట్రం సుభిక్ష మత్యర్ఘమ్ ప్రజానాంచ సుఖం భవేత్. వారుణపర్వఫలమ్: వరుణే సర్వజంతూనాం ధనుర్మకర కటక సింహకన్యా తులారాశి జాతానాం ప్రకారాంతరేణ మకర మేష సింహ ధనూరాశి జాతానాంచ యథావిధి శ్శాంతిః కర్తవ్యా. శ్లో. జన్మసప్తాష్టరిప్ఫాంకదశమస్థే నిశాకరేః, దుష్టారిష్ట ప్రదో రాహు ర్జన్మర్క్షే నిధనే పిచ. యన్నక్షత్ర గతో రాహు ర్గ్రసతే శశిభాస్కరౌ, తజ్జాతానాం భవే త్పీడా యేనరాః శాంతి వర్జితాః. సూర్యస్య సంక్రమోవాపి గ్రహణం చంద్రసూర్యయోః. యస్య త్రి జన్మనక్షత్రే తస్యరోగోఽథవామృతిః. త్రిజన్మ నక్షత్రం నామ జన్మనక్షత్రంచ తస్య పూర్వోత్తర నక్షత్రంచ త్రిజన్మనక్షత్రమితి జ్ఞేయమ్. కేషా మభిప్రాయః : జన్మదశమ ఏకోనవింశతి తారాఇతి. శ్లో. త్రిషడ్ దశాయోపగతం నరాణాం శుభప్రదం స్యా ద్గ్రహణం రవీందోః, ద్విసప్తనందేషుచ మధ్యమం స్యాత్ శేషే ష్వనిష్టం కథితం మునీంద్రైః. జన్మరాశి ర్నామ జన్మకాలే చంద్రస్థితరాశి రితిప్రాజ్ఞైః జ్ఞేయంనతు జన్మలగ్న మితి. శ్రాద్ధవిషయే భోజనవిషయేచనిస్సందేహః.

కందాయఫలాని

అశ్వి	భర	కృ	రో	మృ	ఆర్ద్రి	పున	పుష్య	ఆశ్రే
౭	౨	౫	౦	౩	౬	౧	౪	౭
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౨	౦	౩	౧	౪	౨	౦	౩	౧
మఖ	పుఫ	ఉఫ	హ	చి	స్వా	విశా	అనూ	జ్యే
౨	౫	౦	౩	౬	౧	౪	౭	౨
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౪	౨	౦	౩	౧	౪	౨	౦	౩
మూ	పూషా	ఉషా	శ్ర	ధని	శత	పూభా	ఉభా	రేవ
౫	౦	౩	౬	౧	౪	౭	౨	౫
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦

అమృతాంజనము బాములకన్నటికి రామబాణమువంటిది

శ్లో. ఆదిశూన్యే మహావ్యాధి ర్మధ్యశూన్యే మనోవ్యథా,
అంత్యశూన్యే ఫలం స్వల్పం త్రిశూన్యే నిష్ఫలంభవేత్.
విషమే త్వర్థలాభం స్యాత్సమేతు సమతా భవేత్,
శూన్యే శూన్యత్వ మాప్నోతి కందాయస్య ఫలం విదుః.

ఆదాయవ్యయే

	ఆ. వ్య.		ఆ. వ్య.
మేష వృశ్చికయోః	౫-౫	ధనుర్మీనయోః	౮-౧౧
వృషభ తులయోః	౧౪-౧౧	మకరకుంభయోః	౧౧-౫
మిథున కన్యయోః	౨-౧౧	సర్వాదాయః	౬౫
కటకస్య	౧-౮	సర్వవ్యయః	౫౩
సింహస్య	౧౪-౨		

అశ్విన్యాదీనాం సంవత్సరఫలాని

అశ్వి	పుష్య	స్వాతి	ఉత్తరాషాఢానామ్	రోగమ్
భర	ఆశ్లే	విశా	శ్రవణానామ్	ఆయుష్యమ్
కృత్తి	మఖ	అనూ	ధనిష్ఠానామ్	అర్థలాభమ్
రోహి	పూఫ	జ్యేష్ఠ	శతభిషానామ్	మనస్తాపమ్
మృగ	ఉఫ	మూల	పూర్వభాద్రానామ్	రాజపూజ్యమ్
ఆర్ద్రి	హస్త	పూషా	ఉత్తరభాద్రానామ్	యుద్ధమ్
పున	చిత్త	అభిజిత్	రేవతీనాం	భూషణమ్

రాజపూజ్యత-రాజావమానము

	రాజపూజ్యత	అవమానము.		రాజపూజ్యత	అవమానము.
మేషస్య	౩	౧	తులాయాః	౭	౭
వృషభస్య	౬	౧	వృశ్చికస్య	౩	౩
మిథునస్య	౨	౪	ధనుషః	౬	౩
కటకస్య	౫	౪	మకరస్య	౨	౬
సింహస్య	౧	౭	కుంభస్య	౫	౬
కన్యాయాః	౪	౭	మీనస్య	౧	౨

వర్షయోగాస్తద్భంగాశ్చ

చైత్రమాసే రవి కుజ బుధ శుక్ర శనీనాం నీరస దహన వాయు నాడీషు సంచారః, గురోః జలనాడీ సంచారః. బుధ శుక్రయో ర్మధ్యే ఏకోవక్రః, ఏకస్య ఋజుగమనాత్, కుజస్య మృగశిరానక్షత్ర సంచార వశాచ్చ అత్యంత వాయుసహిత ఖండవృష్టి ర్భవతి.

వైశాఖమాసే రవి బుధ శుక్ర శనీనాం చండవాయు నాడీషు సంచారః. కుజస్య క్వచిత్కాలే దహననాడ్యాం క్వచిత్కాలే నీరస నాడ్యాం సంచారః. గురో ర్జలనాడీ సంచారః. తన్మధ్యే కుజచలనవశాత్ మృగశిరానక్షత్ర సంచారవశాచ్చ అత్యాతపవాయుసహిత స్వల్ప వృష్టి ర్భవతీతి సందేహః.

జ్యేష్ఠమాసే రవి బుధ శుక్ర శనీనాం వాయుదహన చండ నీరస నాడీషు సంచారః. గురు కుజయో ర్నీరసజల మేఘసంచారః. తన్మధ్యే శుక్రోదయాచ్చ కుజచలనవశాచ్చ అత్యంతాతపసహిత పశ్చిమ వాయుః క్వచిత్కాలే దేశభేదేన స్వల్పవృష్టిశ్చ భవతి.

ఆషాఢమాసే రవి కుజ బుధ గురు శుక్రాణామ్ నీరస మేఘ సుధాజలనాడీషు సంచారస్సత్వేపి శనేః వాయునాడీ సంచారత్వాత్ దేశభేదేన సస్యోపయోగవృష్టి ర్భవతి.

శ్రావణమాసే రవి కుజ బుధ గురు శుక్రాణాం మేఘ సుధాజల నాడీషు సంచారః. బుధ శుక్రయో ర్మధ్యే ఏకోవక్ర ఏకస్యఋజుగమనాచ్చ సంయోగస్సత్వేపి సింహాంగారక దోషవశాచ్చ పశ్చిమదిశి మఖా పంచక శుక్రావయోగవశాచ్చ మధ్యవృష్టిః; దేశభేదేన సువృష్టి ర్భవతి.

భాద్రపదమాసే శన్యేతరరవ్యాదిగ్రహాణాం సుధామేఘాదిసు నాడీషు సంచారః. శనే ర్వాయునాడీ సంచారాచ్చ శుక్రబుధయోర్మధ్యే ఏకోవక్ర ఏకస్య ఋజుగమనాచ్చ శుక్రస్య పశ్చిమదిశిమఖాపంచకావయోగ స్సత్వేపి కుజచలనాది సంయోగవశాచ్చ మధ్యవృష్టిః.

ఆశ్వయుజమాసే కుజ గుర్వోః జల నీరసనాడీషు సంచారః. రవి బుధయోః క్వచిత్కాలే జలనీరసనాడీ సంచారః. క్వచిత్కాలే దహన వాయునాడీ సంచారః. శని శుక్రయోస్తు వాయుచండనాడీషుసంచారః. శుక్రస్య పశ్చిమదిశి స్వాతీత్రయ సంయోగబలాచ్చ సువృష్టి ర్భవతి.

కార్తికమాసే కుజ బుధ శుక్ర శనీనాం నీరసదహన వాయు చండ నాడీషు సంచారః. రవేః దహనవాయుచండనాడి సంచారః. తన్మధ్యే శన్యస్తమయశ్చ. కుజస్య చిత్తానక్షత్ర సంచారః. గురు శుక్రయో రేకరాశౌ స్థితిః. ఇత్యాది సుయోగబలాత్ సువృష్టి ర్భవతి. కార్తీక అమావాస్యాయాం భానువాసర స్వాతి విశాఖా నక్షత్ర సంయోగ మస్తి తద్బలేన వాయుసహిత వృష్టి ర్భవతీతి నిశ్చితమ్.

శ్లో. యది భవతి విశాఖే స్వాతియుక్తే ఽథవా స్యాత్ శని రవి కుజవారే జ్ఞేష్ణితోర్జస్యదర్శే, తరు గిరి గజయూథా వాయునా భేచరాస్తే జయ భువిభాగే సింధు తుల్యోభవేచ్చ. (?)

దేశారిష్టయోగాః

జ్యేష్ఠ శు ౧ ప్రభృతి బ ౮ పర్యంతం కుజగుర్వో స్సమసప్తక దోషః; జ్యేష్ఠ శు ౧౧ ప్రభృతి ఆషాఢ శు ౬ పర్యంతం శుక్రగుర్వోః సమసప్తకదోషః; శ్రావణ శు ౧౨ ప్రభృతి భాద్రపద బ ౧౪ పర్యంతం సింహాంగారక దోషః; ఆశ్వీజ బ ౧౧ ప్రభృతి కార్తిక శు౧౫ పర్యంతం బుధ శని సంయోగః; భాద్రపద బ౩౦ ఆరభ్య కార్తీక బ ౧౪ పర్యంతం రవిశని సంయోగః; కార్తిక శు౧౫ ప్రభృతి మార్గశిర శు౧౩ పర్యంతం గురుశుక్రయోః ఏకరాశిస్థితదోషః; కార్తిక బ౨ ప్రభృతి పుష్య శు౩ పర్యంతం కుజ శని సంయోగదోషః; పుష్య శు ౧౫ ప్రభృతి మాఘ బ౩ పర్యంతం కుజ శని సంయోగః; మార్గశిర బ ౪ ప్రభృతి ఆవత్సరాంతం గురుకేతు సంయోగః; మార్గశిర బ ౪ ప్రభృతి పుష్య బ ౭ పర్యంతం గురు శుక్ర సంయోగదోషః తేషాం ఫలాని.

శ్లో. యదార్కసౌరీ సురరాజమంత్రీ యద్యేకరాశౌ సమసప్తకేవా; అవంతిలంకాపురిమధ్యదేశే క్షుధాభయం శస్త్రభయం నరాణామ్. రవి మందావేకరాశౌ నృపాణాం కలహం భవేత్; బుధమందావేకరాశౌ దుర్భిక్షం వ్యాధిపీడనమ్. యద్యేకరాశౌ గురుభార్గవౌ చేత్ గురోః కళత్రేచ భృగోస్తు వక్రీ, సిద్ధంహి యుద్ధం మనుజాధిపానామ్ వృష్టే ర్వినాశం సముపైతి తద్వత్. గురుణా శౌరిణా వాపి రాహుర్యుక్తోఽథ వా శిఖీ, యోగ శ్చండాలసంజ్ఞేయః రాజారాష్ట్ర వినాశనమ్.

అమృతాంజనము దురదను

రామానుజీయ శ్రీవైష్ణవ తిరునక్షత్రదినాని.

చిత్రి	అశ్విని	మేషమాసం	వడుగనంబి తిరునక్షత్రం
	కృత్తిక	,,	ఉయ్యకొండార్ తిరు
	ఆర్ద్ర	,,	ఎంబెరుమానార్ తిరు
	పునర్వసు	,,	మొదలియాండాన్ తిరు
	,,	,,	చక్రవర్తితిరుమఖనార్ తిరు
	చిత్త	,,	మధురకవుల తిరు
	హస్త	,,	తేవప్పెరుమాళ్ తిరు
వైయ్యాశి	స్వాతి	వృషభమాసం	అళహసింగర్ తిరు
	,,	,,	పెరియతిరుమలనంబి తిరు
	విశాఖ	,,	నమ్మాళ్వార్ తిరు
	అనూ	,,	పెరియభట్టర్ తిరు
ఆని	స్వాతి	మిథునమాసం	పెరియాళ్వార్ తిరు
	అనూ	,,	నాథమునుల తిరు
ఆడి	పూఫ	కటకమాసం	శ్రీ ఆండాళ్ తిరు
	ఉత్తరాషాఢ	,,	ఆళవందారు తిరు
	,,	,,	పుండరీకాక్షులు తిరు
ఆవణి	రోహిణి	సింహమాసం	శ్రీ కణ్ణన్ తిరు
పెరటాశి	విశాఖ	కన్యామాసం	తిరుమలనంబి తిరు
	శ్రవణం	,,	వేదాంతదేశికుల తిరు
	,,	,,	తిరువేంగడముడయాన్ తిరు
	పుబ్బ	కటకమాసం	యదుగిరి నాచ్చియార్ తిరు
అల్పిశి	కృత్తిక	తులామాసం	కూరకులోత్తమదాసన్ తిరు
	మూల	,,	మనవాళ మహామునులు తిరు
	పూషా	,,	సేనముదలియాళ్వార్ తిరు
	శ్రవణం	,,	పొయిఘయాళ్వార్ తిరు
	,,	,,	పిళ్లలోకాచార్యర్ తిరు
	ధనిష్ఠ	,,	పూతత్తాళ్వార్ తిరు
	శతభిషం	,,	పేయాళ్వార్ తిరు
కార్తికి	కృత్తిక	వృశ్చికమాసం	తిరుమంగయాళ్వార్ తిరు
	,,	,,	నంబిళ్లగారి తిరు
	రోహి	,,	తిరుప్పాణియాళ్వార్ తిరు
మార్గళి	జ్యేష్ఠ	ధనుర్మాసం	తొండరడిప్పొడియాళ్వార్
	,,	,,	పెరియనంబి తిరు (తిరు
తై	పున	మకరమాసం	యంబార్ తిరు
	మఖ	,,	తిరుమడిశియాళ్వార్ తిరు
	హస్త	,,	కూరత్తాళ్వార్ తిరు
మాశి	మృగ	కుంభమాసం	తిరుకచ్చినంబి తిరు
	పున	,,	కులశేఖరాళ్వార్ తిరు
	రోహి	,,	నంబెరుమాళ్లు తిరు (తిరు
పంగుని	పుష్య	మీనమాసం	యతిరాజసంపత్కుమారర్
	ఉత్తర	,,	శ్రీరంగనాచ్చియార్ తిరు
	రేవతి	మేషమాసం	పెరియపెరుమాళ్ తిరు

ఇతి తిరునక్షత్ర నిర్ణయః

శ్రీమాధ్వపుణ్యదినాని

చైత్ర శు ౨ వేదవ్యాస తీర్థానాం పుణ్య దినమ్
శు ౬ కవీంద్ర తీర్థానాం ,,
౧౩ సత్యవ్రత తీర్థానాం ,,
బ ౩ వాగీశతీర్థానాం ,,
బ ౧౩ సత్యవిజయ తీర్థానాం ,,
వైశాఖ శు ౩ విద్యాధిరాజతీర్థానాం ,,
జ్యేష్ఠ శు ౩ సత్యసంధ తీర్థానాం ,,
బ ౨ సత్యపూర్ణ తీర్థానాం ,,
బ ౩ రఘువర్య తీర్థానాం ,,
ఆషాఢ శు ౯ సత్యాధిరాజ తీర్థానాం ,,
బ ౫ శ్రీజయ తీర్థానాం ,,
శ్రావణ శు ౧ రాఘవేంద్ర తీర్థానాం ,,
శు ౮ సత్యవర తీర్థానాం ,,
భాద్రపదశు౧౦స త్యేష్టకామతీర్థానాం ,,
బ ౩౦ మాధవతీర్థానాం ,,
ఆశ్వయుజ శు ౮ సత్యపరాయణతీర్థానాం ,,
కార్తిక శు ౧౦ సత్యవర తీర్థానాం ,,
శు ౧౧ వేదనిధి తీర్థానాం ,,
బ ౮ విద్యానిధి తీర్థానాం ,,
బ ౧౪ పద్మనాభ తీర్థానాం ,,
మార్గశిర శు ౧౧ సత్యనిధి తీర్థానాం ,,
శు ౧౨ రఘునాథ తీర్థానాం ,,
పుష్య శు ౧౨ రఘూత్తమ తీర్థానాం ,,
బ ౬ సత్యకామ తీర్థానాం ,,
౮ నరహరి తీర్థానాం ,,
బ ౧౪ విద్యాధీశ తీర్థానాం ,,
బ ౩౦ పురందరదాస తీర్థానాం ,,
మాఘ శు ౯ (మధ్వనవమి) ఆనందతీర్థానాం ,,
ఫాల్గుణ శు ౨ సత్యబోధ తీర్థానాం ,,
శు ౪ వ్యాసరాజస్వామి ,,
౬ సత్యవ్రత తీర్థానాం ,,

పంచాంగశ్రవణఫలమ్.

యశ్శృణోతి మధు శుక్లపక్షకే సర్వనాథ సచివాదికం ఫలమ్, ప్రాప్నుయా ద్దురితము క్తవిగ్రహః ఆయు రర్థ మతులం యశస్సుఖమ్. కన్యావనీ కాంచన దిగ్గజానాం గవాం సహస్రం సతతం ద్విజేభ్యః, దత్వా ఫలం యల్లభతే మనుష్య స్తత్తత్ఫలా న్యబ్దఫలాని శ్రుణ్వాన్. రాజా మంత్రీ సస్యనాథో రసానా మీశాస్సార్థం స్వామినో నీరసానామ్, అర్ఘాధీశః కించ మేఘాదినాథో దద్యుశ్శ్రియశ్శృణ్వతాం తత్ఫలాని.

అమృతాంజన మను సిద్ధామృతము ప్రతియింట నుండదగినది

శంకుస్థాపనాది ముహూర్తములకు శుభమైన తిథివారనక్షత్రములను తెలియజేయు చక్రము

ముహూర్తముల పేరు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషవిధులు
శంకుస్థాపనము	౩-౫-౭-౧౧-౧౩	బు-గు-శు	రో-మృ-హ-రే-అనూ-ఉఫ-పుష్య-శ్ర-పున-ధ-శ-అశ్వి-స్వా	వృ కర్క-కుం-మీ	చతుర్థశుద్ధి
గృహప్రవేశము	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉఫ-స్వాతి అనూ-శ్ర-ధ-శత	వృష-సింహ-వృశ్చి కుం-మీ-క-ధ-మి	అష్టమ, ద్వాదశశుద్ధి.
నిషేకము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-రో-ఉఫ-హ-స్వా-అనూ-మూల ఉషా-శ్ర-శత-ఉభా	వృ-మి-కర్క-సిం తు-ధను-కుం మీ.	లగ్నశుద్ధి
గర్భాధానము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	రో-ఉఫ-హ-స్వాతి-అనూ-ఉషా-శ్రవ శత-ఉభా-ధని-మృగ	వృ-మి-క-సిం-తు ధను-కుంభ	లగ్నశుద్ధి-సప్తమమందు పాపగ్రహములు లేకుండుట పర్వవర్జము
పుంసవనము	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-మృగ-పున-పుష్య-ఉఫ-హ-చి స్వా-అనూ-మూల-ఉషా శ్రవ-ధ-శత ఉభా-రే	మే-ధ-మి-మీ	నవమశుద్ధి-మూడవ మాసము
సీమంతము	౨-౩-౬-౭-౧౦ ౧౩-౧౫	ఆ-మం-గు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉఫ-హ-చి స్వా-అనూ-మూ-ఉషా-శ్ర-ధ-శ-ఉభా-రే	మే-ధ-మీ	౪-౬-౮-మాసములు-నవమ శుద్ధి
జాతకర్మ	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	రో-ఉభా-ఉషా-స్వా-పున-శ్ర-ధని-శత అశ్వి-హస్త-పుష్య-అనూ	వృష-తు-మి-క-ధను-మీన-కటక	అష్టమశుద్ధి
నామకరణము	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-ఉత్తరాత్రయం-స్వా-పున-శ్ర ధ-శ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-కన్యా-ధను-మీన-కటక	అష్టమశుద్ధి
డోలారోహణము	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-ఉత్తరాత్రయం-పున-హ-చి స్వాతి-వి-అనూ	వృ-మి-కర్క-కన్య-తు-ధను-మీ	౧-౩-౫మాసములు శుభము అష్టమశుద్ధి
అన్నప్రాశనము	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ శత-రే	వృ-మి-కర్క-క-తు-ధను-మీ	పురుషులకు-౬-౮-౧౦ మాసములు; స్త్రీలకు ౫-౭-౯-మాసములు, శుభము. దశమశుద్ధి లగ్నమందు పాపగ్రహములు లేకుండుట
కర్ణవేధ	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-మృ-పుష్య-హ-చి-స్వాతి-అనూ-శ్ర-ధ-శ-రే-ఆర్ద్రి-ఉత్తరాత్రయం	వృ-మి-కర్క-క తు-ధ-మ	౬-౮ మాసములయందు శుభము-అష్టమశుద్ధి
చౌళఖండనము	౨-౩-౫-౭-౦౦	సో-బు-గు-శు	అశ్వి-మృ-పున-పుష్య-హ-చి-స్వా-శ్ర ధ-శ-రేవతి	వృ-మి-కర్క-క తు-ధ-మీ	ఉత్తరాయణం - పూర్వాహ్ణము
అక్షర స్వీకారము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-హ-చిత్త-అనూ శ్ర-ధ-రేవతి	మే-కర్క-తు-వ	ఉత్తరాయణం, ౫-వ సం. అష్టమశుద్ధి, సూర్యుడు చరస్థిరరాసులయం దుండగా
విద్యారంభము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	ఆ-సో-బు-గు-శు	అశ్వి-మృ-ఆర్ద్రి-పున-పుష్య-ఆశ్రే పూర్వాత్రయం-హ-చి-స్వా-అనూ-మూల	మే-కర్క-తు-వ	అనధ్యయనములను విడిచి పెట్టవలెను. శాస్త్రవిద్యాభ్యాసమునకు-ఆది-మంగళ వారములు-శుభము
ఉపనయనము	౨-౩-౫-౭-౧౦	బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-శ్రవ-ధ-శత	పాపగ్రహములు కేంద్రమందు లేకుండ నుండు లగ్నము	అష్టమశుద్ధి-లగ్నమందు పాపగ్రహములు లేకుండుట-పూర్వాహ్ణము

అమృతాంజనము అన్ని

ముహూర్తముల పేరు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు.	విశేషవిధులు
వివాహము	౨-౩-౫-౭-౧౦ ౧౩	బు-గు-శు	రో-మృ-మ-స్వా-హ-అనూ-శ్ర-రే-ఉత్తరాత్రయం-మూల	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీ-మే	సప్తమ శుద్ధి
కంమకధాణము	౨-౩-౫-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-ఉత్తరాత్రయం-హస్త చి-స్వా-అనూ-శ్ర-రే	వృ-మీ-కర్కా-క-తు-మ-కుం-ధ	పూర్వాహ్ణమందు శుభము
నవవస్త్రధారణము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	బు-గు-శు	అశ్వి-ఉత్తరాత్రయం-హ-చిస్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క తు-ధ-మీ-మ-కుం	తృతీయశుద్ధి
ప్రయాణము	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	మృ-అశ్వి-పుష్య-పున-హ-అనూ-శ్ర మూల-ధ-రేవతి	మే-వృ-కర్కా-తు-ధను-మీ-మ	పంచమ శుద్ధి-వారశూల-తిథిశూలనక్షత్రములు కల దిక్కులు వదలి పెట్టవలెను
కూపారంభః	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	రో-అశ్వి-ఉత్తరాత్రయం-హ-అనూ-శ్ర శత ధ-రేవతి	కర్కా-వృ-మీ-మ	తూర్పు-ఈశాన్య ఉత్తరం ఈ దిక్కులయందు శుభము
బీజావాపమునకు	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	సో-బు-గు-శు	రో-హ-చి-స్వా-పున-పుష్యమి-ఉత్తరాత్రయం-మూల-ధ-రే	వృ-మి-కర్కా-కన్య తుల-ధ--మీ	శుభగ్రహదృష్టిగల లగ్నము శుభమైనది

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు వదలి పెట్టవలెను. పంచకరహితము కావలెను. చంద్రతారాబలయుక్తముగా నుండవలెను. పాపగ్రహములు అనగా రవి, చంద్ర, కుజ, రాహు, కేతు, క్షీణచంద్ర, పాపయుత బుధులు లగ్నమునకు ౩-౬-౧౧ స్థానములయందును, శుభగ్రహములగు గురు, శుక్ర, పూర్ణచంద్రులును పాపయుతుడుకాని బుధుడు, వీరలు లగ్నమునకు, ౧-౨-౪-౫-౭-౯ ౧౦-౧౧ ఈ స్థానములయందును ఉండిన శుభము. చంద్రుడు పాపుడైనను శుభుడైనను లగ్నమునందు నుండకూడదు.

పంచకరహితము చేయువిధము

శుక్లప్రతిపత్తు మొదలు తిథి సంఖ్యయును, ఆదివారము మొదలు వారసంఖ్యయును, అశ్విన్యాదిగా నక్షత్ర సంఖ్యయును, మేషాదిగా లగ్న సంఖ్యయును గలిపి, తొమ్మిదిచే భాగించగా శేషము ౧ మిగిలెనేని మృత్యుపంచకము, ౨ మిగిలెనేని అగ్నిపంచకము, ౪ మిగిలెనేని రాజపంచకము, ౬ మిగిలెనేని చోరపంచకము, ౮ మిగిలెనేని రోగపంచకము. శేషసంఖ్యలు శుభమయినవి.

మతాంతరము : తిథిసంఖ్య శుక్లపక్షములో శుక్లప్రతిపత్తు నుండియు కృష్ణపక్షములో కృష్ణప్రతిపత్తునుండియు గణించుట కలదు. మార్తాండగ్రంథరీత్యా గతతిథులను లగ్నసంఖ్యను కలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ముందుచెప్పినప్రకారముగా చూచుకొనుటకూడ గలదు. ధ్రువకము కలుపుట శాస్త్రసమ్మతము కాదు.

తామర తైలము

తామర, తీట, గజ్జికి మంచిది. డబ్బి 1-కి రు. 0 6 0 మాత్రమే

రాజారాణి గుర్తుగల తామరతైలము పూతి నాశకములగు చాల మంచిమందులతో తయారు చేయబడి ప్రఖ్యాతిగాంచినది. అనేక యేండ్లనుండి యున్న తామర నాలుగైదు సారులు రాచిన తోడనే పోయినదని వేల మంది మాకు వ్రాసియున్నారు. దీనిని రాచిన మంటయుండదు. చర్మము నలుపెక్కదు.

దంతచూర్ణము

పండ్లపోటుకు తీపులకు మిగులమంచిది. చక్కని డబ్బీ 1-కి రు. 0 2 0

ఈ దంతచూర్ణముతో పండ్లు తోముటవలన చిగుళ్లనుండి రక్తము స్రవించకుండును. నోట దుర్గంధము లేక యుండును. పండ్లు ముత్యములవలె తెల్లగా నుండును. అనేకులవల్ల ప్రతిరోజు వాడబడుచున్నది.

అమృతాంజనము డిపో, బొంబాయి లేక మదరాసు

సూర్యునియొక్క—ఉదయాస్తమయకాలములు

నెలలు.	తేది	ఉదయం		అస్తం		నెలలు	తేది	ఉదయం		అస్తం	
		ఘం	ని	ఘం	ని			ఘం	ని	ఘం	ని
ఏప్రిల్ ౧౯౨౫	౧	౬	౪	౬	౧౪	అక్టోబరు	౧	౫	౫౯	౫	౫౫
	౧౦	౫	౫౮	౬	౧౫		౧౦	౬	౦	౫	౪౪
	౨౦	౫	౫౧	౬	౧౭		౨౦	౬	౨	౫	౩౮
	౩౦	౫	౪౪	౬	౨౦		౩౦	౬	౫	౫	౩౩
మే	౧	౫	౪౪	౬	౨౦	నవంబరు	౧	౬	౬	౫	౩౧
	౧౦	౫	౪౧	౬	౨౨		౧౦	౬	౧౦	౫	౩౦
	౨౦	౫	౩౮	౬	౨౬		౨౦	౬	౧౫	౫	౨౮
	౩౦	౫	౩౬	౬	౨౬		౩౦	౬	౨౧	౫	౨౮
జూను	౧	౫	౩౬	౬	౩౦	డిసెంబరు	౧	౬	౨౨	౫	౨౮
	౧౦	౫	౩౬	౬	౩౨		౧౦	౬	౨౭	౫	౩౦
	౨౦	౫	౩౮	౬	౩౫		౨౦	౬	౩౨	౫	౩౫
	౩౦	౫	౩౯	౬	౩౭		౩౦	౬	౩౫	౫	౩౬
జూలై	౧	౫	౪౦	౬	౩౭	౧౯౨౬ జనవరి	౧	౬	౩౧	౫	౪౬
	౧౦	౫	౪౨	౬	౩౭		౧౦	౬	౩౫	౫	౫౫
	౨౦	౫	౪౬	౬	౩౬		౨౦	౬	౩౭	౬	౦
	౩౦	౫	౪౮	౬	౩౨		౩౦	౬	౩౮	౬	౫
ఆగస్టు	౧	౫	౪౯	౬	౩౧	ఫిబ్రవరి	౧	౬	౩౮	౬	౫
	౧౦	౫	౫౧	౬	౨౭		౧౦	౬	౩౫	౬	౧౧
	౨౦	౫	౫౭	౬	౨౨		౨౦	౬	౩౩	౬	౧౪
	౩౦	౫	౫౫	౬	౧౪		౨౮	౬	౨౬	౬	౧౬
సెప్టెంబరు	౧	౫	౫౬	౬	౧౪	మార్చి	౧	౬	౨౬	౬	౮
	౧౦	౫	౫౬	౬	౮		౧౦	౬	౧౬	౬	౧౩
	౨౦	౫	౫౭	౬	౫౬		౨౦	౬	౧౨	౬	౧౨
	౩౦	౫	౫౮	౫	౫౨		౩౦	౬	౪	౬	౧౫

అమృతయోగములు

ఆ॥ రో-ఉత్త-ఉత్తరాషాడ-ఉత్తరభాద్ర-హస్త-రే-శ్రవ-మూల
సో॥ మృగ-స్వాతి-రేవతి-పున-శ్రవ
మం॥ రోహి-మూల-అశ్వి-ఉఫ-ఉషా-ఉభా
బు॥ పూషా-పూఫ-పూభా-కృ-ఉఫ-ఉషా-ఉభా
గు॥ అశ్వి-పుష్య-స్వా-మ
శు॥ మూ-హ-రే-అశ్వి-అనూ-స్వా-ఉఫ-ఉషా-ఉభా
శ॥ మ-స్వా-కృ-రో-శత

మరణయోగములు

ఆ॥ అనూ-జ్యే-మ-విశా-ధని
సో॥ విశా-కృ-మ-పూభా-ఉషా
మం॥ శత-ఆర్ద్రి-విశా-పూభా
బు॥ ధని-మూల-రే-అశ్వి-హ
గు॥ మ-రో-శత-ఆర్ద్రి-విశా-పూఫ
శు॥ పుష్య-రో-జ్యే-శ-అ-మ
శ॥ ఉఫ-హ-చి-ఉషా-పూభా-ఉభా-రే

రాహుకాలం మొదలైనవి

సూర్యోదయము 6 ఘం॥ లు అయ్యే దినములకు.

వారములు	రాహుకాలం మొదలు	రాహుకాలం వరకు	గుళిక కాలం మొదలు	గుళిక కాలం వరకు
	ఘం.	ఘం.	ఘం.	ఘం.
ఆదివారము	4½	6	3	4½
సోమవారము	7½	9	1½	3
మంగళవారము	3	4½	12	1½
బుధవారము	12	1½	10½	12
గురువారము	1½	3	9	10½
శుక్రవారము	10½	12	7½	9
శనివారము	9	10½	6	7½

ఆంధ్రపత్రిక:—దినపత్రిక చందా సం॥ మునకు 24-0-0, ఇంగ్లీషు భాషాజ్ఞానము లేని ఆంధ్రుల కమూల్యమైన వార్తాపత్రిక. విదేశ స్వదేశములలో జరిగిన వార్తలన్నియు, ఇంగ్లీషుపత్రికలలోని సారాంశమును పూర్తిగా ఇందు ప్రచురింపబడును. ఈ పత్రికను చదువువారు ప్రపంచజ్ఞానమును అత్యధికముగ వృద్ధిచేసికొనుచున్నారు.

భారతి:—'సచిత్ర మాసపత్రిక' ప్రతిచాంద్రమాసాదిని ప్రచురింపబడును. ప్రతిసంచికయందును 3, 4 రంగులపటములతోడను ఇతర చిత్రములతోడను ప్రచురింపబడును. వాఙ్మయము, చిత్రకళలు, గానము, కథలు, నాటకములు మున్నగు అనేకవిషయములతో నిండియుండును. ప్రతిమాసమునను 200 పుటలు కలిగియుండును. సంవత్సర చందా రూ 6-0-0; అర్ధసంవత్సర చందా రూ. 3-0-0; విడిపత్రిక 0-10-0

BACK-ACHE

అమృతాంజనము

అన్నినొప్పులకు పరమామృతము

తలనొప్పుల మాన్పును, వాయుపోట్ల బాపును, పార్శ్వపునొప్పుల బారదోలును.

వనమూలికలచే హిందూదేశమందు తయారుచేయబడు మంచిమందు.

LUMBAGO

అమృతాంజనండిపో 109. ప్రేరిరోడ్డు, బొంబాయి, 7, తంబుశెట్టివీధి, మద్రాసు.

అమృతాంజనము అన్నిచోట్ల దొరకును

రజస్వలా తిథిదోషములు.

పాడ్యమియందు మహాపాపియును, విదియయందు పుత్రవతియును, తదియయందు సౌఖ్యవతియును, చౌతియందు వృషలియును, పంచమియందు శుభప్రదురాలును, షష్ఠియందు వికృతసంచారిణియును, సప్తమియందు శుభప్రదురాలును, అష్టమియందు వికృతసంచారిణియును, నవమియందు విశేషకష్టవతియును, దశమియందు పుత్రవతియును, ఏకాదశియందు శుచిర్భూతురాలును, ద్వాదశియందు పరులను దూషించునదియును, త్రయోదశియందు పుత్రవతియును, చతుర్దశియందు కోపియును, పూర్ణిమయందు దుష్టఃచారిణియును, అమావాస్యయందు దుష్టచారిణియును అగును.

రజస్వలా నక్షత్రపాదగండములు

భరణి-ఆశ్రేష-పుబ్బ - పూషా - పూభాద్రలయొక్క 1-వ పాదము భర్తృగండ మనియు, 2-వ పాదము పుత్రనాశనమనియు, 3-వ పాదము ధననాశనమనియు, 4-వ పాద మశుభమనియు చెప్పబడినది. మరియు కృత్తిక, ఆర్ద్రి, ఆశ్రేష, పున, ఉః; జ్యేష్ఠ యీనక్షత్రములయొక్క 1-వ పాదము మంగళప్రద మనియు, రెండవపాదము నసైన 25 గురకు భోజనమనియు, 3,4 పాదములు యథావిధి శాంతి యనియు చెప్పబడియున్నది. కృ-మఖ-ఆర్ద్రి-పునర్వసు యీ మొదలగు నక్షత్రములయందును, ఆదివారము, మంగళవారము, శనివారములయందును, దుష్టకాలములయందును, దుష్టతిథ్యాదులయందును, దుష్టయోగములయందును, రజస్వల అయినయెడల శాంతి జరుగవలెను.

ప్రసూతి తిథిగండ విభాగములు

శ్లో॥ కృష్ణపక్షే చతుర్దశ్యాం ప్రసూతిఫల మశ్నుతే, చతుర్దశ్యాంతు షడ్భాగం ప్రథమే నచ దోషకృత్. ద్వితీయే పితరంహంతి తృతీయే మాతరంతథా, చతుర్థే మాతులం హంతి పంచమే వంశనాశనమ్, షష్ఠ్యాంచైవ శిశుంహంతి శాంతిం కుర్యా ద్యథావిధి. తా.అనగా కృష్ణపక్షమం దైన చతుర్దశిగడియలు ఆఱుభాగములు చేయవలయును అందు 1-వ భాగమునకు దోషములేదు; 2-వ భాగమునకు పితృగండము; 3-వ భాగమునకు మాతృగండము; 4-వ భాగమునకు మేనమామ గండము; 5-వభాగమునకు వంశనాశనము; 6-వ భాగమునకు శిశుగండము.

ప్రసూతి జ్యేష్ఠానక్షత్ర దశగండములు

శ్లో॥ జ్యేష్ఠాదౌ జననీమాతా ద్వితీయే జననీపితా,తృతీయే జననీభ్రాతా శిశోర్మాతా చతుర్థకే. పంచమేఆత్మనాశాయ షష్ఠేగోత్రక్షయం భవేత్, సప్తమేచోభయకులం అష్టమే జ్యేష్ఠభ్రాతరమ్; నవమే శ్వశురం హంతి దశమే పితరం హరేత్.

నక్షత్రము యొక్క 1 భాగము తల్లియొక్క తల్లికిని, 2 భాగము తల్లియొక్క తండ్రికిని, 3 భాగము తల్లి యొక్క అన్నకును, 4 భాగము శిశువుయొక్క తల్లికిని, 5 భాగము శిశువునకును, 6 భాగము శిశువుయొక్క గోత్రజులకును, 7 భాగము, ఉభయకులములకును, 8 భాగము శిశువుయొక్క అన్నకును, 9 భాగము మామకును, 10 భాగము తండ్రికిని గండములని తెలియవలయును.

మరణమునకు ద్విపాది త్రిపాది నక్షత్రములు

దుష్టతిథ్యాదులు

రో, కృత్తిక, మృ, పున, ఉత్తర, చిత్త, విశా, ఉషా, భరణి యీ నక్షత్రములయందు, మృతిపొందినతావున 3 మాసములవఱకు దీపము పెట్టుటకాని మనుష్యసంచారము గాని చేయగూడదు. ధని, పూభా, ఉభా, రేవ, శత యీ నక్షత్రములందు మృతిబొందిన తావున 6 మాసములవరకు దీపము పెట్టుట కాని మనుష్యసంచారము కాని చేయగూడదు. ౧-౬-౧౧-౧౩-౧౪-౨-౭-౧౨ ఈ ౮ తిథులయందును - శుక్ర - శని - ఆది - మంగళవారములయందును, మరణము సంభవించినయెడల దోషకరమయినది.

క్షౌరమునకు యోగ్యనక్షత్రములు, తిథులు, వారములు

పూషా, పుష్య, పున, రేవ, హస్త, శ్రవ, మృగ, ధని, అశ్వి, చిత్త, జ్యేష్ఠ, స్వాతి, శతభిషం ఈనక్షత్రములు సోమ, బుధ, గురువారములు-విదియ, తదియ, పంచమి, సప్తమి; ఈతిథులు క్షౌరమునకు ప్రశస్తములు.

వారశూలలు

ఆదివారము శుక్రవారము పడమరకు, సోమవారము శనివారము తూర్పునకు, మంగళవారము బుధవారము ఉత్తరమునకు, గురువారము దక్షిణమునకు వెళ్లగూడదు.

సుశకునములు

ఒకరాజు, ఇద్దరు బ్రాహ్మణులు, వేశ్య, సపుత్రికాస్త్రీ, ఏనుగు, గుఱ్ఱము, తెల్లనియెద్దు, ఆవు, గోమయము, ఉద్ధృతమృత్తిక, ధౌతవస్త్రరజకుడు, మంగళధ్వని, మండెడి నిప్పు, దీపము, జలపూరితకుంభములు, కల్లు, మాంసము, రక్తము, భక్ష్యములు, మిత్రులు, చెఱకుకట్టలు, తేనె, తాంబూలము, శస్త్రము, అలంకారములు, బంగారము, వెండి, రాగి, అద్దము, అక్షతలు, జెండా, చామరము, గొడుగు, గరిక, దర్భ, రథము, వృద్ధుడు, చందనము, తెల్లనిపువ్వులు, పాలు, పెరుగు, నెయ్యి, అన్నము, శంఖము, గోరోచనము, ముత్యములు, ఆరోహాసాయము, శుభవాక్యములు, బ్రహ్మచారి, గురువు, దైవజ్ఞుడు, పద్మములు, లాజలు, తెల్లధాన్యము, గేదె, కోడి, కాకి, భరద్వాజము, నెమలి, ముంగిస, మేకపోతు ఇవి మార్గయాయికి దక్షిణముగ వెళ్లిన సర్వార్థసిద్ధియగును తుమ్మెద, ఒంటె, ఆడకుక్క, చిలుక, పిచ్చిక యెడమభాగమున వెళ్లిన శుభము.

అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవివంటిది.
వెల బుడ్డి 1-కి రు. 0-10-0 మాత్రమే
అమృతాంజనము డిపో, 6, 7 తంబుశెట్టివీథి, మద్రాసు.
అమృతాంజన మను స్ధామృతము ప్రతి[illegible] నుండదగినది

దుశ్శకునములు

తాను ప్రయాణమునకు పట్టుకొని పోయెడి వస్త్రాదికము భూమియందు పడుట, కఠినవార్తలను, భయవార్తలను వినుట, గుమ్మము చూరు తగులుట, నీరసముగనుండుట, భోజనము జేసి వెళ్ళుమని నిర్బంధించుట, ప్రయాణము వెళ్లునప్పుడు వెనుకకు పిల్చుట, పిచ్చివాడు, శత్రువు, ఘాతుకుడు, దుష్టుడు, బోడివాడు, దిగంబరి, సన్యాసి, దొంగ, తైలాభ్యంగుడు, మలినుడు, జాతిభ్రష్టుడు, త్రాడు చేతిలో కలవాడు, గర్భిణీస్త్రీ, వంధ్య, నల్లయెద్దు, పాము, కప్ప, చెవులపిల్లి, పంది, తొండ, తోలు, మలిన వస్త్రములు, ఎముకలు, ఊక, అమేధ్యము, రాళ్లు, ఉప్పు, నూనె, తెలకపిండి, నువ్వులు, మినుములు, రోదనము, మజ్జిగ, ధూమాగ్ని, ప్రత్తి, యెఱ్ఱని పువ్వులు, బెల్లము, గోక్షుతము, నపుంసకుడు, ఈ శకునములు కార్యప్రతిబంధకములు.

సుస్వప్న ఫలములు.

మేడయును, పర్వతమును, రథమును, గజమును ఎక్కినట్లు, గుఱ్ఱమును, ఆందోళికమును చూచినట్లు, ప్రభువులతో మాట్లాడినట్లు, చంద్రసూర్యులను చూచినట్లు, అమేధ్యములో పడినట్లు, తెల్లని వస్తువుల చూచినట్లు, తనకు వివాహమైనట్లు, శరీరమంతయు పసుపు అయినట్లు, అలంకారములు ధరించినట్లు, తాను మృతిపొందినట్లు, ఫలములు పుష్పములు ఒకరికిచ్చినట్లు, విద్యాధ్యయనము చేసినట్లు, తాను గంగాస్నానము చేసినట్లు, దేవతలను గోవులను ఎడ్లను రక్తమును చూచినట్లు, పరులగృహము కాలినట్లు ఇత్యాది స్వప్నములు గలిగిన శుభము ద్రవ్యలాభము గలుగును.

దుస్స్వప్న ఫలములు

సర్పము మొదలయిన క్రూరజంతువులు, నువ్వులు, నూనె, ఆముదము, ఎముక, ప్రత్తి, నిప్పు, ఇనుము, మురికినీళ్లు, పడినగృహములు చూచినట్లు, సముద్రమందున్నట్లు, జలమధ్యమందున్నట్లు, బురదయందు మునిగినట్లు, ఖైదైనట్లు, అవయవములు ఖండించినట్లు, ప్రవాహమున కొట్టుకొని పోయినట్లు, మృతివార్త విన్నట్లు, తనకుటుంబములో చనిపోయినట్లు, గ్రహణస్పర్శ చూచినట్లు, విధవను చూచినట్లు, తనకు రోగమువచ్చినట్లు, వైద్యునిచూచినట్లు, ఔషధసేవచేసినట్లు, ఇత్యాది దుస్స్వప్నములయ్యేనేని దరిద్రము, ద్రవ్యహాని, ఆపదయును కలుగును. తెలివివచ్చినపిమ్మట నొక మహామంత్రము ౧౦౮ సార్లు ఉచ్చరించినయెడల ఆదోషము పోవును. "సహస్రపరమాదేవి" అను మహామంత్రమును ఉచ్చరించి పచ్చనిగరిక తీసికొనివచ్చి యీమంత్రోచ్చారణ చేసి తనశిరస్సునందు ధరించుకొని గజేంద్రమోక్షణమైనను, పంచాక్షరీమహామంత్రమైనను, నారాయణాష్టాక్షరీ మంత్రమైనను, జపము చేసినట్లయిన దుస్స్వప్నదోషము నివారణమై పోవును.

గండపురుషస్థితి

గండపురుషుడు కార్తిక-ఆషాఢ-ఫాల్గున-వైశాఖ మాసములయందు ఆకాశమునను, మాఘ-భాద్రపద-చైత్ర-ఆశ్వయుజమాసములలో పాతాళమునను, జ్యేష్ఠ-శ్రావణ-మార్గశీర్ష-పౌషమాసములలో భూమియందును ఉండును. రజస్వల-ప్రసూతి మొదలగునవి సంభవించినపుడు శాంతి కలిగినయెడల గండపురుషుడు భూమియందుండెనేని దోషప్రాబల్య మగుటచే విశేషశాంతిచేయవలెను. మిగతకాలములలో దోషముసామాన్యము.

వార దుర్ముహూర్తములు

ఆ సో మం బుధ గురు శుక్ర శని

ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ

౨౪ - ౨౮ - ౧౪ - ౧౮ - ౪ - ౮ - ౧౫ - ౧౬ - ౧౧ - ౧౨ - ౪ - ౮ - ౧ - ౨

౩ - ౨౪ - ౪౩ - ౪౪ ౨౩ - ౨౪ - ౧౪ - ౧౮ - ౩ - ౪

బల్లిపాటువలన సంభవించెడు శుభాశుభములు

శిరస్సున-కలహము, ముఖమునందు-బంధుదర్శనము, కనుబొమ్మల నడుమ-రాజానుగ్రహము, పైపెదవిని - ధనవ్యయము, క్రింది పెదవిని ధనలాభము, ముక్కు చివర-రోగము, కుడిచెవియందు-దీర్ఘాయువు, ఎడమచెవియందు-వర్తకలాభము, నేత్రములయందు-ఖైదు, గడ్డమున - రాజదండనము, నోటియందు-భయము, కంఠమున-శత్రుహాని, - కుడిభుజమున ఆరోగ్యము, ఎడమభుజమున-స్త్రీసంగమము, కుడిముంజేతియందు-కీర్తి, ఎడమ ముంజేతియందు-రోగము, స్తనయుగ్మమున-దోషము, ఉదరమున-ధాన్యలాభము, రొమ్మునను నాభియందును-ధనలాభము, ప్రక్కలందు-సుఖము, పాదములయందు-ప్రయాణము, వీపున-శుభము, గోళ్లయందు-ధనవ్యయము, లింగమున-దారిద్ర్యము, జుట్టుకొనను-మృత్యువు, ఈప్రదేశములయందు తొండ ప్రాకినను ఫల మిట్లె యని తెలియునది.

ప్రసూతివిషయమై తిథ్యాదిగండములు

అమావాస్యా ప్రతిపత్తులయొక్క సంధియందును, పంచమీ షష్ఠులయొక్క సంధియందును, దశమీ ఏకాదశులయొక్క సంధియందును, పూర్ణిమా ప్రతిపత్తులయొక్క సంధియందును, రెండుగడియల కాలము తిథిగండ మనబడును. కటకసింహములయొక్క సంధికాలమందును, వృశ్చికధనుస్సులయొక్క సంధికాలమందును, మీనమేషములయొక్క సంధికాలమందును, అరగడియకాలము లగ్నగండమనబడును. రేవతి అశ్వినులయొక్క సంధికాలమందును, ఆశ్లేషా మఖలయొక్క సంధికాలమందును, జ్యేష్ఠామూలలయొక్క సంధికాలమందును, ఎనిమిది గడియలు నక్షత్రగండ మనబడును. ఈ గండకాలములయందు జనించిన శిశువులకు శాస్త్రోక్తరీతిగా శాంతి జరుగవలెను. దుష్టనక్షత్రములయందు జనించినయెడలను శాంతి విధ్యుక్తముగా చేయవలెను. గండత్రయమందు జనించినశిశువు జీవించుట దుర్లభము.

తామర తైలము:—తామర, తీట, దురద మొదలగువాటికి మంచిమందు

డబ్బీ 1-కి వెల అణాలు 0-6-0 మాత్రమే. డజను 1-కి రూ 4-0-0 మాత్రమే

అమృతాంజనమునకు సాటి

ఆనందాదియోగములు

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని	ముహూర్తరాజః
అశ్వి	మృ	ఆశ్రే	హ	అనూ	ఉషా	శ	ఆనందః-ద్రవ్యలాభః
భర	ఆ	మ	చి	జ్యే	అభి	పూ	కాలదండః-విఘ్నః
కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	ధూమ్రాక్షః-హానిః
రో	పు	ఉఫ	వి	పూ	ధ	రే	ప్రజాపతిః-కార్యసిద్ధిః
మృ	ఆ	హ	అ	ఉషా	శ	అశ్వి	సౌమ్యః-ధనవ్యయః
ఆ	మ	చి	జ్యే	అభి	పూ	భ	ధ్వాంక్షః-విఘ్నః
పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	ధ్వజః-రాజ్యలాభః
పు	ఉఫ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సః-లక్ష్మీలాభః
ఆశ్రే	హ	అనూ	ఉషా	శ	అశ్వి	మృ	వజ్రః-కలహః
మ	చి	జ్యే	అభి	పూ	భ	ఆ	ముద్గరః-మరణం
పూ	స్వా	మూ	శ్ర	ఉభ'	కృ	పున	ఛత్రం-రాజ్యలాభః
ఉఫ	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రం-కార్యసిద్ధిః
హ	అనూ	ఉషా	శ	అశ్వి	మృ	ఆశ్రే	మానసః-శ్రీలాభః
చి	జ్యే	అభి	పూ	భ	ఆ	మ	పద్మం-కార్యహానిః
స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	లంబం-భోజనలాభః
వి	పూ	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతః ద్రవ్యనాశః
అనూ	ఉషా	శత	అశ్వి	మృ	ఆ	హ	మృత్యుః-హానిః
జ్యే	అభి	పూ	భ	ఆ	మ	చి	కారణం-కార్యహానిః
మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	సిద్ధిః-కార్యసిద్ధిః
పూ	ధ	రే	రో	పు	ఊఫ	వి	శుభం-శుభకార్యసిద్ధిః
ఉషా	శ	అశ్వి	మృ	ఆశ్రే	హ	అనూ	అమృతం-శ్రీసన్తోషం
అభి	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలం-భోజనహానిః
శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	గదా-అశుభం
ధ	రే	రో	పు	ఉ	విశా	పూ	మతంగః-స్వర్ణలాభః
శ	అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	రాక్షసః-క్లేశం
పూ	భ	ఆ	మ	చి	జ్యే	అభి	చరః-దుర్వార్తాశ్రవణం
ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	స్థిరః-కార్యసిద్ధిః
రే	రో	పు	ఉఫ	విశా	పూ	ధ	వర్ధమానః-అతిశయలాభః

భారతి

సచిత్ర మాసపత్రిక

ప్రతిచాంద్రమాసాదిని ప్రచురింపఁబడును

సంవత్సర చందా 6-0-0 అర్ధసంవత్సరము 3-0-0 విడిపత్రిక 0-10-0

సచిత్రమాసపత్రిక - ప్రతిసంచికయందును 3, 4 రంగులపటములు కలిగి ఇతరచిత్రపటములతో ప్రచురింపబడును. వాఙ్మయము, చిత్రకళలు, గానము, కథలు, నాటకములు మున్నగు అనేక విషయములతో ప్రతిమాసమునను 200 పుటలు కలిగియుండును.

మేనేజరు, భారతి.

తపాలపెట్టె నెంబరు 212 మద్రాసు.

అమృతాంజనము

డిపోవారి

దివ్యౌషధములు

	రు.	అ.
దంతచూర్ణము, పండ్లుతోముటకు	0	2
జీర్ణరసాయనము మాత్రలు, అజీర్ణమునకు	1	4
దంతశూలహరి, పండ్లపోటుకు	0	8
వజ్రగుళికలు, ధాతుపుష్టికి	1	0
జ్వరహరి, జ్వరములకు సీసా 1-కి	0	12
మూలశంకకు తైలము, డబ్బి 1-కి	0	12
తేలుమందు, తేలు కాటుకు సీసా 1-కి	0	8
నేత్రాంజనము, కంటివ్యాధులకు	0	6
కలరామాత్రలు, వాంతిభేదులకు	0	4
గజ్జికి తైలము, గజ్జి చుండులకు డబ్బి 1-కి	0	3
వాముకర్పూరము సీసా 1-కి	0	6
పేలకు మందు సీసా 1-కి	0	4
తామరతైలము, తామర, తీటకు	0	6
కుష్ఠుకు తైలము డబ్బి 1-కి	0	4
సురతిద్రావకము సీసా 1-కి	1	0
కఫహరి శీతగట్టు దగ్గులకు	1	4
కఫహరిచూర్ణము, దగ్గు ఉబ్బసములకు డబ్బి	0	8
వాయుపోట్లకు మందు	1	0
సుందరితైలము, ముఖకాంతికి	0	8
పగుళ్ళకు తైలము, శీతపగుళ్లకు	0	6
కర్ణశూలహరి, చెవిపోటుకు	0	6
జులాబిమాత్రలు, మలబద్ధమునకు	0	8
జంతువాతహరి, ఎమిడికలకు	0	8
కుసుమారిమాత్రలు, కుసుమవ్యాధులకు	1	0
మోహినీతైలము, వెంట్రుకలు పెరుగుటకు	0	12
రోమహరి, వెంట్రుకలు ఊడుటకు	0	8
ఉబ్బసమునకు మందు సీసా 1-కి	1	0
కస్తూరిమాత్రలు, పెద్దవి, మంచివి 59-కి	0	10
సుఖభోగి మాత్రలు	1	0
సుఖభోగి తైలము, పుండ్లకు	1	0
విరేచనములకు మాత్రలు డబ్బి 1-కి	0	8
గ్రహణిమాత్రలు డబ్బి 1-కి	0	8
శిరోవేదన మాత్రలు, తలనొప్పులకు	0	12
సెగకు ద్రావకము సీసా 1-కి	1	0
ఆదిపచ్చి కాన లేక జున్ను తులము 1-కి	8	8
గోరోచనము మొదటిరకము ,, ,,	10	0
కుంకుమపువ్వు ,, ,, ,,	4	0
పచ్చకర్పూరము ,, ,, ,,	3	0
,, రెండవరకము ,, ,,	1	0
రసకర్పూరము ,, ,,	0	10

అమృతాంజనము వాతనొప్పులకు వజ్రాయుధము

గౌరీపంచాంగః కాలము ౧-కి ౩¾ ఘడియలు ఘంట ౧ నిమిషం ౩౦.

వారము పగటి ముహూర్తములు

లు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	ఆదా	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

వారము రాత్రి ముహూర్తములు

లు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
౪	రోగం	ఉద్యో	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

నవగ్రహములు ద్వాదశస్థానములయం దుండునపు డిచ్చుచుండెడి గోచారఫలములను తెలియజేయుచక్రము

గ్రహములు	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨
రవిః	స్థానచలనం	భయః	సంపత్	మానభంగం	భయః	శత్రుక్షయం	దేహపీడ	రోగః	భయః	లాభః	ఆరోగ్యం	వ్యయం
చంద్రః	సౌజన్యం	వ్యయః	లాభం	రోగం	కార్యనాశః	ధనం	లాభః	వ్యయః	వ్యాకులః	లాభః	సుఖం	దుఃఖం
కుజః	భేదః	వ్యయః	లాభం	శత్రుపీడ	రిపుభయం	ధనలాభః	కలహః	భయః	వ్యయః	చలనం	లాభం	రోగం
బుధః	బంధః	లాభః	వ్యయం	శత్రుభయం	దరిద్రం	భూషణం	వ్యసనం	సంతోషః	దుఃఖం	శుభం	సుఖం	వ్యయః
గురుః	గమనః	ధనలాభః	ఆపత్	నాశనం	సంపత్	క్లేశః	ఆరోగ్యం	హానిః	ధనాగమనం	హానిః	సంతోషం	పీడా.
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభః	మానహానిః	క్లేశః	భయః	ధనలాభః	హానిః	సౌఖ్యం	లాభః
శనిః	అఫలః	హానిః	సంపత్	కుక్షిరోగం	బుభుక్ష	లక్ష్మీః	రాజదండం	దుఃఖ	రోగః	జాడ్యం	లాభః	క్లేశః
రాహుః	భయః	కలహః	సౌఖ్యః	మానహానిః	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యుః	సంతాపం	కలహం	లాభః	హానిః
కేతుః	భయః	విరోధః	సుఖం	మానహానిః	ధనక్షయం	సుఖం	భీతిః	హానిః	కలహం	విరోధం	ధనాగమః	హానిః

జీర్ణరసాయనము

26 మాత్రల డబ్బీ వెల రూ 1 4 0.

అజీర్ణమువలన భుజించిన వస్తువులు రక్తమునకు సరిగా మారవు· అజీర్ణము మిగిలిన రోగములకు కారణము. దీనివలన జీర్ణకోశములందు రసస్రావము క్రమముగ గలిగిదుర్బల మేర్పడి ఆయువు క్షీణించను.

1. ఆకలి లేకపోవుట, 2. అగ్నిమాంద్యము, 3. మలబద్ధము, 4. కడుపులో శూల, 5. అరుచి, పులిత్రేపులు, 6. వికారము, గుండెలలోను రొమ్ములోను మంటబరువు, 7. తలనొప్పి, తలదిమ్ము, 8. చిక్కిపోవుట. 9. జ్వరము, 10. వెన్నుపూసమీదను ప్రక్కలను గూళ్ళలోను పోటు, ఆయాసము మొదలగునవి: ఈ గుణము లన్నియు నొకసారియే కనబడకున్నను-అజీర్ణము వీటికి ప్రధానకారణము. అజీర్ణలక్షణములు కనిపించిన వెంటనే జీర్ణరసాయనము మాత్రలను సేవించిన జీర్ణశక్తి హెచ్చును; మలబద్ధము మానును. రక్తము పుష్టిజెందును. ఆకలి హెచ్చును.

అమృతాంజనము డిపో, 6 తంబుశెట్టివీథి, మద్రాసు.

జ్వరహారి

సీసా 1-కి వెల రూ 0-12-0 వి. పి. సహా రూ. 1-0-0



జ్వరము శరీరమునందు రక్తభేదము రక్తగతి భేదము వలన గలుగును. సాధారణముగా నీరు, గాలి, స్థలము మార్పువలనను దేహమునకు గాశివలనను జ్వరము వచ్చును. జ్వరహారిని అయిదు పూటలు సేవించిన పట్టు విడుపుజ్వరములు, చలి, పురాణజ్వరములు మొదలగు సమస్తజ్వరములు మానును; ఆకలి హెచ్చును; మలబద్ధము మానును; రక్తశుద్ధియగును; కొద్దిదినములు సేవించిన శరీరము యథాస్థితి జెంది ఆరోగ్యము గలిగియుండును.

వలయువారు:—అమృతాంజనం డిపో,
6 తంబుశెట్టివీథి, మద్రాసు.
లేక 109 ఫ్రేరోడ్డు, ఫోర్టు బొంబాయి.

అమృతాంజనము దురదను తొలగించుచును

చంద్రగ్రహణము



ఏతత్సంవత్సర శ్రావణ శు ౧౫ భౌమవాసరే శ్రవణ నక్షత్రే దివాభాగే చతుర్థయామే కేతుగ్రస్తముచ్యమానోదయ సోమోపరాగః; కేతుగ్రస్తః ఉత్తరగోళే ఈశాన్యస్పర్శః వాయవ్యమోక్షః ధూమ్రవర్ణః త్రిపాదాధిక గ్రాసః సూర్యోదయాది స్పర్శకాలః ౨౫-30 గ్రహణ మధ్యకాలః ఘటికాది సూర్యోదయాది ౨౮-0 సూర్యాస్తమయాది శుద్ధ మోక్షకాలః 0-3౫ ఆద్యంత పుణ్యకాలః ౭-౬

గ్రహణమాసఫలమ్: కాశ్మీరాన్ సపులింద చీన యవనాన్ హన్యాన్కురుక్షేత్రజాన్, గాంధారానపి మధ్యదేశసహితాన్ దృష్ట్వా గ్రహశ్శ్రావణే, కాంభోజైకశఫాశ్చ శారదమపి త్యక్త్వా యథోక్తానిమానన్యత్ర ప్రచుర న్నిహృష్ట మనుజై ర్ధాత్రీకరోత్యావృతా.

అయనఫలమ్: వైశ్యశూద్రాణా మరిష్టమ్; మాహేంద్రమండల ఫలమ్: మాహేంద్రమండలే గ్రస్తే గ్రహణే చంద్ర సూర్యయోః, రాష్ట్రం సుభిక్ష మత్యర్థం ప్రజానాంచ శుభంభవేత్.

పర్వఫలమ్: వారుణే సర్వజంతూనాం క్షేమం సస్య సమృద్ధి కృత్.

ధూమ్రవర్ణ ఫలమ్: దుర్భిక్షం భవతి; త్రిపాదగ్రాసఫలమ్: అనావృష్టిః; ముచ్యమానోదయఫలమ్: నృపధాన్య వినాశనమ్.

అస్మిన్ గ్రహణే భోజనప్రత్యాబ్దికాది నిర్ణయః—గ్రస్తే చంద్రేతూదితే తస్య ముక్తిం, దృష్ట్వా తత్రశ్రాద్ధ మన్నేన కుర్యాత్. ఇత్యాదివచన పర్యాలోచనయా రాత్రౌ ముక్త్యనంతరం శ్రాద్ధం కార్యమ్. నిత్యభోజనమపి శుద్ధ మోక్షానంతరం రాత్రౌ కార్యమ్—

కరణములు—ఇవి ౧౧

బవ, బాలవ, కౌలవ, తైతుల, గరజి, వణిక్కు, భద్ర, శకుని, చతుష్పాత్తు, నాగవము, కింస్తుఘ్నము.

యోగములు—ఇవి ౨౭

విష్కంభము, ప్రీతి, ఆయుష్మత్తు, సౌభాగ్యము, శోభనము, అతిగండము, సుకర్మము, ధృతి, శూలము, గండము, వృద్ధి, ధ్రువము, వ్యాఘాతము, హర్షణము, వజ్రము, సిద్ధి, వ్యతీపాతము, వరీయస్సు, పరిఘ, శివము, సిద్ధము, సాధ్యము, శుభము, శుభ్రము, బ్రహ్మము, ఐంద్రము, వైధృతి.

ఆంధ్రపత్రిక
దినపత్రిక
చందా సంవత్సరమునకు రు. 24-0-0
,, 6 నెలలకు ,, 12-0-0
,, 3 నెలలకు ,, 6-4-0
,, 1 నెలకు ,, 2-2-0
వారపత్రిక
చందా సంవత్సరమునకు రు. 4-0-0
వారపత్రిక సంవత్సరపు తక్కువచందాకు పంపబడదు.
నూతన సంవత్సరాదిసంచిక
దినపత్రిక సంవత్సర చందాదారులకు 1-0-0
దినపత్రిక సంవత్సరపుతక్కువచందాదారులకు 1-4-0
వారపత్రిక చందాదారులకు 1-0-0
ఇతరులకు 2-0-0
ఆంధ్రపత్రికా కార్యాలయము,
నెం. 7 తంబుశెట్టివీధి, మద్రాసు.

భారతి
సచిత్ర మాసపత్రిక
ప్రతి చాంద్రమాసాదిని ప్రచురింపబడును
ప్రతిసంచికయందును మూడునాలుగురంగుల చిత్రములు
ఇతర చిత్రములు ప్రచురింపబడును
చందా సంవత్సరము 1-కి రు. 6-0-0
,, అర్ధసంవత్సరము 3-0-0
విడిపత్రిక రు. 0-10-0
మాదిరిపత్రిక గోరువారు 10 అణాలు స్టాంపులు పంపిన పంపబడును. ఉచితముగ పంపజాలము. మాదిరి పత్రిక తెప్పించుకొన్నతర్వాత చందాదార్లుగ చేరినయెడల ఆసొమ్ము మినహాయించుకొని తక్కినసొమ్ముమాత్రము పంపవచ్చును.
మేనేజరు,
భారతి,
తపాలపెట్టె 212, మద్రాసు.

అమృతాంజనము బాములన్నిటికి రామబాణమువంటిది

క్రోధననామ సం. చైత్రమాస తిథివారాదయః, శాలివాహనశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬, హూణ 1925.

25 ౧౩ ౨౧బు॥ శుక్లప్ర౨౯-౪౬రేవ౫౮-౪౧బ్ర౨౧-౩౬కిం౦-౦-౩౧దివి౨౮-౧౯. యాగకాలః చాంద్రసంవత్సరాదిః తైలాభ్యంగ
స్నానం నింబకుసుమభక్షణం. నూతనవస్త్రధారణం వసంతనవరాత్రారంభః ప్రపాదానం భు౧-౩౮చ౨౯

26 ౧౪ ౨౨గు॥ద్వి౨౯-౩౨అశ్వి౬౦-౮ఐం౧౮-౧౮కౌ౨౯-౩౨రా౨౦-౨౩దక్షిణశృంగోన్నత చంద్రోదయః భు౧-౩౮చ౩౦

27 ౧౫ ౨౩శు॥తృ౩౦-౩౧అశ్వి౦-౫౭వైధృ౧౬-౧౦తైం౦-౨దివి౨౬-౩ఉభా౪రవిః౨౯-౨౯అహః౩౦-౧౮ ఉత్తమమన్వాదిః ఆం
దోళన తృతీయా సౌభాగ్యగౌరీవ్రతం శివడోలోత్సవః భు౧-౪౬చ౧రంజాన్

28 ౧౬ ౨౪శ॥చ౩౨-౩౭భర౪౪-౫విష్క౧౪-౫వణ౧-౨౯రా౧౯-౫౦అమృతయోగః భు౧-౫౪చ౨

29 ౧౭ ౨౫ఆ॥పం౩౫-౪౨కృ౮-౧౨ప్రీతి౧౪-౨౨బవ౪-౫రా౨౧-౧౩ మత్స్యజయంతిః లక్ష్మీపంచమి భు౨-౩చ౩ [చ౪

30 ౧౮ ౨౬సో॥ష౩౯-౩౪రోహి౧౩-౧౦ఆయు౧౪-౩౫కౌ౭-౩౬ది౨౭-౨౫రేవ౧౪రవిః౩౨-౮అహః౩౦-౨౨కుక్రాంభు౨-౧౧

31 ౧౯ ౨౭మం॥స౪౩-౫౪మృ౧౯-౪౪సౌ౧౫-౧౫గర౧౧-౪౫రా౧౧-౨౭అమృతయోగః భు౨-౧౮చ౫ [భు౨-౨౬చ౬

1 ౨౦ ౨౮బు॥అ౪౮-౪౦ఆర్ద్రా౨౪-౪౧శో౧౬-౧౩భ౧౬-౧౯రా౨౭-౧౩ శ్యాప్ర ౪-౨౩ అశోకాష్టమి భవాన్యుత్పత్తిః

2 ౨౧ ౨౯గు॥న౫౩-౨౧పున౩౦-౪౨అతి౧౭-౧౭బా౨౧-౦శేష౧-౫౮రా౨౨-౧౨రేవ౨రవిః౫౭-౧౬అహః౩౮-౩౦ శ్రీరా
మజయంతిః స్మార్తానాం భు౨-౩౪చ౭

3 ౨౨ ౩౦శు॥ద౫౭-౪౬పుష్య౩౬-౩౪సు౧౮-౧౫తై౨౫-౯ శ్యాజ్యాభావః ధర్మరాజదశమి భు౨-౪౨చ౮ [భు౨-౫౮చ౯

4 ౨౩ ౩౧శ॥ ఏ౬౦-౧౦ ఆశ్లే౪౨-౮ధృతి౧౮-౫౬వ౩౧-౧౪ది౧౧-౨౮ రాక్రాంవదశోతి మఖోరవిః౫౭-౨౩ త్రిదృస్పృక్

5 ౨౪ ౧ఆ॥ఏ౧-౨౬మఖ౪౬-౪౧శూ౯-౬భద్ర౧-౨౬ది౧౪-౨౦శేషే సర్వేషాం ఏకాదశీ విష్ణుడోలోత్సవః భు౨-౫౭చ౧౦

6 ౨౫ ౨సో॥ద్వా౪-౨౩పూఫ౫౦-౩౨గం౧౮-౩౭బా౪-౨౩ది౭-౫౮రేవ౩రవిః౧౮-౫౦అహః౩౦-౩౬విష్ణు దవనోత్సవః ఆనం [చ౧౨
గత్రయోదశీ ప్రదోషః భు౩-౫చ౧౧

7 ౨౬ ౩మం॥త్ర౬-౨౧ఉఫ౫౩-౧౪వృద్ధి౧౭-౨౦తై౬-౨౧ది౯-౨౦౪వే అనధ్యయనచతుష్టయం శివస్య దవనోత్సవః భు౩-౧౩

8 ౨౭ ౪బు॥చతు౭-౯హ౫౪-౯ధృవ౧౯-౧౦వణ౭-౯ది౧౪-౪౭స్త్రీణాం చంద్రదర్శనం అన్వాధానం దమనపూజా భు౩-౨౧
చ౧౩ [మన్వాదిః ఛత్రవస్త్రదానం స్నానేన అశ్వమేధపుణ్యం భు౩-౨౯చ౧౪

9 ౨౮ ౫గు॥ ○ పూ౬-౪౭చి౫౫-౫వ్యా౧౨-౩బ౬-౪౭ది౧౪-౫౪రేవ౪౪రవి౪౨-౪౮ అహః ౩౦-౪౨ యాగకాలః రాచ్యక

10 ౨౯ ౬శు॥కృప్ర౫౫-౫స్వా౫౪-౭హర్ష౭-౫౪కౌ౫-౫ది౯-౫౧శక్రాంభు౩-౩౭చ౧౫

11 ౩౦ ౭శ॥ద్వి౨-౧౧ఏవ్య౫౬-౫విశా౫౨-౨వజ్ర౨-౩౯సిద్ధి౫౪-౨౨గర౨-౧౧ది౭-౪౯ చ౧౭
అవమా భు౩-౪౫చ౧౬

12 ౩౧ ౮ఆ॥చ౫౩-౨౨అనూ౪౮-౫౭వ్యతి౫౦-౧౦బ౨౫-౪౬ది౧-౧౩రావే భు౩-౫౪

18 ౧ ౯సో॥పం౪౭-౩౫జ్యే౪౫-౭ వర౨-౪౪ కౌ౯-౨౫ ది౨-౧ అశ్వి ప్రథమచరణే
పుంస్త్రీనక్షత్రే అర్ధజలరాశౌ రవిః౭-౨౦అహః౩౦-౫౦ పూర్వే చపరేచ
దశఘటికాః విషువత్పుణ్యకాలః శ్వేతవరాహకల్పాదిః సౌరసంవత్సరాదిః
భు౪-౧చ౧౮

బు-వ శు		కు	
	శుర మేషేబు శు౯ మీనేసు బు౫ మేషేగవిః		రా
క			
గు		శ	

14 ౨ ౧౦మం॥ష౪౧-౧౬మూ౪౦-౪౬పరి౩౪-౫౪గర౧౪-౨౪రా౬-౧౧ భుం-౭చ౧౯

15 ౩ ౧౧బు॥స౩౪-౪౭పూషా౩౬-౧౩శివ౨౬-౪౮భద్ర౮-౫ది౨-౫౭రా౨౩-౪౪ సిద్ధయోగః భుం-౧౫చ౨౦ [చ౨౧

16 ౪ ౧౨గు॥అ౨౮-౯ఉషా౩౧-౪౦సిద్ధం౧౮-౨౪బా౧-౩౫రా౯-౫౯అశ్వి౨రవిః౩౨-౫౯అహః౩౨-౦అష్టమితిథిః భుం-౨౩

17 ౫ ౧౩శు॥న౨౨-౯శ్ర౨౨-౨౬సా౧౦-౫౩గర౨౨-౯రా౫-౪౯ తిథిద్వయం కేక్రాం భుం-౩౦చ౨౨

18 ౬ ౧౪శ॥ద౧౬-౪౧ధని౨౩-౪౭శు౩-౨౩శు౫౩-౪భ౧౬-౩౧రా౯-౪౧రాశే భుం-౩౮చ౨౩ [భుం-౪౬చ౨౪

19 ౭ ౧౫ఆ॥ఏ౧౧-౩౯శత౨౮-౫౪బ్రం౫౦-౧౦బా౧౧-౩౯రా౫-౨౮అశ్వి౩రవిః౫౭-౩౨అహః౩౧-౫౭శేషే సర్వేషామేకాదశీ

20 ౮ ౧౬సో॥ ద్వా౭-౪౪పూభా౯-౧౯ఐం౪౪-౫౭తై౭-౪౪రా౧౧-౩౨ వృషభాయనగతో రవిః ౨౨-౫౬ అహః ౩౧-౬
భుం-౫౪చ౨౫ ప్రదోషః [భు౧-౧౪చ౨౬

21 ౯ ౧౭మం॥త్ర౪-౫౩ఉభా౧౯-౧౨వై౪౦-౩౫వణ౪-౫౩రా౧౭-౨౧ మాసశివరాత్రిః అనధ్యయనచతుష్టయం సిద్ధయోగః

22 ౧౦ ౧౮బు॥చతు౩-౧౧రేవ౧౮-౪౨విష్క౩౭-౨౩శకు౩-౧౮ శ్యాజ్యాభావః అన్వాధానం అమాతిథిః శివసన్నిధౌ స్నానం
భు౧-౯చ౨౭ (కూర్మకల్పః యాగకాలః పిండపితృయజ్ఞః భు౧-౧౭చ౨౮

23 ౧౧ ౧౯శ॥ ● అ౩-౨అశ్వి౨౦-౨౭ప్రీతి౩౫-౧౧నాగ౩-౨ది౧౦-౬రా౧౪-౨౫అశ్వి౪రవిః౨౩-౧౩అహః ౩౧-౧౦ రక్రాం

కుజచారః
శు౪శు రోహి౧కుజః౨౬-౪
శు౯గు రోహి౨కు౪౩-౨
శు౧౩మం రోహి౩కు౫౩-౪
బ౫సో రోహి౪కు౫-౧౨
బ౧౦శు మృగ౧కు౧౬-౪
బ౩౦గు మృగ౨కు౩౩-౪

బుధచారః
శు౧బు రేవ౪బు౨౧-౨
శు౪శు అశ్వి౧బు౧౨-౩
శు౭మం అశ్వి౨బు౧౪-౧
శు౧౦శు అశ్వి౩బు౫౬-౪
శు౧౪బుఅశ్వి౪బు౧౧-౫
బ౪ఆబుధవక్రారంభః౧౪-౩

బ౭బుపశ్చాదస్తంబు ౩౪-౨
బ౯గుఅశ్వి౩ వక్రీ బు౧౨-౩
బ౧౩మంఅశ్వి౨బు౧౪-౪
గురుచారః నాస్తి
శుక్రచారః
శు౧బుఉభా౧శు౨-౪
శు౩శుఉభా౨శు౪౩-౪

శు౬సోఉభా౩శు౨౪-౫
శు౯గు ఉభా౪శు౩-౫
శు౧౪రేవ౧శు౪౪-౧
శు౧౩మంరేవ౨శు౨౫-౬
బ౧శు రేవ౩శు ౫-౧౨
బ౪శ రేవ౪శు౪౬-౨
బ౭బు అశ్వి౧శు౨౬-౨

బ౧౦శఅశ్వి౨శు౬-౧౫
బ౧౨సోఅశ్వి౩ శు౪-౧౨
బ౩౦గు అశ్వి౪శు౩౧-౫
శనిచారః
బ౧౦శస్వా౪వక్రి శనిః౪-౬
రాహు కేతుచారౌ
బ౩౦గుపూర రాక్రాం౨కేర౨-౩

క్రోధననామ సం॥ వైశాఖమాసతిథివారాదయః, శాలివాహశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬ హాయణ, 1925.

24	౧౨	౨౦	శు॥ ప్ర ౩-౫౩ భర ౨౩-౧౩ ఆయు ౩౩-౩౯ బవ ౩-౫౩ రా ౨౩-౫౯ ద్వితీయాతిథిః దక్షిణశృంగోన్నత చంద్రోదయః సిద్ధయోగః భు౧-౨౫చ౨౯
25	౧౩	౨౧	శ॥ ద్వి ౫-౫౪ కృ ౨౭-౫ సౌ ౩౩-౧౫ కౌ ౫-౫౪ త్యాజ్యాభావః కేవే పరశురామజయంతిః భు౧-౩౨చ౧ షవ్వాల్
26	౧౪	౨౨	ఆ॥ తృ ౮-౫౩ రో ౩౧-౫౪ శో ౩౩-౧౧ గర ౮-౫౩ ది ౧౦-౧౮ రా ౧౫-౫౫ భర ౧ చరణే స్త్రీనపుంసక నక్షత్రే పూర్ణజలరాశౌ రవిః ౪౯-౧౫ అహః ౩౧-౧౫ త్రేతాయుగాదిః అక్షతృతీయా కరకప్రదానం సౌభాగ్యగౌరీవ్రతం ఉదకుంభదానం భు౧-౪౦చ౨
27	౧౫	౨౩	సో॥ చ ౧౨-౩౮ మృ ౩౭-౯ అతి ౩౭-౪౯ భ ౧౨-౩౮ త్యాజ్యాభావః శుక్రాం భు౧-౪౮చ౩ [నక్షత్రం భు౧-౫౬చర
28	౧౬	౨౪	మం॥ పం ౧౬-౫౫ ఆర్ద్రా ౪౩-౧౪ సు ౩౪-౪౯ బా ౧౬-౫౫ ది ౦-౨౩ షష్ఠితిథిః శంకరజయంతిః యెంబెరుమానార్ తిరు
29	౧౭	౨౫	బు॥ ష ౨౧-౨౯ పునర్వ ౧౭ ధృతి ౩౯-౫౯ తై ౨౧-౨౯ ది ౧౬-౧౫ శూన్యతిథిః భు౨-౩చ౫
30	౧౮	౨౬	గు॥ స ౨౬-౩ పుష్య ౫౫-౧౫ శూ ౩౭-౫౬ వ ౨౬-౩ ది ౧౧-౧౬ భర ౨ రవిః ౧౫-౫౮ అహః ౩౧-౨౩ సప్తమితిథిః శుక్రాం అమృతసిద్ధయోగః గంగోత్పత్తిః భు౨-౧౧చ౬
1	౧౯	౨౭	శు॥ అ ౩౦-౧౮ ఆశ్లే ౬౦-౧౦ గం ౩౭-౫౬ బవ ౩౦-౧౮ ది ౩౦-౧౪ దగ్ధయోగః భు౨-౧౯చ౭
2	౨౦	౨౮	శ॥ న ౩౪-౧౪ ఆశ్లే ౦-౪ వృ ౩౮-౨౦ బా ౨-౧౪ రా ౧-౪౪ సిద్ధయోగః వైష్ణవానాం శ్రీరామజయంతిః భు౨-౨౬చ౮
3	౨౧	౨౯	ఆ॥ ద ౩౭-౦ మఖ ౫-౩ ధ్రువ ౩౮-౪ తై ౫-౩౬ ది ౨౬-౫ భర ౩ రవిః ౪౨-౫౩ అహః ౩౧-౨౭ రవే కేవే కర్తరిప్రవేశః భు౨-౩౪చ౯
4	౨౨	౩౦	సో॥ ఏ ౩౮-౫౦ పూర్వ ౯-౩ వ్యా ౩౭-౫౬ వ ౭-౫౮ ది ౨౮-౨౫ దగ్ధయోగః సర్వేషామేకాదశీ భు౨-౪౨చ౧౦ [భు౨-౫౦చ౧౧
5	౨౩	౩౧	మం॥ ద్వా ౩౯-౩౬ ఉఫ ౧౨-౨౯ హ ౩౫-౧౧ బవ ౯-౧౯ రా ౨-౩౯ పరశురామద్వాదశీ
6	౨౪	౧	బు॥ త్ర ౩౯-౭ హ ౧౪-౧౪ వజ్ర ౩౨-౧౮ కౌ ౯-౩ రా ౨-౫౮ ప్రదోష భు౨-౫౭చ౧౨
7	౨౫	౨	గు॥ చతు ౩౭-౨౩ చి ౧౪-౪౮ సి ౨౮-౨౭ గర ౨-౧ ది ౨౮-౩౮ భర ౪ రవిః ౧౦-౪ అహః ౩౧-౩౨ నృసింహజయంతిః అనధ్యయనత్రయం భు౩-౫చ౧౩
8	౨౬	౩	శు○॥ పూ ౩౪-౨౬ స్వా ౧౪-౧౧ వ్య ౨౩-౩౭ భ ౬-౧ ది ౨౭-౪౨ శుక్రాం అన్వాధానం వ్యాసపూర్ణిమ దధ్యన్న వ్యంజనదానాని స్త్రీణాం చంద్రదర్శనం భు౩-౧౩చ౧౪
9	౨౭	౪	శ॥ కృ ప్ర ౩౦-౨౧ విశా ౧౨-౧౭ వరీ ౧౭-౫౪ బా ౨-౪ ది ౨౧-౫౩ యోగకాలః భు౩-౨౪చ౧౫
10	౨౮	౫	ఆ॥ ద్వి ౨౫-౨౧ అనూ ౩౪ పరి ౧౧-౨౩ గర ౨౫-౨౧ ది ౨-౪౪ కృత్తికా ప్రథమచరణే పుంస్త్రీనక్షత్రే నిర్జలరాశౌ రవిః ౩౮-౨ అహః ౩౧-౩౮ మృద్దారుశిలా కర్మాణి వర్జనీయాని భు౩-౩౨చ౧౬
11	౨౯	౬	సో॥ తృ ౧౯-౩౫ జ్యే ౫౯ శివ ౪౧ సిద్ధ ౫-౩౩ భ ౧౯-౩౫ రా ౨౬-౨౫ త్యాప్ర ౩-౪౩ తిథిద్వయం పార్థివకల్పాదిః శ్రీముదిగొండ శంకరారాధ్యులవారి ఆరాధన భు౩-౩౯చ౧౭
12	౩౦	౭	మం॥ చ ౧౩-౨౧ మూ ౧-౪౬ పూష ౫౫-౩౮ సా ౪౮-౩౧ బా ౧౩-౨౧ శేషః ౧-౪౬ ది ౨౪-౧ పంచమీతిథిః భు౩-౪౭చ౧౮
13	౩౧	౮	బు॥ పం ౬-౫౦ ఉషా ౫౨-౩ శుభ ౪౦-౨౭ తై ౬-౫౦ ది ౧౫-౫౧ భు౩-౫౫చ౧౯
14	౧	౯	గు॥ ష ౦-౧౮ ఏష్యం ౫౩-౨౫ శ్రవ ౪౧ శుక్ల ౩౨-౩౪ వ ౦-౧౮ ది ౧-౫౧ శా ౨౫-౫౦ త్యాప్ర ౩-౪౧ కృత్తి ౨ వృషభే రవిః ౫-౫౭ అహః ౩౧-౪౫ వసేక్రాం హరిపదపుణ్యకాలః ఉదయప్రభృతి సంక్రమణపర్యంతం ద్వాపరయుగాంతః అవమభు౪-౨చ౨౦
15	౨	౧౦	శు॥ అష్ట ౫౯ ధని ౪౪-౨౪ బ్ర ౨౫-౩ బా ౨౧-౪ శేషః ౧-౧౬ సిద్ధయోగః భు౪-౮చ౨౧
16	౩	౧౧	శ॥ నవ ౩-౧౧ శత ౪౧-౧౮ ఐం ౧౮-౪ తై ౫-౪౩ ది ౧-౩౦ రా ౨౫-౧ త్యాప్ర ౩-౫౬ భు౪-౧౭చ౨౨ [చ౨౩
17	౪	౧౨	ఆ॥ ద ౫౯-౧౨ పూభా ౩౯-౧౧ వై ౧౧-౪౮ వణి ౧౧-౧౧ శేషః ౦-౩౮ కృత్తిక ౩ రవిః ౩౪-౨౧ అహః ౩౧-౫౦ భు౪-౨౫
18	౫	౧౩	సో॥ ఏ ౩౬-౧౯ ఉభా ౩౮-౯ విష్క ౬-౨౨ బవ ౭-౪౩ ది ౨-౪౮ దగ్ధయోగః సర్వేషామేకాదశీ భు౪-౩౪చ౨౪
19	౬	౧౪	మం॥ ద్వా ౩౪-౪౧ రేవ ౩౮-౨౦ ప్రీ ౧-౫౨ ఆయు ౫౬-౨౪ కౌ ౫-౨౭ ది ౮-౧౪ ప్రదోషః భు౪-౪౨చ౨౫
20	౭	౧౫	బు॥ త్ర ౩౪-౧౨ అశ్వ ౩౯-౪౩ సౌ ౫౫-౩౯ గర ౨౦ ది ౨౯-౩౪ మాసశివరాత్రిః భు౪-౫౧చ౨౬
21	౮	౧౬	గు॥ చతు ౩౪-౫౮ భర ౨-౧౭ శో ౫౮-౭ భర ౩౪ ద ౪-౪౩ కృ ౪ రవిః ౨-౫౯ అహః ౩౧-౫౬ మిథునాయన గతో రవిః ౨౮-౪౨ అనధ్యయనత్రయం భు౪-౫౯చ౨౭ [చ౨౮
22	౯	౧౭	శు॥ ● అమా ౩౬-౫౨ కృత్తి ౫౫-౧౭ అతి ౫౩-౨౮ చతు ౫-౧౭ ది ౧౪-౭ శుక్రాం కేవే పిండపితృయజ్ఞః అన్వాధానంభు౫-౮

	బు-శు	కు	
	కు ౫ మిథునే కు బ ౧ వృష భే కు బ ౫ వృషే రవిః కు ౩ మకరే గురుః		రా
కే			
గు		శ	

కుజచారః
కు ౫ మం మృ ౩ కు ౪౪-౨
కు ౧౦ ఆ మృగ ౪ కు ౫-౧౫
బ ౧ కు ఆర్ద్రా ౧ కు ౧౩-౧౫
బ ౬ కు ఆర్ద్రా ౨ కు ౨౬-౧౫
బ ౧౨ మం ఆర్ద్రా ౩ కు ౪౫-౪

బుధచారః
కు ౨ కు అశ్వి ౧ వక్రి బు ౩౬-౪
కు ౭ కు ప్రాగుదయం బు ౪౧-౧౫
కు ౧౨ మం బుధవక్రత్యాగః ౧౬-౧౨
బ ౪ మం అశ్వి ౨ బు జీవ బు ౫-౪
బ ౭ కు అశ్వి ౩ బు ౪౭-౧౨
బ ౧౧ సో అశ్వి ౪ బు ౧౮-౩
బ ౧౩ బు భర ౧ బు ౩౫-౪
బ ౩౦ శు భర ౨ బు ౫౦-౧౨

గురుచారః
కు ౩ ఆ ఉషా ౨ కు ౧౫-౪
బ ౩ సో గురువక్రారంభః

శుక్రచారః
కు ౩ ఆ భర ౧ కు ౧౧-౧౪
కు ౫ మం భర ౨ కు ౫౩-౨
కు ౮ కు భర ౩ కు ౩౪-౨
కు ౧౧ సో భర ౪ కు ౧౬-౧౫
కు ౧౩ బు కృ ౧ కు ౫౯-౩
౧౪-౩౦ బ ౧ శ కృ ౨ కు ౪౧-౪
బ ౪ మం కృ ౩ కు ౨౪-౧౨
బ ౮ కు కృ ౪ కు ౬-౧౫
బ ౧౦ ఆ రోహి ౧ కు ౪౮-౧౫
బ ౧౩ బు రోహి ౨ కు ౩౦-౧౫

శనిచారో నాస్తి
రాహుకేతుచారావపి నాస్తి

అమృతాంజనము అన్ని నొప్పులకు సిద్ధౌషధము

క్రోధననామ సం॥ జ్యేష్ఠమాస తిథివారాదయః, శాలివాహనశకం, ౧౮౪౭, కల్యాది ౫౦౨౬, హూణ 1925.

23	౧౦	౧౮ శ॥ శుప్ర ౩౯-౪౪ రో ౫౦-౩౨ సుక ౩-౩౧ కిం-౧౯ దివి ౨౮-౫౭ యాగకాలః అమృతసిద్ధియోగః భు౧-౧౬చ౨౯
24	౧౧	౧౯ ఆ॥ ద్వి ౪౩-౨౩ మృ ౫౫-౪౯ ధృ ౫౪-౧౦ బా ౧౧-౩౨ ది ౫-౪౬ రోహిణీప్రథమచరణే పుంనపుంసక నక్షత్రే పాదజలరాశౌ రవి-౩౧-౫౦ అహః ౩౧-౫౭ సోపపదం బౌద్ధకలికి జయంత్యౌ సమళ్యంగ చంద్రోదయః భు౧-౨౪చ౩౦
25	౧౨	౨౦ సౌ॥ తృ ౪౭-౩౭ ఆర్ద్రా ౬౦-౧౦ శూ ౫౫-౧౧ తై ౧౫-౩౦ ది ౧౮-౫౭ శుక్రాం రంభాగౌరీవ్రతం భు౧-౩౩చ౧జీకాజు
26	౧౩	౨౧ మం॥ చ ౫౨-౧౬ ఆర్ద్రా ౧-౪౬ గం ౫౬-౨౩ వణ ౧౯-౫౦ రా ౨-౪౬ భు౧-౪౧చ౨
27	౧౪	౨౨ బు॥ పం ౫౬-౩౯ పున ౭-౪౭ వృ ౫౭-౩౧ బవ ౨౪-౨౨ ది ౯-౪౬ భు౧-౫౦చ౩
28	౧౫	౨౩ గు॥ ష ౬౦-౧౦ పుష్య ౧౩-౪౫ ధృ ౫౮-౩౭ కౌ ౨౮-౪౫ రా ౧౬-౪౪ రోహి ౨ రవిః ౧-౭ అహః ౩౨-౧ పశ్చాదుదయం శుక్రః ౫౫-౧౦ శుక్రమౌఢ్య నివృత్తిః రాక్రాం త్రిద్యుస్పృక్ అరణ్యగౌరీవ్రతం కర్తరిత్యాగః భు౧-౫౮చ౪
29	౧౬	౨౪ శు॥ ష ౦-౪౮ ఆశ్లే ౯-౨౧ వ్యా ౫౯-౧౨ తై ౦-౪౮ రా ౯-౫౦ కేవే అనధ్యయనద్వయం భు౨-౬చ౫
30	౧౭	౨౫ శ॥ స ౪-౨౭ మఖ ౨౪-౨౨ హర్ష ౫౯-౧౨ వణ ౪-౨౭ రా ౧౩-౪౫ కేవే అనధ్యయనద్వయం భు౨-౧౫చ౬
31	౧౮	౨౬ ఆ॥ అ ౭-౨౦ పుఫ ౨౮-౩౫ వజ్ర ౫౮-౨౭ బవ ౭-౨౦ రా ౧౫-౨౫ రోహి ౩ రవిః ౩౦-౩౪ అహః ౩౨-౪ అమృతయోగః భు౨-౨౩చ౭
1	౧౯	౨౭ సో॥ న ౯-౧౩ ఉఫ ౩౧-౪౭ సిద్ధి ౫౬-౪౭ కౌ ౯-౧౩ రా ౨౧-౨౬ భు౨-౩౨చ౮ [చ౯
2	౨౦	౨౮ మం॥ ద ౯-౫౮ హ ౩౩-౫౦ వ్య ౫౪-౧౦ గర ౯-౫౮ రా ౨౨-౩ పాపహరదశమీ భు౨-౪౦
3	౨౧	౨౯ బు॥ ఏ ౯-౩౧ చి ౩౪-౪౧ వరీ ౫౦-౩౨ భద్ర ౯-౩౧ రా ౧౬-౩౦ నిర్జలైకాదశీ కూర్మజయంతీ సర్వేషామేకాదశీ భు౨-౪౯చ౧౦
4	౨౨	౩౦ గు॥ ద్వా ౭-౪౭ స్వా ౩౪-౧౭ పరి ౪౫-౫౪ బా ౭-౪౭ రా ౧౫-౫౧ రోహి ౪ రవిః ౦-౧౫ అహః ౩౨-౫ శుక్రాం రామలక్ష్మణద్వాదశీ ప్రదోషః భు౨-౫౭చ౧౧
5	౨౩	౩౧ శు॥ త్ర ౫-౩ విశా ౩౨-౪౩ శి ౪౦-౨౧ తై ౫-౩ రా ౧౦-౧౧ అనధ్యయనత్రయం అమృతసిద్ధియోగః భు౩-౫చ౧౨
6	౨౪	౧ శ॥ ○ చతు ౨-౩ ఏష్యం ౫౫-౧౧ అనూ ౩౦-౭ సిద్ధ ౩౩-౫౭ ర ౧౧-౧౬ అవమా అన్వాధానం భౌచ్యకమన్వాదిః వటసావిత్రీవ్రతం వృషభపూజా స్త్రీణాం చంద్రదర్శనం భు౩-౧౪చ౧౩
7	౨౫	౨ ఆ॥ కృప్ర ౫౦-౧౧ జ్యే ౨౬-౩౯ సా ౨౬-౫౨ బా ౨౩-౫౩ త్యాజ్యాభావః మృగప్రథమచరణే పుంనపుంసక నక్షత్రే పాదజలరాశౌ రవిః ౩౦-౧౦ అహః ౩౨-౬ అగస్త్యాస్తమయః ౩౦-౧౫ యాగకాలః భు౩-౨౨చ౧౪
8	౨౬	౩ సో॥ ద్వి ౪౩-౪౯ మూ ౨౨-౧౩ శు ౯-౧౭ తై ౧౬-౫౬ ది ౧౭-౩౧ రా ౧౨-౨౭ కవే భు౩-౩౧చ౧౫
9	౨౭	౪ మం॥ తృ ౩౭-౧౩ పూషా ౧౭-౫౫ శుక్ల ౧౧-౨౩ వ ౧౦-౫౫ రా ౪-౨౫ సిద్ధియోగః భు౩-౩౯చ౧౬
10	౨౮	౫ బు॥ చ ౩౦-౩౮ ఉషా ౧౩-౩౧ బ్ర ౩-౨౫ ఐ ౫౨-౧౦ బర-౦ ది ౨౨-౪౫ రవే భు౩-౪౮చ౧౭ [భు౩-౫౯చ౧౮
11	౨౯	౬ గు॥ పం ౨౪-౧౭ శ్ర ౯-౫ వై ౪౭-౪౫ తై ౨౪-౧౭ ది ౧౭-౧౭ మృగ ౨ రవిః ౦-౧౨ అహః ౩౨-౭ తిథిద్వయం కేక్రాం సిద్ధయోగ
12	౩౦	౭ శు॥ ష ౧౮-౩౨ ధని ౫-౧౦ విష్క ౪౦-౪౭ వణ ౧౮-౩౨ ది ౨౨-౧౪ సప్తమీతిథిః భు౪-౫చ౧౯
13	౩౧	౮ శ॥ స ౧౩-౨౮ శత ౧-౫౦ పూభా ౫౭-౩౦ ప్రీతి ౩౪-౨౦ బ ౧౩-౨౮ ది ౧౭-౯ శవే అనధ్యయనద్వయం భు౪-౧౩చ౨౦
14	౧	౯ ఆ॥ అ ౯-౨౦ ఉభా ౫౭-౫౧ ఆయు ౨౮-౪౪ కౌ ౯-౨౦ ది ౨౨-౪౦ మృగ ౩ మిథునేరవిః ౩౦-౨౬ అహః ౩౨-౧౦ షడశీతి పుణ్యకాలః షోడశఘటికాదూర్ధ్వం భు౪-౨౨చ౨౧
15	౨	౧౦ సో॥ న ౬-౧౯ రేవ ౫౭-౪౮ సౌ ౨౪-౭ గర ౬-౧౯ ది ౨౭-౪౭ భు౦-౫చ౨౨
16	౩	౧౧ మం॥ ద ౪-౯ అశ్వి ౫౭-౫౦ శో ౨౦-౨౭ భద్ర ౪-౯ రా ౧౬-౨౪ అమృతసిద్ధియోగః భు౦-౧౫చ౨౩
17	౪	౧౨ బు॥ ఏ ౩-౫౪ భర ౬౦-౧౦ అతి ౧౭-౫౨ బా ౩-౫౪ ది ౨౩-౪౬ సర్వేషామేకాదశీ భు౦-౨౫చ౨౪
18	౫	౧౩ గు॥ ద్వా ౪-౩౩ భర ౧-౨౫ సు ౧౬-౫ తై ౪-౩౩ రా ౧-౨ మృగ ౪ రవిః ౦-౪౭ అహః ౩౨-౧౨ ప్రదోషః భు౦-౩౫చ౨౫
19	౬	౧౪ శు॥ త్ర ౬-౨౧ కృ ౪-౫౩ ధృ ౧౫-౧౫ వణ ౬-౨౧ రా ౧౫-౨౫ కేవే మాసశివరాత్రిః అనధ్యయనచతుష్టయం భు౦-౪౫చ౨౬
20	౭	౧౫ శ॥ చతు ౯-౭ రో ౯-౧౭ శూ ౧౫-౧౦ శకు ౯-౭ ది ౨౪-౯ అన్వాధానం అమృతసిద్ధియోగః భు౦-౫౫చ౨౭
21	౮	౧౬ ఆ॥ ● అమా ౧౨-౪౧ మృ ౧౪-౨౭ గం ౧౫-౪౦ నాగ ౧౨-౪౧ రా ౫-౧౫ ఆర్ద్రాప్రథమచరణే స్త్రీ స్త్రీ నక్షత్రే నిర్జలరాశౌ రవిః ౩౧-౧౫ కటకాయనగతో రవిః ౫౭-౩౦ అహః ౩౨-౧౪ యాగకాలః పిండపితృయజ్ఞః భు౧-౪చ౨౮

	బు	శు-ర	కు
	బ౮ క కు౮ వృష బు,బ౧౧ మిబుశు		రా
కే-గు	౧ధగుశు ౧౧ మి శుబ ౮ మిరవిః		
		శ	

కుజచారః
శు౨ ఆర్ద్రా ౪ కు ౫౪-౧౫
శు ౭ శ పున ౧ కు ౬-౧౨
శు౧౨ గు పున ౨కు౨౦-౧౫
బ౩ మం పున ౩కు ౩౭-౪
బ౮ ఆ పున ౪కు౫౩-౧౬
బ౧౪ శ పుష్య ౧కు౯-౧౨

. . . బుధచారః
శు౩ సో భర ౩బు ౭-౧౨
శు౫బు భర ౪ బు౧౭-౧౧
శు ౬ శు కృ ౧ బు ౨-౭
శు ౮ ఆ కృ ౨ బు ౩౭-౪
శు ౧౦ మం కృ ౩బు౫౦-౨
శు ౧౨ గు కృ౪ బు౪౬-౪
శు ౧౩ శు (ప్రాగస్తంబ
౧౨-౪
శు ౧౪ శరోహి౧బు౩౮-౪
బ౨సో రోహి
బ౪బు రోహి ౩ బు౧౬-౧౨
బ౬ శు రోహి ౪ బు ౪-౧
బ౭శ మృగ ౧ బు ౪౭-౫
బ౯సో మృ ౨ బు ౩౫-౪
బ౧౧బు మృగ ౩బు౨౨-౫
బ౧౩శు మృగ ౪ బు౬-౧౫
బ౧౪శ ఆర్ద్రా ౧ బు౫౨-౩

గురుచారః

౪-౧౦

శుక్రచారః
శు౧ శ రోహి౩ శు౧౪-౨
శు౩సో రోహి ౪ శు౫౬-౪
శు౬గు మృగ ౧ శు ౩౮-౫
పశ్చాదుదయం శుక్రః౫౫-
౧౫
శు ౮ ఆ మృగ౨శు ౯-౪
బ౧౧బుమృగ ౩ శు ౯-౨
శు౧౩శు మృగ౪శు౫౦-౧౨
బ౨సో ఆర్ద్రా ౧ శు ౩౩-౫
బ౫ గు ఆర్ద్రా౨శు ౧౭-౪
బ౮ ఆ ఆర్ద్రా ౩ శు ౧౪-౨
బ౧౦ మం ఆర్ద్రా ౪శు౪౫-౪
బ౧౩శు పున ౧ శు ౯-౪

శనిచారః
శు౭శ స్వాతిః వక్ర శ౧౪-౩
రాహుకేతుచారౌ నాస్తి

అమృతాంజనము

క్రోధననామ సం॥ ఆషాఢమాస తిథివారాదయః, శాలివాహనశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬, హూణ 1925,

22	౯	౧౭	సో॥ శు ప్రతి ౧౬-౪౯ ఆర్ద్రా ౨౦-౧౦ వృ ౧౬-౩౮ బ ౧౬-౪౯ రా ౨౧-౫౧ ద్వితీయాతిథిః రక్తాం ఉత్తరశృంగోన్నత చంద్రోదయః భు ౧-౧౪ చ ౨౯
23	౧౦	౧౮	మం॥ ద్వి ౨౧-౨౦ పున ౨౬-౫౬ వృ ౧౭-౪౯ కౌ ౨౧-౨౦ రా ౧౫-౫౦ శూన్యతిథిః భు ౧-౨౪ చ ౧౭ జి పే జు
24	౧౧	౧౯	బు॥ తృ ౨౫-౬ పుష్య ౩౨-౯ వ్యా ౧౯-౧౭ గర ౨౫-౬ త్యాజ్యాభావః కుక్రాం రాక్రాం దగ్ధయోగః భు ౧-౩౪ చ ౨
25	౧౨	౨౦	గు॥ చ ౨౯-౪౦ ఆశ్లే ౩౭-౫౨ హ ౨౦-౫ భ ౨౯-౪౦ ది ౭-౧౩ ఆర్ద్రా ౨ రవిః ౧-౪౮ అహః ౩-౨-౧౫ కేవే భు ౧-౪౪ చ ౩
26	౧౩	౨౧	శు॥ పం ౩౩-౩౫ మఖ ౪౩-౫ వ ౨౦-౪ బ ౧-౪౩ ది ౧౦-౨ స్కందపంచమి భు ౧-౫౩ చ ౪
27	౧౪	౨౨	శ॥ ష ౩౬-౨౪ పూఫ ౪౭-౩౦ సిద్ధి ౨౦-౪౭ కౌ ౫-౦ ది ౪-౩౭ కుమారషష్ఠి భు ౨-౩ చ ౫ [చ౬
28	౧౫	౨౩	ఆ॥ స ౩౮-౨౫ ఉఫ ౫౦-౫౮ వ్య ౨౧-౩ ౨ గర ౬-౪౫ ది ౬-౩౩ ఆర్ద్రా ౩ రవిః ౨౦-౫౧ అహః ౩-౨-౧౪ భానుసప్తమి భు ౨-౧౩
29	౧౬	౨౪	సో॥ అ ౩౯-౧౩ హ ౫౩-౨౦ వరీ ౧౮-౪౧ భ ౮-౫౬ ది ౧౨-౪౭ భు ౨-౨౩ చ ౭
30	౧౭	౨౫	మం॥ న ౩౮-౫౦ చిత్త ౫౪-౨౮ పరి ౧౫-౫౭ బా ౮-౫౫ ది ౧౩-౪౧ భు ౨-౩౩ చ ౮
1	౧౮	౨౬	బు॥ ద ౩౭-౨౦ స్వా ౫౪-౨౧ శివ ౧౨-౫౪ తై ౮-౨౦ ది ౮-౨౬ శుక్రాం చాక్షుషమన్వాదిః శాక వ్రతారంభః భు ౨-౪౨ చ ౯
2	౧౯	౨౭	గు॥ ఏ ౩౪-౨౩ విశా ౫౩-౧ సిద్ధం ౮-౩౧ వ ౬-౦ ది ౮-౨ ఆర్ద్రా ౪ రవిః ౨-౫౮ అహః ౩-౨-౧౨ శయనైకాదశి సర్వేషాం ఏకాదశీ గోపద్మవ్రతం భు ౨-౫౨ చ ౧౦ [ద్వాదశీ భు ౩-౨ చ ౧౧
3	౨౦	౨౮	శు॥ ద్వా ౩౦-౯ అనూ ౫౦-౩౪ సా ౩-౧౧ శుభం ౫౪-౧౦ ౨-౪౪ ది ౨-౩౬ షడశీతిముఖః ౨౭-౧౨ ప్రదోషః వాసుదేవ
4	౨౧	౨౯	శ॥ త్ర ౨౫-౧౮ జ్యే ౪౭-౧౪ శు ౫౦-౧౦ తై ౨౫-౧౮ ది ౩-౪౮ త్రయోదశీతిథిః కువే రావే అనధ్యయనచతుష్టయం భు ౩-౧౨ చ ౧౨
5	౨౨	౩౦	ఆ॥ చతు ౧౯-౩౪ మూ ౪౩-౧౪ బ్రహ్మ ౪౨-౩౬ వణి ౧౯-౩౪ రా ౭-౪౮ పున ప్రథమచరణే పుంపుంనక్షత్రే నిర్జలరాశౌ రవిః ౩౩-౩౦ అహః ౩-౨-౮ తిథిద్వయం శివశయనం కోకిలావ్రతం అన్వాధానం స్త్రీణాంచంద్రదర్శనం భు ౩-౨౧ చ ౧౩
6	౨౩	౩౧	సో॥ ○ పూ ౧౩-౧౬ పూషా ౩౮-౪౫ ఐం ౩౪-౪౪ బ ౧౩-౧౬ ది ౫-౨౪ రా ౨౪-౫౮ త్యాప్ర ౩-౪౧ వ్యాసపూర్ణిమా యతీనాం క్షౌరకాలః యాగకాలః భు ౩-౩౧ చ ౧౪
7	౨౪	౧	మం॥ కృ ప్ర ౬-౪౫ ఉషా ౩౪-౯ వై ౨౬-౪౮ కౌ ౬-౪౫ శేషః ౦-౪౫ రా ౧౧-౧౮ చాతుర్మాస్య ద్వితీయా భు ౩-౪౧ చ ౧౫
8	౨౫	౨	బు॥ ద్వి ౦-౮ ఏవ్యం ౫౩-౯ శ్ర ౯-౩౯ విష్క ౧౮-౪౬ గ ౦-౮ రా ౬-౫౩ కేక్రాం అవమాదగ్ధయోగః భు ౩-౫౧ చ ౧౬
9	౨౬	౩	గు॥ చ ౪౦-౩౨ ధని ౨౫-౩౭ ప్రీ ౧౧-౭ బ ౨౦-౪౭ రా ౧౦-౨౪ పునర్వసు ౨ రవిః ౪-౧౦ అహః ౩-౨-౬ శవే భు ౪-౦ చ ౧౭ [చ౧౮
10	౨౭	౪	శు॥ పం ౪౨-౪౭ శత ౨౨-౬ ఆయు ౩-౫౮ సౌ ౫౩-౧౩ కా ౧౫-౩ రా ౫-౨౦ భు ౪-౧౦
11	౨౮	౫	శ॥ ష ౩౮-౨౬ పూభా ౧౯-౩౦ శో ౫౧-౨౩ గ ౧౦-౩౧ రా ౧౦-౪౮ భు ౪-౨౦ చ ౧౯
12	౨౯	౬	ఆ॥ స ౩౫-౨౦ ఉభా ౧౭-౫౫ అతి ౫౧-౨౩ భ ౬-౫౦ రా ౧౫-౩౭ పున ౩ రవి ౩౪-౪౧ అహ ౩-౨-౪ భానుసప్త భు ౪-౩౦ చ ౨౦
13	౩౦	౭	సో॥ అ ౩౩-౩౨ రేవ ౧౭-౩౨ సు ౪౨-౫౬ బాల ౨౦ త్యాజ్యాభావః రుద్రసావర్ణికమన్వాదిః భు ౪-౩౯ చ ౨౧
14	౩౧	౮	మం॥ న ౩౨-౪౪ అశ్వి ౧౮-౯ వృ ౩౯-౫౪ తై ౩-౧౪ ది ౭-౫౭ రా ౧౦-౫౭ అమృతసిద్ధయోగః భు ౪-౪౯ చ ౨౨
15	౩౨	౯	బు॥ ద ౩౩-౨౧ భర ౨౦-౨౩ శూ ౩౮-౩ వణ ౩-౩ రా ౧౯-౫౨ భు ౪-౫౯ చ ౨౩
16	౧	౧౦	గు॥ ఏ ౩౫-౦ కృ ౨౩-౩౦ గం ౩౭-౧ బ ౪-౪ త్యాజ్యాభావః పున ౪ కటకే రవిః ౫-౧౦ అహః ౩-౨-౦ సంక్రమణాత్పూర్వం దక్షిణాయన పుణ్యకాలః సర్వేషామేకాదశీ భు ౫-౧౦ చ ౨౪
17	౨	౧౧	శు॥ ద్వా ౩౭-౪౧ రో ౨౭-౪౧ వృ ౩౭-౨౦ కౌ ౭-౯ ది ౬-౧౮ రా ౧౦-౫౧ భుం-౯ చ ౨౫
18	౩	౧౨	శ॥ త్ర ౪౧-౧౧ మృగ ౩౨-౪ వ్యా ౩౮-౨౦ గ ౯-౫౦ రా ౨౨-౫౧ శనిప్రదోషః భుం-౯ చ ౨౬
19	౪	౧౩	ఆ॥ చతు ౪౫-౧౫ ఆర్ద్రా ౩౮-౩౭ వ్యా ౪౦-౬ భ ౧౩-౩౦ త్యాజ్యాభావః మాసశివరాత్రిః పుష్యమీ ౧ ప్రథమచరణే పుంనక్షత్రే పూర్ణజలరాశౌ రవిః ౩౦-౩౫ అహః ౩-౧-౫౮ అనధ్యయనత్రయం భుం-౩౦ చ ౨౭
20	౫	౧౪	సో॥ ● అమా ౪౯-౩౬ పున ౪౪-౧౪ హ ౪౦-౧౨ నాగ ౬-౨౧ ది ౧౧-౨౫ అమా సోమవారవ్రతం అన్వాధానం పిండపితృయజ్ఞః భుం-౪౦ చ ౨౮

			ర బు శు
	శు ౧౨ కటకే బు శు ౬ కటకే శు బ ౧౧ కటకే రవిః		కు రా
కే			
గు		శ	

కుజచారః			శుక్రచారః	
శు ౪ గు పుష్య ౨ శు ౨౨-౪	శు ౫ శు ఆర్ద్రా ౪ బు ౬-౧౫	పశ్చాదుదయంబు ౧౪-౧౨	శు ౧ సో పున ౨ శు ౧౩-౧౨	బ ౯ మం ఆశ్లే ౨ శు ౯-౫
శు ౯ మం పుష్య ౩ శు ౩౭-౧౨	శు ౬ శ పున ౧ బు ౫౫-౪	బ ౭ ఆ ఆశ్లే ౧ బు ౫౪-౩	శు ౩ బు పున ౩ శు ౫౬-౧౫	బ ౧౧ గు ఆశ్లే ౩ శు ౫౫-౪
శు ౧౪ ఆ పుష్య ౪ శు ౫౨-౫	శు ౮ సో పున ౨ బు ౪౦-౧౫	బ ౯ మం ఆశ్లే ౨ బు ౫౫-౪	శు ౬ శ పున ౪ శు ౪౧-౩	బ ౧౪ ఆ ఆశ్లే ౪ శు ౩౫-౪
బ ౬ శ ఆశ్లే ౧ శు ౯-౧౪	శు ౧౦ బు పున ౩ బు ౨౮-౪	బ ౧౧ గు ఆశ్లే ౩ బు ౫౭-౨	శు ౯ మం పుష్య ౧ శు ౨౪-౧౫	శనిచారః
బ ౧౧ గు ఆశ్లే ౨ శు ౨౫-౪	శు ౧౨ శు పున ౪ బు ౧౮-౧౨	బ ౧౪ ఆ ఆశ్లే ౪ బు ౧౪-౨	శు ౧౨ శు పుష్య ౨ శు ౧౧-౫	బ ౬ శు శనివక్రత్యాగః ౩౪-౨
బుధచారః	శు ౧౪ ఆ పుష్య ౧ బు ౩౯-౪	గురుచారః	శు ౧౪ ఆ పుష్య ౩ శు ౫౬-౧౫	రాహుకేతుచారా శు ౪ గు
శు ౧ సో ఆర్ద్రా ౨ బు ౩౭-౪	బ ౧ మం పుష్య ౨ బు ౫-౨	శు ౭ ఆ పూషా ౪ వక్రీగురుః ౭-౧౨	బ ౨ బు పుష్య ౪ శు ౪౧-౫	పుష్య ౩ రాశ్రవ ౧ కేతుః ౩౪-౨
శు ౩ బు ఆర్ద్రా ౩ బు ౨౧-౫	బ ౨ బు పుష్య ౩ బు ౫౪-౧౨		బ ౬ శు ఆశ్లే ౧ శు ౨౬-౧౨	
	బ ౪ గు పుష్య ౪ బు ౫౨-౧౫			

అమృతాంజన మను సిద్ధామృతము ప్రతియింట నుండదగినది

క్రోధననామ సం॥ శ్రావణమాస తిథివారాదయః, శాలివాహనశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬, హూణ 1925,

21 ౬ ౧౫ మం॥శుక్లప్ర ౫౪-౧౩ పుష్య ౫౦-౧౭ వ౪౦-౨౯ కిం౨౩-౩౮దిౘ-౮ రక్రాం రాక్రాంయాగకాలః ఘావవ్రతారంభః
[యోగః భుం-౧౧చ౩౦
భుం-౫౧చ౯

22 ౭ ౧౬ బు॥ద్వి ౫౮-౩౨ ఆశ్రే ౫౬-౮సి౪౧-౯బా౨౬-౨౨ది౨౫-౨౪ కర్క్రాం ఉత్తరశృంగోన్నత చంద్రోదయః అమృతసిద్ధ

23 ౮ ౧౭ గు॥త్ర ౬౦-౧౦మ౬౦-౮వ్య౪౨-౨౦ తై౩౦-౨౩ది౫-౮ పుష్య౨రవిః౫-౫౬అహః౩౧-౫౬ సింహాయనగతో రవిః
౩౧-౩౦శేవే త్రిదినస్పృక్ భు౧-౧౨చ౧మొహరం

24 ౯ ౧౮ శు॥త్ర ౨-౯మ౧-౨౧వ౪౨-౩౨గ౨-౯ది౨౨-౫౩ నాగచతుర్థి భు౧-౨చ౨
[భు౧-౪౩చ౪

25 ౧౦ ౧౯ శ॥చ౫-౬పూఫ౫-౫౬పర౨-౪భ౫-౬ది౨౫-౦ భు౧-౩౩చ౩

26 ౧౧ ౨౦ ఆ॥పం ౭-౬ఉఫ౯-౩౫శి౪౦-౪౫బా౭-౬ది౩౧-౨౭ పుష్య౩రవిః౩౬-౨అహః౩౧-౫౩ నాగపంచమీగరుడపంచమీ

27 ౧౨ ౨౧ సో॥ష౮-౧౫హ౧౨-౧౦సి౩౮-౩౦తై౮-౧రా౦-౪౫సూర్యషష్ఠీ భు౧-౫౪చ౫

28 ౧౩ ౨౨ మం॥స౭-౪౩చి౧౩-౩౩సా౩౫-౧౫వ౭-౪౩ది౨౭-౩౩అనధ్యయనద్వయం భు౨-౪చ౬

29 ౧౪ ౨౩ బు॥అ౬-౧౦స్వా౧౩-౪౧ను౩౦-౪౭బ౬-౧౦ది౨౭-౨౭శ్క్రాం భు౨-౧౫చ౭ [రంభః అనమా భు౨-౨౫చూ

30 ౧౫ ౨౪ గు॥న౩-౨౫ఏవ్యం౫౬-౨౫వి౧౨-౩౦కౌ౨౫-౪౯కా౩-౨౫ది౨౨-౧౬పుష్య౪రవిః౫-౫౦ అహః ౩౧-౪౬ దధివ్రతా

31 ౧౬ ౨౫ శు॥ఏ౫౪-౪౮అనూ౧౦-౨౬బ్ర౯-౪౪వ౨౭-౧౫ది౨౩-౪౩ శువేవరలక్ష్మీవ్రతంస్మార్తానా మేకాదశీ భు౨-౩౬చ౯

1 ౧౭ ౨౬ శ॥ద్వా౪౯-౪జ్యే౭-౨౩ఐం౧౨-౫౬బ౨౧-౫౪రా౨౮-౧౩ త్యాప్ర౩-౪౫ విష్ణోః పవిత్రార్చనం దామోదరద్వాదశీ
వైష్ణవానా మేకాదశీ భు౨-౪౭చ౧౦

2 ౧౮ ౨౭ ఆ॥త్ర౪౨-౪౨మూ౩-౩౩పూషా౫౫-౪౪వై౫-౩౩వి౫౨-౫౭కా౧౬-౪ శేషః౩-౪౪ది౨౫-౫౦ ఆశ్రేషా ప్రథమ
చరణే స్త్రీ స్త్రీ నక్షత్రేనిర్జలరాశౌ రవిః౩౫-౩౦అహః౩౧-౩౮ప్రదోషః భు౨-౫౭చ౧౧

3 ౧౯ ౨౮ సో॥చతు౩౬-౮ఉషా౫౪-౩౬శ్రీ౪౯-౪౨గ౯-౨౦ది౧౭-౪౩శివస్యపవిత్రార్చనంవరాహజయంతిః అనధ్యయనత్రయం
స్త్రీణాం చంద్రదర్శనం భు౩-౮చ౧౨

4 ౨౦ ౨౯ మం॥○ ౯-౨౩శ్ర౫౦-౦ఆయు౪౧-౪౦ భ౨-౪౩ది౩-౫౦ రా౨౭-౪౪ త్యాప్ర ౩-౪౨ కువే కేక్రాం అన్వాధా
నం హయగ్రీవోత్పత్తిః ముచ్యమాన చంద్రోపరాగఃభు౩-౧౮చ౧౩

5 ౨౧ ౩౦ బు॥కృప్ర౨౩-౮ధని౪౫-౩౫సౌ౩౩-౫౪కా౨౩-౮ శేషః ౨-౫౮ తిథిద్వయం రవే
యోగకాలఃచాతుర్మాస్యద్వితీయా అ శూన్యశయనవ్రతం భు౩-౨౮చ౧౪

6 ౨౨ ౩౧ గు॥ద్వి ౧౭-౧౫శత౪౨-౬ శో ౨౬-౩౩గ౧౭-౧౫ది౨-౩౩రా౨౫-౪౭ త్యాప్ర
౩-౪౯ఆశ్రే౨రవిః౪-౫౫అహః౩౧-౩౩తృతీయాతిథిః భు౩-౩౯చ౧౫

7 ౨౩ ౧ శు॥తృ౧౨-౪పూభా౩౯-౧౬అతి౯-౫౧భ౧౨-౪ శేషః౧-౯ భు౩-౪౯చ౧౬

8 ౨౪ ౨ శ॥చ౭-౪౮ఉభా౩౭-౨౭సు౧౩-౫౫బా౭-౪౮ది౨-౨౮అమృతసిద్ధయోగఃభు౪-౦
చ౧౭ [౩౧-౩౧ భు౪-౧౦చ౧౮

9 ౨౫ ౩ ఆ॥పం ౪-౩౮రే౩౬-౪౬ధృ౮-౫౧తై౪-౩౮ది౭-౪ ఆశ్రే ౩రవిః౩౪-౧౦ అహః

	కు౨సిం శుక్రః కు౧౨సిం కుజః బ౧౨ సింరవిఃబ ౧౨కన్యాశుక్రః		ర రా కు కు
కే			బు
గు		శ	

10 ౨౬ ౪ సో॥ష౨-౩౮అశ్వి౩౭-౧౭శూ౪-౪౪వ౨-౩౮ది౨౭-౧౧ భు౪-౨౧చ౧౯
[చ౨౦

11 ౨౭ ౫ మం॥స౧-౫౩భ౩౯-౧గ౧-౩౮వృ౫౭-౪౪బ౧-౫౩ది౧-౫౧ అనధ్యాయః స్మార్తానాం శ్రీకృష్ణజయంతిః భు౪-౩౧

12 ౨౮ ౬ బు॥అ౨-౨౭కృ౪౧-౫౫ధ్రు౫౮-౪కా౨-౨౭ది౧౦-౨౮ భు౪-౪౨చ౨౧

13 ౨౯ ౭ గు॥న౪-౧౦రో౪౬-౦వ్యా౫౩-౪౨గ౪-౧౦ది౨౪-౩౯ఆశ్రే౪రవిః౩-౧౦అహః౩౧-౨౪ భు౪-౫౩చ౨౨

14 ౩౦ ౮ శు॥ద౬-౪౨మృ౫౦-౪౩హ౫౮-౦భ౬-౪౨ది౧-౧౬ భు౫-౪చ౨౩

15 ౩౧ ౯ శ॥ఏ౧౦-౨౨ఆర్ద్ర౫౬-౧౨వ౫౭-౪౮బా౧౦-౨౨ది౧౩-౩౭సర్వేషామేకాదశీ భు౫-౧౪చ౨౪

16 ౧ ౧౦ ఆ॥ద్వా౧౪-౧౮పున౬౦-౮సి౯-౫౪తై౧౪-౧౮ది౯-౧౩ మఖాగ్రప్రథమచరణే స్త్రీ పుం నక్షత్రే నిర్జలరాశౌ
సింహేరవిః౩౧-౫౦అహః౩౧-౧౮ హరిపద పుణ్యకాలః పూర్వాహ్నప్రభృతి కృతయుగాంతః ప్రదోషః
దగ్ధయోగః భు౫-౨౫చ౨౫
[భుం-౫చ౨౬

17 ౨ ౧౧ సో॥త్ర౧౮-౪౩పున౨-౭ వ్యతీ ౬౦-౧౦వ౧౮-౪౩ది౨౪-౭చ తుర్దశీతిథిః మాసశివరాత్రిః అనధ్యయన చతుష్టయం

18 ౩ ౧౨ మం॥చతు౨౩-౧౩ పుష్య౮-౮వ్య౧-౪శ౨౩-౧౩ రా౧౧-౫౭శూన్యతిథిః కృష్ణాంగారక చతుర్దశీ భుం-౧౫చ౨౭

19 ౪ ౧౩ బు॥అమా౨౭-౩౦ఆశ్రే౧౩-౫౯వ౨-౮నా౨౭-౩౦రా౧౫-౨౭ అమాతిథిః అన్వాధానం పిండపితృయజ్ఞః అగ్ని సావ
ర్ణిక మన్వాదిః అగస్త్యోదయః ౧౮-౪౦ భుం-౨౫చ౨౮

కుజచారః	బ౧౨ఆ మఖ ౪ కు౫౬-౧౫	బ౪శబుధవక్రారం౧౫-౧౨	కు౨బు మఖ ౧ శు౨౪-౧౩	బ౬ సో పుఫ ౪ శు ౪౨-౬
కు౧మం ఆశ్రే౩కు౩౯-౨౫	బుధచారః	బ౭మంపశ్చాద్దస్తంబు౪౨-౪	కు౪. శ మఖ ౨ శు ౯-౧౪	బ౯ గు ఉఫ ౧ శు ౩౮-౪
కు౨బుపశ్చాద్దస్తంకు౧౫-౨౫	కు౧మం మఖ ౧ బు౫-౧౨	బ౧౦శుమఖవక్రిబు౧౫-౧౬	కు౬సో మఖ ౩ శు ౫౫-౪	బ౧౨ఆ ఉఫ ౨ శు ౨౨-౩
కు౫ఆ ఆశ్రే ౪ కు౫౫-౧౬	కు౩గు మఖ ౨ బు౩౬-౧౧	బ౧౪మంమ౩వ బు౧౦-౧౨	కు౯గు మఖ ౪.శు౩౯-౧౦	బ ౩౦ బు ఉఫ ౩ శు౪-౫
కు౧౨శ మఖ ౧కు౧౧-౧౪	కు౫ఆ మఖ ౩ బు ౮-౧౫	గురుచారః	కు౧౩ఆ పుఫ ౧ శు౨౫-౪	శనిచారః
బ౨౯ మఖ ౨ కు ౨౭-౧౧	కు౮బు మఖ ౪ బు౨౫-౧౫	కు౨బుపూ౩వక్రిగు౪౩-౧౫	బ ౧ బు పుఫ ౨ శు౧౪-౩	అస్మిన్మాసే శనిరాహుకేతు
బ౭ మం మఖ౩కు ౪౬-౧౪	కు౧౪సో॥పుఫ౧బు౨౪-౧౧	శుక్రచారః	బ౩ గు పుఫ ౩శు ౫౭-౪	చారానాస్తి

అమృతాంజనమునకు సాటి వేరొకటి

క్రోధననామ సం॥ భాద్రపదమాస తిథివారాదయః, శాలివాహనశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬, హూణ 1925

	20		౫		౧౪	గు॥శుక్లప్ర౩౧-౯౯మఘ౯-౨౪ప౨-౫౫బ౩౧-౯౮రా౯-౪౯ముఖా౨రవిః౦-౧౫అహః౩౧-౧౦ కేవేరక్రాం కుక్రాం యోగకాలః శైవమానవ్రతం ౦-౩౫చ౨౯
	21		౬		౧౫	శు॥ద్వి౩౪-౨పూఫ౨౪-౧౦శి౩-౨ఛా౩-౭ రా౧౨-౧౦ ఉత్తరశృంగోన్నత చంద్రోదయః భు౦-౪౬చ౩౦
	22		౭		౧౬	శ॥తృ౩౬-౩౨ఉఫ౨౮-౪సి౨-౫౯తై౫-౩౨రా౧౮-౫౪ షోడశోమావ్రతం హరితాళక స్వర్ణగౌరీవ్రతం తామస మన్వాదిః బలరామజయంతిః భు౦-౫౭చ౧సఫర్
అగష్టు నెల	23		౮		౧౭	ఆ॥చ౩౭-౩౩హ౩౦-౫౫సా౧-౪౦శు౫౮-౧౧వ౭-౮రా౨౦-౧౫మఘా౩రవిః౨౮-౧౪కన్యాయనగతో రవి౫౩-౫౦ అహః౩౧-౬సామవేదినా ముపాకర్మ వినాయకచతుర్థి భు౧-౮చ౨
	24		౯	మెహర్ నెల	౧౮	సో॥పం౩౭-౨౧చి౩౨-౩౪శు౫౬-౪౪బ౭-౩౨రా౧౫-౩౫ఋషిపంచమీ భు౧-౯చ౩
	25		౧౦		౧౯	మం॥ష౩౫-౫౪స్వా౩౩-౨బ్ర౫౨-౩౯కౌ౬-౪౪రా౧౫-౪౬శక్రాం సూర్యషష్ఠీ భు౧-౨౯చ౪ [భు౧-౪౦చ౫
	26		౧౧		౨౦	బు॥స౩౩-౧౭వి౩౨-౧౬ఐం౪౭-౩౮గ౪-౫౭రా౧౦-౫౫ మఘా౪రవిః౫౬-౦అహః౩౧-౧ అముక్తాభరణ సప్తమి
	27	ఆవణి నెల	౧౨		౨౧	గు॥అ౨౯-౨౫అనూ౩౦-౧౮నై౪౧-౩౫భ౧-౩౮రా౧౨-౩౫ దూర్వాష్టమి భు౧-౫౧చ౬
	28		౧౩		౨౨	శు॥న౨౪-౩౬జ్యే౨౭-౩౩వి౩౪-౫౦కౌ౨౪-౩౬త్యాజ్యాభావః నందనవమీ భు౨-౧చ౭ [భు౨-౧౨చ౮
	29		౧౪		౨౩	శ॥ద౧౯-౦మూ౨౩-౪౦ప్రీ౨౭-౨౮గ౯-౦జ౯-౫౬రా౧౫-౦ తిథిద్వయం క్షీరవ్రతారంభః గజలక్ష్మీవ్రతం
	30		౧౫		౨౪	ఆ॥ఏ౧౩-౦పూషా౧౯-౨౫ఆయు౧౯-౪౧భ౧౩-౦రా౭-౧పూర్వఫల్గునీ ప్రథమచరణే స్త్రీపుంనక్షత్రే నిర్జలరాశౌ రవిః౨౩-౨౦అహః౩౦-౫౪ సర్వేషామేకాదశీ పరివర్తన ఏకాదశీ వామనజయంతిః భు౨-౨౩చ౯
	1		౧౬		౨౫	సో॥ద్వా౬-౨౧ఉషా౧౪-౫౨శౌ౧౧-౩౯బా౬-౨౧ది౨౪-౫ శక్రాం ఆమలకద్వాదశీ ప్రదోషః భు౨-౩౪చ౧౦
	2		౧౭		౨౬	మం॥త్ర ౦-౧౦ ఏవ్య౦౫౩-౪౧శ్ర౧౦-౧౩శో౩-౩౫అతి౫౨-౧౦ తై౦-౧౦గ౨౬-౫౦జ౯-౩౦ అవమ సిద్ధయోగః ఆశ్వలాయనోపాకర్మ అనంత పద్మనాభవ్రతం భు౨-౪౫చ౧౧
	3		౧౮		౨౭	బు॥పూర్ణి౭-౨౫ధ౫-౫౭ సు౪౮-౬భ౨౦-౨౪ది౨౩-౨ పూఫ౨రవిః౫౦-౨౦ అహః౩౦-౪౯ ఆపస్తంబోపాకర్మ అన్వాధానం వుమామహేశ్వర వ్రతం స్త్రీణాం చంద్రదర్శనం భు౨-౫౫చ౧౨
	4		౧౯		౨౮	గు॥కృప్ర౪౨-౪శత౨-౧౦పూభా౫౬-౪ధృతి౪౧-౧౦బా౧౪-౫౦ది౧౭-౧౭ యోగకాలః మహాలయపక్షారంభః భు౩-౬చ౧౩
	5		౨౦		౨౯	శు॥ద్వి౩౭-౫౮ఉభా౫౬-౪౫తూ౩౫-౨తై౧౦-౫ది౨౨-౬ భు౩-౧౭చ౧౪
	6		౨౧		౩౦	శ॥తృ౩౪-౯శే౫౫-౪౬గం౨౯-౪౪వ౬-౧౭ ది౨౬-౧౫ బృహత్యుమావ్రతం భు౩-౨౮చ౧౫ [చ౧౬
	7		౨౨		౧	ఆ॥చ౩౨-౫౦అశ్వి౫౬-౧౦వృ౨౫-౨౩బ౩-౪౭రా౧౫-౨౫పూఫ౩రవిః౧౬-౫౫అహః౩౦-౪౧ రవే కువే భు౩-౩౯
	8		౨౩		౨	సో॥పం౩౨-౧౬భ౫౭-౨ధృ౨౨-౨కౌ౨-౨ది౨౦-౪౨మహాభరణీ మహాలయః భు౩-౪౯చ౧౭
	9		౨౪		౩	మం॥ష౩౨-౩౬కృ౫౯-౫౦వ్యా౧౯-౩౭గ౨-౧౩ది౨౮-౩౮ భు౪-౦చ౧౮ [శ్రీకృష్ణజయంతిః భు౪-౧౦చ౧౯
సెప్టెంబర్ నెల	10		౨౫		౪	బు॥స౩౪-౨౫రో౬౦-౧౦హ౧౮-౧౦భ౩-౧౮రా౧౨ ౬పూఫ౪రవిః౪౩-౧౬అహః౩౦-౩౩ సిద్ధయోగః వైష్ణవానాం
	11		౨౬	ఆబాన్ నెల ఫసలి ౧౩౩౪	౫	గు॥అ౩౭-౦రో౪-౫౭గ౭-౩౦బా౫-౦ది౯-౯నూర్యసావర్ణిక మన్వాదిః మధ్యాష్టమి రుద్రాష్టమి భు౪-౨౧చ౨౦
	12		౨౭		౬	శు॥న౪౦-౯మృ౮-౪౪సి౧౭-౩౪తై౮-౪౫రా౧-౪కేవే అవిర్నవమీ శక్రోత్థాపనం భు౪-౩౧చ౨౧
	13		౨౮		౭	శ॥ద౪౪-౩౯ఆర్ద్రి౧౪-౫వ్యతీ౧౮-౮వ౧౨-౩౨రా౧౬-౨౫ వ్యతీపాత మహాలయః భు౪-౪౨చ౨౨
	14		౨౯		౮	ఆ॥ఏ౪౯-౧౧పున౧౯-౫౨వ౯-౩బ౧౬-౫౪రా౧౧-౯ ఉత్తరఫల్గునీ ప్రథమచరణే స్త్రీపుంనక్షత్రే పాదజల రాశౌ రవిః౯-౪ అహః౩౦-౨౫ సర్వేషామేకాదశీ భు౪-౫౨చ౨౩
	15		౩౦		౯	సో॥ద్వా౫౪-౧౬పుష్య౨౫-౫౨ప౨౦-౧౦కౌ౨౧-౨౯త్యాజ్యాభావః యతీనాంమహాలయః రాక్రాం భు౫-౩చ౨౪
	16		౩౧		౧౦	మం॥త్ర౫౮-౧౫ఆశ్లే౩౧-౪౮శి౨౧-౧౦గ౨౫-౫౮ది౧-౦సిద్ధయోగః కలియుగాదిః ప్రదోషః భు౫-౧౩చ౨౫
	17		౧		౧౧	బు॥చతు౬౦-౧౦మ౩౭-౨౨సి౨౧-౫౯భ౩౦-౨౦ది౪-౩౫రా౨౮-౪౦త్యా౪-౨౦ఉఫ౨కన్యాయాంరవిః౩౪-౨౦ అహః౩౦-౨౧ షడశీతిపుణ్యకాలః పూర్వాహ్ణప్రభృతివిశస్త్రహతానాంమహాలయః మాసశివరాత్రిః అనధ్యయన చతుష్టయం భు౫-౨౪చ౨౬
	18	పెరటాశి నెల	౨		౧౨	గు॥చ౨-౦పూఫ౪౨-౨౦సా౨౨-౯శ౨-౦శేషః౨-౨౧అన్వాధానం మహాలయఅమావాస్య భు౦-౫౫చ౨౭
	19		౩		౧౩	శు॥●అమా౫-౧౧ఉఫ౪౬-౯శు౨౨-౨నా౫-౧౧ది౧-౩౨క్రాం కుక్రాం యోగకాలః పిండపితృయజ్ఞః దాహితృకకృత మహాలయః భు౦-౧౫చ౨౮

	బ౧౪ కన్యాయాం కు, బు, శు తులాయాం శుః బ౧౪ కన్యాయాంరవిః		రా
కే			కు బు ర
గు		శ	శు

కుజచారః
శు౯శు పుఫ౧కు౩౪-౧౫
శు౮గు పుఫ౨కు౨౩-౧౫
శు౧౩మం పుఫ౩కు౪౬-౧౫
బ౪ఆ పుఫ౪కు౫౧-౧౭
బ౧౦శు ఉఫ౧కు౨-౧౮
బ౧౪గు ఉఫ౨కు౧౫-౪

బుధచారః
శు౩శమ౨వక్రి బు౪౬-౧౮
ప్రాగుదయంబు౪౬-౪
శు౧౨సో బుధవక్రత్యాగః
౨౩-౪
బ౮గు మఖ బు౩౮-౧౫
బ౫సో మఖ౩బు౪౮-౧౮
బు౯గు మఖ౪బు ౩౦-౫౭

బ౧౪ఆ పుఫ౧బు ౫౬-౪
బ౧౪బు పుఫ౨ బు౨౬-౫
గురుచారః
శు౯శు పూషా౨వక్రిగు౧౧-౧
బ౪ఆ గురువక్రత్యాగః ౧౮-
బ౧౪గు పూషా౩బుధ్వే గు
శు౨శు ఉఫ౪శు౭-౧౮

శు౫సో హస్త౧శు౩౪-౫
శు౮గు హస్త౭శు౧౮-౪
శు౧౧ఆ హస్త౩శు౬-౫౦
శు౧౩మ హస్త౪శు౫౭-౫
బ౨చిత్త౧శు ౩౮-౫
బ౫సో చిత్త౨శు౨౪-౧౭
బు౯గు చిత్త౩శు ౧౬-౪

బ౧౧ఆ చిత్త౪శు౪౧-౧౪
బ౧౩మ స్వాతి౧శు౪౭-౧౪
బ౩౦శు స్వాతి౨శు౩౪-౧౫
శనిచారః
శు౯శు స్వా౪శని ౨౯-౧౧
రాహుకేతుచారా
శు౮గు పుష్య౨రాహుః
ఉషా౪కేతు ౩౧-౪

౨౪దివి౮-౯ ఉఫ౩రవిః౫౯-౨౦అహః౩౦-౧౩ దేవీనవరాత్రప్రారంభః

20 ౪ ౧౪ శ॥శుక్లప్ర౭-౨౪హ౪౯-౧౦శు౨౦-౫౯బ౭-౨౪దివి౮-౯ చంద్రోదయః భుం-౨౫చ౯
కలశస్థాపనం ఉత్తరశృంగోన్నత చంద్రోదయః భుం-౩౫చ౧౪బ్బీలనల్

21 ౫ ౧౫ ఆ॥ద్వి౮-౩౨చి౫౧-౩౪బ్ర౯-౩కౌ౮-౩౨దివి౯-౫౮ప్రీతి ద్వితీయా భుం-౪౫చ౨

22 ౬ ౧౬ సో॥తృ౮-౨౭స్వా౫౨-౨౫విం౧౬-౧౦గ౮-౨౭దివి౫-౪౮శక్రాం స్తనవృద్ధిగౌరీవ్రతం భుం-౫౬చ౩ [అమృతసిద్ధయోగఃభు౧-౬చ౪

23 ౭ ౧౭ మం॥చ౭-౭వి౫౧-౪౬వై౧౨-౧౭భ౭-౭దిౕ౬-౧ ఉపాంగలలితావ్రతం భుం-౫౬చ౩ తులాయనగతో రవిః౪౮-౪౦అహః౩౦-౪

24 ౮ ౧౮ బు॥పం౪-౩౪అనూ౫౦-౪వి౭-౨౬బా౪-౩౪ది౧-౩౦ఉఫ౪రవిః౨౩-౫౦ అనూ౮-౨౬ అవమభు ౧-౧౬చ౫

25 ౯ ౧౯ గు॥ష౧-౦ఏవ్యం౫౫-౨౦జ్యే౪౭-౨౦ప్రీతి౧-౪౦ఆయు౫౩-౪౫వై౧-౦౯-౨౭-౪౦ది౩-౨౬ దగ్ధయోగసరస్వతీపూజ, కాళికాష్టమిదుర్గాష్టమీభు౧-౨౬

26 ౧౦ ౨౦ శు॥అ౫౦-౪౫మూ౪౩-౪౪సౌ౪౭-౧౩భ౨౩-౫౮రా౯-౩౭దగ్ధ-౪౪రా౨౭-౧౭ హస్తా ౧ప్రథమచరణే స్త్రీపుంనక్షత్రే పూ

27 ౧౧ ౨౧ శ॥నర౪-౩౪పూషా౩౯-౩౧శో౪౦-౪బా౧౭-౩౭ది౬-౪౨౭-౧౭ మహానవమీస్వారోచిషమన్వాదిఃదుర్గాబలిఃసువాశినీపూజాభు౧-౩౬చ౭
ర్ణజలరాశౌరవి౪౭-౫౦అహః౨౯-౫౮

28 ౧౨ ౨౨ ఆ॥ద౩౮-౧౫ఉషా౩౪-౫౦అతి౩౧-౫౯ తై౧౧-౨౭ శేషః౧-౩౮రా౧౪-౪సోపపదం విజయదశమీ శమీపూజ రా
జ్ఞాం పట్టాభిషేకః కలశోద్వాసనం ద్విదళవ్రతారంభః దానఫలవ్రతారంభః భు౧-౪౬చ౮

29 ౧౩ ౨౩ సో॥ఏ౩౧-౨౩శ్ర౩౦-౨సు౨౧-౫౧వ౪-౫౦రా౯-౩౩దగ్ధయోగః సర్వేషా మేకాదశీ గోద్వాదశీభు౧-౫౭చ౯
పద్మనాభద్వాదశీ ప్రదోషఃభు౨-౭చ౧౦

30 ౧౪ ౨౪ మ॥ద్వా౨౫-౧౪ధని౨౫-౧౫ధృతి౧౫-౪౯బా౨౫-౧౪రా౧౨-౪౩ హస్తా౨ రవిః ౧౧-౨౪ అహః౨౯-౫౧ తిథిద్వయం

31 ౧౫ ౨౫ బు॥త్ర౯-౨౪శత౨౧-౫౯శూ౮-౧౦తై౯-౨౪రా౭-౧౬ హస్తా౨ రవిః ౧౧-౨౪ [చంద్రదర్శనంభు౨-౨౭చ౧౨
షడశీతిముఖో రవిః ౫౨-౧౦అనధ్యయనచతుష్టయం భు౨-౧౭చ౧౧

1 ౧౬ ౨౬ గు॥చతు౧౪-౯పూభా౧౮-౪౬గం౦-౫౨వృ౫౩-౨౨వ౧౪-౯రా౧౨-౪అన్వాధానం కౌముదీపూజా స్త్రీణాం

2 ౧౭ ౨౭ శు॥○పూ౧౦-౬ఉభా౧౬-౨౭ధృ౪౮-౫౦బా౧౦-౬రా ౧౫-౫౯యాగకాలః ఆగ్రయణంభు౨-౩౭చ౧౩

3 ౧౮ ౨౮ శ॥కృప్ర౬-౫౮రే౧౫-౧౩వ్యా౪౪-౧౨కౌ౬-౫౮త్యాజ్యాభావః హస్తా ౩ రవిః
౩౪-౪౦అహః౨౯-౪౫భు౨-౪౮చ౧౪

4 ౧౯ ౨౮ ఆ॥ద్వి౫-౨అశ్వి౧౫-౦హ౪౦-౩౨౧౫-౨దివి౫-౧౧రా౯-౪౬భు౨-౫౮చ౧౫

5 ౨౦ ౩౦ సో॥తృ౪-౨౧భ౧౬,౨౦వ౩౭-౫౧భ౪-౨౧రా౧౭-౪౭చంద్రోదయో మాౕవ్రతం
భు౩-౮చ౧౬

6 ౨౧ ౧ మ॥చ౪-౫౬కృ౧౮-౪౫సి౩౬-౮బా౪-౫౬త్యాజ్యాభావః హస్తా౪ రవిః౫౭-౩౨
అహః౨౯-౪౦శేభు౩-౧౮చ౧౭ [౧౮

7 ౨౨ ౨ బు॥పం౬-౩౮రో౨౨-౧౨వ్య౩౫-౧౧తై౬-౩౮దివి౦-౪౩రా౭-౩౨భు౩-౨౮చ

8 ౨౩ ౩ గు॥ష౯-౨౪మృ౨౬-౩౬వ౩౫-౧౯వ౯-౨౪రా౧౯-౪౫దగ్ధయోగఃభు౩-౩౮చ౧౯

9 ౨౪ ౪ శు॥స౧౩-౨ఆర్ద్ర౩౧-౪౯ప౩౫-౨౪బ౧౩-౨త్యాజ్యాభావః అనధ్యయనద్వయంభు౩-౪౯చ౨౦

10 ౨౫ ౫ శ॥అ౧౭-౧౫పు౩౭-౩౨శి౩౬-౧౨కౌ౧౭-౧౫దివి౪౦రా౨౯-౫౯త్యా౪-౨౩చిత్తా౧ప్రథమచరణే స్త్రీపుంనక్షత్రే
పూర్ణజలరాశౌ రవిః ౧౯-౪౦అహః౨౯-౩౨ నవమీతిథి భు౩-౫౯చ౨౧

11 ౨౬ ౬ ఆ॥ న ౨౧-౫౧ పుష్య ౪౩-౩౧ సి ౩౭-౨౯ గ౨౧-౫౧ శేషః ౩-౫౩ శూన్యతిథిః రాక్రాం భు ౪-౯ చ౨౨

12 ౨౭ ౭ సో॥ ద ౨౬-౩౩ ఆశ్రే ౪౯-౩౧ సా ౩౯-౧౨ భ ౨౬-౩౩ ది౧౮-౩౩దశమీతిథిఃఅమృతయోగః భు౪-౧౯చ౨౨

13 ౨౮ ౮ మ॥ప౩౧-౧మ౫౫-౩శు౩౮-౫౯బా౩౧-౧దివి౨౨-౧౭చిత్తా౨ద్వితీయేరవిః౪౧-౨౬అహః౨౯-౨౬సర్వేషామేకాదశీ

14 ౨౯ ౯ బు॥ ద్వా ౩౫-౩పూఫ౬౦-౮శు౩౯-౨౪కా౩-౧౪దిౕ౬-౪౯ భు ౪-౪౧చ౨౫ [భు౪-౨౦చ౨౪

15 ౩౦ ౧౦ గు॥ త్ర ౩౮-౨౦పూఫ ౦-౧౪బ్ర౩౯-౧౬గ౬-౫౪ది౧౯-౩౦ నరకచతుర్దశీ స్నానం చంద్రోదయకాలే కర్తవ్యం
ప్రదోషఃభు ౪-౫౨చ౨౫

16 ౩౧ ౧౧ శు॥చతు౪౦-౪౦ఉఫ౪-౩౧ఐం౦-౩౮-౯భ౯-౩౩ది౨౬-౪౧మాసశివరాత్రినరకచతుర్దశియమతర్పణభు౫-౨చ౨౬

17 ౧ ౧౨ శ॥●అమా౪౧-౫౩హ౭-౫౨వై౩౬-౩౩చతు౧౧-౨౪ది౨౮-౩౫ చిత్తా ౩తులాయాంరవిః ౨-౪౯ అహః౨౯-౧౯
అన్వాధానం పిండపితృయజ్ఞః దీపావళిః ఘూర్జరాణాం సంవత్సరాదిః కేదారవ్రతం విషువత్పుణ్యకాలః సంక్ర
మణాత్పరం దశఘటికాః భు ౫-౧౩చ౨౭

సెప్టెంబరు ౧౯౨౫ — అక్టోబరు ౧౯౨౫

.	శుక్రన్యాయాం బు, బ౩౦ తులా రవి, బ౩వృశుక్ర బ౧౧తులాబు		రా
కే			బు
గు		శ శు	కు ర

కుజచారః
శు౪మంఉఫ౩కుజ౨౫-౧౮
శు౧౦ఆ ఉఫ౪కు౩౭-౧౮
శు౧౫శు హ స్త౧కు౪౭-౬
బ౫బు హ స్త౨కు౬-౧౮
బ౧౧మం హ స్త౩కు౮-౧౧
బుధచారః
శు౧౪ పూఫ౩ బు౩౯-౧౮

శు౩సో పూఫ౪బు౫౪-౧౫
శు౬గు ఉఫ౧బు౧౧-౮
శు౯గు ఉఫ౨బు౨౨-౧౧
శు౧౧సో ఉఫ౩బు౨౫-౬
శు౧౩బు ఉఫ౪బు ౨౫-౬
ప్రాగస్త బుధః ౪-౧౮
శు౧౫శుహస్త౧బు౭౦-౧౧
బ౨ఆ హ౨బు౧౯-౪

బ౪మ హస్త౩బు౧౫-౧౮
బ౬గు హ స్త౪బు౧౦-౧౧
బు౮శ చిత్త౧బు౧౧-౫
బ౯ఆ చిత్త౨బు౫౯-౪
బ౧౧మం చిత్త౩బు౫౧-౫
బ౧౩గు చిత్త౪బు౪౫-౬
బ౩౦ శస్వా౧బు౩౯-౫
గురుచారః నాస్తి

శుక్రచారః
శు౩సో స్వాతి౩శు౨౬-౫
శు౬గు స్వాతి౪శు౧౨-౫
శు౧౦ఆవిశా౧శు౬-౧౫
శు౧౨మం విశా౨శు౫౬-౪
శు౧౫శు విశా౩శు౪౩-౫
బ౩సో విశా౪శు౩౨-౬
బ౮ఆ ౧శు౨౧-౫

బ౯ఆ అనూ౨శు౧౭-౧౮
బ౧౨బు అనూ౩శు౩-౧౫
బ౧౪శు అనూ౪శు౫౯-౫
శనిచారః
శు౧౫ శుక్రవారం విశా ౧
బుజ్యేశః ౩౯-౧౧
రాహు కేతుచారా నాస్తి

అమృతాంజనము దురదను [illegible]

శ్రీ క్రోధననామసం॥ కార్తీకమాస తిథివారాదయః, శాలివాహనశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬, హూణ 1925

అక్టోబరు నెల

18 ౨ ౧౩ ఆ॥శుక్ల ప్రత౨-౩ చి౧౦-౨వి౩౩-౫౦కిం౧.౨.౧౫ది.౨౪-౧౬గక్రాంయాగకాలః కార్తీకస్నానప్రారంభః బలిపాడ్యమిః
ఆకాశదీపారంభః భుం-౧౦చ.౨౮ [చ౨౯

19 ౩ ౧౪ సో॥ద్వి౪౦-౩౬స్వా౧౧-౧ప్రీ౨౯-౫౨బా౧౧-౬ది.౨౪-౫౭ఉత్తరశృంగోన్నతచంద్రోదయయమద్వితీయాభుం-౨౧

20 ౪ ౧౫ మం॥తృ౩౮-౫౧౧౦-౪౭ఆయు౨౫-౫౯తై౯-౨౪ది.౨౦-౩౨చిత్తారరవిః౨౩-౫౦అహః౨౯-౧౧ శక్రాం సిద్ధయోగః
త్రిలోచన గౌరీవ్రతం భుం-౩౧చ౧౪బ్బిలాసాని

21 ౫ ౧౬ బు॥చ౩౪-౨౫అను౯-౨౧సౌ౯-౪౮వ౬-౨౦ది.౨౨-౩౨ నాగచతుర్థి అమృతసిద్ధయోగః భుం-౪౨చ.౨

22 ౬ ౧౭ గు॥పం౨౯-౪౫జ్యే౬-౫౪శో౧౩-౨౨బ౨-౧౫రావి౩౦-౩౫త్యాప్ర౩-౪౬ రావే సిద్ధయోగః భుం-౫౨చ౩

23 ౭ ౧౮ శు॥ష౨౪-౧౫మూ౩-౩౨పూషా౫౬-౭అతి౬-౧౨సు౫౨-౨౬తై౨౪-౧౫శేషః౩-౩౨ ది.౨౫-౩౨ స్వాతీ ప్రథమ
చరణే శ్రీ శ్రీ నక్షత్రే పూర్ణజలరాశౌ రవిః ౪౪-౨౦షష్ఠితిథిః భు౧-౩చ౪

24 ౮ ౧౯ శ॥స౧౮-౩౦ఉషా౫౫-౮ధృతి౫౦-౩౦వ౧౮-౩౦ది౧౮-౨౮ వృశ్చికాయనగతో రవిః౮-౪౦అహః౨౯-౩ తిథిద్వయం
సావిత్రీకల్పః అనధ్యాయనద్వయం భు౧-౧౩చ౫

25 ౯ ౨౦ ఆ॥అ౧౧-౫౯శ్ర౫౦-౧౯శూ౪౨-౯బ౧౧-౫౯ది౪-౨౦రా౩౦-౩౦గోష్ఠాష్టమి కృతయుగాదిః భు౧-౨౩చ౬

26 ౧౦ ౨౧ సో॥న౫-౩౫ధ్యం౫౩-౪౮ధ౪౫-౫౨గం౩౩-౫౨కౌ౫-౩౫శేషః౩-౧౬రవే అవమ భు౧-౩౪చ౭

27 ౧౧ ౨౨ మం॥ఏ ౫౩-౧౭శత౪౧-౪౭వృ౨౬-౧౬వ౨౬-౨౦ది౨-౧౦రా౨౭-౨౨ స్వాతీ ౨రవిః ౪-౩౦ సార్వత్రా మేకాదశీ
ఉత్థానైకాదశీ భు౧-౪౪చ౮ [వమన్వాదిః యోగీశ్వరద్వాదశీచిలుకుద్వాదశీ క్షీరాబ్ధిమహోత్సవః భు౧-౫౫చ౯

28 ౧౨ ౨౩ బు॥ద్వా౪౮-౧౨పూభా౩౮-౧౧ధృ౮-౫౩బ౯-౫౪ శేషః౦-౩౭కువే సిద్ధయోగః వైష్ణవానా మేకాదశీ స్వాయంభు

29 ౧౩ ౨౪ గు॥త్ర౪౪-౮ఉభా౩౫-౪౯వ్యా౧౨-౧౫కౌ౧౬-౫ది౧-౧౧ ప్రదోషః భు౨-౫చ౧౦

30 ౧౪ ౨౫ శు॥చ౪౧-౮రే౩౪-౯హ౬-౯గ౧౨-౩దిన౫-౪స్వాతీ౩రవిః౨౪-౧౦అహః౨౮-౫౬అమృతసిద్ధయోగః తులశీవ్రతో
ద్యాపనంవైకుంఠచతుర్దశీ భు౨ ౧౫చ౧౧ [ధాత్రీపూజ వ్యాసపూజ శ్రీణాంచంద్రదర్శనం భు౨-౨౬చ౧౨

31 ౧౫ ౨౬ శ॥○ పూ ౩౯-౯ అశ్వ ౩౩-౫౯వ౧-౧౭సి౫౧-౪౨భ౧౦-౨౩ది.౨౪-౨రా౨౯-౩౧ అన్వాధానం జ్వాలాతోరణం

నవంబరు నెల

1 ౧౬ ౨౭ ఆ॥కృప్ర౩౮-౪౬భ౩౪-౫౩వ్యతీ౫౩-౩౦బా౯-౩ శేషః౨-౨౭ యాగకాలః భు౨-౩౭చ౧౩ [భు౨-౪౮చ౧౪

2 ౧౭ ౨౮ సో॥ద్వి౩౯-౨౪కృ౩౬-౫౮వ౫౧-౫౪తై౯-౫ది౫-౫౫స్వాతీ౪రవి౪౩-౩౦అహః౨౮-౫౦ చాతుర్మాస్యద్వితీయా

3 ౧౮ ౨౯ మం॥తృ౪౧-౨౧రో౪౦-౧౩ప౫౦-౪౩వ౧౦-౨౨ది౯-౮రా౨౬-౯ సిద్ధయోగః భు౨-౫౮చ౧౫

4 ౧౯ ౩౦ బు॥చ౪౪-౧౫మృ౪౪-౨౬శి౫౦-౧౬బ౧౨-౪౬త్యాజ్యాభావః కేశేభు౩-౮చ౧౬

5 ౨౦ ౧ గు॥పం౪౮-౨౭ఆర్ద్ర౪౯-౪౪సి౫౦-౨౨కౌ౬-౯ది౭-౧౭సిద్ధయోగః భు౩-౧౯
చ౧౭

6 ౨౧ ౨ శు॥ష౫౨-౨౩పున౫౫-౩౦సా౫౧-౭గ౨౦-౧౧ది౨౨-౩౭విశాఖ౧ప్రథమచరణే
శ్రీ పునక్షత్రే పాదజలరాశౌ రవిః౨-౨౦అహః౨౮-౪౧భు౩-౩౦చ౧౮

7 ౨౨ ౩ శ॥స౫౭-౮పుష్య౬౦-౮సు౫౨-౦భ౨౪-౪౬ది౨౭-౨౧ భు౩-౪౦చ౧౯

8 ౨౩ ౪ ఆ॥అ ౬౦-౧౦ పుష్యం ౦-౫౬సు౫౨-౫౮ బా ౨౮-౩౬రా౭-౨౭ త్రిదినస్పృక్
ఇంద్రసావర్ణిక మన్వాదిః అనధ్యాయః భు౩-౫౧చ౨౦

9 ౨౪ ౫ సో॥అ౨-౩ఆశ్రే౭-౪బ్ర౫౩-౪౭కౌ౨-౩రా౧౧-౧౫విశా౨రవిః౨౪-౧౦అహః

10 ౨౫ ౬ మం॥న౬-౨౮మ౧౨-౪౯ఐ౫౪-౧౭గ౬-౨౮రా౧౫-౫౩ భు౪-౧౧చ౨౨ [౨౮-౩౭భు౪-౧చ౨౧

11 ౨౬ ౭ బు॥ద౧౦-౩౨పూఫ౧౮-౬వై౫౪-౧౭భ౧౦-౩౨రా౯-౭భు౪-౨చ౨౩ [భు౪-౩౨చ౨౪

12 ౨౭ ౮ గు॥ఏ౧౩-౫౫ఉఫ౨౨-౪౦వి౫౩-౩౭బా౧౩-౫౫రా౧౬ ౨రవిశా౩రవిః౩౯-౧౨అహః౨౮-౩౦సర్వేషా మేకాదశీ

13 ౨౮ ౯ శు॥ద్వా౧౬-౯హ౨౬-౧౦ప్రీ౫౧-౫౮తై౧౬-౯రా౨౮-౨౩త్రయోదశీతిథిః ప్రదోషః యమదీపం భు౪-౪౩చ౨౫

14 ౨౯ ౧౦ శ॥త్ర౧౭-౨౦చి౨౮-౨౧ఆయు౪౯-౧౩వ౧౭-౨౭రా౧౪-౧౩చతుర్దశీతిథిమాసశివరాత్రిఅనధ్యాయనచతుష్టయభు౪-౫౪

15 ౩౦ ౧౧ ఆ॥చ౧౭-౨౩స్వా౨౯-౫౪సౌ౪౫-౫౯శ౧౭-౨౩ రా౧౫-౨౭విశా౪వృశ్చికే రవిః౫౬-౪౪అమాతిథిః శుక్రాం భు౫-౪

16 ౧ ౧౨ సో॥● అమా౧౬-౯విశా౨౯-౫౭శో౪౧-౩౧నా౧౬-౯రా౧౧-౨౦వృశ్చికాంశేక్రాంఅన్వాధానంపిండపితృయజ్ఞః
హరిపదపుణ్యకాలఃఉదయప్రభృతిప్రహరద్వయపర్యంతంఅమాసోమవారవ్రతం త్రేతాయుగాంతః భు౦-౧చ౨౭

	బ౨ తులా కుజ శు౧౮వృశ్చికే బు శు౧౫ధనుషి శు బా౪వృశ్చికేరవి		రా
కే			
గు	శు	బు శ ర	కు

కుజచారః
శు౧హస్తా౪కు౧౬-౧౮
శు౬శుచిత్త౧కు౨౫-౪
శు౧౨-బుచిత్త౨కు౩౨-౧౫
శు౧౩- గు ప్రాగుదయం కు ౧౫-౧౮
బ౨సోచిత్త౩కు౩౯--౧౧
బ౭శుచిత్త౪కు౪౫-౬
బ౧౧గుస్వాతి౧కు౪౮-౬

బుధచారః
శు౧ఆస్వాతి౨బు౩౩-౧౮
శు౪బుస్వా౩బు౨౭-౬
శు౬శుస్వా౪బు౨౩-౧౬
శు౮ఆవిశా౧బు౧౮-౧౨
శు౧౧మంవిశా౨బు౧౫-౧౮
శు౧౩గువిశా౩బు౧౮-౪
శు౧౫శవిశా౪బు౧౬-౧౮
బ౧ఆపశ్చాదుదబు౫-౩౨
బ౨సోఅనూ౧బు౧౬-౪
బ౪బుఅనూ౨బు౨-౩౪
బ౬శుఅనూ౩బు౩౫-౬
బ౮ఆఅనూ౪బు౫౬-౩
బ౧౦బుజ్యేష్ఠ౧బు౧౯-౧౫
బ౧౨శుజ్యే౨బు౨౩-౧౪
బ౩౦సోజ్యే౩బు౧౬-౧౨

గురుచారః
శు౧౨బుపూషా౪గు౩౬-౫

శుక్రచారః
శు౨సోజ్యేష్ఠ౧శు౫౬-౧౨
శు౫గుజ్యే౨శు౪౨-౩
శు౮ఆజ్యే౩శు౫౦-౧౫
శు౧౨బుజ్యే౪శు౪౭-౧౨
శు౧౫శుమూ౧శు౩౮-౧౧
బ౩మంమూ౨శు౯-౬
బ౬శుమూ౩శు౩౯-౧౮
బ౯సోమూ౪శు౨-౪
బ౧౧గుపూషా౧శు౪౩-౬
బ౧౪ఆపూషా౨శు౪౬-౩

శనిచారః
శు౧ఆపశ్చాద స్తం శనిః
౩౫-౧౮
శు౧౫శవిశా౨శని౯-౧౯

రాహుకేతుచారౌ
శు౧౩గుపుష్య౧రాహు
ఉషా౩ కేతుః౨౫-౧౪

అమృతాంజనము అన్ని చోట్ల దొరకును

శ్రీ క్రోధననామ సం॥ మార్గశిరమాస తిథివారాదయః, శాలివాహనశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬, హూణ 1925

నవంబరు ౨౫

17	౨	౧౩	మం॥ శుక్లప్ర౧౩-౪౮ అనూ౨౮-౪౮ అతి౩౬-౫ బ౧౩-౪౮ రా౧౩-౫౬ యాగకాలః ఉత్తరశృంగోన్నత చంద్రోదయః భుం-౧౨చ౨౯
18	౩	౧౪	బు॥ ద్వి౧౦-౪ జ్యే౨౬-౩౨ సు౨౯-౪౭ కా౧౦-౪ త్యాజ్యాభావః అమృతసిద్ధయోగః భుం-౨౩చ౧ జమాదిలవల్ [౩౪చ౨
19	౪	౧౫	గు॥ తృ౫-౨౭ మూ౨౩-౨౦ ధృ౨౨-౪౪ గ౫-౨౭ ది౧౯-౩౩ రా౧౭-౨౮ అనూరాధ౧ రవి౧౪-౧౦ అహః౨౮-౧౮ భుం-
20	౫	౧౬	శు॥ చం-౧౪ ఏష్యం౫౪-౫ పూషా౯-౨౬ శూ౧౫-౮ భం-౧౪ బ౨౭-౨ రా౯-౪౩ అవమ భుం-౪౬చ౩
21	౬	౧౭	శ॥ ష౪౭-౪౨ ఉషా౧౫-౧౨ గం౭-౮ వ్య౫౧-౪౭ కా౨౦-౫౦ ది౨౪-౨౫ స్కందషష్ఠి శీతఘ్నదానాని భుం-౫౭చ౪
22	౭	౧౮	ఆ॥ స౪౧-౧౭ శ్ర౧౦-౯ ధృ౫౦-౧౬ గ౧౪-౨౨ ది౯-౪౩ అనూ౨ రవిః౩౧-౩౦ అహః౨౮-౧౬ ధనురాయనగతో రవిః ౫౫-౬ మిత్రసప్తమీ భానుసప్తమి భు౧-౮చ౫
23	౮	౧౯	సో॥ అ౩౫-౮ ధని౫-౫౬ వ్యా౪౨-౩౭ భ౮-౧౨ ది౨౨-౩౩ శవే భు౧-౯చ౬
24	౯	౨౦	మం॥ న౨౯-౨౯ శత౧-౨౩ పూభా౫౬-౧౧ హ౩౪-౫౨ బా౨-౫౬ ది౧౬-౨౩ ప్రళయకల్పః భు౧-౩౧చ౭
25	౧౦	౨౧	బు॥ ద౨౪-౩౫ ఉభా౫౪-౫౮ వ౨౮-౫ గ౨౪-౩౫ ది౨౦-౩౭ అనూ౩ రవిః౪౮-౨౦ అహః౨౮-౧౦ భు౧-౪౨చ౮
26	౧౧	౨౨	గు॥ ఏ౨౦-౩౭ రే౫౩-౨౨ సి౨౧-౫౪ భ౨౦-౩౭ ది౨౪-౧౦ తిథిద్వయం సర్వేషామేకాదశీ భు౧-౫౩చ౯ [చ౧౦
27	౧౨	౨౩	శు॥ ద్వా౧౭-౪౪ అశ్వి౫౨-౫౧ వ్యతీ౧౬-౩౨ బా౧౭-౪౪ రా౧౪-౧౬ త్రయోదశీతిథిః మత్స్యద్వాదశీ ప్రదోషః భు౨-౪
28	౧౩	౨౪	శ॥ త్ర౧౬-౧౦ భ౫౩-౩౪ వ౧౨-౯ తై౧౬-౧౦ ది౧౭-౭ హనుమద్వ్రతం పాషాణచతుర్దశీ దత్తాత్రేయజయంతిః అనధ్య [భు౨-౨౭చ౧౨ యనచతుష్టయం భు౨-౧౬చ౧౧
29	౧౪	౨౫	ఆ॥ చ౧౫-౪౦ కృ౫౫-౧౪ ప౮-౪౩ వ౧౫-౪౦ ది౨౪-౨౪ అనూ౪ రవిః ౫-౦ అహః౨౮-౨౮ స్త్రీణాం చంద్రదర్శనం
0	౧౫	౨౬	సో॥ ☉ పూ౧౬-౩౧ రో౫౮-౪౩ శి౬-౫౮ బ౧౬-౩౧ రా౯-౬ ప్రతిప తిథిః అన్వాధానం భు౨-౩౮చ౧౩
1	౧౬	౨౭	మం॥ కృప్ర౧౮-౩౦ మృ౬౦-౧౦ సి౪-౧౦ కా౧౮-౩౦ ది౧౩-౩౯ శూన్యతిథిః యాగకాలః శవే భు౨-౪౯చ౧౪
2	౧౭	౨౮	బు॥ ద్వి౨౧-౩౬ మృ౨-౩౦ సా౩-౫౭ గ౨౧-౩౬ ది౨౫-౧౩ జ్యే౧ రవిః ౨౧-౨౦ అహః౨౮-౬ ద్వితీయాతిథిః శవే సిద్ధయోగః అమృతయోగః భు౩-౧చ౧౫
3	౧౮	౨౯	గు॥ తృ౨౫-౨౭ ఆర్ద్ర౭-౨౩ శు౩-౪౭ భ౨౫-౨౭ రా౧౨-౨ భు౩-౧౨చ౧౬
4	౧౯	౧	శు॥ చ౨౯-౫౮ పున౧౨-౫౪ శు౪-౮ బా౨౯-౫౮ రా౬-౪౫ సర్వమునీనాం తుంగ భద్రానదీ పుష్కరప్రవేశః ౪౨-౧ స్నానాదికం పరేహని ప్రభృతి కర్తవ్యమ్ భు౩-౨౩చ౧౭
5	౨౦	౨	శ॥ పం౩౪-౪౪ పుష్య౯-౪౬ బ౪-౫౦ కా౨-౨౧ రా౨౫-౫౪ జ్యేష్ఠా౨ రవిః ౩౭-౩౦ అహః౨౮-౪ రవే రాక్రాం భు౩-౩౫చ౧౮ [భు౩-౪౬చ౯
6	౨౧	౩	ఆ॥ ష౩౯-౩౭ ఆశ్లే౨౪-౪౭ ఐం౫-౫౫ గ౭-౧౨ రా౨౯-౩౮ త్యాప్ర౪-౨౩
7	౨౨	౪	సో॥ స౪౪-౧౧ మ౩౦-౩౮ వై౬-౪౨ భ౧౧-౫౫ శేషః౨-౫౮ రా౨౪-౩౨ తిస్రోష్టకాః భు౩-౫౭చ౨౦
8	౨౩	౫	మం॥ అ౪౮-౪౩ పూఫ౩౬-౩ వి౭-౧౪ బా౧౬-౯ రా౨౭-౨౯ జ్యేష్ఠా౩ రవిః ౫౩-౩౬ అహః౨౮-౨ సిద్ధయోగః అనధ్యాయః కాలభైరవాష్టమి భు౪-౮ చ౨౧
9	౨౪	౬	బు॥ న౫౨-౪ ఉఫ౪౧-౪ ప్రీ౭-౩౬ తై౨౦-౧౪ త్యాజ్యాభావః బు౪-౯ చ౨౨
10	౨౫	౭	గు॥ ద౫౪-౮ హ౪౪-౩౮ ఆయు౬-౪౦ వ౨౩-౭ దివి౩-౧౮ భు౪-౩౦ చ౨౩
11	౨౬	౮	శు॥ ఏ౫౫-౨౫ చి౪౭-౧౪ సా౫-౧౭ బ౨౪-౪౬ ది౫-౩౦ సర్వేషాం ఏకాదశి భు౪-౪౧ చ౨౪
12	౨౭	౯	శ॥ ద్వా౫౫-౨౩ స్వా౪౮-౫౯ శో౩-౧౫ కా౨౫-౨౪ ది౧-౩౮ జ్యేష్ఠా౪ రవిః౯-౧౪ అహః౨౮-౦ భు౪-౫౨ చ౨౫
13	౨౮	౧౦	ఆ॥ త్ర౫౪-౫ వి౪౯-౧౦ అతి౨-౩ సు౫౬-౬ గ౨౪-౨ ది౩-౪ రావి౩౧-౩ కుక్రాంశ్రక్రాం ప్రదోషః భు౫-౪చ౨౬
14	౨౯	౧౧	సో॥ చతు౫౧-౩౦ అనూ౪౮-౨౬ ధృ౫౧-౦ భ౨౨-౪౯ శేషః౨-౩౯ మాసశివరాత్రిః అనధ్యయనత్రయం భు ౫-౧౫ చ౨౭
15	౧	౧౨	మం॥ ● అమా౪౭-౪౭ జ్యే౪౬-౨౪ శూ౪౪-౫౬ చ౯-౪౯ ది౧-౫౮ మూలా౧ ధనుషి రవిః౨౪-౫౦ అహః౨౭-౫౮ సంక్రమణాత్పరతః షడశీతి పుణ్యకాలః షోడశఘటికాః రక్రాం రావే అన్వాధానం పిండపితృయజ్ఞః భు౫-౨౬ చ౨౮

డిసెంబరు ౨౫

	బ౪మకశే గురుః శు౧౩ మకశేసు శు౯ధబుబ౩౦ధ రవిబ౬వృవక్రిబు		రా
కే			
సు శు	ర బు	కు శ	

కుజచారః
శు౧వమంస్వా౨కు౫౩-౬
శు౭ఆస్వా౩కు౫౬-౧౫
శు౧౨శుస్వా౪కు౫౮-౬
బ౨బువిశా౧కు౫౯-౬
బ౮మంవిశా౨కు౧-౧౮
బ౧౩ఆవిశా౩కు౧౫-౪

బుధచారః
శు౪శుజ్యే౪బు౫-౧౫
శు౯మం మూ౧బు౫-౪
శు౧౫సోబువక్రారంభః
మూ౧౮-౬
బ౩గుపశ్చాదస్తం బు౪౯-౪
బ౬ఆజ్యే౪బువక్రీ౩-౪

బ౧౦గుజ్యే౩వక్రీబు౩౯-౬
బ౧౪సోజ్యే౨వబు౨౨-౩
గురుచారః
శు౧వమంఉషా౧గు౪౪-౫
బ౪శుఉషా౨గు౪౨-౧
శుక్రచారః
[illegible]

శు౭ఆపూషా౪శు౫-౪
శు౧౦బుఉషా౧శు౫-౪
శు౧౩శుఉషా౨శు౩౫-౪
బ౧మంఉషా౩శు౫౬-౬
బ౫శుఉషా౪శు౨౦-౧౮
బ౯మంశ్రవ౧శు౫౩-౬

బ౧౨శుశ్రవ౨శు౪౪-౫
శనిచారః
శు౧౩శవిశా౩శనిః౯-౧౮
శు౧౪ఆప్రాగుదయం శనిః
౧౪-౩
రాహుకేతుచారా నాస్తి.

అమృతాంజనము

క్రోధననామ సం॥ పుష్యమాసతిథివారాద్ధయః, శాలివాహనశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬ హూణ, 1925-26.

డిసంబరు నెల	16		౨		౧౩	బు॥ శుప్ర౪౩-౪ మూ౪౩-౨౪ గం౩౮-౫ కిం౧౫-౨౩ రా౧౧-౩౪ రక్రాం యోగకాలః భుం౦-౬చ౨౯
	17		౩		౧౪	గు॥ ద్వి౩౭-౩౩ పూషా౩౯-౩౪ వృ౩౦-౨౧ బా౧౦-౧౯ ది౫-౪౮ రా౩౦-౧౦ త్యాప్ర౩-౪౩ ఉత్తరశృంగోన్నతచంద్రోదయః భుం౦-౧౮చ౩౦
	18		౪		౧౫	శు॥ తృ౩౧-౩౪ ఉషా౩౫-౧౪ ధృ౨౨-౩౬ తై౪-౩౫ శేషః ౧-౫౦ రా౧౬-౩౧ మూ౨ రవిః౪౦-౨౦ కేక్రాం అహః ౨౭-౫౫ భుం౦-౨౮చ౧ రజబ్
	19		౫	బహమన్ నెల	౧౬	శ॥ చ౨౫-౧౨ శ్ర౩౦-౩౯ వ్యా౧౪-౧౦ భ౨౫-౧౨ రా౧౧-౫౮ చతుర్థీతిథిః అమృతసిద్ధయోగః భుం౦-౩౦చ౨
	20		౬		౧౭	ఆ॥ పం౧౯-౫౪ ధని౨౬-౫ హ౬-౧౦ వజ్రం౫౧-౫౬ బా౧౯-౫౪ రా౧౪-౫౨ తిథిద్వయం కువే శవే భుం౦-౫౨చ౩
	21		౭		౧౮	సో॥ ష౧౨-౫౦ శత౨౧-౪౭ సిద్ధి౫౦-౭ తై౧౨-౫౦ రా౮-౪౮ మూ౩ రవిః౫౫-౪౩ అహః౨౭-౫౫ భు౧-౨చ౪
	22		౮		౧౯	మం॥ స౭-౧౦ పూభా౧౯-౦ వ్య౪౨-౪౫ వ౭-౧౦ రా౧౩-౨ మకరాయనగతో రవిః ౧౯-౧౨ అహః ౨౭-౫౪ అనధ్యయనద్వయం భు౧-౧౪చ౫
	23		౯		౨౦	బు॥ అ౨-౧౮ ఏవ్యం౫౫-౪౬ ఉభా౧౫-౪ వరీ౩౬-౨౫ బ౨-౧౮ రా౧౬-౨౨ అవమా నవమీతిథిః భు౧-౨౫చ౬
	24		౧౦		౨౧	గు॥ ద౫౫-౪౯ రేవ౧౩-౭ ప౩౦-౪౬ తై౨౭-౪ త్యాజ్యాభావః మూ౪ రవిః ౧౧-౧ అహః ౨౭-౫౪ భు౧-౩౩చ౭
	25		౧౧		౨౨	శు॥ ఏ౫౪-౩ అశ్వి౧౨-౪ శివ౨౬-౩ వణ౨౪-౫౪ ది౨-౧౫ రా౬-౨౦ రైవతమన్వాదిః స్మార్తైకాదశీ భు౧-౪౪చ౮
	26		౧౨		౨౩	శ॥ ద్వా౫౩-౫౧ భర౧౨-౩౫ సిద్ధం౨౨-౪౯ బ౨౩-౯ రా౧౫-౨౪ శ్రీవైకుంఠఏకాదశీ శ్రీవైష్ణవానాం మధ్వానాం ఏకాదశీ కూర్మద్వాదశీ శ్రీరంగక్షేత్రే ద్వారదర్శన మహోత్సవః భు౨-౦చ౯
	27		౧౩		౨౪	ఆ॥ త్ర౪౪-౫౦ కృ౧౪-౮ సా౧౯-౨౯ కౌ౨౪-౨౦ రా౨౮-౩ త్యా౪-౧౧ కువే శవే ప్రదోషః భు౨-౧౧చ౧౦
	28		౧౪		౨౫	సో॥ చతు౫౭-౩ రో౧౬-౫౫ శు౧౭-౩౭ గ౨౫-౨ శేషః౦-౯ రా౩-౫౨ పూషా౧ రవిః౨౬-౧౭ అహః౨౭-౫౭ అనధ్యయన చతుష్టయం భు౨-౨౩చ౧౧ [ద్యానం భు౨-౩౪చ౧౨
	29	మార్గళి నెల	౧౫		౨౬	మం॥ ○ పూ౬౦-౧౦ మృ౨౦-౪౧ శుక్ల౧౬-౩౪ భ౨౭-౪౩ రా౧౫-౨౪ కేవే త్రిద్యుస్పృక్ అన్వాధానం స్త్రీణాం చంద్ర
	30		౧౬		౨౭	బు॥ పూం౦-౨౬ ఆర్ద్ర౨౫-౨౪ బ్ర౧౬-౧౬ బం౦-౨౬ రా౩౧-౧౦ త్యాప్ర౪-౨౨ రవే యోగకాలః భు౨-౪౬చ౧౩
	31		౧౭		౨౮	గు॥ కృప్ర౪-౨౯ పున౩౦-౪౭ ఐ౧౬-౩౧ కౌ౪-౨౫ శేషః౨-౨౭ రా౨౪-౪౬ పూషా౨ రవిః౪౧-౩౦ అహః౨౭-౫౮ రాక్రాం భు౨-౫౭చ౧౪
1926 సం॥ జనవరి నెల	1		౧౮		౨౯	శు॥ ద్వి౯-౦ పుష్య౩౬-౩౯ వై౧౭-౧౦ గర౯-౦ త్యాజ్యాభావః భు౩-౮చ౧౫
	2		౧౯		౩౦	శ॥ తృ౧౩-౫౦ ఆశ్లే౪౨-౪౫ విష్కు౧౮-౦ భ౧౩-౫౦ ది౧౧-౫౪ చతుర్థీతిథిః భు౩-౨౦చ౧౬
	3		౨౦		౧	ఆ॥ చ౧౮-౪౪ మ౪౮-౩౭ ప్రీ౧౮-౫౧ బా౧౮-౪౪ ది౧౫-౪౧ పూషా౩ రవిః ౫౬-౪౩ అహః ౨౮-౦ శూన్యతిథిః భు౩-౩౧చ౧౭ [చ౧౮
	4		౨౧	ఇస్పందియార్ నెల ఫసలి ౧౩౩౫	౨	సో॥ పం౨౩-౯ పూఫ౫౪-౧౨ ఆయు౧౯-౨౭ తై౨౩-౯ ది౧౦-౯ భు౩-౪౩
	5		౨౨		౩	మ॥ ష౨౭-౨౪ ఉఫ౫౯-౧౨ సౌ౧౯-౪౬ వణ౨౭-౨౪ ది౧౩-౧౨ భు౩-౫౪చ౧౯
	6		౨౩		౪	బు॥ స౩౦-౪౦ హ౬౦-౧౦ శో౧౯-౧౬ బ౩౦-౪౦ ది౨౧-౩౩ సిద్ధయోగః త్రిస్రోష్టకాః భు౪-౫చ౨౦
	7		౨౪		౫	గు॥ అ౩౨-౫౭ హ౨-౫౪ అతి౧౮-౩౦ బా౨-౦ ది౨౩-౫౬ పూషా౪ రవిః౧౨-౩ అహః౨౮-౬ భు౪-౧౭చ౨౧
	8		౨౫		౬	శు॥ న౩౩-౫౫ చి౬-౦ సు౧౬-౨౪ తై౩-౨౭ ది౨౦-౨౪ భు౪-౨౯చ౨౨
	9		౨౬		౭	శ॥ ద౩౩-౫౦ స్వా౭-౪౬ ధృ౧౩-౧౧ వణ౩-౫౩ ది౨౧-౫౩ షడశీతిముఖః ౪౮-౯ భు౪-౪౦చ౨౩
	10		౨౭		౮	ఆ॥ ఏ౩౨-౨౦ విశా౮-౨౪ శూ౯-౪౬ బ౩-౨౧ ది౧౮-౯ ఉషా౧ రవిః౨౮-౯ అహః౨౮-౮ పశ్చాదస్తం గురుః ౪౭-౬ గురుమౌఢ్యారంభః భు౪-౫౧చ౨౪
	11		౨౮		౯	సో॥ ద్వా౨౯-౫౬ అనూ౭-౫౬ గం౫-౮ వృ౫౪-౧౬ కౌ౧-౮ ది౨౧-౪౨ కుక్రాం ప్రదోషః భు౫-౨చ౨౫
	12		౨౯		౧౦	మం॥ త్ర౨౬-౧౬ జ్యే౬-౧౨ ధృ౫౨-౧౪ వణ౨౬-౧౬ రా౨౫-౧౯ కుక్రాం సిద్ధయోగః భు౫-౧౩చ౨౬
	13		౧		౧౧	బు॥ చతు౨౧-౨౯ మూ౩-౨౮ పూషా౫౬-౨౩ వ్యా౪౫-౩౯ శ౨౧-౨౧ ది౨౫-౯ ఉషా౨ మకరే రవిః ౪౨-౪౦ అహః ౨౮-౧౦ తిథిద్వయం అనధ్యయనత్రయం భు౫-౨౪చ౨౭
	14	తై నెల	౨		౧౨	గు॥ ● అమా౧౫-౫౨ ఉషా౫౫-౪౫ హ౩౭-౫౦ నాగ౧౫-౫౨ ది౧౭-౫౨ రక్రాం కేక్రాం యోగకాలః ప్రతిపత్తిథిః పిండపితృయజ్ఞః ఉత్తరాయన పుణ్యకాలః ఉదయప్రభృతి ద్వావింశతిఘటికాపర్యంతం కూష్మాండదానాని సూర్యగ్రహణం భుం౦-౩చ౨౮

<table>
<tr><td></td><td></td><td></td><td></td></tr>
<tr><td></td><td colspan="2" rowspan="2">శు ౩ వృకు బ ౮
ధనుషి బుబ ౭ కుం
శు క్రే బ౧౪ మక
రవిశు౧గ్రైశనిః</td><td>రా</td></tr>
<tr><td>గు కే
శు</td><td></td></tr>
<tr><td>ర</td><td>శు బు</td><td>శ</td><td></td></tr>
</table>

కుజచారః
శు౩శువిశాఖకు౪-౫
శు౭మంఅనూ౧కు౫౯-౩
శు౧౩అ అనూ౨కు౫౫-౪
బ౨శుఅనూ౩కు౪౭-౬
బ౭బుఅనూ౪కు౪౫-౩
బ౧౨సోజ్యే౧కు౩౬-౪

బుధచారః
శు౪శ్రప్రాగుదయం బుధః
౫౦-౩౨
శు౬సోజ్యే౧వక్రీబు౧౪-౩
శు౮బుబుధవక్రత్యా౧౯-౩
శు౧౧శుజ్యే౨ఋజ్వీబు౧౫-
బ౭గుజ్యే౩బు౪౯-౩ [౯

బ౫సోజ్యే౪బు౫-౧౧
బ౮సమూ౧బు౯-౧౪
బ౧౦శమూ౨బు౫౭-౧౨
బ౧౩మంమూ౩బు౩౦-౧౬
బ౩౦సమూ౪బు౪౬-౧౫
గురుచారః
శు౫అఉషా౩గు౧౫-౧౪

బ౪ఆఉషా౪గు౪౩-౨
బ౧౦ఆపశ్చాదస్తంగురుః
౪౭-౬
శుక్రచారః
శు౧బుశ్రవ౩శు౪౨-౪
శు౫ఆశ్రవ౪శు౩౭-౧౨
శు౧౫శుధని౧శు౨౬-౪

శు౨౫బుధ౨శు౭-౧౯
బ౭బుధని౩కుంభేశు౨౬-౪
శనిచారః
శు౧౫మం విశా౪శనిః౧౬-౪
రాహుకేతుచారా
బ౧౫పున౪రాహుః
ఉషా౨కేతుః౮-౪

అమృతాంజనము అన్ని నొప్పులకు పరమామృతము

క్రోధననామ సం॥ మాఘమాస తిథివారాదయః, శాలివాహనశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬, ఫలూణ 1926.

౯-౫౯ దర-౫౯ ఉత్తరశృంగోన్నత చంద్రోదయః సిద్ధయోగః మాఘస్నానా

[అమా భుం-౨౫చ౧

15 ౩ ౧౩ శు॥ శుప్ర౯-౫౯ శ్రవ౫౧-౮వర్జ్య౯-౩౦బ౯-౫౧దర-౫౯

రంభః భుం-౧౪చ౯

౯-౫౯ ఉషా౩రవిః౫౮-౧౧ అహః ౨౮-౧౧ శవే

16 ౪ ౧౪ శ॥ ద్వి ౩-౪౧ ధనిష్ఠ౦౫౩-౨౭ధని౪౬-౩౦సి౨౧-౨౩కా౩-౪౧ది౦-౨౨ ఉషా౩రవిః౫౮-౧౧ అహః ౨౮-౧౧ శవే

17 ౫ ౧౫ ఆ॥ చ౫౦-౫౧శ౪౨-౭వ్య౧౩-౧౬వణ౨౪-౮ది౩-౧౦రా౨౮-౪౮ త్యాజ్య౩-౪౩ సోపపదం కుందచతుర్థి తిలచతుర్థి

వరదచతుర్థి భు౧-౩౬చ౨

18 ౬ ౧౬ సో॥ పం౪౫-౩౮పూభా౩౭-౫౪పరీ౬-౨౩పరి౫౨-౩౧బవ౧౮-౨౮ శేషః౦-౪౨మదనపంచమి భు౦-౪౭చ౩

19 ౭ ౧౭ మం॥ ష౪౦-౫౧ఉభా౩౫-౩౯౫౦-౫౭కౌ౧౩-౩౬ది౦-౪౨ భుం-౫౩చ౪

20 ౮ ౧౮ బు॥ స ౩౭-౧౦ రేవ౩౨-౪౬సి౪౫-౨౯౯-౨౨ది౩-౫౪ ఉషారవిః౧౩-౪౫ కుంభాయన గతోరవిః ౩౭-౧౨ అహః

౨౮-౧౫వైవస్వతమన్వాదిః రథసప్తమి సూర్యచంద్రవ్రతం అభోజ్యార్క-వ్రతం భుం-౯చ౫

21 ౯ ౧౯ గు॥ అ౩౪-౩౪అశ్వి౩౧-౪౯సా౪౦-౧భ౫-౫౦ది౨౧-౫౫రా౨౬ ౯ భీష్మాష్టమి భీష్మతర్పణం భు౧-౧౦చ౬

22 ౧౦ ౨౦ శు॥ న౩౩-౧౦భ౩౧-౪౭శుభం౩౫-౫౩బా౩-౫౨త్యాజ్యభావః భు౧-౨౧చ౭

23 ౧౧ ౨౧ శ॥ ద ౩౩-౨౯కృ౩౩-౫శుక్ల౩౨-౪౫తై౩-౮ది౨-౨౬శ్రవ౧రవిః౯-౩౧ అహః౨౮-౧౮శవే భు౧-౩౨చ౮

24 ౧౨ ౨౨ ఆ॥ ఏ౩౪-౮రో౩౫-౩౪బ్ర౩౦-౪౧వా౩-౩౬ది. ౪-౪౫౮ ౨౨-౩భీష్మఏకాదశిసర్వేషామేకాదశి భు౧-౪౩చ౯

25 ౧౩ ౨౩ సో॥ ద్వా౩౬-౨౦మృ౩౯-౯ఐం౨౯-౨౪౫-౧౬త్యాజ్యభావః సోపపదం భీష్మద్వాదశి తిలద్వాదశి వరాహద్వాదశి

[భు౨.౬చ౧౧

భు౧-౫౫చ౧౦

26 ౧౪ ౨౪ మ॥ త్ర౩౯-౩౭ఆర్ద్ర౪౩-౪౧వై౨౮-౫౫కౌ౮-౦ది౧-౪౩శ్రవ౨రవిః౪౫ ౯ అహః౨౮-౨౧సిద్ధయోగః వరాహకల్పః

27 ౧౫ ౨౫ బు॥ చతు౪౩-౩౯పున౪౮-౫౪విష్కం౦-౨౮-౫౯గర౧౧-౪౨ది౧౬-౧౭రాక్రాం భు౨-౧౭చ౧౨

28 ౧౬ ౨౬ గు॥ ○ పూ౪౮-౧౮ పుష్య౫౪-౪౬ప్రీ౨౯-౩౬భ౧౬-౧౩ది౧౦-౪౫ కువే అన్వా

ధానం అమృతసిద్ధయోగః వ్యాసపూర్ణిమా స్త్రీణాం చంద్రదర్శనం భు౨-౨౮

[భు౨. ౩౯చ౧౪

చ౧౩

29 ౧౭ ౨౭ శు॥ కృ ప౫౩-౫౯ఆశ్లే౬౦-౧౦ఆయు౩౦-౨౨బా౨౦-౪౫రా౧-౪౩ యోగకాలః

30 ౧౮ ౨౮ శ॥ ద్వి౫౮-౧౦ఆశ్లే౦-౪౯సౌ౩--౬వై౨౫.౪౧రా౫-౨౮శ్రవ౩ రవిః ౧-౩౫

[చ౧౬

అహః౨౮-౩౦ భు౨-౫౦చ౧౫

31 ౧౯ ౨౯ ఆ॥ తృ౬౦-౦మ౬-౪౯శో౩౨-౯వ౯-౨౫రా౦-౧౨వేత్రిద్యుస్పృక్ భు౩-౨

1 ౨౦ ౩౦ సో॥ తృ౨-౩౬పూఫ౧౨-౩౦అతి౩౨-౪౦భ౨-౩౬రా౩-౩౦ భు౩-౧౩చ౧౭

2 ౨౧ ౧ మం॥ చ౬-౩౦ఉఫ ౧౭-౯ సు ౩౨-౩౦బా౬-౩౦రా ౧౨-౨౫శ్రవ౪ రవిః

౧౭-౯అహః౨౮-౩౫ భౌమ చతుర్థికూరత్తాళ్వార్ తిరు భు౩-౨౪చ౧౮

[చ౧౯

3 ౨౨ ౨ బు॥ పం౯-౯హ౨౧-౪౧హృ౩౧-౪౨తై౯-౯రా౧౪-౧౦ పశ్చాదస్తం శుక్రః౫-౦ శుక్రమౌఢ్యారంభః భు౩-౩౫

4 ౨౩ ౩ గు॥ ష౧౧-౪౯చి౨౫-౨౬౩౦-౨౨వణ౧౧-౪౯రా౧౦-౪౫వజ్రయోగః త్రిస్పృష్టకాః భు౩.౪౬చ౨౦

5 ౨౪ ౪ శు॥ స౧౨-౪౮స్వా౨౭-౧౨గం౨౭-౪౩బ౧౨-౪౮రా౧౨ ౪౭ రవే శక్రాం ధని౧రవిః౩౪-౩౨అహః౨౮-౩౭ దగ్ధ

యోగః అనధ్యయనద్వయం భు౩-౫౮చ౨౧

6 ౨౫ ౫ శ॥ అ౧౨-౨౬విశా౨౪-౫౫౩.౪౭కౌ౧౨-౨౬రా౯-౧౯రవేశక్రాం భు౩.౯చ౨౨

7 ౨౬ ౬ ఆ॥ న౧౦-౫౭అనూ౨౭-౪౬శ్రు౧౯-౫౧౪.౦-౫౭రా౧౨-౫౬ భు౪-౨౦చ౨౩

8 ౨౭ ౭ సో॥ ద౮-౧౫జ్యే౨౬-౧౬వ్యా౧౪-౩౦భ౮-౧౫త్యాజ్యభావః ధని౨రవిః౫౧-౩౭ అహః౨౮-౪౫భు౪-౩౧చ౨౪

9 ౨౮ ౮ మం॥ ఏ౪-౯ఏవ్యం౫౫-౯మూ౨౩.౪౫హ౭-౫౭ది౯౧౯.౫౫రా౧౭-౨౭ శుక్రాం రావే అవమా భు౪-౪౨చ౨౫

10 ౨౯ ౯ బు॥ త్ర౫౪-౫పూషా౨౦- ౨౯వజం౧-౨౨సిద్ధి౫౭-౫౨శ౨౬-౫౧రా౧౦-౧౪ప్రాగుదయం గురుః౫౬-౪గురుమౌఢ్య

నివృత్తిః భు౪-౫౨చ౨౬

11 ౩౦ ౧౦ గు॥ చతు౪౭-౫౫ఉషా౧౬-౧౪వ్య౪౫-౪౮భ౧౧-౦ది౨౫-౩౦ శక్రాం మహాశివరాత్రిః భు౫-౩చ౨౭

12 ౧ ౧౧ శు॥ ● అమా ౪౧-౩౧శ౧౧-౫౨వరీ౩౭-౩౧చతు౧౪-౪౦ది౨౧-౫౫ని౩ కుంభే రవిః ౮-౩౯ ప్రాగుదయం శుక్రః

౨౫-౪ శుక్రమౌఢ్యనివృత్తిః అన్వాధానం పిండపితృయజ్ఞః ద్వాపరయుగాదిః హరిపదపుణ్యకాలః ఉదయ

ప్రభృతి సంక్రమణపర్యంతం భు౫-౧౩చ౨౮

జనవరి నెల

ఫిబ్రవరి నెల

శు ః	బ౩ ధనుకుశు౧౩ మక బుబ౩౦కుం		రా
ర కేగు	బుబ౩౦కుంరవి బ౧మక రశుక్రః		
బు	శకు		

కుజచారః

శు౨శు జ్యే౨కు౩౦-౧౪

శు౮గుజ్యే౩కు౨౧-౧౨

శు౧౩మంజ్యే౪కు౧౪-౧౫

బ౩అమూ౧కు౨-౧౨

బ౬గుమూ౨కు౪౮-౪

బ౧౧మంమూ౩కు౪౨-౩

బుధచారః

శు౨శుపూషా౧బు౯౫-౬

శు౬మంపూషా౨బు౯-౧౨

శు౮గుపూషా౩బు౪-౧౫

ప్రాగస్తంబు౩ః-౧౮

శు౧౦శుపూషా౪బు౭-౧౭

శు౧౨సోఉషా౧బు౧౫-౨

శు౧౩మంఉషా౨బు౫౯-౩

శు౧౫ఉషా౩బు౫౬-౮

బ౨శఉషా౪బు౫౪-౧౫

బ౩సో శ్రవ౧బు౪౬ ౧౫

బ౫బు శ్రవ౨బు౩౬-౧౫

బ౭శు శ్రవ౩బు౨౬-౪

బ౯ఆ శ్రవ౪బు౧౯-౧౬

బ౧౧మంశ్రవ...బు౧...

బ౧౪గుధని౨బు౧౮-౪

బ౩౦శుధని౩బు౫౭-౪

గురుచారః

శు౯సో శ్రవ౧గు౮-౩

బ౩సో శ్రవ౨గు౧౭-౧౨

బ౧౩బు ప్రాగుదగు ౫౬-౪

శుక్రచారః

... శుక్ర వక్రారంభః

౧౫-౧౪

బ౧శుధని౨వక్రీశు౩౬-౪

బ౫శు పశ్చాదస్తం శు౫-౦

బ౬గుధని౧వక్రీశు౩౪-౩

బ౧౧మం శ్రవ౪వక్రీశు౫౭-౪

బ౩౦శు ప్రాగుద శు౨౫-౪

శనిచార రాహూ

కేతుచారానాస్తి

క్రోధననామ సం॥ ఫాల్గుణమాస తిథివారాదయః, శాలివాహనశకం ౧౮౪౭, కల్యాది ౫౦౨౬, హూణ 1926

13		౨	౧౨ శ॥ శుక్ర ౩౫-౧౧ ధని ౭-౧౫ పరి ౨౯-౯ కిం ౭.౫౦ ది ౨౩.౫౬ రక్రాంశే వేయాగకాలః భుం-౭చ౨౯
14		౩	౧౩ ఆ॥ ద్వి ౨౯-౧౦ శత ౨-౫౦ పూభా ౫౫-౫౪ శివ ౨౧-౨ బా ౨.౮ దిన ౬-౪౬ సమశృంగచంద్రోదయః భుం-౧౬చ౩౦
15		౪	౧౪ సో॥ తృ ౨౩-౪౩ ఉభా ౫౫-౧౫ సి ౧౩-౪౯ గర ౨౩-౪౩ ది ౩౧-౨౫ నిరవిః ౨౬.౫ అహః ౨౮-౫౭ తృతీయ్యా తిథిః భుం-౨౫చ౧
16		౫	౧౫ మం॥ చ ౯-౨ రేవ ౫౨-౪౮ సా ౬-౫౧ భ ౯-౨ ది ౨౪-౧ తిథిద్వయం భౌమచతుర్థి శాంతచతుర్థి భుం-౩౪చ౨
17		౬	౧౬ బు॥ పం ౧౫-౨౦ అశ్వి ౫౮-౧౫ శు ౦-౩౬ శుక్ల ౫౪-౩౬ బా ౧౫-౨౦ రా ౧౨-౩౧ భుం-౪౩చ౩ [చర
18	ఫిబ్రవరి నెల	౭	౧౭ గు॥ ష ౧౨-౩౯ భర ౫౧-౦ బ్ర ౫౦-౪౨ తై ౧౨-౩౯ వ ౧౫-౧౫ శత ౧౪ రవిః ౪౩.౫౧ అహః ౨౯-౩ శవేదగ్ధయోగః భుం-౫౨
19		౮	౧౮ శు॥ స ౧౧-౨౫ కృ ౫౬-౧౩ ఐం ౪౭-౨౦ వణి ౧౧-౨౫ ది ౨౧-౩౬ మీనాయనగతో రవిః ౭-౩౦ అహః ౨౯-౪ అనధ్యయనద్వయం భుం-౧చ౫
20		౯	౧౯ శ॥ అ ౧౧-౨౦ రో ౫౪-౨౬ వై ౪౪-౫౭ బ ౧౯-౨౦ రా ౪-౩౧ అమృతసిద్ధయోగః భుం-౧౦చ౬
21	మాసి నెల	౧౦	౨౦ ఆ॥ న ౧౨-౨౮ మృ ౫౭-౪౭ విష్క ౪౩-౨౩ కౌ ౧౨-౨౮ ది ౨-౨ భుం-౯చ౭
22		౧౧	౨౧ సో॥ ద ౧౪-౮ ఆర్ద్రి ౬౦-౧౦ ప్రీతి ౪౨-౪౮ గర ౧౪-౮ ది ౨౦-౨౦ శత ౨ రవిః ౧-౩౦ అహః ౨౯-౧౧ అమృతయోగః భుం-౨౮చ౮ [సర్వేషాం యేకాదశీ భుం-౩౮చ౯
23		౧౨	౨౨ మం॥ ఏ ౧౭-౫ ఆర్ద్రి ౨-౨౧ ఆయు ౪౨-౪౯ భ ౧౭-౫ రా ౫-౪౩ ద్వాదశీతిథిః నృసింహద్వాదశి ఆమలకపూజా
24		౧౩	౨౩ బు॥ ద్వా ౨౨-౧ పున ౭-౨౮ సౌ ౪౩-౨౦ బా ౨౨-౧ రా ౦-౧౪ శూన్యతిథిః తాక్రాంసిద్ధయోగః భుం-౪౬చ౧౦
25		౧౪	౨౪ గు॥ త్ర ౨౬-౩౬ పుష్య ౧౩-౯ శో ౪౪-౯ తై ౨౬-౩౦ రా ౯-౧౦ శత ౩ రవిః ౨౦-౩౧ త్రయోదశీతిథిః అమృతసిద్ధయోగః కామదహనం ప్రదోషః భుం-౫౫చ౧౧
26		౧౫	౨౫ శు॥ చతు ౩౧-౯ ఆశ్లే ౯-౧౦ అతి ౪౫-౧౨ వ ౩౧-౮ రా ౨౩-౧ శేవే భు౨-౪చ౧౨
27		౧౬	౨౬ శ॥ ○ పూ ౩౬-౧౮ మ ౨౫-౧౪ సుక ౬-౧౦ భ ౩-౫౧ రా ౧౭-౫౪ అన్వాధానం బ్రహ్మసావర్ణిక మన్వాదిః వసంతోత్సవః హోళికోత్సవః భు౨-౧౪చ౧౩
28		౧౭	౨౭ ఆ॥ కృప్ర ౪౦-౩౫ పూఫ ౩౮-౫౬ ధృ ౪౬-౪౬ బా ౨-౩ రా ౨౧-౧౨ శత ౪ రవిః ౩౯-౨౪ అహః ౨౯-౨౧ యాగకాలః భు౨-౨చ౧౪
1		౧౮	౨౮ సో॥ ద్వి ౪౪.౩ ఉఫ ౩౬-౧౨ శూ ౪౬-౫౯ తై ౧౨-౩౭ రా ౯-౨౪ త్యాప్ర ౪-౧౮ చాతుర్మాస్య ద్వితీయ్యా భు౨-౪౦చ౧౫ [సిద్ధయోగః భు౨-౪౯చ౧౬
2		౧౯	౨౯ మం॥ తృ ౪౭-౩౬ హ ౪౦-౪౧ గం ౪౬-౩౧ వణి ౧౫-౫౩ శేషః ౩-౩ బ్రహ్మకల్పః
3		౨౦	౩౦ బు॥ చ ౪౯-౩౪ చి ౪౪-౧౫ వృ ౪౫-౯ బవ ౯-౩౦ ది ౧-౫ రా ౨-౨౦ త్యాప్ర ౪-౧౦ పూభా ౧ రవిః ౫౮-౩౬ అహః ౨౯-౩౦ భు౨-౫౮చ౧౭
4		౨౧	౩౧ బు॥ పం ౫౦-౨౬ స్వా ౪౬-౪౮ ధృ ౪౩-౧౫ కౌ ౯-౫౮ శేషః ౩-౦ సిద్ధయోగః భు౩-౭చ౧౮
5		౨౨	౧ శు॥ ష ౪౯-౫౯ విశా ౪౭-౫౩ వ్యా ౪౦-౬ గర ౨౦-౭ ది ౦-౫౮ రా ౨౮-౧౬ త్యాప్ర ౪-౦ భు౩-౧౬చ౧౯
6		౨౩	౨ శ॥ స ౪౮-౨౦ అనూ ౪౭-౫౫ హ ౩౬-౨౯ భ ౧౮-౯ శేషః ౧-౫౩ శక్రాం త్రిస్పృష్టకాః భు౩-౨౫చ౨౦
7	మార్చి నెల	౨౪	౩ ఆ॥ అ ౪౫-౨౨ జ్యే ౪౬-౪౧ వ ౩౦-౪౦ బా ౧౫-౫౬ ది ౧-౩౭ పూభా ౨ రవిః ౧౮-౨౨ అహః ౨౯-౩౭ భు౩-౩౪చ౨౧
8		౨౫	౪ సో॥ న ౪౧-౨౦ మూ ౪౪-౧౮ సిద్ధం ౨౫-౫౨ తై ౧౩-౨౨ రా ౧౦-౫౧ రావే భు౩-౪౨చ౨౨
9		౨౬	౫ మం॥ ద ౩౬-౨౧ పూషా ౪౧-౩ వ్య ౧౮-౨౮ వ ౫౪ ది ౭-౩ రా ౩౦-౪ త్యాప్ర ౩-౪౪ శుక్రాం భు౩-౫౧చ౨౩
10		౨౭	౬ బు॥ ఏ ౩౦-౩౬ ఉషా ౩౭-౬ వర్యా ౧౧-౩౩ బ ౩-౩౫ శేషః ౩-౨౮ రా ౧౬-౪ ౨ పూభా ౩ రవిః ౩౮-౧౪ అహః ౨౯-౪౦ శుక్రాం కేక్రాం సర్వేషామేకాదశీ భు౪-౦చ౨౪
11		౨౮	౭ గు॥ ద్వా ౨౪-౨౮ శ్ర ౩౨-౪౧ పరి ౩-౧౪ కౌ ౫౨-౪ తై ౨౪-౨౮ రా ౧౨-౧౫ ద్వాదశీతిథిః ప్రదోషః భు౪-౯చ౨౫
12		౨౯	౮ శు॥ త్ర ౧౮-౪ ధని ౨౮-౬ సిద్ధి ౪౬-౧౪ వణి ౧౮-౪ రా ౧౫-౬ తిథిద్వయం మాసశివరాత్రిః భు౪-౧౮చ౨౬
13		౩౦	౯ శ॥ చతు ౧౧-౪౩ శత ౨౩-౩౭ సా ౩౮-౫౩ శకు ౧౧-౪౩ రా ౮-౪౩ పూభా ౪ మీనే రవిః ౫౮-౪౫ అన్వాధానం అహః ౨౯-౫౦ భు౪-౨౬చ౨౭ [యోగః ప్రహరద్వయపర్యంతంషడశీతి పుణ్యకాలః భుం-౦చ౨౮
14	పంగుని నెల	౧	౧౦ ఆ॥ అమా ౫-౩౯ పూభా ౧౯-౩౦ శుభ ౩౧-౧౫ నా ౪-౩౯ రా ౧౨-౧౬ రక్రాంయాగకాలః పిండపితృయజ్ఞః పద్మక
15		౨	౧౧ సో॥ శుక్లప్రం ౦-౨౦ యేమ్యం ౫౪-౫౨ ఉభా ౧౬-౧౫ శు ౨౪-౧౧ బం ౦-౨౦ అహః ౨౯-౫౩ అవమా ద్వితీయ్యాతిథిః దక్షిణశృంగోన్నత చంద్రోదయః సంవత్సరాదిః భుం-౮చ౨౯

ర బు	బ౩౦మ కు బ౩ మీనే బు బ ౧౪ మీనేరవిః బ౫మి భు రా ధ కేతుః		రా
కె గురు			
కు	శ		

కుజచారః
ఫ౨ అమూరకుజః ౨౮-౪
ఫ౭ కుపూషా౧కు౧౩-౧౮
ఫమ౧౧౦ంపూషా౨కు౫౯-౪
బ౧ఆపూషా౩కు౪౦-౧౮
బ౬కుపూషా౪కు౨౫-౧౫
బ౧౧బుఉషా౧కు౯-౧౮

బ౩౦ఆఉషా౨కు౫౪-౫
బుధచారః
ఫ౨అధనిరబు౪౬-౧౫
ఫ౪మం శత౧బు౩౯-౪
ఫ౬గుశత౨బు౩౪-౫
ఫ౮శుశత౩బు౩-౬
ఫ౧౦సోశ…

ఫ౧౧మంపశ్చాదుదబు౮-౪
ఫ౧౨బుపూభా౧బు౬-౪
ఫ౧౪-౧షుపూ౨బు౫-౪
బ౯అపూభా౩బు౨౩-౪
బ౩మంపూభా౪బు౩౫-౪
బ౫గుఉభా౧బు౨౧-౪

బ౧౦మంఉభా౩బు౨౬-౪
బ౧౩శుఉభా౪బు౬-౪
గురుచారః
ఫ౪మం శ్రవ౩గు౮-౧౨
బ౪బు శ్రవ౪గు౩-౧౫
శుక్రచారః
…కిశు౧౫౧౪

బ౩మంశుక్ర వక్రత్యాగ౨-౪
శనిచారః
ఫ౩సోఅనూ౧శనిః ౫౫-౪
బ౯సోశనివక్రారంభః౩౫౬
రాహుకేతుచారా
బ౫గు పున౩ రాహుః
ఉషా౨కేతుః౧౪-౧౧

దురద మొదలగువాటికి మంచిమందు

వెల స్వల్పము! గొప్పవారిచే వేలకు వేలు యోగ్యతాపత్రములు పొందిన ఫల మధికము!!

అమృతాంజనము

వాయువునొప్పులకు వజ్రాయుధము

పంచభాష చీటి చూచి కొనిన మోసము గలుగదు

చక్కని డబ్బితో సహా సీసా 1-కి 0-10-0 అణాలు మాత్రమే



అమృతాంజనము సకలవిధ నొప్పులకు సంజీవివంటిది

తలనొప్పుల మాన్పును, వాయువుపోట్ల బాపును, పార్శ్వపునొప్పుల బారదోలును, పోట్ల పోగొట్టును.
బెణుకుల భేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.
వనమూలికలచే హిందూదేశమందు తయారుచేయబడు మంచిమందు. సువాసనగలిగియుండును.

అమృతాంజనము డిపో, బొంబయి లేక మదరాసు

Printed at the Andhra Patrika Press, Madras.

శ్రీ

ప్రస్తావన

శ్లో. ఓన్నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే, నిర్మలాయ ప్రశాన్తాయ దక్షిణామూర్తయే నమః.

శ్రీమన్మహాదేవుని యాజ్ఞానుసారముగను ప్రవర్తమానంబైన మహాప్రవృత్తియందు క్షణకాలమునందైనను విశ్వమునందు ప్రవర్తమానంబగుచున్న ప్రవృత్తి సంభావనమును చేయుట దుస్తరము. బ్రహ్మాండభాండభరితములైన గోళములు, గ్రహనక్షత్రతారాగణములు, మహాభూతములు, చరాచరములు, పంచవింశతి తత్త్వములు విశ్వకల్యాణమునందాత్మానంద సాధనమును నిరంతరము బోధించుచున్నవి. నిత్యనైమిత్తికవిషయములందు నియతము విశ్వకల్యాణమును సందర్శించుచు బ్రహ్మానందమును బడయుటయే జీవితపరమార్థము. మమకారాహంకారములు విశ్వకల్యాణసందర్శనమునకు ప్రతిబంధకములై బ్రహ్మానందానుభవమును దుర్లభముచేయుచున్నవి. మమకారాహంకారములు ప్రవృత్తికనంతములైన ప్రాకారావరణములను గల్పించుచు దివ్యకల్యాణసందర్శనమును దుర్లభము చేయుచున్నవి. జీవితలక్ష్య మనిత్యములైన ప్రాకారావరణములందు లగ్నమై నిత్యమైన పరమార్థసందర్శనమునందు లగ్నముగాకున్నది. స్వప్రయోజనారాధనపరాయణత్వము స్వకపోలకల్పితములైన ప్రాకారావరణములను విశాలముచేయుచు పరమార్థసందర్శనమును సంకుచితము చేయుచున్నది. స్వార్థారాధనబద్ధమైన మానవలక్ష్యము సంరంభసంక్షోభములకు మూలమై విశ్వకల్యాణసందర్శనమునందు లగ్నముగాకున్నది. వ్యక్తులు, కుటుంబములు, కులములు, సంఘములు, జాతులు స్వార్థారాధనపరత్వమును బూనుటవలనను విశ్వకల్యాణసందర్శనము దుర్లభముగనున్నది. భాగ్యారాధనాయత్తమైన పాశ్చాత్యబలప్రాబల్యము ప్రపంచమును లయావస్థకు బలవంతముగ నాకర్షించుచున్నది. ఈమహాపరివర్తనసమయమునందు సకలజనులును, జాతులును విశ్వకల్యాణమునకు గాంధిమహాత్ముని యుపదేశానుసారముగ నాత్మోద్ధరణసాధనమును బూని పరమార్థమును బడయుదురు గాత!

* * * *

శ్రీపరమేశ్వరాజ్ఞానుసారముగను కాలచక్రమునందొకయేడు గతించినది. సృష్ట్యాది ౧౯౫౫౮౮౫౦౨౬ సంవత్సరములు గతించినవి. కలియుగాది ౫౦౨౬ వర్షములు ముగిసినవి. ప్రభవాదివత్సరములు ౫౮ నిండినవి. ఇకారాంతవర్షసప్తకమున తుదిసంవత్సరమగు రక్తాక్షి సంవత్సరమును గతించినది. గత సప్తకవర్షసంజాతఫలమైన క్రోధన సంవత్సర మారంభమైనది. మహాసంక్షోభారిష్టములకు మూలములైన గుడివర్షములందు దైవానుగ్రహము వలనను రక్తాక్షివర్షము సౌమ్యముగను ముగిసినది. క్రోధనసంవత్సర మారంభమైనది. ఇకారాంతవర్షములందు కాళయుక్తికి శుక్రుడు, సిద్ధార్థికి కుజుడు, రౌద్రికి రవి, దుర్మతికి శని, దుందుభికి బుధుడు, రుధిరోద్గారికి సూర్యుడు, రక్తాక్షికి శనియును నేలికలై ప్రపంచప్రవృత్తియందు మహాసంక్షోభమును గలుగజేయుచున్న విధమును గతవర్షముల వృత్తాంతము విశదము చేయుచున్నది. గతవర్షఫలసంజాతమైన క్రోధనసంవత్సరము సహజశీలమును వదలి సౌమ్యస్వభావమును గలిగి లోకకల్యాణమున కనుకూలపడుటకు భగవదనుగ్రహము గలుగును గాత!

* * * *

క్రోధనసంవత్సర ఫలమును కాలగర్భము ప్రసవింపగలదు. క్రోధనసంవత్సరమునకు బుధుడు రాజు, నీరసాధిపతి, పరీక్షకుడు; ఫలము: మధ్యవృష్టి, రాజకోపము, అపరసస్యాభివృద్ధి, వాయుప్రకోపనము, ధాన్యాభివృద్ధి, రత్నవృద్ధి, పరీక్షాసౌఖ్యము, ప్రజలకన్యోన్యమైత్రి; చంద్రుడు మంత్రి,

క్రోధన సంవత్సరము.

గ్రామపాలకుడు; ఫలము: సువృష్టి, సస్యసమృద్ధి, చోరహీనత్వము, ప్రభువుల సత్యపాలనము, వృక్షఫలసమృద్ధి; సూర్యుడు సేనాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి, దైవజ్ఞాధిపతి; ఫలము; ప్రభువుల కన్యోన్యవైరము, జలరహిత మేఘములు, రక్తధాన్యసమృద్ధి, అనర్ఘము, అల్పవృష్టి, క్షుద్బాధ, రాజులకన్యోన్యకోపము, మహాభయము, స్వల్పవర్షము, రక్తధాన్యసమృద్ధి, విప్రుల కర్మాచరణము, రక్తభూఫలసమృద్ధి; గురువు సస్యాధిపతి, పురోహితుడు; ఫలము: యవ, గోధుమ, చణక, ఫలవృద్ధి, పీతధాత్రీఫలాభివృద్ధి, ప్రజారోగ్యము, గోక్షీరసమృద్ధి; కుజుడు ధాన్యాధిపతి; ఫలము: శూకధాన్యాభివృద్ధి, రక్తభూమిసాఫల్యము; శని రసాధిపతి; ఫలము: మధ్యవృష్టి, సస్యమాంద్యము, రసక్షయము. పశుపాలకుడు బలరాముడు; ఫలము: సస్యతృణసమృద్ధి, సువృష్టి, మధ్యదేశమునందు సుభిక్షము. సంక్రాంతిపురుషుని అజవాహనారోహణ ఫలము: తృణాది సర్వసస్యాభివృద్ధి.

క్రోధనసంవత్సర సామాన్యఫలము:—

శ్లో. క్రోధనాబ్దే మధ్యవృష్టిః పూర్వసస్యం నతు క్వచిత్,
సంపూర్ణ మితరం సస్యం సర్వే క్రోధపరా జనాః.

పరమేశ్వరుడు క్రోధనాబ్దమునందు బుధరాజ్యాధికారమునందు ప్రపంచమునకు శాంతిసౌఖ్యములను ప్రసాదించి రక్షించుట కనుగ్రహించుగాత!

భగవదనుగ్రహము వలనను ఆంధ్రమహాజనుల యాదరణ సహాయమువలనను క్రోధన సంవత్సరాది సంచికను సకాలమున నాంధ్రలోకమునకు సమర్పింపగలిగినందులకు వందనంబు లర్పించుచున్నారము. క్రోధనసంవత్సరాది సంచికతో పదునాఱుసంవత్సరాది సంచికల నాంధ్రలోకమునకు సమర్పింపగలిగితిమి. ఆంధ్రపత్రికలును, సంవత్సరాది సంచికలును దేశపరిస్థితులకు దగినరీతిని క్రమవికాసమును బొంది స్వధర్మనిర్వహణమును జేయుచున్న విధమును పత్రికా సంచికల సింహావలోకనము విశదము చేయుచున్నది. ఈ క్రోధనసంచికయందు ముద్రితమైన వ్యాసము లీవిషయమును పరిస్ఫుటము చేయుచున్నవి. శ్రీయుత సత్తెనపల్లి హనుమంతరావు గారు సంవత్సరాది సంచికలనుగురించివ్రాసినవ్యాసము ముఖ్యముగా నీవిషయమును విశదముచేయుచున్నది. వంగ హృదయమును కలవరపఱచినవంగరాష్ట్ర విభజనము భారతహృదయమునందు ప్రబోధోదయమును గలుగజేసినవిధమును దేశచరిత్ర అనంతవిధములను చాటుచున్నది. రుష్యా, జపాను రాజ్యములసంరంభమునందు జపాను విజయముతో నాసియాఖండప్రబోధ ముదయించినది. ఆసియా భారతీయ ప్రబోధములతో ప్రపంచచరిత్రమునందు నవయుగారంభము గలిగినది. పాశ్చాత్య బాహుబలాతిశయమునందు విశ్వాసమంతరించినది. ప్రాచ్యదేశములం దాత్మవిశ్వాసము ప్రతిష్ఠితమైనది. పశుబలమునందు పాశ్చాత్యులకు ప్రాచ్యులు వెనుకబడని విధమును జపానువిజయములు విశదముచేసి ఆసియాఖండవాసులందు ప్రబోధమును ప్రజ్వలింపజేసినది. పాశ్చాత్యులు వ్యాపింపజేసిన సమ్మోహము సడలుట కారంభించినది. ఆసియాఖండరాజ్యములందు ప్రతిఘటన ముదయించినది. ఆ ప్రతిఘటన స్వభావప్రభావములు కాంస్టాంటినోపిలునుండి పెకింగువఱకునుగల దేశములందు వికసించినవిధమును నాయాదేశములచరిత్రములు చెప్పకను చెప్పుచున్నవి. ఆసియాదేశపు ప్రబోధముతో నారంభమైన ప్రాచ్యదేశముల ప్రతిఘటనము భగతఖండమునందును నుదయించినది. ఐరోపామహాసంగ్రామ మాసియాఖండప్రబోధమున కుత్తేజనమును గలుగజేసి ప్రతిఘటనశీలము నుద్ధరించినది.

స్వదేశోద్యమము

భరతవర్ష ప్రతిఘటనము ప్రపంచమునకు పరిపాటియైన పశుబల ప్రదర్శనమునందుగాకను భారతీయ సంస్కారమునకు సహజమైన ఆత్మబల ప్రదర్శనమునందు వ్యక్తము చేయబడినది. వంగవిభజనోపసంహారమునకు భారతీయులు స్వదేశస్వధర్మవ్రతదీక్ష నవలంబించిరి. వంగవిభజన సమయమునందు 1907 సంవత్సరమునం దారంభమైన స్వదేశోద్యమము వర్తమానకాలమునందు స్వధర్మోద్యమమునందు బరిణమించినది. విదేశవస్త్ర బహిష్కారము ఖద్దరు వస్త్రనిర్మాణ ధారణమునందు బరిణమించినది. సాధారణసంవత్సరముతో నారంభ

మైన సంవత్సరాదిసంచిక లీ చరిత్రము వికసించిన విధమును విశదము చేయుచున్నవి. గత సంచికలవలె క్రోధన సంవత్సరాది సంచికయును ప్రజాహృదయమునందు రక్తాక్షిసంవత్సరమునందు బర్యాప్తములైన భావ విషయాదులను పరిస్ఫుటము చేయుటకు ప్రయత్నించిన విధమును నీసంచికయందు ప్రచురితములైన పద్యములు, వ్యాసములు, చిత్రపటములు ప్రమాణములుగ నున్నవి. భారతజాతీయజీవితమునందు రక్తాక్షిసంవత్సర చరిత్రము ప్రముఖతను వహింపగలదు.

చిత్రపటములు

గాంధీమహాత్ముని విమోచనమును, స్వాస్థ్యమును రాజ్యాంగజీవనమునం దాశాంకురములను పల్లవింపజేసినవి. బెల్గామునందుగూడిన 39 వ భారతజాతీయమహాసభకు మహాత్ముడు సభాధిపత్యమును వహించి యపూర్వమైన ధర్మసంబోధనము నుజేయగలిగెను. భారతజాతీయమహాసభ సమావేశమైన విజయనగరము నలంకరించిన సింహద్వారము క్రోధనసంవత్సరాది సంచికకు ముఖపటముగను ముద్రింపబడినది. విజయనగరసింహద్వారము భారత హృదయ సంస్కారా దర్శములను విశదముచేయుచున్నది. విజయనగర ద్వారమునందు కళానైపుణ్యము, భావగాంభీర్యము, సంభావనాచాతుర్యము సువ్యక్తములగుచు భారతహృదయాశయములు ప్రత్యక్షము లగుచున్నవి. సభాధిపత్యము వహించిన పుణ్యమూర్తియైన గాంధిమహాత్ముని పటమును విజయనగరపటములును ముద్రితములైనవి. వివిధసభలకు సభాధిపత్యమును వహించినవారల పటములును సమావేశముల పటములును, ఇతరపటములును గలవు. గత సంవత్సరవృత్తాంతమునకు సంబంధించిన సభల పటములును, వ్యక్తులపటములును, మందిరాదుల పటములును ముద్రింపబడినవి.

వ్యాసములు

క్రోధనసంవత్సర సంచికయందు ప్రచురించబడిన వ్యాసములు ప్రజాహృదయము నావరించిన భాషాభిమానమును, భావపరివర్తనమును, స్వాతంత్ర్యేచ్ఛను వెల్లడిచేయుచున్నవి. గాంధీమహాత్ముని యుత్తమమైన యధ్యక్షోపన్యాసమును, మహాసభల తీర్మానములును సంచికయందు ప్రధానస్థానము నలంకరించినవి. రాజకీయ సాంఘిక మత నైతిక వాఙ్మయవిమర్శన పరిశోధనాదులకు సంబంధించిన వ్యాసములు ప్రత్యేకశీర్షికలయందు చేర్చబడి ముద్రింపబడినవి. వ్యాసములను పరిశీలించి విడదీసి ముద్రించుటయందు ప్రతియేటను గలిగెడి యాటంకము లీయేడునందును గలిగినవి. భాషాభిమానులును, పండితులును మాప్రార్థనను గైకొని వ్యాసములనువ్రాసి సంవత్సరాది సంచికను సకాలమున ప్రచురించుటకు దోడ్పడినందులకు వందనము లర్పించుచున్నాము. వ్యాసములు సకాలమునకు చేరకపోవుటవలనను, విషయవిభజమును, వ్యాసప్రకటనమును దుర్లభములైనందులకు చింతిల్లుచు వ్యాసకర్తలను మన్నింపగోరుచున్నాము. సంచికను పుష్యమాసాంతమునందు ముద్రించుట కుపక్రమించి మాఘ ఫాల్గుణమాసాంతములందు ముగించుటయందుగల సాధక బాధకము లనుభవజ్ఞులైన విజ్ఞులకు విదితములు.

కృతజ్ఞత

మహాసంకల్పమునుజేసి కార్యముల నారంభించుటయును,సామాన్యఫలములను బడయుటయును సామాన్య విషయముగ నున్నది. మనోరథము లనవరతము పుట్టుచు కాలగర్భమునందు లీనములగుచుండును. పరమేశ్వర ప్రసాదితములైన యవకాశములను యథాశక్తిని వినియోగించి ప్రపంచావృతములైన ధర్మకర్మజ్ఞాన యోగసాధనంబులను మానవకల్యాణమునకుగాను నేకస్థలమునందు జేర్చుటయు సంవత్సరాది సంచికలను బ్రచురించుటకుపరమ ప్రయోజనము. ఈప్రయోజనమును సార్థకముచేయుటకు వ్యాసములను వ్రాసియును, చిత్రపటములను బంపియును, నితరవిధములను సహాయముచేసియును, దోడ్పడిన మహాజనులకు వందనసహస్రంబుల నర్పించుచున్నాము. చేరినవ్యాసముల నన్నిటిని సమయస్థలాభావముల వలనను ప్రకటింపజాలనందులకు వ్యాసకర్తలను మన్నింపవేడుచున్నారము. భారతిపత్రికయును వ్యాసముల నిర్ణయామోదములకు గారణభూతమైనది. వ్యాసము జనోపయోగకరమై వ్యాసకర్తయభీష్టమును సఫలముచేయుటకు భారతియందును, సంవత్సరాది సంచికయందును ప్రచురించుటయందుగల సాధకబాధక

నిర్ణయింపవలసిన భాధ్యతగలిగినది. ఇట్టి సందిగ్ధపరిస్థితులందు వ్యాసములను ప్రకటించుటయందు గలిగిన లోపములను వ్యాసకర్తలు మన్నించెదరు గాకయని విశ్వసించుచున్నాము. గతకాల సంచితానుభవ మక్షయసంవత్సరాదిసంచికను సంకల్పానుసారముగను బ్రచురించుట కీశ్వరానుగ్రహమునువేడుచు నాంధ్రమహాజనులకు ధన్యవాదముల నర్పించుచున్నాము.

ప్రపంచ ప్రవృత్తి

ఘోరమైన ఐరోపామహా సంగ్రామము ప్రత్యక్షముగ బ్రదర్శించిన దుఃఖానుభవము శ్మశానవైరాగ్యముగ బరిణమించినది. యుద్ధాంతమునందు సంధిసమయమునందు విల్సనుమహాశయుడు ప్రతిపాదించిన శాంతిసూత్రములు దగ్ధాక్షరములైనవి. యూరోపు రాజ్యములందు వైషమ్యములు, వైరములు, స్పర్ధలు దినదిన ప్రవర్ధమానములగుచున్నవి. వ్యక్తులు, సంఘములు, జాతులు పరస్పరవైషమ్యముబూని మహాసంక్షోభమును గలుగజేయుచున్నవి. శ్రీమంతులు కోటీశ్వరులై భోగారాధనమును జేయుచున్నను సామాన్యులు పనిపాటులులేకను అన్నవస్త్రములకై పరితపించుచున్నారు. శ్రీమంతులకును సామాన్యులకును, భూస్వాములకును రయితులకును, ధనస్వాములకును కార్మికులకును, నఖండమైన సంరంభము వ్యాప్తమగుచున్నది. యూరపునందే రాజ్యమునందును క్షమాశీలనమును, శాంతిస్వభావమును గలుగలేదు. ముఖ్యముగ మహాసంగ్రామమునందు లాభనష్టములను బడసిన మహారాజ్యములకు వివేకోదయము గలుగకుండుట భావిదౌర్భాగ్యోదయమునకు నిదర్శనముగ నున్నది. జర్మను దేశము సంగ్రామమునకు మూలకారణమైనను స్థిరశాంతిస్థాపనమునకును, మానవకల్యాణమునకును క్షమార్హమైనను, ఫ్రాంసు గ్రేటుబ్రిటనులందలి రాజ్యాధికారులకు కార్పణ్యమే ప్రధానమై సంక్షోభాంకురములు వికసించుచున్నవి. నష్టపరిహార ద్రవ్యసమర్పణ సాధనములను నిర్ణయించుటయందు గతసంవత్సరమునందు గలిగిన సంయోగముసయిత మీామే డంతరించినది. జర్మనీయందు స్థిరప్రభుత్వము దుర్లభమైనది. ప్రజలు దివారాత్రములు పనిచేయుచున్నను దేశసంపదలు నష్టపరిహారార్థము వినియోగపడుచు నన్నవస్త్రములులేక కృశించుచున్నారు. శ్రీమంతులు, నిరుపేదలు భోగారాధనపరాయణులై పతితులగుచున్న విధమును వార్తలు తెలుపుచున్నవి. జర్మనీదేశము గతసంవత్సరమునందు ఫ్రాంసు, గ్రేటుబ్రిటను మొదలగు రాజ్యములకు నష్టపరిహారార్థమునకు గాను 27,27,68,150 సవరనులను సమర్పించినను నాదేశములకు సంతృప్తి గలుగకున్నది. ఆరాజ్యముల దృష్టియంతయును ధనగ్రహణమునందు లగ్నమైయున్నది. గతసంవత్సరము కార్మికప్రభుత్వ మవలంబించిన సామదానతంత్రము లాప్రభుత్వ పతనముతో నంతరించినవి. కార్మికప్రభుత్వము శాంతిస్థాపనమునకును విశ్వాస ప్రతిపత్తి వ్యాపనమునకును చేసిన ప్రయత్నము లన్నియును కన్సర్వేటివు ప్రభుత్వము విఫలముచేసినది. జర్మనీయందు సాంఘిక విప్లవము జరుగుచున్న విధమును స్థిరములేని ప్రభుత్వములు విశదముచేయుచున్నవి. ఫ్రాంసు దేశమున కీవిప్లవము వర్తమానకాలమునందు రుచ్యముగనున్నను భావికాలమునందు మహాప్రతిబంధకముగ బరిణమించుటయును లోకసంక్షోభమునకు గారణమగుటయును సంభవములు. సాంఘికవిప్లవము మహాతరంగములుగను పొంగిపొరలు నపుడా మహాప్రవాహమును రుష్యారాజ్యమునందువలె నితరరాజ్యములందును నరికట్టుట యసంభవమగును.

రుష్యా పరివర్తనము

రుష్యారాజ్యమునందు సాంఘిక పరివర్తనము స్థిరప్రతిష్ఠను బడసినది. లెనినుమహాశయుడు గతించినను సోవిటు ప్రతిష్ఠాపనలకు చలనము గలుగకను వికసించుచున్న విధమును ప్రేక్షకులు చాటుచున్నారు. రుష్యాయందు వర్తమానసమయమునం దితరరాజ్యములందు భూధన విద్యామతస్వాములకు గల ప్రాబల్యమంతరించినది. యూరపు దేశములు 150 ఏండ్ల సంరంభసంక్షోభ పరంపరలందు స్థాపించిన వ్యక్తిస్వాతంత్ర్యము రుష్యాయం దంతరించినది. రాజ్యము ప్రజాపోషణభార మాజన్మాంతము నిర్వహించుటకు సమకట్టినది. బాల్యమునందు ప్రజలవిద్యాసంవర్ధన భారమును వయస్సునందు వ్యవసాయ నిర్ణయభారమును,

వార్ధక్యమునందు సంరక్షణభారమును రాజ్యము నిర్వహించుటకు బూనుకొనినది. గుణకర్మవిభాగములను విసర్జించి మానవ సముదాయము నేకగుణకర్మముద్రాంకితము గనుజేయుటకు బూనినది. ఆహారవిహారాదులయందును, విద్యావిధానములందును, వివాహసంస్కారములందును, కులీనసామాన్యభేదములును, పండిత పామరభేదమును, శ్రీమంత దారిద్ర్యభేదమును విసర్జించి మానవసమానత్వమును స్థాపించుటకు విశ్వప్రయత్నములను జేయుచున్నవిధమును రుష్యా చరిత్రము విశదము చేయుచున్నది. ఈప్రయత్నముల ఫలమును భావికాలము నిర్ణయింపవలసి యున్నది. కానివర్తమాన సమయమునందు రుష్యాపరివర్తనము ఫ్రాంసు, గ్రేటుబ్రిటను రాజ్యాధికారుల ప్రతిఘటనమునకు మూలమై యూరపునందు సంక్షోభవ్యాపనమునకు సాధనముగనున్నది. కార్మికపక్షము రుష్యారాజ్యముతో చేసిన సంధినియమములను కన్సర్వేటివుప్రభుత్వము నిరాకరించి శాంతిస్థాపనమును దుస్తరముచేసినది. రుష్యాయందలి ఆహారపదార్థములు కుళ్లిపోవుచున్నవి. ప్రజలకవసరములైన వస్త్రాదినిర్మాణపదార్థములు దుర్లభములై సంపద్వినిమయము లేకను ప్రజలు కృశించుచున్నారు. ఫ్రాంసు, గ్రేటుబ్రిటను రాజ్యములందు ప్రజలకాహారపదార్థములు దుర్లభములై, నిర్మాణపదార్థములకు వినిమయము దుర్లభమై ప్రజలు పనిపాటులు లేకను పరితపించుచున్న విధమును దేశపరిస్థితులు వేయిముఖములను బోధించుచున్నవి. ఈసందిగ్ధపరిస్థితులందు యూరపురాజ్యములందు శాంతిస్థాపనము దుర్లభమగుటయందు వైపరీత్యమేమియును గనుపడదు. రుష్యా రాజ్యమునందైనను సాంఘిక విప్లవోద్యమము పశుబలమూలమైన సైనిక బలసాధనమున జరుగుచున్నది. కాని మానవబలమూలమైన ధర్మబలసాధనమునను సాగుటలేదని రుష్యాదేశపరిస్థితులు వేయినోళ్ల జాటుచున్నవి. రుష్యాయందు నిరంకుశభూయిష్ఠమైన జారుప్రభుత్వము పతనమై ప్రజాధికార భూయిష్ఠమైన సోవిట్ ప్రభుత్వము స్థాపితమైనను పరమానర్థములకుమూలమైన సైన్యవ్యయభారము ప్రజాపీడనమును లోకసంక్షోభమును యథాప్రకారము చేయుచున్నది. మహాసంగ్రామమునకును ప్రపంచసంక్షోభమునకును దుర్భరమైనపన్నులకును దుర్వ్యయమునకును మూలమైన సైన్యవిధానము వ్యాప్తమునందున్నంతకాలము రుష్యాయందే ప్రభుత్వవిధానము ప్రబలినను రుష్యాకును యూరపునకును ప్రపంచమునకును తరణోపాయము దుర్లభము. ప్రపంచమునందంతటను సోవిటుధర్మమును స్థాపించుటకు రుష్యాప్రభుత్వము చేయుచున్న విశ్వప్రయత్నములు పరమానర్థములకుమూలముగాగలవిధమును గతానుభవము విశదముచేయుచున్నను వర్తమానసమయమునందావిధానమునె యారాధించుట భావిదుఃఖపరిణామమును సూచించుచున్నది. సోవిటుప్రభుత్వము దారిద్ర్యము ననుభవించుచున్నను 6,00,000 సైనికులను వందల వైమానికులను బోషించుచు సంక్షోభమార్గము నవలంబించుట విపరీతధర్మముగ నున్నది.

ఫ్రాన్సు

ఫ్రాన్సుదేశము యూరపురాజ్యములందుదారాశయములను వ్యాపింపజేసిన ప్రతిష్ఠను గణించినటులు యూరపుదేశములందు సైన్యబలవ్యాపనమునకు సయితము మార్గదర్శకమైనది. పదునాల్గవలూయి నెపోలియనుల సంగ్రామప్రస్థానములను తలంచినపుడు విషాదము సహజముగ గలుగుచుండును. సంగ్రామము ముగిసిపదేండ్లయినను నిర్బంధసైనిక శిక్షణ మంతరింపలేదు. ఫ్రాన్సునందు 5,00,000 సుశిక్షితులైన సైనికులుగలరు. అనేకములైన విమానదళములు, మరఫిరంగులు, యుద్ధమునకు సిద్ధముగ నున్నవి. ఫ్రాన్సుహృదయము సంపూర్ణముగను సైన్యబలమునందులగ్నమైసంక్షోభమార్గము నవలంబించుచున్నది.జర్మనీఫ్రాన్సునకునష్టపరిహారార్థము8, 62,30,050 సవరనులను సమర్పించినది. అయినను ఫ్రాన్సు తృష్ణ తీరునని నమ్ముట కవకాశములులేవు. ఫ్రాన్సు యుద్ధానంతరము సకలవిధములను నభివృద్ధిమార్గమునుబడసి బాగుపడుచున్నను జర్మను భయముమాత్రము బాధించుచున్నది. ఫ్రాన్సుదేశమున కితరలాభములు గలుగుచున్నను ప్రజోత్పత్తి మాత్రము క్షీణించుచు భావిపరిణామ మంధకారబంధురముగ నున్నది. హెర్రియటుగారి యధికార నిర్వ

హాణమునందు ఫ్రాన్సునిగ్రహమును విశ్వాసమును చూపుట శుభావహముగ నున్నది.

జర్మనీ

జర్మనుల దురాశ దుఃఖమునకు గారణంబైనది. సంగ్రామానంతరము నష్టపరిహారార్థ మితరరాజ్యములకు 27,27,68,150 సవరనులను జర్మని చెల్లించినది. డావెసురిపోర్టు ననుసరించి యర్బుదముల సవరనులను జర్మనీ చెల్లించవలసియున్నది. ఈతరమునందు జర్మనికోలుకొనునని నమ్ముటకవకాశములు గనుపింపవు. జర్మను లహోరాత్రములు పనిచేయుచున్నను జీవయాత్రను గడుపుటయే దుస్తరముగ నున్నది. దేశపరిస్థితు లధ్వాన్నముగ నున్నను జర్మనుల నావహించిన సైన్యాడంబరము మాత్రము యథాప్రకారముగ రాజ్యముచేయుచున్నది. దేశమునందు స్థిరప్రభుత్వము దుర్లభమై సంఘవిప్లవము జరుగుచున్న విధమును నిత్యవ్యహారములు విశదము చేయుచున్నవి. జర్మనుల కష్టస్థితియందు సోవిటులమార్గము శరణ్యమైన విచిత్రముండదు.

గ్రేటుబ్రిటను

యూరపురాజ్యముల నావరించిన లోకమునందు సంక్షోభదావానలమును వ్యాపింపజేసిన భూతృష్ణ, ధనతృష్ణ, వ్యాపారతృష్ణ బ్రిటీషుసామ్రాజ్యనీతిధర్మమునందు ప్రత్యక్షముగ గోచరంబగుచు సామ్రాజ్యాభిమాన దుర్ణయ ఫలమును విశదము చేయుచున్నది. భూతృష్ణాపూరణమునకు వ్యక్తులకు వలె జాతులకును మితిమేరలులేవు. యుద్ధానంతరము బ్రిటీషు సామ్రాజ్య వైశాల్యము పెరిగి సామ్రాజ్య నిర్వహణము క్లిష్టమైనది. సంగ్రామము సామ్రాజ్యము నందంతటను ప్రజాప్రబోధమున కుత్తేజమును గలుగజేసినది. ఆపత్సమయమునందు బ్రిటీషు రాజ్యాధికారులుచేసిన ప్రతిజ్ఞలన్నియును గట్టెక్కిన తరువాతను నిరర్థకములైనవి. అధినివేశ రాజ్యములందును స్వాధీన రాజ్యములందును గ్రేటుబ్రిటనునకును సామ్రాజ్యాంతర్భాగములకును మనస్తాపములు వర్ధిలి విశ్వాసమునకు భంగము గలిగినది. బ్రిటీషురాజ్యాధికారు లధినివేశరాజ్యముల పట్లను సామదానసాధనముల నుపయోగించినను స్వాధీనరాజ్యముల పట్లను భేదదండ విధానము నవలంబించి విశ్వాసరాహిత్యమును వృద్ధిచేసిరి. ఆరంభమునందు కొంతసానుభూతియుండినను క్రమముగను సానుభూతియంతరించి నిర్దాక్షిణ్యము ప్రవర్ధమానమగుచున్న విధమును ఈజిప్టు ఇరాకు హిందూదేశముల నిత్యవ్యవహారములు విశదము చేయుచున్నవి. భగవంతుడు ప్రసాదించిన స్వాతంత్ర్య సౌఖ్యమును, నాశనముచేసి మానవులను దాసానుదాసులను జేయుటకు బలవంతులును, ధనవంతులును, తంత్రజ్ఞులును, విద్యావంతులును పన్నెడి పన్నాగములకును కుతంత్రములకును నిర్బంధములకును దౌర్జన్యములకును ధర్మసూత్రములకును జ్ఞానధనబలకోశములం దాద్యంతములు గనుపడవు. రాజ్యాంధకారము మానవస్వభావమును నాశనముచేసి రాక్షసస్వభావమును వృద్ధిచేయుట కధికార నిర్వహణమునకు విపరీత ఫలముగ నున్నది. ధర్మసంరక్షణ వ్యాజమునను మహానుభావులు లోకమునకు జేయుచున్న యధర్మ పరంపరలు స్థిరప్రతిష్ఠను బడయుట ధర్మపతనమును విశదము చేయుచున్నది. సామ్రాజ్యాభిమానము లోకమునందు గలుగజేయుచున్న సంక్షోభ మనుభవైకవేద్యమై రాగద్వేషములను వర్ధిలజేయుచున్నను ధర్మజ్ఞానోదయము గలుగకుండుట సంతాపకరము. మహాసామ్రాజ్యాధిపత్యము ననుభవించుచున్న గ్రేటుబ్రిటను స్థితి శుభకరముగ నున్నను సామ్రాజ్యాధిపత్యమె కష్టములకు గారణముగ నున్నది. భాగ్యభోగాధికారముల కభ్యస్తమైన ప్రజలకు ధర్మానుష్ఠానము దుర్లభముగ నున్నది.

గ్రేటుబ్రిటను సంపదలతో తులతూగుచున్నను ప్రజలు పనిపాటులులేకను పరితపించుచున్నారు. గ్రేటుబ్రిటను సంపన్నత్వమునందు ప్రధానస్థానము నలంకరించుచున్నది. గతసంవత్సరమునందు రాజ్యాదాయము 83,71,69,000 సవరనులు. ఇతర రాజ్యములు 600,00,000 సవరనులును, జర్మని 140,00,00,000 సవరనులును బాకిపడియున్నవి. గ్రేటుబ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములకు 100,00,00,000 బాకియున్నను గ్రేటుబ్రిటను స్థితి బాగుగనున్నది. దేశమిట్టి శుభస్థితి

యందున్నను 20,00,000 ప్రజలు పనిపాటులులేకను కష్టపడుచున్నారు. నిరంతరము దారిద్ర్యమునందు మునిగి తేలుచున్న భరతవర్షమున కిట్టిస్థితి విచిత్రముగ గనుపడినను మహాసామ్రాజ్యాధిపత్యమునకిది సహజఫలముగనున్నది. పరదేశాధిపత్యమును పరదేశవాణిజ్యమును పరిశ్రమలును జీవనోపాధియైన దేశమున కిది సహజస్థితియైయున్నది. ప్రతిక్రియస్వహస్తము లందున్నను సామ్రాజ్యాభిమానుల దృష్టిమాత్రము పరదేశములమీదను ప్రసరించుచుండుట సామ్రాజ్యాధిపత్యమునకు ఫలముగనున్నది. దేశపరిస్థితు లిటులున్నను గతసంవత్సరమునందు మద్యపానమునకై 30,75,00,000 సవరనులు మనుజునకు 7 సవరనులువంతున వినియోగపడినవి. భోగాధికార పరాయణులై భాగ్యబలవంతుల స్వాధీనమునందున్న దేశములకు విమోచనము దుస్తరము.

స్వదేశపరదేశములం దాశాంకురములను గలుగజేసిన కార్మికప్రభుత్వము స్వల్పకాలమే జీవించినది.

కన్సర్వేటివు ప్రభుత్వము

సామ్రాజ్యాధిపత్యమున కాధారభూతములైన విద్యాధనబలముల ప్రాబల్యము పరిస్ఫుటమై కార్మికప్రభుత్వమునునోడించినది. కార్మికప్రభుత్వము నణగద్రొక్కుటకు లిబరలుపక్షము ప్రతిపక్షులైన కన్సర్వేటివు పక్షముతోఁగలిసి యాత్మహత్యను జేసికొనినది. కన్సర్వేటివుపక్షము సంపూర్ణవిజయమును బొందినది. కన్సర్వేటివుపక్ష విజయముతో బ్రిటిషురాజ్యాధికారులకు పరిపాటియైన సామ్రాజ్యాభిమానమునకును పరాధీన జాతుల నిర్బంధమునకును మహోదయము గలిగినది. గతించిన నాలుగుమాసములందును బ్రిటీషు రాజ్యాధికారులు ఈజిప్టున ఇరాకు ఇండియాలపట్ల జూపుచున్న దండనీతి బ్రిటిషు రాజ్యాధికారులకు పరిపాటియైన రాజ్యనీతిని విశదము చేయుచున్నది. బ్రిటిషుప్రజలును రాజ్యాధికారులును పరాధీన రాజ్యముల నిర్బంధములకు దోడ్పడగల విధమునను విమోచనమునకు దోడ్పడరనియును పరాధీనరాజ్యముల తరణోపాయము స్వహస్తములందె కలదనియును బ్రిటీషురాజ్యాంగ వ్యవహారములును పరాధీనరాజ్యాంగ వ్యవహారములును విశదముచేయుచున్నవి.

భరతఖండము

భరతవర్షము సనాతనంబైన మానవసభ్యత్వమును 33 కోట్ల ప్రజలను మహాసంపదలను గలిగి యుండియును దుర్భరదుఃఖము ననుభవింపుచున్న విధమును దేశవ్యవహారములు వేయిముఖములను దెలుపుచున్నవి. భారతీయుల భక్తివిశ్వాసములకు ప్రసాదితమైన మాంటుఫర్డు సంస్కరణశాసనము యాదవకులముసలముగను బరిణమించుచున్నది. సంస్కరణములు బంధనమునకను కూలించుచున్న విధమునను విమోచనమునకు వినియోగపడకున్నవి. నాయకు లీపరమరహస్యము నయిదేండ్లయనుభవానంతరమున గ్రహించినను ప్రాజ్ఞులీరహస్యము నారంభమునందే గ్రహించి దేశమునకు తరణోపాయమును నిర్ణయించిరి. దేశమోక్షమునకు ప్రపంచమునకుపరిపాటియైన పశుబలమును ప్రయోగించుటకు నిరాయుధులైన భారతీయుల కవకాశములులేవు. నిరాయుధు లాయుధపాణులను నెదుర్కొని విజయములను బడయుటకు దైవధర్మములు సాధనములుగ నుండగలవు. దైవధర్మారాధనమున కనన్యమైన భక్తిసోపానమైయున్నది. సంసారబంధవిమోచనమునకు భగవద్భక్తివలె దేశదాస్యవిమోచనమునకు దేశభక్తియె పరమసాధనముగనున్నది. సంకల్పసిద్ధులును త్యాగపరాయణులును నైన గాంధిమహాత్ముని వంటి దేశభక్తులు దేశమోక్షమునకును ప్రపంచోద్ధరణమునకు సాధకులై ధన్యవాదములకును దైవకృపకును బాత్రులగుచు శాశ్వతప్రతిష్ఠ నధిష్ఠించుచున్నారు.

పవిత్రమైన దేశభక్తిపరిహాస పాత్రమైనవిధమును యూరపురాజ్యతంత్రములు విశదము చేయుచున్నవి.

దేశభక్తి

ఏయుపాయముచేతనైనను నస్థిరములైన స్వదేశప్రయోజనములను స్వజాతీయలాభములను గాపాడినవారు పరమదుర్మార్గులైనను దేశభక్తాగ్రేసరులుగను బరిగణింపబడుచు సన్మానపాత్రులగుచున్నారు. బ్రిటిషుప్రముఖులు క్రూరుడైన డయరుసేనానికి సమర్పించిన ఖడ్గకనకములు రాజ్యధర్మలక్ష్యమునకు నిదర్శనములు. శ్వేతజాతులు శ్వేతేతరజాతులపట్లను జూపుచున్న దుర్ణయపరంపరలను సత్కార్యములనుగను

సమర్థించుట యాచారమైనది. పాలకవర్గమునందు పెద్ద దోపిడులు హత్యలు శ్లాఘాపాత్రములై దేశభక్తిరూపమునుదాల్చి సన్మాన పాత్రములైనవి. పాలితవర్గమునందు చిన్న నేరములు స్వాతంత్ర్యభావప్రకటనము రాజద్రోహ రూపమునుదాల్చి దండనార్హములైనవి. పాలకవర్గ ముగ్గుపోసినేర్పిన భావములను పాలితవర్గమునకును నలవడినది. భరతఖండమునందు పరిశుద్ధమైన రాజకీయజీవనము దుర్లభమైనది. ప్రభుత్వోద్యోగ నిర్వహణమె ప్రజాహితజీవన లక్ష్యముగ నేర్పడినది. శ్వేతముఖులనావహించిన యధికారాభిమానము భారతీయులను ద్విగుణీకృతముగ నావహించినది. విద్యావంతులదృష్టియంతయును నున్నతాధికార పరిగ్రహణమునందు లగ్నమైనది. నిరంకుశప్రభువర్గ ముద్యోగదానములతో భారతీయులను దాసులను జేయుటయందు దక్షత్వమునుబడసినది. దేశారాధనపరాయణులకు సువర్ణశృంఖలబంధనముల్లంఘనీయమైనది. ఉద్యోగములు ధనము గౌరవము సమ్మోహజనకములై ధర్మచ్యుతిని గలుగజేయుట సహజము. మహానుభావులైన గోపాలకృష్ణ గోకలే, బాలగంగాధరతిలకు సమ్మోహమునందు బడకపోయినను సమ్మోహసంలగ్నము భారతరాజ్యాంగజీవనమునందు సహజధర్మమైనది. అధికార నిర్వహణమె పరమావధిగను బరిణమించినది. ఉద్యోగవాంఛ లేకను రాజ్యాంగజీవనము దుస్తరమైనది. ఉద్యోగ స్వీకారముతో మహామహులకు సయితము భ్రమరకీటక పరిణామము సంప్రాప్తమగుచున్నది. పరాధీనజాతులకు స్వాతంత్ర్యజాతులకుగల రాజ్యాంగజీవనము గలుగజాలదు. గతించిన నలువదేండ్ల యనుభవమును నీసత్యమును విశదముచేయుచున్నది. పూర్వానుభవ మెటులున్నను మోంటుఫర్డు సంస్కరణముల యనుభవమైనను గుణపాఠము నేర్పదగియున్నది. కాని భారత సంప్కారమునకు గుణపాఠమును గ్రహింపదగిన సామర్థ్యము గలుగకున్నది. రాజ్యాంగమునం దేర్పడిన జడత్వము భారతజాతీయ జీవితమునందంతటను గలిగినది.

భారత జడత్వము

భారతోపాఖ్యానమునందు జడ భరతోపాఖ్యానమమూల్యముగ నున్నది. జడ భరతోపాఖ్యానము మహాతత్త్వోపదేశమున కేర్పడినను వర్తమాన జడత్వోపాఖ్యానము యథార్థముగను జడత్వస్థితిని దెలుపుచున్నది. సనాతనమైన, ధర్మబద్ధమైన, మహత్తరమైన, జ్ఞానవిలసితమైన భారతజాతి దుర్దశపాలగుట పురాకృత కర్మఫలముగనున్నది. బ్రిటీషు పరిపాలనము భారతజాతీయ జీవకళలను శుష్కింపజేసినది. ప్రజాపోషణమునకు సాధనములైన సకలాంగములందును పరావలంబన మేర్పడినది. ముప్పదికోట్ల ప్రజలకు మాతృభూమిని సంరక్షించుట కర్హతలేదు. దేశాదాయ వ్యయమును నిర్ణయించుట కవకాశములులేవు. సహజమైన విద్యోపార్జనమును జేయుటకు హక్కులేదు. అవసరమైన పరిశ్రమలను సంరక్షించుట కధికారములేదు. న్యాయమైన భావములను వ్యక్తముచేయుటకు స్వాతంత్రములేదు. కర్మేంద్రియములకును జ్ఞానేంద్రియములకును వికలత్వము గలిగినది. సకలాంగములందును నగ్ని మాంద్యమె ప్రవేశించినది. నాడుల బలము క్షీణించినది. చైతన్యము క్షీణించుచు జడత్వము ప్రబలుచున్నది. ఈదుస్తంత్రమునంతయును నిస్సహాయులైన భారతీయులె కీలుబొమ్మలవలె నడుపుచు పరావలంబనులై యానందించుచున్నారు. అధికారాందోళికలయం దుత్సవవిగ్రహములవలె నూరేగుచు సంతసించుచున్నారు. రాజ్యాంగములందును విద్యావిధానమునందును వ్యాపారసాధనములందును న్యాయనిర్వహణమునందును సైన్య వ్యవస్థలయందును నేమి సంస్కరణములు గలిగినను భారతీయులు కీలుబొమ్మలవలె మెలగవలసియుందురు. మోంటుఫర్డు సంస్కరణములు ప్రసాదించిన రాజ్యాంగ సంస్థాపనలన్నియును నీసత్యమును విశదముచేసినను ప్రజానాయకులకు జ్ఞానోదయము గలుగకుండుట సంతాపకరము.

ద్వంద్వ ప్రభుత్వము

మోంటుఫర్డువిధానమును నిరంకుశప్రభుత్వమాశీర్వదించుటయే దాని నిస్సారతకు నిదర్శనము. నిరంకుశాధికారము యథేచ్ఛగా విహరించుచున్నంతవరకును సంస్కరణ శాసనము [illegible] ప్రసాదించుటకుపాలకవర్గమున కభ్యం

అమలాపురం తాలూకా మహాజనులు శ్రీయుత అప్పాశ్వేదుల లక్ష్మీనారాయణగారిని సన్మానించు సందర్భమున తీసిన ఛాయాచిత్రము.



A representative gathering of the people of Amalapur taluq to honour Prof. Appadwedula Lakshmi Narayana M. A., D. Sc, F. I. S., F. M. U.

శ్రీ దర్భా యజ్ఞేశ్వర సోమయాజి గారు

Sjt. D. Yajnesvara Somayaji Garu, B. A., L. T.,

శ్రీ పంచాఘ్నుల పద్మనాభము గారు (కొమారునితో నున్నవారు)

Sjt. Padmanabham Garu



ఆంధ్రపత్రికాధిపతులగు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారికి " దేశోద్ధారక " బిరుదమును ఆంధ్రమహాసభవారొసగినందులకు
ఆంధ్రపత్రికా కార్యాలయ సభ్యులు సన్మానపత్రము నొసగి గౌరవించిరి.

కీ. శే. వడ్డాది తిమ్మరాజకవిగారు



Late V. Timmaraja Kavi Garu,

కీ. శే. వడ్డాది రంగరావు



Late V. Ranga Rao

కీ. శే. పేరాల లింగరాజుగారు,

Late Perala Linga Raju Garu.

శ్రీ మిర్జా నల్లపరాజు అచ్యుతరామరాజుగారు

Sri Mirja Nallaparaju Atchyuta Rama Raju Garu

కీ. శే. తాళ్లూరి చంద్రశేఖరరావు గారు

T. Chandrasekhara Rao Garu.

శ్రీ మాచిరెడ్డి వెంకటస్వామి రెడ్డిగారు



M. Venkataswami Reddi Garu.

వ్యాసకర్త: శ్రీ. వెలగపూడి వాసయ్యచౌదరిగారు



వ్యాసము: "నంద్రప్రశంస"

వ్యాసకర్త: శ్రీ పండిత పురాణం సూర్యనారాయణతీర్థులుగారు

వ్యాసము: "సంస్కృతసాహిత్యములో కామశాస్త్రమునకు స్థానము"

వ్యాసకర్త: శ్రీ సిరిపి ఆంజనేయులుగారు



వ్యాసము: "అతిదుఃఖితయగు సీత"

వ్యాసకర్త: శ్రీ మన్నవ వెంకటకృష్ణశర్మగారు



వ్యాసము: "బ్రహ్మదేవుని వయఃపరిమాణము"

1. వ్యాసకర్త: శ్రీ దై. కోటేశ్వరశర్మ శాస్త్రిగారు
(పాదుకలు ధరించినవారు)

2. శ్రీ కనుపర్తి మార్కండేయశర్మగారు

వ్యాసము: "అష్టాదశపురాణములు"

వ్యాసకర్త: శ్రీ కందుకూరు ఈశ్వరదత్తుగారు బి.ఏ.

వ్యాసము: "విజయనగరరాజుల మతము"

వ్యాసకర్త్రి: శ్రీమతి పులవర్తి కమలావతీదేవిగారు

వ్యాసము: “స్వాతంత్ర్యసంపాదనమందు స్త్రీల విధ్యుక్తధర్మము”

వ్యాసకర్త: శ్రీ విద్వాన్ దువ్వూరి వేంకటరమణశాస్త్రి గారు

వ్యాసము: “ఆంధ్రపదముల యర్థవైచిత్రి”

వ్యాసకర్త: శ్రీ ఉమ్రా అలీషా కవిగారు



వ్యాసము: “కవిత్వము”

వ్యాసకర్త: శ్రీయుత కవికొండల వేంకటరావుగారు, బి.ఏ.,బి.యల్.



వ్యాసము: “గ్రంథరచనము”

వ్యాసకర్త: శ్రీ గుజ్జా బాలకృష్ణశాస్త్రిగారు

వ్యాసము: “క్రోధన”

వ్యాసకర్త: కావ్యతీర్థ మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు



వ్యాసము: “ఆంధ్రవాఙ్మయపరిణామము”

వ్యాసకర్త: శ్రీ బండారు తమ్మయ్య గారు

వ్యాసము: "శివరాత్రిమాహాత్మ్యము"

వ్యాసకర్త: శ్రీ జంధ్యాల శివన్నశాస్త్రి గారు

వ్యాసము: "సత్యాగ్రహ"

వ్యాసకర్త: శ్రీ మండలేమల వేంకటశాస్త్రి గారు



వ్యాసము: "ఛవిత్రప్రశంస"

వ్యాసకర్త: శ్రీ పోకూరి రామచంద్రరావు గారు, బి.ఏ.,

వ్యాసములు: "జీర్ణవస్త్రములు; మధుమ పగీతములు"

వ్యాసకర్త: శ్రీ నిడుదవోలు వేంకటరమణ గారు, బి. ఏ.,

వ్యాసము: "శంకరాదిత్య ప్రశంస"

వ్యాసకర్త: శ్రీ సోమంచి సూర్యనారాయణశర్మ గారు

వ్యాసము: "సంకీర్తనము"

వ్యాసకర్త: శ్రీ కొణిదన బాలకృష్ణయ్య గారు



వ్యాసము: "శబరీ నిరీక్షణము"

వ్యాసకర్త: శ్రీ నేమాన సూర్యప్రకాశరావు గారు

వ్యాసము: "వనలక్ష్మి వసంతవిలాసము"

వ్యాసకర్త: శ్రీ యడ్లపాటి వెంకటసుబ్బారావు గారు

వ్యాసము: "రామాయణ నీతిసారము"

వ్యాసకర్త: శ్రీ దోమా వేంకటస్వామిగుప్త గారు



వ్యాసము: "మాలపిల్ల"

వ్యాసకర్త: శ్రీ రావు వెంకట రావు గారు

వ్యాసము: "మేఘసందేశము"

వ్యాసకర్త: చింతలపూడి శేషగిరిరావు గారు



వ్యాసము: "కనుపర్తి అబ్బయామాత్యుడు"

వ్యాసకర్త: శ్రీపాద జోగిసోమయాజులుగారు(సేతపు నకమున్న వారు) వ్యాసకర్త: శ్రీ కొణిదెన వెంకటనారాయణగారువ్యాసకర్త: శ్రీ కొండి శ్రీపతిశాస్త్రిగారు వ్యాసకర్త: శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్యగారు

వ్యాసము : "కృష్ణుడు"



వ్యాసము : "కవిబ్రహ్మ"

వ్యాసకర్త : శ్రీ దువ్వూరి జగన్నాథశర్మగారు

వ్యాసము: "పుట్టి పెరుగుచునుంటి నీభువనమందు" వ్యాసము : "గాలిపటము"

వ్యాసకర్త : శ్రీదుగ్గనహంతి సీతారామశర్మగారు(కుడిపై పునమున్న వారు)

వ్యాసకర్త: శ్రీ వేదము వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు (కుర్చీలలో నడుమనున్న వారు)



వ్యాసము "పూవులతోట"

వ్యాసము : "ద్వావింశతి శ్రుతిపథకము"

వ్యాసము : "ప్ర-కృతము"

తరములుండవు. నిరంకుశాధికారమున కేయాటంకము గలిగినను ప్రతిబంధకములు నీడవలె నంటియుండి బహిర్గతము లగుచుండును. మడ్డిమనుకమిటి సమక్షమున సాక్ష్యమునిచ్చిన మంత్రులు వారినిస్సహాయతను విశదము చేసిరి. ద్వంద్వప్రభుత్వమును నిరర్థక మనియును ననర్థదాయక మనియును నేకగ్రీవముగను భారతీయులు ఖండించిరి: ఓలివియరు ప్రభువు మోంటుఫర్డు విధానము నామోదించిన వారెవరును గనుపడలేదని తెలియబల్కెను. సామ్రాజ్యశాసన సభకును రాష్ట్రీయ సభలకును నిరంకుశత్వమును ప్రతిఘటించుటకు శక్తి సామర్థ్యములు లేవని గతించిన అయిదేండ్ల యనుభవమును ముఖ్యముగను గత వర్షానుభవము విశదముచేసినది. శాసనసభలు బడ్జెటులను నిరాకరించినను, మంత్రులను నిరసించినను, తిరస్కరించినను, శాసనములను, నిర్మించినను, నిరర్థకమని గతవర్తమాన సంవత్సరములందు సామ్రాజ్యమధ్యరాష్ట్ర వంగశాసనసభల వ్యవహారములు రుజువుచేయుచున్నవి. లిట్టను ప్రభువువలె భేదోపాయము నవలంబించియును యథేచ్ఛగ బ్రవర్తించియును నిరంకుశవర్గము విజయమును బడయగలదు. సంస్కరణ శాసనమునందు సవరణలను మడ్డిమనుకమిటి రిపోర్టు ననుసరించి చేసినను దేశావసరములకు నిరుపయోగమని యనుభవము విశదముచేయుచున్నది. స్వరాజ్యము లేకను దేశారిష్టములను తొలగించుట కవకాశములు లేవని విశదమైనను శాసనసభల సమ్మోహము పదవుల సమ్మోహము భారతనాయకులను బాధించుచున్న విధమును వివిధములైన రాజ్యాంగపక్షముల వ్యవహారములు విశదము చేయుచున్నవి.

భారత రాజ్యాంగ పక్షములు

స్వపరిపాలనముగల దేశములందు రాజ్యాంగమునందు భిన్నభావములుగల పక్షములుండుటయును భిన్నధర్మములను సమర్థించుటయును దేశక్షేమమునకు ప్రయోజనకరము. పరాధీనమైన రాజ్యాంగములందు సకలపక్షములకును పరరాజ్య నీతిపోషణ మలంఘనీయమైన ధర్మమైయున్నది. ఏపక్షము పరదేశనీతి కధికతరమైన పోషణము నొసంగునో ఆపక్షము పలుకుబడి గలిగి వర్ధిల్లును. స్వాతంత్ర్యముగల పక్షావలంబనులును నధికార వ్యామోహితులై యధికారావరణమునందు జేరుచుందురు. లిబరలుపక్షచరిత్రము స్వదేశప్రముఖులు నిరంకుశప్రభుత్వమునకు నిర్బంధవిధానమునకు బోషణమొసంగెడి విధమును విశదముచేసినది. మితవాదప్రముఖులు 40,000 దేశభక్తులను నిర్బంధించుటకు వారి యధికారమును వినియోగించిరి. ఇండిపెండెంటు పక్షము స్వరాజ్యపక్షమును ప్రతిఘటించుటకు ప్రభుత్వముతో నేకీభవించుచున్నది. సామ్రాజ్యశాసనసభయందు జిన్నాగారి పక్షము స్వరాజ్యపక్షమును ప్రతిఘటించిన విధమును జిన్నానెహ్రూల పరస్పర దూషణమును వివిధపక్షముల దౌర్బల్యమును విశదముచేసినవి. మధ్యరాష్ట్రములందును, వంగరాష్ట్రములందును, స్వరాజ్యపక్షమునందును, హిందూమహమ్మదీయులందును, గలిగిన విభేదములును రాజ్యాంగపక్షములవిభేదమును విశదము చేసినవి. అధికారజ్యోతి సభ్యులను శలభములరీతిని నాకర్షించుచు ధర్మనాశనమును జేయుచున్నది. స్వరాజ్యపక్షమునకు ప్రతిష్టంభనతంత్రము దుర్లభమైనది. నిరంకుశాధికారవర్గబలము క్రమముగను వృద్ధినిబొందుచు శాసనసభల దౌర్బల్యమును పరావలంబన ప్రాబల్యమును సువ్యక్తములైనవి. వర్తమాన సందిగ్ధసమయమునం దన్నిపక్షములకును కర్తవ్య మవ్యక్తముగ నున్నది. ప్రభుత్వమును ప్రతిఘటించుట కసహాయోద్యమమునకు గల నైతికబలమును గాంధిమహాత్మునకుగల దూరదృష్టియును ననుభవైకవేద్యములైనవి. నిరంకుశప్రభుత్వమును ప్రతిఘటించుటకు దేశమునందేకపక్ష ప్రయోగమున కవకాశము గలదుగాని, భిన్నపక్ష ప్రయోగముల కవకాశము లేదని విశదమైనది. నిరంకుశప్రభుత్వమును ప్రతిఘటించుటకు ప్రజాశక్తిని వ్యక్తముచేయవలసిన యవసరము గలిగినది. ప్రజాశక్తి ప్రభావ మసహాయోద్యమముచ్ఛస్థితియం దున్నపుడు విశదమైనది. ప్రజాశక్తిని నిర్భయముగను వ్యక్తముచేయుటకు భారతజాతీయమహాసభ 39 ఏండ్లనుండియును జేయుచున్నపని ప్రజాహృదయము

నాకర్షించినది. గాంధిమహాత్ముడు రాజ్యాంగరంగమునందు ప్రవేశించిన తరువాతను భారతజాతీయమహాసభ నూతనశక్తిని గలిగి విజృంభించినది. కాంగ్రెసునందు స్వరాజ్యపక్ష మేర్పడిన తరువాతను కాంగ్రెసుశక్తి కొంత తగ్గినను నేటికిని స్వరాజ్యసంపాదనమునకు కాంగ్రెసునకు గలశక్తి సామర్థ్యము లితరసంస్థలకు లేవని దేశవ్యవహారములు విశదము చేయుచున్నవి. గాంధిమహాత్ముడు స్వరాజ్య సంపాదనమునకు కంకణమును గట్టుకొని కాంగ్రెసు వ్యవహారములను నడుపుచు కాంగ్రెసు ప్రతిభను దేశమునందంతటను వ్యాపింపజేసెను. గాంధిమహాత్ముడు నిర్ణయించినరీతిని కాంగ్రెసు ప్రతిభను వృద్ధిచేసి స్వరాజ్యమును బడయుట భారతీయులకు పవిత్రమైన ధర్మముగనున్నది.

కాంగ్రెసు మహాసభ

అసహాయోద్యమారంభముతో కాంగ్రెసు చరిత్రయందు నూతనశక ముదయించినది. కాంగ్రెసు వ్యవహారములందు తీర్మానములబదులు కార్యములు ప్రబలుట కుపక్రమించినవి. ప్రజల దృష్టిని గాంధిమహాత్ముడు రాటముల మీదను ఖద్దరుమీదను లగ్నముచేసి స్వరాజ్య సంస్మరణమును దేశమునందంతటను ప్రతిధ్వనిల్ల జేసెను. రాటములు స్వరాజ్యగానమును జేయుచు, ఖద్దరు స్వరాజ్యస్వరూపమును జూపుచు ప్రజాహృదయమునందు ప్రత్యక్షముచేసినది. స్వరాజ్యాందోళనమునకు గలిగిన యంతరాయములు చరిత్రాంశములు. స్వరాజ్యపక్ష ప్రతిఘటనము ప్రజాదృష్టిని నిర్మాణమార్గమునుండి శాసనసభలకు మరల్చినది. మాటలయందు నిర్మాణవిధానముపట్ల రెండుపక్షములును నుత్సాహము చూపినను కార్యములందు మాటల కనురూపమైన ప్రయోజనము గలుగలేదు. గాంధిమహాత్ముని విమోచనానంతరము నిర్మాణవిధాన వ్యాపనమునకు మహాత్ముడు చూపుచున్న లక్ష్యము వివిధసభలయందు విశదమైనది. అహమదాబాదు కాంగ్రెసుకమిటి సమావేశమునందు గాంధిమహాత్ముడు విజయమును బొందియును స్వరాజ్యపక్ష ప్రాబల్యమును గ్రహించి తనతీర్మానము నుపసంహరించుకొనెను. స్వరాజ్యనాయకులైన దాసునెహ్రూగారులపట్ల మహాత్మునకు గల గౌరవమును వంగనిర్బంధశాసనము బలపరచినది. కాంగ్రెసునం దేర్పడిన రెండుభాగముల సంయోగమును సమకూర్చుటకు దాసుగాంధిగారలకు కలకత్తాయందొక యొడంబడిక జరిగినది. ఆయొడంబడికనె బెల్గామునందు గూడిన జాతీయమహాసభ యామోదించినది. (క్రోధనసం. 64 పుట.) ఈతీర్మానమునకు కాంగ్రెసు సభ్యత్వమునకు సొమ్మునకు బదులు నూలును చందాగా నుండుట ప్రయోజనమేర్పడినది. గాంధిమహాత్ముడు స్వరాజ్యపక్షము ఖద్దరునందు లక్ష్యమును నిలుపునని సంతసించెను. స్వరాజ్యపక్షముమహాత్మునిబలముగలదనియానందించినది. స్వరాజ్యపక్షమునకు మహాత్ముని యాశీర్వాదము ప్రయోజనకరమైనటులు ఖద్దరునకు స్వరాజ్యపక్షామోదము ప్రయోజనకరముగా లేదు. స్వరాజ్యపక్షలక్ష్యము శాసనసభలయందు లగ్నమగుచున్న విధమునను నిర్మాణవిధానమునందు లగ్నముగాకున్నది. ఈవిషమపరిస్థితులు క్రమాభివృద్ధిని బొందుచున్నవి. కాంగ్రెసు ప్రచారకులు క్రమముగను జీవన సాధనమునకు వృత్తుల నేర్పరచుకొనుచు పూర్వాశ్రమములను జేరుచున్నారు. ఖద్దరు ప్రచారము మహాత్ముడు తలచినటులు వృద్ధిని బొందుటలేదు. శేషించిన ప్రచారకులకు భావికర్తవ్యము దుర్బోధముగ నున్నది. కాని నిర్మాణ విధానమును సఫలము చేయుట కన్నిపక్షములవారును పనిచేయుట కవకాశములున్నను తగినరీతిని పని జరుగకుండుటకు గారణము పరావలంబన ఫలమైన మాంద్యమై యుండనోపును. గాంధిమహాత్ముని కార్యపరత్వము భారతీయుల కాదర్శప్రాయమై వారి నావహించిన సమ్మోహమును సడలించి స్వరాజ్యప్రస్థానమును జేయుటకు మహోపకారమును జేయుచున్నది.

గాంధిమహాత్ముడు

శ్రీరామనామస్మరణము వలె గాంధినామస్మరణము సుఖదాయకముగ నున్నది. ప్రపంచమునం దంతటను గాంధినామసంకీర్తనము చేయబడుచున్నది. హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, పార్సీలు, బౌద్ధులు, జైనులు, గాంధిసంస్మరణముజేయుచు తరింప గోరుచున్నారు. సుప్ర

సిద్ధులైన పీఠాధిపతులు మఠాధిపతులు తత్త్వజ్ఞులు చక్రవర్తులు, మహారాజులు, కోటీశ్వరులు, మహాకవులు, గాయకులు, కళాకోవిదులు, లోకమునందు విరాజిల్లు చున్నను మహాత్ముని నామము దిగంతములందు మారుమ్రోగుచున్నది. లోకప్రియులై లోకకల్యాణమున కాత్మసమర్పణము చేసిన మహానుభావులను ప్రజలు తాము తరించుటకు సంస్మరింతురుగాని మహానుభావులు పొందగల గౌరవలాభములు లేవు. శ్రీ కృష్ణభగవానులు స్వవిషయమై ప్రియభక్తుడైన విజయున కుపదేశించిన ధర్మార్థము గాంధిమహాత్మునిపట్లను యథార్థముగను నన్వయించుచున్నది.

నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన,
నానవాప్త మవాప్తవ్యం వర్తఏవచ కర్మణి.

ఆత్మసమర్పణముచేసిన గాంధిమహాత్ముడు పొందగల ప్రయోజనము గాని పొందదగినప్రయోజనము గాని లేకపోయినను భారతకల్యాణమున కనవరతము కర్మయోగాభ్యాసమును జేయుచు భారతీయులకు తరణోపాయమును జూపుచున్నాడు. మహాత్ముని ప్రేమస్వభావము, సత్యవ్రతము, త్యాగశీలము, కర్మయోగము మహాత్ముని లోకప్రియుని జేయుచు విజయధ్వానములు సహజముగను బుట్టుచున్నవి. పవిత్రమూర్తియైన గాంధిమహాత్ముడు భారతరాజ్యాంగరంగమునందు ప్రవేశించి రాజ్యాంగసంరంభమున కపూర్వమైన ధర్మబలమును గలుగజేసి ధర్మమార్గమునను స్వరాజ్యస్థాపనమును సాధ్యముచేయ గలిగెను. "స్వరాజ్యము శాంతియుత ధర్మసాధనముల మూలమునను పొందుట భారతజాతీయమహాసభాశయ" మను సిద్ధాంతమును ప్రతిపాదించి భారతకల్యాణమునకును స్వరాజ్యసంకల్పసిద్ధికిని శాంతిమార్గమును వ్యక్తముచేసి నిజమైన మాహాత్మ్యమును ప్రపంచమునకు ప్రత్యక్షముచేసి పూజాపాత్రతను బడసెను.

అసహాయోద్యమము

అసహాయోద్యమము కాంగ్రెసు చరిత్రమునందే కాకను ప్రపంచ రాజ్యాంగ సంరంభములందు ధర్మయుగారంభమును ప్రతిష్ఠించినది. సంకల్పసిద్ధికి హేయమైన పరిపాటియైన పరపీడన మార్గమునుగాకను దివ్యమైన త్యాగమార్గమును గాంధిమహాత్ముడు స్వీయాచరణసాధనమునను సువ్యక్తముచేసెను. ద్వేషస్థానమునను ప్రేమను, భోగస్థానమునను త్యాగమును, హింసాస్థానమునను అహింసను ప్రతిష్ఠించి లోకకల్యాణసాధనమును విశదముచేసెను. గాంధిమహాత్ముడు పరులపాపకార్యములను తనపాపకార్యములనుగను పరులదుఃఖమును తనదుఃఖమునుగను పరులసుఖమును తనసుఖముగను గ్రహించి దైవయోగమును వ్యక్తముచేసెను. పామరుల దౌర్జన్యములకును హిందూ మహమ్మదీయ సంయోగమునకును ప్రాయశ్చిత్తమునకుగాను గాంధిమహాత్ముడు చేసిన కఠినోపవాసములు వారిత్యాగ దయాశీలములను విశదము చేయుచున్నవి. దివ్యవిభూతులైన ధర్మసంయోగమును అధర్మవియోగమును నిత్యజీవనమునందు సాధ్యముచేసి అసహాయయోగ ప్రభావమును గాంధిమహాత్ముడు లోకమునకు వ్యక్తముచేసెను. ఉద్యమము క్షీణించుటకు గారణ మారాధకుల లోపముగాని యుద్యమలోపము గాదు. లోకోత్తముడైన గాంధిమహాత్ముడు బ్రహ్మత్వమును వహించి బెల్గాము కాంగ్రెసును జయప్రదముగను నడిపి కాంగ్రెసు చరిత్రమునందు నూతన ఘట్టమును వ్యక్తముచేసెను.

బెల్గాము
కాంగ్రెసు

విజయనగరమునందు కర్ణాటకరాష్ట్రమునందు గాంధిమహాత్ముని యధ్యక్షత క్రిందను జయప్రదముగను ముగిసిన 39-వ కాంగ్రెసు విజయనగర వైభవమును సంస్మరింపజేసినది. గాంధిమహాత్ముని యుపదేశము భావరూపములందు నూతనరూపమును దాల్చినది. మహాత్ముని కార్యనిర్వాహణ సామర్థ్యము, విషయపరిజ్ఞానము, నిగ్రహానుగ్రహశీలము, మందహాసభావము నియమితకాలమునను కాంగ్రెసువ్యవహారక్రమమును ముగించుటకు దోడ్పడినవి. బెల్గాము కాంగ్రెసుసభ్యత్వమునకు నూలుచందాను నిర్ణయించి విద్యాధనాభిమానములకు గల ప్రముఖతను తగ్గించి కర్మయోగమునకుగల ప్రయోజనమును స్ఫుటము చేసినది. నూలుచందా నియమము సభ్యత్వనియమమునందు మహాపరివర్తనమును గలుగజేయుచు యథార్థమైన

ప్రజానభ్యత్వమును స్థాపింపగలదు. ప్రజలకుగల యథార్థమైన స్వరాజ్యాభిమానమును సువ్యక్తము చేయుటకు నూలుచందా పరీక్షగ నున్నది. స్వరాజ్యసంపాదన మన్నిపక్షములకును కామితార్థముగ నున్నది. కామితార్థ విషయమునను భేదాభిప్రాయములు లేకపోయినను సాధనవిధానమునందును, కాలపరిమితియందును, స్వరాజ్యస్వరూప స్వభావములందును భేదాభిప్రాయములు గలవు. మితవాదులు స్వాతంత్ర్యవాదులు కన్వెన్షనువాదులు స్వరాజ్యవాదులు బహిష్కారవాదులు భిన్నములైన సాధనములను నారాధించుచు స్వరాజ్యస్థాపనమును గోరుచున్నారు. మితవాదపక్షీ దంతము పరాధీనరాజ్యాంగములందు భ్రమరకీటన్యాయముగను పరిణామము సంప్రాప్తమగునని విశదము చేసినది. స్వాతంత్రపక్షోదంతమును నీధర్మమునే విశదము చేయుచున్నది. స్వరాజ్యపక్ష వ్యవహారములును సఫలమునే విశదముచేయుచున్నవి. సర్. నరసింహేశ్వరశర్మగారును, జిన్నాగారును, నటేశముగారును, చేసిన ప్రసంగములు సంశయాత్ములనైనను నమ్మింప జాలియున్నవి. దేశము స్వాతంత్ర్యమును బడయుటకును, స్వరాజ్యమును బడయుటకును నిర్మాణకార్యవిధానమే శరణ్యముగనున్నది. హిందూ మహమ్మదీయ సమ్మేళనమును అస్పృశ్యతా నివారణమును ఖద్దరు వ్యాపనమును స్వరాజ్యసౌధ నిర్మాణమునకు సాధనములు. ఈసాధనములకు మూలాధారములు అహింసా సత్యధర్మములు. గాంధిమహాత్ముడు ప్రేమత్యాగసత్యముల నారాధించుచు దిగ్విజయమును జేయుచు స్వరాజ్యానందము ననుభవించుచున్నాడు. భారతీయులు బెల్గాము కాంగ్రెస్సు వేదికయందును నితర సందర్భములందును మహాత్ముడుచేసిన యుపదేశములను శిరసావహించి స్వరాజ్యవ్రతమును స్వీకరించి స్వధర్మ నిర్వహణమును జేసి కృతార్థు లగుదురు గాత!

బ్రిటీషుప్రభుత్వము

భారతీయులు భేదాభిప్రాయములను గలిగి యంతఃకలహములనుబూని ద్వేషరోషావేశమును గలిగి స్వధర్మపరాఙ్ముఖు లగుచుండగను నిరంకుశ ప్రభుత్వము వజ్రాయుధమునుబూని వజ్రపాశబంధనములను దృఢతరముచేయుచున్నది. వంగ నిర్బంధశాసనమును శాసనసభలు తిరస్కరించినను రాజప్రతినిధియును పార్లమెంటును నిర్బంధశాసనము నామోదించినవి. లీకమిషను రిపోర్టును శాసనసభ తిరస్కరించినను నిరంకుశప్రభుత్వము యథేచ్ఛగను అమలునందుపెట్టుచున్నది. మీదు మిక్కిలి పౌరసేవోద్యోగుల వేతనములను సంస్కరణశాసనప్రయోగమునుండి విడదీయుటకు పార్లమెంటోకశాసనముచేయ బూనుకొనినది. సైన్యవ్యయము ప్రతిబంధకము లేకను యథాప్రకారము జరుగుచున్నది. సేనాధ్యక్షుడు సైన్యమును భారతీయమయముచేయుట కవకాశములు లేవని స్పష్టముచేసెను. మడ్డిమను రిపోర్టు రాజ్యాంగ సంస్కరణములను సవరించుటకవకాశములు లేవని విశదముచేసినది. సామ్రాజ్య శాసనసభకు నూలుసుంకమును తీసివేయుటకుగాని నిర్బంధశాసనమును మడ్డిమను రిపోర్టును చర్చించుటకుగాని యవకాశము లేదని వ్యవహారములు విశదము చేసినవి. సంస్కరణములు నిరర్థకములనియును, ద్వంద్వప్రభుత్వము దురారాధ్యమనియును విశదమైనది. కార్మిక ప్రభుత్వనిర్గమనమును, కన్సర్వేటివు ప్రభుత్వ ప్రవేశమును నిరంకుశ ప్రభుత్వమున కపారమైన బలమునొసంగినది. కార్యరంగము డిల్లీనుండి లండనుకు మారినది. నిరంకుశవర్గమును పోషించుటకు కన్సర్వేటివు పక్షము విశ్వప్రయత్నమును జేయుచున్నది. ఈవిషమదశయందు భారతనాయకులు బాలురరీతిని తిరస్కారధిక్కారములకు బూనుకొనుట విచిత్రముగ నున్నది. ప్రజానాయకులు గాంధిమహాత్మునివలె త్యాగపరాయణులై దేశప్రయోజనములను పాటించుచు నిర్మాణకార్యవిధానమునందు వారిదృష్టిని లగ్నముచేసి ఆత్మబలసంపన్నులై స్వరాజ్యసిద్ధిని బడయుదురు గాత!

ఆంధ్ర రాష్ట్రము

చెన్నరాష్ట్రమునందు నామరూపములు లేకను నల్లలాడుచున్న యాంధ్రరాష్ట్రమునకు కాంగ్రెసు వ్యవస్థలయందు భగవదనుగ్రహమువలనను వ్యక్తిత్వము గలిగినది. కాంగ్రెసు వ్యవహార నిర్వహణమునకుగాను భరతఖండమును భాషాప్రయుక్త రాష్ట్రములుగను విభజించుటవలనను గలిగెడి

ప్రయోజనమును కాంగ్రెసు వ్యవహారములు సూక్ష్మరూపముననను వ్యక్తము చేయుచున్నవి. రాజ్యాంగములందు గాంధిమహాత్ముని విశాలదృష్టికి భాషాప్రయుక్త రాష్ట్ర విభజనము నిదర్శనముగ నున్నది. మోంటుఫర్డు సంస్కరణ నివేదికయును, శాసనమును, భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణావసరమును గ్రహించి సాధనములను సూచించినను అధికార దేవతలును, దేవతార్చకులును, పరివారమును స్వప్రయోజనారాధకులై దేశాభ్యుదయమున కత్యంతావశ్యకమైన విషయముపట్లను నిరాదరణమును జూపి యాంధ్ర దేశాభ్యుదయమునకు స్వధర్మనిర్వహణమును జేయజాలకుండిరి. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమున కధికారులు పూనుకొనినను బూనుకొనక పోయినను భారత రాజ్యాంగములందు ఆంధ్ర రాష్ట్ర నామము స్థిర ప్రతిష్ఠను బడసినది. కాంగ్రెసు వ్యవహారములం దాంధ్ర రాష్ట్ర నిర్మాణమువలనను ఆంధ్ర రాష్ట్రమునకును భారతభూమికిని గలిగిన ప్రయోజనమును గతించిన నాలుగేండ్ల వ్యవహారములును సువర్ణాక్షరములను లిఖించినవి. ఇపుడైనను నధికార దేవతలు కన్నులనువిప్పి దేశక్షేమమున కాంధ్ర రాష్ట్రనిర్మాణమున కుపక్రమించి వారి యుద్యోగదశను సార్థకముచేసి స్వధర్మనిర్వహణమునకు బూనుకొనియెదరు గాక!

ఉదారస్వభావముగల యాంధ్రులు అసహాయోద్యమ నిర్వహణమునందు ముందంజవేసి యాంధ్ర దేశ ప్రతిష్ఠను భారత దేశమునం దంతటను వ్యాపింపజేసిరి. ఖద్దరు నిర్మాణమునం దాంధ్ర దేశ మగ్రగణ్యముగ నున్నది. ఆంధ్ర దేశఖద్దరు సన్నదనమునకును, మనుగడకును, ప్రశస్తిని బడసినది. వేలకొలది నిరుపేదలకు జీవనోపాధినిగల్పించినది. లక్షలకొలదిరూప్యములుసంప్రాప్తమైనవి. ఖద్దరుధారణము గౌరవచిహ్నమైనది. శుభాశుభ కార్యములందు ఖద్దరువాడుక పరిపాటియైనది. ఖద్దరు వ్యాపనము గాంధిమహాత్ముడు చాటుచున్న ప్రయోజనములను సమకూర్చునను విశ్వాసము ప్రజాహృదయమునందు గలిగినది. అస్పృశ్యతా నివారణమునం దాంధ్ర దేశము ముందంజవేసినది, శ్రీకృష్ణాశ్రమము, ఆనందనికేతనము, పినాకినీ సత్యాగ్రహాశ్రమము, గౌతమీ సత్యాగ్రహాశ్రమము మొదలగు నాశ్రమములు నిర్మాణవిధానమును జేయుచు దేశోద్ధరణమును జేయుచున్నవి. జాతీయ విద్యాలయములు విజ్ఞానాంకురములను వికసింప జేయుచున్నవి. స్వరాజ్య కార్యాలయములు స్వాతంత్ర్య ధ్వజమును స్థాపించుచున్నవి. ప్రజలు తిలకుస్వరాజ్యనిధికిని గాంధిపూజానిధికిని కానుకలను సమర్పించి స్వరాజ్యాభిమానమును విశదముచేసిరి. నిర్బంధములను స్వీకరించి స్వరాజ్యానుతాపమునుస్ఫుటముచేసిరి. వృత్తులనువిసర్జించి త్యాగప్రభావమును సువిదితము చేసిరి. ప్రజలు స్వయంసహాయమునను ప్రభుత్వప్రతిఘటన మున్నను జేయగల మహాత్కార్యముల నాంధ్ర రాష్ట్ర జాతీయోపసంఘ వ్యవహారములు విశదముచేసినవి. ఈసత్యము మంత్రిపుంగవులును వారియనుచరులును గ్రహించి కార్యసాధనమునకు బూనుకొనుట సమంజసము.

ఆంధ్రుల
కార్యభారము

అసహాయోద్యమారంభమునుండియును స్వరాజ్య సంరంభమునం దాంధ్రులు నిర్వహించుచున్న కార్యభారము వర్తమానసందిగ్ధ స్థితియందు వారు నిర్వహించవలసిన కార్యభారమును ద్విగుణీకృతము చేయుచున్నది. ఆంధ్ర దేశమునందును కాంగ్రెసు స్వరాజ్యపక్షవిభేదములును సాంఘిక ప్రాతినిధ్య విభేదములును తలయెత్తినను నీవిభేదములును తీవ్రరూపమును దాల్చకను దేశకల్యాణమునకు భిన్నాభిప్రాయములు గలవారు కలిసిపనిచేయుట శుభసూచకముగ నున్నది. భేదాభిప్రాయము లున్నను నిర్భయముగను వారివారి మతానుసారముగను దేశారాధనమును జేయవలసిన యవసరముగలిగినది. భారత దేశము నావరించిన విషాదావస్థ యాంధ్ర దేశమును నయితమావరించినది. శాసనోల్లంఘనాదికమైన యుద్రేక కార్యముల కవకాశములులేవు. ప్రచారకులు నిరుత్సాహపరాయణులై కాంగ్రెసు కార్యములను విసర్జించుటకు బూనుచున్నారు. నిలిచియున్న ప్రచారకులైనను పోషణ సాధనములు లేకను విషాదమును బొందుచున్నారు. నిరుత్సాహపూరితమైనను కాంగ్రెసు

జ్యోతిని గాపాడుటకు నిర్మాణవిధానమె శరణ్యముగ నున్నది. ఖద్దరునిర్మాణమున కాంధ్రదేశమునకుగల యవకాశములను వినియోగించుట కన్నిపక్షములకును నవకాశములు గలవు. ఆయవకాశములను గాంధిమహాత్ముడు నిరంతరము కోరునటులు బ్రాహ్మణులును, బ్రాహ్మణేతరులును, కాంగ్రెసుపక్షమువారును,స్వరాజ్యపక్షమువారును, జస్టిసుపక్షమువారును, శ్రీమంతులును, నిరుపేదలును వినియోగించి స్వధర్మనిర్వాహణమును జేసి కృతార్థులగుదురు గాక! కాంగ్రెసు వ్యవహారములం దాంధ్రదేశ ప్రతిష్ఠను గాపాడుటకు నూలుచందా దేశసంస్కారమునకు దగిన పరప్రసాదముగ నున్నది. దేశారాధనపరాయణు లందరును నూలుచందాలసాధనమునను వేలకొలది సభ్యులను జేర్చి కాంగ్రెసు ప్రతిభను, ప్రజాసంకల్పమును సువ్యక్తము చేసి త్యాగమూర్తియైన మహాత్ముని సంకల్పమును సఫలముచేసి స్వరాజ్యసిద్ధిని, స్వరాజ్యానుభవమును బడయుటకు పరమేశ్వరు డనుగ్రహించుగాత! క్రోధనసంవత్సరమునందు పరమేశ్వరానుగ్రహమునను సత్యదయాధర్మములు వర్ధిలి సమస్తలోకములు శాంతిసుఖములను బడయును గాత!



చరకాష్టకము

మంగిపూడి వేంకటశర్మగారు

చరకము విడుచుటతోనే
వరకము సిద్ధించె భరతవర్షంబున కా
చరకము విడుచుట బలునా
గరకమె నరకమ్మగాక గాంధిమహాత్మా! ౧

చక్రము నిజము సుదర్శన
చక్రము లేములనుదోల చకితంబగు భూ
చక్రము చక్రము నతిదీ
ర్ఘాక్రమమున గొల్తుమేని గాంధిమహాత్మా! ౨

రాటము నిత్యశ్రీలక
రాటము స్థిరశాంతిసీమ జనజేసెడు ధా
రాటము రాటముపై తమి
గాటమగుం గాక మాకు గాంధిమహాత్మా! 3

రాటమ్మును నమ్మిన పో
రాటమ్ము లడంగు మదికి శ్రమదెచ్చెడు నా
రాటమ్ములు తొలగు నిరా
ఘాటమ్మగు జీవితంబు గాంధిమహాత్మా! ౪

రాటము చంచలబుద్ధిచ
పేటము భవదావశిఖి కృపీటము సంప
త్కూటము సుఖతరగిరిశృం
గాటము గృహిణులకుగాదె గాంధిమహాత్మా! ౫

* * *

కుదురుగ స్వరాజ్యలక్ష్మిని
కుదురుకొనం జేయునట్టి కుదురై తగుమేల్
చదు రెందుగలదు రాటపు
కదు రొక్కటె కలదుగాక గాంధిమహాత్మా! ౬

కదురును కవ్వము నాడిన
కొదవాదవునె కరవె కరవగును సత్యము గా
కదు రెపుడు నిలిచె నప్పుడె
కదిరెను దేశమున కరవు గాంధిమహాత్మా! ౭

క్రోధన

బుర్రా బాలకృష్ణశాస్త్రిగారు

దుష్టవార్షిక సప్తకా నిష్ట వికృత
ఫలరసాస్వాదనము చేయఁ గలిగినాము
పటునిరంకుశ గంభీర భావ మిళిత
హుంకృతుల నల్లనల్లన నోర్చినాము
సకల నిర్బంధవైద్యుతి జ్వాలలందు
నురికి ముక్కాకలం దీరి దెరలినాము
భయద ఝుంఝూనిలాహత ప్రళయములకు
నైన సిగపూవు వాడక యలరినాము
క్రోధనా! ఏమి యీపయిఁ గూర్చఁగలవు?
సత్యఫలమునకయి చేయి చాఁచుచుంట

ధర్మపథమునకయి యడ్డు దప్పకుంట
బంధవాగురఁ ద్రెంపఁగాఁ బర్వుచుంట
ముక్త్యమృత పానకాంక్షను బోవుచుంట
దుఃఖములయందుఁ బ్రేమయే దొప్పఁదోగు
బాధలందు విలాసముల్ పట్టువడును
కాలపురుషుఁడు క్రోధసంక్రాంతుఁడగుటఁ
గ్రోధమయముగఁ బ్రకృతిని గూర్చెడునని
యన్నమాత్రాన సుంతయు నడల మేము
క్రోధనుని నాయకత్వంబు కొలఁదికొలఁది
ముందె చవిచూచియుంటి, మాబుద్బుదంబు
తత్ క్షణవినాశి, కార్యసంస్థాయి కాదు
కాని యొక్కటి మాత్రము కానఁబడును
క్రోధనా! నాయకుఁడవౌట కొదువమైన
యంకములు వేగమే పూర్తియగును; నిజము
సిద్ధఫలములు వెంటనే చేతఁబడును
క్రోధనా! యిట్టి హుంకృతి కూడదుగద!
ఒక్కసంగతి జ్ఞాపక ముంచుకొనుము
క్రోధనాస్వాదనము మాకుఁ గ్రొత్తకాదు
క్రోధనయనంబు నీకును గ్రొత్తకాదు
క్రోధమార్తాండతైక్ష్ణ్యంబుఁ గ్రొత్తకాదు
క్రోధనవ్యర్థతయుఁ గూడఁ గ్రొత్తకాదు
కర్షమాత్రంబు నిల్చి, యాపైని షష్ఠి
ప్రళయములతుది నొకపరి తలనుచూపి
క్షణిక జీవనమైన నీశక్తి మాకుఁ
దెలియనిది కాదు నీవల్ల గలుగుఫలము
తిననిదియుఁ గాదు ఇఁక సిగ్గు గొనుట తగును
క్రోధనా! వట్టిహుంకృతుల్ రోఁతగాదె!
అల్లదే చూడు, మామహాత్మ్యచ్ఛక్తి

భూరినీరంధ్రనిబిడాంధకారపటముఁ
జించి చెండాడి యభినవశ్రీలతోడ
నుదయభానుండు రోదసి నూఁపియూఁపి
పూర్వసంరుద్ధ కిరణ సమూహఝురులఁ
గడల జ్ఞానామృతమయంబుగా నొనర్చె
నైకమత్యద్యుతుల్ లోన నలమికొనియె
శాంతివారిధి భంగనిశ్చలితమయ్యె
ధర్మసూత్రమ్ము పశుబంధన మొనర్చె
పెద్దలు'తథాస్తు'నుచు నిష్ఠై వెడలినారు
ముక్తికాంతకుఁ దలఁబ్రాలు పోయవలసె
పూర్ణబోధక తూర్యముల్ మ్రోగుచుండె
కాలపురుషుఁడు విజయశంఖంబు నొత్తె
ప్రకృతి రమ స్వాగతోక్తులఁ బల్కుచుండె
యుదయ శాంతియుఁ బెండ్లిపెద్దలుగ నిల్చె
దివ్యమంత్రంబు లాశీర్వదించుచుండె
దైవమా! యని యిఁకఁదలదాఁచుకొనక

క్రోధనా! నీకు ముందంజ కూడదుగద!

నూతనశకంబు నవ్యవసంతాతిశయము
నైకమత్యంబు సత్యంబు నవల నివలఁ
గాయ శాంతిసముద్రమార్గంబునందు
ఘనవినిర్మలసిద్ధసంకల్పమందు
ప్రబలధార్మిక వాతావరణమునందు
నవనవోన్మేష దివ్యసన్నాహ మూని
చటులసాత్వికయుక్తవిజ్ఞాన మూని
బహుళబోధకసూత్రసంబద్ధ మగుచు
కార్యతరణి విలాసక గమనములను
గనుఁడు! మోహనమూర్తి చుక్కానిఁద్రిప్ప
విశ్వసాంక్రామికాశలు వెంటనంటె
అంతలో నాశయము మారె; నంతకంత
కేమిచిత్రంబు! నౌక యదృశ్యమయ్యె;
అందు నమృత ప్రవాహంబు లలమికొనియె
సాత్వికైకాగ్ర నిర్మలచ్ఛటలు గ్రమ్మె
షడ్గుణైశ్వర్య విభవముల్ చాలఁ గల్గె
అమృతమయమైన కర్మచంద్రాకృతి యదె!!
ఆసుధామయ మందస్మితాకృతి యదె!!
స్వచ్ఛనిస్తుల నిశ్చలప్రభలు గ్రమ్మె
జగము లానందమయములై చాలవెల్గె
ఇంకఁ దానెందుగలదు? నీవేమిచేతు?
క్రోధనా! వట్టిహుంకృతి కూడదింక.

ధర్మసందేహములు గల్గుతరుణమందు
నీవు చాలఁగ బుసకొట్టినావు నిజము
బుసయెకా దట్లు గర్జించుస్ఫూర్తి తగును
కాని ప్రస్తుత నిర్మలజ్ఞానలలిత
కాలపురుషవిహారకగతులవలన
ధర్మసంస్థాపనంపు వాతములు వీచె
ప్రకృతి కైక్యానుసంధానపటిమ గల్గె
ఏకఫలకాంక్ష భేదంబులెల్ల నవిసె
అక్షయుని సింహనాదంబు లాక్రమించె
కరుణఁ జేదోడువాదోడుగా మెలంగి
నవయుగాదికి శంకువు నాటుమీవె
కీర్తిచరితంబు వ్రాయ దిగ్భిత్తులందు
క్రోధనా! శాంతి హుంకృతి గొమ్ము రమ్ము.

* * * * * * * * * *

సాక్షి మంగపతి రావుగారు

కాళయుక్తివై, సిద్ధార్థగరిమ నొంది, రౌద్రత వహించి, దుర్మతిఁ గ్రాలి, విజయ
దుందుభిని మ్రోయఁజేసియు, దుండగమున, నంతటను రుధిరోద్గారివై తనర్చి,
యంతటను దృప్తిఁగనక రక్తాక్షివగుచు, నిలిచినంతట భీతిల్లి తలఁకి నావె?
వడినికారాంతవర్షసప్తకముఁ గడచె, నింక నీవైనఁ జేయునదేమి చెపుమ !!
నీవుమాత్రము స్థిరముగా నిలువఁ గలవె?, క్రోధనా! యిట్టిబింకంబు కూడ దింక
శాంతభావంబుఁ బూనుట సరణి, యైన, నిను క్షయమొనర్చి యక్షయ నిలువదొక్కొ!

మ. ధర నాకెందును సాటి యేరనుచు నిస్తంద్రప్రభావంబుతోఁ
గరమున్ గన్నును మిన్నుఁ గానక మహాకార్పణ్యసంయుక్త
నిర్భరభావంబున సంచరించి చనె నారక్తాక్షి, రక్తాక్షియై
పోరి నీవేమియశంబుఁ గాంచెదవొ యిప్డున్ గానమే క్రోధనా !!

చ. ఇలఁ గలియాది నిప్పటికి నెందఱుక్రోధనులైరి నీవు వా
రలవలెఁ గాక యిద్ధరఁ జిరంబుగనుందువె? యక్షయంపున
ల్లలితచరిత్రన్ బూనక దారుణభంగిని నిట్టిపేరుఁ దా
ల్చి లలిఁ జరించినన్ సుజనశేఖరు లెంతయుఁ దిట్ట నెన్నినా
ళ్లిల మనఁజాలెదీవు? తగ దీక్రియ నీకుఁ దలంపఁ గ్రోధనా !!

కీ. శే. దామెర్ల రామారావు గారు, సుప్రసిద్ధాంధ్రచిత్రకారుడు

చామకూర భాష్యకార్లు రావు గారు

Sj:.
Chamakura Bhashyakarlu Rao Garu



Late Damerla Rama Rao Garu

శ్రీయుత వరదా వెంకటరత్నం గారు



Sjt. Varada Venkataratnam Garu

కీ. శే. సత్యవోలు గున్నేశ్వరరావు గారు, రాజమహేంద్రవరము

Late Satyavolu Gunneswara Rao Garu, Rajamundry

శ్రీయుత వడ్డాది సీతారామాంజనేయులు గారు

Sjt. Vaddadi Sitharamanjaneyulu Garu

మదరాసు గవర్నరుగారికి రాయబార మంపుకొనిన గంజాముజిల్లాలోని జమీందారులు

కుడినుండి ఎడమకు: కల్లికోట, ధారాకోట, పర్లాకిమిడి, మందసా, చీకటి జమీందారులు

Zamindar representatives of Ganjam District

క్రోధనవత్సరాభినందనము

శ్రీమదాంధ్ర విద్యావాచస్పతి, సాహిత్యసరస్వతి, శతావధాని
దోమా. వేంకటస్వామి గుప్తగారు

శ్రీ ధరణీ మనోహరవిశేషకృపారస పాత్రవత్సరా!
క్రోధననామకా! క్షితివిరోధిజనాకరదుష్ప్రవర్తన
క్రోధన! లోకసౌఖ్యకృదకుంఠిత సజ్జనమోదదానసం
సాధన! అష్టకష్ట పరిపూర్ణనియోజన లోకవాసిహృ
చ్ఛోధన! ధన్యవాదముఁ ద్రిశుద్ధిగఁ బెద్ద లొసంగి నిన్ను సం
బోధన సేయ వచ్చితి; వమోఘముగా నొకవర్ష మీజగ
ద్బాధ నడంచి, సర్వజనతండ మఖండసుఖంబుఁ గాంచ, నా
నాధనవస్తువాహన ఘనప్రచురప్రమదప్రదప్రభా
శ్రీధనదత్వ మూనుటకుఁ జిత్తముఁ బెంచుమ! మేలు నెంచుమా!!

పూవులతోఁట

వేదము వేంకటకృష్ణ శర్మగారు

అందమైనపసందుగల్గిన దిందుఁబూవులతోఁటరా!
ఎందుఁగన, మిది డెందమునకా నందమిచ్చెడుఁ జూడరా! ౧
రంగురంగుల పూలతోడ నె సంగుపూవుల తోఁటరా!
అంగుఁగని యేకవులు వర్ణింపంగ సాధ్యముగాదురా! ౨
దిక్కులకు వాసనల నిడి, పెంపెక్కు పూవులతోఁటరా!
అక్కజంపడి దీని కన్యలు ముక్కుపై వ్రేలిడిరిరా! 3
తుమ్మెదలు గుంపులుగ వచ్చి గ్రమ్ముపూవుల తోఁటరా!
ఝుమ్మటంచును దేనెఁ గొంచును నిమ్మలకు నేగెడునురా! ౪
పడినపూవుల విడనివాసన లడరుపూవుల తోఁటరా!
దుడుకులెండలొ గిల్లినను, సొంపిడెడు పూవులుగలదిరా! ౫
పూలువాడిన సొగసువీడని మేలుపూవుల తోఁటరా!
తూలులతలును వ్రాలుకొమ్మలు చాలనిందొప్పారెరా! ౬
కాంతిమాయదు కళను బాయదు వింతపూవులతోఁటరా!
చింతలుడుపును జనములెవ్వరు చెంతఁజేరిన, వేగ రా! ౭
నడుమ వరుగును, నందుఁదొట్టియు నడరుపూవులతోఁటరా!
కడుముదం బిడు దివ్యలతయొక టడరు దానను గాంచరా! ౮
వేగదానిని జేరువారల వెలుఁగుపూవుల తోఁటరా!
భోగులును యోగులును దానిపూలనుంతురు తలలరా! ౯
భృతిని గొననితోఁట మాలి వెలయు పూవులతోఁటరా!
అతఁడెచటికిం దానుబోయెనో వెతకినను గనరాఁడురా! ౧౦
జీవనం బాతండు గూర్పఁగఁ జెలఁగు పూవులతోఁటరా!
ఈవనం బాతండు గాంచక నేవిధిం బెంపొందురా! ౧౧
ఏమియైనను జూడఁజూడ, నిదేమి పూవులతోఁటరా!
ఏమికాంతి! ఏమివాసన! నామనము లోఁ గొనెనురా! ౧౨

కీ. శే. దామెర్ల రామారావుగారు

సుప్రసిద్ధాంధ్ర చిత్రకారుడు.

* * *

రామారావుగారు సం. 1897 న జనన మొందినారు. సన్నగ బక్కపలచగ మెట్టగ పొడుగుగ ఉంటారు. వారు నలుగురు అన్నదమ్ములు, ఐదుగురు అప్పచెల్లెండ్రు. పెద్దామె ఇంటర్ పరీక్ష అయి గవర్నమెంటు స్కూలులో ఉపాధ్యాయినిగావున్నది. రెండవయామెక్షయరోగముచే చనిపోయినది. మూడవయామె గాంధిగారి ప్రియ శిష్యుడయిన దిగుమర్తిహనుమంతరావుగారిభార్య. ఈ దంపతు లిరువురు గాంధిమహాత్ముని పవిత్రాదర్శములు శిరసావహించి జీవితము గడుపుచున్నారు. మఱియొక యామె స్కూలు పైనలుపరీక్ష అయినది. విష్ణుభక్తిదేవి యని మఱియొకయామె గలదు. రామారావుగారి అన్నగారు వెంకట్రావుగారు, ఎమ్. ఏ., గవర్నమెంటుకళాశాలలో అధ్యాపకులుగఉన్నారు. రామారావుగారు గాక మఱియిద్దరు కుఱ్ఱవాళ్లు గలరు. రామారావుగారి తండ్రి నేటివుడాక్టరు. వీరు కీ॥ శే॥ వీరేశలింగం పంతులుగారి సంస్కరణోద్యమమునకు సహకారులుగా ఉండియుండిరి. ఆకారణముచేతనే రామారావుగారి తండ్రిగారు సంస్కరణాభిమానులయి కొమార్తెలకుకూడ ఉన్నతవిద్య గఱపించిరి.

రామారావుగారి గృహము రాజమండ్రీ పట్టణము మధ్యను, మిక్కిలి దుర్గంధముగాను, అసహనముగాను ఉండుప్రదేశమున ఎడారిలోని జలాశయమువలెను, ఉద్యానవనములోని రాజమందిరమువలెను, అతినిర్మలముగను, రమణీయముగను అలంకరింపబడియున్నది. వారి తల్లిగారిది గాడిచెర్లవారివంశము. వారి మేనమామలు చిత్రలేఖనమందు అభిమానముగలవారు. ఈ విధముగ రామారావుగారు సద్వంశమునకు చెందినవారైయున్నారు.

రామారావుగారు మంచి కోమలమైన, అందమయిన శరీరముగలవారు. ఆయనచేతివ్రేళ్లు సన్నగపొడుగుగ అజంతా బొమ్మల వ్రేళ్లవలెవుండును. మణికట్టు వెడల్పుగను బలిష్ఠముగను వుండి కుంచ పట్టుకొనుటకే యేర్పడినట్లున్నది. ఆయనచేతి రేఖలు కళాకోవిదుడుకాగలడనిసూచించుచున్నది. చక్కగ సంగీతముపాడగలడు. గవర్నమెంటు కళాశాలాధ్యాపకులుగనున్న వీరి అన్నగారుకూడ మంచి చిత్రకళాభిమానులు. చెన్నపట్టణము పరీక్షకు వెళ్లినప్పుడు సరదాగా డ్రాయింగు పరీక్షకు వెళ్లి రాజధానిలో ప్రథములుగా కృతార్థులయినారు. కాని చిత్రకళయందు వీరు ప్రత్యేక కృషి చేయలేదు. ఆవిద్యమీద పూర్ణమయిన అభిమానముగలదు. తమ్ముని కళా నైపుణ్యము చూచి ఆనందించెడివారు. రామారావుగారు చిన్నతనమునుండి బొమ్మలవేయుటయందు కుతూహలముకలవాడై పుస్తకములోని బొమ్మలు చూచి వానికంటె రమ్యముగా బొమ్మలు గీయుచుండువారు. స్కూలునుండి పారిపోయి కూడబొమ్మలు వేయువారు. అందువల్ల పెద్దపరీక్షలకు ఆయన చదవలేదు. స్కూలుఫైనలు వఱకు చదివినారు. రామమోహనరాయి పాల్ మొదలగువారిపటములు పెద్దపెద్దవి వ్రాసేవారు. అన్నగారు చూచి సంతోషించేవాడేగాని తండ్రిగారు చదువుకొనుట లేదని కోపపడుచుండేవారు. ఈ సమయములో కూల్డ్రెగారు కళాశాల ప్రిన్సుపాలుగా వచ్చినారు. వారికి వెంకట్రావుగారిమీద మంచి అభిమానము ఎక్కువ స్నేహముగ ఉండేవారు. కూల్డ్రెగారు గొప్ప చిత్రకారులు. మనదేశముపై ఆయనకు అభిమానము ఎక్కువ. తల్లివలె చూచుకొనువారు. వెంకట్రావుగారి మూలమున కూల్ డ్రెగారికి రామారావుగారి పరిచయము కలిగినది. ఒకనాడు వెంకట్రావుగారు తమతమ్ముడు వ్రాసిన బొమ్మను దొరగారికి చూపించిరి. అదిటర్నరు

బొమ్మ. అది తాను చూచివేసిన బొమ్మ. ఆబొమ్మకు రంగులులేవు. ఈబొమ్మకు రంగులువేసినాడు. ఆరంగులు చాల పొందికగా వుండి కూల్డ్రెగారికి చాల ఆశ్చర్యము గొల్పెను. గొప్ప ప్రతిభావంతుడని ఆయన తలచి ఆయనను గొప్ప చిత్రకారుని చేయవలెనని సంకల్పించుకొనెను. చిత్రవిద్యకు అప్పట్లో యెక్కువ గౌరవము లేనందునను, డ్రాయింగు మేస్టరుకంటె యెక్కువ ఉద్యోగములులేనందునను తల్లిదండ్రులకు యితను బొమ్మలు వ్రాయుట యిష్టములేకుండెను. కాని కూల్డ్రెగారు ఆయన తండ్రితో పోరాడి చిత్రవిద్యలో రామారావుగారు గొప్ప కీర్తివంతుడు కాగలడనిచెప్పి వారి కుటుంబములో అందరిని ఒప్పించి బొంబాయి పంపుటకు యేర్పాటుచేసెను. కూల్డ్రెగారు రామారావుగారి ఖర్చులో కొంత భరించుచు పుత్రునివలె చూచుకొనుచుండిరి.

కూల్డ్రెగారు రామారావుగారిని బొంబాయి పంపునప్పుడు అచటి ప్రిన్సుపాలుగారికి ఉత్తరము కేవలము మొదటితరగతిగాక 3,4 తరగతులలో దేనికైన తగుదురని చెప్పి పరీక్షించి తగిన తరగతిలో ప్రవేశపెట్టుకొనవలసినదని వ్రాసిరి. ఆయన పరీక్షచేసి 3 వ తరగతిలో ప్రవేశపెట్టుకొనెను. రామారావుగారు అచట విద్యార్థులలోకెల్ల బాగాచిత్రముల వ్రాయుచుండెను. అయిదవతరగతి వారికంటె బాగావేయుచుండెను. మఱియు కేవలము చిత్రముల వ్రాయుటేకాక ప్రకృతి చిత్రములను, ప్రాచీన శిల్ప మందిరములను చూడవలసినదిగ కూల్డ్రెగారు ఆతనిని ప్రోత్సాహపరచుచు దాని కగువ్యయమును తామే భరించుచుండిరి. అంతియెకాక, హిందూదేశము యొక్క గొప్పతనము దెలిసికొనవలెనన్న దేశమంతా తిరగవలెనని ఆయన ఉద్దేశము. అందుకని రామారావుగారిని తీసికొనివెల్లి హిందూదేశ ప్రాచీనశిల్పసౌందర్యమున కునికిపట్టులయిన అజంతా, ఆబూ, ఎలిఫెంటా, విరూపాక్ష మొదలగు మందిరములను కొండగుహాలను కూల్డ్రెగారు స్వంతఖర్చులమీద చూపించిరి. రామారావుగారిని దగ్గర ఉంచుకొని, చిత్రములగూర్చియు, ప్రకృతి దృశ్యములనుగూర్చియు యెక్కువ విశదము తెలియజేసెడి వారు. కేవలము పాశ్చాత్యపద్ధతులకు సంబంధించిన చిత్రములను గాక మీదేశ సంప్రదాయానుగుణ్యములయిన చిత్రముల వ్రాయవలెనని చెప్పి రామారావుగారిని బొంబాయినుండి వచ్చిన పిమ్మట ప్రోత్సాహపరచి కలకత్తాకు పంపించిరి. రామారావుగారు వంగీయచిత్ర రచనావిధానము ప్రాచీన పద్ధతియే అయినను పెడత్రోవనే యున్నదని అభిప్రాయపడిరి.

రాజమహేంద్రవరమువచ్చి ఆంధ్రసొసైటీ ఆఫ్ ఇండియన్ ఆర్టు అనుసంస్థను స్థాపించి చిత్రలేఖనమందు అభిమానముగల కొందరిని చేర్చుకొని చిత్రములవ్రాయుటకు పూనుకొనిరి. ఈ ఉద్యమమునకు విద్యావంతులయిన వారి అన్నగారుకూడ తోడ్పడినారు. వీరిపద్ధతి అజంతా పద్ధతి. లలితములయిన రేఖలు ఒక్కటె రంగుదుస్తులు, అలంకారములుకూడ అవియే. బొంబాయిపద్ధతిలో నూనె రంగులతో పెద్దపెద్ద చిత్రములు వ్రాయుదురు. వీరుకూడ మొదట కృష్ణలీల పటము నూనె రంగులతో అజంతా పద్ధతిని పెద్దది వ్రాసిరి. పిమ్మట కృష్ణుని దేశమయిన ద్వారకను . చూడవలెనని గుజరాతు దేశమువెళ్లి అచటి ప్రజల వేషభాషల పరిశీలించి స్కెచ్‌లను తీసికొనిరి. వారివస్త్రధారణ వైఖరి, వారి రంగులుకూడ గుర్తించిరి. స్కెచ్చివ్రాయుటలో వీరికి చాలయెక్కువయిన ప్రజ్ఞగలదు. ఫోటోగ్రాఫు యంత్రమువలె చకచక బొమ్మలవ్రాయుదురు, తర్వాత నీటి రంగులతో కృష్ణలీల పటమును చిన్నసైజున తిరిగివ్రాసిరి. బుద్ధుని రాగోదయమను చిత్రమును రచించిరి. అందు బుద్ధుడు సంసారవిముఖుడయి యుండుటచే ప్రేమానురాగము జనింపజేయుటకై సుందరులయినకన్యలు ఆయన ముందు నాట్యము చేయుచున్నటుల వ్రాసిరి. ఈపటము మద్రాసు ప్రదర్శనములో నొక సింహళదేశస్థుడు రు 600 కు కొనెను.

మనఆంధ్రదేశమున అమరావతి శిల్పనైపుణ్యమునకు ప్రసిద్ధికెక్కిన ప్రాచీనపట్టణము. అందలిచిత్రములు కేవలము భావ ప్రధానములేకాక అవయవపుష్టి కూడ కలిగియున్నవి. ఇవియె మనకు ఆదర్శములు. కావున మనము వ్రాయు చిత్రములందుకూడ భావప్రాధాన్యమును గమనించుచు అవయవవికారములేకుండ సౌష్ఠవముగ చిత్రింపవలెనని రామారావుగారి అభిప్రాయము. వంగదేశపద్ధతి ప్రాచీనమైనది. నిర్దుష్టమైనదని ఆయన ఒప్పుకొనడు.

అంగసౌష్ఠవము, అందములేని యీనపుల్లలవలె కాళ్లు చేతులుగల వంగదేశ చిత్రములు ఆయనకు నచ్చవు. భావరూపముల సమన్వయము చేయవలెనని ఆయన యత్నించుచున్నాడు. బొంబాయి, అజంతా పద్ధతుల రెంటిని నేర్చుకొనినాడు. కాని యీ రెండు పద్ధతులచే కట్టుబడక తన సాధన విశేషముచే యొక నూతనపద్ధతిని కనిపెట్టవలెనని స్వతంత్రించి పనిచేయుచున్నాడు. ఆయనకు ఆపద్ధతి తాను కనుగొనగలననియు తాను హిందూదేశము లోకెల్ల గొప్ప చిత్రకారుడు కాగలనను ఆత్మవిశ్వాసము పూర్తిగగలదు. అట్లని గర్వము యేమాత్రములేదు. ఆయన చిత్రములు,కలకత్తా, బొంబాయి, మద్రాసు ప్రదర్శనములలో ప్రథమబహుమానముం బడసినవి. లండన్ వెంబ్లీ ప్రదర్శనములో మెప్పువడసి యితరదేశము లక్షసహితము తీసికొని పోబడినవి.

ఇట్టి అసమానకళాచాతుర్యముగల ఏకపుత్రుని ఆంధ్రమాత గోలుపోనది. ఇంకను సౌరభము వెదజల్లవలసిన మొగ్గమాత్రమే అయియున్నాడు. సంపూర్ణవికాసము గలపుష్పముగా శోభిల్లనుండెను. అట్టి మొగ్గ త్రుంచివేయబడినది. ఈవిద్యలో మనము చెప్పుకొనదగిన గొప్పవాడు మరియెవ్వడును లేడు. భగవంతుడు మనపై నెందుకు కుపితుడయినాడో తెలియదు. పేరెన్నికగన్న ప్రతిభాశీలురు దివంగతులయి పోవుచున్నారు. ఆంధ్రదేశదుఃస్థితికి మేరలేకున్నది.

* * *

ఆంధ్రపత్రిక, రక్తాక్షి సం. మాఘ బ. ౮ గురువారము

పుట్టిపెరుఁగుచునుంటి నీభువనమందు!

శాంతి శ్రీపతి శాస్త్రిగారు

అకృతకాత్యంత వత్సలస్వాంత మమర
హృదయపూర్వక నిర్మల ప్రేమ మమర
నన్నుఁ గాంచెడు నుర్వీజనంబుకొఱకుఁ
బుట్టి పెరుఁగుచునుంటి నీభువనమందు!

గీ. కారణములేని కార్యమ్ముఁ గలుగనీని
యీశుఁ డెద్ది నాచేతఁ జేయింపఁబూని
జననమొందించె నయ్యది సలుపుకొఱకుఁ
బుట్టి పెరుఁగుచు నుంటి నీభువనమందు!

గీ. కదలనీయక ముడివైచుగాఢమైన
సకలసంసార మిత్రతాదికములైన
నైజకృతమానవాను బంధములకొఱకుఁ
బుట్టిపెరుఁగుచునుంటి నీభువనమందు!

గీ. ప్రతిఫలాపేక్షతోడి దుర్భ్రాంతి వీడి
శక్తివంచన లేని యాసక్తిఁ బూని
కొంచెమైననుఁ గావించు మంచికొఱకుఁ
బుట్టిపెరుఁగుచునుంటి నీభువనమందు!

గీ. కాలకోశనామక మహాగ్రంథమందు!
సంపుటీకరణంబు గావింపఁబడిన
స్వర్గతుల దివ్యచరితముల్ చాటుకొఱకుఁ
బుట్టి పెరుఁగుచునుంటి నీభువనమందు.

గీ. తమకుఁగల శక్తులెల్లను ధారవోసి
ప్రస్తుతస్థితి నాకు లభ్యపడఁజేసి
చనినవారికథలు నేర్చుకొనుటకొఱకుఁ
బుట్టిపెరుఁగుచు నుంటి నీభువనమందు.

గీ. కవుల గాయకులను జిత్రకారవరుల
శిల్పులఁ గళానిధుల దేశసేవకులను
ననుసరించియొ మించియో మనెడుకొఱకు:
బుట్టి పెరుఁగుచు నుంటి నీభువనమందు!

గీ. కేవలస్వర్ణవాంఛాస్వభావ ముడిగి
న్యాయపరిశీలనాభిజ్ఞులైన జనులు
మెలఁగు కాలమా! రమ్మని పిలుచుకొఱకుఁ
బుట్టి పెరుఁగుచు నుంటి నీభువనమందు!

* * * * *

గీ. సకలమనుజైక్యభావవర్తకతకొఱకు
జననసహజస్వతంత్రవర్తనము కొఱకు
సర్వనీతిశాస్త్రజ్ఞ పూజనముకొఱకుఁ
బుట్టిపెరు గుచునుంటి నీభువనమందు!

గీ. "నీవు మట్టివి; మట్టికే నీవు పోదు"
వనెడు నార్యోక్తి నిక్కువమైనఁగాని,
మట్టికిని నాకుఁ దారతమ్యంబుకొఱకుఁ
బుట్టి పెరుఁగుచు నుంటి నీభువనమందు!

గీ. తతవిశాలాంత రిక్షమధ్యంబునందు
నైహికామలిత మదంతరాత్మకొఱకు
స్వాగత మొసంగ లేచు దివంబుకొఱకుఁ
బుట్టిపెరుఁగుచునుంటి నీభువనమందు!

ముప్పది తొమ్మిదవ భారతజాతీయమహాసభా మంటప సింహద్వారము, బెల్గాము

(వెలుపలివైపు)



(Outer View)

(లోపైపు)



(Inner View)

Main Entrance of the Congress Pandal

The 39th Indian National Congress, Belgaum

ముప్పదితొమ్మిదవ భారతజాతీయమహాసభ, బెల్గాము

మంటప మధ్యమున వేదికపైనుండి మహాత్ము డుపన్యసించుట



Mahatma on Rostrum, Addressing the Congress

ప్రతినిధుల స్నానపానాదులకై గావించిన నీటివసతులు



Water conveniences at the camps of the Delegates

The 39th Indian National Congress, Belgaum

౩౯-వ భారత జాతీయ మహాసభ - బెల్గాము

మహాత్ముని అధ్యక్షోపన్యాసము

హితులారా,

మీరు నాకు నేడొసంగిన గౌరవభారమును వహించుటకు, నెంతయో సందేహముమీద నేను పూనుకొంటిని. ఈయేడీ యపూర్వగౌరవము, దక్షిణాఫ్రికాలోను, కెనియాలోను అత్యద్భుతముగ పనిజేసిన, శ్రీమతి సరోజనీదేవికి దక్కియుండవలసినది. కాని అట్లు జరుగలేదు. బాహ్యాంతరపరిస్థితులను బట్టి నే నీభారమును వహించుట కొప్పుకొనవలసినయవసరము కలిగినది. మీరు నా కొసగిన యీ యున్నతపదవిని చక్కగా నిర్వహించుటకు మీసహాయము నా కుండునని నే నెరుగుదును.

మొదట, యీ సంవత్సరము మరణించిన బీయమ్మ, సర్ అస్తోష్‌ముఖర్జీ, భూపేంద్రనాథ బోసు, డాక్టరు సుబ్రహ్మణ్యయ్యర్, దాల్ బహుదర్‌గిరి, దక్షిణాఫ్రికాలో మరణించిన రుస్తుంజీ, పి. కే. నాయుడుగార్ల మరణములకై చింతించుచు వారి కుటుంబములకు సగౌరవముగా సానుభూతి చూపుచున్నాను.

ఇంతవరకు జరిగిన చరిత్ర

1920 సెప్టెంబరునుంచి జాతీయమహాసభ స్వబలమును వృద్ధిపరచుకొనుట ప్రారంభించెను. తీర్మానములద్వారా యిబ్బందులను తొలగించవలయునని ప్రభుత్వమును కోరుట మానుకొనెను. ప్రస్తుత ప్రభుత్వవిధానమువలన లాభమేమియు లేదని యట్లు చేయవలసివచ్చినది. భారతదేశమందలి మహమ్మదీయుల కవిశ్వాసము కలిగించుటతోనే, ప్రభుత్వము వారిపై ప్రజలనమ్మకము పోవుట ప్రారంభించెను. ఇది ప్రభుత్వముపై ప్రజావిశ్వాసమునకు మొదటి ఘాత. రౌలట్టుశాసనము, ఓడ్వయరు పరిపాలనము వీటి ఫలితములైన జలియన్‌వాలాబాగు దురంతములు ప్రజలు కనులు తెరచునట్లు చేసిన ప్రభుత్వ విధాన నిజస్వరూపమును గోచరింపజేసినవి. అప్పుడే యీ ప్రభుత్వవిధానము ప్రజలపైననే సహాయమున కాధారపడియున్న దని గ్రహింపబడినది. ఆసహాయమును ప్రజలు తెలిసి చేయుచున్నారో, తెలియక చేయుచున్నారో, యిష్టముతో చేయుచున్నారో, లేక అయిష్టముతో చేయుచున్నారో, ఎట్లైనను ప్రజలసహాయమే యీ ప్రభుత్వవిధానమున కండయని గ్రహింపబడినది. అందుచే యీ విధానమును మార్చుటకు, లేదా నశింపజేయుటకై సహాయనిరాకరణము చేయుటకు నిశ్చయించుకొంటిమి. 1920 లో కలకత్తా అవసరజాతీయసభలో, బిరుదులు, న్యాయస్థానములు, ప్రభుత్వ పాఠశాలలు, శాసనసభలు, విదేశవస్త్రములు, బహిష్కరించుటకు తీర్మానించితిమి. ఈ బహిష్కారములకు సంబంధించిన పక్షములవా రందులకు పూనుకొనిరి. బహిష్కారము చేయలేనివారు, చేయుట కిష్టపడనివారు జాతీయసభనుండి తప్పుకొనిరి. ఇపుడు సహాయనిరాకరణోద్యమ విచిత్రజీవితమును వివరించుటకు నేను తలపలేదు. ఒకబహిష్కారముగూడ సంపూర్ణము కాకపోయినను, ఏయేసంస్థను బహిష్కరించుటకు తలచితిమో ఆసంస్థలపై గల గౌరవము నిస్సందేహముగా తగ్గిపోయినది.

అన్నిటికంటెను ముఖ్యమైనది హింసాబహిష్కారము. ఒకప్ప డిది సంపూర్ణవిజయము బడసినను కొంతకాలమున కహింసాతత్త్వము రక్తనాళములందు చొరక చర్మమునుమాత్రమే స్పృశించిన దని తెలిసికొంటిమి. వేరు ఆధారములేక తప్పనిసరియై అహింస కొప్పుకొనిరిగాని మనఃపూర్తిగా ధైర్యముగా అహింస నొప్పుకొనలేదని గ్రహించితిమి. సహాయనిరాకరణము చేయనివారిపై అసహనము

త్రోడ్డికొనుటచే నిది వెల్లడియైనది. ఈ యసహనము గూడ నొకవిధమైన సూక్ష్మహింసయే యగును. ఈగొప్పలోప మున్నప్పటికిని, అహింసాప్రచారము పశుబలమును వినియోగించుట నాపివేసినదనియు, అహింసాప్రచారము లేకపోయినచో, అహింసాయుతసహాయనిరాకరణము లేకున్నచో, తప్పక పశుబలము నుపయోగించెడివారనియు, నేను ధైర్యముగా చెప్పుచున్నాను.

అంతే కాక, దౌర్జన్యరాహిత్యసహాయనిరాకరణము ప్రజలకు తమనిజబలమును గ్రహించునట్లు చేసినదని నేను పూర్ణముగ విశ్వసించుచున్నాను. బాధానుభవముచే ప్రజలయందు దాగియున్న నైజశక్తి నది వెల్లడించినది. ఇంకొక విధానమేదియు కలుగ జేయజాలని ప్రబోధమును ప్రజలలో నది కలుగ జేసినది.

దౌర్జన్య రాహిత్య సహాయ నిరాకరణము స్వరాజ్యమును తేకున్నను, బహిష్కరింపవలె నని యత్నించిన సంస్థ లింకనుజీవించుచున్నను, శోచనీయఫలితము లందుచే కలిగినను, అది రాజకీయ మోక్షమును తెచ్చు సాధనముగా నిపుడు లేకున్నను, అదిపనిచేసినంతవరకు దానివిజయము మనలను స్వరాజ్యమునకు దాపుగాజేర్చినదని నేను సవినయముగా తెలుపుచున్నాను. ఒకకార్యమునకై బాధ ననుభవించుశక్తియే ఆ కార్యమును సిద్ధింపజేయు ననుటలో పొరపాటుండదు.

మజిలీ

కాని యిపుడు మనము మజిలీ చేయవలసిన స్థితిలోనున్నాము. వ్యక్తులుకొందరు సహాయనిరాకరణమునందుపూర్ణవిశ్వాసము గల్గియున్నను, దానికింతవరకును సంబంధించిన అధిక సంఖ్యాకులు దానియందు విశ్వాసమును కోల్పోయిరి. న్యాయవాదులెందరో వృత్తినిమరల స్వీకరించిరి, వృత్తిని వదలిపెట్టినందులకు కొందరిపుడు చింతించుచున్నారు. శాసనసభల బహిష్కరించినవారు మరల శాసనసభల కెక్కిరి. శాసనసభాప్రవేశవాదుల సంఖ్య హెచ్చుదలలోనున్నది. వందలకొలది విద్యార్థులు, బాలబాలికలు, పాఠశాలలను బహిష్కరించి చింతించి మరల పాఠశాలల దూరుచున్నారు. వీరినందఱిని మరల చేర్చుకొనుటకు ప్రభుత్వపాఠశాలలో తావులేకున్నదని నాకు తెలియుచున్నది. విదేశవస్త్రబహిష్కరణము మాత్ర మిపుడు మిగిలియున్నది. ఇట్టి పరిస్థితులలో ఈ బహిష్కారములు జాతీయకార్యక్రమమునం దుంచి పనిచేయ లేము.

ఇట్లు చేయనెంచినచో కొన్నిపక్షములవారు తప్పక జాతీయసభనుంచి విడివడుదురు. అసహాయవాదులు జాతీయసభలోనుండి, యితరపక్షముల బయటనుంచుట అసంభావ్యము. ఒకపక్షముతో నొకరు జోక్యముకల్పించుకొనక యీ రెండుపక్షములును జాతీయమహాసభలో నుండితీరవలయును. హిందూమహమ్మదీయసమస్య కేది యవసరమో అదియే వివిధరాజకీయపక్షములకు గూడ యవసరము. ఒకరి నొకరు సహించవలయును. ఒకరి నొకరు నమ్మించి తమపక్షమున చేర్చుకొనుటకు కాలమున కెదురుచూడవలయును. అంతేకాదు, మనమింకను ముందున కంజవేసి యిదివరకీసభలో నుండుట మానుకొనిన మితవాదులను గూడ చేర్చికొందము. అసహాయోద్యమము నాపివేసినపుడు వారు జాతీయసభకు బయటనుండుటకు కారణములేదు. అందుచే జాతీయసభాసభ్యులే ముందడుగిడి వారల నాహ్వానించి వారీసభలో చేరుటకు సౌలభ్యమును గలిగించవలయును.

ఇపుడు నేను స్వరాజ్యపక్షమువారితో నెందులకు ఒడంబడిక చేసికొంటినో మీరు, గ్రహింపగల్గుదురు.

విదేశవస్త్రబహిష్కారము

ఒక బహిష్కార మిప్పుడు మిగిలియున్నదని మీకు తెలియును. ఒక ఆంగ్లేయస్నేహితుని భావమునందుగల గౌరవముచే బహిష్కార మనుమాట తీసివేసి విదేశవస్త్రములను తిరస్కరించుటయని మార్చితిని. బహిష్కార మను మాటయందొక విధమగు అసౌరభ్యము నిస్సందేహముగ గలదు. అందు ద్వేషము అంతర్గతమై యున్నది. కాని నేను ఆమాటను అట్టి భావముతో వాడలేదు.

బహిష్కారము ఒక్క ఆంగ్లవస్త్రములకే కాక విదేశవస్త్రము లన్నిటికిని సంబంధించియున్నది. ఈ బహిష్కారము కేవలము హక్కేగాక ధర్మవిధియు నైయున్నది. హిందూదేశమునందలి నదులలోని నీటికి బదులు పరదేశములనుండి దిగుమతిని జేసిననీటిని బహిష్కరించుట ఎట్టి విధియో పరదేశవస్త్ర బహిష్కారమును చేయుట గూడ అట్టి విధియే. ఇది అప్రస్తుతము.

స్వరాజ్యవాదులతో జరిగిన యొడంబడిక విదేశవస్త్ర బహిష్కరణమును మాత్ర ముంచి నొక్కిచెప్పుచున్నది. హింసావిధానమునకు మారుగ ఇదియేమంచివిధాన మని నాకు తోచుచున్నది. వ్యక్తిదూషణము, ఉద్రేకమును గలిగించుట, అబద్ధమాడుట, అపాయము గలిగించుట, హత్యచేయుట, ఇవి హింసాచిహ్నములు. ఆప్రకారముగనే మర్యాద, ఒకరికి నొప్పిగలుగకుండ జేయుట, సత్యము మొదలగునవి అహింసాచిహ్నములు. అందుచే విదేశవస్త్ర బహిష్కరణము అహింసకు చిహ్నమని నేను తలంచుచున్నాను. తిరుగుబాటొకనేరము. నేరముచేయుటచే బయటనుంచి ఒత్తిడిగలుగును. ఈయొత్తిడి ఒకవిధమగు క్రోధముమూలమునను, దుర్భావములమూలమునను కలుగుచున్నది. కాని అహింసతో గూడినపనులు హింసతో గూడినపనులకన్న ఎక్కువయొత్తిడిని గలిగించును. ఏలనన అహింస, సౌమనస్యము, మంచితనమువలన జనించును. విదేశవస్త్రబహిష్కరణమట్టియొత్తిడినిగలిగించుచున్నది. లాంకషైరునుంచి దిగుమతియగుబట్ట లన్నిచోటులనుండి వచ్చుబట్టకన్న హెచ్చుగనున్నది. అదియునుగాక దిగుమతి యగు సరకులందెల్ల వస్త్రములే ముఖ్యస్థానము నాక్రమించుచున్నవి. పిదప పంచదార హెచ్చుగ దిగుమతిచేయబడుచున్నది. ఆంగ్లదేశముయొక్క కృషికి లాంకషైరు కేంద్రస్థానము. హిందూదేశముతోలాంకషైరుకుగలవ్యాపారముపై ఆంగ్లదేశ మాధారపడియున్నది. హిందూదేశము రైతును, అతనికి అధనముగానున్న వ్యాసంగము నుండి తప్పించి కొంతవర కాతని సోమరినిగజేసి ఆతని నాశనమునకు కారణభూతమైనదీలాంకషైరు వ్యాపారమే. ఆతడు జీవింపదలచినచో విదేశవస్త్రబహిష్కరణము తప్పక ఉండితీరవలెను. ఇట్లుచేయుటకు విదేశవస్త్రమును బహిష్కరించుటయేకాక ఆరైతులకుగల విరామకాలమునందు రాటముపై నూలువడికి తన గ్రామమునందున్న నేతగాండ్రచేత బట్టనేయించుకొని ఆఖద్దరు వస్త్రములను తాను ధరించి విదేశవస్త్రమును కొనుటకు వెచ్చించు డబ్బును నిలువజేసికొనునట్లు చేయుటయగును. ఇటు లొనర్చినచో నీతడు హిందూదేశమందు తయారగు మరబట్టనుగూడ కొన నావశ్యకముండదు. వడుకుట, నేయుట, ఖద్దరు ధరించుట వీనిమూలమున రైతునకు డబ్బు నిలువయుండుటయేకాక, అతనిని అత్యుత్తమమగు సాంఘిక సేవకునిగ నొనరించుచున్నది. ఇదియే విదేశవస్త్రబహిష్కరణమునందుగల పరమరహస్యము. గ్రామస్థులతో మనకు పరిచయము గలిగించునదిదియే. వారికి రాజకీయవిజ్ఞానమును బోధించి స్వయంసహాయులుగ నొనర్చునదిదియే. సహకారసంఘములకన్నను తదితరము లగు గ్రామోద్ధరణ నిర్మాణములకన్నను ఖద్దరునిర్మాణమే శ్రేయస్కరమైనది. ఆంగ్లదేశముగలిగించు నీచమగుఆశకు లోబడకుండ జేసి అత్యుత్తమమగు రాజకీయ ఫలితములతో తులదూగ జేయజాలునది యీఖద్దరు నిర్మాణమే. లాంకషైరు వర్తకమును నేను నీచమని చెప్పుచున్నాను. ఏలయన ఆవర్తకము లక్షలకొలదిగనున్న హిందూదేశ ప్రజల నాశనముపై నాధారపడి యభివృద్ధి జెందుచున్నది. ఒక నీచమగు పని మరియొక నైచ్యమునకు త్రోవజూపునటుల ఈ నీచమగు ఆంగ్లవర్తకము తక్కిన నీచకార్యముల నన్నిటిని చేయించుచున్నదని రుజువు పరుపబడినది. ఆంగ్లదేశము కల్గించు యీదుర్భ్రమనుండి భారతీయులు స్వయంసహాయముచే తప్పించుకొనిన, భారతదేశమున కది శ్రేయస్కరమగును. అదియే ప్రపంచమునం దన్నిటికంటెను గొప్పశక్తితోనున్న ఆంగ్లదేశమునకును, అంతేకాక మానవులందరకును గూడ శ్రేయస్కరమే.

ఖర్చునుబట్టి యుత్పత్తియుండునను నంశమును నేనంగీకరింపజాలను. ఒకప్పుడు అస్వాభావికముగ నీతిహీనులగు విక్రయదారులు గలిగించు తొందరలను

బట్టి ఖర్చుండును. ఒకజాతివ్యక్తులవలెనే కొన్ని నైతికశాసనములకు కట్టుబడియున్నచో అప్పుడా జాతి తనసహాయము నాకాంక్షించువారి క్షేమమును అరయవలసి యుండును. త్రాగుట అభ్యాసమైనవారికి మత్తుపదార్థముల నందించుచున్నచో నాజాతి నైచ్యమునకు పాల్పడి గొప్పదోషము నొనరించుచున్నదని చెప్పవచ్చును. మత్తుపదార్థములను గూర్చి ఏమిచెప్పితిమో అదియే ధాన్యమునకు బట్టలకుగూడ వర్తించును. అటులవర్తింపనిచో ధాన్యము బట్టలను దెప్పించుకొను ఆదేశమునందు వ్యవసాయము వస్త్రపరిశ్రమలు నశించి సోమరితనము దారిద్ర్యము సంభవించును. ఈరెండు గుణములును మత్తతకన్న మనిషియొక్క దేహాత్మలను ఎక్కువగ పాడుచేయును. ఇట్లధోగతిపాలగుటగూడ నొకవిధమగు నుద్రేకమే కాని ఇది తలక్రిందులుగనుండి దాని ఫలితములం దెక్కువ హానికరముగ పరిణమించును. ఇట్లుండుటకు కారణము మనము సోమరితనము, దారిద్ర్యము వీనియొక్క దుర్గుణములను నీచముగ గణింపకుండుటయే.

ఆంగ్లదేశముయొక్క విధి

హిందూదేశముయొక్క కళ్యాణమును వాంఛించి తన ఎగుమతులను నియమప్రకారము పంపుట ఆంగ్లదేశముయొక్కవిధి. అటులే తన దిగుమతులను నియమప్రకారము రాబట్టుకొనుట హిందూదేశమునకు క్షేమకరమును, విధియు నైయున్నది. నైతికసూత్రములను లక్ష్యపెట్టని ఆర్థిక సిద్ధాంతములు న్యాయవిరహితములు. అహింసా విధానమును ఆర్థికసిద్ధాంతములందు చొప్పించుటలోగల యర్థము అంతర్జాతీయ వర్తకవ్యవహారములందు నైతికసూత్రములయొక్క ప్రాధాన్యమును గనుపరచుటయే. హిందూదేశముయొక్క ప్రయత్నముల మూలమున అంతర్జాతీయ సంబంధములు నైతికసూత్రములపై నాధారపడియుండునటుల జేయుటయే నాయాశయము. జనసామాన్యము అహింసను ఆచరించరని నేను నిరాశ చెందనవసరము లేదు. మానవస్వభావ మెప్పుడును క్షీణతనే కోరుచుండునని నేను విశ్వసింపను. వడుకుట, ఖద్దరు ధరించుట మూలమున [illegible] విదేశవస్త్రబహిష్కరణము రాజకీయ రంగములం దత్యుత్తమ ఫలితములను సమకూర్చుటయేకాక హిందూదేశమునందుగల నిర్భాగ్యులను- మగవారైనను సరే, ఆడువారైనను సరే- వారిబలమును వారు గ్రహించునటులజేసి తమ మాతృదేశముయొక్క స్వేచ్ఛాసంరంభమునందు భాగస్వాములుగ నుండునటుల జేయగలుగును.

విదేశవస్త్రబహిష్కరణమా,
లేక ఆంగ్లవస్త్రబహిష్కరణమా ?

ద్వేషస్వభావ మటుండ ఆంగ్లవస్త్రబహిష్కరణముయొక్క-కాదు-ఆంగ్ల వస్తుబహిష్కరణముయొక్క నష్టములను నిరూపించు టిప్పు డావశ్యకము. ఆంగ్ల వస్తుబహిష్కరణమును గూర్చి పలువురు దేశాభిమానులు ముచ్చటించి యున్నారు హిందూదేశ క్షేమము మదియందుంచుకొని ఆ బహిష్కరణమును గూర్చి నేమాటలాడుచున్నాను. ఆంగ్లవస్తువు లన్నియు మనకు హానిగలిగింప జాలవు. కొన్ని ఆంగ్లగ్రంథములు మనకు ఆధ్యాత్మికవిజ్ఞానలాభములను పొందుటకు సహాయపడును. వస్త్రములను గూర్చి ఒక ఆంగ్లవస్త్రములు మాత్రమే మనకు హానిగలిగించునని తలంపజనదు. విదేశీయవస్త్రములన్నియు, అంతేకాక, కొంతవరకు మనమరలపై తయారగు బట్టలుగూడ మనకు హానిగలిగించును. వడుకుట ఖద్దరుధరించుట మూలమున గలిగిన బహిష్కరణముయొక్క ఫలితములు ఒక్కఆంగ్లదేశవస్త్రములను ప్రత్యేకముగ బహిష్కరించుట వలన గలుగజాలవు. అందుచే విదేశీయవస్త్రములనే బహిష్కరించుటావశ్యకము. ఈ బహిష్కారము నొక అపరాధముగా నెంచరాదు. భారతజాతి జీవించవలయునన్న విదేశవస్త్రబహిష్కరణ మత్యవసరము.

సందేహ నివృత్తి

రాటము ఉద్రేకమును గలుగజేయు దనియు, వడుకుట ఆడువారిపని యనియు, రాటముపై పని చేయుట పూర్వకాలమునకు మరలుటయనియు,

యంత్రనిర్మాణమునకై సలుపు శాస్త్రపరిశోధన జ్ఞానమునకు రాట మొక ఆటంకము కానేరదనియు విమర్శకులు వాదించుచున్నారు. కాని నా యభిప్రాయము ప్రకారము హిందూదేశమునకు వలయునది గట్టిపరిశ్రమయే గాని ఉద్రేకముగాదు. లక్షలకొలది ప్రజలకు గట్టిపరిశ్రమయే ఒకవిధమగు ఉద్రేకము. అదియే ఉద్రేకమునుగలిగించు పరమౌషధము. రాటముపై మనము తగినంతకృషి సలుపలేదు. అసలు రాటమునుగూర్చి మనము పూర్తిగ ఆలోచించలేదు. మాటిమాటికి తామామోదించిన తీర్మానములను అఖిల భారతజాతీయోప సంఘసభ్యులు తామే ఆచరింప జాలకున్నారు. మనలో అధికసంఖ్యాకులు రాటమునందు విశ్వాసము లేకుండ నున్నారు. ఇట్టి పరిస్థితులలో ఉద్రేకము గలిగించుశక్తి రాటమునకు లేకపోవుటచే రాటము నిరుపయోగమని చెప్పుట న్యాయముగాదు. అది ఆడువారికి తగిన పనియని చెప్పుట నిజపరిస్థితులను గ్రహింపకుండుట యగును. అసంఖ్యాకములగు రాటముల సముదాయమే యంత్రములు. యంత్రములు పురుషులచే నడుపబడుచున్నవి. పురుషులయొక్క యోగ్యతకుతగని పరిశ్రమలు కొన్నికలవను తలంచు మూర్ఖతనుండి తెప్పరిల్లుకాలము వచ్చినది. మామూలుస్థితిగతులందు రాటముపై స్త్రీలే పరిశ్రమ చేయవచ్చును. కాని ఇకముందుకొందరుపురుషులుగూడ ఎప్పుడును రాటముపై పని జేయుచు దానిని గృహపరిశ్రమగ అభివృద్ధిలోనికి దేవలసియున్నారు. ఇంతవరకును రాటముపై జరిగినకృషి పురుషుల సహాయము లేకుండ జరిగియుండెడిది గాదు. మనలో కొంతమంది రాత్రింబగళ్లు దానిని గూర్చి యాలోచింప కున్నచో నీ యభివృద్ధి గలిగియుండెడిదిగాదు.

యంత్రములు

యంత్రములగూర్చి గాంధిగారి యభిప్రాయములని ఇదివరకు నాపై యారోపింపబడినవి యిప్పుడు మీ మనసులోనుంచి పారద్రోలుదురుగాక. ప్రప్రథమమున అహింసను దేశీయులెల్లరునుఒప్పుకొనునట్లు జేయుటకు ఎంతప్రయత్నించుచున్నానో యంత్రనిర్మాణమునుగూర్చి అంతకంటె ఎక్కువ ప్రయత్నము చేయుటలేదు. రాటమే ఒకవిధమగుచిత్రయంత్రము. ఈరాటమును గనుగొనిన మహానుభావునకు ప్రతిదినమును నేను వందనము లాచరించుచున్నాను. 15,00 మైళ్లు వెడల్పు గలిగి, 1900 మైళ్లనిడుపు గలిగిన విస్తీర్ణప్రదేశమునందు వేలకొలదిగనున్న గృహములందు ఆకలిబాధలేకుండ జేసినహిందూదేశపు యీ ఒక్కగృహపరిశ్రమనుగూడ కావలయునని, దురుద్దేశముతో నాశనముచేయుటకు నే నెంతమాత్రమును సమ్మతింపజాలను.

నూలుచందా

రాటమనిన నాకీపిచ్చియెందులకో మీరిపుడు గ్రహింపగలరు. దానిని చందాగా ఏర్పాటుచేయుటకెందులకు సాహసించితినో, స్వరాజ్యపక్షము తరఫున దేశబంధుదాసు, పండిత మోతీలాలునెహ్రూగార్లు దానినెందుల కంగీకరించిరో, యిపుడు మీరు వింతపడకుండ నే గ్రహింపగల్గియుందురు. నా యిష్టమువచ్చినట్లు నన్ను చేయనిచ్చినచో, నూలువడుకుట కంగీకరింపనివారు, అన్నిసమయములందును ఖద్దరును ధరింపజాలనివారు, ఒక్కరుగూడ జాతీయసభాసభ్యులపట్టికయం దుండజాలరు.- ఏదియెట్లున్నను స్వరాజ్యపక్షమువారు దీని కంగీరించినందులకు వారికి నేను కృతజ్ఞుడను. అందులోగలమార్పు బలహీనతను సూచించుచున్నది. అంతేకాక అవిశ్వాసమునుగూడ సూచించునుగాని యిదే యొకవిధముగా గొప్పప్రయత్నమునకు తోడ్పడగలుగునని నావిశ్వాసము. ఇందు సంపూర్ణమైన నమ్మకము గలవారందరకిని యిది మంచిఫలముల నొసగు ప్రయత్నములచేయుటకు అవకాశము నిచ్చుచున్నది.

వేరుసందేశ మేమియులేదు

భారతీయులకు రాటమువడుకుడని చెప్పుటకన్న వేరుసందేశమును దేనిని నేనీయజాలను. అందుచే రాటమునుగురించి నేనింతగ జెప్పుచున్నాను. న్యాయములును, శాంతియుతములును నగు మార్గములచేస్వరాజ్యము సంపాదింపవలయు ననిన వడుకుట కన్న మంచియుపాయ మింకొకటి నాకు తెలియదు. నే నింతకుముందు చెప్పినటుల హింసకుబదులు రాటమును భారతీయులందరును ఒప్పుకొనవచ్చును. శాసనోల్లంఘనము నాకు పరమసమ్మతము. విదేశవస్త్ర

బహిష్కరణమునందు మనము జయము బడయువరకును శాసనోల్లంఘనముద్వారా స్వరాజ్యమును బడయుట దుస్సాధ్యము. రాటమునుగూర్చిన నా యభిప్రాయములు మీకు సమ్మతము కావేని జాతీయ మహాసభకు నేనేల నిష్ప్రయోజకుడ నగు మార్గదర్శకుడుగ నుండవలెనో మీరే సులభముగ దెలిసికొనగల్గుదురు. రాటమునందుగల మాహాత్మ్యమును మీరు సరిగ గుర్తింపనిచో జాతీయాభివృద్ధికి నేనొక గొప్ప యాటంకమని కొందరు స్నేహితు లనుకొనునటుల మీరుగూడ తలంపవచ్చును.

నేను చెప్పినది మీ మనసులకు నచ్చనిచో, మీ యాలోచనల కనుకూలముగ నుండనిచో మీరు నానాయకత్వమును నిరసింపకుండుట మీవిధిని మీరు గుర్తింపలేదని వెల్లడియగును. “మేము ఒప్పుకొనము” అని వ్యతిరేకముగా చెప్పుటకు ధైర్యముగాని చొరవగాని మనకులేదని విల్లింగుడనుప్రభువు చెప్పినట్లు మరలనిక నెప్పుడును నెవరును చెప్పకుండునటుల జేయుడు. నా సూచనయందు మీకు నమ్మకము లేనిచో దానిని మీరు ధైర్యముతో నిరసించుటయే స్వరాజ్యసంపాదనయం దొకసోపాన మగును.

హిందూమహమ్మదీయ సఖ్యత

హిందూ మహమ్మదీయసఖ్యత రాటముకన్న తీసిపోవునదిగాదు. అది మనప్రాణవాయువు. స్వరాజ్యసంపాదన కిది యావశ్యకమని దాదాపుగ నెల్లరును ఏకగ్రీవముగ నొప్పుకొనుటచే ఈ విషయమై మీ కాలము నెక్కువ వృథపుచ్చదలచుకొనలేదు. ‘దాదాపుగ’ అని ఏల ఉపయోగించితి ననగా కొందరు హిందువులు మహమ్మదీయులును ప్రత్యేకముగ హిందూరాజ్యముగలభారత దేశముగాని, పూర్ణముగ మహమ్మదీయ ప్రభుత్వముగల భారత దేశముగాని లేకున్నచో ప్రస్తుతపరిస్థితులలోవలె ఆంగ్ల దేశముపై ఆధారపడి యుండుటయే మంచిదని తలంచుచున్నారు. అదృష్టవశమున వారిసంఖ్య చాల తక్కువగ నున్నది.

ప్రస్తుత వైషమ్యములు తాత్కాలిక క్రోధముచే గలిగినవనియు, ఇవిపోయి స్థిరస్నేహమేర్పడుననియు, మౌలానా షౌకతాలీగారికి గల యభిప్రా నాకునుగలవు. ఇంతవరకును నిదురించుచున్న ప్రజలందు అసహాయోద్యమము, దానికిపూర్వము మహమ్మదీయులతో సమానముగ హిందువులు గూడ సంరంభము జరిపిన ఖిలాఫత్ ఉద్యమము అన్నిపక్షములకును, ప్రజలందరకును నూతనమగు స్వాయంజ్ఞానమును గలుగజేసెను. అసహాయోద్యమము విజృంభణమున నున్నపుడు నిరుత్సాహపడిన కొందరు అసహాయోద్యమమిపుడు తగ్గుదలలో నుండుటచే అవకాశమును గల్పించుకొని మూఢమత విశ్వాసములచే స్వమతస్వార్థపరత్వముచేతను కలహములకు అవకాశములను గలుగజేయుచున్నారు. వీనిచేగలిగిన ఫలితములు రెండుసంవత్సరములనుంచియు జరుగుచున్న చరిత్రయందు వ్రాయబడియున్నవి. మతమనుమిషచే చాల అన్యాయములు జరిగినవి. మతమను పేరుతో అల్పవిషయములన్నియు కొండంతలుగ జేయబడినవి. స్వమతవిశ్వాసోన్మాదులు తమహక్కులకు అణుమాత్రము భంగమురాగూడదని తలచుచున్నారు. రాజకీయ, ఆర్థికవిషయము లనుమిషచే వైషమ్యములు పెంపుజేయబడుచున్నవి. కోహటులో ఈదురంతములు మిన్నుముట్టినవి. అచటి స్థానికప్రభుత్వమువారి అలక్ష్యముచే నీఘోరము మరింత వృద్ధియైనది. అట్టి ఘోరమునకు కారణముల నారసి తప్పులు ఫలానివారివియని నేను నిర్ణయింపదలచుకొనలేదు. అట్లు చేయుదమనినను తగినసామగ్రి నాయొద్దలేదు. ప్రాణములురక్షించుకొనుటకు హిందువులుపారిపోయిరని చెప్పిన జాలును. కోహటులో మహమ్మదీయులసంఖ్య మిక్కుటముగ గలదు. పారతంత్ర్యప్రభుత్వముక్రింద నెంతవరకు సాధ్యమగునో అంతటి రాజకీయాధికారమును గలిగియున్నారు. అందుచే అధికసంఖ్యాకులైయున్న వారిమధ్య హిందువులక్షేమమున కేమాత్రమును భంగము గలుగకుండునటుల జూచుట వారివిధి. అచట హిందువులు అధికసంఖ్యాకులుగ నుండినచో వారెట్లుందురో. ఇపుడుగూడ అటులనే వీరుండవలెను. పారిపోయిన హిందువులను తిరిగి కోహటునకు సురక్షితముగ తీసికొని వచ్చువరకును కోహటుమహమ్మదీయులు విశ్రాంతి జెందరాదు. ప్రభుత్వమువారు పన్నిన చిక్కు

నందు తగుల్కొనక తమ ప్రాణములకును, ఆస్తులకును సంపూర్ణముగ క్షేమముగలుగునను నమ్మకము కుదురునంతవరకును కోహాటు మహమ్మదీయులువచ్చి వీరిని దోడ్కొనిపోవువరకును, హిందువులు కోహాటునకు పోకుండుటకు నిశ్చయము చేసికొందురుగాక !

మహమ్మదీయు లెంత యధిక సంఖ్యాకులుగనున్నను వారు హిందువులను తమవలెనే చూచుకొనుచు వారిని స్నేహితులుగభావించిన హిందువులు వారిమధ్య నివసింపగలుగుదురు. హిందువులే యధిక సంఖ్యాకులుగనుండినచో మహమ్మదీయులు గూడ హిందువులయొక్క స్నేహభావముపైనే యాధారపడి నివసింపగలుగుదురు. దొంగలు తోడుమోతుల నుంచి, ప్రభుత్వము రక్షింపగలదు. కాని స్వరాజ్యప్రభుత్వమైనను ఒక మతమువారు ఇంకొక మతమువారిని బహిష్కరింపదలచినచో నేమియు చేయజాలదు. ప్రభుత్వములు అసాధారణ పరిస్థితులందు అక్కరకువచ్చును. కాని వైషమ్యములు సామాన్యమైపోయినపుడు అది దేశీయపరస్పరసంగ్రామమై (Civil war) ఏదోయొకపక్షమునెగ్గువరకది జరుగుచునేయుండును. ప్రస్తుతము మన ప్రభుత్వము పరాయిదగుటచే మన మెందఱముకలిసినను మనలనుండి రక్షించుకొనుటకు శక్తిగలిగియున్నది. అది మారువేషముతోనున్న సైనిక ప్రభుత్వము. ఈమతవైషమ్యముల నాపుటకు ఈప్రభుత్వము తలపెట్టినచో అట్లు చేయుటకు దానికి శక్తిగలదు. ఏ స్వరాజ్యప్రభుత్వమైనను ప్రజాసమ్మతమగు ప్రభుత్వముగ నుండదలచుకొనినపుడు యుద్ధమునే పరమావధి గగలిగియుండజాలదు. స్వరాజ్యప్రభుత్వ మనగా హిందువులు, మహమ్మదీయులు తదితరులు గలసి సఖ్యముతో మంచిభావములతో స్థాపించిన ప్రభుత్వమని నాయర్థము. స్వరాజ్యము కావలెననినచో హిందువులును, మహమ్మదీయులును వారి విభేదములను మృదువుగ స్నేహభావములతో పరిష్కరించుకొనవలెను.

ఢిల్లీలో జరిగిన ఐకమత్య సమావేశము మతవైషమ్యములనుదొలగించుమార్గమును సూచించినది. వివిధనాయకులమహాసభవారు నిర్ణయించినఉపసంఘము హిందూమహమ్మదీయులలోరాజకీయవిభేదములను తొలగించుసూచనల చేయుటకే కాక అన్నిపక్షములు, అన్నికులములు, అన్నిజాతులవారికి, అన్నిమతములవారికిని గలవిభేదములనుతొలగించుటకుగల నిర్ణయములను జేయవలయునని కోరబడినది. సాధ్యమైనంతత్వరలోజాతిమతవైషమ్యములను తొలగించుటయే మనగమ్యస్థానమై యుండవలయును. జాతిమతప్రాతినిధ్య ముండరాదు. ఎన్నికదారులు గుణాగుణములనుబట్టియే పక్షపాతములేక ప్రతినిధుల నెన్నుకొనవలయును. అర్హులైనట్టి పురుషులు, స్త్రీలును, సేవచేయుచుండవలెను. జాతివిద్వేషములును, ప్రత్యేకాభిమానములును విస్మరణీయములగు కాలము వచ్చువరకును అధికసంఖ్యాకులభావములను సంశయించు స్వల్పసంఖ్యాకులకు స్వాతంత్ర్యమీయవలెను. అధికసంఖ్యాకులు స్వార్థత్యాగుల ఆదర్శమును జూపవలెను.

అస్పృశ్యత

స్వరాజ్యమునకు అస్పృశ్యత మరియొక ఆటంకము. స్వరాజ్యమునకు హిందూమహమ్మదీయమైత్రి చేకూరుట ఎంత యావశ్యకమో, ఈ అస్పృశ్యత తొలగుట అంత యావశ్యకము. ఈ సమస్యముఖ్యముగహిందువులకు సంబంధించినది. వారు నిమ్నజాతులకు స్వాతంత్ర్యమును సమకూర్చువరకును స్వరాజ్యమును పరిగ్రహింపరాదు. నిమ్నజాతులను అణగద్రొక్కుటవలన వారును అణగారిపోయిరి. హిందూస్థానమునందు ఆదినివాసులను ఆర్యదండయాత్రికులు, ఆంగ్లదండయాత్రికులవలెనె, అంతకన్న నీచముగ కూడ హింసించిరని చరిత్రకారులు మనకు చెప్పెదరు. అట్లైనయెడల మనము అస్పృశ్యులను తరగలిని కలుగజేసినందులకు మనకీబానిసత్వము తగినశిక్షయే యనవలయును. ఈ కళంకమును ఎంతత్వరగా తొలగించిన మనకు—హిందువులకు—అంత మంచిది. కాని అస్పృశ్యత భగవన్నిర్మాణమని పురోహితులు చెప్పెదరు. హిందూమతమునుగూర్చి నాకును కొంత తెలియును. పురోహితులు చెప్పినది తప్పని నేను గట్టిగ చెప్పగలను. భగవంతుడు మానవాళిలో కొందరను, అస్పృశ్యులుగా విభాగించెననుట అసత్యము. కాంగ్రెసు

సభ్యులైన హిందువులు సాధ్యమైనంత త్వరలో ఈఅడ్డును కొట్టివేయవలయును. వైకం సత్యాగ్రహులు మనకు దారిచూపుచున్నారు. వారు శాంత దృఢమనస్కులై సంగ్రామమును జరుపుచున్నారు. వారలకు ధైర్యస్థైర్యవిశ్వాసములు గలవు. ఏయుద్యమమునందైనను ఈ గుణపుంజ మున్నయెడల అయ్యది తప్పక విజయముకాంచును.

రాజకీయ లాభమునకై ఈకాలమున నిమ్న జాతులను, మోసపుచ్చుట యనునది, హిందూ సోదరులకు తగదని నేను హెచ్చరించుచున్నాను. హిందువులు, హిందూ మతమందు అస్పృశ్యతను తొలగించునట్టి తపస్సు చేయవలసియున్నది. పవిత్రత గాంచవలసినది అస్పృశ్యులుగారు; ఉన్నత జాతివారే. అస్పృశ్యతయందు ప్రత్యేకదుర్గుణ మేమియులేదు. అపరిశుద్ధముగాని, మురికిగాని లేదు. మనము ఉన్నత జాతివారము. ధూర్తులమై మన తప్పులను మనము తెలిసికొనక మనము అణగ ద్రొక్కియుంచిన సోదరుల తప్పులను పెద్దచేయుచున్నాము. దేశములవలెనే మతములుకూడా సర్వసమానత్వమును గలిగియున్నవి. భగవంతుని ప్రసాదానుగ్రహములు ఏదో ఒక దేశమునకుగాని మతమునకుగాని ప్రత్యేకపు హక్కులు కాజాలవు. ఆ భగవంతుని సేవించి ప్రతివారును వాసిని బడయుచుందురు. అన్యాయ, అసత్య, దౌర్జన్యములను విశ్వసించు దేశముగాని, మతముగాని ప్రపంచమున నామరూపములు లేకుండబోవును. భగవంతుడు తేజోమూర్తి, అంధకారమయుడు కాడు. భగవంతుడు ప్రేమమూర్తి, ద్వేషి కాడు. భగవంతుడు సత్యమూర్తి, అసత్యమూర్తి కాడు. భగవంతుడే మహామహుడు. మనము ఆయనచే సృజింపబడినవారము; ధూళితో సమానులము. అట్టి మనము నిమ్నస్థానమందున్న భగవత్సృష్టిని నమ్రతతో గౌరవింపవలయును. సుదాముడు చిరిగినగుడ్డపీలికలతో నున్నను అన్యులను భావింపమిచే శ్రీకృష్ణు డాతిథ్యమొసంగెను. మతమునకు త్యాగమునకును మూలము ప్రేమ యనియు, ఈ క్షణభంగుర దేహము స్వార్థమునకును, అధర్మమునకును మూలమనియును, తులసీదాసు చెప్పుచున్నాడు. మనము స్వారాజ్యమును పొందినను పొందకున్నను, హిందువులు వేదములందలి తత్త్వమును పునరుద్ధరించి, కార్యాచరణలో పెట్టుటకుముందు తాము పునీతులు కావలయును.

స్వరాజ్యవిధానము

అయితే, ఈరాటము, హిందూమహమ్మదీయమైత్రి, అస్పృశ్యతా నివారణము, ఒక ఆదర్శమునుచేరు సాధనములుమాత్రమే. ఆదర్శ మేదో మనకు తెలియదు. నాకు సాధనములు తెలిసిన చాలును. నాజీవితతత్త్వమునందు సాధనములును, ఆదర్శములును ఒక్కటిగనే కాన్పించెను. కాని ప్రజలకు ఆదర్శ మేదియో సరిగా తెలియవలెనని, బాబు భగవాన్‌దాసు దృఢముగ కోరినందువలన నేనును అందుల కియ్యకొంటిని. భారతదేశము కోరి సంరంభముచేయుచున్న స్వరాజ్యవిధానము తన్నిర్వచనమును పూర్తిగ దెలిసికొనవలెనని, ఆయన కోరెను. సర్వపక్షమహాసభచే నిర్మింపబడిన ఉపసంఘమునకు ఈపని నంటగట్టితిని. ఆయుపసంఘము వారు, అన్ని పక్షములకు అంగీకారవిధానమును తయారుచేయుదు రని నమ్మెదను. వారు పర్యాలోచించుటకై నేను ఈక్రింది యంశములను సూచించెదను :—

(1) ఎన్నుకొను అధికారము ఉండుటకు ఆస్తి హోదానుబట్టి కాక కాంగ్రెసు సభ్యత్వమునకు సూచింపబడినటువంటి కాయకష్టమేదో షరతుగ నుండవలెను. ఆస్తి విద్యలవలన ఇచ్చినహక్కు పరీక్షించిచూడగా పనికిరానిదై పోయెను. కాయకష్టము, కోరువారికి ప్రభుత్వమునందు పాల్గొనుటకును, దాని క్షేమము నాలోచించుటకును అవకాశమిచ్చుచున్నది.

(2) శాంతి సమయములందు ఆస్తిని, ప్రాణమును రక్షించుకొనుటకు సరిపోవునటుల వినాశకరమగు సైనికవ్యయము తగ్గింపవలెను.

(3) న్యాయపరిపాలనమునకు ఖర్చు తగ్గవలెను. అందులకు చివర అప్పీలుకోర్టు లండనులోగాక ఢిల్లీలో ఉండవలెను. సివిల్‌దావాలలో తగాదాలన్నియు పంచాయతుల తీర్మాన

కెప్టను బి. శ్రీనివాసమూర్తి,
ఆయుర్వేదమహాసభాధ్యక్షులు

Captain B. Srinivasa Murthi

సర్ శంకరన్ నాయరు,
భారతసంస్కరణమహాసభాధ్యక్షులు

Sir Sankaran Nair

బాబు పీయూష కాంతి ఘోషు,
భారత ఆధ్యాత్మికమహాసభాధ్యక్షులు

Sjt. Babu Piyushakanti Ghosh

పండిత మదనమోహనమాలవ్యా,
భారత హిందూమహాసభాధ్యక్షులు



Pandit Madan Mohan Malavya

శ్రీయుత డి. కె. భరద్వాజ, ప్రధానశాఖాధికారి,
అఖిలభారత గ్రంథాలయమహాసభా సమ్మాన
సంఘాధ్యక్షులు



Sjt. D. K. Bharadwaj

డాక్టరు కిచులూ,
అఖిలభారత ఖిలాఫత్ మహాసభాధ్యక్షులు

Doctor Kichlu

శ్రీయుత బాబు రాజేంద్రప్రసాదు,
స్వదేశవస్తు ఖద్దరుప్రవర్తనోత్సవ ప్రారంభకులు

Sjt. Babu Rajendraprasad

శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డి,
అఖిలభారత విద్యార్థిమహాసభా అస్పృశ్యతామహాసభాధ్యక్షులు

Sjt. Cattamanchi Ramalinga Reddy

శ్రీయుత ఏ. రామస్వామి మొదలియారు
అ. భా. బ్రాహ్మణేతర మహాసభాధ్యక్షులు

A. Ramaswamy Mudaliyar

శ్రీయుత గంగాధరబాలకృష్ణ దేశపాండే,
అ. భా. జాతీయమహాసభాహ్వానసంఘాధ్యక్షులు

Sjt. Gangadhara Balakrishna Desapandai

దేశబంధు చిత్తరంజనదాసు,
అఖిల భారత గ్రంథాలయ
మహాసభాధ్యక్షులు

Desabandhu C. R. Das

మునకు ఒప్పుకొనునటుల కక్షిదారులను ఒప్పింపవలెను. పెద్దపెద్దమోసములు, అన్యాయములు చేసిన కేసులలోతప్ప పంచాయతుల తీర్పులే కాయముకావలెను. మధ్య కోర్టులేమియు ఉండ రాదు. కేసుల నడుపుతంతు అంతయు క్లుప్తము చేయవలెను. మనము ఆంగ్లవిధానమును బానిసలముగా అనుసరించితిమి. వలసరాజ్యములందు కక్షిదారులు తమ కేసులలో తామే వాదించుకొనునటుల న్యాయవిధానము స్వల్పముచేయు ఉద్యమము గలదు.

(4) మద్యములు, మత్తుద్రవ్యములనుండి ఆదాయము అసలు లేకుండచేయవలెను.

(5) సివిల్, మిలిటరీ ఉద్యోగుల జీవితములు, దేశముయొక్క స్థితిగతులను బట్టి తగ్గింపవలెను.

(6) రాష్ట్రములను, భాషల ననుసరించి విభజించి ప్రతిరాష్ట్రమును పరిపాలనాభివృద్ధి గాంచుటకు వీలగునటుల సంపూర్ణస్వాతంత్ర్య మీయవలయును.

(7) విదేశీయులకిచ్చిన హక్కులన్నిటినిగూర్చి విచారించుటకు ఒక సంఘమును నియమింపవలెను. ఆవిచారణసంఘము తీర్మానములకు లోనై యుండునటుల న్యాయార్జితమగు విదేశీయుల హక్కులకు సంపూర్ణరక్షణ మొసంగవలెను.

(8) కేంద్రప్రభుత్వమునుండి ఎట్టి ఆటంకము కలుగకుండ భారత సంస్థానాధీశులహోదాకు సంపూర్ణరక్షణ మొసంగవలెను. అయితే ఈసంస్థానము నందలి పౌరులు పీనల్ కోడ్డుక్రింద నేరములు చేయకున్నయెడల స్వపరిపాలన మనుభవించు భారతదేశమందు నివాసపుహక్కునుకలిగియుండవచ్చును.

(9) నిరంకుశాధికారము లన్నిటిని రద్దుచేయవలెను.

(10) సర్వోన్నతమైన ఉద్యోగము, అందులకు తగిన వారందరికిని యియ్యవచ్చును. సివిల్, మిలిటరీసర్వీసుల పరీక్షలు భారతదేశమందేజరుగవలెను.

(11) అన్యోన్యసహన ముండునటుల అన్నిమతములకు సంపూర్ణస్వాతంత్ర్య మొసంగవలెను.

(12) రాష్ట్రీయ ప్రభుత్వములందును, శాసనసభలందును, న్యాయస్థానములందును, ఆయారాష్ట్రముల దేశభాషనే ఉపయోగింపవచ్చును. చివర అప్పీలు కోరులో ప్రీవీకౌన్సిలునందు హిందూస్థాని యుండవలెను. లిపి దేవనాగరముగాని, పారసీకముగాని యుండవలెను. కేంద్రప్రభుత్వమందును, కేంద్రశాసనసభయందును, హిందూస్థానియే వాడవలెను. రాజ్యతంత్రమునందు దేశదేశములతో ఉత్తరప్రత్యుత్తరములు ఆంగ్లమునందు జరుపవచ్చును.

పైన తెలిపినవానిలో నాకు తోచినటుల స్వరాజ్యమునకు కావలసినవి కొన్ని చెప్పితిని. ఈ నాభావములు మీకు విపరీతములుగతోచి నవ్వరని నమ్మెదను. నేను చెప్పినపనులను, పరిగ్రహించుటకుగాని చేయుటకుగాని నేడు మనకు శక్తి లేకపోవచ్చును. పోనీ! అందులకు యిష్టమైనగలదా? అట్టి కోరికనైనను కృషిచేసెదము. స్వరాజ్యవిధానమును చిత్తుతయారు చేయుటకు నిర్మింపబడిన సంఘము ఈ విపరీతపు సూచనల యెడల యితరవ్యక్తులు పంపు సూచనలయెడలకంటె ఎక్కువ దృష్టిని వినియోగింప నక్కరలేదని నేను చెప్పుచున్నాను. ఈ నాభావములను ఎక్కుడువ్యాప్తి గాంచనలయుననియే ఈ ఉపన్యాసమునందు చేర్చితిని.

స్వాతంత్ర్యము

పైన వివరించిన విధానమునుబట్టి చూడ బ్రిటిషు సంబంధమును సమానగౌరవ షరతులపై నుంచుకొనునటుల నూహింప వచ్చును. కాని కాంగ్రెసుసభ్యులు కొందరు బ్రిటనుతో సంబంధములేకుండ సంపూర్ణస్వాతంత్ర్యము కావలెనని కోరువారున్నారని నాకు తెలియును. వారు సమాన భాగస్వాములుగాకూడ నుండ నొల్లరు. బ్రిటిషు ప్రభుత్వమువారు చెప్పినటులచేసి సమానత్వమునకు మనకు తోడ్పడునెడల బ్రిటిషు సంబంధము పూర్తిగ వదలుకొనుదానికంటె అదియే ఎక్కువ విజయముగాంచును. కాబట్టి నేను సామ్రాజ్యాంతర్గత స్వరాజ్యమునకే ప్రయత్నించెదను. కాని బ్రిటను తప్పిదమువలన వేరగుట ఆవశ్యకమైనయెడల నే సందియలేశమాత్రమును వెనుదీయను. అట్లు వేరు

చేయుభారమును నేను బ్రిటిషుప్రజలమీదనె పడవేసెదను. ఈకాలమున సంపూర్ణస్వతంత్రదేశములు ఒకటితోనొకటి యుద్ధముచేసికొనక ఒకదానిపై నొకటి ఆధారపడి మిత్రబృందముగ నుండవలెనని విజ్ఞానులు కోరెదరు. అట్టిఫలితము చేకూరుట కెంతకాలమో కావచ్చును. అట్టిఘనత మన దేశమునకే కావలయునని నేను కోరను. కాని మనము స్వతంత్రముగ నుండుటకన్న పరస్పర మాధారపడియుండు స్వాతంత్ర్యమునకు సిద్ధముగ నున్నామని తెలుపుటలో విశేషముగాని అసాధ్యముగాని నాకేమియు కాన్పించుటలేదు. భారతదేశముతో సంబంధమేమియు లేదని చెప్పవలసిన భారము బ్రిటనుమీదనే యుండవలెను. స్వాతంత్ర్యము మాకు కలదని చెప్పుకొనకుండ సంపూర్ణ స్వాతంత్ర్యముతో నుండుశక్తిని నేను కోరెదను. బ్రిటను భారతదేశమునకు, సామ్రాజ్యమునందు సంపూర్ణ సమానత్వ మొసంగినను, నేను తయారుచేయు నేవిధానమైనను మైత్రిపై ఆధారపడి యుండునుగాని, అట్లు మైత్రిలేని స్వాతంత్ర్యమును అంగీకరింపను. కావున ప్రతిదానికిని స్వాతంత్ర్యము కావలెనని కాంగ్రెసు సభ్యులు పట్టుపట్టవద్దని నేను కోరుచున్నాను. ఇందేమియు అసాధ్యమున్నదని కాదు కాని బ్రిటనుచేసిన ప్రతిజ్ఞలన్నిటికిని ప్రతికూలముగ తన యధీనములోనే యుంచవలెనను ఉద్దేశ్యము తెలుపువరకును ఇది బొత్తిగ నావశ్యకము లేదని నాతలంపు.

స్వరాజ్యపక్షము

ఇంతవరకును నేను ఒడంబడికయందలి విషములనున్ను, దానినుండి బయలుదేరు సంగతులను చర్చించితిని. స్వరాజ్యపక్షమున కొసంగిన సమానత్వపుహోదానుగూర్చి యెక్కువ యేమియు జెప్పనవసరములేదు. ఆపక్షమునుగూర్చి యేమియు జెప్పుట యిష్టములేదు. కారణము అర్హత లేదని గాదుగాని శాసనసభాప్రవేశమును గూర్చి ఆ పక్షాభిప్రాయములలో నేను పాల్గొనజాలను. కాని నేను కాంగ్రెసులోనుండి దానిని నడుపవలసియే యుండు నెడల ఉన్నసంగతులనున్నట్లు గుర్తింపవలెను. కాంగ్రెసు నుండి విడిపోవుటగాని, యీ అధ్యక్షగౌరవమును తిరస్కరించుటగాని సులభమే. కాని అట్లు గాలేదు. దేశముయొక్క క్షేమమును గమనించియే యిందుకియ్యకొంటిని. స్వరాజ్యపక్షము అధిక సంఖ్యాకముగ లేకున్నను కాంగ్రెసునందు బలముగ నభివృద్ధిగాంచుచున్న స్వల్పసంఖ్యాకపక్షమై యున్నది. దేశములో దానియొక్క హోదానుబట్టి కాంగ్రెసునందు విభాగముచేయుట నా కిష్టములేదు. అందుచేత నాఅంతరాత్మకు భిన్నముగ లేనంతవరకును, ఆపక్షముయొక్క షరతులకు నేనంగీకరింపక తప్పదయ్యెను. ఆషరతులు కారణరహితములని నాకు దోచుట లేదు. స్వరాజ్యపక్షమువారు కాంగ్రెసు పేర తమవిధానమును నడుపగోరెదరు. బహిష్కారపక్షమువారు వారి విధానమునకు బద్ధులుగాకుండ అట్లు జరుపుకొనుమార్గము నాలోచింపవలెను ఇందులకొకమార్గమున వారు తమవిధానమును నిర్ణయించుకొని నిర్వహించుకొనుటకు ఆర్థికవ్యవహారబాధ్యతలు వారివి వారికి వదలిపెట్టుట. కాంగ్రెసు కొంత బాధ్యత పాల్గొనకుండ ఆవిధానమును నడుపజాలదు. నేనుగాని, యేబహిష్కారపక్షసభ్యుడుగాని ఆబాధ్యతవహింపజాలము. అందువలన నే నావిధాననిర్మాణమునందుపాల్గొనజాలను. అందును మనస్సునకు నచ్చకుండ నిర్మించుట యసాధ్యము. విశ్వాసమెందుగలదో మనసుగూడ అక్కడకేపోవును. శాసనసభాకార్యక్రమవిషయమున కాంగ్రెసు పేరునుపయోగించుకొనుటకు స్వరాజ్యపక్షమునకు సంపూర్ణాధికారము నొసంగుటవలన కాంగ్రెసునందు జేరవలెననుకొనిన యితరపక్షములవారిస్థితి వెగటుగనుండునని నాకుదెలియును. కాని అదితప్పనిసరిగ నాకుదోచుచున్నది. స్వరాజ్యపక్షము తనకుగల అనుకూలమును అర్పణచేయజాలదు. అయినను ఆపక్ష మేలాభములు గోరినను స్వతంత్రమునకుగాక దేశమునకే కదా. అన్నిపక్షములవారికి అది ఒక్కటే ఆశ ఉండగలదు. కావున యితరులుగూడ కాంగ్రెసునందు జేరి దేశముయొక్క రాజకీయములకు మార్గముదీయుటకు పనిచేసెదరని నేను నమ్మెదను. డాక్టరు బెసెంటు దీనికి మార్గదర్శకురాలయ్యెను. ఆమె యింకను యెన్ని యోపనులు చేసెడిదే కాని

కాంగ్రెసులోనికివచ్చిపనిచేసి యెన్నికదారులను తన యభిప్రాయమునకు ద్రిప్పవలెనను అభిలాషగలదు. బహిష్కారపక్షమువారు ఒడంబడికకై యెట్టిసంశయము లేకుండ సమ్మతుల నీయవచ్చును. అన్నిపక్షములవారును గలసి పనిచేయనలసిన దేశీయకార్యక్రమము ఖద్దరు, హిందూమహమ్మదీయ మైత్రి, హిందువులు అస్పృశ్యతను దొలగించుట, మైయున్నది. ఇదిమాత్రము వారు కోరుటలేదా ?

సంఘసంస్కరణమేనా ?

ఈ కార్యవిధానముతో కాంగ్రెసు సంఘసంస్కరణసంస్థగమాత్రము మారునని సూచింపబడెను. నేను అందు ఏకీభవింపజాలను. స్వరాజ్యమునకు ముఖ్యముగ కావలసిన ప్రతికార్యమందు సంఘసంస్కారముకన్న ఎక్కువై నదిగనున్నది. ఆ పనిని కాంగ్రెసే కావింపవలెను. కాంగ్రెసు, సర్వకాలమును ఈపనినే చేయవలెనని యెవ్వరును సూచింపలేదు. కాని వచ్చే సంవత్సరము మాత్రము నిర్మాణకార్యమునకే లేదా నేను యింకొకరీతిని వర్ణించినటుల అంతరభివృద్ధికే కాంగ్రెసుపని చేయవలెనని సూచింపబడెను.

కాంగ్రెసు చేయవలసిననిర్మాణ కార్యక్రమాంశము లింతటితో ఒడంబడికయందు పూర్తిగ దెలుపలేదు. నేను జెప్పబోవునవి మిగుల ముఖ్యమైనవి. కాని వానియందు వివాదముల కవకాశము లేకపోవుటచేతను, పై దెల్పిన మూడంశములవలెనవి స్వరాజ్యమునకు కేవల మంత ముఖ్యము గాకపోవుటచేతను ఒడంబడికయందు దెలుపమైతిమి.

జాతీయ పాఠశాలలు

అట్టిది జాతీయవిద్యాలయముల పోషించుటొకటి. ఖద్దరుతరువాత జాతీయవిద్యాలయములు నడుపుటయే విజయవంతమయ్యెనని ప్రజలకు దెలియక పోవచ్చును. ఏమాత్రము విద్యార్థులు మిగిలినప్పటికిని వీనిని వదలిపెట్టరాదు. రాష్ట్రములన్నియును అందలి కళాశాలలను పాఠశాలలను నిలువబెట్టుకొనుట గౌరవాంశమైయున్నది. అట్లుగాకున్నయెడల వానిని పోషించి బలపరచుటకు యెక్కువ ప్రయత్నములు చేయవలెను. చాలరాష్ట్రములందు జాతీయపాఠశాలలును కళాశాలలును గలవు. గుజరాతులో జాతీయవిశ్వవిద్యాలయము గలదు. దానికి సంవత్సరమునకు ఒకలక్ష ధనము కర్చగుచు. దానిక్రింద 3 కళాశాలలును 70 పాఠశాలలును, 9 వేలమంది విద్యార్థులును గలరు. అహమ్మదాబాదులో దానికి భూమిదొరకెను. భవనముల కప్పుడే రూ205323 కర్చైనవి. దేశమంతట ననహాయ మవలంబించిన విద్యార్థులే సందడిలేకుండ మంచిపనిని జేసిరి. ఇం దద్భుతధీరత్యాగముగలదు. లౌకికదృష్టితోజూచినయెడల వారికి ప్రతిభతో వెలుంగు నదృష్టముతో జూచినయెడల వారు పోయినదనుకొను దానికన్న యెక్కువ గెల్చిరని చెప్పవలయును. వారు పాఠశాలలను కళాశాలలను వదలినది పంజాబులో వానిద్వారానే యువకుల నవమానపరచుటచేతనే. మన బానిసత్వపుగొలుసులో మొదటిలంకె యీ విద్యాలయములందే నిర్మితమైనది. వానికి ప్రతిసమానములగు జాతీయవిద్యాలయములు పోషణ మెంతతక్కువగనున్నను స్వాతంత్ర్యసాధనములను నిర్మించుచున్నవి. ఇకముం దాస అంతయును యీ జాతీయవిద్యాలయములందు జదువు బాల బాలికలపై నుండును. కావున రాష్ట్రాదాయములనుండి ముందు వీనిని పోషించుటకు వ్యయముచేయవలెనని నేను కోరుచున్నాను. కాని యీ విద్యాలయములు నిజముగ జాతీయముగనుండవలెనన్న హిందూ మహమ్మదీయ మైత్రి నభివృద్ధిచేయు సంఘములుగ నుండవలెను. హిందూబాలబాలికలు అస్పృశ్యత మతమునకు గళంక మనియు, మానవాళికి ఘోరనేరమనియు దెలుసుకొనునటుల చేయవలెను. ఈ పాఠశాలలందు నూలువడుకువారలకును నేతగాండ్రకును దగిన శిక్షణ మొసంగవలెను. కాంగ్రెసుకు రాటమునందును ఖద్దరునందును పటుత్వము గలదని విశ్వాసముండునెడల యీ విద్యాలయములు రాటముయొక్క శాస్త్రమును సిద్ధముచేయునని తలంపవచ్చును. అవి ఖద్దరు నిర్మాణమునకు ఫ్యాక్టరీలుగ కూడనుండవలెను. దీనికర్థము బాలబాలికలకు మిగిలిన చదువు అక్కరలేదని కాదు. కాని చేతిపను

చేయుభారమును నేను బ్రిటిషుప్రజలమీదనె పడవేసెదను. ఈకాలమున సంపూర్ణస్వతంత్రదేశములు ఒకటితో నొకటి యుద్ధముచేసికొనక ఒకదానిపై నొకటి ఆధారపడి మిత్రబృందముగ నుండవలెనని విజ్ఞానులు కోరెదరు. అట్టిఫలితము చేకూరుట కెంతకాలమో కావచ్చును. అట్టిఘనత మనదేశమునకే రావలయునని నేను కోరను. కాని మనము స్వతంత్రముగ నుండుటకన్న పరస్పర మాధారపడియుండు స్వాతంత్ర్యమునకు సిద్ధముగ నున్నామని తెలుపుటలో విశేషముగాని అసాధ్యముగాని నా కేమియు కాన్పించుటలేదు. భారతదేశముతో సంబంధమేమియు లేదని చెప్పవలసిన భారము బ్రిటనుమీదనే యుండవలెను. స్వాతంత్ర్యము మాకు కలదని చెప్పుకొనకుండ సంపూర్ణ స్వాతంత్ర్యముతో నుండుశక్తిని నేను కోరెదను. బ్రిటను భారతదేశమునకు, సామ్రాజ్యమునందు సంపూర్ణ సమానత్వ మొసంగినను, నేను తయారుచేయు నేవిధానమైనను మైత్రిపై ఆధారపడి యుండునుగాని, అట్లు మైత్రిలేని స్వాతంత్ర్యమును అంగీకరింపను. కావున ప్రతిదానికిని స్వాతంత్ర్యము కావలెనని కాంగ్రెసు సభ్యులు పట్టుపట్టవద్దని నేను కోరుచున్నాను. ఇందేమియు అసాధ్యమున్నదని కాదు కాని బ్రిటనుచేసిన ప్రతిజ్ఞ లన్నిటికిని ప్రతికూలముగ తన యధీనములోనే యుంచవలెనను ఉద్దేశ్యము తెలుపువరకును ఇది బొత్తిగ నావశ్యకము లేదని నాతలంపు.

స్వరాజ్యపక్షము

ఇంతవరకును నేను ఒడంబడికయందలి విషములనున్ను, దానినుండి బయలుదేరు సంగతులను చర్చించితిని. స్వరాజ్యపక్షమున కొసంగిన సమానత్వపుహోదానుగూర్చి యెక్కువ యేమియు జెప్పనవసరములేదు. ఆపక్షమునుగూర్చి యేమియు జెప్పుట యిష్టములేదు. కారణము అర్హతలేదని గాదుగాని శాసనసభాప్రవేశమును గూర్చి ఆ పక్షాభిప్రాయములలో నేను పాల్గొనజాలను. కాని నేను కాంగ్రెసులోనుండి దానిని నడుపవలసియే యుండునెడల ఉన్నసంగతులనున్నట్లు గుర్తింపవలెను. కాంగ్రెసునుండి విడిపోవుటగాని, యీ అధ్యక్షగౌరవమును తిరస్కరించుటగాని సులభమే. కాని అట్లు గాలేదు. దేశముయొక్క క్షేమమును గమనించియే యిందు కియ్యకొంటిని. స్వరాజ్యపక్షము అధిక సంఖ్యాకముగ లేకున్నను కాంగ్రెసునందు బలముగ నభివృద్ధి గాంచుచున్న స్వల్పసంఖ్యాకపక్షమై యున్నది. దేశములో దానియొక్క హోదానుబట్టి కాంగ్రెసునందు విభాగముచేయుట నా కిష్టములేదు. అందుచేత నాఅంతరాత్మకు భిన్నముగ లేనంతవరకును, ఆపక్షముయొక్క షరతులకు నేనంగీకరింపక తప్పదయ్యెను. ఆషరతులు కారణరహితము లని నాకు దోచుట లేదు. స్వరాజ్యపక్షమువారు కాంగ్రెసు పేర తమవిధానమును నడుపగోరెదరు. బహిష్కారపక్షమువారు వారి విధానమునకు బద్ధులుగాకుండ అట్లు జరుపుకొనుమార్గము నాలోచింపవలెను. ఇందుల కొకమార్గమున వారు తమవిధానమును నిర్ణయించుకొని నిర్వహించుకొనుటకు ఆర్థికవ్యవహార బాధ్యతలు వారివి వారికి వదలిపెట్టుట. కాంగ్రెసు కొంత బాధ్యత పాల్గొనకుండ ఆవిధానమును నడుపజాలదు. నేనుగాని, యేబహిష్కారపక్షసభ్యుడుగాని ఆ బాధ్యతవహింపజాలము. అందువలన నేనా విధాననిర్మాణమునందు పాల్గొనజాలను. అందును మనస్సునకు నచ్చకుండ నిర్మించుట యసాధ్యము. విశ్వాసమెందుగలదో మనసుగూడ అక్కడకేపోవును. శాసనసభాకార్యక్రమవిషయమున కాంగ్రెసు పేరు నుపయోగించుకొనుటకు స్వరాజ్యపక్షమునకు సంపూర్ణాధికారము నొసంగుటవలన కాంగ్రెసునందు జేరవలె ననుకొనిన యితరపక్షములవారిస్థితి వెగటుగనుండునని నాకు దెలియును. కాని అదితప్పని సరిగ నాకుదోచుచున్నది. స్వరాజ్యపక్షము తనకుగల అనుకూలమును అర్పణచేయజాలదు. అయినను ఆపక్ష మేలాభములు గోరినను స్వతంత్రమునకుగాక దేశమునకే కదా. అన్నిపక్షములవారికి అది ఒక్కటే ఆశ ఉండగలదు. కావున యితరులుగూడ కాంగ్రెసునందు జేరి దేశముయొక్క రాజకీయములకు మార్గమునీయుటకు పనిచేసెదరని నేను నమ్మెదను. డాక్టరు బెసెంటు దీనికి మార్గదర్శకురా లయ్యెను. ఆమె యింకను యెన్ని మోపనులు చేసెడిదే కాని

కాంగ్రెసులోనికివచ్చిపనిచేసి యెన్నికదారులను తన యభిప్రాయమునకు ద్రిప్పవలెనను అభిలాషగలదు. బహిష్కారపక్షమువారు ఒడంబడికకై యెట్టిసంశయము లేకుండ సమ్మతుల నీయవచ్చును. అన్నిపక్షములవారును గలసి పనిచేయవలసిన దేశీయకార్యక్రమము ఖద్దరు, హిందూమహమ్మదీయ మైత్రి, హిందువులు అస్పృశ్యతను దొలగించుట, యైయున్నది. ఇదిమాత్రము వారు కోరుటలేదా ?

సంఘసంస్కరణమేనా ?

ఈ కార్యవిధానముతో కాంగ్రెసు సంఘసంస్కరణసంస్థగమాత్రము మారునని సూచింపబడెను. నేను అందు ఏకీభవింపజాలను. స్వరాజ్యమునకు ముఖ్యముగ కావలసిన ప్రతికార్యమందు సంఘసంస్కారముకన్న ఎక్కువైనదిగనున్నది. ఆ పనిని కాంగ్రెసే కావింపవలెను. కాంగ్రెసు, సర్వకాలమును ఈపనినే చేయవలెనని యెవ్వరును సూచింపలేదు. కాని వచ్చే సంవత్సరము మాత్రము నిర్మాణకార్యమునకే లేదా నేను యింకొకరీతిని వర్ణించినటుల అంతరభివృద్ధికే కాంగ్రెసుపని చేయవలెనని సూచింపబడెను.

కాంగ్రెసు చేయవలసిననిర్మాణ కార్యక్రమాంశము లింతటితో ఒడంబడికయందు పూర్తిగ దెలుపలేదు. నేను జెప్పబోవునవి మిగుల ముఖ్యమైనవి. కాని వానియందు వివాదముల కవకాశము లేకపోవుటచేతను, పై దెల్పిన మూడంశములవలెనవి స్వరాజ్యమునకు కేవల మంత ముఖ్యము గాకపోవుటచేతను ఒడంబడికయందు దెలుపమైతిమి.

జాతీయ పాఠశాలలు

అట్టిది జాతీయవిద్యాలయముల పోషించటొకటి. ఖద్దరుతరువాత జాతీయవిద్యాలయములు నడుపుటయే విజయవంత మయ్యెనని ప్రజలకు దెలియక పోవచ్చును. ఏమాత్రము విద్యార్థులు మిగిలినప్పటికిని వీనిని వదలిపెట్టరాదు. రాష్ట్రములన్నియును అందలి కళాశాలలను పాఠశాలలను నిలువబెట్టుకొనుట గౌరవాంశమైయున్నది. అట్లుగాకున్న యెడల వానిని పోషించి బలపరచుటకు యెక్కువ ప్రయత్నములు చేయవలెను. చాలరాష్ట్రములందు జాతీయపాఠశాలలును కళాశాలలును గలవు. గుజరాతులో జాతీయవిశ్వవిద్యాలయము గలదు. దానికి సంవత్సరమునకు ఒకలక్ష ధనము కర్చగును. దానిక్రింద 3 కళాశాలలును 70 పాఠశాలలును, 9 వేలమంది విద్యార్థులును గలరు. అహమ్మదాబాదులో దానికి భూమిదొరకెను. భవనముల కప్పుడే రూ205323 కర్చైనవి. దేశమంతట నసహాయ మవలంబించిన విద్యార్థులే సందడి లేకుండ మంచిపనిని జేసిరి. ఇం దద్భుతధీరత్యాగముగలదు. లౌకికదృష్టితోజూచినయెడల వారికి ప్రతిభతో వెలుంగు నదృష్టముతో జూచినయెడల వారు పోయినదనుకొను దానికన్న యెక్కువ గెల్చిరని చెప్పవలయును. వారు పాఠశాలలను కళాశాలలను వదలినది పంజాబులో వానిద్వారానే యువకుల నవమానపరచుటచేతనే. మన బానిసత్వపుగొలుసులో మొదటిలంకె యీ విద్యాలయములందే నిర్మితమైనది. వానికి ప్రతిసమానములగు జాతీయవిద్యాలయములు పోషణ యెంతతక్కువగనున్నను స్వాతంత్ర్యసాధనములను నిర్మించుచున్నవి. ఇకముం దాస అంతయును యీ జాతీయవిద్యాలయములందు జదువు బాల బాలికలపై నుండును. కావున రాష్ట్రాదాయములనుండి ముందు వీనిని పోషించుటకు వ్యయముచేయవలెనని నేను కోరుచున్నాను. కాని యీ విద్యాలయములు నిజముగ జాతీయముగనుండవలెనన్న హిందూ మహమ్మదీయ మైత్రి నభివృద్ధిచేయు సంఘములుగ నుండవలెను. హిందూబాలబాలికలు అస్పృశ్యత మతమునకు గళంక మనియు, మానవాళికి ఘోరనేరమనియు దెలుసుకొనునటుల చేయవలెను. ఈ పాఠశాలలందు నూలువడుకువారలకును నేతగాండ్రకును దగిన శిక్షణ మొసంగవలెను. కాంగ్రెసుకు రాటమునందును ఖద్దరునందును పటుత్వము గలదని విశ్వాసముండునెడల యీ విద్యాలయములు రాటముయొక్క శాస్త్రమును సిద్ధముచేయునని తలంపవచ్చును. అవి ఖద్దరు నిర్మాణమునకు ఫ్యాక్టరీలుగ కూడనుండవలెను. దీనికర్థము బాలబాలికలకు మిగిలిన చదువు అక్కరలేదని కాదు. కాని చేతిపను

లును మనోవృత్తియును తోడుగ నడుచుచుండవలెను. జాతీయ పాఠశాలయొక్కగాని, కళాశాలయొక్కగాని ప్రయోజనమును ఆధిక్యమును అందలి విద్యార్థుల పాండిత్యమునుబట్టికాక జాతీయగుణబలమునుబట్టియు, దూదేకుచిల్లంబు, రాటము, మగ్గము పనిచేయుటలో పట్టుదలయు,వీనిని బట్టియుండును. ఏజాతీయపాఠశాలగాని, కళాశాలగాని మూసివేయుట నాకిష్టమే లేదు, అయితే హిందువులుకాని బాలురను చేర్చుకొనకను, అస్పృశ్యులను రానీయకుండను. ఏకులుచేయుట వడుకుట ముఖ్యశిక్షణములుగ నేర్పనటువంటియు జాతీయపాఠశాలలను మూసివేయుటకు నే నెట్టి ఆటంకమును దెలుపను. పాఠశాలవాకిట బల్లమీద 'జాతీయ' యని యుండుటతోను, దానికి ప్రభుత్వసహాయము యేమియు లేకుండుటతోను, సంతోషించు రోజులుపోయినవి. మఱియొక విషయముగలదు. జాతీయపాఠశాలలనేకములందు దేశభాషలును హిందూస్థానియు అలక్ష్యముచేయబడుచున్నటుల గాన్పించుచున్నది. దేశభాషలలో గాని, హిందుస్థానీలో గాని విద్యగరపుట నావశ్యకత నింకను ఉపాధ్యాయులు చాలమంది తెలియకున్నారు. శ్రీయుత గంగాధరరావుగారు జాతీయవిద్యాప్రచారకులను సమావేశపరచి నేను దెల్పినయంశము లన్నిటిని చర్చించి విద్యాకర్తవ్యముల గూర్చి ఆలోచించెదరని వినుటకు సంతోషమగుచున్నది.

ఉద్యోగములను వదలిన అసహాయవాదులు

దేశసేవకొఱకువృత్తినివదలుకొనిన న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు మొదలగువారినిగూర్చి చెప్పుట కిదియేతగినచోటు. సంసారమునుగడపుకొనుట కష్టమైనవారుచాలమందిగలరు. వారలకు దేశము సహాయముచేయవలసిన దే. ఖద్దరుబోర్డు, జాతీయపాఠశాలలు, కళాశాలలు, కష్టపడిపనిచేసి తగినఅలవెన్సుమాత్రముదీసికొనువారికి అవకాశము గలుగజేయవచ్చును. దేశసేవచేయునపుడు ప్రతిఫల మపేక్షింపగూడదనుభావము నాకు దోచుచున్నది.అందు ప్రతిఫలములేకుండ సేవచేయు కోరికయుండుట ప్రశంసనీయమే కాని అందరును అట్లు చేయజాలరు.ప్రతిపనివానికిని ప్రతిఫలముయీయవలసిన దే. ఏదేశమునందుగాని ప్రతిఫలము పుచ్చుకొనకుండ పనిచేయువారలు వేలకొలదిమంది దొరకరు. కావున దేశభక్తుడు దేశసేవ చేయుచు అందులకు కొంతబత్తెము దీసికొనుట ఉచితమనుభావము అభివృద్ధియగునటుల జేయవలెను.

మత్తుపదార్థములు

దేశమునకు ముఖ్యమైన మరొక విషయము కల్లు నల్లమందువ్యాపారమునకు సంబంధించినది. 1921లో దేశమంతటను వ్యాపించిన మద్యనిషేధప్రచారము దౌర్జన్యరహితముగ సాగియుండినయెడల ఇప్పటి కెంతయో అభివృద్ధి జరిగియుండెడిది. దురదృష్టవశమున చాటుగనో బహిరంగముగనో దౌర్జన్యరూపము దాల్చెను. అందుచేత మద్యనిషేధప్రచారము నాపివేయవలసి వచ్చెను. దానితో మరల యథాప్రకారము కల్లు, నల్లమందు దుకాణములు విరివిగాజొచ్చెను. కాని మద్యనిషేధకార్యము పూర్తిగ జావలేదని వినుట మీకు సంతోషముగ నుండవచ్చును.ఇందుల కింకను చాలమంది శాంతముగ పనిచేయుచునే యున్నారు. ఐనను మనము స్వరాజ్యప్రాప్తియగువరకు ఈదురాచారము బొత్తిగా నశింపజేయజాలమని గ్రహింపవలెను. ఈయధర్మాదాయముతో మనపిల్లలకుచదువు చెప్పుచున్నారని గర్వపడ నవసరమేమియును లేదు. శాసనసభలందు ప్రవేశించిన కాంగ్రెసు సభ్యులు, విద్యనభివృద్ధి చేయవీలులేకపోయినను యీ ఆదాయము పూర్తిగ లేకుండజేసినయెడల వారిని నేను క్షమించెదను. మిలిటరీ ఖర్చును తగ్గింపవలె నని వారు పట్టుపట్టినయెడల నిట్టి దేమియును జరుగదు.

బెంగాలు నిర్బంధములు

ఇంతవరకును లోలోపలకుళ్లు నంతను చెప్పితిని. ఇకను బైటికుళ్లును జెప్పెదను. ఇందు మనపాలకులు చేయుపనులు ముఖ్యముగ మన యాదర్శమున కడ్డుదగులుచున్నవి. మన మిష్టమున్నయెడల వానిని మన ప్రయోజనములకే మార్చుకొనవచ్చును. లేదా వానికి లొంగినపడవచ్చును. ఈమధ్యనే పాలకులు చేసినపని బెంగాలు నిర్బంధములు. సర్వాపక్ష

మహాసభ దానిని పూర్తిగ ఖండించెను. ఈ దెబ్బ బెంగాలు స్వరాజ్యపక్షముమీద నని ఆ సభవారు కొంతసందేహముతో జెప్పిరి. కాని నా కట్టిదేమియును లేదు. నేను కలకత్తాకు పోయినపుడు వివిధాభిప్రాయములవారితో మాట్లాడగా యీదెబ్బ స్వరాజ్యపక్షమువారిమీదనే యను నిశ్చయము గల్గెను. పిదప లిట్టనురీడింగు ప్రభువుల ఉపన్యాసములవలన యీ అభిప్రాయము దృఢపడెను. వారిసమర్థన మేమియును నచ్చుటలేదు, అట్టి సమర్థనము ప్రజాభిప్రాయమన్న లెక్కలేని భారత దేశమువంటి చోటనే సాధ్యమగును. లిట్టనుప్రభువు విడుదలజేయుటకు బెట్టిన షరతులు మనవిజ్ఞానమునకు చాల అవమానకరములుగ నున్నవి. ఆ పరిస్థితులలో ఆర్డినెన్సును 1818 రెగ్యులేషనును ప్రయోగింపవలసివచ్చెనని ప్రభువు లనుటలో అపవాదము చేయుచున్నారు. జాతీయవాద మేమనగా;

1. వారుచెప్పినట్టి పరిస్థితు లున్నటుల నిర్ధారణయే కాలేదు.

2. ఒకవేళ అట్టిపరిస్థితులున్నను నివారణోపాయము, రోగమునకుచేయుచికిత్సకన్నను రోగమే మేలనిపించునట్లున్నది.

3. ఆపరిస్థితులలో పనిచేయుటకు సాధారణ న్యాయసూత్రములే చాలును.

4. ఒకవేళ అసాధారణచర్య అవసరమైనను తామే సృష్టించిన శాసనసభ యంగీకారమునైనను బొందియుండవలసినది.

ప్రభువుల ఉపన్యాసములందీ విషయములసలే కాన్పించవు. ప్రభుత్వమువారెన్నియో నిరాధారపు దండనములగావించునపుడు ఆయనుభవముగల దేశము వానిని దైవవాక్కుగ నమ్మజాలదు. ఆ ప్రభువులుచెప్పు మాటలను అసత్యము లనియేకాక అవి కళంకపూరితములై వెలువడినవని పలుమారు తెలిసికొనియుండుటవలన మనము నమ్మమని వారికి దెలియును. కావున వారుచేయు హామీలు ప్రజలను హాస్యాస్పదులజేయుటయే. ఈఉపన్యాసములుచూడ మీయిష్ట మేమిచేసినను సరేయని [illegible]న్నది. కాని మనము అసహనముతో క్రోధము జెందరాదు. నిర్బంధములుమనలనులొంగకుండజేసినయెడల స్వరాజ్యము త్వరలోరాగలదు. ఏలనన: ఉపద్రవమెంతగల్గినను స్వార్థత్యాగమును ధైర్యమును గలుగజేయును. నిజమైన మానవుడుగాని దేశముగాని నిర్బంధమువలన, బంగారు నిప్పుతో శుద్ధియగునటుల మారును. 1921లో మనము శాసనోల్లంఘనరూపమున నిర్బంధమునకు ప్రత్యుత్తర మిచ్చితిమి. ప్రభుత్వమువారేమిచేసికొన్నను సరే యంటిమి. కాని యిప్పుడు మనగడ్డి మనము తినవలసివచ్చినది. మనము శాసనోల్లంఘనమునకు సిద్ధముగ లేము. అందుకు సిద్ధము గావచ్చును. శాసనోల్లంఘనమునకు సిద్ధ మనగా శిక్షణము, ఆత్మనిగ్రహము, అహింస, సత్యాగ్రహము, దైవనిర్ణీతధర్మములకును, మానవనిర్ణీతధర్మములకును విధేయతతోనుండుట ముఖ్యముగనలవడవలెను. దురదృష్టవశమున మనకు ఇందులకు తగినటుల శిక్షణముగాని ఆత్మనిగ్రహముగాని లేదు. మనయందు దౌర్జన్యము గలదు. లేదందుమా నిగ్రహముతో పోరాడగల హింసాశక్తి లేదు. కావలసినంత కూడిక లేదు. ఇకను మనము విధేయతతోనుండుట, భగవంతునకుగాని మానవునకుగాని, నిర్బంధముమీదనైయున్నది. హిందూమహమ్మదీయులమధ్య రోజును అట్టి ధర్మమునకు భంగముగలుగుచున్నటుల జూచుచున్నాము. శాసనోల్లంఘనమునకిది తగినవాతావరణముగాదు. పరాధీనస్థితిలో నణగియున్నవారి కిది యొక్కటియే అసమానఘోరాస్త్రము. ఇక దౌర్జన్యమే విధి. అందులకు వాతావరణమున్నటుల గాన్పించుచున్నది. అందులకు మనహిందూమహమ్మదీయ పోరాటములందు శిక్ష గాంచుచున్నాము. దౌర్జన్యమువలన వచ్చునని నమ్మువారు యిట్లు జరుగుపోరాటముల జూచి సంతోషింపవచ్చును. కాని ఆదౌర్జన్యధర్మమునందు నమ్మకముగలవారికి 'మీరు భారతాభివృద్ధికి ఆటంకము గలుగజేయుచున్నారు' అనిచెప్పెదను. అన్నములేకమాడు లక్షలకొలదిమందియెడ మీకేమైన దయయుండునెడల మిత్రభావ ముండునెడల మీ దౌర్జన్యము [illegible] కేమియు లాభములేదని తెలిసికొనుడు.

మీ రెవరినైతే పదభ్రష్టులజేయ దలచుకొన్నారో వారు మీకంటె నెక్కువ కట్టుదిట్టములు గల్గి సిద్ధముగ నున్నారు. మీరు మీ ప్రాణములను లక్ష్యముచేయకపోవచ్చును. కాని దేశమునకై ప్రాణములవిడువ గోరికలేనివారిమాట ఆలోచింపకుండ నుండరాదు. ఈప్రభుత్వము ఆత్మరక్షణకు జలియన్వాలాబాగువంటి హత్యల కిష్టపడునని మీకు దెలియును. ఇతరదేశములమాట యెట్లున్నను ఈదేశములో దౌర్జన్యము వృద్ధియగు నవకాశము లేదు. భారతదేశము అహింసకు పరమస్థానమైయున్నది. మీరు అహింసకై మీప్రాణములను త్యాగముచేయుటవలన జీవితములను మంచిరీతిని గడపుట గాదా?

నేను దౌర్జన్యవిప్లవకారులకు జేయు విజ్ఞప్తి గూడ, దౌర్జన్యయుతమగు అరాజకప్రభుత్వమునకు జేయుదానివలెనే నిష్ఫలమని నాకు దెలియును.

కావున మనము నివారణోపాయము గనుగొని దౌర్జన్యమునకన్న పటుతరసాధన మింకొకటి గలదని ప్రభుత్వమునకును దౌర్జన్యవిప్లవకారులకును దెలియునటుల జెప్పవలెను.

నిర్బంధవిధాన మొక రోగచిహ్నము

ఈనిర్బంధవిధానము ఒకదీర్ఘ జాడ్యమునకు గల చిహ్నమని నేను తలంచెదను. ఐరోపీయాధికారమును, ఆసియా లొంగియుండుటయు దీనికి సిద్ధాంతము. నల్లవారు, తెల్లవారు అనికూడ ఒక్కొక్కసారి యందురు. 'శ్వేతముఖునికాడి శ్వేతముఖుని భార' మని కిప్లింగు తప్పుజెప్పెను. మలయద్వీపకల్పమున (Peninsula) తాత్కాలికముగా ననుకొనిన వర్ణాటంక మిప్పుడు దాదాపు శాశ్వతమయ్యెను. మారిషియసులో భారతీయకార్మికులునిరాటంకముగపనిచేయవలెను. కెన్యాఐరోపీయనులు నచట నదివరకేహక్కు యేర్పరచుకొనియున్న భారతీయులపై తోటయజమానులకు నధికారమును చలాయించెదరు. దక్షిణాఫ్రికాయూనియను, వెనుకటి బాధ్యతల నన్నిటిని లెక్కచేయక తరిమివేయగల్గినచో ప్రతిభారతీయుని తరిమివేయును. ఈ అన్నిచోటను భారతప్రభుత్వమును, సామ్రాజ్యప్రభుత్వమును నిస్సహాయముగ లేవు. కాని అచట నివాసమేర్పరచుకొనిన భారతీయుల రక్షణకై వారు తగినశ్రద్ధ పుచ్చుకొనుట కిష్టములేకున్నారు. భారతప్రభుత్వమువారు తామే నియమించిన ఫిజీవిచారణసంఘనివేదికను ప్రచురించు మర్యాదనైన పాటింపకపోయిరి.

అకాలీల అత్యంతస్వేచ్ఛాభావమును అణచుటకు జేసిన ప్రయత్నము యీ రోగమునకే చిహ్నము. వారు ప్రాణపదముగ దలంచిన యుద్యమమునకై తమనెత్తురును నీటివలె ప్రవహింపజేసిరి. వారు తప్పుచేసియుండవచ్చును. ఒకవేళ అట్లుచేసిన యెడల అందు వారే తమరక్తమును ప్రవహింపజేసిరి కాని యితరుల కెవ్వరికిని హానిచేయలేదు. నాన్ఖానాసాహెబు, గురుకాబాగు, జెయిటోలు వారు ధైర్యముతో కష్టము లనుభవించి దేశమునకై ప్రాణములర్పించిన విషయమును విశదముజేయును. కాని పంజాబుగవర్నరు అకాలీలను అణచివేయ కంకణము గట్టుకొన్నటుల జెప్పుదురు.

నిర్బంధమువలన బర్మాదేశీయుల ప్రాణముగూడ అణగిపోవుచున్నటుల విందుము.

ఈజిప్టుస్థితి మనకంటె ఎక్కువగ నేమియు లేదు. ఎవరో వెఱ్ఱియెత్తిన ఒక ఈజిప్టుదేశీయుడు బ్రిటీషు ఆఫీసరును చంపెను. ఇది నిజముగా ఘోరనేరమే. అందులకు జేసినశిక్షగూడ ఘోరమైననేరమే కాక మానవజాతియెడ గొప్ప దురంతము జేయుటగును. ఈజిప్టుకు దీనితో తనకు లభించినదానినంతయు కోలుపోయెను. ఎవరో ఒకరుచేసిన తప్పునకు ఈజిప్టుదేశ మంతయును నిర్దయతో శిక్షింపబడెను. ఈ హత్యయెడ ఈజిప్టుదేశీయులు సానుభూతి జూపవచ్చును. కాని బీభత్సములేకుండ దేశలాభములను రక్షింప శక్తిగల దేశముగూడ నిట్లు బీభత్సమును ప్రయోగించుటన్యాయమా?

కాబట్టి బెంగాలులో నిర్బంధవిధానము ఆశ్చర్యకరమైన విషయము కాదు. అట్టిది అప్పుడప్పుడు ఏదో ఒకరూపమున యేరాష్ట్రములోనో ఒకచోట మనకు స్వతంత్రమువచ్చువరకును జరుగుచునేయుండును.

అంగీకారావసరము

కావున కాంగ్రెసు ఏ వైన వాంఛితముల గోరుటకు ముందు అందుకు బలముగ దానియందలి విశ్వాసమునకు దగినటుల అంగీకారము నొసంగవలెను. అట్టిదానిని సిద్ధముచేయుటకు ముందు మనము హిందువులము, మహమ్మదీయులము, క్రైస్తవులము, సిక్కులము, పార్శీలము ఏకము గావలయును. అట్లే స్వరాజ్యపక్షము, బహిష్కారపక్షము, మితవాదులు, హోంరూలుపక్షము, మస్లింలీగువారు, ఇతరులు అందరును ఏకము గావలయును. అందరమును ఐకకంఠ్యముగ మాట్లాడగల్గి మనమనస్సును మనము దెలిసికొనునెడల బాగుగనే యుండును. విదేశవస్త్రమును మనదేశములోనికి రాకుండ జేయగలశక్తిని విజృంభింప జేసినయెడల మంచిదే. అప్పుడు మనము స్వీకరణమునకు సిద్ధముగ నుందుము.

నా విశ్వాసము

ఇకను నావిశ్వాసమేమియో జెప్పెదను. నేను కాంగ్రెసుసభ్యుడనై కాంగ్రెసును పటుత్వముగ నుంచుటకుగాను, దేశము సిద్ధముగ లేకపోవుటవలన అసహాయోద్యమమును ప్రస్తుతము విరమింపగోరెదను. కాని నేనుమాత్రము ప్రభుత్వ మావిధముగనే యుండ అట్లుచేయను; చేయజాలను. ఇది నావిషయమున అనుష్ఠానయోగ్యవిధానముగనేకాక చిర విశ్వాసవిషయముగనున్నది. అసహాయోద్యమము శాసనోల్లంఘనము రెండును సత్యాగ్రహవృక్షము యొక్క భిన్నశాఖలే. అది నాకు కల్పద్రుమమువంటిది. సత్యాగ్రహమనగా సత్యాన్వేషణమే. భగవంతుడే సత్యము. ఆసత్యమును అహింస యను జ్యోతి నాకు ప్రకటింపజేయును. స్వరాజ్యము నాకు ఆసత్యములో భాగముగ గాన్పించుచున్నది. ఈ సత్యాగ్రహము దక్షిణాఫ్రికాలోగాని, ఖేడాలోగాని, చాంపరానులోగాని మరెక్కడనుగాని నిష్ప్రయోజనముగాలేదు. ఇందు దౌర్జన్యముగాని ద్వేషముగాని లేదు. కావున నేను ఆంగ్లేయుని ద్వేషింపను. ద్వేషింపజాలను. వారికాడిని నేను భరింపనుజాలను. భారతదేశమునందు బ్రిటిషువారు తమమార్గములను సంస్థలను ప్రవేశపెట్టజేయు అపవిత్రకార్యములను ప్రతిఘటించి ప్రాణముపోవువరకును పోరాడెదను. ఇందులకు నాకు అహింసయే సాధనము. ఆంగ్లపాలకులతో అహింసాసంరంభము జేయుటకు భారతదేశమునకు సామర్థ్యము గలదని నేను నమ్మెదను. ఈపరీక్ష అపజయము గాంచలేదు. అది విజయమే గాంచెనుగాని అనుకొనినంతగాలేదు. నాకేమియు నిరాశ గల్గుటలేదు. కొద్దికాలములోనే భారతదేశము స్వస్థానమును చేరగలదని నాకు నమ్మకము గలదు. అందుకైనను సత్యాగ్రహమే మార్గము. ఇప్పుడు అసహాయోద్యమమును విరమించుటగూడ ఈ పరీక్షలోభాగమే. నేను తయారుజేసిన విధానము సఫలమగునెడల అసహాయోద్యమమును మరల ప్రారంభింపనక్కరలేదు. ఈకార్యవిధానమపజయము గాంచునెడల దౌర్జన్యరహితమైన అసహాయోద్యమము కాంగ్రెసుద్వారా గాని ప్రత్యేకముగాగాని ప్రారంభింపవలయును. సత్యాగ్రహమెప్పటికిని అపజయముగాంచదనియు, సత్యమును నిరూపించుటకు ఒక్క సత్యాగ్రహియైనను చాలుననియు నేననేకపర్యాయములు చెప్పియుంటిని. మనమందరమును సంపూర్ణ సత్యాగ్రహులమగుటకు ప్రయత్నము జేసెదము గాక! ఈప్రయత్నమునకు మనలో నిమ్నస్థితియందున్నవారుగాంచని సుగుణమునేమియు గాంచనక్కరలేదు. ఏలననగా సత్యాగ్రహము మనలో నున్న భావవిశేషమే. అయ్యది మనలో నందరలోను గలదు. స్వరాజ్యమువలెనే అది మనజన్మస్వత్వము. మనము దానిని దెలిసికొందముగాక.

తీర్మానములు

1. పరామర్శలు

బీఅమ్మ, సర్ అసుతోషముఖర్జీ, సర్ అసుతోష చౌదరీ, భూపేంద్రనాథ బాసు, డా. సుబ్రహ్మణ్యయ్యరు, రాయ బహదూరు గిరి, గోవింద వెంకటేశయాల్గీ, వామనరావు మహారీరు, టి. వి. గోపాలస్వామి మొదల్యారు, సి. వి. పి. శివముగార్లును, దక్షిణఆఫ్రికాలో రస్తుంజీ జీవనీగూర్క్కుడు, పి. కె. నాయుడుగార్లును మరణించినందులకు విచారించుచు, వారి కుటుంబములకు కాంగ్రెసుసభవారు సానుభూతి దెలుపుచున్నారు.

2. కలకత్తా ఒడంబడిక నూలుచందా

(1) మహాత్మా గాంధి గారికిని, స్వరాజ్యపక్షము తరపున దేశబంధు, సి. ఆర్. దాసు, పండిత మోతీలాలు నెహ్రూగారికిని జరిగిన ఒడంబడికను కాంగ్రెసుసభ అంగీకరించుచున్నది.

(2) ఆ ఒడంబడికవలన కాంగ్రెసులోని రెండు తెగలవారికి ఐక్యత కుదురుననియు, యితర రాజకీయ సంస్థల సభ్యులు కాంగ్రెసులో చేరుటకు వీలగుననియు సభవారు తలంచుచున్నారు. నూతన ఆర్డినెన్సు, లేక 1818 రిస్యులేషను 3 క్రిందను నిర్బంధింపబడిన స్వరాజ్యపక్షమువారిని యితరులను కాంగ్రెసు అభినందించుచున్నది. భారతీయులు తమ పారస్వత్యమును స్వేచ్ఛను ప్రకటించుకొను సామర్థ్యము లేనంతకాలము యిట్టి నిర్బంధములు తప్పవనియు, అట్టి సామర్థ్యము ప్రస్తుత స్థితిలో చాలకాలమునుండియు వెనుక బెట్టబడిన విదేశవస్త్ర విసర్జనమువలనగాని రాదనియు, భావించుచున్నది. కావున యీజాతీయాదర్శమును బడయుటకు దేశీయులయందలి ఉత్సాహము కార్యతత్పరతకు చిహ్నముగా నూలువడుకుటను సభ్యత్వపు అర్హతగా నేర్పరచి కాంగ్రెసునందు ప్రతివారిని చేరమని గోరుచున్నది.

(3) పైన దెలిపినవాని కనుకరణీయముగా భారతీయ స్త్రీపురుషులెల్లరు విదేశవస్త్రముల విసర్జించి చేతితో నూలువడకి చేతితో నేయించిన వస్త్రములనే ధరించవలెను. ఆయాదర్శమును సత్వరముగ నెరవేర్చుటకై కాంగ్రెసు సభ్యులెల్లరు నూలువడుకుట నభివృద్ధిచేసి ఖద్దరు ఉత్పత్తిని, ఖద్దరు విక్రయమును హెచ్చించెదరని కాంగ్రెసు సభవారు దలంచుచున్నారు.

(4) సంస్థానాధీశులును, భారతీయులలో ధనాధిపులును, కాంగ్రెసులో ప్రాతినిధ్యము లేని యితర రాజకీయసంస్థలసభ్యులును మునిసిపలు స్థానికపంచాయితీ సంఘములవారును, యితరసంఘముల వారును స్వయముగా నుపయోగించుటవల్లను యితరవిధములను నూలువడుకుటను వ్యాపింపజేసి, ఖద్దరుపై చిత్రికల ముద్రింపగల కళానిపుణులను ప్రోత్సహింపవలెనని దేశీయమహాసభ కోరుచున్నది.

(5) విదేశవస్త్రములు, నూలు వ్యాపారమునందున్న వర్తకులు, దేశశ్రేయము నారసి, విదేశవస్త్రములు నూలు దిగుమతుల మానుకొని ఖద్దరువ్యాపారముచేసి జాతీయగృహపరిశ్రమలకు సహాయముచేయవలెనని దేశీయమహాసభ విన్నవించుచున్నది.

(6) మిల్లులలో ఖద్దరుపేర ముతకగుడ్డ తయారుచేయు భారతదేశమందు విక్రయించుచున్నటులు తెలియుచున్నది. కాన మిల్లుయజమానులు ఇట్టి అప్రాచ్యాగారములను మానివేసి భారతదేశమందలి పురాతనగృహపరిశ్రమల నుద్ధరించుటకు ప్రోత్సాహము జేయవలెననియు, కాంగ్రెసుకట్టుబాటులోనికి రానిచోట్లనే తమవస్త్రములను విక్రయించుకొనవలెననియు, యికమీద విదేశపునూలు దిగుమతిజేయ మానుకొనవలెననియు, దేశీయమహాసభ విన్నవించుచున్నది.

(7) హిందూమహమ్మదీయ మతాధికారులను ఇతరమతప్రచారకులను తమతమ సంస్థలయందు ఈసభలయందు ఖద్దరుసందేశమును బోధచేసి విదేశవస్త్రముల విసర్జించునట్లు సలహా యీయవలెనని దేశీయమహాసభ విన్నవించుచున్నది.

3. కాంగ్రెసు నిర్మాణమునందు మార్పు

(1) 4 వ నిబంధనప్రకారము అనర్హుడుగాని ప్రతివారును రాష్ట్రీయకాంగ్రెసు సంఘముక్రింద నుండు యే ముఖ్యసంస్థయందైన సభ్యుడుగా నుండవచ్చును. రాజకీయ లేక కాంగ్రెసు, పనులయందున్నపుడు చేతితో నూలు తీసి చేతితో నేసిన ఖద్దరు వస్త్రముల ధరింపనివారుగాని, సాలునకు 24,000 గజములు సాపుగా తాను వడికిన నూలునుగాని తాము అస్వస్థతగానున్నను, మరి యేకారణమువలననైనను ఇతరులచే వడికించిన అంత నూలును చందాగా పంపకుండినను, వారు కాంగ్రెసు సంస్థలయందు సభ్యులు కాజాలరు. ఎవరునుగూడ ఒకేసారి రెండుకాంగ్రెసు సంస్థలలో సభ్యులుగా నుండజాలరు.

(2) సభ్యత్వము జనవరి 1 వ తేదీనుండి, డిశంబరు 31 వ తేదీ వరకు లెక్కచేయబడును. పైనదెలిపిన నూలుచందా ముందుగా గాని, లేకున్న నెలకు 2000 గజములచొప్పున వాయిదాలపైనగాని పంపవచ్చును. సంవత్సరము మధ్యను చేరు సభ్యులు సాలునకగు చందాయంతను చెల్లింపవలసి యుండును. (తాత్కాలిక నియమము)—1925 సంవత్సరముమాత్రము సాలునకు చందా 20,000 గజములు, మార్చి 3 వ తేదీలోపుగా అంపయుగాని దా పైన దెలిపినవిధమున వాయిదాలపై గాని చెల్లింపవచ్చును.

(3) వాయిదాలకు సరిగా నూలుచందాలు చెల్లింపజాలకపోయినవారు, కాంగ్రెసుసంస్థలలోని సంఘములకు లేక ఉపసంఘములకు ప్రతినిధుల నెన్నుకొనుటకుగాని, ఎన్నుకొనబడుటకుగాని అట్టి సంస్థలసభలయందు పాల్గొనుటకుగాని అనర్హులగుదురు. వాయిదాకు సరిగా చెల్లింపజాలకుండిన సభ్యులు తిరిగి దానిని తరువాతినెలలో చెల్లించి తన సభ్యత్వపు హక్కును మరల సంపాదించుకొనవచ్చును.

ముప్పదితొమ్మిదవ భారతజాతీయ మహాసభ, బెల్గాము

మహాత్మాగాంధి, ఇతరనాయకులు స్వచ్ఛందసేనాదళమును తిలకించుట



Mahatmaji and other leaders seeing the Volunteers

జాతీయమహాసభకు విచ్చేసిన మహమ్మదీయ నాయకులు



Moslem Leaders

The 39th Indian National Congress, Belgaum

ముప్పదితొమ్మిదవ భారతజాతీయ మహాసభ, బెల్గాము

మూడవ అఖిలభారత గ్రంథాలయమహాసభా ప్రతినిధులు

Delegates, The Third All-India Public Libraries Conference

ఖద్దరు-దేశీయ వస్తువుల దుకాణములు

Khaddar and other National Stores

The 39th Indian National Congress

(4) ఈ నిబంధనప్రకారము వచ్చునూలు చందాలెక్కలను ప్రతిరాష్ట్రీయ కాంగ్రెసుసంఘము నెలవారిగా అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యదర్శి కంపుచుండవలెను. వచ్చిననూలులో 1/10 వ వంతును గాని దానివిలువనుగాని అఖిలభారతజాతీయసంఘమున కంపుచుండవలెను.

(౫) ప్రస్తుతమున్న 6 వ (ఇ) నిబంధనకు 86 (బి) నిబంధనను విడిచిపెట్టుడు.

4. సరోజినీదేవిసేవను కొనియాడుట

ఆ దేశములందలి భారతీయులవిషయమున నెంతయు సేవజేసి తన వాగ్ధోరణిచే ఐరోపియనుల సానుభూతినిగూడబడసి అచ్చటి భారతీయుల ప్రేమకు పాత్రురాలయిన శ్రీమతి సరోజినీ నాయుడు గారి సేవను దేశీయ మహాసభ కొనియాడుచున్నది.

కెన్యానివాసులకై పాటుపడిన వేజి (భారతసేవకసంఘము) బనారసిదాసు చతుర్వేదిగార్లకు గూడ కృతజ్ఞత దెలుపుచున్నది.

5. బర్మనులయెడ సానుభూతి

బర్మనుల కష్టదశయందు దేశీయమహాసభ సానుభూతి దెలుపుచున్నది. ప్రస్తుత నిర్బంధములకు వారు లొంగిపోగూడదని కోరుచున్నది.

బర్మాలోని కొందరు భారతీయులు సాంఘికప్రాతినిధ్యము కొరకై పాటుపడుచుండుటచే అట్టి ప్రత్యేకభావములుండుట మంచిదిగాదు గావున అట్టిహక్కుల గోరరాదని కాంగ్రెసు సలహా నొసగుచున్నది.

6. కోహాటు గుల్బర్గాతీర్మానము

" భారతదేశములో అనేకచోట్ల హిందూమహమ్మదీయ విభేదములు పెరిగి అల్లరులు జరుగుచున్నందులకు దేశీయమహాసభ విచారమును దెలుపుచున్నది.

ఈమధ్య కోహాటులో అల్లరులు జరిగి ప్రాణభంగమును ఆస్తినాశనమును సంభవించుటయేకాక దేవాలయములును గురుద్వారములును నాశనమైనందులకు దేశీయమహాసభ విచారమును దెల్పుచు స్థానికాధికారులు ప్రాణమును ఆస్తిని రక్షించు ప్రధానధర్మమునే నిర్వర్తింపలేకపోయిరని అభిప్రాయపడుచున్నది.

కోహాటునుండి హిందువులను బలవంతముగ పంపివేసినందులకు దేశీయమహాసభ విచారమును సూచించుచు కోహాటు మహమ్మదీయులు హిందూసోదరుల ప్రాణములను ఆస్తిని రక్షించెదమని అభయమొసంగి మిత్రులుగను ఇరుగుపొరుగువారివలెను వచ్చియుండవలసినదని ఆహ్వానింపవలసినదిగ కోరుచున్నది.

కోహాటు మహమ్మదీయులు సాదరముగ ఆహ్వానించిననే తప్ప అన్యత్ర శరణుచొచ్చిన హిందువులు మరల కోహాటుకు వెళ్లవలదని దేశీయమహాసభ సలహానిచ్చుచున్నది.

హిందువులుగాని మహమ్మదీయులుగాని, భారతప్రభుత్వము విచారణసలిపి కోహాటువిషాదము పై ప్రచురించిన విషయముల, నంగీకరింపక ఈ దురంతమునుగూర్చి ఐకమత్యమహాసభ నియమించిన సంఘమో లేక తత్సమానమగు సర్వప్రాతినిధ్యసంఘమో విచారించి నిర్ణయము గావించువరకును ఎట్టి అభిప్రాయములను దెలుపగూడదని దేశీయమహాసభ సలహా నిచ్చుచున్నది.

గుల్బర్గా అల్లరులలో నష్టపడినవారియెడల దేశీయమహాసభ సంపూర్ణసానుభూతిని దెల్పుచు దేవాలయములను అపవిత్రములుగ జేసిన కార్యములను ఖండించుచున్నది."

7. అస్పృశ్యత

హిందువుల యభిప్రాయమునందు అస్పృశ్యతను తొలగించుటను గూర్చి గలిగిన అభివృద్ధికై సంతసము దెలుపుచు యింకను చాలపని జరుగవలసియున్నదికావున కాంగ్రెసులోని హిందూసభ్యులెల్లరు యింక నెక్కువ పాటుపడవలెనని దేశీయమహాసభ కోరుచున్నది. రాష్ట్రీయకాంగ్రెసు సంఘసభ్యులు నిమ్నజాత్యుద్ధరణమునకై యెక్కువ శ్రద్ధను వినియోగించి వారలను నూతుల దగ్గరకును, దేవాలయముల లోనికిని రానిచ్చి, విద్యాభివృద్ధికి వసతు లేర్పరుచవలె నని కోరుచున్నది.

వైకంలో హిందువులలోని ఉన్నతజాతివారికి నిరాఘాటమై తమకు నిషేధింపబడిన బాటలపై నడున హక్కును సాధించుటకై సత్యాగ్రహమును బూనిన అస్పృశ్యులను, వారి అహింస, ఓర్పు, ధైర్యగుణములకై, అభినందించుచు, తిరువాంకూరు సంస్థానాధీశులు సత్యాగ్రహులు కోరుచున్నదానియందు న్యాయము గలదని గుర్తించి వారికి సత్వరముగ ఉపచారము చేయుదురని దేశీయమహాసభ తలంచుచున్నది.

8. విదేశములందలి భారతీయులు

భారతప్రభుత్వమువారును సామ్రాజ్యప్రభుత్వమువారును విదేశములందలి భారతనివాసులను రక్షించెదమని హామీచేసియు అట్లు చేయజాలక పోవుటకును, అచ్చటివారికి కష్టము లధికమగుచున్నందుకు దేశీయమహాసభ చాల విచారమును దెలుపుచున్నది. అచట నివాసమేర్పరచుకొన్న వారియెడల సానుభూతి దెల్పుచు భారతదేశము స్వరాజ్యము బొందువరకును యెట్టిసహాయమును జేయజాలనందుకు విచారించుచున్నది.

నేటాలు రాష్ట్రీయశాసనసభయందుగల ఆర్డినెన్సునకును, అచ్చట స్థిరనివాసులగు భారతీయులు మునిసిపలు ఎన్నికహక్కులను పెక్కేండ్లనుండి నిరాటంకముగా ననుభవించుచున్నను వానిని తొలగించు శాసనమును దక్షిణాఫ్రికా గవర్నరుజనరలుగారు ఖాయపరచి

నందులకును, కాంగ్రెసుసభ సంపూర్ణముగ అసంతృప్తిని దెలుపుచున్నది. ఇట్లు ఎన్నిక హక్కును తొలగించుట అన్యాయమేకాక 1914 సం॥ యూనియను ప్రభుత్వమువారికిని భారతీయులకును జరిగిన ఒడంబడికకును నేటాలు ప్రభుత్వప్రకటనలకును విరుద్ధముగ నున్నది. కెన్యాపరిష్కారము అప్పటి భారతీయులకు న్యాయమైన హక్కులను తొలగించుట తప్ప వేరేమియుగాదని కాంగ్రెసు తలంచుచున్నది.

9. జాతీయవిద్యాసంస్థలు

భారతదేశ భావ్యభివృద్ధి నేటియువకులపై నాధారపడియున్నది. కావున రాష్ట్రీయకాంగ్రెసు సంఘములన్నియు యిప్పుడున్న జాతీయ విద్యాసంస్థలన్నియు సజీవముగ నుండునట్లు ద్విగుణీకృతోత్సాహముతో బనిచేయవలెను. ప్రస్తుతమున్న వాటిని స్థిరముగా నుంచవలెననియు, నూతనసంస్థను స్థాపింపవలెననియు కాంగ్రెసుసభ గోరుచున్నను, దేశభాషలద్వారా విద్య నేర్పుట, హిందూమహమ్మదీయ సఖ్యతను ప్రోత్సహించుట, అస్పృశ్యతను తొలగించి అస్పృశ్యులయందు విద్య వ్యాపింపజేయుట, నూలువడుకుట, ఏకుట, దేశీయపరిశ్రమలను, ఆత్మసంరక్షణవిధానమును నేర్పుట, యీపనులనుచేయని పాఠశాలలును 12 ఏండ్లకుమించిన విద్యార్థులును ఉపాధ్యాయులును ఎల్లరును దినమునకు ½ గంటకాలము నూలుదీయక ఖద్దరుధరింపకుండు పాఠశాలలును జాతీయపాఠశాలలుగా కాంగ్రెసుసభచే గుర్తింపబడవు.

10. జాతీయప్రచారము-వేతనములు

జాతీయప్రచారమునకై అర్హులగువారు వేతనములు పుచ్చుకొనుటకు ఇష్టపడకుండుటచే తగినంతమంది దేశారాధకులు లభింపకున్నారు. దేశసేవయొనర్చునపుడు ప్రతిఫలము పుచ్చుకొనుట మర్యాదకు లోపముగాదనియు విశ్వాసముతో పనిచేసినందువలన ప్రతిఫలము పుచ్చుకొనుట గౌరవముగా భావించి దేశాభిమానులగు యువకులు స్త్రీపురుషులు గూడ దేశసేవచేయు నుద్దేశమున్నచో దేశసేవనే కోః చేయవలెననియు దేశీయమహాసభ భావించుచున్నది.

హిందూమహాసభ తీర్మానములు

1. పరామర్శ

తిరువాంకూరు మహారాజాగారు, సర్ అశుతోషముఖర్జీ, సర్ అశుతోషచౌదరీ, భూపేంద్రనాథబాసు, డా॥ సర్ సుబ్రహ్మణ్యయ్యరు- లాలా కన్నయ్యలాలుగార్లు కాలముచేసినందు కీ సభవారు విచారించుచు వారి కుటుంబములకు సానుభూతి దెలుపుచున్నారు.

2. స్థానిక హిందూసభలు

ప్రతి జిల్లాయందును తాలూకాయందును హిందూ మహాసభో ద్దేశముల నెరవేర్చుటకై శాఖాసంఘముల నేర్పరుపవలెను. హిందువుల యందు సాంఘిక మతసంస్కారము ప్రబలజేయుటకును అవసరమగు చోట్ల హిందూసంఘమువారి రాజకీయహక్కులను కాపాడుటకును హిందూ సభలను ప్రతినగరమునందును పల్లెయందును స్థాపింపవలెను.

3. ప్రాతతీర్మానములు ఖాయపరచుట

1. హిందూమహాసభ కాశీ, ప్రయాగలందు చేసిన తీర్మానములను యీసభవారు బలపరచుచున్నారు.

2. జాతీయాభివృద్ధికి భంగము రాకుండ అన్ని విషయములందును హిందువులు శక్తిపూర్వకముగ మిగతవారితో సంఘర్షణ లేకుండ పనిచేయవలెను;

3. బ్రహ్మచర్యాశ్రమవిధానము ననుసరించుచు బాలబాలికలకు మత విజ్ఞానవిద్యల బోధించవలెను;

4. ఏమైననుసరే బాలికలకు 12 సంవత్సరములు బాలురకు 18 యేండ్లు రానిదే వివాహము చేయగూడదు;

5. శాంతిని నెలకొల్పుటకు యత్నించు మిగత సేవాదళములతో కలిసి పనిచేయుటకు హిందూసభ తరపున సేవాదళముల నిర్మించవలెను;

6. దేవనాగరలిపితో హిందీ నభ్యసింపవలెను;

7. సక్రమముగా మతధర్మములను రక్షింపవలెను;

8. ఖద్దరువ్యాప్తికై ముఖ్యముగా కృషిసలుపుచు స్వదేశీవస్తువుల నాదరింపవలయును;

9. మతసూత్రముల బోధించుటకు మంటపముల నిర్మింపవలయును;

10. నిమ్నజాతుల యభివృద్ధి కన్నివిధములను తోడ్పడుచు వారిని ఆలయములలోనికిని, ప్రజోపయోగమునకై యున్న చెరువులు, బావులు, పాఠశాలలు వీటికన్నిటికిని రానీయవలెను; అట్లు లేనిచో వారికి ప్రత్యేకముగా ఆలయములు బావులు కట్టించవలెను; ఉత్సవసమయములందు, తీర్థయాత్రలప్పుడు, వివాహములందు, నావలపై ప్రయాణముచేయునపుడు, యుద్ధమప్పుడు, ఇతర సమయములందును వారిని, అభ్యంతరపెట్టగూడదని శాస్త్రప్రమాణము లున్నవి; అను తీర్మానము లామోదింపబడెను.

4. హిందూ మహమ్మదీయ సమస్య

ఈ దిగువ పేర్కొనబడిన వారిని రాజ్యాంగ విధానసంస్కరణలకు సంబంధించినంతవరకు హిందూమహమ్మదీయ సమస్యలను పరిష్కరించుటకుగాను ఒక ఉపసంఘముగా నియమింపవలెను.

పంజాబు:—లాలా లజపతిరాయి, లాలా హంసరాజ, రాజా నరేంద్రనాధుగార్లు.

సం॥ రాష్ట్రములు:—గౌ॥ రాజా సర్ రాంపాలుశింగు, సి. వై. చింతామణి గౌ॥ లాలా సుఖవీరసింగుగార్లు.

బీహారు:—రా. బ. ద్వారకనాథు, రాజేంద్రప్రసాదుగార్లు.

వంగ:—రాయి యతీంద్రనాధచౌదరీ, వ్రజేంద్రకిశోరరాయి చౌదరీగార్లు.

మధ్యరాష్ట్రి:—డా॥ మూంజీ; ఎం. ఎస్. ఆనీగార్లు.

మహారాష్ట్రి:—ఎన్. సి. కెల్కారు, ఆర్. పి. కరేండికరు గార్లు.

మదరాసు:—ఎస్. సత్యమూర్తి, టి. ప్రకాశం. సి. ఆర్. రెడ్డి గార్లు.

బొంబాయి:—ఎం. ఆర్. జయకరు, డి. వి. బెల్వి, రాజా గోవిందలాలుగార్లు.

గుజరాతు:—డా॥ సుమంత్, బి. మెహతాగార్లు.

సింధు:—జయరామదాసు, దౌలతరాముగార్లు.

ఈసంఘమునకు లాలా లజపతిరాయిగా రధ్యక్షులు.

ఈ సంఘమువారి ఖర్చులకై రూ 5,000 ఖాయము జేయవలెను.

5. నేపాలు స్వాతంత్ర్యము

నేపాలు దేశమునకు బ్రిటీషు ప్రభుత్వమువారు స్వాతంత్ర్యమిచ్చినందులకు హిందూమహాసభవారు సంతసమును దెలుపుచున్నారు. నేపాలుమహారాజాగారు తమరాజ్యమున బానిసత్వమును తొలగింపనెంచినందులకు అభినందించుచున్నారు.

6. కోహాటు దురంతములు

(1) సెప్టంబరు 9 వ తేదీనను అటుపిమ్మటను కోహాటులో హిందూసిక్కుసోదరులకు స్థానికమహమ్మదీయులచేతను సరిహద్దుజాతుల మహమ్మదీయులచేతను గలిగిన ప్రబలనష్టమునకును 375 హిందూ గృహములును అంగడులును కాల్చివేయబడినందులకును యీసభవారు చాల విచారించుచున్నారు. చాలను దేవాలయములు గురుద్వారములును ధ్వంసముచేయబడుటచే హిందూసిక్కు సోదరులచ్చోటు విడిచి రావల్సివచ్చెను. ఒప్పండిమున్నగు స్థలాంతరములకు బోయి శరణుచొచ్చిరి.

(2, స్థానికాధికారులకు యీదురంతము జరుగునని ముందుగా దెలిసినను, అచ్చటి కంటోనుమెంటునుండి కొలదిమంది సైనికుల సహాయమున దీనిని వారణచివేయ గలిగియున్నను అటు లశ్రద్ధవహించి దుండగీడుల పట్టుకొనలేక అల్లరి నాచజాలకపోయినందులకు చింతిలుచున్నారు.

(3) ఇదివర కెన్నడును జరుగనంతటి దురంతములు జరిగినను యిండ్లువాకిళ్లు విడిచి పటాపంచలై పారిపోయి 4 నెలలనుండి స్వమతస్థుల సానుభూతిపై బ్రతుకుచు 3000 కు పైగా హిందువులు పరితపించుచున్నను సరిహద్దు రాష్ట్రముల ప్రభుత్వమువారు సానుభూతిచూపనందులకు యింతవరకు, హిందూమహమ్మదీయులవాక్య రాజీకుదుర్పలేకుండిన యీప్రభుత్వమువారి అసమర్థతకును, ఈ సభవా రెంతయు చింతిలుచున్నారు.

4 హిందువులను విచారింపకయే అసంపూర్ణ సాక్ష్యముల నాదరువుజేసికొని కేసువివరములను తెలిపినట్లు ప్రకటించిన అనుభవములేని చిన్నఉద్యోగియగు మేజస్ట్రీటుమాటలను నమ్మికొని సరిహద్దురాష్ట్రముల ప్రభుత్వమువారును, చీపుకమీషనరుగారును యింతటి అపాయకరమగు విషయమును పరిష్కరింపనెంచినందులకు యీసభవా రెంతయు విచారించుచున్నారు.

(5) ఈ విషయమంతయు పరిష్కరించి, హిందువులకు రక్షణయొసంగుటకును, బాధనొంది నష్టపడినవారికి పరిహారమొసంగుటకును ఇట్టి అక్రమకార్యములు యికముందు జరుగకుండ కట్టుదిట్టములు చేయుటకును సూచనల జేయుటకయి ప్రజావిశ్వాసము గల స్వతంత్ర బహిరంగవిచారణచేయుట కొక ఉపసంఘమును నియమించుట ఆవశ్యకము.

(6) కోహాటుహిందువులలో ముఖ్యులను కొందరను భయపెట్టి అరెస్టుచేసి సంతృప్తికరమైన షరతులులేకున్నను మహమ్మదీయులతో రాజీపడవలెనని ప్రభుత్వమువారు నిర్బంధించినట్లును, ఆ సంధియేర్పాటులు నిష్ఫలముకాగానే తిరిగి హిందువులలో ముఖ్యులగువారిని అరెస్టుచేయునటులు ఆజ్ఞాపించినట్లును యీ సభవారికి దెలియుచున్నది. సంధిప్రయత్నములు నిష్ఫలమగుటకు తాము బాధ్యులముకామని హిందూప్రతినిధు లనుచున్నారు. గౌరవనీయులగు యీ హిందువులను 3 నెలలకు పైగా విచారణలేనిది ఖైదుచేయుట భావ్యముకాదు. కాన వెంటనే వారిని జామీనుపై విడిచి వారికేసులు పంజాబుకు మార్చవలెనని యీ సభవారు గోరుచున్నారు.

(7) కోహాటులో నష్టకష్టములకు పాలయినవారందరికి యీ సభవారు సానుభూతి దెలుపుచున్నారు. అట్లు సానుభూతి దెలుపువారెల్లరు వెంటనే హిందూమహాసభతరఫున ప్రారంభించబడు కోహాటుసహాయనిధికి తమకుదోచిన ధనసహాయమునుజేసి, పంజాబు నేషనలుబ్యాంకునకుగాని, సెంట్రలుబ్యాంకునకుగాని చెల్లింపవలెనని యీ సభవారు గోరుచున్నారు.

7. గుల్బర్గా దురంతములు

గుల్బర్గాలో మహమ్మదీయులు హిందూదేవాలయములను బుద్ధిపూర్వకముగ కూల్చినందులకు చింతించుచున్నారు. వాటినన్నింటిని తిరిగి కట్టించుటకును యిట్టి అక్రమము లికముందు జరుగకుండచేయుటకును నైజాము ప్రభుత్వమువారు తగిన చర్యదీసికొనెదరని యీ సభవారు నమ్ముచున్నారు.

8. వైకం సత్యాగ్రహము

మనస్వమతస్థులలో తక్కువజాతివారు వైకములో కొన్ని బహిరంగములగు బాటలందు నడచుస్వేచ్ఛకలిగియుండుటకై సత్యాగ్రహము

చేయవలసివచ్చినందులకు యీ సభవారు ఖేదపడుచున్నారు. వారి యెడల సంపూర్ణసానుభూతి దెలుపుచున్నారు. వైష్ణవగ్రంథముల ననుసరించియు, ఆచార్యులబోధల ననుసరించియు మతశ్రేయము నారయు పూర్వాచారపరాయణులందరు, అట్టినిషేధమును తొలగింపవలెనని తిరువాన్కూరు దర్బారును కోరుటకుగాను తమకు సహాయపడవలెనని యీసభవారు వేడుచున్నారు. ఇప్పుడు నిషేధింపబడుచున్న హిందూ అధమజాతులవారే అన్యమతమును స్వీకరించినచో అట్టి వారిని ఆవీథుల వెంట రానిచ్చుచుండగను, యితరమతములవారిని రానిచ్చుచుండగను, వీరికేల ఆటంక పరచవలెననియును, యిదివర కట్టి అధికారమున్నను యిప్పటి నూతనపరిస్థితులబట్టియైన అట్టినిషేధమును తొలగింపవలెనని యును మహారాణీగారిని యీసభవారు గోరుచున్నారు.

9. బ్రాహ్మణ బ్రాహ్మణేతర విభేదము

బ్రాహ్మణబ్రాహ్మణేతరులమధ్య కొన్నిప్రాంతములందు గలిగిన విచారకరమగు విభేదములకయి యీ సభవారు మిగుల పరితపించుచున్నారు. హిందూసంఘములోని వారికందరికిని సకలసాహిత్యచరిత్ర వేదాంతములకు సంబంధించిన సంబాధమే కలదు. వానికి గల భేదాంశములకన్న ఐకమత్యాంశము లెక్కుడు బలమయినవి. కావున వారు నిజమైన భ్రాతృభావమున మెలఁగి అన్యోన్యవాంఛలను గుర్తెరింగి సమకూర్చుకొని సహాయపడుచు సంతసించుచుండవలెను.

హిందూసంఘములో పలుతెగల నాయకులు గలసి పరస్పర అపోహలను తొలగించి అన్యోన్య ప్రశంసాభావమును గౌరవమును పెంపొందించి ముఖ్యముగా మనసాంఘిక విషయములందు సంఘాభివృద్ధికై పాటుపడవలెనని యీసభవారు గోరుచున్నారు.

రాత్రి

సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి గారు

మానవులయును స్త్రీలయు మానసములు
తలఁచి చూడంగఁ జంద్రకాంతములో! యేమొ!
కానిచోఁ జంద్రుఁ డుదయింపఁగానె యేల
ద్రుతములై రసవాహినీభృతము లగును.

అరుణకాంతుల రతనాలహారములను
గాంచనద్యుతివసనముల్ కాన్కలంపి
ముందుముందుగ, రాగవిస్ఫూర్తి గదుర
రాత్రికాంతను గూడఁ జంద్రముఁడు వెడలె.

తన్నిశాకాంత యాంధ్యవస్త్రమును బట్టి
చంద్రుఁ డాత్మకరంబుల సరవి లాఁగ
నబలయాట నేమియును జేయంగలేక
చిఱునగవు మల్లెపూడాలు తెరను డాఁగె.

పొడుపుగుబ్బలిపై నుండి పడమటిమల
పైకి వ్యోమవిమానంబు పైని రాత్రి
యువతితోడ వాహ్యాళి సేయును గడింది
దినదినంబును జంద్రుండు మనసుపుట్టి.

రతివధూమణిఁ దనదు సారథిగఁ బూని
చంద్రికాస్యందనంబును సంతరించి
శాతనారాచములఁ బట్టి చేత మరుఁడు
సకలలోకజిగీషతోఁ జనుచునుండ,

సుమపరీమళముల శరీరమునఁ దాల్చి
మోహనౌషధసముదాయమును గ్రహించి
వాడవాడలఁ దిరుగాడ బయలుదేరె
మానినులకోసమయి మందమారుతుండు.

మోహనులఁగూడఁ దేఁకువ మోహపుచ్చి
యాత్మలావణ్యమున, మహా హర్షమునను
గట్టిగా వారికంఠముల్ కౌఁగిలించి
వక్షములఁ బొల్చుచుండెఁ బుష్పములసరులు.

పాలవలె మధురంబులై స్వచ్ఛములగు
దంపతుల మానసములు తత్కాలమందుఁ
బ్రణయమానంబు వేఁడిమి పట్టి కాఁగి
మీఁగడం గట్టె సమ్మదాభోగ మనఁగ.

ఒకట బహిరంగముగఁ గాంచి పకపకనగు
నొకటఁ గిటికీలలోఁ జూచి వికవిక నగు
నొకట శశిచాటుగాఁ గని కికకిక నగు
బాన్పులను శయనించు దంపతులయునికి..

నిదుర లేకుంటఁ దిరుగుట నిలువ కొకట
నలసటం బొంది యేమొ! శుభ్రాంశువొప్పెఁ
దైలశూన్యప్రదీపంబువోలెఁ గాంతి
క్రమముగాఁ దగ్గి తెలవాఱుసమయమందు.

మాంటేగు మహాశయునకును హిందూదేశమునకును గల సంబంధము

మోచర్ల రామకృష్ణయ్య గారు, బి. ఏ.

మాంటేగు మహాశయుఁడు పరలోకగతుఁడయ్యెను గదా! హైందవు లతనిమరణమునకై విచారగ్రస్తులై యుండుటకుఁ గారణము లనేకము లున్నవి. హిందూదేశమున కతఁ డేమి యుపకారములొనరించెను? శ్రీమంతుఁడై జనించి, విశేష శేముషీయుక్తుఁడని పేరెన్నికఁగాంచి, యాంగ్ల సాంఘికజీవనమున నున్నతస్థానము నలంకరించుననియు, నాంగ్లజనాభివృద్ధికిఁ దోడ్పడుననియుఁ దలంపఁబడిన 'మాంటేగు'నకును, దాను మున్నెన్నఁడు నెఱుంగని దరిద్రదేవతాపీడితులగు భారతీయ జనసామాన్యమునకు నేటిసంబంధము గలదు? మతముచేతనా యూదుఁడు. జాతిచేతనా శ్వేతముఖుఁడు. ఆతని మరణవార్త భారతీయుల కేల విలాపకారణమాయెను? ఆతఁడు మనభారతీయ ప్రభుత్వమునందు (Reforms) కొన్ని సంస్కరణములను బ్రవేశపెట్టినది వాస్తవమే; అయిన నాసంస్కరణములు భారతీయులకు మొదట సంతోషజనకములుగావు. దేశీయమహాజనసభ(National Congress) మూలమున సంస్కరణములు "అసంపూర్తియైనవనియు, అసంతృప్తికరములనియు, ఆశాభంగజనకము లనియు" భారతీయులు వారిమనోగతమును వెల్లడించిరి. ఆంగ్లేయులు సైతము సంస్కర్తయగు మాంటేగును దూషించిరి. వారిదృక్పథమున నీసంస్కరణములు ఆంగ్లసామ్రాజ్యాభివృద్ధికి వినాశదాయకములై యొప్పారెను. ఆంగ్లేయుఁడుగా నుద్భవించి, యాంగ్లేయుల క్షేమమున కితఁడు వినాశకారియాయెనని పలువురు ఆంగ్లేయు లితని నిందించిరి. స్వదేశీయులచే నీతఁడు దూషింపఁబడెననియూ, వారతని నసూయచే భావించిరనియూ హైందవు లతనియెడ స్నేహభావమును జూపవలసినది? ప్రేమగౌరవము లావిర్భవించునది యిట్టి కారణములఁబట్టియా?

మాంటేగు మహాశయుఁడు విశ్వభ్రాతృత్వమును జగన్మిత్రత్వమును గలిగిన లోకపూజ్యులలో నొకఁడు. ఆతనిదేశీయులే కొందరు అతనికి స్వదేశాభిమానముతప్ప మరియితర దేశములన్నిటియందును అభిమానము మిక్కుటమని నుడివెడివారు. ఒకవిధముగా నదియే వాస్తవము ప్రపంచమున మానవులకు స్వదేశాభిమానముండుట సహజమే. స్వదేశముపైగల యభిమానప్రేమలు పొంగిపొరలి వెల్లివిరిసి యితరదేశములపైనను, యితరదేశీయులయెడలను జూపఁబడుట ప్రతిసామాన్య పురుషునకు శక్యమైనవిషయము కాదు. దైవిక, ఆధ్యాత్మిక శక్తులచే బలవంతులైనవారుతప్ప అట్టిజగన్మిత్రత్వమును సంపాదింపనేరరు. అట్టి దివ్యతత్వము కొంత మాంటేగుమహాశయునకున్నదని చెప్పుట అతిశయోక్తి కానేరదు. ఆతఁడు తన జీవితమున సంపూర్తిగావించినపని అతివిశాలమైనది కాకపోవచ్చును. తాను ముగించఁదలచిన కార్యములకు సాధనసంపద తానే యొనఁగూర్చుకొనియెను. తాను జేయఁబూనిన కార్యములకుఁ గొన్ని సరిహద్దులు దైవమే యేర్పఱిచెను. చేసిన, ఆసరిహద్దులలోనే తాను దన కార్యముల నొనరింపవలసి యుండెను. అట్లు కానిచో నాతఁ డూరకుండి యుండవలసినవాఁడయ్యెను. తనధైర్యమపారమగుటచే నాతఁడు తాను నిర్దేశించుకొనిన కార్యములను సఫలముచేయుటకు సంసిద్ధుఁడయ్యెను. ఆమహాశయునితో గాఢమైత్రిసలుప నవకాశముకలిగిన "సిన్హా" ప్రభువు (Lord Sinha) మాంటేగువిషయమై ప్రశంసించుచు నిట్లు వాక్రుచ్చియున్నాఁడు. "నేనాతని నెరిగియుండినంతమట్టుకు, హిందూదేశమును 'మాంటేగు' కంటె గాఢతరముగఁ బ్రేమించిన హైందవుఁ డెవ్వఁడు నుండఁడనని తలచుచున్నాఁడను. హిందూదేశమునకుఁ గానతఁడు పార్లమెంటుచే నిప్పించిన సంస్కరణములవిష

యమై యేమైనఁ జెప్పుదురుగాక. ఒక్కవిలక్షణమగు సందర్భమునుమాత్రము నేను నొక్కివక్కాణించఁగలను. వాని ముఖ్యోద్దేశము హైందవులను స్వపరిపాలకులుగాఁ జేయుటయే!" ఈవిధమున మాంటేగును వానియభిమతములను నిరూపించిన 'సిన్హా' ప్రభువువాక్యములు సమంజసములుగావా ?

మాంటేగు మహాశయుఁడు ప్రప్రథమమున హిందూదేశమును సందర్శింప వచ్చినపుడు కొంతమంది హైందవప్రముఖుల నతఁడు సంవీక్షించి వారితో సంభాషించెను. అట్టిప్రముఖులలో "బాబుమోతిలాల్ ఘోష్" అనునతఁడొకఁడు. మాంటేగుగా రాపురుషవర్యునితో సంభాషించుచు తనమనస్సునందుఁగల సంస్కరణములను గుఱించి సూక్ష్మముగా నతనికిఁ దెలియఁబలికెను. బాగుగ నదివిని బాబుగా రతనికొక చిన్నకథను జెప్పిరి. పాపమొక శ్రోత్రియుఁడు. చాలదూరము నడచివచ్చి యానసంజాత గురుశ్రమచే నడకచందము మందగిలి స్రుక్కి ఆకలిదప్పలచే సొలయుచుండెనట. ఆతనికేయెడ నాహారము దొరకలేదట. కట్టకడకతఁడు మార్గము వెంబడి శూద్రుఁడొకఁడు వంటచేయుచుండఁ జూచెనట. బ్రాహ్మణుఁడు! అందును శ్రోత్రియుఁడు! (ఇప్పటిబ్రాహ్మణులైన నేమియు సందియపడరు.) ఆతఁడు శూద్రునిచేఁ బచనముసేయఁబడిన యన్నముగనుక వెనుకాడెను. అయినను క్షుత్పిపాసలు అత్యధికములుగనుండి ప్రాణాపాయము దెచ్చునట్లుండెను. అందువలన నాభూసురుఁడు శూద్రుని దరిసి "మిత్రమా! ప్రాణము లాకలిచేఁ బైకెగయుచున్నవి. ఒంటరిపాటున నున్నాను. నను రక్షింతువే!" అని ప్రార్థించెను. శూద్రుఁడంత బ్రాహ్మణుని బిలిచి తనవెంబడిఁ గూర్చుండనియమించి యొక్కకబళ మాతనికిచ్చెను. బ్రాహ్మణుఁడాత్రముతో దాని నారగించెను. తదనంతరము బ్రాహ్మణుఁడు శూద్రుని మఱికొంతయన్నమునకై వేడ నాతెరువరి "పోపోవయ్యా పిచ్చిబాపనోఁడ! ఇంకాయెవరుపెడతారు నీపొట్టకు! మీయయ్య నాదగ్గరేమన్న మూటగట్టి పడేసిపోయిండాయేం? చాల్చాలు పో!" అని గద్దించెనట. బుద్ధిజాడ్యజనితోన్మాదుఁడగు నాశ్రోత్రియుఁడంతట "అయ్యో! దేవుఁడా! వ్రతము చెడినను సుఖమైన దక్కవలయుగదా! కులముజెడితిని పొట్టనిండలేదే!" అని యార్తనినాదములు సల్పెనట. ఈకథ నాలించి మాంటేగుమహాశయుఁడు మందహాసవికసితవదనుఁడై "మోతీబాబూ! నే నాశూద్రునియంత క్రూరకర్ముఁడనా! ఈకబళమును గ్రహింపుము. వెనుక తృప్తిపఱతును" అని ప్రత్యుత్తర మిచ్చెనట.

మాంటేగుమహాశయుఁడే మరికొంతకాల మతని పదవియందుండిన హైందవుల మహదాశయముల సఫలీకృతము చేసియుండెడివాఁడనుట నిస్సంశయము. కాని "తానొకటితలఁచిన దైవముమఱియొకటితలఁచునుగదా!" భారతీయాభివృద్ధికై యతఁడొనర్చిన మహత్ప్రయత్నమువలన నతనికిఁ బ్రాప్తించిన లాభములెవ్వి? తనమహాధికారపదవి నతఁడు కోల్పోయెను. తుదకుఁ దన జీవికనే భగ్నీకృతము చేసికొనియెను. తనసహాధికారుల సలహాను బొందకయే మాంటేగుమహాశయుఁ డొక గొప్ప కార్యమునకుఁ దనయనుమతి యొసంగెను. ముసల్మాను ప్రముఖులు హిందూదేశమున, "సెవర్సు" సమాధానసందర్భమునఁ జేయుచుండిన కలవరమువలన తత్సమాధానమును బునర్నిర్ణయము చేయవలసినదని రాజప్రతినిధి (Viceroy) గారంపిన లేఖను బ్రచురింపవలసినదని మాంటేగు తన సహసభ్యుల యనుమతిలేకయే యాదేశించెను. "కర్జను" ప్రభువు తన పక్షమువారితోఁ గలసి మాంటేగుయొక్కచర్యను నిరసించుచు మాటలాడెను. "లాయడ్జార్జి" స్వస్థానాభిమానియై మాంటేగును బహిష్కరించుటకు సందేహింపనివాఁ డయ్యెను. హిందూదేశపు తాత్కాలికపు టుపద్రవస్థితిని బ్రచురించుట అసంగతమే యయియుండవచ్చును; ఇంగితమునకు లోపమైనదిగా నుండుననియే యెంచుఁడు. రాజ్యాంగవిధానమున నట్లుండు నేమో! కాని మాంటేగుగారి సంస్కరణవిధానమునకంటె నీయలౌకిక ప్రచురణయే (Indiscreet publication) ఆమహాపురుషుని హైందవులకుఁ బ్రేమపాత్రునిగాఁ జేసెను. ఆపురుషుని యసామాన్య మేధాశక్తియు, నశేషమనీషోజ్జ్వలతయు, నతని పేరుప్రతిష్ఠలను, అప్ర

కృతధనాఢ్యతయుఁ నామహామహునికి, నఖిలసామ్రాజ్య పదవీపంక్తులయం దగ్రస్థానమైన యమాత్యశేఖరత్వమును లభింపఁజేయ వలంతులైయుండెను. అనతికాలము లోనే ఆపదవి నతఁడు వహించియుండెడివాఁడు. కాని యాస్వార్థత్యాగి భారతీయస్వతంత్రార్జనోద్యోగరంగమున నిజోద్యమవేదికపై తనసర్వస్వమును ధారవోసెను. ఆంగ్ల హిందూదేశములఁ దమ దివ్యధర్మములను పసిండి బంధములచే బంధించు మహాపురుషులలో మాంటేగు మహాశయుఁ డొక్కఁడని నిస్సంశయముగా నుడువవచ్చును. అల్పదృగ్గాములగు నాంగ్లేయులు—అట్టివారే కదా బహుళసంఖ్యాకులు — హిందూదేశమునకును ఇంగ్లాండునకునుగల పరస్పర మిత్రధర్మతంతువులఁ దెగఁగొట్టుటకై సకలవిధములఁ బ్రయత్నించుచున్నారు. వారిప్రయత్నము లనతికాలములలో సఫలములగునేమో మెఱుఁగఁజాలకున్నాము. ఎట్లయినను భారతీయులుమాత్రము శ్రీమాంటేగుమహాశయునిబోటి ఆంగ్ల శిఖామణుల చరిత్రమును గృతజ్ఞతతో స్మరించుచుందురుగాత!

ఆపురుషవరేణ్యుఁడు సజీవుఁడైయున్నపుడు అతనికిఁ జెందవలసిన ప్రశంసను మన మాతని కొసంగినవారము కాము. ఇప్పుడుమాత్ర మాధీరగుణచంద్రుని, యుదారమార్గాదర్శకుని, ఆతనికిఁ దగిన ప్రేమ గౌరవపురస్సరముగా నభినందించునపుడు నలుబదియైదువత్సరముల ప్రాయమునందే పరహితార్థానురక్తి యను దివ్యమంత్రమును స్మరించుచుఁ బరలోకగతుఁడైన పురుషపుంగవునికై మన సానుభూతిని బ్రకటించుచు విరమింతము.

* * *

సత్యాగ్రహి

జంధ్యాల శివన్నశాస్త్రి గారు

జ్వలితుఁడయ్యును దీపమ్ముభాతి విమల
తరప్రకాశమ్ముఁ బఱపి యంధత నడంచు
చాల నలఁగియు గోరంటవోలె మిగుల
ఘాతకునిపైన రాగమ్ము గనుపఱచును

పెలుచఁ గ్రుళ్లి కృశించియు బీజమటులఁ
బరుల కెప్పుడు సుస్వాదుఫలము లొసఁగు
కడిఁదిఁ బీడించినను నిక్షుఖండమటులు
విమల మిష్టరసం బిచ్చు పీడకునకు

హృదయము జయించుటను జగంబెల్ల గెలుచు
ఆత్మబలిదానమునను ద్రోహము హరించు
చెఱఁ బ్రవేశించి స్వాతంత్ర్యగరిమఁ బడయు
పూలమాలకుఁబలె మహామోదమునను

ఉచ్చత్రాళ్లకుఁ దనమెడ నొసఁగుచుండు
ఆకసం బూడిపడఁజేయు నవనియందు
అవని నాకసముగఁజేయు నద్భుతముగ
బళిర! సత్యాగ్రహుని ప్రభావప్రవృద్ధి
చర్మచక్షువులకు నగోచరము సుమ్ము.

జరుగుచున్నవి. అల్ప అధిక రాజ్యములకును బాలక పాలితదేశములకును విభేదము రూపుమాయుచున్నది. ఈ భావమును గార్యాచరణయోగ్యము లగుటకు స్వయంనిర్ణయసూత్రానుసారముగ బాలిత దేశములకు రాజ్యాంగ నిర్మాణమును బ్రసాదింప వలెనని నిర్వచితమైనది. అన్ని ప్రదేశములందును నిజమగు ప్రజాస్వామ్య భావములు పరివ్యాప్తము లగుచున్నవి. వ్యక్తిస్వాతంత్ర్యము సంఘ స్వాతంత్ర్యము దేశస్వాతంత్ర్యము ప్రతిచోటను బెరుగుచున్నవి.

భారతదేశము

ఇట్టి స్వాతంత్ర్యతరంగములు భారతదేశ తీరమునఁ గూడ మిగుల నుద్వేగముతోఁ గొట్టుకొనుచు దేశమునంతను నావరించినవి. న్యాయ స్వాతంత్ర్య సంరక్షణార్థము కార్మన్యజాతి నుక్కడంచుటకుఁ బరాసు మున్నగు రణరంగముల యందు భారతసైనికులు అప్రతిమాన పరాక్రమముతో సమర మొనరించి మిత్రమండలి విజయమునకుఁ దోడ్పడిరి. భారతదేశ మందున్న ప్రతిపల్లెయందును గూడ ధనిక దరిద్ర విభేదము లేక సంగ్రామమునకు ౨౦౦ కోట్ల రూపాయల నొసంగి యుండిరి. ఈ రీతిగ ధనమును ౧౮ కోట్ల మనుష్యబలమును నొసఁగి మన మాతృదేశము కాటకాదిబాధల ననుభవించియైనను స్వార్థత్యాగ బుద్ధితో సామ్రాజ్య సంరక్షణ మొనరించి విధ్యుక్త ధర్మమును నిర్వర్తించినది. కాని కష్టమునకుఁ దగిన ఫలితము లేదాయె ! శత్రుదేశములకు లోఁబడియున్న అల్పజాతుల కనువర్తింపఁ జేయఁబడిన స్వయంనిర్ణయ సూత్రము మనకు గగనకుసుమమైనది. కాని ప్రపంచ మందంతటను వ్యాపించి యున్న స్వాతంత్ర్య శక్తులు విజృంభించుచున్నవి. ధర్మసూత్రములకు నిరోధము కలిగిన కొలఁదియు వ్యాపనము వృద్ధియగుట సహజము. దేశీయుల న్యాయసమ్మతాదర్శములను సంతృప్తి పఱచుటకు బదులు అధికారులు కఠినశాసన ప్రయోగముల నవలంబింపఁ జొచ్చిరి. అనేక యువకులును యువతులును విమోచనమునం దాశలేక కారాగృహములలో గ్రుస్సుచున్నారు. న్యాయస్థానములందు విచారింపకయే ప్రభుత్వమువారు తామనుమానించినవారి నీరీతిని నిర్బంధముల పాలుగావింపుచున్నారు. శ్రీ సార్వభౌముని ప్రకటనము వలననైనను రాజకీయ నిర్బంధితు లందఱికిని ప్రభుత్వమువారు విమోచనముఁ గల్పింప కుండుట విచారకరము. మఱియు తమవశమునన్న యీ కఠినశాసనాయుధములు చాలక ప్రభుత్వమువారు రౌలతు శాసనమను నూతనాస్త్రమును దయారుచేయఁ జొచ్చినప్పుడు ప్రతి భారతీయుఁడును అట్టి న్యాయశాసనమునకుఁ బ్రతికూలభావమును వెల్లడించెను. ఇట్లు ఏకగ్రీవముగ ప్రబల ప్రాతికూల్య భావమును దృఢీకరించి యీ శాసనము నిర్మితమయ్యెను. మానవుని సహజస్వత్వముల నంతరింపఁజేయు నీక్రూర శాసన నిర్మూలనమునకు గాంధిమహాత్ముఁడు సత్యాగ్రహ వ్రతము నవలంబించెను. అటుపిమ్మటఁ బాంచాల దేశమునందును నితర ప్రదేశములలోను జరిగిన ఘోరకృత్యములు మీకెల్లరకుఁ దెలిసియే యున్నవి. వాని నిట వివరించుటకు నోరాడకున్నది. నాగరక ప్రపంచమున నిట్టి యనాగరక విధానము అవలంబింపఁబడి మానవులను పశుతుల్యులుగ భావించుట భుజబల ప్రయోగ మొనరించు మానవజాతి కంతకును లజ్జాకరమని నుడివిన చాలును. కాని నిరోధతంత్రముచే నేజాతియు స్వాతంత్ర్యేచ్ఛను గోల్పోవలేదు. అందుమూలమున స్వాతంత్ర్యాభిలాష హెచ్చి స్వాతంత్ర్యలబ్ధి సులభసాధ్య మగుచున్నది. భారతీయులకుఁగల స్వాతంత్ర్యావశ్యకత అందుమూలమున తేటపడినది. ఎక్కుడు కష్టపరంపరల ననుభవించిన అమృతసరములోనే ౧౯౧౯ సంవత్సరమున జాతీయమహాసభ సమకూడుటవలన నీ నిర్బంధవిధానము విఫలమైనదని స్పష్టముకాఁగలదు. ఇక నొక్క విషయము. ఒకవంకఁ గఠినశాసనప్రయోగము. మఱియొకవంక సంస్కరణ ప్రసాదము. ఈ పద్ధతి మన ప్రభువులకుఁ బరిపాటియైనది. ఈ సమయమున నది నిష్ప్రయోజన మైనదని వారెఱుంగునట్టి స్థితిగతులు మారినవి. ఎల్లర మానసములును దుర్భరమగు కడగండ్ల ననుభవించిన దేశీయులమీఁదనే కేంద్రీకృతము లైనవిగాని సంస్కరణములపై నెవరును కుతూహలముగాని యుత్సాహముగాని చూపుటలేదు. ప్రజలు తమ నిజస్థితి గతులు గుర్తించుటయే యిందులకుఁ గారణము. వేలకొలది రైతులుగల భారతజాతీయ మహాసభ యీ రాజ్యాంగ సంస్కరణములు అసంతృప్తికరములును ఆశాభంగకరములును ప్రయోజన రహితములును నైయున్నవని యభిప్రాయమునిచ్చెను. కలకత్తానగరమున ౧౯౨౦ సంవత్సరము సెప్టెంబరు ౪వ తేదిని ప్రత్యేక జాతీయ మహాసభ సంస్కరణములను విసర్జింప వలసినదిగా నభిప్రాయ మొసంగెను. ఈసందర్భమున నొకప్రశ్న బయలుదేరఁ గలదు. మనకు స్వరాజ్యమేల కావలయును! మన మాసంస్కరణముల నేల విసర్జింపవలయును? ఏల వాంఛింపవలయును ? దారిద్ర్యాది కారణము లెటులున్నను ఇందుల కొక మంచి హేతువు గలదు. ఆనంద కుమారస్వామి తెలిపినటుల "మానవసేవయే మన జాతీయతయొక్క పరమావధి. రాజకీయ ఆధ్యాత్మిక విషయములందు మనము పాశ్చాత్యనాగరకము చేతిక్రింద నున్నంత కాలము మనము మానవసేవఁ జేయుట దుస్సాధ్యము. కాన ఆత్మస్వాతంత్ర్యలబ్ధికై కృషిసల్పుట మనవిధ్యుక్త ధర్మము." ఈవిషమగు నైతిక దాస్యముచే మనజాతీయాత్మవికాసమున కవకాశము కలుగకున్నది. విదేశ ప్రభుత్వము ప్రజలను బాధ్యతావిరహితులఁ గావించుట వలన మనయందుఁ గార్యోత్సాహమును స్వాతంత్ర్యాభిలాషయు నశించుచున్నది. కావున ఆంగ్లప్రభుత్వమువలన మనకెన్ని లాభములు చేకూరినను అది మనలను నిరంతరము పాలించుచుండుట మన యాశయము కాదు. ౧౯౨౦ సంవత్సరము డిసంబరులో జరిగిన నాగపురపు జాతీయ మహాసభ సామ్రాజ్యస్థ స్వపరిపాలనముగాని సామ్రాజ్యేతర స్వపరిపాలనముగాని మన మభిలషించుచుంటిమని శాసించినది. ఇంతకుఁ బూర్వము ప్రభుత్వమువారు మనయాశయము న్యాయ సమ్మతమని యంగీకరించి తదాశయలబ్ధికై ప్రథమాంతరముగ నీరాజ్యాంగసంస్కరణముల నొసఁగి యున్నారు. అవి ప్రథమాంతరముగ లేకున్నను దశాంతరముగ నైన నున్నవాయను విషయము మాత్రము సంశయాస్పదము. ఎట్లున్నను నాగపుర జాతీయమహాసభ మన

మీ సంస్కరణములను ద్రోసిపుచ్చ వలయునని శాసించినది. అనేకవేలయేండ్ల విదేశపాలనమునకు మనము లోఁబడియుండుటఁ దటస్థించినను అనేకదండయాత్రలకు లోనై యనేక యిడుముల ననుభవించినను అతి ప్రాచీన పాలనాయంత్ర నిర్మాణమింకను విషమ పరిస్థితుల నలక్ష్యము చేసి నిలచి యుండుట ఆశ్చర్యజనకముగ నుండక పోదు. ప్రాచీన నాగరకమును బ్రాచీనసంప్రదాయములును బ్రాచీన ప్రతిష్ఠాపనలును బల్లెలయందింకను నామమాత్రము కాలేదు. అందు మూలముననే భారతభావిదశ పల్లెలయందు సురక్షితమై యున్నదని తలంచుట కవకాశము కలుగుచున్నది.

ప్రజాస్వామ్యము మనదేశమున కిదివఱకుండె నని నేను సూచించి యుంటిని. అది యెట్లని మీకు సందియము కలుగవచ్చును. మనసంఘమునకుఁ బాశ్చాత్య సంఘములందువలె వ్యక్తి ప్రధానాంగము కాదు. కుటుంబమే ప్రధానాంగము. అందుచే సర్వవిషయములును వ్యక్త్యభిప్రాయానుసారముగఁ బోవక కుటుంబమునందలి వివిధవ్యక్తుల యభిప్రాయములను బట్టి నిర్వహింపఁ బడుచుండును. పాశ్చాత్యదేశమునఁ బ్రభుత్వమే వ్యక్తి కవసరమగు పనులఁ జేయును. ఆతఁ డంగవిహీనుఁడైన యెడల నాతనికిఁ దగిన యుపాధిఁ గల్పించును. వృద్ధుఁడైనచో నుచితముగ భోజనాదికముల నొసంగును. తలిదండ్రులు లేని బిడ్డలను అనాథశరణాలయములలో సంరక్షించును. ఈవిధముగ సర్వకార్యములును బ్రభుత్వమే నెఱవేర్ప వలసియున్నది. కుమారుఁడు పెద్దవాఁడైన పిదపఁ దలిదండ్రులను వీడి వేఱుగఁ గాపురముఁ జేయును. అందుచే నాతఁడు వృద్ధులగు మాతాపితల సంరక్షణము నరయఁజాలఁడు. వారిని ప్రభుత్వము రక్షించును. ఈపద్ధతివలన వ్యక్తిస్వాతంత్ర్యము హెచ్చి సంఘమున భిన్నాశయములు బయలుదేరి సంఘజీవనమున కెంతయు హాని కలుగఁజేయు చున్నవి. తండ్రి యాదర్శము వేఱు. కుమారుని యాదర్శము వేఱు. భార్య యాదర్శము వేఱు. స్త్రీ క్షేమము వేఱు. పురుషుని క్షేమము వేఱు. ఎవరి క్షేమము కొఱకు వారే ప్రయత్నింపవలయును గాని యితరుల క్షేమము కొఱ కెవరును బ్రయత్నింపరు. తుదకు బిచ్చగాండ్రనుగూడ ప్రభుత్వమువారే భరింపవలసి వచ్చుచున్నది. మన హిందూసంఘమున నన్నో పాశ్చాత్యదేశములయందుఁ బ్రభుత్వము చేయు ధర్మమును గుటుంబమే నిర్వహించుచున్నది. ఒక కుటుంబములో ననేకులు నివసించి పరస్పర సాహాయ్యముచే స్వీయధర్మముల నెఱవేర్చుచున్నారు. అందఱకును గుటుంబ సంరక్షణమే యాదర్శము గాని వ్యక్తి క్షేమము గాదు. ఇందుమూలమున ముసలితనమునఁ దలిదండ్రులను బ్రభుత్వ రక్షణమునకు విడనాడు దురవస్థ మనకుఁ గలుగలేదు. ప్రభుత్వమువారి యుపకారవేతనములు మన కవసరము లేకపోవుచున్నవి. ఒకవేళ అవి యున్నను వానిపొందు వారిసంఖ్య బహు స్వల్పముగ నున్నది. అట్టివారినందఱిని కుటుంబమే పోషించుచున్నది. అనాథలగు శిశువులకుఁ గుటుంబమే శరణ్యమగుచున్నది. కుడువఁగూడు లేక కట్టగుడ్డలేక దుర్భరదారిద్ర్యము ననుభవించుచున్న బిచ్చగాండ్రను గుటుంబమే రక్షించుచున్నది. ఈతీరున పరస్పర సహకారభావములును సోదరవాత్సల్యమును మనసంఘమునఁ బెంపొందుచున్నవి. కాని యాత్మవిరహితమగు స్వార్థపరత్వము మనపై రాజ్యము చేయుటలేదు. కాలవశమున నవి క్రమముగ నశించుచుండుట విచారజనకము. కాని యివి యింకను బూర్తిగ నశింపలేదు. పల్లెలయందివి మిగుల నుత్కృష్టదశయందుఁ గానవచ్చుచుండుటచే వానిని పునరుద్ధరించి దేశౌన్నత్యమున కుపకరించున ట్లొనరించుట సులభమని తోఁచుచున్నది. కాని మన సంఘవిమర్శకులు హిందూసంఘమునఁ గుటుంబ యజమానియే సర్వాధికారము గలిగి నిరంకుశవర్తనుఁడై యున్నాఁడనియు, నందుచే సమిష్టికుటుంబము స్వాతంత్ర్యభావ విరుద్ధమనియు, వాదించుచున్నారు. మనసంఘ నిజస్థితి నెఱింగిన వారెవరు నీరీతిని మాటాడరు. దురభిప్రాయప్రేరితమగు విమర్శనమునకు విలువయుండదు. సానుభూతి పూర్వకమగు విమర్శనముగాని ఖండనముగాని లాభదాయకము. ప్రతిప్రజాస్వామ్యమునకును నొక నాయకుఁడుండును. లేనిచోఁ గార్యనిర్వహణము దుర్లభము. ప్రజాస్వామ్యప్రదేశములగు నాధునిక ప్రపంచమునఁగూడ నిట్టిస్థితి తప్పదు. సంపూర్ణప్రజాస్వామ్యముఁబొందిన అమెరికాదేశమున నొక యధ్యక్షుఁడున్నాఁడు. ప్రజాస్వామ్యమునకుఁ బుట్టినిల్లనఁదగు నాంగ్లదేశమునఁగూడ ప్రధానమంత్రియొకఁడు సర్వకార్యములను నిర్వహించుచుండును. ఇఁక ఏకవ్యక్తి నిరంకుశమునకును బ్రజాస్వామ్యమునకును భేదమేమి యని మీరు ప్రశ్నింపవచ్చును. వ్యక్తి నిరంకుశపాలనమున నాతఁడు తన యిచ్ఛవచ్చినట్లు వర్తించును. ఇతరుల యభిప్రాయములనుగాని యితరుల క్షేమమునుగాని యాతఁడు సరకుసేయఁడు. ప్రజాస్వామ్యమున నన్నో నాయకుఁడు తన ప్రజల యభిప్రాయముల ననుసరించి వర్తింపవలెనుగాని తన యిష్టప్రకారము ప్రవర్తింప వీలులేదు. ఈతఁడు ప్రజాభిప్రాయమున కెన్నఁడు భిన్నముగ వర్తించునో యప్పుడే ప్రజలాతనిఁ బదచ్యుతుని గావింతురు. హిందూకుటుంబ మీతీరుననే యున్నది. రోమక కుటుంబమునందువలెఁ గుటుంబయజమానునకుఁ గుటుంబమునందలి వ్యక్తులను ఇచ్చవచ్చినరీతిని మరణశిక్షపాలుచేయుటకుఁగాని నిరంతరదాస్యముక్రింద నుంచుటకుఁగాని మనసంఘమున నధికారము లేదు. హిందూకుటుంబయజమాని తనవారి సలహాలేనిదే యేపనియుఁ జేయఁడు. ఆవిధముగ నిరంకుశవర్తనముఁ గావించినయెడల బంధువులును సంఘమును నతని నధిక్షేపించి యాతనిని సరియగు మార్గమునకుఁ గొనితెత్తురు. రోమకులయందువలె నీతఁడు తన జీవితకాలమంతయు దన యధికారమును జెల్లింపకఁ గుమారుఁడు పెరిగి పెద్దవాఁడైనతోడనే కుటుంబభార మాతని కప్పగించి దైవారాధనముతోఁ గాలముఁ గడపును. ఇది వానప్రస్థాశ్రమమువలన స్పష్టము కాఁగలదు. ఈతని వర్తనము కుటుంబములోనివారి యధికసంఖ్యాకుల యభిప్రాయమునుబట్టియుండును. మఱియుఁ గుటుంబములో నొకరికొకరు దాసులను భావములు లేవు. ఎల్లఱును ధర్మమును నిర్వహింపవలయుననియే యభిలషింతురుగాని యధికారమును జెల్లింపవలయునని తలంపరు. పిన్నలకు పెద్దల శుశ్రూషయుఁ బెద్దలకు మానవసేవయుఁ బరమధర్మములు. మానవసేవకువలయు శిక్షణమే సదా హిందూగృహమున జరుగుచుండును. సేవను దాస్యమును

నెడల మనధీశక్తి లోపమునే నిందించుకొనవలసియున్నది. ఈవిధముగ హిందూకుటుంబము ప్రభుత్వమునకుఁ దోడ్పడుచుఁ బ్రభుత్వభారమును నిర్వహింపుచున్నదే కాని ప్రభుత్వమునకు గుదికఱ్ఱవలె నుండలేదు. ప్రభుత్వము గూడఁ గుటుంబమువలెనే యున్నది. రామాయణాది యితిహాసములను బట్టియు, రాధాకుముద ముఖర్జీమున్నగు ఆధునికులుచేసిన పరిశోధనములనుబట్టియు, మనదేశమున సంపూర్ణ ప్రజాస్వామ్యము వ్యాపించి యుండెనని నిదర్శనపూర్వకముగ నిరూపింపవచ్చును. కాని యందలి వివరము లనవసరములను నుద్దేశ్యముతోఁ దత్ఫలితములను మాత్రమే యిటఁ బొందుపఱచెదను. భారతదేశమున ప్రాచీనకాలమున సంపూర్ణప్రజాస్వామ్యము ప్రబలియుండెను. ప్రస్తుత పార్లమెంటుసభలలోవలెఁ బ్రజాప్రతినిధులు రాజ్యాంగయంత్రమును నడిపించు నాచారము అప్పుడు లేనేలేదు. ఆకాలమునఁ బ్రతివాఁడును బ్రజాసంఘమున నుండ నర్హుఁడు. తన సమ్మతిని ప్రత్యక్షముగనిచ్చి రాజ్యపాలనమును నడిపింప నర్హుఁడు. రాజు సాధారణముగ నేకవంశమునుండియే వచ్చుచున్నను ఆతని నామోదించునధికారము ప్రజలకే గలదు. అసమర్థుఁడగు రాజును దొలఁగించుటకుఁ బ్రజలు సమావేశమైనటులఁ బెక్కు నిదర్శనములు పురాణములందుఁ గాననగుచున్నవి. యువరాజును జేయునపుడు గూడ రాజు ప్రజలను రావించి వారి యనుమతిఁ గైకొనుచుండును. పన్నులను వేయుటకును దీసివేయుటకును రాజు వారిని సంప్రతించుచుండెను. వారు రాజును బ్రత్యక్షముగ సందర్శించి కష్టసుఖములను దెలుపుకొనుట కనువుగలిగియుండెను. ఇఁక రాజ్యపాలనము మంత్రులసహాయమున జరుగుచుండెను. మంత్రులెల్లఱును బ్రజావిశ్వాసమునకుఁ బాత్రులైనవారే. వివిధవృత్తులవారును మంత్రివర్గముననున్నట్లు నిదర్శనములు గలవు. హిందూధర్మసంరక్షణవ్రతధారియగు శివాజీమహారాజుగూడ అష్టప్రధానపద్ధతి నవలంబించెను. ఈరీతిగ రాజు ప్రజాభిప్రాయమున మంత్రుల యభిప్రాయమునకును, దనతోడి రాజుల యభిప్రాయములకును, బద్ధుఁడై రాజ్యమును బాలించుచుండ నాతని నిరంకుశవర్తనుఁడని యనుటకు నోరెట్లాడెనో నే నూహింపఁజాలను. అట్లయినయెడల శ్రీరామచంద్రునివంటి నిరంకుశవర్తనుల నెందఱినైనను మనము భరింపఁగలము. ఇఁక రాజనమేమియో యెటులుండఁ బ్రజాస్వామ్యప్రభుత్వములనేకములు మనదేశమున నున్నట్లు రాధాకుముదముఖర్జీగారు వ్రాయుచున్నారు.

అలగ్జాండరు దండయాత్రా సమయమున నిచ్చట ప్రజాస్వామ్యములత్యుచ్ఛదశయం దుండెననియు నవియే యాతనికిఁ బ్రబలతమనిరోధమును గలిగించి యాతనికి లోఁబడక స్వాతంత్ర్యరక్షణముఁ గావించుకొనెననియుఁ దెలియుచున్నది. బౌద్ధయుగమున నివి బాగుగ వ్యాపించి యుండెను. తూర్పుయిండియా వర్తకసంఘమువారు మనదేశమునకు వచ్చినతరువాతఁగూడ ననేకసంవత్సరములవఱకుఁ బ్రజాస్వామ్యపాలనముక్రిందఁ బ్రదేశములు మనదేశముననున్నవనువార్త మన కెల్లఱకు నాశ్చర్యము కలిగింపకపోదు. ఈరీతిగఁ బ్రజాస్వామ్య మనేక శతాబ్దములు పరాధీనతయందున్నను దనవ్యక్తిత్వమును నిలుపుకొనుట ఆశ్చర్య జనకము. ఇట్టి సంప్రదాయములలోఁ బుట్టిపెరిగి హైందవులయ్యు న్యాయమూర్తిపదవి నలంకరించియు, విద్యాధికులయ్యుఁ, గుమారస్వామి శాస్త్రిగారు రౌలతుసంఘనివేదికమున భారతదేశము ప్రజాస్వామ్యము నెఱుంగక యెల్లప్పుడు నిరంకుశపాలనము క్రిందనే యున్నదని యెట్లు నుడువ సాహసించిరో యూహించుట దుస్తరము.

ప్రాచీనకాలమున పల్లెలయందలి గ్రామసంఘములు సంపూర్ణ వికాసము నందియుండెను. గ్రామములో నెల్లఱు నొకసంఘముగఁ గూడి యాయాస్థలములలోని విషయములను బరిష్కరించుచుండిరి. ఇప్పటికిని ఆచిహ్నములు సంపూర్ణముగ నశింపలేదు. గ్రామపెద్దలని యిప్పుడు వ్యవహరింపఁబడువారు ఆకాలపు గ్రామప్రజాస్వామ్యపు నాయకులని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. ఇప్పటికిని వారికిఁ బల్లెలయందుఁగల గౌరవమునుబట్టియు నెవరేవిషయమునైనను వారితో సంప్రదింపకుండగనే చేయకపోవుటచేతను ప్రాచీనకాలమునఁ బ్రజానాయకులకెంతటి యున్నతస్థాన మొసంగఁబడెనో తేటపడఁగలదు. మఱియు గ్రామమున నున్నవారందఱికి నెల్లప్పుడును సర్వకార్యములను నెఱవేర్చుటకుఁదగిన తీరిక లేకుండుటచేతను జీవనోపాధికై ప్రయత్నించుకొనవలసి యుండుటచేతను సంఖ్యాబాహుళ్య మున్నయెడల నేపనినిఁ దృప్తికరముగఁ జేయుటకును వీలుకలుగదు గావునను నూరివారందఱును గార్యానుకూల యోగ్యమైన చిన్న యుపసంఘము నెన్నుకొను ఆచారము ప్రారంభమైనది. ఇదియే గ్రామపంచాయతీ యొక్క పుట్టుకకుఁ గారణము. ఇవి యిప్పటికిని నిలచియున్నను వానివలనఁ దగినంతలాభము కలుగకున్నది. ఆపల్లెయందలి తగవులను వారు తీర్చుచుండిరి. పారిశుధ్యమునకు మఱియు నేర్పాటులఁ గావించుచుండిరి. తమయూరికి సంబంధించిన సర్వకార్యములను నిర్వహించుచుండిరనుట యతిశయోక్తి కానేరదు. మీ పల్లెలయం దింకను నామమాత్రము గాకయున్న ఈ ప్రజాస్వామ్య ప్రతిష్ఠాపనములను బునరుద్ధరించుటకు మీ బాధ్యతే యీ సమయమున ద్విగుణీకృతమగుచున్నది. పల్లెలయందుఁ బాశ్చాత్య నాగరకత వ్యాపింప కుండుటచేఁ బట్టణమునందువలె గ్రామజనుల కట్టి క్లిష్టసమస్యలును జనింపలేదు. కావున వారి ప్రయత్నములు నిరాఘాటముగఁ గొనసాగఁగలవు. సంఘజీవన సంఘపోషణార్థము వలయు నుపకరణములన్నియు గ్రామస్థులకుఁ గలవు. విద్యను గళలను బరిశ్రమలను దేహదార్ఢ్యమును బెంపొందించుటకు గ్రామస్థుల కెక్కుడవకాశములు గలవు. ఈవిషయమున మీరితరులపై నాధారపడి యుండ నవసరములేదు. దీనినిఁగూర్చి ముందుఁ గొంతవివరముగఁ దెలుపుదును. జాతిమతవిభేదములు పట్టణములందువలె నాంగ్లవిద్యాధికుల యందువలె పల్లెలయందుఁ గానరావు. ఎల్లెడలను సోదరవాత్సల్యము రాజ్యము చేయుచున్నవి. స్త్రీస్వాతంత్ర్య సమస్య విషమరూపముఁ దాల్చుటకవకాశములు లేవు. ఏలనన నగరములందు కంటె నిచ్చట స్త్రీలకు సర్వవిషయములందు నెక్కుడు స్వాతంత్ర్య ముండుటయే యిందులకుఁ గారణము. ఇంతటితో మిన్నకుండ వలయునని నాయభిప్రాయము కాదుగాని యిట్టి స్వాతంత్ర్యము నాంగ్లవిద్యాధికులు తమ స్త్రీలకొసఁగ

పిదపఁ దక్కినదానికై యాందోళనముఁ జేయవలసినదని సూచించుటకై యిట్లు వ్రాసితిని. ఇట్టి విషయములు అనేకములు కలవుగాని గ్రంథవిస్తరభీతిచేఁ బ్రధానములగు వానినిమాత్రమే తెలిపి సంతృప్తిఁ జెందితిని.

ఇంతవఱకును దెలిపినదానినిబట్టి స్వరాజ్యసమితులు (Home Rule Leagues) విశేషాందోళనముఁ జేసి ప్రజాప్రబోధ మొనరించుటకై యేర్పడియున్నవనియు నిప్పుడా బాధ్యతకుఁ దోడుగఁ బరిపాలనా నిర్వహణముఁ గావించునట్లు వాటివర్తనమును మార్పు చేయవలయుననియు దేలుచున్నదిగదా? అదియే నా నిశ్చితాభిప్రాయము. ప్రాచీనకాలము నందువలెఁ బల్లెలను గ్రామసంఘములను అన్ని విషయములలోను బ్రభుత్వమునుబోలియుండవలెను. ప్రతిపల్లెయు నొకచిన్న ప్రభుత్వమువలె నేర్పడవలయును. స్థానికవిషయములను నిర్వహించుచుండవలయును. పల్లెలయందు నివసించువారెల్లరును జాతిమతాది విభేదములులేక ఆసంఘమునందు సభ్యులుగ నుండవలయును. అట్టివిశాలసంఘమును బ్రజాసంఘమనుటెంతయు సముచితమని నా యభిప్రాయము. ఈ ప్రజాసంఘమునందు సభ్యులుగనున్నవారు చందాలనీయనక్కఱలేదు. గ్రామమునకంతెకును సంబంధించిన సాధారణవ్యవహారములఁ గూర్చి యోచించుటకు వీరు నెలకొకపర్యాయము సమావేశమగుచుండవలయును. పదునెనిమిది సంవత్సరముల వయసుకుఁ బైనున్నవారెల్లరును ఇందు సభ్యులు. వీరొక యధ్యక్షు నెన్నుకొని యాతనిమూలమున నీక్రిందఁ దెలుపఁబడినరీతిని కార్యక్రమమును నడిపింపవచ్చును. గ్రామమునకంతెకును సంబంధించిన శాసనముల నీ ప్రజాసంఘమే నిర్మింపవలయును. ఇఁక రెండవవిషయము. గ్రామమునకు సంబంధించిన పరిపాలనమును జేయుట కింతటి మహాసభ అననుకూలము. ఎల్లరును అందులకు సమర్థులు కాకపోవచ్చును. గ్రామవ్యవహారముల నీవిధముగ విభజింపవలయును:

౧ రాజకీయము—స్థానికస్వపరిపాలనము.
౨ విద్య—సారస్వతము.
౩ మతము—
౪ సంఘసేవ—సంఘసంస్కరణము.
౫ ఆర్థికము—పరిశ్రమలు

(ఈ మూఁడువిషయములను మార్చి విపులముగ వ్రాసిన చిత్తుప్రతి కనిపించనందున మిగిలిన విషయములఁ జర్చింపవలసి వచ్చినది.)

ఈశాఖలఁ గూర్చి వేర్వేఱఁ జర్చించుటకుఁ బూర్వము పాలనాయంత్రవిధానమును ముగించెదను. ఒక్కొకశాఖ యొక్క సంఘము యొక్క యాజమాన్యముక్రింద నుండవలయును. సంఘమున మువ్వురు సభ్యులకన్న నెక్కువమందియుండరాదు. వీరిని బ్రజాసంఘ మెన్నుకొనవలయును. వీరును అధ్యక్షుఁడును ఒకసంవత్సరకాలముండవలయును. ఈ సంఘములయందు సమర్థులగువారిని నియమించునట్లు యేర్పాటుచేయవలయును. ఈ యైదు ఉపసంఘములును దమలోనుండి తమతమ అధ్యక్షుల నెన్నుకొనును. వీరిని మంత్రులని పిలువవచ్చును. కాని వీని యెన్నికను బ్రజాసంఘ మామోదింపవలయును. ఈ యైదుగురును మంత్రివర్గము క్రిందఁజేరి మొత్తముమీఁదఁ బాలనమునంతను జరుపవలయును. వీరిలో నొకయధ్యక్షు నెన్నుకొని పనులను నడుపవలయును. ఆతఁడే ప్రజాసంఘపు టధ్యక్షుఁడుగఁ గూడ నుండుట మంచిది. ఈరీతిని ఒకటి రెండు సంవత్సరములు పనులు జరుగునెడల భారతీయులకు సంపూర్ణ స్వరాజ్యమును బ్రజాస్వామ్యమును అలవడఁ గలదని నేను నిస్సంశయముగఁ జెప్పఁగలను. ప్రజాప్రబోధము సులభముగ జరుగును. నిర్బంధోచిత ప్రారంభవిద్య అనేక వత్సరములలో నొసంగఁగల లాభమును ఈవిధాన మొకటి రెండు సంవత్సరములలోఁ గలుగఁ గలదని నాదృఢ విశ్వాసము. ఈవిధానమును జూచాయగఁ దెలిపినాను. విపుల విషయముల నన్నిటి నిట వివరించుటకుఁ గాలవ్యవధి చాలక పోవుటయే కారణము. ఆవిధానమును ముందుఁ దెలుపుదును. దీనికిని గాంధి మహాత్ముని నిర్మాణ కార్యక్రమమునకును భేదములేదు. ఒకటి రెండు విషయములఁ జెప్పి ముగింతును.

సంఘసేవ:—ఈ శాఖాకార్యనిర్వహణమే మిగులఁ గష్టతరమైనది. మన రాజకీయ జీవనము వృద్ధిఁజెందిన కొలఁది నీశాఖయొక్క ప్రాముఖ్యము స్పష్టముకాఁగలదు. అనేకసంఘసమస్యలను వీరు పరిష్కరింపవలసి యున్నది. స్త్రీ స్వాతంత్ర్య సమస్య అందొకటి. ధనిక దారిద్ర్యసమస్య మఱియొకటి. యజమాని కూలీల సమస్య వేఱొకటి. యిఁక నొకటి నిమ్నజాతులసమస్య. ఈరీతిగ ననేక క్లిష్టసమస్యల నెల్లఱకు సంతృప్తికరముగ నిర్ణయించుభారము వీరిపైఁగలదు. వీని నన్నిఁటినిఁ గూర్చి యిపుడు చర్చించుటకు దుర్లభము గావున మూఁడవ సమస్యను గూర్చిమాత్ర మించుక వివరించెదను. ప్రపంచ మందంతటను కూలీలు తమ యజమానులలోభత్వముచే శ్రమకుఁదగిన ఫలితముఁగానక అనేకకష్టముల నందుచున్నారు. దినమంతయుఁ బనిచేసినను వారి కుటుంబ పోషణమునకుఁ దగినంత ఆదాయము లభింపకున్నయది. యజమానులు కర్మాగారములలోఁ గూలీలను వారి శరీరములు నలిగిపోవునట్లుఁ బనిచేయించి యందలి లాభముతోఁ గోటీశ్వరులై సుఖించుచున్నారు. పని మానివేయుదమనిన పొట్ట జరుగుట కష్టము. యజమాను లెన్నిదినములైనను బనిచేయింపకుండ నుండఁగలరు. ఈ స్థితిగతులు మొదటఁ బాశ్చాత్యదేశములలో జనించినవి. అచ్చటి పారిశ్రామిక విధానము నవలంబించిన తరువాత మనదేశమునఁ గూడ నవి కాననగుచున్నవి. అందుచే సమ్మెకట్టు ప్రారంభమైనది. చెన్నపురి, బొంబాయి, మున్నగు నగరములలోఁ గూడఁ గూలీలు పని మానివేసిరనియుఁ జాల గడబిడలు జరిగినవనియు మీరు వినియున్నారు. ఒకదినము పని మానివేసినచోఁ గూడు లభింపకుండుటచేఁ గూలీలందఱును సంఘముల క్రింద నేర్పడి యొకనిధిని స్థాపించి సమ్మెకట్టు కాలమున ఆనిధినుండి ధనమును గైకొనుచుండిరి. అందుచే యజమానులు బలము తఱిగిపోయి కూలీలకోర్కెలను సఫలపఱుప నారంభించిరి. పల్లెలయందు గూడ నీదుస్థితి లేకపోలేదుగాని పరిస్థితులిట్టి విషమరూపముఁ దాల్పలేదు. ఇచ్చట సాధారణముగఁ గూలిచే జీవనముచేసికొనువారికి వ్యవసాయపుఁబనులే ముఖ్యాధారములు. అవి సంవత్సరమెల్ల నుండవు. ఉన్న సమయములనైనను గూలీల కిచ్చుకూలి అత్యల్పముగనున్నదని యంగీకరింపక తప్పదు. దానితోఁ గూలివాని కుటుంబపోషణము దుర్లభమని

మీకుఁ దెలియును. ఈ కఱవుకాలమున ఆకష్టము పదిరెట్లధికమైనదని యెల్లరకు స్పష్టమే. కాని మీరుమాత్రము కూలిని హెచ్చింపరు. ఇది మీతప్పుకాదు. మానవప్రకృతి. ప్రతిగ్రామమునందును రెండుపూటలఁ గడుపునిండ భోజనమెఱుఁగని వారి సంఖ్యను దీసికొనినయెడల సగటున నది జనసంఖ్యయందు ¾ వంతున నుండకతప్పదు. ఇదియేనా సంఘసౌఖ్యము! ఇట్టిస్థితిగతులలో దోపిడులు దొంగతనము కూలీలు జరిగినందుల కాశ్చర్యమేల? ఈ పరిస్థితు లింకఁ గొంతకాలమున్న యెడల కూలీల సంఘము లేర్పడి సమ్మెకట్టులు ప్రారంభించి సుఖప్రదములైన పల్లెలు కష్టములపాలగుట తప్పదు. మీరు కోరినరీతిని స్వపరిపాలనమును బ్రసాదింపకపోవుటచేతనే కదా మీరు కాంగ్రెసుసంఘములను స్థాపించి యాందోళనముఁ జేయనున్నారు? మీకు లోఁబడియున్న కూలీలుమాత్రము అట్టిభావములఁ గలిగియుండరా? ఈస్థితినిఁ దొలఁగించుటకుఁదగిన యేర్పాటులఁ జేయవలయును. కూలిని ప్రస్తుతపు ధరలకనుగుణ్యముగ వృద్ధిఁజేయవలయును. కూలిఁజేయుగంటలను దగ్గింపవలయును. ప సేవాసంఘమువారు ప్రతిస్థలమునకుఁబోయి యెల్లఱకుఁ దగిన భోజనము లభించెనో లేదో కనుఁగొనవలయును. తిండిలేనివారి కాహారమొసంగవలయును. ప్రతిగ్రామమునను సత్రముల నేర్పఱచి యుచితముగ భోజనముల నొసంగవలయును. ఈతీరున గ్రామములోనున్న వారెల్లఱును సుఖముగా నుండునట్లు కృషిసల్పుటకన్న మానవజీవితమున సుఖదాయకమగు కార్యమేముండును? నిమ్నజాతుల సమస్యఁగూడఁ బరిష్కరింపకపోయినచో నదికూడ ముమ్ముందు తీవ్రరూపముఁ దాల్పక తప్పదు. మద్యపాన నిషేధసంఘముల నేర్పఱచి గ్రామములో నెవ్వఱును మద్యపానము చేయకుండునట్లుఁ బ్రయత్నింపవలయును. ప్రజాసంఘము ఈవిషయమున నొకశాసనమును గావించినయెడల సంఘాభిప్రాయ విరుద్ధముగా నెవఱును వర్తింపఁజాలరు. ప్రతిచోటను జననముల సంఖ్య హెచ్చింపఁబడకుండుటయు, మరణముల సంఖ్య హెచ్చుచుండుటయు, ఖేదావహముగనున్నది. అనేకవ్యాధులు వ్యాపించుచున్నవి. పల్లెలయం దెంతమాత్రము వైద్యసహాయము లేకయున్నది. కావున నొక ఆయుర్వేదవైద్యుని సమర్థుఁడగువానిని ప్రతిగ్రామమునందునుంచి గ్రామస్థుల ఆరోగ్యము నాతనిచేఁ బరీక్ష చేయించుచుండవలయును. అతిబాల్యవివాహములు శుల్కములు మున్నగువానిని ఖండింపుమ నీశాఖవారు సంఘసంస్కరణమునకుఁ దోడ్పడవలయును. ఈ రీతిగ ననేకసాంఘికవిషయములను సకాలమున నీశాఖవారు పరిష్కరింపవలయును.

ఆర్థికము:—భారతదేశమున వ్యవసాయమే అధిక సంఖ్యాకుల ప్రధానవృత్తి. వ్యవసాయదారుల యైశ్వర్యముమీఁదనే దేశౌన్నత్యమాధారపడియున్నది. ప్రస్తుతము మనదేశమున వీరిస్థితి సంతృప్తికరముగ లేదు. వ్యవసాయదారు లీకాలమునఁగూడ ప్రాచీనపద్ధతులనే యవలంబించి పనిచేయుచుండుటచే మనభూములు తగినంత పంట నిచ్చుటలేదు. వీరు ఆధునికపద్ధతుల నవలంబింపవలెను. అమెరికా మున్నగు దేశములలోని భూము లీపద్ధతుల ననుసరించుటవలన మామూలుకంటె ౫ రెట్లు ౧౦ రెట్లు పంటపండుచున్నది. మన వ్యవసాయదారుల కీవిషయములఁ గూర్చి బోధించుటకొక వ్యవసాయమున సమర్థుఁడగువానిని రప్పింపవలయును. వ్యవసాయదారుల కుమారులకు వ్యవసాయ పాఠశాలలను ప్రతిగ్రామమున నేర్పఱుపవలయును. వీరిలో ననేకులకుఁ బెట్టుబడికి ధనములేక సాహుకారులవలలోఁబడి యిల్లువాకిళ్ల నమ్ముకొనవలసివచ్చుచున్నది. ఇందులకుఁ బరపతి సంఘములను స్థాపించి వీరికి బదుళ్ల నిప్పింపవలయును. తరువాత నేత పరిశ్రమయున్నది. పారిశ్రామిక విషయములందు మనము చాల వెనుకఁబడియున్నాము. సర్ శంకరన్నాయరుగా రీవిషయమును గూర్చి యీవిధముగఁ దెలిపియుండిరి.

“భారతదేశము పూర్వము వస్తువుల నెగుమతిచేయు ప్రదేశముల మిగులఁ బేర్వడసియున్నదనియు, నిచ్చటనుండిన ధనమువలనఁ దూర్పు ఇండియా కంపెనీవారు (కుంఫిణీవారు) ఇచ్చటికివచ్చిరనియు, మనకుఁ దెలిసియేయున్నది. సిపాయి తిరుగుబాటునకుఁ బూర్వము ఈ దేశమునందు నిరుత్సాహముచేతను, ఆంగ్లదేశమున నపరిమితములగు సుంకములను విధించుటచేతను, భారతదేశపుఁ బరిశ్రమలు బుద్ధిపూర్వకముగ వినాశమొందింపఁబడినవి. అందు మూలమున వ్యవసాయమునకును బరిశ్రమలకును నిలయమైన భారతదేశము కేవల వ్యవసాయదేశముగ మాఱినది. ఆంగ్లవాణిజ్యక్షేమమునకై భారతవాణిజ్యక్షేమము నేఁటివఱకు లోఁబఱుపఁబడియుండినది. ఈదేశపుఁ బ్రకృతి సాధనసంపత్తిని విదేశలాభమునకై ఉపకరించునట్లు చేయుటయు నాంగ్లదేశపు వస్తువు లీదేశమునఁ బ్రవేశపెట్టఁబడుటయుఁ దటస్థించుచున్నది. కావున నిదివఱకే జనసామాన్యమున జీవనోపాధినిఁ గలిగింపలేకున్న వ్యవసాయవృత్తియొక్క భారము పరిశ్రమలు కొంతవఱకుఁ దగ్గించుటకు మాఱుగ వేలకొలఁది పనిలేనివారు ఇదివఱకు భూమిపైఁపనిచేయుచున్న కూలీలతోఁ బోటీకివచ్చుటయుఁ దటస్థించుచున్నది.” పరిశ్రమలలో నేతపరిశ్రమయందు మనదేశీయు లసమానసామర్థ్యమును గడించియుండిరి. కాని నాయరుగారు తెలిపిన కారణములవలన నది క్రమముగ నశించినది. నేతవస్త్రములను ధరించువారే లేరైరి. ఇందులకు గాంధిమహాత్ముఁడు స్వదేశీవ్రత మవలంబింపవలసినదని దేశీయుల కుపదేశించుచున్నాఁడు. తన సత్యాగ్రహాశ్రమమున నెల్లఱకును మగ్గములనిచ్చి నేతపని నేర్పుచున్నాఁడు. తాను స్వయముగ నేయుచున్నాఁడు. ప్రతిభారతీయుఁడును వస్త్రములనేతను వడుకుటను నేర్చినచో మన పారిశ్రామికదాస్యము తొలఁగిపోవునని హితముఁజెప్పుచున్నాఁడు. పల్లెలయందు నేతపనివాండ్లను రప్పించి ఆగ్రామమునకుఁదగినవస్త్రములను వారిచేతనే నేయించి వానినే ఆగ్రామవాస్తవ్యులు ధరించునెడల గాంధిమహాత్ముని యాశయము సఫలీకృతము కాఁగలదు. ప్రతిగృహమునందును జాతిభేదములేక నూలువడకు పనిని స్త్రీలు నేర్చుకొని పురుషులకుఁ దోడ్పడవలయును. ఇంకను బల్లెలయం దీ యాచారము పూర్తిగా నశింపలేదు. ఈవిధముగనే కమ్మరము, వడ్రంగము, మొదలగు వృత్తులను గ్రామవాసులు పోషింపవలయును. విలువయగు గనులున్న ప్రదేశములలో వాని నితరులకువిక్రయింపక గ్రామప్రజలే వానిని త్రవ్వించి అందలి లాభమును బడయవలయును.

న్యాయశాఖ:— ఇఁక నొక ప్రధానవిషయముమాత్రము మిగిలియున్నది. న్యాయశాఖానిర్వహణమునుగూర్చి నే నింతవఱకేమియు సూచింపలేదు. పల్లెలయందలి రైతులే కోర్టులకుఁ బోషకులని నిశ్చయముగఁ జెప్పనగును. పట్టుదలలకు వ్యాజ్యములను వేసి దారిద్ర్యదశకు వచ్చినవారల ననేకులను మనము కన్నారఁ గాంచుచున్నారము. కోర్టు వ్యవహారములలో మనకు జూదముకన్న నెక్కువ ఉత్సాహమును బట్టుదలయుఁ గానవచ్చుచున్నవి. ప్రతిగ్రామములోను అందున్న ప్రజలు తమ తగాదాలను దమలోనే పరిష్కరించుకొనుట అవసరము. కోర్టులకుఁబోయి అన్యాయము జరిగినను ఊరకుందురుగాని యూరివారు చెప్పిన న్యాయము మనకు రుచింపదు. పంచాయతీల నేర్పఱచి గ్రామములోని తగవులను ఎంతపెద్దతగవులయినను మనలోమనమే నిర్ణయించుకొనుట మనకును గ్రామమును మన భావిసంతతివారికిని మన దేశమునకును నెంతో శ్రేయోదాయకము. గ్రామవాసులును రైతులును బాడగుచుండ న్యాయవాదులు ధనవంతులగుచుండుట నాకెంతయు విషాదకరముగనున్నది. ఇందుల కేర్పఱుపఁబడు పంచాయతీ యిదివఱకుఁ దెలుపబడిన గ్రామపంచాయతికి భిన్నముగ నుండుటమంచిది. లేనిచోఁ గార్యభారమధికమగును. కావున గ్రామములో నైదుగురి నెన్నుకొని వారిమూలమున మీ కలహములను బరిష్కరించుకొనుఁడు. ఆసంఘమున న్యాయశాస్త్రమును దెలిసినవా రొకరు కూడనుండుట అవసరము. మనలో నైకమత్యమున్నయెడల నన్నియుఁ జక్కఁబడఁగలవు.

ధనము:— ఈకార్యభారమును నిర్వహించుటకు ధనముకావలయును. అదియంతయు నెక్కడనుండి వచ్చునని మీరడుగవచ్చును; కాని యీ వ్యయము నాలుగైదుసంవత్సరములవఱకుండును. తరువాత వ్యయమంతగా నవసరములేదు. కొంతకాలమువఱకు నీభారములోఁ గొంతభాగము ధనికులు భరింపవలయును. ప్రభుత్వమువారు యూనియనుల నేర్పఱచియు నితరవిధములుగఁ బన్నులను విధించినపుడు మనము వాటి నిచ్చుచుందుము. మనంతటమనమే పన్నులను విధించుకొనినచో నెవ్వఱును ఇవ్వరు. ఈ భావము తొలఁగవలయును. గ్రామస్థు లెల్లఱును గ్రామపాలనమునకుఁ గొంత పన్నునిచ్చుచుండవలయును.

౨. ధనికులు విరాళముల నొసఁగి తమతోడివారి సౌఖ్యమునకుఁ దోడ్పడుచుండవలయును.

3. గ్రామమందలి దేవాలయములయొక్క యీనాములను బ్రజాపరముచేసి అర్చకునకు జీతము నేర్పఱచి ఆ ధనమును బ్రజాక్షేమమునకు వినియోగింపవలయును. ౪. పర్వదినములలో గ్రామనిధికిఁ జందాలను వసూలుచేయుచుండవలయును. మొత్తముమీఁద నీవిషయ మాయాగ్రామప్రత్యేకపరిస్థితులపై నాధారపడియుండును.

ఉపసంహారము

నాకుఁదోఁచినవిధమునఁ గొన్ని భావములను క్లుప్తముగఁ దెలియఁబఱచితిని. విపుల విషయనిర్ణయము ముందు జరుగవచ్చును. కాని యీయంత్రము నిర్విఘ్నముగ నడచుటకు గ్రామవాసులయందు స్వార్థత్యాగమును సహకారభావములును బరస్పర సహనమును అత్యవసరములు. హిందూబౌద్ధ మహమ్మదీయ క్రైస్తవాది మతముల కన్యోన్య సహనము అలవడిన యీదేశమున వివిధజాతులు సోదరభావములతో మెలఁగుచున్న మన పవిత్రభూమియందు స్వీయధర్మానుసార్యములకు నిట్టి యుదారభావము లుత్పన్నములు కాఁగలవని నాకు దృఢనమ్మకముకలదు. ఎల్లఱకును ఏకాశయమేగలదు. ఎల్లఱును స్వరాజ్యమునే యభిలషించుచున్నారు. ఎల్లఱకును భారతదేశమే మాతృభూమి. ఎల్లఱును ఏకోదరులే! ఇట్టితఱి భిన్నభావములకెడ మీయరాదు. మన కార్యములందును భావములందును వర్తనమందును భారతదేశాదర్శములే భారతీయుల గౌరవమే ప్రస్ఫుటమగుచుండవలయును. జాతీయాత్మగౌరవము నిలచినపుడు స్వరాజ్యము లభ్యమైనదని చెప్పనగును. సర్వేశ్వరుఁడు సమయమునకుఁదగిన కార్యశూరతను ఉత్సాహమును బ్రసాదించుఁగాకయని ప్రార్థించుచున్నాను.

అమృతాంజనము

సకలవిధములగు నొప్పులకును సంజీవివంటిది

వెల సీసా 1-కి 0-10-0. అన్నిచోట్లను దొరకును

బొంబాయి అమృతాంజనము డిపో మద్రాసు

పోతన

(తిరుగుబోతు)

కుప్పించి యెగసిన కుండలంబులకాంతి", జిత్రించు మాయాంధ్రశిల్పి వీవు
"హాసలీలానిద్ర" లందూహాలను బెంచు, విజ్ఞానరాజ్యకవీంద్రుడీవు
"లలితరసాల. పల్లవఖాది," కోయిల, నడకించు ఆంధ్రగాయకుడవీవు
"పొడిచిన, గొట్టిన," బడుట నటించిన, నవభావకవితాంధ్ర నటుడవీవు

గీ. ప్రకృతి సౌందర్యశోభాస్వభావపటిమ, కొల్లగా బోధజేసినగురుడ వీవు
భాగవతమానసాంతర్విరాగదృష్టి, తన్మయత్వంబు గన్న వేదాంతి వీవు.

శా. దారిద్ర్యాంబుధి నీదినాడవు స్వతంత్రప్రాజ్ఞభోవీథి నెం
త్రో రాజిల్లితి రాజురీతి గుణవిద్యుచ్ఛక్తిలేశప్రభన్
రారాజున్ హారిబంటుఁ జేసితి యశోభ్రాజిష్ణు శ్రీనాథు "ఖం
గారున్" పొందగజేసి తాత్మబలదివ్యజ్యానినాదంబునన్.

గీ. పసిడిరేకుల తళుకుల ప్రతిఫలించు, బాలభానుని కరముల ప్రజ్వలించు
పుట్టతేనియసోనలపొర్లుచుండు, పట్టుపీతాంబరంబుల పరుగులిడును,
నీదుచూపులు తలపులు నీపలుకులు, నీదువలపులు ఆంధ్రావనీకవీంద్ర!

గీ. శారదావల్లకీస్వరశాంతిగీతి, నాలకించి మహాజ్ఞాన మందినావు
జ్ఞానకాంతి ప్రసారవిస్తారమునను, చీల్చితివి శారదను ముంచు చీకటులను.

సీ. మేఘోదయంబున మినమిన పురివిచ్చి, నృత్యం బొనర్చెడి నెమ్మివోలె
పౌర్ణిమచంద్రికల్ ప్రసరించగనె నింగి, కరుగ పైకెగసు సాగరమువోలె
సూర్యోదయంబైన సొగసుగా రేకుల, సడలించుకొను జలజంబువోలె
చిరకాలవిరహసంశ్లేషణసుఖముచే, పొంగిపోయెడి లలితాంగివోలె
భవదమృతనామకీర్తనోత్సవమునందు, పరవశత్వంబునొంది, భావముల డింది
మించి యాత్మార్పణంబు గావించుకొందు, పుట్టుకవిరాజ! బమ్మెర పోతరాజ!

ముప్పదితొమ్మిదవ భారతజాతీయమహాసభ, బెల్గాము

ఆరోగ్యశాఖోద్యోగులు Sanitary Workers

ఆహ్వానసంఘము - సభను జయప్రదముగా జరిపినవారు Reception committee & other workers who made the Congress's success

The 39th Indian National Congress, Belgaum

ముప్పదితొమ్మిదవ భారతజాతీయమహాసభ, బెల్గాము



స్వచ్ఛంద సేవాయువతీ బృందము

The Lady Volunteers

The 39th Indian National Congress, Belgaum

అసహాయోద్యమ చరిత్ర

పేరి చినవరహాలు గారు

ఈయుద్యమము మహాత్మాగాంధిగారిచే 1920సం॥ న ప్రతిపాదింపబడెను. దీనికి ఖిలాఫతుఅన్యాయము, పంజాబుదురంతములు, సంస్కరణములయొక్క అసంపూర్ణతయు పోషణకారణములుగ చెప్పబడెను. సత్వరస్వరాజ్యసిద్ధికి యీదౌర్జన్యరహితసహాయనిరాకరణ మొక్కటే ప్రధానసాధనమని తీర్మానింపబడెను. ఈ తీర్మానము, మొదట 1920 సం॥ సెప్టెంబరు నాల్గవ తేదీని కలకత్తాలో, శ్రీయుత లాలాలజపతిరాయిగారి అధ్యక్షతనుగూడిన ప్రత్యేక దేశీయమహాసభలో ఆమోదింపబడెను. అనేక ప్రతికూలపరిస్థితులలో, నాగపురము మహాసభలో బలపరుపబడెను.

ఈఉద్యమము అహింస, త్యాగము, సత్యము అను మూడింటిపై నాధారపడియున్నది. శాసనసభలను కోర్టులను బహిష్కరించుట, న్యాయవాదులు వృత్తిని విసర్జించుట, విద్యార్థులు ప్రభుత్వ, లేక ప్రభుత్వసంబంధ పాఠశాలలనువదలుట, బిరుదులనునిరాకరించుట, ప్రభుత్వపు దర్బారులు విందులు మున్నగువాటికి దేశీయులు వెళ్లకుండుట, విదేశవస్త్రములను విసర్జించి, వాటిస్థానే ఖద్దరును ప్రోత్సహించి ధరించుట మున్నగునవి ఉద్యమము యొక్క ప్రధానాంగములు. మహాత్ముడు దౌర్జన్యరాహిత్యము, హిందుమహమ్మదీయ సిక్కు పార్సీ సమ్మేళనము, అస్పృశ్యతానివారణము, ఖద్దరుఅభివృద్ధి యను నాల్గింటిని స్వరాజ్యముయొక్క ప్రధాన సోపానములుగా పేర్కొనియున్నాడు. ఇట్టికార్యక్రమముతోకూడిన యీఉద్యమము 1920 డిశంబరు నాగపురమహాసభయందు సర్వజనాంగీకారమయ్యెను.

1921 సం॥ మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలందు బెజవాడలో అఖిలభారత కాంగ్రెసుసంఘసభ కూడి, జూన్ మాసాంతములోపున కాంగ్రెసుక్రీడున కంగీకరించినట్టియు, పావులాచందా చెల్లించునట్టియు సభ్యులను కోటిమందిని చేర్చుటకును, తిలకుస్వరాజ్యనిధికి కోటిరూపాయలు వసూలు చేయుటకును, దేశమంతటను 20 లక్షల రాట్నములను స్థాపించుటకును తీర్మానించినది. గడువుదాటకముందే తీర్మానము రూపముజెందెను. పైతీర్మానముల ననుసరించి 2000 న్యాయవాదులు వృత్తులవదలిరి. అనేకవేలమంది విద్యార్థులు పాఠశాలల విడచిరి. కుప్పలుకుప్పలుగా విదేశవస్త్రములు దహించబడెను. మూలబడిన రాటములు పైకివచ్చెను. ముతకగుడ్డలు మల్లులాయెను. కాంగ్రెసున కుపశాఖలుగా రాష్ట్రీయసంఘములు, జిల్లాసంఘములు, గ్రామసంఘములు మున్నగున వనేకములు నిర్మింపబడెను. నియమబద్ధములగు స్వచ్ఛందసేవాదళములు స్థాపింపబడెను. ఇట్లుద్యమము తీవ్రవేగముతో ప్రజ్వలించుచుండెను.

అట్టిసమయమున, వేలకువేలు ప్రచారకులు, నాయకులు, వాలంటీరులు, 144, 108 మున్నగు సెక్షనుల క్రిందను, రాజద్రోహసభాశాసనము మున్నగు శాసనముల క్రిందను అరెస్టుకాబడి శిక్షలపాలైరి. ఒకవంక శాసనోల్లంఘనోత్సాహముతోడను, వేరొకవంక శ్రీయువరాజాగమనము, ఆసమయమున హరతాళములు, అందు నాయకుల నిర్బంధములు, విదేశత్ర మద్యవిక్రయశాలల వద్ద గస్తీలలో వాలంటీర్ల నిర్బంధములు మున్నగువాటితోడను ఉద్యమ మున్నతదశయందుండెను. ఆసంవత్సరము అహమదాబాదులో జరుగవలసిన దేశీయమహాసభకు నధ్యక్షుడుగా నెన్నుకొనబడిన, దేశబంధు దాసుగారు సకుటుంబముగా నిర్బంధింపబడి, భార్యాసోదరీలిరువురుమాత్రము విముక్తులైరి. తండ్రి కుమారులు శిక్ష బొందిరి.

ఆవత్సరము హకీంఅజ్మలుఖాన్‌గారి అధ్యక్షతను అహమదాబాదులో సమావేశమైన మహాసభలో, శాసనోల్లంఘనమున కనుజ్ఞ ఈయబడెను. గాంధిగారు, బార్డోలీతాలూకాను, స్వయముగా శాసనోల్లంఘనమునకు సిద్ధపరచి, నడిపింప బూనుకొని; తన్ను, దేశమంతయు, సమయమునుబట్టి అనుసరింపవలసినదిగా హెచ్చరించెను. ఈమధ్య, కొన్ని రాజీరాయబారములు జరుపబడెను. 1922 జనవరిలో జరిగినపార్టీలసభలో, మాలవ్యా జిన్నాగార్ల కోరికపైని, గాంధిగారు తనశాసనోల్లంఘన ప్రయత్నములను, జనవరి 31 వరకు నాపుట కంగీకరించిరి. కాని విధివశముచే రాజీప్రయత్నములు ఫలించలేదు. మహాత్ముడు తన బార్డోలీకార్యక్రమమునుగురించి శ్రీవైస్రాయిగారికి ఫిబ్రవరు 4 న యొకజాబు వ్రాసెను. ఇట్లు సర్వసన్నాహమొనర్చి తన కార్యమును ప్రారంభింపబోవు సమయమున, దురదృష్టవశమున చౌరీ చౌరా దురంతములు సంప్రాప్తించెను.

దక్షిణఇండియాయందును, యువరాజాగమన సందర్భమున బొంబాయియందును తటస్థించిన దౌర్జన్యములకే పరితపించియు యుపవసించియు ఉన్న మహాత్ముడు, యీదురాగతముల కన్నిటికి దానే బాధ్యుడనని మహావేదనను బొందెను. వెంటనే బార్డోలీలో కాంగ్రెసు కార్యసంఘమునుగూర్చి శాసనోల్లంఘన ప్రయత్నములనేకాక గస్తీ వ్యక్తి శాసనోల్లంఘనము మున్నగు వాటి నన్నిటిని దేశమందంతటను నిల్పివేయునట్లు తీర్మానించెను. దాన మహాత్ముడు చిన్నలయొక్కయు పెద్దలయొక్కయు ననేక తీవ్రవిమర్శనములకు పాత్రుడాయెను. తుదకు వేటికి చలించని మహాత్ముడు మహమ్మదీయ మిత్రులసంతుష్టికై కొన్ని యాడంబరవాక్యములతో గూడిన తీర్మానమును ఢిల్లీలోగూడిన అ. భా. కాం. సంఘసభలో నంగీకరించెను. అదియె మహాత్ముని నిర్బంధమునకు కారణమాయెననుసంగతి యందరకు నిటీవల విశదమే. ఆసభలలోనే నిర్మాణకార్యక్రమ మేర్పరుపబడెను. ఇందు పైమెరుగులు, ఉత్సాహములు లేనందున దేశము కొంచెము నిరుత్సాహము జెందెను. దీనిని దేశ మనుసరించుచో నీపాటి గమ్యస్థానమును సమీపించియుందుము. ఇంతలో మహాత్ముడు నిర్బంధింపబడుటయు ఆరు సం॥ ల విడిఖైదు బొందుటయుఁ దటస్థించెను. ఇది 1922 మార్చి సమాచారము. దీనితో నుద్యమమునకు క్రొత్తదశ ప్రారంభమాయెను. ప్రచారము తగ్గిపోయెను. కాంగ్రెసు సంఘములు సభ్యులు లేక శిథిలము కాజొచ్చెను. దేశీయులగతి 'కాపరిలేని గొఱ్ఱెలచంద'మాయె. జైలుకుబోవుచు మహాత్ముడుపదేశించిన ఖద్దరుమంత్రమును దేశము మరువజొచ్చెను. నెహ్రూ మున్నగు నాయకులు విడుదలబొంది రంగమున బ్రవేశించిరి. అంత శాసనోల్లంఘనావకాశముల బరిశీలించుటకు యిప్పటి దుస్థితికి కారణమైన శాసనోల్లంఘన సంఘమొకటి లక్నోలో అ. భా. కాం. సంఘముచే నిర్మింపబడెను. ఆసంఘము దేశమంతయు పర్యటనము సల్పి తుదకు వివాదాస్పదమును అప్రస్తుతము నగు శాసనసభా ప్రవేశసమస్యను లేవదీసెను. సంఘసభ్యులగు హకీంజీ నెహ్రూ పటేలుగార్లు ప్రవేశమును కస్తూరి రంగయ్యంగారు రాజగోపాలాచారి అన్సారిగార్లు బహిష్కారమును సమర్థింప దొడగిరి. దాసుగారుకూడా విడుదలయై ప్రవేశపక్షమును బలపరచిరి. అదివరకే మధ్య మహారాష్ట్రములలో నంకురించియున్న యీ సమస్యకు మరింతబలము చేకూరెను.

ఆ సంవత్సరము (1922) న దేశీయమహాసభ గయలో దాసుగారి అధ్యక్షతను జరిగెను. అందు పూర్వపక్షసిద్ధాంతములు జరిగి బహిష్కారపక్షమునకు విజయము కలిగెను. ప్రవేశపక్షమునకు జెందిన దాసుగారు తమ అధ్యక్షపీఠమునకు రాజీనామా నొసంగిరి. వారినాయకత్వము క్రింద ప్రవేశపక్షము వారు 'స్వరాజ్యపక్ష'మను పేరుతో నొకపక్షముగా నేర్పడిరి. బహిష్కారపక్షమునకు శ్రీమాన్ సి. రాజగోపాలాచార్యులుగారు నాయకత్వము వహించిరి. ఇక వివాదములు ప్రారంభమాయెను. కాంగ్రెసుకార్యక్రమము స్తంభించిపోయెను.

ఉభయపక్షములమధ్య మధ్యవర్తిపక్ష మొకటి రాజీకై తంటాలుపడుచుండెను. వంగరాష్ట్ర నాయకులగు మౌలానా అబ్దుల్ కలాం అజదుగారు కారాగారవిముక్తులు కాగానే రాజీకై తమ యావచ్ఛక్తిని ధారవోయ దొడంగిరి. ఇందుకై అ. భా. కాం. సంఘము అలహాబాదు, బొంబాయి, నాగపురము, విశాఖపట్టణములలో కూడి తుదకు 15-9-23 న, రాజీకారకులగు అజదుగారి అధ్యక్షతను ఢిల్లీలో అవసరమహాసభ కూడుటకు తీర్మానించిరి. ఇన్నిచిక్కులమధ్యను దేశము అకాలీ, నాగపూర్ పతాక, బోర్షదు మున్నగు సత్యాగ్రహ సంరంభములందు విజయము గాంచుచునే యుండెను.

ఇంతలో లోకవిఖ్యాతులగు ఆలీసోదరులు మున్నగు నాయకులుకూడ విడుదలయై కార్యరంగమున జేరిరి. ఢిల్లీలో నుభయపక్షములు యేదో యొకవిధముగ సమాధానపడినవి. దానిపై స్వరాజ్యపక్షమువారు గత యెన్నికలందు సామ్రాజ్యశాసనసభలోను వంగరాష్ట్ర సభలోను గొంతమట్టుకును మధ్యరాష్ట్రములో పూర్తిగాను యితరరాష్ట్రములలో స్వల్పముగాను విజయము గాంచిరి. సమాధానము శాశ్వతఫలకారిగాక తిరిగి కాకినాడ దేశీయమహాసభనాటికి వివాదలు తలయెత్తెను. కాని మౌలానా మహమ్మదాలీగారి సామర్థ్యవిశేషముచే ఢిల్లీసమాధానము తుదకు స్థిరపరుపబడెను. కాని మాంద్యస్థితి తొలగదాయెను.

స్వరాజ్యపక్షవిజయములో 'సంస్కరణముల యొక్క నిస్సారము పూర్తిగా వెల్లడియగుట, పేర్కొనదగియున్నది. మధ్యరాష్ట్ర శాసనసభ రద్దుపరుపబడి పరిపాలనా కార్యనిర్వాహకవర్గము (Executive Council) వారి హస్తగతమాయెను. వంగరాష్ట్రమునగూడ ఫలితమదియేమైనను కొద్దిరోజులలో శాసనసభ ప్రస్తుత నిర్బంధముల చర్చించుటకై కూడనున్నదట. ఇతర రాష్ట్రీయసభలందును స్వల్పసంఖ్యాకులగు స్వరాజ్యపక్షము వారు జాతీయవాదులసహాయముతో ప్రాకులాడుచున్నారు. కేంద్రశాసనసభలోగూడ జాతీయవాదుల సహాయముతోడనె కొంతవరకు విజయమును బొందుచున్నారు.

1924 సంవత్సరము ప్రవేశించెను. మహాత్ముడు జైలుకువెళ్లి రెండువత్సరములు కాజొచ్చెను. తీవ్రవ్యాధికి లోనైనను దైవకృపచే భారతీయుల కృతజ్ఞతకు బాత్రులగు కల్నలు మాడకుగారి చికిత్సచే మహాత్ముడు మృత్యుముఖమునుండి బయల్వెడలెను. ఆతరుణముననే నిర్బంధవిముక్తి గాంచెను. దేశము స్వాతంత్ర్యము గాంచి తన్ను విడిపించుననుకొనెను. అట్లు జరుగకుండుటచే యరవాడ జైలుదాటి యంతకంటె విశాలమగు జైలులోనికి వచ్చినట్లు చింతించెను. జూహూ విశ్రాంతిలో నాయకులందరితోడను సంప్రతించెను. స్వస్థశరీరుడై పరిస్థితుల నాలోకించెను. మాంద్యము నాలోకించెను. వెంటనె వాక్శూరుల కార్యశూరుల గావించుటకై అహమదాబాదులో అ. భా. కాం. సంఘమును సమకూర్చి నూలు చందా పంచబహిష్కార పునరుద్ధరణము మున్నగు తీర్మానముల ప్రతిపాదించెను. అందలి చర్చలను, నాయకులయుపన్యాసములను సభ్యులచర్యలను మహాత్ముడాలోకించి తనతీర్మానములు వోట్లచే నెగ్గినను స్వబలములోనె ప్రాతికూల్యము కనబడుటచే మిక్కిలి చింతించి దేశీయులలో తగినవిశ్వాసము కలుగువరకు వివాదము లంతమొందుటకై తన కార్యక్రమములోని ఖద్దరు హిందూ మహమ్మదీయమైత్రి అస్పృశ్యతానివారణము అను మూడింటిని నిలిపియుంచి మిగతవాటి నాపివేయ సమకట్టెను.

మహాత్ముడు. కార్యరంగమునుండి తొలగి నిర్బంధితుడుకాగానే మహాత్మునిచే నిర్మింపబడిన ఐకమత్యసౌధములు బిగటబారజొచ్చెను. ఉద్యమమున కాధారభూతములగు అహింసా త్యాగసత్యములకే భంగము కలుగజొచ్చెను. హిందూ మహమ్మదీయు లొకవంకను, మితవాద జాతీయవాదు లొకవంకను, శాసనసభాప్రవేశ బహిష్కారవాదు లొకవంకను, స్పృశ్యాస్పృశ్యు లొకవంకను తగవులాడుచుండ ఉద్యమము సాగుటెట్లు ?

యెంతవారించినను యెంతబోధించినను వినక సర్వదా పోరాటములే వృత్తిగాగల తుంటరులచే ప్రేరేపింపబడిన షహారాన్పూరు కోహాటు మున్నగుస్థలముల యందలి ఘోర హిందూ (మహమ్మదీయ) పోరాటములకు తీవ్రమగు మనోవేదనను జెంది యిందు బాధితులగు అమాయిక ప్రజల బాధలకు తానే బాధ్యుడనని అందుకు ప్రాయశ్చిత్తముగా ఢిల్లీలో మహమ్మదాలీగారి యింట నతిథిగానుండి 21 రోజుల ఘోర ఉపవాస దీక్షకు 17-9-24 న బూనుకొనెను.

ఈవార్త జపాను భూకంపముకంటె హెచ్చు వడితో ఆసేతుహిమాచలపర్యంతము నొక్కరోజులో కలవరపెట్టెను. దాని ఫలితముగా ఢిల్లీలో శ్రీయుత పండిత మోతీలాల్ నెహ్రూగారి అధ్యక్షత క్రింద నానామత సభ 26 సెప్టెంబరున కూడెను. వారమురోజులవరకు జరిగెను. ఆసభకు అన్నిరాజకీయములవారు సమస్త మతముల నాయకులు గురువులు తుదకు హిందూదేశస్థ ఆంగ్లమత ప్రధానగురువులగు మెట్రోపాలిటన్ గారు కూడ ఐకమత్యమును సమకూర్చుటకై విచ్చేసిరి. ఐకమత్యసూత్రముల నిర్మించిరి. జాతీయ పంచాయితీ యేర్పరుపబడెను. అందలి తీర్మానముల స్థలవిస్తర భీతిచే వ్రాయ బూనుకొనలేదు. మహాత్ముని ప్రాశన దినము (8-10-24) దేశమంతటిచే నైకమత్యదినముగా నెంచబడెను. ఆదినము శ్రీ ఇండియామంత్రిగారి యొక్కయు వైస్రాయిగారి యొక్కయు యితర గవర్నర్ల మతగురువుల (Bishops) యొక్కయు సానుభూతి నందెను. ఇంతటితో కలహనివారణ గాకపోయినను ఐకమత్యమునకు దృఢమగు పునాదు లేర్పడెననుటకు సందియము లేదు. ఐకమత్యావసరము గుర్తింపబడెను. 'మానవ హృదయమునుంచి పతితుడైన భగవంతుని తిరిగి మానవహృదయపీఠమున నిల్పుటకు' తానుపవసింపవలెనని మహాత్ముడు తెలిపినవాక్యము లమూల్యములు. యథార్థములు.

సురక్షితముగా దేశీయుల భాగ్యవశముచే మహాత్ముడు దీక్షను గడపెను. చిత్తశాంతిని కొంతవరకు పొందెను. దేశమందలి—ప్రధానముగా మాతృసంస్థయగు కాంగ్రెసునందలి—విభేదము బోగొట్టనిది పూర్తిగా చిత్తశాంతి గుదురు టెట్లు? ఈ ఐకమత్యావసరము అనిబిసెంటుగారికికూడ తోచెను. అదియు శుభప్రదమె. ఐకమత్యము కొరకై యామె గాంధిగారి సంక్షిప్త కార్యక్రమమున కంగీకరించెను. ఇతర రాజకీయపక్షములలో గూడ కొంతకదలిక బుట్టెను. ముఖ్యముగా కలకత్తాలో స్వరాజ్యపక్షమువారికిన్ని గాంధిగారికిన్ని సమాధానము కుదిరి యొకసమిష్టిప్రకటనను చేసిరి. ఇదియే గాంధి-దాసు ఒడంబడిక.

అందర నిశ్లేకముఖమునకు దెచ్చిన ముఖ్యపరిస్థితుల గమనించవలసి యున్నది. ఇట్టిస్థితికి బెంగాలు నిర్బంధములే ముఖ్యకారణముగా సూచింపబడెను. కలకత్తాలో 1818 రెగ్యులేషను 24 ఆర్డినెన్సుల క్రింద ప్రముఖులగు శాసనసభ్యులు వర్తకులు ప్రొఫెసరులు మున్నగువారు 76 మంది నిర్బంధింపబడిరి. అందు వంగదేశ స్వరాజ్యపక్ష నాయకులు ముగ్గురు కలరు. అత్యంత మితవాదులున్ను అత్యంత ప్రభుత్వసన్నిహితులు నగు శ్రీయుత చింతామణి రై. ఆ. శాస్త్రి మున్నగువారు కూడా యీ నిర్బంధవిధానమును నిరసించుటయే అందలి యథార్థస్థితిని వెల్లడిచేయుచున్నది. ఎట్లైననేమి యీ పరిస్థితు లన్నిపక్షములందును ఐక్యభావమును కలుగచేసినవి. అందుకు మనము కృతజ్ఞులము. గాంధి-దాసు ఒడంబడికయు దానిఫలితమే.

ఈ ఒడంబడికను స్థిరపరచుటకున్ను అన్ని రాజకీయపక్షములను కాంగ్రెసువేదికకు జేర్చుటకు గల యవకాశముల జర్చించుటకున్ను బొంబాయియందు మౌలానా మహమ్మదాలీగారి యాహ్వానముపై కాంగ్రెసుసంఘసభయు నానారాజకీయనాయక మహాసభయు గత నవంబరు 20, 21, 22 తేదీలలో సమావేశమయ్యెను. గాంధి-దాసు ఒడంబడిక యంగీకరింపబడెను. నాయక మహాసభకు మితవాద జాతీయవాద హోంరూలులీగు, స్వాతంత్ర్య, జస్టిసు, స్వరాజ్య, కాంగ్రెసు ఖిలాఫతు, మస్లింలీగు మున్నగు సమస్తరాజకీయపక్షముల ప్రతి

నిధులు, నాయకులు హాజరైరి. వంగరాష్ట్ర నిర్బంధములు పూర్తిగా ఖండింపబడెను. అన్నిపక్షముల ప్రతినిధులు గల ఐకమత్యావకాశముల సమకూర్చెడి ఐకమత్యోప సంఘమొకటి నిర్మింపబడెను. ఆసంఘమును మార్చి (1925) నెలాఖరులోపున తనరిపోర్టును ప్రచురించును. దానిపై 25 యేప్రెలు 15 తేదీని తిరిగి నాయకసభజరిగి యేదోయొక నిర్ధారణ చేయును. దేశభావిస్థితి దానిపై నాధారపడి యుండును.

కాంగ్రెసు ఆదర్శము (Creed) విషయమై వివాద సూచన లగపడుచున్నవి. మితవాద జస్టిసు మున్నగు పక్షములవారు ఆదర్శమును (Creed) సామ్రాజ్యాంతర్గత స్వరాజ్యముగా మార్ప నభిలపింతురు. ఇదివరకే స్వరాజ్యమనగా 'సంపూర్ణ స్వాతంత్ర్య' మని ప్రకటింప వలసినదని కాంగ్రెసువారు కొందరు కోరుచున్నారు. వారిసంఖ్య దినదినప్రవర్ధమానమగుచున్నది. మహాత్ముడు అన్ని రాజకీయపక్షములకు స్థానముగల యాదర్శమును నాగపుర మహాసభలో నిర్ణయించెను. అట్టి యాదర్శమును యిప్పుడు మితవాదుల సంతుష్టికై మార్ప బూనుచో యిప్పటి యుత్సాహమును కార్యదీక్షయు గల్గినట్టి 'సంపూర్ణస్వాతంత్ర్య' పక్షము వేరగుట నిశ్చయము. అప్పుడైకమత్యఫలము సున్న. మహాత్ముడు చెప్పినటుల ప్రస్తుత విశాలాదర్శమే శ్రేష్ఠతమము. ఐకమత్యోపసంఘమునకు నిదియొక ప్రధానసమస్య. తరువాత నర్ధాంగీకారము బొందిన ఖద్దరుసమస్య గలదు. ఈస్థితిలో నెట్టినిర్ధారణ చేయబడునో? ఎట్టి ఐకమత్యము సమకూడునో ? దేశ మాతురతను బొందుట సహజము.

ఈవిధముగా అసహాయోద్యమమందలి బహిష్కారములు నిలిపివేయబడినవి. ఉద్యమజనకు డగు మహాత్మునికంటె ప్రయోగోపసంహార సమయముల నెరుంగువారు లేరు. కాంగ్రెసులో బహిష్కారము లాపివేయబడినను వ్యక్తు లెంతమాత్రము వాటిని విడనాడ నవసరములేదని మహాత్ముడే సెలవిచ్చియుండెను. తగు నవకాశములు లభించగానే ఉద్యమము తిరిగి మహా వేగముతో బయలుదేరి విజయముగాంచును. అన్ని తరగతులలోను పల్లెలలోను కాంగ్రెసు రాజకీయములం దభిరుచిని జ్ఞానమును గలుగచేసిన దీయుద్యమమే. మల్లుల వెంబడి పరుగిడు యువకుల మళ్లించి దేశీయపరిశ్రమల నుద్ధరించిన దీయుద్యమమే. సేవావాంఛను దొలగించి స్వాతంత్ర్యభావమును గలిగించిన దీయుద్యమమే. డాంబికమును రూపుమాపి బీదల కన్నవస్త్రముల నొసంగినదియు నిదియే. అహింసా తత్త్వమును బోధించినదియు నిదియే. భౌతికదృష్టినుంచి ఆధ్యాత్మిక మార్గమును బోధించినదియు నీయుద్యమమే. దేశావసరములనుబట్టి తాత్కాలికముగ విరమించబడినను ఉద్యమముయొక్క ఆధ్యాత్మికతత్వము నిలిచియే యున్నది. అది మరువ దగినది కాదు.

సంకీర్తనము

సా. సూర్యనారాయణ శర్మగారు

ఎన్నేనివిధంబులఁ బరు లెన్ననిమ్ము చెన్నటులై
నిన్నేనమ్మితి గాంధీ నిరుపమగుణరత్నకంధి॥ ఎ॥
ఆపన్నులఁ బ్రోవగ ని-ర్వ్యాపారులనుం గావఁగ
తాపసిజనచక్రవర్తి - ధరలో నవతారమెత్తి॥ తె॥
రాగద్వేషములఁ గోసి - భోగము లన్నిటిని బాసి
సాగరగంభీర ! కర్మయోగంబును బోధ నేసి॥ తె॥
విన్నాఁడను నీనామము - వీనులార నీసామము
కన్నులార నీరూపము-గాంచినఁ బోవదె పాపము॥ ఎ॥
ఎప్పటికిని నీదుమాట - తప్పదనుచు సాటసాటఁ
దిప్ప లనుభవించునాఁట- దెలియనగును సుకవిబాట॥ ఎ॥
వింత భవజ్జీవితంబు - వినయగుణసుసేవితంబు
సంతస్సంభావితంబు - సంతతనత దైవతంబు॥ ఎ॥
పరమతపోబలసమేత - వరమణిరత్నఖనివ్రాత (?)
భరతమాతబంధము లెడఁ-బాయుత నీకరుణచేత॥ ఎ॥
క్రూరదారుణాహంకృతిఁ - గూల్చుమహోదారాకృతి
కారణజన్మునిఁ గని మతి-సూరన నేఁడయ్యె సుకృతి॥ ఎ॥

స్వరాజ్య సంపాదనయందు స్త్రీల విధ్యుక్తధర్మము

శ్రీమతి పులవర్తి కమలావతీదేవిగారు

స్వరాజ్యమన నేమి ? చాలమందికి స్వరాజ్యమన నేమియో తెలియనే తెలియదు. కొంత మందికి తెలిసినను దానిని తప్పులుగ నిర్వచించెదరు. ఈ రకపు మనుష్యులు చాలమంది కలరు. మనము స్వరాజ్యము ఎందుకొరకు అడుగుచున్నాము ? స్వరాజ్యమును బడయుటకు మనము తగియున్నామా, లేదా? ఏవిధముగ దీనిని బడయవలయును ? ఎవరియొద్దనుండి దీనిని బడయవలయును ? ఏ ప్రయత్నము చేసి మనము యీ మహా యత్నమును కొనసాగింప వలయును ? ఈ యూహలన్నియు ప్రజలమనస్సుల తట్టుచుండును. మనల నేలుచున్న వారు మనజాతివారు కారు. ఆంగ్లేయగవర్నమెంటు మంచిదా చెడ్డదాయనుమాట అటుంచుడు. ఇప్పుడు మనము యోచించునది స్వరాజ్య పరరాజ్యముల విషయమైయున్నది. పూర్వము హైందవ దేశమున చాలరాజ్యము లుండెడివి. కొన్ని రాజ్యములలో మహమ్మదీయులు మరికొన్నింట రసపుత్రులు యింక కొన్నింట హిందువులు తదితరచోట్ల మహారాష్ట్రులు రాజ్యము నొనరించుచుండిరి. ఇవియన్నియు మంచివా చెడ్డవా అను విషయమై మనము పిమ్మట యోచింతము. ఈ రాజ్యములన్నియు అస్తమించిన పిమ్మట బ్రిటీషు ప్రభుత్వము నెలకొల్పబడినది.

ఆరాజ్యము లెట్లు అస్తమించినవో చరిత్రకారులు మనకు తెలుపనే తెలిపియున్నారు. ఇప్పటి పరిపాలనక్రమమును విచారింతము. ఆంగ్లదేశపు కాలేజిలయందు చదువుకొన్న కొందరు యువకులు హిందూ దేశమునకు బంపబడుచున్నారు. వారివల్లనె రాజ్యక్రమము నడపబడుచున్నది. చక్రవర్తిత్వము అనునది ఒకపదము. చక్రవర్తియనువాడు వ్యక్తి. ఈ పరిపాలనమంతయు సాగించుచున్నది చక్రవర్తికాదు. ఏదేశమైనను సరియే యేదోఒక విధమైన రాజ్యాంగమును రాజును లేక కొనసాగుట దుర్లభము. ఏదేశమున రాజుండడో యేదేశమున ప్రతినిధిసభవారు నిష్కల్మష హృదయములతో రాజ్యాంగమును నడపరో అట్టిదేశమున బుద్ధిమంతు డుండరాదని మహాభారతము నుడువుచున్నది. అట్టిస్థలముల ప్రజల ఆస్తికి భద్రములేదు. ఏసమయమున స్త్రీలమానము లపహరింపబడునో తెలియరాదు. రాజులేని రాజ్యమునందు దోపిడులు బందిపోటులు విస్తారము జరుగుచుండును. అందుచేత యేదో యొక విధమైన గవర్నమెంటు ఉండియే తీరవలయును. కృతయుగములో రాజే ఉండెడివాడు కాడు. అప్పటి ప్రజలు ధర్మబుద్ధి కలవారై రాజులేకుండగనే యొకరికొకరు పరోపకార చింతతో నుండెడివారు. కాని చరిత్ర యుద్భవించినది మొదలు రాజుగాని రాజ్యాంగముగాని లేకుండ జరిగిన దేశములేదు. కనుక ఏదోఒకవిధమైన ప్రభుత్వముండియే తీరవలయును. పూర్తిగా ప్రజలు అందరును కలిసి ప్రభుత్వమగుట దుర్లభము. అందువల్లనే రెండువిదములగు రాజ్యాంగములు కలిసి యొక ప్రభుత్వమగుచున్నది. ఒకటి సలహా చెప్పు ప్రజాప్రతినిధిసభ. రెండవది దాని నమలులో నుంచు రాజ్యప్రభుత్వము. ఈ రెండు రాజ్యాంగములు కలిసియే ఒకదేశమును పరిపాలించుచున్నవి. ఆంగ్లేయులు హిందూదేశమునుండి వెడలిపో నక్కరలేదు. ఆంగ్ల దేశస్థుల క్రిందనే ఆంగ్లజాతి క్రిందనే మనము మన హక్కులను సంపాదించుకొన వలయును. ఆంగ్ల దేశస్థుల క్రింద మనహక్కులను బడయుట రాజద్రోహము కానేరదు. హిందూదేశ రాజ్యాంగ విషయముల నాలోచించవలసినవా రెవరు? మన దేశము నెటుల పరిపాలించవలయునో మనము తెలుపగలుగుదుము. ఇంగ్లండు దేశమున చక్రవర్తి యున్నాడు. రాజ్యాంగవిషయములలో నెట్టితప్పును జేయరాదని యొకనియమము కలదు. చక్రవర్తి యెప్పు

డును తప్పును జేయనేచాలడు. ఎందుకనిన అతనికున్న అధికారము నామమాత్రము. అతనికున్న అధికార మంతయు ప్రధానమంత్రి యెట్లు చెప్పిన అట్లు చేయవలసినదే. అచ్చటి రాజ్యాంగమును నడుపువారు వేరు; రాజు వేరు. రాజు యెల్లప్పుడును ఒకడే. మంత్రులు ప్రతి అయిదేండ్లకు ఒకరు మారుచుందురు. ఈ మంత్రుల యొక్క పరిపాలనను యెవరైన విమర్శించినచో అది రాజద్రోహమగునా? ఇంగ్లండులోనిది ప్రతినిత్యము జరుగుచునే యుండును. ఎప్పుడు ప్రజలకు మంత్రులకు సంఘర్షణవచ్చునో అప్పుడెల్ల మంత్రులు రాజీనామా యిచ్చుచునే యుందురు. అంతమాత్రమున రాజున కేమి నష్టము ? మన స్వరాజ్యయత్నముకూడ నట్టిదే. మన హిందూదేశమును ఎవరు పరిపాలించుచున్నారు? చక్రవర్తి వచ్చి పరిపాలించుచున్నాడా? ఒకవేళ ఆతడు వచ్చినయెడల దేవతామూర్తి నూరేగించినట్లు ఊరేగించి ప్రజలు భక్తిని కనబరచవలసినదే. అది మనవిధి. అయితే ప్రభుత్వ మెవ్వరివల్ల నడపబడుచున్నది? ప్రభుత్వ సేవకులవల్ల నడపబడుచున్నది. మన హిందూదేశ ప్రభుత్వమును కొనసాగించుచున్న ముఖ్య సేవకుని పేరు స్టేటు సెక్రటరీ. అతనిక్రింద వైస్రాయి, గవర్నరు, కలెక్టరు, పటేలు, పోలీసు మొదలగు ఉద్యోగస్థులవల్ల ప్రభుత్వము నడపబడుచున్నది, 'నేడీ కలెక్టరు మాకక్కరలేదు. మరియొక కలెక్టరు కావలసియున్నది.' అని కోరిన అది రాజద్రోహ మగునా? 'ఈ గవర్నరు అక్కరలేదు; మరియొకగవర్నరు కావలయు' ననిన రాజద్రోహ మగునా? ఎవరును దీనిని రాజద్రోహమని యుండలేదు. స్టేటుసెక్రటరీ యెవరిసేవకుడో మనము కూడా ఆచక్రవర్తి ప్రజలమై యున్నాము. 'ఈ స్టేటు సెక్రటరీ మన కక్కరలేదు. యీ వైస్రాయి మనకక్కరలేదని తీర్మానములు తయారుచేసినచో అది రాజద్రోహ మగునా? కాజాలదు; కాదు. అటులనే మనమిప్పుడు కోశాధికారమున ఉన్నవారిని తప్పించి ప్రజలచే నెన్నుకొనబడిన ప్రతినిధులకు కోశాధికార మిమ్మని యడుగుచున్నాము. ఇదియే స్వరాజ్యము. అని తిలకుమహారాజు నహమ్మదాబాదు నగరమున నుపన్యసించుచు నుడివెను.

అట్టి స్వరాజ్యమును బడయుటకు గాంధి మహాత్ముడు సహాయనిరాకరణమును ప్రారంభించెను. దేశమున ననేకమంది తమకు తోచినరీతిని సాయపడుచున్నారు. ఇట్టిస్థితియందు భారతస్త్రీల కర్తవ్య మేమి అని మనము యోచింపవలయున్నది.

సహాయ నిరాకరణ తత్త్వమును పూర్తిగ బోధపరచుకొన్నవారు ఆంగ్లేయులను ద్వేషింపజాలరు. సహాయ నిరాకరణతత్త్వమున ద్వేషమునకు స్థానమే లేదు. ప్రేమచేతనే పాలకుల మనసు త్రిప్పుకొన బ్రయత్నింపవలయును. అహింస దీనికి ముఖ్యప్రాణము. అహింస పిమ్మట ఖద్దరు దానిస్థాన మాక్రమించుచున్నది. ప్రతియేటను ప్రవాహామువలె దేశమునుండి పోవుచున్న అపారధనము ఖద్దరువలన నాపబడును. కావున ప్రస్తుత పరిస్థితులలో ప్రతిస్త్రీయును రాట్నచక్రమును చేపట్టవలయును. శ్రద్ధతో నూలు వడకవలయును. ఏనాడింటింటను రాట్నలక్ష్మి వెలయునో, ఏనాడు హైందవ నారీమణులు ఖద్దరు తప్ప నొండు ధరింపరో నాడు దేశము సుభిక్షమగును. దేశము స్వరాజ్యమును పొందగలుగును. పురుషుల కన్న స్త్రీల కెక్కుడుకాలము తీరుబడి యుండును. ఆ తీరుబడిసమయముల నెల్ల రాట్నమునకై వినియోగించినచో భారతమాతకు దారిద్ర్యము బాపినవారగుదురు.

పురుషుడు ధనసంపాదనాసక్తుడగుటచే ఆతనికి సాధారణముగా తీరికయే యుండదు. స్త్రీకన్నో యట్లు కాదు. దినమున కధమము మూడుగంటలైన స్త్రీకి వ్యవధి యుండితీరును. అట్టిసమయమున నూలువడకినయెడల నెంత బాగుండును? ప్రతియింటను అటులనే చేయుచో మహాత్మునిమన మెంత ఆనందమయమగును! మహాత్ముడు ఇరువదియొక్క దినములు ఉపవసించి మృత్యుముఖమున బడనున్నచో సయితము రాట్నమును వడకుట మానలేదు. మనము వడకినబట్ట మనము గట్టుకొన్నచో మన కెంత హాయిగనుండును! అదియునుగాక ఇంట వడకిన నూలుతో నేయబడిన బట్ట చాలకాలము మనును. చాలమంది పిల్లలు గలవారు తమకు వడకుటకు తీరుబడి

లేనియెడల తుదకు ఖద్దరుబట్టలనైన కట్టినయెడల ఎందరో బీదవాండ్రకు అన్నము కల్పించిన వారగుదురు. పాశ్చాత్య వాసనలు, పాశ్చాత్యమోహము మనకు కండకండకును బట్టుటచే మనవారు ఫ్యాక్టరీలను స్థాపించుచున్నారు. పాటకజనము వానియందుపనిచేయవలసియున్నది. వానియందు స్త్రీపురుషులు పనిచేయుచుందురు. ఫ్యాక్టరీలకేగు స్త్రీలు అనేకకారణములవలన తమ మానమును గోల్పోవవలసి వచ్చుచున్నది. రాట్నమన్ననో యింట గూర్చుండు ఘోషాస్త్రీలకు సయితము అన్న మిడజాలియున్నది. కదురు కవ్వము దిరుగుచున్న కాటకముండదు. సుప్రసిద్ధ రసాయనిక శాస్త్రపరిశోధకుడగు ప్రఫుల్లచంద్రుడు కాటకస్థలములయం దీరాట్నమును ప్రవేశపెట్టి పెక్కుమంది దీనవనితల కన్నమును గల్పించినాడు. రాట్నము దారిద్ర్య మహాభూతము పాలిటి విష్ణుచక్రము. ఇట్టి సమయమున ప్రతిహైందవ వనితయును రాట్నమును చేపట్టి తనవిధి నెరవేర్చుగాత.

చంద్రప్రశంస

వెలగపూడి దానయ్య చౌదరిగారు

(గీతమాలిక)

చందమామ! తారావళి సార్వభౌమ!
యమలగుణధామ! ధవళధామాభిరామ!
వెల్లఁదనముగ జగమెల్ల వెలుఁగఁజేసి
చలువలను గ్రుమ్మరించెడి జాణవీవు
పేదవాఁడు ధనాఢ్యుఁడ న్భేద ముడిగి
సమత వెన్నెలఁ బఱపెడి జాణవీవు
కష్టసుఖముల భేదంబుఁ గనుట మాని
సస్యములఁ బెంపఁజూచెడి జాణవీవు
దివ్వెయే లేక చీఁకటి దేవులాడు
దీనజనములపాలిటి దివ్వె వీవు
దుఃఖసాగరమునఁబడి తూలిపోవు
నరుల నానందమునఁ దేల్చు నావవీవు
రేల దొంగలుసొచ్చి హరింపకుండఁ
బరుల ద్రవ్యంబుఁ గాపాడు బంటవీవు
నిన్నుఁ గనువారలకునెల్ల నెమ్మితోడ
ఘనతరానంద మొనఁగూర్చు ఘనుఁడవీవు
కీర్తికామ! కృపాధామ! కినిసి నిన్ను
నీకు నీవె ప్రకాశింప నేర వనుచు
నెలనెలకు వృద్ధియును క్షయం బెలయుదనుచు
రేలఁ దస్కరుఁబోలి చరింతువనుచుఁ
జోరు లనిశంబు దూషించుచుందు రనుచుఁ
బద్మములచేత నిరసింపఁబడు దటంచుఁ
దివిరి విరహులఁబట్టి వేధింతు వనుచు
నెందఱో యన్నివిధముల నెంచుచుంద్రు
వారిపల్కులు సర్వంబు వాస్తవములె
యగును; గాని నే నారీతి ననఁగఁబోను
జగతి స్వాభావికంబుగా జనులయందు
దోషచయ మెట్టివారికిం దోఁచుచుండు
నెట్టిదోషంబు లేనివాఁ డీశుఁ డొకఁడె
కానదానికి నేమాయెఁగాని చంద్ర!
యెన్నఁగావచ్చు విధుఁడని నిన్ను జగతి,—

అసహాయోద్యమము—పూర్వోత్తర భాగములు

భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు

మనరాజకీయ జీవితమునందును, అదేవిధమున మనజాతీయజీవితమునందును, ఒకశకము ముగియవచ్చుచున్నది. ముగిసినదనియేకూడ చెప్పవచ్చును. గతనాలుగుసంవత్సరములయందును దేశమునందెల్ల గలిగినప్రబోధమేమి, నెలకొల్పబడిన ఉజ్జీవమేమి, మనచరిత్రయందు నిస్సందేహముగ నొకశకముగ నెంచబడదగును. నాలుగుసంవత్సరములక్రిందట అప్పటికి ప్రపంచమునందంతటను అపూర్వమైన సాంఘిక, రాజకీయ పునర్నిర్మాణకార్యక్రమమును మన ముపక్రమించితిమి. మనకు అట్టికార్యక్రమనిర్వర్తనముమూలమున జయము వెంటనే చేకూరగలదనువిశ్వాసము మనము గలిగియున్నట్లు ఇప్పుడు నొక్కి చెప్పనూలేము, చెప్పకపోనూలేము. ఏయుద్యమమైనను లక్ష్యములేక పనిచేయదుగదా! దానికి పరమావధి యుండవలెను. అట్టిపరమావధిని చేరుటయే జయమనిపించుకొనును. కాని అఖండమైనసామ్రాజ్యమును ఒక్కసంవత్సరములో తలక్రిందులుచేయగలమని ఏయుద్యమకారకులును చెప్పజాలరు. అందుచే కొంతజయము మనము పొందవలెననుఆశ మన కుండియున్నను, పరిపూర్ణజయము మనకు లభింపలేదని విచారపడవలదు. మన ముద్దేశించిన ఈజయమును ఇంచుకైన మనము పొందితిమా? నైతికప్రపంచమునందు కానిమ్ము, భౌతికప్రపంచమున కానిమ్ము—అన్ని యుద్ధములందును, సేనానిఒక్కడే ధ్వజమును ఎత్తుటకుగాని దింపుటకుగాని సమర్థుడు. అయినను ఒక్కసారి యుద్ధము విరమింపబడినపిమ్మట, పూర్వచరిత్రనంతను నొక్కసారి దృష్టిలో నుంచుకొని, అందలిలోటుపాటులను పరిగణించుకొనుటకు ప్రతిభటునకును అధికారము గలదు.

మొదటిలోపములు

ఈ చరిత్రయొక్క వివిధాధ్యాయములను పరిశీలింపగ ప్రతిదశయందును కొన్నితప్పటడుగులు పడినట్లు స్పష్టమగుచున్నది. వీనిని గ్రహింపవలెననిన ప్రారంభమునకు బోవలెను. అసహాయోద్యమము ఉపక్రమింపబడినపుడు ఉద్యమస్థాపకుని మనస్సునందు కొన్ని ప్రత్యేకపుఉద్దేశము లుండియుండెను. ప్రజలు వీనిని గ్రహించి వానిసిద్ధికొఱకు పనిచేయవలెనని ఆయన తాత్పర్యము. 1920 వ సం. ఏప్రిల్ తొమ్మిదవ తేదీని, గాంధిమహాత్ముడు ఈ నిరంకుశ ప్రభుత్వమునకు మనము సహాయముచేయవలదని నిర్ధారణ చేసినపుడు, పంజాబు హత్యలకు పరిహారము నొందవలెననియు ఖిలాఫతుద్రోహము సరిపుచ్చబడవలెననియు మాత్రమే, ఆయన ఉద్దేశించి యుండెను. కలకత్తాలో గావింపబడిన ప్రత్యేకపు తీర్మానమునందు మొట్టమొదట నీవిషయము సూచింపబడియున్నది; కాని నూర్లకొలది పోయినప్రాణములను పునరుద్ధారణచేయజాలనట్టియు, వేలకొలది వైకల్యమునొందిన అంగములను బాగుచేయజాలనట్టియు ఇట్టి పరమావధి ప్రజలకు నచ్చలేదు. గాంధిగారి బావుటాక్రింద చేరవలెనని అనేకులు సంకల్పించినను దొరతనమువారి క్షమాపణమాత్రమే ఇంత యుద్యమమునకు ఫలముగ గోరుట వారికి సంతృప్తిని గలిగింపకపోయెను. ఇంక ఖిలాఫతువిషయమై ఎక్కడనో ఖుస్తుంతునియా (కాంస్టాంటినోపిల్) లో మనము జయముపొందవలెననుట జనులకు అర్థముగాలేదు. అందుచే స్వరాజ్యస్థాపనమే లక్ష్యముగ నుండవలెనని జనులు గోరగ గాంధిమహాత్ముడు, అయిష్టముగనందుల కంగీకరించి నాగపురమునందు తీర్మానమును విపులముచేసెను; కాని లక్ష్యసిద్ధికై వినియోగింప వలసిన సాధనములను ఎక్కువ ఖచితము గావించెను. కలకత్తాయందు విదేశవస్త్ర విసర్జనము మాత్రమె నిరూపింపబడియుండ నాగపురమునందు ఖద్దరులోనికి కాంగ్రెసుయొక్క దృష్టి మరలింపబడి కాంగ్రెసుకార్యక్రమముచుట్టును దౌర్జన్యరాహిత్యమనుగిరి గీయబడెను. ఇట్లు 1920 వ సంవత్సరము డిశంబరులో నాగపురమునందు స్వరాజ్యసిద్ధికొఱకే అసహాయోద్యమము నవలంబింపవలె ననెడుదాసు ప్రభృతులకు లొంగిపోయినట్లు కనుపించుచు ఖద్దరు దౌర్జన్యరాహిత్యము లను రెండు నిర్బంధములను దేశీయమహాసభచే నంగీకరింపజేసి ఒకచేతితో కళ్లెమును సళ్లించినట్లు కనుపించుచు రెండవచేతితో కళ్లెమును బిగించెను.

రెండవ అధ్యాయము

అంతట రెండవఅధ్యాయము 1921-జూలైలో ఆరంభించి అప్పటికే ఖద్దరు జనులదృష్టినేకాక మనంబులను గూడ ఆకర్షింపసాగెను. ఇరువదిలక్షలరాటములు నూటపదిహేనులక్షల రూపాయిలు, అరువదిలక్షల సభ్యులు-స్వరాజ్యస్థాపన కింతకన్న నేమికావలెను? ఇంతియకాక అసహాయోద్యమము కేవలము దొరతనమువారిపై దాడివెడలుటమాత్రముకాక సంఘమును పునర్నిర్మాణము గావించుకొనుటయనుతత్వము జనుల కలవడి, అస్పృశ్యతానివారణయనియు మద్యపాననిషేధమనియు జనులు వివిధములగు సదుద్యమములను సాగించుచుండిరి. జూలైమాసమునకు సక్రమముగ నాచరణలోనికి రావలసిన విషయము రాటములయనంతరము మగ్నమైయుండ, దీనినిగూర్చి విశేషము శ్రద్ధజరిగియుండక, అప్పటికప్పుడే శాసనోల్లంఘన మనుశబ్దము కాంగ్రెసుమంటపములందెల్ల ప్రతిధ్వనించుచుండెను. శాసనోల్లంఘనఘోష మొట్టమొదట 1921వ సం. మార్చిమాసమునందే బెజవాడలో జరిగినసభలో వినబడి, పిమ్మట సంయుక్తరాష్ట్రములోని హర్దాయిజిల్లాయొక్కయు ఆంధ్రదేశములోని గుంటూరుమండలముయొక్కయు ప్రోత్సాహముచే, ఆసంవత్సరము జూలైమాసములో బొంబాయినగరమునందు తీవ్రమగుచర్చనీయాంశ

మునుచు, కట్టకడపటకు కాంగ్రెసువారిచే నెన్నడును, తీర్మానరూపకముగ సంకల్పింపబడని, మద్యపానపుటంగళ్లవద్ద గస్తీవేయుట మున్నగు రూపముల దాల్చినఉత్సాహమునైన ఆమోదింపవలసిన యావశ్యకతను గల్పించి, భారతప్రపంచమునంతను సంక్షోభపరుప దొడంగెను. అంతట ప్రజలయభినివేశముచేతను నభీష్టముచేతను నింకను నిలుపుదలచేయబడుచున్న శాసనోల్లంఘనము 1921- నవంబరుమాసమునందు దొరతనమువారిచర్యలచే అనివార్యమయ్యెను.యువరాజుగారు మనదేశమునకురావలదని మనమెన్నిసార్లు ఎన్నివిధముల ప్రతిఘటించినను,అధికారవర్గమువారు గమనింపక,ఆయన తమపరిపాలనకు చేయూతనిచ్చునట్టుల,ఆయననిచ్చటకు రప్పించి, కాంగ్రెసును సందిగ్ధావస్థలోనికి దెచ్చిరి. ప్రజలు ఆయనకు స్వాగతములియ్యవలెనా, లేక యుపేక్ష చేయవలెనా? వారిరాకకు సందర్భించిన కార్యములనెల్ల బహిష్కరించుటతప్ప కాంగ్రెసువారికి గత్యంతరములేక బొంబాయి కలకత్తా మద్రాసు నగరములయందెల్ల పరిపూర్ణబహిష్కారము అవలంబింపబడెను. అదివరకే దౌర్జన్యరాహిత్యతత్త్వము ఏకారణముచేతనైననేమి, మాలిగాక్, మాటియాలి, ఆలిగర్, మున్నగుకొన్ని ప్రదేశములందు భంగపడి బొంబాయిలో యువరాజుగారిరాకసందర్భమున అనగా 1921వ సం. నవంబరు17వ తేదిని జరిగిన హత్యలవలనను అల్లరులవలనను, గాంధిమహాత్ముడు నాలుగుదినముల ఉపవాసముచేయవలసిన యావశ్యకమును గల్పించెను. అంతకు 12రోజుల పూర్వమే డిల్లీనగరమునందు జరిగిన అఖిలభారత కాంగ్రెసుకమిటీసభయందు శాసనోల్లంఘనము నిశ్చయింపబడి - అందుకుగాను ఎట్టినిర్ణయము లుండవలెనో ఖచితముగ వివరింపబడియుండెను. వ్యక్త్యుల్లంఘనముచేయు ప్రతిమనుష్యుడును నూలు వడుకగలిగియుండవలెననియు దౌర్జన్యరాహిత్యనియమము వాచా కర్మణా ఆచరింపవలెననియు సమిష్టిశాసనోల్లంఘనమునకు నూటికిఅరువదికి తక్కువకాకుండ ఆప్రాంతమునం దుత్పత్తియైన ఖద్దరును కట్టవలెననియు ఆప్రాంతమున మద్యపానమును అస్పృశ్యతయు తీసివేయబడి జాతీయవిద్య వ్యాపకమునందుండవలెననియు డిల్లీ తీర్మానము నిరూపించి యుండ ప్రజలయొక్క ఉత్సాహ మెంతవరకును అధికారతిరస్కారమునకై యత్నించుచుండెను. కాని నిర్మాణకార్యక్రమమునందు కార్యరూపము దాల్చి యుండలేదు. అసహాయోద్యమమునందు సవినయశాసనతిరస్కారము ఉన్నదా లేదాయను విషయము చర్చనీయాంశమై యుండుటయేకాక చర్చనీయాంశమని బొంబాయి, బెజవాడ సభలయందుకూడ అంగీకరింపబడియుండ కాంగ్రెసువారి ప్రత్యేకపు అనుమతిలేకయే సమిష్టిశాసనోల్లంఘనమునకు మూర్తీభావమైన పన్నులనిరాకరణము 1922 వ సంవత్సరారంభమున అవలంబింపబడి దేశమునంతను తల్లడిల్ల జేసినది.

నాగపూరు తీర్మానమునందు "గవర్నమెంటుతో స్వచ్ఛంద సాంగత్యము" మొదలు "పన్నులునిరాకరణము"వరకు అసహాయతత్త్వమును నవలంబింపవలెనని నిర్ణయింపబడినమాట నిజమే. కాని యీ చివరను ఆ చివరను చెప్పినవిధులకు మధ్య అనేకతరగతులను, దశలను, సోపానములను దాటవలసియుండెను. ఇట్లు గవర్నమెంటు ఉద్యోగస్థుల అభిమానము సంపాదించి పోలీసువారిని సిపాయీలను గవర్నమెంటుసేవ చేయకుండ నిరుత్సాహపరచుచు చివరకు పన్నులనిచ్చుట మానివేసి దొరతనము వారిని వశీకరణ చేసుకొనవలెనని అసహాయోద్యమపుతీర్మానముయొక్క భావము. ఇందు ననుసరించి "పోలీసువారికి సిపాయిలకు, ప్రజలకును దినదినాభివృద్ధిచెందుచున్న మైత్రిని గమనించుచు వారలు తమపైఉద్యోగుల ఉత్తరవుల ననుసరించుటకొరకు తమదేశమును ధర్మమును వెనుకకు దొక్కుటకు తిరస్కరింతురుగాక"యనిమాత్రమే నాగపూరుతీర్మానమునందు సూచింపబడెను. ఒక్క కరాచీపట్నమునందు జరిగిన ఖిలాఫత్ మహాసభయందుమాత్రము ఆలీసోదరులు ఈతీర్మానముయొక్క అంతరార్థమును గ్రహించి సిపాయీలు, గవర్నమెంటుకు పనిచేయరాదని ఉత్సాహపరచుచు తీర్మానము గావించిరి. వీరు 1921 వ సంవత్సరం సెప్టెంబరున పట్టుబడినమీదట అక్టోబరుమాసములో దేశమునందంతటను 20,30 వేల వేదికలపైనుండి ఈఘోషయే ప్రతిధ్వనించుచుండెను. ఇట్లు వ్యక్తిశాసనోల్లంఘనము అనివార్యమై 1921 వ సంవత్సరం నవంబరునందు గాంధిమహాత్ముడు తనయొక్క అభినివేశముచేతను, నూతనమార్గమును, ఉపక్రమించుటకు బదులు ఉపక్రమింపబడిన నూతనమార్గమునకు సత్యము, దౌర్జన్యరాహిత్యము, అను సరిహద్దులు ఏర్పాటు చేయవలసివచ్చినవాడయ్యెను. ఇట్లు నాగపూరుతీర్మానమునందు నిరూపింపబడిన దౌర్జన్యరాహిత్యము " వాచా కర్మణా " అని మాత్రమే నిర్వచింపబడియుండ డిల్లీయందు "ఉద్దేశరీత్యా", కూడా యని నిర్బంధింపబడియుండెను. మరియు డిల్లీయందు శాసనోల్లంఘనకుడు స్వయముగా వడకడము నేర్చుకొన్నవాడై యుండవలెననియు, నిరంతరము వడుకునూలుబట్టనే ధరించుటకు పూనుకొనియుండవలెననియు, తనయొక్క ప్రవర్తనయందు అస్పృశ్యతను భారతజాతీయతకు కళంకమని భావించువాడుగా నుండవలెననియు కట్టుదిట్టములు చేయబడినవి.

తరువాత అధ్యాయము భావగర్భితమై యున్నను కొద్దికాలమును మాత్రమే, ఆవరించుకొనియున్నది. అహమ్మదాబాదు కాంగ్రెసునకు ముందు ఒకపక్షముదినములును, కాంగ్రెసుజరిగిన వారమురోజులును— ఈ ఇరువైరెండురోజులలో చారిత్రకాంశములైన చర్యలు జరిగియుండినమాట మనమందరెరుంగుదుము. రీడింగుప్రభువుకును, గాంధిగారికిని జరిగినసంధిరాయబారములలో "గాంధిపారబడి పాడుచేసె"నని దాసుగారు చెన్నపట్టణమునందు చెప్పినమాట దేశమునంతను కలవరపరచెను. ఒకవేళ గాంధిగారు రీడింగుగారిషరతుల నంగీకరించి 20-వ డిశెంబరు 1921 సంవత్సరపు ఏర్పాట్లప్రకారము రౌండుటేబిలు కాన్ఫరెన్సుకు ఒప్పుకొనుచు, ఫత్వాఖైదీలయొక్క విడుదలను, కల్లుఅంగళ్లవద్ద గస్తీలకు అనుమతిని కోరనియెడల రౌండుటేబిలుకాన్ఫరెన్సు జరిగియుండెడిదే. సమయస్ఫూర్తిపరుడైన ఆంగ్లేయుడు యువరాజుగారి పర్యటనకాలమును శాంతముగ గడుపుకొని ఎప్పటియాట ఆడుచు, కపటపుసంధిప్రయత్నములను భంగపరచెడివాడే. ఇట్టిశిథిలప్రయత్నము నూతనోద్యమమునకు మంచిపునాది అయ్యెడిదే; కాని గాంధి యుక్తిపరుడు కాడు. యుద్ధములోని సేనాని కాడు. స్వల్పకాలములో ప్రజలకు జయముచేకూరిన దను విశ్వాసము గలిగించి వారి మనములను

రంజింపజేయుటచే వారిని వశీకరణచేసికొనవలెనను ఊహాపోహలుకలవాడుకాడు. ఆయన తాను స్వయముగ బార్డోలీ, ఆనంద్, తాలూకాలయందుచేయబూనిన శాసనోల్లంఘనప్రయత్నములచే సత్యము దౌర్జన్యరాహిత్యము అనురెండుధర్మములయొక్క జయమును స్థాపించదలచినవాడు. ఈయనకు ప్రజలయందుగలవిశ్వాసము మెండు. మేలిగాను, మేటీయారీ, ఆలీఘుర్, బొంబాయి, మద్రాసు, ధార్వారు మున్నగుప్రాంతములయందు చూపబడిన దౌర్జన్యము ఈయనమనస్సును వైకల్యము పొందింపలేదు. కాని చౌరిచౌరాయందు అగ్నిహోత్రమునందు కాల్చివేయబడిన 22 పోలీసువారియొక్కమరణముచే ఈయనకు భావవిప్లవము గలిగి అది అయిన ఆరురోజులకుబార్డోలీ తీర్మానము మూలమున 1922 సంవత్సరము ఫిబ్రేవరు 12 వ తేదీని అసహాయోద్యమగతిని గాంధిగారు మరలింపజేసిరి.

ఇంతవరకును గాంధిగారి నిర్బంధముతో అంత్యమైన చరిత్రను మూడుఅధ్యాయములుగా విభజించి తెలియపరచితిమి. నాలుగవఅధ్యాయము ఉద్యమముయొక్క అధోగతికిసంబంధించినది. గాంధిగారునిర్బంధింపబడిన రెండు సంవత్సరముల కాలమునందును జరిగినవిషయములు ప్రజలు మరచియుండరు. దేశముయొక్క విముక్తికొరకు నిర్మింపబడనైయున్న సౌధమును తలపెట్టిన మహాశిల్పి మాయమైనవెంటనే అల్పులగు వడ్రంగులు, కమ్మరులు, కాశీలు కలిసి ఒకరిపనిని ఒకరును అందరును శిల్పియొక్క పనిని శిథిలపరచిరి. సౌధముయొక్క పునాది అదివరకే దుర్బలమై యుండుటచే సౌధముకూడ అచిరకాలములో క్రుంగిపోయెను. తమయొక్క సౌఖ్యములను త్యజించిన భాగ్యవంతులు చిరకాలము కష్టములను సహించలేకపోయిరి. వృత్తులను మానుకొనిన మధ్యతరగతి మనుష్యులు క్షుత్పిపాసలచే పీడితులు కాదొడంగిరి. విశ్వాసపూరితులగు పేదవారు భక్తిని గోల్పోయిరి. అందరి మనంబుల యందును సందేహము పొడసూపెను. నాగపూరు తీర్మానమునందు అసహాయోద్యమముయొక్క జయమునకు ప్రజలలో పరిపూర్ణ పరస్పర సహాయభావమును, హిందూమహమ్మదీయ మైత్రియు ఆవశ్యకమని సూచించియుండ అందులకు విరుద్ధముగ ప్రజలలో తమలో తమకు అసహాయోద్యమము జనింప ప్రారంభమయ్యెను. ఎట్టివైమనస్యములు 1920–21 సంవత్సరములందు కాంగ్రెసుచే నిర్మూలముచేయ యత్నింపబడెనో అట్టి వైమనస్యములను కాంగ్రెసుపేరటనే 1924 వ సంవత్సరములో స్థాపింపబడెను. ప్రజలయొక్క ఆదరణచే గాంధి మొదటలో జయముపొందియుండ వారియొక్క అవిశ్వాసముచే గాంధి పరాజితుడయ్యెను. అట్టిసందర్భమున గాంధి తనయొక్క పరాజయమును అనావశ్యకపు పటాటోపములచే గప్పిపెట్టక సత్యమును వెలిబుచ్చి ప్రజలు అసహాయోద్యమపు తత్త్వమును గ్రహింపలేదనియు ఆయుద్యమమిపుడు నడువజాలదనియు,దాసు,నెహ్రూప్రభృతులకు వారి అభిమతములప్రకారము ప్రవర్తించుటకు పరిపూర్ణమగు అనుమతి నొసంగవలెననియు దేశమునకు సలహాయిచ్చియున్నారు. ఢిల్లీలో జరిగిన కౌన్సిలు తీర్మానము కాకినాడలో ఆమోదింపబడి బెల్గాంలో బలపరుపబడినది. ఇంకా కాన్పూరులో ఏమిజరుగనైయున్నదో మన మూహింపజాలము. శాసనసభలయందు నిర్బంధముగ ఎల్లరును ప్రవేశింపవలసినది కాంగ్రెసుతీర్మానించినచో మనము విస్మయము పొందనక్కరలేదు. కాని, ఉద్యమము ప్రారంభించిన నాలుగుసంవత్సరములకు తిరిగి నిర్మాణకార్యక్రమమును పూని అసహాయోద్యమముయొక్క పునాదులను బలపరుపవలయునని దేశము కనుపెట్టినది. ఇందుచే మనఉద్యమము జయము పొందలేదని మనము నిరుత్సాహపడవలసిన పనిలేదు. ఇంతవరకు అసహాయోద్యమముయొక్క అపజయములనే వర్ణించియుంటిమి. ఉద్యమముయొక్క జయములనుకూడ మనము గమనించవలసి యున్నది.

ఒకవ్యక్తియొక్కగాని, ఒకజాతియొక్కగాని, భాగ్యభోగ్యములు ఇంచుకహీనముగ నున్నచో నీచదశయందున్నవనియు, ఇంచుక ఉచ్చదశయందున్నచో ఉత్కృష్టదశయందున్నవనియు లోకులు భావించుట యాచారము. ఇది ముఖ్యముగ నూతనోద్యమములకు వర్తించును. ఏయుద్యమమయిన సెలయేటిఉత్పత్తిస్థానమువలె సన్ననిప్రవాహముగ ప్రారంభించి అతివేగముతో ప్రవహించుచు రానురాను శాఖాసమ్మేళనముచే మహానదిగా పరిణమించురీతిని వర్ధిల్లినపుడు ఆయుద్యమము బహుజనులమనంబుల నాకర్షించుటయేకాక వారియామోదమును మెప్పునుగూడ పొందగలదు. భాగ్యవంతునికే ఇంకను ధనము చేకూరినట్లు జయమార్గమునందున్న ఉద్యమమునకు విజయము దినదినప్రవర్ధమానమగుచుండును. కాని ఒక్కసారి మార్గము మరలినచో భాగ్యమంతయు సమసిపోయి పేదరిక మెట్లుఅబ్బునో అటులనే విజయము సమసి పరాజయము వాటిల్లును. ఏజనులు శిలాగ్రమునుండి లోయలలోనికి దుమికియు అగ్నిహోత్ర ప్రవేశము నొనర్చియు తమ త్యాగశీలమును చాటించిరో వారలే కాలపరివర్తనమునందు విశ్వాసమును, ఉత్సాహమును గోల్పోయి అభివృద్ధికంతకును, శత్రువైన "సందేహ"మను గొప్ప పెనుభూతమునోట బడుదురు. సందేహముచే నిరాశజనించును. ఏఆదర్శములు మనలను ఈభౌతికప్రపంచకమునుండి లేవనెత్తి భావప్రపంచకమునందు ఓలలాడించెనో అవి స్వప్నతుల్యములుగ కనుపించి మనలోని యల్పత్వమును పైకిలాగ మొదలిడును. మనపతనము మనకు తెలియుటకుముందే విధిప్రేరితమైన మనయపజయము నగాగ్రములనుండి లోకమునకు వెల్లడింపబడును. ఇదియే విధాతయొక్క వ్రాతయని మనస్సును సమాధానపరచుకొని మనయొక్క సహజమైనట్టి జడత్వములోనికిని,మాంద్యములోనికిని, స్వార్థములోనికిని మనము తిరిగి, ప్రవేశింతుము. భారతవర్షము తాను ఈనాలుగుసంవత్సరములను తనయెదుట నుంచుకున్న ఆదర్శమును పొందియుండలేదను ఆత్మనిందయందు కాలము గడుపుచున్నది. 1921 వ సంవత్సరమునందు ఒకసంవత్సరములో స్వరాజ్యస్థాపనము చేయవలెనను నిశ్చయము ప్రజలను ఆవేశపఱిచి యుండెను. కాని ఈప్రపంచమునందు మనశక్తికిని మనఅవగాహనకునుమించిన గొప్ప శక్తులు గలవు. వానిబలముచే మనము లక్ష్యసిద్ధి పొందజాలక పోవుట తటస్థించినది. "ఇంకను తరుణము రాలేదు" అను ఊతపదము అధికారవర్గమువారియొక్క సామాన్యమంత్రము అయియున్నది. మనకుమాత్రము అది కేవలము మిషకాక జాతీయఉద్యమమును సక్రమమార్గమున నుంచు సూత్రముగ పరిణమించుచున్నది. మనము పొందిన గొప్పవిజయము మనము గత మూడుసంవత్సరములలో జయించిన విషయములలోకన్న మనము ఓటుచెందిన విషయములలోనే ఎక్కువగ ఇమిడియున్నదనుమాట నిస్సంశయము. నిజముగ రాంసే మాక్డొనాల్డు మంత్రి ఇటీవల వ్రాక్రుచ్చినరీతిని "అపజయమువంటి ఆనందదాయకమగు అనుభవము మరియొకటిలేదు." ఎందుచేతననగా అపజయము వచ్చినవెంటనే దానికారణములను గనిపెట్ట మనము యత్నింతుము. మనగృహమును మనము సర్దుబాటుచేసికొందుము. మనభటుల క్రమవరుసను మనము తిరిగి మార్చుకొందుము. మనసేనానియొక్క అప్రతిహత అధికారము స్థాపించుకొన యత్నింతుము. ఎంతవరకు యుద్ధవిరామము గౌరవహీనమగు సంధికి మార్గము కాకుండ నుండునో ఎంతకాలము క్రొత్తపోరాటమున కది సన్నాహముగ నుండునో అంతకాలము మన పూర్వప్రయత్నములు అపజయము గలిగింపనేరవు. నిజమైన జయమునకు వలయు

యత్న ప్రమాణము కనుపెట్టునట్లుచేయుటయే అపజయముయొక్క ఉద్దేశమును అర్థమును అయియున్నదని మనము గ్రహింపవలెను. అపజయపరంపరలే జయమని నిర్వచించినచో నది అతివ్యాప్తిదోషమునకులోనుగాదు.

అసహాయోద్యమము కొఱకు మహాత్యాగములు గావించినవారికి ఇట్టి హేతువాదమువలన సంతృప్తి గలుగకపోవచ్చును. ఆత్యాగములును లోకవిదితము లగుటచే నిచ్చట వర్ణింప నావశ్యకము లేదు. కాని కేవలము వేదాంతమార్గము ననుసరించి మాత్రమే మనము గావించిన ప్రయత్నముల కంతకు ఫలితము గలిగనదని మనము సంతసింపవలసినదా యనుసంశయమును మనము తీర్పవలసియున్నది. అంతేకాదు. ప్రాపంచిక ప్రమాణములనుబట్టికూడ మనకుచేకూరినజయము ఎన్నదగినది. కాని ఇంతకంటె ప్రజలు నైతికసందర్భములను, భావములందును పొందినజయము పెక్కుమడుంగులు జాతీయతా నిర్మాణమునకు సహాయభూతముగ నుండుననుటకు సందియము లేదు. ప్రజల దృక్కోణములు పూర్ణముగ మార్పుచెందినవి. జయాపజయములకు ప్రమాణములుగూడ పరివర్తనము పొందినవి. ఇటీవలివరకు జాతీయతయనగ, రాజ్యాంగమునందు అధికారసంపాదనమనియు, ఉన్నతోద్యోగ స్వీకారమనియు ప్రజలు తలంచుచున్నమాట వాస్తవము. కాబట్టి రాజకీయాభిలాషలును, ఆదర్శములును స్వతస్సిద్ధముగ సంకుచితములై యుండుటయేకాక, కొద్దిపాటి ఆంగ్లవిద్యావంతులగు భారతీయులకే కట్టుబాటైయుండెను. ఈపరిస్థితులిప్పుడు మారినవి. ఇప్పుడు స్వరాజ్యమనగ ప్రజాసామాన్యము యొక్క జన్మహక్కు అని నిరూపింపబడినది. ఓటునిచ్చు ప్రతివాడును సభ్యార్థి కన్న గొప్పవాడనని గ్రహించుచున్నాడు. రాజకీయవాతావరణమునందు ధనముయొక్క యల్పత్వము స్థిరపరుపబడినది. జాతియొక్క నైసర్గికమగు శక్తిసామర్థ్యములును, లోపములును కనిపెట్టబడినవి. ఇప్పుడు భారతజాతియంతయు తనపాదములమీద తానునిల్చుకొని తనజీవితమును తాను వర్ధిల్ల జేసికొనవలెనని నిశ్చయమును పొందినది. ఇట్టి భావప్రాబల్యముచే పూర్వపుఆడంబరములును, పటాటోపములును సమసి పైదుస్తులకన్న లోపలిశీలమే ప్రధానమనువిషయము రాజకీయవాతావరణమును సంచలింపచేయుచున్నది. పదిసంవత్సరములనాటి విద్యార్థికిని పేరునకును, ఇప్పటివారికినిగల తారతమ్యమును ఎవరు కనిపెట్టజాలకుందురు.

ఇదంతయు కంటికి కనుపించుభౌతికవిధానములయందు గల్గిన మార్పు. ఇంక మానసికనైతిక ప్రపంచమునందు గావింపబడిన మార్పులు మనము గమనించినచో నవి అద్భుతముగ గాన్పించును. మనయొక్క మేధాశక్తి విశేషముచే మనము స్వరాజ్యము స్థాపించుకొనగలమనికాని పొందగలమనికాని ఇదివరకు మనకుండియున్న భావము ఇప్పుడు నిర్మూలము చేయబడినది. ఇది తానేషానాటిమాట. ఇప్పుడు మనము రాజకీయపోరాటము చతురంగపు ఆటవంటిదని తలంచుచు, మనము చేయవలసినదంతయు కాయలను గదుపుటయే అని, సంతుష్టి పొందుచుంటిమి. ఈవిధము ఆట కట్టింపచేయగలమని వెర్రిఊహపాలయితిమి కాని, పదిసంవత్సరముల కాలము ఆఊహననుసరించి జాతీయోద్యమమును మనము నడిపినపిమ్మట, మననైతికబలముచేతనే స్వరాజ్యమును స్థాపించుకొనవలసియున్నదను తత్వమును గ్రహించియున్నాము. కాని ఈనూతన ఆదర్శమునందు ప్రజలకు గలిగినవిశ్వాసము దుర్బలతను జెంది, పూర్వపుసంకుచితాభిప్రాయములకు తిరిగి వారలోనైనారు. కడపటకు తిరిగి చతురంగపునీతికై మనము ఆధారపడుచు ‘షహ’ అనిచెప్పుటకైన మనకు శక్తికలిగినచో సంతుష్టిచెందవచ్చునని తొనుచున్నాము.

అసహాయోద్యమముయొక్క విజయము నైతికసంబంధమైనదనియు ఆధ్యాత్మికసంబంధమైనదనియు చెప్పునప్పుడు కొందరికి యిది అతిశయోక్తియని సందియము పొడసూపవచ్చును. దీని యర్థమేమన అధికారకాంక్షతోను ఉద్యోగకాంక్షతోనుకూడిన రాజకీయములు పరిశుద్ధము కావింపబడి ఉన్నతాదర్శప్రేరితములైనవని చెప్పవచ్చును. ఇందువలన సామాన్యఅసహాయవాది తోటి ప్రచారకులకన్న ఎక్కువ నీతిమంతుడనికాని నిజాయతి కలవాడనికాని ఎవరును చెప్పజాలరు. అసహాయవాదులలోపములు అనేకములు. వీనిలో ముఖ్యమైనది, అహంకారము. మనము జయము పొందకుండుటకు కారణములుకూడ నివియె. మనలో మనము పోటీపడక ఒకరితోనొకరు సకాలమున తోడ్పడినచో వీరుచూపినయపూర్వ త్యాగమునకు ఎక్కువ సంతృప్తికరమగు ఫలము లభించెడిది. బాలురుపట్టపరీక్షయం దుత్తీర్ణులగుటకు రెండుమాసములుముందు తమలక్ష్యమును త్యజించి అసహాయప్రవాహమునందు ఈదసాగిరి. న్యాయవాదులు తాము వర్ధిల్లనైయున్న వృత్తులను వదలివేసి లేమిని దారిద్ర్యమునుస్వీకరించిరి. గవర్నమెంటు ఉద్యోగములను వదలినవారిసంఖ్య అల్పమైనది కాదు. ఇంకవెల్లడిలేకయే న్యాయస్థాన బహిష్కారావలంబనముచే ధనము పోగొట్టుకొని లోలో నిక్కట్లుపడినవారిబాధలు వారికే తెలియును. ఇంక కారాగారవాసములు కావించిన 30000 మందినిగూర్చి ముచ్చటించుట కిది తరుణముకాదు. ముచ్చటింప నావశ్యకమును లేదు.

ఇట్టిమహనీయుల నావేశపరచిన ఆదర్శములెట్టివి? ఒక్క క్షణములో భారతజాతీయతా జీవితలక్షణములన్నియు మారిపోయినవి. భారతవర్షము మరియొక సామ్రాజ్యములో నుండ నెంతమాత్రము నంగీకరింపదు. ఇంతేకాక తాను విముక్తిచెందిన పిమ్మట సామ్రాజ్యతత్వమును ఎన్నటికిని అవలంబింపదు. పాశ్చాత్యదేశములను పెనుభూతములై పీడించుచున్న సైనికపారిశ్రామిక విధానములను వానికి మూలాధారమైన పోటీభావమును నిర్మూలముచేసి భారతజాతియందేకాక అంతర్జాతీయధర్మముగ పరస్పరమైత్రిని సహాయమును స్థాపింప యత్నించుచున్నాము. సభ్యతకు లక్షణములు గృహపరిశ్రమలు ఏజాతికైన వ్యక్తత గలదన్న ఆజాతికి సంబంధించిన సేగాడు, కమ్మరి, కుమ్మరి, కాసీ, విశ్వకర్మ, మొదలైన ప్రాచీనవిద్యావంతులే ఆజాతికిని ఆసభ్యతకును వ్యక్తతను కలిగించువారని యర్థము. మిల్లుల యజమానులుగాని ఫ్యాక్టరీలను కట్టువారుగాని, ఫిరంగులను పోతపోయువారుగాని మందుగుండుసామానును చేయువారుగాని సభ్యతకు వ్యక్తత నొసంగజాలరు. అంతవరకేల! సభ్యతనే సృష్టింపలేరు. కావున భారతదేశముయొక్క యభిమానమును ఖద్దరువైపుకు మరలించినామనినఅర్థము. ఈదేశముయొక్క ఆర్థికనిస్సహాయత్వమును, తొలగించి అన్నవస్త్రములు లేని ప్రజలకు తిండిగుడ్డ యిచ్చుచున్నామనియె కాదు. ఈదేశముయొక్క ప్రాచీనతను పునరుద్ధారణచేయుచు పాశ్చాత్యదేశములకు మార్గదర్శకులమైనాము. ఇట్లు జాతీయతాసిద్ధికొరకై కాక అంతర్జాతీయతాసిద్ధికొరకుకూడ మనము తోడ్పడుచున్నాము. స్విట్జర్లెండు అమెరికాదేశములలోని తత్వవేత్తలు గాంధిమహాత్ముని సంస్తుతించు కారణ మిదియె. మతములు సొచ్చినట్టియు, జనమాన్యచరితులు పుట్టినట్టియు, ఈ ప్రాచీనదేశమునందు సత్యమును పునస్థాపన చేయుటకు గాంధిమహాత్ముడు చేసిన యత్నములయొక్క అర్థము[illegible] నివియె. నిన్న మొన్నటివరకు భారతవర్షము మతావేశముచే రాజకీయములను మరచినదని మనయందు నిందమోపబడియుండెను. అట్టి [illegible] ఈరోజున రాజకీయసందర్భములను ఆధ్యాత్మిక తుల్యముగ గావించినందులకు [illegible] యెల్లప్రపంచముయొక్కయు మెప్పునకు పాత్రమైనాము

చెన్నరాజధాని విషయములు

సింగంపల్లి వేంకటాద్రి గారు

చెన్నరాజధానికి చెన్నరాష్ట్రమనియు, ఫోర్టుసెంటు జార్జి రాజధాని అనియు, మదరాసు ప్రెసిడెన్సీ అనియు అందురు. ఇది హిందూదేశములో దక్షిణ భాగమున విస్తరించి యున్నది. 950 మైళ్లు పొడవును, 450 మైళ్లు వెడల్పును కలిగియున్నది. ప్రాగ్దక్షిణ పశ్చిమభాగములందు హిందూమహాసముద్రముచేతను, ఉత్తరభాగమున మైసూరు, హైద్రాబాదు మొదలుగాగల రాజ్యభాగములచేతను చుట్టబడియున్నది. ప్రాక్పశ్చిమతీరముల నంటి గొప్ప పర్వతశాఖలు రెండు వ్యాపించియున్నవి. ఈరెండును నీలగిరులయొద్ద కరస్పర్శన మొనర్చుకొనుచున్నవి. రాజధానిశీతోష్ణస్థితి వర్షపతనము యీపర్వతశాఖల వ్యాప్తిపైన నాధారపడియున్నవి. పడమటితీర భూములందు ఏటేట 150 అంగుళముల వర్షమును, తూర్పుతీరభూములందు 50 అంగుళముల వర్షమును, లోభాగములందు 23 అంగుళముల వర్షమును కురియుచుండును. తూర్పుతీరమున తరుచుగా తుపానులు వచ్చుచుండును. గోదావరి, కృష్ణ, కావేరి నదులు ముఖ్యములైనవి. గోదావరి 898 మైళ్లును, కృష్ణ 800, కావేరి 472 మైళ్లును పొడవున ప్రవహించుచున్నవి.

తూర్పుతీరభూములందివి గొప్పముఖద్వారము (డెల్టాలు) లేర్పరచికొనుచున్నవి. ఇవిగాక ఉత్తరపినాకిని, పాలేరు, దక్షిణ పినాకిని, వైఘ, తామ్రపర్ణి నదులు మరికొన్నిగలవు. వరి, చోళ్లు, కంబు, రాగి, ప్రత్తి, చమురుగింజలు, మిరెపకాయలు, పొగాకు, చెఱకు, అరటి, తమలపాకులు, కాఫి, తేయాకు, రబ్బరు, సింకోనా, సుగంధ ద్రవ్యములు విశేషముగ పండును. వేరుసెనగ యిటీవల విపరీతముగ నభివృద్ధి జెందుచున్నది. ఫలజాతులలో కొబ్బెర, పోక, చింత, మామిడి ముఖ్యమైనవి. పడమటితీరమున లక్షలకొలది ఏకరముల కొబ్బరితోటలు గలవు.

అడవులు

రాజధానిలో 20000 చ. మైళ్ల విస్తీర్ణముగల అడవులు గలవు. ఇవిగాక తిరువాన్కూరు, కొచ్చిన్ మొదలుగాగల స్వదేశరాజ్యములలోను, జయపురం వెంకటగిరి మొదలగు జమీనులలోను మరికొన్ని అడవులుగలవు. రమారమి 48 లక్షల రూపాయల ఆదాయము ప్రభుత్వమునకు రాగలదు.

కాఫి, తేయాకు, రబ్బరు, ఏలకులు తోటలు

చెన్నరాజధానిలో మొత్తముమీద కాఫి, తేయాకు, రబ్బరు, ఏలకులతోటలు 350 గలవు. వీటిలో మిగుల పెద్దతోట విస్తీర్ణము 4,800 ఏకరములు. మిగుల చిన్నతోట విస్తీర్ణము 20 ఏకరములు. ఇందు మించుగా యున్నవియు విదేశీయులవే. ఈతోటలపై పాలుపడు మొత్తముమీద 450 లక్షల రూపాయలు వచ్చును.

స్వదేశ రాజ్యములు

రాజధానిలో తిరువాన్కూరు, కొచ్చిన్, పుదుకోట్టై, బంగనపల్లి, సొండూరు అను 5 స్వదేశరాజ్యములుగలవు. వీటిలో నాల్గవది మహమ్మదీయప్రభువుచేతను, మిగిలినవి హిందూ ప్రభువులచేతను పరిపాలింప బడుచున్నవి. వీటిలో మిగులపెద్దది తిరువాన్కూరు. దీని విస్తీర్ణము 7625 చ. మైళ్లు. జనసంఖ్య 4006, 602. వీటిలో మిగుల చిన్నది సొండూరు. విస్తీర్ణము 160 చ. మైళ్లు. జనసంఖ్య 11665. ఇయ్యది బళ్లారిజిల్లాలో గలదు.

రాజ్యమందలి భాగములు

రాజధానిలో నున్న స్వదేశరాజ్యములుపోగా శేషించిన భాగమంతయు 26 జిల్లాలుగ విభజింపబడియున్నది. చెన్నపట్టణము ప్రత్యేకముగ ఒకజిల్లాగ పరిగణింపబడుచున్నది. జిల్లాలన్నిటిలో మిగులపెద్దది విశాఖపట్టణముజిల్లా. విస్తీర్ణము 16805 చ. మైళ్లు. జనసంఖ్య 3192229. మిగులచిన్నది (మదరాసుగాక) నీలగిరిజిల్లా. విస్తీర్ణము 982 చ. మైళ్లు. జనసంఖ్య 126519. రాజధాని మొత్తము విస్తీర్ణము 142260 చ. మైళ్లు. రాజధాని యందంతటిలో 52 డివిజన్లును 109 తాలూకాలును, 40 జమీందారి, ఏజన్సీ డివిజన్లును, 1027 రెవిన్యూ ఫిర్కాలును, 35291 రయితువారీ ఈనాము గ్రామములును, 574 యూనియన్లును గలవు.

జనసంఖ్య-భాషలు-మతములు

స్వదేశరాజ్యములతో కలిపి చెన్నరాజధాని మొత్తపు జనసంఖ్య 42794155. 1911 సం॥ లెక్కతో బోల్చిచూడ 1000 కి 11 చొప్పున అభివృద్ధి గన్పట్టుచున్నది. పురుషులు 21100158 స్త్రీలు 21693997 పురుషులకంటె స్త్రీలు 593839 అధికముగ గలరు. జనులలో 100 కి 89 చొప్పున హిందువులును, 7 మహమ్మదీయులును, 3 క్రైస్తవులును, 1 అన్యులును గలరు. 1911 జనాభా లెక్కతో బోల్చిచూడ హిందువులలో 100 కి 2 చొప్పునను, మహమ్మదీయులలో నూటికి 4 చొప్పునను, క్రైస్తవులలో నూటికి 14 చొప్పునను అభివృద్ధిగలదు. హిందువులలో 100 కి 4 బ్రాహ్మణులును, 17 నురు నిమ్నజాతులవారును గలరు. జనసమ్మర్ద విషయములో హిందూదేశములో చెన్నరాజధాని, బంగాళము, ఐక్యమాగాణములు, బీహార్ & ఒరిస్సా రాజ్యముల తరువాత నాల్గవస్థానము వహించు

చున్నది. రాజధానిలోగల పురుషులలో 100 కి 44 వివాహితులును, స్త్రీలలో 100 కి 48 వివాహితులును గలరు. వివాహమైన పురుషులలో 100 కి 4 చొప్పున భార్యాహీనులును, స్త్రీలలో 100 కి 19 మంది విధవరాండ్రును గలరు. పురుషులలో పునరుద్వాహ పద్ధతి యుండుటయే యింత వ్యత్యాసమునకుగల కారణము. 1911 సంవత్సరము జనాభాలెక్కతో పోల్చిచూడ పట్టణవాసుల సంఖ్య 100 కి 12 చొప్పున హెచ్చినది. పల్లెజనులు పట్టణములకు మూగుచున్నారు.

వలసపోవుట

హిందూదేశములోని యితరరాజ్యములకు వలసపోయినవారి సంఖ్య 917000. విదేశములకు వలసపోయినవారి సంఖ్య 814000. చెన్న రాజధానిలోగల అన్యులు 21000. ఎంత వ్యత్యాసమో చూడుడు? విదేశములకు వలసపోయినవాదిలో 100 కి 55 గురు సింహళమునకు బోయియుండిరి.

వృత్తులు

రాజధానిలో 100 కి 71 మంది వ్యవసాయమువలనను, 13 మంది పరిశ్రమలవలనను, 10 మంది యితరపనుల వలనను, 6 వ్యాపారమువలనను జీవనము చేయుచున్నారు. మొత్తముమీద జనులలో 100 కి 49 మంది పాటుపడువారును, 51 మంది కుడిచి తిని కూర్చుండువారును గలరు.

చేతిమగ్గము

చెన్న రాజధానిలోగల చేతిమగ్గముల మొత్తము. 169403 జిల్లాలన్నిటిలో గుంటూరు, ఉత్తరఆర్కాటు, తిన్నవెల్లి, సేలము, చెంగల్పట్టు, నెల్లూరు జిల్లాలలో ఒక్కొక దానియందు 10000 కంటె అధికముగ గలవు. వీటిలో గుంటూరు అగ్రస్థానము వహించుచున్నది.

వర్తక-వ్యాపారస్థితి

1922-1923 సంవత్సరములో రాజధానియందు 804580000 రూపాయల వర్తకము జరిగియుండెను. దిగుమతి వ్యాపారముకంటె ఎగుమతి వ్యాపారమువలన 2060000 రూపాయలు ఆదాయము వచ్చెను. అనగా మొత్తముమీద ఒక్కొకమనిషికి వ్యాపారమువలన వచ్చిన ఆదాయము 0-1-6 అని చెప్పవచ్చును. 1922-23 లో చెన్న రాజధానినుండి మాత్రమే 391537 పశువులు విదేశస్థులకు విక్రయింపబడి విదేశములకు గొంపోవబడెను. ఇక వ్యవసాయ మభివృద్ధి జెందుటెటుల? 14234 టన్నుల తోళ్లు, చర్మములు ఎగుమతి యాయెను. పశుసంఖ్య ఎంత విపరీతముగ క్షీణించుచున్నది! 1653322 టన్నుల వడ్లు బియ్యము ఎగుమతిచేయ బడెను. కఱవుబాధ తప్పుటెట్లు? దిగుమతివస్తువులలో ముఖ్యమైనవి నూలువస్త్రములు, లోహములు, యంత్ర సామగ్రులు మొదలుగాగలవి. 1922-23 లో యునైటెడ్ కింగ్డమ్‌నుండి మాత్రమే 320 లక్షల రూపాయల వస్త్రములు దిగుమతి యాయెను. 147 లక్షల రూపాయల నూలు దిగుమతి యయ్యెను. 1921-22 లో 242 లక్షల రూపాయల నూలువస్త్రములు దిగుమతి యాయెను. దిగుమతి సరకులలో పట్టు అగ్గిపెట్టెలు తప్ప తక్కినవన్నియు విశేషముగ ముప్పాతిక ముప్వీసము యునైటెడ్ కింగ్డమ్ నుండియే వచ్చుచున్నవి. బ్రిటిష్‌వస్తు బహిష్కార మెటుల కొనసాగ గలదో దురూహ్యము. కాబట్టియే మహాత్ముడు సమ్మతింపకుండెను.

విద్యా విషయములు

కళాశాలలు:—మొదటితరగతి కళాశాలలు (Art Colleges) 19, రెండవతరగతి కళాశాలలు 31 యును గలవు. వీటిలో స్త్రీలకు జెందిన మొదటితరగతి కళాశాలలు 2 ను, రెండవతరగతి కళాశాలలు 4 ను గలవు. కళాశాలలో 10 మాత్రమే ప్రభుత్వమువారిచే స్వయముగ పోషింపబడి పాలింపబడుచున్నవి. ఇవిగాక వ్యవసాయ కళాశాల 1, ఎంజనీరింగు కళాశాల 1, ఫారెస్టు కళాశాల 1, న్యాయశాస్త్ర బోధకకళాశాలలు 2, వైద్యకళాశాల 1, బోధనాభ్యాసక కళాశాలలు 5, స్త్రీవైద్య విద్యాలయము 1, వైద్య విద్యాలయములు 6, స్త్రీబోధనాభ్యాసక కళాశాల (ప్రత్యేకము) 1, పశువైద్య కళాశాల 1, యునుగలవు. వీటిలో 8 మాత్రమే ప్రభుత్వముచే పోషింపబడుచున్నవి.

ఉన్నతవిద్యాలయములు:—సెకండరీస్కూళ్లలో 34 ప్రభుత్వమువారిచేతను, 199 స్థానికసంస్థలచేతను, మిగిలినవి ప్రయివేటు సంస్థలచేతను పాలింపబడుచున్నవి.

ప్రాథమిక విద్యాలయములు:—771 ప్రభుత్వమువారిచేతను, 10341 స్థానికసంస్థలచేతను మిగిలినవి యితర సంస్థలచేతను నడుపబడుచున్నవి. 84 బోధనాభ్యాసక విద్యాలయములు ప్రభుత్వాదరణమున నడుపబడుచున్నవి.

ఇవిగాక మరికొన్ని పరిశ్రమ విద్యాలయములు గలవు. విద్యాశాఖ దేశస్థుడగు మంత్రి యాధీనముననున్నను విద్యావ్యాప్తి ఎంత మాత్రము సంతృప్తికరముగ లేదు. విద్యాశాఖకై యీసంవత్సరము ప్రత్యేకింపబడిన ధనము 16681600 మాత్రమే. ఇది అత్యల్పము. దేశాభ్యున్నతి విద్యావ్యాప్తిపైనను, విద్యావిధానముపైనను ఆధారపడియుండును.

గ్రంథ నిలయములు

రాజధానిలో పేరొందిన గ్రంథనిలయములు 117 గలవు. ఇవిగాక కళాశాలలకు, విద్యాలయములకు, న్యాయవాది సంఘములకు జెందిన మరికొన్ని గ్రంథాలయములు గలవు. ప్రఖ్యాతగ్రంథనిలయములు:—(1) తంజావూరునందలి తంజావూరు మహారాజాశరభోజి సరస్వతీమహాల్ గ్రంథాలయము. ఇయ్యది 16 వ శతాబ్దమున స్థాపింపబడెను. 4525 ఆంగ్ల, ఫ్రెంచి, జర్మన్, గ్రీక్ గ్రంథములును, 573 సంస్కృతగ్రంథములును, 23000 తాళపత్ర గ్రంథములును, 3562 దేశభాషాగ్రంథములును గలవు. ప్రపంచమునంగల గ్రంథాలయములలో మిగుల పెద్దదిఅనియు ముఖ్యతమమైనదనియు ఒకపాశ్చాత్యుడభిప్రాయమిడెను. పిమ్మట మదరాసునందలి సారస్వతసంఘ గ్రంథనిలయము, సర్వకళాశాల గ్రంథాలయము, కన్నెమర లైబ్రరి, రాజమహేంద్రవరమునందలి గౌతమీ గ్రంథనిలయము మిగుల గొప్పవి. కడపటిదానియందు 16000 గ్రంథములు గలవు.

పత్రికలు

చెన్నగరమునుండి హిందు, స్వరాజ్య, జస్టిస్, న్యూఇండియా, మదరాసు మెయిల్, డైలి ఎక్స్‌ప్రెస్, టు-డే అను ఆంగ్ల దైనిక పత్రికలు 7 ను, 151 దైనిక, వార, పక్ష, మాస ఆంగ్లదేశభాషాపత్రికలును వెలువడుచున్నవి. వీటిలో ఆంధ్రపత్రిక, స్వదేశమిత్రన్, ఇండియన్ రెవ్యూ అనునవి సుప్రసిద్ధములు. రాజధానిలోని నానాభాగములనుండి 213 దైనిక, వార, పక్ష, మాసపత్రికలు వెలువడుచున్నవి. వీటిలో విశేషభాగము దేశభాషలందు ప్రకటితమగుచున్నవి. మలబారు జిల్లానుండి 29, చెంగల్పట్టు జిల్లానుండి 20, గుంటూరు జిల్లానుండి 18 యును పత్రికలు వెలువడుచున్నవి. మొత్తముమీద రాజధానినుండి 163 పత్రికలు ఆంగ్లమునను, 100 తమిళమునను, 68 మాత్రము ఆంధ్రమునను, 83 మళయాళమునను, 36 కన్నడమునను, 20 ఉర్దూభాషయందును, 4 ఓఢ్రమునను, 109 పలుభాషలయందును వెలువడుచున్నవి. ఆంధ్రులు ఆంధ్రేతరులకంటె పత్రికాపఠనమున వెనుకబడి యున్నారనుటకు లజ్జయగుచున్నది. మళయాళములో పత్రికా ప్రచురణ మెక్కుడుగ గలదు. మళయాళముతో బోల్చిచూడ ఆంధ్రమున కనీసము 400 పత్రికలైనను వెలువడవలసి యుండును. ఆంధ్రులికనైనను మేల్కాంచెదరుగాక!

రాజకీయసంస్థలు

రాజకీయసంస్థలలో మదరాసుమహాజనసభ, గోకలేక్లబ్, నేషనల్ హోంరూల్‌లీగు, మదరాసు లిబరల్ లీగు, సౌత్ ఇండియన్ లిబరల్ ఫెడరేషన్, (జస్టిస్‌పార్టి) 1921 క్లబ్ ముఖ్యమైనవి. వీటిలో మదరాసుమహాజనసభ 1884 సంవత్సరమున స్థాపింపబడెను.

రాజకీయేతరసంస్థలు-సంస్థాపనములు

మత సాంఘిక సారస్వత శాస్త్రీయాది సంఘములు మొత్తముమీద 135 గలవు. వీటిలో భారత స్త్రీమండలి, ద్రవిడమహాజనసభ, ఆంధ్రమహాజనసభ, రామకృష్ణమిషన్, ఆంధ్రసాహిత్యపరిషత్సంఘము, ఇండియన్ క్రైస్తవసంఘము, హైందవయువజనసంఘము, దివ్యజ్ఞాన సమాజము మిగుల ముఖ్యమైనవి.

రాజధానియందలి రైలుమార్గములు-రోడ్లు

రైల్వేలు:—ఈ సందర్భమున హిందూదేశమందలి రైల్వేలను గురించి యించుక తెలియబరుచుట యుక్తము. హిందూదేశమున మొత్తముమీద 37266 మైళ్ల పొడవున రైలుమార్గములు గలవు. చిన్న చిన్న రైలుమార్గములు మొత్తముమీద 928 మైళ్ల పొడవున నిర్మాణముక్రింద నున్నవి. 1921-1922 లో రైల్వేలమీదవచ్చిన ఆదాయము 9289 లక్షల రూప్యములు. ఈ సంవత్సరమున రైల్వేలలో పనిచేయువారిసంఖ్య 754478. వీరిలో 735789 హిందూదేశస్థులు.

ప్రమాదములు:—1922-1923 సంవత్సరములో రైళ్ల ప్రమాదములవలన మృత్యువువాత బడినవారు 3121 మంది, గాయములు పొందినది 3069. ఏటేటను యిట్టిప్రమాదములు జరుగుచునే యుండును.

మదరాసు రైల్వేలు:—2.- (1) ది మదరాసు అండు సదరన్ మరాటా రైల్వే. మొత్తమునిడివి (1921-1922) 3040 మైళ్లు. నికరాదాయము 272 లక్షలు. (2) ది సౌత్ ఇండియన్ రైల్వే. నిడివి 1878 మైళ్లు. నికరాదాయము 162 లక్షలు.

రోడ్లు:—ట్రంక్‌రోడ్లు అనగా ఒకజిల్లానుండి మరియొకజిల్లాకు పోవునట్టివి. ఇవి మొత్తముమీద 20 గలవు. వీటిమొత్తపునిడివి 4179 మైళ్లు. ట్రంక్‌రోడ్లలో మిగుల నిడుపైనది దిగ్రేట్ నార్తరన్ ట్రంక్‌రోడ్డు. దీనినిడివి 683½ మైళ్లు. ఇయ్యది చెన్నపట్టణమునుండి రంభమీదుగా ఉత్తరదేశమునకు బోవును.

బ్రాంచిరోడ్లు:—అనగా ఒక జిల్లాలోనే నానాభాగములను కలుపునట్టివి. ఇట్టివి 625 గలవు. మొత్తమునిడివి 16334 మైళ్లు. సేలముజిల్లాలో ఎక్కుడుగ గలవు. మొత్తముసంఖ్య 59.

ప్రభుత్వపు ఏర్పాటులు

కౌన్సిల్ ఆఫ్ స్టేటు:—ఇందులోగల 33 ఎన్నిక సభ్యులలో 5 గురు మాత్రము చెన్నరాజధానినుండి ఎన్నుకొనబడుదురు. వీరిలో మహమ్మదీయేతరులు 4 గురు. మహమ్మదీయులు 1 నుందురు.

లెజిస్లేటివ్ అసంబ్లి:—అసంబ్లీలోగల 103 ఎన్నికసభ్యులలో 16 గురు మాత్రము మనరాజధాని నుండి ఎన్నుకొన బడుదురు. 16 గురులో 10 మంది మహమ్మదీయేతరులును, 3 మహమ్మదీయులును, 1 ఐరోపియనుడు, 1 భూస్వాములప్రతినిధి, 1 ఇండియన్ వర్తక సంఘముల ప్రతినిధిగను ఉందురు.

లెజిస్లేటివ్ కౌన్సిల్:—(రాష్ట్రీయశాసననిర్మాణసభ) లో 98 గురు ఎన్నికసభ్యులును (ప్రజాప్రతినిధులు) 29 గురు ప్రభుత్వ నియమిత సభ్యులును ఉందురు. ప్రభుత్వ నియమితసభ్యులలో 19 గురు ప్రభుత్వోద్యోగులుగను, 6 గురు నిమ్నజాతుల ప్రత్యేకప్రతినిధులుగను ఉందురు. 98 ప్రజాప్రతినిధులలో 65 గురు మహమ్మదీయేతర ప్రతినిధులుగను, 13 గురు మహమ్మదీయులుగను, 5 ఇండియన్ క్రైస్తవులుగను, 1 ఐరోపియను, 1 ఆంగ్లోహైందవుడును, 12 గురు ప్రత్యేక సంస్థలనుండి ఎన్నుకొనబడినవారును ఉందురు. సాంఘిక ప్రాతినిధ్యము పోయినగాని సంఘీభావము కుదురజాలదు. రాజధానిలో స్టేటుకౌన్సిల్ సభ్యులకు సమ్మతు లొసంగగలవారు 2290మందియును అసంబ్లీ సమ్మతు లిచ్చువారు 258864 గురును గలరు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఓటర్లు 1283923 గురు గలరు. వీరిలో స్త్రీలు 89329. మొత్తముమీద ప్రజాప్రాతినిధ్యము అత్యల్పముగ నున్నది.

గవర్నమెంటు

గవర్నరు:—రాష్ట్రాధిపతి. ఇతనికి సలహాయిచ్చునట్టి సంఘములు 2- (1) కాబినెట్, (2) లెజిస్లేటివ్‌కౌన్సిల్.

(1) కాబినెట్ (మంత్రాంగము) లో 7 గురుగలరు. వీరిలో 4 గురు కార్యనిర్వాహకసభ్యులు, 3 మంత్రులు. కార్యనిర్వాహకసభ్యులలో 2 ఐరోపియనులు, 1 హిందువు, 1 మహమ్మదీయుడును గలరు. మంత్రులు ముగ్గురు హైందవులు.

ప్రభుత్వముఖ్య(శాఖా)కార్యదర్శులలో 7గురును ఐరోపియనులే.

శాసన సభాధ్యక్షుడు—హిందువే.

రెవిన్యూబోర్డు మెంబర్లు ముగ్గురు ఐరోపియనులు.

ఉన్నత న్యాయస్థానమునందలి న్యాయమూర్తులు 14 గురు. వీరిలో 6 గురు మాత్రము హైందవులు. వీరిలో 2 ఆంధ్రులు.

ప్రధానశాఖలముఖ్యోద్యోగులలో 1 రు మాత్రమే హైందవుడు.

26 గురు మండలాధికారులలో 5 గురు మాత్రము హైందవులు. వీరిలో 2 మహమ్మదీయులు, 1 రు ఆంధ్రులును గలరు.

రాష్ట్ర-ప్రభుత్వాదాయ-వ్యయములు (1923-1924)

భూమిశిస్తు	747 లక్షల 35 వేలు
ఎక్సైజు (మత్తుపదార్థములు)	520 లక్షల 44 వేలు
స్టాంపులు	228 లక్షల 83 వేలు
ఫారెస్టు (అటవి)	52 లక్షల 35 వేలు
రెజిస్ట్రేషన్	36 లక్షల 32 వేలు
ఇతరపన్నులవలన	73 లక్షల 26 వేలు

మొత్తమున వచ్చు ఆదాయము 1658 లక్షల 55 వేలు రూపాయలు. వ్యయము-1639 లక్షల 58 వేలు-ఇందులో కేంద్రప్రభుత్వమునకు మాత్రమే చెల్లించినది 348 లక్షలు-పోగా నిలువ మొత్తములో 199 లక్షల 93 వేలు రూపాయలు పోలీసుశాఖకై వ్యయపరుపబడుచున్నది. విద్యాశాఖకు ప్రత్యేకింప బడినది 168 లక్షల 28 వేలు. అనగా విద్యకంటె పోలీసుకు 31 లక్షల 65 వేలు రూపాయ లధికముగ వ్యయపరుప బడుచున్నది. నిజముగ దేశమును పీల్చి పిప్పిజేయుచున్నవి, సైనిక పోలీసు సివిల్ శాఖలే.

రాష్ట్రప్రభుత్వమునకుగాక కేంద్రప్రభుత్వమునకు రాబడి ఉప్పు పన్నులు వగైరాలు మూలమున ఎంతయో చెల్లించుచున్నాము.

కేంద్ర ప్రభుత్వమునకు రాష్ట్రములు చెల్లించు కప్పములలో చెన్నరాష్ట్రమే అత్యధికముగ చెల్లించుచున్నది. 100 కి 35½ వంతు ఒక చెన్నరాష్ట్రమే చెల్లించుట కడుంగడు శోచనీయము.

వైద్యాలయములు

చెన్నరాజధానిలో తగినన్ని వైద్యాలయములులేవు; మొత్తముమీద 757 వైద్యాలయములు గలవు. వీటిలో 523 స్థానిక సంస్థలచేతను 59 ప్రత్యేక సంస్థలచేతను నెలకొల్ప బడియున్నవి. ప్రజోపయోగమునకై ప్రభుత్వమువారిచే నెలకొల్పబడినవి 48 మాత్రమే గలవు. మొత్తముమీదమనిషి 1కి 26 పైసలుమాత్రము వ్యయపరుపబడుచున్నది. ప్రజారోగ్యమునకై ప్రభుత్వము తగినశ్రద్ధ జూపుచుండుటలేదు.

న్యాయస్థానములు.

సివిల్ దావాలు:—1922 సంవత్సరమున 530538 సివిల్ దావాలు దాఖలు చేయబడెను. చెన్నసగర వాస్తవ్యులలో 30 మందికి 1 దావా చొప్పునను రాష్ట్రవాసులలో 80 మందికి 1 దావా చొప్పునను వేయబడెనని తేలుచున్నది. వ్యాజ్యెములసంఖ్య మలబారునందెక్కుడుగను, బళ్లారినందు మిగుల తక్కువగను ఉన్నవి. ప్రస్తుతము 25 జిల్లాకోర్టులును, 35 సబ్‌కోర్టులును, 164 మునిసిఫ్ కోర్టులును, మరికొన్ని న్యాయస్థానములును, 527 పంచాయతీ కోర్టులును గలవు.

క్రిమినల్ నేరములు:—960 క్రిమినల్ న్యాయస్థానములు గలవు. ఇవిగాక హానరరి మేజస్ట్రేటు కోర్టులును, అసిస్టెంటు సెషన్స్ జడ్జికోర్టులును, 7 ఫస్టుక్లాసు బెంచికోర్టులును, 527 పంచాయతి కోర్టులును గలవు. ఇవిగాక మరికొన్ని గలవు. మొత్తముమీద 305042 క్రిమినల్ నేరములు తేబడెను. 210147 నేరస్థులపై శిక్షలు విధింపబడెను. వీరిలో 191 మంది మరణశిక్షకును, 220 మంది ద్వీపాంతరవాసశిక్షకును పాత్రులైరి. జరీమానాలపై 1167000 రూపాయలు ప్రభుత్వ బొక్కసమునకు జేరెను.

జైళ్లు-కారాగారములు

10 కేంద్రకారాగారములును, 4 డిస్ట్రిక్టు జైళ్లును, అనేక సబ్‌జైళ్లును, మరియు కొన్ని ప్రత్యేక కారాగారములును గలవు. మొత్తముమీద సరాసరి హాజరులెక్కనుబట్టి దినము ఒకటింటికి (1922) 24398 ఖైదీలు గలరు.

పోలీసు శాఖ

1923-1924 సంవత్సరమున 19879600 రూప్యములు అనగా రమారమి 2 కోట్ల రూపాయలు వ్యయపరుప బడుటకు ప్రత్యేకింపబడెను. 1923 ను బట్టి 29406 పోలీసుయుద్యోగస్థులు గలరు. వీరిలో 23799 కనిస్టేబిల్సును, 3559 హెడ్ కనిస్టేబిల్సులును, 1456 సబ్ ఇనస్పెక్టర్లును, 293 ఇనస్పెక్టరులును, 33 జిల్లా సూపరిన్‌టెన్‌డెంట్లును గలరు. 1922 లో పోలీసువారిచే తేబడిన 5575 నేరములలో 2468 నేరములు మాత్రము ఖాయపరుపబడి శిక్షార్హములయ్యెను. అనగా నేరములలో సగమునకు పైభాగము అక్రమముగ తేబడినవే. ఇట్టి శాఖకు 2 కోట్ల రూపాయలు వ్యయపరుపనేల?

స్థానిక సంస్థలు

నీలగిరి జిల్లాబోర్డుతప్ప మిగిలిన 24 జిల్లాబోర్డుల అధ్యక్షులు ఉద్యోగేతరులే. వీరిలో 6 గురు మాత్రము ఎన్నుకొనబడినవారుగను మిగిలిన 18 మంది ప్రభుత్వ నియమితులుగను యుందురు. రాజధానిలో 1276 తాలూకాబోర్డులు గలవు. వీటిలో 116 బోర్డులకు మాత్రము అధ్యక్షుల నెన్నుకొనునధికారముగలదు. 526యూనియన్‌బోర్డులుగలవు.

లోకల్‌బోర్డువారిచే 1922-1923 సంవత్సరమున 96 మైళ్లు పొడవుగల రోడ్లు నిర్మింపబడెను. 1 సంస్కృత కళాశాలయు, 159 ఉన్నత విద్యాలయములును 8908 ప్రాథమిక విద్యాలయములును స్థానికసంస్థలచే పోషింపబడుచు వచ్చినవి. 108 ఆస్పత్రులును, 314 డిస్పెన్సరీలును గలవు. విద్యకై 69 లక్షల 38 వేలు రూపాయలును వైద్యాలయములకై 19 లక్షల 2 వ్యయపరుపబడెను. స్థానికసంస్థల ఆదాయము (1922-1923) 329 లక్షల 40 వేలురూప్యములు వ్యయము............329 లక్షల 9 వేలు రూప్యములు.

పురపాలక సంఘములు(మునిసిపాలిటీలు)

1922-1923 లో రాజధానిలో 80 పురపాలకసంఘములు గలవు. వీటిలో 73 మాత్రము అధ్యక్షుల నెన్నుకొను నధికారము కలిగియున్నవి. 1 కళాశాలయు, 40 ఉన్నత విద్యాలయములును, 1139 ప్రాథమిక పాఠశాలలును మునిసిపాలిటీల యాజమాన్యమున గలవు. వీటి మొత్తపు ఆదాయము 125లక్షల 18 వేలు; వ్యయము 121లక్షల35వేలు.

ప్రభుత్వము కంటె స్థానికసంస్థలును పురపాలకసంఘములు ప్రజావిద్యకై ఎక్కువ శ్రద్ధవహించుచున్నవి.

ముప్పదితొమ్మిదవ భారతజాతీయమహాసభ, బెల్గాము

మహాత్మాగాంధి మౌలానా మహమ్మదాలిగారలు స్వచ్ఛందసేవకబృందమధ్యమున కేతెంచుట



Mahatmaji with Moulana Mohamad Ali at the parade grounds

మహాత్మాగారును, ఇతరనాయకులును, స్వచ్ఛందసేవకులను తిలకించుట

Mahatmaji and other Leaders among Volunteers

The 39th Indian National Congress, Belgaum

బిజాపురమునందలి గోల్ గుమట్, బెల్గామునకు ఈశాన్యము పదిమైళ్లదూరముననున్న ప్రసిద్ధభవనము



Gol Gumat at Bijapur, ten miles from Belgaum

స్వచ్ఛందసేవకులు, ముప్పదితొమ్మిదవ భారతజాతీయ మహాసభ, బెల్గాము



Volunteers

The 39th Indian National Congress, Belgaum

౩. సారస్వత విమర్శనము.

కావ్యము: నీతి

దువ్వూరి రామిరెడ్డి గారు

మతము, శాస్త్రము, ధర్మము, లలితకళలు మున్నగునవి వానివాని కుచితమైన రీతుల మానవ శిక్షణమునకుఁ దోడ్పడు సాధనములు. కొన్ని బుద్ధిని ఉత్తేజన మొనరించునవి. మఱికొన్ని హృదయమును పరిపక్వపఱచునవి.

ప్రతియుగమునందును బ్రతిసంఘమునందును కాలమునకంటె ముందు నడచు ప్రతిభావంతులు, విప్లవకారులు, దూరదృష్టి గలవారు కొందఱు ద్భవించుచుందురు. అట్టిమహనీయుల భావములు, సృష్టులు, ఆయుగమునకు, ఆ సంఘమునకు ఆదర్శకములుగ నుండును. ఆపురుషపుంగవులు, మార్గదర్శకులు, అస్ఫుటముగను, అవ్యక్తముగ నున్న భావికాలమును మనకన్నులకుఁ బొడకట్టునట్లు చేయఁగల మహిమావంతులు. వారి పలుకుబడివలన మానవసంఘము క్రొత్తక్రొత్తదారులు ద్రొక్కుచుండును. జాతీయత అట్టి యుదారహృదయుల భావసంపర్కముచేత నంతర్జాతీయతగఁ బరిణమించుచుండును. బుద్ధుఁడు, వాల్మీకి, ఏసుక్రీస్తు, మహమ్మదు మున్నగు మహాపురుషులీ తరగతికి సంబంధించినవారు. వారిజీవితమే యొక యుత్కృష్టమైన కావ్యము. వారి ప్రవర్తనమే నీతికి ఆదర్శకము.

ప్రతియుగమునం దొక్కొకభావము ప్రముఖమైయుండును. అది యాధ్యాత్మికమైనను, సాంఘికమైనను' రాజకీయమైనను, లేక మఱియింకేవిధమైన మానవచర్యకు సంబంధించినదిమైననుగావచ్చును. ఆభావములందుఁ బ్రజలయాంతరంగికదృష్టి లగ్నమైయుండును. ఇట్టిభావము సార్వజనీనముగ నుండకతప్పదు. దానిని కవియో, చిత్రకారుఁడో, ప్రవక్తయో, తనసృష్టిమూలమున బయలుపఱచును. మన మెల్లర మానాయకుని ననుసరింతుము. ఎందువలన? మనయందు అస్పష్టములుగను నిగూఢములుగను నున్న భావములను ఆయన వెలిఁబుచ్చును. ప్రజాబాహుళ్యము యొక్క భావములు ఆతని సృష్టియందు ఆదిశేషావతారము దాల్చి రెండువేలనాలుకలతో మాటలాడుచుండును. ఆయనకును మనకును సహానుభూతి గలదు. కావుననే యా నాయకుఁడు మనల నాకర్షించును. అట్టి మహనీయుల యుద్దేశములు, సంభాషణములు, ప్రవర్తనములు విశ్వశ్రేయమును జేకూర్చుచుండును. ఏది విశ్వశ్రేయము సంపాదింపఁగలదో యది నీతిబాహ్యముగ నుండనేరదు.

లలితకళలు జాతీయజీవితమునందు అంతర్వాహినులై ప్రవహించు భావముల రమణీయాభివ్యక్తులే కావున, వానియందు ముఖ్యములును, సర్వజనాదరణీయములును అగు భావములను ఆకర్షించి శిల్పులు తమ రచనాచమత్కృతివలన వానిని ఆదర్శకములుగ నొనరింతురు. ఇట్లనుటవలన మానవసమాజమును కళలును పరస్పరసాపేక్షకము లని మన మూహింపవలయును. తాత్కాలికములైన భావములు కొన్ని ప్రజలను శిల్పులను ఆకర్షింపవచ్చును. అట్టివి క్షణికములు. కాని, కాలపారంపర్యముగ నొకజాతియందు అస్థిగతమై మజ్జలో నాటుకొనియున్న భావములను మూర్తీభవింపఁ జేయుట జాతీయశిల్ప మనఁబడును. అదియే లోకాదరణపాత్రము. తనవ్యక్తిత్వమును బోఁగొట్టుకొనక చిరంజీవిగ నుండును. తాత్కాలికములైన విజాతీయానుకరణములు మన స్వభావమునకుఁగూడ విజాతీయములే కావున సత్యపటుత్వము కొఱఁతపడి కళాప్రపంచమునందు నిరాదరింపఁబడును.

ప్రాచ్యపాశ్చాత్య శిక్షణమార్గములందుఁ బరస్పర వైరుధ్యము గోచరించుచున్నది. ఒకరికి శాంతియు నిరాడంబరమైన జీవనము ప్రధానము. మఱియొకరికి, తృష్ణ, చిత్తసంక్షోభము, ఆటోపము ముఖ్యము. నేతిచేఁ దడుపఁబడిన అగ్నిహోత్రమువలె భోగము లనుభవింపఁబడుకొలఁది వృద్ధిచెందుచుండుననియు, కావున భోగముల నియతముగ గ్రహింపవలయుననియు నొకరిమతము. భోగముల వీలైనంతవఱకు వృద్ధిపొందించి వాని ననుభవింపనిదే నాగరకత గాదని మఱియొకరి యభిప్రాయము. ప్రాచ్యులకు, జీవితము పరమార్థమును సాధించుటకై యేర్పడిన

యొక యుపకరణము. పాశ్చాత్యులకు, జీవితమే యొక పరమార్థము. కావున యిట్టి మార్గభేదములు రెండుఖండముల యొక్క లలితకళలయందు నస్థిగతముగ నంకితమై యున్నవి. ప్రాచ్యశిల్పమునందు రూపయాథార్థ్య మంత ముఖ్యముగాదు. ఏలనన, వారి శిల్పము చాలవఱకు సాంకేతికము. సాంకేతికశిల్పమెప్పటికిని కొన్ని శిల్పిసమయములకుఁ గట్టువడియుండును. అజంతాగుహాలయందలి రేఖాచిత్రములు ఈతరగతిశిల్పమునకుఁ బ్రబలమైన నిదర్శనములు. మన శిల్పము ధ్యానమూలకము; వారిశిల్పము ప్రకృత్యనుకరణము.

‘కళలయందు రసరామణీయకములె ప్రధానములు, గాని నీతికిని ఆధ్యాత్మికభావములకును నేమి సంబంధము గలదు’ అని కొందఱు విమర్శకులు ప్రశ్నించుచున్నారు. ఇది మనకు నవీనమును విజాతీయమైన సందేహము. ఆస్కార్ వైల్డు (Oscar wilde) అను నొక ఆంగ్లేయవిమర్శకుఁడు * కళలన్నియు నీతిబాహ్యములనియు, నీతి యనునది యేదో కొద్దిపాటి తెలివితేటలుగల వారికేకాని ప్రతిభావంతులకు నీతి యనవసర మనియు, చెప్పియున్నాఁడు. ధర్మశాస్త్రములయందువలె కావ్యములందు నీతిబోధ యనవసరమనుటయే ఆయనయుద్దేశమైనయెడల మేమిరువురము ఏకాభిప్రాయులమే. కాని నీతికిని కావ్యమునకును ఏలాటి సంబంధము లేదని వాదించువారికిని నాకును భిన్నాభిప్రాయము గలదు. ఈవిషయమును గొంచెము చర్చింతము.

కావ్యమందు రామణీయకము ముఖ్యము; తక్కిన గుణములు అందుకు పోషకములుగ నుండవలయును. రామణీయక మనునది ప్రతిభావంతుఁడైన కవియొక్క రచనానైపుణ్యమునకు సంబంధించినది. గుణ మెప్పుడు తనకాలంబమైన వస్తువును ఆశ్రయించియుండునుగాన వస్తుగుణములు రెంటికిని ప్రాధాన్యము గలదు. ఒకవేళ నీతిబాహ్యమైన వస్తువు రమణీయమై యుండినయెడల షేక్సుపియరు (Shakespear) మహాకవి సృజించిన క్లియోపాత్రా (Cleopatra) కన్యవలె మానవలోకమున కుపద్రవము గలుగజేయును. శకుంతలవలె అనుభోగ్యము గాదు.

మఱియొక పూర్వపక్షము గలదు. “శిల్పముకొఱకే శిల్పము” (Art for art) అనగా శిల్పమున కేలాటి బాధ్యతలు లేవు. కవి భావోద్రేకమువలనఁ దనకిష్టమైనరీతిని గానము చేయును. అట్లు చేయుట యితరులకొఱకుగాదు; తనసంతోషమునకు. కోకిల కూయుట యెవరిని ఆనందపెట్టుటకొఱకు ? ఈవాదము మొట్టమొదట వినుటకు ఇంపుగానే యుండును కాని విమర్శించుకొలఁది యందలి లోపములు బయలువడును. కోయిలకూతను విని మన మానందించుచున్నాము; నిజమే. దానికూత మధురముగ నుండుటవలనను ఆకూత మనకు సమ్మత మగుటవలనను మనము సంతోషించుచున్నాము. అది తన నిష్టమువచ్చినట్లు కూయుటవలన గాదు. కాకిగూడ తనకిష్టమువచ్చినట్లే కూయును. దానిని మనమేమాత్ర మాదరించుచున్నాము. అటులనే కవి చేయు గానము మానవసమాజము నుద్ధరించుటకు యోగ్యమైనదిగ నుండుటవలననే గౌరవింపఁబడుచున్నది. ‘నాకు నోరున్నది. తిట్టుటకు చాలమాటలు తెలియును. కావున నేను తిట్టుకొనుచుందును’ అని చెప్పి వీథులవెంబడి తప్పదారి కూఁతలుకూయుచుఁ దిరుగుచుండిన ‘అతనికి పిచ్చిపట్టిన’దని పిచ్చివారి యాసుపత్రికి పంపుదుము. సమాజ మెట్లు తనయందలివ్యక్తికి బాధ్యమో, వ్యక్తికూడ సమాజమునకు బాధ్యుఁడు.

కవి యొకమూలఁ గూర్చుండి తనసంతోషముకొఱకు నొక కావ్యము రచియించుకొని దానిని బదిలముగ నింటదాఁచుకొని యుండినయెడల నేలాటి యిబ్బంది లేదు. అట్లుగాక కవిరచనలు వ్యాప్తిలోనికి వచ్చి లోకజీవనముపై నధికారము చేయుచుండును. కావున నందఱికంటెను కవికి బాధ్యత యెక్కువ. ఉత్తమకవి సృష్టియందాకాలపు మానవసంఘమునందలి సముచితభావములు మూర్తీభవించియుండును. ఆతని రచనలందు భవిష్యద్వాణి రహస్యమర్మరరవములతో సంభాషించుచుండును.

మానవజీవితమునకును శిల్పమునకును సహజమైన సంబంధము గలదు. జీవితప్రయోజనము ననుసరించి శిల్పప్రయోజనము గూడ నిర్ణయింపఁబడుచుండును. మన జీవితమును గుఱించి ఓమరుఖయాం (Omarkhayam) అను పారసీకకవి యిట్లు నుడివియున్నాడు.

One thing is certain and the rest is lies.
The flower that once has blown for ever dies.

* * * * * * * * *

---

* All the arts are immoral To morals belong the lower and less intelectual spheres. “Intentions”

Many knots unravelled by the road.
But not the knot of human death and fate.
There was a door to which I found no key.
There was a veil past which I could not see.

* * * * * * * * * * *

While you live, drink ; for once dead, you never shall return.

ఓమరుఖయాము కొంచెమించుమించుగా చార్వాక మతస్థుడు. 'వికసించిన పూవు మరల వికసింపఁబోదు. మరణించిన మానవుడు మరల తిరిగి రాఁబోఁడు. ప్రాణముండగనే భోగము లనుభవించెదము. చచ్చినవెనుక యేమగునో ఆవిషయము నాకు తెలియదు. ఆ ముడిని నేనువిప్పఁజాలక పోతి'నని చెప్పె. అట్టివారికి జీవితము భోగమాత్రప్రయోజనము. జీవితము ననుసరించి శిల్పము గూడ విషయభోగముల ప్రతిబింబముగ నుండును.

కాని మన విశ్వాసములు వేఱు. ధర్మార్థకామమోక్షములను నాలుగు పురుషార్థములను మానవజీవితము సాధింపవలయునని మన పెద్దలు నిర్ణయించిరి. వారు ఇహపరముల రెంటికిని సమానగౌరవమును చూపియున్నారు. సన్న్యాస మనునది అతీతధర్మము. లోకసామాన్యము గాదు. ధర్మార్థకామమోక్షములు పరస్పరసాపేక్షములు. కావున మన కవిత్వప్రయోజనము, జీవితాదర్శకము ననుసరించి బ్రహ్మానందసోదరమై నపరనిర్వృతిగ నిర్ణయింపఁబడినది. కావ్యము లనఁగాఁ బసిబిడ్డలాడుకొనుటకై మన మిచ్చు రంగులబొమ్మలు గావు. అనాగరకతాదోషము పాపుకొనుటకు మేజాబల్లలపైఁ బ్రదర్శింపఁబడు భూషణగ్రంథములనుగా కావ్యములను మన మెప్పుడు తలంపలేదు. మనజీవితమునందు కావ్యములు మిళితమై పోయినవి. ఆర్యసాంఘిక జీవనప్రవాహమునకు రెండుతటములుగనున్న రామాయణ మహాభారతములే యిందులకు దృష్టాంతము. సీత, దమయంతి, సావిత్రి, ద్రౌపది మున్నగు పౌరాణికసతీరత్నములు భారతదేశమునం దెందఱు పతివ్రతల సృజింపలేదు? సంసారమందు నిర్భరదారిద్ర్యమును,కష్టపరంపరలను ననుభవించుచున్న సతీమణులకు, దమయంతి, ద్రౌపది చంద్రమతి మున్నగు నిల్లాండ్రచరిత్రము లెంత యూఱట నొడగూర్చియుండలేదు. ఈ నారీవతంసము లందఱు వ్యాసవాల్మీకి మహాకవుల భావప్రపంచమునఁ బుట్టి పెంపొందిన ఆదర్శకసృష్టులేకదా! అట్టి కవు లెన్నఁటికైన నిర్బాధ్యులగుదురా? వారి రచనలు నీతిబాహ్యము లగునా?

కీట్సు (Keats) అను ఆంగ్లేయకవి (Beauty is truth, truth beauty) అని చెప్పియున్నాఁడు. మన పూర్వికులు సత్యసౌందర్యములకు శ్రేయమునుగూడఁ జేర్చిరి. కావ్యము విశ్వశ్రేయము చేకూర్చునదిగ నుండవలయును. అనీతిదాయకమైన దేదియు లోకకల్యాణము నాపాదింపలేదు.

ఇఁక నీతియననేమి ? దాని నెవరు కల్పించిరి? దానివలనఁ బ్రయోజనమేమి? అను నీవిషయములు మనసున కెక్కనిదే కావ్యములందు నీతి యావశ్యకమా లేదా, యను సందేహమును మనము తీర్చుకొనలేము. నీతి యను పదమును విశాలభావముగలదానిగా నూహించి నేనిచట ప్రయోగించుచున్నాను. దేశకాలపాత్రములకు లోఁబడి నీతులు భిన్నములుగ నుండవచ్చును. ఒకసంఘమువారికి నొకదేశమువారికి ననుకూలమైన నీతులు మఱియొకరికి విరుద్ధముగఁ దోఁపనచ్చును. కాని యిట్టి పరస్పరవిరుద్ధములైన నీతులందు నంతర్వ్యాపియగు నుద్దేశ మొక్కటియే. అదియేదన, మానవజీవితోద్ధరణము,లోకయాత్రాసౌకర్యము. నేనిచటఁ బ్రయోగించిన నీతి అను పదమును దేశకాలపాత్రాచార వ్యవహారములకు వశవర్తియయి సంకుచితమైన నీతినిగ నర్థము చేసికొనఁగూడదు. అన్ని నీతులకు జన్మకారణమైన యావశ్యకతనుగఁ దలంపవలయును. ఇది జగదేకము.

సంఘసమష్టికిని దదంశమైన వ్యక్తికిని భిన్నభిన్న వ్యక్తులకును గల ప్రవర్తనసామరస్యము, ఆనుగుణ్యము నీతి యనఁబడును. ఈనీతి మానవుల యావశ్యకతను బట్టియు ననుభవము ననుసరించియు, గ్రమక్రమముగ రూపము దాల్చి సంఘయంత్రమును నడపుచుండును. ఈనీతులు సకలవిధములైన మానవచర్యలకు సంబంధించియున్నవి. ఇట్లనుటవలన, విశేషసంఖ్యాకులగు ప్రజల యభిప్రాయము ఘనీభవించి నీతిగను శాసనముగను మాఱును. కాని నీతిశాసనములకుఁ గొంత భేదము గలదు. రాజాధికారముద్రగలది శాసనము. సంప్రదాయసిద్ధమయి మానవుల భావములను బరిపాలించునది నీతి. నాగరకత హెచ్చుకొలఁది అధికారముద్రాంకితము లగు శాసనములకంటె స్వయమారోపితములగు నీతులే మనుష్యసంఘమును బాలించుచుండును. విరుద్ధశాసనమునకు లొంగియుండుట దాస్యమైనను స్వయంకృతనియమమునకు వశవర్తియై యుండుట స్వాతంత్ర్యమనఁబడును.

నీతులును శాసనములును(స్వయంకృతములైనను, పరకృతము లైనను) సంఘమును శాసింపనియెడల వ్యక్తి స్వాతంత్ర్యము నశించి మానవజాతికిఁ బ్రళయము సంభవించును. కావున నీతి మానవులయం దన్యోన్యప్రవర్తనానుగుణ్యమును బోధించును.

కళలు సాంఘికజీవితముయొక్క యుచ్ఛ్వాసనిశ్శ్వాసముల యాదర్శకలేఖనములని యిదివఱకే తెలిసికొనియుంటిమి. కావున జీవిత మొక వంకనుఁ గళలు వేఱొకవంకనుఁ బ్రవహింప నేరవు. సాధారణజీవితమునందు నేవేవి నీతిబాహ్యములుగను నేవము పుట్టించునవిగ నుండునో అట్టివి కళలయందును నింపుగొలుపవు. అట్లగుటఁ గావ్యమునకును నీతికిని సంబంధ మెట్లు తెగిపోవును ?

ధర్మశాస్త్రములు వేఱు; కావ్యములు వేఱు; వానివాని ప్రయోజనములును భిన్నములు. పాలనాదండము చేతఁబట్టుకొని "సత్యంవద" "ధర్మంచర" అని వేదములు శాసించును. కవి "సత్యంవద" అని శాసింపక హరిశ్చంద్రుని సృజించెను. "సత్యమేవజయతి" అను ధర్మవాక్యమునకు హరిశ్చంద్రోపాఖ్యానము లక్ష్యము. ఆకథను జదివినవారికి హరిశ్చంద్రునిపై భక్తిగౌరవములు గలుగకపోవు. మన మెవరిని ఉత్తములని మెచ్చుకొందుమో వారి ననుకరింపవలయుననియో, వారివలెఁ బ్రవర్తింపవలె ననియో, మన మభిలషింతుము. ఈకోరిక మనయందు సహజముగఁ బుట్టును. సత్కావ్యములయందు ఇట్టి యున్నతాశయములను, ఆసలను బ్రేరించు శక్తి గలదు. *బలాత్కారనీతిబోధనమునకుఁ గావ్యము లెన్నఁడును బూనుకొనఁగూడదు. అట్టివి కావ్యములుగాక మనుధర్మశాస్త్రములవంటి స్మృతులుగ మాఱును. కళలయందలి నీతి యంతర్లీనమై యలక్షితముగ మనహృదయముఁ బ్రవేశించును. దాని పదచిహ్నము లదృశ్యములు. ఇట్లు రచియించుట కళానైపుణ్యము.

కావ్య మర్థింపవలసినది రససౌందర్యములేకదా ! అంతర్లీనమైన నీతియైనను వానికెటుల నుపకరించును అను సంశయము కొందఱకుఁ గలుగవచ్చును. నీతిస్పర్శ లేనిదే సౌందర్యము పరిపూర్ణము గాదని నాయుద్దేశము. ఈ దృష్టితో మనము విమర్శింపఁ బూనినయెడల నేదేశముయొక్క యుత్తమశిల్పమునందుఁగాని యనీతిపరత్వముగోచరింపదు. ఒక చిత్రకారుఁడు రమణీయవతియగు కాంతను విగతవస్త్రనుగఁ జిత్రించి మనకుఁ జూపినయెడల ఆసౌందర్యమునంతయు మ్రింగివేయఁగల యసహ్యము పుట్టి మొగము చిట్లించుకొందుము. ఎందువలన ? ఆచిత్రపటమునకును జీవితమునందు మన కలవాటుపడియున్న యౌచిత్యమునకును వైరుద్ధ్యము సంభవించినది. అందలి రమ్యత సర్వజనోపభోగ్యమగు నంత లేదు. సభ్యముగ ఇట్టి చిత్రములు ఆహ్లాదమును గలిగించి మనసు నుద్ధరించుటకు మాఱు, ఇంద్రియచాపల్యమును, అసభ్యములగు మనోవికారములను బ్రేరేపించుచుండును. అట్లుచేయుట యుత్తమకళ యొక్క ధర్మముకాదు.

అట్లయినయెడల మానవచర్యలకు సంబంధింపని వనములు, కొండలు, మేఘములు, ఉషస్సులు, సూర్యాస్తమయములు మున్నగు దృశ్యముల ప్రతిలేఖనములు కాంచువారలకు ఆనందము గలిగించునుగదా. అట్టి చిత్రమునందుఁగూడ నీతి అంతర్లీనమై యున్నదా అని కొందఱడుగవచ్చును. అట్టి చిత్రములు అనీతి స్ఫోరకములు గాకుండుటచేతనే వానియందలి రామణీయకమును బ్రతిబంధకము లేక మన మనుభవింతుము. నీతి, సౌందర్యమునకు హేతువు గాదు. పరిపూర్ణతకు ఆవశ్యకమైన యొక యౌచిత్యము.

కావ్యమునందు శిల్పనైపుణ్యము హెచ్చుకొలఁది యందలి కథాభాగమునకుఁ జదువరుల హృదయము నాకర్షించు శక్తియు హెచ్చుచుండును. గుణమెప్పుడు వస్తువునాశ్రయించియుండును గావున నితరకళల యందువలెనే కావ్యమునందును వస్తుగుణములు రెంటికిని వానివానికిఁ దగిన ప్రాధాన్యము గలదు.

మానవుని ప్రతికోరికకును రెండుదిక్కులు గలవు. మొదటిది వాంఛాపరిపూర్తి; రెండవది తజ్జనితమైన యుపయుక్తి. ఒక యుదాహరణము : మిఠాయినిఁ జూచినపుడు తినఁ గోరిక పుట్టును. ఇది జిహ్వాచాపల్యము. మనదృష్టి కోరిక తీర్చుకొనుట యందే లగ్నమై

---

* The office of poetry is not moral instruction, but moral emulation ; not doctrine, but inspiration. G.H. Lews.
"The inner life of art"

యుండును గాని, దాని యుపయోగమును గుఱించిన తలంపు సాధారణముగఁ గలుగదు. కాని; మనము తలంచినను, తలంపక పోయినను మిఠాయి తినుటవలన రెండులాభములు చేకూఱినవి. ఒకటి : కోరిక తీరుటవలన గలుగు తృప్తి. రెండు : దేహపుష్టి. ఇచ్చట మిఠాయిలోని మాధుర్యము రుచిచూచుటవలన గోరిక తీరినది. ఆ మాధుర్యము, ఆహారవస్తువు నాశ్రయించి యుండుట వలన దేహమునకు బలము కలిగించినది. కాని మాధుర్యముమాత్రము కోరిక తీర్చునదిగ నుండి తదాశ్రయ వస్తువు అనారోగ్యకరమై యుండినయెడల దాని ప్రతిఫలమును మనము తప్పక యనుభవింతుము. ఈ సాదృశ్యమును కావ్యములో రససౌందర్యములకును, కథాభాగమునకును వాని ననుభవించు మానవసమాజమునకును నన్వయించి చూడుఁడు. అంత్యఫలితము మీరే యూహింపఁగలరు.

మానవస్వభావనిర్మాణమునందుఁబరిస్థితులు చాల ముఖ్యము లని మన తత్త్వశాస్త్రజ్ఞు లెల్లరు నొప్పుకొన్న విషయమే. కావ్యములం దట్టి పరిస్థితులు గలవు. ఇంద్రియగోచరములగు విషయములు మనల నెట్లు లోఁగొనునో, కావ్యాంతర్గత విషయవర్ణనము గూడ నట్లే మనల వశవర్తులఁ జేసికొనును. కావున కావ్యములతోఁ గవికిఁ గల సంబంధము కన్నను దానిని జదివి యానందించు లోకుల కెక్కుడు సంబంధము గలదు.

మతమును శిల్పమును ఒకపూవులోఁబుట్టిన రెండు రేకులని చెప్పవచ్చును. వాని రెంటికి మిక్కిలి సమీప బాంధవ్యము గలదు. ఒకదాని నొకటి యపేక్షించి యవి యన్యోన్యసహకారమువలన నభివృద్ధి చెందినవి.

వైదికఋషుల భావమును, కవిత్వకల్పనాశక్తియు సమ్మిళితముయి, యందుండి యపూర్వ సృష్టులు బయలుదేరినవి. పౌరాణిక ప్రపంచ మంతయు నిట్టి మతకవిత్వ సాంకర్యముయొక్క యద్భుతసృష్టియే కదా! ఇట్టి కల్పనలు లేకున్న మానవజీవిత మెంతసంకుచితముగ నుండి యుండెడిదో!

మతమును, శిల్పమును ఆనంద సాక్షాత్కారమునకై పాటుపడుచున్నవి. గంతవ్య మొకటి; మార్గములు భిన్నములు.

“ఆనందాదేవ ఖల్విమాని భూతాని జాయంతి, ఆనందా దేవ జాతాని జీవంతి, ఆనందం ప్రయాన్త్యభి సంవిశంతి.”

ఈ భూతసృష్టియంతయు నానందమునుండి యుత్పన్న మగుచున్నది. ఆనందమున వర్ధిల్లుచున్నది. ఆనందము దిక్కునకే ప్రవహించుచున్నది. తుదకా యానందమును బ్రవేశించుచున్నది. శిల్పిసృష్టియు నిట్టిదే. భక్తుఁడును శిల్పియు నేది “సత్యం శివం సుందర”మో దానిని దర్శించుచున్నారు. ఈయంతస్తునందు నిద్దఱికిఁ గల భేదము నశించినది. కవి భక్తుఁడు; భక్తుఁడు కవి, శిల్పము మతము నొక్కటియే యైనది.

మొదటి యనాగరక దశయందు మానవుఁడు పశుప్రాయుఁడై కామ్యసౌఖ్యములతో సంతృప్తిపడియుండును. అంతకు మించిన సంతోషము నతఁ డెఱుఁగఁడు. రెండవ దశయందుఁ బ్రాపంచిక జ్ఞానము కొంత యుదయించి మనోవికృతులు శిక్షితములయి శాస్త్రములు. శిల్పములు మున్నగువాని మూలమున నానందముఁ బొందును. మూఁడవదశయందు రానురాను ఆతని జ్ఞానము విశేషముగ నభివృద్ధి నొంది పూర్వమున కన్న శాశ్వతమైన యానందము నన్వేషింప మొదలిడును. అదియే యమృతానందము.

“ఏకం రూపం బహుధా యః కరోతి ......తమ్ ఆత్మస్థం యేఽను పశ్యంతి ధీరా, తేషాం సుఖం శాశ్వతం నేత రేషామ్.

ఒకరూపమును బహురూపములుగ నెవ్వఁ డొనరించుచున్నాఁడో, ఆత్మస్థుఁడైన ఆ పరమాత్మను ఏ ధీరులు దర్శించుచున్నారో వారు శాశ్వతసుఖమును బొందుదురు. అన్యులు పొందరు. * శిల్పము తన యాదర్శకమును గ్రమక్రమముగ మార్చుకొని మెట్టకేలకీశాశ్వత సుఖమును మానవుల కందింపఁగలయంతటి యున్నతపదవి నారోహించినంగాని కృతకృత్యము కానేరదు.

---

* Fine art is not real art till it is in this sense free, and only achieves its highest task, when it has taken its place in the same sphere with religion and philosophy.
" Hegel's philosophy of fine art "

ప్రత్యక్షము

దుర్గమహంతి సీతారామశర్మ గారు

శారదచంద్రికా సాగరాంతరమున, నింపుమీఱంగ విహరించువేళఁ
బర్వతాగ్రమునుండి ప్రవహించు సెలయేటి, దరులందు హాయిగాఁ దిరుగువేళఁ
బచ్చనివరిచేలపై నాట్యమొనరించు, మొలకతెమ్మెరలతో మెలఁగువేళఁ
బాలభానుమయూఖ పంక్తితోఁ గ్రీడించు, వనధిభంగములఁ గన్గొనెడువేళఁ
జకితహరిణీవిహారవి శాలవిపిన, వీథుల శకుంతగీతము ల్వినెడువేళ
మొగమునందలి ముసిముసి నగవు లలరఁ, బరఁగఁ బ్రత్యక్ష మగుచుండెఁ బ్రకృతిలక్ష్మి.

సీ. మలయశైలసమీర చలితశాఖాహస్త, యుగ మెత్తిపిలిచిన ట్లొక్కమాటు
తపనీయసన్నిభ స్తబక స్తనముల వ్రీ, డోద్ధతి మూయున ట్లొక్కమాటు
ప్రమద సంచారసా రంగేక్షణంబుల, నోరఁజూపులఁ జూచి యొక్కమాటు
మధుకరగీతికా మహితగానంబున, నూఱడించినయట్టు లొక్కమాటు
లలితశాద్వలహరితచేలమును దాల్చి, హాయలఁ బయ్యెద సవరించు చొక్కమాటు
మొగమునందలిముసిముసి నగవు లలరఁ, బరఁగఁ బ్రత్యక్షమగుచుండెఁ బ్రకృతిలక్ష్మి.

సీ. గంగాస్రవంతీతరంగరంగములందు, లాస్యం బొనర్పఁ దలంచెనేమొ !
మింటఁ గేరుచునుండు మేఘకాంతలతోడ, నయ్యాట లాడఁగాఁ జనెడునేమొ !
వాసంతపికవధూపాధ్యాయియై సుధా, గానంబుఁ గరపఁగాఁ బూనునేమొ !
జలధిగంభీరనిస్వనముతోఁ జేరిచి, ప్రణయగీతంబులఁ బాడునేమొ !
శ్యామలాంబరాలంబనక్షత్రహీర, హారములఁ దాల్చి కూర్మిఁ జె న్నారునేమొ!
కాని మందస్మితాననకాంతు లలరఁ, బరఁగఁ బ్రత్యక్షమగుచుండెఁ బ్రకృతిలక్ష్మి.

సీ. చిఱునవ్వువెన్నెల ల్గురిపించె దిచ్చోటఁ, గన్నీటికాల్వలు కార్చె దచట
బిగికౌఁగిలిని బూని పెనఁగెద విచటఁ గ, న్నెత్తిచూచినను గోపింతు వచట
గనుసైఁగచేఁ బొందుఁ గావించె దిచటఁ జే, వట్టి లాగినను వీ ల్పఱుప వచట
రాగసంయుతవై విరాజిల్లె దిచట వి, రాగమే లెస్సని వేఁగె దచటఁ
దనువిలాసంబులను జూపఁ దలఁచె దిచట, వలసి యవకుంఠనము నూని మెలఁగె దచట
నిట్టిమాయాపథంబు లిం కెవతె యెఱుఁగు, బళి! బళీ! నెఱజాణవే ప్రకృతిలక్ష్మి.

సీ. సంతతాధ్యాత్మిక జ్ఞానాభిమతసమా, వృతులగు పరమయోగీంద్రులైన
మధురభావతరంగ మాలికాతతి నూఁగి, రంజిల్లు సత్కవి రాజులైన
సకలవసుంధరాచక్రపాలనకళా, చతురులై వెల్గురాజన్యులైనఁ
బంచభూతముల సాధించి బంటులుగా నొ, నర్చి మెప్పొందు విజ్ఞానులైనఁ
దావకీనమర్మము లబోధ్యము లటంచు, నిపుణులై పరిశోధింప నేర్వలేక
మోసపోవుచు నున్నారు ముగ్ధులగుచు, బళిరె! కడుమాయలాడివే ! ప్రకృతిలక్ష్మి.

యెంకిపాటలు

పురాణం సూరిశాస్త్రి గారు, బి. ఏ.

మానవప్రతిష్ఠాపనమందు చక్రనేమిక్రమ మగుపడుచుండును. ప్రస్తుతకాలమందు తత్త్వజ్ఞులు, శాస్త్రపరిశోధకులు, నీతికోవిదులు, కళోపాసకులు, చింతించు సమస్యలు మానవచరిత్రలో బలుమారు తలచూపి, యప్పటి మేధావులచే బరిష్కరింపబడుచు వచ్చినవి. మత నైతిక రాజకీయ సాంఘిక సమస్యాసందర్భములం దెటులనో అటులనే కళావిషయములందుకూడ కొన్ని సమస్యలే, కొన్ని సంప్రశ్నములే, యభిరుచులే, ప్రపంచమం దెల్లెడల గోచరించును. కాలవశంబున నొక్కొక్కవిధమగు కళాస్వరూపము, వాఙ్మయరీతి, గౌరవ మొందుచుండినను మహామేధావులగు కవులు, శిల్పకులు, అదివరకు వన్నెకెక్కి ప్రస్తుతము వాసిదప్పిన వాఙ్మయరూపములను జేకొని వానిలో నవ్యభావముల బ్రకటించుచుందురు. ఇందుచేత కావ్యరూపములందు సరళవికాసమునకు బదులు ఆవర్తక్రమము లగుపడును. ప్రకృతిశాస్త్రములందును, వీనిపై నాధారపడిన యాయుర్వేదము, ఎంజినీయరింగు, పారిశ్రామిక ప్రయోగవిద్యలు మున్నగువానియందును, కాలక్రమమున నూత్నపద్ధతు లేర్పడి ప్రాచీనరూపము లంతరించుచుండును. మానవ మానసప్రతిష్ఠితంబులగు మత సాంఘిక రాజకీయ నైతిక కళావిషయములు నాగరికతావికాసములో విష్పందుచుండినను వేర్వేరు దేశకాలములలో నివి యొక్కొక్క రూపమున జెన్నొందినను, వీని ప్రాచీనరూపములు సంపూర్ణముగ నస్తమించవు. ఈనాటి మానవలోకమును బరిశీలించినయెడల నరు డుత్పన్న మైనదిమొదలు నేటివరకును బులకరించిన వికాససోపానము లన్నిటిని నిదర్శించు ప్రతిష్ఠాపన లగుపడును. అభిరుచు లగుపడును. భావము లగుపడును. కావ్య చిత్ర శిల్ప రూపక సంగీతాది లలితకళల వికాససోపానము లన్నియు నీనాడుకూడ సమస్తదేశములలో నిలచియుండి, తద్రూపసంస్కారుల మెప్పువడయుచు, ప్రజానంద మొనగూర్చుచు, వినోదకారులై, జ్ఞానదాయకములై, యుపచరించుచున్నవి. కళాస్వరూపములు అస్తమించవు. ఇవి, వివిధరకముల మానసవికాసమును, అభిరుచులను, దెలుపునవై వాని ప్రభావమున రూపుదాల్చినవి. మానవలోకమందు బహురూపమగు సభ్యతలు, సంప్రదాయములు, అభిరుచులు, వ్యక్తమగుచుండును. అందుచే నన్నిరకముల రుచులను, ప్రకృతులను, రంజింపజేయు కళాస్వరూపము లుండకమానవు.

కళయొక్క యుద్దేశ్యము మనోరంజనము. ప్రయోజనము; పరమార్థమున రసానందమును గలిగించుట; లౌకికార్థమున పరచింత నేర్పరచుట; నీతివర్తనమును పోషించుట. ఇవి సత్కళల నిత్యధర్మములు. మనోరంజకమగు సౌందర్యమంతయు, మానవు లామోదించెడి కళలన్నియు, నీతిమయమే, పరతత్వపూరితమే, పరమార్థసూచకమే. కళాస్వరూపము దానిని రచించెడి శిల్పకుల ప్రయోగచాతుర్యము ననుసరించియు, నాతడు సంబోధించు సామాజిక సంస్కారమును బట్టియు వేర్వేరువిధముల నుండవచ్చును. దేహ మనిత్యము. నిత్యమైన కావ్యాంతస్సారము పవిత్రోదారసద్భావశోభితంబై, వెలుగునపుడు దాని వెలుపలియుడుపు లెట్టివైననేమి? పెద్దయల్లికలలో విచిత్రబంధ చమత్కారములతో, దుష్కర పదజాలముతో, ప్రకటింపదగు నుత్తమభావములను తేనెలూరెడి లేతపలుకులతో సరసముగ సుబోధకంబుగ వర్ణింపగల ధీయుతులుందురేని వారిని మెచ్చకతీరునా? రససిద్ధులగు కవిగాయక శిల్పకులు, యేరాగమందైనను, వృత్తమందైనను, శిలావర్ణసాహాయ్యముననైనను, సమస్తరసభావావస్థల నుద్దీపింప గలిగియున్నారు. శిల్పకుని క్రియానైపుణ్యము వస్తుపరికరములను, సాధనసౌకర్యములను, అతిక్రమించి సిద్ధధ్వజ మెత్తుచుండును. దీని నెరింగియే మన పెద్దలు 'క్రియాసిద్ధిస్సత్త్వే భవతి మహతాం నోపకరణే' యని చాటియున్నారు.

కళాప్రపంచ చరిత్రమును పరిశీలించినయెడల కావ్యరూపక నృత్యసంగీతాదులు విద్యాసంస్కారవిహీనులైన ప్రాకృతజనంబుల రసావిష్టప్రలాపములం దుదయించిన ట్లగుపడును. మన దేశవాఙ్మయమునకు వాల్మీకి యాదికవియనియు, పాశ్చాత్యకావ్యములు హోమరురచనలయం దుదయించెననియు, తెలుగుకవితలు వాగనుశాసనుని భారతాంధ్రీకరణముతో మొదలిడెననియు, విశ్వసించువారు కలరు. కాని యీ యాదికవుల కావ్యములు అంతకుపూర్వముండిన ప్రాకృతకవికల్పితంబులగు గేయ మాధుర్యమొప్పారు, గ్రామ్యగీతికాబీజములనుండి యుత్పన్నమైనవనుటకు సందియములేదు. ఆదికవులు చాలవరకు ఆనాటి వాడుకపదములను, సంభాషణరీతులను, అనుసరించియే రచియించిరి. మహాకవికృతులందు గ్రామ్యసంకాశవైఖరు లనంతముగ నగుపడును. రామాయణములో మిక్కిలి సారభూతముగదోచు 'రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్; అయోధ్యా మటవీం విద్ధి గచ్ఛ తాత యథాసుఖమ్.' అను శ్లోకపురీతి సామాన్య సంభాషణక్రమముల నంటియున్నది. ప్రాకృతగీతములలో నగుపడు వీరదేవతాకథలు, రసములు, నీతిప్రవృత్తి, రమ్యావస్థాభివర్ణనము, మహాకావ్యములందు విస్తరింపబడినవి. ప్రాకృతగీతములు ప్రకృతిని, కండ్లారజూచి రసావేశమొంది యథారూపముగ జిత్రించిన హృదయవైశాల్యమును, మనోనైర్మల్యమును, చిత్తశుద్ధిని, రసావేశమును, ప్రకటించును. మహాకవులగు వాల్మీకాదులు ప్రాకృతగీతికా మాతృకలకు సద్భావముల

శేర్చ్స్రసవత్సందర్భముల బెంచి, చమత్కారముగ జిత్రించి, నీతిని, పరమార్థమును, పరతత్వమును, ధీరోదారస్వభావములను, ఎక్కువ బ్రశంసించిరి. భావభారమునను, రససమృద్ధిని, ఆవేశ పారవశ్యమునను, వీరి ధోరణి కొన్నితావుల నుదారవిచిత్రపదాలంకృతమై కల్పన సంకీర్ణత నేర్పరచెను. వీరు సందర్భోచితమగు సహజపరిభావ నవలంబించిరి కాని, పనివడి నారికేళఫలపాకమునందు కైత లల్ల బూనలేదు. ఈ రహస్యమెరుంగక తరువాతికవులు ఆదికావ్యములలోని జటిలగభీరభాగములనే కావ్యాదర్శముగ గైకొని వాని రీతుల నవలంబించిరి. ప్రాకృతకవులు ప్రకృతినే రసభావముల నడబావిగ నెంచి రసావేశసమృద్ధితో రసప్రధానమగు కావ్యములను గీతములను రచించుచుండిరి. ప్రాబంధికకవులు పూర్వకవికృతుల నాధారపరచుకొని కావ్యప్రపంచన మొనర్చుచుండిరి. ప్రాకృతగీతములు రసప్రధానములు; దేశీయపదసంకలితములు; జాతీయగీతికవైఖరుల ననుకరించునవి. ప్రబంధకావ్యములు, భావప్రధానములై విదేశీయపదజాలమును, విజాతీయవృత్తవైఖరులను, సంకీర్ణకల్పనాచమత్కారములను గల్గియున్నవి. ఇవి రాజపోషితములై పండితాభిమతములై, గ్రంథస్థములై, దేశమందు నిలచియున్నవి. తేటపలుకుల పల్లెటిరుచులీను యాలపాటలు దేశకాలావస్థానుకూలముగ నెప్పటికప్పుడు నవ్యవైఖరుల దాల్చుచు, జనసామాన్యమునకు ప్రధాన జ్ఞానదాయకసాధనములై పరగుచుండెను. వీనికి లౌకికసహాయ మమరకున్నను, స్వకీయరసపాటవముచే గ్రంథస్థవాఙ్మయముకన్న నెక్కుడు వ్యాపకమొంది, కర్ణాకర్ణిగ జనులందు వ్యాపించుచుండెను. ఇవ్విధముగ ప్రతిదేశమందును రెండు వాఙ్మయప్రవాహములు, ప్రభువిద్వత్పోషితమైన లాక్షణికవాఙ్మయము, ప్రజాభిమతమైన ప్రాకృతవాఙ్మయము, స్వతంత్రముగ ప్రవహించుచుండెను. ప్రాకృతగీతకులు గ్రంథస్థము కానికతన నంతరించుచుండినవి. కాని యెప్పటికప్పుడు కొందరు విద్వాంసులు, సరసులు, వీని పటిమను గుర్తించి, వీనిని వ్రాసుకొని నిలుపుచువచ్చిరి. కొందరు కవులు వీని ధోరణి ననుకరించి రచించుచుండిరి. శ్రీనాథుని పలనాటి వీరచరితము యిట్టి ప్రాకృతగీతికానుకరణప్రవృత్తిలో, నుదయించెననుటకు సందియముండదు. కొందఱు రసజ్ఞులు, విమర్శకులు, వీనినభిమానించుచుండిరి. ఇందుచే నిరంతరము లిఖిత వాఙ్మయరూపములనుండి బ్రభవించిన లాక్షణికకవిత్వ మభిమానించువారికిని, ప్రాకృతరసావిష్టగీతికామాధుర్య మభినందించువారికిని, వాగ్వివాదలు జరుగుచుండెను. కాని, ప్రపంచపరిపాలనము రాజాధీనమున నుండి, యధికారిభావములు మెప్పొందుచుండిన కాలములందు, సారస్వత సందర్భములలోగూడ లక్షణాధికార మెసగుచుండెను. ప్రస్తుత పరిస్థితులలో, సర్వసమత్వము, ప్రజాస్వామ్యము, మానవాదర్శమై పరగుకతన జనసామాన్యమును పెద్దలు గారవించుటయేకాక వారికి రుచించు కావ్యకళాదులనుగూడ నామోదించుచున్నారు. ఇంతకూ యీ వివాదమందలి ముఖ్యాంశము భాషావిషయికముకాదు; వృత్తి సంబంధికాదు. కావ్యము, రసమయమా? భావప్రధానమా? [illegible] ములు. శోభిల్లునెడ ప్రాకృతకావ్యస్వరూపము లామోదింపదగునా? లేకయుదారరసభావప్రదీపనమున కుదారకల్పన వైచిత్ర్యము లవసరమా? అను సమస్యలే ప్రధానమైయున్నవి.

తెలుగుదేశము, ఆధునికకాలస్వభావము ననుసరించి ప్రజాభీష్టముగు కావ్యాదర్శముల గ్రహించుచున్నది. కొందరు రసజ్ఞులు ప్రాకృతగీతముల బ్రచురించుచున్నారు. విమర్శకులు, గ్రామ్యపదప్రయోగమును అభిమానించుచున్నారు. సాహితీసభ్యులు మున్నగు కవులు, కథకులు, లక్షణప్రశంసనంటకయే గ్రామ్యరీతులలో రసవత్కావ్యములను చిన్నికథలను గల్పించి వెదచల్లుతున్నారు. లక్షణాభిమానులు కొందరు యెంకిపాటలవంటి పలగాకికైతలు తెలుగుబాసకు ముప్పుదెచ్చునని వెరగొందుచున్నారు. గ్రామ్యగీతము లశ్లీలకథాసందర్భముల జిత్రించి యాంధ్రుల నీతిసత్వముల బెకలించునని కొంద రనుమానపడుచున్నారు. మఱికొందరు, ప్రజానురంజకమగు సారస్వత మాదరణీయమయ్యును, విద్వత్కవులిట్టి నీచసారస్వత ముత్పత్తిజేయకూడదనియు, గ్రాంథిక వాఙ్మయంబున, యాలపాటల కాస్కార మొసంగకూడదనియు విన్నవించుచున్నారు. వాఙ్మయప్రవాహమపారధాటీప్రాబల్యమున రసపుష్టిచే వెల్లివిరిసి దేశముల నాక్రమించుచున్నది.

యాలపాటలు నీతిబాహ్యములనియు, ప్రబంధకావ్యములు నీతిభరితములనియు, చెప్పజాలము. బూతుతలపులు తేటపదములలో గూర్పబడినను, దుష్కరసమాసగర్భితములయ్యును, నింద్యములే యగును. యాలపాటలు సులభముగ నర్థమగుగాన వీనిలోని నీచరసోద్ధతి యెక్కువ హానికరమని వాదింపవచ్చును. కాని, కళాస్వరూపములవలన నీత్యవినీతులు యేర్పడునని నమ్మజాలము. రామాయణము చదివినందున శ్రీరామసద్గుణము లలవడినవారును, రసావిష్టవాఙ్మయపఠనంబున పోకిరులైనవారును, నా కగుపడరు. జననాంతరసంస్కారఫలితముగను, యిహలోకసాంగత్యవిశేషమునను, పుర్రెకుపుట్టెడు బుద్ధులే మానవుల నీతిపాతిత్యములకు గారణమగును. మనుష్యుని సాంఘిక మత నైతిక రాజకీయోద్యమముల లేనీడలు కళాస్వరూపముల వెలిగించవచ్చును. కాని, యివి ప్రత్యేకముగ కళాంశములుకావు. వీనిని పోషించవలసిన బాధ్యత కావ్యములకు లేదు. సౌందర్యనిరూపణమందు కళలు లౌకికమర్యాదల నతిక్రమించి నడచినను వానికి భిన్నముగ వర్తించినను లోపములేదు. అయినను, యెంకిపాటలు మున్నగు నవీనఖండకావ్యములలో విశ్వప్రణయసూత్రము లగుపడునే కాని నీచశృంగారసూచన లగుపడవు.

వ్యతిరేకవిమర్శకులు చాలవరకు తా మలవడిన కావ్యకళాసంప్రదాయములకు బానిసలై వానినే పరమప్రమాణములుగ నెంచుదురు. విద్య, విషయపరీక్షకు దోడ్పడు సాధనమై యుపచరించవలెను గాని మనస్స్వాతంత్ర్యమును ద్రుంచు నిర్బంధశృంఖలముగ నాచరించకూడదు. అహంకారాభిమానముల వర్జించి కళాస్వరూపములను వాని ప్రత్యేకసంప్రదాయములలో పరిశీలించి బాహ్యభేషజప్రాగల్భ్యమునకును అంతస్సారపాటవమునకును గల భేద మారసి విమర్శింపవలసి

యుండును. ఇట్టి విశాలావలోకన మేర్పడిన సర్వసములే, రసపిపాసులే, సౌందర్యవిచక్షణులే, రసజ్ఞు లనిపించుకొందురు. వీరే విమర్శకవ్యాపార మవలంబింపదగుదురు.

ప్రాచీనకవులు రసభావపాటవ మేర్పడిన వస్తునిర్దేశములందు కొన్నితావుల శబ్దవైచిత్ర్య ముపయోగించి మెరుపింపజేసిరి. రసవాహిని గురియుచుండు పట్టులలో మీదుమిక్కిలి హృదయావేదనను దెలుపవలసిన సందర్భములందు ప్రసిద్ధకవులందరు గ్రామ్యసంకాశ భాషాప్రయోగము లవలంబించుచుండిరి. నన్నయగారు, రాజసూయాధ్వర విజయసందర్భమున వర్ణించిన 'మదమాతంగతురంగ' పద్యములోని విషయము పేలవమగుటచే పదరత్నవిరచితాలంకారసౌందర్య మేర్పరచి రంజింపజేసెను. పోతన 'కలడందురు దీనులయెడ', 'మన సారథి మనసచివుడు' మున్నగు హృదయవిదారక రసవత్సందర్భములందు సంభాషణవైఖరుల రసవాహకసామర్థ్యమును నిదర్శించెను. గ్రామ్యఫణితు లొసంగెడి ప్రీతిని, ఒలికించెడి జీవకళను, గ్రాంథిక రీతు లేర్పరచజాలవు. 'మాకోసము తల్లిదండ్రు లదిగో యిదిగో యని చూమటాయె' యిందుగల సొగసు, మర్మవిదారక స్వదేశ సంస్కృతి, 'నను నిముసంబు గానకయున్న నూరెల్ల నరయుమజ్జనకుఁ డెంతడలునొక్కొ', యను పెద్దన ప్రయోగమందు గానరాదు. పూర్వకవులేమి, నవీనులేమి, గద్యపద్యముల జీవప్రతిష్ఠతో రచించువారందరు సమకాలికసంభాషణ వైఖరులనే యవలంబింతురు. భాషలు తమంతట దాము మిన్నలై యవతరించలేదు. ధీమంతుల భావపారితోషికములచే యెలికలబాసలకు సారస్వతగౌరవ మేర్పడినదికాని పదములకు స్వాభావిక నైచ్యోన్నతులు లేవు. యాలపాటలభాషామర్యాదలను ఆక్షేపించవలసిన కారణ మగుపడదు. వాని కథాసందర్భములు, భావములు, రసస్ఫూర్తి నిండార విష్పందినచో, వానివలన రసానంద మేర్పడి గుండెలు ఝల్లురని సౌందర్య సాక్షాత్కార మొదవినచో, వాని నొక కావ్యరూపముగ నేల యంగీకరింపకూడదో తెలియకున్నాము.

మర్మమువిడిచి యంతఃకరణతో మాటాడు సందర్భములందు మన ముపయోగించెడి పలుకుతెరవులే మనకు సహజమైనవి. అట్టి పలుకులే వాక్యగతులే వాణీవిలాసములే హృదయమర్మముల దాకి యలరించి, కరగించి విశ్వసనీయముగదోచి యుల్లము నుత్సాహపరుచును. మన నిత్యజీవితమునకు సంబంధించని యలంకారచమత్కారము, వ్యాకరణ విశుద్ధత, లాక్షణిక కావ్యఫణితులు, విచిత్రరమణీయములై శిల్పినైపుణ్యసూచకములై యసాధారణకల్పనప్రభావమును జూపవచ్చును. కాని, హృదయమర్మముల గదలించి రసావేశ మేర్పరచజాలవు. ప్రాబంధిక ప్రణయసంభాషణములలో నొక్కటైనను 'నాకు నీకు జోడు అయితే మల్లెపూలతెప్పగట్టి తెప్పమీద తేలిపోదముపదరా' యను గ్రామగీతికతో నర్థగౌరవమందును, శృంగారమర్యాదలందును, శయ్యామార్దవమందును సెనయైన నగుపడవు. ప్రబంధములలోని రసాడంబరము గుగ్గిలపు మంటవలె మిన్నంటి విప్ఫారియు గాల్చనేరదు. గ్రామ్యగీతము లత్యంత సుకుమారవాణీవిలాసశోభితములై యాబాలగోపాల మానందించు లలితసౌందర్యమున జెన్నొందుచున్నవి. దేశభాషలందు తెలుగు 'లెస్స.' అందున జనసామాన్య ముపయోగించు వాడుకపలుకు లద్వితీయగీతికామాధుర్యరాసులై తడియారుచుండును. ప్రాకృతాంధ్రము గానానుకూలమైనభాష. భక్తి శృంగారరసములు గేయకావ్యములందు మిక్కిలి రుచించుచుండును. ప్రాకృతజనంబులగీతికలు జాతీయగానవైఖరులలో గూర్పబడి, తమభావముయొక్క సంగీతప్రభావమును సంపూర్ణముగ వెలిబుచ్చును. వీనిలో వైదుషీప్రాగల్భ్యము, విజాతీయ సంపర్కము బొత్తుగ నగుపడదు. ఆంధ్రపదముల తేటసొబగులు ఆంధ్రజాతీయగీతికాక్రమముల లేతకాంతులతో మేళవించి ప్రాకృత జననైజమగు విస్పష్టరసస్ఫూర్తితో యాలపాటలందు సాక్షాత్కరించును. వీని సొబగెరింగి, యుపయోగ మెరింగి, నవ్యోదారభావవాహకసామర్థ్యమును గుర్తించి, ప్రశంసనీయముగ చక్కని గేయకావ్యము లేర్పరచిన నండూరి సుబ్బారావుగారి నసామాన్య ప్రతిభావిరాజితులుగ నెంచక తీరదు. వీరి 'యెంకిపాటల'లోని గొన్నిటి నీయెడ రసభావ టీకాసమన్వితంబుగ వివరింపనున్నాను.

వలపులాడి, తనచిత్తమంతను ప్రియునకు వశపరచియున్నది లౌకికసంపదలను, ఆభరణాది పారితోషికములను ఆశించుటలేదు. 'సరకు లేమి కావాలి సంతెనపిల్లా! నీవు మరమమిడిసి మన సియ్యి నాయుడుబావా' ఎంతపవిత్రమైన, అమాయకమైనకోరిక! ప్రియుని ప్రణయమే యపేక్షించుచున్నది. తన కిట్టిలాభము కలుగకుండినను ప్రియుడు, 'సల్లగుండుటయే' వానియాయురారోగ్యసంపదలనే వాంఛించుచున్నది. 'నువ్వు సల్లగుండు పద్దాక నాయుడుబావా' అను వాక్యములలోకన్న 'ఆయుష్మాన్ భవ, విజయీభవ' మున్నగు గీర్వాణాశీర్వాదవాక్యములలో గల రస మగుపడదు. ఇందు సావిత్రితక్క, మరి యేప్రబంధనాయికయు, యెంకికి సరిరాదని చెప్పవచ్చును. యెంకి పలుకులు 'సల్లగుం'డనుటలోనే దాని యపారనిర్హేతుక ప్రేమస్వరూపమును జూపుచున్నది. దాని కడుపుచలువను తేటపరచుచున్నది. 'ఏడనే నీకాపుర మెల్తురుపిల్లా! నీ నీడలోనే మేడకడతా నాయుడు బావా!' మనోనాథుని జీవితమున కితరముగ వెంకి వర్తింపనేరదు. వలచిన మగడు స్వతంత్రపౌరుషప్రభావసంపన్నుడగు వాడు. యెంకి, వానితో నైక్యమొందనేరదు. వానిలో జేరజాలదు. కాని వాని ననుసరించి వానిప్రభావమున తనకందు పద్ధతులలో జీవింపగలదు. మరియు నీడ, వస్తుభ్రాంతి నేర్పరచునుగాని వాస్తవస్థితి కలదికాదు. మానవదేహము, జీవితము, నీడవలె చంచలమై, యనిత్యమై యున్నది. ఇట్టి నీటిబుగ్గను లేనీడను వరించి తనమనోవాక్కాయకర్మముల వశపరచి తదర్పితజీవనయై చరించుటలో నిత్యసత్యవస్తువును సాధింపగల యుత్తమప్రణయతత్వ మనుభూతమగుచున్నది. దైహికమైన, సాంసారికమైన ప్రణయప్రశంసలలో వలపుచేతలలో, పరమార్థసాధకంబగు భక్తిసోపానము లేర్పడుచున్నవి. మేడకడతాననుటలో నఖండమైన,

నిత్యమైన పరమైశ్వర్య మనుభవింతునని యర్థము. ఈ యైశ్వర్యానుభూతికి యలౌకికసాధనములు వేరొండు లేవు. బాల్యకౌమారయౌవనజరావస్థలలో మనకభిమతమగు వస్తుప్రపంచమే మనల నాకర్షించి సంగసంపర్క మేర్పరచి, రాగద్వేషపూరితులగావించి, కర్మనిబద్ధుల జేయు లౌకికసందర్భములే, సరియైనరీతిని వాడబడినచో లోతుచూపున జూడబడినచో, నిత్యైశ్వర్యవిభూతు లొసంగగలవు. లోకమంతయు పరమేశ్వరుని నీడ. మన మానవసంకల్పము లిందుననే చెలగాటలాడుచు, మనోరథపరంపరల నూహించి సాధించుకొనుచు, దురాశాదుర్మోహనిబద్ధములై లౌకికసంపదల నరయగలవు. అటుకాక నిస్సంగముగ, నిరపేక్షగ, వర్తించువార లీలోకవిషయములందే పరమైశ్వర్యసాధకంబగు విశుద్ధ ప్రణయశిక్ష నొందగలరు. అసత్యానిత్యమగు లోకమే మనల కర్మబద్ధుల గావించుటకును, మోక్షసిద్ధుల నొనర్చుటకును, ఉపయోగించుచున్నది యెంకి పరతత్వసాయుజ్య మపేక్షించు సాధకజీవము. నాయుడుబావ నిత్యసద్గుణసంపద్విలాసితుడగు పరతత్వము. భక్తియోగ రహస్యముల నీ పాటయందు పల్లెటి వలపురూపులో, నమేయభావగాంభీర్యమును, అమాయక ప్రణయాలాపమునం బొందుపరచి చూపియున్నాడు.

"యెనక జల్మములోన యెవరమో" నంటి,
సిగ్గొచ్చి నవ్వింది సిలక—నాయెంకి,
....
"ముందు మన కేజన్మముందోలె" యంటి,
తెలతెల్లబోయింది పిల్ల—నాయెంకి,
....
"యెన్నాళ్లు మనకోలె యీ సుకము" లంటి,
కంట నీరెట్టింది జంట నాయెంకి"

ప్రాక్తనవాసనాఫలితముగ పశు పత్నీ సుతాదు లేర్పడుచుందురు. మనుష్యుడు కార్యకారణ సంబంధ మరయు హేతువాదములో జీవకోటిని అతిశయించుచున్నాడు. ప్రస్తుత మనుభవించెడి సిరిసంపదలతో, ననుకూలపరిస్థితులతో, యదృచ్ఛాసంప్రాప్తములుగ నెంచి సంతసింపక, నవి భూతభవిష్యత్తులందుకూడ నెటులుండెనో, ఉండబోవునో, యను నాలోచనయందు రమించుచుండును. ఈనాటి ప్రియవస్తూపలబ్ధి చిరంతనముగ తనదై తనవెంట వెన్నంటివచ్చినదను తలపులో నొక వింతసంతస మొందుచుండును. లౌకికపదప్రముఖు లగువారు తమ యున్నతపదవికి వంశపారంపర్య మేర్పరచుకొనుచుందురు. యెంకి పూర్వజన్మములోకూడ తన్నెడబాయని యర్ధాంగిగ నుండెనని యామెచే చెప్పించుటయం దీనాయకు డుత్సాహియై యుండవచ్చును. లేక, యిప్పటి ప్రణయప్రసంగములుకార్యరూపమును దాల్చి యుండినయెడల 'నేను నీభార్య' నని చెప్పించువేడుక యాతని డెందమున దలయెత్తియుండవచ్చును. ఈతని ప్రశ్నమునకు సూటిగ జవాబిడక 'సిగ్గొచ్చి నవ్వింది సిలకనాయెంకి' యనుటలో పై యర్థమును సూచించుచు వైవాహికక్రియవలన నదివరకు బట్టబయలుగ వలపుచుండిన ప్రియురాండ్ర కేర్పడు లజ్జను రమ్యముగ సరసముగ జిత్రించియున్నాడు. చౌర్యసురతవ్యాపారలీలావిధి యుభయులపట్ల నొక్కింత వెలుపరింపుతో గూడియుండును. వైవాహికధర్మమందు ప్రణయసందర్భములు భక్తివిశ్వాసలజ్జాసమన్వితములై, రసోద్రేక మెరుంగని, బాహాటార్భట మంతరించిన, లేతతళుకులతో నగుపడుచుండును. జనాంతరసంబంధవశమున పూర్వతపఃఫలముగ, నిహలోకమందు యెంకి తనమనోనాథుని గూడియుండవచ్చును. భూతస్థితి కార్యకారణసంబంధవిచారణచే కొంతవరకు నిరూపించవచ్చును. కాని, భావిపరిణామ మెటులుండునో? ఇందెవరి సంస్కార మేరీతిగ బరిణమించి, భావిజన్మలో నెట్టిరూపము నొసంగునో? ప్రస్తుతానందసంతృప్తిలో పరిచినకష్టముల మరచి, సుఖఫలోపేతములుగ భావించి, సమన్వయించుకొనవచ్చును. కాని భావిస్థితిని యాలోచించునపు డెవ్వని మానసమైన దల్లడిల్లక మానదు. భావిస్థితి తెలియనందుననే వైవాహికదేహవిసర్జనానురూపమగు మరణము భీతావహ మగుచున్నది. భావిజన్మలో యిష్టార్థసిద్ధి గల్గునో గలుగదో యను శంకచే, యెంకి తెలతెల్ల బోవచ్చు. లేక నాయకుడీ ఐహికసౌఖ్యముల, దేహసంబంధముల నిరంతరవ్యాప్తి నపేక్షించుచుండ యెంకి (సాధకురాలు, సంసారపరివర్తనముతో విసిగి వేసారిన జీవుడు సత్వరమోక్షోపలబ్ధిని కాంక్షించుచు సంబంధవినాశ మన్వేషించుచు) నాయకు డడిగిన ప్రశ్నమునకచ్చెరువంది వెలవెలబారి యుండవచ్చును. సృష్టిక్రియానిరతుడగు పరమేశ్వరుడు జీవులనెల్ల విశ్వవ్యవహార నిర్వాహక ప్రవృత్తిలో నుంచగోరుచుండును. ముముక్షువులగు సాధకులు సంసారపరివర్తనంబులనుండి తప్పించుకొని విశ్వవ్యాపారములకు దూరముగనుండు నిత్యసంస్థితి నపేక్షించుచుందురు. ఓమార్ఖయము చెప్పినట్లుల, జీవవాహిని యనంతముగ బారుచు 'అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత! అవ్యక్తనిధనాన్యేవ' అనునటులు భూతభవిష్యత్తు లగోచరములై సంశయాస్పదములై నమ్మరానివై ఛాయామాయారూపులై యున్నవి. ఎన్నివిద్యల గరచినను, విజ్ఞానప్రపంచమెల్ల శోధించి విచారించినను, భూతభవిష్యత్స్వరూపముల దెలియజెప్పినవారు, జీవుని భావిగతు లరసి తేటపరచినవారు అగుపడరు. అందుచే రేయింబవళ్లు నిష్ప్రయోజనముగ భావిస్థితినిగూర్చి చింతించి, విసుగొంది, దరిగానక విలపించుకన్న నైహికమగు వర్తమానపరిస్థితులనే నిత్యముగనమ్మి, ఇహలోకఫలములతో సంతుష్టిజెంది సదానంద భరితులమై, మన జీవితకాలమును గడుపు టుచితమని పారశీకకవిపుంగవు డభిప్రాయపడుచున్నాడు. రసాస్వాదమందే నిత్యానందములో చీకుచింతలు లేక జీవితకాలమును గడుపవలయునని యోమారుఖయ్యా ముపదేశించుచున్నాడు. అపవిత్రదుర్నీతి ప్రసంగములతో షోకు చేసుకొనుమని యాతని యభిప్రాయము కాదు. నిత్యానందపరవశులై, జీవయాత్రలో దాపరించెడి మంచిచెడ్డల నన్నిటిని సుఖానందసంధాయకంబులుగ నన్వయించుకొని, యోగియై, నివసింపవలెనని యీతని తలంపు. కొందరు వేదాంతులు 'ఆయుర్నశ్యతి [illegible] ప్రతిదినం యాతి క్షయం యౌవనమ్' మున్నగు భావములతో

'వెలిగీవెలిగీజ్యోతీ మలిగిపోయేటపుడు ప్రమిదతో నొకమాట చెప్పి పోయినదా' యను తలంపున నైహికసంబంధము లనిత్యమనియు, నైహికసంసార మొక భ్రాంతియనియు, దీనిలో ముప్పులమున్నీరు తక్క వేరొండు సుఖమెద్దియు గోచరింపదనియు, 'తస్మాత్ జాగ్రత జాగ్రత' యనుచున్నారు. యెంకికి, వెనుక సంగతి తెలియదు. కాని ప్రస్తుతస్థితినిబట్టి వెనుకసంగతి యూహింపగలదు. భావిగతి యయోమయము. అందుచే ప్రస్తుతస్థితిలోనే వర్తమానజీవన ప్రపంచమందే తన ప్రణయసాధనను, భక్తిప్రేమములను, ప్రవర్తించి పరమానంద మొందవలయునన్నది. కాని, భక్తిసాధన ప్రవృత్తిలో నున్న జీవుడు నిత్యానందపరవశుడై, ముందువెనుకల మరచి, చిందులాడుచున్నను, దేహసంబంధమున సంప్రాప్తమగు సుఖదుఃఖములకును, కష్టనిష్ఠురములకును, వగవకమానడు. 'యెన్నాళ్లు యీసుఖము' లనియడుగ నిర్వ్యా నిశ్చలసుఖానుభవ మీజగమున దొరకదను సూచనతో సుఖదుఃఖము లీయుపాధిధర్మము లనుతలంపుతో, 'కంటనీరెట్టింది జంటనాయెంకి.' యీ గీతికారత్నమందు సుబ్బారావుగారు అసదృశ రసవైభవముతో నగాధతత్త్వార్థముల దెలిపి, యోమరుఖయ్యా మొసంగిన యుపదేశములనే బలపరచియున్నారు. కాని, యీభావములను ఖయ్యాము విచారకరముగ నయోమయముగ వెలువరించియుండ, సుబ్బారావుగారు, మనోహరసుకుమార నిరూపణ మొసంగియున్నారు. వీరి యెంకిపాటలలో వెలుగొందు తత్త్వార్థములు విశిష్టాద్వైతపరముగ నున్ననుటకు సందియముండదు ఇందుననే కాదు. రూపకల్పన మెచ్చుట గలదో జీవాత్మపరమాత్మల సంబంధము తేటయైన కావ్యరూపమును దాల్చినవో, చిత్రశిల్పాదినిరూపణ మొందినవో, అచ్చటనెల్ల విశిష్టాద్వైత భావన క్రమములే యగుపడును. అద్వైతసిద్ధాంత మొక నాస్తికవాదము; విశ్వసౌందర్యమును మూలంట పెకలించు, భక్తినిర్మూలన మొనర్చు శస్త్రవిద్య. భగవద్గీతలు, ఉపనిషత్తులు, వేదాంతసూత్రములు, భాష్యములు మున్నగువానిలో నద్వైతసిద్ధాంతములు రాజిల్లుచుండునుగాని భాగవత రామాయణాది కావ్యములందు జీవుని సాధకుడుగను, వియోగదుఃఖ మనుభవించెడి వలపుకత్తెగను, పరమేశ్వరుని సిద్ధస్వరూపముగను చింతించు విశిష్టాద్వైతమర్యాదలే గోచరించును.

'యెంకిపయన' మను పాటలో 'పడుకుంటే నాకేటొ బ్రమ పుట్టినాదీ కడుపులో సెయ్యేసి కలిపేసినాదీ!'

అని యొకచక్కని స్వప్నవృత్తాంతమును ముచ్చటలీన జిత్రించియున్నారు. 'అంసల్లె బొమ్మల్లె, అద్దాలబరిణల్లె సుక్కల్లె నాయెంకి, సురిగిపోయిం దంట' తిరుపతియాత్రలో ఏడుకొండలవాని జూడ బోయెడి పల్లెటియాత్రికుల ప్రయాణసన్నాహ మత్యంతవిలాస యుక్తముగ వర్ణింపబడినది. 'ఆసామీ మీదెన్నో పూనూలాడూకొంటూ, కొండమెట్లెక్కాలి' యనుటలో 'అడుగడుగు దణ్ణాలవాడా, ఆపదమొక్కులవాడా' అను భావమును జూపించియు, యెంకన్న చేయవలసిన ఘనకార్యము, 'తిరిపగాడేల తెప్పెయ్య కెంకీని సల్లంగ సూడమని సామితో సెప్పాలి' అనుకొంటున్నాడు మన నాయకుడు. ఇది యెంతస్వభావ సిద్ధముగ నున్నదో చూడండి!

కాని, యీప్రణయపటుత్వము కాలప్రభావమున నొకింత సబ్బుచూపిన ట్లగుపడును. 'సాటునుండే యెంకి సటకు రాజేశావ ?' యను పాటలో యెంకికి జబ్బువచ్చినప్పుడు తన విచారమును జూపుచు 'రంగులైనచీరెకట్టి, బజారంచురెవికతొడిగి, బజారుపాలైతివే రమణి ముద్దులగుమ్మ.' 'బందారురైలు యెందుకూ, గుంటూరు మాకా మెందుకూ, రాధారి చీటియెందుకూ, పదిమందీ గూడేదెందుకో, అల్లుడా మేనల్లుడా!' మున్నగు జాలికరమగు పాటలలో విలసిల్లు కావ్యధోరణి యగుపడుచున్నది. విరహవేదనలో తన సంచారీభావముల బ్రకటించిన తెరంగు "అకాలపు యెంకి" అనుదానిలో నగుపడును.

మనదేశములో జాతియోద్యమ మారంభించినదిమొదలు సుప్రసిద్ధమగు జాతీయగీతికాఘనతులలో నవ్యభావముల బ్రకటింపసాగిరి. పార్శీనాట్ల ననుకరించెడి నాటక గీతికాక్రమముల నవలంబించి, యూదువారి పాటలు ప్రాచీనమనోహర లాలిత్యమును దప్పియున్నను, మేలుకొలుపు, జోల, లాలిపాటలు, దసరాపద్యములు, మున్నగు నచ్చతెనుంగు తెరవుల ననేక రమ్యకావ్యము లుదయించినవి. తరువాత యూలపాటలను మాబోంట్లు సాహసించి ప్రచురింపసాగిరి వల్లూరు జగన్నాథరావుగారు, ప్రాకృతాంధ్రగీత క్రమములలో పెక్కుసంఘసంస్కరణ భావోద్దీపకంబులగు పాటల గల్పించి, గ్రామఫోను సహాయమున ప్రకాశింపజేసియున్నారు. మనదేశములోని యుత్సాహవంతుల మాటచొప్పున కొందరు పండితాగ్రేసరులు, విద్వత్కవులు, యూలపాటల సరసలావణ్య మభినందించియున్నారు. శాస్త్రవాఙ్మయము, భావప్రధానమై ప్రపంచములోని నానాదేశముల విజ్ఞు లొసంగిన యనుభవపారితోషికము నందికొనుచు, సంస్కృతాంగ్లేయాది విదేశపదజాలముతో, సమర్థింపవలసి యున్నది; కాని, రసప్రధానమగు కావ్యముల కిట్టి యన్యాశ్రయ మనవసరము. మనుష్యుని, రసానుభవముల గమ్మగ, తీయగ, వెలిగించు సుకుమారమనోహర పదజాల మన్నిజాతులకును, జాతీయభావలకును, స్వాభావికముగ నేర్పడియున్నది. ఇట్టి పలుకు విరులతో, స్వతంత్రవికాస మొందిన జాతీయ గీతికా గమకములతో- చక్కని, చల్లని, కైతదండ లల్లవచ్చును. సుబ్బారావుగారి, మార్గదర్శక స్వాతంత్ర్య మభినందించుచు, నిట్టితెరవున నశేష ప్రయత్నములు జరుగదగునని వేడుచున్నాము.

ఆంధ్ర బాలరామాయణము

ఆదిపూడి సోమనాథరావు గారు

శ్రీ హరిఁదలంచి వాల్మీకిఁ బ్రీతినెంచి
సకలసుకవీంద్రులను మది సంస్మరించి
యాంధ్ర మొనరించి బాలరా మాయణమ్ము
నంకితం బిత్తుఁ గైకొనుఁ డాంధ్రులార! ౧

గీ. వేదనిరతుఁ దపోవ్రతు విమలచరితుఁ
జతురవచనవినోదు విజ్ఞానమోదుఁ
బుణ్యు నతిధన్యు నారదమునివరేణ్యు
నత్తపోనిధి వాల్మీకి యడిగె నిట్లు ౨

సీ. సుగుణవారాశియై సొంపుగుల్కెడువాఁడు
వీర్యవంతుండయి వెలయువాఁడు
ధర్మమ్ములెల్లను దఱచిచూచినవాఁడు
మేనును మఱవక మెలఁగువాఁడు
అఖిలార్తులొదవిన నాడితప్పనివాఁడు
దృఢమతిఁ గార్యముల్ దీర్చువాఁడు
పుడమి నెల్లరు మెచ్చు నడవడిగలవాఁడు
కరుణఁ బ్రాణులనెల్ల నరయువాఁడు

గీ. అన్నివిద్దెలనెఱజాణ యైనవాఁడు
ధర్మరక్షణదక్షుఁడై తనరువాఁడు
ప్రజకుఁ బ్రియదర్శనుండయి వఱలువాఁడు
ప్రస్తుతంబున నెవ్వాఁడు వసుధఁ గలఁడు? 3

సీ. ప్రబలహా నాత్మ ప్రభావంబుచే నొప్పి
పరమయోగీంద్రుఁడై పరఁగువాఁడు
భావంబులోఁ జొచ్చి పాపంబులకు నీడ్చు
క్రోధాదులను జెఱగొన్నవాఁడు
కమనీయతర దేహకాంతిచే నొప్పారి
యాత్మతేజంబుచే నలరువాఁడు
పరు లెంతవృద్ధిని బడయుచునుండినఁ
గడకింతయు నసూయపడనివాఁడు

గీ. అలుక జనియించి యాజిలో నిలిచెనేని
నమరులనునైన గడగడ లాడఁజేయు
ఘనతరంబైన విక్రమక్రమమువాఁడు
ప్రస్తుతంబున నెవ్వాఁడు వసుధఁగలఁడు? ౪

గీ. ఎఱుఁగఁగల వీవె కావున ఋషివరేణ్య!
తెలియఁ గడు వేడ్కపడునాకుఁ దెలుపుమనిన
ముజ్జగమెఱుంగునారదముని చెలంగి
వినుము దెల్పెద నని యిట్లు విశదపఱిచె ౫

గీ. నీవువర్ణించిపేర్కొన్న నిఖిలసుగుణ
గణముగలవాఁడు జగమునఁ గలుగు టరుదు
అయిన నిక్ష్వాకుకులజుఁడై యలరువాఁడు
ఖ్యాతుఁ డొక్కఁడు గలఁడు రా మాఖ్యుఁడతఁడు. ౬

సీ. బలిసి విశాలమై పరఁగువక్షమువాఁడు
చెల్వుగులుక్కుచునుండు శిరమువాఁడు
ఎంతయుఁ జెవులంటు నెగుబుజమ్ములవాఁడు
ప్రేలి మోకాల్దాఁకు కేలువాఁడు
కంతువిల్ పోలిన కనుబొమల్ గలవాఁడు
డంబుమీఱినలలాటంబువాఁడు
సమముగా నొప్పెడు సర్వాంగములవాఁడు
మిసమిసల్ గల నునుమేనివాఁడు

గీ. అగుపడకయుండు బాహుమూలాస్థివాఁడు
చెన్నుమీఱినచెక్కిలి చెలఁగువాఁడు
శంఖసుందరకంఠదేశమ్మువాఁడు
తమ్మిరేకుల మించునేత్రములవాఁడు. ౭

సీ. కడుగొప్పవిలుదాల్చి యడరి వైరులగుండె
లవియంగఁజేయుశౌర్యంబువాఁడు
బహిరంతరింద్రియవర్గంబు నిర్జించి
నిర్మలాత్మకుఁడయి నెగడువాఁడు

వేదధనుర్వేదవేదాంతశాస్త్రార్థ
వేదియై వాగ్మియై వెలయువాఁడు
ధర్మజ్ఞుఁడై తాను ధర్మంబులో నుండి
పరుల ధర్మమునందుఁ బఱపువాఁడు

గీ. మించుప్రేమను జనులఁ బాలించువాఁడు
ధైర్యమును వీడి ధీరుఁడై తనరువాఁడు
సిరిగలిగి సత్యకీర్తుల మెఱయువాఁడు
చెప్పటకు బ్రహ్మసముఁడయి యొప్పువాఁడు. ౮

క. అందఱకును బ్రియదర్శనుఁ
డందఱకుం బ్రియుఁడు సాధు వనవరతంబున్
సందర మానదులకువలె
నందఱ కార్యులకు గమ్యుఁడై యతఁడొప్పున్. ౯

సీ. గంభీరగుణమునఁ గడలిఁబోలినవాఁడు
వీర్యంబునను విష్ణువిధమువాఁడు
ధైర్యాన హిమగిరిఁదలఁపుఁగొల్పెడువాఁడు
ఈవిఁ గుబేరుతో నెనయువాఁడు
కోపానఁ బ్రళయాగ్నిఁ దోఁపఁజేసెడువాఁడు
క్షమఁబోన భూదేవి సాటివాఁడు
సమవర్తనంబున జముఁడనఁ దగువాఁడు
ప్రియదర్శనమున రేఱేనిసముఁడు
గీ. చుఱుకుఁదనమును జ్ఞప్తియుఁ జొరవగల్గు
బుద్ధిచేతను నీతిచేఁ బొదలువాఁడు
ప్రీతిఁ గౌసల్య కెంతయుఁ బెంచువాఁడు
అఖిలశుభలక్షణోపేతుఁ డయినవాఁడు. ౧౦

గీ. ఇట్టినిజమైనవిక్రమ మెసఁగువాని
జనులహితమునె ప్రేమచే సలుపువాని
నుత్తమగుణాళి నెంతయు నొప్పువాని
బ్రియుని రాముని సుతులలోఁ బెద్దవాని. ౧౧

గీ. యౌవరాజ్యాభిషిక్తుఁ జేయంగ నెంచెఁ
బ్రజకుఁ బ్రియమిడ ధశరథ ప్రభువరుండు
పరగుచున్నట్టిసంభ్రమ సరణిఁజూచి
యుర్విపతిసతి కైక దా నోర్వలేక. ౧౨

గీ. చేరి నృపతిని దనకు మున్ జేసియున్న
రెండువాగ్దానములచేత రెంటి నడిగె
వనమునకు రామునంపెడు వరము నొకటి
భరతుఁ దనసుతు దొరఁజేయు వరమదొకటి. ౧౩

గీ. సత్యమతి రాజుధర్మపాశమ్ముచేతఁ
గట్టువడి రాముఁ బ్రియపుత్రుఁ గాన కనుప
వీరుఁ డతఁడేగెఁ గైకకుఁ బ్రియముఁగూర్ప
జనకునాజ్ఞయుఁ దనప్రతిజ్ఞయును దీర్ప. ౧౪

గీ. వదలిచను ప్రియు నన్నను వదలలేక
ప్రేమ నెంతయుఁ జూపుచు వెంట నరిగె
వరసుమిత్రాంబికానందవర్ధనుండు
లక్ష్మణాఖ్యుండు వినయసల్లక్షణుండు. ౧౫

గీ. చంద్రు వెంబడి రోహిణి చనెడునట్లు
ప్రాణసము విభు రాము వెంబడిని జనియె
సద్గుణోపేత జనకవంశప్రసూత
సత్సతీఖ్యాత దేవ్యంశజాత సీత. ౧౬

గీ. ఎంత యోదవ్వు పౌరులు గొంతదవ్వు
దశరథుఁడు వెంబడింపఁగాఁ దరలితరలి
చేరి రామువ్వురును శృంగిబేరపురము
గంగదరి బోయఱేనిదే కాఁపురమ్ము. ౧౭

గీ. అంత సారథి మరలిపో నాజ్ఞ నేసి
ప్రేమఁజూపిన గుహునితోఁ బ్రియము నెఱపి
దాఁటి రాతఁడు సాయంబుఁ దమకొసంగ
సమలజలవృద్ధిఁ బొదలు గంగాదినదులు. ౧౮

గీ. జానకీదేవితోడ లక్ష్మణునితోడ
నడవులం దాటతోఁటలం దటులు దిరిగి
మునిభరద్వాజునాజ్ఞ రాముండు చేరె
చిత్రకూటంబు మునిజనశ్రీకుటంబు. ౧౯

గీ. ఒప్పమీఱంగ నాకుటి ల్లొకటి గట్టి
యందుఁ గ్రీడించుచుండి రానందముగను
దేవగంధర్వులట్టులు తేజరిల్లు
జానకీరామచంద్రలక్ష్మణులు మువ్వురు. ౨౦

గీ. చిత్రకూటాద్రి వీరు వసించుచుండఁ
బుత్రశోకార్తుఁడగుటను బుత్రమణిని
దలఁచి వగచుచుఁ జనె స్వర్గధామమునకు
సత్యవిభవుండు దశరథక్ష్మాధవుండు. ౨౧

గీ. అవ్వసిష్ఠాదు లెంతయు నర్హుఁడంచుఁ
బట్టముం గట్టఁ గడఁగిరి భరతునకును
గాని భరతుఁడు రామసేవానురతుఁడు
దాని కొడఁబడ కడవికిఁ దరలిపోయె. ౨౨

గీ. ఆర్యుఁ డతఁడు మహాత్ముని నన్నఁ జేరి
ధర్మము నెఱింగి వర్తించు ధర్మధుర్య!
రాజ్య మిది నీదిగైకొమ్ము భ్రాతృవర్య!
యంచుఁ బ్రార్థించె సాష్టాంగ మాచరించె. ౨౩

గీ. కీర్తిబలదానకరుణానువర్తి రాముఁ
డాత్మపితృనాజ్ఞఁ దలఁచి రాజ్యంబు గొనక
తనకు మాఱుగఁ బాదుకల్ దయనొసంగి
భరతు మఱిమఱి సమ్మతిపఱిచి పనిచె. ౨౪

క. తనకోర్కిఁ గనమి భరతుఁడు
చని నందిగ్రామ మగ్ర జన్మపావముల్
మనసారఁ గొల్చె రామున్
గనుఁగొనఁగా వేచెఁ బ్రజల గరుణన్ బ్రోచెన్. ౨౫

క. అటులంపి భరతు నంతట
నటనుండినఁ దనకుఁ బ్రజల యటమటగలుగున్
దిటమని యాసత్యవ్రతుఁ
డట నుండుటమాని దండకాటవిఁ జొచ్చెన్. ౨౬

క. చొచ్చి మహారణ్యంబును
వచ్చివిరాధాఖ్యు నసురు రఘుకులరత్నం
బచ్చేరువఁ జని కనుఁగొనె
నచ్చెరువిడు నతిశుభాంగు నాశరభంగున్. ౨౭

క. కనె రవితీక్ష్ణు సుతీక్ష్ణున్
గనుఁగొనియె నగస్త్యు నతఁడు గరుణ నొసంగెన్
గొనె నక్షయశరనిధిఁ బాది
సునిశితఖడ్గంబు నైంద్ర శుభచాపశరంబుల్. ౨౮

క. అంత నగస్త్యభ్రాతన్
జెంత న్గనునంత వచ్చి చేరిరి గుములై
కాంతారపుమునులందఱు
సంతసమున రఘుకులాబ్ధి చంద్రునిఁ జూడన్. ౨౯

గీ. అతులచండాగ్నిదీప్తిమండితులు ఋషులు
దండకావాసు లాతనిదండఁ జేరి
రక్కసులఁ గూల్ప నెంతయు నొక్కి తెల్ప
శరణు కరుణాసుధాబ్ధి దాశరథి యొసఁగె. ౩౦

క. అసురజనస్థానంబున
వసియించెడుచుప్పనాతి వాంఛితరూపం
బెసఁగ ధరించెడుటక్కరి
యసమువిరూపంబు నొందె నాతనిచేతన్. ౩౧

గీ. చని జనస్థానమున కది జగడమునకు
నచటిఖరదూషణత్రిశిరాదిదనుజ
నాయకులఁ గొల్పఁగాఁ బదు నాల్గువేల
మేటిరక్కసు లారాము మీఁదఁ బడిరి. ౩౨

గీ. అంత రాముఁడు ఘోరరణాంగణమునఁ
జెక్కుచెండాడి యందఱ నుక్కడంచె
బంధువధ విని యాదశకంధరుండు
నిండుకోపభరమ్మున మండిపడియె. ౩౩

గీ. రాము సాధింపఁగా నెంచి రావణుండు
ప్రీతితో సాయపడఁగ మారీచు గోరెఁ
దగడు బలవంతుఁపగ యన్నఁ దలఁపఁడయ్యె
హితులమాటలు కాలచోదితుఁడు వినునె? ౩౪

గీ. రామునాశ్రమభూమికి రావణుండు
చనెను మారీచుతోఁ గూడి సత్వరముగ
మాయచేతను రామలక్ష్మణులఁ గొనుచు
దవ్వులకు నేగ మారీచుఁ డవ్వనమున. ౩౫

గీ. రావణుండును రామునిరాణియైన
యంగనామణి జానకి నపహరించె
నద్భుతంబుగ నొప్పుశౌర్యంబుతోడ
నడ్డుపడినజటాయువు నట్టె కూల్చె. ౩౬

గీ. పరమపావనసతి సీత పాపిచేతఁ
బడుటకు జటాయు వడ్డము పడి పడుటకు
నుల్లమెంతయు వగఁ గుంది తల్లడిల్ల
రాలఁ గన్నీరు విలపించె రాఘవుండు. ౩౭

గీ. స్వాంతమును గాల్చుచుండుశోకాగ్ని చేత
వహ్నిసంస్కార మొనరించి పక్షిపతికి
రామ వెదకుచుఁ బోయియారాముఁ డెదుటఁ
గనెఁ గబంధాఖ్యు నసురు వికారు ఘోరు. ౩౮

గీ. వాని వధియించి దహియించి స్వర్గ మనిచి
యతఁడు దెల్పినమార్గమ్ము ననుసరించి
శ్రమణీ ధర్మానుసారిణి శబరిఁ గాంచి
తన్మహోదారభక్తి కెంతయును మెచ్చె. ౩౯

గీ. అరులఁ దెగటార్ప నేర్పొప్పు నతులభూరి
విక్రమవిహారి సత్పదవీప్రచారి
యమ్మనోహారి పంపాతటమ్ముఁ జేరి
కాంచె హనుమంతు ధీమంతుఁ గాంతిమంతు. ౪౦

క. పావనియగు హనుమంతుఁడు
పావనుఁడగు రాఘవునకుఁ బరమాప్తుఁడు సు
గ్రీవుఁడని చూప నతను
గ్రీవుని నతఁ డాత్మ నెంచెఁ బ్రియమిత్రునిగాన్. ౪౧

గీ. తనకతను దెల్పి తరువాతఁ దనసతికత
నృపతి వివరింపఁగా విని కపివరుండు
చెలిమి నెఱపంగ నగ్నిసాక్షికముగాఁగ
బాసఁ జేసెను శ్రీరామభద్రుతోడ. ౪౨

గీ. ఆప్తుఁడగు రామభద్రుతో నార్తుఁడైన
కపివరుఁడు వాలివిద్వేషకారణమును
దెలుప విని వాలిఁ జంపగా సలిపెఁ బ్రతిన
రామచంద్రుండు సత్యపరాక్రముండు. ౪౩

గీ. వాలిబలశౌర్యములనెల్లఁ బ్రస్తుతించి
చాలునే వాలిఁ జంప నృపాలుఁ డంచు
సంశయించుచునుండెను స్వాంతమందు
రామశౌర్యానభిజ్ఞుండు రవిసుతుండు. ౪౪

గీ. కొండవలెనుండు దుందుభిదండియొడలు
కపివరుఁడు చూప రాముండు గాంచి నవ్వి
యడుగుబొటమనవ్రేలిచే నట్టెమీటె
నదియుఁ బదియోజనములకు నవలఁ బడియె. ౪౫

గీ. శక్తిమఱేఁ దేటపడ నొక్కశరము నేసెఁ
ద్రుంచి యది సప్తసాలముల్ దూరి గిరిని
నరిగియరిగి రసాతల మంటి మఱలె
సంశయము దీఱె రామప్రశంసమీఱె. ౪౬

గీ. రామచంద్రునితోఁ గపిప్రవరుఁ డలరి
పైఁడికాంతులతనయొడల్ ప్రజ్వరిల్ల
గిరిపరీవృతమైన కిష్కింధఁ జేరి
దశదిశలు మ్రోయ సింహనాదంబు చేసె. ౪౭

గీ. వాలి విని కీలివలె మండిపడుచు నడరి
తార వారింప దాని నోదార్చియార్చి
పిడుగువలె వచ్చి యనుజుపై వడిగ వ్రాలె
లీల నొకకోల రాముండు గూలనేసె. ౪౮

గీ. ఇట్లు మిత్రునిమాట మన్నించి నృమణి
కఱకుటమ్మున వాలిదా శిరముఁ ద్రుంచి
ప్రాజ్యవానరకోటిసామ్రాజ్యమునకుఁ
బ్రభువుగా నిల్పె సుగ్రీవు భవ్యభావు. ౪౯

గీ. ఎల్లవైపులనుండి రప్పించి కపుల
భాగభాగమ్ములుగఁ దీర్చి పతులఁ గూర్చి
వివిధదిశలకు జానకి వెదుకఁ బంపె
రామహితకార్యనిరతుండు రవిసుతుండు. ౫౦

గీ. పక్షికులమణి సంపాతి పలుకువలన
జనకసుత లంకలో నుండు జాడఁ దెలిసి
హనుమ శతయోజనపువార్ధి నట్టెదాటి
లంకఁ జేరంగఁ జనె నకలంకధాటి. ౫౧

గీ. రావణుం డేలునానగరమ్మునందు
శోకసంతప్తయగుచు నశోకవనిని
రామునే ధ్యానమొనరించు. రాముసతిని
బావనిం గని పావని భక్తి నెఱఁగె. ౫౨

గీ. అమ్మ యిదె రామచంద్రునియానవాలు
గొమ్మనుచు రామముద్రికఁ గూర్మి నొసఁగె
విభునివృత్తాంతమెల్లను విశదపఱిచెఁ
దీఱుఁ ద్వరలోన వెతలంచు నూఱడించె. ౫౩

గీ. వని మహాద్వారమిల డుల్లి పడఁగఁగూల్చె
కెరలి సేనానులేవురఁ గీటడంచె
మంత్రిపుత్రుల నేడ్వుర మచ్చమాపె
వ్రచ్చి యక్షుని బ్రహ్మాస్త్ర బద్ధుఁడయ్యె. ౫౪

గీ. పూజ్యు నజు దయ నస్త్రవి ముక్తిఁ గాంచెఁ
గట్టుదనుజుల స్వేచ్ఛగాఁ గట్టనిచ్చెఁ
గాల్చె లంకను సీత నొక్కతెను దప్ప
మఱలె శుభవార్త రామరాణ్మణికిఁ జెప్ప. ౫౫

గీ. సూటిగా వచ్చి యారామచుట్టుఁ దిరిగి
ముదముతో నమ్మహాత్ముని యెదుట నిల్చి
కంటిసీతమ్మ సీతమ్మఁ గంటి ననుచుఁ
గరములను మోడ్చి తెలిపె సంగతులనెల్ల. ౫౬

గీ. అంత సుగ్రీవుతో రాముఁ డబ్ధిఁ జేరి
యర్కనిభబాణమున వాని నడలఁ జేసెఁ
గడలి నిజరూపమును దాల్చి వడిగఁ దోఁచి
సేతువుంగట్టి దాఁటగాఁ జేరి వేఁడె. ౫౭

గీ. అంత వంతెన నలుచేత నమరఁ జేసి
దానిపై లంకమీఁదికిఁ దరలి నృపతి
యరిబలమునెల్ల నాజిలోఁ దఱిగివైచి
రావణాసురపదితలల్ రాలఁగొట్టె ౫౮

గీ. సీత తనుఁ జేర రాముండు సిగ్గుచెంది
ప్రజలముందటఁ దెగడి తిరస్కరించె
నందులకు నోర్వఁజాలక యాసుశీల
యమల తానని ప్రకటింప నగ్నిఁ జొచ్చె. ౫౯

గి. అగ్ని దేవుఁడు ప్రజలెల్ల నాలకింపఁ
బ్రవిమలాత్మ పతివ్రత పాపరహిత
నీసతీమణి యనితెల్ప నృపుఁ డెఱింగి
సీత నాథస్యచరితను స్వీకరించె. ౬౦

గీ. అమ్మహాకార్యమునకుఁ జరాచరములు
పొదలు ముజ్జగములు దేవమునులగములు
దివ్యసంతోషవార్నిధిఁ దేలియాడె
నమరతతి మెచ్చ రామునిహర్ష మెచ్చె. ౬౧

గీ. దశదిశలనుండి జయజయధ్వనులు చెలఁగ
రామచంద్రుండు లంకాధిరాజ్యమందు
శాశ్వతంబుగ నవ్విభీషణుని నిల్పి
యఖిలచింతలఁ బాసి కృతార్థుఁడయ్యె. ౬౨

గీ. సురలు దనకు నొసంగిన వరమువలన
నాజిఁబడియున్న వానరరాజి లేపి
సఖులతోఁ గూడ దివ్యపుష్పకము నెక్కి
వెడలె రాముఁ డయోధ్యకు వేడ్కమీఱ. ౬౩

గీ. మునిభరద్వాజునాశ్రమ భూమిఁ జేరి
భరతుదరికి సదాచారనిరతుదరికి
దాంతు హనుమంతు సద్గుణ వంతు ననిచె
రామచంద్రుండు సత్యపరాక్రముండు. ౬౪

క. మఱిగతకథలను జెప్పుచు
సురుచిరపుష్పకము నెక్కి సుగ్రీవునితో
నరవరుఁడు రామచంద్రుఁడు
వరనందిగ్రామపురము వచ్చి యెలర్చెన్. ౬౫

గీ. జడలనెడలించి శ్రీరామచంద్రుఁ డచట
రమణ మించు నయోధ్యాపురమ్ముఁ జేరి
వైభవం బొప్పగాఁ బట్టభద్రుఁడయ్యె
మరల నిట్టులు సీతను సిరిని బడసె. ౬౬

గీ. సవితృవంశాబ్ధిసంపూర్ణ చంద్రుఁడైన
రామచంద్రుండు రాజ్యభారము వహింప
సృష్టియంతయుఁ దుష్టిని బుష్టిగాంచి
శిష్టులందఱుఁ బరమప్రహృష్టులైరి. ౬౭

సీ. సంతోషవంతులై సచ్ఛక్తివంతులై
కడు ధర్మవంతులై క్రాలఁగలరు
ఆరోగ్యయుక్తులై వ్యాధివిముక్తులై
కఱవన్న నెఱుఁగక వఱలఁగలరు

బెల్గాంకోట జంటబురుజులు



జైనదేవాలయము, బెల్గాముకోట



Jain Temple, Fort, Belgaum

బెల్గాముకోటలో నున్న జైనదేవాలయముయొక్క చిత్రములుచెక్కబడిన లోకప్పు



Double Bastion, Belgaum Fort



Carved roof panel, Jain Temple, Belgaum Fort

తిరువాంకూరు

Travancore

రీజెంటు మహారాణిగారు



The Maharani Regent

నూతన మహారాజుగారు



The New Maharaja

మహారాజుగారితల్లి



The Junior Rani

చెన్నపురి గౌరవన్యాయాధికారిణులు

The Honorary Lady Magistrates, Madras

యమ్. హెచ్. స్టాంఫర్డు సతి

Mrs. M. H. Stamford

శ్రీమతి వి. పాండురంగరావుగారి సతీమణి

Mrs. V. Panduranga Rao

శ్రీమతి సదాశివయ్యరుగారిసతీమణి

Mrs. Justice Sadasiva Iyer

శ్రీమతి కోకా కృష్ణవేణమ్మగారు,
పురపాలక సంఘసభ్యురాలు, కాకినాడ
గోదావరిజిల్లా విద్యాసంఘముయొక్క
ఉపాధ్యక్షురాలు

Koka Krishnavenamma Garu,
Member of the Municipal Council, Vice
President, Cocanada, District
Educational Committee, Godavary

తమజీవితమునందుఁ దమపుత్త్రమరణంబు
పురుషులు పడయక పరఁగఁగలరు
పతులను గోల్పోక పరమపతివ్రతా
తిలకమ్ములై సతుల్ వెలయఁగలరు

గీ. గాలి నాఁకటిచేతను గీలిచేత
జ్వరముచే నీటిచేతఁదస్కరులచేత
భయము గనకుండఁ బ్రజలెల్లఁ బ్రబలఁగలరు
రామచంద్రుఁడు పాలించు రాజ్యమందు. ౧౯

గీ. విప్రవరులకు నగణిత విత్త మొసఁగి
గోవులన్ననో పదివేలకోట్లఁలిచ్చి
బహుసువర్ణాశ్వమేధాళి భక్తిఁ జేసి
బ్రహ్మలోకంబు రాముండు పడయఁగలఁడు. ౨౦

గీ వందలకొలందిక్షత్త్రియవంశమునకు
మూలపురుషుండు దానయి పొదలఁగలఁడు
నాల్గువర్ణాలవారికి నాథుఁడగుచు
స్వస్వధర్మమ్ములందిడి వఱలఁగలఁడు. ౨౧

గీ. ఇట్లు పదియునొకండు వేలేండ్లు భువిని
రాజ్యమొనరించి కడుఁ బ్రజారంజకముగ
ముదముతో బ్రహ్మలోకంబుఁ బొందఁగలఁడు
సర్వనుతకీర్తి శ్రీరామచంద్రమూర్తి. ౨౨

గీ. అతిపవిత్రతరమ్ము రామాయణమ్ము
అఖిలపాప హరమ్ము రామాయణమ్ము
అమితపుణ్యకరమ్మురామాయణమ్ము
అమలవేదసమమ్ము రా మాయణమ్ము. ౨౩

క. రామాయణమును జదివెడు
నామనుజునిపాప మణఁగు నాయువు పెరుఁగున్
గామితసుతపౌత్త్రాదుల
భూమినిగని యతఁడు స్వర్గపురమున కరుగున్. ౨౪

* * *

దుర్మార్గుఁడు

అష్టావధాని మైనంపాటి హనుమంతరావు గారు

శ్రీలమే బ్రహ్మకునైన నీదగు మహాత్వంబెన్న నంతర్గతో
జ్జ్వల దుగ్రజ్వలనాంశుమాలికల వీసంబైన బాహ్యావనీ
స్థలికిన్ గానఁగరాని చందమున డాఁచన్ జాలి పైపైన శీ
తల మందానిలచాలనం బొనరుతే దౌష్ట్యాఖ్య దైత్యాధమా!

మ. ప్రళయాఖిలహాలాహలాఖ్య విషపూర్ణం బయ్యుఁ బైపైన క్షీ
ర లవాచ్ఛాదితమైన కుంభముబలెన్ రాజిల్ల, మేషాననో
జ్జ్వల విద్వేష మదేభకుంభదళన ప్రఖ్యాతసింహంబులోఁ
దులలోఁ దూఁగఁగ నీకె ధాత్రిఁ దగురా దుర్మార్గ! దైత్యాధమా!

మ. బలవద్గ్రాహ కుళీర మత్స్య కమఠ వ్యాకీర్ణమై రాజితా
చల సంకాశ హిమాద్రిసంచయ చరద్వ్యాళోలమై యొప్పియున్
జెలువారన్ నిజతుంగభంగకర విక్షేపంబులన్ వాహినీ
బలమేదించు విషాధినేతవుగదా పాపాత్మ! దుర్మార్గుఁడా!

మ. పులుమేయన్ గడుసాధువౌ సురభి తాఁ బోవున్ ధరోపత్యకా
స్థలికిన్; వద్వనకుంజశాద్వలమునన్ దన్విన్ గసన్ గోరుఁ గా
ని లసంబైన నెఱుంగనే యశనిభృన్నిక్షిప్త తీవ్రానలో
జ్జ్వలనం; బట్టిఁడ వీవొకండవౌకదా భావింప దుర్మార్గుఁడా!

గ్రంథరచనము

కవికొండల వేంకటరావు గారు, బి. ఏ., బి. యల్.

మనుజుడు తొలుదొల్త మాతృగర్భమందు ఉన్నప్పుడుకంటె జననమందిన వెనుకను, అంతకంటె ప్రాకుచు నింటిలో నాలుగుమూలల సంచరించునప్పుడును, నంతకంటె నడుచుచు పెద్దవాడై నానాటికి ప్రపంచవిస్తీర్ణము నెఱుంగునప్పుడును నెప్పటికప్పుడు క్రొంగ్రొత్త భావముల సేకరించుచుండును. అట్లు సేకరించిన భావసముదయము నెప్పటికప్పుడు వ్యక్తీకరింప నత డుత్సహించుచుండును. భావోదయమువెనువెంట భావప్రకటనమునకై మనస్సు తత్తరించు. ఇయ్యది పసిపిల్లలయందు విస్తారము కనుపట్టు. వితాకుపుట్టిన ఇట్టె కెవ్వుమని ఏడ్తురు. లాలించిన అట్టె పక్కున నవ్వుదురు. ఒక్కొక్కప్పుడచ్చెరువుగ నూరక చూచుచుందురు. ఆ పసిపాపయే కనుక మాటలాడనేర్చునది యగునేని "ఎంతవింత" "అయ్యారే" అని యనియుండును.

ఈ భావోదయభావప్రకటనములు అనాదినిసర్గములు. ప్రతిభావమును ప్రకటింపబడు. లోలోపలనో బహిరంగముగనో ప్రతిభావమును వెలువడు. ఈ వెలిపుచ్చుటలో ఆదినిగల మానవులొకానొకభావమునొకానొకరీతి నుచ్చరించి క్రమముగ సర్వసామాన్య మగు భాషను ప్రతిపాదించిరి. ఆభాషను క్రమక్రమముగ వినసొంపుగ సంస్కరించిరి. తుట్టతుదకు వెనుక వచ్చిన కొమ్ములు ముందువచ్చిన చెవులకంటె వాడియను సామెతగ భాష యనునది భావప్రకటనమునకు మూలమై అది లేనిచో భావముల కెడములేదో యనునంతటి ప్రాముఖ్యత వడసినది. భాషవల్లనే భావము చిరంజీవియగుట కాస్పదము కలిగినది.

ఇట్లైక్యత వడసిన భాషాభావములకు కట్టుబాటులును శైలిని నొడగూర్చి గద్యపద్యద్విపద పదగీత గేయాదులమర్యాద నెలకొల్పి, విజ్ఞానమో రసమో వెల్లడించునెడ నయ్యది గ్రంథరచన మగుచున్నది.

" గ్రంథరచనమునకును సర్వసామాన్యభాషాభావప్రకటనమునకును భేదమేమియు లేదు. సర్వసామాన్యభాషాభావ ప్రకటనమందు లోపలి యుద్దేశ్యము లెట్లు పుట్టునో అట్లే నిసర్గముగ అంతయూతముగ నయ్యవి తక్షణంబ మనుజుడు బయలుపఱచుచున్నాడు. ఆయుద్దేశ్యముయొక్క స్వతస్సిద్ధసారమునెల్ల నడంచి దానినొకానొక ఛందోనిబద్ధపంజరంబునం జొనిపి శైలిసంకుచితముగ నొనర్చుట కూడనిపని. మనభావము లెంతగొప్ప వయ్యును సామాన్యభాషనే వెల్లడింపవలయును" అని కొంద ఱభిప్రాయపడుచున్నారు. మఱికొందఱు "భావము లెందును సర్వసామాన్యములే. భాషయొక్క యుత్కృష్టతనుబట్టి వాటికి గొప్పగలుగుచున్నది." మొగము చందురుపోలె నున్నదని యెవ్వ డనలేడు. "నిండు చందురుబోలు నీదు నెమ్మొగము" అని ఛందోబద్ధముగ వ్రాయుటయందు గొప్పకలదని కొంద ఱభిప్రాయపడుచున్నారు. ఈ రెండును కుఱుచవాదములే.

గ్రంథరచనమున నుండవలసిన భావమును భాషయును సర్వసామాన్యభావభాషలనుండి చాలవఱకు భేదించుచున్నది. గ్రంథకర్తయొక్క లేఖినీవేదిక వేఱు. సామాన్యసంభాషణయొక్క వేదిక వేఱు.

ఏ గ్రంథమును పరికింపుడు; ఎంత అయ్యది ప్రకృతమయ్యును, ఎంతనిసర్గముపోలె జూపట్టినను, అయ్యది నీభౌతికపు కంటికి కనపడదు. నీచేతులకు తగులదు. నీవు దానిని నోట మ్రింగనేరవు. ఆ సోపానావరోహణము నీవొక మానసికవిమానారూఢుడవైనగాని లభింపదు; నీవు నీమునుముందు నిలుచు నీభార్యతో నర్మాలాపము లాడునపుడు నీవెంత మనోహరముగ సంబోధించినను నీవు నీమునుముందు నిలుచు నీభార్యను గోపించునప్పుడు నీవెంతటి అహంకారముతో దూషించినను, ఆభావప్రకటనములు ఎంతభాషాపరిపూతము లయినను, అవి తాత్కా

లికములగుగాని గ్రంథరచనములు కానేరవు. ఆ అవస్థను గడచి నీవొకనాటకమును వ్రాయుటకు సంకల్పించుకొని ఏ దుష్యంతుడో శకుంతలను ప్రేమించునప్పుడాడు తరితీపు పల్కులను, శకుంతలను రచ్చనుండి వెడలగొట్టించునప్పు డుబ్బునట్టి రోషపుటుక్తులను వ్రాయుచో అది గ్రంథరచన మగుచున్నది.

గ్రంథరచనమనున దొక ఉద్భిజ్జమువంటిది. సర్వసామాన్య నిత్యపదసంఘటిత ధూళిధూసర దుర్గంధయుత మగు భూమిలోనుండి యొక పచ్చని మొలకెట్లు అంకురించి చిగిరించు ఆకుల, పరిమళించు మొగ్గల, నెట్లానందము లోకులకు కలిగించుచున్నదో అట్లే నిరంతరసంసార వ్యసనాయాస పరిస్థితులనుండి చక్కని యూహల స్ఫురింప జేయుచు సద్ధర్మసమారంభములకు త్రోవజూపుచు మనలను కీర్తిశేషులుగ జేయునది గ్రంథరచనము. అది లేనిచో జీవనమునందు కళ లేదు. జీవనమునందు విలువ లేదు.

కావున గ్రంథరచనమునం దేదియెట్లువచ్చిన నట్లు వ్రాయుట వల్లె యనువాద మసంభవము. దాని ఆశయము దాని ఉన్నతి దాని హావభావరసలలితపవనసంస్పర్శనము దాని వికసనామోద ప్రపంచము వేఱు. వేఱు అని సామాన్యజీవనముతో సంబంధము లేనిదికాదు. సామాన్య జీవనముతో సంబంధము కలదని చిత్తము వచ్చినట్లు నుడువతగినదియు కాదు.

జీవనపంథ కింద్రియనిగ్రహమెట్టిదో భాషానిగ్రహము భావనిగ్రహమును గ్రంథరచనమున కట్టివి. “నిరంకుశాః కవయః” “రవిగాననిచో కవిగాంచు” అను విశేషణములు భాషానిగ్రహమునందును, భావనిగ్రహమునందును సమున్నతిని గాంచుటలో నిరంకుశులు కవి ద్రష్టలని అర్థముగాని మఱియొండుకాదు.

మిక్కిలి చిన్నపదమువాడి అందునుండి విశేషమగుభావమును వెల్లడించుటయ భాషానిగ్రహము. ఒక చిన్నభావమును స్ఫురింపజేసి దాన బ్రహ్మాండ రసమును ప్రతిబింబితము సేయుటయ భావనిగ్రహము. పెదపెద్ద సమాసములందును, అలంకారములందును, శ్లేషలందును చమత్కారవచోరచనలందును భాషానిగ్రహము సున్న. మఱియు కొల్లేటి చేదత్రాడులుం బోలెనో భామాకలాపంబుల ఫక్కినో విప్రలంభము మున్నగునవి సముచ్చరింప భావనిగ్రహము హుళక్కి.

పెద్దనార్యుని మనుచరిత్రమున ప్రవరుడొక అమాయక వైదికనిష్ఠాగరిష్ఠుడు. ఆతని మత్తవ్యామోహాత్త వరూధినియను చిన్నది. “ప్రాంచద్భూషణ బాహుమూలరుచితోఁ బాలిండ్లు పొంగారఁ బైయంచుల్ మోవఁగ గౌఁగిలించి యధరంబాసించె.” అంత “హా! శ్రీహరీ! యంచున్ బ్రాహ్మణుఁడోరమిడి తదీయాంసద్వయంబంటిపొమ్మంచున్ ద్రోచె.” అట్టియెడ ఆ ప్రవరాఖ్యుని సత్ప్రవర్తనమునుండి నీతిని బోధింపవలెనని వైరాగ్యమును లోకమునకు నూరిపోయవలెనన్న ఎన్నిఎన్నిపద్యములనేని గుప్పింపనగును గదా! శాస్త్రచర్చనంతను నచ్చట విప్పి చెప్పవచ్చును గదా! అట్లుగాక లోకమం దెంతవైరాగ్యము మనస్సునకు తట్టవలెనో అంతవైరాగ్యమును పాఠకునకు తట్టునట్లు “కలంచునే సతులమాయల్ ధీరచిత్తంబులన్” అని అర్థాంతరన్యాసమున అట్టె చెప్పి చెప్పనట్లు కవి చెప్పి వదలివేసినాడు. ఇదియ భావనిగ్రహమునకు దార్కాణము. మఱియును ఆత్రోపువడి లజ్జాపరవశయైన వరూధిని యవస్థ వర్ణింపవలెనన్న భావమెంతవఱకు ఎన్ని సీస పద్యముల, ఎన్ని చంపకమాలల, ఎంతెంత మంజరీద్విపదల చెప్పవచ్చునో ఊహింపుడు. అట్లుకాక “కొప్పు సవరించి యొడల్ దీపింపనతనిజఱచుఱఁగోపమునంజూచి గ్రిటుకొనుచుం బలికె౯” అని చిన్నికందపద్యమున కోపరసమును కురిపించెను. ఇదియ భాషానిగ్రహమునకు తార్కాణము. మహాకవి తిక్కనయొక్క సామర్థ్యమెల్ల ఈభాషాభావనిగ్రహమందుకలదని విమర్శకు లుగ్గడించుచుందురు.

భాషను నిగ్రహించి భావమును నిగ్రహించి గ్రంథరచనమునకు దొరకొన్న వ్రాయునదేమి గ్రంథమేమి నడుచునని అనుగుదురేమో. గ్రంథమునకు విస్తరింపు కలిగించునది అంశము. అంశముయొక్క కల్పనమునందు గ్రంథము పెంపొందుచున్నది. రామునియొక్క కథచే రామాయణము విస్తరించినది. కౌరవ పాండవుల గాథచే భారత మంతపొత్తమైనది. కథాకల్పనమునందు జూపు అంతర్దృష్టియ సూక్ష్మసూక్ష్మ ప్రదర్శనకౌశలమున గ్రంథము వర్ధిల్లుచున్నది.

కలివిడంబనము

మల్లాది సూర్యనారాయణ శాస్త్రి గారు

[నీలకంఠ దీక్షితులకృతి కాంధ్రీకరణము]

భయము వలదు వాదిపలుకులు వినరాదు
విషయ మెఱుఁగవలయు విధియు లేదు
వేగ తోఁచినట్లు వాఁగుట యొక్కటే
సభల జయముఁ బొంద సాధనంబు.

ఆ: సిగ్గులేమి వాదిఁ జిన్నపుచ్చుటయును
నడుమనడుమ నవ్వు జడియ కునికి
అదనెఱింగి సభల నధికారిఁ బొగడుట
యనెడునైదు జయము నందఁజేయు.

ఆ: మధ్యవర్తి తెల్విమాలినవాఁడైన
గొంతు పగుల నఱచికొనుచు వాది
గెలువవలయు, నతఁడు తెలిసినవాఁడైనఁ
బక్షపాతి యనుచుఁ బలుకవలయు.

గీ. పాఠములు చెప్పి గ్రంథముల్ వ్రాసి యశము
గడన సేయంగ వచ్చునుగాని యతని
కరయ నిజమైన విజ్ఞాన మంతమందు
నేని కలుగునో కలుగదో యెఱుఁగరాదు.

గీ. మూఢమానవు జగమునఁ బొగడువార
లెవ్వ రుందురు? పాప మాహీనబుద్ధి
తన్నుఁదాను నుతించుకోకున్నతని
చిత్తమున కెన్నఁ డానందసిద్ధి కలుగు?

గీ. వేళ యగుచుండెఁ జదువుఁడు విశదపడును
ముందుముం దిదియని శిష్యులం దఱుముచుఁ
జదువఁ జేసెడునట్టి యాచార్యవరుని
కెట్టికృతినైనఁ గాఠిన్య మెఱుకపడునె?

గీ. తెలిసినట్టులు తలయూఁపి తృప్తిపడుట
యగతికత్వమతిశ్రద్ధ యనెడిమూఁడు
గుణము లబ్బును శిష్యులకును నిజంబు
మూర్ఖుఁడైనట్టి యాచార్యుపుణ్యమునను.

గీ. ఏచదువునందు మాబుద్ధి యెక్కకున్న
మంత్రవేత్తలమో లేక మహితయోగి
వేషధారులమో కాక వినుతికెక్క
యతులమో యయ్యెదము జీవయాత్ర గడప.

గీ. గర్భవిషయంబునన్ ప్రశ్న కలిగినపుడు
తండ్రి యడిగినఁ గొడుకని తల్లియడుగఁ
గూఁతురని చెప్పు జ్యౌతిషికుండు జగతి
ధనము విజయంబు గాంచును దప్పకుండ.

క. ఆయుర్దాయప్రశ్నము
చేయఁగ దీర్ఘాయు వనుచుఁ జెప్పందగుఁ బూ
ర్ణాయువు పట్టినసత్కృతి
చేయును మృతుఁడైన మరలఁ జేరం డడుగన్.

క. ధనయోగము నిర్ధనునకు
ధనికునకును మరల గొప్పధనయోగము చె
ప్పినజోస్యులు లోకంబునఁ
గనుచుందురు చిన్నపెద్దకానుక లెపుడున్.

గీ. నాల్గుసాగరములకును నడుమనున్న
ధరణియంతయు వెదకుము మరలమరల
నైన దైవజ్ఞుఁ డుండనియట్టినేల
లొడితెఁడైనను నీకంటఁ బడదు సుమ్ము.

క. కొందఱు వారంబులు మఱి
కొందఱు నక్షత్రములును గొందఱు గ్రహముల్
పొందుగ నెఱుఁగుదు రీత్రయ
ముం దెలిసినవాఁడు ధరణిఁ బుట్టిన గురుఁడే.

గీ. స్వస్థచిత్తు లరోగు లసాధ్యరోగు
లొక్కదమ్మిడి యీరు వైద్యులకు నెపుడు
దేహచింతారతుండును దీర్ఘరోగి
భాగ్యహేతువు లగుదురు వారి కరయ.

గీ. భయము లేదని ధైర్యంబు పల్కఁబోఁడు
కుదురదంచును భయపెట్టి గొణఁగఁబోఁడు
ప్రాణభయహీనుఁడైన నిరాశుఁడైన
నొసఁగునే రోగి వైద్యున కొక్కసూక.

గీ. మదికిఁ దోఁచినయట్టులు మందొసంగి
కఠినపథ్యంబు చెప్పట గడుసుఁదనము
కుదిరెనా మందుమంచిది, కుదురకున్నఁ
బథ్యదోషం బటంచును బలుకవచ్చు.

ఆ. ఆదినడుగు వైద్య మారంభ మొనరింప
నడుమ మందుకర్చు నడిగి లాగు
జబ్బుకుదిరినంత సంతుష్టి తీరంగఁ
బారితోషికంబు పడయఁ గోరు.

ఆ. మందు లిచ్చి యిచ్చి మాట దక్కదటంచు
వెజ్జు రోగి విడిచి వెళ్లినంత
నతనియింటియందు నవతరింతురు వాని
జ్ఞాతి మంత్రవేత్త జ్యౌతిషికుఁడు.

గీ. తొలుతఁ జెప్పును మంచిమాటలు, నడుమను
గొంచె మిచ్చును, రోగంబు కుదుర
గణనచేయఁడు పిదప రోగంబు కుదురుచుండ
గానె యారోగి వైద్యు మొగంబు గనఁడు.

గీ. భయము దుర్వినయంబు కార్పణ్యవృత్తి
ద్రోహచింత యసత్యదుస్సాహసములు
తుడిచిపెట్టి వర్ణింతురు కడుపుకూటి
కక్కుఱితిఁ జేసి కాకవుల్ కాపురుషుని.

క. కారణ మరయక పొగడుట
కారంభింతురు కవీంద్రు లది లేకున్నన్
ఊరక పురపుర లాడును
వారలరసనేంద్రియం బవారితభంగిన్.

గీ. పొగడఁబడినట్టి వానినే పొగడుచుంద్రు
కవులు తద్గుణగణమును గాంచఁబోరు
కనుఁడు తుమ్మెదపురు గెంతఘనగుణంబొ
దానివర్ణన మెన్నిచందాలఁ గలదొ!

క. అరయ నరాభాసుల నె
వ్వరు వర్ణించెదరొ వశ్యవాణిని! వారల్
సురధేనువు దొరకినచో
దొరకొని నాగటికిఁ గట్టి దున్నుదు రకటా!

గీ. దారయును దానియక్క యత్తయును మామ
బావ మఱఁదియు ననువేఱు ప్రాణములను
బ్రాణులకు సృజియించెను బ్రహ్మదేవుఁ
డిదియె సృష్టిరహస్యమం చెఱుఁగననుచు.

గీ. మేనయల్లుఁడు నల్లుఁడు మేనమామ
చెలియ వంక చుట్టాలును దెలియకుండ
నింటిలోఁబడి తినుచుందు రెల్లయెడల
గాదెలోఁ దూఱితిను నెలుకలనుఁబోలి.

గీ. అల్లునికిఁ గూఁతురు బలంబు, తల్లి బలము
మేనమామకు, మామకు వానిసతికి.
భార్య బలమగు, నింటికి వచ్చినట్టి
యతిథికో గృహమేధిమే యగు బలంబు.

గీ. శ్యాలకుఁడు బాలుఁడైయుండ నల్లుఁ డెసఁగు
నతఁడు పెరుఁగుచు నుండఁగా నణఁగియుండు
నతఁడు పెద్దయినంతనే యాట సాగ
కల్లుఁ డాత్మగృహంబున కల్ల నరుగు.

గీ. అత్తగారు స్వతంత్రురా లగుట, మామ
గారు పరదేశదీర్ఘసంచారి యగుట,
భార్య పెద్దదియగుటయు బావమఱఁది
బాలుఁడగుటయు నల్లునిభాగ్య మరయ.

గీ. పట్టుపుట్టంబులని వెండిపళ్లెములని
కాసులని పుత్రులకుఁ జేతి కడియములని
యాపఁబుట్టువు పుట్టింటి కరుగుదెంచి
వెళ్లునపుడెల్ల నిల్లెల్ల గుల్లచేయు.

గీ. పిల్లలున్నట్టి యిద్దఱుపెండ్లములును
మగఁడు లేనట్టి భగినియు మందిరమునఁ
గలరయేని, యనారత కలహమనెడి
మహిత రోగంబు గృహయజమానులకును.

గీ. తలఁచినంతనె కాలు సేతులు వణంకుఁ
గనఁబడినయంతనే బుద్ధి కలఁతవడును
ఔర! యేమని వర్ణింపనగునో తెలియ
దయ్యె ఋణదాతయనెడి దయ్యంబుచర్య.

గీ. అంతకుండైన మనుజులయంతకాల
మరుగుదెంచెడునంతకు నాఁగియుండుఁ
గాని ఋణదాత కెందును గాలనియమ
మరయరా దంతకునికంటె నతఁడె ఘనుఁడు.

గీ. నోరఁ గోరలు గనరావు ఘోరమగుచుఁ
జేతఁ బాశంబు గనరాదు భీతిగొలుప
నైన నేమి యప్పిచ్చినయయ్యఁ జూడఁ
జిత్త ముత్తలపాటునఁ దత్తఱిల్లు.

గీ. సంచరింపఁగ శక్తి గల్పించుచుండు
శీతవాతాతపంబులభీతిఁ దొలఁగఁ
జేయు జఠరాగ్ని దీపింపజేయుఁ గాన
నరయ నరులకు లేమి దివ్యౌషధంబు.

గీ. లేమిచెంతకు దొంగ పోలేఁడు, రాఁడు
కొండెగాఁడును, జ్ఞాతులు గూడరారు,
ప్రభువు కన్నెత్తిచూడఁడా ప్రక్కనైనఁ
దత్త్వమరసిన రాజ్యంబు దానిసరియె?

* * *

కవితాఋణవిముక్తి

శ్రీమాన్ పాతనాయక సూర్యనారాయణ కవి గారు

పటుతర భవ్యకావ్య పరిపాక యశఃకలితాంబరచ్ఛవి
స్ఫుటిత దిగంత పర్వాకర పూర్ణిమ దా యని పల్కుబోటి య
క్కట నులివెచ్చబాష్పముల గమ్మని చెక్కులు పొక్కఁజేయ నీ
వటమటగ్రాఁగి పేరెడఁద నల్లెడునూహల నింతు వేలకో?

హా! తెలిసెన్ గవిప్రవర! యాంధ్రకవీశ్వర లోకమందు నూ
హాతుల కల్పనాతిశయహారి చమత్క్రియ గంటమందు ను
ద్బూఁతల నూఁచి సర్వకళ లోడికగట్టు ప్రబంధరాజముస్
బ్రాఁతిమెయన్ సృజించియిడవా? నుడిబోటికి జీవగఱ్ఱగాన్?

పింగళిసింగమా! చదువుపెద్దలపెద్ద! త్వదీయభావమన్
సింగపుఁ బీఠ నత్తమిలి చేసె సరస్వతి కావ్యరాజ్యము
త్తుంగదశ స్గవీశ్వరుఁడ! తొల్లిటి కైనరు లేనికేని నీ
రంగద పూర్వభాపసలు రావవి నిక్కముసూవె? సూరనా!

ఆంధ్రపదముల యర్థవైచిత్రి

విద్వాన్ దువ్వూరి వేంకటరమణశాస్త్రి గారు

ఒకరియభిప్రాయము లొకరికిఁ దెలియుటకై మనుష్యులు కల్పించుకొనిన సువ్యక్తములగు ధ్వనివిశేషములే భాషలని చెప్పఁబడుచున్నవి. ఇట్టిభాషలను గల్పించుకొనకపూర్వము మనుష్యు లేవో యవ్యక్తములగు ధ్వనులచేఁ దమయాశయముల నెల్లడించుచు నితరుల యాశయములఁ దెలిసికొనుచు మూఁగవారివలె నెట్టెటో లోకయాత్ర నడపుకొనుచుండెడివారని భాషాశాస్త్రజ్ఞుల సిద్ధాంతము. "భాష్యతే అనయేతి భాషా; భాషవ్యక్తాయాంవాచి" స్పష్టముగా మాట్లాడఁబడునదిభాషయని దీనియర్థము. దూరమాలోచించినచో నీవ్యుత్పత్తియే పైసిద్ధాంతమును గొంతవఱకు స్థాపింపఁజాలియున్నది. ఇట్టిభాషలు లోకములోఁ బలువిధములుగా వ్యాపించియున్నవి. ఈభాషలు వ్యవహరింపఁబడు దేశముల భేదములనుబట్టియు వీనినివ్యవహరించు జాతులభేదములను బట్టియు లేదా వీనికిగల యేదోయొక యసాధారణ ధర్మమును బట్టియు వీనికి జర్మని, ఇంగ్లీషు, సంస్కృతము, హింది, అఱవము, ఆంధ్రము, కన్నడము, మళయాళము మున్నగు ననేకములగుసంజ్ఞ లేర్పడియున్నవి. ఇట్టివానిలో మనయాంధ్రభాషకూడ నొకటియై యున్నది. దీనిలోని కొన్ని పదములయర్థము కాలక్రమమున నెంతవిచిత్రముగా మార్పునందినదో యావిషయ మొకింతచూపుటయే యిపుడు నాకర్తవ్యము.

మనదేశములోఁ జిరకాలమునుండి సంస్కృతభాష వ్యాపించియున్నది. కావుననే యాంధ్రమునకును సంస్కృతమునకును ననేకవిషయములలో సంబంధము హెచ్చుగా నున్నది. ప్రస్తుతకాలమున నాంగ్లభాషాసంబంధముచే రోడ్డు, కార్డు, మనియార్డరు; ఫుల్‌స్టాపు, (fullstop) కిరస్తానులు, (christians) అఫారము,(halfarm) సబ్బు (soap) (ఇది దేశ్యమని శబ్దరత్నాకరమునఁగలదు. ఉదాహరణ మీయలేదు. ప్రాచీనప్రయోగ మగపడునంతవఱకు నిది (Soap) శబ్దభవమనియే నానిశ్చయము) మున్నగునింగ్లీషుపదము లనేకములు తత్సమరూపమునను దద్భవరూపమునను మనభాషలోనికిఁ జొరఁబడుచున్నట్లే సంస్కృతమునుండి వేలకొలఁది శబ్దములు తెలుఁగులోఁ బ్రవేశించియున్నవి. ఇట్లు ప్రవేశించినవానిలోఁ బ్రాతిపదికములో విశేషముగ మార్పులేకున్నచో నవి తత్సమశబ్దములనియుఁ బ్రాతిపదికము గూడఁ గొంతవఱకు మాఱినచో నయ్యవి తద్భవములనియు లాక్షణికులు వ్యవహరింతురు. ఈరెండుజాతుల శబ్దములలోను నర్థముకూడ మాఱుచుండును. శబ్దముమాఱినను నర్థము మాఱినను నయ్యది సామాన్యముగాఁ బ్రకృతికి సంబంధించినదే యైయుండును. పండితులనక పామరులనక యందఱును నిరంతరముగ దీనిని వ్యవహరించుచుండుటయే యిట్టిమార్పులకుఁ గారణము. అందును బామరజన వ్యవహారమే ముఖ్యకారణ మనఁదగును. ఇట్టి మార్పులు గలుగుచున్నభాషయే సజీవమగు భాషయని చెప్పుట యుక్తము. పైనిజూపిన రెండువిధములలోఁ దత్సమపదములయర్థ మెట్లు విపరిణతమైనది ? అట్టి విపరిణామమునకు సరియగు హేతువేమి? అను విషయము మనకుఁ బ్రకృతాంశము.

1. అవధ్యులు:— సంస్కృతము; అవధ్యాః= చంపఁదగనివారు. తెనుఁగులో నీశబ్దము కుంటివాండ్రు, గ్రుడ్డివాండ్రు మున్నగు నంగవికలురనుమాత్రము బోధించుచున్నది. ఇట్టి యంగవికలురను హింసింపరాదు. కావున వీరి కీపేరు రూఢమైయుండును.

2. అసహ్యము:— సం; అసహ్యమ్ = సహింప శక్యముగానిది "అసహ్యశిరోవేదనా"= తలనొప్పి సహింపనలవిగాక మిక్కుటముగా నున్నదని దీనియర్థము. తెలుఁగులోమాత్రము తలనొప్పి యసహ్యముగా నున్నదని సామాన్యముగా వ్యవహరింపరు. ఏవగింపు, రోఁత యను నర్థమున నీశబ్దమును వాడుదురు. ఇదిగూడ సహింపశక్యముగానిదే యగుటచే నిట్టివాడుక వచ్చియుండును. ఉదా= వాని దుశ్చేష్టలు చూచినకొలఁదిని నాకసహ్యము కలుగుచున్నది. సామాన్యవాచికిట విశేష పరత్వము.

3. గీర్వాణము:—సం; గీర్వాణాః= దేవతలు. "గీరేవవాణాః బాణాః యేషాం తే" అని దీని యుత్పత్తి. బాణమువంటి మాటగలవారని దీని భావము. దేవతలు శపించుటకు సమర్థులుగదా! తెనుఁగున నౌద్ధత్యము గర్వమునని దీనియర్థము. పైనిజూపినట్లు శాపదానసామర్థ్యమున్నపుడు గొంతనుంచి కౌద్ధత్యముండుటగూడ నైసర్గికము గావున నిట్టి యర్థము క్రమముగా వచ్చియుండును. ఉదా= "ఏవో నాలుగుముక్కలు చదువుకొన్నను నంతగీర్వాణము పనికిరాదు".

4. అనుమానము:— సం; అనుమానమ్=ఊహ. ధూమాద్వహ్న్యనుమానమ్= ధూమమును బట్టి వహ్నిగలదని యూహించుట. తెలుఁగున నిట్లుగాక సంశయమను నర్థమున వాడుదురు. లౌకికవ్యవహారమే కాక కవులుగూడ నిట్లే వాడియున్నారు. ఉదా;

> చ॥ విలసితధర్మచారిణి వివేకవతీమణి సీత; సుస్వభా
> వులు యమలార్భకుల్గుశలవుల్ గ్రహియింపుము వీరి మువ్వురన్
> వల దనుమానమొంద నిటువంటి మహాసభఁజేరి కల్లలేఁ
> బలుకుదునయ్య బొంకినఁ దపంబు ఫలించునటయ్య మానికిన్॥
>
> (ఉత్తరరామాయణము – 8 ఆశ్వా–83 ప.)

పైనిజూపినరీతిగా నూహించుటలోఁ గొన్నియెడల సంశయముగూడ గర్భితమై యుండును గాన నిట్టివాడుక వచ్చియుండును.

5. కర్మ:—సం; కర్మ=పని. ఏపనినిబోధించుటకైనను సంస్కృతభాషలో దీనిని ప్రయోగింతురు. కాని తెలుఁగున శ్రాద్ధకర్మనుమాత్రమే బోధించుచున్నది. ఉదా=కర్మచేయుట కొక కుమారుఁడును దగ్గఱ లేకపోయెను. సామాన్యవాచికిట విశేషపరత్వము.

6. ఫలహారము:—సం; (ఫలాహారః) ఫలహారః=ఫలరూపమగు నాహారము. ఏదేని నియమసమయమునం దెల్లప్పుడును భుజించు నన్నము విడిచి వేఱొకపదార్థమును దేనిని భుజించినను నయ్యది ఫలహారమనియే తెలుఁగున వ్యవహరింతురు. ఉదా="అమావాస్యనాఁటి రాత్రి శిష్టులు మినపరొట్టెగాని పిండిగాని ఫలహారము చేయుదురు." నియమసమయములందుఁ బండ్లకుబదులుగా భుజించునవిగావున వీని కిట్టివాడుక వచ్చియుండును.

7. సంభావన:—సం; సంభావనా=గౌరవము, మర్యాద. శుభాశుభములందు బ్రాహ్మణులుమున్నగువారికిచ్చు స్వల్పమగుధనమని యాంధ్రుల వాడుక. పూర్వకాలమున నేవేని శుభాశుభకర్మములందు విప్రుల యాశీస్సును గోరువారు యోగ్యులని తమకుఁ దోఁచినవారి నాహ్వానించి వారికిఁ గొంతధనమిచ్చి గౌరవించి వారి యాశీస్సును బొందుచుండెడి సందర్భమునఁ బైయర్థమం దీశబ్దమును వాడుటకు మొదలిడి యుందురు. అప్పటివాడుక గొంతవఱకుఁ బ్రకృత్యర్థ సంబంధమే యనఁదగును.

8. సంతర్పణ:—సం; సంతర్పణమ్=తృప్తిపఱుచుట. ఏవిధమునఁ దృప్తిపఱచిన సందర్భమునయైనను సంస్కృతమున దీనిని వాడుదురు. కాని తెలుఁగున నట్లుగాక యన్నదానముచేఁ దృప్తిపఱుచుసందర్భమున మాత్రమే దీనికి వాడుకగలదు. ధనాదులచేఁ దృప్తికలిగించినను నపుడు సంతర్పణచేసిరనువాడుక లేదుగదా! ఈసంతర్పణకు సమారాధనమనియు గొన్నియెడల వ్యవహారముగలదు. వచ్చినవారి నారాధించుటయనఁగాఁ బూజించుటయే యప్పటికర్తవ్యముగావున నీవ్యవహారముగూడ నుపపన్నముగనే యున్నది.

9. ప్రారబ్ధము:—సం; ప్రారబ్ధమ్=పూర్వ మారంభింపఁబడినది. అనఁగాఁ జేయఁబడినది. అది పుణ్యకర్మయుఁ బాపకర్మయుఁగూడఁ గావచ్చును. కాని తెనుఁగులోఁ బూర్వముచేయఁబడిన పాపకర్మయని మాత్రమే యర్థము. కావుననే పాపకర్మఫలములగు కష్టముల నొందునపుడే "వానిప్రారబ్ధమట్లున్నది. ఏమిచేయఁగలము?" అని యందురు. అంతియకాని యొకమనుజుఁడు సుఖియై యానందించుచుండ వాని నభినందింపఁదలంచి "నీప్రారబ్ధము బాగుగానున్నద"ని యెవ్వరును బ్రయోగింపరు— (సామాన్యవాచి కిట విశేషపరత్వము.)

10. దాహము:—సం; దాహః= కాలుట, తాపము. తెలుఁగులో నిట్లుగాక తాపోపశాంతిసాధనమగు నీరుమున్నగువానికి వాచకమైయున్నది. ఉదా="కొంచెము దాహ మిప్పింపుఁడు" ఆతపతప్తుఁడై వచ్చి దప్పిచేఁ బ్రాణావశిష్టుఁడైయున్న మనుజుని యిట్టివాక్యమందలి దాహశబ్దమునకు సంస్కృతములోనియర్థమే దీనికిని గలదనుకొని మఱింత తాపమును గలిగించుట కెవ్వరును సిద్ధపడుటలేదుగదా! మఱియు నీశబ్దము తాపము, దప్పి యనునర్థమునఁగూడ "నాకు దాహమధికముగానున్నది" మున్నగువాక్యములలో నగపడుచున్నది.

11. ఉచితము:—సం; ఉచితమ్=తగినది. తెనుఁగున ధనము స్వీకరింపకుండఁగనే యొకవస్తువు నిచ్చినచో నద్దాని నుచితముగానిచ్చినట్లు వాడుదురు. ఉదా="ఒక్కసారియే డజనువస్తువులుకొనువారి కొకవస్తు వుచితముగా నీయఁబడును." ఒక్కసారి పండ్రెండువస్తువులు కొని తనకెంతోలాభముగలిగించినపుడావర్తకుఁడు కొన్నవారి కొకవస్తువును ధనమును స్వీకరింపకుండఁగనే యిచ్చుట యుచితము. అనఁగా న్యాయ్యము. తగినది. కావుననే యుచితశబ్దమున కిట్టివాడుక కలిగినది. "కేటలా గుచితముగాఁ బంపఁబడును" అని యిట్లు వార్తాపత్రికలలోఁగూడ నీశబ్ద మిట్టియర్థమునఁ దఱుచుగా నగపడుచుండును.

12. గగనము:— సం; గగనమ్=ఆకాశము. (శూన్యము) తెనుఁగులో నప్రాప్యము; అసాధ్యమునని దీనియర్థము. ఉదా:— "అతఁడు చేసినట్లు చేయుటయేమి గగనమా?" అనఁగా శూన్యమా?= ప్రపంచమున నెచ్చటను లేనిదా?= (అట్టిదిచేయుటకష్టముగాన) అసాధ్యమా! అను నీక్రమమున దీనియర్థము విపరిణతమైయుండును. లేదా "ఆకాశమంత యాఁకలి సూదిబెజ్జమంతనోరు" మున్నగు కొన్ని యాంధ్రలోకోక్తులలో నాకాశమును బెద్దదానినిగా భావించుచుండుట గలదు. దానినిబట్టి గగనమా? = పెద్దదా=(పెద్దపనిని సాధించుట కష్టముగాన) అసాధ్యమా? అనునదియైనను దద్విపరిణామమునకు మార్గము కానోపును. దీనినీయర్థమున రామరాజభూషణకవిగూడఁ బ్రయోగించియున్నాఁడు. "......గగనఘంటాపథ క్రమణశీలున కెంత గగనమయ్యెలతాంగి కొనచదలు..." (వసుచరిత్రము-3 ఆ-99 ప.) ఇట నెంతగగనమయ్యె ననఁగా నెంతపొందరానిదయ్యె నని యర్థము.

13. జిజ్ఞాస:— సం; జిజ్ఞాసా = తెలిసికొనవలయునను కోరిక. దేనినేని దెలిసికొనఁదలఁచినపుడు హృదయము తదేకచింతనాయత్తమై వ్యాకులమై యుండుట సహజము. ఏదేని కష్టదశలోఁగూడ హృదయ మిట్లేయుండునుగాన నీసామ్యమునుబట్టి జిజ్ఞాసగానున్నదని కష్టసమయమునఁగూడ మనవారు వాడుదురు.

14. దక్షత:— సం; దక్షతా= సామర్థ్యము. "ఈవస్తువును పొదుపుగా వాడుకొనుటకు మాయింట దక్షతలేదు" అనఁగా మాకు సామర్థ్యములేదనియే దీనికి మొదటియర్థము. ఎందువలన సామర్థ్యము లేదు? పెద్దలెవరును నింటలేకుండుటవలన. కావున సామర్థ్యాభావమునకుఁ బెద్ద లింటలేకుండుట హేతువైనది. ఇట్టిహేతుహేతుమద్భావసంబంధమునుబట్టి కాలక్రమమున దక్షతలేకుండుటయనఁగా నింట వృద్ధులు లేకుండుటయనునర్థము వచ్చినది. ఈరీతిని దక్షతయనఁగా నింటి[illegible] పెద్దలను నర్థము తేలినది. ఈయర్థమునఁ గవులుగూడ నీశబ్దమును వాడి యున్నారు.

"దక్షతలేనియింటికిఁ బదార్థము వేఱొకచోటనుండి వే
లక్షలువచ్చెనేనియుఁ బలాయనమైచనుఁ గల్లగాదు ప్ర
త్యక్షము.........." (భాస్కరశతకము.)

15. కైంకర్యము:—సం; కైఙ్కర్యమ్=భృత్యభావము, శుశ్రూష, సేవ. తెలుఁగున దొంగిలించుటయని యీశబ్దమున కర్థము. విష్ణుభక్తాగ్రేసరులగు తిరుమంగయాళ్వారు పెరుమాళ్లకు నిరంతర (కైంకర్యము) సేవయొనర్చుచు నొకప్పుడు స్వామియంగుళీయకమును హరించినట్లు ప్రసిద్ధి గలదని వైష్ణవసంప్రదాయజ్ఞులు చెప్పుదురు. ఈతిరుమంగయాళ్వారల చోరప్రక్రియయే కైంకర్యశబ్దమున కపహరణమను నర్థము వచ్చుటలో మూలమైయుండును. మఱియు దేవాలయములందలి యర్చకులు పెక్కుమంది దేవస్థానాధికృతులే గాని పరిచారులే గాని భగవ ద్వినియోగమునకై యీయఁబడిన వస్తువులను స్వామికి వినియోగింపక తా మపహరింతురని దేశములోఁ గింవదంతి గలదు. అది సత్యమో కాదో పెరుమాళ్లు కెఱుక. ఇట్లు వారు వస్త్వపహరణము చేయుచుఁ గైంకర్యము చేయుచున్నార మని చెప్పుదురు. కావున నీమార్గమునఁగూడఁ గైంకర్యమనఁగా దొంగిలించుటయను నర్థమువచ్చుట కవకాశ మగపడుచున్నది. ఉదా—అచట నేను నాలుగువస్తువులుంచితిని. అందు రెండువస్తువులెవరో కైంకర్యము చేసినారు.

16. ఛాందసుఁడు:—సం; ఛాన్దసః = ఛందస్సు తెలిసినవాఁడు. అనఁగా వేద పండితుఁడు. "శ్రోత్రియ చ్ఛాన్దసౌ సమౌ" శ్రోత్రియచ్ఛాందసశబ్దములు రెండును బర్యాయములని నామలింగానుశాసనము. తెలుఁగులో నీరెండుశబ్దముల యర్థములకును జాలభేదముగలదు. శ్రోత్రియుఁ డనఁగా సదాచారసంపత్తి శిష్టాగ్రేసరుఁడు. ఛాందసుఁ డనఁగా లోకజ్ఞాన శూన్యుఁడు, మందుఁడు. మన దేశములోఁ జిరకాలమునుండి, యనఁగాఁ గాళిదాసుకాలమునుండియు వేదపండితు లనేకులు నాగరకతా శూన్యులై మాంద్యముతో నుండెడివారని "వేదాభ్యాస జడః కథంనువిషయ వ్యావృత్తకౌతూహలః,నిర్మాతుంప్రభవేన్మనోహరమిదం రూపం పురాణో మునిః." (వేదాభ్యాసమువలన మాంద్యముగలవాఁడైన బ్రహ్మ యిట్టి మనోహరరూపమును సృజింపఁజాలఁడు) అను విక్రమోర్వశీయ వాక్యమువలన మనకు స్పష్టముగాఁ దెలియుచున్నది. నాఁటికిని నేఁటికిని వేదవేత్తలవిషయమున నీయభిప్రాయమే దేశములో నాటుకొని యున్నది. వేదవేత్తలలోఁ జాలమంది చెప్పినమాటయే పలుమాఱు చెప్పుచుఁ జేసినపనియే పలుమాఱుచేయుచు నిట్లుండుట స్వాభావికము. దీనిని బట్టియే ఛాందసశబ్దము చా(చే)దస్తముగలవారను నర్థమునందు రూఢమైనది. చా(చే)దస్తమను శబ్దమైనను ఛాందసత్వశబ్దభవమే కాని క్రొత్తది గాదు. ఛాందసశబ్దమును బైనిజెప్పిన యర్థములో రామకృష్ణ కవి గూడ వాడియున్నాఁడు.

ఉ. "సారథి ఛాందసుండు బడిసాగదు చక్రయుగంబు...
.............తౌనట మాసరియందుఁ దత్పురిన్
దేరులు నవ్వు శంకరుని తేరిని గేతనకింకిణీధ్వనిన్"

(పాండురంగ మాహాత్మ్యము-1ఆ-115 ప)

17. ముష్టి:— సం; ముష్టిః= పిడికిలి. దీనికిఁ గ్రమముగా బిచ్చగాండ్రకుఁ బెట్టు పిడికెడుబియ్యమనియు ధాన్యమనియు వాడుక వచ్చినది. లేదా బియ్యముగాని ధాన్యముగాని గలపిడికిలియని యైనను జెప్పవలయును. ముష్టికివచ్చిరి, ముష్టివేసితిని మున్నగువాక్యములలో సంస్కృతమునఁగల పిడికిలి యనునర్థము చెప్పుట పొసఁగనేరదు గదా!

18. దండము:— సం; దణ్డః= కఱ్ఱ. ఆంధ్రభాషలో నిది నమస్కార మనునర్థమున వాడఁబడుచున్నది. వినీతుఁడగువాఁడు పెద్దలకు నమస్కరించునపుడు కఱ్ఱవలె భూమిపైని పడవలయు నని నియమము. దీనికే దండప్రణామమని పేరు. దీనినిబట్టి క్రమముగా దండశబ్దమునకు నమస్కార పర్యాయత్వము సిద్ధించినది. ఉదా= "పెద్దలు కనఁబడిన తోడనే దండము పెట్టవలయును." ఈవాక్యములోని దండమనుదానికి సంస్కృతములోని యర్థమే చెప్పినచోఁ బెద్దలు కనఁబడుటకే భయపడవలసియుండును.

19. చిత్తము:—, భాగ్యము:—సం; చిత్తమ్=మనస్సు. తెనుఁగులో నెవరేని యొకవిషయము చెప్పుచున్నపుడు శ్రోతలు 'ఊ, ఊ', అని యూఁకొట్టుచు వినువలవాటు గలదు. అట్లు పెద్దలు చెప్పుచున్నచో 'అయ్య, అయ్య'యనుచు విందురు. ఈసందర్భముననే 'చిత్తముచిత్తము' అనియు ననుచుందురు. అది తమ చిత్తములోనున్నట్లే యనఁగాఁ దమ యభిప్రాయము సరియైనదే యని యొప్పటికప్పు డంగీకరించుచు వినుచుండుసందర్భ మేమోయని స్ఫురించుచున్నది. ఇదిగాక పెద్ద లేదేని కార్యము నియోగించినప్పుడు 'చిత్తము' అని యందురు. అనఁగాఁ దమ చిత్తము ననుసరించి తప్పక యాకార్యము నెఱవేర్తు నన్నంత యర్థము దానిలో స్ఫురించుచున్నది.

మఱియు నిట్టి సన్నివేశములలో ననఁగాఁ బెద్దలు ప్రసంగించుచున్నయెడ వైష్ణవులు 'భాగ్యము భాగ్యము'నుచు వినునాచారము గలదు. కటాక్షించి దేవరవా రీసంగతి సాయించుట దాసునిభాగ్యము. అనఁగా నదృష్టమను నూహతో నీవాడుక పుట్టియుండును. సిరిలోఁ బ్రపత్తి మిక్కుటముగా నుండును గావునఁ బైవాడుక కిట్టి యభిప్రాయమును గన్పించుట యుపపన్నమని తోఁచుచున్నది.

20. స్వయంపాకము:—సం; స్వయంపాకః=స్వయముగా వండుకొనుట. క్రమముగా నీశబ్దము స్వయముగా వండుకొనుట కిచ్చెడి సామగ్రిని బోధించినది. ఇంకను రానురాను స్వయముగా వండుకొనుటకుఁగాక యింటికిఁ దీసికొనిపోయి విక్రయించుకొనుట కయిననుసరే యొకమనుష్యుఁడు స్వయముగా వండుకొన్నచో సరిపడునట్లిచ్చెడి భోజనసామగ్రికి వాచకమైనది. ఉదా; నేఁడు ద్వాదశిగావున నిద్దఱకు స్వయంపాకము లిచ్చితిమి.

21. ప్రియము:—సం; ప్రియమ్=ఇష్టమయినది. ఏవస్తువైనను బహుమందికి నిష్టమైనపు డెందఱును దానినే కోరుట నైసర్గికము. అట్లు పలువురు కోరుచున్న వస్తువునకు విలువ హెచ్చుటయు స్వాభావికమే. కావుననే ప్రియమనఁగా హెచ్చుధరగల వస్తువనునర్థము తెలుఁగున రూఢమైనది. "శీతకాల మగుటచేఁగాఁబోలును బజారునఁ గంబళ్లు మిక్కిలి ప్రియముగా నున్నవి."

22 స్వస్తి:—సం; స్వస్తి=మంగళము. తెలుఁగులో స్వస్తి యనఁగాఁ గొందఱు వైదికులు రెండుపక్షములుగా విభక్తులయి వేద

ములో నేదోయొకభాగము నందుకొని యొకరివెంబడి నొకరండలి వాక్యముల నేకరువుపెట్టుట యనునర్థము వచ్చినది. శుభకార్యముల లోను మఱికొన్ని యుత్సవాదులలోను వేదమును బఠింప వలయుననియు నయ్యది శుభప్రదమనియు మనవారి సిద్ధాంతము. ఇట్లు వేదమును నవిశ్రాంతముగా నొక్కరే చెప్పుటలో శ్రమయధికమగును గావున నట్లుభయపక్షములవారు సర్దుకొని చెప్పువాడుక పుట్టియుండును. ఇట్లు చెప్పుట మంగళమునకు హేతు వగుచున్నది. హేతుహేతుమత్తులకుఁ గ్రమముగా నభేదాధ్యవసాయము చేసికొని యిట్లు వేదము నేకరువుపెట్టుటనే స్వస్తియని వాడుచున్నారు. లేదా యావేదమంత్రములలోఁ గొన్ని 'మంగళమగుఁగాక' యనునర్థముగలవి కూడ నుండును గావున నామంత్రములమూలమున స్వస్తిచెప్పుచున్నా రనువాడుక వచ్చినను రావచ్చును.

23 అన్యోన్యము:— సం; అన్యోన్యమ్= పరస్పరము. ఆంధ్రమునఁ బ్రేమయనునర్థమున దీనిని వాడుదుము. ఉదా= "వారిద్దఱకును నెంతోయన్యోన్యము" ప్రేమయనుభావ మెప్పుడును నొకరిపైనొకరికిఁ బరస్పరము నుండవలసినది గావున నిట్టియర్థమువచ్చుట సమంజసమే యనఁదగును.

24. అవసరము:— సం; అవసరః = సమయము. తెనుఁగులో నావశ్యకత యనునర్థమున వ్యవహరింతురు. ఉదా; "నేను రావలసిన యవసరము లేదు." "ఎవరియవసరము వారిది" ఇత్యాదులలో నవసరశబ్దమునకు సమయార్థకత్వము చెప్పినచో వాక్యార్థము పొసఁగియుండదు. ఆవశ్యకత యనునర్థమే యిట్టిచోట్ల వక్త్రభీష్టమై యుండును. నీకీవస్తువు కావలెనా? నా కవసరము లేదు; అది కావలసినసమయము నాకు లేదు= అది కావలసినసమయ మిదికాదనుట. ఇట్టికొన్ని వాక్యములలో మొట్టమొదట సమయార్థకత్వమేయుండి క్రమముగా నయ్యది యన్వయసారశ్యాపేక్షులగువారిచే నావశ్యకత యనునర్థము గలదిగా మార్పఁబడియుండును.

(విబా [illegible])

25. ఆగ్రహము:— సం; ఆగ్రహః= పట్టుదల. "అనేనైవ పక్షేణ విజయినా భవితవ్య మితి నాస్మాక మాగ్రహః=" ఈపక్షమే నెగ్గవలయునని మాకేమియుఁ బట్టుదల లేదు. అని సంస్కృతములో దీనివ్యవహారము. ఏదేని యొకవిషయమును బట్టుదలతో వాదించుచున్నపుడా సందర్భమునుబట్టి యాపట్టుదల కోపసమ్మిశ్రితమగుటయుఁ గలదు. దీనింబట్టియే యాగ్రహమనఁగాఁ గోపమనునర్థము తెనుఁగులో రూఢమైనది. ఉదా= "తప్పుచేసిన భృత్యునిపై రాజున కాగ్రహము జనించును."

26. ఆలయము:— సం; ఆలయః= ఉనికిపట్టు, స్థానము, ఇల్లు గ్రంథాలయము, దేవాలయము, వస్త్రాలయము, కార్యాలయము, హిమాలయము, విద్యాలయము మున్నగు సమాసములలోని యాలయశబ్దమునకు స్థానమనిమాత్రమే యర్థము. రానురా నిది తెనుఁగులో దేవాలయమను విశిష్టార్థమును బోధించుచున్నది. ఉదా: "సాయంకాలము తఱుచుగా సందఱును నాలయమునకు వెళ్లుదురు." కేవలమగు (దేవాదిపదసమభివ్యాహారములేని) నాలయశబ్దమునకు సంస్కృతమున నిట్టి విశిష్టార్థ మెచ్చటను గానరాదు.— సామాన్యవాచి కిట విశేషపరత్వము.

27. కుశలము:— సం; కుశల= నేర్పుగల (విశేషణము) కుశలమ్= క్షేమము. "అయమతీవకుశలః=" ఇతఁడు మిగులనేర్పరి.— 'ఉభయకుశలోపరి' లోని కుశలశబ్దము క్షేమార్థకమని యందఱును నెఱుంగుదురు. ఇట్లుండ నాంధ్రభాషలో 'ఇఱుకటము ఇఱుకు,' అనునర్థములో వ్యవహరింపఁబడుచున్నది. ఇది ప్రకృత్యర్థమునకు సంబంధించియున్నట్లు పైకి గోచరించుట లేదు. కాని చిన్నయింటిలోఁ గాపురము చేయువారిని మీకు సదుపాయముగా (వసతిగా)నున్నదా యని ప్రశ్నించినచో "నేదో యందులోనే కుశలముగాఁ గాలక్షేపము చేయుచున్నా"మని చెప్పుదురు. స్థలము తక్కువగానున్నపు డింటనుండు వస్తువులను యథేచ్ఛముగా నెచ్చటివానినచ్చట విడువక నేర్పుతో వానినన్నిటిని సరుదుకొనవలసి యుండును. కాఁగా నిఱుకుగానున్న స్థలమున నేర్పుగా నుండవలయు నని తేలినది. ఇట్టి వాక్యములలో 'నిఱుకటము, నేర్పు' అనువాని కిట్టిసంబంధము కలిగియుండుటచేఁ గ్రమముగాఁ గుశలశబ్దము వ్యవహారమున నిఱుకట మనునర్థమునందు రూఢమై యుండునేమో యని తోఁచుచున్నది.

28. పథ్యము:— సం; పథ్యమ్= హితము, మేలుగలిగించునది. "అప్రియస్యచ పథ్యస్య వక్తా శ్రోతాచ దుర్లభః=" అప్పటికి శ్రోత కిష్టముగాకపోయినను భావికాలమున మేలుఁగలిగించు మాటను జెప్పువాఁడును నట్టిమాట వినువాఁడునుగూడ నరుదుగా నుందురని దీనియర్థము. ఇట్టిది మాటనుగాని కార్యమునుగాని మఱిదేనినైనను గాని భావికాలమున మేలుగలిగించు సర్వమును సంస్కృతములో బోధింపఁజాలియున్నది. కాలక్రమమున నిట్లన్నిటిని బోధింపక తెనుఁగువ్యవహారమున భావికాలమున మేలుగలిగించు నాహారమునుమాత్రమే బోధించుచున్నది. అదియైనను సామాన్యముగా రోగనివృత్త్యనంతరము రోగికిచ్చు నాహారము నేకాని తదితరుల యాహారమును బోధింపదు. ఏదేని రోగము సంభవించునపుడే యాహారనియమముగాని లేనపుడుగూడ నిత్యము నుండవలసినయానియమము మనవారియభ్యాసములో లేనట్లు గూడ నీశబ్దముయొక్క యర్థపరిణామరీతియే సూచింపఁజాలియున్నది. ఉదా= "నిన్న నే పథ్య మిచ్చితిమి"

(విబా [illegible])

29. తద్దినము:— సం; తద్దినమ్= (తన్ X దినమ్)= ఆదినము. తెనుఁగులో నీశబ్దము నాబ్దిక మనునర్థమున వాడుదురు. లజ్జాకరమును జుగుప్సాకరమును నమంగళశీలమును నగునర్థముగల శబ్దముల నుచ్చరింపక వానికిఁ గొంచెము సంబంధించిన యేవోపదములను బ్రయోగించుచు నాయర్థమును వ్యక్తీకరించుట మనవారికి స్వభావము. కావుననే (1) యింటిలోఁ బసపు నిండుకొన్నది, (అయిపోయినపుడు) (2) దీపము పెద్దదయినది (ఆఱిపోయినపుడు) (3) మంగళ సూత్రము పెరిపోయినది. (తెగిపోయినపుడు) మున్నగువాడుకలు వచ్చినవి. ఇట్లే చనిపోయిన దినమని చెప్పుటకు సంకోచించి, 'ఆదినము = చనిపోయిన దినము' అనునర్థము స్ఫురించునట్లు తద్దినమను శబ్దమును వాడుచున్నారు.

30. మంగళసూత్రము:— సం; మఙ్గళసూత్రమ్ = వివాహములో వరుడు వధువుయొక్క మెడలోఁగట్టెడు పుస్తెలుగ్రుచ్చిన మంగళకర

మగు (త్రాడు) సూత్రము. పుస్తె లెప్పుడును నీమంగళసూత్రముతో సంబంధించియే యుండును గావున వీనికిఁగల యవినాభావసంబంధముచే నీరెంటిని నభిన్నములుగా భావించుటవలనఁ గావలయును మంగళసూత్రమనఁగాఁ బుస్తెలను నర్థముగూడ వాడుకలో రూఢమైనది. ఉదా "మంగళసూత్రములు రెండిటికిని గొంచెము సొట్టు (నొక్కులు) పడుటచే బాగుచేయుటకై కంసాలి కిచ్చిరి" "ఆరెండు మంగళసూత్రములును నొక్కొక్కటి తులముతులము బంగారముతోఁ దయారయినవి." ఇత్యాదులలో సూత్రమనఁగాఁ ద్రాడనియర్థము చెప్పుట యెంతమాత్రమును బొసఁగి యుండదు.

31. మధుపర్కము:—సం; మధుపర్కః = తేనె, నేయి, పెరుగు, నీరు, చక్కెర యను నీయైదిటిని గలిపి యతిథికిచ్చు మిశ్రితద్రవ్యవిశేషము.—కన్యాదాన సమయమున వరునికిఁ గూడ దీనినిచ్చి సత్కరించు నాచారము గలదు. అల్లుని నిట్లు సత్కరించినపిదప నూతనవస్త్రములఁగూడ నిత్తురు. కావునఁ గ్రమముగా నల్లునికిఁ గన్యాదానసమయమున నిచ్చు వస్త్రములని మాత్రమే యిప్పుడు వాడుక కలదు. అతిథిసత్కారస్వరూప మెట్టిదో యట్టిసత్కార మెందుల కావశ్యకమో తెలియని యీకాలమున మధుపర్క శబ్దమునకుఁగల ప్రకృత్యర్థమును మనవారు మఱచుట వింతకాదు. ఇఁక వివాహములో వరునికిఁ బైరీతిని దేనె మున్నగువానిని గలిపియిచ్చు నాచారమున్నను నయ్యది యాతొంపరలో నందఱకును దెలియక దానిని సంబంధించి యిచ్చు నూతనవస్త్రములు మాత్రము స్పష్టముగాఁ బ్రేక్షకుల కందఱకును నగపడును కాన మధుపర్కమనఁగా వరునికిచ్చు నూతనవస్త్రములేయను నర్థము నాటుకొన్నది. ఉదా="అల్లునికి జరి యంచు ముస్తాగు మధుపర్కములు తెచ్చినారము."

32 అయోమయము:—సం; అయోమయమ్-ఇనుపది.—సర్వసామాన్యముగా మనవారికిఁ దెలిసియున్న ప్రసిద్ధ లోహములలో నినుము మిక్కిలి సాంద్రమై దిట్టముగా నుండునది గావున నయ్యది; దుష్ప్రవేశము=చొరరానిది యనునర్థము దీనికిఁ దగియుండును. ఈయర్థమునుబట్టియే తెనుఁగులో నేదేని దుష్ప్రవేశముగఁగాని యసాధ్యముగఁగాని దుర్బోధముగఁగాని యున్నదని చెప్పవలసి వచ్చినపుడు 'మిక్కిలి యయోమయముగా నున్న'దని యందురు.

([illegible])

33. పూజ్యము:— సం; పూజ్యమ్=పూజింపఁదగినది, (విశేషణము). ఇది తెనుఁగులో శూన్యము (లేనిది) అను నర్థములో వాడఁబడుచున్నది. ఆ బాలునికిఁ దెలివితేటలుగలవా యని ప్రశ్నించినపు 'డాపిల్లవాఁడు తెలివిలేనివాఁ డయినచో 'నన్నియు నున్నవిగాని తెలివితేటలు మాత్రము పూజ్య'మని సమాధానము చెప్పుదురు. ఈ సందర్భమున, 'తెలివితేటలు మాత్రము సున్న'యనియుఁ జెప్పఁగలరు. ఈ సున్న శబ్దము శూన్యశబ్దభవమేకాని క్రొత్తదిగాదు. కాన దీనింగూర్చి యంతగా విమర్శింపఁబనిలేదు. ఈయర్థము పూజ్యశబ్దమున కెట్లు వచ్చెనదో యామార్గముమాత్రము మనస్సునకు సరిగా సరిపడకున్నది. పూజ్యశబ్దమునకు శూన్యమనునర్థము, లౌకికవ్యవహారమునందు మాత్రమేకాక గ్రాంథికభాషలోఁగూడ నున్నట్లు;

శా॥ "భక్తుండెవ్వఁడు ముక్తికై శకపయః పానంబుగావించి ని
ర్ముక్తక్లేశుఁడు ముక్తకేశికిఁ గరంబుల్ మోడ్చి సత్యావన
స్సక్తుం గన్గొను వాఁడు గన్న యదివో జన్మంబు మేఁదాల్చియుం జా
ముక్తుండాతఁడు భావికాలజననంబుల్ వానికిం బూజ్యముల్॥

అను పాండురంగ మాహాత్మ్య (2ఆ-155ప) ప్రయోగము చెప్పుచున్నది. కన్నుల నద్దుకొని సంగ్రహింపవలసిన యీశబ్దమును శబ్దరత్నాకర కారులు మఱచి కాఁబోలు విడచినారు. మఱియు దీనికి సున్నయను నర్థము కన్నడభాషలోఁగూడ సురూఢమైయున్నట్లు కర్ణాటకపండితులు చెప్పుదురు. ఇట్లిన్నిరీతుల వ్యాప్తమైయున్న యీయర్థము దీనికి వచ్చుటలో నే దేని మంచిమార్గ ముండితీరవలయును. ఇంకను విమర్శించినఁగాని నిరూపింప నలవుపడదు.

(శివపూజ)

34. దేవతార్చనము:— సం; దేవతార్చనమ్=దేవునిబూజించుట తెనుఁగున "తాము మాయింటికి దేవతార్చనమునకు దయచేయవలయును." మున్నగు వాక్యములలో దేవతార్చనమనఁగా భోజనమని యర్థము. ఈ వాడుక స్మార్తులలో నధికముగా నుండును. పూర్వము స్మార్తులెల్లరును భోజనమునకు ముందుగా దేవతార్చనముచేసి వెంటనే భోజనము చేయు నభ్యాస ముండెడిది. ఇట్లు భోజనము దేవతార్చనా సమనంతరభావిగావున దేవతార్చన మనఁగా భోజనమను నర్థము రూఢమైనది. అదిగాక యేగృహమందు దేవతార్చనము చేయుదురో యచ్చటనే వండిన పదార్థములను దేవునికి నివేదన చేయవలయుననియు నిట్లు నివేదన చేసిన పదార్థములనే తాముగూడ భుజింపవలయుననియు నియమము గావున నెచ్చట దేవతార్చనము చేయుదురో యచట భోజనము తప్పనేతప్పదు. ఇప్పటి స్మార్తులలోఁ జాలమంది దేవతార్చనాభిధానమునైన నెఱుంగకున్నను వెనుకటివాడుకయే యనుస్యూతముగా వచ్చుచుండుటచే నందఱును నీశబ్దమును బైయర్థమున వాడుచున్నారు.

35. భద్రము:— సం; భద్రమ్ = మంగళము. తెనుఁగుననిది జాగ్రత్తయను నర్థమున వ్యవహరింపఁబడుచున్నది. ఎప్పుడైనను జాగరూకతతో నుండుట శ్రేయస్సునకు, మంగళమునకు హేతువగును. క్రమముగా హేతుహేతుమత్తుల కభేదమును గల్పించుకొనుటచే నిట్టి వాడుక వచ్చియుండును. ఉదా="నేను దిరిగివచ్చువఱకు నింటివద్ద భద్రముగా నుండవలయును."

మనదేశములో సంస్కృతసమములై వ్యవహరింపఁబడుచున్న 'యాంధ్రపదముల యర్థవైచిత్రి'ని స్థాలీపులాకన్యాయమున నిటఁ జూపినాఁడను. ఇంకను సన్న్యాసి, అవస్థ, సంగతి, వర్తమానము, అద్వైతము, సదుపాయము, దురంతము, అభిజాత్యము, ఉద్యోగము, భ్రమ=(ఆశ)మున్నగు నిట్టిశబ్దము లెన్నియో కలవు. పైనిజూపిన శబ్దములన్నిటికిని నర్థవిపరిణామము తెలుఁగులో జరిగినదే కాని సంస్కృతములోనిది గాదు. సంస్కృతములోఁగూడ సామాన్యవాచకములకు పంకజాదిశబ్దములకు విశేషవాచిత్వమును విశేషవాచకములకు తైలాదిశబ్దములకు సామాన్యవాచకత్వమును రూఢమగుటయు నిట్లింకను ననేకరీతుల నర్థము

మాఱియుండుటయు సుప్రసిద్ధము. ఇట్లే దేశ్యాంధ్రములోఁగూడ వాయు సామాన్య వాచియగు 'గాడుపు' శబ్దము వాడుకలో వేఁడి గాలిని మాత్రము బోధించుచున్నది. ఉదా="ఘాడుపు హెచ్చుగా నున్నది" ఇట శబ్దరూపముగూడఁ గొంత మాఱియున్నది. ఏదైనను హెచ్చుగానున్నదని చెప్పునప్పు డాశబ్దములో వత్తక్షరములను (వర్గ ద్వితీయచతుర్థములను) ప్రయోగించుట మనవారి కలవాటై యున్నది. కనుకనే ఘట్టిగా వల్లించితిని" "మెత్థగా నలిగిపోయినది" ఇత్యాదులలో వత్తక్షరములు వచ్చినవి. ఇఁక వివాహమగుచున్న వరుని బోధించు పెండ్లికొడుకను పదమును వడుక (వడుగు) పెండ్లికొడుకనియు, గర్భాధానపుఁ బెండ్లికొడుకనియుఁ జివరకు బాలసారె పెండ్లికొడుకనియుఁ గూడ నతివిచిత్రముగా వాడుచున్నారు. ఇట్టిమార్పు లన్నిటికిఁ బ్రవాహరూపమున నుండు వ్యవహారమే కారణము. ఈ మహాప్రవాహమును నివారింప శక్యముగాదు. నివారింప యత్నించుట సమంజసమును గాదు. ఇట్లు మాఱుచున్న శబ్దములను వానియర్థములను గ్రహించుచు దీనినిబట్టి వ్యవహారబలమున నెట్టిదో వాని పరిగ్రాహ్యతను లోకమునకు బోధించుచు నానందించుచుండుట మాత్రమే భాషాతత్త్వజిజ్ఞాసువులకు గర్తవ్యము.

పైనిజూపినవానిలో నర్థములుమాఱినమార్గములను సరిగా గుర్తింపఁజాలక నేనేమేని తబ్బిబ్బుగా నిరూపించియుంటినేమో! అట్టివానిని సూక్ష్మదృష్టితో విచారించి సవరించుభారము పండితులదేయని సవినయముగ విన్నవించుచున్నాఁడను.

"దోషోఽపి గుణతాం యాతి పణ్డితానా మనుగ్రహాత్,
అయః స్వర్ణతా మేతి సంస్పర్శా త్స్పర్శవేదినః.

వియోగరాధిక

(శ్రీ శేషాద్రిరమణ కవులు)

ధేను పరాగ సంహతులు దిగ్వలయంబుల నాక్రమించె మం
దానిల సంచరజ్జలరుహాకరనవ్య రజశ్చయంబు సం
ధ్యానవకాంతి సంతతులయందు విలీనము కాఁదొడంగె, కృ
ష్ణా! నను బాయ నీకుఁదగునా? యెటు లింక సహింపనేర్తున్.

ఉ. వేణురవావృతంబయిన విశ్వము నేఁడు ప్రశాంతినొంది ని
ద్రాణముగాఁ దనర్చె, మధురాపురి వన్నె దొఱంగె, గోపక
శ్రేణిని వీడి యెచ్చటఁ జరించుచునుంటివో! యింకనైన నీ
రాణువ నాదరించుటకు రాఁగదవోయి, కుమార యాదవా!

చ. వలిపెపుఁ జిల్గుదుప్పటపువన్నియ దిక్కులయందుఁ బండువె
న్నెలలను గూర్చుచుండ రమణీయమనోహరవేణుగానముల్
సలుపుచు మామకాంగణమునన్ జరియింపవదేల కృష్ణ! నీ
చెలువముఁ దెల్ప వీకనులుచేసిన దోసముఁ దెల్పరాదొకో!

ఉ. పూచెను తామరల్, కడిమిపూలదుమారము వీవసాగె, సం
ధ్యాచరమారుణప్రభలయందుఁ బ్రపంచము మున్గితేలె, గో
పీచయ మెందునుండెఁ, గనిపింపఁడు కృష్ణుఁ, డటంచు దిక్కులన్
జూచుచునుండె నింకఁ జవిఁజూపఁగరాదొకొ వేణుగానముల్.

చ. తలపయి బర్హిబర్హమును దాల్చి, కరంబున వేణువూని, మై
కలపపుఁదావులం బొలయు కాంచనచేలము జీరుకాడ నం
దెలుచిఱుగజ్జియల్ మొరయ దేవకి ముందు నటించినట్లు మా
కేలఁకుల నాట్య[illegible] కృష్ణ! కృతార్థ కల్గునట్లుగన్.



కవిత్వము

ఉమ్రా అలీషా కవి గారు

కవిత్వము రసావేశము. ప్రేమమయస్వరూపమైన యొక యపురూపమగు సత్పదార్థము. ఇదమిత్థమని నిర్వచించుట కవకాశములేని ప్రణవాత్మకమైన జ్యోతి. అతీంద్రియములగు మహాపదార్థములలో నొకటి. సర్వాంగసుందరమైన దీని నిజస్వరూపమును దెలిసికొనుట మిగుల దుర్ఘటమైనపనియేయైనను కొన్ని వాక్యాభాస, యుక్త్యాభాసములవలన వివర్శించి కొంతవఱకు గ్రహింపవచ్చునని తోచుచున్నది.

మానవున కనంతములగు మహాశక్తులు ప్రకృతిసిద్ధములై స్వభావముగా లభ్యములై యున్నవి. వాని స్వరూపసిద్ధాంతములు వేర్వేరైనను రెండుశక్తులుమాత్ర మన్నిటికన్న నుత్కృష్టములై పరిగణింపఁబడుచున్నవి. అందు మొదటిది వివేకము; రెండవది రసావేశము.

వివేక మనునది సమస్తవస్తునిస్తులమైన యీ విశ్వమానవప్రపంచమును, నిందలి యమూల్యమైన మహాపదార్థములను, వాని గుణాగుణములను వాని యుపయోగానుపయోగములను దెలియుటకు, చతుష్షష్టికళలు కళాప్రదర్శనములు మున్నగునవి సాధించుటకు, నన్వయించును.

రసావేశము. ఇది వివేకాదిగుణములతోఁగాని పఠనపాఠన వివిధ విధానములతోఁగాని సంబంధములేని యొక మానసిక పరిణామము-అవస్థాభేదము-అనఁగా కట్టెదుట లేక సంకల్పమాత్రమున సంధించుపరిస్థితుల వలనఁ జటుక్కున హృదయమార్ద్రమై పోవును. అనఁగా కడగండ్లయందు దుఃఖమును, సుఖమునం దానందమును, నాశ్చర్యమున నిశ్చలత్వమును బొందుచున్నది. దీనిపేరే రసావేశము. (feeling)

ఈ రసము-ఈరసావేశము-శబ్దములచేఁ బొదగఁబడినప్పుడే కవిత్వమనిపించుకొనుచున్నది. ఇది పశుపక్షి మృగాది తిర్యగ్జంతుసంతతులయందును నగుపడుచున్నది. సింహము గర్జించుటయు, కోయిలల వ్యక్తమధుర ధ్వనులు సేయుటయు, నెమిలి పురివిప్పి యాడుటయు, సీతాకోకపురుగు లెక్కలల్లలార్చి కేళింతలాడుటయు, నిట్లే ప్రకృతియం దెన్నియో స్వభావచైతన్యము లగుపడుచున్నవి. వాని యన్నిటికన్న మానవున కధికమగు ధీశక్తిగలదు. అది యవస్థాభేదములం దాతనివాక్కునుండి వివిధములై భావవ్యక్తములై పెక్కుపదజాలములు ప్రణవముతో నైక్యమై అయాచితమైనను శ్వాసవాయువువలె, మహావాతవేగమునంబడి పొర్లి పొర్లి వచ్చు నదీప్రవాహమువలె, వచ్చివేయును. అదే కవిత్వము.

ప్రణవాత్మకమగు శబ్దముల మూలముననే భావోజ్జీవమై దానినుండి రసావేశ ముదయించు చున్నది. అదే కవిత్వ మని కొందఱు తార్కికులమతము. ఏమనిన శబ్దసమామ్నాయస్వరూపమైన కవిత్వమును విన్న ప్రేక్షకుల హృదయములుగూడ రసార్ద్రములై పొలుపారుచున్నవి. అనఁగా కవి యేరసమం దేభావమును శబ్దములచేఁ జిత్రించినాఁడో ఆ రసమును ఆభావమును ప్రేక్షకులు శ్రోతలు పాఠకులు సైతము పొందుచున్నారు. కావున కవిత్వమునకు మఱియొకనిర్వచనముగూడ కలదు.

మానవభావోదయమైన రసస్వరూపమును శబ్దములచే వెలికిఁదీయుటయు, దానిని అక్షరముల సంజ్ఞచేఁ జిత్రించి శాశ్వతముగా నిలుపుటకే కవిత్వమనిపేరు. "నిలుకడ వలయుఁ గృతికి" అని అప్పకవి.

మఱియుఁ గొందఱు తత్త్వజ్ఞులు సృష్టియందుఁగల యేవస్తువు మానసముపై రసమునుగాని ఆశ్చర్యమునుగాని ఆవేశమునుగాని లేక యేలాటిపరివర్తనము, పరిణామములు, ఉదయింపఁజేసినను అవియన్నియుఁగవిత్వస్వరూపములే యని తమతమ అవ్యక్తములైన వాగ్ద్వారములనుండి కవిత్వమునే చేయుచున్నవని అదేకవిత్వమని వారివాదము. అనఁగా ఆకాశమునందలి గంధర్వమందిరములు, మేఘమునందలి మెఱపులు ప్రభాతసమయ శీతవాతము, పక్షులకుహూకలస్వనములు, వసంతవాసరములు, శారదచంద్రికాధవళములైన నిశలు, నవవికసిత సరోజసముదాయము, బంభరగానముమున్నగు విశ్వవస్తు ప్రపంచమంతయు కవిత్వమే సమస్తము కవిత్వస్వరూపమే. ప్రతివాణియు ప్రతికళయు ప్రతిపదార్థస్వరూపమును ప్రతియవ్యక్తమధురపదార్థమును కవిత్వమే. కవిత్వమునకు బాహ్యమైన యొక పరమాణువైన లేదన్న నింక నది యతిశయోక్తి కానేరదు.

"కవియె విశ్వము విశ్వమే కవి నిజంబు"
కవి ప్రకృతినిజూచిపాడినగీతములుకలిసి కావ్యమనఁబడుచున్నది.

శ్లో. గుణాలంకారసహితౌ శబ్దార్థౌ దోషవర్జితౌ,
గద్యపద్యోభయమయం కావ్యంకావ్యవిదోవిదుః.
"అదోషౌ సగుణౌ సాలంకారౌ శబ్దార్థౌ
కావ్యమితి కావ్యసామాన్యలక్షణమ్"
"రమణీయార్థ ప్రతిపాదకశబ్దః కావ్యం"
"సగుణాలంకృతీకావ్యం పదార్థాదోషవర్జితౌ"

ఇట్లే యెందఱోలాక్షణికులు శబ్దములయందును, అర్థములయందును దోషములుండకుండుటయు గుణాలంకారయుక్తములైన పద్యములుగాని గద్యములుగాని కావ్యము లనఁబడునని వ్రాసినారు. మఱియుఁ గొందఱు:

శ్లో. శబ్దార్థౌ మూర్తి రాఖ్యాతౌ, జీవితం వ్యంగ్య వైభవమ్
హారాదివ దలంకారాః తత్ర స్యు రుపమాదయః".

కావ్యమునకు శబ్దార్థములు శరీరము, ధ్వని జీవితము, ఉపమాద్యలంకారములన్నియు హారములు నగలు వంటివి. ఇట్లే మఱికొన్ని గలవు. మఱియు,

శ్లో. రసప్రధానశబ్దార్థా గుణాలంకార వృత్తయః,
రీతయ శ్చేయతీశాస్త్ర ప్రమేయం కావ్యపద్ధతిః.

శాస్త్రము ననుసరించి కావ్యపద్ధతి రసప్రధానములగు శబ్దార్థములు గుణములు అలంకారములు వృత్తులు రీతులతోఁ గూడియున్నది.

శబ్ద సముదాయము-వాచక, లక్ష్యక, వ్యంజకములని మూఁడు విధములు.

అర్థము-వాచ్య, లక్ష్య, వ్యంగ్యములని మూఁడువిధములు.

వృత్తులు – అభిధ, లక్షణ, వ్యంజనములని మూఁడువిధములు. వీనితో శబ్దములు కూడియున్నవి. ఈశబ్దరచనమున కైశికి, ఆరభటి, భారతి, సాత్వతీ అనునాల్గు వృత్తులుగలవు. ఇవి రసావస్థాన సూచకములై యున్నవి. ఇవిగాక వైదర్భి, గౌడి, పాంచాలి, శూరసేని, మాగధి యిత్యాదివృత్తులును గలవు.

శయ్య-పదముల అన్యోన్య మైత్రికి పేరు.

పాకము-అర్థగాంభీర్యమునకు పేరు. ఇది ద్రాక్ష, కదళి, నారికేళము. ఇట్లేమఱికొన్ని.

వ్యంగ్యము-ధ్వనికి పేరు. వీనితోఁగూడినవే కావ్యములు. ఈకావ్యములలో లాక్షణికమతముల ననుసరించి యనేక భిన్నభిన్న సిద్ధాంతము లేర్పడియున్నవి. ఇవి హృదయమును రంజింపఁజేయునవియును హృదయాకర్షకములును నైయున్నవి. గానము, చిత్రలేఖనము పదార్థవిజ్ఞానము మున్నగునవిగూడ కావ్య కుటుంబములోనివే యని కొందఱి సిద్ధాంతము; కాని వానియన్నిటికన్నను కవిత్వము మిన్నయనియు కవిత్వమువలనఁ గలుగు మానసికానందము అతీంద్రియమైన భావరసపూరపూరితమనియు దాని రసస్థాయికన్న మించిన దింకొకటి లేదనియు చెప్పకతప్పదు.

"పశుర్వేత్తి శిశుర్వేత్తి వేత్తిగానరసం ఫణిః,
కోవేత్తి కవితాతత్వం ఈశ్వరోవేత్తివాసవా."

అను ఆర్య నిర్వచనము మిక్కిలి కొనియాడవలసి యున్నది.

గానము గానముసేయునప్పుడుండి వినువారికే యానందసంధాయకమై యొప్పుచున్నది.

చిత్రలేఖనమునకు కన్ను లుండకతప్పదు. చిత్రపటము సచక్షువునకే సాక్షాత్కరించును. పదార్థవిజ్ఞానముగూడ నట్టిదే. కాని కవిత్వమున కీనిబంధనముల (షరతుల)తో నిమిత్తములేదు. మానవుని జ్ఞానేంద్రియములయం దేదిలోటున్నను కవితారససముద్రమున నోలలాడవచ్చును.

మానస సరస్సునందలి రాజహంసము, పాలకడలిలో వెలువడిన నెలవంక, చెఱకువిల్లున నెక్కువెట్టిన పంచబాణుని పూవుటమ్ములు, యోధవీరుని గాయములనుండి స్రవించుపచ్చి నెత్తురు నుండి వినఁబడు గీతము, మనకెదుటఁ బెట్టి చూపించును. చతుర్దశభువన బ్రహ్మాండము లన్నియు నొక నల్లపూసగా మార్చివేయును. తానణువులో నణువై విశ్వరూపమును స్థూలావస్థలోఁ జూపించి హర్షించును.

ప్రియురాలి వలపుల ముద్దు చక్కెరముద్దుగాఁ బోసినప్పుడా పాఠకున కిట్టే తట్టుచున్నది. అదియతీంద్రియమైన యానందానుభవము. ఇది కవియొక్కఁడే ప్రపంచమునకుఁ బంచగలవాఁడు. ఇట్టి వెన్నియో వాని జిహ్వాగ్రమున నున్నవి. వాణి వానివాణియై యుండునన్న నింకనేదికొఱంతయుండు. ఇంకొకని కీప్రసంగమునందు పాలుగూడుట కర్హత లేదు. స్థానములేదు. దానినే నిప్పుడొకింత విమర్శింపవలసియున్నది.

మానవ మానసికావేశములను రసోదయమగునట్లు వాఙ్మయమునఁ బ్రకాశింపఁజేయుటకే కవిత్వమని యించుమించు నెల్లవార లంగీకరించిన ప్రధానాశయము. అనఁగా ప్రకృతియందలి సూక్ష్మాంశముల నెరిఁగి సొగసైన పదము లనుకవచముదొడిగి వానికొక వ్యక్తిత్వమును బ్రసాదించి పాఠకులయెదుట సాక్షాత్కరింపఁజేయుటకే యని యర్థము. కావున,

చ. ఉరమున నున్న కుంకుమ మదుజ్జ్వలరోషకషాయవీక్షణ
స్ఫురదరుణాంశుపుంజమని బొంకితి కన్గవకెంపు భాగ్య బం
ధురసహజారుణత్వమని నూల్కొన నాడితి నెట్టుదాఁచెదీ
పరిమళవాసనాలహరి పర్వెడు మేన............

అని నాయికానాయకుల పరస్పరస్వరూపము లెట్లు చిత్రించినాఁడో చూడుఁడు. ఇట్లెన్నియో వాఙ్మయమున రత్నసదృశములై శుక్రనక్షత్రములవలె ప్రకాశించుచున్నవి. అవి సంతోషమున హర్షము దుఃఖమున ఖిన్నత ఆయా యవస్థావిశేషములయందు నావేశము నుదయింపఁజేయుచున్నవి. దీనినే కవిత్వమని నుడువవలసియున్నది. కావున కవిత్వ మన్నికళలకన్న నుత్కృష్టమయినదని తేలుచున్నది.

కొందఱు కవిత్వము కేవలము కాలక్షేపముకొఱకై పెట్టికొను వేడుకయని దీనియందుదయించు ఫలము శూన్యమని వాదించుచు ప్రకృతిశాస్త్రజ్ఞానమే యన్నిటికన్న నుత్తమమైనదని చెప్పుచున్నారు. కాని ప్రకృతిశాస్త్రజ్ఞానము (Science) అంతఃకరణ చతుష్టయమునందొకటైన బుద్ధికిమాత్రమే వికాసమును గలిగించి జ్ఞానశక్తి నభివృద్ధిని గావించుచున్నది. కవిత్వ మట్టిదిగాదు.

కవిత్వము బుద్ధ్యాది సమస్తేంద్రియములకు వికాసమును తేజస్సును ఆనందసంధాయకమైన మహాశక్తిని గలిగించుచున్నది. మఱియు అమృతమునందలి యజరామరత్వమును, మధుపానమునందలి మైకమును తపస్సునందలి యాధ్యాత్మికశక్తిని కుసుమములయందలి రామణీయకమును ఇట్లు ఒకటియేమి, తేజోవిరాజితమైన యనంతశక్తులీకవిత్వమునకే యలవడియున్నవనుటలో నతిశయోక్తి యొకింతయును లేదు.

కొందఱు ఈశక్తి స్వభావసిద్ధమై దృష్టిగోచరము ప్రకృతియందును గానమునందును చిత్రలేఖనమునందునుగూడ గలిగియున్నదనియు గానమునకు ఆలాపనము, చిత్రపటమునకు రంగులు తోడైనట్లే కవిత్వమునకు ఛందము లావశ్యకములనియు, పదసమాయుక్తములైన కవి

త్వములకును, ఉపన్యాసములకు రూపకములకు చారిత్రకకథలకును నంతగా భేదము లేదనియు, ఇవియన్నియు కవిత్వములైనచో పైనిపేర్కొనఁబడిన మహాదాశయములకు లక్ష్యము కాజాలవనియు వాదింతురు.

కాని, కవిత్వమునుగూర్చి యిదమిత్థమని వచింపవలనుగాదని యిదివఱకే యెఱింగించితిని. కవిత్వమనునది యొక రసావేశమైన అనిర్వచనీయమైన పవిత్రపదార్థము. అది పైనిపేర్కొనిన యుపన్యాసములు నాటకములు (రూపకములు) చారిత్రక కథావిధానములయందును వచనములయందునుగూడ నిండినిండారు మోద మొడఁగూర్చుచుండవచ్చును. సామాన్యముగా కథలలోనే కవిత్వము కలిసివచ్చుచుండును. ఎంతవఱకు కవిత్వకళ కవకాశము పట్టదో యదియంతయు కథ. కథాభాగమునువిడిచి లేక యనుసరించి కవిత్వము మేఘమునందలి మెఱుపువలె తళతళ మెఱయుచు వచ్చివేయును. అందులోనే కవియొక్క జీవకళ ప్రకాశమగుచుండును. దానిచేతనే పాఠకులు రసాబ్ధి నోలలాడెదరు.

చరిత్ర యొకదాని యుదంతమును మాత్రమే ప్రతిపాదించునదిగా నుండును. అది కావ్యస్వరూపమున కవిచే నూర్పఁబడినప్పుడు అందలి పాత్రల నిజస్వరూపములు వాని యుద్రేక పూరపూరితములైన మానసికాంతర పరివర్తనములు వివిధ కళాకలితములై వినూతన తేజోవిలసితములై వెలయునట్లు చిత్రించును. అప్పుడా ప్రపంచమును పాఠకుఁడు ప్రత్యక్షముగా వీక్షింప నోపుటయేకాక ఆరసార్ణవమున మునిఁగిపోవుటగూడ తటస్థించును. అనఁగా రసాలముపై కోకిలము పాడుటను చూచి దాని మనోహరకుహూకలస్వనమును విన్నప్పుడు తానేయానందమును ననుభవించినాఁడో ఆయానందము పాఠకుల కలవడు పదములలో నుడువును. అదే పాఠకుల నువ్విళ్లూరింపఁజేయుచుండును అనియర్థము. దీనికే కవిత్వమని మాయాశయము.

పంజరబద్ధమైన ఒక చిలుక నవలోకించి దాని ప్రత్యవయవాంశమును విద్యాప్రసక్తిని బరీక్షించి విద్యాప్రభావమున దానిగూర్చి సభయందుపన్యసింప వచ్చును. కాని యదికవిత్వముగాదు; కథ.

కవిత్వములోఁ గూడ స్వరూప సాక్షాత్కారము గలదు. కవిగూడ స్వరూప సాక్షాత్కారముపై దృష్టినిలిపియే కవిత్వమును రచించునుకాని ప్రత్యేక స్వరూప నిరూపణమునే యగత్యముగాఁ బెట్టుకొనక అది పాఠకుని హృదయముపై నెట్టిరసమును ఎట్టి దయార్ద్రిమను నుదయింపఁజేయుట కర్తవ్యమగునో అంతవఱకే దాని నిజస్వరూపమును జిత్రించుట కియ్యకొనును. అది మనసునకు గోచరమై పులకితునిగా జేయును. ఆ రసానుభవము ననుభవింప జేయుటకే కవిత్వమని పేరు. ఉపన్యాసములోఁ గూడ కవిత్వమువంటి రసావేశము స్వరూప సాక్షాత్కారపరత్వము మున్నగు కవితాలక్షణము లప్పుడప్పుడు గోచరించుచుండవచ్చును. కాని కవిత్వమును ఉపన్యాసమును రెండును రెండు వేర్వేఱుకళలు. ఉపన్యాసము ప్రేక్షకుల నలరించుటకై యున్నది. ఉపన్యాసకుఁడు సభ్యుల హావభావములను మానసిక పరిణయములైన అభిప్రాయభేదములను మార్చి తాఱుమాఱు చేసివేయును; వాని యావేశపూరపూరితమయిన వాగ్జాలము, భావగంభీరమైన సిద్ధాంతము, ప్రేక్షకులను నీటనో పాలనో ముంచివేసి తనకు వశంవదులనుగాఁ గావించును. కాని కవికీచిక్కులుటుక్కులతోఁగూడిన మలీమసములకు శ్రోతలతో పనిలేదు. ఆతనికి ప్రేక్షకులున్నను లేకున్నను లెక్కలేదు. అతనికన్యులతో ప్రసక్తి లేదు. తుదకాతని కీప్రపంచకముతోడనే సంబంధము లేదు. అతని కేరసమునం దుద్రేకముదయించునో దానినొకరి ప్రేష్యము లేకుండఁగనే స్వతంత్రముగా గానముచేసి ఆయారసస్వరూపములను లెక్కలేనన్నిటిని చిత్రించి తనలేఖినియనుకుంచెతో వింతవింతలగు రంగులుపూసిపూసి మానసఫలకములపై గ్రుద్దిగ్రుద్ది భూనభోంతరాళము మారుమ్రోయునట్లు పాడిపాడి లేచిపోవును. ఆ రసప్రపంచమునకు పాఠకుని యీడ్చుకొనిపోయి నిలిపివేయును. ఆ భావామృతరసాస్వాదనము సేయించుచు తానొకమూల నవ్వో ఏడ్పో ఆశ్చర్యమో పొందుచు తోఁచుచుండును.

అది యేకాలమున నేసమయమున నేయవస్థయందా కవితను జదివినను ఆ పరివర్తనము పాఠకునకు గలిగించుచునే యుండును. ఇది నిరంతరాయమైన రసనిలయమునకునికి. ఖిలముకాని వాసిచెడని బీరువోవని వెలతగ్గని వెగటుకాని రసమయపదార్థము. అదే కవిత్వము. మాకదే ఉపాస్యము. అదే పరమావధి.

అసలు కవిత్వమునకు వ్యక్తులతో పనిలేదు. కాని కొందఱు శృంగారకవిత్వ రచయితలు నన్యుల నుద్దేశించి లేక సంబోధించి నడిపించుచున్నారని చెప్పుదురు. కాని అదియును సవిమర్శముగా వితర్కించి చూచినచో అందును వ్యక్తిత్వప్రసంగ ముండదు. ఆ నాయిక కావ్యనాయికగాని అస్థిమాంసవసావికారమైన మానవశరీర ధారిణియగు వ్యక్తిగాదని వెంటనే తోఁపకపోదు. కొందఱు, కవిత్వము ప్రేక్షకుల రంజింపఁజేయుటకై యేర్పడినదని చెప్పుచు నాటకము లుదాహరణముగాఁ జూపుచున్నారు. కాని నాటకమునందలి పాత్రధారియెదుట యెందఱో ప్రేక్షకులుందురు. వారినా దుద్దేశించి చరించిన లేకపాడిన వానిపాత్ర మపాత్రమై తొలఁగిపడినట్లే కవి తన తన్మయతలో తన కవితను రచింపవలసినదే కాని యొకరి విలాసార్థమై యొకరి యావేశమును నుజ్జీవింపఁ జేయుటకై యొకరి నెత్తఁగట్టి యొకరి నూరించుటకై రచింపవలసినది గాదు. అటులెవరైన రచించునెడ నది కవితగానేరదు. అందు కవిత్వమున కుండవలసిన జీవకళ యుండఁబోదు. అది కేవలము గతబద్ధమైన చెత్త. వృథా ప్రలాపము.

కవిత్వ మేసమయమున నేరసమును నేరీతిని సేకరింపబడెనో దానిని శాశ్వతముగా నిలిపి ప్రపంచజనమునకు కానుకసేయుటకే యేర్పడినది. తక్కినవి కేవల ముపన్యాసములు. సారహీనములు.

కవిత్వమునకు ఛందము, కథ (ఇతి వృత్తము అనఁగా ఏవనమో యేకోకిలమో ఏనదియో పూర్వుల యుదంతములో), భావము, రసము రసాత్మకములైన పదములు ధారాశుద్ధిగల శైలి, వరుస, విరుపు, పాకము మఱియు పూర్వోదాహృతములైన లక్షణములన్నియు కవిత్వమున కావశ్యకము లేనా? ఇందులో నేదికొఱవడినను కవిత్వము కానేరదా? అటు

లైన కవిత్వము లక్షణములచే బరివేష్టితమైన నొకమాదిరి బొంతి యన వలసి యున్నది. కావున విజ్ఞులిది కవిత్వమనరు. పై లక్షణములు కవిత్వమున కగత్యమైన నుపకరణము లని మాత్రమే భావింపఁబడు చున్నవి. కాని అవి కవిత్వము కానేరవు.

ఒకకవితత్వజ్ఞుఁడీలక్షణములకు చిత్రలేఖనమని నిర్వచించినాఁడు. ఏలయన కాని చిత్రలేఖనమువంటి రచనముగూడ కవి కుండవలసినదే. భావము, దానిస్వరూపనిర్ణయము కవిత్వమునకు ప్రధానాంగములు. కొన్నికవితలందు స్వరూపముండి భావముండదు. కొన్నిటియందు భావముండి స్వరూపముండదు. రెంటియందేది లేకున్నను వెల్తియే.

కాని స్వరూపములేని భావములుగల కవిత్వమానందమునకు నిలయము గాకపోదు. ఇట్టి వెన్నియోకలవు. ఆవిధాన మిప్పటి భావకవిత్వమునఁ జూడదగును. ఇదియే తెలుఁగుకవిత్వ మనవలసియున్నది.

ఈతెలుఁగుకవితలో సంస్కృతశబ్దము లుండఁగూడదని నాయభిప్రాయముగాదు. సంస్కృతభావములు, కవిసమయములు ఉపమానములు మున్నగునవి అనఁగా మోముచంద్రుఁడు కలువకన్ను, బింబాధరోష్ఠము, బాహుమృణాళనాళము మున్నగు సంస్కృతకవుల యలంకారములనే తెలుఁగువా రరణమునకుఁ దీసికొని కావ్యములల్లుచున్నారు. కావున నాదికవి నన్నపార్యుని మొదలు నేఁటివఱకైన కవులలో నింనుమించువాల్లరు సంస్కృతకవులని చెప్పవలసినదేగాని తెలుఁగు కవులుగారు. కావుననే వీరితెలుఁగు ప్రబంధములందు సంస్కృతకవులను బట్టులవలె

"లోకాలోకపరీతభూతలమహా లోకోపకారంబుగా
శ్రీకల్యాణకరోరుకావ్యచయముల్, సిద్ధంబు గావించి సు
శ్లోకుల్ పుణ్యవతుల్ జగద్గురువులై, శోభిల్లుచున్నట్టి వా
ల్మీకివ్యాసమయూరబాణకవికాళీదాసులన్ గొల్చెదన్."

అనిప్రాసి పొగడినారు. కాని పారసీలోని సాదీనిగాని ఇంగ్లీషులోని షేక్స్పియరును గాని పొగడియుండలేదు. అనఁగా సంప్రదాయములు లేవని భావము.

దీనినిఁబట్టిచూడ తెలుఁగుకవిత్వ మింతవఱకెట్లుండునో ఇప్పు మనిచూపింపవలను గాకున్నది. ఇప్పుడైన ఆంధ్రులస్వ్యక్తిత్వమును ప్రతిపాదించి, ఆంధ్రులరసస్వరూపము, భావవైరస్యము, కల్పనాశ మలెజాతీయ సాంఘిక జీవనముల ప్రత్యక్షమగునట్లు సొగసైన కవిత్వ వలసినభారము ఆంధ్రులపై యింకనుగలదు. అట్టి జాతీయతానూ మైన వాఙ్మయము మన తెలుఁగున వెలువడినప్పుడే గొప్పగౌరవము ఆస్పదమగును. వంగవాఙ్మయము చేసినపని యిదియే.

చిన్ననాటి ప్రేమ

కలశపూడి శ్రీశైలము గారు

నన్నుచూడ సిగ్గేల నా వన్నెలాడి।
కన్నెత్తి మాటాడు కలికీ నాతోడి॥—
నలుగు దిక్కు జేపొద్దు నడిసేటిదోవా।
పలకరిస్తె బాగోదు పడుసుదాన్ని బావా॥

పుట్టెడాస నీమీద. పెట్టుకొంటిని నేను।
యీలాగు మాటాడ యిది నాయమా నీకు॥ నన్ను॥

తలుసుకుంటె నీమాట పులకరిస్తది. వొళ్ళు।
నాదాన్ని నేకాను ననుకన్నవోరుండ॥ నలు॥

జొన్న నేలు కానేటి చిన్ననాటిది ప్రేమ।
మాయమర్మంలేక మనసిచ్చి మాటాడు॥ నన్ను॥
లెక్కలేని దేవుళ్ల మొక్కుసుంటిని బావ।
నన్ను నీకివ్వాలి ననుకన్నవోరంచు॥ నలు॥

‘ఇండియన్ రివ్యూ’ పత్రికా పంచవింశద్వార్షికోత్సవము (సిల్వరుజూబిలి) 24-1-1925, చెన్నపురి



Silver Jubilee of the "Indian Review" at S. I. A. A. with Mr. G. A. Natesan, Editor, in the centre

లాలా లజపతిరాయిగారు, 4-1-1925, చెన్నపురి

Lala Lajput Roy, at Madras, 4—1—1925

విఠోబా ఆలయమునందలి రాతితేరు-హంపి



Stone Car in Vitoba Temple at Hampi

అఖిలభారత ప్రాచ్యవిద్వత్పరిషత్తు (మూడవసమావేశము), 1924 వ సంవత్సరము డిసంబరునెల 22 వ తేది, చెన్నపురి



The Third Session of the All-India Oriental Conference at Madras on 22nd December 1924

అఖిలభారత ప్రాచ్యవిద్వత్పరిషత్తువారిచే సమ్మానింపబడిన పండితబృందము - చెన్నపురి

Pandit Delegates honoured at the Third All-India Oriental Conference, Madras

ఆంధ్ర వాఙ్మయ పరిణామము

కావ్యతీర్థ మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు

మహాకవి కాళిదాసు తన యూహాపోహాల నెంతయర్థం బూహించియో కేవల మనుభవైక నిదర్శనంబుగ "ప్రాయేణ సామగ్ర్యవిధౌ గుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తిః" అని నిర్వచించియున్నాఁడు. తత్సూక్తిం బురస్కరించుకొని యయ్యర్థంబు నాంధ్ర వాఙ్మయపరంబుగ నన్వయింప వలసినదా? యని యహం భావించినను బ్రహ్మసృష్టియె యట్టిదౌనని నొక్కి వక్కాణింపం బడుటంజేసి యించుక వెనుక త్రొక్కిడి ముందు త్రొక్కిడిగనే యున్నది. సామాన్యముగా విశ్వకర్త యెల్లప్పటికిం జేసినంతఁ జేసి తగినంత మనోహరము వెలువరించి యెందో యొక్కట మాత్రము యత్కించిత్తు లోపము సేయుట సహజమని యెల్లరకుం దెల్లంబ. కాల వ్యత్యయముచే నయ్యయ్యవి యించుక భేదము గలిగి యుండినను నాది నుండియు నేటివఱకును బరమేష్ఠి సృష్టివ్యాపారము మాత్ర మొక్కపోలికగనే యుండి యుండవచ్చును. అట్లగుటంజేసి యధునాతన కాలమున వాడుకలోనున్న విషయములు పూర్వమునుండి యున్నవేయని సిద్ధాంతము చేయవలయునన్నఁ జరిత్రాంశములు సాక్షివాదములు కాఁగల వనుటకు సందియముండదు. యుగాంతరముల సంపాదితములగు భారత భాగవత రామాయణంబులనేమి తక్కుంగల పురాణాదులయందేమి దేశప్రస్తావములో నంగవంగకళింగాదులు పేర్కొనుటలో నీదేశమును నాంధ్రమని పేర్కొనఁబడుచునే యుండెను. ఛప్పన్న దేశములలో నియ్యదియు నొకటై పేరువడసినదియె. ఆయాయి దేశములలో నాయాయి దేశభాషయె యుండియున్నట్లు లాంధ్రమునను నాంధ్రభాషయె యున్నదనుటకు సేమాలోచనము నుండదు. అయినచో నాఁడున్న యాంధ్రభాషకును నేఁడు వాడఁబడుచున్న యాంధ్రభాషకును దారతమ్య ముండునా? యన్నను విశేషముండఁబోదు. కాదేని యేకొంచెమో మాత్రము మార్పుండునేమో. అదియునాయాయిదేశములం దుండు నుచ్చారణభేదముననే కలిగియుండును గాని యంతయు మార్పుగా నుండదు. ఇట్లు నాఁటినుండియు నాంధ్రభాష ప్రచారములో నున్నదియే కాని క్రొత్తదిగాదు. కాని యియ్యది మొదటి నుండియు కేవలము సంభాషణ మాత్రైకఫలము గలదియా? లేక పద్య రూపముగఁ బరిణమించి వాఙ్మయ బోధక మయినదియా? ఇటీవలనే దీనికిఁ బద్య పరిణామ మేర్పడినదియా? యని యూహింతము. ఛందస్స్వరూపము లేనియప్పుడు సంస్కృతములో మహర్షి వాల్మీకి క్రౌంచమిథునములో నొకదాని వధించిన కిరాతుంజూచి పశ్చాత్తాపముచే నుడివిన మాటలు ఛందోబద్ధములై పరిణమించినందున బ్రహ్మదేవుఁడు రామాయణము ఛందోబద్ధముగా రచించుమని యాజ్ఞాపించి యంతర్ధాన మయ్యె నన్నవిషయము ఘంటాపథము. దీనిం బట్టిచూడ మహాముని వాల్మీకి 'మానిషాద! ప్రతిష్ఠాంత్వ మగమ శ్శాశ్వతీ స్సమాః' అని భాషింపకమున్ను ఛందస్సు లేనట్లుగదా సారాంశము తేలుచున్నయది. అంతకుమున్ను జరుగుచున్న కాలములో నెట్లుండెనో తెలియఁబడదు. అట్లే యియ్యాంధ్రభాషకును ఛందోమూర్తిత్వ మెప్పటినుండి కలిగినదాయని నిర్ణయించుటకుఁ దగినంతటి సాహాయ్యము లేదనవచ్చును. భాషోత్పత్తినుండియె యుండవచ్చునని చెప్పుటకును నిదర్శనములు కలవేమో తెలియకున్నయది. పానీప్రకృతము వాఙ్మయమంతయు మూఁడు పాళ్లు శబ్దబ్రహ్మనుండియె యవతరించినట్లుగదా చాటించుచున్నది. అది మొదలె యాంధ్రము పద్యరూపమయినదని యెట్లు చెప్పనగునని ప్రశ్నించువారలకు శబ్దశాసనుఁడు తనకు మున్నున్న యేయాంధ్ర కవీంద్రులం బేర్కొనె నని యుత్తరవాదు లనుచున్నారు. కవికాలమును నిర్ణయించుటకుఁ బూర్వకవిస్తుతి యనుకరించిచెప్పుట ముఖ్యాంశముగ నాధునిక పీఠికాకారకులమతమయి యున్నదిగదా? కొందఱు,అథర్వణాచార్యాదులనేకులు కావ్యకర్తలు శబ్దశాసన కర్తలును శబ్దశాసనునికన్న మున్న భాషాసేవకు లున్నారని చెప్ప నుంకింతురు. గతానుగతికముగా లోకమెంతదూర ముక్కత్రోవ త్రొక్కినను నన్నయాచార్యులె తనకు ముందఱివారల మతముల ఖండించుచుఁ బక్షాంతరీకరించుచు వాఙ్మయమును శాసించుటంజేసి యంతకుఁ బూర్వమందును గవీశ్వరులుండి పద్యరచయితలయిరని తెలియుచున్నది. కాని కారణమేమో తెలియరాదు. నన్నయకన్న మున్నున్న కావ్యకర్తల కింతపాటి ప్రాశస్త్యము గలుగక పోయినది. వాఙ్మయమని యనకముందు భారత కవిత్రయము వారిని మాత్రము ప్రశంసించుచున్నారే కాని వారికిఁ బూర్వులమాట తలంచుట లేనట్టు లాంధ్రలోకమునకు సర్వసాధారణము. నన్నపార్యుఁడు శాసన గ్రంథనిబంధనమ్మునఁ బూర్వాచారము పూర్వ కవిప్రయోగముం బట్టి పక్షాంతరముగా నయ్యయ్యెడలఁ జూపించియున్నాఁడు. అథర్వణాచార్యమత మనియు,కవిభల్లటమత మనియు, హేమాచార్యమత మనియు, మఱికొన్ని తనకుం బూర్వుల మతములను హెచ్చించుచునే పోయెను. ఇట్లు కవిభల్లటాదులమతమని చెప్పుటంజేసి నన్నయార్యునకుఁబూర్వము శబ్దశాసనకర్త లుండియున్నారని నిర్ధారణమయ్యె. ఆశబ్దశాసన కర్తలు శాసనము మాత్రమె చేసియుందురా? లేక శాసనీయం బగు వాఙ్మయంబునుగూడ రచించియుందురా? యని నిర్ణయింతము. గోడలేని చిత్తరువు వ్రాయుట యసంగతము. మఱియు నొకపదార్థమున్ననే తద్దత్ష

ణార్థమయిన పరివార ముండుంగాని పదార్థములేని పరివార ముండనట్లు వాఙ్మయము వారిశాసనములకు నాధారమయియే యుండును. కాని అయ్యది ప్రకృతకాలములో నున్నట్లుగాని, యుండి ప్రచారములో నున్నట్లుగాని కనిపించుటలేదు. ఇట్లగుటకుం గాలబాహుళ్యమే హేతువగునేమో యని సమాధాన పఱచుకొనక చేయునదియు లేదు. అప్పకవి యందం దుదాహరణంబుగ నథర్వణాచార్యుల విరాటపర్వమం దని యుదాహరించుచు వచ్చెను. అంతవఱకును నాగ్రంథ ముండి యుండవచ్చును గాఁబోలు. కాని యిప్పు డాభాగము పైకివచ్చినట్లు లేదు. ఏమయినదో తెలియదు. తాళపత్రగ్రంథస్థమై యున్నదేమో గ్రంథశోధకమండలివారికిఁ దెలియఁగలదు. ఇట్లూహించుకొలఁదిని నీవాఙ్మయమునకుఁ బద్యావతార మెన్నఁడని తెలిసికొనుటకు వీరికంటెఁ బూర్వులు మఱొకరు. మఱొకరికంటెఁ బూర్వులు వేఱొకరు. వేఱొకరికన్న నింకొకరు. ఇట్లుపరంపరాప్రాప్తమయియే వచ్చుచున్న దనిచెప్పక తప్పదు. కావున నన్నయకన్న నెంతయో ముందటికాలమునుండియుపద్యరచనగలిగియేయుండవచ్చుననిఫలితార్థము. 13,14వందలఏండ్లనుండియున్న భారతాదు లీనాఁటికిని జెక్కుచెదరక యథాపూర్వముగ నుండ నంతకు మున్నున్నయవి యెట్లు రూపు మాసెనో తెలియ శక్యముగాదు. ఆంధ్రభారతాదు లేమి? యెన్నఁడో యుగాంతరములందలి గ్రంథములు మాత్రమేమిచెడినవి? ఈర్ష్యాపరవశులయి కొందఱు తమయశంబును నిల్పికొన నుత్కృష్టంబగుదాని నాశముచేసి యున్నను నుండవచ్చునని యూహించుట యసంభావ్యము కాఁబోదు. చరిత్రకారకులును నిఘంటునిర్మాతలును దమతమరచియించు పొత్తంబుల 'హరిఃఓమ్' అని నన్నయాదిగనె వ్రాసియుండుటంబట్టి యంతకుఁ బూర్వికుల గ్రంథములు దొరకలేదని దీనితో స్పష్టపడును. పోనీ యెట్టకేలకు శబ్దశాసనునుండియే ప్రధానస్థితికి వచ్చినదనుకొందము. నాఁటినుండి నేఁటివఱకు నెప్పుడెప్పుడెట్లెట్లు భాషాపరిణామము గలిగియుండెనో విచారింతము. శబ్దశాసను సృష్టిమాత్రమున భాషాకుమారి కేవలము బాల్యదశలో నుండియున్నను, శ్రవణజన్యజ్ఞాన మంతమాత్రముగ లేకుండియున్నను గారణస్థానప్రాబల్యమునం గాఁబోలుఁ గించిత్ప్రౌఢవచస్కయయి ప్రచరించెను. శబ్దబ్రహ్మయుఁ దొలుదొల్తనె భావకేదోషముం బొసంగకుండునట్లు నిర్మాణింప మొదలిడెను. తర్వాతఁ దనయావజ్జీవము భాషాసేవసేసి వాగనుశాసనుఁడు ప్రళయమొందినవెంటఁ గొంతవఱకు మఱెవ్వారాజోలికిఁ బోయినట్లు దోఁచదు. ఆమధ్యకాలములో నంతనిశ్శూన్యమయి యున్నదనుట కేమిహేతువో తెలియదు. అట్లయిన తర్వాత సోమయాజిగారవతరించి మరలఁ బ్రచారములోనికిఁ దెచ్చినట్లుగదా తెలియుచున్నయది. రెండవయవతారపురుషులు సోమయాజిగారును మొదటివారి మతానుసారమునం బోవుచు మఱింత కవితాకుమారికకుఁ జిల్కపల్కులతిసొంపు గనుపింపఁజేసి పద్యపరిణామము చేసిరి. వారియనంతరమునను నొక్కింత వ్యవధి గలిగినట్లును నాకాలములోను భారతముం గాని తదన్యముగాని విచారించిన వారు లేనట్లే వరుసక్రమమునం జూడఁబడుచున్నది. అట్లున్న తఱిఁ బ్రబంధపరమేశ్వరుఁ డవతరించి పైయిద్దఱికి నేకమార్గస్థుఁడైయుండెను. ఇప్పటికిని వీరిమువ్వురిమాటయనిన శిలాశాసనమయి సర్వజనీనమయి యాదరింపఁ బడుచున్నదనుటకు వాఙ్మయసేవకులకు మాత్రము సందియము వొడమదు. వీరియనంతరకాలమునను విచారించినంతలో మఱికొంతవఱకును ప్రసిద్ధికెక్కినకవితారత్న లేకుండి నట్లున్నది. అట్లు రాను రాను గ్రమక్రమ మభ్యుదయాభిముఖమునకుఁ దిరిగినది. నాఁటికిని నించుమించుగ నాదికవీంద్రులత్రోవ నడచుచు నొక్కొక్కఁడ నొక్కొకవిశేషము స్పష్టముచేయుచు సూక్ష్మసూక్ష్మకలావిలాసంబుం జేకూర్చిరనుటలో నతిశయోక్తి కాదు. 'విరళా నవమార్గకారిణో బహుళా స్తాదృశమార్గయాయినః' అన్నట్లు నడకకుం గ్రొ యేర్పడిన నందెన్ని విచిత్రములు పుట్టించినను బుట్టించవచ్చును. కను చుగా నట్లే ప్రాథమికకవీంద్రుల నాదర్శముగాఁ గొని యొక్కొక్క వారివారి వాచాధోరణి నైపుణిం బ్రకటించియే యున్నారలు. కవితారచనకుఁ బ్రథమకర్తృత్వదాఁటి ద్వితీయకర్తృత్వనధిష్ఠించు నప్పటికే యింత విశేషము లావిర్భవించెను. చిత్రములు గన్పట్టెను. ముందు వారికన్న దామించుక యతిశయముం జూపింపవలయునని వాఙ్మయమునెల్ల జేసిరి. అట్టి మహాశయుల నందఱం జేర్కొనుటకు సమయముగాదు. స్థాలీపులాకన్యాయము ననుసరించి చూతము. పోతనామాత్యుఁడు సహజపాండిత్యుఁడు గాని గురుకులవాసముంజేసి విద్యనార్జించినవాఁడు గాదు. అట్టి భక్తాగ్రేసరుఁడు కవితానుగ్రహీతుఁడై తనశక్తి సార్థ్యము నెల్లయెడల నొక్కపక్కి నవ్యాలంపుసోనవాన గురియఁ భాగవతము రచించి వాఙ్మయమునకుఁ బ్రధానసేవకుఁడయి కృతార్థుఁడయిన పుణ్యపురుషుఁడు. భాగవతేతరగ్రంథములు నేటివఱకు బయసరిచేఁ బదివిధములుగ నానారూపములుగ నొకరిఁన్న నొకరు మించి యుండవలయునను జిగీషాపరతంత్రతఁ బ్రద్దలుచేయఁబడుచున్నవి కాని యొక్కరికేనియు నీభాగవత మెచ్చమీయుటలేదు. ఇందులకు గారణ మేమయి యుండునని యూహింపవచ్చును. ఆకవి మహాశయుఁడొసర్చిన యాంధ్రీకరణ పటిష్ఠమె కాని యన్యముగాదు. ఏయంశమున లోపమని యెరులుప్రేల్పెట్టి చూపఁగలరు? భక్తికి నిధానము శృంగారమునకుఁ బుట్టినిల్లు. విజ్ఞానమునకుఁ బెన్నిధి. నీతికిఁ దావలము పుణ్యములకుఁబ్రోవు. ఏయేయంశము లుండవలెనో వానిలో నియ్యది లోపమనుటకుఁ జోటీయక యాభక్తకవి తనపని నెరవేర్చెను. భాగవతకవీంద్రుని కవితామాధురిమ యనన్యలభ్యమని సారస్వత కులకును, అసూయావిరహితులకును దోఁపకమానదు. కవి సార్వభౌమ శ్రీనాథుఁడును సారస్వతమున నొక్కపక్కి నలంకారము దిద్ది యున్నాఁడను నానుడియు వినఁబడుచున్నయది. వీరిమున్న కాలములోఁ గవితాకన్య యౌవనారంభదశలో నున్నంతటి ప్రౌ వచ్చె. కాని కేవలము స్వాతంత్ర్యదశకు వచ్చినట్లు లేదని పూర్వ సందర్భమునఁ గొందఱందురు. అటుపిమ్మట కొంతకాలమునకు బర్యాయముగా నభివృద్ధికి వచ్చుచుఁ గృష్ణరాయల యాస్థానము సంపూర్ణస్వాతంత్ర్యము వహించి విచ్చలవిడి ప్రచరించినట్లు తెలియు చున్నది. అన్నట్లు నాఁటికొక క్రొత్తసృష్టి చేయఁబడినట్లే కనఁబడు చున్నది. అప్పటికిని నాదికవీంద్రులజాడ వీడక రెండవవారికన్న మిన్న ముదయించి హేతుభూతమగు కవిలోక.

లాఘునికవశం బట్టి యూహింప నగునేమో? సరియే, మొదటినుండి యింతవఱకు నీ యీవిషయముగఁ బరిణతి గల్గెంగదా యింక విశేషాంశముల నరయుత్రోవకుం బోవుదము. తొలుదొల్త వాఙ్మయమునకుం జేసినదేమి? కట్టు దిట్టమగుశాసనము. అయ్యది పురాతనసంభూతమయినను మన్య నెట్లో వృద్ధికి వచ్చినది. అయ్యదియుఁ గవిబ్రహ్మనుండియె విశేషాభివర్ధితమైనది. ఈశాసన ప్రసక్తి యెట్లెట్లో విచారింతము. అన్నిటం గ్రోడీకరించుటకు విస్తారభీతి నచ్చటచ్చటఁ గ్రహీకరించి చూతము. సూత్రకారకు లెంత దూరదృష్టి నారసి చెప్పియున్నను నంత మాత్రనఁ జాలక, వృత్తియనియు, టీకావిశేషాదులనియు, మఱికొన్ని ప్రక్రియాంత నీసలయుట ప్రాచీన సాంప్రదాయక మయియున్నది. వాగనుశాసకుఁడు తనయాచారపుమేర మీఱకయ ప్రవర్తించెనని యందురు. అందులకు సంశయము లేదు. ఒకానొక పక్షమున నిది యిట్లని చెప్పినవారికి గౌరవము దక్కలేదు. ఇఁక దక్కఁబోదు. భారత ప్రయోగములం దసాధుత్వమునకు నెడము లేదనియే ప్రతీతి. ఒకవేళ నుండియున్ననో 'గుణాయంతే దోషాస్సుజనవదనే' యన్నట్లు ప్రతిఫలింపఁగలవని కొందఱనలేక లోలోన గొణుగుకొనుదురు. 'ప్రమాదో ధీమతా మపి' యని యొక్కప్పుడు కన్నట్టెంబో, తల్లక్రిందులయి తపస్సుచేసి దానిసారము పిండి కవిగౌరవము నసాధుపక్షమున కీడ్వం గలందులకుఁ గంకణధారులు నభిమానులున్నారు. సందేహాంశము గలుగు చోటనో! అచ్చట ననుపపన్నంబయినను ముక్కునకు గవ్వగట్టి యీడ్చి యొకానొక సంపర్కము పొసంగించు నాదికవి సేవకులుం గొంద ఱున్నారు. భారతమున నెందో కళాంతపదము ద్రుతాంతమై పడిన దనియు నయ్యది యేమిసేయుటకు నెట్లు త్రిప్పుటకు నూపిరాడమి లోలోన సుట్టుమట్టుగ నున్నదనియు యథార్థవాదులు లోకవిరోధులగుచున్నారు. పోనీ యావిషయమై వారువారిట్లను చున్నారని యాథార్థ్యము పల్కిననో చాగణింతమునకు మొదలిడుదురు. కాన విశేషము భారతముజోలికిఁ బోరాదు. ఎఱ్ఱాప్రెగ్గడ కవిత్రయములోనివాఁడే. నృసింహపురాణ మాకవికృతమె. అందు రెండుస్థలములలో,

కం. గరుడాచలాంచలో జ్జ్వల, గరుడాసీనునకు సిద్ధ గరుడా మరుర్ఘ
నరసఖమిథునోద్ధతివి, స్ఫురదపదానునకు నిత్యశుభదానునకుఁ
(పీఠిక 38.)

చ. అనుటయు దేవమంత్రి దరహాసముతో దివిజేంద్రుఁజూచి యి,
ట్లను నిదియేమి భీతిలగ నంచిత సత్యతపోనిరూఢి నీ,
కనినపదంబు ద్రిప్పఁగ జగత్పతి పద్మజుకైన బాడియే?
వినుదితిసూనుఁ డివ్విధము వేఁడెన నన్నను నాలుకాడునే?
(ద్వితీయాశ్వాసము 28)

అని యిట్లు షష్ఠికి నుగాగమరహితముగ నున్నది. అదట్లుకా దిట్లని బారలుసాఁచి తల్లక్రిందులు చేయఁబడకుండుటకు ఛందోబద్ధంబగుటవైకల్యముపాలగునేమో యని కాఁబోలు కటాక్షింపఁబడెను. లేక వారు వాడిన యాపదములమీఁదమాత్రము లేకున్నను సరియందురేమో తెలియదు. కొంద ఱభిమానపండితజను లంతటిపాండితి గల్గియుండి యట్లుండినచో సరియేకాని యల్పపాండిత్యమున నిదమిత్థమని చూపించుట తగదని సమాధానపఱచువారును గలరు. గుణదోషవిచారణలో యాథార్థ్యముం గప్పిపుచ్చనేల? మీఁదుమిక్కిలి రూఢాత్ములుఁగూడ నయ్యెదరు. అభిమాన మనునది యంతపనికిఁ దెప్పించును కాని యన్యముగాదు. ఇట్లే సామాన్యముగా రెండుపాళ్లు గ్రంథముల నుండి యుండును. అవన్నియుఁ దప్పని చెప్పదురు కాఁబోలు. ఆదికవీంద్రునిచే సంస్కరింపంబడుటం జేసి వికల్పమని యూహింపఁగూడదా యని కొందఱాధునికులు తమ శాస్త్రంబుల నిరాఘాటంబుగ వాడుచున్నారలు. అప్పకవి యీవిషయమంతగాఁ బ్రస్తావించినట్లు లేదు. 'నాన్యేషాం నైఘర్ష్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యంసాత్' అను సూత్రమునుబురస్కరించుకొని యప్పకవి తనయసూయ వెళ్లపుచ్చెనని యెల్లరనువిషయమే.

కం. భ్రమయక రేఫములకు రే|
ఫములను ఱాలకును ఱాలుఁ బ్రాసములను వి
శ్రమములను జెప్పఁదగు నీ|
క్రమమెఱుఁగక రెండునుం గుకవి గూర్చుఁగృతిన్?

అనిచెప్పి అందుల కుదాహరణమ్ముగ-

ఉ. బమ్మెరపోతరాజకృత భాగవతంబు జగద్ధితంబుగా
కిమ్మహి నేమిటం గొదువ యెంతయు నారసి చూడఁగాను రే
ఫమ్ములు ఱాలునుం గలపి ప్రాసములైన కతంబునం గదా
యిమ్ముల నాదిలాక్షణికు లెల్లను మాని రుదాహరింపఁగన్.

అని చూపించియున్నాఁడు. ఆదిలాక్షణికులెల్లను అని నొక్కి చెప్పుట యొక్కనికిని రేఫఱకారమైత్రి యిష్టము లేదని తేలుచున్నది.

తే. చెల్లునని ముందు భీమన చెప్పెననుచుఁ,
గలుపుదురు రేఫములును ఱకారములును
దుష్టకవు లవి యొకటైనఁ దొంటి పెద్ద,
లనఱును నేల విభజింతురని తెలియరు?

అని భీమన యొప్పినట్లు తానె చెప్పియున్నాఁడు. ఇట్టిమైత్రిగల ప్రాసము లేగ్రంథమందు లేకున్నవి? వారివారి యభిమానముంబట్టి వారువారు కలిపినవిమాత్రము రెండుగలవని చెప్పసాహసము గలుగును. మతాంతరములయి యున్న విషయములంబట్టి కుకవి యని నిర్ధారణముగాఁ జెప్పి పోతనను నిదర్శనముచూపుట యసూయయ ముఖ్యమని తోఁచకపోదు. ఏ లాక్షణికులు భాగవతమును దిరస్కరించినారు? ఆదిలాక్షణికు లెల్లరనుటచే భీమనాదు లందఱు భాగవతము నిరసించిరనియా? వారి వీరి కాలమున కెంతవ్యత్యాస ముండునో విచారింపఁదగియుండును-అదియే భాగవతమును గూర్చిమంచి తిమ్మకవి యేమిచెప్పెను?

సీ. ఘనుఁడు పోతనమంత్రి మును భాగవతము ర
చించి చక్రికి సమర్పించునెడల
సర్వజ్ఞసింగయ క్ష్మావరుం డది తన
కిమ్మని వేఁడఁగా నీయకున్న
నలిగి యాపుస్తకం బవనిఁ బాతించినఁ
జివికి యందొకకొంత శిథిలమయ్యె

గ్రమ్మఱ నదివెలి గందలనారప
రాజును మఱి బొప్పరాజు గంగ

తే. రాజు మొదలగు కవివరుల్ తేజమెసఁగ
జెప్పి రాగ్రంథములయందె తప్పులొదవెఁ
గాని పోతనకవీంద్రుని కవితయందు
లక్షణంబెందుఁ దప్పు నా దక్షహరణ!

అని నిర్దోషముగ నెన్నికొనినాఁడు. దీనింబట్టిచూడ నభిమానము ముఖ్యమయినదని తేటపడును. ఇన్ని చెప్పినతానే

మ. పురుటింటం బసిబిడ్డచందమున వాపోవంగ నాఁడాల్మలో
మురువొప్పన్ విషదుగ్ధయుక్తకుచయై ముద్దాడుఁ గాసి సు
త్రైటేఁ గిష్టంబుగఁ బాలుద్రావుమిష చే నిర్వైనకాలంబునం
ధరణింగూల్చిన నందపుత్రునవలనం దార్కాణ ధర్మస్థితుల్.

ఇచ్చట మైత్రిచేసియున్నాఁడు. దీనికేమి సమాధానమో? తాను గూడఁ సుకవియె కాఁ నగునుగదా? విశేషించి తెలిసిచేయుటం జేసి సుకవి శిరోమణియనిగదా చెప్పవలెనని కొందఱిమతము. మఱొక విషయమునకుఁ బోదము. జైమినీ భారతము, హంసవింశతి, ఆముక్తమాల్యద, పంచతంత్రము మున్నగు గ్రంథములలో ననేకస్థలములు వ్యాఖ్యాతలకుం జేతోహరములు కామిఁ గాఁబోలు దోషపక్షమున కీడ్వఁబడు బడుచున్నయవి. చేసుక, పెట్టుక, కూడుక, పట్టుక ఇత్యాదిపదములు భూయిష్ఠముగా లెక్కకువచ్చును. ఇట్టి యసంగత ప్రసంగమును బహుళముగా వారుమాత్రమేల వాడుదురు? పొరపాటన్న నొకటిరెండు. ఇట్లు గూడ రూపాంతరములు కలవని కాఁబోలు వారియూహ. అగ్రాహ్యములయిన బహుళముగా వాడుదురా? ఇది తప్పనుటకుఁ దగిన నిరూపణమున కేమేని యాధారములున్నదేమో? చూడఁజూడ ఎవరెవరి కెట్లెట్లు లూహాప్రపంచమునకుఁ దోఁపట్టునో వారివారి మతానుసారముగ వ్రాయుటయు మతాంతరమును దూషించుటయుఁ బ్రాచీనమే కాని నవీనముగాదు. ఇందువిషయమై అప్పకవి దేశ్యలక్షణములు నిరూపించుచు

క. జలశయన యాంధ్రదేశ్యం;బులు రెండు దెఱంగులయ్యె భువి శుద్ధాం
ధ్రం, బులు నన్యదేశజాంధ్రం, బులునా..........

తే. ఆంధ్రదేశపురస్థాయులైన సకలజనములకును మఱుంగు దేశంబులేక
తేటతెల్లమిగాఁ బల్కుమాటలెల్లనవని శుద్ధాంధ్రదేశ్యంబులనఁగఁబడును.

ఇందుల కుదాహరణంబుగ,

క. పాలును పెరుగును నేయిని, వాలాయంబుట్టిఁ బట్టి వంచుక త్రాగక,
తో లెక్కక నీబిడ్డఁడు, జోలి యిఁకేమున్నదన్న శుద్ధాంధ్రంబుల్.

అని వంచుక, ఎక్కక, అనునవియు సాంకర్యములేని శుద్ధాంధ్రములని యుత్తమోత్తమముగ నెన్నియున్నాఁడు. ఇక్కడి వంచుక యెక్కక పదములుగూడ దోషభాక్కులు కావలయును. అప్పుడు శుద్ధాంధ్రములు తప్పులనవలసియుండును. జాతిసాంకర్యములేక పారిశుద్ధ్యముతో నున్నవానికన్న నన్యదేశ్యసాంకర్యము నొందినపదము లింక సాధువులెట్లో యాలోచింపవలయును. చాలవఱకు నిట్టిపదములు వాడుకలో నున్నవనవచ్చును. అట్లగుడు నిర్దుష్టంబులగు గ్రంథములు లెక్కడ నెయ్యవి దొరకును? ఇట్టివి యగ్రాహ్యములయ్యెనేని [illegible] యూరకుండును! విచారింప 'అడుసు ద్రొక్క నేల కాలు కడుగనేల!' యన్నట్లగుచున్నది. ఇంటిపేరు నసగానున్నను గవిత్వము పసగానున్నదని పండితకవులచేఁ జేర్కొనఁబడిన చేమకూర వేంకటకవి విజయవిలాసములో క్త్వాంతమునకు ద్రుతమును దగిలించి

ఉ. పున్నమరేలఁ దత్పురము పొంతనె పోశిఖరాళిఁ దాకి వి
చ్ఛిన్నగతిన్ సుధారసము చిందిపయిన్ దిగవారఁ నంతె నం
డిన్నెల సన్నగిల్లు నది నిక్కముగా దనిరేని యాషదా
ర్వాన్నె పసిండిమేడలకు రాఁబనియేమిటి సౌధసామముల్.

అని యిట్లు ప్రయోగించియున్నాఁడు. మహాకవి ప్రయుక్తంబగుట నిది సాధువా? యసాధువా? యని కొందఱకు సందియ మొదవుచున్నయది భక్తాగ్రేసరుఁడును గావ్యకర్తయు దిగ్గజకవియునగు ధూర్జటికవి కాళహస్తీశ్వరశతకమునఁ బలుతావుల నొక్కొక్కభంగి ప్రయోగములు చూపియున్నాఁడు. భక్తికిని వాఙ్మయ నిబంధములకును మఱి యన్నఁ జెవొడ్చి విరమించుటయుక్తము. కాని వాఙ్మయవిషయమునకుఁ బోయినచో మాత్రము కొందఱికి నీయాస్థలముల గతియేమి యని యడుగ నవకాశములు గలుగక పోవు. ప్రభావతీ ప్రద్యుమ్న విజయవిలాసము మున్నగు పొత్తంబుల మిక్కిలి యనుపదము ద్రుతాంతముగా వేసినారలు. ఇదియేపదము నవీనఁ జొక్కనదివిని ముక్కచిరుచువారు, మూతివిరుచువారు, ముఖము చిట్లించువారును గొందఱున్నారు. పూర్వకవి ప్రయుక్తమని గ్రాహ్యమో! యాధునికకవి ప్రచారితమని యగ్రాహ్యమో యెట్లు తెలియగలదు! కొందఱో మిక్కిలిన్ అనియు నందునందురు. తిమ్మకవి వాడియుండెడు పొరపాటును వారేమయినఁ జేయువారికి ఛందస్సు ప్రతిబంధకమగుచున్నది. (?) విజయవిలాసమున:

ఉ. అభినవ... శుభమతి నేలినందులను సూడికఁ జేసితి నార మిక్కిలిన్
సభల గణింప......................(పీఠిక 58).

అని మార్చుటకు వీలుగాకయే పాఠాంతమున నున్నది. మఱొ దాని విచారింతము. క్త్వార్థమునకు సంధిలేదు అని కంఠోక్తిగా నిషే పబడినది. క్త్వార్థమనఁగా నసమాపకక్రియ కన్వయము చె చున్నారు. అసమాపకక్రియ క్త్వాంతమునకును ల్యబంతమునకును నొ పోలికనే యుండును. ఎందేని పూర్వమహాకవులు సంధిఁజేసిన క్త్వాంతముగాదు ల్యబంతమని సమాధానము చెప్పుదురు. తమకిష్ట మయినచో నెన్నిదారులకైనఁ ద్రిప్పవచ్చును. అంతమాత్రము సా న్యుఁడే యైన నట సందర్భవ్యతిరేకములంటునను నేమేమో లోటు చుండును. అక్కడ పై యభిప్రాయ మెట్లుపోవునో. బాలవ్యాకరణ ములో ఏగి ఏగియనుచో సంధిలేదని క్త్వార్థపరముగాఁ జెప్పఁబడెను. అయ్యర్థమున 'గత్వా గత్వా' యని యనుటకు మారు 'నిర్గత్య నిర్గత్య' యని ల్యబంతమును గలదుగదా?. కాన సంధిచేయనగునా? అట్లయ్యె నేని దానిని నిదర్శముగఁ జెప్పుటంజేసి యాంధ్రమున నసమాపక్రియకు సంధి గూడదనియే దానియర్థమయి యుండును. ఇట్టి యసమాపక క్రియాసంధు లచ్చటచ్చటఁ గలవు. అవియు వారివారి యా [illegible] అభిమానానభిమానములఁ బుతక్కరిచుకొని సాధ్వసా

పథముల కీడ్వఁబడుచున్నవి. ఇట్టిపద్ధతి నేఁటివారికి కాదు. ప్రాచీన సాంప్రదాయ సిద్ధమనియె తోఁ పట్టుచున్నయది. 'లుక్సంశ్లేషో నాచ ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు' అనుసూత్రమునకును 'నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యంస్యాత్' అనుసూత్రమునకును శబ్దాధికారము సామాన్యముగ సమానమె. అప్పకవి రేఫఱకార శ్లిష్టమునకు మాత్రము మిక్కిలి నొక్కి కుకవియనియె ఎక్కాణించి లుక్సంశ్లేషోనాచియను చోటఁ దేలికగా సంధిదోష్టయని కటాక్షించెను. రేఫఱకారశ్లిష్టము కొందఱికైన నిష్టమున్నదిగాని ద్రుతలోపము సర్వులకు నసమ్మతమయ్యె దానివలనఁ గుఱివిగాఁబోఁడు కాఁబోలు. ఇట్టివల్ల వారివారికింతు సమాయాగ్రహచారమువలనఁ గల్గుచుండునని కొందఱిమతము. రేఫఱకారశ్లిష్టమున్నమాత్రనఁగదా యుదాహరణీయము గాదని శోలెసను తాసెత్తిపాడిచినది. తానొప్పుకొనిన వానిలో నెల్ల లేకుండెనా? తనకు లేకుండెనా? పొరపడి నారనియు భ్రమపడినారనియుఁ గట్టవలెను నభియముండుననియు సమాధానమునకు వచ్చును. అసంతె వారివారి యిష్టానుసారమె గాని మఱియొక్కటి కాదు. ఇఁక నాధునికస్థితి గతుల విచారింతము. కొంతకొంతమందికి నధునాతనదశలో మొదటివారిత్రోవ మొగటు మధ్యవారిమార్గము ముదుసు. కడపటివారిత్రోవ యేవగింతె గల్గించుచున్నదని యనుభవైకసిద్ధాంతముగా మనవారిలోఁ గొంద ఱనఁబోవుదురు. ఒప్పుకోఁ దగియుండునేమో? ఇప్పుడొక్కొక్క నూతనసృష్టి కని పెట్టంబడుచున్నది. గ్రుడ్డుపిల్లను వెక్కిరించుచున్నది. కల్లోలము లుప్పయించుచున్నవి. పుఱ్ఱెక కొకబుద్ధి. జిహ్వ కొకరుచి. కోటి కొకపాట. నోటి కొకమాట. యన్నట్లుగా నున్నది. సహనము తరుగుచున్నది. రానురాను గాలముకొలందిని బుద్ధులును మారిపోవుచున్నయవి. ఔచిత్య జ్ఞాన మస్తమించుచున్నది. క్రొత్తక్రొత్తవిశేష భాషాపరిణతి కనిపెట్టు భాషాసేవకుల యాడంబరము హెచ్చుచున్నది. అధునాతనదశలో భాషాకుమారికే నిబంధనములు లేక స్వచ్ఛందసంచారము కలుగఁబోవుచున్నయది. నిరంకుశత్వము సూచింపఁబడుచున్నది. నీతి నియమములం ద్రోసి యతిసౌలభ్యమార్గమునకు వచ్చుచున్నది. చేయి తిరిగినట్లు కలము వ్రాసినట్లు, నోటికిఁ దోఁచినట్లు సులభముగ నుండేసరి. ఇంత సులభమార్గమేల పూర్వు లాలోచింపకుండిరో యేమని యూహింపవచ్చును? పూర్వమున్న వ్రాఁతప్రతులరీతిననె నేఁడుగూడ వ్రాయవలయుననియు నట్లే ముద్రించవలయుననియుఁ గొందఱు పూర్ణదీక్ష వహించుచున్నారఁట. వారిముఖ్యాశయమేమై యుండవచ్చునో. కాని యది పొసంగ నేరదు. వ్రాఁతగానిని బట్టి వ్రాఁత మాఱుట సహజము. అట్లైన మొదట గవీంద్రునివ్రాఁతయుండునా? అట్లేని వారలకు ఛందోనియమముగాని శబ్దోచ్చారణముగానిపరిపాటి నిబంధముగానుండియుండకుండును. ఒక్కొక తాటాకు ప్రతులలోని వ్రాఁతను బట్టిచూడనెంత యసంగతమో యెఱయవచ్చును. అందుఁ జదువుట కెట్లయినను ఛందమునమాత్రము కప్పగంతులు వేయవలసియుండును. అట్లని కవీశ్వరునివ్రాతయే యట్లని సిద్ధాంతీకరించఁగలమా? మొదటఁ గవిహస్తలిఖితగ్రంథములు చిక్కునా? మన్యవారు వారివారిపాండిత్య మిరికించి వ్రాసినదానింబట్టి యట్లే యుండవలయుననుట, అట్లే ముద్రింపవలయునని ప్రోత్సహించుట, యెంతబాగున్నదో తెలియదు. ఒక్కొక్కఁడు, సంపృక్తు, రాముండ్డు, చెంబ్బు, వానింగ్గని ఇత్యాదులు ఆదినుండి యంత్యముదాఁక సర్వత్రయుండును. అయ్యవి యెల్లఁ గవివ్రాఁతలోనివేనా? ఏదో గ్రంథసంపాదనార్థము పరంపరగా వ్రాసికొనినదానింబట్టి నూతనముగా శాసించుట కేమియుద్దేశ్యమో? అట్లయిన నీశబ్దోచ్చారణమునకుఁగాని శబ్దోత్పత్తికిఁగాని యభినవపాణిన్యాచార్యులవతరించి యుద్ధరింపవలసివచ్చును. మఱియుఁ బాదాంతముల 'అమ్యోడణా' అనుచో 'అమ్యోడనూ' అని యంతటను వ్రాసియున్న పురాతనలిపి బహుళముగా నున్నది. అట్టియెడ దాని నెట్లుగా గ్రహింతురు? అదిమాత్రము మార్పవలెనా? అందులకున్న యధికార మొచ్చి తీవివేచన కుండకుండునా? ఒక్కొక్కచో 'వాఁడు రాఁడు లేఁడు' అనుతావుల 'వాండు రాండు లేండు' అని పైవారివ్రాఁతలలోనే యున్నయవి. వాని నట్లే గ్రహింతురా? అట్టిచోట మార్పవారి వారి యిష్టముకాఁబోలు? ఇంతమాత్రము ప్రప్రథమమున ముద్రణప్రచారములు గల్గినప్పుడు సవరింపువారికిఁ దోఁచకయా యున్నియు శాసననిబంధితములు చేసినది? ఇంత పాండితి లేకయా? అట్లుగాకుండెనేని గ్రంథమున కొకవ్రాఁతయయి అల్లకల్లోలము కాకమానునా? శతకోటి జంగాలలో నా బోడిజంగమును జూడమన్నట్లెటనో యొకట రెంటస్వాభిమతంబుగాఁ గనుపట్టఁవానిం బురస్కరించుకొని సర్వమట్ల యుండవలయునని కంకణముగట్టుకొనుట యేమి యుచితమో? ఎంతవాఙ్మయమున కొకటి రెండు తేలినవో యా తారతమ్యము ననుసరించిచూడవచ్చును. మఱింకొకటి. 'ఏఁగు' ఈపదమునకు మధ్యనొక యరబిందువు నిరికించవలయునని కొందఱును వలదని కొందఱును తహతహపడుచున్నారలు. ఉభయులకుఁ బూర్వకవిప్రయోగములే యొకచోటనె లక్ష్యములు. ఎట్టకేలకు నరిదొరకక పాకులాడుట యగుచున్నయది. అన్నిటికన్న దీనిని సమర్థించుట కడుంగడుఁ గష్టమే. ఎట్లంటేని ఉండవలసినను వారి కేయాధారములో యుండఁగూడదనువారల కేమి సాహాయ్యమో తెలియదు. కాని యొకటాలోచింపఁదగియున్నది. అధునికుఁడగు శబ్దరత్నాకరకర్త నిర్ణింపువుగనే భారతాది ప్రయోగములతో నిదర్శించియున్నాఁడు. వీరిదీమతము, వీరు నవీనులనుదమా? బ్రౌణ్ దొరవారు వ్రాయించిన నిఘంటువునందును బిందురహితముగనే యున్నది. దీనింబట్టిచూడ నిట్టిదైకల్యము లేమియుఁ బుట్టనికాలములో మహాపండితజనులు నానాగ్రంథములం బరిష్కరింపుటంజేసి యప్పటికిని బిందువు లేకుండుటనే యట్లు ప్రయోగించియుందురని యూహించుటయంతసంగతముండదు. త్రిశంకుస్వర్గముగ నిట్టివి కల్పించి చూపుట ప్రాయికమయినది. ఇందుండు ముఖ్యాశయమేమాయని కొందఱి యూహ. మఱియు 'ఏఁగు' అనుచో నర్ధానుస్వార ముండవలయుననియు 'పరఁగు' అనుచో నుండరాదనియుఁ గొందఱు కీచులాటకు దట్టిగట్టువారు. పరగులో నున్నదాని తీసివేయుటకు నుదాహరణంబులు చూపుదురేమో కాని కర్మము చాలక యిది ప్రాస్వముమీది దగుఁ నెచటనేని పూర్ణబిందు వయినదేమో యాలోచించి పొఱఁబాలేము. ఒకటిరెండు స్థలములలోఁ గనఁబడుచున్నది.

కం. ఉత్తమమగు వంశంబున
నుత్తమకులమున నితం డనుత్తమయశుఁడై
యుత్తమనృపతికిఁ బుట్టుట
నుత్తముఁ డనఁగం బరంగ నుర్వీశని మునుల్. (మార్కండేయ)

ఇట్టివి గలవే. యిప్పుడేమి సమాధానము రావచ్చును? ఏదో క్రిందుమీదు చేయఁబడునేమో? కొండొకసందర్భమున నిట్లుండినను సంతసింపవలసి యున్నది రెండని కొందఱి కానందము. మొదటికే మోసమన్నట్లు మఱి కొన్ని చిత్రవిచిత్రము లుదయించుచున్నవి. ఆచరింపఁ బడుచున్నవి. ఇదంతయుఁ గాలమహిమగాని వేఱొకటిగాదు. ఇదమిత్థమని సిద్ధాంతీకరించుటకుఁ దగినవసతుల నొక్కరైనం గల్పించలేదు. కల్పించిరో యొకరికివారే యగుదురుగాని సమష్టినాచిత్యప్రసంగము చేయఁబడదు. ఈకాలమునఁ గ్రమముగ నిట్టిదశాపరిణామమునకు దిగినది. కనుక నెప్పటికేని నేలోటును గల్గకయుండునది యుండదు. అది నేఁడ కాక మొదటినుండియు నున్నదని చెప్పనొప్పు. అదెట్లెట్లో యింకఁ గొంతచూతము. నన్నయ కవిత్వము తిక్కనకవిత్వపుఁ బుష్టిలేదని కొందఱు పేరుపెట్టుచున్నారు. తిక్కన కవిత్వము చదువుటకు ధారాళముగ నడక పడదని మఱికొందఱు లోపమెన్నుదురు. కొందఱు ప్రెగ్గడకవితలోఁ జంద్రునిలోఁ గలంకమున్నట్టు షష్ఠికి నుగాగమరహితముగ నున్నదని తిన్నఁగ నెన్నుదురు. వేఱొకకొందఱు శ్రీనాథుని నైషధముకన్న శ్రీహర్షుని నైషధమె యన్వయించునని వ్యంగ్యాభిప్రాయము వెలిపుచ్చుదురు. పోతన కవిత్వములో నన్నిసరేగాని అల్లక్కడనే యని రేఫ ఱకారముల దగ్గఱఁ బట్టుకొనెదరు. ఆముక్తమాల్యదలో దుష్టసంధులు చేయఁబడిన వనియుఁ గఠినపాకమనియు కొందఱభిప్రాయ పడుదురు. అవియివియన నేల? యొక్కొక్కదాని కొక్కొక్క పేర్వెట్టనిది లేనేలే దననగును. వారి వారి మతానుసారము దూషణభూషణములు చేయుచుందురు. మఱియుఁ బ్రకృతము ముద్రింపఁబడుచున్న భారతాది గ్రంథములలో బహుళముగ తెలుఁగుమీఁది సాంస్కృతిక పరుషములకు గసడదవలు వచ్చునట్లుకాననగుచున్నవి. గసడదవల యాగమనమునకు నిత్యనిషేధవైకల్పికములలో 'తెలుఁగుమీఁది సాంస్కృతికపరుషములకు గసడదవలు రావు' అని నిషేధముగాఁ జెప్పఁబడినదిగదా యిప్పట గతియేమో యాధారములు దొరకవు. కలవేమో పండితమ్మన్యు లెఱింగించుటయు లేదు. కనుకనే 'ప్రాయేణ సామగ్ర్యవిధౌ గుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తిః' అను కాళిదాసోక్తి సుష్ఠూక్తమయ్యె.

తే. వెతకి కొందఱి కొందఱి మతముచేత
నైనభేదంబు నెఱిఁగించు నట్టివ్రాఁత
గాని నాదేమియుఁ లేమి దీనిచేత
నిందు మన్నించి యార్యుల్ క్షమింత్రుగాత.

నిత్యసుఖము

పొన్నలూరి నరసింహంగారు

గీ. కామమును గ్రోధమును మున్నుగాఁగఁ బ్రబలు
నట్టిశత్రుల నాఱింటి యందుఁ బ్రీతిఁ
జొరక, నిశ్చలచిత్తుఁడౌ పురుషుఁ డెపుడుఁ
గాంచుఁ దప్పక నిత్యసుఖంబుఁ బుత్ర!

గీ. ఒరుల భూషణ దూషణల్ సరకుఁగొనక
పరుల దుర్బోధనల్ విననరుగఁబోక,
వేదసాధులఁ గనిన సంప్రీతిదాన
ధర్మము లొసంగి తనిపెడు ధన్యతముఁడు,
గాంచుఁ దప్పక నిత్యసుఖంబుఁ బుత్ర!

గీ. పరసతిని మాతృదేవతపగిదిఁ జూచి,
పరధనంబులఁ దృణముల భాతిఁ గాంచి
స్థిరమతిని సజ్జనక్షేమ మరయువాఁడు,
గాంచుఁ దప్పక నిత్యసుఖంబుఁ బుత్ర!

గీ. కులము లెంచక, సద్గుణములు గలట్టి
వారిఁ బొడఁగాంచి, సంతోష వార్ధిఁ దేలి,
సత్యమార్గంబుఁ దప్పక, సకలవైభ
వమ్ము లెల్లను, నిత్యసుఖ మ్మొసంగ
వనుచుఁ, దలపోయుచుండెడు, మనుజవరుఁడు
గాంచుఁ దప్పక నిత్యసుఖంబుఁ బుత్ర!

గీ. కలిమి గలవాఁడనని ఘోరకార్యములను
జేయక, శరీర మస్థిరంబే యటంచుఁ,
దలచి వర్తించుచుండెడు ధన్యతముఁడు
గాంచుఁ దప్పక నిత్యసుఖంబుఁ బుత్ర!

గీ. సర్వకాలంబులందు నీశ్వరునిఁ గొలిచి,
సర్వభూతంబు లందును సమత మెలఁగి,
సర్వకార్య ఫలంబు నీశ్వరుని కొసఁగు
కలుష రహితుండు నిత్యసుఖంబుఁ గాంచు.



శిశువులు-భాష

కొప్పర్తి నారాయణమూర్తిగారు, బి. ఏ., యల్. టి.

జంతువు భాషమూలమున తన యభిప్రాయములను, ఊహలను కష్టసుఖములను ఇతరులకు తెలియజేయును. కుక్కను మనము కొట్టబోయినపుడు దానికి తప్పించుకొను ఉపాయములేనియెడల తిరుగబడి మొరుగును; అట్లుచేయుటవలన మనల భయపెట్టుటయే దాని యభిప్రాయము. గ్రామాంతరమువెళ్లి తిరిగి కొన్నిరోజులకు ఇంటికి వచ్చిన మనలజూచి పెంపుడుకుక్క ఎట్లుకూయుచు సన్నముగ నరచుచు తన యుల్లాసమును వెల్లడించి మనకు స్వాగతమిచ్చునో మన మెరిగినదే. పిల్లి యాకలిగొనినప్పు డొకవిధముగా అరచును; ఎలుకలకై వెదకునపు డింకొకరీతి నరచును; ఇంకొకపిల్లితో కలహించునపుడు మరియొక విధముగ నరచును. ఈ యరపులే పిల్లిమాటాడు భాష; అరపు ధ్వనియే దాని మాట.

ఇంకను అల్పజీవులగు చీమ మొదలగు కొన్ని జంతువులయందు వాని శరీరముపై నెంద్రుకలపోలినవి ఉండును. వాని కదల్చు విధము వలన వానియూహల నితరులకు తెలియజేయును. పరిణామము నొందుటలో తొలిమానవులు మాటలమూలమునగాక ముఖవైఖరివలనను, నటనమూలమునను, అంగచలనముయొక్క తీరుచేతను వారిలోవారు చక్కగ వ్యవహరించుకొనెడివారు. రానురాను మానవులకు వారిలోవారికి సంపర్కము హెచ్చుఆయెను; వ్యవహారములు పెరిగిపోయినవి. సులభముగాను, స్పష్టముగాను ఒకరితోనొకరు వ్యవహరించుటకు భాష,పదసముదయమైన భాష, యావశ్యకత యయ్యెను. ఆ కారణమున వివిధ దేశస్థులు వివిధభాషల నేర్పరచుకొనిరి. అవయవములచే జేయగల సంజ్ఞలకంటె నివి యెక్కుడుపయోగముగ నుండుననుట నిశ్చయము.

పరదేశస్థులతో సంపర్క మెక్కువయినకొలదియు, జ్ఞానము దినదినాభివృద్ధి యగుటచేతను ఈమధ్య అనగా పదిపదునైదు సంవత్సరములలోపల మన భాషలోని కెన్ని నూతనపదములు అన్యదేశపదములు చేరినవో, పదజాలము ఎంతవృద్ధిఅయినదో చదువరులకే యెరుక.

జంతువులలో నిట్టిపదముల నుపయోగించుట యరుదు. అందు గుంపులుగుంపులుగా సంచరించువానిలో శబ్దములు ప్రయోగమునందున్నవి. కాకికి పదిపండ్రెండు శబ్దములవరకు వచ్చును; ఎప్పుడును గుంపులలో మెలగు కోతులలో సుమారు నూరుశబ్దములు ప్రయోగమునం దున్నవట!

తరతరములవారు ఉపయోగించు భాషమూలమున పెంపొందిన ఉచ్చారణ సాధనములు శిశువునందును ఉచ్చారణకు తగినవిగనే యుండును. పరిణామవాదము దీనిని సమర్థించును. ఇట్లు శబ్దోచ్చారణ శిశువునకు నైజగుణమయి యున్నది.

జననమాదిగనే ధ్వనినుచ్చరించు నైజగుణమును శిశువు ఏడ్పువలన వెల్లడించును. శిశువున కేమాత్రము నొప్పి యేవిధముగ గలిగినను ఏడ్చును. మొదట కొన్నిసారులు అది యేడ్చినపుడు తల్లి తన్నెత్తుకొని సౌఖ్యముగ నుండునట్లు చేసి తననొప్పిని మాన్పించుటచేత తన బాధ నితరులకు తెలియజేయుటకు ఏడ్చుచుండును. తొల్దొల్త శిశువు ఒకేవిధముగ నేడ్చుచుండును. పిదప ఆకలివేసినపుడొక విధమునను దేహబాధ కలిగినపు డింకొకవిధమునను ఇట్లు వేరుకారణములకు వేరువిధములుగ నేడ్చును. ఆయేడ్పునుబట్టి శిశువున కేమిజరిగెనో ఏమి కావలెనో బాగుగ గుర్తించుశక్తి మనకు గల్గిన తెలిసికొనగలము.

ఏడ్పుతీరునుబట్టి యేకాక ముఖవైఖరినిబట్టిగూడ శిశువులభావములను గుర్తింపవచ్చును. ఏలనన ఒకటిరెండు మాసములు గడచిన శిశువు తనభావములను ప్రకటింపనేర్చి యుండును. పిల్లలాడుకొనునపు డొకవిధముగ చేతులను కాళ్లను కదల్తురు. నొప్పిచేత ఏడ్చునపు డింకొకవిధముగ వాని నూపును.

కొన్నిమాసములు గడచినశిశువు పెద్దవారల భావములను వారి ముఖమునుబట్టి కంఠధ్వనినిబట్టి సరిగా నిర్ణయింపగల్గి యుందురు. ఏడ్చుచున్న ౫, ౬ మాసములపిల్లనైపు చూచుచు 'ఏమమ్మా ఆకలవుతుందా, అయ్యో పాపము' అనిన చల్లగ నూరుకొనుట గలదు. వారి ముఖముపై ముఖముంచి నవ్వుచు 'ఛీ, ఛీ' యని శిశువుల నవ్వించుట మనకందకును అనుభవమే. ముఖము ముడిచిపెట్టి కండ్ల నెఱ్ఱచేసి వారిని చూచి యరచిన యూరకున్న పిల్లయయిన యేడ్వక మానదు. తరువాత మాటల నేర్పుటలో వాని నుచ్చరించునపుడు మనకంఠధ్వని ముఖవిలాసమును బట్టి మాటల యర్థమును గ్రహించి ఆయర్థమునందే వాని నుపయోగింప జూతురు. పిల్లలకు మాటలనేర్పుటలో మనమిట్టి సరియయిన భావముల కనుపరచుట మంచిమార్గము.

రెండుమూడుమాసములు గడచినపిమ్మటనే హల్లులధ్వనుల పలుకుటకు మొదలిడును. ఇందు శిశువున కుద్దేశమేమియు నుండదు. అవయవముల కదపుట శిశువుల నైజము కనుక కాళ్లుచేతుల నాడించునట్లు, నాలుకను పెదవుల కదపుట నేదేనిధ్వని కలుగును; అంతట శిశువున కుత్సాహము జనించి తిరుగ తిరుగ నాధ్వనినే చేయుచుండును. శిశుమానసమునుగూర్చి వ్రాయుటలో దీనిని కేవలము ఆట

యనియే చెప్పవలెను. క్రమక్రమముగా ఇట్టిధ్వనుల కలుగజేయు అవయవములను అవయవభాగములను కొంతవరకు స్వాధీనము చేసికొని శ్రోత్రగ వినినశబ్దముల (ధ్వనుల). నుచ్చరించుటకు సమకట్టును. ఏడెనిమిది మాసములు వచ్చినగాని శిశు విట్లు చేయజాలదు

ఇప్పుడు శిశువు ఎదుటివా రుచ్చరించు మాటలయందలి ధ్వనుల బాగుగ గుర్తించి వాటి నుచ్చరింపయత్నించును. ఇందు సులభసాధ్యములైన ధ్వనులనే పలుమారు ఉచ్చరించవచ్చును. 'తా' 'తా' 'తా' 'తా' అని పలుమా రుచ్చరించుట మన మెరుగుదుము. ఈధ్వనిని చేయగలపిల్ల యూరకున్న సమయములో దానియొద్దకువెళ్లి 'తా' 'తా' అని మన మనిన పిల్ల తిరుగ 'తా' 'తా' అని యెన్నియోసారులు అనును. "మా పిల్ల 'తాత' అని అంటుంది" అని జనులు సాధారణముగా తప్పు అభిప్రాయములో అనుట వాడుకకలదు. శిశువు అనినది 'తా' 'తా' ఇంతియే. ఈరెండును కలిపిన 'తాత' అవుననియు, 'తాత' అనుపదము ఒకనామమనియు శిశువు కొంతమాత్రమును తెలియదు. 'తా' 'తా' అనునవి శిశువున కేమియు నర్థము నీయవు; కనుక ఏయర్థముతోగాని దానిని శిశువు ప్రయోగించియుండదు.

శిశువులు ధ్వనులచేయునపుడు హల్లులను శక్తికొలది ఒత్తిపలుకుటయు, ఆధ్వనులలో వారిభావములఁ జొప్పించుటయు కలదు. 'తా' అని పలుకుటకు మారు, ఒక్కొక్కసారి 'త్త' అని పలుకుదురు. దాని విని, శిశువు 'అత్త' 'అత్త' యనుచున్నదని దాని అత్తలనుకొని యానందించి ముద్దాడుదురు.

ధ్వనులను వానియర్థము నుద్దేశించిపలుకుటకు పూర్వమే యితరులు పలుకుశబ్దముల యర్థము గ్రహించుశక్తి శిశువున కుండును. శిశువు బుగ్గను ముద్దాడినవెంటనే దానినోటివద్ద మనబుగ్గనుపెట్టి 'ముద్దాడు అమ్మా, ముద్దాడు' అని కొన్నిసారులు నేర్పిన అది ముద్దాడుట నేర్చికొని, ఇకముందు ఎప్పుడు ముద్దాడుమనినను అది ముద్దాడగలిగి యుండును. 'దాయి' 'దాయి' అని మనము పిలచినపుడు, చేయిచాచి వ్రేళ్లతో తాను పిలువవలెనని మన యభిప్రాయమైనట్లు గ్రహించి తోడనే తానట్లు చేయును. పిల్లలకు మాటలు రాకపూర్వమే 'తారంగం' అమ్మా, తారంగం' 'ఏనుగమ్మా యేనుగ' 'గుమ్మాడమ్మా గుమ్మాడి'అనినపాటలు పాడుచు పిల్లలనాడించుట మన మెరిగినదే. కొంత యలవడినపిమ్మట, ఈ పాటలను ప్రారంభించినతోడనే శిశువులు ఉచితరీతిని ఆడుదురు. మన యుద్దేశములను మనము ఆడుమాటలవలన గ్రహించుశక్తి మాటలు రాకపూర్వమే వారికిగలదు.

కాని శిశువుల గ్రహణశక్తికి మేరగలదు. అందు లోపములును గలవు; అది సంపూర్ణమని చెప్పుట కేమాత్రమును వీలులేదు. గిన్నెతో పాలను తెచ్చి శిశువుకు పోసినతరువాత గిన్నెనుచూపి 'గిన్నె ఇదిగో'అని చెప్పినపిమ్మటగిన్నె యేదియనిన శిశువుగిన్నెవైపుచూచును. తల్లిచేతిలో గిన్నెయున్నపుడే దానిని శిశువుగుర్తించి మన మడుగుప్రశ్నను గ్రహింపగలదు. ఇంకొకరు ఆగిన్నెను చేపట్టుకొని 'గిన్నెయేదీ' అనిన శిశువు కేమియు తోచదు. అనగా మొదట యేపరిసితుల మధ్యను ఒకవస్తువును చూచునో ఆ పరిస్థితుల మూలముననే ఆవస్తువును గ్రహింపగలదు. ఇట్టి పరిస్థితుల సమూహములను బట్టి శిశువు ఇతరవస్తువులనుగూడ గ్రహింపగలదు. మాటలను గ్రహించలేని కాలమున పరిస్థితులనుబట్టి వస్తువులను ఆనవాలు పట్టియుండుసరికి కొంతవరకు శిశువు తనశక్తిని వృద్ధిపరచుకొని యుండును. భాషాజ్ఞానమును సంపాదించుటలో శిశువు ఒకమెట్టు గడచెనని చెప్పవచ్చును.

రెండవమెట్టును జేరినప్పుడు వస్తువు నామమునుగూడ పరిస్థితులతో గలిపి వానినన్నింటిని ఒకేసారి గ్రహించును. ఈపరిస్థితులు సమూహమందేదయిన నొకవేళ లోపించినయెడల శిశువున కెంతయో కష్టముగనుండి యది యేడువసాగును. ఇప్పుడు మనము శిశువులకు నేర్పుమాటలను మనము లేనప్పుడును వారిలోవారే ఉచ్చరించుకొందురు. ఇట్లు మనల ననుసరించి మాట్లాడుచు వచ్చిన కొంతకాలమునకు పరిస్థితులతోపాటు అర్థమును గ్రహించుట క్రమముగ మానివేసి శబ్దమును అదినిరూపించు వస్తువుతో గలిపి గ్రహించుసామర్థ్యము వచ్చును. 'దాయి దాయి' అమ్మమ్మ' 'తా, తా' మొదలగు ఒకటియేయగు భాగములుగల మాటల నెక్కువ చులుకుగా గ్రహింపగలదు. ఈ మాటలచే తెలియబడువానిని చూచుటతోడనే శిశు వామాటల నుచ్చరింపగలిగి యుండును.

తన చుట్టుప్రక్కలనున్న మనుజు లెట్లు మాటలమూలమున భావప్రకటనము చేసి వ్యవహరించుదురో శిశువులు చూడచూడ వారికి ననుసరణశక్తి ప్రబలి ఆమాటల నుపయోగింప యత్నించుచుందురు. పిల్లి 'మేవ్ మేవ్' అని యరచుట శిశువు నాకర్షించును. తరువాత పిల్లి నెప్పుడు చూచినను 'మేవ్ మేవ్ అని దాని గుర్తించి దానినాపేరుతోనే గ్రహించును. కాని 'పిల్లి, పిల్లి' అని పెద్దవారు ఆజంతువు ననుట గ్రహించి తానును 'పిల్లి' అను మాటను వాడుచుండును. తనయింట నున్నవారు మాటాడుభాషనే శిశువులు అనుసరణచేతను అలవాటుచేతను నేర్చికొందురు. చెవిటిశిశువులిట్లు భాషను వినుటకు శక్తినొంది యుండరు గనుక వారికి భాష యలవడుట మిక్కిలి కష్టము.

ప్రపంచ వ్యవహారములందు భాషయొక్క యావశ్యకతను కని పెట్టి దాని నెట్లు పూర్వులు వాడుకలోనికి దెచ్చిరో యావిధముననే శిశువును తాను లోకమునందలి వస్తువులను గూర్చి నేర్చికొనుటకును తన సౌకర్యముల నేర్పరుచు కొనుటలోను, తనకు కావలసినదాని నడి తీసుకొనుటకును భాష యావశ్యకమయి యుండును. అవయవములచే చేయు సంజ్ఞలు తృప్తికరముగా నుండవు శిశువునకు, ఒకమూల కొన్ని వస్తువు లున్నవి. అందొకటి శిశువునకు కావలసియుండిన, మాటలురాక పోవుటచే వ్రేలుతో ఆదెస దానినిచూపి తలనూపుచు అది తనకు కావలెనని సంజ్ఞచేయును. అప్పుడు శిశువునకు కావలసిన వస్తువు నిచ్చిన సరియే; లేకున్న అది యేడ్చును. ఆమూలనే యున్న వస్తువులలో నొకదానివెంబడి నొకదానిని శిశువునకు చూపవలసియుండును; అందు తాను కోరినవస్తువును చూపినపుడు ఏడ్పును మానును. ఇంత ఆలస్యమునకు [illegible] మాటల నేర్చుట దాని కెంతయు అవసరము. కొన్ని

మాటలనేర్చినపిల్ల తనకు కావలసినవస్తువును పేరుతో ఒత్తిచెప్పి ముఖలక్షణములవల్లను దాని సూచించును. అవయవములను శక్తికొలది చూపుటయు కలదు.

వస్తువులపేళ్లను కొన్నింటిని నేర్చినప్పటికిని, ఆయావస్తువుల ప్రత్యేకగుణములను లక్షణములను గుర్తింపక, శిశువు, వాని మూలమున తనయందు జనించుభావములతోనేవానిపేళ్లకు సంబంధ ముండునను కొనును. 'బెల్లము' అనుపేరునేర్చిన పిల్లకు రుచిగల పదార్థము నేది నిచ్చినను అది బెల్లమేయను ఊహను పొంది ఆపేరుతోనె వానినెల్ల పిలుచును. తరువాత బెల్లముయొక్కరుచి 'తీపి' అనుపేరు నేర్చినపిమ్మట 'జంతికను' ఇచ్చి దానిని శిశువు తినినతరువాత 'ఇది ఏలాఉంది' అని అడిగిన 'తియ్యగా ఉంది' అనిగాని 'తియ్య, తియ్య' అనిగాని అది చెప్పును. ఇంటిలో 'అప్పచ్చులు' చేసినరోజున సుమారు మూడుసంవత్సరములపిల్ల 'అప్పచ్చి, ఏం?' అని తల్లినడిగినది. ఈరోజుపండుగ అని ఆమె సమాధానము చెప్పెను. మరుసటిదినమునుండి 'అప్పచ్చులు' చేసిన ప్రతిదినమునను 'పండుగ, పండుగ' యనుచుండెను. ఇంకొక చిత్రము. తనకు 'అప్పచ్చు'లమీద కోరికగలిగినపుడు 'అమ్మా, పండుగ కాదూ?' అని తల్లిని అడుగుచుండెను. తాను క్రొత్తయంగీని తొడుగుకొనినపుడెల్ల పండుగయే! తనకు హృద్యముగ నుండునది యెల్ల పండుగయే యయినది! పిల్లిపిల్లలు సంతోషముగా ఆడుకొనుచుండుటచూచి యెంతో ఆతురతతో ఇంటనున్నవారందరితోను 'చూడు,చూడు, పండుగ' అనిచెప్పి యెంతో ఆర్భాటము గావించెను!

పదార్థములందు సామాన్యగుణములను, అవి కలిగించుభావములను వీనిని బాగుగ గుర్తించి వానిని తరగతులుగ విభజించుశక్తి కలుగును.

ఒకవస్తువుయొక్క ప్రత్యేకలక్షణమునుగూడ గుర్తించి దానిని పేరుతో పిలుచుటకు తగినవిచక్షణశక్తి నెలలుగడచినకొలదిపట్టువడును. తన తండ్రినిచూచి యాతనిగుర్తించి 'నాన్న'యనిపిలుచును. ఏడాదిమాత్రము గడచినపిల్ల ఆకలయినపుడు తన 'బుల్లికంచము'నే తీసి దానిముందర కూర్చొనును. ఇట్లు గుర్తించుశక్తి చాలనపుడు శిశువులు పొరబడుటయు కలదు. పినతండ్రినిచూచి పొరబాటున 'నాన్న' అని పిలచుటయు, ఒక్కొకప్పుడు గలదు. అప్పుడు దగ్గరనున్నవారు 'నాన్న కాదు, 'చిన్నాన్న' అని తప్పును దిద్దుదురు. ఇదేవిధమున మనశిశువులకు బోధించవలెనను ఉద్దేశము లేకయే బోధించుచుందుము; లక్షణములందు స్వల్పభేదములనుగూడ వారు గుర్తించగలుగుశక్తి నిచ్చుచున్నాము. మొదట శిశువుల నందరిని 'పాపాయి' అనే పిలచును. ఈయవస్థయందు సామాన్యగుణమునే గుర్తించును; పిమ్మట ఆపాపాయి సరియయినపేళ్లను తెలుసికొనును. వారియందలి ప్రత్యేకలక్షణములగూడ గుర్తించును.

వివిధవస్తువులందలి ప్రత్యేకలక్షణముల నెఱుగు సామర్థ్యమలవడినతోడనె ఆయా లక్షణములుగల వస్తువుల కన్నింటికిని సంబంధమూహించి యొక్కతరగతిగా వారిని జేర్చుచుండుటకు శిశువు గ్రహించును. ఇట్టిశక్తి కలిగినకొలది శిశునెఱుగు పదజాలము ఎక్కువగును. ఇట్టిశక్తి శిశుమానసప్రవృత్తిపై నెంతయో ప్రభావము జూపుచుండును. గులాబీ, మందార, గన్నేరు, నిత్యమల్లి, దేవదార, ఈ పువ్వులన్నియు ఎఱుపువర్ణముగలవనియే వారి యభిప్రాయము. పిమ్మట వీనియందలి భేదముల నేర్చికొందురు. మొదట సాధారణముగా శిశువులు మొగ్గలను, రేకులను, కాడను, తొడిమి-వీనినన్నిటిని పువ్వులనియే యనుకొందురు. లోకానుభవములో ఇతరులతో సంపర్కము గలుగుకొలది వాని నన్నిటి వేఱుపరచును; వేర్వేరుపేర్లను నేర్చికొనును. మనమాడుకొను మాటలను మనప్రక్కనున్న శిశువులు మనకు తెలియకుండగనే నేర్చికొందురు; వానియర్థము స్పష్టముగా తెలియకున్నను పదములతో సంతుష్టి పొందుదురు. ఒకమారు కోపమువచ్చి నౌకరును 'గూస్' అంటిని. శిశువు నాప్రక్కను అప్పుడున్నది కాబోలు. మరియొక అరగంటకు 'గూస్' గూస్, అని ఆశిశువు తనబొమ్మను అనుచుండెను. ఇంతమాత్రమున 'గూస్' అనుపదమున కర్థము శిశువునకు తెలియునని మన మనుకొనగూడదు. అర్థము తెలియకపోయినను సందర్భానుసరణముగ వానిని ప్రయోగింతురు శిశువులు; కనుక శిశువులయొద్ద మాట్లాడునపుడు చెడ్డమాటల నెంతమాత్రము ఆడగూడదు.

శిశువులు పదములను సరియయినయర్థమున తగు సందర్భమున నుపయోగించుటలో వారిమనస్సు కొన్ని యవస్థలనుండ మారుచుండవలెను. మొదట వస్తువును చూచినదానిపేరు స్ఫురించును. ఆపేరును పలుకునపుడు ఆవస్తువుయొక్కరూపము దానిమనసు ఎదుట నుండునని మనము తలపవచ్చును. 'మ్యావ్' అనుదానిని ఇంటనున్న తెల్లపిల్లి పేరని శిశువు తలంచును; తరువాత ఏరంగుపిల్లికనబడినను 'మ్యావ్' అనును, ముందు 'మ్యావ్' అనుధ్వని శిశువునకు తెలియజేయునది యిప్పుడు మారిపోవును. ఈపదము అలవడినపిమ్మట పిల్లియొక్క యాకారము నెంతమాత్రమును మనస్సునకు తెచ్చికొనకయే దానిసరిగా వాడుచుందురు; పరులువాడిన సులభముగ నిట్లే గ్రహింతురు.

తొలియవస్థలో నొకశిశువు తనకుకనబడిన జంతువుల నన్నియు 'తువ్వాయి' (ఆవు) అని పిలచెడిది. 'తువ్వాయికి' నాల్గుకాళ్లుండును. కనుక నాల్గుకాళ్లున్నవన్నియు 'తువ్వాయి'లు అని శిశువుతలచుటయందాశ్చర్యమేమియు లేదు. శిశువుయొక్క మానసము పెంపునొందుటలో నిదియొక యవస్థయని గ్రహింపనగును. శిశువు ఒకపదమును తప్పుగ ప్రయోగించిన 'అపదముకాదు ఈపదము' అని దానిని సవరించి నేర్పుచుందుము. మనము వాడుచుండు భాషను వినినకొలదియు పదప్రయోగమునకు దనంతట నదియే శిశువునకు అలవడును. తాను యితరులతో సంపర్కము గలుగజేసికొనకుండలేదు; కనుక ఇతరులు వాడురీతినే పదములవాడుట శిశువున కావశ్యకతయయి యుండును. పరుల పద్ధతుల ననుసరించునైజము శిశువు కెక్కువగనుండుట భాషాజ్ఞాన సంపాదనమందు ఇది తోడ్పడును. ఈకారణముచే శిశువు మిక్కిలి చురుకుగా భాషను నేర్చుకొనగలదు.

ఇట్లు పదములను వాని ప్రయోగమును నేర్చికొనుట శిశువులకు సులభమని తలంపరాదు, వా రెన్నియో పాట్లుపడుదురు, వారి కృషి

యందు మిక్కిలి నవ్వుపుట్టించునట్లు వారు పదములను ప్రయోగింతురు. శిశువులు చూచువస్తువు లనేకము లుండును. వా రెరిగినపదములు కొన్ని మాత్రమే. పేరులు తెలియని వస్తువునకును, పేరులు తెలిసిన వస్తువునకును కొంచెము పోలికయున్నను కనిపెట్టి తెలిసియున్న పేరుతో మొదటిదానిని పిలుతురు. "నాన్నా, నేను క్రొత్తపాకినీ (పరికిణీ) తొడుక్కున్నా. నువ్వూ కొత్తపాకినీ తొడుక్కో!' అన్నదిఒకపిల్ల. శిశువు భావలో అందరు వేసికొనుదుస్తులును 'పాకినీ'లే. పెనసలు, కలము, బలపము, సుద్దకణిక, ఇట్టి వ్రాయుసాధనముల నన్నింటినిఒకేపేరుతో పిలుచును; వానిలో మొదట ఏపేరు నేర్చుకొనునో దానిని మిగిలిన వానికిని వర్తింపజేయును. బేడకాసును 'బుల్లి రూపాయి 'పాప రూపాయి' అని పిలిచి, రూపాయికిని బేడకాసునకుగల పరిమాణమునందలి తారతమ్యమును సూచించును. ఒకపిల్ల పేరంటమునకుబోయి చేత పసుపు బట్టుకువచ్చినది. ఇదియేమి అని దానినడిగిన 'ఇది పేరంటం'అని బదులు చెప్పెను. శిశువు మనస్సునందు పేరంటమునకును, అచ్చటఇచ్చు పసుపునకును, ఎక్కువసంబంధ మున్నట్లు తోచును.

'నిన్న' రేపు; 'కొనుట' 'అమ్ముట' 'వచ్చుట' 'వెళ్లుట'; ఇట్టి పదములలో ఒకపదమునకు మారు రెండవదాని నుపయోగింతురు శిశువులు. శిశువు ఒకరాతిని ఎత్తవలెనని చూచినది; కాని దానినెత్తలేకపోయెను. వెంటనే దానిని 'మొద్దురాయి'అని విసుగుకొనెను. ఒక నున్నటి రాతిపై తాను కొబ్బరి ఉంగరమును అరుగదీసికొను చుండెడిది. ఆరాయి శిశువుభావయందు 'ఉంగరంరాయి' అయ్యెను. ఒకసారి శిశువు కాల్వలో పడవపై ప్రయాణముచేయుట తటస్థించెను; అప్పుడు శిశువు దానిని 'కాలవిల్లు' అని పేరుపెట్టి 'బువ్వగది' 'పడకగది' 'నాన్నకచ్చేరీగది' ఇవి యన్నియేవి?' అని వరుసగా నడిగెను. ఇట్టి పేర్లు ఎంతవరకు ఉచితముగ నుండునో శిశువులతో సంపర్కముగల వారికి తెలియకపోదు. వర్షము కురిసినపిమ్మట కప్పలు బెకబెక లాడుట తరుచు వినినశిశువు వర్షమువచ్చుటచూచి "బెకబెక, బెకబెక. అదిగో" అని తల్లికి చూపిచెప్పెను.

మానవులలోని సంబంధములను అచేతన పదార్థములందును ఆరోపించుదురు. కొందరు శిశువులు ఒకపిల్లకు 'వంకాయి' పేరుమాత్రమే తెలియును. ఒకనాడు సంతమండి కూరలను తెచ్చి సావిటిలో మూల బోసి యుంచితిని. ఆపిల్ల కూరలయొద్దకుబోయి పెద్ద ఆనపకాయలను తీసి గోడకు జేరగిలవేసి నిలువబెట్టెను. దానిప్రక్కను వంకాయను దోసకాయను పెట్టియుంచెను. అప్పుడు నేవెల్లి 'అవియేమిటి అట్లా పెట్టినావు?' అని అడుగగా 'ఇదివంకాయ; ఇదివంకాయ తల్లి, ఇది అమ్మమ్మ' అని వరుసగా వంకాయను, ఆనపకాయను, దోసకాయను చూపెను. మానవులకుగల బాంధవ్యమును - ఇతరజంతువులలోను కల్పించి శిశుగీతములపాడుట మనగృహముల సామాన్యమే. ఇవి శిశువుల కెంతయో సంతోషమును కల్గించును. అందొకటి నిక్కడ వ్రాయుచున్నాను.

కప్ప నీ అప్ప
బల్లి నీ బావ
బొమ్మ నీ అమ్మ
చీమ నీ చెల్లెలు
తొండనీ తోడికోడలు

ఇవి అర్థములేని పాటలయినప్పటికిని [Nonsense Rhymes) పిల్లలకు వీనివలన కలుగు ఉత్సాహమునుబట్టి సారస్వతమందు వీని కుచితమైన స్థానమునకు తగినవి.

తన్ను సంరక్షణచేయు వారందరును తనకు అమ్మవేయని ఒక శిశు వభిప్రాయపడి 'బాయిఅమ్మ' 'బువ్వఅమ్మ' పాలిచ్చు తల్లిని బువ్వపెట్టు పినతల్లని పిలిచెడిది. మేము కాపురమున్న యింటిలో ఇక రెండు కుటుంబములవారు కాపురమున్నారు. అందొక కుటుంబములోని యామె తరుచు శిశువునకు 'అప్పచ్చి' పెట్టుచుండెడిది. ఈమెను శిశువు 'అప్పచ్చి అత్త' అని పిలచెడిది. రెండవకుటుంబములోని యామెకు 'పాపాయి' ఉన్నది; కనుక ఈమెను 'పాపాయత్త' అను నామముంచినది!

ఒకశిశువును నిద్రపుచ్చుటకు దానితల్లి 'గండుపిల్లి వస్తుందమ్మా! నిద్రపో' అని భయపెట్టుచుండెను. ఒకనాడు నేను పొరుగూరునుండి వచ్చినస్నేహితునితో భోజనము చేయుచుండ ఆపిల్లి మారాముచేయగా నేను నాస్నేహితునిచూపి "అదుగో! బూచాడు. అల్లరిచేస్తే ఎత్తుకుపోతాడు" అంటిని. పిల్ల తనపెంకితనమునాపి, "బూచాడా? గండు బూచాడా! అని ప్రశ్నించెను. ఆస్నేహితుడు మాయింట కొన్ని దినములుంట తటస్థించెను; ఇన్నిరోజులును బిడ్డ ఆయనను గండు బూచాడనియే పిలుచుచుండెది. ఆయన బిడ్డయందు వాత్సల్యము చూపుచుండుటచే యీశబ్దమందలి యర్థము భయంకరము గాక యుత్సాహకరముగా నుండెను. ఇట్లు కొంతకాలముజరుగ మాయింటికి వచ్చుచుండువారిలో కొందరు పెద్దవాండ్రుగూడ ఆయనను ఈనామములోనే హాస్యమునకై పిలుచుచుండిరి. ఆబిడ్డ తన చెలికాండ్రకు ఈయనను చూపి 'గండుబూచాడు' అని చెప్పెడిది. ఇట్లు భావను కూర్పు యందును బిడ్డలు తమ నైపుణ్యమును జూపుచుందురు,

మాటలురాని యిద్దరుశిశువుల నొకచోనుంచిన వారిద్దరును కొన్ని ధ్వనులను గుర్తులుగాజేసికొని వారి యభిప్రాయముల నొండొరులకు తెలుపుచు నాడుకొందురు. మూడునాల్గుసంవత్సరముల పిల్లలయినను వా రాడుకొనునపుడు కొన్నిమాటలకల్పించి వాడుచుందురు; ఆవశ్యకతయే వారిట్లుచేయుటకు కారణమయియుండును. ఇంటనున్నవారు మాట్లాడు భాష నొల్లక కొందరుపిల్లలు మాటలను తమంతటతాము సృష్టిచేయుదురు.

శిశువులు పదముల నుచ్చరించుటనుగూర్చిన విషయములు కొన్ని చెప్పవలసియున్నది. శిరము, గొంతుక, వీనియందలి కండరము కదలుటచే ఉచ్చారణ సాధ్యమగుచున్నది. ఏయేకండరములు కదలునో, ఏరీతిగా [illegible] కదలునో యను అంశములబట్టి ఉచ్చరింపబడు ధ్వని

యుండును. కనుక ఉచ్చారణ క్రమముగ నుండుటకు శిశువునకు ఆయా కండరములు స్వాధీనముననుండవలెను. శిశువు వానిని స్వాధీనముచేసికొనుటకు కొంతకాలము పట్టును. ఆకారణముననే పదముల నుచ్చరింప గల్గుటకు పూర్వమే వానిని గ్రహింపగలదు. కండరముల సులభముగకదల్చుటచే గల్గుధ్వనులను శిశువు మొదట నుచ్చరించుచుండును. కష్టసాధ్యమనియేధ్వనినిగాని యుచ్చరింపప్రయత్నించుట మానకుండును. ర, డ మొదలయిన ధ్వనుల నుచ్చరింపలేదు. శిశువులు త, ప, అనువానినిగూడ పదప్రారంభముననున్నవాని పలుకుట కష్టమే. అందుచేతనే 'అత్త','అప్ప' అని సులభమయిన ధ్వనిని ముందుచేర్చి యుచ్చరింతురు. అక్షరముల పలుకుటయందు శిశువులు వేర్వేరురీతుల జూపుదురు. ఒక యక్షరమును పలుకుటలోని కష్టము, దానిప్రక్క యక్షరములస్వభావమునుబట్టి గూడ ఉండును. అక్షరసముదాయమును పదములుగ నుచ్చరించుటలో శిశువు లనేకవిధములుగా పాటుపడుదురు. అక్షరములవరుసను మార్చుచుందురు; కొన్నియక్షరముల వదలివేతురు; ఒక్కొకప్పుడు కష్టమైన ధ్వనులకు మారుగ సులభమయినధ్వనులను ఉచ్చరింతురు. ఇంకొక విశేషముకూడ గలదు. క్రొత్తపదమును సంపాదించినతోడనే దాని ధ్వనిని బట్టి తామిదివరకెరిగి యున్నపదములతోజేర్చి జ్ఞప్తియం దుంచుకొందురు. శిశువులు నూతనపదమును గ్రహించుశక్తి అందుచేతనే ఇదివరకు పరిచితములైన పద సముదాయమునుబట్టి యుండును.

ఈక్రింది పట్టీవలన పైజెప్పిన విషయము లుదాహరింపబడినవి.

మాట	శిశువు ఉచ్చరించునది
లాంతరు	తీంతరు
రోకలి	లోకలి
వెండిగిన్నె	ఎండిగిన్నె
తమలపాకు	తాంపాకు
కంబళీ	కమ్లీ
పటికిబెల్లం	కటికిబెల్లం
అట్ట	అత్త
సీసా	చీచా
పీట	పీత
పుస్తకము	పుత్తకం
పులుసు	పుస్సు
వేపాకు	యేపాకు
పెనసలు	పెన్సలు మొ.

ఒకశిశువు ఉచ్చరించిన మాదిరియే ఇందు కనబరచితిని. శిశువులందరును ఇట్లే ఉచ్చరింతురని చెప్పుటకు వీలులేదు. ఏయీడున శిశువు లిట్లు ఉచ్చరింతురనునది వారివారి పరిస్థితులబట్టియు నైజమును బట్టియు నుండును.

రెండుసంవత్సరములు దాటువరకును శిశువు లంతగ మాటల నేర్చియుండరు. 20, 30 పదములమాత్ర ముచ్చరింపగలరేమో! మూడునాల్గు సంవత్సరములలో నత్యద్భుత వేగముతో నాల్గయిదువందల మాటలనవకును స్వీకరింతురు. ఎప్పుడును ఒంటరిగ నాడుకొను శిశువు ఎక్కువగ మాటల నేర్చుకొనలేదు. తనకంటె నెక్కువవయసు గలవారితో ఎప్పుడును గూడియుండు శిశువు లతివేగముగ మాటల పట్టుకొందురు. పరిస్థితులనుబట్టియేకాక శిశువుయొక్క ఆరోగ్యము, నేర్చికొనుటకు కుతూహలము, వస్తువులను వానిగుణములను పరీక్షించుటలో ఆసక్తి,వీనిబట్టి కూడ చాలవరకు ఉండును.

అన్నిభాషాభాగములలోను నామవాచకముల నెక్కువ గ్రహింతురని మనకు సామాన్యముగాగల యభిప్రాయము అనుభవమువలన సరిగాదని తెలియుచున్నది. భాషను నేర్చికొనుటలో మొదట నామవాచకములతో ప్రారంభించుట శిశువులపట్ల కొంతవరకు నిజమయి యుండవచ్చును; కాని శిశువులకు ఏదేని పనినిచేయుటయం దాసక్తి యెక్కువగుచుండుటచే వారు క్రియాపదములనే ఎక్కువగా నేర్చియుండుట సహజము. ఈలక్షణమే అనుభవమువలనగూడ స్థిరపడుచున్నది. ఇతర భాషాభాగములలోచేరిన పదములను నేర్చుటలోగూడ వానిని క్రియలకు బదులుగనే యుపయోగింతురు. మేడమీదికి తీసుకొనివెళ్లమని యడుగుటకు శిశువు "మీద,మీద" అనుచుండెను. ఇక్కడ "మీద" అనుశబ్దము క్రియవలెనే ఉపయోగింతురు. ప్రతిపదమును, నామవాచకము సహా, శిశువు ఒకపనితో దృఢమైనసంబంధమును గలుగజేసి, క్రియావాచకముగనె దానిభావించి నేర్చికొని తిరుగనట్లే దాని నుపయోగించును.

వాక్యముచే మనము స్పష్టపరచు అభిప్రాయములను ఒక్కమాటలోనే శిశువు తెలియజేయనెంచును. 'జో', జో' అని అనుటలో తన్ను ఉయ్యాలయందుంచి ఊచవలెనని యభిప్రాయము. పిమ్మటరెండు మూడు పదములజేర్చి తన యుద్దేశమును వెల్లడింపజూచును; ఇందు తన అవయవముచే కొంతసంజ్ఞలగూడ జేయును. "నాన్న, తియ్య, లే"అని కలిపి నాన్న మిఠాయితే లేదని తల్లితోచెప్పును. చేతులుత్రిప్పుచు శిశువుల యాచరణలు, చిత్తవృత్తులు, వీనిని కొంతవరకు ఎరిగినగాని వారి భాషను తెలిసికొనలేరు. రానురాను వారు అభినయము కట్టిపెట్టి దానికిబదులు మాటలనే ఉపయోగింతురు. వస్తువులయందును, వానిలో వానికి గలసంబంధములను గుర్తెరిగి వానిని విచక్షణచేసి విభజించుటకు శక్తిగలిగినకొలది మాటలను పొందికచేసివాక్యరూపమున తమయూహల తెలియజేయుట సాధ్యమగును. వేర్వేరురీతుల సంబంధముల తెలియజేయుటలో వేర్వేరుభాషాభాగముల నుపయోగించి వాక్యమును కూర్పగలుగుచువత్తురు. వస్తు, క్రియాపరిచయములతో పాటుజ్ఞానాభివృద్ధియు భాషాభివృద్ధియు కలుగును. వ్యాకరణయుక్తముగా పదములవరుసకయి లక్ష్యపెట్టక దానికి క్రియయొక్క యేవిషయములు ముందు తట్టునో వానినే ముందు తెలియపరతురు.

శిశువొకభావమును చెప్పునపుడు దానివ్యతిరేకభావమును గూడ కలిపి ఏకవాక్యమున చెప్పుచుందురు. "నాకెం చక్కమిఠాయి ఉంది; అమ్మకి లేదు." అన్నది ఒకపిల్ల తండ్రితో. "నాకెన్ని అప్పచ్చులో నీకొకటేయని" చెలికాండ్ర నాక్షేపించె నొకసారి. "తాతకి మీసా

యందు మిక్కిలి నవ్వుపుట్టించునట్లు వారు పదములను ప్రయోగింతురు. శిశువులు చూచువస్తువు లనేకము లుండును. వా రెరిగినపదములు కొన్ని మాత్రమే. పేరులు తెలియని వస్తువునకును, పేరులు తెలిసిన వస్తువునకును కొంచెము పోలికయున్నను కనిపెట్టి తెలిసియున్న పేరుతో మొదటిదానిని పిలుతురు. "నాన్నా, నేను క్రొత్తపాకినీ (పరికిణీ) తొడుక్కున్నా. నువ్వూ కొత్తపాకినీ తొడుక్కో!' అన్నదిఒకపిల్ల. శిశువు భాషలో అందరు వేసికొనుదుస్తులును 'పాకినీ'లే. పెనసలు, కలము, బలపము, సుద్దకణిక, ఇట్టి వ్రాయుసాధనముల నన్నింటినిఒకేపేరుతో పిలుచును; వానిలో మొదట ఏపేరునేర్చుకొనునో దానిని మిగిలిన వానికిని వర్తింపజేయును. బేడకాసును 'బుల్లి రూపాయి 'పాప రూపాయి' అని పిలిచి, రూపాయికిని బేడకాసునకుగల పరిమాణమునందలి తారతమ్యమును సూచించును. ఒకపిల్ల పేరంటమునకుబోయి చేత పసుపు బట్టుకువచ్చినది. ఇదియేమి అని దానినడిగిన 'ఇది పేరంటం'అని బదులు చెప్పెను. శిశువు మనస్సునందు పేరంటమునకును, అచ్చటఇచ్చు పసుపునకును, ఎక్కువసంబంధ మున్నట్లు తోచును.

'నిన్న' రేపు; 'కొనుట' 'అమ్ముట' 'వచ్చుట' 'వెళ్లుట'; ఇట్టి పదములలో ఒకపదమునకు మారు రెండవదాని నుపయోగింతురు శిశువులు. శిశువు ఒకరాతిని ఎత్తవలెనని చూచినది; కాని దానినెత్తలేక పోయెను. వెంటనే దానిని'మొద్దురాయి'అని విసుగుకొనెను.ఒక నున్నటి రాతిపై తాను కొబ్బరి ఉంగరమును అరుగదీసికొను చుండెడిది. ఆరాయి శిశువుభాషయందు 'ఉంగరంరాయి' అయ్యెను. ఒకసారి శిశువుకాల్వలో పడవపై ప్రయాణముచేయుట తటస్థించెను; అప్పుడు శిశువు దానిని 'కాలవిల్లు' అని పేరుపెట్టి 'బువ్వగది' 'పడకగది' 'నాన్నకచ్చేరీగది' ఇవి యన్నియేవి?' అని వరుసగా నడిగెను. ఇట్టి పేర్లు ఎంతవరకు ఉచితముగ నుండునో శిశువులతో సంపర్కముగల వారికి తెలియకపోదు. వర్షము కురిసినపిమ్మట కప్పలు బెకబెక లాడుట తరుచు వినినశిశువు వర్షమువచ్చుటచూచి "బెకబెక, బెకబెక.. అదిగో" అని తల్లికి చూపిచెప్పెను.

మానవులలోని సంబంధములను అచేతన పదార్థములందును ఆరోపించుదురు. కొందరు శిశువులు ఒకపిల్లకు 'వంకాయి' పేరుమాత్రమే తెలియును. ఒకనాడు సంతమండి కూరలనుతెచ్చి సావిటిలో మూల బోసి యుంచితిని. ఆపిల్ల కూరలయొద్దకుబోయి పెద్ద అనపకాయలను తీసి గోడకు జేరగిలవేసి నిలువబెట్టెను. దానిప్రక్కను వంకాయను దోసకాయను పెట్టియుంచెను. అప్పుడు నేవల్లి 'అవియేమిటి అట్లా పెట్టినావు?' అని అడుగగా 'ఇదివంకాయ; ఇదివంకాయ తల్లి, ఇది అమ్మమ్మ' అని వరుసగా వంకాయను, అనపకాయను, దోసకాయను చూపెను. మానవులకుగల బాంధవ్యమును - ఇతరజంతువులలోను కల్పించి శిశుగీతములపాడుట మనగృహముల సామాన్యమే. ఇవి శిశువుల కెంతయో సంతోషమును కల్గించును. అందొకటి నిక్కడ వ్రాయుచున్నాను.

కప్ప నీ అప్ప
బల్లి నీ బావ
బొమ్మ నీ అమ్మ
చీమ నీ చెల్లెలు
తొండనీ తోడికోడలు

ఇవి అర్థములేని పాటలయినప్పటికిని [Nonsense Rhymes) పిల్లలకు వీనివలన కలుగు ఉత్సాహమునుబట్టి సారస్వతమందు వీని కుచితమైన స్థానమునకు తగినవి.

తన్ను సంరక్షణచేయు వారందరును తనకు అమ్మవేయని ఒక శిశు వభిప్రాయపడి 'బాయిఅమ్మ' 'బువ్వఅమ్మ' పాలిచ్చు తల్లిని బువ్వపెట్టు పినతల్లని పిలిచెడిది. మేము కాపురమున్న యింటిలో నిక రెండు కుటుంబములవారు కాపురమున్నారు. అందొక కుటుంబములోని యామె తరుచు శిశువునకు 'అప్పచ్చి' పెట్టుచుండెడిది. ఈమెను శిశువు 'అప్పచ్చి అత్త' అని పిలచెడిది. రెండవకుటుంబములోని యామెకు 'పాపాయి' ఉన్నది; కనుక ఈమెను 'పాపాయత్త' అను నామముంచినది!

ఒకశిశువును నిద్రపుచ్చుటకు దానితల్లి 'గండుపిల్లి వస్తుందమ్మా! నిద్రపో' అని భయపెట్టుచుండెను. ఒకనాడు నేను పొరుగూరునుండి వచ్చినస్నేహితునితో భోజనము చేయుచుండ ఆపిల్లి మారాముచేయగా నేను నాస్నేహితునిచూపి "అదుగో! బూచాడు. అల్లరిచేస్తే ఎత్తుకపోతాడు" అంటిని. పిల్ల తనపెంకితనమునాపి, "బూచాడా? గండు బూచాడా! అని ప్రశ్నించెను. ఆస్నేహితుడు మాయింట కొన్ని దినములుంట తటస్థించెను; ఇన్నిరోజులును బిడ్డ ఆయనను గండు బూచాడనియే పిలుచుచుండెది. ఆయన బిడ్డయందు వాత్సల్యము చూపుచుండుటచే యీశబ్దమందలి యర్థము భయంకరము గాక యుత్సాహకరముగా నుండెను. ఇట్లు కొంతకాలముజరుగ మాయింటికి వచ్చుచుండువారిలో కొందరు పెద్దవాండ్రుగూడ ఆయనను ఈనామముతోనే హాస్యమునకై పిలుచుచుండిరి. ఆబిడ్డ తన చెలికాండ్రకు ఈయనను చూపి 'గండుబూచాడు' అని చెప్పెడిది. ఇట్లు భాషను కూర్చుటయందును బిడ్డలు తమ నైపుణ్యమును జూపుచుందురు,

మాటలురాని యిద్దరుశిశువుల నొకచోనుంచిన వారిద్దరును కొన్ని ధ్వనులను గుర్తులుగాజేసికొని వారి యభిప్రాయముల నొండొరులకు దెలుపుచు నాడుకొందురు. మూడునాల్గుసంవత్సరముల పిల్లలయినను వారాడుకొనునపుడు కొన్నిమాటలకల్పించి వాడుచుందురు; ఆవశ్యకతయే వారిట్లుచేయుటకు కారణమయియుండును. ఇంటనున్న వారు మాట్లాడు భాష నొల్లక కొందరుపిల్లలు మాటలను తమంతటతామ సృష్టిచేయుదు

శిశువులు పదముల నుచ్చరించుటనుగూర్చిన విషయములుకొన్ని చెప్పవలసియున్నది. శిరము, గొంతుక, వీనియందలి కండరము కదలుటచే ఉచ్చారణ సాధ్యమగుచున్నది. ఏయేకండరములు కదలునో, ఏరీతిగ అవి యెంతవరకు కదలునో యను అంశములబట్టి ఉచ్చరింపబడు ధ్వ

యుండును. కనుక ఉచ్చారణ క్రమముగ నుండుటకు శిశువునకు ఆయా కండరములు స్వాధీనముననుండవలెను. శిశువు వానిని స్వాధీనముచేసికొనుటకు కొంతకాలము పట్టును. ఆకారణముననే పదముల నుచ్చరింప గల్గుటకు పూర్వమే వానిని గ్రహింపగలదు. కండరముల సులభముగకదల్చుటచే గల్గుధ్వనులను శిశువు మొదట నుచ్చరించుచుండును. కష్టసాధ్యమని యేధ్వనినిగాని యుచ్చరింపప్రయత్నించుట మానకుండును. ర, డ మొదలయిన ధ్వనుల నుచ్చరింపలేదు. శిశువులు త, ప, అనువానినిగూడ పదప్రారంభముననున్న వాని పలుకుట కష్టమే. అందుచేతనే ‘అత్త’,‘అప్ప’ అని సులభమయిన ధ్వనిని ముందుచేర్చి యుచ్చరింతురు. అక్షరముల పలుకుటయందు శిశువులు వేర్వేరురీతుల జూపుదురు. ఒక యక్షరమును పలుకుటలోని కష్టము, దానిప్రక్క యక్షరములస్వభావమునుబట్టి గూడ ఉండును. అక్షరసముదాయమును పదములుగ నుచ్చరించుటలో శిశువు లనేకవిధములుగా పాటుపడుదురు. అక్షరములవరుసను మార్చుచుందురు; కొన్ని యక్షరముల వదలివేతురు; ఒక్కొకప్పుడు కష్టమైన ధ్వనులకు మారుగ సులభమయినధ్వనులను ఉచ్చరింతురు. ఇంకొక విశేషముకూడ గలదు. క్రొత్తపదమును సంపాదించినతోడనే దాని ధ్వనిని బట్టి తామిదివరకెరిగి యున్న పదములతో జేర్చి జ్ఞప్తియం దుంచుకొందురు. శిశువులు నూతనపదమును గ్రహించుశక్తి అందుచేతనే ఇదివరకు పరిచితములైన పద సముదాయమునుబట్టి యుండును.

ఈక్రింది పట్టీవలన పైజెప్పిన విషయము లుదాహరింపబడినవి.

మాట	శిశువు ఉచ్చరించునది
లాంతరు	తీంతరు
రోకలి	లోకలి
వెండిగిన్నె	ఎండిగిన్నె
తమలపాకు	తాంపాకు
కంబళీ	కమ్లీ
పటికిబెల్లం	కటికిబెల్లం
అట్ట	అత్త
సీసా	చీచా
పీట	పీత
పుస్తకము	పుత్తకం
పులుసు	పుస్సు
వేపాకు	యేపాకు
పెనసలు	పెస్సలు మొ.

ఒకశిశువు ఉచ్చరించిన మాదిరియే ఇందు కనబరచితిని. శిశువు లందరును ఇట్లే ఉచ్చరింతురని చెప్పుటకు వీలులేదు. ఏయీడున శిశువు లిట్లు ఉచ్చరింతురనునది వారివారి పరిస్థితులబట్టియు నైజమును బట్టియు నుండును.

రెండుసంవత్సరములు దాటువరకును శిశువు లంతగ మాటల నేర్చియుండరు, 20, 30 పదములమాత్ర మచ్చరింపగలరేమో! మూడునాల్గు సంవత్సరములలో నత్యద్భుత వేగముతో నాల్గయిదువందల మాటలవరకును స్వీకరింతురు. ఎప్పుడును ఒంటరిగ నాడుకొను శిశువు ఎక్కువగ మాటల నేర్చుకొనలేదు. తనకంటె నెక్కువవయసు గలవారితో ఎప్పుడును గూడియుండు శిశువు లతివేగముగ మాటల పట్టుకొందురు. పరిస్థితులనుబట్టియేకాక శిశువుయొక్క ఆరోగ్యము, నేర్చికొనుటకు కుతూహలము, వస్తువులను వానిగుణములను పరీక్షించుటలో ఆసక్తి,వీనిబట్టి కూడ చాలవరకు ఉండును.

అన్ని భాషాభాగములలోను నామవాచకముల నెక్కువ గ్రహింతురని మనకు సామాన్యముగాగల యభిప్రాయము అనుభవమువలన సరిగాదని తెలియుచున్నది. భాషను నేర్చికొనుటలో మొదట నామవాచకములతో ప్రారంభించుట శిశువులపట్ల కొంతవరకు నిజమయి యుండవచ్చును; కాని శిశువులకు ఏదేని పనినిచేయుటయం దాసక్తి యెక్కువగుచుండుటచే వారు క్రియాపదములనే ఎక్కువగా నేర్చియుండుట సహజము. ఈలక్షణమే అనుభవమువలనగూడ స్థిరపడుచున్నది. ఇతర భాషాభాగములలోచేరిన పదములను నేర్చుటలోగూడ వానిని క్రియలకు బదులుగనే యుపయోగింతురు. మేడమీదికి తీసుకొనివెళ్లమని యడుగుటకు శిశువు “మీద,మీద” అనుచుండెను. ఇక్కడ “మీద” అనుశబ్దము క్రియవలెనే ఉపయోగింతురు. ప్రతిపదమును, నామవాచకము సహా, శిశువు ఒకపనితో దృఢమైనసంబంధమును గలుగజేసి, క్రియావాచకముగనె దానిభావించి నేర్చికొని తిరుగ నట్లే దాని నుపయోగించును.

వాక్యముచే మనము స్పష్టపరచు అభిప్రాయములను ఒక్కమాటలోనే శిశువు తెలియజేయనెంచును. ‘జో’, జో’ అని అనుటలో తన్ను ఉయ్యేలయందుంచి ఊచవలెనని యభిప్రాయము. పిమ్మటరెండు మూడు పదములజేర్చి తన యుద్దేశమును వెల్లడింపజూచును; ఇందు తన అవయవముచే కొంతసంజ్ఞలగూడ జేయును. “నాన్న, తియ్య, లే”అని కలిపి నాన్న మిఠాయితే లేదని తల్లితోచెప్పును. చేతులుత్రిప్పుచు శిశువుల యాచరణలు, చిత్తవృత్తులు, వీనిని కొంతవరకు ఎరిగినగాని వారి భావను తెలిసికొనలేరు. రానురాను వారు అభినయము కట్టిపెట్టి దానికిబదులు మాటలనే ఉపయోగింతురు. వస్తువులయందును, వానిలో వానికి గలసంబంధములను గుర్తెరిగి వానిని విచక్షణచేసి విభజించుటకు శక్తిగలిగినకొలది మాటలను పొందికచేసివాక్యరూపమున తమయూహల తెలియజేయుట సాధ్యమగును. వేర్వేరురీతుల సంబంధముల తెలియజేయుటలో వేర్వేరుభాషాభాగముల నుపయోగించి వాక్యమును కూర్పగలుగుచువత్తురు. వస్తు, క్రియాపరిచయములతో పాటుజ్ఞానాభివృద్ధియు భాషాభివృద్ధియు కలుగును. వ్యాకరణయుక్తముగా పదములవరుసకయి లక్ష్యపెట్టక దానికి క్రియయొక్క యేవిషయములు ముందు తట్టునో వానినే ముందు తెలియపరతురు.

శిశువొకభావమును చెప్పునపుడు దానివ్యతిరేకభావమును కూడ కలిపి ఏకవాక్యమున చెప్పుచుందురు. “నాకిం చక్కమిఠాయి ఉంది; అమ్మకి లేదు.” అన్నది ఒకపిల్ల తండ్రితో. “నాకెన్ని అప్పచ్చులో నీకొకటేయని” చెలికాండ్ర నాక్షేపించె నొకసారి. “తాతకి మీసా

లున్నాయినాకులేవు" అనిచిన్నపిల్లయొకతె తండ్రితోఫిర్యాదుచేసినది. స్త్రీలతోనేచాలనెలలు మెలఁగినపిల్ల మొగవారితోగూడ 'ఇది ఇయ్యవే, ఇలా రావే' అని మాట్లాడును.

చిన్నపిల్ల కొంతకాలము గడచినపదపగాని తన్నుగూర్చి మాట్లాడునపుడు 'నేను' అనదు; అందరును తన్ను ఎట్లు పిలతురో అట్లే తనను గూర్చి తాను చెప్పును. "చిట్టికి పప్పులు కావాలి" అని అడిగింది చిట్టి యనుపేరుగలపిల్ల. "నాబొమ్మఏదీ?" అనుటకు చిట్టిదిబొమ్మ ఏది?" అనును. "చిట్టిని ఏడుస్తూంది చూడూ;" అని యరచెను; "చిట్టిని ఏడ్పించును చూడూ!" అనుటకుబదులు.

ఒకొక్కకప్పుడు వాడుకభాషలో నున్నట్టి పదములను వారంతటవారే మార్తురు; "వర్షము పోయింది" అందురు "వర్షము వెలసింది" అనుటకు 'నూనె ఒలికిపోయింది అనుటకు' 'పారిపోయింది' అందురు. నాల్గుసారులు పిలచినను తల్లి వినిపించుకొనక పోవుటను చూచి ఒక పిల్ల "నీకు చెవులు కనపడవా?" అని యడిగెను. పొయ్యిమీదనున్న పాత్రచుట్టు పొగగమ్ముటను చూచి "బువ్వని పొగ మింగివేస్తూంది" అని తల్లితో యరచిచెప్పెను.

'కండచీమవలె ఈపిల్లకు బెల్లమంటే యిష్టం' అనెను ఇంట్లో ఉన్న తాతగారు శిశువును. ఆదినము మొదలు కొన్నిరోజులవరకు ఆపిల్ల అందరిని 'కండచీమ' యనియే పిలచుచుండెను!

"అయ్యో! మాణిక్యంలాటినూది పారేసావే!" అని తల్లి తన పిల్లపై విసుగుకొనెను. అది జ్ఞప్తియం దుంచుకొని బడిలో ఉపాధ్యాయుడు'మాణిక్యమును ఎరుగుదురా? అని పిల్లల నడగగా ఈపిల్ల 'మాణిక్యం నూదిలాగుంటింది' అని బదులుచెప్పెను.

'కొత్తపల్లి' యన్నగ్రామముపేరు వినగానే ఒకపిల్లవాడు "కొత్తపిల్లి పాతపిల్లి" అని పలుమారు అనసాగెను.

'ఈపప్పులు దీసికెళ్లి వీటితో ఆడుకో' అంది తల్లి ఒకపిల్లను; వెంటనే యెంతో కోపముతో "పప్పుల్తో ఆడుకోం! పప్పులుపెట్టి చిన్నమ్మతోటీ వాళ్లతోటీ ఆడుకుంటా" అని తల్లివాక్యమును సవరించెను.

శిశువులతో నెక్కువగా కలుగజేసికొనిన కొలది యిట్టి యుదాహరణ లింకను పొందుపరుప వచ్చును. దీనినిగురించి యాలోచించిన కొలది శిశువులు మనము సామాన్యముగా ననుకొనుపాటి బుద్ధిహీనులును తెలియనివారు కారని తోపకమానదు.

కృష్ణుఁడు

శ్రీపాద జోగిసోమయాజులు గారు

(గీతము)

పుడమి యదువంశమందునఁ బుట్టినావు
తల్లిదండ్రులబంధముల్ దఱిగినావు
చన్నుగుడుపంగపూతకిన్ జంపినావు
బాలకులలోన బాలుఁడై పరగినావు

కేలగిరినెత్తి వ్రేతల నేలినావు
దోషియైనట్టి కంసునిఁ ద్రుంచినావు
వనిత ద్రౌపది మానంబు మనిపినావు
రణములోన నధర్మము నణఁచినావు

అరయ గీతలు నరునకుఁ గఱపినావు
నిన్ను నమ్మినజనుల మన్నించినావు
సత్యధర్మంబు లిలమీఁదఁ జాటినావు
అట్టి, యోకృష్ణ! మమునేలుమయ్య నీవు.

నన్నయభట్టు భారతములోని యతులు

చిలుకూరి నారాయణరావు గారు, యమ్. ఏ., యల్. టి.

ఛందోగ్రంథాలలో కవిజనాశ్రయము తెనుగున మొదటిది. అందులో పదియతులుమాత్రమే వివరింపబడ్డవి. విన్నకోటపెద్దన్న పన్నెండుయతులు చెప్పినాడు. అనంతుడు ఇరవైనాలుగు చెప్పినాడు. అప్పకవి నలబైఒక్కటివరకూ పెంచినాడు. సులక్షణసారకర్త ముప్పైఒక్కయతులనిచెప్పి ముప్పైఆరు వివరించినాడు. రంగరాట్ఛందస్సులో ఇరవైయెనిమిదియతు లున్నవి. ఈ యతులను ఒకలక్షణకారునికంటె మరియొకడు పెంచి వ్రాయడముచేత సంఖ్య పెరుగుతూ వచ్చినది. ఆయా యతుల కాయాలక్షణకర్త లేమని పేరుపెట్టినారో ఈ వ్యాసము తుదనున్న పట్టికవల్ల తెలుస్తుంది.

మనవారు అప్పకవీయమును పరమప్రమాణగ్రంథముగా ఎంచుటవల్లను దానిలో యతులసంఖ్య అధికముగా ఉండుటవల్లను, ఆ గ్రంథములో చెప్పబడ్డ యతులెంతవరకూ నన్నయరచించిన భారతభాగములో కనబడతవో ఉదాహరణములతో ఈ క్రింద చూపుతాను.

I స్వరవళులు

1 స్వరమైత్రివళులు:—

ఆది. I. 15. అమలసువర్ణశృంగఖుర-మైకపిలంబుస.

ఆది. III. 187. అతనికి మతి భ్రూణహత్య - యగునంద్రు బుధుల్.

2. స్వరప్రధానవళులు:—

ఆది. I. 6. లోకాశ్రయుఁ డాదిరాజునిభుఁ - డత్యకలంక చరిత్రసంపదన్.

ఆది. III. 46. లోకాంచితుఁ డైనవాఁడు నిఖి - లాగమ పుంజము సేర్పడ న్విభాగించి.

3. లుప్తవిసర్గవళులు:—వీటికి ఉదాహరణములు కానరావు.

4. ఋవళి:—

సభా. II. 11. ఋత్విజుండని విచా- రించి పూజించితే, ద్వైపాయనుం డుండ ధర్మయుక్తి.

5. ఋత్వసంబంధవళి:—

దీని కుదాహరణములు కానరావు.

6. ఋత్వసామ్యవళి:—

దీని కుదాహరణములు కానరావు.

7. వృద్ధివళి:—దీనికుదాహరణములు కానరావు. (అ - ఐ లకు యతిపడినప్పుడు స్వరమైత్రివళిలో చేరును. ఇ-ఐ లకు యతి కానరాదు.)

II వ్యంజనాక్షరవిరతులు

1. ప్రాణివిరామము:—

ఆది. I. 4. విమలవిచారుఁడు గుమార-విద్యాధరుఁ డు, త్తమ.

2. వర్గయతులు:—

ఆది I. 4. వివిధా, గమవిజితశ్రముఁడు తుహిన - కరుఁ డురు కాంతిన్.

ఆది. I. 5. ఘనదురితానుబంధ కలి - కాలజదోషతుషారసంహతిన్.

3. బిందుయతులు:—

ఆది. I. 109. వాంఛిత మెయ్యది దానిఁ జెప్పుమ - చేయుదు ననినన్.

ఆది. II. 67. వీథిం, బఱచె వియచ్చరవిమాన - పంక్తులు దూలన్.

ఆది. III. 90. బ్రహ్మలోకం, బుననుండి యనేకదివ్య - ముని సంఘములోన్.

ఆది. I. 185. శార్ఙ్గవినిర్ముక్తనిశాతసాయకశతా-గ్రచ్ఛిన్న మై.

4. తద్భవవ్యాజవిశ్రమములు:
5. విశేషవళులు:
6. అనుస్వారసంబంధయతులు:
7. అనునాసికాక్షరయతులు:

వీటి కుదాహరణములు లేవు.

8. మువిభక్తియతులు:—

ఆది. II. 38. బోరన దా నగ్నినూక్త - ములతో నెగసెన్.

ఆది. II. 68. తీర్థం,బున కరిగె నగంబు లొక్క-మొగి గ్రక్కదలన్.

ఆది. II. 114. భువనంబులయందు సర్ప-ములు ద్రిమ్మరుటన్.

9. ముకారయతులు: } వీటికుదాహరణములు లేవు.
10. మవర్ణ విరామములు: }

11. ఋజుయతులు:—

ఆది. I. 16. కృష్ణద్వైపా, యనమునివృష భాభిహితమ-హాభార త బద్ధ......

ఆది. I. 23. మనో, హరసుచరిత్రపావనప-యఃపరిపూర్ణములై,

12. ప్రత్యేకయతులు:—

ఆది. IV. 29. డా, నిదికలరూ పెఱుంగ నన-సీపతి యుత్సు కుఁడయ్యె నాత్మలోన్.

ఆది. VI. 104. అనపాయతఁ బొంది చేయు-నది ధర్మంబున్.

13. భిన్నయతులు:—

ఆది. II. 152. పవళుల్, రేలును నేమఱక పరిచ-రించుచునుం డెన్.

ఆది. IV. 226. ఏన యెల్లకాలము భరి-యింతుఁగాన.

ఆది. V. 32. ఇచ్చిననదియును గరము సంతే-సిల్లి కుమారుం, గని...

14. ఏకతరయతి:—

ఆది. I. 3. రాజకులైకభూషణుఁడు-రాజమనోహరుఁ డన్య రాజతే, జోజయశాలి...

15. అభేదయతి:—

ఆది. III. 111. భవదగ్నిహోత్రములే, వోఁడిగ వేల్వఁగాఁబడి యెఁ-బ్రొద్దునుబోయెఁ గచుండు నేనియున్, రాఁడు...

ఆది. IV. 42. లలితవృకోదరంబు తర-ళత్రివళీయుతరోమరాజి యున్.

ఆది. IV. 91. సూనృత, వ్రతి యొకబావి మేలు మఱి-బావులు నూఱిటికంటె...

ఆది. VIII. 48. ఆడ నో, డుదురు నన్ముసు లిందుఁ గ్రోల్మ్యాస-భుల్గాను న్వడిఁ జొచ్చినన్.

16. అభేదవర్గయతి:—

ఆది. I. 114. ఇన్నాగ, భవన మెప్పాట వె-ల్వడఁగఁబోలు.

ఆది. I. 125. మహీ, వల్లభ తత్కథాకథము నె-పంబున...

అర. III. 292. నానాభరణవిభూషిత,
పీనోన్నతకుచముఁ బోలె-వెలిగెడుదానిన్.

17. ఊష్మయతులు:—

ఆది. I. 12. పూజామహో, త్సవమున్ సంతతదానశీలతయు శశ్వత్సాధుసాంగత్యమున్.

ఆది. I. 14. మదీయవం, శమునఁ బ్రసిద్ధులై విమల-సద్గుణశోభితులైన పాండవో, త్తముల...

18. సరసవళి:—

ఆది. I. 3. తే, జోజయశాలి శౌర్యుఁడు వి-శుద్ధయశశ్శరదిందు చంద్రికా.

ఆది. I. 6. వ, ర్ణాశ్రమధర్మరక్షణమ-హామహిమన్.

ఆది. I. 19. అమలినతారకాసముద-యంబుల నెన్నను.

ఆది. I. 45. జంబూషండవినిర్మ్,
ణం బాదిగవ్యాదయరోచ-నము...

ఆది. I. 59. ... విబుధశ్రే
ణినుతంబై యానుశాస-నికపర్వమిలన్.

ఆది. I. 67. పం, చదివసంబులు గర్ణుఁడున్ దివ-సద్వయంబు...

ఆది. IV. 121. సాభిలాషుఁడై చూచె మ-హాభిషుండు.

19. సంయుక్తవిశ్రామము:—

ఆది. I. 6. వి, ద్యాశ్రమతత్త్వవిత్త్వమున-దానగుణాభిరతిన్.

20. అంత్యోష్మసంధివిరమణము:—ఇందు కుదాహరణ
ము లేదు.

21. వికల్పసంధివిరమణము:—ఇందుకుదాహరణములేదు

'జగ, న్నుతసుమహాతపోధను ల-నుగ్రహనిగ్రహశక్తియుక్తులే' అనుచోట్లసంధిచేత వచ్చినయక్షరమునకే యతి కనబడుతున్నదిగాని, సమాసములోనిమొదటిపదములోని అంత్యాక్షరముతో యతికానరాదు.

III ఉభయవళులు.

1. యుష్మదస్మచ్ఛబ్దవిరతులు:—

ఆది. II. 215. భయ, త్రస్తాత్ములమైన యస్మ-దాదులకెల్లన్.

2. పరరూపయతి:—

ఆది. III. 227, వే, దండగండవిదారిఘోరత - రాసిభాసిభుజార్గళా.

3. ప్రాదియతులు:—

ఆది. I. 98 ... కుండలము ల
పేక్షించుచు నున్నవాఁ డ-భేద్యుఁడు...

ఆది. I. 72. భా, రత్యమరాపగౌఘము ని-రంతర...

ఆది. I. 80. ము, మ్మడుఁ గనీకినీస-మాఖ్యనమరు.

„ „ ఔనిరంతరప్ర-మానుసంఖ్య.

„ 89. సురా, మ్నాయము నాహుతాహుతిస-మంచిత.

ఆది. II. 40. మడవక సేయుమీవని స-మర్పణసేసె ప్రభుల్వ మేర్పడన్.

ఆది. IV. 98. పగఱ నిర్జింతు రాహవా-భ్యంతరమున.

4. నిత్యసమాసయతులు లేక అఖండయతులు:—

ఆది. I. 6. ఆశ్రితసోమణంబున న-నంతవిలాసమునన్.

,, 10. శా, స్త్రములతెఱం గెఱింగితి ను-దాత్త...

,, 24. నా, రాయణునట్లు దానును ధ-రామరవంశవిభూషణుండు నా,రాయణభట్టు వాఙ్మయధు-రంధరుఁడున్...

,, 31. అధ్యాత్మవిదులు వే-దాంతమనియు.

,, 124. కా, కోదరసంహతిన్ హుతవ-హోగ్రసమగ్రశిఖాచయంబులన్.

,, 162. విమ, లాదిత్యతనూజవిక్ర-మాదిత్యనిభా.

ఆది. III. 63. అజితశక్తియుతు ల-నాయువసెడు...

,, 160. ఇన్నరలోకభోగము ల-నేకము లందుము...

ఆది. V. 6. కుమా, రాయితశక్తిశాలి ధృత-రాష్ట్రుఁడు...

ఆది. VII. 94. శమహీనుఁడౌచు వి-శ్వామిత్రుచేసిన...

ఆది. VIII. 275. నిరంతరా, నూనపయోధరప్రకర-ముద్ధతమై హరిపంతరంబులన్.

ఆది. 1V. 107. పం, చాననాదులఁబట్టి ప్రంచున-నంతబాహుబలాఢ్యుఁడున్.

5. దేశ్యనిత్యసమాసవిశ్రాంతులు:—

ఆది. II. 232. బో, రనఁ గీర్తించిరి సంతతస్తుతిపదా-రావంబు రమ్యంబుగన్.

సభా. I. 46. ఆయంబునందు నా-లవభాగమొండె మూఁ-డవ భాగమొండె నం-దర్ధమొండె.

ఆర. I. 300. కదలె తద్వనమెల్ల గ్ర-క్కదలుచుండ.

6. నిత్యయతులు:—

ఆది. VI. 47. ఈతఁ డనిసేయఁగాఁ దగఁడేని పీని.

ఆది. VII. 141. ఎన్నడు, * స్నేనిమోఘముకాదుదిగ్ధర-ణీరఫీందు లెఱుంగఁగాన్.

సభ II. 95. నీవునుజూచి తట్టిసభ - నేనివినంబడ దేయుగంబులన్.

7. రాగమసంధివళి:
8. విభాగవళి:
9. నామాఖండయతి:
10. పంచమీవిభక్తివిరామము:
} ఇందుకుదాహరణములు లేవు.

11. కాకుస్వరవళి; లేక, ప్లుతయతి:—

ఆది. I. 116. తపోమ, హిమా!యిన్ని దినంబులేల-నుసలితిచెప్పుమా

ఆది. VIII. 110. మాయిద్దఱిలో, నందెవ్వరివలతు సెప్పు - మా యనవుడు.

12. ప్లుతయుగవిశ్రామము: ఇందుకుదాహరణములేదు.

IV. ప్రాసయతులు.

వీటికి ఉదాహరణము లనవసరము.

కొన్ని విశేషములు.

(1) నన్నయ 'జ్ఞ' అనుసంయుక్తాక్షరమును 'జ్ ఞ' అనేఉచ్చరించేవాడో, ఆకాలములో అతనిప్రాంతాలలో ఉచ్చారణ ఆలాగేఉండేదో. అతనెప్పుడూ 'జ్ఞ' కున్నూ క, ఖ, గ, ఘ లకున్నూ యతివేయలేదు. చూడండి—.

ఆర. III. 128. జామదగ్న్యుండు నిర్మల - జ్ఞానదృష్టి

ఆది. I. 157. జ్ఞానము సర్వభూతహిత - సంహితబుద్ధియు...

ఆది. II. 222. అమ్మనుజేంద్రుఁడైననలు-యజ్ఞము ధర్మజురాజసూయయజ్ఞమ్ముఁ బ్రయాగఁజేసినప్ర-జాపతియజ్ఞముఁ బాశపాణియజ్ఞమ్మును గృష్ణయజ్ఞము ని-శాకరుయజ్ఞము నీ మనోజ్ఞయజ్ఞమ్మును నొక్క-రూప ఖిలసన్మహిమం గురువంశవర్ధనా.

ఆది. VIII. 35. కావించు నృజ్ఞులు భూనాథు న కాప్తులు న్సఖులునై - శోషింతు రత్యంతమున్.

సభా. II. 100. ధృతరాష్ట్రునను, జ్ఞానము బడయుడును మన కు - సమకూరు...మాత్రమే

పై ఉదాహరణాలలో 'జ్ఞ' కును చఛ, జఝ, శ, ష, స లకును మాత్రమే యతిఉన్నట్లు మన మూహించవచ్చును.

(2) 'క్ష' కారములో 'క' కారోచ్చారణమే ఆకాలమున ప్రధానముగాఉండేది. అందుచేతనే నన్నయ 'క్ష' కార 'క ఖ గ ఘ' లకేయతి వేసినాడుగాని, 'చ ఛ జ ఝ, శ ష స' లతో యతివేయలేదు. చూడండి—

ఆది. I. 107. క్షేత్రమునం బ్రకామగతి-ఖేలననొప్పి...

ఆది. II. 163. క్షమాదమసమన్వితుం గనియెఁ - గాననాంతంబునన్.

,, 118. క్షముఁడై రక్షించికొని సు-ఖస్థితి నుండెన్.

,, 173. క్షత్రియవంశ్యులై ధరణిఁ-గావఁగ...
క్షత్రియవైశ్యశూద్రులనఁ-గా...

,, 179. త, క్షకకోటుల్ పనిసేయఁగా ఘనతరై-క స్తంభత, క్షకఫేలిన్ రచియింపఁ బంచి దృఢర-క్షున్...

---

* 'ఎన్నడునేని' అనుచోట 'నేని' అనునదే పదముని కొందరందురుగాని, లాక్షణికు లెవ్వరూ అట్లు గ్రహించలేదు.

ఆది. II. 224. సా, షాద్విష్ణుండవ నీవు భూపతులలోఁ గౌరవ్యవంశోద్భవా!

ఆది. III. 92. క్షితిభృత్కంబకుదాని భూరిభుజశ-క్తిం జేసి.

సభా. I. 103. క్షేమంబులు నడుపుమన్న-కృష్ణునియోగంబు...

సభా. II. 25. క్షత్రియుఁడు పూజ్యుండు వి-క్రమసమృద్ధి.

అర. I. 155. క్షేమవృద్ధియనువాని య-కృత్రిమసాహస...

„ 247. క్షత్రియసత్కర్మముల్ సుగతి-కారణముల్...

„ 253. విక్రమ, క్షణదానంబొనరింపుమీక్షణమ వి-ఖ్యాతంబుగా...

„ 262. క్షత్రవధ సైనపాపంబుఁ- గ్రాఁగవలయు.

అర. III. 186. క్షత్రియుఁ డున్నవిల్లియు న-ఘక్షయకారణుఁడున్.

రెండుచోట్లమాత్రము ‘క్ష’ కును ‘చ ఛ జ ఝ శ ష స’ లకును యతి ఉన్నట్టు కనబడుతుందిగాని, ఆపాఠాలు సరియైనవికావని తోస్తుంది. ఆరెండింటికిన్నీ ‘గౌతమీగ్రంథాలయ’ వ్రాతప్రతులలో పాఠాంతరాలు కనబడుతున్నవి.

అర. I. 217. క్షమయ తాల్చియుండఁ-జన దెల్లప్రొద్దుఁ దేజంబ...

(పాఠాంతరము):—

క్షమయ తాల్చియుండఁ-గా దెల్లప్రొద్దుఁ దేజంబ...

అర. III. 136. క్షత్రచరిత్రుఁడై పరఁగు-సత్త్వమునన్...

(పాఠాంతరము):—

క్షత్రచరిత్రుఁడై పరఁగు-గర్భమునన్ (గర్వమునన్...)

3. ‘ము-వో’ లకుయతి:—

ఆది. II. 234. ముద, మునఁ దలఁచిన నురగభయము-వొందదు జనులన్.

4. నన్నయభట్టులో ‘ఇంచుక్కు’ యతిలేదు, అనఁగా భావించు, సేవించు అను మొదలైనవాటిలో హల్లుతోనేకాని, అచ్చుతో మైత్రి లేదు. ఇట్లే ‘ఎడు’ వర్ణకము పరమైనప్పుడుకూడా హల్లుతోనేకాని అచ్చుతోమైత్రి లేదు. మామిత్రులు మ-రా-రా-శ్రీ గిడుగు సీతాపతిగారు;

‘ఆది. V. 155. సందియం, బీరమణీయకాంతి నుపమింపఁగ,’

అనిచూపి నన్నయ కిదిసమ్మతమేఅని చెప్పేఁగాని నేనుచూచినచాలాప్రతులలో

“వీరలు దైవశక్తిఁ బ్రభవించినవా రనుటేమిసందియం
బే ? రమణీయకాంతి నుపమింపఁగవచ్చు...” అనే ఉన్నది,

ఇది అప్పకవిచెప్పిన కాకుస్వరయతి అవుతుంది.

ఆది. I. 55. లో “పర్వంబులనేనిటంగృపాయుతమై” అని అఖండయతి అచ్చుప్రతులలో ఉన్నదిగాని “కృపాయుతమై” అని వ్రాతప్రతులపాఠము కలదు,

5. ‘ర-ఋ’ లకు ప్రాసయతిచెల్లును—

ఆది. VII. 86. గారవమున నిచ్చి-యాఋషితోడఁ బుత్తెంచె

6. ‘ఋ-రి’ లకు యతిచెల్లుతుంది:—

ఆది. VII. 132. కృతవీర్యఘనమెల్లక్షప్తిచేసి,

7. ‘ల-ళ’ లకు ప్రాసయతి:—

ఆది. III. 27. అళినీలకుటిలకుం-తలముల కాంతియు,

అర. II. 52. నలునకాని నలిన-దళనేత్ర వరియింప, దట్టై

8. ‘న-ణ’ లకు ప్రాసయతి:—

అర. I. 49. దుర్నిమిత్తముల్ వుట్టిన నిర్ణయించి,

9. ‘ల-ళ’ లకు యతి:—

అర. III 109. తనచేతిపువ్వముల జల్లిన నంతటఁ జెదరి యళియ-ళిప్రకరనిషే, వన మొప్పనున్నయవి,

10. ‘ఃఖ-హ’ లకు యతి:—

అర. IV. 128. సుఖము దుః, ఖంబు నై నెడ విమో-హమునఁ బొందకునికియు...

పట్టిక.

I. స్వరవళులు

అప్పకవీయము	కవిజనాశ్రయము	కావ్యాలంకారచూడామణి	అనంతునిఛందస్సు	సులక్షణసారము	రంగరాట్ఛందము
1 స్వరమైత్రివళి	1 స్వరవళి	స్వరజయతి	స్వరయతి	స్వరయతి(యాపడి)	స్వరయతి
2 స్వరప్రధానవళి	...	...	...	సరసస్వరయతి	
3 లుప్తవిసర్గస్వరవళి	...	...	గూఢస్వరయతి	లుప్తవిసర్గకస్వరయతి	గూఢస్వరయతి
4 ఋవళి	...	...	ఋకారస్వరూపయతి	ఋవళి	ఋయతి
5 ఋత్వసంబంధవళి	...	...	[illegible]	రివడి	

ఆంధ్ర మహాజనసభాహ్వానసంఘసభాసభ్యులు, అధ్యక్షులు, ఆంధ్రమహాజనసభ ఆంధ్రరాష్ట్రీయమహాసభల అధ్యక్షులు, ప్రతినిధులు, చెన్నపురి



President and members of the Reception Committee and Presidents and delegates of the Andhra Mahajana Sabha and Andhra Provincial Conference, Madras

ఆంధ్ర ఖద్దరు ప్రదర్శనము - చెన్నపురి, 17-10-1924



The Andhra Khadi Exhibition, Madras

కార్యనిర్వాహక, ఆహ్వానసంఘములు, ఆంధ్రవిద్యార్థి మహాసభ, చెన్నపురి

Executive and Reception Committee of the Andhra Students' Conference, Madras

హిందూ అసోసియేషనుగ్రంథనిలయ కార్యనిర్వాహకసభ్యులు, ఇంటూరు, గుంటూరు జిల్లా.



Hindu Association Grandha Nilayam, Intur, Guntur Dist.

అప్పకవీయము	కవిజనాశ్రయము	కావ్యాలంకారచూడామణి	అనంతునిఛందస్సు	సులక్షణసారము	రంగరాట్ఛందము
6 ఋత్వసామ్యవళి	...	...	ఋకారవిరతి	...	...
7 వృద్ధివళి	...	వృద్ధివళి	...	వృద్ధియతి	వృద్ధియతి

II. వ్యంజనాక్షర విరతులు

అప్పకవీయము	కవిజనాశ్రయము	కావ్యాలంకారచూడామణి	అనంతునిఛందస్సు	సులక్షణసారము	రంగరాట్ఛందము
8 ప్రాణివిరామము	...	...	...	...	...
9 వర్గయతి	2 వర్గయతి	వర్గయతి	వర్గయతి	వర్గయతి	...
10 బిందుయతి	5 బిందుయతి	సబిందువర్గజయతి	...	బిందుయతి	బిందుయతి
11 తద్భవవ్యాజవిశ్రమము	...	...	తద్భవవ్యాజయతి	జ్ఞావణి	ప్రాకృతాదేశయతి
12 విశేషవళి	...	...	...	...	...
13 అనుస్వారసంబంధయతి	...	...	అనుస్వారయతి	...	...
14 అనునాసికాక్షరయతి	...	...	...	...	...
15 మువిభక్తియతి	...	...	...	...	...
16 మకారయతి	9 పోలికవడి	మకారవళి	పోలికవడి	పోలికయతి, చక్కటియ (తి	పోలికయతి, చక్కటి (యతి
17 మవర్ణవిరామము	...	...	మకారయతి	మావళి	మకారయతి
18 ఋజుయతి	...	...	...	...	...
19 ప్రత్యేకయతి	...	...	దియతి	...	...
20 భిన్నయతి	...	...	భిన్నయతి	అభిన్నయతి, భిన్నయతి	భిన్నయతి
21 ఏకతరయతి	8 ఎక్కటియతి	ఏకతరయతి	ఎక్కటియతి	ఎక్కటియతి	ఎక్కటియతి
22 అభేదయతి	...	...	...	అభేదయతి	అభేదయతి
23 అభేదవర్గయతి	...	...	అభేదవిరతి	...	...
24 ఊష్మయతి	...	...	...	...	...
25 సరసవళి	10 సరసయతి	ఇతరేతరవర్గజయతి	సరసయతి	సరసయతి	సరసయతి
26 సంయుక్తవిశ్రామము	7 సంయుక్తాక్షర (యతి		సంయుక్తయతి	సంయుక్తయతి	సయుంక్తయతి
27 అంత్యోష్మసంధివిరమణం			వికల్పయతి	వికల్పయతి అనునాసిక (వికల్పయతి	వికల్పయతి
28 వికల్పసంధివిరమణము	...	...	యుక్తవికల్పయతి (రేఫయుతయతి)	...	... ...

III. ఉభయవళులు.

అప్పకవీయము	కవిజనాశ్రయము	కావ్యాలంకారచూడామణి	అనంతునిఛందస్సు	సులక్షణసారము	రంగరాట్ఛందము
29 యుష్మదస్మచ్ఛబ్దవిరతి	...	...	...	ఉభయయతి	...
30 పరరూపయతి	... ...	... ...	... ...	సౌభాగ్యయతి శకంధ్వా (దిగణయతి	ఆదేశయతి,శకంధుయ (తి
31 ప్రాదియతి	4 ప్రాదియతి ...	ప్రాదియతి ...	ప్రాదియతి ...	ప్రాదియతి ...	ప్రాదియతి (సం॥మొ.) ప్రాదియతి(ప్ర॥మొ.)
32 నిత్యసమాసయతి (అఖండవడి)	... ...	ఆదేశయతి ...	... ...	నిత్యసమాసయతి,నాదే (శయతి	నఞ్ సమాసయతి, నిత్య (సమాసయతి
33 దేశ్యనిత్యసమాసవిశ్రాంతి	...	దేశీయయతి	నిత్యసమాసయతి	దేశీయయతి	దేశ్యయతి
34 నిత్యయతి	...	...	నిత్యయతి	...	...
35 రాగమసంధియతి	...	(జవరాలు)	...	...	...
36 విభాగవళి	...	...	విభాగయతి	విభాగయతి	విభాగయతి
37 నామాఖండయతి	5 అఖండయతి	(మాచన)	ప్రభునామాంతరయతి	ప్రభుయతి, అఖండయతి	ప్రభునామాఖండయతి, (అఖండయతి
38 పంచమీవిభక్తివిరామం	...	...	...	...	
39 కాకుస్వరయతి	6 ప్లుతయతి	ద్వ్యక్షరత్ర్యక్షరప్లుతాక్ష (రవళి	కాకుస్వరయతి	కాకుస్వరయతి, ప్లుతయతి	కాకుస్వరయతి,ప్లుతయ (తి
40 ప్లుతయుగవిశ్రామము	...		...	...	...
41 ప్రాసయతి	...	...	...	ప్రాసయతి యళవర్గద్వయయతి, (ధానఢి	... ఘుఘ్ యతి

వనలక్ష్మీ వసంతవిలాసము

నేమాన సూర్యప్రకాశ కవిగారు

స్మరవీర సహకార సహకార ఫలవార
రసపూర మదకీరరాడ్విహార,
మసమాన మృదుమాన లసమాన రసపాన
మత్తభృంగవితాన మధురగాన
మతిపల్లవసముల్లసితపుల్ల సుమవల్ల
రీసల్లలితవల్లి కాసమగ్ర
మరవింద నవకుంద హరిచంద నానంద
కరగంధబంధురగంధవాహ
మసమకాంతలతాంతనితాంత మాధ
వీలతాక్రాంత సునిశాంతవీథికాంత
రాంగజాభంగరణసంగతాంగనాభు
జంగ మలరు వసంతవాసరము కరము.

చ. అలికులకేశపాశ సుమహాస లసత్కిసలారుణోష్ఠి యు
జ్జ్వలశుకసూక్తి కుందరద చంపకనాసిక మంజుమంజరీ
లలితకుచాఢ్యయౌచు వనలక్ష్మి యెసంగు చెలంగి మాధవుం
డలరుచు వచ్చె రాగమున సద్దు మహాగమవేద్యమూర్తియై. 2

శా. చేరన్వచ్చిన మాధవుం గని వనశ్రీదేవి శాఖాభుజా
రారాజత్సుమభాజనంబుల మధుప్రాంచన్మహాపాద్యమున్
సారోదారపరాగగంధమును కింజల్కాక్షతల్ నించి యిం
పారం బూజయొనర్చె మంజుశుకవాక్యస్ఫూర్తి శోభిల్లగన్. 3

చ. కనకలతావితానకలికాకులదీపము చారుకీరతో
రణము లతాంతకల్పితవిరాజితతల్పము పల్లవావళీ
వినుతవితానమై విపినవీథి మనోహరకాననేందిరా
ఘనతరకేళికాగృహనికాయము భంగిఁజెలంగె నయ్యెడన్. 4

చ. మధుపవినోదనాద పరమశ్రుతియున్ మదకీరశారికా
త్యధిక విరావతాళనికరార్భటియుం గలహంసకోకవా
క్ప్రథుతరమర్దలధ్వనియుఁ బెంపలరం బికగాయకావళుల్
మధురమనోజ్ఞగీతములు మానుగఁబాడెఁ గల స్వరంబునన్. 5

సీ. తరుణారుణప్రభాభరణారుణకిసాల
ముల లోలపికజాలముల కొసంగి
తాంతకాంతలతాంతకుంతసంతానంబు
ననురక్తిఁ గుసుమసాయకున కొసఁగి
నిష్యందమకరందనిర్ఝరసందోహ
ముల తుందిల ఖిళిందములకుఁ గూర్చి
మధురరసాధారమంజులఫలవార
ములసారమదకీరములకు నిచ్చి
బంధురసుగంధ గరిమల గంధవాహ
పోతముల కొనగూర్చి ప్రభూతవిపిన
పాళి సురసాలములు సురసాలములయి
భాసిలెను లీల నమ్మధుమాసవేళ. 6

సీ. విరహిసంచయముల వేటాడ వెడలిన
కుసుమాస్త్రుని తుపాకిగుండ్లనంగ
నెనరు పెం పొనరఁ గాననలక్ష్మి విరునిపై
పరపిన దృక్పరంపర లనంగ
లలి మాధవుఁడు వనలక్ష్మి కొసంగిన
సరిలేని నీలంపు సరులనంగ
నురుమంజరీస్తన భరమునఁ దగులతా,
తరుణులకుటిల కుంతలము లనఁగఁ
గ్రొవ్విరుల తేనియలఁ ద్రావి క్రొవ్విక్రొవ్వి
యొడలెఱుంగక కొమ్మల నోలివ్రాలి
తావులంటుచు మధురగీతములఁ బాడు
చలరె మధుపంబు లపుడు వనాంతరముల. 7

కం. పల్లవితాశోకములును
ఫుల్లసుమాంచత్పలాశములును వనములం
బెల్లు వెలిగించుచును విల
సిల్లె మనోజప్రతాప శిఖిశిఖలగతిన్. 8

సీ. మల్లెపూవుల వ్రాలి మకరందమును గ్రోలి
మెదలుచునుండు దుమ్మెదల దండు
ఎలమావులను డాసి తలిరుటాకులు మేసి,
లలిఁ గూయు గండుకోయిలలపిండు
మావిపండ్లను మెక్కి మదమెక్కి కడునిక్కి
చెలువలరారు రాచిలుకబారు
పురివిచ్చి యాడుచుఁ బొరిఁగేక లిడుచునె
మ్మి గరంబు గ్రాలు నెమిళ్లచాలు
పొగడపూవుల తావియుఁ బొన్నపూల,
పుప్పొడియుఁ గొని దిక్కులు నుప్పరంబు
గప్పుకొని యొప్పు చల్లనిగాలిగలిగి
యలరె వనులెల్ల నవ్వేళ నసమలీల, 9

3 గ్రంథ విమర్శనము.

కనుపర్తి అబ్బయామాత్యుఁడు

చింతలపూడి శేషగిరిరావు గారు

కవిప్రశంస

ఈకవి యాఱువేలనియోగిబ్రాహ్మణుఁడు. కౌండిన్యగోత్రుఁడు. తండ్రి రాయనమంత్రి. తల్లి నరసమాంబ. కొండవీటి సీమలోనికనుపఱ్ఱుగ్రామము నివాసస్థలము. ఇతఁడు పదునెనిమిదవశతాబ్దమధ్యమున నుండినవాఁడు. ఆశతాబ్దమునఁగల ప్రబంధకవులలో నితఁడు మిక్కిలిప్రౌఢుఁడు. ఈయన యనిరుద్ధచరిత్ర, కవిరాజమనోరంజనమను రెండు ప్రబంధములను రచించెను. కవిరాజమనోరంజనమునకే పురూరవశ్చరిత్ర మనినామాంతరము గలదు. ఈతనితాత ముత్తాతలు కొండవీటిరాజులకడ మంత్రిపదవు లలంకరించిరి. కవితాను ప్రథమమున రచియించిన యనిరుద్ధచరిత్రమందు తనతాతయైన యబ్బయ్య కొండవీటిరాజులమన్ననకుఁ బాత్రుఁడైనట్లు వ్రాసికొనెను. కాని యీతనికాలము నాఁటికిఁ గొండవీటి రాజ్యము దురుష్కు లాక్రమించియుందురు. ఈ కారణముచేతనే పిమ్మట రచించిన కవిరాజమనోరంజనమం దాప్రశంస చేయఁడయ్యె. ఈకవికి మంగళగిరి నృసింహస్వామి యిష్టదైవము. ఈతఁడు రచించిన రెండుప్రబంధముల నిలాతలనేతల వర్ణించులాఘవమునకుఁ బాల్పడక మంగళాద్రినృసింహునకే యంకితమిచ్చి కృతార్థుఁడయ్యెను. నిరంతరదారిద్ర్యపీడితుఁడైనను నిజదారసుతోదర పోషణార్థమై తుచ్ఛసంపదకొఱకు నరస్తుతి చేయుట కేమాత్ర మిచ్చగింపక తనయుద్గ్రంథముఁ బరాత్పరుఁడైన భగవంతునకే యంకితమిచ్చి కృతార్థుఁడైన పోతనయోగీంద్రుని మార్గ మీకవి యవలంబించెను. ఈవిషయమున కవివాక్రుచ్చిన వాక్యము లారయుఁడు:—

"క. చదువులకు మేర యెయ్యది, చదివినమాత్రంబె చాలు సరసవచస్సం
పదఁ దాన్నేర్చినకొలఁదిని, యదనఁ గవితఁ జెప్పి హరికి నర్పింపఁదగున్.

క. భగవంతునిసద్గుణములు, పొగడువివేకంబె తమ కపూర్వైశ్వర్యం
బగుట నరస్తుతిసేయరు, జగతిన్ సత్కవులు తుచ్ఛసంపదకొఱకై.

మ. హరినామాంకితకావ్య మెట్టిదయిన న్నానందమై సజ్జనా
దరణీయంబగుఁ బుష్పమాలికలలో దారంబుచందంబునన్
నరనామాంకితమైనకావ్యము రసోన్నత్యస్థమయ్యు న్నిరా
కరణంబై చను హీనజాతిపురుషుం గైకొన్న వేశ్యంబలెన్.

చ. కృతులు నిజాంకితంబు లొనరించిన నిష్టధనంబు లిచ్చి స
మ్మతిఁ బ్రభువుల్ కవీశ్వరుల మన్ననసేయుట కీర్తిఁగోరి ని
శ్చితమతి దేవతాస్తుతియె సేయుకవీంద్రుల నాదరించి స
త్కృతి యొనరించు సత్ప్రభునికీర్తికిఁ గీర్తి ఘటింపకుండునే." (అనిరుద్ధ).

"గీ. ప్రాజ్ఞులు ప్రబంధకల్పనాపాటవంబు,
గలుగుటకు సత్ఫలంబుగాఁ దలఁచి కృతులు
చేయుచుందురు జగదేకనాయకునకు
నచ్యుతున కంకితముగఁ గృతార్థు లగుచు.

క. ధాతలకు ధాత భువన, త్రాతలకున్ ద్రాత శౌరి రక్షకుఁడట యా
దాతలదాతన్విడిచి యి, లాతలనేతల వరించులాఘవ మేలా."

(కవిరాజ)

కవి రచించిన రెండుప్రబంధములందును కేవల కల్పనాకథలు కృత్రిమరత్నము లనియెంచి 'ప్రాచీనకవి క్వచిదుపసూచితకథను' దీసికొని తనరచనసొంపున కనకఘటితరత్నమువలె పాఠకులచిత్తము లలరించునట్లుచేసెను. ఈకవికి సాహిత్యమునందేకాక సంగీతమునందును, జ్యోతిషమునందును, సాముద్రికమందును, వైద్యమందును, బ్రవీణతగలదు. సంగీతమునందుఁ బ్రవీణతగలదనుటకు నిదర్శనము:—

"క. శ్రీమంగళగిరివరసిం, హామేయకృపావిజృంభితాచ్ఛలకవితా
శ్రీమంతుఁడ గానకళా, ధీమంతుఁడ దేవతాస్తుతివ్రతపరుఁడన్"

(కవిరాజ)

జ్యోతిషము:—

"గీ. అతనికన్యా సమాగమస్థితితదీయ,
మిథునవర్తనమును బెంపుమిగిలియుండె

బుధుని కన్యాసమాగమమిథునవర్త,
నములు పెంపు వహించుట నైజము కద.

చ. ఇనఁ డుదయించువేళ నమరేంద్రగురుప్రముఖగ్రహంబులా
తతకళలన్వెలుంగ హిమధాముని జూచుచునుంటఁజేసి ని
ర్జితరిపుఁడై ధరాస్థల మశేషము నేలెడు సార్వభౌముఁడై
యతులితకీర్తి నొప్పెడు మహావిభవంబునఁ బెక్కువర్షముల్."
(కవిరాజ)

సాముద్రికమందుఁగూడ దనకుఁ బ్రవేశముగలదని చూపుటకే యనిరుద్ధచరిత్రమందు గ్రంథాంతమున నిష్కారణముగ నారదుని బ్రవేశపెట్టి యాతనిచే యనిరుద్ధున కతనిపుత్రుని భావిదశఁ జెప్పించెను. ఈభాగమును వదలివైచినను కథావిధానమున కేమాత్రము భంగము వాటిల్లదు.

వైద్యము: —

"గీ. వాతపిత్తధ్వంసనసరసాత్మ్య వటులునౌష,
ధంబు నాగేంద్రమనుమంత్రితంబుఁ జేసి
వలయు నీపైఁ బ్రయోగింప మలయపవన,
మందు మంత్రంబులనుగాని మట్టుపడవు.

శా. మార్తాండౌషధసేవచేతను జగన్మర్త్యుండు ప్రాలేయశీ
తార్తిం బాసి తదీయవైకృతివిదాహంబొందఁ దద్బాధ ని
ర్వర్తింపం గ్రియచేసె యుక్తిచెలువారన్ బూర్ణచంద్రోదయ
స్ఫూర్తిం గాలభిషగ్వరుండుపై పైజ్యోత్స్నారుచుల్ దేరగన్"
(కవిరాజ)

ఈకవికిఁ దనగ్రంథములు సమకాలికులయనాదరణకుఁ బాత్రములగుననియు సర్వవ్యాప్తము కావనియుఁ గొంతసందేహముకలదు. ఇతఁడు తనపుస్తకవ్యాప్తికొఱకుపోద్ఘాతరూపముననుకుకవినిందారూపమునను నెంత ప్రయత్నించెనో చూడుఁడు:—

"చ. చతురకవిత్వతత్త్వపటుసంపద యొక్కరిసొమ్ము గాదు భా
రతిదయ సౌధవార్ధివిరాజితమానసముల్ ఘటంబు లా
యతముకొలంది లబ్ధమగునయ్యమృతం బటుగాఁదలంచి య
ద్యతనకవీంద్రులార ! కృపదప్పక మత్కృతి నాదరింపుఁడీ."
(అనిరుద్ధ)

"తే. గీ. కాళిదాసాదులకునైనఁ గలవు తప్పు
లనిరి పెద్దలు మాదృశులనఁగ నెంత
తప్పుగల్గిన దిద్దుఁడీ యొప్పుగాను
బాలునకు బుద్ధి నేర్పనభంగిఁ గవులు;

చ. సుకవుల సూక్తులందు సరసుల్ నెరసుల్ వెదుకంగఁబోరు మ
క్షికవితతుల్ వ్రణంబు పరికించుగతిన్ గొదవల్ గణించుటల్
కుకవులనైజబుద్ధి తెరలోఁ గనుచొప్పున బొమ్మలాడఁగా
నొకకడ హాస్యపుం బ్రతిమ లుండవె పెక్కులు వెక్కిరించుచున్.

తే. భగవదర్పితకావ్యంబుపట్ల నెరసు
లున్న దూషింపవలదు మాయన్నలార!
ఘనకిరీటంబు ధరియించు కొనినతలకు
సుల్లు లెక్కలువెట్టుట చొప్పుగాదు."
(అనిరుద్ధ)

"ఉ. ఎవ్వరి కెంతబుద్ధి పరమేశుఁడు దాఁ గృపఁజేసె నట్టిదై
నివ్వటిలున్ గవిత్వరుచి నేరుపు చాలిన చాలకుండినన్
నవ్వక వర్తమానకవినాథులు చేకొనరయ్య! మత్కృతిన్
బువ్వులు గందకుండ రసముంగొను తేటులవంటి నేర్పునన్."
(కవిరాజ)

ఈ క్రిందిపద్యమున లాక్షణికులయందు దోషారోపణగూడ గలదు:—

"ఉ. చెల్లునటంచు నొక్కకవి చేసినలక్షణ మొక్కరివ్వలన్
జెల్లమిఁజేసి తారొకటి చెప్పఁగ ఛాందసవిస్తరంబు సం
ధిల్లుటఁ గావ్యశంక లవనిన్ నలుచయ్యె రసజ్ఞులార! నా
యుల్లపుసౌధవీథి గొలువున్న సరస్వతి సత్యవాణి నా
తల్లి యొసంగుపల్కులివి తప్పులు సేయక చిత్తగింపుఁడీ!

చ. పలుమఱుఁ దప్పులే వెతకఁ బాల్పడి యుండుటఁగాక దుష్కృతుల్
తెలియఁగఁజాలు రెట్లు రసదీపకకావ్య కళారహస్యముల్
తలఁపఁ బ్రపూతిహేయ కలితవ్రణశోధనవాంఛగాక యీఁ
గలకుఁ బటీరచర్చిత సుగంధతనుస్థితి బుద్ధిఁగల్గునే.

మ. చతురుల్ పూర్వకవీంద్రు లన్నిటను నేస్వల్పజ్ఞుఁడన్ స్వామికిన్
హితమో కాదో మదీయకావ్యమని నా కేలా విచారింప న
గ్రతనూజుల్ వ్యవహారకర్త లయినం గానీ కడుం బాలుఁడౌ
సుతుఁడవ్యక్తపుమాట తండ్రి కొదవించుంగాదె యానందమున్."
(కవిరాజ)

ఇంతటితో విరమింపక గ్రంథాంతములం దిట్లు పురాణఫక్కిని వాక్రుచ్చెను:—

"కం. జననాథ! యిట్లు నాచే, వినిపింపఁగఁబడిన రసవివేకనిధానం
బనిరుద్ధచరిత్రము వ్రాసినఁ జదివిన వినిన నరునిఁ జెందు శుభంబుల్."
(అనిరుద్ధ)

"కం. కవిరాజమనోరంజన, మవునన వక్తకును శ్రోతకతిశుభదంబై
భువినాచంద్రార్కముఖఖ్యాతివెలుంగఁ బుధూరవశ్చరిత్రమదనఘన్."
(కవిరాజ)

ఈతఁడు వ్రాసిన రెండుప్రబంధములలో ననిరుద్ధచరిత్ర బాల్యమున వ్రాయఁబడినదగుట, పిమ్మట వ్రాసినకవిరాజమనోరంజనమంత ప్రౌఢముగ లేదు. కాన ప్రస్తుత మి

రుద్ధచరిత్రమును వదలి వయసుముదిరినపిమ్మట నితని కవితాలలామ బాలత్వమునువదలి ప్రౌఢత్వమును దాల్చిన వెనుక వ్రాసిన కవిరాజమనోరంజనము నించుక విమర్శింతము.

కవిరాజమనోరంజనము

కవిరాజమనోరంజన మీప్రబంధమునకు సార్థకనామము. వసుచరిత్రకుఁబిమ్మట గొన్నిపిల్లవసుచరిత్రలు బయలుదేరెనుగాని దీనికిఁదుల్యమగు ప్రౌఢప్రబంధము లొకటిరెంటికంటె నెక్కుడు గాన్పింపవు. ఈకవిరాజమనోరంజనము భావములప్రోవు. అలంకారములగని, వర్ణనల కాటపట్టు. జాతీయములపేటిక. లోకోక్తుల కాలవాలము. ఇందుఁబ్రతిపద్యమును భావగర్భితమై మృదుపదగుంఫితమై, అలంకారసహితమై, ధారాశుద్ధిగలిగి విరాజిల్లుచున్నది.

కథాసంగ్రహము

పురూరవసభామందిరమునకు నారదుఁ డేతెంచి యతనికిఁ గొంత వేదాంతమును రాజనీతియు నుపదేశించి యమరావతికిఁ జనెను. ఇంద్రుఁడు నారదుని విశేషములానతిమ్మని వేఁడెను. ఇమ్మునీంద్రుఁ డమ్మహేంద్రునకు 'శ్రోతవ్యవార్తాలాలిత్య వచస్సుధారససుధారాపూర్తిని' విశేషముల సంశ్రవణం బొనర్చెను. అందు ప్రస్తావవశమున పురూరవునివృత్తాంతముగూడ గొంత ముచ్చటించెను. ఇంద్రుఁడు నారదుని పురూరవునిపూర్వవృత్తాంతము సవిస్తరముగఁ జెప్పుమని ప్రార్థింప నాతఁ డిట్లు మొదలిడెను:—తారావిధులకు బుధుఁడు జన్మించెను. బుధున కిలాకన్యయందు పురూరవుఁడు గలిగెను. పురూరవుఁడు వసిష్ఠునిచే విద్యాభ్యాస మొనరింపఁబడి యుక్తవయసున పట్టాభిషిక్తుఁ డయ్యెను. పిమ్మట దిగ్విజయయాత్ర మొదలిడెను. నారదుఁ డీదిగ్విజయయాత్రను వర్ణించుసమయమున నదికర్ణపేయముగ నాకర్ణించినయూర్వశికిఁ బురూరవునియందు వాంఛవొడమెను. భూలోకమున మిత్రావరుణులు తపస్సు చేయుచుండఁ దత్తపోభంగమునకై యింద్రుఁ డూర్వశినిబంపెను. ఊర్వశియాతపోధనులచే శాపగ్రస్తయై పిమ్మటఁ బురూరవునిఁ గూడెను. దీనికిఁ బూర్వ మూర్వశి పురూరవునిచే రెండువరములఁబడసెను. 'తాను మక్కువతోఁ బెంచిన జోడుతగళ్లను దస్కరు లపహరింపఁ గూడదు. పురూరవుఁడు విగతవస్త్రుఁడై తనకుఁ గన్పింపరాదు. సమయభంగముజరిగిననాఁడు తా నింద్రలోకమున కేగెద'నని చెప్పెను. పిమ్మట నట్లేజరిగెను. ఊర్వశి గర్భధారిణియై పురూరవుని తేజస్సున నాయువనుపుత్త్రుని గనెను. పురూరవుఁ డూర్వశీవియోగమునకోర్వఁజాలక గంధర్వులను వేఁడ వారూర్వశీరూపముగల యగ్నిస్థాలియను యువతి నిచ్చిరి. పురూరవుఁ డీమోసము కనుగొని పురందరప్రముఖదేవతల నాశ్రయించి వారిచే నూర్వశిని బడసి నరసురలోకంబుల యథేచ్ఛావిహారంబుల జరియించున ట్లనుగ్రహింపఁబడిరి. పిమ్మట శ్రుతాయువు, సత్యాయువు, జయుఁడు, విజయుఁ డను పుత్త్రులు కలిగిరి. వీరుగాక నరణులయందు హవ్యవాహనుఁడు జన్మించెను.

ఇదిగాక తారాశశాంకవిజయము, యిలాకన్యకథ, ఊర్వశీ పూర్వవృత్తాంతము, కుమారవన వృత్తాంతము, మొదలగు నుపకథలు గలవు. ఇవియన్నియుఁ గలిపి చదువునపుడు వస్త్వైక్యమునకు భంగము వాటిల్లినట్లు గానిపించునుగాని కథావిధానమునఁ గవి యీయుపకథల మిగులనేర్పుతో నతికెను. శేషము వేంకటకవియొక్క ప్రబంధమున వివరించిన తారాశశాంకవిజయకథ నీకవి రెండుమూఁడుపుటలయందు మిగుల హృద్యముగ వివరించెను.

కథాసంవిధానమందలి లోపములు

కథావిధానమున నొకటిరెండుచోట్ల కవి పప్పులోఁ గాలువైచినట్లు తోఁచుచున్నది. పురూరవుని సరియగు చరిత్ర ద్వితీయాశ్వాసముతోఁ బ్రారంభమగును. గ్రంథమందలి ప్రథమాశ్వాసము దీసివైచినను కథ కెట్టిభంగమును వాటిల్లదు.

విమర్శనసౌకర్యముకొఱకీ గ్రంథమును రెండు ఖండములుగ విభజింపవచ్చును. ఊర్వశీపురూరవసమాగమమునకుఁ బూర్వకథను పూర్వఖండమనియు నుత్తరకథ నుత్తరఖండమనియుఁ బిలువవచ్చును. పూర్వఖండమును పంచమాశ్వాసముతుదివఱకు విపులముగవర్ణించి యుత్తర

ఖండమును గ్రంథాంతమునఁ గొలదిపద్యములలోనిమిడ్చి త్వరత్వరగఁ జెప్పివైచెను. అక్కతన తుదిభాగము త్రుంచి వైచినట్లుండి విషయవిభాగనిర్ణయమందుఁ గవికిఁ గలలోపమును వెల్లడిచేయుచున్నది. పూర్వఖండమున గల పుష్పాపచయాదివర్ణనల నంతదీర్ఘముగ సాగదీయకున్న నిట్టిలోపము వాటిల్లెడిది కాదు.

వైవస్వతమనువు మిగుల శ్రమపడి పొందిన పుత్రుఁడు సుద్యుమ్నుఁడు వేటకు వెళ్లెను. పిదప కుమారవనముఁ జొచ్చి శంకరునిశాపవశమున మరల నిలాకన్య యను యువతిగ మారెను. అంతట బుధునియాశ్రమమున కేగి యాతనిగూడి పురూరవుఁడను పుత్రునిఁ బడసెను. పిమ్మట వసిష్ఠునివేఁడ నాతఁడుఁ శంకరునిఁ బ్రార్థింప నతఁడు బ్రత్యక్షమై యొకనెల పురుషుఁడుగ నొకనెల యువతిగ నుండునట్లు వరమిచ్చెను.

అప్పుడు పుత్రుని వెంటఁ బెట్టుకొని సుద్యుమ్నుఁ డింటికి వెడలెను. ఇంతకాలము వేటకుఁబోయి రాక తడసినపుత్రుని జాడనరయక యిప్పుడు వైభవముతో వైవస్వతుఁ డెదురేగుట దొంగలుపడినయారునెలలకుఁ గుక్కలు మొఱిగినట్లున్నది.

నదీతటమున గంధర్వులు తగళ్ల నపహరించినపుడు కొంతదూరము వెన్నంటిపోయి వారితోఁ బెనఁగులాడి పురూరవుఁడు వస్త్రవిహీనుఁడయ్యెను. విగతవస్త్రుఁడై యాతఁడు పోయినంతదూరము, మఱల వెనుకకుఁ దిరిగి యూర్వశియొద్దకు వచ్చునపుడు మార్గమధ్యమున నొకసారియైనను తనదిగంబరత్వమును జూచుకొనకుండుట మఱియొక లోపము.

రసపోషణ

కవి ప్రథమముననే 'వీరశృంగారరసాదిలీలల ప్రగల్భతకుఁ బుధులౌననంగ వి,స్తారము సేయఁగాఁదగిన సత్కథ' నేరి తీసికొనెను. మిగిలినరసములు కొంతవఱ కచ్చటచ్చటఁ గానిపించుచున్నను బ్రబంధమున శృంగారము స్థాయిరసము. తనకువీలైన ప్రతిసందర్భమునను గవి శృంగారమునుఁ జొప్పించెను. ఈశృంగారము మొదట తారావిధులసందర్భమునను, పిమ్మట పార్వతీశంకరులవిషయమునను, తదుపరి నిలాకన్యాబుధుల విషయమునను అనంతర మూర్వశీమిత్రావరుణులవిషయమునను, అటు పిమ్మట నాయికానాయకులైన యూర్వశీపురూరవులసందర్భమునను బరిపూర్ణతఁ గాంచెను. కవికి శృంగారవర్ణనమున నల్లేరుమీఁదిబండినడక కాని యిచ్చటను గవి మితమెఱుఁగక కేవలము పచ్చిశృంగారమును వర్ణించెను. ఇతఁడు కొన్నిచోట్ల ప్రథమసురతమును వర్ణించుటతోఁ దనివితీరక గర్భధారణమును, గర్భవతిని, గర్భవతిసంగమమును, బాలింతరాలితనమును, 'ప్రసవితానంతరద్వితీయమానసమాగమాధిక్యసుఖమును'గూడ వర్ణించెను. ఈ సందర్భమున నీపద్యము లెంతయేవగింపును గలుఁగఁజేయుచున్నవో చూడుఁడు:—

"సీ. పాలుబ్బుబిగువుగుబ్బలనెమ్మొనలకీవి
పసపంటుపయ్యెదపై నటింప
కాయంపుముద్దలకారంపుఁదావు లా
స్య నిసర్గవాసన నలమికొనఁగ
నడుమున దిటముగ వడిఁ జుట్టికట్టిన,
బంగారుమైజారు కొంగు దనర
నుల్లిపూసలపేరు పులురుమంజిముత్యాల
కుతికంటుదాపునఁ గొమరుమిగుల
గీ. బ్రసవసమయపరిశ్రాంతి బడలియున్న
యంగకములకు నొకవింత యందమెసఁగ
జూడఁదగియుండె నప్పు డాసుదతియందు
లాలితంబైన బాలింతరాలితనము.

సీ. అర్ధక్షణంబైన నంతరాయములేని
కౌఁగిలి యత్నసంఘటితమయ్యెఁ
గుచపీడనంబు చేకొలఁది సారెకుఁజేయు
మమత హస్తస్పర్శమాత్రమయ్యెఁ
గపురవీడ్యపుఁదావిఁ గ్రమ్ముచుంబనలబ్ధి
కటువస్తుపరిమళకలితమయ్యె
ఘుటచక్రపుంభావనటనలఁజూపునే
ర్పులకుఁ జొక్కుట లపరూపమయ్యె
గీ. నతనిహృదయంబు పూర్వహర్షానుభవతఁ
బొదలె. బాలింతరాలి సంభోగకేళి
నలవియే యెంచఁ బ్రసవితానంతరద్వి
తీయమానసమాగమాధిక్యసుఖము."

ఇతఁడు శృంగారము నచేతనములైన తరులతాదులకుఁగూడ నంటఁగట్టెననుటకు రెండుదాహరణములు:—

"మ. శుకచంచూపుటఘాతరేఖలకతన్ సొంపొందు శాఖావలం
బక జంబీరఫలద్వయంబుఁ గని కొమ్మా! చూచితే ప్రౌఢనా
యకునిం గూడిన బాల చన్గవకు సామ్యంబయ్యె నౌనంచు నొ
క్కకురంగేక్షణ చూపెఁ దోడిచెలికిన్ గందర్పుఁ డగ్గింపఁగన్.
మ. లతకూనల్ గడుపెంపుమీరి ఋతువేళాపుంరతిక్రీడ సం
తతి గల్గన్ ఫలగర్భభారములఁ దెందంబోలుఁ గాకున్నలం
బితరోలంబకదంబనీలిమము గన్పింపన్ గతంబేమి న
వ్యతరాంతర్మకరందదుగ్ధ సుమనచ్ఛాంచత్కుచాగ్రంబులన్."

ఇంక నిట్టివి గలవుగాని స్థలసంకోచమునకై వెఱచి విడిచెద.

పాత్రౌచిత్యము

ఉపకథలనువదలి యొక్కపురూరవ శ్చరిత్రమునే తీసికొనిన నందు వచ్చు ముఖ్యపాత్రలు నాయికానాయకులైన యూర్వశీపురూరవులు, వారలసంయోగకర్తలగు నారదశుకదంపతులు. నాయికానాయకపాత్రలు బాగుగ పోషింపఁబడినవి. నాయకుని విషయమునఁ గథావిధానమునఁ దెలుపఁబడినలోపముదప్ప వేఱెద్దియు లేదు.

నారదుఁడు ప్రథమాశ్వాసమునఁ బురవర్ణనానంతరము ప్రవేశించి పురూరవునకు రాజనీతి మిగులనేర్పుతోఁ గఱపెను. ఈపట్టునఁ జూపఁబడిన రాజనీతిచతురతఁ జూడఁ గవికి నామాంతమునఁ గల యమాత్యశబ్దము సార్థకముగఁ దోఁచుచున్నది. పురూరవుని వైరాగ్యమును నారదుఁ డుపదేశించిన నేదాంతమునుఁ జూడ నిధి రచియించినది శృంగారప్రియుఁడైన మనకవియేనా యని యబ్బురము దోఁపకమానదు. సంకుసాలనృసింహకవి చెప్పినట్లు శృంగారవర్ణన చదివిన యోగి భోగిగను వేదాంతవర్ణన చదివిన భోగి యోగిగను తప్పక మారును. ఈపట్టునగల వచనములు పోతనమహాకవి రచించిన సప్తమస్కంధములోని వేదాంతవిషయముల వర్ణించువచనములజ్ఞప్తికి రప్పించును. మఱల నారదుఁ డింద్రసభయందుఁ గన్పడి ప్రసంగవశమున నింద్రునకుఁ బురూరవవృత్తాంతము వినిపించెను. పిమ్మట పురూరవునిశౌర్యప్రతాపాదులు వర్ణించి యూర్వశికిఁ బురూరవునిపై వాంఛ పొడమునట్లు చేసెను.

శుకమిథునము:— శృంగారనైషధమందలి శ్రీనాథునిమరాళమును జూచియుఁ బ్రభావతీప్రద్యుమ్నమందలి పింగళిసూరన శుచిముఖినిఁ జూచియు నితఁ డీశుకమిథునమును బ్రవేశపెట్టెనుగాని వానియంతప్రాముఖ్యము వీనికి లేదు. ఈమిథునమునకు 'శారదారమణి ముంజేతిపైనుండు రాచిలుకతోడి బాంధవ్యము' గలదు. ఇందలి శుకము త్రికాలవేది. మన్మథవికారమునకు లోనైన యూర్వశికిఁ జెలికత్తె లుద్యానవనమున శిశిరోపచారములు సలుపుచుండ నీమిథునము ప్రత్యక్షమై యూర్వశి పాకశాసనునియోగమున భువికేగినపుడు పురూరవుఁ డీమెపైఁ గూర్మివహించునని జ్యోతిషముఁ జెప్పి యాశీర్వదించును. పిమ్మట యూర్వశి భూలోకమునకు వచ్చి పురూరవసమాగమోపాయ మన్వేషించుచుండ నామెరూపపట మతని యుద్యానవనమున నుంపుడని యుపాయముఁ జెప్పెను. కవిసార్వభౌమునిహంసయు సూరనశుచిముఖియు నాయికలతోడనే పరిచయముఁ గలిగియుండక నాయకులయొద్దకుఁగూడ నేగి యన్యోన్యానురాగ ముదయించునట్లు జేసినవి. కాని యీమిథున మట్లొనర్పలేదు.

వనపాలకులు పురూరవునితో భాషించిన జాతీయము లౌచిత్యసూచకములు:—

"గీ. సామివారితోఁటలో మిద్దెముంగలి
యరుగుమీఁద నుండె నాడ కెవఁడు
దెచ్చిపెట్టినాఁడొ దేవరా! యెఱుఁగము
కానరాదు వింతమానిసడుసు."

అనుకరణము

ఈకవి పూర్వకవుల నచ్చటచ్చట ననుకరించినను మక్కికిమక్కి గ్రుడ్డియనుకరణగాదు. కొంతవఱకు మార్పుచేసి నేర్పుతో ననుకరించెను. కొన్ని యుదాహరణలు:—

"తే. వానిఁ గలలోనఁ గానని వనజముఖియు
వానిమార్పునఁ జేర్కొని మానవతియు
వానిఁ గా నాత్మభావించి వరునిఁ గవయ
నప్పళింపని సతియు లేదయ్యెనచట." (నైషధము)

"మ. తమప్రాణేశులు గారవింపఁగ సెలంతల్ నిండుకౌఁగిళ్ల నం
దముగా నుండియు నప్పురూరవునిసౌందర్యంబు భావింతురు..."
(కవిరాజ)

"చ. ఇతఁడు దరిద్రుఁడౌననుచు నేర్పడ నర్థి లలాటపట్టికన్
శతధృతి వ్రాసినట్టిలిపిజాల మనర్థముగానియట్లుగా

వితరణఖేలనావిభవవిభ్రమనిర్జితకల్పభూరుహుం
డతఁడు దరిద్రతాగుణమునందు దరిద్రునిఁజేయు నాతనిన్."
(నైషధము)

"మ. "అయ మర్థి జన"యంచు యాచకలలాటాంతస్థలిన్ బ్రహ్మ ని
ర్ణయతన్ వ్రాయ వసించునట్టి లిపియర్థంబున్ విశేషాన్వయ
క్రియగా నర్థమవారిగా నొసఁగి యర్థిం జేయు వాగీశు వ్రాఁ
తయు నాత్మీయవితీర్ణియు న్నిజముగా ధాత్రీశు నేర్పెట్టిదో."
(కవిరాజ)

"సీ. కోరి లీలాగేహకుడ్యభాగంబుల,
వ్రాయుదు రమ్మహీశ్వరునిమూర్తి
వ్రాసి కన్యాత్వగౌరవము వీసరవోవ
దర్శింతు రనురాగతరళదృష్టి
దర్శించియతని కేఁదగఁదునో తగనోయం
చించుకించుక సంశయింతురాత్మ
సంశయించి కరాంబుజములఁ గ్రొమ్మించట
ద్దము లెత్తిచూతురు తమ్ముఁదారు
తే. రాజకన్యలు జగతి నాక్రమమునందు
గందు వారల నిట్టూర్పుగాడ్పు వేఁడి
ముకురములు, చారుమోహనమూర్తి యనఁగఁ
బరఁగు దమయంతిచేతి దర్పణముదక్క." (నైషధము)

"సీ. అమ్మహారాజు నృత్తాంత మాసక్తితోఁ
జెవియొగ్గి వినని రాజీవగంధి
విని వానిభువనమోహనవిలాసస్ఫూర్తి
సారె భావింపని చంద్రవదన
భావించి యతనిసంపర్కంబునకుఁ
జాల ముచ్చటపడని సమ్మోహనాంగి
ముచ్చటపడి చిత్తమున వెన్నవలెఁ గరం
గుచుఁ దన్మయతఁ గీల్కొననిరమణి
తన్మయతచేత నార్ద్రికందర్పగేహ
యగుచుఁ దెలివొంది యసురుసు రనని వనిత
గానఁబడదయ్యె సురగణికాజనంబు
లో నొకర్తైనఁ దత్సభాస్థానమునను." (కవిరాజ)

"సీ. ....
గ్రహణవేళలయందు రాహువాహరించి,తృప్తిమైగట్టునఁ ద్రేచెనేని
....
.............................." (నైషధము)

"క. ఇట్టిందురు మట్టిందురు, వెట్టులు నీలోనినలుపు విషరాశిసుమీ
జుట్టుకొని నిన్ను రాహువు,గట్టునమఱిత్రేన్పకున్నె కాకున్న శశీ!"
(కవిరాజ)

"సీ. నలినసంభవువాహనమువారువంబులు
కులముసాములు మాకుఁ గు వలయాక్షి!
....
.............................." (నైషధము

అను పెద్దనయనుకరించిన పద్యమునే యీకవిగూడ నిట్లనుకరించెను:—

"సీ. మానివాసము ముక్తిమానివాసంబైన
బదరికావనసీమ భామలార!
మామైత్రి యలకరామామైత్రిఁ బేరైన
శుకతల్లజముతోడ సుదతులార!
మాయింపు ఖేదముల్ మాయింపు భగవత్క
థాప్రసంగంబులు తరుణులార!
మానేత్రములకు సుమానేత్రజాదిలో
కములు దృశ్యంబులు కాంతలార
మానిజగతి దుస్సంగతిమానిజగతి
సత్ప్రిచారత నుండుట సకియలార
మామహితప్రోక్తి వినుఁడు సమాహితమున
మీకు శుభవార్త పలికెద మెలఁతలార!" (కవిరా

పైపద్యము నైషధమందలి హంసపలికినదియు; నీపద్య మీగ్రంథమందలి శుకము పలికినదియు. పెద్దనయనుకరించిన నైషధములోని శ్రీనాథునిదైన యీక్రింది హృద్యమగుపద్యమును గూడ నీకవి యనుకరించెను:—

"మ. కమలేందీవరషండమండితలసత్కాసారసేవారతిన్
గమికర్మీకృతనైకనీవృతుఁడనై కంటిన్ విదర్భంబునన్
రమణిన్, బల్లవపాణి, పద్మనయనన్, రాకేందుబింబాననన్,
సమపీనస్తని, నస్తినాస్తివిచికిత్సాహేతుశాతోదరిన్."
(నైషధము)

"శా. ధ్యానానందనిమీలనంబులగు నేత్రద్వంద్వముల్ విచ్చి య
మ్మాన్యుల్ గాంచిరి చెంగటన్ నిజసఖీమధ్యంబునం బొల్చు
పాన్నైగన్నిగగాత్రి, నీలచికురన్, బంధూకరాగాధరన్,
మీనాక్షిం, దృఢతుందిలస్తని, దరస్మేరాననాంభోరుహన్."

పోతనమహాకవి యంత్యప్రాసమునుగూడ నీకవి పెక్కుచోట్ల ననుకరించెను. రెండుమూఁ డుదాహరణములు చూపెద:—

"క. స్నానంబుల నియమాను, ష్ఠానంబుల సిద్ధయోగసల్లక్ష్యహో
ధ్యానంబుల నానావిధ, దానంబుల హర్షపూరితస్వాంతుండై.
ఉ. కీరములన్ మనోజ్ఞరుచిఖేలనవర్ణవిశేషశోభితా
కారములన్ నవారుణముఖప్రథితాత్మగతానురాగవి
స్తారములన్ జనశ్రుతిరసాయన మంజులవాక్కథాసుధా
పూరములన్ గనుంగొని రపూర్వముదంబున నూర్వశీసఖుల్.

సారస్వతనికేతనము, వేటపాలెము



Sarasvataniketanamu, Vetapalem

శ్రీ ఉ. వేం. శ్రేష్ఠిగారు సారస్వత నికేతనమున కుచితముగా నొసగిన
'సుబ్రాయమహల్' భవనము, వేటపాలెము.



" Subrayamahal " Office Premises of Sarasvataniketanamu
a gift of U. V. Sreshti of Vetapalem

శ్రీ ఉ. వేం. శ్రేష్ఠిగారి సతీమణి కమలాంబగారు, వేటపాలెం



Mrs. Kamalamba, Lady of U. V. Sreshti Garu,
Vetapalem

శ్రీయుత ఊ. వేం. శ్రేష్ఠిగారు, వేటపాలెము

Sjt. U. V. Sreshti Garu, Vetapalem

బాలికా హిందీపాఠశాలయందు ప్రాథమికపరీక్షలో
మొదటితరగతియం దుత్తీర్ణలైన బాలికలు

Girls passed in first class at the entrance Examination, Hindi Girls' School, Cocanada

బాలికా హిందీపాఠశాల, కాకినాడ: పరీక్షయందు మొదటితరగతియం దుత్తీర్ణలైన బాలికలు

Hindi Girls' School, Cocanada, Girls passed at the Madras Hindi Pracharak Entrence Examination in I Class

శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయమ్మగారు
హిందీ బాలికాపాఠశాల, కాకినాడ

Mrs Gummididala Durgabayamma Garu
Tutors, Hindi Girls' School,
Cocanada

ఉ. కాంచనశైలధీరుఁ డటఁగాంచె నటత్తటకాంచనద్రుశా
ఖాంచలవాతచంచలనవాంబుజసంగితరంగమాలికా
సంచయడోలికాభ్రమణ సంభ్రమలోల మరాళబాలికా
ప్రాంచితకేలికాకలితహంసము నొక్క సరోవతంసమున్."

'వనిత తనంతఁ దావలచివచ్చిన చుల్కనగాదె యేరికిన్' అను పెద్దన పద్యపాదము నెంత రమ్యముగఁ జెప్పెనో చూడుఁడు:—

"క. మనసియ్యక యలయించును దనువలచినరంభనైనఁ దావలచివచ్చోఁ
జెనఁటికిసై నను వశుఁడై, చనవిచ్చును బురుషుఁ డెంతసరసుండైనన్"

"ఉ. చూచి ఝళంఝుళత్కటకసూచితవేగపదారవిందయై
లేచి కుచంబులున్ దుఱుము లేనడు మల్లలనాడ నయ్యెడన్
బూచినయొక్క పోఁకనునుబోదియఁ జేరి విలోకనప్రభా
వీచికలన్ దదీయపదవీకలశాంబుధి జెల్లిగొల్పుచున్."

అను పెద్దనపద్యము నీ క్రిందివిధముగ ననుకరించెను:—

"ఉ. దిగ్గనలేచి శంకితమతిన్ శశికాంతశిలావితర్దికన్
డిగ్గి బెడంగుగుబ్బలు నటింపఁగఁ గౌను వడంక వేడ్కతో
సిగ్గు మొగంబునన్ మొలవఁ జెంత నికుంజముచాటుకేగె స
మ్యగ్గమనంబునన్ జకితహంసిక లీల సఖీసమేతయై..

మ. తమిఁ బూఁదీగెలఁ దూగుటుయ్యెలలఁ బంతాలాడుచున్ దూగు సౌ
కొమరుం బ్రాయపు గబ్బిగుబ్బెతల యంఘ్రుల్ చక్కగా సాగిమిం
టిమొగంబై చనుచెంచకీవిఁ గనుఁగొంటే దివ్యమౌనీంద్ర! నా
కమృగీనేత్రలమీఁదఁ గయ్యమునకున్ గాల్సాచులాగొప్పెడిన్."

అని 'బహుతపఃఫలము'గాఁ బలికిన సూరనకళాపూర్ణోదయమందలి పద్యము నీక్రిందివిధముగ ననుకరించెను:—

"మ. అరవిందాక్షులు దీఁగయుయ్యెలల నొయ్యారంబుగా నూఁగఁ జొ
చ్చిరీ పాదాబ్జము లవ్వనీకిసలయశ్రేణిన్ దలద్దన్న సుం
దరశోభానఖపఙ్క్తి చుక్కగమిపై దండెత్త మంజీరపుం
జరవం బభ్రధునీమరాళముల వాక్స్తంభంబు గావింపఁగన్."

శైలి

శైలి మృదుపదగుంఫితమై, మిగులధారాళమై యలరారుచున్నది. కవియే కవిత్వస్వరూప నిర్ణయ మిట్లు గావించెను:—

"మ. తనుఁ దా మెచ్చుకొనంగ నేటికిఁ గవిత్వప్రౌఢి యాంధ్రీఘన
స్తనకుంభస్ఫురణన్ నవీనమృదుచిత్రశ్రీపదాచ్ఛాదనా
ఖీనవ్యాల్లంకరణార్థసూచనల సంప్రీతిన్ మనోవీథులం
జొనుపంగన్గిన నింపుతో చిని రసజ్ఞుల్ మెచ్చినం జాలదే."

"చ. తడసినవల్పెపయ్యెదలు దాకొని పైపయి నంటియుండఁగా
నుడువ నగోచరంబగు వినూత్నవిలాసల నొప్పె నప్పు డ
ప్పడఁతులు సబ్బవన్నెలు ప్రౌఢకవీంద్రునిచే రచింపఁగాఁ
బడు మృదుగూఢపాకరసబంధురకావ్యవచస్సమంబులై."

ఇతఁడు గ్రంథమందంతటను జాతీయలోకోక్తుల నతివిరివిగ వాడియున్నాఁడు.

"కలలోన నరకులాడిన కలవే గాయములు"
"ఎంతసాహసు లహహ సీమంతినులు"
"పువ్వుఁబోఁడి వికృతిపైకొన్న సెగపొంత, వెన్న గాదె"
"కలుగదుగదా వివేకంబు కాముకులకు"
"మదినిదెపుణ్యమానని యొనర్పగ పాపము వచ్చుఁ జేమొకో"
"భార్యా రూపవతీ శత్రుః"
"వ్రతముచెడిన సుఖము దక్కఁగవలె"
"ఉష్ణముష్ణేన శీతలం"
"ఖద్యోతనామములం దాల్చుమెఱుంగుకీటములు"

ఒక్క యీ క్రిందిపద్యమున నెన్ని జాతీయము లున్నవో చూడుఁడు:—

సీ. అతనిబింబాధరం 'బందని మ్రానిపం'డని
విచారించె మదాలసాఖ్య
యతనిచేసోకు సయ్యాట 'లేటావలి
గిలిగింతలని' వితర్కించె రంభ
యతని తాంబూలగంధాస్వాప్తి 'యేనుఁగు
మీఁదిసున్నం'బని మేనకెంచె
నతనికృపారసామృతవృష్టి 'పెడగంగ
యుదక'మంచు ఘృతాచి మదిఁ దలంచె
జనమనోరమ ధాన్యమాలినిఁ గళావ
తియుఁ దిలోత్తమపూర్వచిత్తియుఁ బ్రమోహి
మొదలుగా నింతులకుఁ జింతె యొదవె నతని
చిత్తమది 'గట్టుచాటుని క్షేప'మనుచు.

"విషమసంధిఁ, గీడొనర్చుట హీనులజాడగాదె"
"తేనెపూసినకత్తిగాద"
"సుధ, పుట్టినజలరాశి విషము పుట్టినరీతిన్"
"కుత్తుకను విషంబు నాలుకను బెల్లంబుగాదె పాలసునకు"
"నేతిబీరపస"
"అతివినయ మెల్లధూర్తత యనుట నిజము"
"గురువుకు బొమ్మవెట్టితిరి"
"వింతయి యలరించు నెవ్వరిని యత్నము సేయక వచ్చులాభముల్"
"సెగపొంత వెన్న పురుషుం డౌఁబో వధూచేష్టకున్"
"నిరంకుశంబులుగదా జవరాండ్రతలంపు లెయ్యెడన్"
"అదృష్టలభ్యములు గావా సుండవే సౌఖ్యముల్"

"వచ్చుఁగాదె ప్రమాదం బొకవేళ బుద్ధిమంతునకయినన్"
"కల్గునే కా మఱిపూర్వజన్మమున గల్గినవృత్తిభవాంతరంబునన్"
"ఎనయఁ జిదంబరరహస్య మెవ్వఁడెఱుంగున్"
"కలిమిగలచోట మఱియును గలిమి గలుగు"
"వనితలతలంపు లెఱుఁగ నెవ్వరివశంబు"
"వనజముఖులకు బురుషులు వశులుగారె"
"ఎంతచేసినవారికి నంతగాదె"
"అనఘుల:సవాసు తనయింటి కరుఁగుదేర, కోరి యనురాగమందని
వారు గలరె"

"కలలవంటివిగావె ఋణానుబంధముల్"
"వారకాంతలవలపు లెవ్వరికి సతము"
"వలచిన, యింతిం బాసిన విచార మింతనవశమే"
"భాగ్యవంతుఁ, డెంతఁదలచిన సఫలమౌ నిది నిజంబు"
"పెన్నిధిగన్న పేదగతి"
"అడవి, గాసినవెన్నెలయట్లు గాదె"

వర్ణననైపుణ్యము

ఈతఁ డితరప్రబంధకవులవలెనే ప్రబంధమున కత్యవసరములని యెంచి, పురము, జలక్రీడ, పుష్పాపచయము, వేఁట, మన్మథవికారము, శిశిరోపచారములు, మన్మథశశ్యానిలదూషణములు, ఋతువులు మొదలగు వానివర్ణనల నొక్కటియైన విడువక రచించెను. స్వాభావికవర్ణనలకై కొన్ని యుదాహరణలు చూపెద. ఈ క్రింది పద్యములవలనఁ బాఠకులమనోఫలకములం దెట్టిచిత్రములు ముద్రితములగుచున్నవో చూడుఁడు:

"సీ. సఖులమాటలకు వేసట నొందుచును శయ్య
పై లేచి యసదుగాఁ బయటఁ జేర్చి
చెదరినకురు లొక్కచేఁ బట్టి సొగసుచా
లనికొప్పు వలసి యొల్లమిని దుఱిమి
బరువంచు ముత్యాలసరములు దివిచి చెం
గటనున్న యింతిదోయిటను వైచి
వలదంచు గిలుకుపావా లవ్వలికిఁ ద్రోచి యలఁతి
పాదుక లంఘ్రులందుఁ దొడిగి
యనుఁగునెచ్చెలిభుజము కరావలంబి
తంబుగా నూది కనకసౌధంబు డిగ్గి
యలపుసొలపున నసురుసురనుచు మంద
మందగతి నేగె వనమున కిందువదన.

సీ. శ్రీదేవి భూదేవి చెఱియొకచరణంబు
నూరుదేశంబుల నుంచి యొత్త
సమయోచితంబుగా సరసంపుజోలలు
దివ్యాంగనలు నిగ్గుదేరఁ బాడ
సనకాదు లుపనిషత్సారసంస్తవకదం
బోచ్చైర్నినదపాళి ముజ్జగింప
సద్గుసద్దనుచు విష్వక్సేనుఁడింద్ర
ముఖ్యులను జేసన్న నవ్వాళికినసుప
నమృతసాగరమధ్య శేషాహితల్ప
భాగమునసౌఖ్యనిరతిచేఁ బవ్వళించి
నిదురతమిఁ గన్ను లరమోడ్చి నెఱిమొగిడ్చె
విష్ణుమూర్తి తదాషాఢవేళయందు.

సీ. వనవాటికలయందు వరవిహంగీవిహం
గసమాజకూజితకలరవంబు
ప్రాసాదములయందుఁ బాఠకోద్గీతభూ
పాలాదిగీతికాబహుళరవము
గోస్థానములయందు గోపకాహ్వానోత్సు
కారంభసురభికాంభారవంబు
నళినాకరములందు నవనవోత్ఫుల్లార
విందబృంసచలన్మిళిందరవము
స్నానఘట్టంబులందు మజ్జనవిధాన
నిరతవిశ్వంభరామరనికరపఠిత
సుప్రసిద్ధాఘమర్షణసూక్తరవము
శ్రావ్యమై యొప్పె నయ్యుషస్సమయమునను."

భావగర్భితములై యలంకారశోభితములైన యీ క్రిందిపద్యము లారయుఁడు:—

"చ. చనునెడ దక్షిణాయనమిషంబునఁ గొన్నిదినంబు లుత్తరా
యణమున గొన్నినాళ్లు గగనాంతరసీమ మెలంగుచుం బుఱిం
గనఁబడు చోద్యము ల్గలయఁ గన్గొనుచుండుచు రెల్లకాలమున్
ఘనమగుదర్పనేచ్ఛలను గైరవిణీ నలినీమనోహరుల్.

ఉ. శారదవేళయందు సరసంబగుపున్నమనాఁటిరేయి ని
ర్నీరదరాజితాభ్రమున రెండవయామము నిండుచున్నచోఁ
జారుకళాభిరాముఁడగుచంద్రుఁ డొకించుక సాటివచ్చు దు
ర్వారకలంకదోషము తొలంగుట గల్గిన రాజుమోముతోన్.

గీ. అమరతరువుకు సంతానమనిన పేరు
నగవిభంజనుతోఁటకు నందకాఖ్య
మదనసంహారునికిఁ గుమారసంజ్ఞ
యగుట తద్వనసంతతి యగుటనేమొ.

గీ. అతివకనుదమ్ము లింతిముఖారవింద
మతివహస్తాంబుజములు తన్వంగిచరణ
కంజములు కొమ్మనెమ్మేనికమలసురభి
చాటుచున్నవి పద్మినీజాతి యగుట."

ఇట్టి వనేకములు గ్రంథమంతటను గలవు. శ్లేషయుఁ గొన్నిచోట్ల నుపయోగింపఁబడియె. ప్రబంధమునకు లోపము వాటిల్లుననియో పాండిత్యప్రకర్షకొఱకో, గోమూత్రిక, నాగ, ఛత్ర, అష్టదళపద్మ, పుష్పమాలిక, ఖడ్గ, చక్ర, సర్వతోభద్రబంధములం దొక్కటియు విడువక రచియించెను. బంధకవిత్వముతో విరమింపక ఆంధ్రగీర్వాణభాషాశ్లేషకందము, కందద్వయరుగ్మవతీకమలవిలసితక్రౌంచపదవృత్తము మొదలగు గర్భకవిత్వమును వ్రాసి కందము, ఓష్ఠ్యకందము, నిరోష్ఠ్యమహాస్రగ్ధర, ద్వ్యక్షరి కందము మొదలగునవి రచియించి కవిత్వమున ననేక 'సర్కసు' పనులజూపించెను.

క్త్వార్థకయిత్తునకుసంధి, పోతనమహాకవివలె 'లుక్స్నం శ్లేషానాచి' యనుసూత్రమునకు భంగముగ సంధికలుపుట మొదలగు వ్యాకరణవిషయమైన నెరసు లొకటిరెండు గలవుకాని కవిచెప్పినట్లుఁ కాళిదాసాదులకునైన గలవు తప్పులు; కాన నింతగొప్పగ్రంథమున నిట్టినెరసులు పాటింపఁదగినవి కావు.

ఆత్మార్పణము

జనమంచి సీతారామస్వామి గారు

పుడమిని నేడ్పుతోఁ గలుగుఁ బూరుషుఁ డంతఁ గ్రమక్రమంబుగాఁ
గడుపునకున్ ధనంబునకుఁ గాంతకు నారటమొందు నిట్టులె
ప్పుడుఁ గడుదుఃఖమేకనుచు ముక్తిపథంబున నేగఁ డక్కటా!
పుడకలఁ గాని పోవదొకో పుట్టెను బుట్టినబుద్ధి రాఘవా!

మ. వనితార్థంబులఁ దిట్టిపోయుదురు సర్వానర్థమూలంబు లం
చును; సత్యం బరయంగఁ జిత్తమె నరున్ జోద్యంబుగాఁ ద్రిప్పుచున్
ఘనకష్టాన్వితుఁ జేయుచుండునని పల్కంగాఁ దగున్; ధీరునె
వ్వనిఁగాంతాకనకప్రభావము కలంపం జాలెడున్? రాఘవా!

మ. తను మోహించినరంభకున్ శుకుఁడు మున్ దాఁజిక్కెనాఁడే? వరూ
ధిని బల్మిం దనుఁ గౌఁగిలించినను దా ధీరత్వము న్బాసెనే
ఘనుఁడౌ నాప్రవరాఖ్యవిప్రుఁడు? మహాకామార్తయై తన్ను వేఁ
డిన చిత్రాంగిని రాసుతుం డెనసినాఁడే తొల్లి ? యోరాఘవా!

ఉ. మున్ను త్రిశంకభూవిభునిపుత్త్రుఁడు కౌశికహాని మాయచే
నెన్నియొ దుస్సహాపదలనేనియుఁ గాంచెనుగాని కల్మికై
యెన్నఁడు బొంకలేదు; జనకేప్సితసిద్ధికి సర్వరాజ్యమున్
గ్రన్నన వీడి శాశ్వతముగా నవివాహితుఁడై మహాధృతిన్
వన్నెకు నెక్కె భీష్ముఁడును; వారిని మర్వఁదరంబె రాఘవా!

ఉ. ఆసల గెల్వనేరక మనోఽశ్వము ద్రిప్పినయట్టు లేగి యా
యాసము నెంతపొందితినో, యందుల కెంతవిచారమయ్యెనో
వీసము దాచకుండ వినిపించుచు సర్వము, నీకు మ్రొక్కెదన్
దాసుని తప్పులన్నియును దండముతో సరిగాఁగ రాఘవా!

మేఘసందేశము

రావు వేంకటరావు గారు

కవికాళిదాసకృతకావ్యములలో మేఘసందేశము స్వానుభూతిసంభూతంబగు ఖండకావ్యము. దీని నాదర్శముగా గొని కవులనేకులు హంసదూత నేమిదూతాదికావ్యముల విరచించిరి. అయినను కాళిదాస లేఖినీప్రసూతంబగు మేఘదూతంబే కావ్యరత్నంబు. ఇయ్యది విరహులకుహృదయము; భాషకు గల్పవృక్షము; అలంకారమునకు మూలధాతువు; రసమునకు సాగరము; కవుల కాశ్రయము; కాళిదాసుని కల్పనాచాతుర్య మిందు సువ్యక్తమగును. హనుమత్సందేశమును మనసునం దుంచుకొని కాళిదా సీమేఘసందేశకావ్యరచనకు గడంగెనని ప్రాచీన వ్యాఖ్యాతల యభిప్రాయమై యుండెను. కాని దీనికిని దానికిని సందేశముమాత్రమే తుల్యముకాని మిగిలిన యీతనికృతుల కాధారము లగు నితివృత్తము లున్నట్లుగా దీని కేమూలకథయు గోచరింపదు. ఈత డేయాదర్శము గొనక స్వతంత్రంబగు నూతనభావసంపదల నీకావ్యంబు వెలయించె ననుట నిశ్చయము.

ఇయ్యది నూటపదియేను పద్యములు గల చిన్న కావ్యమైనను భావప్రధానంబై యక్షీణరస భరితంబై, సార్వజనీనం బగుచున్నది. ఈ కావ్యమున రసము విప్రలంభశృంగారము; పాకము ద్రాక్షాపాకము; అలంకారము స్వభావోక్తి; సర్వశాస్త్రపారంగతుండగు మల్లినాథసూరి “మాఘే మేఘే వయోగతః; అనుటచే దీని భావగాంభీర్యము ప్రకటింపబడుచుండెను. వేయేల, సర్వశాస్త్రముల కిది గనియని చెప్పదగును.

స్వాధికారప్రమత్తుడైన యక్షుడు కుబేరునివలన శాపమును బొంది భార్యావియుక్తుడై తనశాపకాలమగు నొక్కసంవత్సరమును సీతానిమజ్జన పుణ్యోదకవేణులచే పవిత్రమై నిబిడితచ్ఛాయా తరుశ్రేణులచే నొప్పారు చిత్రకూటపర్వతమున నునికి గాటింపుచుండ నాషాఢమాస ప్రథమదివసమున మేఘుని గాంచెను. యక్షుని కప్పుడు భార్య తలంపునకు వచ్చె. విరహులకు మేఘావలోకనము కామాదివికారోద్దీపనముగదా. వియోగార్తిచే గుందుచున్న భార్య వర్షకాలమున నెటుల జీవముల నిలుప నోపునో యని సంకోచించి తన సేమమును దెలుప నిశ్చయించుకొనెను. యక్షుని కాపర్వతముపై వార్తాహరు లెవ్వరు దొరకుదురు? మేఘు డొక్కడే కనబడుచుండెను. కార్యార్థి యగుట మేఘు నర్చించి క్షేమమడిగెను. పుష్కలావర్త ఘనవంశసంభూతుడవని పొగడెను. నీ వంగీకరించి అలకాపట్టణ గమనోన్ముఖుడవై వెడలునప్పుడు ప్రియు లిక రాగలరను సంతోషముతో గాంత లుద్గృహీతాలకాంతలై నిన్ను దిలకింతురు. నీభాగ్య మేమనవచ్చుసని గొప్పచేసెను.

అచేతనుడగు మేఘుని వార్తాహరునిగా గల్పించుటేమి? అని పాఠకులకు సందియము కలుగవచ్చునేమో యని కవియే

శ్లో. ధూమజ్యోతి స్సలిల మరుతాం సన్నిపాతః క్వ మేఘః
సందేశార్థాః క్వ పటుకరణైః ప్రాణిభిః ప్రాపణీయాః,
ఇత్యౌత్సుక్యా దపరిగణయన్ గుహ్యకస్తం యయాచే
కామార్తాహి ప్రకృతి కృపణా శ్చేతనాచేతనేషు.

కామాంధులు యుక్తాయుక్త వివేకశూన్యులని విమర్శించెను. ఇక మేఘునిచే వార్త నంప నుద్దేశించుటలో నభిప్రాయభేదము లేదుగదా; కాని అపరిచితుడగు మేఘుడు స్వీయకాంతానురక్తుడగునేమో యని యక్షునకు భయము దోచెను. నీవు నాభార్యను చూచి చిత్త

చాంచల్యము బొందకు సుమీ యనిపలికిన మేఘు డేమను కొనునో? అదియును గాక గౌరవభంగముకాదా ? యక్షుడు దాని కొకయుపాయమును బన్నెను. తన కాంతకును మేఘునికిని వదిన మరది చుట్టరికముల గల్పించెను. అందువలన బైకి సోదరప్రేమ గనుపరచిన ట్లగును. అంతరుద్దేశ్యముమాత్ర మదిగాదు. “భ్రాతృజాయా మాతృవ నిశ్శంకం దర్శనీయా” యను న్యాయవ్యతిరేకుడు కాజాలడను తలంపు. తుదకు మార్గనిర్ణయమున కారంభించెను.

ఇందు కాళిదాసు చిత్రకూటమార్గమధ్య మందున్న పర్వతములను, నదులను, పట్టణములను, దేవక్షేత్రములను ఈక్రిందివిధముగా ప్రాచీనోత్తర హిందూదేశస్థితిని చక్కగా వర్ణించెను.

“ఓయుత్తమకులసంభూతుడవైన మేఘుడా! నీ వీ చిత్రకూటపర్వతశిఖరమునుండి యుత్తరదిక్కుగా బయలుదేరి మాలమను నెత్తగు క్షేత్రము నెక్కి అక్కడనుండి యుత్తరముగా సుపక్వఫలసంశోభితమై చూతవృక్షములచే దనరారు ఆమ్రకూటపర్వతమున కేగి రేవా (నర్మద) నదిని జూచి క్రమముగా దశార్ణ దేశముల బొంది ముఖ్యపట్టణమగు విదిశాపురమును జేరి యచట గల వేత్రవతీ నదీజలమును త్రాగి సమీపముననేకల నీచైరాచలంబున సేదదేరి నిర్వింధ్యానదికి బశ్చిమముగా బోయి యచ్చట నుండి యుత్తరదిక్కుగా మరలుము. నీ కా నదికి తూర్పుదిక్కుగా నున్న యుజ్జయినికి బోవుట చుట్టుదారియైనను తప్పక యానిర్వింధ్యామార్గము ననుసరించి యవంతిదేశముల బొంది వాని రాజధానియు శిప్రానదీతీరస్థము నగు యుజ్జయిని జేరుము. ఆపురమున గల శోభ గని దానికి సమీపమున నున్న గంధవతీ తీరమందలి మహాకాలక్షేత్రమునుచేరి మహాకాలనాథుని సాయంకాలపూజ నెరవేర్చుకొని మరలివచ్చి యారాత్రి యుజ్జయినిలో గడపునప్పుడు

“శ్లో. గచ్ఛంతీనాం రమణవసతిం యోషితాం తత్ర నక్తం
రుద్ధాలోకే నరపతిపథే సూచిభేద్యై స్తమోభిః,
సౌదామిన్యాః కనకనికషస్నిగ్ధయా దర్శయోర్వీం
తోయోత్సర్గ స్తనితముఖరో మాస్మ భూ ర్విక్లబా స్తాః.

నడిరేయి వీథిబడి ప్రియభవనములకు బోవు పూబోండ్లకు నీవిద్యుత్కాంతిచే దారిచూపింపుము. చిన్కును, మ్రోతయు లేకుండ నుండుము. లేనిచో వార లుల్కుదురుసుమీ.

ఉదయముననే యుజ్జయినినుండి పయన మారంభించి గంభీరానది మీదుగా దేవగిరి జేరి యందు గుమారస్వామి నర్చించి బయలుదేరి చర్మణ్వతీనదినిదాటి బ్రహ్మావర్తదేశము నరసి యం దర్జునుని శరవర్షమునకు జోటైన కురుక్షేత్రమును జూచి పిదప నతిరుచ్యమగు సరస్వతీజలమును త్రాగి గనఖలపర్వతమునకు దగ్గరగా బ్రవహించు గంగానది నడ్డముగా దాటి యంత హిమాలయమును జేరి యందు

“శ్లో. శబ్దాయంతే మధుర మనిలైః కీచకాః పూర్యమాణాః
సంసక్తాభి స్త్రిపురవిజయో గీయతే కిన్నరీభిః,
నిర్హ్రాదస్తే మురజ ఇవచే త్కందరేషు ధ్వని స్స్యాత్
సంగీతార్థో నను పశుపతే స్తత్ర భావీ సమగ్రః.”

కిన్నరస్త్రీలచే త్రిపురవిజయకీర్తనల బాడునప్పుడు వేణువులు పవనపూరితములై శ్రుతివలె ధ్వనినిచ్చు. నాపై గుహలందు నీగర్జనయు మద్దెలవలె మ్రోగును. అచట నుమాపతికి సంగీతము పూర్తి కాగలదు. ఇంకను విశేషంబు లెల్లంగని యందున్న క్రౌంచరంధ్రమునుండి వెడలి యుత్తరముగా బోయి కైలాసపర్వతమున కతిథివై మానససరస్సుంగని యాగిరిపైనున్న గంగాదుకూలయగు నలకానగరిని జూడగలవు.

అని పూర్వమేఘమున మార్గవిధానమును బోధించి యుత్తరమేఘమున నలకాపట్టణమును యక్షునిగృహంబును చక్కగా వర్ణించెను.

అలకాపట్టణముయొక్క

“శ్లో. విద్యుత్వన్తం లలితవనితా స్సేంద్ర చాపం సచిత్రా
స్సంగీతాయ ప్రహతమురజా స్స్నిగ్ధగంభీరఘోషమ్,
అన్తస్తోయం మణిమయభువ స్తుంగ మభ్రంలిహాగ్రాః
ప్రాసాదాస్త్వాం తులయితు మలం యత్ర తై స్తై ర్విశేషైః.

ప్రాసాదాది ఘనసంపదను దెలిపెను.

మరియొకచో

"శ్లో. నీవీబన్ధోచ్ఛ్వసితశిథిలం యత్ర బింబాధరాణాం
క్షౌమం రాగాదనిభృతకరే ష్వాక్షిపత్సు ప్రియేషు,
అర్చిస్తుఙ్గా నభిముఖమపి ప్రాప్య రత్నప్రదీపాన్
హ్రీమూఢానాం భవతి విఫలప్రేరణా చూర్ణముష్టిః."

అని చెప్పెను. దీనిచే యచటి స్త్రీపురుషాదులు సంతతోల్లాసులని తెలియఁగలదు. ఇట్లనేకవిధముల నలకాపట్టణశోభను వర్ణించుటలో కవి యకుంఠితకవితాశక్తిని కల్పనాసామర్థ్యమును గనబరచెను.

మహాకవి కాళిదా సిట్లు సులలితపదజాలంబుచే మనోహరముగ జిన్నకథాబీజము నంకురింపజేసి కావ్యలక్షణముల లక్ష్యమునం దుంచి శృంగారరసముబోసి చక్కఁగా బెంచిన యీకావ్యకల్పతరు వమృతధారావృష్టిని గురిపించుచున్నదనుట నిస్సంశయము. పూర్వహిందూదేశసంపదను తెలుపుచు నాగరికతావైభవములకు దార్కాణమై శ్రావ్యమందాక్రాంతావృత్త భాసురంబై సదభిప్రాయమంజులంబైన యీకావ్యము సంస్కృతభాషావధూటికి దిలకమని నమ్మఁతగినది. ఇట్టికావ్యముల విరచించి ప్రసాదించిన కాళిదాసుని * కాళికాదేవి "త్వమేవాహం త్వమేవాహం" అని పలికెననుటలో నతిశయోక్తి, కల్పన లేదనియే నా తలంపు. అట్టి వాగమృతధారలచే దనిపిన కాళిదాసునే మహాకవి యనదగును.

ఈశ్వరారాధనము

బాలకవి అల్లంశెట్టి అప్పయ్య గారు

కేవలభక్తిసంపదలు గీలుకొనన్ గయిమోడ్చి గొల్తుమో
దేవర! మావిపత్తులను దీర్చి కృతార్థులుగా నొనర్పు మీ
భూవలయంబునందు సరిపోలుదు రెవ్వరు నీకు? గర్తవౌ
దీవెకదా సమస్తము సృజింపను, బెంప, హరింప, నీశ్వరా!

ఉ. కన్నులుగల్గి వస్తుతతిఁ గానఁగలేము నిశీథవేళ మే
మన్న మనుష్యమాత్రుల మహా! నిను నేగతిఁ బోల్చువార మీ
వున్న తెఱంగు నిక్కముఁగ నొయ్యన మమ్ము దయార్ద్రబుద్ధి నీ
కన్నకుమారులంచు మదిఁ గాంచి మమున్ గరుణింపు మీశ్వరా!

ఉ. అంచితవేడ్క మాదు హృదయాబ్జములందున నిన్ను నిల్పి సే
వించెద మెంచిచూడఁ బృథివీస్థలిఁ గల్గు చరాచరంబులన్
సంచితలీలఁ గాచెదవు సాధుజనస్తవనీయ! మేము గా
వించిన దోసముల్ సయిచి వేఁ గరుణింపఁగదయ్య! యీశ్వరా!

ఉ. పాయనివేడ్కయంచు సదుపాయమటంచుఁ గుమారులంచునన్
జాయయటంచు సంసరణసాగరమందు మునింగియుండి నీ
మాయ మెఱుంగఁజాలమికి మా యపరాధములన్ గణింప కా
మ్నాయనుతాంఘ్రినీరజ, సమాదరణంబునఁ గావు మీశ్వరా!

ఉ. మేలొనగూడువేళ నిను మెచ్చెద మంతియెకాని, నిత్యమున్
హాళిఁ దలంపమైతిమి మహాత్మక! నెమ్మది నెంచిచూడఁగాఁ
గాలము దాఁటుచున్నయది గాని ప్రయత్నము సాగదయ్యె నే
లీల స్వతంత్రమిచ్చెదవొ లేశమెఱుంగగఁ జాల మీశ్వరా!

---

* కాళిదాసుని చరిత్రలో నొక యితివృత్తము గలదు.

కవిరాజలాఞ్ఛనము

శ్రీ వేంకటశేషేశ్వరులు

గురుబుధరాజు లేకమయినాడుట సంభవ మందదంచు ధీ
వరులు వచించువాక్యములు పల్కరుగాంచి తదీయపుణ్య సం
స్ఫురణముచే నసాధ్యమగుకార్యము సాధ్యముగా గవిత్వమున్
గురుతవహించునంచు కవికుల్కుచు కుల్కుచుగ్రంకెబారెడున్. ౧

చం. సమయము గుర్తెఱింగి, తనశక్తిగణించి లభించు గౌరవ
క్రమము దలంచి దూరమును బ్రాంతముగాఁగొని, గంపెడాసతో
క్షమమెయి నిద్రహారములు సౌఖ్యపరంపరలం ద్యజించుచున్
శ్రమపడి యెట్టకేలకెటొ రాజపురంబును జేరబోయెడున్. ౨

చం. చనిచనికాంచె సత్కవి యసాధ్య జరామరణామయాద్రి సం
హననసమర్థవజ్రికులిశాయుధతుల్య సుధాకణప్రపూ
రనియతపానలోల సురరాజికృతానుపమార్భటీ ప్రతి
ధ్వనితదిగంతలోకము, సుదర్శనలోకము, రాజలోకమున్. ౩

శా. ఆలోకంబునగల్గు సౌధములతో రారాజితోద్యాన ది
వ్యాలంకారము లావిహంగముల గీతానంద మా యప్సరః
స్త్రీలాస్యంబులు తన్నృపాలనగర శ్రీభాగ్య మేతత్పురీ
లీలాచిత్రములన్ గనుంగొనెడు ఖేలిందేలె దృష్టాత్ముడై. ౪

క. తనకన్న మేటిరాజు భువనములనేలంగవచ్చు వార్తలు వినుమున్
గినుకవహించుచు పశ్చిమవననిధి బడిమున్గిపోయె వనజాప్తుడొగిన్.

గీ. శత్రునిశ్శేషమైన రాజ్యంబు నాక్ర
మించ రాజవర్యుడు సనుదెంచె నంత
తపనుని ప్రభుత్వమందు దప్తంబులైన
జగములన్నియు మెల్లగా శాంతిజెందె. ౬

సీ. వేదవేదాంగాది విద్యాపయోరాశి
గురుడుపదేశమ్ము గూర్చుచుండ,
వివిధశాస్త్రేషు ప్రవీణుండు బుధుడొక్క-
సింహాసనం బధిష్ఠించియుండ
నమ్రులై సామంత నరనాయకులు గొంద
రాత్మనియోగంబు లనుసరింప,
వంతువెంబడివచ్చు స్వర్గవాసుల దివ్య
కాంతులు సభలోన గలసికొనగ,

గీ. శుక్లభూషణాంబరవర శోభితుండు
షోడశకళాప్రపూర్ణుండు శుభచరిత్రు
డతులకనకసింహాసనం బాక్రమించి
సరసకవితారసాస్వాదసరణి దేల. ౭

సీ. నిగనిగలాడెడి నీర్కావిదోవతి, వెన్కముందును పింజవెట్టికట్టి
వక్షంబుపై వల్లెవాటుగానొకమేటి, జల్తారుకాశ్మీరశాల్వవైచి
భద్రమౌ రుద్రాక్షవలయంబు మెడజుట్టి,గండపెండేరమ్ము గాలదొడిగి
బంగారుకంకణ పలకంబులుధరించి, తగినవేత్రంబు హస్తమునదాల్చి

గీ. ఫాలతలమున తిలకంబు ప్రజ్వరిల్ల
పేరుగాంచిన బుధులు దన్వెంబడింప
గరుణవాగ్దేవి దనకు మార్గంబు జూప
రాజు గన్గొన సత్కవిరాజు వచ్చె. ౮

క. వచ్చిన కవిరాజుం గని, మెచ్చుచు నారాజవరుడు మీరిన వినయం
బచ్చుపడ నమస్కృతులిడి,యిచ్చెనుసుస్వాగతంబు నెంతయు జేర్మిన్.

గీ. స్వాగతమొసంగి యుచితవేత్రాసనంబు
చేత జూపించి యిందు వేంచేయుడనుచు
కవిని గోరగ నాతండు కరుణమెఱయ
రాజు నాశీర్వదించి విశ్రాంతిగొనియె. ౧౦

ఉ. హే! కవిరాజ! త్వద్గమన మీయెడ మాకు శుభప్రదంబ లో
కైకనుతుండ వద్భుత దిగంతవిశాలయశోధనుండ వ
స్తోకకవిత్వతత్త్వపరిశోధనలబ్ధసుకావ్యరత్నమా
లాకలితుండ వయ్యెద వలంకృతికాభరణంబ వెల్లెడన్. ౧౧

గీ. విందు నీకీర్తి వీనులవిందుగాను
అనుభవింతును నీకవితామృతంబు
దేలియాడుదు కావ్య గంగాలహరిని
దర్శనమొనర్ప నెంతు నిత్యమ్ము నిన్ను. ౧౨

గీ. ఆడదగినతీర్థ మ్మెదురైనయట్లు
మాసుకృతముచే దామె వేంచేసినారు
కావ్యసల్లాపపీయూష దివ్యరసము
మాకు జవిజూపుమయ్య ప్రేమంబుతోడ. ౧౩

మ. అని రాజేంద్రుడు పల్కినన్, మనమునం దాశ్చర్య సమ్మోదమున్
మినుముట్టం గవిరాజశేఖరుడు జేర్మిన్ రాజు స్తోత్రంబుచే
య నవీనానుపమానకల్పిత సువర్ణాలంకృతివ్రాత వ
ర్ణనసంశోభిత సత్కవిత్వరచనా నైపుణ్యముం జూపుచున్. ౧౪

గీ. తారమధురస్వనంబు శ్రోత్రప్రియంబొ
సంగ నానామహారాజ సభలజెప్పి
నట్టిపద్యమ్ములును సమయానుకూల
మైన చాటుపద్యమ్ముల నపుడుచదివె. ౧౫

మ. విని యానందము నొందుచున్ మరియు దద్విద్యావినోదమ్ములం
దనివిం జెందక చాలకాల మిటు లానందమ్ముల న్మాని త
ఘ్ఘసనై పుణ్యములం గనుంగొనుచు మోదంబంది తామిష్టు వ
చ్చినకార్యమ్ము వచింపుడంచు కవి నాశీతాంశు డర్చించినన్.

గీ. కవియు శుభమంచు లోనెంచి సవినయంబు
గా వచించెను యుక్తియుక్తంబు దోప
తాను జనుదెంచినట్టి ప్రధానకార ౧౭
ణంబు రాజుచిత్తమునకు నచ్చునట్లు.

గీ. ఆడిదప్పనివారు మహానుభావు
లందు నీవంటివా రొక్కరైన లేరు
నీగుణంబుల జూచి మన్నించి శివుడు
శిరమునందాల్చి లోకప్రసిద్ధుడయ్యె. ౧౮

గీ. పాలసంద్రమ్మునం దుద్భవంబు జెంది
కమలకు సహోదరుండవై కల్పవృక్ష
మునకు చింతామణికి దోడబుట్టువైతి
వమృతమయుడవు నీపుణ్య మసదృశంబు. ౧౯

క. ఎక్కడమానవలోకం, బెక్కడ యీరాజలోక మింతటిదూరం
బక్కట నేరాగలమది, నిక్కము నీమహిమగాదె నీహారాంశా! ౨౦

సీ. అరయంగవిప్రుల కధినాయకుడవీవు
రాజుపోషింప వర్ణములు వెలసె
వర్ణవిభాగంబు ప్రబలంగ బ్రాహ్మణ
కర్మంబులెల్ల సక్రమముజరిగె
యజ్ఞయాగాదుల హవ్యంబు భుజియించి
దేవేంద్రముఖులు సంతృప్తిగనిరి
సంతృప్తిగాంచిన శక్రుండు నుచితమా
సరణి మేదినికి వర్షమ్ము లొసఁగె
గీ. వృష్టిచే భూమి సస్యసమృద్ధిగాంచె
దాన నీతిబాధలు మహీతలము విడచె
సర్వసౌఖ్యము లగ్గలై విశ్వమ్మునకును
ధర్మమప్పుడు నాల్గుపాదముల నడచె. ౨౧

సీ. ప్రాగ్దిశ నుదయించు రాజు పశ్చిమమందు
బ్రభవించె కాలకర్మమున జేసి
వర్ణవిభాగమ్ము పాటిదప్పెను ధర్మ
పరిపాలకుల సమాదరణలేమి
నిత్యకర్మంబులనియతి నాశనమొందె
వర్ణప్రభేద లోపమున జేసి
నాకౌకసులకెల్ల నాగ్రహం బుదయించె
కర్మానుచరణ విఘ్నమున జేసి
గీ. ప్రతిఫలంబుగ వర్షలోపమ్ముగలిగె
క్షితితలంబెల్ల నూసరక్షేత్రమయ్యె
నీతిబాధలు మిగుల బాధించె బ్రజల
సమసె ధర్మంబు నామరూపములు లేక. ౨౨

గీ. ధర్మభాస్కరుఁ డపరసంద్రమున బడ న
ధర్మగాఢాంధకారము ధరణిగవిసె
గటికచీకటి రాజమార్గమ్ము లేక
ధర్మదేవత మూడుపాదములు విరిగె. ౨౩

శా. భూకంపంబులు దోకచుక్కలు మహాంభోరాశి దౌర్జన్యముల్
లోకాధీశులవైరముల్ జనులకల్లోలంబు లాపర్వతా
నీకాస్ఫోటనముల్ జలప్రళయముల్ నింద్యాసురారాట్భటముల్
వీకందాకి జగంబునొక్కమొగి గప్పెం గాలమేఘమ్ములన్. ౨౪

సీ. మూడుపాదంబులు భూతలంబున మోప
జాలకమిగుల కష్టమ్ముబడుచు
నొంటిపాదముతోడ కుంటుచు రెండుమూ
డడుగల నెట్టెట్లొ గడచిగడచి
యటుమీద సాగిపోవుటకు నోపికలేక
తడబడి ధారుణీస్థాని వ్రాలి
కడుపుమంటకు శాంతి గావింపగాలేక
నిటునటుబడి డొక్కలెగసరవైచి
గీ. ముసరుకొను కీటకంబుల విసరలేక
పొడిచిచంపెడి కాకుల నడపలేక
మొఱిగి పైబడుకుక్కల దరుమలేక
గోస్వరూపిణి భూదేవి గుందె మిగుల. ౨౫

గీ. ఎంతకఠినాత్మునకునైన చింతగలుగ
'వాసుదేవాత్మజాయ తుభ్యం నమోస్తు
భక్తకష్టహరాయ తుభ్యం నమోస్తు
పాహి మాం పాహి కరుణాలవాల!' యనుచు
నేడ్చు కామధేనువును వీక్షించి నగుచు. ౨౬

సీ. 'వెలలేని రత్నరాసులఁదెచ్చి యిమ్మంచు'
నొక్క పిశాచంబు హుంకరించె
'మితిలేని క్షీరముల్ బితుకగావలెను లె'
మ్మంచు దానవుడొక్క డాగ్రహించె
'మావారి జూడగా బోవలె రథమీడ్వు'
మనుచు రక్కసుడొక్క డావురించె
'నఖిలౌషధీసమూహంబు గావలెనంచు
దైత్యుడొక్కండు వేత్రమున జఱచె
గీ. 'మద్రసోపేతమైన భోజన మొసంగు'
మంచు నొక్కభూతంబు గర్జించె మిగుల
నసురులు వచించు ఘోరవాక్యంబు లెల్ల ౨౭
వినియు విననట్లు సటియించె విశ్వమాత!

గీ. ధేనురూపిణియా ధర్మదేవి పడెడు
బాధలంజూచి సహియించు పటిమలేక
మండుచున్నట్టి క్రోధంబు మాటుపరచి ౨౮
చంద్ర! వచ్చితి నీదుదర్శన మొనర్ప.

గీ. ధర్మపాలన సైకత తైలమయ్యె
బ్రహ్మతేజంబు హరిపదప్రసవమయ్యె
శమదమాసక్తి శశకవిషాణమయ్యె ౨౯
సంకరంబయ్యె చంద్ర! విశ్వమ్మునందు.

గీ. ఎవరిలోపంబునంజేసి యిన్నిపాట్లు
సంభవించెనో యెఱుగదే చంద్ర! యనిన
తనదు లోపంబు గుర్తించి ధర్మరాజు ౩౦
మారుమాటాడలేక కన్నీరు విడచె.

శివరాత్రి మాహాత్మ్యము

పీఠికా విమర్శనము

బండారు తమ్మయ్య గారు

శ్రీనాథకవిసార్వభౌమునికృతిరత్నములలో శివరాత్రి మాహాత్మ్య మొకటి. ఇది శ్రీశైలక్షేత్రమందలి భిక్షావృత్తిమఠమునకుఁ జెందిన ముమ్మయశాంతయ్య యను జంగమున కంకితముగా రచింపఁబడినది. ఈగ్రంథము ప్రతి యొకటి యాంధ్రసాహిత్యపరిషత్తునకు, ఆనందసంవత్సరములో లభించువఱకు శ్రీనాథుఁ డీకావ్యమును రచించినవిషయ మాంధ్రలోక మెఱుంగదు. పరిషత్తునకులభించిన ప్రతి పెక్కుగ్రంథపాతములతో మిక్కిలి శిథిలావస్థలో నుండియున్నది. ప్రత్యంతర మెంత ప్రయత్నించినను లభింపనందున దొరకినయాయొక్క ప్రతిని బట్టియే యీగ్రంథము తొలుదొలుత కాళయుక్తిసంవత్సరములో పరిషత్పత్రిక 7 వ సంపుటముయొక్క 1, 2, 3, 4 సంచికలలోఁ బ్రకటింపఁబడినది. గ్రంథ మిట్లు ప్రకటింపఁబడినపిమ్మటఁగూడఁ బ్రత్యంతరము లభింపమిచే మరల నీకావ్యమును బ్రత్యేకపుస్తకరూపమున 1923 సంవత్సరములో పరిషత్తువారు విద్వద్బిరుదాంకితు లగు బ్రహ్మశ్రీ కట్టిసాంబమూర్తిశాస్త్రిగారిపీఠికతో ముద్రించి యున్నారు. శ్రీ శాస్త్రిగారీగ్రంథమునుగుఱించి పీఠికలో వ్రాసినకొన్నివిషయములఁగూర్చి నాకభిప్రాయభేదము లున్నందునఁ బండితులపర్యాలోచనార్థమై వాని నిచ్చట విమర్శించుచున్నాను.

ఉపలబ్ధమైనప్రతిలో నాలుగాశ్వాసములుమాత్రమే యున్నవి. నాలవ యాశ్వాసముచివరను గథ పూర్తియైనట్లుండక

> "గీ. పరమమునులు సూత్యాహాసం భవుని సూతు
> భక్తిఁ బూజించి యధికతాత్పర్యగరిమ
> భటులు ప్రమథులచే భంగపడుట చూచి
> చిన్నఁబోయి యముం డేమిచేసెఁ జెపుమ."

అనుపద్య ముత్తరకథాసూచకముగ నుండుటచేఁబరిషత్తునకు దొరకినగ్రంథ మసమగ్రమని కొందఱు తలంచుచున్నారు. పరిషత్పత్రికాధిపతులుగూడ నీగ్రంథమును మొదటఁ బత్రికలోఁ బ్రకటించినప్పు డిట్టి యభిప్రాయమునే సూచించిరి. కాని శ్రీసాంబమూర్తిశాస్త్రిగారీవిషయమునుగూర్చి యిట్లు వ్రాసిరి.

"ప్రస్తుతము లభించినగ్రంథము నాలుగాశ్వాసములది. దీనితోఁ గవి మొదటఁ బ్రతిజ్ఞ జేసిన "ఈశలింగోద్భవంబును, శివరాత్రిమాహాత్మ్యంబు" ననుకథలు ముగిసిపోయినవి. కాని నాలవయాశ్వాసాంతమున శివదూతలచే యమదూతలు పరాజితులయి యమున కెఱింగింప "చిన్నఁబోయి, యముం డేమి చేసె"నని యైదవయాశ్వాసారంభసూచకముగ మునులచేఁ బ్రశ్నింపఁబడెను, దానిచే నింకను గొంత గ్రంథము కలదేమో యని తోఁచును. కాని శ్రీనాథకవి యింతమాత్రమే రచించెననుట సమంజసముగా నున్నది. ఏలన మొదటఁ బ్రతిజ్ఞ చేసిన శివరాత్రిమాహాత్మ్యము ముగిసినది. పైని యమప్రమథాదుల యుద్ధములు కథ కంతగా నుపకరించునవి కావు. కావున మూలమగు నీశాన సంహితాధ్యాయాంత్యపద్యానురోధమున నీమునులప్రశ్న వాక్యమునుగూడ గ్రంథమందుఁ జొప్పించెననుట యుక్తము. రెండవది శ్రీనాథుఁ డీగ్రంథమును ముగింపకమునుపే కాలగతినొందుటవలన నాలుగాశ్వాసములుమాత్రమే శ్రీనాథరచితములని చెప్పవలయును. అంతియేకాదు. కావున శివరాత్రిమాహాత్మ్యము సమగ్రముగనే లభించినదని తలంపనగును."

ఇందులోని కొన్నివాక్యములు శ్రీ శాస్త్రిగారు గ్రంథరచనాకాలమునుగూర్చియు గ్రంథమందలి కథనుగూర్చియు గ్రంథముయొక్కయంకితమును గుఱించియు వెలువరించిన యభిప్రాయములకు వ్యాఘాతమును గలిగించుచున్నవి. కావున వీనినిగూర్చి విమర్శింపకపూర్వము శ్రీ శాస్త్రిగారావిషయములపై నొసంగినయభిప్రాయములఁగూడ నుదాహరించెదను.

"ఈగ్రంథము హరవిలాసనైషధములకుఁ బిదప, భీమఖండమునకు మునుపు రచించెనని శ్రీవీరేశలింగముపంతులుగారి యూహ.

యనియు, దీనియందు దోషము లత్యధికముగా నుండుటచే నియ్యది శ్రీనాథునిబాల్యకవితయని శ్రీ నాగపూడికుప్పుసామయ్యగారి తలంపనియు" నుదాహరించి శ్రీ శాస్త్రిగా రియ్యెరువుర యభిప్రాయములుగూడ సరికావని నిరూపించుచు మునుముందీవిషయమునుగూర్చి కొంతవిమర్శనము సలిపిరి.

హరవిలాసరచనమునకును భీమఖండరచనమునకును మధ్య నున్నయిరువదిసంవత్సరములయంతరములో శ్రీనాథుఁడు రచించినగ్రంథ మేదియుఁ గానరానందున శ్రీవీరేశలింగముగారు నిరర్గళకవితాధారగల శ్రీనాథుఁడు వింశతిదీర్ఘసంవత్సరములు కావ్యరచనమునకుఁ గడంగక యూరకయుండియుండునా యనుశంకను గల్పించికొని, శ్రీనాథుఁడు ధనలోలుఁడను నపభ్రమను గలిగియున్నవా రగుటచే నందుల కనుగుణముగా, శ్రీనాథుఁ డాకాలములో నీగ్రంథమును పెదకోమటివేమన కంకితమిచ్చుతలంపుతో రచించుటకుఁ బ్రారంభించియుండుననియు, గ్రంథము పూర్తియగులోపల వేమారెడ్డి మరణించియుండుననియు, ఆతనిమరణానంతరము కొండవీటిరాజ్యము కూలిపోవుటచే శ్రీనాథుఁ డచ్చట నిలువ నీడలేక గ్రంథసామగ్రితో దేశాటనమున కేఁగి యీగ్రంథమందలి కొఱవడినభాగమును బూరించి యవతారికాదులు వ్రాసి ధనముకొఱకు శ్రీశైలములో జంగముల కంకితమొనర్చెననియు నూహలపై నూహలు పన్ని యొకవిపరీతసిద్ధాంతము నొనర్చిరి. శ్రీనాథుఁడు స్త్రీలోలుఁడు, ధనలోలుఁడు నని శ్రీవీరేశలింగముగారు మున్నగువారు ప్రకటించినయభిప్రాయములను విమర్శించుచు నేనువ్రాసిన "శ్రీనాథమహాకవి; గుణతత్త్వవిచారము" అనువ్యాసములో శివరాత్రిమాహాత్మ్యరచనమునుగూర్చిన శ్రీ పంతులుగారివాక్యములను బరామర్శించుచు "శివరాత్రిమాహాత్మ్యరచనాకాలవిమర్శనము" అను నొకఖండము వ్రాసి దానిని రెండేండ్లక్రిందటనే ప్రత్యేకముగ నాంధ్రపత్రికలోఁ బ్రకటించియుంటిని.

(దుందుభికార్తిక శు ౧, ౭ సారస్వతానుబంధములఁ జూడుఁడు.)

అందులో నీగ్రంథము మనకుపలబ్ధములైన శ్రీనాథునకృతులలోఁ గడపటిదనియు, అది భీమఖండకాశీఖండములయనంతరమే క్రీ. శ. ౧౪౪౦ ప్రాంతమున రచింపఁబడియుండుననియు సకారణముగ నిరూపించియుంటిని. ఆవ్యాసమును శ్రీసాంబమూర్తిశాస్త్రిగారు చూచియుందురనియే తలంచెదను. శ్రీశాస్త్రిగారు తమపీఠికలో నీవ్యాసమును బేర్కొనకున్నను నే నుదాహరించినకారణములనే కైకొనుచు శ్రీవీరేశలింగముగారి వాదమును విమర్శించి నాయొనర్చిన కాలనిర్ణయమునే స్థిరపఱిచిరి. కాని యీసందర్భమున వీరు శ్రీనాథుఁడు కాశీఖండములో గుణనిధిచరిత్రములో మూలగ్రంథానుగుణముగా రచించిన

గీ. అక్కటకట! దురోదర వ్యసనమెట్లు...... (ఆ ౪ ప ౧౧౩)
"చ. అరుణగభస్తిబింబ ముదయాద్రిపయిం బొడతేర......
(ఆ. ౪. ప. ౧౧౪.)"

అను పద్యములలో మొదటిదానిని శివరాత్రిమాహాత్మ్యములో విస్తరించి వర్ణించెననియు, రెండవదాని నేమాత్రము మార్పు సేయక యట్లే వ్రాసెననియు నుదాహరించినవాక్యములో వీ రించుక ప్రమాదమునకు లోనయిరని మనవిచేయుచున్నాను. పైపద్యములలో మొదటిది శివరాత్రిమాహాత్మ్యములో శ్రీశాస్త్రిగా రనినట్లు విస్తరించి వర్ణింపఁబడలేదు సరికదా యసలే యుదాహృతమైయుండలేదు. రెండవపద్యముమాత్రమే ప్రసక్తానుప్రసక్తముగ మార్పులేకుండఁ జేర్పఁబడినది.

శ్రీ కుప్పుసామయ్యగారివ్యాసమును నేను జూచుట తటస్థింపలేదు. ఈగ్రంథము కాశీఖండరచనానంతరమే రచింపఁబడినదని ప్రబలప్రమాణములచే నేనును శ్రీసాంబమూర్తిశాస్త్రిగారును నిరూపించినందున గ్రంథమందలి దోషములఁబట్టి యది శ్రీనాథుని బాల్యరచితమైయుండునను శ్రీకుప్పుసామయ్యగారి యభిప్రాయము నిలువనేరదు. అట్లైనచో నిఁక నీగ్రంథమందలి దోషములకు సమాధానమేమి? శ్రీ సాంబమూర్తిశాస్త్రిగా రీగ్రంథమందలిదోషములఁ బదమూఁడింటి నుదాహరించి యట్టివేకాక యింక ననేకదోషములును, నప్రౌఢకవితాబంధమును నవతారికాభాగమునమాత్రమే కాని మఱెచ్చటను గాన్పించుట లేదనియు నందులకుఁ గారణముగాఁ దమకు వేఱొక

పక్షము స్ఫురించుచున్నదనియు లిఖించి దాని నిట్లు వివరించిరి.

“(పూర్వోక్తములయిన కాశీఖండపద్యములయొక్క) ఈమూల శ్లోకములు కాశీఖండమందు నీశానసంహితయందు నొకరీతినే యుండునా? ఈశానసంహిత యెందున్నదో యగపడదు. కాశీఖండమే యీశానసంహితయనినఁ దప్పు కాఁజాలదు. కావున నీగ్రంథము కాశీఖండముగూడ రచించినపిమ్మటనే ౧౪౪౦ ప్రాంతమున రచింపఁబడె నని నానిశ్చయము. అయినచో నవతారికాభాగమందలి యప్రౌఢ శైలికి నలాక్షణికప్రయోగములకును గతి యేమందురా? శ్రీనాథుఁడు కాశీఖండమునందుఁ గుబేరపూర్వవృత్తకథనావసరమున శివరాత్రిమాహాత్మ్యమును గుణనిధిచరిత్రరూపమున వర్ణించెను. తనగ్రంథములం దటనట బాణకాదంబరిలోని వాక్యముల నుపయోగించెఁగాని యీరెంటియందును దనివిసనక కాదంబరిలోని రసవంతములగు భాగముల విరివిగ గ్రహించి సుకుమారచరిత్రమును గల్పించి శివరాత్రి మాహాత్మ్యమును సమగ్రముగ వర్ణించెను. గ్రంథమును పూర్తిచేసి యవతారిక రచింపకమునుపే కైలాసమున కేఁగెను. పిదప శ్రీశైలవాసియగు శాంతయ యెట్లో యాయేకలిఖితప్రతినిసంపాదించి కొంతధనము వెచ్చించియో లేకయో స్వయముగనో లేక తనయాశ్రితుఁడగు నొకయప్రౌఢకవివలననో యుపోద్ఘాతము నుద్భవింపఁజేసి జనకవియుక్తయై నిరాలంబయైన యీకృతికన్యను దనకంటఁగట్టుకొనియెనని యూహించుట సాహసము కానేరదు. గ్రంథారంభమునందలి యిష్టదేవతాస్తుతియుఁ గవిస్తుతియుఁ గృతిపతి కృతికర్త నుద్దేశించి పలికినవాక్యములును గవి ప్రతిజ్ఞావాక్యములందలి ప్రథమపురుషప్రయోగమును, వేయేల, సకలవిధదోషాకరంబైన యవతారికయెల్లను శ్రీనాథుని యితరసర్వగ్రంథములకు భిన్నమార్గముగలదై పైసిద్ధాంతమును బోషించుచున్నది. కావున నిందలి యవతారిక శ్రీనాథవిరచితము కాదనియుఁ గథాభాగము నాలుగాశ్వాసములుమాత్రము కాశీఖండానంతరము ౧౪౪౦ ప్రాంతమున శ్రీనాథుని చరమదశయందు రచింపఁబడెననియు నీకృతియే శ్రీనాథుని యంత్యకృతి యనియు (దీనికంటె నర్వాచీనకృతి కనఁబడువఱకు) నూహింపవచ్చును.”

గ్రంథముయొక్క యంకితమునుగూర్చి తా మూహించిన విపరీతాభిప్రాయము సాహసము కానేరదని శ్రీశాస్త్రిగారు తలంచిరిగాని యది తప్పక సాహసమగుననియే నాతలంపు. గ్రంథమునకు దొరకినది యొక్కప్రతి. అదియైనను గ్రంథపాతములతో శిథిలమైయున్నది. అందునను నవతారికాభాగము మఱియు శిథిలమైనది. అట్టిదాని నూఁతగాఁ గొని శ్రీశాస్త్రిగారిట్టియభిప్రాయమును వెలువరించి కీర్తిశేషుఁడైన యొకసుకృతివరేణ్యున కపకీర్తి ఘటించుట సాహసముగాక మఱేమగును? కృతిభర్తగా సంభావింపఁబడు శాంతయ నేఁడు శ్రీశాస్త్రిగారి యభిప్రాయము ప్రకారము కృతిహర్తయై యవమానమునకు గుఱియగుచున్నాఁడుగదా! దోషము లవతారికయందే యున్నందున నదియొకటిమాత్రమే శ్రీనాథకృతముగాక శాంతయ్యచే నవతరింపఁజేయఁబడినదనికదా వీరిసిద్ధాంతము. అట్లయినచోఁ గృతినాయకసంబోధకము లగు నాశ్వాసాద్యంతపద్యములమాట యేమి? అవతారికాపద్యములలోఁ గానవచ్చుదోషములుగాని యప్రౌఢకవితాబంధముగాని వీనిలోఁ గానరావు. శ్రీశాస్త్రిగారు వీనినిగూర్చి యేమియు సెలవిచ్చియుండలేదు. అవి శ్రీనాథకృతములందురా లేక శాంతయ్యచేతనే కల్పింపఁబడిన వందురా? శ్రీనాథునియితరకృతులందలి యాశ్వాసాద్యంతపద్యములకును వీనికిని చాటింపఁదగిన శైలీభేదముగాని, కవితాబంధశైథిల్యముగాని నాదృష్టికిఁ బొడఁగట్టుటలేదు. మచ్చున కీక్రిందిపద్యములఁ జిత్తగింపుఁడు:

క. శ్రీహర్ష సుకవికవితా, వ్యాహారకథాసుధారసాస్వాదసుఖ
శ్రీహర్షోదయ నిత్యస, మాహితమహితాంతరంగ! మామిడిసింగా!
(నైష. ఆ. 3 ప.)

క. శ్రీహిమవద్గిరిపుత్రీ మనోహరపదభక్తిజాత నూతనసరస
వ్యాహారకావ్యనాయక! మోహనతనుజితజయంత! ముమ్మయశాంతా!
(శివ. ఆ. 2 ప. 1)

ఉ. భానుసమాన! మానగుణబంధుర! బంధురమానిదాన! దా
సానుకృతాంబువాహనదాంబుదవాహనకామధేనుసం
తానకకర్ణ! కర్ణసుఖదాయివచోరచనాధురీణ! శ్రీ
శానతరాజ! రాజముకుటాంఘ్రిసరోరుహభావితాత్మకా!

మ. వరశైవైకవిధానపాత్రకవితా వ్యాపారపారంగత
స్థిరలక్ష్మీనవశారదోదయ! దయాధీనాయతాలోక! లో
కరమాపాదన! పాదపద్మవినతక్ష్మాపాలసంశీల! శీ
లరతిప్రస్ఫుటకాంతి! శాంతనవకల్పద్వీరవీరాగ్రణీ!
(శివ. ఆ. 2 ప. 111)

మాలిని. అచలవిపులధైర్యా! హారివిద్వత్సపర్యా!
ఖచరవినుతకీర్తీ! కామినీహృద్యమూర్తీ!
యుచితజనవివేకా! యూరుజన్మప్రవేకా!
సుచిరశుభవినోదీ! సుస్థిరశ్రీప్రమోదీ!
(హర. ఆ. 7 ప. 90)

మాలిని. సరససుఖవినోదా! సారశైవార్థమోదా!
పరమపదవివేకా! భానుతుల్యప్రభాకా!

ధరణీధరసుధైర్యా! దంశసంగ్రామశౌర్యా!
నిరుపమగుణధామా! నిత్యకల్యాణసీమా!

(శివ. ఆ. 3. ప. 135)

విమర్శకదృష్టితో వీక్షించువారి కీపద్యము లేక కవిత్వములుగాఁ బొడగట్టకమానవు. ఇఁక నీగ్రంథమందలి షష్ఠ్యంతములఁగూర్చి విచారించినను నవికూడ శ్రీనాథకృతములు కావని యనుమానింపఁదగిన కారణములు లేవు. ఈక్రిందివానిని దిలకింపుఁడు:

క. శైవాగమశాస్త్రాళికి, ప్రావీణ్యాగణ్యపుణ్య భరితాత్మునకున్
భావాభావవివేకికి, భావితవంశావతార పరమాత్మునకున్.

క. జంభాంతకవైభవునకు, సంభృతశాస్త్రప్రతాపశైలోన్నతికిన్
శుంభత్ప్రాభవరతికిన్, దంభోళిస్ఫురితతీవ్రతరఖడ్గునకున్.

శ్రీనాథునియితరకృతులందలి షష్ఠ్యంతములకును వీనికిని గమనింపఁదగిన భేదమేమియుఁ గానరాదు. కావున గ్రంథమందలి షష్ఠ్యంతములుగాని, యాశ్వాసాద్యంత పద్యములుగాని శ్రీశాస్త్రిగారొనర్చిన పైసిద్ధాంతమున కేమియు నుపకరింపక యందులకు బాధకములగుచున్నవి. మఱియు ముమ్మయశాంతయ్య శ్రీనాథునియితరకృతిపతులందఱవలెనే వీరశైవుఁడు. శ్రీనాథుఁడు వీరశైవుఁడై యుండుననియు నందుచే "తస్మై దేయం. తస్మాద్గ్రాహ్యం" అను తన్మతరహస్యమును గ్రహించి తనకృతులన్నింటిని దనమిత్రులు బాంధవులు నాశ్రయులు నగు వీరశైవులకే యంకితమొసంగెననియు నాయభిప్రాయము. ఈవిషయమై విశేషాంశములు దెలియఁగోరువారు "శ్రీనాథుఁడారాధ్యబ్రాహ్మణుఁడా?" అనుశీర్షికతో ఆంధ్రపత్రిక పదునాల్గవ సంవత్సరాదిసంచికలో నేనువ్రాసిన వ్యాసమును దానిపై శ్రీ కాశీభట్టబ్రహ్మయ్యశాస్త్రిగారు అభినవసరస్వతి జూలయినెల సంచికలో వ్రాసిన విమర్శనముపై "శ్రీనాథుఁ డారాధ్యబ్రాహ్మణుఁడుకాఁడా" యను శీర్షికతో నేను మరలవ్రాసినవ్యాసమును (కళాపత్రిక సం. 2 సంచి. 5, 6 లలోఁ బ్రకటితము), నా శృంగారశ్రీనాథ విమర్శనములో "శ్రీనాథునిమతము" అనుశీర్షిక క్రింది విమర్శనమును (సారస్వతసర్వస్వము సం. 1 సంచి. 7) చిత్తగింపఁగోరెదను. మఱియు శ్రీనాథునికాలములో శ్రీశైలమున భిక్షావృత్తిమఠము వైభవప్రాభవములతోఁ దులఁదూఁగుచుండినట్లు లాధారములు పెక్కులుగలవు. శ్రీనాథుఁడు తనసహజశివభక్తి కనుగుణముగాఁ జిఱుత నాఁటినుండియుఁ దఱుచుగా శివరాత్రికి శ్రీశైలమహాపుణ్యక్షేత్రమునకు యాత్రసలుపుచు నచ్చటిభిక్షావృత్తి మఠస్థులతో స్నేహసంబంధమును గలిగియుండును. ఈ విషయమును సూచించుఛాయ లాతనియితరకృతులందుఁ గూడఁ బొడఁగట్టుచున్నవి. చూడుఁడు.

శ్లో. దాతా కోమటివేమనామనృపతిః పాత్రం గురుశ్శంకరః,
స్థానం చేత్పినపాడు రత్రతు కవి శ్రీనాథభట్టారకః;
కాలశ్చేచ్ఛివరాత్రిపుణ్యసమయ స్సాక్షీ మహాన్ శ్రీగిరి,
శ్రేయః కిం నతు వర్ణ్యతే సుకవిభి శ్శృణ్వంతు తచ్ఛాసనమ్.
(పినపాడు తామ్రశాసనము 1405 A.D., శృంగారశ్రీనాథము పుట 119)

శ్రీనాథుఁడు తనకు శ్రీశైలమందలి భిక్షావృత్తి మఠజంగములపయిఁ గల యభిమానముచేతనే కాఁబోలు హరవిలాసములో శివాభిషేకమునకై చిఱుతొండనంబిని జెఱకురసము తెచ్చి యిమ్మని కోరిన మాహేశ్వరుని భిక్షావృత్తిజంగమునిగనే వర్ణించినాఁడు.

శా. అయ్యార్యారాధ్యవంశసంభవుని నేకామ్రాధినాథాంకితా
శయ్యామందిరనిర్మలాత్మకుని భిక్షావృత్తి జంగం బొకం
డొయ్యం జేరఁగవచ్చి మాశివుని నేఁ డోలార్చనం గానఁ దే
వయ్యా! యిక్షురసంబు తూమెఁడనుచుం బ్రార్థించి నేమించినన్!
(ఆ 2. ప. 7)

జంగములందఱు సహజముగ భిక్షయే వృత్తిగాఁ గలవారుగాన నిందలి "భిక్షావృత్తిజంగమ" శబ్దమునకు భైక్ష్యము వృత్తిగాఁగల జంగముఁడనియర్థము చెప్పుటలో సారస్యముండదు. శ్రీనాథుఁడు భిక్షావృత్తిమఠజంగముల మనమున నిడికొనియే యీ పదమును బ్రయోగించెనని తలంచుట యుక్తమని నాయభిప్రాయము. మఱియు శ్రీనాథకృతమని శ్రీసాంబమూర్తిశాస్త్రిగా రంగీకరించిన శివరాత్రిమాహాత్మ్యకథాభాగములో

సీ. కేలుదోయెత్తి మ్రొక్కెసె పాశుపతులకు, శరణార్థి ననియెనే జంగ
ములకు
(ఆ.4 ప.55)

అనివ్రాసి శ్రీనాథుఁడు తనకు జంగములందుఁగల భక్తిగౌరవముల 'వెల్లడించినాఁడు'. కావున శివరాత్రిమాహాత్మ్యము శ్రీనాథుఁడే శివరాత్రి కేఁగినప్పుడు రచించి భిక్షావృత్తిమఠస్థజంగముఁడగు ముమ్మయ శాంతయ్యకు

దానే యంకితమిచ్చియుండెను గాని శ్రీశాస్త్రిగారభిప్రాయపడినట్లు శ్రీనాథునిమరణానంతరము శాంతయ్య దానినెట్లో హరించి తన కంటఁగట్టుకొనెననుట సమంజసము కానేరదు.

ఇఁక దోషపూరితమని శ్రీశాస్త్రిగారు సెలవిచ్చిన యవతారికవిషయ మాలోచింతము. పరిషత్తునకు దొరకిన యీగ్రంథప్రతియొక్క లేఖకుఁడు గుడిమెట్టగ్రామకరణమగు వెంకనయఁట. ఆతనిభాషా సంస్కార మేపాటిదో మనకుఁ దెలియదు. శ్రీసాంబమూర్తి శాస్త్రిగారెత్తి చూపినదోషములలోఁ గొన్ని లేఖకదోషములు కావచ్చును. వెంకనగాని తత్పూర్వలేఖకులుగాని తమకు దొరకినమాతృకలలో నవతారికాభాగము శిథిలమై యుండఁగా దానిలోనిశిథిలభాగములను దమసొంతకవిత్వముతోఁ బూరించి తమప్రతిని వ్రాసియుండిరేమో! శ్రీశాస్త్రిగారెత్తిచూపినదోషములు చాలవఱకు స్వల్పపు సవరణములతో నిర్బాధకము నిర్దుష్టము లగునవియే. చూడుఁడు:

తప్పు	ఒప్పు
సుతునిన్నుద్యుక్తశాంతాత్మునిఁ	సుతుమోహోన్ముక్తశాంతాఖ్యునిఁ
ఆవిని బుక్కిటందిడి	ఆవిని బుక్కిటంగొని
కృతిపతులగు కవిముఖ్యుల	కృతివరులగు కవిముఖ్యుల
వడిప్రాసవిడంబబంధమై	వళిప్రాసవిడంబబంధమై
నేర్పరతఁడు	నేర్పుతోడ
మహితపంచాక్షరీమంత్రమానసాత్మ	......మానితాత్మ
పరమపాతివ్రత్యభావంబుతలఁపంగ	...భావంబుపరికింపగౌరి
	కాఁబోలు నీగరితమిన్న
గౌరికాఁబోలునీకాంతతలఁప	

మఱియు వీరుదాహరించినదోషములలో "నవ్వెటు చింత" (ఆ. 1 ప. 56)"కాకోదరగ్రామణికంఠగ్రైవేయు"(ఆ. 1 ప. 58) అనుచివరవి రెండును నవతారికాభాగములోనివిగాక కథాభాగములోనివేమైయున్నవి. గ్రంథము ప్రథమాశ్వాసములో నేపద్యమునుండి శ్రీనాథకృతమో వీరు తమపీఠికలో వివరించియుండలేదు. కథాభాగము ఆ. 1.ప.44 తోఁ బ్రారంభమైయుండఁగా శాస్త్రిగారుదాహరించిన పై రెండు దోషములకు గతియేమి? "కాకోదరగ్రామణికంఠగ్రైవేయు" ఇదివచనములోని భాగము. ఇందు కంఠశబ్దమును లేఖకుఁడు ప్రమాదమున ననవసరముగ హెచ్చుగా వ్రాసినాఁడు. అంతియేకాని యది కవిప్రయుక్తము కాదు. దానిని దీసివేసిన వాక్యము నిర్దుష్టమగును. 56 పద్యములో "నవ్వెటు" అనునది లేఖకుని పూరణమైయుండవచ్చును. లేదా, యది శ్రీనాథకృతమైనఁ గానవచ్చును. ఈపదము శ్రవణసుభగముగా లేకున్నను నిందలి సంధి మాత్రము దుష్టముగాదు. ఇట్టిప్రయోగములు శ్రీనాథుని యితరకృతులందును గలవు. "జోగికిఁ, భుజియింపంగనొనర్చువారఁటిది యెందుంగల్గునే యిద్ధరఁ" (హర. ఆ. 1 ప. 97) కావున కేవలము శ్రీశాస్త్రిగారుదాహరించినదోషములను బట్టికూడఁ గృతిపతియగు ముమ్మయశాంతయ్యకు వారంటఁగట్టినదోషము సాహసైకమూలకమనియే తలంపఁదగును. శాంతయ్య యెచ్చటనో శ్రీశైలప్రాంతమునుండినవాఁడు. గ్రంథమన్ననో (శ్రీశాస్త్రిగారి యభిప్రాయము సరియైనచో) శ్రీనాథునిచే నేరాజమహేంద్రవరప్రాంతముననో రచింపఁబడియుండవలెను. అట్టిచో నది శ్రీనాథునిచే స్వయముగా నంకితమొసంగఁబడి యుండనిచో శాంతయ్య దానినెట్లో హరించి కృతిపతిత్వము తన కంటఁగట్టించుకొనుట యసంభవము గాకమానదు. అయినను నవతారికాభాగమందలి దోషముల మాట యెట్లున్నను నందలికవిత తరువాతి కథాభాగమందలి కవిత్వముకంటెను, శ్రీనాథుని యితరకృతులలోని కవితకంటెను నప్రౌఢముగనున్నమాట మాత్రము సత్యసమీపముగనే యున్నది. ఈవిషయమును గూర్చియు నవతారికయందలిదోషములఁగూర్చియు సమర్థించుటకుఁ బయి సమాధానముకంటెను సమంజసమయినది మఱియొకపక్షము నాకు స్ఫురించుచున్నది. విజ్ఞులు దానిని బర్యాలోచింతురుగాక! గ్రంథము శ్రీనాథునిచే ముమ్మయ శాంతయ్యకు నంకితమయి సమర్పింపఁబడిన తరువాత శాంతయ్యకాలములోఁగాని యాతనియనంతర మాతని వంశీయులకాలములోఁగాని వారియజాగ్రత్తచేత పస్త్యంతములకు ముందుఁగల గ్రంథభాగము క్రిమిదష్టమయి యుండవచ్చును. అందులకు వారు విచారించి యాభాగమదివఱకుఁ దాము చదివి వినియున్నదియే యగుటచేతను,

అందు వర్ణింపఁబడిన వంశావతారాదులు తమకు లెస్సగాఁ దెలిసినవియే యగుటవలనను, మరల నావిషయములను దమస్వాంతకవిత్వముతోఁ బూరించిరో లేక యొకసామాన్యకవివలనఁ బూరింపించిరో యాభాగమును బూర్తిచేసియుందురు. కృతిపతి కృతికర్త నుద్దేశించిపలికినవాక్యములును, గవి ప్రతిజ్ఞావాక్యములందలి ప్రథమపురుషప్రయోగమును శ్రీనాథునియితరకృతులందలి మార్గమునకు భిన్నములై యుండుటకుఁ గూడ నిదియే కారణము కానోపును. కావునఁ బైనివ్రాసినసంగతులనెల్లఁ బర్యాలోచింప నీవిషయమునుగూర్చి యీయభిప్రాయమే సర్వవిధముల సమాదరణీయము కాఁదగునని నాయాశయము. షష్ఠ్యంతములనుండి యావద్గ్రంథము శ్రీనాథరచితమే యనుట కెట్టియాక్షేపణములు నుండరాదు.

ఇఁక నీకావ్యమందలికథనుగూర్చి శ్రీశాస్త్రిగారు ప్రకటించినయభిప్రాయములనువిమర్శింతము. గ్రంథమందుఁ గథకు మూలముగాఁ జెప్పఁబడిన యీశానసంహిత యెందున్నదో యగపడదనియు, కాశీఖండమే యీశానసంహితయనినఁ దప్పుకాఁజాలదనియు, శ్రీనాథుఁడు కాశీఖండమున గుణనిధిచరిత్రమునఁ దానువర్ణించినశివరాత్రిమహత్త్వమునందును దనయితరకావ్యములలోఁ దానచ్చటచ్చట ననుసరించిన బాణునికాదంబరియందలి రసాస్వాదమునందును దనివిసనక వానిని విస్తరించుతలంపుతో నాకథనే సుకుమారచరిత్రమనుపేరితో విస్తరించి యీగ్రంథరూపమున వ్రాసెననియుఁ గదా శ్రీశాస్త్రిగారియభిప్రాయము. ఇదియుఁ బైదానివలె సాహసమనియే నాతలంపు. ఈశానసంహిత వీరికిఁ గానరానంతమాత్రమున నిట్లుతలంచుట సమంజసముకాదు. పురాణములో సమానసాదృశ్యముగలకథలు వేర్వేఱుతావుల నుండుట యసామాన్యముగాదు. అందునను మహార్ణవముతో నుపమింపఁబడిన స్కాందపురాణవిషయమునఁ జెప్పవలసినదే లేదు. ఈశానసంహిత యనఁగా శంకరసంహితయేకాని వేఱుకాదు. శంకరసంహిత స్కాందపురాణమందలి షట్సంహితలలో నొకటి. ఈవిషయమును శ్రీనాథుఁడే వివరించినాఁడు.

“ఇమ్మహాస్కాందమ్మునకు నవయవంబు లాఱు సంహితలక్షక్రమంబున సనత్కుమారసంహిత పంచపంచాశత్సహస్రిక, సూతసంహిత షట్సహస్రిక, శాంకరసంహిత త్రింశత్సహస్రిక, వైష్ణవసంహిత పంచసహస్రిక, బ్రహ్మసంహిత త్రిసహస్రిక, సౌరసంహిత యేకసహస్రిక ......”

(కాశీ. ఆ. 1 ప. 80)

శ్రీనాథుఁడు తెనిఁగించిన శివరాత్రిమాహాత్మ్యము శంకరసంహితలోనిది. ఈ విషయము కథాభాగములోని యీ క్రిందిపద్యములో శ్రీనాథుఁడే స్పష్టమొనర్చినాఁడు.

ఉ. తాపససార్వభౌములుసదాశివరాత్రిమహావ్రతంబు దో
షాపహృతిక్రమంబు వినఁ జాగరణంబున నేను సద్గురు
శ్రీపదపద్మము ల్దలఁచి చెప్పెద శంకరసంహితాకథా
దీపితభవ్యమార్గమునఁ దేటపడ న్మొదలింటినుండియున్.

(ఆ. 1 ప. 49)

“ఈశానసంహిత” యనుపదము శ్రీనాథకృతముగాదని త్రోసిపుచ్చినయవతారికలోనేకాని కథాభాగములో నుదాహృతమయి యుండలేదు. “స్కాందంబున నీశానసంహితం జెప్పంబడ్డ యురులింగోద్భవంబును, శివరాత్రిమాహాత్మ్యంబును, ...కథావిధానంబున కధీశ్వరుఁగా శాంత” (ఆ. 1 ప. 38) ఇవిషష్ఠ్యంతములకు ముదున్నవాక్యములు. ఈకారణముఁబట్టి కాశీఖండమందలి కథయు, శివరాత్రిమాహాత్మ్యమునందలి కథయు వేర్వే అని తలంపనగునే కాని మొదటిదానినే పేరుమార్చి శ్రీనాథుఁ డిట్లు విస్తరించి రచించె నని తలంచుట యుక్తము కాదు. బాణునికాదంబరిలోనివాక్యము లీగ్రంథములో బెక్కుచోటుల ననుసరింపఁబడినమాట వాస్తవమే అయిననేమి? అది శ్రీనాథునకుఁ గాదంబరీకావ్యమునందలి యభిమానమునే సూచించునుగాని శ్రీశాస్త్రిగారి పైయభిప్రాయమున కేమియు సహాయకము కాఁజాలదు.

ఇఁక నీగ్రంథముయొక్క సమగ్రతాసమగ్రతలగుఱించి శ్రీశాస్త్రిగారు వ్రాసినవాక్యములను బరామర్శింతము. శ్రీనాథుఁడు రచించినగ్రంథము నాలుగాశ్వాసములు మాత్రమే యనుటకు శాస్త్రిగారు చూపినప్రధా కారణము కవి మొదటఁ బ్రతిజ్ఞచేసిన.

“ఉరులింగోద్భవంబు, శివరాత్రిమాహాత్మ్యంబు”

ననుకథలంతతో ముగిసిపోవుటయేకదా: ఈకవి ప్రతిజ్ఞయనునది. శాస్త్రిగారు శ్రీనాథకృతము గాదని

వ్రాసిపుచ్చిన యవతారికలోనిది. కావున నది శ్రీనాథుని ప్రతిజ్ఞయే యనితలంచు టెట్లు? ఇంతియేకాక యా వాక్యములలోఁగూడ

"శివరాత్రిమాహాత్మ్యంబును" "కథావిధానంబున కధీశ్వరుఁగా"

ననుపదములకు మధ్య గ్రంథపాతమున్నది. లుప్తభాగములో మఱేమి పేర్కొనఁబడినవో? కావున శాస్త్రిగారి యీవాక్యములు స్వవచనవ్యాఘాతమునకే తోడ్పడును గాని వారియభిప్రాయమున కుపకరింపనేరవు. నాలవ యాశ్వాసాంతమున సూచింపఁబడిన యమప్రమథాదుల యుద్ధములు కథ కంతగా నుపకరించునవి కావఁట. కావున వానిని శ్రీనాథుఁడు వర్ణింపలేదనియే తలంపవలెనఁట. మూలమగు నీశానసంహితాధ్యాయాంత్యపద్యానురోధమున మునుల ప్రశ్నవాక్యమునుగూడ గ్రంథమందుఁ జొప్పించెననుట యుక్తమఁట. ఈశానసంహితయనునది లేనేలేదనియుఁ గాశీఖండమే యీశానసంహితయనియు విపరీతముగ వ్రాసిన శాస్త్రిగారు స్వవచనవిరుద్ధముగ మరల నిట్లువ్రాయుట మఱింత విపరీతముగనున్నది. మఱియు శ్రీనాథుఁ డీగ్రంథమును ముగింపకమునుపే కాలగతి నొందుటవలన నాలుగాశ్వాసములుమాత్రమే శ్రీనాథరచితములని చెప్పవలయుననికూడ శ్రీశాస్త్రిగారు వ్రాసిరి. శ్రీనాథుఁడు గ్రంథమును ముగింపకమునుపే మరణించెనని యేలతలంపవలెనో నాకు బోధపడుటలేదు. గ్రంథము శ్రీనాథునిచే ముమ్మయశాంతయ్యకు స్వయముగా నంకితమీయఁబడక శాంతయ్యచే నపహృతమయియుండునని వారూహించుటయే యీయభిప్రాయమునకుఁ గారణము కాఁబోలును. శాంతయ్యపై వీరొనర్చినదోషారోపణమును విమర్శించి గ్రంథ మాతనికి శ్రీనాథునిచేతనే యంకితమై యుండవలెనని యిదివఱకే నిరూపించియుంటినిగదా! కావున శ్రీనాథునిమరణముచే గ్రంథము పూర్తిగా రచింపఁబడలేదని తలంచుటకూడ సమంజసముగాఁ దోఁపదు. పైకథాభాగము లనవసరమగుటచే వానిని విడిచిపెట్టి కవి యంతమాత్రమే రచించెనని యొకపరి వ్రాసి మరల నిట్లువ్రాయుటగూడ స్వవచనవిరుద్ధమే. కథారంభమున,

"గీ. గ్రంథసంఖ్యఁ బురాణసంఘంబుఁగూడి
నాల్గులక్షల నీపురాణములలోన
నూఱువేల్గ్రంథములతోనె నుతివహించి
శ్రీమహాస్కాందసంహిత శివునిఁజెప్ప" (ఆ. 1 ప. 47)

వ. అందు శివరాత్రిమాహాత్మ్యంబు చెప్పంబడియుండు నమ్మహావ్రతం బెట్టి దెవ్వ రాచరించి రేఫలంబునొందిరి మాకుం బరిపాటి తేటపడ వివరింపుమనిన" (ఆ. 1వ 48)

అనియున్నది. వ్రతచర్యాప్రకారము ప్రథమాశ్వాసమున 111 వ వచనముఁ జెప్పఁబడినది. దానిపిమ్మటిపద్యములో వ్రతమహత్త్వము చెప్పఁబడి దృష్టాంతమునకై సుకుమారునిచరిత్ర ముదాహృతమయి తరువాతియాశ్వాసములో వర్ణింపఁబడినది. అంతియే కాని పైని బేర్కొనినవచనములో మునులు కోరినప్రకారము వ్రతము నాచరించి ఫలము నందినవారిచరిత్ర మేదియు మన కుపలబ్ధమయిన నాలుగాశ్వాసములలోను జెప్పఁబడలేదు. సుకుమారుఁ డలవోకగా శివరాత్రిని జాగరణము చేసినవాఁడే కాని వ్రతము నాచరించినవాఁడు కాఁడు గదా! సుకుమారునిచరిత్రములోఁ గూడ నాతనిశివసాయుజ్యానంతరము యమప్రమథాదులకు ఘటిల్లిన యుద్ధవిశేషములు కొఱవడియేయున్నవి. కావున నీకారణములనుబట్టి శంకరసంహితాదీపితమయిన కథ యంతయు మనకు లబ్ధమయినగ్రంథములోఁ బూర్తిగా వర్ణితము కాక మఱికొంత గ్రంథ మింకను గొఱవడియేయున్నదని గోచరము కాకమానదు. శ్రీనాథుఁడు కథనంతను బూర్తిగనే యాంధ్రీకరించి యుండును. ఆతని యితరకావ్యములేవియు నయిదాఱాశ్వాసములకంటెఁ దక్కువ కలవి కావు. ఈగ్రంథమునఁగూడ మఱికొన్ని యాశ్వాసము లుండియేయుండును. వానిని లేఖకుఁడే వ్రాయవిడిచెనో లేక యాతనికి దొరకిన ప్రతిలోఁగూడ నవి కొఱవడియుండెనో తెలియరాదు. కాఁబట్టి మనకుదొరకిననాలుగాశ్వాసముల గ్రంథము నసమగ్రమనియే తలంపనగునని నాయాశయము.

శ్రీశాస్త్రిగారు పీఠికాంతమున నితరుల కనేకసంస్కరణములు దోఁపవచ్చుననియు నవియెల్లను దృతీయముద్రణమున గ్రహింపఁబడుననియు వ్రాసియుండుటచే నాకుఁ దోఁచినయభిప్రాయములతో నీవ్యాసమును లిఖించితిని. గ్రంథమందలిపాఠములు కొన్నిటికి నాకుఁదోఁచిన సంస్కరణములను వేఱొకపరి వివరించెదను. విజ్ఞులు క్షమింతురు గాక!

వ్యాజోక్తి చమత్కారము

కావ్యకలానిధి చిదంబరశాస్త్రిగారు

దాఁపఁగ నేల నీకుఁ బెడదారులు చూపిరి పాప మెవ్వరో
పాపులు తావకీనగుణవైభవరూప విలాస భాసురా
టోపముఁజూచి యోర్వని కఠోరమనంబున ముద్దరాల వీ
వేపగిదిన్ గ్రహింపఁగల విట్టి కుయుక్తులనెల్ల భామినీ!

చ. హరుఁడన నెవ్వఁడంచు హృదయంబున నీవు దలంచికొంటివో
సురుచిరగాత్రి! వాఁ డపరిశుద్ధుఁడు బూడిదమేనుతో దిగం
బరుఁడయి కాటిలోపల నివాసముఁజేసెడి భూతనాథుఁ డా
సరసునిపొందుకై యఱుతిసాఁచితి వెంతటి వెఱ్ఱిదానవో.

చ. వనజదళాక్షి పెండ్లియను పక్కల నావల నుండనిమ్ము ము
న్మును గయిఁ గేలఁబట్టుకొనఁ బూనినకాలమునందు బుస్సుబు
స్సనుచుఁ బయింబయింబడెడు నాతనిమేనునునందు పాములన్
గనుఁగొని తల్లడంపడి వికారము నొందక నిల్చియుందువే?

చ. కుశలసమాగమంబనినఁ గొంత విచార్యము దీనికేమి యా
పశుపతి కౌఁగిలింత సులభంబుగ నీకు లభించుఁగాని యో
శశిముఖి! కప్పురంబు లెగఁజల్లెడు నీయురమెట్లు ఘర్షణ
ప్రశిథిలమైన తద్భసిత పంకములోఁ బడి మున్గి తేలునో.

చ. అమృతశిలా నిబద్ధమగు నాలయమందు ఘుమంఘుమార్భటీ
సముచిత గంధవాహ మెగఁజల్లుచు నెల్లెడనుండు పూలలోఁ
దమకము మైఁజరింప దగుదానవు నీవు కపాలశల్యకే
శములకు నాస్పదంబగు శ్మశానములోఁ జరియింపనేర్తువే.

ఉ. పువ్వులు లాజలట్లు పువుబోఁడులు పైఁబయి జల్లుచుండఁగా
మవ్వపు యేన్గునెక్కి పదిమందికిఁగూడ హృదంతరంబులం
దువ్విళు లూరునట్లు చన నొప్పెడి నీవొక యెద్దునెక్కి రా
నవ్వనివార లుండరని నాకు స్ఫురించుచునుండెఁ గోమలీ!

చ. గణనకునెక్కి పేర్వడిన గట్టుల ఱేనికిఁ బుట్టి పుణ్యల
క్షణవగు నీవమంగళునిఁ బట్టుకొనం దలపెట్టుటెల్ల నో
గుణవతి! పువ్వుమాలికను గ్రోతికిఁ జుట్టిన చందమాయె నిం
దణువున సత్యమాడితి నటంచుఁ దలంపకు మాత్మలోపలన్.

ఆ. వే. అతని నాశ్రయించి యాత్మీయ గుణమెల్లఁ
దొలఁగిపోవఁ జంద్రకళ కృశించి
శోచనీయ యయ్యె నీచరిత్రముగూడ
నంతదశకు వచ్చె నక్కటకట!

సీ. కులమునైననుజూచి కోరుదు మందుమా
తలిదండ్రులెవ్వరో తెలియరాదు
రూప మాలోకించి ప్రాపింతు మందుమా
మూఁడుకన్నులు పైకి దాడివెడలు
భాగ్యంబు నాసించి పడయుదు మందుమా
భైక్ష్యంబు దానికిఁ బ్రబలసాక్షి
లక్షణంబులు గోరి వీక్షింతు మందుమా
దెసమొలయే వానిఁ దేటపఱచు
ఇట్టి మహానీయుఁడగు వరుఁ డెట్లు చిక్కె
పట్టితివి మంచికొమ్మనే పట్టుబట్టి
యెన్నినోములు నోఁచితి వెంతతపముఁ
జేసితివి వీనికోస మోచిన్నదాన!

ఉ. ఓసరసీరుహాక్షి! విను మొక్కటె మాట మనోజవైభవో
ల్లాసవికాస భాసుర విలాసము లొక్కెడు భర్తతోడ భ
ద్రాసన మెక్కఁగాఁ దగినదానవు నీ వెటు లుగ్రమైన వ్యా
ఘ్రాసనమందు జోగియగు నాతనిచెంతను గూరుచుందువో?

ఉ. జాణవు నీవు నిక్కముగఁ జాతురిగల్గినదాన వాతఁడో
స్థాణువు, నీవు సుందరి వతండు విరూపుఁడు, నీవు నిత్యక
ల్యాణి వతం డమంగళుఁడు, హాస్యముగాదొకొ నీవు వానికిన్
రాణివటన్న నెవ్వరయినన్ వినువారలు నవ్వకుందురే!

ఉ. తెలియంజాలవు కష్టసౌఖ్యముల నంతేకాని లేకున్నను
జ్జ్వలశృంగార రసంబులొల్క నభినంద్య స్ఫూర్తితో దివ్యమం
గళసూత్రంబును గట్టఁగాఁదగిన నీకంఠంబునం దాతఁడో
కళికీ! కాలభుజంగమున్ విడువ నీకళ్యాణ మేమయ్యెడిన్.

చ. అమలినగాత్రి! నీకొక రహస్యముఁ జెప్పెద వానికిన్ మతి
భ్రమమొకఁ డుద్భవించినది పాపము దీనికిఁ దోడు లేనిచోఁ
బ్రమదముతోడ సేనలిలు పానము సేయుచు నుండువేళలో
నమృతము వీడనాడి యెవఁడైనను గాని విషంబుఁ ద్రావునే!

చ. ఎటులఁ బరిగ్రహించుటకు నెంచితివో మదిలోన సుందరీ!
నటగణమందుఁ జేరిన యనామకుఁ డాతఁడు సుమ్ము కానిచోఁ
గటితటమందుఁ దోలు బిగఁగట్టి జటాపటలంబు మోముపైఁ
దటుతటలాడఁ దక్కతకతక్కతక త్తక యంచు నాడునే!

శా. పుట్టిననాఁటనుండి బహుభోగములోఁ దులదూఁగి నేఁడు చే
పట్టుట కిచ్చగించితి వభాగ్యమునంతయు నొక్కమాటగాఁ
గట్టి పురాకృతం బెవఁడు కావని త్రోయఁగనేర్చు మేల్మిక్రొం
బట్టు పసిండిపుట్టముల పట్టున బెబ్బులితోలుగట్టుమా.

ఉ. కన్నియ! వింటివా కుటిలగామిని వేఱొకచాన నెత్తిపై
నున్నది వానికాఁతడు మహోగ్రుఁడు యోజన కొంతచేయుమా
యిన్నిటి కేమిగాని వచియించెద వేఱొకమాట సర్వసం
పన్నవు నీవు పాపము కపాలములోఁ దిననేర్చుకొంటివే!

ఉ. సొమ్ములు గోరినట్లయిన సుందరి! నీకతఁ డేయుఁ గాలస
ర్పమ్ములు; చందనంబుపయి భావముగల్గినఁ గాటిలోని భ
స్మమ్మును బైనఁజల్లుకొన సైఁపనిచోఁ దనబిచ్చమందు బి
చ్చమ్మొక యింతపెట్టు; నిది సత్యము మాటలు వేయు నేటికిన్.

చ. భసితముగోరియో మఱిఁగపాలముగోరియొ కాటిలోపలన్
వసతులఁగోరియో మఱియుఁ బాములుగోరియొ తోలుగోరియో
రసికతగోరియో మఱియు రాజ్యముగోరియొ యేమికోరియో
పసితనమెల్ల నిట్లు పలుపాట్లకుఁ ద్రోచితి వెఱ్ఱిదానవా?

గీ. మన్మథాంతకుఁ డాతఁ డోమంజువాణి!
వానితోఁగూడి నేనొక చాననుచుఁ
గాపురం బెట్లు చేయుదో కాని నీవు
చెలువ లిదివిన్న నవ్వుల చేటుగాదె?

క. ప్రాచీనుండాతం డా, లోచింపుము బాలవీవు లోలాక్షీ! నీ
సాచీకృత ముఖదృగ్వ్యా, కోచము వ్యర్థంబుసేసి కొనెదవుసుమ్మా!

శ్రీకృష్ణాశ్రమము, పెదపాలెము, కృష్ణాజిల్లా.

ఆశ్రమముయొక్క ప్రక్కవైపు



A side view

దైవప్రార్థనము



Prayer class

విద్యార్థులు భోజనము



Boarders taking food

ఉపాధ్యాయులు, విద్యార్థులు



Boarders and Teachers

Sri Krishnasramam, Pedapalem, Kstna Dt.

శ్రీ జిట్టా అప్పయ్యగారు, వారు స్థాపించిన పది ధర్మపాఠశాలల బాలురు
చెన్న రాజధాని విద్యాశాఖమంత్రిగారు ౨౭-౧-౧౯౩౫ నాడు బాపట్లకు వచ్చినపుడు తీసినచిత్రము



Ten Free Schools of Mr. Jitta Appayya Garu, Bapatla



శారదానికేతనమునందలి బాలికలు, గుంటూరు



Girls, Sarada Niketanamu, Guntur

భాగవతప్రాశస్త్యము

సేపూరి లక్ష్మీనరసయ్యగారు, యం. ఏ., యల్. టి.

ఆంధ్రదేశమునఁ బేరెన్నికవడసిన పవిత్రగ్రంథరాజములలో భారతభాగవతములు ముఖ్యములు. అందు రెండును సర్వాంగసుందరమగుగ్రంథములు. వానికింతటిపవిత్రత వానికథాంశములవల్లను, వానియందలి యుత్తమకవిత్వసరణిఁబట్టియు వచ్చినది. ఈవ్యాసమునందు భాగవతప్రాశస్త్యముం గొంతవఱ కరయుదము.

భాగవతమునందలి ప్రధానకథ భగవంతుని లీలావతారకథ. ఇందుఁ దఱుచుగ భగవద్భక్తులగు రాజన్యులయొక్కయు, భగవంతునకు ముందుఁ బిమ్మట నున్న మనువులయొక్కయుఁ జరిత్రములు మనోహరముగ వ్రాయఁబడియున్నవి. భగవద్భక్తులమహిమలు, భరతఖండమునఁగల రాజులపూర్వచరిత్రములు దివ్యావతారప్రభావములు నీగ్రంథమునఁ బేర్కొనఁబడినటు లితరపురాణగ్రంథములలోఁ గానరాదు. ముఖ్యముగ భాగవతమున శ్రీకృష్ణావతారప్రభావమే యెక్కువగా నభివర్ణింపఁబడియున్నది. మొత్తము నిరువురియొక్క యవతారములప్రభావముసైతము సంగ్రహింపఁబడినది. కావుననే యీగ్రంథము పురాణములలోనెల్ల నెక్కువగాఁ బఠింపఁబడుచున్నది. హైందవులతత్త్వసార మీగ్రంథమున సంగ్రహముగాఁ జెప్పఁబడియున్నది. దానంజేసి ప్రతిహైందవునికి నీగ్రంథము పవిత్రమైయున్నందున దీనికీప్రశస్తి కలిగినది.

భాగవతకవితాశిల్ప మిఁక విచారింతము. దీనియందలి భావవైశద్యము, రసౌచిత్యము, అలంకారసంపద, కల్పనాచమత్కారము, పాత్రపోషణము, భావనాశక్తి, అర్థబాహుళ్యము లోనగునవి వర్ణనాతీతములు.

పోతరా జవసరములగుచోటుల సమయానుసారముగ రసపోషణ చేసియున్నాఁడు. ఎట నేరసము వ్యక్తీకరింపవలయునో, పోతనకంటె నెఱింగినకవి యింకనొకఁడు గానరాఁడు. ప్రథమస్కంధములో నశ్వత్థామ యవమానసమయమునందు భయానకబీభత్సరసంబులును, కృష్ణనిర్యాణవార్తదెలుపునప్పుడు శోకకరుణరసంబులును, సప్తమస్కంధములో ప్రహ్లాదవధయందు శాంతకరుణరసంబులును, నృసింహావతారఘట్టంబునందు వీరరౌద్రాద్భుతరసంబులును, దశమస్కంధములోని రుక్మిణీకల్యాణమునందు శృంగారభక్తిరసంబులును, నరకాసురయుద్ధమందు వీరశృంగారరసంబులును, అత్యద్భుతముగా వర్ణించియున్నాఁడు.

ఉదాహరణములను జూడుఁడు. తనయొద్దకు పట్టితెచ్చిన అశ్వత్థామను ద్రౌపది యాడినమాటలు వినుఁడు:

శా. ఉద్రేకంబున రారు శస్త్రధరులై యుద్ధావనిన్ లేరు కిం
చిద్ద్రోహంబును నీకుఁజేయరు బలోత్సేకంబుతోఁ జీఁకటిన్
భద్రాకారులఁ జిన్నపాపల రణప్రౌఢక్రియాహీనులన్
నిద్రాసక్తుల సంహరింప నకటా, నీచేతు లెట్లాడెనో!(1. 162)

ఉ. అక్కట, పుత్రశోకజనితాకులభారవిషణ్ణచిత్తనై
పొక్కుచునున్నభంగి నినుఁ బోరఁ గిరీటిని బద్ధుఁ జేసి నేఁ
డిక్కడ కీడ్చితెచ్చుట సహింపనిదై భవదీయమాత నేఁ
డెక్కడ నెట్టిశోకమున నేక్రియ నేడ్చుచుఁ బొక్కుచున్నదో!
(1. 163)

పైపద్యము లెంతకఠినహృదయునికైనను జాలిఁ గొలుపఁజాలియున్నవి. ఇట్టిమాటలు విన్నతర్వాత శిశుహంతకుఁడగు నశ్వత్థామ యెంతటిమనోవేదననైనను జెందియుండును. ఇట్టి తరుణములో నశ్వత్థామను దిరుగుచెప్పకుండునట్లు చేయుటయందు రసౌచిత్యమెంతయుఁ గాపాడఁబడినది.

ద్రౌపది పరమయోగ్యతయు, అశ్వత్థామసంపూర్ణపరాభవము వర్ణింపఁబడిన పద్యమును దిలకింపుఁడు.

ఉ. ద్రోణునితో శిఖిం బడక ద్రోణకుటుంబిని యున్న దింట న
క్షీణతనూజశోకవివశీకృతయై విలపించుభంగి నీ

ద్రౌణిఁ బుల్చి తెచ్చుటకు దైన్యము నొందుచు నెంతపొక్కునో
ప్రాణవియుక్తుఁడైన నతిపాపము బ్రాహ్మణహింస మానరే. (1. 165)

ఎక్కడ దాగినను అశ్వత్థామకే కాదు, మఱి యెవ్వరికైన నీపరాభవము భరింపరానిది. విక్టరుహ్యూగో (Victor Hugo) గారి 'దురదృష్టవంతులు' (Les Misarables) అను నవలయం దొకపోలీసు, దొంగనుండి యోగ్యుఁడుగా మారినవానివలన గొప్పసహాయమును బొంది, ఆదొంగను బట్టవలసిన బాధ్యత రాజధర్మమై యొకవైపునను, గృతజ్ఞత రెండవవైపునను బాధింప, రెంటికిని సంధి పొసఁగింపలేక, సముద్రమందుఁబడి చచ్చెను. ఈసందర్భములో నశ్వత్థామ యేమిచేయవలసినవాఁడో తెలియకున్నది. పాంచాలిపలుకులభావవైశద్య మెంతమనోహరముగ నున్నదో చూచితిమి.

కృష్ణనిర్యాణవార్తతో ద్వారకనుండి వచ్చుచున్న తమ్మునిం గాంచి, సంభ్రమంబున "అన్నా! ఫల్గున..." (1. 350) అనిపిలిచిన ధర్మజునిమనస్సునందు దమ్ముఁడు కన్నీరుదెచ్చినప్పటినుండియుఁ గృష్ణనిర్యాణవార్త వినువఱకు, పొరలినతలంపులు మిక్కిలి మనోహరముగా వర్ణింపఁబడినవి.

క. మనసారథి మనసచివుఁడు
మనవియ్యము మనసఖుండు మనబాంధవుఁడున్
మనవిభుఁడు గురుఁడు దేవర
మనలను దిగనాడి చనియె మనుజాధీశా! (1. 358)

అనుపద్యము కుతూహలమును, భయసంభ్రమాదులను మిక్కిలి చమత్కారముతో వినువారికి గలుగఁజేయుచున్నది. అర్జునునియందుఁ గొంతశమించిన శోకము, గుణగ్రహణశక్తి కనఁబడుచున్నవి. పోతరాజుకవిత్వమునకు సప్తమస్కంధమునుండి క్రొత్తమెఱుఁగు వచ్చెను. ధార నిగ్గుదేఱెను. ఈస్కంధముననే పోతరాజు తనకభిమానరసమగు భక్తి నెక్కువగాఁ బోషించెను. నవరసములలో భక్తిరస మొకటికాకపోయినను, పోతరాజు దాని నొకరసస్వరూపముగ నిర్ణయించి సజీవముఁ జేసెను. భగవంతుఁడు రసస్వరూపుఁడని యామ్నాయములు దెలుపుచున్నవి.

"రసోవై సః" అనుసూక్తి నెఱిఁగినవాఁ డగుటచే రసస్వరూపుఁడగు భగవంతుని దివ్యమంగళవిగ్రహమును భాగవత రచనారంభముననె వర్ణించెను. ఆమంగళమూర్తిని వర్ణించుటలోఁ బోతరాజు తన్మయుఁడై తనివిదీఱ కవితారచనము గావించుచు, కావ్యప్రపంచమును సైతము మఱచిపోవుట కలదు. కేవలము ఔచితి పోతరాజుకవిత్వములో నెంతకలదో పరికించురసవిదులకు అది వెగటుగఁ దోఁచినను, పాఠకులకు, భక్తలోకమునకు, నాయాభాగములు సుధావర్షములవంటివని చెప్పవచ్చును. పోతరాజు వర్ణించు భగవద్వర్ణనలు ప్రత్యేకించి భగవంతుని యాకారములను వర్ణించునవియేకాని నిర్జీవములగు ప్రతిబింబ పద్యములు కావు. తేపతేప కొకనూతనమార్గము ద్రొక్కుచుఁ బారవశ్యముఁగూర్చు భక్తిరసద్యోతకపద్యముల నిటులొనరించుట యనితరసాధ్యము.

సీ. మందారమకరందమాధుర్యమునఁ దేలు
మధుపంబువోవునే మదనములకు... (7. 150)

సీ. కమలాక్షు నర్చించు కరములు కరములు
శ్రీనాథు వర్ణించు జిహ్వజిహ్వ... (7. 169)

సీ. కంజాక్షునకుఁ గాని కాయంబు కాయమే
పవనగుంఫితచర్మభస్త్రిగాక... (7. 170)

సీ. సంసారజీమూతసంఘంబు విచ్చునే
చక్రిదాస్యప్రభంజనము లేక... (7. 171)

క. చాలదు భూదేవత్వము, సాలదు దేవత్వ మధికశాంతత్వంబుం
జాలదు హరిమెప్పింప వి,శాలోద్యములార! భక్తి సాలినభంగిన్. (7. 244)

క. చిక్కఁడు వ్రతములఁ గ్రతువులఁ
జిక్కఁడు దానముల శౌచశీలతపములన్
జిక్కఁడు యుక్తిని, భక్తిని
జిక్కినక్రియ నచ్యుతుండు సిద్ధముసుండీ! (7. 248)

ప్రహ్లాదుని వివిధోపాయంబుల హింసించుటయందును, ఆహింసల నన్నిటిని దీనభావములేక ప్రహ్లాదుఁడు భరించుటయందును శాంతకరుణాద్భుతబీభత్సరసములు వర్ణించినట్లుండును. నిదర్శనములను జూడుఁడు:

ఉ. తన్ను నిశాచరుల్ వొడువ దైత్యకుమారుఁడు.....(7. 193)

అను పద్యాదులయందు శాంతకరుణారసంబులును,

సీ. ఒకమాటు దిక్కుంభియూథంబుఁ దెప్పించి
కెరలి డింభకునిఁ ద్రొక్కింపఁ బంపు... (7. 198)

చ. ఎఱుఁగఁడు జీవనోపాధము లెవ్వరు భర్తలు లేరు బాధలం...
(7. 202)

లోనగుపద్యములం దద్భుతబీభత్సరసంబులు వెదచల్లఁబడినవి. అదియును గాక, కుళింగపక్షిశోకమునందు, జాలిదైన్యము నెట్లుమేళవించినవో తిలకింపుఁడు:

చ. అడవుల మేతమేసి మనమన్యుల కెన్నఁడు నెగ్గుసేయ కి
క్కడ విహరింప నేఁడకట కట్టిఁడిబ్రహ్మ కిరాతుచేతిలోఁ
బడుమని వ్రాసెనే నుదుటఁ బాపపుదైవము కంటి కింతయె
క్కుడుబరువయ్యెనే బ్రదుకు గోమలి! యేమననేర్తుఁ జెల్లరే!
(7. 61)

“అక్కలురావు...”(7. 63) అనుపద్యముఁగూడఁ జూడనగు.

గజేంద్రమోక్షణకథయందు గజేంద్రుని భక్తి, ఆయాసము, సందేహము, భయము, నిపుణతతో నీక్రిందిపద్యములం దిముడ్పఁబడినవి.

క. కలఁడందురు దీనులయెడఁ
గలఁడందురు పరమయోగిగణములపాలం
గలఁడందు రన్నిదిశలను
గలఁడు కలం డనెడువాఁడు గలఁడో లేఁడో. (8. 86)

క. వినుదఁట జీవులమాటలు
సనుదఁట చనరానిచోట్ల శరణార్థుల కో
యనుదఁట పిలిచిన సర్వముఁ
గనుదఁట సందేహమయ్యెఁ గరుణావార్ధీ ! (8. 91)

గజేంద్రుని మొఱయం దెంతకరుణరసమున్నదో యరయుఁడు:

సీ. కలుగఁడే నాపాలికలిమిసందేహింపఁ
గలిమిలేములు లేక కలుగువాఁడు...... (8. 87)

శా. లా వొక్కింతయులేదు ధైర్యము విలోలంబయ్యె... (8. 90)

వామనమూర్తి విశ్వరూపము నొందినవిధంబు బ్రహ్మాండంబంతయుఁ గన్నులగట్టినట్లు మనోజ్ఞముగా వర్ణింపఁబడెను.

శా. ఇంతింతై వటుఁడింతయై మఱియుఁ దానింతై నభోవీథిపై
నంతై తోయదమండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధ్రువునిపై నంతై మహర్వాటిపై
నంతై సత్యపదోన్నతుండగుచు బ్రహ్మాండాంతసంవర్ధియై.
(8. 622.)

మ. రవిబింబం బుపమింపఁ బాత్రమగుఛత్త్రంబై శిరోరత్నమై
శ్రవణాలంకృతియై గళాభరణమై సౌవర్ణకేయూరమై
ఛవిమత్కంకణమై కటిస్థలి నుదంచద్ఘంటయై నూపుర
ప్రవరంబై పదపీఠమై వటుఁడు దా బ్రహ్మాండమున్ నిండుచోన్.
(8. 623.)

నవమస్కంధములోని రామావతారకథయందును, దశమస్కంధములోని రుక్మిణీకల్యాణ కథయందును రసోజ్జీవము తాండవమాడుచున్నది.

ఇఁకఁ గుచేలోపాఖ్యానమునందలి దరిద్రావస్థ దైన్యస్థితివర్ణన సర్వవిధములఁ బోతనజీవితముతోఁ బోలియున్నట్లు తోఁచుచున్నది.

సీ. ....కుచేలుండు
నానొప్పు విప్రుండు మానధనుఁడు
విజ్ఞానరాగాదివిరహితస్వాంతుండు
శాంతుండు ధర్మవత్సలుఁడు ఘనుఁడు
విజితేంద్రియుఁడు బ్రహ్మవేత్త దారిద్ర్యంబు
బాధింప కొఱలఁ గార్పణ్యవృత్తి
నడుగఁబోవక తనకుఁ దా నబ్బినట్టి
కాసు పదివేలనిష్కముల్ గాఁ దలంచి
యాత్మ మోదించి పుత్రదారాభిరక్ష
యొకవిధంబున నడపుచునుండునంత. (10. ఉత్త 965)

సీ. లలితపతివ్రతాతిలకంబు వంశాభిజాత్య
తద్భార్య దుస్సహదరిద్ర
పీడచేఁ గడునొచ్చి పెదవులు దడుపుచు
శిశువు లాఁకటిచిచ్చుచేఁ గృశించి
మలమలమాఁడుచు మానసం బెరియంగ
బట్టెఁడోరెము మాకుఁ బెట్టుమనుచుఁ
బత్త్రిభాజనన్యస్తపాణులై తనుఁజేరి
వేఁడిన వీనులు సూఁడినట్టు
లైన నొకనాఁడు వగచి నిజాధినాథుఁ
జేరి యిట్లనిపలికె నోజీవితేశ!
తట్టుముట్టాడు నిట్టిపేదఱిక మిట్లు
నొంప దీనికుపాయ మూహింప వైతి. (10. ఉత్త. 966.)

నరకాసురయుద్ధము వర్ణించుటయందుఁ గనుపఱిచిన భావప్రకటనము, కల్పనాసౌష్ఠవము ప్రశంసనీయములై మనోజ్ఞములై యున్నవి.

సీ. వీణఁ జక్కఁగఁ బట్ట వెరవెఱుంగనికొమ్మ
బాణాసనం బెట్లు పట్టనేర్చె
వ్రాఁకునఁ దీఁగెఁ గూర్పంగ నేరని లేమ
గుణము నేక్రియ ధనుఃకోటిఁ గూర్చె

సరవి ముత్యము గ్రుచ్చఁజాలనియబల యే
నిపుణత సంధించె నిశితశరముఁ
జిలుకకుఁ బద్యంబు సెప్ప నేరనితన్వి
యస్త్రమంత్రము లెన్నఁ డభ్యసించెఁ
బలుకుమనినఁ జెక్కుపలుకని ముగుద యే
గతి నొనర్చె సింహగర్జనములు
ననఁగ మెఱసెఁ ద్రిజగదభిరామగుణధామ
చారుసత్యభామ సత్యభామ. (10. ఉత్త. 181)

కృష్ణునితోసత్యభామ వచ్చెదననుటయుఁగృష్ణుఁడు వలదనుటయుఁ గల కథాంశమును బోతరాజు సరళముగ వ్రాసెను.

సీ. సమదపుష్పంధయఝుంకారములు గావు
భీషణాకకుంభీంద్రబృంహితములు... (10 ఉత్త. 184)

అనుపద్య మాంధ్రజనులచే గౌరవింపఁబడుచున్నది.

సత్యభామవీరాకారము, ధనుస్సు సగుణంబుచేయుట లోనగునవి యీక్రిందిపద్యమునం దిముడ్పఁబడియున్నవి.

శా. ఆవిల్లంది బలంబునొంది తదగణ్యానంత తేజోవిశే
షావిర్భూతమహాప్రతాపమున వీరాలోకదుర్లోకయై
తావేగన్ సగుణంబుఁ జేసె ధనువుం దన్వంగి దైత్యాంగనా
గ్రీవాసంఘము నిర్గుణంబుగ రణక్రీడామహోత్కంఠతోన్.
(10. ఉత్త 175)

యుద్ధరంగమున కుఱికి భయంకరమృత్యుదేవిని నరకాసురునికొఱ కాహ్వానించు సత్యభామాస్వరూపము నరకాసురుని కెటులు గనవచ్చుచున్నదియుఁ బ్రేమమూర్తి యగు కృష్ణుని కెటులఁగనవచ్చుచున్నదియుఁ బోతరాజొకమాత్రె మనోజ్ఞముగఁ జెప్పియున్నాఁడు. వీరశృంగార రసములు సాంకర్యమునొందనీక ప్రత్యేకత సంఘటించి యొకపద్యములో రచించుట పోతరాజువంటి కౌచికునకుఁ దప్ప మఱియొకనికి సాధ్యముకాదు.

సీ. రాకేందుబింబమై రవిబింబమై యొప్పు
నీరజాతేక్షణ నెమ్మొగంబు
కందర్పకేతువై ఘనధూమకేతువై
యలరుఁ బూఁబోఁడి చేలాంచలంబు
భావజుపరిధియై ప్రళయార్కపరిధియై
మెఱయు నాకృష్టమై మెలఁతచాప
మమృతప్రవాహమై యనలసందోహమై
తనరారు నింతిసందర్శనంబు
హర్షదాయియై మహారోషదాయియై
పరఁగు ముద్దరాలి బాణవృష్టి
హరికి నరికిఁ జూడ నందంద శృంగార
వీరరసము లోలి విస్తరిల్ల. (10. ఉత్త. 183)

ఒకవ్యక్తియవస్థ నేకవిధముగ వర్ణించుటలో భావనాశక్తి మెండుగాఁ గావలయును. అట్టిశక్తి పోతన యందు మిక్కుటముగఁ గలదనుట నిక్కువము. ఇటులు దుష్కరనియమముతోఁ బద్యములు పూర్తిచేసి రసమును గాపాడినవా రరుదు. తలకుమించిన యలంకారములు గూర్పనెంచి కృతార్థులు గాలేక వ్యర్థపదములతోఁ బద్యములఁ బూరించువారిని గర్హింపనగు. సహజమగు శైలిలో నెట్టిదుష్కరనియమమేని రసవంతముగఁ దీర్చు పోతరాజు సర్వవిధములఁ బ్రశంసనీయుఁడే.

భక్త్యుద్రేకములచేఁ బరవశుఁడై యందందు దేవతాస్తోత్రములు మిక్కుటముగా వ్రాసియున్నాఁడు. షష్ఠ్యంతములతోపాటీక్రిందిపద్యమునందలిరసము, భావబోధనము కడువిచిత్రము.

సీ. ఒకచెలికానిపై నొకచేయి సాఁచి వే
ఱొకచేత లీలాబ్జ మూఁచువానిఁ
గొప్పునకందని కొన్నికుంతలములు
సెక్కుల నృత్యంబు సేయువానిఁ
గుఱుచమంసలు వృచ్చి కొమరారఁ గట్టిన
పసిఁడిపన్నియగల పటమువాని
నౌఁదలఁ దిరిగిరా నలవడఁ జుట్టిన
దట్టంపుఁ బించెపు దండవాని
రాజితోత్పలకర్ణపూరములవాని
మహితపల్లవపుష్పదామములవాని
భువనమోహననటవేషభూతివానిఁ
గనిరి కాంతలు కన్నులకఱవుదీఱ. (10. పూర్వ. 861.)

భక్తులయందు భగవంతునికిఁగల యనురాగము "సిరికింజెప్పఁడు" (8. 96.) అను పద్యమునందుఁ దేటపడుచున్నది.

రుక్మిణీదేవిమనస్సునందలి యాందోళన మేవిధముగ నున్నదో

మ. ఘనుఁ డాభూసురుఁ డేఁగెనో ... (10. పూర్వ. 1725.)

అనుపద్యమునఁ జూడనగును.

మఱియు నీక్రిందిపద్యమునందలి వర్ణనక్రమమును, శయ్యామార్దవమును జవిచూడుఁడు.

సీ. దేవకీసుతుకోర్కి తీఁగెలు వీడంగ
　　నెలఁదికి మైదీఁగ వీడఁదొడఁగెఁ
గమలనాభునిచిత్తకమలంబు వికసింపఁ
　　గాంతి నింతికి ముఖకమల మొప్పె
మధువిరోధికి లోన మదనాగ్ని పొడచూపఁ
　　బొలఁతికిఁ జనుదోయి పొడవుసూపె
శౌరికి ధైర్యంబు సన్నమై డయ్యంగ
　　జలజాక్షిమధ్యంబు సన్నమయ్యె
హరికిఁ బ్రేమబంధ మధికంబుగాఁ గేశ
బంధ మధికమగుచు బాల కమరెఁ
బద్మనయనువలనఁ బ్రమదంబు నిండార
నెలఁతయౌవనంబు నిండియుండె.　(10. పూర్వ. 1690.)

పోతరాజు శబ్దాలంకారప్రియుఁడు. అంత్యనియమము నేర్పుగ గూర్పుచేయుటయందు మత్తేభపద్యముల రసవంతముగ రచించుటయందు, సంస్కృతాంధ్రముల సమముగ మేళవించుటయందు నీకవి యసమానుఁడు. పోతరాజువలె, ధారాశుద్ధిగల కవితలో నంత్యనియమాది శబ్దాలంకారములు భావానుకూలముగ వ్రాయుట దుష్కరము.

క. అడిగెదనని కడువడిఁ జను
నడిగినఁ దను మగుడ నుడువఁడని నెడ నుడుగున్
వెడవెడఁ జిడిముడి తడఁబడ
నడుగిడు నడుగిడదు జడిమ నడుగిడు నెడలన్.　(8. 103.)

ఇట్టిపద్యములు పోతరాజు కవిత్వములో ననేకములు గలవు. ఈపద్యములోఁ దనకవితాశిల్పము ప్రకటించుటకై సర్వలఘునియమము శుద్ధాంధ్రభాష, వృత్త్యనుప్రాసము కాపాడి రసముగూడ జీవము నెలకొల్పియున్నాడు. ఇట్టికూర్పుబిగి, కయితవిన్నాణము, పలుకు పొందిక, తఱచుగ నితరులలోఁ గానరావు. కేవలము స్వాభావికమగు కవిత కీనియమములు కవితాశిల్పములు అనవసరములే కాని, నిరంకుశమగు పోతనకవితలో నీమెఱుగు లనవసరములనియుఁ దెచ్చిపెట్టుకొనినవనియుఁ దెలుప వీలుండదు. పద్యమునందేకాక గద్యమునందు నిట్టిశబ్దార్థాలంకారములు, రసపుష్టి గాననగును.

పదప్రయోగమునందుఁ గొందఱు సంస్కృతపదబాహుళ్యకవితాభిమానులు. మఱికొందఱు ఆంధ్రపదబాహుళ్య కవితాభిమానులు. ఈ రెండుతెగల రసజ్ఞుల "మెప్పింతు కృతుల నయ్యైయెడల" నని పోతరాజు ప్రతినఁబూని, సర్వజనసమ్మతముగఁ బండితపామరుల కుపయోగించున ట్లుభయభాషలను సమముగ సంధించి భాగవతము జనాహ్లాదకరముగ వ్రాసెను. ఇతనియందు సలక్షణశైలి, ధారాశుద్ధి, శయ్యామార్దవము గలవు.

భాగవతములోని కథాంశములు భారతాదిగ్రంథములలోఁ గొన్ని కలవు. ఆయాపద్యములతోఁ బోతరాజుపద్యములు పోల్చినచోఁ బోతరాజు శక్తిసామర్థ్యములు ద్యోతకము కాఁగలవు.

ఈక్రిందివానిని బోల్చిచూడుఁడు:

1. మ. అమితాఖ్యానక శాఖలంబొలిచి...　(భార. ఆది. 1. 65)
మ. లలితస్కంధము కృష్ణమూలము...　(భాగ. 1. 22.)

2. యయాతిచరిత్రమున దేవయానను నూతినుండి పైకెత్తు సందర్భమున,

చ. జలధివిలోలవీచివిలసత్కలకాంచిసమంచితావనీ
తలవహనక్షమంబయిన...　(భార. ఆది. 3. 144)
శా. సప్తాంభోనిధిమేఖలావృతమహాసర్వంసహాకన్యకా
....　(భాగ. 9. 527.)

వీనియందు నన్నయభట్టుశైలి మార్దవము లేకపోయినను, వృత్త్యనుప్రాసాదిశబ్దాలంకారములు మనోహరముగ సమకూర్పఁబడి భావవంతములై యున్నవి.

ఇటులె భీష్ముఁడు శరతల్పగతుఁడై శ్రీకృష్ణుని స్తుతించుఘట్టమునఁ దిక్కనపద్యమునకుఁ బోతనపద్యములకుఁ గల పోలికఁ జూడుఁడు:

మ. యదువంశంబున వాసుదేవుని.....గృష్ణాత్మునిన్.　(భారతము)
మ. త్రిజగన్మోహనకీలకాంతిఁ దను వుద్దీపింపఁ బ్రాభాతనీ
రజబంధుప్రభమైన చేలముపయిన్ రంజిల్ల నీలాలక
వ్రజసంయుక్తముఖారవింద మతిసేవ్యంబై విజృంభింప మా
విజయుం జేరెడు వన్నెకాఁడు మది నావేశించు నెల్లప్పుడున్.
(భాగ. 1. 218.)

సీ. కుప్పించి యెగసినఁ గుండలంబులకాంతి
　　గగనభాగంబెల్లఁ గప్పికొనఁగ
నుఱికిన నోర్వక యుదరంబులోనున్న
　　జగములవ్రేఁగున జగతి గదలఁ

జక్రంబుఁ జేపట్టి చనుదెంచురయమున
బైనున్న పచ్చనిపటము జాఱ
నమ్మితి నాలావు నగుఁబాటు సేయక
మన్నింపుమని క్రీడి మరలఁ దిగువఁ
గరికి లంఘించు సింహంబుకరణి మెఱసి
నేఁడు భీష్మునిఁ జంపుదు నిన్నుఁ గాతు
విడువు మర్జున! యనుచు మద్విశిఖవృష్టి
దెరలి చనుదెంచు దేవుండు దిక్కు నాకు. (1. 222)

పోతన భీష్మునిపై కుఱుకుచున్న శ్రీకృష్ణుని దివ్యమంగళవిగ్రహమును గన్నులఁగట్టినట్లు చిత్రించియున్నాఁడు. తిక్కనపద్యమందు కథను వచించుటతప్ప, క్రొత్తవిశేష మేమియు లేదు. ఇట్టిదే యీ క్రిందిపద్యము.

సీ. వీఁడటే రక్కసి విగతజీవఁగఁ జన్నుఁ
బాలు ద్రావిన మేటిబాలకుండు... (10. పూర్వ. 1249.)

దీనిని

సీ. ప్రాణంబుతోఁగూడ రక్కసిచన్నుల
పాలుద్రావిన ప్రౌఢబాలుఁ డితఁడె. (భార. ఉద్యో. 3.)

అనుపద్యముతోఁ బోల్చిచూడఁ బోతరాజు శయ్యామార్దవంబు తెలియవచ్చును.

ఉత్తరహరివంశమునందును, హారివంశమునందును, భాగవతములోనికథాంశములు గలవు. అట్టిస్థలములలో వర్ణనాంశములుగల పద్యములును, వర్ణనలులేని పద్యములును పై గ్రంథములతోఁ బోల్చిచూచిన, భాగవత మే విషయమందును దీసిపోదని చెప్పుటయందుఁ బ్రమాదము లేదు. పోతన నాచనసోమునికి శంభుదాసునికి నీడగునని చెప్పుటలో సందేహము లేదు.

పోతనయం దితరకవులయందు లేనియమోఘశక్తి యొకటి కలదు. దృశ్యప్రబంధము ప్రదర్శించుతఱి నర్తకుఁడు తానే, కథాపాత్రము ననుకొని నర్తనమును గావించినట్లు ఒకభక్తునిచరిత్రము వ్రాయునపు డాభక్తుఁడు తానే యనుకొని తాదాత్మ్యము పొంది యాభాగమును రసవత్తరముగఁ దృప్తికరముగ ననన్యసాధ్యముగ వ్రాయును. ఇట్టితాదాత్మ్యమున ప్రహ్లాదచరిత్రమున, గజేంద్రమోక్షణమున, కుచేలచరిత్రమున, శ్రీకృష్ణజీవితమున పాత్రములలో లీనమై యాయాఘట్టములకుఁ బ్రాణదానము గావించియున్నాఁడు. కావుననే భాగవతమునందలి పైకథాంశములు రసవత్తరములు కాఁగలిగినవి. విచారకరములగు నంశములు కవితాసృష్టిలో నిముడ్చుతఱిఁ దానేడ్చుటయు, శృంగారరసము వర్ణించుతఱి నాయుద్రేకము లోన నడంచుకొనుటయు, వైరాగ్యము వ్రాయుతఱి తన యాశ్రితహితభావముఁ బ్రకటించుటయు, భక్తి వ్రాయుతఱి తన నిశ్చలహృదయముఁ బ్రదర్శించుటయు, ఇంత యేల, ఏరసము వ్రాయునపు డారసములో లీనమగుట పోతరాజకవివర్యునకు సహజస్వభావము. రసమునఁ దాదాత్మ్యము పొంది వ్రాయుటచేతనే భాగవతమున కింతయనరాని విలువ గలిగినది.

భక్తునకు సంగీతమునకు నవినాభావసంబంధము కలదు. కాన భక్తకవి, తనకవిత వృత్త్యనుప్రాసములతో నంత్యనియమములతో యమకముతో సంగీతమున కనుకూలముగ మార్చుట సాజము. పోతన భక్తుఁడగు గాయకుఁడు గాననే, సంగీతసంప్రదాయమున కనుకూలముగ శబ్దాలంకారములఁ బోషించెనని తోఁచుచున్నది. ఇటులె దాశరథీశతకకర్తకూడ చేసియున్నాఁడు. దీనిచే భక్తునకుఁ జిత్రకవితకు సంబంధమున్నటులు తలంపఁజనును. కావుననే భక్తుఁడగు పోతరాజు కవితలో శబ్దాలంకారములు మెండుగాఁ గానవచ్చుచున్నవి. పోతరాజునకు దుష్కరప్రాసములఁ గూర్చుట శబ్దాలంకారముతోఁ బద్యముల వ్రాయుట సహజముకావున భాగవతము పండితపామరులకు శ్రవణపఠనయోగ్యమై మనోరంజకమై యున్నది.

ముఖ్యముగఁ బోతన భక్తిరసము కరుణరసము పోషించెను. శృంగారము కొంత సరసముగ, రమణీయముగఁ బోషించెను. వీరహాస్య భయానకాది రసములఁ బ్రచురించుటలోఁ బోతన మిగుల నైపుణ్యముకలవాఁడని చెప్ప వీలులేదు. భక్తిరసమున నాంధ్రవాఙ్మయమునఁ బ్రధానపీఠము పోతరాజుదే. అతని నాపీఠమునుండి తొలగింపఁగలకవి "నభూతో నభవిష్యతి" యని సాహసముతోఁ జెప్పవచ్చును.

శ్రీ పరమేశ్వర స్తుతి

విద్వాన్ కట్టి సాంబమూర్తిశాస్త్రి గారు

హరిహరుఁడంచు భేదము లనంతముగా గ్రహియింపనేమి యే
నరుఁ డెవనింగుఱించి మననం బొనరించిన నిన్నకాదె భా
స్కరశశివహ్నులు న్వెలుఁగుచందము నీదగులీలలం గదా?
కరుణశశాంకమౌళి! ననుఁ దద్దయుఁగావు ముమామనోహరా! ౧

మ. ఒకఁ డీలోకములెల్ల నిత్యములు నా నూహించు దృగ్గోచరా
వికలత్వంబుఁ దలంచి, వేఱొకఁడు దా విశ్వంబు నశ్యంబనుం
బ్రకటాధ్యాత్మికసంపదందలఁచి, యూహాపోహ లిట్లుండ నీ
యకలం కాత్మము నెట్లు నేఁ దెలియఁగా నర్వాండ గౌరీశ్వరా! ౨

శా. నానారూపములంది లోకముల నానాప్రక్రియం జేసి దే
వానేకత్వము దోఁపఁగా మునులచే నర్వప్రథంబొంది వి
జ్ఞానానందము రూపుగాఁ జెలఁగి ప్రజ్ఞాపూరపారీణుఁడై
నూనాస్త్రప్రతిరోధియా గిరిసుతేశుం డెప్డు నన్నోముతన్. ౩

పంచచామరము. బలా! బలారి గర్వమంద వాని బాహుబంధ ముం
దలిర్చి దేవతాళి గొల్వ దాంతమూర్తిఁ దాల్చితా
చెలంగి లోకమేచి కాల్చు చిచ్చుఁబోలెఁ గ్రాలు నా
హాలాహలంబు మ్రింగు నీకు హా, విభుత్వ మొప్పదే! ౪

క. పరమదయాకరుఁడగుటను
బరాత్పరుఁడవనుచు నిన్ను బ్రణుతింపనగున్
హరిహర భేదంబులచే
విరిసి లోకమెల్ల నీవ విభులఁ జెలఁగుదా. ౫

స్రగ్ధర. ఏకో దేవశ్శివోఽయ మ్మితరమనఁగ లే దీప్రపంచంబఖండా
లోకంబై నీదుదీప్తి న్లలితమగు, నిరాలోకమై గాసినొందుక్
శ్రీకంఠఖ్యాతినొందన్ శ్రితజనులఁ గృపాచిత్తతం గావ నీకే
కా శేయేకాకికొప్పు న్ఘననిరయతమస్కాండకోట్యర్క! శర్వా! ౬

మ.స్ర. లయవేలావేలలీలాలహరిఁ బొగడ నేలా సనాబోటి కబ్బున్
వియదుర్వీమధ్యమం దుద్విజితజనతమో విభ్రమంబాఁపి బాహా
ద్వయిచే నాకాశ మంతంతనె నిలిపి దిశావారముం ద్రోచి పాద
ద్వయిచే భూమీతలంబు న్వనధి మునిఁచెదా భావభూగర్వహారీ! ౭

ఉ. వేదములెల్లఁ దావకవిశేషముఁ దెల్ప ననంతశాఖలై
యాదియు నంతముం గనని యంతగ వర్ధిలియు న్మహామృషా
వాదములయ్యె నిద్దెలుపు పట్టునఁ గానఁగనౌనె నాకు నీ
భేదము దేవ! యోగిజనవేద్య! గిరీంద్రసుతామనోహరా! ౮

శా. శ్రీశాజాదులకైన నీమహిమము ల్చింతింపఁగా వచ్చునే
శేశంబైన భవద్వియుక్తమెదుట న్లేదేకదా! లోకమే
క్లేశంబైన భజించుఁగాని నినునే లీల న్సృజింపంగ లే
దో శశ్వద్దయమానమానస! విభో! యోచంద్రచూడామణీ! ౯

చ. భవుఁడు భవార్తిహారి యపవర్గసుఖప్రదుఁ డవ్యయుండు స
త్సవనఫలప్రదాత దితిజన్మకృతాంతుఁ డనంతుఁ డాద్యుఁ డు
ద్భవరహితుండు భావభవభంజనుఁడంచు నిను న్నుతింతురో
శివ! బుధవర్యులెల్ల సురశీకరిణీధర! చంద్రశేఖరా! ౧౦

చ. హరియనియు న్హరుండని యహార్యసుతామణి లక్ష్మియుక్ సురే
శ్వరుఁడనియు న్భువి న్వినుతి సల్పి ఫలంబుల నొంద నెంతు రీ
వరుస నిజంబె దేవతలవంగడ మింతటి దున్నె దేవుఁ డొ
క్కరుఁడను ప్రాఁతపల్కునుడికారముతప్పునె చంద్రశేఖర! ౧౧

ఉ. సత్తు నసత్తునాఁ బరగు సారపదార్థయుగమ్ము నీవకా
నుత్తమయోగులెంచెద రనుత్తమధీవిభవంబున న్సురే
శోత్తమ! తథ్యమేని భువి నొక్కటి రెండగునెట్లొ తెల్పి నా
మత్తతఁ బాఁచి కావు మణిమప్రథిమాకర! చంద్రశేఖరా! ౧౨

ఉ. ఆకృతిహీనుఁడంచు నొకఁడాడు గుణాకరుఁడంచుఁ బల్కు నొం
డో కరుణాకరా! భవదనూనమహామహిమంబు లెన్నఁగా
నా కమలాక్షుఁ డోపఁడన నన్యుల కెంతటిశక్తి సర్వలో
కైకనివాస! వాసవమదాపహరా! శివ! చంద్రశేఖరా! ౧౩

చ. ఒకత్రుటిలోన లోకముల నోపికమై సృజియించి మన్చి వే
ఱొకత్రుటిలోన మాపువట! యొక్కని కింతటి చేఁత లొప్పునే!
పకపకనవ్వి దానవుల భస్మముసేయుట నీకచెల్లుఁగా
క కలుషభక్తపోష! సుగుణాకర! శంకర! చంద్రశేఖరా! ౧౪

ఉ. అన్నములేకయున్న ననిలాశనులై చరియింపవచ్చుఁగా
కెన్నివిధంబుల న్విషము నెవ్వరు నెన్నఁడు మ్రింగనోపరీ
వెన్నికఁగాల కూటవిష మెట్లు భుజించితివయ్య! సంశ్రితా
పన్నశరణ్య! నీకతగు భక్తులఁ బ్రోచుట చంద్రశేఖరా! ౧౫

స్రగ్ధర. ఏదేవాధీశ్వరుం డెల్లెడల వెలుఁగుఁదా నింతభేదంబు లేకిం
ద్రాదు ల్గానంగలేరే యధిపుమహిమ మవ్యాహత ప్రజ్ఞ లున్నన్
కాదిక్షాంతాదిమంత్రాక్షరము లెవని యాకారరేఖావిలాసం
బా దివ్యజ్యోతి శంభుండహరహముఁ గృపా స్వాంతతన్నన్ను నోమున్.

శా. రాజార్ధంబుఁ దల న్ధరించి గిరిజారాజాననన్ దేహమం
దోజ న్నిల్పి గణాధిరాజు నతులాభ్యుత్సాహతం జూచి రా
రాజద్వీక్షణముల్గుమారునెడ సంక్రాంతంబుగాఁ జేయు నా
రాజన్మూర్తి శివుండు భక్తిసిరి యాక్రాంతంబు నన్నేమెడున్. ౧౭

ఉ. శ్రీమదుమామనోహర! వశిప్రవరప్రతి పద్యమాన ని
స్సీమ మహామహత్త్వ! సురశీకరిణీలసదుత్తమాంగ! దు
స్సామజదైత్యభంజన! లసన్మృగచర్మవసాన! దేవదే
వా! మము దుఃఖవారినిధిపారముఁ జేర్పుము చంద్రశేఖరా! ౧౮

గీ. విషము తినుటఁజేసి విషధరముల మేనఁ
దాల్చుచుంటఁజేసి తద్ద జడిసి
యమృతకిరణు నొదలందు ధరించితే
పాముువిసము వీడ వలదె శర్వ! ౧౯

గీ. నొసలనెగడుమంట విసము గళమ్మున, మేననెల్ల గాలిమేఁపరి సెక
వీని సైఁపనోపహాని తెయాడల, నేఱుఁ, గడలిచూలి, నెసఁగ రుద్ర!

కం. తలయేఱున నొదపెడునో, తలదేప న్వలియు, నేలతాల్చితి వేస్గం
బులులవసు చర్మములు, నో, కిరిమిట్టం దొల్లెదేల గిరివరశయనా! ౨౧

గీ. తిరిపెమాఁడుతినుటనెజీయుపునక నీరు, త్రావుటకునురోసిచావుఁగోరి
విసముమ్రింగి కాటవిసవిసఁ దిరిగెడు, నీకు చావుగలదె నీలకంఠ! ౨౨

శివులు

ఉ. శ్రీమదజాండభాండములఁ జేయువమంచు నెదం దలంచి ని
స్సీమ మహావిభూతి నజశేషులకైన నెఱుంగనీయ కా
భూమకపాల రూపమునఁ బొల్పగ నెల్లయుఁదామయైన యా
శ్రీమదుమామహేశ్వరు లశేషసుఖంబులు మాకొసంగుతన్. ౨౩

చ. ఎవరు చరాచరంబులకు నీశులు కర్తలు హర్తలు స్వయం
భవులు భవార్తిదూరులు శుభస్థితి హేతువులెవ్వరే మహో
త్సవము లొసంగి భక్తులను సంతతసౌఖ్యము లిచ్చి ప్రోతురా
భవుఁడు భవానియు న్సకలభవ్యము లెప్పుడు మాకొసంగుతన్. ౨౪

అంబిక

స్ర. శ్రీశేశానాదిదేవాశ్రిత పదకమలన్ శిష్టరక్షావిచక్షుం
గాశీవాస న్సదాభ్యాగత జనదురితాఖండతాప ప్రణాశన్
శ్రీశక్త్యాద్యర్చితాంఘ్రీశ్రితజనవరద స్వీమహేశార్ధదేహా
వాశక్తింబూజ నేతుం బరమలలిత నేభక్తితాత్పర్యయుక్తిన్. ౨౫

ఉ. సర్వజగద్విధానచణచారువిభూతిఁదలిర్చి బ్రహ్మవై
గుర్వవనోద్యమంబున వికుంఠతలేశుఁడునాఁ జెలంగి యా
శర్వుఁడు నావెలింగి లయచర్యలఁ జూపెద విట్టి చెయ్దముల్
పార్వతి! నీక చెల్లుమునివాఙ్మనసా విషయప్రశక్తికిన్. ౨౬

మ. జలరాశిప్రతిమానమౌ భవమునం జాంచల్యముంబూని నే
నలసత్వంబున నీపదాంబుజముల న్ధ్యానింపలేనైతిఁ జి
ద్విలసత్పూర్ణకృపాతరంగముల సద్విజ్ఞానమొందించి యో
లలితాంబా! నను నెప్పుడు న్మమతతో లాలించి పాలింపుమా. ౨౭

చ. హరిహరపద్మభూరుచిరహారిశిరోమణి దీప్తు లగ్గమై
చిరము భవత్పదాబ్జము లిసీ కననీక చెలంగుచుండ నే
సరణి భవత్పదంబులకుఁ జాఁగిలి మ్రొక్కెడువాఁడ నమ్మరో!
వరదయ నన్నుఁ బ్రోచుట నివార్యము నీకుఁ బురారిభామినీ! ౨౮

గీ. మహిషమానవాదు మర్దించి తనియెదు, మాటనిజమె తల్లి నేఁటికైన
మన్మనోతిపంకమగ్న మాత్సర్యాదిమహిషవితతిని బరిమార్పవేని. ౨౯

ఉ. శుంభనిశుంభదైత్యులతిశూరులఁ ద్రుంచితినంచుఁ బల్కెదీ
జంభము లేల నాకడ విశాలవృథాంధమదీయచిత్త మా
దంభమదాది దుష్టపరితఃపరివారితమై యొసంగ నో
బంభరనీలవేణి! పదపద్మముల న్నుతియింతుఁ గావవే. ౩౦

శా. అంబా! నీకడనాకు డాఁపరిక మేలా చెప్పెద న్మన్మనో
జంబాలంబున మోహమాహిషపిశాచం బెప్పుడు న్గొప్పగా
డంబంబూని చరించు దాని దునుమాడన్లేనిచో నిన్ను నే
నంబా! యెట్టునుతించువాఁడ నిపు డాహా! తథ్యమూహింపుమా. ౩౧

ఉ. తల్లిరో! నీదుపిల్లఁడిటు తల్లడమందఁగఁ జూచుచుంటనీ
కుల్ల సమే మదిం గరగకుండునె ప్రేమ యొకింతలేద చే
యుల్లలపాటులేదె యొదసుంపఁ దలంపవదేల పిల్లలం
గల్లలపాలుసేయుటది కార్యమె నీకు జగత్కుటుంబినీ! ౩౧

చ. పతిసగఁబాలుగొన్న బహుభాగ్యము, తారకు నుక్కచక్కఁగా
నతులమహానుభావు సుతునందినగొప్ప, సురేంద్రునైనఁదన్
నుతియొనరింపఁజేనిఁ గడునొంచెడు బొమ్మనుజేయుసొంపునీ
కతగు గిరీంద్ర కన్య! చిరకాలము ఘోరతపంబు సేయుటన్. ౩౩

గీ. నీకు రూపమున్న నిఖిలలోకేశ్వరి!
కానరా కదెట్లు కడవఁగలవు
మంత్రమాకృతి యని మహితసంయములంద్రు
దానఁ గావఁగదవె ధ్యానరతుల. ౩౪

కం. అమ్మా! నీపూజకుఁ బూ
లిమ్మహినెందేఁగి యెట్టులేఁ దెచ్చెదఁగై
కొమ్మా! మన్మానస ప
ద్మమ్మతి వికసితము భక్తిమకరందంబున్. ౩౫

క. అంబ! భవత్పదయుగసే, వం బరమసుఖంబు గల్గ భావింతునె యొ
ఫ్డుంబాకశాసనాదుల, డంబైశ్వర్యాధికుల విడంబరసికులన్. ౩౬

శా. లోకాలోకపరీత భూమితల మేలోకైకమాన్యాకటా
క్షాకల్పంబునఁ దేజరిల్లు హరిరుద్రాజుల్ నిరావేసులై
యేకల్యాణికృపం జెలంగుదురు శ్రీహ్రీంకారమంత్రాత్మకం
బేకాంతామణిరూప మాగిరిజ మమ్మేకాలముం బ్రోచుతన్. ౩౭

క. ఓంకారపంజరవిహగి
శ్రీంకారపదాబ్జసమదసింహవహన శ్రీ
హ్రీంకారరూప ఐంహ్రీం
శ్రీంకల్పితమూర్తి మాకు సిరుల నొసఁగుతన్. ౩౮

శా. అంభోజాసనవాసవాది దివిజౌఘానీతరత్నాంబరా
దంభోపాయనము ల్గ్రహించు భవదుద్దామప్రభుత్వంబునన్
రంభాపల్కులమట్టు లిచ్చితిదె ధీర స్వాంతవృత్తిన్ సదా
శంభూ! పార్వతి! నాదుపద్యముల నాశ్చర్యంబుతో నందుఁడీ. ౩౯

గీ. ఆర్తిహరులు శివులు, హరిసురేశులకైన
వారిఁ బొగడవశమె, భవవిమోక్ష
కాంక్షఁదవిలి భక్తి కడలూఁది యిటు సెప్పె
కత్తి సాంబమూర్తి కలితభక్తి.

శ్రీకృష్ణుడు-గయోపాఖ్యానము

పాలకోడేటి వెంకట్రామ శర్మ గారు, బి. ఎ.

మానవ జన్మమెత్తి ప్రజాసమూహమున కుపకారము గావించిన అవతారపురుషులలో శ్రీకృష్ణుడు ఉత్తముడని పలువురు చెప్పుదురు. విష్ణ్వంశసంభూతులగు శ్రీకృష్ణశ్రీరాముల చరిత్రలు హిందూసంఘమును చిరకాలమునుండి పోషించుచున్నవి. వారిజీవితము బహువిపులముగా వ్రాయబడి పలువురచే పఠింపబడుచున్నది. హిందూబాలురు బాలికలుకూడ వీరిచరిత్రమును గ్రహింపక నుండజాలరు. హిందూమతమంతయు వీరి చర్యలపై నాధారపడినట్లగపడును. శ్రీరామశబ్దమును శ్రీకృష్ణశబ్దమును ప్రతిహిందూగృహమందెల్లప్పుడును తాండవమాడుచుండును. శ్రీరాముడు బహుసాధువు; న్యాయ పరిశీలుడు; సుగుణమూర్తి. మఱియు బాహుపరాక్రమమందు సత్యసంధతయందు ఏకపత్నీవ్రతమందు దుష్టశిక్షణమందు పరిపాలన శక్తియందు అద్వితీయుడు. శ్రీకృష్ణుడు సాధుపురుషుడు గాడు. ఎల్లప్పుడును యుక్తులను పన్నుచు దుర్మార్గులను శిక్షించుచుండును. యుక్తిచే నితరులగుణములను ఊహలను తెలుసుకొనగల శక్తిగలవాడు మఱియు శ్రీకృష్ణుని బాల్యక్రీడలు, మహాభారత యుద్ధములో పాండవుల కాతడుగావించిన అపరిమితసహాయము, దుర్మార్గులగు శిశుపాలనరకాసురజరాసంధాదిరాక్షసులను బరిమార్చి దేశమును ప్రజలను ఉద్ధరించుట, ఆతడు అర్జునునితో గావించిన సంవాదసారాంశమగు భగవద్గీత మొదలగు చర్యలు ప్రజలదృష్టుల నాకర్షించెను. అందుచే నాతడు అందరిచే పూజింపబడుచుండెను.

అట్టి భగవత్స్వరూపు డనబడు శ్రీకృష్ణుని ప్రజలు వివిధవిధముల పూజించుచుండగా ఇప్పటిబాలురలో నీతివాదులు కొందఱు ఆతనిచర్యలలో కొన్నిటిని ఖండించి భగవత్స్వరూపుడగుచో అట్టి పనులు చేసియుండడని వాదించుచున్నారు. శ్రీకృష్ణునిచర్యలలో ఖండితములని చెప్పబడెడు ముఖ్యాంశముల నిచ్చట పొందుపఱుచుచున్నాను. (1) శ్రీకృష్ణుడు బావమఱిదియగు శిశుపాలుడు వరించిన కన్యను వివాహమాడుట, (2) ధర్మరాజును అసత్యము పలుకవలసినదని బోధించుట, (3) భీమునకు దుర్యోధనుని తొడమీద కొట్టి చంపుమని కనుసన్న జేయుట, జరాసంధాదులను యుక్తిచే చంపుట మొదలగు కృత్యము లన్నియు భగవత్స్వరూపుడగు శ్రీకృష్ణుడు చేయదగినపనులు కావని నీతివాదులు చెప్పుదురు. శ్రీకృష్ణుని చర్యలరీతిని గమనించుటకు ఇది సమయముగాదు.

కాని గయోపాఖ్యాన కర్తయగు శ్రీయుత చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు, శ్రీకృష్ణుని సామాన్యమానవునిగా తలచిరా లేక భగవత్స్వరూపుడని బోధించిరా యని యాలోచించవలసి యున్నది. పార్థుడు శ్రీకృష్ణుని చర్యలను మందలించునటుల యీనాటకమందు సృష్టింపబడెను. పార్థుడు కోపోద్రేకముచే ఒడలు తెలియక శ్రీకృష్ణుడు గావించిన చర్యలనన్నిటిని ఏదోవిధముగ ఖండించెను. మహానుభావుడగు శ్రీకృష్ణుడు తాను గావించిన సత్కార్యము లన్నియు అవమానకరములని పార్థుడు తలంచుటగాంచి ఆశ్చర్యపడెను. వాటికి తగు సమాధాన మీయకపోయెను. కాని ఆతని ఆశ్చర్యము మందహాసము చూడ శ్రీకృష్ణుడు పార్థుని అజ్ఞానుడని తలంచినటు లగుపడుచుండెను. శ్రీకృష్ణుడు ఎత్తిపొడుపులచే పార్థుని కోపమును రెచ్చజేసెను. పార్థుడన్న మాటలకు కొన్నిసమయముల శ్రీకృష్ణునకు పట్టరాని ఆగ్రహము గల్గెను. ఇట్లు ఆగ్రహము గలుగుటచేతను విదూషకుడగు కాశికునిచర్యల చేతను రుక్మిణీ సత్యభామాదుల నడవడికలచేతను ఈ నాటకమందలి శ్రీకృష్ణుడు భగవత్స్వరూపుడా లేక క్షత్రియవీరుడాయని ఆలోచింపవలసి వచ్చును.

ఆగ్రహమును పొందనంతవఱకు శ్రీకృష్ణునకు ఈ ప్రపంచ నాటకమంతయు లీలగా నుండెను. కాని ఆగ్రహము గలిగినచో చక్రాయుధమును ప్రయోగించుటకు సిద్ధమగును. మహాభారత యుద్ధమందుగూడ తనప్రతినకు విరుద్ధముగా మిక్కుటమైన కోపముచే చక్రాయుధమును ప్రయోగింప సమకట్టెను.

భగవత్స్వరూపుడగు శ్రీకృష్ణునకు ఇట్టిగుణము లుండవచ్చునా, భక్తవత్సలుడగు గయుని సంహరించుట తగునా యని పలువురుచేయు పరిహాసమునకు యీకవి యిట్లు సమాధానము నాంద్యంతమున చెప్పియుండెను.

"మ. వసుధన్ బుట్టినవారిలో నొకడు సర్వజ్ఞుండు లేడెందు, మా
నిసి కావించిన కార్య మెట్టిదయిన న్నిర్దుష్ట మౌనంట వి
శ్వసనీయంబగు మాటగాదు; కృతులో ప్రాశస్త్యముంగాంచినన్
రసముం జిమ్మిన పౌరుషేయములెకాన న్దోషభూయిష్ఠముల్.

గీ. నిండుదివ్వెలతోడ క్రీనీడలట్లు
ఒలరు గురువెందపూసలనలుపునట్లు
గుణగణముతోడ దోసముల్ గూడియుండు
ప్రాజ్ఞులుక్షమింతు రితరులు పరిహసింత్రు."

మానవజన్మమెత్తినతరువాత ఎంతధీమంతుని చర్యలయందైనను పొరపాట్లుండకపోవు. హరహరాదులు సత్కార్యములు గావించి ప్రజాసమూహమున కుపకారము గావించుటకై భూలోకమున నవతరించినపుడు మానవ సాంఘికాచార సంపర్క

ములచే ప్రజాసమూహమున కనుకూలముగా ప్రవర్తించవలెను. ఏకాలమున వా రవతరించిరో ఆకాల సాంఘికనిర్ణయములను పాటించి సాంఘికదురాచారములను ఖండించి దుర్మార్గులను శిక్షించినపుడే ఆవక్త దేశోద్ధారకుడనియు భగవత్స్వరూపుడనియు పిలువబడును. అట్టిలోపములే లేకున్నచో మానవసంఘమం దావక్త గౌరవముతో సంచరింపజాలడు. అవతారపురుషులందఱు నట్టివారే. ద్రౌపది పంచపాండవులను వివాహమాడినను ఇప్పటి ఆచారముల ననుసరించి అట్టి చర్య అవమానకరమైనదైనను కాలము ననుసరించి ప్రవర్తించుటచే శ్రీకృష్ణుడు భగవత్స్వరూపుడైనను ఆవివాహమును ఖండించలేదు. ఇటులనే అవతారపురుషులలో స్వల్పలోపములను పాటింపరాని దోషములను మనము చూచుచున్నారము. రామునియందును బుద్ధుని యందును దోషములు బహుస్వల్పము. వారియందైనను కొన్నిలోటుపాటులు అగుపడుచుండెను. ఏసుక్రీస్తు మహమ్మదు, గాంధియు అట్టి అవతారపురుషులే. ఇట్టి మహాపురుషులగు భగవత్స్వరూపులందు దోషములుండినను ప్రాజ్ఞులువాటిని పాటింపరు.

ఈకవికి విశ్వరూపమగు శ్రీకృష్ణునియందు భక్తి మిక్కుటము: వీరి నాటకములందు శ్రీ కృష్ణుని చర్యలను వర్ణించుట సహజము. ఈ గయోపాఖ్యాన నాటకమందు శ్రీకృష్ణుని బాల్యదశయు గయుని మూలమున శ్రీకృష్ణునకును పార్థునకును జరిగిన సంవాదమును సంరంభమును వర్ణింపబడియె. తాత్కాలికముగా శ్రీకృష్ణునకు తనస్త్రీబృందముతో ఎట్టిసంబంధముగలదో శ్రీకృష్ణుడు గావించిన చర్య లెట్టివో, శ్రీకృష్ణునిబల మెట్టిదియో బహుచమత్కారముగా బహుజనులు చిరకాలము నానందించునటుల వర్ణింపబడెను. మానవలక్షణములందు యింగ్లాడు నాటకకర్తలలో షేక్సుపియరున కెట్టిపరిచయమో అట్టి పరిచయము ఆంధ్రదేశమునం దీకవికి గలిగినట్లు మఱెవరికిని లేదు.

శ్రీకృష్ణుని ఆగమనమునుగుఱించి సాత్యకి ఇట్లు చెప్పుచున్నాడు. శ్రీకృష్ణుడు బాల్యంబున గొంతకాలము వ్రేపల్లెలో నందయశోదల పెంపుడుబిడ్డడై పెరిగెను. ఆయన నిప్పుడు చిన్ననాటి తల్లిదండ్రులగు నందయశోదలు చూడగోరి పిలువనంపిరి. వృద్ధులగు గోపాలకమాతాపితలనుసందర్శించుటకును శైశవంబున దనకుం గ్రీడాస్థానమైనయమునలో సకుటుంబముగ జలక్రీడామహోత్సవము సలుపుటకును సంకల్పించి యదుకుంజరు డిపు డీబృందావనమునకు విచ్చేసియున్నాడు. ఇపుడే మేలుకాంచి, కాల్యకృత్యంబుల నిర్వర్తించి ప్రాభాతికమందసమీరంబుల నించుక సేవించి, ప్రభాకరునకు విధివిధానముగ నర్ఘ్యప్రదానము చేసి, యనంతరము జలకేళి సవరించి సాయంకాలమగునప్పటికి వ్రేపల్లెకుంజని, తల్లిదండ్రులదర్శనముచేసికొని, మూడునాళ్లచ్చటనుండి ద్వారకకుంబోవును. ఇట్లు ఎన్నడో పెంచిన ముసలిగొల్లలజూచుటకై బయలుచేఱుట శ్రీకృష్ణుని సుగుణమును వెల్లడిచేయుచున్నది. శ్రీకృష్ణకాళికుల సంవాదముచే శ్రీకృష్ణుడు హాస్యశృంగారరసములందు పరిచయము గలవాడని బోధపడుచున్నది.

శ్రీకృష్ణుడే తనబాల్యస్థితి ఇట్లువర్ణించుచున్నాడు. నాజనకుడు వసుదేవుడు నేను జనియించిన కొన్నినిమేషములకు నాకు లోకక్ర యన్నృశంసుడగు కంసునివలన ప్రాణాపాయంబు శంకించి శిశువగు నన్ను నొడినిజికించుకొని యర్ధరాత్రంబున మధురాపురంబునుండి వ్రేపల్లెకుంజని పురుటాలగు యశోదాదేవిమంచమున నన్ను బాలవైచి యొఱు లెఱుంగకుండ నమ్మహాత్ము డరుగుటయు, నేను నందునియింటం బెరుగుటయు జగద్విదితవృత్తాంతములుగదా! ఆదినములలో.

చ. బుజములఁ జల్దిచిక్కములు మోవిని పిల్లనగ్రోవి మౌళి న
క్కజముగబర్హిబర్హములు కంఠమునం గురివెందపేర్లు కా
ళ్లఁజిఱుతగజ్జియల్గరముల న్మునికోలయు నొప్పియుండఁగా
నిజముగ గొల్లకందునయి నే నిటఁగాచితి నాలమందలన్.

ఉ. హాయిగ మేపి పచ్చికబయళ్లను గ్రేపుల, నిమ్మహానదీ
తోయములం గుతూహలముతో జలకేళియొనర్చి సందడుల్
సేయుచు నాకలంబఱచి చిక్కములన్నియువిప్పి, యీతరు
చ్ఛాయల నారగించితిమి చల్దుల బువ్వము బంతు లాడుచున్.

అనంతరమందు

మ. అనుమానంబులు లేని డెందములతో, నాయాస మొక్కింతచెం
దని నెమ్మేనులతో, విముక్తకచబంధశ్రేణితో, నొండొరుం
గనుచుం బిల్చుచు గేరుచుం దుముకుచు న్భాషించుచుం గాన నె
క్కిన చెట్టెక్కక యాడుకొంటి మతిరక్తిన్ గోతికొమ్మచ్చులన్.

సీ. ముచ్చిజేసిన లక్కబొమ్మలోయనఁ బసుల్
నెమరువేయుట మాని నిలిచియుండ
మంత్రౌషధంబుల మహిమంబుచే బలెఁ
ద్రాచుపాములు మెచ్చి తలలుద్రిప్ప
జాబిల్లి వెలుఁగులు జంద్రకాంతములట్లు
చేరువశిలలెల్లఁ జెమ్మగిల్ల
ననకారునంబలె ననువొప్పఁ జిగురించి
మోడుమ్రాకుల వెండిమొగ్గదొడుగ
హరిణములుగూడి పారవశ్యమును జెంది
చలనములు మాని మోదబాష్పములు విడువ
నీమహీరుహశాఖపై నెక్కి తొల్లి
మురళి మ్రోయించితిని జగన్మోహనముగ.

ఇట్లు శ్రీకృష్ణునిచర్యలను అతిమనోహరముగ అమందానందమున చిత్రలేఖనముమాదిరి కన్నులకు దృశ్యమగునటుల మిగుల రసవంతముగ వర్ణించెను.

మఱియు పలువురచే శ్రీకృష్ణుడు భగవత్స్వరూపుడని పూజనీయుండని చెప్పించెను. తెరలోని వైతాళికుం డిట్లుపిలుచుచున్నాడు.

మ. నినుధ్యానించి విముక్తులౌటకు మహానిష్ఠాగరిష్ఠాత్ములై
చనుచున్నారు మునీంద్రు లీయమునలో స్నానంబు గావింపఁగా
నినుసేవించి కృతార్థులౌటకును క్షోణీనాథు లిందందుఁ జే
రినవా రీవనమందు మేలుకొనవే కృష్ణా! జగన్నాయకా!

తమ్ముడగు సాత్యకియు అన్నగారగు బలరాముడును భార్యలు సత్యభామా రుక్మిణులును సోదరియగు సుభద్రయు కాశికాద్యనుచరులును శ్రీకృష్ణుని విష్ణ్వంశ సంభూతుడని పిలుచుట యొక యాశ్చర్యముగాదు. తమకు నిర్హేతుకజాయమానకరుణాకటాక్షముతో సహాయపడుచున్న శ్రీకృష్ణుని పాండవులు పూజించుటయు సహజమే. కాని గయుడుగాని పుష్పదంతాదులుగాని యమునాతరంగణిగాని బ్రహ్మాదులుగాని శ్రీకృష్ణుని పూజించుట ఆతనిగుణవిశేషముచేత నని చెప్పక తీరదు.

సాత్యకి తనఅన్నయగు శ్రీకృష్ణుని మహాత్ముడనియు త్రిలోకైకపూజ్యుండనియు భగవత్స్వరూపుడనియు సంబోధించెను. వైతాళికుడు మునులు చక్రవర్తులు భగవంతుడగు జగన్నాయకుని పూజించు నిమిత్తము వేచియున్నారని చెప్పెను. కౌశికుడు శ్రీకృష్ణుని జగత్త్రియైక పూజ్యుడనెను. సహదేవుడు శ్రీకృష్ణుని సకలలోక సౌఖ్యసంధాయకుడనియు జగన్నాథుడనియు, అర్జునుడు శ్రీకృష్ణునిగూర్చి యాపద్బాంధవుడనియు, అనిర్వాచ్యప్రభావుండగు మహానుభావుడనియు, గాండీవాదిమహాదివ్యాయుధసంప్రాప్తికారకుడనియు, పాండవక్షేమంకరుడనియు విపులసభాంతరాళమున గౌరవులు పాంచాలీవస్త్రాపహరణము సల్పుచుండ మనల కటాక్షవీక్షణంబున రక్షించినవాడనియు, భీముడు,

ఉ. గంధగజేంద్రతుల్యబలగర్వతృణీకృతశాత్రవున్ జరా
సంధు నెదుర్చునాఁడును విషాదమెఱుంగ నొకించు కేని ద
ర్పాంధులు కౌరవుల్ వనికి నంపిననాఁడును గుందఁగాని స
ద్బంధుఁడు కృష్ణుఁ డిప్డు పగవాఁ డగునంచును గుందెదన్ మదిన్.

అనియు, నకులుడు,

తే. గీ. మహిత కార్యగతులు దెల్పు మంత్రియగుచు
శుభము లొనగూర్చు గారాబు చుట్టమగుచు
నాపదలయందుఁ బాయని యాప్తుఁడగుచుఁ
జెలఁగు హరి దాయయగు నన్నఁజింత గాదె.

అనియు, యుధిష్ఠిరుండు శ్రీకృష్ణుని లోకైక పూజ్యుడనియు, జగత్త్రాణుండనియు, వైకుంఠేశుడైనట్టి సరసిజాక్షుడనియు, దైవమనియు, సద్గురుండనియు, మధుసూదనుండనియు, హరియనియు చెప్పుట చూడ పాండవులకు శ్రీకృష్ణునియం దెట్టి అభిప్రాయముగలదో తెలియగలము.

ఇక గంధర్వులలో పుష్పదంతుడు శ్రీకృష్ణుని భగవంతుడనియు, చిత్రరేఖ

తే. గీ. దేవకీసూతి సుజనవిధేయుఁడంద్రు
భక్తవత్సలుఁడంద్రు కృపాళుఁడంద్రు
అసురకంతలుంతకమైన యతని చక్ర
మనపరాధుల మీఁది కెట్లుపగునొక్కొ! యనియు,

గయుడును శ్రీకృష్ణుని శిష్టవత్సలుఁడనియు, నీ వాసమయంబున మహీతలంబున నున్నవార్త విన్న నీచరణాబ్జంబులకడ వ్రాలక మిన్నకుందునే" యనియు "నీ సందర్శనముకంటె సత్యలోకావలోకన మెక్కుడు ఫలదాయకమే యనియు, నీదు భక్తుడననియు, అన్యకాంతలు తల్లులని మనంబుననెంచు పరమపావనుడును, అపకారులకునేని హానిచేయగలేని వరకృపాళుండును, మూడుమూర్తులసేవముప్పొద్దులొనరించుభక్తశేఖరుండును, జగముగ్రుంగినగాని సత్యంబుదప్పని ప్రథమాన కీర్తిమంతుడును, వేదములునాల్గు శాస్త్రంబులైదునొకటి క్రమమునేర్చిన ఘనుడును,అయినట్టి గయుడు, చక్రాంకుఁడు వధియింపఁ బ్రతినఁబూన హంసవాహనుఁ డాటంకముచేసి శరణు నొసంగఁజాలునే యనియు, భగవంతుడును, త్రిమూర్త్యాత్మకుడును, త్రిలోకోపకారపరాయణుడు నగు యశోవంతుడనియు, సర్వప్రపంచంబున విష్ణువ్యాపనములేనితావు కలదేయనియు,

సీ. పాతాళమున కేగి బ్రతుకవచ్చు నటన్న
బలిచక్రవర్తి నన్బట్టి యిచ్చు
మర్త్యలోకముఁ జేరి మనవచ్చు ననుకొన్న
నాలోకమునఁ గృష్ణుఁ డవతరించె
స్వర్గలోకముఁ జొచ్చి సౌఖ్య మొందెదనన్న
సుత్రాముఁ డాతని సోదరుండె
నక్షత్రపథమున నక్కియుండెద నన్న
భానుమండలమునఁ బరగు నతఁడు
ఆకాశగంగలో నడఁగియుండెద నన్న
నతనిపాదములందె యది జనించె
జలధినాయకు వేఁడి శరణుచొచ్చెద నన్న
వటపత్రశాయియై యటవసించు
వనభూములందున వసియించెద నటన్న
నగ్ని నన్మ్రింగ నేకాహుతిగను
గుహలలోపల డాఁగికొనవచ్చు ననుకొన్న
సింహరూపము దాల్చి చెలఁగునచట,

తే. గీ. గడచె కైలాస సత్యలోకముల యాస
లెందుఁబోవుదు? గతియేమి? యెవఁడుప్రోచుఁ?
బదియు నాలుగు భువనము ల్వెదకి చూడ
నేను దలదాఁచుకొనఁదగు నెలవు లేదు.

అనియు, ఓజగన్నాథా! ఓదేవకీగర్భ జలధిరాకాసుధాకరా! ఓభక్తవరదా! నాపై నీకింత యలుక పొడముటకు నా నిష్ఠీవనకారణము తగిన కారణము గాదనియు విలపింపదొడగుట చూడ శ్రీకృష్ణునియందు గంధర్వుల కెట్టి అభిప్రాయము గలదో విశదపడుచున్నది.

ఇపుడు శ్రీకృష్ణునిగూర్చి మనమందరము గౌరవించు నారదాదుల అభిప్రాయముల తెలుసుకొనవలెను.

(తెరలో ఆకాశవాణి ఏమనిచెప్పెను.)

గీ. అవని భారము హరియింప యదుకులమున
నవతరించిన యాదినారాయణుండు
దేవకీసూతి నీతల ద్రెవ్వనేయుఁ
జండతరమూ సుదర్శన చక్రధార.

గయునకు సత్యలోకమందలి బ్రహ్మ యిట్లుపదేశించెను. "నీ చరిత్ర సింహమున కలుకపుట్టించి యేనుఁగు శరణంబువేఁడు లేడి కథవలె నున్నది. ప్రతినఁబూనినవాఁడు పద్మనాభుఁడు. ప్రయోగింపఁబడునది మహాచక్రము. అది యెవ్వరు నివారింపఁగలరు? అతఁడు మహావిష్ణువు, కాని మనుష్యుఁడు కాఁడు. అతని మహిమల సంగ్రహముగాఁ జెప్పెద వినుము.

ఉ. వేదము లుద్ధరించెఁ, బృథివీధరమెత్తె ధరిత్రిదాల్చెఁ, బ్ర
హ్లాదుని నేలె, నబ్బలినడంచెను, మాపెను క్షత్త్రియాన్వయం
బాదశకంఠునిం దునిమె నబ్ధికి సేతువుగట్టె, యాతఁడే
యాదవుఁడయ్యె భూభరము నంతయుఁబాపఁగ ద్వాపరంబునన్.

తే. గీ. పద్మనాభుఁడు నినుఁగూల్ప బ్రతినదాల్ప
వాని కడుపునఁబుట్టు నర్భకుఁడ నేను
శరణ మెటులీయనేర్తు నీసమయమందుఁ
గాచినను మానినను నీలకంఠుఁ డొకఁడే.

అచ్చటనుండి గయుఁడు కైలాసమునకేగి శంకరుని శరణువేఁడెను. కాని ఆ మహాదేవుఁడు కూడ నాతనికి అభయమిచ్చుట కంగీకరింపలేదు.

తే. గీ. నళిననాథు విరోధులు నాకుశత్రు
లతనిభక్తులు నాభక్తు లగుచునుందు
రతనికిని నాకు వేఱులే దరసిచూడ
నతనివైరికి నీకెట్టు లభయ మిత్తు?

ఆతని చక్రప్రయోగంబు మరల్ప నాతఁడె సమర్థుండు కావున, నాతని పాదంబులే యాశ్రయింపుము అని మహేశ్వరుఁడు గయునకు సలహా నిచ్చుటఁజూడ శ్రీకృష్ణునిమహిమ లోకంబునకు విదితంబగు.

ఇన్నికారణములచే గ్రంథకర్త యుద్దేశము శ్రీకృష్ణుని చర్యల ఖండించి అతనియందు భక్తిని లేకుండ జేయుటకుగాక శ్రీకృష్ణునియందు గల అపోహలను బోగొట్టి ఆ మహానుభావునియందు ప్రజలభక్తిని యీ గ్రంథరాజముచే ద్విగుణముగావించెను. మననాటకకర్తలలో ఇట్టి నేర్పు మఱొకరియందు కానరాదు.

మనమింకను కొన్నిసందేహముల నివృత్తి చేయవలసియున్నది. భక్తుఁడగు గయుఁడు పొరపాటున నుమియగా శ్రీకృష్ణున కంత ఆగ్రహము గలుగుట న్యాయమా, పార్థుని తన్నుట న్యాయమా, యను విషయముల నాలోచించి ఈవ్యాసమును విరమింతును.

దుర్వారపరాభవజనితక్రోధంబున నిట్లనియుండ వచ్చునని పార్థుఁడు చెప్పెను. గయుఁడు, భీముఁడు, తుదకు పరమేశ్వరుఁడు గూడ నట్లనే తలచెను. కాని భగవానునికి అర్ఘ్యప్రదాన మిచ్చుసమయమున నిష్ఠీవనమువైచుట ఆగ్రహకారణమే యయినను భగవత్స్వరూపుఁడగు శ్రీకృష్ణుఁడు అట్టి అఖండప్రతిజ్ఞ దాల్చుట న్యాయమా? అందుచే పరమేశ్వరుఁ డేమనెను?

చ. ధరఁగలవారి జూడకయె తా నుమియన్ గయుఁ డప్పు; చూడకే
శరణి నొసర్చువాని నరకం గనుఁగొందుట నీతితప్పు;
నరయక ముందుగా శరణు నాతని కిచ్చుట పార్థ తప్పు; నో
సరసిజనాభ! యక్కటతన సంధియొనర్చుట యొప్పు ని త్రకీ,

కృష్ణునిజూచి పరమేశ్వరుఁడు దేవా! ఈగయుఁడు నీకు పరమభక్తశ్రే ణిలోఁ జేరిన గంధర్వుఁడు. నీవు కావందగినవాఁడు. ఈయర్జునుండు నీకు రక్షణీయుఁడు, అని చెప్పెను.

శ్రీకృష్ణుఁడు అంతయు తెలిసినవాఁడయినను తన ప్రతిజ్ఞ కెట్లు పరిహారమగును? అని అడిగెను. ఆ ప్రతిజ్ఞ ఏమన,

ఉ. ఈవిధి నద్దురాత్ము వధియింపక పోవుదునేని దేవకీ
దేవికి పుణ్యమూర్తి వసుదేవునకుం దనయుండఁగా నికన్
ధీవినుతప్రభావుఁడగు దేవర కేననుజుండఁ గానికన్
బావనమైనయట్టి యదువంశమునన్ జనియింపలే దికన్.

అంతట పరమేశ్వరుఁ డాప్రతిజ్ఞ నిట్లు సమర్థించెను.

సీ. దేవకీసుతుఁడవు గావు నీ వరయంగఁ
బురుషోత్తమా! స్వయంభువువు గాని,
బలభద్రుఁ డెన్నఁగ భవదగ్రజుఁడుగాఁడు
నీపానుపగు ఫణినేతగాని,
యాదవు ల్గారు వీరఖిలేశ! నిన్ గొల్వ
క్షోణిఁబుట్టిన యట్టి సురలుగాని,
నరమాత్రుఁడవుగావు ధరణిభారముమాన్ప
నవతారమునుదాల్చు హరివిగాని,
యాదవుండవు గావు మహానుభావ!
మాధవుండవు గాని నీమాటతప్ప
దీవు ప్రతిన దాల్చినదల్ల నీదృశంబు
యదిగో! సకలంబుఁ గనవయ్య! యంబుజాక్ష!

అని ప్రతిజ్ఞా పరిహారముగా దివ్యదృష్టిచేత క్షీరసాగరమును జూపెను. అప్పుడు అందఱు సంతోషభరితు లగుదురు. గయార్జునులు క్షమియించ వేడ శ్రీకృష్ణుడు యీనాటకమునకు కారణమిట్లుచెప్పెను. గయుని భయపడకుమని వారించి, అర్జునునితో సమరకాలమున గోపావేశమున దాననిన మాటలను పాటింపవలగని శ్రీకృష్ణుఁడు బోధించి ఇట్లనెను.

మ. కుటిలాచారులు ధార్తరాష్ట్రులకు మీకున్ గయ్యమా దానికై
పటుశస్త్రంబులఁ దత్తదర్థమయి సంపాదించితో లేదొ యం
చెటులైనం గనగోరి యాహవము నే నీలీలఁ గల్పించితిన్
త్రుటిలోఁ గూల్చెద వీవు శాత్రవుల నోదుర్వారదర్పోన్నతా!

ఆహా! ఎట్టిలీల సృష్టించెను? ఈ లీలచే ఎంతమంది గుండెల! విష్ణులీలలు గ్రహించుట నారద, బ్రహ్మ, శంకరాదులకే సాధ్యము కానపుడు సామాన్య మానవులమగు మనము గ్రహింపఁ గలుగుదుమా? కాని విష్ణులీలలు కొంద ఱమాయకులనుగూడ చిక్కులఁబెట్టునాయని సందేహము తోచెడు. పాండవాదుల ప్రాణములును సుభద్రాదుల ప్రాణములు నెట్లు నొచ్చెనోకదా. గంధర్వులందఱు గోలయెత్తిరిగదా! గయుఁడు చూడకుండ నుమియుటచే ఈ శిక్ష ననుభవింపవలసినదే.

ఆతని సత్యసంధతచే తుదకు సంతుష్టాంత రంగుడాయెను. అది ఎట్లనిన గయుడే యిట్లు పలుకుచున్నాడు.

మ. తపముల్ నోములు తీర్థయాత్రలు మహాదానంబులున్ హోమముల్
జపముల్ యాగశతంబు పావననదీ స్నానంబు లెవ్వారి స
త్కృపకుం బాత్రములౌటకు న్నరుఁడు భక్తింజేయు నా దేవతా
ధిపులం గంటి నుమారమాపతుల నాదిష్టంబు సామాన్యమే!

ఇక పార్థుడు శ్రీకృష్ణునిచే తన్నులుతినినను,

సీ. గజ్జెలందియలుఁను ఘల్లుఘల్లుమనిమ్రోయ
నహిమాళిఁ దాండవంబాడెనెద్ది?
భువన పావనమైన దివిజస్రవంతికిఁ
ప్రభవ కారణమౌచుఁ బరగెనెద్ది?
స్వారాజ్యమునుగొన్న వైరోచనునిద్రొక్కి
పాతాళభూమికిఁ బంచెనెద్ది?
పతిశాపవశమున గతిలేక పడియున్న
చట్రాతినాతిగా సలిపెనెద్ది?
యాదిలక్ష్మి నిచ్చెడువేళ నబ్ధిరాజు
కనకపుం బళ్లెరంబునఁ గడిగెనెద్ది?
యట్టి నీపాదపంకజం బమలచరిత!
నాకతిన దేహమునుదాఁకి నవసియుండు!

శ్రీకృష్ణుడు కాఠిన్యమువహించి ఎంత రెన్ని చెప్పినను తనపట్టు వీడక, అమితాగ్రహము గలిగినట్టుల నటించుటచే సోదరులుఁగాని స్త్రీ జనముగాని పాండవులుగాని సత్యమును గ్రహింపక పోయిరి. విష్ణుచర్యలు అతిసంభనలు దురూహ్యములు గదా. అంత కాఠిన్యమే చూపక పోవుచో పాండవాదులుగాని బలభద్రాదులుగాని యుద్ధసన్నద్ధులగుటకు ముందంజవేయరు. దుర్యోధనాదులు తమబలములతో కపటమైత్రితో పాండవుల సహాయార్థము రాకపోవుదురు గదా. ఒక వ్యూహము పన్ని శ్రీకృష్ణుడు ఎన్నిసంగతులు కనిపెట్టగలిగె? తుదకు గయుడుగాని పార్థుడుగాని చంపబడలేదే. తనయెత్తిపొడుపులచే పార్థునకు ఆగ్రహము గలుగునటుల జేయుటకు శ్రీకృష్ణుడు యత్నించెను. సామ, దాన, భేద, దండోపాయములచే ఆతనిమదిని తెలుసుకొనుటకు శ్రీకృష్ణుడు యత్నించెను. తుదకు విష్ణ్వంశసంభూతుడగు తననే మార్ఛపుచ్చగల శక్తిగలిగినపుడు శ్రీకృష్ణుడు లోలోన సంతోషించియు తన నిజశక్తిజూపిన బాగుండునని మహా కోపముతో

శా. నేనే శ్రీహరి యంశ సంభవుడనేని న్విశ్వనిర్మాణ ర
క్షా నిర్మూలచణుండనేని యిదె లోకద్రోహి దైతేయసం
తానారణ్య దవానలాయితశరత్సందర్శన జ్వాలలన్
మేనింబాసి కిరీటి మస్తకము భూమిం ద్రెళ్లుఁగన్ ఘోరనన్.

అని చక్రము ద్రిప్పుచున్న సమయమున శంకరుడు ప్రవేశించి వారిని వారించును. ఆ చక్రధాటి కాగువారు లేరు. ఇదంతయు శ్రీకృష్ణుని లీలయే. పార్థుని కిందుమూలముగా శ్రీకృష్ణునిమహిమ తెలియుటయే కాక తాము నర నారాయణాంశముల జన్మించిన విధమును చూచుట గలిగెను. మత్స్యావతారమును శ్రీకృష్ణుడు పార్థునకుజూపెను. తుదకు శంకరుని జూచుటచేతను తన ప్రతినకు భంగము వాటిల్ల కుండుటచేతను శ్రీకృష్ణుడు తన్ను క్షమించుటచేతను కృతార్థుడాయెను.

పార్థుడు తుదకు తనసంతోషము నిట్లు వెలిపుచ్చెను.

తే. గీ. భిన్నమయ్యును నేకమై వెలయు నెద్ది
యేకమయ్యును భిన్నమై యొసఁగు నెద్ది
యమ్మహా దివ్య తేజంబు హరిహరులఁగ
ద్వివిధమయి తోఁచె మన పుణ్య విభవమునను.

తా నరయక శరణిచ్చినందున పార్థునకును తత్కారణమున పాండవులకును స్త్రీజనమునకును గలిగిన స్వల్పసంక్షోభమునకు యీఫలితము పదిరెట్లధికమైనదికాదా? యుధిష్ఠిరుడు శంకరునిజూచి చాల ఆనందము పొందెను. శంకరుని ఆశీర్వచనముచే పాండవకులమంతయు పావనమాయెను. ఆతని కోరికలు ఫలించెను. ఎందులకనిన,

సీ. ఫాలనేత్రముతోడ ఫణిభూషణముతోడ
కాలకూటాంచిత గళముతోడ
బాలచంద్రునితోడ శూలహస్తముతోడ
మందాకినీల సన్మౌళి తోడ
ధవళదేహముతోడ నవవిభూతులతోడఁ
బ్రకట రుద్రాక్ష మాలికలతోడ
పునుక దండలతోడఁ బులికలాసముతోడ
మునికోటి నలరించు మూర్తితోడ
కరుణవెదచల్లు శాంత విగ్రహముతోడ
భువనజార్తిఁ దొలంగించు బుద్ధితోడ
తొల్లి పార్థునిఁ గృపఁగన్న భిల్లుఁడహహ!
కనుల పండువుగాగ సాక్షాత్కరించె.

సీ. విసము మెక్కినవాని మిసిమి మెక్కినవాని
భజియింపఁగల మహాభాగ్య మొదవె
కరిఁగూల్చువాని మకరిఁగూల్చువానిని
సేవింపఁగల మహా శ్రీ లభించె
చర్మచేలమువాని ధర్మచేలమువాని
వినుతింపఁగల మహా విభవ మబ్బె
తెల్లమేన్ గలవాని నల్లమేన్ గలవాని
పూజింపఁగల గొప్పపున్నె మొదవె
ఎద్దునెక్కు వాని గ్రద్దనెక్కెడువాని
సోమధరుని హరినిఁ శ్యామధరుని
కన్నులారఁ జూచు కలిమి మా కొనగూడె
నొక్క నెలవునందు నొక్కమారె.

ఇట్లు గంధర్వులు, పాండవులు, యదువంశజులు, దేవతలు, సర్వవిధముల

యీ యుద్ధఫలితమును గాంచి సంతోషించిరి. మఱియు ప్రజాసమూహము సంతోషించుటకుగాను,

ఉ. పాడియుఁ బంటయుంగలిగి భాగ్యముతోఁ దులదూఁగుచుండి దా
శేడులు నిన్నుఁగొల్చుచు మహీజనముల్ సుఖియింత్రుగాక! తా
రాడినమాటఁ దప్పక భయంపడివచ్చెడు వారిగాచుచు
న్నాఁడిఁదొరంగ కించుక నృపాలురు మేదిని నేలుగావుతన్."

అని ధర్మరాజు కోరుటచే శంకరుడు దానికి అంగీకరించెను. ఈగయోపాఖ్యాన నాటకమందు శ్రీకృష్ణుని అనిర్వ్యాజ మహిమచే సకలజనులు తృప్తిపొంది సంతోషభరితులైనటుల గ్రంథకర్త అన్వయించుటచే ఆగ్రంథకర్తయొక్క యుద్దేశ మూహ్యంబు.

శ్రీకృష్ణునిగూర్చి సద్వర్ణనగావించిన సుప్రసిద్ధగ్రంథరాజములలో నీ నాటకమును గూడ ఒకరత్నముగా భావింపవలెను. శ్రీకృష్ణుని గుణ విశేషము లింత మధురముగా వర్ణించగల కవులు అరుదు. ఈ గయోపాఖ్యాన నాటకము షేక్స్పియరాదుల నాటకములవలె మృత్యువులేనిది. మన సుప్రసిద్ధ ఆంధ్ర నాటకములలో ఇదియొక పుష్పము.

శ్రీకృష్ణపరమాత్మ - రాధ

బుక్కపట్టణం తిరుమల నరసింహాచార్యులు గారు

తే. గీ. కృష్ణుఁ డొకనాఁడు భామతోఁ గేళి సల్పు
చుండుపట్టున స్ఫురియించె నొకటి యతని
కంత భామను జేరి కార్యాంతరమునఁ
బోవవలయును మధురకుఁ బొలఁతిమిన్న.

చ అనవుడు సత్యభామ యవు నా! నట ముగ్ధశ వల్లవీజనం
బనయము వంత నొందెద రహో! యిఁక మీ రటు లేగకున్నచో
ఘనమగు కార్యముం జెడును గావున వెళ్లుఁడు వేళమించెదున్
గనుకని ప్రేమ భారమయి కష్టపరంపర గాసి నొల్పదే.

గీ. అట్టి యదనునఁ గృష్ణుఁ డాయతివ భావ
మిట్టిదని యూహసేసి తా నెలమి గుల్క
వేళ లేదింకఁ గార్యంబు విప్పి చెప్ప
నతివరో వత్తు వైళంబ యనుచు వెడలె.

చ. చనిచని కాంచెనాదట రసాలకిసాలలతావితానసం
జనితసుగంధవాయుపరిసంభృతహర్షము నేత్రయుగ్మరం
జనముఁ గలక్వణన్మధురసస్వరసంగత భృంగమాలికా
వనపికశారికాశుకనివాసము నొక్క వనప్రదేశమున్.

గీ. కాంచి యెలమిని బూఁదోఁటఁ గౌతుకమునఁ
జేరి యందందుఁ దన సృష్టి చిత్రములను
దమిని బరికించు చొకకూఁతదవ్వు వోవ
నచట నొకలేమ కాన్పించె నబ్బురముగ.

గీ. పొన్నగున్నల జాబిల్లి వెన్నెలలను
జీర్ణమైనట్టి చెంగావి చీర గట్టి
పరమశాంతితో భక్తిమై పరలుచుండి
సాధుగుణశీల రాధ సాక్షాత్కరించె.

గీ. అటులు సాక్షాత్కరించిన యతివఁగాంచి
యసమశరుబారి శౌరి యత్యాతురమున
మేనియందునఁ బులకలు మీఱి మిగుల
సంతసంబునఁ దలపంగ సాగెనిట్లు.

గీ. భక్తియే తనజీవనో పాయముగను
నన్నుఁ గీర్తించుటే తన తెన్నుగాఁగ
నన్ను దర్శించుటే తనయెన్నికగను
దనర రూపొందు భక్తియా తరుణి యదిగో.

సీ. చంద్రికాశ్రీలను జగ్గునిగ్గుల గెల్చు
ముఖబింబమున కెన మొనయు నెద్ది
యంగజాశుగముల నవలీలగాఁ గేరు
చూపుఁ గోపుల కెన చూడ నెద్ది
ఇందిందిరావళి నెలయించి భ్రమియించు
నెఱివేణి సరివోల్ప నెమ్మి యెద్ది
వెండిగుబ్బలి డంబు విహసించి తళ్కొత్తు
వక్షోరుహంబుల పాటి యెద్ది
గీ. కమ్మతేనియ సోనలఁ జిమ్ము మోవి
మేలి బంగారువన్నెల మేలమాడు
లలిత తనుకాంతిఁ దనరారు లలన యహహ!
మదను నాఱవబాణమై మలయు నదిగో.

శా. ఆరూపంబును, నాయొయార మరరే! యాతళ్కు లాబెళ్కు లే
నారీరత్నమునందుఁ గాన మహహా! నామానసంబందుఁ జె
న్నారాటం బది హెచ్చె మానక యిసీ! యాకోమలిం జేరి యీ
యారామంబున వెట్టిగొందు నిఁక నే నామన్మథున్ గిన్మథున్.

గీ. రాధకును సాటియౌనట్టి రమణు లేరి
యట్టి భువనైకసుందరి యట్టిసాధ్వి
లేదు లేదింక నెందున నీఁడు గాంచ
రాధ కారాధయే సాటి రాఁగఁ జనును.

గీ. అనుచుఁ గృష్ణుండు తమకంబు నణఁచలేక
'రాధ రాధా' యటంచును రాధఁ జూచి
'అహహ! మెచ్చితి నీభక్తి కాత్మలోన
నక్కటా! యెంత డస్సితి' వంచుఁ గదిసె.

ఉ. ఆమృదు మంజులాతిశయ హస్తము లాకుచపాళి సోకినన్
భామ హృదంతరాళమునఁ బాయని కామవికార మొందుచున్
మోమున ఘర్మబిందువులు ముత్తెములట్టులు నుప్పతిల్లఁ దా
వామకరంబుచేఁ దుడిచి పయ్యెద సర్దుచు నిల్వఁ గృష్ణుఁడున్.

ఉ. ఓనళినాక్షి! చింతయిఁక నొందకు మేను కృశించుచుండె నీ
మానసమందు నెంచునల మామకరూపము చిక్కె నీకుఁ బో
ఆనన మెత్తి చూడు మిటు లంచని యంగన చెక్కుటద్దముల్
చా నటు నొక్క రాధయును దద్దయుఁ గృష్ణుని జూచియంతటన్.

గీ. కీలుగంటునఁ దాల్చిన పూలు చెదరఁ
బైఁటకొంగును నెంగేలఁ బదిలపఱచి
పిఱుఁది కడుగుల నిడుమ దాఁబెంపెసంగ
వెంటనే కృష్ణు కౌఁగిలి వీడి చనియె.

గీ. అల్లనల్లన నరిగెడు నతివఁ గాంచి
'ఏటి కీబింక మింక? నీకేటి లజ్జ?
వెలఁదిరో! నన్నుఁ గూర్చి నీ విరహమెల్లఁ
గాంచినాఁడను కనులారఁ బొందియుండి.

చ. అనిశముఁ 'గృష్ణ! కృష్ణ!' యని యాడెడు పల్కుల నాలకించి నే
నను వగు నీదు కోరికను హర్షముతోఁ దగఁ దీర్పరాఁగ నీ
వనవిన రాని పల్కులనునమ్ములఁ గ్రుమ్మఁగ నెట్లు సైతునో
వనితరో! ఊహసేయు మిది భావ్యమె మోసము నేఁ జూచుటల్.

ఉ. అండజయాన! నీవు నను నంగజుబారికిఁ ద్రోసిపుత్తువో
నిండుమనంబుతోఁ దఱిసి నీబిగికౌఁగిట గారవింతువో
రెండిటిలోన నిష్టమగు రీతిని సేయుము సమ్మతంబె నీ
వొండును జేయకుండ నిటు లూరక యేగుట న్యాయమౌనొకో.

గీ. సత్యభామాప్రియా! చాలు చాలు నీకు
పెఱనెలఁతతోడఁ బలుకుట తెలుఁగు గాదు
నిన్ను వలచినదానను నేను గాను
తలఁప సత్యయె నీకిప్డు వలపుటాలు.

గీ. అంతఁ గృష్ణుండు ప్రాన్పడి కొంతవడికి
వెలఁది! యిటులాడు టేమిది వింతయరయ
'లాఁతులను డాయు టిద్ది యే లాగు నయ్యె?
లాఁతి వీవెట్టు లౌదువో లలన! చెపుమ.

గీ. అనుచుఁ బ్రశ్నింప, రాధ యాహ్లాదమెసఁగ
మేనియందునఁ బులకలింపెసఁగ గద్గ
దస్వరముతోఁపఁ జిఱునవ్వు తనరఁ గృష్ణుఁ
జూచి చెప్పఁగఁ దొడఁగెను జోద్యముగను.

సీ. నల్లనిమేనితో నల్లనల్లన నాలఁ
జేలకుఁ ద్రోలుచుఁ జెలఁగువాఁడు
వేణీభరంబున వెలయు పింఛముతోడ
నాటలాడెడు నట్టియందగాఁడు
అఱమోడ్పుకనులచే యాదవకామినీ
జనము నాకర్షించు గొనమువాఁడు
చివురుఁజేతులఁ బట్టి శృంగాముగఁ బిల్లఁ
గ్రోవి నూదెడునట్టి మోవి వాఁడు.

గీ. అందముల కెల్ల నంకమై యలరువాఁడు
లలితగోపాలబాల వల్లభుఁడునైన
బాలగోపాలకృష్ణుని పాదపద్మ
బంభరంబను నేనె నా భాగ్యమతఁడె.

గీ. అనఁగఁ గృష్ణుఁడుఁ బెల్లుబ్బి యాత్మలోన
మగువ పల్కెడు నొక్కొక్కమాట యందు
వేదశాస్త్రార్థవితతుల విషయమెల్ల
నిండియున్నది యేమన నేర్చువాఁడ.

కం. అని తలపోయుచుఁ దా నటు
మనమున నానందమొంది మగువను గనుచున్
గొనకొని పరీక్ష సేయఁగ
ననువుగఁ దానిట్లుపలికె నంత రయమునన్.

శా. బాలా! బేలవు నీవు; నన్నెవనిగా భావించి యిట్లాడెదో
నాలాయంబుగ నీవు నెమ్మదిని సంభావించు తద్రూపమా
లీలామానుష విగ్రహుం డితఁడె పో లేఁబ్రాయమం దప్పుడీ
క్ష్వేలాగర్వ్యను ఈడువచ్చి యిఁక సంప్రీతిన్ నను న్గావుమా.

చ. అనుటయు నోమహాత్మ! యిది యంతయు నిక్కమొ, కాదొ, కాని
నామన మది బాలకృష్ణముఖమండలమందున వ్రాలుచుండె; న
న్ననఁ బనిలేదు; మానసమె యన్నిటి కుత్తరవాది యయ్యెడున్
నను నికఁ బోవనిండు సుగుణాఢ్యులు మీరనఁ గృష్ణుఁ డాత్మలోన్.

గీ. గంగిరెద్దుకు బొంతను గప్పినట్టు
లెట్టివసనంబు దాల్ప నిం కేమి ఫలము ?
జ్ఞానరత్నమె యపేఁగింపఁ జాలువీని
భానుముందట దీపంబు పగిది గాను,

గీ. అనుచుఁ గృష్ణుండు నెంతయు నాత్మ నలరి
నాదుమానస మనువెన్న నాతిభక్తి
యనెడు నగ్నిని ద్రవరూప మంది ప్రేమ
రసము జిల్కెడు నీభక్తు రాలిపయిని.

గీ. శిఖిశిఖాయుతమౌళియై చెలువు మీఱ
సలలితంబగు మురళి హస్తమునఁ దాల్చి
యఖిల జీవులు చైతన్య మంద మోవి
నూఁదు చంతటఁ బ్రత్యక్ష మొంది దయను.

గీ. అతివరో! నీవు జీవించు నంతదనుక
నిటులె కాన్పించి నీమది కలిమిఁ గూర్తు
దేహయాత్రను ముగియింపఁ దివురువేళ
లేమ! నా తేజమును జేరి లీనమౌదు

రామాయణ నీతిసారము

రామాయణ ప్రాముఖ్యము

భారతీయ వివిధవాఙ్మయములందు రామాయణము మహోత్కృష్టస్థాన మలంకరించుచున్నది. భారతీయజీవితపరమార్థములను జీవితరహస్యములను స్పష్టముగ విశదీకరించు గ్రంథరాజములకు శిరోమణియై తనరారుచున్నది. అందు రాజకీయ మత సాంఘికధర్మములు భారతజాతి పూర్వుల ఉచ్చస్థితికి తార్కాణములై ఇప్పటివారికి ఆదర్శప్రాయములై భారతదేశమున నేకాక ఖండాంతరములందు సైతము ప్రశస్తిగాంచినవి. రామాయణము నీతులకు పెన్నిధి. అవి భారతసంప్రదాయప్రసిద్ధములు. రామాయణమువంటి ఉత్తమగ్రంథరాజమును బడయగలిగిన భారతీయులు ధన్యులు.

రామాయణము అయస్కాంతమువలె భారతీయుల హృదయాకర్షణమొనర్చుటకుగల కారణమెద్ది? భవభూతి ఉత్తరరామచరిత్ర వ్రాయుచు రసములలో కరుణరసమే ప్రధానమని వక్కాణించియున్నాడు. శృంగారరసప్రాధాన్యమును నిరసించెను. కరుణరసమునగల మహాశక్తిని భవభూతి సంపూర్ణముగ గ్రహించెను. అందులీనమై దాని సారమును గ్రోలి దానిని భారతీయులపై ప్రసరింపజేసెను. ఏదైన కరుణాభూయిష్ఠమైన ప్రదర్శనమును తిలకించినపుడు మనహృదయములందు ఒకవిధమగు అనిర్వచనీయమైన దయారసము వెల్లివిరిసి సానుభూతి కలుగుచుండుట సహజము. అందులకుకారణము చిత్తసంస్కారము. ఆచిత్తసంస్కార మెందుకుకలుగునో విచారించినయెడల కరుణరసము ప్రభావము, తన్మూలమున కరుణరసప్రధానమైన రామాయణనైతికస్వరూపము మనకు విస్పష్టమగును.

రామాయణావతరణమునకు మూలకారణమేది? బోయబాణమున విగతజీవులై భూమిపైబడిన క్రౌంచమిథునము వాల్మీకి దయార్ద్రహృదయమును కరగించి అందునుండి శోకరసపూరితవాక్కులను వెడలింపజేసెను. అవియే రామాయణావతరణమునకు కారణము. ఆహృదయపరివేదన మెంతపవిత్రమైనది! దరిద్రుడు, నిరాధారుడు, కష్టపరంపరాపీడితుడు దీనవదనముతో మనయెదుట ప్రత్యక్షమైన మనహృదయము జాలికిలోనై వానిదుస్థితికి పరితపించును. దానితో ఒకవిధమైన చిత్తసంస్కారముకూడ కలుగును. ఈస్థితికి మనమువచ్చినపుడు మనగతియు నింతయేకదా! వీనికి మనమేల దయ చూపరాదు? ఇట్టిభావములు మనోవీథిని ప్రచారము చేయుచుండును. ఆభావములు మనలను వానివైపునకు నీడ్చుకపోవును; కాని శృంగారమున కీమహత్తరశక్తి లేదు. విలాసదంపతులను చూచినపుడు, వారిచర్యల దిలకించినపుడు భావములు వేరు. అవి క్షణికములు. వానివలన చిత్తసంస్కారముగాని ప్రపంచానుభవముగాని పొందజాలము. అవి తాత్కాలికసుఖము నోలలాడించి అంతర్ధానమగును. కాని కరుణకము హృదయపేటికను నివాస మేర్పరచుకొని నీతిపరంపరలను వెలికి జిమ్ముచుండును. ఈపరమరహస్యము రామాయణమునందంతట ప్రసరించియున్నది. పట్టాభిషిక్తుడై మహారాజభోగము లనుభవింపనున్న రాముడు, పట్టమహిషియై అంతఃపురపరిచారికలు సేవింప హంసతూలికాతల్పములందు ఉల్లాసమున నుండవలసినసీతయు, నారచీరలు ధరించి కంటకారణ్యముల జరింపవలసివచ్చినపుడు ఎవనిహృదయము కరగకుండును? దశరథుడు అవసానకాలమున కుమారచతుష్టయములో నొక్కడైనను లేక ప్రాణము విడువవలసివచ్చినపుడు చేసిన ఆర్తరవము, "రామంరామం" అనుఅక్షరములు, భారతీయుని కర్ణపుటములధ్వనించుచుండునుగదా! పూర్ణగర్భిణి- ఇదివరకే దుర్భరకష్టపరంపరలకాగినసీత- జనాపవాదనివారణమునకై మరల వనవాసిని కావలసివచ్చినపుడు ఎవనిహృదయము ద్రవింపకుండును?

రామాయణప్రధానపాత్రలయందిట్టి విషాదవృత్తాంతము లుండుటవలన అది భారతీయులహృదయములను అయస్కాంతమువలె నాకర్షింపగలిగినది. అవి ప్రపంచనైతికస్వభావమును చాటుచు భారతీయుల నిట్లు ప్రబోధించుచున్నవి. ఓభారతీయుడా! నీకు మానవజన్మకలిగినంతనే సంతుష్టి చెందకుము. కాలమంతయు సుఖప్రదముగ జరుగునని ఆశింపకుము. కష్టపరంపర లెదుర్కొననున్నవి. వానిని ధీరుడవై మార్కొని జయముగాంచ ప్రయత్నింపుము. సన్మార్గప్రవర్తన మవలంబింపుము. ఇహపరసుఖములు కలుగును. నీకీర్తిచంద్రికలు దిశలు గ్రమ్మి ప్రకాశించును.

సీతారాములు—దాంపత్యము

రామాయణము హిందూధర్మములను, హిందూజీవితమును తెలియజేయుచు వానినీతులను భారతీయులకు బోధించుచున్నది. సీతారాములదాంపత్యము హిందూదాంపత్యనిదర్శనము! వారి అన్యోన్యప్రేమ, పవిత్రస్వభావము, నిష్కళంకహృదయము, హిందూసంసారప్రతిష్ఠములు, వీరిచరిత సతీపతిధర్మమును నిర్వచించుచున్నది. భార్యకు భర్తయే దైవము; భర్తయేలోకము; భర్తయే స్వర్గము; భర్తృసాహచర్యమే పరమసుఖప్రదము; భర్తృప్రేమయే మహానందకరము. అనుభవింప మహాభోగములున్నను భర్తప్రేమకు కొఱతగలిగిన భార్యకు సుఖముండదు. అదేవిధముగ భార్యప్రేమకు లోపముకలిగిన భర్తకు భోగభాగ్యములున్న ప్రయోజనము లేదు. ఇద్దరిహృదయములు

కార్యనిర్వాహక సంఘసభ్యులు గౌతమీ గ్రంథాలయము, [illegible]. రాజమహేంద్రవరము కార్యాలయము



Working Committees

Goutami Grandhalayam, Rajahmundry



Office Premises

గాంధీ హిందీమందిర గ్రంథాలయము, గుంటూరు

Library, Gandhi Hindi Mandiram, Guntur

గౌరవకార్యదర్శులు Honorary Secretaries

స్వసంఘగ్రంథాలయము, ద్వితీయవార్షికోత్సవము, విశాఖపట్టణము



Second Anniversary. Our Association, Vizagapatam

పాలకొల్లు పురపాలకసంఘము (౨౩-౧౧-౧౯౨౮)



Municipal Council, Palacole, Vizagapatam

ప్రేమామృతపూరితములై అన్యోన్యభావదీపితములై తనరారును. అటులుగానిచో ఆసంసారము సుఖకరము కాజాలదు.

సీత ప్రేమస్వరూపిణి. భర్తృసహధర్మచారిణి; రాముడు వనవాస ప్రయాణమునకు సిద్ధమయ్యెను. రామునకు సీతవచ్చుట యిష్టములేదు. రాముడొక్కడే వెళ్లుటకు సీత కిష్టములేదు. ఒకరిమీద ఒకరికున్న అత్యధికప్రేమయే కారణము. సీత కష్టము లనుభవింపవలసివచ్చునే యని రామునివిచారము. రాము నెడబాసి సీత యుండగలదా! రాముడు అరణ్యములో కష్టములనుభవించుచుండ తానెట్లు గృహమందు భోగము లనుభవింపగలదు? భర్తృదర్శనములేని నిముసము అంధకారప్రాయము గదా! సీత కిదియే విచారము. రాముడుమాత్రము సీతాముఖసందర్శనములేనిది ఒక్కనిముసమైన నుండగలడా? కాని సీతకష్టములుచూచి సహింపజాలడు. అందువలన రాముని ప్రేమ సీత గృహమందుండవలయు ననియే కోరెను. 'సీతా! అరణ్యవాసముతో చెరలాటము నీసుకుమార దేహమునకు తగదు. కటికిరాల శయనింపజాలవు. నీమృదుపాదములు కంటకబాధ కోర్వజాలవు. మృదుమధురరవముల కలవడిన నీ కర్ణపుటములు భీకరసింహగర్జనములను సహింపజాలవు. పంచభక్ష్యముల కలవడిననీవు కందమూలము లెట్లు భుజింపగలవు? మృదులదుకూలములు ధరించు నీవు బిరుసునారచీర లెట్లు ధరింపగలవు? చండ భాస్కర కిరణములు నీముఖాబ్జ మధువును స్వేదబిందు వ్యాజమున హరించుచుండ నేసహింపగలనా? నీకీశ్రమయేల? సుఖముగ గృహమందుండుము. నీవు సుఖివై యుండ నాకదే పరమానందము. అప్పుడు నాహృదయము దుఃఖమున కెడమీయదుసుమా?'

సీత కేదికష్టము? గృహమందు భర్తృవియోగముననుండుటయా? అరణ్యమున భర్తృసహవాసముతో నుండుటయా? ఇక్కడనే భారత నారీమణిధర్మము నిలిచియున్నది. ఈ సందర్భమున సీత కనుపరచిన హృదయము ప్రేమామృతమయము; నిర్మలము; నిష్కళంకము. ఆమె వాక్కునుండి వెలువడిన పలుకులు అమృతబిందువులు. శోషితభర్తృ హృదయక్షేత్రమును ఫలవంతముగ జేయునవి అవియేకదా. ప్రతిభారత నారీమణి హృదయఫలకమందు ఆపవిత్రాక్షరములు స్వర్ణలిఖితములై తేజరిల్లుచుండునుగదా!

'నాథా! నేను మీవెంట వచ్చెదను. నన్నాటంకపెట్టవలదు. సతీ ధర్మము నిర్వహింపనిండు. జననీ జనకులు, సోదరసోదరీమణులకన్న నాకు నీవే ప్రాణాధికవు. నిన్ను విడచి నేనొక్కనిముస ముండజాల. నీవు లేనప్పుడు నాకంతయు అంధకారము. నీసామీప్యమున నుండ నప్పుడు నాకీరత్నకంబళములు, ఈహంసతూలికా తల్పములు, ఈదుకూలములు, ఈ ఆభరణములు సుఖమునిచ్చునా! నీవు నాకన్నులపండువు సేయుచుండ మహారణ్యము మహారాజ్యమగును. పర్ణశాలయే సౌధరాజము; పర్ణశయనమే హంసతూలికా తల్పము; కందమూలములే పంచభక్ష్యములు; పక్షిధ్వనులు మేలుకొల్పులు; సింహగర్జనములు వందిమాగధ స్తోత్రములు. ఇంక నాకు కావలసినదేమున్నది? మహాభోగ మక్కడలేదా? ఆపచ్చికబయళుల నీతో విలాసముగ విహరించెదను. మర్మరధ్వనితో ప్రవహించు ఆసెలయేళ్ల నేత్రపర్వముగ విలోకించెదను. మార్గమధ్యముననున్న కంటకములు తొలగించి నీకు శ్రమలేకుండ జేసెదను. ఘుమఘుమ సౌరభములు వెదచల్లు పుష్పములు సమకూర్చి పుష్పహారములు నీకంఠమున వైచెదను. పూపొదరిండ్ల నీతో విహరించెదను. కాసారమనోజ్ఞప్రదర్శనముల పులకించెదను. హంసకూజితముల కర్ణపర్వమొనర్చుకొందు. ప్రకృతి సౌభాగ్యము లనుభవింతు. ఆయావిషయములనుగూర్చి నిన్ను ప్రశ్నించి నీకు ఆనందము గూర్తును. నేను లేకున్న నీకాయానంద మెట్లుకలుగును? నీవున్నచోట నుండుటయే నాకు స్వర్గము. అదియే ఆనందదాయకము. వచ్చుట కనుజ్ఞ నొసంగుము. నిన్ను ప్రార్థించెదను!

ఈప్రేమ అగాధము; వర్ణనాతీతము; మధురము; పవిత్రము; సౌశీల్య సమన్వితము. ఈ ప్రేమ భారతస్త్రీలకు ఆదర్శకమై నిరంతర స్మరణీయమై ముంగొంగుబంగారమై విలసిల్లుచున్నది. ఆహా! భారతీయుల దాంపత్యమన నెట్టిదో సీతారాముల చరిత్రవలనగదా ప్రపంచమునకు వెల్లడియగుచున్నది!

రాముడు-పితృభక్తి

రామాయణమునవచ్చు ముఖ్యపాత్రలన్నియు మానవ సౌజన్యమునకు ప్రధానములైన నీతులను బోధించుచున్నవి. ఒక్కొక్కనీతికి ఒక్కొక్కపాత్ర పట్టుగొమ్మయై యొప్పుచున్నది. రామునివలన లోకము తెలిసికొనవలసిననీతి పితృభక్తి. రాముడు పితృభక్తి స్వరూపుడు. వాని మనోవాక్కాయ కర్మల పితృభక్తియే తాండవించుచున్నది. తనయుని విధికృతములందు పితృభక్తియే ప్రథమస్థాన మలంకరించవలయునని రామునిచరిత్ర ఉద్ఘోషించుచున్నది. రాముడు మహారాజకుమారుడు; సకలభోగము లనుభవించుచున్న వాడు; జ్యేష్ఠుడు; సింహాసనాధిష్ఠతకు సర్వాధికారి; ప్రజాహృదయములను చూరగొన్నవాడు. అట్టిరాముడు కామప్రేరితుడై కైకమాయావాగురం జిక్కి పూర్వమెన్నడో చేసిన వాగ్దాననిర్వహణమునకు నిర్బంధింపబడిన జనకుని కీర్తికి కళంకమొదవునేమో యనుభయమున తానై కైకకోరికలను నిర్వహింప బూనుకొనుటకు ఎంత భక్తివిశ్వాసము, వినయవిధేయత, హృదయనైర్మల్యము కావలయునో విచారించిన రామునిసచ్చరిత్రయేమి ప్రబోధించుచున్నదో విశదము కాగలదు. కైకవాంఛ దుష్టము. దశరథునిచర్య నిందార్హము. కాని రామునికి దశరథుడు తండ్రి. కైక సవతితల్లి. తల్లిదండ్రులను మనోవాక్కాయ కర్మల నిరసించుట పాతకము. జరిగినదానినిగురించి విచారించలేదు. తండ్రిని దూరలేదు. తల్లిని నిందించలేదు. పదునాలుగుసంవత్సరములు సకలభోగములువీడి కాఱడవుల సంచరించ వలయునే యని వెతనొందలేదు. జనకుని దూరుచున్న లక్ష్మణుని నివారించెను. కైకపై వానికిగలిగిన ఆగ్రహము నణచిపట్టెను. ఎంతసహనము! ఎంత ధీరస్వభావము! కష్టసముద్రము నెదురీదబోవుచు ముఖకళ వీడడు. దీనవదనుడు కాడు. మందహాసచంద్రిక యెప్పటియట్లే ముఖచంద్రబింబమున ప్రకాశించుచుండెను. మనస్సులో వ్యాకులమున్నగదా ముఖమున ప్రతిఫలించుట! సంతోషపూర్వకముగ

స్వసంఘగ్రంథాలయము, ద్వితీయవార్షికోత్సవము, విశాఖపట్టణము



Second Anniversary. Our Association, Vizagapatam

పాలకొల్లు పురపాలకసంఘము (౨౩-౧౧-౧౯౨౮)

Municipal Council, Palacole, Vizagapatam

ప్రేమామృతపూరితములై అన్యోన్యభావదీపితములై తనరారును. అటులుగానిచో ఆసంసారము సుఖకరము కాజాలదు.

సీత ప్రేమస్వరూపిణి. భర్తృసహధర్మచారిణి; రాముడు వనవాస ప్రయాణమునకు సిద్ధమయ్యెను. రామునకు సీతవచ్చుట యిష్టములేదు. రాముడొక్కడే వెళ్లుటకు సీత కిష్టములేదు. ఒకరిమీద ఒకరికున్న అత్యధికప్రేమయే కారణము. సీత కష్టము లనుభవింపవలసివచ్చునే యని రామునివిచారము. రామునెడబాసి సీత యుండగలదా! రాముడు అరణ్యములో కష్టములనుభవించుచుండ తానెట్లు గృహమందు భోగము లనుభవింపగలదు? భర్తృదర్శనములేని నిముసము అంధకార ప్రాయము గదా! సీత కిదియే విచారము. రాముడుమాత్రము సీతాముఖసందర్శనములేనిది ఒక్కనిముసమైన నుండగలడా? కాని సీతకష్టములుచూచి సహింపజాలడు. అందువలన రాముని ప్రేమ సీత గృహమం దుండవలయు ననియే కోరెను. 'సీతా! అరణ్యవాసముతో చెరలాటము నీసుకుమార దేహమునకు తగదు. కటికిరాల శయనింపజాలవు. నీమృదుపాదములు కంటకబాధ కోర్వజాలవు. మృదుమధురరవముల కలవడిన నీ కర్ణపుటములు భీకరసింహగర్జనములను సహింపజాలవు. పంచభక్ష్యముల కలవడిననీవు కందమూలము లెట్లు భుజింపగలవు? మృదులదుకూలములు ధరించు నీవు బిరుసునారచీర లెట్లు ధరింపగలవు? చండ భాస్కర కిరణములు నీముఖాబ్జ మధువును స్వేదబిందు వ్యాజమున హరించుచుండ నేసహింపగలనా? నీకీశ్రమయేల? సుఖముగ గృహమందుండుము. నీవు సుఖివై యుండ నాకదే పరమానందము. అప్పుడు నాహృదయము దుఃఖమున కెడమీయదుసుమా?'

సీత కేదికష్టము? గృహమందు భర్తృవియోగముననుండుటయా? అరణ్యమున భర్తృసహవాసముతో నుండుటయా? ఇక్కడనే భారత నారీమణిధర్మము నిలిచియున్నది. ఈ సందర్భమున సీత కనుపరచిన హృదయము ప్రేమామృతమయము; నిర్మలము; నిష్కళంకము. ఆమె వాక్కునుండి వెలువడిన పలుకులు అమృతబిందువులు. శోషితభర్తృహృదయక్షేత్రమును ఫలవంతముగ జేయునవి అవియేకదా. ప్రతిభారత నారీమణి హృదయఫలకమందు ఆపవిత్రాక్షరములు స్వర్ణలిఖితములై తేజరిల్లుచుండునుగదా!

'నాథా! నేను మీవెంట వచ్చెదను. నన్నాటంకపెట్టవలదు. సతీ ధర్మము నిర్వహింపనిండు. జననీ జనకులు, సోదరసోదరీమణులకన్న నాకు నీవే ప్రాణాధికవు. నిన్ను విడచి నేనొక్కనిముస ముండజాల. నీవు లేనప్పుడు నాకంతయు అంధకారము. నీసామీప్యమున నుండ నప్పుడు నాకీరత్నకంబళములు, ఈహంసతూలికా తల్పములు, ఈదుకూలములు, ఈ ఆభరణములు సుఖమునిచ్చునా! నీవు నాకన్నులపండువు సేయుచుండ మహారణ్యము మహారాజ్యమగును. పర్ణశాలయే సౌధ రాజము; పర్ణశయనమే హంసతూలికా తల్పము; కందమూలములే పంచ భక్ష్యములు; పక్షిధ్వనులు మేలుకొల్పులు; సింహగర్జనములు వందిమాగధ స్తోత్రములు. ఇంక నాకు కావలసినదేమున్నది? మహాభోగ మక్కడ లేదా? ఆపచ్చికబయళుల నీతో విలాసముగ విహరించెదను. మర్మర ధ్వనితో ప్రవహించు ఆసెలయేళ్ల నేత్రపర్వముగ విలోకించెదను. మార్గమధ్యముననున్న కంటకములు తొలగించి నీకు శ్రమలేకుండ జేసెదను. ఘుమఘుమ సౌరభములు వెదచల్లు పుష్పములు సమకూర్చి పుష్పహారములు నీకంఠమున వైచెదను. పూపొదరిండ్ల నీతో విహరించెదను. కాసారమనోజ్ఞప్రదర్శనముల విలోకించెదను. హంసకూజితముల కర్ణపర్వమొనర్చుకొందు. ప్రకృతి సౌభాగ్యము లనుభవింతు. ఆయావిషయములనుగూర్చి నిన్ను ప్రశ్నించి నీకు ఆనందము గూర్తును. నేను లేకున్న నీకాయానంద మెట్లుకలుగును? నీవున్నచోట నుండుటయే నాకు స్వర్గము. అదియే ఆనందదాయకము. వచ్చుట కనుజ్ఞ నొసంగుము. నిన్ను ప్రార్థించెదను!

ఈ ప్రేమ అగాధము; వర్ణనాతీతము; మధురము; పవిత్రము; సౌశీల్య సమన్వితము. ఈ ప్రేమ భారతస్త్రీలకు ఆదర్శకమై నిరంతర స్మరణీయమై ముంగొంగుబంగారమై విలసిల్లుచున్నది. ఆహా! భారతీయుల దాంపత్యమన నెట్టిదో సీతారాముల చరిత్రవలనగదా ప్రపంచమునకు వెల్లడియగుచున్నది!

రాముడు-పితృభక్తి

రామాయణమునవచ్చు ముఖ్యపాత్రలన్నియు మానవ సౌజన్యమునకు ప్రధానములైన నీతులను బోధించుచున్నవి. ఒక్కొక్కనీతికి ఒక్కొక్కపాత్ర పట్టుగొమ్మయై యొప్పుచున్నది. రామునివలన లోకము తెలిసికొనవలసిననీతి పితృభక్తి. రాముడు పితృభక్తి స్వరూపుడు. వాని మనోవాక్కాయ కర్మల పితృభక్తియే తాండవించుచున్నది. తనయుని విధికృత్యములందు పితృభక్తియే ప్రథమస్థాన మలంకరించవలయునని రామునిచరిత్ర ఉద్ఘోషించుచున్నది. రాముడు మహారాజకుమారుడు; సకలభోగము లనుభవించుచున్న వాడు; జ్యేష్ఠుడు; సింహాసనాధిష్ఠతకు సర్వాధికారి; ప్రజాహృదయములను చూరగొన్నవాడు. అట్టిరాముడు కామప్రేరితుడై కైకమాయావాగురం జిక్కి పూర్వమెన్నడో చేసిన వాగ్దాననిర్వహణమునకు నిర్బంధింపబడిన జనకుని కీర్తికి కళంకమొదవునేమో యనుభయమున తానై కైకకోరికలను నిర్వహింప బూనుకొనుటకు ఎంత భక్తివిశ్వాసము, వినయవిధేయతలే, హృదయనైర్మల్యము కావలయునో విచారించిన రామునిసచ్చరిత్రయేమి ప్రబోధించుచున్నదో విశదము కాగలదు. కైకవాంఛ దుష్టము. దశరథునిచర్య నిందార్హము. కాని రామునికి దశరథుడు తండ్రి. కైక సవతితల్లి. తల్లిదండ్రులను మనోవాక్కాయ కర్మల నిరసించుట పాతకము. జరిగినదానినిగురించి విచారించలేదు. తండ్రిని దూరలేదు. తల్లిని నిందించలేదు. పదునాలుగువత్సరములు సకలభోగములువీడి కాఱడవుల సంచరించ వలయునే యని వెతనొందలేదు. జనకుని దూరుచున్న లక్ష్మణుని నివారించెను. కైకపై వానికిగలిగిన ఆగ్రహము నణచిపట్టెను. ఎంతసహనము! ఎంత ధీరహృదయము! కష్టసముద్రము నెదురీదబోవుచు ముఖకళ వీడడు. దీనవదనుడు కాడు. మందహాసచంద్రిక లెప్పటియట్లే ముఖచంద్రబింబమున ప్రకాశించుచుండెను. మనస్సులో వ్యాకులమున్నగదా ముఖమున ప్రతిఫలించుట! సంతోషపూర్వకముగ

వనవాస దీక్షగైకొని సీతాలక్ష్మణ సమేతుడై అరణ్యమున కేగెను. భరతుడువచ్చి ప్రార్థించెను. ప్రేమదృక్కుల వానిని వీక్షించి తన దృఢాభిప్రాయము తెలిపెను. కైకకు వరములిచ్చిన తండ్రి మరణించెను. వరముల ననుభవించు భరతుడు, విముఖుడై స్వయముగ రాముని ప్రార్థించెను. రాముడు రాజ్యము స్వీకరించినను దోషము లేదు. కాని రాముడు పితృవాక్యపరిపాలకుడు. జనకుడు స్వయముగ ఆజ్ఞాపింపకున్నను ఆయన వాగ్దానమే తనకాజ్ఞ. దానిని శిరసావహించ వలసిన విధి వానియందున్నది. ఆపదునాలుగేండ్లలో పల్లెగాని పట్టణముగాని చొరలేదు. అగ్నిసాక్షిగ స్నేహముచేసిన సుగ్రీవుని కిష్కింధయైనను చొరసాహసింపలేదు. పితృవాక్యపరిపాలన కింతకంటె ప్రబలనిదర్శనమేమికావలయును?

సీత—పతిభక్తి

రాముడెటులు పితృభక్తిస్వరూపుడో సీతయటులు పతిభక్తిస్వరూపిణి. భారతనారీమణులకు పతిభక్తియే పరమాభరణము. ఆయాభరణమును హృదయపేటికయందు పదిలపరచి ఎటువంటికష్టము లెదురుకొన్నను దానిని విడువరు. అది వారికి ప్రాణాధిక్యము. సీత భారతస్త్రీలకు ఆదర్శక; సాధ్వి; పతిభక్తియే పరమవ్రతమని నమ్మిన నారీమణి. పతితోడిదే లోకమని విశ్వసించిన సహధర్మచారిణి. పతిసుఖము తన సుఖము. పతికష్టము తనకష్టము. మహాభోగములను త్యజించిన ధీరస్వాంత. చెరయందున్న కాలమంతయు మలినవస్త్రధారిణియై భూతలశయనయై నిరంతరరామనామస్మరణతో కాలముగడపిన ప్రేమమూర్తి. లోకాపవాదనివారణార్థము తన్ను భర్త విసర్జించినపుడుసైతము నాథునిమీద అపరాధారోపణచేయని సహృదయురాలు. ఇదియే నిజమైన పతిభక్తి. అగ్నిపరీక్షయందు జయముగాంచిన మహాపతివ్రతామణి సీతామహాదేవియే. సీత జీవితము భారతచరిత్రమున పవిత్రమై స్త్రీజనాదరణాచరణయోగ్యమై తనరారుచున్నది. ఆప్రేమ, ఆభావనైర్మల్యము, ఆమహానందము, ఆసుఖము, ఆసంసారమాధురీమహిమ, సీతారాములవనవాస క్లేశమేఘసంఘమునుండి విద్యుల్లతలవలె నిర్గమించుచు భారతసంఘమును తేజోవంతముగ జేయుచున్నది.

లక్ష్మణుడు, భరతుడు—భ్రాతృవాత్సల్యము

భరతలక్ష్మణులకు వనవాసము జనకుడు విధించినదికాదు. భ్రాతృవాత్సల్యము, భక్తి, విధించినవి; అగ్రజుడు ఒంటరిగ అడవులకేగిన బహుకష్టము లనుభవింపవలసి వచ్చునేయని విచారించి ఆకష్టములు తాను భరించి అన్న కేవిధమైనఆయాసము లేకుండ వ్రతదీక్ష పరిసమాప్తి బొందించు నుద్దేశముతో లక్ష్మణుడు అడవులకేగ సంసిద్ధుడయ్యెను. అగ్రజుడు పూజ్యుడనుభావము లక్ష్మణుని హృదయక్షేత్రమున ముద్రితమై అనన్యసామాన్యభక్తిప్రేమలు నాటుకొనచేసినవి. తనకు రాముడు దశరథతుల్యుడు; సీత సుమిత్రాసమానురాలు; కనుక వారిద్దరను జననీజనకులవలె సేవించవలయును. అటులు సేవించి లక్ష్మణుడు కృతార్థుడయ్యెను.

భరతుని భ్రాతృవాత్సల్యము, భక్తి, అత్యద్భుతము. సులభముగ చేతికందిన మహారాజ్యభోగములను త్యజించి రాముని రాజ్యస్వీకారముచేయ ప్రార్థించి విఫలమనోరథుడై రాజ్యము చేయనొల్లక రామపాదుకాపట్టాభిషేకముచేసి తాను వల్కలాజినములుధరించి దీక్షానిష్ఠాగరిష్ఠుడై, పదునాల్గువత్సరములు పట్టణము చొరనొల్లక నందిగ్రామమునతపోవిధి గడపిన భరతునిచరిత్రమెవ్వారికి ఆశ్చర్యము కలుగజేయదు! తనహృదయవేదన తెలుపుచు తల్లిని దూరినవాక్యములు రామభరతవాత్సల్యమునేకాక భారతభ్రాతృవాత్సల్యమును వెల్లడిచేయుచున్నవి. మహాపాతకీ! ఎంతపనిచేసితివి, నాకు పితృసమానుడగు రాముని అడవుల కంపితివి. పూజ్యుడగు జనకుని ప్రాణములను హరించితివి. రాముడు ఘోరాటవిలో జటాజినములు ధరియించి కందమూలముల క్షుద్బాధ నివారించుకొనుచు వర్షాతపముల నలమటించుచు దుర్భరకష్టముల క్రాసచుండ నేను తగుదునని సింహాసన మధిష్ఠించి రాజ్యముచేయుచు మృష్టాన్నము భుజించుచు భూషణాద్యలంకారంబుల కులుకుచు మహాభోగములనుభవింపగలనా! అకటా! ఇక అన్న మొగమేమి తెరసున చూడగలను! నీకడుపునబుట్టబట్టిగదా నేనీభువనగర్హిత పొందవలసి వచ్చినది.

దశరథుడు—కామజితుడు

కామాంధుడగువాడు పతితుడగుననువిషయము దశరథునివృత్తాంతమువల్ల విశదమగుచున్నది. సకలభోగము లనుభవించి వృద్ధుడై అవసానకాలము నిరీక్షించుచున్న దశరథుని కామము నడంపజాలక కైకచేతిలో కీలుబొమ్మయై ప్రియసుతునకు కష్టములు దెచ్చిపెట్టి తాను దిక్కులేని చావుపాలాయెను. కైక మనోహరరూపలావణ్యములకు భ్రమసి వలలో చిక్కుపడెను. మువ్వురుభార్యలలో కైకనెక్కుడు ప్రేమించి ఆప్రేమద్రవ్యము వెచ్చించి మృత్యువుగైకొనెను. బహుభార్యాత్వము సంసారసుఖదాయకము కానేరదనియు ఏకపత్నీవ్రతునకున్న స్వేచ్ఛ ఆనందము సుఖము వానికుండదనియు నీచరిత్ర బోధించుచున్నది.

కైక—మంథర

కైక వరములడుగుటకుపూర్వము దుస్స్వభావయైనట్టుల గానరాదు. ఆమె నిజముగ సత్స్వభావురాలు. రాముని పట్టాభిషేకవార్త విని ఆనందించినది. కాని మంథర విషముతలకెక్కించినది. అంతటితో కైక బుద్ధిమారి దుస్స్వభావయై హృదయము వజ్రకాఠిన్యముదాల్చినది. దీనినిబట్టి రాజాంతఃపురపరిచారికలేమి సామాన్యగృహపరిచారికలేమి సత్స్వభావలుగనుండిన క్షేమకరమనియు లేకున్న గృహకలహములు సంభవించుననియు దుష్టలను చేర్పరాదనియు విశదమగుచున్నది. దుస్సాంగత్యము సర్వదా నిషేధింపవలసినది. అది పక్కలోని పాముకాటువంటిది.

సుగ్రీవుడు—మిత్రత్వము

రామునకు సుగ్రీవునితో మైత్రి బహుకార్యసాధకమై మహోపకారకమైనది. రామసుగ్రీవులమైత్రి నిష్కళంకమై నిర్మలమై అన్యోన్య

సుఖాస్పదమై యొప్పినది. మైత్రియనగా నెట్టులుండవలయునో అందువలనగలుగు లాభము లెవ్వియో స్పష్టమగుచున్నవి. సుగ్రీవుడు నూత్నప్రాప్తభోగపరుడై తాత్కాలికాజ్ఞానమునబడినను లక్ష్మణప్రబోధితుడై తెలివినొంది మైత్రీవిధానముననుసరించి రామకార్యధురంధరుడై సకలసేనలతో సహాయపడి మిత్రునకు జయము చేకూర్చెను. రాముడు సుగ్రీవమైత్రి లేనిచో సముద్రమునుదాటుటగాని రాక్షసులజయించుట గాని పొసగకపోవును.

హనుమంతుడు—భృత్యత్వము

నిజమైన భృత్యుడెవరనిన హనుమంతుని పేర్కొన వలయును. భృత్యధర్మములన్నియు హనుమంతునియందు మూర్తీభవించి యున్నవి. రామసుగ్రీవులమైత్రి చేకూర్చి సుగ్రీవునకు చేయవలసిన భృత్యధర్మము నిర్వహించెను. రామునికి భృత్యుడై నిరంతరరామకార్యాసక్తుడై రామునియందే మనస్సు'లీనముచేసి రాముడేయై మెలగినవాడు. భృత్యునకుండవలసిన భక్తి, విశ్వాసము, వినయవిధేయతలు కార్యజ్ఞానము, చాతుర్యము, ధైర్యము, సహనము, నిరీక్షణము, మెలకువ మొదలగు గుణరత్నములు లేకున్న హనుమంతుడు ఒంటరిగ లంకజొచ్చి సీతాక్షేమ మరయ లేకపోయెడివాడు. యజమానుని నోటనుండి యేమాట వెలువడునో, యేమి యాజ్ఞాపించునో యని మెలకువతో కనిపెట్టి చరించుట భృత్యుని ధర్మము. అందు హనుమంతుడు మేటి. ఎంతటి సాహసకార్యమునకైనను వెనుకంజవేయువాడు కాడు. ప్రాణములకైన తెగించి దుర్ఘటకార్యముల సైతము సాధించువాడు. ఇవియే భారతభృత్యధర్మములు. హనుమంతుడు మార్గదర్శియై వీనిని భారతీయులకు చూపుచున్నాడు.

ధర్మమే జయము

ఇందుకు నిదర్శనము రావణుడు. రావణుడు సాధారణ పురుషుడు కాడు. మహాబలశాలి; ముల్లోకములను గడగడలాడించిన కార్యధనుడు; వేదరహస్య జ్ఞాన దురంధరుడు; మహాతపశ్శాలి; అద్వితీయ శివభక్తుడు. కోటి శివలింగపూజాతత్పరుడు; అగణితవర సంపన్నుడు; అహంబ్రహ్మ యనువాడు. అట్టివాడు పరాజితుడగుటకు కారణమేమి? అతనిఅధర్మ ప్రవర్తనమే ముఖ్యకారణము. ధర్మమార్గావలంబకుడై చరించినంత కాలము జయలక్ష్మి వానిని వరించినది. ధర్మమార్గ ప్రవర్తనమనగా స్వధర్మనిర్వహణము. రావణుడు రాక్షసజాతికి రాజు. తనవిహిత కృత్యమును నెరవేర్పవలసినబాధ్యత వానియందున్నది. విరోధుల నోడించి తనకుదాసులనుగా జేసికొనుట రాజధర్మము. ఇంద్రాదులు విరోధులు. కనుక వారి నోడించి తనభుజశక్తిని చాటెను; రాజ్యము విస్తరింప జేసెను; అధికారమును బలపరచికొనెను; స్వమతస్థాపన మొనర్చెను; స్వమతభిన్నుల హింసించెను. క్రూరబాధలకులోనుచేసి తనమతమునకు త్రిప్పుకొనెను. కాని వారిని హతమొనరించెను. ఇవన్నియు స్వధర్మ నిర్వహణార్థము చేసినపనులు. అధర్మమార్గ ప్రవర్తన మనుటకు వీలులేదు. స్వధర్మము ఘోరమైనను దోషరహితమనియు న్యాయసమ్మతమనియు ధర్మవ్యాధుని చరిత్ర తెలుపుచున్నది. తాను మహాజ్ఞానియై యుండియు నిజధర్మము ననుసరించి కులవృత్తియగు మాంసవిక్రయముజేసెను. ఆవృత్తి విసర్జించుట పాతకమని తెలియజేసెను. రాజైనవాడు స్వమత స్వధర్మస్థాపనార్థమై ఎన్ని అకృత్యములు ఈ కాలమున చేయుటలేదు? పశ్చిమదేశమున నెంతమంది రాజులు స్వమతేతరులను క్రూరదండనముల పాలొనరింపలేదు! ఎంతయోమంది స్వమతమును వీడక ప్రాణము లర్పించిరి. రాజ్యము లొండొంటి కబళింప జూచుట వింతకాదు. జర్మని బెల్జియమును మ్రింగజూచినది. ఫ్రాన్సును రూపుమాప దలచినది. ఆస్ట్రియాను కీలుబొమ్మవలె ఆడించినది. హిందూదేశము పారతంత్ర్యమున అల్లాడుచున్నది. ప్రస్తుతకాలముననే ఈవిధముగ జరుగుచుండ అవి రాజకీయతంత్రములని సమర్థింపబడుచుండ ఇక ప్రాచీనకాలము సంగతి చెప్పవలయునా?

రావణు డిన్ని ఘోరకృత్యములు చేసినను వానినణంచ రాముడు ప్రయత్నము చేయలేదు. ఎందువలన? కలహకారణము లేకపోవుట వలన రావణుడు చేసినవన్నియు కలహకారణములుగావా! కావనియే చెప్పవలెను. రావణుడు స్వధర్మ ప్రతిష్ఠాపన చేసికొనుచుండ పరరాజు అనవసరముగ జోక్యము కలుగజేసికొనుట రాజధర్మముకాదు. అటుల చేయుటచే ధర్మమగునెడల సీతాపహరణపర్యంతము రాముడేల యూరకుండవలయును? అప్పటికి రాముడు అరణ్యవాసము చేయ మొదలుపెట్టి పదుమూడు వత్సరము లయ్యెను. రావణుని దుర్నయములను వినియుండెను. ఋషులెందరో మొరలిడుకొనిరి. కాని రాముడవి అధర్మములుగ భావించి యుండలేదు. తనధర్మమును నిర్వహింప తానేవిధముగ పాటుపడుచుండెనో ఆవిధముననే రావణుడు పాటుపడుచుండెనని తలచియుండవచ్చును.

కలహకారణము రావణుని అధర్మ ప్రవర్తనతో ప్రారంభమైనది. పరనారీహరణముతో రావణునికి ధర్మచ్యుతి కలిగినది. ఇంద్రియ జితుడై అహంకారసమన్వితుడై అజ్ఞానాంధకారమున మునిగెను. అదియే వాని అధర్మ ప్రవర్తనకు మూలము. అధర్మ ప్రవర్తనతో అధఃపతితుడయ్యెను. జయలక్ష్మి వానిని విడిచెను. అంతటితో బలము నశించెను. శౌర్యము పోయెను. తన దుష్కార్యమే గాలమై మనసును కలతపెట్టెను. ఆసంక్షోభమే వానిని నిర్జీవునిగా జేసెను. రామరావణులయుద్ధము ధర్మాధర్మ సంరంభము. రాముడు ధర్మస్వరూపుడు. రావణుడు అధర్మస్వరూపుడు. ధర్మ స్వరూపమునకు ఆత్మవిశ్వాసము, ధైర్యము, ఉత్సాహము, ఆసక్తి మొదలగునవి చేదోడొసంగును. అధర్మ స్వరూపమునకు ఆత్మవిశ్వాససంశయము, అధైర్యము, నిరుత్సాహము, నిరాశ ప్రత్యక్షమై వెనుకకు లాగుచుండును. కనుక ధర్మమునకే జయము.

మంత్రాలోచన—హితము

రామాయణకథవలన రాజనీతులు కొన్ని స్ఫురించుచున్నవి. రాజునకు మంత్రాలోచన ముఖ్యము. తానెంత సమర్థుడైనను రాజు మంత్రులసలహా గైకొనవలయును. దీనికి నిదర్శనము విభీషణునికి శరణమిచ్చు సందర్భమున రాముడు తానుసర్వస్వతంత్రుడై యుండియు

విభీషణునియొక్క మనస్సును వానిముఖముననే గ్రహించియు సుగ్రీవాదులను వారివారి యభిప్రాయమును గురించి ప్రశ్నించెను. వాద ప్రతివాదముల కడమిచ్చెను. దశరథుడు రామ పట్టాభిషేక ప్రయత్నములకు ముందు మంత్రులతోను పురోహితులతోను ప్రజలతోను సంప్రతించి కార్యమునకు పూనుకొనెను.

తన మేలుగోరి హితమొసంగువారిని గర్హించి వారిహితము గైకొనక స్వబుద్ధి ననుసరించువారు చెడిపోవుదురు. తనకు సోదరుడై తనహితము గోరుచు న్యాయమార్గమును జూపిన విభీషణుని వెడలగొట్టి రావణుడు అధోగతి పాలాయెను.

రాజు——ప్రజలు

రాజుప్రవర్తన ప్రజాప్రవర్తనకు మార్గదర్శకమని రాముని పరిపాలన తెలుపుచున్నది. ఈసత్యమే సీతారాముల పునర్వియోగమునకు కారణమైనది. సీతను పాతివ్రత్యప్రతిష్ఠాపనకై అగ్నినురికి పవిత్రయైన సీతను- పూర్ణగర్భిణిని, రజకుని ప్రల్లదమున ప్రేలిన నుడులు మనసును కలతపెట్ట వెనుకముందు లాలోచింపక ప్రజాపరిపాలకుడగు రాముడు మరల అరణ్యమున కంపవలసినవాడయ్యెను. తననడవడియే తనప్రజల నడవడికి మార్గదర్శకమని విశ్వసించినవాడు. తనయందే మాత్రము కళంకమున్నను, ఉన్నదని ప్రజల కనుమానము తోచినను, అది ధర్మపరిపాలనకు కార్చిచ్చువంటిదగును. సీత పవిత్రయని తానెరుగును. కాని లాభమేమి! ప్రజలు నమ్మలేదు. కనుక సీతను విసర్జించవలయును. లేకున్న పాలకుని అధర్మమార్గప్రవర్తనము పాలితులకు మార్గదర్శకమగును. ప్రజాభ్యుదయముగోరినరాజు స్వసౌఖ్యము సైతము విడనాడవలయును.

రాజు——స్వమతస్థాపకుడు

మతస్థాపనచేసి దానిని రక్షించుట రాజవిధులలో నొకటి. మతమున లోపములున్నవానిని ఖండించుటయు, మతభిన్నప్రవర్తకులను శిక్షించుటయు రాజధర్మమైయుండెను. అప్పటివేదమతప్రకారము ఒక్కొక్కతరగతికి ఒక్కొక్కవిధి నిర్వచింపబడి యుండెను. తద్భిన్న ప్రవర్తకులు శిక్షార్హులు. శంబుకవధ కిదియే కారణము. శూద్రునకు తపస్స్వాధ్యాయాదులను వేదమతము నిషేధించినది. ధర్మవ్యతిరేకముగ తపస్సుచేయుచున్న శూద్రుని వధించి వేదమతమును కాపాడవలసినబాధ్యత రామునియందున్నది. అంతియేకాని యొకరువ్రాసిన నాటక ప్రకారము బ్రాహ్మణకుతంత్రము కానేరదు.

భారతీయులకు రామనామము పవిత్రమై ముక్తిప్రదమై వారి హృదయములందు లీనమైనది. పల్లెలు పట్టణములు రామనామమయములు. సీతారామలక్ష్మణవిగ్రహసుశోభితములు. అవసానకాలమందు రామనామస్మరణతో భారతీయులు ముక్తిపొందుచున్నారు. రామునిపితృభక్తి, పితృవాక్యపరిపాలన దక్షత, సత్ప్రవర్తన, ఏకపత్నీవ్రతము, స్నేహవాత్సల్యము, సదాచారము, సీతాపాతివ్రత్యము, సహధర్మచారిత్వము, ప్రేమమాధుర్యము, భరతలక్ష్మణుల భ్రాతృవాత్సల్యము, భక్తి అనిర్వచనీయములై ఆనందదాయకములై మార్గదర్శకములై భారతీయులను పవిత్రులనుగ జేసి వారిహృదయక్షేత్రములందు భక్తిజ్ఞానములను ప్రజ్వలింపజేసి వారిజన్మమును ధన్యపరచి ఆచంద్రార్కస్థాయిగా దివ్యత్వము నొందించుచున్నది.

ఆంధ్రలక్ష్మీనృసింహస్తోత్రము

తుమ్మల సీతారామమూర్తిచౌదరి గారు

శ్రీనుతవార్ధివాస! సురశేఖర! చక్రవిరాజమానస
త్పాణిపయోజ! శేషఫణిభవ్యఫణాగ్రమణిప్రకాశితాం
గా! నిఖిలాత్మ! యోగివరదా! భవసాగరయానపాత్ర! ల
క్ష్మీనరసింహ! నా కొసఁగుమీ భవదీయకరావలంబముల్.

ఉ. శ్రీనలినోద్భవేంద్రశశిశేఖరమారుతభాస్కరాది గీ
ర్వాణకిరీటకోటి మణిరాజితపాదసరోజ! భార్గవీ
పీనకుచాబ్జహంస! శుకవిప్రకరస్తుత! సచ్చరిత్ర! ల
క్ష్మీనరసింహ! నాకొసఁగుమీ భవదీయకరావలంబముల్.

ఉ. ధీనిలయా! భవాఖ్యజలధింబడి, కామకరాళనక్ర సం
తానముపాలు చేసితిఁగదా తనువంతయు, రాగవీచికా
శ్రేణినిపీడితుండ నయి చిక్కితి దిక్కెవ రింక నాకు? ల
క్ష్మీనరసింహ! ....

ఉ. గానకళాభిమాన! భవగాఢవనాంతరవర్తినై గతిం
గానక మారభీకరమృగంబు ముఖంబునఁ జిక్కి మత్సరా
నూననిదాఘపీడనల నొందుచుఁ గుందుచునున్నవాఁడ ల
క్ష్మీనరసింహ! ....

ఉ. త్రాణకళాప్రవీణ! భవదారుణకూపములోనఁ జిక్కి శా
ధానిచయోరగంబులకుఁ దావలమై దరిఁ గానలేక నీ
ధ్యాన మొనర్చుచుంటిఁ దమదాసుఁడనంటి నఘంబు గొంటి ల
క్ష్మీనరసింహ!.........

ఉ. మానఘనాఢ్య! సంసరణమత్తకరీంద్రకరాభిఘాత సం
తానముచేత దేహము యథాయథలై చనె నక్కటా! యికఁ
బ్రాణము లుండఁజాల వతిబాధ జనించె సహింపఁజాల ల
క్ష్మీనరసింహ!.........

ఉ. భానుసహస్రతేజ! ఫణిభంజనవాహ! సుధాపయోధివా
సా! నిఖిలేశ! సంసరణసర్పవిషానలదగ్ధమూర్తినై
దీనతఁ జెందితిన్ భవదధీనుఁడ నైతిని జాలమేల లక్ష్మీనరసింహ!...

ఉ. జ్ఞాననిదాన! సంసరణజాలములోపల నైహికాభిలా
షానికురుంబనామ బడిశంబునఁ జిక్కి తపించి మోక్షమం
గానఁగలేక చేఁపవలె గాసటబీసటఁ జెందుచుంటి లక్ష్మీనరసింహ!...

ఉ. ఓనిగమాంతవేద్య! దురితోత్కరబీజ మనంతకర్మశా
ఖానిబిడంబు నింద్రియనికాయదళాన్విత మంగజాత స
త్సూనయుతంబు దుఃఖఫలశోభితమైన భవాఖ్యభూరుహం
బే నిపు డెక్కి క్రిందఁబడి యేడ్చుచు దుర్గతిఁ జెందియుంటి ల
క్ష్మీనరసింహ! నాకొసఁగుమీ.........

ఉ. ఏ నిఁక నేమిసేతు జగదీశ! భయంకరమై భవాఖ్యదా
వానలకీల లిప్పు డకటా ననుఁజుట్టె నిఁకెందుఁ జొత్తు ని
మ్మేనఁ గచంబులుం గమరె మీచరణాపగనమ్మినాఁడ లక్ష్మీ నర...

ఉ. నే నిపు డీభవాబ్ధిని మునింగితి నూపిరి సాగదాయె నీ
దీనునిఁ గూర్మిఁ గన్గొనఁగదే యిసుమంత మొరన్ వినంగదే
దానవపుత్ర కష్టసముదాయ వినాశపరావతార! లక్ష్మీనరసింహ!...

ఉ. దానకళానిదాన! ఖలదైత్యభయంకర! జన్మమృత్యుసం
తానవనాగ్నిహోత్ర! భవసంతతివిపాటనకర్మ వీరపం
చానన! భక్తలోకవరదా! మురదానవగర్వభంగ! లక్ష్మీనరసింహ!...

ఉ. ఆనతవైరి! సింధుతనయాకుచలిప్త మృగీమదార్ద్రవ
క్షా! నిఖిలేప్సితంబులును సంసృతియందుదయించ నందుచేఁ
బూనితిసర్వకర్మములఁ బొందితి బాధలనెల్ల నింక లక్ష్మీనరసింహ!...

ఉ. ఓనలినాక్ష! మిన్నదరు హుంకృతులన్ యమకింకరుల్ గళ
స్థానమునందు బంధనవితానముఁ జుట్టి బిగించి లాగుచో
దీనుఁడు నొంటివాఁ డగుట దిక్కెవ రీతని కీవు దక్క ల
క్ష్మీనరసింహ! ....

ఉ. జ్ఞానధనంబు నంధుఁడనుగావున నింద్రియనామచోరసం
తానము తస్కరించి బలదర్పములం బ్రకటించి మించె న
జ్ఞాన మహాంధకారమయకందరమందునఁ జిక్కినాఁడ లక్ష్మీనర...

ఉ. ధీనిధి! మాధవా! సురపతీ! సకలాత్మ! మఖాధిపా! మధు
ప్రాణహరా! జనార్దన! కృపాకర! కేశవ! వాసుదేవ! సు
జ్ఞాన! మహామహా! బుధసఖా! జగదాకృతి! పద్మనాభ! ల
క్ష్మీనరసింహ! ....

ఉ. దానవపుత్ర, నారద, సుధర్మ, పరాశర, పుండరీక, శ్రీ
శౌనక, కీరనామఋషిసత్తమ, సాత్యవతేయ, హృన్నివా
సా! నిరవద్యభాగవత సంచయపాలన పారిజాత! లక్ష్మీనరసింహ!...

ఉ. మానుగ నొక్కకేల ననమాంబుజ చక్రముఁ దాల్చి శంఖముం
బూని మఱొక్కచే జలధిపుత్రిక నొండొకకేల నూని యా
పై నొకసవ్యహస్తమున భక్తజనాభయముద్రఁ బూను ల
క్ష్మీనరసింహ! ....

ఉ. శ్రీనిధి! జన్మమృత్యుగజసింహ! దినేశగిరీశవేద పం
ద్యానుపమప్రభావ! కమలాననపద్మ మరందమత్తభృం
గా! నిను నమ్మితిం దురితకర్ముఁడ నంచుఁ దలంచఁబోక ల
క్ష్మీనరసింహ!.........

ఉ. మీన! కిటీంద్ర! కచ్ఛప! యమేయగుణాఢ్య! రమాదికామినీ
ప్రీణన! పాకశాసనవిరించిహరాదిసురాభివంద్య! సు
జ్ఞానవిరాజమానయతిసత్తమచిత్తసరోజహంస! లక్ష్మీనరసింహ!...

ఉ. నే నిరతంబు నాదుజననీ జనకుల్ సురమిత్రసోదరుల్
జ్ఞానము విత్తముల్ నృపశిఖామణియున్ సకలంబు నొక్కనీ
వే నిజమంచు నమ్మితిఁగదే జగదీశ! రవిప్రకాశ! లక్ష్మీనరసింహ!...

ఉ. దానవపుత్రచిత్తనవ తామరసాంతర మత్తభృంగ! గం
గానిభనిర్మలాంగ! మణిక్రమ కిరీటవిరాజితోత్తమాం
గా!, నలినాలయావదనకంజపతంగ! దయాంతరంగ! లక్ష్మీనర...

మ. అనవద్యంబయి శంకరార్యరచితంబై యొప్పు నీస్తోత్రముల్
ఘనభక్తిన్ బఠియించువాఁడు దళితాఘస్తోముఁడై హానిసం
దనుఁడై నిర్మలచిత్తుఁడై యభవుఁడై తా శాశ్వతానంద భా
జనమై రాజిలునట్టి విష్ణుపదవీసంవాసియై యుండఁడే?.

ఉ. ఏనరు లీభవాంబునిధి నీదఁగ లేక తపించి తీరముల్
గానఁగ లేరొ వారి కనుకంప జగద్గురు శంకరార్యు లీ
శ్రీనరసింహసంస్తవముఁ జెప్పిరి యొప్పుసు తెప్పయా నటుల్
గానఁ బఠించి దీని భవకంధిఁ దరించుఁడి సర్వమానవుల్.

ఉ. శ్రీనరసింహ! సర్వవిభుశేఖర! ఖేచరరాట్పతాక! తా
పానల వర్షరూప! భుజగానలవృశ్చికనీరరోగ తృ
ష్ణానిచయార్తినాశ! కరుణాజలధీ! దురితాంతకా! నినున్
ధ్యాన మొనర్తు వందనశతంబులనిత్తు ననుగ్రహింపుమా.

సీ. అపరశంకర శంకరాచార్యరచితమై, భారతావనిలోనఁ బేరుగన్న
నీస్తోత్రమును భవన్నిర్హేతుకదయాప్తి, నాంధ్రీకరంచితి నంచితముగ
నల్పజ్ఞుఁడనుగాన నస్కలత్కవిత్వంబు,దోషభూయిష్ఠమైలోఁచుచుండు
నైనభక్తియెముఖ్యమగుటఁదప్పులసైచి, కావ్యకన్యాపరిగ్రహమొనర్చి
గీ. ఘోరసంసారదుఃఖముల్గాల్చివైచి,భవ్యశాశ్వతసంతోషపదవినొసఁగి,
చెలఁగినీదాసులందునన్జేర్పుమయ్య!శ్రితజనావనరంహా!లక్ష్మీనృసింహ!

సీ. గుంటూరుసీమ నెక్కుడుసంపదలనొప్పు
కావూరునామ సద్గ్రామ వాసి
కమ్మవంశభవుండు తుమ్మలనారయా
హ్వయుఁడు శ్రీమతిచెంచమాంబయందుఁ
గనినట్టికొమరుఁడు కలితసీతారామ
మూర్తినాముఁడు బంధముక్తిఁగోరి
రక్తాక్షిసంవత్సరమునఁ గార్తికమాస
శుద్ధపంచమి సుప్రసిద్ధమైన
శాలివాహశకంబు శాస్త్రవేదగజేందు
సంఖ్యలం జెలరారుసమయమందు
శ్రీశంకరోక్త లక్ష్మీనృసింహాస్తోత్ర
మాంధ్రీకరించెఁ దా నంచితముగ.
గీ. జగతి నీగ్రంథమాస్తికజనములందు, నతిశయవ్యాప్తినందికీర్తినిఁజెంది
యాదివాకరతారాసుధాకరంబు,శ్రీనృసింహుని కరుణరాజిల్లుఁగాత!

రామాయణము - భారతము

(వినోదపాఠము)

క్రొత్తపల్లి సూర్యరావుగారు

ఏద్దానికిని సాజాత్యము, సాహాయ్యము, వివాదము లేక ప్రతిఘటనము లేకున్న గుణాగుణములు తెలియరావు. సాజాత్యంబున సమానగుణంబులంగల గురుత్వాగురుత్వములు వెల్లడి యగును. సాహాయ్యంబునఁ దనతోడునందలి సుగుణంబులు దెలుప దుర్గుణంబుల వెలివఱుప యత్నించును. ప్రతిఘటనంబున సామర్థ్యాసామర్థ్యములు తేటపడును. వివాదంబున రెండుపక్షంబు లేర్పడును. పక్షంబులవారా యిరుదెఱఁగల యోగ్యతాయోగ్యతలఁజర్చించి విషయనిర్ధారణము చేయుదురు. కొందఱుప్రతిపక్షులలోపంబు లెంతురు. కొందఱు మేళ్లం జూపనెంతురు. శాంతచిత్తులు రెండునుం దేటపడ వివరింతురు. పండితులందఱి మే లేర్చి సత్యనిర్ధారణము గావింతురు. కావున నొక్కొక విషయంబున నోగుబాగులు తెలిసికొనుటకు సమయమగును. చీఁకటి యనుభవమున్నపుడే వెన్నెల యుపయోగము గోచరించును. "ఏమహాత్ములుగల్గ భూమీశసభలలోఁ గవులకు నధికవిఖ్యాతి గల్గు". అద్దకపుబట్టలకొల్లు రెండున్నపుడే బందరద్దకము గొల్లపాలెపుటద్దకముల మంచిచెడ్డలు తేలును. ఇట్లెన్నియో పిచ్చిమాటలు వ్రాయవచ్చును. ప్రస్తుత మేమన;—

వాల్మీకిరామాయణముంగాంచి దానివిఖ్యాతిం దిలకించి యిటీవల వ్యాసుఁడు రచియించినభారతమునకు వచ్చిన గౌరవముఁ దద్ద్వితీయమునకుఁ గలసమానగౌరవము మున్నగునవి గొన్ని యిచ్చోఁ వివరింపఁదలఁచితిని. బారెఁడు మూరెఁడు పీఠిక లెందుకు?

కాలనిర్ణయము:— రామాయణము ముందుపుట్టినదా భారతము ముందుపుట్టినదా యను విచారమునకుఁ దగినయాధారములు దొరకవు. అదిముందని యిదిముందని మాచిన్నిసోదరులు కొందఱు వెడవ్రాఁతలువ్రాయుదురు. శాసనాధారము, చరిత్రాధారమును గల యితరకవులు మొదలగువారివిషయములలో నాల్గుమూఁడుశతాబ్దములనాఁటివానికే కాలనిర్ణయము కుదరక పండితులు తికమకలాడుచున్నారు. అట్టిచో నెవ్వరేమని తలంచినను యుగములు దాఁటిపోయినవని మేముతలంచు నీరెండుగ్రంథములకుఁ గాలనిర్ణయము చేయుటకు శక్తి నాకు లేదు. ఎన్నికవులచరిత్రములున్నను నెన్నిగ్రంథములున్నను మాయూరికి దగ్గఱనుండు కూచిమంచి జగ్గకవి కృతియిచ్చిన చీమలకొండసీనయ్య యేయూరివాఁడో తెలియరాలేదు. కావునఁ గవిజీవితములు కవులచరిత్రలు నాకు నచ్చలేదు. ఇట్లని యూహాలను బోఁగొట్టుకొనవచ్చునాయని యొక్కింత యూపిచ్చి యూహాలను గ్రంథస్థము చేయఁదలఁచితిని. నమ్మిననమ్మవచ్చును; మానిన మానవచ్చును; నాకావిషయమునఁ బట్టుదలలేదు. ఇతరులపూర్వపక్షములకు సిద్ధాంతముచేయఁబూనను, రామాయణ మెప్పుడు పుట్టినది? వేదములో రామశబ్దము లేకున్నను రామునిగుణములుగల యొక్కనిగుణములు రాముఁడే యనిపించునవి కనఁబడుచుండుటచే- నతిప్రాచీనకాలమునుండి రాముఁడుతలంపునకు వచ్చువాఁడుగదా. ఆరామునిగూర్చి వ్రాయఁబడిన శ్రీమద్రామాయణము కాలమెప్పుడనుటకు-ఎట్లయిన వేదకాలమున కీవలనే పుట్టియుండును. గుంతవానిపాలెము చింతపండు పాఱుననే కాని బిచ్చగాండ్రకు జ్ఞప్తికిరాదు. కావుననంతవఱకు నదిలేదనవచ్చునా? పాండవులపేరులు వేదములలోఁగనఁబడవు. నీవువేదముచదివినావా యనియడిగితిరా యెన్నోప్రశ్నలు నేనువేయవలసివచ్చును. భారతము వేదకాలమున కిటీవలి దనుటకు సంశయ ముండఁగూడదు. అదిచాల నవీనము. ఇతరాధారములు మనభాషలో మనదేశములో లేవు. అపుడితరభాషలలోనున్నవా, యెంతకాలము క్రిందటివి? ఎన్నిభాషలున్నను మనకుఁ బ్రామాణ్యమునకుఁ దగినభాష కావలయును. పశ్చిమదేశముం దీసికొందము. పూర్వము హింద్వార్యులతో నీదేశమునకు వచ్చి సింధుమైదానములలో వసియించి యార్యులనార్యులై నపిమ్మట వారియింటఁ బనులుచేసికొని జీవించుట కుపపత్తి లేక వారివలెనే దిగంబరులై గంజముజిల్లాలో నోతోఁటపల్లి బురదకోట, బవుర్వాక కొండలలోనో తిరుగుచుండు లంబాడీలు, బుడబుక్కలు, గదబలు, కోయలు మొదలగువారికి బట్టలు కట్టుకొనుటనేర్పి చనవుచేసికొని యెవ్వరికక్షపాలలోనుండియో రామాయణమును మనవా రపహరించిరని తోఁచుచున్నది. ఈరహస్యము నా కంగారకునిలో నావురుదుబ్బులుప్రమాదమున నగ్గిచేఁ గాలిపోయి నపుడు చంద్రునిలోని పంటకాల్వలలోనినీరు పాఱించియార్పిన యొకఁడు తీఁగలేని వార్త పంపినాఁడు. దానిని నేనువ్రాసికొనకుండ లోలోన దాఁచుకొన్నాఁడను గావున తోఁచుట యేమిటి-నిజమే- భారతము మనదేశమునకు వచ్చినదాని కేమాత్రమును నెవ్వరును జెప్పలేదు. కాఁబట్టి పాశ్చాత్యదేశాధారము మనకునమ్మఁదగినవానిలో ముఖ్యమైనది. ఒక్కయక్షరశాస్త్రజ్ఞుఁడు "రామస్ బాలమ్" అనుపదము నుగ్గడించినాఁడు. ఆశాస్త్రజ్ఞుఁ డక్షరములెట్లు పుట్టినవోయనుచర్చ మిన్నగఁజేసెను. తోఁకలు ప్రమాదమునఁ దెగిపోయిన రెండుక్రోఁతులవల్లబుట్టిన మనుష్యులు మొదలుకొని భాషయెట్లువృద్ధియైనదియు నాతఁడు వ్రాసినాఁడు. ఎ. అబ్రాహాములింకను. బి. బేబరుకంటెముందని యిట్లక్షరక్రమమును బట్టి ఆర్. రామునికంటె ఎస్. సీతచిన్నదియని వ్రాయఁబడినది. అందు "రామస్ బాతమ్"పదునాఱుపదునేఁడు మెట్టుల కీవలఁ బడవైచినాఁడు. నారదవ్యాకరణమునకు వ్యాఖ్యవ్రాసి సహజనైరముచే దేవతలను నిరసించుచు రావణుఁడు తెనుఁగు నాస్వంతభాషయని నిశ్చయించినట్లు చెప్పఁబడినది,

కప్పదాటులువైచును సంస్కృతముమాట యందెత్తఁబడినది. ఫుల్ మూన్-అనుదానినుండి పూర్ణిమ పుట్టినట్లొప్పుకొనవచ్చును గాని పూర్ణిమకుఁ దెనుఁగుపున్నమకు సన్నిహితసంబంధము కానరాదని యతఁ రశాస్త్రముచే రుజువుచేసినాఁడు. నాకు నచ్చలేదు. కోకనాడ, కాకినాడ, రాజమండ్రి, రాజపుటానా, మసూలిపటేమ్, బొందగాడకుబోడ్‌గోడ, గొల్లప్రోలుకు గాలప్‌రోల్-ఇట్టి రైలుస్టేషను (భాష) బల్లలు చూచిన మీకేవిశేదము. ఈశాస్త్రజ్ఞుఁడు చెప్పినదానికిసరిగా పిట్టపూర్ పిఠాపురము, పిత్తాపురము కాఁగలదు. ఇంతకంటె లోఁతునకిప్పుడు దిగవలదు. ఇదియంతయు నాయాంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహములోఁ బూర్తిగా విమర్శించి నిర్ధారించినాఁడను. పెద్దల యభిమానమున్న స్వల్పకాలముననే యిందువెంట బైటఁబెట్టెదను. లోఁతునకు దిగితిమా తలమున్కలై యొడ్డుఁజేరలేక యెట్లో ఘటముఁ జేరవేయవలసి వచ్చును.

రామస్ బాతమ్‌ను నేనిట్లర్థముచెప్పి నాపక్షమునకు సమర్థించెదను. రామ + స్ = రామసు; రామస్ (ఽ) రామః- సుప్పులోపమైన రామయైనది. భాకు బా పూర్వోచ్చారణము- చూ- గృభ్ణామి తేసుప్రజావరుమశత సమృద్ధిరస్తు- గోకూలాతిలూకం, ఇత్యాదులు. దీనినిఛాందస మందురు. ఇట్టి ప్రమాదములు పూర్వము చాలఁగలవు.

“రసనైవ,రతిప్రియస్యనూనం రశనాసావితి లేఖకప్రమాదః”, “ప్రమాదోధీమతామపి” యనికలదుగదా. దీనినిబట్టియో లేక వర్ణలోప వర్ణాగమ ఇత్యాదిసూత్రముచేతనో రకారము లోపించినది. అపుడు భారతము బాతమయ్యెను. రామశబ్దముపిమ్మట భారతశబ్దముండుటచే రామాయణముకంటె భారతము తరువాతిదని యీపదమేచెప్పుచున్నది. ఇది యొక్క శాస్త్రజ్ఞుఁడు వ్రాసిపెట్టినది. ఇక గాలిప్రోగుచేసి మేము చేయునూహ. రాముఁడువేదములోనున్నాఁడఁట. బ్రాహ్మణశబ్దము వేదములోనున్నది. ఈరెంటిలో నేదిమొదటిదియని తేలవలయును. బ్రాహ్మణబాలురు (వైదికబ్రాహ్మణబాలురుమాత్రమే) రామశబ్దమును ముందుగానేర్చుకొనుటచేత “రామోహరిఃకర” యను ప్రాచీనశ్లోకము నాధారముచేసికొని బ్రాహ్మణులకంటె లేక బ్రాహ్మణబాలురకంటె నొకటిరెండుశతాబ్దములు రామశబ్దమే ముందని చెప్పవచ్చును. రామశబ్దముముందా శబ్దమంజరిముందా- యిది యిపుడు తేమలదు. ఎంతసాహసించినను రామాయణముకంటె శబ్దమంజరిని ముందుఁ బెట్టుటకుఁ దగిన పూర్వాధారము చిక్కలేనిదే మనసొప్ప లేదు.

నిర్మాణకాలము:—ఒక్కదానినిబోలినది వేఱొక్కటియుండవచ్చును. కథనుబోలినకథలు ప్రతిదేశములోనుగలవు. పింగళిసూరన్న పేకివంటిది- ఇంగ్లండులోనొక దొరసానినాశ్రయించి యెన్నిచెప్పినను— పనిచెప్పు పనిచెప్పుమనిబాధించి యిసుక సన్నగా జల్లించి త్రాఁడుపేడికొనిరమ్మన్నఁ బాతిపోయినట్లు చెప్పఁబడుచున్నది. ముంగిబ్రాహ్మణుని కథవంటిది ఇంగ్లీషులో “కుక్క యజమాని” యనికలదు. రావణాసురునివల్లకాదునుబట్టి బైబిలులో, ఆఖానుకుటుంబము - ఆఖోనులోఁ నిప్పటికిని దగులఁబడిపోవుచున్నట్లు వ్రాయఁబడినది. దీనిబట్టి క్రీస్తుకాలము రావణునికాలముకంటె నిటీవలిదని నేను నిర్ణయించితిని. దిగినఁగాని లోఁతుతెలియదు. చర్చించినకొలఁది నాకిట్టివెన్నియో సమాధానముగుచున్నవి. సామెతలంజూడుడు. రాణియండలమెక్కినఁ గుమ్మరియెల్లి గుడిసె యెక్కినది. పులినిజూచి నక్కవాతపెట్టుకొన్నది. నెమలివలె గ్రుడ్డుపెట్టవలెనని పూరేడు యత్నించినది. ఎద్దునాకంటెఁ బెద్దదియాయని కప్ప యుబ్బి తబ్బిబ్బయినది. లోకోక్తులననుసరించి లోకములో వ్యవహారముగనుండు- బట్టలయంగడి యొక్కఁడుపెట్టెనా వానిప్రక్కనో వానికెదురుగనో యింకొక్కయంగడి- ముద్రాయంత్రములలో పోటీ- ఉగాదిసంచికకుపోటీ- గ్రంథమాలలలో ప్రతిఘటనము - జంటకవులలోనుద్రేకము- ఇపుడేమి,యపుడేమి-యసూయ యేనాఁటనుగలదు. ఒక్కఁడురచించినవల సమయానుగుణముగాలేదు. పూర్వకాలపువయ మిప్పటిదానిం బోలినట్లు వ్రాసినాఁడని దూరదృష్టిలేకయందుము- వెట్టివారముగాని-యన్నియు నన్నికాలములలోను గలవు. కావునఁ గవులు నిరంకుశులు గావలసినదే. ఒక్కదానిప్రక్కనింకొకటి లేచినపుడు మొదటి దానికంటె రెండవది మిన్నగా నుండునట్లు యత్నింపవలయును. ఈయత్నము ప్రతితావునను గలదు. ఈతలంపుచేఁ బ్రతిమానవుని హృదయమునను దావులేకయున్నది. వసిష్ఠునికంటె గొప్పవాఁడ ననిపించుకొన విశ్వామిత్రుని యత్నము. పేరుబలము- అమృతాంజనముపేరు- న్యూరలైనకు వచ్చినదా? తక్కినబాము లెన్నిబాములుపడినవి? దేనికో యొక్కదానికిగాని రెంటికిసమాన గౌరవమునువృద్ధియును దలుచుతోఁచుటలేదు. నేను వ్రాయఁబోవునది రెంటికి సమానగౌరవమును వృద్ధియును గలదియని నమ్ముచున్నాఁడను.

పుట్టలోఁబుట్టిన వాల్మీకి రామాయణమును రచించెను. రాముఁడు పుట్టిన తర్వాతనే రామాయణమునురచించెనని కొందఱ మతము. “కోన్వస్మిన్ సాంప్రతం లోకే” యనుదాని కర్థమేమి? ‘స్థాపయిష్యతి’ ‘నియోక్ష్యతి’ ‘బ్రహ్మలోకం గమిష్యతి’ యనువానికర్థమేమని వర్తమానవాదు లడుగుచున్నారు. లోఁతునకు దిగవలదు. పైపైమాట చెప్పుకొందము. రామాయణము ఋషిప్రోక్తము. దీనివంటి మహాకావ్యము జగత్తులోలేదు- (జగత్తనఁగా నాప్రమాణములనుబట్టి యిండియా) వేదతుల్యముగా నెల్లవారును బఠించుచున్నారు.

కీనింగాంచి తిట్టలోఁ బుట్టినవ్యాసుఁడు భారతమును రచియించెను. భారతమును పాండవులు స్వర్గారోహణము చేసినపిమ్మట వ్రాయఁబడినట్లుచెప్పుచున్నారు. కారణము తమ పెద్దలవృత్తాంతము జనమేజయుఁడడుగుటయే. ఒకమంచివస్తువున్నపుడు, దానికంటెమంచిదని కాని, తుల్యమనికానిఁ యనిపించుకొనుట కన్నెన్నో ప్రకటనలు, యెంతమందినో నిర్బంధపెట్టి యోగ్యతాపత్రికలు పుచ్చుకొనుట, మంచిదని తామేయుపన్యాసములిచ్చుట, ఇట్టికష్టములు పడవలయును. వ్యాసుఁడు భారతమునువ్రాసి శిష్యులకు నేర్పి యొక్కొక్కరి నొక్కొక్కచోటఁ జదువుమని పంపి పంచమవేదమని తానే వ్రాసికొని ప్రసిద్ధికై యెన్నియోకష్టములు పడినాఁడు. కొందఱు వ్యాసుఁడిట్లు కష్ట[illegible] వాల్మీకి కుశలవులచే రామాయణమును రామునియొద్దఁ జదివించు

టవంటిదని చెప్పెదరుగాని, యాతని యుద్దేశ్యము వేఱు. వాల్మీకికంటె వ్యాసుఁడు స్వాతంత్ర్యముం గనఁబఱుచుచున్నాఁడనవలయును.

రామాయణమును వ్యాసుఁడెఱుఁగనే యెఱుఁగఁడని కొందఱు వాదించుచున్నారు. ఎఱుఁగకున్న, భీముఁడు హనుమంతుఁడు పెంచినతోఁ కను "త్రొల్లి శతయోజనవిస్తారంబైన సముద్రంబు లంఘించి లంకకు బోయిన హనుమంతునట్లు నిన్ను నీ పర్వతంబు లంఘించిపోదు" ననిచెప్పి నట్లు కలదేయని ప్రతిప్రశ్న లడుగుచున్నారు. సంస్కృతముచూడని నా తెమ్ముళ్లు-'యెత్తాప్రగ్గడరామాయణము వేఱుగాలేదు. భారతములోనిదే' యనికొందఱు, 'పత్రములు తాఱుమాఱుగా గ్రుచ్చఁబడిన యారణ్య పర్వము చివరవ్రాసిన రామాయణమునే యెవ్వరో ప్రతివ్రాసికొనువా రారణ్యపర్వములోఁ దూర్చివ్రాసి మనలనందఱఁ దబ్బిబ్బుచేసినా'రని కొందఱు. ఎఱుఁగకపోఁడు; ఈసందేహము నేమసీదు తాతిమీఁదనో యే యిటికావములోనో చరిత్రశోధకులు వెదకి తీయఁగలరు. పార్షీ భాష చదివినవారు జందోవస్తాలోనున్నదని చెప్పిరి. నేను జెట్టుపేరు చెప్పి కాయలమ్ముట యిపుడిపుడే నేర్చుచున్నాఁడను.

వాల్మీకి వైదికి. శాక్యవైదికములిక్కడఁ దేకున్న వలనుపడలేదు. వ్యాసుఁడు పరమశాక్యుఁడు. వాల్మీకి కులబ్రాహ్మణుఁడు; వ్యాసుఁడు లోకజ్ఞుఁడు. కావుననే వేదసారమంతయు నిండిమిడ్చి లోకములోని పిట్టకథలు పెట్టి గడుసరికావున సందర్భవశమున రామాయణము నేయందె క్కించెను. అంతియకాని రామాయణము నెఱుఁగనే యెఱుఁగఁడన రాదు. వాల్మీకివ్రాసిన విషయములట్టివే వ్రాసినాఁడని రామాయణమునే యందుఁజేర్చినపుడు వేఱ చెప్పనక్కఱలేదు.

ఈరెండుగ్రంథములపై నెంతెంతవిమర్శములు వ్రాయువార మైనను మనమేమి చదివినారము? మనకంటెఁ బూర్వస్త్రీ పురుషులు చక్కఁగాఁ జదివినారు. కొన్నికొన్నిఘట్టము లొక్కొక్కరికిఁ గంఠ పాఠముగా వచ్చును. ఇప్పటికిని గొన్నిపల్లెటూళ్లలోఁదెల్లవాఱుజామున వినుండు, తాతలు "ఇతివైయాసిక్యాం మహాభారతే భీష్మపర్వణి కృష్ణార్జునసంవాదే" మొదలుకొని యధ్యాయముల కధ్యాయములు పఠించె దరు. ఏదీ? రామాయణముపై లేక భాగవతముపైనభిమానమని దొర్లుమనము వానిగద్య లెట్లున్నవో యెఱుఁగము- పుస్తకాపేక్ష! ఎంతశ్రద్ధగఁ జదు వకున్న, బాలరామాయణము, భగవద్గీత, రుక్మిణీకళ్యాణము, గజేంద్రమోక్షము, మొదలైనవి యెట్లువచ్చినవి? సారమేఱచదువువారు. ఎంతశ్రద్ధగాఁజదువకున్న నెంతపరిశీలింపకున్న నాబాలగోపాలమునకు నక్షిగతములైయున్న కొన్నివిషయములపై (striking points) (నేను గూడనిట్లు నడుమ నింగ్లీషు చొనుపవలెననుకొందును. చట్టున వచ్చునంతటి జ్ఞాన మాభాషలో లేదు.) లోకోక్తులు బైలుదేఱవు. కనుఁడు.

రామాయణలోకోక్తులు:—౧.ఓసీకైక, ౨. అగస్త్యభ్రాత, ౩. రామునివంటి రాజున్న హనుమంతునివంటి బంటుండును, ౪. సీతమ్మ శోకము, ౫. తాటకరాయిది, ౬. చుప్పనాతిరా, ౭. చూచిరమ్మనినఁ గాల్చివచ్చెను, ౮. రంభారావుళ్లు. (రంభారావణులు), ౯. అలో లక్ష్మణాయని, ౧౦. రామరావణయుద్ధము, ౧౧. [illegible] ౧౨. నేలకుఁగోలకుఁ దెచ్చెను, ౧౩. అంగదరాయబారము, ౧౪. కాలనేమిజపము, ౧౫. (స్థూలశరీరునిజూచినపుడు) కబంధం నామ రూపేణ వికృతం ఘోరదర్శనం, ౧౬. కలియుగ రావణాసురుఁడు, ౧౭. రావణాసురుని పల్లకాఁడు; ౧౮. (కలియుగ) లంకరాక్షసులు, ౧౯. లంకలోఁ బుట్టినవారందఱు రాక్షసులే, ౨౦. పుట్టినాఁడు కట్టినాఁడు కొట్టినాఁడు, ౨౧. వనవాసము చేయుచున్నాను, ౨౨. భగీరథప్రయత్నము, ౨౩. రాముని రాజ్యము భరతుని పట్టము, ౨౪. ఇంటిగుట్టు లంకకుఁజేటు, ౨౫. కిష్కింధాపురాగ్రహారికులు, ౨౬. సుగ్రీవాజ్ఞ, ౨౭. రామాయణమంతయువిని రామునకు సీతయేమగునని, ౨౮. రామభూషణ కైకదూషణ, ౨౯. తాఁజెడ్డకోఁతి వనమెల్లఁ జెఱిచెను, ౩౦. రామాయణము అంకు భారతము బొంకు; ౩౧. రామాయణము చదివి భారతమున కర్థముచెప్పెను, ౩౨. సీతపుట్టినదనిన లంకచెడె ననుట, ౩౩. ఉడతాభక్తి, ౩౪. పెద్దమండోదరిలాగున్నది, ౩౫. ఏమిటా రావణాకేకలు, ౩౬. రామాయణమువినవచ్చిన కులటభార్య 'ఇక్కడను నీమొగమే యాడ్చినా'రన్నదట. పండితులింకను జెప్పఁగలరు. పండితులేకాదు - ప్రతిపామరునికి నీసామెతలు తెలిసియున్నవి.

భారతలోకోక్తులు:—౧. ఏసకట్టము-(వ్యాసఘట్టములు) ౨. చేటభారతము, ౩. సవాలచ్చ గ్రంథము, ౪. గజకచ్ఛపకలహము, ౫. గొంతెమ్మ కోరుకులు, ౬. పంచపాండవులను నేనెఱుఁగనా—౭. మేనమామ అస్థికలుదాఁచినట్లు (అస్థీకునిదాఁచుట), ౮. భీష్మించినాఁడు, ౯. దుష్ట చతుష్టయము, ౧౦. అభిమాన దుర్యోధనుఁడు, ౧౧. ధర్మ రాజు, ౧౨. భీమ బలము, ౧౩. సహేంద్ర తక్షకాయ స్వాహా, ౧౪ అజ్ఞాతవాసము, ౧౫. పెద్దకొడుకుపెండ్లి-అసురకు భోజనము, ౧౬. బకాసురుఁడురా, ౧౭. అట్టే యక్షప్రశ్నలువేయకు, ౧౮. ఉత్తర కుమారప్రజ్ఞలు-౧౯. సైంధవలఙ్ఘు, ౨౦. శల్యసారథ్యము, ౨౧. పాండవుల ధనమంతయు దుర్యోధనాదుల తద్దినములకుఁజాలదు, ౨౨. యాదవ కులమునకు ముసలము పుట్టినది, ౨౩. అరయంగాఁ గర్ణుఁడీల్గెనార్వురి చేతన్, ౨౪. గ్రుడ్డి శుక్రాచార్యుఁడు, ౨౫. ఒంటిచేతి భూరిశ్రవుఁడు, ౨౬. వీఁడు కర్కోటకుఁడు, ౨౭. నలపాక భీమపాకములు, ౨౮. వింటే భారతమేవినవలయు, తింటే గారెలే తినవలయును, ౨౯. వ్యాసప్రోక్తము, ౩౦. భారతసారముద్యోగము, ౩౧. విదురుఁడు విల్లుపట్టినఁ గృష్ణుఁడు చక్రముపట్టఁడా, ౩౨. దుర్యోధన సంపత్తి ఇఁక నెన్నియోకలవు. ఇట్టివి పుట్టుట కేనవలాపతనము నేపత్రికా పతనము సాయపడును? స్వల్పకాలము పట్టునా?

కథాసామ్యములు:—రామాయణము మహాకావ్యము కావుటం జేసియే భారతము మహేతిహాసము కావింపఁబడినది. రామాయణము గాయత్రీ మంత్రాక్షరముల లెక్క నిరువదినాల్గువేల గ్రంథముల గౌరవము గాంచిన భారతము ౧౨౫ వేల శ్లోకములచే 'భారవత్త్వాచ్చ' భారతమయ్యెను. రామరావణయుద్ధము త్రేతావసానమున జరిగినది కావునఁ బాండవ ధార్తరాష్ట్రియుద్ధము ద్వాపరావసానమున జరిగెను. పదుకొండముల రామాయణమున కేడుదినముల యుద్ధము.

పదునెనిమిది పర్వముల భారతమునకుఁ బదునెనిమిది దినముల యుద్ధము-బదునెనిమిది యక్షౌహిణులసేనయు. దశరథునకు ముగ్గురు భార్యలవలన నలువురు కొడుకులు నొక్కకూఁతురుఁ బుట్టిన, పాండురాజున కిద్దఱు భార్యలవలన నైదుగురు పుత్రులే పుట్టింపఁబడిరి. మఱి ధృతరాష్ట్రునకు నూర్గురు కొడుకులకుఁ గడగొట్టొక్కకూఁతురు. దశరథునకు జాలకాలము సంతానము లేదు. కావున నేకారణముననైననేమి భారత కథానాయకులకును సంతానముగలుగలేదు. దశరథుఁడు వేటకేఁగెనని పాండురాజును వెళ్లెను. అతఁడు నీరుముంచుచున్న మునిబాలుని సారంగము (ఏనుఁగు) అనిచంపెను. ఈతఁడు విహరించు మునిదంపతులను సారంగము (లేళ్లు) లనిచంపెను. ఆరాజునకుఁ బుత్రవియోగమున మరణమని శాపమువచ్చిన నీరాజునకు భార్యాసంగమమున మరణమని శాపమిప్పించెను. మొదటిరాజు పుత్రకామేష్టియను జన్నము చేయఁగాఁ బాయసపుముద్దలను యజ్ఞపురుషు డొసంగెను. రెండవ రాజుభార్యకే యొకముని మంత్రముపదేశించె. రెండుముద్దలు ముగ్గురుస్త్రీలు నాలుగుభాగములుగాఁ బంచుకొని నలువురుబిడ్డలంగనినట్లు రామాయణముంజదివి యొకమంత్రముననే యిద్దఱుస్త్రీలకు నైదుగురు పుత్రులుపుట్టునట్లు చెప్పెను. (ఇందును బాయసపుముద్దలవలె మంత్రోచ్చారణములును నాలుగే). లక్ష్మణశత్రుఘ్నులు కవలవారైనందున నకులసహదేవులునైరి. రామాదులకుఁ బ్రథమమునగురువు సుధన్వుఁడు. పిమ్మట విశ్వామిత్రుఁడు. నగస్త్యుఁడునూరకయే విలువిద్యనేర్పిరి. భారతములో మొదటఁగృపాచార్యుఁడు, తర్వాత ద్రోణాచార్యులు జీతగాండ్రై నేర్పిరి. ఇంద్రుఁడు, శివుఁడును సాయపడిరి. తనబాహుబలమున యుద్ధాదులలో దశరథుఁ డింద్రునకు సాయపడిన గ్రుడ్డిధృతరాష్ట్రునొక్కచోఁ గూర్చుండబెట్టి పాండురాజు తనబాహుబలమున రాజ్యమునడపెను. అతనికొడు కర్జునుఁ డింద్రునకు సాయపడి నివాతకవచాదులనుజంపెను. తనపుత్రుఁడగు భరతునకు రాజ్యముకావలయునని కైక తంత్రములిక్కడ (సవతితల్లి)చేసి రెండువరములమిషపై రాము నడవికిఁ బంపఁగాఁ జిన్నతండ్రికొడుకులగు పాండవులకు భాగమీయవలసివచ్చునని పెద్దతండ్రికొడుకులు రెండుసారులు జూదమాడి యోడించి యడవికిఁబంపిరి. ప్రోత్సాహకులలో మంథరకు మాఱు శకునింజెప్పవచ్చును. దశరథుఁడు మృతినొందినపుడు ముగ్గురుపత్నులు మిన్నకుండిరని పాండుని మృతియప్పుడు చిన్న భార్యను సహగమనము చేయించెను. దశరథునిమృతి యప్పటి తైలద్రోణిసంరర్భము వ్యాసుఁడు దుర్యోధనాదులు పుట్టునపుడు కుండలలోఁబెట్టించుటగా ననుకొనవచ్చును. రామునిపట్ల ముగ్గురుతమ్ములు నెంతభక్తిగలిగియుండిరో ధర్మజునిపట్ల నలుగురుతమ్ములు నంతభక్తిగలిగియుండిరి. శాంత మొదటఁబుట్టిన నామెను రాజునకుఁ బెంపిచ్చి బ్రాహ్మణునకుఁ బెండ్లిచేసినందునఁ బెండ్లికాకమున్నె కుంతికిఁ బుట్టినకర్ణుని సూతకులమువారు పెంచుకొనిరి. రామాయణములో సూర్యవంశపురాజులు, భారతములోఁ జంద్రవంశపురాజులు. రామాదులు విష్ణ్వంశము; పాండవులు ధర్మ, వాయు, శక్రాదుల యంశములు. ధార్తరాష్ట్రులు కలిద్వాపరాదుల ప్రాశవలనఁ బుట్టిరి. వాల్యర్జును లింద్రపుత్రులు; సుగ్రీవకర్ణులు సూర్యపుత్రులు; హనుమంతుఁడు భీముఁడు వాయుపుత్రులు. ఇట్లే యంశముల జన్మము లెఱుంగునది. రామలక్ష్మణులు మునివేషము వేయఁగాఁ బాండవులు బ్రాహ్మణవేషము వేసిరి. భరతుఁ డన్నరాజ్యము నేనెట్లు హరింతునాయని విచారించెను. దుర్యోధనుఁ డన్నదమ్ముల రాజ్యము నెట్లు హరింతునాయని విచారించెను. (ధ్వనియందుఁబ్రధానము). లంకాదహనమునకే లాక్షాగృహదహనము- స్వయంప్రభగుహకే యుప్పరిత్రవ్విన భూబిలము. శూద్రముని తపంబునుండి బ్రాహ్మణబాలుని రాముఁడు రక్షించెను- (చచ్చినవానిని బ్రతికించెను). భీముఁడు బకాసురుని నోటఁబడి చావఁబోవు బ్రాహ్మణబాలుని బ్రదికించెను. ఇంక నెన్నియేనిఁ జెప్పవచ్చును.

వివాహములు:-సీతపూర్వజన్మమునఁ దన్నవమానపరచినరావణునిఁ రెండవజన్మమునఁదనభర్తచేఁజంపింపఁబ్రతినవట్టి తొలిమేను నగ్నికర్పించి యజ్ఞప్రదేశమున నేలలోఁజాలులో నుద్భవించినది. మఱిద్రౌపది తొలిపుట్టువున వివాహమునకు భంగము కావించిన భీష్మునిమఱుజన్మమునఁ దనభర్తచేఁ జంపించుటకై తొల్లింటిమేను నగ్నికిచ్చి ద్రుపదుని యజ్ఞకుండములో నుండి పుట్టుటయేకాదు; తనతండ్రిని బరాభవించిన ద్రోణునిఁ జంపుటకన్ని యొకసోదరుని వెంటఁ బెట్టుకొనివచ్చినది. దశరథుని పుత్రకామేష్టిలో కుండమునుండి యజ్ఞపురుషుఁడు వెడలెను. ద్రుపదుని యజ్ఞకుండములో నుండి దృష్టద్యుమ్నుఁడు ద్రౌపదియు నిద్దఱువచ్చిరి. జనకుఁడు పెంచుట, భూమిలోఁ బుట్టుట, చాలులో నగపడుట-యీ కారణములచే సీత-జానకి, భూపుత్రి-సీత యైనందున ద్రౌపది- ద్రుపదుని పెంపుచే ద్రౌపది.యాజ్ఞసేని, ఇత్యాది. సీతాద్రౌపదులు రాముని నర్జునుని బెండ్లియాడఁబుట్టిరి. రావణుని జంపునట్టి బలవంతుని వెదకుటకు దైవచోదితుఁడై జనకుఁడు శివుని విల్లెక్కువెట్టినవానికి సీతనిచ్చుటకుఁ బ్రతినచేయ,ద్రుపదుఁడు, నర్జునుఁడు మాఱువేసములతో నెక్కడనైన నున్నాఁడా, లక్కయింటఁ గాలినాఁడా, యని తెలిసికొనుటకు మత్స్యయంత్రము-అక్కడను విల్లెక్కువెట్టుట-ఇట్లు కల్పించెను. అక్కడను బలువురు రాజపుత్రులు విల్లును బట్టలేక భంగపడిరి. ఇక్కడనునట్లే. రాముఁడను క్షత్రియపుత్రుఁడు బ్రహ్మర్షియగు విశ్వామిత్రునితో విల్లెక్కువెట్టుచోటికి వచ్చెను. పాండవులను క్షత్రియకుమారులే బ్రాహ్మణవేషములతో బ్రాహ్మణబృందములోఁ గలసివచ్చిరి. విల్లు విఱిచిన రాముని మూలమున నలుగురన్నదమ్ములకు నలువురు కన్యలతోఁ బెండ్లియైనది. అర్జునుని మూలమున నైదుగురన్నదమ్ములకు నొక్కకన్యతోఁ బెండ్లిచేయఁబడినది. విశ్వామిత్రుఁడు రాముని పేరు వినికిడి కావలెనని రామలక్ష్మణులను దండ్రినడిగి తీసికొనివెళ్లెను. ద్రోణాచార్యుఁడు శిష్యులనందఱం బిలిచి ద్రుపదునిబట్టువా రెవ్వరని వెదకెను. చెట్టుచివర మాయపక్షిని బెట్టి ద్రోణాచార్యులు చేసిన చిత్రము- (వ్యాసుఁడు సమయము వచ్చినపుడెల్ల రెండుమూఁడు విధములఁ జమత్కరించుచుండును). వాలింజంపుటకు సమర్థుని వెదకుటకు దుందుభి కళేబరము-సప్తతాళములు సుగ్రీవుఁడుకల్పించుట కావచ్చును.

వనవాసము:—వనవాసమునకు వాల్మీకి యొక్కకాండము నరణ్యకాండము రచించెను. వ్యాసుఁడొక్క యారణ్యపర్వమును

వ్రాసెను. చిత్రము, రాముని వనవాసము పదునాలుగేఁడులు. పాండవుల వనవాసమున వ్యాసుఁడొక్క యేఁడు తగ్గించి పండ్రెండేఁడులు సాధారణము-నొక్కయేఁడు కఠినము-ఈ యేఁడే యజ్ఞాతవాసమని యెంతచిత్రముగానైన నల్లినాఁడు. రాముఁడు పద్నాల్గేండ్లు వనములోఁ దిరిగివచ్చునప్పటికి భరతుఁడు నాఁటుకొనునని కైకతలంపు. పాండవులుమరల రానేలేరు. అజ్ఞాతవాసములోఁ బట్టుకొందుమని దుర్యోధనాదులతలంపు. రాముఁడువచ్చినను జనులు భరతుని పాలనము లెస్సగా నున్నదందురు. కాని రాముఁడు బలవంతుఁడని కైకబెదరు. పాండవులు; బలవంతులు ధర్మరాజువచ్చెనా,నన్ను జనులు వలదందురు. పదుమూఁడవయేఁ డెక్కడ నున్ననుఁ బట్టుకొనుచుంటిమా వారికెప్పటికి వనవాసము, నాకెప్పటికి రాజ్యలాభమని దుర్యోధనుఁడు-ప్రక్క బెదరుచేఁజేసినది.- రావణుఁడు దుర్యోధనుఁడు, నొక్కరీతిగాఁ జూడవచ్చును గాని గుణభేదముకలదు. రామాయణ భారతములు చదివిన వారి సారవంతమైన వాక్యరాజమున రావణుఁ 'డెఱిఁగిన మూర్ఖుఁడు' 'దుర్యోధనుఁ డెఱుఁగని మూర్ఖుఁడు' నని నిగ్గుఁదేల్చినారు. అడవులలో రామునకుఁ బాండవులకు మునులు మేళ్లొసరించిరి. జంతువులంగొట్టి తెచ్చికొని తినినంత తిని పిదప మిగిలినమాంసము నెండఁబెట్టి దాఁచుట సీతపనియైనది. పాపము ద్రౌపది కేయాకులు నలములు తెచ్చియిచ్చినను బంచభక్ష్యపరమాన్నములు చేయువర మొసంగఁబడినది. తల్లులతో వసిష్ఠాదులతో సదుద్దేశమున భరతుఁ డడవికి రాముంజూడఁబోయిన దురుద్దేశముతో దుర్యోధనుఁడు గోవులను జూచుటకనుమిషపై స్త్రీజనముతో బాండవులంజూడఁవెళ్లి "కాఁదలఁచినపనిని గంధర్వులుతీర్చ" నట్లుచేసికొనివచ్చెను. విషయము తెలియని గుహాదులుభరతునిపైఁగినిసిరి. తెలిసిన మునులుమొదలగువారు దుర్యోధనుశపించిరి. రాముఁ డయోధ్యకు రాననిన భరతుఁడు నేను నిందేయుందుననిపలికి నీవువత్తునని చెప్పుదాఁక నేలఁబండుకొందుననిపట్టుపట్టినదానికే గంధర్వులవమానించిరని దుర్యోధనుఁడు ప్రాయోపవేశము చేయఁబోయినది. మాయలేడిని సీతకోరెను. సౌగంధికమును ద్రౌపదికోరెను. సీతను రావణుఁడు హరించెను. ద్రౌపదిని సైంధవుఁడు పట్టికొనియెను. సీతయొద్దలక్ష్మణుని గాఁపుంచెను. ద్రౌపది యొద్ద ధౌమ్యునిబెట్టెను. జటాయువు ధౌమ్యుఁడు సమానధర్మము గలవారు. రాక్షసస్త్రీ శూర్పణఖ రామునిఁబెండ్లియాడఁ గోరినది. పొసఁగలేదు. హిండింబ భీమునిఁబెండ్లియాడినది. రామునికదియపకారము, పాండవుల కిదియుపకారముచేసిరి. కిష్కింధ- విరాటునిపట్టణము. సుగ్రీవుఁడు- విరాటుఁడు; వాలివధాదులు సుగ్రీవునకు రామునకుఁ దోడుపడెను. గోగ్రహణాదులఁ బాండవులు విరాటునకుఁ దోడైరి. లాలించిసీతనుగొన రావణుఁడుతలఁచెను. బలవంతమున ద్రౌపది నవమానపఱచి దుర్యోధనాదులు చేయఁబోయినదిచాలక సింహబలుఁ డొక్కఁడు దాఁపరించినాఁడు. సీతను వెదకుటకు సముద్రలంఘనాదులుఁ బాండవులను వెదకుటకు గోగ్రహణ పాంచరాత్రాదులును.

యుద్ధము :—రావణునిచేష్టలు విభీషణునికి నచ్చక రామునితోఁజేరుటకే విదురుఁడు- యుయుత్సుఁడును బాండవులంజేరుట. రావణుఁడు తమ్ముఁడగువిభీషణునిఁ దన్నినదానికే ధృతరాష్ట్రుఁడు తమ్ముఁడగు విదురుని దఱిమివేయుట. నాపక్షములోని వారాపక్షమునకు బోవువారు, ఆపక్షమునుండి నాపక్షమునకు రాఁగోరువారుఁ గలరాయని ధర్మరాజు పలికినపలుకులు వ్యాసునికొంటెయుక్తులలోనివి. మఱియుఁ బాండవులలోఁ జేర్పకుండఁ గర్ణుని మొదటినుండియు విరోధిపక్షముననే యుంచెను.తఱిమివైచిన విదురుని మరలఁ బిలుచుకొనియెను. అంగదునిరాయబారమునకు, శ్రీకృష్ణునిరాయబారము, సంజయుని రాయబారమును. మీఁదుమిక్కిలి విరాటునిపురోహితుఁడు, తొడలు విఱుఁగ శాపమిచ్చినముని. అందు హనుమంతుఁడు పోరియలసి కాబోలు నిందు ధ్వజమెక్కి చూచుచుండెను. శ్రీహరి నరుఁడై క్రోఁతులుకొండముచ్చులతోఁగూడి యుద్ధముచేయ శ్రీకృష్ణుఁడై శ్రీహరి తాను గత్తిముట్టక మనుష్యులచేఁ బోరించెను.అందును శక్తిప్రయోగము నిందునను శక్తిప్రయోగము. అందు నాగబాణప్రసంగము,నిందునాగబాణప్రసంము. బ్రహ్మాస్త్రములురెంటనుగలవు. రావణునిపాతాళహోమము దుర్యోధనుహ్రదప్రవేశము. నాగురువు విల్లువిఱిచినాఁడని పరశురాముఁడు రామునిపైఁ గినిసిన నాశిష్యునన్యాయముగఁ దొడలు విరిచినాఁడని బలరాముని కోపము. విరోధివధము పట్టాభిషేకము అశ్వమేధము (రాజసూయము) నిందునందునుగూడఁ గలవు.

విశేషములు:—నంద్రిగ్రామములో భరతుని యునికికి సభానిర్మాణమును దానింజూచి యోర్వని దుర్యోధనుని దుఃఖమును బోల్పవచ్చును(తృప్తిగాఁదోఁపదు).దశరథుఁడు రామునియుద్ధము స్వర్గమునుండి వచ్చి విమానముమీఁద నిల్చిచూచెను. పాండురాజు ధర్మరాజు నొద్దికి నారదునిచేత స్వర్గమునుండియే వార్తపంపెను. అరణ్యమునకు భరతుఁడు వచ్చినపుడు రాముఁడు నీవందఱఁ గాపాడుచున్నావా జీతములు నెలనెల కిచ్చుచున్నావా యని యొక్క యధ్యాయము చెప్పినదానికి నారదుఁడే యీరీతిగా ధర్మరాజు నడిగినాఁడు. ఛాయాగ్రహిణి మొదలగు సముద్రమధ్య గ్రహములను హనుమంతుఁడు చంపుటయు నర్జునుఁడు సముద్రమధ్యమున నుండు క్షుద్రుల శిక్షించుట. హనుమంతుఁడొకభూతము చేతమ్రింగఁబడి దానిప్రేగులు తెమల్చినదానికి గరుత్మంతునిచేమ్రింగఁబడి యొక బ్రాహ్మణుఁడు గొంతు గుండెలు మండించినాఁడు. కుశలవులు వనమున ఋష్యాశ్రమమునఁ బుట్టిన కారణమునఁ బాండవులును మునిపల్లెలలోఁ బుట్టినారు. దశరథుఁడు రెండువరములు కైకకిచ్చిన ధృతరాష్ట్రుఁడు ద్రౌపదికిఁ గావలసినన్ని వరము లడుగుమనెను గాని యామెయు రెండు వరములకంటె నెక్కున యడుగక దానికే సూత్రములు గనఁబరిచినది. అంగదుఁడు మండోదరిని దలపట్టి యీడ్చిన దుశ్శాసనుఁడు ద్రౌపదిని దలపట్టి యీడ్చి గుడ్డలుకూడ విప్పెను. రావణాదులు తపస్సుచేసి బ్రహ్మవలన వరంబులంగొనిన నర్జునుఁడు తపస్సున నింద్రునీశ్వరు మెప్పించుట. రామాయణములోని రాక్షసమాయలకు హైడింబునిచేఁ గొన్ని మాయలు చేయించుటకుఁగా నొక్క రాక్షసుని బెట్టెను. హనుమంతు విశ్వరూపము శ్రీకృష్ణపరమాత్మ విశ్వరూపము. దుష్టుల (రావణాదుల) బాధలకు బ్రహ్మాదులు విష్ణుమూర్తికడ మొఱవెట్టుకొనుటచే భూభారము బాపఁ గోరఁబడినది. రాక్షసకులక్షయము. సర్పకులక్షయము, ధృతరాష్ట్రవంశక్షయము.

అందు నిందు దేవదానవాంశములఁ బలువురు పుట్టిరి. అనసూయ సీత కంగరాగాదులిచ్చుట పతిభక్తి బోధించుట సత్యాద్రౌపదీ సంవాదముతో సరిపెట్టుకొనవచ్చును. మండోదరి మొదలగు రాక్షసస్త్రీల యేడ్పునకు స్త్రీపర్వమే. లక్ష్మణవిదురుల దేహత్యాగ మొక్కటి. రాముఁ డయోధ్యావాసుల నందఱ సరయూనదీమార్గమున స్వర్గమునకుఁ బంపిన వ్యాసుఁడు భారతరణమృతుల గంగానదిలో నుండి లేవదీసి వారివారి విధవలను వారివారితో గంగలోఁద్రోసి పంపెను. ఈతనికి విడోల (విధవలు) మీఁద దయయెక్కుడు. బ్రహ్మ పంపున రాముని యొద్దకి యముఁడు వచ్చెను. ధర్మరాజు నొద్దకిఁ గాలుఁడు కుక్కవేషముతో వచ్చెను. ఇందునందు మహాప్రస్థానము. రామాయణములో రామునియొద్ద వసిష్ఠుఁ డన్నిటికిని-ధర్మరాజునొద్ద వ్యాసుఁడు మంత్రాలోచనాదు లన్నింటికి. వాల్మీకి రామాయణగ్రంథకర్త మాత్రమే. వ్యాసుఁడో యనేకగ్రంథకర్త - భారతములోఁ గథానాయకుఁడే యాతఁడనవచ్చును. రాముఁడు కథానాయకుఁడును శ్రీహరియు; భారతమునఁ గథానాయకుఁడు వేఱు; శ్రీహరివేఱు. దశరథుని కొఱకే పుత్రకామేష్టియని రహస్యముగా నొకరుచెప్పిరి. సర్పయాగము "నీతదర్థముగాఁగ దేవవినిర్మితము" అనిసర్పయాగము నెవ్వరుం జేయలేదు. సర్పయాగం బిట్టిదని శాస్త్రవిధానంబు లేదని ఋత్విజులుచెప్పిరి. సీతను బెండ్లి యాడినపిదప వచ్చి రామునిపైఁ గోపించిన పరశురాముఁడే భారతములో భీష్ముని నీ వంబను బెండ్లియాడుమని కోపించెను. ఇందువిశేష మేమన నొక్కఁడు నాకు వలవనివిడిచినకన్యను బ్రహ్మచర్యవ్రతభంగముచేసికొని పెండ్లియాడుమనుట. గురువుగారివిల్లువిఱచినందున శిష్యుఁడు రామునితోఁగయ్యముచేయరాఁగా గురువు శిష్యునితోనే (భీష్ముఁడు, బరశురాముఁడు) పోరవచ్చెను. తెల్లవారకుండ ద్రోణపర్వతముం దెచ్చినంగాని లక్ష్మణుఁడుబ్రదుకఁడని ప్రొద్దుగ్రుంకకుండ సైంధవుని జంపకున్న నర్జునుఁడు బ్రదుకఁడఁట. రామాయణములో ద్రోణపర్వతమునకు మహాభారతములో ద్రోణపర్వము. (మహాభారముద్రోణపర్వతము) తండ్రినిజంపినకారణమునఁ బరశురామునిచే క్షత్త్రియ సంహారము చేయఁబడినది. తండ్రిఁజంపినకారణముననే యశ్వత్థామ ధృష్టద్యుమ్నుని జంపినది. ఇద్దఱును బ్రహ్మచారులు; ఇద్దఱుబ్రాహ్మణులు; ఇద్దఱుఁజిరంజీవులు. శివశిష్యుఁడొకఁడు శివభక్తుఁడొకఁడు. పరశురాముఁడు స్వర్గమునకుఁబోకుండ రాముఁడు మార్గనిరోధముచేసిన నశ్వత్థామను స్వర్గమునకుఁబోకుండ వ్యాసుఁడు దనతోన భూలోకమున నుంచుకొనియెను. సీతముందుగాఁ భూమిలోఁజొచ్చినది. ద్రౌపదిముందుగా భూమిమీఁదఁ బడినది. రాముఁడు లక్ష్మణుని బ్రతికియుండఁగనే తఱిమివేయునప్పుడు కొంచెమునించెనని ధర్మరాజుతమ్ములు భూమిమీఁదఁబడినపిమ్మట వీనికిట్టిగర్వము వీనికిట్టి స్వాతిశయమని నిరసించి విడిచిపెట్టెను.

చిత్రములోఁజిత్రము :—క్రొత్తవాల్మీకులు క్రొత్తవ్యాసులు బైలుదేఱిరి. క్రొత్తవాల్మీకులు,విచిత్రరామాయణములు, ఆనందరామాయణములు, అద్భుతరామాయణములు, హనుమద్రామాయణములు, అధ్యాత్మరామాయణములు, శతకంఠరామాయణములు, సహస్రకంఠరామాయణములు (అర్థములేనిపేరులు) రచియించిరి. క్రొత్తవ్యాసులు చిత్రభారతములు మొదలయినవి లిఖించిరి. ప్రక్షిప్తము లిందునుగలవు. నవీనవాల్మీకుల వింతలు చెప్పనలవి గాదు. వాల్మీకిరామాయణములోని రామునిచారిత్రమునకు భంగముం దెచ్చు గాథలువ్రాయఁబడినవి. వారుచెప్పినభాగము నొకదానిసత్తి బడులలోఁ బాఠము పెట్టినారు. దానిపేరు "వేడుకయే వెతగొలుపును". చిన్నతనమునఁ దనతమ్ములు పాలుద్రాగకున్నఁ దానుద్రాగనిరాముఁడు కుంటిదనిగూనిదని మంథరను వెక్కిరించి గూనుమీఁదఁగొట్టి కైకకుఁ గోపమురాఁగా నింతకష్టపడినాఁడని వ్రాసెను. ఆహా! ఇక్కవిరాముగుణము లెంతగా విమర్శించినాఁడు. నాయనా, నీవు రామాయణము లెన్ని చదివితివి? వాల్మీకి లక్షణము నీవెట్టు లెఱుఁగుదువు. విషయ వినాశమగుననుభయముచే సందర్భముదొరకినచోటనెల్లఁ గథాచ్ఛలంబున నితరగాథలం దెల్పు వాల్మీకి- విశ్వామిత్రునిచేతనే విశ్వామిత్రచరిత్రముం జెప్పించినవాఁడు- రాముఁడు మంథరఁ గొట్టినఁ దిట్టిన వేళాకోళము చేసినఁ జెప్పఁడా? రామునినోట నొరులు నొచ్చుకొను పరిహాస వచనమే వెడలదే; యట్టివాఁ డాఁడుదానిఁ గొట్టునా! తిట్టునా! అట్టి వచనమే వెడలిన వాల్మీకి చెప్పకమానఁడు. త్రిజటుఁడను బ్రాహ్మణునితో రాముఁడు "తమువాచ తతో రామః పరిహాససమన్వితమ్" అని కూడఁ దెల్పినాఁడు. ఆపరిహాస మెంతచక్కని సందర్భమున నున్నదో రామాయణముఁ జదువుఁడు. మైనమువలె నూబిలోని,రాటలవలె నెటువంచిన నటువంగును. బాలురహృదయములలో నిట్టురాముని దోషగుణములు కల్పించి చెప్పు వాల్మీకులకు నమస్కారము.

ఆర్యులారా! ఇట్టివి వ్రాయుటకుఁ జిరకాలముక్రిందట (1896 లో) కీర్తిశేషులు బ్ర. శ్రీ. గురుజాడ శ్రీరామమూర్తి పండితులుగారు విజయనగరములో శ్రీవ్యాసనారాయణస్వామి యాలయముకడఁ బర్వతముమీఁద గూర్చుండి చెప్పిన కొన్ని బీజవాక్యము లాధారమైనవి.





జానకీమోహనులు

“ఒకసోదరుఁడు”

౧

పరిచయము

బాల్యమునందె మోహనరావు తనతలిదండ్రులఁ గోల్పోయెను. నాఁటినుండియు నాతని మేనమామయగు మాధవరావుగారతనిని, తలిదండ్రులు లేనిలోపము లేకుండఁ బెంచుచుండిరి. ఈయనకు విజయవాడలో మూఁడు నాలుగువందల రూపాయల వేతనముగల యొక గొప్పయుద్యోగము గలదు. చిరకాలమునుండి విజయవాడయే నివాసస్థలమైనందునఁ, గృష్ణయొడ్డునఁ ‘జంద్రభవన’మను పేరిట నొక సుందరమగుభవనమునుగట్టించి యందుండిరి. ఆయన కొకపుత్రిక గలదు. ఆమెయే మనకథానాయకియగు జానకి! ఈమె మోహనునికన్న నాలుగేఁడులు చిన్న. లేక లేక కల్గిన యొక్కపుత్రికపైఁ దలిదండ్రులగు మాధవరావు, కామేశ్వరమ్మగార్లకుఁగలప్రేమయింతయని వేఱుగ వర్ణించి వ్రాయు టనవసరము. మోహనరావునుగూడ వారు తమకన్నబిడ్డకన్న నెక్కుడుప్రేమాతిశయముతోఁ బెంచుచుండిరి. వారికిఁ బురుషసంతానము లేకపోవుటయె దీనికిఁ గారణము.

మాధవరావుగారియోగ్యత, మేధాశక్తి, మొదలగునవి, ఆయనకుఁ బ్రజలయందు బ్రఖ్యాతి గడించిపెట్టినవి. ఎల్లరకు నీయనయనిన నమితమగు భక్తి. తాను కలుగఁజేసికొన్న ప్రతివిషయమునందు నీయన యగ్రస్థానమువహించి ప్రజలగౌరవాదరణలకుఁ బాత్రుఁడగుచుండెను. ఇఁకఁ గామేశ్వరమ్మగారిమార్గము వేఱు! ఈమెను జిన్ననాఁటినుండియుఁ బట్టుదలయనుపిశాచము బాధించుచుండెను. తాను పట్టినపట్టు మంచిదైనను, చెడ్డదైనను, విడువదు. దూరమాలోచించుస్వభావ మీమెయందు లేకపోవుటచే నీపట్టుదల తఱచు విషమావస్థగాఁ బరిణమించుచుండెడిది. ఈమెకుఁగలఛాందసము, వానికి మఱింత సాయమయ్యెను.

తలిదండ్రులమఱపించు మాధవరావుగారిప్రేమకుఁ గృతజ్ఞుఁడై, మోహనరావు మెలఁగుచుండెను. అతనిసహజసద్గుణసంపత్తియు, బుద్ధిసూక్ష్మతయు, చారుసౌందర్యవిగ్రహమును, మేనమామ నేకాక యెల్లర నాకర్షించుచుండెను. జానకి గుణరూపములందు మోహనునకుఁ దీసిపోదు. ఆమె బాలికయైనను బుద్ధిసూక్ష్మతయందును, సుగుణసంపత్తియందును బెద్దయే! ఇంకను వికసింపని యామెయౌవనకుసుమ మప్పుడే సౌరభముల వెదఁజల్లుచుండెను. జానకీమోహను లొక్కచోఁ దినుచు, నొక్కచోఁ జదువుకొనుచు, ఒక్కచో నాడుకొనుచు, నిముసమాత్రమైన నొండొరుల నెడఁబాయక పరస్పరప్రేమారూఢులై మెలఁగుచుండిరి. వారిపరస్పరప్రేమాతిశయమునకు మాధవరావుగా రెంతయు సంతసించుచుండిరి.

౨

మాధవరావుగారి మరణము

మోహనరావునకుఁ బదునాలుఁగేండ్లు నిండినవి. జానకికిఁ బదియవయేఁడు. మొదటినుండియు మాధవరావుగారికి, జానకీమోహనులకు వివాహము సేయవలయునని యూహ గలదు. అందులకే జానకీమోహనుల పరస్పర ప్రేమాతిశయమునకు సంతోషించెడివారు. తమకు మగపిల్లలు లేరు. మోహనునకుఁగల పిత్రార్జితము బహుస్వల్పము. మాధవరావుగారికి వలసినంతయాస్తి గలదు. తనకు జానకిదప్ప నితరులు లేరు. అందుచే మోహనునకుఁ బిత్రార్జిత మేమియు లేకపోయినను ఇబ్బంది లేదు. బుద్ధిమంతుఁడును, రూపవంతుఁడును, నగు అల్లుఁడే మాధవరావుగారికిఁ గావలయును. ఇవన్నియు మోహనునియందుఁ జక్కగ నమరినవి. వానికిఁదోడుగ జానకీమోహనులలోఁ బరస్పరప్రణయము ప్రబలియున్నది. ఇంతకన్న మాధవరావుగారికిఁ గావలసిన దేమున్నది? ఆయన యీవిషయమై కామేశ్వరమ్మగారితోఁగూడ వీలయినప్పుడెల్ల మాట్లాడుచుండిరి. ఆమె తన అయిష్టమును జూపకుండినను తటస్థముగా నూరకొనుచుండెను. ఇందులకు గారణము లేకపోలేదు. ఈమె మిగులఁ బూర్వాచారపరాయణ. మోహనుఁడు నవీనాచార పరాయణుఁడు. బ్రహ్మసమాజమునం దెక్కుడభిమానముఁ జూపుచుండెడివాఁడు. హిందూ దురాచారములఁ బెక్కింటి నామె యెదుట సకారణముగ ఖండించుచుండెడివాఁడు. ఈమె నిజస్థితి గ్రహింపలేక యాగ్రహముఁ జెందుచుండెడిది. ఇది నిత్యము జరుగుచుండుటచేత నామెహృదయమున మోహనునిపై నసహ్యభావము నాటుకొనిపోయెను. మాధవరావుగా రిట్టివిషయములందు నిర్లక్ష్యభావముఁ జూపెడివారు. జానకిగూడ నొక్కొక్కసారి మోహనునివైపు మాట్లాడి తల్లికిఁ గోపము దెప్పించుచుండెడిది. బుద్ధిపూర్వకముగ గాదు; సరియైనకారణములు చెప్పి యామె నొప్పింపవలయునని జానకి ప్రయత్నము.

జానకి విద్యావతి. మోహనుఁ డామెను దన ప్రక్కకుఁ ద్రిప్పుకొని కామేశ్వరమ్మగారితో వాదించుచుండెడివాఁడు. ఈతనివలన జానకికూడఁ జెడిపోవుచున్నదని తల్లియూహ. అందుచే వారివివాహమామె కంత యిష్టములేదు. కాని వారిద్దఱును మంచిమార్గమునఁ బడిన నిద్దఱకు వివాహము సేయవచ్చునని తలంచుచుండెను.

మాధవరావుగారు తమయుద్దేశ్యమును జానకీమోహనులకుఁ దెలియనీయలేదు. సమయమునఁ దెలియనీయవచ్చునని మిన్నకుండిరి. జానకి మాత్రమెట్లో తలిదండ్రుల రహస్యసంభాషణ విని గ్రహించెను. అప్పు డామెపొందిన హృదయానందము వర్ణనాతీతము. తానాసంగతి మోహనునకుఁ దెలియనీయలేదు. మోహనుఁ డాసంగతి నేమియు నెఱుఁగఁడు. తనకు జానకివంటి భార్య దొరకుట దుస్సాధ్యమని తలంచుచుండెను. ఆమెపైఁ దనకుఁగల యనురాగము మరల్పఁ బ్రయత్నించెను గాని నిష్ఫలమయ్యెను. తనవంటివాఁడు జానకినాసించుట పరిహాసాస్పదమని భావించుచుండెను. కాని యెట్లు? ప్రేమ మరలదు. ఇట్టియాలోచనలతోఁ గాలము గడపుచుండెను.

మాధవరావుగారు తమకోర్కె నెరవేర్చుకొనుటకుఁ బ్రయత్నములు మొదలిడిరి. కాని తానొకటి తలఁచిన దైవమొకటి తలఁచును. జానకీమోహనుల దురదృష్టవశమున నాయన యకస్మాత్తుగా వ్యాధిగ్రస్తుఁడయ్యెను. వైద్యులకు లోటులేదు. ఔషధములకుఁ గొదువలేదు. కాని రోగము నానాఁటికి దుర్భరమై మరణావస్థకు దింపెను. గృహమున నెవరికిని ధైర్యములేదు. వైద్యులు తమతమశక్తిసామర్థ్యముల నుపయోగించిరి. కాని కార్యము లేకపోయెను. మన మెన్ని ప్రయత్నములు చేసినను విధివ్రాఁత తప్పదుగదా! మాధవరావుగారి కవసానకాలము సమీపించెను. అప్పుడు భార్యనొక్కర్తెను బిలిచి తనలోనున్న బాధ నంతయుఁ బ్రయత్నముమీఁద నణఁచిపెట్టి యామెతో నిట్లనెను: "నాకిఁక భగవంతుని యాజ్ఞయైనది. పోయివచ్చెదను. నీవుమాత్ర మధైర్యముఁ జెందక జానకీమోహనులను జాగ్రత్తగాఁ బెంచుము. సాధ్యమగునంతత్వరలో వారిరువురకు వివాహమొనర్చియందఱును సుఖముగ నుండుఁడు. నాచేతులతో నేను వారిద్దఱకు వివాహము సేయవలయునని యత్నించితిని గాని నా కాయదృష్టము లేకపోయెను." భార్య మారాడలేక కంటనీరువెట్టుకొని యేడ్వఁదొడఁగెను. తరువాత జానకీమోహనులఁ బిలిచి తనప్రక్కఁ గూర్చుండఁబెట్టుకొని "అమ్మా, జానకీ! నాయనా, మోహనా! నేను బోయివచ్చెదను. ఇఁకముందు మీజీవితము లెట్లుండునో కదా! అన్నిటికిని అమ్మయున్నది. మీరుమాత్రము భద్రము. మీ వివాహము చూచుభాగ్యము నాకు లేనందుకు విచారించుచున్నాను." అనియెను. లోనుండి పొంగిపొరలివచ్చుచున్న దుఃఖము కన్నీటిగుండ బయటఁబడెను. జానకీ మోహనులు మాధవరావుగారిమీఁదఁ బడి కౌఁగిలించుకొని హోరున నేడ్వఁదొడఁగిరి. అందఱకును మనోధైర్యము వాడెను. ఇఁక వారికి ధైర్యము చెప్పువారెవరు? మాధవరావుగారిని బాధించుచుండిన రోగ మొక్కపెట్టున భయంకరమృత్యురూపము దాల్చి ఆమహామహుని నోటవైచికొని పోయెను.

3

జానకి - మోహనరావు

మూఁడేండ్లు గడచినవి. కామేశ్వరమ్మగారు జానకీమోహనులను బెంచుచుండిరి. మోహనరావు కాలేజీచదువునకై రాజమహేంద్రవరమేఁగెను. కృష్ణయొడ్డున వారి చంద్రభవనముననే జానకి, కామేశ్వరమ్మగారు నివసించుచుండిరి. మోహనరావు సెలవులకు వచ్చుచుండెను. అతఁడు రాజమహేంద్రవరములో నున్నన్నినాళ్లును జానకి కేమియుఁ దోఁచుటలేదు. ఇంతవఱకొకరినొకరు వదలియుండనివారి కిప్పు డెడఁబాటుగల్గినఁ గష్టమేకదా! కాని తప్పదు. వారిద్దఱు నెట్లో దినములు గడపుచు వచ్చిరి. సెలవులనిన వారికి పండుగ. ఎప్పుడు సెలవుదినములు వచ్చునా, ఎప్పుడు విజయవాడకుఁ బోవుదునా, యని మోహను డాలోచించుచుండును. ఎప్పుడు మోహనుఁ డింటికివచ్చునా యని జానకి తపించుచుండును.

క్రిస్టమస్ సెలవులు వచ్చినవి. మోహనరా వింటికి వచ్చెను. ఇఁక జానకీమోహనులకుఁ బండుగే! వారొండొరులఁగాంచి సంభాషించుకొనునప్పుడు శశాంకునిజూచి జలధి యుప్పొంగునట్లు వారి హృదయములానందముచే నుప్పొంగును. వీరి ప్రవర్తనము కామేశ్వరమ్మగారి కంతఁగా నిష్టములేదు. మోహనుఁడు బ్రహ్మసమాజమునం దభిమానియగుటయే యిందుకుఁ గారణము. బ్రహ్మసమాజమనిన జందెములఁ ద్రెంపి వితంతువివాహములఁ జేసికొనుటయనియే కామేశ్వరమ్మగారి నమ్మకము. కాని సమాజముయొక్క నిజము మోహనుఁ డెన్నిమార్లు బోధించినను ఆమె తల కెక్కినది కాదు. మోహనుఁడే తన తనయను దుర్మార్గమునఁ బెట్టుచున్నాఁడని యామెయొక్క నమ్మకము. ఈసంగతి జానకి గ్రహింపలేకపోలేదు. చాలసార్లు చెప్పిచూచెను. కాని, యత్నము నిష్ఫలమయ్యెను. ఏమిసేయఁ గలదు?

నాఁటిసాయంకాలము చంద్రభవనోద్యానవనము వివిధ తరులతాపుష్పాదులతో, సంధ్యారాగపుటెరెండలో నూత్నశోభఁ గాంచుచుండెను. పుష్పసుగంధవాహినులై చిరుగాలులు మెల్లన నాకుల నాడించుచు హృదయాహ్లాదకరముగ నుండెను. అస లుద్యానవనమే మనమునకాహ్లాదకరము! ఆ వివిధవర్ణపుష్పలతాదులే మనోరంజకములు! ఆ పుష్పసుగంధములే ఆనందదాయకములు! వీనికిఁదోడుగ సంధ్యారాగము, కృష్ణవేణీ ప్రవాహము, ఆ తరంగమాలికలగానము! ఇఁకఁ గావలసినదేమున్నది? అప్పుడుండు ఆనందము, సౌఖ్యము అనుభవైకవేద్యములు! ఇట్టి యానందము ననుభవించుటకే జానకీమోహనులు విహారార్థము బయలుదేరిరి. వారివిమలసౌందర్య కాంతులచే నాయుద్యానవనము, ఆ సంధ్యారాగము, ఆ కృష్ణవేణీతరంగిణి, ఆస్నిగ్ధసైకతస్థలములు, మఱింత శోభఁగాంచినవి. వానికి ఆజానకీ మోహనులే తగుదురు.

ఆ యుద్యానవనము కృష్ణయొడ్డుననే యుండుటచే దానికిఁజేరి యొక యిసుకతిన్నె గలదు. జానకీమోహను లటకేగి కూర్చుండిరి. ఒకవైపునఁ గృష్ణవేణి! ఒకవైపున నుద్యానము! చంద్రభవనము! పైనిసంధ్యారాగము! మధ్యమున్న [illegible]మాకాశము! ఇఁక నేమి కావలయును?

"మోహనా, ఈ ప్రకృతిసౌందర్యము నా భావతరంగముల నుప్పొంగఁజేయుచున్నది సుమా! ఈకృష్ణవేణి, ఈ యుద్యానవనము, ఈ సంధ్యారాగము, మనమున కెంతయానందమును గూర్చుచున్నవో కాంచితివా?" అని జానకి తన నెమ్మోమునఁ జిఱునగవుతో మృదుమధురస్వరమున ననెను.

మోహనుఁడు మందహాసముతో, "జానకీ! నీవు చెప్పినది నిజమే కాని, నీవు పరిహాసముగాఁ దలంపకున్నచో నే నొకసంగతిఁ జెప్పెదను. నీ వీటనుండుటవలననే నే నీయానందమును బొందుచున్నాను. నీవు లేనియెడల నన్నీప్రకృతి సౌందర్యము లెవ్వియు నాకర్షింపలేవు. నీవు నమ్మినను, నమ్మకపోయినను, నా హృదయాంతరాళమున నుండి వెలువడిన భావమిది" అనెను.

"మోహనా, ఇట్టిపరిహాసము లేడ నేర్చికొంటివి?"

"నామాట పరిహాసమా? నా యంతరాత్మసాక్షిగఁ జెప్పుచున్నాను."

"పరిహాసము గానిచో నాదర్శనమాత్రమున నీకుఁ గలుగు నానందమునకుఁ గారణమేమి?"

"అది నే నెట్లూహింపనేర్తును? నీపై నాకుఁగల వినిర్మల ప్రేమయే కారణమని తలంతును."

జానకిమోమునఁ గొంచెము కోపముగనుపడుచు "ఏమీ! కన్యకను, అస్వతంత్రను, నన్నీవిధముగఁ బ్రేమింపవచ్చునా? ఇదియన్యాయముగాదా!" అనెను.

"జానకీ, క్షమింపుము. పొంగిపొరలు నామనోభావము నాఁపుకొనలేక యట్లంటిని. నాహృదయము నాస్వాధీనమైయుండినచో నినుఁ బ్రేమింపకపోయియేయుందును. ఈ దరిద్రుఁడు జానకిని బ్రేమించుట నకర్హుఁడని, నేనిదివఱకే యెఱుంగుదును; కాని, మనస్సు స్వాధీనము కాకుండుటచేఁ బ్రేమ మరల్పలేకుంటిని."

జానకి, "మోహనా!" అని యాతనికంఠమును గౌఁగిలించుకొనెను. వారిరువురి మేను లేకమై పరవశతఁగాంచెను. నేత్రములనుండి యానందబాష్పములు వెల్లువలై ప్రవహించెను. క్షణకాలము వారిరువురు మైమఱచిరి.

కొంతసేపటికిఁ గౌఁగిలివీడి, జానకి "మోహనా, నన్ను నీ వెట్లు ప్రేమించుచుంటివో నిన్నును, నే నట్లే ప్రేమించుచున్నాను. ఇది ముమ్మాటికిని సత్యమని నమ్ముము. జానకికి నీవే సర్వమును; నీదివ్యదర్శనమే నేత్రానందము; నీవాక్సుధారసమే కర్ణానందము; నీ కౌఁగిలియే మోక్షము. నీకుఁదప్ప జానకిహృదయమున, నన్యునకుఁ దావులేదు" అనెను.

"మనపరస్పరప్రేమకు అత్త యవరోధము గల్పించునేమోయని భయమగుచున్నది"

"అంగీకరించినను, అంగీకరింపకున్నను, మనహృదయభావములకు మార్పులేదు. అమ్మ కీవిషయమున నేమియు [illegible]

౪

అవరోధము.

"మోహనా, నీహృదయము మార్చికొని, బాగుపడఁ దలఁచుకొనలేదా?" అనికామేశ్వరమ్మగారు మోహనునిఁ గఠినముగా నడిగెను.

"అత్తా! నాహృదయమున నాటుకొని, పెరిగి, పెద్దయైనమహావృక్షమును బెఱికివైచు టెట్లు? నాయంతరాత్మ నిక్కమని నొక్కి చెప్పునది కాదనుట యెట్లు?"

"నీ విన్నిగాక మఱెన్ని చెప్పినను, నామనమున కెక్కవు. నీవు నిజముగాఁ బాడైపోవుచున్నావు."

"అత్తా, నీమూఢనమ్మకమే నీదిగాని, నేఁజెప్పువిషయము లెన్నఁడును నీ వించుకంత విమర్శించి యాలోచింపవు. ఇఁక నామాటలు నీమనమున కెట్లునచ్చును?"

"నీ కంతయభిమానమున్న నాసమాజముననే చేఱరాదా! జందెము త్రెంపివైచి, యొకవితంతువును వివాహమాడరాదా?"

"జందెముఁద్రెంపి, వితంతువును వివాహమాడుటే బ్రహ్మసమాజమని నీనమ్మకము. నిజమును నీ కెన్నిమార్లు చెప్పినను బోధపడకున్నది. నే నీరోజునఁగాకున్న రేపైనను బ్రహ్మమతమును దప్పక స్వీకరింతును."

కామేశ్వరమ్మగారు కోపముతో, "మోహనా, చిరకాలమునుండి నీకు జానకినిచ్చి వివాహముసేయవలయునని యనుకొనుచుంటిని. నీ వెన్నఁటికిని బాగుపడునట్లు తోఁపదు. కావున జానకి నింకొకని కిచ్చి పెండ్లిచేసెదను." అనెను.

మోహనునిమోము వెలవెలఁబోయెను. ఈతుదివాక్యమాతనిహృదయమున దారుణాఘాతమై బాధించెను. ఈమనోవేదన భరియించు టెట్లు? కాని, ప్రయత్నముమీఁద దాని నణఁచిపెట్టెను. "అంతమాత్రమున నేను నాహృదయమును మార్చుకొందునా? నాయదృష్ట మెట్లుండిన నట్లగును." అనెను.

కామేశ్వరమ్మగారికి కోపము హెచ్చెను. పండ్లు పటపటఁ గొరుకుచు, "సరె, జానకి నీకుఁదక్కదు. గుంటూరులో నొకసంబంధమున్నది. ఆవరునకు జానకినిచ్చెదను. నీవు బ్రహ్మసమాజము స్వీకరింపు" మనెను.

మోహనరా వట్లె తానుగూర్చుండిన కుర్చీలో నిస్తబ్ధుఁడై యుండెను. ఏమిసేయుటకుఁ దోఁపదు. హృదయమునకు భయంకరమగు కత్తివ్రేటు! గత్యంతరమేమి?

కామేశ్వరమ్మగారు గదినుండి వెడలిపోయెను. ప్రక్కగదిలోనుండి వినుచున్న జానకి యొక్కమాఱుగ వచ్చి మోహనునిఁ గౌఁగిలించుకొనెను. ఈకౌఁగిలింత, నిన్నటి యిసుకతిన్నెపైఁ గౌఁగిలింతవంటిదికాదు. అది ఆనందాతిశయమువలన, ఇది పట్టరాని దుఃఖాతిశయమువలన! అప్పుడు వెడలిన కన్నీ రాహ్లాదమువలన, ఇప్పుడు వెడలిన కన్నీరు దుస్సహవిచారమువలన! ఇఁక నేమున్నది? వినిర్మలప్రణయప్రవాహమునకు దీని యవరోధము!

౫

వివాహము

మోహనరావునకు సెలవులు గతించెను. అతఁడు రాజమహేంద్రవరము వెడలెను. వెళ్లిన నేమిప్రయోజనము? మన స్సిక్కడనే యున్నది. అతనిని చిరకాలమునుండి బంధించుచుండిన ఆశాపాశము తెగిపోయినది. మాతృసమానయై తన్నుఁ బెంచుచున్న మేనమత్తచేఁ దిరస్కరింపఁబడిన మోహనునిస్వాంత మెటులుండునో వేఱుగ వర్ణింప నవసరములేదు. కాని జానకి తన్ను గాఢముగఁ బ్రేమించుచున్నదనిమాత్ర మాతనికిఁ గొంచెము ధైర్యముగ నుండెను. ప్రేమించుచున్నంతమాత్రమున మేనత్త జానకిని దన్నుఁ బెండ్లాడనిచ్చునా? ఆమెకుమోహనరావుమీద గోపమునకుఁగారణ మాతఁడు బ్రహ్మసామాజికుఁడ నయ్యెద ననుటయే. ఇట్లు బ్రాహ్మణ్యము చెడఁగొట్టునాతనికి దనతనయనిచ్చుట యామెకేమాత్రము నిష్టముగలేదు. మోహనరావు తాను బ్రహ్మసామాజికుఁడగుట మానెదనన్న నామె మెత్తఁబడునేమో? కాని యాతఁ డసత్యము పల్కుటకు సాహసింపఁడు. ఈసందర్భమున జానకిహృదయ మెట్లుండునో వ్రాయనక్కఱలేదు. ఎట్లైన మోహనునిచే నబద్ధమాడించి యతనిని సామాజికుఁడగుట మానెద ననిపించుట కామె విశ్వప్రయత్నము చేసెను. కాని మోహనుఁ డందులకు సమ్మతింపఁడయ్యె! తల్లికిఁగూడ నామెచాల దూరము బోధించిచూచెను. కార్యము లేకపోయెను. తన కిఁక నన్యునిఁ జేపట్టవలయునని నిర్బంధము వచ్చెను. ఇదివఱకే తన హృదయమును మోహనుని యధీనముచేసినజానకి ఇప్పు డెట్లన్యునిఁ జేపట్టఁగలదు? పాపమామెకు గత్యంతరము లేదు.

జానకి ధీమతి. గభీరహృదయ. తాను మోహనునిఁ దక్క నితరునిఁ బ్రేమించుటకల్ల. తల్లి తన్ననేకవిధముల నిర్బంధించుచుండెను. అన్యునికిచ్చి వివాహముసేయవలయునని యామెకోర్కె. జానకి ఆమె మాట వినకపోయిన నామె క్రోధానలమునకు భస్మపటలమై పోవును. మొదటినుండియు జానకికిఁ దల్లియనిన భయమెక్కువ. ఆమెమాట కెదురాడ వెఱచుచుండును. కావున జానకి చిరకాలము దీనివిషయమై యాలోచించెను. ఒక గంభీరమగునాలోచన, భావము, ఆమె హృదయమునఁ దట్టెను. దానికన్న నాచరణీయము వేఱొండులేదనినిశ్చయించుకొనెను.

జానకికి గుంటూరుసంబంధము స్థిరమయ్యెను. మాఘమాసమున ముహూర్తము పెట్టఁబడెను. ఇందులకు జానకిగూడ నంగీకరించెను. ఉభయపక్షములవారు వివాహప్రయత్నములలోనుండిరి. ముహూర్తము సమీపించెను. గుంటూరునుండి మగపెండ్లివారు ముహూర్తపుదినమునకుఁ దరలివచ్చిరి. ఇరుపక్షములలోను జాలమందిబంధువులువిచ్చేసిరి. మోహనరావుమాత్రమురాలేదు. శుభలేఖఅందక కాదు! అందఱికన్న ముందుగనే యాతనికి శుభలేఖవచ్చెను. దూరమునుండియేయతని హృదయవేదనదుర్భరమగుచున్నప్పుడు, విజయవాడకువచ్చిజానకియెదుట నిలువఁగలఁడా? జానకికంఠసీమ నన్యుఁడుమంగళసూత్రమునుఁగట్టుటఁ గన్నులారఁజూడఁగలఁడా? జానకి వరునిపై దలఁబ్రాలుపోయుటఁజూచి సహింపఁగలఁడా? రాజమహేంద్రవరముననే, యీమనోవ్యధ భరింపఁజాలకుండెను. ఇఁకజానకి యెదుట భరింపఁగలఁడా? మేనయత్తపైఁబట్టరానికోపము వచ్చెను. కాని ఏమిసేయఁగలఁడు? జానకి తనహృదయపూర్వకముగా వివాహమునకంగీకరించినదా యనుసందేహ మతనిని సదా పీడించుచుండెను. జానకి తన్నట్లు మోసగించునా? ఏమో స్త్రీలను నమ్మరాదు. అని సందేహించుచుండెను. కాని నిజమగుసంగతి తెలియలేదు. ఈవివాహమున కామె సమ్మతింపదని యాతనికి గట్టినమ్మకము. కాని వివాహము స్థిరపడినది.

ఈసందేహములతో మోహనరావునకు మతిపోయెను. దీనివలన జదువునందుఁగూడ శ్రద్ధతగ్గెను. అతనికి మాటిమాటికి జానకి కౌఁగిలింత, "నీకుఁ దప్పనాహృదయమున నన్యునకుఁ దావు లే"దను మృదుమధురస్వరమున వెలువడిన యామెవాక్యము జ్ఞప్తికి వచ్చుచుండెను. అట్లు జ్ఞప్తి వచ్చినప్పుడెల్ల నాహృదయవేదన మఱింత దుర్భరమై పోవుచుండెను.

అట జానకి నిశ్చలయై యుండెను. విచారసూచన లేదు. సంతోషచిహ్నములును లేవు. ఏవిషయమునుగూర్చియుఁ దనయభిప్రాయము నిచ్చుటలేదు. ఇతరు లేమిచెప్పినను "ఊఁ" యని యూరకుండును. విస్తరించి యెవరితోడను మాటలాడుట మానెను. ఆమె హృదయముయొక్క లోఁతు నెవ్వరును గ్రహింపఁజాలకుండిరి. వివాహము యథావిధి జరిగిపోయెను. వరుఁడు మంగళసూత్రమును దనకంఠసీమఁ గట్టునప్పుడుమాత్ర మామె దుఃఖము నాఁపుకొనఁజాలకపోయెను. కన్నులనుండి కన్నీటిబిందువులు జలజలరాలెను.

౬

జానకిలేఖ - నౌకావిహారము

రాజమహేంద్రవరమున మోహనరావునకుఁ గొంచె మెచ్చు తక్కువగఁ బిచ్చియెత్తినట్లయ్యెను. అతనిహృదయము పలువిధములగు నాలోచనలకు భావములకుఁ దావయ్యెను. ఒకమూల "జానకి నన్నిట్లు మోసగించెనుగా!" యనుదుఃఖము; ఒకమూల మేనయత్తపైఁ గోపము; ఒకమూల జానకి కౌఁగిలింత జ్ఞప్తికివచ్చుట, ఆమె వాగ్దానమువలని ఆశ; ఒకమూల జీవితముపై విముఖత; ఒకమూల పగ; ఒకమూల నసూయ; ఇన్నియు నేకమై యాతనికిఁ బిచ్చియెత్తించెను. చదువు తిన్నఁగ సాగుటలేదు. పరీక్ష లెట్లో గడచెను. వేసవిసెలవులు వచ్చెను. విజయవాడకు వెళ్లుదునా వలదా యని యాతఁ డాలోచింపఁదొడఁగెను. వెళ్లి జానకిమొగ మెటులు చూడఁగలఁడు? వెళ్లకుండిన నిఁక నెక్కడను? మేనయత్తయే తనచదువున కాధారమైయున్నది. పర్యవసానమేమియు నాలోచింపలేకపోయెను.

ఒకనాఁడు విజయవాడనుండి రెండుత్తరములు వచ్చెను. అందొకటి విప్పిచూచెను. అది తనమేనత్త వ్రాసినలేఖ. అందుఁదాను పెండ్లికిరాకపోవుటకుఁ గారణ మడుగుచు సెలవులిచ్చిన తత్క్షణమె బయలుదేరి రావలయునని వ్రాయఁబడియుండెను. రెండవయుత్తరము విప్పిచూచెను. విప్పగనే జానకి కోమలహస్తముతో వ్రాసిన యక్షరములు కాన్పించెను.

అందిట్లుండెను:

"మోహనా!

నావివాహవిషయమై నీకిదివఱలోఁ జెప్పుటగాని వ్రాయుట గాని లేదు. ఈసందర్భమున నీమన స్సెట్లుండునో నాకుఁ దెలియును. నీవుపొందినంత హృదయావేదన నేనును బొందితినిగాన నీబాధ నేను గ్రహింపఁ గల్గితిని.

కాని కొండొకకారణమున నాహృదయము రాయిఁజేసి కొంటిని. అమ్మసంగతి నీవెఱుంగుదువుగదా! ఆమె ప్రచండక్రోధానలమున కాఁగలేక యట్లొనర్చితిని.

అయినప్పటికిని నాహృదయమునమాత్రము మార్పు లేదు సుమా! నాభౌతికదేహమునుమాత్రమే యానూతనవరుని స్వాధీనము గావించితిని. అతఁడు దానికే మంగళసూత్రమును గట్టెను. హృదయము మాత్రము నీదె. దానికి మంగళసూత్రము నాఁడే నీవు కట్టినావు. అందుచే మనకిఁక నావిషయమున విచారము వలదు. ధీమంతుఁడవగు నీకు విస్తరించి చెప్ప నవసరములేదు.

నీవు మఱల నెప్పటియట్లనే యుండుము. ముఖభావమునందేమి, చర్యలయందేమి, నీహృదయమును గనుపఱుపకుము. సెలవులిచ్చిన తోడనే రమ్ము. అమ్మ యిప్పటికిని నీకు మాతృసమానయగు మేనయత్త! తక్కిన విషయము లన్నిట నీకామె లోటుజరుగనీయదు. కనుక దయయుంచి వెంటనే రమ్ము.

ఇట్లు ప్రేయసి,
జానకి."

మోహనరావునకు సెలవులనిచ్చి వారమైనది. 'విజయవాడకు వెళ్లుటకు నిశ్చయించుకొనెను. రైలెక్కి విజయవాడస్టేషనులో దిగి బండిచేసికొని యింటికి బయలుదేరెను. అతనిహృదయ మెందుచేతనో కాని వడిగఁ గొట్టుకొనసాగెను. ఇప్పుడు తాను జూడఁబోవు జానకి మునుపటిజానకి కాదు! వివాహిత; పరకాంత. అట్టిజానకిని మోహనుఁడు చూడఁగలఁడా? ఎట్లైనను దప్పదు. హృదయమును గుదుటఁబెట్టుకొనఁ బ్రయత్నించెను. కార్యము విఫలమయ్యెను. బండి చంద్రభవనమును సమీపించెను. సమీపించిన కొలఁది హృదయము మఱింతవేగముగఁ గొట్టుకొనసాగెను. చంద్రభవనముఖ ద్వారమున బండి నిలచెను. మోహనునకు శరీరము కంపింప మొదలిడెను. బండినుండి దిగవలసివచ్చెను. దిగుటయెట్లు? దిగిన జానకి కంటఁబడునేమో. అయినను, దిగుటతప్పదు. ఎట్టకేలకు బండినుండిదిగెను. వీధి గుమ్మము తెఱువఁబడియుండెను. అట నెవరును లేరు. అతఁడు లోపల బ్రవేశించెను. అక్కడ నెవ్వరును గాన్పింపలేదు. బండివానికి అద్దె నిచ్చి పంపివేసి, సావడిలో నిటునటు జూచుచుండెను. ఎవరు ముందుఁ గంటఁబడుదురో–జానకియో– మేనత్తయో? ఎవరు గాన్పించిన నెట్లు ప్రవర్తింపవలయునో? అతని కేమియుఁ దోఁచుటలేదు.

ఇంతలో దొడ్డిలోనుండి యొకవ్యక్తి తనవైపునకు శరవేగమున వచ్చుచుండెను. మోహనునకుఁ గండ్లు చీకట్లు గ్రమ్మెను. నిస్తబ్ధుఁడై పోయెను. ఆవ్యక్తి పరుగునవచ్చి, యాతనిఁ గౌఁగిలించుకొనియెను. ఆవ్యక్తి మనజానకియే. ఇది మూఁడవకౌఁగిలింత! జానకీమోహను లిప్పుడీలోకమున లేరు.

కొంతసేపటికి వారికి మెలఁకువవచ్చెను. మోహనరావు, తన్నుఁ గౌఁగిలించుకొనినవ్యక్తి జానకియని తెలిసికొనెను. ఇంతవఱకు నెవరి యెదుటఁబడుట కాతఁడు భయమొందుచుండెనో, ఆమెయేయామె! ఆమె పరకాంతయని తనకుఁ దెలిసియున్నను కౌఁగిలి విడిపించుకొనలేకపోయెను. వెంటనే వారిరువురును గన్నీటిసెలలఁ బ్రవహింపఁజేసిరి.

పొరిగింటికేగియుండిన కామేశ్వరమ్మగారు వచ్చి మోహనరావును గుశలప్రశ్నల నడిగిరి. వానికన్నిటికిని మోహనరావు సరియైన సమాధానము నిచ్చెను. తనహృదయభావము నామెకుఁ దెలియనీయక, యెప్పటియట్లనే మెలఁగుచుండెను.

ఒకనాఁటిసాయంకాలము, కామేశ్వరమ్మగారు పొరుగింటికి, జనిరి. జానకీమోహనులిద్దఱు నలవాటుప్రకారము విహారమేగిరి. నేఁడు నౌకావిహారము సేయఁదలఁచిరి. వారికొక చిన్ననావ గలదు. అందులో వారిరువురుమాత్రమే యెక్కి, వారే నౌకను నడపించుకొని నదీగర్భమునకు బయలుదేరిరి.

కృష్ణవేణీస్రవంతి తేఁగరటములతోఁ బ్రశాంతమై యుండెను. మలయమారుతము మెల్లన వీచుచుండెను. జానకీమోహను లధిష్ఠించిన నౌక, రాజహంసవలె నొయ్యారముగఁ బోవుచుండెను. ఆకాశమున మేఘము లక్కడక్కడ నుండి చూపరుల కానందమొదవించుచుండెను. పశ్చిమాద్రినున్న లోకబాంధవుఁడు తన సంధ్యారాగము లంబరవీథి వెదఁజల్లి యామేఘమాలికలకు వింతశోభఁ గల్గించుచుండెను. ఆసంధ్యారాగపుటెండలోఁ బ్రకృతియంతయు నవజీవనము గాంచినట్లుండెను. నావ నడచుచుండెను.

భానుఁడు పడమటఁ గ్రుంగిపోయెను. అరుణకాంతు లస్తమించెను. నలుఁగడలఁ జీకట్లలముకొనుచుండెను. ప్రకృతి నిశ్శబ్దముగనుండెను. నావ నడచుచునే యుండెను.

జానకి తానువేయుచున్న తెడ్డు నాఁపివైచి తనయొడిలో దాఁచియుంచిన రివాల్వరును బైకిఁదీసెను. మోహనుఁ డది చూచి తానుగూడ తెడ్డునాఁపివైచెను. జానకి మందహాస విలసితవదనముతో మోహనుని ప్రక్కఁజేరి కూర్చుండెను. నావ నడుపుట నాఁపివైచిరి. అది నదీగర్భమునఁ దనదారిఁ బోవుచుండెను.

"మోహనా!" యని జానకి యప్రయత్నముగ ననెను.

"జానకీ!" యను ప్రత్యుత్తరముగూడ నప్రయత్నముగనే వచ్చినది. వారిరువురి మృదుమధురస్వర మాకృష్ణవేణీతరంగమాలికలపైఁ దేలియాడెను.

"ఇదిగో రివాల్వరు, అందికొనుము, ముందునన్ను–తరువాతనీవు."

"కాదు, కాదు, ముందు నేనే, తరువాత నీవు.

"హృదయేశ్వరుఁడవగు నీకన్నముందు నేఁబోయినఁగాని నాకు ముక్తిలేదు".

"జానకీ! నాచేతు లాడకున్నవి. ఆ—అయ్యో!"



“అమ్మా, జానకీ! నాయనా, మోహనా! నేను బోయివచ్చెదను.”—పు. 197



ది”—పు. 198



“ ఇదిగో రివాల్వరు, అందికోనుము, ముందు నన్ను-తరువాత నీవు ”—పు. 200

జానకి క్షణమాలోచించెను. చివర కొకయుపాయము దోఁచెను. నౌకయింకను నదీగర్భముననే యున్నది. క్రింద నఖాతమగులోఁతు. జానకి తనరివాల్వరుతో నావయొక్క గర్భమున గురిచూచి "తల్లీ! మమ్ము నీగర్భమున భరించినందులకు నిన్నుఁ గూడ మాతోడఁ దీసికొనిపోవలసి వచ్చినది. ద్రోహమునకు క్షమింపుము" అని ప్రేల్చెను. వెంటనే రెండుమూఁడుకన్నములుపడెను.

నౌకలోనికి నీరు గ్రమ్ముచుండెను. జానకీమోహనులు గంభీర హృదయులై కూర్చుండిరి. ఒకరినొకరు కౌఁగిలించుకొనిరి; ఒకరినొకరు ముద్దుగొనిరి; కండ్లనుండి కన్నీరుఁగార్చిరి. అదియే కడసారికౌఁగిలింత! అదియేకడసారిముద్దు! అదియే కడసారికన్నీరు! ఆహా! ఆకౌఁగిలి. ఆ ముద్దు; ఆకన్నీరు: ఎంతపవిత్రములైనవో కదా! ఆక్షణకాలముననే వారనుపమానందముగూడ ననుభవించిరి.

కౌఁగిలి వీడనేలేదు. శిరములు వంచిరి. పరమేశధ్యానమునఁబరవశులైరి. నౌకనిండుగ నీరెక్కినది. ఒక్కపెట్టున నానౌక తనతో నాజానకీమోహనుల నాకృష్ణవేణీగర్భమునకుఁ దోడ్కొనిపోయెను. పైన నేమియునెఱుఁగనట్లు కృష్ణవేణి మెల్లగఁ బ్రవహించుచుండెను.



భీష్మప్రశంస

మండలేముల వేంకటశాస్త్రిగారు, బి. ఏ. ఎల్. టి.

కారణ జన్ముండై గం, గారమణీమణికిఁ గన్నకడుపై, ధీరో
దారుండై, జితశాత్రవ, వీరుండై మెఱసినాఁడుభీష్ముండిలలోన్.

సీ. భుజవిక్రమక్రమస్ఫురణచే నెవ్వాఁడు
భార్గవరాముగర్వం బడంచె
వేదాంతశాస్త్రార్థ విజ్ఞానమున నెవ్వఁ
డయ్యుధిష్ఠిరు సంశయములఁబాపె,
సాత్త్వికప్రజ్ఞాప్రశస్తిఁ బాండవులకుఁ
బలికెను నిజవధోపాయ మెవ్వ,
డమనస్కరాజ యోగారూఢి హృత్పద్మ
మున నిల్పెఁ బరమాత్ము ననఘుఁడెవ్వఁ

తే.గీ. డుత్తరాయణ పుణ్యకాలోదయమ్ము
దనుకఁ బ్రాణములను మేనఁ దాల్చె నెవ్వఁ
డతఁడు వొగడొందు; శంతనుసుతుఁడు ఘనుఁడు
పుణ్యచరితుండు నవతార పూరుషుండు.

క. జితమన్మథవిగ్రహుఁ డం,
చితమతి వేదాంతశాస్త్ర సిద్ధాంతములన్
మతియుతుఁడు బ్రహ్మచర్య,
వ్రతదీక్షాపరుఁడు సుజన వంద్యుఁడు ఘనుఁడున్.

ఉ. సాయకతల్పమందు దివిజస్తుతలీలఁ దనర్చి మానియై
గాయమువాయఁబూని యుదకమ్మును గ్రోలుచు గాలిఁ బీల్చుచున్
పాయని ప్రేమ, ధర్మజు నపాస్తమనోవ్యథుఁ జేసి చేరె గాం
గేయుఁడు సత్వరమ్ము మదిఁ గీలితవిష్ణుపదాబ్జభక్తుఁడై.

క. "నా యిచ్ఛవచ్చినప్పుడు, వాయుదు నీతనువు" ననుచుఁ బల్కిన ధీరుం
డేయుగమునఁగలఁడే గాం,గేయుండొక్కరుఁడు దక్కఁగీర్తింపంగన్

సీ. పుణ్యుఁడై భక్తాగ్రగణ్యుఁడై నారదు
మించినాఁడు ప్రశస్తిఁ గాంచినాఁడు,
దాంతుఁడై, విమలసుస్వాంతుఁడై పరమవే
దాంతుఁడై మునివృత్తిఁ దాల్చినాఁడు,
మాన్యుఁడై శౌరిసన్మాన్యుఁడై సహజసౌ,
జన్యమ్ముఁ బలుమారు చాటినాఁడు,
జ్ఞానియై బ్రహ్మవిజ్ఞానియై సనకాది
జ్ఞానమూర్తులఁ బోలఁ జాలినాఁడు

తే. గీ. భీష్ముఁ డని సురలెల్లరు వినుతిసేయ
బిరుదుమగఁడన ధరణిలోఁ బరగినాఁడు
జనకు మెప్పింప సద్బ్రహ్మచర్యమూని
వరముఁ గొనినాఁడు స్వచ్ఛందమరణమునకు.

గీ. బ్రహ్మచర్యాశ్రమంబున వఱలుచుండి
క్షత్రియుండయ్యు; సద్విజాశ్రయములైన
నాల్గుపురుషార్థములఁ బొందఁగల్గినాఁడు
తరమె యాతనిమాహాత్మ్యగరిమఁ బొగడ.

చ. జనకునియట్ల బాహుబలసంపదయున్, మఱి తల్లివోలెఁ బా
వనసుచరిత్రమున్, గురునిభంగి మునీశ్వరవృత్తి నొంది, నె
మ్మనమున భక్తిమార్గముఁ గ్రమంబునఁ బూనుచుఁ గర్మయోగియై
జనకుని మించి యొప్పెనట జన్మము లిట్టివి యెందుఁగల్గనే?

గీ. బాహుబలమును, సలలితవ్రతము బుద్ధి
వైభవమ్మును నిష్కామభక్తియుక్తి
జ్ఞానవైరాగ్యములు మించు శాంతనవుఁడు
భారతీయజనాళి హృత్పద్మముల వ
సించి దేశభక్త్యుదయముఁ గల్పించుఁగాత!

జీర్ణవస్త్రములు

పోడూరు రామచంద్రరావు గారు, బి. ఎ.,

(‘క్లేర్ థారన్‌టన్’ను అనుసరించి)

౧

ఎక్కడచూచినా అవియే. గది అంతా వాటితో నిండిపోయింది. కుర్చీలమీద, బెంచీలమీద, తలుపుల మీద వ్రేలాడుతున్నాయి. అన్నీ, చీరలు, జాకెట్లు, గౌనులు, వోణీలు- పట్టువి, ఊలువి, నూలువి- వింతవింత రంగులతో, వివిధములగు అల్లికపనులతో- ఎఱ్ఱవి, పచ్చవి, ఊదావి, మబ్బువి, రోజావి, తెల్లనివి, పువ్వులవి, ఇవి అవి, అనిచెప్ప వీల్లేదు. ఆగదిలో ఎక్కడచూచినా కుర్చీలూ బెంచీలూ, తలుపులూకూడా చివురుజొంపముల్లాగు, పూతపూసినట్లు, విరాజిల్లుతున్నాయి. వాటిమధ్య, మేటి రోజాలాగ, వనసుందరిలాగ, వనసుందరి కూర్చుంది తన విశాలనేత్రములతో వాటి నుపలక్షిస్తూ.

“ఇదిఉద్యానవనం లాగుంది. అక్కడక్కడ వాడిపోయిన పువ్వుల్లా, యీరంగులు వెలిసిపోయిన పాత దుస్తులున్నాయి. “పిన్నీ! నాకిన్ని బట్టలున్నాయనే ఎప్పుడూ గోచరించలేదు సుమీ!” అన్నది.

“నీకు దుస్తులమీద మమకారం ఎక్కువ. చూసిందల్లా కొనేస్తావు. ఇంతవఱకూ నీవొక్కతెవే మిగిలావు. మీఅమ్మ పోయినప్పట్నుంచీ నాకు పిల్లల్లేకపోవటంచేత కళ్లల్లో పెట్టుకొని పువ్వులా పెంచుకుంటూ కావాలన్నదాన్నల్లా కొని యిచ్చాను. ఇక ముందు నాయీవిమెవరిక్కావాలి ? మహారాజులాంటివాణ్ణి పెళ్లాడుతున్నావు. కావలసినంత డబ్బు. కావలసినన్ని దుస్తులు. కావలసినన్ని నగలు. ఈపాతవాటి నిక చూడనక్కర్లేదు. ఇక ఫీన్నేంచేస్తావు?” అని యశోద అడిగింది.

“బీదవాళ్ల కిచ్చేస్తా. పాపం మనసీతకు బట్టలంటే ఎంతో మక్కువ. కాని తల్లితండ్రులు బీదవారు కావటంచేత కొనిపెట్టలేరు. వీటిని దాని కిచ్చేద్దామని ఉంది” “సరే నీయిష్టం. నాకిక పని ఉంది. పోతాను” అని యశోధ వెళ్లిపోయింది.

వనసుందరి నిజంగా వనసుందరే. ఆవిణ్ణి మించిన అందగత్తె లావూళ్లో లేరు. అది నవ్వుతూంటే పువ్వులు వర్షించినట్లుండేది. ఆగుండ్రనిముఖమూ, ఆసోగకన్నులూ, ఆఅమాయకత్వం, ఆ ఒయ్యారమూ చూచి ఆనందించని వాళ్లు లేరు. పిల్లలతల్లులందరూ “మాకోడలైతే బాగుండును” అనుకునేవాళ్లు. యువకులలో “దాని పెళ్లాడితే” అని నీళ్లుమ్రింగనివాళ్లు లేరు. నడుస్తూంటే హరిణశాబకములా ఉండేది. దారిని పోతూంటే లక్ష్మిలా ఉండేది. పాపం! వనసుందరి తలిదండ్రులు చిన్నప్పుడే గతించారు. పింతల్లి, యశోద దాన్ని గారాబంగా పెంచింది. పింతండ్రికి అదంటే పంచప్రాణాలున్నూ. దానికి కొనిపెట్టని వస్తువుల్లేవు. కుట్టించని దుస్తుల్లేవు. ఒకనాడు మాలతీలతలాగు,ఒకనాడు రోజాపువ్వులాగు, ఒకపొద్దు చంపకమట్లు ఒకసమయంలో మందారపువ్వను కొనేలాగ, వింతవింత దుస్తులతో అది మిలమిలలాడుతూంటే ఎంతో చక్కగా ఉండేది. ఆమెకిప్పుడు యౌవనం అంకురించింది. మన మోహానుడు పెళ్లిసంబంధాలు వెతుకుతున్నాడు. ఆ గ్రామానికి మొఖాసాదారు బాలీబాబు. వానికినలభైవత్సరములువయసు. విశేషించి, అందకాడుకూడా కాదు. ఇంచుకస్థూలకాయుడు. వాని కిచ్చి యీపువ్వును, కాకిముక్కుకు దొండపండులాగ కట్టాలని మన మోహానుడు ఊహిస్తున్నాడు. దీనికికారణం బాలీబాబు కున్నడబ్బే; డబ్బుచేత సుందరికి అన్నీ లభిస్తాయనిన్నీ, దానికి కావలసినవన్నీ కొనుక్కుంటుందనిన్నీ మోహాను డనుకున్నాడు.

సుందరి యశోదను తల్లిలా చూసుకునేది. ఆవిడకు కావలసిన పనులన్నీ చేస్తూ సహాయకారిగా ఉండేది.

యశోదానిష్క్రమణానంతరం, సుందరి దుస్తులు చూచుకుంటూ కూర్చుంది. ఇంతలో దానికళ్లల్లో కాంతి తొలగిపోయింది. తల వంచుకుంది. ఈపాతబట్టలు దాని

కేదో పూర్వస్మృతి కలిగించాయి కాబోలు. దానికి విచారం ఉదయించింది. ఆలోచనా ప్రవాహాలో పడి కొట్టుకొని పోతూంది సుందరి.

ఇంతలో ఎవరో తలుపు తట్టినట్లు విన్నది. "రావచ్చు" అన్నది. ఒక యువకుడు లోన ప్రవేశించాడు. అతడు పొడగరి. సరుకుచెట్టులాగు, ఈతచువ్వలాగు, బక్కపలుచని శరీరము. పాతబట్టలయినా శుభ్రంగా ఉన్నాయి కట్టుకున్నవి. శరీరము చామనచాయది. కన్నులు తేజోవంతములైనవి. మొత్తముమీద అందగాడనే చెప్పవచ్చు. అతనిది నవ్వుముఖము. నవ్వుతూంటే చంద్రునివికాసంలా ఉండేది. చూచినవాళ్ల మనసు పరవశం అయిపొయ్యేది. అతడు లోనికి రావటంతోనే సుందరి లేచి గంతువేసింది. అతని ఆగమనం ఆశ్చర్యం కలిగించింది కాబో లామెకు.

"శరత్తూ! నువ్వా! బాలీబాబుతో పట్నంపోయావనుకున్నానే." అన్నది నెమ్మదిగా.

శరచ్చంద్రుడు బాలీబాబు పినతండ్రికుమారుడు. "నిజమే. వెళ్లాను. కాని బాలీబాబు, కొంచెం పనిమీద పంపగా వచ్చాను. ఈగొడవంతా యేమిటి? ఈలాదుస్తులు పరిచావేమిటి? తొడిగి చూస్తున్నావాయేం? "అని నలువంకలా చూస్తున్నాడు శరత్తు. కొంచెం ముఖం చిట్లించి" తొడుక్కోవటం ఏమిటి పాతగుడ్డలు.? ఎవళ్లైనా బీదవాళ్ల కివ్వాలని చూస్తున్నా. కూర్చో! ఆకుర్చీలోవి బల్లమీదపడెయ్యి" అన్నది. "ఓహో! ఆలాగా, సరే, నీపని నీవు చూసుకో. అయితే వీని నిచ్చేస్తున్నావూ?" అన్నాడు.

సుందరి ఒకరోజాపరికిణీ చూస్తోంది. తల పంకించింది.

"ఆ! అది నాకు జ్ఞాపకముంది." అంటూంటే వాని కళ్లు అపూర్వకాంతిని వెళ్లగ్రక్కుతున్నాయి. "ఔను! దాన్ని నేనెఱుగుదును. నాడు వనభోజనాలప్పుడు తొడుక్కున్నదే కాదూ? అప్పుడే మనం మొదటితభా కలసికోవటం."

"అవును. ఆవేళ దీనికి ద్రాక్షపళ్ల మఱకపడింది. పొరపాటున పళ్లెంమీద కూర్చున్నాను."

"అప్పుడు నామీద కోప్పడక ఆపళ్లెం నేనే అక్కడ మఱచిపోయినా, పోనీ [illegible] ఇది అసలు ఎఱ్ఱనిదే. ఇంకొంచెం ఎఱుపెక్కింది. ఇదొహ అందం," అన్నావు. "అప్పటినుంచీ నువ్వంటే నాకెంతో ప్రేమ"

"అంటే నీకు అందంఅంటే తెలియదన్నమాట. నాఅందం నీకు ప్రేమకలిగించకపోయినా, ఏదో నిర్లక్ష్యంగా అన్నమాటే నీకు ప్రేమకారణం అయింది కాని నాకు లోపల చాలా కోపంగానే ఉంది. అంత విలువైన చీర ఇప్పుడు కాసుకూడా చెయ్యదు. అదేకాక వెలిసిపోయింది కూడాను" అని నిర్లక్ష్యంగా జవాబిచ్చింది.

"అయితే దీనికి ఐదువరహాలిస్తా," అన్నాడు. నిశ్చలంగా ఆమె అతనికేసి ఒకమారు చూచి మళ్లీచూడ్కిత్రిప్పుకుంది.

"ఛీ! ఊరుకో" అని మందలించింది సుందరి "లేదు. వేళాకోళం కాదు. నిజంగా ఇస్తాను" అని లేచి చీర పైకి తీశాడు. "చూడు. ఇది చాలా పాడైపోయింది. అంచులు పూర్తిగా."

"ఛీ! వూరుకో" అని నవ్వుతూ కసురుకొన్నది.

"పోనీగాని ఏమంటావు? ఆచీర"

"కాదు, వోణీ!"

"సరే. ఎదో ఒకటి. దీని కీపేరని ఎవరు బొడ్డుకోసి పేరెట్టారు? ఆచర్చ యెందుకులే. ఐదువరహాలు చాలా లాభసాటిబేరం. ఇంకొకళ్లు దీనిలో సగంకూడా యివ్వరు. సుందరీ! జ్ఞాపకం ఉందీ. "ఎక్కడున్నారు. మళ్లి చూడవస్తా"నన్నా నావేళ. అంటే నువ్వు కోకిలస్వరంతో "పిన్నీ నేనూ చాలా సంతోషిస్తాం" అని మారుపలికేవు.

"పిన్నీ నేనూ" అంటూ నవ్వాడు కొంచెం. "నువ్వు."

"అప్పుడు నేను మావాళ్లయింట్లో ఉన్నా, మాధవీకుటీరంలో" అన్నా. "ఎంత చక్కని భవనం! కాదూ? ఈవూదాచీర మాసీతకు చాలా బాగుంటుంది" అన్నది.

౨

శరచ్చంద్రుడు ఆగులాబీచీర ముడతతో అవకతవకగా మడిచి బల్లమీద పెట్టాడు. ఊదాచీరవంక చుడడం మొదలుపెట్టాడు.

"ఉహు! సీత తన కిదిబాగుండదనుకుంటుందని నాభయం. అధి దాని వర్ణముకు సరిపడదు" అన్నాడు.

"నువ్వుకూడా, పాపం, సీతకి మల్లే పేదవాడవైతే రంగులు, సరిపోవడం, అందాలు, ఆలోచించవు. నేను." అంటూ విచారంగా పలికింది.

"నిజానికి నాకో బీదచెల్లెలుంది. దానికీచీర బాగుంటుంది. అది చాలా పేదరాలు. వీథిముఖమేనా చూడదు పాపం."

"ఎందుచేత?" అని అడిగింది సుందరి.

బుజాలెగరేస్తూ "వీథిలోకి చూస్తే ఏమొస్తుందో ఏమాశపుడుతుందో అని భయం దానికి. ఈఊదాచీరకు పదిరూపాయిా లిస్తాను."

"ఊరుకుందూ! ఏమన్నా పిచ్చిపట్టిందా ఏం. నీకీలాంటి చెల్లెలుందని నేనెప్పుడూ వినలేదే.?" "అవును. పేద బంధువులను గూర్చి యెవరు వింటారు? అది ప్రపంచ సరణి. గొప్పవాళ్లను గూర్చే ఆలోచిస్తూంటారు. మావాళ్లంతా" అని సాభిప్రాయంగా చూస్తూ "పదిహేను వేలరాబడిగలవాళ్లే ఉంటారాయేం?" అన్నాడు. "పాపం యీపిల్ల-" ఆలాంటిపిల్ల ఉందని నేను నమ్మను" అని నిశ్శంకగా సుందరి అనేసింది.

"పాపం తనస్థితి యీలాంటిదని అదే నమ్మదు. నేను చెపుతూన్నట్లు ఆపిల్ల పాపం తన సవతితల్లికి చాకిరీ ఎప్పుడూ చేస్తూండాలి.

"సవతితల్లా?"

"ఔను! తల్లి చిన్నప్పుడే పోయింది. తండ్రి ఇంక పినతండ్రితో సమానంకదా. దానికితోడు సవతితల్లి పోరు. చాలావిచారకరమైనసంగతి. అన్నట్టు ఆతోపు చీర" అని కొంచెం సిగ్గుపడ్డాడు. శరత్తు సుందరి కుర్చీలోంచి తీసిన తోపుచీరకేసి చూస్తున్నాడు! "ఆనాటి సాయంకాలం మనము సముద్రం దగ్గిరకి పోయినప్పుడు కట్టుకున్నావుకాదూ? మనమిద్దరమే వెళ్లాం. పిన్నపిన్ని రావాలనుకుందిగాని మన అదృష్టంచేత తలనొప్పి వచ్చిందావెకు. వనమూ! ఆసాయంత్రం! ఆహా! నేను నాజన్మలో మరువలేను సుమా!"

"ఔను!" అని ఆమె కాస్త సిగ్గుపడింది. ఆమె ముఖం జేవురించింది "మన మిద్దరం చిన్నపిల్లల్లాగు ఆడుకున్నాము కాని నాకాదినములింక,— తలుచుకోవడం యిష్టంలేదు." అని మెల్లగా "బట్టలు ఎంతసౌందర్యం కలిగిస్తాయో? కట్టు, జుట్టు, బొట్టు, అన్నారు"

"అప్పుడు నన్ను ముద్దెట్టుకున్నావు. ఆకెరటాలు—" అని ఆవేశంతో అంటున్నాడు.

తన మనోభిప్రాయం దాచుకోటానికి ప్రయత్నిస్తూ "నిజానికి" అని వేళాకోళంగా "అప్పుడు చాలా భయంవేసింది. సముద్రం చాలా భయమైందే" అన్నది. "అప్పుడు సూర్యుడస్తమిస్తున్నాడు. అతని బంగారు చాయలు అద్దంలోవలె నీటిలో ప్రతిఫలిస్తున్నాయి. ఒకవంక చంద్రబింబము ఆకసమున తెల్లమచ్చవలె కళావిహీనమై కనబడుతూన్నది. నీశిరోజము లాబంగారుచాయలో బంగారువలె మెఱసిపోయాయి. ఆహా! ఎంత చక్కనిసమయం. ఎంత ఆనందకరమైన సమయం. ఆలాంటికాలం మళ్లీ వస్తుందా? ఒకమూలనుంచి గట్టుమీదనున్న ఆకాశ మల్లిపూలవాసనతోకూడిన వాయువులు వీతెంచుతూండడం; ఒకవంక సముద్రగానం; ఒకప్రక్క-"

"అబ్బ! నాకాలం అంతా పాడుచేస్తున్నావు. నాపనికభ్యంతరం కలిగిస్తూన్నావు. నీధోరణి అంతా కవిత్వంగా మారిపోతోంది. నీకవిత్వం వినటానికి పనిలేనివాళ్లెవ్వరైనా ఉంటే బాగుండును. నాకు-"

"చాలా విచారంగా ఉంది. సుందరీ! నేనిక నీపనికభ్యంతరపెట్టను." అని మౌనము ధరించి కూర్చున్నాడాతడు. ఒకటి తరువాత ఒకటిగా సుందరి గుడ్డలను మళ్లీ పరీక్షిస్తోంది.

3

"అది ఆకుపచ్చవోణీకాదూ?" అని అడిగాడు. "లంగా."

"ఏమైతేనేం, అదికట్టుకుంటే కొంతమంది చాలా అందంగా కనబడతారు మొగాళ్లకి. కొందరు పురుషుల ఒళ్లు పరవశం అవుతుంది. మోహజనకంగా ఉంటుంది. నాడు మీామేనత్తగారింట్లో నిన్ను చూస్తే నాకాలాగే అయింది. ప్రత్యూషకాలము పక్షులకలకలములు శీతలమందవాతపోతములు మల్లెపూలఘుమఘుమ ఆలాంటి సమయాలు మళ్లీ వస్తే."

"అవి మాకు సెలవుదినాలు." అని విసుగుతో "కొంచెం జరుగుదూ" అన్నది.

"జరిగే ఉన్నా. కాని నాటి ఉదయం"

"ఉహు! ఈదుస్తులనుగూర్చి ఆలోచింతాం. అది సీతకు పొడుగౌతుందేమో. అదీకాక దానికీలాంటి పసుపుపచ్చ నచ్చదేమో"

"పసుపుపచ్చదా? అలాంటిది తొడుక్కున్నవాళ్లెవరో—ఉహు! అది సీతకు బాగుండదు. మాచెల్లెలు, దానిపేరేం చెప్పాను?"

"ఆ, చూచావా! ఆలాటిదాన్ని సృష్టిస్తూన్నావన్నమాటే" "అదే సృష్టింపబడింది. పాపం. నీవే దానిలాగ రాత్రింబగళ్లు విసుగూ విరామం లేకుండా పని చేస్తూంటే"

"ఏం? పాపం? కాసంత తీరికా లేదూ?"

"తీరికా?"

"అంతపనా?"

"దానిసవతితల్లి దాన్ని ఒక్కక్షణం ఊరుకోనివ్వదు. ఏదో ఒకపని కల్పిస్తూంటుంది. పోనీలే. దానిమాటకేం. అది నువ్వు మునుపు పూలుకోసుకోటానికి దేవాలయంలోకి తొడుక్కొచ్చే దానవుకాదూ?"

"అవును, అపుడు పచ్చలంగాలు తొడుక్కునేవాళ్లు. ఇప్పుడు అవి మోటయిపోయాయి. వాటిముఖం ఎవళ్లూ చూడరు."

శరత్తు ఇంతలో ఒక గోధుమవన్నె జాకట్టు తీసి చూస్తున్నాడు. వాని ముఖమునందు పూర్వస్మృతిచే కాబోలు చిర్నగవు తాండవించింది.

"వనా! ఆదినాలు జ్ఞాపకం ఉన్నాయా? ఆసరోవరంచెంత పూలతోటలో, ఆగులాబులూ, ఆమాలతీలతలూ, ఆసంపంగిపొదలూ, ఆలేమావిగున్నలూ, వాటిమధ్య నీవొక రోజాపువ్వులాగు, వనసుందరల్లా, మధుమాసలక్ష్మా అన్నట్టు, నీదగ్గర ఆలక్ష్మిని ఆరాధిస్తూన్న భక్తుల్లాగ నేను, మనమిద్దరమూ, చిలుకాగోరింకల్లాగ, జంటమావిగున్నల్లాగ, మసలుతూన్నపుడు ఒంటిగా, జంటగా, ఆహా! ఆసమయం వేరు; మన భావవృత్తము వేరు. మన-"

"ఏమిటీప్రసంగము." అని కంపితస్వరంతో "అదంతా స్వప్నావస్థ" అంది.

ఆమెకేసి అతడు చూశాడు. వారిచూపులు ఏకీభవించాయి. అతనిచూపులు ఆమెచూపులను అరికట్టాయి. తనచూపులను మరల్చుకుందామని విశ్వప్రయత్నం చేసింది సుందరి. కాని లాభంలేకపోయింది. ఆమె చెక్కిళ్లెర్రవారినాయి. ముఖమున ముచ్చెమటలూ పోశాయి. వివర్ణత కలిగింది.

"శరత్తూ! ఈప్రస్తావనవల్ల ఏంలాంభం. ఆరోజులు గడచిపోయాయి. ఆదశమారిపోయింది" అన్నది.

"ఏంమారింది. ఎందుకు మారింది. సుందరీ! మనలో నొకరు మరణిస్తేనేగాని అవిమారిపోలేవు. మనప్రేమ ఆలాంటిది గనుక" అన్నాడావేశంతో.

"నీ వల్లా అనటానికి అధికారంలేదు."

"ఏం? అధికారమా? ఎందుకు లేదు. అది యిచ్చేవారెవరు? నీవేకా" అని లేచి నిలబడ్డాడు. చేతుల్లో జాకెట్టుంది. యువకుడు, పొడగరి, బలష్ఠుడు. విశాలమైన కళ్లు. నూనూగుమీసాలు. మొగము జేవురించింది. కన్నులు ప్రకాశిస్తూన్నాయి. "నీవు నన్ను ప్రేమిస్తూన్నావు కనుక. ఆలాకాకపోతే నేనిల్లామాట్లాడకపోయేవాణ్ణే. ఆబుంగముఖం, బడుగుదేహం, పదిహేనువేల రాబడి, అన్నీ ఉన్న బాలీబాబును పెళ్లాడనిచ్చేవాణ్ణే. వానికి నలభైయేళ్లు వయస్సు. ఎప్పుడు చూచినా అస్వస్థత. విచారిస్తూన్న ముఖవికాసం. ఆలాటి పిసినిగొట్టు ఇదివరకు పృథివిలో పుట్టలేదు. కాని, నీవు నన్ను ప్రేమిస్తున్నట్లు ఎఱిగియుండిన్నీ ఆలాటివాణ్ణి చెట్టపట్టడానికి ఏలా ఒప్పుకోమన్నావు చెప్పు? సుందరీ! నాప్రణయసుందరీ! నీకు నాతో సంసారసుఖంలభించేటట్టు వానితో ఉంటే లభించదని నాకు పూర్తిగా తెలుసు. ఈఅదనులో ఊరుకోవడం నాకు భావ్యంకాదు. అది దారుణం. నేనాలా చేయలేను. చూస్తూ ఊరుకోడం నాశక్యంకాదు. నేను-"

"శరత్తూ! మతిపోయినట్లుంది. ఇది తప్పని తెలియటలేదూ?"

"ఒకవారంలోగా డబ్బుకోసం తగనిపెళ్లి చేసుకోబోతున్నావని."

ఆమెదేహం కంపిస్తోంది. ముఖం వెలవెలలాడుతూంది. మాట రానటం లేదు. వానిని తేరిపార చూచింది. అంతలో, ఏలాగో, అతడాగోధుమరంగుజాకెట్టును కావలించుకోటం—ఆదృశ్యం—ఆమెకోపాన్ని, ధైర్యకవ

చాన్ని ఒక్కమారు సడలించేసింది. “శరత్తూ! నిన్నేమీ అనను. నువ్వీవాళ అసందర్భంగా మాట్లాడుతూన్నావు” అంది నింపాదిగా. “ఆశరత్కాలమందు, ఆపుచ్చపూవు లాంటి వెన్నెట్లో, మనమిరువురమూ ఉల్లాసంగా ఉండేటప్పుడు—ఈలా అసంబద్ధంగా, అసందర్భంగా మాట్లాడేనా? బాలీబాబు రాకకు పూర్వం, తన ధనసంచులతో నిన్ను మభ్యపెట్టడానికి. పూర్వం, నేనాలా ఉన్నానా?”

సుందరిచేతులు వణకుతూన్నాయి. బాలీబాబు తన వ్రేలికితొడిగిన వజ్రపుప్రధానపు ఉంగరం తళుక్కని విద్యుల్లతలా మెఱిసింది.

“సుందరీ! నువ్వు బాలీని పెళ్లాడకూడదు. అతని స్థూలకాయాన్ని గుఱించి నేనేమీ చెప్పను. కాని అది మాత్రం వాస్తవం. ఎంతలావు. ఎంతవలయం, రోజుకి రోజూ, వీలయినంతవఱకూ, అన్నివిధాలా బలుస్తూన్నాడు. ఇంకా బలుస్తాడు. పదిసంవత్సరాల్లో ఎంతలావౌతాడో ఊహించలేం. ఏనుగులుకూడా పనికిరావేమో అని నాఅనుమానం. దానికితోడు తిండికూడా ఆలాగే తింటాడు. అన్నీ పాడుతిళ్లే. ఆలాంటివానిని నువ్వెల్లా సహిస్తావు ? నీకు లావంటివాళ్లని చూస్తే అసహ్యం కూడానూ. అందులోనూ అందగత్తెవు. శలాకలా ఉంటావు. పాపం!”

సుందరి వానికేసి వెఱ్ఱిచూపులు చూస్తోంది. అప్పుడు శరత్తు ఎంత చక్కఁగా ఉన్నాడో, ఎంత సన్నగా ఉన్నాడో ఎంత పొడుగైనవాడో, ఎంత యౌవనంలో ఉన్నాడో, ఆలోచిస్తోంది కాబోలు. ఆశరద్రాత్రులు, ఆ వనవిహారాలు, ఆసముద్రతీరాలు, సూర్యాస్తమయసమయాలు, వినోదాలు, ఆటలు, పాటలు తలుచుకుంటూందేమో. పదేళ్లల్లో గుమ్మాలుకూడా పట్టని బాలీబాబు యొక్క బడుగుదేహాన్ని గూర్చి ఆలోచిస్తూందో; ఏమో? ఆసమయంలో ఆపడుచుపిల్ల ఊహ లెల్లాఉన్నాయో, ఎవడు చెప్పగలడు? “మనకిద్దఱికీ ఎంత బాగా అతుకుతుందో నీకే తెలుసు. కాని, నిన్నల్లా ఉండమని నేను కోరటంలేదు. బాలీబాబును చూడకముందు ఆలా చేస్తే చేశావు. అదీకాక నిన్ను మాపల్లెటూళ్లో ఉండమనిన్నీ నేనసను.” అంటూ మళ్లీ ఉపన్యాసం మొదలెట్టాడు. “అది నీ కిష్టంలేకపోవచ్చు. ఆలాగైతే అక్కఱలేదనెయ్యొచ్చు. అదికాదు. విను. నాకుద్యోగం ఇచ్చారు. మలబారు దేశంలో, ఒకలక్షాధికారికి ప్రతినిధిని. అక్కడ మనకోచక్కనిబంగాళా యిస్తారు. దాని ఫోటోకూడా చూశాను. చాలా బాగుంది. అది పడమటికనుమల దగ్గర. ఆనారికేళవనాల్లో, ఆ తేయాకుతోటల్లో, ఆయేలకిమళ్లల్లో, ఆపిల్లగాలులలో, ఆవృక్షచ్ఛాయలలో, ఆలాటి మనోహరదృశ్యాలు నీకు చాలా యిష్టంకూడాను. అక్కడ, మయూరములు నృత్యాలు చేస్తూండగా, కోయిలలు పాడుతూంటే, చిలుకలు పలుకుతూన్నప్పుడు, ఆశాంతస్థలాలలో—అక్కడ ఒకచక్కనిసెలయేరుకూడా ఉందట. నాకు విశేషం జీతం యివ్వారు. అక్కడ యీలాంటివిందులూ, విహారాలూ, ఇష్టాగోష్ఠులూ, లేకపోవచ్చు. కాని, దైవవశాన్ని నువ్వు నన్ను పెళ్లిచేసుకోటం తటస్థిస్తే, ద్రవ్యంవల్ల సాధ్యంకాని ప్రకృతిసౌందర్యము మనకి లభిస్తుంది. అది నీకే తెలుసు. ఇక బడుగుదేహపు బాలీబాబును చేపట్టితే నీవు దగాపడిపోయావన్నమాటే. నగలు, నాణెములు, దుస్తులు, గుఱ్ఱపుబగ్గీలు, తక్కినవాళ్లకు సంతోషం కలిగించినా,—తప్పకుండా కలిగిస్తాయి. నాకు తెలుసు.; కాని నీకవి నచ్చవు. కావలసినపని కాస్తా అయిందంటే, నీకు బాలీబాబు మొగుడౌతాడు. అతనిధనానికంతకీ అధికారిణివౌతావు. వెయ్యిరూపాయీలఖరీదైన పట్టుబనాతు చీరకట్టుకుని, బాలీబాబిచ్చిన పదివేలరూపాయీల రత్నాలహారం మెడకు తగిలించుకుని, రత్నకంబళాలుపరిచిన చావడిలో సోఫామీద కూర్చుని, మనసుకు హాయి లేకపోగా, లోపలిబరువు, పైబరువు సహించలేక, విచారిస్తూ, నాతోపాటు సుఖంగాఁ ఉండలేకపోతింగదా, జరిగినదానికి విచారిస్తే ఏంలాభం అనుకుంటావు. అప్పుడు మనప్రేమ యేలాంటిదో నీకే తెలుస్తుంది.”

సుందరి నిశ్చేష్టురాలై కూర్చున్నది. తల వంచుకుంది. వజ్రపుటుంగరం చూస్తూంది.

“అది—ఏమిలాభం శరత్తూ!” అని హీనస్వరంతో పలికింది. “ఏమీ? లాభంలేదూ? బాగుండదూ? వెన్నెల్లో మన ఉద్యానవనంలో విహరించటం బాగుండదూ? మల్లెపూవులపొదరిండ్లలో సల్లాపించుకోవటం బాగుండదూ? అరుణోదయాన్ని సెలయేటికి స్నానానికి పోవటం బాగుండదూ? మన ముద్దులబాలుణ్ణి నీవు కావని నేనూ, నేను కాదని నువ్వూ ముద్దులాడుతూ, యెత్తుకుంటూ, కాని

వెంట పరుగెత్తుతూండడం బాగుండదూ? వానితో ఆడుకోటం—"

అంటూ అతడు సుందరిదగ్గరకు చేరాడు. మంద్ర స్వరంతో మాట్లాడుతున్నాడు. ఆమె లేచింది. కిటికి దగ్గఱకుపోయింది. తెలతెలబోతూంది. తడబడుతోంది. కంపిస్తోంది. భయపడుతోంది- అతణ్ణి చూచికాదు-తన్నుగూర్చే.

"శరత్తూ! వద్దు. వద్దు. ఆలాంటిమాటలు నాకు చెప్పకు," అని దీనంగా పలికింది.

"ప్రియా! ఆలా అంటే నీకు బాధగా ఉంటుందా! నన్ను ప్రేమించకపోతే?" అన్నాడు. ఆమె ప్రత్యుత్తర మీయలేకపోయింది.

"ఇంతకు—ఇంతకుముందే ఎందుకు చెప్పావుకాదు?"

"చెప్పవలసిందే కాని—నాకు తెలియదు.—ఏలాగో కొన్ని దినాలక్రితం నీవు చేయదలచిన—ఈఘోరకృత్యం—చేయాలనుకున్న—సుందరీ!"

అంటూ దగ్గిరకెళ్లాడు. భుజంమీద చేయివేశాడు. అతనిస్పర్శతో ఆమె వివశ అయిపోయింది. నింపాదిగా ఏడువ ప్రారంభించింది. అత డామెతల నిమురుతూ ఓదార్చాడు. కాని ఇంకా ముద్దులాడలేదు.

"మన కిరువురకూ విధి వ్రాసిపెట్టాడు, వనా!"

"ఊ! శరత్తూ! నాకుతెలుసు, కాని—"

"కానీలేదు అర్ధణాలేదు"

"బాలీకి కోపం వస్తుందేమో? నేను—"

"బాలీ భయంనీకులేదు. అదినామీదవదిలెయ్యి"

"భయంలేదు. కాని చివరికి, ఈమోస్తరుగా, ఇది ధర్మంకాదు."

"అతణ్ణి పెళ్లాడ్డంకంటే అన్యాయమా?"

"పిన్ని—విచారిస్తుంది." అన్నది నెమ్మదిగా.

"విచారించదు. మన క్రొత్తబంగాళాలో మనం ఏలా ఉన్నామో చూచిందంటే సరి."

"నేను—బాలీబాబుకు చెప్పటం ఎల్లా?"

"ఆపూచీ నాధి"

ఆమె ఆతణ్ణి కౌగలించుకుంది.

"శరత్తూ! నాకెంతో ధైర్యం కలిగించావు! నిజంగా నాకు భయం ఎక్కువ. బాలీ అంటే వణకు—అమ్మో! అతడిచ్చిన ఆవస్తువులు, ఆవుంగరం—

"ఓస్, మగవాళ్లకి తమ వస్తువులు తమకొస్తే చాలు, సంతోషిస్తారు. ఇంకొకళ్లని టోపీవేయటానికి పని కొస్తాయి అనగలు. విషయం ఆలోచిస్తున్నావా ఏం?"

"లేదు. లేదు."

సుందరి వానిభుజంమీదనుంచి తల కొంచెం ఎత్తింది. ఇంకా చెక్కిళ్లమీద బాష్పాలు ప్రవహిస్తున్నాయి.—కాని ఆమె మందహాసం చేస్తోంది.

"శరత్తూ! నీవు సరిగా చెప్పావు"

"అవును. అది సరి అని నాకు తెలుసు"

"మనం సుఖంగా ఉండగలం"

"కావలసినంత"

"కనుక"

"చేస్తావా?"

"అవును. శరత్తూ! చేస్తాను"

అని బాలీబాబు ప్రధానంఉంగరం తన వ్రేలినుండి తీసివేసింది. వారిద్దరూ దుస్తులమధ్య సోఫాపై కూర్చున్నారు.

"ఈజీర్ణవస్త్రాలు—ముద్దులబట్టలు" అని మెల్లగా గొణుక్కుంది.

"ఎంత చక్కగా నాభావములను కదలించావూ? నా హృదయతంత్రులు ఆడించావు. శరత్తూ! నీవు గొప్ప వక్తవుసుమా! ఇక ఈదుస్తులను ఎప్పుడూ వదిలిపెట్టను. నాముద్దులచొక్కా!" అని గోధుమరంగు జాకెట్టును ముద్దాడింది. ఒక్కక్షణం వారిద్దరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు. వనసుందరి ఒక్కొక్కదుస్తునే స్వప్నావసలో చూస్తోంది.

"ఇదుగో! సుందరీ! చూడు" అన్న శరత్తు కంఠస్వరం వింతగా వినిపించింది.

"ఇది చాలా చక్కనిమోసం. కాని నిన్నిది బాధించదు. నీఅభిమానమునుమాత్రమే. ఆహా! నువ్వు అతణ్ణి వదిలేస్తానంటం అదే చాలు పదివేలు. పాపం! బాలీ నన్నెందుకు పంపాడో చెప్పనా?"

"ఏమిటో నాకు తెలియటంలేదు"

ఆమె నడుముచుట్టూ చేయివైచి దగ్గరగా లాగికొని నిలబడ్డాడు.

"ఎవర్తో రెండు దినాలక్రితం పట్నాన్నుంచి వచ్చింది. దానిమాటల్లో ఎంతనిజంఉందో భగవంతుడికి

తెలియాలి, కాని బాలీ తన్ను పెళ్లిచేసుకుంటానన్నాడని ప్రమాణం చేసింది."

"ఏమిటే? బాలీ ఏంచేశాడు?" అని ఆత్రముతో అడిగింది.

"నిన్నరాత్రి పెళ్లి చేసుకున్నాడు. విద్యాలయంలో జరిగింది. ఇవ్వాళ పట్నం వెళ్లిపోయాడు. బాలీకి నీతో చెప్పడానికి సాహసం లేకపోయింది. నన్ను చెప్ప మన్నాడు."

"ఏమిటే, ఇది నిజమే?"

"ప్రియా! నేను శిక్షించుతానా? కాని ఇక దాన్ని గూర్చి ఆలోచించకు. ఏమైతేనేం. తెలియకముందే వదిలేశావుగా. వాళ్లే బాగా మోసగించారు" "శరత్తూ! బాలీని నేను పెళ్లాడాలనుకోటం—" "ప్రియా! ఇక మఱచిపో. ఇక మనకు లెక్కలేనంత సుఖం. మనకేం లక్ష్యం?" అన్నాడు మెల్లగా. "నిజమే, ఇక మనకేం లెక్క. కాని శరత్తూ! నీవు నాహృదయాన్ని త్రిప్పివేయటం నీయొక్క ఉదారస్వభావమే."

అతనివంక ముఖం ఎత్తింది. తనివితీర ముద్దుసుకున్నాడు. ఆనందంలో తేలిపోయారు వాళ్లు!

* * *

ఎటులు నిను మెచ్చుకొనుటయొ యెఱుఁగనమ్మ!

ముక్కపిల్లి వేంకటనారాయణ. బి. ఏ.

ఆఁగు మాఁగుము బాలికా! ఆఁగుమాఁగు
  యెంతరా నీవు రేఁగు నిన్నిక్కడాఁప
నిముసమాత్రంబు నీయిట నిలువుమమ్మ!
ఉదయమాదిగఁ జదువులో నొదిగియుండి
వివిధశాస్త్రావలోకన విసిగి విసిగి
ఎట్టకేలకుఁ దెగువతో నిల్లువెడల
నగవులొలికెడు ముద్దునెమ్మొగముతోడ
కళలు చిమ్మెడు కడచూపు కనులతోడ
మహిత కుసుమిత మల్లికా మాలతోడ
చిగురులేమావి పూరెమ్మ చేతఁబూని
అనుపమానంద దాయకవగుచు నెదుట
కానఁబడినావు నాభాగ్య గరిమ వలన;
సంతసముమీఱ మధుమాస సమయమందు
చిగురుమావుల క్రీనీడఁ జెలఁగుచుండ
విమల పికగాన మాధురీ విశ్రుతిఁగని
పొరలు సంతోషమున నొడల్ మఱచియుండి
ఎన్నినాళ్లాయెనో ఏమి యెఱుకనీకు ?
ప్రకృతికాంతా గృహంబునఁ బరిఢవిల్లు
పచ్చతోరణములఁగను ప్రమద మేమొ ?
చివురుమావుల క్రీనీడఁ జేరియుండి
అమలపికగానములఁ గ్రోలు హాయియేమొ ?
కలువరాయఁడు చంద్రికల్ గాయుచుండ
సైకతస్థలి చరియించు సరస మేమొ ?
మఱచి పోతిని బాలికా! మఱచి పోతి!
వలపు గులికెడు నీముద్దు వదన మిపుడు
చూచు తోడనే వికలత లేచిపోయె,
మనము వికసించె, నీరస మణఁగి పోయె,
ఒక్కసారిగ మధుసౌఖ్య మొసఁగి నావు,
ఎటులు నినుమెచ్చు కొనుటయొ మెఱుఁగ నమ్మ!



“ శ్యావ్యలుడు ఆమెచేయు గాయముల లెక్కఁగొనక అశ్వమునుండి ఆమెను దిగిచి బిగ్గ గాగిలించుకొనియెను.”
—పు. 210



"గుర్రుపెట్టుచు నా ముప్పన్నె మెకము........అట్లనే నిలిచిపోయినది. దిట్టముగ కొమ్మవిరిచిన చేతికఱ్ఱ పైకినెత్తి గబగబ యాతడు.....కొంతదూరమేగి...... నిర్భయముగ నరచెను."—పు. 210



"ఇరువురు ఒకరినొకరు ఒకనిమేషమాత్ర మట్లనె చూచికొనిరి. ఇరువురు ఒక్క త్రుటిలో నొకరినొకరు పోల్చికొనిరి."—పు. 211

యుగములనుండీ నీ కొఱకు కనిపెట్టికొని యుంటినీ

అడివి బాపిరాజుగారు బి. ఏ.

(చిన్న కథ)

౧వ భాగము

శ్యావ్యలుడు మహా బలిష్ఠుడు, ఆజానుబాహుడు, ఉన్నత శరీరుడు. ఆతనినవ్వులు వైశాఖమాసపు మెరుపులు; ఆతని గదాఘాతములు భాద్రపదంపుపిడుగులు; ఆతనిసౌహార్దము కమలదళశీతలము; ఆతని కార్ముక నిర్ముక్తశరము మృత్యుకుమారీలోచనాంచలము. పవిత్రములగు ఋక్కులరచించిన పన్యాంకార మహాఋషి, కుమారుని గని దస్యమారు డీతడేయని గరువము చెందువాడు.

తలిదండ్రుల ఆశీర్వాదముగొని శ్యావ్యలుడు సింధునదీతరంగముల నావలలోదాటి గాంధారమునకావల నసురదేశమునకు మహాసైన్యముల నడపికొనిపోయినాడు. అసురులు మహానాగరికులు; దేవతలకు విరోధులు. వారికోపము దావానలస్వరూపము. ఆర్యరాజగు శ్యావ్యలుడు గాలిలోనెగురు ఉత్తరీయాంచలములుగల ఆశ్వవీరులు, మెరుముల తులలీను అకుంశములగల మావటీలున్న గజములనెక్కు నాయకుల, హిమవన్నగప్రవాహంపువడిని బోవు రథంబులఁబోవు శూరులనడుపుకొని వచ్చినాడని తెలియగనె అసురులు ఉదయారుణకిరణకాంతులు ప్రసరించు మంచుశిఖరములబోలు కాంతులుగలవారు సైన్యముల సమకూర్చుకొని వచ్చి ఆర్యదళములగవిసిరి.

౨

అసురరాజకుమారిత పాంచర నవయౌవనవతి; పదునెన్మిది వర్షముల ప్రాయంపు పడుచు. కాళ్ళకు ముచ్చెలు దాల్చి కవచము శరీరమునకు తొడిగినది. మూడు ధనువులబల్లెము ముష్టిని బట్టి యుద్ధమునకు తండ్రివెంటనే అరిగినది. ఆమె యందమునకు ఆర్యాంగనలు కేలుమోడ్పవలయునని అసురవీరులతలంపులు. కూడవచ్చు స్ఫురద్రూపులగు నాయకురవీరులు అగ్నిపూజావలంబకులు; శెండవిష్టావిదులు; మేరుపర్వతసానువుల మిలుకరింపు లేతదేవదారుతరుసౌష్ఠవము విడంబించు పాంచరను జూచి పులకరాల నందుచుండిరి.

ఆమె యెక్కిన ధవళాశ్వము తన్ను స్వారిచేయు ఉత్కృష్టవ్యక్తిని దలంచి గరువముగా నమితవేగమున బోవుచున్నది. పాంచర నీలంపుకురులు ఆకాశమున మహావేగంబునబోవు మేఘాల బోలి యామె వదనముం గప్పుచుండ నెడమచేతి చిటికెనవ్రేల నామె యావాజిని నొత్తిగించుకొనునది.

ఇంతలో నిరు సైన్యములు తలపడినవి. అసురులు దృఢకాయులు, మహాబలులు. ఆర్యులు యుద్ధముల నారితేరిన [illegible]లు. అసురులంత ధవళాంగు లార్యులు కాకపోయినను పసిమి బంగారు చాయల పసవమొందియుంట రెండుసైన్యములకు సంకులసమరమైనప్పుడు ఆర్యులెవ్వరో అసురులెవ్వరో ఆవంతయు తెలియదయ్యె. పోరు ఘోరమైనది. బల్లెములు, శూలములు, శరములు, ఖడ్గములు, తరవారులు, ముసల ముద్గర గదాద్యాయుధములు పక్షులవలె రివ్వు రివ్వున ఆకాశ సంచలనముచేయుచున్నవి.

పాంచర తండ్రి ప్రక్కనే యుండి తండ్రిని తన్ను కాపాడుకొనుచున్నది. అసురార్యయుద్ధనాయకులిర్వు రంత యుద్ధాన మార్కొనిరి.

3

యుద్ధమారంభమున నుండియు శ్యావ్యలుడు మేఘాలను చొచ్చి వచ్చు గాలి ప్రవాహమువలె పొగమంచు చీల్చి పోవు సూర్యకిరణంబువలె శంఖమొత్తుచు నమితవేగమున ఆ అసుర సైన్యములఁ జొచ్చి నాయకుల ఘనమగు పోరాటమున నోడించుచు చెండాడుచు గాయములనందుచు మోదుగపూవులనరించినట్లు రక్తధారలు స్రవించుచున్నను లెక్కచేయక ముందుకు తనరథము తోలించుకొనుచుండ అసురనాయకుడు వచ్చి తన్ను దాకినాడు.

వృద్ధుడైనను హిమగిరిశిఖరమువలెనున్న యాతని వీరత్వమును శ్యావ్యలుడు శ్లాఘించుచు యుద్ధమొనర్చెను. శ్యావ్యలుని తీక్ష్ణంపు చూపులలో తళుక్కురని మెరసినది. తండ్రికి చక్రరక్షకురాలుగా ప్రక్కనుండి తన్ను తదేకదీక్షతో గమనించు పాంచర నాతడు చూచినాడు. బాణములు గుప్పుచునే యాత డామెను రెప్పవాల్పక చూచుచు యుద్ధమొనరించుచుండెను. వారిచూపులు నొండొంటితో మిశ్రమైనవి. వారిహృదయము లేలనో కొట్టుకొన్నవి.

ఇంతలో అనేకాసురసైన్యములు ఆర్యసైన్యములు తమ తమ రాజులకాపాడుకొన ముందుకు వచ్చినవి. పాంచర పకపకనవ్వి ఈనాటికి నామనోనాయకుని కనుగొంటిని. 'ఓ ఆర్యశూరుడా! నే నీయుద్ధమున కడతేరకమునువు రక్తంపుధారల నాకడకురమ్ము; నాబాహుబలము చవి చూచెదవుగాక!' అని యామె సంగీతస్వనముల కేక వేసినది.

౪

'ఓ దివ్యసౌందర్యగాత్రీ! విజయుడనై యుద్ధమునగెల్చి నిన్ను నేను వేదభూములకు గొనిపోయి వివాహమాడుదును. ఇదిగోవచ్చుచున్నాను.' అని గంభీరస్వనముల నాతడు మారుపల్కినాడు. ముండ్ల

డొంకలవలె, విదల్చుకొని పోవు అడవివృషభమువలె, మహాప్రవాహమున కెదురీదు ఏనుగువలె, నాతడు నరుకుచు, ఖండించుచు, త్రోయుచు విరిగిన రథంబునుండి డిగ్గనురికి పొంచర గుఱ్ఱంబుకడకు పోయినాడు. కరవీరకుట్మలాధరకాంతుల నవ్వెజ్యోతిరింగణాక్షులు మెరుములీన తనబల్లెముతో శ్యావ్యలుని పొంచర గవిసినది. తనపలక నామెఘాటికి అడ్డుపెట్టుచు ఇంద్రునివలె బలవంతుడును అశ్వినీకుమారులవలె అందగాడును సవితృనిబోలి కాంతిమంతుడును అగు శ్యావ్యలుడు ఆమె చేయు గాయముల లెక్కగొనక అశ్వమునుండి ఆమెను దిగిచి బిగ్గ కౌగలించుకొనియెను.

ఆమె మహాసంతోషమున అతని దృఢబాహువుల నిరికికొని పోయి ఆతనిని తనవీరులు చూచుచుండ తండ్రినివ్వరగంది కనుగొన 'నాహృదయేశ్వరా! ఎన్ని నాళ్లకు నిన్నుకనుగొంటిని. నాహృదయమును ఆత్మను సర్వస్వము, నిదిగో, నీకు దారపోయుచున్నా'నని ఆతనిమోము వంచి అధరము తనివితీర ముద్దుగొనియెను. ఆపవిత్ర చుంబనమే వారి ఆత్మల నైక్యముచేసినది. వారికి గాంధర్వవివాహమైనది. ఈచిత్రము చూచు సైనికులు నాయకులు ఎల్లరు యుద్ధమూమాని జయజయధ్వానములు సలిపిరి. కాని ఆఉత్తరక్షణముననే వారారక్తమయరణరంగమున బహుగాయముల నందియుంట నాఆలింగనముతోడనే నిర్జీవులై క్రిందబడిపోయిరి. హాహాకారములెల్లయెడలను బయలుదేరినవి.

౨ వ భాగము

అహమ్మదాబాదు కాంగ్రెసున కాంధ్రదేశమునుండి ప్రేక్షకులుగా బోయిన వారిలో వైకుంఠరావొకడు తనస్వగ్రామమునుండి బయలుదేరి బెజవాడ సికందరాబాదులమీదుగా ఎల్లోరా అజంతా సాంచిమొదలగు పుణ్యస్థలములదర్శించి ఉజ్జయినినుండి అహమ్మదాబా దతడు స్నేహితులతో చేరినాడు. అఖిలభారతీయ మహాసభయొక్క అఖండోత్సవము, మాతృదేశము నిజరూపసాక్షాత్కారమిచ్చుదానిని, ప్రపంచమునకంతకు సత్యసందేశముల నంపు దివ్యపురుషుడగు మహాత్మ గాంధీమాని నాయకత్వ మిచ్చుదానిని, ఆతడు కన్నుల వైకుంఠముగఁ జూచి ఇంటికిఁబోయి తానుచేయు అసిస్టంటు సర్జెనుపనికి రాజీనామానిచ్చి దేశసేవను చేయ యిరువదిరైదేండ్ల ప్రాయముగల వైకుంఠరావు మనస్సున నిశ్చయించినాడు.

చిన్నతనముననే తల్లిదండ్రులు పోయినవారగుట తన్నువివాహమాడుమని బలవంతముచేయువారుకాని ఇక్కడకాదక్కడనుండుమని ఆజ్ఞలనిచ్చువారుకానిలేరు. ముసలిముత్తవతల్లి పెంచి పెద్దవానినిచేసి చెన్నపట్టణమున బి. యే. లోకృతార్థుడయినవెనుక వైకుంఠరావుఇంగ్లీషు వైద్యకలాశాలలోచదువుచున్నప్పుడుమిక్కిలిగొప్పదగు తనఆస్తినంతయు వైకుంఠరావునకిచ్చి వైకుంఠమునకేగినది. మనుమనిమాటలే ఆమెకు వేదాక్షరములుగా నుండునవి. అందుకని ఆమె ఆతడేమన్న వానికి సరేయని ఒప్పుకొనుచుండెను. జబ్బపుష్టిగలిగి పొడగరియై పచ్చని దబ్బపండు ఛాయకలిగిన వైకుంఠరావు చిన్నతనమునసుండియు అన్నివిధములగు నాటలయందును ఆరితేరి బంగారుపతకములు వెండిగిన్నెలు బహుమానంగొనువాడు. ఫుట్బాలులోగాని, క్రికెట్టు, టెన్నిసు, హాకీఆటలలో వైకుంఠరావున్నాడని తెలియగనె ఆరోజు టిక్కెట్లన్నియు అయిపోయి ప్రేక్షకుల సంఖ్య స్థలముపట్టకే నివగుసది.

౨

అహమ్మదాబాదుకాంగ్రెసైనవెనుక నాతనిస్నేహితులు వెనుకకు బోదమన్నను పోనీక వారినందరిని ఆత డాబూశిఖరమునకు గొనిపోయెను. వారందరు దిలావరా దేవాలయములు చూచి యింటికివచ్చుచుండ చీకటిపడినది. దారితప్పికొండదిగువ లోయలలోనికిఁ బోవ బాటబడి పోసాగిరి. అయ్యో, దారితప్పితిమని మరలవెనుకకు పోవుచుండ ఇంతలో గాండ్రుమని యొక బెబ్బులి భయంకరముగ నరచినట్లు వినవయినది. ముందిరువురుబోవుచు చటాలుననాగిరి. అప్పుడే మన వారందరట్లనే నిలబడిపోయిరి. మోటారుకారు లాంతర్లవలె కన్నులు జ్వలింప గుఱ్ఱుపెట్టుచు నా మువ్వన్నె మెకము తోకచివర గాలిలో నాడించుచు అట్లనే నిలిచిపోయినది. ముందు ఆయిరువురు క్రొత్తపురుషులు, వెనుక వైకుంఠరావు ముతాయను నిలిచియుండిరి. అందరి గుండెలు తట తట సమ్మెటల పెట్టులవలె కొట్టుకొనసాగినవి. అప్పుడు వైకుంఠుని కన్నులు మిణుమిట్లుకొలిపినవి. దిట్టమగు కొమ్మవిరిచిన చేతికర్ర పైకెత్తి గబగబ యాతడు ముందున్న యాక్రొత్తపురుషుల నిరువురగడచి కొంతదూరమేగి యాకర్రను నేలనువేసికొట్టి హూత్తని నిర్భయముగ నరచెను. పిడుగువంటి యాకేకవిని యాతని రూపుచూచి ఆమెకము ఇట్టేపలాయనమైనది. అందరికిని ఒడలుజలదరించి గుండెలపైనుండి పెద్దరాయి తీసినట్లయినది.

వైకుంఠరావు స్నేహితులును ఆ క్రొత్తవారలును త్వరితముగ వచ్చి ఆబూపట్టణము చేరబోవుచుండ ఇంతలో ఒకభిల్లులమూకవచ్చి వారిని చుట్టుముట్టి ఉన్నధనమంతయును కట్టినబట్టలను అచ్చటనుంచుమని బెదరించిరి. వైకుంఠునితోపాటు ఆక్రొత్తపురుషులలో బాలకుడు వారితోయుద్ధమునకు బయలుదేరెను. వైకుంఠుడాతని వెనుకకు త్రోచి నల్గురయిదుగురు భిల్లుల నవలీలగ దూరమునకు గిరవాటువైచినాడు. వారప్పుడీతని గాంధిటోపిచూచి 'ఓరే వీరు గాంధిగారి శిష్యులురా. మనము వీరినేంజేయకూడదురా' యని పారిపోయిరి.

3

నాల్గుదినములైనవెనుక వైకుంఠరావుస్నేహితులతో ఆబూస్టేషను జేరెను. బొంబాయికి రెండవతరగతి టిక్కెట్లుగొని ఢిల్లీమెయిలు కొరకై కనిపెట్టికొనియుండిరి. బండివచ్చినది. త్వరితముగ వారు రెండవతరగతి పెట్టెలఁ జూచిరి. అన్నియు క్రిక్కిరిసియున్నవి. ఇటుపరువెత్తిరి; అటుపరువెత్తిరి. వైకుంఠరావునకు మితిమీరిన కోపమువచ్చినది. ఈలవేయుగార్డును పట్టికొని గబుక్కున వెనుకకు తిప్పికొని 'అయ్యా! నమస్కారము- మేము రెండవతరగతి టిక్కెట్లుకొన్నాము. స్థలము అణుమాత్రము లేదు. మొదటితరగతి ఎక్కుచున్నాము. నల్గురము. నమస్కార

ము.' అని యాగార్డు తెల్లబోయి చూచుచుండ మొదటితరగతికడకునిమిషమున వెడలిపోయెను.

గుమ్మము కడ నొక పార్శీబాలుడు చేతికర్రతో నిలువఁబడి యుండెను. వైకుంఠరావు 'క్షమించుడు' అని ఎక్కంబోయెను. బండి కదలినది. ఆబాలకుడు కన్నెర్రవడ 'వీలులేదు' అనిచేయిఅడ్డముపెట్టినాడు. నవ్వుచు వైకుంఠరావాబాలుని చేయి యవలీలగ తలుపునుండి తీసివేయుచుండ ఆబాలకుడు కుడిచేతికర్రతో వైకుంఠుని తలపై నమితవేగమున సత్వములో తాడన మారంభించినాడు. స్నేహితుల బండిని వేలాడుమని వైకుంఠుడు ఎడమచేతినెత్తి కర్రదెబ్బల నాపుకొనుచు బండిలోనికి ఆబాలకుని త్రోసికొనిపోయి అతని చేతికర్రలాగి ఆవలకు గిరవాటువైచి యాబాలకుని యెత్తికొనిపోయి యొక్కసోఫాపై కూర్చుండబెట్టి పోవుచుండ యాబాలకునిటోపీ యూడిపడిపోయినది.

౪

రష్టుంజీ మెనక్జీ కోటీశ్వరుడు; గొప్పవర్తకుడు. అతని సుందరభవనము మూడంతస్థులది; బొంబాయి నగరమున ముఖ్యస్థలమున నుండునది. మెనక్జీ కోటీశ్వరునితనయయగు బకావలీకన్య పాటలనాటల శోభిల్లిపోవుచుండెను. బకావలీకన్య అమితరూపవతి. పార్శీకన్యలందరిలో రిక్కలలోని రేరాజువలె వెలిగిపోవుచు అనేకుల పార్శీయువకుల హృదయముల వ్రక్కలు గావించినది.

ఆబూ పట్టణమున వారికొక పెద్దమేడకలదు. అహమ్మదాబాదు కాంగ్రెసు అయినవెనుక తండ్రి కుమార్తెలిరువు రొకసారి ఆబూపట్టణము జనిరి. అక్కడ ఒక సాయంత్రము వాహ్యాళికిం బోయినప్పుడు రాత్రిపడిపోయినది. మగవీరుడగు బకావలీకన్య పురుషవేషమున సంచరించుట, టెన్నీసు మొదలగు నాటల నాడుట, గుఱ్ఱపుస్వారి చేయుట ఆమెకమితమగుయిష్టము. ఈనాడు నామె పురుషవేషముననున్నది. ఇంతలో ఎట్టఎదుట నొక బెబ్బులి కానవచ్చినది. ఒక యువకుడు దానిని భయపెట్టిపారదోలినాడు. భిల్లులమూక లమ్ముగదియనుండ వెడలగొట్టినాడు.

ఆమెకాతనిపై అమితమగుకోపమువచ్చినది. నాల్గుదినములుండి వారు బొంబాయి తిరిగిపోవుటకు స్వంత మోటారుపై స్టేషనుకువచ్చి మొదటితరగతినెక్కిరి. బండి కదలుటకు సిద్ధముగానుండ బెబ్బులిని తోలిన యాయువకుడు బండినెక్కవచ్చుట నామె చూచెను. తన్ను చిన్న పసిపిల్లగానెంచి తాను తరుమనెంచిన పులిని తోలినాడని యామె యాతని ప్రహరింప సంకల్పించి యడ్డుపెట్టెను. వారిరువురకు సంకుల సమరమైనది. వైకుంఠరావుచేతిని రక్తముస్రవింప నామె యాతని బాదినది.

౫

అప్పుడా బాలకుని మోము నవయౌవనవతియు మహాసౌందర్యగాత్రియు నగు నొక బాలికమోమైనది. ఇరువురు ఒకరినొకరు ఒకనిమేషమాత్రమట్లనె చూచికొనిరి. ఇరువురు ఒక్క త్రుటిలో నొకరి నొకరు పోల్చికొనిరి. 'హా! నాహృదయేశ్వరీ! ఎన్ని యుగంబులైన వెనుక నిను కనుగొంటిని.' యని యాతడుచ్చైస్స్వనమునబలికి ఆమెను బిగ్గగవుంగలించుకొని, తనస్నేహితులు, ఆబాలికతండ్రియగు మెనక్జీ, వెరగంది చూచుచుండ ఆమె కరవీరకుట్మలాధరముల తనవితీర ముద్దుగొనియెను. 'నాథా, ఎన్నియుగములు నీకై పరితపించియుంటినో నేటికి నినుకనుగొన్నాను. ఇప్పుడైనను విడనాడకుమీ' అని యామెజ్యోతిరింగణాక్షుల వైకుంఠరావును కనుంగొని మోముమోమున చేర్చివేసినది. వారి ఆత్మలకు దట్టిన ఆమహాపురాతనచరిత్రము ఇతరుల కర్థముగాక, కొన్నివర్షముల క్రిందనుండి మోహించియుండిరనియు యుగములను నది అలంకారరూపముగా వాడబడినది అని అనుకొనిరి.

వైకుంఠుడన్నిటికి తెగించి కోటీశ్వరుడగు రష్టుంజి మెనక్జీకుమార్తెను వివాహమాడెను. బెల్గాం కాంగ్రెసునకు వైకుంఠరావును భార్యయు వెడలివచ్చిరనియు వారు 'నోచెంజర్లు' సభకువచ్చి యుండిరనియు వారామహాత్ముని అమోఘపదంబుల విని తమ లక్షల ఖద్దరు వ్యాపకమునకై వినియోగింతుమని వాగ్దానముచేసిరనియు బొంబాయి క్రానికలుపత్రిక ప్రకటించినది.

నాటికి నేటికి పాంచరయు శ్యావ్యలుడును మరలగలసికొని మహదానందముల నందుచున్నారుగదా!

అమృతాంజనము
సకలవిధములగు నొప్పులకును సంజీవివంటిది
వెల సీసా 1-కి 0-10-0. అన్నిచోట్లను దొరకును
బొంబాయి అమృతాంజనము డిపో మద్రాసు

దివ్యయానము

తాపీ ధర్మారావుగారు, బి. ఏ.

ఉన్నది కన్నటు వ్రాయుట
కన్నఁ గవికి మేలు లేదు గద; తాత్పర్యా
భ్యున్నతి నారసి రసజ్ఞు
లెన్న, నలంకార రచన లేలా నాకున్?

గీ. "స్వాంత విస్ఫూర్తిలేని వాస్తవముకంటె
సత్యముంబోలు కల్పిత సరణి మేలు,"[౧]
కానఁ, గల్పనా భావసంకలన గరిమ
నిజమె[౨] వ్రాసెదఁ జదివి చింతింపుఁడనుచు.

గీ. దివ్యగంధిలసద్భావ దృప్తసరస
కావ్యమదిరారసంబును గౌతుకమున
నాని యాని, ప్రమత్తత నఱనిముసము
దెఱచుఁ గన్నులనిద్రఁ జెందితిని పగలె.

గీ. లలితకౌశేయశాటి డోలగ నొనర్చి
నట్లు; పంచమీచంద్ర రేఖాంచలములు
రెండు నొక్కటఁ గట్టినట్లుండు నొక్క
దివ్యయానంబు నందున్న తీఱుఁగంటి.

ఉ. సారథిసున్న, చక్రములసంగతి శూన్యము, ఱెక్కలున్న యా
ధారియుఁ గాదు, ధూమపువిధానముఁగూడ హుళిక్కి, విద్యుదా
ధారము లేదు, కీళులును దంత్రములు నారయఁ బూజ్య, మైన,సం
చారముఁ జేయఁ బైకెగసెఁ జయ్యన నద్ది వియత్తలంబునన్.

శా. ఆకీతిం జను నావిమానమున కాహా! చుట్టుఁగన్పట్టెఁ, బ్రా
కారాకారము నంది, సూఁదిమొనకుం గాసంత సందీక, నీ
హారాతీతగభీర శైత్యమున జీవాంశంబు ఱాఁజేయు, పెన్
దారిద్ర్యంబన, నంధకార మతిసాంద్రంబై, కరగ్రాహ్యమై.

గీ. ఆవిచిత్రయాన మందున, వింతలై
యమరభూరుహముల సుమము లనఁగ
సౌరభముల మానసంబును లోఁగొనఁ
జాలునలరు లలరు శతము లగుచు.

ఉ. అందున నొక్కపూవు, తన యంతనె జాఱిపడంగ, దాననే
మందును! దివ్యతేజ మొకఁ డద్భుతలీల జనించెఁ నందు నా
హైందవ పశ్చిమోత్తరమహా మహిభాగ నిసర్గవైభవం
బందము మీఱఁ బాణితలమందునఁ గన్నటు దోఁచె నొక్కటన్.

చ. కనకవిభూషణావళులు, గట్టి యయోమయ పట్టనంబులున్,
ధనములు, సుందరాంగులు, ననాది చరిత్రముఁ గల్గు పాత్రులన్
ఘననిభగాత్రులన్, మిత వికస్వర నేత్రుల, యజ్ఞశత్రులన్
గనుఁగొనఁగల్గెఁ గొందఱను కంధిపరీతమహీశ పుత్రులన్.[౩]

ఉ. వారలఁ బాఱఁదోలి, కృషివర్తను,[౪] లావులు నావ లశ్వముల్
తేరులుగల్గి చేరములఁ దేఱిన ధీరులు, గౌరసుందరా
కారులు, దీర్ఘబాహులు, మఖప్రమదాత్ము, లుదారచింతనుల్,
బారులఁ జొచ్చి నిల్చిరట భవ్యవిచారవిదారితారులై.

క. చక్కనికన్నులుఁ, దిన్నని
ముక్కులుఁ, దీర్ఘైన చిబుకములు, దరహాసం,
బుక్కునుఁ దేజముఁ, గన నీ
కక్కట! చీఁకటులు మూసె నంతన్ వింతన్.

మ. అలరొండుగ్గఁగఁ గంటినొక్క వచనవ్యాపార తుల్యుండు,[౫] సు
న్నల బంగారురజంబు మించు నల సింధుప్రాంత మందుండి, యొ
టెలపై నాయిసు మేఁడు నేఁడును వడిన్ నిండించి, దేశంబు నా
వలఁ జేరంజని, వైభవంబున నరివ్రాతంబు వేధించుటన్.

గీ. కోటకొమ్మల బొమిడికం, బోటలేని
యతనిబలువిల్లు, నఱచట్టు, యసముచదల
మెఱపులం గొల్పు చక్కని గఱులసిడము,
చీకువాలున నంతలోఁ జెన్నుఁదఱిగె.

---

[౧] నిజామీ యను పారసీక కవీశ్వరునియూహ క్రీ.[వె. 1250]

[౨] ఈపద్యావళిని దస్యాదుల రూపస్వభావ ప్రవర్తనాది [illegible] నలకెల్ల వేదంబులును చరిత్రములును ప్రమాణంబులు. కల్పితములుగావని యెఱుంగునది.

[౩] వేదంబులఁగల దస్యుల[illegible]నము. ఆర్యులయ బూర్వ మానేతు శితిసగమును వీరలదే.

[౪] ఆర్యుల యీయాకారసముద్రయానాదులు వేదంబులఁగాంచనగు.

[౫] ఈతఁడు డెరయస్ అను పారసీక చక్రవర్తి. క్రీ. పూ. 486. పారసీకులభావయు నాచారములును నార్యులవివలెనుండెననియు నీ యాకారాదులును బెహిస్తూన్ శాసనమునఁ దెలియనగును. వానిసర్వరాష్ట్రాదాయమునందు నీదేశభాగమే మూఁడవపాలును, అనఁగా సం 1కి ఒకకోటి యేబదిలక్షల రూప్యముల నిచ్చుచుండెను.

వ. అంతమఱికొంత వడి కావిమానమందలి క్రొన్ననయొండు నేల రాలుటయు నం దుద్భవించిన ప్రకాశంబున.

చ. బిఱబిఱదోఁచ నొక్కరుఁడు, సుభిక్షము, నాప్య, మమోఘవీర్యమై,
కొఱఁత నెఱుంగనట్టియటకుం జనుదెంచి యెటైననేమి? యా
దిఱుతేఁడు౬ భూషితేభహయ శిక్షికహేమ కరండకోటితో
గిఱికొనుమబ్బుఁజొచ్చెఁ దులకింప ధనంబులు, పశ్చిమంబునన్.

ఉ. మబ్బున నేఁగుచుండుటఁ, బ్రమాణము నాకనుదోయి కేదియే
నబ్బదుగాని, పచ్చికబయళ్లను వైరులవీచుగాలి దా
నిబ్బడివాసనల్ నెఱప, హృద్యనిరంతర మంగళధ్వనుల్
సుబ్బతిలంగ, వచ్చె, జనకోటి ముదంబునుఁ బెంపుఁ దెల్పుచున్.

వ. అట్లు మహావేగంబున నా ద్యోయానం బంగకార విహారంబు సేయుచుండ మఱియొకవిరి యయాచితంబుగ భూస్థలిం బడుటయు,

క. ఇల్లుం దల్లుల నొల్లక,
పల్లంబులక్రింద నుంచు పచ్చిపలలమున్
జొల్లులు గాఱఁగఁ దిని యం
పిల్లెడికల్లరి పిసాసి పిల్లల౮ఁ గంటిన్.

గీ. ప్రజలఁ బీడించి కాల్చెడి ప్రతిభ, కోట్ల
ధనము దోఁపుఁగైకొనిపోవు ధైర్యమహిమ,
యబలలం గొట్టి చెఱపట్టు న్యాయబుద్ధి
యన్ని, ముసురుఁజీఁకటి నంత నంతరించె.

శా. కాలంబుండిన యంతవట్టు మఱవం గారాని యిక్కట్టులన్
జాలం గాంచియు, దేశకాలముల స్వాస్థ్యం బెట్టిదో నాఁడు! సౌ
ఖ్యాళిన్ వైలమ తేలఁజాలెఁ; నిది సత్యంబంచుఁ దెల్పంగ, నా
గాలిం దోఁచెను ప్రాభవోదిత కలాకల్యాణముద్రాంకముల్.

ఉ. కమ్మసుమం బొకండు దొఱఁగంబడి, తొల్లిటియట్ల సత్ప్రకా
శమ్మును గ్రమ్మ, నందుఁగనఁజాలితి సుందర దేవ హర్మ్యబృం
దమ్ములు గుందనమ్ము రతనమ్ములు సొమ్ములు విగ్రహమ్ము లం
దమ్ములు శిల్పముల్ బహువిధమ్ములు దేశపువైభవమ్ములున్.

ఉ. కోరికస్ఫోటకాంకిత ముఖుం డొక దిట్టఁడు, ౧౦ రేఁగి, భీకరా
కారులుదోలు దుస్తులమగల్ తనుఁగొల్వఁగ, సారెసారెకున్
జేరి, ప్రసిద్ధగోపురపు శిల్పములం బడఁగొట్టి, పైఁడి భం
డారము, రత్నరాసులు, బిడారములం గొనిపోయె దవ్వులన్

గీ. అంధకారంబు చూడ నీయక చెలంగె,
మున్ను నెన్నఁడుఁ గన్నది విన్నదియును
గాని యాచూఱధనముల, నైన నేమి?
దేశసంపద మఱలను దేఱికొనియె.

చ. తమి తెఱకప్పి, యంత పతితప్రసవప్రభఁ బాయ, నేయపా
యముఁ గననట్లు గ్రమ్మఱ మహావిభవంబునఁ దూఁగు దేశ భా
గముఁగని, దోచెఁ నొక్కరుఁడు ౧౧; కాంతిలువజ్రసమూహమైదునూ
ర్ల మణుఁగు; లెన్న నేల? యతఁడుం గొనిపోవు ననూహ్యసంపదల్.

వ. మఱల ముసురు నిగుల నాయానం బెగురుచుండ మఱి యొక్కపుష్పము భూమింబడి వెల్గునిచ్చుటయు;

శా. హాహారావము లుప్పతిల్ల జన లోకాలాత విఖ్యాత దు
ర్గాహుండొక్కరుఁడు, కూళ, కుంటి౧౨, ప్రజకుందారిద్ర్యముం గూర్చి తా
నూహాతీత ధనంబు నందియును గర్వోద్రేకమో! హింస ను
త్సాహంబో!—నొనరింపఁబాల్పడె నవాచ్య క్రూర కార్యావళిన్.

ఉ. మిత్తియు నుత్తముండ యన మించి, జనంబులు బీన్గపెంటగాఁ
గుత్తుకలన్ విలాసమునఁ గోసి, యనాథలనేచి, రేయి నొ
వ్వొత్తధనంబు దోఁచి, పరితృప్తిగ నూరులుగాల్చి, కేరు నా
యుత్తముఁ, డుట్టిఁగట్టుకొని యుండక, చేరెను గాల గర్భమున్.

గీ. ఇంతపాటుఁ గనియు, నిల సిరి రేకెత్తి
విరియసాగె౧౩ గన్ను విందుగాఁగ;
వేఱుచెడకయున్న, వివిధాంగశోభతో
గాసిఁబాసి యలరుగాదె లతలు?

ఉ. తొల్లిటి యట్లనే, కుసుమధూత తమిస్రమునందుఁ గాంచితిన్
ఢిల్లిపురంబు, శేషుఁడు గణింపఁగరాని సిరిం జెలంగఁగా,
నుల్లసమాడుటో! యతిశయోక్తియొ! నాఁజను ద్రవ్యరత్నముల్
గొల్లున నెవ్వఁడో౧౪ యినుపగుండెల మిండఁడు కొల్లఁగొట్టుటన్.

క. రతనాలా, నాణెములా,
యతిసుందరమైన నగల, యాదోఁపిడికిన్

---

౬. అలెగ్జాండరను యవనరాజు క్రీ. పూ. 326 దేశము సప్తనదీజలమయము (ఆప్యము). స్నేహమున నాగరాజాదులవలనను, కయ్యమునఁ బురుషోత్తమాదులవలనను, వానిసేన నొక్కొక్కనికిఁ గిరీటములు స్వర్ణపాత్రలు లోనగునవి చిక్కెను. ౭. చంద్రగుప్తాశోకాదుల కాలము.

౮. వీరే హూణులు. ఘోరాచారములం బట్టి కానోపు, వారు పిశాచులకుఁ బుట్టిరని ప్రసిద్ధి. గిబ్బన్ 'రోమువినాశము'ను జూడుఁడు.

౯. గుప్తచక్రవర్తులును హర్షాదులు నేలినకాలము. ౧౦. గజనీమామూదు 11 వ శతాబ్దము. ఈతఁడు సోమనాథాదిదేవాలయములఁ బడఁగొట్టి, తీసుకొనిపోయినధనము "7000 పౌన్లు బరువుగల బంగారునాణెములు, 6000 పౌ. బరువు బంగరుగిన్నెలు, 15000, పౌ. బంగారుకణికెలు, 129000 పౌ. వెండియు, 150 పౌ. బరువునుమించు వజ్రములు, కెంపులు ముత్యములు పచ్చలు" 25 పౌ. 1మణుఁగు. ౧౧. మహమ్మదుగోరీ. పండ్రెండవ శతాబ్దము. మహమ్మదీయచరిత్రకారులే పద్యమునకుఁ బ్రమాణము. ఆకాలమున గోరీయంత ధనికుఁడగు రాజు లేకుండె.

౧౨. ఈతఁడే తైమూరు, పదునాల్గవ శతాబ్దము. "The Lame Firebrand (అలాతి) of the World" ఈతఁడు స్వీయచరిత్ర వ్రాసెను.

౧౩. మొగలాయి చక్రవర్తుల యైశ్వర్యకాలము. ౧౪. నాదరుషా 18 వ శతాబ్దము. జనుల నపరిమితంబుగఁ బీడించి దోఁచిన ధనములు నలువదియైదుకోట్ల రూపాయ లగును.

ఖిలిఁదెల్పఁగ గతిగలదే?
కతవలెఁ గాన్పించునెమిలి గద్దియ యొకచే!

గీ. వీటిడియుఁ నేన[౧౫] యాత్మీయ విపులతృష్ణ
నైతమును మీఱఁ దోకొన్న సంపదలును,
బోయి గాలిడితెఱలోన మాయఁబడియె;
కాని, విహరించుచుండె విమాన మటులె.

శా. ఈదేశంబు వరాలతీవ యనఁ బేరొత్తం దగుం గ్రమ్మఱన్;
గాదే, నాసుమకాంతి, నొండొరులకుం గానీక స్వార్థాత్మ నెం
తో దూరంబుననుండి శ్వేతముఖముల్ నోరూర రానేల? నే
లా దోఁచంగ ననేకకోటి పరిసంఖ్యంబైన ద్రవ్యంబునన్?

గీ. చేరములు, వారి వింతవ్యాపారములును,
సంపదలుఁ గప్పు సంతమసంబు మాన్చి,
యంతఁజూపె లతాంత నితాంత కాంతి
సర్వసాధారణం బనఁ జాలు జగతి.

వ. అవ్వెలుంగునఁ బూర్వరీతి ఘోరవిశేషంబు లేవియుఁ దత్క్షణంబునఁ గానరామి.

ఉ. క్రూరులు రారు; దోఁపిడులుఁ గొల్లలుఁ గానను; కాలపూరులుం
బైరులు; సంకులంబనఁ గనంబడ; దేమిటి కీ సుమవ్యయం?
బారయఁజాల—మూర్ఖ, తెలియంగనకుంటివె? వేముఖంబులన్
బారులుగట్టి, చీమలు, నెపంబున, నేమియొకొంచుఁ బోవుటన్.

వ అగునని యించుక పరిశీలించి చూడ.

శా. రారాపిల్ల నగల్ పగల్ గొనఁగ, నౌరా! యిల్లులుం గుల్లలై
యోరెంబన్నది దూరమై, దిసమొలల్ యోగంబు భోగంబునై,
ఘోరాచారమె సారమై, శిశుమృతిం గోడాడుటే పాడుపై,
తీరంబారని లేమిఁ గాంచితిని - భ్రాతిన్ నోఁచమో గోఁచికిన్?

క. చిటిపొటిబరువులఁ జీమలు
కుటిలగతిం గొంచుఁబోవు గుణలేశము లె
చ్చటివని లోచనముల నే
నటుద్రిప్పితిఁ; జెప్పనెట్టు లకటా! నాకున్.

ఉ. ఆఁకొనునెల్ల లోకముల కన్నమవారిగఁ బెట్టి, నాకముం
దాఁకు ననేకశాఖల సనాతన సత్కళ లుట్టఁగా, దివిం
బ్రాఁకుచు సర్వశోభఁదనివాఱెడు గట్టివరాల చెట్టుపెన్
గూఁకటివేఱునే పాడిగఁ గొర్కెఁ బిపీలిక లీతి పోలికల్.

క. ఆకులపాటును, శాఖలు
బోకారుట, నిల్వనీడ పోసఁగమి, కఱవున్
జేకూఱుట, మనపాలిటఁ
గాకుండునె? చీమలన్న గాములుగావే?

ఉ. చూడనె తొల్లి యిక్కటుల స్రుక్కియు, నింతటఁ దేఱఁబాఱెఁగాఁ
గాడు సమస్తసంపదల కాకరమౌనటు, దేశముండ? ని
ష్ఠేదులునున్ శతాబ్దములు నేఁగుట తోఁచునుగాని, లేమి పో
కాడు తెఱంగుఁగాన; బువుఁగాంతియు మాయదు; మానమాఁగదున్

గీ. పోలము, నెపుడో, దృష్టిబొమ్మకుఁ గట్టిన
చింకిపాఁతయైనఁ జిక్కఁననుచు
దొంగిలించి మానముం గాచుకొనునట్టి
కటికిలేమిఁ గాంచఁగలఁడె నరుఁడు?

వ. ఇంక నీదుస్సహప్రదర్శనంబు మాయింపఁ జీఁకటులు మూయకుండుటం జేసి.

చ. అడలు కుమారునిం బొదుగునమ్మకరంబులో, వీతదార్ఢ్యముం
బడిబడిఁగూర్చ రోఁగలకుఁ బట్టెడునిద్రయొ, దుఃఖరాశి రా
యిడి దరిఁజేర్చు చల్లనగు మృత్యువో నా, నిరులేలగ్రమ్మవో
క్కుడరున, దేశభక్తనయనాళినిపీడనకంటకాకృతిన్?

ఉ. యానవిలాస మింక సమయం జనుఁగాక ! నభాన నిల్వ రా
కేనిఁకఁ దల్లక్రిందుగ మహింబడి చచ్చెదఁగాక, లేమి నా
దీనులఁ జూడఁజాలనని, తెంపటిసై, పుపునెత్తివైవ[౧౭] నా
హా! నెలకొంటి నింటను, సుఖాసన, మెప్పటి పుస్తకంబులోన్.

క. మబ్బుతెఱ, లుబ్బువెల్గులు,
జొబ్బిల్లెడుకల్మి, పెఱల చుబ్బన చూఱల్,
దబ్బర తేరుంజనియెను;
నిబ్బరమగు లేమినగపె నిల్చెందిరమై.

చ. చటుల దరిద్రతాసమ విషాదము ఖేదమునంద, మండునాఁ
కటి పెనుచిచ్చులారఁగ, దిగంబర దుస్సహదైన్యవృత్తి యొ
క్కటి మటుమాయమై చన, జగంబు విడంబనలేని శాంతి దో
గుటఁగనఁ జక్రరత్నసమహర్చుత మా ప్రణయంపు మూర్తి, సం
కటసమవర్తి, గూర్తిగొల గుంగ, నమోనున యానువర్తియై.

* * *

---

[౧౫] నాదర్శానేన యెనుబదివేల జనము.

[౧౬] ఐరోపాదేశీయుల కిది 'పెగోడా ట్రీ—వరహాలచెట్టు.' అనాయాసంబుగ వరాల రాల్చికొన, బుడుతగీచులు, హూళందులు, ఆంగ్లేయులు, పరాసులు ననేకవర్ణసంఘములవారు వచ్చిరి. రాల్చిరి.

[౧౭] ఇంతదనుక రాలుచుండిన పూలు తమంతఁ దామె పడుచుండెను,



విన్నకోట పెద్దన

విద్వాన్ కట్టి సాంబమూర్తిశాస్త్రి గారు

కావ్యాలంకార చూడామణియను లక్షణగ్రంథమును రచించిన యీకవి నివాసస్థానమును గూర్చి వ్రాయుచు ఆంధ్రకవులచరిత్రమునందు కీ. శే. రా. బ. కం. వీరేశలింగము పంతులుగారు "ఈకవి రాజమహేంద్రవరనివాసి. పురవర్ణనమున కుదాహరణముగా రాజమహేంద్రవరమును

సీ. గంభీరపరిఖను నాగస్త్రీల కశ్రాంత
కేళీవిహారదీర్ఘిక యనంగ
నుత్తాలసాల మన్యుల కుబ్బి దివిఁబ్రాకఁ
జేసినదీర్ఘనిశ్రేణి యనఁగఁ
జతురచాతుర్వర్ణ్యసంఘు మగ్ధలపాలి
రాజితకల్పకారామ మనఁగఁ
భ్రాంత సుస్థిరయైన భవజటావాహిని
భుక్తిముక్తిప్రదస్ఫూర్తి యనఁగ
నెప్పుడును నొప్పు రాజమహేంద్రవరము
ధరణిఁ గల్పించె నేరాజు తనదు పేర
నట్టి రాజమహేంద్రుని యనుఁగుమనుమఁ
డెసఁగుఁ జాళుక్యవిశ్వ నరేశ్వరుండు.

అనుపద్యమున వర్ణించుట యీకృతికర్తృభర్తల వాసస్థలము రాజమహేంద్రవరమని నిర్ణయించుట కాధార"మని యభిప్రాయమును బొందుపఱిచియున్నారు. (చూ. ఆం. క. చ. ప్రథమభాగము. 285 పేజి. నూతన ముద్రణము). నే నీనడుమఁ గవులచరిత్రమును జదువుచున్నపుడు శ్రీపంతులుగారిసిద్ధాంతము ప్రమాదమేమో యని సంశయ ముదయించుటచే నాకుఁగల సంశయహేతువులను బ్రకటించినచోఁ బండితులు వానిసత్యాసత్యత్వముల నిర్ణయింతురనునాశచే నిటఁ గొంత వ్రాయుచున్నాఁడను.

1. విన్నకోటపెద్దన తన గ్రంథము తొమ్మిదియుల్లాసములందునుగూడ నెక్కడను దననివాసమునుగాని తన యేలికయగు విశ్వేశ్వరరాజునివాసమునుగాని కంఠోక్తిగాఁ జెప్పలేదు. పురవర్ణనమున కుదాహరించిన పద్యమే యీతఁడు రాజమహేంద్రవరమువాఁడుకాఁడని తెలుపుటకుఁ జాలియున్నది. కృతిపతి రాజమహేంద్రవరమున నే రాజ్యము చేయుచుండినయెడల నట్లు వర్ణించుటయే నాయకోత్కర్ష హేతువుగాని నాయకునితాతయో తాతతాతయో రాజమహేంద్రవరమును నిర్మించినారని వ్రాయుట యుత్కర్షాదాయకము గానేరదు గదా? అవతారికాభాగమునందుఁగూడ "రాజమహేంద్రవరస్థాత రాజనరేంద్రుఁ డెక్కువతాతయేవిభునకు" అని కృతిపతి వంశములోఁ బూర్వుఁడగు రాజనరేంద్రుఁడు రాజమహేంద్రవరమువాఁడని మాత్రమే తెలిపెను గాని యీ విశ్వేశ్వరరాజునకును రాజమహేంద్రవరమునకును నేసంబంధముగలదో కొంచెమైనఁ జెప్పలేదు.

2. కేయూరబాహుచరిత్రమును రచించిన మంచన కాలనిర్ణయావసరమున "పృథ్వీశరాజుమంత్రి మనుమఁడైన గుండనామాత్యునకుఁ గేయూరబాహుచరిత్ర మంకితము చేయబడియుండుటచే నీకవి తిక్కనసోమయాజికాలములోనో కొన్ని యేండ్లుతరువాతనో యుండవలయును. కాఁబట్టి యీ మంచనామాత్యకవి ౧330 సంవత్సరప్రాంతముల యందున్నవాఁడని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. ఇతఁడు రాజమహేంద్రపురనివాసుఁడు. పయినిజెప్పఁబడిన వెలనాటిచోడుఁడులోనయినరాజులు చాళుక్యరాజప్రతినిధులుగా రాజమహేంద్రవరము రాజధానిగా వేఁగిదేశమును బాలించినవారే."

"ఈపాకనాటిరాజ్యమును క్రొత్తగా గెలిచి రాజేంద్రచోడఁడు-("వెలనాటిచోడఁడు") కులోత్తుంగరాజేంద్రచోడఁడు" అని యీతని నామాంతరములు)— దానిపాలనమునకయి కొమ్మనామాత్యుని నియమించినట్టు కనుపట్టు

చున్నది. ఈవిజయము ౧౧౭౦ సంవత్సరప్రాంతములందయియుండవలెను" (చూ. ఆ. క. చ. నూ. ప్ర. 251 పే.)

1. ౧౨౨౮ సంవత్సరమునందు కృష్ణాగోదావరీ మధ్యమునందున్న వేఁగిదేశమంతయు గణపతిరాజుల యధీనమయినది.

కులోత్తుంగచోడదేవునికాలమునుండియు చాళుక్యచోడులందఱును తాము వేఁగిదేశమును విడిచి చోళుల బిరుదావళులను వహించి చోళులుగానే పరిగణింపఁబడుచు వచ్చుటచేత (చూ. ఆ. క. చ. నూ. పే. 29) అనియు వ్రాసిరి. ఈవ్రాఁత లొకదానితో నొకటి సరిపోకున్నవి. చాళుక్యులవంశవృక్షమునందు ౧౧౬౮ మొదలు ౧౨౦౦ వఱకు రాజ్యముచేసిన వెలనాటిచోడనితోనే వారిరాజ్యము రాజమహేంద్రవరమును విడిచినట్లు స్పష్టపడుచున్నది. వెలనాటిచోడఁడు మొదలయినవారు సైతము చాళుక్యరాజప్రతినిధులుగా రాజమహేంద్రవరము నేలిరి. అంతియకాని వారు చాళుక్యవంశమువారు కారు. ౧౨౨౮కే రాజమహేంద్రవరము గణపతిరాజుల యధీనమయినది. అని వ్రాయుటచేత ౧౨౨౮ తరువాత చాళుక్యులకేకాక చోళులకుఁగూడ రాజమహేంద్రవరము దూరమయినదని స్పష్టమగుచున్నదిగదా?. ఇట్లుండఁగాఁ పదుమూఁడువందలనాలుగవసంవత్సరప్రాంతమందు రాజ్యమేలిన విశ్వేశ్వరరాజు రాజమహేంద్రవరమును బాలించుట యెట్లు? కావున విశ్వేశ్వరరాజు రాజమహేంద్రవాసుఁడయియుండఁడు.

3. విశ్వేశ్వరరాజు శాసనములును దరువాతనాతని మనుమనిశాసనములునుగూడ రాజమహేంద్రవరసమీపమునఁ గాక దూరస్థలములం దున్నవి. వానియందు రాజమహేంద్రవరప్రశంసయే కానరాదు.

4. విశ్వేశ్వరరాజు రాజరాజనరేంద్రున కేడవతరమువాఁడని నిర్ణయించుట కాధారము లేదు. ధర్మలింగేశ్వరస్వామియాలయమునఁ జెక్కింపఁబడిన శాసనము సరియయినదిగా నగపడదు. చాళుక్యులవంశవృక్షమునందు భీమరాజులు ముప్వురుగలరు. 14వ తరము 22వ తరములచాళుక్యభీములకు విజయాదిత్యుఁడు, అమ్మవిజయాదిత్యుఁడు ననుకుమారులు గలరు. 20వ తరమువానికి సంతతి లేదు. కాని వీరిలో నెవ్వరికిని విమలాదిత్యుఁ డను కుమారుఁడు లేఁడు. విశ్వేశ్వరరాజు శాసనమందు భీమేశ్వరునికొడుకు. విమలాదిత్యుఁడు నాతనితనయుఁడు రాజనరేంద్రుఁడు నని యుదాహరింపఁబడినది.

కావున నీవంశక్రమమును సరికాదని చెప్పవలసియున్నది.నన్నయభట్టుచరిత్రమం దుదాహరించినవంశవృక్షమందు భీమేశ్వరులకుసంబంధించిన శాఖలు రెండుగలవు.

I. 1. చాళుక్యభీముఁడు 2. దానార్ణవుఁడు, 3. విమలాదిత్యుఁడు 4. రాజరాజు, 5. కులోత్తుంగచోడదేవుఁడు 6. విక్రమచోడఁడు 7. కులోత్తుంగచోడదేవుఁడు 8. రాజేంద్రచోడఁడు, 9. రాజరాజచోడఁడు అనునది.

II. 1. భీముఁడు. వానియన్నకొడుకు సత్యాశ్రయుఁడు. వాని క్రమమునవిజయాదిత్యుఁడు, విష్ణువర్ధనుఁడు, మల్లప్పదేవుఁడు, విజయాదిత్యుఁడు; మల్లవిష్ణువర్ధనుఁడు అనునది రెండవది. విశ్వేశ్వరరాజు శాసనములో నుదాహరింపఁబడినశాఖ యిది యేదియునుగాదు. 1.భీమేశ్వరుఁడు 2. విమలాదిత్యుఁడు 3. రాజనరేంద్రుఁడు 4. కులోత్తుంగచోళుఁడు 5. విమలాదిత్యుఁడు 6. మల్లప్పదేవుఁడు 7. ఉపేంద్రుఁడు 8. కొప్పభూపుఁడు 9. మనమోపేంద్రుఁడు 10. విశ్వేశ్వరరాజువంశవృక్షము. ఈమూఁడుశాఖలకును సంబంధము లేమి బాగుగ నగపడలేదా? అట్టితఱి సీతఁడు రాజనరేంద్రుని కేడవమనుమఁడని నిర్ణయించుట కాధారములేమి? వీనినాలోచింపఁగా విశ్వేశ్వరరాజు శాసనములోని వంశవృక్షము సరియయినదికాదని తేలుచున్నది.

III. విశ్వేశ్వరరాజు రాజనరేంద్రుని సంతతిలో సరిగ నేడవతరమువాఁడు గాక మొత్తముమీఁదఁ జాళుక్యవంశమువాఁడుమాత్ర మగునేమోకాని రాజమహేంద్రవరమును బాలించినవాఁడుమాత్రము గాఁజాలఁడు. కావున రాజనరేంద్రుని కాలముననుసరించి విశ్వేశ్వరరాజు కాలమును నిర్ణయించుటకు వలనుగాదు. ఈతనివాసస్థానమును నిర్ణయించుటయు సరిగాదు.

విన్నకోటపెద్దన తనకృతియందు కృతిపతిని వర్ణించుచు

సీ. శ్రీకంఠచూడాగ్రశృంగార కరణ మే
    రాజున కన్వయారంభగురుఁడు
చాళుక్యవంశభూషణము శ్రీవిష్ణువ
    ర్ధనుఁ డేమహీశు తాతలకుఁ దాత
భృతకుమారారామ భీముండు చాళుక్య
    భీముఁ డేనృపకులాబ్ధికి విధుండు
రాజమహేంద్రవరస్థితరాజన
    రేంద్రుఁ డెక్కువతాత యేవిభునకు
ఆంధ్రదళదానవోపేంద్రుఁడగు నుపేంద్ర
ధరణివల్లభు డేరాజు తండ్రితాత

అహింసా జ్ఞాన ప్రచారక సంఘసభ్యులు, పరిగె, హిందూపురము



Members of the Ahimsa Jnana pracharaka Sanghamu

శాంత్యాశ్రమము, రాజమహేంద్రవరము



Santyasramam, Rajamundry

ఆంధ్రసేవాసంఘము, రంగూను


ANDHRA SEVA SANGHAM

Andhraseva Sanghamu, Rangoon

రాత్రి ధర్మపాఠశాల, దీనపోషకసమాజము, రంగూను


DEENAPOSHAKASAMAJAM
FREE NIGHT SCHOOL
దీనపోషకసమాజరాత్రిధర్మపాఠశాల.

Free night School- Deenaposhaka S

ఘనుఁ డుపేంద్రాఖ్యుఁ డెవ్వని కన్నతండ్రి
యతఁడు విశ్వేశ్వరుఁడు లక్కమాంబ సుతుఁడు.

అని పేర్కొనెను.

దీనియందుఁ జంద్రునకు విశ్వేశ్వరునకు నెట్టిసంబంధముగలదో యట్లేవిష్ణువర్ధనభీమరాజనరేంద్రులతో నీవిశ్వేశ్వరునకు సంబంధముగలదని తెలుపుటకై "తాతలకుఁ దాత, కులాబ్ధికివిధుండు, ఎక్కువ తాత"అనుపదము లుపయోగించి కడపటి వారికిగల సంబంధము విస్పష్టముగనే చెప్పియున్నాఁడు. కావున నీరాజు రాజనరేంద్రున కేడవతరమువాఁడని వ్రాయుట కాధారములు లేవు.

కావ్యాలంకారచూడామణి రచింపఁబడిననాఁటికి చాళుక్యరాజ్యము (తత్రాపిరాజమహేంద్రవరమున) లేదని దృఢముగా నమ్మవచ్చును. ఆకాలమున రాజమహేంద్రవరము కాకతీయులకో వారిసామంతులగు రెడ్లకో యాస్థానమయి యుండుననుటకు సందేహములేదు.

IV. కావ్యాలంకారచూడామణియందు విశ్వేశ్వరుని నివాసము సరిగఁ బేర్కొనఁబడలేదుగాని కొంతయూహించుట కవకాశముమాత్రము గలదు. విశ్వేశ్వరరాజు కావ్యాలంకారచూడామణియం దెంతయధికుఁడగు చక్రవర్తిగా వర్ణింపఁబడినను నీతఁడు చిన్నసంస్థానమునకు మాత్రమే యేలికయని తోఁచుచున్నది. తమపోషకుల నతిగావర్ణించుట కవులకు సామాన్యవిషయమేకదా? పాండురంగమాహాత్మ్యమునందు తెనాలిరామకృష్ణునిచే నతిగా వర్ణింపఁబడిన విరురివేదాద్రి యొకజాగీర్దారుని మంత్రిమాత్రమేయని యెల్ల రెఱింగినదే కదా? అట్లే విశ్వేశ్వరరాజుకూడ మిక్కిలీ గొప్పగా వర్ణింపఁబడినాఁడు. ఈతనిరాజ్యము విశాఖపట్టణమండలములోని సర్వసిద్ధికి సమీపముననుండినది.

మాలిని. స్తుతహిమకరజూటా చూర్ణితద్విట్కిరీటా
ప్రతతగుణపరీణా పంచధారాధురీణా
సితకరకులదీపా స్నిగ్ధబద్ధప్రతాపా
సతతలసదభిఖ్యా సర్వలోకాశ్రయాఖ్యా.
(కా. చూ. 9. ఉ. ఆశ్వాసాంతము.)

అనుపద్యమునందు, "పంచధారాధురీణా" యను పదము విశ్వేశ్వరరాజునివాసము నెఱింగించుచున్నది. పంచధారయనునది యొకగ్రామము. ఇదియే విశ్వేశుని యావాసము. ఈగ్రామమందే ధర్మలింగేశ్వరస్వామి యాలయము గలదు. దానసే విశ్వేశ్వరరాజుయొక్కయు నాతని మనుమనియొక్కయు శాసనములు గలవు. విశ్వేశ్వరరాజుయొక్క యుద్ధములుగూడ నీప్రాంతములందే జరగుచుండెడివి.

అ. చతురుపాయబాహుశక్తిక్షమావలిఁ
బాఱవిడిచి చిత్రభానుసాక్షిఁ
బాఱె సర్వసిద్ధిపద మేది ధరణీవ
రాహమునకు నోడి రాచకదుపు. (కా. చూ. 7. ఉల్లాసము.)

అనుపద్యమునందు విశ్వేశ్వరరాజు సర్వసిద్ధిని జయించినట్లు స్పష్టముగదా? ఇట్లే

ఉ. ద్వీపులఁ ద్రుంచి విశ్వజగతీపతి యుత్తమశక్తి జాంబవ
ద్వీపమునందు గోవులకు నిమ్ము ఘటించుటయుం బ్రసన్నయై
గోపతిధేను వవ్విభునకుం దనవైభవ మిచ్చెఁగాక యే
భూపతు లీవదాన్యగుణబుద్ధి బ్రసిద్ధివహించి రుర్వరన్.
(కా. చూ. 7. ఉల్లాసము.)

అనుపద్యమునందు విశ్వేశ్వరరాజుచే నిర్మింపఁబడిన గోస్థానము పేర్కొనఁబడినది. ఈగోష్ఠ మిప్పటికిని "గోకులపాడు, గోపులపాడు, గోగులపాడు" అను పేరులతో వ్యవహరింపఁబడుచున్నది. ఇంకనీప్రాంతములందు కొక్కిఱాపల్లి, లక్కవరము, చోడవరము. పులపర్తి, కొప్పాక, (కొప్పభూపునిపేరనిర్మింపఁబడినది), రాయవరము, మొదలయిననామములుగల గ్రామములు చాళుక్యరాజులసంబంధమును సూచించుచున్నవి. వీనియందు శిథిలములయిన దేవాలయాదుల చిహ్నములుగూడ నటనటఁ గలవు. వీనినన్నిటిని జూచిన దప్పక చాళుక్యులు కొంతకాల మిట రాజ్యముచేసిరని తెలియవచ్చును. ఈశాఖ రాజమహేంద్రవరమును బాలించినది కాక పిఠాపురప్రాంతమందున్నవారికి సంబంధించినదై యుండవచ్చును. అయినను దమకులమందు మహాప్రఖ్యాతులగుటచే రాజరాజాదులను దమశాసనాదులందు వర్ణించికొనియుందురు. పైనివ్రాసినదానింబట్టి యీవిషయము సత్యదూరము కాఁజాలదు. కావునఁ జాళుక్యవిశ్వేశ్వరుని నివాసస్థానము రాజమహేంద్రవరముగాక విశాఖపట్టణమండలములోని సర్వసిద్ధిసమీపముననున్న "పంచధార" యనిననే సమంజసముగా నగపడుచున్నది. కృతిపతినివాసస్థాన మదియగునపుడు విన్నకోటపెద్దననివాసము ఈప్రాంతమైనఁగావచ్చును, లేక, రాజమహేంద్రవరమో మఱియేదో కావచ్చును. కృతిపతినివాసము ననుసరించి యాతనివాసస్థానము నిర్ణయించు టంతసిద్ధాంతము కానేరదు. ఈవిషయమునఁ జారిత్రకులు పరిశీలించిన నింకననేకనూతనవిషయములు బయలుదేఱి సిద్ధాంతముచేయ నవకాశము లభించును.

వేమన కాలము

వేటూరి ప్రభాకరశాస్త్రి గారు

ఆంధ్రపత్రికలో ఒకసంవత్సరముకుముందు "వేమన యోగి దేశకాలములు" అనివ్యాసము వ్రాసితిని. అటుపయిని రక్తాక్షియుగాదిసంచికలో "వేమనకాలనిర్ణయము" అనుపేర శ్రీబండారు తమ్మయ్యగారు వ్యాసము వ్రాయుచు నందు వేమనకాలమునుగూర్చి నేనువ్రాసిన విషయ మంగీకారార్హముకాదని యాక్షేపించిరి. ముందు నేనువ్రాసిన దేదో వారుకాదన్న దేదో యించుక తెల్పుచు నా పైవ్రాసినదాని సమర్థించుకొనుచున్నాను. నేను వ్రాసినవ్యాసము ప్రతి నాదగ్గఱ జాగ్రత్తపఱుపలేదుగాన దానివిషయముమాత్రము తెలుపుచున్నాను.

నేను చాటుపద్యమణిమంజరి ప్రథమభాగమున, "పరగరాయనికులుబాచనిధనమెల్ల, భటులపాలు కవులపాలు దలఁప, ధరను లోభివానిధనము దాయాదులపాలు జారకాంతపాలు వేమ!"యను వేమనపద్యమునుబట్టి వేమన రాయనిభాస్కరునికాలమువాఁడయి యుండవచ్చుననియు, రాయనిభాస్కరులు పలువు రున్నారనియు, వేమాభిధానులగు రెడ్డిరాజులకాలమువాఁ డీవేమనకావచ్చుననియు, నందుకుసరిగా కాటయవేమనయొద్ద మంత్రిగా నొకరాయనిభాస్కరుఁ డున్నాఁడనియు, నీరాయనభాస్కరుని వేమనయోగి ప్రశంసించి యుండవచ్చుననియు నిటుచూడఁగా వేమనయోగి క్రీ.శ.1400వాఁ డగుచున్నాఁడనియు వ్రాసితిని. వేమనచరిత్రము రచించిన వంగూరి సుబ్బారావుగారు మొదలగువా రీకాలమునే యంగీకరించిరి. ఇటీవల నొకతూరి సవిమర్శనముగా నేను వేమనపద్యములను బఠించితిని. అప్పు డీక్రింది రెండుపద్యములు వరుసగా నొక్కచోటఁ గన్పట్టినవి.

ఆ. పరగరాయనికులు బాచనిధనమెల్ల
భటులపాలు కవులపాలు దలఁప
ధరను లోభివానిధనము దాయాదుల
పాలు జారకాంతపాలు వేమ!

ఆ. ప్రాకటముగ నిట్టిలోకములోగుంటు
పల్లిముత్తఁ డెన్నఁ బరమగుణుఁడు
అన్నదానమునను హరుపూజచేతను
హరునిఁగాంచె లోన నరసివేమ!

ఇటీవలియచ్చుప్రతులలో నీ రెండుపద్యములును భిన్నస్థలములఁ జేర్పఁబడినవి. 1850 ప్రాంతములముద్రితములయిన యచ్చుప్రతులలోను, వ్రాఁతప్రతులలోనునీరెండుపద్యములు నొక్కచోటనే కలవు. కొన్నిప్రతులలో గుంటుపల్లి యని యుండవలసినదానికి "లోకములో గంటి,పల్లెముత్తఁడెన్న" అని లేఖక ప్రమాదముచే, లోకములోఁ గంటిన్—పల్లెముత్తఁడెన్న—అని ఛేదము వచ్చునట్టు తప్పువ్రాఁతయున్నది. కొన్నింట గంటుపల్లి అనియున్నది. ఆకాలమున గుంటుపల్లిముత్తమంత్రివిషయము ప్రఖ్యాతముగా గుర్తింపఁబడియుండకపోవుటచేఁ గొందఱు దీని సంస్కరింపఁజాలరయిరి. పయిపద్యములు రెండు నొక్కచోట నుండుటను జూడఁగానే—అప్పటికిఁ గొలఁదికాలముక్రిందటనే చాటుపద్యమణిమంజరి ద్వితీయభాగమున గుంటుపల్లిముత్తమంత్రి చాటుపద్యములఁ బెక్కింటిని బ్రకటించియున్నవాఁడనగుటచే నేను 'పల్లెముత్తఁడు' కాదు 'గుంటుపల్లెముత్తఁడే' యని గుర్తింపఁగలిగితిని. ఈగుంటుపల్లిముత్తామాత్యుఁడు శా. శ. 1545 లోఁ జనిపోయినాఁడు: దీనికిఁ జాటువు

క. పాండుగ శరజలనిధి హరి
చందనతరుచంద్రసంఖ్య శకవర్షములన్
దుందుభి నాషాఢంబున
నందముగా వీరముత్తఁ డరిగెన్ దివికిన్.

చాటుపద్యమే కాక శాసనములు, సన్నదులు మొదలయిన బహుసాధనము లాతనికాలమును దెల్పుచున్నవి.

ఈ ముత్తామాత్యునికాలమునఁగూడ నొకరాయనభాస్కరుఁడుండెను. ఆతఁడును సుప్రఖ్యాతుఁడు, మంత్రిమానాటి కట్టుబాట్లుమొదలయినవి కల్గించినవాఁడాతఁడే. రాయన భాస్కరుని చరిత్రమున నవి చూడఁదగును. ఆతనికొడుకే కొండమంత్రి. ఆతనిమనుమఁడే రామలింగభాస్కరుఁడు. ముత్తామాత్యుఁడును నీరాయనభాస్కరుఁడును నందవర ద్విజులు, సన్నిహితబంధువులు, సమకాలమువారు గాన వేమన వారినిద్దఱను బ్రశంసించినాఁడనుట యుక్తము గదా! వారినిద్దఱను బ్రశంసించినవేమన క్రీ 1400 కాలమువాఁడు కాఁడుగదా! క్రీ. శ. 1623లోఁ జనిపోయిన ముత్తామాత్యుని వర్ణించిన వేమనకూడ నాకాలము వాఁడే యగును.

దీనిపైఁ దమ్మయ్యగారి యాక్షేపములు:—

వారివ్యాసము కడచినయుగాదిసంచికలోనున్నది గాన దానినుండి కొంతభాగము నుదాహరించుచున్నాఁడను.

“ఈపద్యము ప్రక్షిప్తముగాని వేమనశిష్యులు చెప్పినదిగాని కాక వేమన స్వయముగాఁ జెప్పినదే యని యంగీకరించినను దానిఁబట్టియే వేమన ముత్తనామాత్యుని కాలములోనున్నట్టు తలఁపరాదని నా యభిప్రాయము. రాయనిభాస్కరుని ప్రశస్తినిబట్టి వేమన యాతనియనంతరము చిరకాలమున నాతని నెట్లు పేర్కొనెనో యట్లే ముత్తనామాత్యునిఁగూడఁ దానాతనియనంతరము వెలసి నప్పటికిఁగూడఁ బేర్కొనియుండవచ్చును. అన్నప్రదాతలు నెఱదాతలు నగు పుణ్యాత్ములు స్థిరకీర్తులగుటచే నేకాలమందును గీర్తింపఁబడుచునే యుందురు. కొన్ని పద్యములనుబట్టి వేమన క్రీ. శ. 1623 తరువాతనే యుండెననుట కవకాశ మేర్పడుచున్నది. “శ్లో. అవసరపఠితా వాణీ గుణగణరహితాపి వహతి పరమోదమ్,రతిసమయే యువతీనాం భూషాహానిశ్చ భూషణం భవతి” అను పండితరాయల శ్లోకమునకు వేమనపద్యములలో నీక్రింది యనుకరణ మున్నది:

గీ. ప్రస్తుతంపువేళఁ బద్యంబుచదివినఁ
దప్పులున్న మిగుల నొప్పియుండు
వెలఁది (పణఁతి) సురతవేళ బిత్తరై (ప్రౌఢయై)యుండదా
విశ్వదాభిరామ! వినుర వేమ!

వేమ క్రీ. శ. 1412-1480, వఱకు నుండినట్లు తాము తలంచుటచే శ్రీసుబ్బారావుగారు పండితరాయలే వేమన ననుసరించినట్లు వ్రాసిరి. పండితరాయలాంధ్రదేశమున జన్మించినను......వేమన తెల్గుపద్యమును విని దానిని సంస్కృతీకరించెననుట యసంగతము. పండితరాయలు మొగలుచక్రవర్తియగు షాజహాను (క్రీ. శ. 1682-1658) ఆస్థానమం దుండినవాఁడు. ఆంధ్రదేశమున నాతనిగ్రంథములకు వ్యాప్తికలిగినతరువాతనే పైశ్లోకార్థమును విని వేమన తెలుఁగుపద్యమును జెప్పియుండునని తోఁచుచున్నది.”

పై యాక్షేపములకు నే నిప్పుడు చెప్పసమాధానములివి:-ముత్తమంత్రిమీఁదిపద్యము ప్రక్షిప్తమేమో అని, వేమన శిష్యులుచెప్పినదేమోఅని, యేల సందేహింపవలెను? వేమన స్వయముగాఁజెప్పినదేయని యంగీకరించుటలో “తుష్యతు దుర్జన”న్యాయ మేల? వేమనపద్యము లెప్పటినుండి ముద్రితములగుచున్నవో అప్పటినుండియు, నీపద్యము ముద్రితమగుచునేయున్నదిగదా. వ్రాతప్రతులలోను నున్నదిగదా ! ప్రసిద్ధములయిన వేమనపద్యముల నేకారణములచే వేమనస్వయముగారచించినవేయని నిశ్చయించుచున్నారో, ఆకారణములెల్ల నీపద్యమువిషయమునను గలవుగదా! ఈపద్యమునుబట్టి నేనీక్రొత్తవిషయమునుజూపుటకారణమాయేమి ప్రక్షిప్తమనియో, శిష్యకృతమనియో సందేహముచెందుటకు ? “తుష్యతుదుర్జనన్యాయమున”తుదకు వేమనకృతముగాఁగూడ నంగీకరించుట ప్రక్రమాంతరముచే నేఁజెప్పిన క్రొత్తవిషయము తప్పఁజెప్పఁగల్గుచున్నాముగదా అనియా? రాయనిభాస్కరునికిఁదర్వాత నాతనిప్రతీతిని విని వేమన యాతనిఁబ్రస్తుతించెననుట నంగీకరింపలేదుగదా! అది సాటిగాఁజూపి ముత్తామాత్యునిఁగూడ నట్లే ప్రశంసించెననుట యెట్లు? వేమన ముత్తామాత్యుని సమకాలమువాఁడగు రాయనిభాస్కరునిఁ బ్రశంసించినాఁడని నే ననుచున్నాను. ఒకకాలముననే ప్రఖ్యాతులై యొకరాయనిభాస్కరుఁడును ముత్తా

మాత్యుఁడునుండఁగాఁ దత్సమీపకాలముననున్న వేమన యొకరాయనభాస్కరుని ముత్తామాత్యునిఁ బ్రశంసింపఁగా నట్లు ప్రశంసింపఁబడిన రాయనభాస్కరుఁ డాముత్తామాత్యుని తోడివాఁడు కాఁడనుట సంగతముగా నుండునా ? ఈరాయనభాస్కరుఁడుమాత్రమేమి యప్రఖ్యాతుఁడా? అట్టి ప్రస్తుతికిఁ దగనివాఁడా?

‘అవసరపఠితావాణీ’ యను శ్లోకము పండితరాయలదనునమ్మక మింతచేయించినది. కాని యది పండితరాయలశ్లోకము కాదు. ఆయన ముత్తాతపుట్టుకకుఁగూడ నింకనుముందే ఆశ్లోకము పుట్టియున్నది. ప్రసంగరత్నావళిలో, సుభాషితపద్ధతిలో,నీశ్లోకము గానవచ్చుచున్నది. ప్రసంగరత్నావళి శక 1388లో సంకలనముచేయఁబడినది. ఈశ్లోకముపుట్టి అప్పటి కింక నెంతగాలమైనదో! ఇది యాధారముగాఁ బండితరాలకింకను దర్వాతివాఁడు వేమన యనిచెప్పెడుమాట తప్పయిపోయినది. ఇఁక నేను వేమన ముత్తామాత్యునికాలమువాఁడే యగుననుటకుఁ గారణము చెప్పుచున్నాఁడను. ముత్తామాత్యుని కాలమువాఁడే యనఁగా ముత్తామాత్యునితోఁబుట్టి యాతనితో నంతరించెనని యర్థముకాదు. వేమన యాతని ప్రాభవము నెఱిఁగి యుండుననియగును. ముత్తామాత్యుని తర్వాతఁగూడ వేమన జీవించియుండెనని యీ వేమనపద్యమే చెప్పుచున్నది గదా? ముత్తామాత్యుఁడు క్రీ.శ.1623లోఁ జనిపోయినాఁడు గాన, వేమన యటుతర్వాతఁగూడఁ గొంతకాలము జీవించి యున్నాఁడు గాన, యాతఁడు క్రీ.శ.17-వ శతాబ్దిపూర్వార్ధమం దున్నవాఁడగును. ఆతనియునికి నంతకింకనుదర్వాతికిఁ దెచ్చుట కాధారములు కానరావు సరిగదా బాధకము లున్నవి. తంజావూరి సరస్వతీమహాలులో వేమనపద్యముల వ్రాతప్రతు లున్నవి. ఇప్పటికి నూటయేఁబదేండ్లకుముందు సరిచూడఁబడినలిస్టులలో వేమనపద్యములపుస్తకము లున్నవి. అప్పటికవి యింక నెంతో పూర్వకాలమున వ్రాయింపఁబడినవై యుండును. నేటికవి యతిశిథిలస్థితిలోనున్నవి. అవి రెండువందలయేండ్లకింకను బూర్వకాలపుప్రతులు. వేమన తంజావూరికి వెళ్లినాఁడని ప్రతీతియున్నది. ఇప్పుడు ప్రకటితమగుచున్న వేమన బొమ్మ తంజావూరి రాచనగరిలోనిదే. మనదేశమున దొరకుచున్న వేమనపద్యముల వ్రాతప్రతులలోఁగూడఁ గొన్ని రెండువందలయేండ్లక్రిందటి వున్నవి. వేమనపద్యములలోఁ గొండవీటిప్రాభవము గానవచ్చుచున్నది.! గజపతులరాచఱికము ప్రశంసలున్నవి. ఇవి పదునేడవ శతాబ్ది పూర్వార్థమునకు సంగతములుగా నుండును.

ఈ వ్యాసము తొలుత నేను వ్రాసినవ్యాసము దోషజుష్టము కాదని నిరూపించుటకే వ్రాసితిని.

ఎండమావులు

సాహిత్యసరస్వతి డి. యన్. శర్మగారు

కన్నులు పూయఁ, గుత్తుకఁదగ న్వసివాఱ, నొడల్ముడుంగ నా
పన్నత నొక్కయిత్తి కడుబాట మొఱంగు జలంపు జాడలన్
సన్ననిదృష్టిఁగాంచి యరుసంబున నుబ్బి నవీనయాన సం
పన్నతఁ జూపి యుస్సురని ప్రాణము లొక్కటఁబాయు నక్కటా!
శా. పైపూఁతల్ గులికించి సాధుమృగము న్వంచించు నీక్రౌర్యకు
వ్యాపారంబులు మానకుందువుగ? గోవ్యాఘ్రంబ! నీగర్భమా
- యాపీనత్వము వెల్లనిమ్ము! ఘనమాలాక్రాంతవర్షర్తు స్వే
చ్ఛాపూర్వంబుగ నచ్చు [illegible] నీకుం బూజ్యంబగున్.

తిక్కన వంశచరిత్ర

ఆంధ్ర శేషగిరిరావు గారు

[సారస్వతి సమాజము.]

తిక్కన నియోగిబ్రాహ్మణుఁడు, గౌతమగోత్రుఁడు, ఆపస్తంబసూత్రుఁడు, ఆతనివంశీయులు లౌకికాధికారధూర్వహులై కీర్తివిస్తారులై వెలుగొందిన శక్తిమంతులు.

కొట్టరువు మావెనమంత్రి తిక్కనవంశమునకు మూలపురుషుఁడు. ఈతఁడు 'త్యాగవ్రతశీలుఁడు'; 'అమలినాచారుఁడు'; 'నానాగుణమణి'; 'ఆగమకోవిదుఁడు'. మావెనమంత్రి నందనుఁడు కేతన; ఈతఁడు శూరుఁడు; ధీరుఁడు; 'తేజోవిభవాభిజాత్యముల' గణనకెక్కిన సుప్రసిద్ధపురుషుఁడు. కమ్మనాటిని బరిపాలించిన త్రిభువనమల్లదేవచోడున కమాత్యుఁడు. ఈ కేతనమంత్రి నాచమాంబయందు ౧. గుండన, ౨. భాస్కరుఁడు, ౩. మహేశ్వరుఁడు, అను మువ్వురుకొమాళ్లఁ బడసెను. ఇట్లు పడసిన పుత్రత్రితయమునందు రెండవవాఁడగు

భాస్కరమంత్రి

ఆంధ్రమహాపురుషులగు కవితిక్కన, ఖడ్గతిక్కనలకుఁ బితామహుఁడు; భాస్కరమంత్రి 'ఆర్యశిరోమణి'; గుంటూరివిభుఁడు; 'సారకవితాభిరాముఁడు'; 'శాపానుగ్రహశక్తియుక్తుఁడు'; 'సాహిత్యవిద్యాపారీణుఁడు'; 'విబుధశ్రేయస్కరుఁడు'; 'అర్థార్థిలోకావనవ్యాపారవ్రతుఁడు'; 'అమలాచారుఁడు'; 'గౌరీపతి శ్రీపాదప్రవణాంతరంగుఁడు'; 'ధర్మమార్గపథికుఁడు'.

పండ్రెండవ శతాబ్దాంతమున నాంధ్రభూమి పూర్వచాళుక్య-చోడచక్రవర్తుల పాలనములో నుండెను. చందవోలు రాజగు పృథ్వీశ్వరమహారాజాపూర్వచాళుక్యచోడచక్రవర్తులకుఁ బేరునకు మాత్రము ప్రతినిధియై విక్రమసింహపురము మొదలుకొని సింహాచలముపర్యంత మాకాలమునఁ దెలుఁగుమాగాణి నేలుచుండెను. మన భాస్కరమంత్రి ఈపృథ్వీశ్వరమహారాజు నధికారము క్రింద గుంటూరుసీమను బరిపాలించి ప్రథితకీర్తి సముపార్జించెను. కావుననే ఈతఁడు దశకుమారచరిత్రమునందును, నిర్వచనోత్తరరామాయణమునందును, గుంటూరివిభుఁడుగాఁ బేర్కొనఁబడినాఁడు.

ఈమంత్రిభాస్కరుఁడే ఆంధ్రమునఁ దొలుఁదొల్త రామాయణము రచియించెననియు, ఆపుస్తకమాయన పేరనే భాస్కరరామాయణమని వ్యవహరింపఁబడుచున్నదనియు, ఏకారణముననో ఆగ్రంథమునం దరణ్యకాండము తప్ప తక్కినకాండములన్నియు నుత్సన్నము లయ్యెననియు, ఆయుత్సన్నభాగములను హుళక్కిభాస్కరాది కవిపుంగవులు పూరించిరనియు, గాళ్లులేని కథయొకటి మనలో వ్యాపించియున్నది. సత్యప్రియులీకథన మంగీకరింపఁజాలరు.

భాస్కరమంత్రి తాతతండ్రులు కృష్ణామండలములోని వెల్లటూరులో నివసించిరి. ఉద్యోగధర్మమున భాస్కరామాత్యుఁడు తననివాసము వెల్లటూరినుండి గుంటూరునకు మార్చుకొనియెను. భాస్కరమంత్రికి కొమ్మాంబయందు ౧. కేతన, ౨. మల్లన, ౩. సిద్ధన, ౪. కొమ్మన; అను సుతచతుష్టయము కల్గెను. (వంశవృక్షము.)



౧

కేతన

ఇతఁడు భాస్కరమంత్రి జ్యేష్ఠపుత్రుఁడు. కేతన పితామహునకువలెఁ గమ్మనాటి చోడరాజాస్థానమునందు గొప్పకొలువులు చేసి ప్రభుసన్మానములంది ప్రసిద్ధిచెందినవాఁడు. అభినవదండివిరచితమైన దశకుమారచరిత్రమందీకేతనమంత్రి ఇట్లభివర్ణింపఁబడినాఁడు.

చ. కవితకు ముఖ్యుఁ డీతఁ డనఁ గామితవస్తువులిచ్చువాఁడు నా
నవరసభావకుం డితఁ డనన్ బురుషార్థపరాయణుండునా
నవునన రాజనీతివిషయజ్ఞుఁ డితండనఁ గీర్తిచంద్రికా
ధవళితదిక్కుఁడై నెగడె ధన్యుఁడు కేతనమంత్రి యిమ్మహిన్.
ఆ. ౧, ప. ౩౬.

ఇతఁడు బ్రహ్మమాంబయందు ౧. భాస్కరుఁడు, ౨. గుండన, 3. నల్లసిద్ధన, అనుముప్వురుసుతులఁ బడసెను. అభినవదండి వర్ణనమునుబట్టి కేతనామాత్యుని పుత్రులును పౌత్రులును అఖండితశౌర్యదానములచేఁ గీర్తిగౌరవములుపొంది వెలుగొందిరని నిర్ణయించుట సాహసమును సత్యదూరమును గానేరదు. (కేతన వంశవృక్షము)


కేతన = బ్రహ్మమాంబ
భాస్కరుఁడు = మారమాంబ
నల్లసిద్ధన = అచ్చమాంబ
కేతన
మారయ
కేతన
మల్లన
గుండన = భూమిదేవి
మల్లన
కొమ్మన
సిద్ధన
కేతన

౨

మల్లన

మల్లన భాస్కరమంత్రి ద్వితీయపుత్రుఁడు. ఇతఁడును అగ్రసోదరునకువలెనే కమ్మనాటిచోడులయొద్ద మంత్రిత్వము వహించినవాఁడు. మల్లనమంత్రి మిక్కుటమైన దేహదార్ఢ్యము కలవాఁడు; ప్రతాపశాలి; 'భాగ్యసమగ్రుఁడు'; 'పరమదయాపరతంత్రుఁడు'; 'హరిపూజాపరుఁడు'. ఈతఁడు మాచమ్మయందు మనుమసిద్ధియను పుత్రరత్నమును బడసెను. దశకుమారచరిత్రమందీ మనుమసిద్ధి ఇట్లు వరింపఁబడినాఁడు.

సీ. సుకవిజిహ్వాచకోరికలకుఁ దనకీర్తి
పదనైన చంద్రాతపంబు గాఁగ
నాపదార్తజనసస్యములకుఁ దనకృపా
దానాంబు వమృతంపు సోనగాఁగ
వనితాజనులచూపు లనుతూపులకుఁ దన
ప్రన్ననిమేను లేపంబుగాఁగ
మహనీయ నృపనీతిమణులకుఁ దనమాట
లాలితశాణోపలంబు గాఁగ
ఆ.వె.వినుతి కర్హుఁడయ్యె వివిధవిద్యాభ్యాస
చరితుఁ డభవచరణ సరసిజాత
మధుకరాయమాన మానసుం డప్రతి
మానవిమలబుద్ధి మనుమసిద్ధి. ఆ. ౧, ప. ౬౦.

(మల్లన వంశవృక్షము.)


మల్లన = మాచమ్మ
మనుమసిద్ధి

3

సిద్ధన

సిద్ధన భాస్కరామాత్యుని తృతీయపుత్రుఁడు. అన్నదమ్ములునలువురిలో నితఁడు మిక్కిలి ప్రయోజకుఁడు. విక్రమ సింహపురవిభుఁడగు తిక్కజననాథాగ్రణికాప్తమంత్రియు సేనాపతియునై కీర్తికెక్కిన దీసిద్ధనామాత్యుఁడే. ఉదాత్తనృపనీతియం దీతఁడు బృహస్పతిసమానుఁడు; 'సామాద్యుపాయపారగుఁడు'. ఇతని సాయమున తిక్కజననాథుఁడు తనరాజ్యమును గాంచీపురముపర్యంతము విస్తరించెను. సిద్ధనామాత్యునకుఁ బ్రోలాంబయం దేడ్వురు తనయులు జననమొందిరి. (సిద్ధన వంశవృక్షము.)


సిద్ధన = ప్రోలాంబ
(ఖడ్గ) తిక్కన=చానమ్మ
భాస్కరుఁడు
కేతన
మల్లన
నారాయణ
పిన్న భాస్కరుఁడు
పెమ్మన
సిద్ధన
కొమ్మన
ఇమ్మడి
ముమ్మడి

సిద్ధనామాత్యుని అగ్రనందనుఁడగు
రణతిక్కన
కొట్టరువువారివంశములో సుప్రసిద్ధపురుషుఁడు.
[illegible] స్వామ్యోద్ధారకుఁడు. తిక్కజననాథాగ్రణి

యనంతరమందు విక్రమసింహాపురమున రాజ్యమేలిన మనుమసిద్ధిరాజు నొద్ద ఇతఁడు సేనాని; మంత్రిమణి. ఎఱ్ఱగడ్డపాటి యేలికయగు కాటమరాజునకును మనుమసిద్ధిరాజునకును పసులమేపు బీళ్ల విషయమై పొసఁగిన పోరునందు విక్రమపౌరుషాదులు నెఱపి వీరస్వర్గము చూఱలాడిన దీఘన్యచరిత్రుఁడే. ఈతనిభార్య వనితాశిరోమణియగు చానమ్మ. దశకుమార చరిత్రమం దీరణతిక్కన ఇట్లు వర్ణింపఁబడినాఁడు:

సీ, వేఁడిన నర్థార్థి వృథపుచ్చ నేరని
దానంబు తనకు బాంధవుఁడు గాఁగ
నెదిరినజము నైన బ్రదికిపోవఁగనీని
శౌర్యంబు తన కిష్టసఖుఁడుగాఁగ
శరణుచొచ్చిన శత్రువరు నైన రక్షించు
కరుణయె తనకు నంగదము గాఁగఁ
బలికినఁ బాండవప్రభు నైన మెచ్చని
సత్యంబు తనకు రత్నకుఁడు గాఁగ.
తే. గీ. జగతి నుతికెక్కె రాయవేశ్యాభుజంగ
రాజ్య రత్నాకరస్ఫూర్తి రాజమూర్తి
గంధవారణ బిరుదవిఖ్యాతకీర్తి
దినప తేజుండు సిద్ధయతిక్కశౌరి. ఆ. ౧, ప. ౬౬.

ఖడ్గతిక్కనభవనము నొకకవి కమనీయముగ వర్ణించియున్నాఁడు. చూడుఁడు:

సీ. వీరవివాదంబు వేదనినాదంబు
పాయక యేప్రొద్దు మ్రోయుచుండు
భూసురప్రకరంబు పేసలు చల్లంగఁ
బాయ కెన్నియొ కుటుంబములు బ్రదుకు
బ్రాహ్మణావళికి ధారలు పోసినజలంబు
సతతంబు ముంగిట జాలువాఱు
రిపులకొసఁగిన పత్రికల పుత్రికలను
బాయక కరణముల్ వ్రాయుచుంద్రు
తే. గీ. మాన ఘనుఁడైన తిక్కన మంత్రియింట
మదనసముఁడైన తిక్కన మంత్రియింట
మహిత యశుఁడైన తిక్కన మంత్రియింట
మంత్రిమణియైన తిక్కన మంత్రియింట.

‘నెల్లూరు ప్రాంతమునఁగల పట్టుపురాయిగ్రామానకుఁ దూర్పుభాగమునఁ బినాకినీనదీతీరమునఁ దిక్కనపాడను స్థలము గలదు. ఆస్థలమందు గుట్టమిూఁద రాతును జెక్కిన శిలయొకటి నేఁటికిని గలదు. అది తిక్కన ప్రతిమయని స్థలజ్ఞులు చెప్పుదురు. [illegible] ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమందలి చారిత్రకసంపుటములందున్నది. (చూడు చాటు పద్యమణిమంజరి: భా. ౧.)

౪

కొమ్మన

కొమ్మన భాస్కరమంత్రి కడగొట్టుతనయుఁడు. కేతన, మల్లన, సిద్ధనల, ‘కూరిమితమ్ముఁడు’. తండ్రియనంతరమం దీకొమ్మన గుంటూరిసీమను బరిపాలించెను. ఈతఁడు ‘దండాధీశుఁడు’; ‘పవిత్రశీలుఁడు’; ‘సాంగవేది.’

గుంటూరిసీమను బరిపాలించుసమయమున నీతఁడు చందవోలురాజగు పృథ్వీశ్వరరాజు అధికారముక్రింద నుండెను. పదమూఁడవశతాబ్దాదిని విక్రమసింహపురాధీశ్వరుఁడైన తిక్కరాజు ఉక్కుమిగిలి పృథ్వీశ్వరరాజు నోడించెను. అట్లగుట నాపృథ్వీశ్వరరాజు తెలుఁగు చోడుల కొలువులోఁ బ్రవేశించుటయు, నేలికతోఁ బాటు కొమ్మన దండనాథుఁడుగూడ తిక్కరాజు కొలువులోఁ జేరుటయు, నిజస్థానము గుంటూరినుండి నెల్లూరునకు మార్చుటయు సంభవించెను.

కొమ్మన లౌకికాధికారధూర్వహుఁ డగుటయే కాక వైదికాచారనిష్ఠాపరుఁడై వేదములను సాంగోపాంగముగ నభ్యసించిన ప్రాజ్ఞుఁడు.

(కొమ్మన వంశవృక్షము)

కొమ్మన = అన్నమాంబ
|
కవితిక్కన
|
కొమ్మన

దశకుమారచరిత్రయం దీతఁ డీవిధముగ నభివర్ణింపఁబడినాఁడు.

సి. స్వారాజ్యపూజ్యుఁడో కౌరవాధీశుఁడో
నాఁగ భోగమున మానమున నెగడె
రతినాథుఁడో దినరాజతనూజుఁడో
నాఁగ రూపమున దానమున నెగడె
ధరణీ ధరేంద్రుడో ధర్మసంజాతుఁడో
యనఁగ ధైర్యమున సత్యమున నెగడె
గంగాత్మజన్ముఁడో గాండీవ ధన్వుఁడో
యనఁగ శౌచమున శౌర్యమున నెగడె

తే.గీ. సూర్యవంశకభూపాల సుచిరరాజ్య
వనవసంతుండు బుధలోకవత్సలుండు
గౌతమాన్వయాంభోనిధి శీతకరుఁడు
కులనిధానంబు కొట్టరు కొమ్మశౌరి. ఆ. ౧, ప. ౭౧.

సదాచారసంపన్నయు, సుగుణశీలయు, మహాప్రతివ్రతయు నగు అన్నమాంబ ఈతనికులవధూరత్నము. ఆమెను కేతనకవి ఇట్లని వర్ణించినాఁడు:

సీ. పతిభక్తి నలయరుంధతి పోలెనేనియు
సౌభాగ్యమహిమ నీసతికి నెనయె
సౌభాగ్యమున రతి సరియయ్యెనేని భా
గ్యంబున నీయంబుజాక్షి కెనయె
భాగ్యంబు నందు శ్రీ ప్రతియయ్యె నేనియుఁ
దాలిమి నీలతాతన్వి కెనయె
తాలిమి భూదేవి తగసాటి యగునేని
నేర్పున నీపద్మనేత్ర కెనయె
తే. గీ. యని యనేకవిధంబుల నఖిలజనులు
పొగడ వెగడెఁ గృపాపరిపూరితాంత
రంగ కొమ్మనామాత్యు నర్ధాంగలక్ష్మి
యఖిల గుణగణాలంకృత యన్నమాంబ. ఆ. ౧, ప. ౭౮.

ఈ పూజ్యదంపతుల పుత్త్రుఁడు మహాకవియైన

తిక్కన సోమయాజి

సీ. సుకవీంద్ర బృందరక్షకుఁడెవ్వఁడనిన వీఁ
డను నాలుకకుఁ దొడ వైనవాఁడు
చిత్త నిత్యస్థితశివుఁడెవ్వఁడనిన వీఁ
డను శబ్దమున కర్థమైనవాఁడు
దశదిశా విశ్రాంత యశుఁడెవ్వఁడనిన వీఁ
డని చెప్పుటకుఁ బాత్రమైనవాఁడు
సకలవిద్యాకళాచణుఁడెవ్వఁడనిన వీఁ
డనిచూపుటకు గుఱియైన వాఁడు
తే. గీ. మనుమసిద్ధిమహీశ సమస్తరాజ్య
భారధౌరేయుఁ డభిరూపభావభవుఁడు
కొట్టరువుకొమ్మ నామాత్య కూర్మిసుతుఁడు
దీనజనతానిధానంబు తిక్కశౌరి.
దశకుమారచరిత్ర, అ. ౧, ప. ౭౭.

ఈతఁడు భారతములోని విరాటపర్వము దొట్టి పదేనుపర్వముల 'ఆంధ్రావళిమోదముంబొరయ', 'బుధసంతోషంబునిండార' నాంధ్రీకరించిన కవిబ్రహ్మ; కావ్యశిల్పి. 'భారతీసుస్థితిసంభావితవదనసదనుఁడు'; 'నిఖిలకళాసంవేది'; 'పండితపుండరీకనవపంకజబాంధవుఁడు'; 'దానపయోధారాపల్లవితవిప్రధాత్రీజుఁడు.' తిక్కనశుభచరిత్రుఁడు; నృపమాన్యుఁడు; చతురాననసన్నిభుఁడు; బలసూదనవిభవుఁడు; అమాత్యశేఖరుఁడు.

తిక్కనసోమయాజి నిజస్థానము నెల్లూరుపురము. ఆతని తాతయుఁ దండ్రియు గుంటూరిపురవాసులే. అయినను తిక్కన తండ్రి కొమ్మనదండనాథుఁడు తనయేలికయగు పృథ్వీశ్వరరాజపజయమొందిన బదంపడి నిజస్థానము గుంటూరినుండి నెల్లూరునకు మార్చుకొనియెను. మఱియు దశకుమారచరిత్రయందు మూలఘటికకేతన కవి 'నారచింపంబూనిన కృతి కధీశ్వరుండైన కొట్టరువు తిక్కనామాత్యునకు నిజస్థానంబగు విక్రమసింహపురంబు వర్ణించెద' నని విస్పష్టముగ వ్రాయుచున్నాఁడు. అట్లగుట నెల్లూరే తిక్కనసోమయాజి నిజస్థానమనుటయందసత్యతాసంశయమునకుఁ దావులేదు.

అభినవదండిచే వర్ణింపఁబడినట్లు తిక్కన 'అభిరూపభావభవుఁడు'. అతని తల్లియగు అన్నమాంబయు, తండ్రియగు కొమ్మనయు సురూపయుతులు. సుందరదంపతులకుఁ బుట్టిన తిక్కకవిరాజు స్ఫురద్రూపియగుటలో విరుద్ధమేమున్నది? కేతనవచనములలో తిక్కన—'కనకగిరితటీసంకాశవక్షస్థలీభాగుఁడు'; 'శ్రీరమణీరమణీయమహోరస్థలివిజిత కాంచనోర్వీధరవిస్తారితబలుంతు; 'కల్పకపరాభవకరణధురీణదీర్ఘబాహుండు'; జలజసుభగనేత్రుఁడు'; 'వియన్మణితేజుఁడు'; 'పవిత్రమూర్తి'; వీనిని బట్టి తిక్కనామాత్యుఁడు విశాలవక్షుడనియు బలకాయుడనియు ఆజానుబాహుడనియు సువిశాలనేత్రుఁ డనియు, తేజోమూర్తియనియు మనము నిర్ణయింపవచ్చును.

తిక్కనకవిమాత్రుఁడేకాఁడు. ఆతఁడు యోధుఁడు. గంటముబట్టుకొని కవితారంగమున నెంత స్వేచ్ఛగా విహరింపఁగల్గునో కరవాలము గీలించి కదనరంగమున నంత స్వేచ్ఛగా విహరింపఁగల్గిన పరాక్రమశాలి. తిక్కన పితృపితామహులవలె వాహినీపతిత్వము వహించిన వీరుఁడు. 'తిక్కదండాధీశా'; 'తిక్కచమూపా' అని అభినవదండి అనుసంధించిన సంబోధనలబట్టి మనమావిషయము నిశ్చయమని నమ్మవచ్చును.

తిక్కన బొడ్డుమాణిక్యముతోఁబుట్టిన యదృష్టశాలి. ఆతని పితృపితామహులు రాజాస్థానములందు గొప్పకొలువులు చేసి ప్రభుసన్మానము లంది సిరి

శ్రీసీతారామ ఐకమత్యసంఘ ప్రథమమహాసభ, రాజమహేంద్రవరము

First Conference, Sree Seetarama Aikamatya Sanghamu, Rajahmundry

శ్రీరామ బాలభక్త పుస్తకభాండాగారము, రాజమహేంద్రవరము



Sree Rama Bala Bhakta Library, Rajahmundry

శ్రీబాలగణపతి గ్రంథాలయము, పానంగిపల్లి, రామచంద్రపురం తాలూకా



Sree Balaganapathy Grandha Nilayam, Panangipalli, Ramachandrapuram

శ్రీ కన్యకాపరమేశ్వరీ జాతీయపాఠశాల, గుంటూరు

శ్రీకన్యకాపరమేశ్వరి జాతీయపాఠశాల
గుంటూరు

Sree Kanyakaparamesvari National School, Guntur

శ్రీ బాలభక్తసమాజము, చతుర్థవార్షికోత్సవము, కంబాలపేట, రాజమహేంద్రవరము



Sree Bala Bhakta Samajam Fourth Anniversery Kambalapet Rajahmundry

శ్రీ శారదా పుస్తకభాండాగారము, నాగిరెడ్డిపల్లె, కదిరి


శ్రీ. శారదా పుస్తక భాండాగారము..
నాగిరెడ్డిపల్లె: కదిరి
R.C.N. Reddy

Sree Sarada Library, Nagireddipalli, Kadiri

సంపదలతోఁ దులఁదూగిన భోగదేవేంద్రులు. తిక్కకవి నాథాగ్రణియు మనుమసిద్ధిమహీవల్లభునకుఁ గరుణా పాత్రుండై నిజకులక్రమాగతమగు మంత్రిపదవి నధిష్ఠించి,

గీ. అందలంబుగొడుగు లడపంబు మేల్కట్టు
చామరములు జమిలిశంఖములును
గంబగట్లు భూమికానిక గాఁగఁజెం
పెసఁగు రాచపదవు లెల్లఁ బడసి.

దశకుమారచరిత్ర, ఆ. ౧, ప. ౨౧.

సంపత్సమేతుండై రాజ్యసుఖము లనుభవించిన సుఖవాసి, మన్మభూపాలునివలనఁ బొందిన ఐశ్వర్యమును మాత్రమేకాక కవితిక్కన గణపతిదేవచక్రవర్తివలన నెనిమిది గ్రామములను విశేషమైన మైశ్వర్యలాభమును బొందినాఁడు. కావుననే, ఆతఁడు అష్టైశ్వర్యములఁ జూఱలాడిన అనుభోగి యనుట.

కవి తిక్కన నెఱదాత; 'సతతదానవినోది' పితృపితామహులవలె దానధర్మము లొనర్చి ఆశ్రితభరణుండై పేరుపొందిన విద్వద్భోగ్యభాగ్యుఁడు. యాగాది బహువిధకర్మలొనర్చి భూరిదక్షిణలచే నర్థార్థుల దనిపిన ఈవికాఁడు. 'కావ్యరసముం గొనియాడి' విద్వద్గరిష్ఠులకుఁ బెక్కూళ్లు అగ్రహారములుగా నొసఁగిన 'బుధారాధన విరాజి'; విశేషించి 'కవిసరోజమార్తాండుఁడు.'

తిక్కన'సుకవీంద్రబృందరక్షకుఁడు.' ఆనాఁటిసారస్వత ప్రపంచమునంతను నిరంకుశముగఁ బరిపాలించిన కవిరాజు. ఉభయకావ్యప్రౌఢిఁబాటించు శిల్పమునఁ బారగుఁడగుటచేఁ గవిత చెప్పి యుభయకవిమిత్రు మెప్పింప నాఁటివారు తపస్సు ధారపోసిరి. సోమయాజి తాను గావ్యశిల్పియుఁ గవిబ్రహ్మయు నైనను సమకాలమువారల కవితారసమును గ్రోలి హృదయపూర్వకముగ వారలకు మెప్పులందించిన రసవిదుఁడు. ఆతఁడు కేతనామాత్యవిరచితమైన దశకుమారచరిత్రకుఁ గృతిభర్త. భోజరాజీయము రచించిన యనంతామాత్యుని ప్రపితామహుఁడగు బయ్యనమంత్రికి 'భవ్యభారతి' అను బిరుద మిచ్చి గౌరవించిన కవితారసజ్ఞుఁడు. మార్కండేయ పురాణము రచించిన మారనకు గురువు. ప్రథమాంధ్రమహాకవియగు నన్నయభట్టారకుని 'ఆంధ్రకవిత్వవిశారదుఁడ'ని 'విద్యాదయితుండ'ని కొండాడిన విశాలహృదయుఁడు. వ్యాసభగవానుని 'భవ్యకవితావేశుఁడ'ని నుతించిన 'కళావిదుఁడు. తిక్కనశిష్యులఁ జేరఁదీసి కవితాభిక్షపెట్టిన సారస్వతాభిమాని.

తిక్కన మనుమసిద్ధిమహీవల్లభుని మంత్రిమాణిక్యుఁడు. అతఁడు 'సామాద్యుపాయవిదుఁడు;' నీతిచాణక్యుఁడు;' విశేషించి 'నీతినిపుణమతి జితపురుహూతామాత్యుఁడు.' కావుననే యొకప్పుడు మన్మక్ష్మాపాలుఁడు రాజ్యరమఁ బోఁగొట్టుకొనఁగాఁ దిక్కనతన ప్రతిభావిశేషముచేఁ దిరిగి సంపాదించినాఁడు. అక్కన బయ్యనలను సిద్ధరాజు జ్ఞాతులు పోటరులై నెల్లూరిపై దాడినడచి మన్మభూపాలు నోడించి రాజ్యము నాక్రమించి తమకుఁదామే పరిపాలన చేయఁదొడఁగిరి. తిక్కన 'రాజనయవిధాప్రయోజన విశారదుఁ'డగుట మనుమసిద్ధిపక్షమువహించి గణపతిదేవ చక్రవర్తి సమక్షమునకుఁ బోయి సకలము నివేదించి 'నయవచస్సమగ్రతా చతురాస్యుఁడ'నిపించుకొనియెను. సోమయాజులపటువాక్యశక్తికిమెచ్చి యతని బహుప్రకారంబులఁ బూజించి యెనిమిది గ్రామములొసఁగి, నవలక్షధనమును యజ్ఞకుండలములు నిచ్చి,ఆతని రాయబారమును శిరసావహించి, కాకతీయాంధ్రచక్రవర్తి అపారసైన్యసమేతుఁడై దాడివెడలివచ్చి అక్కనబయ్యనలనుక్కడించి మనుమసిద్ధిని బునరభిషిక్తుని గావించెను. బళిరా! తిక్కనసోమయాజి స్వామిభక్తి, కార్యదక్షత! చేజారిపోయినరాజ్యమునే తిరిగి సంపాదింపఁగల్గెను. సర్వజ్ఞుఁడగు మంత్రిసవదరించినరాజ్యము సుస్థిరమైయుండుననుటలో నాశ్చర్యమేమి ? అట్లగుటనే తిక్కనను 'మన్మక్ష్మాపతిప్రాజ్యరాజ్యాంబునిధిశశి' యని కేతన సంభోధించియున్నాఁడు.

తిక్కనబ్రహ్మవేత్త. ఆతఁడు 'వేదాదిప్రకటవివిధ విద్యాభ్యాసాపాదిత మహత్త్వుఁడు'; సకలాగమార్థతత్త్వ విచారోదారుఁడు'; 'నానావేదవేదాంగ తత్త్వజ్ఞుఁడు'. భారతమందలి యాశ్వాసాద్యంతపద్యములం దిముడ్పఁబడియున్న ఉపనిషదర్థములఁ బరికించుచో తిక్కన'వేదావి

సమస్తవిద్యావిభాసి' యని తెల్లమగును. శాంత్యానుశాసనికపర్వపాఠకులకు వేదాంతము, సాంఖ్యయోగములందు సోమయాజికిఁగల కుశలప్రవేశము తెలియవచ్చెడిని.

తిక్కన కర్మిష్ఠి. ఆతఁడు గణపతిదేవచక్రవర్తి సభాభవనమున నద్వైతవాదమును సలిపి అనుమకొండ నివాసులైన బౌద్ధులచుక్కనగ నోడఁగొట్టి బౌద్ధదేవాలయములు గూలఁద్రోయించిన హిందూమతాభిమాని. కర్మకాండయం దాతనికి గాఢనమ్మక మున్నట్లు కనఁబడుచున్నది. 'మహేశ్వరాంఘ్రికమలధ్యానైకశీలుఁ' డాతఁడు. 'ఉదాత్తశ్రౌతస్మార్తకర్మతత్పరమతి'; 'వేదోదితకర్మప్రతుఁడు'; 'సతతాధ్వరక్రియాకర్మఠపాణిపద్ముఁడు'; 'అధ్వరాబ్జదిననాథుఁడు'; 'సతతస్వాహాస్వధాదిశబ్దద్వయసంస్కృతహవ్యకవ్యసంతర్పితమఖశిఖిముఖనిలింపపితృవర్గుఁ' డై, 'వైదికమార్గనిష్ఠ మగువర్తనముందగనిర్వహించిన' మహనీయచరిత్రుఁడు.

తిక్కనవినయనిధి. ఆతనిసౌజన్యమును, వినయమును మెచ్చఁదగినవి. నాలుగుముక్కలు నోటఁబట్టగనే కన్నుమిన్నుగానక మాకుసమ మేమేయంచు గర్వించు దుర్విదగ్ధులవలెఁ గాక తిక్కన తానుకవిబ్రహ్మ, కావ్యశిల్పియయ్యు సౌజన్యమును వినయమును గోల్పోవని గభీరుఁడు. ఈతని వినయసౌజన్యముల కీతనిగద్యయే ప్రబలనిదర్శనము. 'బుధారాధనవిధేయ'; 'బుధారాధనవిరాజి' అని వ్రాసికొనియున్నాఁడు. నిర్వచనోత్తరరామాయణమునందలి 'నూత్నసత్కవీశ్వరుల సుభక్తిఁగొల్చి వారికృపఁగవితావిలాసవిస్తరమహనీయుఁడైనను' అను వాక్యమే సోమయాజి వినయసౌజన్యములను జాటిచెప్పు బూరగొమ్ము.

తిక్కనకుమారుఁడు కొమ్మన. కొమ్మననుండి యాతనివంశీయులు పాటూరివారయినారు. తిక్కన బహువిధయాగములొనర్చి అర్థార్థులకు ధనము విరఁజిమ్ముటచే నాతనిసంపద క్రమముగా నీడఁబోయినది. కావుననే కొమ్మనజీవయాత్రార్థము పాటూరికరణీకము సంపాదింపవలసినవాఁడయ్యెను. ఈపాటూరు నెల్లూరున కైదారుమైళ్ల దూరములో నున్న పల్లెటూరు. తిక్కన సంతతివా రిప్పటికిని నాగ్రామమున నున్నారు.

తిక్కన ఆంధ్రమహాపురుషుఁడు; కూలంకషప్రజ్ఞాధురీణుఁడు; శ్రీమంతుఁడు; నిరర్గళధీమంతుఁడు; ఆముష్యాయణుఁడు; విశ్రుతవిశ్రాణుఁడు; కావ్యకళాజనిభూమి; సారకవితానిర్మాణచాతుర్యుఁడు; నిరతిశయ వివేకోన్నిద్రుఁడు; అన్వయోద్ధారుఁడు. ఆతఁడు ఆంధ్రఋషి; సోమయాజి; రాజ్యాంగవేత్త; బ్రహ్మవేత్త; కృతికర్త; కృతిభర్త; మంత్రిమాణిక్యుఁడు; దండాధీశుఁడు. వేయేల? ఆతఁడు లోకోత్తరపురుషుఁడు; సర్వాంధ్రలోక పూజనీయుఁడు.

సీ. సరసకవీంద్రుల సత్ప్రబంధములొప్పఁ
గొనునను టధికకీర్తనకుఁ జెరువు
లలితనానాకావ్యములు చెప్పు నుభయభా
షలయందు ననుట ప్రశంస త్రోవ
యర్థిమైఁ బెక్కుళ్ల నగ్రహారంబులఁ
గానిచ్చుననుట భాగ్యస్థలము
మహితదక్షిణలైన బహువిధయాగంబు
లొనరించుననుట వర్ణనముదారి
తే.గీ. పరునికొక్కని కిన్నియుఁ బ్రకటవృత్తి
నిజములై పెంపుసొంపారి నెగడునట్టి
కొమ్మనామాత్య తిక్కని కొలఁదిసచివు
డింక నొక్కరుఁ డెన్నంగ నెందుఁగలఁడు?

దశకుమారచరిత్ర; ఆ. ౧, ప. [illegible]

నిజామురాష్ట్రము - పరిశోధనోద్యమము

* కాకతీయ మహాయుగము

శ్రీ శేషాద్రిరమణకవులు - శతావధానులు

పచ్చికండలు నెత్రు పంకిలంబుగఁ జేసి, తెలుఁగుపౌజులు పోరఁ దెగినతావు
సారస్వతసుమంబు సౌరభమంద మం,దానిలంబుల వీచినట్టిచోటు
వీరశైవమతాసి విశ్వసంహారతాం, డవ మాడినట్టి క్రీడాగృహంబు
ఆంధ్రశిల్పప్రౌఢి యాంధ్రవిక్రమరేఖ, జాలుగాఁ బాఱిన శాద్వలంబు
తే.గీ. రాచనెత్తుటఁ బితకుఁ దర్పణ మొనర్చి, యాంధ్ర భార్గవుఁడు కృతార్థుఁడైన నెలవు
నేఁటియుగమున కేమి సందేశ మొసఁగఁ,జాలదొక్కొ నిజాము వాస్తవ్యులార!

ఆంధ్రకవితారంగస్థలమును, దేశీయరాజన్యులకు మందిరమును, సమృద్ధికైశ్వర్యసంశోభితము నగు నిజామురాష్ట్రమునందుగల యాంధ్రదేశ విస్తృతియు, నచటి సారస్వతరంగస్థలములు, చరిత్ర ప్రదేశములు దేశీయులదృష్టి నంతగా నాకర్షించియుండవనుట సాహసము కాఁజాలదు. నిజామురాష్ట్రములోని తెలుఁగుదేశము నిర్జీవస్థలముగాదు. ఆంధ్రకవిరాజుల రసవత్కవితామృతముచేఁ బునీతమైన పుణ్యభూమి; ఆంధ్రవీరుల పరాక్రమరక్తధారలచేఁ బవిత్రమైన స్మరణచిహ్నము; ఆంధ్రకాంతల సహగమనశ్మశానవాటికలచేఁ బావనమైన రత్నగర్భ; ఆంధ్రశిల్పులహస్తవిన్యాసముచే సజీవమైన చరిత్రరంగస్థలము. ఇపుడా ప్రాణావశిష్టములగు చారిత్రకచిహ్నములు ఆంధ్రపరిశోధకులదృష్టి నంతగా నాకర్షింపఁబడకుంట యాంధ్రమాతృదురదృష్ట మనుటకంటె నన్యపదముపయోగింపఁజనదు.

ఆంధ్రభాగము

నిజామురాష్ట్రమునందు ౧ వరంగల్లు, ౨ కరీమునగరము, ౩ ఆదిలాబాదు, ౪ అత్రాపుబల్దా, ౫ మెదకు, ౬ నిజామాబాదు, ౭ మహబూబునగరము, ౮ నల్లగొండమండలములు పూర్తిగ ఆంధ్రమండలము లనఁదగియున్నవి. ఇంతియకాక రాయచూరుమండలములోఁ గొన్ని తాలూకాలు, ఇందూరుమండలములోఁ గొన్ని తాలూకాలు ఆంధ్రదేశమునకుఁ జెందియున్నవి. తక్కినమండలములలోఁగూడ నాంధ్రులు నివాసముగా నుండెడు గ్రామములు కలవు. నిజామురాష్ట్రమునందుగల యాంధ్రదేశము విస్తీర్ణము ౪౧,౩౪౧ చదరపుమైళ్లు అని దొరతనమువారి లెక్కలవలనఁ దెలియుచున్నది. నిజామురాష్ట్రమునఁ దెలుఁగు మాతృభాషగాఁ గలవారు ౬౧,౧౫,౧౭౪. ఇంతవిశాలము ఆంధ్రజన సమావృతమును నీ నిజామురాష్ట్రమునఁ గల చరిత్ర స్థలములు, సారస్వతపరిణామములు, ఆంధ్రజాతీయ చిహ్నములు గుర్తించి యాంధ్రగతవైభవము సమగ్రముగా నెఱుంగుట ప్రత్యాంధ్రభాషాభిమానికిని విధియై యున్నది

తొలుత నిజామురాష్ట్రములోని భూభాగమును జాలవఱకు తూర్పుచాళుక్యులు పరిపాలించిరి. తూర్పు చాళుక్యుల ప్రాచీన శాసనములు ఆలంపురి, కొలనుపాక, వేములవాడ, పానుగల్లు, కళ్యాణపురము, వనవాసి, కరీమునగరము లోనగు గ్రామములలోఁ గలవు. ఈచాళుక్యులెల్ల రాంధ్రులగుటచే నాంధ్రదేశమున విరివిగా నాలయములు దుర్గములు కోటలు నెలకొల్పి - దేశమునకు దమయైశ్వర్యమునంతయు ధారవోసి ప్రశస్తినొందిరి. పశ్చిమ చాళుక్యుల ధాటివలనను, కొల్లాపుర మండలేశ్వరుఁడగు విజయాదిత్యుని వలనను, బిజ్జలుని వలనను, బసవేశ్వరుని విజృంభణమువలనను, శైవజైనమతముల యవినీతివలనను, కలహములవలనను, చాళుక్యరాజ్యము ప్రాణావశిష్టమయ్యెను. తూర్పు చాళుక్యుల విస్తృత సామ్రాజ్యము పొందిన యైశ్వర్యములను దెలుపు చారిత్రకచిహ్నములు నిజామురాష్ట్రమునఁ బెక్కులు గలవు. హతశేషములగు నాచిహ్నముల నన్నింటి నుద్ధరించి యించుమించుగా నాంధ్రదేశమునంతయు నేకచ్ఛత్రముగాఁ బరిపాలించిన రాజన్యులు † కాకతీయులను నాంధ్రక్షత్రియులు.

కాకతీయ సామ్రాజ్యము

కాకతీయులలో ప్రోలరాజు మిగులఁ బరాక్రమశాలి. ఈతఁడు హనుమకొండ రాజధానిగాఁ జేసికొని తెలుఁగుదేశమునంతయుఁ బర

---

* ఇది మేము వ్రాయఁబోవు నిజామురాష్ట్ర వాఙ్మయచరిత్రమునందు ఒక మహాయుగము. ఇందు క్రీ. శ. ౧౩౨౦ వఱకుఁగల చరిత్రాంశములే చర్చింపఁబడినవి. ఆవలియంశములు పద్మనాయక మహాయుగమునఁ జర్చింపఁబడును.

† కాకతీయులు ఓరుగల్లు పాలించిన యాంధ్రరాజులు. వీరు తొలుత, జైనులు పిదప శైవులు. కాకతియను దేవిభక్తులగుటచేఁగాకతీయులనఁబడిరి. కాకతమ్మగుడి పూర్వమోరుగల్లులోఁ గలదు.

సామ్రాజ్యపతాకము క్రిందికిఁ దెచ్చికొని తీవ్రయత్నములు గావించిన మహాశూరుఁడు. ఈతని మహాయత్నమున కడ్డుపడిన చాళుక్య చూడామణియగు తైలపదేవుఁడు లంతాకవిషయాధీశ్వరుఁడగు గోవిందరాజు, మంత్రకూటపురాధీశ్వరుఁడగు గుండరాజు, మండలేశ్వరుఁడగు జగ్గదేవుఁడు పరాభూతులైరి. ఈప్రోలరాజు నాఁటిన స్వాతంత్ర్య బీజము లాంధ్రదేశమునకు ఆంధ్రజాతికిఁగల ప్రత్యేకజాతీయతకు నమృతభిక్ష పెట్టెననుటలో సాహసములేదు. కాకతీయరాజన్యునితో బోరునకు దొరకొనిన యరాతివీరులందఱు నాంధ్రులనియు ఓరుగల్లు ప్రాంతములలోనుండు రాజన్యులనియు నూహింపనవకాశములు గలవు.

ప్రథమప్రతాపరుద్రుఁడని వ్యవహరింపఁబడు కాకతీయ రుద్రదేవచక్రవర్తికాలమునుండి కవితాకళకు ఆంధ్రశిల్పములకునిజామురాష్ట్రమున మంచి యవకాశములు తటస్థించెను. రుద్రదేవుఁడు అనుమకొండలో నాంధ్రశిల్పులచే విచిత్రమగు నొకదేవాలయమును గట్టించి దానికి రుద్రేశ్వరమను నామమొసంగి తమవంశచరిత్రమునంతయు రామేశ్వర భట్టారకునిచే శ్లోకరూపముగ నిర్మింపఁజేసి శాసనము వేయించెను. రుద్రదేవుఁడు స్వయముగఁ గవీశ్వరుఁడై సంస్కృతాంధ్ర కర్ణాట భాషలలోఁ గావ్యములను రచించి కవులఁ బ్రోత్సహించుట చేపాలకుఱికి సోమనాథాది మహాకవులు కాకతీయసామ్రాజ్య వృక్షచ్ఛాయ ననుసరించుచు సుఖజీవనములకు నవకాశము తటస్థించినది. రుద్రదేవునినాఁటి యాంధ్రకవితాగ్రంథము లింతవఱకును బ్రచురణము కాకుంటకంటెఁ బరితాపకరాంశ మింకొకటిలేదు.

కాకతీయగణపతిదేవచక్రవర్తి ఆంధ్రకవితాభిమాని. ఇతనియొద్ద మంత్రిగానున్న విశ్వేశ్వరశివదేశికులు సంస్కృతాంధ్రములలో నఖండపండితుఁడు. తిక్కనసోమయాజి ఈగణపతిదేవునియొద్దకువచ్చి తనభారతమును వినిపించి యభీష్టఫలముల నొందినటుల నైతిహ్యములు పెక్కులు గలవు. గణపతిదేవుఁడు పాండ్యదేశమునుగూడ ముట్టడించి తనరాజధానిలోఁ గలుపుకొనెను. గణపతిదేవుని సేనానాయకులలో రుద్రసేనాని, మేచయనాయకుఁడు, చౌండసేనాని లోనగువీరులు నెలకొల్పిన శాసనాంకములు, ధర్మములు నేఁటికిని స్థిరముగనున్నవి. రుద్రమదేవిగణపతిదేవుని కొమార్తెయని తెలుపుశాసనములు పానుగల్లునందు, కొలనుపాకలోను గనుఁగొనఁబడినవి. రుద్రమదేవి సామ్రాజ్యసమయమున నాంధ్రకవితాకన్యపొందిన శ్రేయోవృద్ధులను గుర్తింపఁదగిన యవకాశములు కానరావు. కాని రుద్రమదేవి చరిత్రముమాత్ర మసామాన్యమైనది. ఆమె పరాక్రమము నొకకవి యిటుల గానముచేసియున్నాఁడు.

“ఆక్రామంతి తర త్తరంగవిగళద్దుగ్ధాబ్ధి ఫేనావళీ,
రాచామంతి శరచ్ఛశాంక విసరజ్జ్యోత్స్నా ప్రవాళా
మృతమ్;ఆకర్షంతి సురేంద్ర దంతిదశనప్రాకారలగ్నాం
శ్రియం, ముక్తాహారలతాయితాః ప్రతిదిశం రుద్రాంబి
కాకీర్తయః”

మల్కాపురముశాసనము

రుద్రమదేవి యనంతరము ప్రతాపరుద్రచక్రవర్తి రాజ్యమునకు వచ్చినదిమొద లాంధ్రకవితకు మంచియవలంబనము దొఱికెను. పెక్కుమంది కవులు ఒరంగల్లుచేరి కవితాజీవనము చేయసాగిరి. కాకతీయ సామ్రాజ్యకీర్తిచంద్రికలు, ప్రతాపరుద్రపరాక్రమజ్యోతి, నేఁటికిని సజీవముగాఁ జరిత్రపరిశోధకులకుఁ గనంబడును ప్రతాపరుద్రయశోభూషణమును వ్రాసిన విద్యానాథమహాకవి నిజామురాష్ట్రములోని వాఁడె. కాకతీయసామ్రాజ్యము ననుసరించి ప్రఖ్యాతిగాంచిన కవులలోముఖ్యుల నామములు తెలిసినంతలో నుదాహరించెదము.

పాలకుఱికి సోమనాథ మహాకవి

ఇతఁడు కర్ణాటాంధ్ర సంస్కృతభాషలలోఁ బెక్కుకావ్యములను వ్రాసినకవి. ఇతనికవిత రసవత్తరము మనోహరముగా నుండును. పిడుపర్తి సోమనాథుఁడు ఈబసవకవి లోనగువారితని శిష్యపరంపర లోనివారు.

భాస్కరాదులు

భాస్కరరామాయణమువ్రాసిన భాస్కరుఁడు తనకృతి సాహిణిమారున కంకితము గావించెను. సాహిణిమారుఁడు ప్రతాపరుద్రుని కాలములోనివాఁడు. భాస్కరరామాయణమునకు సంబంధించిన మల్లికార్జునభట్టు కుమారరుద్ర దేవుఁడు, అయ్యలార్యుఁడు మంత్రిభాస్కరుఁడు, హుళిక్కి భాస్కరుఁడు ఒరంగల్లుప్రాంతమువారె. ?

మారనకవి

ఇతఁడు మార్కండేయపురాణమువ్రాసి ప్రతాపరుద్రునిసేనానాయకుఁడగు గన్నయనాయకునకు నంకితము గావించెను. మారనకవి తిక్కన సోమయాజి శిష్యుఁడు.

కోన బుద్ధారెడ్డి

ఇతఁడు రంగనాథ రామాయణము వ్రాసెను. ఒరంగల్లునకుఁ గొంతదూరములోనున్న బూదపూరు వర్ధమానపురములోనున్న కుప్పాంబశాసనములలో బుద్ధారెడ్డి ప్రశంసింపఁబడియున్నాఁడు. బుద్ధారెడ్డి కాకతీయరాజులకడ సేనానాయకుఁడో సామంతుఁడో యై రామాయణ ద్విపద వ్రాసియుండవచ్చును. దీనివలన ఉత్తరరామాయణ ద్విపద వ్రాసిన కాచవిభుఁడు విఠలరాజు నిజామురాష్ట్రీయులని తెలియును.

రుద్రదేవ చక్రవర్తి

ఇతఁడు క్రీ. శ. ౧౧౪౦ మొదలుకొని ౧౨౬౨ వఱకు హనుమకొండలో రాజ్యము పాలించెను. ఈరాజన్యుఁడు సామ్రాజ్య విస్తృతికై సంగరము లొనరించుటయేకాక విద్యాభూషణ బిరుదాంకితుఁడై సంస్కృతాంధ్రకర్ణాటభాషాకవులకుఁ బ్రోత్సాహ మొనరించి తెలుగున స్వయముగా నీతిసారమను గ్రంథము రచించినటుల

మ. రామకృష్ణకవిగారు వ్రాసియున్నారు. రుద్రదేవుఁడు రాజై ధర్మసంస్థాపనమునకుఁ బాటుపడుటయేకాక కవియై మాతృసేవకు ముందుకు వచ్చి కాకతీయసామ్రాజ్యమును ఆంధ్రకవితారంగస్థలముగా మార్చెను. రుద్రదేవుఁడు జైనాలయములలో నొకటియగు హనుమకొండలోని పద్మాక్షీదేవాలయమును శైవాలయముగ మార్చుటకు బ్రాహ్మణులకుఁ జేయూఁతనొసంగెను. రుద్రదేవుని రాజనీతి చతురత కాతని గ్రంథములోని యీక్రిందిపద్యములు దృష్టాంతములు కాఁగలవు.

తే. గీ. ఆజ్ఞ లేనినృపుఁడు నరయ చిత్తరువులో
నున్నరాజు చూడ నొక్కరూప
యానఁద్రోయునృపులినైనను దండింప
కున్న రాజ్య మేల నుండుఁ జెడక.

ఉ. కొందఱ మేలమాడుటలు కొందఱవావులు దేర్చిపిల్చుటల్
కొందఱ ముద్దుసేయుటలు కొందఱ నెయ్యపుఁ జూపునూచుటల్
కొందఱనాత్మ భావమునఁ గొందఱమన్నన భృత్యులందు ని
ట్లందఱ నన్నిభంగుల నృపాగ్రణి వశ్యులఁజేయగాఁ దగున్.

జాయ సేనాపతి

ఇతఁడు గణపతిదేవుని సేనానాయకుఁడై, కవి సభాశిఖామణి, నాట్య విద్యావిశారద, బిరుదముల నొంది నృత్తరత్నావళియను నాట్య గ్రంథమును రచించెను. జాయసేనాపతి శాసనములు గణపేశ్వరమునందును గుంటూరు మండలములోని చేబ్రోలునందును గలవు. ఇందు ఆంధ్ర నృత్యాదికములు ప్రశంసింపఁబడియున్నవి. ఇది యుత్తమగ్రంథము.

వీరభల్లటదేశికుఁడు

ఇతఁడు సర్వశాస్త్రములలోఁ బండితుఁడై ప్రతాపరుద్రచక్రవర్తి యాస్థానములో మహాకవిగా నున్నటులు చెప్పుచున్నారు. ఇతని గ్రంథము లింకను లభింపలేదుగాని

ఇతీవ కథయామాస వీరభల్లటదేశికః,
ప్రతాపరుద్ర దేవస్య సన్నిధౌ సర్వశాస్త్రవిత్.

అను నొక నాట్యశాస్త్రములోని శ్లోకమువలన వీరభల్లటుఁడు సుప్రసిద్ధుడనియు నాతనిగ్రంథములు కాలగర్భమున నిమిడియున్నవనియుఁ దోఁచుచున్నది.

శాకల్యమల్లభట్టు

ఇతఁడు ప్రతాపరుద్రుని యాస్థానములోనుండెను. ఇట్లని స్థానికచరిత్రమునందును ప్రతాపచరిత్రమునను గలదు. ఇతఁడు నిరోష్ఠ్యరామాయణము రచించెను. కాని యీపుస్తక మిపుడు కానరాదు. భాస్కరరామాయణములోని భాగములురచించిన మల్లికార్జునభట్టే యీతఁడని కొందఱు, అందలి యుద్ధకాండశేషమువ్రాసిన యయ్యలార్యునకుఁ బినతండ్రియని మఱికొందఱు వ్రాసియున్నారు. ప్రసంగరత్నావళియను గ్రంథములోని "పూర్ణస్తత్కృపయా గజేంద్ర విజయీ శాకల్య మల్లః కవిః" యనుశ్లోకభాగమువలన నీకవి కాకతీయ సామ్రాజ్యపతనానంతరము విద్యానగరరాజ్యము స్థాపించిన హరిహరరాయల వద్దనుండెనని తెలియును. ఇతఁడు ఉదారరాఘవమను సంస్కృత కావ్యమును రచించెను. అందలిగద్యవలన నీకవి సహజపాండిత్యుఁడనియు శాకల్యయనునది గృహనామమనియు మాధవపండితుని కుమారుఁడనియుఁ దెలియుచున్నది. ఇతని గ్రంథము లెన్ని మాటుమాఁగియున్నవో!

శివదేవుఁడు

ఇతఁడు పరతత్త్వరసాయనమను కావ్యమును రచించెను. ప్రకృతమా గ్రంథభాగము మాత్ర మొకచోగలదని తెలిసికొంటిమి. ఈకవి రుద్రమదేవి ప్రతాపరుద్రులకాలమున నున్నటుల వినికిడిగలదు. ఇతని గ్రంథాదికముజీవితమునుగూర్చి యింకను బరిశ్రమ జరుగవలసియున్నది.

విద్యానాథుఁడు

ఇతనికిది బిరుదనామము కావచ్చును. ఇతఁడు అగస్త్యేశ్వరనాముఁడని కొంద ఱూహించుచున్నారు. కాని యది నిశ్చయముగ నిదమిత్థమన రాని స్థితిలో నుంటచే విద్యానాథుఁడనియే మనము వ్యవహరింతము. ఇక్కవి ప్రతాపరుద్రుని యాస్థానమునుండి యాసామ్రాజ్యసంపదలను గావ్యముఖమునఁ జిత్రించి యాంధ్రసైనికుల పరాక్రమజీవితములఁ గొనియాడినధన్యుఁడు. ఈతని యితరగ్రంథాదికముగూడఁ గానవచ్చుటలేదు.

ఇంతియకాక విశ్వనాథకవి, అగస్త్యేశ్వరుఁడు, శ్రీరామదీక్షితుఁడు, నృసింహపండితుడు మల్లినాథుఁడు లోనగు మహామహులందఱు కాకతీయ సామ్రాజ్యమునకు సంబంధించిన కవులు పండితులునైయున్నారు. ఏకశిలానగరమును ఆంధ్రసామ్రాజ్యమునకు ముఖ్యస్థలముగావించి గణపతిదేవుఁడు, రుద్రమదేవి, ప్రతాపరుద్రుఁడు, అనుమకొండ రాజధానిగఁ జేసికొని ప్రోలరాజు రుద్రదేవచక్రవర్తి ఆంధ్రదేశమునకు ఆంధ్రభాషకుఁ గావించిన యుపకారములు సమగ్రముగాసుఱింప వీలు లేకున్నది.

క్షేత్రములు

జైనులు బౌద్ధులు హిందువులు నెలకొల్పిన దేవాలయములు నిజాము రాష్ట్రమునఁ బెక్కులుగలవు. అందనేకములు పూర్వము మిగుల నైశ్వర్యములోఁ దులతూగి యిపుడు నామమాత్రావశిష్టములైయున్నవి. అందలి శిల్పముల వైభవము, విగ్రహముల సౌష్ఠవము, దీర్ఘికలయందము, ప్రశంసాపాత్రములనుటలో సంశయములేదు. ఇంతియకాక యిక్కడి ప్రాచీనములగు చరిత్రచిహ్నములు శిల్పచిహ్నములు నిజామురాష్ట్రమునఁ గలవు. వాని చరిత్రము లార్జించినచో నొకయుత్తమగ్రంథముగా రచింపవచ్చును.

అలంపురి

ఇది నిజామురాష్ట్రములోనున్నది. దీనిని శ్రీశైలమునకుఁ బశ్చిమద్వారమని చెప్పుదురు. ఇట రాష్ట్రకూటులు, చాళుక్యులు, కాకతీయులు స్థాపించినశాసనములు పెక్కులు గలవు. కొన్ని జైనమఠములు గలవు. ఇచట బ్రహ్మేశ్వరునియొక్కయు జోగుళాంబయొక్కయు దేవళములు సుప్రసిద్ధములు. ఇట మంథానభైరవుఁడను శివాగమాచార్య

డు చిరకాలము నివసించి ఆనందకందళము, మంథానభైరవతంత్రములో నను నుత్తమగ్రంథములు రచించెను. ఇచట నందముగనున్న దేవాలయములు పెక్కులుగలవు. వానినిగూర్చి ప్రత్యేక గ్రంథమునఁ జేర్కొనఁ దలంచినారము.

కొలనుపాక

ఇది దక్షిణకాశియని స్థలపురాణమునఁ బ్రశంసింపఁబడియున్నది. స్థలపురాణమువలనఁ దొలుత కుళుస్థభూపతి సోమదేవుఁడు పాలించినటులఁదెలియును. ఇచట మిగుల పురాతమగు నొక జైనదేవళముగలదు. అందలి విగ్రహసౌందర్యము ప్రశంసాపాత్రము. కొన్ని కారణములచే నీగ్రామము పూర్వము జైనాలయముగానుండి పిదప చాళుక్యులవశమున ఆస్తికులవశమయ్యెనేమోయని తోఁచుచున్నది. ఇచట మిగుల విశాలమగు సోమనాథదేవాలయము జైనమఠమువలె నున్న వీరనారాయణదేవాలయమేకాక జాతికొక్క దేవళము గలదు. వీని నన్నింటిని మఠములని వ్యవహరించుచున్నారు. ఈ గ్రామములోఁ బలుతావుల చాళుక్యుల శాసనములు లెక్కకుమించియున్నవి. ఇంతియకాక జైనశాసనములు సైతము గలవు. కొలను పాకసోమనాధుని ప్రశస్తి దిగంత వ్యాప్తమైయున్నది. కొలఁదిగ నిచట కాకతీయుల శాసనములు గలవు. ఇదియొక సుప్రసిద్ధమగు శివక్షేత్రము. కాకతీయరాజ్యములో నీక్షేత్రవైభవమంతరించినది.

లేములవాడ

దీనినే వేములవాడయందురు. పూర్వమిది జైనక్షేత్రము. ఇచటగల జైనవిగ్రహములకు మితము లేదు. గ్రామములో నేచోటచూచినను జైనవిగ్రహములే. రాజేశ్వరాలయ మిచట మిక్కిలి ప్రఖ్యాతిగలిగియున్నది. పూర్వమిదియొక జైనమఠమై శైవులచే నాక్రమింపఁబడెనని చెప్పుదురు. ఈయాలయమావరణములోఁ బెక్కు ధ్యానజైనవిగ్రహములు కలవు. చాళుక్యరాజరాజునియొక్కయు, త్రిభువన మల్లునియొక్కయు, శాసనములు కలవు. ఇచట భీమేశ్వరాలయము మిగుల గొప్పది గలదు. ఆలయమునందలి మంటపము మహోన్నతముగ విశాలముగనుండి చూపరులకు దిగ్భ్రమను గొలుపుచున్నది. ఇది చాళుక్యరాజులలో నొకఁడగు త్రిభువనమల్ల విజయాదిత్యునిచే నున్నతినొందెను. వేములవాడ భీమకవి కీభీమేశ్వరుఁడే వరప్రదాతయని చెప్పుదురు ఇట భీమేశ్వారాలయముంట యెరుంగక ప్రభాకర శాస్త్రిగారు భీమకవి యీవేములవాడవాఁడు కాఁడని సంశయించిరి. స్థలపురాణములో భీమేశ్వరాలయమునకు దక్షవాటికయను పేరుగలదు.

ధర్మపురి

ఈ గ్రామము పూర్వము చాళుక్యరాజులలో నొకశాఖవారికి రాజధానిగానుండెను. ధర్మపురిరామాయణము, నరసింహశతకము ఇచటి దైవమును గూర్చినవియె. చరిగొండ ధర్మకవి తనచిత్రరామాయణము ననిచటినృసింహుని బొగడెను. పద్మపురాణమున మడికిసింగన యీ నృసింహస్వామి వైభవములను శ్లాఘించెను. ఈ దివ్యక్షేత్రము ఒరంగల్లునకుఁ బండ్రెండామడలమారములో గోదావరీతీరమున నున్నది. నిజాము రాష్ట్రీయుల కీక్షేత్రముపై భక్తివిశ్వాసములు మెండు. ఇచటను గొన్ని శాసనములు గలవు.

అయినవోలు

ఇదిఒరంగల్లున కాఱుక్రోసులమారములోనున్న క్షేత్రము. ఇది వీరాలయము. ఇందు మైలారుదేవుఁడు శివునవతారమనియుఁ బూజనీయుండనియు శాసనములలోఁగలదు. ఈయాలయమున ఒరంగల్లులోనున్నట్టి శిలాద్వారములు మహోన్నతములగునవి చక్కని శిల్పవిన్యాసములతో నిండినవి నాలుగుకలవు. మైలారు పూర్వమొక మహావీరుఁడనియు నాతఁడు సంగ్రామములో మరణించినది మొదలుకొని దైవముగాఁ బూజించుచుండిరనియుఁ గాకతీయరుద్రమదేవి విపులమగు నాలయముఁ గట్టించెననియు స్థలజ్ఞులు చెప్పుదురు. తీర్థప్రజలీక్షేత్రమునకు విరివిగా నేతెంచి ప్రాణాచారములు పడుట నేటికాచారముగ నున్నది. మైలారువీరభటులు గావించు భక్తి పారవశ్య ప్రదర్శనములు క్రీడాభిరామమున నిటులు ప్రశంసింపఁబడెను.

సీ. అవబవమందు నెట్టిచంద్రమల్లెల, చోద్యంపుగండాలు చొచ్చువారు
కరవాడియలుగల కనరుపాతరలలో, నుట్టిచేరులఁగోసి యురుకువారు
గాలంపుకొంకికంకాళచర్మముగ్రుచ్చి, యుడువీథినుయ్యాలలూగువారు
కటికిరియొగ్గాళంపు గంటగత్తెరవట్టి, మిసిమింతులుసుగాక మ్రింగువారు

తే. గీ. వీరమైలారుదేవర వీరభటులు
గొండ్లియాడుచునున్నారు గొలగపడుమ
సాహసముమూర్తిగైకొన్న సరణివారు
ధీరహృదయులు మైలారు వీరభటులు.

కాళేశ్వరము

ఇదియొక శివక్షేత్రము. ఇచట కాళేశ్వరుఁడను శివుఁడుగలఁడు. కాకతీయులు ఈశివునియందు భక్తితాత్పర్యములుగలవారై పెక్కుమాఱులు దానధర్మములు గావించి తులాభారములు తూఁగియున్నారు. ఆంధ్రదేశమునందు సుప్రసిద్ధములగు త్రిలింగ క్షేత్రములలో కాళేశ్వరమొకటి. విద్యానాథుండు ప్రతాపరుద్రీయములో "శ్రీశైలకాళేశ్వర ద్రాక్షారామనివాసినః" యని కాళేశ్వరశివునిఁ బ్రశంసించెను. కాళేశ్వరప్రశస్తి యచటిపూర్వవైభవచిహ్నములు తెలుంగనివారు, కాళేశ్వర ప్రతిభ కాళహస్తికి ముడిపెట్టుటలో వింతలేదు. త్రిలింగములలో కాళేశ్వరమును జేర్పక కాళహస్తినే చేర్తురేని యాంధ్రదేశవైశాల్యము తగ్గుటయేకాక ఉత్తరసర్కారులన్నియు ఆంధ్రదేశములోఁ జేరకుండునని యోచింపఁజాలకున్నారు. ఇక్కాళేశ్వర ప్రతిభ స్థలమాహాత్మ్యము చూచిన బోధ కాఁగలదు.

ఇంతియకాక - వేల్పుకొండ, యాదగిరి, ఏలేశ్వరము, ఉమామహేశ్వరము, ఆలవాల, నాగులవరము, ఓరుగల్లు, రామగిరి, మొగిలిచర్ల, మట్టపల్లి, వాడపల్లి, జటప్రోలు, లోనగునవి నిజామురాష్ట్రమున ప్రశస్తినొందిన పుణ్యక్షేత్రములు. వీని సమగ్రవైభవము కాకతీయ సామ్రాజ్యముచ్చదశలోనున్న తఱి వర్ణనీయమ్ముగ నుండెను. ప్ర

నము వీనిప్రశస్తి చాలవఱకు పరిశోధన శరణ్యముగ నుండెననుట సత్యమునకించుకేని దూరము కాఁజాలదు.

శిల్పములు

నిజామురాష్ట్రమున మనోహరశిల్పవిన్యాసములతో నిండిన దేవాలయములు వేలకొలఁది గలవు. అందు పానుగల్లులోని చాళుక్య దేవాలయములోని శిల్పములు మిగుల మనోహరముగ దర్శనీయములుగ నున్నవి. ఇందలి దేవాలయ స్తంభములపైగల చిత్రవైఖరి చాళుక్యరాజులనాఁటి శిల్పప్రశస్తిని వేయివిధములఁ గొనియాడునున్నది. ఈ † పానగల్లే ఆంధ్రదేశమున మిగుల వ్యాప్తిలోనున్న బాలనాగమ్మకథకు జన్మస్థలము. ఇందలి శిల్పము లాంధ్రులు దృష్టికింకను సంపూర్ణముగాఁ బాత్రము కాలేదనుట సత్యము. ఒరంగల్లునకు నాలుగైదామడలదూరములోనున్న పాలెముపట్టు చెంతగల రామప్పగుడి దర్శనీయమైనది. అందలి స్తంభములపైఁగల చిత్రనిర్మాణము. ద్వారములపైఁగల లతాకల్పనము మండపముపైభాగములందుఁగల చిత్రములు స్తంభములకు చూఱులకు నెలకొల్పిన స్త్రీవిగ్రహముల చెక్కఁడనము ప్రశంసనీయముగ నున్నది. ఇచటి శిల్పము కాకతీయ గణపతిదేవుని నాఁటిది. ఈయాలయమందలి చిత్రములు రసవిదులగు పాశ్చాత్యమహమ్మదీయ శిల్పుల నాకర్షించి దర్శనీయముగఁ దనరుచున్నది. హనుమకొండలోని రుద్రదేవుని దేవాలయశిల్పములు, వరంగల్లులోని శంభునిదేవాలయములోని నందుల చెక్కడనము, గణపవరములోని దేవళముల శిల్పప్రశస్తి, పిల్లలమఱ్ఱి, నాగులవరములోని కాకతీయ సేనానాయకులనాఁటి మనోహరచిత్ర విచిత్ర శిల్పదేవళములు కాకతీయరాజుల నాఁటి మనోజ్ఞ శిల్పములకు నగ్రస్థానము గొనియున్నవి. ఒరంగల్లు ద్వార స్తంభములపైఁగల పనితనము కాకతీయశిల్పములకుఁ బరమావధులని ప్రశంసింపఁదగినవి.

కాకతీయ సామ్రాజ్యసమయమున నున్న దుర్గములలో రామగిరి దుర్గము మిగులఁ బ్రశస్తమైనది. ఇది మహోన్నతమగు శైలముపై దృఢతరముగ నెలకొల్పఁబడినది. ఓరుగల్లు చుట్టునున్న మట్టికోటయు లోనున్న ఱాతికోటయుఁ గొంచెము దూరముగనున్న పుట్టకోటయు తద్రాజ్య మహదైశ్వర్యమునకు ఆంధ్రుల నిర్మాణకౌశలమునకుఁ దార్కాణగ నున్నవి. నంగునూరు, హనుమకొండ, వర్ధమానపురము, మంథెన, లోనగు చోటులఁగల పూర్వతరదుర్గములు కాకతీయసామ్రాజ్య దృఢస్థితికి సాక్ష్యములుగా నున్నవి. ఈదుర్గముల కన్నింటికంటెఁ బ్రాచీనముగ దృఢతరముగానున్న నందగిరి-కళ్యాణపురము కోటలు చాళుక్యరాజుల శక్తిసామర్థ్యములకు సాక్ష్యమిచ్చుచు నేఁటికిఁ గనుల పండువుగా నున్నవి. గణపతిదేవుని కాలములోఁ గట్టఁబడిన రామప్ప చెఱువు, గణపవరముచెఱువు, పాకాల చెఱువు, లక్నారముచెఱువు గాజులగట్టుచెఱువు, సముద్రమునుబోలి నిజామురాష్ట్రమును నాఁటినుండి నేఁటివఱకు సుభిక్షము గావించుచున్నవి. పాకాలచెఱువు ఒరంగల్లునకు ముప్పదిమైళ్ల దూరములో నున్నది. దీనికి ముద్గలతీర్థమని పేరుగలదు. గణపతిదేవుని మంత్రియగు బయ్యనామాత్యునికుమారుఁడు జగదాళము ముమ్మడయ్యంగా రీతటాకమును నెలకొల్పెను. ఇది, రెండు కొండలకుఁ గలిపి ౨౦౧౦ గజముల పోతట్టవేసి నిర్మింపఁబడెను. కట్టవెడలుపు ౫౦ గజములు, నీటిలోతు 30 మొదలు ౪౦ అడుగులవఱకుఁ గలదు. చెఱువువైశాల్యము ౨౫ మైళ్లు చతురము. వేసవిలో నీరుండు ప్రదేశము ౧౩ మైళ్లు చతురము. మామూలుకంటె మూఁడడుగులయెత్తు నీరు రాగానే * చిత్తాపుఖాను గండినుండి ౨౫ అడుగుల వెడల్పుగనీరు ప్రవహించును. నిజామురాష్ట్రమున కాకతీయులు నెలకొల్పిన తటాకములు పాకాలచెఱువును మించినవి పెక్కులు గలవు. దీనింబట్టి వాని వైశాల్యమును గుర్తింపవచ్చును. నిజామురాష్ట్రమున కాకతీయరాజులు సేనానాయకులు నెలకొల్పిన తటాకములకు లెక్కలేదు.

ప్రాచీనచిహ్నములు

ప్రపంచఖ్యాతి వహించిన అజంతాశిల్పములు నిజాములోని బుర్దాను తాలూకాలోనివి. అలెగ్జాండరు స్మిత్తు క్రీ. శ ౧౮౧౯లో చూచి ప్రపంచమునకు సాటువఱకీశిల్పముల సంగతి లోకమునకుఁ దెలియదు. ఇటులె నైజాములో పర్వతభాగములలో నెన్నిశిల్పములున్నవో నిర్ణయింపరాదు. ఇప్పటికి పదేండ్లక్రింద రంగశాయిపేట (ఒరంగల్లుపట్టి) లో నొకకొండలో నొక విశాలగుహ విశాలమగు శిలాశాసనము బహిర్గతమయ్యెను. దానిచరిత్రమింకను లోకమునకుఁ దెలియదు. నలుఁడు నైజాములోని బీదరు (విదర్భ) ప్రాంతము లేలిన యాంధ్రరాజన్యుఁడు. నలుని పేరుతో నలదుర్గ మొకటి కలదు. నలుని వంశీయుండగు భావదత్తుని అయిదవ శతాబ్దము నాఁటి తెలుఁగులిపి సంస్కృతభాషాశాసనము విశాఖపట్టణముజిల్లా జయపురము ఏజెన్సీలోఁ బరిశోధింపఁబడెను. పశ్చిమ చాళుక్యుఁడగు కీర్తివర్మ నలునివంశము రూపుమాపినటు లొకశాసనము గలదు. దీనిచే నలుఁడు విదర్భప్రాంతమేలిన చరిత్రయుగములోని రాజనియే తెలియుచున్నది. ఈయాంధ్రరాజన్యుని శాసనములు వెదకవలసియున్నది. అశోకుని శిలాశాసన మొకటి క్రీ. పూ. ౨౫౦లోనిది రాయచూరు జిల్లా మాస్కియను చోట నుండ నీమధ్య నైజాము దొరతనమువారు ప్రచురించిరి. గణపతిదేవునకు రుద్రమదేవి కుమార్తెయగునని జెర్మనీ పండితుఁడగు హుల్ట్జు తెలుపుచు ప్రతాపరుద్రీయమునుండి దృష్టాంతము చూపువఱకాంధ్రదేశమున కాసంగతి తెలియదు. హుల్ట్జునకు పిమ్మట రుద్రమదేవి గణపతిదేవుని పుత్రియని తెలుపుశాసనములు పరిశోధింప నవకాశము

---

† ఈపానగల్లు నల్లగొండకు నాలుగుమైళ్లదూరములోనున్నది. ఇదిమహమ్మదీయసామ్రాజ్యమునకుసంబంధించినదిగాదు.చూ.శారదనవంబరుసంచిక.

* చిత్తాపుఖానునిశాసనము ఒరంగల్లులో గలదు. ఇతఁడు తెలఁగవీరుఁడై స్వతంత్రముగరాజై. పదునాల్గవశతాబ్దమున ఓరుగల్లుప్రాంతములను కంభమెట్టును పాలించెను. ఇతని నిజనామము సీతాపతి. ఇతనిమంత్రి నిమ్మల పెద్దిరాజు చిత్రభారతము చెరిగొండ ధర్మకవివలన నంకితమునొందెను. చిత్తాపుఖాను అనునది బిరుదనామమనియు నీతనిపూర్తినామము బహమనీరాజులకొద్ద "చిత్తాపుఖాను" అనివ్యవహరింపఁబడినటులఁదెలియుచున్నది.

చిక్కినది. ఇటులె పరిశోధించిన నిజామురాష్ట్రమునఁగల చరిత్ర చిహ్నము లెన్ని బయలుపడునో చరిత్రాంశములు శిల్పరహస్యము లెన్ని బహిర్గతము కాఁగలవో నాఁటిచరిత్రాంకము లేనాఁటికి గ్రంథస్థముగా నున్నవో నిర్ణయింపఁ గాలపురుషుఁడొక్కఁడె సమర్థుఁడని తోఁచుచున్నది!

పశ్చిమచాళుక్యులకడ దండనాయకుఁడుగానుండి పిదప తురీయాశ్రమము స్వీకరించిన గురుమల్లికార్జున పండితారాధ్యుల వారు నిజామురాష్ట్రములోని తెలుఁగుదేశవాసియే. ఈతని విపులజీవితము గ్రహింతుమేని పండ్రెండవ శతాబ్దములోని శైవుల విజృంభణము, జైనమతవినాశనము, చాళుక్యరాజపతనము బోధకాఁగలదు. జైనమతసంరక్షణార్థమై బ[illegible]యైన బిజ్జలుఁడు, శిలాహార రాజగు రెండవభోజుఁడు, కల్యాణనగర రాజ్యమేలిన సోమేశ్వరుఁడు, సంకారాముఁడు, ఆహవమల్లుఁడు లోనగు చాళుక్యరాజన్యుల రాజ్యవిస్తృతి గ్రహించినగాని కాకతీయసామ్రాజ్యవిస్తృతి, ఐశ్వర్యము విస్పష్టముగాదు. వర్ధమానపుర రాజ్యమును జిరకాలము పాలించి రుద్రదేవుని పరాక్రమమువలన నశించిన కరికాలచోడాన్వయులగు భీమరాజు, గోకర్ణుఁడు, ఉదయాదిత్యుడు లోనగు రాజన్యులు భాషకమిగుల నుపకారముచేసిరి. భీమరాజు మిగుల దుష్టుఁడని రుద్రదేవుడు పేర్కొనినను పానుగల్లువర్ధపురాదికశాసనముల వలన నాతఁడు పరాక్రమశాలియనుట కెంతమాత్రము సంశయము లేదు. గోకర్ణుఁడుకవియనియు ఛందోశాస్త్రమును రచించెననియు నొక ప్రవాదముకలదు. అదియింకను ఇదమిత్థమని నిరూపింపరానిస్థితిలోనున్నది. ఎటులఁజూచినను పశ్చిమచాళుక్యులు భాషావిషయమున, బరాక్రమమున ఆంధ్రకాకతీయవంశమున కమృతదానము గావించి సార్థకులైరనుటకు సంశయము లేదు. ఇట్టిచరిత్రాంశము లింకను గ్రంథములు కాకుంట సంతాపకరము.

తెలంగానా

నిజామురాష్ట్రములోని యాంధ్రదేశమును తెలంగానాయని మహమ్మదీయులు వ్యవహరింతురు. ఈతెలుఁగుభాగములలోనివారు చాళుక్యరాజులకాలమున కాకతీయరాజుల కాలమున సేనాపతులై రాజప్రతినిధులై సైనికులై కన్నడదేశములకు మహారాష్ట్రదేశమునకుఁబోయి యటనే స్థిరవసతు లేర్పఱచుకొని నిలిచిపోయిరి. అట్టివారు నేఁటికి గృహభాషగా నాయాభాగములందుండియుఁ దెలుఁగునే వ్యవహరించుచు నాంధ్రకావ్యపఠన మొనరించుచుఁ గాలముగడుపుచున్నారు. ఈతెలుగు దేశము పదునాలగవ శతాబ్దమధ్యకాలమునుండి మహమ్మదీయరాజన్యుల హస్తగతమయ్యెను. నాఁడు మొదలు ఆంధ్రుల చిరకాల నివాసములగు పూర్వపట్టణములకు మహమ్మదీయులు తమపేరులుపెట్టి పూర్వనామములు మార్చిరి. కరింనగర్. అత్రాపుబల్దా, నవాబుపేట, షంషెర్ బాద్, అమీనాబాద్, హస్నాబాద్, మహబూబునగర్, హుజూర్ నగర్ అని యిటులు వ్యవహరింపఁబడు ఆంధ్రనగరములన్నింటికిఁ జరిత్రప్రసిద్ధములగు నాంధ్రనామములుగలవు. ప్రభుత్వ బలాతిశయముచేఁ బూర్వనామములు మాఱుపడియున్నవి. ఇపుడాధునికశోధకులు గ్రామముల పూర్వనామములు గురుతించినఁగాని చరిత్రసంశయగ్రంథులు విడఁజాలవు. ఇందులకుఁ బరిశోధకులు శ్రద్ధఁజేసినగాని ఫలము కనఁబడదు. ఇందువలననే పూర్వచరిత్రములకు సంబంధించిన పెక్కు గ్రామములు శాసనములలోఁ జదువుచుండియు స్థలనిరూపణమున కెంతయో శ్రమ యగుచున్నది.

నిజామురాష్ట్రము కేవలము మహమ్మదీయరాజ్యమనియు నచటనాంధ్రుల యాచారవ్యవహారాదులు వేషభాషలు మనకెంతయో వ్యతిరేకముగ నుండుననువారిని బలువురను మే మెఱుంగుదుము. నిజాము రాష్ట్రమను పేరే నాలుగువందల సంవత్సరముల క్రిందనుండి వచ్చినదనియు, నైజాములోని తెలుంగానా యంతయు నాంధ్రదేశమునకు నాయకరత్నమనియు, నాగరికవాసనలఁ దనివాఱ ననుభవించు సోదరులెఱుంగకుంట పరితాపకరము. పరిశోధకులు విడఁదీయరాని చరిత్రగ్రంథులు నిజామురాష్ట్రములోని శాసనములవలననే యేనాఁటికైన విడిపోవఁగలవు. కాకతీయసామ్రాజ్య మభ్యున్నతదశలో నున్నతఱి నాంధ్రతత్త్వము సర్వతోముఖముగ వెలుఁగొందెను. పూర్వచరిత్రచిహ్నములన్నియు సురక్షితములయ్యెను. కాకతీయులకు దేశీయకళలయందు నిరుపమానమగు నభిమానముగలదు. వారు నాట్యము, భరతము, శిల్పము కవిత, ఆయుర్వేదము, సంగ్రామము, మల్లవిద్య, ధర్మశాస్త్రము అలంకారము, రాజనీతి, వేదాంతము, మతము లోనగు విషయములలో నాటితేఱిన మహనీయులఁ జేరఁదీసి యుత్తమ గ్రంథములు రచింపఁజేసిరి. తెలంగానాలో శాసనములవలనఁ బెక్కండ్రు మనమింతవఱకెఱుంగని కవులపేరులు దెలియుచున్నది. పరిశోధించినకొలఁది యాకవిరాజులందఱు గ్రంథకర్తలని తెలియుచున్నది. కాకతీయసామ్రాజ్యకాలములో సంస్కృతాంధ్రములలో నుత్పన్నములైన మహాగ్రంథములనేకములు గలవు. సమస్తకళలకు సంబంధించిన పుస్తకములపుడు వెలసెను. జైనగ్రంథములుగూడ నాప్రాంతములలోఁ బెక్కులు సంస్కృతాంధ్రములలో రచింపఁబడెను. రాజవిప్లవములవలన గ్రంథభాండాగారములు కాల్పఁబడినను తెలంగానాలోనున్న యాంధ్రుల గృహములలో నింకను పరజనాలభ్యములైన యుత్తమగ్రంథములు పెక్కొలఁది గలవని మాయనుభవముచే గ్రహించి చెప్పుచున్నారము. ఆంధ్రసామ్రాజ్యరంగస్థలములై మూఁడువందల సంవత్సరములు లక్ష్మీసరస్వతీక్రీడారంగస్థలములై యున్న అనుమకొండ ఒరఁగల్లు నగరముల నాశ్రయించిన పండితప్రకాండుల కావ్యరత్నము లెన్నఁటికైన పరిశోధకాగమ్యముగనున్న తెలంగానాలో లభింపవలసినదే.

నిజామురాష్ట్రములో లభించిన మహాభాష్యప్రదీపోద్యోతమను సంస్కృతగ్రంథ మిపుడు కాశ్మీరసంస్థానమునఁ బరిశోధింపఁబడుచున్నది. ఆదిలాబాదులో లభించిన గర్గసంహిత లండనులో ఇండియా ఆఫీసువారు భద్రపఱచిరి. పాలకుఱికి సోమనాథుని సంస్కృతాంధ్ర కర్ణాటగ్రంథములు శైవులగృహములలో జీర్ణించుచున్నవి. పూర్వోక్తులగు

కీ|| శే|| పసుమర్తి రామయ్యశ్రేష్ఠిగారు, ఏలూరు



Late Pasumarti Ramayya Chetti Garu, Ellore

శ్రీయుత పసుమర్తి విశ్వపతిశాస్త్రిగారు, కాకినాడ



Sjt. Pasumarti Visvapathi Sastri Garu, Cocanada

శ్రీయుత పల్లె వెంకటసుబ్బరావుగారు, గుంటూరు



Sjt. Palle Venkata Subba Rao Garu, Guntur

శ్రీ శర్మసోదరులు, సుప్రసిద్ధాంధ్రబాలగాయక వైణికశిఖామణులు

Sree Sarma Brothers, Well known Andhra Boy Songsters

బుఱ్ఱా సత్యనారాయణ పంతులుగారు, బి. ఏ., బి. యల్.

Sjt. Burra Satyanarayana Pantulu Garu B A., B.L.

కీ॥ శే॥ ఆచంట సుబ్బరాయుడుగారు,
ఇంగ్లీషు సైకిల్, మోటారు ఇంపోర్టింగుకంపెని యజమానులు, చెన్నపురి

Late Mr. A. Subbarayudu Garu,
Proprietor of English Cycle & Motor Importing Co., Madras.

శ్రీయుత ఆర్. సుబ్బారావుగారు, బి. ఏ.



Sjt. R. Subba Rao Garu, B. A.

కాకతీయ సామ్రాజ్యకవుల గ్రంథములింక ననేకము లనుపలభ్యములై నశించుచున్నవి. రుద్రదేవునిచే నిర్జితుఁడైన మేడరాజు (నైజాము) పాకాలతాలూకాలోని కురువపట్టమొదలు గోదావరీతీరమునంతయుఁ బాలించిన రాజన్యుఁడనియు, నితనిమంత్రియగు నాగరాజు నీతఁడు జైనులనియు చరిత్రకారు లెఱుంగిరు. రుద్రదేవు నెదిరించిన పోలవాస రాజగు మైళగిదేవుఁడు ధర్మపురి చెంతగల పోలాస పాలించువాఁడనియు నిజామురాష్ట్రములోనివాఁడనియు చరిత్రవిదు లెఱుంగరు.

ఇంతయేల, కాకతీయసామ్రాజ్యములోఁజేరిన నిజామురాష్ట్రములోని దేశీయచరిత్ర చిహ్నములు సమగ్రముగఁ బరిశోధింపఁబడువఱకు దేశచరిత్ర మసమగ్రమనియే భావింపవలయును. చరిత్రమునకు భాషకు, శిల్పములకు, రాజనీతికి, ప్రాచీననాగరకతకు సంబంధించిన పవిత్రచిహ్నసముదాయము కాలవాహినిలోఁ గలసిపోకమున్నె నిజామురాష్ట్రములోని, ౮౧,౭౮౧ చదరపుమైళ్లు వైశాల్యము గల యాంధ్రదేశములో అడుగడుగునకొక పరిశోధకుఁడు తిరిగినగాని యాంధ్రదేశాముల్య చరిత్రము గోచరింపదు. అపుడుగాని కాకతీయ సామ్రాజ్యసంపూర్ణచరిత్రము గోచరింపదు. ఇప్పటికె చరిత్రచిహ్నములు చాలవఱకు రూపుమాసినవి. ఆంధ్రశిల్పము నుద్ఘోషించు దేవాలయములు పాడుపడి తుంటరిబాలుర శిలాఘాతములచే దినమునకొక ఛాయగా రూపుమాసి పోవుచున్నవి. శాసనశిల లనేకము లుపయోగము తెలియని భూస్వాములచేఁ దటాకగర్భములందు గోడలందు శకలములుగాఁ జేయఁబడి మరుగుపఱుపఁబడుచున్నవి. ప్రాచీనగ్రంథములు దీపావళి పండుగలలో వినోదసాధనములుగా దహింపఁబడుచున్నవి. కాకతీయ మహాయుగమునకు సంబంధించిన యుత్తమగ్రంథము రచించుటకుఁ దగిన సామగ్రి యిప్పటికే చాలవఱకు రూపుమాసినది. వీనినుద్ధరించుట నిజాము రాష్ట్రవాసుల ప్రథమవిధి. వానివాని సంపూర్ణచరిత్రములు భాషాప్రపంచమున శాశ్వత మొనరించుట ఆంధ్రము మాతృభాషగాఁ గల ప్రత్యాంధ్రునివిధి. ఆంధ్రప్రపంచమునకు సర్వస్వము ధారవోసిన కాకతీయులయెడ మనము ప్రాలుమాలిన పశ్చాత్తాప తప్తులై భవిష్యదాంధ్రసోదరలోకమేమని తేటిచూడకపోదు. అప్పటి కీస్వల్ప మెపన్నడు లేని దక్కునో దక్కనో!

శా. తల్లీ! కాకతిరాజ్యలక్ష్మి! భవదుద్యత్కీర్తి సంతానముల్
పల్లీపట్టనభాసమానములు నీప్రఖ్యాతు లాంధ్రావనీ
హృల్లీలామహిమాభిరామములుకావే? తావకోత్సాహపుం
వెల్లీకాగ్రైకొని కాలవాహినిని గల్పెన్; దుష్టదైవంబహా!

గాలిపటము

పూడిపెద్ది వెంకట రమణయ్య గారు

మృదులపల్లవశయ్యను మేను వ్రాల్చి
లేఁతనీరెండ దాగుడుమూఁతలాడి
తేఁటతేనియ నాకలిదీరఁ గుడిచి
కమ్మతెమ్మెరతోడి సఖ్యమున మెలఁగి
పుచ్చితిని గొన్నినాళ్లు క్రొంబూవునగుచు
దానసంతృప్తిలేక మార్దవముఁదొలఁగి
కలఁగిశుష్కించి సత్ఫలకాంక్షఁ జేసి
పరితపించి తుదకు ఫలవంతనైతి
అయ్యొ నంతనుబోక మదాశయమ్ము
రసవిహీనమ్ము మాధుర్యరహితమగుట
గుండియలువీడ నేఁ గలగుండువడితి
తావుఁదప్పితి నాస నడంచుకొంటిఁ
గాంక్షవిడనాడి లోకోపకారమతిని
హృదయవైశాల్యమును బూని మొదటనున్న
సహజకాఠిన్యబీజమ్ము సడల విడిచి
రాపులంబడి మిగులమార్దవముఁ బడసి
యడఁగి మడిఁగియు విధిలాఁగునంతదనుక
సాగి యన్యులమానరక్షణకుఁ గడఁగి
శిథిలమై నామమాత్రావశిష్టమైతి
నంతతోఁదృప్తిలేక నయాచితముగ
లభ్యమౌముక్తినతిచపలమున విడిచి
మాసి రూపరి క్రిందయి మాటువడఁగ
నిచ్చగింపక పయిమెఱమెచ్చులంద
వన్నెకాసించి యారూఢపతితనైతి
దేశములనెల్లఁ ద్రిమ్మరి తెల్వివీడి
కోర్కె తలమున్కలౌట నేఁగ్రుళ్లిక్రుళ్లి
నొక్కులంబడి క్రొత్తమేనునఁజరించి
పూఁతమెరుఁగులఁ బేర్వడఁబూసికొంటి
అంతతోనైన సంతుష్టినందలేక
నెత్తివ్రాతను దాఁటనందియమువీడి
యాత్మబలమున నమ్మకమధికమగుడుఁ
గ్రిందుమీఁదునుగానక కెరలిపడుచు
నాకసమ్మునఁ దయితక్కలాడి విధిని
గెడువఁ జూచితినేఁ గీర్తికామమునను
జతనమెట్లున్నఁ బ్రారబ్ధసంచితముల
నవలఁబోఁదోల నెవ్వని కగును జగతి
అన్నిఁటికి నాద కర్తృత్వ మంటిఁ గాని
చూడనయితిని యాజగత్సూత్రధారు
వాఁడు కొనవ్రేలఁ ద్రోవఁజూపకయ మనకు
నడుగుఁ గదలించుసత్య మెందైనఁగలదె!

ప్రకృతిశాస్త్రజ్ఞుల లక్షణములు

జీవితకథలు

కానూరి లక్ష్మణరావు గారు

పరమేశ్వరసాక్షాత్కారమునకై ఘోరమైన తపస్సు చేయవలసి యుండును. అష్టకష్టములకులోనై యట్టితపస్సుచేసిన దానివలనఁగలుగుఫలిత మత్యద్భుతము. అట్టితపశ్శాలికి పరమేశ్వరుఁడు ఈయనివరములు లేవు. కోరుకొనినదెల్ల సిద్ధించును. రూపరహితుఁడయ్యు రూపముధరించి, నిర్గుణుఁడయ్యు సగుణుఁడై పరమేశ్వరుఁడు తుదకు ద్వారమునొద్ద నిలువంబడి కావలికాయుమన్నను కాయును. ఇట్లే ప్రకృతియొక్క సాక్షాత్కారమునుకూడ పొందవలెనన్న కష్టములపాలయి, కఠిన నియమములకు, నిర్బంధములకు లోనై తపస్సు చేయవలయును. అట్టిగాఢదీక్షనుబూని తపస్సమాధియందు నిమగ్నుఁడైనవానికేకాని మహాశక్తిమైన ప్రకృతి తనహృదయ మర్మములను దెలియఁజెప్పదు. అట్టి ప్రకృతిసాక్షాత్కారమునకై, మహత్తమమైన అగ్నిపరీక్షకు లోనగువాఁడే ప్రకృతిరహస్యతత్త్వవేత్తయైన శాస్త్రజ్ఞుఁడు.

ఓర్పు-పట్టుదల

శాస్త్రజ్ఞుఁడు ముఖ్యముగా ఓరిమియు, పట్టుదలయు కలిగియుండును. తాను కనుఁగొనిన నూతనవిషయములు తాత్కాలికముగ నుపయోగములేకున్నను ఇంకను భావి పరిశోధనమునకై ప్రయత్నించుచునే యుండును.

ఫారడే విద్యుచ్ఛక్తిశాస్త్రము నభివృద్ధిపఱచినవారిలో ముఖ్యుఁడు. ఆతఁడు మొట్టమొదట ఇనుపముక్కను అయస్కాంతక్షేత్రములో త్రిప్పినయెడల విద్యుచ్ఛక్తి పుట్టును అని కనుఁగొనెను. కాని అట్లుద్భవించిన విద్యుచ్ఛక్తి బాల్యావస్థయందుండుటచే దైనిక జీవనమున నిప్పటివలె నుపయోగమునకు వచ్చియుండలేదు. అందువలన తనస్నేహితులు ఎందఱు పరిహాసముచేసినను ఫారడే మాత్ర మధైర్యమునుజెందక తాను కనుఁగొనిన విషయము అత్యంతప్రాముఖ్యమైనదని హృదయపూర్వకముగ విశ్వసించి దానిని లోకమునకు వెల్లడించెను. గ్లాడ్స్టను అంతటిగొప్పమంత్రి ఒకనాఁడు ఫారడేతో ప్రసంగించుచు ఆతనితో మీరు కనుఁగొనినవిషయమువలని లాభమేదియో నాకుఁ దెలియుటలేదని చెప్పెను. దానికి ఫారడే నిరుత్సాహము నొందలేదు. ఇది కొలఁది కాలములోనే పన్నువిధించుటకై మీదృష్టినాకర్షించునంతటి అభివృద్ధిదశలోనికి రాఁగలదని ఫారడే చిఱునగవుతో బదులుచెప్పెను. ఇది యాత్మశ్లాఘనము కాదు; జాతకముచెప్పుటయు కాదు. కాని లోకమున కనుఁగొనినయెట్టియల్పవిషయమునైనను శ్రద్ధతోడను, పట్టుదలతోడను పరిశీలించినచో దానివలన గొప్పఫలితములు కలుగఁగలవను ఆతనికున్న యాత్మవిశ్వాసమే ఆతనిచే నట్లు పలికించెను.

రేలే అను రసాయన శాస్త్రజ్ఞుఁడు నత్రజనము (Nitrogen) అను వాయువుయొక్క తారతమ్య గరిమ (Specific gravity) అనేకపద్ధతులవలన కనుఁగొనెను. ఇట్లు కనుఁగొనునప్పుడు తారతమ్యగరిమ ఒకమాఱు ౧.౩౨౦౧ను, మఱియొకమాఱు ౧.౧౯ను వచ్చెను. సామాన్యుఁడు ఇట్టివ్యత్యాసము పరిశోధనయందుపయోగించిన సాధనములందలిదోషములవలన సంభవించినదని తృప్తిచెందును. కాని రేలే అట్లుచేయక, గాలినుండితీసిన నత్రజనమునకు మఱియితరపద్ధతులవలన తయారుచేసిన నత్రజనమునకు భేదముండవలయునని యూహించెను. ఆతఁడనుకొనినట్లే కొన్నిసంవత్సరములైనపిదప గరిమయందలి వ్యత్యాసము వస్తుభేదమువలననని యే తేలినది. గాలిలో నత్రజనమునుబోలు ఆర్గనము (Argon) అను వాయువొకటి కలదని నూతనముగ కనిపెట్టఁబడెను. ఈ యార్గనమనువాయువు కలదని యప్పుడు తెలిసికొనిలేకపోవుటచేతనే ఆవ్యత్యాస మెందువలనఁగలిగినదియు అప్పుడు తెలియలేదు. ఇట్టిఆర్గనమును క్రొత్తపద్ధతుల తయారుచేయవలెనని ప్రారంభింపఁగా హీలియము (Helium) అను

క్రొత్తపదార్థమొకటి కనుఁగొనఁబడెను. ఇది ఇటీవల చాలప్రాముఖ్యమునకు వచ్చినది. దీనివలన రసాయనశాస్త్రమున క్రొత్తసిద్ధాంతములు చేయవలసివచ్చినది. ఇదియే ప్రస్తుతము బంగారమును ఇతరపదార్థముల నుండికూడ తయారుచేయవచ్చునను ఉద్దేశముకలుగుటకు మూలకారణమైనది. ఇట్లు శాస్త్రజ్ఞుఁడు పట్టుదలతో పరిశోధనము గావించుచు, అల్పవిషయములనుండి, అత్యుత్తమవిషయములలోనికిఁ బోవుచున్నాఁడు.

జాసక్ అనునతఁడు ఒకజ్యోతిశ్శాస్త్రజ్ఞుఁడు. నక్షత్రమండలమునుగుఱించి పరిశోధనచేయుచు భూమినావరించియున్న గాలి చలనముకలిగియుండుటచే తనపరిశోధనల కభ్యంతరము కలిగించుచున్నదని తెలిసికొనెను. అందువలన కొండమీఁదనుండుగాలి నిశ్చలస్థితిలోనుండునని అచ్చటకరుగుట కాతఁడు వెళ్లుటకు సిద్ధపడెను. కాని యాతఁడు కుంటివాఁడు: ధనమూ లేదు. అయినను కష్టమనియెంచక యాతఁడు ఎట్టెటో కొండపై కెగఁబ్రాకెను.

న్యూటను ఇంగ్లాండులో జన్మించిన మహాపురుషులలోనెల్ల అగ్రగణ్యుఁడు. అనేకశాస్త్రములకు బ్రహ్మవంటివాఁడు. సుమారు ఇరువదిసంవత్సరములుకష్టపడి, పరిశోధనలనుగావించి, ఎన్నియో లెక్కలు గుణించి యొకపుస్తకము తయారుచేసెను. అతనిసర్వస్వమంతయు దానిలోనుండెను. ఒకనాఁడది దీపముముట్టుకొని అగ్నిహోత్రుని కాహుతియయ్యెను. అప్పుడాతనిమిత్రులందఱును అతఁడు పిచ్చివాఁడైపోవునని తలంచిరి. కాని జరిగినదానికి వగవక, ఎంతయో యోరిమివహించి మఱల నాతఁడాశాస్త్రమంతయు వ్రాసెను.

సూర్యోదయమునకుపూర్వ మొకానొక నదియొడ్డున ఒకపురుషుఁడు కూర్చుండియుండెను. ఆదారినరుగుచు మువ్వురుమిత్రు లాతనిని పలుకరించిరి. మఱల అస్తమయసమయము వచ్చినది. ప్రొద్దుటనరిగినవారు గృహాభిముఖులై నదీతీరమునకువచ్చుసరికి ఆపురుషుఁడచ్చటనే కూర్చొనియుండుటనుగాంచిరి. వారలాతనింగాంచి జాలిపడిరి. పాపము వెఱ్ఱివాఁడు. ఇక్కడ ఏమున్నదనియో తదేకధ్యానముతో కూర్చున్నవాఁడు అని తమలోదాము నవ్వుకొనుచు తమత్రోవను బోయిరి. ఆపురుషుఁడే ఫేబరు అను గొప్పప్రకృతి శాస్త్రజ్ఞుఁడు. శాస్త్రములన్నిటిలోను క్రిమికీటకములనుగుఱించిన శాస్త్రమునందు పరిశోధనచేయుట చాల కష్టమైనవి. పురువులేవిధమున సంచరించునో, అవి యేవిధముగఁ దమజీవితమును గడపుచున్నవో- ఈవిషయములను పరిశీలించుట మిక్కిలి కష్టము. తేనెటీఁగలలో ఒకరాణియీఁగ యుండుననియు మిగిలినయీఁగలన్నియు దానికి లోఁబడియుండుననియుఁ దెలిసికొనుట చాలపరిశోధనా ప్రయాసములకు సాధ్యమైనది. ఫేబరు శాస్త్రజ్ఞుఁడట్టివిషయముల నెన్నిటినో కనుఁగొని లోకమునకు వెల్లడించెను.

చలనావస్థయందుండు ప్రతివస్తువునకు కొంత ఉద్వేగము కొంతయుండునుకదా! రైలు గంటకు ౬౦ మైళ్ల చొప్పున పోవుననియు, విమానము ౧౨౦ మైళ్ల చొప్పున పోవుననియు చెప్పుకొనుచుందుము. అట్లే వెలుతురు ఒకప్రదేశమునుండి మఱియొకప్రదేశమునకు పోవుటకుఁ గొంతకాలము పట్టును. ఇది అనఁగా ఒకసెకను కాలమున ౧౮౬ వేలమైళ్లు పరువెత్తుచున్నది. అందువలననే సూర్యుఁ డుదయించిన ఎనిమిది నిమిషములకుఁగాని సూర్యుఁడుదయించినట్లు మనకుఁ దెలియదు. అట్లే నక్షత్రములలోఁ గొన్ని సూర్యునికంటెను దూరముగానుండుటచే వెలుతురు అచ్చటినుండి భూమినిచేరుటకు ౩౦౦ల ఏండ్లుకూడ పట్టుచున్నది. ఇట్టివెలుతురుయొక్క వేగమును లెక్కించుటకు శాస్త్రజ్ఞులు ఒకచతురపు కాచఖండము నుపయోగింతురు. దానిమీఁద నొకచతురపు అంగుళములో గ్రాఫ్, పుస్తకములోవలె సుమారు లక్షగీతలు గీచియుండును. ఇన్నిటినిగీయుయంత్రమును చేయుటకు సుమారు పదిసంవత్సరములు పట్టును. ఇట్టియంత్రమును చేయుటలో శాస్త్రజ్ఞులుచూపినఓర్పు నిరుపమానము. ఏనిమిషముననైనను విసువుచెంది, ప్రమత్తులై పనిచేసినచో ఎన్నియోసంవత్సరములనుండి చేయుచున్న యంత్రము త్రుటికాలములో చెడిపోవునుకదా!

ఉత్తరదక్షిణ ధ్రువములను కనుఁగొనవలెనని బైలుదేఱి ఎందఱో యుత్సాహవంతులైనవారు మృత్యువుయొక్క కోఱలలో చిక్కుకొని మడిసిరి. ఇట్లు కనుఁగొనఁ బ్రయత్నించుటకు వారిపట్టుదలయే కారణము. ౧౯౦౬ వ- సంవత్సరమున ఇరశ్చేర్ అనునతఁడు ఉత్తరధ్రువమునకు పోయియుండెను. అతని ననుసరించినవారలు చనిపోయిరి. తినుటకాతనికి భోజనసామగ్రి లేకపోయెను.

చలిబాధ తప్పించుకొనుట కాతనికి పాదరక్షలైన లేక పోయెను. ఆతఁడు ప్రాణావశిష్టుఁడయ్యెను. అయినను తాను సంచారముచేసినట్టి ప్రదేశమునుగుఱించి ప్రపంచమునకుఁ దెలుపవలయునని యెంచి మోకాలిమీఁద ప్రాకుచు రాఁగలిగినంతదూరము వచ్చెను. అచ్చట తానువ్రాసిన దానిని విడిచి యాతఁడు తనప్రాణములను గోలుపోయెను.

౧౯౧౨-వ సంవత్సరమందు స్కాట్టుఅను నొక శాస్త్రజ్ఞుఁ డుత్తరధ్రువము చేరవలెనని బైలుదేఱెను. మఱల నాతఁడు గృహాభిముఖుఁడై వచ్చుచుండఁగా నాతని నంతవఱకు అనుసరించుచుండిన మిత్రులనేకులు పరలోక గతులైరి. శేషించిన యిరువురితో ఆతఁడొకానొక ప్రదేశమునకు వచ్చుసరికి మంచుదిట్టముగ కురియ నారంభించెను. పటకుటీరమున గూర్చున్నను భోజన పదార్థము లయిపోవుటచే నాతఁడు మరణింపవలసివచ్చెను. తనకు మరణసమయ మాసన్నమగుచున్నదని తెలిసికొని ఆతఁడు తాను వ్రాయఁదలఁచిన దంతయు వ్రాసియుంచెను. కొన్ని నెలలకు మఱియొక రచ్చటికి వెళ్లినప్పుడు స్కాటుచేతిలో గాకితమును పట్టుకొని దీర్ఘనిద్రాముద్రితుఁడగుటఁ గాంచిరి. ప్రస్తుతకాలమున హిమవత్పర్వతము నధిష్ఠించుటకు పాశ్చాత్యశాస్త్రజ్ఞులు చూపుచున్న పట్టుదల ఆశ్చర్యకరమైనది. మొదటిప్రయత్నము గొప్ప శాస్త్రజ్ఞుల మరణముతో ముగిసినను ఇంకను వారిలోఁ గొందఱు ఏతత్ప్రయత్నమునుండి విముఖులగుట లేదు.

శాస్త్రజ్ఞునికి సాధనాభావము అనుమాట లేదు. సాధారణముగ కళాశాలవిద్యార్థులు ఏగొప్పశాస్త్రజ్ఞుఁడో కనుఁగొనిన యొక్కసూత్రమునందలి సత్యమును పరీక్షించుటకే తమకళాశాలయందలి సాధనములు చాలవనియో వాటియందు లోపము లున్నవనియో చెప్పుచుండుట సహజము; కాని యిది విద్యార్థులమాట. శాస్త్రజ్ఞు డట్లుకాదు. వానికి సామగ్రియుండినను లేకపోయినను నరే: విషయమును పరిశీలించును.

డాక్టర్ వ్రూల్స్టర్ గొప్ప పేరువహించిన శాస్త్రజ్ఞుఁడు. అతనిపేరు దేశదేశముల వ్యాపించెను. అతనిపరిశోధనాలయమును జూచుటకు ఒకఁడువచ్చి, ఏతత్కార్యమునకు దనకనుమతినీయవలెనని కోరెను. వెంటనే వ్రూల్స్టర్ సేవకునిబిలిచి తనపరిశోధనాలయము నాతనికిఁ జూపవలసినదని చెప్పెను. కొన్నినిమిషములు నిశ్శబ్దముగ గడచినవెనుక నాసేవకుఁడు ఒకపల్లెరమునఁ గొంత సాధనసామగ్రినుంచి అదియే తనయజమాని పరిశోధనసామగ్రియని చూడవచ్చినయాతనికి చెప్పెను. పాపమా పెద్దమనుష్యుఁ డంతట చిన్నబోయియుండవచ్చును. ఎంతయో గొప్పగా పరిశోధనాలయముండునని వీక్షింపగొండంతయాశ పెట్టుకొనివచ్చిన యాతఁడు చిన్నపల్లెమును మాత్రమే చూడవలసివచ్చుట నగుబాటుకాదా? కాని వ్రూల్స్టర్ యొక్కసొత్తుఆపల్లెమొక్కటే. ఆచిన్నిపల్లెరము నుండియే యాతనిపెద్దపరిశోధనములు మొలకలెత్తినవి.

ఏకాగ్రత

ఏకాగ్రతయనఁగా ఒకవిషయమున మనస్సును లగ్నముచేయుట. తపస్సమాధినుండి వాల్మీకి తాను వల్మీకపరివృతుఁడైనట్లు కనుఁగొనలేకపోయెను. ఇట్లే శాస్త్రజ్ఞుఁడును విషయపరిశోధనమున ఏకాగ్రచిత్తుఁడై తపోనిరూఢినుండును.

దూరవస్తువులు చర్మచక్షువులకుఁ గాన్పింపవు. అందుచేత నక్షత్రమండలమును బరిశీలించుటకు ఒకయంత్రము నుపయోగింతురు. ఇట్టిదానినొకటి ఆర్షల్ శాస్త్రజ్ఞుఁడు తయారుచేసెను. అట్టిసందర్భమున నాతఁడు పదునాఱుగంటలకాలము తదేకదీక్షవహించి ఒకరీతిని మెఱుగుపెట్టుచు, చేతులకు విశ్రాంతినీయలేదు. ఇట్టిసమయములందు భోజనముమాటతలపెట్టకుండుటచేత ఆతనిసోదరి ఆతనినోటిలో అన్నపుముద్దలు కలిపిపెట్టుచు ఆతనిని పోషించుచుండెడిది. ఆర్షల్ గొప్పమేధావి. ఆకాశమునంతను మూఁడులక్షలభాగములుగ విభజించి ప్రతిభాగములోనికి వచ్చునక్షత్రమును పరిశీలించుచు కొన్నియేండ్లు గడిపెను.

న్యూటను తనజీవితమంతయు శాస్త్రపరిశోధనమునందే గడపియుండెను. సూదంటుఱాయినంటుకొనియుండు అయస్కాంతమునుబోలి ఆతనితలంపులెల్లప్పుడును శాస్త్రపరిశోధనయందే లయమైయుండెడివి. లోకమున పిచ్చివానిని ఏస్త్రీయు వివాహమాడ నిచ్చగింపదు కదా! అట్లగుటచే ఆడంబరబాహ్యాలంకారరహితుఁడును, ఏకాగ్రచిత్తుఁడునైన న్యూటను నెవరువరింతురు? అయినను ఆతఁడు గొప్పవాఁడుగ పరిగణింపఁబడుటచేత ఒకానొకస్త్రీ ఆతనిని వివాహముచేసికొనుట కిష్టపడెను. మొదటిదినముననే వారిరువురు నొక్కయొకకు పోయి

యచ్చటనున్న బల్లలపై నాసీనులై ముచ్చటలు ప్రారంభించిరి. కాని న్యూటను ఏయొకటి రెండునిమిషములో మాటలాడి తాను చేయుచున్న యేదియోయొక పరిశోధనమును గుఱించి యాలోచింపఁ బ్రారంభించెను. స్త్రీసహజముగ మాటకారి. అందులో జీవితమంతయు తనకు సహకారిగ నుండవలసిన మనుష్యునితోగాక మఱి యెవ్వరితో మాటలాడును? ఆమె న్యూటనుతో నేమేమో చెప్పఁ దొడంగెను. గాయకుఁ డెంతమనోహరముగ పాడుచున్నను చెవిటివానికి తెలియదు. అట్లే న్యూటను ఆలోచనాసముద్రమున మునిఁగి తేలుచుండ నాస్త్రీ యొక్కమాట లాతని కెట్లు వినఁబడును? గాఢాలోచనా నిమగ్నుఁడై యున్న వానియవయవములు మఱియొక పనిని దేనినైన కల్పించుకొనను. విద్యార్థు లెక్కువ శ్రద్ధతోఁ జదువుచున్నప్పుడు కూనరాగము తీయుచుందురు. అట్లే న్యూటను ఆనాలోచనాపరుఁడై యుండఁగా పొగచుట్ట త్రావుట యాతని కలవాటు. చుట్ట నుసికట్టఁగా దానినిరాల్చివేయుటకై తనచేయియే యనుకొని యాతఁడు తనప్రక్కనున్న యాస్త్రీచేతిని పట్టుకొని చుట్టదగ్గఱికిఁ బోనిచ్చుచుండెను. తానంతవఱకుఁ జెప్పిన సంగతులకు సంతోషించి న్యూటను తపచేయిపట్టుకొనెనని యామె సంతోషించుచు ఆతఁడట్లు తనచేతి నెంతవఱకుఁ గొనిపోవునో యని యోజించుచుండెను. న్యూటను ఆమెచేతిని తీసికొనిపోయి నుసిరాల్చుటకై తనచుట్ట మీఁద నుంచెను. నుసిరాలి నిప్పరగులుటచే ఆమెచేయి కాలెను. అంతటితో సంతసించి యిఁక నీపెండ్లిముచ్చట యింతటితోఁ జాలునని యాయున్మత్తుని విడిచి వెళ్లిపోయెను. అదియే యాతనివివాహమునకు ప్రారంభమును సమాప్తమునుకూడ.

దేశాచారమునుబట్టి న్యూటను నీళ్లలో కోడిగ్రుడ్డు నుడుకఁ బెట్టి తినుచుండెడివాఁడు కాని యాస్వల్పకాలముకూడ నాతనికి కాలహరణముగఁ గనిపించుచుండెడిది. అందుచేత కోడిగ్రుడ్డు నొకచేతిలోనుంచుకొని నీటిని కాఁగఁబెట్టి తనలెక్కలను గుణించుకొనుచుండెడివాఁడు. ఒకనాఁడిట్టి పరిశోధనలో గడియారమును దగ్గఱఁబెట్టి చూచుకోవలసివచ్చెను. అందుచే నాతఁడు గడియారము నొకచేతిలోను కోడిగ్రుడ్డు నింకొకచేతిలోను ఉంచుకొని యాలోచించుచుండెను. నీళ్లుకాగెను. అప్పటికి న్యూటనుకు వంటవిషయమై ఏకొలఁదిగనో జ్ఞాపకముండుటచే తనచేతిలోనున్న వస్తువును నీటిలోవేసెను. కొన్ని నిమిషములకు కాలము చూడవలసివచ్చినప్పుడు తనచేతివంకఁ జూచెను. కాని అది యచటలేదు. పాపము కోడిగ్రుడ్డుబదులు గడియారము నీటిలో నుడుకుచుండెను.

న్యూటను రెండుపిల్లులను అల్లారుముద్దుగఁ బెంచుచుండువాఁడు. అందులో నొకటి రెండవదానికంటె పెద్దది. దీర్ఘాలోచనాపరుఁడై యున్నప్పుడు అవి యాతని యొద్దకువచ్చి యాడుకొనుచుండెడివి. అవి వచ్చినట్లు కాని, పోయినట్లుకాని యాతఁడు గమనించుచుండువాఁడు కాఁడు. కాని ఒకదినమున అవి అల్లరిచేయుచుండుట చేత తనపనికి భంగముకలిగింపకుండ అవి తమయిచ్చవచ్చినట్లు సంచరించుటకు గదిగోడయందు రెండురంధ్రములు చేసెను. ఒకనాఁడాతనిస్నేహితుఁడొకఁడువచ్చి యాతనిని రెండుకన్నములేలచేసితివని ప్రశ్నింపఁగా, రెండుపిల్లులకు రెండుకన్నములు చేసితినని చెప్పెను. ఆస్నేహితుఁడు పెద్దపిల్లికొఱకు చేసినకన్నములోనుండి చిన్నపిల్లి పోలేదా? అని నవ్వెను.

ఈకథనే ఇంకొకరీతిని జెప్పెదరు. న్యూటను ఒక పిల్లినిమాత్రమే పెంచెను. అది వచ్చుటకు పోవుటకు రెండురంధ్రములు చేసెను. స్నేహితుఁ డాకన్నములను జూచి నవ్వి యిదియేమి? వచ్చుటకు, పోవుటకు ఒక పిల్లికి ఒకకన్నముచాలదా యని ప్రశ్నింపఁగా, లోపలికివచ్చుపిల్లి ధనరాశి (Positive) వెలుపలికిపోవునది ఋణరాశియు (Negative) నగుటచే రెంటికిని భేదముండుటవలన రెండుకన్నములును పొడవవలసివచ్చెనని చెప్పెను. ఇట్లు చెప్పటచేత న్యూటనుయొక్క ఏకాగ్రత మఱింత స్పష్టమచున్నది.

ఒకానొకదినమున న్యూటను గుఱ్ఱముపై జీనుచేతితోఁబట్టికొని దానినడుపుచుఁ వినోదార్థము కొండపైకెక్కుచుండెను. కాని యాతఁడెల్లప్పుడు నాలోచనానిమగ్నుఁడై యుండుటచే నాతఁడు చేయుచున్నపనిని పాటింపక దేనినిగుఱించియో యోచించుచుండెను. కొంతదూరము పోయినతరువాత చూడఁగా గుఱ్ఱము కొండదిగువనున్న మైదానములో మేయుచుండెను. కాని జీనుమాత్ర మాతనిచేతిలోనే యుండెను!

ఇట్లే న్యూటనుగుఱించి యెన్నియోకథలు గలవు. న్యూటను పిన్నవయస్కుఁడైనప్పుడు పాఠశాలలో మంద

బుద్ధియె చివరచోటు ఆక్రమించుచుండువాఁడు. ఒకనాఁడాతని సహాధ్యాయి యాతనింజూచి పరిహసింపఁగా వెంటనే ఆతఁడు పట్టుదలతో చదువు ప్రారంభించి తనతరగతిలో ప్రధానస్థాన మాక్రమించెను.

పందొమ్మిదవ శతాబ్ద ప్రారంభదశలో పాశ్చరు అనునాతఁడు ఫ్రాంసుదేశమున జన్మించి సూక్ష్మజీవులు మొదలగువానినిగుఱించి పరిశోధనములుచేసి ఘనతవహించెను. ఆతఁడెల్లప్పుడును తనపరిశోధనాలయమునందే కాలము గడపుచుండువాఁడు. ఆతనిమిత్రులు కొందఱు ఆతనికి వివాహముచేయుటకై ప్రయత్నములుసలిపి ఏదోయొకసంబంధమును వెదకి ఆతనికి సుముహూర్తము నెఱింగించిరి. వివాహముహూర్తము సమీపింపఁగనే మతానుసారముగావధువు మొదలగువారు క్రైస్తవులగుడికి వెళ్లిరి. అక్కడ వివాహము జరుగవలసియుండెను. కాని పెండ్లికొడుకైన పాశ్చరుమాత్ర మచట కనఁబడలేదు. ఆతనికొఱకు నాల్గుదిక్కులు వెదకిరి. తన పెండ్లియేయగుటచేత ఆతఁడు తప్పక బయలుదేఱి యుండునని ఆతని నెవ్వరైన త్రోవలో నాటంకపఱచి యుందురని-ఈ మొదలగు వాక్యము లాజనసమూహమున వినఁబడెను. కాని వారిలో పాశ్చరు అంతరంగిక స్నేహితుఁడొకఁడు కలఁడు. ఆతనికి పాశ్చరుయొక్క గుణములు తెలియును. అందుచే జనసమూహముయొక్క మాటలను విశ్వసింపక వెంటనే పాశ్చరు పనిచేయు పరిశోధనాలయమునకు పోయెను. అచ్చట గాఢాలోచనానిమగ్నుఁడై పాశ్చరు స్నేహితునిరాకనే గమనింపక తన పనితాను చేసికొనుచుండెను. అప్పుడు స్నేహితుఁడు తాను వచ్చినసంగతి నాతని కెఱింగింపఁగా ఏదియో యల్పాత్యల్పవిషయమును విస్మరించినవానివలె నాతఁడాతనితో 'అయ్యో! ఆమాట నేనుమఱచితినే' అని సావకాశముగ జవాబొసంగెను.

విశ్వకల్యాణము

పెనుమర్తి వేంకటరత్నము గారు

క్రొత్తతావి పసందు లొత్తుకున్నవి బలే!
నెఱమల్లెతీవ పందిరులయందు
చిఱుతకోయిల భుజించిన కిసాలయములోఁ
స్వాతంత్ర్యరాగముల్ సందడించె
ఒలికించుకొన్నవి సెలలరాగంబులు
వనలక్ష్మి ప్రేమవాసనలు కొన్ని
మాధుర్యవాహినీమసృణవీచికలలోఁ
గవికిశోరుల గీతరవము మొరసె.

లాజలుగఁ బూలఁ దీవయిల్లాండ్రుచల్ల
మాధవుఁడువచ్చినాఁడు బంభరకుమారి
కామనోహరరాగ మార్గములయందుఁ
దేనెలు కరుళ్లుకట్టిచిందించుకొనియె.

మార్గమునఁ బోవుచున్నారు మధురమైన
కంఠరవమున గీతముల్ కండలింప
నప్సరఃకన్యకాళి నృత్యములలోనఁ
గ్రొత్తతనపు గీతంబులు కొసరుకొనియె.

విశ్వవాణీనవ్య వీణారవంబులు,
శాంత్యాశ్రమములలో సందడించె
సత్యాగ్రహవ్రతాచరణంబు లుర్వరా
పారతంత్ర్యంబును బారఁద్రోలె

భారతీదేవి సంస్కారశోచిస్సులోఁ
కళ్యాణ రాగముల్ క్రమ్ముకొనియె
హృదయవిపంచికాముదిత గీతములలోఁ
బ్రణయవాహిన్యంబు కణములొలికె

విశ్వరంగమ్ము చైతన్యవిస్తృతమయి
నవనవోన్మేష బృందావనంబునందు
బాలగోపాలు వేణుగీతాలలోన
నన్వయముఁ జేసుకొన్నది హర్షరేఖ.

లేఁడికన్నియముద్దులాడు శార్దూలంబు
నెనలేని ప్రేమముల్ పెనఁచికొనియె
మత్తవారణమును మర్యాదగాఁజూచె
దత్కుంభపిశితసక్త మృగరాజు
ఎలుకపిల్లకుముద్దిచ్చు మార్జాలంబు
కలుకుగోళ్లుల ప్రేమవిరిసికొనియె
పావురంబునుడేగ ప్రబలవత్సర మీఁగి
నీడంబులందుఁ దూగాడుచుండె

విశ్వకల్యాణగీతికావృత్తిలోన
మ్రోఁగుచున్నది సుకవితా రాగగరిమ
అదిగో! ఉదయాస్తమయములయందు వెలుఁగు
బాలభాస్వంతురోచిరుజ్జ్వలదీప్తి.

ఆత్మకుసుమము లర్పించునట్టివారి
వదనములయందు హర్షంబు లొదిగికొనుచు
మృత్యుదేవి భయంకర నృత్యములను
లెక్కచేయుటయే లేదులే! పసందు.

అధ్యాత్మరామాయణకర్త సుబ్రహ్మణ్యకవి

మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ గారు

శ్రీమదఖండ మహీమండల పూజ్యంబగు అధ్యాత్మ రామాయణకీర్తన ప్రబంధకర్తయగు సుబ్రహ్మణ్యకవి వృత్తాంతము నెంతయుఁ దెలియునవకాశము తద్గ్రంథమున లేకుండుటచే 'ననేకులు సుప్రసిద్ధగ్రంథ కర్తయగు తత్కవి విషయములు తెలియ నభిలషించియుఁ దెలియువసతిలేక విచారపడుచున్నారు. నేనీ వృత్తాంతమును తెలిసికొనఁ గొంతకాలమునుండి ప్రయత్నించుచుండి నేఁటికిఁ దెలియఁగలిగినందులకు సంతసించి యిట్లు వ్రాయుచున్నాను.

ఈకవి ములికినాటి వైదికబ్రాహ్మణుఁడు; హారిత సగోత్రుఁడు. వీరు సుబ్బన్న, వరదన్న శేషన్న యను ముగ్గురన్నదమ్ములు. తంజావూరు మండలములోని మునిపల్లె గ్రామవాసులు. సుబ్బన్నకవి, (సుబ్రహ్మణ్యకవి) పండితుఁడు. వరదన్న వైణికుఁడు. శేషన్న సామాన్యుఁడు ఒకపుడు వీరు శ్రీతిరుపతియాత్రకువచ్చి స్వామిసన్నిధియందు వీరి సంగీతవిద్యావైశద్యమును జూపుచు సభచేసి పాడుచుండ కాళహస్తి ప్రభువో, లేక వారి మంత్రులో, వీరినచటఁగాంచి వారిసంస్థానమున నుండుమని వేడగా వారంగీకరించి కాళహస్తినిజేరి సంస్థానమున నుండిరి. కొంతకాలమునకు సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మ రామాయణము కీర్తనలు శ్రీశేషశైలేశున కంకితముగ వ్రాసి తిరుమలకేగి వేంకటేశ్వరుల సన్నిధిని గ్రంథము సమర్పించి తిరిగి దిగువతిరుపతికి వచ్చి గోవిందరాజస్వామిని సేవించి బసయందుండెను. నాటిరాత్రి శ్రీవేంకటేశ్వరులు మహంతునకు స్వప్నమందు సాక్షాత్కరించి నాభక్తుఁడొకఁడు కాళహస్తినుండి అధ్యాత్మరామాయణమును మదంకితముగవ్రాసి నాకర్పించి వచ్చెను; కాని వానినెవ్వరును గౌరవింపక సామాన్యునిగఁజూచిరి. కావున నీవతనినిపుడు నాసన్నిధికిఁ గొనివచ్చి గౌరవముతో బ్రహ్మరథముబట్టించి బహూకరించి పంపుమని యాజ్ఞ నీయగా మహంతు తక్షణమే మేలుకాంచి వెతకించి యామహనీయుని రప్పించి తాను పరివారముతో కవిని గిరిపైకిఁ గొంపోయి మహావైభవముతో నుత్సవముచేసి గౌరవించి తగుబహుమానములతో నంపెను. కర్ణాకర్ణిగా నీవృత్తాంతము కాళహస్తి ప్రభువగు శ్రీరాజా దామరకుమార వేంకటప్పనాయనింవారు విని మిక్కిలి సంతసించి యిట్టిగౌరవము తనసంస్థానకవికి జరుగుట తనకును గౌరవాతిశయమని యెంచి కవిని రప్పించి రామాయణగ్రంథమును చదివించి విని యీవృత్తాంతము తనకంతకుపూర్వము కవి చెప్పనందులకు విచారపడి కవిని మిగుల సన్మానించి కవిచేయు శ్రీరామోత్సవాదులకై రామానుజపల్లెయు, వీరిభుక్తికై కృష్ణంపల్లెయు ననునీరెండు గ్రామములు శాలివాహనశక॥ 1682 (క్రీ.1760) ప్రమాదిసం॥ శ్రావణ బ ౮ న ధారవోసియిచ్చిరి. ఇవి కాళహస్తికి 7-8 మైళ్ల దూరమునఁ బశ్చిమమున గలవు. ఇందు రామానుజపల్లె అన్యాక్రాంతమైనది కాని కృష్ణంపల్లె మాత్రము వీరి మునిమనుమఁడగు బ్ర॥ మునిపల్లె చెంచు సుబ్బయ్యగారు (సాకిఁ కృష్ణంపల్లె) భుక్తపరుచుకొనుచున్నారు. వీరు సాత్వికులును యోగ్యులునై యతిథిపూజావిశారదులై విరాజిల్లుచున్నారు.

అధ్యాత్మ రామాయణము వ్రాయబడి యిప్పటికి రమారమి 160 సం॥ లగును. ఇట్టి సత్కీర్తిని గడించిన కవియొక్కయుఁ దత్పోషకులగు ప్రభువుయొక్కయు వంశపురుషులను తెలిసినంతవరకు నిందువ్రాయుట యావశ్యకమె కాని యిందు విస్తరించి వ్రాసిన గ్రంథవిస్తరమగునని క్లుప్తముగ నిందుక్రింద వ్రాయుచున్నాను. ప్రభువంశచారిత్రములు 1894 సం॥ న డిప్యూటి తహశ్శీల్దారగు శ్రీ పుట్రగుంట గురుస్వామయ్యగారు వ్రాసిన తెలుఁగుచరిత్రమును బట్టియు నిటీవల శ్రీదివాన్ బహదూర్ రఘునాథరావుగారు వ్రాసిన యింగ్లీషు చరిత్రమునుబట్టియు విపులముగఁ దెలియఁగలదు. వీనినిఁ బట్టిచూడ పైనఁజెప్పబడిన శ్రీదామరకుమార వేంకటప్ప నాయనింవారు క్రీ. 1745 సం. న ప్రభుత్వమునకువచ్చి 50 సం॥ లు పాలించినట్లు కనుపట్టుచున్నది. కావున

సుబ్రహ్మణ్యకవి కొసఁగిన గ్రామదానకాలము సరియైనట్టు కనుపట్టుచున్నది.

సుబ్రహ్మణ్యకవి పూర్వుల పేర్లు తెలియఁగల సాధనములు లేవు కాని వారిసంతతి వారి పేర్లుమాత్రము చెంచుసుబ్బయ్యగారు చెప్పినరీతి నిందు వ్రాయుచున్నాను.

1 సుబ్బన్న (సుబ్రహ్మణ్యకవి) 2 శేషన్న 3 వరదన్న సోదరులు. శేషన్నకు సుబ్బన్న, యీసుబ్బన్నకు 1 కాళహస్తయ్య, 2 చెంచయ్య, 3 రాఘవయ్య, 4 రామయ్య, 5 అచ్చమ్మ. ఇందు చెంచయ్యకుమాత్రము చెంచుసుబ్బయ్య (ఇపుడున్నవారు). సుబ్రహ్మణ్యకవి వరదన్నల సంతతి తెలియరాదు. సుబ్రహ్మణ్యకవి పూజింపుచుండెడి శ్రీరామమందిరము (దేవతార్చన పీఠమను మఁడు చెంచయ్యగారు భరింపలేక తనయగ్రహారములోని 13 కుంటల (య 1-20 సెంట్లు) పల్లపుభూమిని నైవేద్యాదులకిచ్చి కాళహస్తిపురమున భజనమందిరమున నిల్పెను. ఈ మందిరనిర్మాణమునకేమి శ్రీస్వామివారి వసంత నవరాత్రి మహోత్సవాన్న ప్రదానములకేమి కాళహస్తిపుర బ్రాహ్మణసభవారు ద్రవ్యసహాయ మొనర్చి కైంకర్యములు జరిగింపుచున్నారు. ఇదిగాక కాళహస్తి ప్రభువులగు శ్రీరాజా దామర కుమార వేంకటలింగమనాయనిం బహదూర్ వారు నీస్వామియెడల మిగుల భక్తిశ్రద్ధలు కలిగి రథోత్సవాది కైంకర్యములు జరిగింపుచున్నారు. వీరుకాక సుబ్రహ్మణ్యకవినాఁటి ప్రభువు మొదలిప్పటి వరకుఁగల ప్రభువులందఱు నీస్వామియెడల భక్తిశ్రద్ధలతోఁ గైంకర్యములు జరిగింపుచు వచ్చిరి.

ఇపు డీమందిరము బ్ర॥ రాళ్లపల్లి ఆదినారాయణయ్యగారి (కాళహస్తి) విచారణక్రిందనుండి ఏకాదశి శనివారములందు భజనలు మొదలగు సేవలు మిగులభక్తిశ్రద్ధలతో జరుపఁబడుచున్నవి. ఈ పీఠమును గాంచినవారెల్లరును సుబ్రహ్మణ్యకవినిఁ గాంచినట్లు సంతసింపుచున్నారు.

ప్రభువంశవృక్షము

దామర తిమ్మానాయనింవారు. వీరికి కుమార వేంకటప్ప నాయనింవారు (అగ్రహారదాత). వీరికి తిమ్మానాయనింవారు. వీరికి పెదవేంకటప్పనాయనింవారు. వీరికి. తిమ్మానాయనింవారు. వీరికి వేంకటప్పనాయనింవారు. వీరికి (1) ముద్దు వేంకటప్పనాయనింవారు, (2) తిమ్మానాయనింవారు, (3) చెన్నప్పనాయనింవారు, (4) గంగాపుర రామానాయనింవారు, (5) శేషాచలపతి నాయనింవారు, (6) చిన వేంకటప్పనాయనింవారు. వీరిలో మొదటివారికి అక్కప్పనాయనింవారు రెండవవారికి వేంకటలింగమనాయనింవారు ప్రస్తుత ప్రభువుగారు.

సుబ్రహ్మణ్యకవి స్తోత్ర పంచరత్నములు

సీ. శ్రీరామపాద రాజీవముల్ భజియించి
యిహపరసుఖముల నెసగితీవు
అధ్యాత్మ రామాయణార్థగీత గ్రంథ
కర్తవై సత్కీర్తిఁ గాంచితీవు
సంగీతసాహిత్యశాస్త్ర బ్రహ్మజ్ఞాన
విదుఁడని బుధులెన్న నెలసితీవు
మునిపల్లెవంశ పావనమూర్తివై రాజ
వరసభాపూజల వరలితీవు.
తే.గీ. మలికినాటి మహీసురముఖ్యుఁ డనఁగఁ
హరితమునివర్యగోత్రజుఁ డనఁగఁ బసరి
పరనివాసుఁడవౌ నిన్నుఁ బ్రస్తుతింతు
కవిశరణ్య! సుబ్రహ్మణ్య కవివరేణ్య!

శా. బ్రహ్మజ్ఞుండవటంచు బ్రహ్మవిదులున్ బ్రఖ్యాతుఁడౌ సత్కవి
బ్రహ్మన్ బోలు కవీంద్రుడంచుఁ గవివారం బుజ్వలద్గాయక
బ్రహ్మాత్మోద్భవుఁడంచు గాయకులు స్తోత్రం బెల్లెడన్ సేయఁగా
బ్రహ్మాభేద్యయశంబుఁ గాంచితివి సుబ్రహ్మణ్య విద్వన్మణీ!

సీ. మెప్పించితివికదా మృదులకావ్య మొసంగి
తిరుపతి వేంకటేశ్వరుని మొదల
పట్టించితివికదా బ్రహ్మరథంబును
వేంకటేశుననుజ్ఞఁ గొంకులేక
గడియించితివికదా గ్రామముల్ రెండు శ్రీ
కాళహస్తి నృపాలు గౌరవమున
వెలయించితివికదా కలకాలము రహింప
మహిత సీతారామ మందిరంబు
తే.గీ. రామకథగాన కృతిఁజేసి రక్తి వెలయ
నిలనుఁ గల్పించితివి కదా పలువురైన
గాయకాళికి జీవనోపాయ మొకటి
కలితపుణ్య సుబ్రహ్మణ్య కవివరేణ్య!

మ. హరిభక్తుల్ సుకవుల్ బుధోత్తములు బ్రహ్మజ్ఞాను లావార లె
ల్లరు దర్శించి నినుందలంచి పరమాహ్లాదంబు నొందంగ సు
స్థిరమై యొప్పఁగఁ గాళహస్తినిఁ బ్రతిష్ఠింపించితౌ రాఘవే
శ్వరపీఠంబు భవత్ప్రపూజితము సుబ్రహ్మణ్యధీరోత్తమా!

క. అబ్రంబగు నీ మహిమను
నేఁ బ్రస్తుతి సేయ నేర్తునే కవిబుధులెం
తేఁ బ్రాంజలిడగ మునిపల్లి
సుబ్రహ్మణ్యాభిధాన! సుగుణనిధానా!

శ్రీమతి చిరుమామిళ్ల రాధాబాయమ్మగారు, శాఖమూరు లక్ష్మీదేవమ్మగారు

Sreemathi Sakhamooru Lakshmidevamma garu
& Chirumamilla Radhabayamma garu

శ్రీయుత త్రిపురనేని చలమయ్యగారు, ప్రసాదరావుగారు



Sjt. Tripuraneni Chalamayya garu
& Sjt. Prasadarow garu

సయ్యద్ అహమ్మద్ ఆలీషాఖాదర్ వలీ యోగిగారు



Sayyad Ahammad Alisha Khader Valiyogi garu

శ్రీయుత రాజవైద్య కోలా అప్పలనరసింహదేవుగారు,
ఆదిక్షత్రియ పత్రికాధిపతి, రాజమహేంద్రవరము

Sjt. Kola Appala Narasimhadevu garu
Editor, Adikshatriya Patrika, Rajahmundry

శ్రీకాంచీ కామకోటి పీఠాధిప జగద్గురు శ్రీమచ్చంద్రశేఖరేంద్ర
సరస్వతీ శ్రీపాదులవారు, కుంభకోణము



శ్రీయుత పిసుపాటి చిదంబరశాస్త్రిగారు

Sjt. Pisupaty Chidambara Sastry garu

శ్రీయుత తమ్మన వెంకటరత్నముగారు, స్వచ్ఛందసైనికపఠాళనాయకుడు,
ఆంధ్రమహాజనసభ, మద్రాసు

Sjt. T. Venkataratnam garu
Captain Volunteer, Andhra Conference, Madras

శ్రీయుత నూతులపాటి నరసింహచౌదరిగారు, సుతశిల్పి



Sjt. N. Narasinhachowdary garu, Sutasilpi

విజయనగరరాజులమతము

[శ్రీకృష్ణరాయలవఱకు]

(The Religion of the Vizianagar Emperors up to Sri Kishna Raya.)

కుందూరి ఈశ్వరదత్తు గారు బి. ఏ.,

విజయనగరసామ్రాజ్యమును గుఱించి 'విస్మృత సామ్రాజ్య'మను నర్థమిచ్చు 'ఫర్గాటన్ ఎంపైర్'[1] అను గ్రంథమును వ్రాసిన స్యూయల్ పండితుఁడుకాని తరువాత మూఁడేండ్లకు 'శ్రీకృష్ణదేవరాయ చరిత్రము' వ్రాసిన సుప్రసిద్ధాంధ్రచరిత్రకారుఁడును, అస్మన్మాతులుఁడునైన శ్రీచిలుకూరి వీరభద్రరావు పంతులుగారు కాని, విజయనగరరాజ్యచరిత్రముపై నిటీవల రెండుమూఁడు గ్రంథముల విరచించిన డాక్టరు కృష్ణస్వామిఅయ్యంగారుగాని, తద్రాజ్యమునేలిన మహారాజులమత మెట్టిదో, ఆకాలమునాఁటి ప్రజల మూఢమతాభిప్రాయము లెట్టివో విస్తరించి యేమియును వ్రాయలేదు. ఆయాకాలములనాఁటి ప్రజల మత సాంఘిక రాజకీయార్థిక పరిస్థితులఁ జర్చింపని చరిత్ర చరిత్రకాదు.

నేనిటీవల కార్యాంతరమున జీర్ణకర్ణాట రాజధానియగు 'హంపి-విజయనగరము' యొక్క శిథిలములను జూడఁబోవుట భగవదనుగ్రహము వలనఁదటస్థపడుటయు, నచ్చట నొకచోట శివాలయములను ఒకవైపు విష్ణ్వాలయములను మఱియొకవైపు జైనదేవాగారములను, ఎక్కడ చూచినను నాగశిలలను, గణపతి మారుతి విగ్రహములను జూచుటయు సంభవించెను. ముఖ్యముగా విష్ణ్వాలయములు లెక్కకు మించియున్నవి.

ప్రస్తుత మీవ్యాసమునందు విజయనగరరాజులమతమును గుఱించి నాకు లభించిన ఆధారముల ననుసరించి నాయభిప్రాయముల నాంధ్రపాఠక మహాశయులకుఁ దెలుపఁ బ్రయత్నించుచున్నాఁడను.

సంగమవంశము

విజయనగరసామ్రాజ్యమేలిన సంగమ వంశజులైన హరిహర బుక్కరాయాదులు శైవులుగఁ గన్పట్టుచున్నారు. ప్రథమ హరిహర రాయలును, వీరబుక్కరాయలును శైవాగమతంత్రవేదియగు కాశీవిలాస క్రియాశక్తి గురునకు శిష్యులు. ఆదిశంకరులు తరువాత శంకరాచార్య పీఠము నధిష్ఠించినవారిలో మహామహిమాఢ్యుఁడును, విద్యానగర నిర్మాణకారకుఁడును నగు మాధవ విద్యారణ్యులు వీరిమంత్రి. శైవాగమతంత్రజ్ఞుఁడైన మాధవమంత్రి బుక్కరాయల సేనానాయకుఁడు, బుక్కరాయలు సర్వజ్ఞ బిరుదాంకితుఁడును, ఉత్తర హరివంశ కృతికర్తయు నైన నాచనసోమునకుఁ బంపాతటంబుననుండిన శ్రీ విరూపాక్షస్వామిసన్నిధిని శా. శ. ౧౨౮౮ తారణసంవత్సర చైత్రశుద్ధ నవమినాఁడు పినాకినీతటమునందలి పంచాకలదిన్నయను గ్రామమునకు బుక్కరాయపురమని నామాంతరము గల్పించి ధారపోసి శాసనము వ్రాయించెను. ఈ వంశమునకు విరూపాక్షస్వామి కులదైవమయినట్లు తోఁచుచున్నది. అదిగాక బుక్కరాయలు శైవమతావలంబియైనను పరమత ద్వేషములేనివాఁడైనట్లు తెలియుచున్నది. ఇతని కాలమునందు 1368 సంవత్సరమున శ్రావణబెల్గోలాయను పట్టణమున వైష్ణవులకును జైనులకును వివాదములు తటస్థించినప్పుడు తాను మధ్యవర్తిగనుండి యుభయుల కనుకూలముగాఁ దగవుదీర్చెను.[2]

బుక్కరాయల తరువాత నతనికుమారుఁడైన రెండవ హరిహరరాయలుపరమతములందు వైషమ్యములేక ప్రజారంజకుఁడై పాలించెను. ఇతఁడు శైవుఁడు-కాని యితఁడు మతాంతరులగు జైనులను సైతము పరిపాలనమునం దున్నతపదవుల నిల్పెను. ఇతని సేనానాయకులలో నొక్కఁడగు ఇరుగప్ప దండాధిపుఁడు జైనమతస్థుఁడు. జైనాలయమునుగూడ నిర్మించెను.[3] తరువాత ౧౪౨౩ — ౧౪౪౬. వఱకు పాలించిన ప్రౌఢదేవరాయలు జైనమతాభిమానియైనట్లు కనఁబడుచున్నది. శా. శ. 1349 కి సరియైన పరాభవనామ సం. కార్తిక

---

[1] స్యూయల్ పండితుఁడు తన 'ఫర్గాటన్ ఎంపైర్' అను గ్రంథమును కొన్ని సంస్కరణములతో మజల క్రిందటి సంవత్సరము ప్రచురించెనని తెలియవచ్చుచున్నది.

[2] 'Hampi Ruins' by Longhurst, Page 26. ఆంధ్రులచరిత్రము, మూఁడవభాగము పేజి 371.

[3] 1. His name appears on a pillar in a Jain temple near Kamalapura at Vizianagar in an inscription bearing date 13 85 A. D.; which proves that the king was tolerant in religious matters. (Forgotten Empire Page 48.)

2. He (Harihara II) was a worshipper of Siva under the form Virupaksha, but appears to have been singularly tolerant of other religions. Ibid Page 49.)

(3) ఆంధ్రుల చరిత్రము. మూఁడవభాగము పుట 378.

పౌర్ణమినాఁడు వ్రాయించిన శాసనముఁబట్టి జైనాలయమొక్కటి యితఁడు నిర్మించినట్లు తెలియుచున్నది.[1] నేఁటికిని పెక్కుజైన దేవాలయములు పంపాతటముననున్న హేమకూటాద్రి మీఁదను, విఠ్ఠల స్వామిదేవాలయమునకుఁ బోవుమార్గమునందును, మాతంగపర్వత సమీపమునను గాన్పించుచున్నవి. దీనినిబట్టి విచారింపఁగా ఈ జైనాలయముల నిర్మాణమునకు అప్పటి విజయనగరరాజుల పరమతాభిమానము నిష్పక్షపాతబుద్ధియేయని స్పష్టము. ఈ దేవాలయములు ముఖ్యముగా సంగమరాజవంశమునకుఁ జెందిన రాజశిఖామణుల కాలమునందును, అంతకుఁబూర్వము జైనమతము దక్షిణ హిందూదేశము నందుఁ బ్రబలియుండి నప్పుడును నిర్మింపఁబడి యుండవలెను. తరువాత విజయనగరరాజ్యమేలిన సాళువవంశరాజులుగాని తుళువాన్వయ ప్రభువులుగాని జైనమతమునందు శ్రద్ధదీసికొనినట్లు కనఁబడదు. అదియుఁగాక జైనమతము పూర్తిగా క్షీణించినది. నేఁటివఱకును బళ్ళారిజిల్లాలో నక్కడక్కడ జైనమతస్థు లున్నారు.

సహగమన దురాచారము

ఈకాలమునందుఁ బ్రజలయందు సహగమనదురాచారము ప్రబలియుండినట్లు నిదర్శనములు కలవు. అందొక్కటి ప్రథమహరిహరరాయలకాలమునాఁటి శాసనము. అందు మాలగౌడు అనువాఁడు చనిపోయినట్లును, అతనిభార్య సహగమనముచేసి స్వర్గస్థురాలైనట్లును వ్రాయఁబడినది. ఇది ఆంధ్రులచరిత్రము మూఁడవభాగమునందు పేర్కొనఁబడినది కాని, ఆంధ్రచరిత్రకారుఁ డేకారణమువల్లనో విస్తరించి యీ విషయమై వ్రాయలేదు.

ఇదిగాక సహగమనమును సూచించుచిత్రములు రాళ్లపైఁ జెక్కియుండ, హంపియందు పెక్కులు నేను నాకళ్లారఁ జూచితిని. అవి కృష్ణాపురమునకుఁబోవుదారిలో ఉద్దండ వీరభద్రుని దేవళముదగ్గఱ కలవు. హంపికిఁబోవు రాజమార్గము పడమటిప్రక్కనుగూడ కలవు. ఇట్టి శిలలు కల్గుటకుఁ గారణము ఆకాలమునందు ఈదురాచారము ప్రబలియుండవలెను. ఇట్టి సహగమనములు రాజనగరునందుఁగూడ జరిగియుండవలెను. ఇందుకు నిదర్శనముగాఁ దలారిగట్టుకు సమీపమున నింబాపురము దగ్గఱ ఎముకలు, బొగ్గుతోఁగూడియుండు పెద్దదిబ్బ యొక్కటి కలదు. అది ప్రస్తుత మిక్కడిజనులు వాలిని (సుగ్రీవుని సోదరుఁడు) దహనము గావించిన స్థలమని చెప్పెదరు. పదునాఱవశతాబ్దమున న్యూనిజ్ 'సహగమనము' విషయమై తాను కండ్లారగాంచినట్లు ఒకవర్ణన గావించినాఁడు. అందులో నిట్టికార్యములు సాధారణముగా నొక్కచోటనే కావింపఁబడునట్లు వ్రాసియుండుటచే నీబొగ్గులదిబ్బ సహగమనము గావించెడు శ్మశానవాటికయైయుండును. ఈవిషయమై 'హంపిశిథిలములు'(Hampi Ruins) అను గ్రంథమువ్రాసిన (Longhurst) లాంగుహర్ట్సు దొరగారిట్టి యభిప్రాయము పడియున్నారు.[3] విజయనగరమేలిన రాజులు సహగమన దురాచారము నేల మాన్పక యూరకుండిరో తెలియదు. రాజులు సమ్మతింపకయుండినచో నిట్టి దుష్కృత్యములు దేశములో జరుగుటకు వీలుండునా? న్యూనిజ్ వ్రాసిన సహగమన వృత్తాంతము మా చదువరులకుఁ దెలియుటకై ఈవ్యాసమునందే పేర్కొనుచున్నాను.

'ఈదేశమునందు స్త్రీలు భర్తలు మరణమునొందినపుడు వారలతోఁగూడ దాము తగులంబడుట వాడుకగా నుండుటయేకాక యందువలనఁ బుణ్యముకలుగుననియు గౌరవమువచ్చుననియు నమ్ముచున్నారు. వారుభర్తలు చనిపోయినప్పుడు బంధువులతోఁగలసి దుఃఖింతురు... ఏడ్పులు ముగిసినతరువాత వారలబంధువులు సహగమనము చేయవలసినదనియుఁ గులమున కపకీర్తినిదేవలదనియుఁ బ్రోత్సాహపఱతురు..... వానిభార్యను ఒక పనికిమాలిన గుఱ్ఱముపైఁ గూర్చుండఁబెట్టెదరు. ఒకచేతిలో నద్దమును, రెండవచేతిలోఁ బూలమాలనుఁ బట్టుకొని పెక్కువాద్యములతోను సంతోషసాగరనిమగ్నులగు బంధుబృందములోను ప్రేతభూమికి నూరేగుచుఁ బోవును......శవము పూర్తిగా తగులంబడినతరువాత మృతునిభార్య పరమానందముతో వచ్చి కాళ్లుగడుగుకొని నిలుచుండును. అంతట నొకబ్రాహ్మణుఁడువచ్చి తమశాస్త్రప్రకారము మంత్రములను బఠించును. ఈకర్మకాండ ముగిసినతరువాత ....ఆమె పసుపుబట్టలనుగైకొని తనబంధువు లొకచెయి పట్టుకొనఁగా రెండవచేతిలో రొట్టెగైకొని గోతివద్దకుఁ బాటలుపాడుచు పఱుగులిడుచువచ్చి గోతిచుట్టును ముమ్మాఱు ప్రదక్షిణములుచేసి యాదరిని గట్టిన తిన్నెపైనెక్కి నిప్పుగనుపించకుండఁ గండ్లకుఁ జాపకట్టఁబడియుండఁగా నిలువంబడి యుండును. ముందుగా నాగోతిలో బియ్యము మూటగట్టఁబడిన వస్త్రమును, తమలపాకులు,దువ్వెన, అద్దము కట్టబడిన వస్త్రమును వానిలో వైచెదరు. తరువాత నామె యెల్లవారియొద్ద సెలవుగైకొని తలనిండ చమురునిమురుకొని యద్భుతములగు ధైర్యసాహసములతో గోతిలోనికి దుముకును. దుమికినవెంటనే బంధువులు కట్టెలతో నామెను గప్పెదరు........దహనమైన తరువాత పెద్దపెట్టున నేడ్తురు. రాయలు మృతుఁడైనయెడల రాణులెల్లరు నిటులనే చేయుదురు. దేశమునందంతట నీదురాచారమే ప్రబలియున్నది.[4]

---

[1] Forgotten Empire Page 78.

[2] Epigraphia Carnatica Vol. VIII, St 104, Archaeological Survey of India 1907-1908. The first Vizianagar Dynasty, Viceroys and ministers. Page 240. by H. Krishnasastri. ('A Jaina Sasana dated S 1276 (Vijaya) or A. D. 135 4 from Soraba, distinctly says in that year when Mahamandaleswara Hariappa Odeyar was ruling the kingdom, Malagowda died and his wife Chennakka went to Swarga (Heaven) by her sahagamana 'Seti.'

[3] Hampi Ruins Page 41. The spot where these cremations took place was in all probability at Nimbapuram close to Talarigattu; where there is a large cinder mound covered over with rank vegetation and trees of considerable size. This mound is composed of alternate layers of slaglike cinders and ashy earth mixed with small fragments of calcined bone and there is no doubt that it represents the remains of *those slain in battle or else the recognised' seti' ground of old city.* It will be noticed that Nuniz States' 'at the place where they are all burned,' thus indicating a place where they are always burned.

[4] జీర్ణకర్ణాట రాజ్యచరిత్రము—శ్రీ వీరభద్రరావుగారు. పుట 245—247.

సాళువవంశము

సంగమవంశ రాజులలోఁ గడపటివాఁడగు విరూపాక్షరాయలు దుర్బలుఁడై రాజ్యపరిపాలనమునకుఁ దగక ప్రజలకు నిష్టుఁడు కాకపోవుటచేత, నతని దండనాయకులలోఁ బ్రసిద్ధిగాంచిన సాళువనరసింహరాజాతనిని జంపించి రాజ్యమాక్రమించుకొనెను. ఈసాళువవంశమునుగుఱించి మనకు 'జైమినిభారతము, వరాహపురాణము, సాళువాభ్యుదయము' మొదలగుగ్రంథములయందుండి కొంచెము తెలియుచున్నది. మొదటి రెండుగ్రంథము లాంధ్రకావ్యములు. ఈ వంశపు రాజులు వైష్ణవమతస్థులుగఁ గన్పట్టుచున్నారు.

ఇందుకు నిదర్శనములు పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవికృత 'జైమినీభారతము'నందె కాన్పించుచున్నది. ఇది విజయనగరరాజ్యమేలిన సాళువనరసింహరాజున కంకిత మీయఁబడినది. కృతిపతివంశమును వర్ణించుచు గృతిపతితాతతండ్రియగు సాళువమంగిరాజు నిట్లభివర్ణించియున్నాఁడు.

సీ. దురములో దక్షిణసురతాను నెదిరించి
కొనివచ్చి సంపరాయనికి నిచ్చె
సామ్రాజ్యమున నిల్పి సాంపరాయస్థాప
నాచార్యబిరుదవిఖ్యాతిఁ గాంచె
శ్రీరంగవిభుఁ బ్రతిష్ఠించి యర్వదివేలు
మాడ లద్దేవునమ్మడికి నొసఁగె

పైని వివరింపఁబడిన సీసపద్యము మూఁడవపాదమువల్ల నతఁడు వైష్ణవమతాభిమానియైనట్లు స్పష్టము. కృతిపతి యైన సాళువ నరసింహరాజు వైష్ణవమతాభిమానియైనట్లు కనఁబడుచున్నది. నరసింహరాజు కృతికర్తతో నిట్లు పలికినట్లు కవిచెప్పినపద్యము:

కం. నామది నిరతము భారత
రామాయణకథలఁ బ్రేమ రంజిలు నందున్
జైమినిభారతమనఁగా
భూమి నపూర్వము పురాణముల గణియింపన్. (1)

(2) ద్వితీయాశ్వాసము మొదటి పద్యమునందుఁ గవి కృతిభర్తను సంబోధించినవిధము;

కం. శ్రీరమణ చరణకలిత వి,చారణపరభయదఖడ్గశార్దూలమహా
ధారానఖముఖదారిత, వీరారికురంగ గుండవిభునరసింగా!

(3) పంచమాశ్వాసము మొదటిపద్యము;

కం. శ్రీవేంకటాద్రినాథ ద,యావర్ధితరాజ్య సన్నుతార్థిజనమహా
దేవాగవైరి నృపరా,జీవనికరచంద్ర నారసింహనరేంద్రా!

(4) షష్ఠాశ్వాసము మొదటిపద్యము:

కం. శ్రీరామాయణభారత, చారుతరకథా సుధాప్రసన్నమనఃపం
కేరుహాయసమాన జయ,శ్రీరుచిరనివేశ నారసింహమహీశా!

ఇతఁడు శ్రీతిరుపతివెంకటేశ్వరస్వామికి అయిదుగ్రామములు దానముచేసిన ట్లోకశాసనము వల్లఁ దెలియుచున్నది.[2] కాని యితఁడు వీరవైష్ణవుఁడుగాక పరమతస్థులయందుఁగూడ నభిమాన ముంచినట్లు జైమినీభారతములోని యీక్రిందిపద్యమువలనఁ దేటపడఁగలదు.

మ. శివరాత్రి ప్రమదావలోకనతర స్వీక్షోణిభృత్కన్యకా
ధవసేవానుగ వాలుకాగణన భక్తవ్రాతయాత్రాసము
ద్భవభారాపగమ ప్రమోదభరదృప్యద్రాజ్యతాహార్యవై
భవలీలాపరపాకశాసనవచః పర్యాయపద్మాసనా!

(చతుర్థాశ్వాసము - పద్యము 143)

తుళువవంశము

విజయనగరరాజ్య మేలిన తుళువవంశపు ప్రభువులు వైష్ణవమతాభిమానులు. అందుకుఁ బ్రమాణములు వారలు కృతినొందిన తెనుఁగు కావ్యములు. వీరలకు శ్రీ తిరుపతివేంకటేశ్వరస్వామి యిష్టదైవము. సాళువనరసింహరాయలయొద్ద సేనాధిపతిగనుండిన తుళువ నరసింహరాయలు (కృష్ణదేవరాయని తండ్రి) నందిమల్లయ్య, ఘంట సింగయ్య, కవులచే రచింపఁబడిన వరాహపురాణమునకుఁ గృతిభర్త. ఈక్రిందిపద్యములవల్ల యితఁడు వైష్ణవుఁడని తోఁచుచున్నది.

(1) కం. శ్రీ వెంకటాద్రిపతిసం,సేవా! హేవాకనిపుణ శేషాహిఫణా
శీవినమనకరకరి సే,నావిభ్రమ యీశ్వరేంద్రునరసింహ నృపా!
వరాహ పురాణము ఆ. 2; ప. 1.

(2) శా. పుంగ్రామణ్యవతంస వైష్ణవకథాపూతాత్మ ... .
ఆ. 4; ప. 173

(3) మ. కృతనారాయణ పాదపూజన జనక్షేమ క్రియాభోగ......
ఆ. 6; ప. 186

(4) కం. శ్రీరామా నఘగుణ ల
క్ష్మీరామా రమణభక్త........ ఆ. 111; ప. 1

తానెంతటి విష్ణుభక్తుఁడైనను హరిహరభేదము లేనివాఁడయినట్లు వరాహపురాణమునందె కవు లిట్లు వ్రాసియున్నారు.

కం. శ్రీద సవనభుగ్భూజాం
భోదసమత్యాగ మధురిపుత్రిపురహరా
భేదసపర్యాచర్యా
హ్లాదసమేతాత్మయీశ్వరాధిపు నరసా.
అష్టమాశ్వాసము-మొదటిపద్యము.

[ఆంధ్రభోజుఁడని ప్రఖ్యాతిగాంచిన(ఈతుళువ నరసింహరాయలకుమారుడు) శ్రీకృష్ణదేవరాయలయొక్క మతమునుగూర్చి ఆంధ్రసర్వస్వము సంపుటము ౧, సంచిక ౯ యందు జూచునది.]

---

[1] A Little known Chapter of Vizianagar History by S. Krishnaswami Ayyangar, Page 41. 'They seem to have had their head quarters at Chandragiri and *appear to have been Vaishnavas.*'

[2] 250 of 1904. (A little known chapter of Vizianagar History Page 80.) Saka 1389 (A. D. 1467). Tirupati-Gifts of 5 Villages Sarvajit by *Saluva Narasingadeva Maharaja.*

అతిదుఃఖితయగు సీత

సాహిత్యసరస్వతి సీరిపి ఆంజనేయులు గారు, బి. టి. యస్.

సలిల మొక్కట నింకిన సరసిమాడ్కి
విస్మృతిని జెంది ఖిలమైన విద్యపోల్కి
మంచుచే సొంపుచెడిన తామరవిధాన
నిట్లు కీడ్పడియుంట యదేల తల్లి?

చలువ పైకొన్న పావకజ్వాలవోలె
గాఢ తిమిరావృతంబగు కాంతివోలె
నుద్ధతినిజూపు దుఃఖంపుటూర్మివోలె
నిట్లు దైన్యవృత్తిని బొంద నేలతల్లి?

కడలి, దుస్తరభంగసంఘములనడుమ
భారమున నీటమున్గెడు పడవమాడ్కి
నశ్రుజలపూర్ణమగు నీముఖారవింద
మిట్లు దుఃఖాబ్ధిఁ గ్రుంకు టదేలతల్లి?

నలఁగి యొంతయు మాసినవలువ గట్టి
శోభదొఱఁగ నలంకారశూన్య వగుచు,
సారసవిహీనమగు నొక్కసరసివోలె
జాలిఁ గొల్పుచు నిట్లుండనేల తల్లి?

నందనమున నుండెడు సురనారిపగిది
నీవశోకవృక్షపునీడనే వసించి
విజనకాంతారభూమిని విడువఁబడిన
బాలగతి నిట్లు విలపింపనేల తల్లి?

గగనమున వెల్గు గంధర్వనగరమట్లు
తోఁచిన విచిత్రమృగమును జూచి, శంక
పొడమ, సౌమిత్రి చేయు సద్బోధవినక
పొందిన విమోహముఁ దలంచి కుందెదొక్కొ!

ధవుని యార్తనాదముఁ బోలు రవ మెసంగఁ
జపలవై రోదనమున బాష్పములఁ దోఁగి
నాఁడు లక్ష్మణార్యుని దూలనాడినట్టి
కిల్బిష క్రియ నెంచి దుఃఖింతువొక్కొ!

రాక్షసుమాయ లెఱుఁగక భిక్షువేషి
నసురరాజేంద్రు నర్ఘ్యపాద్యాదివిధుల
భక్తి నర్చింపఁ, గనినదౌర్భాగ్యఫలముఁ
గొంత మదినెంచి యిట్లు శోకింతువొక్కొ!

ఉరుబలోపేతుఁడగు జటాయువుమహేంద్ర
పర్వతమువోలె రాక్షసప్రభునిఁ దాఁకి
వ్రీల మేను నీకయి నేలఁ దూలిపడుట
స్వాంతమునఁ దలపోసి చింతింతువొక్కొ!

రామునిఁ బాసినట్టి యారటముచేత
సర్వసుఖములకును జలాంజలి యొసంగి
విభునితేజంబె యెపుడు భావించుకొనుచు
నువిద! దుఃఖంపుతుదఁ గానకుంటివొక్కొ!

లోహితాంగ గ్రహమ్మున రోహిణీమ
తల్లి పీడితమైన చందమున, నీవు
రావణుని బారిఁ జిక్కి విరక్త వగుచు
నిట్లు దుఃఖభాజనవైతి వేమొ చెపుమ.

రావణుం డాడినట్టి దుర్భాషణములు
రాక్షసీతర్జనాదు లారావములును
శరములై నాటఁ బీడితస్వాంత వగుచు
నిట్టు లార్తిఁ గుందుచునుంటి వేమొ చెపుమ!

కాంత నవ్యమృణాళసంకాశమగుచుఁ
దనరు సుకుమార కంఠసీమను మనోజ్ఞ
కేశపాశమ్ము బిగిచి, వికీర్ణసార
సాస్యవయి, ఘోరమరణ మీవంద నేల?

చండవిక్రముఁ డగు రాఘవుండు విభుఁడు
భండనోద్దండబాహుబలుండు మఱది
యురుఫలీకృత సకలకార్యుండు మంత్రి
గల్గ నీకు దుర్మరణంబు కాంత! తగునె?

నీకుఁగాని మహారణ్యలోకమెల్ల
సమత వర్తించి, యెల్లగండములఁ గడచి
నీకృపాదేశమునకు వినీతుఁ డగుచు
దరిని గేల్మోడ్చియున్న కింకరునిఁ గనుము.

వాఁడె నీబంధనము దుల్పువాఁడుగాన
వాఁడె నీకు స్వాత్వముఁ గూర్చువాఁడుగాన
వాఁడె నిను బతికడఁ జేర్చువాఁడుగాన
వానిఁ గనుమమ్మ! దీవించివఱలుమమ్మ!

శాసనములు: చరిత్ర*

మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు

"తాళపత్ర గ్రంథముల విలువ తెలిసికొనలేక కొందఱు నూతిలోఁ బారవేసిరి. కొందఱు చలిమంటల కుపయోగించుచున్నారు. శాసనశిలలు ఇండ్లగోడలకు, చెరువుతూములకు, రోళ్లకు, ఖల్వములకు ఉపయోగించుచున్నారు."

ఇవి హైదరాబాదు ఆంధ్రపరిశోధక సంఘమువారు ప్రకటించిన ప్రకటన పత్రమునందలి వాక్యములు. నిజాంరాష్ట్రమున ఆసంఘమువారు కొంతకాలము పరిశోధన ప్రయత్నములందు కాలము గడపి యనుభవము సంపాదించినపిమ్మట వ్రాసినవాక్యము లవి. ఆ పైవాక్యములు ప్రస్తుతము మనదేశమునందలి తాళపత్ర గ్రంథములయొక్కయు, శిలాశాసనములయొక్కయు స్థితిగతులను జిహ్వాసహస్రముతో ఘోషించుచున్నవి. ఈవిషయమున నిజాంరాష్ట్రమున నెట్లో మనదేశమునను అట్లే. తాళపత్ర గ్రంథములయొక్కయు, శిలాశాసనములయొక్కయు విలువ తెలిసినవారలు చాల అరుదు; తెలియనివారలే యెక్కువగఁ గలరు. కొంతకాలమునుండి చారిత్రకాభిమానులైన మహనీయులు కొందఱు తాళపత్రగ్రంథములను గుఱించియు, శాసనములను గుఱించియు శ్రద్ధ వహించుచుండుట యెంతయు సంతోషావహము.

పుణ్యక్షేత్రములందలి దేవాలయములలో గానవచ్చు శిలాశాసనములు దేవతలు వేసిరనియు, ఆ శాసనములందలి లిపి దేవతాలిపియనియు వాదించువారు కలరు. మంత్రతంత్రము లందు వ్రాసియున్నవనియు, నిధినిక్షేపము లెచ్చటెచ్చటనున్నది యందుఁ దెలుపఁబడినదనియు అమాయకముగ హృదయపూర్వకముగ విశ్వసించువారునుగలరు. పరిశోధకసంఘమువారు తెలిపినట్లు తాళపత్రగ్రంథముల నారీతిని బాడుచేయువారు బ్రిటీషు ఆంధ్రదేశమునఁ గలరాయని సంశయింపవలసి యున్నను శిలాశాసనములను మాత్రము పైనుడివినరీతినే కాక సోపానముల కుపయోగించుకొనియు, అరుగులలో వేసికట్టియు, చాకిరేవులందుబట్ట లుదుకుటకై బల్లలుగ నుపయోగించియు దుర్వినియోగము చేసినవారు చేయుచున్నవారు కలరనిమాత్రము నా యనుభవమువలన నే నెఱుంగుదును. శాసనముల స్వభావము, వాటిప్రయోజనము, విలువ ప్రజలకుఁ దెలియకపోవుటవలన వచ్చినయనర్థక మిది. అందువలన శాసనములం గుఱించిన సంగతులు-వాటి స్వభావము, వాటిప్రయోజనము మొదలగునవి ఈ వ్యాసమునఁ దెలుపఁ బ్రయత్నించెదను.

శాసనములు.

చరిత్రరచనమున కుపకరించు సాధనములలో నత్యంతముముఖ్యమైనవి శాసనములు. ఈవ్యాసమున శాసనములనఁగా నిప్పటి శాసననిర్మాణసభవారి శాసనములవంటివి కావు. దానధర్మములను దెలుపు శాసనములనియే గ్రహింపనది.

ఇవి శిలాశాసనములని, తామ్రశాసనము లని రెండు విధములు; ఱాళ్లమీఁద చెక్కఁబడినవి శిలాశాసనములు; రాగిపట్టాలమీఁద వ్రాయించి యొసంగినవి తామ్రశాసనములు. ఈరెండువిధములైన శాసనములుకూడ దానధర్మములను దెలుపునవియే. వీటిలో అరుదుగమాత్రమే ధర్మానుశాసనము లుండును. శిలాశాసనములైనను, తామ్రశాసనములైనను అర్థములేని పట్టిపిచ్చివ్రాఁతలు కావు; స్మృతి సమ్మతములు.

మొదటి శాసనములు.

మనదేశమునఁ గానవచ్చు మొట్టమొదటి శాసనములు శిలాశాసనములు; బౌద్ధమతము దేశమున బాగుగ వ్యాపించిన కాలమునాఁటివి. అశోకవర్ధనుఁడు తనధర్మానుశాసనముల నన్నిఁటిని ప్రజలకుఁ దెలియుటకై శిలలపైననే చెక్కించెను. అశోకవర్ధనశాసనములకుఁ బిదపఁ జేర్కొనందగినవి ఆంధ్రరాజుల శాసనములు. ఆంధ్రరాజులు క్రీస్తుపుట్టుటకు పూర్వమునుండి క్రీస్తుపుట్టిన తరువాత రెండుమూఁడువందల సంవత్సరములవఱకుఁ బరిపాలించిరి. వీరిశాసనములు కొన్ని ఆంధ్రదేశమునఁ గానవచ్చుచున్నను జాలభాగము కార్లి, నాసికాది కొండగుహలలోఁ గన్పట్టుచున్నవి.

నివృత్తిమార్గప్రవృత్తులను సత్కరించుట అనాదిసిద్ధమైన భారతవర్షపు ప్రత్యేకలక్షణములలో నొకటి. పాశ్చాత్యదేశమునందుఁ బ్రవృత్తిమార్గముననుండి భౌతికశాస్త్రరహస్యములను గనిపెట్టినవారి కెంతటి గౌరవసమ్మానములు కలవో మనదేశమున నివృత్తిమార్గముననుండి ఆధ్యాత్మికశాస్త్రరహస్యములను గనిపెట్టినవారి కంతటి గౌరవసమ్మానములు కలవు. ఇందులకు గారణమిదే. పాశ్చాత్యులది ప్రవృత్తిమార్గము; ప్రాచ్యులది నివృత్తిమార్గము. వారిది ఐహికసుఖాపేక్ష; మనది ఆముష్మిక

---

* ఈవ్యాసమునందు శాసనములకు సంబంధించిన పురాణేతిహాసస్మృత్యేతరములైన చారిత్రకవిషయములు ప్రత్యేకము ఆంధ్రదేశమునఁ గాన్పించు శాసనముల ననుసరించి వ్రాయఁబడినవి.

చింత. ఇంతయేల పదుమర శరీరసౌఖ్యము నపేక్షింప తూర్పు ఆత్మానందమభిలషించును. ప్రాక్పశ్చిమదేశ నాగరికతలకుఁగలతారతమ్యమింతే. ఇంతమాత్రమునఁబాశ్చాత్యులలో ఆధ్యాత్మిక తత్త్వవేత్తలు లేరని కాని ప్రాచ్యులగు భారతీయులలో భౌతికశాస్త్రవేత్తలు లేరనికాని నాయభిప్రాయముకాదు. అట్టివారున్నారు; కాని సకృత్తు. సముదాయమున ఆజాతి ఆపోతలో పోసినది. ఈజాతి ఈపోతలో పోసినది. ఈకారణముననే సన్యాసియన్నను సాధువన్నను సత్కరించువారము మనము; నిరసించువారు వారు. ఇందువలననే కడుప్రాచీనకాలము నుండియు రాజులు మొదలగువారు సన్యాసులను, సాధువులను దానధర్మములతోఁ దనుపువారు. ఈపద్ధతి మనదేశమున క్రీస్తుపూర్వమునుండియుఁ గలదు. బౌద్ధయుగమునాఁటి నాసిక, కార్లీ మొదలగు కొండగుహాలలోఁ గానవచ్చు శిలాశాసనములన్నియు బౌద్ధభిక్షువులకుఁ జేసిన దానధర్మములను దెలుపునవే. బౌద్ధభిక్షువులకు భోజనవసతినిమిత్తము, వస్త్రములనిమిత్తము రాజులు చేసిన భూదాన, సువర్ణదానాదికములను దెలుపు శాసనము లయ్యవి. వర్షకాలమున బౌద్ధభిక్షువులు నివసించుటకై తొలిపించిన గుహలగుటచే వారినిమిత్త మొసంగఁబడిన దానశాసనములును వాటిలోనే చెక్కింపఁబడినవి. బౌద్ధభిక్షువుల కొసంగిన యిట్టి దానశాసనములకు వేదవిహితమైన ధర్మశాస్త్రాధారము కాన్పింపదు. బౌద్ధమత ధర్మానుశాసనమే యట్టివాని కాధారము.

బ్రాహ్మణాధిక్యము: తత్కారణములు.

బౌద్ధయుగమునాఁడు బౌద్ధభిక్షువుల కొసంగిన ఈశిలాశాసనములపిదపఁ గానవచ్చునవి తామ్రశాసనములు. సాధారణముగ నెచ్చటనో తక్క తామ్రశాసనములన్నియు బ్రాహ్మణుల కొసంగఁబడిన భూదాన, అగ్రహారదానములను వివరించును. బౌద్ధయుగపు శిలాశాసనకాలము తరువాతిది తామ్రశాసనకాలమని గాని, బ్రాహ్మణమతాభిమానకాలమని కాని నుడువవచ్చును. తామ్రశాసనములు బ్రాహ్మణులకొసంగిన దానములనే తెలుపుటకు బ్రాహ్మణునికి అంత యాధిక్యమేల అను ప్రశ్నము వచ్చును. ఇందులకు బౌద్ధమతమే కారణమని నాయూహ.

కాలక్రమమున నాస్తికమతముగ భావింపఁబడిన బౌద్ధమతమును అడఁచివేసి ఆస్తికముగ భావింపఁబడు వైదికమతమును పునరుద్ధరించుటకై భరతవర్షమున అధికభాగము ప్రబలప్రయత్నములం జేసినది. ఇందునిమిత్తము భరతవర్షము తన ప్రతిభాసంపదను, మేధాశక్తిని అంతయు నెన్నెన్నివిధములనో వినియోగింపవలసివచ్చెను. వైదికధర్మావలంబులగు హిందువులు వేదవిరుద్ధమైన బౌద్ధమతమును చిదిపి చదుముట కెన్నెన్ని సాధనముల నెన్నెన్నివిధముల నవలంబించిరో అవి యన్నియు నాఁటికి బహుదూరముననున్న నేఁటిమనకుఁ దెలియరాదు. కాని వేదభూమి తన యావచ్ఛక్తిని ధారపోసినదనుట నిశ్చయము.

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు||

అను శ్లోకమున వైదికధర్మ పునరుద్ధరణ కార్యదీక్షాదక్షుల కర్మక్షేత్రము నిర్ణీతమయ్యెను. సింధునదినుండి యమునా సరస్వతులవఱకు, గంగానదినుండి కావేరివఱకు నర్మదనుండి గోదావరివఱకు వైదిక ధర్మమును బునరుద్ధరింప వారు ప్రవృత్తులైరి. భౌతికమును, రాజకీయమునయిన విభేదములెన్నియున్నను వారు భరతవర్షమునంతను ఆధ్యాత్మిక సంబంధమైన ధర్మపాశమున బంధించిరి. నదీమ తల్లుల కధిదేవతలును, దివ్యసంబంధమును గల్పింపఁబడుటచేత వాటికి పావనత్వము కలిగెను. ప్రకృతి సౌందర్యముతోఁ జెన్నెసలారు పర్వతప్రదేశములు దేవతానిలయములయి గొప్పపుణ్యక్షేత్రము లయ్యెను. పునస్సృష్టి కర్తలయాశయాపర్యానుసారముగ మార్పు నంది పురాణములు మధురాతిమధురములై తదనుసారములగు ఉపాఖ్యానములతో నిండి వైదికధర్మమును బోధించుచు, ప్రజాదృష్టి నాకర్షించెను. తిరునాళ్లును, తీర్థములును హెచ్చెను. వైదికధర్మానుప్రయుక్తమైన వర్ణాశ్రమ ధర్మపరిపాలనాఫలితమును, హరిహరదివ్యకథాకర్ణన సత్ఫలమును ఇతిహాసములును పురాణములును వ్యక్తీకరించుచు శ్రుతిస్మృతివిహిత పుణ్యకార్యములచే మానవునికి దేవత్వమును, పాపకార్యములచే నీచజన్మానుభవమును కలుగునని గురునివలెను, హితునివలెను నయమును, భయమును బోధించి జనసామాన్యమున వైదికధర్మమునెడ భయభక్తుల నుద్దీపింపఁ జేసెను. సమర్థులైనవారలు దేశాచారములను, సంప్రదాయములను, వైదిక ధర్మమును ఇతరమతములయొక్క సంఘర్షము లేకుండ సమన్వయించి హిందూసంఘమును శాసించి, ధర్మసూత్రానుబద్ధముఁ గావించిరి. వైదికధర్మమునకవాంతరము సంభవించిన యీకాలమున వైదికధర్మానుప్రయుక్తమగు బ్రాహ్మణమతమునకు బ్రాహ్మణులు అండయై నిలిచి పురోగాములై వైదికధర్మ పునరుద్ధరణ మహోద్యమమును దీక్షతో నడుపం దొడంగిరి. తాము వేద వేదాంగపారగులై, యధ్యాపకులై తమశిష్యప్రశిష్య సంతతిమూలమున వైదికధర్మమును బోధించి వేదవిద్యను వ్యాపింపఁజేసిరి; తమ యుద్యమమును సఫలపఱుచుకొనుటకై, దేశమున అనాదిసిద్ధముగ నుండిన ఆదిమజాతివారిని గొందఱిని పునీతులంగావించి, ఆర్యసంఘమునఁ జేర్చి క్షత్రియత్వమును ప్రతిపాదించి వారికి పౌరాణిక వంశానుసంబంధమును బ్రసాదించి, వారిచేత రాజ్యము లేలించి, తాము మంత్రాగము నెఱపుచు రాజాశ్రయమున రాజదండము నమాటుచేసికొని వైదిక ధర్మమును విస్తరిల్ల జేసిరి. 'నావిష్ణుః పృథివీపతిః' రాజు విష్ణ్వంశాసంభూతుఁడని చెప్పి రాజాజ్ఞకు ప్రజాదృష్టిలో పరిమితిలేని బలముకల్పించిరి. రాజాజ్ఞ అనుల్లంఘనీయమనిరి. వైదికమత ప్రాశస్త్యము నెఱుంగని చతుర్థవర్ణమువారు, చతుర్థవర్ణేతరులైనవారు ఎప్పుడు హిందూమతమును విడిచి మతాంతరప్రవిష్టులగుదురో యని వారిపై సంపూర్ణవిశ్వాస ముంచలేక బ్రాహ్మణులు వారికి వేదాధ్యయనము కూడదనిరి*. ఈవిధమైన యుద్య

---

* నా మిత్రులలో నొకరు బ్రాహ్మణులు శూద్రులకు వేదాధ్యయనాదులు కూడదనుటకు వారికి ద్విజాతి శుశ్రూషను విధించుటకు వేఱు కారణములను జెప్పిరి. నిరంతరము బ్రాహ్మణునివలె నిష్కారణముగ షడంగ వేదాధ్యయనాదులఁ జేయుటకుగాని, క్షత్రియునివలె శరీరబలమున నిష్కంటకముగ లోకరక్షణము చేయుటకుగాని, వైశ్యునివలె సర్వవర్ణములకు వలసిన (కృషి, పాశుపాల్య, వాణిజ్యాదుల ద్వారమున) అర్థసంపాదనము చేయుటకుగాని తగినంత ఓపిక లేనివారిని చతుర్థవర్ణముగ విడఁదీసి వారికి బ్రాహ్మణుల విజ్ఞానసారము, క్షత్రియుల బల

నములో నట్టికాలమున వైదికధర్మమున కవలంబము చూపిన బ్రాహ్మణులకు అత్యంతము ప్రాముఖ్యము గలిగెను. యజన, యాజన, అధ్యయన, అధ్యాపనములు బ్రాహ్మణుల ముఖ్యధర్మ మయ్యెను. వేదవిద్య నభ్యసించినవాఁడు హిందూసంఘమునకుఁ బరమోపకారియై మాననీయుఁ డయ్యెను. ఈవిధమున బ్రాహ్మణుఁడు మొత్తముమీఁద భారతభూమి నగ్రపీఠము నధిష్ఠింపగలుగుటకు స్వమతరక్షణమును, కాలస్వభావమునే చాలవఱకుఁ గారణములు. ఈకాలముననే వైదికమతమున కాలంబము కల్పించి పునరుద్ధరించుటలోను, తద్భిన్నములగు నితరమతముల కవలంబము తొలఁగించుటలోను బద్ధకంకణుఁడైన బ్రాహ్మణునికి అత్యంత గౌరవాధిక్యములు కలిగెను. హిందూసంఘమున బ్రాహ్మణుఁడుప్రముఖుఁడయ్యెను. పుణ్యప్రదములైన కార్యములను దెలుపుట కతఁడు: పాపకార్యము లెట్టివో తెలుపుట కతఁడు; పురాణములనువినిపించుటకతడు, వర్ణాశ్రమధర్మ నిరూపణమున కతఁడు; ధర్మనిర్ణయమునకతఁడు; ధర్మాతిక్రమణమున శిక్షించుట కతఁడు; యజ్ఞయాగాదులను జేయించుట కతఁడు; గృహ్యసూత్రములను పేనుట కతఁడు; మంత్రమున కతఁడు; తంత్రమున కతఁడు; ఇంతయేల, తెల్లవారి లేచిన హిందూసంఘము యొక్క బ్రతుకంతయు బ్రాహ్మణునిమీఁద నాధారపడి యుండెను. ఇంతటిశ్రమ తీసికొనినందులకు ఆతనికి ప్రతిఫలమేమి? వ్యవసాయము చేయఁగూడదు. వాణిజ్యము చేయగూడదు, వడ్డీవ్యాపార మసలే పనికిరాదు. ఉద్యోగములను స్వీకరింపరాదు; అధ్యయనమే ఆతని వృత్తి; అధ్యాపనమే ఆతని ధర్మము; యజనయాజనములేఆతని నిత్యకర్మములు: ఇఁక నాతనికి ప్రతిఫలమో? లేను లేదు: ఉండను ఉన్నది. ధర్మనియంత యాతఁడై, ధర్మాతిక్రమణశిక్షకుఁ డాతఁడై, గురువై, మిత్రుడై సమస్తవిషయములకు సర్వవర్ణములవారికి నాధారభూతుఁడై యాచార్యపీఠము నధిష్ఠించిన బ్రాహ్మణుఁడు లేకపోయిన హిందూసంఘమునకు దిక్కుదెస లేకపోవుటవలన నాతనిని భద్రముగఁ గాపాడవలసిన భారము తదితర త్రైవర్ణికుల దయ్యెను. వైదికమతము నవలంబించి వేదవేదాంగములను జదివి, వర్ణవ్యవస్థను జక్కదిద్ది, శక్తివంచనలేక పాటుపడి, వైదికధర్మమును భారతభూమిని శాశ్వతముగ ప్రతిష్ఠాపితముఁ గావించిన బ్రాహ్మణుని దానధర్మాదికములచేతఁ బోషింపవలసిన భారమును మిగిలిన మూడువర్ణములవారును కృతజ్ఞతతో వహించిరి. కనుకనే దానప్రతిగ్రహాది షట్కర్మములు బ్రాహ్మణుని విధ్యుక్తధర్మము లని నిర్వివాదముగ నంగీకరింపఁబడినది. బ్రాహ్మణుఁడు దానప్రతిగ్రహములతో షట్కర్మనిరతుఁ డయ్యెను. దానకాండమంతయు నాఁటినుండి ప్రతిష్ఠఁ గాంచినదే.

దానేన ప్రాప్యతే స్వర్గో దానేన సుఖ మశ్నుతే,
ఇహాముత్రచ దానేన పూజ్యో భవతి మానవః.

ఈవిధమున దానముచేయుటవలనఁ గలుగుఫలాధిక్యము విశదీకరింపఁబడినది. పురాణములు, ధర్మశాస్త్రములు, ఇతిహాసములు మున్నగునవన్నియు రాజులుచేయవలసిన దానధర్మములను పేర్కొని, అవి యెప్పుడెప్పు డేతీరునఁ జేయవలెనో యావివరములను దెలుపుచున్నవి. యాజ్ఞవల్క్యుఁడు, విష్ణువు, వసిష్ఠుఁడు, నారదుఁడు, బృహస్పతి మొదలగువారందఱు తమస్మృతులందు వీటినిదెలిపియున్నారు. రాజులకు యజ్ఞయాగాదు లెట్లు విధివిహితములని నిర్ణయింపఁబడెనో యట్లే బ్రాహ్మణులకు భూదాన, గోదాన, సువర్ణదానాదికములం జేయుటయు విధ్యుక్తమని ధర్మశాస్త్రములు మొదలగునవి నిర్ణయించినవి. ఈసందర్భముననే తామ్రశాసనములు పుట్టినవి. లేఖ్యములలో శాసనమొకటి.

తామ్రశాసనములు : స్మృతులు.

లేఖ్యములను నిరూపించుచు వసిష్ఠుఁ డిట్లుచెప్పియున్నాఁడు:—
లౌకికం రాజకీయంచ లేఖ్యం విద్యాత్ ద్విలక్షణమ్.

రాజకీయములని, లౌకికములని లేఖ్యములు రెండువిధములు; లేఖ్యములనఁగా వ్రాయఁదగినవి (అనఁగా పత్రములు).

లౌకికములన జానపదులకు, అనఁగా గ్రామములం దుండువారికి సంబంధించినవి.

శాసనమని, జయపత్రమని, ఆజ్ఞాపత్రమని, ప్రజ్ఞాపనాపత్రమని రాజకీయములైన లేఖ్యములు నాలుగువిధములని వసిష్ఠుఁ డిట్లు చెప్పుచున్నాఁడు:—

శాసనం ప్రథమం జ్ఞేయం జయపత్రం తథాపరమ్,
ఆజ్ఞా ప్రజ్ఞాపనాపత్రం రాజకీయం చతుర్విధమ్.

వీటిలో మొదటఁజెప్పిన శాసనమే దానశాసనము.

తామ్రశాసనములు సాధారణముగ బ్రాహ్మణుల కొసంగిన భూదానమును దెలియఁజేయునని యీవఱకే తెలుపఁబడినది. భూదాన, గోదానాదులవలని ఫలములను పురాణేతిహాసాదులు సవిస్తరముగఁ దెలుపుచున్నవి. అట్టిఫలములనుగోరి బ్రాహ్మణులకు భూదానమును జేసిన పిమ్మట రాజవలంబింపవలసిన విధానమేది? ఈవిషయమున స్మృతికర్తలైన యాజ్ఞవల్క్యాదు లిట్లుచెప్పుచున్నారు.

దత్వా భూమిం నిబంధంవా కృత్వా లేఖ్యంతు కారయేత్,
ఆగామి భద్రనృపతి పరిజ్ఞానాయ పార్థివః.
పటేవా తామ్రపటేవా స్వముద్రోపరి చిహ్నితమ్,
అభిలేఖ్యాత్మనోవంశ్యా నాత్మానంచ మహీపతిః.

సారము, వైశ్యుల అర్థసారము వంశానుక్రమముగ సులభరీతిని క్లేశములేకుండ నలవనుటకై ఇట్లు వారికి ద్విజాతిశుశ్రూష విధించిరనియు, దానివలననే వారికి సర్వశ్రేయస్సులు (ఐహికాముష్మికాదులు) లభించునట్లు బ్రాహ్మణులు అనుగ్రహించిరనియు, ఇట్లుచేయుట ఆ కాలపువారి సుదీర్ఘాదర్శానుసారముగ [illegible] నున్న దనియు నాస్తికులు చెప్పెదరు.

ప్రతిగ్రహపరీమాణ దానచ్ఛేదోపవర్ణనమ్
స్వహస్తకాలసంపన్నం శాసనం కారయేత్ స్థిరమ్.

—యాజ్ఞవల్క్యస్మృతి.

ఏభూమి ఎవరు దానముచేసిరో, ఏభూమి ఎవరిచేత పరిగ్రహింపఁబడినదో ఈవిషయములు ముందువచ్చురాజులకు తెలియుటకై ఒక లేఖ్యమును తయారుచేయవలెను. దానిని కార్పాసికపటము (నూలుబట్ట) మీఁదఁగాని, తామ్రఫలకము (రాగిరేకు) మీఁదఁగాని వ్రాయింపవలెను. అందు రాజుయొక్క వంశమువారిని (ప్రపితామహ, పితామహ, పితరులను), తన్ను, ప్రతిగ్రహీతను, దానమొసంగిన భూమివర్ణన, పరిమాణములను పేర్కొనవలెను. 'శాకనృపాతీతసంవత్సర' రూపమున దానము చంద్రగ్రహణనిమిత్తమునఁ జేయఁబడినదో, సూర్యగ్రహణ నిమిత్తమునఁ జేయఁబడినదో, ఎప్పుడుచేయఁబడినదో ఆదానకాలమును దెలుపవలెను. రాజుసంతక ముండవలెను. రాజుయొక్క ముద్రచేత అంకితము కావలెను. అప్పుడే ఆలేఖ్యము శాసనము నాఁబడును.

ఈవిషయముననే బృహస్పతి యిట్లు చెప్పుచున్నాఁడు:—

దత్వా భూమ్యాదికం రాజా తామ్రపట్టే తథాపటే
శాసనం కారయేద్ధర్మ్యం స్థానవంశాది సంయుతమ్. అ. ౨-౧౨.

రాజు భూమిమొదలగు వాని నొసంగినపిదప స్థానము, వంశము మొదలగువాని తోడంగూడిన ధర్మ్యమైన యొకశాసనమును రాగిరేకు మీఁదఁగాని, వస్త్రముమీఁదఁగాని వ్రాయించి తయారుచేయించవలెను అని పైశ్లోకముయొక్క భావము.

ఈవిషయముననే విష్ణు విట్లు చెప్పుచున్నాఁడు:—

బ్రాహ్మణేభ్యశ్చ భువం ప్రతిపాదయేత్. ౨౧.
యేషాంచ ప్రతిపాదయే త్తేషాం స్వవంశ్యా న్భువప్రమాణం
దానచ్ఛేదోపవర్ణనంచ పటే తామ్రపట్టేవా లిఖితం స్వము
ద్రాంకితం చాగామినృప విజ్ఞాపనార్థం చ దద్యాత్. ౨౨.

బ్రాహ్మణులకు భూమి దానముచేయవలెను. ఎవరికి ఆతఁడు (రాజు) భూమి నొసంగునో వారికి వస్త్రముమీఁదఁగాని, లేక తామ్రఫలకముమీఁదఁగాని ముందు రాజ్యముచేయువారి యెఱుకకొఱకు ఒక శాసనమును తయారుచేయించి యొసంగవలెను. అందు తనవంశమువారి (అనఁగా తనకు పూర్వులైన ప్రపితామహ, పితామహ, పితరుల) యభివర్ణనము, దానమొసంగిన భూమియొక్కవర్ణన, పరిమాణములు మొదలగునవి వ్రాయించి, యాశాసనమును స్వముద్రాంకితము కావింపవలెను.

బృహస్పతి శాసనమున వ్రాయవలసిన విషయములను మఱియు స్పష్టము చేయుచున్నాఁడు. దానమిచ్చు రాజుయొక్కయు, ఆతని తండ్రియొక్కయు, తల్లియొక్కయు నభివర్ణనము మాత్రమేకాక, దానకాలమును దెలుపుచు, నది యెవ్వనికుమారున కొసంగఁబడినదియో, ప్రతిగ్రహీత పేరేదియో, యాప్రతిగ్రహీత ఏవేదశాఖకు సంబంధించినవాఁడో యందు లిఖియింపవలెనని యాతఁడు తెలుపుచున్నాఁడు. (అ.౨.౧౩.)

అట్టి యీదానము నింకను బృహస్పతి యిట్లు వర్ణించుచున్నాఁడు:—

అనాచ్ఛేద్య మనాహార్యం. సర్వ భావ్య వివర్జితమ్
చంద్రార్క సమకాలీనం పుత్రపౌత్రాన్వయానుగమ్. అ. ౨. ౧౪.

ఈదానము అనాచ్ఛేద్యము (అనఁగా ఛేదింపఁదగినది కాదు); అనాహార్యము (హరింపఁదగినది కాదు), సర్వభావ్యములచేతను వర్జింపఁదగినది; చంద్రుఁడు, సూర్యుఁడు ఉన్నంతకాలము ఉండునది; పుత్రులు పౌత్రులు మొదలగువారు వంశపారంపర్యముగ ననుభవింపఁ దగినది.

రాజశాసనము నెవరు వ్రాయవలెనో వ్యాసుఁ డిట్లుచెప్పుచున్నాఁడు:—

రాజ్ఞా తు స్వయ మాదిష్టః సంధివిగ్రహలేఖకః,
తామ్రపట్టే పటేవాపి విలిఖే ద్రాజశాసనమ్.

సంధివిగ్రహలేఖకుఁడు (యుద్ధములను ప్రకటించుటకు, సంధి నేయుటకు కడుప్రాచీన కాలమునుండియు రాజులయొద్ద సంధివిగ్రహి అనుపేర నొక యుద్యోగియుండువాఁడు: శాసనములువ్రాయుపని ఆతనిది) రాజుచేత స్వయముగా నాదేశింపఁబడినవాఁడై తామ్రఫలకము మీఁదఁగాని, వస్త్రముమీఁదఁగాని రాజశాసనమును వ్రాయవలెను. ఈదానవిషయమున వ్యాసుఁ డింకను నిట్లు చెప్పుచున్నాఁడు:—

సమా మాస తదర్ధాహ ర్నృపనామోప లక్షితమ్
ప్రతిగ్రహీతృ జాత్యాది సగోత్ర బ్రహ్మచారికమ్.

ఆశాసనమున రాజుపేరు, సంవత్సరము, నెల, పక్షము, దినము, ప్రతిగ్రహీతయొక్క జాతి, కులము, శాఖ ఈ మొదలగునవన్నియు వ్రాయవలెను; అంతియేకాదు

స్థానం వంశాను పూర్వ్యం చ దేశం గ్రామ ముపాగతమ్,
బ్రాహ్మణస్య తథా చాన్యా న్మాన్యా నధికృతాన్ లిఖేత్.

బ్రాహ్మణునిస్థానము, వంశము, దేశము, పొందఁబడినగ్రామము, (దానమున) అధికృతులుగఁ జేయఁబడిన యితరులు - ఈమొదలగువాటి నన్నిఁటినిగుఱించియు అందు వ్రాయవలెను: దాన మొసంగునప్పుడు కార్యస్థ, దూత, వైద్య మహత్తరులను, మ్లేచ్ఛ చండాలపర్యంతము గల కుటుంబినులను అందఱిని సంబోధింపవలెనని ఇట్లు చెప్పఁబడినది.

కుటుంబినోథకార్యస్థ దూతవైద్య మహత్తరాన్
మ్లేచ్ఛచండాల పర్యంతాన్ సర్వాన్ సంబోధయ న్నితి.

ఇట్లు సంబోధించి:—

మాతాపిత్రోరాత్మ నశ్చపుణ్యాయాముకసూనవే
దత్తం మయాముకా యాథ దానం సబ్రహ్మచారిణే.

నా తల్లిదండ్రులయొక్కయు, నాయొక్కయు, పుణ్యము నిమిత్తము 'ఫలాన'వాని కొడుకును, 'ఫలాన' సబ్రహ్మచారియు (అనఁగా ఫలాన వేదశాఖకు చెందినవాఁడును) అగు 'ఫలాన' వానికి నేనీ దానమొసంగితిని అను విషయమునుగూడ వ్రాయవలెను.

గంజాముజిల్లాలో ముసగవలస గ్రామమువద్ద నుండు 'దంతవక్త్రప్రకోట' యను పురాతనస్థలము



గంజాము జిల్లాలో పైలాడ గ్రామమువద్దనుండు కొండలోని 'సంగమేశ్వర' గుహాలయము. ఇదియథార్థముగ నొక జైనదేవాలయము. లోపలనుండు తీర్థంకర విగ్రహమును గమనించిచూడవలెను.



ఈపురాతనముల యొక్క ప్రాముఖ్యమును రక్తాక్షిసంవత్సరాది సంచికలో ప్రచురింపబడిన 'శాసననావళి' యను వ్యాసమున వివరించియున్నాము.

పై జైనదేవాలయములోని విగ్రహము



మనగవలసకు చెంతనున్న 'పాండవులమిట్ట' మీది 'డాల్మెను'లని పిలువబడు 'పూర్వమండపములు'.



భవిష్యన్నృపతుల అవబోధనార్థము ఇట్లువ్రాయవలెనని బృహస్పతివ్రాయుచున్నాఁడు:—

దాతుః పాలయితు స్స్వర్గం హర్తు ర్నరక మేవచ,
షష్టివర్ష సహస్రాణి దానచ్ఛేదఫలం లిఖేత్.

అఱువదివేలేండ్లవఱకు దానమునొసంగినవానికి,నొసంగిన దానము పాలించినవానికి స్వర్గసౌఖ్యము కలుగుననియు, నిచ్చిన 'దత్తి'హరించిన వానికి నరకమనియు దానచ్ఛేదఫలమును వ్రాయవలెను.

ఈవిషయమున వ్యాసుఁ డిట్లు తెలుపుచున్నాఁడు:—

షష్టి వర్ష సహస్రాణి దానచ్ఛేదఫలం తథా,
ఆగామిన్నృపసామంత బోధనార్థం నృపోలిఖేత్.

ముందు పరిపాలింపఁగల నృపతులకు, సామంతులకుఁ దెలియు కొఱకై రాజు అఱువదివేలేండ్లవఱకుఁ గలుగు దానచ్ఛేద ఫలమును వ్రాయవలెను. ఈకారణముననే 'వ్యాసగీత'లని యీ క్రిందిశ్లోకములు తామ్రశాసనములందుఁ గన్పట్టును.

బహుభి ర్వసుధా దత్తా బహుభి శ్చానుపాలితా,
యస్యయస్య యదా భూమి స్తస్య తస్య తదా ఫలమ్.
స్వదత్తాం పరదత్తాం వా యోహరేత వసుంధరామ్,
షష్టి వర్ష సహస్రాణి విష్ఠాయాం జాయతే క్రిమిః.
షష్టివర్ష సహస్రాణి స్వర్గే క్రీడతి భూమిదః
ఆక్షేప్తా చాభిమన్తాచ తాన్యేవ నరకే వసేత్.

శ్లోకాంతరములుగ నీక్రిందివియు శాసనములందు వ్రాయుటకలదు.

సామాన్యోయం ధర్మసేతు ర్నృపాణాం
కాలేకాలే పాలనీయో భవద్భిః (మహద్భిః),
సర్వానేనాన్ భావినః పార్థివేంద్రాన్
భూయోభూయో యాచతే రామభద్రః.

ఈవిధమున భూదానాదికములును, తద్దానములను దెలుపు శాసనములును స్మృతిసమ్మతములని పైవిషయములవలన స్పష్టము కాఁగలదు.

తామ్రశాసనములు: చరిత్రము.

ఇఁక చారిత్రకముగ శాసనోపయోగమును ఇంచుక విచారింతము. శాసనమెప్పుడు ఎచ్చటదొరకినను అది ఎవరో ఒక రాజుచేత బ్రాహ్మణునికిఁగాని బ్రాహ్మణులకుఁగాని యొసంగఁబడిన దానమును, దానకాలమును, దాతయొక్క వంశానుక్రమ, వంశాభివర్ణనములును, ప్రతిగ్రహీతయొక్క వంశానుక్రమ, వంశాభివర్ణనములును దెలుపునని యెఱుంగవలెను. ఈ రాగిరేకులు దూర్చియుంచు కడియమునకు అతికించియుండు ముద్రికయే రాజముద్రిక. ఆముద్రికపై నుండునదియే ప్రభుత్వలాంఛనము. ఆలాంఛనముతోపాటు కొన్నికొన్ని ముద్రికల మీఁద దాతయైనరాజుయొక్క సుప్రసిద్ధబిరుదము వ్రాయఁబడి యుండుటయుఁ గలదు. ఒక్కొకప్పుడు దాతయైన రాజుపేరుండుటయుఁ గలదు. మొట్టమొదట నీముద్రికపై లాంఛనముమాత్రమే యుండెడిది; లేదా దాతపేరో బిరుదముమాత్రమో యుండెడిది. కాలక్రమమున బిరుదము, లాంఛనము రెండు నుండుటయే కాక ఇంకను సూర్యుఁడు, చంద్రుఁడు, అంకుశము, శంఖము ఈమొదలగు నితర చిహ్నములు కూడ నుండెడివి. చేయఁబడినదానము సూర్యచంద్రు లున్నంతకాలము నిలుచుగాత మనుభావముతో ముద్రపై సూర్యచంద్రులను తీర్తురు. అంకుశము, శంఖము మొదలగునవి దాతయైన రాజువంశమువారి సామ్రాజ్య చిహ్నములు. ఇట్లే ముద్రికపైనుండు చిహ్నములకు అర్థమూహింపవలసియుండును. బిరుదముగాని, పేరుగాని, లేక యితరచిహ్నములుకాని ముద్రికపై లేకపోయినను, ప్రభుత్వలాంఛనముమాత్ర ముండి తీరును. దీని ననుసరించి సాధారణముగ నది యేరాజవంశమునకు సంబంధించిన శాసనమో తెలిసికొనవచ్చును. ఒక్కొకప్పుడు అనేకములైన రాజవంశములకు వా రవలంబించిన మతముననుసరించి ఒకే లాంఛనము నుండవచ్చును. చాళుక్యులు వరాహ లాంఛనము నుపయోగించినవారు; కళింగగాంగవంశజులు తమ ముద్రికలపై వృషభలాంఛనమును ముద్రించినవారు; ఒడ్డాది మత్స్యరాజులది మత్స్యలాంఛనము. ఇట్లే సాధారణముగ వేఱువేఱురాజవంశములకు వేఱువేఱు రాజలాంఛనములు కలవు. శాసనమున దాతయైన ప్రభువునకు పూర్వముతరములవారిని (సాధారణముగ మూఁడుతరములవారిని అనఁగా ప్రపితామహ, పితామహ,పితరులను)[1] అభివర్ణించుట స్మృతివిహితము; కావున మనకు ఒకే వంశమునందలి వేఱువేఱురాజులశాసనములు దొరకినయెడల ఆ రాజవంశముయొక్క వంశావతారమును సంపూర్ణముగఁ దెలిసికొనుటకవకాశ మేర్పడుచున్నది. అందువలన ఒక్కొక్కరాజవంశమునుగుఱించి తామ్రశాసనము లెంతయధికముగ లభించిన ఆవంశముయొక్క వంశానుక్రమమును, అందు అభివర్ణనముకూడ నుండుటవలన ఆవంశమునందలివేఱువేఱురాజులొనరించిన దానధర్మములును, సాహసకృత్యములును అంతే పూర్తిగఁ దెలిసికొనుటకు వీలగును. అందువలన మనదేశచారిత్రమును రచియించుటలో నీశాసనము లత్యంతసహకారులని మనముగ్రహింపవలసియున్నది. అది యటుండ శాసనములు దానకాలమును దెలుపుట చాల ఆవశ్యకము. మొట్టమొదట తామ్రశాసనములందు దానకాలము సూర్యగ్రహణనిమిత్తమున నని కాని, చంద్రగ్రహణనిమిత్తమున నని కాని, ఉత్తరాయణపుణ్యకాలమున నని కాని, తెలుపఁబడినది. కాని రానురాను వాటిలో శకనృపకాలాతీత సంవత్సరములు[2] కూడఁ

---

[1] కొన్నివంశములవారు మూఁడుతరములను గూడ అభివర్ణించియుండలేదు. తాతను, తండ్రిని, దాతను మాత్రమే పేర్కొనిన శాసనములు కలవు. శాలంకాయనుల విట్టివే. కళింగగాంగుల కొన్నికొన్ని శాసనములలో పితయు, సుతుఁడును మాత్రమే పేర్కొనఁబడి యున్నారు. దాతనొకనిని మాత్రమే పేర్కొనిన శాసనములు నున్నవి.

[2] ప్రాచీనశాసనములను పరిశోధించిన శకవర్షములకు, శాలివాహనులకు ఏవిధమైనసంబంధము కన్పట్టదు. ఈసంబంధము ఇటీవలిదనుట స్పష్టము. శకనృపకాలాతీత సంవత్సరములనియే ప్రాచీనశాసనములఁ గలదు. అందువలన శాలివాహనులనుబట్టి కాక శక నృపతులనుబట్టియే శక మేర్పడెనేమో యని సంశయింపవలసి వచ్చుచున్నది. దీనిని గుఱించి వేఱొకప్పుడు వ్రాసెదను.

దెలుపఁబడినవి. అనఁగా దానము ఏశకవర్షమున, ప్రభవాదిసంవత్సరములలో నేసంవత్సరమున, నేమాసమున, నేనిమిత్తమున నొసంగఁబడినదో విస్పష్టముగఁ దెలుపఁబడుటచేత దాతయైనరాజు ఆశకవర్షమునఁగలఁడని నిశ్చయముగఁ దెలిసికొనుట కనువగుచున్నది. ఒక్కరాజుయొక్కశాసనములే అట్టివి నాలుగైదు దొరకినచో ఆరాజు ఎప్పటినుంచి ఎప్పటివఱకుఁ బరిపాలించినది స్థూలదృష్టిని నిర్ణయింపవచ్చును. శాసనముల ననుసరించి రాజులయొక్కయేకాక ఆరాజులచే దానములను ప్రతిగ్రహించిన కవులయొక్క, పండితులయొక్క కాలమునుగూడ నిర్ణయింపవచ్చును. విజయనగరాధీశుఁడైన బుక్కరాయ లొసంగిన యొక శాసనమున వృత్తులనుబడసినవారిలో ఉత్తరహరివంశకర్తయైన నాచన సోమనాథుఁడు పేర్కొనంబడియున్నాఁడు. అందువలన నాతఁడు బుక్కరాయల నాఁటివాఁడని నిశ్చయించుటకు వీలయి, తన్మూలమున ఉత్తరహరివంశకాలము నించుమించుగ నిర్ణయించుటకు వీలుకలుగుచున్నది. అదిగాక మఱియొక్క విషయము. సాధారణముగ రాజు ఏమతము నవలంబించిన నామతస్థులైన బ్రాహ్మణులకు దానము లధికముగఁజేయుట సహజము. ఎట్లన విజయనగరాధీశులలో తుళువవంశము వారు వైష్ణవమతము నవలంబించి, ఎక్కుడాశ్రయాదరముల నొసంగి దాని నభివృద్ధిపఱిచిన వారగుటచే వారిశాసనములు వేదాంతోభయమార్గప్రతిష్ఠాపనాచార్యులైన వైష్ణవుల కొసరించినదానముల నధికముగఁ దెలుపుచున్నవి. అట్లే ఓరుగంటి కాకతీయులు శైవమతము నవలంబించి యాదరించిన వారగుటచేత వారిశాసనముల ననుసరించి యాకాలమున శైవ మభివృద్ధిదశయందుండినట్లు మనము గ్రహింపఁగలము. ఈవిధమున కవులయొక్కయు, పండితులయొక్కయు, వారికాశ్రయులయిన రాజులయొక్కయు కాలమును నిశ్చయముగఁ దెలిసికొనుటకును, అప్పటి మతపరిస్థితులను దెలిసికొనుటకును శాసనములు మనకు పరమోపకారకములుగ నున్నవి.

చరిత్రాభిమానుల యుదారాదరాతిశయముల వలన నింతవఱకు పెక్కు తామ్రశాసనములు దొరకినవి. శాసనముల యాకృతి పరిమాణముల ననుసరించియు నవి యేకాలపువో సిద్ధాంతముచేయ నవకాశము కలదని వాటిని బరిశీలించినపిదపఁ దేటపడుచున్నది. అనఁగా స్థూలదృష్టిని అవి యేశతాబ్దములలోనివై యుండునో యూహించుటకుఁ గొంతవీలు కలుగుచున్నది. మొదటవచ్చిన తామ్రశాసనములు కడు చిన్నవి: రేకులు వెడల్పునందును, పొడవునందును చాల చిన్నవిగ నుండెను. తరువాతి తామ్రశాసనములందలి రేకులకువలె మొదటవచ్చిన రేకులకు మడఁగఁగొట్టి అంచులు దిద్దియుండలేదు. ఈ విషయమునందలి యాథార్థ్యము శాలంకాయన, విష్ణుకుండి, పల్లవ, ప్రథమ చాళుక్య ప్రభువుల శాసనములం బరిశీలించిన స్పష్టపడఁగలదు. అంతియ కాక ఇప్పటి పుస్తకములందలి పుటల కంకెలువేసినట్లు కొన్నికొన్ని మొదటి తామ్రశాసనములలో రేకులపై నంకెలు వేయఁబడినవి. కాలక్రమమున రేకులపై నంకెలువేయు నీపద్ధతి పరిత్యజింపఁబడెను. రానురాను తామ్రశాసనములలో సంభవించినమార్పు లింకను చాలగలవు. అవి యేవన

(౧) రేకుల పొడవు వెడల్పులు వృద్ధియై రేకులు పెద్దవయ్యెను. ఇట్టి క్రమాభివృద్ధిని పొందిపొంది తుదకు విజయనగర సామ్రాజ్యాంత్యకాలము నాఁటికి తామ్రశాసనములు బాలకులు బడులలో నుపయోగించు నిప్పటిపలకలంతటి వయ్యెను. (౨) రేకుల చివరలు మడఁగఁగొట్టి అంచులు తీర్పింపఁబడెను. (౩) రేకులకు పెద్దతనము వచ్చుటతోపాటు రాజముద్రికలకును పరిమాణమున పెద్దతనమువచ్చెను. (౪) రేకులపై నంకెలు వేయు నాచారము తగ్గిపోయెను. (౫) పితృ, పితామహాదులనుమాత్రమే కాక దానమొసంగిన ప్రభువునకు పూర్వము పరిపాలించిన రాజులను జాలమందిని (ఒక్కొకప్పుడు వారి రాజ్యపరిపాలన సంవత్సరములతోఁ గూడ) పేర్కొనుట యాచారమయ్యెను.

రాజులు భూదానాదికములను బ్రాహ్మణుల కెంత శ్రద్ధాభక్తులతోఁ జేయువారో యంత శ్రద్ధాభక్తులతో యజ్ఞ యాగాదికములను గూడ నొనరించుచుండువా రని వారివారి శాసనములే తెలియఁజేయుచున్నవి. శాసనములందలి రాజవర్ణనాభిసందర్భమున నీవిషయము విశదముగుచున్నది. పల్లవులు అగ్నిష్టోమ, వాజపేయ, అశ్వమేధయాగములను జేసినవారు. బాదామి పశ్చిమచాళుక్యులలోఁ గొందఱు తాము అగ్నిష్టోమ, అగ్నిచయన, వాజపేయ, బహుసువర్ణ, పౌండరీక, అశ్వమేధములను జేసినవారమని చెప్పుకొనినను మొత్తముమీఁదవారు అశ్వమేధావభృథ స్నానపవిత్రీకృత శరీరులని వారి శాసనములు తెలుపుచున్నవి. విష్ణుకుండిరాజులు అగ్నిష్టోమ సహస్రయాజినులని, అశ్వమేధావభృథావధూత జగత్కల్మషులని వారిశాసనములందు వర్ణింపఁబడియున్నారు. విష్ణుకుండి ప్రభువులలో బహుసువర్ణ, పౌండరీక, వాజపేయ, రాజసూయాది 'వివిధప్రిథుగురువర శత సహస్రయాగముల'ను మాత్రమేకాక తుదకు పురుషమేధము (పురుషునే పశువునుజేసి వధియించి చేయుయజ్ఞము) చేసినవారుకూడఁ గలరఁట! కదంబులు మొదలగువారుకూడ ఇట్లే బహుయాగములను జేసినవారు.

దానధర్మములు: శిలాశాసనములు

తామ్రశాసనములు రాజులొసంగిన భూదాన, అగ్రహార దానములనుమాత్రమే తెలుపును. క్రీస్తుశకము పదునొకండవ శతాబ్దమునకు పూర్వము మంత్రులుగాని, దండనాయకులుగాని యొసంగిన తామ్రశాసనములు కన్పట్టవు. ఇందువలన అధికారము ననుసరించియు, రాజన్యవర్ణధర్మముల ననుసరించియు రాజులకుమాత్రమే, అనఁగా క్షత్రియులకుమాత్రమే అట్టి దానాదికములం జేయుట కెక్కువ హక్కుకలదనియు, అది వారి విధ్యుక్తధర్మములలో నొక్కటియనియు నూహింప నవకాశము కలుగుచున్నది.

రానురాను కాలము గడచినకొలఁది మండలేశ్వరులు, దండనాయకులు మొదలగువారు చేసినదానములును గన్పట్టుచున్నవి. పదునొకండవ శతాబ్దమునకు పూర్వము తామ్రశాసనము లెంతయధికముగఁగన్పట్టుచున్నవో మనదేశమున అటుతరువాత శిలాశాసనము లంత యెక్కువగఁ గన్పట్టుచున్నవి. పదునొకండవ శతాబ్దముతరువాత మనదేశము నేలిన

రాజు లెవ్వరును దాము యజ్ఞయాగాదులను జేసినట్లు చెప్పుకొని యుండలేదు. ఇందులకుఁ గారణ మేమి?

పదునొకండవ శతాబ్దమునాఁటికి బ్రాహ్మణమతము బాగుగ పురికొని శాశ్వతముగ భారతభూమిని ప్రతిష్ఠాపితమయ్యెను. ఆదిమజాతి వారిని పునీతులంగావించి, వర్ణాధిక్యముఁ గల్పించి ద్విజులంజేర్చి, వారి యండనిలిచి బ్రాహ్మణులు బ్రాహ్మణమతమును వ్యాపింపఁజేయవలసిన యావశ్యకత తప్పిపోయెను. క్రిందితరగతులవారు పైవర్ణములు కెగఁ బ్రాఁకుట నిలిచిపోయెను. మేధావులైనవారలు తమతమబుద్ధికుశలతననుసరించి వేలువేలుస్మృతులకు విపులమైన వ్యాఖ్యానములను, నిబంధములను రచియించి ఆయాయివర్ణములవారి ధర్మములను సుస్పష్టముగావించి, హిందూసంఘమును కట్టుదిట్టపఱిచిరి. విజ్ఞానేశ్వరుఁడు, అపరార్కుఁడు మొదలగు గొప్పవ్యాఖ్యాత లీకాలమువారే. పౌరాణిక మతానుగుణ్యమైన దానధర్మముల నాచరింపవలెనను ఆసక్తి హెచ్చెను. యజ్ఞయాగాదులు సన్నగిల్లెను. అట్లు సన్నగిల్లుటకు, ఈకాలపు భూపతులు వెనుకటివారివలె యజ్ఞయాగాదులుచేయుట కధికారముఁగల క్షత్రియులమని చెప్పుకొనుటకు వీలులేకపోవుటగాని, సంఘముయొక్కదృష్టి ఆచరించుటకుఁ గష్టసాధ్యములని తోఁచిన యజ్ఞయాగాదులమీఁదనుండి తప్పిపోయి, ఆచరణ సుసాధ్యములైన దానధర్మములమీఁదికి మఱలుట కాని కారణముకావచ్చును. ఎట్లయినను పదునొకండవ శతాబ్దము తరువాతికాలము యజ్ఞయాగాదులకు భిన్నమయిన దానధర్మముల కాలమని తామ్రశాసనములకు భిన్నమయిన శిలాశాసనముల కాలమని నుడువవలసియున్నది. ఈకాలమున దానధర్మములకుఁ గలిగినంత ప్రాముఖ్యము యజ్ఞయాగాదులకు లేకపోయెను. పుణ్యయశోభివృద్ధిప్రదములైన సప్తసంతానము లేర్పడినకాల మిదియే. పూర్వము తటాకనిర్మాణ మత్యంత పుణ్యప్రదమైన ధర్మకార్యముగ పరిగణింపఁబడుచుండెను. కాలక్రమమున నట్టిధర్మకార్యము లింకను హెచ్చి 'సప్తసంతానము' లను పేరఁ బ్రఖ్యాతమయ్యెను. మంచనకవి తన కేయూర బాహుచారిత్రమున వాటి నిట్లు అభివర్ణించియున్నాఁడు.

నందనుఁడు, వనమ్ము, నల్లిండ్లు, నిధి, సుర
గృహము, చెఱువు, మేలికృతి యనంగ
జగతి వెలయు సప్తసంతానములు వినఁ
బుణ్యములు యశంబుఁ బొందవచ్చు.

ఈవిధమున దానధర్మములసంఖ్య హెచ్చిపోయెను. దేశకాలమతాచారములను స్మృత్యాదులను బరిశీలించి, సంగ్రహించి పదుమూఁడవ శతాబ్దము కడపటిభాగమున దేవగిరి యాదవప్రభువులగు మహాదేవరాజ, రామచంద్రరాజులకు మంత్రిగను, శ్రీకరణాధిపుఁడుగను ఉండిన హేమాద్రి ఈ దానధర్మములను, వ్రతములను తన 'చతుర్వర్గ చింతామణి' యనుగ్రంథమున దానఖండ, వ్రతఖండములందు సవిస్తరముగఁ దెలిపియున్నాఁడు.

దీపదాన ప్రాముఖ్యము

ఈ దానధర్మాదికములలో సహజముగ గోదాన, సువర్ణదానములకు శాసనములు వ్రాయింపవలసిన యావశ్యకత లేదు. గోదాన, సువర్ణదాన, భూదానములు పురాతనకాలమునుండియుఁ జాలప్రసిద్ధికెక్కినవి. ఈకాలమున అత్యంతము ప్రాముఖ్యములోనికి వచ్చినది దీపదానము. దేవాలయమున నందాదీపమును వెలిఁగించుట పుణ్యాతి పుణ్యములైన కార్యములలో నొక్కటియయ్యెను. దేవునిసన్నిధినిదీపదానముచేయుట యెంత అత్యంతపుణ్యకార్యమయ్యెనో దీపమార్పివేయుట అంతటి పరమపాతకకార్య మయ్యెను. దీపదానఫలము మహాభారతమున నిట్లు చెప్పఁబడినది.

దేవా స్తేజస్వినోయస్మా త్ప్రభావంతః ప్రకాశకాః,
తామసారాక్షసాశ్చైవ తస్మా ద్దీపః ప్రదీయతే.
కులోద్యోతో విశుద్ధాత్మా ప్రకాశత్వంచ గచ్ఛతి,
జ్యోతిషాంచైవ సాలోక్యం దీపదాతా భవేన్నరః.

కవిబ్రహ్మయైన తిక్కనసోమయాజి వీటి నీ క్రిందివిధముగ నాంధ్రీకరించియున్నాఁడు.

ఆ. వె. దైవతార్చలపుడు తామసభూత ర
క్షోముఖంబులైన కుత్సితంపు
జాతులెల్ల దీపసన్నిధి నడఁగు న
ట్లగుట దీపదాన మధికఫలము.

కం. జ్యోతిస్సాలోక్య కులో
ద్ద్యోతన మహితప్రకాశయోగంబులు పు
త్రా! తెచ్చు దీపదానము
దాతకొసఁగు నమరపూజిత సుఖిత్వంబున్.

ఇఁక దీపదానము ఎందునిమిత్తము ఎప్పుడు చేయవలెనో మహాభారతముననే యిట్లు విశదీకరింపఁబడినది.

అంధతమ స్తమిస్రంచ దక్షిణాయన మేవచ,
ఉత్తరాయణ మేతస్మా జ్జ్యోతిర్దానం ప్రశస్యతే.

అంధతమస్సని యొక నరకము కలదు. దక్షిణాయనము పాపకాలము. అందువలన ఆనరకమునుండియు, దక్షిణాయన పాపకాలమునుండియు తప్పించుకొనుటకును, తరించుటకును ఉత్తరాయణమున జ్యోతిర్దానము చేయుట యుత్తమోత్తమమైన కార్యమని పైశ్లోకముయొక్క భావము. ఈకారణముననే సాధారణముగ మన తెలుఁగుదేశమునందలి శిలాశాసనములను బరిశీలించిన దీపదానములు ఉత్తరాయణ పుణ్యకాలముననే చేయఁబడినట్లు మనకుఁ దెలియఁగలదు. దేనితో దీపము పెట్టవలెనో ఆవిషయముకూడ మహాభారతము సుస్పష్టము చేయుచున్నది.

హవిషా ప్రథమః కల్పో ద్వితీయశ్చౌషధీరసైః;
వసామేదోస్థినిర్యాసై ర్నకార్యః పుష్టిమిచ్ఛతా.

ఇందులకు ఆంధ్రమహాభారతమునందలి పద్య మిది:

తే. ఆలనేయి ముఖ్యము మహిషాదిమేష
జనితఘృతములఁ దైలంబు మనుజనాథ!
మధ్యమములగు మేదోస్థి మాంసరసము
లరయ నింద్యముల్ దీప సమర్పణమున.

దీపదానము చేసినందువలనను దీపదానమును, హరించినందువలనను గలుగుఫలమిట్లభివర్ణింపఁబడినది.

దీపహర్తా భవే దంధ స్తమోగతి రసుప్రభః,
దీపప్రదః స్వర్గలోకే దీపమాలీ విరాజతే.

దీపమును హరించువాఁడు అంధుఁడై తమోగతుఁడై కాంతి దక్కినవాఁడగును; దీపదాన మొసంగువాఁడు దీపమాలికవలెస్వర్గలోకమున విరాజిల్లఁగలఁడు అని యీశ్లోకభావము.

శిలాశాసనములు

ఈదీపదాన సందర్భముననే శిలాశాసనములు వర్ధిల్లినవి. [1]అసలు శాసనమన తామ్రశాసనమని కాని వస్త్రముమీఁద వ్రాసిన శాసనమని కాని యర్థము; కాని శిలలమీఁద దానశాసనములు వ్రాయుటవచ్చిన పిదప అవి తామ్రశాసనము లని, యివి శిలాశాసనములని పేర్కొనవలసిన యవసరము కలిగెను.

భూదానమునకు తామ్రశాసనమువలె దీపదానమునకు శిలాశాసనము వ్రాయింపవలెనను స్మృతినియమము లేదు. పురాణేతిహాసాదులే దీపదాన ప్రాముఖ్యమును దెలుపుచున్నవి. అవియైన నిట్టి నియమము నేర్పఱుపవు. అయినను, చేసినదానమునుగుఱించి ప్రజలకుఁ దెలియుటకును, ఆదానము సాగుచుండకపోయినయెడల ఇట్టివాని గుఱించి శ్రద్ధ వహించువారు అది ఎందువలన సాగుటలేనిది విచారించుటకు వీలుగ నుండునట్లును దానపత్రముగ శాశ్వతమైన దస్తావేజుగ నుండునట్లు శిలాశాసనములను వేయువారు. ఈసందర్భముననే మనపూర్వపు దేవాలయములు ఇప్పటి 'రిజిస్ట్రేషను ఆఫీసుల'వంటి వయ్యెను.

తామ్రశాసనములు ఎట్లు సాధారణముగ బ్రాహ్మణులకుఁ జేయఁబడిన అగ్రహారదాన, భూదానశాసనములను దెలుపునో అట్లే శిలాశాసనములు సాధారణముగ దేవాలయములలో దేవళ్లకుఁ జేసినదీపదానమును దెలియఁజేయును. అట్లగుట నవి సాధారణముగ దేవాలయములలోనే చూపట్టును. దేవళ్లకుఁజేసిన యితరదానములను దెలుపు శిలాశాసనములును లేకపోలేదు; కాని వాటికంటె దీపదానమును దెలుపునవియే హెచ్చు; అందు ముఖ్యముగ నిట్టివి పదునొకండు, పండ్రెండు, పదుమూఁడు శతాబ్దములలో నెక్కువగఁ గానవచ్చును.

ఆవునేతితోఁ గాని, గేదనేతితోఁ గాని, మేఁకనేతితోఁ గాని, గొఱ్ఱెనేతితోఁగాని దీపము పెట్టువారు. పెట్టినదీపము నిత్యము వెలుంగుచు, ఆచంద్రార్కస్థిరముగ నుండవలెనని దాత యాశయము. అందువలన దీపప్రదాత తాను పెట్టుదీపమున కుపయోగింపఁదలఁచు నేతికనుసరించి మొదవులనో, గేదెలనో, సన్నజీవాలనో కొని తానే క్షేత్రమందలి స్వామికి దీపప్రదానము చేయఁదలఁచునో యచ్చటనుండు బోయలవశమున వాటినిచ్చుట యాచారము. ఆబోయ లామందను పరిపాలించుకొనుచు వంశానుక్రమమున నిత్యముదీపారాధనము నిమిత్తము నేయి 'నడపుచుండువారు'. మొదవులను గొనియిచ్చియేకాక దీపదానము చేయఁదలంచినవారు రూకలిచ్చి, దానిమీఁదవచ్చు వడ్డీమూలముననను, భూదానముచేసి దానిమీఁదవచ్చు ఫలసాయము మూలముననను గూడ దీపమునకేర్పాటులు చేయువారు. ఈకడపటి సందర్భములందు దేవాలయ శ్రీభండారము (దేవుని ధనాగారము) ఇప్పటి 'ట్రెజరీ' వలె నుపయోగపడుచుండెడిది; ఇక్కడ మఱియొకవిషయము. దీపప్రదాతలు మొదవులు మొదలగు వాటి నిచ్చిన నిత్తురుగాక; వాటికి మేఁతయెట్లు?

ప్రాచీనకాలమున హిందూగ్రామనిర్మాణమునందే ఇందులకేర్పాటుకలదు. ప్రతిగ్రామమునను గోగ్రాసమునిమిత్తము కొంతభూమి ప్రత్యేకముగనుండెడిది. అది గ్రామస్థులందఱియొక్క ఉమ్మడిఆస్తి. గ్రామసమూహమునకుఁ జెందిన 'సమూహి ఈనాము.' అది ప్రత్యేకము ఒకరి హక్కుకాదు: ఒకరిసొత్తుకాదు. గ్రామమునందలి అంపఱిపశువులు ఆ గోగ్రాసక్షేత్రమున నిరాటంకముగ మేయుచుండును. అవి(పశువుల)మందలు మేయుటకు నిర్ణీతమైన పచ్చికబయలు గనుకనే 'మందబయలు' నాఁబరగినది. పూర్వపుఏర్పాటులు చెడిపోయినను ప్రతిగ్రామమున నిప్పటికిఁ గొంతనిర్ణీతక్షేత్రమునకు 'మందబయలు' అనుపేరుమాత్రము అవశేషించియున్నది. గోగ్రాసక్షేత్రమటుండ నిప్పటివలె ఆరణ్యకశాసనములు(Forest Laws)అప్పుడుండెడివి కావు. అడవిచట్టములకఠినదన మిప్పుడేకాని అప్పుడులేదు. అందువలన దీపప్రదాతలు బోయలవశమున నొసంగినమందల మేతనిమిత్తము ప్రత్యేక మేర్పాటులు కావింపవలసిన యావశ్యకత యుండెడిదికాదు. గొప్పగొప్ప పుణ్యక్షేత్రములలో దేవరకే యిట్టిగోగణముండెడిది. ఆవులమంద లుండునట్టియు, నీమందలను గాచు గొల్లబోయి లుండునట్టియు చోటికి 'కిలరము' అనిపేరు. దాక్షారామమున భీమేశ్వరస్వామికి ప్రత్యేకము ఇట్టికిలరము ఉండినట్లు అచ్చటి శాసనములవలనఁ దెలియుచున్నది. (చూడు: శ్రీభీమేశ్వర మహాదేవరకిల రమున').

నేతినిమిత్త మొసంగఁబడిన జంతువులలో ప్రాచీనశాసనములందు మొదవులు (ఈపదము శాసనముల మోదాలు, మోదలు) అనురూపాంతరములను బొందినది), గొఱియలు, 'గేందె'లు, 'మేంక'లు గాక 'ఎడ్లు' 'ఇనుపఎడ్లు' అనునవికూడఁ గానవచ్చుచున్నవి. ఈ'ఎడ్లు', 'ఇనుపఎడ్లు' అనుపేరఁ బరగునవి దీపప్రదాన సందర్భమున నేతినిమిత్తమొసఁగబడిన జంతువులనుట నిశ్చయము. అట్లయిన నీపదములిప్పు డేజంతువులకువర్తించును? ఇప్పుడు నూతనముగఁ బ్రకటింపఁబడిన నాలుగవ దక్షిణహిందూదే

---

[1] పదునొకండవ శతాబ్దమునకు బూర్వముకూడ మన ఆంధ్రదేశమున శిలాశాసనములు లేకపోలేదు, కాని యవి బాహుళ్యముగఁ గాన్పించునది పై నుడివిన శతాబ్దము తరువాతనే; దీపదానము సందర్భముననే.

శాసన సంపుటమునందలి యొకానొక శాసనమునుబట్టి ఈపదముయొక్క యర్థమిప్పుడు విస్పష్టమగుచున్నది. ఆశాసనము కొంతసంస్కృత భాషను, కొంత దేశభాషయగు ఆంధ్రమునను వ్రాయఁబడినది. సంస్కృత భాషాభాగమున నీశ్లోకముకలదు.

"మల్లయక్షితి లక్ష్మీశోదత్వా పంచశతంగవాం,
సత్యవాక్య స్సచాలుక్య సాముద్ధరణదక్షిణః."

తెలుఁగుభాగమున నీక్రింది వాక్యములు కలవు.

"ప్రోలియఁబోయినివసమున విడ్చిన ఇనుపఎడ్లు ౭౦ నిత్యమాన ౧."

ఈపైసందర్భములనుబట్టి ఇనుపఎడ్లు గోవులు (ఆవులు) అనుట నిశ్చయము. కొన్ని శాసనముల ఇనుపఎడ్లు అను పూర్తిపేరుగాక ఎడ్లుఅని మాత్రమే వ్రాయఁబడినది. అందువలన ప్రాచీనశాసనములఁ గానవచ్చు ఇనుపఎడ్లుఅన్నను ఎడ్లుఅన్నను ఆవులని యర్థము. ఇట్లు ప్రాచీనశాసనములను శోధించిన ఇప్పుడు మనకు అర్థముకానట్టియు, పూర్వమువాడుకలోనుండినట్టియు మాటలు చాలఁ దెలియఁగలవు.

అఖండవర్తి దీపమునకు మానెఁడునేయి పెట్టుటయాచారము. ఖండదీపమునకు, అనఁగా అరదీపమునకు తవ్వెఁడునేయి పెట్టువారు. సోలెఁడునేతితోఁ బెట్టినదీపములునుగలవు. సోలెఁడు నేతిదీపమునకు ఏడు మొదవులు, అరదీపమునకు పదుమూఁడు మొదవులు, మానెఁడు నేతితోఁ బెట్టుదీపమునకు ౨౫ మొదవులుకాని, ౭౫ గొఱియలుకాని, ఇట్లు ఏర్పాటుండెడిది. ఇట్లు మొదవులు మొదలగునవి ఎన్ని విలిచి యిచ్చినను అఖండవర్తి దీపమునకు మానెఁడు నేయియుండవలెననియు, అరదీపమునకు తవ్వెఁడు నేయి యుండవలెననియు నేర్పాటు. సాధారణముగ మానెఁడు నేతికి ౨౫ మొదవులు నిర్ణయము. బోయలమీఁది యనుగ్రహమున ఒక్కొక్క దీపప్రదాత ఎక్కువమొదవుల నిచ్చుచు వచ్చినను బోయ లొసంగవలసినది మానెఁడునేయిమాత్రమె. ఈనిర్ణయమును, ఏర్పాటును క్షేత్రమునందలి యాచారమునుబట్టియు నుండెడిది. దాక్షారామపుణ్యక్షేత్రమున సాధారణముగ మానెఁడునేతికి ౪౦ మొదవులనిచ్చుట యాచారము. కొన్నికొన్ని క్షేత్రములలో నేతికొలతకు ప్రభునిర్ణీతములైన మానికలుండెడివి. ముమ్మడిభీమనేతిమాన, త్రిభువనాంకుశ నేతిమాన, సానిమానిక (మానయొక్కరూపాంతరము), నందిమానిక-ఇవియన్నియు నిట్టివే.

శిలాశాసనములు: చరిత్ర

ఈశిలాశాసనములు సాధారణముగ ఉత్తరాయణ పుణ్యకాలమున వేయఁబడినవని యీవఱకే తెలుపఁబడినది. అయినను ఇట్టిదానధర్మములు సూర్యగ్రహణ, సోమగ్రహణ నిమిత్తములను, దక్షిణాయన కర్కాటక సంక్రమణాది పుణ్యకాలములను జేయుటయుఁ గలదు. ఈశిలాశాసనములలో సాధారణముగ, శకవర్షమును, ప్రభవాదులలోని సంవత్సరమును, మాస, పక్ష, తిథివారములునుకూడ తెలుపఁబడియుండుటచేత నివి చరిత్రకు చాలయుపయోగము.

రాజులు, రాజులకొడుకులు, భార్యలు, లెంకలు, దండనాయకులు, అమాత్యులు — వీరువారనక యెల్లరు నిట్టిదీపప్రదానములనుజేసి శిలాశాసనములను వేయించియున్నారు. మాదిరి కీక్రిందిశాసనము చూడఁదగు.

"స్వస్తి శ్రీశకవర్షంబులు ౧౦౯౫ అగు నేంటి విషువసంక్రాంతినిమిత్తమున శ్రీమన్మహామండలేశ్వర కొండపడమటి మల్లెరాజుకొడుకు మండెరాజు శ్రీకేశవదేవరకు నఖండవర్తిదీపంబునకు నిచ్చిన గొఱియలు ౭౫ వీనింజేకొని చిట్టగొమ్మనబోయుని కొడుకు మాలెమబోయుండు దనపుత్రానుపౌత్రిక మాచంద్రార్కము నిత్యమానెండు నేయి ఈదీపంబునకుం బోయంగలవాండు॥"

ఈవిధముగనుండు శాసనములలో రాజుపేరును, శకవర్షమును పేర్కొనంబడుటచేత ఈరాజునుపేర్కొనినపదినాలుగైదుశాసనములు దొరకినా, ఆరాజు ఎప్పటినుంచి ఎప్పటివఱకుఁ బరిపాలించినది తెలియఁగలదు. ఇట్లే దండనాయకులు, లెంకలు మొదలగువారు తమ్మేలు 'నిజస్వామి'కి ధర్మువు కలుగునట్లు దీపదానములంజేసి తమరాజును పేర్కొనుచువచ్చుటచేత ఒక్కొక్క రాజుకాలమున నాతనిక్రిందనుండు లెంకలెవరో దండనాయకులెవరో—ఈమొదలగువిషయములను దెలిసికొనుటకు వీలగుటచేత నీశిలాశాసనములు చరిత్రనిర్మాణమున కంత్యంతోపయుక్తములైన సాధనములగుచున్నవి. కొన్నికొన్ని శిలాశాసనములందు అమాత్యులయొక్క, దండనాయకులయొక్క, రాజులయొక్క శౌర్యసాహసకృత్యములు అభివర్ణింపఁబడుట కలదు. కొన్నిట ఆయారాజవంశముల వంశావతారమునుగోచరించును. అందువలన చరిత్రరచనమునకు తామ్రశాసనములెంతయుపయోగకరములో శిలాశాసనములునంతయుపయోగకరములే. ఒక్కొక్క తామ్రశాసనమువలన మనదేశమును పూర్వముపరిపాలించిన రాజులనుగుఱించిన క్రొత్తక్రొత్తవిషయములు తెలిసికొనుటకవకాశమున్నట్లే శిలాశాసనములవలనను నట్టి యవకాశము కలదు.

ఉద్బోధము

అందువలన క్రొత్తగ దొరకిన యొక్కతామ్రశాసనము మఱల నష్టమైనను, శిలాశాసనముల నున్నవి యున్నయట్లుంచక వాటికి సున్నము చేయించికాని, వెల్లవేయించికాని, లేక వాటిని గోడలలోను సోపానములలోను వేసికాని, మఱియితరవిధములఁగాని నష్టపఱిచినను వాటిలో మనదేశచరిత్రమున కుపయోగించునట్టికాని, మనప్రాచీన నాగరికతౌన్నత్యములను దెలుపునట్టికాని యెట్టి క్రొత్తసంగతులు కనఁబడియుండునో యని యవిపోయినందులకు చాలపరితాపము చెందవలసివచ్చును. అందువలన క్రొత్తగ నొకతామ్రశాసనము లభించినను, ఒక్కశిలాశాసనము కాన్పించినను మనదేశచారిత్రమునకు క్రొత్తగ నొక్కపుట చేర్పఁబడినట్లూహింపనగును. అవి పోయినయెడల దేశచరిత్రమునందలి యొక్కపుట చినిగిపోయి నష్టమైనట్లునమ్మవలసి యుండును. శిలాశాసనములును, తామ్రశాసనములును మనకు ఎంత యధికముగదొరకిన మనమాతృదేశచారిత్రము అంతసంపూర్ణముకాఁగలదు. శాసనములు దొరకినవి, ఇప్పటివఱకు నిలిచియున్నవి నష్టమైనయెడల మనదేశచరిత్ర మంత ఖిలమైనది కాఁగలదు. అందువలన శాసనములనుగుఱించి యెక్కుడుశ్రద్ధ తీసికొని వాటిని సంరక్షించుటయు, క్రొత్తశాసనములను సంపాదింపఁ బ్రయత్నించుటయు చరిత్రాభిమానులవిధ్యుక్తధర్మమనిమనవిచేయుచున్నాను.

కందుకూరి రుద్రకవీంద్ర స్మృతి

ఆయుర్వేదశాస్త్రి, అష్టావధాని, కందుకూరి వేంకట సుబ్బారావు గారు

పరతత్త్వమునఁ బరబ్రహ్మంబు నేనంచు, నేయాత్మవిజ్ఞాని యెఱుకపరచె
'కనకకుండల పరిష్కారి నే'నంచు నే, వేదవేదాంగసంవేది వలికె
'వేషిణీహనుమంత బిరుదువాఁడ'నటంచు నే, పౌరుషేయుఁ డొంతే రహించె
'గుఱిమీఱఁగా జగద్గురుఁడనే'నంచు నే, ఘనమూర్తి జయపతాకంబునెత్తె
గీ. 'సృష్టికర్తను నే'నంచు నేవిభుండు, దివ్యవర్తనవంశ ప్రతిష్ఠ నిలిపె
నట్టి శ్రీకందుకూరి వంశాబ్ధిపూర్ణ, చంద్రుఁ గవిచంద్రు రుద్రకవీంద్రు నెంతు. ౧

సీ. కార్యవిఘ్నప్రీతిఁ గరమునాడించు ద,య్యమునెత్తి నారికేళమునఁగొట్టి
ఏజిహ్వ యెఱుఁగని యోజ నెక్కుడు రస,మ్ములను మూఁడిడి రసజ్ఞులను దనిపి
నాల్గువ్రేళులను గర్ణములనంటించి దు, ష్కవులకు శష్కులికల విదిల్చి
కఠినపదార్థముల్ గరవనేరని బాల, కవికులమ్మునకు ద్రాక్షను నొసంగి
గి. విపుల విపులార్థనిధినెల్ల విచ్చలవిడి, వెచ్చమొనరించి కబ్బంపు వెలఁది నొసఁగి
మంచుమలయల్లు నల్లుఁగావించు కొనిన, రుద్రు ధీశక్తి నెఱుఁగు నారుద్రమూర్తి.

మ. తనువొప్పారె సుపర్ణసర్షి వర గోత్రంబందునం, గందుకూ
రున, శ్రీలింగన చెల్లమాంబల నహా! రుద్రార్య! యుష్మద్యశ
స్తను వొప్పెన్ రజతాద్రి, నింద్రనగరిఁ, ధాత్రీనభోద్వంద్వమం
దున; సర్వజ్ఞుఁడవు న్నిరంకుశుఁడ వెందున్ మమ్ము వీక్షింపవే? ౩

శా. ముఖ్యానేక సుధీకవీంద్ర కులసంబోద్ధవ్య నైరంకుశో
పాఖ్యానాచ్ఛ కవిత్వ తత్త్వము భవత్ప్రిజ్ఞా ప్రసాదంబుమై
విఖ్యాతప్రభ విశ్వకర్మజులు గర్విష్ఠుల్ విశేషంబు; రు
ద్రాఖ్యా! పట్టఁగఁ బగ్గముండునె? నిజవ్యక్తిం బ్రదర్శించినన్. ౪

గీ. క్షమను సుగ్రీవ యక్షగానమును జేసి, నావు సుగ్రీవయక్షగానమ్ము నాఁగ;
సరసజన మనోరామంబు సలిపితంట, సరసజనమనోరామంబు సలుపకున్నె? ౫

మ. మొదలే శిల్పివి, యంతశిల్పకుఁడ వొప్పన్ సత్కవీశాళి, యే
యదనం దేని సువర్ణశోభమనరా, దాయూయలంకార సం
పద లేదెద్దడి, యార్థికాగ్రణివి, లోపం బేమి?—పాపంబు మా
యది, తక్కుఁగల దివ్యకావ్య లలితాస్వాదర్శనం బబ్బమిన్.

చ. కరము నృపాలురం దుపు కక్కుఱితిఁ బతిమాలఁబోక, శ్రీ
హరిహర తారతమ్యము హృదంతరముంజొరనీక వాక్సుధా
పరిషణమున్ సమా: మతిఁబంచితి, కాళి ప్రసాదమంచు; నీ
వరుసఁ గృతార్థులైన కవివర్యులు మృగ్యులు రుద్రపండితా! ౭

సీ. చామనచాయఁ బచ్చనహెచ్చుగాఁ బొడు,గునఁ దగ్గ దేహపుష్టిని వహించి
గుండ్రని దనియు వాకొనరాని మోమునన్, మునుమున్నగన్పడు కనులుగల్గి
చెమటచేనొసఁటి కుంకుమజాఱి, జాఱని, భూరికుండల యుగంబును ధరించి
నీర్కావిదోవతినింగట్టి, వెడఁదయు,రమ్మునం బట్టుచేలమ్ముగప్పి
గీ. తలఁచుకొనునంత నాదుకన్నులకు నెట్ట,యెదుటఁ దోఁచెడు రుద్రకవీంద్రపాదు
కాప్రధూళి మత్ఫాలభాగంబు నంట, భక్తిసాష్టాంగ నతుల నర్పణము సేతు.



శాసనావళి

సి. ఆర్. కృష్ణమాచార్యులు గారు

గత సంవత్సరాది సంచికలో 1921-22 సంవత్సరమున చెన్నరాజధాని శాసనశాఖవారు జరిగించిన శాసనపరిశోధనలోని ముఖ్యాంశములను వివరించి యుంటిమి.

ఆ వివరణయందే ప్రతి సంవత్సరాది సంచికయందును తత్పూర్వము వెలువడిన శాసనశాఖయొక్క వార్షిక నివేదికలోని ముఖ్యాంశములను విమర్శించుట యుక్తమని హెచ్చరించియుంటిమి. ఇటీవల కొందఱు మిత్రులట్లు చేయుట ఆంధ్ర ప్రపంచమునకు చాల నుపయోగముగ నుండునని తెలియజేసియున్నందున యీ సంచికయందు 1922-23 సంవత్సరమునకు యీశాఖవారి వార్షికనివేదికములోని సదంశముల నీవ్యాసమందు పేర్కొనదొడగినారము.

ఈసంవత్సరమున నీశాఖవారు 683 శిలాశాసనములను చెన్నరాజధానిలోని యఱవ తెనుగు కన్నడ జిల్లాలలోనుంచి సేకరించియున్నారు. ఇవిగాక 1921-22 సంవత్సరమున సేకరింపబడినవానిలో 80 శాసనములు కూడ యీసంవత్సరపు నివేదికలో విమర్శింపబడియున్నవి. మొత్తముమీద 1922-23 సంవత్సరపు నివేదికలో 763 శిలాశాసనములను గురించి ప్రసంగించియున్నారు. ఇవిగాక 15 తామ్రశాసనములనుగూడపరీక్షచేసి యిందు విమర్శించి యున్నారు.

తొలుత నీతామ్రశాసనముల లోని ముఖ్యమైన చారిత్రకాంశముల నొకింత చెప్పెదము. ఈపదియేను శాసనములును నివేదికకు ప్రథమానుబంధము (App:ndix A) లో వివరింపబడియున్నది. దీనిలో తొలినాలుగును వట్టెఱుత్తు, అను నొకవిధమైన వట్రువాక్షరములలో నఱవ భాషలో వ్రాయబడియున్నవి. ఇందు చారిత్రిక విశేషములెవ్వియును గనుపించవు. ఇవి తిరునెల్లియను గ్రామమున దొరకినవట. ఇందుకు నిదర్శనముగ యీశాసనములలో తిరునెల్లిఆట్వాన్ తిరునెల్లియూర్దేవర్ అను దేవనామములును, తిరునెల్లి, నెల్లికున్ఱమను గ్రామనామములును గానవచ్చుచున్నవి. దేవునికి 'దేవదేవేశన్' అను నపరనామమున్ను కనబడుచున్నది. తామ్రశాసనావళిలో అయిదవది వెనుకటిపల్లవరాజులలో నొకండైన కోవిజయనందివిక్రమవర్మన్ అను ప్రభువుయొక్క దానశాసనము. ఇది యితని 61 వ రాజ్యసంవత్సరములో పుట్టినది. ఈశాసనోద్దేశమేమన మంగలనాడాళ్వాన్అనువాని విజ్ఞప్తిప్రకారము నల్లూరుఅనుగ్రామమున కొంతభూమిని ప్రత్యేకముగ బ్రహ్మదేయముగావించి పట్టత్తాల్మంగలం అనుపేరిట కొంతమంది బ్రాహ్మణులకు శాశ్వతదానముగ నొసంగుట మంగళనాడాట్వానునకు మంగలరాష్ట్రభర్త, మంగలజనపదభర్తయనుసంస్కృతబిరుదము లివ్వబడియున్నవి. శాసనమునకు "ఆజ్ఞప్తి" అనగా ప్రకటించినయధికారి ఆలప్పాక్కం అనుగ్రామమునకు సంబంధించిన విజనయల్లుటార్ అనునతడు శాసనలేఖకుడు శ్రీదండి. ఇతడు కచ్చిప్పేడు (అనగా యిప్పటికాంచీపురము) లోని ఐంబనైచ్చేరికి సంబంధించిన విడేల్విడుగు పల్లవపెరుందచ్చన్ అను కంసాలియొక్క కుమారుడు.

ఈశాసనపురేకులు తంజావూరుజిల్లా తిరుత్తురైపూండి తాలూకాలోని కొత్తమంగలం గ్రామమునకు శివారైన పళ్ళిక్కోయిల్ అను నుపగ్రామమున పదియేండ్లక్రింద భూమినుంచి త్రవ్వబడినది. ఇందు విష్ణ్వాదిగ పల్లవులవంశానుక్రమము వర్ణింపబడి యున్నది. వీరికూ

ర్మాది పల్లవప్రభువులయనంతరము హిరణ్యవర్మయను రాజు రాజ్యముచేసెను. ఇతనికి తర్వాత నందివర్మసింహాసనము నెక్కెను. ఇతడు బాల్యముననే పరనృపతులను జయించి రాజ్యభారమును వహించినట్లు చెప్పబడియున్నది. ఇతనిచేత పరాజితులలో పల్లభ, కళభ్ర, కేరణ, పాండ్య, చోళ, కొంకణ రాజులు ముఖ్యులు. ఈరాజు చిన్నవయస్సుననే రాజ్యభారమువహించినందున యితని రాజ్యకాలము సుమారు 65 సంవత్సరములుగ నుండినట్లు నిదర్శనములు గలవు. మహాబలిపురములోననే నందిపోతవర్మయనుపేరిట యీరాజుయొక్క 65 వ రాజ్యసంవత్సరపు శాసనమొకటి (1922 సం॥ 666 శా) దొరకియున్నది. ఇతడు పల్లవవంశావళిలోని మూడవనందివర్మయగుచున్నాడు. శాసనమున ప్రారంభకస్తుతివిష్ణువును గొనియాడుచున్నది.

6,7 సంఖ్యలుగల తామ్రశాసనములు తరువాయి విజయనగరరాజులలోని వెంకటపతిరాయలచేత నివ్వబడిన దానశాసనములు. ఇందు మొదటిది శాలివాహనశకము 1513 (అనగా క్రీ. శ. 1591-92) సంవత్సరమునను రెండవది ఆశకము 1534 (అనగా క్రీ. శ. 1612-13) సంవత్సరమునను పుట్టినవి. తొలిది, ఆహోబలేశభూపాలుని కుమారుడును చంద్రగిరిప్రభువును నైన చెంచభూపాలుని విజ్ఞప్తిప్రకారము చెంచసముద్రమను గ్రామము బ్రాహ్మణులకు దానముగ నివ్వబడినట్లును దానముపొందినవారిలో ననేకులు శబ్దశాస్త్రవేత్తలును జ్యోతిః శాస్త్రవేత్తలును నున్నట్లు చెప్పుచున్నది. రెండవది చంగలిపట్టు సీమలోని మురుగమంగలము అనుగ్రామము గోపాలసముద్రమను పేరిట, హారితగోత్ర, ఆపస్తంబసూత్ర, యజుశ్శాఖాధ్యాయియైన రామకృష్ణజోస్యులకు సర్వమాన్యముగ నివ్వబడినట్లు తెలుపుచున్నది. రామకృష్ణజోస్యులు స్వరమండలంవంశీయుడైన లింగనారాధ్యుని పౌత్రుడు, మల్లికార్జునారాధ్యగంగాంబికలపుత్రుడు. ఇతడు వేద, వేదాంగ, తర్క, స్మృతివేత్తయు; సూర్యసిద్ధాంత ప్రవీణుడును. ఈదానము (తిరుపతి) వేంకటేశస్వామివారి సన్నిధిలో చేయబడెను. వెనుకటి విజయనగరరాజులదానము లనేకములు ప్రాయశః శ్రీవేంకటేశ్వర సన్నిధిలోననే జరిగినవి.

8 వ సంఖ్యగల తామ్రశాసనము చరిత్రకుపయోగమైనది కాదు. ఇది బాపట్లతాలూకాలోని ఉప్పుటూరుగ్రామమున శ్రీఉరుమా శివశంకరరావుగారివద్ద నుండినది. దీనివహినిబట్టి యిది కేవలము కృత్రిమశాసనమని చెప్పవచ్చును. ఈకల్పన పదియేనవ శతాబ్దమున రాజ్యముచేసిన విజయభూపతియను విజయనగరప్రభువు కాలమున జరిగియుండవలెను. ఈకల్పితశాసనముయొక్క ఉద్దేశ్యము లవణపురము (ఉప్పుటూరు)ను త్రిణయన పల్లవరాజు యాజ్ఞవల్క్యశాఖకు చేరిన బ్రాహ్మణులకు కొందఱికి సర్వసామాన్యముగ నిచ్చెనని స్థాపించుటయే. త్రిణయన పల్లవుడు చోళరాజైన కరికాలునికి సమకాలీనుడు; అతిపురాతనుడు. ఇతడు క్రీ. శ. ఆఱులేక ఏడవశతాబ్దములో నుండియుండవలెను. అంతటి పౌరాతన్యమును సూచింపదగిన ఛాయలెవ్విగాని యీ శాసనమున గానరావు. ఈభావమునే తెలుపుచు ఉప్పుటూరి అమరేశ్వరాలయము నెదుట నందిస్తంభమువిూద నొక శాసనము చెక్కబడియున్నది. (1922 సం—779 వ శాసనము.)

ఇందు లవణపురమును త్రిణయనపల్లవమహారాజు గంగానదీతీరమున నున్న అహిచ్ఛత్రపురము నుంచి వచ్చిన వేయిమంది యాజ్ఞవల్క్య బ్రాహ్మణులకు దానముచేసినట్లు చెప్పబడియున్నది. గ్రామములలోని సోమవీథి సూర్యవీథులకొలతయును ప్రతివృత్తికిని సంబంధించిన భూమి తోట నివేశనము మొదలైనవాటి కొలతయును వివరింపబడియున్నవి. గ్రామములో విభాగములను వెలివారికి అమ్ముకొను విషయమునను వివాహములలో కన్యలకు శుల్కమును తీసికొనువిషయమునను అనుసరించవలసిన కొన్ని నిబంధనలనుకూడ ఈశాసనము పేర్కొనుచున్నది. చారిత్రకముగ నీశాసనము నిష్ప్రయోజనమైనను తదుపాంశముల కిది కొంతవఱ కాధారముగ కన్పట్టుచున్నది.

9, 14 సంఖ్యలుగల తామ్రశాసనములు రెడ్డిరాజులకు సంబంధించినవి. ఇవి రెండున్ను అనవేమారెడ్డిచేత నివ్వబడినవియే. రెండున్ను శా. శ. 1293 సంవత్సరము



నెల్లూరుపురమున వెంకటగిరి రాజాగారి కళాశాలకు చెంతదొరకిన జైన 'పార్శ్వనాథ' తీర్థంకరవిగ్రహము. ఇందలి సప్తఫణి నాగప్రభను గమనించిచూడవలయును.



నెల్లూరుపురమున గోసాసత్రమువద్ద నుండిన పురాతనప్రతిమ. దీనిలో తొండమునకునుముందుకాలికిని నడుమ శిథిలమయిన యొకపురాతన ఆంధ్ర(తెనుగు)శాసనమున్నది. అక్షరములపోలికనుబట్టి యిది క్రీ.శ.6–7 శతాబ్దములకు సంబంధించియుండునని చెప్పవచ్చును. ఇందు శిల్పనైపుణ్యము హెచ్చు.



నెల్లూరుపురమున దండువారివీథిలోనున్న శ్రీనృసింహస్వామివారియాలయమున నున్న జైన విగ్రహము. దీనినే 'కోనేటిరాయి' అందురు. ఇచ్చటి కలెక్టరు ఆఫీసువద్ద నొక పూర్వపుకోనేటిని త్రవ్వుచుండగా అందుదొరకిన కారణమున యీరాతికి పైపేరు వచ్చినది. ఇప్పటిపూజారులు దీనికి ద్వాదశపుండ్రములను వేసి యొక ఆళ్వారు లని భావించుచున్నారు.



మహాబలిపురములోని ఆదివరాహాలయమునందు
మహేంద్రవర్మయొక్క ప్రతిమ

మహాబలిపురములోని ఆదివరాహాలయమునన్న
సింహ విష్ణుయొక్క ప్రతిమ

శ్రీయుత యఱ్ఱమిల్లి నారాయణమూర్తిగారు,
బి. ఏ., బి. యల్.

Sjt. Yarramilli Narayanamoorthi Garu,
B. A., B. L

పి. కృష్ణమూర్తి ఆచారి గారు



P. Krishnamoorti Achari Garu

పాలావఝ్ఝల లక్ష్మీనారాయణ గారు

Palavajjhala Lakshminarayana Garu

అనగా క్రీ. శ. 1371-1372) లో పుట్టినవియే. తొలిది ఆ సంవత్సరపు వైశాఖమాసమునను, రెండవది పౌష్యమాసమునను నుద్భవించెను. వీటికి రెంటికి ఎనిమిది మాసముల వ్యవధిమాత్ర ముండెను. తొలిదానిలో ఉప్పుగల్లు అను పూర్వదత్తి గ్రామమును అనవేమారెడ్డి బ్రాహ్మణులకు పునర్దానముచేసినట్లు చెప్పబడియున్నది. దీనిని వ్రాసినకవి బాలసరస్వతి. రెండవదిచాలముఖ్యమైన శాసనము. ఇందు అనవేమారెడ్డి తన పురోహితుడైన అప్పయార్య యను బ్రాహ్మణునికిని అతని మువ్వురుతమ్ములైన శ్రీరామభట్ట, పిన్నయభట్ట, సూరిభట్ట యనువారికిని కుర్తిదేశమునమలాపహా యను నదీతీరమున నున్న ద్రుజ్జవరము అనుగ్రామమును అనవేమపురమను నపరనామమున దానముచేసినట్లు చెప్పబడియున్నది. దానగ్రహీతలు శ్రీవత్సగోత్రులును, అల్లాడభట్టుయొక్క పుత్రులును వీరిలో పిన్నయభట్టు అనవేమారెడ్డికి ధర్మవాదిగనుండినవాడు. 10, 11, 12 సంఖ్యలుగల తామ్రశాసనములు ప్రసిద్ధమైన రాచవంశములకుగాని రాజులకుగాని సంబంధించినవి గావు. ఇవి కన్నడదేశము (బళ్లారి ప్రాంత్యము) న కొన్ని గ్రామములలో మిరాశి మున్నగు హక్కులను స్థాపించుటకు పుట్టినదిగ కనుపడుచున్నది. 13 వ సంఖ్యగల తామ్రశాసనము విజయనగర ప్రభువైన అచ్యుతరాయల కాలమున శా. శ. 1455 (అనగా క్రీ॥శ॥ 1533-34) సంవత్సరమున పుట్టినది. దీనిని బట్టి మనకు యిక్కాలమున కొంగురాజ్యము సూర్యవంశపు కాశ్యపగోత్రపు చెన్నరాజుయొక్క కుమారుడు బాలభూపతియొక్క పరిపాలనలోనుండినట్లు తెలియుచున్నది. ఇతని ముఖ్యపట్టణము రాజరాజనగరము.

పైనివివరింపబడిన తామ్రశాసనముల కన్నింటికన్నను ముఖ్యమైనది 14 వ సంఖ్యగలదైన పశ్చిమచాళుక్యపులకేశి పృథ్వీవల్లభమహారాజుయొక్క శాసనము. ఇది కీర్తిశేషులయిన కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారివలన పంపబడినది. వీరే దీనిని భండార్కార్ పరిషత్పత్రికలో తమయభిప్రాయములతోటి ప్రచురించియున్నారు. కాని వారు దీని కిచ్చిన పౌరాతన్యమును ప్రాముఖ్యమును ఇంకను విచారణీయము లని శాసనాధికారిగారు సూచించుచున్నారు. అది యెట్లున్నను శాసనము పురాతనమైనదిగాన నది ఆంధ్రదేశమున నరసారావుపేటతాలూకా కొప్పరము గ్రామమున దొఱకినదనువిషయమే గమనించ తగినది. ఇది ద్వితీయపులకేశియొక్క 21 వ రాజ్యసంవత్సరమున పుట్టినది. కర్మరాష్ట్రములోని ఇఱ్ఱువలియను గ్రామమున కొంతభూమి ముగమూరుగ్రామవాస్తవ్యుడును, శాండిల్యాయనగోత్రుడును ఆపస్తంబసూత్రుడును నైన వేదశర్మయనుబ్రాహ్మణునికి పృథ్వీదువరాజుఅను సామంతప్రభువువలన దానము చేయబడియెను. ఈశాసనముయొక్క ప్రాముఖ్యమునుగుఱించి త్వరలోననేచర్చించుటకు అవకాశ ముండును.

తామ్రశాసనములలోని ముఖ్యాంశములను సూచించినారము. ఇక శిలాశాసనములలోని విశేషాంశములను సూక్ష్మముగ వివరించెదము.

ఈసంవత్సరమున మహాబలిపురములోని ఆదివరాహస్వామి గుహాలయమున నపరూపమయిన పల్లవరాజ ప్రతిమలు రెండు కనుఁగొనఁబడినవి. ఈప్రతిమలను శాసనాధికారియైన రా॥ బ॥ కృష్ణశాస్త్రిగారు సుమారు పదియేండ్లకు క్రిందనే గమనించియుండిరి. 1913 వ సంవత్సరమున వారీయాలయమును పరీక్షించినపుడు ఆలయమున మంటిదిబ్బలు నిండియుండినందున దగ్గఱకు వెళ్లి సంపూర్ణపరీక్షచేయుటకు వీలుపడకుండినను చిహ్నములనుబట్టియే వారివి రాజప్రతిమ లయి యుండనోపునని యూహచేసియుండిరి. 1922 వ సంవత్సరమున శాసనశాఖకు సంబంధించిన శ్రీసుబ్రహ్మణ్యఅయ్యరుగారీప్రదేశమును తనికీచేయబోయి ప్రదేశము శుభ్రముగనుండినందున బాగుగ పరీక్షించిన యీప్రతిమలకు పైభాగమున పల్లవగ్రంథాక్షరములలో చెక్కఁబడిన యీరాజులపేళ్లు బయలుపడినవి. ఇచ్చట దొఱకిన రెండు ప్రతిమలలో నొకటి ప్రథమసింహవిష్ణునిదిన్ని మఱియొకటి యతని కుమారుడయిన మహేంద్రవర్మదిన్ని యయియున్నవి. మొదటిదానిపైన 'శ్రీసింహవిష్ణు పోత్తాధిరాజః' అనియు రెండవదానిపైన 'శ్రీ బహేంద్రపోత్తాధిరాజః' అనియు

వ్రాయబడియున్నవి. నామాంతములను బట్టిచూడ వీరికి నఱవసంపర్కమున్నదనుటకు సందియము లేదు. సింహవిష్ణుపోత్తాధిరాజు కూర్చునియున్నాడు. ఇతనికి పొడవైన కిరీటమున్ను కంఠాభరణములున్ను, కర్ణాభరణములున్ను, ఉన్నవి. ఇతని కిరుపార్శ్వములలోను నొక కిరీటాలంకృతమస్తకమైన స్త్రీ నిలువబడియున్నది. వీ రిరువురును రాజపత్నులనుటకు సంశయము లేదు. మహేంద్రవర్మ నిలుచుకొని యున్నాడు. ఇతనికి కిరీటాదిరాజాభరణములున్నయవి. తనచెంతనిలిచి యున్న రాణికి స్వామిసన్నిధిని చూపుచున్నాడోయన్నట్లు రాజు తనకుడిచేతిని సగమెత్తి వ్రేలితో సన్నిధివైపు చూపుచున్నాడు. మనరాజధానిలో పూర్వరాజప్రతిమలు దొఱకుట యరుదు. అట్టియెడ సుమారు క్రీ. శ. 6 వ శతాబ్దప్రాంతమున రాజ్యముచేసిన సుప్రసిద్ధపల్లవప్రభువుల ప్రతిమలు వారినామాంకితములతోటి దొఱకుట యెంతయో సుకృతము. ఇదియేకాక శిల్పవైఖరిలో పల్లవులశిల్పవైఖరికి ప్రత్యేకముగ నొకగొప్పఖ్యాతి గలదు. దానియొక్క స్వభావప్రదర్శకత్వము, విగ్రహగాంభీర్యము, వివిధభంగప్రదర్శనము మున్నగునవి గొప్పయంశములు. ఇవి నైజమునకనురూపములైయుంట వీనియొక్క ప్రధానగుణము. అట్టితరి యీపల్లవప్రభువుల ప్రతిమలనుంచి యక్కాలపువేషభూషాదికములు స్థితిగతులుమున్నగువాటిని తెలియుటకు ముఖ్యాధారములయి యున్నవి. కావున నాప్రతిమలను యిందు వెంట ప్రచురించియున్నారము.

ఇయ్యది వరాహాలయముననే పల్లవగ్రంథాక్షరములలో దశావతారములను పేర్కొను నొకశ్లోకము చెక్కఁబడియున్నది. అక్షరములనుబట్టి యీశాసనము 7-8 శతాబ్దములలో వ్రాయబడి యుండవలెను.

ఈశ్లోక మిట్లున్నది:—

మత్స్యః కూర్మవరాహస్య (శ్చ) నారసింహాశ్చ (శ్చ)
వామనః [ః।*]
రామోఽరామస్య (శ్చ) రామస్య (శ్చ) బుద్ధ[ః] కల్కి
చ తే దశ.

ఈశాసనమునుబట్టి దశావతారభక్తి 8 వ శతాబ్దమప్పటికే నెలకొనియుండవలెను. ప్రాచ్యవిచారపారీణులయిన సర్ రామకృష్ణ భండార్కార్ గారు శ్రీరామపూజ మనదేశమున క్రీ. శ. 12 వ శతాబ్దమునకు పూర్వమున నుండలేదని యభిప్రాయ పడియున్నారు. ఈశాసనము నాధారముచేసికొని యీయభిప్రాయమును మార్చుకొనవలసినట్లును, రామభక్తి 8 వ శతాబ్దమప్పటికే వెలసెననియు రూఢిగ జెప్పవచ్చును. ఇదిగాక అమరసింహుఁడు అమరములో కృష్ణబలభద్రాదులను పేర్కొని రాముని పేర్కొనక పోవుటచేత నతనికాలమున రామభక్తి యుండలేదో యేమో యని కొందఱు సందేహించి యున్నారు. ఇప్పట్టునను యీశాసనము అమూల్యమైన యాధార మగుచున్నయది. ఇంతియేకాక యిక్కాల మప్పటికే బుద్ధునిగూడ వైష్ణవు లొకయవతారముగ గణించిరనియు దీనివలన తెలియవచ్చుచున్నది. ఇట్టి పురాణాక్షరముల లోననే చెక్కఁబడిన మఱియొక శ్లోక మీవరాహస్వామి యాలయమున కనుగొనబడి యున్నది. పల్లవప్రభువైన పరమేశ్వరవర్మయొక్క శాసనములయంతమునకూడ నీశ్లోకము కానవచ్చును. అది యెట్లన.

ధిక్తేషాన్ధిక్తేషాం పునరపి ధిగ్ధిగస్తుధిక్తేషాం [।*]
యేషాన్నభవతి హృదయే కుపథగతివిమోక్షకో
రుద్రః [॥*]

ఈశ్లోకము కొన్నిసమయములలో రుద్రపరముగానేకాక విష్ణుపరముగకూడ చెప్పబడుచుండును. అప్పుడు 'రుద్రః' యను పదమునకుమారుగ 'విష్ణుః'అని ప్రయోగింపబడుచుండును.

ఈసంవత్సరపుశిలాశాసనములలో వెనుకటిపల్లవులలో ప్రసిద్ధుడైన కొప్పెరుంజింగఁ అనువానిశాసనమొకటి యున్నది. ఇది ఉత్తరఆర్కాడుజిల్లా వాయలూరుఅనుగ్రామమున దొఱకినది. ఇచ్చటనే పూర్వపల్లవులశిలాశాసనమొకటి దొఱకియున్నది. ఇయ్యది పల్లవులవంశక్రమమును వివరించుటచే చాలముఖ్యమైనశాసన

మయినందున త్వరలోననే 'ఎపిగ్రాఫియాఇండికా' యను సర్కారువారి శాసనికపత్రికలో ప్రచురింపబడును. కొప్పెరుంజింగునికాలము క్రీ. శ. 13 వ శకాబ్దము. ఈసంవత్సరము దొఱకిన (1922 సం॥ 418 శా) శాసనములోనితడు మూడవరాజరాజను చోళప్రభువును తెళ్లాఱుఅనుగ్రామమున యుద్ధమున నోడించినట్లు చెప్పబడియున్నది. ఇతడు యీచోళరాజును మంత్రివర్గముతోటి పట్టుకొని శేందమంగలమనుచోట బంధించియుంచి చోళరాజ్యమును స్వాధీనముచేసికొనినట్లును తెలియుచున్నది. కొప్పెరుంజింగుడు చోళ, కర్ణాట, పాండ్య ప్రభువుల నోడించినట్లు ఇతని ప్రశస్తిశ్లోకములు చెప్పుచున్నవి. ఇతనికి 'సకలభువనచక్రవర్తి' యను బిరుద ముండెను. 'అవనినారాయణకాడవ పెరుంజింగన్' అని యితని యపరనామము. గోదావరిజిల్లాలోని దాక్షారామమున నొక శాసనమున్న (1893 సం॥ 419 శా) కర్నూలు జిల్లాలోని త్రిపురాంతకక్షేత్రమున మఱియొక శాసనమున్న (1905 సం॥ 197 శా) మహారాజసింహు డను వెనుకటి పల్లవప్రభువునకు సంబంధించి యున్నవి. ఈ మహారాజసింహుడు పైనివర్ణింపబడిన కొప్పెరుంజింగుని కుమారు డని తెలియవచ్చుచున్నది. కొప్పెరుంజింగుండు చిదంబరక్షేత్రమునెడ యపరిమిత భక్తిని నల్పుచుండినవాడు. ఇతనికిని చోళరాజునకును జరిగిన కలహములలో నప్పటి హొయ్సళప్రభువైన రెండవ వీరనరసింహుడు చోళరాజు పక్షమును గైకొనుచుండెను.

ఆంధ్ర దేశమున నీసంవత్సరమున దొఱకిన శాసనములలో కొన్ని ముఖ్యమైనవి గలవు. ఇవి గుంటూరు జిల్లాలోని ఒంగోలుతాలూకాలో అద్దంకి, ధర్మావరము అనుగ్రామములలోనివి. వీటిని యిదివఱకే బటరుపర్తి, వేణుగోపాల శెట్టిగారలు 'నెల్లూరుశాసనము' లను గ్రంథమున ముద్రించియున్నను యిపుడు తిరుగ వానిని పరిశోధించుట వలన వానియొక్క భావము విశేషముగ బయలగు చున్నది. ఇవి క్రీ. శ. 9 వ శతాబ్దములో నేలుచుండిన గుణగవిజయాదిత్యుడను తూర్పు చాళుక్యరాజు కాలమునాటివి. ఇవి పద్యాత్మకమయి యుంటచే ఆంధ్రపద్యకావ్య వాజ్మయముయొక్క చరిత్రకివి చాల విలువగలవి యగుచున్నవి. వీటియొక్క ఛందస్స్వభావమును పూర్తిగ చర్చించవలెనని కీ॥ శే॥ లక్ష్మణరావుగారి కుత్సాహ ముండెను. వీటిపైని యొకవ్యాసమును వీరు ఎపిగ్రాఫియా ఇండికాలో వ్రాసియున్నారు. ఇది త్వరలో వెలువడును. అటుపైని వారి యభిప్రాయములను చర్చించుచు యీశాసనములను గుఱించిన విమర్శ యాంధ్రమునను ప్రచురించుట యవసరమగును. అయినను వీనిలోని చారిత్రికాంశముల నిపుడొకింత చెప్పవచ్చును. గుణగవిజయాదిత్యుని ప్రథమ రాజ్యసంవత్సరముననే పండరంగుండనువాడు దండాధిపపదవిని పట్టాభిషిక్తుడాయెననియు నితడు సామంతుల సేనలతోటి విజయయాత్రపై వెడలిపోయి పండ్రెండుబోయ కొట్టంబులను సాధించి వేఁగినాటిని జయించి త్రిభువనాంకుశుని (అనగా యీబిరుదును గలిగిన గుణగవిజయాదిత్యుని) యధికారమును స్థాపించి కట్టెపుదుర్గమును శిథిలముజేసి 'కణ్దుకూరును బెజవాడ గావించె'నని యొకశాసనమున చెప్పఁబడియున్నది. పేర్కొనఁబడిన ప్రదేశముల వరుసనుబట్టి చూడ పండరంగుండు తనవిజయయాత్రను నుత్తరమున వేఁగినాటను ప్రారంభించి క్రమేణ దక్షిణమునకు వచ్చి నెల్లూరుజిల్లాలోని కందుకూరువద్ద చేరి నట్లగుపడుచున్నది. అతడు పగులగొట్టిన కట్టెపుదుర్గ మనుప్రదేశము ఇప్పటి తెనాలితాలూకాలోని కశేవరముగ నుండవలెనని నాయభిప్రాయము. కణ్దుకూరును బెజవాడ గావించెననగ చాళుక్య రాజధానియైన బెజవాడకు సమానముగ కందుకూరు నలంకరించెనను భావమున్న ట్లగుపడుచున్నది.

ఇచట మఱియొకశాసనము గుణగవిజయాదిత్యుని ప్రతాపముల జెప్పునెడ నితడు అచలపురమును జయించినట్లును కిరణపురమును దహించినట్లును సంకిలయనువానినిన్ని కన్నర (అనగా- రాష్ట్రకూటరాజగు రెండవకృష్ణుడు) యనువానినిన్ని జయించినట్లును చెప్పబడియున్నది. ఈయచలపురము రాష్ట్రకూటులశాసనములలో నొకదానిలో వారిముఖ్యపట్టణముగ జెప్పబడియుండు

అచలపురముగ నుండవలెను. అది మధ్యపరగణాలలోని ఎలిచ్ పూరుగా నుండవలెనని కొంద అభిప్రాయపడియున్నారు. సంకిలుడు మదనపల్లిప్రాంతమున దొఱకిన కొన్నిపురాతన శాసనములలోని సంకలియనురాజుగ నుండనోపును.

చిత్తూరుజిల్లా మదనపల్లితాలూకాలోని శాసనములన్నియు ఈసంవత్సరమున పరీక్షజేయబడినవి. వీనిలో ననేకములు క్రీ. శ. ఎనిమిదితొమ్మిదిశతాబ్దముల ప్రాంతమున నేలుచుండిన వైదుంబరాజులకు సంబంధపడియున్నవి. ఈశాసనములభాష యాంధ్రముగనుంటను బట్టి వైదుంబులు ఆంధ్రరాజులని చెప్పనగును. గండత్రిణేత్ర, వైదుంబమహారాజు రేనాటిని యేలుచుండినొలంబులతోయుద్ధముచేసినట్లు ఒక శాసనమువలన తెలియవచ్చుచున్నది. వైదుంబులకు నొంకుళులను తెగవారు శత్రువులుగనుండినట్లు కొన్ని శాసనములవలన కనబడుచున్నది. వైదుంబరాజులకును బాణరాజులకును ఒకప్పుడు మైత్రియును మఱియొకప్పుడు విరోధమును నుండినట్లుకూడ స్ఫురించుచున్నది. ఈవైదుంబులకు 'సోటుల'ను వారు శత్రువులుగనుండినట్లున్ను స్పష్టమగుచున్నది. సోటులు యిక్కాలమున కడపజిల్లాప్రాంతమున నేలుచుండిన చోటిరాజులని చెపుటకు యేలాటిసందియమును లేదు. చోటులు తమశాసనములనుబట్టి రేనాటికి ప్రభువులుగ నుండినట్లు తెలియవచ్చుచున్నది. వైదుంబులున్ను రేనాటికి ప్రభువులుగ నుంటచూడ వీరు చోటులనుజయించి రేనాటిని స్వాధీనముచేసికొని యుండవలయును. కడపజిల్లాలోని చిప్పిలి యనుగ్రామము రేనాటిచోటుల ముఖ్యపట్టణముగ నుండినట్లును కానవచ్చుచున్నది.

బళ్లారి కర్నూలుజిల్లాల ప్రాంతముననున్న తరువాయి పశ్చిమచాళుక్యుల శాసనములు కొన్ని పరీక్షచేయబడినవి. ఇవి కన్నడభాషలో నున్నవి. పంచమ విక్రమాదిత్యుని శాసనమొకటియున్నది. దీనినిబట్టిచూడ యీ చాళుక్యులకును వీరి సామంతులయిన నొలంబపల్లవులకును వైవాహికసంబంధము లుండినట్లు అగపడుచున్నది. ఈశాసనమువలన నితని కాలమున (అనగా క్రీ. శ. 1013-14 సం॥న ప్రాంతమున) నొక మహాకాళ దేవాలయ ముండినట్లు కనబట్టుచున్నది. ఈవంశపురాజైన ప్రథమత్రైలోక్య మల్ల సోమేశ్వరుని పట్టపుదేవి మైలలదేవి శ్రీశైలమునకు విజయముచేసి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శనముచేసి పాతాళగంగను సేవించి కాళాముఖగురువైన సురేశ్వర పండితులచేత కొంతదానము చేసెను. ఇందువలన నీమెయొక్క మతమియ్యది యని తెలియనగుచున్నది. ఈమెయొక్క భర్తకును కాళాముఖ మతమునెడ భక్తియుండినట్లు ఇతరశాసనములుకొన్నింటివలన స్పష్టమగుచున్నది. ఈచాళుక్యులలో సుప్రసిద్ధడయిన త్రిభువనమల్ల యను నపరనామమునుగల ఆఱవ విక్రమాదిత్యునికి పిరియకేతలదేవి యను నొకరాణి యుండెనని నూతనముగ నీసంవత్సరపుశాసనములలో నొకదానివలన బయల్పడుచున్నది. ఈయమ సంగీతసాహిత్యములలో చాల ప్రవీణురాలయినందున నీమెకు 'అభినవ సరస్వతి' బిరుదముకూడ నుండెనట. మన దేశమునపూర్వమున స్త్రీవిద్యకు ప్రాముఖ్యముండెననుట కిదియొక నిదర్శనము. కర్నూలుజిల్లాలోని నందికొట్టుకూరు తాలూకాలో కొత్తపల్లిగ్రామములోని కొన్ని చాళుక్యుల నాటి దేవాలయములును శాసనములును యీ సంవత్సరము పరీక్షించబడినవి. ఈ ప్రదేశమును పూర్వమున శ్రీశైలమునకు పశ్చిమద్వారమని చెప్పుచుండిరి. ఈ జిల్లాలోని త్రిపురాంతకక్షేత్రమును శ్రీశైలముయొక్క పూర్వద్వారమని పూర్వము చెప్పెడివారు. హంపిక్షేత్రములోని శ్రీవిఠలరాయల దేవాలయాంగణములో మధ్వగురువైన శ్రీవ్యాసతీర్థులవారు శ్రీయోగవరద నరసింహస్వామివారి విగ్రహమును ప్రతిష్ఠచేసినట్లొక శాసనము పల్కుచున్నది.

మనమిపు డెంతనాగరికులమని విఱ్ఱవీగినను మన పూర్వీకులకున్నట్టి దృఢమైన నాగరికత మనకిపుడు కొన్ని యంశములలో లేదని చెప్పవలసి యున్నది. శిలాశాసనములయెడ వారికుండిన శ్రద్ధాగౌరవములు మనకు లేదని నొక్కిచెప్పవచ్చును. ఇపుడు జనసామాన్యమునకు వీనియందు శ్రద్ధలేదు. వానిస్వభావము వారికి తెలియదు.

తెలిసిన యుద్యోగస్థులకు వానియెడ యశ్రద్ధమెండు. కనుకనే సుమారు ఇరువది సంవత్సరముల క్రింద నుండిన పురాతనపు శిలాశాసనము లిపుడు వెదకినను కానరావు. ఇదియేకాక మూఢభక్తివలన వీటికి చేటువాటిల్లుచున్నది. దక్షిణదేశమున లక్షలుకొలది పైకమును ఖర్చుచేసి జీర్ణోద్ధారములఁ జేయనుత్సహించు నాటుకోటశెట్లకదేలనో కో పురాతన శాసనములయెడ నతివైరము? వాటిని అరగరాయించిననే వీరికి నిదురరాదు. ఇక్కారణమున నెన్నియో పురాతనశాసనములు నాశము నొందినవి. వీరి కింతటి యైశ్వర్యము నొసంగిన యాదేవుఁడొకింత వివేచనాశక్తి యివ్వకూడదా! ఇటుగాక పూర్వమున రాజులుగాని తదితరులుగాని జీర్ణోద్ధారమును చేయునెడ పూర్వము శాసనములను తిరుగ యథామాతృకముగ చెక్కించుచుండెడివారు. అట్లుచేయుటకు కారణములనుగూడ చెప్పెడివారు. చంగలిపట్టుజిల్లాలోని తిరుప్పరుత్తికున్ఱు అనుగ్రామమున త్రైలోక్యనాథాలయములో నొకశాసనము విక్రమచోళునికాలమున తొలుత వ్రాయబడినదియయి యామండపము మూడవకులోత్తుంగుని కాలమున జీర్ణోద్ధారమంబు నపుడు తిరుగ నట్లే చెక్కించబడియెను. ఇట్లే రామనాథజిల్లాలోని తిరుత్తంగాల్ అనుగ్రామమున నొక పూర్వశాసనము ప్రథమకులోత్తుంగచోళునికాలమున తిరుగ చెక్కబడియెను. ఈశాసనమును తొలుత చెక్కియుంచిన బండను పగులగొట్టవలసి వచ్చినందున దానిని చెంతనున్న మండపముమీద వ్రాసియుంచుకొనిరి.

ఈవ్యాసమును ముగియించుటకు పూర్వము శాసనములలోని మఱికొన్ని విశేషాంశములను చెప్పెదము. పాండ్యరాజుల శాసనములలో నొకదానిలో, నొకరు మఠము నొకదానిని గట్టించి దానియందు మహాభారతము, రామాయణము, పురాణములు మున్నగువాటిని చదివి వ్యాఖ్యానము సల్పుటకుగాను 'మహాభారతవృత్తి' యను పేరిట కొంతభూమిని దానముచేసిరని చెప్పబడియున్నది. పూర్వమున దేవాలయములలోను, మఠములలోను, నాలుగువేదములను, శాస్త్రములను, పురాణములను వ్యాకరణమును చదివి వ్యాఖ్యానము చేయుటకుగాను వృత్తుల నిచ్చినందులకు శాసనములలో ననేక నిదర్శనము లున్నయవి.

ఈసంవత్సరమున నాంధ్రదేశమున కొన్ని ముఖ్యాంశములు గమనింపబడియున్నవి. గోదావరి జిల్లాలోని తునిగ్రామమున కేడుమైళ్లదూరముననున్న గోపాలపట్టణము గ్రామములోని పాండవులమిట్ట పరీక్షచేయబడినది. ఈకొండలో మూడుగుహ లున్నయవి. ఇందులో పెద్దది 40 అడుగుల పొడవును 20 అడుగుల వెడల్పును 5 అడుగుల యెత్తును కలదియై యున్నది. ఇది చెంతనుండు సముద్రమువైపు చూచుచున్నది. ఈమూడింటిలో నొక్క శాసనముగాని లేక పోయినను పూర్వమున సన్న్యాసులో లేక కొండమనుష్యులో యిందు కాపురముండి రనుటకు నిదర్శనములు కానవచ్చుచున్నవి. ఇదిగాక పిఠాపురమువద్ద కొడవలి యనుగ్రామమున తిప్పపైని తొలిచిన బావిలోని పురాతనశాసనమును ఈసంవత్సరమున రా॥ బ॥ కృష్ణశాస్త్రిగారును నేనును రాతినుంచియే నేరుగచదివి అచ్చుప్రతులలోని సందేహములను నివర్తిచేసికొంటిమి. ఇది సాతవాహనవంశీయుడైన వాసిష్ఠీపుత్రచడసాత (యనగా చంద్రసాతకర్ణి) యనురాజుయొక్క శాసనము. ఇది ప్రాకృతభాషలోనున్నది. త్వరలో ప్రచురింపబడును, ఈతిప్పపైభాగమును పరిసరములను పరీక్షచేసినమీదట నిచ్చట నొకబౌద్ధస్తూప ముండియుండవలెనని మాకు నమ్మకము పొడమెను. ఈప్రదేశమును త్రవ్వించి పరీక్షలుచేయించుటకు కావలసినప్రయత్నములను శ్రీకృష్ణశాస్త్రిగా రిదివరకే సలిపియున్నారు. దీనిఫలమును త్వరలోననే మనము వినగలుగుదుము.

మనదేశమున నిట్టిపురాతనప్రదేశములును తత్సంబంధమైనశాసనములును ననేకములు యింకను సంపాదింపబడి పరీక్షకావలసియున్నవి. వీటిసంపాదనకున్ను పరీక్షకున్ను కావలసిన జనసామగ్రియును ధనసామగ్రియును యిపుడున్నయవి చాలవు. సర్కారువారును దేశాభిమానులును వీనియెడ యెక్కువ శ్రద్ధవహింతురని మానమ్మిక. అంతవరకును సమగ్రమైన శాసనపరిశోధన

పూర్తియై యందుమూలమున దేశపుపూర్వ చరిత్ర వెలువడజాలదు. చదువుకొనినవారుకూడ కొందఱు శాసనశాఖవారి వార్షికనివేదికలను చదువకయే వారు ప్రతిసంవత్సరము జరిగించు పరిశోధనలను గమనించకయే యీశాఖవారిమీఁద యసూయలను వెలిపుచ్చుకొనుచున్నారు. ఇది న్యాయమును కాదు; సమంజస మంతకుమునుపే కాదు. దేశములోని కొన్నినూతనపత్రికల సంపాదకులుకూడ యీయసూయాదుర్గంధము నాఘ్రాణించి దాని వలన యీశాఖవారికార్యక్రమమును లెస్సగ విచారించకయే వారిని నిందించుట దేశాభిమానఘోషణమ్మనిమెంచుచున్నారు. అట్టివారికిట్టుసేయుట దేశసేవ కాజాలదనియు, దురభిప్రాయములను తొందరపడి తమపత్రికల వలన వెదజల్లుటచేత వారుసత్యమునకు హానియొనర్చువారగుచున్నారనియు హెచ్చరిక నిచ్చుచు యీవ్యాసము నింతటితో ముగియించుచున్నారము.

ఆత్మానందము

కలచవీడు వేంకట రమణాచార్యులు గారు

ప్రాగ్దిశాకాంత వెల్వెలబాఱకుండ
తూరుపున్జుక్క మింటికి బ్రాకకుండ
ప్రాణపతితన్మయత్వంబు బాయకుండ
నిదురమేల్కాంచి విభునిగాంచెదను గనుల.

"కాల్యముల్దీర్చి, కుంకుమాంకమువహించి,
ముఖము కళలీన, నిదురను బుచ్చి వచ్చు
వల్లభుని పాదములయందు వ్రాలిలేచు
నపుడు, నన్బొందుపారవశ్యము దలంప
విప్రలంభంబునను గాంచు వెలదిలేదు.

"అత్తమామలు, మఱదులు, నాడుబిడ్డ
లాత్మశయ్యల వీడుటకన్న మున్న,
ఇంట బనులెల్లదీర్చి, వారిచ్చుదీవ
నలకు బాత్రతనొందు టానందమరయ!

"నాథుడుదయాన లేచి, స్నానంబుజేయు
వేళ, నీరిచ్చి పిండితో వీపుదోము
భాగ్యమబ్బినకాంత యీశ్వరునిబట్టి
స్నానమాడించు భక్తునానందమందు.

"అత్తమామలు విభునికి, నుత్తమోత్త
మంపుదైవంబు లగుట, లేమకు సతంబు,
వారిసేవల మించు శుభంబులేదు,
వారినిరసించుకంటె పాపంబులేదు.

"విభునిపాదములంటి సేవించువేళ,
జలకమాడించుటాదిసేవల బొనర్చు
వేళ, రుచ్యవస్తువు దినుపించువేళ,
అంచుననునిల్చి తమలనుందించువేళ,
పాదములనంటి శయనించు భవ్యవేళ,
మల్లెమొగ్గల పలువిచ్చిమాటలాడు
రమ్యతరవేళ, ప్రాణమర్థంబెకాక,
యన్నిమించెడు నాత్మయే యధిప! నీకు
నర్పణమొనర్చితిని విభుడైననీవె,
ప్రేమబెంచినతల్లి దండ్రియునునీవె,
కరుణ ముక్తి మార్గముజూపు గురువవీవె
యంతయేకాదు, యీసృష్టికంతకాది
కారణంబగు నపరావతారమీవె,
నినువినా తల్లిలేదు తండ్రియునులేదు
నినువినా గుర్వు దైవము న్లేడటంచు,
నిష్ఠగూర్చుండి భర్తధ్యానించి తన్మ
యతనుజెందెడు నానందమంతె చాలు
వలదు తత్పరసౌఖ్య మేపాటిదైన.

డాక్టరు అప్పాద్వేదుల లక్ష్మీనారాయణ గారు, ఎమ్. ఏ., ఎఫ్. యమ్. యు.

మహారాజశ్రీ అప్పాద్వేదుల లక్ష్మీనారాయణగారు, విజయనగరములోని మహారాజావారి కళాశాలయందు పదార్థ విజ్ఞాన శాస్త్రోపాధ్యాయులలో ప్రధానులు. పదార్థ విజ్ఞానశాస్త్రమందు నూతనములగు విషయములను కనిపెట్టినందులకై, కొలదికాలము క్రిందట మదరాసు విశ్వవిద్యాలయమువారు లక్ష్మీనారాయణగారికి డాక్టర్ ఆఫ్ సైన్సు (Doctor of Science) అను బిరుదమునొసంగి గౌరవించిరి. ఇట్టి గౌరవము సాధారణముగా లభింపదు. విశ్వవిద్యాలయమువారు ఇదివర కొక్కరికి మాత్రమే ఈబిరుదమునిచ్చియున్నారు. లక్ష్మీనారాయణగారు రెండవవారు. లక్ష్మీనారాయణగారిట్టి గౌరవమును పొందుటవలన ఆంధ్రదేశమునకు మిక్కిలిగౌరవమని చెప్ప నక్కరలేదు. ఆంధ్రులందరును గర్వపడవలసిన సమయమిదియే.

గోదావరి మండల మందలి సుప్రసిద్ధమగు కోనసీమలోని ముక్కామల యను గ్రామము లక్ష్మీనారాయణగారి జన్మస్థానము. ఈయన తండ్రిగారు శ్రోత్రియులు. కృష్ణ యజుర్వేదములో క్రమాంతస్వాధ్యాయవేత్త. లక్ష్మీనారాయణగారు యఫ్.ఏ.తరగతులు కాకినాడలోని పిఠాపుర రాజావారి కళాశాలలో జదివిరి. తరువాత, అనగా 1911-1912 సంవత్సరములలో రాజమహేంద్రవరములోని దొరతనమువారి కళాశాలలో బి. ఏ. తరగతులలో జదివిరి. ఈ రెండేండ్లలోనే పదార్థ విజ్ఞానశాస్త్ర మభ్యసించుట ప్రారంభమైనదని చెప్పవచ్చును. ఈశాస్త్రమును ఈయన రావుసాహెబు. పి. రాజగోపాల అయ్యరుగారి వద్దనభ్యసించిరి. వారు ఈయనయెడల మిక్కిలి దయగలిగి కావలసిన సాహాయ్యము చేయుచుండెడివారు. 1912 లో పట్టపరీక్షయందు తేరి, ఆసంవత్సరముననే జూలై మాసములో రాజమహేంద్రవర కళాలాలలో చిన్న ఉపాధ్యాయుడు(Demonstrator)గా, లక్ష్మీనారాయణగారు నియమింపబడిరి. మొదటినుండియు పదార్థ విజ్ఞానశాస్త్రమందుగల ఆసక్తిచేతను, వారి గురువులగు అయ్యరుగారి సహాయముచేతను లక్ష్మీనారాయణగారు 1914లో యమ్. ఏ. పరీక్షయం దుత్తీర్ణుడయ్యెను. తరువాత రాజమహేంద్రవర కళాశాలను వదలివిజయనగరమహారాజావారి కళాశాలలో పదార్థవిజ్ఞాన శాస్త్రోపాధ్యాయుడుగా నియమింపబడెను. నాటినుండియు శాస్త్రమందలి-దీక్షను వదలక ఆసక్తిని గోల్పోక, పట్టుదలతోను, అభిమానముతోను. శాస్త్రమున వ్యాసంగము జేయుచునే యుండెను.

ఇది యిటులుండగా, ఇండియా దేశమందలి శాస్త్రజ్ఞులందరును, సంవత్సరమున కొకసారి ఒకపట్టణమందు సమావేశమై వారివారి శాస్త్రములలో వారు వారు వ్యాసంగముచేసి కనిపెట్టిన నూతన విషయములను గురించి సంప్రతించు కొనుటకై ఒక మహాసభను స్థాపనచేసి కలసికొనుచుండు వాడుక కొద్ది సంవత్సరములనుండి ఏర్పాటైనది. ఆసంఘమందు లక్ష్మీనారాయణగారు ఒక సభ్యులుగాజేరిరి. ప్రతి సంవత్సరము శ్రమయని యాలోచింపక ఆ మహాసభకు (Indian Science Congress) పోవుచుండిరి. ఆసభలలో జరుగు చర్చలను బాగుగా గుర్తించి, పదార్థ విజ్ఞానశాస్త్రమం దొక ముఖ్యమగు శాఖలో తనబుద్ధిని ప్రవేశపెట్టి, అందు, దేశ దేశములవారు పోవు పోకడలను తెలసికొని, సారాంశముల నన్నిటిని చక్కగ గ్రహించి దానియందు కొంత పరిశ్రమచేయ మొదలిడిరి. అందులకు కావలసిన సాధన సామగ్రులు, అనగా విలువగల యంత్రములు మొదలైనవి శ్రీవిజయనగర సంస్థానమువారి దయవలన ఇంగ్లాండు మొదలగు దేశములనుండి తెప్పించుకొని తన తోడియుపాధ్యాయులగు, గున్నయ్య, సుబ్రహ్మణ్యముగార్ల సాహాయ్యముచేత, పనిసాగించుకొనుచు వచ్చిరి. ఆయనచేసిన కృషి ఫలింపసాగెను. సాధకమువలన పనులు సమకూరునుగదా! ఇదివర కెన్నడును శాస్త్రమందులేని అనేక నూతన విషయములను, శాస్త్రజ్ఞుల మహాసభయందు లక్ష్మీనారాయణగారు వ్యక్తపరచుచు వచ్చిరి. ఇంతియకాక ఇంగ్లాండునందును, అమెరికాయందును, మిక్కిలి పేరుచెందిన శాస్త్రవిషయిక పత్రికలలో (Philosobical Magazine, Nature, Physical Review etc.) నూతనాంశముల గురించిన వ్యాసములను వెలువరింపసాగిరి. అవి శాస్త్రజ్ఞులందరి దృక్పథమునబడి వారిగౌరవమునకు పాత్రములగుటచేత లక్ష్మీనారాయణగారికి ధైర్యమును, హెచ్చరికయును వృద్ధిపొందెను. యీయన కనిపెట్టిన విషయములన్నిటిలో ప్రధానమగు విషయమును గురించి కొంత ముచ్చటించెదను.

భౌతికశాస్త్రమునకును, రసాయన శాస్త్రమునకును మూలమైన విషయమొకటిగలదు. దానిని (Atomic Theory) అందురు. అణువాద మనవచ్చును. స్థూలపదార్థములు స్వతంత్రములైనవి కొన్నిగలవు. వాటి కేమియును మార్పులేదు. అవి యనేకరీతుల మార్పుజెంది, కూడుకొని, అనేక వికారములను, జెందుచున్నవి. ఈస్వతంత్రమగు పదార్థములను యలిమెన్ట్సు (Elemeuts) అందురు. ఇవి అణువుల (Atoms) యొక్క సముదాయములు. ఎన్ని యలిమెన్ట్సుగలవో అన్ని విధములగు ఏటములును గలవు. ఒక్కొక్క ఏటమునకు ఒక్కొక్క వ్యక్తిగలదు. ఈఏటములు కంటికి గానరావు. ఎట్టి దుర్భిణి యంత్రమువలనను (Powerful microscope) గోచరింపవు. మిక్కిలి సున్నితములగు త్రాసులలోకూడ తూచుటకు వీలులేని చిన్న ధూళిరేణువులో సుమారు 10, 000 కోట్ల కోట్లు ఏటములుండునని శాస్త్రజ్ఞులు నిర్ణయించియున్నారు. అట్టి ఏట

ముయొక్క స్వరూపము బుద్ధిచేతకూడ నాలోచించుటకు దుస్సాధ్యమై యున్నది. అట్టి ఏటములో ఇంకను చిన్నవియగు యలక్ట్రానులుగలవు. అవి సెకండుకు 98, 000 మైళ్లచొప్పున యేటముయొక్క గర్భమందు విహరించు చున్నవట. ఒక్కొక్కయేటములో నొకటి మొదలు 92 వరకు యెలక్ట్రానులుండునట. వాటియొక్క సమావేశము, వాటియొక్క సంఖ్యయే ఆ ఏటముయొక్క స్వతంత్రవ్యక్తికి మూలాధారములట. అట్టి అణువుయొక్క గర్భమందు సూర్యుని చుట్టును సంచరించు గ్రహములవలె నియమము నతిక్రమింపక యెలక్ట్రానులు సంచరించు చున్నవట. యేమి యాశ్చర్యము? యెంతటి సూక్ష్మములు? కాని యెంతటి దీక్ష? యెంతటి యమము? యేమిభగవంతుని యేర్పాటు? యెటుల సూర్యాదిగోళములు తమతమ గతులను నియమము తప్పక పొందుచున్నవో, అటులనే అతి సూక్ష్మములగు అణువులలో నిర్మింపబడిన ఎలక్ట్రానులు కూడ (పరమాణువులలో) చిత్రముగ పొందుచున్నది. ఈయెలక్ట్రానుల సంఖ్యను బట్టియు వాటి వాటి క్షేత్రములగు సమావేశముల బట్టియు బంగారమునందలి ఏటమునకును వెండియందలి ఏటమునకును గలభేదము పుట్టుచున్నదని చెప్పి యుంటినిగదా! ఈనూతనోద్దేశములను మొట్టమొదట శాస్త్రప్రవేశము నందు బెట్టిన మహా పురుషుడు నీల్ బోహర్ (Nell Bohr) అను యువకుడు. ఈతడు కోపెన్ హేగన్ పురవాస్తవ్యుడు. నిరుపమాన ప్రతిభాశాలి. ఈయన ననుసరించి ప్రతిభావంతులగు ననేకులు శాస్త్రజ్ఞను ఈ అణుపరమాణు వాదములలో మిక్కిలి క్లిష్టములగు విషయములను పరిశీలించి జ్ఞాన దీపమునకు నూతన కళలను కల్పించుచున్నారు. అట్టివారికి గలిగిన ముఖ్యమగు నొకసందేహమును దీర్చి మన లక్ష్మీనారాయణగారు కృతార్థులైరి. ఇంకనెన్నియో తెలియవలసివిషయము లీవాదమున నున్నవి. వాటిలో కొన్నింటినైన తెలిసికొని ప్రపంచమునకు వెల్లడి చేయగలుగుభాగ్యము లక్ష్మీనారాయణ గారికి గలుగుగాక యని మనము కోరుచుండవలెను.

లక్ష్మీనారాయణగారివంటి వారము కావలెనని ఆంధ్ర యువకులుత్సహించెదరుగాక! పట్టపరీక్షలలో కృతార్థులై ఉపాధ్యాయత్వమును బొందినవారందరును తమ తమ చదువులకు స్వస్తి చెప్పక తమకు అభిమానముగల యొకవిషయమందు క్రమవృద్ధిగ వ్యాసంగముజేసి పట్టుదలతోను నమ్మికతోను, ఋజుమార్గమునను పనిచేసినచో తప్పక నూతన విషయములు కొద్దిగనో గొప్పగనో గోచరింపక తప్పదనువిషయము మనలక్ష్మీరాయణగారిని జూచి ముఖ్యముగ గ్రహింపతగిన విషయమని నాకు తోచుచున్నది.

లక్ష్మీనారాయణగారిపుడు విజయనగరమహారాజావారి (Researdh Laboratories) శాస్త్రపరిశోధనాగారముల మీద పెత్తనమును బొందిరని వినుటకెంతయు సంతసించుచున్నాను. యిది మంచి శుభసూచకము. ఆయనకు మిక్కిలి ప్రోత్సాహకరము. ఆయన వంటివారు మన యువకులలో నింకనెందరో బయలుదేరగలరను దృఢవిశ్వాసము నాకుగలదు. లక్ష్మీనారాయణగారి కిప్పుడుజరిగిన సన్మానము రాబోవుసన్మానముల నింకెన్నిటినో సూచించు చున్నదని నమ్ముచున్నాను. ఇట్టి నూతనాంశముల గనిపెట్టుశక్తియుక్తులు, భగవంతుని దయవలన చిరకాలము ఆయనకు గలుగుగాక యనికోరుచున్నాను.

విస్సాఅప్పారావు,

రాజమహేంద్రవరము. 18-3-24.—శారద.

అమృతాంజనము

సకలవిధములగు నొప్పులకును సంజీవివంటిది

వెల సీసా 1-కి 0-10-0. అన్నిచోట్లను దొరకును

బొంబాయి అమృతాంజనము డిపో మద్రాసు

శబరీనిరీక్షణము

కొణిదెన బాలకృష్ణయ్యగారు

ఏఱుకుల పిల్లఁగాంచఁజన నెబ్బెఱికంబుగదాయటంచు, నే
తెఱువునుబట్టిపోయెదొ కదే; ననుడాయకఁ జన్నిరామ! నీ
కొఱకుఁగ దారిఁగాచి, యడు గో, యిడుగోననుఁగన్నతండ్రి ద
గ్గఱకిదెవచ్చెఁ జూతమనెకాతలపోయుదు, నెన్నోనాళ్లుగన్.

ఉ. మేలిమితోడ నొండొకరిమించి నుతించెడి యోగులట్ల, నేఁ
జాలను యున్నయట్ల నిను సన్నుతిసేయఁగరామచంద్ర! యీ
కేలుగవన్ గదించి తలఁ గీకరబాకరబాసతోడ, నా
పోలినయట్లపాడి, నిను బూజయొనర్చెద నో జగత్ప్రభూ! ౨

ఉ. మాసినచింకిచీర, కసుమాలపుజాతి, ధరించుసొమ్ములా
పూసలపేర్లు, రూపుఁ దలపోయఁగఁ జీదరపుట్టు, నిట్టి నా
వేసముఁజూడ రోఁతయని వెళ్లకు మోరఘువీర! నాదుపే
రాసఁదలంచి డగ్గఱి దయామతి దర్శనమిచ్చి కావవే. ౩

సీ. మునిపంటనొక్కి తీయనిరకంబులనేఱి, పంచియుంచితి మావిపండ్లు రామ!
రుచిఁజూచి వెదకి నేర్పుగఁదెచ్చి దాఁచితి, పండఁబాఱు ననంటిపండ్లు రామ!
చవులెఱింగి పొలాన సాధించి తెచ్చితి, బాగమాఁగిన రేఁగుపండ్లు రామ!
ఒకగింజఁదిని మఱియుంచితిఁ బదిలానఁ, బక్వంపు దానిమ్మపండ్లు రామ!
గీ. ఇవ్వియేకాదు; కాయ లింకెన్నియేని, వేయురీతుల నాడాడ వెదకివెదకి
తెచ్చి; యిలునింపినీకుఁగాఁ దెన్నుగాచి, చూచునాగోల రామయ్య! చూడవయ్య!

చ. కనులకువిందుగూర్చుచును కమ్మనివాసనఁబొల్చు పూవులన్
గని; చిగురాకుజొంపములఁగాంచియుఁ; బూలఁజిగుళ్లఁదెచ్చి రా
ముని నిటఁబూజసేతు నిట ముచ్చటగాఁ బవళింపఁజేతు, నం
చును మది నాకు నేనెయనుచున్ దలపోయుచునుంటిగా దొరా! ౫

ఉ. నీలఁపుమబ్బుగుంపులను నింగిఁ గనుంగొని, కాననంబులోఁ
జాలుగ నిల్చి చీఁకటులెసంగెడి కానుగుచెట్లఁజూచి, నా
యేలిక రామదేవుఁ డిటులేకద నల్లనిమేనిచాయతోఁ
గ్రాలునటయ్యరే! యతనిఁ గాంచెద నెప్పుడటంచు నెంచెదన్. ౬

చ. అలసటఁదీర్చి, పండ్లఁదనివారఁగ నీకుఁ దినంగఁబెట్టి, నా
కులమును నన్నుఁగూడఁ బలుకూరిమి మంచిగఁజేయుమంచు నీ
చెలువగు చిన్నిపాదములఁ జేర్చితలన్; మదిఁదోఁచినట్టి మే
ల్పలుకుల నిన్నుఁబాడఁగఁ దలంచితి; నాయన! రామ! రాఁగదే. ౭

సీ. చిన్నారియడుగుల చెలువెంతకందెనో, యడవిబాటలనీవు నడచుచుండఁ
జెలువలతలకట్టు సీతమ్మకానలో, నడయాడఁ దానెంత బడలెనొక్కొ
గొనములప్రోవు నీ కూర్చులక్ష్మణుఁడెంత, యలసెనో పయనంబు సలుపలేక
ననలచందంబుఁగాదను మీతనువు లెంత, వాడియుండెనొ తొంటిపోడిమిసెడి
గీ. ఎట్టులో కష్టమనక నాయింటికడకు, వచ్చితిరయేని, యున్నంతవఱకు మీకు
నోగిరము నీరు నిచ్చి నాయోపినంత, యలతఁదీర్చెద రమ్ము మాయయ్య కాన. ౮

మ. కలిమో, గంజియొ, నాకుఁగల్గినటుగాక న్నీకు బెట్టంగఁ దేఁ
గఁనే కమ్మనిపిండివంటలను, శాకవ్రాతముల్ రామ! పె
ద్దలకెందేనియు భక్తియే ఘనముగాదా? కల్మికంటెన్, దయా
కలనన్ నన్గనరావదేలను పరాకా? తండ్రి! యెన్నాళ్లకున్. ౯
మ. పొరబాటొక్కటిలేదు నావలన నెప్డున్ నిన్నె సేవింపనా
కరయుగ్మంబును గాన్కఁజేసితి నిదే కన్గొమ్ము, మున్ముందె మ
ద్గురుఁ డెన్నో భవదీయసత్కథల నాకున్ జెప్పె నోజానకీ
వర, యింకైనను సందియంబు విడలేవా! రావ! రక్షింపవా! ౧౦
ఉ. కొంచెముకాలముండి యెటకోచనుభాగ్యము లేదు మాకు ని
శ్చంచలమై వనేందిర యొసంగెడిఁ దాను సమస్తసంపదల్
గొంచక వాటితోడ నొడగూర్తుము యాకొని వేళలందు మా
పంచలఁజేరు నర్థుల కుపాయనముల్ రఘురామ! నిచ్చలున్. ౧౧
మ. ఇలుసింగారముచేసినాను నిను నెంతేబత్తిఁ బూజింపఁ బూ
వులతోఁబుట్టలు నింపినాను ఇదె యాపోవంగఁ బోసేయఁ బం
డులనెన్నింటినో దాఁచినాను; ఇటునేఁడో రేపొ వేంచేయఁ గ
న్నుల నిన్జూడఁగవేచినాను; ప్రణతింతున్ రామ! విచ్చేయుమా. ౧౨
సీ. కోటిబ్రాహ్మణులను కొల్లగామృష్టాన్న, మారగింపఁగఁజేసి నట్టిఫలము
లీలనావులుకోట్లు లేఁగదూడలతోడ, సజ్జనులకునీగి సలుపుఫలము
పెక్కుఱఁగన్నెలఁ బేర్మిసింగారించి, పాత్రులకిచ్చు నపారఫలము
పండినపొలముల నిండుపర్వములందు, యోగ్యులకిడుదాన నొప్పుఫలము
గీ. "మచ్చలేనట్టి చిత్తాన మంచిబత్తి తోడ నీచేత నొకచిన్నితులసిదళము
నిడిన గల్గు" నటంచు నేనెదనెఱింగి కాంక్షఁజేసితి శ్రీరామ కదలిరమ్మ. ౧౩
మ. అదెయేదో నినదంబు వీనులకువిందై నన్నుఁ దాఁ బిల్చుచు
న్నది "యోసీ!శబరీ! తరించితివి ధన్యత్వంబుఁ గైకొంటి వ
ల్లదె శ్రీరాముఁడు నిన్నుడాసె నిఁకనేలాభ్రాంతి నీ" కంచు నేఁ
డిదియేమో విననయ్యె; దాశరథి యేఁడీ? నాసమీపంబునన్. ౧౪
మ. కనఁగా దూరమునందు, నీలఁపుశలాకన్బోలి యొప్పారె ప్ర
క్కన బంగారఁపుఁజాయతోడ నెదియో క్రాలంగ నేనున్న ది
క్కునకే యంతకు నంత దాపగుచు నేగున్దేరె; నన్గన్న నా
యనయున్, లక్ష్మణుఁడౌదు రేమొ; కలదే యాభాగ్య మిప్పేదకున్. ౧౫
మ. అగు నాదేవుఁడు రామచంద్రుఁడె నిజంబయ్యెన్ నిదానించి చూ
డఁగ నాస్వామికి ముద్దుతమ్ముఁడదె దండ న్బొల్చుచున్నాఁడు నె
మ్మొగముల్వాడఁగఁ గాళ్లుకందఁగ శ్రమమ్మున్ సైఁచి వారెట్లో న
న్నుఁ గనంగా నిటవచ్చుచుండిరిఁక నా నోముల్ఫలించెన్గదా! ౧౬

శ్రీరామ సాక్షాత్కారము

మ. భళిరే! కంటినిగంటి సాధులను గాపాడంగ నిక్కానకున్
బలుపాట్లన్బడి వచ్చు రాఘవుని శ్రీ పాదంబుల న్నేఁడు నా
తలఁపు ల్పండెఁ గృతార్థనైతి నికఁ జింతందక్కి సేవింతుఁ బం
డులనర్పింతును మోడ్పుఁగేలవినుతింతున్ రామచంద్రప్రభున్.

అష్టాదశ పురాణములు

శ్రీ. దై. కోటీశ్వరశర్మ శాస్త్రి గారు

కర్మభూమియగు ఈ భరతఖండమునందు బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులను నాల్గు ప్రధానవర్ణములు సృష్ట్యాదినుండి యేర్పడియున్నవి. ఆయావర్ణములకు నియమింపఁబడిన ఆచారవ్యవహారాది సకలవిషయములను పరమేశ్వరుఁడే స్వయముగ నేర్పఱిచి సృష్ట్యాదియందు హిరణ్యగర్భున కుపదేశించెను. అవియే వేదములనంబడుచున్నవి. అట్టి వేదములయర్థమును గ్రహించుటకు సాధనభూతముగా శ్రీ మహావిష్ణువే స్వయముగ వ్యాసమహర్షి రూపమున నవతరించి అల్పాయుష్కులును, అల్పమేధగలవారలును అగువారికి గూడ సుబోధమగునటులు వేదములను జక్కఁగా విభజించి లోకమునందు వ్యాపింపఁ జేయుటచేత వేదవ్యాసుఁడనఁ బ్రసిద్ధిని వహించుచున్నాఁడు. అట్టి వేదార్థమును సర్వసాధారణముగఁ దెలుపునవియును; సృష్ట్యాదినుండి సదాచారము, సత్ప్రవర్తనము, వితరణము, శౌర్యము, గాంభీర్యము, సత్యవాక్యము, మాతాపితృభ్రాతృభక్తి, సత్పరిపాలనము మున్నగు సద్గుణములచేత వన్నెకెక్కి యశశ్శరీరులయినట్టియు అనుకరణీయచరితులయినట్టియు మహాత్ముల యొక్క సచ్చరిత్రములకు అద్దమువంటివియును అగు అష్టాదశ పురాణములనుగూడ వేదవ్యాస మహర్షియే రచించి జగంబున కెంతయో యుపకారము సల్పియున్నాఁడు. నానావిధపుణ్యతీర్థముల వివరణము, వ్రతోపవాసాదినియమములు, ధర్మశాస్త్రచర్చలు, రత్న, సాముద్రిక, జ్యోతిష, భూగోళ, ఖగోళ, సంగీత, వైద్య, యుద్ధవ్యూహాది, శాస్త్రములకు సంబంధించిన సకలవిషయములును, అధికారతారతమ్యము ననుసరించి యుపదేశింపఁబడిన నానావిధ దేవతోపాసనలును, సాంఖ్యయోగాది శాస్త్రరహస్యములును వివిధోపాయములచేత వీనియందుఁ జేర్కొనఁబడినవి. ఇట్టి పురాణములన్నిటిని ఆంధ్రభాషయందు సరళమయిన వచనముగ రచించి ప్రచురించినఁగాని మనపూర్వుల యథార్థస్థితిని అందరెఱుంగఁజాలరు. అట్టియూహను మనయాంధ్ర దేశీయులగు విద్వాంసులకు భగవానుఁడు కలుగఁజేయుఁగాక. ప్రస్తుతమున్న సంగ్రహముగ ౧౮ పురాణములమాత్రము గూర్చి యొకింత ఇట వ్రాయుచున్నాఁడను.

అష్టాదశ పురాణసంగ్రహ వివరణము

౧. బ్రహ్మపురాణము

అష్టాదశపురాణములలోపల బ్రహ్మపురాణము మొదటిదని ౧౮ పురాణము లంగీకరించినవి. శ్లోకసంఖ్య, ౧౦౦౦౦. మత్స్యపురాణము ౧౩ వేల శ్లోకసంఖ్యయనియు, అగ్ని పురాణము ౨౫ వేల శ్లోకసంఖ్యయనియు చెప్పుచున్నవి. ఈ పురాణమునందు దాదాపు ౮ వేల శ్లోకసంఖ్యగలగోదావరీమాహాత్మ్యము గలదు. వేంకటేశ్వర ప్రెస్సువారు గోదావరీమాహాత్మ్యమును ప్రత్యేకముగ ముద్రించిరి. ఆనందాశ్రమసిరీసు, పునా, వారి ముద్రణమునందు ౨౮ వ అధ్యాయమునుండి గోదావరీమాహాత్మ్యము ప్రారంభింపఁబడినది. ఈరెండుముద్రణములందు గల శ్లోకసంఖ్య దాదాపు ౧౩ వేలకు పైఁగాఁ గలదు. లక్నోయందు ముద్రించిన బ్రహ్మపురాణమునందు గోదావరీమాహాత్మ్యమే లేదు. ఐతరేయబ్రాహ్మణము, శతపథబ్రాహ్మణము, బృహద్దేవత మున్నగు వైదికగ్రంథములందుగల ఆఖ్యాయిక లనేకములు అతిప్రాచీన వైదికభాషయందే ఇందు గనంబడుచున్నవి. మహాభారతమునందును, విష్ణుపురాణమునందును ఈపురాణమునందుగల కొన్ని శ్లోకము లట్లే గ్రహింపబడియున్నవి.

ఆంధ్రీకరణము:—ఇంతవఱ కెవ్వరును యీపురాణమును గద్యయందుగాని పద్యములందుగాని ఆంధ్రీకరించియుండలేదు. 'బ్రహ్మపురాణ విమర్శము' అనుపేర సుమారు ౧౦ సం. క్రిందట నేను ౮౦ పుటలు గల చిన్నగ్రంథమునుమాత్రము ప్రకటించితిని.

౨. పద్మపురాణము

ఈపురాణమును అష్టాదశపురాణములలో రెండవపురాణమునుగా ౧౮ అంగీకరించినవి. కాని స్కాందపురాణముమాత్ర మేలకో ఈపురాణమును అష్టాదశపురాణములలో చేర్చలేదు. శ్లోకసంఖ్యమాత్రము ౫౫ వేలు అని పురాణములన్నియు అంగీకరించినవి.

సృష్టిఖండము, భూమిఖండము, స్వర్గఖండము, పాతాళఖండము, ఉత్తరఖండము అని ౫ ఖండములిందు గలవు. ఈపురాణము దేశభేదములనుబట్టి భిన్నభిన్నముగ కొన్ని విషయములందు చూపట్టుచున్నది. కాళిదాసోపజ్ఞమని మనమూహించుచున్న అభిజ్ఞానశాకుంతలమునందలి దుర్వాసునియొక్క శాపవృత్తాంత మీ పురాణమునందుఁ జెప్పఁబడియున్నది. పాతాళఖండమునందుఁగల రామాశ్వమేధ పర్వమునందు వాల్మీకి రామాయణగ్రంథముయొక్క సారమంతయుఁ జెప్పఁబడియున్నది. కానిఅచ్చట బాలకాండమునుగూర్చిన వివరమంతయుఁ జెప్పి ఆ బాలకాండమునందే అయోధ్యాకాండమునందుఁగల విషయమునుగూడవివరించి అరణ్యకాండమునందలి విషయమును బరామర్శించినాఁడు. ఈవిషయమును సావధానముగ విద్వాంసులు విమర్శించుట యుక్తము.

ఆంధ్రీకరణము:—శ్రీనాథకవి సార్వభౌముని పితామహుఁడగు కమలనాభామాత్యుఁడు (౧౩ శక శతాబ్దియందున్నవాఁడు)ఆంధ్రీ

కరించినట్లుల ప్రసిద్ధిగలదు గాని గ్రంథము లభింపదు. ఉత్తరఖండము నుమాత్రము మడికిసింగన (౧౪ వ శతాబ్దమునందున్నవాఁడు) తెనిఁగించెను. ముద్రితము లభించును.

౩. విష్ణుపురాణము

ఈపురాణము పురాణములలో అతిప్రాచీనమైనదనియు, దీనియందు ప్రక్షిప్తభాగములు లేవనియుఆంగ్ల విద్వాంసులయభిప్రాయము.

ఈపురాణము పూర్వోత్తరభాగద్వయములు గలిగి ౨౩ వేల శ్లోకసంఖ్య కలిగియున్నది. దాదాపు ౭ వేల శ్లోకములుగల ౬ అంశములుగల గ్రంథమే మొనమొన్నటివరకు ముద్రితమయి లభ్యమగుచుండెను. శ్రీధర విష్ణుచిత్తీయ వ్యాఖ్యానములతో ఆంధ్రాక్షరములందును నాగరాక్షరములందున్న ఈపురాణము ముద్రితమయియున్నది. దాదాపు ౧౬ వేలశ్లోకసంఖ్యగల విష్ణుధర్మోత్తరగ్రంథమును అతిప్రయాసముచేత సంపాదించి వేంకటేశ్వరప్రెస్సు బొంబాయివారు ముద్రించిరి. బ్రహ్మగుప్తుఁడను జ్యోతిషశాస్త్రజ్ఞుఁడు తన జ్యోతిషశాస్త్రపద్ధతిని విష్ణుధర్మోత్తరపురాణమునుండి సంగ్రహించినట్లుల ఐతిహ్యము గలదు. శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవారు విష్ణుపురాణమనియు, విష్ణుధర్మోత్తరమనియు వేర్వేఱుగ గ్రహించినను నారదపురాణమునందుఁగల విష్ణుపురాణసూచియందు విష్ణుధర్మోత్తరముకూడ విష్ణుపురాణాంతర్గతమేయని చెప్పఁబడియున్నది. అన్ని పురాణములయందు విష్ణుపురాణశ్లోకసంఖ్య ౨౩ వేలని ఏకగ్రీవముగ చెప్పఁబడియుండుటచేత ఇదియే యుక్తమని తలంచుచున్నాఁడను.

ఆంధ్రీకరణము:—వెన్నెలకంటి సూరన (౧౬ శతాబ్ది) పద్యకావ్యముగను, దాసకవి తుపాకుల అనంతభూపాలుఁడు వచనముగను ఆంధ్రీకరించిరి. మొదటి ౬ అంశములను మాత్రమే వీరు ఆంధ్రీకరించిరి.

౪. వాయు లేక, శివపురాణము

ఈ పురాణవిషయమునుగూర్చి మతభేదము చాలగలదు. కొందఱు శైవపురాణమన్నను వాయుపురాణమన్నను ఒకటియేయని భావించుచున్నారు. విష్ణు, పద్మ, మార్కండేయ, కూర్మ, వరాహ, లింగ, బ్రహ్మవైవర్త, భాగవత, స్కాందపురాణములు శైవపురాణమును ౧౮ పురాణములలో నొకటియని పరిగణించినవి. దేవీభాగవత, మత్స్య, నారదపురాణములు 'వాయు'పురాణము ౧౮ పురాణములలో నొకటియని పరిగణించినవి. వాయుపురాణాంతర్గతమగు రేవా మాహాత్మ్యమునందీపురాణమునుగూర్చి వివరించుచు, వాయుప్రోక్తమగుటచేత వాయుపురాణమనియు, శివమహిమాప్రతిపాదకమగుటచేత శైవపురాణమనియు,ఈపురాణశ్లోకసంఖ్య, ౨౪ వేలనియుచెప్పఁబడియున్నది. వాయుపురాణమనియు, శైవపురాణమనియు, పేర్లతో వేర్వేఱుగ నాగరాక్షరములందు ముద్రింపఁబడియున్న గ్రంథములందు నారదపురాణమునందుఁగల పురాణసూచియందు చెప్పినవిధముగ సకల లక్షణములు సరిపోవుటలేదు. పూర్వభాగముమాత్రమే ఇప్పుడు ముద్రింపఁబడియున్నదనియు కొందఱు విమర్శకులు తలంచుచున్నారు.

ఆంధ్రీకరణము:—బద్దెపూడి పెద్దయ్య. (౧౭ శతాబ్ది.)

౫ శ్రీమద్భాగవతము

శ్రీమద్భాగవతము లేక విష్ణుభాగవతము, దేవీభాగవతము, అని రెండుగా భాగవత గ్రంథములు లోకమునందు వ్యాప్తిచెందియున్నవి. చిరకాలమునుండి విష్ణుభాగవతము అష్టాదశపురాణాంతర్గతమని వైష్ణవులును, దేవీభాగవతమే అష్టాదశపురాణాంతర్గతమని శైవులును శాక్తేయులును వాదించుచుఁ దమతమ మతమును సమర్థించుచు యుక్తిప్రయుక్తుల నుదహరించి గ్రంథములనుగూడ వ్రాసియున్నారు.

ఈవివాదము నవకాశముచేసికొని దయానందసరస్వతీ ప్రభృతులు విష్ణుభాగవతము ఆర్షేయమేకాదనియు ౧౧ వ శతాబ్దియందలి బోపదేవుఁడను పండితుఁడే యావిష్ణుభాగవతమును రచించి గ్రంథప్రశస్తికై వ్యాసకృతమని చెప్పెననియు చెప్ప మొదలిడిరి. కాని వారి వాక్యములన్నియు ప్రత్యక్షప్రమాణవిరుద్ధములు. అష్టాదశ మహాపురాణాంతర్గతము దేవీభాగవతమా? లేక విష్ణుభాగవతమా? యని పూర్వులు సంశయించిరి. కాని రెండు భాగవతములు ఆర్షేయములే యనువిషయమునందుఁ బ్రాచీనపండితులందఱు అంగీకారము కలిగియే యున్నారు. ఈవిషయమునకు సంబంధించిన వివరమంతయు ఇచ్చట వ్రాయునెడల ప్రత్యేక మొకగ్రంథమగును. కనుక ఆపద్ధతిని విడనాడి భాగవతద్వయమునుగూర్చి యిట కొంచెము వ్రాయుచున్నాఁడను.

విష్ణుభాగవతము:—౧౨ స్కంధములు, ౩౩౨ అధ్యాయములు, ౧౮ వేల శ్లోకసంఖ్యకలిగి యున్నది. భగవద్భక్తియందు తన్మయులగునట్లుల చేయుటయందు యీపురాణము వన్నెకెక్కియున్నది. లీలామానుషవిగ్రహుఁడగు శ్రీకృష్ణభగవానుని దివ్యచరితమును వివరింపుచు వేదవ్యాసమహర్షి అధ్యాత్మతత్త్వమును జనులహృదయమునందుఁ జక్కఁగానెలకొల్పియున్నాఁడు. దాదాపు ౧౦౦ వఱకు వ్యాఖ్యానములీభాగవతమునకు ఆయావిద్వాంసు లొనర్చిరి. వైష్ణవులేకాక వేదాంతులుకూడ యీ పురాణమునందు ఎక్కువ గౌరవమును గనంబఱుచుచున్నారు. అష్టాదశపురాణములలోపల ఈపురాణమునకుఁగల లోకప్రీతి మఱొకపురాణమునకు లేదు.

ఆంధ్రీకరణము:—బంగారమునకుఁ బరిమళ మబ్బినట్లుల భక్తశిఖామణియు, జ్ఞాన, భక్తి, వైరాగ్యములకుఁ బట్టుకొమ్మయు నగు బమ్మెరపోతనామాత్యుఁ డీమహాపురాణమును గద్యపద్యాత్మకముగ నాంధ్రీకరించెను. సంస్కృతగ్రంథమునందుఁగల విషయమంతయు భాషాంతరీకరణమునందు గనంబఱుచుట సాధారణముగ శక్యముకాని విషయము సుప్రసిద్ధమయినను మనపోతనామాత్యుఁడుమాత్ర మీనియమమునకు గురిగాక సంస్కృతమునందున్న భావమంతయు భాషాంతరీకరణమునందు గనంబఱుచుటయేకాక శాంతి, భక్తి వైరాగ్యవిషయముల నుద్బోధించు పట్టులయందు మాత్రముపాఠకులు తన్మయులగునట్లుల లలితపదమాధుర్యముగ మూలముకంటె నెక్కుడు రసవంతముగ రచించెను, ఆంధ్రభాషయందుఁ బండితపామరభేదము లేక సర్వజనాదరణ

మును గాంచిన గ్రంథము మఱొక్కటి లేదు. వచనము:—శేషఘంటము వెంకటరంగశాస్త్రి ప్రభృతులు.

దేవీభాగవతము:—ఇదియు ౧౨ స్కంధములు ౩౧౮ అధ్యాయములు ౧౮ వేలశ్లోకసంఖ్య కలిగియున్నది. నీలకంఠకృతవ్యాఖ్యమాత్రము సుప్రసిద్ధముగ నున్నది. తక్కినవ్యాఖ్యానములుండిన నుండవచ్చునుగాని వానికిఁ బ్రసిద్ధిలేదు. విష్ణుభాగవత పురాణమునందు దేవీభాగవతమునుగూర్చినప్రశంసయే లేదు గాని దేవీభాగవతమునందు మాత్రము విష్ణుభాగవతము ఉపపురాణమని చెప్పఁబడియున్నది.

ఆంధ్రీకరణము:—౧. త్రిపురాన తమ్మదొర, ౨. ములుగు పాపయ్య, ౩. దాసు శ్రీరాములు, (౧౯ శతాబ్దము) ౪. తిరుపతి వేంకటేశ్వరకవులు, ౧౯, ౨౦ శతాబ్దములు, పండిత పురాణము సూర్యనారాయణ తీర్థులవారు యథామూలముగ వచనము వ్రాయఁ బ్రారంభించి ౧, ౨ స్కంధములనుమాత్రము యింతవఱకుఁ బ్రకటీకరించియున్నారు.

౬. నారదపురాణము

పురాణములకు సంబంధించినవిషయములనుగురించి సవిమర్శముగఁ జర్చించువారికి నీ పురాణము మిక్కిలి తోడ్పడును. ఒక్కొక్క పురాణమున కొక్కొక్క అధ్యాయముచొప్పున సంగ్రహముగ పురాణవిషయసూచి, శ్లోకసంఖ్య, అంశములు,పర్వములు,ఖండములు మున్నగు గ్రంథగత విభాగములును ఇందుఁ జక్కఁగ వివరింపఁబడియున్నవి. చాలవఱకు నారదపురాణసూచిననుసరించియే పురాణములందు గ్రంథపాతము, ప్రక్షిప్తము మున్నగువానిని విమర్శకులు నిర్ణయించుచున్నారు. ఈ పురాణములయొక్క శ్లోకసంఖ్య ౨౫ వేల శ్లోకములని చెప్పఁబడియున్నది. కాని ముద్రితగ్రంథమునందు దాదాపు ౨౩ వేల శ్లోకము లున్నవి. బృహన్నారదీయమని యొకపురాణము ముద్రితము గనంబడుచున్నది. కాని యది యుపపురాణములలోఁ జేరుచున్నది. లఘుబృహన్నారదీయమని యింకొక యుపపురాణముకూడఁ గనంబడుచున్నది.

ఆంధ్రీకరణము:—అల్లాడి నరసింహకవి యనునాతఁడు దీని నాంధ్రీకరించెను.

౭. మార్కండేయ పురాణము

ఈ పురాణమునందు శ్రీవిద్యాపరాయణులందు వేదతుల్యముగ గౌరవింపఁబడుచున్న దేవీసప్తశతి యను గ్రంథభాగము హిందూదేశమునందుఁ జాల ప్రఖ్యాతగౌరవమునుగాంచి పలువురచేత వ్యాఖ్యాతమై పఠనపాఠనప్రచారములనందియున్నది. ఈ పురాణగ్రంథసంఖ్య ౯ వేల శ్లోకములని పురాణములందంతట చెప్పఁబడియున్నను ముద్రితమయి ప్రచారమునందున్న గ్రంథమునందు దాదాపు ౬౯౦౦ శ్లోకములుమాత్రమే కనంబడుచున్నవి. తక్కిన ౨౧౦౦ శ్లోకము లెట్లులోపించినవో తెలియవచ్చుట లేదు. ఇప్పటి మార్కండేయపురాణముయొక్క చివర నరిష్యంతచరిత్రముగనంబడుచున్నది. నారదపురాణసూచిననుసరించి యింకయుఁ గొంతకథాభాగముండితీరవలయునని తోఁచుచున్నది. ఆకథాభాగముకూడ లభించినయెడల ౯ వేల శ్లోకసంఖ్య పూర్తికావచ్చును. ఆంధ్రాక్షరములయందీపురాణము సంస్కృతశ్లోకములతోఁ దిమ్మరాజు లక్ష్మణరాయలనువారిచేత నాంధ్రభాషయందు సంగ్రహముగ వ్రాయఁబడినవచనము తోడఁజేర్చి ముద్రింపఁబడినది.

ఆంధ్రీకరణము:—౧౩ వ శతాబ్దియందున్న మారనకవిచేత గద్యపద్యాత్మకముగ ఆంధ్రీకరింపఁబడినది.

౮. ఆగ్నేయ పురాణము

ఈ యాగ్నేయపురాణము ఇతర పురాణములకంటె విలక్షణమయి యున్నది. దాదాపు ప్రపంచమునందుఁగల సకల విషయములు ఇందులో వివరింపఁబడియున్నవి. తర్క,వ్యాకరణ,మీమాంసాది శాస్త్రవిషయములును, నిఘంటువులుమున్నగు సాహిత్యవిషయములన్నియు, వాస్తు,మంత్ర, పాక, శాస్త్రవిషయములును, అవియివియని వచియింపనవసరములేక సకలవిషయములును ఇందుగలవు. నారదపురాణమునందుగల పురాణసూచియందున్న విషయములన్నియు యిప్పుడు ముద్రింపఁబడియున్న అగ్నిపురాణమునందు గలవు. కాని నారదపురాణమున ౧౫ వేల శ్లోకములనియు, మత్స్యపురాణమున ౧౬ వేల శ్లోకములనియు ఈపురాణశ్లోకసంఖ్య చెప్పఁబడియుండ యిప్పటి ఆగ్నేయపురాణమున దాదాపు, ౧౨ వేల శ్లోకములుమాత్రమే కనంబడుచున్నవి. నారదపురాణసూచియందు ప్రథమమునఁ జెప్పఁబడిన “ వసిష్ఠాగ్నిసంవాద ” రూపమగు కథాభాగము ఇప్పుడు లభించుచున్న ఆగ్నేయపురాణమునఁ గనంబడుటలేదు. ఆ గ్రంథభాగము లభించునెడల దాదాపు ౧౫ వేల శ్లోకములసంఖ్యకు గ్రంథము సరిపోవచ్చునేమో.

౯. భవిష్యపురాణము

ఈపురాణ విషయమయి చాల గందరగోళము గలదు. నారదపురాణసూచియందు చెప్పఁబడినప్రకారము బ్రహ్మపర్వ, విష్ణుపర్వ, శైవపర్వ, సౌరపర్వ, ప్రతిసర్గపర్వములను ౫ పర్వములుగా విభాగింపఁబడిన గ్రంథ మిప్పుడు వ్యాప్తియందు లేదు. ఇప్పుడు మనకు లభ్యమగుచున్న గ్రంథమునందు ప్రథమభాగమగు బ్రహ్మపర్వమునందు ౨౧౬ అధ్యాయములు గలవు. సూర్యస్వరూపుఁడగు పరబ్రహ్మమునుండియే బ్రహ్మ నారాయణుఁడు మున్నగు చరాచరాత్మకమగు జగమంతయు ఉత్పన్నమాయెనను విధముగ సూర్యమహిమయే ఇందు ముఖ్యముగ నిరూపింపఁబడి యున్నది. బ్రహ్మపర్వముయొక్క ౪ వ అధ్యాయమునందు ఉపనయన సంస్కారవర్ణనమును బ్రారంభించి ౧౬ వ అధ్యాయము చివరవఱకు గృహస్థధర్మము, స్త్రీధర్మము, స్త్రీకర్తవ్యము మున్నగు సకలవిషయములును వివరింపఁబడియున్నవి. ఈభాగముచాలవఱకు వాత్స్యాయనకృత కామశాస్త్రమును, బాభ్రవ్యపాంచాలకృతమగు కామశాస్త్రమును చాలవఱకు అనుసరించుచున్నది. నారదపురాణసూచియందుఁగల విష్ణుపర్వ, శైవపర్వ, సౌరపర్వములు గనంబడకపోయినను తత్ స్థానమున “మధ్యమపర్వ” మని క్రొత్తవిభాగమొకటి ముద్రితగ్రంథమునందుఁగనంబడుచున్నది. నారదపురాణమునందు ఈపురాణశ్లోకసంఖ్య ‘౧౪ వేలు’ అని చెప్పియుండఁగా అందుగల పర్వములు రెండిందు

లేకపోయినను ముద్రిత భవిష్యపురాణమునందు శ్లోకసంఖ్య దాదాపు, ౨౭ వేలవఱకు పెఱిగినది.

ఇప్పటి భవిష్యపురాణ గ్రంథసంఖ్య:—

పర్వ.	అధ్యా.	శ్లోకసంఖ్య.
బ్రహ్మపర్వ	౨౧౬	౯౦౩౬
మధ్యమపర్వ	౬౧	౩౧౧౪
ప్రతిసర్గపర్వ	౧౦౦	౬౨౩౨
భవిష్యోత్తరపర్వ	౨౦౮	౮౫౯౨
పర్వ. ౪	అధ్యా. ౫౮౫	శ్లో. ౨౬౯౭౪

ఈ పురాణమునందుఁగల భవిష్య వర్ణనముచూడఁ జాలవఱకు ప్రక్షిప్తమని తప్పక తోఁచుచున్నది.

భవిష్యోత్తరపర్వమనునది ప్రత్యేకపురాణము కాని భవిష్య పురాణమునకుఁ జేరిన గ్రంథభాగము కాదని కొందఱు విమర్శకులు తలంచుచున్నారు.

ఆంధ్రీకరణము :— భవిష్యపురాణము (ఉత్తరభాగమును) మాత్రము తిరుమలరాయకవి ఆంధ్రీకరించెను.

౧౦. బ్రహ్మవైవర్తపురాణము

ఈపురాణము బ్రహ్మ, ప్రకృతి, గణేశ, కృష్ణ, ఖండములను ఖండచతుష్టయముకలిగి ౧౮ వేలశ్లోకసంఖ్య కలదని నారదపురాణసూచియందుఁ జెప్పఁబడియున్నది. కాని ప్రచలితబ్రహ్మవైవర్తపురాణమునందుఁ గొంతవిషయమే కనంబడుచున్నది. కాని ఆవిషయ మంతయుఁ గనంబడుటలేదు. శరద్రాత్రులందు గోపికలతోడ శ్రీకృష్ణుఁడు రాసక్రీడ సలుపుటయు, రాధామాధవ సంబంధము, మున్నగు కృష్ణావతార సంబంధముగల విషయమంతయు నిందుఁ గృష్ణఖండమున విపులముగ నిరూపింపఁబడియున్నది. గణేశ కృష్ణఖండములం దుండవలసిన విషయ మంతయు నిందుఁగలదు. ప్రక్షిప్తముగాని గ్రంథపాతముగాని యున్న యెడల బ్రహ్మ, ప్రకృతిఖండములందుమాత్రమే కలదని విమర్శకులు తలంచుచున్నారు.

ఆంధ్రీకరణము:—చిలకపాటి వేంకటరామానుజశర్మ, (వచనము.)

౧౧. లింగపురాణము

ప్రచలితమగు లింగపురాణము. మత్స్య నారద పురాణములందుఁ జెప్పఁబడిన పురాణలక్షణము ననుసరించియున్నది. శ్లోకసంఖ్య౧౧వేలు అనిచెప్పఁబడినప్రకారమేకలదు. కేవలముశివలింగమాహాత్మ్యముమాత్రమే కాక గాయత్రీమహిమ, శ్రాద్ధప్రకరణము, నానావిధదానముల వివరణముకూడ నిందుఁగలదు. ఆంధ్రాక్షరములయందుగూడ నీ సంస్కృత పురాణము ముద్రింపఁబడియున్నది.

ఆంధ్రీకరణము:— ఇంతవఱ కెవ్వరును ఈపురాణము నాంధ్రీకరించలేదు.

౧౨. వరాహపురాణము

ఇప్పుడు లభించుచున్న వరాహపురాణమునందు నారదపురాణసూచియందున్న విషయమంతయు సమగ్రముగ లేదు. మఱియుఁబురాణసూచియందు ౨౪ వేల శ్లోకసంఖ్య చెప్పఁబడియుండఁగా ముద్రిత గ్రంథమునందు ౧౦౭౦౦ శ్లోకములుమాత్రమే కనంబడుచున్నవి. ఈ ప్రచలితమగు వరాహపురాణభాగము పూర్వభాగముమాత్రమే కానోపును. పులస్త్యకురురాజ సంవాదము సవిస్తరముగఁ దీర్థమాహాత్మ్యము మున్నగు కథాభాగముగల ఉత్తరభాగముకూడ లభించునెడల ౨౪ వేల శ్లోకసంఖ్య సంపూర్ణము కావచ్చును.

ఆంధ్రీకరణము:— ౧౫ శతాబ్దియందున్న నందిమల్లన ఘంట సింగనలను జంటకవు లీపురాణమును దెనిఁగించిరి.

౧౩. స్కాందపురాణము

పురాణము లన్నింటిలో అధికశ్లోకసంఖ్య కలిగి శివమహిమా ప్రతిపాదకపురాణమని ప్రఖ్యాతిగాంచిన యీపురాణముయొక్క సంపూర్ణగ్రంథము స్వతంత్రగ్రంథముగ నెక్కడనులభించుటలేదు. అనేక సంహితలు, ఖండములు, నూర్లకొలఁది వేలకొలఁది మాహాత్మ్యములుగలసి స్కాందపురాణమని మనము గ్రహించవలయునే కాని పురాణసూచి యందున్న క్రమము ననుసరించి క్రమముగాఁగల స్వతంత్రగ్రంథము కనంబడుటలేదు.

కొన్నిగ్రంథములందు స్కాందపురాణము:—

౧. సనత్కుమారసంహిత	శ్లో. సంఖ్య	౩౬ వేలు
౨. సూతసంహిత	,,	౬ ,,
౩. శంకరసంహిత	,,	౩౦ ,,
౪. వైష్ణవసంహిత	,,	౫ ,,
౫. బ్రాహ్మసంహిత	,,	౩ ,,
౬. సౌరసంహిత	,,	౧ ,,
	మొత్తము.	౮౧ వేలు

అని సిద్ధించుచున్నది. ఆనందాశ్రమముద్రితసూతసంహితయందు, సనత్కుమారసంహిత ౫౫ వేల శ్లో. సంఖ్యగలదని చెప్పఁబడినది. అప్పుడు స్కాందపురాణము ౧ లక్ష. శ్లోకములు గలదని సిద్ధించును. ౬. సంహితలు. ౫౦ ఖండములు. ౧ లక్ష. శ్లోకములు అని శ్రీనాథాది కవివర్యులు తదనుయాయులును దలంచిరి. కాని, నారదపురాణసూచియందు స్కాందపురాణము, ౭ ఖండములుగను, ౮౧ వేల శ్లోకములు కలదిగను వర్ణింపఁబడియున్నది. ఇట్టివిభాగముగలదానినే వేంకటేశ్వరప్రెస్సువారు ముద్రించి ప్రకటించుచుఁ దాము ముద్రించినదే స్కాందమహాపురాణమనియు; సంహితాత్మక విభాగముకలిగి లక్ష శ్లోకాత్మకముగల స్కాందపురాణము ఉపపురాణములలోఁ జేరుననియు ఉపోద్ఘాతమునందుఁజర్చించి నిర్ణయించి యున్నారు. ఈ విషయము పునఃర్శించఁదగియున్నది.

ఆంధ్రీకరణము:—సమగ్రగ్రంథము నెవ్వరు యింతవఱకు ఆంధ్రీకరించి యుండలేదు.

౧. కాశీఖండమును, శ్రీనాథకవియు (౧౪ శతా);

౨. భీమఖండమును, ,, ,,

౩. ధర్మఖండమును, భవానీశుఁడు, ౨. అనుమంచిజగన్నాథుఁడు;

౪. శివరహస్యఖండమును, ౧. కోడూరువేంకటాచలకవి (౧౭ శతా)
౨. వీరభద్రకవి; ౩. రేవూరిఅనంతయజ్వ; ౪. ముదిగొండ బ్రహ్మయలింగయారాధ్యులు;

౫. బ్రహ్మోత్తరఖండమును, ౧. ప్రాతకోటపుల్లయ్య, ౨. ముత్తరాజు వెంకటకృష్ణకవి, ౩. శ్రీధరమల్లి వెంకటకృష్ణస్వామి;

౬. శ్రీశైలఖండమును, ౧. అత్తలూరు పాపకవి (౧౮ శతా) ౨. శేషనారాధ్యుఁడు;

౭. సేతుఖండము, పాప నామాత్యుఁడు;

౮. నాగరఖండము:—జా. పట్టాభిరామశాస్త్రిగారు; (తెనిఁగించుచున్నారు.);

౯. సూతసంహిత, ౧ పట్టమట్ట సోమనాథుఁడు;

౧౦. హాలాస్య మాహాత్మ్యము ;౧. తిరుమలశెట్టి జగన్నాథదాసుడు, ౨. భుజనంజరాజు, ౩. వేంకటనారాయణకవి, ౪. జనమంచి శేషాద్రిశర్మ.

౧౪. వామనపురాణము

నారదపురాణసూచియందున్న విధముగ ఇప్పుడు ముద్రితమయియున్న వామనపురాణము గనంబడుచున్నను ఉత్తరభాగము మాత్రము ఆనూచీక్రమము ననుసరించి దానియందుఁ గనంబడుటలేదు. పురాణసూచియందుఁ జెప్పఁబడిన విధముగ ౧౦ వేల శ్లోకసంఖ్య గనంబడుటలేదు.

ఆంధ్రీకరణము:—౧౭ వ శతాబ్దియందున్న లింగమకుంటరామకవి యనునతఁడు దీని నాంధ్రీకరించెను గాని లభింపదు.

౧౫. కూర్మపురాణము

బ్రాహ్మీసంహిత, భగవతీ సంహిత, సౌరీసంహిత, వైష్ణవీ సంహిత యను సంహితాచతుష్టయ సమన్వితమయి ౧౭ వేలశ్లోకసంఖ్యగల ఈ పురాణరాజము సమగ్రముగ లభించుటలేదు. నారదపురాణ సూచి ననుసరించి విమర్శించితిమేని మనకిప్పుడు లభించిన ౬ వేల శ్లోకసంఖ్య గల కూర్మపురాణము, పూర్వోత్తర భాగద్వయముగల బ్రాహ్మీసంహిత యను ఒక సంహితామాత్రమే యనియు,

౨.	భగవతీసంహిత	౫ పాదములు.	శ్లో. ౪ వేలు
౩.	సౌరీసంహిత		,, ౨ వేలు
౪.	వైష్ణవీసంహిత	౪ పాదములు	,, ౫ ,,

అనగా, ౧౧ వేల శ్లోకసంఖ్యగల ౨, ౩, ౪ సంహితలు మనకు లభింపలేదనియుఁ దెలియవచ్చెడిని.

ఆంధ్రీకరణము:—౧. రాజలింగకవి, (౧౭ శతాబ్ది) ౨. వండ చిట్టికామశాస్త్రి, (౧౯ శతాబ్ది).

౧౬. మత్స్యపురాణము

ప్రళయకల్పమునందు శ్రీ మహావిష్ణువు మత్స్యావతార స్వరూపియై రాఁబోవుసృష్టికి వలయువానిని బీజరూపముగ సంగ్రహించి సంరక్షించి కాపాడె నను విషయమును, ధర్మశాస్త్రసంబంధములను, ప్రవరాధ్యాయమునకు సంబంధించిన విషయములను విపులముగ వర్ణించునట్టి ఈపురాణరత్నము పురాణసూచి ననుసరించి ౧౪ వేల శ్లోకములు కలిగి యున్నది. ఈ పురాణము ఆంధ్రాక్షరములందు సంగ్రహరూపముగ వచనముతోడ ముద్రింపఁబడియున్నది.

ఆంధ్రీకరణము:—౧ లింగముకుంట రామకవి. ౨ హరిభట్టు, (౧౭ వ శతాబ్ది) తెనిఁగించిరి.

౧౭. గరుడపురాణము

పురాణసూచియందుఁ జెప్పినతీరుగా ముద్రితమయిన గరుడపురాణమునందు సకలవిషయములు చాలవఱకు సరిపోవుచున్నవి. గ్రంథశ్లోకసంఖ్య ౧౯ వేలున్నూ ముద్రితగ్రంథమునం దున్నవి. పూర్వభాగమునందు సూర్యాదిదేవతాపూజావిధానములు, దేవతాప్రతిష్ఠలు, వర్ణాశ్రమధర్మములు, మన్వంతరాఖ్యానములు, ఆయుర్వేదాది సకల శాస్త్రముల సంగ్రహము, ఆహ్నికవిధులు, సాంఖ్యవేదాంతాది తత్త్వనిర్ణయములును, ఉత్తరఖండమగు ప్రేతఖండమునందు యమలోకము, తద్గతి, ప్రేతచిహ్నములు, జన్మాంతరగత కర్మానుసారము జీవుల సుఖదుఃఖములు మున్నగువాని వినిర్ణయము, సుస్పష్టముగఁ జెప్పఁబడియున్నది.

ఆంధ్రీకరణము:—౧. పింగళి సూరన (౧౭ వ శతాబ్ది); ౨. వరదరాజకవి.

౧౮. బ్రహ్మాండపురాణము

ఈపురాణమునుగూర్చి మతభేదము చాలగలదు. బ్రహ్మాండపురాణమనునది వేఱుగాదనియు వాయుపురాణమే బ్రహ్మాండపురాణమనియుఁ గొందఱు తలంచుచున్నారు. ఈవిషయమునుగూర్చి సంశయించుటకుఁ దగినకారణముల నిట వివరించుట యనావశ్యకము. ఈపురాణశ్లోకసంఖ్య ౧౨ వేలు. ప్రక్రియాపాదము, అనుషంగపాదము, ఉపోద్ఘాతపాదము, ఉపసంహారపాదము, అని నాలుగుపాదములుగా గ్రంథము విభక్తమయినది. ఈపురాణమునందు 33 వ అధ్యాయము మొదలుకొని ౫౮ వ అధ్యాయమువఱకు బ్రహ్మాండాంతర్గతమగు భూగోళముయొక్క నానాస్థానములనుగూర్చినవర్ణన మిందు విపులముగఁ గలదు. మఱియొకగ్రంథమున నింతవిపులముగ నీవిషయము వర్ణింపఁబడి యుండలేదు. బ్రహ్మాండపురాణమను విషయము ఈవిషయమునందు అన్వర్థనామ మగుచున్నది.

ఆంధ్రీకరణము:—జనమంచి శేషాద్రిశర్మగారు గద్య పద్యాత్మకముగ ఆంధ్రీకరించిరి.

ఉపపురాణములు

సూతసంహితయందు ఉపపురాణములనామము లిటుల చెప్పఁబడియున్నవి.

౧. సనత్కుమారపురాణము, ౨. నృసింహపురాణము, ౩. నందిపురాణము, ౪. శివధర్మపురాణము, ౫. దుర్వాసపురాణము, ౬. నారదోపపురాణము, ౭. కపిలపురాణము, ౮. మానవపురాణము, ౯. ఉశనసపురాణము, ౧౦. బ్రహ్మాండోపపురాణము, ౧౧. వారుణపురాణము, ౧౨. కాళీపురాణము, ౧౩. వాసిష్ఠలింగపురాణము, ౧౪. మాహేశ్వరపురాణము, ౧౫. సాంబపురాణము, ౧౬. సౌరపురాణము, ౧౭. పారాశరపురాణము, ౧౮. మారీచపురాణము, ౧౯. భార్గవపురాణము.

ఈ ౧౯ ఉపపురాణములేకాక ౧. ఆదిపురాణము, ౨. ముద్గలపురాణము, ౩. గణేశపురాణము, ౪. దేవీ పురాణము, ౫. దేవీభాగవతపురాణము, ౬. ఆదిత్యపురాణము మున్నగు కొన్ని యుపపురాణములుకూడఁ గనంబడుచున్నవి. వీనిలోఁ గొన్ని దాదాపు. క్రీ. శ. నాల్గవశతాబ్దమునుండికూడ ప్రామాణికగ్రంథములుగఁ బరిగణింపఁబడుచున్నటులు నిదర్శనములు గనంబడుచున్నవి.

పురాణగ్రంథములందు జనసామాన్యమునకుఁగల గౌరవము నవకాశముచేసికొని కొందఱాధునికులు తమకు తోఁచినవిషయమును ఛందోబద్ధముగ నొనర్చి పురాణాంతర్గతమనియు, లేక ప్రత్యేకపురాణమనియుఁ జెప్పి జనులకు సంశయము కలిగించి పురాణములందు జనులకు ప్రమాణబుద్ధి తొలఁగునటులు చేయుచున్నారు. అట్టియకార్యమును మానునట్టి యుదారబుద్ధిని ధర్మనిర్ణేతయగు పరమేశ్వరుఁడు వారి కొసంగుఁగాక.

సేనాని

పంద్యారం వెంకట సుబ్బయ్య గారు

[కుమారస్వామి పుట్టినపుడు లోకభయంకరములైన ఉత్పాతములు సంభవించినవి. అప్పుడు మునిప్రేరితుఁడై ఇంద్రుఁడు కుమారస్వామిపై దాడివెడలెను. ఓడిపోయెను. ఇంద్రుఁడు స్వామిని సేనానిఁగావించుకొనెను.]

అంత న్నూత్నవికాసముంగనినవాఁడై వేల్పుఱేఁ డప్సరః
కాంతానీతలతాంత దామమును దాఁ గైదోయిఁ గీలించి దు
ర్దాంతుం డైన విరోధికంఠమున శ్రద్ధన్ వైచె, నస్పందఘున్
సంతోషంబునఁబొంది రగ్నియుఁ బ్రహర్షంబారఁగాఁ బుత్రకున్.
చేరందీసి కవుంగలించి తనయా చేర్పంగదోయీ జయ
శ్రీ రమ్యంబులుఁ జాల దీర్ఘములునై చెల్వారు నీబాహువుల్
గారామారఁగ నీదుతండ్రిమెడ! రక్షల్వెట్టరా సాధ్వసాం
భోరాశింబడి మున్గమాకు ననుచే మోపల్కె సాశ్ర్వక్షుఁడై.
అమరేశుదిక్కు మొగమిడి,
కుమారుఁడపు డిట్లువల్కె గురుతరమగు సై
న్యమునకుఁ బతిఁ గావించితి
వమలమతివి నేను నీకు ననుకూలుఁడనై.
సేవాధర్మము నిర్వహించెదను నిశ్చింతుండవై యుండుమో
యీ! వేయేటికి నీ మనోరథము లేమేఁ గల్గినం దెల్పు మా
దేవారాతి వనీదవానలము రీతిం బొల్చి నిష్కంటకం
బై వర్ధిల్లఁగఁ జేతు నీజగము స్వాహావ్యక్తగీతి ప్రియా!
లోకాలన్నియు నేకమయ్యు నను మార్కొల్లేవు మార్కొన్న నీ
నాకాత్రేయక వహ్నికీలికల లోనం గూలి ప్రమగ్నన్ మహేం
ద్రా! కల్పాంతవిషాగ్నిభక్షణచణుండై కీరితింగన్న వాఁ
డే కా నాపిత వానికీరితికిఁ జేటే నేను నాశౌర్యమున్.
అంచుజేవురించినట్టి కన్నులతోడ, నతఁడు లేచి నిలిచె నంతలోన
గాంగ స్వర్ణకమలకమనీయపరిమళ, మలమికొనియెనచటనబ్బురముగ.

అపు డటకేఁగుదెంచె నిటలాక్షుఁడు సర్పఫణాగ్రసర్పి మం
దపవనపుంజముల్ప్రణవనాదము లుప్పతిలంగఁ జేయ వే
లుపు లరుదెంచు తన్నుఁగని "లోకపతీ జయ విశ్వనాథ" యం
చపరిమితోత్సుకత్వమున నందఱుఁ గేకలువైచుచుండఁగన్

వచ్చినశూలిపాదముల వ్రాలెఁ గుమారుఁడు వానిఁ జేతులన్
గ్రుచ్చియు లేవనెత్తి కనుఁగొల్కులఁ జిప్పిలు సమ్మదాశ్రులన్
ముచ్చటగాఁ దదీయమగు మూర్ధముఁ దడ్పుచు "నాకు నీవురా
నచ్చినవాఁడ వన్నిటను నాయన, దీవనలందికొమ్ము రా!

క్రౌంచోర్వీధర భేద! నీవలన రక్షస్సంఘమెల్లం బటా
పంచల్గావుత మంశుమాలివలనన్ బాధాంధకారంబు ల
ట్లెంచంగాఁ బనియేమి? రక్షకుఁడవై యీవుండఁగా శూరతా
ప్రాంచద్దేవ వరూధినీపతివి స్వారాడ్భాగ్యముల్ నిత్యముల్.

అనుచున్ గైరికపుష్పహారమును పుత్రాంసంబులన్ వైచె బి
ట్టను రాగిల్లినబుద్ధితో శివుఁడు చూడాంతర్నదీలోల వీ
చిని కాయంబులు తోయశీకరములం జిల్కంగ నందందు ప్రో
సిన బృందారకదుందుభివ్రజము దిక్సీమల్ చిగుర్పించఁగన్.

చచ్చినార పోవియచ్చరారాతులు
మచ్చరించి శివకుమారుతోడ
హెచ్చినవి యహో విహితవహ్నికార్యాలు
కచ్చడంపుతాల్పుగముల పేర్మి.

క్రియాశక్తి యొడయరు గ్రంథాలయ నవమ వార్షికోత్సవసభ, ధర్మవరము



The 9th Annual Conference of the Kriyasakti Yodayar Library, Dharmavaram

మునిసిపలు ఖద్దరుస్టోర్సుయొక్క నూలువడకుమందిరము, తిరుపతి



Municipal Khaddar Stores' Spinning Club, Tirupati

గాంధీ పఠనాలయముయొక్క నూలువడకు మందిరము, తిరుపతి



Gandhi Reading Room's Spinning Club

ఆంధ్రరాష్ట్రీయసభ, చెన్నపురి ఖాదీప్రదర్శన నిర్వాహకులు, ప్రదర్శకులు



Andhra Provincial Conference, Madras

శ్రీ వేంకటేశ్వరాయుర్వేదకళాశాల, బెజవాడ



Sri Venkatesvara Ayurvedic College, Bezwada

సంస్కృత సాహిత్యములో కామశాస్త్రమునకు స్థానము

పండిత పురాణం సూర్యనారాయణ తీర్థులు గారు

బ్రహ్మసృష్టి మొదలుకొని నేఁటివఱకును ప్రతిసమయమునందును మనుష్యుఁ డర్థపురుషార్థము, తరువాతను కామపురుషార్థప్రాప్తికొఱకు తనకు వీలయినంతలో కొంచెముగనో, గొప్పగనో ప్రయత్నించుచునే ఉండును. ధర్మార్థకామమోక్షము లుత్తరోత్తరము బలీయములుగదా! సృష్టిప్రారంభమునుండియును తత్త్వవేత్తలు కామపురుషార్థముతాలూకు యథార్థస్వరూపమును ప్రకటించుటకై ప్రయత్నము చేయుచునే వచ్చినారు. ప్రపంచ మున్నంతవఱకును ప్రతిదేశములోని, ప్రతిజాతిలోని విచారశీలురగు పురుషులు కామముతాలూకు సమస్యను సులభము చేయుటకై ప్రయత్నించుచునే యుందురు. ప్రతిజాతిలోని కవులును ప్రతిక్షణము మార్పును పొందుచుండెడి కామముతాలూకు విశ్వమోహనమయిన రూపములను వర్ణించుటలో వెనుకంజ వేయుట లేదు. ఏది లేకుండినచో మనుష్యజీవితము నీరసమగునో, సంసారము తాలూకు ఉనికి అసంభవ మగునో, అట్టిది 'కామపురుషార్థమే' అని చెప్పినను చెప్పవచ్చును. అదియే లేకున్నచో కవులకావ్యములు చప్పగనే యుండును. అట్టిస్థితిలో నింక లేఖకుల లేఖలు నీరసములును, సంసారములోని వ్యవహారములు శుష్కములును అయి ఉండు నన్నచో ఆశ్చర్యమేమి? కనుకనే అగ్నిపురాణములో వ్యాసభట్టారకుఁడు,

> "శ్లో. అపారే కావ్యసంసారే కవి రేకః ప్రజాపతిః,
> యథాస్మై రోచతే విశ్వం తథాసౌ పరివర్తతే;
> శృంగారీ చే ద్భవే త్కావ్యం సర్వం రసమయం జగత్,
> స ఏవ వీతరాగశ్చే న్నీరసం వ్యక్తమేవ తత్."

అనఁగా, అంతములేని కావ్యరూపమయిన ప్రపంచమునందు కవియొక బ్రహ్మ. అతఁడు తనమనసున కెట్లిష్ట మగునో అట్లే తన కావ్యప్రపంచమును మార్చివేయును. కవికాని శృంగారరసప్రధానుఁ డయినచో, తనకావ్యప్రపంచమునంతను శృంగారరసములో ముంచివేయును. అతఁడే వీతరాగుఁడు—అనఁగా, శాంతరసప్రధానుఁ డయినచో అతఁడు చెప్పినకావ్యము చప్పగా ఉండు ననుట స్పష్టమే. అని అన్నాఁడు.

కామదేవునితాలూకు స్థానము మాననీయమైన ఆత్మతాలూకు గంభీరతమమయినప్రదేశము. ఎవ రాత్మజ్ఞానముతాలూకు అగాధమయిన సముద్రములో లోఁతుగా మునుఁగుచుందురో వారే తత్స్వరూపమును లెస్సగా తెలిసికోఁజాలుదురు. అంతేకాని, విషయవాసనలో లిప్తులగువారును, సంసారసంబంధమయిన చిక్కులలో చిక్కుపడి ఉన్నవారును దానియథార్థజ్ఞానమును పొందఁజాలరు. కాఁబట్టి, యీ కామపురుషార్థమును గుఱించి మనపూర్వులు లెస్సగా మననము చేసియున్నారన్న సంగతి అంతగా ఆశ్చర్యకరమయినది కాదు. మన పూర్వులు దానిని మననము చేసినట్లు ప్రపంచములోని మఱియేజాతివారును చేయను లేదు, చేయను జాలరు. యథార్థమేమనఁగా, కావ్యము, సంగీతము, యోగము, అధ్యాత్మవిద్య, కామశాస్త్రము మొదలయిన సూక్ష్మవిషయముల మననమునకును, వికాసమునకును ఎట్టి అనుకూలపరిస్థితులు మనప్రాచీనభారతములో సిద్ధముగా ఉండెడివో అట్టివి భూమండలములోని మఱియే భాగమునందును లేవు.

ఎప్పుడు దేశ మేవిధమునఁ జూచినను నిశ్చింతముగను, కనుకనే సుఖముగను ఉండునో అప్పుడే లలితకళలయు, సూక్ష్మవిషయములయు వికాసము కాఁజాలును. ఆహారాదుల కుపయోగించు సామగ్రి పుష్కలముగా ఉండి, బాహ్యాక్రమణలవలనిభయము లేకుండి సర్వత్ర శాంతి పూర్ణముగా విరాజిల్లుచు ఉండినప్పుడే అటువంటివి జరుగుట కవకాశ మేర్పడును. ఏదేశములో పగ లంతయు నెత్తురు, చెమట యేకమగు లాగున కష్టపడు చుండినప్పటికిని కడుపునిండ తిండి దొరకకుండునో, ఎచ్చట ఇసుక, ఱాలు తప్ప మఱేదియు నగపడకుండునో, ఎచ్చటను జనులు త్రాగునీటికిసయితము నోరు తెఱచుకొని యెదురు చూచుచు ఉందురో, ఎక్కడ దొంగతనము, దోపిడి మొదలయిన చెడుపనులు చేసిననే జనులనిర్వాహ మగుచుండునో, అటువంటి ప్రదేశములో నివసించెడి మనుజుల కటువంటికళలతాలూకు వికాసమున కవకాశముగాని, అవసరముగాని యెట్లు లభింపఁగలుగును? కమ్మరితాలూకుకొలిమిదగ్గఱను కూరుచుండి కవిని కవిత్వము చేయుమన్నచో, పాపము! అతఁడు కాళిదాసే అగుఁగాక! ఏమిచేయఁగలఁడు? అందుచేతనే అల్లసాని పెద్దనతాతగారు—

> చ. నిరుపహతిస్థలంబు రమణీప్రియదూతిక తెచ్చి యిచ్చు క
> ప్పురవిడె మాత్మ కింపయినభోజన మొయ్యెలమంచ మొప్పు త
> ప్పరయురసజ్ఞు లూహ తెలియంగలలేఖకపాఠకోత్తముల్
> దొరకినఁగాక ఊరక కృతుల్ రచియింపు మటన్న శక్యమే?

అన్నారు. అట్లే ఆఁకలితో మలమల మాఁడుచుండువారికి భక్తి కలుగు మన్న నది యెట్లు కలుగఁజాలును?

పూర్వము మనభరతఖండములో ఎక్కడఁ జూచినను, పాలు, పెరుగు, నేయి నదులై ప్రవహించుచుండెడివి. పుష్పఫలాదుల కొంత మాత్రము లోపము లేకుండెడిది. భూదేవి సర్వసస్యాఢ్యయై శోభిల్లుచుండెడిది. గంగాయమునలవంటి గొప్పగొప్పనదులు తమపవిత్రప్రవాహములచే భూమిని తడుపుచు సారవంతముగా చేయుచుండెడిది. హిమాచల- వింధ్యాచలములతాలూకు నైసర్గికదృశ్యము ప్రతివారియాత్మలకును ఏకాగ్రతను కలిగించుటలో గొప్పసాహాయ్యమును చేయుచుండెడిది.

కాశ్మీరభూప్రదేశము పైని నందనవనముతాలూకు నమూనా అమరియుండెడిది. ధర్మపురుషార్థముపైనే ఆధారపడియుండెడి మన ఆర్యులతాలూకు రాజ్యము నిష్కంటకమయి యొప్పారుచుండెడిది. బయటినుండి యొట్టిశత్రువును వచ్చి బాధించి, ఆక్రమించు నన్నభయము లేకుండ నుండెడిది. ఏమాత్రము పరిశ్రమ చేసినను కడుపుతాలూకు ప్రశ్న చులకనగుచుండెడిది. సుఖకరములయిన అటువంటి పరిస్థితులు కలిగియుండుటచేతనే మనపూర్వులు తపోవనములలో కూర్చుండి జీవాత్మ, పరమాత్మ, మనుష్యప్రకృతి అనువీనితో సంబంధించిన సూక్ష్మవిషయములనుగుఱించి లోఁతుగా విచారణ చేయుటకు సమర్థులగుచుండెడివారు.

పూజ్యపాదులగు మన ఆర్యఋషులు తా మేవిషయమునుగుఱించి యెత్తుకొనినను లెస్సగా ఆలోచన చేసిచేసి దానిపయిని సంపూర్ణమయిన ఒకశాస్త్రము వ్రాసి మఱియు విడిచిపెట్టుచుండెడివారు. ప్రస్తుతమయిన కామశాస్త్రమునయితము అట్టిదే ఒకవిషయము. ప్రవృత్తిమార్గములో ఉండెడి సంసారుల కక్కరకువచ్చు త్రివర్గము అనఁగా, ధర్మార్థకామములలో దీనికి మూఁడవస్థానము లభించినది. కావున దీనిజ్ఞానముకూడ ప్రతిమానిసికిని పరమావశ్యకముగాఅంగీకరింపఁబడియున్నది. అటువంటి యీకామశాస్త్రమునుగుఱించి అన్నింటికంటెను ప్రాచీనతమమయినగ్రంథము ప్రస్తుతము లభించునది వాత్స్యాయనమునిసంగ్రహించిన

కామసూత్రములు

అనునదియే. వాత్స్యాయనుఁ డెవరు? ఏకాలములో ఉండెడివాఁడు? అనువిషయమునుగుఱించి యిదమిత్థ మని నిర్ణయించి చెప్పుటకు తగిన అవకాశము చిక్కలేదు. కొందఱు కౌటిల్యుఁడు లేక చాణక్యుఁడు అనునతనికే రెండవపేరు వాత్స్యాయనుఁ డనుచున్నారు. మఱికొందఱిమతమున వాత్స్యాయనుఁడు భిన్నవ్యక్తి యగుచున్నాఁడు. కాని వాత్స్యాయనచాణక్యులసూత్రలేఖనశైలినిబట్టి యోజింపఁగా వా రిద్దఱును ఒక్కవ్యక్తియే అని అంగీకరింపక తప్పదు. జర్మనుపండితుఁడు జెకోబ్ యనునతనిమతముకూడ నిదియేను. లేఖనశైలిని గుఱించి యుదాహరణమొకటి మేమిచ్చట నిచ్చుచున్నాము. కౌటిల్యునిఅర్థశాస్త్రములో విద్యాసముద్దేశ ప్రకరణములో "సాంఖ్యయోగా లోకాయతం చేత్యాన్వీక్షకీ" అను నొకవాక్య మున్నది. ఇచట యోగశబ్దము న్యాయవైశేషిక శాస్త్రములకొఱకు ప్రయోగింపఁబడినది. న్యాయసూత్రములకు భాష్యము వ్రాయుచు ప్రతితంత్రసిద్ధాంతము తాలూకువ్యాఖ్యలో వాత్స్యాయనుఁడు యోగశబ్దము నిదేఅర్థములో ప్రయోగించియున్నాఁడు. పైని చెప్పఁబడిన అర్థములో అప్రసిద్ధమయిన యీశబ్దమును అదే అర్థములో రెండుస్థలములలో ప్రయోగించుట ప్రయోక్తతాలూకు ఏకతకు ద్యోతకమగుచున్నది. యోగశబ్దము న్యాయవైశేషికములకొఱకెందులకు ప్రయోగించినారనఁగా, గౌతముఁడు, కణాదుఁడు పరమాణువుల యోగమువలన జగత్సృష్టి నంగీకరించుచున్నారు. జర్మనువిద్వాంసుఁడు రిచర్డ్ సిమిడ్ అనునతఁడు తానువ్రాసిన "భారతీయకామశాస్త్రముపైని భిన్నభిన్న లేఖకులతాలూకు లేఖసంగ్రహము లేక, సంస్కృతభాషావిదుల కామజీవనము" అను పుస్తకములో కామసూత్రముల విషయమునుగుఱించి వ్రాయుచు భారతభూమిలో కామశాస్త్రము పైని పరమప్రామాణికమయిన గ్రంథము కామసూత్రమే అని వ్రాసియున్నాఁడు. కాని, యీపుస్తకమయినను ఒకమూలగ్రంథము గాదు. అది యీశాస్త్రమునుగుఱించి ప్రాచీనులయిన ఆచార్యులు వ్రాసిన మతముల సంగ్రహము మాత్రమే. వాత్స్యాయనుఁ డేయాచార్యులను తన కామసూత్రములలో ప్రమాణముగా ఉదాహరించి యున్నాఁడో వారిలో ఇద్దఱు-అనఁగా (దత్తక, పాంచాల-బాభ్రవ్యుల)గ్రంథము లతని కామసూత్రములకు వ్యాఖ్యానముచేసిన యశోధరునకు లభించినవి. అందువలన మిగిలినవారి గ్రంథములుకూడఁ దప్పకుండ నున్నవనియే సిద్ధమగుచున్నది. వాత్స్యాయనుఁ డూరకయే వారి నామములు వ్రాసినవాఁడు కాఁడు. కామసూత్రములలో ఈతొమ్మండ్రు ఆచార్యుల మతములు ఉల్లేఖింపఁబడియున్నవి. వా రెవ రనఁగా 1. ఔద్దాలిక శ్వేతకేతువు, 2. బాభ్రవ్యపాంచాలుఁడు, 3. దత్తకుఁడు, 4. చారాయణుఁడు, 5. సువర్ణనాభుఁడు, 6. ఘోటకముఖుఁడు, 7. గోనర్దీయుఁడు, 8. గోణికాపుత్రుఁడు, 9. కుచుమారుఁడు అనువారు. కాలక్రమము ననుసరించి వారినూచి యిట్లు వ్రాయవచ్చును.



వాత్స్యాయనుఁడు

బాభ్రవ్యుఁడు, ఔద్దాలిక శ్వేతకేతువు, ప్రజాపతి అను వీరివంటి-ఆచార్యుఁడేను. ఆతనికి వైదికసాహిత్యమందును గొప్ప పేరున్నది. ఈ వైదికాచార్యులే కామకళను తమ మననమునకు విషయమునుగాఁ గైకొన్నారు. అది ప్రాచీనార్యుల దృష్టిలో ఎంతటి మహత్త్వముకలదిగా ఆలోచింపఁబడి యుండియుండునో పాఠకమహాశయులే అనుమానింతురు గాక!

వాత్స్యాయన కామసూత్రములపయిని యశోధరుఁడు "జయమంగళ" అనునొక సంస్కృత వ్యాఖ్యానమును వ్రాసియున్నాఁడు. ఆతఁ డొకానొక రాజమంత్రియఁట! ఆతఁడు తనప్రియపత్ని దేహము చాలించినపైని, సంసారమునందు విరక్తుఁ డయిపోయినాఁడు. అట్టి వైరాగ్యకాలములోనే అతఁడు కామసూత్రములకు వ్యాఖ్యానము వ్రాసినాఁడు.

వాత్స్యాయనుఁడు విక్రమశకము 3 వ- శతాబ్దిలోనివాఁడు. కాని, యశోధరుఁడు వి. శ. 11–14 వ- శతాబ్దులమధ్యను ఏదోసమయములోనివాఁడు. లేఖకుని 11–12 వందలసంవత్సరములు కడచిపోయిన కారణమున నతఁడు వాత్స్యాయనునితాలూకువి అనేకసంగతులు సరిగా తెలిసికొనఁజాలకపోయినాఁడు. కావుననే అతనివ్యాఖ్యానములో ఆ సంగతులు స్పష్టము కాఁజాలకపోయినవి. కామసూత్రములపైని రెండవ వ్యాఖ్యానముపేరు కందర్పచూడామణి. అది వీరభద్రదేవునిచేతను రచింపఁబడినది. ఆర్యాఛందస్సులలో దాని అనువాదమాత్ర మున్నది. వాత్స్యాయనకామసూత్రముల ఆంగ్లభాషానువాదము యూరపుఖండములో ముద్రింపఁబడి యున్నది. అం దిట్లు వ్రాయఁబడియున్నది:—

“ఇది ముసలివారును, పడుచువారును- ఇరుతెగలవారును ముఖ్యముగా చదువఁదగిన- ఉత్తమగ్రంథము. ముసలివారి కిందులో తమ కనుభూతములయిన యథార్థసంగతులు లభించును. వానిని వారును స్వయముగా పరీక్షించియే యుందురు. వేనిని నేర్చుకొని వారు లాభమును పొందఁజాలుదురో అట్టిసంగతులు పడుచువారికి లభించును. కాని, యీపుస్తకమును చదువకుండ నెప్పటికిని వారును వానిని తెలిసికొననే చాలరు. ఒకవేళను తెలిసికొన్నప్పటికిని దానివలన ఏవిధమయినలాభమును లేనంతటి యాలస్యముగా తెలిసికోఁజాలుదురేమో? ఈ పుస్తకము సామాజికవిజ్ఞానమును, మనుష్యత్వమును తెలిసికోఁదలఁచినవిద్యార్థులకు నయితము చాల ఉపయుక్తము. అందఱికంటెను ఎవరు ప్రాచీనవిచారములను అధ్యయనము చేయఁగోరుదురో అట్టివిద్యార్థులకు పరమోపయోగ మయినది. ఏమందురా? ఇందులోఅటువంటి అంశము లెన్నో ఉన్నవి. అవి యిపుడు సమయరూపమయిన జల్లెడచే జల్లింపఁబడి సులభ మగుచున్నవి. మఱియు దానివలన ఈక్రిందిసంగతి ప్రమాణిత మగుచున్నదిచూడను. ఇప్పటికి చాల ముందుకాలమున ఏమనుష్యప్రకృతి ఉన్నదో అదే యిప్పుడును సిద్ధముగా ఉన్నది ఈపుస్తకమును రచించినయతనికి మనుష్యత్వముతాలూకు అనుభవము ఎంతో అకథిముగా ఉన్నది. అతని కొన్నికొన్నికథనములు మాత్రమంతటిస్పష్టములును, సత్యములును అయి యున్నవి. ఎప్పటికిని ఉండును. 1800 సంవత్సరములకు పూర్వము రచింపఁబడినప్పటికిని ఎవ్విధమయినమార్పును పొందియుండలేదు. ఏపుస్తకమునకు శతాబ్దులు (24,25) గతించినను ఏమాత్రమును, ఏవిధముగాను, చెఱుపు కలుగలేదో అట్టియీపుస్తకముమూలమున వాత్స్యాయనుఁ డమరుఁడయి యున్నాఁడు. అతనితాలూకుకాని, అతనిగ్రంథముతాలూకుగాని స్మారకమువిషయమున ఈపంక్తులకంటెను సుందరముగా ఇంకేమి వ్రాయవచ్చును?

ఎంతవరకు పెదవులద్వారా చుంబనకార్యము, నేత్రములద్వారా దర్శనకార్యము జరుగుచు ఉండునో అంతవఱకును ఈవాత్స్యాయనకామసూత్రములపుస్తకము జీవించియే యుండును. దీనితోపాటుగా అతనికీర్తిశరీరమును నిలిచియే యుండును.”

మనప్రాచీనసంస్కృతకవులు కొందఱు కొంచెమో, గొప్పో వాత్స్యాయనకామసూత్రములనుండి తీసికొన్నట్లుతే తెలియవచ్చున్నది. కావ్యప్రదీపము, కావ్యానుశాసనము, కుమారసంభవము, రఘువంశము, కిరాతార్జునీయము మొదలగుగ్రంథములలో శృంగారరసముతాలూకుగాని, కామకళతాలూకుగాని యేయేసంగతు లెక్కడెక్కడను చెప్పఁబడి యున్నవో, అక్కడక్కడ కామసూత్రములతాలూకు ఛాయ స్పష్టముగా కనుపట్టుచునే యున్నది. కవికులగురువగు కాళిదాసు, వాగ్భట్టు మొదలగువారు వాత్స్యాయనకామసూత్రములను ముఖ్యముగా అధ్యయనము చేసియున్నా రని యొప్పుకొనక తప్పదు. ఏగ్రంథమున కింతటిమహత్త్వము కలిగియున్నదో, అట్టిగ్రంథము ననుసరించి తరువాతి వారు గ్రంథములు వ్రాయకుండుట యెప్పుడయినను సంభవించునా? కామసూత్రముల ఆధారముపయిని, దానిసాహాయ్యమున సంస్కృతభాషలో అనేకపుస్తకములు వ్రాయఁబడియున్నట్లు విచారణవలనఁ దెలియవచ్చుచున్నది. కాని, వానిలో మాకుఁ దెలిసినంతలో ఇంతవఱకు 7–8 పుస్తకములకంటె అధికముగాఁ బ్రకటింపఁబడి యుండలేదు. కామశాస్త్రముపయిని ప్రకటితములు, అప్రకటితములు అగు నేపుస్తకములజాడ మా కింతవఱకుఁ దెలియవచ్చినదో వానిపేర్లు మొదలయినవి క్రిందను వ్రాయఁబడుచున్నవి:—

1. కామసూత్రములు:—ఇది వాత్స్యాయన మునికృతము. ఈ ప్రాచీనగ్రంథమును జయపురవాస్తవ్యుఁడు, మహామహోపాధ్యాయ పండిత దుర్గాప్రసాద మహాశయుఁడు మొట్టమొదటను బొంబాయిలోని నిర్ణయసాగరముద్రాశాలలో ముద్రింపించి ప్రకటించియున్నాఁడు. అది జయమంగళటీకతో ముద్రితమైనది. ఆయన అనంతర మాయన కుమారుఁడు పండిత కేదారనాథశర్మ పలుసారులు సదరు ముద్రాశాలలోనే ముద్రింపించి ప్రకటించి యున్నాఁడు. అదివఱ కాఱధికరణములకు మాత్రమే జయమంగళటీక లభించినది కాఁబోలును? తరువాతను విశాఖపట్టణవాస్తవ్యులు శ్రీమాన్ పరవస్తు వేంకటరంగనాథాచార్యులవారు పంపఁగా సప్తమాధికరణమునకుఁగూడ జయమంగళటీక చేర్చి ముద్రితమయి ప్రకటిత మగుచున్నది. ఆపుస్తకమునుబట్టియే 1911 లో బనారస్ చౌకంబాసంస్కృతపుస్తకవిక్రేతలు బాబూ హరిదాసగుప్త అండ్ సన్సువారు మరల నద్దానిని తమ ముద్రాక్షరశాలలో ముద్రించి ప్రకటించియున్నారు. వాత్స్యాయన కామసూత్రములపైని రెండువ్యాఖ్యానము లున్నట్టు పైన వ్రాయఁబడినది. అవి గాక నరసింహపండితుఁడొకవ్యాఖ్యానము వ్రాసియున్నట్టుగా సదరు ముద్రితపుస్తకమువలనఁ దెలియనగుచున్నది. బ్రహ్మశ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిలవారు తెలుఁగు భాషలో వివరణము వ్రాసి చాల వ్యయప్రయాసలకులోనై ససూత్రవ్యాఖ్యానముగ నద్దానిని ముద్రింపించి ప్రకటించినారు. వెంటనే మదరాసుదొరతనమువా రాగ్రంథ మశ్లీలగ్రంథ మని కాఁబోలును దానిని రూపుమాప నుద్యుక్తులయి, పాపము! శ్రీశాస్త్రిలవారిపై నభియోగము తెచ్చినారు. కాని అస్మత్కుల దేవతయగు శ్రీకామేశ్వరీదేవి చేయించిన సాహాయ్యమున సదరుగ్రంథము మార్కండేయునివలెనే చిరంజీవి యగునట్లు దొరతనమువారే తమయభియోగమును తొలగించుకొన్నారు. సదరు గ్రంథరాజ మాంధ్రభాషలో ఆచంద్రార్కముగ

ఉండునట్లు చేసినయెల్లరును ఆంధ్రమహాజనులకు వంద్యు లగుదురుగాక! మఱియు, ఈవాత్స్యాయన కామసూత్రములకు, మొట్టమొదట నాగరాక్షరములలో ముద్రితమయినట్లు తెలిసినతోడనే జయపురమునుండి మహామహోపాధ్యాయ దుర్గాప్రసాద మహాశయుని జీవితకాలములోనే తెప్పించి, అప్పటినుండియు నెన్నియోపర్యాయము లధ్యయనము చేసియున్న మేమును మామిత్రులు పలువురప్రోత్సాహమున శ్రీవిజయనగరములో విద్యాభ్యాసము చేయుకాలముననే సమగ్రముగా ఆంధ్రభాషలో ఆనందచంద్రిక అనుపేరుగల వ్యాఖ్యానము వ్రాసియున్నాము; కాని యింతవఱకును ప్రకటనదశ దానికి లభింపలేదు. మాగ్రంథములు ప్రకటింపఁబూనుకొన్న ఆనందచంద్రికాసంఘము తనకు వీలయినపుడు ప్రకటించునేమో? అది ఆంధ్రమహాశయుల ప్రోత్సాహము ననుసరించి జరుగవలసియున్నది.

2. రతిరహస్యము:—దీనిని రచించినవాఁడు కొక్కోకుఁడను పండితుఁడు. ఇది వాస్తవములో కామసూత్రములకు సంక్షేపరూపమయినగ్రంథము. ఇందులో క్రొత్తసంగతులు చాల కొలఁదిగా ఉన్నవి. కామసూత్రముల ననుసరించి వ్రాయఁబడినగ్రంథములలో మహత్త్వమునుబట్టి రెండవగ్రంథ మిదియే. దీనిని సాధారణముగా కొక్కోక మందురు.

"క. కొక్కోక మెల్లఁ జదివినఁ
జక్కనివాఁ డయిన రాజచంద్రుం డయినన్
మిక్కిలి రొక్కము లీయక
చిక్కదురా వారకాంత సిద్ధము సుమతీ!.

అని సుమతిశతకములో ఉన్నదికూడాను. దీనిననుసరించి ఆంధ్రభాషలో ఇద్దఱుముగ్గురు పద్యగ్రంథములు వ్రాసియున్నారు. వానిలో 1-2 ప్రతులు పూర్వము ముద్రింపబడినవి గాని యిప్పుడు లభింపవు. ఇద్దఱు కవులు రచించిన ముద్రితపుస్తకములను మేము ప్రత్యక్షముగా చూచి చదివియున్నాముకూడాను. ఇటీవలి వారు వానిని ముద్రింపకుండుటకు నాగరకమహాశయుల ప్రతిబంధకము కలుగుననుటయేకారణము. సంస్కృతాక్షరములలో రతిరహస్యము కాంచీనాథుని వ్యాఖ్యానముతో లాహోరులో ముద్రితమయి ప్రకటింపఁబడినది. రఘువంశాదికావ్యములకు వ్యాఖ్యానమువ్రాసిన మహామహోపాధ్యాయ కోలచల మల్లినాథసూరి రతిరహస్యములోని శ్లోకముల నక్కడక్కడ ఉదాహరించియున్నాఁడు. అతఁడు చతుర్దశ శకాబ్దిలోనివాఁ డగుటచే నంతకుముందే కొక్కోక మహాకవిచే రతిరహస్యము వ్రాయఁబడిన ట్లూహింపనగును దీనికి సపద్యాంధ్ర తాత్పర్యములతో ఒకప్రతి మాచే వ్రాయఁబడియున్నది. అంతభాగ్యము పట్టినచో ముం దెప్పుడయినను ముద్రితము కావచ్చును. అది ఆంధ్రుల అభిమానముపయి నాధారపడియున్నది.

3. నాగరసర్వస్వము:—ఇదియు ముద్రితమయియున్నది. దీనిని రచించినది పద్మశ్రీ అనునతఁడు. ఆయన సంసారత్యాగియయిన ఒకానొక బౌద్ధభిక్షువు. అతఁ డీవిద్యను వాసుదేవుఁ డనుపేరుగల ఒకానొక బ్రాహ్మణవిద్వాంసునివలన నేర్చుకొన్నాఁడఁట! ఈచిన్న పుస్తకములో కామసూత్రములు, రతిరహస్యము మొదలయిన గ్రంథములలో నయితేము దొరకని వనేకములు క్రొత్తవిషయము లున్నవి. దీనికి జగజ్జ్యోతిర్మల్లుని తెలుగు టీకకూడ ఉన్నది.

4. అనంగరంగము:—ఇదియును ప్రకటింపఁబడి యున్నది. దీనినివ్రాసిన యతఁడుకల్యాణమల్లుఁడు. ఈతఁడు కళింగదేశీయుఁడయిన ఒకానొక బ్రాహ్మణుఁడు. ఆతని సమయమున కళింగదేశమును రాజా అనంగభీముఁడు (లదఖాన్) అనునతఁడు పాలించుచుండెను. ఈ గ్రంథమాయనపేరనే రచింపఁబడినది. కవి ఆతని ఆస్థానవిద్వాంసుఁడు కాఁబోలును! శ్రీజగన్నాథములోని ఒకానొక శిలాలేఖవలన ఈరాజు 1094 శతాబ్దము (1226 విక్రమశకము)లో ఒకమందిరమును నిర్మింపించినట్లు తెలియుచున్నది.

5. పంచసాయకము:—దీని రచయిత జ్యోతిరీశ్వర కవిశేఖరుఁడు. అనంగరంగముకంటె నిది ప్రాచీనము. దానికంటెను అధికమహత్త్వముగల పుస్తకముకూడాను. ఇందులో మంచిమంచి ఆయుర్వేదయోగము లుదాహరింపఁబడి యున్నవి. ఇదియును ముద్రితమయి ప్రకటింపఁబడినది.

6. శృంగార దీపిక:—ఇది హరిహరకృతము. కొసవి రెండు పరిచ్ఛేదములు తక్కఁ దక్కినగ్రంథ మంతయును ప్రకటితమయియున్నది.

7. రతిశాస్త్రము:—ఇది నాగార్జున కృతము. ఇదియునుముద్రితమయి ప్రకటింపఁబడియున్నది.

ఈ క్రిందిగ్రంథము లింతవఱకును ముద్రణావస్థకు పాల్పడఁజాలకున్నవి. అందులోవి కొన్ని పూర్తిగా లభించుటలేదుకూడను. కొన్నింటి కొక్కొక్కటి రెండేసిపత్రములుమాత్రమే దొరకినవఁట!

8. అనంగతిలకము:— దీని వివరము తెలియదు.

9. అనంగదీపికా:—ఇది వ్రాసినవానిజాడ తెలియలేదు. దీని వ్రాఁతప్రతి రాజేంద్రలాల్మిత్ర అనునతనికి బీకనేరుస్టేటులో లభించినది. దీనియారంభ మిట్లున్నది:—

"శ్లో. ప్రణిపత్య ప్రమోదార్థం గిరీశం సుఖదాయినమ్,
కామినాం గద్యబంధేన క్రియతేఽనంగదీపికా."

సమాప్తి యీవిధముగా ఉన్నది:—

"కామినీం ఆగచ్ఛన్తీం దృష్ట్వా జానన్ సన్ నిద్రాం కరోతి, ఆగత్య చుంబతి ప్రతివేద్యచుంబనమ్" ఇతి అనంగదీపికా"

10. అనంగశేఖరము:—దీనివివరము తెలియదు.

11. కామసమూహము : — అనునీపుస్తకమును అనంతపండితుఁడు విక్రమశకము 1515లో వ్రాసినట్టు మంత్రిమండనుఁ డనునతఁడనుచున్నాఁడు. దీనివ్రాఁతప్రతి లండనులోని ఇండియాఆఫీసుతాలూకు పుస్తకాలయములో ఉన్నదఁట ; దీనియారంభ మిట్లున్నది:—

"యావనస్య కేశాగ్రాదారభ్య నఖాగ్రం యావత్"

12. అష్టనాయికాదర్పణము:—ఇది భగవత్కవి అనునతఁడలంకారవిషయముపయిని వ్రాసినపుస్తకము.

13. ఈశ్వరకామితము:—దీనిని అర్జునవర్మదేవుఁడు, తన అమరుకకావ్యటీకలో ఉల్లేఖించియున్నాఁడని కొక్కోకుని రతిరహస్యమువలనఁ దెలియుచున్నది.

14. కలావాదతంత్రము:—దీనిపయిని గౌరనాథసార్వభౌముని టీక కలదు.

15. కలావిధితంత్రము:—

16. కలాశాస్త్రము:—అదియును కొక్కోకకవిదేనఁట!

17. కామప్రకాశము:—

18. కామప్రదీపము:—ఇది గుణాకరకృతము.

19. కామప్రబోధము:—ఈపేరుగలవి రెండుపుస్తకములు లభించినవి. అందొకపుస్తకము రాజేంద్రలాల్మిత్రఅనునతనికి బహరామపూరువాస్తవ్యుఁడయిన రాధికాప్రసాదసేనునియింట లభించినది. దీనిలో 594 శ్లోకములు గలవు. ఇది అనూపసింహమహారాజుగారి ధర్మపత్ని వ్రాసినదిగా చెప్పఁబడుచున్నది. దీనిప్రారంభ మిట్లున్నది:—

"శ్లో. దురితగుణవిరామం రావణధ్వంసకామం,
విజితపరశురామం కల్పితానేకయామమ్;
ఫలితసకలకామం సర్వదేవాభిరామం,
నతజనకృతకామం నౌమి రామం సవామమ్"

శ్లో. యః పుష్పబాణైరపి పంచసంఖ్యై
ర్జగత్త్రియం క్షోభయతి క్షణేన;
స సర్వవంద్యోఽద్భుతశక్తియుక్త
స్త్రీన్కేళిబంధుర్జయతి స్మరేశః"

దీనికొస యిట్లున్నది:—

"శ్లో. విచిత్రైరుపచారైర్యత్తత్సంభోగసుఖం నృణామ్,
న సంభోగసుఖం భుంక్తే వృషః కిం ధేనుమధ్యగః"

ఇతి శ్రీమహారాజాధిరాజ శ్రీమహారాజానూపసింహదేవీయే కామప్రబోధే బాహ్యసంభోగప్రకారవివేకోనామ నవమః ప్రకాశః. గ్రంథోఽయం పూర్తిమగాత్. సంవత్ – అనఁగా విక్రమశకే 1892. మాఘమాసః"

అనూపసింహదేవీయే—అని యుండుటచే అతనిదేవి అనఁగా పట్టమహిషి వ్రాసినట్లుగా భ్రమపడియుండనోపు? దీని ననూపసింహదేవుఁడో, లేక తదాస్థానకవి యెవరో ఆతనిపేరుననో వ్రాసియుండును.

రెండవపుస్తకముకూడ రాజేంద్రలాల్మిత్రగారికే బీకానేరుస్టేటులో లభించినది. దీనిరచయితతాలూకుగాని, రచనాకాలముతాలూకుగాని జాడ యేమియు దెలియలేదు. దీనియారంభ మిట్లున్నది:—

"శ్లో. కింశుకాః కుసుమితాః కలకంఠీ
కూజితైర్ముకులితాస్సహకారాః,
నాగతః ప్రియతమస్సఖి! హా! మే
కాగతి ర్మధు రుపాగత ఏవః"

దీనికొస అంశము లిట్లున్నవి:—

"శ్లో. విద్యా నాధిగతా కలంకరహితా విత్తం చ నోపార్జితం,
శుశ్రూషాపి సమాహితేన మనసా పిత్రోర్న సంపాదితా;
ఆలోలాయితలోచనా యువతయస్స్వప్నేఽపి నాలింగితా
మాతుః కేవలమేవ యౌవనవనచ్ఛేదే కుఠారా వయమ్."

20. కామరత్నము:—నిత్యనాథకృతము.

21. కామశాస్త్రము:—ఇది వామనుని ఆయుర్వేద ప్రకాశముతాలూకు ఒకభాగము. కొక్కోకుని రతిరహస్యముకూడ కామశాస్త్రమనుపేర వ్యవహరింపఁబడుచున్నది. కామశాస్త్ర నిరూపణాధ్యాయము మాధవునిది.

22. కామసారము:—ఇది కామదేవకవి విరచితము. దీనివి యేడుపత్రము లున్నవి. దీనిప్రారంభ మిట్లున్నది:—

"శ్లో. రతిపరిమళసింధుః కామినీకేళిబంధు
ర్విదితభువనమోద స్సేవ్యమానప్రమోదః;
జయతి మకరకేతు ర్మోహనస్యైకహేతు
ర్విరచితబహుసేవః కామినీ కామదేవః.

శ్లో. పద్మినీ చిత్రిణీ చైవ శంఖినీ హస్తినీ తథా,
శశో మృగో వృషో ఽశ్వశ్చ స్త్రీపుంసోర్జాతి రీరితా."

దీని అంతర మిట్లున్నది:—

"శ్లో. ఏతాన్ బంధాన్ పరిజ్ఞాయ సుఖమాసాదయేత్పరమ్,
నారీణాం దర్పసంఘాతం బంధం కుర్యాత్ప్రియంవదః."

ఇతి శ్రీకామదేవ విరచితే కామసారే ఆసనబంధ నిరూపణం సంపూర్ణమ్.

23. కౌతుకమంజరి:— అనఁగా నవీనాచరితకథనము. ఇది రాజేంద్రలాల్మిత్రగారికి బంగాళావ్రాఁతప్రతి దొరకినది. అందులో 109 శ్లోకములు గలవు. చాలవఱకశుద్ధము.

గ్రంథకర్తపేరు తెలియదు. దీనిప్రారంభ మిట్లున్నది:—

"శ్లో. ప్రణమ్య వాణ్యాశ్చరణారవిందం (దే)
సురాసురాణా మపి వందనీయమ్ (యే),
యూనాం ముదే కామయతాం మనోజ్ఞా
ప్రకాశ్యతే కౌతుకమంజరీయమ్."

తావత్ ఉద్వాహానంతరం కాంతాలింగన మసహమానా పరేద్యుర్మాతర మాహ:—

శ్లో. మాతః! కేళిగృహం నయామి శయితుం కస్మాచ్చ చంద్రాననే
జామాతా తవ నిర్దయో నిజభుజాపాశేన మాం పీడతి,
చిహ్నగ్రాచ కుచా కరోతి కరజై ర్దంతైః ప్రపీడన్ముఖం
నీవీబంధవిమోక్షణం చ కురుతే నిద్రాపి నాయాతి మే.

దీనియంత మీప్రకారముగా ఉన్నది:—

"శ్లో. చంద్రః పూర్వం దయితవిరహే చండభానుర్మమాసీ
న్మందో౽ప్యాసీన్మలయజరుజా మర్మభేదీ చ వజ్రః,
కల్పప్రాయా రజనిరభవ త్కాంత యోగాదిదానీం
చంద్రశ్చంద్రో మరుదివ మరుద్యామినీ యామినీవ."

24. పద్యముక్తావళి:—ఇది అలంకార గ్రంథము. ఇందులో కామశాస్త్ర సంబంధములయిన పద్యము లున్నవి. ఘాసీరామ్ అను నతఁడు తనరామచంద్రనామక పుస్తకములో దీనిని ప్రమాణముగా ఇచ్చియున్నాఁడు.

25. మదనసంజీవని:—

26. మదనార్ణవము:—ఇది రాజేంద్రలాల్మిత్ర అను నతనికి బీకానేరు పుస్తకాలయములో దొరకినది. గ్రంథకర్తనామము తెలియలేదు. దీని ప్రారంభ మిట్లున్నది.

"శ్లో. ప్రణయావలోకనపథం గమితో
గమితాః ప్రథమం నిధస్త(?)రతిమన్మథయోః,
తదను ప్రచారతరుణస్త్రీజగ
న్మదయన్ స కో౽ప్యతిశయో జయతి."

దీని అంత మిట్లున్నది:—

"శ్లో. రజస్తమః ప్రకృతయ స్తస్మిన్ యుగేయుగే మతపదం
యాతాః; స్వాష్టకాయాదవాదయః-ఇతి"

ఇతి మదనార్ణవే భగవచ్చరణత్వనిరూపణంనామ షష్ఠం రత్నం.

27. మదనోదయము:—దామోదరగుప్త తనకుట్టనీ మతములో దీనిలోని దిది ప్రమాణముగా ఇచ్చియున్నాఁడు.

'శ్లో. వాత్స్యాయన మదనోదయదంతకవిట్ పుత్రరాజ పుత్రాద్యైః,
ఉల్లసితం యత్కించి త్తత్తస్యా హృదయదేశే మధ్యాస్తే."

28. యోగరత్నావళి:—శార్ఙ్గధరపద్ధతిలో ఉన్నది.

29. రతిమంజరి:—ఇది జయదేవుఁడు రచించినది. ఇందులో కేవలము 25 శ్లోకము లున్నవి. ఇది మద్రాసులో తెలుఁగు లిపిలో అచ్చయిన చిన్న పుస్తకము.

30. రతిరహస్యము:—ఇది విద్యాధరకవిరచించినది. ఇందులో 64 పత్రము లున్నవి. 1000 శ్లోకములు. దీని ఉల్లేఖము (అయోధ్య VIII, 20) లో ఉన్నది.

31. రతిరహస్యము:—హరిహరకృతము. దీనికి శృంగారబంధుదీపిక అనికూడ పేరుగలదు. మొదటి పరిచ్ఛేదము పూర్తిగా గలదు. రెండవపరిచ్ఛేదము తాలూకువి 56 శ్లోకములుమాత్రమే కలవు. ఇందులో నాల్గువిధముల స్త్రీల, పురుషుల వర్ణనము కలదు. దీనిపై ననేకులు టీకలు వ్రాసియున్నారు.

32. రతిరహస్యటీక:—

33. రతిరహస్యదీపిక:—కాంచీనాథకృతము.

34. రతిరహస్య వ్యాఖ్య:— రామచంద్ర సూరికృతి.

(క) రతివిలాసము — కామశాస్త్రముతాలూకు ఒకపుస్తకము పేరు. మంఖకోశములో వ్రాయఁబడియున్నది.

"తత్సిద్ధయే రతివిలాసమతో౽భిధాస్యే"

(ఖ) రతిసంగ్రహవ్యాఖ్య:—

35. రతిసర్వస్వము:—మహామహోపాధ్యాయ కోలచల్మ మల్లినాథసూరి తన మేఘదూత వ్యాఖ్యానములో దీనిలోని యీశ్లోకముదాహరించి యున్నాఁడు:—

"శ్లో. ఏకవారావధిర్వ్యాయామో రతస్య పరమో మతః
చండశక్తిమతోర్యూనో రుద్భటక్రమవర్తినోః"

36. రతిసారము:—ఇది 37 పుటల పుస్తకము. ఇందు 400 శ్లోకము లున్నవి.

37. రసచంద్రిక :—ఇది విశ్వేశ్వర కృతము. ఒకవేళ నిదిఅలంకార విషయకమైన పుస్తకమేమో? దీనియారంభ మిట్లున్నది.

"శ్లో. తిర్యజ్మాత్ర ప్రవణనయనోపాంత దృశ్యత్వలోభా
దన్యోన్యార్ధావయవ ఘటితం స్వాంగమధ్యాయియాభ్యామ్;

దీని అంత మిట్లున్నది.—

"శ్లో. నూతా మండనమండలీం పరిదధు ర్మాణిక్యరోచిర్మమ
క్రోధావేశసరాగ లోచనరుచా దారిద్ర్యవిద్రావిణీమ్;"

38. రసవివేకము:—వాస్తవములో ఇది కామశాస్త్రవిషయకమయిన పుస్తక మనుకొనుట పొరపాటు.

39. వాజీకరణతంత్రము:—

40. వాత్స్యాయనసూత్రసారము:—క్షేమేంద్ర కృతము.

ఇతఁడు తన "ఔచిత్యవిచారచర్చ" యను పుస్తకములో ఈ శ్లోకమును ప్రమాణముగా ఇచ్చియున్నాఁడు:—

"శ్లో. కామః కామం కమలవదనానేత్రపర్యంత వాసీ
దాసీభూత త్రిభువనజనః ప్రీతయే జాయతాం వః;
దగ్ధస్యాపి త్రిపురరిపుణా సర్వలోక స్పృహార్హా
యస్యాధిక్యం రుచిరతితరాం మజ్జనస్యైవ యాతా.

41. వేశ్యాంగనాకల్పము:—

42. వేశ్యాంగనావృత్తి:— ఈరెండును వాత్స్యాయన కామసూత్రములలోని షష్ఠాధికరణమైన వైశిక ప్రకరణముతో సంబంధించినవయి యుండునేమో?

43. శృంగారపద్ధతి:—ఇది శార్ఙ్గధరకృతము. ఇందులో స్త్రీపురుషులప్రకారములే కాక శృంగారాది నవరసములసంగతికూడవర్ణింపఁబడి యున్నది. దీనియారంభ మిట్లున్నది.

"శ్లో. శృంగారవీరకరుణాద్భుత హాస్యభయానకాః,
బీభత్సరౌద్రశాంతాశ్చ నవధా కీర్తితా రసాః.

దీని అంత మిట్లున్నది:—

" శ్లో. దధుర్వధూనాం వదనాని తుల్యతాం
ద్విరేఫ బృందాంతరితైస్సరోరుహైః;

44. శృంగార మదప్రదీపము:—దీనివ్రాఁత ప్రతితాలూకు ప్రథమాంశముల్లో ఏదోకామశాస్త్రమునుండి 2 పుట లుద్ధృతము లయియున్నవి. లిపి తెలుఁగు. పుటలు 14.

45. శృంగారమంజరి:—తెలుఁగులో 100 పుట లున్నది. తంజావూరిరాజు సాహజీ (విక్రమశకము 18 వ శతాబ్ది) అను నాతని యేలుబడిరోజులలో వ్రాయఁబడినది.

(క) శృంగారసారిణి:— చిత్రధరకృతము.

46. సమరకామ దీపిక:—ఇది విష్ణ్వంగిరస్కృతము. ఇందులో 300 శ్లోకము లున్నవి.

47. సురతోత్సవకామశాస్త్రము:—

48. స్త్రీవిలాసము:—దేవేశ్వర కృతము. 45 పుట లున్నవి.

49. స్మరతత్త్వ ప్రకాశిక:—రేవణారాధ్యకృతము. ఇది స్మరతత్త్వ మనుపేరుగల పుస్తకమునకు టీక. స్మరతత్త్వము తాలూకువి కేవలము 5 శ్లోకములు మాత్రమే లభించుచున్నవి. దీని రచయిత విరనరధ్యర (వీరణారాధ్య) అను నతఁడు. దీనివిషయమున శేలరుమహాశయుఁడిట్లు వ్రాయుచున్నాఁడు:—కామపురుషార్థమున కధిదేవతయగు మన్మథుని సుందరప్రకృతితాలూకు గుణానువాదముచేయుట పాశ్చాత్య విచారముల ననుసరించిచూడఁగా కూడనిది, లేక, అశ్లీలము. అట్టిస్థితిలో ఏపుస్తకములో ఆ కామదేవునికే ధార్మికరూప మీయఁబడినదో దానిని వర్ణించుట కొంచెము కఠినమయినకార్యమే. (పురుషుని వీర్యమును గుఱించియు, స్త్రీ రజస్సునుగుఱించియు వర్ణింపఁబడినది. శుక్లముప్రబలమయినచో పురుషసంతానము, రజస్సు ప్రబలమయినచో స్త్రీసంతానము, రెండును సమానమయినచో ఆసంతానమునకు స్త్రీ పురుషులు ఇద్దఱిగుణములును కలుగును.) నష్టమయిన పురుషశక్తి మరలప్రాప్తింపజేయు యోగములును, పంచవిధములయిన రతుల వర్ణనలును ఉన్నవి.

50. స్మరదీపిక:—ఈపేరుగలవి కొన్ని పుస్తకములు ప్రకటితములయినవి. ఒక వ్రాఁతప్రతి (ప్యారిస్, బి. 180) తాలూకుసార మిట్లున్నది:—

"రుద్రకృతము. దేశీయములయిన పచ్చకాగితములు. పత్రములు 50. ప్రతిపత్రమునందును 5-6 పంక్తుల చొప్పున ఉన్నవి. మొత్తము 120 శ్లోకములు. బంగాళా అక్షరములు. సమయము 1764 శతాబ్ది. రూపము-రంగు ప్రాచీనము. శ్లోకము లంతగా శుద్ధములుగావు. కామశాస్త్ర విషయికమయినపుస్తకము. పేరులేదు. దీనిప్రారంభము "హరకోపానలేనైవ భస్మీభూతామ్"తో ఉన్నది. ఇందు 11 పత్రములు, 165 శ్లోకములును కలవు. దీనిని రచించినతనిపేరు కద్రుఁడు. ఒకవేళ నిది రుద్రునికే అశుద్ధరూపమేమో? ఇది సురతోత్సవకామశాస్త్ర (సురతోత్సవ కామశాస్త్ర)మునుండి తీయఁబడినదని చెప్పఁబడియున్నది. ముఖ్యముగా గద్యము. దీని ప్రారంభమీవిధముగా ఉన్నది.

" శ్లో. హరకోపానలేనైవ భస్మీభూతో ఒకరోత్ [1]స్మరః,
అర్ధనారీశరీరం హి [2] యస్య తస్మై నమోనమః. 1

సమ్యగారాధితః [3] కామ స్సుగంధి కుసుమాదిభిః,
విదధాతి వరస్త్రీణాం మానగ్రంథి విమోచనమ్. 2

[4] మారం నిర్జిత్య [5] రుద్రేణ పశ్చాదుద్దీపి [6] తస్మరః,
యేన తన్నామధేయేన నిర్మితా స్మరదీపికా. 3

అనేక కామశాస్త్రాణాం సార-మాకృష్య యత్నతః,
బాలవ్యుత్పత్తయే స్త్రీణాం చిత్తసంతోషణాయ చ. 4

కామశాస్త్రస్య తత్త్వజ్ఞా జాయన్తే సుందరీ ప్రియాః,
కామశాస్త్ర మజానన్తో రమన్తే పశువత్ స్త్రియమ్. 5

నానానిబద్ధైస్సు రతోపచారై:క్రీడాసుఖం జన్మఫలంనరాణామ్
కిం సౌరభే యీశతమధ్యవర్తివృషో పి సంభోగసుఖం నభుంక్తే.

స్వనారీరక్షణం పుంసాం పరనార్యనురంజనమ్,
బంధభేదేంగితజ్ఞాన మేతత్ఫల ముదాహృతమ్. 7

యేన సంవత్సరో దృష్ట స్సకృత్కామసుసేవితః,
తేన సర్వమిదం దృష్టం పునరావర్తితం జగత్. 8

ప్రథమంలక్షణం పుంసాం స్త్రీణాంచ తదనన్తరమ్,
... లక్షణం ప్రోక్తం...లక్షణ సంయుతమ్. 9

కామస్థానాని సంలక్ష్యపునస్సమ్యక్చ చాలనమ్,
పునష్షోడశబంధాశ్చ తథైవాధో ముఖాశ్చషట్. 10

ద్వేబంధే సుందరీణాంచ పశ్చాన్ముఖగతం తథా,
బాహ్యం రతం తతః కుర్యా ద్రతం దేశవిశేషజమ్. 11

ఇంగితస్య పరిజ్ఞానం దూత్యశ్చ తదనంతరమ్,
తథాప్తనాయికానాంచ మంత్రౌషధ సుతోదయాః." 12

దానియారంభ మీప్రకారముగా ఉన్నది:—

శ్లో. గర్జేణ భాషితాం సమ్య గ్వక్ష్యామి స్మరదీపికామ్,
యస్యా విజ్ఞానమాత్రేణ మూర్ఖో ఒపి రణరంగధీః. 1

బాలక స్తరుణః ప్రౌఢో వృద్ధశ్చేతి విశేషతః,
జ్ఞాతవ్యో యత్నతః కామో ధ్రువం శృంగారమిచ్ఛతా. 2

అనేకకామశాస్త్రాణాం సార మాకృష్య యత్నతః;
ప్రబోధాయ వరస్త్రీణాం తుష్ట్యై రతిసుఖాయ చ. 3

---

1. భస్మీభూపాకరోత్; భస్మీభూతః; భస్మీభూతః కృతః స్మరః. 2. అర్ధంగారీశరీరేణ. 3. ఆరాధిత. 4. సామం. 5. కద్రేణ. 6. ఉద్దీపిత-అసలులో ఇవి అశుద్ధపాఠములు. స్మరదీపికతాలూకు మఱియొక ప్రతికూడ వ్రాఁతది దొరకినది.

మారం నిర్జిత్య బుద్ధేన సంధ్యేయం మానుషీ కృతా,
యేన తన్నామధేయేన నిర్మితా స్మరదీపికా. 4

అథ లక్షణం నృనార్యోః."

దీనియంతమున నిట్లు వ్రాయఁబడియున్నది:—

"ఇతి శ్రీగర్గాచార్యమునిప్రణీతా స్మరదీపికా సమాప్తా"

51. రతిరత్నప్రదీపికః—శ్రీదేవరాజ మహారాజకృతము. దీని వ్రాఁతప్రతియొకటి మలకోటవాస్తవ్యుఁడయిన యోగానంద భట్టను నతనియొద్ద నుండి లభించినది. ప్రస్తుతము విక్రమశకము 1980 లో దీని సంస్కృతపాఠము, ఆంగ్లానువాదముకూడ మైసూరు పండిత క. రంగస్వామి అయ్యంగారు ముద్రింపించియున్నారు. దేవరాజను పేరుగల యిద్దఱురాజులు మైసూరిలో ఉండిరి. వారు క్రీ. శ. 1659 వఱకు ఒకరి తర్వాత నొకరు రాజ్య మేలినారు.

52. స్మరరహస్య వ్యాఖ్యా:—(మద్రాసు 111.)

53. కామప్రభుత:—ఇది కేశవకృతము.

54. కామానందము:—ఇది వరదార్యకృతము.

55. రతిచంద్రిక + రతిదర్పణము:—హరిహరకృతము.

కోకసార-భాషా, ఆనందకృతము. ఇది హిందీభాషలో దోహాలలో ఉన్నది. 17 పుటల వ్రాఁతప్రతి యొకటి దొరకినది. ఇది లాహోరులోని డి. వి. కాలేజీ (విచారణ విభాగము) తాలూకు పుస్తకాలయములో ఉన్నది. ఒకపుటపయిని 11-12 పంక్తు లున్నవి. దీనిప్రారంభ మిట్లున్నది:—

'ఓం శ్రీగణేశాయనమః.' అథ కోకసార భాషా ఆనందక్రితి లిఖ్యతే—దోహా ఓమ్.

లలిత సుమన ధన అలప నచ తన ఛవి అభినవ కంద,
మధురతి హితచిత రతి రసన జైజై మదన అనంద.
బరని కామ అభిరామ వర(బర)నో భామన భోగ,
సకలకోక దధి మథై కై రచ్యో సార సుభభోగ.

అంత మిట్లున్నది:— పాథడి ఛంద:—

ప్రథమే అమరావతి హుతే కోక, కోఊ జానత నాహి మృతలోక,
యిక హుతో బాదసాహ మునీస, తిహ ప్రగట కర క్రీడా రతీస,
తా పాఛే భఈ జగతతే అనేక, తిహ కథహి కా కరి-కరి వివేక,
కామప్రదీప అరు పంచబాన, రతి కరన ఔర జానహి సజాన,
పూర్న మదనవినోద అనంగరంగ, రతరంజన సప్తమరతితరంగ,
పడి సకల కబియ కరి-కరి బిచారి, బరనియో అనందకవి కోకసార,
దోహా, షండ చతుర్దశ అతిసరస రచో జో బహువిధిఛంద;
పఢత చఢత చిత చోప అతిబలి అధిక ఆనంద. * 27

* * *

భేకము

మొసలికంటి రామాబాయి గారు

సరసునకు జన్మించితిని యని - సరసిజంబుల చెలిమి గలదని
గరువ మొందక భేకమా! మది - గనుముతత్త్వంబున్.

కలసిమెలసి చరించితివిగద - కంటె పద్మినిహృదయరాగము
ఘ్రాణపర్వము జేయుతావుల - తేనెలానితివే.

బకబకని పలుకంగ గలనని - భృంగరాజము పజ్జజేరితి
కప్ప! నీకారసికగానము - లెప్పగిదినబ్బున్.

తత్త్వమారయ బూవుపూవును - దారునలివరు దారి ద్రొక్కదో
వెడగు భేకమ! పంకమునబడి - యడగిపోయెదున్.

---

* ఈవ్యాసము 'సంతరామ' అను లేఖకునితాలూకు అప్రకాశిత పుస్తకమయిన 'భారతీయ కామకళా' అనుదానిలో ఒకభాగము. దీనిని లఖ్నోనుండి ప్రకటింపఁబడుచున్న మాధురి అను మాసపత్రికలో ప్రకటించినారు. దాని యాధారమున నీవ్యాసము తెలుఁగువారి యుపయోగమునకై పెంచియు, త్రెంచియు వ్రాయఁబడినది.

ద్వావింశతి శ్రుతిపథకము

దువ్వూరి జగన్నాథశర్మ గారు

భారతీయగానము పెక్కువేలయేండ్ల వయస్సుగలది. అట్లగుటచేత రచనాదిభాగములందు దానిపట్ల అప్పుడప్పు డెన్నిమార్పులో కలిగినవి. ఐనను దాని మాధుర్యభాగనుమాత్రము మార్పు పొందలేదు. అందుకుఁ బ్రధానకారణము: స్వరత్వమూలకమని పేర్కొనఁదగిన శ్రుతులపునాది యేనాఁటికిని శిథిలతనొందనిస్థితి యేర్పడియుండుటయే! మనసంగీతశ్రుతులపునాది శైథిల్యముఁబొందకుండు టొక్కటియకాదు; దానిరహస్యము, దానిమూలకందము పరమాత్మసంభావన మజ్ఞానికివలె సామాన్యగాయకులపొంతఁ బడదు. మఱియు దాని రహస్యము నెఱుఁగఁగోరుగాయకులుకూడ అల్పసంఖ్యాకులు. ఎవ్వరోకొంద ఱెఱుఁగఁగోరినను ఫలానుభవము హుళిక్కియను ననాదరంబునఁ బూర్తిగాఁ గష్టింపక విడిచిపెట్టినబుద్ధిమంతులును గలరు. అట్లగుటచేతఁ బ్రతిశతాబ్దమందును భారతీయగాయకులలో వాగ్గేయకారునంతటివాఁడయి ఆచార్యత్వము వహింపఁగల్గువాఁడొకరుఁడెవ్వఁడో శ్రుతులమీఁద బుద్ధింబఱచి ఆకాశప్రదేశమును ఎకరములలెక్కలో గణుతించినట్లు మిక్కిలి శ్రమపడి ద్వావింశతిశ్రుతిపథకముయొక్క నిజస్థితిని దెలిసికొనుచున్నాఁడు. నిజముగా నందువల్ల ఫలమేమయినఁ గలదా యందురేని, చటుక్కున ఫలమిట్టిదియని రూపింపఁదగినదియేదియు నుండదు. కాని చతుర్దండియని బయలుదేఱిన వేంకటమఖి మున్నగువారి చరిత్ర మరయుఁడు! త్యాగరాజాదికృతుల విస్తరతకు నిజమైన కారణమేమి? ఇంతరాగప్రపంచ మెక్కడనుండివచ్చినది? ఇఱువదిమేళములని- ముప్పదిఘనరాగములని- పురుషరాగములని- స్త్రీరాగములని ఇన్నియు లెక్కించఁగా నొకచిన్న కుటుంబసంఖ్యవలె కన్పట్టుచుండిన కర్ణాటకగానరాగాదివృద్ధికి- దానింబట్టి భారతీయగానమునకు - ఇంతటివృద్ధి వచ్చునట్లును, ఇతోధికవృద్ధికిఁగూడ మార్గమబ్బునట్లును ద్వావింశతిశ్రుతిపథకమును ఖచ్చితముగా మేధస్సునకుఁ దెచ్చుకొనిన మహోపకారమే వారొనర్చియుండిరి! అంతకుఁబూర్వముండిన యిఱువదిమేళములలోఁగూడ అయిదుమేళములు వాడుకనుండి తొలఁగఁదగినస్థితి పొందినవి. ఈసంగతి ఏలూరునందుండి అళియరామరాయలకుఁ గృతి సమర్పించిన రామామాత్యుని స్వరమేళకళానిధి విస్పష్టముగా బోధించుచున్నది. కాఁగాఁ బదునైదుమేళములు మాత్రము కల్గిన మనసంగీతరాగభాగమునకుఁ బరిశుద్ధములయిన డెబ్బదిరెండుమేళములను వేంకటమఖి తెచ్చిపెట్టినట్లగపడుచున్నది- (చూడుఁడు: చతుర్దండి ప్రకాశిక). అదియెట్లు? ద్వావింశతి శ్రుతిపథకము- దానికి సంబంధించిన అనువాది, సంవాది, వివాది, వాది స్వరపక్కికలనర్థము చేసికొని- అట్లు గనుక, దీనిప్రయోజన మిట్టిదియని చెప్పుటకంటె ఇందుల ప్రయోజన మిట్టిదియని తామే స్వయముగ నెఱింగి పనిచేయువారికిఁ జేమోడ్చుట నావిధియని తలంచుచున్నాను.

రమారమి నూఱుసంవత్సరములనుండి ద్వావింశతి శ్రుతిపథకమును అర్థముచేసికొనవలెనని పెక్కండ్రు యత్నించుచుండిరి. అట్లు యత్నించుచుండినవారిలో భారతీయ విద్వాంసులును గలరు; పాశ్చాత్యగణితవిశారదులును గలరు. కాని విజయకిరీటమును బొందఁజాలిన వారెవ్వరును కన్పడకున్నారు. కాఁబట్టి యీసమస్య క్లిష్టమైనదియే యని అందఱు నొప్పుకొనుచున్నారు. 1834 సంవత్సరములో కెప్టనువిల్లర్డుమహాశయుఁడును, 1870

ప్రాంతములో సర్ విలియంజోన్సుమహాశయుఁడును, 1877 సంవత్సరములో బాసాన్క్వేట్ మహాశయుఁడును, 1885 ప్రాంతములలో ఎల్లిస్ పండితుఁడును, పేటర్సన్ మహాశయుఁడును, కెప్టన్డేమహాశయుఁడును, ఇటీవల 1900 సంవత్సరప్రాంతములనుండి యిప్పటివఱకును క్లిమెంట్సుపండితుఁడును, మనద్వావింశతిశ్రుతిపథకము నర్థముచేసికొనవలెనని మిక్కిలి శ్రమచేయుట తటస్థించినది. కాని వారు వ్రాసిన తప్పువ్రాఁత లల్పబుద్ధులను పెడద్రోవలఁ బట్టించుటకుమాత్రమే శాశ్వతత్వము వహించియున్నవి. మనవారిలో కుంతే, పింగళే, సహస్రబుద్ధి, భాన్హట్టి, సర్ శౌరీంద్ర మోహన్టాగోరు, నాగోజీరావు, చిన్నస్వామి మొదలియారు మున్నగువిద్వాంసులు పెక్కండ్రీసందర్భమున యత్నించియుండిరి. ఇటీవల విష్ణునారాయణ భాట్ఖండే, క్రిష్ణాజీ బల్లాల్ దేవళ్, నీలకంఠవినాయకఛత్రే, అబ్రహాంపండితార్ మున్నగుపండితులుకూడ యత్నించియుండిరి. ఎంద ఱెన్ని గణితచమత్కారములు చూపినను ఎవరిమార్గమువారిదేయైనది. పూర్వశ్రుతిపథకగణితమునకుండిన మూలసూత్రములతో నొక్కరికిని సమన్వయము కుదురలేదు. ఇట్టిదియైయున్నది, మనద్వావింశతి శ్రుతిపథకప్రయోజనమును, నూఱేండ్లనుండి ఎంతపండితునికైనను విజయసామీప్యతకుండిన అసాధ్యత్వమును.

ద్వావింశతిశ్రుతిపథక మననేమి?

స,రి,గ,మ,ప,ధ,ని అనుసప్తస్వరములుగలది సరళి. (Ganut) ఈస్వరసప్తకపథకము (Diationic Seale) స్వరద్వాదశకపథకమునుండి యేర్పడుచున్నది. స్వరద్వాదశపథకము అనునది (Chromatic Scale) ద్వావింశతి శ్రుతిపథకమునుండి యేర్పడుచున్నది. స్వరస్థానములు మధ్యనుండు అంతరాళములును గలిసి ఏపద్ధతిలో ఇఱువది రెండు శ్రుతులపరిమాణముగలదిగా నున్నదో దానికి ద్వావింశతిశ్రుతిపథకమని పేరు. స్వరములు పండ్రెండుగదా! పండ్రెండుస్వరములనడుమ అంతరాళములు పదునొకండుగదా! ఈమొత్తము ఇఱువదిమూడుకావలెనే, ఇఱువదిరెండెట్లగును? ఇది సమస్య. స్వరస్థానములయవయవము-అంతరాళముల యవయవము భిన్నదేహములనుండి యేర్పడి ఇప్పుడొకటియైనది. పూర్వకాలమందలి మధ్యమగ్రామదేహభాగముకొంత, షడ్జగ్రామదేహభాగముకొంత కలిసి ఇప్పటిరూపందినది. ఇట్టిదీనిని విడదీసి కలుపుసూత్రమెవరికిని బోధపడకున్నది. ఆసూత్రమే ద్వావింశతి శ్రుతిపరిగణనమని చెప్పి రెండుగ్రామములను కలిపిన విధానమని ప్రాజ్ఞులు బోధపఱుచుకొనుచున్నారు. ఏసంగీతము పాశ్చాత్యమైన స్వరాంతరాళసంఖ్యచే ఇరువదిమూడగుచున్నదో అది గ్రీకుమాతృకగలది. దానినిగుఱించి మాట్లాడఁదగినది మన కిప్పు డేమియులేదు. క్రీ. పూర్వము 2500- 1400 నడిమికాలములో షడ్జమధ్యమగ్రామముల యేకీభావమువలన స్వరాంతరాళసంఖ్య ఇరువదిరెండు మాత్రమేయై రంజనసందర్భములకన్నిటికి ఆటపట్టయినది. భారతీయ మాతృక వివాదిస్వరములను పాడు నేర్పు (Enharmonics) వలన విద్వత్తు నేర్పఱించునది గ్రీకుమాతృక. సంవాదిస్వరముల (Harmonics)పాడుటవలన మైమఱపించుప్రౌఢిమ నేర్పఱించునది భారతీయమాతృక. అనఁగా 23శ్రుతులసంగీతమున వివాదిస్వరములుగల్గి(Tempered scale) ఏర్పడినది. 22 శ్రుతులసంగీతమున సంవాది స్వరములుగల్గి (untempered scale) ఏర్పడినది. మన దేశములో నీనడుమ బైలుదేఱినవివాదములో మహారాష్ట్రులు 22 శ్రుతులవంకకును, తంజావూరుతమిళులు 23 శ్రుతులవంకకును, క్లిమెంట్సుమున్నగు పాశ్చాత్యపండితులు 22 శ్రుతులవంకకును తమవాదమును బయలుపఱచిరి. 23 శ్రుతులను వారు యంత్రసంగీతము కావలసినవారు. వారి కట్లుండినగాని యంత్రము సరిపడదు. హార్మోనియము, పియానోమున్నగునవి వారియంత్రములు. 22 శ్రుతుల వారు వీణావాదనవైదగ్ధ్యమందిష్టపడువారు. తంత్రులకు 22-23 కూడ సరిపడును. ఇరుకక్షులవారును తమతమ పద్ధతులకు తంత్రులమీఁద కొలతలిచ్చిరి. పూర్వగ్రంథసూత్రములతో వీరెవరికిని సమన్వయము రాలేదని ఇదివఱకే తెల్పితిమి.

మిక్కిలిపూర్వకాలంబున శ్రుతివీణ లుండినట్లు బోధపడుచుండినది. భరతుఁడు మధ్యమగ్రామవీణను, షడ్జగ్రామవీణను రెంటిని చెప్పి రెండువీణలకును ద్వావింశతి

శ్రుతిపథకమును చెప్పినాఁడు. పర్వాపకర్షోత్కర్షములచే షడ్జగ్రామవీణను మధ్యమగ్రామవీణగను, మధ్యమగ్రామవీణను షడ్జగ్రామవీణగను మార్చువిధానము చెప్పినాఁడు. దీనిని బట్టి వీణలందలి మెట్లు=సారెలు (పర్వములు=**Frets**) ఎటుత్రోసినను జరుగుపద్ధతిలో పూర్వులేర్పఱించుకొనుచుండిరని బోధపడుచుండినది. మధ్యకాలములోఁ గొంత కాలము మెట్లేలేక వీణలు సర్వస్వరప్రతిపాదకములగు తంత్రులతోమాత్రమే యుండినట్లు ద్యోతకపడుచున్నది.

“రణద్భి రాఘట్టనయా నభస్వతః, పృథగ్విభిన్న శ్రుతిమండలైస్స్వరైః
స్ఫుటీభవద్గ్రామవిశేషమూర్ఛనామవేక్షమాణం మహతీం ముహుర్ముహుః

అని మాఘకవి ఒకవీణను- నారదుని మహతిని- వర్ణించియున్నాఁడు “వాయువుయొక్క ఆఘట్టనచేత వేఱు శ్రుతిమండలములుగల్గిన స్వరములవలన షడ్జమధ్యమగ్రామములందలి మూర్ఛనావిశేషములు స్ఫుటపడుట మాటిమాటికి మహతియందు నారదుఁడు చూచుట తటస్థించెను.” ఒక్క వీణయందు ఒక్క గ్రామమూర్ఛనలు రావచ్చును, రెండు గ్రామమూర్ఛనలు రావు. అవియైనను తంత్రిని మీటి పర్వములందు వ్రేలితో నదిమిననే వచ్చును. ఈనేచెప్పు సమన్వయము ప్రస్తుతవీణలమీఁద; నారదునిమహతియందో రెండుగ్రామములమూర్ఛనలుకూడ పర్వసన్నిహితమైన కరరుహస్పర్శ అక్కఱలేకుండ తంత్రుల యేర్పాటువలనను ప్రభంజనహతియొక్క ఆవేగముచేతను వచ్చుచున్నవి. అనఁగాఁ బర్వరహితములయి తంత్రీబాహుళ్యముగల్గిన వీణ లప్పుడుండినట్లు ఇందలి యర్థము.

శా. వాలారుంగొనగోళ్ల నీ వలసతిన్ వాయించుచో నాటకున్
మేళంబైన విపంచి నిన్న మొదలున్ నీవంటమింజేసి యా
యాలాపంబె యవేళఁ బల్కెడుఁ బ్రభాతాయాతవాతాహతా
లోలత్తంత్రులు మేళగింపఁగదవే లోలాక్షి! దేశాక్షికిన్.

అని అల్లసానిపెద్దనకూడ ఇట్టివీణనే యిచ్చియున్నాఁడు. “వరూథినీ! నీవువాయించి విడుచునప్పటికి నాటరాగమునకు నీవీణతంత్రులు మేళగింపఁబడియున్నవి. నీవువాయించక విడుచుటచేత ఇప్పుడు వేళగానివేళలో ఈ ప్రభాతవాయువీచికలచేఁ గొట్టఁబడిన తంత్రులు నాటరాగమును స్ఫుటపఱచుచున్నవి. ఇది దోషముగావున, ఇదిదేశాక్షికిసమయముగనుక నీవు వాయించకపోయినను వీణతంత్రులనైనను మేళగింపుము!” దీనినిబట్టికూడ అల్లసానిపెద్దనచెప్పిన వరూథినివీణ పర్వరహితమై బహుతంత్రీబద్ధమైనదిగా ద్యోతకపడుచున్నది. వీణలమెట్లు ఆవలకు ఈవలకు త్రోయుట, ఔడవాదిరాగంబులకు మెట్లు తగ్గించుట, సంపూర్ణరాగములకు పూర్తిగామెట్లుంచుట, ఇట్టి బాధలుపడుచు మొనమొన్నటిదాఁక అస్థిరపర్వవీణలనే మనగాయకులు వాడుచుండెడివారు. స్థిరపర్వవీణలను తంజపురితులజేంద్రప్రభువు స్థిరపఱచి ఇప్పుడున్నపద్ధతిలో నెలకొల్పినాఁడు. ఇట్లు బహుకాలమునుండి స్వరఫక్కికలో అవసరమైనన్నిమార్పులు మనవీణలు పొందుచు వచ్చుచుండుటచే శ్రుతిబోధకములగు వీణలు బొత్తుగా వాడుకనుండి తొలఁగిపోయినవి. అచ్యుతదేవరాయవీణయొకటి శ్రుతిబోధకమైనది 15, శతాబ్దమందు బయలుదేఱినది. దానికి ఇప్పటివీణలకును భేదము స, ప, స, ప తంత్రు లిప్పటి వీణలందుండఁగా దానితంత్రులు స, ప ,స, మ ధ్వనులు కూర్చుండెడివి. ఇట్టివీణనే ద్వావింశతిశ్రుతివీణనుగా మనవారు కూర్చెదరు.

ద్వావింశతి శ్రుతివీణకుఁ గొలతలిచ్చినవారిలో సుప్రసిద్ధుఁడు మా అనుపూర్వ్యశుఁడును భరతాచార్యులలో నొక్కరుఁడును అగు అండ్రాంగిసోమనాథభట్టు. ఈతనిగ్రంథము రాగవిబోధము. జర్మనీయులసమన్వయమున శ్రుతివీణానిర్మాణమునకుఁ బాశ్చాత్యులకుఁ దోడ్పడియున్నది. సంగీతరత్నాకరము, మతంగస్వరఫక్కి, సంగీతపారిజాతము, శ్రీనివాసపండితఫక్కి, చతురపండితఫక్కి, నందికేశ్వరభరతము ఇవియును చతుర్దండిప్రకాశిక, స్వరమేళకళానిధి, సంగీతసారామృతము ఈ గ్రంథములును ద్వావింశతిశ్రుతిపథకమునుగూర్చి తెల్పఁగల్గిన సంస్కృతవాఙ్మయము. నేను ద్వావింశతిశ్రుతులనుగూర్చి, సాంస్కృతికసూత్రములనుగాని సెంట్లలోగాని లోగరిథమ్సులో తంత్రీవిభాగాత్మకమైన కొలతల యాధారముల నిచ్చుటగాని యీవ్యాసమం దనవసరమని తలంచి యింతటితో విరమించుచు ద్వావింశతిశ్రుతిమేరువును ప్రస్తుతము వాడుకలోనుండిన షడ్జగ్రామాత్మకముగా నిచ్చుచున్నాను.

1 | 2 | 3 | 4	స 4 శ్రుతులు
5 | 6 | 7	రి 3 శ్రుతులు
8 | 9	గ 2 శ్రుతులు
10 | 11 | 12 | 13	మ 4 శ్రుతులు
14 | 15 | 16 | 17	ప 4 శ్రుతులు
18 | 19 | 20	ధ 3 శ్రుతులు
21 | 22	ని 2 శ్రుతులు

మొత్తం=22 శ్రుతులు

నిర్దిష్టముగాను శుద్ధముగాను మేళముచేయఁబడియున్న వీణసారెలందు "స, ప, స, మ" వచ్చునట్లు తంత్రులువేసి వీణను మీటవలెను. ఒకటేమెట్టులో "మ" తంత్రిమీఁదను "స" తంత్రిమీఁదను ఏయేస్వరస్థానములుపల్కుచున్నవో వరుసగా వ్రాయవలెను. అవియే మెట్లమీఁద "ప" తంత్రిమీఁదను "స" తంత్రిమీఁదను ఏయేస్వరములు పల్కునో వ్రాయవలెను. "ప, మ" తంత్రులమీఁద ఒకటేమెట్టు దగ్గఱ తఱుచు వివాదులు కన్పట్టును.

ఇట్లు వివాదులుండుట చూపట్టుటవలననే గ్రామములు రెండుండినట్లును ఒకగ్రామముయొక్క పూర్వదేహముతో రెండవగ్రామముయొక్క ఉత్తరదేహమతికి 22 శ్రుతులు గల్గిన శ్రుతిదేహమమర్చినట్లును బోధపడుచున్నది. సంవాది, వాది, వివాది, అంతరశ్రుతుల పరిగణనముచే ఆనందింపఁగోరువారు షడ్జగ్రామము, మధ్యమగ్రామము అను వానిం దెలిసికొని తుల్యదేహములుగల రెండువీణలు నమర్చుకొని చరసారికలనేర్పఱచి తంత్రులుకట్టి మీటుచు పరిశోధనగావింపఁగడంగవలెను. సగమాయుష్యమును, కాకితములమీఁద పరిశోధనల వ్రాయుటకు తగినంతపరికరమును, ఓర్పు, నేర్పును, వినియోగించిచూచినచో కడపటికి బుద్ధిదగ్గఱ తోఁచుచుండునది రెండుగ్రామముల నడుమనుండు అంతరాళము; అదియే దివ్యసందర్శనము. అట్టిమానవునికుండునది ఈ ద్వావింశతిశ్రుతిపథకపరిశోధనలో మోక్షసాన్నిధ్యము. ఇట్టిదానివలన విద్యపట్ల మాత్రముపకారముండకుండునా? గ్రీకు మాతృకయందంతరాళశోధన మక్కఱలేదుగదా! ఓం తత్సత్.

ఎలమావి

టి. చలమయ్యా ప్రసాదరావులు, బాల సరస్వతులు

తొలిరుటాంకులు మేసి కలకంఠకలకంఠి
విశ్వగీతము నాలపింపలేదొ
కమ్మతేనియ లాని తుమ్మెదజవరాలు
ప్రేమవల్లకి మేళవింపలేదొ
పువుతెక్కులకుఁ జొక్కి కవికిశోరము భావ
వీచికపై తాండవింపలేదొ
ఫలరసంబులు గ్రోలి పథికబృందము స్వస్తి
లేఖ లేఖిని కదలింపలేదొ
గీ. సరససౌరభసంపత్తి సంగ్రహింప
గంధవాహుండు నీతోడఁ గలసి మెలసి
ప్రాణపదమైత్రి భావంబు పడయలేదొ
ముఱిచితివిగాక నీకల్మి మావిగున్న!
మ. శరణీయంబయి నవ్యసస్యయుతమై శాఖోపశాఖాంతరాం
తరమై యున్నతి గన్న నీయునికిచందంబెల్ల వీక్షించి వ
హ్వారెయందుక్ దలవంచి పూవుటులుపాలర్పించి క్రొందేనెలన్
జరణారాధనఁ జేయువే పరమహీజశ్రేణి మాకందమా!
మ. చరణస్కంధశిరః ప్రదేశములు జౌజవ్వాడఁ బూగుత్తి ని
బ్బరపుంగుబ్బల జిల్గుటాకుసొగసుల్ బయ్యంట యల్లాడ నాఁ
డురుజంఘాల కరాళకాలపవనం బుజ్జూత లూఁచంగ నీ
చిరసౌభాగ్యము నీమనోహరతపాసెంగాదె మాకందమా!
ఉ. అక్కట పూపకన్నె చిగురాకుబెడంగుల నవ్వుబువ్వులన్
చిక్కనిపువ్వుదేనియల జిందరవందర చేసి వాచవుల్
గ్రక్కెడిపండ్లవృంతములఁ గౌఁగిలిఁ బాయఁగఁజేసె నార! నీ
కెక్కడ దాపురించె తుదకీ తగులాటపుసోఁకు దయ్యముల్.
చ. బెడిదపుగాడ్పుతాఁకుపెనువెల్లువ లింకకపోవు క్రమ్మఱన్
గడచినతొంటి నీసిరులు గాంచకపో వితరాశ్రయంబులన్
గుడుచుచునున్న బాలకవికోకిల స్వైరవిహారగీతముల్
నుడువకపోదు మాకలమునోము ఫలింపకపోదు చూతమా!

౮. వైద్యము



రసతంత్ర సారము

కామఋషి మృత్యుంజయ వర్మ గారు

ఆయుర్వేద చికిత్సావిధానములలో వైదిక తాంత్రిక భేదములచే రెండు ముఖ్యమైనవి గలవు. అందు తాంత్రికవైద్యమునకే రసశాస్త్రమని చెప్పంబడును. అట్టి రసతంత్రము, రసఖండ, రసేంద్రఖండ, వాదఖండ, రసాయనఖండ, మంత్రఖండ ములని యైదు విభాగములుగా నున్నది. రసోపరససాధారణరసములు, ధాతూపధాతువులు, పరస్పరసమ్మేళనముచేసి రససిద్ధిం బొందుటయే రసతంత్రప్రయోజనము. వ్యాధిహరణమునిమిత్తము రసేంద్రఖండము, వాదముకొఱకు వాదఖండము, వృద్ధులకు రసాయనఖండము, మాంత్రికులకు మంత్రఖండము, వైద్యులకు రసఖండము దెలిసికొనఁదగిన శాస్త్రములు. రసేంద్రఖండమున చికిత్సారూపకములగు నౌషధములు, వాని యుపయోగములు వర్ణింపఁబడును. వాదఖండమున నాగవంగాది నీచలోహములను సువర్ణాద్యుత్తమలోహములుగా మార్చుటకు రసోపరససాధారణరసములను సంస్కరించువిధానములు తెలుపబడును. వలీ పలిత జరామరణాదివర్జితులై ఖేచరాదిసిద్ధులంబొందుటకు కావలసిన ఘుటికాదిరూపములు రసాయనఖండమున వివరింపఁబడును. ఈమూఁడుఖండములకు మూలప్రకృతియే రసఖండము. సర్వరసోపరస, సాధారణరస, ధాతూపధాతు, రత్నోపరత్నములయొక్క స్వభావములు, పుట్టుకలు, శుద్ధులు, భస్మసింధూరసత్వపాతన, ధృత్యాది పరిణామాంతరములకుఁగావలసిన సంస్కారవిధానములు, యంత్రములు, మానసంజ్ఞాపరిభాషలు వివరముగా వర్ణింపఁబడు శాస్త్రమునకే రసఖండమని పేరు. ముందు రసఖండవిజ్ఞానము గలిగినగాని రసేంద్ర, వాద, రసాయనఖండముల ప్రయోజనము లేదు. ఇఁక మంత్రఖండమున, రసాంకుశవిద్య, తద్దేవతోపాసనము, తన్మూలమున రససిద్ధి చెప్పంబడును. ఈయైదుఖండములకు ప్రత్యేకప్రత్యేక మీనామములతో గ్రంథములు లేవు. ఒక శాస్త్రమున క్రియారూపకమైన రససిద్ధి యుండదు. ఒకశాస్త్రమున రససంస్కార వివరణలేకనే రససిద్ధి వర్ణింపబడును. అన్నియు నున్నచోట సాంప్రదాయము మృగ్యమగును. కనుక రసతంత్రవిజ్ఞానముకొఱకనేక రసతంత్రములు పరిశీలింపవలయును. ఎంతవఱకు రసశుద్ధికాదో, యెంతవఱకు రసము, మృతముగాని, మూర్ఛితముగాని కాదో, యెంతవఱకు వజ్రము మారితముకాదో, యెంతవఱకు నభ్రకము నిశ్చంద్రికగా భస్మముకాదో, యెంతవఱకు రసోపరసములు శుద్ధిబద్ధములు కావో, లోహములు నిర్విషములై భస్మములు కావో, అంతవఱకు వైద్యులకు రసతంత్రవిజ్ఞానసిద్ధి సమగ్రముగాలేదని తెలియవలయును. వేదకాలమునుండి రసతంత్రసాంప్రదాయములు గ్రాంథికముగాను అనుశ్రుతాచారముగాను వచ్చుచున్నవి. ప్రాచీనకాలమునుండి రసతంత్రగ్రంథములు వేనవేలు వ్రాయఁబడినవి. కాని, నూతనరసతంత్రరచన యొకశతాబ్దమునుండి కుండలీకరింపబడినది. రసవైద్యప్రపంచమున నిదియొక గొప్పలోపము. యుగయుగాంతరములనాఁటి రసపరిశ్రమలనేకములు తంత్రగ్రంథములయందు వ్రాయఁబడియున్నవి. అందు చాలభాగము మతాంతర దేశాంతరులవలన రూపనామములు నశింపఁజేయఁబడినవి. కొన్ని గ్రంథరాజములు రూపమాత్రావశిష్టములైనవి. కొన్ని నామమాత్రావశిష్టములైనవి. కొన్ని నాగరలిపియందును మహారాష్ట్రాది లిపులయందును ముద్రింపఁబడినవి. ఆంగ్లలిపియందు ముద్రింపఁబడిన ఆయుర్వేదగ్రంథములు దశాధికమునకేకాని శతాధికమునకు లెక్కకురావు. ఇది మిక్కిలి శోచనీయము. రసతంత్రపరిశ్రమ యొకనాఁటికి తీరునది కాదు. పాంచభౌతికమైన యీచరాచరప్రపంచ ముండునంతకాలము దేశకాలానుసరణము కలుగుమార్పులనుబట్టి రసతంత్రపరిశ్రమ చేయుచుండవలసినదేకాని, యింతవఱకు చాలునను నియమము పనికిరాదు. పూర్వగ్రంథములు, ననుశ్రుతాచారములు పరిశీలించి నూతనకల్పనములం జేసికొనుచు నిరంతరపరిశ్రమయందు దీక్షవహించి రసవిజ్ఞానము నభివృద్ధి చేయుచునే యుండవలయును. ఆంధ్రకావ్యరచనవలె ప్రాచీన రసతంత్రములయందు గతానుగతికస్వప్నగత దైవసాక్షాత్కారము లున్నను నాయాగ్రంథకర్తలు సమకాలీనులుకారు గనుక యొక్కొకగ్రంథమున నొక్కొక విశేషవిజ్ఞానద్యోతకములగు క్రొత్తవిషయము లుండును. వానినన్నిటి ననుభవసిద్ధములుగాఁ బరిశీలించి యొకచో చేర్చిన నదియొక యుత్తమరసతంత్రమై వైద్యలోకోపకారకముగా నుండును. ప్రాచీనగ్రంథపరిశీలనము చేయనిదే నూతన గ్రంథకర్తృత్వము వహించుట యసాధ్యము. ప్రాచీన రసతంత్రవేదు లుత్తములు, ప్రాచీనరసతంత్రముల విమర్శించి నూతనతంత్రముల లోఁబరచువార లత్యుత్తములు. ప్రాచీనతాంత్రిక సాంప్రదాయపరిజ్ఞాన మిసుమంతయు లేకుండ నౌషధములంజేయుట, చికిత్సాపద్ధతుల నతిక్రమించుట రోగుల కపకారమే యగును. నిదానభాగమున శారీరవిజ్ఞానము, చికిత్సాభాగంబున రసవిజ్ఞానము ముఖ్యములు. వైద్యులకు శారీర, రస విజ్ఞానములు ముఖ్యావశ్యకములు. ఈరెండింటిలో నేది లేకపోయినను వైద్యపద

మున కనష్టాలే యగుదురు. అనుశ్రుతాచార గ్రాంథికసాంప్రదాయములకు విశేషభేదము లేదు. ఇటీవల తమతమ విశేషపరిశ్రమలవలన గలిగిన రసతంత్రవిజ్ఞానము గ్రాంథికము చేసినయెడల తమతమరహస్యములు లోకమునకు వెల్లడియై తమతమయుపాధులకో, తమతమయాధిక్యతలకో భంగము కలుగునని యీర్ష్య వహించుటచేత, నాయాయనుశ్రుతాచార సాంప్రదాయములు కొన్ని కూపకూర్మప్రాయములై యున్నవి. కాని, కొన్ని సిద్ధసాంప్రదాయము లున్నవి. అవి గ్రంథస్థములుగా లేవు. అందు విశేషభాగము వాదఖండమునకు సంబంధించిన వగుటచేతనో వెల్లడిచేసిన రససిద్ధికొఱకు విశేషపరిశ్రమచేయక యీ సులభపద్ధతుల నవలంబించి రసతాంత్రికాభివృద్ధికి విముఖులగుదురనియో యాయాసాంప్రదాయప్రసిద్ధ తంత్రరహస్యములు గ్రంథస్థములుగాక సిద్ధాధీనములై యున్నవి. వాదఖండ పరిశ్రమ ప్రస్తుతకాలమున కనవసరమైనను వాదభ్రష్టుఁడు వైద్యశ్రేష్ఠుఁడగు ననుసామెతకు ప్రయోజనము నెఱింగి రోగభూయిష్ఠమగు నీలోకము నుద్ధరింప రసరసాయనఖండములు ముఖ్యముగాఁ బరిశీలించి వృద్ధినొందించుట యావశ్యకము. ప్రత్యేక రసతంత్రకారులకు పూర్వము చరకాదులు ఖనిజములగు రసాదిధాతువులను పరిశీలింపకపోలేదు. కాని తమ సంహితలయందు ప్రత్యేక రసాదిధాతు విమర్శనము వివరింపలేదు. సర్వధాతుపాషాణాది ఖనిజములు గ్రహించి రసతాంత్రికులు ప్రత్యేకతంత్రములు క్రమక్రమముగా కాలానుగుణ్యమగు తమతమపరిశ్రమల ననుసరించి వ్రాయఁదొడంగిరి. నిత్యానందపనాథ, నిత్యనాథ, చందనాచార్య, మంథాన భైరవ, కశ్యప, రేవణసిద్ధ, భోజ, నరహరి, వరరుచి, యగ్నివేశ, పునర్వసు, అశ్వినీదేవ, ఉగ్రాదిత్యాచార్య, మొదలగు రసతాంత్రికులు వ్రాసిన గ్రంథములు మరియు ననేక రసతంత్రములు జగద్విశ్రుతములైనవి. అందు రసార్ణవాది గ్రంథములయందు రస, రసాయన, వాదఖండములు విపులముగా వర్ణింపఁబడినవి. రససారరసార్ణవాది తంత్రములయందు రసాంకుశవిద్యనుగురించి స్వల్పముగా వ్రాయబడియున్నది. 1182 శకకాలమున వైద్యవరుండగు శ్రీకేశవుఁ డొకసిద్ధమంత్రమనుపేర వస్తుగుణతత్త్వమును వర్ణించుచు నొకగ్రంథము రచించెను. ఇతడు బరోడా (విదర్భ) దేశాంతర్గతమగు వరదా (వర్ధా) నదీతీరమునంగల వేదపదగ్రామనివాసి, మహాదేవపుత్రుఁడు; భాస్కరాఖ్యభిషగుత్తమునియొద్ద నాయుర్వేదము నధ్యయనము చేసెను. ఇతని కుమారుడు బోపదేవుఁడను వైద్యవిద్వాంసుఁడు. ఈకేశవకృత సిద్ధమంత్రమను గ్రంథమున స్వర్ణాదిసర్వధాతువులు, హింగుళసౌవీరాది రసవికారములు, శంఖవరాటప్రవాళములు, అంజనములు, సముద్రఫేన, తువరీ గైరికములు, తాళకమనశ్శిలలు, లక్క మొదలగువానికి గుణవర్ణనము చేయబడినది. కాని రత్నాదులు, మరియు, రసోపరసధాతూపధాతువులయొక్క రూపాంతరవిశేషముల నామములు తత్తద్వస్తుగుణతత్త్వము వర్ణింపంబడలేదు. శంఖగారీపాషాణములు, పేర్కొనలేదు. ఈకాలమునకు రసతంత్రాభివృద్ధికాకనో, రసార్ణవాది తంత్రకర్తలకు ప్రాచీనుఁడగుటనో లుప్తకారణము దుర్గ్రాహ్యముగా నున్నది. ఇప్పటివరకు మనదృక్పథమునంగల రసయంత్రములయం దెక్కడను మయూరతుత్థసిందూరము, శంఖపాషాణసిందూరము, ఇంగిలీకభస్మములు, క్షారబద్ధము కాకుండచేయఁదగిన తాళకభస్మయోగము, తామ్రభస్మము తెల్లగానగు విధానము, ఉక్కు తెల్లగా భస్మమగు ప్రక్రియ, మనశ్శిలాగంధకభస్మములు, అంజనములయొక్క ప్రత్యేక ప్రయోగవిధులు, తద్భస్మప్రకారములు, లోహాభ్రకాదులకు ఏకపుట భస్మసిందూర విధానములు, నవాసారము మొదలగు క్షారలవణములకు కట్టు, భస్మములు చేయువిధానములు, అగ్నిస్పర్శకు నిలువలేని రసగంధక తుత్థపాషాణాదులు నిలుచునట్లు చేయు (పొగయెత్తని) కట్టు (బద్ధ) ప్రక్రియలు వర్ణింపఁబడి యుండలేదు. కాని, కొందరు వైద్యవేత్తలు సిద్ధసాంప్రదాయముల ననుసరించియో, అగస్త్యసాంప్రదాయముల ననుసరించియో సంగ్రహించి కొన్నికొన్ని యసాధ్యరోగములమీఁద ప్రయోగించి మంచిఫలితమును గాంచుచున్నారు. ఆయాయోగవిధానములు గుప్తపరచియుండుటవలన గ్రంథస్థములుగాక వారితోడనే యనుగమింపవలసినవిగా నున్నవి. ఈగుప్తవిద్యవలన లోకకల్యాణ మెట్లగును? రసతాంత్రికవిద్యాభివృద్ధి యెట్లు కలుగును? నూతన రససంస్కారములు కనిపెట్టిగాని సంగ్రహించిగాని, నూతన రసగ్రంథకర్తృత్వభాగ్యము సంపాదింప నిష్టములేకపోయిన పోవుగాక! వైద్యలోకము ప్రాచీనసంస్కారములైనను యథాశాస్త్రీయముగా విమర్శించినయెడల లోకోపకారకపరిశ్రమయం దుత్తీర్ణులై రసతంత్రాభివృద్ధి నొనర్చినభాగ్యమును వైద్యులు చూరగొందురు. క్రొత్తక్రొత్తపరిశ్రమలం జేసి, క్రొత్తపద్ధతులం ద్రొక్కి, క్రొత్తకల్పనము లూహించి తదనుగుణ్యములగు గుణములు అనుభవసిద్ధములుగా బరిశీలించి పాశ్చాత్యులు తమ రసతాంత్రికశాస్త్రము నభివృద్ధి నొందించుకొనిరి. మనశాస్త్రము ననుసరించి యభివృద్ధికాకపోయినను తమశాస్త్రీయపద్ధతులను పట్టుదలతోఁ బరిశీలించి లోకోపకారమొనర్చిరనుట నిర్వివాదము. మన ప్రాచీనరసతంత్ర పరిశ్రమలు చికిత్సాభాగమునకే చాలియు చాలనిపరిస్థితులలో నసంపూర్తినిఁ బొందియున్నవి. పాశ్చాత్యరసతంత్ర పరిశ్రమలో చికిత్సాభాగమునకే కాక సకలార్థిక కార్మికాదిపరిశ్రమలకు మూలాధారముగా బరిణమించి నిరంతరలోకసహాయభూతములై యున్నవి. మనము పౌరాణికగాథల నమ్మి పార్వతీశుక్లశోణితములే కృష్ణాభ్రకగంధకములని చెప్పుదుము. పాశ్చాత్యులట్లుగాక యీయాధాతువులు వేనివేని పరస్పర సమ్మేళనమువలన గలిగినవి? ఆయాధాతువులను విభజించినప్పుడు ఏయే భాగము లెంతెంతకూడియున్నవి? అని పరీక్షింతురు. మరియు వానిని రూపాంతరములుగా మార్చి వానిగుణాగుణవిమర్శనముచేసి యుపయోగములోనికిం దెత్తురు. ఆతరువాత తదనురూపవస్తు కల్పనము చేయుదురు. వజ్రాదిరత్నము లిందుకు తార్కాణములు. మనమో కృష్ణాభ్రకసిందూరము ప్రాచీనపారంపర్యముగా శతపుటములు వేయవలయునను సిద్ధాంతమేకాని, ఆనిశ్చంద్రికత్వసిద్ధి, సిందూరత్వము, ఆగుణవిశేషము మన కొక్కపుటములో రావలయునను ప్రయత్నము, తదనుసారము సంస్కారవిధానమును గురించి యోచనచేసితిమా? పోనిండు; అట్టి

పుటాభ్రకసిందూరమే మన కవశ్యకర్తవ్యమగుంగాక. కృష్ణాభ్రకము నూరుపుటములతో నిశ్చంద్రికగాచేసినట్లే యాకృష్ణాభ్రకమును తెల్లగా భస్మము నేలచేయకూడదు? అనుప్రశ్నము వేసికొని నూతనమార్గముల యోచించి అభ్రకమును నిశ్చంద్రికగాను తెల్లగాను భస్మీకరించి గుణాగుణవిమర్శనము చేసిచూడవలయును. అప్పుడుగదా రసతంత్రము నూతనాభివృద్ధినొందెనట్లూహింపవలయును? ఇట్లే పాటుపడి యెన్నో ధాతువులనుగురించి విమర్శింపవలసియున్నది. ప్రాచీనగ్రంథములయందెన్నో సవరణలు చేయవలసినవి గలవు. పూర్వరసవైద్యగ్రంథములయందొకేవిధమగు నౌషధయోగ మనేకనామాంతరములతో వివిధరోగప్రకరణములయం దుదహరింపఁబడి యున్నది. చింతామణియను వైద్యగ్రంథమున పిత్తభంజనరసము, కారుణ్యసాగరరసము, సూతరాజరసము, పైత్యాంకుశరసము, మహాప్రాణేశ్వరరసము, సోమేశ్వరరసము, రసాయనము - ఇవి పిత్త, ఆమ్లపిత్త, అతిసార, గ్రహణి, కుష్ఠ, హృద్రోగాది ప్రకరణములయం దొకేవిధమగు రసగంధకాభ్రకసమ్మేళనము వేర్వేరునామభేదములతో వేర్వేరుప్రకరణములయం దుదహరింపంబడినది. చింతామణియందు సంగ్రహణీప్రకరణమున వ్రాయబడిన సూతరాజరసమనుయోగమే రసేంద్రచింతామణియను రసగ్రంథమున గగనసుందరరసమను పేర నున్నది. పైత్యప్రకరణమున చెప్పంబడిన పిత్తభంజనరసము రసేంద్రచింతామణియందు గ్రహణీప్రకరణమున త్రిసుందర రసమనునామాంతరముతో నున్నది. ప్రాచీనమైన రసేంద్రచింతామణియందు గ్రహణీహరమునిమిత్త ముదహరించిన త్రిసుందరరసమును అర్వాచీనుడైన చింతామణికర్త పిత్తభంజనరసమను నామాంతరముతో తనగ్రంథమున వ్రాసికొనుట తన కేమిధర్మము? ఏమిగొప్పతనము? గ్రహణీ, పిత్తదోషోపశమనశక్తులు రెండుగలిగియున్నయెడల నీరెండింటికి నౌషధ మిదియొక్కటియేయని నూతనరసతాంత్రిక గ్రంథమున వ్రాసికొనవలయును. ఇట్లు రసతంత్రములెల్లంబరిశీలించి యనుభవవిరుద్ధములు, పరస్పరభేదములు నామాంతరకల్పనములు విమర్శించి,ప్రతిప్రకరణముసవరించి,సిద్ధయోగముల నేర్చి,యొకచో వ్రాసిననదియొక యుత్తమ రసతంత్రసారమగు గ్రంథరాజమగును.అది చికిత్సావిషయమున నసమాన గ్రంథముగా నుండును. ఇట్లేకాక భస్మసిందూరములు ప్రతిగ్రంథమునంగలవానిని అనుభవసిద్ధములుగా బరిశీలించి సిద్ధయోగములనన్నిటి నొక్కచోట వ్రాసిన వైద్యలోకోపకారముగా నుండును. రసరత్నసముచ్చయమున కాసీసబద్ధరసమను పేర నొకయోగము వ్రాయఁబడి యున్నది. రసము 1 భాగము, కాసీసము 5 భాగములు మద్దిచెక్కరసమున మర్దించి బిళ్లచేసి శరావసంపుటమున నుంచి చీలకమన్నులిచ్చి వరాహపుటమిడిన కాసీసబద్ధరసమగును అని యున్నది. ఈయోగకారునియభిప్రాయము కాసీసముచే బద్ధమైనరసము అనిగదా! కాసీసము లోహమయమగు లవణవిశేషమేకనుక రసమును బంధించునని యభిప్రాయము. ఇది సరియగునదియైనను అనుభవసిద్ధమగు పర్యవసానమందు కాసీసము సిందూరించి రసము లేచిపోవుచున్నది. కాసీససిందూరము కూడ నతితేలికదై పోవుచున్నది. ఈరెండింటి నాపుటకు మద్దిచెక్కభస్మమునకైన తగినసత్తువలేదు. ఈ యోగము దుస్సాధ్యమైన కిలాసాదికుష్ఠములకు చెప్పఁబడినది. ఇట్లే శ్విత్రాదిరసము రసగంధక కాసీసములు సమాంశములు చేర్చి తులసియాకు రసమున మర్దించి పైప్రకారమే పుటమిడవలయునని రసరత్న సముచ్చయమున రసవాగ్భట్టుదహరించెను. రసతంత్రములయం దిట్టి యనుభవ విరుద్ధములగు యోగములు వేనవేలు కనిపించుచున్నవి. ఇట్టి పుటయోగములు పరిశీలించి భస్మసిందూర ప్రక్రియలు చేసిచూచి విరుద్ధయోగములను విసర్జించుటగాని, ప్రక్రియాభేదముచేత సవరించుటగాని చేయవలయును. విసర్జించుటకంటె ప్రక్రియాభేదకల్పనములచే సాధించుటే యుత్తమము. దుస్సాధ్యమైన వ్యాధుల కిట్టి భస్మసిందూరములే శరణ్యములై యారోగ్యయకములుగా నుండును. కుష్ఠాది దుస్సాధ్యవ్యాధులకు కైనను భస్మసిందూరములైనను పనికివచ్చును. రసము తాళకముచేర్చి పలాశక్షారమధ్యమున పాకముచేసిన భస్మమగునని రసేంద్ర చింతామణియం దీయోగమునే భాగభేదములచే రెండువిధములుగా విజయానంద రసమనియు విజయభైరవ రసమనియు నామాంతరములతో వర్ణింపంబడియున్నది. ఈ రెండుయోగములు పైశ్విత్రాదిరసము, కాసీసబద్ధరసమువలె వ్యర్థపర్యవసాన దశయందున్నవి. కాని, యోగకారుని యభిప్రాయప్రకారము నిజముగా భస్మసిందూరములె యగునేని కుష్ఠాది రోగపీడితుల రక్షించుట సుకరమగునని తాంత్రికాభిప్రాయము. ఇట్లే యొకటి రెండు ధాతువులను సమ్మేళముచేసి భస్మ సిందూరములుగా మార్చి దుస్సాధ్యమైన యనేకరోగములం బోకడచుట వైద్యవేత్తల ముఖ్యకర్తవ్యమై యున్నది. ప్రతి రసగ్రంథమును సాంతముగా విమర్శించి విరుద్ధయోగములను, గుణహీనయోగములను బరిత్యజించి సిద్ధయోగముల నొక్కచో వ్రాసి వానిని వైద్యకర్తలు రోగుల కుపయోగించి వారి వారి యనుభవములను ప్రకటించినప్పుడే రసతంత్రాభివృద్ధియు చికిత్సా సౌకర్యము కలుగును. అప్పుడే యాయుర్వేదవైద్యులకు వైద్యాభిధేయము తగును. ఆయుర్వేదమునకు ప్రాచీనగౌరవము నిలుచును. పాశ్చాత్యులలో తమతమ యనుభవములను అప్పటికప్పుడే వెల్లడించుటచేతనే వారివైద్యము ప్రసిద్ధి నొందుచున్నది. మనలో పరిశ్రమ చేయువారలు లేరు; విమర్శకులు లేరు. ఉన్నచో పరస్పరాసూయల చేతను, అహంభావములచేతను తమతమ యనుభవములను కప్పి పుచ్చుదురు. ఇట్లుండిన నెంతకాలమునకైన యాయుర్వేదచికిత్సలకు గౌరవముగాని యభివృద్ధిగాని గడించిపెట్టంగలమా? పాశ్చాత్యుల నిందించి మన యీ కొద్ది యభివృద్ధికి సంతుష్టిపడి యహంభావముతోను మత్సరముతోను మనయాయుర్వేదమె ప్రాచీనము; మనప్రాచీనులకంటె తెలివి కలవారు లేరు; మనగ్రంథములనుండియే పాశ్చాత్యాభివృద్ధి గలిగినది; మనకంటె యెవరు నధికులుకారని గర్వించి పురోభివృద్ధిని గోరకుండుట మన వినాశహేతువే కాని వేరు కాదు. పాశ్చాత్య సాంప్రదాయముల విమర్శింపవలయును. యూనానీ ప్రక్రియలను పరిశీలింపవలయును. అగస్త్య సాంప్రదాయములను నేర్చుకొనవలయును. అన్నిటిలోగల సారమే లోకము నుద్ధరించునుగాని ప్రత్యేక మొకసాం

ప్రదాయమే యభివృద్ధికి కారణభూతముకాదు. అన్ని సాంప్రదాయములు విచారించియే తమశాస్త్రాభివృద్ధియందు పాశ్చాత్యులు తీర్ణులైరి. ఈ ధర్మనూత్నమును సహనముతోను, యనహంభావముతోను నమ్మిపరిశ్రమాభివృద్ధిచేసి రోగప్రపంచము నుద్ధరించుట ప్రతివైద్యునకు విధాయకకృత్యమై యున్నది. ఏ స్వల్పపరిశ్రమతోనైన బిరుదములను సంపాదింప గలుగుదుము. కాని, యాబిరుదులు రోగముల నుపశమింపజాలవు. ఆయుర్వేదాభిమానులను ధనవంతులు, ధన్వంతరులు వైద్యప్రపంచ ముద్ధరించుటకుఁ బ్రోత్సహింపఁబడినగాని యీమహాకార్యము కొనసాగదు. అయినను వైద్యవేత్తలు తమతమ యనుభవ సిద్ధములగు చికిత్సా ప్రక్రియలతో సంతుష్టిపడక రసతంత్రపరిశీలనము విమర్శనము చేయుచు వైద్యాభివృద్ధికి పాటుపడి దుస్సాధ్య రోగములకు పరమహంసక్రియలు కనిపెట్టి లోకము నుద్ధరింపవలయును. ఇట్టి శుభాకాశము శ్రీహరికృపవలన సర్వవిధ వైద్యవేత్తలకుఁ గలిగి యాయుర్వేద మచిరకాలంబున నభివృద్ధి నొందుఁగాక!

సనాంతనాంధ్రులు

మంగిపూడి వెంకటశర్మ గారు

చదువు నేర్చినారు జ్ఞానంబు గన్నారు, నాగరికతలోన పైగలట్టి
కులమువారితోడ దులదూగుచున్నారు, ఆంధ్రభువి సనాతనాంధ్రజనులు.

క. సోదరభావముమెరయగ, సాదరముగ జూడకున్న సత్యాగ్రహముల్
ప్రాదుర్భవించు వైకం,బే దృష్టాంతంబు తెలియరే ద్విజులారా!

క. పాక మది యంతదూరము, రాకుండగ సర్వసమత రహి మీరంగా
ప్రాకటజన్మపుహక్కు వి, వేకముతో నొసగి కీర్తినెలయుం డాంధ్రుల్!

ఆ. అంటరానితనము గెంటివేసితిమంచు, అగ్రజులు సనాతనాంధ్రనరుల
కౌగలించి తిరుగగా గోర రెవరును, వారి వియ్యమొందగోర రెవరు.

ఆ. క్రైస్తవులను జూచుమోస్తరుగా ముస, ల్మానుజనుల జూచుమాదిరిగను
గౌరవంబుగదుర గనుడు హిందుసనాత, నాంధ్రనరులగూడ నాంధ్రులార!

ఆ. ఎల్లవీథులందు స్వేచ్ఛగా తిరుగాడ, నిండు చదువనిండు ఎల్లయెడల
నీళ్ల రేవులందు నీళ్లు చేకొననిండు, న్యాయమైన వివి సనాతనులకు.

సీ. ఏపుట్ట గనుగొన్న నాపుట్ట నాగేంద్రు, నిరవుగా భావించుసరసులార!
ఏచెట్టు గనుగొన్న నాచెట్టు భగవంతు, నెలవుగా నెంచు ధీలలితులార!
ఏగట్టు గనుగొన్న నాగట్టుపరమేశు, నిల్లుగా దలచు సుధీంద్రులార!
ఏమిట్ట గనుగొన్న నామిట్ట జగదీశు, నవతారముగ జూచునఘులార!
మృగముల ఖగంబులను సరీసృపములందు, చెట్టులను పుట్టలందును మిట్టలందు
నీశ్వరుని లీలలను గాంచి మెసగుమీరు, నరులహింసింతు రిది యేమిన్యాయమయ్య!

సీ. కోతినిగనుగొన్న ప్రీతితో హనుమంతు, నంశగా ధలచుపుణ్యాత్ములార!
వృషభంబు గని వెంకటేశ్వరుం డనుచు నం, దీశ్వరుండని మ్రొక్కు నీడ్యులార!
కుక్క భైరవుడంచు గురుతరభక్తితో, భావించు కారుణ్యభావులార
గ్రద్దనుగనుగొన్న గరిమతో విష్ణువా, హనముగా నెంచు ధర్మాత్ములార
ఎలుక జూచి పాము దిలకించి విఘ్నేశు, వాహనంబు విష్ణుపానుపనుచు
బాధచేయలేని సాధుశీలురు మీరు, సాటినరుల[illegible]ము తగునె?

ఆంధ్రప్రాంతీయ హిందీప్రచారక సమ్మేళనము, గంటూరు



Andhra Prantiya Hindi Pracharaka Sammelanam, Guntur

అమృతలూరు ఆబోతు. ఎత్తు 6 అడుగులు. వయస్సు 2 ఏండ్లు. వెనుకనున్న వారు దీనినికొని ధర్మముచేసిన శ్రీ క్రొత్తపల్లి వేంకటప్పయ్యగారు, అమృతలూరు



బాలభారతీసమాజము, ప్రథమవార్షికోత్సవము, అనంతపురము

Bala Bharati Samajam, Anantapur

కీ. శే. ఎల్లేపెద్ది జానకిరామయ్యగారు

Late Yellepeddi Janakiramayya Garu

శ్రీ పరిగి నంజుండప్పగారు, అభయమతార్థి, ధర్మవరము



Sjt. P. Nanjundappa Garu, Dharmavaram

శ్రీ అప్పాద్వేదుల లక్ష్మీనారాయణగారు,
యమ్. ఏ., యఫ్. యమ్. యూ.



Sjt. A. Lakshminarayana Garu, M.A..F.M.U.

శ్రీపాలకోడేటి వెంకటకృష్ణారావు గారు, యమ్. బి. సి. యమ్.



Sjt. Palakodeti Venkatakrishna Rao Garu, M.B.&C.M.

శ్రీయుత వేదుల వెంకట్రామశాస్త్రి గారు

Sjt. Vedula. Venkatrama Sastri Garu

శ్రీయుత బోడ చిట్టెయ్యగారు, రంగూను

Sjt. Boda Chitteyya Garu, Rangoon

బ్రహ్మసూత్రములు లేక వేదాంతసూత్రములు

చిలుకూరి వీరావధానులు గారు బి. ఏ

హిందువుడు "వేదాంతి" యను రెండుపదములును సమానార్థబోధకములే యని సర్వవేదాంతవిజ్ఞానపారంగతుడగు వివేకానందస్వామి యొకానొకచోట జెప్పియున్నాడు. హిందూదేశము సర్వదా వేదాంతులదేశమేయని యొకప్రతీతి యున్నదనియు, ఆప్రతీతి వట్టినిరాధారముగాక సహేతుకమైనదనియు దేశాంతరుడును ఖండాంతరుడును, మహాపరిశోధకుడును అగు మాక్సుమూలరు పండితుడు పెక్కుసందర్భముల వక్కాణించియున్నాడు. ఇట్లు చెప్పుటచేత, ఇతర దేశములందు తత్త్వవేత్తలు బొత్తుగా లేనేలేరని కాని, ప్రతిహిందువుడును సంపూర్ణజ్ఞానియని కాని, వారియుద్దేశ్యమైనట్లు గన్పట్టదు. ఒక విధముగ జూచుచో, మానవులెల్లరు ఎంతయో కొంతవరకు వేదాంతులే యని చెప్పవచ్చును. కాని కేవలజిజ్ఞాసువులు సత్యగ్రహణపారీణులునై ఐహికసుఖములు తుచ్ఛములని రోసి ఆముష్మికవిషయచింతల మునిగినధన్యులు ఇతరత్రకంటె భరతఖండమున నధికముగ నున్నారనియు భరతఖండవాతావరణమే ఆధ్యాత్మిక వాతావరణమనియు జెప్పుట అతిశయోక్తి గానేరదు.

ఇందుకు గారణము ఏదియైనను గానీ; సంగతిమాత్రము ఇది. మతములన్నిటిలోను బహుప్రాచీనమై, కాలనిర్ణయము జేయుటకు గూడ గడుగష్టసాధ్యమని తోచు వేదమతము, హిందూదేశము అనాదిగ పరలోకభూమియని వేనోళ్ల జాటుచున్నది. సర్వప్రసిద్ధమతములకెల్ల పుట్టినిల్లు ప్రాచ్యఖండమే. జూరాష్టరు, మోసెస్, గౌతమ బుద్ధుడు, ఏసుక్రీస్తు, మహమ్మదు మొదలుగాగల మతకర్తలెల్లరు ఆశియాఖండవాసులే; ప్రాచ్యులే. ఖండాంతరములయందు ప్రస్తుతకాలమున వ్యాపించియున్న క్రైస్తవమహమ్మదీయమతములు ఆశియాఖండజన్యములే. ఇందు గొన్నిమతములకు దల్లియై, అన్నిమతములకు దొల్లియై తనరారు వేదమతము హిందూదేశమునకు జెందియున్నది. ప్లేటో, ఆరిస్టాటిల్ మున్నగు మహాతత్త్వవేత్తలకు జన్మస్థానమైన గ్రీసు మొదలగు పాశ్చాత్యదేశములందుగూడ క్రీస్తు పుట్టుటకు గొన్ని శతాబ్దములకు బూర్వముననే తత్త్వవిచారణలు ప్రారంభమైనమాట వాస్తవమే; కానియవి స్వతంత్రముగ బయలుదేరినవా లేక హిందూదేశమునుంచి యచ్చటికి వ్యాపించిన వేదాంతజ్ఞానప్రభవములా యను విషయమున బండితమండలిలో జాలయభిప్రాయభేదము గలదు. కాని హైందవతత్త్వజ్ఞానముతో బోల్చునెడ, పాశ్చాత్యవిజ్ఞానము నిన్నమొన్నటిదిమాత్రమే యనియు, దానియంత పరిపూర్ణావస్థకు ఇది రాలేదనియు పెక్కుర మతము.

జీవనోపాయమునిమిత్తమై విశేషశ్రమపడ నవసరము లేక, ఫలవంతమగు ప్రాచీనహిందూస్థానవాసులు ఆకాశమున స్వేచ్ఛావిహారము సల్పు పక్షులవలె పరలోకవిషయముల మీదకు తమ బుద్ధులను ప్రసరింపజేసిరి. చిత్తశాంతికొరకు ఆశ్రమప్రదేశములందును కొండగుహలందును నివాసము లేర్పరచుకొని, తమ్ముగూర్చియు తమ్మునావరించియున్న ప్రపంచస్వరూపముగూర్చియు, ఎందులకు తామందుండిరో, ఎచ్చటినుంచి యచ్చటకువచ్చిరో, అచ్చటనుంచి యెచ్చటికి బోవుదురో మొదలగు ప్రశ్నలగూర్చియు విచారణయందు దీరుబడిగ గాలముపుచ్చుచు వచ్చిరి. ఈ విచారణలిప్పుడును మధ్యమధ్య విరామములు లేక నదీప్రవాహమువలె సంతతము జరుగుచునే యున్నవి.

బహుకాలమునుంచి అవిచ్ఛిన్నముగ జరుగుచున్న యీతత్త్వవిచారణచే ప్రస్థానత్రయమని పిలువబడుచున్న ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, భగవద్గీతయనునవిగా వ్యక్తరూపమును దాల్చినవి. ఈమూడే ఆధ్యాత్మికవిషయములందు పరమప్రమాణభూత గ్రంథములుగ మనదేశమున పరిగణింపబడుచున్నవి. అనుల్లంఘనీయ కారణములవలన స్వస్థానమును బాసి, తెన్నుగానక, యొక కాంతారమధ్యమున నెన్నియో తిప్పలబడుచున్న బాటసారికి, పుణ్యలేశవశమున లభ్యమగు మిత్రుడు సరియగుమార్గమునుజూపి స్థిరమగు నిజస్థలమును చేర్చునట్లుగనే, అజ్ఞానాంధకారమునబడి, దివ్యమగు స్వస్వరూపమును మరచి, జననమరణప్రవాహరూపమగు సంసారసముద్రమున మునుగుచు దేలుచున్న జీవయాత్రికునకు ఈగ్రంథములు జ్ఞానబోధజేసి సిద్ధమగు నిజస్వరూపస్థితికి ద్రిప్పు మార్గదర్శకుడగు సద్గురువుగా నొప్పుచున్నవి. వీనికింతప్రామాణ్య ముండబట్టియే, మనదేశమందవతరించిన మహాతత్త్వవేత్తలగు శంకరరామానుజప్రభృతులు తమతమసాంప్రదాయిక సిద్ధాంతములే సత్యములని ధ్రువపర్చుటకు స్వతంత్రగ్రంథముల రచించుటయే కాక, ఈప్రమాణగ్రంథ సమ్మతములుకూడ నని నిరూపించు నుద్దేశ్యముతో వీనికి భాష్యములువ్రాయ మొదలిడిరి.

ఈ ప్రస్థానత్రయము ఎప్పుడో చాలకాలముక్రిందట ఒకానొక దేశమున ప్రకటింపబడినదగుటచే ఈకాలమువారికి దానితో బనియేమి

యని కొందరికి సందేహము కలుగవచ్చును. కాని ఈసంశయమునకు అవకాశము లేదు. ఏమన, చిత్రముకోసమైనను ఆధునికులు తమ విజ్ఞానమును పూర్వులవిజ్ఞానముతో పోల్చిచూడవచ్చును. కాని నిజముగ చిత్రముకోసమే కాక, విశేషలాభముకూడ నున్నది. దేశచరిత్రలందును వార్తాపత్రికలందును ప్రకటింపబడువిషయములవంటివి కావు. ఇందలి విషయములు ఒకదేశమున ఒకకాలమున జరిగిన ఒకపురుషునిజననము ఇంకొకని మరణము మొదలగు సంగతులగూర్చి యవిచెప్పును; దేశకాల జననమరణములన నెవ్వియో, పురుషుడనగ నేమో, ఈయనర్థముల నుంచి పురుషుడు ముక్తుడగుటయెట్లో మొదలగు విషయములగూర్చి యువిచెప్పును. అవి తాత్కాలికసత్యములు; ఇవి త్రికాలబాధితసత్యములు. కావున వీనియుపయోగము ఒక్కరచనాకాలము నాటికేకాక, సర్వకాలములకును అయియున్నది. అదేరీతిని, ఇవి ఒక్క హిందూదేశస్థులకు మాత్రమేకాక, విశ్వమానవకోటికి సైతము సంబంధించియున్నవి. ఈసత్యమును ఇప్పుడిప్పుడే విదేశీయులు గ్రహించి, వీని పరిచయము విరివిగజేసికొనుచున్నారు. పరిచయమైనకొలదియు, ఆశ్చర్యనిమగ్నులగుచున్నారు. అన్నిపాశ్చాత్యభాషలలోనికిని ఇవి అనేపర్యాయములు తర్జుమాచేయబడుచున్నవి. మూలగ్రంథములనేచదువుటకై మాక్సుమూలరు మొదలగు కొందరు పండితులు సంస్కృతభాషను పనికట్టుకొని చదివియున్నారు. యథార్థము చెప్పవలసినచో, వీని పరిచయము లేకుండుట మనయజ్ఞానమును అనామకత్వమునే బయలుపరచుచున్నవి.

కావున మనమిప్పుడు వీనిపరిచయము కొంతకలిగించుకొనుటకు ప్రయత్నించెదము. వీనినిగూర్చి యీవరకే కొంచెము తెలిసికొంటిమి; మఱికొన్నివివరములు ఇక తెలిసికొందము. "బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః (భ. గీ. ౧3. 4.) యను శ్లోకార్థమునకు శంకరభాష్యమున వ్రాయబడిన యర్థము గ్రహించి 'బ్రహ్మసూత్ర'పదమునకు వ్యాపకార్థమును స్వీకరించితిమేని, అనగా బ్రహ్మప్రతిపాదకములగు వాక్యములు ('బ్రహ్మణః) సూచకాని వాక్యాని బ్రహ్మసూత్రాణి' యను నర్థమును జెప్పుకొంటిమేని, ప్రస్థానత్రయమంతయు బ్రహ్మసూత్రమయమే. ఈమూటియందలి విషయము బ్రహ్మపదార్థమేకదా! ప్రతిపాదింపబడిన విధముమాత్రమే వేఱు. బ్రహ్మపదార్థమనునప్పుడు ఒక్కబ్రహ్మమునుగూర్చియే యని తలపరాదు. బ్రహ్మసూత్రభాష్యమున (I. I. I.) శంకరులు చెప్పినటులు, "ప్రధానపరిగ్రహే తదపేక్షితానామ ప్యర్థాక్షిప్తత్వాత్ । బ్రహ్మహి జ్ఞానేనాప్తుమిష్టతమత్వాత్ ప్రధానం । తస్మిన్ ప్రధానేజిజ్ఞాసాకర్మణి పరిగృహీతే యై ర్జిజ్ఞాసితై ర్వినా బ్రహ్మజిజ్ఞాసితం నభవతి తాన్యర్థాక్షిప్తాన్యేవేతినపృథక్ సూత్రయితవ్యాని। యథా 'రాజాసౌగచ్ఛతీ' త్యుక్తే సపరివారస్య రాజ్ఞో గమనముక్తం భవతి తద్వత్"అనగా 'రాజుపోవుచున్నాడు' అన్నప్పుడు పరివారయుక్తుడైనరాజగమన ముద్దేశింపబడినట్లే ప్రధానవిషయచర్చయందు దానికి సంబంధించియున్న విషయములన్నియు చర్చింపబడును. అట్లే సర్వకారణములకు కారణమైన బ్రహ్మమందు, సర్వపదార్థములును ఇమిడియేయుండుటచే వానిమాట ప్రత్యేకించి వేఱుగ జెప్పనక్కరలేదు. ఈమూటియొక్క ప్రయోజనమున్ను నిశ్రేయసమే కూడను. ఈమూటికిని కర్తకూడ నొక్కడేయని చెప్పవచ్చును. వేదాంతములకు అనగా నిత్యములగు నుపనిషత్తులకు ఈశ్వరనిశ్వాసములగుటచే నొక మానవగ్రంథకారుడు లేకపోయినను, వేదవిభాగకర్తయగు వ్యాసులవారి నొకపక్షమున కర్తయనజెల్లును. ఉపనిషత్తాత్పర్యనిర్ధారణార్థమై ప్రవర్తిల్లిన బ్రహ్మసూత్రములు వ్యాససూత్రములనునామాంతరము గలిగి యున్నవి. పంచమవేదంబని ప్రసిద్ధిగల మహాభారతమును రచియించిన యతడేకదా భారతాంతర్గతమై సర్వోపనిషత్సారసంగ్రహమగు గీతాశాస్త్రమునకు కర్తయగును. దీనినిబట్టి యీమూడును అన్యోన్యసంబంధముగలవి యనికూడ తెలియుచున్నది.

ఈపైవిచారణచే బ్రహ్మసూత్రములన్నప్పుడు ప్రస్థానత్రయమునంతయు నిర్దేశింపవచ్చునని తేలుచున్నది. ఇక కొంచెముముందునకు సాగిపోదుమేని, ఒక్కప్రస్థానత్రయమేకాక బ్రహ్మస్వరూపమును వర్ణించు ఏయితరగ్రంథమైనను, పదార్థమైననుగూడగావచ్చుననుటకు ఆక్షేపణ యుండగూడదు. ఏదేశమందుగాని ఏకాలమందుగాని, ఏభాషయందుగాని బ్రహ్మజ్ఞానసంపన్నులగు మహర్షులచే బ్రహ్మనుగూర్చి చెప్పబడిన లేక వ్రాయబడినవాక్యములెల్లయు బ్రహ్మసూత్రములే యగును. ఒకే సిద్ధపదార్థమునుగూర్చి తగినవారిచే నిష్పక్షపాతబుద్ధితో స్పష్టీకరింపబడిన మహావాక్యములన్నియు మనకు గౌరవనీయములే; అనగా, బైబిలు కొరాను మొదలగు పవిత్రగ్రంథములందుగూడ వర్ణింపబడిన బ్రహ్మవిషయములతో మనగ్రంథములందు వర్ణితమయిన విషయములను పోల్చి, మనగ్రంథములను జదువుటచేగల్గిన నమ్మకమును మరింత దృఢపరుచుకొనవచ్చును. భేదములున్నచో, మనము స్వయముగ విచారణ చేసికొనవచ్చును. విచారణచేయగా జేయగా సత్యము మనకే బోధపడగలదు.

ఈరీతిగ బ్రహ్మసూత్రములగూర్చి సామాన్యవిధమున కొంతవిచారించి, విశేషముగ ఇప్పుడు విచారణచేయబూనెదము. సర్వవేదాంత తాత్పర్యనిర్ణయార్థమై సూత్రరూపమున వ్యాసమహర్షి యనునామాంతరముగల భగవాన్ బాదరాయణాచార్యులవారిచే రచింపబడినగ్రంథమునకు, బ్రహ్మసూత్రశబ్దము రూఢిగ జెల్లుచున్నది. ఇది పెక్కుపేర్లచే వ్యవహరింపబడుచున్నది. వేదముల కుత్తరభాగమందున్న యుపనిషత్తులవిచారణ యందు జేయబడుటచేత ఉత్తరమీమాంసయనియు జీవాత్మ (క్షేత్రజ్ఞుడు) పరమాత్మైక్యవిచారణచే శారీరకమీమాంస లేక శారీరకసూత్రములనియు, వేదాంతములనగా ఉపనిషత్తులగూర్చి చర్చించుటచే వేదాంతసూత్రములు లేక వేదాంత మీమాంసయనియు, బ్రహ్మవిషయస్థలములగుటచే బ్రహ్మసూత్రములనియు ఇది పిలువబడుచున్నది.

దీనికి మూలాధారమగు ఉపనిషత్తులు వేదాంతర్గతమై స్వతఃప్రమాణములగుటంజేసి, ప్రస్థానత్రయమున నగ్రస్థానమలంకరించుచున్న

మాట నిజమే; కాని యవన్నియు ఒక్కభగవంతుని యావేశముచే వెలువడినను, ఒక్కనిముఖద్వారముననే వెలువడలేదు. వివిధకాలములందు భిన్నస్థలములందు, వేర్వేఱుమహర్షులకు స్ఫురించినయనేకాధ్యాత్మవిచారములు ఏకక్రమపద్ధతి ననుసరింపక పరస్పరసంబంధములు లేక యొకప్పుడు పైకి పరస్పరవిరుద్ధములుగగూడ గన్పడులాగున నీయుపనిషత్తులందు నిరూపింపబడినవగుటచే వీనిలోని సమగ్రవిషయవిచారణ సల్పి, ప్రతివిషయమందును ఉపనిషత్తులన్నిటినుండియు ఒకటే సిద్ధాంతము చేయవలసిన యవసరము కలుగుచున్నది. లేనిచో నవి అన్నియు సత్యప్రతిపాదకములుకావను సందేహమునకు ఎడమున్నది. ఇంతేకాక ఉపనిషత్తులు యెప్పటికిని రహస్యార్థకములుగానే యుండును.

మఱియు సాంఖ్యయోగన్యాయవైశేషికాదిమతము లెన్నియో కపిలాది పరమఋషులచే ప్రవర్తింపజేయబడినవి. ఇవన్నియు తర్కప్రతిష్ఠితములయినను, శ్రుతులప్రామాణ్యమును నిరసింపలేదు సరిగదా; కొన్ని సమయములందు అవసరమైనచో స్వపక్షస్థాపనార్థమై ఉపనిషద్వాక్యములనుసైత ముదాహరించి తమవాదమునకు ననుకూలముగనే వానికర్థము జెప్పుచు వచ్చిరి. వీనికి దోడుగ వేదప్రామాణ్యమునే యంగీకరింపని బౌద్ధ జైన చార్వాకమతములు మిక్కుటముగ ప్రబలి విపరీతసిద్ధాంతములు బయలుదేరినవి. ఈసందర్భము లిట్లుండుటచే, యుక్తిప్రధానములై అపార్థములను గల్పించిన సాంఖ్యాదులను వేదబాహ్యములగు బౌద్ధాదులను ఖండించి శ్రుతినిత్యత్వమును స్థిరపరచవలసిన యవసరముకూడ కలిగెను.

ఈయవసరములన్నియు వ్యాసులవారు తీర్చిరి. సక్రమపద్ధతిని సకల వేదాంతవాక్యసమన్వయము జేసి, రహస్యమని యర్థముగల యుపనిషత్తుల రహస్యార్థమును ఆయన స్పష్టపరచెను. మోక్షసాధనములని చెప్పుకొనుచున్న యితరమతములజూచి ప్రజలు మోసపోకుండుటకై వానినెల్ల తెగనరికెను. తత్ఫలితమే బ్రహ్మసూత్రములను గ్రంథము. దీనికి శ్రుతియే ఆధారము. సాధారణముగ ఇందు ప్రతిసూత్రమునకు విషయవాక్యము శ్రుతియే. ఈలాగునని వ్యాసులవారు స్మృతులను యుక్తులను నిరాకరింపలేదు. కాని యవియెల్ల శ్రుత్యనుగృహీతములై యుండవలెనని ఆయనయొక్క ఆశయము. "1-3-28 శబ్ద ఇతి చేన్నాతః ప్రభావాత్ప్రత్యక్షానుమానాభ్యామ్; 3-1-8 కృతాత్యయేనుశయవాన్ దృష్టస్మృతిభ్యాంయథే తమనేవంచ; 1-2-6 స్మృతేశ్చ; 2-1-7 దృశ్యతేతు; 4-1-10 స్మరంతిచ; 3-3. 31 అని యమస్సర్వసామ విరోధ శ్శబ్దానుమానాభ్యామ్."

ఇత్యాద్యనేకసూత్రములను పరికించునెడ ఈసంగతి బోధపడగలదు. ఇచ్చట శబ్ద దృష్టప్రత్యక్ష పదములు శ్రుతిని నిర్దేశించుచున్నవి. అనుమానమనగా స్మృతి. స్మృతులనెల్ల (సాంఖ్యాదులు) నంగీకరించక శ్రుత్యనుగృహీతములగు మనుస్మృత్యాదులను మాత్రమే స్వీకరించినట్లు 2-1-1 "స్మృత్యనవకాశదోష ప్రసంగ' ఇతిచేన్నాన్యస్మృత్యనవకాశదోష ప్రసంగః" యను సూత్రమువలన దెలియుచున్నది.

ఈవిచారణచే బ్రహ్మసూత్రములు శ్రుత్యాధారములేయైనను అవి స్మృతిమాత్రమే యని కూడ దేలుచున్నది. ఇట్లున్నప్పుడు మనుస్మృతి మొదలగు ధర్మశాస్త్రములకును దీనికిని గల భేదమును గమనించవలెను? వ్యాసులవారు ఉపనిషత్తాత్పర్య నిర్ధారణార్థమైచేసిన యీప్రయత్నమువంటి ప్రయత్నములు ఆరోజులలో ఇంక నెన్నియో జరిగియుండినవని యూహించుటకు అవకాశములు పెక్కులు గనబడుచున్నవి. అనగా వ్యాసరచిత బ్రహ్మసూత్రములంతటివి చాల యుండియున్నవి. కాని యవియేవియు మనమెఱిగియున్నంతవరకు ప్రచారమున లేవు. అయినను వ్యాససూత్రములందే కొన్ని ప్రధానవిషయముల నభిప్రాయభేద మున్నప్పుడు పెక్కురు ఇతరఋషులు పేర్కొనబడియున్నారు.

"1-4-20-22 ప్రతిజ్ఞాసిద్ధే ర్లింగమాశ్మరథ్యః; ఉత్క్రమిష్యత ఏవం భావాది త్యౌడులోమిః; అవస్థితేరితి కాశకృత్స్నః 3-2-40-41 ధర్మం జైమినిరతఏవ; పూర్వంతు బాదరాయణో హేతువ్యపదేశాత్. 4-3-7 కార్యంబాదరి రస్య గత్యుపపత్తేః."

ఒక్కొక్కఋషిపేరు రెండుమూడుసార్లుకూడ నుదాహరింపబడినది. వీరలెల్లరు వ్యాసునకు పూర్వులో లేక సమకాలికులో కావలయును. వీరు గ్రంథముల రచియించి యుండవచ్చును, లేదా ఆకాలమున తరుచుగ జరగుచుండెడి వేదాంతచర్చలలోనైన పాల్గొనియుండి యుండవచ్చును. వారిభావములన్నియు మనకు ప్రత్యేకముగ లభించనేరవు. వ్యాసులకు అవసరమైనవని తోచిన వానినే యాయన ఉదాహరించుటచే, ఆయన గ్రంథమున అవి జీవించియున్నవి. దీనిని బట్టి ఆకాలమున వేదాంతగోష్ఠి పుష్కలముగ నుండియుండవచ్చునని మన మూహించవచ్చును.

బాదరాయణుని యీప్రయత్నము సూత్రరూపముగ నుండుటచేగూడ ఈయనుమానమే సిద్ధమగుచున్నది. ఏశాస్త్రవిషయమైనను బహువ్యాపకముగ ప్రచారములోనుండినగాని సూత్రరచన పొసగదు. బహుస్వల్పాక్షరములలో నిముడ్చబడి ఎంతయో విశేషార్థముగల యొక్కొక్కక్లిష్టసూత్రము, శాస్త్రవిచారణ పూర్తియైన పిదప రచింపబడును. చూడగనే యావద్విషయము స్ఫురించుటకును, సులభముగ జ్ఞాపకముంచుకొనుటకును సూత్రములు ప్రవర్తించును. గ్రంథరచనకు సూత్రములు చివరమెట్టు. అయితే రానురాను ఆశాస్త్రప్రచారము తగ్గి ఎవరో కొద్దిమంది ధన్యులకుమాత్రమే ఆసూత్రరహస్యము పొడగట్టినట్టిస్థితి సంప్రాప్తమైనప్పుడు సూత్రార్థము సామాన్యులకు బోధపడులాగున తగినపండితులు విరివిగ వృత్తులు వ్యాఖ్యానములు భాష్యములు వ్రాయుట సంభవించును. ఈస్థితియంతయు బాదరాయణసూత్రములకు పట్టినది.

ఈ సూత్రములు వ్యాససూత్రములనియు, బాదరాయణసూత్రములనియు వ్యవహరింపబడుటచే, ఈ సూత్రకారుడు వ్యాసుడనుమారుపేరుగల బాదరాయణుడని సిద్ధమగుచున్నది. కాని యితర

ఋషులపేర్లతోపాటుగ బాదరాయణునిపేరుగూడ ఈ సూత్రములందే పెక్కుస్థలములందు గనపడుటచే "1-3-26 తదుపర్యపి బాదరాయణః స్సంభవాత్; 1-3-33 భావంతు బాదరాయణో స్తిహి; 3-4-1 పురుషార్థోతశ్శబ్దాదితి బాదరాయణః 4-3-15 అప్రతీకాలంబనాన్నయతీతి బాదరాయణః ఉభయథాదోషాతత్క్రతుశ్చ."

ఈ గ్రంథకారుడు బాదరాయణుడేనా యను సందేహము కొందరికి కలుగవచ్చును. కాని ఏదోయొక విషయమున భిన్నాభిప్రాయములు పొసగినప్పుడు, ముఖ్యపక్షమగు సూత్రకారుని మతమునను వదించుటకు 'ఇది నాయొక్కమతము' అని చెప్పకుండ ఇది బాదరాయణునిమతము అని చెప్పియుండవచ్చును. తన్నుగూర్చి చెప్పుకొనునప్పుడు, ఉత్తమ పురుషైకవచనము నుపయోగింపక ప్రథమ పురుషైక వచనము నుపయోగించుట మొదటి నుంచియు వాడుకలో నున్నది. ఆదికవియగు వాల్మీకి, ఆదికావ్యమగు రామాయణమున ఈ పద్ధతినే యవలంబించెను. దీని కర్త వాల్మీకికాడని యెట్లు అనుమానించుటకు వీలులేదో, యట్లే ప్రస్తుత విషయమున గూడను. ఈబాదరాయణుడే వ్యాసుడని ప్రసిద్ధి కావున సూత్రకారుడుబాదరాయణుడని అనుశ్రుతముగావచ్చుచున్న సంగతియే నిజమని తోచెడిని. బాదరాయణుని శిష్యులెవ్వరైన నీసూత్రములను ప్రకటించునప్పుడు ఇతరఋషులను పేర్కొనినట్లే తమగురువునుగూడ పేర్కొనియుండనోపునని మాక్సుమూలరు ఉపాయముచెప్పియున్నాడు. కాని యిది ఎంతవరకు సమంజసముగనున్నదో యిప్పుడు చర్చింపజాలము.

ఈగ్రంథరచనా కాలనిర్ణయముగూడ అతిప్రయాసతో గూడుకొన్నది. ఈగ్రంథము సాంఖ్యయోగన్యాయవైశేషికమీమాంసాశాస్త్ర సిద్ధాంతములను, బౌద్ధ జైన చార్వాకమత సిద్ధాంతములను ఖండించుటచే వానియన్నింటి యనంతరమున నిది బయలుదేరినదని మాత్రము అనుమానించుట చాలతొందరపని యని తోచుచున్నది. "ఏతేనయోగః ప్రత్యుక్తః 2-1-3" అను నొక్కసూత్రమున యోగముపేరున్న, "భావంజైమి నిర్వికల్పామననాత్ 4-4-2" మొదలుగాగల యనేకసూత్రములయందు పూర్వమీమాంసాశాస్త్రకారుడగు జైమిని పేరును మాత్రమే ఈసూత్రములందు ఎత్తబడినవి. ఇతర సిద్ధాంతముల పేరులు ఎచ్చటను గానరావు. ఖండింపబడ్డ సిద్ధాంతములబట్టి ఇవి ఫలాని దర్శనములకు జెందియున్నవని మన మూహించవలయును. ఇతర దార్శనికుల పేరులుకూడ నిందెచ్చటను గానరావు. షడ్దర్శనసిద్ధాంతములు, బౌద్ధమత సిద్ధాంతములు గ్రంథరూపము దాల్చుటకు చాలకాలము పూర్వమునుంచియే యవి ప్రచారములో నున్నవి. ఇంకను గ్రంథాకారమున వ్యక్తముగాక ప్రచారములో మాత్రమేయున్న సిద్ధాంతములను వ్యాసులవారు ద్వితీయాధ్యాయమున ఖండించెననుట యుక్తియుక్తముగ నున్నది మఱియు జైమిని వ్యాసశిష్యుడను ప్రసిద్ధి గలదు. జైమిని పేరు బాదరాయణు లుదహరించెనన్నచో బాదరాయణునిపేరు జైమినికూడ నుదహరించెను. వేదముయొక్క పూర్వభాగమగు కర్మకాండకు మీమాంసయగుటచే పూర్వమీమాంసయనియు, వేదముయొక్క యుత్తరభాగమగు జ్ఞానకాండయొక్క మీమాంసయగుటచే ఉత్తరమీమాంసయనియు పేర్లు వచ్చెనేకాని, ఒకదానికంటె నొకటి ముందు రచింపబడుటచే నీనామములు వచ్చెననుటకు సందులేదు. ఈ రీతిగ నెంతసేపు విచారించినను ఇదమిత్థమని నిరూపణచేయలేము. వాస్తవమునకు అవి యేకాలమున రచింపబడినవంటే నేమిలాభము? ఈబ్రహ్మసూత్రముల యుపయోగము సర్వకాలములకు అయియున్నది.

ఇంతవరకును మనము బ్రహ్మసూత్రములయొక్క బహిరంగపరీక్షయందే చాలకాలము పుచ్చితిమి. ఇక నీనియంతరంగపరీక్షకొంచెము చేసెదము. అనగా ఈగ్రంథతాత్పర్యమును నిర్ణయించుటకు ఇంచుకంత ప్రయత్నించెదము. ఈపని మహాపండితాగ్రేసరులకు మాత్రమే చెల్లుననియు నావంటియల్పజ్ఞునకు నెంతమాత్రము తగదనియు బాగుగ గుర్తించియు, ఈవిషయమున విశేషాభిరుచిగలవాడనగుటచే తోచినది వ్రాయుటకు సాహసించితిని. ఈవ్యాసము వ్రాసినంతమాత్రముచే నేనీగ్రంథవిషయమై చేయవలసినంత పరిశ్రమ చేసినాననికాని వ్రాయుటకు దగినపరిజ్ఞానముగలవాడనని కాని చదువరు లెంతమాత్రము ననుకొనకుందురు కాక. ఈగ్రంథముగూర్చి నాకు నెంతస్వల్పముగా దెలియునో, ఇంకను దెలిసికొనవలసినది యెంతయత్యధికముగా మిగిలియున్నదో, యది నాకే యనుభవము. అయినను కేవలము గ్రంథమునందలి ప్రేమచేతనే, ఈగ్రంథతాత్పర్యము కనుగొనుటకు ఇంచుకంత ప్రయత్నించెదను.

బ్రహ్మసూత్రములను స్వయముగ జదివెదమన్నచో నవి యర్థముకావు. సంస్కృతభాషా సాహిత్యమెంతయుండినను, అదియేమియు దీనికి నుపకరింపదని చెప్పవచ్చును. సూత్రములేవియు వాక్యరూపమున లేవు. సూత్రస్వభావమే యట్లు. కొన్ని సూత్రము లొక్క పదము మాత్రమే కలవి. ఉదా. "కంపనాత్ 1-3-39; అబాధాచ్చ 3-4-39" లింగాచ్చ 4-1-2; ఇందు గొన్ని సూత్రములు ప్రకరణమునుబట్టి అనగా అధికరణములందలి పూర్వాపరసందర్భములబట్టి కొంతవరకు గ్రాహ్యములుగానున్నను, అవి "అసందిగ్ధములు"గ నున్నవని చెప్పవీలులేదు. 'అంశోనానావ్యపదేశాదన్యథాచాపి దాశకితవాదిత్వ మధీయతఏకే 2-3-43; యదేవవిద్యయేతిహి 4-1-18; సర్వాపేక్షాచయజ్ఞాది శ్రుతేరశ్వవత్ 3-4-26" మొదలగు గొన్నిసూత్రములకు వినయవాక్యము స్పష్టముగా స్ఫురించుచున్నను, ఈసులభము సర్వత్ర లేదు. ఇందు పూర్వపక్ష సిద్ధాంతసూత్రములు మిశ్రితములై యున్నవి. ఏది పూర్వపక్షసూత్రమో, ఏది సిద్ధాంతసూత్రమో ప్రత్యేకముగ విభజింపబడకుండుటచే, ఇది ఫలానిదియని తెలిసికొనుటకు దగిన సాధనము లేదు. "సంధ్యేసృష్టిరాహ 3-2-1; అనిష్టాదికారిణామపిచశ్రుతమ్ 3-1-12; మొదలగునవి పూర్వపక్షసూత్రములు. ఇవి సిద్ధాంతసూత్రములతో గలసియున్నవి. ఇట్లు కలసియుండుటచే దమకు సమ్మతిలేని సూత్రములను పూర్వపక్షసూత్రములుగా వ్రాసివేయుటకు ఎవరికైనను వీలు కలదు. స్పష్టముగ వాక్యరూపమున లేకుండుటచే ఏసూత్రమునకైనను

ప్రజ్ఞగలపండితులు ఎంతటి విపరీతార్థమునైనను గల్పించుటకుగూడ నవకాశము గలదు.

బ్రహ్మసూత్రము లీరీతిగ స్వతంత్రపఠనమునకు సదుపాయము నీయమిచేత తద్రహస్యమును స్పష్టీకరించు భాష్యగ్రంథము లత్యవసరములగుచున్నవి. సూత్రకారుడగు బాదరాయణుని మతము ఆయననుండి గురుశిష్యపరంపరలో పరంపరాగతముగ వచ్చుచున్నయెడ పరంపరాగతముగ వచ్చుచున్నయామతమునే యనువదించుచు వ్రాయబడిన భాష్యము మనకు మిగుల సహకారియగును. అట్టిభాష్యమును జదివెడుభాగ్యము లభించెనేని సూత్రకారుని సమక్షముననే సూత్రకారుని ముఖముననే యాసూత్రపాఠ మభ్యసించుటతో దుల్యమగును. అప్పుడు యావద్రహస్యములు మనకు దెలియగలవు.

బ్రహ్మసూత్రకారుని మతమునే వ్యక్తీకరించుచున్నామని ప్రగల్భములుపల్కు భాష్యములెన్నియో గలవు. 18 భాష్యములవరకు గలవని పండిత సీతానాథతత్త్వభూషణు డొక సందర్భమున జెప్పియున్నాడు. ఇవన్నియు నొకేవిధముగ లేక యొకప్పుడు పరస్పరవ్యతిరేకముగగూడ నున్నవి. వివిధసాంప్రదాయములుగల ప్రవక్తలు తమతమ మతములే యథార్థమైనవని చెప్పుటకై, ప్రమాణభూత గ్రంథములలో నొకటిగా భారతీయులచే నంగీకరింపబడుచున్న బ్రహ్మసూత్రములకు గూడ భాష్యములు వ్రాసి, అతిప్రయాసమున దమసిద్ధాంతములను అందు జొప్పించిరని యిదివరకే సూచింపబడినది. ఇంతకును బ్రహ్మసూత్రప్రతిపాద్యమైనది యొక్కటేకాని, అనేకములు కాదుగదా! సత్యమొక్కటేగాని, భిన్నముగానుండనేరదు. ఈభాష్యములం దేది సూత్రార్థమును సూత్రకారమతానుసారముగ బ్రకటించినదో, లేక యొకవేళ యందేభాష్యమునుగూడ బ్రకటించలేక పోయెనూ నిర్ణయించుట దుస్సాధ్యము. ఈభాష్యకారులందరు మహాపండితులున్నను, సదుద్దేశ్యముగలవారును ఒకవేళ 'ఏకంసత్ విప్రాబహుధావదంతి' యను శ్రుత్యుక్తపద్ధతిని, ఒకటేయగు బ్రహ్మసూత్ర రహస్యమును ఈభాష్యకారులెల్లరు అనేకవిధముల వచించిరేమో?

ఇన్ని భాష్యములందును శంకరరామానుజ భాష్యములు చాల ప్రసిద్ధిజెందియున్నవి. ఈరెంటిని యించుకంత పరీక్షించి యేదినూత్రానుగృహీతమో చూతము. మనకు లభ్యమైనంతవరకు, భాష్యములన్నిటిలోను శంకరభాష్యమే యతిప్రాచీనమైనది. అందుచే నదియే సూత్రకారునికాలమునకు అత్యాసన్నమని స్పష్టమగుచున్నది. ఆదిశంకరులవారు క్రీస్తునకు తరువాత 8 వ శతాబ్దమువాడని కొందరున్న, క్రీస్తునకుబూర్వమే యని మనపంచాంగములయం దుదాహరింపబడిన దానిని బట్టి మరికొందరున్న భేదాభిప్రాయములు పడుచున్నమాట సత్యమే. కాని రామానుజాది భాష్యకర్తల కెల్లరకు బూర్వుడని యందరు నొప్పుకొందురు. శంకరభాష్యమింత ప్రాచీనమైనదగుటచే నది మనకత్యంతగౌరవ పాత్రమైనది. ఇదిగాక 'వ్యాసంశుకం గౌడపదం మహాంతం గోవిందయోగీంద్ర మథాస్యశిష్యం శ్రీశంకరాచార్య'మ్మను శ్లోకపాదమున వ్యాసునిమొదలుకొని శంకరులవారివరకు గురుశిష్యపరంపర యవిచ్ఛన్నముగ నుండుటచే, బ్రహ్మసూత్రకర్తయగు వ్యాసునిమతమే శంకరునకు లభ్యమయ్యెనని యనుమానించుటకు దగియున్నది. శంకరుని భాష్యము సూత్రకార సమ్మతమనుటకు నొకకథగూడ జెప్పుదురు. కాశీపట్టణమున శంకరుడు దనశిష్యులకు దారచించినసూత్ర భాష్యమును బాఠము జెప్పుచుండగ, వృద్ధబ్రాహ్మణవేషమున వ్యాసులవారక్కడకునేతెంచి యేమియు నెఱుగనివానివలె 'తదంతరప్రతిపత్తౌ రంహతిసంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యామ్' 3-1-1 అను సూత్రమునకు భాష్యము వినగోరెననియు, శంకరుడు భాష్యము విన్నవించిన మీదట నిరువురకు జాలదినములు వాదప్రతివాదములు జరిగెననియు, జివరకు శంకరుడు వ్యాసునిగుర్తింపగా వ్యాసులు నిజరూపమున బ్రత్యక్షమై తుచ తప్పకుండ భాష్యమంతయు దనయభిప్రాయమును స్పష్టపరచెనని శ్లాఘించెననియు నొకకథ కలదు. మరియు వేదాంతమన్నప్పుడు అద్వైతవేదాంతమే అనగా శంకరునిచే బ్రకటింపబడినది యని లోకమున బ్రసిద్ధియున్నది. కావున బ్రహ్మసూత్రములు లేక వేదాంతసూత్రములు అద్వైతపరములేమో యని తోచగలదు.

రామానుజులన్నను శంకరునికి దరువాతివాడన్నసంగతి నిర్వివాదాంశమే. దీనినిబట్టి శంకరునికన్న రామానుజులు వ్యాసునకు దూరస్థుడని సిద్ధించినను, ఆతనిమతముకూడ దూరస్థముగానుండితీర నక్కరలేదు. వ్యాససూత్రములకు విస్తీర్ణముగ వృత్తిని వ్రాసిన బోధాయనాచార్యులవద్దనుంచి తంక ద్రమిడ గుహదేవాది పూర్వాచార్యులమూలముగవచ్చుచున్న మతానుసారము గదా శ్రీభాష్యమును వ్రాయబూనితినని రామానుజులు భాష్యప్రారంభమున సూచించిరి. ఈవృత్తికారుడు శంకరునికంటె పూర్వుడు కావున రామానుజులు శంకరునికి దరువాతివాడైనను, శంకరునికంటె పూర్వుడగు బోధాయనులమతమునే తనభాష్యమున ననువదించుటచే, రామానుజుని విశిష్టాద్వైతమే వ్యాసుని మతమునకు దగ్గఱయని తోచుచున్నది. రామానుజమతము వ్యాసునికంటె బూర్వమునుండియుకూడ బ్రచారములో నున్నట్లుగ వ్యాససూత్రములందలి "2-2-42-45 ఉత్పత్త్యసంభవాత్; నచకర్తుః కరణం, విజ్ఞానాదిభావేవా తదప్రతిషేధః, విప్రతిషేధాచ్చ," సూత్రములచే నూహించనగును. ఈయధికరణమున భాగవత లేక పాంచరాత్ర దర్శనముద్దేశింపబడినదని భాష్యకారుల యభిప్రాయము. ఈసాంప్రదాయప్రభవమే రామానుజమతము. అయితే ఈసూత్రములందు పాంచరాత్రాగమమునందలి కల్పన ఖండింపబడినదని శంకరుడనును. సంరక్షింపబడినదని రామానుజుడనును. ఈతగవు దీర్చగలవారెవ్వరు? ఏదియెట్లయినను రామానుజమతము అనాదిగ వచ్చుచున్నదని సిద్ధమగుచున్నది. ఇదిగాక రామానుజులు వారిశ్రీభాష్యమును కాశ్మీరదేశమందలి సరస్వతీపీఠమున సాక్షాత్సరస్వతి శ్లాఘించెనని యొకకథ గలదు. సాక్షాత్సూత్రకారుడే శంకరుని సూత్రభాష్యమును దనకు సమ్మతమైనదిగా జెప్పెనను కథను రామానుజునిగూర్చిన యీకథ తీసిపోవుమాట నిజమే కాని యీకథలెంతవిశ్వాసపాత్రములో చెప్పలేము.

ఈయుభయుల బలాబలములగూర్చి కొంతబాహ్యవిమర్శనము జేసి, యిప్పుడు ఇంచుక లోతుగ విమర్శించెదము. చాలస్థలముల రెండును సమానముగానే యున్నను, భేదములు గూడ బెక్కులు గలవు. ఈ భేదములు సూత్రార్థములందేకాక, సూత్రాది సంఖ్యయందుగూడ నున్నది. శంకరభాష్యమున 555 సూత్రములు గలవు. 192 అధికరణములు గలవు. రామానుజభాష్యమున "ప్రతిజ్ఞావిరోధాత్ 1-1-9" అనుకొన్ని సూత్రము లచ్చటచ్చట శంకరభాష్యమునలేనివి యధికముగ గనబడుచున్నవి. మరికొన్ని స్థలముల నొకేయధికరణము రెండుమూడుగా విభజింపబడినది రామానుజభాష్యమున 3 అ. 3 పా. 11 మొదలు 17 వ సూత్రమువరకు ఒకటే యధికరణముననుండగా శంకరభాష్యమున ఆనందాద్యధికరణము, ఆధ్యానాధికరణము, ఆత్మగృహీత్యధికరణము అను మూడుఅధికరణములుగాగనబడుచున్నవి. కొన్నిచోట్ల 3-3-4 సూత్రముల క్రమముగూడ భేదముగా నున్నది. ఈస్వల్ప భేదములమాట యటుండ, పూర్వపక్షసిద్ధాంత సూత్రనిర్ణయము గూర్చి కూడ భేదములు గలవు. ఉ. కార్యాధికరణమున 4-3-7 'కార్యంబాదరి రస్యగత్యుపపత్తేః' అను సూత్రము శంకరపక్షమున సిద్ధాంతసూత్రము. రామానుజపక్షమున బూర్వపక్షసూత్రము. సూత్రార్థములందు భేదము విశేషము గలదని వేఱుగ జెప్పనక్కరలేదు.

సంగతి సందర్భము లిట్లుండుటచేత బ్రహ్మసూత్రతాత్పర్య నిర్ణయము బహుకష్టసాధ్యమైనపనిగా నున్నది. సూత్రముల స్వతంత్రముగ జదివెదమన్నచో, నవి బొత్తుగా నగమ్యగోచరములు. భాష్యములసహాయము నపేక్షించెదమన్నచో నవి. యనేకములున్ను, బరస్పరవిరుదములున్ను. ఇందుకొకయుపాయము నవలంబించిన, ఈచిక్కు కొంతవరకు దప్పగలదు. ఏదైన నొకభాష్యసహాయమున సూత్రములనొకసారి చదివి, పూర్వాపరసూత్రాధికరణాధ్యాయములకు గల హేతుహేతుమద్భావము సూత్రార్థము మొదలుగాగలవిషయముల మనంబునబట్టించుకొని తదనంతరము నింకొక భాష్యముదగ్గర నుంచుకొని యుభయములకుగల సమానవ్యతిరేకసంగతులపరిశీలించి, తుట్టతుదసూత్రముల స్వతంత్రరీతిని తరుచు బఠించవలెను. ఇట్లుచేసినచో భాష్యకారులవలలోబడనక్కరలేకుండ సూత్రముల యర్థము దెలియకయుండ నక్కరలేకుండ, గ్రంథతాత్పర్యము నిర్ణయించుటకు చాలవరకు సాధ్యమగును. ఈసందర్భమున గ్రంథతాత్పర్యనిర్ణయముకొఱకు మీమాంసకు లేర్పరచిన,

శ్లో. ఉపక్రమోపసంహారా వభ్యాసో పూర్వతాఫలమ్,
అర్థవాదోపపత్తీచలింగం తాత్పర్యనిర్ణయే.

అనుశ్లోకమును గమనింపవలెను. ఈపద్ధతినే లోకమాన్యబాలగంగాధరతిలకు తనగీతారహస్యమున నవలంబించి కృతార్థుడయ్యెను. ఈపద్ధతినే బ్రహ్మసూత్రములయెడగూడ నుపయోగించిన బాగుండునని సూచించి, యుదాహరణార్థముగ తదుపయోగము చేసిచూచెదము.

బ్రహ్మవిచారము కర్తవ్యమనుటతో నీగ్రంథ ముపక్రమించినది. ఎట్టిలక్షణములుగల బ్రహ్మ జిజ్ఞాస్యమో, ఎట్టిబ్రహ్మను దెలిసికొనుటయే పరమపురుషార్థమో, ఆబ్రహ్మ "జన్మాద్యస్యయతః"అను రెండవసూత్రముననే నిర్వచింపబడినది. వ్యాసుని 'బ్రహ్మ' సృష్టిస్థితిలయకారకుడు, అదియే మహాజ్ఞేయము. అదియే వ్యాసునికి బరబ్రహ్మము. సగుణబ్రహ్మమే సూత్రకారునిమతమున బరబ్రహ్మము. నిర్గుణమేపరమని యాతని యభిప్రాయమైనచో, సచ్చిదానందమని కాని, సత్యంజ్ఞానమనంతమ్మని కాని స్పష్టముగ దెలిపియుండును. కాని యట్లు అచ్చటనేకాక మరి యెచ్చటనుగూడ దెలుపలేదు. ఏబ్రహ్మను దెలిసికొననిచ్ఛయించవలెనని ప్రారంభమున నుపక్రమింపబడినదో, ఆబ్రహ్మను దెలిసికొనుటవలని ఫలము చతుర్థాధ్యాయమున నుపసంహరింపబడినది. ఆఫలము అనావృత్తియని "అనావృత్తిశ్శబ్దాత్ " అను చిట్టచివర సూత్రమున స్పష్టీకరింపబడెను. చివరసూత్రములు సగుణబ్రహ్మవేత్తనుగూర్చియే యని శంకరరామానుజులయిరువుర యభిప్రాయమున్న. సగుణబ్రహ్మకంటె నధికుడును బరుడును అగు వేరొకబ్రహ్మకలడని సూత్రకారుడు తలచినచో, అట్టి బ్రహ్మజ్ఞానఫలముతోడనే గ్రంథమునకు స్వస్తి చెప్పియుండును; అట్టిబ్రహ్మమే జిజ్ఞాస్యమని గ్రంథము నుపక్రమించియుండును. కాని సూత్రకారుడట్లుచేయక, తనగ్రంథమును సగుణబ్రహ్మతో నుపక్రమించి, సగుణబ్రహ్మతో నుపసంహరించెను. ద్వివిధబ్రహ్మలున్నారని యెక్కడను వ్యాసుడు సూచించలేదు. ఈప్రకారముగ గ్రంథమును నిష్పక్షపాతబుద్ధితో విమర్శించునెడ, రామానుజవిశిష్టాద్వైతమే శంకరాద్వైతముకంటె సూత్రకారమతమునకు బ్రత్యాసన్నమని తోచుచున్నది. కానిచూపునకు విశిష్టాద్వైతపరముగ గన్పించునట్లుగ జేసి, రహస్యవేత్తలకుమాత్రమే గోచరించులాగున నద్వైతము దనసూత్రములందు నిగూఢపరిచెనేమో చెప్పలేము.

అత్యంతసంగ్రహవిమర్శనయందు "నద్వైతవిశిష్టాద్వైతమతములలో నేదిశ్రేష్ఠము సత్యము అను ప్రశ్నను విచారింపబూనలేదు" అను సంగతిని చదువరులు బాగుగ గమనించెదరుగాక! వ్యాసప్రోక్తబ్రహ్మసూత్రములు ప్రతిపాదించినది యద్వైతమా? విశిష్టాద్వైతమా? లేక యీరెండునుగాక మఱియొకటా? యనునదియే యిందలి ప్రశ్న. ఈ రెండుప్రశ్నలకును జాలభేదము గలదు. ఈప్రశ్నద్వయమును విభజించి గ్రంథవిమర్శనముసల్పుచో, బ్రహ్మసూత్రరహస్యమును యథాస్థితిగ మనమెప్పటికిని కనిపెట్టలేకపోయినను, అది యెప్పటికిని రహస్యముగనే యుండినను, తద్రహస్యసమీపస్థులమగుటకు జాలయవకాశములు గలవు. ఇచ్చట సూచింపబడినపద్ధతి ననుసరించి దిగ్దర్శనన్యాయముగ గొన్నిపంక్తులలోమాత్రమే కొంత విమర్శింపబడినది. విషయమంతయు మిగిలియే యున్నది. ముందెప్పుడైన నాశేషము పూరించుటకు బ్రయత్నింపబడును. ఈలోపుగ నీశాస్త్రమునం దభిమానముగల చదువరులు ఈపద్ధతియొక్క మంచిచెడుగులనుగూర్చి యాలోచించెదరుగాక!

* * *

వరదుఁడు

ఏనుఁగు తమ్మిరాజు గారు

గేయము

ధన్యాసి - త్రిపుట

పరాకు సేయుట పాడిగాదురా
పరమపురుష! వరదా! వరదా! పరా.

బిరాన బ్రోవక నిరాకరించుట
బిరుదునీకుఁ దగురా వరదా ! పరా.

పతితులఁ బ్రోవగఁ పరమాత్ముఁడవని
భజనచేసెదమురా వరదా! — పతి.
పరాత్పరుండవు ప్రధానగురుఁడవు
పరంబుఁదెల్పుమురా వరదా ! పరా.

మహాత్మ ! నీదగుమహామహిమఁ గన
మహామోదమగురా వరదా ! — మహా.
మహామోహ సంభరితాత్ములకిఁకఁ
మార్గముదెల్పుమురా వరదా ! పరా.

స్వాతంత్ర్యంబన జన్మస్వత్వమన
సందియపడితిమిరా వరదా! — స్వాతం.
స్వతంత్ర జీవనమతంబ హితమని
సతంబుఁదెల్పుపుమురా వరదా ! పరా.

స్వధర్మమెఱుఁగఁగఁజాలమయ్య యిఁక
క్షమింపుమందుమురా వరదా! — స్వధ.
స్వధర్మసూత్రము విధం బెఱుంగక
క్రుధాత్ములైతిమిరా వరదా! పరా.

భారతీయుఁడని బ్రతుకుటె మిక్కిలి
పాపమయ్యెగదరా వరదా ! — భార.
పాపవిముక్తికి భరతమాత నిఁక
ప్రార్థింతుము రారా వరదా! పరా.

నిదానమెఱుఁగని నీచులఁ గూడుట
నిక్కమయ్యెఁగదరా వరదా ! — నిదా.
సదా పరాత్పరుపదాంబుజంబుల
స్మరింపమైతిమిరా వరదా! పరా.

భావదాస్యమను పంకమునంబడి
భంగమొందితిమిరా వరదా! — భావ.
భావదాస్య మడుగంటఁ జేసి మముఁ
పరిపాలింపుమురా వరదా! పరా.

నిరంకుశాత్ములు నిరాకరింపఁగఁ
భరింపఁజాలమురా వరదా! — నిరం.
నిరాటంకముగ స్వారాజ్యధర్మం
బెఱింగింపరారా వరదా ! పరా.

అఖిలలోకసౌఖ్యాధారుఁడవని
ఆశ్రయించితిమిరా వరదా! — అఖి.
ఆశ్రయించఁగనె అభయమొసఁగి మ
మ్మాదరింపరారా వరదా ! పరా.

శ్రీకృష్ణాశ్రమము - పెదపాలెము

నల్లపాటి హనుమంతరావు గారు

ఎవరు పోగొట్టుకొన్న హక్కులను తిరిగి వారు బలవంతులయిసంపాదించుకొనవలయునే కాని యితరులు మానవసమత్వమును ఆచరణయం దంగీకరించి వాటిని ప్రసాదించుట ప్రపంచానుభవమునకు విరుద్ధము. ఇది రాజకీయముగా బానిసలుగా నున్నవారియెడల ఎంత సత్యమో మతము పేరిట దౌర్జన్యమునకు పాత్రులయినవారియెడలకూడ అంతసత్యము.

అంటరానితనము, చెప్పరానితనము, చూడరానితనము, వీనిని అనుసరించుకొనియుండు యితర తనములను రూపుమాపి హిందూమతమున కతుకుకొన్న మయిలను ఉతికివేయుటకు, చెప్పరానివాళ్లు అంటరానివాళ్లే సమర్థులు. ఏకొద్దిమంది యితరులో జాలిపడునంతమాత్రమున కొనసాగునదికా దీకార్యము. తమ స్థితియొక్క నీచత్వమును గుర్తించి, బాగుపరుపవలెననెడి తహతహ పుట్టించుటకుమాత్రము అగ్రవర్ణముల లోని ఉదారపురుషుల ప్రయత్నములు సహాయము లగును.

కాని మనము గర్వముతో హిందువులమని చెప్పుకొనగలుగుటకు హిందూమతమును కళంకరాహిత్యముగ జేయుటకు, ఆ యదృష్టహీనులను మతాంతరములకు తరుమకుండుటకు, ప్రభుత్వమువారుమనపై సవారి చేయుటకు వారి నుపయోగించుకొనకుండుటకు, వారిలో జాతీయభావము పెంపొందజేయుటకు, మన ఆత్మగౌరవము నిల్పుకొనుటకు, అంటరానివాళ్లు "మేము అంటరానివాళ్లము కాము" అని చెప్పుకోగల స్థితికి తెచ్చుట మనవిధియై యున్నది. మతప్రచారము కొరకై చేయు క్రైస్తవమిషనరీల ప్రయత్నములుగాని, వారి బోర్డింగుహౌసులుగాని ఇందుకు సహాయకారులు కాకుండుటయే కాక ముందుముందు దేశారిష్టకరములు గూడ నగును.

ఇట్టి ఊహలు నన్ను కలచుటచేత యీ మహాకార్యమునకు నేను అసమర్థుడ నని యెరింగియు శ్రీరామకార్యమున కుడుతవలె పని ప్రారంభించితిని.

తెనాలితాలూకా పెదపాలెము గ్రామములో కృష్ణకాలువ యొద్దున 1918 వ సంవత్సరం 10 వ జనవరి తారీఖున శ్రీకృష్ణాశ్రమము స్థాపింపబడినది. ఆశ్రమస్థాపన, దాని నిర్వహణము, క్రమాభివృద్ధి, తద్గ్రామకాపురస్థులగు పుతుంబాకవారి అమూల్యమయిన ధనవాక్ సహాయములవలన సాధ్యమయ్యెవి. ఆశ్రమనిలయమునకై వేయి రూపాయలు ఖరీదుచేయు ఒకయెకరము పొలమును పుతుంబాక కుటుంబమిచ్చినది. వారి సహాయముండుటయే ఆ గ్రామమునందును చుట్టుపట్ల గ్రామములయందును నాకు ఒకపెద్దసహాయ మయినది.

నేను దేశముమీదతిరిగి చందాలరూపమున దాదాపు అయిదువేలరూపాయలు వసూలుచేసి ఆశ్రమమునకై ఒకభవనము నిర్మించితిని. ఆశ్రమపోషణార్థము కాంగ్రెసు దాదాపు రు. 6200 లవరకు సహాయము చేసినది. ఆశ్రమము 1928 సంవత్సరము నవంబరు వరకు పంచమబాల బాలికలకు చదువుచెప్పుటయు, చదువుతోపాటు శుచిత్వము, ఆహారనియమములు, దైవభక్తి, స్వాతంత్ర్యప్రియత్వము నేర్పుటయు జరుపుచు వచ్చినది. సహాయనిరాకరణోద్యమము వచ్చిన పిమ్మట ఆశ్రమమందలి విద్యార్థులకు నూలువడుకుటకూడ నేర్పబడుచుండెను.

నిత్యము ఎవరిపొట్టకువారే చూచుకొనవలసిన దౌర్భాగ్యము చేత విద్యార్థులు సరిగ రానందున కొంతమందికయినను భోజనవసతిఏర్పరచి ఆశ్రమమునందే నివాసము కల్పించినగాని ఆశ్రమోద్దేశములు నెరవేరవని 1928 సంవత్సరం నవంబరునుండి 30 మంది బాలురకు ఉచితముగా ఆశ్రమమునందే భోజననివాసాదులు యేర్పరిచితిమి. ప్రస్తుతము ఆశ్రమమునం దారుతరగతు లున్నవి. చదువుతోపాటు నూలువడుకుట నేర్పబడుచున్నది. నేతకుకూడా తగుయేర్పాటు లన్నియు జేయబడినవి. నేతగాళ్లు దొరకగనే పని ప్రారంభింపబడును.

ఆశ్రమవిద్యార్థులు ఉదయమున 4–30 గంటలకు నిద్రలేచి 5–30 లోపల కాలకృత్యములు నెరవేర్చుకొనవలయును. పిమ్మట నిత్యకార్యక్రమ మీరీతిని జరుగును.

	ఘం.		ఘం.
ఆశ్రమమునకు సంబంధించిన పనులు	5–30	మొదలు	6–30
స్నానము	6–30	—	7
దైవప్రార్థన	7	—	7–30
పాఠములు	7–30	—	10–30
భోజనము	10–30	—	11
విశ్రాంతి	11	—	1–30
ఆశ్రమమునకు సంబంధించిన పనులు	1–30	—	2–30
పాఠములు, నూలువడుకుట	2–30	—	5–15
ఆటలు, తోటపనులు	5–15	—	6–15
సాయంకాల స్నానము	6–15	—	6–45
రాత్రిభోజనము	7	—	7–30
భజన	7–30	—	7–45
పాఠములు చదువుకొనుట	7–45	—	9–45

ఈవిధముగా కాలవిభజనచేయబడి పనిజరుగుచున్నది.

ఈపని చాలదని నేనెరుగుదును. కాని ఏపనియైనను క్రమముగా గాని వృద్ధిగాంచనేరదు. మా ఆశ్రమమునందు తయారగు ఒక్కొక్క

విద్యార్థి ఒక్కొక్కసంస్థాపనగా నుండవలయునని నాఆశయము. జీవనోపాధికి ఉపయోగించు వడ్రంగము, కమ్మరము, నేత, నేర్పుటకు సంకల్పించితిని. త్వరలో ఇంకొక రెండుతరగతు లేర్పరుపబడును. నూరుమంది విద్యార్థులకు అన్నవసతి యేర్పాటు చేయవలెనని ప్రయత్నము చేయుచున్నాను. నూరుమంది పిల్లలకు రెండుపూటలు జొన్నన్నము ఒకపూట సూకలజావ పెట్టుటకు రోజుకు పండ్రెండు రూపాయలు ఖర్చగును. మూడువందల అరువదిఆరు పండ్రెండ్లు వసూలుచేయవలయునని పూనుకొని కొంతవరకు పనిచేసినాను. ఈ క్రొత్తయేర్పాటులు 1925 వ సంవత్సరం జనవరినుండి ప్రారంభించుటకు సంకల్పించితిని గాని సాగలేదు. క్రొత్తసంవత్సరాదినుండి సాగించగలను.

ఆశ్రమమునందు చేర్చుకొనబడు 100 మందిలో 74 మంది పంచములు (మాల మాదిగలు), 10 మంది క్రైస్తవులు, తక్కిన 16 మంది ఎరుకల ఏనాది లంబాడీ దొమ్మరిమొదలగు నిమ్నజాతులును అయి యుందురు. వీరిలో సగముబాలురు సగము బాలికలు. ప్రతివిద్యార్థియు ఆశ్రమమునందు అయిదుసంవత్సరము లుండవలయును. ఆశ్రమములో మూడవతరగతికి పనికివచ్చువారినే చేర్చుకొందుము. ప్రతి విద్యార్థియు నేత, వడ్రంగము,కమ్మరము పనిలో ఏదోఒకవృత్తి నేర్చుకొనవలయును. ఆశ్రమమునందు విద్యపూర్తియయిన పిమ్మట విద్యార్థులలో మేధావంతులుగా నుండువారికి ఉన్నతవిద్య నేర్పించుట మా సంకల్పము.

ఈపని ఒకరు నిర్వహింపదగినది కాదు. తమ జీవితమును ఇందుకై అర్పణచేయగల కొంతమంది యువకులు కావలయును. జీవనార్థము నెలకు రు 40 లు, ఉండుటకు ఉచితముగా యిల్లు,ట్రిపుల్ బెనిఫిట్స్ స్కీముక్రింద 2000 లకు లైఫ్‌యిన్‌షూరుచేయుట, యీ యేర్పాట్లు ఏవిధముగాను అస్పృశ్యత పాటింపక ఆశ్రమమునందు పనిచేయదలచిన వారికి చేయదలచినాము.

సంకల్పించినపని చాల పెద్దది. లక్షరూపాయలుకూడ చాలునని చెప్పుటకు వీలులేదు. 100 యెకరముల పొలమున్నను చాలదు.కాని ఆంధ్రదేశము సంకల్పించుకొన్నయెడల యీభారమంతయు ఒక్కమహారాజు మోయగలడు. అనేకమంది మహారాజులు, రాజులు, జమీందారులు యితర ధనికులుకల ఆంధ్రదేశమునందు మహాత్మునకు ప్రియమై, దేశాభ్యుదయమునకు అవసరమై హిందూమతమునకు గౌరవము తెచ్చునదైన యీసంస్థాపనము సాగించుట అసాధ్యము కాగూడదు. దేశాభ్యుదయమునకు ఇట్టి ఆశ్రమమొక్కటి చాలదు. అధమము జిల్లాకొక్క ఆశ్రమముచొప్పున బయలుదేరి ఏజిల్లాలోని ఆశ్రమముఆజిల్లా భరింపవలసియుండును. అట్టిశుభదినములు వచ్చువరకు ఆంధ్రమహాజనులందరు ప్రారంభించి పనిచేయుచున్న యీఆశ్రమమునకైన సహాయము చేయప్రార్థితులు. మా ఆశ్రమమునకు విరాళములను ఈక్రింది చిరునామాకు పంపగోరెదను.

నల్లపాటి హనుమంతరావు,
ధర్మకర్త, శ్రీకృష్ణాశ్రమం, పెదపాలెం, దుగ్గిరాలపోస్టు,గుంటూరుజిల్లా

పంచమవిలాపము

పురిపండా అప్పలస్వామి గారు

భారతమాతృక గర్భ పాథోధి నుదయించి
యార్యులైయొప్పు సోదర్యులార!
"జంతుకోటిని నెల్ల సమముగా నీక్షించి
దయఁజూడ"మనెడు విద్వాంసులార!
"జగదుపకారమే సౌఖ్యంబు, పరలోక
సాధనం"బను లసచ్చరితులార!
భువి"నాత్మవత్సర్వ భూతాని"యనుసూత్ర
మనుసరించిచరించు నయ్యలార!
గీ. దుఃఖభారంబుచేఁ గడుఁ దూలిపోయి
తెరువుఁగానకయున్న మాతెరఁగుఁజూచి
జాలి వహియింపఁగాఁ బూనఁ జాలరయ్య!
భరతవంశీయులార! సత్పురుషులార!
సీ. అవని, 'అ; ఆ' లైన అభ్యసించెదమన్న
పాఠశాలలకుఁ బోవంగరాదు
పరమేశు నొక్కింత భక్తిఁ గొల్చెదమన్న
గుడిలోన మే మడుగిడగరాదు
మతధర్మములయొక్క గతినెఱుంగుదమన్న
వేదశాస్త్రచయంబు వినఁగరాదు
పెద్దల దర్శింప వీలగునాయన్న
వీథులబడి మేము వెళ్లరాదు
గీ. హాళిఁగూర్చెడు దేశభక్తాళి యొసఁగు
భాసురాంచితమగు నుపన్యాససరణి
సొంపునాలింప సభలఁ గూర్చుండరాదు
ధీరతను మమ్ముఁ బ్రోవంగరారె? మీరు.
సీ. శల్యావశిష్టమై, శక్తివిహీనమై,
యల్లాడు శారీర వల్లితోడ,
తైలవిహీనమై, ధూళి సంయుతమునై
వీడి భూస్థలిఁ బడు వేణితోడ
దుర్గంధనిలయమై, దుఃఖజలార్ద్రమై
జీర్ణించి, చినిఁగినచీరతోడ
దినచంద్రసదృశమై, తేజోవిహీనమై,
డంబుబాసిన వదనంబుతోడ,
గీ. అకట! తలదాఁచుకొనఁగఁ దావైన లేక
నిచ్చలును దుఃఖవారాబ్ధి నీఁదలేక
పూతచారిత్ర పంచమమాత యదిగో
కుందెడును, రారె! కాపాడ హిందుజనులు!

అస్పృశ్యమహర్షి - హరిదాసు

జనమంచి సీతా రామస్వామి గారు

"Bhaktas of India! You are all very ready to take up the Sweetheart of Gopis and Chaitanya, but how many of you have the pure flaming passion of Gopikas and Gouranga? You will be the darling dear of that sweet Cowherd when you see him with divine love in the chandala, in the thief, in the sinner, in the stranger, and all and not confine him to mere stone images."

అని రామతీర్థస్వామి అనర్గళ గంగాప్రవాహోపమాన మనఁదగు నొకయుపన్యాస రాజములోఁ బలికిన వాక్యములు నిజమైనభక్తియన నెట్టిదో మనోహరముగఁ దేటపఱచుచు నిరంతర స్మరణీయములై యొప్పుచున్నవని నాయభిప్రాయము. వానిసారాంశ మేమి?

"గోపికాహృదయలోల! చైతన్యస్వామి! గౌరంగా! కృష్ణా" అని ఉచ్చైస్స్వరమున నుచ్చరించు వారందఱును భక్త్యమృతపానమత్తచిత్తులేయని మనము తలఁపరాదు. పై వేషభాషలచే భగవంతుని మెప్పింపలేము. ప్రేమ సుధారస ముప్పొంగ నిష్కపటహృదయముతో ఆయనను చండాలునియందును – తస్కరునియందును – పాపాత్ముని యందును-పరదేశీయునియందును - వారు వీ రననేల?– అందఱియందును కనుఁగొనుటయే భక్తికి నిదర్శనము. అప్పుడే ఆపరమపురుషుని పరిపూర్ణానుగ్రహము చేకూరును. కాని, కేవల శిలావిగ్రహస్థితునిఁగా మాత్రమే భావించు నంతకాలము ఈశ్వరతత్త్వమును ఎఱుఁగఁజాలము."

దగ్గఱకు వచ్చినాఁడని చండాలుని తిట్టిపోసి, పది సారులు చెఱువులో మునిఁగి, ఆపాదమస్తక పర్యంతము విభూతిరేఖలుతీర్చి రుద్రాక్షతావళము చేతఁ బట్టుకొని, సహస్రగాయత్రి జపియించి, పరమపవిత్రుఁడ నైతినని సంతసించు పరమభాగవతశిఖామణిభక్తుఁడా? లేక, జాతిమత భేదము పాటింపక, "తనయందు సకలభూతములందు నొకభంగి సమహితత్వంబున" వఱలుచు, "తల్లిదండ్రుల భంగి ధర్మవత్సలతను దీనులఁగావఁ జింతించుచు," త్రికరణశుద్ధిగా జగదీశ్వరుని సేవించుచు జీవయాత్ర నెఱవేర్చెడి ఆడంబరశూన్యుఁడు భక్తుఁడా?

పదిమంది కొంపలుతీసి పండ్రెండుసారులు సత్యనారాయణవ్రత మాచరింపవచ్చు. రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసి పంటలుపండించు పాలికాపును పాము కఱచినదని వినియు వెంటనే వానినిఁ జూచుట కేగినచో మడిబట్టలు మైలపడునేమో యని శంకించి సంధ్యావందనము చేసికొనుచుండవచ్చు. వీథిలో మాలవాఁ డొకఁడు దప్పిగొని దుస్సహతాపముచే నొడలెఱుఁగక పడిపోయినప్పుడు, వానిచెంత కేగి నోట రెండు నీళ్లచుక్కలుపోయుటకైన నిష్టపడక "చస్తేచచ్చాడు గాని దగ్గరకువెళ్లి బ్రాహ్మణత్వము గంగలో కలపలే"నని నిశ్చయించుకొని సుందరకాండ పారాయణము యథాప్రకారము జరపుకొనుచుండవచ్చు. ఇంటికి ముష్టికి వచ్చు బ్రాహ్మణేతరదరిద్రులందఱి మీఁదను మొదటితరగతి మేజస్ట్రీటుహోదా చలాయించి ఒకనాఁడు వేలకొలఁది బ్రాహ్మణులకు కాశీసంతర్పణము చేయింపవచ్చు. కాని హరిదాసువంటి "అస్పృశ్య మహర్షి"కున్న గుణప్రాశస్త్యములో - చిత్తశుద్ధిలో - భక్తిపారవశ్యములో - ఒక్క శతాంశమేనియుఁ గలిగియుండు టెంతకష్టము! అయ్యో! అమ్మహనీయునిఁ గూడ "అస్పృశ్యమహర్షి" అనవలసివచ్చినదే! యోగిపుంగవుఁడుగూడ అంటరానివాఁడేనా? కాకేమి, ఔనని చెప్ప సాహసించు మహానుభావులు-భక్తవర్యులు-ధరామరతిలకులు-హిందూమతోద్ధారకులు-నూటికిఁ దొంబదిచొప్పున వెలసియుండఁగా, "కాఁడు" అని జవాబు చెప్పువాఁడు దేశాపకారిగాఁడా? మతద్రోహిగాఁడా? బ్రాహ్మణబ్రువుఁడుగాఁడా? అకటా! దేశమున కెంతదుర్దశ సంభవించినది! అస్పృశ్యతాదోష మంతరించినఁగాని దేశము

నకు ముక్తిలేదని నొక్కి వక్కాణించు మహాత్ములనే నోటికి వచ్చినట్లు దూషణచేయు బ్రహ్మబంధువుల ముందఱ నేమి మాట్లాడఁగలము? వారి సిద్ధాంతమును బట్టి, పంచమకులములో జన్మించినవాఁడు పరమభక్తావతంసుఁడైనను అస్పృశ్యుఁడే. కాఁబట్టి, మన హరిదాసును గూడ "అస్పృశ్యమహర్షి"గాఁ బేర్కొనవలసినదే. కాని ఆమహనీయుఁ డెట్టివాఁడో యొకింత ముచ్చటింతము.

అతఁడు సుప్రసిద్ధ పంచమయోగి(Untouchabla saint)

అతని భక్తివిశ్వాసముల కచ్చెరువొంది, ఆనందమునొంది, పూర్వము శ్రీచైతన్యస్వామి నిజశిష్యకోటిలో నొకనిగాఁ జేసికొని, అపరిమిత వాత్సల్యాదరభావములతోఁ జూచుచుండినట్లు చైతన్యచరిత్ర తెలుపుచున్నది. వారిద్దఱకు సమావేశము కాకమునుపు హరిదాసు రోడ్డుప్రక్క నిలుచుండి, దూరమునుండివచ్చుచున్న చైతన్యునవలోకించి, సాష్టాంగదండప్రణామము లాచరించెనఁట! అంతట నతనిని దగ్గఱకుఁ దీసికొనిరండని స్వామి ఆజ్ఞాపింపఁగా, శిష్యు లట్లుచేయఁబూనిరి. కాని, హరిదాసుసహజవినయ గరిమదీపింప, "అయ్యలారా, నేను హీనకులజుఁడను, చండాలుఁడను, అంటరానివాఁడను. నేను దేవాలయములోనికైనఁ బోఁగూడదు. కాఁబట్టియే, జగన్నాథస్వామి భక్తులెవ్వరు నన్నంట నక్కఱలేకుండ దూరమునుండియే స్వామిని ఆరాధింతును. సమీపమునకు మీరు రావలదని నాప్రార్థన," అని పలుకుచు, "అంబుజోదరదివ్యపాదారవింద చింతనామృతపాన విశేషమత్తచిత్తుఁడై" విరాజిల్లెను. అప్పుడు చైతన్యస్వామి అతని డగ్గఱి హృదయపూర్వక స్వాగత మొసఁగె. హరిదాసు స్వామిపాదముల కెఱఁగె. స్వామి దాసునిఁ గౌఁగిలించుకొనెను. ఇద్దఱును ఆనందపారావారమున ఓలలాడిరి. ఒకరినొకరు మెచ్చుకొని మైమఱచిరి. "స్వామీ, నేనంటరానివాఁడను. నన్ను తగులకుఁడు" అనిహరిదాసు మొఱపెట్టకపోలేదు. కాని, చైతన్యుఁడిట్లు ప్రత్యుత్తరమిచ్చె. "ఓభక్తవర్యా, నేను పరిశుద్ధుఁడనగుటకే నిన్ను ముట్టుకొనుచున్నాను. ఏలయనఁగా, నీమతనైర్మల్యమునాకు లేదు. సమస్తపుణ్యతీర్థములందు స్నానమాచరించుటవల్లనో, తపమాచరించుటవల్లనో, మహాదానములు చేయుటవల్లనో, వేదపఠనమువల్లనో యెంతపుణ్యముచేకూరునని శాస్త్రములు చెప్పుచున్నవో అంతపుణ్యమును నీవు ప్రతిక్షణమున ఆర్జించుచునేయున్నావు. నిజముగానీవు బ్రాహ్మణునికంటెను పావనుఁడవు"

అట్లుపలికి శ్రీచైతన్యస్వామి ఆ "అస్పృశ్యమహర్షి" కిఁ దన ఆశ్రమములోబసయిచ్చి, అతని సహవాస మబ్బినందుకు బ్రహ్మానంద మొందుచుండెనఁట!

ఈసందర్భమున నాకు శ్రీమదాంధ్రమహాభాగవత పద్యరత్న మొకటి స్మృతిగతమగుచున్నది. నాయనలారా, అది, అందఱును ఎల్లప్పుడును పఠింపవలెను.

"మ. అమలజ్ఞాన సుదానధర్మరతిస
త్యక్షాంతి నిర్మత్సర
త్వములన్ యజ్ఞతపోఽనసూయలఁగడున్
దర్పించుధాత్రీసురో
త్తముకంటెన్ శ్వపచుండు ముఖ్యుఁడు మనోర్థ
ప్రాణవాక్కర్మముల్
సమతన్నిన్ను నయించెనేని నిజవంశ
శ్రీకరుండౌఁదుదిన్."

ఆహా! అట్టి నిజవంశశ్రీకరుండైన హరిదాసెంత ధన్యుఁడోగదా!



మాలపిల్ల

శ్రీమదాంధ్రవిద్యావాచస్పతి, సాహిత్యసరస్వతి, శతావధాని దోమా వేంకటస్వామి గుప్త గారు

ఇంద్రనీలముఁడాలు నేలఁజాలెడిమేని
వన్నెకన్నులకుఁ బర్వంబుసేయ
చందమామవెలుంగు నందంబుక్రిందుగాఁ
జిఱునవ్వుమొగమునఁ జెలువుగొలుప
వెలమించనట్టిదా వలువగట్టినరీతి
నిర్గర్వముగ్ధత్వ నియతిఁదెల్ప
“ఘల్లుఘ”ల్లనిమ్రోయు కరకాచకంకణ
క్వణనంబుతారమొక్కరహిఁ బూన
గీ. “జుమ్ముజు”మ్మంచు నుద్యాన సుమవిహారి
మత్తపుష్పంధయధ్వని మధురిమాను
కారియగు రాటమును దనకరముచేతఁ
ద్రిప్పుచును దారమును వడిఁ దీయుచుండె
మంచికిని నెల్లయగు నొక్కమాలపిల్ల !!
సీ. ఏసూత్రము ధరించుటే భూషణంబను
చును మహాత్ములు నొక్కియనిరి నేఁడు ?
ఏసూత్రమును దాల్చి పెనఁగించు నుష్ణత్వ
శైత్యాపనోదన శక్తిప్రజకు
ఏసూత్రముహారంగు భాసిల్లు నలసుధా
కరమనోహరకర కాంతిఁగేరి;
ఏసూత్రము జపించు టిప్పించుసన్మాన
మునముక్తి దేశీయజనత కెలమి
గీ. అట్టి ఖద్దరుసూత్రము నమలమయిన
రాటమను యంత్రమునఁదీసి రహిని భరత
మాతృకంఠవిభ్రాజకమాలఁజేయు
మంచితనమునకెల్ల ఆమాలపిల్ల !!
మ. నలువాఱన్ దోలి సోదరీమణిని
గృష్ణంబ్రోచెఁ గృష్ణుండు వ
ల్వలనీయందగు సూత్రమూనియటె
వల్వాల్కొల్ప నేసూత్రమూ
ని లలిన్నీవును సోదరీమణుల నెం
తేఁబ్రోవఁగా నెంచినా
వలకృష్ణత్వ మెసంగు నీమెయిని; న
ల్లాటన్ నిన్గృష్ణు చె
ల్లెలు తచ్ఛక్తివటంచు నన్నపిదపన్
లీలన్ దదంచత్కృతిన్
బలిమింబూనితివంచు నెంచెద నెదన్
జండాలకన్యామణీ !!

సీ. మాలయంచనఁ గసుమాలమా? కాంతిని
ర్మలమైన ముత్యాలమాలగాని
మాలయంచనఁ గసుమాలమా ? బహువర్ణ
మంజులనవరత్నమాలగాని
మాలయంచనఁ గసుమాలమా ? సౌరభా
మందమౌ మందారమాలగాని
మాలయంచనఁ గసుమాలమా ? మానర
త్నాలీలఁ దగు నక్షమాలగాని
గీ. కడఁగి ధర్మార్థకామ మోక్షప్రదప్ర
భావమానితసూత్రమాలావిరచన
కుతుకమానసమై నాకుఁ గూర్చుముదము
మంచితనమునకెల్లయౌ మాలపిల్ల !!

క. జగతిన్ సుగతిన్ నీవలె
నగణితగతి సోదరతతి కతిసౌఖ్యదవై
తగ వెలయుత మంగళవతు
లు గుమానినులెందఱో బుధులును మతిమెచ్చన్.

దేశీయరంగులు

వక్కలంక అచ్యుతరావు గారు

భారతదేశ మన్నివిధముల వృక్షజాతులు పెరుగుటకు స్వతస్సిద్ధముగా ననుకూలమైయున్నది. తరుగుల్మలతాదులన్నియును నేదోయొకవిధముగ మానవకోటి కత్యంతావశ్యకములైన ఆహారపదార్థములనేకాక, తదితరోపయోగమైన వస్తువులనుగూడ నిచ్చుచున్నవి.

ఇట్టి ప్రకృతిసంపదలతో తులతూగుచున్న మనదేశమిప్పు డధఃపతితమై ప్రతివస్తువునకును పైదేశములకాధారపడియుండుట జూడ మనదౌర్భాగ్యదశయును, జ్ఞానశూన్యతయును, సోమరితనమును, వెల్లడిచేయుచున్నదని చెప్పుటయం దతిశయోక్తి లేదు.

భారతదేశ మిప్పుడు కొంచెము కొంచెముగా నూతనవికాసమును, స్వాతంత్రశక్తిని పొందుచున్నది. రాజకీయ, సాంఘిక ఆర్థికవిషయాభ్యుదయమును చేకూర్చుటకు మహనీయు లష్టకష్టములు పడుచున్నారు.

ఆర్థికస్వాతంత్ర్యము మానవున కితరములయందు స్వాతంత్ర్యము పెంపొందించుటకు పునాదివంటిది. ఈ పునాదిని కడుజాగ్రత్తతో పరిశీలించి వేసిననేకాని లేనియెడల దానిమీద నిర్మించబోవు స్వాతంత్ర్యభవన మడుగంటును. అనేకసంవత్సరములనుండి కోల్పోయిన స్వాతంత్ర్యభవన నిర్మాణమునకు గాంధిమహాత్ముడు తగు పునాదిని వేసి భవననిర్మాణమునకు వలయు సామగ్రిని చేకూర్చుచున్నాడు.

మానవకోటి కత్యంతావశ్యకములైన అన్నవస్త్ర గేహాదులలో వస్త్రనిర్మాణమునే పునాదిగా నుంచెను. సనాతనమునుండియు భారతీయులు తరుగుల్మలతాదులనుండి లభించువాటినే ప్రాణమానములను కాపాడుట కుపయోగించుచుండెడివారు. వాటినే నేడు తిరిగి నెలకొల్పుట జూడ నెవరికానందము పొందకయుండగలదు?

భారతదేశము నేతపరిశ్రమ కెంతప్రసిద్ధిజెందియుండెనో దేశీయరంగులను వేయుటయందుగూడ నంత నిపుణత గలిగియుండెను.

ప్రస్తుతము దేశీయరంగులవిషయమై నేను పరిశీలనచేసిన విషయములను ఆంధ్రసోదరీసోదరులకు విన్నవించుచున్నాడను.

“ప్రదర్శనగృహములం దుంచబడిన పురాతనవస్త్రములను, మిక్కిలి సొగసైనరంగులువేసిన తివాసీలు, శాలువలు బట్టలను, ప్రకృతియందు తిలకించు వివిధవర్ణములతో సమానమగు రంగులువేసి నేసిన బట్టలను పైదేశముల కెగుమతి సనాతనమునుండి చేయుటయును, వీటినన్నిటినిబట్టిచూడ మనదేశీయులు రంగులు వేయుటయందును తరుగుల్మలతాదులనుండి వాటిని దీసి యుపయోగించు విధములయందును, మిక్కిలి నేర్పరితనమును, జ్ఞానమును, కళాచాతుర్యమును, నాగరికతను గలవారని చెప్పుటకు వీలుగలుగుచున్నది.”

జర్మనీదేశపురంగులు దిగకమునుపు మనదేశమునుండి రంగుల కుపయోగించు చెక్కలు, వేళ్లు, ఆకులు మొదలైనవి పైదేశముల కెగుమతియగుచుండెడివి. ప్రస్తుతమందుకూడ లక్క, నీలి, కాచు మొదలైనవి పాశ్చాత్యదేశములందలి బజారులకు బంపబడుచున్నవి. ఇప్పటికిని గూడ మననీలి జర్మనీనీలిమందుకన్న మిక్కిలి ప్రశస్తమైనదనిన్ని, మంచిఖరీదైనదన్ని తివాసీలు, బట్టలు మొదలైనవాటికి దేశీయరంగులే ప్రశస్తమైనవనిన్ని, చిరస్థాయిగా నుండుననిన్ని కనుగొనబడినది. మనరంగులు వేయు పద్ధతులను, రంగులను పాశ్చాత్యవర్తకులును, పండితులును మిక్కిలి శ్లాఘించుచున్నారు. అనేకవందలసంవత్సరముల క్రిందట నేసిన రంగుల తివాసీలు, వాటికివేసినరంగులును ఏమా

త్రము చెదరక కన్నులు మిరుమిట్లు గొల్పుచున్నవని పరిశోధనకారులు చెప్పుచున్నారు.

అయితే ప్రస్తుతాంశ మేమన మన మెట్లీపరిశ్రమను పునరుద్ధరించగలమో ఆలోచించవలసియున్నది. “మిక్కిలి కుతూహలముగల విద్యార్థులు మన దేశపు తరుగుల్మలతాదులను పరిశీలించి మిక్కిలి నాణ్యమగు రంగులను ఇచ్చువాటిని గురించి పరిశీలించుటకు తగు శ్రద్ధ పూని శాస్త్రరీతిగా పరిశోధించి, వారు కనుగొనినవాటిని ప్రజలకు తెలియజేయుటచే నీపరిశ్రమను తిరిగి పునరుద్ధరించుటయేకాక, వెనుకటి ఔన్నత్యమును మన దేశము బడయగలదని” ఆచార్య ప్రఫుల్లచంద్ర రాయిగారు నుడివియున్నారు.

మొన్నటి ఐరోపాసంగ్రామము ప్రపంచమంతకును నొకపాఠమును బాగుగ బోధించినది. అత్యంతోపయోగమగు వస్తువులకు పై దేశములపై నాధారపడి స్వంతపరిశ్రమలను గోల్పోవుట యెప్పటికైన ముప్పువాటిల్లునని నిదర్శన పూర్వకముగా జూపినది.

మనధర్మములను, విద్యలను, దేశీయపరిశ్రమలయందును నశ్రద్ధచేయుటచే దానికి ఫలితమిప్పు డనుభవించుచున్నాము.

మనయైశ్వర్యాభివృద్ధిని గాంచు కుతూహలమున్నచో ‘సేవకవృత్తిచే లభించు పాయసముకన్న,స్వచ్ఛందవృత్తిచే లభించు గంజియేమేల’ని తలంచినచో, మన దేశమునకు మాతృపరిశ్రమమైన వ్యవసాయమును, దానికి సంబంధించిన పరిశ్రమలను వృద్ధిచేయుటకు శాస్త్రముల నభ్యసించిన వేనకువేలు సోదరీసోదరుల మనంబీవైపునకు మరల్చవలెను. మన దేశములో మూడువంతులు స్వచ్ఛందవృత్తులచే జీవనము గడుపుటకు తగు నవకాశములు గలవు. తరువాత మన దేశవుం దభిమానమును, దేశదారిద్ర్యమును లక్ష్యమునం దుంచుకొని, విదేశవస్తుబహిష్కారమును, స్వదేశవస్త్వభిమానమును నభివృద్ధిచేయుటకు ప్రతిసోదరియు సోదరుడును ఎవరికివీలగుమార్గమున వారు తోడ్పడవలెను. విదేశవస్తువు లెంతచౌకగా దొరికినను వాటియభిమానము తెగనాడవలెను. అందుచే విదేశశాస్త్రకారుల పరిశోధనలను గాని వారినిర్మాణకౌశల్యమునుగాని నిరసించుటకాదు. వారిబుద్ధికౌశల్యమును శ్లాఘించుచు వారెట్లు తమస్వాతంత్ర్యమును గాపాడుటకు పాటుపడుచున్నారో మనముకూడ నట్లే పాటుపడి మనపూర్వులఔన్నత్య మెట్లుజగద్విఖ్యాతమైనదో అట్లే మనముకూడ చేయగలిగినచో మనజన్మసాఫల్యమగును. మన దేశములో కూటికిని గుడ్డకును లేక వేనకువేలు మాడుచున్నపుడు పై దేశములవారి యభిమానమును, ఐశ్వర్యమును వృద్ధిగాంచుటకు పాటుపడుట స్వధర్మముగాదు. దేశహితముగాదు.

ఖద్దరు నిర్మాణకార్యక్రమమువల్ల ప్రజల కెట్లు వృత్తులేర్పడుట కవకాశమిచ్చెనో, దేశీయరంగులను గూడ పరిశీలించి తిరిగి యీ సనాతన పరిశ్రమ నభివృద్ధిగాంచినచో ఎవరువడికి నేసినబట్టకు వారుకోరినరంగులను వేసుకొనుటయే కాక చాలమందికి వృత్తులు గలుగజేసినవారమగుదుము; కళాసారస్వతమును పెంపొందించినవారమును నగుదుము. ‘జాతియొక్క అంతర్గతోత్సాహ నిర్వచనమే కళాసారస్వతము.’

నేను కొన్ని వృక్షములనుగురించి కృషిసల్పుటయం దభిప్రాయమేమన ప్రతిగృహమందును వారికికావలసిన రంగులను తయారుచేసికొని వారిచే స్వంతముగా వడికి నేసిన బట్టలకు వేసికొని సంపూర్ణ స్వాతంత్ర్యము పొందవలెననిన్ని; తరువాత (Aesthetic gardening) ఆరామకృషియం దభిరుచి జనింపచేయవలెననిన్ని తన్మూలమున ప్రతిగృహమును సంతోషదాయకముగా లాభకరముగానుండుననిన్ని; మనసోదరీమణులు గృహపరిశ్రమ లభివృద్ధిగాంచి ఆరోగ్యవంతులై యలరారుదురను తలంపుతో మొదలిడితిని.

రాట్నపరిశ్రమ, ఉద్యానకృషి, రంగులపరిశ్రమ మనసోదరీమణుల కత్యంతోపయోగముగా నుండి జ్ఞానవంతులుగాగూడ జేయును. పూర్వకాలమున మనసోదరీమణులు నేతయందును, నగిషీ పనియందును, రంగులపరిశ్రమయందును పాల్గొనిన ట్లుదాహరణము గలదు. (V. S. XXX of Cit.) వారు అనేకరకముల ఎరుపు, నీలి

మొదలగు రంగులబట్టలనే ధరించుచుండిరని ఋగ్వేదములో చెప్పబడియున్నది (R. V. VII. 33).

ఈసంగతులన్నియు నామనంబున నిడుకొని మన దేశములో నన్నిప్రాంతములందు పెరుగు వృక్షములను గురించి కొంత కృషిసల్పితిని. అవి సాధారణముగా నన్ని ప్రాంతములందున్నను వాటవల్ల లభించు వస్తువులను వృథాపరచుచున్నాము. తరుగుల్మలతాదులనుండి లభించు ఆకులు, చెక్కలు, తొక్కలు మొదలైన వెన్నియో ఔషధములకును, రంగులకును, చమురుదీయ నుపయోగించుటకు వీలుగానున్న వెన్నిటినో వృథాగా వంట చెరకుగా నుపయోగించుచున్నాము. వీటినన్నిటిని పరిశీలించుటకు విద్యార్థులకు ఓపిక పట్టుదల ప్రకృతియందభిరుచి యున్నచో దేశమునకు చాల మేలు చేకూరునని నాతలంపు.

అమెరికాదేశ మిప్పుడీపరిశ్రమయందు ముందంజ వేసియున్నది. దేనియందైన నశ్రద్ధచేసినయెడల పాశ్చాత్యులు మనకు పోటీయని నమ్మవలెను. వారిదేశములో గల చెట్లుమొదలైనవాటిని పరిశీలించుట ప్రారంభించి అనేక రంగులను తయారుచేసి ఇంగ్లాండు, కెనడా, ఫ్రాంసు, రష్యా, ఇటలీ, ఆస్ట్రేలియా మున్నగు దేశములకెగుమతిచేయుచున్నారు. అట్టి సమయమందు మన మేలనశ్రద్ధవహించవలెనోయూహించుటకష్టసాధ్యముగనున్నది. నేనుపరిశీలించిన వాటన్నిటిలో నీదిగువనుదహరించిన దానిమ్మచెట్టు మామిడిచెట్టు పైనివ్రాసినయుపయోగముల కన్నిటికి ననుకూలించుచున్నవి. దానిమ్మచెట్టును, మామిడిచెట్టును చూడని వినని యాంధ్రులుండరని నాతలంపు.

(పత్రికలో నంతయు ముద్రించుటకు వీలుగానుండదుగాన ముఖ్యమైన సంగతులనే వ్రాయుచున్నాను. వాటిని పెంచువిషయము, రంగులను తయారుచేయుట, ఏయేవిధముగా నుపయోగించునో నే ప్రచురింపబోవు పుస్తకమందు వ్రాయుచున్నాడను.)

1 దానిమ్మచెట్టు

ఈచెట్టును సనాతనమునుండియు, ఔషధములకును, పండ్లకును, తదితరవిషయములకును మిక్కిలి ప్రసిద్ధిజెందియుండెను. పూర్వచారిత్రలయందు విఖ్యాతిగాంచిన పెర్సిపాలిస్, అసీరియా, ఈజిప్టు మొదలగుదేశములందు స్మరణచిహ్నములందును (Monuments) గ్రంథములందును దీనిప్రసిద్ధగుణములు వర్ణించబడి యుండెను. మన సంస్కృత గ్రంథములందుగూడ దీనినిగురించి వ్రాయబడియున్నది. ఔషధములకు దానిమ్మగింజలరసము చాల చలువజేయును.

వేరు,తొక్క,మహమ్మదీయవైద్యులు(Tapeworm) నులిపురుగులను రూపుమాపుట కుపయోగించుచుండెడివారు. ఇంగ్లీషువైద్యులుకూడ దీనిని మీదచెప్పినదానికి 1805 దగ్గరనుంచి ఉపయోగించుచున్నారు. ఆముదమును పుచ్చుకొనినతరువాత ఈతొక్క కషాయముపెట్టి పుచ్చుకొన్నయెడల నులిపురుగులు తప్పక నాశనమగును. నోరుపూచినయెడల యీకషాయముతో గడిగిన త్వరలో నివారణయగును. యోనిసంబంధమైనజబ్బులకు దీనికషాయముతో గడుగుట చాలమంచిది. నులిగడుపుకట్టుటకు మిక్కిలిమంచిదని డాక్టరు కిర్కుపేట్రిక్ చెప్పుచున్నాడు. దీనియొక్కగుణమును అనేకమంది ప్రసిద్ధిచెందినవైద్యులు ఆమోదించుచు ఆయాజబ్బులకు దీనినే వాడుచున్నారు. యన్. యల్. ఘోషు(N. L Ghose)గారు నులిపురుగులకు మిక్కిలి ప్రయోజనకారియని నిర్ధారణజేసిరి. 2 ఔన్సుల తొక్కను 24 ఘంటలకాలము నానవేసి వడబోసి బాగుగ మరగనియ్యవలెను. తెల్లవారుజామున మూడువంతులుచేసి ఒక్కొకవంతు 2 ఘంటల కొకపర్యాయముచొప్పున పుచ్చుకొనిన నులిపురుగులు తప్పక నాశనమగును. సివిల్‌సర్జన్ రాసుగారు దానిమ్మపువ్వులుగూడ చాలమంచివని చెప్పుచున్నారు.

రసవాద గుణము

దీనియందుగలఆమ్లము (Acid)టానిక్ ఆసిడ్ అయియున్నది. దీనియందు మధురపదార్థము, బంకపదార్థము కూడగలదు. 1000° వేడికి 5.9% సారము దిగుచున్నది. దీనియందు (Alkaloid substance) గలదు. దీనిని తయారుచేసి డాక్టరులు నులిపురుగులుపోవుట కుపయోగించుచున్నారు.

ఆహారపదార్థము

దానిమ్మపళ్లు రోగులకు అమృతమువంటిది. వారి జిహ్వాకు మిక్కిలి రుచినిపుట్టించును. దానిమ్మపళ్లు చాల కాలమువరకు నిలవయుండును.

దానిమ్మషరబత్ రుచికరముగను, చలవజేయుటకు నుపయోగించును.

రంగులు (Dyes)

ఈచెట్టుయొక్క అన్నిభాగములు రంగులు వేయుటకు పనికివచ్చును. పూర్వమునుండికూడ మనదేశములో కొన్నిటిని వాడుటకలదు. దానిమ్మపువ్వులు దానిమ్మపండుతొక్కలు ఉత్తరహిందూస్థానమున బట్టల రంగుల కుపయోగించుచున్నారు. ఇంతవరకు నుపయోగించుచున్న వాటినిబట్టిచూడ రంగులకంత లాభకారిగానున్నటుల గానుపించలేదు. కాని యీచెట్టునుండి విస్తారపుఆకును, కొమ్మలును లభించును. ఎందుచేతననగా యీచెట్టును ప్రతికాపు అయినవెంటనే ఛేదించు టవసరము. పండ్లకాలము రాకపోయినను ఛేదన (Pruning) వలన పలువలను నలువైపులకు విస్తరించి బాగుగ ఫలించును. ఆకును దూసివేసిన కొద్దిరోజులలోనే చిగుర్చుకొని వచ్చుచుండును. అందుచేత యీచెట్టునుండి లభించుచున్న ఆకు, కొమ్మలు మొదలైనవి వృథాపుచ్చుచున్నాము. వీటని రంగులకుపయోగకారిగా మార్చుటకు వీలుగా నున్నది. దానిమ్మచెట్టును పెంచుటవల్ల ఫలసాయము ననుభవించుటయేకాక సామాన్యముగా ప్రతియింటవచ్చు వ్యాధులు నులిగడుపు, నురిపురుగులు-మొదలైనవాటికి దివ్యౌషధమని పైనజెప్పియున్నాను. రంగులకుకూడ నుపయోగించునుగాన యీచెట్టుయొక్క లాభ మెంతైనగలదని నాయభిప్రాయము. అందుచేత దానిమ్మతోటలు వేయువానికిని పరిశ్రమచేయువానికిని తగినలాభము చేకూర్చును. ప్రతిగృహమునను నీచెట్లును సుళువుగా పెంచవచ్చును. ఇది చూచుటకు మనోహరముగాను, ఎటువంటిస్థలమందైనను పెరుగు చెట్టైయున్నది. మనగృహములకు కొద్దిగనో గొప్పగనో పెరళ్లుండును గాన ఎవరిగృహమునకు కావలయు చెట్లనువా రతిసులభముగా పెంచవచ్చును. ఈదిగువ కొంచెము క్లుప్తముగా రంగుల కెట్లుపయోగించునో వ్రాసెదను.

ఆకులు, కొమ్మలు, వేళ్లు నీక్రింద కనుపరచిన రంగుల కుపయోగించును.

(అ) ఆకులను, కొమ్మలను నీటిలో మరగబెట్టి దీసిన కషాయము నీదిగువ వివరించినరీతిగా నుపయోగించితిని. ఈకషాయమును నూలు, వున్ని పట్టుగుడ్డలకు వేయుటకుపయోగించితిని. ఈరంగు రసవాది లవణములతో జేర్చినగాని రంగుపట్టదు. అందుచే నీక్రిందివానిని ఉపయోగించితిని: అన్నభేది;(Fenic Acetate; Potassium-dicromate;) మైలతుత్తు (Copper sulphate) కాచు.

Straw color

1. పటిక (Alum) నీళ్లలో దడిపిన గుడ్డను 'అ' యందు చెప్పినకషాయములో ముంచినచో ఎండుగడ్డిరంగు బట్టకువచ్చును.

Ash and deep Black

2. అన్నభేదిలోవేసిన వేడినీటియందుగుడ్డను అరఘంటసేపు ముంచినతరువాత 'అ' కషాయములో ముంచియెడల (Ash color) వచ్చును. ఇట్లు నాలుగైదుసారులు వేసినయెడల మిక్కిలి నల్లనిరంగు వచ్చును. అన్నభేదిలో ముంచినతరువాత చాలసేపు గాలిలో నారనిచ్చుచుండవలెను. అట్లు రంగువేసిన బట్టను రెండురోజులవరకు నారనిచ్చి తరువాత వుతకవలెను.

దట్టమైన కాకిరంగులు

3. 'అ' కషాయములో పైనిచెప్పినవిధముగా బట్టనునాన వేసినతరువాత;

మైలుతుత్తు (Copper sulphate) వేడి నీటిలో 15 నిమిషము లుంచి తీసిన తరువాత;

పొటాసియమ్‌బైక్రొమెట్ వేసిననీటియందు అరఘంటసేపు నుంచి తీసిన దట్టమైన కాకిరంగు వచ్చును.

Brown

4. 'అ' కషాయములో నానవేసినతరువాత కాచుగుండవేసిన నీటియందు అరఘంట నానవేసి, బైక్రొమేటులో నానవేసితీసినయెడల బ్రౌను రంగు వచ్చును.

శ్రీరాజా మాణిక్యారావు వెంకట గోపాలరాయణంబహద్దరు
జమీందారువారు (1870-1883)

శ్రీరాజా మాణిక్యారావు వెంకట మార్కండేయరావు బహద్దర్
జమీందారుగారు (1902)

శ్రీరాజా మాణిక్యారావు జంగన్నారాయణం బహాదర్
జమీందారువారు (1835-1870)

శ్రీరాజా మాణిక్యారావు వెంకటహయగ్రీవరావు బహద్దర్ జమీందారువారు



కీ. శే. పైడా చలమయ్య జమీందారుగారు

శ్రీ ఆర్. యమ్. పాత్రోగారు

శ్రీ చెలికాని వెంకటనరసింహారావుగారు

Sjt Chelikani Venkatanarasimha Rao garu

శ్రీ తాడిపర్తి శ్రీరామశ్రేష్ఠిగారు

Sjt Tadiparti Sreerama Sresti garu

శ్రీ మార్లపూడి పుత్రసత్యంశర్మగారు

Sjt- M- P- Satyam Sarma garu

శ్రీయుత అయ్యగారి తిరుపతిరాజుగారు



Sjt Ayyagari Tirupati Raju garu

శ్రీ ఆకుండి వేంకటశాస్త్రిగారు,
శ్రీ వ్యాసగ్రంథమాలా స్థాపకులు

Sjt A- Venkata Sastri garu
Founder of Vyasa Grandhamala

కీ. శే. మెండ దాలెన్నాయుడుగారు, భద్రి

Late Menda
Dalennayudu garu, Bhadri

శ్రీయుత సోంపల్లివెంకటరమణయ్య
చౌదరిగారు

Sjt S- Venkataramanayya
Chowdari garu

Deep Brown

5. ‘అ’ కషాయములో నాన వేసినతరువాత 4 లో చెప్పినమాదిరిగా చేసినతరువాత మైలతుత్తు (Copper sulphate) వేసిన వేడినీటియందు కొంచెముసేపుంచి తీసిన యెడల దట్టమైన బ్రౌనురంగు వచ్చును. మిక్కిలిదట్టమైన రంగు కావలసినయెడల పైనచెప్పిన విధముగా రెండు మూడుపర్యాయములు తిరిగి చేయవలెను. ప్రతిమాటును మైలుతుత్తు, బైక్రొమేటు క్రొత్తగా నుపయోగించవలెను.

దట్టమైన కాకిరంగు

6. దట్టమైన కాకిరంగు (Fenic acetate) బైక్రొమేటు ‘అ’ కషాయమును నుపయోగించిన వచ్చును.

ఉపసంహారము

దీనిరంగుగుణమువల్ల తెలిసిన విషయ మేమన నూలు, పట్టు, ఉన్నిబట్టలకు నలుపురంగు నంతకంటె లేతరంగు (Ash)ను వేయుట కుపయోగించును. 4, 5 లో చెప్పినవిధముగా జేసినయెడల మంచి మేలైన బ్రౌను రంగు వచ్చును. ఇది నూలు, పట్టుబట్టలకు మిక్కిలి సొగసుగా వేయవచ్చును. లేతపసుపు పచ్చరంగును గూడ వేయుట కుపయోగించును. ఈరంగులు సూర్యకాంతివల్ల పోవు. వుడికినరంగు బాగుగనిల్చును.

ఈరంగులకై పచ్చియాకులు, కొమ్మలునే కాక! ఎండబెట్టి చూర్ణము చేసి నిలవయుంచుకొనగును. పై రంగుల నింతకంటె సులువుగా వేయుమార్గమునకై కృషి సల్పుట పూర్తి గానందున నాసంగతులు వ్రాయజాలకపోతిని.

ii మామిడిచెట్టు

మామిడిచెట్టుయొక్క జన్మస్థానము మలయద్వీపములైయున్నను, సనాతనమునుండి మన దేశమందుండినటుల పూర్వగ్రంథములందు వ్రాయబడియున్నది. మహమ్మదీయులకాలమునను, పీష్వాలకాలమునను దీనికృషి బాగుగ వ్యాపించినటుల చరిత్రాధారములు గలవు. టోగ్లకుసాహేబు ఢిల్లీసింహాసనంబందున్నపుడు(1325-1351 A. D.) టర్కోమన్ కవీశ్వరుడు అమీరుకు పారశీకభాషలోనిటులువ్రాసెను. “మామిడిచెట్టు ఫలారామములలో నగ్రగణ్యతవహించుచున్నది. తక్కినజాతులలోపండుపండినపుడే నుపయోగించునుగాని మామిడిఫల మన్నియవస్థలయందుపయోగకారి.(Dymock K. Pharm 2nd 1. 382).” 3000 అడుగుల ఎత్తుగల స్థలములందును సమభూములందును పెంచుటకు వీలుగనున్నది. మామిడిచెట్టును, దానియొక్క చాలయుపయోగములును నందరకు తెలిసినవే యగుటచే నిక్కడ నంతగా చెప్పటగత్యములేదు. మామిడిచెట్టు భారతీయులకుశుభప్రదాయియై మిక్కిలి లాభకరమగు ఫలారామమై యున్నది. మామిడిగున్నలు కవీశ్వరుల హృదయము లాకర్షించియున్నవి.

ఇట్టి సకలోపకారియగు మామిడిచెట్టు రంగులకు కూడ నుపయోగించుటకు వీలుగానున్నది. దీనియాకులు, చెక్కలనుండి మంచిరంగు వచ్చుచున్నది. వీటినుండి వేడిసీటితో యీరంగును దీయవచ్చును. దీని నుపయోగించుట కీక్రిందవిధముగా జేయవలెను. మొట్టమొదట గుడ్డను మైలతుత్తు వేడినీటియందువేసి దానియందు అరఘంటసేపు నాననిచ్చి తరువాత మామిడిచెక్క కషాయమునందు 15 నిమిషము లుండి తీసిన మంచి పసుపువర్ణము వచ్చును. ఈవిధముగా పట్టుబట్టలకు కూడ వేసిన మంచి సొగసైన రంగువచ్చును.

ఇప్పుడుత్తరహిందూస్థానములో దీనిని మరియొకలాగున తయారుచేయుచున్నారు. అది చాల విషాదకరమైనదిగా నున్నది. మామిడాకులను పశువులకు మేపెదరు. అట్లు మేపిన పశువుల ఉచ్చను జాగ్రత్తచేసెదరు. దానిలో నీపచ్చరంగు తేలుచున్నది. అదియే మనదేశమందువాడబడుచున్న పసపుపచ్చరంగు(Indian yellow). ఇట్లు మేపినపశువు లారునెలలు తిరుగకుండ మృతినొందుచున్నవి. నోరెరుగని పశువులను జంపియా మనశ్శృంగారము? అట్లులేకుండ నతిసులువుగా మీదచెప్పిన రీతిగా మనకు లభించుచున్నది. ఇది ఆకుపచ్చరంగును తయారుచేయుటకు గూడ నుపయోగించును.

ఇట్టి కృషియందు ముఖ్యముగ మనసోదరీమణులు శ్రద్ధవహించవలసియున్నది. మొగవారికంటె నాడు వా

రికి శృంగారములయందు గడుబ్రీతి. అందుచేత శృంగారమునకును, ఆనందము చేకూర్చు వస్తువులను సమకూర్చుటయందు పరిశ్రమ సల్పుటకును వారుకడుసమర్థులు. అన్ని దేశముల పూర్వచారిత్రలందు నాడువారే మిక్కిలి శృంగారమైన పనులను చేయుటయందును, ఉద్యానకృషి మొదలైనవాటియందును పాల్గొనినట్లు నిదర్శనలుగలవు. కాళిదాసాదులచే వర్ణించినట్టి శాకుంతలవంటి స్త్రీ బృందముగాని కానరాదుగదా! ఇప్పటి నాగరికత కడు విచిత్రము. భారత దేశమందుగల ఫలారామములు, నందనోద్యానములు రూపుమాయుచున్నవి. అట్టిఆయురారోగ్యైశ్వర్యముల నిచ్చు ప్రకృతివస్తువులను విసర్జించి నిర్జీవమైన వస్తువులు శృంగారస్థానము జొచ్చుచున్నవి. ప్రొఫెసరు కృష్ణప్పగారు చేయుచున్న శాస్త్ర పరిశోధనలవల్ల. ఆ రామకృషియం దెంతటి నూతన పరిశోధనలైన చేయుటకు వీలుగలదని స్పష్టమగుచున్నది.

పాఠకమహాశయులంద రీవిషయములను గ్రహించి ఇట్టి సర్వోత్కృష్టములైన ఫలారామములను పెంచి వాటి లాభములను ప్రేమపూర్వకముగా బడయుదురుగాకయని కోరుచున్నాను.

* * *

శ్రీ టెంకణాదిత్య కవన ప్రశంస

నిడుదవోలు వేంకటరమణ గారు, బి. ఏ.

మున్నెవ్వాఁడో నన్నయ్యకు, మున్నుగఁబుట్టిన యపూర్వపుంగావ్యమటం
చెన్నగఁదెలిసితి; తదుపరి, నెన్నఁడు నది చూచుభాగ్య మేర్పడకుండెన్.

క. అంతట దైవికముగఁ బ్రత్యంతరము లభింప దాని నత్యాతురతన్
సంతసమునఁజదివితినే, సాంతముగా నూతనంపుఁ జవులెలయంగన్.

క. చదివినకొలందిహృదయము, ముదమునఁ దొలుకాడ కావ్యముఖ్యరసము నె
మ్మది నిముడకపొంగిపొరలఁ, గదియించితి నీవిధమున గైకొనుఁడార్యుల్!

ఉ. వన్నెలఁజిన్నెలం గమనవైఖరి, సద్రసపుష్టి నూహలన్
ప్రన్ననినీటుజానలరుపల్కుల, నవ్యకళాభిరామగా
మున్నె తెలుంగువాణిని అపూర్వముగా నొనరించినట్టి యా
నన్నియచోడదేవకవినాథుని పెంపు నుతింపఁజెల్లదే!

క. రాజకవులఁ బ్రథముఁడు కవి, రాజులలో నగ్రగామి రమ్యాంధ్రవచో
రాజితకవనసమన్వితుఁ, డైజనుశ్రీనన్నెచోడు నభినందితున్. (?)

ఉ. నన్నయనాఁడు శైశవమునం జరియించెఁ దెలుంగువాణి తి
క్కన్న మహాకవిప్రవరుకాలమునం గడుఁబెద్దయయ్యెఁ బె
ద్దన్నమహాకవీంద్రుసమయంబునఁ బ్రోఢయటన్నమాటకున్
మన్ననలేల తావకసమంచితనూతన కావ్యసృష్టినిన్.

ఉ. కమ్మనిజానుదెన్గు నుడికారముసొంపు, మనోహరంపుభా
వమ్ములపెంపు, క్రొత్తలయిప్రౌఢిమ నించెడుకల్పనాళి, హృ
ద్యమ్మగువర్ణనాళియు, నుదారకథారచనాప్రశస్తి ని
త్యమ్మను తావకీనకవితాపటి మన్వొలయింపనొల్లవే ?

ఉ. ముట్టినదాది కావ్యము సమూలముగాఁబఠియించి కాని, యే
పట్టుననైనఁ దీసి చదువందొరకొన్ననుగాని వీడఁగాఁ
బుట్టునె బుద్ధి యిట్టిది యపూర్వము; మున్ను తెలుంగు బాసలో
నిట్టియమోఘకావ్య ఘటనైకమహత్త్వముఁ గల్గు నేరికిన్ ?

చ. తెనుఁగుపదంబుపొందికకుఁ దిక్కనకంటెనునీవు, దివ్యని
స్వనమునుఁబోలు సత్కవితఁ బండితమల్లయ పాలకుర్కి సో
మనయునుఁ దొల్లి తెల్పి రసమానమహాంధ్రకవిత్వరీతులన్
ఘనులు విమర్శకాగ్రణులు గైకొనరేలొకొ? నేఁడు వారినిన్.

చ. చదువగ నింపునింపుటకుఁ జాలినశైలిని లేదటంచు నె
మ్మదినొకయూహసేయుచు విమర్శకులై తనరారువారె నీ
మృదుమధురోక్తిగుంభనల మెచ్చరు; దాననె యెప్పుడైన
నెయ్యదియునుఁగాదు నేఁడు వినుమా సుకవీంద్ర! రసజ్ఞశేఖరా !

ఉ. శ్రావ్యములైనకావ్యము లసంఖ్యముగారచియించి సద్యశో
దీవ్యశరీరముల్ జగతిఁ దేజరిలన్బొగడొందు తొంటి స
త్కావ్యులలోన పూజ్యపదగౌరవముం బరిపుల్లకీర్తి సం
భావ్యతఁదాల్చి దివ్యవిభవంబున వెల్గుము రాజశేఖరా !

క. నీకావ్యము శృంగారర, సాకరమై, సకలసత్కళాకరమై, మో
దాకరమై, లక్షణశో,భాకరమై వెలయుఁగాన నభినందింతున్.

క. లలితపదబంధురము ను, జ్జ్వలభావరసాభియుక్త పాండిత్యకళా
కలితంబౌనీకావ్యము, తలమానికమగుచు వెలయు ధరణితలమునన్.

క. చెలువగుపలుకుల నలరుచు, సలలితభావములఁ గవనచాతురిమీఱన్
వెలయఁగఁజెలఁగిన కబ్బము, పలుమారునుతింపఁదగదె పాండితిమీఱన్.

ఉ. జంగమమల్లికార్జునుని సత్కరుణామృత దోహదంబునన్
భంగమువొందకుండు కవనవ్రతతీఫలమై తెలుంగుబా
సం గయిసేయు నీవిమలషణ్ముఖజన్మకథా ప్రశంసఁ బే
ర్మింగొనిచేయఁగావలదె శ్రీవిలసిల్ల సభాంతరంబులన్.

ఉ. జానుదెనుంగునన్ నవరసస్ఫురితమ్ముగఁ జిత్తపద్మ మిం
పూనఁగఁజేయు సత్కవనయోగ్యతగల్గిన యట్టిసత్కళా
శ్రీనిధులైన శైవకవిశేఖరులం దొక రుండవౌటచే
నీనుతినన్నెచోడ! హావణించిన వేడుక నేనొర్చితిన్.

౧౧ ప్రకీర్ణకము.

అహింస

పెమ్మరాజు లక్ష్మీపతిగారు

సనాతన ధర్మములన్నింటియందును నహింస యుత్తమోత్తమమైనదిగా పరిగణింపబడుచున్నది. పూర్వకాలమున భగవానుడు బుద్ధావతారమునెత్తినపు డీధర్మమునే స్థాపించి యున్నాడు. వర్తమానకాలమున నీధర్మమునే మరల మహాత్ముడు సుప్రతిష్ఠితము జేయుచున్నాడు. పురాణములయందును నితరధర్మనీతిగ్రంథములయందును నీధర్మమెక్కువగా ప్రశంసింపబడియున్నది. దీనిస్వరూపమును సరిగ నెఱుంగుటకాని, నిరూపించుటకాని యసాధ్యము. ఐనను "విబుధజనులవలన విన్నంత కన్నంత, తెలియవచ్చినంత తేటపరచు"టకే నాయీపూనిక.

హింసింపబడుట కేజీవియు నిష్టపడదు. ప్రతిజీవియు సుఖమునే పడయగోరుచున్నది. అహింసాధర్మముయొక్క ప్రాముఖ్యము యీసత్యముపైననే యాధారపడియున్నది. కాని ప్రతిజీవికినిగల యాసుఖేచ్ఛయే ప్రపంచమునందలి హింసకును దన్మూలముగా దుఃఖమునకును కారణమగుచుండుటయువింతగ తోపకమానదు. పరహింసారూపకముగాని సుఖము నేజీవియు జెందుటలేదు. ఇక పరహింసాభయమున స్వసుఖమును పరిత్యజించినచో హింస తనయందే కలుగుచున్నది. ఐనచో నహింసయనున దన్వయించుట యెచ్చట? దానిస్థాన మెందున్నది? యని విచారించుటయే మనకు గావలసిన విషయము.

అహింసాధర్మమునుగూర్చి విచారించుటకుముందు ధర్మమన నేదియో హింసయననెట్టిదియో యించుక విమర్శించి గ్రహించుట యావశ్యకముగ నున్నది.

ధర్మము

ప్రపంచము నేదిధరించుచున్నదో, అనగా ప్రపంచవ్యాపారమున కేదియాధారభూతముగనుండి జగత్కల్యాణము గావింపనున్నదో యదియే ధర్మము. ఆధర్మపదార్థమే శాఖోపశాఖలుగ విస్తరిల్లి యనేకరూపములతో ననేకనామములతో విలసిల్లుచున్నది. అనేకములుగా వ్యక్తములైన ధర్మమూర్తులకన్నింటికి నదియే యాత్మస్వరూపము. ధర్మములన్నియు దానినాధారముగగైకొనియే వ్యాప్తిజెంది తుదకందే లీనమైపోవుచున్నవి. ఒకేకేంద్రమునుజుట్టి గీయబడినవృత్తములవలె నీధర్మములు పోనుపోను వైరళ్యమును జెందినవియై మిగిలినధర్మముల గొన్నింటిని తమయం దిముడ్చుకొనుచున్నవి. సాంఘిక, ఆర్థిక, రాజకీయ, ఇత్యాది ధర్మములు దేశకాలవస్తుభేదములనుబట్టి మార్పు జెందుచుండును. ఇట్టివన్నియును మార్పులేని సనాతనధర్మములనే యాధారముచేసుకొని వృద్ధిజెందుచు వానియం దిమిడియుండును. సనాతనధర్మములకు వ్యతిరిక్తములై ప్రయుక్తములైనచో నవి వినాశమును దెచ్చును.

ధర్మసూక్ష్మత

అట్టిసనాతనధర్మములన్నింటియందును సత్యము, అహింస యనునవి రెండును మిగుల పొగడబడియున్నవి. మిగిలినధర్మములన్నింటిని యారెండును, లోగొనియుండుటచే నారెండుధర్మములను నిర్వహించువాడు తక్కినవానినిగూడ నిర్వహించినవాడే యగుచున్నాడు. మరల నారెండింటియందును నహింస యగ్రగణ్యముగా జెప్పబడియున్నది. కారణమేమన నది సత్యమును తనయం దిముడ్చుకొనియున్నది. కనుకనే పరిస్థితులవైపరీత్యముచే నీయుభయధర్మములకును వైరుధ్యము సంఘటిల్లినట్లు తోచినప్పుడు అహింసకే ప్రాధాన్య మీయవలయునను ధర్మసూక్ష్మత జూపబడినది. సత్యమెప్పుడును సర్వభూతహితమైనదై యుండును. అదియే యహింసయొక్క స్వరూపమై యున్నది. కావున నీయుభయధర్మములకును వైరుధ్యము లేనేలేదు. అహింసావ్రతము నెవ్వడాచరించుచున్నాడో వాడితరములగు ధర్మముల నన్నింటిని యాచరించినవాడగుచున్నాడు. ఆర్యులధర్మసూక్ష్మనిరూపణము మహత్తరసత్యమును జూపుచున్నది. వారిధర్మములుగాని ధర్మసూక్ష్మములుగాని మానవజాతిని—ఒక్కమానవజాతిననేల —సమస్తవిశ్వమును, కల్యాణమునకే కొంపోవుచుండును:—

అహింసా స్వరూపము

స్వసుఖమునపేక్షించిన నితరులకును, నితరులకు సుఖముగావింపబోయిన తనకును, హింస తప్పకున్నదను విషయము ముందే నిరూపించియుంటిని. ఇట్లు చూచినచో తనకు స్వపరభేదమెంతవరకునుండునో, అంతవరకును హింస జరుగుచునేయుండును. ఇక తన్నువిడిచి యన్యము లేక తనకుగావలసినది లేక యుండునట్టిస్థితియందే యహింసాస్వరూపము గోచరించుచున్నది. ఆస్థితి పరబ్రహ్మము, ఆనందస్వరూపము, సత్యస్వరూపము, యహింసాస్వరూపమునై యున్నది. సాధకు డాస్థితినిబొందుటకే యహింసావ్రతము నాచరించుచున్నాడు. ఆస్థితియందే యావ్రతము పరిసమాప్తిని జెందుచున్నది. ఆవ్రతమునందు మిగిలినవ్రతములన్నియు నిమిడియున్నవి. ఆవ్రతఫలము సిద్ధించినప్పుడు అన్ని ఫలములును సిద్ధించును. కావుననే మహాభారతమున—

౧. "దంతియడుగులోన తక్కినజంతుచ
యంబు యడుగులెల్ల నడగియుండు

నట్లధర్మకోటులన్నియు లోనగు
నిర్గుణ యహింస కింత నిజము."

౨. "నేయుత్తమధర్మములను నదివెలిగించుక్"

౩. "అహింసశమదమములు హృదయమునకు నెప్పుడు
నలవడంగఁజేతయండ్రు బుధులు"

౪. "దానము ధర్మము తపమి
జ్ఞానిష్ఠ యనంగ గల్గుసత్క్రియ లెల్లన్
మానవనాథ యహింసా
నూనాకృతులండ్రు శ్రుతుల నూనినపెద్దల్."

౫. "దానమును తపంబు ధర్మంబు యజ్ఞంబు
శౌచ మంత్ర తంత్రసత్యములును
బుధులహింసరూపములుగాగ జెప్పుట
నెల్లకలిమిసుమ్మహింసకలిమి."

ఇత్యాదిపదములును, ప్రస్తుతము మహాత్మునిచే

Nonvoilence as perfect state it is a goal towards which all mankind moves naturally though unconscously

ఆహింసయనునదొక పరిపూర్ణమగుస్థితి. అదియొక గమ్యస్థానము. తనకు తెలియకుండగనే సమస్తమానవజాతియు నాగమ్యస్థానమువైపునకు జరుగుచున్నది.

అని వ్రాయబడిన వాక్యరత్నములును నహింసాధర్మముయొక్క స్వరూపమును, సత్యమును విస్పష్టముగను నిరూపించుచున్నవి.

సృష్టి- హింస

సృష్టి ఈశ్వరలీల. ఈశ్వరు డానందమయుడు. సృష్టియు నానందమయము గావలసియున్నది. కాని మానవదృష్టికి సృష్టియందు హింస గోచరించుచున్నది. ఆకారణముచే నాతడు యీశ్వరునియహింసాస్వరూపమును తన్మూలమున నహింసాధర్మముయొక్క యావశ్యకతను గూర్చి శంకించుచున్నాడు. హింసాహింసలకు విపరీతములగునర్థములను కల్పించుచున్నాడు.

సృష్టిలో గనబడు హింసయని యనుకొనబడుదానియొక్క యాథార్థ్యము నిచ్చట కొంచెము విమర్శించవలసియున్నది.

సృష్టి యొకయానందలీలయని చెప్పుట విపరీతముగను సాహసముగను గన్పట్టుచున్నది. భూకంపములు, జలప్రళయములు, అగ్నిప్రమాదములు, ఉల్కాపాతములు, తుపానులు మున్నగునవన్నియు ప్రకృతికి భీకరరూపమును దెచ్చుచున్నవి. విశ్వమునంతను గందరగోళము చేయుచున్నవి. గగ్గోలుచేసి కలంచివైచుచున్నవి. జీవులనుబట్టి జీవులు మ్రింగుచున్నవి. ఇక మానవులచర్యలనుజూచితిమా చెప్పతరముకాకున్నది. ఈరీతిగా సృష్టి దుఃఖమయముగను, హింసాస్వరూపిణిగను గనబడుచున్నది,

ఇం దానందమేది ? అహింసాస్వరూప మెందున్నది ? ఇదియంతయు హింసకాదా ? కాకున్న నిక హింసయని దేనినందురు ? ఇత్యాదిప్రశ్నలు బయలువెడలుచుండును.

మానవదృష్టి వేరు. ఈశ్వరదృష్టి వేరు. సృష్టిలో మానవదృష్టికి గోచరించు హింస ఈశ్వరదృష్టిలో లేదు. మానవుడు తనయునికి నాధారముచేసికొనియే బాహ్యమును, నన్యమును, నని యనుకొనుదానిని విమర్శించుచుండును. పరహింసారూపకముగాని స్వసుఖమును స్వహింసారూపకముగాని పరసుఖమును నాతనికిగోచరించుటలేదు. ఆతని దృష్టి పాక్షికత్వమును వహించుచు ద్వంద్వములను జూచుచున్నది. సృష్టి యాతని కానందలీలగగాక సుఖదుఃఖమిశ్రమముగ నున్నది. కాని యీకష్టసుఖములు ఈశ్వరదృష్టియందు లేవు. ఆతనికిది కేవలము ఆనందమయము. ఇవన్నియు నాతనియందే జరుగుచున్నవి. మానవు డానందమునుపొంది ఆరోగ్యవంతుడై యుండునప్పుడు ఆతనిశరీరమందు పనిచేయుచున్న యవయవములం దెన్నిజీవాణువులు లయమును జెందుచున్నవి ? తత్సంబంధమగు హింసను మానవు డనుభవించుటను జూడము.

పరిణామము-హింస

ఉపాధులమూలమున ఈశ్వరపదార్థము వ్యక్తమగుచుండుటయే సృష్టియనబడుచున్నది. అది తనపరిపూర్ణతను వ్యక్తముచేసికొనుటకై యుపాధులనుండి, యుపాధులకు జరిగిపోవుచున్నది. ఉపాధులభేదమునుబట్టి యాపదార్థము భిన్నరీతులుగ వ్యక్తమగుచుండును. కొన్నికొన్నియుపాధులయం దాయనంతశక్తిమయమైనపదార్థమునందలి కొన్నిశక్తులు మాత్రమే బహిర్గతములై కొన్నియంతర్గతములుగ నుండును. మొత్తముమీద నన్నియుపాధులు నీశ్వరరూపములే; అన్నిసశక్తులే. కావుననే

"ఇందుఁగలఁడందు లేఁడని, సందేహమువలదు చక్రి సర్వోపగతుం
డెందెందువెదకిచూచిన, నందందేకలఁడు దానవాగ్రణి! వింటే"

యనియనుట. ఇట్లది యుపాధులనుగైకొనుచు, నొకదానినుండి యింకొకదానికిబోవునపుడు వెనుకటికంటె నెక్కువశక్తులను వ్యక్తముచేయుట కనువగువానిని గైకొనుచున్నది. పోనుపోను నాయాయుపాధు లుత్కృష్టములైన వగుచున్నవి. దీనికే సృష్టియందలిపరిణామమని పేర్కొనుచున్నారు. సృష్టిలో మానవునకు గోచరించుహింస యీపరిణామమునకు సంబంధించినదై యున్నది. అది హింసయని యనుకొనుటకు వలనుపడదు. అది ఈశ్వరేచ్ఛ. లోకకల్యాణమునకై యది జరిగిపోవుచున్నది. శిలలుమున్నగు ఖనిజపదార్థములు భిన్నములైపోయి, వానికన్న నుత్కృష్టోపాధులుకల వృక్షజాతుల కాహారముగ మారిపోవుటయు, నావృక్షములు జంతుసంతానమున కాహారమగుటయు నను నిత్యాదిసృష్టిలీలలీశ్వరప్రేరితములై లోకకల్యాణమును గావించునవియై యున్నవి. నికృష్టమైనదానిని బాగగైకొని యుత్కృష్టమైనది విజృంభించి వికసించుటయే యందలి రహస్యము. (Survival of the fittest). ఇది హింస కాదు. దీనినియద్ధిమనియనెదరు. ఈన్యాయము ననుసరించియే మానవుని

యందును యజ్ఞము జరుగుచున్నది. అది పరహింసారూపకము గాదు. వానియందలి మానవత్వము వికసించుటకుగాను పశుత్వమును, దేవత్వము వికసించుటకుగాను, మానవత్వమును యజ్ఞము గావింపబడవలసియున్నది. ప్రాథమికదశయందు మానవుడు తనమానవత్వమును ప్రతిష్ఠించుకొనుటకే పశువిశసనమును గావించుచున్నాడు. ఇది స్వకీయమునకుగాక అన్యమునకుసంబంధించినది. (Not subjective but objective). మానవుడొనర్చు నరబలులు జంతుబలులు నీన్యాయమునకే విపరీతస్వరూపములుగ నున్నవి. ఇవి కామ్యకర్మలు. పైనజెప్పబడిన హింసారూపకముగ దోచుచున్న యజ్ఞము మానవునియం దెట్టియాకృతిని దాల్చవలసియున్నదనుటయే ప్రశ్న

యజ్ఞము

పూర్వోక్తమగు పరిణామక్రమము మానవునివద్దకు వచ్చుసరికి మార్పును జెందుచున్నది. ఆతనియొద్ద స్వతంత్రత కనుపించుచున్నది. ప్రకృతికతీతమై ప్రకృతిని వశపఱుచుకొను నాత్మశక్తి యాతనియంరు వికసించినది. కావుననే యంతవఱకును ప్రకృతిధర్మమై నిర్బంధముగ నుండిన యజ్ఞమాతని కైచ్ఛికవిషయమైపోయినది. అతనియందు నూతనముగ వికసించిన యాశక్తి యాతనినిసైతము యజ్ఞము చేయుటకు ప్రేరేపించుచున్నది. ఆయజ్ఞముయొక్క స్వరూపము వేరై పోయినది. ఆయజ్ఞనిర్వహణ మాతనికి ధర్మమైనది.

ఇదివరకు బ్రహ్మాండమున యజ్ఞము జరుగుచున్నది. బ్రహ్మాండమునకు సదృశమగు పిండాండమొకటే మానవునకు లభించినది. దానికాతడునియంత. తాను గావించవలసిన యజ్ఞమందేజరుపవలసియున్నది. దానియందే కర్తయు, నుపద్రష్టయు, ఋత్విక్కులు మున్నగువారు కలరు. ప్రారంభమున పశుత్వమును పిమ్మట మానవత్వమును యజ్ఞపశువు లగుచున్నవి. మానవత్వ దేవత్వము లాయాయజ్ఞములకు వరుసగ ఫలములై యున్నవి. ఆ యజ్ఞములు నిర్వహింప బడినప్పుడే సరియగు పరిణామము మానవునియందు జరిగినదని తలంచవలెను. దీనినిబట్టిచూడగా మానవుడు చేయవలసినది స్వాత్మీయ (Subjective) మగు యజ్ఞమే కాని పరహింసా (Objectiva) రూపకమైనది కాదు. అదియే యుత్తమము.

క. విను పశుయజ్ఞము హింసన, మనంతఫలదంబుకాదహం కృతిసహితం
బనఘా! వాఙ్మనస నియమ,మనుయాగంబిచ్చు నవ్యయానందంబుఁ.

అను మహాభారతమునందలి పద్యము యీసత్యమునే నిరూపించుచున్నది. స్వార్థత్యాగము(Self Sacrifice) దివ్యమైన యజ్ఞము. ఉభయతారకమైనది. అదిచేయువానికిసైతము హింసగలిగించుట లేదు. స్వార్థత్యాగికట్టి త్యాగమే భోగముగ మారిపోవుచున్నది.

మనుజుడెవ్వడును స్వార్థపరుడై సంకుచితమగుదృష్టితో పరహింస గావించుట యీశ్వరసమ్మతముగాదు. మానవునియం దీశ్వరత్వము వికసించుటయే యాతనియందు జరుగవలసిన , పరిణామమని తెలుపబడియున్నది. సంకుచితమగు నహంకార మాతనినుండి తొలగిననేకాని యీశ్వరత్వము వ్యక్తముగాదు. అంతవరకును పరహింసారూపకమైన స్వసుఖమే యాతనిచే నభిలషింపబడును. ఆయహంకారము తొలగిన కొలదిని నాతనికేకత్వము గోచరించుచుండును. హింసయు తొలగిపోవుచుండును. అన్నింటియందును తనస్వరూపమును తనయం దన్నింటిస్వరూపమును జూచుచు నాతనిదృష్టి ఈశ్వరదృష్టిగా మారిపోవును. 'ఆత్మవత్సర్వభూతాని' యనుసత్యము సార్థకమగును. ఇక నాపైహింస యనునది ఆతనిమూలమున జరుగుట కవకాశముండదు. అట్టి యద్వితీయస్థితి నాతనికి గలిగించుటకే వానిహృదయమున భూతదయ, సానుభూతి, మున్నగు దివ్యగుణము లంకురించి పనిచేయుచున్నవి. తదనుగుణముగ నాతడు వ్యవహరించవలసి యున్నది. అట్లుచేసెనా యహింసామార్గ మతనికి సుగమమగును.

సాధారణముగా మనుజుడాచరించు హింసలలో ననివార్యములు కొన్నియు నివార్యములుకొన్నియు గలవు.

చ. సలిలము లుర్వి యాకసము సర్వము జంతుమయంబు కావునఁ
గలుగు నవశ్యముఁ సకలకార్యములందును హింస, హింసకుఁ
దొలఁగిన దేహయాత్రయును దుర్ఘటమైనటులుండు నింతయుఁ
దలఁపరు హింససేయమని తారు చరింతురు కొంద ఱిమ్మహిఁ.

మ. హలికుండెంతయు నోజతో దునగ సీరాగ్రంబునంజొక్కి, ప్రా
ణులనేకంబులుసచ్చు; హింస యదియౌనో? కాదొ? వేయేల, మ
ర్త్యులు నేలం జరియించుచో పదములంద్రొక్కంబడుఁ బెక్కు, జం
తులు హింసావిధి కాదనంగవశమే దోషజ్ఞ! యూహింపుమా!

ఈ పద్యములయందు బేర్కొనబడినదనివార్యమగుహింసయైయున్నది. మానవునకు హింసేచ్ఛ లేకుండగనే నివి జరిగిపోవుచున్నవి. ఈ కర్మముయొక్క ఫలము లాతనికంటవు. ఆతడు బుద్ధిపూర్వకముగ జేయుహింసలనుండియే తొలగవలసియున్నది. అందతనికి స్వాతంత్ర్యముగలదు. ఐనను అహింసావిషయకమగు నాదర్శమునుమాత్ర మున్నతముగనే యుంచుకొనవలయును. ఎట్టి హింసయుగూడ దనమూలమున జరుగగూడదనునదియే యాదర్శము. సాధ్యమైనను గాకున్నను నదియట్లే యుంచవలెను. మానవునకు ప్రయత్నసాధ్యముగానిది లేదు. నివార్యములగునవి నివారించుచుబోయిన యనివార్యము లగువానినిగూడ క్రమక్రమముగ నివారణచేయుట సాధ్యమగుచుండును. బుద్ధిపూర్వకమును నధర్మమునైన హింసయే నిజమగుహింసయై యున్నది. అది మానుటకై ప్రయత్నముచేయుటయే సాధకుడు చేయవలసినపని. ఈ యత్నము గాఢమైనకొలదియు నహింసావ్రతమతనికి స్వభావమై పోవును. ఆతని దేహ మనోవృత్తులు సహజముగ నందుప్రవర్తించుచుండును. అప్రయత్నముగ హింసలకు దూరుడగుట సిద్ధించును.

బుద్ధిపూర్వకములగు హింసలనుజేయుచు సాధారణముగా మానవులు కొన్నివిపరీతాభిప్రాయములను వెలిపుచ్చుచు, వానిని సమర్థించుకొనుటయు గలదు. అట్టి విసరీతములును విచిత్రములునైనయభిప్రాయములలో ముఖ్యములైనవాని గొన్నింటి నిచ్చట బేర్కొని విమర్శించుట [illegible] నుండునని నాయూహా.

కొన్ని విపరీతాభిప్రాయములు

(౧) ఈశ్వరుడే జంతువులకు జంతువుల నాహారముగ జేసియున్నాడు గనుక మానవుడు మాంసముదినుట దోషముకాదు.

ప్రకృతిలోనిట్టి సత్యముగలదు. జీవులను జీవులు భక్షించుచుండుట నిజమే. ఆయాజంతువు లాయాజంతువులనే చంపి భక్షించుచున్నవి గాని యన్యము దినవు. ఈశ్వరునిచే నిర్ణయింపబడిన యాహారము ప్రతిజాతిలోని జంతువునకును గలదు. ఆజాతిలోని జంతు వా యాహారమునే తినును కాని వేరువిధమగు నాహారమును దినదు. కాని ఇట్టి యాహారనిర్ణయముకాని మరేనిర్ణయముగాని మానవునకై యీశ్వరునిచే జేయబడియున్నదా యనునదియే ప్రశ్న. మానవుడు కేవలము ప్రకృతిబద్ధమగు జంతువుకాదు. మాంసము దినినను గడ్డిదినడు. మాంసాహారము మానవునకీశ్వరునిచే నిర్ణయింపబడలేదు. కాని యతడు కొనవలసిన యాహారమును నిర్ణయించుకొనుశక్తిని భగవంతుడు ప్రసాదించి యున్నాడు. తత్సంబంధమగు బాధ్యతయు నాతనిపై కలదు. జంతుశాస్త్రజ్ఞులు సైతము మనుష్యుని దంతనిర్మాణమును జీర్ణకోశనిర్మాణమునుబట్టి యతనిని శాఖాహార జంతువులయందే చేర్చిరి. ఇది యట్లుండ మహాభారతమున మాంసాహార విసర్జనము విషయమై యెట్టినిషేధము గావింపబడియున్నదో యీక్రిందిపద్యముల జదివిన దేలగలదు.

క. "తనునసమలినవానినమలు, నని మాంసము తెరగుజెప్ప నాగమములు

క. తపములు దానంబులు బ్రహ్మపురీ వాసంబు, తప్పనరాదు జనా
ధిపమాంసమునమలని పుణ్యపురుషున ౯ సులభమందురా సెలవార్యుల్.

తే. వాజిమేధంబు కంటెను బూజమేధ
కర్మమందురు మాంసభక్షణము విడుపు
అన్యమాంసమున నిజాంగ మాంసంబు బో
షింతు ననుటకంటె ౯ జెట్టలేదు.
మాంసభక్షణంబు మానుటకంటెను
మేలులేదు కర్మజాలకమున"

శ్రుతిచోదితములగు హింసలు యజ్ఞసమయములందును, శ్రాద్ధక్రియలయందును మాత్రమే కనబడుచున్నవి. అవియును సంస్కారమును బొందినవి. పిష్టపశువును యజ్ఞములయందును మినుమును శ్రాద్ధములయందును నుపయోగింపవలయునని చెప్పి యహింసాధర్మము నుద్ధరించియున్నారు. మహాభాగవతమున శ్రాద్ధక్రియలయందు సైతము నిషేధింపబడియున్నది.

"ధర్మతత్త్వ వేదియైనవాడు శ్రాద్ధంబులయందు మాంసప్రధానంబు నేయక భక్షింపక చరింపవలయును"—భాగ. సప్త.

ఇక శాకాహారము గొనుటమాత్రము హింసారూపకము కాదా యనుప్రశ్న వచ్చును. నిజమే. కాదని యెవ్వరు ననరు. కాని యీశ్వరత్వ మెక్కుడుగ వ్యక్తమగుచున్న దేహోపాధికలిగిన జంతువును జంపుటకన్న నది తక్కువగ వ్యక్తమైన వృక్షముయొక్క యేఫలమునో పత్రమునో తీసికొనుట తక్కువహింసయై యున్నది. అందును నుచితానుచితములు కలవు. ఫలపత్రములనే గ్రహించవలసినచోటుల వృక్షములను న్మూలించుట కేవలము హింసయు దోషమును నైయున్నది. కావున నావిషయమునను జాగరూకతతో మెలగ వలయును.

(౨) 'మునుతేమచేసినకర్మం, బున నశియించుఁజూవె భూతంబులు సం
పినవాడు నిమిత్తమాత్ర మింతియె'

అను భారతపద్యము నాధారముగగైకొని కొందరు హింసల గావించుటయు, కావించినహింసలను సమర్థించుకొనుటయు జరుగుచున్నది. ఇందు సత్యము విస్పష్టముగ కనుపడుచునే యున్నది. హింసజేయుటకు దాను సంకల్పించకపోయినను తనమూలమున జరిగినహింసకే తాను నిమిత్తమాత్రుడై యున్నాడు, కాని తాను సంకల్పించి బుద్ధిపూర్వకముగ జేసిన హింసకు తాను ప్రధానకారణుడే యగుచు తత్కర్మఫలము ననుభవింప వలసియున్నాడు.

(3) 'చంపెడువాడులేడు, చంపబడునదిలేదు' అను గీతావాక్యమును కొందరు విపరీతముగ నన్వయించుటయు గలదు. చావును, పుట్టుకయులేని యాత్మస్థితి తనకబ్బినప్పుడు చెప్పవలసినదే కాని యీ మాట సామాన్యుడు చెప్పుట కధికారము లేదు.

అహింసావ్రతాచరణము

(౧) ఏహింసచేయుటవలన నుత్కృష్టమగుదానికి వృద్ధియు,నికృష్టమైన దానికి క్షయమును, సంభవించుచున్నదో యట్టిహింస యహింసయే యగుచున్నది.

(౨) ఏ యహింసవలన నుత్కృష్టమగుదానికి నాశనమును, నికృష్టమగు దానికి వికాసమును గలుగుచున్నదో యట్టియహింసయు హింసయే యగుచున్నది.

ఈ యుభయమునే యేకార్యములకైనను నన్వయింపవలసి యున్నది. ధర్మయుక్తములగు హింసల కన్నింటికిని యీ సూత్రములే యన్వయించుచున్నవి.

యుద్ధముచేయుమని ప్రబోధించునప్పుడును, ధర్మరాజును జంప నుంకించునప్పుడును, కర్తవ్య ముపదేశించునప్పుడును నర్జునునకుశ్రీకృష్ణుడు దెలియజెప్పిన దీధర్మసారమునే. వేటాడుటకుమాంససంపాదనము లక్ష్యముగాదు. యుద్ధముచేయుటను పరరాజ్యాక్రమణమును పరహింసయు నుద్దేశ్యములుకావు. అట్లు కాగూడదు. వేటవిషయమున మహాభారతమున

"కుతూహలంబు కోపంబునని యెడి భావంబుల బొరయక లోక
రక్షణార్థంబుగా క్రూరమృగవధంబును" అని యున్నది.

ఇట్లే యుద్ధమునకు అపరాధుల శిక్షించుటకు విషజంతు సంహారమునకు మున్నగువానికిగల భావములు గ్రహించవలసియున్నది. ఇట్టిచో నహంకారము లేదు. అవి యీశ్వరప్రేరితములై జరిగిపోవు చుండును. మొత్తముమీద నివియన్నియు ప్రేమమీదనే యాధారపడి జరుగుచుండవలెను. దాని నుద్ధరించుటకై చేయబడినప్పుడు ఆయాకృత్యములు హింసలుగ కనబడియు హింసలుకావు. అవి జరుగకున్న లోకనాశనము సంభవించును. ప్రేమపై నాధారపడియుండకపోయినను నట్లే జరుగును. అప్పుడవి రాక్షసకృత్యములుగ పరిగణింపబడును.

మానవుని నిత్యవ్యవహారము

'అపకారికి నపకారముచేయుటయే మానవజాతి లక్షణమనియను కొనుట పొరపాటు. అది యజ్ఞానమేకాక పొగరుబోతు తనముకూడనై యున్నది. ఏవిధమగు దురుద్దేశమును లేక యపరాధరాహిత్య మాతని యందు మూర్తీభవించినపుడే సరియైన మానవు డగుచున్నాడు. ఇప్పు డాతడు సగము మృగముగను, సగము నరుడుగను నున్నాడు. అనిమహా త్ముడు వ్రాసినదానియందు మహత్తరమైన సత్యముగలదు'

'అపకారికి నపకారముచేయుమనువిధి యేమతగ్రంథములందును లేదు. కాని సాపరాధకునియెడల మనయందుబుట్టు చిత్తవికారమును మాత్రము మనము నిగ్రహించుకొనవలయునను విధిమాత్ర మన్నిటియందును కలదు. అనియు నామహనీయుడు తెలిపియున్నాడు.

ఈవ్రతము నాచరించుపట్ల సాధకునకు మహా భారతములోని

'ఒరులే యవి యొనరించిన
నరవర ! యప్రియము తనమనంబున కగుఁ దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.'

అనుపద్యముయొక్క భావము మార్గదర్శకమై యున్నది.

అహింసావ్రతము దివ్యమైన వ్రతము. ఇది హృదయప్రేరణకు సంబంధించినది కాని బుద్ధియొక్క తర్కమునకు సంబంధించినది కాదు. హృదయమే యీశ్వరునకు స్థానము. సాధనమునునై యున్నది. ఈవ్రతమునకు కారణము ప్రేమ, కార్యము, అహింస, ఫలము ఆనందమును నై యున్నది. దివ్యమగు హృదయప్రేరణయే దీనికి ప్రాశస్త్యమును వహించుచున్నది. ఇది యన్నింటిని బవిత్రముచేసి దివ్యములైన వానిగ మార్చును. కలియుగమును సత్యయుగముగా జేయుశక్తి దీనికి గలదు. దీనికొక కాలనియమము లేదు. కార్యనియమము లేదు; స్థలనియమమును లేదు; సాంఘిక, రాజకీయ, ఆర్థికవిభాగము లిందు భేదమును కలిగింప జాలవు. సర్వకాల సర్వావస్థలయందును సర్వమానవులు నిది నిత్యవ్యవహారమున నాచరించుచుండవలెను.

"ఒక్కరొక్కరు తమ తమ యోపినటుల
హింస తెరువున కెడగ్గి యేగవలయు
నదియనూపె యహింస నానతిశియిల్లు."

అను దానిభావమును గ్రహించి నడచుచుండ యహింసామార్గము క్రమక్రమముగ సుగమమై గమ్యస్థానమును జేరబోవునప్పటి కాగమ్యస్థానమే తానగుచున్నాడు. తొందరపడవలసిన యవసరము లేదు. తొట్రుపాటుకూడదు. చేరునకు బోవుచున్న కొలదిని గమ్యస్థానము దూరమునకు బోవుచుండును. కాని నిస్పృహచెందవలసినపని లేదు. మనకు విజయము మనముకావించుయత్నమునందే కలదు. సంపూర్ణప్రయత్నమే సంపూర్ణవిజయమని మహాత్ముడు చెప్పినవాక్యముయొక్క భావము సత్యసారమై యున్నది. ఈవ్రతము నాచరించి ప్రతిమానవుడును ఫలమును బడయవలెనని కోరుచున్నాను.

విజయనగరసామ్రాజ్యపతనము

కానూరి వీరభద్రేశ్వరరావు గారు, బి. ఎ., యల్. టి.

శాతవాహనవంశజలధిరత్నంబవై
జగమెల్ల నుతియింప జననమొంది
త్రిభువనాంకుశులైన ధీరచాళుక్యుల
గారాబుబిడ్డవై కరముపెరిగి
ఖడ్గఖేలనులైన కాకతీయులయొద్ద,
వీరవిద్యాశిక్ష వేడ్కఁగఱచి
కీర్తికెక్కినయట్టి కృష్ణరాయాదిన
రపతులపట్టంపురాణి వగుచు
యుద్ధభూముల విహరించి యుర్వినేలి
అతులితైశ్వర్యభోగంబు లనుభవించి
తుట్టతుద కిట్లు తలికోటఁ దొఱఁగితీవు
మాకుదిక్కెవ్వ రాంధ్రసామ్రాజ్యలక్ష్మి!

సీ. దక్షిణంబున మ్లేచ్ఛతండంబు నడఁకింప,
హరిహరుం డుదయమై మెరయునాఁడు
నలుదిశల్ జృంభించి నరసరాయవిభుండు,.
బాలార్క తేజంబుఁ బరచునాఁడు
గిరిదుర్గముల గెల్చికృష్ణరాయనృపుండు,
మధ్యాహ్నసూర్యుఁడై మండునాఁడు
రాజుల నోడించి రామరాయనిశౌర్య
వైభవారుణకాంతి వఱలునాఁడు
నిన్ను విడకుండ నీతోడునీడ యగుచు
వెంటనున్న యదృష్ట మేమంటఁ గలసె?
పరలు విజయనగరరాజ భాస్కరుండ
అస్తమించితె ఇంతలో నవుర యిటులు.
ఓవిజయనగరపురవతంసమా !

సీ. సర్వనాశకులైన చంద్రధ్వజులబారిఁ
బడకుండ నెవ్వారు బాపఁగలరు
దయ లేశమును లేని దారిదోపిడికాండ్ర
నడ్డిరక్షించెడి యధిపు లెవరు
గర్భశత్రువులైన గజపతీశులదాడి
మరలింపఁగల్గు సామంతు లెవరు
ఎఱుకల యేనాది హీనజాతులు మీఱి
దోచున వ్వెవ్వారు గాచువారు
కాల్చి మార్ణించి నిను నేలఁ గలుపకుండ
వేయుఁగన్నులఁగాచెడి వీరు లెవరు
రెక్కలూడిన పక్షివై దిక్కుమాలి
వదలక [illegible]త్తరవ మెవ్వ రుడుపువాఁగ ?

బ్రహ్మాదేవుని వయఃపరిమాణము

మన్నవ వెంకటకృష్ణ శర్మగారు

కర్మభూమియగు ఈభరతఖండముయొక్క మహిమ ఇతరఖండములకు విలక్షణమయి యున్నది. ఖండాంతరములందు ప్రయత్నించినను పొందఁజాలని సౌకర్యములన్నియు మనభరతఖండమునందు పరమేశ్వరుఁడే దయాళువై మనకు సమకూర్చియున్నాఁడు. జన్మాంతరములయం దెంతయోపుణ్యమాచరించినగాని మనుష్యుఁడు ఈభరతఖండమున జన్మింపలేఁడనియు, దేవతలుసైతము భరతఖండమునందు తాము జన్మించి శౌతస్మార్తక్రియాకలాపముల నాచరించి చిత్తశుద్ధిగలవారలయి బ్రహ్మానందము ననుభవింప నభిలషించుచున్నారనియు పురాణములన్నియు నేకగ్రీవముగ పలుకుచున్నవి.

ఇట్టికర్మభూమియందు జన్మించునట్టి అదృష్టము కలిగినందులకు మనమందఱము సంతసించవలయును.

అతీంద్రియద్రష్టలును, పరమాత్మయొక్క అంశావతారులును అగు మహర్షులు లోకోపకారార్థము నిరంతరతపశ్శీలతచేత తాము కనుఁగొనిన యాధార్థ్యమును లోకమునకువెల్లడించి ఎంతయో లోకకల్యాణమునాచరించిరి. అట్టిమహర్షులు లోకమునకు తెలిపిన సృష్టివిషయకకాలాదినిర్ణయమునుగూర్చి యొకింత యీక్రింద వ్రాయుచున్నాఁడను:—

నిమేష, ఘటికా యామాదిపరిచ్ఛేదములచేత నొప్పుచు సాధారణముగ కొంచెముహెచ్చుతగ్గుగ పగలు ౩౦ ఘటికలు, రాత్రి ౩౦ ఘటికలనియు వ్యవహరింపఁబడుచున్న కాలమును "అహోరాత్ర"మని మనము వ్యవహరించుచున్నారము. ఇట్టియహోరాత్రములు, ౩౦ యయినయెడల, ఒకమాసము. ఇట్టిమాసములు ౧౨ అయినయెడల ఒకసంవత్సర మగును.

మనుష్యమానమునం దొకమాసము, పితరులకు ఒకదినమగుచున్నది. అందు శుక్లపక్షము పగలనియు, కృష్ణపక్షము రాత్రియనియు వ్యవహరింపఁబడును.

మనుష్యమానమునం దొకసంవత్సరము దేవతలకు ఒకయహోరాత్రము. అందు ఉత్తరాయణము దేవతలకు పగలుగను, దక్షిణాయనము రాత్రిగను వ్యవహారము. మనుష్యమానముచేత ౧౦౦౦ (వేయి) మహాయుగములకాలమగు నెడల బ్రహ్మదేవునకు ఒకపగలగుచున్నది.

ఆద్యంతములేని కాలప్రమాణమునందు వ్యవహారార్థము త్రుటి, లవ, నిమేషాదిపరిచ్ఛేదములను మనము కల్పించుకొని వ్యవహరించుకొనుచున్నారము. కావున అట్లే బ్రహ్మదేవునియొక్క ఒక్కపగలుకు వేయిమహాయుగములు కాలమగుటచేత తత్ప్రమాణముననుసరించి బ్రహ్మదేవునియొక్క త్రుటి, లవ నిమేషాది కాలవిశేషమునకు మనమనుష్యమానమునం దెంతకాలము అగుచున్నదో దానిని పత్రికాపాఠకుల కుత్సాహార్థ మీక్రింద క్రమముగ వ్రాయుచున్నాఁడను:—

మనుష్యమానముచేత బ్రహ్మదేవునియొక్క కాలపరిమాణముయొక్క వివరము నిచట వ్రాయుచున్నాఁడను:—

౧. త్రుటికాలము:—త్రుటియనఁగా లఘ్వక్షరము నుచ్చరించుకాలములో నాల్గవవంతుకాలము. లేకవాడిగలసూదిమొనతో తామరపుష్పముయొక్క దళమును గ్రుచ్చినయెడల ఆసూదిమొన ఆదళమున దిగుటకు పట్టునట్టి కాలము. బ్రహ్మదేవునియొక్క ఈకాలమునకు మన మనుష్యమానమునందు సంవ ౨ మాస ౧౧ దిన ౧౬ గడి ౩౯ విగ ౩౬.

౨. లవము:— ౧౦౦ త్రుటికాలములు ౧ లవకాలము. ఆలవకాలప్రమాణమునకు మనుష్యమానమున సం ౨౯౬ మాస ౩ దిన ౧౬.

(ఈలవకాలమునకే 'పరాపర' మని నామాంతరము గలదు.)

౩. నిమేషము:— ౩౦ లవములు ౧ నిమేషము. ఈనిమేషకాలప్రమాణమునకు మనుష్యమానమున సం ౮౮౮౮ మాస ౧౦ దిన ౨౦.

౪. కాష్ఠ:— ౧౮ నిమేషములు ఒకకాష్ఠయగును. ఈకాష్ఠాకాలప్రమాణమునకు మనుష్యమానమున సం ౧౬౦౦౦౦ (లక్షాఅరువదివేల సంవత్సరములగును.)

౫. కల:— ౩౦ కాష్ఠలు ఒక కలయగును. ఈ కలాకాల ప్రమాణమునకు మనుష్య మానమున సం ౪౮౦౦౦౦౦(నలువదిఎనిమిదిలక్షలసంవత్సరములగును.)

మఱొకవిధమగు పరిగణనము

గుర్వక్షరోచ్చారణకాలము:— గుర్వక్షరోచ్చారణకాలమునకు మనుష్యమానమునందు నలుబదివేల సంవత్సరములు.

ప్రాణము:—౧౦ గుర్వక్షముల నుచ్చరించు కాలము. మనుష్యమానమునందు సంవ ౪౦౦౦౦౦. (నాల్గులక్షలసంవత్సరములు.)

వినాడి:—౬ ప్రాణములకాలము వినాడి. మనుష్యమానమునందు సంవ ౨౪౦౦౦౦౦ (ఇరువదినాల్గు లక్షల సంవత్సరములు.)

౬. ఘటిక:—౩౦ కలలుగాని లేక ౬౦ వినాడులు కాని ఘటికయగును. మనుష్యమానమునందు సంవ ౧౪౪౦౦౦౦౦౦ (పదునాలుగుకోట్ల నలుబదిలక్షల సంవత్సరములు).

౭. అహస్సు:—౩౦ ఘటికలు ఒకఅహస్సగును; అనగాపగలు. మనుష్యమానమునందు సంవ ౪౩౨౦౦౦౦౦౦౦ (నన్నూటముప్పదిరెండుకోట్లసంవత్సరములు).

౮. అహోరాత్రము:—రాత్రియు పగలునుచేరిన అహోరాత్రమగును. మనుష్యమానమునందు సంవ. ౮౬౪౦౦౦౦౦౦౦ (ఎనిమిదివందల అరువదినాల్గుకోట్ల సంవత్సరములు). మన నన్నూట ముప్పదిరెండుకోట్ల సంవత్సరములు బ్రహ్మదేవునకు ఒకపగలు, కనుక ఇంతకాలము ఈసృష్టి నిలిచియుండును. ఇంతకాలపరిమాణము రాత్రియగును, సృష్టిలేక ప్రళయముగ నుండును. బ్రహ్మదేవునియొక్క ఈయొక అహోరాత్రమునే కల్పమని చెప్పుదురు.

౯. మాసము:—౩౦ అహోరాత్రములు ఒక మాసమగును. మనుష్య మానమునందు సంఖ. ౨౫౯౨౦౦౦౦౦౦౦౦ (ఇరువదిఅయిదు అర్బుదములు, తొమ్మిదినూరుల ఇరువదికోట్లసంవత్సరములు.)

౧౦. ఋతువు:— రెండుమాసములు ఒకఋతువగును. మనుష్యమానమున సం ౫౧౮౪౦౦౦౦౦౦౦౦ (ఏబదియొకఅర్బుదములును, ఎనిమిదినూర్ల నలుబది కోట్ల సంవత్సరములు).

౧౧. అయనము:—మూడుఋతువులుఒకఅయనమగును.మనుష్యమానమునసం.౧౫౫౫౨౦౦౦౦౦౦౦౦ (నూటఏబది అర్బుదములు, నూటఏబదిరెండుకోట్ల సంవత్సరములు).

౧౨. సంవత్సరము:—రెండుఅయనములు ఒక సంవత్సరమగును. మనుష్యమానమున సంవ ౩౧౧౦౪౦౦౦౦౦౦౦౦. (మున్నూటపదు నొకండుఅర్బుదములు, నలుబదికోట్ల సంవత్సరములు)

౧౩. బ్రహ్మదేవునిపరమాయువు. అతనిసంవత్సరములచేత ౧౦౦సంవత్సరములు. మనుష్యమానముదు, సం. ౩౧౧౪౦౦౦౦౦౦౦౦౦౦ మూడుపద్మములు ఒక మహాఖర్వము ఒకఖర్వము నాలుగుఅర్బుదాల సంవత్సరములు).

వర్తమానకాలమునందు సృష్టికర్తయగు బ్రహ్మదేవునకు ఇప్పటిజన్మము ౭ వదియగుచున్నది. ఈయేడవజన్మమునందు ఇతఁడు భగవంతుఁడగు శ్రీమహావిష్ణువుయొక్క నాభిపద్మమునందుజన్మించుటచేత వర్తమానకాలసృష్టికర్తయగు నీబ్రహ్మదేవునకు పద్మజుఁడని నామము. ఇంతకుముందు ౧ మానసము, ౨ చాక్షుషము, ౩ వాచికము, ౪ శ్రావణము, ౫ నాసత్యము, ౬ అణ్డజము, అను ౬ జన్మములు ఇతనికిగతించినవి.

పద్మజుఁడనునామముగలసృష్టికర్తయగు నీబ్రహ్మదేవునియొక్క సంపూర్ణాయుస్సుఅగు ౧౦౦ సం. లలో ప్రథమార్థమగు ౫౦ సం.ఆయుష్కాలము ఇంతవఱకు గతించినది. దీనినే పరార్థమందురు.

దీనికి మనుష్యమానమునందు. సంవ. ౧౫౫౫౨ ౧౯౨౧౯౭౨౯౪౯౦౨౬. (ఒకపద్మము, ౫ అయిదు మహాఖర్వములు, అయిదుఖర్వములు, అయిదున్యర్బుదములు, రెండుఅర్బుదములు నూటతొంబది యేడుకోట్ల, యిరువదితొమ్మిదిలక్షలును, నలుబదితొమ్మిదివేల యిరువదియారుసంవత్సరములు). బ్రహ్మదేవునియొక్క అహోరాత్రమునకు కల్పమనునామమని ఇదివరకు సూచించియుయున్నాఁడను. ఇదియే సృష్ట్యాది యనబడుచున్నది. ౩౦ అహోరాత్రములు గలసి మాసమగును. కనుక ఒక్కొక యహోరాత్రమునకు ఒక్కొకనామము చొప్పున ౩౦ కల్పముల నామముల నిట పేర్కొనుచున్నాఁడను:— ౧. (శ్వేత) వరాహకల్పము, ౨. నీలలోహితము (కల్పమని అంతట గ్రహించునది), ౩. వామదేవ, ౪. రాథంతర, ౫. రౌరవ, ౬. దేవ, ౭. బృహత్, ౮. కందర్ప, ౯. సద్యస్, ౧౦. ఈశాన, ౧౧. తమస్, ౧౨. సారస్వత, ౧౩. ఉదాన, ౧౪. గారుడ, ౧౫. కౌర్మ, ౧౬. నారసింహ, ౧౭. సమాన, ౧౮. ఆగ్నేయ, ౧౯. సోమ, ౨౦. మానవ, ౨౧. తత్పురుష, ౨౨. వైకుంఠ, ౨౩. లక్ష్మి, ౨౪. సావిత్రి, ౨౫. ఘోర, ౨౬. వరాహ, ౨౭. వైరాజ, ౨౮. గౌరి, ౨౯. మాహేశ్వర, ౩౦. పితృ (కల్పములు) అని ముప్పది కల్పములు.

పగటికి శ్వేతవరాహకల్పమనియు, రాత్రికి శ్వేతవరాహప్రళయమనియు నామమగును. ఇట్లే మరునాఁడు నీలలోహిత కల్పమనియు, నీలలోహిత ప్రళయమనియు క్రమముగ ౩౦ కల్పములకు గ్రహించునది. బ్రహ్మదేవునియొక్క ప్రతికల్పమునందు ౧౪ మనువులును, ౧౪ ఇంద్రులును అధికారమును వహించెదరు.

సృష్టికర్తయగు పద్మజబ్రహ్మదేవునియొక్క ౫౧ వ సంవత్సరముయొక్క ప్రథమమాస ప్రథమతిథియగు ఈ శ్వేతవరాహకల్పమునందు, వర్తమాన ఈకలియుగమునందు, ౮౪ వ పర్యాయమునందు వచ్చిన ఈక్రోధననామ సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమివఱకు బ్రహ్మదేవునకు గతించిన కాలమునుగూర్చి వివరించెదను:—

బ్రహ్మదేవునకు ౫౦ సం. గతించినవనియు, ౫౧ వ సం. యొక్క మొదటిమాసముయొక్క మొదటిదినము ప్రారంభించినదనియు, ఈప్రారంభదివసమును శ్వేతవరాహకల్ప మందురనియు ఇదివఱకు సూచించితిని. ఆమొదటి రోజునందు ఇంతవఱకు, ౧౩ ఘటికలు, ౨౧ కలలు, ౧౬ నిమేషములు, ౨౨ లవములు, ౯౬ త్రుటులు, ప్రకారాంతముగ ౧౩ ఘటికలు, ౪౨ విఘటికలు, ౩ గుర్వక్షరోచ్చారణ కాలములు గతించినవి.

బ్రహ్మదేవునకు ౧౩ ఘటికలు, ౪౨ విఘటికలు, ౧౬ నిమేషములు, ౧౬ లవములు, ౯౬ త్రుటులు గతించి ౯౭వ త్రుటికాలమగుచున్నది. ౯౭ వ త్రుటికాలమునందు మనచైత్ర శు ౧ ఉగాదిపండుగనాఁటికి (25-3-25) దాదాపు మనుష్యమానమురీతిగ సం. ౨. మా. ౨. దిన ౪౨ గతించినవి.

ఏష్యము. దాదాపు సం. ౦. మా. ౯. ది. ౧౨. కల్పాదినుండి నేఁటివఱకుగతించిన సంవత్సరములు (అనగా మనవేదశాస్త్రముల ననుసరించి సృష్టిప్రారంభ మయిన కాలమునుండి నేటివఱకు గతించిన సంవత్సరములు)మనుష్యమానము చేత సంవ. ౧౯౭౨౯౪౯౦౨౬, (అనగా నూటతొంబదియేడుకోట్లు, ఇరువదితొమ్మిదిలక్షలు, నలుబదితొమ్మిదివేలు, ఇరువదియారు సంవత్సరములు.)

ఈకల్పమునందు నియమితులగు ౧౪ ఇంద్రులు, ౧౪ మనువులలో స్వర్గలోకమునందు, ౬ ఇంద్రులును, భూలోకమునందు ౬ మనువులును, గతించిరి.

గతించిన ఇంద్రులనామములు:—౧. విశ్వభుక్, ౨. విపశ్చిత్, ౩. సుశాన్తి, ౪. శిబి, ౫. విభు, ౬. మనోజవ.

వర్తమానుఁడగు ౭ వ ఇంద్రునినామము పురందరుఁడు.

గతించిన ౬ మనువులు:— ౧. స్వాయంభువ, ౨. స్వారోచిష, ౩. ఉత్తమ, ౪. తామస, ౫. రైవత, ౬. చాక్షుష. వర్తమానుఁడగు ౭ మన్వంతరాధిపతి వైవస్వతుఁడు.

ఒక్కొ-క ఇంద్రుఁడును, మన్వంతరాధిపతియు, ౭౧ మహాయుగముల కాలము అధికారమును వహించెదరు.

మహాయుగ మనగా:—సం. ౪౩౨౦౦౦౦, అందులో, కృతయుగము సం. ౧౭౨౮౦౦౦, త్రేతాయుగము సం. ౧౨౯౬౦౦౦, ద్వాపరయుగము సం. ౮౬౪౦౦౦ కలియుగము సం. ౪౩౨౦౦౦.

ఈనాల్గుయుగముల ప్రమాణమగు ౪౩౨౦౦౦౦ సం. చేరిన ఒకమహాయుగ మగును.

ఈ ౭ వదియగు వైవస్వతమన్వంతరము నందు గల ౭౧ మహాయుగములలో ౨౭ మహాయుగములు గతించినవి. ౨౮ వ మహాయుగము జరుగుచున్నది. ఈ ౨౮ వ మహాయుగమునందు కృత, త్రేతా, ద్వాపర యుగములు గతించినవి. కలియుగ ప్రమాణమగు ౪౩౨౦౦౦ సం. ములలో ప్రథమ పాదముయొక్క-౧౮౦౦౦౦ లలో ఇప్పటికి గతించినవి. ౫౦౨౬ అయిదు వేల ఇరువదియారు సంవత్సరములు. ప్రతిమహాయుగమునందున్నూ శ్రీమహావిష్ణువు వేదవ్యాసరూపమున అవతరించి వేదములను లోకమునందు వ్యాపింపఁ జేయుచున్నాఁడు. ఇంద్రత్వ, మన్వంతరాధి పతిత్వములవలె వేదవ్యాసత్వమున్నూ ఆధికారికపదవి. ఇదివఱకు ౨౭ మహాయుగములు గడచినవి. కావున ౨౭ వేదవ్యాసులు గతించిరి. వారినామముల నిట తెలుపుచున్నాఁడను:—

౧. స్వాయంభువుఁడు, ౨. ప్రజాపతి, ౩. ఉశనసుఁడు, ౪. బృహస్పతి, ౫. సవిత, ౬. మృత్యువు, ౭. ఇంద్రుఁడు, ౮. వసిష్ఠుఁడు, ౯. సారస్వతుఁడు, ౧౦. త్రిధాముఁడు, ౧౧. త్రివృషుఁడు, ౧౨. భరద్వాజుఁడు, ౧౩. అంతరిక్షుకుఁడు, ౧౪. ధర్ముఁడు, ౧౫. త్ర్యయ్యారుణి, ౧౬. ధనంజయుఁడు, ౧౭. కృతంజయుఁడు, ౧౮. సంజయుఁడు, ౧౯. భరద్వాజుఁడు, ౨౦. గౌతముఁడు, ౨౧. ఉత్తముఁడు (హర్యాత్ముఁడు), ౨౨. వేనుఁడు, (వాజశ్రవసుఁడు) ౨౩. సోమశుష్మాయణుఁడు, (తృణబిందువు) ౨౪. ఋక్షుఁడు, (వాల్మీకి) ౨౫. శక్తి, ౨౬. పరాశరుఁడు, ౨౭. జాతూకర్ణి యను ౨౭ వేదవ్యాసులు గత ౨౭ మహాయుగములందు వేదములను లోకమునందు శిష్యప్రశిష్యులకు బోధించి వ్యాపింపఁజేసిరి. ఈ ౨౮ వ మహాయుగమునందు వచ్చిన ద్వాపర యుగాంతమునందు కృష్ణద్వైపాయనుఁడను వేదవ్యాసుఁడు శిష్యప్రశిష్యమూలముగ లోకమునందు వేదవిద్యను వ్యాపింపఁజేసెను. రాబోవు ౨౯ వ మహాయుగమునందు గల ద్వాపర యుగాంతమునందు "అశ్వత్థామ" వేదవ్యాసుఁడు కాఁగలఁడు. ఈ మహాయుగములు స్వాయంభువ మహాయుగము, ప్రజాపతి మహాయుగము, ఉశనామహాయుగము అని ఆయా మహాయుగ వేదవ్యాసనామములతో వ్యవహరింపఁబడును. వర్తమానమగు ఈ ౨౮ వ మహాయుగమునకు కృష్ణద్వైపాయన మహాయుగమని నామము. లేక ప్రథమ మహాయుగము, ద్వితీయ మహాయుగము అని సంఖ్యాపూర్వకముగఁగాని వ్యవహరింపఁ బడును.

౨౮ మహాయుగాంతమున జరుగుచున్న ఈకలియుగమునందు ౬ శకపురుషులు గలరు.

౧. యుధిష్ఠిరశకము సంవత్సరములు	౩౦౪౪
౨. విక్రమార్క-శకము సం॥ (ఈశకముమాత్రముఉత్తరదేశమునందే వ్యవహరింపఁ బడుచున్నది.)	౧౩౫
౩. శాలివాహనశకము సం.	౧౮౦౦౦
౪. విజయాభినందనశకము సం.	౧౦౦౦౦
౫. నాగార్జునశకము సం.	౪౦౦౦౦౦
౬. కలికిశకము సం.	౮౨౧

౬ శకముల సంవత్సరములుచేరి మొత్తము ౪౩౨౦౦౦

ఈ సౌరసంవత్సరములు కలియుగప్రమాణము. కలియుగమునకు నిర్ణీతులగు శకపురుషులు ౬ గురిలో మొదటిముగ్గురు (అనఁగా యుధిష్ఠిర, విక్రమార్క-, శాలివాహను)లను శకత్రయ పురుషులు గతించిరి. ఈకలియుగమునందు కలియుగాదినుండి నేఁటివరకు గతించిన సంవత్సరములు ౫౦౨౬. కలియుగమునందు సం. ౨౧౧౭౯ వఱకు ఈశాలివాహనశకము వ్యవహరింపఁ బడును. (అనగా

యింకను ౧౬౧౧౩ సంవత్సరములవఱకు) శాలివాహన శకమే వ్యవహరింపఁబడును. తరువాత క్రమముగ విజయాభినందన, నాగార్జున, కలికి శకములు వ్యవహారమునకు రాగలవు.

ఈవ్యాసము వ్రాయుటకు నాకు మత్స్య, లింగ, విష్ణు, మార్కండేయ పురాణములును, సూర్యసిద్ధాంతము చాల తోడ్పడినవి. మఱియు శ్రీయుత విక్రాల రామచంద్రాచార్యులవారి పంచాంగము, మఱికొన్ని గ్రంథములును తోడ్పడినవి. దీనివిషయమయి తెలుపవలసిన సూక్ష్మవిషయము లనేకము లున్నను వ్యాసవిస్తరభీతిచేత విరమించితిని.

కవిబ్రహ్మ

నవరత్నములు

కొణిదెన వెంకట నారాయణ గారు

తెలుఁగుదేశంపు పున్నెంపు కలిమితోడ
నాంధ్రభూదేవసుతపోమహత్త్వమెనసి
నీవమై; తెల్గుసొబగుల నియతిఁదీర్ప
జననమొందితివయ్య, తిక్కనమనీషి !

గీ. పిల్లలకుఁ బెద్దలకు వినఁ బ్రీతిపుట్ట
పింతరుచులను గల్పించి భ్రాంతి యుడుప
భారతము పదునేనుపర్వంబు లట్లు
తెలుఁగుసేయంగ నీకె యా ధీసమేత !

గీ. చదువుచున్నట్టులుండునే చదువుచున్న
గన్నులనుజూచినట్లౌను గాదె, తండ్రి!
ఎంతతపమునుజేసితి, వెన్ని శ్రమలు
పడితివయ్య, యింతటిశక్తి పట్టువడగ ?

గీ. చిత్రితముచేసి జీవంబుచెలఁగనిచ్చి
మృదుమధురవాక్కులను నిడి మెచ్చుపుట్ట
పనులుజరిపింతు; కథ కనుగుణముగాఁగ
పద్దెముల పాత్రలను సృష్టిపరచునపుడు.

గీ. ఎందఱేయే కవివరుల డెందమందు
నిల్చుకొని వారిపోల్కలు నిల్వఁజూచు
కొనిననలవడు; నీకృతిననుకరించి
వ్రాయఁ దిరుగ నీవేపుట్టవలయు నార్య!

గీ. దైవకళలందు నొండు నీతనువునందు
నిలిచి యీరీతి నీపేర వెలసెఁగాని;
మానవుల కయ్య, యిట్టిసామర్థ్యమేది?
దివ్యకీర్తిప్రభాభాసి, తిక్కమూర్తి!

గీ. కొఱఁతవడనట్టి ధర్మముల్ జరిపి సురల
పితృలఁదనిపితి; జనులకు విలువలేని
మేలుఁజేసితి; దివికేగి చాలరోజు
లైనది; బుధేంద్ర! నీకీర్తి యట్లెయుండె.

గీ. పుట్టువన నీదెకాతండ్రి పుడమిమీఁద ;
భాగ్యమననీదెకాదె యోపరమచరిత !
తల్లిదండ్రుల వెలయింపఁ దగుకొమరుఁడ
వీవకాదయ నినుఁబోల్ప నెవరుసాటి.

గీ. సంస్మరించితి నిన్నొకసారి యేని
పద్దెముల; నంతియేచాలు; భావమందు
భక్తిచేనిచ్చు నొక్క పుష్పంబయేని
కోటిమడుఁగులు ఫలమును గూర్పదెందు?



స్వప్నములు

పారనంది జగన్నాథస్వామిగారు, యమ్. ఏ., యల్. టి.

స్వప్నములు సర్వజనానుభవములైనా ప్రాకృతజనులు చూపే ఆదరణ నాగరకజనులు చూపలేదు. స్వప్నములకు అర్థములను కల్పించి, వాటిప్రకారము ప్రవృత్తిని సరిపెట్టుకొనే సంప్రదాయముగల జాతులలో, స్వప్నఫలము చెప్పగలవాడు దైవజ్ఞుడు. ఆతెగలలో జ్యోతిషము, వైద్యము, తంత్రము, స్వప్నశాస్త్రము ఒకదానితో ఒకటి సంబంధముగలిగిఉండేవి. ప్రాచీనుల విజ్ఞానములోని విషయములు అనేకములు ఈనాటి శాస్త్రములకు పునాదులైనవికాని, స్వప్నములుమాత్రము ఆతీరున పరిణమించలేదు. శరీరవ్యాపారములు పరీక్షించేశారీరకశాస్త్రజ్ఞుడుగాని, మానసికవృత్తులను విచారించే మనశ్శాస్త్రజ్ఞుడుగాని స్వప్నములగురించి మొన్నమొన్నటివరకు అంతగ శ్రద్ధతీసుకొనలేదు. అంతెందుకు? ఇప్పటికికూడా నిద్రా స్వప్నముల స్వరూపము ఇదమిత్థమని తేలలేదు; అందుచేత స్వప్నములగురించి ఈ ఇరవై సంవత్సరములలో తత్త్వజ్ఞులు నిరూపించిన ముఖ్యసూత్రములను రెండింటిని సంగ్రహముగా నిరూపిస్తాను.

చైతన్యముఅనగా జాగ్రదవస్థలో వ్యక్తమవుతున్నదిమాత్రమే కాదనిన్నీ జాగ్రదవస్థలోనికి సాక్షాత్తుగారాని లీనచైతన్యము ఉన్నదనిన్నీ సిద్ధాంతము.* ఒకమారు స్మృతికిచేరినవి నశించిపోవు; అవి జాగ్రదవస్థలోనికి సాక్షాత్తుగారాగలిగే వ్యాపారములవలెగాక మరొకరీతిగా ఉంటవి. ఒకబరువుక్రింద ఉండేరబ్బరుబంతి ఎట్లు బరువు తగ్గగానే చప్పున పైకిరాప్రయత్నిస్తుందో, అలాగా ఈలీనచైతన్యములోనివి కూడా వాటిని లీనముగాఉంచే నిరోధముతగ్గగానే బాహ్యజ్ఞప్తికిరా ప్రయత్నిస్తవి. అట్లువచ్చుటకు స్వప్నము ఒకసాధనము. అందుకు తగిన ఉత్తేజకము ఎక్కడిది? నిద్రలోఉన్నమనస్సుకు బాహ్యప్రపంచము ఉత్తేజకము కాకపోవుటచేత, మరొకవిధమైన ఉత్తేజకము ఆవశ్యకమని తోచవచ్చును. అదికొంతవరకు వాస్తవమైనా బాహ్యప్రపంచము కూడా నిద్రలోఉన్న ఇంద్రియములపై ప్రభవిస్తుందని చెప్పవచ్చును. బాహ్యమున ఉన్నవెలుతురు కండ్లపైపడి ఇంద్రియగోచరమవుతుంది; బాహ్యమున కలిగినధ్వని శ్రోత్రములకు గోచరమవుతుంది. ఎట్లంటే పగలు కళ్లుమూసుకొని అదేచూస్తూఉన్నప్పుడు వెలుతురువున్నదీలేనిదీచెప్పగలము. రాత్రి దీపముపెట్టినదీ లేనిదీ కళ్లుమూసుకొని చెప్పచున్నారు. ఆలాగే నిద్రలోవున్న నేత్రములపై వెలుతురుప్రసరించవచ్చును. అప్పుడుజరిగే గోచరములో భేదముఉన్నది. పగలు కళ్లుమూసుకొని చూస్తూవున్నప్పుడు కనబడే తేజఃపుంజములైన మచ్చలవంటివే నిద్రలోఉన్నకండ్లకుకూడా కనబడతవి. ఈమచ్చలు పెద్దవిగాను, చెదురుతూ, విస్తరిస్తూ, ఆకారములోను, రంగులోను మారుతూవుంటవి. కంటిరెప్పలనొక్కుడుచేత నేత్రముల నాడీనిర్మాణము ఉద్రేకించి ఈ అనుభవము కలుగుతుంది. ఇట్టివృత్తులు అంతరేంద్రియవృత్తులని చెప్పవచ్చును. శరీరములోపలి అంగములనుండి ఇంద్రియవృత్తులు కలుగుతూ ఉంటవి. ఈ అంతరవృత్తులు జాగ్రదవస్థలోకంటె నిద్రలో ఎక్కువ తీవ్రముగ ప్రవర్తిస్తవి. జాగ్రదవస్థలోఉన్న స్థూలప్రపంచసంబంధము, ఆప్రపంచమునకు సంబంధించిన సంస్కారములనే స్మృతినుండిగ్రహించవలెననే నిర్బంధము, ఈరెండునియమములు నిద్రలో లేకుండును. అందుచేతనే అనుభవము అవ్యక్తము, అస్పష్టము, సంకులముగానుంటుంది. అంతేకాని స్వప్నములోక్రొత్తదేదీ సృజింపబడదు; జాగ్రదవస్థలో సంపాదించిన సామగ్రే ఆతీరునగాకుండామరొకతీరున ఉపయుక్తమవుతుంది. ఈసామగ్రి చాలాకాలముక్రిందట సంపాదించినదికావచ్చును; ప్రథమ సంస్కారము చాలా అస్పష్టమైనది కావచ్చును. అందుచేత నిరోధములేనిస్థితిలో మనస్సుఉన్నప్పుడు ఇట్టి అస్పష్టసంస్కారములు పైకిరావచ్చును. ఏవివచ్చునంటే, వాటికిపైకి తీసుకొనివచ్చే ఉత్తేజకమునుపట్టి ఉంటుంది. ఉత్తేజకము దానికి అత్తినస్మృతి. ఈ రెండింటిమైత్రీ మనోవృత్తికి కారణము. ఈస్వరూపము జాగ్రచ్చైతన్యమునకు స్వప్నచైతన్యమునకున్ను సమానమే. ఉన్న తారతమ్యము అంతా ఆరెండుస్థితులలోను మనస్సుకుగల క్లేశములోఉన్నది. జాగ్రచ్చైతన్యములో బాహ్యప్రపంచజ్ఞానమునకు సరిపడే స్మృతిసంస్కారములు మనస్సుఎంచవలసిఉంది. ఆనిరోధము స్వప్నములో లేదు. నిద్రతనగా ఆక్లేశములేనిమనఃస్థితి అని చెప్పవచ్చును. ఆప్రయత్నరహితమైన స్మృతిసామగ్రే స్వప్నమునకు ఉపకరించే సామగ్రి. ఈసూత్రములను అనుసరించి స్వప్నలక్షణములన్నింటిని సమన్వయించవచ్చును. ప్రపంచములో అత్తియుండవలసిన అవసరములేనందున ఎట్టిస్మృతులైనా అత్తునట్లుఉండి స్వప్నములలో సంబంధము, కాలజ్ఞానము, స్మృతి సామగ్రిక్రమము లేకపోయినందుకు కారణమైఉన్నది.

ఇంతవరకు నిరూపించినది ఒకమతము; దీనిప్రతిపాదకులలో ముఖ్యుడు బెర్గ్సన్. ఇకరెండో మతమును నిరూపిస్తాను; దీనిని ప్రతిపాదించినవాడు ఫ్రాయిడ్. ఈరెండోమతమునకు బెర్గ్సన్మతమునకు

---

* గతసంవత్సరముసంచికలో 'చైతన్యస్వరూపసిద్ధాంతములు' అనేవ్యాసమును చూడవలెను.

సామ్యములకు కొన్ని సూత్రములుఉన్నవి. జాగ్రదవస్థలో కనపడేచైతన్యమే అంతమనస్సు కాదనిన్నీ, ఒకమారు మనస్సునకు చేరినదంతా స్మృతిరూపముగా నిలిచిఉంటుందనిన్నీ, జాగ్రదవస్థలో ఉండేనిరోధముస్వప్నములో ఉండదనిన్నీ, స్మృతిగతమైన సంస్కారములేదైనాసరే స్వప్నములో ఉపయోగమునకు రావచ్చుననిన్నీ, మిక్కిలిసన్నిహితమైన అనుభవములలో ఒకటి ఏదైనా అనగా ముందురోజున జరిగినదిఏదైనా స్వప్నమునకు హేతువు కావచ్చుననిన్నీ, నిద్రలోఉన్నా ఇంద్రియములపై బాహ్యమైన ఉత్తేజకమునకు ప్రభావముఉండవచ్చుననిన్నీ అట్టి ఉత్తేజకములవలన స్వప్నములు ప్రవర్తిస్తూ ఉండుననిన్నీ ఉభయమతవాదులకు అంగీకారమే.

కాని బెర్గ్సన్ మతప్రకారము స్వప్నములకు ఫలముప్రత్యేకముగా ఒకటిఉన్నట్లు కానరాదు. జాగ్రచ్చైతన్యమునకు ఫలమున్నది. బాహ్యప్రపంచమునకు అనుభవమునకు వస్తూవుంటుంది. స్వప్నచైతన్యమునకుఫలము లేకపోయినది. స్వప్నముల ఉత్తేజకములు సాధనసామగ్రినంటి వ్యాపారము బెర్గ్సన్ మతప్రకారము సాధించగలిగినా వాటిప్రయోజనమేమో నిరూపించలేము. ఫ్రాయిడ్ మతప్రకారము ఒకప్రయోజనము కల్పించసాధ్యమైనది. స్వప్నము ఒక చిహ్నవంటిది. జాగ్రదవస్థలోఉన్నప్పుడుకలిగే ఇచ్ఛఏదైనా నిరోధింపబడినచో అది లీనచైతన్యములోనికిపోవును. నిరోధమువలన అణచివేయబడిన ఆయిచ్ఛతిరిగి ఆరూపమునరాలేదు. జాగ్రదవస్థలో ఆనిరోధము ఎక్కువబలముగా ఉండుటచేత ఆయిచ్ఛరానేరాలేదు. ఒకవేళ ఆయిచ్ఛమరీఎక్కువతీవ్రమైనదైనప్పుడు సంతృప్తికొరకు వ్యక్తమగునపుడు పూర్వరూపము దాల్చి బయలుపడ వీలుండదు. అది బాహ్యరూపము మనోవికారముగా ఉండవచ్చును. నిద్రలో ఆనిరోధము అంతప్రౌఢముగా ఉండనందున ఆయిచ్ఛ సంతృప్తికొరకు మరొకరూపమును ప్రచ్ఛన్నరూపమునుదాల్చి బయలుపడును. అట్టిఇచ్ఛకూ, దాని సంతృప్తికీ స్వప్నము తగినచిహ్న. అందుకుతగిన భావములు అభిప్రాయములు సమకూర్చుకొని స్వప్నము పూర్తియగును.

ప్రచ్ఛన్నరూపమును తొల్చుటచేత స్వప్నముయొక్క అర్థమును గ్రహించుట అంత సులభమైన పనికాదు. కొంత ప్రయత్నముచేస్తే కాని అనగా ఏనిరోధముచేత ప్రచ్ఛన్నత ఆవశ్యకమైనదో దానిని తొలగిస్తేనేకాని, స్వప్నముయొక్క అర్థము ప్రయోజనము వ్యక్తము కావు. ఇందు కొరకు ఒకవిశిష్టమైన పద్ధతిని అవలంబించవలసి ఉన్నది. జాగ్రచ్చైతన్యములో ఉండే నిరోధము ఏదో దానిని లేకుండా చేయవలెను. స్మృతినుండివచ్చే సంస్కారప్రవాహములో ఉత్తేజనమునకు బాహ్యప్రపంచమునకు కావలసినవాటినే ఎంచుకొనే నిర్బంధము లేకుండా ఉండేటట్లు చేయవలసి ఉన్నది. ఇష్టమువచ్చినట్లు మనస్సు స్మృతిప్రపంచములో సంచరించవలెను. స్వప్నగతమైన వాటిలోని రూపమును వస్తువును, ఆలోచనను, భావమునుగ్రహించి, దానివలన స్మృతినుండి జ్ఞప్తికివచ్చేదానినెల్ల గ్రహిస్తూ ఉండవలెను. జ్ఞప్తికివచ్చేది ఆసందర్భమైనదని తొలగించే అలవాటును మరచిపోతేనేకాని లీనచైతన్య స్మృతికి పైకివచ్చుటకు ద్వారముఉండదు. అట్లు జ్ఞప్తికివచ్చే దానినంతా గ్రహిస్తూ, మనస్సును స్మృతిని స్వేచ్ఛగా విహరించనిస్తే, ఎప్పటికైనా దాగియున్నది కొద్దిగనో స్పష్టముగనో వ్యక్తము కావచ్చును. ఈ పద్ధతికి సైకో ఎనాలిసిస్ (Psycho Analysis) అని పెట్టినారు. దీనిప్రకారము పరిశీలిస్తే స్వప్నముయొక్క ప్రయోజనము అనగా దేనికి స్వప్నము ప్రచ్ఛన్నరూపమో తెలుస్తుంది. ఏ నిరోధితేచ్ఛ ఈ రూపముగా సంతృప్తిపొంద ప్రయత్నించిందో స్పష్టమవుతుంది.

ఈ మతము చాలా నూతనమైనది. అనగా సుమారు పాతికసంవత్సరముల వయస్సుకలదు దీనికి. దీనిని పూర్తిగా ఫ్రాయిడ్ ప్రతిపాదించే తీరున అంగీకరించని విమర్శకులు ఉన్నారు. ముఖ్య సూత్రములను అంగీకరించినా, అన్ని స్వప్నములూ నిరోధితేచ్ఛా తృప్తికొరకైన చిహ్నాలే అని వారు అంగీకరించరు. జాగ్రచ్చైతన్య వృత్తులవలె స్వప్నములుకూడా చైతన్యఖండములే అగుటచేత స్వప్నములలో కొన్ని జాగ్రదవస్థలోని అనుభవముయొక్క ముక్కలా అని తోస్తుంది. జాగ్రదవస్థలో జరిగిన వ్యాపారములను గాఢముగా నిద్రలోకూడా ఎక్కువ తీవ్రముగాను, నిశ్చలముగాను నడిపించడములో స్వప్నములు కలుగవచ్చును. ఏ విధమైన భావసంపర్కమూ లేకుండా పగలుచూచిన వస్తువులను ఆలాగే చూచే స్వప్నములున్నవి; ఇట్టివి పిల్లలలో ఎక్కువగా కనబడతవి. ఈవిధములైన స్వప్నములు ఫ్రాయిడ్ మతమునకు అతీతమని విమర్శకుల అభిప్రాయము.

ఫ్రాయిడ్ సూత్రమునకు అతని కొన్నిసంగతులుఉంటే ఉండవచ్చును. అతని నిరోధితేచ్ఛా సూత్రమును కొంతవరకు మార్చవలసి ఉంటే ఉండవచ్చును. కాని మొత్తముమీద ఆసూత్రము సిద్ధాంతమే అని అంగీకరించుటకు బలమైన ఆధారములు ఉన్నవి. ఈమతము ప్రకారము స్వప్నములెట్లు నిరోధితేచ్ఛాచిహ్నములో అట్లే మనోవికారరోగములు కూడా నిరోధితేచ్ఛల సంతృప్తికొరకు ధరింపబడిన మారువేషములని అతనివాదము. ఏ ఇచ్ఛలు సాంఘికనీతికి బాహ్యములో ఏవి ఆకారణమున సంఘాభిప్రాయ నిరోధముచే బలవత్తరముగా అణచివేయబడునో, అవి అంతబలముతోనూ మారు రూపములుగా సంతృప్తికొరకు బయలుపడుతూ ఉండును. ఆ మారురూపములే మనోవికారములు. ఆ వికారములు పోవలెనంటే ఆరూపములకు కారణమైన నిరోధితేచ్ఛను వ్యక్తపరిచివేస్తే, నిరోధముపోవును; కాబట్టి ఆ వైకల్యము హరించిపోవును. ఈ వాదముప్రకారము మీద నుదహరించిన పద్ధతిని అవలంబించి, ఆ ఇచ్ఛను కనుగొన ప్రయత్నించి, అనేక రోగులకు రోగనివారణ చేయగల్గినారు. రోగనివారణనుపట్టి పద్ధతి మతములు రెండూ తథ్యములని అంగీకరించవలసి ఉంటుంది. మనోవికారముల సమన్వయము కొరకు స్థిరపడిన సూత్రము, అట్టిరూపములైన స్వప్నములకుకూడా సరిపడునుగదా. చాలాచోట్ల రోగుల స్వప్నములను పరిశీలించి, రోగలక్షణములను విడపరచగలిగినారు. ఈ మతప్రకారము స్వప్నపరీక్ష విపులముగాచేస్తున్న ఫ్రాయిడ్ శిష్యులు స్వప్నముల నిరూపణవిని నిరోధితేచ్ఛను ఊహిస్తూ రోగితో సంభాషించుటచేత వారి కార్యము

సులభమవుతున్నది. ఈ బలమైన నిదర్శనములు ఉండుటచేతనే, ఫ్రాయిడ్ యొక్క మతమును ఇన్నాళ్ళకైనా అంగీకరిస్తూ ఉన్నారు. ఈ మతము కేవలము ఊహావాదముమీదనే నిలిచిఉంటే, చాలామంది తత్వజ్ఞులుకూడా ఆమోదించక పోయి యుందురు.

స్వప్నములు రోగలక్షణములంత తీవ్రవికారములు కాకపోవుటచేతనూ, జాగ్రదవస్థలో ఉన్నంత నిరోధము స్వప్నములో ఉండకపోవుటచేతనూ, ఇచ్ఛదాల్చే దొంగరూపము తక్కువ గూఢముగా ఉండుటచేతనూ స్వప్నములు, ఈ మత విచారణలో ప్రాముఖ్యము పొందియున్నవి. స్వప్నముల పరీక్షవలన రోగనివారణకు ఉపయోగపడు సాధనము దొరుకుటకంటె ఎక్కువగా, మనస్సుయొక్క స్వరూపమును తెలుసుకొనుటకు ఆధారము ఒకటి సాధ్యమైనది. లీనచైతన్యముయొక్క స్వభావమూ ప్రవృత్తీ తెలుసుకొనుటకు స్వప్నముల పరీక్ష ఆవశ్యకము. స్వప్నములో మనస్సుయొక్క వృత్తిని వ్యాపారమును తెలుసుకొనుటకు ఇప్పుడసాధ్య మవుతున్నది. మనశ్శాస్త్రము అందుచేత వృద్ధి అవుతున్న దిగదా.

ఈ వ్యాసములో నిరూపించిన సూత్రములను మతములను ఇంతకంటె విశేషముగా చర్చించుటకున్నూ, ఇంతకంటె చక్కగా బోధపరుచుటకున్నూ కావలసిన ఉదాహరణములను స్థలములేమిచే పొందుపరచలేక పోయినాను.

స్వప్నములకు మనదేశములో చాలా ప్రాముఖ్యము ఉండెను; ఇప్పటికీ ఉన్నదికూడా. కాని స్వప్నములను శాస్త్రములలో భ్రమజ్ఞానముగానే పరిగణించి విడిచిపెట్టినారు. జ్యోతిషికులు, వైద్యులు, వీటిని భావిసూచకములుగా ఉపయోగించునట్లు పుస్తకములవలన కనిపిస్తూ ఉన్నది. వారు స్వప్నమునంతను ఏకముగా భావించి దాని భావిఫలమును నిరూపించినారు. ఇది మీదను చర్చించినదానికి సరిపడదు, ఆ మతముల ప్రకారము భావి సూచకత్వము స్వప్నములకు చెప్పలేదు. అంతే కాకుండా వారు స్వప్నమును విడపరిచి దానిలోవచ్చే ప్రతి సంగతికి సంబంధియైన అనుభవమును కనుగొన యత్నించినారు. మన దేశములో స్వప్నములను విచారించిన విషయము మరొకమారు జర్చించ ప్రయత్నిస్తాను.

◆

కోయిల

వంగనామాల రామచంద్రరావు గారు

ఆకుమఱుంగు నండఁగొని యంబరవీథిఁ బ్రతిధ్వనింప లో
కైకమనశ్శ్రవోయుగళి కంతటఁ బండువు సేయుచుండి యు
స్తోకనిరూఢనిస్తుల విశుద్ధవికర్షకపంచమస్వర
శ్రీకమనీయగానమును జిప్పిలఁజేసితి వెందుఁగోయిలా!

ఉ. తియ్యని నీదునోటినుడి తేనియలం జెవి దొప్పఁగొంటి నీ
దయ్యపుఁ గొంపయా భరతధాత్రివసించియు నెంతపుణ్యమె
యొయ్యెడనైన స్వేచ్ఛమెయి నిష్టకథామధురానులాపవా
క్ఛయ్యను జూపనేర్తువని సంతసమందెద లోనఁ గోయిలా!

గీ. అమెరికాంగ్లేయభూమి ఖండాంతరములఁ
జేవలీను స్వాతంత్ర్య వాతావరణము
పికమ! తగునమ్మ! నీకుఁ బాపిష్ఠి బ్రతుకు
నడపుచుండెడుమాకుఁ గాణాచి యిదియె.

శా. స్వాతంత్ర్యం బెడమైన బానిస లవాచ్యంబైన దౌర్భాగ్య మీ
జాతిక్ గన్నులఁ జూడరాదని పలాశం బోలముం గొంటివో
నీతిప్రాపకబోధనాంచిత కళానిర్వాహకోత్కృష్ట స
ద్గీతా! యొక్క నిరంకుశప్రభుత బందీభూతుఁగావించెనో.

శ్రీ వి. యస్. చిన్నస్వామిగారు, బి. ఏ.



Sjt. V. S. Chinnaswami garu, B. A.

శ్రీ గూడూరు సుబ్బయ్యగారు



Sjt. Gudur Subbayya garu

బొంతలకోడూరు ఖాదీఆశ్రమమువారు నూలువడుకుట, నేతనేయుట, ఆంధ్రరాష్ట్రీయసభ, చెన్నపురి



అమృతాంజనము

గజేంద్ర మోక్షణము



"శా. లా వొక్కింతయు లేదు ధైర్యము విలోలం బయ్యెఁ బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చెఁ దనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ మన్నింపం దగున్ దీనునిన్
రావే యీశ్వర! కావవే, వరద! సంరక్షింపు భద్రాత్మకా!"— భాగ. స్కం. ౮. ప. ౯౦.

సకలవిధములగు నొప్పులకును సంజీవివంటిది

వెల సీసా 1-కి **0-10-0.** అన్నిచోట్లను దొరకును

దక్షిణాది తెలుగు — కొన్ని పాతవుత్తరాలు

వేమూరు విశ్వనాథ శర్మగారు, యమ్. ఏ., యల్. టి.

చోళదేశము (తంజావూరు రాజ్యము) ఆంధ్రనాయకుల పరిపాలనక్రింద నున్నకాలమున తెలుగుభాష యీదేశాన చాలా ప్రచారంలో వుండేది. రాజులకు మాతృభాషవుటచేత రాజకీయవ్యవహారాలుకూడ తెలుగులోనే నడిచేవి. ఇతరభాషలు మాట్లాడేరాజులకు తంజావూరి నాయకరాజులు తెలుగులోనే వ్రాసేవారు. వారి ప్రత్యుత్తరాలుకూడ తెలుగులోనే వుండేవి. ఈపద్ధతి ఆంగ్లేయుల కంపినీవారి హయాములోకూడా జరుగుచుండెను. దీనినిబట్టి యీదేశంలో తెలుగుభాషకుండిన ప్రాముఖ్యము కొంతవర కూహించుటకు వీలగును.

తెలుగునాయకుల తరువాత మహారాష్ట్రులు రాజ్యానికి వచ్చిరి. మహారాష్ట్రరాజులుకూడ నాయకులపద్ధతినే అవలంబించిరి. ఇతర రాజులకేమి, కంపెనీదొరలకేమి వీరు వ్రాసినవుత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే వుండేవి. వీరి కితరులు వ్రాస్తుండిన వుత్తరాలుకూడ తెలుగుననే నడిచేవి. తంజావూరి మహారాష్ట్ర రాజులలో ప్రసిద్ధికెక్కిన తుల్జాజీకిన్ని అతని తమ్ముడు అమరసింహ మహారాజుకున్ను వ్రాసిన తెలుగుత్తరాలు నలభైవరకు నాకు లభించినవి. ఇందు శృంగేరిస్వాముల వారు మొదలుకొని ఆర్కాటు నవాబువరకు గల అన్నిజాతులవారు వ్రాసిన వుత్తరాలు గలవు. మచ్చుకు కొన్నివుత్తరాలు యిచ్చట ప్రచురించుచున్నాను. ఈవుత్తరాలన్ని రమారమి నూటయేబది సంవత్సరాల నాటివి.

ఈవుత్తరాలు చదివినమీదట అప్పటి దక్షిణాది తెలుగు స్వచ్ఛముగా నుండేదని స్పష్టమగును. అరవమాటలే కానరావు. తురకల సంపర్కము సోకినతరువాత కృష్ణరాయలనాటికే వారిమాటలనేకము మనభాషలో జీర్ణించినవి. ఇట్టి వ్యత్యాసమునకు కారణ మేమై యుండును? తెలుగునను అరవమునకును పొత్తు కుదురుట కష్టమని అనుకుంటాము. లాలిత్యమైన సరళస్వభావముగల తెలుగులో పిడిరాళ్లవంటి కటువు పదములుగల అరవమాటలకు యిమిడిక కుదురదు. ఇంతకంటె మరియొక కారణము కానరాదు. అరవంలోనుంచి తెలుగు పుట్టిందని భ్రమపడెడివారివాదమునకు ఈరెండుభాషలకు వొద్దిక లేకుండుటయే ప్రబల విరోధము.

అయితే యిప్పుడిక్కడి తెలుగువారు మాట్లాడేభాషలో ముప్పాతికవంతు అరవమాటలే. దీనికి కారణము వేరు. ఇది తెలుగు మరిచిపోవుటవల్ల పట్టిన దురవస్థ. మహారాష్ట్ర రాజుల కాలములో తెలుగు కుండిన రాజకీయ ప్రాముఖ్యము వారితరువాత పూర్తిగపోయినది. అందుచేత నిక్కడి యాంధ్రులుకూడ తెలుగు మరిచిపోవుట తటస్థించినది. మనదేశములోకూడ యింగ్లీషు చదివినవారు తెలుగుమాటలు తోచక యింగ్లీషుతో తెలుగు మాట్లాడుదురు. అట్లే యిక్కడి తెలుగువారు అరవముకలిపి తెలుగు మాట్లాడుదురు. అంతమాత్రముచేత ఈభాషలకున్ను తెలుగుకున్ను ఒకదానిలో నొకటి జీర్ణించుటకు తగినంత వొద్దిక కలదని చెప్పుటకు వీలుపడదు. ఈసంగతిని భాషాపరిజ్ఞాతలు గమనించెదరను తలంపుతో ఈపాతఉత్తరాలను ప్రచురిస్తున్నాను.

1

శృంగేరిస్వాములవారి శ్రీముఖం

ఆశీర్వచనానంతరము:—

"ఈ ధర్మసంస్థానము అనాదిశిద్ధమైన శ్రీ శంకరాచార్య శారదాగురుపీఠమనే టషువంటి ఆసేతుహిమాచల పర్యంత్రం ప్రశిద్ధమైవుండేదానివల్ల యీసంస్థాన విషయమందు తాము పూర్ణసాభిమానం వుంచ్చి నడిపించ్చే టటువంటిది. అనేక శ్రేయసుకు కారణమై వుండేది సరిగదా ॥సాంప్రతం॥ శ్రీసేతుయాత్రార్థం స్వారీ దిగ్విజయం చేశేటందుకు మార్గసంరక్షణార్థం కుంఫిణీ సరకారునుంచ్చి కాతగ్గ సాహిత్యం చేయించ్చియిచ్చి రహదారి బిన్నవతీలమోదులుగా వ్రాయించ్చియిచ్చినదానివల్ల స్థళంనుంచ్చి సంస్థాన సమేతంగ్గా వడలివచ్చి వున్నారము గనుక సథ్యా ఆప్రాంత్యానకు విజయంచ్చాయడ మాయూ వున్నది. ఆవివరమంత్తా అరుణాచలశాస్త్రి శృతం చేసినదానివల్ల సవిస్థారం అంతఃకరణకు విదితమయ్యేనని ప్రాకు (పరాకు) శ్రీసేతుయాత్రార్థం అస్మత్పూర్వాచార్యులవారు దయచేశి వుండినపుడు అనేక సేవసత్కారాలుచేశి యీధర్మసంస్థాన విషయమందు బహుతరం సాభిమానంవుంచ్చి నడిపించ్చి ధర్మకీర్తి సంపాదన చేసుకొని వుండిన దానివల్ల యిపుడున్నూ సంస్థాన మర్యాదానుసారంగా యాత్రపూర్తిత మైయ్యేటటుగా సకలాంశముల యందున్నూ పూర్ణసాభిమానం వుంచ్చి నడిపించ్చి శాశ్వత ధర్మకీర్తి సంపాదించ్చుకోనేటటు చేపించ్చవలెను. సకల ధర్మసూక్ష్మములున్నూ తెలిశినడిపించే టషువంటి ప్రజ్ఞాశాలి మహాప్రభూలుకు పత్రికాముఖాంత్రం విశేషం వ్రాయించ్చి పంపిచ్చవలెశినది యేమివున్నది. యింతోధిక సాంమ్రాజ్య వైభవాతిశయం కావలెనని శ్రీశారదా అమ్మవారు శ్రీచంద్రమౌళీశ్వరస్వామికి ప్రార్థనచేశి ప్రసాదమంత్రాక్షతలు పంపించ్చివున్నది. తీసుకోనేటటు చేపించ్చవలెను.

2

ఒక శుభలేఖ

"శ్రీమత్సమస్త సద్గుణసంపన్న అఖండితలక్ష్మీసేవాప్రసన్న అవ్యాజపరోపకార అనేకధర్మపరిపాలక స్నేహిత పరిపూర్ణవాత్సల్య

మహాంమేర్వురు సమానధీరులయ్ని మహారాజశ్రీ సంబ్భాజీ శివరావు వారికి,—

శే|| వైద్యలింగ్గం సాష్టాంగ్గదండ్డములుబెట్టి శాయంగ్గల విన్నపాలు. యిచ్చట ఆవణినెల ౨౦ తేది వర్కు కుశలం తమ నిరంత్తర సకల సంత్తోషసాంమ్రాజ్య అతిశయములకు వ్రాయించ్చి పంపిస్తూ రావలెను. త|| యీనెల ౨౮ తేది భానువారం దినమంద్దు ధనుర్లగ్నమున చిరంజ్జీవి తంమ్ముడు శివచెదంబ్బరానికి వివాహముహూర్త్తం నిశ్చయమై వున్నది. గన్క తాము కటాక్షించ్చి యింత్తపరియంత్రం విజయంచేశి ముహూర్త్తం నెఱవేర్చి యిప్పించ్చేలాగ్ను శాయవలెను. తాము అభిజ్ఞులుగన్క విశేషించ్చి వ్రాసుకోగలది లేదుగదా. కడమ యిచ్చట నడ్వగల ప్రయోజ్నములకున్ను అచ్చటి సుభోదయముల కున్ను వ్రాయించ్చి పంపిస్తూ రావలెను. యింతే దండ్డములు.

3
అమరసింహుడు శంకరాచార్యులకు

"త్మ ముఖ్యశిష్యులైన శ్రీమదమరసింహ్మ భూపాలకులు అనేక్క దండవత్ప్రణామములుచేశి శాయంగ్గల విజ్ఞాపనములు:— త|| శ్రీవారు చన్నపట్ణప్రదేశాన్కి తర్లి చాలాదినము లాయను. గన్క శ్రీవారి చరణారవింద దర్శనాపేక్ష చాలావున్నది గన్క అచ్చటి ప్రదేశప సంచ్చారం శీఘ్రంగ్గా చేసుకోని ఆషాఢశుధపౌర్ణమి యీవలో కుంభకోణప్రదేశాన్కి వచ్చిచేరితె చాలా సంతోషంగ్గావుండ్డును. హరిభట్టు ధవళీకర్ అనేబ్రాహ్మణుడ్కి కొంచ్చం అపవాదం వచ్చింది. త్మసముఖాన్కి విశిదంగ్గా శృతమై వుండ్డునుగద. ఆబ్రాంహ్మడు ధర్మశాస్త్ర విధాయకుడుగన్క హవ్యకవ్యాది సమస్తమున్ను నిలిచిపోయి వున్నది. గన్క వారిబంధువులు మరిన్ని వుండ్డేబ్రాంహ్మణులు నగరి వారివద్దవచ్చి చాలా అర్జుచేశిరి గన్క మనకున్ను ఆబ్రాంహ్మణ్ని పునీతుడు శాయవలెనని తోచి శ్రీవారి సముఖాన్కి విజ్ఞానము వ్రాసుకొన్నది. హరిభట్లు చెన్నపట్టణములో వున్నాడు. అతడు శ్రీవారి సముఖాన్కు వచ్చును. వాడియంద్దు శ్రీవారు దయచేశి ప్రాయశ్చిత్త రూపంగ్గా యేమైనా చేయించ్చి వారిని పునీతుడుగా శాయతగ్గది. యీకార్యనిమిత్యం మన వకీలు త్రియంబక సంభాజిబావావారు శ్రీవారి సన్నిధానమంద్దు విజ్ఞాపనము చేస్తురు. ఆలాగున దయచేశి శాయతగ్గది."

4
కంపెనీదొర వ్రాసినది

"శ్రీమత్సమస్త సద్గుణ సవుజన్యశింద్దు శిరోమణిదేవబ్రాంహ్మణవేదపాలకులైన శ్రీమదఖండ్డిత లక్ష్మీ అలంకృతులైన రాజమాన్య రాజపూజిత మహారాజరాజశ్రీ పంత్తులవార్కి:—

మెస్తర్ బెయిన్ దుబాసి శన్కపల్లి రంగ్గనాయకులు దణ్నములు బెట్టి శాయంగ్గల విన్నపములు. మేమున్ను విశంబ్బినామసం|| పంగ్గని నెల 2 తేది స్తిరవాసరములవర్కు —త్మయొక్క ఆశీర్వాదం వల్లను త్రిశిరపురము (తిరుచినాపల్లి)లో క్షేమం. త్మయొక్క కుశాలీ నామ నిరంత్తరం దయవుంచ్చి నిరూపం వ్రాయించ్చి పంపింస్తూ రావలెను. త|| త్మవద్ద శెలవుపుచ్చోక నిన్న వుదయాన త్రిశిరపురం చేరినాము. మాదొరవద్దవున్న అరకార సుబ్బయ్య త్మయొక్క ప్రాపున జీవనం చాయవలెనని దొరవెంబ్బడిని పోక శెలవు పుచ్చోక యిచ్చటనే నిలిచెను. దొరంన్ను యీయననిమిత్యం చాలా చెప్పిపోయినాడు. కాబట్టి త్మకు మనవి చేసుకుంన్నాను. యీయ్న మంచ్చివాడు. పనిబాటల యంద్దు జాగ్రత కలిగివుండ్డును. నాయంద్దు చాలా దయవుంచ్చి యీయ్నకు త్మప్రాపున అన్నంకల్గచేసి సంరక్షణచేసేటట్టు దయచేసి నడిపించ్చవలసినది. నేను సార్వదాత్మయొక్క శ్రేయస్కరం కోరుతూ వున్నాను. త్మకు మిక్కిలిన్ని వుపదలించ్చి వ్రాయ పనిలేదుగదా. అచ్చటి శుభోదయములకుంన్ను యిచ్చటనేనదుచుకోగలంద్దుల్కు నిరూపం వ్రాయించి పంప్పించే దయశాయవలెను. యిదేదంణ్నములు విన్నపత్రం తప్పులు క్షమింప్పవలశినది. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ."

5
ఇంకొక వుత్తరం

"శ్రీమతు సకలగుణసంపన్నులైన రా|| రాజపూజితులగు రాజశ్రీ బచ్చన్నపంత్తుల (మంత్రి) గార్కి,—

మెస్తర్ బోన్సువారు సలాం. నేనున్ను చెన్నపట్నములోను సుఖం. మీయొక్క సకలశుభసంత్తోషాతిశయములను వ్రాయించ్చి అంప్పించటం దయశాయవలె. త|| మొన్నటిదినం మీపని నిమిత్యం వ్రాసి అంప్పించ్చిన జాబుకు బదులుకాబట్టి రా|| రామానాయనివారిని పిల్వనంప్పించ్చి మాజాబులోని మతలపు అడ్డితెలుసుకుంట్టె ఆయ్న మీకు విశదపరుచును. మహారాజువార్కి నా అనేకసలాములు చెప్పవలెను. మార్చినెల ౯ తేది ౧౭౭౯ సం||."

6
మిషనరీదొర వుత్తరం

"శ్రీమత్సమస్తసద్గుణ సౌజన్యమేరు ధైర్యసాగర గాంభీర్య నయవినయ వుదారదాక్షిణ్య స్నేహపరిపూర్ణాఖండలక్ష్మీ ప్రసన్న అవ్యాజపరోపకార నిరత బహుకుటుంబ్బాధార రాజమాన్యరాజపూజిత మహారాజరాజశ్రీ నృశింహ్మవ్రాజపంత్తుస్వామివారి సముఖానకు,—

శే|| దామోదర పద్మనాభయ కృతానేక్క నమస్కారములు. యీ ఆశ్వీజ బ|| ౧౦ భానువాసరంవర్కు త్రిశిరపురంలో క్షేమం. త్మ నిరంత్తర సాంమ్రాజ్య విభవాతిశయముల్కు దయచేశి వ్రాయించ్చ తగ్గది. మాధొరమెస్తరుపాల్లువారు చిన్నవాంణ్లను నాగూరిలో వుంచ్చి రావలెనని పైనమైత్వరగా వచ్చినంద్ను మహారాజరాజశ్రీ మహారాజువారి భేటీకి వచ్చేటంద్కు యుక్తపడకవుండ్డెనని వ్రాయమనిరి. ఆవైనం చిత్తగించ్చగలది. భాగవతపురం అనే గ్రామంలో క్షేము కొం తప్సితులు శుద్ధక్రయాన్కి తీశినంద్లుల్లో ఆగ్రామంవారు

దురాగతాలు చేస్తున్నారు. అందుకు దయచేశి తాకీదు శేయించ్చవలశినది. సర్వజ్ఞులున్ను విశేషంగ్గా వ్రాసుకోవలశినది యేమివున్నది. యిచ్చట కాగలంద్లుకున్ను త్మశుభోదయములున్ను వ్రాయించ్చి పంప్పించ్చేటట్టుగా దయశాయవలెను. యిదే అనేక నమస్కారములు.

7

ఒకవేశ్య వ్రాసినది

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకులయ్ని మహారాజ ఛత్రపతి వారి పాదపద్మములకు పుష్పగంధ కస్తూరిపంన్నీరు పరిమళాదుల చాత పూజ చాయబడినషువంట్టి పాదపద్మములకు,—

వింన్నపములు శేవకురాలు వెంక్కటరాఘువు నిరంత్తరమున్ను అనేక సాష్టాంగ్గదంణ్నములుబెట్టి శాయంగ్గల విజ్ఞాపనములు॥ తర్వా॥ సముఖానను శలవుతీస్కుని కటాక్షవీక్షణం చొప్పునను యిల్లు ప్రవేశించ్చినాము. సముఖమున శలవుతీస్కుని బయలుతేరిన నాటనుంచ్చి దివ్యపాదార వింద్దములమీద అచంచ్చల ప్రతిభక్తి జ్ఞానమేకాని యితరము లేదు. అది అట్లావుండ్డగా సముఖమునచేస్నిషువంటి మేలుంన్ను ఆదరణానుంన్ను యిది నాశెరీరం వున్నమట్టుకు మరవవలశ్నిది లేదు. అది యెట్లాగంట్టె చంద్రుంణ్ని యడబాశ్ని కలువలు యేరీత్ను వుండ్డునో అటువలెనే సూర్యుంణ్ని యడబాశ్ని కమలములు యేరీతున వుండ్డునో అటుంపలెనే దీనత్వాంన్ని జెంద్ది వుంన్నాను. ఇంతటికింన్ని తమ పాదారవింద్ద దర్శనంవల్లను నాకు స్కలపాపవిమోచనం అయినది. అక్కడనుంచ్చి వచ్చిననాటనుంచ్చి సముఖమంద్దున కొలువు మనస్సుకు కోరుతుంన్నానుగాని మరివఖటి లేదు. యేదినాన్కు అయ్ని శీఘ్రముగ సముఖమంద్ను శావ చాయగలంద్దులకు వచ్చి చేరుతుంన్నాను. పదివేలకోట్ల దంణ్నములు.

సీ. వుండ్డుండ్డి యేమేమొ వూరకె చింత్తింత్తు
          చింత్తించ్చినాలోనె చింన్నబోదు
     చింన్నబోయి యొకింత్త శేపుతెలివిగ నుంద్దు
          తెలివివ్యాళను మింమ్మ తలపువచ్చు
తలచినంత్తనె వచ్చి నిలచినట్లనె తోచు
          తోచినే దిగ్గున లేచి జూతు
జూచివేగమె శారజూచి కౌంగిట గృత్తు
          గృచ్చి కౌంగిటలేక వెచ్చనొత్తు
వెచ్చనొర్చియు తపియింత్తు వెశలనింత్తు
సఖుల గద్దింత్తు తెగువ యోచన తలంత్తు
నీదు మనసెంత్తు అంత్త నంన్నియు శమింత్తు
భవ్యగుణహారి వేణగోపాల శౌరి.

8

పుదుచేరీ నవాబుజాబు

"మహామతు అవాలిమర్త బతువవుకతు ఐమాలీ మంజులతు మలాజు మెహరుబాౝ మొకర్రం మొకలీసాౝ మహారాజ అమర శింహ్మరాజే సల్లమల్లాహుతాలా.

మేమునంన్ను ఖుషీని వుంన్నాము. మీఖుశాలినామాహమేశా వ్రాయించ్చి పంప్పింస్తూ రావలెను. త॥ విలాయితీహుకుం ప్రకారం పుదుచేరి వగయిరా యీప్రదేశాలను ఫ్రాంసువారి తాలూకాల్కు మంమ్మను. గవ్రునరుహోదా మొకర్రరుచేశి రవాణా చేశినారు గన్కు యిక్కడ దాఖలు అయినాము. పూర్వాపూర్వాంనుంచ్చి ఫ్రాంసు సర్కార్కుంన్ను త్మ సంస్థానానకుంన్ను నడుచుకొని వస్తూవున్న దోస్తియత్తిపాకు దినేదినే మాదినములయంద్దు అధిక అభివృధి కాగలంద్లుకు మావల్లనయ్ని ప్రయత్నములుచేసి మీస్నేహం సంప్పాదించ్చవలెనని మామనస్సున పూర్తిగావుంన్నది. త్మ అంతఃకరణలోనుంన్ను అదేమేరకు వుంన్నదనే అభిప్రాయం మాకు ముందుగా వుంన్న గవునరు వారి వుత్తరప్రత్యుత్తరాల వల్లను మాకు బాగా తెలిశి అధిక సంతోషంగావుంన్న మొదలయ్ని అభిప్రాయములు శేతురాయలు త్మకు తెలిపించ్చును గన్కు జ్యాదా వ్రాయగలది యేమి వుంన్నది. హమేషామీఖయిరా ఫీయతు సమాచారంలు వినకోరివుంన్నాము. ఖాతీర్కు తేవలెను.

* * *

అమృతాంజనము
సకలవిధములగునొప్పులకును సంజీవివంటిది
వెల సీసా 1-కి 0-10-0. అన్నిచోట్లను దొరకును

జగత్తులోని భావపరిణామము

గాడేపల్లి సూర్యనారాయణ శర్మగారు

'యుగేష్వావర్తమానేషు ధర్మోప్యావర్తతే పునః' యను స్మృతివచన మొకటి ధారాళముగా మనపూర్వులచే నిర్వచింపఁబడినది. కాలము దొర్లుచు ధర్మమునుగూడ దొర్లించుననుట దీనిభావము. సృష్టినుండి నేఁటివఱకు మానవుఁడు కొన్ని హేతువాదముల మూలముననునమ్మకములవలనను జ్ఞానమలవఱచుకొనుచున్నాఁడు. ఒక్కొక్క వస్తుతత్వముయొక్క జ్ఞానములోఁతునకుఁ జొచ్చినకొలఁది నావస్తువుఁ గూర్చిన యభిప్రాయము మాఱవచ్చును. భూగోళాది సమస్తగోళములకు గ్రహములకు నక్షత్రములకు నిలయమగు నీబ్రహ్మాండభాండ మనుక్షణము సృష్టిస్థితిలయములకుఁ గారణమై నిత్యపరిణామ మందుచున్నదని తజ్ఞులు నిర్వచించుచున్నారు. అట్లే మానవునిభావముకూడఁ బరిణామ మొందుచున్నదేమో విమర్శించిచూచెదము గాక!

మునుమున్న విజ్ఞానముగూర్చిన భావ మెట్టిపరిణామమున కాకరమైనదో యనిన:—ప్రకృతికంతకు మూలాధారమైన మొదటివ్యక్తి యేదియో యది జగత్తుసృష్టించునాఁడే సమస్తవిజ్ఞానము మొదటి మానవున కర్పించియుండె నను భావమొకటి దాదాపు ఇప్పటివఱకు విజృంభించియున్నది. కాని ఈభావ మట్లనేయుండలేక యనేకభౌతికశాస్త్రములయొత్తిడి మెత్తగిలి సాగి యిప్పటికిని విజ్ఞానమభివృద్ధినొందుట కవకాశమున్నదని కొన్ని నాళ్లు, సృష్టిచూచిన నాఁటిమానవుఁడు జంతుసమానుఁడట, నేఁటివాఁడు నాఁటివానికంటె నెన్నోమడుంగులు జ్ఞానసంపాదన చేసియున్నాఁడని, కొన్ని నాళ్లును ద్యోతకమగుచున్నది. మొత్తముమీఁద విజ్ఞానభావపరిణామము స్పష్టముగాఁ గనఁబడుచున్నది.

దేవునిగూర్చియు నిట్లేయభిప్రాయము. ఆదినుండి తుదివఱకు నొక్కవిధముగ నుండక కాలానుసరణముగఁ గలగుండువడుచున్నదనుట సూక్ష్మముగనే తెలిసికొనవచ్చును. కాలప్రవాహమున కాదినుండియు నంటికొని వెంటాడించుచున్న గ్రంథరాజము వేదముకదా! అందు మొదట మానవుఁడు తనకు దృష్టిగోచరమైన ప్రతివిచిత్రభూతము నొకదేవతగా భావించి యట్టివన్నిటిని తనయభ్యుదయమునకై సాయపడుమని ప్రాథేయపూర్వకముగ స్తుతించుటయే కనంబడును. అట్టిది క్రమముగ మారి యామానవాతీతభూతజాతమున కంతకు ప్రభూతమైన యొకమహావ్యక్తి వానినన్నిటిని సక్రమముగా నిగ్రహానుగ్రహసమర్థతతో నిర్వహింపగల్గి వెలయుచుండవలెననియు, నట్టివ్యక్తియే దేవుఁడు, వాని నారాధించిన చాలు చిల్లరచిన్న దేవతలకై తడవులాడ నవసరములేదను భావమొకటి ప్రబలినట్లు నిదర్శనములు కలవు. అదియు శాశ్వతముగ నిలిచియుండజాలక "దేవుఁడనువాఁడొకచోటనేయుండి యంతబ్రహ్మాండమును బాలించుట యసంభవము. అనంతవిశ్వవ్యాప్తి నాతఁ డనంతుఁడై యుండవలెను. సర్వాంతర్యామి సర్వశక్తివంతుడై విజృంభింపవలెను" అను భావము లేకత్తినంతనే యదియు నట్లే చాలకాలముండఁజాలక "దేవుడను పురుషశబ్దమవసరములేదు. శుద్ధ బుద్ధముక్తస్వరూపమగు బ్రహ్మపదార్థమే యనిర్వాచ్యముగ నింత విశ్వముగ బరిణమించి తాను సర్వాంతర్యామియై సర్వశక్తిమంతమై యనంతమై యున్నదనుటయే సిద్ధాంతము" అను భావముగాఁ బరిణమించినది. ఇదిమాత్రము నిలబడగల్గినదా? లేదులేదు. "ఆబ్రహ్మపదార్థమే నేను నేనే యీవిశ్వస్వరూపమును. నాకంటెభిన్నమైన వస్తు వీవిశ్వమున లేదు. నేనే అనిర్వాచ్యముగ నన్నావరించి, మాయయను నజ్ఞానవశమున నన్నుఁ గింవిజ్ఞుఁడనుగా భావించుకొనుచున్నాను గాని నేనే సర్వజ్ఞుఁడను. నేనిప్పుడే యజ్ఞానముఁబోఁగొట్టుకొని ముక్తినొంది యాబ్రహ్మపదార్థమైపోవుదును. నేనొకవ్యక్తికి చేమోడ్ప నవసరములేదు. నాకు చేమోడ్చుట కింకొక వ్యక్తియే లేదు" అను భావము గాఢముగ నిప్పుడు విచ్చలవిడిగఁ జెలరేఁగుచున్నది. "దేవతలు, దేవుఁడు, సర్వజ్ఞుఁడు, బ్రహ్మపదార్థము క్రమంబుగా 'నేనై 'యెట్లు పరిణమించినవో చూచినతరువాత ధర్మముఁగూర్చియు, దత్తుల్యముగనే యూహింపవచ్చును. శత్రుసంహారము ధర్మము. దుష్టశిక్షణము ధర్మము. ఆహారమునకై జంతుసంహారము ధర్మము. దండోపాయము అంతిమోపాయమైనను ధర్మమే! అనునవి, క్రమముగా మాఱి హింసధర్మము కాదు, అహింసయే పరమధర్మము; శత్రువునైన క్షమించి యాతఁడొనర్చిన యకృత్యములకుఁ దానేశాంతియుతముగ బాధలందుట పరమధర్మము; దుష్టునైనను ప్రబోధించి పునీతునొనర్చుటయే పరమధర్మము; ఆహారమునకై యననేల! అజ్ఞానకృతముగనొనర్చిన జీవహింసయు శాపభూయిష్ఠమే. కావున దనవలెనే యందఱను అన్ని జీవములను ప్రేమించుట పరమధర్మము; అను భావములుగా స్పష్టముగా మారిపోయినవి. ధర్మము వెనువెంటనే నీతియు మాఱిపోవలసినదే. ధర్మమునకు నీతికి నట్టి యవినాభావసంబంధమున్నది. కావున నైతికభావపరిణామమునకు వేఱె నిదర్శనము లవసరములేదు. నీతిధర్మములతోఁ బుణ్యపాపములు బరువెత్తవలసినవి. ధర్మాధర్మములకు బుణ్యపాపములు ఫలములే కావునఁ బ్రత్యేకవివరణము కోరవు. కావున నవి వదలి యితరసాంఘికభావము లెట్లు మారజొచ్చినవో కనుగొందము.

సృష్ట్యాదినున్న మొదటిమానవుఁడు ఒంటరియై స్వేచ్ఛగా నొకస్త్రీవ్యక్తినైన వెంట దగిలించుకొనక యవసరము వచ్చినప్పుడు సమీపించిన వ్యక్తులను వస్తువుల నుపయోగించుకొనుచు సుఖపడెనని మనమూహింపవచ్చును. అట్టివాఁడిట్లో కొన్ని నాళ్లకు ఒక్కస్త్రీనిమాత్రము తనకత్యవసరముగానే బరిగ్రహించియుండవలెను. అంతటితో సంతానము

గలిగి తనకుటుంబ మను సాంఘిక భావ మేర్పడియుండవలెను. మానవజాతి పెరిగినకొలది మానవకుటుంబములు గుమిగూడి గుంపులుగూడి కొన్నాళ్లు తిరిగి తిరిగి యింకఁ దిరుగలేక యొకవాసయోగ్యమగు నివాసస్థలమున బల్లెలు, గ్రామములు కట్టుకొని కొన్నాళ్లు జీవించుటలో సాంఘికధర్మము-తద్భావము విజృంభించియో సంకుచించియో పరిణామ మొంది యుండవలెను. పదేసికుటుంబములా గుమిగూడి కలసి మెలసి యుండుటలోకంటె లక్షలకొలంది కుటుంబము లొక్కచో సఖ్యభావమున మెలంగుటలో నెన్నోవిధముల సాంఘికభావము పెంపొందక తప్పదు. ఎంతో సహనగుణము స్వార్థత్యాగము ఒంటరిగా నున్నప్పుడుకంటె లక్షలకొద్దిగ మిగూడిన గొప్పజనసమూహమున నెల్లప్పుడు బ్రదుకునప్పుడు పొందియుండవలసియున్నది. విశాలమగు మైదానముండదు. స్వేచ్ఛ లేదు. స్వచ్ఛందవిహారము కూడదు. తనసౌఖ్యమే యగ్రగణ్యముగ నెంచరాదు. నలుగురితో సంతోషింపవలెను. సంతపించవలెను. సంచరింపవలెను. తుదకు చావవలెను. అప్పటికి నిప్పటికి మానవుడు తన సాంఘికజీవనమునం దెంతటి మార్పుచెందినాఁడో కనుగొనినచో నాశ్చర్యము కలుగక మానదు. ఇదియింతటితోఁ బోయినదా? పల్లెమీదనున్న యభిమానము తననాడంతయు బ్రసరింపవలసివచ్చినది. తుదకు తనదేశములోనివారెల్లరు తనవారని యభిమాన ముదయించినది. ఇతరదేశీయుడన్నతోడనే యీర్ష్యకలిగినది. ఒకరిదేశ మొకరాక్రమింపఁ బేరాశ పుట్టినది. ఘోరసంగ్రామములలో లక్షలకొలఁది ప్రజలు తోడిమానవులకొఱకు తమ దేశాభిమానముఁ బురస్కరించుకొని ప్రాణములు విడిచి జీవితములఁ దుదముట్టించుకొనునంతటి తీవ్రపరిణామము సాంఘిక భావమునఁ బొడసూపినది. ఇదిమాత్రము శాశ్వతముగ నుండఁగలదా!! అప్పుడే యొకమూలనుండి మానవుఁడు "ఓహో వలదు వలదు. క్రూరదేశాభిమానపురస్సరముగ నొండొరుల కుత్తుకలఁ గఱకఱ నఱికికొని రక్తప్రవాహము వెల్లువలై పారించుట వలదు! వలదు; ఏదేశవాసులైన మానవులే. బ్రహ్మాండభాండములోని యణురూపములగు మీరందఱు సమానులే! సోదరులే! ఒక్కరే! వేఱుగారు! రండు, రండు. అన్యోన్యభ్రాతృభావమున బ్రదుకుఁడు. వలదీయుద్ధములు. వలదీభీషణభాషణములు" అని విశ్వమానవసౌభ్రాతృత్వ మాపాదించుచు నుద్ఘోషించుచున్నాఁడు. కావున సాంఘికభావము సహితము దైవభావమువలెనే బ్రహ్మాండమంతయు నలముకొని సంపూర్ణప్రేమస్వరూపమై కొన్నినాళ్లకైన మానవకళ్యాణమునకుఁ దోడ్పడకమానదు.

ఇంకఁ గొన్ని యితరవిషయములందు మానవుఁడు భావపరిణామ మొందించుకొనక యూరకున్నాఁడా? భాషావిషయములోఁ గవిత్వాది కళలలో శాస్త్రములలో సమస్తవిషయములందును తనభావప్రణాళికల తారుమారొనర్చుకొని పూర్వునకు నిప్పటికి నేమాత్రము పోలికలేకుండఁ జేసికొనియెను. వేదకాలపునాఁటిపూర్వమునకై మనము పోకుండ మనకు సప్తపురుషాంతరములకుఁ బూర్వమున్న మనవృద్ధప్రపితామహుని కడకు మన మేమాయచేతనో వర్ణింప నేఁగఁగల్గినచో మనుముందువచ్చు చిక్కుమాట వానికి మనవానిమాటలు మనకుఁ దెలియదు. ఆతఁడు కేవలము తుఱుకమిశ్రావుచేసి సంస్కృతములో పాదిగి యచ్చతెనుఁగులో నదిమి యాంధ్రపుముక్కలు మనకందింపఁబోవును. మన మాయాంధ్రమునే యింగ్లీషులో గలిపి సంస్కృతముతో మేదాయించి తెనుఁగు తారుమారొనర్చి యాంధ్రమే మాయనుకొనునట్లు వానితోఁ బ్రసంగింపఁజూతుము. అంతటితో వానిమాట మనకు మనమాట వానికి తెలియక కొట్టుమిట్టాడవలసిచ్చును. పోనిండు; భావములైన సమీకరించునేమో? మన వేషము,మనవైఖరి, మనమర్యాద వానికెంతమాత్రము నచ్చక యాతఁ డొకవేళ కోపోద్రేకమున "ఛీ! ఛీ! నీవు నాకు మునిమనుమఁడవా! కావు, కావు; పో! పో!" యని తూలనాడనైన నాడఁగలఁడు. ఇఁక వేదకాలమునాఁటి మానవునిసమీపించెదమని యెట్లు సాహసింపగలము? వేదకాలమానవుఁడు మనల మనుజులఁగానైన యంగీకరింపఁడు. మనల నొకజాతిద్విపాత్తులగునేమో యని శంకింప మొదలిడును. లేక భాషావ్యవహారములందు నాతనికి మనకెంతమాత్రము సమన్వయము లేదు. భారద్వాజసగోత్రీకుఁడగు నేను మామూలపురుషుఁడు కడు మన్నింపఁడాయని భారద్వాజమహర్షి యున్న పురాతనకాల ప్రవాహప్రారంభస్థాన మధిరోహించి దర్శించునంతనే యాతఁడు నన్ను "నీవేజాతిజంతువవు" అని సంస్కృతముననో ప్రాకృతముననో ప్రశ్నించును. "నేను నీమునిమనుమఁడను, నీవంశములోనివాఁడనే,నన్ను మఱచిపోతివా?" యని తెనుఁగులో జాగ్రతగా మఱియితరాన్యదేశీయసంసర్గము లేకుండ జవాబిచ్చినను ఆతఁడయ్యది దివ్యదృష్టిదివ్యజ్ఞానము లేనిదే గ్రహింపఁజాలఁడు. ఆపంచగడ్డములు, ఆపుట్టగోచీ, ఆయాజానులంబదీర్ఘబాహువులు, ఆపొడవు, ఆబింకము,ఆపొంకము నాకుఁగన్నులుమిఱుమిట్లు గొలుపును. నాహ్రస్వరూపము,నాగోఁగుడు మొగము, వడలునొడలు, చిడిముడి నడుములు ఆతనికసహ్యము గొలుపును. ఇట్టి యాశాభంగమునకు నాఁటినేఁటి భావపరిణామమే కారణమని నిర్విణ్ణుఁడనై చక్కరావలసినదే!

శాస్త్రీయములగు సంగతులు, నిట్టే పరిపూర్ణభావపరిణామము లందినవని చూపి చెప్పవచ్చును.

పూర్వ మచలమై తనచుట్టునే సమస్తగ్రహముల నక్షత్రములఁ బ్రదక్షిణ మొనర్పించుకొన్న భూమికి నేఁడు గిరగిర తనచుట్టు తానే ప్రదక్షిణ మొనర్పవలసిన దురవస్థలోనికి దిగినది. ప్రళయసమయమందైన పూర్వము ద్వాదశార్కునకంటె నెక్కుడు లేకుండనుండ నిప్పుడు "ప్రతినక్షత్రము బహుదూరమున నుండుటచే మినుకుమినుకు రనుచున్నది. కాని యదియు నొకసూర్యుఁడే. వేయివేల అనంతకోటిసూర్యులు నిశ్చయముగానున్నారని" మానవుడు స్వశక్తిచేత జూడఁగల్గుచున్నాఁడు.

పూర్వము స్థావరములై నిర్జీవములైన పర్వతాదికములు సహితమిప్పుడు సజీవములై పెరుగుట, విరుగుట, తెరుగుట,తిరుగుట,యొరుగుట మొదలగు సమస్తజీవైక్యలక్షణములఁ బొడసూపి మానవునకద్భుతముగొల్పుచున్నవి. శాఖాహారము జీవహింసగాదని పూర్వము, పాపము, మనబుషు లంగీకరింప నిప్పటి కావృక్షలతాదికము లన్నియు నవరసోల్బణములై కొట్టిననేడ్చి, తిట్టినఁదిట్టి, పాడిననాడి, మేపిన, మెచ్చి, పెంచిన విశ్వసించి, యితర జంగమజంతువులతో నననేల? మానవులతో సమానముగా జీవకళఁ గుఱిపించుచున్నవి.

మానవుఁడు క్రమముగాఁ బరిశ్రమయొనర్చి, వృక్షలతాశిలాదికముల భావప్రపంచమంతయు గ్రహించి, వాటితో ధారాళముగా మాట్లాడి ప్రేమించి విశ్వసౌభ్రాతృత్వ పరమావధియొక్క కొట్టకొన కెక్కఁగలఁడను సూచన లిప్పుడే కనంబడుచున్నవి. జీవహింస, కాదని శాఖాహారమభ్యసించిన బుషిపుంగవుడు నేఁడునీరపానమో,వాయుభక్షణమో, యంతకంటె నహింసామార్గము పట్టవలెనన్న హఠయోగములోని రేచకమాత్రమున జీవితాంతమునఱకు నిలిచిపోవలసినవాఁ డగుచున్నాఁడు. లేడిమాంసముతో పితృతర్పణమొనర్చిన వేదకాలపుబ్రాహ్మణులకును, మినుపగారెలతో తండ్రిశ్రాద్ధము శ్రోత్రియముగా సాగించుచున్న యిప్పటి బ్రాహ్మణులకును, వాయువుకూడ నొల్లఁజాలని రేపటి యహింసావ్రత

దీక్షాపరతంత్రునకును, వ్యత్యాస మెంత యుండఁగలదో యిట భావపరిణామ మెంతగాఢముగనున్నదో సూక్ష్మముగనే గ్రహింపవచ్చును.

“ఈగ్రామములు నావి. నాసంస్థానమిది. ఇది నాయైశ్వర్యము. పదేసిరూప్యములిచ్చి నాస్వంతమనుజులుగాఁ జేసికొన్న యీ పదిలక్షల సైనికులు నాగ్రామసంపాదనకై నాసంపత్ప్రవృద్ధికై నా సంతాపము తీర్చుటకై యెదుటివారిప్రాణము లపహరించుచుఁ దమప్రాణము లర్పింపఁగలరు. నాకేమికొదువ” యనుకొని జీవింపఁగ్గిన రాజిప్పుడునున్నాఁడు. ఈతఁ డిప్పుడు సమస్తప్రజలకు తనరాజ్య మర్పించి చేతులు ముడుచుకొని వినయపాశమువర్లించుకొనుచు వారిచ్చిన మనోవృత్తిఁ గుడుచుచు నొకమూల నొదిగియున్నాఁడు. ఇప్పుడు రాజెవఁడు? ప్రజలచే నెన్నుకొనఁబడి ప్రజలయనుమతితోమాత్రమే పాలింతునని వాగ్దాన మొనర్చిన సభాపతియే కదా యిప్పటిరాజు? తన యిచ్చవచ్చినట్లు ఒక నిమిషమైన నీసభాపతి నడువఁగలఁడా? ఈతఁ డొకగ్రహస్థితినిబట్టి ప్రజానురాగము సంపాదించిన సామాన్యమానవకోటిలోనివాఁడేనా? వీని పదవి యెన్నాళ్లు? అయిదువత్సరములే కాదా యీతనివైభవము? ఈవిధముగ రాజు మనుజ రేణువులలో దాఁగి బ్రదుకవలసినవాఁడైనాఁడు. కోటీశ్వరుని గతి యేమగుచున్నది? పేదవారల నోళ్ల మన్నుగొట్టి లిప్తమాత్రమునఁ బదికోట్లకుఁ బడగలెత్తిన లక్ష్మీపుత్రున కిప్పుడు అవస్థ యేమో చూచితిరా? ఆతఁడు స్వకుటుంబభరణమునకు వలసిన యొక పెద్ద మొత్తము ఖర్చుపెట్టుకొనుటకుమాత్రమే యర్హుఁడట. మిగతధనమంతయు దేశధనాగారమున జేరవలసినదేనట. వానికి ధర్మవడ్డీమాత్రము గిట్టునట. ధనము సంపాదించుచుండవలెనట. కాని దమ్మిడీ తనయిచ్చవచ్చినట్లు ఖర్చుపెట్టుటకు హక్కులేదట. ఇంతటితోఁ బోక దేశములోఁ గల ప్రజలెల్లరు నొక్కకుటుంబములోనివారే యట. సమిష్టికుటుంబముకూడనఁట. గ్రుడ్డి కుంటి మొదలగు ననాథులెల్లరు దేశపరిపాలకసంస్థవలన బోషింపఁబడవలసినవారేనట. కూర్చుండి తినుటకు ఎవ్వనికిని సాధ్యము కాదట. నేర్చుకొన్న విద్యవలననో అలవర్చుకొన్న పరిశ్రమకౌశలముమునవో, దేవుఁడిచ్చిన బాహుబల ముపయోగించియో యెల్లరు కష్టించి జీవింపవలసినదే నట. ఇంతకంటె చిత్రమేమన, దేశములో నవతరించిన చంటిబిడ్డలెల్లరు దేశపాలకసంస్థయొక్క పోషణాభయము చెందవలెనట. ఏబిడ్డకు చనుబాలు తక్కువ కాగూడదట. తక్కువైన వెంటనే యాగ్రామపాలనాధికారితో మనవిచేసినచో నాతఁడే చచ్చినట్లు పాలు సప్లై చేయునట. ఇట్లు మానవుని భావమెంతటి పరిణామమొందుచున్నదో యింక నెంత నొందఁగలదో యొకించుక విలోకించినచో గుండె లఱచేత నిడుకొని నిర్భరాశ్చర్య మందవలసినదే ! !.

ఓహో మానవశ్రేష్ఠా! ఏమి యెంతపనిచేయఁగల్గుచున్నావు. ప్రకృతి యొసంగిన చిన్నబుద్ధి కాలప్రవాహమున గడిగి కడిగి విఘ్నశిలాఫలకముల నూరి నూరి, స్వభావస్నేహమున మెఱుఁగు వెట్టి పెట్టి యెంతటి భావపరిణామ మెందించుకొంటివి? దేవునిఁ దీసిపారవైచి నీవే దేవుఁడననుచున్నావు. బ్రహ్మాండమంతయుఁ బ్రాకుచున్నావు. భూమిని,నిమిషమున నొక వేయిమైళ్లు పరువెత్తఁగలవు. జలములోను జలముపైని జలచరముకంటె వేగముగ నిర్బాధకముగఁ బోగలవు. వాయుమండలము దాటి విహంగమమైనావు. పంచభూతములనుఁ బిడికిటఁబట్టి యిచ్చవచ్చినట్లు ద్రిప్పుకొనుచున్నావు. భూగోళములో నామూలనుండి యీమూలకు లిప్తలో వినఁబడునట్లు బొబ్బవెట్టకలవు. సంగీతము వినిపింపఁగలవు. నీస్వస్వరూపము శాశ్వతముగ ఛాయారూపమున నుంచఁగలవు. కుజాదిగోళములలోని జీవరాసులకు కబురంపఁగలవు. సృష్టికి ప్రతిసృష్టియొనర్పఁగలిగి బ్రహ్మదేవునపహాస్య మొనర్చుచున్నావు. పూర్వముకంటె నిప్పుడెన్నిరెట్లు పెరిగినావు! ఓహో నీవేదేవుఁడవనుచున్నావు. అనుటతో నూరకొనక విశ్వమంతయు నీప్రేమ నీశక్తి నీప్రభ ప్రసరింపజేయుటకు మొదలిడినావు. “భళీ! భళీ! నీకింక నీసమస్తబ్రహ్మాండభాండము నర్పించి నేను నీలో లీనముకాకతప్ప” దని భగవంతుఁడు సహితము అబ్బురపడవలసినవాఁడై యుండవలెను. అంతటిపరిణామము జగత్కల్యాణమున కవసరమా లేక యిదియంతయు బ్రళయకారణమాయని మాత్రము సందేహము పొడముచున్నది. పూర్వమానవునందు నింకను భక్తిగల యమాయకుఁడిట్టిదంతయు జగత్ప్రళయసూచనలని భయపడకమానఁడు. కాని పరిశీలనకౌశల్యమున్న తత్వవేత్తమాత్ర మిట్టి ప్రభూతపరిణామ మంతయు జగత్తుయొక్క ముఖ్యలక్షణమేయని గ్రహింపఁగలఁడు. ‘ఏకమేవాద్వితీయం బ్రహ్మ, సర్వంఖల్విదం బ్రహ్మ, సోహం బ్రహ్మ’ మొదలగు ఘనవాక్యము లుచ్చరింపఁగ్గిన పూర్వమానవశ్రేష్ఠుఁ డిదియంతయుఁ దన మహాదూరదర్శిత్వబలమునఁ జూచియే యిట్టిసత్యములు నిర్వచించినాఁడని మన మూహింపవచ్చును. ఇంత మహాసంచలనము – ఇంతపరిపూర్ణ భావపరిణామము ప్రపంచము నెక్కడకు లాగుచున్నదో కనఁబడుట లేదా? ఇదియంతయుఁ బైసత్యముల సంపూర్ణానుభవ వేదికకై పరువిడుచున్నది. ప్రతిశాస్త్రము, ప్రతిభావపరిణామము ప్రపంచక మంతయు నొక్కటనియు సర్వశక్తులు సర్వవస్తువులు, వేయునేల? యణువుమొదలు మహత్తువఱకుఁగల యనంతవిశ్వమంతయు నొక్క మహావ్యక్తిస్వరూప మని తెలియఁబఱుచుచున్నది. ఈపరిణామము ప్రకృతిలక్షణము కావున జరుగక తప్పదు. విశ్వసాయుజ్యమునకై గుటిపడియుండిన భావపరిణామము జగత్కల్యాణమే యొనర్చును. ఇందు సంశయింపఁబని లేదు. ఈ పరిణామాంభోనిధి మహోత్తుంగతరంగడోలికలనుయ్యాలలూఁగుచు విలాసముగ మానవుఁడు ఆసకలకల్యాణగుణాకరుఁడైన విశ్వేశ్వరుని యాస్థానమాక్రమింపఁబోవుచున్నాఁడు. వానితో జగమంతయు నాతావునకేపోక మానదు. వెనుకాడి, వెఱ్ఱిసందేహములను సుడిగుండములఁ జిక్కికొన్నవారు సహితము కాలప్రవాహవేగమున కెప్పుడో యాసుడిగుండముల పరిభ్రమణవలయముల దాటి కొంతయాలస్యమైనను ముందుఁబోవుచున్న మానవాగ్రణివెంటఁబడి గమ్యస్థానముఁ జేరితీరును. ఈ పరిణామవ్యవస్థ కెదురీఁదుట దుస్తరము. అపాయముకూడను. కావున వివేకముగల భారతీయులును బరిణామడోలికల నధిరోహించి. సర్వాంతర్యామియైన విశ్వేశ్వర దర్శనాభిలాష నలవఱచుకొనుట, మేలుకొని, వెనుకాడి వెఱ్ఱిశంకాపంకములఁ గ్రుంకుచుండుట, మంచిది కాదు. ఇంతకుఁ బ్రకృతిలక్షణమేయైన భావపరిణామాంతర్గత మహాశక్తి యెంతటి మందునైన నావరించి లేవనెత్తి యయ్యుత్తుంగ తరంగముల కెక్కింపకమానదు.

ఆంధ్రపత్రిక - ఉగాదిసంచికలు

సత్తెనపల్లి హనుమంతరావు గారు

తెలుగునాటియం దుద్భవించి, అస్తమించి వ్యాప్తియందున్న పత్రికలన్నిటిలో నెన్నికగన్నది ఆంధ్రపత్రిక. ఆంధ్రపత్రిక కీలకనామసంవత్సర భాద్రపద శు ౧౨ బుధవారమునాడు బొంబయినగరమునం దవతరించినది. పత్రికాభివృద్ధికి పత్రికాధిపతుల యితర యోగ్యతలతోపాటు అమృతాంజనమును సాయమొనర్చినది. ఆంధ్రుల రాజకీయ, జాతీయ, సాంఘిక సారస్వతోన్నతుల గన్పరచిన ఆంధ్రపత్రిక కాధారభూతమగు నమృతాంజనము నిజముగ నాంధ్రుల యజ్ఞాన ధ్వంసమునకు అమృతాంజనమే. ఆంధ్రపత్రికాతత్త్వమును గ్రహించుటకుగాని, విశదీకరించుటకుగాని నేన నర్హుడనైనను, ఆంధ్రపత్రికల యభివృద్ధిపై నాకుగల యభిలాషయే నన్నీ పత్రికాచరిత్రను స్థూలదృష్టిని వ్రాయ ప్రేరేచినది. ఆకృతిలోనేమి?- విషయబాహుళ్యములోనేమి?- ఔదార్యమునుజూపుటచేతనే, ఆంధ్రపత్రిక విరివిగ చదువరుల నారంభమునందే యాకర్షించినది. ఆంధ్రపత్రికాపఠనమునకై గ్రాహకులెక్కువగ మూగుటకు స్వల్పచందాగూడ తోడైనది. ప్రథమమున ఆంధ్రవారపత్రికచందా రు౨-౨-౦లు. ఈస్వల్పచందాకుతోడు చిత్రపటసంశోభితమును, వివిధవ్యాసవిరాజితమును, సర్వాంగసుందరమును, అద్భుతోపయోగప్రదమును, ఆకర్షణీయమును, అమూల్యమునునగు ఉగాదిసంచిక చందాదారులకు ఉచితము. ఇంతచౌకగ లభించిన, పత్రికను గొనువారి కేమితక్కువ? అప్పటికప్పుడే ఆంధ్రపత్రిక అందరకును పరిచయమైనది. పల్లెటూరిప్రజలు, పట్టణవాసులు, పండితులు, పామరులు, రైతులు, వర్తకులు, రాజకీయవేత్తలు వీరు వారననేల నందరును ఆంధ్రపత్రిక నాదరించినవారే. సామాన్యజనసౌకర్యమునకై అల్పమగు చందాను నిర్ణయించుటచేతను, చదువరుల స్వాంతము లలరించుటకై విశేష, విదేశవార్తలను, విపులవిషయములను విశదీకరించుటవలనను, విలువగల ఉగాదిసంచిక నుచితముగ చందాదారుల కొసగుటకు పత్రిక అధికవ్యయప్రయాసలకు లోనుగావలసివచ్చినది. ఆర్థికముగ ఆంధ్రపత్రిక కమృతాంజన మెంత యాధారమగుచున్నను, చందాను పత్రికాధిపతులు క్రమక్రమముగ హెచ్చుచేసినారు. అప్పటికేకాదు యిప్పటికైనను హెచ్చుచేసిన చందా యితరాంధ్రపత్రికల చందా లన్నిటికన్న తక్కువరేఁ !

ఈస్థితియందే ఆంధ్రావనీసమీపమునకు పత్రికను జేర్చుటకును, స్వీయముద్రణాలయమును సంపాదించుటకును పత్రికాధిపతులు కృషిసలిపినారు. వారికృషి సఫలమైనది. మదరాసునగర మాంధ్రేతరప్రాధాన్యము గలదైనను, ఆంధ్రుల కతి సన్నిహితసంబంధము గలదు. ఆంధ్రపత్రిక ప్రమాదీచసంవత్సరాంతమున మదరాసునగరమునునివాసమొనర్చుకొనినది. స్వకీయముద్రణాలయమును సంపాదించినది.

ఆంధ్రోద్యమము

తోడిదేశములగు వంగ మహారాష్ట్ర ఘూర్జరద్రావిడములతో బోల్చుకొనిన మనయాంధ్రదేశస్థితి వెను బడియున్నది. ఆంధ్రులు, ఆంధ్రభాష, ఆంధ్రదేశ గౌరవపోషణములకు మన యాంధ్రపత్రిక చాల సేవ యొనర్చినది. అందులకు ఫలముగ ప్రారంభింపబడినదే ఆంధ్రోద్యమము. ఆంధ్రోద్యమమున కీపత్రిక యొనర్చిన ప్రబోధ మమూల్యమైనది.. ఆంధ్రపత్రికాజననమె, ఆంధ్రపత్రికాకృషియె, ఆంధ్రోద్యమము నారంభించినదనుట అతిశయోక్తిగాదు. ఆంధ్రపత్రికాధిపతుల బోధనలచే నేమి, దేశీయుల సంతతపరిశ్రమచే నేమి, ఆంధ్రత్వమును భారతజాతీయమహాసభ గుర్తించినది. ప్రభుత్వపక్షమువారును క్రియలలో వెనుకాడినను, మాటలలో మన్నించినారు.

ఆంధ్రుల కనుదినమును ఆవశ్యకవిషయముల నవగాహ మొనర్పదగు ఆంధ్రదినపత్రిక లేనికొరతను ఆంధ్రపత్రికాధిపతులు గుర్తించినారు. ఇదివర కెందరో యత్నించి, ఆరంభించి. విఘ్నపరంపరలజిక్కినారు. అన్నిట అధోగతియందున్న దేశ ముద్ధరింపబడుటకు దినపత్రికావశ్యకతను గ్రహించిన వా రెంతకాలమోయుపేక్షింపలేదు. తమ సంకల్పమును దేశీయులకు చాటినారు. వారి సాయసంపదలను నేకరించినారు. ఆనందసంవత్సర చైత్ర శు ౬ నాడు ఆనందప్రదముగ ఆంధ్రదినపత్రికా ప్రచురణమారంభించినారు. ఆంగ్లభాష నెరుగని యాంధ్రులకు దినపత్రికాపఠన ప్రాప్తి కలిగినది. ఆంధ్రుల ప్రత్యేకవ్యక్తిత్వమును వెలువడినది. దైనికపత్రికామూలమున నాంధ్రదేశమం దొక నూతన తేజ ముదయించినది. మతసభలు, సాంఘికసభలు, భాషాసభలు, రాజకీయసభలు, గ్రంథాగారసభలు, విదేశవార్తలు ప్రభుత్వపు లోతుపాతులు సమస్తమును ఆంధ్రుల కవగాహము కాబడినది.

ఐరోపా మహాసంగ్రామము

ఈసమయముననే ప్రపంచశాంతిసముద్రము నల్లకల్లోల మొనర్చిన సంగ్రామ ఝంఝామారుతము ప్రచండతరముగ వీచినది. వీచికలు మనమదరాసురాజధానికిగూడ సోకినవి. ఈతరుణమున ఆంధ్రదినపత్రిక ప్రత్యక్షముగాని తపాలకుచేరి ఆంధ్రదేశమున లేదు. తపాలు సౌకర్యముగల ప్రతిపల్లెకును దినపత్రిక వ్యాపించినది. దినపత్రికా ప్రతులు వేనవేలు ముద్రించుటతో కార్యాలయము నిమగ్నమైనది. ఆదివారమునగూడ సంగ్రామవార్తల ప్రకటించినారు. ప్రత్యేక చందాదారులకేకాక ఆంధ్రపత్రికను కొనదలచువారికందరికిని రైలుస్టేషనులలోను, అంగళ్లలోను, ఆంగ్లపత్రికలతోపాటు విక్రయింపదగు నేర్పాటు లొనర్పబడినవి. యుద్ధక్షామమున చౌకగ పత్రికను ముద్రించుట దుష్కరమైనది. పాఠకలోకతృప్తికొఱకు విపుల విదేశవిశేషములన్యుద్ధవార్తలను

వ్యయప్రయాసలకులోనై క్రమముగ బ్రకటించుచు సంపాదకులుపత్రిక చందాను హెచ్చించినారు. పెరిగినచందాను సంతసముగ భరించి ద్విగుణీకృతోత్సాహముతో గ్రాహకు లెక్కువగ చేరి ఆంధ్రపత్రిక నాదరించిరి. నిత్యమును ఐరోపారణరంగమును కండ్లయెదుట జిత్రించినట్లు వర్ణించు పత్రికాధిపతుల లేఖినీప్రభావ మెంతయు బొగడదగినది. ప్రారంభమున ఆంధ్రదినపత్రిక చందా రు ౧౨ లు. దైవానుగ్రహమున యుద్ధాగ్ని చల్లబడినది; ఆపత్సమయమున ప్రభుత్వమువా రొనర్చిన వాగ్దానము లుత్సాహముతో నెరవేర్చుటకు మారుగ సంకుచితమొనర్ప యత్నించినారు. మరియు నిరంకుశపరిపాలనాస్త్రమును ప్రజలపై సంధింప బూనినారు.

మహాత్మాగాంధి - సహాయనిరాకరణము

ఆసమయముననే లోకోత్తర పురుషులగు గాంధిమహాత్ములు భారత రాజకీయరంగమున బ్రవేశించినారు. పాలకజాతిస్వార్థమును, పాలితుల అమాయకత్వమును విధ్వంసమొనర్ప సత్యాగ్రహమంత్రమును జపించినారు. అంతటిలో ప్రభుత్వముపై ప్రజలకుగల వ్యామోహాకిరణములన్నియు పటాపంచలైనవి. అందుకుఫలముగ పంజాబులో ప్రజలు పలుబాములకు లోనై ప్రఖ్యాతిని గనినారు. తరువాతనే అసహాయవాద మవతరించినది. ఆర్యావర్తము నట్టిట్టూగించిన యీయగాధగాథల నన్నిటిని ఆంధ్రదేశమున కతితీవ్రముగ వ్యాపింపజేసిన దాంధ్రపత్రికయె సుడీ! ఆంధ్రదినపత్రికాసందర్శనమహాభాగ్యమున ఆంగ్లభాషా పరిచయము లేని చాలమంది ఆంధ్రులిప్పుడు భారతరాజకీయముననేమి, ప్రభుత్వమోసములనేమి, ప్రపంచస్థితిగతులనేమి, తాము శల్యపరీక్షయొనర్చి గ్రహించుటయేకాక యితరుల కతిసుబోధకముగ బోధించుటకు తీర్ణులైనారు. అసహాయవాదము నాంధ్రలోకమున వ్యాపింపచేయుటతోపాటు ఆంధ్రపత్రిక భారతజాతీయమహాసభావ్యవహారముల నన్నిటిని పూసగ్రుచ్చినట్లు విశదీకరించుచున్నది. ప్రత్యేకమొకదినపత్రికయే ఆంధ్రుల కింతటి విజ్ఞానము ననుగ్రహించినప్పుడు పలుపత్రికలు ప్రచారముగల పాశ్చాత్యు లెంతటిధన్యులో? ఆంధ్రుల విజ్ఞానకోశమున ఆంధ్రపత్రిక చరాస్తి. చరాస్తి యెంతవెలగలదైనను స్థిరాస్థియు నవసరమేకద. అట్టివే ఉగాదిసంచికలు. ఈసంచిక లాంధ్రుల గ్రంథాగారముల, గృహముల, కరముల, నలంకరింపదగినవి. ఈసంచికలన్నిటి నొకపరిసింహావలోకన మొనర్చి యీవ్యాసమును ముగించుచున్నాను. ఆంధ్రవారపత్రిక నేటిచందా రు ౪-౮-౦ లు. దైనికపత్రిక చందా రు ౨౪ లు. ఆంధ్రపత్రికతోపాటు దేశాభివృద్ధికమూల్యసేవ నొనర్చు పత్రికల కన్నిటికిని నాకృతజ్ఞతను యిందుమూలముగ వెలిపుచ్చుటకు వ్యాసబాహుళ్యమున జంకితిని.

౧. సాధారణ సంవత్సరాది సంచిక

తెలుగుపత్రికలపక్షమున ప్రచురింపబడిన ప్రథమసంవత్సరాది సంచికయే యిది. ఈసంచికయందు బ్రిటిషు సామ్రాజ్యాధిపతులు, భారతస్వతంత్ర సంస్థానాధిపతులు, ఆంధ్రదేశమహారాజులు, రాజులు, రాష్ట్రీయగవర్నరులు, ప్రభుత్వోన్నతోద్యోగులు, భారతదేశ సేవాదురంధరులు, ఆంధ్రదేశాభిమానులు, కవులు, పండితులు, యోషిద్రత్నములు మున్నగువారు చిత్రింపబడినారు. మేలైన కాగితములపై ౧౨౪ చిత్రము లీసంచిక నలంకరించి తమ్ము దర్శించువారల తన్మయుల నొనర్చినది. ఆయుర్వేదమునుగూర్చియు, వాఙ్మయ మత సాంఘికములను గూర్చిన ౨౪౦ పుటల విద్వాంసుల వ్యాసములు గలవు.

౨. విరోధికృన్నామ సంవత్సరాదిసంచిక

గతసంచికలో ముద్రింపబడని స్వదేశ సంస్థానాధీశ్వరులు, ఆంధ్రజమీందారులు, భారతదేశనాయకులు, పుణ్యక్షేత్రములు, దేవాలయములు, గోపురములు మున్నగు ౨౧౦ చిత్రపటములును వివిధవిషయములపై ౬౦ వ్యాసములును గలవు. పెక్కురు విద్యాధికు లీవ్యాసముల రచించి ఆంధ్రావబోధ మొనర్ప సాయపడుచున్నారు.

౩. పరీధావి సంవత్సరాదిసంచిక

ఈ సంచికయందు ఏడవ ఎడ్వర్డు ప్రభువర్యుని కుటుంబముగలదు. ఢిల్లీదర్బారుప్రదర్శన మతిశ్లాఘనీయముగ బ్రదర్శింపబడెను. దర్బారునకు సంబంధించిన పటము లానందదాయకముగనున్నవి. దర్బారు దర్శనాగంతుకులగు మహారాజుల పటములు పెక్కులు గలవు. ఢిల్లీ పురాతనకట్టడములులు చూపబడెను. మొత్తమీసంచికలో ౧౬౩ చిత్రము లున్నవి. శ్రీపంచమజార్జి సార్వభౌముని రాజ్యాభిషేచనవర్ణనాదులనుగూర్చిన యనేకకవీశ్వరుల పద్యము లిందు గలవు. ఢిల్లీనగరవర్ణనమును, జార్జిచక్రవర్తి ఢిల్లీ పట్టాభిషేకోదంతమును, కొన్ని స్వదేశ సంస్థానాధీశులచరిత్రములును వ్రాయబడినవి. ఈసంచికలోని గొన్నివ్యాసములకు పత్రికాధిపతులు బహుమతు లొసగినారు. మనరాజధానిలోని ముఖ్యపట్టణముల జనసంఖ్యయును, తెనుగుమండలముల జనాభాయు నిందు గలవు. దీనిని దర్బారుసంచిక యనదగును.

౪. ప్రమాదీచ సంవత్సరాదిసంచిక

ఇందులో ఆంధ్రరాష్ట్రీయపట మొకటి వివిధవర్ణములతో చిత్రింపబడినది. ఆంధ్రోద్యమవ్యాప్తి కీపటమే పునాది. ఆంధ్రుల నుద్బోధించు దివ్యచిత్రము లెన్నియో కలవు. పుణ్యక్షేత్రముల దేవాలయముల గోపురముపటము లాంధ్రుల శిల్పవిద్యానైపుణ్యమును జాటుచున్నవి. హార్డింజిప్రభువర్యుని ఢిల్లీప్రవేశోత్సవపట మీసంచికముఖపత్రము నలంకరించినది. ఇన్నూరుపటము లీసంచికలో నున్నవి. ఇందులో వ్యాసములు తక్కువైనను రాజకీయసంబంధములు ౧౦ గలవనుటచే ఆంధ్రుల యభిరుచి మారుట తెలియగలదు. భాషావిషయికవ్యాసము లారుగలవు. మతసాంఘికసంబంధాదికము లిరువదియారుగలవు.

౫. ఆనంద సంవత్సరాదిసంచిక

ఇది ఆంధ్రపత్రికాస్వకీయ ముద్రణాలయమున మదరాసులో ముద్రింపబడినది. బొంబయి తత్వవివేచక ముద్రణాలయముయొక్క పనితనమునకిది యేమాత్రమును తీసిపోవుటలేదు. చెన్ననగరమున గల ముఖ్యభవనములును, ప్రభుత్వ మందిరములును, కళాశాలలును, దేవాలయములును, ఇందు ముద్రింపబడినవి. మదరాసు రాజధాని సంబంధించిన చిత్రములే యిందెక్కువగ నున్నవి. బొంబయి రాజ

ధాని కేల్కారు వంశీయులును విద్యాధికులును నగు ఐదుగు గక్కసెల్లెండ్రపటము లిందు గలవు. ఇందిరువురు వైద్యోద్యోగినులు; ఇరువురు బి. ఏ., లు; ఒక్కర్తు తన వల్ల విద్యా విశారదత్వమున భరతఖండమునేగాక ప్రపంచమునంతను విభ్రాంతిలో ముంచినది. పశ్చిమఖండ పరిపాలకుల పటములుగలవు. రవీంద్రకవిచంద్రుని రంగుల చిత్రపట మొకటి గలదు. ఆంధ్రోద్యమ వ్యాసములును, మహాపురుషులచరిత్రములును ౧౬ గలవు. మిగిలినవి మతభాషా సాంఘికములు. విలువగల ౨౫౦ పుటల వ్యాసము లీసంచిక నలరారుచున్నది.

౬. రాక్షస సంవత్సరాదిసంచిక

దీనిని సంగ్రామసంచిక యననగును. ఐరోపా మహాసంగ్రామమునకు సంబంధించిన చక్రవర్తుల, సేనానుల, సైన్యనివహముల, రణరంగముల, యుద్ధపరికరముల చిత్రము లత్యుత్తమరీతి జిత్రింపబడినవి. రణరంగములందున్న యుద్ధములో దగుల్కొన్న దేశపటములును, ఆంధ్రభాషలో కొన్నిగలవు. చిత్రపట సంగ్రహణమత్యధికవ్యయప్రయాససాధ్యమేయైనను, స్వీయదేశీయజనప్రబోధమున కాంధ్రపత్రికాధిపతుల ప్రయత్న మీరూపమున సాక్షాత్కరించినది. గోపాలకృష్ణగోఖ్లే రంగులచిత్రపట మిందుగలదు. నానాదేశ పతాకములరంగుల పటములును గలవు. ఈసంచికలోని ప్రథమవ్యాసములు ఐరోపా మహాసంగ్రామ చరిత్రాత్మకములు. ఈవ్యాసములలో (యుద్ధకారణములు) రాజ్యముల బలాబలములు, మున్నగునవి విమర్శింపబడినవి. యుద్ధములో దగుల్కొన్న కొన్నిరాజ్యములచరిత్రలు గలవు.

౭.నలసంవత్సరాదిసంచిక

ఈసంచికలో భారతజాతీయ సభాధ్యక్షులు, పెక్కండ్రచిత్రములున్నవి. పౌరాణికగాథలను, ఆంధ్రుల కళాకౌశలమును దెల్పు పటములుగూడ కొన్ని కల్పింపబడినవి. వ్యాయామప్రదర్శనములును, మల్లురును చూపబడిరి. ఐరోపారాణుల చిత్రములు, రంగుల దేశపటములు, యుద్ధసంబంధమగు చిత్రములు మొత్తము మున్నూరున్నవి. ఈసంచికలోని యేబదివ్యాసములలోను సగము ఆంధ్రులప్రత్యేకతను పురిగొల్పునవై యున్నవి. యుద్ధచరిత్రముగూడ యిం దుద్ధరింపబడినది.

౮. పింగళ సంవత్సరాదిసంచిక

ఈసంచికలో ఆంధ్రపత్రికాభవనమును, ముద్రణాలయమును, కార్యనిర్వాహకవర్గమును అలంకరింపబడినవి. జ్యోతిశ్శాస్త్ర సంబంధమగు రంగులపట మొకటిగలదు. రాక్షససంవత్సరాది సంచికలోవలెనే యుద్ధవీరులు యుద్ధపరికరములు, యుద్ధదేశములు యీసంచికలో గలవు. ఈమూడుసంచికల పరిచయము ఆంగ్లవిద్యావాసన నెరుగని ఆంధ్రులకు దేశచరిత్రజ్ఞాన మలవరచినది. ఇవిమూడు సాంగ్రామికాత్మకములే యైనను పత్రికాధిపతులు ఆంధ్రదేశమును, ఆంధ్ర దేశావశ్యకతను ఏమరక అవకాశముకొలది ఆంధ్రోత్తేజకచిత్రములును వ్యాసములను ప్రకటించియే యున్నారు.

౯. కాళయుక్తి సంవత్సరాదిసంచిక

జాతీయవర్గముతోపాటు చెన్నపురి బ్రాహ్మణేతరపక్షనాయకులపటములు నిందు ప్రకటింపబడినవి. దేశాభిమానులగు వైశ్య కులావతంసుల పటములుగూడ కొన్నిగలవు. యుద్ధసంఘటన చిత్రములిందును చూపబడినవి. ఆంధ్రోద్యమస్వరాజ్యతత్వము లిందెక్కువగ ప్రస్తావింపబడినవి. శేషించిన యుద్ధచరిత్రమును విశదీకరింపబడెను.

౧౦. సిద్ధాద్రి సంవత్సరాదిసంచిక

సంగ్రామసంధి సభాప్రతినిధులును, రాయబారులును, భారతరాజకీయసంస్కరణ సభాధ్యక్షులును, సభ్యులును చిత్రింపబడినారు. భారతదేశ స్వాతంత్ర్యసంపాదనార్థులై ఆంగ్లదేశమునకు వెడలిన భారతీయవివిధరాజకీయ పక్షనాయకుల చిత్రములుగలవు. ఆంధ్రవాఙ్మయ సాంఘిక సంస్కారప్రియులును, ప్రేరకులును, ఆంధ్రదేశ పితామహులును, మూలపురుషులు నగు వీరేశలింగముపంతులవారి చిత్రపటముగూడ నున్నది. రాజకీయవిషయకవ్యాసములే యీసంచికయం దధికముగ నున్నవి. మాంటుఫర్డు నివేదికమునుగూర్చిన చర్చ విశేషముగ గలదు. భరతఖండవైశాల్యమును జనసంఖ్యయు సామ్రాజ్య రాష్ట్రీయ శాసనసభా వివరములును, ఆంధ్రమండలముల రాజకీయజాతీయ స్థానికసభల వివరములు నిందుగలవు. ఆంధ్రదేశ గ్రథాంలయములపట్టిక గూడ గలదు.

౧౧. రౌద్రి సంవత్సరాది సంచిక

దేశహితైషిణులగు స్వార్థత్యాగులగు కొందరుమహనీయులచిత్రములతో నీసంచిక ముఖపత్ర మలంకరింపబడినది. సప్తమాంధ్ర సభలకు సంబంధించిన పటములును, అఖిలభారత గ్రంథాలయ ప్రదర్శన పటములును, ప్రభుత్వోద్యోగుల దేశీయనాయకుల చిత్రములు నిందు గలవు. ౧౯౧౯ వ సంవత్సరమున మదరాసు యూనివర్సిటీలో పట్టపరీక్షయందు నెగ్గిన యువతీమణుల చిత్రము లిందున్నవి. వాఙ్మయ రాజకీయవ్యాసములే పెక్కులుగలవు. గతసాలున ముద్రింపబడిన ఆంధ్రగ్రంథముల వివరణపట్టికయు నిందుగలదు.

౧౨. దుర్మతిసంవత్సరాదిసంచిక

లోకకల్యాణసంధానికులగు గాంధిమహాత్ములును, ఆయనసాధనసామగ్రియగు రాట్నములు మగ్గములు మున్నగునవి ఈసంచికాముఖపత్రచిత్రములు. పంజాబుదురంతములు యీసంచికలో ముద్రింపబడినవి. స్థానికరాష్ట్రప్రభుత్వవర్గపుపటములును గలవు. కీర్తిశేషులగు లోకమాన్యబాలగంగాధరునిపట మత్యంతాకర్షణీయముగ జిత్రింపబడినది. ఆయుర్వేదోద్ధారకులగు పండిత. డి. గోపాలాచార్యులవారి పట మిందున్నది. లోకమాన్యుని నిర్యాణమును గూర్చిన పలువురి కవుల విషాదగీతము లిందు గలవు. వివిధవిషయములనుగూర్చిన పెక్కువ్యాసములు నిందు గలవు.

౧3. దుందుభిసంవత్సరాదిసంచిక.

అహమ్మదాబాదులో జరిగిన జాతీయమహాసభామంటప, ఖాదీనగరము లిందు చిత్రితములు. శాంతస్వరూపులగు గాంధిమహాత్ముని శీలము ననుసరించిన దేశారాధకుల చిత్రము లిందెక్కువగ రచింపబడినవి.

వీరందరును ప్రభుత్వపుజయిల్ ఖానాల విందులు గుడిచినవారే! నిర్బంధములపాలై బందిఖానాల కేగుచున్న వారివేషములు త్యాగములుభరతవర్ష భావిభాగ్యోదయమునకు శుభచిహ్నములు. ఆంధ్రజాతీయకళాస్థాపకులును పోషకులు నగు. కీ. శే. కోపల్లె హనుమంతరావుగారి పటముగూడ నున్నది. తమపురుషులతోపాటు దేశస్వాతంత్ర్య సంపాదనార్థినులై దీక్షనహించిన మహిళామణులపటములును గలవు. స్వయంనిర్ణయసూత్రముల నుపదేశించునట్టియు, నిరాకరణవాదోత్సాహప్రతిపాదకములైనట్టియు వ్యాసములుగలవు. అహమ్మదాబాదుసభలో సవరింపబడిన దేశీయమహాజన సభాసంవిధానవివరణ మిందున్నది.

౧౪. రుధిరోద్గారిసంవత్సరాదిసంచిక

సత్యాగ్రహమంత్రబద్ధులై, శాంతగుణోపేతులై స్వాతంత్ర్యసత్యరక్షణ స్వాంతులైన అకాలీలు నిరంకుశోద్యోగులచే బడుచున్న కష్టపరంపర లిందు మున్ముందు చిత్రింపబడినవి. గయాక్షేత్రమునజరిగిన జాతీయమహాసభాభవనమంతయు విస్పష్టముగ చూపబడినది. సబర్మతీ ఆశ్రమపు పరిశ్రమ లిందున్నవి. భారతస్వరాజ్యవృక్షము, స్వరాజ్యసభలో మహాత్ముని ఉపదేశస్వరూపకల్పనపటము లత్యంత ముదావహములు. ఆదిమాంధ్రనాయకులపటములు కొన్ని యున్నవి. భారతీయుల నాందోళతరంగితుల నొనర్చు రాజకీయమే యిక్కాలమున ప్రధానముగ నున్నను, ఆంధ్రదేశావతరణ వ్యాసప్రకటన మీసంచిక యేమరలేదు. మేధానిధులచే వ్రాయబడ్డగద్యవ్యాసము లేమి, మృదుమధురధోరణిగల పద్యప్రసంగము లేమి ౧౩౦ గలవు.

౧౫. రక్తాక్షిసంవత్సరాదిసంచిక

భారతస్వరాజ్యసంపాదన దీక్షచే ప్రభుత్వనిర్బంధములపాలై నవసి విముక్తులైన, దేశీయులచే పరివేష్టింపబడినట్టియు, మృత్యుగహ్వరమునుండియు, నిరంకుశపాలనానిర్బంధమునుండియు, వెలువడిన గాంధిమహాత్ముని కృశించిన ఉత్తేజకరూప మీసంచికాముఖపత్రమున శోభించుచున్నది. సర్వజనకారుణ్యవిలసన మూర్తియగు నాతని మూర్తి వేరొకరంగలపటమున చిత్రింపబడినది. కలియుగవైకుంఠమువలె ప్రత్యక్షమైన కాకినాడకాంగ్రెస్ వివరములన్నియు, యీసంచికలో చిత్రింపబడినవి. ఆంధ్రపత్రికాజననము నేటితో ధన్యతనందినది. పదేండ్లనుండి అర్థింపబడుచున్న మహాగౌరవము, దేశీయమహాసభ కాహ్వానమొసగు మహాద్భాగ్యము ఆంధ్రుల కబ్బినది. కనుకనే ౩౮-వ దేశీయమహాసభాదృశ్యముల నన్నిటిని వివరముగ యీసంచిక చిత్రించినది. మూన్నాళ్లముఱిపెముతో ముగిసిన బ్రిటిష్ప్రభుత్వోద్యోగు లిందు గలరు. నాగపూరుస్వరాజ్యపతాకవిజృంభము లిందెన్నదగినచిత్రములు. అసహాయవాదవిజయచిహ్నములందిది అతీతదృశ్యము. గాంధిమహాత్ముని విమోచనచరిత్రతోబాటు మామూలుధోరణిని కొన్ని ముఖ్యవ్యాసములేగాక ౩౮-దేశీయమహాసభాధ్యక్షుల, ఆహ్వానకర్తల, ఉపన్యాసములు తీర్మానముల వివరము లిందున్నవి. ఖిలాపత్ సభోపన్యాసములు, తీర్మానములును గలవు. తదితరకాకినాడసభావృత్తాంతములు వర్ణనాతీతములు.

౧౬. క్రోధనసంవత్సరాదిసంచిక

ఇది ఆంధ్రపత్రికపదునారవఉగాదిసంచిక. ఇందులోని చిత్రపటములను దర్శించియు, వ్యాసములను పఠించియు ఆంధ్రు లిప్పుడిప్పుడె ఆనందించుచుందురు. ఈసంచికలన్నియు, ఆంధ్రసారస్వతమున, రాజకీయమున, చరిత్రమున, సాంఘికమున, అవి యివి యన నేల ఆంధ్రత్వనిరూపణమున కవసరమైన వసతులలో అతిశయము లేదు. ఇట్టి ఆవశ్యకతను దీర్చిన ఆంధ్రదేశారాధకుని, ఆంధ్రదేశబాంధవుని, శ్రీకాశీనాథుని నాగేశ్వరరావుపంతులవారు దేశోద్ధారకు లనుట సమంజసమే యగును. దేశోద్ధారక బిరుద మిట్టిత్యాగశీలుని, కార్యశూరుని నాశ్రయించుటచే శుద్ధివడసినది. ఈ బిరుదము నార్జించిన శ్రీపంతులవారి సునిశిత బుద్ధిని, కార్యనిర్వహణదీక్షను, శాంతస్వభావమును, ఔదార్యమూర్తిని, సంతతపరిశ్రమమును ఆదర్శముగ గైకొని ఆంధ్రులు కృతకృత్యు లయ్యెదరని నాయాశయము.

నాయాశ

గాటమా గ్రీష్మతాపాన బీటవారి
కారుచినుకుల జివచేరి కండపట్టి
కళుకుతొలినిగ్గు లోడెడు కారుటడవి
వేల్పువినువాఁకపాటల వితముఁ దెలుపు
చిన్ని సొన్నారిసెలయేటిమిన్నపొంత
బటువుటూడల కంబముల్ పాఁతి వటము
చలువపందిరుల్ దీర్చెడుస్థలములందు
పచ్చపట్టుపచ్చికశయ్య వఱలుచోట
పార్శ్వములఁ బూలనివ్వాళిఁ బట్ట లతలు
లలితనిశ్శబ్దసౌధాగ్రములను నిలిచి
సృష్టివైచిత్ర్యములను వీక్షించి మించి
కలఁక యెఱుఁగని బుద్ధితోఁ దెలివి తెలిసి
మాట తెఱుఁగనిముగ్ధతఁ బాటపాడి
యవ్యయానందమును బొంద నాశపడుదు.

—సుధానిధి

చిత్రముల వివరణము

అచ్యుత రామరాజుగారు, మీర్జా, నల్లపరాజు, తుని:— వీరుసుప్రసిద్ధాంధ్ర క్షత్రియులు. వీరిపూర్వులు గొప్ప శౌర్యవంతులు, పండితులు, కవులును. ప్రాచీనుల తేజోయశస్సులు వీరియందు మూర్తీభవించినట్లుండును. వీరు కడుసుందరపురుషులు. వీరికి సంస్కృతాంధ్రాంగ్ల పారసీకభాషలందపార పాండిత్యముగలదు. అతివాద మితవాదిత్వములు, దేశోద్ధరణాభిలాష వీరికి మెండు. వీరొకపుడు గాంధిగారడుగగా హఠాత్తుగ తమ రత్నాంగుళీయకమును తిలకునిధి కొసంగిన యుదార స్వభావులు. మఱియు కవిపండితపోషకులు. వీరిపై కవీశ్వరులల్లిన పద్యములు వేలకువేలుగలవు. వైద్యశాస్త్రమున నపారపాండిత్యము వీరికి గలదు. ప్రజోపకార విషయములపట్ల నిరతము ముందంజ వేయుచుండు వారు.

అప్పలనరసింహదేవుగారు, కోలా, రాజవైద్య:— వీరురాజమహేంద్రవరనివాసులు; ఆదిక్షత్రియులు; సుప్రసిద్ధాయుర్వేద వైద్యులు. ఘనులగు నాంగ్లవైద్యులు కుదుర్పజాలని, ఆమాశయవ్రణములు (   ), ఆంత్రికవ్యాధులు, బొల్లి, కుష్ఠు, క్షయ మొదలయిన అసాధ్యరోగములను శస్త్రాది ప్రయోగము లేకుండ సులభముగా స్వస్థపఱుపగల మేధావంతులు. 14 సంవత్సరములనుండి స్వసంఘ సంస్కర్తలై ఆదిక్షత్రియ పత్రికను నడుపుచున్నారు. ఆయుర్వేదమహాసభలు మున్నగు వానియందు పాల్గొనుచుందురు. బీదలయెడ దయగలిగి ఉచితముగ ఆరోగ్యవిద్యాదానములకై పాటుపడుచుందురు. వీరుజాతీయ వాదులు.

ఆంధ్రసేవాసంఘము:— 38, ఫెయిరీవీధి, రంగూను. బీదవారలయందు విద్య, జ్ఞానము, దేశభక్తి, నీతి మున్నగువానిని వ్యాపింపజేయుటకుగాను ఈసంఘము 1923వ సంవత్సరమున స్థాపింపబడినది. సభ్యులును, సంఘాభిమానులును ఇచ్చుచందాలవలనను, దీపావళిసమ్మేళనలవలనను చేకూరుధనమున నీసంఘము బందరు ఆంధ్రజాతీయ కళాశాలకును, వరదల నిధులకును సహాయముగావించుచున్నది. దీనపోషక సమాజమువారి రాత్రి పాఠశాలయొకటి నడుచుచున్నది. దినపాఠశాలలును గలవు. గ్రంథాలయమున 800 తెలుగు ఇంగ్లీషుపుస్తకములు గలవు. ఇంగ్లీషు, తెలుగు, దినవార మాసపత్రికలు, సుప్రసిద్ధములైనవి, వచ్చుచున్నవి.

గాంధీ హిందీమందిరము, గుంటూరు:— ఈ మందిరమును శ్రీకన్యకాపరమేశ్వరీ విద్యాలయమందలి హిందీ విద్యార్థులు స్థాపించిరి. ఆంధ్రదేశములో నిది మొట్టమొదటి హిందీ గ్రంథాలయము.

చలమయ్యగారు(కుడివైపు) ప్రసాదరావుగారు(ఎడమవైపు) శ్రీపురనేని,(బాలసరస్వతులు).— కృష్ణాజిల్లా అంగలూరు గ్రామవాస్తవ్యులు. పిన్నవయసువారు. సహాయ నిరాకరణావలంబకులు. సంస్కృతాంధ్రాంగ్ల భాషాపరిచయమును ఆంధ్రకవితాధోరణియు వీరికిగలదు.

చిట్టెయ్యగారు, బోడ:— వీరి నివాసస్థానము బర్మాదేశమునందలి రంగూనుపట్టణమున సిరియం అనుప్రదేశము. వీరు జాతీయవాదులు ఖద్దరుప్రచారకులు. గొప్ప ఆదిమాంధ్రనాయకులు. సిరియం రామమోహన గ్రంథాలయమునకు కార్యదర్శులు. వీరు కావించుచున్న దేశసేవ యెన్నదగినది.

చిదంబరశాస్త్రిగారు, పిసుపాటి:— వీరిస్వగ్రామము గుంటూరుజిల్లా వంగవోలు. వైదికకుటుంబమున కనకాంబా సీతారామ ఘనులకు జన్మించిన వీరి కుభయభాషా వైదుష్యముగలదు. అనేక సంస్థానములయందు శతాష్టావధానాశుకవిత్వముల గావించి బిరుదములను గాంచి ఖ్యాతినార్జించిరి. కాశీసనాతన ధర్మమహాసభలో కావ్యకలానిధి బిరుదమును, అనంతశయన మహారాజాస్థానములో స్వర్ణ వీరసింహకంకణ బహుమానమును బడసిరి. ప్రస్తుతము మైసూరు మహారాజాస్థాన విద్వత్పదవి నలంకరించియున్నారు. సహృదయహృదయంగమముగా వీరిరువది గ్రంథములవఱకును రచియించియున్నారు.

జానకిరామయ్యగారు, దివాన్ బహదర్, యెల్లేపెద్ది:— వీరిజన్మస్థానము తెనాలితాలూకా పెదపూడియను గ్రామము. 1854వ సంవత్సరమున జన్మించి వీరు ఆంగ్లవిద్య నభ్యసించి 1874వ సంవత్సరమున బందరున న్యాయవాదివృత్తి నవలంబించి గొప్పకీర్తిని గాంచిరి. 1883లో డిస్ట్రిక్టుమున్సిఫ్ పదవినిబడసి 1903వ సంవత్సరమున సబ్జడ్జిఅయి, తర్వాతమూడేండ్లకు జిల్లాజడ్జిపదవిని గుంటూరున గాంచిరి. ఆంధ్రులలో నీపదవిని పొందినవారిలో వీరు ప్రథములు. హిందూధర్మశాస్త్రమున వీరుమిగుల సమర్థులని కీర్తిగాంచిరి. వీరు నిష్పక్షపాతబుద్ధితో న్యాయమును బరిపాలించుచుండిరి. 1909వ సంవత్సరమున నుద్యోగమునుండి విశ్రాంతిగైకొని బెజవాడ తమనివాసముగా నేర్పరుచుకొని పెక్కురు విద్యార్థులకు ధనసహాయమును గావించుచుండిరి. కాకినాడలో బీదలకొక వసతిగృహమును గట్టించిరి. వేదశాస్త్రములయందు వీరికి గలపరిచయముచేతను, అభిమానముచేతను ఏఁటేట దసరారోజులలో శాస్త్రవిద్యాసంపన్నుల ననేకులను బరీక్షించి బహూకరించుచుండెడివారు. ఆయుర్వేదమునను వీరికభిరుచికలదు. జీవితులైయున్నంతకాల ముదారులై శాశ్వతకీర్తినిగడించి 1921వ సంవత్సరమున కీర్తిశేషులైరి.

తిమ్మరాజ కవిగారు, వడ్డాది, కీ. శే.:— వీరు సుకృతి సంవత్సరమున జనించి పింగళసంవత్సరమున కీర్తిశేషులయిరి. దాక్షారా

మము చెంతనున్న దొడ్డమపేటయను వేగాయమ్మపేట వీరినివాసస్థానము. వీరుభయభాషాపాండిత్యముగల్గి ఆంధ్రమున శ్రీరామావతారము మొదలగు కొన్ని గ్రంథములను, పాటలను రచియించినారు. వీరు బ్రహ్మశ్రీ వడ్డాది సుబ్బారాయకవీశ్వరుని తాతతో బుట్టినవారు.

దాలెం నాయడు, మెండ:—గంజాం జిల్లా పర్లాకిమిడి తాలూకా సారవకోటముఠాభద్రిగ్రామము వీరినివాసము, 1839 సంవత్సరము జూన్ 15 తేది వెలమకులమున వీరుజన్మించిరి. స్వల్పభూస్థితితో వీరు జీవయాత్రను ప్రారంభించిరి. ఆగ్రామమునకు తాను అధికారియై యేబదిసంవత్సరములు గడపిరి. 400 ఎకరములభూమిని గడించిరి. శివవిష్ణ్వాలయముల రెంటిని కట్టించిరి. తటాకములు త్రవ్వించిరి. అన్నవస్త్రదానములుచేసిరి. కడుధార్మికులు. తీర్థయాత్రలు పెక్కుగావించిరి. కడపట 15 సంవత్సరములు పండితగోష్ఠిని భగవన్నామస్మరణ కావించుచు 1924 సంవత్సరమున కీర్తిశేషులైరి.

నరసింహచౌదరిగారు, నూతులపాటి, శతశిల్పి:— వీరు శిల్పకళాప్రవీణులు. వీరినివాసస్థానము గుంటూరు. వీరుశిల్పాశ్రమము నొకదానిని స్థాపించిరి. భారతజాతీయవిజ్ఞానము ననుసరించి ప్రతిమలను నిర్మించుచుందురు. గుంటూరు పురవాసులు దేశభక్త శ్రీకొండావెంకటప్పయ్యగారు మొదలగు నాంధ్రప్రముఖులు వీరికళానైపుణ్యమును మెచ్చుకొనిరి.

నారాయణరావుగారు, బి.ఏ., బి.యల్., యఱ్ఱమిల్లి:- వీరు నరసాపూరు నందలి సుప్రసిద్ధన్యాయవాదులలో నొకరు. వీరు మిగులనుదారులు, పరోపకారపరాయణులు, భాషాభిమానులును. వీరు చెన్నపురి హిందూయువతీశరణాలయ పోషణమునకు ద్రవ్యరూపసాహాయ్యము నొనర్చిరి. వీరు గవర్నమెంటు అగ్రికల్చరల్ కంపెనీ లిమిటెడ్ (నరసాపురము) కొరకుగాను రాజాంగము వారియొద్దనుండి 1500 యకరముల భూమిని సంపాదించి ఆకంపెనీజయప్రదముగా నడుచుటకు మూలాధారభూతులైరి. పైలరుహైస్కూలు విషయమున మిగుల పాటుపడి ద్రవ్యమును స్వయముగనొసంగియు నితరులవలన ప్రోగుచేసియు నదిస్థిరముగ నెలకొనునట్లు చేసిరి. పెక్కురు విద్యార్థులవిద్యాభివృద్ధికి వీరియౌదార్యము ప్రధానకారణమయ్యెను. ఈఛాయాచిత్రమును సి. జే. రావుగారు తీసిరి.

పుత్రసత్యం శర్మగారు, మారెళ్లపూడి:—గోదావరి జిల్లా పెదబ్రహ్మదేవము వీరినివాసస్థలము. వీరు అసహాయోద్యమ ప్రచారకులు; జాతీయపతాకాది గ్రంథకర్తలును వీరు. శ్రీరాజేశ్వర పుస్తక భాండాగారమును స్థాపించి తామే దానికి కార్యదర్శులుగానున్నారు.

మాణిక్యారావు సంస్థానాధీశులు

౧. శ్రీరాజామాణిక్యారావు జంగన్నారాయణంబహద్దరువారు: వీరు ప్రజానురంజకులగు ప్రభువులు, (1835.1870). వీరికాలమందె (1844)కప్పముకట్టలేదను కారణమున జమీందారిని ఆంగ్లులు తీసికొనిరి.

౨. శ్రీరాజామాణిక్యారావు వెంకటగోపాలరాయణం బహద్దరువారు(1870-83): మాణిక్యారావువంశమాణిక్యము. ధాతకఱవప్పుడు మూడేండ్లవఱకు నిరంతరాన్నదానమొనర్చి ఖ్యాతిగాంచిన మహాదాత. అఖండక్షాత్రగుణసంపన్నులు. మొసలివేటయందును అశ్వారోహణమందును మిగులచతురులు.

౩. శ్రీరాజామాణిక్యారావు వెంకటమార్కండేయరావు బహద్దరువారు(1902): వీరుచిఱుతతనమందె గతించిరి.

౪. శ్రీరాజా మాణిక్యారావు వెంకట హయగ్రీవరావు బహద్దరు జమీందారువారు. వీరు ప్రస్తుతమాణిక్యారావు (రాచూరు) సంస్థానాధీశులు ఉదారాశయ సంపన్నులు. దేశాభిమానులు.

ఆర్. యం. (రామమూర్తిమణి) పాత్రో:—వీరు గంజాముజిల్లాలో ఇచ్ఛాపురమున డాక్టరుగానున్నారు. వీరువైద్యమున నీమండలమున మిగుల ప్రఖ్యాతినిగాంచిరి. ఉదారస్వభావముగలవారు. ఈమండలమున వీరమూల్యమైన దేశసేవ కావించుచున్నారు. వీరునేత్రచికిత్సయందును సమర్థులు.

రామయ్యశ్రేష్ఠిగారు, పసుమర్తి (కీ. శే.):—వీరు ఏలూరు పురనివాసులగు వైశ్యశిఖామణులు. ధర్మగుణముగలవారు. ఏలూరు గాంధిజాతీయ మహావిద్యాలయమునకు 1501-0-3 ఉచితముగానొసగిరి. అచ్చటి అన్నవస్త్రవైద్యవిద్యాదానసమాజములకు 500-0-0ఇచ్చి, ధర్మకర్తలైరి. ఇంకను పెక్కుధర్మకార్యములొనరించిరి. ఇతరజాతీయోద్యమములకును ధనసహాయము పలుమారుగావించిరి. ఖద్దరు ప్రచారమునకు మిగుల తోడ్పడిరి. వీరు ౬౩ సంవత్సరములు జీవించి రక్తాక్షి మాఘ బ ౧ నాడు కీర్తిశేషులైరి.

రామాబాయమ్మగారు, గుమ్మిడిదల:—ఈమె 1923-వ సంవత్సరము జూనునెల తే 8 దిన కాకినాడపురమున హిందీ బాలికాపాఠశాలను స్థాపించి తామే బాలికలకు పాధ్యాయినిగానున్నారు. ఈపాఠశాలకు సంబంధించినచిత్రములుకొన్ని యీసంచికయందును, రక్తాక్షిసంచిక (200 పుట) యందునుగలవు.

లక్ష్మీదేవమ్మగారు, శాఖమూరి, (కీ. శే.):-ఈమె కీ. శే. శాఖమూరి వెంకటప్పయ్యగారి ధర్మపత్ని. గుంటూరు కమ్మవిద్యార్థులు నివసించుటకు ఇరువదివేల రూప్యములవెచ్చించి ఒకదివ్యభవనమును గట్టించి ఉచితముగ నొసగెను.

రాధాబాయమ్మగారు, చిఱుమామిళ్ల:—ఈమె శ్రీశాఖమూరి లక్ష్మీదేవమ్మగారిపుత్రిక. చిఱుమామిళ్ల భానుప్రసాదనాయుడుగారిసతీమణి. కడుధార్మికురాలు. గుంటూరు కమ్మవిద్యార్థి వసతిగృహమునకు 20 ఎకరములును, గుంటూరు అన్నదానసమాజమునకు 20

ఎకరములును తమ్ము అనాదినుండి కనిపెట్టుకొనియున్న సేవకులకు 20 ఎకరములును. భూదానమొసగిరి.

లక్ష్మీనారాయణగారు, పాలావర్ఝుల:—వీరిస్వగ్రామము నరసాపురము. వీరుతొలుత కొంతకాలము టైలర్ ఉన్నతపాఠశాలయందుపాధ్యాయులుగానుండిరి. పిదప కలకత్తాకువెళ్లి అచ్చట సాధనాశ్రమమున బ్రాహ్మధర్మమును స్వీకరించి రాజమహేంద్రవరమునను, బందరునను బ్రాహ్మమతప్రచారకులుగానుండిరి. ఇపుడునరసాపురముననున్నారు. ఇచట బ్రహ్మజ్ఞానమునుగూర్చి ఉపన్యాసముల నిచ్చుచున్నారు. వీరివయస్సు 60 సంవత్సరములు. బ్రహ్మజిజ్ఞాస, బ్రహ్మధర్మవ్యాఖ్యానము, మహమ్మదు జీవితము అను మూడుగ్రంథములను వంగభాషనుండి ఆంధ్రీకరించిరి.

లింగరాజకవిగారు, పేరాల:—వీరిజీవితకాలము 2-11-1963 మొదలు 18-8-24 వఱకు. వీరాంధ్రాంగ్లభాషావిదులు. వీరుపాధ్యాయవృత్తితో శరీరయాత్రచేయుచుండిరి. కొన్ని నాటకములను, శతకములను, చిల్లరపద్యములను తెలుగునరచియించి భాషాసేవకావించిరి. అవి యముద్రితములు.

విశ్వపతిశాస్త్రిగారు (ససుమర్తి):—వీరు కాకినాడపురవాసులు. దేశభక్తి దైవభక్తి పరాయణులు. శ్రీరామసప్తాహాది పుణ్యకార్యకరణప్రియులు. భక్తిరసమొలుకునట్లు హరికథా కాలక్షేపమును గావించుటయందు గడునిపుణులు.

వెంకటకృష్ణారావుపంతులుగారు, పాలకోడేటి, యమ్. బి. బి. యస్:— వీరిజన్మస్థానము కృష్ణాజిల్లా ఎర్నగూడెము తాలూకాలోని దేవరపల్లెగ్రామము. వీరు 1889వ సంవత్సరమున జన్మించిరి. వీరువైద్యవిద్యా పట్టభద్రులై 6,7, సంవత్సరములు మెడికలు కాలేజి (చెన్నపురి)లో ఫిజియాలజీ ప్రధాన సహాయాధ్యాపకులుగానుండిరి. ప్రస్తుతము క్రొత్తగా గవర్నమెంటువారు స్థాపించిన ఆయుర్వేదకళాశాలయందు ఫిజియాలజి, అనాటమి ప్రధానోపాధ్యాయులుగానున్నారు. వీరుమెడికల్ ఎగ్జామినేషన్‌బోర్డులో మెంబరుగానుండిరి. గవర్నమెంటు టెక్నికల్ (వృక్ష,ఆరోగ్య, శారీరశాస్త్ర)పరీక్షల బోర్డుకు చేరుమెనుగానున్నారు. ఆంగ్లాయుర్వేద వైద్యములందు మిగుల సమర్థులు. వీరికి చిత్రవిద్యయందును నేర్పుగలదు. వీరిచిత్రములను గొనియాడుచు ఆర్ట్సు ఎగ్జిబిషన్‌వారు యోగ్యతాపత్రమునొసగియున్నారు.

వెంకట నరసింహారావుగారు, చెలికాని, ఆంధ్రసాహిత్య సరస్వతి, కావ్యనిధి, విద్యాభూషణ:—పిఠాపురమునకు చేరువనున్న లక్ష్మీనరసాపురము వీరినివాసస్థలము. వీరు పద్మనాయకవంశజులు. ఎర్నగూడెము, గోరీపట్టణము ఎస్టేట్లకు జమీదారులు. శ్రీ కావ్యనిధి, తత్త్వవిశారద, చెలికాని లచ్చారావుగారి యన్నకుమారులు. ఆంధ్రాంగ్లములయందు వీరికిమంచిప్రవేశముకలదు. ఆంధ్రకవితాధారకలదు. వీరుకొన్ని గద్యపద్యగ్రంథములను రచియించినారు. దైవభక్తిధర్మచింతగలవారు.

భాష్యకార్లురావుగారు, చేమకూర:—గొప్పచిత్రకారులు. ఈతని చిత్తరువులు గొప్పవ్యక్తిత్వమును కనుబరచును. ఈతని చిత్తరువులయొన్నికగన్నవి. ఈతనివయస్సు 29వత్సరములు. ఈతనిచిత్తరువులు రెండు బ్రిటీషుసామ్రాజ్య ప్రదర్శనము(వెంబ్లీ) యందు ప్రదర్శింపబడెను. అందొకటి కనేడియన్ దేశీయ ప్రదర్శనమునకు నవీన భారతీయ చిత్రకళాచిహ్నముగ గొంపోబడెను. ఈతడు నిర్వివాదముగా రూపపటములు చిత్రించువాడు.

యీక్రిందివీతనిచే చిత్రింపబడినవాటియందు ముఖ్యమైనవి.

1. లోకమాన్య తిలకు మహనీయుని రూపపటము. (1921 రాజమండ్రి మ్యునిసిపల్ మ్యూజియం); 2. మహాత్మాగాంధిగారియొక్క రూపపటము (1922); 3. భగవదన్వేషణము (గోపికలు 1922), వెంబ్లీయందు ప్రదర్శింపబడెను; 4. సనారీశ్వరపటము (పార్వతీ పరమేశ్వరులు), 1923 వెంబ్లీయందు ప్రదర్శింపబడెను; 5. శకుంతలాదుష్యంతులపునస్సమావేశము. (1924) క్రొత్తది. 6. అనంతునియందులీనము. (In Tune with the Infinite)

వెంకటరత్నంగారు వరదా:—వీరు చిత్రకారులువంశపారంపర్యముగానలవడినది వీరికీ చిత్రవిద్య. వీరుమదరాసు చిత్రకళాప్రదర్శనములయందనేకమార్లు బహుమతుల బడసినవారు. వీరిచిత్రమొకటివెంబ్లీ ప్రదర్శనములో ప్రదర్శింపబడి కనేడియన్ జాతీయ ప్రదర్శనమునకు గొంపోబడినది. ఏకరూపపటములందును చిత్రనైపుణ్యమునందును వీరు ప్రఖ్యాతిగాంచిరి. వీరి చిత్తరువులలో కొన్ని :

(1) విష్ణు (1923)-బహుమతి బడసినది. (2) నటరాజ (వెంబ్లీలో ప్రదర్శింపబడినది); (3) వారణాశిరాజు; (4) కైలాసనాథుడు.

వెంకటసుబ్బారావుగారు, పళ్లె:— వీరు గుంటూరుపురవాసులు, మధ్వబ్రాహ్మణులు. సువర్ణముఖిమొదలైన వచనగ్రంథములను, దుర్యోధనపరాభవము మొదలైననాటకములను రచించి యథాశక్తిని భాషాసేవ గావించిరి.

వేంకటరమణయ్యచౌదరి, సోంపల్లి:—వీరి నివాసస్థానము అనంతపురమండలమునందలి ఉరవకొండ ఫిర్కాలోని మోపిడిగ్రామము. వీరు కమ్మకులజులు; వయస్సు ౩౫ సంవత్సరములు. అసహాయోద్యమము నవలంబించి ప్రభుత్వోద్యోగమునుమానుకొని కాంగ్రెసు ఖాదీప్రచారము నత్యుత్సాహముతో జేయుచున్నారు.

వేంకటరామశాస్త్రిగారు, వేదుల:— కృష్ణాజిల్లా, తణుకుతాలూకా మంచిలిగ్రామము వీరి నివాసస్థానము. వీరితండ్రిసుబ్రహ్మణ్యశాస్త్రి. వయస్సు 50 సంవత్సరములు. వీరికి గణితవిద్యయం

దద్భుతకౌశలముగలదు. గంటలకొలది లెక్కలేనికాగితములను చెరచియు సరిగఫలితములు తేలని యెట్టిచిక్కులెక్కలకైనను మనోగణితమున శీఘ్రకాలమున ఫలితమును దెల్పగలరు. గొప్పగొప్ప జ్యోతిశ్శాస్త్ర విద్వాంసులు, ఇతరప్రముఖులును వీరి సామర్థ్యమునకు మెచ్చుకొని యోగ్యతాపత్రికల నొసగియున్నారు.

శర్మసోదరులు:—విశాఖపట్టణంజిల్లా చీపురుపల్లితాలూకా గరుసుబిల్లిగ్రామము వీరి నివాసస్థానము. వీరి యింటిపేరుచిట్టూరువారు. కాశ్యపసగోత్రోద్భవులు. ఆఱువేల నియోగిబ్రాహ్మణులు. కొండలరాయశర్మపుత్రులు. కడుజిఱుతవయసువారలు. వీరిలో జ్యేష్ఠుడగు వేంకట వేణుగోపాలశర్మ ఫిడేలు వాద్యమునను, కనిష్ఠుడగు వేంకట కామేశ్వరశర్మ వీణాగాత్రగానములను గడుగుశలురు. వీరు ప్రస్తుతము చెన్నపురియందున్నారు. తమ నిరుపమాన మృదుమధుర గానసుధాలహరియందిచటి పౌరుల పలుమారు నోలలాడించుచున్నారు. పెక్కుగానసభలయందు నూటపదాఱులు, బహుమతులు గాంచుచు వన్నెకెక్కుచున్నారు. గానవిద్య వీరికి వెన్నతో బెట్టినది.

శాంత్యాశ్రమము:—ఈ యాశ్రమము గోదావరీ మండలమునందలి పెద్దాపురముతాలూకా ప్రత్తిపాడు డివిజనులోని తోటపల్లి కొండలకు రెండుమైళ్లదూరమున నున్నది. దీని నెనిమిది సంవత్సరములకు బూర్వము శ్రీ. ఓంకారస్వాములవారు స్థాపించినారు. ఈయాశ్రమముయొక్క విలువ యిప్పుడిప్పు డాంధ్రమహాజనుల యాదరణకుపాత్రమగుచున్నది.

శ్రీకన్యకాపరమేశ్వరీ జాతీయపాఠశాల:—ఈ పాఠశాలను గుంటూరుపట్టణమందలి, బియ్యపువర్తకులు రుధిరోద్గారి జ్యేష్ఠశుద్ధ ౫ ఆదివారమున గుంటూరు అగ్రహారమున స్థాపించిరి. ఇందు ౨౨౦ గురు బాలురు ౬ తరగతులుగా జాతీయవిద్యల నుచితముగ జదువుచున్నారు. పంచములుదక్క తక్కినజాతులవారందఱునిటజదువుచున్నారు. నూలువడకుట, నేత, మొదలగువానిని నేర్పుచున్నారు. ఇందు తొమ్మండ్రుపాధ్యాయు లున్నారు. ఈపాఠశాల సక్రమాభివృద్ధి నిగాంచుటకు స్థాపకులింకను సొమ్ము వ్యయింపవలసియున్నారు.

శ్రీకాంచీకామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీమచ్చంద్రశేఖరేంద్రసరస్వతీ శ్రీపాదులు, కుంభకోణము:—

వీరు పూర్వాశ్రమమున కర్ణాటబ్రాహ్మణులు. వయస్సు 30 సంవత్సరములు. పిన్నవయసువారయినను వేదశాస్త్రాది దేశీయవిద్యలలో మంచిపాండిత్యము గలదు. బహుభాషా పరిచయముగల మఠాధిపతుల విధ్యుక్తధర్మములను గుర్తెరిగి సనాతన ధర్మప్రచారమునందు బద్ధకంకణులైనవారు. సంపూర్ణ దేశాభిమానులు. ఖద్దరునందు గాఢాదరణము. మిల్లుగుడ్డలను ధరింపరు.

శ్రీబాలగణపతిసమాజగ్రంథనిలయము, పాణంగిపల్లి, రామచంద్రపురముతాలూకా, గోదావరీ జిల్లా:—1924 సం॥రం ఫిబ్రవరి నెలలో జరిగిన వార్షికోత్సవ సందర్భమున తీయబడినదీఛాయాచిత్రము. ఆద్యుల సోమయాజుల కామేశ్వరరావుగారీగ్రంథనిలయమునకు కార్యదర్శి.

శ్రీబాలభక్తసమాజము, కంబాలచెరువుపేట, రాజమహేంద్రవరము:—ఈసమాజమును 73 గురు పంచమబాలురు 9-10-20 నాడు స్థాపించిరి. ఇపుడు 76 గురు సభ్యులుగలరు. నిమ్నజాతులయందు దైవ గురుభక్తిని నెలకొల్పుట, దురభ్యాసములను దొలగించుట, విద్యాభివృద్ధికిదోడ్పడుట మొదలయిన వీసమాజమువారి ముఖ్యోద్దేశములు. కార్యదర్శిం పట్. సూర్యనారాయణగారు.

శ్రీరామ బాలభక్తభాండాగారము, రాజమహేంద్రవరము:—ఈగ్రంథనిలయమున 150 గురు చందాదారులును, 3500 ఆంధ్రాంగ్లగ్రంథములున్నవి. 10 దినవారపత్ర మాసపత్రికలు వచ్చుచున్నవి. ఈగ్రంథమాల 1920-వ సంవత్సరమున స్థాపింపబడినది.

శ్రీరామశ్రేష్ఠిగారు, తాడిపత్రి:—వీరి కాపురస్థలము యలమఱ్ఱుగ్రామము, కృష్ణాజిల్లా. పద్మశాలి కులజులు. తమసంఘముయొక్క అభివృద్ధికై 'బహూత్తమగ్రంథమాలను' స్థాపించి 'పద్మశాలీయ కర్తవ్యము' మొదలగు గ్రంథములనువ్రాసి ప్రచురించుచున్నారు. 1924 సం. కాంచీపురమునజరిగినపద్మశాలి తృతీయమహాజనసభ, కగ్రాసనాధిపత్యము నవహించిరి. యలమఱ్ఱుపురపాలక సంఘమునకూడ వీరుసభ్యులుగా నున్నారు.

శ్రీసీతారామభక్తసంఘ ప్రథమమహాజనసభ:—ఎడమప్రక్కనుండి కుర్చీలమీదకూర్చున్నవారిలో 6 వవారు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు. అధ్యక్షుడు; 5-వ వారు శ్రీ సూర్యదేవర సంజీవరాయణంగారు; 4-వ వారు శ్రీ, బాలుదారినారాయణదేవుగారు; 3-వ వారు చెరువువెంకట సుబ్రహ్మణ్యంగారు, సంఘకార్యదర్శి.

ఊ. వేం. శ్రేష్ఠిగారు:—వీరు వైశ్యశిఖామణులు. వేటపాలెము వీరి నివాసస్థానము. వీరి దేశసేవ, యుదారస్వభావము, భాషాభిమానము పేర్కొనదగినవి. వీరు వేటపాలెమున సారస్వతనికేతన మను ఉచితగ్రంథ పఠనాలయమునకు ప్రతిష్ఠాపకులు అధ్యక్షులునై యున్నారు. వీరు ఈగ్రంథాలయమునకై రు 2650 విలువగల 'సుబ్రాయమహల్' అను భవనమును, రు 3000 ధనమును ఉచితముగనొసగుటయే వీరి భాషాభిమానమునకును, ఉదారాశయమునకును దార్కాణము. వీరి సతీమణి శ్రీమతి కమలాంబగారు మిగుల దేశాభిమానము గలవారు. వీరు నూలువడుకుచున్న ఛాయాచిత్రమిందుఁ గలదు.

సయ్యదు అహమ్మదు అలీషాఖాదర్ వలీయోగిగారు:—వీరు గోదావరిజిల్లా అమలాపురముతాలూకా క్రొత్తలంకగ్రామమున [illegible]. ఈగ్రామమునకు మూడుమైళ్లదూరమున

నున్న కుండలేశ్వరమను పుణ్యక్షేత్రమున గోదావరీతీరమున సంచరించుచుండిరి. ఇక్కడకు వీరిరాకయెట్లో, యెప్పుడో తెలియదు. ఆరడుగులపొడవు, చామనచాయగల శుష్కదేహముగలవారు. వీరుమిగుల మహిమగలవారని పేరుకెక్కియున్నారు. ఒక్కొకగడియ కొక్కొకచోట నగుపడుచుందురు. కాని రాకపోకలవైనము తెలియదు. వీరియొద్దకు పెక్కురేతెంచి శుశ్రూషచేసి తమ యిష్టార్థములను దీర్చుకొనుచుందురు. వీరిశిష్యులలో నన్నిజాతుల, మతముల, వారుగలరు. 1921-వ సం॥రపు జనాభాకు వీరికి 123సం॥లు వయసట! క్రొత్తలంకనివాసులగు గేదెల వెంకటరత్నముగారు, గోవిందరాజులుగారు అను సోదరులు వీరికి నెల్లపుడు శుశ్రూష కావించుచుందురు. యోగిగారిని దర్శించుటకు వచ్చువారెల్లరు వెంకటరత్నముగారి యతిథులగుచుందురు. చిత్రములో యోగికిరువైపులనున్నవారె శిష్యులగు నీసోదరులు.

సుబ్బయ్యగారు, గూడూరు, రాజవైద్య(కీ. శే.):— వీరినివాసస్థానము గుంటూరుజిల్లాలోని వేజెండ్లగ్రామము ఆయుర్వేదమునను, జ్యోతిషమునను, ఛాయాచిత్రగ్రహణవిద్య. (Photography) యందును వీరుసమర్థులు. దానదయాశీలురు. వీరు24-12-1924నాడు కీర్తిశేషులైరి.

స్వసంఘము, విశాఖపట్టణము, ద్వితీయవార్షికోత్సవము:— ఈసంఘమును రెండుసంవత్సరములకుపూర్వము కొందఱు యువకులు స్థాపించిరి. దీనికి విశాఖపట్టణ పురపాలకసంఘమువారు ఎడ్వర్డుమార్కెట్టులో నొకభవనము నుచితముగా నొసగిరి. ఇందు 850 ఆంధ్రాంగ్లభాషా గ్రంథములుగలవు, కొన్నిదినవారమాస పత్రికలు (ఆంధ్రాంగ్లములు) వచ్చుచున్నవి.

సుబ్బారాయడు నాయడుగారు, ఆచంట, కీ. శే.:— వీరు చెన్నపురిలోనున్న ఇంగ్లీషుసైకిలు అందుమోటారు ఇంపోర్టింగు కంపెనీ యజమానులు సుప్రసిద్ధాంధ్రులు. చెన్నపురాంధ్రసభను స్థాపించినవారలలో నొకరు. దానశీలురు. మంచివ్యవహర్త.

తిరుపతిరాజుగారు, అయ్యగారి:— వీరు కృష్ణాజిల్లాభీమవరంతాలూకా మోగల్లుగ్రామకరణముగారు. వయసు 54 సంవత్సరములు. వీరు 1918 సం. లో తమ యుద్యోగమునుండి సెలవుతీసుకొని, ఆంధ్రరాష్ట్రీయ గ్రామోద్యోగులసంఘమునకు కార్యదర్శిగానుండి వారియభివృద్ధికై మిక్కిలి శ్రమపడి పనిచేయుచున్నారు. ముఖ్యముగా గ్రామోద్యోగుల వేతనాభివృద్ధిని గుఱించియు, వారసత్వపుహక్కును గూర్చియు, ప్రభుత్వమువారితోడను, జమీందారులతోడను వినివేదించి ఆలాభములను గ్రామోద్యోగులకు గలుగజేయుటకై వీరుచేయుచున్న పరిశ్రమయెంతయు కొనియాడదగినది.

చిన్నస్వామిగారు, వి.యస్., బి.ఏ.:— వీరు 1896వ-సం.న జన్మించి 1918-వ సంవత్సరమున పట్టభద్రులై రాసాయనికపరిశ్రమల పరిశోధనములగావింపబూనుకొనిరి. వీరుపారిశ్రామికశాఖయందు గొప్పపదవినిబొంది, జాతీయపరిశ్రమయని పేరుగాంచిన గోదుపరిశ్రమ ప్రారంభించి, జరిపిరి. హిందూదేశమునందలి పెక్కుపరిశ్రమాలయములను జెలకించిరి. వీరికిగల రసాయన పరిశ్రమాభిమానమును, వీరి పరిశోధనల ఫలమును వ్యాసములరూపమున పెక్కుపత్రికలయందు ప్రకటిత మగుచున్నది.

కోటీశ్వరశర్మగారు, శ్రీ. దై:— నియోగి మహాజనసభాకార్యదర్శులు. ఆంధ్రదేశమునందు నియోగిబ్రాహ్మణశాఖయందు మతవిద్యావ్యాప్తికయి దాదాపు ౨౫ సం. నుండి ప్రయత్నించుచున్న వీరిని ఆంధ్రబ్రాహ్మణులందరెఱింగియేయుందురు. స్వధర్మప్రకాశినీపత్రికాసంపాదకులు.

వేంకటకృష్ణశర్మగారు, మన్నవ:— వీరు సంస్కృతాంధ్రములయందు మంచిప్రవేశముగలవారు. ఆయుర్వేదము నభ్యసించి మందులను స్వయముగచేసి ఉచితముగ బీదల కిచ్చుచుందురు. దాదాపు ౧౦వేల రూప్యముల వ్యయమును స్వయముగవహించి మన్నవగ్రామమునందుగల చెన్నకేశవాలయమునకు చక్కని ఏర్పాట్లు చేసియున్నారు,

సత్యనారాయణపంతులుగారు, బుఱ్ఱా. బి. ఏ., బి. యల్.:— వీరిజన్మస్థానము శ్రీకాకుళము. వీరు సుప్రసిద్ధాంధ్రులు. న్యాయశాస్త్ర పట్టభద్రులై చెన్నపురి ఉన్నత న్యాయస్థానమున న్యాయవాది పదము నలంకరించియున్నారు. ప్రజోపయోగకరములగు ననేకోద్యమములయందు మిక్కిలి శ్రద్ధతో పాల్గొనుచుందురు. మొనమొన్న నడిచిన ఇంపీరియల్ బ్యాంకుకేసులో అహమ్మదుబాచ్చాగారి పక్షమున మిగులశ్రద్ధతో పాటుపడి జయమును గాంచి కీర్తికెక్కిరి.

* * *

Printed and Publishd by K. Nageswara Row, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras

ఆంధ్రపత్రికా కార్యాలయమున దొరకు గ్రంథములు

రాష్ట్రభాషా హిందీప్రథమపుస్తకము—రామానంద శర్మగారు	0-3-0
శ్రీరామవిజయము (నాటకము)—కే. వెంకటరమణరావు గారు	0-౬-0
శారదాంబ, (స్త్రీనర్మబోధిని) నాటకము—టి-శ్రీనివాస రాఘవాచార్యులుగారు	0-౮-0
శబ్దకౌముది (నిఘంటువు)—శిరోభూషణము వేంకటరంగాచార్యులుగారు. చాలఉపయోగకరము. జేబులోనిముడును.	౧-౮-0
ఆంధ్రోద్యమము—మొదటి అయిదు ఆంధ్రమహాజనసభల అధ్యక్షుల ఉపన్యాసములు, తీర్మానములు చిత్రములుగలవు	౧-౬-0
ఆరాధనవిధి—ముదిగొండ నాగలింగశాస్త్రిగారు	0-౮-0
ఆత్మజిజ్ఞాసాసంఘము—పారనంది జగన్నాథస్వామిగారు. శరీరమువిడిచిన తరువాత ఆత్మ స్థితినిగూర్చి చెప్పునది.	0-౬-0
సత్యవత్యుపాఖ్యానము—మల్లంపల్లి మల్లికార్జున శాస్త్రిగారు. అయిదాశ్వాసముల రసవత్ప్రబంధము. అద్భుతకల్పనములతో నిండియున్నది.	౧-0-0
గురుబోధామృతము (వేదసారగ్రంథము)—శ్రీమతి కట్టమంచి తిరుమలమ్మగారు. భక్తిరసపరిపూరితము లగుపాటలు	0-౪-0
తిలకుమహాశయునిజీవితము, సంపూర్ణోపన్యాసములు—మానికొండ సత్యనారాయణశాస్త్రిగారు. డిమ్మి ౮౨౦ పుటలు.	౨-౮-0
తత్సమచంద్రిక (ప్రథమభాగము)—సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు	౧-0-0
సంగీత శమంతకమణి	0-౬-0
ఆంధ్రశబ్దచింతామణి (సటీకము)—పారనంది రామశాస్త్రిగారు	0-౧౨-0
మహర్షి దేవేంద్రనాథ ఠాకూరుగారి స్వీయచరిత్రము—మొక్కపాటి రామమూర్తిగారు. ప్రతివ్యక్తియు ముఖ్యముగ జదువవలసినది. ఫెదర్వైటుకాగితము. పుటలు ౨౧౮ క్యాలికోబైండు. (కొన్ని ప్రతులు మాత్రమేకలవు)	౨-౬-0
హిందీతెలుగు నిఘంటువు—పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు (జేబులో నిముడునది.)	౧-0-0
హిందీ మొదటివాచకము ” ”	0-౩-0
హిందీ బాలశిక్ష ” ”	0-౩-0

వీనినిచదివి తెనుగు తెలిసినవారు స్వయముగ హిందీ నేర్చుకొనవచ్చును. అన్నిగ్రంథములకును (తపాలాఖర్చులు ప్రత్యేకము)

శ్యామసుందరము(నవల)—ఒంతలిసత్యనాథముగారు. నలువదేండ్లకు పూర్వమాంధ్రదేశమును కలవరపరచిన రంపయుద్ధమునకు సంబంధించినకథ యిందువర్ణింపబడినది. కథ, వర్ణనలు, పాత్రలు, హృద్యములై పాఠకులమనముల నాకర్షించును.	౧-0-0
బారిష్టరు పార్వతీశం (భా.౧) మొక్కపాటినరసింహశాస్త్రిగారు(సాహితీసమితి) హాస్యరసభరిత మగుకథ.	౧-౪-0

శతకకవులచరిత్ర—వం. సుబ్బారావు	3-0-0	అవిమారకము	0-10-0
కవిత్వతత్త్వవిచారము	2-0-0	నవచోళచరిత్ర (ద్విపద)	0-12-0
సకలనీతిసమ్మతము	1-8-0	ఆంధ్ర వాఙ్మయచరిత్రము	5-0-0

(కవుల జీవితములు గల శతకములు, మంచి అచ్చు, దళసరి కాగితములు)

వృషాధిప శతకము	0-4-0	నారాయణ శతకము	0-4-0
సర్వేశ్వర శతకము	0-4-0	కాళహస్తీశ్వర శతకము	0-4-0
దేవకీనందన శతకము	0-4-0	దాశరథి శతకము	0-4-0
ఒంటిమిట్ట రఘువీరశతకము	0-4-0	శ్రీరామతారకశతకము	0-4-0

పోస్టుఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్రపత్రికాకార్యాలయము,

(తపాలపెట్టె 212.) 7 తంబుశెట్టి వీథి, మద్రాసు.

ఆంధ్రపత్రిక

ఉగాదిసంచిక

అక్షయ సం. ౧౭ శా. శ. ౧౮౪౮

ANDHRAPATRICA

1926 REGISTERED No M 1092. 1927

ఆంధ్రపత్రిక

పదునేడవ సంవత్సరాది సంచిక

అక్షయసంవత్సరము

ఆంధ్రవిద్వన్మహాజనులచే వ్రాయఁబడిన
రాజకీయ సారస్వత చారిత్రక సాంఘికాది
విషయకవ్యాసములును, దేశభక్తుల చిత్రములును గలవు

ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రితము; ఆంధ్రపత్రికాధిపతిచే ప్రకటితము
6-7, తంబుశెట్టివీధి, జార్జిటవును, మద్రాసు
1926-వ సంవత్సరము మార్చి 15-వ తేది

PRINTED AND PUBLISHED BY
K. NAGESWARA RAO, PROPRIETOR, ANDHRA PATRIKA PRESS,
6 & 7, Thumbu Chetty Street, George Town, Madras.

నలువదవ భారత జాతీయమహాసభ, కాన్పూరు



శ్రీమతి సరోజినీదేవిగారు

అధ్యక్షురాలు

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము

నలువదవ భారత జాతీయమహాసభ, కాన్పూరు

డాక్టరు మురారిలాలుగారు
ఆహ్వాన సంఘాధ్యక్షుడు

శ్రీ బి. గణేశశంకరవిద్యార్థిగారు
కార్యదర్శి

శ్రీ యల్. భగవాన్‌దాసుగారు
ఆహ్వాన సంఘోపాధ్యక్షుడు



శ్రీ యం. సింగారువేలు శెట్టిగారు
అధ్యక్షులు, కమ్యూనిస్టు మహాసభ

శ్రీ తులసీచరణ గోస్వామిగారు
అధ్యక్షులు
అఖిలభారత స్వచ్ఛంద సేవాదళ సమావేశము

విషయానుక్రమణిక

పేజీ.
వ్యాసముల సూచి ... ౧-౩
చిత్రముల సూచి ... ౪-౫
జయదుందుభి—గుండిమెడ వేంకట సుబ్బారావుగారు (ప) ... ౬
చిత్రముల వివరణము ... ౭-౧౦
పంచాంగము ... ౧౧-౩౦
ప్రస్తావన ... ౩౧-౩౮
వేదాశీస్సులు—ఆంధ్రీకృతములు—పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు(ప) ... ౩౯
అక్షయ—సాక్షి మంగపతిరావుగారు (ప) ... ౪౦
,, అల్లమరాజు రామకృష్ణయ్యగారు (ప) ... ౪౦
అక్షయస్వాగతము—దోమా వేంకటస్వామి గుప్తగారు (ప)... ౪౧
అర్చన—ఆహ్వానము—పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు (ప) ... ౪౨-౪౪
కీ. శే. సర్ పిట్టి త్యాగరాయ శెట్టిగారు ... ౪౫-౪౬
దేశబంధుని హృదయవేదన—ముడుంబ నరసింహాచార్యులుగారు (ప) ... ౪౭-౪౮
కీ. శే. చిత్తరంజనదాసు—శ్రీరాజా వాసిరెడ్డి దుర్గాసదాశివేశ్వరప్రసాద బహద్దరుగారు (ప) ౪౮

౧. రాజకీయము

40-వ దేశీయమహాజనసభ-కాన్పూరు, శ్రీమతి సరోజినిదేవిగారి అధ్యక్షోపన్యాసము-తీర్మానములు ౪౯-౫౬
మహాత్ముఁడు -సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు (ప) ... ౫౬
కర్జను ప్రభువర్యుని పరిపాలనము మోచర్ల రామకృష్ణయ్యగారు ... ౫౭-౫౯
మేలుకొలుపు-కాట్రావులపల్లి రామమూర్తి గారు (ప) ... ౫౯
సిపాయీల యుద్ధము - కే. బి. శ్రీకంఠశాస్త్రిగారు ... ౬౦-౬౩
మానసబోధము - పండిత ఈ. భాష్యకాచార్యులు గారు (ప) ... ౬౪
భారత ప్రభుత్వాదాయము - కోన వేంకటరాయ శర్మగారు ... ౬౫-౬౯
ఉపాధ్యాయవృత్తి- పంగనామముల రామచంద్రరావుగారు (ప) ... ౬౯-౭౦
శాసనోల్లంఘనము—వల్లూరి సూర్యనారాయణరావుగారు ... ౭౧-౭౩
మాతృని దేశము —మంగిపూడి వేంకటశర్మ గారు (ప) ... ౭౪-౭౫
స్వరాజ్యపక్షము - జాతీయోద్యమము—మోచెర్ల కృష్ణమూర్తిగారు ... ౭౬-౮౦
మృత్యుంజయ స్తవరాజము —తెన్నేటి నారాయణశర్మగారు(ప) ... ౮౦

౨. సారస్వతము

కవికృత్య సిద్ధాంతము—జనమంచి శేషాద్రిశర్మగారు ... ౮౧-౯౦
మార్పు —దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు... (ప) ... ౯౦
విమర్శనపంథ—కవికొండల వెంకటరావుగారు ... ౯౧-౯౨
లీల —దుర్గుమహంతి సీతారామశర్మగారు (ప) ... ౯౩

౩. గ్రంథవిమర్శనము

సాహిత్యరత్నాకరము — వారణాసి ధర్మసూరి మహాకవి—శ్రీరంగము సోమేశ్వర శాస్త్రిగారు ౯౪-౧౦౨
పూజాయాత్ర—పెనుమర్తి వెంకటరత్నముగారు (ప) ... ౧౦౨
అన్వేషణము —తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు (ప) ... ౧౦౩-౧౦౪
స్త్రీపర్వము - తిక్కన—గర్భాము అప్పారావుగారు ... ౧౦౫-౧౧౦

కృతజ్ఞత —జనమంచి సీతారామస్వామిగారు (ప) ౧౧౧
మెంకిపాటలగాలిదుమారము—బసవరాజు వేంకటప్పారావుగారు ౧౧౨-౧౧౯
హనుమంతుని హితోపదేశము —మండలేముల వేంకటశాస్త్రిగారు (ప) ౧౨౦-౧౨౧
వేమనకాలము—బండారు తమ్మయ్య గారు ౧౨౨-౧౨౮
సారంగధరచరిత్రము—నిడమర్తి సత్యనారాయణమూర్తిగారు ౧౨౯-౧౩౩
కోకిలాకూసికొనుమింక గుబురులోన —కాళూరి వెంకటనరసింగరావుగారు (ప) ... ౧౩౩-౧౩౪
నండూరి బాపయమంత్రి - విఘ్నేశ్వరచరిత్రము—విద్వాన్ దేవరకొండ రామజోగిశాస్త్రిగారు ౧౩౫-౧౩౬
శివరాత్రి మాహాత్మ్యము—విద్వాన్ కట్టి సాంబమూర్తిశాస్త్రిగారు ౧౩౭-౧౪౨
ఋషిస్తవము —పొన్నలూరి సూర్యనారాయణశర్మగారు (ప) ౧౪౩-౧౪౪
సూరనార్యునిప్రేమ వర్ణనలు—యడ్లపాటి వేంకటసుబ్బారావుగారు ౧౪౫-౧౫౧
ప్రాణప్రయాణ సమయవిస్మృతి—ఎల్లమరాజు వేంకటనారాయణ భట్టుగారు (ప) ... ౧౫౩

౪. నాటకము

గ్రహచారము—కొత్తపల్లి సూర్యరావుగారు... ... ... ౧౫౪-౧౬౩
ఆశీర్వాదము —గున్నేపల్లి అక్షయలింగంగారు (ప) ౧౬౩

౫. కథ

పులికూన—రాయసం వేంకటశివుఁడుగారు ౧౬౪-౧౬౯
కలివిడంబనము —మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు (ప) ౧౬౯-౧౭౧
పిచ్చినమ్మకము—పెమ్మరాజు లక్ష్మీపతిగారు ౧౭౨-౧౭౬
శన్యుపాలంభము —కలువలపల్లి రంగనాథశాస్త్రిగారు (ప) ౧౭౭-౧౮౦
వరశుల్కము—శ్రీపాద జోగిసోమయాజులుగారు ౧౮౧-౧౮౬
కాకమా నీవు వినువిశ్వగానమేమి? —కాళూరి వెంకటరామారావుగారు (ప) ... ౧౮౬
మహావీరుఁడు—దశిక సూర్యప్రకాశరావుగారు ౧౮౭-౧౯౩
అరుణోదయము —దేశరాజు రామదాసుగారు (ప) ౧౯౪

౬. చరిత్ర

ఔరంగజీబుభార్యలు—ఆంధ్ర శేషగిరిరావుగారు ౧౯౫-౧౯౭
ఆతిథ్యము —పండితారాధ్యుల నాగభూషణంగారు (ప) ౧౯౮
తొల్లిభారతీయు లేక జాతీయులుగా నుండిరా?—కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు ... ౧౯౯-౨౦౧
శ్రీరాముని నిర్వేదము —భాగవతుల నృసింహశర్మగారు (ప) ౨౦౨-౨౦౫
కుశనగరము - బుద్ధనిర్యాణము—కొ. నరసింహాచారిగారు ౨౦౬-౨౧౩
ప్రేమలత —అనంతపంతుల రామలింగస్వామిగారు (ప) ౨౧౩-౨౧౫
నిజామురాష్ట్రచరిత్ర పరిశోధనము—శ్రీశేషాద్రిరమణకవులు ౨౧౬-౨౨౨
అన్యాపదేశము—శ్రీరాం వీరబ్రహ్మంగారు (ప) ౨౨౩
శాసనావళి—సి. ఆర్. కృష్ణమాచార్యులుగారు ౨౨౪-౨౨౭
కపిలధార —కొత్తపల్లి సుబ్బణ్ణాచార్యులుగారు (గే) ౨౨౮
శ్రీద్విజేంద్రలాల్ రాయలజీవితము—జంధ్యాల శివన్న శాస్త్రిగారు ౨౨౯-౨౩౫
చిత్రలేఖనము —వెలగపూడి భుజంగరావుగారు (ప) ౨౩౫
శ్రీవిఖనసమహర్షి - వైఖానసులు—ఆర్. బి. పార్థసారథి కృష్ణమాచార్యులుగారు ... ౨౩౬-౨౩౮

వనలక్ష్మి —సుసర్ల రామమూర్తిగారు (ప) … … … … ౨౩౮
మనప్రాచీన విద్యాసంస్థలు—మల్లంపల్లి సోమశేఖరశర్మగారు … … … ౨౩౯-౨౪౯
గాంధీమహాత్మ —సోమంచి సూర్యనారాయణశర్మగారు (ప) … … … ౨౫౦

౭. నైతికము

ఎవఁడుత్తముఁడు?—కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు … … … … ౨౫౧-౨౫౪
ప్రియలేఖ —వేదము వేంకటకృష్ణశర్మగారు (ప) … … … … ౨౫౪-౨౫౫

౮. సాంఘికము

సంఘసంస్కరణము—వల్లభనేని వేంకటరావుచౌదరిగారు … … … ౨౫౬-౨౫౮
కవిత —శొంఠి శ్రీపతిశాస్త్రిగారు (ప) … … … … ౨౫౯
నాగరికత—పోడూరి రామచంద్రరావుగారు … … … ౨౬౦-౨౬౨
చిలుక-గోరువంక—మొసలికంటి రామాబాయమ్మ గారు (గే) … … … ౨౬౩

౯. వేదవాఙ్మయము-మతము

పురుషసూక్తము—యన్. కే. వెంకటేశం గారు … … … … ౨౬౪-౨౬౯
ప్రణయలేఖ —దూపాటి కొండమాచార్యులు గారు (ప) … … … ౨౭౦-౨౭౧
శ్రీనాగభూషణరత్నావళి (సం.) —వేంకటశేషేశ్వరావధానులు (ప) … … ౨౭౧

౧౦. జ్యోతిషము—ఖగోళవిజ్ఞానము

చంద్రుఁడు—దర్భా యజ్ఞేశ్వరసోమయాజిగారు… … … … … ౨౭౨-౨౮౪
పుణ్యలగ్నము —'కవికుమారులు' (ప) … … … … ౨౮౫
మహాత్మునిజాతకము—వి. కే. శఠకోపాచారి గారు … … … … ౨౮౬

౧౧. తత్త్వము

ప్రారబ్ధము—చేవూరు సింహాచలము గారు … … … … … ౨౮౭-౨౯౬
ప్రాచీన గురుశిష్యులు —కోలాహలం సీతారామరాజుగారు (ప) … … … ౨౯౬
పారలౌకికతత్త్వము—సోమయాజుల వెంకటరామమూర్తి గారు … … … ౨౯౭-౩౦౨
అగస్త్యుడు —వెలగపూడి దానయ్యచౌదరిగారు (ప) … … … … ౩౦౨

౧౨. సంగీతము

పురాణహరికథ—బం. మల్లయ్య శాస్త్రిగారు… … … … … ౩౦౩-౩౦౪
సత్యవిరహము —పి. అణ్ణాజి శర్మగారు (ప) … … … … ౩౦౪

౧౩. ప్రకీర్ణకము

స్వరక్షణస్వభావము-ఒకవాసన—పారనంది జగన్నాథస్వామిగారు … … … ౩౦౫-౩౦౭
భారతమాతృ సమాశ్వాసము—నేమాన సూర్యప్రకాశకవిగారు (ప) … … ౩౦౮-౩౦౯
ఆంధ్రవార్తాపత్రికలు—కొడాలి శివరామకృష్ణరావుగారు … … … ౩౧౦-౩౧౫
మేలుకొను మాంధ్ర మీదేశమేలుకొనుము —గాడేపల్లి సూర్యనారాయణశర్మగారు (ప) ౩౧౫
36,00,000(ముప్పదియారులక్షల)దాక్షిణాత్యాంధ్రులకుగతియెవరు?—సాధు వరదరాజంపంతులుగారు ౩౧౬-౩౧౭
విరాగి —కొణిదెన వెంకటనారాయణగారు (ప) … … … … ౩౧౮-౩౧౯
అమెరికాసంయుక్త రాష్ట్రములం దొకపల్లెటూరు—మాగంటి బాపినీడుగారు … … ౩౨౦-౩౨౩
శివకవులు (ప)—నిడుదవోలు సుందరము పంతులుగారు … … … … ౩౨౪
మదరాసు పెన్సిలు ఫ్యాక్టొరి—'పరిశ్రమాభిలాషి' … … … … ౩౨౫-౩౨౬

చిత్రముల సూచి

శ్రీమతి సరోజినిదేవిగారు; డాక్టరు మురారిలాలుగారు, *బి. గణేశశంకర విద్యార్థిగారు, *యల్. భగవాన్‌దాసుగారు, యం. సింగారువేలు శెట్టిగారు, తులసీ చరణ గోస్వామిగారు. 1

యన్. సి. కేల్కారుగారు, జాతీయ మహాసభా మంటపము, స్వామి శ్రద్ధానందగారు, జాతీయమహాసభా మంటప సింహద్వారము; దక్షిణాఫ్రికా రాయబారుల నాయకుడు అబ్దుర్ రహమానుగారు సభాప్రారంభమున నుపన్యసించుట, సరోజినీదేవిగా రుపన్యసించుట, తిలకు నగరమందొకవీథి, మురారిలాలుగారు స్వాగతోపన్యాసము నిచ్చుట. 2

రజాఖాన్‌పహాలీ - పరిషియా క్రొత్తరాజుగారు, అబ్దుల్‌కరీమ్ రిప్ఫులనాయకుడు; సామి వెంకటాచలం శ్రేష్ఠిగారు, ఖద్దరు ప్రదర్శన శాలాభాగము, కావ్యకంఠ గణపతిశాస్త్రిగారు, ఖద్దరు ప్రదర్శనోత్సవ ప్రారంభమున మహాత్ము డుపన్యసించుట. 3

ప్రథమార్య వైశ్యయువజన మహాసభ, చెన్నపురి; †దర్శి చెంచయ్యగారు, కీ. శే. సురేంద్రనాథ బెనర్జీగారు, ‡తుంపూడి వెంకటానంద భగవత్‌గారు. 4

యాదవ మహాజనసమాజము శ్రీకృష్ణజయంత్యుత్సవము, హైదరాబాద్, పరోపకారిణీ బాలికా ధర్మపాఠశాల, సికింద్రాబాదు; ప్రసన్నగజానన బాలికాపాఠశాల షంషీర్‌గంజ్, హైదరాబాదు సేవాసమితి, హైదరాబాదు. 5

ఆది హిందూసాంఘిక సేవాసమితిసభ, హైదరాబాదు, ఉస్మానియా విశ్వవిద్యాలయప్రథమాంధ్రపట్టభద్ర సన్మానసభ, హైదరాబాదు; శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయ సమావేశము హైదరాబాదు, నిజాంరాష్ట్రాంధ్రజనకేంద్రసంఘ తృతీయ సమావేశము, మధిర, హైదరాబాదు. 6

ఉస్మానియా ఆంధ్రభాషానిలయప్రథమ వార్షికోత్సవము, మధిర, హైదరాబాదు, ప్రథమగ్రంథాలయ ప్రతినిధుల మహాసభా కేంద్రసంఘ తృతీయసమావేశము, ఐచ్ఛికభటులు, మధిర, హైదరాబాదు, మధిరసభల సన్మానసంఘము హైదరాబాదు, కళావంతులసంఘసంస్కరణసభ, సికంద్రాబాదు; కీ. శే. మహారాజా రామేశ్వరరాయలు, వనపర్తి సంస్థానాధీశులు - వారికుమారులు, రాజా వేంకటేశ్వరరావుబహద్దరుదోమకొండసంస్థానము. 7

ఆది హిందువుల బోర్డింగుహౌసు నిర్మింపబడు స్థలమును దేశోద్ధారకులు తిలకించుట; ప్రథమాంధ్రగ్రంథాలయమహాసభ, మధిర, మాడపాటి హనుమంతరావుగారు, ఆగుగొండ లక్ష్మయ్యగారు. 8

ఆనందనికేతనాశ్రమమున నుచితసేవ చేయువారు-పశ్చిమగోదావరి, తల్లాప్రగడ విశ్వసుందరీ నరసింహాశర్మగారులు, ఆంధ్రసభల వాలంటీర్లు, సేనాధిపతి-దజారామ్‌గారు; వైశ్యసేవాసంఘము గుంటూరు, ఆర్యవైశ్యయువకసాహితీ సభ్యులు గుంటూరు. 9

శారదాసమాజము, అనంతపురము, కీ. శే. చల్లా కన్నయ్యగారు, మహామహోపాధ్యాయ కల్లూరి వెంకట్రామశాస్త్రిగారు; సచ్ఛూద్ర యువజన సేవాసంఘము, రాజమండ్రి, శ్రీమందసారాజావారి దర్బారు. 10

హనుమంతరాయజాతీయపాఠశాల, గొడవఱ్ఱు, దత్తమండలకళాశాలహాస్టలు, అనంతపురము; రాయచోటి తాలూకాబోర్డు అధ్యక్షుని ఎన్నుకొనునపుడు తీసినఛాయాచిత్రము, కీ. శే. పి. దొరస్వామినాయుడుగారు, నీలగిరిపత్రికా కార్యనిర్వాహకులు, ష. నంజుడప్పగారు. 11

---

* ఈ రెండుచిత్రములు పొరఁబాటున నొకదానిపేర నింకొకటి ముద్రింపఁబడినది. † వీరు ప్రథమార్యవైశ్యయువజన మహాసభకధ్యక్షులు; ‡ వీరు ఆహ్వానసంఘాధ్యక్షులు.

మఠం చిరంజీవిదాసుగారు, బుట్టిమటం, నూకల సుబ్బయ్యగారు, శ్రీమధ్వాయునజన సభాద్వైత పాఠశాల విజయనగరము; చిదుమామిళ్ల లక్ష్మీనారాయణ ప్రసాదు గారు, తల్లావఝల శివశంకరశాస్త్రిగారు, వెల్లంకి అక్కయ్యగారు, పర్వతనేని శివలింగయ్యగారు 12

ఆంధ్ర భారతీతీర్థ దసరాసభల ప్రతినిధులు-వేటపాలెము, ఆర్టుకళాశాల టెన్నిసుకోర్టు, రాజమండ్రి; దక్షిణాంధ్ర మహాజనసభ, సాతూరు. 13

ఆటలలో నాటకములలో బహుమతులు, పొందిన బాలురు బాలికలు, ఆరోగ్యవారము, వేటపాలెము; కమిటీ మెంబర్లు, ఆరోగ్యవారము, వేటపాలెము, 14

దామెర్ల ప్రబోధచంద్రుడుగారు, పి. ఉమాపతిరావుగారు, దామెర్ల సత్యవాణిగారు, ఆంధ్ర చిత్రకారులు, దిగుమర్తి బుచ్చికృష్ణమ్మగారు, రాజమండ్రి; కే.యస్. శాస్త్రిగారు, కీ. శే. మొసలి వెంకటస్వామిగారు, ఆంధ్రనాటక కళాపూర్ణ ముప్పిడి జగ్గరాజుగారు, రాజమండ్రి, కీ. శే. సి. యన్. రెడ్డిగారు. 15

యల్. కృష్ణదాసుగారు, గూడూరు కోటీశ్వరరావుగారు, నాదెళ్ల వెంకటదాసుగారు, కొలచల సీతారామయ్యగారు; కీ. శే. మారేగానిగారు, మునిసామి గౌనిగారు, పొతకమూరి నాగభూషణాచార్యులుగారు, బందరు, కీ. శే. మంగు సీతన్నగారు, పర్లాకిమిడి, బి. నాగప్పగారు, కీ. శే. బి. బోయన్నగారు, బ్రహ్మజోశ్యుల సుబ్బరావుగారు, యం. జి. రాజుగారు. 16

ఆంధ్ర సోదరీసమాజ ద్వితీయ వార్షికోత్సవము, హైదరాబాదు, స్వాస్థ్యదళ స్వచ్ఛందసైనికుల భజన, అహింసాప్రచారము, హైదరాబాదు, స్వాస్థ్యదళము ప్లేగుసమయమున పాలు మందులు పంచిపెట్టుట, హైదరాబాదు; శివశ్రేష్ఠి యమ్. వి. భాగ్యరెడ్డివర్మగారు, మాడపాటి తిరుమలరావుగారు, బియ్యం రామన్నప్పగారు, వేలూరు రంగధామనాయడుగారు, పింగిలి కోదండరామిరెడ్డి దేశముఖుగారు. 17

ముచుకుంద నదీతీరము-అఫ్జల్‌గంజువారిధి, మచిలీకమాను, చారుమినారు, జనరల్‌హాస్పిటల్; ప్రసిద్ధభవనములు, హైదరాబాదులోనివి. 18

ముదిరాజసంఘముయొక్క వార్షికోత్సవసభ; చిరాగు వీరన్నగారు, శ్రీకృష్ణస్వామిముదిరాజగారు, దేశభక్త వామననాయక్‌గారు, నీలగిరి పత్రికాధిపతి. 19

పద్మశాలి తృతీయమహాజనసభ, కాంచీపురము; రిక్రియేషన్‌క్లబ్బు, బొబ్బిలి, బోర్డు హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పార్వతీపురము. 20

బొబ్బిలి పోలోటీము, ప్రొఫెసరు నాగలింగము సకలేశ్వరరావుగారు; హిందీప్రచారకవిద్యాలయము, చెన్నపురి, కూచి నరసింహంపంతులుగారు, కోలంక వెంకట్రాజు. 21

అహింసావ్రత ప్రచారకులు, కోయిల్‌కుంట్ల ఎ. అగ్బరల్లీ సాహెబ్‌గారు, శ్రీ మహమ్మద్ అబ్దుల్ రసూల్‌సాహెబ్‌గారు; జంపాల వెంకట సుబ్బారాయడు చౌదరిగారు. 22

బి. నంజుండగౌనిగారు, భమిడిపాటి అయ్యప్ప శాస్త్రిగారు, లింగం వీరభద్రయ్యగారు, వీరిని నారాయణ మూర్తిగారు; పి. సి. అయ్యవారప్పగారు, మోచుకుంట నరసింహశాస్త్రి లక్ష్మీనరసమ్మగార్లు, కారుపల్లి శివరామదాసుగారు, ప్రొఫసరు నై. రమణయ్యగారు. 23

ఆంధ్రసోదరసంఘము - జముషెడుపూరు, వేమగంటి పాపాయమ్మగారు, తుర్లపాటి గోవర్ధనరావుగారు, గోటేటి వెంకటాచలంపంతులుగారు; వాసిరెడ్డి నాగేశ్వరరావుగారు, జయంతిచిన కామేశంగారు, బదరీనాథసాధుగారు, కుసుమ ధర్మన్నగారు, వల్లభనేని రామబ్రహ్మచౌదరి. 24

కీ. శే. ద్విజేంద్రలాల్‌రాయిగారు, కీ. శే. సర్ పిట్టి త్యాగరాయశెట్టిగారు; పి. జె. మెహతాగారు' కొప్పర్తి నారాయణమూర్తిగారు, పీసపాటి వెంకటసుబ్బరావుగారు, గ్రంధి వెంకటసుబ్బరాయ గుప్తగారు, కీ. శే. ఉమ్మిడి రామయ్యశ్రేష్ఠిగారు. 25

చాత్తాద శ్రీ వైష్ణవసంఘ సమావేశము; వీరేశలింగం పాఠశాల, కుముదవల్లి 26

చెన్నపురి పెన్నిళ్ల కర్మాగార చిత్రములు.

అక్షయసంచికవ్యాసరచయితలలో కొందఱు. అ-ఇ

'కుశనగరము బుద్ధనిర్యాణము' అను వ్యాసమునకు సంబంధించిన చిత్రములు. ౧-౮

జయదుందుభి

గుండిమెడ వేంకటసుబ్బారావు గారు

ఘయనంబైతిరి ధర్మయుద్ధమునకున్ స్వక్షేత్ర రక్షార్థమై,
జయమేమైన పరాజయంబె యయినన్ శౌర్యప్రసిద్ధాన్వయో
దయులౌమీకు సమానమేయగును సత్యం బద్ది కర్తవ్య మా
పయి సర్వంబును దైవనిర్ణయము నిర్వ్యాలోలులై పోరుఁడీ.
గీ. నలువది శతాబ్దములు ధరావలయమేలె, అపయశంబేమొ యెఱుఁగదీ యార్యజాతి,
తత్పవిత్రరత్నాకరోద్భవులు మీరు, కలుగునే దుర్యశంబు మీకారణమున?

శా. శ్రీరామామణితో సుధారసముతో శీతాంశు బింబంబుతో,
క్షీరాంభోనిధిఁ గాలకూట భయదాగ్నిజ్వాలలట్లన్ మహా
వీరశ్రేణులతోఁ దపోధనులతో భీరుల్ దురాఘక్రియా
హారుల్ పుట్టిరి నేఁటి కీప్రవిమలార్యావర్త గర్భంబునన్.

తే. గతభవార్జిత వరపుణ్య కారణమున, మీదళంబుల కేకా ధినాధుఁడగుచు
ఈశ్వరాదేశమున లభియించె మీకుఁ, ద్రిభువ నారాధ్యుఁడగు నొక్క దివ్యమూర్తి.

సీ. సాధించినాఁడు దుర్జయములౌ బహిరింద్రి,యానూన వైరి సంతానములను
దహియించినాఁడు దుస్సహ పరాక్రమములౌ, నాంతరంగికశత్రు సంతతులను
స్థాపించినాఁ డుర్వి సత్యాగ్రహముపేరఁ, గార్యసిద్ధికి నూత్నకల్పతరువు
చవిఁజూపినాఁడు విశ్వాసహీనులకు ని,రంకుశంబగు నిస్తులాత్మశక్తి
గీ. పొడమినాఁడీమహిత కర్మభూమియందుఁ, జటుల కలుషహుతాశనజ్వాల లార్ప
అహహ యట్టి లోకాతీతు ప్రాపుకలుగ, అపజయభయంబుకలదె మీ కార్యమహిని.

సంపూర్ణము

కేసరి లోధ్ర

గర్భాశయరోగ నివారిణి

స్త్రీలపాలిటి కిది వరప్రసాదమనిన్ని, కామధేను వనిన్ని కొంగు బంగారమనిన్ని, రత్నఖచిత యాభరణమనిన్ని, సర్వాభీష్టప్రదాయిని యనిన్ని వాడిన వారు పలువిధములుగ స్తోత్రము చేయుచున్నారు.

ఈ ఔషధరాజము హిందూదేశపు వన ఓషధులతో తయారుచేయబడినది. దీని స్వరూపము, రుచి, జుంటెతేనెను బోలియుండును.

ఇది, ఋతుశూల, ఋతుస్రావదోషము, ఋతుస్రావము హెచ్చుతక్కువలగుట, ఋతుస్రావము వివిధరంగులుగ స్రవించుట, ప్రదరరోగము, అస్తిస్రావము, సోమరోగము, సూతికావాతము, సంతానహీనత, సూతికగడ్డ, మూర్ఛ, పిశాచబాధ, మొదలగు గర్భాశయ రోగములను కుదుర్చుటయేగాక రక్తహీనత, అజీర్తి, మలబద్ధకము, నడుమునొప్పి, కాళ్లుచేతులు మంట, ఉబ్బసము, మొదలగు వ్యాధులనుగూడ నమ్మకముగ కుదుర్చుచున్నది.

KESARI'S
LODHRA
A Fortune
FOR THE
FAIR SEX.

No more worry! No more fear!!
There the Angel doth appear!!!

ASK YOUR CHEMIST OR
KESARI KUTEERAM, Indian Chemists & Druggists, *Egmore, MADRAS.*

☞ ఇది అన్ని మందులషాపులలో దొరకును.

పెద్దబుడ్డి రూ. 3-0-0-   చిన్న బుడ్డి రూ. 1-10-0

టెలిఫోన్: 3486

టెలిగ్రాం: "కేసరి" మద్రాసు.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల, ఎగ్మూరు - మదరాసు.

అసలు సవరం బంగారు మొదటిరకం సీమవెండి, మణులు మొదలగువాటిచే తయారుచేయబడిన నగలకు, యితరసామానులకు పూచీనిచ్చు నమ్మకమైన గృహము.



కేశవజీ దేవ్ చందు, మ్యాను ఫాక్చరింగు జ్యూయలర్స్,
గోల్డు అండు సిల్వర్ స్మిత్తులు, మణులవ్యాపారస్థులు,
175, చైనాబజారురోడ్డు, మద్రాసు.

పలురకములు అందమైనగాజులు, సీమకమలములతో కట్టబడినగాజులు, మెడయందు ధరించు గొలుసులు, ప్రస్తుత నాగరికత ననుసరించి చేయబడిన మోపులతో సహా, ఇతరనగలు మావద్ద అమ్మకమునకు సిద్ధముగా నున్నవి. గాజులు తయారుచేయుటకు జత 1 కి మజూరి చేదారముతో సహా ర్వ 6. ఉత్తరములు ఆంగ్ల, అరవభాషలయందే వ్రాయవలెను. కావలసినవారికి క్యాటలాగు ఉచితముగా పంపబడును.

KESHAVJEE DEVCHAND
Manufacturing Jewellers, Gold & Silver Smiths & Precious Stones Merchants 175 China Bazaar Road, Madras.



మా సులోచన నిర్ణయము

త్వరితముగాను, సరిగాను, తృప్తికరముగా నుండును. నూతనముగావచ్చిన గ్రైన్డింగుమెషినుచే మేము పని చేయుచున్నాము, గాన మాపనియంతయు శాస్త్రోక్తముగాను, చక్కగానుండును.

సులోచనములను మేము ఎప్పుడు త్వరితముగాను, సరిగాను నిర్ణయింతుము. నేత్రస్పెషలిస్టులకు ప్రత్యేకపద్ధతులు గలవు.

Apply to:—
RADHA BROTHERS
High Class Opticians, Madras
174 Broadway (opposite to Indian Bank.)

తెలియనిది తెలియును

హనుమంతుని అంజనము

ఆశ్చర్యము! అద్భుతము!!

జరిగినది, జరుగుచున్నది, జరుగబోవునది మీకు తెలుసుకొనుటకిష్టముగలదా? అట్లుండినచో సుప్రసిద్ధమైన అంజనమును తెప్పించుకొనుడు. అది జరుగబోవు సంగతులను, తప్పిపోయిన బంధువుల వివరములు, దాచబడిన సొత్తులు, ఇతర లాభకరమైన విషయములు మొదలగునవి తెలుపును. సినీమావలె గుణముండును. అన్ని భాషలలో సరియైన జవాబులనిచ్చును. అంజనముతో పూర్తి వివరములు తెలుపబడును. 1 కి ధర ర్వ. 1-8-0 తపాలఖర్చు ప్రత్యేకము.

P P. Katcham 2/174 Broadway
MADRAS.

చిత్ర వివరణము

అగ్బరల్లిసాహెబ్ గారు, ఏ:—కోయిల్ కుంట్ల మద్యమాంసనిషేధసంఘస్థాపకులు; వీరు భూతదయకలవారు. అహింసావ్రత ప్రచారమును గావించుచున్నారు.

అయ్యప్పశాస్త్రిగారు, భమిడిపాటి, విద్వాన్:— వీరిస్వగ్రామము సిద్ధాంతము. ప్రకృతము గుడివాడబోర్డు హైస్కూలులో సంస్కృత పండితులుగానున్నారు. వీరు సంస్కృతాంధ్రకృతికర్తలు; శతావధానులు. వీరికి గానవిద్యాపరిచయమునుగలదు.

ఆంధ్రసోదరులు, జముషెడ్ పూరు:— జముషెడ్పూరు సమీపమునగల సువర్ణరేఖా నదీతీరమున మొన్న కార్తికమాసమున కార్తిక దామోదరోత్సవ సందర్భమున తీయబడిన జముషెడ్పూరు ఆంధ్రసోదరుల చిత్రము.

ఆనందనికేతనము:—(ఆశ్రమము)పశ్చిమగోదావరిజిల్లా' (కుడినుండి) శ్రీముదిగంటి జగ్గన్నశాస్త్రిగారు, బి.ఏ; వీరు కాంగ్రెసు ప్రచారకులు. ఆశ్రమమునందలి విద్యార్థులకు విద్యగరపుచున్నారు. 'పల్లెటూరు' గ్రంథమండలీ నిర్వాహకులుగా నున్నారు. ౨. శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయడుగారు యమ్. ఏ ; వీరుపాధ్యాయులుగ నుండి అసహాయోద్యమము నవలంబించిరి. కొంతకాలము రాజమండ్రి జాతీయపాఠశాలయందు ప్రధానోపాధ్యాయులుగ నుండిరి. ఇపుడు ఈ యాశ్రమమున నధ్యాపకులుగానున్నారు. ౩.శ్రీతల్లాప్రగ్గడ నరసింహశర్మగారు; వీరు చాలకాలము కాకినాడలో పిఠాపురము మహారాజావారి ఆర్ఫనేజికి అసిస్టంటు సూపరింటెండెంటుగా నుండిరి. చిన్ననాటినుండియు, సాంఘిక సేవ గావించుచుండిరి. ఈయాశ్రమమును స్థాపించిరి. ౪. శ్రీ శనివారపు సుబ్బారావుగారు; వీరీజిల్లాలో అసహాయోద్యమప్రచారముచేసి ఖద్దరు సంఘములను స్థాపించినారు. జిల్లాఖాదీబోర్డుకు అధ్యక్షులుగాను, జిల్లా కాంగ్రెసుసంఘమునకు కార్యదర్శిగాను పనిచేసిరి. 'పల్లెటూరు' అను వారపత్రికకు సంపాదకులుగనుండిరి. ప్రకృత మానందాశ్రమము నభివృద్ధిలోనికి దెచ్చుటకు పాటుపడుచున్నారు. 'పల్లెటూరు' అను గ్రంథమండలిని నడుపుచున్నారు.

కన్నయ్యగారు,చల్లా(కీ. శే.):— గంజాంజిల్లా నరసన్నపేట వీరి నివాసస్థానము. వీరు దేవాంగులు;వీరశైవులు; నిరతాన్నదానపరులు; ఆస్తికులు; ధానధర్మములు నిరంతరము యథోచితముగ జేయువారు; జంగమార్చనలు చాల చేయుచుండెడివారు. సుచిరకాలము (68సం.) జీవించి 1914 సంవత్సరమున కైలాసము నలంకరించినారు.

కృష్ణదాసుగారు-యమ్.,బి.ఏ.,బి.యల్., హైకోర్టువక్కీలు, చెన్నపురి:—వీరికి చిత్రవిద్యయందు నేర్పుగలదు. సెనేటుమందిరమున జరిగిన దక్షిణహిందూస్థాన చిత్రకళాప్రదర్శనములయందు,వీరిచిత్రములు పెక్కులు ప్రదర్శితములై జమీందారులచే కొనబడినవి. బహుమానములుకూడ పెక్కింటిని వీరుగడించినారు. వీరు గోకేలు, లక్ష్మినరసనాయుడుగారు,మహాత్ముడు, నౌరోజి, వి. కె. రామానుజాచారిగారు మొదలైనవారి వర్ణచిత్రములను పెక్కిటిని చిత్రించిరి. సర్. ఏ. పి. పాత్రోగారు వీరికి బంగారుపతకము నొకదానినొసగిరి. పచ్చయప్పహాస్టలులోనున్న మహాత్మునిచిత్రము వీరి చిత్రకళాప్రతిభకు ప్రబలనిదర్శనము. పచ్చయప్పకాలేజి ప్రిన్సిపాలుగానుండిన మే. రెన్ను, రోలో దొరగారులు వీరిసామర్థ్యమునకు మెచ్చుకొని ఇంగ్లాండుకువెల్లి యచ్చట ప్రాచ్యసాంప్రదాయమును వ్యాపించునట్లుచేయ వీరికి సలహానొసగిరి. గురూపదేశము లేకయే నిరంతరాభ్యాసముచేతనే చిత్రవిద్యయందసమానులైన వీరు ప్రశంసార్హులు.

కోటీశ్వరరావుగారు,గూడూరు:—వీరు గుంటూరిమండలములోని వేజెండ్లనివాసులు, వీరు కవీశ్వరులు. సంపూర్ణరామాయణము, పురూరవ మొదలయిననాటకములు రచియించినారు; నాటకగ్రంథమాలను స్థాపించినారు. వీరు ఆయుర్వేదమునను సమర్థులు.

గోవర్ధనరావుగారు, తుర్లపాటి:— వీరు బెజవాడ ఒకేషనల్ స్కూలు ప్రధానోపాధ్యాయులు; అధునాతన సుకవి కుమారులు. వీరి రచనము లప్పుడపుడు కృష్ణాపత్రిక మొదలయిన పత్రికలయందు గానవచ్చుచుండును.

జగ్గరాజుగారు, యమ్:—రాజమహేంద్రవరమువారు వీరు చింతామణి నాటకసమాజమున తొలుదొల్తనుండియు నటకులుగానుండిరి. వీరిపేరు ఆంధ్రదేశ మాబాలగోపాల మెఱుగును. వీరి యభినయ సామర్థ్యమునకు మెచ్చి నాటకసమాజములవారును, తదితరులు. హస్తకంకణ సువర్ణపతకాదులేకాక "ఆంధ్రనాటకకళాపూర్ణ" అను బిరుదమును సైతము నొసంగిరి. వీరు ముఖ్యముగ స్త్రీపాత్రలనే ధరింతురు. కరుణను,ప్రేమను అప్పగించునపుడు వీరికి వీరేసాటి.

దత్తమండలకళాశాలహాస్టలు, అనంతపురము:— ఈచిత్రము శ్రీ. యన్. కే. వెంకటేశనుగారు, యమ్. ఏ. యల్.టి. రాజమహేంద్రవర కళాశాలకు మార్పబడినపుడు తీసినది. ఈవెంకటేశంగారు హాస్టలుకు సహాయాధికారిగా నుండిరి.

ధర్మన్నగారు, కుసుమ:— రాజమహేంద్రపుర వాస్తవ్యులు; ఆదిమాంధ్రనాయకులలో నొకరు;స్వసంఘాభివృద్ధికై చాల పాటుపడుచున్నారు. దీనినిగూర్చి రెండుమూడు పుస్తకములనుగూడ వ్రాసియున్నారు. జాతీయ సేవయందు పాల్గొనుచుందురు.

నంజుండప్పగారు వ.:— వీరిది హిందూపురము, మూగజీవములయు, దీనసోదరులయు ప్రాణమిత్రుఁడు. వీరు మిగులనుత్కృష్ట స్వభావముగలవారు. ఇప్పుడు హైదరాబాదురాష్ట్రమున నహింసాతత్వోపదేశమును గావించుచు మిగుల బాటుపడుచున్నారు.

నాగప్పగారు, బి., బార్ అట్ లా, బెంగుళూరు:— రెడ్డికాపులలో మొట్టమొదట బ్యారిస్టరు పరీక్షయం దుత్తీర్ణులయి మైసూరుసంస్థానమున నుద్యోగముననున్నారు. ప్రకృతము బెంగుళూరు 'కాపు' సంఘమున కధ్యక్షులుగా నున్నారు.

నీలగిరి పత్రికా కార్యనిర్వాహకులు:— ఈపత్రికా కార్యస్థానము 1922 సం॥ నిజామురాష్ట్రమున నల్లగొండయందు స్థాపింపబడినది.

పాపాయమ్మగారు, వేముగంటి:— ఈ సతీమణి కాకినాడకాంగ్రెసు జనరల్ సెక్రిటరీగారగు శ్రీయుత నేత్రకంటి శ్రీనివాసరావుగారిసోదరి. 1921-వ సంవత్సరమున కాకినాడలో జరిగిన స్వదేశీవస్త్రప్రదర్శనములో నీమె రెండవ బహుమానమును, 1926-వ సం. జనవరినెలలో కాకినాడలోజరిగిన నూలువడకుపోటీపరీక్షలో మొదటిబహుమానమును, వెండిగిన్నెను బడసినది. హిందీలో మంచిపాండిత్యము నీమెగడించినది.ఈమె సహాయనిరాకరణమునవలంబించి యదిమొదలుకొనిసొంతముగానూలువడకిబట్టలను నేయుచుండును.

బాలభక్తసమాజము, కొజ్జల్లిపేట, బందరు:— రెండేండ్లకు పూర్వము స్థాపింపబడిన దీసమాజము. విద్యాభివృద్ధికి తోడ్పడుట, దైవభక్తిని నెలకొల్పుట, మొదలగునవి యీసంఘము యొక్క ముఖ్యోద్దేశములు. ప్రతిఅమావాస్యనాడును ఈసమాజమున హరిభజనకాలక్షేపములు జరుగుచుండును. శ్రీయుత ఘాతకమూరి వాగభూషణాచార్యులుగా రీసమాజకార్యదర్శిగా నున్నారు. వీరివలన నీసమాజము మిగుల నభివృద్ధిని గాంచుచున్నది.

బొబ్బిలిపోలోటీము:— శ్రీరాజా వేణుగోపాలచాలెంజికప్పును గెలుపొందినవారు: 1. శ్రీ. వెంకటగిరి కుమారరాజాగారు, 2. శ్రీరాజా వెంకట్రామరావుగారు, 3. శ్రీ. నరసయ్యాగారు, 4. శ్రీ బొబ్బిలి రాజాగారు.

బోయన్నగారు, బి. (కీ. శే.):— వీరి నివాసము బెంగుళూరునందు. వీరు రెడ్డికాపువారు. మైసూరుసంస్థానపు కాపువారికొఱకు బెంగుళూరులో నొకకాపు సంఘమును స్థాపించిరి. వీరు పాదుగలూరు ఒక్కలిగర సంఘస్థాపకులు.

మందసాదర్బారు; శ్రీనివాసరాజమణి రాజదేవుగారు, మందసరాజా:— వీరువేటయందుకడునిపుణులు.ఇప్పటివఱకు 25 పెద్దపులులను వేటాడియున్నారు. పట్టణములో 'తుపాకిగురి' పందెమున మొదటిబహుమానమును పొందినారు. వీరు "వ్యాఘ్రాంతక" అను బిరుదమునుబడసిరి. ఆబిరుదిచ్చుసమయమున కావించిన దర్బారుచిత్రమిది. పులులనేకాక ఇతరదుష్టజంతువులను వీరు చంపినారు.

మహమ్మద్ అబ్దుల్ రసూలుసాహెబ్ గారు:— గుంటూరుజిల్లా వేటపాళెం వీరినివావాసస్థానము. వీరుగొప్పవర్తకులు.చిరకాలము నుండి మదరాసులో కమీషన్ ఏజంటుగా వ్యాపారము చేయుచుండిన మహమ్మద్ పెదసిలారుసాహెబ్‌గారి కొమరులు, దాతకూడను.

మారేగౌనిగారు,(కీ. శే):— సేలంజిల్లా హోసూరుతాలూకా బొమ్మతాతనూరు వీరి నివాసస్థలము. వీరు కాపురెడ్డికులమున పుట్టిరి. చిన్నతనమున మిగుల పేదఱిమి ననుభవించుచుండిరి. పసలకాపరిగానుండి ఆగ్రామముననే రెడ్డికాపువంశమువారును, అధికసంపన్నులును అగు పెద్దమారేగౌరను నాతనికి తన 15వ యేట దత్తుపోయిరి. అదిమొదలు అధికసంపన్నులై, దానశీలురై, ఆస్తికశిఖామణులై జీవితమునుగడిపిరి. చాలమంది బీదకుఱ్ఱవాండ్రకు చదువు చెప్పించిరి. అన్నదానమును కావించుచుండిరి.

మునిసామిగౌనిగారు:— వీరి నివాసస్థానము సేలంజిల్లా హోసూరుతాలూకా కాళినాయకనపల్లి.వీరుసుప్రసిద్ధదక్షిణాంధ్రులు.

రాజుగారు, యం. జి.:— వీరు విశ్వబ్రాహ్మణులు. వీరి జాతివారిలో, యంత్రశాస్త్రము బాగుగచదివినవారు. వీరు పెక్కు బిరుదములను, బహుమానములను పొందినారు. ప్రకృతము గుంటూరునందలి ఆంధ్రకర్మాగారమున యంత్రశాస్త్రవేత్త (ఇంజనీయరు)గానుండి అధికసామర్థ్యముతో పనినిజరుపుచున్నారు. వీరు వయసునజిన్నవారు.

రాధాకృష్ణయ్య, వేమూరు:— వయస్సు పదునొకండు సంవత్సరములు. ఈబాలునినివాసము నెల్లూరు నబాబుపేటలో.ఇతడు చక్కనిసంగీతజ్ఞానముగలవాడు.మధురముగగానముచేయగలడు. ఫిడీలు అద్భుతముగ వాయించగలడు. వైణికశిఖామణి శ్రీ. వీణె శేషణ్ణగారు; ఈబాలునికి 'సంగీతవిద్వాన్' అను బిరుదమునిచ్చినారు. మఱియు.

చెన్నపురి మొదలగుచోట్ల పెక్కుసువర్ణపతకములను సంపాదించినాడీ చిరంజీవి.

రామయ్య, వై. (ప్రొఫెసరు):—వీరిది విజయనగరము. వీరు గొప్పమాంత్రికులు. నరములకు సంబంధించినరోగములను శెక్కటిని కుదిర్చినాడు. గాంధిమహాత్ము డుపవసింపవారి యారోగ్యమునాశించి వీరును ౧౮ దినము లుపవసించినారు.

రామయ్యశెట్టిగారు, ఉమ్మిడి:— చెన్నపురి ఆర్యవైశ్యులలో సుప్రసిద్ధులు; ధర్మకార్యనిరతులు; సతతాన్న దానపరులు పరోపకార పారీణులు. వీరు 1884 సంవత్సరమున ఉత్తరార్కాడు జిల్లా గుడియాతమున జన్మించిరి. 1904 సంవత్సరమున చెన్నపురికిచేరి తమ నగలవ్యాపారము నభివృద్ధిచేసిరి. నగలుచేయుట కొక గొప్ప కర్మాగారమును స్థాపించి నవనాగరికులయభిరుచులను గనిపెట్టి క్రొత్త క్రొత్త రకముల నగలనుచేయించుచుండిరి. వీరు వ్యాపారమున మంచి పేరును గడించిరి. వీరు 1925 సంవత్సరమున వేలూరున కీర్తిశేషులయిరి.

లక్ష్మీనారాయణప్రసాద్ గారు, చిరుమామిళ్ల, బి.ఏ. డిప్యూటీకలెక్టరు:—వీరు 'రావిరేల'యను కృష్ణామండలగ్రామమున 1884 సంవత్సరమున జన్మించిరి. వీరు వాసిరెడ్డి సంస్థానాధీశ్వరులకు దగ్గర బంధువులు. వీరు ప్రారంభముననే 1909వ సంవత్సరము డిప్యూటీతహసిల్దా రుద్యోగమున నియమింపబడిరి. 1919వ సంవత్సరమున డిప్యూటీకలెక్ట రయినారు. వీరు భాషాభిమానము గలవారు. వీరు పెక్కుగ్రంథములను రచియింపజేసిరి.

విశ్వసుందరీ నరసింహ శర్మలు, తల్లాప్రగడ:—ఆనందనికేతనమును స్థాపించినవారీసతీపతులు (చూ. ఆనందనికేతన చిత్రవివరము.) శ్రీమతి విశ్వసుందరమ్మగారును భర్తతోపాటసహాయోద్యమ ప్రచారమును, సాంఘికసేవను గావించుచు నాశ్రమ విద్యార్థులకువిద్యను గరపుచుందురు.

వెంకటసుబ్బారావుగారు బ్రహ్మజోస్యులు:—చింతామణినాటకసమాజమున వీరు చిరకాలమునుండి ప్రధానపాత్రముల ధరించుచుండిరి. అభినయమున గడునిపుణులు. వీరు గంభీరముగను, మధురముగను గానముచేయగలరు. పెక్కు బంగారుపతకములు వీరు పడసియున్నారు. రంగూనులోను తమ నటనాకౌశల్యమునుజూపి యుచితరీతిని సత్కారములను గాంచినారు.

వెంకటచలం. పంతులుగారు, గోటేటి;— ఇదివరలో వీరు ప్రభుత్వ సహకార సంఘముల ఇనస్పెక్టరుగనుండి 1921 లో అసహాయోద్యమ సందర్భమున రాజీనామాయిచ్చిరి. అమలాపురం బాంకు అసిస్టెంటు సెక్రెటరీగ మూడేండ్లు పనిచేసిరి. ఇప్పుడొక సంవత్సరమునుండియు ట్రిప్లికేను అర్బను కో ఆపరేటివు సొసైటీ సెక్రటరీగా పనిచేయుచున్నారు.

వెంకట్రాజుగారు, కోలంక:—ఇతడు కుమ్మరి. వయసు 18 సంవత్సరములు. గొప్పమార్దంగికుడు. గురుశిక్ష లేకయే ౫-వ యేట నేకడునేర్పుతో సంగీతవిద్వాంసులతో మృదంగమును వాయించి వారి మెప్పును బడయగలిగెను. అదిమొదలు కాకినాడ, ఏలూరు, పిఠాపురము, చెన్నపురి మున్నగు పట్టణములలో సంగీతవిద్వాంసులతో మృదంగమునువాయించి పెక్కుసత్కారములను పొందెను. ఆంధ్రభారతీతీర్థవారిమృదంగవాద్య పరీక్షయందు ప్రథముడుగ నుత్తీర్ణుడై ఉత్తమబహుమానమునుబడసెను. ఇతనికి మంచిసంగీతజ్ఞానము,లయజ్ఞానము సహజముగనే అలవడినది. చిత్రవిద్యయందును నేర్పుగల దీయాయుష్మంతునికి.

వేంకటసుబ్బారాయడుచౌదరిగారు, జంపాల:—కమ్మకులమునకు జేరినవారు. వీరినివాసము దుగ్గిరాల, గుంటూరు. వీరు గ్రామాధికారిగా చాలకాలముండిరి. తాలూకాబోర్డు మెంబరుగను, జిల్లాబోర్డు మెంబరుగను, జిల్లావిద్యాసంఘము మెంబరుగను, నీటిపారుదల కమిటీమెంబరుగను ఉండి ప్రశస్తముగు ప్రజాసేవచేసిరి. తుంగభద్రమీద కట్టినవంతెనకును, దుగ్గిరాలలోని సెకండరీపాఠశాల ప్రారంభమునకును గ్రంథభాండాగార నిర్మాణమునకును ముఖ్యకారకులయి తగిన సహాయము నొనర్చిరి.

వేంకటసుబ్బారావుగారు, పీసపాటి:—హిందీప్రచారకులు. వీరు బెజవాడలో నాలుగు సంవత్సరములు హిందీప్రచారము చేసి ప్రస్తుతము సీతానగరసత్యాగ్రహాశ్రమమున ప్రచారము చేయుచున్నారు.

వైశ్యవ్యాయామకళాశాల:— 1925వ-సంవత్సరమున శ్రీ పోలిసెట్టి ఆదినారాయణగుప్తగారు గుంటూరున దీనిని స్థాపించిరి. ఇందునలువంద్రువైశ్యవిద్యార్థులుగలరు. వీరువ్యాయామముచేయుచు, దేహదార్ఢ్యమును వృద్ధిపొందించుకొనుచున్నారు. ఇటీవల చెన్నపురియందుజరిగిన ఆర్యవైశ్యయువజన మహాసభకు సంబంధించిన కుస్తీ పోటీపరీక్షయందు గెలుపునుజెంది యొకబంగారుపతకమును, వెండిగిన్నెను బహుమానముగా బడసిరి.

శివరామదాసుగారు, కారుపల్లి:— హరికథారత్నాకర, విద్యానిధి, నేలంజిల్లా, హోసూరుతాలూకా జాగీరు కారుపల్లి వీరి నివాసస్థానము. వీరు ఆంధ్రులు; సనాతన ధర్మబోధినీ, సకలజనాభివర్ధనీ సభలను స్థాపించినారు. శ్రీ రామకోటి గ్రంథమాలను సంపాదించి రామకోటిని లిఖించినారు. 'ఆనందచంద్రిక' అను ఆంధ్రకర్ణాటపత్రికా ప్రచారకులు. సుజ్ఞానచంద్రోదయా ద్యాంధ్ర కర్ణా

టక గ్రంథములను బెక్కిటిని రచియించినారు. శ్రీమద్రామాయణ మహాభారత భాగవతాది గ్రంథములను హరికథారూపమున నుపన్యసింపగలరు. మఱియు జీవకారుణ్య సంఘమును నెలకొల్పి మద్య మాంసనిషేధ ప్రచారమును తీవ్రముగా జేయుచున్నారు.

శ్రీ శారదా సమాజము, అనంతపురము:— 1918-వ సంవత్సరమున నిది స్థాపింపబడి రిజిస్టరు చేయబడినది. స్త్రీవిద్య నభివృద్ధిచేయు నుద్దేశముతో ప్రతిశుక్రవారమును స్త్రీలు పురాణేతిహాసములు చదువుచు నుపన్యాసము లిచ్చుచుందురు. 500 ఆంధ్రద్రవిడగ్రంథములుగల ఒకగ్రంథాలయమును గలదు. వార్తాపత్రికలును వచ్చుచున్నవి. ఇచ్చటబాలికలకు, కుట్టుపని అల్లికపని మొదలయినవి నేర్పబడుచున్నవి. సమాజమునకు భవనముకట్టుటకై పురపాలకసంఘమువారు భూమినొసగిరి. చందాలువసూలుచేసి ఆద్రవ్యముతో గట్టుచున్న భవనము త్వరలో పూర్తికాగలదు. గ్రంథాలయమునకై ప్రభుత్వమువారు గ్రాంటునిచ్చినారు. అధ్యక్షురాలు; శ్రీమతి హట్టి పిళ్లమ్మ; కార్యదర్శిని-శ్రీమతి యన్. వి. మీనాక్షి సుందరమ్మ; సహాయకార్యదర్శిని- శ్రీమతి హిందూపురం సుబ్బమ్మ.

సచ్ఛూద్ర యువజన సేవాసంఘము, రాజమండ్రి: ఇది పోయినసంవత్సరము స్థాపింపబడినది. స్వజాతివిద్యాభివృద్ధికై యీసంఘము మిగుల పాటుపడుచున్నది. సుమారేబదిమంది బాలబాలికలకు పుస్తకములు, పలకలు, బలపములు, కలములు మొదలయినవాని నిచ్చి వారివిద్యాభివృద్ధికి సహాయపడుచున్నారు. చిత్రములో రెండవవరుసలో (ఎడమనుండి) మూడవవారు శ్రీడాక్టరు పో. వేంకటాద్రిగారు, కార్యదర్శి; నాలవవారు శ్రీ యం. సత్యనారాయణమూర్తిగారు, అధ్యక్షుడు.

సి. యన్. రెడ్డిగారు (కీ. శే.) యం. ఏ. హానర్సు ఎడింబర్గో:— వీరు నర్సాపురం, టైలరు ఉన్నతపాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగ నియమింపబడిన నాలుగునెలలోనే మృత్యువువాత జిక్కిరి. వీరివయసుముప్పదిమూడేండ్లు. వీరుపాధ్యాయులుగానున్న యీయల్పకాలముననే, బాలురప్రేమకును, పురజనులగౌరవమునకును, బాత్రులైరి.

సీతారామమూర్తిచౌదరి గారు, తుమ్మల:— రేపల్లెతాలూకాకావూరుగ్రామమువారు; వీరుకులమునకమ్మవారు. వీరికి సంస్కృతాంధ్రభాషా పరిచయముగలదు. సరసముగ నాంధ్రమున కవిత్వమునుచెప్పగలరు. వీరు 10గ్రంథమునురచియించినారు. అసహాయోద్యమము నవలంబించి తత్ప్రచారము గావించుచుందురు. గ్రంథాలయమును స్థాపించి దాని అభివృద్ధికై పాటుపడుచున్నారు. భాషాభిమానము మెండుగ గలవారు.

సీతారామయ్యగారు, కొలచల:— వీరి వాసస్థలము ఉయ్యూరు; కృష్ణామండలము. వీరిది పండితవంశము. వీరికినిసంస్కృతపాండిత్యముగలదు. అమెరికాలోచికాగో యూనివర్సిటీయందు యం. ఏ. యం. యస్. సి. పట్టముల వడసినారు. ఇపుడు న్యూయార్కులో కొలంబియా విశ్వవిద్యాలయమునకుజేరిన ఫీపిల్సు హైస్కూలులో రసాయనశాస్త్ర బోధకులుగా నున్నారు.

సంపూర్ణము

అమృతాంజనము

సకలవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే

అమృతాంజనం డిపో

బొంబాయి లేక మదరాసు

శ్రీరస్తు. శ్రీమహాగణాధిపతయేనమః. శ్రీరామచంద్రాయనమః.

శ్రీ అక్షయనామసంవత్సర సిద్ధాంత పంచాంగమ్

శ్లో. శ్రీకల్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్నదోషాపహం । గంగాస్నాన విశేషపుణ్యఫలదం గోదానతుల్యంనృణామ్
ఆయుర్వృద్ధిదముత్తమం శుభకరం సంతానసంపత్ప్రదం । నానాకర్మసుసాధనం సముచితం పంచాంగమాకర్ణ్యతామ్.
శ్రీజానకీహృదయపంకజపద్మమిత్రం । మిత్రాన్వయోద్ధమనిశం సుజనాభిరామం । రామన్నతోస్మిసురసేవితపాదపద్మం । వదోద్ధృతప్రముఖదైవగణాగ్రగణ్యం॥
శ్రూయతాంసుఖమాయుష్యంధన్యత్వంసుయశప్రదం। జ్ఞానవిజ్ఞానసంపన్నంపంచాంగంపావనంపరం॥

అస్యసంవత్సరస్య సృష్ట్యాది

గతాబ్దాః	౧౯౫౫౮౮౫౦౨౭
కలియుగగతాబ్దాః	౫౦౨౭
శాలివాహనశకగతాబ్దాః	౧౮౪౮

విక్రమార్కగతాబ్దాః	౧౯౮౩
హూణశకగతాబ్దాః	౧౯౨౬-౧౯౨౭
ఫసలి	౧౩౩౫-౧౩౩౬
ఫారశి	౧౩౪౪-౧౩౪౫

ఈసంవత్సర అధిక చైత్ర నిజచైత్రమాసములందు అచ్చటచ్చట తొలకరి ప్రారంభించును వైశాఖ జ్యేష్ఠమాసములయందు గాడ్పులు హెచ్చుగాను ఖండవృష్టిగాయుండును. ఆషాఢమాసంబున స్వల్పవృష్టిగానుండును. శ్రావణ భాద్రపదమాసంబులయందు సర్వదేశములయందు సువృష్టి కలుగును. ఆశ్వయుజ కార్తీకమాసములందు సర్వదేశములకు సువృష్టికలుగును, రాజు చంద్రుడు శుభుడగుటచేత రాజులకు పరస్పరవైరములు కలిగియుండును. శ్వేతధాన్యములు, రక్తధాన్యములు చక్కగాఫలించును. రసవస్తువులకు వెలలు అతిశయించియుండును. నీరస వస్తువులకు వెలలుతగ్గియుండును. సూర్య చంద్రగ్రహణంబులు అభావమైనందున జగల్లగ్నప్రవేశమందున సర్వదేశములు సుభిక్షముగానుండును. జనులు సర్వరోగములచే పీడింపబడుదురు. పశుపక్షి మృగాదులు సుఖముగానుండును. ఆశ్వయుజ శు ౧౦ శనివారము మొదలుకొని మార్గశిర బ ౩౦ సోమవారం వరకు గురుమౌఢ్యమున్న, పునః మాఘ బ ౧ ప్రభృతి ఫాల్గుణ బ ౩ పర్యంతం గురుమౌఢ్యమున్నకలదు. కార్తీక బ ౧౩ శుక్రవారం సింధూనది పుష్కరప్రవేశము. అపరసస్యములు విశేషముగా ఫలించును. ఆరుద్రా రాత్రి ప్రవేశించినందున దేశ సుఖముకలుగును. స్త్రీపురుషాదులు సర్వసుఖములచేనుందురు. వర్షము యిద్దము మత్తుముగాయున్నందునను పంటలు ౭। యేడుంపాతిక వీసములుగా ఫలించును. ఈసంవత్సర జ్యేష్ఠ బ ౩౦ శుక్రవారం ఉదయాది మోక్షకాలః ౦-౭ ఆద్యంతపుణ్యకాలః ౫-౨౫ సూర్యగ్రహణము గలదు, అయితే మనదేశములో దృశ్యముకాదు. సర్వేజనాస్సుఖినోభవంతు. సమస్త సన్మంగళానిభవంతు.

ఈపంచాంగము మ-రా-రా-శ్రీ పర్వపోలు పురవాస్తవ్యులగు యలమంచి - రామయ్యగారిపుత్రులైన పిచ్చయ్యగారు, సుబ్రమణ్యముగారు, సూర్యనారాయణగార్లను కాశంయ్యగార్లకు
ముఖ్యాశ్రితుడును పాతనాపురవాస్తవ్యులగు కాశీపాటి వెంకంనాయుడుగారి పుత్రుండైన రామానాయుడిగారి ద్రవ్యసహాయముచే,

బ్రహ్మశ్రీ, నిమ్మగడ్డ - జ్వాలాపతి సిద్ధాంతిగారి పుత్రుండగు

నిమ్మగడ్డ - వేంకటనృసింహ సిద్ధాంతిగారిచే గుణింపబడినది

ప్రకటింపబడియె. 1926-సం॥

రాహుకాలము.

వారం	మొదలు.	వరకు.	వారం.	మొదలు.	వరకు.
ఆది	4½	6	గురు	1½	3
సోమ	7½	9	శుక్ర	10½	12
మంగళ	8	4½	శని	9	10½
బుధ	12	1½			

—(0)—

యాదిక్కునుగూర్చి పోయెడు ప్రయాణమునకు యోగ్యముకాని వారశూల, యోగిని, నక్షత్రశూలలు.

క్కులు.	వారశూల.	యోగిని.		నక్షత్రశూల.
క్షిణం	శని-సోమ	ప్రథ-నవ	ఆ-3-౧౧	జ్యే-ధని
డమర	గురు	పంచ-త్ర	వై-౪-౧౨	శ్రవ-అశ్వి
ర్పు	ఆది-శుక్ర	షష్టి-చతు	వా-3-౧౫	పుష్య-రో
త్తరం	బుధ-మంగ	ద్వి-దశ	ఈ-3౦-౮	హ-పూఫ

దినప్రమాణమునుగాని రాత్రి ప్రమాణమునుగాని యెనిమిదిచే భా చగా వచ్చిన లబ్ధము దినరాత్రులలో ముహూర్తకాలంబగును.

గౌరీపంచాంగం కాలం 1-కి 3౹౹-ఘడియలు.

లం	ఆది.	సో.	మం.	బుధ.	గురు.	శుక్ర-	శనివా.
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	శుభం
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	ఆదా	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ఉద్యో	కలహ	విషం	కలహ	కలహ	శుభం
౪	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహ	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహ
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

సీతాచక్రఫలాని.

౧-రా	౨-సీ	౩-ల	౪-వి
౫-ఇం	౬-రా	౭-కుం	౮-జాం
౯-హ	౧౦-సు	౧౧ అం	౧౨ శూ
౧౩-నా	౧౪-భ	౧౫-కై	౧౬-గు

౧- స్థాననాశంచరామేణ
౨- సీతాయాంసుఖమేవచ
౩- లక్ష్మణాత్కార్యసిద్ధించ
౪- సర్వలాభోవిభీషణాత్
౫-ఇంద్రజిద్రాజ్యకల్యాణం
౬-రావణేనకులక్షయః
౭- మరణంకుంభకర్ణాచ్చ
౮- దీర్ఘమాయుశ్చజాంబవాత్
౯- హనుమాన్ కార్యసిద్ధిశ్చ
౧౦-సుగ్రీవాత్సుఖసంపదః
౧౧-అంగదేనసుఖంరాజ్యం
౧౨-శూర్పణఖ్యాచహానిదః
౧౩-నారదాత్కలహంచైవ
౧౪-భరతాత్పుష్టివర్ధనం
౧౫-కైకేయాత్కార్య నాశంచ
౧౬-గుహేనప్రియదర్శనం॥
ఇతి సీతాచక్రఫలాని.

శ్రీ రామచక్రము

శ్రీ నీ శ ఈ షే త్వ కీ సు ము రా పు వ లు ర
డు సు క్కి మ అ పు ని వ గా రా స్తు ల యా లు
త మి కే సే వు షే అ స వ లు పిం దు ర ష్య తే
ను త లా చు చి సం దు ధ సం గ్ర ఢ యు కో ఊం థ
భ సం భ హాం వు నం వ న వి గ భ వి వ త అ
గం ది స్తు వ వి స్తాం ల్ల ల పు వ కీ ది ద ఘం వి
న చి త్రాల్లి డు అం సు ది గా పు న రు కీ కొ డు
డగా ని త కా చిం డు ల వ హాం/న కీ ల ర్యం త
గి ల్ల వ కొండు చి క సే ఘం షో భ ల్ల స్నీ రా
నీ దు యు ది యి గ షే ది డు కా శ వు గా న వం
తే న నీ ర్యం త్రు షే ని ఢి తుం సం మన్ను స వి లు
మేచిం ణి భ ల చిం ఫ కో అ లు త ప్రా వి లో త
లం ధం వు గా సే థి స్తుం పె సే అ ని తుందు య స్తే
ది జ యవు శ్చ ది ని కు షే ని యక తు య నం
జ నం లా ది మావుంది ముమ మ మను ము సు డు

ఈప్రశ్నయందు తనకిష్టమైనఅక్షరమునుస్పృశించిఅయక్షరమునువకచోటవ్రాసిఆదిమొదలుకొని పదియవయక్షరమును క్రమముగా వ్రాసి చదివితే ఇష్టఫలాఫలములను తెలుసుకొనవచ్చును.

ఆనందాదియోగములు.

అ॥ సో॥ మం॥ బు॥ గు॥ శు॥ శ॥
అ-మృ-ఆ-హ-అను-ఉ-పూ-ఆనందయోగః॥కార్యసిద్ధి.
భ-ఆ-మ-చి-జ్యే-అ-ఉ-కాలదండః-కార్యనాశనము.
కృ-పున-పు-స్వా-మూ-శ్ర-రే-ధూమ్ర॥ కార్యభంగము,
రో-పు-ఉ-వి-పూ-ధ-తృ-ధాత్రీ॥సౌఖ్యము,
మృ-ఆ-హ-అను-ఉ-శ-భ-సౌమ॥కార్యసిద్ధిసుఖం.
ఆ-మ-చి-జే.ఆ-పూ-కృ-ధ్వాంత॥కార్యంచెడును.
పున-పు-స్వా-మూ-శ్ర-ఉ-రో-ధ్వజ॥ద్రవ్యప్రాప్తి.
పుఉ-వి-పూ-ధ-రే-మృ-శ్రీవత్స॥కార్యసిద్ధి.
ధ-హ-అను-ఉ-శ-అ-అ-వజ్ర॥కార్యభంగము.
మ-చి-జ్యే-అ-పూ-భ-పున-ముద్గర॥కార్యహాని.
పూ-స్వా-మూ-శ్ర-ఉ-కృ-పు-ఛత్ర॥స్త్రీలాభంసుఖము,
ఉ-వి-పూ-ధ-రే-రో-ఆ-మిత్ర॥తీర్థదర్శనలాభము.
హ-అను-ఉ-శ-అ-మృ-మ-మానస॥సర్వలాభం.
చి-జ్యే-అ-పూ-భ-అభ్ర-పద్మ॥ఐశ్వర్యప్రాప్తి.
స్వా-మూ-శ్ర-ఉ-కృ-పున-ఉ-లంబ॥కార్యహాని
వి-పూ-ధ-రే-రో-పు-హ-ఉత్పాత॥మహాభయము
అను-ఉ-శ-అ-మృ-ఆ-చి-మృత్యు-మృత్యుప్రదము.
జ్యే-అ-పూ-భ.ఆ-మ-స్వా-కాలయోగ॥వృద్ధహాని.
మూ-శ్ర-ఉ-కృ-పున-పు-వి-సిద్ధ॥కార్యసిద్ధి.
పూ-ధ-రో-పు-ఉ-అను-శుభ॥కార్యసిద్ధి.
ఉ-శ-అ-మృ-ఆ-హ-జ్యే-అమృత॥సర్వసిద్ధిలాభము.
ఆ-పూ-భ-అ-మ-చి-మూ-ముసల॥కార్యహాని.
శ-ఉ-కృ-పున-పు-స్వా-పూ-గద॥బంధనప్రాప్తి.
ధ-రే-రో-పు-ఉ-వి-ఉ-మాతంగ॥వృద్ధలాభం.
శ-అ-మృ-హ-అను-అ-రాక్షస॥పీడా.
పూ-భ-అ-మ-చి-జ్యే-శ్ర-చర॥కార్యభంగము,
ఉభా-కృ-పున-పు-స్వా-మూ-ధ॥స్థిర॥కార్యసిద్ధి.
శ-రో-పు-ఉ-వి-పూ-శ॥వర్ధమాన॥కార్యసిద్ధి.

అమృతయోగాః.

ఆది. మూ,శ్ర,రే,హ,రో,ఉత్త,ఉషా,ఉభా
సోమ. మృ,స్వా,రే,పున,శ్ర.
మంగళ.రో,మూ,అశ్వి,ఉత్త,ఉషా,ఉభా.
బుధ. కృ,పుబ్బ,పూషా,పూభా,ఉషా,ఉభా.
గురు. అశ్వి,పుష్య,స్వా,మఖ.
శుక్ర. మూ,హ,రే,అశ్వి,అనూ,స్వా,ఉత్త,ఉషా,ఉభా.
శని మ,స్వా,కృ,రో,శత:

మరణయోగాః.

ఆది. అనూ,జ్యే,మ,విశా,ధని.
సోమ. మఖ,విశా,కృ,పూభా,ఉషా.
మంగళ.శత,ఆరుద్ర,విశా,పూభా.
బుధ. ధని,మూ,రే,అశ్వి,హ.
గురు. మృ,రో,శత.ఆరుద్ర,ఉత్త,విశా,పూభా.
శుక్ర. పుష్య,రో,జ్యే,శ్ర,ఆశ్రే,మఖ.
శని. చి,పూభా,హ,రే,ఉత్త,ఉషా,ఉభా.

తేది వానలు: ఆని ౧౦-తేది, అడి ౮-తేది, అవని ౬-తేది పెరటాశి ౪-తేది, అల్పశి ౨-తేది, కార్తికి ౧-తే, చినుకులుపడిన అసంవత్సరము చక్కగావర్షించును.

కరిదినములు:—చిత్రి౬-౧౫, వైయాశి౭-౧౬-౧౭, ఆని ౧[illegible], ఆడి ౨-౧౦-౨౦, అవణి ౨-౯-౨౮, పెరటాశి ౧౬-౨౯, అల్పశి ౬-౨౦, కార్తి ౧-౧౦-౧౭, మార్గళి ౬-౯-౧౧, తై ౧-౨-౩౧౩-౧౭, మాశి ౧౫-౧౬-౧౭, పంగుని ౬-౧౫- ౧౯ ఈ [illegible]లు శుభకార్యముల కుపయోగింపవు.

వాస్తుపురుషుడు నిద్రవిడుచుకాలము.

చిత్రి ౧౦ తే ౫ గడియలు. వయ్యాశి ౨౧ తే ౨ గడియలు ఆడి ౧౧ తే ౨గడి. ఆవణి ౬ తే ౧౦గడి. అల్పశి ౧౧ తే ౨గడి. కార్తికి ౮ తే ౧౦గడి తై ౧౨ తే ౨౨గడి మాశి ౨౨ తే ౮ గడి పంగుణి ౨౨ తే ౮ గడి. ఆని, పెరటాశి, మార్గళి మాసములందు మాత్రము నిద్రవిడుచుటలేదు.

వైరవర్గములు. ఈరీతిగా నక్షత్రములకు వైరవర్గములు చూడవలెను.

అశ్విని శతభిష-గుఱ్ఱములు
పుష్యమి కృత్తికలు-మేకలు
ఉత్తరాషాఢ అభిజిత్-ముంగిసలు
ఆశ్లేష పునర్వసులు-పిల్లులు
ఉత్తర ఉభా-గోవులు
విశాఖ చిత్త-పులులు
పూర్వాషాఢ శ్రవణం-కోతులు

భరణి రేవతులు-ఏనుగులు
రోహిణి మృగశిర-సర్పములు
మూలారుద్రలు-శునకములు
మఖా పుబ్బలు-కొక్కులు
స్వాతి హస్త-దున్నపోతులు,
జ్యేష్ఠానూరాధ-జింకలు
పూభా ధనిష్ఠ-సింహములు

అథ వివాహ సుముహూర్త నిర్ణయః.

నిజచైత్ర బ ౩ శు॥ దివా అనూ కటకలగ్నె వివాహశ్శుభః, ఉదయాది ఘ ౧౩-౨౦ బుధశుక్ర :నవమస్థితి రవాస్య లగ్నస్యబలం నేత రత్. వైశా శు౫ ఆది॥ రాత్రౌ పున మీనలగ్నె వివాహశ్శుభః, అస్తాది ౨౦-౨౮, వైశాఖ శు౯ శు॥ రాత్రౌ ఉఫ మీనే వివాహశ్శుభ అస్తాది ౧౯-౩౦ మార్తాండరీత్యా నిష్పంచకశ్శుభజామిత్రం॥ జ్యేష్ఠ ౯ శని॥ రాత్రౌ హస్త వృషభె వివాహః, అస్తాది ౨౪-౨౧ శు॥ ౧౩ బు॥ రాత్రౌ అనూ వృషభే వివాహశ్శుభః, అస్తాది ౨౩-౩౯ జ్యే బ ౨ ఆ॥ ఉషా దివా ఉషా సింహలగ్నె వివాహః, ఉదయాది ౧౨-౨౦ భానా ఏకాదశస్థానస్థితత్వాత్ కుజాష్టమదోషానాస్తి॥ శ్లో॥ షష్టాష్టమద్వాదశగేచ చంద్రే తద్దోషనాశం రవిరాయసంస్థో॥ అసావ్యం రాత్రౌ వృషభలగ్నే వివాహశ్శుభః॥ అస్తాది ౨౨-౪౮ బ ౩ సో॥ దివా శ్రవ కటకే వివాహశ్శుభః॥ ఉదయాది ౪-౨౬ బ౬ గు॥ రాత్రౌ ఉభా వృషే వివాహశ్శుభః॥ అస్తాది ౨౨-౧౧ నక్షత్రభేదత్వాత్ సగ్రహదోషోనాస్తి॥ బ౭ శు॥ దివా ఉభా కటకలగ్నే వివాహశ్శుభః॥ ఉదయాది ౩-౪౪ ధృవకసహిత నిష్పంచకః॥

బల్లిపతనములు.

బల్లిపతనమువలన సంభవించెడు శుభాశుభములు సర్వజనమనోరంజకంబయిన శుభాశుభలక్షణములతో గూడుచున్న గ్రంథమును నిచట వ్రాయుచున్నారము.

శిరసు-కలహం. ముఖే-బంధుదర్శనం. భ్రూమధ్యే-రాజానుగ్రహః. ఉత్తరోష్ఠే-ధనవ్యయః. అధరోష్ఠే-ధనలాభః.నాసాంతే-వ్యాధిసంభవః. దక్షిణకర్ణే-దీర్ఘాయుః. వామకర్ణే-వాణిజ్యలాభః. నేత్రయుగ్మే-కారాగృహప్రాప్తిః. చుబుకే-రాజదండః. వక్త్రే-భయం. కంఠే-శత్రునాశః. దక్షిణభుజే-ఆరోగ్యం. వామభుజే-స్త్రీసంభోగః. మణిబంధే-యశః. దక్షిణబంధే-వ్యథా. స్తనయుగ్మే-దోషః. ఉదరే-ధాన్యలాభం. వక్షసినాభౌచ-ధనలాభః. పార్శ్వయో-ర్బహులాభః ఊరుదేశే-పిత్రారిష్టం. జానుజంఘయోః-సుఖం. పాదయోః-ప్రయాణం. పృష్ఠభాగే-శుభకార్యానుకూలం. నఖేషు-ధనవ్యయః. లింగే-దరిద్రః. కేశాంతే-మృత్యుభయం.

శుభశకునములు.

ముత్తయిదువ,కన్య,వేశ్య,జంటబ్రాహ్మణులు, మంగళవాద్యము,పుష్పఫలములు,గొడుగు,చెరకు,అన్నం,పాలు,పెరుగు, మాంసము, పొగలేనిఅగ్ని,బిడ్డనెత్తిన స్త్రీ,కల్లు,తేనె,ఏనుగ,ఎద్దు,గుఱ్ఱము, కొండముచ్చు, చలవవస్త్రములు,అక్షతలు ఇది శుభములు.

నవగ్రహములు వ్యాపకస్థానములయందుండునప్పుడిచ్చుచుండెడి గోచారఫలములను దెలియచేయుక్రమము.

శ్రీ	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨
రవిః	చలనం	భయం	సంపత్	మానహానిః	చాంచల్యం	శత్రునాశం	దేహపీడా	రోగః	భయం	లాభః	ఆరోగ్యం	వ్యయః
చం	సౌజన్యం	వ్యయః	లాభః	హానిః	శిక్షా	శుభం	లాభః	వ్యయః	వ్యాకులః	లాభః	సుఖం	దుఃఖం
కుజః	ఖేదం	వ్యయః	లాభః	రిపుభయః	వైకల్యం	ధనలాభః	కలహః	భయం	వ్యయః	చలనం	లాభం	రోగం
బుధః	బంధః	లాభః	వ్యయః	శుభం	దరిద్రం	ఆభరణః	వ్యసనం	సంతోషం	దుఃఖం	శుభం	సుఖం	వ్యయః
గురుః	గమనం	ధనలాభః	ఆపత్	వ్యయం	సంపత్	దుఃఖం	ఆరోగ్యం	హానిః	ధనాగమః	హానిః	సంతోషః	పీడా
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభ	వ్యయః	క్లేశం	భయం	ధనలాభః	సౌఖ్యం	లాభః	లాభః
శనిః	ఆపత్	హానిః	సంపత్	రోగః	పీడా	సుఖం	రాజదండం	దుఃఖం	రోగః	జాడ్యం	లాభః	క్లేశః
రా	భయం	కలహం	సౌఖ్యం	మృత్యుః	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యుః	సంతాపం	కలహం	లాభః	హానిః
కేతుః	భయం	అపరాధం	సుఖం	హానిః	క్లేశః	సంతోషం	క్షితిః	హానిః	కలహః	విరోధం	ధనాగమః	హానిః

అథ చాంద్రసౌరమానాభ్యాం

శ్రీ అక్షయనామ సంవత్సర ఫలం.

శ్లో॥ నరాః రావణ్యకరోత్ప్రపఠన్ వ్యాగాశ్వగోబాఖిలభూతరాశః। త్రిభాగశేషం పరుతేక్షయాబ్దే మహోత్సవావృష్టిర్నృపాధి వైరః॥

రాజా చంద్ర ఫలం.

శ్లో॥ ధరాధిపత్యా అఖిలాం వద్వృష్ట్యా ధరాధరం కే మఖిలం సుభిక్షం। సుపూర్ణసస్యానిఫలంతిభూమాః గతోత్సహిహ్యబ్దపతౌ శశాంకే॥

అధికమాస ఫలం. రాజావజః.

జాతోద్ధతో వహ్నిరతిప్రచండో దహాత్యజంగ్రామ పురో వనాని। నశ్యంతి మంచంతిషు సాస్యనఘనం యమాన్నృపాణాం తక్షేబ్దనాథే।

మంత్రి కుజఫలం,

స్యాయురాజాన్యత్వ మంత్రి యస్మిన్నబ్దే యదాభవేత్ । చోరాగ్నిప్రబాధాభిః పీడ్యంతే భూభుజాదయః॥

మంత్రి కుజఫలం.

పురగ్రామవనాదీని దహ్యంతే వహ్నినాభృశం । మందవృష్టిర్భవేద్దుర్భిక్షం మంత్రిత్వాద్భూమినందనే॥

సేనాధిపతి చంద్రఫలం.

అతివర్షమతీవార్ఘం మహారోగాసుఖినో జనాః । బహుక్షీరప్రదా గావో చంద్రే సేనాధిపే సతి॥

సస్యాధిపతి శుక్రః.

జలధాన్యాని సస్యాని స్థలధాన్యానియానిచ । కృష్ణభూమిస్తు ఫలితా శుక్రే సస్యాధిపే సతి॥

ధాన్యాధిపతి బుధః.

మధ్యవృష్టిర్మందసస్యం మేఘవాతేన పీడితాః । గ్రాసస్సర్వత్ర సాణాంచ బుధే ధాన్యాధిపే సతి॥

అర్ఘాధిపతి చంద్రః.

సువృష్టిస్సర్వసస్యానాం అభివృద్ధిశ్చ జాయతే । మహతీచార్ఘవృద్ధిస్స్యా చంద్రేచార్ఘాధిపే సతి॥

మేఘాధిపతి చంద్రః.

సువృష్టిస్సర్వదేశానాం ఫలితా ధాన్యజాతయః । బహుక్షీరప్రదా గావా చంద్రే మేఘాధిపే సతి॥

రసాధిపతి రవిః.

ఘృతతైలగుడక్షౌద్రయోచా శ్వేతరసజాతయః । రూపాణ్యభూతానాం తిలేసర్వే రసాయదిరసాధిపే॥

నీరసాధిపతి గురుః.

పూగీఫలాన్యఖిలరత్నసువర్ణ ధాన్యకం తామ్రాసుమచర్మకుసుమాని చచందనంచ। వృద్ధియుతాన్యజగనస్సుఖినో భవంతి భూమావనీరసపతౌ సురరాజపూజ్యే॥

రవేః ఆర్ద్రాప్రవేశ ఫలం.

దివార్ద్రా సస్యనాశాయ రాత్రౌ సస్యాభివృద్ధయే। ఆర్ద్రాహార్ద్రా రాత్రౌచ మహదర్ఘ సువృష్టికృత్॥

గురోః రాశిఫలం.

ఆరాత్రితో జనాద్ధాత్రీ పూర్ణసస్యా సువృష్టిభిః । విత్తరోగభయాన్సర్వే మకరస్థే సురార్చితే॥

శనిరాశి ఫలం.

అలిస్థితేరోగభయం ప్రజానాం జలేత్యమానా జితనర్కపుత్రే। క్షీణత్పలానాం చగణస్యనాశః మహీపతీనాం వైరంతిభూమా॥

జ్యే శు ౧ శుక్రవార ఫలం.

ప్రజారోగ్యసుభిక్షంచ క్షేమం సస్యవివర్ధనం । సువృష్టిస్సర్వదేశానాం జ్యేష్ఠాదౌ భృగువాసరే॥

ఆషాఢ శు ౫ ఉ-ర నక్షత్రఫలం. వారఫలం.

సుభిక్షం క్షేమమారోగ్యం సర్వసస్యవివర్ధనం । ఆషాఢపంచమీ యుక్తే గురువారఫలం వదేత్॥

అథ మకరసంక్రాంతి ఫలం.

ఏతత్సంవత్సర పుష్య శు ౧౨ శుక్రవాసరే రోహిణీ నక్షత్రే శుభనామయోగే భద్రవాకరణే రాత్రౌ ధనుర్లగ్నే ౫౪-౩౧ ఘటికాసమయే రవేర్మకరప్రవేశః॥

అస్య పురుషస్యలక్షణం.

శ్లో. త్రిశీర్షం ద్విముఖం చైవ
చతుర్వక్త్రం త్రినేత్రకం। లం
బకర్ణం రక్తదంతం లంబభ్రూం
దీర్ఘనాసికం । అష్టబాహుం ద్వి
పాదంచ వికృతం కృష్ణవర్ణ
కం। శతకోటిజన విస్తీర్ణం
ద్వాదశాయామసంస్కృతం।
ఏవం రూపం సమిక్షేయం సం
క్రాంతిపురుషలక్షణం॥



అస్య పురుషస్య మందనామధేయః, నింబోదకస్నానం చర్మాంబరధారణం, హరిద్రాగంధలేపనం, మాధవీపుష్పం, పుష్యరాగభూషణం, కాంశ్యపాత్రే భక్షణం. చిత్రాన్నభోజనం, బిల్వపత్రభక్షణం, కుంతాయుధం, జీర్ణఛత్రం, అశ్వవాహనం, ఈశాన్యదిగ్గమనం, స్వస్థానస్థ, వారఫలం-విప్రనాశం, స్నానఫలం-రోగం చర్మధారణఫలం-గ్రహబాధా, గంధలేపనం-స్త్రీలాభం, పుష్పఫలం-గర్జననాశం, భూషణఫలం-వివాదం, భక్షణఫలం-వ్యాధిపీడా, ఆయుధఫలం-యుద్ధం, ఛత్రఫలం-శుభం, వాహనఫలం-నాశం, ఈశాన్య-దేశక్షామం, పక్షఫలం-క్షామం, తిథిఫలం-సుఖం, నారఫలం-సుభిక్షం, లగ్నఫలం-సర్వసమృద్ధిః.

అథవర్షఫలిలిఖ్యంతే.

అధికచైత్ర శు౧ ప్రభృతి బ ౩౦ పర్యంతం రవ్యాదిగ్రహాణాం అమృతవాయుమేఘనాడి సంచారవశాత్ స్వల్పవృష్టిః॥ నిజచైత్ర శు౧ప్ర॥ బ౩౦ప॥ రవ్యాదిగ్రహాణాం అమృతజలవాయునాడి సంచారవశాత్ స్వల్పవృష్టిః॥ వైశాశు౧ప్ర॥ బ౩౦ప॥ రవ్యాదిగ్రహాణాం వాయుమేఘనాడిసంచారవశాత్ స్వల్పవృష్టిః॥ జ్యేశు౧ ప్ర॥ బ౩౦ ప॥ రవ్యాదిగ్రహాణాం సౌమ్యజలవాయునాడిసంచారవశాత్ మధ్యవృష్టిః॥ ఆషాశు౧ప్ర॥ బ౩౦ప॥ రవ్యాదిగ్రహాణాం వాయుమేఘనాడిసంచారవశాత్॥ స్వల్పవృష్టిః॥ శ్రావశు౧ప్ర॥ బ౩౦ప॥ రవ్యాదిగ్రహాణాం జలామృతవాయునాడిసంచారవశాత్ మధ్యవృష్టిః॥ భాద్రశు౧ప్ర॥ బ౩౦ప॥ రవ్యాదిగ్రహాణాం చండమేఘవాయునాడి సంచారవశాత్ స్వల్పవృష్టిః॥ ఆశ్వశు౧ ప్ర॥ బ౩౦ప॥ రవ్యాదిగ్రహాణాం జలామృతమేఘవాయునాడిసంచారవశాత్ సువృష్టిః॥ కార్తిశు౧ ప్ర॥ బ౩౦ప॥ రవ్యాదిగ్రహాణాం జలామృతనీలనాడిసంచారవశాత్॥ సర్వదేశేషు సువృష్టిర్భవతి ఇయమేవ తులావృష్టిః॥

అథ కందాయఫలాని.

అశ్వ	భ	కృ	రో	మృ	ఆర్ద్రా	పున	పుష్య	ఆశ్లే	మ	పూఫ	ఉఫ
౦	౩	౬	౧	౪	౭	౨	౫	౦	౩	౬	౦
౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧
౩	౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦	౩	౧

హ	చి	స్వా	వి	అనూ	జ్యే	మూ	పూ	ఉ	శ్ర	ధ	శ	పూ	ఉ	రే
౪	౭	౨	౫	౦	౩	౬	౧	౪	౭	౨	౫	౦	౩	౬
౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧
౪	౨	౦	౩	౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦	౩	౧

శ్లో. విషమే చార్థలాభం స్యాత్ సమేషు సమతాం భవేత్।
శూన్యే శూన్యమవాప్నోతి కందాయఫలముత్తమం.

చాంద్రమాసాఘటికాః.

అధికచైత్రే-అత్యల్పఘటికాః, నిజచైత్రే అవర్షుః, వైశాఖే అనఘటికాః జ్యేష్ఠే అవర్షుః, ఆషాఢే అత్యల్పఘటికాః. శ్రావణే అత్యల్పఘటికాః, భాద్రపదే సమాఘటికాః, ఆశ్వీజే అత్యల్పఘటికాః, కార్తీకే అనఘటికాః, మార్గశిరే అత్యల్పఘటికాః, పుష్యేఽల్పఘటికాః, మాఘే అత్యల్పఘటికాః, ఫాల్గుణే సమాఘటికాః.

అథపంచగ్రహాణాదిచారాది లిఖ్యంతే, కుజచారః.

చైత్రసుశి ఉపాఽఖజః, కురాఅశికు, కుగగసురకు, బామంశ్రగకు, బఽఅ-క్రఽకు, బగగసుశికు, నిజచైత్రసుగమంరకు, కుఽఅ-భగకు, కుగంగసుకు, కుగహమంశిప, బరరరరకు, బగంగు-శకరకు, బశిఒమాఽకు, వైశాఖుహఅ-శరశికు, కురాకురకు, కుగశిమం-భూభాగకు, శిఅఽకు, బరకుశిపు, బగరబురకు, జ్యేష్ఠురసో-ఉభాగకు, కుకకఽకు, కుగరసుశికు, బరమంరకు, బగగసోరగకు, ఆషాఢుగర-రేఽకు, కుహసుశికు, కుగగబురకు, బశికు-ఆశ్వగసు, బగశికుఽకు, శ్రావణుహకుశికు, కుగశిరరకు, బరకు-భరగకు, బారఅఽకు, భాద్రబశికుజవక్రారంభః, ఆశ్వీజురసో-భరగకు, కుగహసు-ఆశ్వరకు, బగరసుశికు, కార్తికశివక్రత్యాగః, మార్గశిరసో-ఆశ్వరరుద్వ్యకు, బగశిర-భరగకు, పుష్యసుజసో-భరఽకు, బగనుం-భరశికు, బరాబు భరరకు, మాఘసుశిర కృగకు, కుగంర-కృఽకు, బఽకు-కృశికు, బఽనుం-కృరకు, బగగసో-రోగకు, ఫాల్గుణురసో-రోఽకు, కుగంఅ-రోశికు, కుగహకు-రోరకు, బఽపు-మృగకు, బగశిగసు-మృగఽకుజః.

అథబుధచారః

అధికచైత్రసుశిమం-రేఽబుధః, కుగగసు-వక్రారంభః, కుగఽకు-పశ్చాదస్తంబు, బశిగు-ఉభారవక్రిబు, బశసోశిబు, బగశిరఽబు, నిజచైత్రసుఽకు-వక్రత్యాగః, కుఽఅ-ఉభాశిరుద్వ్యబు, కుగగకు-ఉభారబు, కుగరసో-రగబు, బగబు-రేఽబు, బరర-రశిబు, బఽమం-రేరబు, బకాసుఅశ్వగబు, బగగర-అశ్వఽబు, బగశిసో-అశ్వశిబు వైశాఖుగబు-అశ్వరబు, కుశిసు-భగబు, కురర-ప్రాగస్తంబు, కుహఅ-భరఽబు, కుఽసో-భశిబు, కురాసు-భరబు, కుగంర-కృగబు, కుగగఅ-కృఽబు, కుగశిమం-కృశిబు, గహసు-కృరబు, బఽర-రోగబు, బశిఅ-రోఽబు, బహనుం-రోశిబు, బరాసు-రోరబు, బగంర-మృగబు, బగఽసో-మృఽబు, బగశిబుం-మృశిబు, బగహసు-మృరబు- జ్యేష్ఠుఽర-ఆగబు, కురసో-ఆఽబు, కుహనుం-ఆశిబు, కుశసు-ఆరబు, కురాసు-పశ్చాదుదయంబు, కురార-పునగబు, కుగశిబు-పునశిబు, కుగహకు-పునరబు, బఽబు పుష్యగబు, బహమంఽబు, బఽసుశిబు, బకాఅరబు, బగశిబు-ఆశ్లేగబుధ ఆషాఢుఅ-ఆశ్లేఽబు, కుహకుశిబుగంమాశిరవక్రారంభః, కుగఽహహపశ్చాదస్తంబు, కుగహఅ-వక్రిబు, బహసు-ఆశ్లేగవక్రిబు, బగఽసు-పుష్యరబు, శ్రావణుగసో-ప్రాగుదయంబు, కుఽమం-పుశివక్రిబు ధవక్రత్యాగః, కురసు-పుష్యరరుద్వ్యబు, కుగగసు-ఆశ్లేగబు, కుగరఅ-ఆశ్లేఽబు, బశికు-ఆశ్లేశిబు, బహర-ఆశ్లేరబు, బకామం-మగబు, బగంబుఽబు, బగఽకుశిబు, బగరసోరబు, భాద్రసుగబు-పూఫఽబు, కుశికు-ప్రా-బు. కుహఅశిబు, కుశమంరబు, కురబు-ఉఫగబు, కుగంకు-ఉఫఽబు, కుగఽఅశిబు, కుగహమాఅరబు, బఽసు-హగబు, బరర-హఽబు, బఽసో-హశిబు, బశమం-హరబు, బకాసు-చిగబు, బగగర-చిఽబు, బగశిసో-చిశిబు, బశిఒబు-చిరబు, ఆశ్వీజుఽకు-స్వాగబు, శిఅఽబు, ఉమంశిబు, రగురబు, గంర-విగబు, గఽసోఽబు, గహకుశిబు, బఽరరబు, ఉమం-అనుగబు, రకుఽబు, గగసోశిబు, శింకురబు, కార్తికుఽసు-బుధవక్రారంభః, రర-అనుశివక్రిబు, కాఅ-పశ్చాదబు, గరసు-అఽవక్రిబు, బరమం-అనుగవక్రిబు, కాఅ-విరవక్రిబు, గగమం-ప్రాగుబు, గశికు-వక్రత్యాగః, మార్గశిరసు-అగరుద్వ్యబు, కురాఅసుఽరుద్వ్యబు, గశికుశిబు బగసోరబు, శిబు-జ్యేగబు, హకు-జ్యేఽబు, రసో-జ్యేశిబు, గంబురబు, గఽకు-మూగబు, గరఅఽప్రాగబు, పుష్యసుగమం-మూశిబు, కుశిగసు-మూరబు, హర-పూషాగబు, ఉసో-పూషాఽబు, కాబు-పూషాశిబు, గశికు-పూషారబు, కుగరఅ-ఉషాగబు, బగనుఽఅమరరబు, ఽబుశిబు, శిగురబు, హఅ-శ్రగబు, శమః-శ్రఽబు, కాగుశిబు, గగరరబు, గశిసో-ధగబు, శింబు-ధఽబు, మాఘసుఽసు-ధశిబు, హఅరబు, శమం-శసో-ధగబు, కాఖరఽబు, గగరశిబు, గరమంరబు, బరఅ-పూభాగబు, ఉనుంఽబు, కారశిబు, గఽమంరబు, ఫాల్గుణసుఽర-వక్రారంభః, హమం-పశ్చాబు, కార-పూభాశివక్రిబు, గశిబుఽవక్రిబు, బరమంగవక్రిబు, శసు-వక్రత్యాగః,

గురుచారః.

అధికచైత్రసుగగబు-ధఽసుసుః, బగశిర-ధశిగు, నిజచైత్రబపమం ధగసు, వైశాఖబశబు-శగసు, జ్యేష్ఠశకు-వక్రారః, బశసు-ధరవక్రిసు, ఆషాఢగగబుశివక్రిసు, శ్రావణఅ-ధఽవక్రిసు, భాద్రబగర-ధగవక్రిసు, ఆశ్వయుగవక్రత్యాగః, బగంఅ-ధఽరుద్వ్యసు, కార్తికబగశిసు-ధశిసు, మార్గశిబరసు-ధరసు, పుష్యసుఽఅ-శగసు, బఽసోఽసు, మాఘసుగంసుశి సు, బగసు-గఅస్తంగతః, ఫాల్గుణసురసో పూభాగసు, బశిసో-గురోదయః

శుక్రచారః.

అధికచైత్రసుఽసు-ధగవక్రః, గగబు-ధఽసు, గహసోశిసు, బరసురసు, రమం-శగసు, గశిర-శఽసు, నిజచైత్రసుగమం-శశిసు, రసురసు, రమం-పూభాగసు, గాసుఽసు, గహమంశిసు, బశిసురసు, ఉసో-ఉభాగసు, కాసుఽసు, గగఅశిసు, వైశాఖుగబురసు, రర-రేగసుః ఉమంఽసుః కాసుశిసుః గఽసోరసుః గహసు-అశ్వగసుః బశిఅఽసుః శబుశిసుః గంరరసుః గఽసో-భగసుః శింగుఽసుః, జ్యేష్ఠసురసో-భశిసుః ఉబురసుః కాసో-కృగసుః గఽమం-కృఽసుః గహసుశిసుః బశసోరసుః ఉసు-రోగసుః గంఅ-రోఽసుః గఽమం-రోశిసుః శింసురసుః ఆషాఢుశిసో-మృగసుః హగుఽసుః కాఅశిసుః గఽబురసుః గశిసు-ఆరగసుః గహఅఽసుః బరసోశిసుః శరరసుః గంసో-పునగసుః గశిసు-పునఽసుః శిఒఅశిసుః శ్రావణుశిబు-పునరసుః ఉర-పుష్యగసుః రసోఽసుః గగసుశిసుః గరఅరసుః బఽబు-ఆశ్లేగసుః హరఽసుః కామం-ఆశ్లేశిసుః గఽసురసుః గరఅ-మఖగసుః భాద్రసుగబుఽసుః రరశిసుః శమంరసుః కాసు-పుబ్బగసు గఽఅఽసుః గహమంశిసుః బఽగురసుః హఅ-ఉరగసుః రబుఽసుః గగరశిసుః గశిసోశిసుః ఆశ్వయుగసు-హగసుః రసోఽసుః శబుశిసుః గంరరప్రాగసుః గశిమం-చిగసుః గహసు-చిఽసుః బరఅశిసుః శబురసుః కాశ-స్వాగసుః గగసోఽసుః గరసుశిసుః కార్తికుగరరసుః రమం-విగసుః శసు-విఽసుః కాఅశిసుః గశిబురసుః బగర-అనుగసుః శిసోఽసుః ఉగుశిసుః కాఅరసుః గఽమం-జ్యేగసుః గశిసుఽసుః మార్గశిగసో-జ్యేశిసుః శిబురసుః శర-మూగసుః కాసోఽసుః గఽగుశిసుః గహఅరసుః బఽమం-పూషాగసుః హసుఽసుః రసోశిసుః గఽబురసుః గశిర-ఉషాగసుః పుష్యసుగమంఽసుః శిగుశిసుః ఉఅరసుః రమం-శ్రగసుః గఽసుఽసుః గహసోశిసుః బఽబురసుః రర-ధగసుః శమంఽసుః కాగుశిసుః గఽఅ-ధరసుః శింబు-శగసుః మాఘసుఽసుఽసుః ఉసోశిసుః కాసుహసుః గగర-పూభాగసుః గరమంఽసుః బగసుశిసుః రఅరసుః ఉబు-ఉభాగసుః రసుఽసుః గగసోశిసుః శింసురసుః ఫాల్గుణుశిఅ-రేగసుః ఉబుఽసుః రసుశిఽసుః గగసోరసుః గరగు-అశ్వగసుః బగరఽసుః రమంశిసుః శసురసుః గంసో-భగసుః గఽబుఽసుః బశింరశిసుక్రః.

శనిచారః.

అధికచైత్ర బగఽసు-విశాఖవక్రిశనిః నిజచైత్రసుగశిఅ-విశివక్రిశ వైశాఖగఽసో-విఽవక్రిశ జ్యేష్ఠఉవిఽవక్రిశః ఆషాఢుగశిసు-వక్రత్యాగ శ్రావణశఅ-విశివక్రిశ భాద్రసుగబు-విశిరుద్వ్యాః ఆశ్వయుర అ-విర వృశ్చికశనిః బగగసో-పశ్చాత్శనిః కార్తికుఽసు-అనుగశనిః మార్గశిగసో-ప్రాగుదయంశనిః కుగసు-అనుఽశనిః పుష్యసుఉఅ-అనుశిశని మాఘబశింగసు-అనురశనిః ఫాల్గుణుగశివక్రారంభః

రాహుకేతుచారః.

అధికచైత్రబరబు-పునశిమిథునేరాహుః ఉషాగధనుకేతుః బరబు-పునఽరాః పూషారకేతుః వైశాఖశిరాః పూషారకేతుః జ్యేష్ఠబు-పునఽరాః పూషారకేతుః శ్రావణశిమం-ఆనురరాః పూషాఽగశిబు-పునగరాః పూషాశికేతుః పుష్యసుఽఅ-గకేతుః కార్తికశసురమం-ఆరశిరాః పూషాగకేతుః ఫాల్గుణుఽమం-అశ్వగరాః మూఽశికేతుః ఽరాః మూఽరకేతుః

1926-మార్చి

౧౦	౨	15		సో-శు-ప్రతి-౭ఉపరి ద్వితీయ౫౫-౨ఉ.భా.౧౬-౪౧శుభ౨౪-౫౨బాల౨౮-౪౮రావి౧౬-౩౦అనమః శ్వేతవరాహకల్పాదిః చాంద్రవత్సరాదిః తైలాభ్యంజనం పక్షిణస్కంధోత్సవం చాంద్రోదయః నింబకుసుమభక్షణం భుం-౮చ-౨౯
౧౧	౩	16	బుశు	మం-తృ౫౨-౫౭రేవతి౫౫-౫౨బ్రహ్మ౧౭-౨౭తై౨౪-౨౪తిత్యాజ్యాభావః ఉత్తమమన్వాదిః సౌభాగ్యగౌరీవ్రతం అందోళవృత్తియ్య ఉపా౨కుజ రవి౨ఃగంభుం-౧౬చ౧ రంజాను నెల భుం-౨౪చ౨
౧౨	౪	17	ర	బు-చవి౯-౩౩అశ్వని౨-౪౮౧౨-౪౨వై౨౧-౦౯ రక్షా౫౯-౫౯ఉ.భా.౧౨-౨౧అహ౨౯-౫౦లక్ష్మీగణపతివ్రతం
౧౩	౫	18		గు-పం౪౭-౪౩భరణి౧-౧౭వైధృ౭-౪౫బవ౧౭ ౩రా౨౧౧-౩౩లక్ష్మీపంచమి కూర్మకల్పాదిః మత్స్యజయంతిభుం-౩-౨చ౩
౧౪	౬	19	శు	శు-షష్ఠి-౨౯౧౧-౩౫విష్కు౩-౪౪౨౭-౨౩రా౨౩-౪౦స్కందవ్రతంషష్ఠిస్కందమహోత్సవం-౪౦చర (దివ్యాకకులాభుం-౪౫
౧౫	౭	20	ర	శ-సప్త-౩౦రో౧౩-౫ప్రీ౦-౪౨ఆయుష్మ౭-౫౧గర౭-౨౦౨౭-౪౩ఉ.భా.౨౪౧-౩౫అశ౨౯-౫౯సూర్యనాభద్రవేళ యమునా
౧౬	౮	21	శు	ఆ-అష్ట-౨౨మృగ౫౯-౪౯సౌ౫౭-౧౫భద్ర౭-౩౫రావి౯-౧౫ఉ.పా౩శ అథవాన్యత్ర తిథిఅశోకకలికాప్రాశనభుం-౫౭చ౭
౧౭	౯	22	బుర	సో-నవ౫౨-౪౫ఆర్ద్ర-౪౭శో౫౭-౧౦కౌ౨౧-౨౧కా౨౨-౯మేషాయనగతేః శ్రీరామచంద్రఅధికమాసోత్సవః సా-౫వ౭
౧౮	౧౦	23		మం-దశ౫౬-౫౭పున౨౪-౪౬అతి౫౭-౫౦తై౨౫-౨రావి౧౬-౪౩ధర్మరాజదశమిభుం-౧౩౬ర వసంతపంచమీభుం-౨౧చ౯
౧౯	౧౧	24	రశుశు	బు-ఏకా౦-౨పుష్య౩౦-౪౨సుక౪౯-౫వ౨౯-౧౫ఆత్యాజ్యాభావాదో లోత్సవ౩౪౭-౫౦అహ౩౦-౪థ౨శుథ౨కుగ౫దివి
౨౦	౧౨	25	శుబు	గు-ఏ౨-౩ఆశ్లే౩౭-౫ధృతి౦-౨బవ౩౪-౩౪దివి౬-౬సర్వేషామేకాదశీ గురువారంఉపోషణం బుధప్రారంభభుం-౩౦చ౧౦
౨౧	౧౩	26	బు	శు-ద్వా౭-౨మఖ౪౩-౪౩శూల౬-౪కౌల౩౯-౫౦దివి౧౦-౨దమనోత్సవః వామనద్వాదశీపశ్చాద స్తంభుథ౩౦ రేవగవ్రతం భుం-౩౦చ౧౧ కుష్ఠియంభుం-౪౬చ౧౨
౨౨	౧౪	27	ర	శ-త్రయో౨-౩౪పుబ్బ౪౯-౫౦అరా౨-౭౪౫-౨౧౫-౪౯ఉ.భా౪౬-౫౪అహ౩౦-౯అనంగత్రయోదశీ అనర్ఘ్యవచన
౨౩	౧౫	28	శ	ఆ-చతు౬ ౧౬ఉత్తర౫౫-౩౭గం౨-౧౫ధ్రువ౯-౨౪దివి౪-౪౧పౌర్ణమితిథి శ్రీశాంకాంభద్రదర్శనవిశేషభుం-౫౫చ౧౩
౨౪	౧౬	29	శు	సో ○ హా౨౧-౬హా౬౦-౨పృ౩-౬బాల౨-౪౫దివి౧౯ ౧౨హూస్వతిథిః రాజ్యకమన్వాదిః ధ౩కుంభేషుః భుం-౩చ౧౪
౨౫	౧౭	30	రశు	మం-బ-ప్రతి౩-౫౩హం-౧౦ధృవ౩-౩౬తై౫౪-౪౪దివి౨౧-౨౧ప్రతిపత్తిథిః అహ౩౦-౧౫రేవగరః౪౭-౨౦ భూచంద్రయోగః శ్రవణకుల౨౦భుం-౧౧చ౧౫
౨౬	౧౮	31		బు-ద్వి౨౫-౨౫చి౩-౪౩వ్యాఘా౧-౨౦హాష౫౭-౧వన౫-౨దివి౧౮-౧౬భుం-౧౯చ౧౬
౨౭	౧౯	1	బు	గు-తృ౨౫-౪౧స్వా౬-౧వజ్ర౫౯-౫౦బవ౫౫-౩౦దివి౩౦-౧౩ఉభయథా రామావేధః ఉ.భా.౪౫ః౨౦భుం-౨౭చ౧౭
౨౮	౨౦	2	శు	శు-చ౨౪-౪౩విశా౬-౫౯సిద్ధి౫౬-౨౧౫౪-౪దివి౧౬-౫౫థ౪శు౨౦భుం-౩౫చ౧౯ నారోహణంభుం-౪౫చ౧౯
౨౯	౨౧	3	ర	శ-పం౨౨-౩౦అనూ౬-౪౧వ్యతి౫౦-౪౫గర౫౧-౧౬దివి౨౦-౨౦రేవ౭ర౪౧౬-౧అహ౩౦-౨౩తిథిద్వయం చతురంశయా
౩౦	౨౨	4	శు	ఆ-షష్ఠి-౧౨జ్యే౫-౨౧౭౪౪-౩౦భద్ర౪౭-౨౫రావి౨౮-౫౦నష్టమితిథిః శ్రీశుజ౧౫అనర్ధ్యాశనప్రదోషః భుం-౫౨చ౨౦
౧	౨౩	5	బు	సో-సప్త౫-౫ మూల౩-౧౦వరి౩౯-౫౫బాల౪౨-౪౬శివత్యాజ్యః౩-౧౦దివి౨౫-౪౫ అష్టమితిథి పూర్వోత్తర దిగ్గమనానుకూలస్య ఉ.భా౩వక్రిబుధ౨౦భుం౩-౦చ౨౧ ౩-౭చ౨౨
౨	౨౪	6	శుర	మం-అ౧౦-౬పూషా౦-౧౬ఉ.షా౫౬-౨౩౪వ౨౭-౫౯తై౩౭-౨౭దివి౧౯-౧అహ౩౦ ౨౯రవ౩౪౩౩-౨౭౧౨౨౦భు
౩	౨౫	7		బు-నవ౪-౨౩ద౫౪-౧౦శ్రవ౫౩-౨ద్ధి౨౨-౫వ౩౧ ౩౧దివి౬-౦అవభుం౩-౧౬చ౨౩
౪	౨౬	8	శు	గు-ఏ౫౨-౪౬నవి౪౭-౪౭సాధ్య౧౩-౫౪బవ౨౪-౪౦దివి౨-౨౦౪౩శుభ౫౨ సర్వేషామేకాదశీభుం౩-౨౪చ౨౪ ౫౯అహ౩౦-౩౬రేవ౪౪౫౭-౩భుం౩-౩౩చ౨౫
౫	౨౭	9	ర	శు-ద్వా౪౬-౪౪౪౪౪౪-౩౯శుభ౧౫-౧౯శుభ౧౫౨ ౫౪శా ౧౯-౪౦ది౫-౩౩౩౮-౧౭
౬	౨౮	10	శుబుగు	శ-త్రయో౦-౫౬పూ.భా౪౦-౪౫ప్రా౫౧-౪౭౧౩-౪౯శి౨-౧౯నిత్రయోదశీ శ౨శుథ౩ మం భేగురు ఉ.భా.వక్రిబుధ౩-౪౧చ౨౬
౭	౨౯	11		ఆ-చతు౩౫ ౩౧ఉ.భా౩౭-౧౫ఐంద్ర౩-౫౯భద్ర ౧౩దివి౭-౨౧భుం౩-౫౦చ౨౭
౮	౩౦	12		సో ● అమా౩౦-౫౫రేవ౩౪-౨౫వైధృ౩౭-౩౦చతు౩-౧౨దివి౫-౫౧అమావాస్యా సోమవారవ్రతం అన్వాధానం పిండపితృయజ్ఞః భుం౩-౫౮చ౨౮

బుధ			రా
శుగు	రవి సంక్రమణా భావః		
శు			
బ	శ		

అమృతాంజనము

లోకప్రసిద్ధిజెందిన
దివ్యామృతము

AMRUTANJAN
Best Indian Pain Balm
Amrutanjan
BOMBAY, MADRAS

సకలవిధము లైన తలనొప్పుల
మాన్పును.
శరీరమున కలుగు
అన్ని నొప్పులకు సంజీవివంటిది.
తలనొప్పుల మాన్పును
పార్శ్వనొప్పుల బారదోలును
వాయువుపోట్ల బాపును
పోట్ల పోగొట్టును
బెణుకుల భేదించును
ఎమిడికల వెడలగొట్టును
దగ్గును తగ్గించును
దురదను తొలగించును
తేలుబాధను తీసివేయును
అన్ని మందుల దుకాణముల
లోను దొరకగలదు.
సీసా 1-కి అణాలు 10.

అమృతాంజనము డిపో.,
బొంబయి మద్రాసు

ఫసలీ	తిథులు	1926 సం॥ ఏప్రిల్		
౯	౧	13	రశుశు	మం-శు-ప్ర ౨౭-౫౯ అశ్వ ౩౨-౨౩ విష్కు ౩౧-౪౦ బాల ౫౫-౧౦ దివి ౨౨-౪౫ అహః ౩౦-౪౪ అశ్వగతః ౨౧ విషువత్పుణ్యకాలః యామ్యశృంగోన్నతిః చంద్రోదయః శ్వేతవరాహకల్పాదిః సౌరవత్సరాదిః యోగకాలః వసంతనవరాత్రి పూజాప్రారంభః శ్రవణశుక్రశత౩వః ౨౦ భు౪-౨చ౨౯
౧౦	౨	14	బు	బు-ద్వి ౨౪-౨భర ౩౧ ౧౯ ప్రీ ౨౬-౩౭ తై ౫౨-౪౦ త్యాభావః ఉత్తమమన్వాదిః గౌరీవ్రతం బుధవక్రత్యాగః భుం-౮చ౧ పాబాణ నెల
౧౧	౩	15		గు-తృ ౨౨-౭కృ ౩౧-౧౯ ఆయు ౨౨-౨౩ గర ౫౧-౨౮ దివి ౧ ౨౦ సౌభాగ్యగౌరీవ్రతం ఆందోళనతృతీయా సిద్ధయోగః భుం-౧౭చ౨
౧౨	౪	16	రశుశ	శు-చ ౨౧-౨౫ రోహి ౩౨-౨౭ సౌభాగ్య-౮వణ ౫౧-౨౦ తివి ౧౨-౪ అహః ౩౦-౫౦ అశ్వ ౨౦ ౪౫-౫౫౪ రశు అక్షయ్య గణపతివ్రతం
౧౩	౫	17		శ-పం ౨౨-౧మృ ౩౪-౫౪ శోభ ౧౭-౩౯ బా ౨౬-౨౧ మత్స్యజయంతి లక్ష్మీపూజా కూర్మకల్పః భుం-౩౫చ౪ (భుం-౨౫చ౩
౧౪	౬	18	శుబు	ఆ-ష ౨౩-౫౩ ఆరు ౩౮-౩౪ అతి ౧౫-౪౦ గర ౫౪-౫౮ శేష ౨౫ ధని ౧ శు ధని బుధరథః భుం-౪౨చ౫
౧౫	౭	19		సో-స ౨౬-౫౭ పు ౪౩-౨౩ సుక ౧౫-౨౦ భద్ర ౫౮-౩౮ దివి ౧౦-౫౯ యామ్యదిగ్గమనాశకాలః భుం-౫౦చ౬
౧౬	౮	20	ర శు	మ-అష్ట ౩౧-౨పుష్య ౪౯-౬ ధృతి ౧౫-౫౩ దివి ౫-౧౭ అహః ౩౦-౫౮ కపీంద్రతీర్థానాంపుణ్యదినం పొందూరు సీతారామస్వామి కల్యాణోత్సవః అశోకాష్టమి అశ్వ ౩౪ః ౧౧-౦ పూ భా ౧౬ ౨౦ భవానీ ఉత్పత్తిః భుం-౫౭చ౭
౧౭	౯	21		బు-న ౩౫-౪౭ ఆశ్రేష ౫౫ ౨౭ శూల ౧౭ ౧ బాల ౩-౪౧ దివి ౩౦-౫౧ శ్రీరామనవమి భద్రాచలం కల్యాణోత్సవః భు౧-౫చ౮
౧౮	౧౦	22	శుర	గు-దశ ౪౧-౧మఖ ౬౦-౨౫౦ ౧౮-౩౧ తై ౮-౩౧ దివి ౨౮-౪౯ వృషభాయనగతో ర్కః ధర్మరాజదశమి ధని ౨కు ౫౬-౦ భు౧-౧౪చ౯
౧౯	౧౧	23	రబుశు	శు-ఏక ౪౬-౯మఖ ౨-౧౦ వృ ౨౦-౬వ ౧౩-౩౭ దివి ౨౪-౧౮ డోలోత్సవం సర్వేషామేకాదశి అశ్వ ౪౪ ౩౬ పూ భా ౨ శు ౪౬ ఉ భా ౪ బుః భు
౨౦	౧౨	24		శ-ద్వా ౫౦-౪౬ పుబ్బ ౯-౩౦ ధృ ౨౧-౨౧ బవ ౧౮-౨౯ దివి ౨౮-౧౫ వామనద్వాదశి దమనోత్సవః భు౧ ౩౦చ౧౧ (౧-౨౨చ౧౦
౨౧	౧౩	25		ఆ-త్ర ౫౪-౩౬ ఉత్త ౧౪ ౧౮ వ్యా ౨౨-౧౦ గ ౨౨-౪౦ రా ౮౫-౫౬ అనంగత్రయోదశి శ్రీ వత్సనిధితీర్థానాం పుణ్యదినం భు౧-౩౯చ౧౨
౨౨	౧౪	26	బు	సో-చ ౫౭-౩౫ హ ౧౯-౧౭ హర్ష ౨౨-౨౯ గ ౨-౫౮ రావి ౧౯ రేవ ౧ బు ౫౨ శ్రీరాంచంద్రదర్శనం మధురక విత్తిరునక్ష౧-౪౭చ౧౩
౨౩	౧౫	27	రశుశు	మం ○ పౌ ౫౮-౪౪ చి ౨౨-౪౭ వజ్ర ౨౧-౨౭ భద్ర ౨౮-౨౮ రావి ౭-౧౯ అహః ౩౧-౧౩ భ ౮౧ః ౨-౨౮ రాచక్షుః మన్వాదిః చదలువాడ రఘునాథస్వామివారి గరుడోత్సవః పూ భా ౩ శుమదనపూర్ణిమా ధని ౩ శు భు౨-౫౫చ౧౪
౨౪	౧౬	28	బు	బు-బ-ప్ర ౫౯-౩౨ స్వా ౨౫-౩౦ సి ౧౯-౪౧ బాల ౨౯-౫౬ రావి ౮-౩౪ పార్థివ కల్పాదిః దేవ ౨౬ బు ౪౩ భు౨-౩చ౧౫
౨౫	౧౭	29		గు-ద్వి-౫౮-౧౨ వి ౨౬-౪౯ వ్యతీ ౧౬-౫౮ తై ౨౮-౨౯ రావి ౫౦-౩౫ శ్రీరఘువరతీర్థానాంపుణ్యదినం తిరువల్లికేణి పార్థసారథి స్వామి గరుడోత్సవః భు౨-౧౨చ౧౬
౨౬	౧౮	30	రశు	శు-తృ ౫౫-౫౩ అనూ ౨౬-౫౮ వరి ౧౩-౮వన ౨౬-౫౦ రాత్రి ౨౬ అహః ౩౧-౧౮ భ ౨౪ వి ౨౮-౩౯ పూ భా ౪ శు ౪౦ భు౨-౨౦చ౧౭
౨౭	౧౯	1	శుబు	శ-చ ౫౨-౨౯ జ్యే ౨౫-౫౪ వరి ౮-౨౫ బవ ౨౪ ౦ త్యాజ్యాభావః ధని శు ౫౫ రేవ ౩ బు ౪౮ భు౨-౨౮చ౧౮
౨౮	౨౦	2		ఆ పం ౪౮-౧౨ మూ ౨౩-౫౭ శివ ౨-౫౫ సిద్ధి ౫౩-౪ కాల ౨౦-౧౮ దివి ౨౦-౫౮ రావి ౧౮-౨౪ చతుర్థ్యాం యోగసారోహా భు౨-౩౬చ౧౯
౨౯	౨౧	3	రశు	సో-ష ౪౩-౬ పూ షా ౨౧-౮సా ౫౦-౨౫ ౫౫-౩౩ రా ౧౮-౩౬ అః ౩౧-౨౪ భ ౩౪ ౫౪-౩౮ ఉత్తరశ్రీపద ఉభాగమి, ౧౫ భు౨-౪౪చ (౨౦ భద్ర ౧౦-౨౦ దివి ౨౭-౬ సేవ ౪ బు ౨ ధని ౪ గు ౫౭ భు౨-౫౨చ౨౧
౩౦	౨౨	4	బుశు	మం-ష ౩౭-౨౯ ఉ షా ౧౭-౪౩ సుకర ౨-౪
౩౧	౨౩	5	రాకే	బు-అ ౩౧-౩౩ శ్ర ౧౩-౫౧ శుభ ౧౩-౫౬ బాల ౪-౩౭ తై ౩౮-౩౪ దివి ౨౩-౧౦ పునర్వసః పూ షా ౪ కేః భు౩-౦చ౨౨
౧	౨౪	6	శుజశు	గు-న ౨౫-౫౬ ధని ౯-౪౪ బ్రాం ౨౭-౨౩ వన ౫౨-౨౦ దివి ౨౬-౯ అహః ౩౧-౩౬ పరాహజయంతి అశ్వ ౧ మే, బుః ౪౦ శత ౧ కుజః ౨౦ ఉ భా ౨ శు ౨౧ భు౩-౯చ౨౩
౨	౨౫	7	ర	శు-దశ ౨౫-౫౪ శత ౫౩-౫౨౧౯ ౪౫ బవ ౪౬ ౨౧ దివి ౨౦-౩౦ అహః ౩౧-౩౨ తిథిద్వయం భరవ ౪ శని భు౩-౧౮చ౨౪
౩	౨౬	8	బు	శ-ఏ ౧౩-౩౧ పూభా ౧-౩౪ ఉభా ౫౫-౩౪ వై ధృ ౧౨-౩౩ కాల ౮౦-౪ ౨వి ౩-౪౬ ద్వాదశి తిథిః సర్వేషామేకాదశి అశ్వ ని ౨బు ౩౮ ౩-౩౪చ౨౬
				భు౩-౨౬చ౨౫
౪	౨౭	9	శు	ఆ-ద్వా ౭-౩౬ రేవ ౫౪-౫౫ విష్కు ౫-౧౧ ప్రీతి ౫౨-౩౦ గర ౩౫-౪ దివి ౨౬ దగ్ధయోగ అనధ్యయన ప్రదోషః ఉభా ౩ శు ౨౭ భు
౫	౨౮	10	రబు	సో-త్ర ౨-౨౫ చతు ౫౭-౪ అశ్వ ౫౨-౪౦ ఆయు ౫౨-౩౪ భద్ర ౩౦-౧౫ రావి ౧౧-౨౫ అహః ౩౧-౨౭ కృ ౧౪ వి ౫౦-౧ అమావాః అశ్వ ౩బు ౩౬ భు౩-౪౨చ౨౭
౬	౨౯	11	శు	మం ● అమా ౫౬-౧భర ౫౧-౨౧ సౌమ్య ౪౬-౧౮ చతు ౨౭-౩౦ దివి ౧౬-౧౫ ఆన్వాధానం పిండపితృయజ్ఞః శక ౨౫ భు౩-౫౦చ౨౮

ఆంధ్రదినపత్రిక

పౌరుగూరివారికి.—

సంవత్సరమునకు	24-0-0
6 మాసములకు	12-0-0
3 మాసములకు	6-4-0
మాసమునకు	2-2-0

చెన్నపట్టంవారికి.—

సంవత్సరమునకు	20-0-0
6 మాసములకు	10-0-0
3 మాసములకు	5-4-0
మాసమునకు	1-12-0

వారపత్రిక

వారపత్రికకు సం॥ర చందా
[రూ 4-0-0

వారపత్రిక సంవత్సరమునకు తక్కువచందాకు పంపబడదు.

ఆంధ్రపత్రికాకార్యాలయము,
7, తంబుశెట్టి వీథి, మద్రాసు.

శు	రబు		రా
గుకు	౧౩ కుజవాసరే మేష సంక్రమణం		
కే		శ	

౭	౩౦	12	బుశు	బు-శు,ప్ర౫౩-౫౯కృ౫౯-౨రో౪౨-౫౧కి౦౩౫-౪౦దివా౨౧-౧౨వైశాఖస్నానారంభః చంద్రోదయః యామ్యశృంగోన్నతిః అశ్వరబు ౩౫ఉభా౪శు౩౨భు౩-౫౮చ౨౯
౮ ఖోర్దాదు నెల	౩౧	13		గు-ద్వి౫౩-౭రో౫౧-౫౨అ౭౩౯-౩౦బాల౨౩-౩౭దివా౩౧-౩౬దక్షిణశృంగః పరశురామజయంతిభు౪-౬చ౩౦
౯	౧	14	రబు	శు-తృ౫౩-౨౮మృ౫౩-౫౭శుక౩౭-౩తై౨౩-౨౫దివా౬-౨౧అహ౩౧ ౪అక్ష్య అక్షపభైరవిః౧౭-౨౦హరిపదపుణ్యకాలః భ౧బు అక్షయతృతీయా పుష్పగిరి చెన్నకేశవస్వామి గరుడోత్సవః కరకప్రదానం భు౦-౯చ౧ జిలకాత్ నెల
౧౦	౨	15	బుశు	శ-చ౫౪-౧౭ఆరు౫౭-౨౦ధృతి౩౫-౪౨వణి౨౪-౩౩దివా౧౬-౧౦భద్రప్రాగస్తంభుధః రేగశు౩౬భు౦-౧౭చ౨
౧౧	౩	16	శు	ఆ-పం౫౬-౪పున౬౦-౨శూ౫౩౬-౧౭బవ౨౦-౨౩దివా౨౯-౩౮శంకరజయంతి శత౩శు౨౮భు౦-౨౬చ౩
౧౨	౪ వైకాసి నెల	17 మే నెల.	ర	సో-ష౬౦-౨పున౧-౫౪గం౩౫-౪౦కౌ౨౭-౩ ౧దివా౨౩-౫౨అహ౩౧-౪౫కృ౩రః రామచంద్రతీర్థపుణ్యదినం చక్రవర్తితిరు మగునాళ్ తిరునక్షత్రం త్రిదినస్పృక్ భు౦-౩౧చ౪
౧౩	౫	18	బుశు	మం-ష౨ ౩౦పుష్య౭-౪౯వృద్ధి౩౬-౪౦గర౨-౩౦రావి౨౧-౨౦భగ౩బుశి అంగోత్పత్తిః శేషు౪౦భు౦-౩౯చ౫
౧౪	౬	19		బు-స౭-౧౨ఆశ్లే౧౪-౨కృ౩౮-౧౮భద్ర౩౯-౪౦బావి౧౫-౩౦భు౦ ౪౮చ౬
౧౫	౭	20	బు	గు-అ౧౨-౧౫మఖ౨౦-౩౨వ్యాఘా౪౦-౨బా౪౪-౩౯రావి౧౦-౫నవమీతిథిః భగరబుధః ౩౧భు౦-౫౬చ౭ (శుభు౧-౫చ౮
౧౬	౮	21	౨ శుశు	శు-నవ౭-౧౬పుబ్బ౨౭-౩హర్ష౯౪౭-౨౯తైతి౯-౪౧రావి౧౫-౧౬అహ౩౧-౫దశమీతిథిః కృ౪౮౧౪-౫౪రే౩శు౩౬శత౪
౧౭	౯	22	బు	శ దశ౨౧-౪౯ఉఫ౩౩-౫౭వజ్ర౪౨-౩౧వణి౫౩-౫౯రావి౨౪-౨౯అహ౩౧-౫౪ఏకాదశీతిథిః కృ౧బు౧౯భు౧ ౧౪చ౯
౧౮	౧౦	23	బుర	ఆ-ఏ౨౫-౨౮హ౩౮-౨సి౪౩-౧౦బవ౨౫ ౨౮శేం-౩౯రా౨౭-౩౦మిథునాయనగతోక్రాంతి బు౫౫సర్వైకాదశీ శిభు౧-౨౨చ౧౦
౧౯	౧౧	24	రశు	సో-ద్వా౨౮-౧౧చిత్త౨-౧౦వ్య౪౨-౨౦కౌ౨౮-౧౭శే౩-౪౧రా౨౪-౫౩శో౧౮౪౪౪ రశురామద్వాదశీ శేషు౩౮భు౧-౩౦చ౧౧
౨౦	౧౨	25	శుబు	మం-త్ర౨౯-౪౦స్వాతి౪౫-౨వరి౪౦-౫౦గర౨౯-౪౦శేష౧-౨రా౨౬-౨౬కృ౩బు౩౧పూభా౧కుంభ నృసింహజయంతిభు౧-౪౦
౨౧	౧౩	26		బు-చతు౨౯-౪౮విశా౧౬-౩౫పరి౩౮-౧౩భద్ర౨౯-౪౮శేష౩-౧౭రావి౨౪-౪౫శం౦చివరదరాజగరుడోత్సవభు౧-౪౮చ౧౩
౨౨	౧౪	27	బుశు	గు ○ పౌ-౨౮-౫౧అను౪౭-౧౨బాల౫౮-౧౧శేషం-౪౪వ్యాసపూర్ణిమ,దధ్యన్నవ్యజనదానాని, సంపద్గౌరీవ్రతం కృష్ణాజిన దానం కృ౪బుః అశ్వగతుః ౩౭ పెరియభట్టర్ తిరునక్షత్రంభు౨-౬చ౧౪
౨౩	౧౫	28	ర	శు-బ-ప్ర౨౬-౩౧జ్యేష్ఠ౬-౨౦సిద్ధి౩౦-౧౭తైతి౫-౧౬దివా౦-౫౯అహ౩౧-౫౯రో౨౪ః౧౩-౧౦భు౨-౬చ౧౫
౨౪	౧౬	29	బు	శ-ద్వి౨౩-౧౦మూల౪౪-౩౩సా౨౪-౫౭వణి౨౩-౧౦రావి౮-౩౯తిథిద్వయ అహ౩౨-౦పాఠ్యవకల్పాదిః రోగబుగ౫భు౨-౧౫చ౧౬
౨౫	౧౭	30	శుబుశు	ఆ-తృ౧౮-౫౩పూషా౪౧-౫౦శుభ౧౮-౫౦బాల౪౬-౩౬దివా౭-౨౭రో౨బుగ౯ పూభా౨ కుజః౪౪అశ్వ౨శు౬-౨భు౨-౨౪చ౧౭ (౩౨-౨రో౩రః౪౨భు౨-౩౧చ౧౮)
౨౬	౧౮	31	ర	సో-చ౧౩-౫౨ఉషా౩౮-౩౧శుభ౧౨-౧౪కౌల౪౧-౪౪దివా౦-౪౩రావి౧౫-౫౦అహ
౨౭	౧౯	1	బు	మం-పం౮-౧౭శ్రవ౩౪-౪౧బ్రాం౪-౦ఐం౫౨-౩౬గర౩౫-౨౦రావి౧౧-౫౭రో౩బు౪౬ కుజపంచమీభు౨-౩౯చ౧౯ (అశ్వి౩శు౧౫శత౧శు౧౫భు౨ ౪౮చ౨౦)
౨౮	౨౦	2	గుశు	బు-ష౧-౩౯సప్త౫౩-౪౯ధని౩౦ ౩౫వై౪౬-౧౦భద్ర౧-౩౯రావి౧౫-౧౫ అవమః
౨౯	౨౧	3	బు	గు-అ౫౦-౨శ౨౬-౨౩విష్కం౪౨-౩౧బాల౨౩-౬రావి౯-౧౬రో౪బు౩౪భు౨-౫౬చ౨౧
౩౦	౨౨	4 ౧౯౨౬ సం॥ జూన్ నెల	రశు	శు-న౪౪-౦పూభా౨౨-౨౨ప్రీతి౩౪-౫౩తైతి౭-౨రావి౧౨-౪౮అహ౩౨-౪రో౪౪విగపూభా౩శు౪౨భు౩-౬చ౨౨
౩౧	౨౩	5	బుశు	శ-దశ౩౮-౩౫ఉభా౧౮-౩౯ఆయు౨౭-౪౦వణి౧౧-౧౬రావి౧౫-౨మృగబుధ అశ్విని౪శు౩౦భు౩-౧౫చ౨౩
౧ పార్సీ అమర్దాదు	౨౪	6		ఆ-ఏ౩౩-౪౨రేవ౧౫ ౩౦సౌ౨౧-౩బవ౫-౧౫త్యా-భాః సర్వేషాం మేళాభు౩-౨౪చ౨౪ (గుశు౨౦వి౨వక్రి శనిః భు౩-౩౨చ౨౫
౨	౨౫	7	రబుశశు	సో-ద్వా౯-౩౫అశ్వ౧౩-౩రో భగ౪-౫౦కౌల౧-౨౮గర౫౭-౪౦దివా౩-౨౭రావి౪-౧౯అహ౩౨ ౫ మృగరః౪౧మృ౨బుధర
౩	౨౬	8	బు	మం-త్ర౨౬-౨౪భర౧౭-౬తి౯-౩౭భద్ర౨౬-౨౪రావి౯-౬ త్రయోదశః మృ౩బు౩౫భు౩-౪౦చ౨౬
౪	౨౭	9	శు	బు-చతు౨౪-౨కృత్తి౧-౫౮సుక౩-౫౬చతు౫౨-౩౬రావి౯-౧౮పూభా౪శు౨౫భు౩-౫౦చ౨౭ (భ౨శు౩౮భు౩-౫౭చ౨౮
౫	౨౮	10	బుశు	గు ● అమా౨౩-౨౦రో౧౧-౪౦ధృతి౦-౯శూల౫౭-౨౪౧౦సుం౫౨-౫౯దివా౨౬-౫అమావాస్యాదానం, పితృపిండయజ్ఞం మృ౪బు౨౩

కుశు		ర	బురా
గు	శు౩ శుక్రవారం వృషభ సంక్రమణః		
కే		శ	

అమృతాంజనము

లోకప్రసిద్ధి జెందిన
దివ్యామృతము

సకలవిధములైన తలనొప్పుల
మాన్పును.
శరీరమున కలుగు
అన్ని నొప్పులకు సంజీవివంటిది.
తలనొప్పుల మాన్పును
పార్శ్వనొప్పుల బారదోలును
వాయువుపోట్ల బాపును
పోట్లు పోగొట్టును
బెణుకుల భేదించును
ఎమిడికల వెడలగొట్టును
దగ్గును తగ్గించును
దురదను తొలగించును
తేలుబాధను తీసివేయును
అన్ని మందుల దుకాణముల
లోను దొరకగలదు.
సీసా 1-కి అణాలు 10.

అమృతాంజనము డిపో.,
బొంబాయి మద్రాసు

౬	౨౯	11	ర	శు-శుద్ధ-ప్ర౨౩-౪౨మృ౧౩ ౩౩౫౦౫౭-౩బాల౫౩-౫౮రావి౩-౨౮సుముశృంగోన్నతిః చంద్రోదయః అహః౩౨-౯మృగ౨౪విః (జిలహేత్ ౧౨-౫౨భుర-౭చ౨౯
౭	౩౦	12	బు	శ-ద్వి౨౫-౧౭ఆరు౧౮-౩౮కృ౫౮-౩౨తై౫౮-౧౦రావి౧౮-౩౮సత్యనారాయణతీర్థపుణ్యదినంఆరు౧బు ౩౦భుర-౧౮చ౧
౮	౩౧	13		ఆ-తృ౨౮-౫పున౨౦-౫౮కృ౫౫-౫౨వన౫౯-౩౫రావి౧౦-౩౨౫రశిగౌరీవ్రతం భానుతృతీయా భుర-౨౫చ౨
౯	౩౨	14	రకుబు కు	సో-చ౩౧-౫౨పుష్య౨౮-౧౮వ్యా౫౭-౫౪త్యాజ్యాభాగః అహ౩౨-౧౩మృ కిమిను సేరవిః౪౩-౩౦అరు౨బుఉభాగను ౩౧భుర ౧౦చ౪ ౩కుః౮భుర-౩౩చ౩
౧౦	౧	15	బు	మం-పం౩౮-౨౮ఆశ్లే౩౨-౨౦హర్ష౫౯-౨౭బవ౪-౧౧దివి౧-౯షడశీతిపుణ్యకాలః అరణ్యగౌరీవ్రతం ఆరు౩బుర౮భుం
౧౧	౨	16	కు	బు-ష౪౧-౩౦మఖా౩౮-౫౦వ్యజ౨౦-౨కౌల౯-౧దివి౫-౩౭భర౪౪కు౫౮భుం-౧౮చ౫
౧౨	౩	17	బు	గు-స౪౮-౩౩పుబ్బా౪౫-౨౪వ్య౦-౧౨గర౧౪-౪దివి౧ ౩ఆరు౪బు౩౮భుం-౩౦చ౬
౧౩	౪	1926 జూన్ 18	బు	శు-అ౫౧-౯ఉత్త౧-౩౭వృద్ధి౧-౪౭భద్ర౯-౫౧దివి౪-౨౧అహ౩౨-౧౫మృ౪౪ః౩౩పశ్చాదుదయం బుః దగ్ధయోగః సకలశివాలయములందు ఆనితిరుమంజనదర్శనము భుం-౪౧చ౭ నంద సరస్వతీ స్వామినాం జయంత్యుత్సవః
౧౪	౫	19	కుబుకు	శ-నవ౫౪-౫౪హ౫౮-౫౮వ్యతీ౪-౪బాల౨౩-౩౮తి౧౪-౨౪పున౧బు౨౪ఉభా౭కుజ౩౮కృ౧కు౨౦భుం-౫౧చ శ్రీచిదా
౧౫	౬	20		ఆ-దశ౫౭-౩౮చి౮౦-౨౮౩-౨౦తై౨౫-౧౫దివి౭-౫౭పాపహరదశమి భు౧-౯చ
౧౬	౭	21	రబు	సో-ఏ౯-౧౦చి౦-౨౫౩-౮వన౨౮-౨౩౧౪ ౪౪అహ౩౨ ౧౮ఆరు౧౪౫౫-౧౨స్మార్తానామేకాదశీ నిర్జలైకాదశీ పున౨బుః దగ్ధయోగః పెరియాళ్వారుతిరునక్షత్రం భు౧-౧౨చ౧౦ హస్వామినాం గరుడోత్సవః భు౧-౨౪చ౧౧
౧౭	౮	22	కు	మం-ద్వా౯-౨౦స్వా౩-౮౪౪-౯ధ్రు౯-౪౭బవ౯ ౧౩దివి౧౭-౭వైష్ణవానామేకాదశీ కృ౬కు౪ ౨తిరువల్లిక్కేణిశ్రీనృసిం
౧౮	౯	23	బుర	బు-త్ర౫౮-౨౦విశా౪-౫౮పాధ్య౫౭-౨౭కౌల౨౮-౫౦దివి౧౫-౫౪టకాయనగోత్రోర్క్షః విద్యారణ్యఆరాధనం పున౩బుః౨౪ హదశనులతిరునక్షత్రం భు౧-౩౨చ౧౨
౧౯	౧౦	24	కు	గు-చతు౫౮-౯అనూ౫-౩౪కుభ౫౩-౨౪గర౨౭-౧౩దివి౯-౨౭ఉభా౩కుజ౩౮భు౧-౪౩చ౧౩
౨౦	౧౧	25	రబుకు	శు ○ పూ-౫౭-౫౮జ్యే౫-౪కుభ౯౪౮-భద్ర౨౪-౨౮రావి౨౭-౧౮అహ౩౨-౧౭ఆరు౨౪౧౮-౧౦భారతసావిత్రీ పున౪బు౨౮కృ౩కు౩౪వృషభపూజ భు౧-౫౩చ౧౪
౨౧	౧౨	26		శ-బ-ప్ర౪౮-౩౫మూల౩-౯శుక్ల౪౨-౮బాల౨౦-౩౮శేషః౩-౨౮దివి౨౪-౨భు౨-౪చ౧౫ (౧౪చ౧౬
౨౨	౧౩	27	బు	ఆ-ద్వి౪౩-౩౧పూషా౧-౨౩బ్రహ్మ౫౮-౫౮వి౦౩౫-౩౩తై౧౫-౫౦దివి౯-౯సత్యనిధితీర్థపుణ్యదినం పుష్య౧బు ౩౨భు౨-
౨౩	౧౪	28	రకు	సో-తృ౩౭-౫౩శ్రవ౫౫-౨౩వై౨౮-౨౭వన౧౦-౨౦దివి౭-౭అహ౩౨-౧౪ఆరు౩౪౪౭-౮రఘువరతీర్థపుణ్యదినం కృ౪కు౨౮భు౨-౨౪చ౧౭
౨౪	౧౫	29	కుబు	మం-చ౩౧-౫౩ధని౫౧-౯విష్క౨౧-౩బవ౪-౫కౌల౫౪-౫౨దివి౪-౪౩పుష్య౨బు౩౮ఉభా౪సజ౪౧భు౨-౩౫చ౧౮ (కు౧౮భు౨-౫౭చ౨౦
౨౫	౧౬	30		బు-పం౨౫-౩౯శత౪౭-౨ప్రీ౧౩-౨౮గర౫౨-౩౩దివి౮-౧౨తిథిద్వయం అః౩౨ ౧౩భు౨-౪౮చ౧౯
౨౬	౧౭	1	బుకు	గు-ష౯-౨పూభా౪౨-౫౮ ఆయు౪-౪౨సౌ౫౨-౯ భద్ర౪౮-౨౫దివి౧-౫౮అః౩౨-౧౩స్థితిః పుష్య౩బు౪౪౪౧
౨౭	౧౮	2	రకు	శు-స౧౩-౩౧ఉభా౩౯-౦శో౫౧-౨బాల౪౦-౩౯దివి౫-౨౧అహ౩౨-౧౮ఆరు౪౪౧౮-౨౦ధనిష్ఠవక్రగః౧౫భు౩-౩చ౨౧
౨౮	౧౯	3		శ-అ౭-౫౩రేవ౩౫ ౫౨అతి౪౭-౫౪తై౩౫-౧౭దివి౭-౨౫భు౩-౧౭చ౨౨ (కోపీ... ౨౦భు౩-౨౭చ౨౩
౨౯	౨౦	4	బుకు	ఆ నవ౨-౫౩ఉపరి దశమి౫౪-౩౯అశ్వ౩౩-౧౨సుక౩౮-౪౦వన౩౦-౪౦దివి౨౩-౩౮రావి౨౪-౨౦అహమః పుష్య౪బు౨౨
౩౦	౨౧	5	రకు	సో-ఏ౫౫-౧౮భర౩౧-౨౪ధృ౩౨-౨౦బవ౨౮-౫౭శేషం౦-౨౩అః౩౨-౧౦పున౧౪౪-౨రోగ౫౫దగ్ధయోగః భు౩-౩౯చ౨౪ (౫౮చ౨౬
౩౧	౨౨	6	కు	మం-ద్వా౫౩-౩కృ౩౦-౪౧శూల౨౭-౦కౌల౨౫-౧౧దివి౧-౩శో౩కు౫౮భు౩-౪౮చ౨౫
౧	౨౩	జూలై 7	బురో	బు-త్ర౫౧-౫౯రో౩౦-౫౮గండ౨౪-౪౮గర౨౨-౩౦దివి౩౨-౫ఆర్ద్రో౧బు౭రావి౧౩-౧౩పున౧౪ః పూషా౩కు౧౫భు౩-
౨	౨౪	8		గు-చతు౫౨-౨మృ౩౨-౩వృద్ధి౨౧-౨౪భద్ర౨౨-౫రావి౨౨-౨మాసశివరాత్రిః భుర-౭చ౨౮
౩	౨౫	9	కుర	శు-●అమా౫౩-౨౧ఆరు౩౧-౫ధృ౨౭-౪౦చతు౨౨-౪౪త్యాజ్యాభాగః అహ౩౨-౭పున౨౪౨౦-౧౮రో౪కు౪౮ తిరుపల్లూరు వీరరాఘవస్వామినాం తెప్పోత్సవః భుర-౧౮చ౨౪

దంతచూర్ణము

ఈ దంతచూర్ణముతో పండ్లు తోముటవలన చిగుళ్లు గట్టిపడును. చిగుళ్లనుండి రక్తము కాఱకుండును. నోట దుర్గంధము లేక యుండును. పండ్లు ముత్యములవలె తెల్లగా నుండును. సర్వ సామాన్యముగ వాడుటకు దగియున్నది.

డబ్బీ 1-కి అణాలు 2.

రోమహారి

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన రోమములు రెండు నిమిషములలో మొదలంట రాలిపోవును. దీనివలన చర్మము నలుపెక్కదు, మంట యుండదు. రోమములు రాలిపోవును.

డబ్బీ 1-కి అణాలు 8.

అమృతాంజనము డిపో.,

బొంబయి మద్రాసు

కు		శు	రరా
గు	సూర్యస్య, మిథున సంక్రమణః		బు
౯		౯	

శ్రీ సర్వధారినామసంవత్సర ఆషాఢమాస తిథివారాదయః శాలివాహనశకగతాబ్దాః ౧౮౭౦ కలియుగగతాబ్దాః ౫౦౪౯.

రమజాను నెల				
౪	౨౬	10	శు	శ-శు-ప్ర౫౬-౧౫పున౩౯-౨౦వ్యా౧౯-౦౪౦.౨౫-౦దివా౭-౨౦ఆషాఢమాసలితిథిఃరాదయః శేష౨శు౬.౨౦భుర-౨౮వర్జ్య
౫	౨౭	11	బు	ఆ-ద్వి౫౯-౧౭పుష్య౪౪-౩౬హర్షణ౧౯-౨౮౨౭-౩౨దివా౧-౪౨ఉత్తరశృంగోన్నతచంద్రోదయః శ్రీఽబు౧౬భుర-౩౭వ౩౧
౬	౨౮	జులై 12	రశు	సో-తృ౬౦-౨౪శ్లేష౫౦-౨౫వజ్ర౧౯-౨౦తై౩౧-౨౦దివా౧౯-౨ఆర్ద్రే ఆః౩౨-౩పుర౩౯౫౧-౨౭స్యా౧శు౩౬ అరణ్యగౌరీవ్రతం త్రిదినస్పృక్ భుర-౪౬వ౧ మహారం
౭	౨౯	13		మం-తృ౪-౪౭మఖ౫౬-౫౧సిద్ధి౨౧-౨౦సర-౪౭దివా౨౩-౩౫సౌరావ్యారణ్యగౌరీవ్రతంభుర-౫౫వ౨
౮	౩౦	14		బు-చ౯-౨౦పుబ్బ౬౦-౨వ్యతీ౨౨-౩౨బవ౩౮-౫దివా౧౮-౪౨స్కంధపంచమిభు౫-౩వ౩ ౫-౧౨వర
౯	౩౧	15	శుబుశు	గు-పం౧౪-౨౯పుబ్బ౨-౨రాహ౨౪-౩౫కౌల౬-౫౩దివా౨౨-౩౭స్కంధపంచమిరేవ౩కుజ౫౪ఆశ్రే౩బు౧౬స్పృ౨శు౨భు
౧౦	౧	16	ర	శు-ష౧౯-౨౦ఉత్తర౪౨ర౨౫ ౫౦గర౫౧-౨౪రావి౦-౩౪సప్తమితిథిఆహా౩౨-౩పునర్కటకే౪౨-౨౦దక్షిణాయనపు
౧౧	౨	17		శ-స౨౩-౧౦హ౧౫-౧౧శివ౨౬-౨౪భద్ర౫౪-౫౪రావి౪-౧౦పూర్వాన్లతిథిభు౦-౧౯వ౬ ణ్యకాలఃభు౦-౮వ౫
౧౨	౩	18	శు	ఆ-అ౨౫-౫౬చి౧౯-౪౦సిద్ధ౨౬-౧౬బాల౮-౨రావి౨-౨౮అష్టతిథిఆః౩౨-౨స్పృ౩శు౨౬శ్రీసత్యనిధితీ, పుణ్యదిన భు౦-౩౦వ౭
౧౩	ఆడి ౪	19	ర	సో-నవ౨౭-౨౬స్వా౨౩-౪సా౨౭-౧౦తైల౭-౫౦రావి౫-౩౪అహ౩౨-౧పుష్య౧రవి౫౩-౨ మణవాళ జీయ్యర్ తిరునక్షత్రం భు౦-౪౦వర
౧౪	౫	20	బు	మం-దశ౨౭-౪౭విశా౨౫-౧౫శుభ౨౩-౫వన౫౭-౨౦రావి౩-౨౫చాతుర్మాస్యవ్రతారంభః ఆశ్రే౪బుధవక్రారంభః౧౬భు౦-౫వర్జ
౧౫	౬	21	శుశు	బు-ఏ౧౬-౫౧అనూ౨౬-౧౨శుక్ల౫౭వవ౬-౧౬రావి౮-౧౦శయనేకాదశీసర్వత్రయేకాదశి గోపద్మవ్రతారంభః మృశు౬. కేవరకుజః౫౦-౫౯భు౧-౩వ౧౦ ఽభు౧-౧౫వ౧౧
౧౬	౭	22	బు	శు-ద్వా౨౪-౪౩జ్యే౨౫-౫౮బ్రాం౧౫-౫౦కౌల౫౩-౨౦త్యాజ్య భానుః ద్వాదశీతిథివాసుదేవద్వాదశీపశ్చాద్ స్తంభః ౫౦
౧౭	౮	23	రశశు	శు-త్ర౨౧-౩౧మూ౨౪-౪౯౦౧౦-౫౨గర౪౯-౪౦దివా౨౦-౫౩రావి౧౫-౪౯అహ౩౧-౫౯తిథిద్వయంపృష్య ౨౭ః౨౩-౪౫ ఆరుద్రకుః౪-౦శనిపక్రత్యాగః భు౧-౨౪వ౧౨ దిః శ్రీ ఆళవందారుతిరునక్షత్రం భు౧-౩౫వ౧౩
౧౮	౯	24		శ-చతు౧౭-౯పూషా౨౨-౧౯వైధృ౪-౫౦విష్క౫౩-౩౫భద్ర౪౫-౫రావి౯-౨౨శివశయన కోకిలావ్రతంసాన్ని కమవ్వా
౧౯	౧౦	25	బుశు	ఆ○పౌ౧౨-౨౫ఉషా౯-౨౦ప్రీతి౫౧-౪౨బాల౩౯-౪౦దివా౨౮-౪౧మహాపౌర్ణమీవ్యాసపూర్ణిమచాతుర్మాస్యవ్రతంశివశయన ఆశ్రే౨వక్రిబుధఆరు౨శుభు౧-౪౫వ౧౪ ౨అమృతసిద్ధయోగఅనుమహాచాతుర్మాస్యద్వితీయాభు౧-౫౬వ౧౫
౨౦	౧౧	26	ర	సో-బ-ప్రథ౬-౫౫ఉపరిద్వితీయా౫౩-౧౦శ్రవ౧౫-౩౮ఆయు౪౪-౫౦తై౩౪-౨దివా౨౪-౫౯అహ౩౧-౫౫పుష్య౩ః౨౫౪-
౨౧	౧౨	27	శు	మం-తృ౫౪-౩౩ధని౧౧-౪౫సౌభా౩౬-౪౦వ౨౭-౩౦దివా౨౮-౧౨అశ్వ౧కుజః౫౧భు౨-౬వ౧౬
౨౨	౧౩	28	శు	బు-చ౪౮-౩౭శత౬-౪౭శోభ౨౮-౨౦బవ౨౧-౪౨దివా౨౧-౩౬ఆపః౩శు౪౦-౨భు౨-౧౮వ౧౭ వర
౨౩	౧౪	29	బు	గు-పం౪౨-౩౭పూభా౨-౫౮ఉభా౬-౫౯అతి౨౧-౨కౌల౧౫-౨౦దివా౨౫-౪జ తిథిఃపుణ్యదినంఆశ్రే౧క్రిబుభు౨-౩౦
౨౪	౧౫	30	ర	శు-ష౩౬-౫౯రేవ౫౫-౫౩సుక౧౬-౨౦గర౪౪-౪౦దివా౨౬-౩౩అహ౩౧-౫౯పుష్య౪రవి౨౪-౯భు౨-౪౦వర్జ
౨౫	౧౬	31	శు	శ-స౩౧-౫౦అశ్వ౫౩-ఉగ్రధృతి౭-౧౫భద్ర౪-౨౦బాల౫౫-౩౦రావి౧౦-౪౨ఆరుద్రకు౨౬భు౨-౫౦వ౨౦
౨౬	౧౭	1		ఆ అ౨౭-౪౫భర౫౦-౪శూల౧-౨గండ౫౪-౧౦తై౫౪-౪౫దివా౧౬-౧రుద్రసావర్ణికమన్వాదిఃభు౩-౩-వ౨౧
౨౭	౧౮	2	ర	సో-నవ౨౪-౨కృ౫౦-వృద్ధి౫౦-౨వన౫౦-౫౦దివా౨౦-౩అహ౩౧-౪౦ఆశ్రే౧రవి౫౪-౫భు౩-౧౫వ౨౨
౨౮	౧౯	3		మం-దశ౨౨-౩రో౫౦-౧౦ధృవ౪౬-౨౨బవ౫౦-౧దివా౩౦ ౪అహ౩౧-౨౪దశమి ఏకాదశీతిథిఃభు౩-౨౫వ౨౩
౨౯	౨౦	ఆగస్టు నెల 4	శుశు	బు-ఏ౨౦-౫౮మృ౫౦-౧౦వ్యా౪౦-౨౦కౌల౪౯-౩౦దివా౪-౨౩పునర్వసుధని౩వక్రిగుదః౫౫సర్వత్రఏకాదశీభు౩-౩౫వ౨౪
౩౦	౨౧	5	బు	గు-ద్వా౧౭-౫ఆరు౫౩-౪హర్షణ౧-౩౯గర౫౧-౨౦దివా౧౩-౭పుష్య౪వక్రిబుః౨౦హృస్వతిథిభు౩-౪౮వ౨౫
౩౧	౨౨	6	౧శుశు	శు-త్ర౨౩-౧౦పున౫౮ వజ్ర౦-౫౦భద్ర౫౪-౨దివా౨౫-౫౫అహ౩౧-౩౯ఆశ్రే౨౭ః౨౩-౪౦అశ్వ౨కుజ౫౫పున౨శు౫మాస శివరాత్రిఃభు౩-౫౮వ౨౬
౧	౨౩	౧౯-౨౬-౫౦॥ 7		శ-చతు౨౫-౫౯పుష్య౬౦-౨సిద్ధి౪౦-౨౦చతు౫౬-౨౦దివా౧౯-౨౪భుర-౫వ౨౭
౨	౨౪	8	శు	ఆ●అమా౨౮-౪౮పుష్య౧-౪౫వ్యతీ౪౧-౨౦రావి౫-౪౮ఆహ౩౧-౩౪అమావాస్యతర్పణంపుష్యార్కయోగః అస్వాధానంపిండ పితృయజ్ఞః ఆశ్వత్థోపాసనవ్రతంపున౨శుభుర-౧౫వ౨౮

భారతి—సచిత్రమాసపత్రిక

సంవత్సర చందా	6-0-0
అర్ధసంవత్సర చందా	3-0-0
విడిప్రతిక	0-10-0

విడిప్రతికల నుచితముగ బంపుటకు వీలులేదు. మాదిరి ప్రతికలు వలయువారు తపాలబిళ్లలు పంపవలెను.

ప్రస్తుతము పోస్టలు రూల్సు ప్రకారం ఆంధ్రపత్రికల విషయమున 0-3-0, భారతి ప్రతికల విషయమున 0-5-0,లును రిజిష్టరు పోస్టుఖర్చులధిక మగుచున్నవి. మీరే ముందుగ సొమ్ము మణిఆర్డరు పంపిన యీఖర్చులు తగ్గును. వీ.పీ.లు పంపినచో సొమ్ము ఒక్కొక్కప్పుడు ఆలస్యముగ చేరుటయు పత్రికల నంపుట ఆలస్య మగుటయు సంభవించును.

"భారతి" కార్యాలయము,
7, తంబుశెట్టి వీథి, మద్రాసు.

	శు		కురా
గు	శు౭ శుక్రవారం కర్కాటక సంక్రమణం		రబు
కే	శ		

		1926		
౩	౨౫	9	ర	సో-శు-ప్రతి ౩-౧౯ఆశ్లే-౨౫వరి౪౨-౧౯చిం-౮ఉరా.౧౦-౩అహ౩౧-౧౨అశ్లే౩౮౫-౯అమృతస్వామిసాం పుణ్యదినం యోగకాలః సంవర్త యోగః రాఘవేంద్రతీర్థానాం పుణ్యదినం శ్రావణగౌరీవ్రతం భుర-౨౮చ౨౯
౪	౨౬	10		మం-ద్వి ౩౮-౧౮మఘ౧౮-౫౮పరి౩-౫౦బాల౫-౪౮రా౫-౨౫ ఉత్తరశృంగోన్నతిః చంద్రోదయః శ్రావణమంగళగౌరీవ్రతం చూడికుడుత నాంచారు తిరునక్షత్రం భుర-౩౮చ౩౦
౫	౨౭	11	శు	బు-తృ౪౩-౨౫పూఫ౨౧-౨౦శివ౪౭-౨౦తైతి౧౦-౨౦హావి-౪౨పునర్వసు౨౬హరితాళగౌరీవ్రతం భుర-౪౫చ౧సఫర్ నెల
౬	౨౮	12		గు-చతు-౨౮ఉర౨౭-౩౬సిద్ధి౫౬-౫౦వనగ౫-౦రావి౧౨-౫౧హూర్వాగణపతివ్రతం జ్వాలాముఖి యోగః భుర ౫౮చ౨ (చ
౭	౨౯	13	రశు	శు-పం౫౨-౧హ౪౩-౨౦సా౪౭-౧౦బవ౨౦-౨౦రా౨౩-౨౮అహ౩౧-౧౫అశ్లే౪రవి౨౨అశ్వ౩ భుజంగ గరుడపంచమి భు౫-౮
౮	౩౦	14	శు	శ-షష్ఠి-౧౬౩౮-ఉత్త౪౮-౨౦కౌల౨౩-౨౮రావి౪౧-౩౦పుష్యగ౧౭ అవధూతహంసతీర్థానాం పుణ్యదినం పాథికావకల్ప దీక్షావ్రతారంభః భు౫-౧౮చ౪
౯	౩౧	15		ఆ-సప్త-౪౮స్వా౪౧-౪౪శుభ౪౭-౨౦గర౨౫-౧౮రావి౨౪-౫౮భానుసప్తమీ భు౫-౨౮చ౫
౧౦	౩౨	16	రశు	సో-అష్ట-రవిశాఖ౪-౧౨బ్రా౪౪-౩౯భద్ర౨౬-౫౦శేష౦-౩౦రావి౨౩-౨౨అహ౩౧-౨౦మఖాసింహ రవి౫౦-౩౮ సత్య ప్రియతీర్థానాం పుణ్యదినం సంక్రమణకాలః పుష్య౨౫౮ భు౫-౩చ౬
౧౧	౧	17		మం-నవ౫-౧౮అనూ౪౭-౧౨విం౪౧-౨౦బాల౨౬-౦ త్యాజ్యాజ్యభావః హరిపదపుణ్యకాలః భుం-౧౧చ౭
౧౨	౨	18	ర	బు-దశ౫౫-౩౨జ్యే౪౫-౪౫వైధృ౩౭-౫౦తైతి-౨౦దివి౦-౫౧విశా౨౪శ్రీ శేషనిభుం-౨౧చ౮ ౭౧చ౯
౧౩	౩	19	శు	గు-ఏక౧-౧౭మూ౪౮-౨౦విష్క౩౩-౨౦వణి౨౨-౪౦నావి-౨౩ఏకాదశీ సురవారవ్రతం సర్వత్రయేకాదశీపుష్య౩శుక్లభుం
౧౪	౪	20	ర	శు-ద్వాద౪-౧౭పూషా౨౨-౨౧ప్రీతి౨౩-౧౫ఆయు౫౮-౨౦ది౭-౩౫అహ౩౧-౧౫ముఖ౨౪విగ౫-౫౭వరలక్ష్మీవ్రతం దధివ్రతారం భః పవిత్రారోపణం భుం-౪౪చ౧౦
౧౫	౫	21	శు	శ-త్రయ౨-౧౫ఉషా౩౯-౨౧ఆయు౨౦-౪౭కౌల౧౮-౩౪దివి౧-౨౩రావి౧౭-౩౫అశ్వి శుక్లజంకనిత్రయోదశి భుం-౫౫చ౧౧
౧౬	౬	22	శు	ఆ-చతు౩౭-౪౧శ్ర౩౫-౪౯సౌ౧౩-౪౦కర-౨౦రావి౧౩-౫౮పూర్వఋతుః౭౭ఋగ్వేదినాముపాకర్మహోమః భుం-౫చ౧౨
౧౭	౭	23	ర	సో○పౌ౩౦-౪౫ధని౩౧-౫౦కౌ-౩౭అతి౫౧-౪౦బాల౫-౭రావి౭-౨౭అహ౩౧-౧౦ముఖ౩రవి౪౭ శ్రావణోపాకర్మ (యజుః శ్రీజపః భుం-౨౭చ౧౪ వైఖానస తిరునక్షత్రం భుం-౧౫చ౧౩
౧౮	౮	24		మం-బ-ప్రతి-౫౫శత౧౭-౪౦సుక౫౧-౧౦తైతి౦-౫౦రావి౧౧-౨౧తిథిద్వయంయోగకాలః అనూన్యేయనవ్రతమనవ్రతం గా
౧౯	౯	25	శుర	బు-ద్వి౧౮-౨౮పూభా౨౩-౩౦ధృతి౪౩-౨౦వనజి-౫౦రావి౧౪-౪౮నావ్యయనగతోర్కః రాఘవేంద్రతీర్థానాం పుణ్యదినం
౨౦	౧౦	26		గు-తృ౧౨-౩౦ఉభా౧౯-౩౩శూల౪౬-౧౦బవ౩౯-౩౦రావి౧౭-౪౧భుం-౪౭చ౧౭ (ఆశ్లేషసు౧౭-౦భుం-౩౭చ౧౫
౨౧	౧౧	27	రశు	శు-చతు-౨౪రేవతి౫-౫౭గం.౧౯ కౌల౩౩-౪౧త్యాజ్యాజ్యభావః అహ౩౧-౩మఘవిగ౪-౩౦భరణీజననం భుం-౫౭చ౧౭
౨౨	౧౨	28	శు	శ-పం౧-౨౩ఉదయిషష్ఠి౫౫-౪౩అశ్వి౨-౨వృద్ధి౨౨-౩౦కర౨౯-౧౦దివి౩-౫౮రా౪-౫౮అశ్లే౨౫౦అజమహాభు౨-౭చ౧౮
౨౩	౧౩	29	శు	ఆ-సప్త-౧౦భర౧౧-౧౫ధృవ౨౨-౫౦భద్ర౭౫-౨౨రావి౯-౧౮భానుసప్తమిధనిష్ఠమకరేవ్రతీ గురుకు౨౮భు౨-౨౧చ౧౯
౨౪	౧౪	30	ర	సో-అష్ట-౪౩కృ౯-౧౮వ్యా౧౧-౨౦బా౨౭-౫౦రా౧౮-౨౩అశ్విగర్భ.అః౩౦-౫౬పూఫగ౧విష్ణుజయంతిభు౨-౩౨చ౨౦
౨౫	౧౫	31	శు	మం-నవ౫౦-౪౭రో౯-౧౮హర్ష౯౨౩ తై.౩౧-౧౭దివి౨౩-౩౧అశ్లే౩శు౫౮వైష్ణవానాం కృష్ణజయంతిభు౨-౪౧చ౨౧
౨౬	౧౬	1		బు-దశ౫౦-౪౧మృగ౧౦-౧౭వజ్ర౪-౨౦వణి౨౦-౪౦రావి౧-౧౫భు౨-౫౪చ౨౨
౨౭	౧౭	2		గు-ఏక౫-౭ఆర్ద్ర౭-౩౪సిద్ధి ౩౦బవ౨౧-౧౩రావి౧౩-౭౮స్మార్తఏకాదశీభు౩-౫చ౨౩ (౧౫చ౨౪
౨౮	౧౮	3	రశు	శు-ద్వా౫౪-౫౩పునర్వ-౨వ్యతీ౧ ౨౦కౌల౫౯-౪౦కౌల౩-౪౧రావి-౪౫అహ౩౦-౪౫పూఫ౨౪విగ-౨౦అశ్లే౪శు౩౧శు౩
౨౯	౧౯	4		శ-త్రయ౫౮-౪౧పుష్య౨౦-౩౮పరి౦-౨౫గర౨౨-౫౫రావి౨౪-౫౧౪నిత్రయోదశభు౩-౨౫చ౨౫
౩౦	౨౦	5	శుశు	ఆ-చతు౫౦-౭ఆశ్లే౨౨-౧౭శివ౦-౨౨భ౩౦-౫౨రావి౨౯-౩౦త్రిదినస్పృక్ మఘ.౧౯కు౫౯భద్ర౨౪కు౫౫భు౩.౩౫చ౨౬
౧	౨౧	6	ర	సో-శుక్ల౩ ౨౧మఖ౩౭-౭౪శివ౧-౩౩చతు౩౫-౪౭శేష౩-౪౫రావి౨౩-౫౮అహ౩౦-౪౦పూఫ౩రవి౩౪-౫౭రుద్రసావర్ణి యోగభు౩-౫౮చ౨౭ కమన్వాదిః భు౩-౪౮చ౨౮
౨	౨౨	7	శా॰	మం అమా-౪౫పూఫ౩౮-౫౭సిద్ధ౩-౭౩కిం౩౯-౨౦౦విగ-౧౪అమరసాంవ౧(పుత్తూపో౨శ్రీకుపిండపితృయజ్ఞవద్భత)

గజ్జికి తైలము

గజ్జి, చీడ శరీరమంతట వ్యాపించి ముఖ్యముగ చిన్నపిల్లలకు విశేషబాధను గలిగించుచున్నవి. ఈతైలమును నాలుగుపూటలు రాచిన గజ్జి, చీడ, చిలుము, జిల మొదలగునవి నశించును. తప్పకపని జేయును.

డబ్బీ 1-కి అణాలు 4.

చుండుకు నూనె

ఈనూనెను రాచిన చుండు, పొట్టురాలుట, జిల, గోకుడు పుండ్లు మొదలగునవి మానును. దీనివలన వెండ్రుకలకు హాని గలుగక చక్కగ బెరుగగలవు.

సీసా 1-కి అణాలు 6.

* * *

అమృతాంజనము డిపో.,

బొంబయి మద్రాసు

	చ		రా
గు	శు॥ సోమవారః సింహ సంక్రమణః		
			బురకు
శ		కే	

౩	౨౩	8	కబుశ	బు-శు-ప్ర-౧౩-౩ఉఫర౫-..సాధ్య౪-౫౦శాల౪౫-౪౦శేష౩-౨౦ఉత్తరశృంగోన్నతిః చంద్రోదయః మఖ౨శు పూఫ౧బు ౨౦విశా౩రుజ్యేశనిః భు౪-౭చ౩౧ (రబీలవల్
౪	౨౪	9		గు-ద్వి౧౮-౧౪హ౫౦-౧౬శుభ౫-౫౭తై౫౦-౨౦దివి౮-౨౭తిధిద్వయం కల్కి జయంతి సామవేదినాముపాకర్మ భు౪-౨౦చ౧
౫	౨౫	10	రకుబు	శు-తృ౨౨-౧౪చి౫౬-౧౮శుభ౯౭-౫౮స౫౪-౨దివి౧౨-౫౮శూన్యతిధిః అహ౩౦-౩౪పూఫ౪౮వి౦-౩౪ హరితాళగౌరీ వ్రత పూఫ౨బుః భర౩కుజః౪-౩౦చ౨
౬	౨౬	11	శు	శ-చ౯౫-౧౪స్వాతి౫౯-౫౬బ్రహ్మ౭-౮బవ౫౬-౩౧౬వివి౧౧-౧౦చతుర్థీ వినాయకవ్రతం మఖ౩శు౩౦భు౪-౩౯చ౩
౭	౨౭	12	బు	ఆ-పం౨౭-౬విశా౬౦-౨వి౦౬-౧౮కౌల౫౭-౪౫దివి౧౪-౩౪ఋషిపంచమి పూఫ౩బు౨౦భు౪-౫౦చ౪
౮	౨౮	13	ర	సో-ష౨౭-౧౧విశా౨-౩౯వైధృతి-౨౯గర౫౭-౧౦దివి౧౨-౫౩అహ౩౦-౨౬ఉర౧రవి౬౬-౨౦సూర్యషష్టి భు౫-౦చ౫
౯	౨౯	14	బుశు	మం-స౨౬-౫౯అనూ౪-౫విష్కు౧-౨౮ప్రీతి౫౬-౧౭భద్ర౫౬-౧౮భద్ర౫౬-౨౭దివి౧౮-౯అముక్తాభరణసప్తమి పూఫ౪బుధః మఖా౪శుః౨౦ ౦భు౫-౧౧చ౬
౧౦	౩౦	15	బు	బు-అ౨౫-౯జ్యే౪-౨౫ఆయు౫౩-౩౨శాల౫౪-౧౦రావి౨౯-౧౦ఉఫ౧బుః౫౦-౦భు౫-౨౦చ౭
౧౧	౩౧	16	శకు	గు-నవ౨౨-౨మూ౩-౨౯సౌ౭-౪౦తై౫౦-౨౨శేష౩-౨౯వివి౨౬-౪౩తిధిద్వయం అహ౩౦-౨౧ఉఫ౨గవిః౫౧-౨౦పూఫ౧శు ౪౨-౦భు౫-౨౫చ౮
౧౨	౧	17	బు	శు-దశ౧౮-౨పూషా౧-౩౭శోభ౪౧-౨౫వన౪౫-౫౩దివి౨౧-౨౬షడశీతిపుణ్యకాలః ఏకాదశీతిధిః ఉఫ౬బుః౪౨భు౦-౮చ౯
౧౩	౨	18		శ-ఏ౧౩-౧౬ఉషా౧-౫క్రమ౫౪-౨౯అతి౩౪-౩౨బవ౪౨-౩౭దివి౧౦-౧౦సర్వేషామేకాదశీ వామనజయంతి వేదాంతదేశికుల తిరునక్షత్రం భు౦-౨౦చ౧౦
౧౪	౩	19	బుశు	ఆ-ద్వా౭-౫౩శ్ర,ధని౫౧-౫౭సుక౨౭-౨కౌల౩౫-౩౦దివి౪-౨౭ఉఫ౩బు౪౮-౮పూఫ౨శు౨౦గద్గదాగః భు౦-౩౦చ౧౧
౧౫	౪	20	ర	సో-త్ర౨-౪చతు,ఉవరి౫౩-౫౧శత౪౭-౪౮ధృతి౧౯-౩౩గర౨౯-౫దివి౮-౪౧అహ౩౦-౧౧అమమహాఉఫ౩రవి౨౦-౪ అనంత పద్మనాభస్వామివారివ్రతం భు౦-౩౯చ౧౨ (౫౦చ౧౩
౧౬	౫	21	బుశు	మం-○పౌర్ణ-౫౫పూభా౪౩-౨౯శూల౧౧-౪౫భద్ర౨౨-౫౭తివి౬-౩౭పూఫ౩శుఉఫ౪బు౧౭ఉమామహేశ్వరవ్రతం భు౦
౧౭	౬	22		బు-బ-ప్రథ౫-౨ఉభా౩౯-౨౩గం౩-౫౬వృ౫౨-౨౯బాల౧౬-౫౬దివి౫-౫౩మహాళయపక్షారంభః భు౧-౦చ౧౪
౧౮	౭	23	రబుశు	గు-ద్వి౩౮-౨౯రేవ౩౫-౪౯ధ్రువ౪౯-౧౫తై౧౧-౨౦దివి౬-౩౫అహ౩౦-౬ఉఫ౪౪౨౭వా౧బుపూఫ౪శు౫౯భు౧-౧౦చ౧౫
౧౯	౮	24		శు-తృ౩౩-౩౬అశ్వ౩౨-౪౨వ్యాఘ౨-౩౭వన౫-౪౫గివి౨౩-౧౪రావి౨౫-౩భు౧-౨౦చ౧౬
౨౦	౯	25	రకుబు	శ-చతు౨౯-౨౯భర౩౦-౧౫హర్ష౩౬-౨౯బవ౧-౧౬కౌల౫౭-౨౨రావి౨౮-౩౯సంకటచతుర్థీ మహాభరణి తులాయనగతోర్కః భరద్వక్రారంభః భు౧-౩౦చ౧౭
౨౧	౧౦	26	శు	ఆ-పం౨౫-౫౯కృ౨౮-౫౦వజ్ర౧౧-౪గర౫౪-౩౪శేష౩-౨౫ఉఫ౧శు౪౧భు౦-౪౦చ౧౮ (౫౦చ౧౯
౨౨	౧౧	27	రబు	సో-ష౨౩-౪౬రో౨౮-౧౮సిద్ధి౬౬-౩౮భద్ర౫౨-౫౬దివి౮-౨౭రావి౧౨-౨౯అహ౩౯-౫౮హ౧రవి౪-౨౯ఉర౪వక్రిబు౭భు౦
౨౩	౧౨	28	బు	మ-స౨౨-౩౮మృ౮-౫౭వ్యతి౨౩-౦శాల౫౨-౧౦రావి౨౦-౪౫వ్యతీపాతమహాళయప్రాగస్తంబుధఉర౪బుఃభు౨-౩చ౨౦
౨౪	౧౩	29	శు	బు-అ౨౨-౫౭అరు౩౦-౫౮వరి౧౦-౩౩తై౫౩-౧౨భ్యా భానుమధ్యాష్టమిసూర్యసావర్ణికమన్వాది ఉర౨శు౨౩భు౨-౧౩చ౨౧
౨౫	౧౪	30	రబు	గు-నవ౨౪-౬పున౩౪-౩సరి౧౯-౫౨వ౫౫-౧౫దివి౨-౩౮రా౨౫-౩౮అః౨౯-౫౧వా౨౯౨౭-౧౭చి౧బు౭భు౨-౨౫చ౨౨
౨౬	౧౫	1		శు-దశ౨౭-౨పుష్య౩౮-౨౫శివ౧౮-౧౬బవ౫౮-౩౨ద్వాత్రజ్యాభావ షడశీతిమఖం భు౨౦-౩౬చ౨౩
౨౭	౧౬	2	బుగుశు	శ-ఏ౩౦-౫౧ఆశ్లేష౩-౪౫సిద్ధ౧౦-౨౮దివి౧౩-౧౭ధనిగవక్రిగుః చి౨బుఃఉర౩శుః౨౩-౦భు౨-౪౬చ౨౪ (చ౨౫
౨౮	౧౭	3	ర	ఆ-ద్వా౩౫-౨౮మఖ౯-౫౪సాధ్య౯-౨౦కౌల౩-౭దివి౧౬-౪౩అహ౨౯-౪౫వా౩రః౫౦-౧౧ యతీనాంమహాళయః భు౨-౫౭
౨౯	౧౮	4	బుశు	సో-త్ర౪౦-౩౬పూఫ౫౬-౨౪శుక్ల౨౦-౪౨గర౮-౨దివి౨-౪౮చి౩బు౫౩ఉర౪శు౪౭భు౩-౭చ౨౬
౩౦	౧౯	5		మం-చతు౪౫-౪౫ఉఫ౬౦-౨౪బ్ర౨౦-౧౧భద్ర౧౩-౧౭దివి౧౬-౨౭కృష్ణాంగారకచతుర్దశీ విషశస్త్రహతానాం మహాలయః భు౩-౧౬చ౨౭ (౧౭చ౨౮
౧	౨౦	6	బు	బు ● అమా౫౦-౪౬ఉఫ౩-౮బ్రహ్మ౨౩-౩౨వతు౧౮-౨౩దివి౨౬-౮మహాలయఅమావాస్యపితృయజ్ఞః భు౩-

తామర తైలము

తామర ఒకవిధమైన పురుగుల వలన చర్మముమీద గాని, వెంద్రుకలలో గాని, లోచర్మములో గాని, గోళ్లలో గాని పుట్టవచ్చును. పురుగులలోని భేదములబట్టి తామర లోను రెండుమూడు భేదములుగలవు.

రాజా రాణీ గుర్తుగల తామర తైలము పూతినాశకము లగు చాలమంచిమందులతో తయారు చేయబడి ప్రఖ్యాతి గాంచినది. అనేకఏండ్లనుండి యున్న తామర నాలు గైదు సారులు రాచినతోడనే పోయిన దని వేల మంది మాకు వ్రాసి యున్నారు.

డబ్బీ 1-కి అణాలు 6.

అమృతాంజనము డిపో.,
బొంబయి మద్రాసు

	కు		రా
	శు-గురు సింహ సంక్రమణః		
గు			
కే		బుశ	చర

శ్రీఅక్షయనామ సంవత్సర ఆశ్వయుజమాస తిథివారాదయః శాలివాహనశకగతాబ్దాః ౧౮౪౮ కలియుగగతాబ్దాః ౫౦౨౭.

౨	౨౧		7	రశు	గు-శు-ప్ర౫౪-౫౬హా౮-౫౪విం౨౪-౫౦కిం౨౨-౫౦రావి౧౧-౨అహ౨౯-౩౬హా౪౪:౧౨-౩౫దౌహి(త్ర శమహాలయః శరన్న వరాత్రప్రారంభః కలశస్థాపనం హా౧౬-౨౯భు౩-౩౬చ౨౯ (స్వామిధ్వజారోహణంభు౩-౪౬చ౩౦
౩	౨౨		8	బు	శు-ద్వి౫౮-౭చి౧౪-౭వై౨౪-౩౦బాల౨౬-౩౧దివి౨౯-౬ ఉత్తరశృంగోన్నతిః చంద్రోదయః స్వా౧బు౫౫తిరుపతి వెంకటేశ్వర
౪	౨౩		9		శ-తృ౬౦-౨స్వా౧౮-౨౧విష్క౨౪-౦తై౨౯-౮రావి౩-౨౯ స్తనవృద్ధిగౌరీవ్రతంభు౩-౫౬చ౧ రబ్బీసాని
౫	౨౪		10	౯బుశ	ఆ-తృం౦-౧౫వి౨౧-౨౦ప్రీ౨౨-౧౬గర౩౦-౨౯రావి౨-౫అహ౨౯-౩౧చి౧రవి౩౪-౪౦స్వా౨బు౫౬విశః భు౪-౬చ౨
౬	౨౫		11	కుశు	సో-చతు౦-౫౦అనూ౨౩-౩ఆయు౧౯-౩౮బ౩౦-౪౫రా౭-౪౦ఉపాంగలలితాగౌరీవ్ర, హా౨౬౨౦భరణి, కుం౧భు౪-౧౬చ౩
౭	౨౬		12	బు	మం-పం౦-౮షష్టి౫౮-౧౦జ్యే౨౩-౪౧సౌ౧౬-౨౯౯-౨౦తా, భావః అవమవాః స్వా౩బు౧౪౩ తిరుపతి వెంకటేశ్వరస్వామి గరుడోత్సవః భు౪-౨౫చ౪ (హం౩శు౪౫భు౪-౩౫చ౫
౮	౨౭		13	రశు	బు-స౫౧-౨౭మూ౨౨-౫౭శోభ౧౧-౨౦గర౨౬-౨౦దివి౧౯-౦రావి౧౬-౫౪అహ౯-౨౪చి౨౪:౫౬-౨౦ సరస్వతీపూజా
౯	౨౮	[illegible]	14	బు	గు-అ౫౧-౨౪పూషా౨౧-౧౭అతి౬-౨౦సుక౫౨-౨౫భద్ర౨౩-౧౪రావి౧౧-౪దుర్గాష్టమి, స్వా౪బు౭భు౪-౪౫చ౬ (చ౭
౧౦	౨౯		15		శు-నవ౪౬-౩౫ఉషా౧౮-౪౩ధృతి౫౩-౨౦బాల౧౮-౫౩దివి౨౮-౧౧మహార్ణవమి సువాసినీపూజ ఆయుధకాళీపూజా భు౪-౫౫
౧౧	౩౦		16	బుశు	శ-దశ౪౧-౧౨శ్ర౧౫-౯శూ౪౫-౫౮తై౧౩-౪౨దివి౨౪-౫౨ విజయదశమి విగబు౫౨హా౪శు:౨౭ రాజ్యలక్ష్మీవ్రతం దుర్గాదే వ్యుద్వాసనం భు౫-౧౦చ౮ (వక్రత్యాగ గోపద్మవ్రతంభు౦-౧౦చ౯
౧౨	౧		17	రగు	ఆ-ఏ౩౫-౨౬ధని౧౧-౪౫గం౩౮-౧౯గర౮-౧౬దివి౨౮-౨౦అహ౯-౧౬చి౩తులా, రవి౧౭-౩౦ విషువత్పుణ్యకాలశుభ
౧౩	౨		18	బు	సో-ద్వా౨౯-౨౫శత౨౭-౬వృ౩౦-౨౦బవ౨-౨౪రావి౫౬-౨౩దివి౨౨-౧౩ విశా౨బుధ౫౬భుం-౨౦చ౧౦
౧౪	౩		19	శు	మం-త్ర౨౩-౨౨పూభా౩-౫౦ఉభా౫౫-౫౫ధృవ౨౨-౩౦కౌల, గర౫౦-౨౩దివి౨౬-౧౦తిథిద్వయం చి౧౫ భుం-౩౦చ౧౧
౧౫	౪	ఐప్పశి నెల	20	ర	బు-చతు౧౭-౩౨రే౫౬-౨౮హర్ష౧౪-౫౮భద్ర౪౪-౨౦దివి౨౭-౩౭అహ౯-౮చి౪౪౩౮-౭పూర్ణిమతిః కౌమారీపూ భుం-౪౦
౧౬	౫		21	కుబుశు	గు○పౌ౧౨-౪అశ్వ౫౨ ౧౧హర్ష౭-౩౦బాల౩౯-౪౦రావి౧౩-౪౨చి౨శు౨౦వి౩బుః భర౩వక్రకుజః భుం-౫౦చ౧౩
౧౭	౬		22		శు-బ-ప్ర౭-౧౧భర౪౯-౪౬వజ్ర౧-౬సిద్ధి౫౩-౩౬తై౩౫-౦దివి౧౫-౧౨భు౧-౨చ౧౪
౧౮	౭		23	రబు	శ-ద్వి౩-౮కృ౪౭-౫౧వ్యా౪౮-౩౪వన౩౧-౪౬దివి౧౮-౪౪అహ౯-౨స్వా౧రవి ౫౮-౩౦విశా౪బుధః ౫౦చంద్రోదయామా వ్రతం కూతుకులోత్తమదాసు తిరునక్షత్రం భు౧-౧౦చ౧౫
౧౯	౮		24	శు	ఆ-తృం౦-౧౪చతు, ఉపరి౫౭-౫౨రో౪౭-౧౦వరి౪౩-౪౮బవ౯-౬దివి౨౭-౨౫చి౩శు౩౦భు౧-౨౦చ౧౬
౨౦	౯		25		సో-పం౫౬-౩౦మృ౪౭-౩౪పరి౩౯-౪౫కౌల౨౭ ౨౦దివి౧-౧౫భు౧-౩౦చ౧౭
౨౧	౧౦		26	బు	మం-ష౫౬-౩౫ఆరు౪౯-౩౭శివ౩౬-౫౦గర౨౬-౩౯వృశ్చికాయనగతోర్కః అనూ౧బుః౧౦భు౧-౪౦చ౧౮
౨౨	౧౧		27	రశు	బు-స౫౮-౪పున౫౧-౫౪సిద్ధ౩౪-౫౮భద్ర౨౭-౯దివి౨౦-౨౮అహ౨౮-౫౭స్వా౨౪౧౮-౨౩చి౪శు౪భు౧-౫౦చ౧౯
౨౩	౧౨		28		గు-అ౬౦-౨పుష్య౫౬-౨సాధ్య౩౪-౪౯బ్రా౨౭-౫౮దివి౧౩-౫౦భు౨-౦చ౨౦
౨౪	౧౩		29	బుశు	శు-అ౩-౨౨ఆశ్లే౬౦-౨శుభ౩౪-౦తై౩౫-౮దివి౩-౬స్వా౧శు౫౦అనూ౨బుః౨౦భు౨-౧౦చ౨౧
౨౫	౧౪		30	ర	శ-నవ౫-౨౩ఆశ్లే౨-౧౦శుభ౩౪-౪౭వన౩౭-౩౭రావి౫-౩౪అహ౨౮-౪౮స్వా౩రవి౩౭భు౨-౨౦చ౨౨
౨౬	౧౫		31	గు	ఆ-దశ౧౦-౯మఘ౭-౩౯బ్రా౩౫-౫౦భద్ర౪౨-౫౩ధని౨బుజ్యేగురు౩౧దివి౨౯-౪౩భు౨-౩౦చ౨౩
౨౭	౧౬		1	బుశు౭	సో-ఏకా౧౫-౨౩పూఫ౧౭-౫౩ఐం౩౭-౧౦బాల౪౮-౪రావి౫-౮అహ౨౮-౪౫గోవత్సద్వాదశి యమదీపం స్వాతి శుఅనూ౩బు ౫౦-౨౦పశ్చాద స్తంభని భు౨-౪౦చ౨౪
౨౮	౧౭		2	ర	మం-ద్వా౨౦-౪౨ఉఫ౨౦-౨౬వై ధృ౩౮-౩౪గర౫౩-౧౭రావి౧౪-౫౦శూన్యతిథి అహ౨౮-౪౩స్వా౪ర౫౭భు౨-౫౦చ౨౫
౨౯	౧౮		3		బు-త్ర౨౫-౩౫హ౨౬-౩౩విష్క౩౯-౩౦భద్ర౫౭-౫౦దివి౧౯-౪౦త్రయోదశితిథిః నరకచతుర్దశీచంద్రోదయస్నానంబీజ వ్యంభు౩-౦చ౨౬ (గనస్నానంభు౩-౧౦చ౨౭
౩౦	౧౯	నవంబరు	4	కుశు	గు-చతు౨౯-౪౮చి౩౧-౫౯ప్రీతి౩౯-౫౫దివి౧౮-౨౦స్వా౩భు౫౦అశ్వ శుక్రకుజః ౨౦మాసశివరాత్రిః యమతర్పణం స్వాత్యర్థం
౧	౨౦		5	బు	శు●ఆమా౩౨-౫౨స్వా౩౬-౨౬ఆయు౩౯-౨౦చతు౧-౩౧రావి౨౨-౩పిండపితృయజ్ఞః దీపావళి అమావాస్యదీపోత్సవః ఘూర్జ రాణాంవత్సరాదిః కేదారీశ్వరవ్రతంభు౩-౨౦చ౨౮

౧౩౪౫ రబీఉల్ ఆఖర్ నెల

సుఖభోగిమాత్రలు

కొరుకు సవామేహములకు ఈ మాత్రలు బాగుగ పనిజేయును. వీటిని తినుచు పుండు పడినచోట తైలమును రాయవలయును. ఇవి రక్తశుద్ధికి మేహకారక జాడ్యములకు గూడ ఉపయోగించును.

20 మాత్రలు గల డబ్బీ 1-కి వెల రూ. 1-0-0.

దంతశూల హారి

దంతశూలకు శైత్యము, రసపట్లు, పుప్పిపన్నులు, కుళ్లిన కదిలిన దంతములు మొదలగునవి కారణములు. నొప్పిగల చోట దూదిని మందులోతడిపి పెట్టిన నొప్పి వెంటనేపోవును.

సీసా 1-కి అణాలు 8.

అమృతాంజనము డిపో.,

బొంబాయి మద్రాసు

	శు		రా
	శు౧౧ భానువా తులా సంక్రమణః		
గు			
కే	బు	రకుజ	

౨	౨౧	6	రవు	శ-శు-ప్రత౩౪-౫౦విశా౩౯-౪౨భా౩౬-౦కిం౪-౬రా౨౯-౨౫అహ౨౮-౩౭వి౧౮కార్తీకస్నాన-ప్రారంభః౧౫ భు౩-౩౦చ౨౯
౩	౨౨	7		ఆ-ద్వి౩౫-౩౬అనూ౪౧-౪౪శో భ౪౫-౪౦బాల౫-౨౫రా౨౮-౧౮భానువిదియ కీర్తికల్పాగోష్ఠీ యమద్వితీయాచంద్రోద యః భు౩-౩౨చ౧జమాదిలవల్
		నవంబరు నెల		
౪	౨౩	8		సో-తృ౩౫-౦జ్యేష౨౨-౩౫అతి౩౩-౧౨తైతి-౨౦త్రిలోచనగౌరీవ్రతం త్యాజ్యభావః భు౩-౪౦చ౨
౫	౨౪	9	రవు రా కే:	మం-చ౩౩-౧౩మూల౨౨-౨౦సు౨౭-౫౦వ౪౪-౨౦రావి౮-౪౯అహ౨౯-౩౨విశా౨౫౩౪-౩౨నాగచతుర్థీ దూర్వాగణపతి వ్రతం విశాఖాకు౨౬అద౩రా:, పూ.హేగోతు: మణవాళమహాముని తిరునక్షత్రం భు౪-౩చ౩
౬	౨౫	10		బు-పం౩౦-౧౯పూషా౪౦-౧౯ధృ౨౨-౪౧బవ౧-౫౦కౌల౫౮-౪౮ది౨౪-౩౨సేనముదలియార్ ఆళ్వార్ తిరునక్షత్రం భు౪-౧౪చ౪
౭	౨౬	11	బుశ	గు-షష్ఠీ౨౬-౨౩ఉత్త౩౮-౨౫శూల౧౬-౩౪గ౫౪-౨౦ది౨౦-౩౯ర్-౨౭బుధవక్రారంభః అనాగళని భు౪-౨౫చ౫
౮	౨౭	12	రవు	శు-స౨౬-౨౩శ్ర౩౫-౧౮గం౯-౫౫భద్ర౪౯-౧౭రా౧౬-౧౫అ: ౨౮-౨౬తిథివి౩ర: ౫౨-౩౬గటసావిత్రివ్రతం౨౦ భు౪-౩౫చ
౯	౨౮	13	బు	శ-అ౧౬-౨౫ధని౩౧-౩౬వృద్ధి౩-౩౭శుభ౫౨-౨౬బాల౪౩-౪౦రావి౯-౫౮నవమితిథిః పశ్చాద్ స్తంభః భు౪-౪౭చ౭
౧౦	౨౯	14	శు	ఆ-నవ౧౦-౪౫శత౨౭-౩౫వ్యాఘ౭-౨౯వి౧౪-౫వి౩శుక్లపక్ష సత్యవ్రతీర్థ పుణ్యాది, పేయాళ్వార్ తిరునక్షత్రం శ్రీ చిదానంద సరస్వతి స్వామినాం ఆరాధనం భు౪-౫౯చ౮
౧౧	౩౦	15		సో-దశ౪-౪౬పూర్వ,ఏకా౫౪-౫౨పూర్వా౨౩-౨౯హర్ష౩౯-౩౦వణ౩౯-౩౦రా౧౭-౨౨స్మార్తానామేకా, భు౫-౧౦చ౯
౧౨	౧	16	ర	మం-ద్వా౫౩-౨౬భా౧౮-౧౫వజ్ర౩౧-౪౦బవ౨౫-౫౦రావి౧౮-౫౮అహ౨౮-౨౦విశా౪౪ర: ౧౦-౨౫ భీష్మపంచకవ్రతం తులసీ పద్మవ్రతం వైష్ణవనిధిః తీర్థానాం పుణ్యదినం వైష్ణవానామేకాదశీ క్షీరాబ్ధిపూజ మధనద్వా, హరిపదపుణ్యకా, భు౫-౧౦చ౧౦
౧౩	౨	17	శు	బు-త్రయ౭-౪౪రేవ౧౫-౨౨ప్రీ౨౪-౧౦కౌల౨౦-౨౪త్యాజ్యభావః విశ:చర భు౫-౨౧చ౧౧
౧౪	౩	18	బు	గు-చతు౪౨-౫౨అశ్వ౧౧-౫౫వ్యా౧౭-౭౪౧౪-౧౪వి౨-౯రావి౬-౩౪అనో అవక్రిబుః౧౫ భు౫-౩౦చ౧౨
౧౫	౪	19		శు◯హౌ౩౭-౫౪భర౯-౧౦వరి౧౦-౨౬భద్ర౧౦-౪౫రావి౯-౫౫అహ౨౮-౧౪అనో గః ౨౭-౫౭వ్యాసపూర్ణిమ జ్వాలాతోరణం, తిరుమంగయాళ్వార్ తిరునక్షత్రం అరుణాచలక్షేత్రే కార్తీక దీపదర్శనం భు౫-౪౨చ౧౩
౧౬	౫	20	శు	శ-బ-ప్రతి౫-౪౬కృత్తి-౧౨పరి౪-౯బాల: -౧౧రావి౧౮-౯అనో గశు కతిరుప్పాణాళ్వార్ తిరునక్షత్రం భు౫-౫౩చ౧౪
౧౭	౬	21		ఆ-ద్వి౩౩-౪౫రోహి-౧౪శివం-౧౩సిద్ధి౫౫-౪౯తైతి-౩౪ది౨౦-౧౫భానువిదియ భు౬-౫చ౧౫
౧౮	౭	22	రవు	సో-తృ౩౨-౫౬మృగ-౨౨సా౫౧-౩౨వణ౩-౧౨ది౨౭-౫౭అహ౨౮-౯అనో ౨౮:౪౫-౧౫అనో ౨౪: భు౬-౧౫చ౧౬
౧౯	౮	23	బు	మం-చ౩౩-౧౬ఆర్ద్ర౭-౪౯శుభ౪౯-౧౫బవ౩-౨౪రావి౧౧-౦అనో గవక్రిబుధ౪౫ భు౬-౨౫చ౧౭
౨౦	౯	24		బు-పం౩౫-౩పున౧౦-౨౬శుభ్ర౪౭-౫౦కౌల౪-౭వి౩-౩౭ భు౬-౩౮చ౧౮
౨౧	౧౦	25	శు	గు-ష౩౮-౨పుష్య౧౪-౧౫బ్రా౪౭-౩౭గర౨౬-౩౧రావి౨౦-౫౫అనో ౩శు౨౫ భు౬-౪౮చ౧౯
౨౨	౧౧	26	ర	శు-స౪౧-౫౨ఆశ్లే౧౯-౧౧వైధ౪౮-౨౦భద్ర౯-౫౧రావి౨౪-౩అహ౨౮-౨అనో ౩౮ ౨-౧౧ భు౭-౦చ౨౦
౨౩	౧౨	27		శ-అ౪౬-౫౮మఖ౨౫-౧వైధృ౯-౦బాల౧౪-౩౪రావి౧౯-౫ భు౭-౧౦చ౨౧
౨౪	౧౩	28	బుశు	ఆ-నవ౫౨ ౨౦పూర్వ౩౧-౨౦విష్క౫౦-౨౦తైతి౯-౪౩రావి౨౩-౧౬అనో రవి విశాఖవక్రి భు౭-౨౫చ౨౨
౨౫	౧౪	29	ర	సో-దశ౫౭-౫౨ఉత్త౩౭-౫౫ప్రీతి౫౧-౪౦వణ౨౫-౪త్యాజ్యభావః అహ: ౨౮-౨అనో ౪౪:౧౮ భు౭-౩౨చ౨౩
౨౬	౧౫	30	బుశు	మం-ఏకా౬౦-౨౫హ౪౪-౧౩ఆయు౫౨-౫౧బవ౩౦-౨౩ది౨౦-౭ప్రాగుదయం బుధః జ్యేగు: ౪కి భు౭-౪౧చ౨౪
౨౭	౧౬	1		బు-ఏకా౨-౯చి౯-౫౩సౌమ్య౩౪-౦ది౬-౬ భు౭-౫౩చ౨౫
౨౮	౧౭	2	ర	గు-ద్వా౬-౫౭స్వా౫౪-౪౭శో౫౩-౯గర౩౮-౪౭ది౪-౯అహ౨౭-౫౮జ్యేగు: ౩౫-౨౪ భు౮-౪చ౨౬
౨౯	౧౮	3	శుబుశు శు	శు-త్రయ౧౦-౪౧విశా౫౮-౯అతి౭-౨భద్ర౧౯-౯ది౯-౨౮బుధవక్రత్యాగః కుజవక్రత్యాగః ధని౩గు: ౩౬ జ్యే౨శు మాసశివరాత్రిః పద్మనాభతీర్థ పుణ్యదినం భు౮-౧౪చ౨౭
		డిసెంబరు నెల		
౧	౧౯	4		శ-చతు౧౨-౪అమా౬౦-౨సుశ౯-౫౪చతు౪౨-౩౦ది౮-౫౧ భు౮-౨౬చ౨౮
౨	౨౦	5	ర	ఆ●అమా౧౨-౪౪అనూ౧-౨ధృ౪౬-౪౬కిం౫౨-౩౬ది౧౫-౪౫అహ౨౭-౫౬జ్యే౨క వి: ౫౧-౬౩అన్వాధానం పిండపితృయజ్ఞః సింధూనదీపుష్కరప్రవేశః పంచగ్రహకూటః భు౮-౩౭చ౨౯

ఆంధ్రపత్రికా
కార్యాలయమున దొరకు
గ్రంథములు

హిందీ బాలశిక్ష	0-6-0
హిందీ మొదటివాచకం	0-6-0
హిందీ పాకెట్టు డిక్షనరీ	1-0-0
ఆరాధనవిధి	0-4-0
కవిత్వతత్త్వవిచారము	2-0-0
సత్యవత్యుపాఖ్యానము (పద్యకావ్యము)	1-0-0
శ్యామాసుందరము (రసవంతమైన నవల)	1-0-0
సకలనీతిసమ్మతము	1-8-0
నవచోళచరిత్ర (ద్విపదకావ్యము)	0-12-0
శ్రీరామవిజయము (నాటకము)	0-8-0
అవిమారకము	0-10-0
ఆంధ్రశబ్దచింతామణి	0-12-0

ఆంధ్రపత్రికాకార్యాలయము,
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

	శు		రా
కు	శు౧౭మం వృశ్చిక సంక్రమణః		
శ	రవిబుధ		

జమాదిలాఖరు		డిసెంబరు నెల		
౩	౨౧	6	భశ	సో-శు-ప్రతి౨-౫శ్యే౪౨-౪౨మూల౪౨-౪౭బాల౪౧-౪౦రావి౩౦-౨౯చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః శ్యే౩ఘ౨౦ శనో్య దయః ఘ౩-౪౭చ౨౯
౪	౨౨	7		మం-ద్వి౧౦-౧౨మూల౨-౨౫గం౩౭-౪౦తై౩౯-౩శేషః౨-౩౭దివి౨౫-౩౫ఘ౩-౫౮శుగజమావిసాని
౫	౨౩	8	శు	బు-తృ౭-౩౫పూషా౧-౧౨ఉషా౫౭-౫౦వృద్ధి౩౨-౦వన౩౫-౫౩దివి౨౦-౨౭ప్రళయకల్పాదిః శ్యే౪శు ౪౦ఘ౪-౯చ౨
౬	౨౪	9	నబుశ	గు-చ౪-౨౭ఉపశి౫౫-౨శ్రశ౫-౧౯ధృ౨౫-౧౦బవ౩౨-౧౦నివి౯-౭అహః౨౭-౫౮శ్యే౩౪వి౭-౪౭అనమహాః బదరీగౌరీవ్రత అనాగబుర్జ్వ బుధఅనా౨౪వి౫౩ఘ౪-౯శ౩
౭	౨౫	10		శు-పం౩-౩౦ధని౫౧-౪౨వ్యా౧౯-౨౦శాల౭-౧౦దివి౪-౪౨చంపాషష్ఠిః ఘ౪-౨౯చ౪
౮	౨౬	11	శు	శ-షష్ఠి౭-౫౨శత౪౭-౩౯హర్ష౧౦-౪౦గర౨౧-౪౧దివి౯-౨౮మూలగశుః౧౭ఘ౪-౩౯చ౫
౯	౨౭	12	ర	ఆ-అ౪౧-౫౫పూభా౪౩-౨౭వజ్ర౩-౧౬ద్ధి౫౩-౧౦భద్ర౧౪-౫౦దివి౨-౩౨శ్యే౪౪వి౨౩-౪౦అహః౨౭-౫౧విద్యానిధితీర్థానాంపుణ్యదినం ఘ౪-౫౧చ౭
౧౦	౨౮	13	కుబుశు	సో-నవ౩౫-౯ఉభా౩౯-౧౫వ్యతి౪౭-౧౨బవ౯-౫౫దివి౫-౪౫అనో౨బు౪౭మా౨౯అశ్వ౪రుజ్వేకః౧౦ఘ౫-౨౪౭
౧౧	౨౯	14		మం-దశ౩౦-౨౦రేవ౩౫-౧౭వరి౩౦-౪౫తై౩-౫నన౫౭-౩౨దివి౭-౧౫ఘ౫-౧౩చ౪
౧౨	౩౦	15	ర	బు-ఏ౨౭-౩అశ్వ౨-౪౨పరి౩౩-౯బవ౫౩-౩౧దవి౨౩-౧౭రావి౨౭-౨అహః౨౭-౪౮మాగరః ౩౯-౯ వైకుంఠయేకాదశి శ్రీరంగక్షేత్రే ద్వారదర్శనమహోత్సవః షడశీతిపుణ్యకాలః ధనుర్మాసః ఘ౫-౨౫చ౯
౧౩	౧	16	శు	గు-ద్వా౨౦-౨౨భర౨౪-౫౧శి౨౪-౨౫కాల౪౪-౧౦రావి౨౯-౫౩తిథిద్వయం అహః౨౭-౪౭మన్యద్వాదశి సత్యనిధితీర్థానాంపుణ్యదినంమాశు౩౪ఘ౦-౧౧చ౧౦
౧౪	౨	17	బు	శు-త్ర౧౭-౫౫కృ౨౭-౪౨సిద్ధి-౧౯-౧౪గర౪౪-౪౦శేషః౧-౩౭రావి౧౮-౩౨అను౩బు౩౧హా మద్వ్రతంఘ౦-౨౨చ౧౧
౧౫	౩	18	ర	శ-చతు౧౩-౨౩రో౨౫-౩౧సాధ్య౧౩-౫౨భద్ర౪౩-౪౨రావి౧౧-౪౩అహః౨౭-౪౫మాశు౫౪-౪ఘ౦-౩౩చ౧౨
౧౬	౪	19	శు	ఆ ○ పౌ౧౧-౯మృ౨౫-౨౩శుభ౯-౧౨బాల౨-౪౩రావి౯-౦దత్తాత్రేయజయంతి, మార్గశు౧౩ఘ౦-౪౪చ౧౩
౧౭	౫	20	బు	సో-బ-ప్ర౧౦-౫౫ఆరు౨౭-౨౫శుభ్రి౫-౩౪తైర౦-౫౦రావి౯-౫౨అనో౪బుధసంబరక్షేత్రే ఆరుద్రాదర్శనంఘ౦-౫౫చ౧౪
౧౮	౬	21	శు	మం-ద్వి౧౧-౩౨పున౯-౪౭బ్రా౨-౫౭వన౪౨-౫౪శేష౧-౨౫రావి౨౨-౧౨పూషా౧౬శు౫౨ఘ౧-౫చ౧౫
౧౯	౭	22	రబు	బు తృ౧౩-౨౫పుష్య౩౨-౧౮రవి౦౨-౨౭భద్ర౪౪-౪౦త్యాజ్యాభావః౨౭-౪౩మా౩౪౧౦-౩౯శ్యే౧బు౩౦ఘ౧-౧౬చ౧౭
౨౦	౮	23	శగు	గు-చ౧౭-౩౪ఆశ్రే౩౧-౦వై౧-౩౯కాల౪౮-౨౦దివి౭-౪౯పంచమితిథిఅనో౨శః౫౩ధని౪గుః౩౪ఘ౧-౨౮చ౧౮
౨౧	౯	24	బుశు	శు-పం౨౦-౪౪మఖ౪౩-౪౧విష్క,౦-౩౦గర౫౩-౨దివి౧౦-౨౧భాన్యతిథిఅహః౨౭-౪౨శ్యే౨బు౫౧పూషా౨శు౩౧అక్షోభ్యతీర్థానాంపుణ్యదినం వ్యాలాపుభిరోగః ఘ౧-౩౯చ౧౮
౨౨	౧౦	25	ర	శ-ష౨౫-౪౫పుబ్బా౪౮-౫౭ప్రీతి౨-౩౦భద్ర౫౮-౧౭దివి౫-౨౪అహః౨౭-౪౨షష్ఠిః మార్గశు౨౭-౫౫ఘ౧-౫౦చ౨౦
౨౩	౧౧	26		ఆ-సప్త౧-౭ఉఫ౫౫-౩౨ఆయు౨-౫౦దివి౯-౫౫భానుసప్తమిఘ౨-౧చ౨౦
౨౪	౧౨	27	బుశు	సో-అష్ట-౩౫హ౭౦-౨సౌ౩-౫౦బాల౩-౫౩దివి౧౯-౧౦కాలభైరవాష్టమి శ్యే౩బు౧౩పూషా౩శు౧౦ఘ౨-౧౨చ౨౧
౨౫	౧౩	28	ర	మం నవ౪౧-౩౩హ౩-౭శో ఘ౫-౨తై౯-౧౦దివి౨౪-౩౯అహః౨౭-౪౪పూషా౧౨౫౭-౫౦ఘ౨-౨౩చ౨౨
౨౬	౧౪	29	బుశు	బు-దశ౪౪-౪౫చి౭-౪౫అతి౫-౪౪వన౧౨-౪౪దివి౨౨-౫౪శ్యే౪బు౧౫పూషా౪శు౩ఘ౨-౩౪చ౨౩
౨౭	౧౫	30		గు-ఏ౪౮-౫౨స్వా౧౨-౪౧ళు౫౫-౪౪బవ౧౭-౨దివి౨౭-౩౪ఘ౨-౪౫చ౨౪
౨౮	౧౬	31	రశు	శు-ద్వా౫౦-౪౪విశా౧౬-౨ధృవ౪-౫౭కాల౧౯-౪౯దివి౨౬-౫౭పూషా౨౪౫౬-౯అహః౨౭-౪౬ రఘునాథతీర్థానాంపుణ్యదినం పూషాశు౨ఘ౨-౫౫చ౨౫
		1927 జనవరి		
౨౯	౧౭	1	శుశు	శ-త్ర౫౧-౨౦అనో౧౯-౭మూల౩-౧౧గం౨౧-౫రావి౫-౩౩ఉపాగశు౨అర౧శు బుజావతిసనచతుష్ట్రంఘ౩-౬చ౨౬
౩౦	౧౮	2	బు	ఆ-చతు౫౦-౪౨శ్యే౨౦-౫గం౧-౩౦వృ౫౭-౧౨భద్ర౨౧-౧త్యాజ్యాభావః మాగబు౨౦-౨మాసశివరాత్రిః ఘ౩-౧౫చ౨౭
౧	౧౯	3		సో ● అమా౪౮-౫౨మూల౨౦-౪౧ధృవ౫౭-౧౧చతు౯-౪౨దివి౭-౪౧రావి౭-౪౪ అమావాస్యాసోమవారవ్రతం పిండపితృయజ్ఞః అన్వాధానం పద్మకయోగః ఘ౩-౨౯చ౨౮

అమృతాంజనము

లోకప్రఖ్యాతి జెందిన
దివ్యామృతము

AMRUTANJAN
Best Indian Pain Balm
Amrutanjan
BOMBAY, MADRAS

తలనొప్పుల మాన్పును

దురదను తొలగించును

అన్ని మందుల దుకాణముల
లోను దొరకగలదు.

సీసా 1-కి అణాలు 10.

అమృతాంజనము డిపో.,
బొంబాయి మద్రాసు

	శు		రా
గు	శు౧౧బు భసు సంక్రమణః		
శ			
రబుశ	౪		

		౧౯౨౭ జనవరి		
౧	౨౦	4	రబుశు	మం-శు-ప్రథ౬-౧౫పూషా౧౯-౪౭వ్యా౪౬-౩౪కిం౧౭-౧౬రావి౧౧-౧౯అహ౨౭-౫౦పూషా౩౪కి౧౨-౧౦మూల౩బు౩౩ ఉషా౨మకరేశు౨౦ధు౩-౭౪చ౨౯
౩	౨౧	5		ఆ-ద్వి౪౧-౪౯ఉషా౧౭-౫౧వామ౯౪౦-౧౫బాల౧౩-౪౨దివి౨౭-౨౨ఉత్తరశృంగోన్నతిః చంద్రోదయః ధు౩ ౫౧చ౩౦
౪	౨౨	6	బుశు	గు-తృ౩౭-౨శ్రవ౧౫-౫౨వజ్ర౩౩-౨౦తైతి-౨౦దివి౨౪-౩౦మూ౪బు౨౯ఉషా౩శు౭౦ధు౪-౨చ౧౮౦జా
౫	౨౩	7	ర	శు-చతు౩౧ ౪౨ధని౧౧-౩౯వృద్ధి౨౫-౫౩వవ౭-౨౧బవ౫౯-౧౮రావి౦-౩౯అహ౨౭-౫౨పూషా౪౪౨౭-౩౩ధు౪-౧౨చ౨
౬	౨౪	8	బు	శ-పం౨౫-౫౮శత౭-౪౯వ్యతి౧౮-౨౦కాల౫౩-౭దివి౨౨-౪పూషా౧బు౨౪ధు౪-౨౬చ౩
౭	౨౫	9	గుశుర	ఆ షష్ఠి౨౦-౪పూభా౩-౪౨పరి౧౦-౨౦గర౪౭-౬దివి౨౬-౨౫అహ౨౭-౫౬తిథిద్వయం ఉషా౪శు౧౫శతగురు౭ అమా౩శని ౩౪కుమారషష్ఠి ధు౪-౩౬చ౪ (౨బు౨౦ధర౨కుజ ధు౪-౯చ౫
౮	౨౬	10	రకుబు	సో-సప్త౪-౧౪ఉభా౦-౩౨రేవ౫౫-౫౮పరి౩-౬వ౫౨-౧౩భద్ర౧-౨౦రావి౦-౩౮అహ౨౭-౫౫ఉషా౧౮౪౨-౫౮పూషా
౯	౨౭	11	కురాశే	మం-అష్ట౩౫అశ్వ౫౧-౪౯సిద్ధి౪౭-౧౦బాల౩౫-౫౨రావి౧౪-౩౯శ్రవ౧శు౫౮ఉదయః మూ౪కేతు ధు౫-౨౬
౧౦	౨౮	12	బు	బు నవ౩-౨౦దశమి౫౬-౨౪భర౫౦-౪౨సాధ్య౪౦-౧౦తైతి౦-౫౭దివి౧౫-౨౩అమ పూషా౩బు౯ధు౫-౧౭చ౭
౧౧	౨౯	13	ర	గు-ఏక౪-౪౮కృత౬-౨౫శుక్ల౩౩-౪౦వవ౨౬-౪౬దివి౧౮-౩౭ఉషా౨మకర౫౮-౩౧అహ౨౭-౫౮స్మార్తానామేకాదశి భోగిపండుగసంక్రమణకాలః ధు౫-౨౬చ౮
౧౨	౧	14	బుశు	శు ద్వా౫-౫౮రో౪౫-౨శుభ౨౮-౨బవ౨౭-౨౪దివి౨౫-౨౮రావి౩౦-౫౨వైష్ణవానామేకాదశి ఉత్తరాయణపుణ్యకాలః కూష్మాండదానాని పూషా౪బు౧౩శ్రవ౨శు౩౮సంక్రాంతిపాంగలిపండుగ ధు౦-౭౦చ౯
౧౩	౨	15		శ-త్రయో౫౧-మృగ౪౪-౧౨బ్రా౨౩-౧౪కౌల౨౧-౫౦తైతి౨-౪౬శనిత్రయోదశిపశువులపండుగ ధు౦-౨౦చ౧౦
౧౪	౩	16	బు	ఆ-చతు౪౯-౩౨ఆర్ద్ర౪౪-౨౩ఐంద్ర౧౯-౧౫గర౧౯ ౫౦దివి౫-౧౫ఉషా౧బు౯ధు౦-౩౦చ౧౧
౧౫	౪	17	రశు	సో ○ పౌ౫౦-౧౨పున౪౭-౨౨వై౧౬-౧౪భద్ర౯-౫౦దిని౧౫-౫౨అహ౨౮-౨ఉషా౩౪వి౧౪-౬శ్రవ౧౮ చెన్నపురి కం దస్వామినాం కైలాసగిరిమహోత్సవః ధు౦-౪౦చ౧౨
౧౬	౫	18	కబు	మం-బ ప్ర౬౨-౧౪పుష్య౫౧-౨౪విష్క౧౩-౪౪బాల౨౧-౨౨దివి౮-౪ఉషా౨బు భర౩కుజ౯-ధు౦ ౫౦చ౧౩
౧౭	౬	19	బుశు	బు-ద్వి౫౫-౨౮ఆశ్లే౫౫-౪ప్రీతి౧౩-౧౦తై౨౪-౧దివి౨౫-౨౦శ్రవ౪శు ఉషా౩బు౫౩ధు౧ ౧చ౧౪
౧౮	౭	20	ర	గు-తృ౬౦-౨మఖ౬౦-౨ఆయు౧౩-౨పరి౭-౪౨రావి౦-౨౫అహ౨౮-౩ఉషా౪౪వి౨౯-౫౨త్రిదినస్పృక్ తిరుమఙ్గయాళ్వారు
౧౯	౮	21	బు	శు-తృ౧-౫మఖ౧-౪౮సౌభా౧౩-౩౨వ౩౩-౨౮దివి౨౩-౩౩ఉషా౪బు౨౧ధు౧-౨౧చ౧౬ (తిరునక్షత్రం ధు౧-౧౧చ౧౫
౨౦	౯	22	రశు	శ-చతు-౫౪పుబ్బ౭-౨౧౧౪-౪౩కౌల౪౧-౩౬దివి౨౬-౫౯కుంభాయన [illegible] నిగ్ర౩౦ధు౧-౩౧చ౧౭
౨౧	౧౦	23	రబు	ఆ-పం౧౦-౩౨ఉఫ౩-౩౨అతి౧౬-౪౫గర౪౩-౧౭వి౮-౪౩అహ౨౮-౫శ్రవ౧౪౭౫-౪౧శ్రవ౧బుధ౨౦ కూరత్తాళ్వారు తిరున
౨౨	౧౧	24	శు	సో-షష్ఠి౧౫-౫౪హ౨౦-౧సుక౧౭-౨౧భద్ర౪౮-౩౦రావి౧౩-౫౨ఉత్త౨శు౨౭ధు౧-౫౦చ౧౯ (క్షత్రం ధు౧-౪౨చ౧౮
౨౩	౧౨	25	బుశు	మం-సప్త౦-౪౮చి౨౫-౫౯ధృవ౧౮-౧౫బాల౫౩ ౪రావి౧౭-౧శూన్యతిథిః శ్ర౨బు ధని౨శు౧౦ధు౨-౧చ౨౦
౨౪	౧౩	26	శు	బు-అష్ట౪-౭స్వా౩౧-౬శూల౧౮-౯తై౫౬-౩౫రావి౧౭-౫౫అష్టమి భరకుజ౫౩ధు౨-౧౧చ౨౧
౨౫	౧౪	27	రబుశు	గు-నవ౨౭-౪౬శా౩౫-౧౮గం౪౮-౧వవ౫౯-౪రావి౧౭-౩౬అహ౨౮-౧౨శ్ర౨౪౧-౫౪శ్ర౩బుధని౩శుధు౨-౨౧చ౨౨
౨౬	౧౫	28		శు-దశ౨౯-౩౪అనూ౩౮-౧౨వ్యా౧౬-౩౭రావి౨౪-౨౪ధు౨-౩౧చ౨౩
౨౭	౧౬	29	బు	శ-ఏక౩౦-౨జ్యే౩౯-౫ధృవ౧౪-౧౨బవ౦-౧కౌల౫౯-౭౧ఏకాదశీభానుః సర్వేషామేకాదశి శ్ర౪బు౨౦ధు౨-౪చ౨౪
౨౮	౧౭	30	రశు	ఆ-ద్వా౨౯-౧౬మూల౪౦-౩౨వ్యా౦-౪౭గర౫౮-౪౬రావి౨౮-౧౨అ౨౮-౧౭శ్ర౩౪౧౮-౧౦ధరశు౨౦ధు౨-౫౨చ౨౫
౨౯	౧౮	31	బు	సో-త్ర౨౭-౧౧పూషా౩౯-౪౧హర్ష౬-౨౭భద్ర౫౬-౩దివి౪-౧౧రావి౩౦-౪ధని౧బు౪౦మాసశివరాత్రి, ధు౩-౨౬౬
౩౦	౧౯	1		మం-చతు౨౪-౩౯ఉషా౩౮-౧౧భ్ర౨-౪సిద్ధి౫౪-౨భద్ర౫౨-౨౩విష౩-౧౧రావి౧౯-౧౭కృష్ణాంగారకచతుర్దశి విద్యాధీశతీర్థా సాంవత్సరికదినం ధు౩-౧౩చ౨౭
౧	౨౦	2	రబుశు	బు ● అమా౧౯-౫౮శ్ర౩౫-౨౬వ్యతీ౪౮-౪౦కిం౪౭-౫౧రావి౨౬-౯తిథిద్వయం అహ౨౮-౨౩శ్రవ౪రవి౩౪-౪౦ధని౨బుధ శతగసు౨౦మహోదయః పిండపితృయజ్ఞః ధు౩-౨౩చ౨౮

మోహినీతైలము

స్త్రీ పురుషులు వాడుటకు
యోగ్య మైనది.

మెదడుకు చలువ జేయును
కండ్లకు సుఖనిద్ర పుట్టించును
వెండ్రుకలు పెరుగును
వెండ్రుకలు రాలకుండును
వెండ్రుకలు నునుపుదేరును
మనోహరముగా నుండును
సువాసన గలిగియుండును
చుండును పోగొట్టును
వాసన రమ్యముగ నుండును
ముఖమునకు తేజస్సు నిచ్చును
వెండ్రుకలను చిట్లనియ్యదు

5 తు॥ నూనె గల సీసా 1-కి
అణాలు 12.

అమృతాంజనము డిపో.,
బొంబయి మద్రాసు

	కు		రా
కుజ	శు౧౧గురువాళే		
రబు	సంక్రమణః		
శ	౪		

షాబాను నెల		1927- సం॥ ఫిబ్రవరి నెల		
౨	౨౧	3		గు-శు ప్ర౧౫-౧౨ని౩౨-౫వరి౪౦-౪౮బాల౪౨-౪౦రా౬౩౦-౩౨మాఘస్నానప్రారం,దక్షిణశృంగేర్యాం త్రిః భు-౩-౩౩చ౨౯
౩	౨౨	4	మఃశ	శు-ద్వి౯-౫శత౨౮-౨౦వరి౩౩-౫౦వై౩౨-౪శేష౨-౪౫రావి౧౪-౪౯ధని౩బుః౧౬శత౨ఘుః౫౦భు౩-౪౩చ౧మహాబాహ
౪	౨౩	5	రశు	శ-తృ౪-౯చతిత౫౪-౪౦పూభా౨౪-౧౬శివ౨౬-౩పన౩౧-౧౨రాగ౮-౫అః౨౮-౨౮ధ౧౪వి౫౧-౨౩కృ౧గహః భు౩-౫౨చ౨
౫	౨౪	6	బు	ఆ-పం౫౨-౧౬ఉభా౨౦-౪శిద్ధి౧౮-౩బవ౨౫-౪౮విగ౯-౩౨మదనపంచమి శ్రీపంచమిధనిశబుః౧౮భు౪-౩చ౩
౬	౨౫	7	శు	సో-షశ౬-౩౯రేవ౬-౨సాధ్య౧౦-౨౨కౌల౯-౨౦త్యాజ్యాభావః శత౩ఘః౨౩ఘుబ్రహ్మణ్యషష్ఠిః భు౪-౧౪చ౪ (౨౪చ౫
౭	౨౬	8	బు	మం-సప౧-౯అశ్వి౧౨-౧౬ఘ౩-౩ఘధృతి౫౬-౫౦గర౧౪-౮ది౨-౫౪రా౬-౨౫రథసప్తమి వైవస్వతమన్వాది శ౧బు౨౦భు౪
౮	౨౭	9	ర	బు-అష౬-౫౫భర౯-౪భ్రా౪౯-౩భద్ర౯-౮రావి౯-౧౪అహ౨౮-౩౬ధని౨౪వి౮-౨౧భీష్మతర్పణంభు౪-౩౬చ౬
౯	౨౮	10	బుశు	గు-నవ౩౩-౧౦కృ౬-౯౧౨ం౪౩-౧౦బాల౪-౫౫రావి౧౬-౫౦శత౨బు౨౪శతరశు౭శ్రీమహానందతీర్థశంభు౪-౪౭చ౭
౧౦	౨౯	11	గు	శు-దశ౩౦-౨౩రోహి౪-౫౬వైధృ౩౮-౮తైగ-౩౨దివి౧౮-౪౭శత౩గుః౬భు౪-౫౭చ౮
౧౧	౧	12	రబుశు శు	శ-ఏ౨౮-౪౧మృ౪-౨౦విష్క౩౨-౧౪బవ౫౮-౩౨దివి౨౫-౩౧అహ౨౮-౪౧ధని౩రవి౨౫-౩౨భీష్మయేకాదశిహరిపదపుణ్యకాలః పూభా౧శుః౪౩కృ౨కుజ౪౦శత౩బుధ౨౪భు౫-౧౨చ౯
౧౨	౨	13		ఆ-ద్వా౨౮-౮ఆర్ద్ర౫౬ప్రీతి౩౦-౨౯కౌల౭-౫౦రావి౭-౬కులశేఖరఆళ్వార్ తిరునక్షత్రంభు౫-౯చ౧౦
౧౩	౩	14		సో-త్ర౨౮-౫౭పున౬-౪౩ఆయు౨౮-౧౪గర౫౯-౨౬దివి౨౭-౪౫వరాహకల్పాదిః భు౫-౧౯చ౧౧
౧౪	౪	15	రబుశు	మం-చతు౩౧-౩పుష్య౯-౪౭సౌ౨౭-౫౭రావి౨.౫-౧౬అహ౨౮-౪౬ధని౪౪వి౪౩-౩శతరబు౨౨పూభా౨ఘః గురుమాధ్వారంభః భు౫-౨౭చ౧౨
౧౫	౫	16		బు ○ పౌ౩౪-౨౧ఆశ్లే౧౩-౫౬శోభ౨౬-౩౫భద్ర౨-౧౦రావి౧౭-౪౮నెల్లూరు శ్రీరంగనాయకస్వామి గరుడోత్సవః వ్యాసపూజా మహామాఘీ భారతపూర్ణిమా తిలపాత్రకంబళ కంచుకదానాని మణక్కాల్ నంబితిరునక్షత్రం చెన్నపురి తిరువొత్తియూరు పొగడప్రమానుశేవ భు౫-౩౭చ౧౩
	మాసి నెల.			
౧౬	౬	17	గుశు	గు-బ-ప్ర౩౮-౩౭మఖ౧౯-౧౩అతి౨౭-౦బాల౬-౨౯రావి౧౨-౨౪పూభా౩శు౧౬శతరగుః౩౦భు౫-౪౬చ౧౪
౧౭	౭	18	శు	శు-ద్వి౪౩-౨౧పూఫ౨౫-౧౪సుక౨౮-౨తైగ౧-౯రావి౧౬-౨౦కృ౩కుజ౨౦భు౫-౫౬చ౧౫
౧౮	౮	19	ర	శ తృ౪౯-౬ఉఫ౩౧-౪౬ధృవ౨౯-౨౧వన౧౬-౨౫రావి౨౬-౨౪అహ౧౮-౫౪శత౮రవి౦-౫౬భు౧-౩చ౧౬
౧౯	౯	20	బుశు	ఆ-చ౫౪-౨౬హ౩౮-౧౬హూల౩౦-౪౫బవ౨౧-౪౯త్యాజ్యాభావః పూభా౧బు౨౪పూభా౪శు౫౦పప్పూరు అశ్వత్థక్షేత్ర దర్శనమహోత్సవః భు౧-౧౩చ౧౭
౨౦	౧౦	21	రశు	సో-పం౫౯-౪౫చిత౪ ౨౫౧౦౩౧-౫౫కౌల౨౭-౨దివి౦-౨౧రా౩౦-౪౫మీనాయనగతోర్కః శతగుః౫౯భు౧-౨౩చ౧౮
౨౧	౧౧	22	రశు	మం-షష౦-౨స్వా౪౯-౫౦వృద్ధి౩౭-౨౫గర౩౧-౪౦శేష౪-౩అహ౨౮-౫౮శత౨౮ః౧౯-౨కృ౪కుజ౨౧భు౧-౩౩చ౧౯
౨౨	౧౨	23	బుశు	బు-సప్త-౩౮విశా౫౪-౧౬ధృవ౩౨-౧౬భద్ర౩౫-౧౦దివి౮-౫౩పూభా౨బు౨౬ఉభా౧శు౧౩భు౧-౪౦చ౨౦
౨౩	౧౩	24		గు-సప-౩౧అనూ౫౭-౩౮హర్ష౩౧-౧౭రావి౩౭-౧౭దివి౪-౫౧భు౧-౪౯చ౨౧
౨౪	౧౪	25	రశు	శు-అ౭-౩౨జ్యేష్ఠ౫౯-౩౧వజ్ర౨౯-౯తై౩౭-౪౯దివి౧౨-౫అహ౨౯-౪౮శత౩రః౩౭-౨౫ఉభా౨శు౫౩భు౧-౫౯చ౨౨
౨౫	౧౫	26	బు	శ-నవ౭-౫౦మూల౬౦-౨వ్రజ౨౬-౮బవ౩౭-౨౦రావి౨౭-౨౦పూభా౩బు౨౦భు౨-౯చ౨౩
౨౬	౧౬	27		ఆ-దశ౬-౪౮మూల౦-౩౧సిద్ధి౨౨-౯బవ౩౬-౧శేషః౦-౩౧దివి౨౪-౭భు౨-౧౬చ౨౪
౨౭	౧౭	28	రశుశు	సో-ఏక-౪౯పూషా౦-౩౬హా౫౭-౫౦వ్యతీ౧౮-౩౭బాల౩౩-౧౬దివి౧౯-౨౦అహ౨౯-౧౧శతరః౫౬-౧౬ఉభా౩కుః౧౦ ౧కుజ౨౦భు౨-౨౬చ౨౫
౨౮	౧౮	1	బు	మం-ద్వా౧-౪౪ఉషా౫౫-౫౫శ్రవ౫౬-౩వరి౧౧-౨౫గర౨౯-౫౪దివి౭-౩౫ఆవప్పూః పూభా౪బు౨౪భు౨-౩౬చ౨౬
౨౯	౧౯	2		బు-చతు౫౨-౩౬ధని౫౨-౫౧పరి౫-౨౯శకు౫౩-౧భద్ర౨౪-౫౫వివి౫-౩౧మహాశివరాత్రిః మడనూరు రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవః శ్రీకాళహస్తి కాశి సకలశివాలయే అభిషేకమహోత్సవః భు౨-౪౩చ౨౭
౩౦	౨౦	3	శశు	గు ● అమా౫౭-౪౪శత౪౯-౫౪సిద్ధ౫౦-౯చతు౧౯-౭౦విష్టి-౪౩అన్వాధానం పిండపితృయజ్ఞః ఉభా౪శు౨౦-౦అమావాస్యానిః భు౨-౫౨చ౨౮

కవుల జీవితములు గల

శ త క ము లు

మ ం చి అ చ్చు

దళసరి కాగితములు

వృషాధిప శతకము	0-4-0
సర్వేశ్వర శతకము	0-4-0
దేవకీనందన శతకము	0-4-0
ఒంటిమిట్ట రఘువీర శతకము	0-4-0
నారాయణ శతకము	0-4-0
కాళహస్తీశ్వరశతకము	0-4-0
దాశరథి శతకము	0-4-0
శ్రీరామ తారకశతకము	0-4-0

* * *

ఆంధ్రపత్రికా కార్యాలయము,

7, తంబుశెట్టి వీధి, మద్రాసు



శ్రీఅక్షయనామసంవత్సర ఫాల్గుణమాస తిథివారాదయః శాలివాహనశకగతాబ్దాః ౧౮౪౮ కలియుగగతాబ్దాః ౫౦౨౭.

౩౧	౨౧	4	ర	శు-శు-ప్రతి౧-౧౨పూభా౪౪-౪౦సాధ్య౪౩·౪౬౦౧౪-౬దివి౩-౫౦అః౯-౧౭పూభా౧౬వి౧౪-౫౦యోగకా భు౩-౧చ౯
౧	౨౨	5	బు	శ-ద్వి౩౫-౧౩ఉభా౪౦-౪౮శు౫౫-౧౨బాల౮-౧౨దివి౬-౬సమస్తంగోన్నతిః చంద్రోదయః బుధవక్రారంభః భు౩-౧౧చ౩౦
౨	౨౩	6		ఆ-తృ౩౦-౨రేవ౩౬-౪౨శుభ౧౨౬-౨౬తై౨-౫౬వ౫౬-౫దివి౮-౪౬భు౯-౧౯చ౧౮౦ంశా
౩	౨౪	7	రశు	సో-చ౨౩-౪౫అశ్వ౩౨-౫౬బ్రహ్మ౯-౫౬వణి౫౦-౫౦దివి౨౩-౩౫రా౨౬-౧౬అహః౯-౨౪పూభా౨౪రే౧శు౨౦భు౩-౨౯చ౨
౪	౨౫	8	శుశు	మం-పం౧౮-౨౯భర౨౯-౩౬వి౦౧౨-౪౦శా౪౬-౦రా౨౪-౫౧అః౯-౨౫తిథిద్వ, రో౨శుజపూభా౧గు౪౦-౨భు౩-౪౦చ౩
౫	౨౬	9	బు	బు-షష౬-౫౪కృ౨౬-౫౬వై౫-౫౦గ౪౦-౨౦శేవ౨-౬సప్తమితిథిః పశ్చాద స్తంబుధః భు౩-౪౬చ౪ (౨౦భు౩-౫౬చ౫
౬	౨౭	10	రశు	గు-సగ౦-౪రో౨౫-౫విష్కం౦౦-౨౦శ్రీ౫౪-౩౬భద్ర౩౮-౨దివి౫-౪౩రావి౯-౨౬అహ౯-౩౦పూభా౩౪ః౫౪-౫౦శే౨శు
౭	౨౮	11		శు-అ౬-౨౦మృ౨౭-౨౦ఆయుష్౫౦ ౨బాల౩౬-౯రావి౧౫-౫౧భు౪-౫చ౬
౮	౨౯	12	శు	శ-నవ౫-౩౮ఆరు౨౪-౩౫సౌ౪౬-౨౬తై౩౨-౧౦రావి౨౫-౪౦చన్నపురి-రామలింగస్వామిధ్వజారోహణంరే౩శుభు౪-౧౫చ౬
౯	౩౦	13	బు	ఆ-దశ౫-౧౩పున౨౬-౨౮ధ౪౩-౫౨వ౩౫-౧౬రావి౧౬-౨౨పూభా౩వక్రబుః౧౦భు౪-౨౩చ౮
౧౦	౧	14	రశు	సో-ఏ౬-౨పుష్య౨౮-౪౫అతి౪౨-౨౧బవ౩౬-౪౦త్యా,భావ,పూభా౪౪ః౧౫-౨౦షడశీతిపుణ్యకాలరో౩శు౨౦భు౪-౩౩చ౯
౧౧	౨	15	శురాశ	మం-ద్వా౮-౧౫ఆశ్లే౩౨-౩౫సుక౧-౯కౌ౩౯-౩౨ది౨-౫౧శ్రీఉమామహేశ్వరతీర్థ, రేరశుఆశుగరామా౩కేభు౦-౬చ౧౦
౧౨	౩	16		బు-త్ర౧౧-౨మఖ౩౬-౪౨ధృతి౪౨-౮గర౪౩-౧౫ది౨౪-౩౯రావి౨౯-౫౧భు౦-౧౬చ౧౧
౧౩	౪	17	రబుశ	గుచతు౧౫-౩౮పూఫ౪౩-౩౯శూల౪౨-౦భద్ర౪౩-౫౦శేవ౩-౫౬అహ౨-౪౫పూభా౧౮౩౫-౫౬లక్ష్మీనృసింహస్వామిరథోత్సవః కామదహనం పూభా౪బుధ౧౫శనివక్రారంభః భు౦-౨౬చ౧౨
౧౪	౫	18	శు	శు○పౌ౨౦-౩౨ఉఫ౫౦-౨గండ౪౪-౨౦బాల౫౦-౪దివి౩-౩౪హూన్యతిథిఅశ్వ౧౫ః౩౪అహోబిలన్నసిం,గరుడోత్సవభు౦-
౧౫	౬	19	శు	శ-బ-ప్ర౨౫-౫౧హ౫౬-౪౦వృద్ధి౪౫-౨౦తై౫౮-౩౦దివి౧౩-౨౨రో౪శు౪౦-౨భు౦-౪౪చ౧౪ (౩౪చ౧౩
౧౬	౭	20	రశు	ఆ-ద్వి౩౧-౨చి౬౦-ధ్రువ౪౬-౧౨దివి౧౮ ౪౬అహ౨౯-౫౨ఉభా౨౪ః౫౬అశ్వ౨శు౫౧భు౦-౪౮చ౧౫
౧౭	౮	21	శు	సో-తృ౩౫-౪౨స్వా౨-౫౮వ్యా౪౮-౬వ౩౩-౩౨దివి౧౯-౧౬గురూదయం భు౦-౫౬చ౧౬
౧౮	౯	22		మం-చ౩౯-౩౨స్వా౨-౩౧హర్షణ౪౯-౨బవ౬-౪౦దివి౨౩-౪౦భు౧-౪చ౧౬
౧౯	౧౦	23	రబుశు	బు-పం౪౨-౧౩విశా౧౩-౧౦వజ్ర౬-౩౦కౌ౧౦-౨౦ది౨౩-౪౪మేషాయనగతోఃఅశ్వ౩శుపూభా౧వక్రబు౨౦భు౧-౧౩చ౧౮
౨౦	౧౧	24	ర	గు-షష్ఠ౩-౪౦అనూ౧౬-౩౮సిద్ధి౫౫-౩౫గర౧౩-౩౦రావి౧-౯అహ౩౦-౨ఉభా౩౪వి౧౮-౪౫భు౧-౨౩చ౧౯
౨౧	౧౨	25	శుశు	శు-సప్త౩-౫౦జ్యే౧౮-౫౫వ్యతీ౪౫-౨౦భద్ర౧౩-౫అత్యాజ్యాభావఃఋగ్వంః౧౦పూభా౨శః౨౦భు౧-౩౦చ౨౦
౨౨	౧౩	26	బుశు	శ-అష్ట౨-౫౧మూ౧౯-౫౬వరి౩౯-౩౯బాల౧౩-౨౨దివి౫-౫౧రావి౧౩-౪౮అశ్వ౪శుపూభా౨బుధవక్రత్యాగభు౧-౩౮చ౨౧
౨౩	౧౪	27	ర	ఆ-నవ౪౦-౩౨పూషా౧౯ వ౬పరి౩౫-౨తై౧౧-౪౨రావి౯-౮అహ౩౦-౧౦ఉభా౪౪వి౪౦భు౧-౪౬చ౨౨
౨౪	౧౫	28		సో-దశ౩౬-౧౦ఉషా౧౮-౯శివ౯-౩వణ౪-౪౦దివి౨౮-౬భు౧-౫౪చ౨౩
౨౫	౧౬	29	శు	మం-ఏ౩౨-౫౨శ్రవ౧౬-౧౬సిద్ధ౨౩-౨౦బవ౫ ౧దివి౨౫-౪౬భ౪౧శు౨౦భు౨-౨చ౨౪
౨౬	౧౭	30		బు-ద్వా౨౬-౫౩ధని౧౩-౨౦సాధ్య౧౬-౩౩కౌల౦-౨౪గర౫౫-౨౧దివి౩౦-౧౪భు౨ ౧౦చ౨౫ (చ౨౬
౨౭	౧౮	31	రశుశు	గు-త్ర౨౨-౨౬శత౯..౪౫శుక్ల౯-౨౦భద్ర౪౯-౩౬దివి౨౪-౪౦తిథిద్వయం౩౦-౧౬రేవః౩-౦భ౨శు౨౫మృ౨శు౪భు౨-౨౦
౨౮	౧౯	1		శు-చతు౧౬-౩౧పూభా౫-౫౦శుభ౧౧-౪౪బ్రహ్మ౨-౫౦చతు౪౩-౩౦దివి౨౯-౬భు౨-౨౯చ౨౬
౨౯	౨౦	2	శు	శ●అమా౧౦-౨౮ఉభా౧-౨౮వి.౪౬-౧౫కిం౩౬-౨౫రావి౧-౧౦అన్వాధానంపిండపితృయజ్ఞఃభర౩శు౩౦భు౨-౩౬చ౨౮
౩౦	౨౧	3		ఆది శ్రీప్రభవనామ సం॥ చైత్ర శు-ప్ర-ర-౫౮రేవ౧-౩౧వైధృ౪౨-౩౬అహః౩౦-౨౫రేవ౨౪వి౨౫-౪౫భు౨-౪౫చ౨౯

౧౩౩౬ ఫసలీ [illegible] నెల.

రంజాను నెల.

1927-సం॥ మార్చి నెల.

ఏప్రిల్ నెల.

ఇందువలన సకలజనులకు తెలియజేయడమేమనగా మా మనోహరిముద్రాక్షరశాలయందు లగ్నపత్రికలు లెటరుపేపర్లు పట్టా, ముచ్చిలికాలు, ఇతర అచ్చుపత్రికలు పొందదలచువారి చక్కగాను సులభచార్జీలకు ముద్రించియివ్వబడును.

మావద్ద బాలురు వృద్ధులు చదువుకొనుటకు పెద్దయచ్చు అన్నిరకముల శతకములు చిన్నసైజున తప్పులుదిద్ది ముద్రించియున్నాము యేరకమైనను వలయువారిని అంగళ్ళలో ఇతరముద్రాప్రెస్సులలో అచ్చువేసినవిచూచికొని బాలురకు చదివించుడు

అమృతాంజనము

లోకప్రఖ్యాతి జెందిన
దివ్యామృతము.

AMRUTANJAN
Best Indian Pain Balm
Amrutanjan
BOMBAY

తలనొప్పుల మాన్పును

దురదను తొలగించును

అన్ని మందుల దుకాణముల
లోను దొరకగలదు.

సీసా 1-కి అణాలు 10.

అమృతాంజనము డిపో.,
బొంబయి మద్రాసు

ర		శు	రా
గుబు	శుక్రభానువా॥ మీన సంక్రమణ		
శ	కే		

ఆంధ్రపత్రిక - సంవత్సరాది సంచిక_కొందఱు వ్యాసకర్తలు

శ్రీయుత పంగనామముల రామచంద్రరావుగారు



శ్రీయుత భాగవతుల నృసింహశర్మగారు

శ్రీయుత జనమంచి శేషాద్రి శర్మగారు

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



శ్రీయుత సుసర్ల రామమూర్తిగారు



శ్రీయుత కోన వెంకటరాయశర్మగారు

శ్రీయుత గున్నేపల్లి అక్షయలింగం గారు

శ్రీయుత పి. అణ్ణాజీశర్మగారు

శ్రీయుత కాశూరి వెంకటనరసింగరావుగారు
(చేతి పుస్తకముగలవారు)

ఓం

ప్రస్తావన

శ్లో. ఓన్నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే,
నిర్మలాయ ప్రశాన్తాయ దక్షిణామూర్తయే నమః.

శ్రీమన్మహాదేవుని యాజ్ఞానుసారముగను విశ్వప్రవృత్తియం దొకయేడు గతించినది. అవ్యక్త మవాఙ్మానసగోచరము. వ్యక్తము సమ్మోహజనకము. అఖండమైన వ్యక్తావ్యక్తప్రభావములు దుర్గ్రాహ్యములుగనున్నవి. స్థిరమైనఅవ్యక్తారాధనము గ్రాహ్యముగాకున్నది. అస్థిరమైన వ్యక్తారాధనము సాధ్యముగాకున్నది. అవ్యక్తము దిక్కాలానవచ్ఛిన్నము. వ్యక్తము దిక్కాలావచ్ఛిన్నము. దిక్కాలావృతమైన మహాప్రవృత్తి సమ్మోహమును గలుగజేయు చున్నది. విశ్వావృతములైన గ్రహతారాగణములు, మహాభూతములు, ప్రకృతిస్వరూపములు, జీవజాలములు విశ్వేశ్వరుని లీలావిభూతులను స్ఫురింపజేయుటకు సాధనములుగనున్నవి. అవతారమూర్తులు, మహర్షులు, మనువులు, కవులు, భక్తులు, పండితులు, జ్ఞానులు, యోగులు, విశ్వేశ్వరుని విశ్వయోగమును వ్యక్తముచేయుచు జీవజాలములకు తరణోపాయమును విశదముచేయుచున్నను మహాయోగీశ్వరుని విశ్వయోగము దుర్గ్రాహ్యముగ నున్నది. జీవు డనంతములైన మహావిభూతులం దనవరతమును మునుగుచు తేలుచును ఆత్మయోగమును మరచుచున్నాడు. జీవున కస్థిరములైన మహావిభూతులందుగల వ్యామోహము స్థిరమైన యాత్మానుసంధానమునందు గలుగకున్నది. జీవుడు జీవరేణువునుండి బ్రహ్మపదమును జేరుటకు జేయుచున్న మహాప్రస్థానమును విశ్వచరిత్రము విశదముచేయుచున్నది. విశ్వప్రవృత్తియం దనవరతము మహాప్రళయములు సంప్రాప్తములగుచున్నను, గోళములు నాశనమును బొందుచున్నను, జాతులంతరించుచున్నను, దేహములంతమునుబొందుచున్నను జీవుడు యోగారూఢుడై బ్రహ్మపదమును బొందుటకు జీవయాత్రనుజేయుచున్నవిధమును విశ్వప్రవృత్తి యనంతముఖములను విశదముచేయుచున్నది. జీవునకు జీవయాత్రయందు సంవత్సరములు, తరములు, జన్మలు, శకములు, యుగములు, మన్వంతరములు, కల్పములు గతించినను భోగయాత్రావ్యామోహ మెప్పటికప్పు డాత్మోపలబ్ధికి ప్రతిబంధకముగ నున్నది. నరనారాయణయోగము మహాప్రవృత్తియం దవిచ్ఛిన్నముగను సర్వత్ర ప్రత్యక్షమగుచున్నను మమకారాహంకారములు మహాయోగానుభవమునకు ప్రతిబంధకములై యస్థిరసంపదలందు జీవుని లగ్నము చేయుచు జీవయాత్రను నిరర్థకము చేయుచున్నవి. కోట్లజన్మములందు జీవుడు మహాప్రవృత్తియందు జీవయాత్రను జేయుచు దుఃఖము ననుభవించుచున్నను మహాప్రవృత్తి చిత్తవృత్తినాకర్షించుచు నాత్మయోగమునకు భంగమును గలుగజేయుచున్నది. నూతన సంవత్సరారంభమునందు పండితులుచేసెడి పంచాఙ్గశ్రవణము మానవునకనంతమైన కాలప్రభావమును, నిత్యమైనయాత్మయోగమును సంస్మరింపజేయుటకు వినియోగపడుచున్నది. మానవులు సంవత్సరాదినినూతనాశయములతో జీవయాత్రనుపక్రమించుటకు పంచాఙ్గశ్రవణ ముపయోగపడుచున్నది. జీవయాత్రయం దేడులు, జన్మములు, యుగములు గతించినవిధమును, ఆత్మానుసంధానమును బడయగలవిధమును, కాలసంస్మరణమును నారాయణసంస్మరణమును విశదముచేయుచున్నవి.

శ్రీపరమేశ్వరాజ్ఞానుసారముగను ప్రవర్తమానమగుచున్న కాలచక్రమునందొక చాంద్రమానాబ్దము ముగిసినది. సృష్ట్యాది ౧౯౫౫౮౮౫౦౫౭ సంవత్సరములు

గతించినవి.కలియుగాది ౫౦౨౭, విక్రమశకాది ౧౯౮౩, క్రైస్తవశకాది ౧౯౨౬, శాలివాహనశకాది ౧౮౪౮,హిజరిశకాది ౧౩౪౪, ఫసలి శకాది ౧౩౩౫, ప్రభవాది ౫౯ సంవత్సరములు గతించినవి. గాంధియుగ మారంభమై నాలుగేండ్లు నిండినవి. ప్రభవాదిసంవత్సర చక్రమునందు తుదివత్సరంబైన అక్షయసంవత్సర మారంభమైనది. ఈ యరువదేండ్లకాః మును ప్రపంచచరిత్రమునం దొకఘట్టముగను బరిణమించినది. చాంద్రమానాబ్దముల తత్త్వపరిశీలనమును జేయుట కాలజ్ఞులకు సాధ్యమైనను ప్రభవాది సంవత్సరము లన్వర్థనామములను గలిగి యున్నవిధమును గత కాలానుభవము స్ఫురింప జేయుచున్నది. ప్రభవాది సంవత్సరము లందు రౌద్రములైన గుడిసత్తవత్సరములతోఁబాటు క్రోధనసంవత్సరమును గతించినది. ఇకారాంతసప్తక వర్షములందు కాళయుక్తికి శుక్రుడు, సిద్ధార్థికి కుజుడు, రౌద్రికి రవి, దుర్మతికి శని, దుందుభికి బుధుడు, రుధిరోద్గారికి,సూర్యుడు, రక్తాక్షికిశని, క్రోధనకు బుధుడును నేలికలై మహాసంక్షోభమును గలుగజేసిన విధమును ప్రపంచచరిత్రము విశదముచేయుచున్నది. ప్రభవాదిసంవత్సరములందు తుదిసంవత్సరమైన అక్షయ సంవత్సరము నవయుగారంభమునకు దోడ్పడుటకు భగవదనుగ్రహము గలుగుఁగాత!

అక్షయ సంవత్సరము

ప్రభవాదిసంవత్సరములందు తుది సంవత్సరమును క్షయ సంవత్సరమనియును, అక్షయ సంవత్సరమనియును ద్వివిధముగను వాడుచున్నారు. ఉపయుగాంతసంవత్సరముగాన క్షయనామమును, నవోపయుగారంభసంవత్సరము గావున నక్షయనామమును సార్థకములుగ నున్నను, నక్షయనామ మధికతరముగను ప్రచారమునందున్నది. అక్షయాంతమునందు ప్రభవాది సంవత్సరము లక్షయములుగను నానందదాయకములు గాగలవు. అక్షయ సంవత్సర మధికచైత్రముతో నారంభమగుచున్నది. అక్షయకు చంద్రుడు రాజు, సేనాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి; ఫలము:—సువృష్టి, ప్రజానందము, క్షీరసమృద్ధి, సస్యాభివృద్ధి, ధాన్యాభివృద్ధి, పశువృద్ధి, అత్యర్ఘము, కుజుడు మంత్రి; ఫలము:—సంగ్రామము, అగ్నిభయము, రోగభయము అనర్ఘము,సస్యనాశనము. గురువు, సస్యాధిపతి, నీరసాధిపతి; ఫలము:—క్షీరాభివృద్ధి, ధర్మాభివృద్ధి, రత్న సువర్ణధాతువృద్ధి, కుసుమాభివృద్ధి, సౌఖ్యాభివృద్ధి.బుధుడు ధాన్యాధిపతి;ఫలము: మందసస్యము, మందవృష్టి, నృపత్రాసము. శని రసాధిపతి; ఫలము:—మధ్యవృష్టి, ధనక్షయము. పక్షాంతరమున అక్షయసంవత్సరమునకు కుజుడు రాజును, మంత్రియు నగుటవలన సంగ్రామలక్షణములు బయలుదేరునని యూహింపదగియున్నది. సంవత్సర సామాన్యఫలమును దీని కనుగుణ్యముగ నున్నది.

శ్లో. నరానజానశ్వఖరోష్ట్రపక్షి మృగాంశ్చ గోజాఖిల భూతరాశీన్,
త్రిభాగశేషం కురుతేఒక్షయాబ్దో మహీత్యనావృష్టి నృపాహవైశ్చ.

ప్రపంచమునందు శాంతియుగారంభమునకు ప్రయత్నములు జరుగుచున్నను సంగ్రామప్రయత్నముల కధికతరమైన వ్యాపకము గలదు. ప్రభవతో నారంభమై పాశ్చాత్యరాజ్యముల పరదేశాక్రమణ ప్రస్థాన మక్షయ సంవత్సరముతో నంతమొంది స్థిరశాంతిగలుగుటకు భగవదనుగ్రహము ప్రపంచముమీదను బ్రసరించుగాత!

అక్షయ సంచిక

ఆంధ్రపత్రిక కీలకసంవత్సర విజయదశమియందు బొంబాయినగరమునందు జననము నుబొంది భగవదనుగ్రహమువలనను, ఆంధ్రమహాజనుల యాదరణ పోషణమువలనను యథాశక్తిని దేశసేవను, భాషాసేవను, మానవసేవను జేయుచున్నది.గతించినపదునేడేండ్లయందును ప్రపంచమునందును భరతవర్షమునందునుగలిగిన మహాపరివర్తనమును పత్రికయును, సంవత్సరాదిసంచికలును విశదముచేయుచున్నవి. బొంబయియందు కీలకసంవత్సరమున వారపత్రికారూపమున వెలువడిన యాంధ్రపత్రిక ఆనంద సంవత్సరమునందు దినపత్రికారూపమునుదాల్చి గతించిన పండ్రెండేండ్లయందును దేశాభ్యుదయమునకు యథాశ

క్తినిదోడ్పడినది. ఈ కాలమునందు స్వదేశోద్యమము, ఆంధ్రోద్యమము, అసహాయోద్యమము, రాజ్యాంగసంస్కరణములు, మహాసంగ్రామము, ప్రజాహృదయమునుగాఢముగనాకర్షించి ప్రజాప్రబోధమునకువినియోగపడినవి. ఈమహోద్యమముల పరమార్థము సంవత్సరాది సంచికలయందు ప్రచురింపబడిన వ్యాసములందు గోచరంబగుచున్నది. మొదటి సంవత్సరాదిసంచిక సాధారణసంవత్సరాదిని పూజనీయులు కీర్తిశేషులు కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగారి సహాయమునను ప్రకటింపబడినది. ఇపు డాంధ్రమహాజనుల సహాయపోషణమువలనను నక్షయసంవత్సరాదిని పదియేడవ సంవత్సరాది సంచిక వెలువడుచున్నది. ఈకాలమునందు పత్రికానిర్వహణమును సంవత్సరాదిసంచికల ప్రచురణమును ఈశ్వరానుగ్రహమువలనను నిర్విఘ్నముగను నెరవేరినది. గతకాలమునందువలె భావికాలమునందును దైవానుగ్రహమును, నాంధ్రమహాజనులయాదరపోషణములును ఆంధ్రపత్రికాసంచికల యభ్యుదయమునకు వినియోగపడునని నమ్ముచున్నాము.

వ్యాసములు

సంవత్సరాదిసంచికయందు వివిధవిషయములకు సంబంధించిన వ్యాసములను ప్రచురించుట యారంభమునుండియును పరిపాటియైనది. రాజకీయ మత సాంఘిక సారస్వతార్థికాది విషయములకు సంబంధించిన వ్యాసములును, పద్యములును సంచికయందుగలవు. సాధారణసంవత్సరాది సంచికయందలి వ్యాసములను అక్షయసంవత్సరాదిసంచికయందలి వ్యాసములతో బోల్చునపు డీపదియేడేండ్లయందును నాంధ్రలోకమునందుగలిగిన ప్రబోధాభ్యుదయము వ్యక్తమగుచున్నది. ఈసంచిక నలంకరించిన వ్యాసములను, పద్యములను ప్రత్యేకముగను విమర్శించుటకు బూనుకొనిన యొక గ్రంథమగును. విషయాన్వేషణమునకును, విమర్శనమునకును, పరిశోధనకును శాస్త్రవిచారణకును సంబంధించినవ్యాసము లాంధ్రహృదయమునం దుదయించిన ప్రత్యభిజ్ఞానాభిలాషను విశదీకరించుచున్నవి. వ్యాసలేఖకులం దాంగ్లవిద్యాప్రవీణు లనేకులున్నను నాంధ్రభాషాప్రవీణులసంఖ్య ప్రముఖముగనున్నది. శ్రీయుత సోమశేఖరశర్మగారి ప్రాచీనవిద్యాసంస్థలు, శేషాద్రిశర్మగారి కవికృత్యసిద్ధాంతము, అప్పారావుగారి స్త్రీపర్వము, వెంకటరామమూర్తిగారి పారలౌకితత్త్వము, బ్రహ్మయ్యశాస్త్రిగారి ఏకజాతీయత మొదలగువ్యాసము లాంధ్రహృదయమునందుదయించిన యన్వేషణాభిలాషను విశదము చేయుచున్నవి. సంచికయందు ప్రచురితములైనకథలు, నాటకములు ప్రజాహృదయమునావరించినభావపరివర్తనమును విశదముచేయుచున్నవి. ఈసంచికయందు వివిధవిషయములకు సంబంధించినవ్యాసములను బ్రచురించుటకుగల కారణమాంధ్రహృదయమునం దుదయించుచున్న నూతనప్రబోధకాంతులను వ్యక్తముచేయుటయై యున్నది. కృష్ణాపత్రికాధిపతులు సుందరమైన సంక్రాంతిసంచికను బ్రచురించి సంచికలప్రచురణమునందు నవీనమార్గము నవలంబించి సాహిత్యాభ్యుదయమునకు వివిధరంగములందును జేయవలసినపనిని వ్యక్తముచేసిరి. ఆంధ్రపత్రికానిర్వాహకులు ప్రాతమార్గమునే యవలంబించి సంచికయందు వివిధవిషయములకు సంబంధించినవ్యాసములను బ్రచురించి దేశావృతమైన నూతనభావోదయమును విశదముచేయుటకు బ్రయత్నించిరి. ఆంధ్రాభ్యుదయమునకు సాధనంబులైన సాహిత్యాంగములకు స్వరూపవిలాసములనొసంగిసాహిత్యామ్నాయమును ప్రత్యక్షముచేయుటకు సాహిత్యకళాకోవిదులు వివిధాంగములందు సంచికలనుబ్రచురించుట ప్రయోజనకరము. ఆంధ్రసంచికయందుబ్రచురించినవ్యాసములవలె పద్యములును నాంధ్రహృదయావృతమైన నవభావప్రకాశమును విశదము చేయుచున్నవి.

పద్యములు

భరతఖండమునందుగల యుపజాతులందాంధ్రులు చిరకాలాగతంబైన సంస్కారమునుగలిగి వ్యక్తిత్వమును గలిగియున్నవిధమును భారతీయచరిత్రేతిహాసములు విశదము చేయుచున్నవి. ఆంధ్రులయుత్సాహశీలము, భావోద్రేకము, సరళ

స్వభావము భావకవిత్వమునందు ప్రతిబింబించుచున్నది. సంచికయందుగలపద్యము లాంధ్రహృదయస్వరూపమును స్ఫురింపజేయుచున్నవి. శ్రీయుత ఆదినారాయణశాస్త్రిగారి అర్చన-ఆహ్వానము, రామమూర్తిగారి మేలుకొలుపు, వేంకటశర్మగారి మాతృనిదేశము, సీతారామమూర్తి చౌదరిగారి అన్వేషణము, రామదాసుగారి అరుణోదయము, శ్రీపతిశాస్త్రిగారి కవిత, సీతారామశర్మగారిలీల, అక్షయస్వాగతములు మొదలగుపద్యములు ప్రజాహృదయము నావరించినప్రబోధమును విశదము చేయుచున్నవి.

చిత్రపటములు

సంచికయందు ప్రచురించిన చిత్రపటములు గత సంవత్సరమునందు దేశాభ్యుదయమునకు సంబంధించినవిషయములను తెలుపుచున్నవి. దేశోద్ధరణమున కాత్మసమర్పణముచేసిన దేశబంధు చిత్తరంజనదాసుగారి పటము ముఖపటముగ ముద్రింపబడినది. ముఖపటము నలంకరించుచున్న శిల్పాకారములు భారతీయసాహిత్య స్వరూపమును నిరూపించుటకు చిహ్నములుగనున్నవి. భారతజాతీయమహాసభకధ్యక్షతవహించిన శ్రీమతిసరోజినీదేవిగారిపటమును ఇతరమహాసభాధిపతులపటములునుగలవు. గతసంవత్సరమునందు దేశమునందు సమావేశమైన మహాసభలపటములనేకములుగలవు. బౌద్ధయుగమునందు సుప్రసిద్ధమై బుద్ధుని నిర్యాణస్థలమైన కుశనగరస్తూపాదుల పటములు గలవు. ఆంధ్రదేశమునకు ప్రధానాంగమైనను ప్రత్యేకముగనున్న నిజాంరాష్ట్రమునకు సంబంధించినపటములనేకములుగలవు. అచ్చటిమందిరములపటములు, నాయకులపటములు, సేవాసంఘములపటములును ఆంధ్రోద్యమప్రయోజనమును నిరూపించుచున్నవి. సంచికకు వ్యాసములను వ్రాసినవారిపటములును, దేశమునందితరవిధములను ప్రసిద్ధివహించినవారి పటములునుగలవు. అక్షయసంవత్సర సంవత్సరాదిసంచికకు వ్యాసములను వ్రాసియు, చిత్రపటములను పంపియును సంచికప్రచురణమునకు దోడ్పడిన మహాజనులకు వందనముల నర్పించుచున్నాము. చేరిన వ్యాసములందును, పటములందును కొన్ని అవకాశాభావముచే ముద్రింపజాలనందులకు చింతిల్లుచు మన్నింపవేడుచున్నాము. అక్షయసంవత్సరాదిసంచికను బ్రచురించుటకు దోడ్పడినమహాజనుల కభివందనములనర్పించుచున్నాము. సంచిక బ్రచురించుటయందు గలిగిన కాలవిలంబనమునకు పాఠకులు మన్నింతురు గాత! విశ్వకల్యాణమూర్తి అక్షయసంవత్సరమునందు సమస్తలోకములకునునక్షయంబగు శుభంబుల నొడగూర్చి కాపాడుగాత!

ప్రపంచప్రవృత్తి

ప్రపంచప్రవృత్తి శాంతికాముల కసహ్యముగనున్నది. శాంతికి పరితపించుచున్న లోకమునకు శాంతిచిహ్నము లగోచరముగనున్నవి. రాజ్యాంగవేత్తలు శాంతిప్రసంగములను జేయుచున్నారు. మతగురువులు శాంతిధర్మము నుపదేశించుచున్నారు. పార్లమెంటులు శాంతిప్రతిపాదనములను జేయుచున్నవి. మంత్రులు శాంతిసందేశములను ప్రకటించుచున్నారు. ప్రజలు శాంతినభిలషించు చున్నారు. నానారాజ్యసమితి శాంతిసాధనముల నన్వేషించుచున్నది. లోకమునందంతటను సిద్ధాంతము నందు శాంతి వచనములు ప్రతిధ్వనిల్లుచున్నను వ్యవహారమునందు అశాంతి వర్ధిలుచున్న విధమును ప్రపంచపరిస్థితులు విశదముచేయుచున్నవి. లోకమునందంతటను అశాంతి వ్యాపనమునకధర్మము మూలబీజముగ నున్నది. పాశ్చాత్యరాజ్యముల పశుబలారాధనము, భాగ్యారాధనము, భోగారాధనము ప్రపంచశాంతికి ప్రతిబంధకములైనవి. ఐరోపామహాసంగ్రామము ప్రపంచప్రవృత్తియందు నూతనసమస్యల నంకురింపజేసినది. ఆసియాఖండవాసుల పట్లను యూరపురాజ్యము లవలంబించెడి రాజ్యనీతియందు భేదభావ మేర్పడినది. మహాసంగ్రామము గ్రేటుబ్రిటను ఫ్రాన్సు ఇటలి రాజ్యములకు లాభము నొడగూర్చినది. ఈలాభము సంగ్రామాంకురములను నాటినవిధమును యూరపు రాజ్యముల యంతఃకలహములు విశదముచేయుచున్నవి. జర్మను రాజ్యపతనము గ్రేటుబ్రిటను ఫ్రాన్సుల కానందదాయకమైనను యూరపుఖండదౌర్బల్యమునకు గారణం

బైనది. ఆసియా ఆఫ్రికాఖండములందు శ్వేతజాతుల ప్రాబల్య మధికతరముగనున్నను,జర్మని రుష్యాసహాయము లేని యూరపుఖండప్రాబల్యము సందిగ్ధముగ నున్నది. జర్మనీరాజ్యములేని యూరపురాజ్యముల సంయోగము స్వప్రయోజనములకును శాంతిస్థాపనమునకును నిరుపయోగము. గ్రేటుబ్రిటను స్వప్రయోజనములకును శాంతిస్థాపనమునకును జర్మనిరాజ్యమును నానారాజ్య సమితియందు జేర్చుటకు బూనుకొనినది. జర్మని చేరుట కంగీకరించినది. జర్మనీప్రవేశము ఫ్రాన్సునకు భయభ్రాంతులను గలుగజేసినది. జర్మనిప్రవేశమున కాటంకములను గలిగించుటకు ఫ్రాన్సు చిన్నరాజ్యములను లేవదీసినది.నానారాజ్యసమితియందు జర్మని చేరుటకును, లోకార్నో యొడంబడిక స్థిరపడుటకును విఘ్నములుగలిగినవి. జినీవా సమావేశము సెప్టెంబరు మాసమువరకును నిలుపుదల చేయబడినది. జర్మని, బెల్జియము, ఫ్రాన్సు, గ్రేటుబ్రిటను, ఇటలి ప్రతినిధులు లోకార్నో యొడంబడికకు భంగము గలుగదని ప్రకటించినను జినీవాసమావేశము నానాజాతి సమితియందు గల యంతర్విభేదములనురాజ్యతంత్రమును విశదము చేయుచున్నది. లోకార్నో యొడంబడిక స్థిరమై నానాజాతిసమితియందుజర్మని చేరినను యూరపుశాంతిగాని ప్రపంచశాంతిగాని సమకూడదు.యూరపుశాంతికి జర్మను సాహచర్యముబాహ్యసాధనంబైననుఆంతరంగికసాధనము లేకను బాహ్యసాధనముశాంతి నొడగూర్ప జాలదు. యూరపురాజ్యముల నావహించిన యధర్మమే యూరపునందును, లోకమునందును వ్యాపించిన యశాంతికి మూలబీజముగ నున్నది.

యూరపు రాజ్యములస్పర్ధ

యూరపురాజ్యముల నావరించిన దురాశ దుఃఖములకు మూలకారణంబుగ బరిణమించుచున్నది. శ్వేతజాత్యభిమానము, రాజ్యాభిమానము, ధనాభిమానము, నిరంకుశాధికారాభిమానము మహాసంక్షోభమునకు గారణంబైనది. శ్వేతజాతులుచేసెడి దండనములు, దౌర్జన్యములు, హింసలు, హత్యలు, ధర్మవిప్లవమును జేయుచు ప్రపంచ పరిస్థితులను దుర్భరముచేయుచున్నవి. నల్లజాతులకు స్వదేశములందును, విదేశములందును భుక్తియును ముక్తియునులేదు. తెల్లవారికి నల్లవారు దాసానుదాసులై ప్రవర్తించినగాని బ్రతుకుతెరవులేదు. తెల్లజాతుల దురంతములు, ధనబలాధికారములు, నల్లజాతులను ప్రస్తుతము నిర్వీర్యులనుజేసినను ధర్మము సహజముగను విజయమును బడయగలదు.

రుష్యా విప్లవము

యూరపుశాంతికిని ప్రపంచశాంతికిని రుష్యావిప్లవమాటంకముగనున్నదనుభావము ప్రబలియున్నది. ప్రాచ్యదేశముల మోక్షమును, పాశ్చాత్యుల గర్వభంగమును వర్తమాన పరిస్థితులందు ప్రాచ్య రాజ్యముల మూలమునను సాధ్యముగాదు. ప్రాచ్యరాజ్యములందు జపానురాజ్యము పాశ్చాత్యరాజ్యములను ప్రతిఘటించుటకు బలసంపదలను గలిగియున్నను ప్రతిఘటనము సాధ్యముగాదు. చీనాహిందూదేశము లంతఃకలహములతోనిండి పరాయత్తములై ఆత్మసంరక్షణమునకును, శాంతిస్థాపనమునకును నిరుపయోగముగనున్నవి. ఆసియాఖండ విమోచనము యూరపు ఆసియాఖండముల సమ్మేళనముగలరాజ్యముల ద్వారా రావలసియున్నది. రుష్యాతుర్కీరాజ్యముల కీస్థితి గలదు.రుష్యాప్రజలుపరమదరిద్రులైననుదైవభక్తిపరాయణులు. రాజ్యాధికారులు దైవభక్తిలేని పాశ్చాత్యసంస్కార సంభవులు. రుష్యాప్రజలయందు ప్రాచ్యపాశ్చాత్యప్రజాశీలములుమేళగించినవి. మహమ్మదీయమతావేశ స్వభావము, సహనశీలము,సరళస్వభావము రుష్యాప్రజలయందుగోచరంబగుచున్నది. రుష్యారాజ్యమున కాసియాయూరపుఖండములందు రాజ్యబలసంపదలుగలవు. రుష్యారాజ్యాధికారులుధనస్వాములనుప్రతిఘటించిసాంఘికధర్మమునుస్థాపించుటకు దీక్షను వహించుచున్నారు. యూరపురాజ్యములు రుష్యారాజ్యమును భగ్నముచేయుటకు దలపెట్టినను రుష్యాను జయించుటమాత్ర మసాధ్యము. రుష్యా జర్మనుదేశములకు వ్యాపారమునకు సంబంధించినసంధిఏర్పడినది. రుష్యా,చీనా, జపాను దేశములకును

మిత్రత్వ మేర్పడినది. ఈరాజ్యముల సంయోగము స్థిరపడినపుడు ప్రపంచమునకు సంప్రాప్తముగానున్న భీకరసంగ్రామము దురూహ్యము.

తుర్కీ రాజ్యము

రుష్యారాజ్యస్థితిగతులే తుర్కీరాజ్యమునకును నన్వయించుచున్నవి. తుర్కీరాజ్యము యూరపు, ఆసియాఖండములందువ్యాపించియున్నది. తురుష్కుల మహమ్మదీయ మతావేశము పాశ్చాత్యులను ప్రతిఘటించుటకు గారణంబగుచున్నది. తురుష్కరాజ్యము మహమ్మదీయ రాజ్యములకు నాయక మణియై యొప్పుచున్నది. కోట్లకొలది మహమ్మదీయులు స్వాతంత్ర్యసిద్ధికి తుర్కీనాయకత్వ మపేక్షించుచున్నారు. గ్రేటుబ్రిటను, ఫ్రాన్సు, ఇటలీ మొదలగురాజ్యములకును, తురుష్కరాజ్యమునకును, సీమాంతప్రదేశములందు సంఘర్షణ మనవరతము గలుగుచున్నది. ధర్మకర్తృత్వవ్యాజమునను ఈరాకు దేశమునాక్రమించుకొన్న విధ మీయుదంతమునకు నిదర్శనముగ నున్నది. రుష్యా తురుష్కరాజ్యములకు సంధి యేర్పడినట్లు వదంతులు గలవు. ఐరోపామహాసంగ్రామము మహమ్మదీయప్రజలకు యుద్ధాభిరుచిని కలుగజేసినది. స్వల్పరాజ్యములైన మొరాకో, సిరియా మొదలగురాజ్యములు ఫ్రాన్సుకు జూపుచున్న ప్రతిఘటనము మహమ్మదీయప్రతాపాగ్నిని వెల్లడిచేయుచున్నది. ప్రపంచపరిస్థితులనీదృష్టితో బరిశీలించునప్పుడు భావిపరిమాణమంధకారబంధురముగ గనుపడగలదు. యూరపుఆసియాసమస్య, క్రైస్తవ మహమ్మదీయసమస్య, కార్మికధనస్వాముల సమస్య, సాంఘికసంపన్నులసమస్య మహాసంక్షోభమునకు గారణంబగుట సహజము. ఆసన్నమైయున్న మహాసంక్షోభము నుపశమింపజేయవలసినభారము మహాసామ్రాజ్యలాభముల ననుభవించుచున్న గ్రేటుబ్రిటనుమీద నుగలదు. బ్రిటీషురాజ్యాధికారులు స్వప్రయోజనములనువిసర్జించి లోకకల్యాణమునకును నాత్మసంరక్షణమునకును త్యాగదీక్షనుబూని పరమేశ్వరానుగ్రహమునకు బాత్రులగుదురుగాత!

భారత సామ్రాజ్యము

భారత సామ్రాజ్య పరిపాలనము మోంటుఫర్డు సంస్కరణములకు బూర్వము మాంటేగుగారు వర్ణించిన విధముననునయోమయముగను, దారుతుల్యముగను ప్రజాశయములకునిరుపయోగముగను నున్నది. మోంటుఫర్డు సంస్కరణము లారేండ్లు పనిచేసినను స్వపరిపాలనమును, బాధ్యతాయుత పరిపాలనమును గగన కుసుమములుగ నున్నవి. ఆరంభమునందే సంస్కరణము లసంతృప్తికరములనియును నపర్యాప్తములనియును నిరర్థకములనియును కాంగ్రెసు నిర్ణయము హృద్గతము చేసినది. ద్వంద్వపరిపాలనావిధానము దురారాధ్యమని మంత్రులుగనుండిన లిబరలు, జస్టిసుపక్షమువారు సయిత మంగీకరించిరి. మూడిమను కమిటివిచారణయం దన్ని పక్షములవారును ద్వంద్వప్రభుత్వమును ఖండించిరి. దురారాధ్యమైన ద్వంద్వప్రభుత్వమును నాయకు లారాధించిన గాని సంస్కరణముల పురోభివృద్ధిసాధ్యముగాదని రీడింగుబర్కెను హెడు ప్రభువులు, సర్ అలెగ్జాండరు మూడిమనుగారు విసుగువిరామములేకను నుపదేశించుచున్నారు. దురారాధ్యమైన సంస్కరణములను సయిత మారేండ్లనుండియును మితవాదులు, స్వతంత్ర వాదులు, జస్టిసుపక్షమువారును నారాధించిన విధమును రాజ్యాంగచరిత్రము విశదము చేయుచున్నది. గతించిన మూడేండ్లయందును స్వరాజ్యపక్షము సయితము సంస్కరణముల నారాధించినది. స్వరాజ్యపక్ష మనేకసందర్భములందు ప్రభుత్వ విజయమునకు దోడ్పడినది. స్వరాజ్యపక్షనాయకుడు పండిత మోతీలాలు నెహ్రూగారు స్కీను కమిటీయందు పనిచేసిరి. విటలు భాయిపటేలుగారు సామ్రాజ్యశాసనసభ కధ్యక్షులుగ నుండిరి. జమ్నాదాసు మెహతాగారు మొదలగువారు ఉపసంఘములందు గలిసి పనిచేసిరి. నెహ్రూ జిన్నాగారు లీసందర్భములను సమయోచితముగను ప్రభుత్వమునకు వ్యక్తముచేసినను ప్రభుత్వహృదయ మయోమయముగ నున్నది. సామ్రాజ్యశాసనసభ సంస్కరణములను నిర్ణయించుటకు భిన్నపక్షముల సమావేశమును జేయవలయు

నని నిర్ణయించినది. రాజ్యసభాసభ్యులు రాయలు కమిషనును నియమింపగోరిరి. నిరంకుశ ప్రభుత్వావలంబనులు మూడిమనుకమిటి నిర్ణయములనైనను నాచరణమునందు బెట్టవలయునని ప్రార్థించిరి. ప్రజాప్రతినిధుల తీర్మానములకును, ప్రార్థనలకును ప్రభుత్వపుజవాబు ననేమిరామై యున్నది. నిరంకుశప్రభుత్వము చిరంజీవియై వర్ధిల్లుటకు ప్రభుత్వ మవలంబించుచున్న మార్గము ప్రజాహృదయమునందు నిరాశను గలుగజేసినది. సైన్యవ్యయము ఇంచికేపుకమిటి నిర్ణయించిన పరిమితికైనను తగ్గలేదు. సైన్యమునందు భారతీయుల కించుకేనియును ప్రవేశముగలుగలేదు. వంగదేశ నిర్బంధములు నిరాటంకముగను సాగుచున్నవి. లీకమిషను నిర్ణయములు యూరపియను ఉద్యోగస్థులకు వేతనాదుల నభివృద్ధిచేసి ఉద్యోగములను స్థిరతరము చేసినవి. వేతనాదుల యభివృద్ధికి సంవత్సరమునకు కోటిన్నరరూప్యములవ్యయమధికమైనది. సామ్రాజ్యప్రభుత్వమునందును రాష్ట్రప్రభుత్వములందును సమర్థనపత్ర పరిపాలనము నిత్యవ్యవహారమైనది. శాసన సభలు నిరాకరించినవిషయములను రాష్ట్రపాలకులును రాజప్రతినిధియును సమర్థించుచున్నారు. ఆర్థికసైన్య పరిపాలనవ్యవహారములం దేకోశమునందున బాధ్యతలేని ప్రభుత్వము ప్రజలకు విశ్వాసపాత్రముగాజాలదు. విశ్వాసపాత్రముగాని ప్రభుత్వముతో సహకార మసంభవము. ఈధర్మము ననుసరించియే కలకత్తా, నాగపురము, అహమదాబాదు, గయా కాంగ్రెసులందు స్వరాజ్యసంపాదనమున కసహాయయోగమును కాంగ్రెసునిర్ణయించినది. అసహాయోద్యమము గలుగజేసిన మహాప్రబోధము సర్వత్ర ప్రత్యక్ష మగుచున్నది.

అసహాయ యోగము

ప్రపంచస్థితియందు ధర్మాధర్మములకు సంరంభము సహజముగాని సాహచర్యము సహజముగాదు. సాహచర్యము బలవంతముగను గలిగినను ప్రయోజనముగలుగదు. సత్యాన్వేషణ పరాయణుండైన గాంధిమహాత్ముడీసత్యమును రాజ్యాంగవ్యవహారముల కనువర్తింపజేసి స్వరాజ్యసంపాదనమునకు నూతనవిధానమును ద్యోతకముచేసెను. అసహాయయోగమునకు దౌర్జన్యరాహిత్యము ప్రాణము. మానవవ్యవస్థలం దీయోగముప్రయోగయోగ్యముగనుండుటకు చిరతరాభ్యాస మవసరంబగుచున్నది. దౌర్జన్యమునకును, పశుబలప్రయోగమునకును నభ్యస్తమైన ప్రపంచమున కసహాయయోగ మపరిచితమై పరిహాసమునకు బాత్రమగుచున్నది. స్వరాజ్యసంపాదనమునకును, నిరంకుశ విధాన ప్రతిఘటనమునకును కాంగ్రెసు అసహాయ యోగసాధనమును విధించినపుడు మహత్తరమైన నూతనధర్మమును కాంగ్రెసు ప్రతిపాదించినది. అపరిచితమైన ధర్మానుష్ఠానమునందుగలిగిన దుష్కార్యములు భయభ్రాంతులను గలుగజేసినను అసహాయయోగమునకు రాజ్యాంగవ్యవహారములందు స్థిరప్రతిష్ఠగలిగినది. నీతినియమములేని రాజ్యాంగ వ్యవహారముల కసహాయయోగము ధర్మలక్ష్యమునుగల్పించినది. లాభపరిశిష్టమైనరాజ్యాంగసంరంభమునందు త్యాగధర్మమునుస్థాపించినది. అసహాయయోగాభ్యాసకులు, విద్యాలయములను, వృత్తులను సంసారసౌఖ్యములను విసర్జించి కారాగృహవాసమును స్వీకరించిన విధము భారతరాజ్యాంగసంరంభమునందు స్థిరప్రతిష్ఠను బడయగలదు. అసహాయయోగము భారతహృదయమునందును ప్రపంచదృష్టియందును ధర్మనిరీక్షణమును స్థాపించినది. పరావలంబనస్థితి కలవాటుపడిన ప్రజలయందసహాయయోగాభ్యాసము దుస్తరమైనను సత్యాగ్రహధర్మము గ్రాహ్యమై వ్యాపకమునుబొందినది. దేశపరిస్థితులసహాయోద్యమప్రస్థానమున కంతరాయములను గల్పించినపుడు స్వరాజ్యపక్ష నిర్మాణము రాజ్యాంగసంరంభమున కవసరంబైనది.

దేశబంధుదాసు

సత్యాగ్రహప్రస్థానమునం దనుభవజ్ఞుడైన గాంధిమహాత్మునకుగల సహన మితరనాయకులకు గలుగజాలదు. శాసనోల్లంఘనసాధనమును పరిశీలించుట కేర్పడిన యుపసంఘము శాసనసభాప్రవేశమును నిర్ణయించినది. దేశబంధుదాసు,

మోతీలాలు నెహ్రూ, విట్టలభాయి పటేలుగారు మొదలగు నాయకులు శాసనసభా ప్రవేశమును సమర్థించిరి. రెండేండ్లు బహిష్కారపక్షమునకును ప్రవేశపక్షమునకును ప్రబలమైన వివాదములు జరిగినవి. ఢిల్లీ, బెల్గాములందు కాంగ్రెసు స్వరాజ్యపక్షమునకు సభాప్రవేశమున కనుమతి నొసంగినది. కాన్పురమునందు కాంగ్రెసు శాసనసభాప్రవేశ మన్ని పక్షములవారికిని ననుమతి నొసంగినది కాన్పూరు తీర్మానము ౫౫ పుటయందు గలదు. ఆతీర్మానపు సారాంశమునే ఢిల్లీయందు మార్చి ఆరవ తేదీని గూడిన అఖిలభారత జాతీయసభోప సంఘము స్థిరపరచినది. ఆతీర్మానమున కనుగుణ్యముగ స్వరాజ్యపక్ష సభ్యులును, మరి కొందరును సామ్రాజ్య శాసన సభనుండియును రాష్ట్రీయశాసనసభల నుండియును నిర్గమనము చేసిరి. ఈశాసనసభా ప్రస్థానమునకు ప్రధాన నాయకులు దేశబంధు చిత్తరంజనదాసుగారు. దాసుగారి త్యాగము, దేశభక్తి,పరిజ్ఞానము,సంకల్పసామర్థ్యము,ప్రజాహృదయము నాకర్షించినవి. గతించిన యెన్నికలయందు దాసుగారి పట్టుదలవలనను స్వరాజ్యపక్షమునకు వంగరాష్ట్రమునందును మధ్యరాష్ట్రములందును విజయము గలిగినది. ఈ రెండురాష్ట్రములందును స్వరాజ్యపక్షము ద్వంద్వప్రభుత్వమును నిర్వీర్యము చేసినను, నిరంకుశ ప్రభుత్వము యథాప్రకారము జరుగుచున్నది. శాసనసభాముఖమునను నిరంకుశవిధానమును నిర్మూలము చేయుట యసంభవమని గతించిన మూడేండ్ల యనుభవము విశదముచేసినది. ఈసంరంభమునం దాత్మార్పణమును జేసిన దేశబంధుదాసుగారి ప్రస్థానమును సాంతముగను జరుపుట కాంగ్రెసుపక్షావలంబులధర్మమై యున్నది. రాగల ఎన్నికలందు కాంగ్రెసుప్రత్యర్థులకు విజయము గలుగునటులు కాంగ్రెసు ప్రచారకులును ప్రజలును పాటుపడి దేశబంధుదాసుగారి మహాత్యాగమును సార్థకముచేయుదురుగాత !

మోంటుఫర్డుసంస్కరణముల యారంభమునందు కాంగ్రెసుశాసనసభల బహిష్కారమును నిర్ణయించినది.

ఎన్నికలు శాసనసభలు

రెండవ ఎన్నికలందు స్వరాజ్యపక్షము పాల్గొని కొంత విజయమునుబడసినది. మూడవ ఎన్నికలయందు కాంగ్రెసు పక్షము పాల్గొని సంపూర్ణ విజయమును బడయవలసియున్నది. ఇపుడుశాసనసభాప్రయోజనములనువిమర్శింపవలసిన యవసరముతీరినది. కారణము లేమైనను కాంగ్రెసు శాసన సభాప్రవేశము నామోదించినది. కాంగ్రెసుగౌరవమును దేశప్రయోజనములను గాపాడుటకు కాంగ్రెసుయభ్యర్థులకురాగల ఎన్నికలయందు సంపూర్ణవిజయముగలుగుటకు ప్రజలుపాటుపడి ప్రజాసంకల్పమును నిరంకుశప్రభుత్వమునకు వెల్లడిచేయుట ప్రయోజనకరము.సామ్రాజ్యశాసనసభయందును,రాష్ట్రీయశాసనసభలయందును కాంగ్రెసుప్రతినిధులసంఖ్యప్రబలముగ నున్నపుడు ప్రజలస్వరాజ్యసంకల్పము ప్రభుత్వమునకు విశదముగాగలదు. ఎన్నికలప్రయోజన మెటులున్నను స్వరాజ్యసంపాదనమునకును స్వరాజ్యానుభవమునకును మూలాధారము నిర్మాణకార్యక్రమమని అన్నిపక్షములవారును నంగీకరించుచున్నారు.

నిర్మాణవిధానము

ఎన్నికలఫల మెటులున్నను స్వరాజ్యానుభవమునకు ప్రజాక్షేమము మూలాధారమైయున్నది. కూడు గుడ్డ ఇల్లువాకిలిలేని ప్రజలకు కూడు గుడ్డను గల్పించుటయే స్వరాజ్యానుభవమునకు బీజము. ముప్పదిమూడుకోట్లప్రజల కాత్మవిశ్వాసము కర్మయోగసాధనముననె సిద్ధింపవలసియున్నది. ప్రజాసామాన్యము స్వరాజ్యమంత్రమును జపించుచుకర్మయోగాభ్యాసమును జేయుటకు రాటము సాధనము గాగలవిధమును గాంధిమహాత్ము డనవరతము బోధించుచున్నాడు. మహాత్ముడు తనబోధలనాచరణమునందు బెట్టుచున్నాడు. శాసనసభలయం దేవేయిమందికో పని యుండునుగాని యితరుల కేవిధమైనపనియును నుండదు. ముప్పదిమూడుకోట్ల ప్రజలశక్తియును వినియోగపడినగాని స్వరాజ్యము సాధ్యముగాదు. హిందూమహమ్మదీయవిభేదములు, బ్రాహ్మణ బ్రాహ్మణేతరవిభేదములు

నిమ్నజాతులదుర్దశ, మొదలగువిషయములు స్వరాజ్యమున కాంటకములుగ నున్నవి. క్షామములతోను దారిద్ర్యముతోను నిండి ముప్పదికోట్లప్రజలుగల దేశమునకు రాటపుపరిశ్రమ గృహాపరిశ్రమనై జీవనాధారము గాగలదు. నిర్మాణకార్యాంగమైనఖద్దరునిర్మాణము బాగుగజరుగుటకు గాంధిమహాత్ముడు తంతుకారసంఘమునుస్థాపించి దానియభ్యుదయమునకు యావచ్ఛక్తిని వినియోగించుచున్నాడు. ప్రజలందరును తంతుకారసంఘమునందు సభ్యులుగజేరియును ఖద్దరును వాడియును దేశబంధుస్మారకనిధికి విరాళములనిచ్చియును గాంధిమహాత్ముని ప్రయత్నములను స్వరాజ్యమును సఫలముచేయుట యుత్తమధర్మముగనుండగలదు.

రీడింగు ప్రభువు

మార్చిమాసాంతముతో రీడింగుప్రభువు రాజ్యాధికార మంతమును బొందుచున్నది. రీడింగుప్రభువు దివ్యమైన యవకాశములను గోల్పోయిన విధమును వారిపరిపాలనాకాలము విశదము చేయుచున్నది. వీరికాలమునందు నిర్బంధములు ఫలించినవిధమునను ప్రజాశయములు ఫలించలేదు. ఎప్పటి కప్పుడు ప్రజ లేవరములో యుట్టిపడునని తలంచుచుండిరి. న్యాయవాదినై పుణ్యానుజూపినటులు న్యాయమూర్తి ధర్మానురక్తిని రీడింగుప్రభువు చూపలేదు. లిబరలు పక్షానుచరుడుగవచ్చి కన్సర్వేటివు పక్షావలంబనుడుగ నిర్గమించుచున్నాడు. అధికారాహంకారము, సామ్రాజ్యాభిమానము వాగాడంబరము, నిరాదరణభావము, శ్వేతజాత్యభిమానము వీరిపరిపాలనాకాలమునం దతిశయిల్లి భారతీయాశయములడుగంటినవి. వ్యవసాయవిచారణసంఘము, భారతనౌకాదళము వీరుప్రసాదించినవరములు. భారతహృదయమును కలవరపరచుచున్న దక్షిణాఫ్రికాసమస్యపట్లనైనను హార్డింజిప్రభువుచూపిన సాహసధైర్యములను రీడింగుప్రభువు చూపలేదు. రాజప్రతినిధిపదవి రాజ్యభోగములకును వినియోగపడెడివిధమునను భారతప్రయోజనములకు వినియోగపడదని రీడింగుప్రభువు పరిపాలనము విశదము చేసినది. పండితమోతీలాలు నెహ్రూగారు తెలిపినటులు భారతీయుల దీనాలాపములు నిరర్థకములుగ నున్నవి.

ఇర్వీను ప్రభువు

రాజప్రతినిధుల నిర్గమాగమనములు పరిపాటియైనను ప్రథమాగమన సమయమునందు వారి గుణగణంబులను సంకీర్తనముచేయుట, స్వాగతంబునొసంగుట యాచారముగ నున్నది. బ్రిటిషుసామ్రాజ్యాభిమానులు స్వస్తివాచకములతో సాగనంపిరి. ఇర్వీనుప్రభువు రీడింగుప్రభువుమార్గము నవలంబించుటకభయము నొసంగెను. సామ్రాజ్య నిర్వహణమునకు బ్రిటిషుప్రజలకుగల దక్షత్వమును బ్రశంసించెను. బాధ్యతాయుతపాలనమును బడయుటకు బ్రిటిషుద్వీపములకు బట్టినకాలమును వ్యక్తముచేయుచు బాధ్యతాయుత పాలనమును సక్రమమార్గమునను స్థాపించుటకు భారతీయుల తోడ్పాటు నపేక్షించెను. ఇర్వీనుప్రభువు తెలిపిన భావములాంగ్లసామ్రాజ్యాభిమానుల కానందదాయకములైనను భారతీయుల కాశాభంగమును గలుగజేసినవి. దేశము సకలవిధములను క్షీణించుచున్నపుడు కార్యములు రక్షణమునకు సాధనములుగాని సదాశయములు రక్షణమునకు సాధనములు గావు. ఇర్వీనుప్రభువుకాలమునందును రీడింగుప్రభువు కాలమునందువలె రాజ్యాంగరథము మందగమనమును జేయునని ఇర్వీనుప్రభువు తెలిపిన భావములు విశదముచేయుచున్నవి. రాజప్రతినిధు లెందరువచ్చిపోయినను స్వరాజ్యమునకు స్వయం సహాయమే సాధనమని రీడింగు ఇర్వీను ప్రభువుల ప్రసంగములువిశదముచేయుచు భారతీయులకు కర్తవ్యమును బోధించుచున్నవి.

ఆంధ్రరాష్ట్రము

భరతవర్షావృతమైన విషమపరిస్థితు లాంధ్ర రాష్ట్రమునందును ప్రతిష్ఠను బడసినవి. కులభేదములు మతభేదములు పక్షభేదములు ప్రజాజీవన ప్రవాహమును కలుషముచేసినవి. ఉత్సాహాపూరితమైన ప్రజాహృదయమునందు నిరుత్సాహము జనించినది. కాంగ్రెసుప్రచారము మందగించినది. కాంగ్రెసు

సంఘములు నామమాత్రావశిష్టములుగ నున్నవి. సంఘములందు సభ్యులులేరు. ధనములేదు. నాయకులదృష్టి ఎన్నికలయందు లగ్నమైయున్నది. స్థానికసంస్థలకు సంబంధించిన యెన్నికలయందు జరుగుచున్న యక్రమములు కోర్టులకెక్కుచున్నవి. స్థానికసంస్థలం దర్జీలు, నిషేధములు సామాన్యములైనవి. శాసనసభల యెన్నికల సందర్భమునను జరుగనున్న తీవ్ర సంరంభమున కీవిభేదములు సూచనలుగ నున్నవి. శాసన సభలయెన్నికల సందర్భమునను స్వరాజ్య పక్షమునకును జాతీయపక్షమునకును సంయోగము గలుగుట ప్రశంసనీయముగనున్నది. శాసనసభాభ్యర్థులను నిర్ణయించుటకు విజయవాడ యందు గూడనున్న సభయం దభ్యర్థులను నాయకులు నిష్పక్షపాతబుద్ధితో నిర్ణయించి ఎన్నికలయందు ప్రజల సానుభూతిని బడయుట విజయమునకు సాధనము గాగలదు. కాంగ్రెసు ప్రచారమునందుగల నిరుత్సాహము ఖద్దరు వ్యాపనము నందును గోచరంబగు చున్నది.

ఖద్దరు

అసహాయోద్యమారంభమునుండియును ఖద్దరు నిర్మాణమాంధ్ర దేశమునందుముందంజవేసినది. ఆంధ్ర దేశపుఖద్ద రన్నిప్రాంతములందును వ్యాపకమును గాంచినది. పొందూరు ఖద్దరు దేశమునందంతటను పేరొందినది. ఖద్దరు నిర్మాణమునకు కేంద్రస్థానము లేర్పడినవి. ప్రజలు ఖద్దరుబట్టలనుధరించి స్వరాజ్యోత్సాహమును వ్యక్తముచేయుచుండిరి. ఖద్దరు నిరుపేదలకుజీవనాధారమునకుసాధనభూతమగుచుండెను; ఇపుడు ఖద్దరునిర్మాణధారణమునందు ప్రజలకుగలయుత్సాహముక్రమముగను క్షీణించుచున్నది. ఖద్దరువ్యాపారము తగ్గినది. గాంధిమహాత్ముడు స్థాపించిన తంతుకార సంఘమునందు 2000 సభ్యులుమాత్రమే చేరగలిగిరి. ఖద్దరునిర్మాణవ్యాపనమునకు ధనము లేదు. ప్రచారకులు లేరు. అఖిలభారతతంతుకార సంఘమొసంగిన యప్పుమీదను ఆంధ్రఖద్దరుసంస్థ లాధారపడియున్నవి. కొన్నిమండలములందు ఖద్దరుసంస్థలు దుస్థితియందున్నవి. ఆంధ్రదేశమునందలి ఖద్దరుసంస్థలు అఖిలభారత ఖద్దరుసంస్థాపన యొక్క విశ్వాసమునుగోల్పోయి అప్రతిష్ఠ పాలగుచున్నవి. ఆంధ్రులగౌరవమును గాపాడుటకు ఖద్దరునిధిని స్థాపించి తంతుకార సంఘమునందుసభ్యులను జేర్చుటయును ఖద్దరు వ్యాపనమును జేయుటయును నత్యంతావసరములై యున్నవి.

నిరుత్సాహము

కాంగ్రెసువ్యవహారములందును ఖద్దరు త్యాగమునందును గోచరంబగుచున్న యలసత్వము సకల వ్యవస్థలందును గోచరంబగుచున్నది. పరిశ్రమలు వ్యవసాయము స్తంభించినవి. ప్రజలపరపతి తగ్గినది. వడ్లమరలు నిలిచిపోయినవి. ఇరువదిలక్షల రూప్యములు వ్యయముచేసి నిర్మింపబడిన కాగితపు యంత్రాలయము ధనములేకమూయబడియున్నది. చెన్నపురి యందలి పెన్సిలు యంత్రాలయము తగినపోషణములేక వికసించుటలేదు. భూములు నీటి యాధారములు లేకను ఫలించుటలేదు. రయితులు పరపతిలేకను బాగుపడుటలేదు. ఆర్థికపారిశ్రామిక సంస్థలందు గోచరంబగుచున్న మాంద్యము వాఙ్మయమునందును నితరరంగములందును గోచరంబగుచున్నది. పత్రికల ప్రచారము తగ్గినది. గ్రంథముల యాదరణము క్షీణించినది. జాతీయవిద్యాలయము లంతరించినవి. జాతీయసంస్థాపనలు ప్రజాపోషణములేకను కృశించినవి. నిరుత్సాహము సర్వత్ర ప్రత్యక్షమగుచున్నది. దేశావృతమైన నిరుత్సాహమును విసర్జించి ప్రజలు కర్మయోగారూఢులై ఆంధ్రోద్యమాశయములను సఫలము చేయుటకు బాటుపడి భారతరాజ్యాంగవిధానమునం దాంధ్రు లర్హస్థానమును భగవదనుగ్రహమునకు బడయుదురు గాత!

ఆంధ్రోద్యమము

ఆంధ్రోద్యమాశయములు సఫలమగుటకు దేశకాలములు పరిపక్వమైన విధమును వ్యవహారపరిస్థితులు విశదము చేయుచున్నవి. ఆంధ్రవిశ్వవిద్యాలయముశాసనరూపమునుదాల్చినది. శ్రీయుత కట్టమంచిరామలింగా రెడ్డిగారు వైసుఛాన్సెల్లరుగను, సుబ్రహ్మణ్యము చెట్టిగారు రిజస్ట్రారుగను

నియమింపఁబడిరి. ఉభయులును బ్రాహ్మణేతరు లైనను విద్యాభినివేశముగల యాంధ్రులు. ఏప్రిలు మాసమునందు విజయవాడయందు కార్యాలయము స్థాపితముగానున్నది. ఆంధ్రవిశ్వ విద్యాలయమునకు విద్యాప్రవృత్తియందాంధ్ర భాషోపయోగము బీజముగ నున్నది. విద్యాప్రవృత్తియందువిశేషమైన మార్పులు గలుగకపోయినను నీమూలధర్మమునైనను రామలింగా రెడ్డిగారు పోషించి ఆంధ్రవిశ్వవిద్యాలయమును సార్థకము చేయుదురు గాత! విశ్వవిద్యాలయ స్థానము లేకను కార్యాలయము మాత్రమేకల బెజవాడ విజ్ఞానవ్యాపనమునకు ప్రయోజనకరముగ నుండజాలదు. బెజవాడపౌరులును కృష్ణా గుంటూరు మండలప్రజలును బెజవాడ నొక కేంద్రస్థానమును జేయుటకు బాటుపడి కార్యస్థానమును సార్థకముచేయుట యవసరము. సామ్రాజ్యశాసనసభయందును రాజ్యసభయందును, రాష్ట్రీయ శాసనసభలయందును తమిళ కర్ణాటోత్కల రాష్ట్రనిర్మాణములవిషయమై జరిగినచర్చ భాషాప్రయుక్తరాష్ట్రముల నిర్మాణావసరమును విశదము చేయుచున్నది. రాగలయెన్నికలయందు వోటరులీవిషయమై అభ్యర్థులకాజ్ఞనొసంగి స్వరాజ్యస్థాపనమునకును, భాషాప్రయుక్త రాష్ట్రవిభాగమునకును తోడ్పడుట సమంజసము.

భారతరాజ్యాంగ పరిణామము

భారతరాజ్యాంగపరిణామ మగాధముగనున్నది. పదునాలుగురాష్ట్రములు 600 స్వదేశసంస్థానములుగల భరతవర్ష రాజ్యాంగ విధానము రాజ్యాంగవేత్తలకు విభ్రమమును గొల్పుచున్నది, బ్రిటీషురాజ్యాంగవిధానమతుకులబొంతవలె దేశప్రయోజనములకు నిరుపయోగముగ నున్నది. బ్రిటీషురాజ్యాంగ విధానమునకు ప్రాణపోషణమున కవసరమైన హృదయాంగములు లేకను దుర్బలాయత్తముగ నున్నది. కేంద్రప్రభుత్వమునకును, రాష్ట్రప్రభుత్వములకును స్వదేశసంస్థానములకునుగల సంబంధబాంధవ్యములను నిర్ణయించుట రాజ్యాంగపరిణామమునకు మూలాధారము. భారతరాజ్యాంగ విధానమును విమర్శించుటకు నియమింపబడిన సర్ ప్రెడరికు హ్వైటుగారు రాజ్యాంగసమస్యను బరిశీలించి కేంద్రప్రభుత్వమునకును రాష్ట్రప్రభుత్వములకును సంబంధమును నిర్ణయింపవలసిన యవసరమును విశదముచేసెను. కేంద్రాధికారమునకు బద్ధములైనస్వయంవ్యక్తిత్వముగల భాషాప్రయుక్తరాష్ట్రములనిర్మాణమే స్వరాజ్యసౌధనిర్మాణమునకు సాధనమని హ్వైటుగారు తెలియజేసిరి. ఎప్పటికైనను భారతరాజ్యాంగ నిర్మాణమునకీవిధానమే శరణ్యముగనున్నది. కాలహరణమైనకొలదియును నీసమస్య దురారాధ్యమగుచున్నది. లయోనిలు కర్టిసుగారీవిధానమును సూచించినను ఆంధ్రప్రముఖులు మోంటుఫర్డు సంఘమునకు నివేదనమును సమర్పించినను మోంటుఫర్డు సంఘము స్వధర్మనిర్వహణమును జేయుటకు వెనుకంజవేసి సంస్కరణములను నిరర్థకముచేసినది. 1929-వ సంవత్సరమునందు నియమింపబడెడి యుపసంఘమైనను నీసమస్యను సంపూర్ణముగను విమర్శించి భారతరాజ్యాంగమునకు సాంఘాతికపరిపాలనావిధానమును నిర్ణయించి పరిపాలనావిధానమును నియమబద్ధముచేయుట యవసరము. చిరకాలమునుండియును ఆంధ్రోద్యమాభ్యుదయమునకు బాటుపడుచున్న యాంధ్రమహాజను లీసుముహూర్తసమయమునను త్యాగపరాయణులై భాషాప్రయుక్తరాష్ట్రవిభాగమునకు వారిశక్తిసామర్థ్యములను వినియోగించి సుస్థిరమైన భారతరాజ్యాంగనిర్మాణమునకు దోడ్పడుదురుగాత!

సంపూర్ణము

లోకానుభవము

కవికవిత

కీ. శే. తల్లాప్రగడ సూర్యనారాయణరావు గారు

తలఁపుల బావి యీ మనసు, తత్సలిలంబులఁ గ్రోలఁ గోర్కెలో
నలరినఁ బల్కుచేఁ దలను నాజలముల్ గ్రహియింపనౌను, అం
దలిజల, లోతునున్, రుచులు, తగ్గును హెచ్చు స్వభావసిద్ధముల్
తలఁపులఁదోడఁగాఁ బలుకుధార లభించు విశుద్ధ మీశ్వరా!

చ. కవిమన సూరకుండ, దెదో కల్పన సేయుచునుండు నెప్పుడున్
దవులవలెన్ మనస్సునకు దగ్గవిచిత్రము సృష్టిలోని దు
ద్భవమగు నూహ లాపయిని పల్వలు చిల్వలుఁ బెట్టఁ, దాని నిం
పవునటుఁ గూర్చుదాఁక నతఁ డారయఁబోఁడు విరామ మీశ్వరా!

చ. పలుకును బల్కు హత్తుకొనుపట్టునఁ బూవుల గుత్తిలో విరుల్
గలిసిన యట్లు హత్తవలె, గమ్మని తావుల కిమ్ములై విరుల్
జలజల రాలినట్లు పదసంపుటముల్ విదళింపఁ బల్కులున్
దలఁపులు గ్రుమ్ములాఁడవలె, నన్గను నన్గను మంచు నీశ్వరా!

చ. కవికిఁ దలంపు నందయినఁ గల్గని భావము గోచరించుఁ ద
త్కవనమునం దొకొక్కని కతండె కదా చను వశ్యవాక్కనన్
కవి కొనఁగూడు భావములు గాంచును రూపము మాటలోన నిం
పవు నటు లట్టివాఁడె కవియన్న, నవాంతరు లన్యు లీశ్వరా!

చ. అరవిరి బుద్ధి, యం దుదయమౌ నపుడష్టు రసంపుఁ దేనియల్
వరలెడు బల్కుఁ దేం ట్లచట వర్తిలుఁ బూరసముల్ గ్రహింప, నా
కరణినిఁ గూడఁ బెట్టినవె కైతలనన్ జనుఁ దేనెపట్లు, వా
ని రసికు లాని పోనడఁప నేర్తురు వ్యాధులు నాథు లీశ్వరా!

చ. కవియును జిత్రకారుఁడును గాయకుఁడున్ సరివారలే భువిన్
కవి యొకఁడే ప్రశస్యుఁడయి గౌరవ మందుట కేమి హేతువో?
కవి యొనరించు కావ్యము జగత్తున నెల్లెడనుండు నెప్పుడున్
ప్రవిమల చిత్రగానముల ప్రాభవ మంతట నుండ దీశ్వరా!

చ. మనసును గష్టపెట్టి, బహుమార్గములన్ గమనింపఁ జేసి, దా
నొనరిచినట్టికావ్యమున నొందినకష్టము కావ్యకర్తకున్
గనుపడకుండఁ బోవుఁ గద, కావ్యముఁ దజ్జ్ఞులు మెచ్చుకొన్నచో
నొనరిన కష్టమంతకును నొందుఫలం బతఁ డప్పుడీశ్వరా!

చ. తనువుగదయ్యె పల్కుకవితాసతి, కర్థము ప్రాణ, మందునన్
దనరెడివ్యక్తిభావము, సుధాద్రవరూపరసంబె యాత్మ, యే
తనువున నివ్వియన్నియును దాల్కొనునో సుమనోమనోజ్ఞతన్
గనుగొననద్దియే కవిత, కావ్యమటన్న నదే పరాత్పరా!

ఆంధ్రపత్రిక - సంవత్సరాది సంచిక_కొందఱు వ్యాసకర్తలు



శ్రీయుత కొత్తపల్లి సుబ్బణ్ణాచార్యులుగారు

శ్రీయుత తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు

శ్రీయుత కొడాలి శివరామకృష్ణరావుగారు

శ్రీయుత వి. కె. శఠకోపాచారిగారు

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



శ్రీయుత మాగంటి బాపినీడు చౌదరిగారు

శ్రీయుత కాశూరి వెంకటరామరావుగారు


1 శేషాద్రిర
ంగకవులు 2

శ్రీ శేషాద్రిరమణకవులు

శ్రీయుత గర్భాం అప్పారావుగారు

వేదాశీస్సులు – ఆంధ్రీకృతములు

పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు

శ్రుతిః. త్వం తం బ్రహ్మణస్పతే, సోమ ఇంద్రశ్చమర్త్యం. దక్షిణా పాత్వంహసః—ఋగ్వేదమ్.

బ్రహ్మణస్పతినీవును పాకరిపుడు, చంద్రుఁడును దక్షిణాదేవి చక్కఁగాను
ఆంధ్రమర్త్యుల పాపంబు లపహరించి, యక్షయాబ్దంబునందున హర్ష మిడుడు.

శ్రుతిః. సం త్వా సించామి యజుషా ప్రజా మాయు ర్ధనంచ—యజుర్వేదమ్.
గీ. బాగుగా దనిపెద నిన్ను బ్రజను నాయువు ధనమిడియను యాజుషంబున శుభమగు
నక్షయాబ్దంబునందున నాంధ్ర దేశప్రజల కెంతయు హర్షంబు ప్రబలుచుండ.

శ్రుతిః. శతం జీవే మాశరాత్ వయంతే—సామవేదమ్.
గీ. బ్రదుకు శతవత్సరంబులు భద్రకీర్తిఁ, బడయుదుము సర్వకామముల్ వడసి యనెడి
సామ మక్షయాబ్దంబున సత్యరతుల, కాంధ్రజనులకు నాయువు నధికపఱచు.

శ్రుతిః. శం నో దేవీ రభీష్టయ ఆపో భవంతు పీతయే, శం యో రభి స్రవంతు నః-అథర్వవేదమ్.
గీ. మాకు నుదకదేవతలెల్ల మది కెసంగు, కోర్కుల ప్రవాహమునొసంగి కూడునను న
థర్వ మక్షయాబ్దంబున నాంధ్రమహిని, సస్యహితవర్షసరణిని సౌఖ్యపఱచు.

క. రవి శశి కుజ బుధ గురులున్, కవి శని రాహువులు కేతు గ్రహ మీయేటన్
ప్రవిమల సుఖముల కీర్తుల, ద్రవిణము లిడి గాచు నాంధ్రధరణిన్ మిగులన్.

అక్షయ

సాకి. మంగపతిరావు గారు

శ్రీలసలరారు భారత సీమయందు
వర్షమాత్రంబు విహరించి, ప్రబలదోఃప్ర
తాపమంతయుజన విదితముగఁ జేసి
తనదు నామంబు సార్థకత్వం బొనర్చి.

క్రోధనాహ్వయుఁడేఁగె నేకొదువలేక
రమ్ము వేవేగ నక్షయా! రమ్ము!! రమ్ము!!!
నీదుకృత్యంబు నీవును నిర్వహింప
నాలసింపఁగ నేలరావయ్య యింక.

నేతిబీరకాయ యటులు నీదుపేరు
సార్థకము సేయ నేర్తువే; చాలుఁ జాలు!
నక్షయాహ్వయమది నిత్యమగునె నీకు?
క్షయము లేకున్నఁ గాదె యక్షయ వగుదువు.

చూడఁ జూడంగ నక్షయా! చోద్యమయ్యె,
నక్షయుఁడవైనఁ బ్రభవత్వమందు లెట్టు?
లెందఱక్షయు లేఁగిరో యింతకు మును
నీప్రభుత్వంబు స్థిరముగా నిలువఁ గలదె?

దుష్టవర్ష సప్తకమును దోలినాము,
క్రోధనాహ్వయు నిలువెళ్లఁ గొట్టినాము,
నీవునక్షయవృత్తివై నిల్వఁగలవె?
కాన సర్వజనంబులఁ గరుణఁ గాంచి
చేతనైనంత యుపకృతిఁ జేయుమయ్య,
భువి నిరంకుశ పాలనంబును బొనర్చి,
కాళయుక్త్యాదులనుబోలె ఘనతనొందఁ
దలఁపకుము; కీర్తియే శాశ్వతంబుగానఁ,
దగఁ "బరోపకారార్థ మిదంశరీర"
మనెడు నార్యోక్తి వినవా? యేకాబ్దమెకద!
నీప్రభుత్వంబు; సన్మార్గ నియతితోడఁ
గడపి, శాశ్వతకీర్తిని గాంచవలదె?

వైన గడిదేటియున్నార మష్టవర్ష
సంజనిత కష్టసుఖముల సారమాని,
యింకమమ్మేమి నీవు కావింపఁ గలవు?
రమ్ము! వేవేగ నక్షయా! రమ్ము!! రమ్ము!!!

స్వాగత మొసంగువారము సంభ్రమమున,
నంత్యవర్షంబవగుట నీయాధిపత్య
మందు జాగరూకతఁ గోరి యర్థి నీహి
తోపదేశంబు నొసఁగితిఁ గోపగింప.

కయ్య! రావయ్య! యక్షయా! యతిరయమున
నీదురాకను వాంఛించు మాదు సంభ్ర
మంబు నింకను నెడసేయ మాననీయ!
మేలె? రావయ్య యక్షయా! మేలమేల?

* * * * * * *

అల్లమరాజు రామకృష్ణయ్య గారు

అరువది వత్సరంబులకు నంతపుటేడని, యేడు గుల్లకున్
దరియగునట్టి క్రోధనకు దగ్గరి వర్షమటంచు, భీతిచే
పరిపరి కుందనేల ప్రజ? పఙ్క్తిగళానుజుడా విభీషణుం
డరయ శుభోదయుండుగద? యట్లె శుభోదయమక్షయాబ్దమున్.
చం. సత గుడి యేండ్లు దాటితిమి; సాధ్యముగాదను క్రోధనాబ్దమున్
గత మొనరించినాము; మనకష్టదినంబులు పోయెనేటితో;
సతత సుఖోపభోగధన సంగ్రహకారణ భూతధాత్రి స
స్యతతి ఫలించు నక్షయ, జనాళికి నక్షయసౌఖ్యదాయియై.
మ. సకలైశ్వర్యములన్, సదా శుభములన్, సత్సౌఖ్యసంపత్సమృ
ద్ధ్యకలంకస్థిరవృత్తులన్, ప్రబల సస్యానీక సాఫల్యతన్,
సుకలావృద్ధిని, సర్వభోగసమితిన్, శోభాయమానంబుగా
నిఁక నీయక్షయ తన్పుమర్త్యుల, మనోభీష్టాను సారంబుగన్

ఆంధ్రపత్రిక - సంవత్సరాది సంచిక_కొందఱు వ్యాసకర్తలు

శ్రీయుత యస్. కే. వెంకటేశణ గారు, యం.ఏ.,యల్.టి.

శ్రీయుత సాధు వరదరాజపంతులుగారు


శ్రీయుత కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు


శ్రీయుత గుండిమెడ వెంకటసుబ్బారావుగారు

శ్రీయుత వేపూరి సింహాచలంగారు

శ్రీయుత దేశిరాజు రామదాసుగారు

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము

శ్రీయుత వెలగపూడి భుజంగరావుగారు


శ్రీయుత ఈ. భాష్యకాచార్యులుగారు

శ్రీయుత దూపాటి కొండమాచార్యులుగారు

శ్రీయుత కలువలపల్లి రంగనాథశాస్త్రిగారు

శ్రీయుత వల్లభనేని వెంకటరావు చౌదరిగారు

శ్రీయుత కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు

అక్షయ స్వాగతము

శ్రీమదాంధ్రవిద్యావాచస్పతి, సాహిత్యసరస్వతి, శతావధాని
దోమా వేంకటస్వామి గుప్త గారు

శ్రీగయి సేయు విన్నపము సేయఁ, ద్వదగ్రజుఁడైన క్రోధనుం,
డేఁగెను గొంత మన్ననివహించి వహింపక; యల్ల నామమ
ల్లేగురు కోపనుండొ? యని హెచ్చుగ నాతని వేఁడలేదు; నీ
వా? గరిమం గరంబిడెద వక్షయసౌఖ్యము; కాన, నక్షయ
స్వాగత మిత్తుమయ్య! భవదాగతి; కక్షయవర్ష రాజమా!

ఉ. అక్షయమో? క్షయంబొ? ప్రభవాదికవత్సర జాలమేలఁదా
నీక్షితియందుఁగూర్చి యశమేని మఱొక్కటియేనిఁ జెందెర
క్తేక్షణవీక్షణార్థ యుగ మేర్పడ; నీవనఁ "గాలరూపకుం
డక్షయుఁడౌను దేవుఁ" డని, "యక్షయసౌఖ్యదమౌ గుణంబె ప్ర
త్యక్షము సేయు దైవవిధ" మంచును నక్షయనామ మూనినా;
వక్షయ వర్షరాజమ యిఁకట్టి భవత్కృప లోకమందు మే
లక్షయమౌను గాన, నిదె స్వాగత మిత్తుము నీకు భక్తితోన్.

మ. అమితాభీలత శేతిబాధలను బాయంజేసియున్ న్యాయమా
ర్గమునందుం బ్రజలెల్ల సంపదల ధుర్యత్వంబునుం గాంచి సౌ
ఖ్యము లన్నింటిని జెంద, దైవకృప కత్యంతంబుఁ బాత్రంబుగా
నమరన్ భూతదయా స్వదేశగురుభావౌదార్య భాషాభిమా
నములన్ మించఁగ, నందున న్నృపు లుదంచత్కీర్తిచే రాజిలం
గ, మహాగ్గౌరవమందు మక్షయలసన్నామా; సుపుణ్యాబ్దమా!

సీ. "అన్నమో రామచంద్రా వస్త్రమోవాసు, దేవా!" యనెడుమాట లేవిలేక
పైరుపచ్చలవెల్లఁ బరఁగసమృద్ధిగాఁ బండి, ప్రజలఁ దృప్తిపడఁగఁ జేయ
పిల్లజల్ల లెసంగి యెల్లవారల యుల్ల, ములయందు నానందమొలయఁ జేయ
సన్మార్గ సంతోషసరణిఁ దెల్పెడి భవ్య, కళయెల్ల వారిమోముల నటింప
లేమియే లేమియై తగులీలఁ జెలఁగ, అభ్యుదయము తాండవమాడ "సౌర!" యంచు
నమరు లెంచ భవిష్యదబ్దాళికెల్ల, మార్గదర్శకత్వముఁ బూని మహిని దు
వంతు పరిపాలనము సేయవలయు నీవు, హారువుమీఱ, నక్షయవత్సరావతంస!

సీ. ఘనసంపదభివృద్ధి జనితభూషావళి, కాంతిచింతామణి కాంతిగాఁగ
పైరుపచ్చలతోడఁ బరిఢవిల్లెడు ధరా, వలయమే నందనవనముగాఁగ
తఱిదప్పకఫలింపఁ దనరు నానాఫల, వృక్షంబులే కల్పవృక్షములుగ
భాగీరథీ తుంగభద్రాముఖాపగా, వారియే వరసుధాధారగాఁగ
గీ. పరఁగు జనతతిసౌఖ్య వైభవమెదివ్య, విభవముగ నీహయామునఁ "బృథివిస్వర్గ
లోకమే" యనం జేసి, సుశ్లోకలాభ మందుమయ్యా, యక్షయవత్సరావతంస

క. కటుచటు లాపత్పటలో, త్కటదుఃఖపటుత్వ హారణఘనమహిమవిశం
కట విభనాక్షయవర్షమ, యిట మేమిడు స్వాగతం బిదే దయఁ గొనుమా!

అర్చన-ఆహ్వానము

పంచాగ్నుల. ఆదినారాయణశాస్త్రిగారు

మంజరీద్విపద

మిలమిల పిల్లతెమ్మెరవీచువేళ
జలజల సెలయేళ్లు జాఱెడువేళ
మిసమిస చుక్కల పస గల్గువేళ
తళతళ దెస తెల్పుదారెడివేళ.
నెంతో వేడుకతోడ నింతంత యగుచు
నీపాదయుగళంబు నెమ్మిఁ బూజింప
నీపాపనగు నేను నెఱివిరుల్ దెస్తి
లేచిరా మాయమ్మ లేచిరావమ్మ
కాచియున్నానమ్మ కాన్కలతోడ
నీచెన్నుపాదాల నీడల నిల్చి
చిన్నినాచేతుల సేవఁ జేసెదను.

* * * * *

నిగమాగమవిభూతి నెట్టిపాఱంగ
నెవ్వ రేపుంతల నెనయించి రంచు
దిక్కుదిక్కుల నెల్లఁ దెలివొప్పఁ దిరిగి
తక్కక పూర్వులదారుల నరసి
గుమ్మనిపించెడి కొమరువాసనల
కమ్మందనము లిచ్చుసొమ్ములు దెస్తి
లేచిరా మాయమ్మ లేచిరావమ్మ
కాచియున్నానమ్మ కాన్కలతోడ
నీచెన్నుపాదాల నీడల నిల్చి
చిన్నినాచేతుల సేవఁ జేసెదను.

* * * * *

వేదార్థసారముల్ విరిసిపోకుండ
పంచమవేదమన్ బట్టిల్లోఁ బట్టి
తేనెపాకముఁగూర్చి దివ్యంబులైన
నవనీతఖండాల నయముగాఁ జేసి
శిష్టపండితకోటి జేజేయనంగఁ
పంక్తులు సాగించి ప్రఖ్యాతిఁగన్న
నన్నయ్యయింటిలో నాణెంబులైన
కనకాంబరములెన్నో గడియించి తెస్తి
లేచిరా మాయమ్మ లేచిరావమ్మ
కాచియున్నానమ్మ కాన్కలతోడ
నీచెన్నుపాదాల నీడలనిల్చి
చిన్నినాచేతుల సేవఁ జేసెదను.

* * * * *

ఇదిబ్రాహ్మ మిదిక్షాత్త్ర మిది యిది యనుచు
మది నేర్పఱుపరాని మహిమలఁ గూర్చి
చక్కనియందాల సారెలుఁ బేర్చి
మిక్కిలి యమృతంపు మిసిమిని జేర్చి
పసదనంబులసొంపు పఱగించి యేర్చి
మఱి రసగుళికల మక్కువగట్టి
సరిసమారాధనల్ సాగించినట్టి
తిక్కన్నపూఁదోఁట మొక్కలంగల్గు
చక్కందనములన్ని సవరించి తెస్తి
లేచిరా మాయమ్మ లేచిరావమ్మ
కాచియున్నానమ్మ కాన్కలతోడ
నీచెన్నుపాదాల నీడల నిల్చి
చిన్నినాచేతుల సేవఁ జేసెదను.

* * * * *

ఈజాతి యాజాతి యేర్పరిం పేల?
విజ్ఞానసేవ కీ వెట్టి యేమంచు
జాతీయచందాల జల్లల్లు రనఁగ
శ్రుతిసారములనెల్ల చొప్పఁడఁగూర్చి
యాబాలగోపాల మాహ్లాద మొందఁ
దీరుతీయము లన్ని తేటపడంగ
సొరుగా దర్శన సౌభాగ్యమొప్పఁ
బరశివుమహిమలఁ బాడించి మించు
నారాధ్యదేవర యారామవాటిఁ
బండిన తీయని ఫలములు దెస్తి
    లేచిరా మాయమ్మ లేచి రావమ్మ
    కాచియున్నానమ్మ కాన్కలతోడ
    నీచెన్ను పాదాల నీడలనిల్చి
    చిన్ని నాచేతుల సేవఁజేసెదను.

* * * * *

పల్లవంబులసొగసు పదటుగాకుండ
తీరుతీయములను తెగిపోవకుండ
జిగిబిగిసొంపులు చెడిపోవకుండ
నందచందా లుసుంత యణఁగిపోకుండ
శ్రీనాథుఁడేర్చిన చిట్టిసేమంతి
పూలేరి తెచ్చితిఁ బొంగుచుఁబోయి
    లేచిరా మాయమ్మ లేచి రావమ్మ
    కాచియున్నానమ్మ కాన్కలతోడ
    నీచెన్ను పాదాల నీడలనిల్చి
    చిన్ని నాచేతుల సేవఁజేసెదను.

* * * * *

భక్తిపీయూషాలఁ బ్రవహింపఁజేసి
వట్టిమ్రాకుల చిగుర్ వెట్టింపఁజేసి
పుట్టుగ్రుడ్డిని పుణ్యబురుషుఁగాఁదీర్చి
కైవల్యవిభవముల్ కరము కందిచ్చు
పోతన్న పెంచిన పూఁదోఁటనుండి
మందారమకరంద బిందువుల్ దెస్తి
    లేచిరా మాయమ్మ లేచి రావమ్మ
    కాచియున్నానమ్మ కాన్కలతోడ
    నీచెన్ను పాదాల నీడలనిల్చి
    చిన్ని నాచేతుల సేవఁజేసెదను.

* * * * *

దేశంబు తెలుఁగేనుఁ దెలుఁగువల్లభుఁడ
నాసింతు నీసేవలని యాదరమున
నల్లికజిగిబిగి యలరింపఁ గొన్ని;
పదగుంభనంబులఁ బఱిగించికొన్ని;
ముద్దుసుద్దులుదీర్చుముచ్చటఁగొన్ని
గడుసరినేర్పులు గాన్పింపఁగొన్ని
దివ్యమాలికలను తీర్పించి; తీర్చి;
భవ్యకీర్తులఁగొన్న ప్రభుఁగృష్ణరాయు
నాస్థానవాటిక లఱసి నేర్పొప్పఁ
జిత్రవిచిత్రాలచెలువుతో నొప్పు
సన్నజాజులగుత్తి సవరించితెస్తి
    లేచిరా మాయమ్మ లేచిరావమ్మ
    కాచియున్నానమ్మ కాన్కలతోడ
    నీచెన్ను పాదాల నీడలనిల్చి
    చిన్న నాచేతుల సేవఁజేసెదను

* * * * *

మువ్వగోపాలుని మవ్వంపువగల
ముద్దుమాటలగూర్చి ముఱియుక్షేత్రయ్య
పదములలో నుంచు పసిమినొక్కింతఁ
బదిలంబుగా సొంపుఁ బఱిగింపఁ దెస్తి;
తీర్థుల హరిభక్తి తేటలో నీటు
దోసిళ్లతోఁబట్టి దుసికిపోకుండ
నీపాదములయాన నెమ్మితోఁదెస్తి;
చేమకూరలపోపుఁ జెదరిపోకుండ
తామసించక నీకు దరిసింప వస్తి
    లేచిరా మాయమ్మ లేచిరావమ్మ
    కాచియున్నానమ్మ కాన్కలతోడ

నీచెన్నుపాదాల నీడలనిల్చి
చిన్నినాచేతుల సేవఁజేసెదను.

* * * * *

పింగళిబంగారు ప్రేమతోఁగూర్చు
చెంగావిరంగుల చెన్నుబోకుండ
ఆత్రంబుతో భక్తి నర్పణఁజేయ
చిత్రకల్పనమాలఁ జెలువుగాఁదెస్తి;
రామదాసులు నీదు పేర్మలఁగూర్చి
నేమానసాకిన నెఱివిరుల్ దెస్తి;
చినచిన్న గేస్తులు చెలఁగి శతకాల
పొనపొనఁగూర్చిన పూలేరితెస్తి;
లేచిరా మాయమ్మ లేచిరావమ్మ
కాచియున్నానమ్మ కాన్కలతోడ
నీచెన్నుపాదాల నీడలనిల్చి
చిన్నినాచేతుల సేనఁజేసెదను.

* * * * *

ప్రాఁతబడ్డవి వీనఁ బసదనంబేమి
యని యల్గకేతల్లి యంతతోఁ బోక
మాడభూషింటిలో మాడలఁ దెస్తి
తిరుపతిపువుఁదోఁట తేటలుదెస్తి
వడ్డాదివారింటి వలపుగన్నేరు
వేదాలవారింటి విరజాజిమొగ్గ
విభవాల నన్నింటి వేడుకఁదెస్తి
లేచిరా మాయమ్మ లేచిరావమ్మ
కాచియున్నానమ్మ కాన్కలతోడ
నీచెన్నుపాదాల నీడలనిల్చి
చిన్నినాచేతుల సేవఁజేసెదను.

* * * * *

తెచ్చిన వివి; నీకు మెచ్చులే దేని
వేటూరివారింటి విరిమల్లెఁదెత్తు
రాయప్రోల్వరఁటిలో రామల్లెఁదెత్తు
మంగిపూటివి బొండు మల్లెలఁదెత్తు
రాళ్లపల్లింటివి రాజనాల్ దెత్తు
పింగళిపెంచేటి పెనుమొల్లదెత్తు
దువ్వూరిసంపెంగ మువ్వలఁ దెత్తు
నండూరిమడిలోని ననజాజిఁదెత్తు
ఉన్నవతోఁటలోఁ జెన్నుఁదెచ్చిత్తు
ఇత్తునే మాతల్లి యింపుసొం పొంద
వత్తునే నీసేవ వావిరిఁజేయ
నిక్క మీమాటలు చక్కనితల్లి
మ్రొక్కెద నీకనైన ముదితవై రమ్ము
లేచిరా మాయమ్మ లేచిరావమ్మ
కాచియున్నానమ్మ కాన్కలతోడ
నీచెన్నుపాదాల నీడలనిల్చి
చిన్నినాచేతుల సేవఁజేసెదను.

సంపూర్ణము

కీ. శే. శ్రీ ద్విజేంద్రలాల్ రాయిగారు, చూ. పే. 229

కీ. శే. శ్రీ సర్. పి. త్యాగరాయశెట్టిగారు

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము

శ్రీయుత పి. జె. మెహతాగారు

శ్రీయుత కొప్పర్తి నారాయణమూర్తిగారు
బి. ఏ., యల్. టి. నందిగామ

శ్రీయుత పేసపాటి వెంకటసుబ్బారావుగారు
హిందీప్రచారకుడు, సీతానగరం



శ్రీయుత గ్రంధి వెంకటసుబ్బరాయగుప్తగారు,
గుంటూరు



కీ. శే. ఉమ్మిడి రామయ్యశ్రేష్ఠిగారు,
చెన్నపురి



కీ. శే. సర్
పిట్టి త్యాగరాయశెట్టిగారు

సర్ పిట్టి త్యాగరాయశెట్టిగారు 1852 సంవత్సరము ఏప్రిలునెల 27వ తేదిన జననమొందిరి. పిట్టి వారి వంశము దానధర్మములకు మిగుల ప్రఖ్యాతి కాంచినది. వీరు మువ్వురు సోదరులు. అగ్రజుడగు పిట్టి మునుస్వామి శెట్టిగారు బహుదానశీలురు. ధాతుసంవత్సరపుకరవునందు 64 గ్రామముల బీదప్రజలకు అన్నమిడి సంరక్షించి కీర్తిగాంచెను. వారిపేరును వారితమ్ములగు పెద్ద త్యాగరాయశెట్టి, చిన్న త్యాగరాయశెట్టి నిలువబెట్టిరి. పెద్ద త్యాగరాయశెట్టిగారు మరణించిరి. తరువాత దాదాపు 1½ సంవత్సరమునకు ఈ త్యాగరాయశెట్టిగారు మరణించిరి.

వీరు 1876 సంవత్సరమున బి. ఎ. పరీక్షయందు కృతార్థులైరి అన్నగారు వ్యాపారమునకు సంబంధించిన పనులన్నియు చేయుచుండెడివారు. ఆకాలమున పట్టభద్రుల సంఖ్య అతిస్వల్పముగ నుండెను. ప్రభుత్వోద్యోగమునందు ప్రవేశించిన కడుశీఘ్రకాలముననే గొప్పఉద్యోగము పొందియుండెడివారు. కాని ప్రథమమునుండి స్వాతంత్ర్యపరులగుటచేతను ఏదోఒకవిధమగు మానవసేవచేయుచుండవలయునను ఉత్సాహము గలవారగుటచేతను ఉద్యోగముల నాశింపక స్వేచ్ఛగ నుండవలయునని తీర్మానించుకొనిరి. అదిమొదలు మరణించువరకు చెన్నపురియందలి ప్రతి ఉద్యమమునందును వీరికేదో ఒకవిధమగు సంబంధముండెడిది.

కార్పొరేషను సభ్యత్వము

మద్రాసు కార్పొరేషనునందు తండియారుపేట ప్రతినిధిగ దాదాపు 30 సంవత్సరములుండిరి. తమ అధ్యక్షుని ఎన్నుకొను అధికారము మద్రాసు కార్పొరేషనువారి కివ్వబడినపుడు వీరే ప్రథమాధ్యక్షులుగ ఎన్నుకోబడి అయిదారు సంవత్సరములు వరుసగ అధ్యక్షులుగ నుండిరి.

మింటోమార్లే సంస్కరణముల ననుసరించి నిర్మింపబడిన శాసనసభలయందు 1910 మొదలు 1912 సంవత్సరమువరకు వీరు సభ్యులుగ నుండిరి. మాంటేగు షెమ్సఫర్డు సంస్కరణముల ఫలితముగ ఏర్పడిన శాసనసభయందు చెన్నపురి ప్రతినిధిగ 1920 సంవత్సరమునందును మరల 1923 సంవత్సరమునందును ఎన్నుకోబడిరి.

దక్షిణయిండియా వర్తకసంఘమును స్థాపించి వృద్ధికితెచ్చినవారిలో వీరొకరు. విద్యావిషయములందు వీరికి అధికమగు ఉత్సాహము గలదు. పచ్చయప్ప ధర్మముల ట్రస్టీగను, చెంగల్వరాయనాయకరు టెక్నికలు ఇన్‌స్టిట్యూటు కార్యనిర్వాహక వర్గమునందు ముఖ్యులుగను, భూస్వాములసంఘమునందు ముఖ్యసభ్యులుగను వీరెన్నియోసంవత్సరము లుండిరి. వీరు కాస్మపాలిటను క్లబ్‌కు, చెన్నపురి ఆంధ్రసభకు అధ్యక్షులు.

బ్రాహ్మణేతరోద్యమము

1916 వ సంవత్సరమున కీ. శే. డాక్టరు నాయరుగారితోకలసి బ్రాహ్మణేతరోద్యమమును స్థాపించిరి. బ్రాహ్మణేతరులు విద్యావిషయములందు వెనుకచిక్కియుండిరి. ప్రభుత్వోద్యోగులలో బ్రాహ్మణేతరులసంఖ్య స్వల్పముగ నుండెను. కావున బ్రాహ్మణేతరుల అభివృద్ధికొరకును వారి హక్కులను సంరక్షించుటకును ఈఉద్యమము నెలకొల్పబడెను. డాక్టరు నాయరుగారు, వారిపిమ్మట త్యాగరాయశెట్టిగారు ఉద్యమమునకు ప్రధానపురుషులుగనుండిరి. ఈయుద్యమము వ్యాపించి 1920 సంవత్సరమున జరిగిన ఎన్నికలయందు అధికసంఖ్యాకు లగు

బ్రాహ్మణేతరులు శాసనసభకు ఎన్నుకోబడిరి. బ్రాహ్మణేతరుల నాయకుడగు పి. త్యాగరాయశెట్టిగారిని విలింగుడను ప్రభువుగారు ఆహ్వానించి మంత్రిగ నుండవలయునని కోరుట, అందులకు వారు అంగీకరింపక తన పక్షమునకు చేరినవారిపేర్లను సూచించుట మున్నగు విషయములు ఎల్లరకు తెలియును. 1923 సంవత్సరపు ఎన్నికలసందర్భమున బ్రాహ్మణేతర సంఘమున కొన్నివిభేదము లేర్పడినను త్యాగరాయశెట్టిగారి పలుకుబడికిగాని నాయకత్వమునకుగాని భంగము కలుగలేదు.

స్వకులాభిమానము వీరికి అధికముగ నుండెను. కులవృత్తియగు నేతపరిశ్రమను వృద్ధికితెచ్చుటకై వీరు అధికముగ పాటుపడిరి. 1908 సంవత్సరమున నేషనలు ఫండు ఇండస్ట్రియలు అసోసియేషనువారి యాజమాన్యమున నేత పోటీపరీక్షను వీరుజరిపిరి. భారత దేశపు అన్ని భాగములనుండి నేతగాండ్రు పోటీచేయ వచ్చిరి. తండియారుపేటయందు తనభవనము సమీపమున ఒక నేతపరిశ్రమశాలను స్థాపించిరి. ఈపరిశ్రమశాలయందు తయారైనబట్టలు కొన్ని ప్రదర్శనము లందు బహుమతులు వడసినవి.

వయోవృద్ధులైనను వీరిఉత్సాహము పట్టుదల అద్వితీయమైనది. బ్రాహ్మణేతరోద్యమమునకు నాయకుడైనను బ్రాహ్మణులపట్ల వీరికి ద్వేషము లేదు. తనజీవితమునందు తాను ఒక్కరికైనను అపకారము చేయకుండెను. రాజకీయవిషయములందును, ఉద్యోగవిషయములందును, న్యాయస్థానములందును, చిక్కులలో తగులుకొనియున్నవా రనేకులు వీరిసహాయము కోరుచుండెవారు. అట్టిసమయములందు ఎట్టి వివక్షతచూపక తే పలుకుబడినిసంపూర్ణముగావుపయోగించుచు ఆచిక్కుల తొలగిపోవునట్లు కృషి సలుపుచుండెడివారు. చాకలపేటయందు ఒకఉన్నతపాఠశాలను వీరునిర్వహించుచున్నారు. వీరి ఇంటిలో ఏదైనను వివాహమైన ఆ లగ్నమందే దాదాపు రెండుమూడువందల బీదకుటుంబముల వివాహములు కలిపిచేయుటయు, ఆఖర్చులనంతయు తామేభరించుటయు ఒక ఆచారము. ఈ కుటుంబౌదార్యమున కి యుత్కృష్ట దృష్టాంతము. వీరు 1925-వ సం॥ ఏప్రిల్ నెలలో కాలగర్భమున గలసిరి. చెన్నపురికే కాక దక్షిణహిందూదేశమున కంతయు వీరిమరణము గొప్పకొఱతను గలుగజేయుచున్నది.

* * *

స చి త్ర మా స ప త్రి క

[ప్రారంభము 1924 జనవరి]

సంస్కృతాంధ్రాంగ్లసారస్వత నిష్ణాతు లగు నాంధ్రమహాశయులచే రచియింపబడిన ప్రాచీనాధునాతనాంధ్ర వాజ్మయగ్రంథవిమర్శనములు, నాటకములు, కథలు, చారిత్రక విమర్శనలు, ఉత్తమమహాశయ జీవితములు, సంగీత చిత్రవిద్యాది లలితకళావిమర్శనములు, ఇతర శాస్త్రవిషయిక వ్యాసములు, రసవత్పద్యాత్మక ఖండకావ్యములు నిందు ప్రకటింపబడును. ఒక్కొక్క సంచికయందును రెండుమూడు సుందరములగువర్ణచిత్రములును, ఇతరచిత్రము లనేకములు నుండును. ముద్రణాదికములు నాధునికపద్ధతుల ననుసరించి సర్వాంగసుందరముగ నుండును.

చందా సంవత్సరమునకు రు. ౬-౦-౦. ఆరునెలలకు రు. 3-౦-౦. విడిసంచిక రు. ౦-౧౦-౦.

ఆఱుసంచికలు కలిపి ఒక్కసంపుటముగా నాలుగుసంచికలు తయారుగా నున్నవి. గట్టిబైండు; సగముతోలు గిల్టుపేరు. ముచ్చటగా నున్నది. ఒక్కొక్క సంపుటము వెల రు. ౪-౮-౦.

మేనేజరు, **భారతి,** 7. తంబుశెట్టి వీధి, చెన్నపు

కీ. శే. దేశబంధుని హృదయవేదన

ముడుంబ నరసింహాచార్యులు గారు (భారతినుండి)

(మంజరీ గేయము)

ఏమి సేతును భారతాంబిక
కిట్టిదుస్థితి ప్రాప్తమయ్యెను!
గురుతరంబయి నట్టిదేశము
గొడ్డువోయినదా?

తల్లి బంధ విముక్తి కీష
త్తైన త్యాగము జూపజాలని
మొండికట్టెల దైవమా, యిట
పుట్టజేసితివా?

పరులచే నవమాన మందుచు
భరతమాత కృశించుచుండగ
జూచి పండ్లికిలించుమూఢుల
సుతులు నాదగునా?

భవ్యగుణము లొసంగుతొల్లిటి
భరతవిజ్ఞానమున లెస్సగ
గ్రామముల బునరుద్ధరింపక
రాజ్యమెట్లబ్బున్?

సొరిది ముప్పదిమూడుకోటుల
సోదరుల్ వహియింపజాలిన
భారమొక పదిమందిపై బడ
వశమె భరియింపన్?

గాఢమైన స్వరాజ్యకాంక్షను
గ్రాలు కోటి జనమ్ము గూర్చిన
రాజ్యమిచ్చెద ననిమహాత్ముడు
ప్రతిన సేసెనుగా.

కోటిసభ్యుల గూర్చినామను
మాటపల్కితి మందున సహ
స్రాంశమైనను దీక్షగల్గిన
జనము లున్నారా?

తల్లి దేశముకొఱకు వీరిని
"దనువు లర్పణసేయు" డంటిమె?
"యాస్తులను విడనాడి లేమిడి
నందు" డన్నామా?

కఱ్ఱదెబ్బల చేత నెద్దులు
గాడిదలు వశమౌనుబో, మన
భారతీయులు భక్తిచేతనె
బాగుపడవద్దా?

దండనమ్మునగాని వీరలు
దారి గనరనిగా స్వరాజ్యపు
పశుబలమున గొన్నిహక్కులు
వడయు యత్నమ్ముల్!

మాయశాసనసభలబూటక
మంత వెల్లడిసేయుటకు నా
శక్తినంతయు వ్యయమొనర్చితి
జాలశ్రమగల్గెన్.

మధ్యరాష్ట్రము వంగదేశము
సాధ్యమైనపు డిట్లై మిగిలిన
సర్వరాష్ట్రము లింక లోబడ
జాల కెట్లుండున్?

బూటకపు సంస్కరణచట్టము
లేటగలసిన నేమిలాభము?
శాసనోల్లంఘనము సేయగ
శక్తిచేకుఱనే?

గ్రామ పునరుద్ధారణమ్మున
గాని యాపని జరుగనేరదు
పన్నులెగగొట్టుటకు శిక్షణ
వలయుగా ప్రజకున్.

ఐకమత్యము దేశభక్తియు
వ్యాప్తిసేయుటె మనకు సాధ్యము
గాకయుండినచో స్వరాజ్యము
గగనకుసుమంబే.

మనమహాత్మునిబోధ విని, ని
ర్మాణకార్యక్రమము నూనక
వేఱుపోకడ లెన్నిపోయిన
విఫలమౌగాదే?

ప్రతిదిన మ్మరగంటకాలము
వడుకలేరే నూలుదారము
కట్టజాలరె కదరువస్త్రము
జ్ఞానమే యున్నన్?
వ్రతములకు మ్రొక్కులకు నుత్సవ
వైభవములకు వెనుకచూడరు
మాతృబంధవిముక్తియన్నను
మాంద్య మదియేమో?
తల్లిదాస్యవిముక్తి కన్నను
ధాత్రి నెక్కువపుణ్య మున్నదె?
దేశద్రోహము బోలుపాపము
దేవ! మఱియున్నె?
భయముచేతనొ భక్తిచేతనొ
ప్రజలకున్ దేశాభిమానము
మిగుల జేకుఱఁ జేయుమా! పర
మేశ! నినుగొల్తున్.
కాళికాంబరో! నీకు ముడుపులు
గట్టమఱచిన వారినింబలె
కదరుగట్టని భారతీయుల
బెదరువెట్టగదే!
కఠినహృదయుల్ మూఢజనములు
గరముగల్గిన భారతావని
బాగుపఱుచుట కెందఱిని, విధి
బలిని గోరెడినో?
తిలకు, దాదాభాయి, గోక్లే
ధీరు లీవ్యథ నోర్వజాలక
హృదయవేదనచేత నే దివి
కేగియుండిరిగా.

భరతమాతరో! నీదు దాస్యము
బాప కింక, నిమేషమైనను
వ్యర్థపఱుపను నమ్ముమా! యిదె
ప్రతిన గైకొంటిన్.
మృతిని జెందిన నీతలంపే
బ్రతికియుండిన నీదుచింతే
యితర మిక నాకెద్ది యెచ్చట
హితవుగాదమ్మా!
గ్రామపునరుద్ధారణమ్మను
రమ్య ఖద్దరు ధారణమ్మను
బూని సోదరు లెల్ల పావన
మొందరే యింకన్?
నాదుమనుగడ వల్ల దేశము
నకును మేలొనగూరునే యిక?
లేకయున్నను దైవమా! నను
జేకొనుము దివికిఁ.
వ్యర్థపుంబ్రదుకింక నిచ్చట
బ్రతుక జాలను నిన్ను జేరియె
భారతాంబకు దాస్యముం బెడ
బాప యత్నింతున్.
"రమ్మ! ర"మ్మని పిల్చుచుంటె? క
రమ్ముప్రేముడి దేవ! నన్గయి
కొమ్మ; వచ్చి, స్వరాజ్యసిద్ధికి
నెమ్మి కృషి సేతున్.
భరతసుతులకు నాదుకడపటి
వాంఛ దైవమ! తెల్పగదవే
గాంధిదేవుని నమ్మి కార్య
క్రమము నెఱవేర్పన్.

* * * * *

కీ. శే. చిత్తరంజనదాసు

శ్రీరాజా వాసిరెడ్డి దుర్గాసదాశివేశ్వరప్రసాద బహద్దరు గారు (భారతినుండి)

అఖిల సంపద లర్థి సర్పించినాఁడవు, భారతజనయిత్రి పాదపీఠి
అంపపుఁగోఁతగా వ్రయ్యలాడితివి ని, రంకుశప్రభుతా మహాద్రుమంబు
అన్నట్లు చేసినాఁ డన్న సంస్తుతిఁగొంటి, ద్వంద్వపాలనము విధ్వంసపఱచి
సాత్త్వికబీజముల్ చల్లితి తీవ్ర వం,గీయయువక మనఃక్షేత్రములను
గీ. నీదునాయకత్వంబుఁ గాంక్షించి యిప్డు, డమరు లాహ్వాన మంపిరే హర్షమలర?
దివిజనాథుని గుండియల్ దిగ్గురనఁగ, నరిగితివె చిత్తరంజనా! యమరపురికి?

౧. రాజకీయము

40-వ దేశీయ మహాజనసభ - కాన్పూరు

శ్రీమతి సరోజినీదేవిగారి అధ్యక్షోపన్యాసము

మిత్రులారా! మీరు నాకు గావించిన నిరుపమాన గౌరవమువలన నా మనమునందు జనించిన గాఢభావ సమ్మేళనమును వెల్లడిజేయుటకుతగినశక్తి, సౌందర్యములు గల వాగ్జాలమును మానవభాషా సంపన్నిధానముల నన్నిటిని గాలించినను గూడ నేను బడయజాలను. భారతీయులలోను,విదేశీయులలోను శ్రేష్ఠులగువారు పలువురు యీ 40 ఏండ్లనుండియును సమర్థతతో వహించి నిర్వహించిన యీమహోన్నతపదవి (అధ్యక్షత) కి సంబంధించిన భారమును బాధ్యతను నేడు నైపుణ్యవిరహితములగు నాబాహువులపై నిడితిరి. మీరొనర్పగల గౌరవములలో మహోన్నతమగుగౌరవమునే నాకొనరించితిరని నేను బాగుగాగ్రహించితిని. భారత నారీమణులు దేశీయము లయిన భౌతిక ఆధ్యాత్మిక విషయములందు పాల్గొనుటకు పురుషులతోపాటు సమానాధికారమును కలిగియున్నారను విషయమును మనఃపూర్వకముగా నామోదించితి మని స్పష్టపరుచుటకును భారతనారీమణుల పట్ల నుదారమగు గౌరవమును చూపుటకునే మీరు నన్నీపదవికి ఎన్నుకొంటిరి గాని స్వదేశములందును విదేశములందును నేనొర్ప గలిగిన అల్పసేవకు ప్రతిఫలముగా నన్నెన్నుకొనలేదనియే నేను తలచెదను. విషమసమస్యలతోను పరివర్తనాత్మక ఫలితములతోను నిండియున్న యీసమయమున మీరు నన్ను భృత్యాగ్రణినిగా నెన్నుకొనుటలో క్రొత్తగా మీరిపుడేపద్ధతిని యేర్పరచియుండలేదు. భారతదేశచరిత్ర చాటుచున్న సౌఖ్యదాయకశకములలో భారతాంగన లాక్రమించియుండిన స్థానమునే ప్రాక్తనాచారానుగుణ్యముగ నేడు మరల మీరు నా కొసంగితిరి. భారతదేశమున నారీమణులుపచనాగ్నులకును,హోమాగ్నులకును, జ్యోతిరగ్నులకును గూడ ప్రతిబింబములును, రక్షణశీలలు నైయుండిరి. మనదేశచరిత్రలను, ప్రాక్తనేతిహాసములను నిరుపమానవివేకభక్తిత్యాగములవలన ప్రకాశితములు గావించిన పతివ్రతా శిరోమణుల అకలంకసతీత్వమును విశదీకరించుటకు నేను కేవలము అనర్హురాలనను విషయమును గాఢసంతాపముతో నేను గ్రహింపగలిగియున్నను మహారణ్యముల తిరుగాడు సమయమున శ్రీ సీతామహాదేవి వహించిన యత్యధికమగు జాగరూకతను వెల్లడించుటకును, నిజభర్తజీవనములతోపాటు యమదేవుని పిరుందమృత్యు సదనమునకుగూడ మహాధైర్యముతో సావిత్రీదేవి యనుగమింప గలుగుటకును కారణమగు సనాతనభక్తికుండమునందలి తేజోవంతములగు ప్రజ్వలితేంధనములలో కొన్నిటినైన నేనుగూడ మీరు నాకువిధించిన యీమహోన్నత కార్యనిర్వహణార్థము కొని రాగలుగుదు ననియే నమ్మెదను.

నూతనవత్సరవిధానము

రాగ వత్సరమున జరుగదగిన పనిని, అనుసరణ విధానమును అధ్యక్షపదవిని వహించినవారు యీసభలో వివరించుట విధియైయున్నది. నేను సభామధ్యమున నిలచినపుడు సభ్యజన చైతన్యసంజనిత ప్రోత్సాహబలమున మాత్రమే అప్రయత్నముగ వెలువడ గలిగినట్టియు, నాహృదయమునకు ఆశాస్వనమును, నాపదములకు వీర్యపక్షములను కలిగింప గలిగినట్టియు భావములలో కొన్నిటినైన చూచాయగ వెల్లడించుటకు తగిన వాక్యములకొరకు వెదకుకొనుటకు, నేనిదివరకు జీవితకాలమునందెన్నడును అలవడియుండక పోయినను, నేనా విషయమున నిష్ఫలముగ తడుములాడవలసినదాననైతిని.

కీర్తిశేషుల స్మరణ

భారతదేశముయొక్క దూరపు కొనలనుండిగూడ మనమందరమును ఏకార్యముకొరకు యీ యుత్తరనగరమును చేరితిమో అట్టిప్రధానకార్యమునకు గడంగుటకుముందు కీర్తిశేషులును సుప్రఖ్యాతులునునగు దేశనాయకుల మరణమునకు సంతాపమును వారియెడ గాఢభక్తిని మనము వెల్లడింతము. మనదేశమున జాతీయాభిమానమును మొట్టమొదటనంకురింపజేసిన మహనీయుడును కులపతియునగు సురేంద్రనాధ బెనర్జీగారు 50 ఏండ్లపాటు భారతీయులకు కలుగుచున్న ఘోరములగు అక్రమములను గూర్చి మేఘగంభీర గర్జారావంబుల ననుకరించు నిరుపమాన వాగ్ధోరణిచే బ్రహ్మాండ కటాహమును బీటలువారజేసి నేడు శాంతిపథమున విశ్రమింపజనెను. సమస్త పండిత జన స్తవనీయ ధీవిశాలు డగు రామకృష్ణభండార్కరుగారు మిగుల ఓర్పును భక్తిని కలిగి ప్రాచీనమగు సంస్కృత జ్ఞానజ్యోతిని మరల వెలుగజేసి రాజకీయ సంఘర్షణ సంజనిత మహారావమునుగూడ నతిక్రమింప గలుగునటుల్లు చేసెను. దేశబంధు చిత్త

రంజన దాసుగారు స్వప్నదర్శులలో సార్వభౌముడు. భారత మాతృదాస్య విముక్తిని గూర్చి ఆయనకు గల గాఢపరితాపము వైష్ణవప్రపత్తినిగూడ గీటునబుచ్చి ఆయనను తన్మయుని గావించెను. పెక్కుసారులు నిర్లక్ష్యముగను విజయౌదార్యముతోడను తాను ఎవరిని ఎదుర్కొనెనో అట్టి మహాసమర్థుడగు ప్రతిపక్షునకు రాజోచితసమాధానసూచకముగా చేయిచాచియే యాతడు లోకాంతరమున కేగెను.

భావికర్తవ్యము

ఆందోళనమును గలిగించు క్లిష్టసమస్యలను పరిష్కరించుటకు చక్కనిదారిని చూపుటకును, కొంచెమైన ఆలస్యమున కవకాశము లేకుండ వెంటనే పరిష్కరింప బడవలసిన గొప్ప సమస్యల సత్యదారుణస్వభావమును వివరించుటకును దేశబంధుడు నేడీసభామధ్యమున నుండిన మన కత్యధికమగు మనోధైర్యము కలిగియుండును. దేశీయ అంతర్దేశీయపరిస్థితుల అద్భుతసంఘటనముచే మనజాతీయజీవనస్థైర్యమునకే ముప్పు తేగలుగునటి అపూర్వ విషమ కష్టపరంపరలలో మనము మనకు తెలియకుండను, సంకల్పము లేకుండను గూడ తగులుకొనుట తటస్థించినది. అవివేకమువలన మనలో కలిగిన ఐక్యమత్యాభావముచే నేర్పడి, చిరకాలమునుండి సామ్రాజ్యవిధానజ్ఞుల చాపల్యదాక్షిణ్యములపై నాధారపడియుండుటచే పుష్టిచెంది, హానికరమును, సంతాపకరమును, అతినీచమునునైయున్న మనఅసహాయస్థితిని ఎల్లప్పుడును మనకనుల గ్రమ్మియుండు పొరలను తొలగించి కనుగొనుట మన కిపుడు ప్రధానకర్తవ్యముగానున్నది. మనల చుట్టుముట్టియున్న వివిధములగు నాపదలనుండి విముక్తుల మగుటకు మనము ఏర్పరుపవలసిన పద్ధతు లేవి? అవలంబింపవలసిన సాధనము లేవి? మానవసహజమగు మన స్వాతంత్ర్యమును రూపుమాపగడంగిన మారణశక్తులను మన మెదుర్కొను టెట్లు? హతశేషములై మిగిలియున్న మన నైతిక భౌతిక పైతృకద్రవ్యాధికారములనుగూడ పాపభీతి కొంచెమైనలేకుండ దురాశతో నికముందుగూడ సామ్రాజ్యవాదు లపహరింపకుండ మనము నిరోధించు టెట్లు? ఆర్థికవైజ్ఞానికవిషయములందు మనకు ప్రాపించిన పరాధీనత నదనుగాగొని లాభమును బడయగోరు దేశీయుల కృత్రిమద్రోహకరాక్రమణమును నిరోధించు టె ? అధినివేశనములందలి మన సోదరులకు ప్రాప్తింపనున్న మహావిపత్తులను తప్పించు టెట్లు? స్వదేశమునం దంతఃకలహములను వృద్ధినొందించుచున్న శక్తులవిజృంభణము నడంచు టెట్లు? ఈయాపదను అన్యముఖము గావించు టెట్లు?

అసహాయోద్యమఫలితము

ఈ ప్రశ్నల కన్నిటికిని ప్రత్యుత్తరములు గాంధి మహాత్ముడు బోధించిన శ్రేష్ఠమగు త్యాగగీత యందే యున్నవి. జాతీయాత్మగౌరవమును మరల సంపాదించుటకు గల శౌర్యరహస్యమును మనకు బోధించుటకు మహాత్ముడు చేసిన ప్రయత్నమంతయును విఫలమైనది. ధీరులగు మనపూర్వుల ప్రాణములకు ప్రాణమైయుండిన అపూర్వవిశ్వాసమును పెక్కు శతాబ్దముల క్రితమే మనము గోల్పోయియుండుటచే శ్రేష్ఠతమము, కఠినతమము నగు నాసిద్ధాంతమునందలి నిబంధనలను స్వల్పకాలమున కంటె హెచ్చుగా అనుసరించుటకు మన మశక్తులము, అనర్హులమునై యున్నాము. అసహాయోద్యమమునుగూర్చి చరిత్ర ఎట్టి తీర్పును వ్రాసినను దౌర్జన్యవిరహితమగు అసహాయోద్యమము ప్రచండమారుతమువలె దేశమునం దంతటను వ్యాపించి మన జాతీయజీవనమూలాధారములనే అల్లలనాడించెనని ఒప్పుకొనక తప్పదు. నేడా యుద్యమము ప్రశాంతముగా నుండినను, దాని ప్రతిధ్వనులు మందగించినను దానివలన మన ఆధ్యాత్మిక భూభాగస్వరూపముమాత్రము పూర్తిగా మారిపోయినది.

ఇటుపైని మనము ఏర్పరచు విధానములు గాంధి మహాత్ముని ఆశయముల కెంత విలక్షణముగా నుండినను ఇటీవల దేశమున కలిగిన నూతనభావములకు మాత్ర మవి విలక్షణముగా నుండజాలవు. ఏలనన, కొన్నివత్సరములనుండి మనరాజకీయభావములు పూర్తిగా మారిపోయినవి. మన రాజకీయభావిభాగ్యస్థానము గూడ మారినది.

కాంగ్రెసులో భిన్నశాఖలు

మన శక్తులన్నియును దుర్బలములై చెదరిపోయి యున్నవి. భారతదేశమును బంధించిన రాజకీయరజ్జువులను త్రెంపివేయుటకు జరుగగల కడపటి ప్రయత్నమున ఈశక్తులన్నియును మరల నేకీభవింపవలసి యున్నది. అందులకు అలౌకికమగు రాజకీయ ధౌరంధర్యవైచిత్ర్యము అవసరమగుచున్నది. రాజకీయస్వాతంత్ర్యమునకు సహజమును, అతిముఖ్యమునునగు సర్వాంగికవిధానమును ఏర్పరుపవలసియున్నది. సాంఘిక, ఆర్థిక, పారిశ్రామిక, వైజ్ఞానికాభివృద్ధిని దేశానుగుణ్యముగను, నవయుగముయొక్క ఉత్తమ ఆశయానుగుణ్యముగను గలుగజేయదగిన ప్రయత్నములకుగూడ నందవకాశముండవలెను.

గ్రామ పునర్నిర్మాణము-కార్మికసమస్య

ఈశాఖలన్నిటిలోను బాగుగా పనిజరుగుటకు దేశీయమహాసభవారు వివిధశాఖల నేర్పరచవలెను. భిన్నప్రకృతులుగలదేశి

యుల కందరికిని నుపయుక్తమగునటులు వానిని పరిపాలించుటకు ప్రత్యేకనైపుణ్యము గల స్త్రీలను, పురుషులను ఆయాశాఖలకు పాలకసంఘసభ్యులనుగా నియమింపవలెను. ప్రధానశాఖలు హెచ్చుగా నుండవుగాని వానివ్యాప్తి విశాలముగా నుండవలెను. దేశబంధుదాసుగారి భావముల కనుగుణ్యముగా గ్రామపునర్నిర్మాణవిధానమును ఆచరణయోగ్యముగా నేర్పరుచుట ముఖ్యతమమని నాకు తోచుచున్నది. గృహస్థాశ్రమమునం దున్నవారు ప్రాచీనకాలమునం దెట్లు తక్కిన మూడు ఆశ్రమములవారిని పోషించుభారమును వహించుచుండిరో అట్లు ఇపుడుగూడ గృహస్థులు దేశసేవకొరకు స్వార్థత్యాగ మొనరించిన రాజకీయసాంఘికనైతిక సన్న్యాసులను,వానప్రస్థులను,బ్రహ్మచారులనుగూడ పోషించుచుండవలెను. భారతదేశమునందంతటను ఆత్మగౌరవ ఆత్మవిశ్వాసములను ప్రజలకు బోధించుటకును, అందులకు ముఖ్యాధారములగు నాయుధములు నాగలియు, రాట్టమునని ప్రజలకు బోధించి ప్రధానావశ్యకములగు అన్నవస్త్రములను సమృద్ధిగా నొసంగగల యీరెండు వృత్తులను ప్రజలందరును అనుసరించునట్లు చేయుటకును, ప్రజల నిపుడు మలమలమాడ్చుచున్న దారిద్ర్యము, అజ్ఞానము, వ్యాధి అను పిశాచములను మారణము చేసి యిపుడు క్షుధాతురులై యున్నబీదలకు సౌఖ్యమును కలిగించుటకును సర్వసంగపరిత్యాగ మొనరించిన దేశభక్తులు పలువురు పనిచేయవలసియున్నది. గ్రామములలో నిట్టిసేవ ఎంతముఖ్యమైనదో పట్టణములలోను, నగరములలోను యంత్రశాలల పనివాండ్రలోకట్టుబాటును కలిగించుటగూడ నంత ముఖ్యమైనదే. ఇపుడువారిస్థితి మిక్కిలిసంతాపకరముగా నున్నది. గ్రామములయందు పుట్టి పెరిగినవారు అచట జీవనాధారము లేక పొట్ట చేతబట్టుకొని పట్టణములకు చేరవలసివచ్చినది. గ్రామములందువలె పట్టణములలో వారిని హద్దుమీరకుండచేసిన కట్టుబాటులు లేకుండుటచే వారు దుర్వ్యసనములకు దాసులై దుర్మార్గమున జరించుచున్నారు. వారికి మంచిగృహములును అధికమగు వేతనమును, నీతిధర్మవర్తనమును, ఆరోగ్యపారిశుద్ధ్యములను మనము కలుగజేయవలసి యున్నది. యజమానులకును, పనివాండ్రకును ఐకమత్యమును సహకారమును కలిగించుట ముఖ్యతమము. ఇదియే జాతీయాభివృద్ధి కమూల్యనిధానము.

జాతీయ విద్య

జాతీయ విద్యావిషయమున దేశీయులయుపేక్ష నాకు చాలసంతాపము కలిగించుచున్నది. మనకు తటస్థించిన వైదేశిక పారతంత్ర్యము మనకు విజ్ఞాన భావకౌశలాదులందుగూడ దాస్యప్రవృత్తినే కలిగించుచున్నది. జాతీయ విద్యాసహజ విఖ్యాత సాంప్రదాయములకు మనము దూరమైపోవుచున్నాము. ఇపుడు నేర్పబడుచున్న విద్య కేవలకృత్రిమానుకరణమే. అది మన జాతీయవిజ్ఞానతత్త్వమునకు కేవలమును భిన్నమగుటచే ఆత్మవికసనమున కుపకరించు కల్పనాశక్తిని నిర్మాణశక్తినిగూడ మనము గోలుపోవుచున్నాము. అందువలన మనము తోలుబొమ్మల గతికి వచ్చితిమి. ప్రాగ్దేశ విజ్ఞాన సహజ పునర్నిర్మాణ కౌశలమును,పాశ్చాత్య యువజనులచే కనుగొనబడిన చిత్రకళలు, ప్రకృతి శాస్త్రములు, వేదాంతము, ప్రజాసంఘములు మున్నగువానిలోని ఉత్తమజ్ఞానమునుగూడ మనబాలురకును బాలికలకును నేర్ప వీలగు విద్యావిధానమును నిర్ణయించుటముఖ్యతమము.

సైనికవిద్య

వీనితోపాటు సైనికవిద్యను డ ముఖ్యముగా నేర్పవలెనని నేను నొక్కి చెప్పెదను. కురుక్షేత్ర సంగ్రామగేయము లెవ్వరికి జోలపాటలో, రాజపుత్రవీరవిహారకీర్తన లెవ్వరికి నాట్యాంగములో అట్టి భారతకుమారులు తమ కుటుంబముల మానప్రాణములను,తమగృహములను,తమ రేవులను కాపాడుకొనుటకు విదేశీయసేనలబాహుబలముపై నాధారపడవలసి యుండుటకన్న మిగులనవమానకరమగుమార్గమేదిగలదు?క్రూరస్వభావులును, అరణ్యవాసులును, అనాగరకులును నగు మాసాయి, జూలు, ఆరబు, ఆఫ్రిడీ, గ్రీకు, బల్గరు, జాతుల వారందరును ఆయుధధారణస్వాతంత్ర్యమును జన్మహక్కుగా స్థాపించుచుండ మనము-ప్రపంచమున కంతకును నాగరికభిక్షను పెట్టిన మనము మాత్ర మీ విషయమున అపహృత స్వాతంత్ర్యులమై, నిర్బంధమువలన భీరువులమై,భారతీయులు పౌరుషహీనులని ప్రపంచవాసులు వ్రేలెత్తి చూపుచున్నను ప్రత్యుత్తరము నీయజాలక మనయిండ్లను దేవాలయములనుగూడ కాపాడుకొనజాలనంతటి నీచదశకు వచ్చితిమి!

ఈవిషయమున నిపుడు విచారణ చేయుచున్న సంఘము వారెట్టి సూచనలను చేసినను కాంగ్రెసువారు ప్రస్తుతమున్న శాంతిసేనను మూలాధారముగా నుంచుకొని కాంగ్రెసు ఐచ్ఛికజాతీయ సైన్యమును నిర్మించుటత్యవసరము. నౌకావిద్యను వైమానికవిద్యను నేర్పి, ఆయాదళములయందు పని చేయుటకుతగిన సామర్థ్యమును గడించి శత్రువు లెపుడైన దాడివచ్చినచో సర్వవిధముల మనలను కాపాడుకొన గలుగునట్టి ఏర్పాటుచేయుటకునుగూడ మనము ప్రయత్నించు టవసరము.

విదేశములలో భారతీయులు

భారతీయులు దేశీయ విషయములందే నిమగ్నులై విదేశములలోని భారతీయుల దుఃఖమును కష్టములనుగూడ గమనింపరైరను నపఖ్యాతికి మనము పాలుగాకుండ చూడవలసి యున్నది. ధనార్జన నిమిత్తము ధైర్యసాహసములతో సముద్ర

ములను దాటి అధినివేశనములలో స్థిరపడిన మనదేశీయ సోదరుల నా దేశములవారు తరుచుగా కఠినశాసనాదులవలన చాలబాధలకు పాలుచేయుచున్నారు. కెన్యాలోని భారతీయులకు జరిగిన అక్రమ మింకను తొలగనే లేదు. అధినివేశనములవా రపుడపుడు మనసోదరులనుగూర్చి చేసిన చట్టములన్నిటిలోను దక్షిణాఫ్రికా యూనియనుదొరతనమువా రిపుడు చేయదలచిన ఆంటీ ఆసియాటికు బిల్లు అతిక్రూరమును, అతిదారుణమును, అత్యధిక కార్పణ్యయుతమునునై అచటి భారతీయులను రూపుమాపునట్టిదిగా గూడ నున్నది.

ఇపుడచట నాపన్నులైయున్న మనసోదరులకు వెంటనే మనము బాసటయై నిలువవలదా? భారతదేశీయులు దక్షిణాఫ్రికా భారతీయుల హక్కులనుగూర్చి శ్రద్ధాళువులై వారిప్రయత్నమును సంపూర్ణముగా నామోదించి తోడుపడనున్నారని అటనుండి వచ్చిన రాయబారులద్వారా మనము వారికి తెలియజేయవలదా?

ఈవిషయమున మనబాధ్యత నింత స్పష్టముగా నిదివరకెన్నడును మనము గ్రహించి యుండలేదు. కావున తత్ క్షణమే కాంగ్రసులో అధినివేశనములశాఖ (Overseas Department) నేర్పరచి ఆవిషయమున అనుభవముగలవారి నాశాఖకు నియమింపవలసియున్నది.

రాజకీయ‘ఖైదీ’లు-ప్రవాసితులు

ఈ సందర్భమున ప్రవాసశిక్షకు పాత్రులై విదేశములలో నవయుచున్న భారతీయులవిషయముగూడ స్మరణకువచ్చి నాచిత్తమును సంతాపాయత్తము గావించుచున్నది. వారు ముప్పిరిగొనుచున్న మాతృదేశసందర్శనాభిలాషచే దందహ్యమానమానసులగుచున్నను వెనుక శాసనవిరుద్ధములగు ప్రక్రియలవలన దేశస్వాతంత్ర్యమునకు వారు ప్రయత్నించినందున వారిపుడు దేశమాతను సందర్శింపజాలకుండ నున్నారు. వారిలో చాలమంది యౌవనోద్రేకమున గావించిన ఆ యపరాధమునకు మించిన ప్రాయశ్చిత్తమునే కావించుకొనియున్నారు. అట్టివా రిపుడు దేశసేవావిధానమున నూతనావకాశములలో పనిచేయ నర్హులై యున్నారు. బీదలకును, నిమ్నజాతులకును, పతితులకును సేవచేయుటకు వారు మిగుల అర్హులై యున్నారు.

ప్రచురణశాఖ

ప్రతి యుద్యమమునకు ప్రచురణశాఖ ప్రాణపదము. అట్టిశాఖ మనకు లేకుండుట గొప్ప లోటుగా నున్నది. దేశీయుల హక్కులు వానికి జరుగుచున్న అక్రమములు, వారి బాధ్యతలు, దేశమున జరుగుచున్న ఆందోళనములు మున్నగు సకల విషయములను గూర్చి అత్యధికముగా ప్రచారము చేయుటకు వెంటనే ప్రచురణశాఖ నేర్పరుపవలసియున్నది. రాజకీయాందోళనము వం దితరశాఖలలో పనిచేయుట కాటంకము కలవారందరును తమ ప్రత్యేక విజ్ఞానము నీ విషయమున నుపయోగించి మనకు తోడ్పడుటకు సంసిద్ధులగుదురని నేను నమ్ముచున్నాను. గృహపరిశ్రమలు, వాణిజ్యము, యినుపదారులు, నౌకావ్యాపారము; కో ఆపరేటివు బాంకులు, మున్నగు ప్రజోపయోగ్యములగు సకలవిషయములందును వారు తోడ్పడ గలుగుదురు.

ఇందులకు దేశమునందలి ఆంగ్లదేశభాషా పత్రికలన్నియును గూడ మనకు సహాయముచేయవలెను. ప్రపంచమునందలి ముఖ్యపట్టణములం దన్నిటిలోను భారతదేశవిషయములను సరిగా వెల్లడిచేయుటకు నమ్మకముగల విదేశవార్తాసంఘము కావలసియున్నది. విదేశీయులకు భారతీయులపట్ల సద్భావమునుకలిగించుట కాయాదేశములలో సుహృద్భావముగల రాయబారిసంఘము లుండవలెను.

హిందూ మహమ్మదీయ మైత్రి

ఈసమస్య అతిసంతాపకరమును, క్లిష్టమునై యుండుటచే అధికమగుసంశయముతోను విచారముతోను దీనినిగూర్చి మాటలాడబోవుచున్నాను. ఈసమస్యను నెరవేర్చుటకు కంకణము పూనినవారిలో నేనొక్కరితవగుటచే నాయాశవంతను రూపుమాపునటులున్న యీకలహములను తలచుకొనిన నాకనులవెంటరక్తాశ్రువులే స్రవించుచున్నవి. మహమ్మదీయులు పూర్తిగా విడిపోయిఅన్నివిషయములలోను, ప్రత్యేకసంఘములను, ప్రత్యేకప్రాతినిధ్యమును, ప్రత్యేకనియోజకవర్గమును, ప్రత్యేకహక్కులను, గోరుచుండుటచే హిందువులకు ఆగ్రహము మరింత అధికమగుచున్నది. ఇట్టి విభాగము ఇంతత్వరలో కలుగుటకుగల న్యాయమగు కారణమును కనుగొనుటకు నేను చాల ప్రయత్నించితిని. సమష్టి నియోజకవర్గమువలనగాని, వ్యష్టి నియోజకవర్గమువలనగాని ప్రత్యేకసంఘ ప్రాతినిధ్యము నేర్పరచుట జాతీయసౌష్ఠవమునకు భంగకరమనియే నేను తలంచెదనుగాని ప్రస్తుతస్థితిలో సామరస్యమును కలిగింపదగిన సాధన మేదియును గూడ నాకు గోచరించుటలేదు. కార్పణ్యము, అనుమానము, భయము, ద్వేషము, అపనమ్మకము, అసహనము మున్నగునవి కడుతీవ్రముగాచెలరేగియున్నవి. ఇట్టిస్థితిలో గాఢమైన దేశభక్తిని, దీక్షను, ఓరిమిని గలవారుతప్ప తదితరు లీ సమస్యను పరిష్కరింపజాలరు; కాని, మహాదారుణమగు నీసమస్యను పరిష్కరించుట కట్టి ధీసంపదగల హిందూ మహమ్మదీయ ప్రముఖులను నియమింపవలసి యున్నది:

వేదములపై నాధారపడిన హిందూమతమునకు వన్నెదెచ్చునవి ఓరిమియును శాంతమునుగాన హిందూసోదరులు మహోదారభావముతో నాసత్యములను గ్రహించి తదనుగుణముగ వర్తింపగోరెదను. భారతదేశమున ఏడుకోట్లమంది మహమ్మదీయులున్నారు. మతాంతరుల సాంగ్రామిక శక్తివలన అత్యంత కష్టపరంపరలకు పాల్పడిన ప్రపంచమునందలి మహమ్మదీయ దేశముల దురవస్థకు భారతీయ మహమ్మదీయు లందరును విగతస్పృహులై యున్నారు.

సిరియా, ఈజిప్టు, ఇరాకు, అరేబియా మున్నగు మహమ్మదీయ రాజ్యముల దురవస్థలకు మీరు చింతాక్రాంతులైయున్నను ప్రధానమగు భారతదేశసమస్యనుగూర్చి అశ్రద్ధచేయగూడదు. భారతదేశమే మీకును మాతృదేశమై యున్నది. కాన భారతదేశసేవ మీకును ప్రథమకర్తవ్యమేయని నేను మహమ్మదీయ సోదరులకుగూడ విన్నవించెదను.

భగవదారాధన, సాంఘికాచారములు, మత ధర్మములు మున్నగు వానిని నెరవేర్చుటకు అన్ని మతములవారికిని సంపూర్ణ స్వాతంత్ర్యము కలదని హిందువులును మహమ్మదీయులునుగూడ నంగీకరింపదగును. ఉభయమత సౌందర్యమును నాగరకతను పరస్పరము ఉభయమతములవారును సరిగా గ్రహింపదగును. ఉభయ మతముల స్త్రీలును సోదరీ న్యాయముతో కలసి మెలసి యుండి తమ బిడ్డలయం దట్టి భావమునే పెంపొందించినచో మనహృదయాభీప్సితము లన్నియు సుసన్నిహితము లేకదా!

స్వదేశ సంస్థానములు

భారతీయసంస్థానములలోని పాలకులతోడను వారి ప్రజలతోడనుగూడ మనము సోదరభావమును,ఐకమత్యమును వృద్ధినొందింపవలెను. ఆయా సంస్థానముల ప్రత్యేకాంతరంగికవిషయములలో కల్పించుకొనగూడదు. సమష్టి విషయములందు మాత్రము లోపములేకుండ సహాయము చేయుచుండవలెను.

సరిహద్దు పరగణాలు

ఈపరగణాలలో సర్వకాలమును సైనికప్రభుత్వమే సాగింపబడుచున్నది. ఇతర రాష్ట్రములందలి ప్రజ లనుభవించుచున్న పౌరసత్వపు హక్కులను వారుగూడ ననుభవించుటకు తగిన సహాయమును చేయవలసియున్నది.

అసహాయోద్యమము

ఇవియన్నియును ఆనుషంగికవిషయములు. ప్రధాన విషయము స్వరాజ్యసంపాదనమే.

కాంగ్రెసువారిలో చాలమంది యింకను అసహాయోద్యమనియమములందు గట్టిపట్టుదలనే కలిగియున్నారు. వారు శాసనసభలను పూర్తిగా నిరసించి గాంధిమహాత్ముడు నిర్ణయించిన దేశసేవావిధానమునే నెరవేర్చుచున్నారు. ఖద్దరు, నిమ్నజాత్యుద్ధరణము మున్నగు విషయములందు వారు శ్రద్ధగా పనిచేయుచున్నారు. అగ్రవర్ణములవారమను దురభిమానమున మనము నిమ్నజాతిసోదరుల హక్కులను చిరకాలమునుండి భంగపరచియుంటిమి.

అన్ని పక్షములకును ఆహ్వానము

కావున నేడు నిరంకుశోద్యోగులను ప్రత్యక్షముగా నెదుర్చుచున్నపక్షము స్వరాజ్యపక్ష మొక్కటియే. ఈ పక్షమే ఇపుడు చాల కట్టుబాటును కలిగియున్నది. కాంగ్రెసుమహాసభ అన్ని పక్షములను గూడ మనఃపూర్వకముగా నాహ్వానించుచున్నది గాన అన్నిపక్షముల వారును తమతమ నమ్మకములను వదలకుండ కాంగ్రెసులో చేరి అందరును ఏకీభవించి సర్వజనానుష్ఠానయోగ్యమగు విధానము నేర్పరుచుట కిది యదను కాదా?

1919వ వత్సరపు సంస్కరణములు మరుమరీచికలేయని అన్నిపక్షముల వారునుగూడ నంగీకరించియేయుండిరి. దానివలన ప్రజలకులభించిన హక్కులన్నియును వట్టిబూటకములే యైనవి. ప్రజలకు కలుగుచున్న అక్రమములనుగూర్చియు, కోరదగినహక్కులనుగూర్చియు వారందరును ఏకీభవించియేయున్నారు. నా అభిప్రాయ మెటులుండినను బిసెంటుగారి 'కామనువెల్తు' చట్టమున విస్తారముగా వివరింపబడిన అధినివేశముల స్వాతంత్ర్యమునకు తక్కువగాని స్వపరిపాలనస్వాతంత్ర్యమును బడయుటను గూర్చికూడ నందరును అంగీకరించియేయున్నారు. అంతకంటె తక్కువయగు స్వాతంత్ర్యమునకు మన మొడబడినచో మన ఆత్మగౌరవమునకే భంగము కలుగును. ఇక దొరతనమువారి వంతు వచ్చినది. వారుగూడ సమాధానసూచనను చేయవలసియున్నది. వారు వంచనలేకుండ సద్భావముతోను, హామీలతోను అట్లు ఉదారమగు సూచనను చేసినచో మనముగూడ నిప్పటిపద్ధతిని మార్చుకొనవలసియుండును. వసంతకాలసమావేశములోగా నట్టి సూచన యేదియును కనబడనిచో కాంగ్రెసుసభ్యులలో శాసనసభ్యులుగా నుండువారందరును రాజీనామాల నియ్యవలెననియు, దేశమునందంతటను బ్రహ్మాండమగు ప్రచారమును సాగింపవలెననియు కాంగ్రెసు మహాసభవారొక ప్రకటనను చేయవలసియుండును. అపుడు అతి పటిష్ఠమగు ప్రచారము జరుగవలెను. దేశీయులు ఎట్టి త్యాగమునైనను జంకకుండ జరుపవలెను. ఎట్టి కష్టమునకైన వెనుదీయకుండ తలయొగ్గవలెను. ఈరీతిగా నపుడు మాతృదేశస్వాతంత్ర్యసంపాదనమునకు ఆబాలగోపాలమును మహాత్యాగ మొనరించి దాస్యశృంఖలములను ఛేదించి భావిభారతసంతతికి శాంతిని సమకూర్పవలెను.

ఇట్టి స్వాతంత్ర్యసమరమున భీరుత్వముకంటె నధికమగు దేశద్రోహము మరేదియును లేదు. అది మహాపాతకము. దానికి ప్రాయశ్చిత్తమే లేదు.

ఇట్టి మహాపరీక్షాసమయమున నిశ్చలమగు విశ్వాసమును, సుస్థిరమగు ధైర్యమును సర్వేశ్వరు డొసంగుగాక! ఏజగదీశ్వరుని పాదముల నాశ్రయించి మన మీ సంరంభము నొనరించుచున్నామో అట్టి జగద్రక్షకుడు విజయావసరమున గూడ మనకు వినయ సౌజన్యాది సద్గుణముల ననుగ్రహించు గాక !

“అసతో మాసద్గమయ; తమసో మా జ్యోతిర్గమయ; మృత్యోర్మా అమృతం గమయ.”

“మిథ్యా ప్రపంచమునుండి నిత్యసత్యపథమునకును, అంధకారమునుండి దివ్యప్రకాశమునకును, మృత్యు సాన్నిధ్యమునుండి అమరలోకమునకును,మమ్ము గొనిపొమ్ము” అను ప్రాచీన ప్రార్థనా వాక్యములతో చేతులను పైకెత్తి బద్ధాంజలినై నేను పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను.”

తీర్మానములు

౧

చనిపోయిననాయకులకై విచారతీర్మానము

“భారతదేశనాయకులై చిరకాలము సేవచేసిన దేశబంధుదాసు, సర్ సురేంద్ర నాథ బెనర్జీ మున్నగునాయకులను గోల్పోయినందులకు యీసభ విచారమును దెల్పు చున్నది.”

ఉపపాదకులు— శ్రీమతి సరోజినిదేవి.

౨

‘దక్షిణాఫ్రికా’ తీర్మానము

“ఈకాంగ్రెసు దక్షిణఆఫ్రికారాయబారులకు మనఃపూర్వకమైన స్వాగత మొసంగుచు, ఆఖండమునందు తమయునికికే భంగము కలిగింపనున్న బలములతో పోరాడునప్పుడు దక్షిణాఫ్రికాలోని భారతీయులకు కావలసినంత సాయము చేసెదమని నమ్మకముగా జెప్పుచున్నది. గూడెములచట్టము, వలస, రిజిస్ట్రేషనుబిల్లులు, మొదలగునవి 1914 లో గావింపబడిన ‘స్మట్సు-గాంధి’యొడంబడికకు విరుద్ధముగావున ట్రాన్సువాలు భారతీయుల విషయమున 1898లో గావింపబడినట్లుగా యీవిషయము మధ్యవర్తులచే పరిష్కారము గావలెనని ఈకాంగ్రెసు గట్టిగా చెప్పుచున్నది. సరియైన భారతీయప్రతినిధులతో కూడిన రౌండు టేబిలు సమావేశమే యీప్రశ్నను పరిష్కరింపవలెనను సూచన నీకాంగ్రెసు హృదయపూర్వకముగ నామోదించుచు యీ సూచనను యూనియను ప్రభుత్వమువారు గూడ ఆమోదించెదరని నమ్ముచున్నది. పంచాయతీసూచన గెలుపొందకున్న యెడల, ఆబిల్లు యూనియనుపార్లమెంటులో అంగీకరింపబడినను యింపీరియలు ప్రభుత్వమువారు దాని నంగీకరింప కూడదని కాంగ్రెసు తన యభిప్రాయమును దెల్పుచున్నది.”

ఉపపాదకులు— గాంధిమహాత్ముడు.

3

‘బెంగాలు ఆర్డినెన్సు’ తీర్మానము

“1818 (3) రెగ్యులేషనును దుర్వినియోగముచేసి బెంగాలు ఆర్డినెన్సుచట్టమును నిరంకుశముగ గావించి అరెస్టుచేసి యేచార్జియు, విచారణయు లేకుండను దేశభక్తులగు బెంగాలు యువజనుల ననేకులను నిలవయుంచుటను ఈ కాంగ్రెసు ఖండించుచున్నది. ఇంతేకాక బెంగాలుకావల ప్రదేశములకు వీరలను బంపి బాధపెట్టి హింసించుచు శాసనసభలలోను, యీవలను ప్రజలు నిరంతరమును బెట్టుమొరలను ప్రభుత్వ మాలింపకుండుట నీసభ ఖండించుచున్నది.”

ఉపపాదకులు— సేనగుప్తగారు.

౪

‘సిక్కు గురుద్వార’ తీర్మానము

“గురుద్వార చట్టమువలన పరిష్కారము గుదిరినప్పటికిని గురుద్వారఖైదీలు హామీ నీయలేదను సాంకేతిక కారణముచేత యింతవరకును వారిని పంజాబు ప్రభుత్వమువారు విడుదలచేయనందులకు యీ కాంగ్రెసు చాల విచారమును దెల్పుచున్నది. గురుద్వార ఖైదీలను అనిమిత్తముగ విడుదలచేసినదప్ప గురుద్వారసమస్య సరిగా పరిష్కారము గాజాలదని ఈ సభ యభిప్రాయమైయున్నది.”

ఉపపాదకులు—లాలా లజపత్రాయిగారు.

౫

‘బర్మాబిల్లుల’ తీర్మానము

“బర్మనులు కాని నేరస్థులను వెడలగొట్టుబిల్లును, సముద్ర ప్రయాణికులపై పన్ను విధించు బిల్లును పౌరులస్వాతంత్ర్యమునకు భంగకరమని యీకాంగ్రెసు తలంచుచున్నది. మొదటిబిల్లు అమాయకులను ప్రభుత్వనిర్వాహకుల దయాపాత్రతకు వదలి బర్మాలో వాస మేర్పరచుకొనియున్న భారతీయులకు నష్టదాయకముగ నుండును. కావున యీబిల్లులను రాజప్రతినిధి అంగీకరింపరాదని యీకాంగ్రెసు అభిప్రాయమును దెల్పుచున్నది.”

ఉపపాదకులు— టి. ప్రకాశంగారు.

౬

నూలుచందా సభ్యత్వ తీర్మానము

"అఖిలభారత కాంగ్రెసుసంఘము పాట్నాలో సమావేశమైనపుడు ప్రత్యామ్నాయ సభ్యత్వతీర్మానమును గావించి అఖిలభారతతంతుకారక సంఘమును స్థాపించుటకు సంబంధించిన తీర్మానములో (ఎ) భాగము నీసభ ధ్రువపరచుచున్నది."

ఉపపాదకులు— మహాత్మునిస్థానమున డాక్టరు సత్యపాలుగారు.

౭

రాజకీయ కార్యవిధాన తీర్మానము

సెప్టెంబరు 2 వ తేదీని పాట్నాలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు స్థాయి సంఘ సభ గావించిన తీర్మానములోని (బి) భాగము నీ కాంగ్రెసు ధ్రువపరచుచు నిట్లుతీర్మానించుచున్నది:

"దేశ క్షేమమున కవసరమగురాజకీయకార్యవిధానమంతయును కాంగ్రెసే వహించి నడుపవలయును. ఇందులకు కాంగ్రెసుయొక్క డబ్బును, సామగ్రినంతను వినియోగింపవచ్చును. అయితే ఆ తీర్మానముప్రకారము అఖిలభారత తంతుకారక సంఘమునకు సంబంధించినట్టి డబ్బును ఆస్తినిన్ని యెందులకైన ప్రత్యేకింపబడిన నిధినిన్ని యుపయోగింపరాదు.

దేశగౌరవమును, వాంఛితమును సఫలము చేసికొనుటకు తుట్టతుదకు శాసనోల్లంఘనమే సరియైన యస్త్రమని యీకాంగ్రెసు తనవిశ్వాసమును మరల దెల్పుచున్నది. కాని దేశమింకను అందులకు సిద్ధముగలేదని గుర్తించుచున్నది.

అందుచేత రాజకీయకార్యవిధానము నంతను నవపుటలో స్వయంసహాయమే ముఖ్యమనియు, యిందువలన దేశమభివృద్ధిగాంచగలదనియు, ప్రభుత్వమువారుగాని యితరులుగాని దేశము స్వరాజ్యమును బడయుట కడ్డుపడునెడల నిరోధించుటకిదియే ఆచరణీయధర్మ మనియు యీకాంగ్రెసు తీర్మానించుచున్నది.

1. ఇకను యీ కాంగ్రెసు యీక్రింది రాజకీయ కార్యవిధానమును యీదేశములో జరుపుటకు నిర్ణయించుచున్నది:

అ. ప్రజలకు వారికిగల రాజకీయస్వత్వములను దెలియజేయవలయును. ఆస్వత్వములను సంపాదించుటకు కావలసిన బలమును, నిరోధశక్తిని సంపాదించుటకు కాంగ్రెసు నిర్మాణకార్యవిధానము ననుసరించియు, ముఖ్యముగ రాటమును, ఖద్దరును ప్రచారము చేసియు, సర్వమతైక్యమును, అస్పృశ్యతా నివారణమును, నిమ్నజాత్యుద్ధరణమును, మద్యనిషేధమును, గ్రామ పునర్నిర్మాణమును, స్థానికసంఘముల నాక్రమించుటయు, జాతీయవిద్యావిధానమును, వ్యావసాయిక పారిశ్రామిక కార్యవిధానమును కార్మికులకు యజమానులకు, భూస్వాములకు రైతులకు, సత్సంఘమును, దేశముయొక్క జాతీయ,సారస్వత, ఆర్థిక,పారిశ్రామిక, వాణిజ్యాభివృద్ధియు మనసునం దిడుకొని పనిచేయవలయును.

ఆ. "ఈదేశమున కావల చేయవలసినపని, విదేశములందు సరియైనవార్తలను ప్రచురించుటయై యున్నది.

ఇ. అసెంబ్లీలో 1924 ఫిబ్రవరి 18 వ తేదీని ఇండిపెండెంటు స్వరాజ్యపక్షములుగలసి కావించినతీర్మానమునే ప్రభుత్వమువారు పరిష్కరింపవలసిన విషయముగ దేశపక్షమున ఈకాంగ్రెసు అంగీకరించుచున్నది. అయితే ప్రభుత్వమువారింతవరకును దానికి ప్రత్యుత్తర మేమియు నీయకుండుటవలన అసెంబ్లీలో స్వరాజ్యపక్షము ప్రభుత్వమువారిని సాధ్యమైనంతత్వరలో దీనికి తుదిప్రత్యుత్తర మీయవలసినదిగ కోరుచు, ఫిబ్రవరిలోపల తమనిర్ణయమును ప్రకటింపకున్నను, అట్లు ప్రకటించినది తృప్తికరముగ లేదని అందుకు నిర్ణయింపబడిన స్పెషలుకమిటీ నిర్ణయించినను, సభయందే ప్రభుత్వమువారి కావిషయమును దెల్పి యిదివరకువలె శాసనసభలలోనుండి పనిచేయ జాలమని ప్రకటించి అసెంబ్లీలోను స్టేటుకౌన్సిలులోను, ఫైనాన్సుబిల్లుకు ప్రతికూలముగ వోటుచేసి వెంటనే తమస్థానమును వదలిరావలయును. (ఈస్పెషలు కమిటీలో కాంగ్రెసువర్కింగు కమిటీసభ్యులును, అఖిలభారత కాంగ్రెసు స్థాయిసంఘము నియమించు సభ్యులును సభ్యులుగనుందురు.) ఆ సమయముననే సభలుజరుగుచున్న రాష్ట్రీయశాసనసభలందలి స్వరాజ్యపక్ష సభ్యులుగూడ తమస్థానములను వదలి,శాసనసభాసభ్యు లటులు వదలినవారందరును అట్లు చేసినట్లు స్పెషలు కమిటీకి నివేదించి ముందేమి చేయవలెనో యడుగవలయును. అప్పుడు సభ జరుగుచుండని శాసనసభల సభ్యులు తరువాత సభకు వెళ్లకుండనుండి స్పెషలు కమిటీ కావిషయమును దెలుపవలయును. ఇకను ఆశాసనసభయొక్క గాని, కమిటీయొక్కగాని సభకు తనస్థానము ఖాళీగాకుండ జేయుటకును, రాష్ట్రపుబడ్జెటును త్రోసివేయుటకును, లేదా, క్రొత్తపన్నులువచ్చిన త్రోసివేయుటకునుమాత్రము పోవచ్చును. అయితే తమస్థానములను కాళీచేయవలెనని కోరుటకుముందు శాసనసభలందలి స్వరాజ్యపక్షసభ్యులు ప్రస్తుతము పార్టీనిబంధనలవలన వీలైనంతవరకు తగిన పనులను చేయుచుండవచ్చును. ఏశాసనసభయందైనను సరే, స్వరాజ్యపక్షసభ్యులు ప్రత్యేకముగ అవసరమైనపనికి బోవలసి యుండునెడల, స్పెషలుకమిటీ అట్లు పోవుట కుత్తరు వీయవచ్చును. పైన ఆ సబ్‌క్లాజులో దెల్పిన రిపోర్టులు రాగానే స్పెషలు కమిటీ అఖిలభారత కాంగ్రెసు

స్థాయి సంఘమును సమావేశపరచి కాంగ్రెసు స్వరాజ్యపక్షసంస్థయు గలసి దేశమునందు జేయవలసిన కార్యవిధానమును నిర్ణయింపవలెను. ఈకార్యవిధానముపైన 1,2క్లాజులలో దెలుపబడినదియు, నిందు దెలుపబడిన విధానమును యెన్నికదారులకు నేర్పుటయు, యీసారియెన్నికలను ఏపద్ధతిమీద కాంగ్రెసు నడుపవలయునో, కాంగ్రెసుసభ్యులు యే అంశములమీద యెన్నికలందు పాల్గొనవలెనో నిర్ణయింపవలెను. అయితే ప్రభుత్వమువారు పైదెల్పిన పరిష్కారమునకు తృప్తికరముగ ప్రత్యుత్తరమిచ్చెనని కాంగ్రెసు అభిప్రాయపడువరకును ప్రభుత్వోద్యోగముల నంగీకరింపకుండనే యుండవలెను.

“ వివిధ రాష్ట్రీయకాంగ్రెసు సంఘకార్యనిర్వాహకులు రాష్ట్రీయ శాసనసభలకును, భారత శాసనసభకును తమతమ రాష్ట్రములనుండి త్వరలోనే అభ్యర్థులను బెట్టవలయును. అసెంబ్లీ తీర్మానముపై ప్రభుత్వమువారిచ్చు తీర్మానము తృప్తికరముగ నుండి అంగీకారార్హముగనుండెనని స్పెషలుకమిటీ నిర్ణయించునెడల వెంటనే అఖిలభారతకాంగ్రెసు సంఘము సమావేశమై స్పెషలుకమిటీ నిర్ణయమును ధ్రువపరచియో త్రోసివేసియో భవిష్యత్తును నిర్ణయింపవచ్చును.

“స్వరాజ్యపక్షమువారు శాసనసభలను వదలివచ్చువరకును స్వరాజ్యపక్ష నిర్మాణ నిబంధనలే శాసనసభలం దనుసరించుచుండవలెను. అయితే మధ్య మధ్య అవసరమని తోఁచి, ఈ సబ్‌క్లాజులలో దెల్పిన పనులను ప్రారంభింపదలచిన యెడల మార్పులను జేయుచుండవచ్చును.

ఇందులకు ప్రథమమున ఖర్చులకు గావలసిన డబ్బును అఖిలభారత కాంగ్రెసు స్థాయిసంఘము యీయవలయును. ఇంకను డబ్బు గావలసియుండునెడల వర్కింగుకమిటీ ధనమును సేకరింపవచ్చును. లేదా ఆకమిటీ యీ తీరువుపై ప్రజల విరాళములను దీసికొనవచ్చును.”

ఉపపాదకులు— పండిత మోతీలాలు నెహ్రూ.

౮

‘భాషా’ తీర్మానము

„కాంగ్రెసు, అఖిలభారతకాంగ్రెసుసంఘము, వర్కింగు కమిటీ సభలలో హిందూస్థానీలోనే కార్యక్రమము నడుపవలెనని గలదు. కాని హిందూస్థానీలో మాట్లాడజాలకున్నయెడల ఇంగ్లీషులోగాని మాట్లాడవచ్చును. రాష్ట్రీయ కాంగ్రెసుసంఘ కార్యక్రమము రాష్ట్రభాషలో నడుపవచ్చును. హిందూస్థానీ గూడ నుపయోగింపవచ్చును.”

ఉపపాదకులు—అధ్యక్షురాలు.

౯

విదేశాంగ శాఖానిర్మాణము

“ విదేశములందలి భారతీయుల క్షేమమును గమనించుచు బ్రిటిషు సామ్రాజ్యమునందును, విదేశములందును వారిస్థితినిగూర్చి ప్రచారము జేయవలెనను నుద్దేశముతో కాంగ్రెసు క్రింద విదేశాంగ శాఖ స్థాపించడమైనది.”

ఉపపాదకులు—అధ్యక్షురాలు.

మహాత్ముఁడు

సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి గారు

క. జనుపాంథులకుం గన్నులు
వనస్పతి వితతికిఁ బుష్పభాగ్యమ్మును మో
క్షనిధిం ద్రవ్వఁగ సిద్ధాం
జనముం దయచేసినావు చాలు మహాత్మా!

సీ. ప్రాక్పశ్చిమాశలై వర్తిల్లు హిందూమ
హమ్మదీయులకు నైక్యంబు గూర్చి
చిరకాలగత మహాస్పృశ్యతావృక్షంబుఁ
గూఁకటి వ్రేళ్ళతోఁ గుల్లగించి
పట్టి పల్లార్చుచున్నట్టి మద్యపిశాచ
మునకు నుచ్చాటనంబును వచించి
శల్యాశల్యము నాటి శక్తి దుల్చిన దాస్య
దూరోగమునకు మందును రచించి

గీ. మతగురుండవో; జెట్టివో, మాంత్రికుఁడవో;
వైద్యుఁడవో; యనుసంశయం బఱచినావు
ఉద్ధరించితి మమ్ము మహోద్యమమునఁ
దండ్రి! దండంబు మోహనదాస గాంధి!

గీ. ప్రబల దేశదారిద్ర్యజ్వరంబుఁ బాప
వచ్చి మందిచ్చినావు ధన్వంతరిగతిఁ
గాని పథ్యంబు నడపనికారణమున
సరిగఁ గన్పట్టకుండె నౌషధగుణంబు.

గీ. తావకముఖంబునుండి తద్దయును వెడలు
చున్న యొక్కొక్కమాట యొక్కొక్కయుపని
షత్తుగాఁ దోఁచి యల మోక్షసౌధమెక్క
నైన సోపానమయ్యె మహాత్మ గాంధి!

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము

నలువదవ భారత జాతీయమహాసభ, కాన్పూరు



శ్రీ యస్. సి. కేల్కారుగారు, అధ్యక్షులు, హిందూమహాసభ



జాతీయమహాసభామంటపము

శ్రీ స్వామి శ్రద్ధానందగారు,
అధ్యక్షులు, నిమ్న జాతిమహాసభ

జాతీయ మహాసభా మంటప సింహద్వారము



దక్షిణాఫ్రికా రాయబారుల నాయకుఁడు
అబ్దుర్ రహమానుగారు సభాప్రారంభమున నుపన్యసించుట



శ్రీమతి సరోజినీ దేవిగా రధ్యక్షోపన్యాసము నొసగుట



తిలకనగరమం దొకవీధి



ఆహ్వానసంఘాధ్యక్షులు మురారిలాలుగారు
స్వాగతోపన్యాసము నిచ్చుట

కర్జను ప్రభువర్యుని పరిపాలనము

[The viceroyalty of Lord Curzon]

మోచర్ల రామకృష్ణయ్య గారు, బి. ఏ.

రక్తాక్షి క్రోధపూరితమై నిష్కరుణాదీమసమునగ్రసించి తనగర్భమున నిడికొనిన వారిలో కర్జను ప్రభువర్యుఁ డొకఁడు. ఆతఁడు గతించుటలో నాంగ్లేయదేశమొక గొప్ప రాజనీతికోవిదుఁడైన పుత్రరత్నమును గోలుపోయినది. ఇరువదియైదు సంవత్సరములు కర్జను ఆంగ్ల సామ్రాజ్య ధూర్వహులలో నొకఁడై విలసిల్లెను. ఆతని రాజకీయమార్గములయెడ భిన్నాభిప్రాయము లుండినను, స్వధర్మనిర్వహణమునం దాతనికిఁ గల భక్తిశ్రద్ధలను గుఱించి ఎవ్వఁడైనను ప్రశంసించి తీరవలయును.

ఆతఁడు రాజకీయోద్యోగియై యుండినంతకాలము ఆంగ్లసామ్రాజ్యపు శ్రేయమే ముఖ్యోద్దేశమై వెలయ, అసమానకౌశలము మెఱయ, మిక్కిలి పట్టుదల వహించి పాటుపడెను. రాజ్యతంత్రజ్ఞులను పేరుతోఁ బరిపాలకులుగవచ్చి, ప్రజలకు మంచిగాని, చెడ్డగాని చేయలేక, వారి కాలము నెట్టెటో గడపికొని, "ఈతఁడు మంచివాఁడే!" అని అనిపించుకొని స్వదేశముచేరు అశక్తులను మన మెందఱనో చూచుచున్నాముగదా! కర్జనుప్రభువుమాత్ర మట్టి వారలలో నెంతమాత్రమును జేర్పఁదగఁడు. ఆతఁ డొనర్చిన కార్యములను ఒకప్రక్క ఎందఱెందఱో మిగులఁ గొనియాడుటయు, వేఱొకప్రక్క బహుళ సంఖ్యాకులు నిందసేయుటయుఁ దటస్థించినది. ఆతని కార్యములయెడ భూషణతిరస్కారము లెట్లుండినను, ఆతనిస్వధర్మదీక్షాపరతయును, ధైర్యసాహసోత్సాహంబులును బ్రశంసాపాత్రములే యనుటకు సందియము లేదు.

భారతీయులు కర్జనుప్రభువును జ్ఞప్తియందుంచుకొనుటకుఁ బ్రత్యేకకారణములు కొన్ని యున్నవి. హిందూదేశమునకుఁ బరిపాలకులుగావచ్చినవారిలో కర్జనుసుప్రసిద్ధుఁడనఁ జెల్లును. భారతీయప్రభుత్వ విధానమునం దతఁడనేకమార్పులను గల్గించెను. ఆతఁడు సంస్కరించనిశాఖ ఒకటైనను లేదు.

ఆతఁడు 1898-వ సంవత్సరమున డిసంబరునెలలో హిందూదేశమునకుఁ గ్రొత్తవైస్రాయిగా వచ్చియున్నపుడు భారతీయులెల్లరును అతఁడేమేమో వారలకు మేలు సలుపునని యెంచి ఉవ్విళ్లూరుచుండిరి. తుద కాతఁడు వారలను విఫలమనోరథులుగ నొనర్చినను, ఆతనివైన కొన్ని సత్కృతులంబట్టి వారలకు స్మరణీయుఁ డగుచున్నాఁడు.

కర్జనుప్రభువునకుఁ బూర్వము వైస్రాయిలుగ హిందూదేశమునకు వచ్చియుండిన వారెవ్వరును ఆతనివలె ప్రాక్ఖండముల సంప్రదాయములను గ్రహించినవారు కారు. ఆతఁడు వైస్రాయిగవచ్చుటకు పూర్వము తూర్పుఖండములలో చాలభాగము ప్రయాణముచేసియుండినవాఁడు. పర్షియా, ఆఫ్గనిస్థానము, సయామ్, కొరియా, జపాన్ మున్నగు దేశముల ననేకములను దిలకించి, ఆయాదేశముల ఆచారములను, సంఘపరిస్థితులను, రాజకీయవ్యవహారములను గమనించి కర్జనుప్రభువు తనకు లభింపఁబోవు హిందూదేశపు వైస్రాయి పదవికిఁ దగిన పునాదిని నిర్మించుకొనియెను. ఆతఁడు విర

చించిన "Russia and Central Asia", "Persia and Persian Question", "Problems of Far East,"అను గ్రంథములే దీనికిఁ దార్కాణము.

ఇట్టి పరిజ్ఞానము నార్జించిన కర్జనుప్రభువు వైస్రాయిగా వచ్చుననుట విని భారతీయులు మహదానందభరితులై మేఘునికై వేచు చాతకములభాతి ఆతని రాకకు ఎదురుచూచుచుండిరి. పాపము, తుదకు భారతీయు లాశాభంగమునొందిరి! అతఁడు ప్రజలప్రేమకుఁ బాత్రుఁడు కాజాలఁడయ్యెను. ప్రజలయాశయములను గ్రహింపలేకపోయెను. మతమునందును, భాషయందును, దృక్పథమునందును భిన్నత వహించియుండి, తనవలెనే విదేశీయుఁడైన రిప్పనుప్రభువు (Lord Ripon)ఏయుదార స్వభావమువలనను, ఏవిశాల హృదయముచేతను, భారతీయుల మనః కమలములకు భానుమూర్తి యాయెనో, అట్టి యౌదార్యమును హృదయవైశాల్యమును కర్జనుప్రభువుకు లేకుండుటచేతనే అతఁడు భారతీయుల ఆశాభంగమునకుఁ గారకుఁడయ్యెను.

ఆతనికి వైస్రాయిపదవి లభింపకమునుపు కావించిన యానములన్నియు అతని మనస్సునందొక దురభిప్రాయము నాటుకొనం జేసెను. అదెద్దియన—"ప్రాగ్దేశీయు లందఱును నిరంకుశప్రభుత్వమునకుఁ దక్క మరియొకపద్ధతికి అనర్హు"లని ఈదురభిప్రాయమే అతనిని భారతీయులఅనాదరణకుఁ బాత్రునిఁజేసినది.

ప్రజలనిస్సహాయత ఒకవంక, తనదురభిమానము మరియొకవంకఁ బ్రేరేప కర్జనుప్రభువర్యుఁడొనర్చినకార్యములలో "వంగదేశ విభజనము" ముఖ్యమైన దనఁజెల్లును. దీనిప్రతిఫలములెవ్వియో భారతీయులకందఱకును విదితములే. ముఖ్యముగ స్వదేశీయోద్యమము కర్జనుకృత్యఫలమే యనఁదగును.

భారతీయుల మానసికతత్త్వమును గ్రహింపలేక వారి యాత్మగౌరవమును కర్జను గౌరవింపలేకపోయెనను ట కొకఉదాహరణ మొసంగెదను. 1905-వ సంవత్సరమున ఫిబ్రవరినెల 11-వ తేదిని కలకత్తానగరమునజరిగిన విశ్వవిద్యాలయపు "కాన్వొకేషన్" సందర్భమున నుపన్యసించుచు కర్జను ప్రభు విట్లు మాటలాడెను:

"........................Untruthfulness consists in saying or doing anything that gives an erroneous impression either of one's own character, or of other's conduct or of the facts and incidents of life. I say that the highest ideal of truth is to a large ertent, a western conception Undoubtedly, truth took a high place in the moral Codes of the west before it had been similarly honoured in the east Flattery may be either honest or dishonest. Whichever it be, you should avoid it. If it is the former, it is nevertheless false; if it is the latter it is vile.........."

ఈవాక్యములనుబట్టి కర్జనుప్రభువర్యుని చిత్తవృత్తిని మనము గ్రహింపవచ్చును.

ఒక్క విషయమునకుమాత్రము భారతీయులు కర్జనుప్రభువునకు మిగులఁగృతజ్ఞులై యుండవలసియున్నది. హైందవుల ప్రాచీన శిల్పకళలను, శాసనములను, శిథిల వస్తుగృహ దేవాలయాదులను గడుంగడు జాగ్రత్తతో నిల్పి వానికై శ్రద్ధ తీసికొనినందులకు కర్జనును మనము మఱువరాదు. 1900వ సంవత్సరమున ఫిబ్రవరిమాసమున "Calcutta Asiatic Society"యాజమాన్యమున కర్జను ప్రభువొసంగిన యుపన్యాసములోని ఈక్రిందివాక్యము అతనికి హిందూదేశములోని సనాతన నిర్మాణములపై గల మక్కువను వేయినోళ్లఁ జాటుచున్నది—"I regard the Conservation of ancient monuments in India as one of the primary obligations of Government........"

ఇదియేకాక అతఁడు తన పరిపాలనమున క్షామపీడితములుగానుండిన దేశభాగములను స్వయముగ సందర్శించి, తన్నివారణోపాయములను ఏర్పఱచుటయు, బొంబాయి నగరమునందును, తత్పరిసరములందును స్థాపింపఁబడియుండిన ప్లేగు చికిత్సాలయములకు పోయి చూచి వానిని సరియైన స్థితియం దుండఁజేయుటయు కర్జను

ప్రభువర్యుని దీనరక్షణవిధానములను దెల్పును. “విక్టోరియా మెమోరియల్” మందిరము కర్జను ప్రభువును జ్ఞప్తికిఁ దెచ్చును. ఆస్సాముకూలీల చట్ట మీతనిచే నిర్మింపఁ బడినదే కదా!

మరియొక సందర్భమున సైతము కర్జను ప్రభువును భారతీయు లేకగ్రీవముగాఁ గొనియాడిరి. లార్డు కిచనర్ గారు (Military Administration) యొక్క ప్రాశస్త్యమును జాటుచు (Civil Administration) దానికి లోఁబడియుండవలయు నని కర్జనుప్రభువుతో వాదప్రతివాదములు సలిపెను. కర్జనుప్రభు వందున కొడంబడక తన స్వాతంత్ర్యమును వెల్లడించెను. ఈతరుణముననే సెక్రిటరీ ఆఫ్ స్టేటు కర్జనుప్రభువునకు వ్యతిరేకముగా పనిచేసి అతఁడు వైస్రాయిపదవిఁ గోలుపోవున ట్లొనర్చెను.

ఈసందర్భమే కర్జనుప్రభువు యొక్క మానసిక స్వాతంత్ర్యమును బయల్పఱచెను.

అనతికాలములో పరలోకవాసమున కొకరి నొకరనుగమించిన మాంటేగు కర్జను లిరువురును భారతీయులకు స్మరణీయులే! వారి గుణాగుణములను, మంచి చెడ్డలను ఇచట పోల్చివ్రాయుటఅనుచితమని తోఁచుచున్నది. అయినను అప్రయత్నముగ ఒక భావము స్ఫురించుచున్నది.—మాంటేగు మహాశయుఁడు మనప్రేమ సామ్రాజ్యమునకుఁ బట్టభద్రుఁడు. కర్జనుప్రభువర్యుఁడు గౌరవపాత్రుఁడు.

మేలుకొలుపు

కాట్రావులపల్లి రామమూర్తిగారు

శ్రీలలనా మనోవిభునిఁ జిత్తమునం దలపోసి; విశ్వదే
వాలయగర్భమందున మహాత్మునిబోధల నాలకించి; జే
జే లొనరించి; చల్లఁగ నశేషకృపామృత వర్షధారలన్
గ్రోలెడువేళ నిద్దురలు కూడునె? యాంధ్రకుమార! మేలుకో.

ఉ. రాటపుదివ్యగాన మదె రమ్యగతిన్ జెవి సోఁకుచుండె, నా
రాటముతోడ నర్చకులు రమ్మని శంఖము లూఁదినార లీ
పాటికి లేచి జోతలిడి భారతమాతకుఁ బూజసేయుమా
గాటపు నిద్రఁజెందఁ దరిగా దిది యాంధ్రకుమార! మేలుకో.

ఉ. వేకువ నిద్రఁ జెందు నిజదేశజనంబుల మేలుకొల్పఁగా
నాకులపాటు నొందుచు మహాత్ముని భక్తులు వచ్చిరయ్య! నీ
వాకిలిగుమ్మముల్ దెఱచి వారికి సాయ మొకింత సేయుమా
వేకువ మీఱె మేల్కొనుము వేగమె; యాంధ్రకుమార! మేలుకో.

ఉ. లెమ్ము మహాత్మునిం గొలువ; లేచి వివేకముఁ దెచ్చికొమ్ము; లో
కమ్మున నీదు సేమమును గౌరవజీవన మెంచికొమ్ము; సా
మమ్మున నెల్ల కార్యములు మార్గములోనికి వచ్చుఁజుమ్ము; లే
లెమ్ము; శుభోదయం బిదియ లెమ్మిఁక నాంధ్రకుమార! మేలుకో.



సిపాయీల యుద్ధము

కె. బి. శ్రీకంఠశాస్త్రిగారు

*“A people which takes no pride in the noble achievement of their ancestors will never achieve anything worthy to be remembered with Pride by their descendants.”

Macaulay

మహామహిమోపేతమును నత్యంతాశ్చర్యప్రదమును మిగులబోధాకరమునునగు క్రీ. శ. 1857-సంవత్సరపు సిపాయీలయుద్ధపు టద్భుతచరిత్రను హిందూదేశచరిత్రకారు లేలొకో లిఖింప యత్నింపనైననోల్లరు? అప్పటిచరిత్ర హిందూదేశజుల కవమానకరమని తలచిరా?

ఒక హిందూదేశేతిహాసకారకుని యభిప్రాయమును వినుడు:

“తిరుగుబాటునకు మూలకారణము ధర్మాభిమానమనుట నిజము. అయిన నద్దాని యనంతరకారణ మజ్ఞానము. మూర్ఖులౌ సిపాయీలు గోవులయొక్కయు పందులయొక్కయు కొవ్వుచే లేపింపబడినయాయుధము లుపయోగింప నిర్బంధింపబడుటయు తిరుగుపాటుకు కారణము. అవ్వార్తనిజమో నిరాధారమో యనియైననరసిరా?ఒకడాడినట్లే వేరొకడు పలికెను. రెండవవాడు తిరుగబడెననిన మూడవవాడును దిరుగబడెను. ఇట్లంధపరంపరాన్యాయముగ నవిచారులగు మూర్ఖులుసభచేరి తిరుగుబాటొనర్పబడెను. అందు తాత్యా, బాళారావు, నానా, ఝాన్సీరాణి మున్నగు మెదడులేని మనుజులు చేరిరి.

వీరు చేసినదేమి ? దేశపుదుర్దశ తప్ప వేరు ఫలిత మేర్పడెనా?

తమయవివేకకార్యముచే వేయారుజనుల నాశమును స్వదేశజులకు కుందకమును జేసి తాముకూడ చెడినట్టి వారి నేమనవలయు? బుద్ధిశాలి యెవడైన వారిని శూరులని బాగడునేమో? జనుల మానధనధాన్యాదుల నపహరించుచోరులను ఘాతకులనుగూడ బాగడవలయుఁగదా; వారికన్నను వీరు దుష్టులు.”

(హిందూస్థాన కథాసార పృష్ఠము. 276)

అకటా! ఈవిధమగు నితిహాసరసము భారతీయునిలేఖినినుండి వెలువడగా! ఎంతదుఃఖకరమగు విషయము? స్వరాజ్యమునకును స్వధర్మమునకును సమరమునలిపి స్వర్గముననున్న మాననీయులగు తాత్యా, నానా, లక్ష్మీబాయి మున్నగు దేశోద్ధారకుల విషయమునా ఇట్టివ్రాత!

ప్రతిపక్ష చరిత్రకారులగు కె. మ్యాలిసన్, డాలో, టారెన్సు మున్నగు గుణగ్రాహులగు నాంగ్లేయ చరిత్రకారులుకూడ సిపాయిల యుద్ధపునాయకులను వారియసమానపరాక్రమమునకై, విద్యాచాతుర్యమునకై దేశాభిమానమునకై మైమరచి స్తోత్రమొనర్చినారు. ఆంగ్లేయ చరిత్రకారు డొకడు ఝాన్సీరాణిని ఫ్రాన్సుదేశపు ప్రసిద్ధ స్త్రీరత్నమగు ‘జోన్ ఆఫ్ ఆర్క్’తో సరిపోల్చినాడు. తాత్యాను వేరొక చరిత్రకారుడు ఇటలీదేశభక్తుడగు ‘గారీబాల్డీ’తో యుపమించి యతనిని ‘హిందూగారీబాల్డీ’ యని వర్ణించినాడు.

తమ బంటుతన మాజిగనిన మార్తురకైన పలుమారు నగ్గింపవలసినవారు మనహిందూదేశ శూరశిఖామణులుగదా!

యూరపునందో, ఆంగ్లదేశముననో లక్ష్మీబాయి, నానా, తాత్యావంటివారు పుట్టియుండిన వారి విషయమై

---

* ఏజనులు తమపూర్వికుల ఘనకార్యముల జ్ఞప్తియం దుంచరో వారు తమ సంతతిచే స్మరింపబడగిన యెట్టి కృత్యమును జేయజాలరు.— మెకా

ఎన్ని చరిత్రలు, ఎన్ని నాటకములు, ఎన్ని నవలలు వెలువడియుండునో? హిందూదేశ చరిత్రకారులారా! మాంద్యము వీడుడు. సిపాయిల సమర సముద్రమున మునిగిన యమూల్యములగు మణుల వెలిదీయుడు. వ్యాసాది నుదహరింపబడిన మెకాలేపల్కుల నిజమరయుడు.

నిష్పక్షపాతమగు వ్రాతయని ఖ్యాతిగాంచిన 'కె' దొర చరిత్రదర్పణమున గూడ ప్రతిపక్షప్రతిబింబము చక్కగ ప్రతిఫలించియుండలేదు. సత్యాసత్యములు మిశ్రితములైనవి. విదేశజులౌట వారినిదూర బనిలేదు. ఆ సత్యాసత్యముల నిరూపించుట హిందూదేశ చరిత్రకారుల విధిగదా!

సిపాయిల సమరకారణములు

* 'The various motives assigned for the mutiny appear inadequate to the European mind' W. W. Hunter

కారణములేనిది కార్యము జరుగదుకదా! ఈసిపాయిల సమరమునకు కారణము లొకనాటివికావు. క్రీ.శ. 1757 (ప్లాసీయుద్ధము)నుండి 1857 వఱకును నూరు సంవత్సరములకాలపు ఆంగ్లేయుల హిందూదేశాక్రమణ చరిత్రయే వలసినన్ని కారణముల జూపగలదు. బ్రిటిషుజనులు15,00,000 చ. మైళ్లప్రదేశపు సార్వభౌమత్వమునొక వందసంవత్సరములలో హిందూదేశమున సంపాదింపగలిగిరి.

'No change like this effected within a single century is to be found in the chronicles of conquest.' Lorrens

హిందూస్థాన మెట్లు జయింపబడెను? ఈప్రశ్నకుత్తరముగ ఆంగ్లేయచరిత్రకారుడగు మాల్కాంగారి వ్రాతనే పొందుపరచెదను. "హిందూస్థానము స్వదేశజనుల సహాయముననేకాక నెన్నటికిని జయింపబడియుండదు." తొలుత నైజాము ఆర్కాటుతో పిదప ఆర్కాటు నైజాముతో పోరాటము- ముసల్మానులతో- ఆఫ్గనులు హిందువులతో ఇట్లు నిరంతర భేదోపాయప్రయోగముచే బ్రిటనుకు జయము కలిగెను.

క్రీ. శ. 1757 ప్లాసీయుద్ధము సిపాయి కలహపు వృక్షమునకు బీజము. బెంగాలున నాంగ్లేయులు గొన్నధనమీబీజమును మొలకెత్తించుటకు నీరు. కంపెనీడైరెక్టరుల ధనదురాశ, అప్పటిగవర్నరుజనరలుకు వారు వ్రాసినయుత్తరములు ఆ మొలక పెరుగుటకు కారణము.

†'Govern leniently, send more money.' 'Practise strict justice and moderations towards neighbouring powers and send more money'

ఇవి డైరెక్టరుల లేఖలు. వీనిపై మెకాలేదొర వ్యాఖ్యగూడ వినుడు.

These instructions Simply mean "Be the father and the oppressor of the people, be just and unjust moderate and rapacious.

అందుపై వారనుహేస్టింగ్సు తలచిన విధమును మెకాలే వ్రాతనే బొందుపరచెదను.

He correctly judged that the safest course would be to neglect the sermons and to find the rupees. —Macaulay.

ఇక ఆంగ్లదేశపు పార్లమెంటుసభ యెట్లుప్రవర్తించెనో ఎఱుగవలయు. ఇట్లు గవర్నరుజనరలు ధనమునకై న్యాయమనక - యన్యాయమనక ప్రవర్తించుచుండ ఆంగ్లదేశము కామన్సుసభలో చాలచర్చజరిగియే తీర్మానమామోదింపబడెను. 'హిందూస్థానమధ్యమున మారాజ్యమును విస్తరింపజేయ ప్రయత్నము బ్రిటిషురాజనీతికి ఔదార్యమునకు, ఇచ్ఛకును కేవలవిరుద్ధము.'

[To pursue schemes of conquest and extension of dominion in India are measures repugnant to the wish, honour and policy of the nation].

ఈతీర్మాన మారుసంవత్సరముల తరువాత నిలువలేదు. క్రీ. శ. 1790 లో టిప్పుసుల్తాన్ తిరువాన్కూరు రాజుపై దండెత్తినసమయముజూచి యప్పటిగవర్నరు జనరల్ కార్న్‌వాలీసుదొర టిప్పూయొక్క రాజ్యములో సగమును సంపాదించెను. ఆసమయమున 'రాజనీతి, ఔదార్యము, ఇచ్ఛ' లను గాపాడుటకైన తీర్మానమును దఫ్తరమధ్యమున భద్రముగగట్టి కామన్సు, లార్డ్సుసభలవారు ఈన్యాయయుద్ధమునకై కృతజ్ఞతను జూపిం

---

* "ఐరోపీయుని మనస్సునకు తిరుగుబాటు జరుగుటకు దెలుపబడిన కారణములు చాలనట్లు తోచును."

† "సౌమ్యముగపాలింపుము ద్రవ్య మంపుము. ఇరుగుపొరుగు రాజ్యములవిషయమున న్యాయముగను సరళముగనుప్రవర్తింపుము. ద్రవ్యమంపుము." హేస్టింగుసుదొర డైరెక్టరుల యుపన్యాసముల బెడచెవినిడి ధనముగొనుమార్గము వెదికెను.

చిరి. ఆంగ్లేయులు రాజ్యలోభమున శాంతప్రియులగు రోహిలాలనెట్లు నాశమొనర్చిరో, నందనోద్యానము వంటి అయోధ్య నెట్లు ఎడారిగాజేసిరో, టిప్పూసాహేబు దేశాక్రమణవిషయమున నెట్లవినీతిమెయి బ్రవర్తించెనో ఇట వివరింప వలనుపడదు. కుతూహలముగల చదువరులు టారెన్సుదొర'ఎంపైరు ఇన్ ఏషియా'వంటి పుస్తకమును చదువనగును.

ఇక మహారాష్ట్రుల స్వాతంత్ర్యాపహారకు డగు రెండవబాజీరాయనితో వసయి మొక్కామున నాంగ్లేయులొనర్చిన యొడంబడికయందతనివంశపారంపర్యముగ రాజ్య మేల నంగీకరించిరి. అనతికాలమున మహారాష్ట్ర రాజ్యమంతయు బ్రిటిషువారి వశమయ్యెను. ఈవిషయమునుగురించి టారెన్సుదొర ఇట్లు వ్రాసినాడు.

> " The treaty was to last ' while sun & moon endureth.' The day was soon to come when these eternal vows were to be pooh-poohed as mere dead flowers of oriental rhetoric. But the original of the treaty stands in the handwriting of the Governor-general. Peshwa and Satara have pased away but these words of his will not pass away." Torrens.

ఇట్లాంగ్లేయ గవర్నరుల నిరంకుశచర్యలచే హిందూదేశమధ్యమున బ్రజలలో మిగుల నసమాధానము ప్రబలెను. బ్రిటిషురాజ్య విస్తారకులలో ముఖ్యుడగు డల్హౌసీదొర గవర్నరు జనరలుగ వచ్చెను. అప్పటికి మన దేశమున నింకను స్వదేశసంస్థానములును జహాగీరులును చాల మిగిలియుండెను. బ్రిటిషు రాజ్యమును విస్తరించు తలంపుగల యాగవర్న రూరకుండగలడా? మిగుల బలసంపత్తిగల బ్రిటిషుసామ్రాజ్యము నెదుర్కొనశక్తిగల స్వదేశసంస్థానము లప్పటికెవ్వియును మిగిలియుండలేదు. ఇక నున్నవన్నియు నాంగ్లేయాధిపత్య మంగీకరించినవే. ఆయా సంస్థానాధీశులతో నాయా కాలపు టాంగ్లగవర్నరులు ఒడంబడికలు చేసుకొని యుండిరి. వాటిలో సంస్థానాధీశులకు వంశపారంపర్యముగ నేలు హక్కును ఆంగ్లేయసర్కారుసమ్మతించుటయు ఆసర్కారుకు లోబడి యాసంస్థానములునడచుకొనుటయు ముఖ్యమగు షరతులుగ నుండెను. అట్టి సంస్థానముల సర్కారుకు చేర్చుకొనుట కెట్లు వీలగును? ఒడంబడికలు భగ్నములుగాక తప్పదుకదా? కాని డల్హౌసీదొర యోచించి యోచించి యిట్లభిప్రాయపడెను.

> It is my strong and deliberate opinion that in the exercise of a wise and sound policy the British Govt. is bound not to put aside or neglect such rightful opportunities of acquiring territory or revenue as may, from time to time, present themselves whether they arise from the leapse of subordinate states by the failure of all heirs of every description whatsoever or from the failure of heirs natural when the succession can be sustained only by the sanction of the Govt. being given to the ceremony of adoption according to the Hindu Law."

హిందూదేశమున ఆంగ్లసామ్రాజ్యమునడుమగల చిన్న చిన్న సంస్థానములను స్థిరముచేయుటలో నేయుపయోగమును లేదట. ఎప్పుడైన నుపయోగము కలుగుననునాసయు లేదట. అదిగాక ఆయాసంస్థానములు బ్రిటిషురాజ్యమున చేరుచో నందలి ప్రజలకాంగ్ల రాజ్యపాలనఫలములు దొఱకునట. కావున నేసంస్థానమందైన వారసుదారులు హక్కుదారులు లేక దత్తత కొనబడునో అట్టి సుసమయముల వృథాగాపోనివ్వక ఆంగ్లసర్కారు దత్తతవిధాన మంగీకరింపక ఆ సంస్థానమును బ్రిటిషురాజ్యమునకు గలుపుకొనవలయునట. ఇయ్యది డల్హౌసీ దొరగారి మతము.

ఇయ్యది యాచరణమునకు వచ్చుట తొలుత హిందూరాజ్య రమ కాదిస్థానమగు సతారాసంస్థానవిషయమున. అద్దాని కధిపతిగనుండిన అప్పాసాహేబు మిగుల న్యాయముగ రాజ్యమేలి ప్రజలయున్నతికి ప్రబలముగపాటుపడుచు తండ్రికిమారుగ నెల్లరచే ప్రేమింపబడుచుండినవాడు. ఆంగ్లసర్కారుతో మిగుల సఖ్యముగ మెలగి మన్ననలబడసినవాడు సంతతిలేకమరణసమయమునదత్తుగొన్న బాలుని సతారాకధిపతిగ నంగీకరింపమిచే ఆసంస్థానము బ్రిటిషు రాజ్యమున చేరెను. ఈవార్త మాల్వా రాజపుతానాదేశములలో భయమును ద్వేషమును (dismay & hate) గలుగజేసెను. మాల్కాంగారి స్నేహితుడగు లోదొర ఇట్లు వ్రాసెను. "స్వదేశసంస్థానముల నమ్మకము (Confidence) సతారాయాక్రమణమువలన సడలినది. (The confidence of the native states was shaken)

గ్వాలియర్ నుండి మెక్ఫర్సనుదొర "సింధ్యారాజును, తదితర హిందూదేశప్రభువులును దత్తతగొను హిందూ ధర్మమునకు లోపము కలిగినదని యోచించుచున్నారు." అనివ్రాసెను.

ఇక నాగపూరు సంస్థానవిషయమున నాంగ్లేయాధికారుల ప్రవర్తన మతిదూష్యము. ఆ సంస్థానాధిపతిగూడ పుత్రవిహీనుడై మరణాత్పూర్వము గొన్న దత్తత నిరాకరింపబడెను. అకస్మికముగ రాజనగరు ఆంగ్లసైన్యముచే ముట్టడింపబడెను ! అంతఃపురకాంతలును దాసదాసీజనములును ఖైదీలుగ నెన్నబడిరి !! మహారాణుల యాభరణములు, 10,00,000 పౌనులు వెలచేయునవి హామిల్టన్ కంపెనీవారిచే కలకత్తా బజారున ఏలమువేయబడెను !!! ఇట్టి దుష్కృత్యముల గాంచిన, వినిన, వారిచిత్తవృత్తు లెట్లుండవలయు? ప్రజలయనురాగము రాజ్యాంగమునెడల దూరమగుటకీ గర్హ్యాకృత్యమొకటి చాలదా?

ఇక ఝాన్సీ కథకు వత్తము

ఝాన్సీ శివరామ బావూసాయమున ఆంగ్లసర్కారునకు బుందేలుఖండ ప్రవేశము పిదప యాజమాన్యము దొరకెను. అతనిమనుమడు రామచంద్రరాయడు ఆంగ్లేయుల కత్యుత్తమ సహాయమొనరించెను. అపుడు కదా అతడు మహారాజాది బిరుదుల సంపాదించెను. ఝాన్సీసంస్థానపు రాజభక్తి యెంతటిదిగానుండెనో ఒక ఆంగ్లేయచరిత్రకారుని వినుడు.

'The adoption of the British Govt. by a friendly and little state was truly expressive of that loyalty and faithfulness for which Hindus are always remarkable in the History of Humanity.

డెల్హౌసీదొరకాలమున ఝాన్సీరాజుగనున్న గంగాధరరాయడు సంతానహీనుడై మృతుడగుటకు పూర్వము గొన్న దత్తకుని ఆంగ్లసర్కారుచే తిరస్కరింపబడెను. లక్ష్మీబాయి యొనరించిన నిరుపయోగములగు ప్రయత్నముగురించి హృదయద్రావకమగు వ్యాఖ్యానము 'కెదొర వ్రాసినాడు. ఇతర స్వదేశసంస్థానాధీశులపుడ్డ ట్లభిప్రాయపడిరనువిషయమున నొకఆంగ్లేయచరిత్రకారుని వ్రాతను గమనింపుడు:

' The little Raja of Jhansi had been conspicuous in his loyal attachment and useful service to the British Govt. Its absortion by the suzerain under the hollow pretence of ' lapse ' was a proceeding not only most hateful and offensive in the eyes of all native princes but quite unintelligible to them except, on the supposition of bad faith etc."

స్వదేశసంస్థానములను ఆ ప్రజల హితముకొఱకే చేర్చికొనుటయనిన డెల్హౌసీగారియభిప్రాయమును నొకయాంగ్లేయచరిత్రకారు డిట్లు విమర్శించుచున్నాఁడు:

" Upon the extermination of a native state, the English man takes the place of the sovereign under the name of the commissioner ; three or four of his associates displace as many dozen on the native official aristocracy, while some hundreds of our troop take the place of many thousands that every native chief supports The little court disappears; trade languishes—the capital decays—the people are impoverished—the Englishman flourishes and acts like a sponge drawing up riches from the banks of Ganges and squeezing them down upon the Banks of the Thames."

ఇట్లు స్వధర్మ స్వరాజ్య సుఖదూరు లగుటచే హిందూదేశీయు లాంగ్లసర్కారుపై తిరుగబడిరి. ఈతరుణమున డెల్హౌసీదొర యనంతరము మన దేశమునకు గవర్నరుజనరలుగ వచ్చిన కానింగుదొర డైరెక్టరులనుండి నిరూపమును బడయువేళ నుడివినపల్కులు సాభిప్రాయములు.

"హిందూస్థానముననాపాలనము శాంతముగనుండవలయునని కోరెదను. కాని అచ్చట నిర్మలాకాశ మధ్యమున నేడనో అరచేయివైశాల్యము గల యొక గ్రహమున్నట్టుండియే యాకాశమంతయు ప్రసరించి మమ్ములను నిరంతర దుర్దశకు తెచ్చునేమో యనుటను నేను లక్ష్యమున నిడుకొనవలయును".

డెల్హౌసీదొరయొక్క ప్రతాపఫల మిట్లు పరిణమించునని కానింగుదొర తొలుతనుండియు నూహించెను. కావున ఆంగ్లచరిత్రకారుడగు హంటరుదొర యభిప్రాయ మెంత నిరాధారమో చదువరు లూహింపనగును.

తాత్యాయొక్కయు, నానాసాహెబుయొక్కయు కల్పానలప్రాయముగ వ్యాపించిన సిపాయిల సమరముయొక్కయు చరితమును వేరొకసారి వ్రాయుటకు యత్నించెదను.

మానసబోధము

పండిత ఈ. భాష్యకాచార్యులు గారు

క. చిత్తమ! తత్తరమందకు, మిత్తరుణమునందు మాన మెంతయు నుచితం
బుత్తది లోకం బహహా! బిత్తర వల దింక నీబిభీషికల కిలన్.
ఈకరణి వెఱ్ఱిపోకలఁ బోకుమమ్మ, నీకు సరిగాదు లోకము కాకిమూఁక
ఏకు నెంతయు దీనికి నాఁక లేదు, తేకువనుబొందఁ జిత్తమ! వీఁకగఁడఁగు.

ఉ. ఎచ్చిన గర్వియండ్రు మఱి మెచ్చకయున్నను భీరువండ్రు దా
మెచ్చఁగ వాగ్మియే నితఁడు మేదిని నౌ నధికప్రసంగి యం
డ్రచ్చుగఁ బల్కకున్న నటు లజ్ఞతఁబట్టము గట్టుచుండ్రు నీ
కెచ్చట వాదహో మనమ! యీవిధి వెఱ్ఱిఁబడంగ నేలకో!

సీ. అల్లిబిల్లిగఁ బద్య మల్ల నేర్చిన నేమి, కల్లమాటలు నిండఁ గలయనేర
వాఁకలేక లిఖించు వీఁక నేర్చిన నేమి, యీకవి మహిమంబు నెఱుఁగకుండి
వింపుసొంపుగఁ గూర్ప నెంత నేర్చిన నేమి, గుంపుఁ గూర్పగ నేర్చికొనఁగవైతి
సరిసరియని మెంచి సఖ్యమందిన నేమి, యరిమిత్రభేదంబు నరయవైతి
వినయ వంచనముల రెంటి వీఁక నెఱిఁగి, కపటపటముల రెంటిని గలిగియుండి
సభల దంభంబుఁ బల్కఁగఁ జక్క నెఱిఁగి, యుండవలెను మనమ! యిటు లుండఁజనదు.

ఉ. వేసము వేయనేర్వ నదివేయిఫలంబుల నిచ్చుచుండు మా
ధీశపదాబ్జభక్తి యిల నించుక లేకయుండని మ్మహో!
దాసునిభంగిఁ బుండ్రములఁ దాల్చిన నన్నియుఁ జక్కనౌను వాఁ
డే సుమి పూజనీయుఁడగు నెంతయు బద్ధుఁడు వాఁడె చిత్తమా!

అబ్దుల్ కరిమ్, రిఫ్ఫుల నాయకుడు

రజా ఖాన్ పహలీ, పరిషియా క్రొత్తరాజు

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము

నలువదవ భారతజాతీయ మహాసభ, కాన్పూ

శ్రీయుత సామి వెంకటాచలం శ్రేష్ఠిగారు
ఆంధ్రమహాసభాధ్యక్షుడు, బందరు. చెన్నపురిపురపాలకసంఘాధ్యక్షుడు



ఖద్దరు ప్రదర్శనశాలాభాగము

కావ్యకంఠ గణపతిశాస్త్రిగారు
అస్పృశ్యతానివారణమహాసభాధ్యక్షుడు, బందరు

ఖద్దరు ప్రదర్శనోత్సవప్రారంభమున మహాత్ము డుపన్యసించుట

భారత ప్రభుత్వాదాయము

కోన వేంకటరాయశర్మ గారు, బి. టి. యస్.—వాఙ్మయసమితిమంత్రి

భారతవర్షేతిహాసము మిగులఁ బ్రాచీనమైనది. సాంఘిక మత వ్యవస్థలందును రాజకీయార్థికపరిస్థితులందును భారతదేశ మగ్రస్థాన మధిష్ఠించెను. మనదేశమును సందర్శించిన అన్యదేశీయుల వ్రాఁతలవలనను, మఱి యితరసాధనములవలనను నాఁటి హిందూదేశ సౌభాగ్యమును గనుఁగొనవచ్చును.

దేశచరిత్ర ప్రారంభమగు కాలమునఁ బ్రభుత్వము ప్రజల పోషణపైనను స్వశక్తిపైనను ఆధారపడియుండెనుగాని ప్రభుత్వాదాయము మందగించియుండెను. ఆకాలమున సుంకములపద్ధతి మిగుల సామాన్యముగ నుండెను. క్రీ. పూ. 4 శతాబ్దమునఁ బ్రభుత్వాదాయము మిగుల వృద్ధిఁజెందిన దని బ్రాహ్మణ, బౌద్ధ, మతగ్రంథములలోను జాణక్యుని యర్థశాస్త్రమునందును జెప్పఁబడినది. ఈ యాదాయము అనేకాధారముల మూలమున రాఁబడుచుండెను. ఇంతకు ముందురోజులలోఁ బన్నులు చాల తేలికగ నుండెను. కాని ప్రభుత్వవిధానము మార్పుఁబొందినకొలఁది పన్నులక్రమమును మార్పుఁబొందుచుఁ దుదకు భారము కాఁజొచ్చెను. పూర్వ న్యాయశాస్త్ర నిర్మాతలలో నొకరగు గౌతముఁడు "వ్యవసాయదారులు తమపంటలోఁ బదియవవంతుగాని, యెనిమిదవవంతుగాని, యారవవంతుగాని, రాజునకుఁ బన్నుక్రిందఁ జెల్లింపవలయును." అని చెప్పినాఁడు. హిందూప్రభువులు హిందూ ధర్మశాస్త్రముల ననుసరించియే పన్నులను విధించువారు. కావున ఈ శాస్త్రములను జూచినచో వ్యవసాయదారుల యాదాయమున నెంతభాగము భూమిపన్నుగ గ్రహించుచుండినదియు తేలఁగలదు. భూసారమును బట్టి తరము విధింపఁబడినట్లు కనుపించుచున్నది. సారవంతమైన భూములకు, ఊసరక్షేత్రములకన్న చాల హెచ్చుగఁ బన్నులు విధింపఁబడెడివి. "పశువుల సంఖ్యయందు 50వ భాగమును, బంగారమునందు 50వ భాగమును, వర్తకమున 20వ భాగమును, బండ్లు పుష్పములు, ఓషధులు, తేనె, మాంసము, పచ్చిక, కట్టెలు, వేరులు వీటిమీఁద 60వ భాగమును, బంటలో నారవభాగమునుగాని, యెనిమిదవభాగమునుగాని, పండ్రెండవభాగమునుగాని రాజు గ్రహింపవచ్చును." (గౌతమ ధర్మసూత్రములు: 10, 24—27.) విష్ణుపురాణ కాలమునఁ బన్నుయొక్క రేట్లు చాలహెచ్చుగనుండెనని రెండు శతాబ్దముల క్రితము వ్రాయఁబడినది. ప్రతిపంటయందును మాంసము, పండ్లు, పుష్పములు, మొదలగువానిపై నారవభాగమును; పశువులు, బంగారము, మొదలగువానిపై నూటికి రెండువంతులును; స్థానికముగఁ దయారు కాఁబడిన వస్తువులపై నూటికిఁబదివంతులును; వలసదేశములనుండి దిగుమతికాఁబడిన సరకులపై నూటికైదు వంతులును పన్నువిధింపఁబడియుండెను." (విష్ణుపురాణము (జాలీ సంస్కృత టెక్స్టు బుక్కు), అధ్యాయము 3.) "పశువులసంఖ్యలో నేఁబదియవభాగమును బంగారమునందు నేఁబదియవభాగమును, పంటలో నెనిమిదవ వంతుగాని యారవవంతుగాని, పన్నెండవవంతుగాని, రాజు తీసికొనవచ్చును." అని. (మనుధర్మశాస్త్రము 6, 130). "వృక్షములు తేనె, మాంసము, స్వచ్ఛమగువెన్న, పరిమళద్రవ్యములు, ఓషధులు, మధురమగు నాహారపదార్థములు పుష్పములు, వేరులు, పండ్లు, ఆకులు, తోఁటకూరలు, పచ్చిక, చర్మములు, పేము, మట్టిపాత్రలు, రాతి పనిముట్లుఅన్నియు వీటిపై నారవవంతును పన్నుగ రాజు తీసికొనవచ్చును." (మనుధర్మశాస్త్రము 7, 130–132). మిగుల సామాన్య నిబంధనలందు సుంకముల పద్ధతినిగూర్చి మహాభారతము కడుశ్లాఘ్యముగ వర్ణించుచున్నది. "మంచిగానపైని భూమిపంటయొక్క ఆరవభాగముతోను, నేరస్థులయొద్దనుండి వసూలు చేయఁబడిన అపరాధములతోను, శాస్త్రీయపద్ధతిని దిగుమతికాఁబడిన సరకులపై (వర్తకులకును వాటి సంరక్షణనిమిత్తము విరాళమీయఁబడిన వ్యాపార సంవిధానములకును) విధింపఁబడిన పన్నులతోను, రాజు తనకోశమును నింపును." (మహాభారతము, శాంతిపర్వము, అ. 71, శ్లో. 10). చంద్రగుప్తుని కాలమున గల ఆర్థికవిధానమునుగూర్చి చాణక్యుఁడు విపులముగ వర్ణించియున్నాఁడు. ప్రభుత్వాదాయమునుగూర్చి ప్రత్యేకవివరములను రెంటిని చాణక్యుఁడు చూపుచున్నాఁడు. మొదటివివరమును జూచినచో నేయాధారములవలన నాదాయము వచ్చినదో కాననగును. (1) పెట్టుబడి, (2) దేశవిభాగములు, (3) గనులు, (4) ప్రభుత్వకార్యములు, (5) అడవులు, (6) పచ్చికబీళ్లు, (7) వ్యాపారసంవిధానములు, త్రోవలు అను 7 శీర్షికలక్రింద మొదటివివరము విభాగింపఁబడినది. (అర్థశాస్త్రము, పుస్తకము 2, అధ్యాయము 6.)

స్థానికముగఁ దయారుకాఁబడిన నిర్దిష్టమైన వస్తువులమీఁదఁ బన్నులును, అట్టివేయగు దూదిసరకులు, నూనెలు, క్షారము, మద్యమును, లోహసామగ్రి గిడ్డంగులమీదిపన్నులు, దేవాలయములు, కళానిలయములు, సిటీగేట్లు, మొదలగువానివలన వసూలు చేయఁబడు సుంకములు, జూదములపైని పందెములపైని విధింపఁబడిన అపరాధములు, అని పెట్టుబడివలన వచ్చుఆదాయమునువివరించినాఁడు.(అర్థశాస్త్రము,

పుస్తకము 2) కాఁబట్టియే “క్రయవిక్రయముల రేట్లు, రోడ్డుయొక్క విస్తీర్ణత, ఆకలిఁబుట్టించు పదార్థములకును, ఆహారమునకును అయినఖర్చులు, ఇన్స్యూరుచేయువస్తువులధరలు, మొదలగువాటికి వ్యాపారస్థులయొద్దనుండి సుంకము వసూలుచేయుట రాజుయొక్కధర్మము” అని మనువు చెప్పుచున్నాఁడు. (మను 7, 127). నష్టమును బాటింపక విక్రయించిన వర్తకుల విషయమున విధులు నిర్ణయింపఁబడినవి. (అర్థశాస్త్రము, పుస్తకము 2) శుక్రనీతియందు ఉత్పత్తిధరకు సమముగాగాని, యంతకుఁ తక్కువగాగాని, యెవరు సరకుల నమ్ముచుందురో యట్టివారియొద్దనుండి యేవిధమగు సుంకములనుగాని రాజు తీసికొనగూడదు. అయితే కొనువానియొద్ద నీతఁడు చేరము గావించియున్నట్లయిన రాజు సుంకములను దీసికొనవచ్చును. అని వ్రాయఁబడియున్నది. సుంకములు నూటికిఁ బదివంతులనుండి యిరువదివంతుల వఱకుఁ గలవు. చంద్రగుప్తచక్రవర్తి యాస్థానముననుండిన మెగాస్తనీసను యవనరాయబారి కూడ నీసుంకము నూటికిఁ బదివంతులని చెప్పుచున్నాఁడు. అగ్నిపురాణమున నీసుంకము నూటికిరువదివంతులని చెప్పఁబడినది. ఈసరకు హానికరమగు వ్యాపారపుసరకు అయినయెడల మామూలు సుంకమునకుబదులుగా అపరాధము విధింపఁబడును. అయితే సంఘమునకుఁ బ్రత్యేకోపయోగముగ నుండుటకు గణింపఁబడిన సరకులును, అట్టివిలువఁగల విత్తులును, స్వేచ్ఛగ సుంకము లేకుండఁ జేయఁబడినవి. ఈవిధముగనే దేవపూజాద్రవ్యములును, వివాహ కార్యవస్తువులును, సుంకము లేకుండఁ జేయఁబడినవి. ఆసుంకములు క్రమముగ భారముగనుండి తప్పకుండెను. పంటలప్రదేశమున సరకులయమ్మకము నిషేధింపఁబడినది.(అర్థశాస్త్రము పుస్తకము:2,అధ్యాయము:22).మార్కెటు ప్రదేశములలోఁగాని లేక రోడ్లమీదగాని సుంకములు వసూలుచేయఁబడుచుండెను.(శుక్రనీతి 4, 2). ప్రత్యేకవ్యక్తులవలన సాగుచేయఁబడిన యొక్కొకభూభాగములోని పంట ననుసరించియు,భూమినిబట్టియు,విధింపఁబడిన స్వల్పపన్నులు, పడవలపైఁ జెల్లించు సుంకములు, రోడ్డుసెస్సులు, రాజభూముల పంటతోనిండియున్న దేశభూభాగముల నుండియు నాదాయము వచ్చుచుండెను. ప్రభుత్వమునకు గనుల మూలమున నెక్కుడాదాయము వచ్చుచుండుటవలన గనులే మిగులఁ బ్రాముఖ్యమగు రివిన్యూ ఆధారముగనుండెను. గనులవలన రాఁబడు ఆదాయమును దొమ్మిదివిధములుగ నుండెను. ప్రభుత్వమువారి యధీనముననున్న గనుల రాఁబడి ప్రత్యేకవ్యక్తుల యధీనముననున్న గనుల రాబడియందొక భాగము, అమూల్యములగు లోహముయొక్కయు, లేక సామాన్యఖనిజములయొక్కయుఁ బంట అని వివరింపఁబడెను. (అర్థశాస్త్రము, పుస్తకము 2, అధ్యాయము 12).

ప్రభుత్వకార్యములవలన ఫలితములు:—వృక్షములు, పండ్లు, పబ్లికు తోఁటలలోఁ బెరుగు కూరగాయలు, జాలరీవృత్తుల ప్రతిఫలము మొదలగునవి. వేఁట మూలమునను, ఏనుఁగులు మొదలగు నితరజంతువుల అమ్మకము మూలమునను, ఫారెస్టుభూముల యొడంబడికవలన అడవి పన్ను వసూలగును. బంజరు భూములలోఁ బసులను మేపుచున్నందులకుఁ బ్రభుత్వమువారికిఁ జెల్లింపఁబడు సుంకములతోఁగూడి పచ్చికబీళ్లవలన రాఁబడియు, బాటలపైఁ జెల్లింపఁబడు సుంకములును, ప్రభుత్వాదాయమునకు మిగుల నుపయోగముగనుండెను. చాణక్యునివలన లభ్యమైన మఱియొక రివిన్యూ విభాగముకూడ ముఖ్యమైయున్నది. ఈవిభాగమును గొలదిపాటి మార్పులతో నూతనవిధానమునఁ బెట్టవచ్చును. ఈవిభజన ననుసరించి ప్రభుత్వాదాయము RevenueTax యనియు, Non-Revenue Tax యనియు,రెండువిధములుగ నున్నది. మొదటిదానిక్రింద నిర్ణయమైన పన్నులు (పిండకర), పంటలో నారవభాగము (షడ్భాగ) సైన్యముకయి, పనిపాటలసప్లయి (సేనాభక్త), మతసుంకములు (బలి), తాబేదారుల కానుకలు (కర), అస్వాభావికకారుణ్యములు (ఉత్సంగ), కప్పములు (పార్శ్వ), ప్రతిఫలములు (పారిహీనిక), బహుమతులు (ఔపాయనిక), మరియుఁ బ్రజాభవనములబాడుగలు (కౌస్తేయక), గలవు. రెండవదానిక్రింద (1) సారవంతమైన భూములపంట, (2) గింజల యమ్మకమువలన వచ్చుద్రవ్యము, (3) భైక్షుక వృత్తివలన వచ్చు గింజలు, (4) వర్తక వ్యాపారముల కగత్యమగు ధాన్యము, (5) పెట్టుబడిమీఁద వడ్డీ, (6) ప్రభుత్వమువారి యధీనముననున్న చేతిపనుల లాభములు మొదలగునవి గలవు. ఇవిగాక వారసు లేకుండుటవలన సర్కారుకుఁ జెందినసొత్తులు, అపరాధములు, జప్తులు, రాఁబడిపైకొలది యాదాయము, తిరుగుబాటుచేయువారియాస్తులనష్టములు గలవు. (అర్థశాస్త్రము, పుస్తకము 2, అధ్యాయము 15) ఆదాయమునకుఁ గల వివిధాధారములనుగూర్చి శుక్రనీతియందలి రెండవయధ్యాయము 335వ శ్లోకమునఁ జెప్పబడినది. ధనరూపమునగాని, వస్తురూపమునగాని, లేక కొంతధనరూపమును, కొంతవస్తురూపముగను, బన్నులు చెల్లింపఁబడుచున్నవి. కౌటిల్యుఁడు రొక్కపూర్వకముగ వసూలుచేయఁబడు పన్నులను గూర్చి చక్కఁగా వెలిఁబుచ్చుచున్నాఁడు. శూద్రులు, కర్మకరులు, ఇంక నితరులు అనఁగా కాయకష్టముచేత జీవించువారు (కర్మజీవనులు) మాసమునకొకదినము పన్నులకుఁ బ్రత్యామ్నాయముగా వారుచేయఁగలపనిని ప్రభుత్వమున కుచితముగఁ జేయుదురు. (విష్ణుపురాణము, (జాలీ సంస్కృత పతనీయగ్రంథము) అధ్యాయము 3). “శిల్పులును, బనివాండ్రును, జేతిపనులతో బ్రదుకు శూద్రులవలెఁ బ్రతినెల ఒకరోజు ప్రభుత్వమునకయి పనిని రాజు చేయింపవచ్చును.” (7, 138). అని మనువు చెప్పుచున్నాఁడు. కాని యేపనివాఁడుగాని నిర్బంధింపఁబడియుండలేదు. మెగాస్తనీసను యవనరాయబారి భారతదేశైశ్వర్యమును, ఔన్నత్యమును గర్ణపేయముగ వర్ణించియున్నాఁడు “హిందూదేశమున దాస్యమనునది లేదు. స్త్రీలపాతివ్రత్యమును, బురుషులధైర్యశౌర్యములును బ్రశంసనీయములు. పరాక్రమమునందు భారతీయులితర ఆసియాదేశీయులకన్న మిన్నగ నుండిరి. వారికవాటములకుఁ దాళములక్కఱలేదు. అనృతమాడువారు మందునకైన లేకుండిరి. భారతీయు

ల్లరును కుశాగ్రబుద్ధులును, నిపుణులును నైయుండిరి. వారెన్నఁడును వ్యాజ్యములలో దిగక స్వదేశరాజులక్రింద శాంతముగ నుండిరి. మనుధర్మశాస్త్రమునఁ జెప్పఁబడినట్లుగనే పరిపాలనము సాగింపఁబడుచుండెను. గ్రామకట్టుబాట్లు బాగుండెను. ప్రతిగ్రామమును ప్రజాస్వామ్యము (Republic) ననుభవించుచున్నట్లుండెను." హుయానుత్సాంగు అనువాఁడు ఇట్లు చెప్పుచున్నాఁడు. "కుటుంబములు రిజిష్టర్లమీఁదఁ జేర్పఁబడియుండలేదు. ప్రజలు అస్వాభావిక కార్యములకు వశమైయుండలేదు." (బౌద్ధవ్రాఁతలు, పుస్తకము 2). పనివాండ్రు సంతోషముతోఁ దమకు నిర్ణయించిన పనిని జేయువారే! వారుచేయుపనికి నిష్కర్షముగఁ బ్రతిఫలముకూడ నుండెడిది." (బౌద్ధవ్రాఁతలు, పుస్తకము 2). భూమికిఁ జెల్లింపవలసిన పన్నులను బ్రాహ్మణులకు లేకుండఁజేసి వారి మతసంబంధకృత్యముల మూలమునఁ బ్రభుత్వమునకుఁ బన్నులను జెల్లించునట్లు లేర్పాటు గావించిరి. ఈయేర్పాటు బాగుగఁ జనుపుకొనిన బ్రాహ్మణులకే కావున వారు దిగువవారికిఁ బన్నులను జెల్లించుట విధియై యుండెను. స్త్రీలు, అప్రాప్త వ్యవహార దశయందున్నవారు (మైనర్లు), విద్యార్థులు, బధిరపంగ్వంధులు, వ్యాధిగ్రస్తులు, అలభ్యమగునాస్తిని యెవరినిమిత్త మార్జించిరో యట్టివారును. బన్నులను జెల్లింప నక్కఱలేకుండ వినాయింపఁబడిరి. (ఆపస్తంబ సూత్రములు, 2, 10,26,14–17). వసిష్ఠ విష్ణుపురాణములును మనుస్మృతియు నిట్లే యభిప్రాయముల నొసంగినవి. కౌటిల్యుఁడును ఇదేరీతిని అభిప్రాయ మిచ్చుచున్నాఁడు. ఆర్థికబలము హెచ్చుగ నున్న కాలమునఁ బ్రభువు శాస్త్రవిధి ననుసరించికాక యితరవిధములుగఁ దనకు న్యాయమని తోఁచినట్లుగ ద్రవ్యసమీకరణమునకుఁ దలపెట్టియుండెను. పంటలో నాలుగవవంతుగాని, లేకమూడవవంతుగాని ఇతర వాటిపై నూటి కింతయని నిర్ణయింపఁబడు గొప్పసంఖ్యనుగాని, రాజు అడుగవచ్చును. ప్రభుత్వోద్యోగులుగూడ ప్రభుత్వకోశము నింపుటకుఁగాను బ్రజలను, బైరులను వేయుటకయి నిర్బంధింపవచ్చును. ఆపద్ధతి వలయునంత ద్రవ్యము సమకూర్చుటకుఁ బనికి రాకపోయెను. పన్నులు మొదలగునవి వసూలుచేయు గొప్పయుద్యోగస్థుఁడు (Collector-General) ప్రభుత్వావసరములకయి ప్రజలను అడుగువాఁడు వదాన్యుల విరాళములును, గౌరవచిహ్నములగు దుస్తులును, అలంకారములును, హెచ్చుగ నుండెను. మతసంస్థలుగూడ State Fundsకుఁ దోడ్పడ నిర్బంధింపఁబడుచుండెను. ఆర్థిక దురవస్థలయందును నితరవిధములగు పెక్కువిషయములలోను, ఉపాయములందును, నిర్బంధింపఁబడుచుండెను. ఇది వారికిఁ గంటకప్రాయముగ నుండకుండెను. "ఈనిర్బంధించుటయైనను నొకపర్యాయమేకాని యంతకుమించికాదు" అని చాణక్యుఁడు తెలుపుచున్నాఁడు. "మన్యరకము భూములను సాగుచేయువారిని లేక సామాన్యరకము భూములను సాగుచేయువారిని గోటలను గట్టుటయందేమి, వ్యవసాయకార్యములయందేమి, వ్యాపారసంవిధానమందేమి, ఊసరక్షేత్రములలోఁ గాపురము నేర్పఱచుకొని యాభూములను ఆక్రమించుటయందేమి, గనులలోఁ బనిచేయుటయందేమి, అడవులఁ గాపాడుటయందేమి, ప్రభుత్వమునకు గొప్పసహాయముచేయువారిని బ్రభుత్వోద్యోగులు నిర్బంధింపకుండెను." అని కౌటిల్యుఁడు చెప్పుచున్నాఁడు. (పుస్తకము 5, అధ్యాయము 2); (శుక్రనీతి, 4–2, 10). పూర్వమే రాజుగాని దుర్వినీతుఁడయి, తనప్రజలను బాధించినయెడలఁ బ్రజలాతనిపైఁ దిరుగబడి యాతని ప్రభుత్వమును నాశముచేయువారు. ఈభీతివలననైనను బూర్వము రాజులు పన్నులను వసూలుచేయుటయందేమి, పరిపాలనా విషయమందేమి, సరళతఁ దాల్చియుండిరి. మొగలాయి ప్రభుత్వమున భూమిపన్నుక్రింద రొక్కమే కాకుండ పంటలో నొక భాగము తీసికొనబడుటవలనఁ బ్రజలకు ధరల హెచ్చుతగ్గులవలనఁగాని క్షామసమయమునఁ జెల్లింపవలసిన రొక్కపూర్వక మగు పన్ను చెల్లించుటవలనఁగాని బాధ లేకుండెను. ఆనాఁటి ప్రభువులు సారళ్యముఁ దాల్చియుండుటవలనఁ బ్రజలు తమకు విధింపఁబడిన పన్నులను బూర్ణముగఁ జెల్లింపకుండినను బాధగాని, హానిగాని, లేకుండెను. ప్రభుత్వాదాయము లన్నింటియందును భూమిశిస్తు మిగుల ప్రాముఖ్యమై యుండెను. ఏవిధముననైననేమి భూమిఖామందుగ రాజెన్నఁడును బరిగణింపఁబడలేదు. అతఁడెప్పుడును ప్రజల భూములహక్కును దనదని భావించిగాని, వాదించిగాని, యుండలేదు. అతని దృక్పథము పంటలోఁ దనకు రావలసిన భాగమునందే నిలిచియుండెను. అతఁడు రాజ్యమునకును తద్ద్వారా ప్రజలకును జేయునట్టి సేవకుఁగాను వేతనముంబలె పంటలో (రాజుకు) నిర్ణయింపఁబడిన భాగమును బరిగణింపఁబడెను." (బోధాయనునిధర్మసూత్రము, అధ్యాయము 7).

"ప్రజలపైఁ బన్నులు తేలికగ నున్నవి. రాజుకుఁ బ్రజలుసేయు సేవ బహుస్వల్పము. ప్రతివాఁడును దనవస్తువులను జాగ్రతగ నుంచుకొనును. రాజుభూములను సాగుచేయువారు పంటలో నారవభాగము పన్నుక్రిందఁ జెల్లించుచుందురు. వర్తకముచేయువారు వ్యాపారములను సాగించుటకయి వచ్చుచుఁ బోవుచుందురు. రేవుస్థలములయొద్దను, రాచబాటల ఘాటీలయొద్దను, వారు స్వల్పముగ సుంకములను జెల్లింపవలెను. రాజ్యాంగ నిర్మాణములలోను, సంస్థలలోను, అవసరమువచ్చినప్పు డందఱును దోడ్పడుట విధ్యుక్తమై యుండెను. ఈవిధముగఁ దోడ్పడినయెడలఁ దగిన ప్రతిఫలము పొందుచురు." అని విదేశరాయబారియగు హ్యూయాన్త్సాంగు వ్రాసెను. సుంకమును విధించుటయందున్న ఆదర్శములు సక్రమములును, దృఢములును నైయున్నవి. ఆధునికరాజనీతిశాస్త్రవ్యాపనకుఁ గొలఁది సామర్థ్యమును ద్యాగమును, మాత్రమే యని ప్రాచీనార్థికశాస్త్రజ్ఞుల యుద్దేశములు. "రాజు పన్నులను వసూలుచేయుటయందు ఆత్రోవనే యనుసరింపవలెను. రాజుయొక్క పరిస్థితులు వాంఛాబంధనమున, ఆశాబంధనమున, నడ్డుదగిలి యుండకూడదు." అని మహాభారతము చెప్పుచున్నది. (శాంతిపర్వము, అ. 71, శ్లో. 18). ప్రథమధర్మశాస్త్రజ్ఞుఁ డగు వసిష్ఠుఁడు ఇట్లనుచున్నాఁడు "రాజు తనరాష్ట్రప్రజలనుండి స్వోపయో

గమునకయి వారియాస్తిని దీసికొనఁగూడదు." (వసిష్ఠధర్మసూత్రములు,10-14). ఇంకను "ధర్మశాస్త్రము ననుసరించి పరిపాలనముఁజేయు రాజు ప్రజలద్రవ్యమునందు ఆరవవంతు పుచ్చుకొనవచ్చును." అని వసిష్ఠుఁడు చెప్పుచున్నాఁడు. (వసిష్ఠ. 1, 42) "అత్యాశతోను అన్యాయబుద్ధితోను, నీకోశమును నింపుటకుఁ గోరవలదు." అని మహాభారతములో రాజునకు హితోపదేశము చేయఁబడినది. నిర్బంధమున వసూలుచేయ సంకల్పించిన రాజుయొక్క యుద్దేశమునకు భిన్నముగా నిట్టి గొప్పగ్రంథమున రాజునకు బుద్ధిసెప్పఁబడినది. "అవివేకముతో శాస్త్రవిధి నతిక్రమించి పన్నులను వసూలుచేయుటకయి తనపరిపాలనలోని ప్రజలను బాధించు లుబ్ధుఁడగు ప్రభువు తన నాశమును దానే తెచ్చుకొనును." 'ధర్మ్యం శుల్కం అవహారయేత్' (అపస్తంబ సూత్రములు 2, 10, 26, 9). ఈక్రిందివాక్యములలో మూఢులగు రివిన్యూ అధికారుల ప్రవర్తనమునుగూర్చి కౌటిల్యుఁడు విమర్శించెను. "ఎప్పుడొక యధికారి మామూలు రివిన్యూమొత్తమును ద్విగుణముగ ననుభవించునో అట్టియధికారి ప్రజలజీవరక్తమును బీల్చుచున్నాఁడన్నమాట! అట్టి యధికారిని రాజు పదచ్యుతు నొనర్పవచ్చును." ఇవియే ఆదర్శములు. న్యాయబుద్ధి కలిగి తెలివితో బన్నులను వసూలుచేయుటయందు దోడ్పడినవారు పెక్కుమంది యుండిరి. ప్రజలను దోఁచుకొనుటవలన ప్రభువుయొక్కకోశమును నింపుటకుఁ బ్రేరేపించువారును నుండిరి. బలహీనరాజ్యములలోని ప్రభుత్వోద్యోగులు ప్రజలయొక్కయు, ప్రభుత్వముయొక్కయు ఖర్చువలన ద్రవ్యవంతు లగుచుండిరి. ప్రజాశ్రేయము ప్రజలపన్నులందు లీనమైయుండెను. భారతదేశ మహాకవులలో సుప్రసిద్ధుఁడగు కాళిదాసమహాకవి "సూర్యుఁడు భూమిపైని చెమ్మనెట్లు తనకిరణములద్వారా గ్రహించి మఱల వేయిరెట్లుగ నిచ్చుచున్నాఁడో, యట్లే రాజు ప్రజలశ్రేయస్సు నిమిత్తము వ్యయపఱచుటకయి పన్నులను వసూలుచేయుచుండును." అని చెప్పుచున్నాఁడు. "ప్రజానామేవ భూత్యర్థం స తాభ్యో బలిమగ్రహీత్; సహస్రగుణముత్స్రష్టు మాదత్తేహి రసం రవిః." (రఘువంశము.)

కౌటిల్యుఁడు ప్రభుత్వవ్యయమును ఈక్రిందివిధముగ వివరించియున్నాఁడు. యాగములు, పూర్వికుల యారాధన, దానము, రాజుగారి స్వరక్షఖర్చులు; రాజభవనవ్యయము; సివిల్ శాఖల ఖర్చులు, విదేశాంగకార్యముల పోషణకు సంబంధించిన ఖర్చులు, సైనికఖర్చులు, సైన్యసప్లయిఖర్చులు, ప్రభుత్వ కార్యముల ఖర్చులు, అడవుల సంరక్షణఖర్చులు, అని. (పుస్తకము 2, అధ్యాయము 6). ఈక్రింద వివరింపఁబడు ఆరు పరిపాలనా కార్యముల కొఱకుఁ ప్రభుత్వాదాయమునందలి యర్ధభాగము ఖర్చుపెట్టునట్లు శుక్రనీతివలనఁ గనుపించుచున్నది. (1) పెద్దవారిజీతములకు 1/12 భాగమును, (2) సైన్యమునకు 3/12 భాగమును, (3) ధర్మములకు 1/24 భాగమును, (4) ప్రజోపయోగ కార్యములకు వ్యయపఱుపఁబడిన బాపతు 1/24 భాగమును, (5) అధికారుల వేతనములకు 1/24 భాగమును, రాజుయొక్కయు, రాజగృహముయొక్కయు స్వంతఖర్చులకు 1/24 భాగమును, ఖర్చుపఱచి నట్లు తెలియుచున్నది. (శుక్రనీతి, అధ్యాయము 1, శ్లో. 316, 317). ప్రభుత్వకోశమునందు 24 సంవత్సరములవఱకు రాజ్యాంగపనులు నెఱవేర్చుటకుఁ జాలినంత ద్రవ్య ముండెడివని శుక్రనీతియందుఁ జెప్పఁబడినది. (శుక్రనీతి, 4. 2, 13).

ప్రభుత్వాదాయలాభము ముఖ్యవిషయముగఁ బరిగణింపఁబడెను. కౌటిల్యుఁడు చెప్పినప్రకారము "వారసత్వమువలనఁగాని, లేక స్వార్జితమువలనఁగాని న్యాయముగ సంపాదింపఁబడిన బంగారము, వెండి, ముత్యములు, అనేకరకములరత్నములు మున్నగువాటితో నింపబడిన చక్కని కోశముండె" నని తెలియుచున్నది. (పుస్తకము 2, అధ్యాయము, 1). ఈవిషయమునఁ గౌటిల్యుని యభిప్రాయము లతిగూఢముగను, ద్వైవిధ్యముగను నున్నవి. ప్రజాశ్రేయము, పుణ్యకార్యములకయి అధికారుల సన్మానములు, తస్కరుల దండనము, ప్రభుత్వోద్యోగులలోని లంచగొండితనమును నాటంకపెట్టుట, సస్యవిస్తరణము, వర్తక వ్యాపారములలాభము, విపత్తులనుండియుఁ గష్టముల నుండియు, విముక్తి, విమోచనము లేనిపన్నులు, సువర్ణరూపమున రశీదు; ఇవియన్నియుఁ గోశము నింపుటకు భద్రముగ నున్నవి.

ప్రభుత్వాదాయ శాఖానిర్వహణము సమాహర్త సన్నిధాత యను నిర్వురు స్థిరమైన యుద్యోగుల కైవసమైయుండెను. వీరినే ఆంగ్లమున Collector-General అనియు, Treasurer General అనియుఁ బిలుతురు. సమాహర్త Collector-General, యనునాతఁడు పన్నుల వసూళ్లను జూచుచుండెను. సన్నిధాత (Treasurer-General, యనునాతఁడు ఆదాయములను జాగ్రతగఁ జూచుచుండెను. ఈతఁడు ప్రజలు సక్రమముగఁ జెల్లించుచున్నారా లేదా యనువిషయమున నతిజాగరూకత వహించుచుండెను. సమాహర్తా Collector-General యనునాతఁడు పన్ను వసూళ్లకొఱకు దేశమును బెక్కుజిల్లాలుగ విభజించి పనిచేయుచుండెను. (1) పన్నులీయ నక్కఱలేదని మినహాయింపఁబడిన వారిననుసరించి, (2) పన్నులకు బదులుగ దేశసంరక్షణకయి సిపాయీలను చేకూర్చుట, (3) వారిపన్నులను బంగారునాణెముల రూపముగఁ జెల్లించుట, (4) ధాన్యరూపమునను, వస్తురూపమునను బన్నులను జెల్లించుట, అనఁగా గింజలు, పశువులు, అపక్వపదార్థములు, పాలు, పెరుగు మొదలగునవి, (5) ఉచితముగఁ బరిశ్రమచేసి ప్రభుత్వమున కామూలమునఁ దోడ్పడుట, అనిగ్రామములను విభాగించిరి: (అర్థశాస్త్రము, పుస్తకము 2, అధ్యాయము 7.) రాజ్యాంగనిధులను బరిశీలించువాఁడగు సన్నిధాత (Treasurer-General) సరియగు నాదాయవ్యయ నిరూపణపట్టికలను దయారుచేయఁగల శక్తిఁగలిగియుండెను. ప్రభువులు ప్రజలసొత్తునుగోరక వారి శ్రేయమునే మదినెంచి యేలుచుండిరి. అశోకుఁడు ప్రజోపయోగమునకయి మార్గములప్రక్క చెట్లనువేయించి, క్రోశమునకు రెండువంతున బావులఁ ద్రవ్వించి

సత్తరువులఁ గట్టించి, వ్యాధిగ్రస్తులగు మనుష్యులకును, పశువులకును నుపయోగించునట్లు ఉచితచికిత్సాలయముల నేర్పఱిచి, రసాలసాలములతోఁగూడిన తోఁటలను వేయించి, ప్రజలయైహికాముష్మికజీవనమును సమస్తవిధముల బాగొనర్చెను. హర్షునియనంతర మార్యావర్తము చిన్నచిన్న ముక్కలక్రిందఁ జీలిపోయెను. ఇట్టిస్థితియందయినను బ్రజలయార్థిక జీవనౌన్నత్యము సంతృప్తికరముగనే యున్నదనవచ్చును. పారిశ్రామిక, వ్యావసాయికాది విషయములందుఁ బ్రజలు ధనవంతులు కాఁజొచ్చిరి. చక్రవర్తులు మారినను, సంగరరంగంబుల రక్తవాహినులు స్రవించి వ్యాకులపెట్టినను, ఆర్థికముగఁ బ్రజలు పరితపింపకుండిరి. ప్రజ లిట్టిస్థితియం దుండుటచేతనే యీ సంక్లిష్టసమయమున సైతము దేశాభివృద్ధి జరిగెను.

కావున నే దేశమందైనను బ్రజలయార్థిక సంపత్తి పరిపాలనాపద్ధతినిబట్టి యుండును. ప్రభువుప్రజాభిప్రాయమునుబట్టి ప్రజాశ్రేయోభివృద్ధులనే మనసునందుంచి పరిపాలనముచేసినయెడల ప్రజలు సమస్త భోగభాగ్యముల విలసిల్లుదురు. ప్రజలనుండి వసూలుచేయు ద్రవ్యము తత్ప్రజల యభివృద్ధికయ్యె శ్రేయస్సునిమిత్తమే ఖర్చుపెట్టుట ప్రభువుయొక్క ధర్మము. ఒక దేశమున వసూలుచేసిన ద్రవ్యము నన్యదేశప్రజలయభ్యుదయమునకయి వ్యయపఱచుట ధర్మముకాదు. ఈవిషయమును గుఱితించియే రాజనీతి విశారదు లనేకులు "ప్రజాప్రాతినిధ్యములేనిదే పన్నులు వసూలుచేయరాద"నిచెప్పిరి. ("No taxation-without representation")అని ఆంగ్లసూత్రము.

ఉపాధ్యాయవృత్తి

పంగనామముల రామచంద్రరావు గారు

వింత మనుమాట లేక రుచిమించు పసిండి పసందు చందువా
రతనపుమేడలం గొనఁగ రైతుల-పేదల-ద్రవ్య మూడ్చఁగా
మతి జనియింప వీలుపడు మాటలు కోటలు దాటఁ జేయుచున్
బ్రతు కొకవింతగా నడపఁ జాల్పడు "ప్లీడరు" వృత్తి యెంతయున్.

అతిధనార్జనమద్యపానాభిరతిని, నోడ లెఱుంగక దైవంబు నుజ్జగించి
చెలఁగువ్యక్తిత్వ హీరంబు చిదిపి కోరి, పాడుత్రోవలఁ బడవచ్చు వైద్యవృత్తి.

వందల్ వేలు గ్రహింపవచ్చును వెసన్ వాణిజ్యవృత్తిక్రియా
స్పందుల్ దెల్లదొరల్ వలెన్ మెలఁగు దేశస్వాములం బట్టిని
స్సందేహం బివి మూఁడువృత్తులను భాస్వజ్జ్వాలికల్ రేఁగ లో
కాందోళాన్నఘటంబు ప్రక్కనను బాయమ్యెన్ విశేషంబుగన్.

ఈవృత్తిత్రయమందు సాధుగుణులై హేమార్జనాసక్తిచేఁ
ద్రోవల్ వన్నక వేనవేలు భగవంతుం డిచ్చు నద్దానితోఁ
గావింపందగి జీవనంబు నకలంకత్వంబునన్ మించు ప్ర
జ్ఞావంతుల్ గల రెందఱేనియుఁ బ్రశంసాపాత్ర కీర్తి స్థిరుల్.

కల వన్యంబులు వృత్తులెన్నియొ యసత్కర్ముండు నింద్యంపుఁద్రో
వల సన్మార్గుఁడు ధర్మనిష్ఠ మెయిఁ బోవన్వచ్చు నన్నింట ను

జ్వల దీపం బమలంబెకాని పయి నాచ్ఛాదంబులం బట్టి ని
ర్మలతానిర్మలతల్ గనంబడు దురారాధ్యంబుగా దెద్దియున్.

భరతమాతృపదాబ్జసేవనము విడువ, వృత్తులందు నుపాధ్యాయ వృత్తి లెస్స
ఖలుని కెందైన మార్గముల్ గలవు కాని, యందు నవకాశ మతనికే నంత లేదు.
అసదుపాయంబు లంతగా నందుఁ జొరవు, భరతమాతకుఁబుట్టిన పడుచులఁ గొని
భావికాలోపయోగ్య సత్పౌరగణము, నరసి నిర్మించుపని యుపాధ్యాయవృత్తి.

కవనము చిత్రలేఖనము గానము నాఁదగు మూఁటితోఁ గళా
ప్రవిమలధర్మమౌ గురుపరంపర వృత్తినిగూడ మేళవిం
పవలయుఁ బైవిలాసములు మాత్ర గ్రహించినఁగాదు దానిలోఁ
దవిలి కళాస్పర్ధన్ దనియఁద్రావినవాఁడు గురూత్తముం డిలన్.

లోకజ్ఞాన విహీనబాలకులపై లోపంబు వాటించి చి
త్తాకర్షం బొనరింప నోటువడి తా నంతం గశం బూని నా
నాకాఠిన్యము లూని బోధనకళాజ్ఞానంబు లేకుండ వి
ద్యాకుక్షింభరియౌ కసాయికి నుపాధ్యాయత్వ మెట్లబ్బెడిన్.

అరయ విద్యార్థిపసితన మాత్మకోప, విరతికూలంకషంబగు విపులశాంత
రసము దులఁదూఁగినంగాని పొసఁగ దెపుడు, నాశయపవిత్రమగు నుపాధ్యాయపదము.
పదియుమూఁ డెన్మిదికి మధ్యవయసుఁజూచి, మాట వినమికి దండింప మానరాదు
ప్రేమపేశల కాఠిన్యరీతివలయుఁ, బసిఁడిఁ బోగరుపని గురువర్య వృత్తి.

తగ నాధ్యాత్మిక భావమందిర బహిర్ద్వారంబు కోపాంకురా
పగమంబట్టి పరిశ్రమంబునకుఁ ద్రోవల్ సూపు నీవృత్తి యెం
తగ నోర్పుండిన నింకఁగావలయు విద్యార్థిప్రబోధంబు ప
ట్ల గురుం డీశ్వర బుద్ధిసాధకుఁడు చేష్టల్ లోకకల్యాణముల్.

ప్రథమగణ్యము దేశసేవాప్రసక్తి, వెనుకఁ దేవచ్చు నీవృత్తిఘనతయందుఁ
గాని కడు పాఁకటిని నార్పఁ గడఁగదింత, ఆనువాయితి గురువృత్తికన్న బాధ.

సంపూర్ణము

శాసనోల్లంఘనము

వల్లూరి సూర్యనారాయణరావు గారు

గత మాసములో మచిలీపట్టణమందు జరిగిన ఆంధ్ర రాష్ట్రసభలో శాసనోల్లంఘనమునుగూర్చి చేసిన తీర్మానమును కొందరు రాజకీయపరిజ్ఞాతలు, కొన్ని వార్తాపత్రికాసంపాదకులు ఖండించుచున్నారు. వారు చేసిన యాక్షేపములను విశదీకరించుచు, వానికి నాకు తోచిన సమాధానములను వ్రాయుచున్నాను.

I. ఆక్షేపము. శాసనోల్లంఘనవిధానము రాజకీయవిప్లవమునకు దారిజూపి దౌర్జన్యములను పురికొలుపుచు అరాజకత్వమును ప్రవేశపెట్టి నిరపరాధులకు కూడ బాధలను కలిగించును.

సమాధానము. నిబంధనానుకూల పద్ధతులమీద రాజకీయవిప్లవములను కలిగించగలిగినయెడల యెవరికిని యెట్టి ఆక్షేపణయు నుండకూడదు. ప్రకృతిలో సాధారణముగా విప్లవములు తటస్థించుచున్నట్లే సాంఘిక రాజకీయ పరిణామములోకూడజరుగుచుండును. కాని యివి దౌర్జన్యరాహిత్యముగ జరుగునా, జరుగవా యను విషయమునే మనము ఆలోచించవలెను. ఒకానొకప్పుడు యీవిధమైన ఆచరణలో కొందరు దౌర్జన్యములో దిగినయెడల వారిని ప్రభుత్వమువారికి పట్టియిచ్చుటనాయకులవిధి. అహింసాసూత్రమును రాజకీయవిషయములందు ఆచరణలో పెట్టగలనాయకుడు చౌరీచౌరాలో తనయనుచరులే హత్యలు కావించిరని తాను బార్డోలితాలూకాలో ప్రవేశపెట్టదలచిన శాసనోల్లంఘనవిధానమును ఆపివేసి ఆ హత్యలకు కూడ తానే జవాబుదారీ వహించి కారాగృహము ప్రవేశించెను. ఇంత పెద్దదేశములో యెక్కడనో ఒకానొకచోట దౌర్జన్యము జరిగినను తనవిధానమును విరమించకపోయి యుండును. కాని తన యనుచరులే దౌర్జన్యమునకు ధిగినపుడు ఆయనకు నిస్పృహత్వము జనించెను. ఈయనకంటె ఒకక్రిందిమెట్టులో నుండి యీ విధానము సమర్థతతో నడిపించగల నాయకు డుండినయెడల, తాను నిర్దోషి ననియు, తనవిధానమున కపకీర్తితెచ్చిన తన యనుచరులనే శిక్షింపవలె ననియు వాదించి యుండును. మహాత్మ గాంధిగారు అట్లు చేయలేదనియే కొందరు ఆయనయందు నింద మోపుచున్నారు. కాని అట్లు చేసినయెడల, ఆయన మహాత్ముడే కాకపోవును. అహింసాధర్మమును అంతజాగ్రతగ రక్షించుటకు పూనుకొనుటచేతనే, ఆయనకు ప్రజావశీకరణశక్తియు, ప్రపంచ మంతయు మారుమ్రోగునట్టి పేరుప్రతిష్ఠలును వచ్చినవి. ఈయన జీవితకాలములోనే యెప్పటికైనను ఒక తాలూకాలోనైనను, యీయన నాయకత్వముక్రింద యీ శాసనోల్లంఘనవిధానము ప్రవేశపెట్టబడు నని నా యభిప్రాయము. అక్కడ జరుగు పాలిత పరిపాలకుల సంఘట్టనములు, అమానుషచర్యలు చూచి సహించి తక్కిన భారతదేశమంతయు నెమ్మదికి భంగము లేకుండ నుండుటయే ప్రధానమైన విషయము.

II. ఆ. ప్రస్తుత పరిస్థితులనుబట్టి యీవిధానము జయప్రదముగను, నెమ్మదిగను సాగనేరదు. రాజ్యపరిపాలన సవ్యముగ తొట్రుపాట్లు లేకుండ జరుగుచున్నపుడును, స్వరాజ్యవాదులలోనే భేదములు గలిగి శాసనసభలకు పోవువారిలో రెస్పాన్సివు కో-ఆపరేషన్ అను తిలకుమహారాజుగారి శబ్దములకు అనేకార్థములు చెప్పుకొనుచు, మంత్రిపదవుల నంగీకరించు యీ కాలములో,

శాసనోల్లంఘనవిధానములో ప్రవేశించుటకు గాని దాని నామోదించుటకు గాని, ప్రజలలో దగినంత యుత్సాహము, కార్యదీక్షయు జనింపవు.

స. శాసనసభలలోనకు పోవువారు కొద్దిమంది. వీరిలో బహుమంది, స్వార్థపరులు, పేరుప్రతిష్ఠలను సంపాదించుకొన దలచినవా రగుటచే, శాసనసభల బయట నున్నను, శాసనోల్లంఘనాందోళనలో పాల్గొన వెఱతురు. ప్రతిరాష్ట్రములోను మహాత్ముని నిర్మాణకార్యక్రమమును నడిపించగల నాయకులుండి, ధనమును ప్రోగుచేయుచు, ఐచ్ఛికసేవాదళములను తయారుచేసిన తరువాతనే యీవిధానమును యేరాష్ట్రములోనైనను ప్రారంభించవలసి యుండును. వీరినాయకత్వముక్రింద, వీరియనుచరులు, కాంగ్రెసువారుగాని, మహాత్మ గాంధిగారు గాని నిర్ణయించు యేవిషయములోనైనను, వ్యక్తిశాసనోల్లంఘనమును దౌర్జన్యరాహిత్యముగ నడపగలిగి శిక్షలకలవాటుపడినపుడే, సమష్టిశాసనోల్లంఘనవిధానమునందు ప్రజల కుత్సాహము జనించుచుండును.

III. ఆ. సమష్టిశాసనోల్లంఘనము, యేదేశచరిత్రలోను, రాజకీయస్వాతంత్ర్యసంపాదనకు సాధనముగా నుపయోగించినట్లు కనుపడదు. వ్యక్తిశాసనోల్లంఘనము మాత్రము అచ్చటచ్చట ప్రజ లుపయోగించిరి గాని, దీనిని ప్రధానాయుధముగఁ జేసికొనక, సాధనాంతరములతో వాడిరి. కాబట్టి యీవిధాన మెప్పటికిని సాధ్యము కాదు.

స. ఈయాక్షేపములో కొంతసత్య మున్నదికాని, దౌర్జన్యరాహిత్యవిధానమును మాత్రమే, రాజకీయ స్వాతంత్ర్యములకు ఆచరణలో పెట్టతగిన నాయకుడు యిదివరకు పుట్టలేదు. అట్టిస్థితప్రజ్ఞుడు, కర్మయోగి,సాధకుడు, స్వార్థత్యాగి, శుద్ధసత్వస్వరూపుడు, మహాత్మ గాంధితప్ప మరియొకడు యీప్రపంచమందు కనుపడడు. ప్రపంచములోని పరిపాలకు లందరు శత్రువులను చంపుటకు సేనలను సమకూర్చుచున్నపుడు, యెట్టిదౌర్జన్యమును చేయకుండ చచ్చుటకు సైన్యమును యేర్పాటుచేయగలిగెను. ఒక్క సంవత్సరములో ముప్పదివేలసైన్యమును సేకరించి నిరపరాధులనుగ జేసి, భయమును పోగొట్టి కారాగృహములకు పంపగలవాడును, యిట్టి బీదదేశస్థులనుండి కోటిరూపాయీలుసంపాదించగలవాడును ప్రపంచచరిత్రలో మరియొకడు కనుపడడు. బానిసత్వమున కలవాటుపడి, చిరకాలమునుండి దీర్ఘనిద్రలోనున్న ప్రజలను యిట్లు లేపగలిగిన సంకల్పసిద్ధు డెక్కడ గలడు? ప్రపంచమంతయు మనయెడల సానుభూతినిచూపించగల అహింసావిధానమును రాజకీయవిషయములలో ఆచరణలో సామాన్యప్రజలచేత పెట్టించగలిగిననాయకుడుయీయన తప్ప మరియొకడు లేడు. ఇట్టి మహానుభావుడు ముందు పుట్టునో పుట్టడో చెప్పలేము గాని, యీయన జీవితకాలములో యీవిధానము కొంత నిర్ణీతప్రదేశములో యీయన నాయకత్వముక్రింద జరిపినయెడల తప్పక జయమొందును. కైరా, చాంపర్ణ జిల్లాలలో తనశక్తిని మచ్చునకు కనుపరచియే యున్నాడు.

IV. ఆ. ఈకలియుగములో యీసామ్యయుద్ధమునకు తావుండునా? ఈర్ష్యలు, అహంకారములు, స్వార్థపరత్వములు, అన్యోన్యమతవర్ణ ద్వేషములు గల మన ప్రజలలో ఐకమత్యము కుదురదు. ఎంతమంది, అసహాయవాదులు, యెట్టిదౌర్జన్యముచేయక, శాసనోల్లంఘనములో తమ ఆస్తులను, పోగొట్టుకొని రాజకీయశిక్షలకు పాల్పడినను, యీవిధానమును ప్రజలందరు ఆమోదిం దానిలో పాల్గొనలేనపుడు పాలకుల పశుబలమే తుదకు జయమొందును.

స. దేశములోని ప్రజలందరు యీసామ్యయుద్ధములో దిగనక్కరలేదు. మామూలుగ జరుగుచున్న యుద్ధములలో సేనల భోజనవసతుల డిపార్టుమెంటుయొ ముఖ్యమో, దీనికికూడ ధనము ముఖ్యావసర మగుట సైనికుల జీవనమునకు తక్కిన ప్రజలు సహాయముచే వారిసానుభూతిని కనుపరచినచాలును. అప్పుడు యీదౌ న్యరాహిత్యయుద్ధమునకు తగిన సేనలను తయారు చే వచ్చును. మహాత్ముడు యీకార్యమును తలపెట్టినయెడ



ప్రథమార్య వైశ్యయువజన మహాసభ, చెన్నపురి, 1926



శ్రీ దర్శి చెంచయ్యగారు బి. యస్. సి.,
అధ్యక్షుడు



కీ. శే. సర్ సురేంద్రనాథ బెనర్జి

శ్రీ తుంపూడి వెంకటానంద భగవత్ గారు
ఆహ్వానసంఘాధ్యక్షుడు

ప్రతిరాష్ట్రములోను, నాయకులను, పదాతులను సేకరించుట సులభము. వీరు మొట్టమొదట, కాంగ్రెసుగాని, మహాత్ముడుగాని యేర్పరుచు వ్యక్తిశాసనోల్లంఘనమునకు అలవాటుపడినతరువాత, సమష్టిశాసనోల్లంఘన మారంభించవలసివచ్చినపుడు, దానిలో పాల్గొనెదరు. మహాత్ముడు సెలవిచ్చినట్లు, భారతదేశములోని ముప్పదికోట్లలో యేబదివేలైనను యీసౌమ్యయుద్ధమునకు చాలును. ఈసైన్యమును నడుపుటకు మహాత్ముడే తగును. తక్కిన వారు యెంతధైర్యము, స్వార్థరాహిత్యమును చూపినను, సాధకులు కాకపోవుటచే వారికి ప్రజలమీద పలుకుబడి యుండదు. వారియెడల ప్రజలకు నమ్మకమును లేదు.

ఏదేశములోగాని, అంతఃకలహములు మెండై, రాజ్యపరిపాలనకే భంగము వాటిల్లుచున్నపుడు రాజులు పరరాష్ట్రములతో తగవులు పెట్టుకొని, యుద్ధములకు దిగుచుండెడివారు. అప్పుడు ప్రజలు తమ రాజకీయాందోళనములను, అంతఃకలహములను మానుకొని పరరాష్ట్రపాలురతో యుద్ధవ్యాపారములో మగ్నులై, తమ రాజుకు అలజడి కలిగించకుండ నుండెడివారు. ఆవిధముగనే, యీ శాసనోల్లంఘన విధానము ఆచరణలోనున్నంతకాలము మన భారతీయులు, జాతి మత వర్ణభేదములను గమనింపక, తమదృష్టిని యీ విధానముయొక్క జయాపజయములమీదనే ప్రసరింపజేయుచుందురు. క్రమేణ, యీ గొప్ప విప్లవములో, అన్ని జాతులనుండియు, వర్ణములనుండియు యుద్ధభటులు కలసి పనిచేయుచుండుటచే యీ యాపదలో అందరికిని ఐకమత్యము కుదురును. ఏపనియులేక, చిన్నచిన్న యుద్యోగముల కాశపడుచు చీటికి మాటికి తగవులు పడుచుండువారు, వీనినంతయు మఱచి, యీ సౌమ్యయుద్ధములోనే పాల్గొనుటకు ప్రయత్నింతురు.

V. ఆ. మహాత్మునిచే నిర్ణయింపబడిన నిర్మాణకార్యక్రమము జయప్రదము కాలేదని తెలిసికొనెను. కనుక ఆయన యీవిధానము నవలంబించి సౌమ్యయుద్ధములో నాయకత్వ మంగీకరించరు. కాబట్టి దీనిని ప్రస్తుతము విరమించుటయే శ్రేయము.

స. ఒక్కసారిగా అందరు సర్కారుఉద్యోగీయులు రాజీల నిచ్చెదరనిగాని, అందరు న్యాయవాదులు, పార్టీలు, న్యాయస్థానములను బహిష్కరించెదరని గాని, అందరు విద్యార్థులు పాఠశాలలనువదలివేయుదురనిగాని, అందరు పెద్దలు తమ బిరుదావళులను త్యజించెదరనిగాని, అందరును నూలు వడుకుచుందురనిగాని మహాత్ముడే కాక బుద్ధిమంతు లెవరును నమ్మలేదు. కాని ఆయన యాదర్శమునుబట్టి కొందరైనను ఆయాపనులు చేసి శాసనోల్లంఘనవిధానము నవలంబించకమున్నే గవర్నరు జనరల్ గారిని పాదాక్రాంతునిగజేయు స్థితిలోనికిం దీసికొనివచ్చిరి. ఇట్లే మరియొకసారి జరుగదని యెవరు చెప్పగలరు? ఈ విధానము మనకు నూతనమగుటచే కొన్నిసారులు అపజయము సంభవించినను, తిరిగితిరిగి ప్రారంభించుచునే యుండవలెను. లోకముయొక్క సానుభూతిని బడయగలట్టిదియు, మన విదేశీయ పరిపాలకులయందే లోకనిందను మోపగలట్టిదియు, శాసనోల్లంఘనమను యీ దౌర్జన్య రాహిత్యవిధానము తప్ప మరియొకటి కనుపడదు. ముప్పదిమూడుకోట్ల ప్రజలలో ప్రతిసంవత్సరము, మన ప్రభువుల కోపాగ్నికి ఒక లక్షమంది యైనను ఆహుతు లగుచుండినగాని, మనము స్వరాజ్యమును బడయజాలము. శాసన నిర్మాణసభలలో ప్రతిష్టంభము మొదలగునవి కావించి ప్రభుత్వమువారిని లోబరుచుకొన గలవారిని అట్టిప్రయత్నములలో దిగనిండు. ఈ శాసన నిర్మాణ సభల బయటను యిట్టి పోరాటము సదా జరుగుచునే యుండవలెను. స్వరాజ్యమును మనము సంపాదించగలిగినను, రాజకీయ సమస్యలకు తరుగుండదు. ధనికులకును బీదలకును, మిల్లుల యజమానులకును కార్మికులకును, హిందువులకును మహమ్మదీయులకును, హిందువులలో పైవర్ణములవారికి క్రిందివర్ణములవారికి, రాజకీయ కక్షులవారిమధ్యను అనేక తగవులు, సమస్యలు బయలుదేరుచునేయుండును. కాని బలహీనులకు, యెప్పటికిని యీ దౌర్జన్య రాహిత్య సహాయ నిరాకరణము, సత్యాగ్రహమునే శరణ్యములు.



మాతృ నిదేశము

మంగిపూడి వేంకటశర్మ గారు

ప్రకట నాదాస్యమును జూచి యాత్మయందు
నధిక సంతాపమందియు, నాత్మవిదుడు
ధీరుడునునౌట తోడనే తెలివినొంది
"తల్లికంటెను పరదైవతంబులేదు
తల్లి సంకెళ్లలో దురపిల్లుచుండ
తల్లడిల్లక యుల్లంబు తాళగలదె
అయిన చింతించి యేమిచేయంగగలము
తెంపున నెదిర్చి స్వేచ్ఛ గడింపవలయు
పిల్లలందరు పిల్లలే పెద్దలెల్ల
బానిసతనాన కలవాటుపడుటనే మొ
తలపకున్నారు దేశదుర్దశను మదిని
తల్లియాపద దీర్పని తనయులేల
యేల మావిద్యలిక శౌర్యమేల మాకు
చదువులన్నవి యుద్యోగపదవులొంది
గొప్పసంపద గూర్చి కుల్కుటకు గాదు
చదివినందుకు ఫలముగా జ్ఞానియగుచు
తా స్వధర్మంబు నెరవేర్చి తనదుజన్మ
సార్థకంబుగ బ్రదికెడు జనుడె ధన్యు
డిదిగో నే దీక్ష బూనితి నీక్షణంబు
మొదలు నేదేశమాత నే మొదలి దైవ
మనుచు సేవింతు నాయమ్మ యార్తి దీర్చి
శోకభారంబు బోగొట్టి సుఖము గూర్చి
హర్షమును గూర్చుదాక నాకన్న మేల
నిద్రయేటికి తనువేల నీచమైన
బ్రతుకుకంటెను మాతృ సేవావ్రతంబు
దీక్షలో బోరిచచ్చుట మోక్షదాయ
కంబు సత్కీర్తిదంబును గాదె" యనుచు
ఘనప్రతిజ్ఞనుబట్టి యాక్షణమునందె
నాకు సర్వస్వ మర్పించి నాదుమేలు
కొరకె జీవించి తను నిరంకుశులు పొదివి
నిఖిలకష్టాలు పెట్ట నన్నిటికి నోర్చి
తానుపట్టినపట్టు సుంతైన విడక
మనస్వరాజ్యంబు జన్మహక్కనుచు నొక్కి
చక్కబోధించి పూర్ణ స్వేచ్ఛాపిపాస
భారతీయులకొదవించి ప్రాజ్ఞులెల్ల
లోకమాన్యుండనగ నతిలోకమైన
యశముగాంచినతిలకు నాయనుగుకొడుకు
వీరమున మించి స్వర్గంబు జూరగొనియె.

అతడులేకున్న వంత యావంతయైన
తోపకుండగ పరమశాంతుండు సత్య
సంధుడు దయాపరుండు విజ్ఞానవేత్త
ధర్మచరితు డహింసావ్రతావలంబి
స్వార్థరహితుండు తేజస్వి సత్వశాలి
యాత్మశక్తి ధురంధరుండని మహాత్ము
డని జగత్ ఖ్యాతి గన్న నందనుడు గాంధి
సకల రాజ్యాంగతంత్ర విచక్షణుండు
నాదుబంధనముల ద్రెంప నడుముగట్టి
యెన్నడును నెవ్వరును నెందు నెరుగనట్టి
శాంతసమరంబు సాగించి జయముగూర్చు
సమయమున గొందరెవరో యజ్ఞానులగుచు
సలిపినటువంటి చిలిపిచేష్టలకు వెరచి
భారతీయులు దౌర్జన్య భావులగుచు
నైకమత్యంబులేక యన్యోన్యవైర
వృత్తి వర్తిల్లు నన్నాళ్లు స్వేచ్ఛరాదు
మనము సత్యాగ్రహవ్రత మాచరింప

నర్హాత గడించునందాక నసహాయోగ
యాగదీక్షను విడిచితినని వచించి
సోదరుల కాత్మశిక్షను బోధసేయ
గడగియున్నంతలో మహోత్కంఠు డగుచు
గాలహరణంబు సైపక గాంధికన్న
సత్వరంబుగ నాకు హర్షమునుగూర్ప
దలచి నాముద్దుబిడ్డ డుదారగుణుడు
సంగరహితుండు పరమస్వేచ్ఛాప్రియుండు
దేశబంధుండు రాజనీతిప్రవణుడు
శత్రుభీకరు డగుచు నాశ్చర్యలీల
నుద్యమంబెల్ల దలదాల్చి యుద్ధతిని బె
నంగి యభిమన్యుకల్పుడై సంగరమున
బడియె నన్మహారథు డట్లు మడియ జూచి
బిడ్డలందరు మదులందు బెంగటిల్లి
దిక్కుదోపకయున్నారు దీనులగుచు
నెందు జూచిన దేశమం దెవరిగనిన
శోకవివశాత్ములై దిశల్ చూచువారె
కాని కాగలకార్యంబు గతు లెరింగి
గరపువారు నడచువారు గానరారు
చాలసందిగ్ధసమయంబు సంభవించె
దీనికినిదోడు బిడ్డలలోన నేడు
హెచ్చె నహమహమికలు పైపెచ్చుస్వార్థ
మాశపడి లొంగు టది యాత్మనాశమనుచు
దెలియజాలక నీచులై తేజముడిగి
కొందర లసాత్మకులు ప్రతికూలురగుచు
సంచరించుచు నగుబాట్లు గాంచినారు
బాలనాయకమై బహుభంగి నొకరు
చెప్పవారును వినువారు చేయువారు
లేక పీతల మంగమై లోకులైరి
అలనిరంకుశు లీస్థితి కాత్మ నలరి
గేలిసేయుటయేగాక కేవలమును
బానిసీలుగ మనల నిర్బంధపరచి
యెల్లకాలము నేలగా నెంచి తదను
కూలయత్నంబులను జేసికొనుచు నున్న
వార లీ కీలెరుంగక వాదములను
కాలమును బుచ్చుచున్నారు బేలలగుచు
నాతనయులార మీర లన్యాయముగను
నేల చెడిపోదు రయ్యయో పోలుపొందు
నెరుగజాలక విమతుల యిచ్చకములు
నమ్మి పదవులకొరకు మానమ్మునమ్మి
యెగ్గులేక చరించుట సిగ్గుగాదె
ఎవరుచెప్పెడు మాట మీకేల వినగ
గాంధియొక్కండె మీకింక కర్ణధారు
డిమ్మహాపత్పయోధి తరింపజేయ
మనస్వారాజ్య మహాలక్ష్మి మరలదెచ్చి
మనకు స్వాతంత్ర్య దివ్యసామ్రాజ్యసౌఖ్య
కలన నానందమీగల ఘనుడతండె
కాన మీరంద రేకమై గాంధికడకు
నరిగిమరలను సర్వసైన్యాధిపత్య
మవధరించి స్వరాజ్యోద్యమం బఖండ
దిగ్విజయ మొందజేయవే ధీరముఖ్య
యనుచువేడి యాతని నీయకొనగజేసి
మొనసి మీరెల్ల రాతని ననుసరించి
యడుగులోపలనే యడుగిడుచునడచి
కడు మనోరథసిద్ధిని బడయరయ్య
మించి మాతౄణముక్తులై మెరయరయ్య
పూర్ణస్వేచ్ఛావిలాసులై పొంగరయ్య
తల్లిదీవెనలనుగాంచి తనియరయ్య
ఎల్లలోకులుపొగడ వర్ధిల్లరయ్య.

స్వరాజ్యపక్షము - జాతీయోద్యమము

మోచెర్ల కృష్ణమూర్తి గారు

భారత స్వాతంత్ర్య సంగ్రామచరిత్రయందు మరియొక ప్రకరణము ముగియవచ్చెను. చిత్తరంజనుడు గయ యందు జాతీయ మహాసభాధ్యక్షపీఠమునుండి "శాసనసభలలోజొరబడి పోరాడుడు" అనిగర్జించి నాల్గు వత్సరములయ్యెను. అప్పుడాసందేశ మందరికిని వెగటుగ దోచెను. జాతీయమహా సభనుండి, శాసనసభాప్రవేశమున కనుమతి నందుటయే బహు కష్టసాధ్య మయ్యెను. ఢిల్లీయందు, జాతీయమహా సభవారియనుమతి నంది, చిత్తరంజనుడు ప్రతిపక్షుదుర్గములగుశాసనసభలను ప్రవేశించెను. మూడువత్సరముల కాలము వారచ్చట ప్రతిపక్షులతోస్వాతంత్ర్యసంగ్రామ మొనర్చిరి. ఈలోపుగనెన్నియో మార్పులు జరిగెను. కాల చక్రము మారినది. దానితో పాటు జాతీయమహాసభగూడ మారెను. శాసన సభల యెడల నిదివరకు గల వైముఖ్య మిప్పుడు గనుపింపదు. మొన్న కాన్పూరునందు, శాసనసభయందలి కార్యక్రమమును నిర్వహించు బాధ్యతనుగూడ జాతీయమహాసభయే స్వీకరించెను. జాతీయమహాసభ తనంత దానవలంబించిన రాజకీయ సన్న్యాస మంతటితో ముగిసెను. భారతమాతయాశీర్వాదము నంది స్వాతంత్ర్య సంరంభోత్సాహులై శాసనసభల ప్రవేశించిన మనసోదరులు తిరిగి వచ్చుచున్నారు. వీరిప్రయత్నముల కెంతవరకు జయ మొనగూడెను? ఎంతవర కొనగూడలేదు? అందుకు కారణమేమి? వీరియనుభవమును జాతీయమహాసభ యుపయోగించుకొనుటెట్లు? అను ప్రశ్నలు చింతనాపరుడగు ప్రతిభారతీయునికిని దట్టుచుండును. ఆవిషయముల గురించి చర్చించుటకు ప్రతివారికిని హక్కుగలదు. హక్కే కాదు, అదివారిధర్మము.

ప్రారంభోద్దేశములు

శాసనసభా ప్రవేశమున స్వరాజ్యము చేరువకు వచ్చెనా యనువిషయమున చాలమందికి సందియము గలుగుచున్నది. ఈవిషయమును సరిగ నర్థమొనర్చుకొనగలుగుటకు ఉద్యమప్రారంభమునకు బోవలసి యున్నది. అప్పుడసహాయోద్యమము తీవ్రవేగమున పనిచేసి అలసి యుండెను. దేశీయనాయకు లందరును కారాగారములందు బంధింపబడియుండిరి. దేశమందెచ్చటచూచినను నిరాశ, నిస్పృహ వ్యాపించియుండెను. దార్ఢ్యరాహిత్యసహాయనిరాకరణమున శాసన తిరస్కారము తుదిరంగము. ఈరంగమున దిగుటకు జాతీయమహాసభ సంశయించుచు వెనుకాడుచుండెను. మరియొకవైపున ప్రభుత్వమువారు శాసనసభలను తమ యనుచరులతో నింపి జాతీయోద్యమము నడగద్రొక్కుట కుపయోగించుచుండిరి. జాతీయవాదులు శాసనసభలను బహిష్కరించుటచే నిరంకుశాధికారవర్గమునకు మరింత యవకాశము చిక్కెను. దేశీయనాయకులు కొందరీవిషయమును గమనించి అసహాయోద్యమమును శాసన సభలలోనికి గూడ విస్తరింపజేయు టవసరమని యెంచిరి. ప్రజాభీష్టముప్రకారము పరిపాలించుచున్నామని ప్రభుత్వమువారు గావించుప్రకటనల అయథార్థతను వెల్లడించుట వారియుద్దేశము. ప్రభుత్వమువారు శాసనసభలను జాతీయోద్యమము నణగద్రొక్కు సాధనముగ నుపయోగించుకొను

టకు వీలులేకుండ జేయవలెను. జాతీయవాదులు శాసనసభల ప్రవేశించి, ద్వంద్వ పరిపాలనపద్ధతిని భగ్నమొనరించి ప్రతిరోధవిధానమును సాగించుచో నీయుద్దేశములు నెరవేరగలవు. కొంతమంది జాతీయయోధులు శాసనసభల ప్రవేశించి, ప్రభుత్వమువారికి విశ్రాంతిలేకుండ ఒత్తిడిగలుగజేయుచుండగా, ఇంతవరకును పోరాడి యలసియున్న జాతీయవాహిను లొకించుక విశ్రాంతి నొందవచ్చును. ఈలోగా దేశమందలి నిస్పృహపోయి, నూతనోత్సాహముతో జాతీయోద్యమము తిరిగి సాగింపవచ్చును. అటుపిమ్మట శాసనతిరస్కారము; స్వాతంత్ర్యస్థాపనము. ఇట్టిభావములచే శాసనసభా ప్రవేశోద్యమము ప్రేరేపింపబడెను. కాని కాంగ్రెసు వెంటనే ఇందు కంగీకరింపలేదు. అందుపై స్వరాజ్యపక్షమేర్పడవలసివచ్చెను. ఈవిషయముల గమనించినయెడల శాసనసభలుమాత్రమే స్వరాజ్యమునుసంపాదింపగలుగుననియుద్దేశింపలేదనిస్పష్టపడగలదు. తుదిస్వాతంత్ర్యసంరంభము శాసనసభల వెలుపలనే ప్రజాసామాన్యముచేతనే సాగింపబడవలసియుండును. తత్ఫలితములు ప్రజల బలాబలముపై నాధారపడియుండును. ఈప్రధానవిషయముల మనమునందుంచుకొనిన యెడల నీ యుద్యమ పరిణామమును సరిగ నర్థమొనర్చుకొనవచ్చును.

సింహావలోకనము

ప్రారంభమున శాసనసభాప్రవేశమును గురించి అనేకు లనేకసంశయముల వెలిపుచ్చిరి. మూడువత్సరములకుతరువాత నిప్పుడొక్కతూరి వెనుకకుదిరిగి చూచునెడల నాసందియములన్నియు నిరాధారములని స్పష్టమగును. శాసనసభల ప్రవేశించినతరువాత మనప్రతినిధులు ప్రభుత్వమువారి సమ్మోహనయంత్రములకు లొంగిపోవుదురని వారిమొదటిభయము. ఇట్టిభయము సహజమైనదే. ప్రభుత్వమువారెరగా వేయు ఉద్యోగపదవులను బిరుదులను, ఇతరవ్యామోహములను దగుల్కొని దేశీయలాభముల త్యాగమొనర్చినవారి నిదివరకు మనమెందరను జూడలేదు? కాని అసహాయోద్యమము వచ్చి అట్టి వ్యామోహపాశముల పటాపంచలొనర్చినది. అసహాయవాదులదేశభక్తి అగ్నిపరీక్షయొనర్పబడెను. ఆయుద్యమప్రభావము పిరికిపందలను మేరుసమాన ధీరులుగనొనర్చెను. నిరంతర స్వార్థపరుల నుత్తమ స్వార్థత్యాగులుగ నొనర్చెను. విషయలోలురను పరమయోగులుగ నొనర్చెను. హంసతూలికాతల్పములపై దేవేంద్రవైభవము లనుభవించుచుండినవారిని కారాగార కఠినశిలాతల్పముల పరమానందముగ స్వీకరింపజేసెను. అయినను అసహాయవాదు లింతవరకును వెలుపలనే యుండిరి. లోపలికి నెళ్లలేదు. లోనికివెళ్లినతరువాత వ్యామోహము శతగుణాధికముగదా! అట్టితరి మననాయకులలో కొందరికి సందియములు గలుగుట అకారణమా? కాదు. కాని శాసనసభాప్రవేశవాదులకుమాత్ర మట్టి అవిశ్వాసము గలుగలేదు. మాతృదేశ స్వాతంత్ర్య సంపాదనోత్సాహోన్మత్తులై వారు శాసనసభల ప్రవేశించిరి. ప్రభుత్వమువా రూరకుండలేదు. వారి కెన్నియో ఆశలగల్పించిరి. ఎన్నియో సమ్మోహనయంత్రముల నెదుట నుంచిరి. బెంగాలుగవర్నరు ఒకమారుగాదు, రెండుమార్లుగాదు, మూడుమారులు వంగరాజ్య పరిపాలనాధికారమును స్వీకరింపవలసినదని స్వరాజ్యవాదుల బ్రతిమాలుకొనెను. ప్రియవచనములతో లాలించెను, బెదిరించెను. కాని స్వరాజ్యపక్షమువారిహృదయము లించుకయు చలింపలేదు. మాదేశము, మాదేశము; మాదేశవిముక్తి అనుపదములే వారిజిహ్వాగ్రములనుండి వెలువడుచుండెను. బొంబయి సంయుక్తరాష్ట్రములు మధ్యరాష్ట్రములందుగూడ స్వరాజ్యవాదు లీప్రత్యుత్తరమునే యొసగిరి. భారతదేశచరిత్రయందు ఇట్టిఅకుంఠిత దేశభక్తి, క్రమశిక్షణము అసహాయోద్యమ కాలమునదప్ప మరెప్పుడును గాంచజాలము. శాసనసభల ప్రవేశించినతరువాత వీరు క్రమశిక్షణముతో నిలువగలరా యని చాలమంది సందియమును వెలిపుచ్చిరి. ఈసందియములు గూడ నిరాధారములగుట చాలసంతోషకరము, స్వరాజ్యపక్షము వారి క్రమశిక్షణము భారతీయుల యొక్కయే కాక ఆంగ్లప్రము

ఖులప్రశంసలకుగూడ పాత్రమయ్యెను. అంతమాత్రమున నీక్రమశిక్షణము పరిపూర్ణతనందె నని కాదు. ఇట్టిమహోద్యమములందు తంబీవంటివారు గూడ నుండవచ్చును. 'ఏకోహి దోషో గుణసన్నిపాతే నిమజ్జ తీన్దోః కిరణే ష్వివాంకః' అనునట్లు దానిని లెక్కింప నవసరము లేదు. ఇంత మహోద్యమమున తంబీగారివంటి వారొక్కరే యుండుట ఆశ్చర్యము.

ఏదోయొక్కమధ్యపరగణాలయందు దప్ప నితర రాష్ట్రీయశాసనసభలందును కేంద్రశాసన సభలందును గూడ స్వరాజ్యపక్షమువా రధికసంఖ్యాకులు లేకపోయినను, ఇంతపని చేయగలుగుట ప్రశంసనీయము. వారే పనిచేయదలచినను ఇతరపక్షముల సహాయముపై నాధారపడియుండవలసి వచ్చెను. స్వరాజ్యపక్షమువారు శాసనసభల ప్రవేశించినతోడనే జాతీయాశయముల పట్టికను (National demands) భారతశాసనసభద్వారా ప్రభుత్వమువారి కందజేసిరి. అనుకొనినట్లే, ప్రభుత్వమువారాయాశయముల నిరాకరించుచు ప్రత్యుత్తర మొసగిరి. స్వరాజ్యపక్షకార్యక్రమముప్రకార మిక ప్రతిరోధవిధానము నవలంబింపవలసియున్నది. స్వరాజ్యపక్షమువారు తమచాకచక్యమును కౌశల్యమునంతను ఉపయోగించి స్వతంత్ర సభ్యుల నెటులనో మెడలువిరిచి యొప్పించి ఆవత్సర మార్థికపత్రమును త్రోసివేయగల్గిరి. స్వరాజ్యపక్షమువారు బలముగ నున్న మధ్యరాష్ట్రమునందు అవలీలగ నార్థికపత్రమును నిరాకరించిరి. బెంగాలునందు గూడ మంత్రులవేతనములు నిరాకరింపబడెను. ఈవిధముగ స్వరాజ్యపక్షము తగినంతబలముగ నున్న రెండురాష్ట్రములందును ద్వంద్వపరిపాలన మంతరించెను. శాసనసభలద్వారా పరిపాలనమంతరించెను. ప్రభుత్వమువారు ప్రతిదినమును తమబ్రతుకు దెరువుకొరకు నిరంకుశాధికారముపై నాధారపడవలసివచ్చెను. ప్రజాభీష్టముప్రకారము భారతదేశమును పరిపాలించుచుంటిమనుపలుకు వట్టి బూటకమని ఋజువుచేయబడెను. ఇంతకంటె శాసనసభలందు జేయనగుకార్యమేమి గలదు? పైరెండురాష్ట్రములందును నేటివరకునుగూడ ద్వంద్వపరిపాలనను తిరిగితలనెత్త నీయలేదు. మిగిలినరాష్ట్రములందు స్వరాజ్యపక్షమువా రంతబలముగ లేరు. అందుచే వా రింత చేయజాలకపోయిరి. అయినను, అవకాశముగలిగినపుడెల్ల, ప్రభుత్వమువారికి ఒత్తిడిగలిగించుటకు వేర్వేరు పద్ధతుల నవలంబించి పనిచేయుచుండిరి. దురదృష్టవశమున భారతశాసనసభయందు, స్వరాజ్యపక్షము వారికి స్వతంత్రజాతీయవాదులసహాయము దీర్ఘకాలము నిలువలేదు. అందుచే నెంత ప్రయత్నించిననుగూడ రెండవవత్సర మార్థికపత్రమును త్రోసివేయజాలక పోయిరి. పరిమిత బలముతో ఎవరుగాని ఇంతకంటె నెక్కువ చేయజాలరు. కేంద్రశాసనసభయందు స్వరాజ్య పక్షమువా రధికసంఖ్యాకులుగ నున్నయెడల, భారతదేశచరిత్ర మరియొకవిధముగ నుండెడిదనుట కెట్టిసందియమును లేదు. అటులజరుగక పోవుట దురదృష్టము. ఏమిజరిగినను, ఏమిజరుగక పోయినను ఆసహాయవాదులు శాసనసభల ప్రవేశించుటవలన నొకగొప్పమార్పు జరిగెను. శాసనసభలయం దిదివరకు జాతీయాశయములు ఇంతధైర్యముగను, స్పష్టముగను వ్యక్తీకరింపబడియుండలేదు. ఇందువలన శాసనసభలయందలి ఇతర పక్షముల వారియందుగూడ స్వరాజ్యోత్సాహము వ్యాపించెను. ప్రభుత్వమువా రనిన ఇదివర కుండెడి అపరిమిత భయము కొంతవరకుతగ్గినను తాముగూడ పురుషులవలె ధైర్యముగ నిలువవలెనను అభిలాష హెచ్చెను. మొదటి పర్యాయము, భారతప్రభుత్వార్థిక పత్రమును నిరాకరించుటలో ఈ స్వతంత్రపక్షమువారు గన్పరచిన ధైర్యమే ఇందుకు నిదర్శనము.

కాని స్వరాజ్యపక్షమువారు కొన్నిసందర్భములందవలంబించిన విధానము సందిగ్ధముగ నున్నటులు గనుపించును. శాసనసభోపసంఘములందు సభ్యతనంగీకరించుట, స్కీనుకమిటీయందు మోతీలాలు నెహ్రూగారు సభ్యతను స్వీకరించుట చాల అపార్థములకుకారణమయ్యెను. అటుల స్వీకరించుట దేశమునకు తాత్కాలికముగ లాభకరమేయనుటకు సందియములేదు. కాని అదిప్రభుత్వముతో

సహాకారమొనర్చుటయని భావించుట కవకాశ మొనగుచున్నది. ప్రతిరోధవిధానమునకు, ఇట్టిచర్య కేవలము విరుద్ధము. తాత్కాలికప్రయోజనము నాశించి శాశ్వతసిద్ధాంతమును వదలుకొన నగునా? ప్రధానసిద్ధాంతమును నొకమారు వదలిన తరువాత, ఎచ్చటికి కొట్టుకొనిపోగలమో చెప్పజాలము. భారతశాసనసభయందును, మధ్యరాష్ట్రములందును స్వరాజ్యవాదులు అధ్యక్షపదవికి పోటీచేసి, ఆక్రమించుటగూడ ఇట్టి అపోహలకే కారణమయ్యెను.

ముఖ్యలోపము

శాసనసభలలో స్వరాజ్యపక్షమువారింతఆర్భాటము నొనర్చిరి. ప్రభుత్వమువారిందువలన నేమైన చలించిరా యనువిషయము భారతీయుల నాలోచనాపరుల జేయవలెను. బ్రిటిషువారికి రాజతంత్రనైపుణ్యమందు పెట్టినది పేరు. భారతదేశము తమ సంరక్షకత్వములేనిది బ్రతుకచాలదని విశ్వసింప జేయుచుండెడివారు. ఇందుకు వారెన్నియో యెత్తులనెత్తుచుండిరి. వానియన్నిటికిని స్వరాజ్యపక్షమువారు మారెత్తుల నెత్తిరి. భారతస్వపరిపాలనకు వారు దెలుపు ఆక్షేపణల నన్నిటిని ఖండించి వాని అయథార్థతను బహిరంగపరచిరి. అనేకసందర్భములందు ప్రభుత్వమువారి రాజతంత్రజ్ఞతకంటె నెక్కువ రాజతంత్రజ్ఞతను, ప్రతిభను గనుపరచిరి. ఫరీదుపూరునందు చిత్తరంజను డొసగిన యుపన్యాసము బ్రిటిషు రాజకీయజ్ఞుల కుశాగ్రబుద్ధిని తారుమారొనరించెను. అటుపిమ్మట తమకుగావలసినస్వరాజ్య మేదియో స్పష్టీకరింపలేదని ఆక్షేపించుచు, భారతమంత్రి గావించిన ప్రసంగమునకు ప్రత్యుత్తరముగ భారతజాతీయాశయమ్ముల స్పష్టీకరించుచు పండితమోతీలాలునెహ్రూ భారతశాసనసభయందొకతీర్మానము నుపపాదించిరి. అధికారేతరశాసనసభ్యులందరేకగ్రీవముగ దానినామోదించి బలపరిచిరి. దీనితో బ్రిటిషుప్రభుత్వమువారి రాజతంత్రప్రతిభయంతయు పటాపంచలైపోయెను. వారిక నిజముగు నిరంకుశస్వరూపముతో నిలిచియున్నారు. ఈవత్సరము రైల్వేబోర్డు ఆయవ్యయపట్టికపై భారతశాసనసభయందు చర్చజరుగుచున్నపుడు "మీ రీగ్రాంటును నిరాకరించినను మాకు భయములేదు. దానిని తిరిగి పునరుద్ధరించెదము. మీరు దానిని నిరాకరించుటచే మాకేమేలోనర్చినవారగుదురు. ఆడిమాండు పైన గల ఇతరప్రతిపాదనలనుగూడచర్చింపవలసిన శ్రమ తప్పిపోవును"అని నుడివినవాక్యము లీవిషయమును స్పష్ట మొనర్చుచున్నవి. శాసనసభయందు గావించు ఉపన్యాసములు, వ్యాపానిర్మాణములు వ్రేళ్లు పాతుకొనియున్న నిరంకుశాధికారవర్గమును కదల్పజాలవు. ప్రజాసామాన్యమంతయు నొక్కపెట్టున కదలి కార్యశూరులు గావలెను. అప్పుడే వారిమాటలయెడల ప్రభుత్వమువారికి లక్ష్యముండును. వెనుకబలములేని రాజతంత్రప్రతిభ యేమిచేయగలదు? శాసనసభలయందలి జాతీయాందోళనకు సరియగుఫలితములు గలుగకపోవుట కిదియే కారణము. ఎప్పుడో శాసనతిరస్కారమొనర్చెద మని స్వరాజ్యపక్షమువారు బెదరించుచుండిరి. ప్రజ లిందుకు సంసిద్ధముగ లేరని వీరే యొప్పుకొనుచుండిరి. ప్రజల నందుకు సంసిద్ధపరుచుటకువారిప్పుడేమియు ప్రయత్నము లొనర్చుటలేదు. ఇట్టిసందర్భమున నీబెదరింపులకు తొందరపడి భయపడువా రెవ్వరుందురు? ఇట్టిపరిస్థితుల కొక్కస్వరాజ్యపక్షమువారినే యననక్కరలేదు. జాతీయవాదులందరును గూడ నిందుకు బాధ్యులే.

ఇటులజరుగునని చిత్తరంజనుడు మొదటనే యూహించెను. ప్రజలనందరిని జాతీయాందోళనములోనికి దెచ్చువిషయమును తన కార్యక్రమములో నొకముఖ్యభాగముగ నత డేర్పరుచుకొనెను. చిత్తరంజనుని గ్రామపునర్నిర్మాణ కార్యక్రమముయొక్క పరమార్థమిదియే. మన దురదృష్టమువలన నతడాభాగమును ప్రారంభింపకపూర్వమే స్వర్గమును జేరెను.

ఇతరు లెవ్వరు నాపనిని గురించి శ్రద్ధవహింపలేదు. తుదకీయశ్రద్ధయే స్వరాజ్యసంపాదనమున కడ్డమయ్యెను.

తుదిరంగము

మధ్య పరగణాల శాసనసభాధ్యక్షుడును, స్వరాజ్యపక్షసభ్యుడును నగు తంబీగారు రాష్ట్రీయ ప్రభుత్వ కార్యనిర్వాహకసభ్యత నంగీకరించుటతో, స్వరాజ్యపక్ష ప్రత్యేకజీవితము తుదిరంగమును ప్రవేశించెనని చెప్పవచ్చును. తంబీగారిచర్య స్వరాజ్యపక్షమువారిచే నేకగ్రీవముగ ఖండింపబడెను. కాని ఇంతవరకును లోలోపల నణగియున్న "యథోచిత సహకార" వాదుల ఉద్యోగ మీతరుణమున నొక్కమారు పైకివచ్చెను. స్వరాజ్యపక్షకార్యక్రమమున గన్పించిన లోపమువారికి మరింతబలము నొసగెను. శాసనసభయందు ద్వంద్వ పరిపాలనము నంతరింపజేసిన తరువాత జేయవలసిన పని యేమియు వారికి గోచరింపలేదు. వారియుత్సాహ మంతటితో నాగిపోయి స్తంభించి పోవలసివచ్చెను. శాసనసభల వెలుపల జేయవలసినపని వీరికి రుచించియుండలేదో, లేక వారసలుగమనింపనే లేదో చెప్పజాలము. పనిలేక పోయినపుడసంతృప్తియు, వివాదములును అధికమగుట మానవస్వభావసిద్ధము. స్వరాజ్యపక్షమువారిందుల కతీతులని యనుకొనజాలము. ఆకారణములచే వారికేదో యొకమార్పవసరమయ్యెను. "యథోచిత సహకారము" చాల ఆకర్షకముగ గనుపించెను. కొంతమందిచాలకాలమునుండియునీసహకారమునందు విశ్వాసముగూడ అధ్యక్షపదవులను, కొన్ని సమయములందు శాసనసభోపసంఘసభ్యతలను అంగీకరింపవచ్చునని స్వరాజ్యపక్షమువారిదివరకే కావించిన నిర్ణయము యథోచిత సహకారవాదులకు మరింతయూత నొసగెను. వీరు గావించినతిరుగుబాటువలన స్వరాజ్యపక్ష ప్రతిష్ఠకు చాలనష్టము సంభవింపగలదని ప్రతివారును శంకింపగడగిరి. కాని ఈసమయమున కాన్పూరునందు జాతీయమహాసభ కన్పరచిన ప్రతిభవలన నట్టివిపత్తు తప్పెను. కాన్పూరునందు జాతీయమహాసభవారు శాసనసభలయందలి కార్యక్రమ నిర్వహణభారమును దాము వహించిరి. జాతీయాభివృద్ధికిది యెంతయు శుభసూచకము. ఇకమీద స్వరాజ్యపక్షము ప్రత్యేకజీవితమును సాగింప నవసరములేదు. జాతీయమహాసభ నాయకత్వముక్రింద జాతీయోద్యమము శాసనసభలయందును వెలుపలనుగూడ సరిసమానముగ సాగింపబడుట కెక్కువ అవకాశములు గలవు.

మృత్యుంజయస్తవరాజము

తెన్నేటి నారాయణ శర్మ గారు

నిను విశ్వాత్మకు విశ్వరక్షణు ఖలానీకాటవీవీతిహో[ఘౌఘముల్
త్రు నుమాహృన్నలినార్కు భక్తిమెయిఁగొల్తుర్ మర్త్యకృతా
దునుమాడంగదె? త్వత్పదాబ్జముల నెంతో ప్రాపుగా నమ్మియు
న్న నసుం బ్రోవవె? ప్రోవకున్నఁ గలదే? న్యాయంబు మృత్యుంజయా!

మ. అవకాశం బిసుమంత లేక రవివై యాకాశమం దీవికా
పవలెల్లన్ జరియించుచుండెదవు దేవా! నిన్ను లోకక్రియా
ధవు సృష్టిస్థితి నాశకారణు జగత్సంభావితున్ లోకబాం
ధవుఁ డంచెల్లెడఁ జాటుచుండెదను నిత్యం బేను మృత్యుంజయా!

శా. రేయి న్వాయుపథంబునన్ విధుఁడవై రేయెల్ల వర్తించుచున్
హాయిన్ గూర్పవె జీవసంతతికి నీహాసోపమజ్యోత్స్నచే
మాయామానుషవిగ్రహుండవు నినున్ మారాంతకున్ లోకధా
రేయున్ జిన్మయుఁ జిద్విలాసుఁ దలఁతున్ బ్రేష్యింతు మృత్యుంజయా!

మ. అనలాకారముఁ దాల్చి హోమఘృత మత్యానందచిత్తుండవై
కొని సంప్రీతులఁ జేయవే మునుల; సక్రోధుండవై దైత్యకా
ననసీమన్ మొనలంట మంటఁ బరుపంగా లేదె? చిత్రంబు నీ
ఘనచారిత్రము నాకు నెన్నుటకు శక్యంబౌనె? మృత్యుంజయా!

మ. శమనుం దున్మి మునీంద్రనందనుని నుత్సాహంబునన్ బ్రోచితీ
వుమహాత్మా! కరుణాన్వితుండవు జగత్ప్రాజ్యుండవాద్యుండవున్
విమలాంతఃకరణుండ వాశ్రితజనాభీష్టప్రదుండౌ నినున్
బ్రమదస్వాంతుఁడనై భజించెద నజస్రం బేను మృత్యుంజయా!

మ. మునులున్ జ్ఞానులు సౌఖ్యసంపదలపై మోహంబుఁ బోద్రోచి కా
ననసీమన్ జరియించి యిచ్ఛమెయి నానాకందముల్ గాయలున్
దినుచున్ నిర్మలమై యొసంగెడు నదీనీరంబులన్ గ్రోలుచె
వ్వనియాఖ్యన్ జపియింతు రట్టి నిను నేఁ బ్రార్థింతు మృత్యుంజ[యా

శా. అజ్ఞానంబనునబ్ధిలోఁ బడితి నాహా! దిక్కు నీవంటి స
ర్వజ్ఞా! చూచియుఁ జూడనట్టుల నటింపం బోల దిప్పట్టునన్
సుజ్ఞానంబను నౌకతోడఁ గృప నాచుక్కానిఁ జేపట్టి నీ
ప్రజ్ఞోత్కృష్టత నన్ను వేగదరిఁ జేర్పన్ రావె! మృత్యుంజయా!

మ. పులితోలున్ మొలఁజుట్టుకొంటివటఁ; నిన్ ముప్వేళన్ గొల్చు భ
క్తుల కీవద్దిర? పట్టుపుట్టములు సంతోషాన్వితాత్ముండవై
కలుగన్ జేసెదవంట చోద్యము కదా! కాదేని నిక్కంబుగాఁ
గలదే? "ధర్మముఁ దన్ను మాలినది" లోకంబందు మృత్యుంజయా!


యాదవ మహాజన సమాజము
ప్రథమ

యాదవ మహాజన సమాజము-శ్రీ కృష్ణజయంత్యుత్సవము-హైదరాబాదు

పరోపకారిణీ బాలికా ధర్మపాఠశాల-సికంద్రాబాదు

తుదిరంగము

మధ్య పరగణాల శాసనసభాధ్యక్షుడును, స్వరాజ్యపక్షసభ్యుడును నగు తంబీగారు రాష్ట్రీయ ప్రభుత్వ కార్యనిర్వాహకసభ్యత నంగీకరించుటతో, స్వరాజ్యపక్ష ప్రత్యేకజీవితము తుదిరంగమును ప్రవేశించెనని చెప్పవచ్చును. తంబీగారిచర్య స్వరాజ్యపక్షమువారిచే నేకగ్రీవముగ ఖండింపబడెను. కాని ఇంతవరకును లోలోపల నణగియున్న "యథోచిత సహకార" వాదుల ఉద్యోగ మీతరుణమున నొక్కమారు పైకివచ్చెను. స్వరాజ్యపక్షకార్యక్రమమున గన్పించిన లోపమువారికి మరింతబలము నొసగెను. శాసనసభయందు ద్వంద్వ పరిపాలనము నంతరింపజేసిన తరువాత జేయవలసిన పని యేమియు వారికి గోచరింపలేదు. వారియుత్సాహ మంతటితో నాగిపోయి స్తంభించి పోవలసివచ్చెను. శాసనసభల వెలుపల జేయవలసినపని వీరికి రుచించియుండలేదో, లేక వారసలుగమనింపనే లేదో చెప్పజాలము. పనిలేక పోయినపుడసంతృప్తియు, వివాదములును అధికమగుట మానవస్వభావసిద్ధము. స్వరాజ్యపక్షమువారిందుల కతీతులని యనుకొనజాలము. ఆకారణములచే వారికేదో యొకమార్పవసరమయ్యెను. "యథోచిత సహకారము" చాల ఆకర్షకముగ గనుపించెను. కొంతమందిచాలకాలమునుండియునీసహకారమునందు విశ్వాసముగూడ అధ్యక్షపదవులను, కొన్ని సమయములందు శాసనసభోపసంఘసభ్యతలను అంగీకరింపవచ్చునని స్వరాజ్యపక్షమువారిదివరకే కావించిన నిర్ణయము యథోచిత సహకారవాదులకు మరింతయూత నొసగెను. వీరు గావించినతిరుగుబాటువలన స్వరాజ్యపక్ష ప్రతిష్ఠకు చాలనష్టము సంభవింపగలదని ప్రతివారును శంకింపగడగిరి. కాని ఈసమయమున కాన్పూరునందు జాతీయమహాసభ కన్బరచిన ప్రతిభవలన నట్టివిపత్తు తప్పెను. కాన్పూరునందు జాతీయమహాసభవారు శాసనసభలయందలి కార్యక్రమ నిర్వాహణభారమును దాము వహించిరి. జాతీయాభివృద్ధికిది యెంతయు శుభసూచకము. ఇకమీద స్వరాజ్యపక్షము ప్రత్యేకజీవితమును సాగింప నవసరములేదు. జాతీయమహాసభ నాయకత్వముక్రింద జాతీయోద్యమము శాసనసభలయందును వెలుపలనుగూడ సరిసమానముగ సాగింపబడుట కెక్కువ అవకాశములు గలవు.

మృత్యుంజయస్తవరాజము

తెన్నేటి నారాయణ శర్మ గారు

నిను విశ్వాత్మకు విశ్వరక్షణు ఖలానీకాటవీవీతిహో[ఘాఘముల్
త్రు సుమాహృన్నళినార్కు భక్తిమెయిఁగొల్తుర్ మత్కృతా
ఘనుమాడంగదె? త్వత్పదాబ్జముల నెంతో ప్రాపుగా నమ్మియు
న్న నసుం బ్రోవవె? ప్రోవకున్నఁగలదే? న్యాయంబు మృత్యుంజయా!

మ. అవకాశం బిసుమంత లేక రవివై యాకాశమం దీవకా
పవలెల్లన్ జరియించుచుండెదవు దేవా! నిన్ను లోకత్రయీ
ధవు సృష్టిస్థితి నాశకారణు జగత్సంభావితున్ లోకబాం
ధవుఁ డంచెల్లెడఁ జాటుచుండెదను నిత్యం బేను మృత్యుంజయా!

శా. రేయి న్వాయుపథంబునన్ విధుఁడవై రేయెల్ల వర్తించుచున్
హాయిన్ గూర్పవె జీవసంతతికి నీహాసోపమజ్యోత్స్నచే
మాయామానుషవిగ్రహుండవు నినున్ మారాంతకున్ లోకధా
రేయున్ జిన్మయుఁ జిద్విలాసుఁ డలఁతున్ బ్రేష్యింతు మృత్యుంజయా!

మ. అనలాకారముఁ దాల్చి హోమఘృత మత్యానందచిత్తుండవై
కొని సంప్రీతులఁ జేయవే మునుల; సక్రోధుండవై దైత్యకా
ననసీమన్ మొనలంట మంటఁ బరుపంగా లేదె? చిత్రంబు నీ
ఘనచారిత్రము నాకు నెన్నుటకు శక్యంబా నె? మృత్యుంజయా!

మ. శమనుం దున్మి మనీంద్రనందనుని నుత్సాహంబునన్ బ్రోచితీ
వుమహాత్మా! కరుణాన్వితుండవు జగత్పూజ్యుండవాద్యుండవున్
విమలాంతఃకరణుండ వాశ్రితజనాభీష్టప్రదుండౌ నినున్
బ్రమదస్వాంతుఁడనై భజించెద నజస్రం బేను మృత్యుంజయా!

మ. మనులున్ జ్ఞానులు సౌఖ్యసంపదలపై మోహంబుఁ బోద్రోచి యా
ననసీమన్ జరియించి యిచ్ఛమెయి నానాకందముల్ గాయలన్
దినుచున్ నిర్మలమై యొసంగెడు నదీనీరంబులన్ గ్రోలుచె
న్వనియాఖ్యన్ జపియింతు రట్టి నిను నేఁబ్రార్థింతు మృత్యుంజ[యా

శా. అజ్ఞానంబనునబ్ధిలోఁబడితి నాహా! దిక్కు నీవంటి స
ర్వజ్ఞా! చూచియుఁ జూడనట్టుల నటింపం బోల దెప్పట్టునన్
సుజ్ఞానంబను నౌకతోడఁ గృప నాచక్కని జేపట్టి నీ
ప్రజ్ఞోత్కృష్టత నన్ను వేగదరిఁ జేర్పన్ రావె! మృత్యుంజయా!

మ. పులితోలున్ మొలఁజుట్టుకొంటివఁట; నిన్ మువ్వేళన్ గొల్చు భ
క్తుల కీవద్దిర? పట్టుపుట్టములు సంతోషాన్వితాత్ముండవై
కలుగన్ జేసెదవంట చోద్యముకదా! కాదేని నిక్కంబుగాఁ
గలదే? "ధర్మముఁ దన్ను మాలినది" లోకంబందు మృత్యుంజయా!

యాదవ మహాజన సమాజము

యాదవ మహాజన సమాజము-శ్రీ కృష్ణజయంత్యుత్సవము-హైదరాబాదు

పరోపకారిణీ బాలికాధర్మపాఠశాల-సికింద్రాబాదు

శ్రీ ప్రసన్న గజానన బాలికాపాఠశాల-షంషీర్ గంజ్-హైదరాబాదు



హైదరాబాదు సేవాసమితి-హైదరాబాదు

ఆంగ్లభాషా పరిచయము లేనివారలకు ఇది మంచిసమయము.

ఆంగ్లభాష వ్యాప్తినొందు ఈ కాలమున దానిని తెలియకుండుట మంచిదా!
బహుసులభముగ నేర్చుకొనుటకై తెలుగు అర్థములతో

మా ఆనంద ఆంగ్లభాషాబోధిని

మిక్కిలి సహకారిగనుండును.

640 పేజీలు చక్కని కాలికోబైండు

భారతములోని కొన్నికథలు, కథలకుసంబంధించిన ఆఫ్టోను పటములు, వీనితో చక్కగ నున్నది.

పుస్తకము వెల రు॥ 2-0-0

31-5-26 తేదిలోగ ఆర్డరు పంపువారికి 1-8-0

పై తేదిలోగ మణియార్డరు పంపినవారికి తపాలాఖర్చు మేమే భరించి పుస్తకము పంపుదుము.

త్వరపడుడు.

ఆనంద ఆంగ్లభాషాబోధిని (ఇంగ్లీషుకు తెలుగు)



దీనియందు ప్రతిపదమునకు తెలుగు ఉచ్చారణ, ఇంగ్లీషు పదము, అర్థము, చేర్చి నేర్చుకొనువారలకు బహు సులభముగ తెలియునటుల ముద్రించినారము. ఇంటియం దుండియే, ఇంగ్లీషు పాఠశాలలో 10 సంవత్సరములు వేలకొలది రూపాయలు ఖర్చుచేసి సంపాదించిన జ్ఞానమును సంపాదింపవచ్చును.

ఉపాధ్యాయుల, వెదక పని లేదు. గ్రామోద్యోగులు,కరణములు, దొరలతో సంబంధము గల బట్లరు, వంటవాడు, మరి యితర సిబ్బందులు వీరలకును, ఆంగ్ల భాషా పరిచయము లేని ఇతరులకును మాఆనంద ఆంగ్ల భాషాబోధిని చాలయుపకారిగ నుండును. ప్రతి కుటుంబమునకును ఇది ముఖ్యావశ్యకము.

ఆనందబోధిని ఆఫీసు.

పోస్టుబాక్సు నెం 167, మద్రాసు.

ఆరోగ్యము — మీవద్ద యుండిన గాని మీరు అనుభవింపజాలరు
కావలసినచో మేము ఇచ్చెదము

స్త్రీలుసంతానములేకవంధ్యాలుగా నుండనవసరములేదు

వారుకూడ తల్లులగుటకు అవకాశము గలదు. మా ప్రత్యేక నిపుణునిచే వంధ్యత్వమునకు గల ముఖ్యకారణములు మొదలంట మూడుదినములలో కుదుర్చబడును. దీనికి సంబంధించిన ప్రశ్నల కాగితమునకు వ్రాసిన పంపబడును. అందులోగల ప్రశ్నలకు బదులువ్రాసి, దానిని తిరిగి పంపినదే చికిత్స ప్రారంభించబడును.

కాయసిద్ధిమకరధ్వజ

పూర్వకాలమందు ఋషీశ్వరులు కాయసిద్ధిమూలికను సేవించి తమ శరీరములకు యేలాటివ్యాధిని రానీయక, మంచి ఆరోగ్యమును, పుష్టిని కలిగియుండిరి. సదరు ఋషీశ్వరులచే ప్రసాదింపబడిన మూలిక అప్పటమైన మకరధ్వజచేర్చి తయారుచేయబడినది. నరముల బలహీనత, ఇంద్రియనష్టము, జ్ఞాపకశక్తి తగ్గుట, మైకము, ఆకలి మందగించుట, గుండెదడ, ప్రారంభావస్థలోనున్న కుష్ఠు, నపుంసకత్వము, సెగరోగము మేహవ్యాధులు మొదలగువాటి కిది సిద్ధౌషధము. విద్యార్థులు, న్యాయవాదులు, వ్యాపారస్థులు, నరములు బలహీనమగునట్లు పనిచేయువారు మొదలగువారందరి కీ అపూర్వమైన టానికు ఒక గొప్పవరప్రసాదము. పసివారిని పుష్టివంతులుగాను, ముసలివారిని యవ్వనవంతులుగాను చేయును.

20 రోజులకు సరిపోవు 40 మాత్రలు గల బుడ్డి 1-కి ధర రూ 10. ఔషధమును సేవించువిధము మొదలగునవి బుడ్డితో పంపబడును.

గుణమునకు పూచీనివ్వబడును

మా ప్రధానవైద్యులు, పల్సు స్పెషలిస్టు నగు
పండిత టి. కుప్పుస్వామి అయ్యంగారిచే

మీనాడిని ఉచితముగ పరీక్షించుకొనుడు. మీ వ్యాధిని చక్కగా కనుగొని తరువాత చికిత్స ప్రారంభించును. అతిమూత్రము, పక్షవాతము, తిమురువాయువు, పిచ్చి, సెగరోగము, మేహవ్యాధులు, ముట్టుకు సంబంధించిన వ్యాధులు, స్త్రీలకుగల వంధ్యత్వము, (సంతానములేకుండుట) మొదలగువాటికి గుణము కలుగునని పూచీనివ్వబడును. గుణము తృప్తికరముగాలేనిచో పైకము వాపసీయబడును. అయితే మీరు వారివద్ద ఖుద్దున చికిత్స చేసుకొనవలెను. వ్రాసిన క్యాటలాగు ఇనామ్ముగా పంపబడును.

☞ ధారాళమైన పద్ధతులపై పనిచేయుటకు అన్నిచోట్లలోను ఏజంట్లు కావలెను.

ఇ. శ్రీనివాసాచారి, మేనేజింగు డైరక్టరు, టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసి,
228, గోవిందప్పనాయకవీధి, తపాలపెట్టె నెం 278, మద్రాసు.

కవికృత్య సిద్ధాంతము

జనమంచి శేషాద్రి శర్మ గారు

“ చ. కలుముల నిచ్చి సాధు కవికాండముఁ బ్రోచుచు దిగ్విదిక్కులన్
సులలితపూ యశం బొలయ శోభిలు లోకవిభుండు పూనివ
ర్యుల నుతిఁగాంచి వెల్గు సరసోత్తముఁ డీశుఁడు గోపబాలుఁ డీ
యిలఁగల విద్వదుత్తముల నెల్లను బ్రోవుత మెల్లకాలమున్.”

రసికజన శేఖరులగు నోసాధుమతులారా !

మహామతులై యెల్లరమానసంబులు సంతోషాంభోనిధి నిమగ్నములుగ నొనరింపఁజాలి యపూర్వకల్పనానల్పచతురిమఁ జే రెన్నికఁగాంచి రెండవసృష్టికర్తలే యనందగి నిరంతరము శబ్దబ్రహ్మము నుపాసించుచుఁ,దదర్థము వెదకుటయే పరమపురుషార్థమని భావించుచు, ధర్మార్థకామముల లెక్కసేయకయు నవ్వానిసుఖ మనుభవించుచు,నొక్కొక్కతఱి నేకాగ్రమనస్కులగు యోగులగుచు, నొక్కొక్కకాలంబున సంసారమును నిస్సారముగా భావించిన జ్ఞానులగుచు, వేఱొక్క తరుణంబున సత్కర్మానుష్ఠానపటిష్ఠులగు కర్మయోగు లగుచు, నింకొక్కపర్యాయము రుచిరతరశృంగారరసనిమగ్నమానస మలరురసికశేఖరులగుచు, మఱొకప్పుడు ఆత్మార్పణ మొనరించు భక్తవర్యు లగుచు, నొకానొకప్పుడు విచిత్రనూత్న పదార్థకల్పనావశంబున దేవశిల్పులే యనంబరఁగుచు, నిస్సమానత నలరారుచున్నవారు కవులనం బ్రఖ్యాతి వహించుట యెల్లరకుం దెల్లంబకదా! అట్టికవులవంకనే ప్రపంచము సాగుచున్నది.

శ్రుతి. “ ధాతా యథాపూర్వ మసృజత్ ”

అన్నట్లు కవికృతవర్ణనములఁ గాంచి సకలవిచిత్రపదార్థముల నిర్మింపఁజాలియున్నవారు. కాఁబట్టియే కాఁబోలు

“ రవి గాననిచోఁ గవిగాంచు ”

అన్నసూక్తి ధరఁ బ్రబలినది. లేకున్న ఇంకొకరి కావేలరాదు ?

కవిశబ్దమున కర్థమేమి ?

ఇయ్యదియే తొలుఁదొలుత విచారింపవలయును.

శ్రుతి. “ సపర్యగా చ్ఛుక్ర మకామ మవ్రణ
మస్నావిరం శుద్ధ మపాపవిద్ధమ్ ”

“ కవి ర్మనీషీ పరిభూః స్వయంభూః యాథాతథ్యతోఽర్థాన్ వ్యదధాచ్ఛాశ్వతీభ్య స్సమాభ్యః ”—ఈశావాస్యోపనిషత్.

“కవిః=క్రాంతదర్శీ;సర్వదృక్,నాన్యోతో స్తి ద్రష్టేత్యాదిశ్రుతేః.”
శంకరభాష్యము.

“కవిః=వ్యాసాదివ త్పరమపురుష. తత్స్వరూప తద్విభూతితత్కల్యాణగుణాదిప్రకాశక ప్రబంధరూపాణాం నిర్మాతేత్యర్థః. అథవా, కవిః క్రాంతదర్శీ యోగాభ్యాసవిధురమనసా దుర్దర్శే పరిశుద్ధజీవాత్మస్వరూపే అతివిశదావిచ్ఛిన్నధారాస్మృతిరూపజ్ఞానయోగనిష్ఠ ఇత్యర్థః.”
—కూరనారాయణభాష్యము

శ్రుతి. “క్షురస్యధారా నిశితా దురత్యయా దుర్గం పథ స్తత్కవయో వదన్తి” కఠోపనిషత్. తృతీయా వల్లీ. ౧౪.

ఇందుఁగల కవిశబ్దమునకుఁ బైయర్థమేయని గ్రహింపవలయును.

“శ్లో. త్వ మగ్నే సర్వభూతానా మంత శ్చరసి పావక !
సాక్షివత్పుణ్యపాపేభ్యో బ్రూహి సత్యం కవే! మమ.
యాజ్ఞవల్క్యస్మృతి,వ్యవ. ౧౦౨ శ్లో.

హే కవే! ఇంద్రియాతిక్రాంతశుద్ధిదర్శిన్!”
విజ్ఞానేశ్వరయోగి.

ఇట్లు శ్రుతిస్మృతులు కవిశబ్దమునకుఁ బరమ రహస్యార్థమును దెల్పినవి.

నిఘంటువు లేమియర్థమును గవిశబ్దమునకుఁ జెప్పినవి?

"కవిః=కవతే సర్వం జానాతి సర్వం వర్ణయతి సర్వం సర్వతో గచ్ఛతీతి కవిః.

కవిః—కవతే చాతుర్యేణేతి కవిః."

అని శబ్దకల్పద్రుమము.

కావ్యశబ్దమునకు

సౌభాగ్య భాస్కరాఖ్యలలితాభాష్యమున భాసురానందనాథులను నుపాధిధారులగు శ్రీభాస్కరరాయలు

"కలానిధిః కావ్యకలారసజ్ఞా రసనేవధిః"

అనుశ్లోకమునకు భాష్యము వ్రాయునపుడు:

"కవేః కర్మ కావ్యమ్. తచ్చనాటకశాటకభాణడిమప్రహసనాదిభేదాదనేకవిధ మగ్నిపురాణాదౌ ప్రదర్శితమ్. తాదృశకాలాప్యం ఛాయాఏవ రూపమ్ కావ్యోత్పాదకప్రతిభైవ కలా ధ్యానవిశేషేణ కావ్యనిర్మాణ సామర్థ్యప్రదత్వస్య తంత్రేషు బహుధా వర్ణనాత్"

అని వ్రాసిరి.

కావ్యమ్="కవే రిదం కర్మ భావోవా కావ్యమ్."

అనిశబ్దకలద్రుమము.

కావ్యశబ్దమున కిపుడర్థముచెప్ప టనవసరమైనను దెల్పితి. కావ్యనిర్ణయమునఁ జేయనగు. నిఘంటువులప్రస్తావనముగాన నన్నియు నిట వ్రాయఁదగునని నాభావము.

రసము

"రసః — రస్యతీతి రసః; రసతీతిరసః; "రస ఆస్వాదనే".

అని శబ్దకల్పద్రుమము.

ఇంతకంటె నిఘంటువుల నెత్తి చూపుట బాగుగాదు.

కవిశబ్దమునకుఁ జెప్పఁబడినయర్థమును దిలకించితిరి గదా! ఈశబ్దము శ్రుతిస్మృతిప్రతిపాదితముగాని సామాన్యము గాదు.

కవులంగూర్చి భర్తృహరి శృంగారశతకమునందు

"శ్లో. భవంతో వేదాంతప్రణిహితధియా మాప్తగురవో
విచిత్రాలాపానాం వయమపి కవీనా మనుచరాః;
తథాప్యేత ద్బ్రూమో నహి పరహితా త్పుణ్య మధికం
నచాస్మిన్ సంసారే కువలయదృశో రమ్య మపరమ్."

"విచిత్రాః ఆలాపా భాషణాని యేషాంతేషాం కవీనా మనుచరాః అనువర్తినః"

అని వ్యాఖ్య.

"శ్లో. క్షాంతిశ్చే ద్వచనేన కిం కి మరిభిః క్రోధోఽస్తిచే ద్దేహినాం
జ్ఞాతిశ్చే దనలేన కిం యది సుహృ ద్దివ్యౌషధైః కింఫలమ్,
కిం సర్పై ర్యది దుర్జనాః కిము ధనై ర్విద్యాఽనవద్యా యది
వ్రీడా చేత్కిము భూషణై స్సుకవితా యద్యస్తి రాజ్యేనకిమ్."
భర్తృహరి - నీతిశతకము. ౨౧. శ్లో.

"శ్లో. త్వం రాజా వయమప్యుపాసితగురుప్రజ్ఞాభిమానోన్నతాః
ఖ్యాతస్త్వం విభవై ర్యశాంసి కవయో దిక్షు ప్రతన్వంతి నః;
ఇత్థం మానద నీతిదూర ముభయో ర ప్యావయో రంతరం
య ద్యస్మాసు పరాఙ్ముఖోఽసి వయ మప్యేకాంతతో నిస్స్పృహాః."
భర్తృహరి వైరాగ్యశతకము ౨౩.

కవిశబ్దమునకు శ్రుతిస్మృతులు, నీతిగ్రంథములు లోనగునవి అనుపమానార్థము నుపపాదించుచున్నవి. భర్తృహరిమహాకవి "సుకవితా యద్యస్తిరాజ్యేనకిమ్" అని స్వాభిప్రాయమును దెలిపెను. శ్రుతి "కం బ్రహ్మాణం వేత్తీతి కవిః." అనునర్థమునే తెల్పినది. ఇంతియకాక 'భగవత్కల్యాణ గుణాది ప్రకాశక ప్రబంధనిర్మాత' యనియు నర్థము గలదని యంగీకరించినవి. ఇంత చాలక నిరంతరయోగాభ్యాసానందానుభవము గలవాఁడను నర్థమును వెలిపుచ్చినది. స్మృతియు "ఇంద్రియాతిక్రాంతశుద్ధిదర్శిక్" అని శ్రుత్యర్థమునే వివరించి మాన మూనినది. నిఘంటువులు సర్వజ్ఞత్వమునే కవిశబ్దమునకుఁ బ్రసాదించినవి. అందుఁ గొన్ని రసజ్ఞతను అనుగ్రహించినవి.

ఇట్లు విశేషార్థములు కవిశబ్దమునకుఁ బ్రసాదించినకతన సనాతనకాలమునుండి కవికింగల యప్రతిమానమర్యాద వెల్లడియగుచున్నట్లు గ్రహింపవచ్చును.

"ధీరో మనీషీ జ్ఞః ప్రాజ్ఞ స్సంఖ్యావాన్ పండితః కవిః."

"కాకేభ్యో దధి రక్ష్యతామ్"

అని యమరసింహుఁడు చెప్పియున్నాఁడు.

పండితకవిశబ్దములు సమానములని యూహింపవచ్చునుగాని వ్యుత్పత్తులు వేఱువేఱుగ నున్నవి. లోకమునందుఁగూడఁ బండితులనుగవులనిపిల్చుటయు లేదు. అనఁగా శబ్దమునకు రూఢ్యర్థము "కవతే చాతుర్యేణేతి కవిః"

అన్నదియే యని యూహింపవచ్చును. కాని శ్రుతిభాష్య కర్తలు శ్రీమచ్ఛంకరభగవత్పాదప్రభృతులు యోగివర్యుఁడనియు, రసవద్గ్రంథరచయితయనియు నర్థమును దెల్పిరి. దీనింబట్టి భగవద్గుణకీర్తనవిరహిత గ్రంథకర్తలు కవులుకారని యూహింపరాదు. ఉపలక్షణవిధిచేఁ గవిత్వము చెప్పువారందఱు కవులేయని సిద్ధాంతము చేయవచ్చుననుటయు నొకకొంతసాహసము. ఉపలక్షణవిధి సర్వత్ర పనికిరాదు. పుణ్యకార్యములు చేయవలయునని విధియుండఁగాఁ బుణ్యకార్యములు తత్తత్సమయానుకూలపాపకార్యములును అనియుపలక్షణవిధిని బ్రస్తావింపరాదు. 'కాకేభ్యో దధి రక్ష్యతామ్' సరసముగనేయుండునో విరసముగనుండునో అనుచో నిటనున్న కాకశబ్దము దధిహననకసకలజంతూపలక్షణమని చెప్పవచ్చునేకాని స్వేచ్ఛగా నెందును దాని నేయాధారముగాఁగొని విపరీతార్థములు చెప్పరాదు. భగవత్కల్యాణగుణప్రదర్శకప్రబంధకర్తయనఁగా నందు నితరపుణ్యపురుషగుణగణంబులు నని యర్థము చెప్పవచ్చును, ఇంతవఱకే యుపలక్షణవిధి యుపయోగించును.

కవి నియమబద్ధుఁడా? స్వేచ్ఛాప్రవర్తకుఁడా?

ఈ విషయముకూడఁ బ్రధానమే. సర్వతోముఖముగ విశృంఖలవృత్తిని బ్రవర్తించునధికారము కవికింగలదని కొందఱు వచింతురు. శాస్త్రప్రభేదాను గుణవిశృంఖలవృత్తియేకాని యథామతి స్వేచ్ఛఁగాఁ బ్రవర్తింపరాదని కొందఱందురు. సాధారణముగా నీరెండవవారివాదమే విహితమని తోఁపక మానదు. అట్లుకాదేని యలంకారశాస్త్రము నొకయేటిలోఁ బాఱవేయవలసినదే. అందు దోషప్రకరణమే లేదనవలసినదే. ఎవరికిఁదోఁచినట్లు వా రలంకారములఁ గల్పింతురేని రసజ్ఞు లూహింతురుగాక!.

కవిత్వమనఁగా నియమబద్ధము కాఁగూడదనియు నాధార యనర్గళముగాఁ బ్రవహింపవలసినదేకాని యడ్డపడఁగూడదనియు మఱికొంద ఱనువదింతురు. వారియభిప్రాయమేమో వారికిని దెలియ దనవలసివచ్చును. అనర్గళముగా ననఁగా నెవరికిఁ దోఁచినట్లు వారు ప్రవర్తించుటయేకదా! అపుడుగాని కవిత్వముపస బయలుపడ దేమో? ఎవరికిఁదోఁచినట్లువా రాక్షేపింతురు. దాని నడ్డఁగూడదు. ఇట్లుకాఁగా కవిత్వము కపిత్వముగ మాఱును.

'చంద్రముఖి' అనుచో 'శుకముఖి' అని యొకరు చెప్పిన బాగుండదా యనవలసివచ్చును. ఇంకొకఁడు 'పాషాణవిశాలఫాల' యనిచెప్పవచ్చును. ఇట్లు 'వెఱ్ఱి ముదిరినది రోకలి తలకుఁ జుట్టు' మన్నట్లగును. అనఁగా కవికింగల స్వాతంత్ర్యము విశృంఖలముగా నర్థమును దెల్పుటలోనేకాని యలంకారాదులయందు యథామతిఁ బ్రవర్తింప వీలుండదు. అది యొకప్పడు లోకస్వభావవిరుద్ధము నగును. ఇది తప్పని యెవరే నాక్షేపింప స్వేచ్ఛకలదు గదాయని సమాధానము రావచ్చును. అదిక్రమక్రమముగా వెఱ్ఱిగా మాఱును.

"నిరంకుశాః కవయః"

అనఁగా నర్థమేమన్న ప్రశ్నము రావలసినదే. దాని కర్థమేమనఁగా భాషాంతరీకరణమునఁ గొన్ని నియమములు పాటించి మఱికొన్ని నియమములం దిచ్ఛానుసారము తదర్థమును వెల్లడించుచు, నుచితరీతిని సారాంశమును బహుభంగుల సహృదయహృదయానందకరమగునట్లు తెలుపునపుడు వారేమందురో వీ రేమనుకొందురో యని సంశయింపక యిష్టానుసారము శక్తి కనురూపముగాఁ బ్రవర్తింపవలయునని యర్థమేకాని స్వేచ్ఛగా శబ్దములను సంస్కరించి యపశబ్దములని జంకక లోకప్రసిద్ధవిరుద్ధార్థముల నొక్కొక్కశబ్దమునకుం జెప్పుచు "వ్యాకరణమును మీఱితిమి; ఛందస్సును దాఁటితి"మని ప్రల్లదంబులు పలుకరాదు. ఒకప్పుడు ప్రమాదమున దుష్టప్రయోగములఁ జేసినచో విజ్ఞులు తెల్పినపుడు శిరసావహించి వానిని సంస్కరించుకొనుటయే మంచిపద్ధతి. అట్టి గ్రంథములఁ జూచువా రుండరేమోయని కవి భయపడరాదు.

"శ్లో. యేనామ కేచి దిహ నః ప్రథయం త్యవజ్ఞాం
జానంతి తే కిమపి తాన్ ప్రతి నైష యత్నః;
ఉత్పత్స్యతేఽస్తి మమ కోఽపి సమానధర్మా
కాలోహ్యయం నిరవధి ర్విపులాచ పృథ్వీ."

అని భవభూతిమహాకవి చెప్పియేయున్నాఁడుకదా! కాలోచితముగా మార్పులు చేయవలదా యన్న నది సర్వవిష

యములందునుగాదు. ‘తృతీయనేత్ర ’పదమునకు“త్రితీయ నేత్రమ్” అని మార్చి “యిట్లు కొందఱు ఉచ్చరించుట విన్నారముగాన వలయుననియే యిట్లు సంస్కరించితి”మని వ్యాసత్వ మారోపించుకొనరాదు. శాస్త్రముల సంస్కరింపఁబూనరాదు. అట్టియోగ్యత కవికి లేదు. ఎవరికిని లేదు. నవనవభావముల ముచ్చటగాఁ జేర్చి చదువరుల నానందాంబుధి నోలలాడించుట కవికృత్యము. అందులో వీరిని “నిరంకుశాః కవయః” అనవలయును.

“ క. తుమ్మెదలవంటి కీర్తియు
సమ్మదమున మేఘమట్టి సరసాలాపం
బిమ్మహిఁ గల్గినవారలె
కొమ్మా! ప్రఖ్యాతి నందఁ గోరఁగ నర్హుల్”

అని కల్పించినచో నేప్రాయశ్చిత్తకాండమునఁ దీనికిఁ బాపత్వముఁ దానికిం బాచితమున్నదని ప్రశ్నింపరాదు.

కవిసమయముల మీఱరాదు.

ప్రాచీనులు కవిసమయములని కొన్ని నియమములం గావించిరి. వానిని మీఱినచో లోకవిరుద్ధముగ నుండుటయేకాక సర్వరసికజనామోదపాత్ర మది కానేరదు. అట్లు స్వేచ్ఛమెయి మీఱిన నది కవిత్వముగాదు; స్వభావ విరుద్ధము నగును. అయినచో “నగించుటుగాకయుండినర్హ” అనియు, “ఊరందఱుకొక త్రోవ, ఉలిపికట్టెకొక త్రోవ” అనియు నలరారు సూక్తులకు దృష్టాంతభూతుఁడగును. కాఁబట్టి విశృంఖలవృత్తి యెందును బనికిరాదు.

ఇఁక నీసిద్ధాంతమునఁ గావ్యమన నెట్టిదో యించుక విచారింపక తప్పదు. దీనింగూర్చి మనప్రాచీన లక్షణశాస్త్రకర్త లేభావమును దెల్పిరో విచారింతము.

“ శ్లో. అర్థ స్సహృదయశ్లాఘ్యః కావ్యాత్మా యో వ్యవస్థితః;
వాచ్యప్రతీయమానాఖ్యౌ తస్యభేదా వుభౌ స్మృతౌ.”

అని ధ్వన్యాలోకమున శ్రీమదానందవర్ధనాచార్యులు సిద్ధాంతీకరించిరి.

సహృదయు లనఁగా రసికులని యర్థము. శాస్త్ర మర్యాదలమీఱినచో నపూర్వరసికులని యందురు.

కావ్యపఠనమున ఫలముగలదా?

“చతుర్వర్గఫలప్రాప్తి స్సుఖాదల్పధియా మపి;
కావ్యాదేవ యత స్తేన తత్స్వరూపం నిరూప్యతే.”

అన్నచో, సాహిత్యదర్పణమునందు

“చతుర్వర్గ ఫలప్రాప్తి ర్హి కావ్యతో రామాదివ త్ప్రవర్తితవ్యం న రావణాదివ దిత్యాది కృత్యాకృత్య ప్రవృత్తినివృత్త్యుపదేశ ద్వారేణ సుప్రతీతైవ.

వ్యా. తథాచ తథావిధకావ్యోపదేశాత్ కర్తవ్యే కర్మణి ప్రవృత్త్యుదయేన తదనుష్ఠానాత్ ధర్మప్రాప్తిః; తత శ్చార్థలాభః; తస్మాచ్చ కామోపపత్తిః; ముక్తిస్తు తద్ధర్మఫలానభిసంధానా దిత్యవధేయమ్.”

దీనిచేతఁ గావ్యము కాలక్షేపమున కేర్పడక కాంతాసమ్మితత్వముచే విహితరీతి రామాదిచరిత్రములఁ దెల్పి యిట్లు ప్రవర్తించిన శ్రీరామాదులవలెఁ గీర్తికిం బాత్రులగుదురనియు, రావణాదుల చరిత్రముల ననువదించి యిట్లు ప్రవర్తించిన నపకీర్తిఁ బొందుదురనియు నుపదేశించుటయే కావ్యపద్ధతియని భావము.

“ధర్మార్థకామమోక్షేషు వైచక్షణ్యం కలాసుచ;
కరోతి కీర్తిం ప్రీతించ సాధు కావ్యనిషేవణాత్.”

అని యభియుక్తోక్తియుఁ గలదు.

కావ్యమునుండి ధర్మప్రాప్తియెట్లనఁగా భగవన్నారాయణ చరణారవింద స్తవాదులచేత నని సమాధానము చెప్పఁబడినది. అర్థప్రాప్తిప్రత్యక్షమే. తద్ద్వారా కామప్రాప్తియుఁగల్గును.

“ మోక్షప్రాప్తి శ్చైత జ్జన్యధర్మఫలాననుసంధానాత్ మోక్షోపయోగివాక్యే వ్యుత్పత్త్యాధాయకత్వాచ్చ.”

అని నిర్ణయింపఁబడినది.

“యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీమ్.”

ఇట్లు ధర్మార్థకామమోక్షములు కావ్యముద్వారా కలుగునని యుక్తియుక్తముగా శ్రుతిస్మృతిసమ్మతముగా సిద్ధాంతము చేయఁబడినది.

“శ్లో. నరత్వం దుర్లభం లోకే విద్యా తత్ర సుదుర్లభా;
కవిత్వం దుర్లభం తత్ర శక్తి స్తత్ర సుదుర్లభా.”

ఇందుఁ గవిత్వ మనుపదమునకు వ్యాఖ్యానమునందు

“రసాత్మక[illegible]ంచిద్వాక్య నిర్మాతృత్వమ్ కవిత్వమ్.”

"తచ్చోద్భటకావ్యకర్తౄణామ్, కవిత్వశక్తిస్తు రసాత్మకమహావాక్యనిర్మాతృత్వమ్; తచ్చ రఘువంశాదిగ్రంథకర్తౄణామ్; ఇత్యనయోర్భేదః."

అని వ్రాయఁబడినది.

ఆర్యులారా! శాస్త్రకర్తలభావ మెంతపరిశుద్ధముగ నున్నదో చూడుఁడు. రసాత్మకమైన వాక్యము నల్లుటకూడఁ గవిత్వమే యగునఁట. కవిత్వశక్తిమాత్రము రసాత్మక మగు మహావాక్యముల నిర్మించుటయఁట. ఓహో! రస మెంతప్రధానమైనది.

" శ్లో. కావ్యాలాపాంశ్చ యే కేచి ద్గీతకా న్యఖిలానిచ;
శబ్దమూర్తిధరస్యైతే విష్ణో రంశా మహాత్మనః."

పురాణములుకూడ శబ్దబ్రహ్మమునకుఁ గావ్యాదు లంగములని తెల్పి గౌరవమును గాంచినవి. లేకున్నఁ దమకే మర్యాద తక్కువయని యవిమెఱుంగును గాఁబోలును!

కావ్యము భగవదంశము

నిర్గుణబ్రహ్మము సృష్టిచేయ నూహించి సగుణబ్రహ్మమయ్యె. అనఁగాఁ బ్రకృతివిశిష్టమై తద్వశ్యమయ్యెను. అప్పు డది శబ్దబ్రహ్మమనియుఁ బిల్వఁబడు. అట్టిశబ్దబ్రహ్మము రసవిశిష్టపదముల స్తుతింపఁదగినదికాని వేఱు కాదుకదా! అట్టికావ్యము నీరసపదాత్మకమగుట న్యాయమా! ఎవఁడైనఁ దనయుపాస్యదైవము సరసపదముల వర్ణింపఁబడవలయునని కోరునుగదా! అట్టి యుత్కృష్టకావ్యమునఁ గవి యిచ్ఛానుసారము విశృంఖలముగాఁ బ్రవర్తించుట యనఁగా నర్థమేమి?. ఇదంతయు నాలోచించియే పూర్వులు కావ్యస్వరూపమును గొనియాడి కవికి గౌరవమును బ్రసాదించిరి. ఆగౌరవమును నిలుపుకొనుట కెన్నినియమములకుఁ గవి లోఁబడవలయునో యాలోచింపుఁడు.

ఇవ్విధమునఁ గావ్యవ్యుత్పత్తిసిద్ధాంతముచేయుచు సాహిత్యదర్పణకర్త దూర మాలోచించియే

" శ్లో. వాక్యం రసాత్మకం కావ్యం దోషా స్తస్యాపకర్షకాః,
ఉత్కర్షహేతవః ప్రోక్తా గుణాలంకారరీతయః."

అని వక్కాణించిరి.

ధ్వన్యాలోకమునందు:

" శ్లో. సరస్వతీస్వాదుతదర్థవస్తు నిష్యందమానా మహతాం కవీనామ్;
అలోకసామాన్య మభివ్యనక్తి ప్రతిస్ఫురంతం ప్రతిభావిశేషమ్.

శబ్దార్థశాసనజ్ఞానమాత్రేణైవ నవేద్యతే;
వేద్యతే సహి కావ్యార్థతత్త్వజ్ఞైరేవ కేవలమ్. ౭

సోర్థ స్తద్వ్యక్తి సామర్థ్యయోగీ శబ్దశ్చ కశ్చన;
యత్నతః ప్రత్యభిజ్ఞేయౌ తౌ శబ్దార్థౌ మహాకవేః." ౮

ఇట్లుసిద్ధాంతమును దెల్పుచు:

"విజ్ఞాయేత్థం రసాదీనా మవిరోధవిరోధయోః;
విషయం సుకవిః కావ్యం కుర్వ న్ముహ్యతి నక్వచిత్. ౩౧

వాచ్యానాం వాచకానాంచ యదౌచిత్యేన యోజనమ్;
రసాదివిషయే నైతత్కర్మ ముఖ్యం మహాకవేః." ౩౨

అని స్వాశయమును స్పష్టముగా వెలిపుచ్చిరి. ఉచితరీతి వాచ్యవాచకపదములఁ గూర్చుట రసాదివిషయమయి యాకూ ర్పుపయోగించునట్లుచేయుటయే మహాకవికృత్యమని దీనినుండి తేలినదికదా! విశృంఖలవృత్తి కవి కేలాగు చెల్లునో చెప్పఁజాలకున్నాఁడ. శాస్త్ర నియమముల నుల్లంఘింపకుండుటయే విశృంఖలవృత్తి యన్నచో శంక లుండవు. అందు నేది ప్రధానముచేసికొనినమైన నిచ్ఛానుసారముగఁ బ్రవర్తింపవచ్చునన్నను భేదము లుండవు. దోషప్రకరణమునకు లక్ష్యభూతముగమాత్రము కవిత్వము చెప్పరాదు. అదియు శాస్త్రోక్తమేకదా యనరాదు. అట్టిదోషములఁ జేయవలదనియే శాస్త్రమతము. కాననే భగవద్గీతయందు శ్రీకృష్ణభగవానులు:

"శ్లో. తస్మా చ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవినిర్ణయే,
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మకర్తు మిహార్హసి."

అని యాజ్ఞాపించిరి. మనుష్యబుద్ధి యల్పమగుటచేతను బ్రమాదములపాలై పోవకుండ శాస్త్ర మోఁపఁగలదన్న విశ్వాసము భగవంతునకు నుండఁగా మనకు లేకుండు టెట్లు? ఈనియమముల నాలోచించి ఇచ్ఛారూపముగ వాక్కు వెదచల్లుట చేయరానిపనులలో మొదటిదని తేలుచున్నయది. అట్లు నియమబద్ధుఁడు కావుననే కవి కట్టిగౌరవము ప్రసాదింపఁబడినది.

ప్రతాపరుద్రీయమునందు

"శ్లో. గుణాలంకారసహితౌ శబ్దార్థౌ దోషవర్జితౌ;
గద్యపద్యోభయమయం కావ్యం కావ్యవిదో విదుః."

అని కావ్యసామాన్యలక్షణమును నిరూపించి

"శబ్దార్థౌ మూర్తి రాఖ్యాతౌ జీవితం వ్యంగ్యవైభవమ్,
హారాదవ దలంకారా స్తత్ర స్యు రుపమాదయః;
శ్లేషాదయో గుణా స్తత్ర శౌర్యాదయఇవ స్థితాః,
ఆత్మోత్కర్షావహా స్తత్ర స్వభావా ఇవ రీతయః;
శోభా మాహార్యికీం ప్రాప్తా వృత్తయో వృత్తయో యథా,
పదానుగుణవిశ్రాంతిశయ్యా శయ్యేవ సమ్మతా;
రసాస్వాదప్రభేదా స్స్యుః పాకాః పాకాఇవస్థితాః,
ప్రఖ్యాతా లోకవ దియం సామగ్రీ కావ్యసంపదః."

అని విశేషలక్షణమును సిద్ధాంతీకరించిరి.

విద్యానాథమహోపాధ్యాయులమతము ననుసరించియుఁ గవి స్వేచ్ఛానుగుణముగ సర్వతోముఖములఁ గవిత్వమును జెప్పక నియమబద్ధుఁడే కావలయునని స్పష్టమయ్యెను.

రసగంగాధరమున:

"చమత్కారజనకభావనావిషయార్థప్రతిపాదకశబ్దః కావ్యమ్."

అని వర్ణితమయ్యెను.

కావ్యప్రదీపమునందు

"తదదోషౌ శబ్దార్థౌ సగుణా వనలంకృతీ పునఃక్వాపి"

అని మహామహోపాధ్యాయ గోవిందాచార్యులు సిద్ధాంతమును దెల్పిరి.

కావ్యాదర్శమునందుఁ గావ్యనిరూపణము చేయుచుఁ గవింగూర్చి యిట్లు చెప్పఁబడినది:

"శ్లో. తదేత త్కావ్యసర్వస్వం సమాధి ర్నామ యో గుణః,
కవిసార్థః సమగ్రోఽపి త మేన మనుగచ్ఛతి;
ఇక్షుక్షీరగుడాదీనాం మాధుర్య స్యాంతరం మహత్,
తథాపి నతదాఖ్యాతుం సరస్వత్యాపి శక్యతే;
నైసర్గికీచ ప్రతిభా శ్రుతంచ బహునిర్మలమ్,
అమందశ్చాభియోగోఽస్యాః కారణం కావ్యసంపదః;
నవిద్యతే యద్యపి పూర్వవాసనా
గుణానుబంధి ప్రతిభాన మద్భుతమ్;
శ్రుతేన యత్నేనచ వా గుపాసితా
ధ్రువం కరోత్యేవ కమప్యనుగ్రహమ్,
తద స్తతంద్రై రనిశం సరస్వతీ
శ్రమా దుపాస్యా ఖలు కీర్తి మీప్సుభిః
కృశే కవిత్వేఽపి జనాః కృతశ్రమా
విదగ్ధగోష్ఠీషు విహర్తు మీశతే."
౧౦౫.

ఇట్లు తరుణవాచస్పతిగారు సిద్ధాంతము చేయుటఁ జూడఁగా వారిమతిప్రతిభ యమేయమని చెప్పకతప్పదు. కవియం దొకానొకయపూర్వప్రతిభ గలదని యందఱంగీకరించినవిషయమే కాని క్రొత్తదిగాదు. ఏశాస్త్రమునందు నిట్లే ప్రమాణము లుండు ననవచ్చును. కాని యించుక యాలోచించిన నేది యుత్కృష్టవిషయమో యనితోఁపక మానదు.

ఈరీతిఁ గావ్యస్వరూపమును దెల్పి కవిలక్షణములు ప్రాచీనులు సిద్ధాంతము చేసిరి. అసిధారావ్రతచర్య యన్నట్లు కవి యమేయబుద్ధివిభవమున గోడలేని చిత్తరువు వ్రాయుట యొకానొక యనిర్వచనీయప్రతిభచేతనే యనికనుఁగొనవచ్చును. ఆ ప్రతిభ యితరవిద్యలయందును గల్గవచ్చును గాని కవియందు నావిర్భవించిన ప్రతిభయే మిన్నయని యెన్నఁదగియున్నది.

ఇట్లు నియమములం బరిశీలింపఁగాఁ గవిత్వమన మిగులఁ గష్టమైన కార్యమేకాని సులువగునది కాదని పొడకట్టును. ఔరా! ఛందోవ్యాకరణనియమముల వీడక, అలంకారశాస్త్రమును వేయికన్నులఁ గనిపెట్టి, లోకానుభవము నెఱింగి, ప్రాచీనులయూహ లెట్లు ప్రవహించినవని గుఱుతెఱింగి, సమయమును బరికించి, కాలమునూహించి, భాషారక్షణోపాయము లివియని నిశ్చయించి, స్వకృత్యమునకుఁ గడంగవలయు. ఇం దేది లోపించినను గృతకృత్యుఁడు కానేరఁడు.

నియమములఁ బాటింపక యొనరించినది కావ్యమనఁబడదు. కాని యేదో యొకరీతి నలంకారశాస్త్రమునఁ బ్రఖ్యాతి కెక్కెను. దోషప్రకరణ మట్టివాక్యముల కేకదా యేర్పఱుపఁబడినది? దానికి లక్ష్యములు కావలయునుగాన నందుల కుపయోగించును. కాననే "కావ్యాలాపాంశ్చ వర్జయేత్" అన్నసూక్తి వెలసినది. అట్లుగాక యొప్పినకాలఁది సత్కావ్యముల నిర్మాణము వేయుటయే కవికృత్యము.

రసనిరూపణము

"వాక్యం రసాత్మకం కావ్యమ్." అనుచో రసాత్మక మనఁగా రసాలవాలముగా వాక్యమొప్ప వలయునని భావము. అట్లు కానిచో నది వాక్యము కాదు; తత్సంహితము కావ్యమును గాదు. రసమనఁగా:

" శ్లో. విభావే నానుభావేన వ్యక్త స్సంచారిణా తథా,
రసతా మేతి రత్యాది స్థాయీభావ స్సచేతసామ్.
సత్వోద్రేకా దఖండస్వప్రకాశానందచిన్మయః,
వేద్యాంతర స్పర్శశూన్యో బ్రహ్మాస్వాదసహోదరః;
లోకోత్తరచమత్కారప్రాణః కైశ్చి త్ప్రమాతృభిః,
స్వాకార వదభిన్నత్వే నాయ మాస్వాద్యతే రసః."

అని సాహిత్యదర్పణమునఁ జెప్పఁబడినది.

"విభావానుభావ సాత్వికవ్యభిచారిసామగ్రీ సముల్లాసిత స్థాయి భావో రసః."

అని ప్రతాపరుద్రీయము.

"రసతే స్వాదనార్థత్వా ద్రస్యంత ఇతి తే రసాః."

అని భావప్రకాశిక.

"శ్లో. కారణా న్యథ కార్యాణి సహకారీణి యానిచ,
రత్యాదే స్థాయినో లోకే తానిచే న్నాట్య కావ్యయోః;
విభావా అనుభావా స్త త్కథ్యంతే వ్యభిచారిణః,
వ్యక్త స్సతై ర్విభావాద్యైః స్థాయీభావో రస స్స్మృతః."

అనికావ్యప్రదీపము. ఈరసములు ఏతన్మతమున నెనిమిది:

"శృంగారహాస్యకరుణరౌద్రవీరభయానకాః,
భీభత్సాద్భుతసంజ్ఞా చే త్యష్టౌ నాట్యే రసా స్స్మృతాః"

అని యుపపాదించి;

"నిర్వేద స్థాయిభావాఖ్య శ్శాంతోఽపి నవమో రసః"

ఇట్లు రసములు తొమ్మిదనియుఁ దల్లక్షణము లివి యనియు విమర్శింపఁబడియె. అట్టిశాస్త్రకర్త లేటికో కవి సర్వతోముఖముల వ్యాపింపకుండ దోషప్రకరణమును జెప్పిరి. తల్లక్ష్యముగాకుండఁ గవి జాగరూకుఁడై మెలఁగ వలయు. ఏమాత్రము ప్రమాదంపడినను దోషలక్ష్యముగఁ గవిత్వము చెప్పినవాఁ డగు. ఐనను గవి నిరంకుశ గజమువలె విచ్చలవిడిఁ దిరుగవచ్చునన్నసిద్ధాంత మొక్కండుగలదు. కాని యది చాలసేపు [illegible] లక్షణతిరస్కారము చేయుట కవితాలతకు విషజలము పోసినట్లే. అట్టిపాపమునకుఁ బాలుపడరాదు. స్వాతంత్ర్యము కవికిలేదా యని బొడ్డున జన్నిదము దోఁపి కలహమునకు వచ్చినఁ జెప్ప వీలుండదుగాని యించుక యోర్పుమై నిలువంబడినఁ జక్కఁగాఁ దెలుపవచ్చు. ఎందుస్వాతంత్ర్యము? అనుప్రశ్నమునకు నుత్తరము భాషాంతరీకరణమునందుమాత్రమే. తక్కినవిషయముల నతని కధికారమే లేదు. లోకాచారవిరుద్ధముగా వర్ణింపవచ్చునా? అసంగతములుగా శబ్దములఁ బ్రయోగింపవచ్చునా? ఇందేవియుఁ బనికిరావు. భాషాంతరీకరణమున మాత్రము యథాశక్తిఁ దనస్వాతంత్ర్యమును జగమునఁ జాటవచ్చు. కవిసమయముల నుల్లంఘింపరాదు. కవిసమయము లనఁగా లోకాచారసారములేయని యెఱుంగ వలయునేకాని తోఁచినట్లు చేర్చినవికావు. ఈయలంకారములు, కవిసమయములు, ద్వీపాంతరనివాస మొనరించువారల కంతగా పనికిరాకపోవచ్చును. కాని ముఖము సూర్యబింబమువంటి దనవచ్చునా? కాక నేత్రతుల్య నేత్రము లనవచ్చునా? అట్టివన్నియు విశేషలోకానుభవముగల పూర్వులే యేర్పాటుచేసియున్నారు. అట్టి వానిలోఁ గవిస్వతంత్రతను జూపరాదు.

దోషప్రకరణ మొక్కదానిం బఠించిన మన పూర్వుల మతిప్రతిభ యెట్టిదో తెలియఁబడును. ఒక్కయుదాహరణముఁ జూడుఁడు: పదదోషములయందు క్లిష్టత్వమను దోషముగలదు.

"అర్థప్రతీతే ర్వ్యవహితత్వం క్లిష్టత్వమ్."

అనిలక్షణము. అనఁగా అనేకపదప్రతీతివ్యవధానమువలన ఆలస్యముగాఁ బ్రకృతార్థము తోఁచుట యని దాని యర్థము.

ఉదా. "క్షీరోదజా వసతి జన్మభువః ప్రసన్నాః"

అని అనఁగా జలము నిర్మలముగా నున్నదని దీనిభావము. ఈయర్థము చెప్పఁబూని కవి క్షీరోదజా=లక్ష్మికి, వసతి నివాసము అగుపద్మమునకు, జన్మభువః, ఉత్పత్తిస్థానము లనఁగా జలములని యర్థము. ఇది, ద్రావిడప్రాణాయామ మన్నట్లు "లక్ష్మి పద్మమం దుండును; ఆపద్మము జల

ములఁ బుట్టును"అని క్రమముగా నర్థము చేసికొనుచు రాఁగా జలములుగదాయని తోఁచును. ఇట్టిది ప్రయోగార్హములు కావనిరి. ఎంతటిసూక్ష్మబుద్ధితో నాలోచించిరో యోజింపుఁడు. అనఁగా పద్యము చదువఁగనే యర్థముకావలెనే కాని చాలసేపాలోచించకుండ నర్థము తోఁచనట్లు కవిత్వము చెప్పరాదని పెద్దలభావము. అట్టి నియమముల నుల్లంఘించుట యనఁగా నర్థమేమి? నియమోల్లంఘనము విలయహేతువు. పశుపక్ష్యాదులు కూడ స్వస్వనియమముల నుల్లంఘింపక కాలోచితక్రీడల నాచరించుచున్నవి. వృక్షములు లతలు సైతము ఋతుధర్మములఁ బాటించుచున్నవి. మనుజులు వానింబరిత్యజించుటయన నేమియో తెలియరాదు. పశుపక్షివృక్షలతాదులకు నియమములు భగవత్కల్పితములు. మనుజులకు నందును గవిత్వమునకుఁ బురుషవిశేషకల్పితములు. కాన నీయుదాహరణము పనికిరా దనవచ్చును. వాస్తవమే యని యంగీకరింతము. ఐనను గవిత్వనియమములుకూడ విశేషపాండిత్యము, అత్యధిక లోకానుభవము గలిగిన మహాత్ములచేతనే యేర్పఱుపఁబడినవి కాని నాలుగక్షరములు నేర్చుకొని సర్వజ్ఞత్వమును బ్రకటించుకొనుచుఁ, బ్రతికవివర్యు నాక్షేపించుచు శక్తిహైన్యమును గప్పిపుచ్చుటకై వ్యాకరణములేల యనుచుఁ, బద్యము కుదురకపోయినచో యతిప్రాసముల నాశనముచేయఁబూనుచున్న నావంటియల్పజ్ఞునిచేఁ గల్పింపఁబడినవి కావు. లోకమా వాడుకలకు నలవాటుపడినది. వానిని మీఱినఁ గ్రొత్తసృష్టిగను అసహ్యముగను నుండును. వర్ణనాంశములందుఁగూడ నిచ్ఛానుసారము ప్రవర్తింప వీలుండదు. శాస్త్రశృంఖలాబద్ధుఁడే కావలయు. శృంగారరసము నాక్షేపించుచుఁబచ్చిబూతుల నభిలషించు నవీనయోగులు కొందఱు గలరు. కాన శృంగారముకూడ సమయోచితముగను, ఏవపుట్టకుండున ట్లుండవలయునే కాని స్వేచ్ఛగాఁ బ్రవర్తింప వీలుండదు.

ఈ పైవాక్యములచేఁ గవికి స్వాతంత్ర్యమే లేదనునూహ గలుగవచ్చును. కాని కొన్ని విషయములందు సంపూర్ణస్వాతంత్ర్యము గలదు. ఎందు? అన, భావప్రకటనము చేయునపుడు, పలుపోకలం బోయి యెట్లెట్లు విస్తరించిచెప్పిన నెల్లరకు బోధపడునో యట్లు చెప్పుసమయమునఁ గవి "నిరంకుశాః కవయః" అన్నానుడిని సార్థకముచేయుచు విచ్చలవిడి ప్రవర్తింపవచ్చును. ఆ పనియే కవికిం బ్రధానము. వనితామణుల కచోర్వాదుల వర్ణించుటకు మాత్రమే కవి పుట్టలేదు. అది పరమపురుషార్థము కాదు. నవరసములు సమయోచితములుగాఁ బ్రశంసించుచుఁ గథాభాగమున దృష్టినిలిపి నీతిని బోధించుటకే కవి ప్రయత్నింపవలసియుండును. అది మానినఁ గవికపుల కభేదమే. ప్రబంధములు వ్రాయునపుడును ప్రమాదంపడకయసహ్యముగఁ గన్పడునట్టివర్ణనములతోఁ గాలము పుచ్చక కథాచమత్కృతియందుఁ దననేర్పు వెలయించుట కవికిఁ బరమకృత్యము. ఇట్లనుటచే రసభావాదులయందు శాస్త్రనియమముల మీఱక, కథాభాగ విస్తృతియందు నిచ్ఛానుసారము కవి మెలఁగవలయునని తెలియందగు. సర్వవిషయములందు నిచ్ఛానుసారమే మెలఁగవలయు నన్నచో నది లోకవిరుద్ధమే యగును. ఈవిషయమున మనవారెంత మెలఁకువ గలిగి మెలఁగిరో చూడుఁడు;

దోషమన నేమి?

"రసాపకర్షకాదోషాః"

సాహిత్యదర్పణము

వ్యా. సాక్షాత్పరం పరయావా రసాదీనాం సమ్యక్ ప్రతీతి ప్రతిబంధక కావ్యధర్మత్వమ్ దోషత్వ మితి దోషసామాన్యలక్షణమ్"

అని. అందుఁ దొలుతఁ జేర్కొనఁబడినది దుశ్శ్రవత్వము. అనఁగా,

> "పరుషవర్ణతయా శబ్దస్య కర్కశాక్షరతయా శ్రుతి దుఃఖావహత్వమ్. వర్ణావచ్ఛేదే నాత్మని దుఃఖజనకత్వమ్; దుశ్శ్రవత్వమ్."
>
> ఉదా:
>
> "కార్తార్థ్యం యాతు తన్వంగీ కదా ఽనంగవశంవదా"

అని ఇందు 'కార్తార్థ్యమ్' అనుచో యణ్ ప్రత్యయాంతపదమునఁ బరుషాక్షర మున్నందున నొకదోషమనిరి.

పాఠకులారా, వింటిరా మన పూర్వులభావమెట్టిదో! పరుషాక్షరములుగూడ నుండఁగూడ దనిరి.


ANCIENT HINDU SOCIAL SERVICE

ఆది హిందూ సాంఘిక సేవాసమితి సభ-హైదరాబాదు



ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రథమాంధ్రపట్టభద్ర సన్మాన సభ-హైదరాబాదు

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయసమావేశము–హైదరాబాదు–శ్రీ శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు అధ్యక్షులు

నిజాంరాష్ట్రాంధ్రజన కేంద్రసంఘ తృతీయ సమావేశః–మధిర–హైదరాబాదు

సెబాస్, అని మెచ్చవచ్చుఁగదా! కేవలశ్రుతిహితవర్ణయుక్తమై యపారానందజనకమై కవిత్వ మలరారవలయునని వారిభావము. ఉదాహరణము:

"లతాకుంజం గుంజ న్మదవదలిపుంజం చపలయన్
సమాలింగ న్నంగం ద్రుతతర మనంగం ప్రబలయన్,
మరున్మందం మందం దళిత మరవిందం తరళయన్
రజోబృందం విందన్ కిరతి మకరందం దిశి దిశి."

అనునట్లు కర్ణములకపారసుఖావహమై కవిత్వము వెలయుటయే శుభమని సోదాహరణముగా సిద్ధాంతము చేసిరి. ఇట్టియుదాహరణములం జూపఁబూనిన హద్దుమీఱినట్లగునని విరమించెద. శాస్త్రకర్తల యాదేశమును అనుసరింపఁజాలకపోవుచున్నారమేకాని తదనుసరణమున శక్తి యున్నచోఁ గాళిదాసును మించఁజాలమా? గణయతిప్రాసనియమమాత్రమే కవిత్వము కాదన్నమహాత్ములకు నమస్కారములేకాని యవేలయన్నవారికి నమస్కరింపఁజాలకున్నవాఁడ. అవియు నివియుఁ బ్రధానమన్నచో వారిమాట శిరసావహింపక తప్పదుగదా!

ఇఁకఁ దెనుఁగుకవిపుంగవులు ప్రాచీను లెట్లు భాషాంతరీకరణమునఁ దమస్వాతంత్ర్యమును గనఁబఱిచిరో నాలుగుమాటలు వ్రాసెద:

నన్నయభట్టారకుఁడు

ఈ కవివరేణ్యుఁడు తాఁదెనిఁగింపఁబూనినది మహాభారతమగుట చక్కఁగాఁ దలంచి యంతటిగ్రంథమును దెనుఁగుభాషకు మార్చిన నెంతగ్రంథమగునో, ఓపికమై నంతటిగ్రంథమును జదువఁగలవా రుందురో లేరో అని యూహించి భారతకథను జక్కఁగాఁ దెలుపుచు ధర్మమును సంగ్రహించి ప్రజాహితము పొంటె వ్రాసినఁ జాలునని నిశ్చయించి యారీతినే వ్రాసిరి. వారి యూహకు దైవము తోడు గాలేదుగాని అయియున్నచో నామహాకవిశిరోమణి కవిత గంగానదివలె నెట్లు ప్రవహించునో యెవ్వ రెఱుఁగుదురు? దైవము వారికిఁ దోడుపడక యాకవిబ్రహ్మను వంచించెను. ఆమహామహునికవిత్వమనర్గళధారఁ బ్రవహించుచు, రసికజనమహానందకరమై పరిశుద్ధమై యలరారును. వారికరణ్యపర్వమును దెనిఁగించు తఱి వెఱ్ఱి యెత్తె నన్నమాట యెంతటియసంగతమునకు లక్ష్యము? ఈపద్యము వెఱ్ఱియెత్తినపుడు చెప్పినదేమో!

"చం. దళితనవీనకందళ కదంబకదంబకకేతకీరజో
మిళితసుగంధబంధురస మీరణుఁ డర్క సఖుఁ దూఁచుచుండఁగా
నులియుచు మొల్లగుత్తులను నుయ్యెలలొప్పగ నెక్కియాఁగ ను
ల్లల దళినీకులంబు మృదులధ్వని గీతము విస్తరించుచున్."

"శా. శారదరాత్రు లుజ్జ్వలలసత్తరతారకహారపంక్తులం
జారుకరంబు లయ్యె వికసన్నవకైరవగంధబంధురో
దారసమీరసౌరభము దాల్చి సుధాంశువికీర్యమాణక
ర్పూరపరాగపాండురుచిపూరము లంబరపూరితంబులై."

ఇవి వారికవిత్వమునఁ గడభాగమునఁ నున్నవి. ఈపద్యములు చెప్పినతఱి వెఱ్ఱి యెత్తినదనుట యెంతపాపము!!

ఇట్టితావులఁ గవి తనయిచ్ఛానుసారము సందర్భశుద్ధిని వదలక స్వాతంత్ర్యమూని సర్వతోముఖములఁ దనభావమును వెదఁజల్లవచ్చును.

మహాకవి తిక్కనసోమయాజి

ఈకవిపితామహుఁడు తేటగ నుండుతెనుంగుమాటలఁ బలికి రసికుల నానందింపఁజేయుటలో అనన్వయాలంకారమువలెఁ దనకుఁ దానేసాటి. నవీనకల్పనల కీతఁడు తండ్రి. సాధారణముగా వాడఁబడుపదములనే చెప్పి పద్యమును హృద్యముగాఁ జేయుటలో నింతవాఁడు లేఁడు.

"తే. కథ జగత్ప్రసిద్ధిగావునఁ బూర్వప
ర్వార్థయుక్తి చేయునట్టియెడల
యత్న మించుకంత యయినను వలవదు
వలసినట్లు చెప్పవలసియుండు."

ఇందుఁ బ్రయత్నపూర్వకముగాఁ జెప్పినమాట యొకటియైనఁగలదా!

"తే. నీవు దుర్జాతి గామికి నీవసాక్షి
పరసతీసంగమున వచ్చు పాపమునకు
నోరుతునుగాని సైరింప నోపఁబచ్చ
విలుతు తూపులతాఁకున కలశఁబోఁడి."

ఇట్లు భారతకవులు ఆంధ్రీకరణమునకుఁ ద్రోవఁజూపిరి.

కాఁబట్టి వారిని లక్ష్యముఁగాఁ గొని తరువాతిమహాకవులు తమకుంగల స్వాతంత్ర్యము నిచ్ఛానురూపంబుగా వినియోగించుచు వచ్చిరి. కావునఁ గవి యిచ్ఛానుసారము మెలఁగ వచ్చుననుటయెంతవఱకో యనువిషయమునజాగరూకులై మెలఁగఁదగు. రసములఁ గల్పించి, యలంకారములఁ బుటెంచి, గ్రామ్యపదములం బెంపొందించి, చప్పిడివర్ణనములచేఁ గాలముపుచ్చుచుండక ప్రాచీనులమార్గమునే శరణముగా గ్రహించి ప్రవర్తించుచు భాషాజననీపాదపద్మారాధనముగావించుట మేలని విన్నవించుచున్నవాఁడను. ఇందున్నలోపములను బాటింపక గుణ మేదే నున్న మన్నింతురని ప్రార్థించుచు నీవిషయము నింతట విరమించుచున్నవాఁడను.

మార్పు

దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు

ప్రభులు మాఱిరి ప్రభులధర్మములు మాఱె
రాజ్యములు మాఱె, రాజ్యతంత్రములు మాఱె
ప్రజలు మాఱిరి ప్రజలభావములు మాఱె
ప్రకృతిసిద్ధంబు మార్పు ప్రపంచమునకు
మాఱకుండుపదార్థ మీమహిని సున్న
మార్పెఱుంగని దొక్క బ్రహ్మంబుదక్క.

కవులుమాఱిరి పాఠకగణము మాఱె
కావ్యములు మాఱె కావ్యలక్షణము మాఱె
కథలు మాఱె కథానకక్రమము మాఱె
వాఙ్మయము మాఱె వాఙ్మయఫలము మాఱె
మాఱకుండున దేది ? భూమండలమున
మార్పెఱుంగని దొక్క బ్రహ్మంబుదక్క.

ప్రజల గుర్తించి ప్రభుఁడును, ప్రభువు నెఱిఁగి
ప్రజలు మాఱుట మేలు పరస్పరంబు,
ఎడ్డెలయి మాఱకుందురయేని రెండు
తెగల కరయ మనశ్శాంతి గగనసుమము
లాభ మంతకుమున్నె హుళక్కి గాన
కలుగునె సుఖంబు? షష్ఠాష్టకంబుగాక.

కవులు చూపెడు క్రొత్తమార్గముల నెఱిఁగి
పాఠకులు, పాఠకులమనోవాంఛ లెఱిఁగి
కవులు మాఱుట హర్ష సంగతికిఁ దెరువు
మొప్పెలయి మాఱకున్నచో మూగ చెవిటి
ముచ్చటలు కావె యవ్వారి మొత్తుకోళ్లు.

కవులు, పండితవరులు, భూధవులు, మఱియు
కావ్యములు, శాస్త్రములు, రాచకార్యములును
మతము, లాచారములు గూడ మాఱుచుండ
నెవరు మాఱినఁగాని మా కేమి మేము
మాఱము 'ససేమిరా' యనుమనుజగణము
నెల్లఋతువుల మార్పొకయింత లేక
ఒక్కతీరుననే పడియుండు పాడు
మోడుమ్రాఁకులతోఁ బోల్పఁ బోలదేమొ ?

ఎవ్వరికిఁగాని కాల మొకేవిధాన
జరుగఁబో దెల్లకాలంబు, సమయమునకుఁ
దగినవేషంబు వేయుట తజ్జ్ఞహితము
బండవలె మాఱకుంట పాషండమతము.

అగ్రమున నున్నవారెల్ల రంతమునకు
నంతమున నున్నవారెల్ల రగ్రమునకు
నెగుడుదిగుడైనవిధ మదియెల్ల యెఱిఁగి
మార్పునందుట ప్రాజ్ఞసమ్మతమతంబు.

విమర్శనపంథ

కవికొండల వెంకటరావుగారు, బి. ఎ., బి. యల్.

కొందఱు పుస్తకములు వ్రాయుచుండుటయు, ఆ పుస్తకముల నొకకొందఱు విమర్శించుచుండుటయుఁ జిరకాలమునుండి కనుచున్నాము. రెండును సైదోడు లనవచ్చు. నాకుఁ దోఁచినఫక్కిఁ గడచిన సంవత్సరాది సంచికను "గ్రంథరచన" మను వ్యాసమున గ్రంథరచనావిధానము నొకింత సూచించితి. అది సూచించిన వెంట విమర్శనావిధానమునుగూడ సూచించుట కర్తవ్యమని తలపోసి యీవ్యాసమునకుం గడంగితి.

హాయిగఁ జల్లనిపైరుగాలి వీచుచున్నది. మల్లెతీగ మొగ్గతొడిగినది. మామిడిచెట్టు కాసినది. అట్టి మనోహర చైత్రవాతావరణమధ్యమందు తీయనిపాట కోయిలపిట్ట పాడుచున్నది. దాన నవ్వనమెల్ల మార్మ్రోగించుచున్నది. అట్లే యొకానొకపరిస్థితి నొకానొకకవి యుదయించి ఆమధ్యమమునఁ బాడుచు నాయాపికబృందము యొక్క డెందంబులఁ బ్రతిధ్వనులనీనఁ జేయుచుండును. ఆప్రతిధ్వనులే ఆకవిపై సువిమర్శనము. నాఅభిప్రాయములో ఒకకవియు, ఆకవిపై విమర్శకుఁడును మునుముం దొక్కపరిస్థితికి లోనై యుండవలయు. భిన్నపరిస్థితులం దుండరాదు.

కావున నొకానొకకవిపై సరియైన యభిప్రాయమును వెల్లడిపఱుప సాహసించునాతఁ డాకవియొక్క సుకృతంబులఁ దాన స్వయముగఁ జదువుచు ఆకవి యొక్క పరిస్థితియందు నిమగ్నుఁడగుచు మఱిమఱి చదివి వెల్లడిపఱుపవలయు. అట్టి పరిస్థితి పరిశోధనకుం గడంగక తనకు ననుశ్రుతంబుగను నభ్యాసవశంబునను నలవడుచు వచ్చిన భాషాభావతర్కవ్యాకరణఛంద స్సూత్రసూచీనిపీడనంబున కాతనికావ్యంబులం గుఱిసేసి యం దేమియుఁ గానరాదనుట విమర్శనలక్షణంబు గాదు.

ఒకానొక కవనపుఁదునుక యంత క్రితమున్న వ్యాకరణమునుబట్టి ఛందస్సునుబట్టి భావనుబట్టి తదితర పరికరములఁబట్టి వచ్చునట్టిది కాదు. అట్లగునెడల దానికిని బాలశాలలయందు నొకశాఖను వినిర్మించి యందఱిచేతను గవనముం జెప్పించుచు విశ్వవిద్యాలయమునం దొకయాచార్యపీఠము నేర్పఱించియేయుందురు. అది అట్టిది కాదు. ఒకానొక మానవునియొక్క జీవితమునం దొకానొక భావపరిపక్వపరిస్థితి ప్రస్ఫుటీకరించు ప్రజ్ఞ ఆ మానవునకే తెలియదు. ఆలోచించి ఆలోచించి, గంగా జలావగాహానంతరంబు వెలికివచ్చుచు నుచ్చాటనం బొనర్చు పవిత్రుని మంత్రంబులమాడ్కి నాతఁ డుద్ఘోషించు నాయుచ్చారణంబునందలి యుత్కృష్టత, యుత్కంఠ, యుద్దేశ్యము, యూహ కనుఁగొనవలెనన్న విమర్శకుఁడును తదవగాహనమునం దభినివేశము గలవాడు కావలెను.

వ్యాస వాల్మీకాదుల మహాగ్రంథంబులందలి సంగతు లుత్సాహముతో నేర్పవలెనన్న యక్ష రాక్షస రూపములయందును నవతార పరిణామము నందును మనకుఁ జక్కనినమ్మక ముండవలెను. అట్లే ప్రబంధకాలమునాఁటి యుద్గ్రంథముల నుప్పొంగుదమన్న ఆనాయకునిఠీవియందు, ఆనాయకియొక్క సుతారపు నేవళమునందు మనకు సానుభూతి కుదురవలెను. లేనిచోఁ దొల్లింటివి పిల్లనిబూచికథలై పోవు. కడపటివి వెఱ్ఱివెఱ్ఱి పోకడలవలె పొడకట్టు. ఎందును గవిత్వమే యగుపడదు. అట్లుకాక మన మొకసారినమ్మితిమా "దశాస్య" "దశకంధర" "సింహోరస్క" "కృశోదర" మొదలగు మాటలును "నతనాభి" "లతాంతాయుధ" మున్నగు

సుద్దులు నీమునుముందు నమృతసందర్శనం బొదవించుచుండు.

అదేపంథను నేఁటికవిత్వసంపదనుదిలకింతుమా అభినవకవికుమారుం డెందున్న వాఁడు. పృథివ్యాపస్తేజో వాయురాకాశములను పంచమహాభూతములకుఁ గూఁతుండ్రు కొడుకులు పుట్టువారలను నమ్మకము లుండునాళ్లను లేఁడు. ఆతఁడు వియోగిని ననఁటాకులపైని, తామరపాకు వీవనలనడుమ, వలిపెవెన్నెల ముదురువెన్నెలకలిపి చకోరపుఁ బేరటాండ్రకు జుఱ్ఱుపదునుగ జేయు శేలవేడిమి పోడుములగడపుట లేదు. వేదయుగము, పురాణయుగము, చరిత్రయుగము గడచి యాధునికయుగముం బ్రవేశించి యాతఁడు తనచుట్టును విజ్ఞానశాస్త్రవిజృంభణమ్మును, ప్రకృతితత్త్వప్రతిపాదనంబును, ప్రజాస్వామ్యసముద్ధరణంబును గనుచున్నాఁడు. ఆతఁ డీనాఁడు సామాన్యుఁ డనుభవించు కుటీరభోగమును, నిరుపేద వెలిపుచ్చునిశ్వేదవేదాంతమును కని విని హృదంతరసంచలితుఁడగుచున్నాఁడు. ఆ వాతావరణంబునడుమ పెద్దనార్యుండు సాహసించి యుపయోగించిన “ఇలువెల్లనీక” అనుదానిని దనదృక్పథమున కనుగుణంబుగ “ఇల్లెల్లనీక” అని మార్చుచున్నాఁ డనుకొందము. విమర్శకుఁ డామార్పులవలన ఆప్రత్యేకపు టుదంతము పరిస్ఫుటమగుచున్నదా లేదా యని చూడవలయునే కాని “ఎల్లనీక” యేమిటని ఒకింత భాషావైరుధ్యమున కులుకరాదు.

భాషమాఱుచుండు. భావము క్రొత్తదారి తీయుచుండు. విమర్శకుఁడును వానితోఁగూడ సచేతనత్వము చూపుచుండవలయును. ఇప్పుడిప్పుడు పత్రికాముఖంబులనందందు గనవచ్చు కతిపయాధునిక కవికృతంబులకును నందుపై విమర్శనంబులకును గల వైరమునకు నపోహకుంగల కొంతకారణ మయ్యాధునికకవి ప్రస్తుతయుగపరివృతుఁడై విరచించుటచేతను దానిని బూర్వయుగసాంప్రదాయముననుసరించివిమర్శకుఁడనువదింపఁబోవుటచేతనునని నేను జెప్పసాహసించుచున్నాను. ఇం దేదికూడదు అని అనుటలో నెవ్వరి కెట్లుతోఁచినను నాకుఁదోఁచునది వ్రాయుటలో వెనుకాడకున్నందుల కాకతిపయవిమర్శకులు మన్నింతురుగాక.

కవి యెప్పుడును దనకాలముతోఁ, దనపరిసరప్రాంతముతోఁ దన యుగధర్మముతో నుండును. అవ్వాని గొండాడును. కాని వెనుకకు ముందుకుఁబోవఁడు. పూర్వసాంప్రదాయ మాతనికిఁ గేవలము సుతిమాత్రముగఁ బచరించు. ఉత్తరవిశేషములు వ్యక్తివికసనమాత్రములై తోలఁకాడు. అంతియేకాని ధర్మశాస్త్రకారకునివోలెఁగాని, జోస్యునిభంగి కాని దేనిని బ్రతిపాదింపఁడు. కాలభంగిమములతో నాతనిఊహాలు తీగసాగుచుండును. వాల్మీకాదుల యీవల, మఱి అట్టిరాక్షసరూపములతో, అట్టి పెద్దపెద్దపురాణేతిహాసవర్ణనములతో, అట్టి ఏకఛందస్సుతో 'గ్రంథములు వెలువడుట కనుచుంటిమా? ఆతరువాతను కాళిదాసభవభూతుల విరచనములభాతి నొక్కొక్కరసముం గరువుగట్టి పోఁతపోయుపుస్తకములం జూచుచుంటిమా? అష్టాదశవర్ణనములం బరిగణించి వ్రేలుమడంచిచూపఁగల ప్రబంధము ప్రచుఱింపఁబడుచున్నదా? లేదు. ఈకవులు వ్రాయరు. వ్రాయలేరు. వ్రాయవలయునని వెనుకటివారితో సరిపోల్చి విమర్శకుఁడు నిరాశను నిట్టూర్పును పుచ్చరాదు. అది అప్రస్తుతము.

కావున సద్విమర్శకుం డెందును గవివలెనే తదనసరపరిస్థితికి లోనై యుండవలయు. అట్లుండుటవలన లాభమేమియని యందురేమో? అందువల్ల యాతని కొక్రొత్తచూపు, ఒకక్రొత్తపదప్రయోగము, ఒకక్రొత్తపోకడ కనఁబడుచు, చిత్తముత్తేజితంబగుచుండు. క్రొత్తభావమును బురాతనపుటనుశ్రుతితో జతపఱుచుట తరుణీమణిని దాతకుఁ గట్టిపెట్టుట.

లీల

దుర్గుమహంతి సీతారామశర్మ గారు

కలకంఠకులకంఠ కలనిస్వనంబులం, దలఁపించు జిలిబిలి పలుకు లొప్ప
సుమవారసుకుమారశోభితతనువల్లి, సౌదామినీలతాసరణిఁ జూప
శరదిందుకరమనోహరదరస్మితకాంతి, ప్రేమాంకురముఁ బల్లవింపఁజేయ
మందాకినీపద్మసుందరేక్షణముల, వలపుచూపులబాయ నెలకొనంగఁ
గోరి పరియించి వలపించి కూర్మి నించి, కవికుమారవిధాత్రుని కంఠమందు
జంపకోత్పలముఖమాల్యసంచయంబు, దివ్యముగ వైచితివె! భారతీకుమారి !!

సీ. మత్తకోకిలసుధామధురభాషణముల, నెఱపుచు వలపింప నేర్చినావో!
చంపకమాలికా సౌరభంబునుబూని, కంఠసంశ్లేషంబుఁ గాంచినావో!
శార్దూలగాంభీర్యసరణిం బ్రదర్శించి, పొలయల్కచేఁ బ్రియుం బొందినావో!
మలయజశీతలాకలితవై లలితవై, మేనుతో మెయిఁజేర్చి మెలఁగినావో!
ఆటవెలఁదులయొయ్యార మభినయించి, వేడుకలఁ జూపి మరులలో వేసినావో!
ఏమిమందులనిడితివో యెవరికెఱుక! విడువఁజాలఁడు నిను మాకవిప్రవరుఁడు.

సీ. కలఁగన్నయపుడైన మెలఁకువయందైన, బొడఁగాంచుచుండు నీముద్దుమోము
మౌనంబునందైన మాటలయందైనఁ, దలపోయుచుండు నీచెలిమితీరుఁ
గష్టంబునందైనఁ గల్యాణమందైనఁ, గాంక్షించుచుండు నీకరుణఁబడయ
విలయాగ్నియందైన మలయాద్రియందైన, విహరించు నీచాయ వెంబడించి
నీవె జీవనంబు నీవె సర్వస్వము, నీవె నిక్కమైన నెచ్చెలివియు
నిన్ను విడువఁ డతఁడు నీ వెడఁబాయవు, కాలమెల్ల నిటులఁ గడచునేమొ !!

సీ. అర్థసంగ్రహణప్రయాసంబునకుఁ బోవఁ, డర్థసంపాదనవ్యాప్తి మెండు
లసదలంకారాభిలాష పుట్టఁగఁ బోదు, లసదలంకారాభిలాష మెండు
వృత్తినిర్వాహకవిధి గణింపఁగఁ బోఁడు, వృత్తినిర్వాహకవిధులు మెండు
భావవైచిత్ర్యస్వభావంబుఁ గనరాదు, భావచిత్రప్రభావంబు మెండు
గుణవికారంబులను లెక్కఁగొనఁడుగాని, గుణవికారంబులెల్లను గణనసేయు
మంచిదో! చెడ్డదో! నీదు మాయలోన, చిక్కువడినాఁడు; విడువ దీచిక్కెపుడు.

సీ. కాలాగ్నిశిఖలందు గంధసారముఁ దీసి, సంతసంబొదవించు జాణతనమొ!
హాలాహలంబునం దమృతంబుఁ బుట్టించి, ప్రవహింపఁజేసెడి ప్రాభవంబో!
మరుపథంబందు నిర్మలనిర్ఝరంబులఁ, గల్పించి మెప్పించు కౌశలంబో!
వాగస్త్రముల శాత్రవధ్వంస మొనరించి, వీరకేళినిజల్పు విక్రమంబో!
భావనాసృష్టి నొనగూర్చు ప్రౌఢిమంబో! మాకవిబ్రహ్మ కానందమయున కెపుడుఁ
గలుగుఁగాదె తావకసమాగమమువలన, సరసచ[illegible] భాషాకుమారి !!

౩. గ్రంథవిమర్శనము

సాహిత్యరత్నాకరము - వారణాసి ధర్మసూరి మహాకవి

శ్రీరంగము సోమేశ్వర శాస్త్రిగారు

పండితశేఖరుఁడును, మహాకవియు నైన నీధర్మసూరి మన యాంధ్రదేశపు * వెలనాటి బ్రాహ్మణుఁడు. కాసలనాటిబ్రాహ్మణుల యందుఁగూడ వారణాసియను గృహనామమును గలవారు కలరు కాని వారిగోత్రమును, ఈకవి గోత్రమును భిన్నములు. ఈప్రాంతంబునందు (అనఁగా గంజాము విశాఖపట్టణము జిల్లాలయందు) కాసలనాటి బ్రాహ్మణులు ధర్మసూరియొక్క సాహిత్యరత్నాకరమును జదువువాడుక గలవారు. ఈతనితాత ధర్మసూరి; తండ్రి పర్వతనాథసూరి; తల్లి యల్లమాంబ. సాహిత్య రత్నాకరమునందలి గ్రంథారంభసమర్థన తరంగమునం దీతని వంశాభివర్ణన విస్తరముగ నుపన్యస్తమయి యున్నది. సాహిత్యరత్నాకరంబునం దీతనితండ్రి యిట్లు వర్ణింపఁబడి యున్నాఁడు:—

“శ్లో. తస్యానుజః పర్వతనాథసూరి
రాసీ ద శేషాగమపారదృశ్వా;
ఐకాత్మ్యలీలాయిత మాదిమానాం
షడ్దర్శనీజన్మకృతాం మునీనామ్.”

“శ్లో. ఏకం కోఽపి సుదర్శనం భ్రమకరం పాణౌ లలాటే దధ
త్కశ్చి త్కామవిఘాతుకం పదతలే. కశ్చి చ్ఛివక్షోభకమ్;
నిశ్శేషభ్రమభంజికాం శివకరం కామప్రదాం పర్వతా
ధీశార్యస్సమదర్శయ ద్రసనయా షడ్దర్శనీ మద్భుతమ్.”

ఈతనితాతయగు ధర్మసూరికి మువ్వురుకుమారు లుదయించిరి. అందు పెద్దవాఁడు నారాయణసూరి. ఈతనిఁ దొలుత వర్ణించి తర్వాత “తస్యానుజః” ఇత్యాది శ్లోకములచేఁ దన జనకుని వర్ణించియున్నాఁడు. మూఁడవవాఁడు రామసూరి. ఈతఁడును మహాపండితుఁడుగానే వర్ణింపఁబడినాఁడు. కవియొక్క పాండిత్యంబును గూడ నీతనివర్ణనము సూచించుటచే నాతని పితృవ్యవర్ణనశ్లోకముల నిచ్చట నుదాహరించుట యనవసరము కాదు:—

“శ్లో. యేన స్వైర మభాణి పాణినిమతం ప్రాణాదికాణాదవా
గ్గుంఫే స్పష్ట మఘట్టిభట్టగురువా గుట్టీకృతే కుట్టిమే;
నిశ్శంకం నిరటంతి శంకరమతం చాక్షోది చాక్షాంఘ్రిణా
గ్ధ్వాన్యధ్వ న్యుదలా స్యఖండి నిఖిలా పాషండషండాటవీ.

శ్లో. ఆటోపోద్భటనాట్య ధూర్జటిజటాకోటీరకోటీనట
ద్గంగాతుంగతరంగరింగణభరప్రస్పర్థివాగ్వైభవః;
సోఽయం స్వంప్రతిభాద్యుమన్నికషణప్రోద్దీప్తషడ్దర్శనీ
రత్నస్రజ్మయకంధరో యదనుజో రామాహ్వయః పండితః.”

పై రెండు శ్లోకములకు నొక్కఁడే కర్త. అతఁడే రామసూరి. మనకుఁ బ్రస్తుతము వర్ణనీయుఁడగు ధర్మసూరి తాతయగు ధర్మసూరి పరమేశ్వరునిఁగూర్చి తపంబొనర్చి తనవంశంబునందుఁ దనతర్వాత నేడు పురుషాంతరములవఱకును విచ్ఛేదరాహిత్యమును గల శాస్త్రబోధను వరముగాఁ బడసెను. ఈవిషయము సాహిత్యరత్నాకరంబునం దిట్లు చెప్పఁబడియున్నది:

“శ్లో. య స్సప్తవారవిహితై ర్వరదా త్ప్రిహృష్టా
త్ప్రసాదమంత్రసపునశ్చరణైః ప్రహృష్టాత్;
ఆసప్తమా ద్వర మగా న్నిజవంశజానాం
విచ్ఛేదశూన్యవిమలాఖిలశాస్త్రబోధమ్.”

ఇంకఁ గవి తనప్రతిభ నెట్లు వర్ణించుకొనియున్నాఁడో కొంచెము విచారింతము:—

నరకాసురవధ (వ్యాయోగము) యందలి నటీసూత్రధారసంభాషణమందలి యీక్రింది వాక్యములంబట్టి యీతఁడు తర్కశాస్త్రమునందు విశేషప్రతిభాశాలియని తెలియుచున్నది.

“నటీ-(ఛాయా) నిసర్గవక్రతర్కకర్కశవచనవిలాసస్య ధర్మసూరే
ర్వచనాని కథం సుధారసమధురాణి సంవృత్తాని.
సూత్రధారః-తర్కే కర్కశతాం గతాఽపి నితరాం వాగ్వైఖరీ సత్కవే
ర్మాధుర్యం ప్రకటీకరోతి కవితా. కాలేషు కింవాద్భుతమ్;
పశ్యాత్యంతకఠోరతా ముపగతా గ్రీష్మే మయూఖావలిః
కిం నావిష్కురుతే నవామృతభరం భాసాంనిధేః ప్రావృషి.”

ఒక్కతర్కమునందే యననేల? చతుర్దశవిద్యలయందును బండితుఁడని యీతని సాహిత్యరత్నాకరము చాటుచున్నది. ఈయంశమును గవియే యిట్లు ప్రతితరంగాంతగద్యంబునందుఁ జెప్పికొనియున్నాఁడు:—

“ఇతి శ్రీమత్త్రిభువనపవిత్ర హారితగోత్రావతంస వారాణసీవంశపద్మాకరప్రభాతభానునా పదవాక్యప్రమాణపారావారపారీణశ్రీమహో

---

* వీరు ‘తెలగాణ్య’ బ్రాహ్మణులనియు, కృష్ణాతీరమున నున్న ‘పులివఱ్ఱు’ గ్రామవాస్తవ్యు లనియు తత్రత్యులు చెప్పుచున్నారు. ఇప్పటికిని ధర్మసూరివంశ్యులమని అక్కడి వారణాసివారు (తెలగాణ్యులు) చెప్పుచున్నారు. ధర్మసూరి కృష్ణానదినికూడ వర్ణించియున్నాఁడు. కృష్ణ మఃష్ణా తుసిష్ణాస్వపిజనదురితా” నిత్యాది. పేజి ౧౦౧ చూడుడు.—సంపాదకుడు.

పాధ్యాయ పర్వతనాథసూరి పండితమండలేశ్వరసూనునా శ్రీయల్లమాంబాగర్భరత్నాకర పారిజాతేన నిర్మలాచారపూతేన చతుర్దశవిద్యాస్థానసిద్ధాంతరహస్యవిజ్ఞానవతా శ్రీధర్మసంఖ్యావతా విరచితే శ్రీమద్రఘుపతిగుణమణిగణధామని సాహిత్యరత్నాకర నామ న్యలంకారశాస్త్రే రసనిరూపణం నామ దశమస్తరంగః."

"అంగాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః;
పురాణం ధర్మశాస్త్రంచ విద్యా హ్యేతా శ్చతుర్దశ."

అని చతుర్దశ విద్యాపరిగణనము.

ధర్మాంతర్వాణివర్య స్త్రిభువనవిదితే వారణాశ్యన్వయే య
స్సంజాతో యల్లమాంబాకృత సుకృతఫలం పర్వతేశస్య భాగ్యమ్;
వ్యాఖ్యావిఖ్యాతకీర్తే ర్వివరణగురువా క్సాంఖ్యముఖ్యాగమానాం
తస్యాలంకారశాస్త్రే విలసతి దశమో రామవర్ణ్య తరంగః."

అను శ్లోకముచేత నీతఁడు వ్యాఖ్యాతకూడ నయి యున్నాఁడని తెలియుచున్నది.

ఈతఁడు రచించినగ్రంథములయందు సాహిత్యరత్నాకరమనునది ప్రధానము.

సాహిత్యరత్నాకరమనునది యలంకారశాస్త్రము. ఇందు నాటకప్రకరణముతప్ప సాహిత్యవిషయికసర్వవిషయములును జర్చింపఁబడి యున్నవి. నాటకప్రకరణమును విద్యానాథుఁడు బాగుగా వ్రాయుటచే నీకవి దానిని విడిచిపెట్టియుండును. లేదా, దానికిఁ బ్రత్యేకశాస్త్రము లున్నవని విడిచిపెట్టి యుండును. తనకుఁ బూర్వమునందున్న యలంకారశాస్త్రములంగూర్చి కవి యిట్లు గ్రంథారంభసమర్థనతరంగంబునందుఁ జెప్పియున్నాఁడు:—

"అలంక్రియాః పూర్వతరైః ప్రణీతా నయోజితాః కాశ్చననాయకేన;
కైశ్చిత్తు కుక్షింభరిభి ర్నిబద్ధాః క్షోదీయసా కాశ్చన నాయకేన."

దీనికిఁ గవియే యిట్లు టిప్పణం బొనరించియున్నాఁడు:

"అత్రాలంక్రియా శబ్దస్యాధ్యవసాన లక్షణయాఽలంకార ప్రతిపాదకగ్రంథపరః ఐక్యప్రతిపత్తిః ప్రయోజనం క్షోదీయసా క్షుద్రతరేణ (ఈయసుని స్థూలదూరేత్యాదినాయణాదిలోపః, పూర్వగుణశ్చ) కుక్షింభరిభిః స్వోదరపూరకైః (ఫలేగ్రహి రాత్మంభరిశ్చ ఇతి చ శబ్దేన నిపాతనా త్సాధుః) నాయకో రత్నం నేతాచ."

పూర్వము రచియింపఁబడిన యలంకారములు (అలంకారము లనఁగా నలంకారశాస్త్రప్రతిపాదకగ్రంథములును, భూషణములును;) నాయక (ఏదోయొకనాయకుండని గ్రంథపరము, నాయకమణియని భూషణపరము) యుతములుకావు. మఱికొన్ని స్వోదరపూరకరచితములు క్షుద్రనాయక నిబద్ధములు నయియున్నవి; నాయకసంయుతములు కానివి దండిరచితకావ్యాదర్శము, మమ్మటాచార్యకృతకావ్యప్రకాశము మొదలయినవి. ధనము కొఱకు క్షుద్రనాయకనిబద్ధము లయినవి ప్రతాపరుద్రీయాదులు అని తెనుఁగునం దర్థము.

"స్వాలంకారస్య తద్వైలక్షణ్యమాహ:

"శ్లో. దివ్యేనోత్తమనాయకేన ఘటితా నేయం మమాలంకృతి
స్సద్వృత్తాకృతినా విదేహతనయావక్షోరుహస్థాయినా;
తత్తాదృగ్దశకంఠకీర్తిపయసా నైల్యావహాశ్రీజుషా
నిస్త్రింశేన మహేంద్రనీలమణినోదారేణ సంశోభతే."

తదేవ తాదృగ్యస్య తత్తాదృక్—ఉపమాశూన్యమిత్యర్థః—క్షీరమధ్యే క్షిప్తే న్నీలం క్షీరంచే న్నీలతాం వ్రజేత్; ఇంద్రనీల స్స విజ్ఞేయ స్సర్వసంపత్ప్రదాయక" ఇత్యుక్తలక్షణలక్షితత్వం ద్యోతయితుం తత్తాదృగిత్యాది విశేషణమ్. మహేంద్రనీలమణిపదం సాధ్యవసానలక్షణయా రఘునాయకపరమ్. అనాయక దుర్నాయకోత్తమనాయకసంఘటితే ష్వలంకారేషు లోకే ఉత్తమనాయకసంఘటితాలంకార ఏవ సుదృశా మాదరాతిశయదర్శనా త్తథావిధే స్వాలంకారే భూయా నాదరో భవేత్. వైయర్థ్యం శంకాతు—ప్రత్యుత ప్రాచీనేష్వేవ భవిష్యతీతి శ్లోకతాత్పర్యార్థః. అత్రశ్లేషానుప్రాణితాతిశయోక్తి రలంకారః."

ఈ సాహిత్యరత్నాకరము రామచంద్రాంకిత మయియున్నది.

"చతుర్దశవిద్యావిభూషణవతా శ్రీధర్మసంఖ్యావతా విరచితా శ్రీమద్రఘుకులతిలక యశోఘనసారసురభితే" అని కూడఁ జెప్పియున్నాఁడు. సముద్రముతోఁ గూడ సామ్యమును జెప్పి తన గ్రంథమును గూర్చి ప్రతితరంగాంతంబున నిట్లు వచించియున్నాఁడు:

"శ్లో. ఆస్థామందిర మిందిరాప్రణయినో దేవస్య రామాత్మన
స్స్వాంగత్తుంగతరంగరింగణభరై రంగీకృతాడంబరః;
తాదృఙ్నిర్మలనర్మసూరికవితాసోల్లాసకల్లోలినః
పూర్ణః కర్ణమనోహరో విజయతే సాహిత్యరత్నాకరః."

తనగ్రంథంబు నెట్టివారు చదివి యానందింతురో యిట్లు చెప్పియున్నాఁడు:—

"శ్లో. కావ్యామృతాకలనయా మృదుశీతలాని,
శ్రీరామదివ్యయశసా సురభీకృతాని;
యేషాం మనాంసి ఘనసారసమాని తేషా
మేషా కృతి ర్వితనుతాం కమపి ప్రహర్షమ్."

సాహిత్యరత్నాకరవిభజనము:

ఈ గ్రంథము 10 తరంగములుగా విభజింపఁబడియున్నది.

(1) గ్రంథారంభసమర్థనతరంగము
(2) అభిధాతరంగము
(3) లక్షణాతరంగము
(4) వ్యంజనాతరంగము
(5) గుణతరంగము
(6) శబ్దాలంకారతరంగము
(7) అర్థాలంకారతరంగము
(8) దోషతరంగము
(9) ధ్వనితరంగము
(10) రసతరంగము

(1) గ్రంథారంభసమర్థనతరంగమునందుఁ గావ్యమీమాంసా ప్రాధాన్యమునుగూర్చి విపులముగాఁ జర్చించి తానుగ్రంథమును రచించుటకుఁ గారణము వ్యక్తీకరించియున్నాఁడు. వేదమునందుఁగూడ నలంకారములును, రసములు నున్నవని యీరీతిగఁ బ్రమాణముల నిచ్చియున్నాఁడు.

"సంత్యేవహి ప్రాయశో వేదేష్వపి కావ్యలక్షణలక్షితా న్యదోషాణి సగుణాని సాలంకారాణి వాక్యాని. గుణా వక్ష్యమాణలక్షణా అర్థవ్యక్త్యాదయః. తేచ, "య దేకస్మి న్నుపేద్వేరశనే" ఇత్యాదివాక్యేషు సంభవంతి. అలంకారా ఉపమాదయః. "అతే గర్భో యోని మేతుపుమాన్బాణఇవేషుధి" మిత్యాదిషూపమా— "త్రిగ్ంశ దస్యాజ ఘునం యోజనానీ" త్యాదావతిశయోక్తిః; "ప్రాణా ఉపవాహనూ అధిషేవణే" ఇత్యాదౌ రూపకమ్; "యస్యా ముశంతః ప్రహరా మశేపం" "ఉపోప మేపరామృశ" "జాయేవ పత్యఉశతీ సువాసా" ఇత్యాదిషు శృంగారరసః. "తేషా మసురాణాం తిస్రః పురఆస" న్నిత్యాదిషు వీరరసః; "యోవా అస్య పశు మత్తి మాగ్ంసగ్ం సో త్తీ" త్యాదౌ బీభత్సరసః, "కో మోహః క స్తథాశోకః" ఇత్యాదౌ శాంతరసః. ఏవమన్యేపి గుణాలంకారరసా స్తత్ర తత్ర ద్రష్టవ్యాః. అత స్తదవబోధనార్థం గుణాలంకారరసాదిప్రతిపాదకకావ్య మీమాంసారంభో వ్యధ్యయన విధ్యనుమతఏవేతి సంతోష్టవ్య మాయుష్మతా."

మిగిలిన చర్చ నిచ్చటఁ గట్టిపెట్టి కావ్యమీమాంసాశాస్త్రారంభమునుగూర్చి కవిచెప్పిన యొకహేతువును జిజ్ఞాసూపయోగార్థం బిచ్చటఁ బొందించుచున్నాను.

"అంగాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః;
పురాణం ధర్మశాస్త్రంచ విద్యాహ్యేతా చతుర్దశ. ఇతి చతుర్దశసు విద్యాస్థానేషు కావ్యమీమాంసాయా అపరిగణనా దనుపాదేయత్వ మితి నశంకనీయమ్. తథాసతి రామాయణాదే రనుపాదేయతా ప్రసంగాత్—తస్మాత్ ద్వివిధ ప్రయోజనసద్భావా న్నిషేధస్యాన్యవిషయత్వాన్మూలప్రమాణసద్భావాచ్చ కావ్యమీమాంసాశాస్త్ర మారంభణీయమితి సర్వ మనవద్యమ్."

దీనితో గ్రంథారంభ సమర్థనతరంగ మంతయు నొనర్చియున్నాఁడు.

(2) అభిధాతరంగమునందు నాయకగుణవర్ణనము, నాయకస్వరూపనిరూపణము, నాయకభేదము, వారి లక్షణములు, నాయికాభేదములును రామనామాంకితముగా రచియించియున్నాఁడు. తర్వాత కావ్యసామగ్రి శబ్దార్థసంబంధము. శబ్దలక్షణము మొదలగునవి తర్కశాస్త్రమార్గానుపూర్వకముగాఁ జర్చించియున్నాఁడు.

ఇందునుండి యుదాహరణములు నాయకగుణమగు తేజస్విత్వమునకు:

స్రగ్ధరావృత్తమ్.

"తత్తాదృక్ప్రౌఢ దోషాచర తిమిరభరోల్లుంఠ నాకుంఠశక్తే
స్సర్వత్రో జ్జృంభమాణ స్ఫురణరఘుపతిస్ఫార తేజః ఖరాంశోః;
తత్తద్బ్రహ్మాండభాండే విమలతరవియన్నీలనీరంధ్రగర్భే
బింబా ఏవ స్ఫురంతి ప్రతిఫలితతనో ర్న్యూన మేకైక సూర్యాః."

అత్ర సకల బ్రహ్మాండప్రకాశకస్య రఘుకులతిలకప్రతాపసూర్యస్య గగనజలపూరితే ఐకైకస్మిన్బ్రహ్మాండే ప్రతిఫలితమూర్తేః ప్రతిబింబా ఏకైకసూర్యాస్సంతః స్ఫురంతి నతు తదితరే సవితార స్సంతీత్యపహ్నవాలంకారభేదః. అతిశయోక్తిరూపశ్లేషా శ్చేత్యేతేషాం సంకరః" అని క్రిందను టిప్పణము స్వయముగ రచించియున్నాఁడు.

నాయకస్వరూపనిరూపణమునందలి కీర్తి సంపత్తి కుదాహరణముగ నీక్రిందిశ్లోకమును గచించినాఁడు:

"శ్లో. న గ్రస్త స్తమసా నచాహ్ని మలినో దర్శేన నోకర్శితో
నైవా స్తంగతిమా న్నచాంకితతను ర్నోపాక్షిక శ్రీరపి;
లోకాలోకనగేంద్రలంఘనవిధా నోపంగుభావం గతో
నిర్దోషో గుణసాగరా ద్రఘుపతే ర్జాతో యశశ్చంద్రమాః"

ఇందులకే మఱియొక యుదాహరణము:

"శ్లో. ఉద్వేలా ద్గుణసాగరా ద్రఘుపతే ర్నిర్ధూతదోషాకరా
దాసీ త్కోఽప్యవిపల్లవ శ్శుభయశో మందారభూమీరుహః;
నానాభూధరబీజసాగరరసా న్గర్భేభితో బిభ్రతి
బ్రహ్మాండాని ఫలాని యత్ర బహుశ స్సంశ్లిష్య సంజాగ్రతి."

"వేలాశబ్దేన కూలకాలౌ ద్వావపి వివక్షితౌ— తేనోద్వేలశబ్దేన దేశకాలనియంత్రితా త్ప్రసిద్ధసాగరా ద్రామగుణసాగరస్య వ్యతిరేకో దర్శితః. నిర్ధూతదోషాకరాదిత్యత్రాపి తథైవ. అవిపల్లవః— వృక్షపక్షే పల్లవవ్యతిరేకశూన్యః — కీర్తిపక్షే విపల్లేశేనాపి రహితః — నానాభూధరా ఏవ బీజాని, సాగరా ఏవరసాః. అత్ర శ్లేషరూపకాతిశయోక్తీనాం సంకరః. బిభ్రతీత్యత్ర "నానపుంసకస్యే" తి వైకల్పికో నుమభావః. ధార్మికత్వోదార్యవర్ణనాదేవ తదుభయతుల్యకోటికః కామోఽప్యర్థ స్సిద్ధఏవ" అని స్వయముగఁ డిప్పణము రచించియున్నాఁడు.

అభిసారిక కుదాహరణము:

"శ్లో. రావణావరజా తత్ర రాఘవం మదనాతురా;
ప్రతిపేదే నిదాఘార్తా వ్యాలీవ మలయద్రుమమ్."

దీనికే మఱియొక యుదాహరణము:

"శ్లో. ఘోటీ తీక్ష్ణఖురక్షతక్షితిరజస్స్ఫారాంధకారావృతే
సంయద్రాత్రిముఖే కృపాణలతికాదూతీకృతాలంబనా;
శుండాలద్యుతిడంబరాంబరధరాశూరైకభోగోన్ముఖీ
శత్రు శ్రీరభిసారికా రఘుపతే రంగం సమాలింగతి."

ఈశ్లోకమునే ధ్వనితరంగంబునందు గుణీభూతవ్యంగ్యభేదంబున నపరస్యాంగంబున కుదాహరణముగా "తీక్ష్ణ" మనుపదమును "ఘోర" ముగా మార్చి యుదాహరించినాఁడు. "ఇహ శృంగారం ప్రతి వీరరసస్యాంగత్వా" మని క్రిందను వ్రాసినాఁడు.



ఉస్మానియా ఆంధ్రభాషానిలయ ప్రథమ వార్షికోత్సవము-మధిర-హైదరాబాదు



ప్రథమ గ్రంథాలయ ప్రతినిధులమహాసభా కేంద్రసంఘ తృతీయసమావేశము ఐచ్ఛికభటులు-మధిర-హైదరాబాదు



మధిరసభల సన్మానసంఘము-హైదరాబాదు



కళావంతుల సంఘసంస్కరణసభ-సికింద్రాబాదు



కీ. శే. మహారాజా రామేశ్వరరాయలు, వనపర్తి సంస్థానాధీశులు-వారి కుమారులు. కుమారులలో కూర్చున్నవారు కీ. శే. రాజా కృష్ణదేవరాయలు-శ్రీమునగాలరాజాగారి జామాత; నిల్చున్నవారు-రాజా రామదేవరాయలు.



రాజా వేంకటేశ్వరరావు బహద్దరు-దోమకొండ సంస్థానము

(3) లక్షణాతరంగము. (4) వ్యంజనాతరంగము. ఈరెండు తరంగములును లక్షణావృత్తింగూర్చియు, వ్యంజనావృత్తింగూర్చియు విస్తరముగాఁ దెలుపుచున్నవి. ఇవి తార్కిక మతక్షుణ్ణంబులై యితని లోకోత్తరపాండిత్యమును జాటుచున్నవి.

(5) గుణతరంగము. అలంకారతరంగములకుఁ బూర్వము గుణతరంగమును జెప్పుటకు కారణమును గవి యిట్లు చెప్పియున్నాఁడు:

"తత్ర–సగుణాలంకృతీకావ్యం పదార్థౌ దోషవర్జితౌ'' ఇతి కావ్యసామాన్యలక్షణే పదార్థయో ర్విశేష్యతయా ప్రధానత్వా త్తరంగత్రయేణ పదార్థౌ న్యరూపిషాతామ్; తదనంతరం తద్విశేషణానాం గుణాలంకారదోషాభావరూపాణాం త్రయాణాం మధ్యే గుణాలంకారయో ర్భావరూపత్వా దాదౌ తయోరుపాదానం. తత్రాపి రసే సమవాయవృత్త్యోపస్కారకాణాం గుణానాం సంయోగ వృత్త్యోపస్కారకేభ్యోఽలంకారేభ్యో ఽంతరంగత్వా త్తేషా మాదా వుద్దేశః కృతఇత్యుద్దేశానుసారేణ గుణాస్తావదాదౌ నిరూప్యంతే."

ఆలంకారికులందఱు నలంకారములకంటె గుణములకే ప్రాధాన్యమంగీకరించియున్నారు. అట్లనే యీకవికూడ సంయోగవృత్త్యోపస్కారకములగు నలంకారములకంటె సమవాయవృత్త్యోపస్కారకములగు గుణములకే యాద్యుపాదానమిచ్చెను. సాహిత్యదర్పణాదులయందుఁగూడ నలంకారములు "అస్థిరాః"అని చెప్పఁబడినవి."రసస్య పరిపంథిత్వా న్నాలంకార ప్రహేళికా" అనికూడ విశ్వనాథ పంచాననులవారు ప్రహేళికాదులను నిషేధించిరి. "కావ్యాంతర్గడుభూతాయా సాతు నేహ ప్రపంచ్యతే" అని బంధకవిత్వ గర్భకవిత్వము లను గావ్యములకుఁ బుండ్లనుగాఁజెప్పియున్నారు. ఆలంకారికులలో కొందఱు మాత్ర మలంకారములే ప్రధానము లని వచియించినవా రున్నారు. శాకుంతలవ్యాఖ్యానమునందు శ్రీనివాసాచారి యీవిషయముం గూర్చి యిట్లు వ్రాసియున్నాఁడు:

"శ్రీమదానందవర్ధనాచార్యాభినవగుప్తపాదాస్తుకావ్యస్యాత్మత్వేన ధ్వనిం, శరీరత్వేన శబ్దార్థౌ, ఆత్మభూతరసాదిధర్మత్వేన దోషగుణాలంకారాణా మవస్థానం యుక్తిమదేవ శబ్దార్థ మూర్ధ్వని ముఖేన వైశిష్ట్యం ప్రత్యపాదయన్. భామహస్తు అలంకారరూపధర్మ ముఖేన; వామనోఽపి గుణరూపధర్మముఖేన; కుంతకశ్చ వక్రోక్తివ్యపదేశేన భణితివైచిత్ర్యేణ వ్యాపారేణ; భట్టనాయకః కిల భోగకృత్త్వేన వ్యాపారేణ శబ్దార్థయో ర్వైశిష్ట్యం ప్రత్యపాదయన్."

అట్లయ్యుఁ దర్వాత వామనుఁడు గుణములకే ప్రాధాన్యమిచ్చి సూత్రముల వ్రాసెను. ఈతని ననుసరించియే కావ్యప్రకాశకారాదులు గుణవైశిష్ట్యము నంగీకరించియున్నారు. వ్యాఖ్యాతలుగూడ నట్లే వ్రాసియున్నారు చూడుఁడు: సాహిత్యదర్పణము విద్యాసాగరుని టీక. కావ్యప్రకాశవ్యాఖ్యానము (మాహేశ్వరభట్టుది). అలంకారము లావశ్యకములే కాని నిత్యములయి ప్రతిబంధకములు కావని దీనిపర్యవసానము. ప్రకృతమునకువచ్చెదముకాక.

తర్వాత గుణములయొక్క ఆవశ్యకతానావశ్యకతలఁ గూర్చి చర్చించి యావశ్యకములేయని నిశ్చయించినాఁడు. ఇఁక గుణపరిగణనము:—

"కావ్యప్రకాశకారాద్యా స్త్రీన్గుణా న్పర్యజీగణన్;
తాం శ్చాన్యాం త్సప్త భోజాద్యా స్తాం శ్చతుర్దశ చాపరే.

మాధుర్యౌజః ప్రసాదా స్త్రయఏవ గుణాఇతి కావ్యప్రకాశకారాదయః ప్రాహుః. తాం శ్చాన్యానపి శ్లేషసౌకుమార్యార్థవ్యక్తిసమతౌదార్యకాంతిసమాధీం త్సప్త భోజరాజాదయః.

తాన్దశచాన్యాం శ్చతుర్దశ విద్యానాథాదయః,

శ్లో. శ్లేషః ప్రసాద స్సమతా మాధుర్యం సుకుమారతా;
అర్థవ్యక్తి రుదాత్తత్వం తథా కాంతి రుదాత్తతా;
ఓజ స్సుశబ్దతా ప్రేయ ఔర్జిత్య మథ విస్తరః,
సమాధి స్సౌక్ష్మ్యగాంభీర్యే సంక్షేపో భావికం తథా;
సమ్మితత్వం తథా ప్రౌఢి రుక్తి రీతి స్తథా గతి" రితి.

తత్ర మాధుర్యాదయ స్త్రయ స్సర్వసంప్రతిపన్నాః– ఆనందనిష్యందిత్వం మాధుర్యం; తస్యప్రాచుర్యేణ పృథక్పదతాలక్షణ శ్శబ్దధర్మో వ్యంజకః. ఇదంచ సంభోగవిప్రలంభకరుణశాంతానురూపం ఓజః పునర్దీప్త్యాత్మకచేతోవిస్తారహేతుః. తద్వ్యంజకం సమాసభూయస్త్వం. వీరరౌద్రబీభత్సభయానకేషు చైతత్ప్రయోజ్యమ్.

శ్లో. యశ్చిత్తం వ్యాప్నుతేఽహ్నాయ శుష్కేంధన మివానలః;
సప్రసాదో మత స్సర్వరససాధారణస్థితిః.
తస్య ప్రసిద్ధార్థత్వం వ్యంజకమ్."

కావ్యప్రకాశకారాదులు మాధుర్యౌజఃప్రసాదము లను మూఁడు గుణములను జెప్పిరి. అవికాక శ్లేషసౌకుమార్యార్థవ్యక్తిసమతౌదార్యకాంతిసమాధులను మఱి యేడుగుణములను గలిపి భోజరాజాదులు పది గుణములను జెప్పిరి. ఈపదిగుణములు కాక మఱి పదునాలుగుగుణములను గలిపి విద్యానాథాదులు 24 గుణములఁ జెప్పిరి.

ఈగుణములనన్నియును సమన్వయ మొనర్చి కొన్నిగుణము లన్యోన్యాంతర్గతంబులగుటంజేసి కొందఱు తొమ్మిదియే చెప్పుదురని

"ఓజః ప్రసాదమాధుర్యా ణ్యుక్తికాంతిసుశబ్దతాః;
గాంభీర్యం భావికం రీతి మాచః కేచి ద్గుణాన్నవ".

అను శ్లోకంబునందుఁ జెప్పియున్నాఁడు. 24 గుణములనుండి తొమ్మిదిగుణములనే యంగీకరించి దానికిఁ దగిన హేతువులను జూపియున్నాఁడు. ఆ చర్చయిచ్చట గ్రంథవిస్తరభీతిచేఁ ద్యక్తమయినది.

గుణముల కీతని యుదాహరణములం గొన్నిటి నిచ్చుచున్నాను:

కాంతి కుదాహరణము:

"శార్దూలవిక్రీడితం—
తారా హార హరాచలాంబరసరిన్నీహారహీరామరా
హారాసారపటీరసౌవరకరిన్యక్కార భారోద్ధురా;
కీర్తిః కార్తికచంద్రమూర్తివిజయస్ఫూర్తి స్త్వదీయా గుణా
రామ శ్రీరఘురామ రామ మకరో దీప్రా దిశః ప్రాయశః."

భావికమున కుదాహరణము:

"శిఖరిణీ వృత్తమ్—

అసారం సంసారం జహిహి విరసారంభబహుళమ్
మమ భ్రాతశ్చేతః పరిచిను వచో౽తఃపర మిదమ్;
మహోదారే ధీరే భువనభరధౌరేయవిభవే
గుణారామే రామే దశముఖవిరామే కురు రతిమ్."

(6) శబ్దాలంకార తరంగము, (7) అర్థాలంకారతరంగము.

అర్థాలంకారతరంగంబునం దీతఁడు తనపూర్వులమతములను విమర్శించుచు నలంకారనిర్ణయ మొనర్చియున్నాఁడు. ఇందు నరకాసురవధ (స్వయంకృతవ్యాయోగము) నుండి యనేకశ్లోకముల నుదాహరించియున్నాఁడు. వ్యాయోగములోని శ్లోకములని కవిచెప్పలేదుగాని యది ముద్రింపఁబడి యుండుటచే నీసామ్యము పరిజ్ఞాతము.

(8) దోషతరంగము. ఇందుఁ గవియొక్కశ్లోకమునం దన్నిదోషముల నిమిడ్చి వ్రాసెను. ఒక్కొక్కదోషమే విడఁదీసి యందున్నదోషమును బ్రకటించెను. తుద కాశ్లోక మెట్లు నిర్దోషం బగునో యట్లు మార్చియున్నాఁడు.

(9) ధ్వనితరంగము. ఇందుఁ దొలుత కావ్యవిభజన మిట్లొనర్చియున్నాఁడు:

"ఏవం కావ్యసామాన్యలక్షణ మభిధాయ త ద్విభజతే.
గద్యపద్యోభయాత్మత్వరూపై స్తత్ప్రథమం త్రిధా
అపాదబద్ధం గద్యం స్యాత్పద్యం పాదచతుష్కవత్,
గద్యపద్యోభయమయం చంపూసంజ్ఞికముచ్యతే;
త్రివిధం చాపి తదిదం పున స్త్రివిధ ముచ్యతే;
ఉత్తమంమధ్యమం తద్వ దధమం చేతిభేదతః;
వ్యంగ్యప్రధానం తత్రాద్యం తదేవ ధ్వని రుచ్యతే,
వ్యంగ్యం యత్రాప్రధానం స్యాన్మధ్యమం తన్నిగద్యతే;
తదేవచ గుణీభూతవ్యంగ్య మి త్యభిధీయతే,
అస్ఫుటవ్యంగ్య మధమంత చ్చిత్ర మితి చోచ్యతే."

తర్వాత ధ్వనియున్నదా లేదా యని కొంత జరిపి ధ్వని యున్నదని తీర్మానించియున్నాఁడు. తరువాత ధ్వనిభేదములను నిరూపించియున్నాఁడు. ఇందలి కొన్ని యుదాహరణములు:

"అత్యంతతిరస్కృతవాచ్యో ధ్వని ర్వాక్యే యథా:
హేలోన్మూలితవాలినా రఘుపతే రేకేన దివ్యేషుణా
దత్తాం వానరసార్వభౌమపదవీం లబ్ధ్వా ౽న్యతో దుర్లభామ్;
భోసుగ్రీవ! మదాంధతాం గతవతా రామస్య కార్యం త్వయా
నానిష్పాదిత మస్తి కించి దపి తద్రామా త్కుతస్తే భయమ్.

ఇదం లక్ష్మణవచనం; అనేన నవీనశ్రీమదాంధేన భవతా ప్రతిశ్రుతపూర్వం సీతాన్వేషణాదికం రామకార్యంకించిదపి ననిర్వర్తితమితి. సుగ్రీవ కృతావజ్ఞా విపరీతలక్షణయా బోధ్యతే. అకించిత్కరణం ప్రతి సర్వకార్యకరణవచన స్యాత్యంతతిరస్కృతవాచ్యార్థత్వా న్ముఖ్యార్థబాధః విరోధ స్సంబంధః సుగ్రీవాపరాధాధిక్యం ప్రయోజనం ధ్వన్యతే. అత్ర వస్తుమాత్రంవ్యంగ్యం,నాలంకారాది. అత్ర లక్షణామూలవ్యంజనాయాం లక్షణాప్రయోజన త్వేన ఖలు వ్యంగ్య మున్నేయం ప్రయోజనంచ క్వచిన్ముఖ్యార్థ స్యాన్యస్య వా ధర్మోభవతి. తతో ధర్మాదిక మేవ న కదాచిద ప్యుపమాదికం ముఖ్యార్థస్యా౽న్యస్యవా ధర్మో భవతి.తతో లక్షణా మూలవ్యంగ్యం, వస్తుమాత్ర మేవ నాలంకారాదీతి యుక్త ముత్పశ్యామః; తదేవ మవివక్షితవాచ్యోలక్షణా. మూలవ్యంగ్య శ్చతుర్విధో౽పి నిరూపితః.

స్వతస్సంభవ్యర్థశక్తిమూలానురణనరూపవ్యంగ్యో౽లంకారేణాలంకారధ్వనిః; పదేయథా:

శ్లో. సపిండితాభ్యాం ద్రుహిణాండభాండే తేజోయశోభ్యాం
రఘునందనస్య, వేశంతగర్భ ప్రతిబింబభాజ స్సువర్ణరూప్యా
చలయో శ్శ్రితాఃశ్రీః.

అత్ర రామప్రతాపకీర్తిభ్యాం కాంచనరజతాచల శోభా లక్షే నిదర్శనాలంకారే ణాధారాధేయయో రనానుగుణ్యరూపాధికాలంకారో వ్యజ్యతే. సువర్ణరూప్యాచలపదాభ్యాం మహత్తరపదార్థసాదృశ్యప్రతిపాదనే నాధేయయోః కీర్తిప్రతాపయో రాధారాపేక్షయా౽ధిక్యప్రతీతేః.

సఏవ వాక్యే యథా:—

మహోత్తాలా హేలాలవతులితకైలాసగిరయో
భుజాబాణాః ప్రాణాపహరణధురీణాశ్చ సుభటాః,
గతాః పూర్వే సర్వే మమ పున రపూర్వే ధ్రువమిమే,
భవాన్నామే భీమే రణశిరసి కామే జయకథా.

అత్ర రావణస్య భుజబాణసుభటానాం కైలాసోద్ధరణాదిభిర్వ్యక్తసారాణాం రఘువీరసంగరకాలే కుంఠీభవచ్ఛక్తీనాం చాభేదో భేదావ్యవసాయకరణా దతిశయోక్త్యా పర్యాయోక్త్యలంకారో వ్యజ్యతే. అప్రస్తుతా ద్రావణభుజాదికుంఠనరూపకార్యా త్ప్రస్తుతస్య రఘువీరవీరాయితస్య కారణస్య గమ్యమానత్వాత్. ఏవం ప్రబంధగతా వస్త్వలంకారధ్వనయ శ్చత్వారో ద్రష్టవ్యాః."

ధ్వనినిరూపణమయిన తర్వాత వైదర్భ్యాది రీతులయొక్కయు కైశిక్యాది వృత్తులయొక్కయు, శయ్యాపాకాదులయొక్కయు నిరూపణము నొనర్చియున్నాఁడు.

ద్రాక్షాపాకోదాహరణము:

" శా. హారస్ఫారమరీచివీచిరచితశ్రీఖండచర్చాంచితా
సాకూతస్మితచాతురీపరిచితప్రత్యగ్రనాసామణిః;
రత్నస్మేరలలాటికాంశులహరీసిందూరబిందూత్కరా
రామా రామ మనంగమంగళకలాసంగై రపాంగై రపాత్."

ఇదమేవ శయ్యోదాహరణ మపి.

నారికేళపాకోయథా:

శా. ప్రాయేణ ప్రచలత్పయోధరగళ ద్ధారాభిరామక్రమే
ప్రక్షోభం ప్రతిపద్య హంసకగణైః ప్రారబ్ధకోలాహలే;
ప్రాచీనస్ఫురణప్రహీణతిలకే ప్రాంచత్కలాపోజ్జ్వలే
ప్రేయస్యాః పురుషాయితే రఘుపతిః ప్రీతిం ప్రపేదే పరమ్."

అత్ర ప్రకృతవిశేషణమహిమ్నా ఽప్రకృతప్రావృషేణ్య వృత్తాంతప్రతీతి ర్విశేషణ మాత్రా దేవేతి సమాసోక్తి ర్న శ్లేషః. ఏవం రసాలాదిపాకాంతర మప్యూహ్యమ్."

దీనితర్వాత నీక్రిందివాక్యములం జెప్పి ధ్వనితరంగమును ముగించియున్నాఁడు:

"సామాన్యే నైతాదృశం కావ్య మామనంతి; తదేత త్పద్యగద్యత దుభయవిధయా త్రివిధ మితి ప్రాగేవావాదిష్మ.

"శా. పద్యంపాద చతుష్టయీపరిమితం కావ్యంతు తత్సంహతి
స్తత్రాష్టాదశవర్ణనాయది మహాకావ్యం తదోదీర్యతే;
గద్యం హృద్య మపాదబంధ ముభయోపేతాతు చంపూ ర్యదే
సా స్యా ద్యౌవనబాల్యమేళనవతీ కాంతేవ యూనః కవేః.

గద్యాదీనాం క్షుద్రప్రబంధానాం స్వరూపం విస్తరభయా న్నేహ ప్రపంచ్యతే ఇతి......ధ్వనిభేద నిరూపణం నామ నవమ స్తరంగః."

ఈధ్వనితరంగమునందుఁగూడ వ్యాయోగమునుండి శ్లోకముల నుదాహరించియున్నాఁడు.

(10) రసతరంగము—ఈతరంగమునందు రసమన నేమియో, నవరసము లెవ్వియో, చర్చింపఁబడినతర్వాత శృంగారరసముం గూర్చిన సర్వవిశేషములును వ్రాయఁబడినవి. తర్వాత మిగిలినరసములును విభావానుభావాదిస్వరూప నిరూపణంబును, భావసంధి, భావ శబలతాదులును విచారింపఁబడినవి. ఉదాహరణములు—

"అరతిః ప్రియవస్తు విద్వేషః, యథా—

శ్లో. పాణౌ నకేళికురరీ మురళీ కరోతి
నాలోకతే ప్రియమరాళ మరాళకేళీ;
విన్యస్య సా కరసరోజ మురోజభాగే
బాలా విచింతయతి రామ! భవంతమేవ."

ఈశ్లోకమునే ధ్వనితరంగమునందు వైదర్భీరీతి కుదాహరణముగా నిచ్చియున్నాఁడు.

"ఉన్మాదోయథా:—

శ్లో. ఆరా దవేక్ష్యామృతభానుబింబం
రామ! త్వదీయానన విభ్రమేణ;
సమగ్రహర్షా స్ఫురదోష్ఠబింబా
సా చుంబితుం ధావతి సారసాక్షీ.

చరమదశయగు మరణమునుగూర్చి యాతఁ డిట్లు వచించియున్నాఁడు:—"ప్రియసంగమస్య సర్వథా దుర్లభత్వే ప్రాణత్యాగోద్యోగో మరణమ్; తస్యామంగళతా ద్రసవిఘాతాచ్చ సాక్షాదవర్ణనీయతా యథా;—

శ్లో. సాశోకచూతకలికాసవ మల్లికాబ్జ
నీలోత్పల ప్రభృతి కామశరాగ్నిశయ్యామ్,
ఆలింగితుం రఘుపతే యతతే త్వదుగ్ర
విశ్లేషవహ్నిహతజీవనహాని బుద్ధ్యా."

ఇంక విరహమన నేమియో చెప్పుచున్నాఁడు?

"ఏకదేశస్థయో ర్యూనో ర్మధ్యే యాని కేనచిన్నిమిత్తేన విలంబమానే నాయికాయాః స్సంతాపో విరహఇతి కథ్యతే. అత్రనాయికావిరహోత్కంఠితే తిగమ్యతే. విరహోత్కంఠితా తాస్వరూపోదాహరణ మేవాత్రానుసంధేయమ్. మానజో మానద్వైవిధ్యాద్ద్వివిధో భవతి. మానద్వైవిధ్యం నాటకసంజీవనే కథితమ్.

అపరాధభవః కోపో యూనో ర్మానఉదాహృతః;
సచ ప్రణయమానస్స్యా దీర్ష్యామాన ఇతి ద్విధా.
తత్ర ప్రణయమానస్స్యా దన్యోన్యాజ్ఞాతిలంఘనే,
రమణేన రమణ్యావా కృతం తచ్చ ద్విధా భవేత్" ఇతి

తత్రరమణకృతం యథా:

శా. కందర్పోత్సవదర్శనాయ భవతా వేగా త్సమాగమ్యతా
మిత్యాళీవచ సోపసృత్య దయితే ప్రచ్ఛన్నవేషే స్థితే;
సీతాయా ముఖ ముద్యదిందుసుషమం పూర్వం కషాయం రుషా
పశ్చా ద్వీక్ష్యత ముద్యత స్మితమభూ జ్జ్యోత్స్నాంచితేందు
[ప్రభమ్.

రమణీకృతంయథా:

శా. కర్తవ్యః కమలేక్షణే మమ శిఖాబంధ స్త్వయా సంప్రతీ
త్యక్త్వా భూమిసుతా వధూసముచితం ధమ్మిల్లబంధం వ్యథాత్;
సభ్రూభంగముఖాంబుజేఽథ దయితే జ్ఞాత్వా శిఖా విక్రియా
మంత ర్గుంభిత హాసభాసురముఖీ జగ్రాహ కంఠం స్వయమ్.

ఇదం రమణీకృతమ్.

పత్యౌ కోపో భవే న్మానో జ్ఞాతకాంతాంతరస్పృహే; యథా:

శా. రాజానో బహువల్లభప్రకృతయో రామస్తు నైవం విధ
స్సంప్ర త్యేష సవేపథుః పులకితో వైవర్ణ్యవా న్వర్తతే;
భర్తా వాస్తు యథాతథా విముఖతా స్త్రీణాంతు నోయుజ్యతే
ముగ్ధేఽంకర్జనుషః ప్రసూనధనుషో మాభూ శ్శరవ్యం రుషః.
మానస్య శాంత్యుపాయాః కతిచన కామశాస్త్రే కథితాః;

ఉక్తంహి రతిరహస్యే:
మానస్య శాంత్యుపాయాస్తు నైక్లబ్యం భూవిలేఖనమ్
గద్గదాభాషణం బాష్పత్యాగ శ్చరణవందనమ్.

యథా:

వహతి విషణ్ణం వదనం భూమిం విలిఖతి సగద్గదం భణతి,
బాష్పం ముంచతి రామః పాదౌ పతనం కరోతి యాతు సఖిశోపః.

ప్రవాసవిప్రలంభశ్చ ద్వివిధః : భూతప్రవాసజో భావిప్రవాసజశ్చేతి- తత్రాద్య స్యోదాహరణం యథా:

మందాక్రాంతా:—

రామే గచ్ఛ త్యసురవిజయం కర్తుకామే వనాంతం
భూనందిన్యా దినశశికళాపాండురః కాంతిపూరః;
కందర్పాగ్నే ర్దధతి వపుషి స్పష్ట మంగారభంగీ
మంగీచక్రే భసితపటలీ రూషణాటోపముద్రామ్."

ఈ శ్లోకమునే యభిధాతరంగమునందుఁ బ్రోషితభర్తృకోదాహరణముగా నిచ్చియున్నాఁడు.

"ద్వితీయోయథా:—

శా. రామ! త్వత్తనువీక్షణేషు విరహో జాతో నిమిషేణ యో
యశ్చైకాంగనిరీక్షయా తదితరాంగాలోకనే నిర్మితః;
తావేవ ప్రథమం కథంచిదపి సా సోఢుం నశక్తాధునా
త్వంచే చ్ఛత్రుజయాయ గచ్ఛసి తథా కావా భవిత్రీ కథమ్.

శాపవిప్రలంభస్తు మేఘసందేశాదౌ ద్రష్టవ్యః.

ద్వివిధస్యా ప్యస్య శృంగారస్యానుగుణా వ్యభిచారిభావా శృంగారతిలకే పరిగణితాః.

శంకాసూయా భయగ్లాని వ్యాధి శ్చింతా స్మృతి ర్ధృతిః;
ఔత్సుక్యవిస్మయావేగా నిద్రోన్మాదో మద స్తథా.
విషాదో జడతా వ్రీడాఽవహిత్థా చాపలం మృతిః;
ఇతిభావాః ప్రయోక్తవ్యాః శృంగారే వ్యభిచారిణ.

ఇతి ఏవం తావ త్సప్రపంచం శృంగారహాస్యయోః కార్యకారణభావశ్శృంగారతిలకే కథితః.

హాస్యో భవతి శృంగారా త్కరుణో రౌద్రకర్మణః
అద్భుతశ్చ తథా వీరా ద్బీభత్సాచ్చ భయానక. ఇతి."

తర్వాత హాస్యరసమును నిరూపించి యిట్లు వ్రాసియున్నాఁడు:—

"ప్రథమం మధుర శ్శృంగారో దర్శితఃత; దనంతరం మధురతరో విప్రలంభః; తతో మధురతమః కరుణో నిరూపణీయః; అత్రాంతరే ప్రసంగా చ్ఛృంగారరససాధ్యతయా హాస్యో నిరూపితః; అధునా ప్రాసంగికం పరిసమాప్య ప్రకృతం మధురతమం కరుణం నిరూపయతి"

ఈతఁ డన్నిటికంటెఁ గరుణను మధురతమముగాఁ జెప్పినాఁడు. అందులకే మహాకవియగు భవభూతికూడ:

"ఏకో రసః కరుణఏవ" అని యుత్తర రామచరిత్రము నందు వ్రాక్రుచ్చినాఁడు. ఈకరుణరసమునుగూర్చి కుమారతాతాచార్యుల వారి యుత్తరరామచరిత్ర వ్యాఖ్యానమునందలి పై శ్లోకవ్యాఖ్యయందు లెస్సగా వ్రాయఁబడియున్నది.

ఇంక నీసాహిత్యరత్నాకరమును విడిచి యీతని యితరగ్రంథములంగూర్చి విచారింతము:—

నరకాసురవిజయ వ్యాయోగము: ఇది ముద్రింపబడి యున్నది. సాహిత్యరత్నాకరమునకుఁ బూర్వమే యిది రచియింపఁబడిన దనుటకు నిందలిశ్లోకముల ననేకముల నందుదాహరించి యున్నాఁడు. అందు రెండుశ్లోకములను వ్యాయోగములోనివని పేరుపెట్టికూడ చెప్పి యున్నాఁడు. ఉదాహరించెదను:

అభిధాతరంగమునందు ఖండితనాయిక కుదాహరణముగా "యథా మమైవ వ్యాయోగే నరకాసురవిజయే:

శ్లో. నీతక్షపః క్వచిదశఃకృతజీవనాయా
రాగాన్విత స్తుహినబాష్పముచో నలిన్యాః;
లీనశ్రియో విగళితాళిగిరో వివస్వా
న్స్పష్టాతి పాదపతనేనపునః ప్రహర్షమ్."

ప్రాతఃకాలవర్ణనంబని యీశ్లోకమే చెప్పుచున్నది. వ్యాయోగమునం దిది ప్రభాతవర్ణనమునందే యుదాహరింపఁబడినది. ఇక రెండవశ్లోకము:

ధ్వనితరంగమునందుఁ బదగతాత్యంత తిరస్కృతవాచ్యధ్వని కుదాహరణముగా నున్నది.

"యథా మమైన వ్యాయోగే-స్రగ్ధరావృత్తమ్:

తద్ధాటీ తీవ్రఘోటీఖురపుటపటలీపాటి తక్ష్మాతలోద్య
ద్ధూళీపాళీభి రద్ధా సపది చుళికితే తత్ప్రతాపానలేన;
సైన్యాంభోధౌచ దగ్ధే క్షయ మయతి భయా చ్ఛాభిమానాంబురాశౌ
ప్రావిక్షద్దయాబ్ధిం సుతను విగళితోపప్లవం సప్రచేతాః?."

"సుతను" అనుటకు "తదను" అని వ్యాయోగము.

ఇంక ననేకశ్లోకములు 'వ్యాయోగమునుండి' అని చెప్పఁబడకుండ నుదాహరింపఁబడినవి కలవు. ఈతనికవిత్వము వీరరౌద్రరసములకునికి పట్టు. ఒక్కరసమననేల. సర్వరసములకు, సర్వవృత్తములకు, సర్వగుణములకు, సర్వరీతివృత్తులకును స్థానమని చెప్పిన నతిశయోక్తి కాదు. వ్యాయోగమునుండి మఱినాలుగుశ్లోకముల నిచ్చిన తర్వాత నీతని కంసవధనాటకమునుగూర్చియు నితర గ్రంథములంగూర్చియు వ్రాసెదను.

" శా. కాలాభ్రద్విపపాకలః కలకజక్షోదః కశోరాంభసాం
కేకామ్నాయకుహూః కలానిధిమణే శ్శాణోపలోత్కర్షణమ్;
కంసారేః ప్రతిబోధినీ కమలినీకాదంబయోః కుట్టినీ
కాలః కోఽపి కరోతి కాళసురభిః కామం మనఃకౌతుకమ్.

అయే శునాసీర నాసీరం విలోకయ;

శ్లో. సింధురా శ్శరవితానకంధరా స్సప్తయశ్చ కృతదీర్ఘసుప్తయః;
నాయకా స్తనువిలగ్నసాయకాః చక్రిరే చితరథాశ్చ చక్రిరే.

అపిచ,

శ్లో. ఉరగారికేతుశరగాఢతాడితాస్సురదంతిదంత కరగండమండలైః;
బహులీకృతోర్మిలహరీమరుత్తరాః- పరితోఽపి రక్తసరితో
[వహంతిచ.

శ్లో. ధాటీ పటుఘోటీఖురకోటీవాటీకఠోరపరిపాటీ;
రణకేళీభువి ధూళీపాళీ పిదధాతి హేళితురగాళిమ్.

శ్లో. జ్వలజ్జ్వాలం శూలం కలిచన కరాళం తు పరిఘం
నిశాతాంతా న్కుంతా న్కతిచన దురంతాంశ్చ పరశూన్;
పరిక్షీణా న్బాణా న్ముహురపి కృపాణాంశ్చ జహతి
ద్విషన్మగ్నే భుగ్నే హరిరిహ విభగ్నే బలే భవేత్.

కుప్యత్కల్పాంతకాళీపతినిటలతటప్రస్ఫురచ్చక్షురంత
ర్నిర్యన్నీరంధ్రఘోరజ్వలనకణగణాటోపకీలాకలాపః;
కంసధ్వంసిప్రచండప్రతిఘపటుతరస్ఫూర్జనప్రేర్యమాణో
వహ్నిస్సాంవర్తనోఽయం తృణమివదహతి క్షోణిపుత్రం ప్రవృత్తమ్."

ఈశ్లోకము తుదిరెండుచరణములను మార్చి సాహిత్యరత్నాకర ధ్వనితరంగమునందు వాక్యగతార్థాంతరసంక్రమితవాచ్యధ్వని కుదాహరణముగా నిచ్చియున్నాఁడు:—

"కుప్యత్కల్పాంతకాళీపతినిటలతటప్రస్ఫురచ్చక్షురంత
ర్నిర్యన్నీరంధ్రఘోరజ్వలనకణగణాటోపకీలాకులాని;
శస్త్రా ణ్యస్త్రాణి శస్త్రాణ్యపి తవ బహుళే స్సంతు కింతు బ్రువేఽహం
రామే సంగ్రామభీమే దశముఖ పునరావర్తనే స్పర్ధనే చేత్.
భ్రామ్యత్కంకణవివరా ద్ద్విషతః పరాసోః
నిర్గత్యనిష్ఠురమహఃపటలం ప్రసహ్య;
బృందారకప్రణయినీకరముచ్యమాన
మందారరేణురివ మజ్జతి నందనూనా.

ఇతఃపరం కిము కర్తవ్యమ్.

శా. దుర్వారా సమరే మురేః సహితా సర్వాపి రక్షశ్చమూ
ర్గర్వాంధో దళితశ్చ సోఽపి నరకః పూర్వామరాణాంప్రభుః;
నిర్వాణం గమితశ్చ శోకదహనో గీర్వాణమాతుస్తతః
సర్వా ణ్యస్మదపేక్షితాని భగవన్నిర్వాహితాని త్వయా.

తథా ప్యేతదస్తు భరతవాక్యమ్:

శా. భామ త్యుల్లసితా రతా వితరణే తంత్రే నిరూఢిం గతా
స్సచ్చింతామణయ స్సముజ్జ్వలయశో లీలావతీ వల్లభాః;
సాంఖ్యన్యాయవిచారచుంచుమతయః ప్రాభాకరప్రక్రియా
ధౌరేయస్ఫురణా భవం త్వవనిపా విప్రాశ్చ నిత్యోత్సవాః.

శ్లో. ఆబిభ్రతా శ్రియ మురస్యథవా శిరోధా
వబ్జంచ నాభివివరే యదివా కపర్దే;
పాణౌ సుదర్శనవతా ప్యథవా లలాటే
దేవేన కేనచి దిదం జగ దేతు మోదమ్."

సంస్కృతంబునం దనేకవ్యాయోగంబులను నేను జదివి యున్నాను. కాని యీవ్యాయోగసౌభాగ్యము వానికన్నింటికిని లేదని చెప్పఁగలను.

ఈతని మఱియొకగ్రంథము కంసవధనాటకము. ఇందుండిరెండు శ్లోకములు రసతరంగంబునం దుదాహరించి యున్నాఁడు. చూడుఁడు:

అద్భుతరసమున కీ క్రిందిశ్లోక ముదాహరణము:

"యథాహి: మమైవనాటకే కంసవధే;

శా. ఆరూఢః కురథం రజోంధితదృశా సూతేన సంచోదితై
రశ్వై రాశు వినశ్వరై రయుగపత్ప్రక్రాంతచక్రం ద్రుతమ్;
చాపే హీనగుణే విపత్రవిశిఖం సంధాయ నిన్యేఽద్భుతం
శూలోత్కంపికరో రథీ విమమదృ క్త్రిస్రః పురఃపంచతామ్.

అత్ర కురథం భూరథం- అన్యత్ర కుత్సితం రథమారూఢ ఇతి యోజనా-కురథ మిత్యత్ర కో ర్నసమాసః- "కుఃపాపార్థే, ఆజీవదర్థే" ఇత్యాదిగణసూత్రేషు క్వాదీనాం పాపా ద్యర్థవిశేషే నిత్యసమాస స్యోక్తత్వాత్, పాపకుత్సేషదర్థానాం కోర్థత్వాత్. అప్రకృతేతు కుత్సార్థస్యాభిప్రేతత్వాత్తేన నకదాదేశః."

రెండవశ్లోకము భావసంధి కుదాహరణము:—

"యథావా-మమైవ నాటకే కంసవధే:

శా. రోషా దక్షిణ మీక్షణం విపులయ న్వామం భయా న్మీలయ
న్వక్త్రార్ధే క్వచిదీరయ న్కటుగిరం చాటూక్తిమ ప్యన్యతః;
ఏకే నాశుపదా పురః పరిసర న్నన్యేన పశ్చా ద్వ్రజన్
కాంచి జ్జాతు రణోన్ముఖే మయి దశాం లేభేఽర్ధనారీశ్వరః.

అత్రామర్ష దైన్యయో స్సంధిః."

గుణతరంగాంతంబున నీశ్లోకములోఁ దన గ్రంథములను బ్రస్తావించియున్నాఁడు:—

"ధర్మాంతర్వాణివర్య స్త్రిభువనవిదితే వారణాశ్వన్వయే యః,
స్సంజాతః పర్వతేశా చ్ఛుభగుణగణభూ ర్యల్లమాంబా సుగర్భే;
కావ్యాలంకార కృష్ణ(ష్ణా)స్తుతి రవిశతకో న్నాటకాది ప్రణేతు
స్తస్యాలంకారశాస్త్రే రఘుపతివిభుకే పంచమోఽయం తరంగః."

ఉన్నాటకాదు లనఁగా కంసవధనరకాసురవ్యాయోగాదులు. కంసవధ ముద్రింపఁబడలేదు. పారిజాతాపహరణచంపును రచించిన శేష శ్రీకృష్ణకవి రచియించిన కంసవధనాటక మొక్కటి నిర్ణయసాగరవారు ముద్రించియున్నారు.

కృష్ణ(ష్ణా)స్తుతినుండి యొకశ్లోకము శబ్దాలంకార తరంగము నందలి వృత్త్యనుప్రాస కుదాహరణముగా నీయఁబడినది.

"యథామమైవ కృష్ణ (ష్ణా) స్తుతౌ:

స్రగ్ధరా:

"కృష్ణాముష్ణాతు *సిష్ణా స్వభిజనవృజినా న్యాశు దుర్వారవారా
వారాశే రాదదారా రుచిరరుచిరహీ భేన భేనాచ్ఛ ఖేదా;

శుభ్రాశుభ్రామ్యదూర్మి భ్రమకరమకర గ్రామణీ గ్రామనీడా
గాధా గాధారరోధో వివరభువి వలద్దీవరాఘావరాఘా"

దానికే మఱియొకయుదాహరణము: "యథావా:— స్రగ్ధరావృత్తం
యుద్ధశ్రద్ధాసమిద్ధప్రథమవిగణనాసిద్ధ మూర్ధన్యభూపా
యోధాబాధా విబోధారఘునరణి భుజాభిన్నదోస్స్తంభ బంధాః;
లంకాలంకార భూతా దివిజవిజయినో రాత్రుసారూత్రుసారా
హంతాహంతామహాంత స్సమరసమరసాః ప్రేతతాం ప్రాపితా స్తే."

రవి శతకమునుగూర్చి యేమియు తెలియదు. పేరునుబట్టి యిది సూర్యునిపై చెప్పినశతకమని తెలియవలయును. సంస్కృతంబున మయూరకవి రచియించినసూర్యశతకము ప్రఖ్యాతమే.

ఈతఁడు రచియించిన మఱియొకగ్రంథము ప్రాకృతహంస సందేశము. రసతరంగమునందు జక్షుఃప్రీత్యాద్యనంగదశల-నిరూపణంబునందు జాగరావస్థ కుదాహరణముగా నీక్రింది శ్లోకమును హంససందేశము నుండి యుదాహరించియున్నాఁడు:—

"యథాహి-మమైవప్రాకృతభాషావిరచితే హంససందేశే ఛాయా:
జాతం సీతానయనయుగళం లోహితం జాగరాద్వా
కింవా తామ్రం మదనదహనజ్వాలజాలాభితాపాత్;
చిత్తారబ్ధే సురతవిభవే చుంబనానాం ప్రభేదే
రక్తం కింవా రఘుపతిముఖే వీటికారాగయోగాత్."

ప్రాకృతమునుగూడ కవి యుదాహరించినాఁడు. కాని యిచ్చట ననవసరమగుటచే విడిచిపెట్టితిని.

ధర్మసూరిరచియించినమఱియొకగ్రంథము బాలభాగవతకావ్యము. ఈకావ్య మీతనివ్యాయోగమువలనఁ దెలియుచున్నది. వ్యాయోగమునందలి నటీసూత్రధార సంభాషణములో సూత్రధారుఁ డిట్లు పల్కియున్నాఁడు.

సూత్రధారః-అస్తిఖల్వత్రా ప్యమృతరసనిష్యందీ సకలతమఃస్తోమ పరిపంథీ నరహరే ర్నరకాసురనిబర్హణోదాహరణరూపః గుణశిరోమణిః. ఇత్థమేవై తత్కృతినా స్వకావ్యే బాలభాగవతేఽప్యుదీరితమ్."

* * * * * *

ఈబాలభాగవతకావ్య మెచ్చటను బ్రచారములో లేదు. ఈతఁడు రచియించిన సాహిత్యరత్నాకరమునకు మల్లాది లక్ష్మణసూరి యను పండితుఁడు వ్యాఖ్యానమును రచించినాఁడు. ఈవ్యాఖ్యానము 'మందర' మను పేర నున్నది. ఈ వ్యాఖ్యతోఁగూడ సాహిత్యరత్నాకరము సరస్వతీ తిరువేంకటాచార్యులవారు పూర్వము (1885 సం॥న) ముద్రించిరి. ఈ గ్రంథము సామాన్యపండితులకు దురవగాహము. ఇందలి కష్టము కవిత్వమునందు లేదు. ఈతనితర్కమునం దున్నది. తర్కశాస్త్రమునందు ప్రవేశమున్నవాని కిందలితర్కము సుజ్ఞేయము. ధర్మసూరియొక్క సరియయినకాలము దెలియరాదు. ఈతని నివాసప్రదేశముకూడ తెలియరాదు. గొప్పశాస్త్రవేత్త యయినను, ఈతనికవిత్వము చక్కని అన్వయసౌలభ్యము గలిగి సాధారణముగాఁ గావ్యత్రయమును జదివిన విద్యార్థులకు సహితము సులభముగా బోధపడును. ప్రాయికముగ మల్లినాథునకు దర్వాత నింతపండితుఁడు మనయాంధ్రదేశమునం దరుదని చెప్పవచ్చును. ఈతనిగ్రంథములు మనయాంధ్రదేశమునందుఁ గొన్నికొన్ని స్థలములయందు మాత్రమే వ్యాప్తిఁజెందియున్నవి. ఇతరదేశస్థు లీతనిగ్రంథముల పేరయిన వినలేదని చెప్పిన వింతకాదు. ఇంతటితో నీవిమర్శనమును ముగించెదను.

పూజాయాత్ర

పెనుమర్తి వెంకటరత్నము గారు (యువకవిమండలి)

అచట నామాకరందరాహస్యగర్భ
తరుణ వాసంతకాల మాధురులుపూచె
నచట నామల్లికా నికుంజాంతరాళ
కనదనూన సౌందర్యవాసనలు తోచె!

పోవుదము! రండు! మాధవపూజకొఱకు
పోవుదము! రండు! హృదయము పూచుకొఱకు;

అచట నకుతోభయంబు; సాంధ్యప్రణీత
రాగరక్తిమలందుఁ బారాణి మనకు
మధురిమంబైన కల్యాణ మంటపమున
లోకమునకు లగ్నంబు లల్లుకొనిరండు !

పోవుదమురండు ! మాధవపూజకొఱకు
పోవుదమురండు ! హృదయము పూచుకొఱకు.

అన్వేషణము

తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారు

అకలంకాత్ములమై నిశీథి నటునిద్రావస్థ నున్నట్టి మ
మ్మొకగీతంబును బాడి మేల్కొలిపి, యెందున్నాఁడవో కాని, కం
టికిఁ గానంబడనైతి విప్పు డకటా! నీకేల? యీపంత, మీ
సకియల్ నీదగుసొమ్ము గాదె, మదిలోఁ జర్చింపు, మోమాధవా!

శా. కాళిందీతటినీజలంబుల మము న్గారింపఁగా మున్గితో,
లీలం దూఱితివో నికుంజములలో, లేకున్నఁ బున్నాగస
త్సాలాగ్రంబున నిల్చినావొ, తగదీచందంబు, చాల్చాలు నీ
జాలంబేటికి రమ్ము కృష్ణ! మురళీసంగీతము న్బాడుచున్.

ఉ. మెల్లగఁ బాడి మేల్కొలిపి, మీకడకు న్మముఁ జేరఁదీసి, యే
మల్లియలందొ డాఁగి, మము మారునిబారికి నప్పగించి, యి
ట్లల్లరిపాలు సేయఁదగునా మిము నమ్మినవారి? నక్కటా!
చల్లగ సాఁగిరందు, తమజాడ లెఱుంగఁ దరంబె? మాధవా!

ఉ. దాస్య మొనర్ప నెంచి, ప్రమదంబున ని ట్లరుదెంచి, యీపయో
జాస్యలు వేఁడుచుండిన, నిరాదర మూనుట పాడిగా, దిఁకన్
లాస్యము సేయుచు, న్మురళి లౌకికగీతములం బఠించుచున్,
హాస్యము లెల్లమాని, సరయంబున రాఁగదవయ్య మాధవా!

ఉ. పట్టితి మెట్టకేలకుఁ దపస్వులు యోగులు నెన్నినాళ్లకున్
బట్టఁగలేని మీవిమలపాదపయోజము, లిందుకై మగల్
గొట్టినఁ దిట్టినన్ వెనుకకున్ జనఁజాలము షట్పదంబు లె
ప్పట్టున నైన వీడునొకో? పంకజషండమరంద మాధురుల్.

ఉ. అత్తలు తిట్టుచున్న నతులాగ్రహపూరితులై పతుల్ గడున్
మొత్తుచునున్న, సోదరులు మొట్టుచునున్న, నికెట్టులున్న, మా
చిత్తముల న్నిరంతర మశేషమనీష భవత్పదాంబుజా
యత్తములం బొనర్చితి, మటంచు నెఱుంగవటయ్య, మాధవా!

ఉ. శారదరాత్రులందు, విలసద్యమునాసికతాతలంబులం
జేరి, సుగంధసమ్మిళిత శీతలవాతము లల్లనల్లనన్
గోరిక లూర వీవ, నినుఁగూడి మనోజసుఖాబ్ధిఁ దేలు, న
వ్వారిజనేత్ర సౌఖ్యమును, వర్ణనసేయఁదరంబె, మాధవా!

ఉ. న్యాయము వీటఁబుచ్చి నిజనాథుల వీడి, లతాంగు లన్యులన్
డాయుట పాడిగాదనుచుఁ, డక్కరినీతులు మాకు నేర్పఁ గృ
ష్ణా! యిపు డిందు దాఁగితివటయ్య! యిదే నిజమందువేని, మున్
జేయఁగనేల? యీపడుచుచేడెల నేస్తము నీవు మాధవా!

ఉ. నీలపుడాలు నేలఁగల నిద్దపుమేనిమెఱుంగు, నేటిరా
చూలిని గేలిపుచ్చఁగల సొంపగుమోముతెఱంగు, చేరలన్
దీలుపడంగఁ జేయఁగల తిన్ననికంటి సొబంగు, (?)గల్గు మా
యేలిక యెందు దాఁగె, నెటకేఁగె వచింతుఁ గదమ్మ, మల్లికా!

సీ. నిండి హాయినొసంగు పండువెన్నెలలార, యెఱిఁగింప రే ప్రియుం డెందుఁగలఁడొ!
సలలితయమునాప్రశాంతవీచికలార, అంతుపట్టరె మనఃకాంతుజాడ!
మెల్లమెల్లన వీచుపిల్లతెమ్మెరలార, కంటిరే మాతమ్మికంటిదొరను!
అంచితంబుగ రాలు మంచుబిందువులార, కాంచనాంబరు నెందుఁ గాంచలేదె?
గీ. అక్కటా! యేమిసేతు మిందొక్కరైనఁ, బలుకరైతిరి వేణుగోపాలుజాడ
నెందునున్నాఁడొ, మనకృష్ణుఁ డేలరాఁడొ, పంతమది యేమొ, మనపూర్వపాప మేమొ?

చ. గురుతరరత్నసంఘటితకుండలమండితగండసీమ సుం
దరదరహాసచంద్రికలు తాండవ మాడ, సుధాప్రపూరితా
దరమరుణప్రభాపటలిఁ దా వెలిఁగ్రక్క వినీలకుంతలో
త్కరములు ఫాలభాగమునఁ దళ్కులుగుల్క బెడంగుఁజూపులన్.
బరఁగు భవన్ముఖాబ్జమును బాయఁగలేమిఁక రమ్ము మాధవా!

ఉ. నిక్కి గళంబు నాచి ప్రజ నిద్దురనుండియు దద్దరిల్లఁగాఁ
"గొక్కొరొకో" యఁటంచుఁ దొలికోడి "చిటుక్కు"నఁ గూసె, నింక నీ
టక్కరిచేతలేల? యకటా! మగవారలు మందఁజేరఁగాఁ
బక్కలనుండి లేచెదరు, భంగమువచ్చుఁ గదయ్య, మాధవా!


ADI HINDU
SERVICE LEAGUE
HELP THE HELPLESS

ఆదిహిందువు బోర్డింగుహౌసు నిర్మింపబడు స్థలమును శ్రీ దేశోద్ధారకులు తిలకించుట

ప్రథమాంధ్రగ్రంథాలయ మహాసభ-మధిర. అధ్యక్షులు శ్రీయుత పింగిళి వేంకటరామారెడ్డి దేశముఖుగారు

శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు

శ్రీయుత ఆరుగొండ లక్ష్మయ్యగారు
వర్తకశిఖామణులు, ఇస్లామియా బజారు-హైదరాబాదు

స్త్రీపర్వము — తిక్కన

గర్భాం అప్పారావుగారు, బి.ఏ.

శ్రీమదాంధ్రమహాభారత కృతికర్తలు • మువ్వురిలో నొకండగు తిక్కనసోమయాజి పెక్కురుకవుల చేతను, చరిత్రకారులచేతను, విమర్శకులచేతను బ్రశంసింపఁబడుచునేయున్నాఁడు. కావున మహనీయులచే స్థిరీకరింపఁబడిన తిక్కనజీవితాంశములు మున్నగునవి మరల నిందు వ్రాయఁబూనుట చర్వితచర్వణమై యుండును. కాన నట్టివిషయములు వీడి వేఱొండుభాగమునకుఁ బోవుదము.

“తిక్కన మొదట రచియించినపర్వములను జూచి వానియందు విశేషవృత్తములు లేకపోఁగాఁ బండితులు ఆతఁడు సామాన్యవృత్తములతోఁ గాలము గడుపుచున్నాఁడేకాని యపూర్వ వృత్తరచనాకుశలుఁడు కాఁడని యాక్షేపించినమీఁదట నతఁడు స్త్రీపర్వమునందు బహువిధవృత్తములను రచించె” నన్నవాడుక కలదని వీరేశలింగముపంతులుగారు తమయాంధ్రకవుల చరిత్రమున వ్రాసియున్నారు. “ఈవాడుక తిక్కనసోమయాజులు తాను రచించుచువచ్చిన గ్రంథమును బండితులకుఁ జూపుచు వచ్చెననుటను స్థాపించుచున్నది.” అనియు వ్రాసిరి. ఇయ్యది యంతవిశ్వసనీయముగాఁ గన్పట్టదు. పండితులకుఁ దన గ్రంథమును జూపుచువచ్చియుండవచ్చునుగాని పండితు లాక్షేపించినమీఁదట స్త్రీపర్వమున వివిధవృత్తములు రచించె నన్నమాట నమ్మఁదగియుండ లేదు. పండితాక్షేపణలనే పాటించినయెడ నేడుపర్వములు పూర్తిచేయఁబడువఱకు కూఱకుండి స్త్రీపర్వములో నపూర్వవృత్తములు వాడుటేల? ఉద్యోగపర్వమునందో లేక యుద్ధపంచకమం దెచ్చటనో యీయపూర్వవృత్తముల వర్షము కురిపించియేయుండును.

అదియుఁగాక అద్వితీయకవితాపటిమగల తిక్కనసోమయాజిని వివిధవృత్తములు ప్రయోగించకుండిన మాత్రమునఁ బండితుఁడనువాఁ డెవఁడు నాక్షేపింపఁడు. ఒక్కవృత్తలక్షణము తెలిసియున్నపుడు ఆవృత్తమును సామాన్యవృత్తములు వ్రాయునంత సులభముగా వ్రాయవచ్చును. ఇంతగొప్ప గ్రంథము వ్రాయఁబూనుకొని వచనము వ్రాయునంత సుకరముగాఁ బద్యములు వ్రాయుచుండిన తిక్కన అపూర్వవృత్తరచనాకుశలుఁడు కాఁడని యాక్షేపించిరనుట హాస్యాస్పదము. తిక్కన స్త్రీపర్వములో క్రొత్తగాఁ బ్రయోగించినవృత్తము లెంతసుకరముగా వ్రాయఁగలిగెనో యీక్రిందివృత్తమువలనఁ దెలియనగును.

మంగళమహావృత్తము

“ఈతఁడు రణంబునకు నెత్తిచనుచుండియును
నెంతయును భక్తిఁగని నాకుం
బ్రీతిమెసఁగం బలికిప్రేమ మొలయం బొగడి
పెద్దయు వినీతినిరతుండై
చేతులు మొగిడ్చి జయ సిద్ధియుగ దీవనవి
శిష్టదయ నిమ్మనినధర్మం
బేతల ననూనమగు సిద్ధజయ మాతలకు
నెట్లయిన సిద్ధ మగునంటిఁ.”

స్త్రీ.

ఇయ్యది విశ్రమస్థానములఁ దెలుపుగురుతులు లేనియెడ వచనరూపమును బొందియుండునని చెప్ప

నొప్పును. ఇంత యనాయాసముగా దీనిని వ్రాయఁగలుగుట కిదివఱ కిట్టివృత్తరచనయందుఁ గృషి సలిపెనని చెప్ప వలనుపడదు. ఈనామమునఁ జెలఁగువృత్తము ఆతనిచే నిప్పటికి వ్రాయఁబడినది యిదొక్కటియే. ఈరీతి నశ్రమముగా బహువిధవృత్తము లీపర్వమున వ్రాయఁగలిగెను. ఉదాహరణమున కింకొకటి చూపెద:

భవదీయసూను లరిసైన్య
    పఙ్క్తిఁ గొని కాల్చి రెల్ల బాగడరఁ
వివిధాస్త్రశస్త్రమయ సాంద్ర
    వృష్టిఁ దెగటార్చి పెంపుమిగులఁ
దివి కేగి యందు మహనీయ
    తేజమెసఁగంగ హృద్యబలభి
ద్ధ్రువసౌఖ్యసంపదలు గాంచి
    తోషమునఁ దేలి రేలవగర్వఁ.

ఇంతకుముందు తాను రచించినపర్వములలో సామాన్యముగా నేవృత్తము లెంతసులభముగా వ్రాయఁగలిగెనో యీయపూర్వవృత్తములుకూడ నంతసులభముగా వ్రాయఁగలిగెనని స్పష్టపడుచున్నది. తిక్కనయే కాదు. కవితాపటిమగల యేకవియైన నంతియె. రసజ్ఞులెవరైన కవితామాధుర్యము నాస్వాదించెదరుగాని వృత్తములు అపూర్వములు కావని యాక్షేపింపరు. అటు లేకారణముచేతఁగాని యెవరైన నాక్షేపించి రనుకొందము. స్త్రీపర్వమువచ్చువఱ కెందు కాఁగవలెను? ఏడుపర్వములు ముగియువఱకు నాయాక్షేపణ యేల చేయవలయును? దృఢహేతువులేని యెవరియాక్షేపణలకో వెఱచి తిక్కన స్త్రీపర్వమునం దపూర్వవృత్తములు వ్రాసె ననువాడుక యుచితముగా నుండలేదు. అయ్యది తిక్కనస్వాతంత్ర్యమునకు భంగము కలుగుచున్నది.

అట్లుకానిచో స్త్రీపర్వమునం దపూర్వవృత్తప్రయోగమునకుఁగారణ మేమైయుండు నని యడుగవచ్చును. ఆకారణమును అందలిప్రాముఖ్యము నిచ్చుట విచారింపవలసినవిషయమై యున్నది.

శ్రీసింహాచలస్వామిదర్శనార్థమైపోవువారు కొండ నెక్కవలెను. అందుకొఱకై మెట్లవరుస లుండును. ఇరువది ముప్పదిమెట్లు గడచినతరువాత విశ్రాంతిఫలకముండి యచ్చటినుండిమరల మెట్లారంభమగుచుండును. కొంతదవ్వేగినతరువాత మరల విశ్రాంతిఫలక మేర్పరుపఁబడియుండును. ఈవిశ్రాంతిఫలకములు సాధారణముగా సమానాంతరదూరమున నుండును. అట్టివిశ్రాంతిఫలకమువంటిది యీస్త్రీపర్వము. వీరరసపూరితములునుభీభత్సములునగు పర్వములను మెట్లు దాటిశాంతరసపూరితములగు మెట్లెక్కుటకు నీపర్వము విశ్రాంతిఫలకమువలె నున్నది. రౌద్రమునుండి శాంతమునకు మార్పుకలిగించునది యీపర్వము. విరాటపర్వముమొదలు స్వర్గారోహణపర్వాంతమువఱకు తిక్కన పదునేనుపర్వములు దాఁటవలెను. ఈమెట్లు సామాన్యములైనవి కావు. కడుదురవగాహములైనవి. దుర్గమంబగు భారతమనుపర్వతము చివరభాగముచేర దురవగాహములగు పర్వములఁ గష్టముగా నతిక్రమించిపోవలెను. నన్నయభట్టు రెండుపర్వము లతిక్రమించి క్రిందిభాగమందున్న యరణ్యపర్వమతిక్రమించుచు దైవోపహతుండయి స్వర్గారోహణ మొనరించెను. తరువాత దాదాపు రెండువందలసంవత్సరములవఱకుఁ గవీశ్వరుం డెవం డాపని సాంత మొనరింప సాహసింపలేకపోయెను. తదుపరి యుభయకవిమిత్రుండగు తిక్కనసోమయాజి తనకీర్తి యాచంద్రతారార్కము వెలయ నాంధ్రభాషాయోషకు వన్నె తెచ్చుటకు నసాధ్యమగు నీపని నిర్వహింపఁ బూనుకొనెను. తాను దాఁటవలసినవి పదునేనుపర్వములు. విరాటోద్యోగములును యుద్ధపంచకమును గలిసియేడుపర్వము లొకప్రక్కను, శాంతిపర్వము మొదలు స్వర్గారోహణాంతమువఱకు నేడుపర్వము లొకప్రక్కను వెలయ నడుమ నొప్పుచున్నది స్త్రీపర్వము. ఇయ్యదియే తిక్కనకు విశ్రాంతిఫలకము.

తిక్కనతోపాటు ఆంధ్రభాషావధూటి కూడ పర్వముల దాఁటుచు నున్నతదశ పొందుచున్నది. భాషా

వధూటి యేడుపర్వములు దాఁటుసరికే యభివృద్ధినొందితి నని మురియుచుఁ దా నాశ్రయించిన కవికి మార్గాయాసము పోఁగొట్టిమార్పును కలిగించుటకై విశ్రాంతిఫలక మగు స్త్రీపర్వమున నపూర్వవృత్తముల భాషించుచున్నది.

తిక్కన నుడివినట్లు విరాటపర్వము హృదయాహ్లాదకరమును, నానావిధరసయుక్తంబును నైయుండుటచే నట్లాంధ్రమునఁగూడ దాని నొనర్చుటయందే నిమగ్నుఁడై యపూర్వవృత్తములఁ బాటింపలేదు. ఉద్యోగపర్వమున సంధిరాయబారములలో మునిఁగియున్న పాత్రానుగుణములైన సామాన్యవృత్తములే ప్రయోగింపవలసివచ్చెను. కేవలవీరరసప్రధానమగు యుద్ధపంచకమున కందగీతసీసములు గాక వీరరసోచితములగు శార్దూలమత్తేభములు, స్రగ్ధరలు, మహాస్రగ్ధరలు వాడఁబడినవి.

ఇక్కడితో భీమసంగ్రామము ముగిసినది. భీమసంగ్రామానుగుణముగా వీరావేశమును బూనవలసిన కవియు దేవదత్తాదిశంఖనినాదమును, శస్త్రాస్త్రసంఘర్షణజనితధ్వానములను ధ్వనింప జేయుశబ్దజాలములుగల శార్దూలములు, మత్తేభములు, స్రగ్ధరలు, మహాస్రగ్ధరలు మున్నగునవి వాడి యుద్ధానంతరము వానికి విడుమర యీయవలసివచ్చినది.

“క. పర్వచు స్త్రీపర్వాదిక
పర్వంబుల నేనిటం గృపాయితమై స్త్రీ
పర్వంబు పదునొకండగు
పర్వమునా వెలయు సుకవిపండితసభలన్.”

అని నన్నయ భట్టు చెప్పినట్లు స్త్రీపర్వము పుత్రశోకార్తలు, భర్తృశోకార్తలు నగు స్త్రీలు సమావేశమై శోకించుచున్న రంగస్థలముకథాంశములఁబట్టి శైలిరీతులు మారుచుండును గావున కవి వీరగుణానుసరణియగు శైలిని వీడి కరుణరసానుగుణమగు శైలి నవలంబింపఁదలంచియుక్తములగు వృత్తముల స్త్రీపర్వమున రచించెను. కాని—

‘కులిశప్రస్ఫురణాపహాసనవిభాగుచ్ఛంబులం గల్గి యా’
... ... కర్ణ.

ఇట్టిమత్తేభములను;

‘......మ,ద్బాహాచండిమసారదుర్దమగదాదండంబుదృప్యద్భవ,ద్దేహోల్లాసము......శల్యాష. ఇట్టిశార్దూలములను;

చతురంగచ్ఛేద కేళీసరభసకలనాశ్చర్య ధౌరేయనానాగతులం......సౌప్తికప. ఇట్టిమహాస్రగ్ధరలను; ఈ స్త్రీపర్వమునం దుపయోగింప నిచ్చగింపలేదు.

వెనుకటిపర్వములలో వీరరసమును వెడలఁగ్రక్కువృత్తములను శాంతిమార్గమునఁ ద్రిప్పుటకై వానినిఁ గొంతవఱకు వెనుకఁబెట్టి విశ్రాంతిఫలకమును గృపాయుతమును నగు స్త్రీపర్వమున నపూర్వవృత్తములచే మార్దవము కల్పించుకొని, రాజధర్మములు వర్ణాశ్రమధర్మములు మున్నగునవి బోధించు శాంత్యాదిపర్వముల కనుగుణముగా నాశార్దూలాదివృత్తముల నొనర్చి యందు మరల వాడెను. ఆవృత్తములైన నీశాంత్యాదిపర్వములందు తక్కువ. స్త్రీపర్వమున శార్దూలమత్తేభములు, చంపకోత్పలములు, స్రగ్ధరామహాస్రగ్ధరలు లేనేలేవు. మచ్చునకైన నొకటి కాన్పింపదు. ఎవరో యాక్షేపించుచుండిరను కారణమునఁ దిక్కన యపూర్వవృత్తము లిందువ్రాసిన వ్రాయవచ్చును గాని సామాన్యములగు శార్దూలాదివృత్తము లేల విడువవలెను ? కందగీతసీసము లేల విడువలేదు ? శార్దూలాదివృత్తములదివఱకు భీషణమార్గముఁ ద్రొక్కియుండుటచేఁ గథ కనుగుణముగా నుండవని తలంచి కవి బుద్ధిపూర్వకముగా వానిని విడిచెనని యూహింపవచ్చును. కంద గీతసీసములకు గణక్రమనియమము లేనందున నవి విడువ నవసరము లేకుండెను. అవెట్లుత్రిప్పిన నట్లు తిరుగగలవు. ఇక్కడనే నీతిధర్మము, వేదాంతము మున్నగు పరమవిషయములను బోధించుటకనుకూలమగు నూతనఫక్కి యారంభమైనది. కొలఁది పదములలో నెక్కుడు భావము తెలియఁజేయుట, పద్యములయం దన్వయకాఠిన్య మెక్కువగుట, పద్యములు వచనములపోలికఁ బొంది యంతసులభముగా వ్రాయఁబడుట, మున్నగునూతనవిషయములు గలమార్గమును తిక్కన కవితావధూటి త్రొక్కుటకు ఈస్త్రీపర్వమను

విశ్రాంతిఫలకమునుండి యారంభించినది. తిక్కనభారతకవిత్వాద్యంతదశలయొక్క మాధ్యస్థము నీపర్వము వహించుచున్నది.

ఇందుఁ దిక్కన పదియవఛందము మొదలుకొని యిరువదియారవఛందమువరకు గలఛందములలో ప్రతిఛందమున కొక్కొకవృత్తమైన వాడియున్నాఁడు. యతిస్థానములయవసరము పదియవఛందమునుండి యారంభమగుచున్నది. మొదటితొమ్మిదిఛందములందుఁగలవృత్తములందలి వర్ణములసంఖ్య తక్కువగుటచే యతిస్థానమవసరము లేదు. ఇందుకుఁ బ్రమాణము:

> "గీ. అడుగులకు వర్ణములు కొంచె మగుటఁ జేసి
> యందు నుక్తాప్రభృతి నవచ్ఛందములను
> బొడమువృత్తములకు నెల్లవడులు లేవు
> నాల్గుపదములఁ బ్రాసము ల్నడచుఁగాని."
>
> అప్పకవీయము

ఈనియమ ముండుటచేఁ గాబోలు తిక్కనయతులులేని చిన్నచిన్నవృత్తములుగల మొదటితొమ్మిదిఛందములను దలంపలేదు.

ఇందు వాడఁబడినవృత్తములు—

10-వ ఛందము—రుగ్మవతి, శుద్ధవిరాటి, ప్రణవ.
11-వ ఛందము—ఇంద్రవజ్రము, దోదకము, స్వాగతము, ఉపేంద్రవజ్రము.
12-వ ఛందము—తోటకము. తోదకము భుజంగప్రయాతము, ద్రుతవిలంబితము, స్రగ్విణి.
13-వ ఛందము—మంజుభాషిణి, జలధర.
14-వ ఛందము—వసంతతిలకము, వనమయూరము, ప్రహరణకలిత.
15-వ ఛందము—మాలిని, మణిగణనికరము.
16-వ ఛందము—మేదిని.
17-వ ఛందము—మందాక్రాంత, నర్కుట, శిఖరిణి.
18-వ ఛందము—మత్తకోకిల.
19-వ ఛందము.—తరల.
20-వ ఛందము—అంబురుహ.
21-వ ఛందము—మణిమాల.
22-వ ఛందము—మానిని.
23-వ ఛందము—కవిరాజవిరాజితము.
24-వ ఛందము—క్రౌంచపద, సరసిజ.
25-వ ఛందము—బంధుర, భాస్కరవిలసితము.
26-వ ఛందము—మంగళమహాశ్రీ

ఈపైవృత్తములన్నియు మొత్తముపై 74 ఉన్నవి. ఇవికాక గౌణవృత్తములలోని ఉపజాతి, మాలికావృత్తములలోని లయగ్రాహి, లయవిభాతి, జాతిపద్యములలోని తరువోజ ఉత్సాహములు కూడ వాడఁబడినవి. సామాన్యముగా వాడఁబడుజాతిపద్యములలోని కందము లొకవంతును, ఉపజాతిపద్యములలోని తేటగీత సీసాటవెలఁదు లొకవంతును ప్రయోగింపఁబడినవి. ఇందుఁ దేటగీతలు ఆటవెలఁదులకంటె రెట్టింపుగా నున్నవి.

ఇందుఁ గొన్నివృత్తములు విమర్శించి యీవ్యాసమును విరమించుచున్నాను.

1. ఉపజాతి. ఇయ్యది 11వఛందమున నుత్పన్నమైన ఇంద్రవజ్రఉపేంద్రవజ్రముల సమ్మేళనము. తిక్కనమతమున బేసిపాదములు ఉపేంద్రవజ్రపాదములు, సరిపాదములు ఇంద్రవజ్రపాదములు నైయున్నవి. కాని, అప్పకవి బేసిపాదములందు ఇంద్రవజ్ర పాదములును, సరుల నుపేంద్రవజ్రపాధములును ఉండవలెనని చెప్పుచున్నారు.

2. మానినీకవిరాజవిరాజితములు:— మొదటిది 22వచందమునఁ బుట్టినది. రెండవది 23వఛందమునఁ బుట్టినది. ఈ రెండింటికిఁ గలభేదము బహుస్వల్పము. మానినీవృత్తపాదమునందలి మొదటిగురువును రెండు లఘువులుగా విభజించిన మెడఁ గవిరాజవిరాజిత మగును. ఇట్టిద్వంద్వము లింకను గలవు. ఈ రెండువృత్తములందుఁ గూడ యతిస్థాననియమము రెండువిధములుగాఁ జూపియున్నాఁడు. కవిరాజవిరాజితము:

“అనవుడునిట్లను-నన్నరపాలున
కాతఁడు మోక్షము-నర్థి జగ
జ్జనులకుఁ బుట్టుట- సన్మతిఁ గోరి వి
శారదు లాదరసంభృతులై   శ్రీ. 1_51.

ఈపద్యమునందుఁ బాదమునకు మూఁడేసి యతి స్థానములు నిలిపియున్నాఁడు. ఆయాశ్వాసమునందే

“ అనయములోలతమైవిషయప్రచ
యంబను దుస్తరపంకమునన్
……………………………
జనరహితంబుగఁ జేసియపాత్రపుఁ
జావొనరించుఁగురుప్రవరా. ”

అను (౫౫) పద్యమునఁ బాదమున కొక్కయతి స్థానమునే14 వ యక్షరమున నిలిపియున్నాఁడు.

మానిని——

“ కూలియుఁ గాంతి యు-గుర్వఁగఁ దేజము
గుందగ వహ్నులు గ్రూరశిఖా
జాల మడంగియుఁ-జాయ వెలింగెడు
చందము నొందిరిశల్యుడు బాం......”శ్రీ.2_12.

ఈపద్యమున పై1_51 వ కవిరాజవిరాజితమువలె మూఁడుయతిస్థానములు పాదపాదమున కున్నవి. ఆయాశ్వాసమందే

“జూదమునప్పుడు సర్వజనంబులు
చూచి భయంపడి యిప్పనియి
మ్మేదిని సేనలకుం గురుకోటికి
మృత్యువుగాని నిజం బలతిం......”

అను పద్యమునఁ (31) పై రెండవకవిరాజవిరాజితమువలెఁ బాదమున కొక్కటే యతి.

ఇట్టిపోలికలుగల యీ రెండువృత్తములలో మానిని కొకయతియు, కవిరాజవిరాజితమునకు మూఁడుయతులును, అప్పకవి తనలక్షణగ్రంథమునఁ జూపియున్నాఁడు.

మాలిని:—ఈవృత్తము కథాభాగమునం దెచ్చట వాడఁబడ లేదు; కాని యాశ్వాసాంతముల నుపయోగింపఁ బడెను. అమృతాంజనము సీసాలేనిగృహమువలె నిదిలేని యాశ్వాసము లేదు. నిజముగా నియ్యది యమృతాంజనమువంటిదే. కథాభాగమంతయు చదివి యాశ్వాసము ముగించినతరువాత కొంతమార్పును కలిగించి హృదయాహ్లాదకరము కలుగఁజేయును. హరిహరనాథ గుణవర్ణనలచేఁ బావనమైన యీవృత్తము కడుప్రశంసార్హము. కొన్నిపద్యములు అంత్యానుప్రాసములు గలవి. మచ్చున కొకటి యుదాహరించెద.

“సదసదనభిషిక్తా సంభృతానందభక్తా
విదళితదురితాళీ విశ్వనిర్వాహశాలీ
మదవదసురభేదీ మానసానుప్రమోదీ
వదనజనితవిప్రా వై భవానందదీప్రా.” శ్రీ.1_189

క్రౌంచపదవృత్తము:

కవిజనాశ్రయమునందు దీనిలక్షణ మిట్లు చెప్పఁబడినది:

“పంచశరాభా! సంచితపుణ్యా!
భమసభననయ పరిమితమైనన్.
గ్రౌంచపదాఖ్యం బంచితమయ్యెన్
గ్రమయతిదశవసు కలితముగాఁగన్.”

ఇందుఁబాదపాదమునకు రెండేసిప్రాసములు రెండేసి యతి స్థానములు కలవు. పాదమున రెండవ యక్షరము ఏడవయక్షరము ప్రాసాక్షరములు. 11వ యక్షరము దాని కెనిమిదవ యక్షరము యతిస్థానములు. తిక్కనక్రౌంచపద మిట్లేయున్నది.

“ కౌరవసేనావీరులు లావుం
గడిమియుఁ జలమును-గడఁక మెలర్పన్
ధీరత సొంపుం గ్రూరత పెంపుం
దెగునయు నెఱపఁగ-దెరలక వీకన్”శ్రీ.1-166

నన్నెచోడునిక్రౌంచపదవృత్తమందలి విశ్రమనియమముమాత్రము ఇందుకు భిన్నముగా నున్నది. పాదమం

దలి 11వ యక్షరమునకు దాని కెనిమిదవయక్షరమునకుఁ బరస్పరమైత్రియే కాని ప్రథమాక్షరముతో సంబంధము లేదు. ప్రాసనియమము సరిగానేయున్నది.

"...............................
రో, మాంచ్ఛము లోలిం గంచ్చుకితంబై
పొడమఁగ నలరుచుఁబులినములం గ్రి"కుమారసం.

ఇవి ఇట్లుండ అప్పకవి రెండుప్రాసములు చెప్పలేదు. విశ్రమస్థానములు మాత్రము తిక్కన ననుసరించినవి.

"క్రౌంచపదీవృత్తమ్మనఁ జెన్నా-రఁగఁ బలుకుదురిలఁ
గవివరులెల్లన్." అప్పకవీయము

స్త్రీపర్వమునుండియే తిక్కనకవిత్వము క్రొత్తమార్పును జెంది పద్యములు దాదాపుగా వచనములఁబోలి యతిధారాళముగా వ్రాయఁబడినట్లు కనఁబడుచున్నవి. స్త్రీపర్వమున ధృతరాష్ట్రుఁడు విదురుని 'బండితులు ప్రియాప్రియవస్తువియోగసంయోగంబులవలన జనించు మానసదుఃఖంబుల నేమిటంజేసి పొరయకుండుదు రది సెప్పు'మనుసందర్భమునఁ గవి విదురునిచే

"సీ. ఒకయింటనుండి వేఱొకయింటి కరిగిన
విధమును వస్త్రంబు విడిచి యొండు,
వస్త్రంబుఁ గట్టిన వడువును నైయుండు
నొడలు దొఱంగి యొండొక్కయొడలు,
గైకొంట నృప! వినుకడవకు సారెపై
నమర మృత్తిక యిడునపుడు విరియు,
టయు వెరవారఁ బట్టఁగ రాక చెడుటయు
వానియెత్తెడునెడ వ్రయ్యుటయును
తే. గీ. నెత్తి యొకచోట డించిన నెడలుటయును
నెండి యవియుటయును నావ మిడినఁ బగిలి
పోవుటయు వాఁడు జనులచేఁ బొలియుటయును
గలుగుగతి మేని కెట్లును గలుగుఁ జేటు." 1-34

అని చెప్పించెను.

ఇంతగొప్పభావమును దేటతెల్లమగు మాటలలో నతిసులభముగా వచనమురీతిఁ బలికి యొకపద్యములో నిమిడ్చెను. ఈతనికవిత్వ మిక్కడనుండి యీఫక్కినే యవలంబించియున్నది. ఇట్లు ఆంధ్రభాషాయోషకు నమృతపానముగావించి యాచంద్రార్కము జీవింపఁజేసిన తిక్కనకవీంద్రునిపాదపద్మములు సంస్మరించి వ్యాసమును విరమించుచున్నాను.

అమృతాంజనము
సర్వవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము
చక్కని డబ్బీతో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే
అమృతాంజనము డిపో, బొంబాయి, లేక, మదరాసు

కృతజ్ఞత

జనమంచి సీతారామస్వామి గారు

ఇడుములఁ బెట్టితంచు నిను నెన్నఁడు దూఱనయా, మహాప్రభూ !
కడుదయ నీకుఁ గల్గుటయె కారణమంచును దోఁచె వానినేఁ
బడుటకు; లోక మెట్టిదో విపత్తులు దెల్పఁగఁ జాలినట్టు లె
వ్వఁడు నెఱిఁగింపలేఁ డనుభవంబె ప్రశస్తపుటొజ్జ రాఘవా!

ఉ. రాతిరివచ్చినన్ బగలురావలయున్గద దానివెన్కన్; న
ట్లే తమయాపద ల్దొలఁగు నెంతయు సౌఖ్యము నబ్బునంచుఁ గ
ష్టాతురు లెంచి మానసమునందు నినుం గడునమ్మియున్నచో
నేతఱినో సుఖంబుఁ గలిగించెదు తప్పక నీవు రాఘవా!

చ. తఱచు విపత్తు లబ్బినను దైవముఁ దిట్టునె బుద్ధిమంతుఁడౌ
నరుఁ డెవఁడేనియున్? ఘనఘనాఘనగర్జనమర్భకాళికిన్
వెఱపు ఘటించుఁగాని యది వృష్టిని గోరుకృషీవలాళికిన్
గరము ప్రమోదదాయకముగాదె జగజ్జనపాల, రాఘవా!

ఉ. ఏనొకటిం దలంచినపు డీవు మఱొక్కటి యాచరించిన
ట్లైన విచారమున్ విసుగు నందుచు దూఱితి బుద్ధిలేక నిన్
గాని భవత్కృతంబయిన కార్యమె మేలయి చాలె నీకృపన్
నేనె దురూహపా లగుట నిక్కము నామతి దిద్దు రాఘవా!

చ. అనయము యోగిమానసములందుఁ జరించెడి నీపదాబ్జముల్
నను నిఁక ధన్యుఁ జేయుటకు నాకఠినంపు మనస్సునందుఁ గూ
డ నిలుపఁగా దయామతిఁ గడంగితి వౌర! భవత్పరోపకా
రనిరతి సన్నుతింపఁగఁ దరంబొకో యెవ్వనికైన రాఘవా!

ఉ. ఎంతశ్రమంబు నొందినవొ యెంతఁగఁ గందునొ యడ్గుఁదమ్ము లం
చెంతయుఁ గుందుచుంటి; నవి యింకఁ గనంబడనిమ్ము నాకు; నే
నంతస మొంది యొత్తెదను జక్కఁగ వానిని గొంతసేపు నా
స్వాంతముచేత నీశ్రమము వాటిలెఁ గాన మహాత్మ, రాఘవా!

యెంకిపాటల గాలిదుమారము

బసవరాజు వేంకటప్పారావు గారు, బి. ఏ., బి. యల్.

యెంకిపాటలు యేరోజునకవిసంకల్పగర్భానపడ్డవో కాని పుట్టిన నాటినుండీ బాలగ్రహాలు, బాలారిష్టాలు అడుగడుగునా వెంటాడుతూనేవున్నవి. వెనకటికి నక్క 'పుట్టి మూడువారాలు కాలేదుగాని ఇంతగాలిదుమారం ఎన్నడూ ఎరగనన్న' ట్లవుతున్నది. వ్రాసినపాటలు కొద్దిఅయినా వాద ప్రతివాదాలు పత్రికలనిండా గాడిదమోత బరువులవుతున్నవి. విషయము తెలుసుకొని వ్రాసేదాని కన్న ఎవరిస్వంత సిద్ధాంతాల ఖాతాకు వారు యెంకిపాటలను జమ కట్టడమో ఖర్చు రాసుకోవడమో జరుగుతున్నది. ఈగాలిదుమారము వల్ల వూరికే దుమ్మురేగుతున్నదేకాని సత్యమేమీ గోచరించుటలేదు. గ్రామ్యవాదులు ఎంకిని దేవతగాను, గ్రాంథికవాదులు దానినే బ్రహ్మ రాక్షసిగాను వర్ణించి అనేకరకాల వికారాలు పొందుతున్నారు. దుమారము ఇంకా నోట్లోను ముక్కులోను కొట్టుతూనేవున్నది. కాని కొంచెం ప్రాణాయామం చేసి యోగదృష్టిలో 'సత్యం యేమిటా' అని చూసేవాడికి యీ ఆందోళనమంతా కల్పితమనీ కృత్రిమమనీ అనవసరమనీ స్పష్టముకాకమానదు.

నేను తనకు గురువునని చెప్పుకోవడము మావాడికి (యెంకిపాటల కర్తయగు చి. నండూరు వేంకట సుబ్బారావుకు) కొంత సరదా. గురుత్వానికి రెండుమూ డర్థా లున్నవి. వయస్సున పెద్దలైనవారిని గురుజనులంటారు; విద్యాబుద్ధులు నేర్పినవారిని గురువులంటారు. గురుత్వము మాంద్యమునకు కూడా పర్యాయపదముగా వైద్యులు వాడుతుంటారు. కాబట్టి యేకారణమునుబట్టి గురుత్వమును నాకాపాదించాడో మావాడు ? మెచ్చుకున్నప్పుడు ఆధిక్యసూచకమగు గురుత్వము, మెచ్చనప్పుడు మాంద్యసూచకమగు గురుత్వము నా కాపాదింపబడునేమో; పూర్వ మొకగడుసువాడు "నలుగురూ సుబ్బక్క మొగుడు సుబ్బక్క మొగు డంటే కాబోలుననుకొని సుబ్బక్క మొగుణ్ణైనాను, కాకపోతే నాగంతాబొంతా నాకు పారేయండి పోతా" నన్నట్లు నేనూ వీలుగా నున్నంతవరకు సుబ్బారావు గురువునే అనుకొని. శిష్యవాత్సల్యముతో "యెంకిపాటల"ను గూర్చి చిరస్నేహాలబ్ధమయిన విషయపరిజ్ఞానముతో విమర్శిస్తాను. అది మావాడికిగాని ఇతరులకుగాని కంటకింపుగావుంటే నాగురుత్వానికి పావుటావు దాఖలుచేసి నాస్వంతజవాబుదారి మీదనే జవాబు చెపుతాను.

ఈమధ్య వచ్చిన తామరతంపరలో బయటపడ్డట్లు యెంకి సువర్ణయుగములోను పుట్టలేదు; లోహమాంసాహారాల యుగములోనూ పుట్టలేదు; పాషాణయుగములోనూ పుట్టలేదు. 20 వ శతాబ్దములో 1918 వ సంవత్సరములో తిరువళిక్కేణి శివరామన్‌వీధిలో పుట్టింది; ఎనిమిదేండ్లు వచ్చి ఇప్పటికి కన్య అయింది. కాబట్టే పెళ్లి బేరాల కీచులాటలు జాస్తి అవుతున్నవి. అప్పటికే గ్రామ్యగ్రాంథిక వాదాల దుమారము కొట్టికొట్టి గురజాడ అప్పారాయ కవిశేఖరు మృతితో కొంతవరకు శాంతించిపోయింది. అప్పటికే గురజాడ అప్పారాయకవిశేఖరులు నవీనఫక్కిని ముత్యాలసరాలను తేట తెలుగు మాటలలో కొత్తపాతల మేలుకలయిక క్రొమ్మెఱుంగులు జిమ్మగా గుచ్చి ఆంధ్రకవితాలలామ మెడలో అలంకరించిపోయినాడు. ఆయన పద్ధతినే అనుసరింతామని నేనూ నామిత్రులు వింజమూరి రంగాచార్లు, అధికార్ల సూర్యనారాయణగార్లూ కొంత పెనగులాడుతూ వుండేవాళ్లము. మరొకపక్కనుంచి రాయప్రోలు సుబ్బారావు, అబ్బూరు రామకృష్ణారావు, వేంకట పార్వతీశ్వరాది కవివరులు ప్రాచీనాధునాతనకవిత్వములకు రాకపోక లలవడుటకు వంతెనలు కట్టటం ప్రారంభించారు. ఇంకొక వైపునుండి పూర్వపండితులు వాల్మీకి రామాయణాలు, సంస్కృతపురాణాలు, నాటకాలు, ప్రబంధాలు శరపరంపరగా కురిపించారు. నాలుగోవేపునుండి వల్లూరి జగన్నాథరావుగారి కోడిపాటలు, గొల్లపాటలు, విస్కీపాటలు, మొదలైనవీ భల్ మోహనరంగాపాటలూ సముద్రతరంగాలలాగున ముంచుకొనివచ్చి కాలేజీ 'కారిడార్ల'నిండ బొబ్బరిల్లి పోతూవుండేవి.

మనవాడికి జనవశీకరణము చేసుకొనగల సంగీతచాతుర్య ముండడమువల్లను, కాకినాడలో కొంతకాలము విద్యాభ్యాసము చేసినందువల్లను వల్లూరు జగన్నాథరాయాదులపాటలను తోడివిద్యార్థులకు కాలేజీ కారిడార్లలోను, సముద్రపు టొడ్డునా, ఇతరత్రాను పాడి వినిపించి వారినానందింపజేసి వారిమెప్పు పొందుతూవుండటం నిత్యకృత్యంగా వుండేది. సంగీతమా సద్యఃఫలము! పాటలా Ballads. ఇక విద్యార్థులు పరవశులు కావడాని కభ్యంతరమేమిటి? కాని పెంపుడుపిల్లలలో మావాడికి తృప్తి కలగలేదు. కావ్యసంతానము కనవలెనని సరదా ఆదుర్దా లెక్కువయినవి. అప్పుడప్పుడూ నామీద చిరాకు కలిగినప్పుడు



శ్రీయుత తల్లాప్రగడ విశ్వసుందరీ నరసింహశర్మగారులు-సతీపతులు
ఆనందనికేతనాశ్రమ సంస్థాపకులు
పశ్చిమగోదావరి



ఆనందనికేత నాశ్రమమున సుచితసేవ చేయువారు-పశ్చిమ గోదావరి



ఆంధ్రసభల వాలంటీర్లు, సేనాధిపతి-దజారామ్ గారు



వైశ్యసేవాసంఘము, గుంటూరు



ఆర్యవైశ్యయువక సాహితీసంఘసభ్యులు, గుంటూరు

వ్రాసిన నూటిపోటీపద్యాలూ అధికార్లకవితో కూడా పార్థసారథిమీద వ్రాసిన జంటపద్యాలూ మినహాయిస్తే "గుండెగొంతుకలోన కొట్లాడుతాదీ" అన్న మొట్టమొదట వ్రాసినది. దీనిభావమేమో తిరుమలేశుడికే యెరుక. నాకు, మాఅధికార్లకవికి ఒకరకంగా అర్థమైనది. ఇంకొక మిత్రుడికి ఈ మధ్య దీనిలోనే సరస్వతీసాంత్వనము గోచరించింది. కాని అప్పటికి కవికూడ దీని సంగతి సందర్భాలు గమనించినట్లు కనిపించలేదు. ఏదోకథ చెప్పుతూవచ్చేవాడు. అప్పటికి యెంకికి నామరూపాలుయేర్పడలేదు. ఈమధ్య పాటలన్నీ కలగాపులగపు సమన్వయంచేసి యెంకిని పతివ్రతనుగా చూపించటానికి ఈ పాటను సరస్వతీసాంత్వనముగా అన్వయించటానికి చూచారుకాని అది అభూతకల్పన. పునాదిలేని ఆకాశసౌధము. తరువాత వ్రాసినది నాయుడుబావ పాటేనని నాకు జ్ఞాపకము. ఆపాటలో

"సరుకు లేమి కావలె సంతన పిల్లా"
"నేనురుకుతార ఇంటికాసి నాయుడుబావా"

అనే చరణముండేది. అది నాకెంతో కర్ణకఠోరంగా వుండేది. కానీ అందరూ విని సెబా సంటూనే వుండేవాళ్లు. కాని పోనుపోను ఆచరణం మావాడికి బాగుండలేదు కాబోలును. "నీవుమరమమిడిసి మనసియ్యి నాయుడుబావా!" అని మార్చి కొంతసాధువు జేసినాడు. అప్పటికి కూడ యెంకికి నామకరణము కాలేదు.

యెంకిపేరు మొట్టమొదట "జాము రేతిరి యేళ" అనుపాటలోనే కనిపించింది. అప్పటిరూపంలో ఆపాట "వొయ్యారి నాగుండు నా యెంకే" అని తూరుపుకాపువాళ్ల భాష కనురూపంగా ప్రయోగములు చేశాడుకవి. కానీ ఆశబ్దధ్వని బాగుండకపోవటంచేత "వొయ్యారమొలికించు నాయెంకీ" అనిదిద్ది విమర్శకుల విమర్శనము కొంతవరకు మన్నించినందుకు సంతోషించవలసిందే. అదేమి కర్మమో కాని నాకీ పాట నాటినుండి నేటివరకు రుచించలేదు. పండితప్రకాండులు చాలమంది దీనిని మెచ్చుకున్నారట. కాని ఇందు భావసౌందర్యమేమో నాకు గోచరించుటలేదు. చీకటిలోనుండి వచ్చిన పండితుల కొక్కమారు కన్నులు మిరుమిట్లు గలిగినవో, లేక, నాకందరాని నిగూఢసారస్య మిందేమైనా వున్నదో! అటుతరువాత ఆయేడే "యెంకిముచ్చట్లు" "యెంకితో తిరుపతి" "యేటిదరి నాయెంకి" "యేడుంటివే యెంకి?." అనే పాటలు కూడా బయలుపడ్డవి.

ఈపాటలనుగూర్చి అప్పుడునేను మావాడికి చెప్పిన అభిప్రాయమే యీనాటికి కూడా స్థిరంగా నామనసులో పాతుకొనిపోయింది. నేను ఈ యేలపాటల నుద్ధరింతామని బులపాటము పడ్డవాళ్లలో వొకడినేకాని దీనికిగల ప్రధానమైన అభ్యంతర మేమిటంటే పాటకపుజనుల జీవితంలో లీనమైతేనే తప్ప సరియైన యేలపాటలువ్రాయలేము. నా "నల్లసరుకులో నాణెములేదా' అనేపాట చాలామంది మెచ్చుకున్నా నాకు దానిమీద అభిమానం తక్కువ. పాటకజనుల జీవితములో లీనము కాకుండా పైపైన దేవులాడినంతమాత్రనే విశేషప్రయోజనముండదు. అల్లా లీనమై పోవడానికి మనకు లీనతాసంబంధమైన అహంకారము యావత్తూ పటాపంచలు కావలసివుంటుంది. చేలో పనిపాటులు చేస్తూవ్రాసిన రాబర్టుబరన్, (Robert Burn) యేలపాటలకు టెన్నిసన్ వ్రాసిన (Tennyson) North English ballads కూ సారస్యమందునా, గాంభీర్యమందునా హస్తిమశకాంతరము కలదు. బరన్స్పాటలు ప్రాణము కలవి; హృదయపుటము చించుకొనివచ్చినవి; పుట్టురత్నాల వంటివి. టెన్నిసను వ్రాసిన నార్తు ఇంగ్లీషుబాలడ్సు జనులమాటయాసయథారూపముగా ప్రదర్శించుచున్నప్పటికీ జీవములేక, భావోద్వేగములేక కృత్రిమరత్నములవలె ఉన్నవి. పల్లెటూరిప్రజల జీవితమునే కవితావస్తువు చేయవలెనని పెనగులాడిన వర్డ్స్వర్త్ (Words worth) అంతవాడే ఆఫక్కిలో సరియైన కవితాసృష్టిచేయలేక వారి జీవితములకు వ్యాఖ్యానము చేయడముతోనే తృప్తి చెందినాడు. కవితాసృష్టి కవికి పరకాయప్రవేశశక్తి లేనిది అలవడదు. అట్టిశక్తిలేని కవిత వ్యాఖ్యానప్రాయముగానే ఉంటుంది. అందుకనే కవి స్వకీయభావములనువర్ణించుటయే వీలయినకార్యము; నేలమీదసాము వంటిది. కవి స్వకీయభావములను విసర్జించి ఇతరజనులభావములను వెల్లడించ యత్నించటము నేలవిడిచి సాముజేయటము వంటిది. అట్టిసాము ఐంద్రజాలికులుగాని చేయలేరు. ఈ సంగతులన్నీ గమనించే నేను మావాడితో "ఒరే, నీవీపద్ధతి విడిచిపెట్టి నీహృదయములో వుండేభావాలనే వర్ణించటం మంచిది. లేకపోతే పాటకజనుల జీవితములో యింకా లోతుగా దిగి వాళ్లలో ఒకడివైపోయి వాళ్ల జీవితమును కావ్యములో సృష్టించవలె కాని ఊరికే పైపై శృంగారపు దేవులాటలతో తృప్తిబొందబోకు" మని హితోపదేశము చేశాను. ఏవేళ హితోపదేశము చేశానో కాని అప్పటికి కాస్తగునిసినా తరువాత కొన్నాళ్లు అటా యిటా అని కొట్టుకులాడి చిట్టచివరకు Lyrical Ballads సిద్ధాంతము లేవదీసి పాటలసమర్థన ప్రారంభించాడు. Lyrical Ballads తత్వము Eurasian తత్వముతో సమాన ప్రతిపత్తికలదే. పోనుపోనుయెంకిపాటలలో వర్ణితములైనవిషయములు తనస్వకీయజీవితానుభవములేననీ, ఎంకినాయుడు బావలు కేవలము కాపువాండ్రుకారనీ, తన Lyrical feelings స్వకీయ భావపరంపరల ballad సంప్రదాయమున కనుగుణముగ రచించు చుంటిననీ, అందుకని తనపాటలు lyrics గాని, ballads గాని కాక lyrical ballads అను నొకనవీన కావ్యధోరణియనీ వాదించేవాడు. దానికి జవాబుగా "తమ్ముడా, నీహృదయములోని నీభావాలూ నీ జీవితములోని అనుభవాలూ వర్ణించటానికి నీకు కాపువాళ్లభాష యెందుకురా; శుద్ధమైన గ్రాంథికభాషలోగాని, అది నియమశృంఖలాబద్ధమైన కారణంవల్ల ఉపయోగకరం కాకపోతే బ్రాహ్మణగ్రామ్యంలో గాని వ్రాయరాదా? బ్రాహ్మణదంపతులు తమశృంగారభావాలు కాపువాళ్లయాసమాటలలో వర్ణించటం అంతస్వారస్యంగా వుండకపోవటమే

కాక Literary in Sincerity గా కూడా పరిణమిస్తుంది'' అని నేను సమాధానం చెప్పినాను. ఆసమాధానానికి అప్పుడు విమగుడు సూచించలేకపోయినా యీమధ్య కాన్ఫరెన్సులూ పత్రికలూ, కాన్సర్టులూ మొదలైనవాటివల్ల ప్రచార మెక్కువైనకొద్ది అసలు కాపువాళ్ల భాషొక్కటే తెలుగనిన్నీ, మిగిలినదంతా సంస్కృతసంబంధమైనందువల్ల తెలుగుకాదనీ అందుకనే స్వకీయభావాలను అసలు తెలుగైన కాపువాళ్ల తెలుగులో వ్రాస్తున్నాననే విపరీతవాదములోకి దిగి తీవ్రవిమర్శనకు గురి అవుతున్నాడు. భావానికీ భాషకూ అవినాభావ సంబంధము. భాష భావానికి తొడుగూకాదు, అలంకారమూ కాదు. భావమే భాష. భాషే భావము. అందుకని ఉత్తమజాతుల భావములు ఉత్తమజాతులలో వ్యవహారమందున్న భాషలో వెలువడతవి కాని తదితరజాతులలో వ్యవహారమందున్న భాషలో వెలువడవు. తక్కువజాతులవారు తమభావములను ఉత్తమజాతుల వ్యవహారభాషలో ప్రకటింపబోతే వెనుకటికి "పీట వడ్డించండి చెంబు వడ్డించండి" అని పలికిన పల్లెటూరి కాపువాని కథలాగవుతుంది. ఔచిత్యానికి కావ్యములో నిసర్గమైన స్థానమున్నది. ఔచిత్యము తప్పితే రసాభాసము తటస్థించి తీరుతుంది. కాబట్టియే భావానికి తగినభాష నాయాపట్ల వాడినవాడే సుకవి. అట్లు వాడనియెడల కవిత్వమునకు సాంకర్యదోషము వాటిల్లుతుంది. ఇక కాపువాళ్లతెలుగే అసలైన తెలుగనీ తదితరులది తెలుగుకాదనీ అనటం కుతర్కం. అసలు కావ్యభాష వ్యవహారభాషను యథారూపముగా అనుకరించవలె ననటం సబబుకాదు. కావ్యానికి పరమావధి సృష్టికాని సృష్టియొక్క అనుకరణం కాదు. కాబట్టి కవిబ్రహ్మ తాను సృష్టించు పాత్రల స్వభావమున కనువయినభాషనే ప్రయోగిస్తాడు. ప్రయోగిస్తాడేమిటి? అట్టి భాషలోనే ఆసృష్టి బయటికి వస్తుంది. తిక్కనకవిబ్రహ్మ రచించిన మహాభారతమును అప్పలమ్మ యాస తెలుగులో వ్రాయటానికి సాధ్యమా? మానవబుద్ధి కందినంతవరకూ సాధ్యము కాదు. తిక్కన వ్రాసిన తెలుగు తెలుగుకాదనగలమా ? పిచ్చివాడు గాని అట్లనడు. తెలుగు గ్రంథమనేది యేదయినా వుందంటే తిక్కనభారతమే. అందులో కొంత సంస్కృతముకూడా చొప్పించలేదా తిక్కనంటే, తెలుగులో ఆభావాలు లేకపోవటంవల్లనే, అసలుతెలుగు ఆభావాలను చాలినంత శక్తిలో ప్రకటించలేని పట్లనే తిక్కన సంస్కృతము శరణు జొచ్చినాడు. తెలుగు తెలుగంటేయేమి ? అచ్చతెలుగా ? అచ్చతెలుగే అయితే నూటికి తొంబదిమందికి పైగా తెలియనే తెలియదు. లేకపోతే తత్సమభూయిష్ఠమైన సంస్కృతభాషాప్రతిబింబమా? అదే అయితే అసలు సంస్కృతమే చదువవచ్చునే; యీప్రతిబింబాన్ని ఆశ్రయించటం ఎందుకు? అదికాకపోతే కేవలము పామరులు, అనగా, విద్యాగంధం యేమీలేని పాటకజనులు వాడే భాషా ? అలాగంటే అపరిమితమైన, చిక్కు సంభవిస్తుంది. విజయనగరము, బొబ్బిలి ప్రాంతాల అప్పలమ్మ యాసకు, పల్నాటిసీమలోని పుల్లారెడ్డి యాసకు, హైద్రాబాదు ప్రాంతాల రామకోటిరెడ్డి యాసకు, బళ్లారి ప్రాంతాల ఓబళేశప్ప యాసకు, నెల్లూరు చిత్తూరు ప్రాంతాల చెంగన్న యాసకు యెంతో భేదముకలదు. ఇందు కుదాహరణాలు చంద్రశేఖర శతకము, కలువాయి శతకము, భాషీయదండకము, సారంగపాణిపదములు మొదలైన వాటిలోవున్న గ్రామ్యభాషలు. వాటిని ఆప్రాంతాల నివాసుల సహాయం లేనిదే అర్థం చేసుకోవటం దుర్ఘటం. అప్పలమ్మ యాసతెలుగుగతికూడా అంతే. కారణము యేమిటంటారా? పాటకజనుల భావాలు పరిమితవ్యాప్తి గలవి. వాటివ్యాప్తి అతిశయించాలంటే విద్యావాసన యలవరుచుకొన్న ఉన్నతజాతుల సాహచర్యమే ముఖ్య సాధనము. ఉన్నతజాతులవారు సంస్కృతవిద్యాభ్యాసంవల్ల భావసంపద విశేషంగా సంపాదించి ఇతరులకు పంచిపెట్టుతూ వుంటారు. ఇట్టి నూతనభావలాంఛనాలైన పదములన్నీ విద్యాగంధము లేనివాళ్ల నోటబడి అపభ్రంశములై పోయి గుర్తింపరాని స్థితిలోవుంటవి. అంతయెందుకు? బ్రాహ్మణస్త్రీలు సంస్కృత శబ్దాలను ఎంత అపభ్రంశముగా వుచ్చరిస్తారో! కారణం విద్యావాసన లేకపోవటమే. కాబట్టి యీ అపభ్రంశాలే తెలుగుభాష అనికాని తెలుగు కవే జీవమనికాని వాదించటం తప్పు. కాబట్టే శిష్టజనవ్యహారములోవున్న భాష మాత్రమే సామాన్యముగా కావ్యాలలో ప్రయోగార్హమని గిడుగు రామమూర్తి పంతులుగారి వంటి గడ్డుగ్రామ్యవాదులు కూడా అంగీకరించవలసి వచ్చింది. శిష్టజనవ్యవహారములో నున్నంతవరకు నానుడిని ప్రాచీనకవులు విసర్జించలేదు. "రోసీరోయని, చూచీమూడని, రోళ్లా రోకళ్లా, తిత్తొల్చి,'' మొదలైన ప్రయోగాలెన్నో ప్రాచీనకవులు వాడి యీవిషయాని కొకమార్గం యేర్పరిచారు. అపభ్రంశము పాత్రౌచిత్యమునుబట్టి మాత్రమే అంగీకరింపవలసి వుంటుంది. అట్టి అపభ్రంశము ఒకేనేతలో వుండాలి. సగం సాలినేతా సగం మాలనేతా వుంటే రససాంకర్యమూ రసాభాసమూ తప్పవు. సామాన్యముగా తెలుగుభాషలో సిద్ధముగావుండే భావాలకు జనులలో వ్యాహారంలో వుండే మాటలనే వాడవలెను. అట్టిమాటలకు ప్రశస్తి యెక్కువైన కారణమువల్ల రసపోషణశక్తి యెక్కువగా వుంటుంది ఇక సంస్కృతసంబంధమైన మాటలను విద్యాగంధముగల కులీను యేప్రకారముగా ఉచ్చరించి ప్రయోగిస్తారో ఆప్రకారమే ప్రయోగించటం మంచిది. కాబట్టి కేవలం కాపువాళ్ల తెలుగే అసలు తెలుగు కానేరదని చూపించాను. ఇక గ్రామ్యమేది, గ్రాంథికమేది, అనే విషయము తేలవలసి వుంది. చిన్నయ్య సూరి సూత్రాలప్రకారం వ్రాసిందే గ్రాంథికభాష అనే వాదానికి ముసలితనం వచ్చింది. కాబట్టి దానితో పెనగులాడ నవసరంలేదు. ఇప్పుడు వాడుకభాష అంటే యేమిటా అన్న మీమాంసే బలవత్తరముగా వుంది. ఇప్పటి వాడుక భాషాభిమానులు "వచ్చాయి, పోయాయి, కామాను, సూశాడు, నాకాసి" మొదలైన ప్రయోగాలతో కూడుకొన్న యాస తెలుగే వాడుక తెలుగనీ యేమాత్రము సలక్షణమైన ప్రయోగమన్నా

అట్టితెలుగు "పాతగ్రాంథిక" తెలుగనీ అందుకని నవీనకవిత్వమున ప్రయోగార్హము కాదనీ, పట్టుపట్టి పండితులతో కొట్లాటలకు దిగుతున్నారు. పండితులు ఆత్మరక్షణకోసమై "వాడుకభాషావాదులు" భాషను తగలబెట్టి బూడిదచేసి తూరుపార బట్టుతున్నారనిచెడతిట్టుతున్నారు. ఈరెండుదుర్వాదాలకీమన్యవుందిఅసలైననిజము. అదేమంటారా వినండి: శబ్దములు ప్రసిద్ధగావున్నంతవరకూ అది వ్యవహారభాషేనని నామతము. ఎక్కడివో పాతనిఘంటులలోనుంచి ఆమదపుదీపము సాహాయ్యముతో వెదికి వెదికి తెచ్చిన మారుమూల మాటలుగల బూజుపట్టిన భాష గ్రాంథికభాష కానేరదు. అది పనికిమాలిన నీరస భాష. అందుకని వ్యవహారమందున్న పదజాలముతో కూడుకొన్నదే గ్రాంథిక భాష కావలెను. అట్టిదే ఇంగ్లీషులో(kings English) అంటారు. కాని ఆంధ్ర సామ్రాజ్యము తాతలనాడే అంతరించి పోయినందున అట్టి (Kin 's Telugu) మనకు సంక్రమించే అదృష్టము మాసిపోయింది. కాని రాజులూ రాజ్యాలు పోయినా విద్య మాత్రము మన్నులో గలిసిపోలేదు. మొత్తముమీద బ్రాహ్మల చలవవల్ల యే తాటాకు పుస్తకాల్లోనో,యేదేవతార్చన పెట్టెల్లోనో, యే కొల్లాయిగుడ్డల మూటల్లోనో ఆంధ్రవిజ్ఞానము అంతరించకుండా పరంపరగా వస్తూనేవుంది. అట్టి విజ్ఞానము గురుముఖతా నిన్న మొన్నటిదాకా మనపెద్దలు చదువుకుంటూనే వుండేవాళ్లు. నేటికి మన అక్షరాభ్యాసం(A, B, C, D,)లతో చేసే దుర్గతి వచ్చింది కాబట్టి మన ప్రాచీనవిజ్ఞానాన్ని చూస్తే హేళన, నిరాదరణ, తిరస్కారము, కలుగుతున్నవి. న్యాయానికి మనకు అసలైన తెలుగు చదువుకొన్న శిష్టులు వ్యవహరించే తెలుగులోనే దొరుకుతున్నది. శిష్టులలో కూడ ప్రాంతీయమైన యాస యేదైనా వుంటే ఆయాస తీసేస్తే మిగిలేదే సరియైన వాడుక తెలుగు. అదిపూర్ణముగా గ్రంథములలో ఉపయోగించదగినది.

ఇకశబ్దరూపాల సంగతి కొంచెము విచారించితేకాని వ్యవహారము కొనముట్టదు. శబ్దరూపాన్ని నిర్ణయించేవి పాత్రౌచితి,వృత్తరూపము, కావ్యరూపమున్నూ. ఇద్దరుబ్రాహ్మణులు మాట్లాడుకునే సందర్భములో, "యేటోయ్ యెంకడు మామా, యేడకెల్లొతుండావ్" అనటం అసభ్యం, రసాభాసమూను. అట్లే అసంస్కారులనోట వ్యాకరణయుక్తములైన ప్రయోగాలు పలికించుటయును. ఇక సంస్కృత వృత్తరూపాలు వాడేపట్లవ్యాకరణసిద్ధప్రయోగాలే యెక్కువగా పొందుతవికాని యాసతెలుగు పొందదు. కాన కవితలలో జనవ్యవహారంలోవున్న శబ్దరూపాలే ఎక్కువగా ఒదిగి అందమొప్పుతవి. ఇక కావ్యరూపము సర్వజనాదరపాత్రము కాదగిన శాస్త్రమో, పురాణమో, మహాకావ్యమో అయినప్పుడు అట్టి కావ్యగౌరవానికి వ్యాకరణ శుద్ధమైన రూపాలు సరిపోతవిగాని నేటి మన వాడుక తెలుగురూపాలు హేలనమై పట్టిస్తవి. ఇవి అభిరుచికి సంబంధించిన విషయాలు గనుక రసజ్ఞులే వీని విలువను గ్రహించి నిర్ణయించగలరు. కవి తన యిచ్చవచ్చిన పాత్రను సృష్టించవచ్చును. తన ఇచ్చవచ్చిన వృత్తరూపముతో ఇచ్చవచ్చిన కావ్యరూపమును రచించవచ్చును. అంతవరకు కవి నిరంకుశుడే. కాని ఒకసారి యేదో ఒకపంథా యేర్పరచుకొన్నతరువాత ఆపంథా విడిచిపెట్టి చెడతిరుగుడు తిరుగరాదు. Hamletలో Shakespeare "There seems to be a method even in madness" అని చెప్పినట్లుగా వెట్టి వెంగళప్పకు కూడా వేదాంత ధోరణి ప్రత్యేకమైనది వున్నదని అందుకనే "అన్నమైతే నేమిరా సున్నమైతేనేమిరా" అన్నపిచ్చివాడు పాడుపొట్టకుఅన్నమే వేతామంటాడుగాని సున్నమే వేతామని సుతరామూఅనడుగదా. కాబట్టి కవి తనయిచ్చవచ్చిన కావ్యపంథా యేర్పరచుకొని ప్రసిద్ధమైన శబ్దజాల ముపయోగిస్తున్నంతవరకూ, నీతికి నిలబడినంతవరకూ ఆతను వాడేభాష గ్రాంథికభాషే. వ్యాకరణయుక్తమైనాసరే కాకపోయినా సరే గ్రాంథికభాషే. ఈరీతిగానే కవి తానేర్పరచుకొన్న కావ్యపంథను ప్రసిద్ధములై వ్యాకరణయుక్తములైన ప్రయోగాల ద్వారా అనుసరిస్తుంటే అదికూడా వాడుకభాషే. వ్యాకరణయుక్తమైనంతమాత్రాన పాతబూజు తెలుగు కాలేదు. నవీనకవికంఠీరవులకు ప్రయోగానర్హమూ కాలేదు. కాబట్టి ఈసంగతి తెలిసినవాళ్లకు అంగుళము అంగుళానికి అరవైతొమ్మిది వ్యాకరణదోషాలు వెదకేపండితుల శుష్కవాదాలూ, గడ్డిపరకకు తుదిమొదలెరుగని వాళ్లుసైతము "కోవిధిః కో నిషేధః; నిరంకుశాః కవయః" అనేపెద్దపెద్దవాక్యాలు పట్టుకుని ప్రజ్ఞలకై పెనగులాడే నవీనకవుల అరాచకమూ అపమార్గము ననుసరించటంవల్లనే వృద్ధిపొంది వాజ్మయవినాశకరము లౌతున్నవని సహృదయులు గ్రహింపకపోరు. నిజంగాఆలోచించి చూస్తేగ్రాంథికభాషా, వాడుకభాషా రెండూవకటే. వాటికి వైరుధ్యము లేదు. ఎవళ్లబాజాలు వాళ్లూదుకుని తమతమ గొప్పలు చెప్పుకోవటానికీ కొట్లాటచేస్తున్నారు గాని రసికదృష్టితో విమర్శించేవారికి పాత్రౌచితి, వృత్తౌచితి, కావ్యౌచితి తప్పనంతవరకు, ప్రయోగాలు ప్రసిద్ధములైనంతవరకూ వ్యాకరణయుక్తమైన తెలుగుకూ శిష్టజనవ్యవహారములోవుండే తెలుగుకూ తారతమ్యముగాని, విరోధముగాని ఎంతమాత్రమూ లేనని స్పష్టమౌతుంది.

కాబట్టి పైవిషయాల ననుసరించి "యెంకి" ఎవతో దాని కులగోత్రాదు లెట్టివో దానిగుణగణాలెట్టివో దాని సరససల్లాపాలు ప్రణయగాథలు ఎంతవరకు రసౌచిత్యముగా వర్ణింపబడినవో విమర్శించదలచినాను. సాధ్యమైనంతవరకు నిష్పక్షపాతముగానే విమర్శించటానికి ప్రయత్నిస్తాను.

మొట్టమొదట "యెంకి" కులగోత్రాలు విచారించవలసివున్నది. ఎంకికాపుపడుచనీ,నాయుడుబావను పెళ్లాడిందనీ,వారికి వ్యవసాయమే వృత్తిఅనీ, వారిపవిత్రదాంపత్యకథాకల్పనమే యెంకిపాటలలోనికావ్యవస్తువనీ,అసహాయోద్యమ వ్యవసాయికులైన Non-Cooperative agriculturist దశిక సూర్యప్రకాశరావుగారు స్వర్ణయుగమనే పేరుతో స్వర్ణాక్షరాలతో వ్యాసం వ్రాసి భారతికి సమర్పించారు. ఇక ఆంధ్ర

కార్లైల్ (Carlyle), ఆంధ్రరస్కిన్ (Ruskin), ఆంధ్రనాటక (Encyclopoedia) పురాణకర్తలు పురాణం సూరిశాస్త్రిగారు తమ నిఖిలపురాణ వేదాంతవ్యాఖ్యానవైఖరీసమేతవాదధోరణిని యెంకిని తీవ్రంగా పరామర్శచేసి యెంకి నాయుడుబావలు కేవలము జీవేశ్వరులే యనీ, యెంకిపాటలు వైష్ణవమతబోధకగీతాలనీ, వేదాలూ, ఉపనిషత్తులూ, బ్రహ్మసూత్రాలూ, ఓమార్ ఖయ్యాం, బజారంచు రవికెపాట, కొత్తకోరంకిపాటలు మొదలైనవాటన్నిటినీఎంకిపాటలతో తిలకాష్ఠమహిషబంధ సమన్వయంచేసి భూమ్యాకాశాలు కప్పతాళాలు వాయించుతూ ప్రళయతాండవం మొదలుపెట్టినారు.

ఇక పూర్వాచారపరాయణులైన పొక్కులూరి లక్ష్మీనారాయణగారు యెంకినాయుడుబావలు సంకరదంపతులనీ, ఎంకి కాపుదేయనీ, నాయుడుబావమాత్రము పండితుడైన కులీనుడనీ కాపుగుంట సావాసానికి బ్రమసి నీచభాషలోతనశృంగారసల్లాపాలుకావిస్తూభ్రష్టుడైనాడనీ, ఇట్టి శృంగార మసభ్యమనీ,అవినీతికరమనీ,ఆంధ్రభాషకనర్థదాయకమనీ"అపి గ్రావా రోదితి''ని ఖంచారు. నాలుగో వైపునుండి పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు ఎంకినాయుడుబావలు సాక్షాత్తు శృంగార రసాధిష్ఠానదేవతలగు రతీమన్మథులేననీ, శృంగారరసముయొక్క పారమంతా యెంకీనాయుడుబావలు ముట్టిచూచినారని కళాస్థానాదుల పరిశీలనం సాకల్యంగా చేసి ఘంటాపథంగా మారుమోగించారు. ఊర్ధ్వదిశనుండి మహోపాధ్యాయులు, అపరమల్లినాథులు, వేదంవేంకటరాయశాస్త్రులవారు, "చిన్నవాళ్లు ఎందుకు గందరగోళం పడతారు? నేను కథాసరిత్సాగరమథనం చేయగా చేయగా రంభానలకూబరులే అలంకారశాస్త్రవిరుద్ధంగా శృంగారసల్లాపము చేసిన దోషాన కలియుగంలో యెంకినాయుడుబావలుగా శాపవశాన పుట్టినారు. వీళ్లకి "భుజగశయనా దుత్థితే శార్ఙ్గపాణౌ, శాపాన్తో భవతి ఖలు శేషాన్ మాసాన్ గమయచతురో లోచనే మీలయిత్వా'' అని మేఘసందేశవాక్యాలతో సాలంకారంగా సాంత్వనం చెప్పజూచారు. ఆరోవైపునుండి నేను కాస్త రహస్యంగా మావాడిని "ఓరే తమ్ముడూ ఏమిటిరా యీగందరగోళం? నిజంగా యెంకి ఎవతెరా? విమర్శనాల కేమిటిగాని నిజం నాకు కాస్త చెపుదూ'' అని గుచ్చిగుచ్చి అడుగుతూ వచ్చాను. మావాడు జాలి గలిగించే డగ్గుత్తికతో "నేనేమెరుగుదునురా ఇదంతా ఎవళ్ల ఇష్టమొచ్చిన కులగోత్రాలలో వాళ్లు యెంకిని కలుపుతున్నారు. కాని ఎంకి వీళ్లనుకున్న వాళ్లలో ఎవరూ కాదు. నా ప్రేమరసాని కాశ్రయము; నా శృంగారవాక్కుకు విశ్రామస్థానము; నా వలపులకు నిధానము. యెంకిపాటలలోని భావాలన్నీ నా స్వకీయజీవితానుభవాలే కాని వేరుకాదు. ఏదో నాస్వంతఘోషేకాని మరేమీ కాదు" అని దీనంగా ఈచిక్కులోనుంచి ఎల్లా విడబడగలనా అన్నట్లుగా చెపుతూ వుండేవాడు. షేక్స్పియర్ పడ్డ అవస్థలాంటి అవస్థలో పడ్డట్లున్నాడు మా చిరంజీవ సుబ్బారావు. నిజము కొంచెము సూక్ష్మంగా వుందని నా diagnosis. అదేమిటంటే, మొట్టమొదటి రోజులలో అప్పుడుండే నాయుడుబావ నాయురాండ్ర పాటలూ, చల్ మోహనరంగా పాటలూ వల్లూరు జగన్నాథరావుగారి ballads మొదలైనవాటి చలవవల్ల—అనగా inspiration అనే భావమే లెండి—మావాడు ballads మాత్రమే వ్రాయవలెనని ప్రారంభించాడు. తూరుపుకాపువాళ్ల జీవితంలో ఎక్కువ మజా (romance) వుందని మావాడి మతం. ఆ మతాని కనుగుణంగా తూరుపు కాపువాళ్ల యాసతెలుగులోనే పాటలు వ్రాయటం ప్రారంభించాడు. కాని కవిపుట్టిందికృష్ణాజిల్లా. పాటలలో అవలంబించింది తూరుపు కాపువాళ్ల తెలుగు. ఇంగ్లీషులో (Blood is thicker than water) అనే లోకోక్తి వుందిగదా! అందుకనే ఎంత ప్రయత్నించినా కృష్ణాజిల్లా మాటలు కలగలుపు అక్కడక్కడా ఉండనేవున్నది. ఈవిషయము శైలిప్రశంసలో విశదంగా విమర్శిస్తాను. మొట్టమొదట యెంకిని కాపుదాన్నిగానే వర్ణించాడు. నాయుడుబావ యెంకికి మగడా కాడా యన్న సంగతి యెంకి గుణగణాల ప్రశంసలో చెపుతాను. ఇప్పటికి వారు మొట్టమొదట భార్యాభర్తలుగా సంకల్పింపబడలేదనీ సూచించి అనంతరకథాక్రమం ఎత్తుకుంటాను. కొన్నాళ్లు పోయేసరికి ఆంధ్రకావ్యజగత్తులో అభిరుచులు మారజొచ్చినవి. ఎవరిప్రియురాండ్రనుగూర్చి వారు అన్యాపదేశంగా మారుపేర్లతో పద్యాలు పాటలూ వ్రాయటం, స్వకీయప్రణయోదంతాలు రసవంతంగా వర్ణించటం బాగా ఆచారం అయిపోయింది. దానితో మావాడికీ అల్లాంటి సరదాయే కలిగింది. "ఎంకినూపు" "ఎంకిపయనం"అనేపాటలతో ప్రారంభమయిన యీపద్ధతి నేటివరకూ కవి పట్టుకునివస్తూనే వున్నాడు. అందుకనే ఇటీవల రచించినపాటలు కాపుపడుచుమీదకన్న కులీనయైన"ఉత్తమాయిల్లాలి''నుద్దేశించివ్రాసినట్లుగానేకనిపిస్తున్నవి. అయితే యీకులీనపేరు కూడా ఎంకిఅనే ఎందుకు పెట్టినాడయ్యా కవి అనేప్రశ్న కలుగుతుంది. అందులోనే వుంది గోసాయి చిట్కా. యెంకిపేరు కొన్నాళ్లు జనంలో అల్లుకుపోయింది. బాగానే విద్యార్థులు మొదలైన సహృదయులను ఆకర్షించింది. పోనీ ఆపేరే వుండనీ అనుకొని ఆపేరుతోనే పాటలు యథాప్రకారంగానే తూరుపుకాపువాళ్ల యాసలోనే వ్రాయటం సాగించాడు. 'what is in a name?' అనలేదా shakespeare? అయితే మా నాగేశ్వరరావు పంతులుగారినే ఇప్పుడు అమృతాంజనం పేరుతీసివేసి ఆమందునే ఇంకోపేరుతో అంతవిరివిగా అమ్మకం చేయమనండి. ఎన్నటికీ చేయరు. ఎందుకనీ? అది business secret. ఒకపేరులోవున్న అదృష్టరేఖ మరొకపేరులో వుండదు. Poetical business లోనూ అంతే! ఎంకిపేరుకుండే theatrical glamour మరో పేరు కుంటుందా! అందులో ballad ప్రపంచంలో శకాలు మారుతూ వుంటవి. వీధిభాగవతాల్లో కేతిగాడు బంగారక్కలది సామ్రాజ్యం. యేలపాటల్లో కొన్నాళ్లు, మేనత్తమేనల్లుళ్లు చంద్రమ్మ వెంకయ్యలదీ, కొన్నాళ్లు నారాయణమ్మ బంగారుమామలదీ, కొన్నాళ్లు అప్పనా తనామనాలదీ.

మావాడి Lyrical ballads ప్రపంచములో యెంకి నాయుడుబావలది సామ్రాజ్యం. ఒక్కపెట్టున సామ్రాజ్యం వదలటం సామాన్యుల తరమా? అందుకనే ఆ పేరుమార్చటానికి తగినంత చురుకుగాని, సాహసంగాని, అవసరంగాని కలగనందున statusque నిలుపుదామని ఆ పేరే వుంచేశాడు. కాని ఆయెంకికీ క్రొత్తయెంకికీ చాలాభేదం వున్నది. అది రసికులు పరిశీలించక పోరు. పరిశీలించి కూడా ఏమో ఇద్దరూ స్త్రీజాతిలో చేరినవాళ్లేకదా ఫరవా లేదని సరిపుచ్చుకుంటే వాదేలేదు. సరిపుచ్చుకో లేనివాళ్లకే ఈ రొష్టైకాడ కిచకిచలన్నీ. అయితే కులీన నాయికానాయకులు హీనగ్రామ్యములో శృంగారసల్లాపాలు చేస్తూవుంటే ఎబ్బెట్టుగా వుండదా? తప్పకుండా వుంటుంది. అందువల్లనే భాషలోకూడా మిశ్రమమువుంది. పాక్కులూరు లక్ష్మీనారాయణగారి వాదంలో ఇంతవరకు సత్యమువుంది. కాని ఆసత్యమే వారు కొంచెము పరుషముగా చెప్పటంవల్ల ప్రతివాది భయంకరుల పద్యశాపాలకూ వచనశాపాలకూ గురికావలసివచ్చింది. యెంకినాయుడుబావలు అనేక స్థలాలలో వ్యాకరణయుక్తమైన ప్రయోగాలు చేస్తుంటారు. ఒలికించు అనిపించు, తిట్టు, అంటె, సుకములు, దూరాన నారాజు కేరాయి డానో! యీరోజు నారాత లేరాల పాలో, ఈశుడు, వత్తును, పదములు ఇరికె, సేలాగు, పలికి, మొదలైన వ్యాకరణయుక్తమైన ప్రయోగాలు కేవలపు కాపుదంపతుల నోట సామాన్యముగా వస్తవని నేనూహించలేను. కాపువాళ్లు వ్యాకరణప్రయోగాలతో మాట్లాడితే పూర్వపుప్రబంధకవులు సమాసభూయిష్ఠమైన సంస్కృతజటిలాంధ్రములో కవిత్వంవ్రాశారంటే తప్పేమిటి? గ్రాంథికభాషావాదుల దోషమేమిటి? 'అల్లె' ఉపమానార్థంలో తూర్పుకాపులలో తక్కువగా ప్రయోగింపబడుతుంది; లా అనేశబ్దమే ఎక్కువ వాడుకలోవుంటుం దీసందర్భంలో. రకరకాల వాడుకభాషాపదములు మిశ్రమము చేయబడివున్నవి. మొత్తముమీద తూరుపు కాపువాళ్లయాసే యెక్కువగా వున్నది. కాని పాటలలోవున్న భావాలు, అందులో ఈమధ్య మావాడు వ్రాసిన పాటలలో వున్న భావాలు, చాలా సున్నితములుగాను సంస్కారులకే సహజములుగాను ఉన్నవి. అందుకనే ఈమధ్య వ్రాసిన పాటలలోని యాసను పూర్తిగా మార్చివేసి ఉన్నదున్నట్లుగా గ్రాంథికంగావ్రాసినా యేమీఅర్థభేదంకాని రసభేదంకాని కలుగటములేదు. దానినిబట్టి ఈమధ్యవ్రాసిన పాటలలోని తూరుపుతెలుగుకు చాలినంతinevitability లేదనీ అది కృతకభాషయని, ప్రజారంజనకోసం అవలంబింపబడిందనీ స్పష్టమవుతుంది. ఈవిషయములో వారిఅన్నగారున్నూ కృతిభర్తయున్నూ అయిన శ్రీ భావరాజు వేంకటసుబ్బారావు పంతులు బి.యే.గారు, శ్రీ వేదం వేంకటరాయశాస్త్రిలుగారు ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. శ్రీ వేంకటరాయశాస్త్రిలుగారు కావ్యరచనలో ఆరితేరిన గడుసరి కాబట్టి రసికులూ సంస్కారులూ అయిన రంభానలకూబరులే యెంకినాయుడుబావలై అవతరించి యీతీరుగా తూరుపుతెలుగులో సరససల్లాపాలు చేస్తున్నారని ఐతిహ్యం కల్పించి పేరిగాడి సారా సెంబుతాటి కథతో సమన్వయంచేసి సామరస్యం కలిపించటానికి ప్రయత్నించారు. మంచి సరసమైన పోకడే యిది. కాని యిది నూజవీడు అభినవాంధ్రకవిమిత్రగోష్ఠిలో విశేష మాదరణ గాంచిన ట్లగుపించలేదు. కారణము స్వపక్షాభిమానమే. సాహిత్యములో party polities గాని theatrical glamour గాని కావ్యనీతి poetic sincerityకి కట్టుబడి వుండవలసిందే. అల్లా కట్టుబడి వుండనియెడల కాలమే వాటికి తగిన సత్కారసంస్కారములు చేస్తుంది.

పాటలశైలి యాస మినహాయిస్తే చాలారసవంతంగా వుంటుంది. శబ్దకల్పన మహాసరసంగా చేస్తాడు మావాడు. మితభాషణమే ప్రధాన కావ్యగుణము. అది ఈ పాటలలో కొల్లగావుంది. పలుకులలో జాతీయత విశేషంగా ఒప్పుతున్నది. స్వభావోక్తి కేవల మలంకారప్రాయముగా నిర్ణయించిన ఆలంకారికుల యభిప్రాయ మెట్లయినా సరేకాని కావ్యానికి అందులో ముఖ్యముగా పాటలకు మితభాషణమూ, జాతీయతా రెండూ రెండు నేత్రాల వంటివి. అవి లేని కవిత్వము గుడ్డియెద్దు చేలోబడిన రీతిగా దారీడొంకా లేకుండా ఇష్టమొచ్చినట్లల్లా పోతూవుంటుంది. ఈపాటలశైలి యాలపాటలశైలి అని కొందరిమతము. కాని యాలపాటల శైలిలో యీపాటలలోవున్న బిగువు మృగ్యంగా వుంటుంది. ప్రబంధకవుల వాచాలత యీకవికి పట్టకపోవటం గొప్ప సుగుణము. భావనలో చాలా సౌకుమార్యమూ ధ్వనిప్రాధాన్యమూ ఉన్నందువల్ల పాటలు చిన్నవైనా భావము విశేషముగా విశాలముగా వుంటుంది.

ఇక యెంకి నాయుడుబావల సంబంధాన్ని గూర్చి వెలువడిన వింతవ్యాఖ్యానాలకు కొంచెము సమాధాన మీయవలసివున్నది. యెంకి నాయుడుబావలు భార్యాభర్త లని నే నంగీకరింపను. "గుండె గొంతుకలోన కొట్లాడుతాది" అన్న పాటలో నాయికను నాయకుడు విటకాడులాగున అనుసరిస్తున్నట్లున్నదే కాని కుపితయైన భార్యను భర్త అనునయిస్తున్నట్లు లేదు. వంకరచూపులు, కన్నుగిలిగింతలు, బులిపింతలు, యిలుదూరిపోవటాలు, ఇసిరికొట్టటాలు, అగ్గిచూడటాలు సంసారస్త్రీలకు ఉచితములైన లక్షణాలు కావు. మందో మాకో యెట్టి మరిగించిందనే అనుమానము సామాన్యముగా భార్యలపట్లగాక ఉంపుడుకత్తెలూ, వ్యభిచారిణులూ మొదలైనవారి పట్లనే కలుగుతుంది. ఈ అనుమానము "వొనలచ్చిమి" అనే పాటలో మరింత బలమౌతున్నది. నిజమైన సంసారస్త్రీయే అయితే చేలో పనిపాటలు చేయుటానికి పోయి రాత్రి అక్కడే పరుండనెంచిన భర్తతో రతిసౌఖ్య మనుభవించటానికి 'జాము రేతిరి యేళ జడుపు గిడుపూ మాని సెట్టుపుట్టా దాటి' రానవసరమేమిటి? యెంకి నాయుడుబావల నివాసము చేలోనేనా లేకపోతే ఇల్లూవాకిలీ వుందా? యెంకి ఎక్కడనుంచి వస్తున్నది. ? రాత్రివేళ వొంటరిగా రానవసరమేమిటి? శృంగారవాసన యేమాత్రమున్నా యెంకి అభిసారిక అనేభావము ఈపాటలో తప్పక స్ఫురింపకమానదు.

సంసారస్త్రీ అయితే నిత్యమూ భర్తతో సుఖము లనుభవించే వీలుకలదిగదా చంద్రుణ్ణి సూర్యుణ్ణి తిట్టవలసిన అవసర మేమిటి? నీలిచీర నీటుగా గట్టడం అప్పటికే ఆచారమై పోయింది. దానికేం లెండి. తెల్లవారింది మొదలు రాత్రివరకూ ఒకరిమొగ మింకొకరు చూచుకొనే భార్యాభర్తలకేనా అంత కాలుకదప లేకపోవటాలూ, కరిగినీరై పోవటాలూ. "నిన్న కలికి నీళ్లకుండమీదబడ్డాను; మొన్న కలికి మొగుడుమీదబడ్డాను; నిత్యంకలికేవాళ్లు ఎట్లాకులుకుతారోనే వోశమ్మా" అన్నదాని మౌగ్ధ్యము లాగున్నది మన యెంకి మౌగ్ధ్యము. యెంకి పరకీయయేయనీ అభిసారికే అనీ తెలపటాని కీరెండుపాటలే చాలినా ఇంకా మిగిలినపాటల్లో కూడా చూపిస్తాను బలవత్తరమైన నిదర్శనాలు. "ఎంకిముచ్చ"ట్లనే పాట చిత్తగించదగును. "దొడ్డితోవకల్లె తొంగిసూడంగానె తోటకాడే వుండు తొరగొస్త నంటాది"; "కోడి కూసేతలికి కొంపకెల్లాలి నీకోసరమె చెపుతాను కోప మొద్దంటాది"; "ఎంతసేపున్నాను యిడిసిపెట్టాలేవు తగువోళ్లలో మనకి తలవొంపు లంటాది." ఇవి సంసారస్త్రీ భర్తతో అనే సల్లాపాలేనా! కొంపకెల్లాలంటుందే; ఎవడికొంపకు? తగువోళ్లలో తలవొంపు లెందుకనో? పోనీ "రావొద్దు" అన్నపాట చిత్తగించండి! భార్యాభర్తలే అయితే అడవుల్లోను, గట్లలోను, పుట్టలెక్క, ఏళ్లీదుకునీ ఒకరినొకరు అనుసరించవలసిన పని యేమీ లేదే! అందులో చేలో సుఖముగా కాపరము చేస్తూవున్న కాపుదంపతుల జీవితానికి అది అసహజమే; అందులో మరీ నాయకుడే అనుసరిస్తున్నాడంటే నాయిక పరారీ ఆయిపోయిందన్న సంశయము కూడా కలుగుతుందే? నాయకుడు నాయికకు కల్ల కపటము నారోపిస్తున్నాడే; ఏంజేస్తున్నదో నాయిక అని యీశ్వరుణ్ణి అడగవలసిన అవస్థకు నాయకుడు పాలుపడ్డాడంటే ఇదంతా దాంపత్యక్రమం, తత్రాపికాపువాండ్రదాంపత్యక్రమం, స్వర్ణయుగపు దాంపత్యక్రమము అనటానికి ఆధారము అత్యల్పాల్పముకదా! "కటిగ్గుండెల నాయెంకి" అనేపాటలో అనుకూలుడైన నాయకుడు పక్షిలాగు కొట్లాడుతూ నాయిక క్షేమానికై దేవుడికి దణ్ణాలు పెడుతూవుంటే నాయిక ఇరుగమ్మలక్కలతో ఎకసక్కెములు ఆడటం, వొన్నెచీరలుగట్టి వోసుగా తిరగటం, అమ్మలక్కలతోటి సెమ్మపెక్కాడటం, చీకుచింతా లేక పోకల్లె పండుకోవటం నాయికా నాయకుల దాంపత్యానుకూల్యమును పోషిస్తున్నదా? యెంకి కోపాలువచ్చినప్పుడల్లా ఏదేశమో లేచిపోతూవుంటే నాయకుడు యేడుస్తూ కలలో దాన్ని దర్శించి సంతృప్తిగనటమా? వింత దాంపత్యమే!

పైపాటలలో వర్ణింపబడిన నాయికకు నాయుడుబావతోనే వుండి అతనిమాటే వింటూ, అతడుమరమమిడిసి మనసిస్తేచాలు, అతడు పద్దాక సల్లగుంటే సాలు, అతని నీడలోనే మేడగట్టి కాపరం జేయవలెనని సకల్పించుకొన్న సత్తెకాలపుయెంకికీ ఎంత తేడావున్నది? ఈ యెంకిగృహిణి; అందుకనే నాయకుని వియోగము సహించలేదు. నాయకుడు అన్నరోజుకురాక మాటతప్పినప్పుడే నీళ్లుతెచ్చేటప్పుడూ అద్దములో చూస్తున్నప్పుడూ, చల్లన్ని వెన్నెల్లో చాపేసి కూర్చున్నప్పుడూ, నాయకుడు తనవద్దనే వున్నట్లు భావించి వికారము పొందుతుంది. భర్త నీతైనవాడనే నమ్మి తనభాగధేయము ఎల్లాగుంటుందోఅని పరిపరివిధాలా పరిదేవనం చేస్తూవుంటుంది. ఏటిసురగల చూసి నాయకుడు అనుకూలుడే అనుకొంటుంది. చంద్రవొంక పోగానే నాయకుడు తిరిగి వస్తా డనుకుంటుంది. ఈయెంకే దూరాన తన రాజు కేరాయి డౌనో ఈరోజు తన రాత లేరాల పాలో అని గుబులు బిగులు పడుతుంది. చీమ చిటుకుమన్నా, ఆవులంబాయన్నా, తులిశెమ్మ వోరిగినా, తొలిపూస పెరిగినా యేదో భయపడి భర్తక్షేమము గూర్చి భయపడే ఉత్తమాయిల్లాలు; అందుకనే చాటునుండి భర్తక్షేమలాభాలు విచారిస్తుంటుంది. కాని సభల్లో కక్కటానికి జంకుతుంది. ముందువెనకజన్మల సంగతులు నాయకుడు జ్ఞప్తితెస్తే సిగ్గుపడటం, తెల్లతెలపోవటం, కంటనీరెట్టటం ఈయెంకి అమాయికత్వాన్ని తెలియజేస్తున్నవి. ఎప్పుడూ నాయకుని గురించే తలపోత యీయెంకికి చుక్కతోనే కొండ లెక్కొత్తున్న నాయకుడి కోసమై ఉత్కంఠతో ఎదురుచూస్తుంటుంది. ఈయెంకికే చంకలో సెక్కి సంబ్రాలుపడే పిల్లోడు పుట్టింది. ఈయెంకినే కొద్దిలో వరహాల కొడుకు నేత్తేవని నాయకుడు మారువేసముతో ఆశీర్వదించింది. ఈయెంకితోనే తిరపతి భద్రాద్రి మొదలైన తీర్థాలు నాయకుడు సేవించింది. ఈయెంకీ ఆయెంకీ ఒకటి; అనటము కుక్కను గోవనటము నక్కను సామజమనటము వంటిదే అవుతుంది. ఈయెంకి "ఇయం గేహేలక్ష్మీ రియ మమృతవర్తి ర్నయనయోః" అన్న భవభూతివాక్యానికి ప్రమాణముగా ఎన్నదగిన యిల్లాలు. మొదటియెంకి పడుచుతనపుచాపల్యానికివశుడైన నాయకుని విసికించి విసికించి ఉసురోసుకున్న అభిసారిక. ఏయెంకి సొంపు ఆయెంకిదే అని నేనూ అంగీకరిస్తాను. కాని ఇద్దరూ ఒకయెంకే నని అంగీకరించను. ఇద్దరు యెంకు లుద్భవించటానికి కారణము పైనే మనవిచేశాను. మొదటి యెంకి అసలు తూరుపు కాపువాళ్ల యెంకి. రెండవ యెంకి పేరుకు మాత్రమే యెంకి. నిజానికెవరో రసికు లూహించుకోవలసి వుంటారు. మొదటియెంకి నోట తూరుపు కాపువాళ్ల యాసతెలు గొప్పిందిగాని రెండవయెంకి (యిల్లాలెంకి అంటానీ రెండవయెంకిని) నోట బాగా ఒప్పలేదు. ఇల్లాలెంకికి చాశేలా మాశేలా? చిన్నతనఘేలా సిగ్గేలా! తన స్వంతభాషలోనే ఔచిత్యమైన ఫణితిలోనే మాట్లాడనచ్చునే! ఈవిషయములో కవి బుద్బుదప్రాయమైన theatrical glamour కాశపడి యిల్లాలెంకికి అన్యాయం చేశాడు. లేక ఇల్లాలెంకికి ఘోషా యేమైనా కల్పించే వుద్దేశంతో ఈకృత్రిమ నామరూపాలు తాకించి మరుగుపరచ జూచాడోయేమో! కవి ఇద్దరుయెంకులను తాను నాయికలనుగా వర్ణించినందువల్ల మహాదోషము వాటిల్లుతుందేమో అన్న భయముతో ఇద్దరూ వకటేఅని. సమర్థించజూడటం వృధాశ్రమ. హిందూనాయకుడికి బహునాయికాపరిగ్రహణము ధర్మశాస్త్రమే అంగీకరిస్తున్నది. అల్లాంటి సందర్భములో కావ్యధర్మవేత్తలు జంకవలసిన

అగత్యమేమీలేదు. జంకి అవకతవకసమర్థనలు చేయటానికి ప్రయత్నించటం, సరస్వతీ సాంత్వనం అనటం, యెంకి ఉపాస్యదేవత అనటం హాస్యాస్పదమయిన విషయం. భీరుడి లక్షణంగాని ధీరుడి లక్షణంకాదు. కవి అవసరమైతే నూతనధర్మశాస్త్రం, నూతననీతిశాస్త్రం జయదేవాది మహాకవులలాగు సృష్టించాలిగాని సామాన్యశాస్త్రనియమాలఘాటికి జంకి పోగూడదు.

నాయకుడు అనుకూలుడే. దక్షిణనాయకుడి చిన్నెలు కొన్ని వున్నవి. మొదట పడుచుతనపు పాలపొంగులో బాహ్యసౌందర్యాన్ని చూసి భ్రమిసి భ్రమిసి, చివరకు ఆలాటి చిత్తవికారానికి కారణభూతురాలైన నాయికను 'రావొద్దె రావొద్దె రావొద్దె యెంకీ అహొద్దె మనపొత్తు లయిపోయె సెంకీ' అని యౌవన చాపల్యనిగర్హణము గావించి ఇంతయింటివాడై యిల్లాలిపవిత్రప్రేమకు జొక్కి కొమాళ్లతండ్రియై శుభములందేస్థితికి వస్తూవున్నాడని స్ఫుటమౌతున్నది. పడుచుతనపు చాంచల్యానికి "యేడుంటివే యెంకి" "యెట్టిసరదాలు" "యెంకి ముచ్చట్లు" మొదలైన పాటలు తార్కాణాలు. మిగిలినపాటలలో నాయుడుబావ బావైనాడు. తూరుపు కాపువాళ్లలో మొగుణ్ణి మామా అనే పిలవటం ఆచారంగాని బావా అని కాదు. బావా అనే ప్రయోగము కులీనులకు సంబంధించిందే. ఫరవాలేదు లెండి. క్రొత్తయెంకి, నాయుడుబావలమధ్య కీచులాటలు ప్రణయకలహాలేకాని ప్రమాదమైనవి కావు. ఒకరినొకరురహస్యంగా detection చేసుకొంటూ ప్రణయానందం పొందుతుంటారు. నాయకుడికి యిల్లాలెంకితో జీవితమహాసముద్రములోను జీవితోన్నతాచలాల పైన విహారం చేతామనే వాంఛ మెండుగావుండటం శుభసూచకమే. అల్లావిహరించదలచినవారు యీతూరుపు కాపువాళ్ల వేసాలు మాని అచ్చమైన దంపతుల్లాగ 20వ శతాబ్దములో విహరించవచ్చునే. కృత్రిమరూపాలతో సంచరిస్తూ కృత్రిమభావంలో సల్లాపాలుచేస్తూ అనుమానాని కాస్పదులయ్యేకన్నా నిజనామరూపాలతో నిజవేషభాషాదులతో యథేష్టముగా తెల్లవాడి బావుటా యెగురుతున్నంతవరకూ తిరగవచ్చునే! భయమెందుకు? "Come out and''bask in the open sunshine of God's love." Truth is beauty, beauty truth, that is all ye know and need to know on earth" సత్యమేవ జయతేనానృతం ఇల్లాలెంకినాయుడు బావలుపుత్రపౌత్రాభివృద్ధి గాంచిఆయురారోగ్యవంతులై వర్ధిల్లెదరుగాక.

యెంకిపాటలవృత్తధోరణినిగూర్చి ఒకటిరెండుమాటలు చెప్పవలసి వున్నది. పాటలలో చాలాభాగము ద్విపద మాతృకగాను పునాదిగాను కలిగిన ఛందోరీతులలో రచింపబడినది. సామాన్యపు యేలపాటల గానధోరణికాదు; యెంకిపాటలగానధోరణి. ఇందు సంగీతచాతుర్య మెక్కువున్నది. విజాతీయమైన గానధోరణి కూడాచాలా వున్నది. పామరులైన కాపువాళ్ల పాటలధోరణి కాక రాగాలాపన మొదలైన సంగీతపు తళుకులతో కూడుకున్న గానఫణితి. ఈవిషయము కవి తనపాటలు పాడుతూవుండగా విన్నవాళ్లకు సుస్పష్టము. యెంకిపాటల గానరీతులలో చాలా సౌకుమార్యమున్నది. కాని అప్పుడప్పుడు కొద్దిగా కాపువాళ్ల మోటుతనం కనపడీ కనపడకుండా వుండేటట్లు పాడుతాడు మా యెంకిపాటలకర్త. యెంకిపాటలు కేవలము ఆకాశంనుండి ఊడిపడ్డవనీ అపూర్వములనీ నేను అంగీకరించకపోయినా ఈకాలములో బయలువెడలుతున్న డొంకతిరుగుడు కవిత్వాలకన్నా చాలా సరసంగవున్నవి. పూర్వపు గానఫణతులే కాలానుగుణమైన మార్పుజెంది యీరూపంగా వస్తున్నవని, వీటివల్ల ఉత్తరోత్తరా భాషకు మేలే కలుగుతుందని నానమ్మకము. తాత్కాలికపు ఉద్రేకాలవల్ల వింతసమర్థనాలు వింతఖండనాలూ బయలుదేరుతున్నా నిలిచేవి పాటలేకాని విమర్శనాలు కావు. విమర్శనాలలో వుండే వైపరీత్యాలు చూపించి యెంతవరకు గుణమో నిరూపించటమే ఈవ్యాసకర్తయొక్క సంకల్పము. అది యెంతవరకు నెరవేరిందో రసికులే నిర్ణయించగలరు. అభిసారికయిన తూరుపువాళ్ల యెంకికీ నాకూ యేమీ విరోధాలుకాని వైమనస్యాలూ కాని లేవుకాని దానినిజస్వరూపం రసికులకు వ్యక్తంచేసి ఇల్లాలెంకియొక్క గుణగణాలు ఇనుమిక్కిలిగా ప్రదర్శించటమే నాఆశయము. ఈపాటలలో మిత్రులూ, సహృదయులూ, విమర్శకు మేలూ మొదలైనవారు సూచించి కావించిన మార్పు లెన్నోవున్నవి. వాటిని గూర్చి వ్రాయటం కొంతవరకు Breach of trust అని వదలివేసినాను. వయస్సులోకాస్త పెద్దవాడినిగనుక మావాడిపట్ల చిరంజీవశబ్దమూ ఏకవాచకము ఉపయోగించాను. అది వాడికే శుభకరము. ఇకవ్యాసములో నామిత్రులలో కొందరి వాక్యాలు విమర్శించేపట్ల కొంత చనువుగా వ్రాశాను. అందుకు నామిత్రులు కినియక sporting spirit లో వాటిని అంగీకరింతురుగాక అని ప్రార్థన. పెద్దలయినవారి వాక్యముల విమర్శించు పట్ల కూడా చమత్కారసే అర్థించినాను గాని అపహాస్యము కాదని మనవి. ఇల్లాలెంకి మోటురూపము వదలి నిజసుకుమారరూపములో వెలువడవలెను. అల్లా వెలువడకపోతే అభినవతెనాలిరామలింగడు "నాజూకు లేదయా నంబూరి సుబ్బయా" అని గేలిచేస్తాడు.

హనుమంతుని హితోపదేశము

మండలేముల వేంకటశాస్త్రిగారు, బి. ఏ., యల్. టి.

అనుపమ పరాక్రమాన్వితుఁ, డినకులదీపకుఁడు రాఘవేశ్వరుఁ డనుపన్,
బనివడివచ్చినదూతను, హనుమంతుఁడ, వాయుసుతుఁడ, నసురవరేణ్యా !

ఉ. ధీవినుతప్రభావుఁ డతిధీరుఁ డుదారుఁడు మావిభుండు సు
గ్రీవుఁడు నిన్ను సోదరునిరీతిఁ దలంచుచు నిందునందు సౌ
ఖ్యావహమై శుభప్రదమునై యలరారు హితోపదేశమున్
నీవు వినంగఁ దెల్ప రజనీచరనాయక !పంచె నన్నిటన్.

చ. రవికులవార్ధిచంద్రుఁడగు రాఘవరాముఁడు తండ్రిపంపుచే
నవరజు లక్ష్మణున్ నిజవయస్య మహీసుతఁ గూడి దండకా
టవిఁ జరియించుచుండినయెడన్ సతిఁ గోల్పడి లోకమున్ మహా
ర్ణవమొనరించు రోషము భరమ్మునఁ గ్రుమ్మరఁ జొచ్చె నెల్లెడన్.

క. ఆరీతి నడరి చనిచని, శ్రీరాముఁడుచేరెఁ గపివరేణ్యుపురమ్మున్,
ధీరుఁడు సుగ్రీవుఁడు నయ, మ్మారఁగ వాటించెఁ జెలిమి నాతనితోడన్.

చ. వనచరలోకనాయకు నవార్యపరాక్రమశాలి వాలి న
మ్మనుజవిభుండు రాముఁ డొకమార్గణ మేసి వధించి యర్కపు
త్రుని నిజమిత్రు రాజ్యమునఁ దోరముగా నభిషిక్తుఁ జేసె నో
దనుజవరేణ్యా ? వాలిబలదర్పములన్ మును నీవెఱుంగవే !

క. కృతమెఱుగు ఘనుఁడు సత్య, వ్రతుఁ డల సుగ్రీవుఁ డనుప వానరవీరుల్
సతి జానకి నరయుచు నేఁ, డతిభక్తిఁ జరింత్రు దశదిగంతములందున్,

క. ఏ నమ్మహానుభావుని, యానతిఁ దలఁదాల్చి యిమ్మహాజలరాశిన్
బూనిక మెయిఁ గడచితి నీ, యాన వినుము లంకలోన నవనిజఁ గంటిన్.

చ. అసురవరేణ్య, శాస్త్రముల నన్నిటి నేర్చినప్రాజ్ఞబుద్ధి వీ
వసదృశమౌ తపోధనము నార్యులు మెచ్చ గడించినాఁడ వ
భ్యసనపరుండవై యెఱిఁగి పంచితి ధర్మరహస్యముల్ కరం
బన దనుచింతఁ బూనక పరాంగనలన్ జెఱవెట్టఁ బాడియే ?

ఉ. రామున కెగ్గొనర్చి బవరమ్మున నిల్వఁగలట్టిదోర్బలో
ద్దామపరాక్రమాన్వితులు దానవదేవగణమ్ములందు లే



శ్రీశారదాసమాజము, అనంతపురము

కీ. శే. ఘల్లా కన్నయ్యగారు, నరసన్నపేట

మహామహోపాధ్యాయ కల్లూరి వెంకట్రామశాస్త్రిగారు

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



సచ్ఛూద్రయువజన సేవాసంఘము, రాజమండ్రి



శ్రీమందసా రాజావారి దర్బారు

రా మహితాత్ముఁ జేరి యభయమ్మును వేఁడి పతివ్రతామణిన్
దామరసాక్షి నిచ్చుట హితమ్మగు నీకు నిశాచరేశ్వరా !

క. పురుషార్థములన్నియు ని, య్యిరవున సిద్ధించు నీకహీనశుభంబున్,
దొరకొను నెక్కాలమునన్, దరళాక్షి నొసంగి రాముదయ నొందుటచే.

క. ఇంతకుమును దుర్లభమగు, నింతివిధ మ్మిపుడు దెలిసె నిఁక శ్రీరాముం
డంతంత వెడలి కార్యము, సాంతమ్ముగఁ జక్కవెట్టు సముచితభంగిన్.

చ. 'అలఘుతప మ్మొనర్చి మృతినందని దివ్యవరమ్ము నొందితిన్
నలువ యనుగ్రహించెఁ గదనమ్మున నన్నిఁక గెల్చువార లే
వలనను లేరు నిక్క'మనిభావమునన్ మదమూని యుంటివే ?
కలదు వరంబు భగ్నమగుకారణ మొక్కటి రాక్షసేశ్వరా?

గీ. యక్షకిన్నరసురగణాధ్యక్షులందు, నెవ్వఁడునుఁగాఁడు సుగ్రీవుఁడితనివలన
నెట్లుబ్రతికెదు ? మానవుం డినకులేశుఁ, డతనిచే ముప్పు వాటిల్లు టధిప నిజము.

చ. జనకజ నాకుఁ జిక్కెనని సంతసమందెదు గాని పాపవ
ర్తనము విపత్పరంపరయుత మ్మనుచింత యొకింత లేదు పా
వనగుణధన్య రాఘవుని వల్లభ నీదెస నల్గెనేని జీ
వనధనవంశరాజ్యవిభమ్ములు వమ్ములుగావె భస్మమై?

క. ఈలంకారాజ్యమునకుఁ, గాలం బాసన్నమయ్యెఁ గానోపు నిజం
బీలీలఁ గాలవిగ్రహ, మై లలనామణి యెసంగు నసురవరేణ్యా !

చ. ధరణిజతేజ మిప్పురము దగ్ధ మొనర్చెను గొంతవట్టు భూ
వరునిపరాక్రమానలము పాడొనరించు సమస్తమున్ సహో
దరులఁ గుమారులన్ హితులఁ దత్పరచిత్తుల భార్యలన్ బురీ
వరమును బాడుసేయు టిది పాడియె నీకు, నిశాచరేశ్వరా!

చ. భువనములన్ రచించినవిభుండు జతుర్ముఖుఁ డవ్విధాత్రుఁడున్
భువనములన్ హరింపఁగలప్రోడ త్రినేత్రుఁడు శంకరుండు భూ
ర్భువముల నేలువేల్పులవిభుండును గావఁ దలంచిరేని నా
హావమున రాఘవుండు దునుమాడును నిన్ను నిజమ్ము రావణా !

క. అతులితమతి నావలికిన, హితమితవచనముల నెఱిఁగి యేణాక్షిని భూ
పతి కర్పింపుము; విద్వ, న్నుత చరితుఁడగువగుచుఁ గను మనూనశుభంబుల్.

వేమనకాలము

బండారు తమ్మయ్య గారు

పయిశీర్షికతో బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు గడచినయుగాదిసంచికలో వ్రాసినవ్యాసమును పాఠకమహాశయులు పరికించియేయుందురు. "వేమనయోగి దేశకాలములు" అనుశీర్షికతోఁ గొంతకాలమయి యాంధ్రపత్రికాసారస్వతానుబంధములోఁ దాము ప్రకటించినవ్యాసమునందు వేమనకాలమునుగూర్చి వ్రాసిన విషయ మంగీకారార్హముకాదని నేను రక్తాక్షిసంవత్సరాదిసంచికలో 'వేమన; కాలనిర్ణయము" అనువ్యాసములో నాక్షేపించితిననియు, అందుచేతఁ దాము తొలుత వ్రాసినవ్యాసము దోషజుష్టముకాదని నిరూపించుటకై యీప్రతివ్యాసము లిఖించితిమనియు శ్రీ శాస్త్రిగారు వ్రాసిరి. నావ్యాసము నామూలాగ్రముగఁ జదివినసహృదయుల కదిశాస్త్రిగారివ్యాసమునాక్షేపించుటకై వ్రాయఁబడినదికాదని వ్యక్తము కాకమానదు. నావ్యాసము లెప్పుడు నొకరువ్రాసినదాని నాక్షేపించుటకుఁగాని యధిక్షేపించుటకుఁగాని యుద్దేశింపఁబడునవి కావు. ఆయావిషయములను జర్చించి విమర్శించుటలో నాయుద్దేశ మెంతవఱకు నందుఁగూర్చి నాకుఁగలసందియములఁ దీర్చికొనుటకును, తన్మూలమున సత్యనిశ్చాయకులగువారికి సత్యనిర్ణయమున సాధ్యమయినంతవఱకుఁ దోడ్పడుటకును మాత్రమే. కీ. శే. శ్రీవంగూరు సుబ్బారావుగారు రచించిన వేమనచరిత్రములో వేమనకాల నిర్ణయమునుగూర్చి వారొనర్చిన సిద్ధాంతము భ్రమప్రమాదమూలకమని తోఁచుటచే నందుగుఱించిన నాయభిప్రాయములను బరిశోధకుల కుపకరించుటకుఁగాను బ్రకటించుటకే యుగాదిసంచికలోని నాపూర్వోక్తవ్యాసము లిఖింపఁబడినది. ఆవ్యాసరచనాకాలమున శ్రీశాస్త్రిగారివ్యాసము నాంధ్రపత్రికలోఁ జూడఁదటస్థించుటచే నందలివిషయములఁగూర్చికూడఁ బ్రసక్తానుప్రసక్తముగ నించుకవిమర్శించియుంటిని. వ్యాసాంతమున నేను లిఖించిన యీక్రిందివాక్యములు నావ్యాసోద్దేశమును వివరముగఁ బ్రకటించుచునేయున్నవి. "మహాశయులారా! వేమనకాలనిర్ణయమునకుఁ దగుమార్గములన్నియు నయోమయములుగ నున్నవి. నాయభిప్రాయములు సరియైనవేయని నేను జెప్పఁజాలను. శ్రీ సుబ్బారావుగారివంటి పరిశోధకు లిదివఱకు నిర్ణయించినకాలము భ్రమప్రమాదమూలకమని తోఁచుటచే నీవిషయమును విశేషజ్ఞు లింకను బరిశోధించి సత్యమును దేల్తురను విశ్వాసముతో నేనీవ్యాసమును వ్రాసితిని. విజ్ఞులు క్షమింతురుగాక!"

శ్రీ ప్రభాకరశాస్త్రిగారు మరలవ్రాసినవ్యాసమువలనఁగూడ వేమనకాలమునుగూర్చి వారుముందువ్రాసిన విషయములపై నేను బ్రకటించిన సందేహములన్నియు నివారితములు కాలేదు. పయిగా నదిమఱికొన్ని విశేషసంశయముల కవకాశ మొసంగుచున్నది. మొదటివ్యాసమును తాము జాగ్రత్తపఱుపలేదనియు నందలి విషయములను మాత్రము తెలిపెద మనియు వ్రాసి శాస్త్రిగారీప్రతివ్యాసరచనము నుపక్రమించిరి. ఆవ్యాసమును దిలకించి యందుఁ దామువ్రాసినసంగతుల బాగుగాగుర్తించి యాపిమ్మట నేనువ్రాసినవిషయములఁ బరికించి తరువాత శాస్త్రిగారీవ్యాసమును వ్రాసియున్నచో లెస్సగానుండెడిది.

వేమనకాలము సరిగా నిర్ణీతము కావలసినయావశ్యకత నిప్పుడు చాలమందిగుర్తించుచున్నారు. శ్రీయుత దిగవల్లి వేంకటశివరావు, బి.ఏ.,బి.యల్. గారు రచించిన

“పోతనవేమనలయుగము”, అను బహుమానవ్యాసముపై రక్తాక్షి పుష్యబ7 సారస్వతానుబంధములోఁ బ్రకటింఁబడిన గ్రంథపరిచయవాక్యములలోఁ దద్వ్యాసవిమర్శకులు (శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారని తలంచెదను.) వ్రాసిన యీ క్రిందివాక్యములను జిత్తగింపుఁడు. “వీరు పోతనకాలమును గూర్చికాని వేమనకాలమును గూర్చికాని నిర్ధారింపకయే వీరుభయులు సమకాలికులన్న భావముతో నీవ్యాసమును రచించియున్నారు. కాని వీరు సమకాలికు లగుదురో కారో యింకను స్థిరపడలేదు. ఇంతియకాక వేమనపద్యము లన్నప్పుడు నేవి వేమనపద్యములలో ఏవి కావో యింతవఱకును విమర్శకులు పద్యములను విమర్శించి నిర్ధారింపలేదు. సంవత్సరములు గడచినకొలఁది, ముద్రణములు పెరిఁగినకొలది వేమనపద్యములయొక్క సంఖ్యయుఁ బెరుఁగుచున్నది. నిశ్చయముగాఁ గొన్ని పద్యములు వేమనయోగివి కావని నిర్ణయించుటకు సాధనములు కలవుగాని లేకపోలేదు. ఇందుకు భాషాసమాజములవారుగాని, సాహిత్యపరిషత్తులవారుగాని పూనుకొన్నచో నీకార్యమును గొనసాగింపవచ్చును. అంతవఱకును వేమనమతమును ఇట్టిదని నిర్ధారింపఁజాలము. అతని కాలము స్థిరపడినఁగాని పోతనకాలముతో ముడిపెట్ట వీలు లేదు............”

కావున వేమనకాలనిర్ణయవిషయమునఁ బరిశోధన మొనర్చుపండితుల యుపయోగార్థమయియే మరల నీవ్యాసమును వ్రాయ దొరకొంటిని. అంతియేకాని శాస్త్రిగారివిమర్శనముపై ప్రతివిమర్శనము వ్రాయవలెననెడి కోరికచేఁ గాదు.

వేమనకాలమునుగూర్చి శ్రీశాస్త్రిగారిసిద్ధాంత మేమనఁగా నాతఁడు క్రీ.శ. 1650 ప్రాంతపువాఁడని. ఇందులకు వారుచూపినయాధారము క్రీ. శ. 1623 సంవత్సరమున మరణించిన గుంటుపల్లి ముత్తామాత్యుఁడు వేమన పద్యములలోఁ బేర్కొనఁబడుట. ఇందుపయి నేనువ్రాసిన దేమనఁగా- ముత్తామాత్యునిఁ బేర్కొనినమాత్రమున వేమన యాతనికాలమువాఁడని శాసింప వీలులేదనియు, క్రీ. శ. 1380 ప్రాంతపువాఁడయిన రాయనిభాస్కరుని నాతని ప్రశస్తినిబట్టి “పరఁగరాయనికులు బాచనిధన మెల్ల” అనుపద్యములో వేమన యాతనియనంతరము చిరకాలమునకు వెలసినప్పటికిఁగూడ నెట్లు పేర్కొనెనో యట్లే ముత్తామాత్యునిఁగూడఁ బేర్కొనియుండవచ్చుననియు. ఇట్లు తలంచుటకుఁ గారణము ముత్తామాత్యుని యనంతరమున వేమన యుండెననుటకు వేమన పద్యములలోఁ గొన్ని యవకాశము లుండుటయే. అవి (1) క్రీ. శ. 1660 ప్రాంతమున నుండినపండితరాయల “అవసరపఠితావాణీ......” అను శ్లోకమునకు వేమనపద్యములలో ననుకరణ ముండుట (2) “షేకు సైదు మొగలు చెలఁగు పఠానులు, తురకలు దొరతనము, తొలుతఁ జేసి, రాఁగ రాఁగ విడిచి రాతులై కొలిచిరి......” అను వేమనపద్యములో నాతనికాలమునాఁటికి మహమ్మదీయప్రభుత్వక్షీణదశకూడ సూచింపఁబడుట. ఇట్టిదశ మహమ్మదీయప్రభుత్వమునకు ఔరంగజీబు అనంతరముననే కలిగియుండుటచే వీనినన్నిటినిబట్టి పర్యాలోచింప వేమన క్రీ.శ.1700 ప్రాంతము (1652–1720)వాఁ డగునని నాయభిప్రాయమును సూచించితిని. శ్రీశాస్త్రిగారు తమ ప్రతివిమర్శనములో వేమనపేర్కొనిన రాయనిభాస్కరుఁడు ముత్తామాత్యునిసమకాలీనుఁడని తాము తమపూర్వవ్యాసములో వ్రాసియుంటిమనియు, సమకాలీనులగు నాయిరువురదాతలనే వేమనపేర్కొనినాఁడని తమయభిప్రాయమనియు నిందుఁగూర్చి నేనువ్రాసినవాక్యము లసంగతములనియుఁ జెప్పి, వేమన యనుకరించినశ్లోకము పండితరాయలది కాదని నిరూపించి యాశ్లోకము పండితరాయలదను నమ్మకమే నన్నింత చేయించినదనియు వ్రాసిరి.

ఇఁక శ్రీశాస్త్రిగారు వ్రాసినవిషయములను గూర్చి చర్చించెదను. వేమనపద్యములో నుదాహృతుఁడైన రాయనభాస్కరుఁడు ముత్తామాత్యునికాలమువాఁడనువిషయము నేఁడు శాస్త్రిగారు తమ ప్రతివిమర్శనములో వ్రాసిరేకాని వారిపూర్వవ్యాసములో నాసంగతి విస్పష్ట మొనర్చియుండలేదు. ఈపూర్వవ్యాసము రుధిరో

ద్గారిమాఘశు౧౧శనివారము సారస్వతానుబంధములోఁ బ్రకటితమయియున్నది. దానిని జదివినవారికి "పరఁగ రాయనికులు......"అనుపద్యములోఁ బేర్కొనఁబడిన రాయనిభాస్కరుఁడును, "ప్రాకటముగ నిట్టి లోకములో..................."అనుపద్యములోనిగుంటుపల్లి ముత్తామాత్యుఁడును, ఏకకాలమువారని శ్రీశాస్త్రిగారియభిప్రాయమయినట్టు వారివ్రాఁతలనుబట్టి గోచరింపదు. వలసినవారావ్యాసమును జిత్తగింతురుగాక! ఇంతకు శాస్త్రిగారు చెప్పెడి యీసమకాలీనత్వ మెంతవఱకు సరియైనదో విచారింతము. ముత్తనామాత్యునికాలమువాఁడని తాము చెప్పెడి రాయనిభాస్కరుఁడు మంత్రిమానాటికట్టుబాట్లు మొదలయినవి కలిగించినవాఁడనియు, ఆతఁడును సుప్రఖ్యాతుఁడనియు, ఆతనికొడుకే కొండమంత్రియనియు, మనుమఁడే రామలింగభాస్కరుఁడనియు, ముత్తామాత్యుఁడు నీరాయనిభాస్కరుఁడును నందవరద్విజులు, సన్నిహితబంధువులు, సమకాలికులు గాన వేమన వారినిద్దఱను బ్రశంసించినాఁ డనుటే యుక్తమనియు శాస్త్రిగారు ప్రతివిమర్శనములో వ్రాసిరి. మంత్రిమానాటి కట్టుబాటులొనర్చిన రాయనిభాస్కరుఁడుగూడఁ బ్రఖ్యాతుఁడు కావచ్చును. కాని యాతనిప్రశస్తి వేఱు. వేఘనపద్యములో నుదాహృతుఁడయిన భాస్కరునిప్రశస్తి వేఱు. వేమనపేర్కొనిన భాస్కరుఁడు మహాదాత. తనధనము భట్లపాలు, కవులపాలుచేసినవాఁడు. వేమన ప్రశంసించినది యాదాతృత్వవిషయమే. మంత్రిమానాటిశాసనములు మూఁడు. వానికాలము క్రీ.శ.1506—1507. ఈశాసనములయసలు ప్రతులు లభించినట్లు కానరాదు. నకళ్ళనుబట్టియే యవి లోకమునకుఁ బ్రకటితము లయినవి. (శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారి రాయనిభాస్కరమంత్రిచరిత్రము పుట 3-4 చూడుఁడు.) వీనిప్రామాణ్యమున కీవిషయ మొకింత బాధకము. ఇందుఁగూర్చి చర్చించి యీశాసనార్థముల పూర్వపక్షసిద్ధాంతము లొనర్చుటకు నా కిచ్చటఁ బ్రసక్తి లేదు. ఏది యెట్లున్నను నీ శాసనములలో, ఎఱ్ఱంశెట్టి మేరాపాత్రుఁడు, మైగాలపు బేజ్జినీడు, కనకాల నల్లాపాత్రుడు అను తెలగాలప్రశస్తియే యెక్కుడుగా నుగ్గడింపఁబడి యున్నది. పన్నులుమాన్పించుటకు వలసిన యపారధనమును జేకూర్చినది, యందులకై తపమొనర్చి దేవతాప్రసాదమునందినది, వారేకాని రాయనిభాస్కరుఁడు గాఁడు. ఆతఁడు వారి కొనర్చినసాయము, కట్టుబాటులయేర్పాటు మున్నగువానిలోనేకాని ధనవిషయమున నేమియుఁ గాదు. కావున నీశాసనములలోని రాయనిభాస్కరుఁడును వేమనదాతృత్వమునకై ప్రశంసించినభాస్కరుఁడు నొక్కరే యనువిషయమును నే నంగీకరింపఁజాలకున్నాను. శా.శ. 1438(1516 A. D.)లో నాదెళ్ళ అప్పయమంత్రి వసిష్ఠగోత్రుఁడు, విద్వాంసుఁడు నయినయొక రాయనభాస్కరునకు భర్తపూండియనుగ్రామము నగ్రహారముగా నొసంగిన ట్లొకశాసనములో నున్నది. కాలము సరిపోవుచున్నది. కావునను నీభాస్కరుఁడు విద్వాంసుఁడు కావునను నీతఁడును మంత్రిమానాటిశాసనములలోని భాస్కరుఁడును నొక్కఁడైనఁ గావచ్చును. మంత్రిమానాటిశాసనములలోని రాయనభాస్కరునకు శాసనకాలమునకు నలుబదియేండ్లయిన వయస్సుండియుండవలయునుగదా! ఆసంగతి శ్రీ. గు. శ్రీరామమూర్తిగారుకూడ వ్రాసిరి. ఆతఁ డెనుబదేండ్లు జీవించియుండు నని తలంచినచో నాతనిమరణకాలము క్రీ. శ. 1550 ప్రాంతమగును. ఇట్టిచో క్రీ.శ. 1623 సంవత్సరమునఁ జనిపోయినగుంటుపల్లి ముత్తామాత్యుఁడు నీతఁడు సమకాలీను లెట్లగుదురో యూహింపరాకున్నది. ఇంచుమించుగా నూఱుసంవత్సరముల యంతరముకూడ శాస్త్రిగారి దృష్టిలో సమకాలమే కాఁబోలును! శ్రీశాస్త్రిగారిసిద్ధాంతము ప్రకారము ముత్తామాత్యునిప్రాభవము నెఱింగి యాతని యనంతరము క్రీ.శ. 1650 ప్రాంతమున మృతినొందియుండవలసిన వేమన క్రీ.శ. 1550 నకు ముందే చనిపోయిన భాస్కరుని స్వయముగా నెఱింగియుండుట యెట్లు పొసంగును? శ్రీరామమూర్తిగారు చాటుపద్యములలో దాతృత్వమునకుఁ బ్రసిద్ధికెక్కిన రాయనిభాస్కరుఁడును మంత్రిమానాటిశాసనములలోని భాస్కరుఁడు నొక్కఁడే

మైయుండునని తలంచినవా రగుటచే బట్టుకుఱ్ఱవాని వార్తలపైని భాస్కరునిఁ జిక్కులు పెట్టి పరీక్షించి తుదకు సమ్మానించినది కృష్ణదేవరాయలనియు, నాతనిఁ బట్టియే భాస్కరునకు రాయనిభాస్కరుఁడనుపేరు వచ్చినదనియు వ్రాసియుండిరి. కాని యది సరిగాదు. రాయనభాస్కరుఁ డనఁగా రాయనకుమారుఁడు భాస్కరుఁడనియే కాని వేఱుకాదు. భాస్కరునిగూర్చిన చాటుశ్లోకములు పద్యములునే యీవిషయమును విశదీకరించును. రాయనిభాస్కరుని మనుమఁడే (కొడుకుకొడుకు) రామలింగభాస్కరుఁడని శాస్త్రిగారు వ్రాసినదికూడ సరిగాదు. రామలింగభాస్కరుఁ డనుపేరునుబట్టియే యాతఁడు రామలింగయకొమరుఁడని స్పష్టపడుచున్నది. కావున నీభాస్కరుడు రాయనభాస్కరపుత్త్రుఁ డగు కొండమంత్రికొమరుడు గాఁడు. శ్రీశాస్త్రిగారు గురుజాడశ్రీరామమూర్తిగారి వ్రాతలనుబట్టియు, ముప్పదియిద్దఱుమంత్రులచరిత్రములోని సంగతులఁబట్టియుఁ బొరపడి యిట్లు వ్రాసియుందురు. రాయనిభాస్కరుని వంశీయులగు శ్రీగుంటుపల్లిసోమయ్యగారు 1910, 1912 సంవత్సరములలోఁ బరిశోధనపూర్వకముగ రాయనిమంత్రిభాస్కరచరిత్రము, గుంటుపల్లి ముత్తమంత్రిచరిత్రము వ్రాసియున్నారు. కాని కాటయవేముఁడు మున్నగు రెడ్డిరాజులపరిపాలన కాలాదికములఁ గూర్చి కొన్నిభ్రమప్రమాదములకు లోనయిన వారగుటచే, కాటయవేముని కాలమునందు, మంత్రి మానాటి శాసనకాలమునందు, ప్రౌఢదేవరాయకృష్ణదేవరాయల కాలమునందు పురుషోత్తమగజపతి కాలమునందు నున్న రాయనిభాస్కరుఁ డొక్కఁడేయని యభిప్రాయపడి నెఱదాతయగు రాయనభాస్కరుని కాలమునకు సరిగా నిర్ణయింపలేకపోయిరి; అయినను నీగ్రంథస్థవిషయములఁ బట్టియు నితరాధారములఁబట్టియు బ్రహ్మశ్రీ మద్దులపల్లి గురుబ్రహ్మశర్మగారు "కొండవీటిసామ్రాజ్య" మను గ్రంథములో భాస్కరునివంశవృక్షము నొసంగి యున్నారు. దానిలో నవసరమయినభాగము నీక్రిందఁజూపుచున్నాను:


(నెఱదాత)
రాయనభాస్కరుఁడు (భార్య తిరుమలాంబ)
ప్రెగడప్ప
కొండప్ప
రామయామాత్యుఁడు
భాస్కరుఁడు (రామయామాత్యభాస్కరుఁడు. అచ్యుత దేవరాయల ప్రతినిధిగ కొండవీటిని పాలించినవాఁడు)
రామలింగయ
రామలింగభాస్కరుఁడు
(గుంటుపల్లి ముత్తన్న దత్తుతండ్రి)

దీనినిఁబట్టి రామలింగభాస్కరుఁడు రాయనిభాస్కరునిమనుమనిమనుమఁడనియు నిరువురకుఁ దరమునకు నలువదిసంవత్సరములచొప్పున గణించినచో రమారమి 160 సంవత్సరములయంతర ముండుననియు నేర్పడుచున్నది. రామలింగభాస్కరునిఁగూర్చిన యీక్రిందిచాటుపద్యముకూడ నీయంశములనే తేటపఱుచును.

"సీ. నీదేవదేవుండు నిజభక్తరక్షాప
        రాయణుం డాదినారాయణుండు,
  నీతాత జగదేకదాత రాయనమంత్రి
        భాస్కరాన్వయుఁడైన భాస్కరుండు
  నీతండ్రి వితరణఖ్యాతిని, గలియుగ
        కర్ణుండు రామలింగప్రధాని
  నీతల్లి పతిహిత నీతి నరుంధతీ
        దేవితోఁ బ్రతివచ్చు తిరుమలాంబ
గీ. తనర వెలసితి వత్యంతవినయవిభవ ;
  గురుతరైశ్వర్యమహనీయ గుణగణాఢ్య
  భవ్యభరతుండ ! వినుకొండపాలకుండ !
  భాస్కరుని రామలింగయ్య భాస్కరుండ!"

మఱియు నీరామలింగభాస్కరుడు గుంటుపల్లి ముత్తామాత్యుని దత్తుతండ్రి. ఆవిషయము శ్రీగుంటుపల్లి సోమయ్యగారిగ్రంథములలోఁ జూడఁదగును. ఈసంగతు

లన్నియు సమాలోచింప గుంటుపల్లి ముత్తామాత్యుఁడు రాయనిభాస్కరుడు సమకాలీనులని శాస్త్రిగారు వ్రాసినవ్రాఁత తప్పయిపోవుచున్నది. వేమనపద్యములో రాయనిబాచఁడనియే యున్నది. ఈబాచఁడనునది నెఱదాతయై యనవేమకాటయవేములకాలములో క్రీ. శ. 1380, 1400 ప్రాంతములవెలసిన మొదటిరాయనభాస్కరునకు బట్టుకవులుంచినముద్దుపేరని నాపూర్వవ్యాసములో వివరించియే యుంటిని. మఱియు శాస్త్రిగారు తమపూర్వవ్యాసములో నుదాహరించిన

“చ. కమలభవాండభాండమునఁ
గల్గిననంథవరంపుటిండ్లలోఁ
బ్రముఖుఁడు రాయనిప్రభుని
భాస్కరుఁడే, నెఱదాతపిమ్మటన్
విమలగుణౌఘు గుంటుపలి
వీరయముత్తఁడె దాత భట్టసం
భ్రమఘనదానరూఢి నొక
పాటివదాన్యుల నెన్న నేటికిన్.”

అను చాటువునుబట్టికూడ నందవరద్విజులలో దాతృత్వవిషయమున ముత్తామాత్యునికిఁ బూర్వము జగదేకకీర్తిని బడసి నెఱదాతయై వఱలిన రాయనిభాస్కరుఁ డొక్కఁడే యని స్పష్టపడుచున్నది. ఆతఁడు క్రీ. శ. 1400 ప్రాంతపు రాయనభాస్కరుండే యని పై యాధారములవలన నెఱుంగనగును. కావునఁ బయిపద్యములో నుదాహృతులయిన భాస్కరముత్తామాత్యులే వేమన పద్యములలోఁ గూడఁ బ్రశంసింపఁబడినవారని తలంచుట సర్వవిధముల సంగతము, సమంజసము నని నాయభిప్రాయము. అట్టియెడ నాపద్యసందర్భములఁబట్టి వేమన ముత్తామాత్యుని కాలమువాఁడే యని శాసింప వీలులేదనియుఁ దా నాతనియనంతరము వెలసినప్పటికి నాతనియంశంబును బట్టి భాస్కరునివలెనే యాతనినిగూడఁ బేర్కొనియుండ వచ్చుననియు నేను వ్రాయుట యసంగతముకాదని విజ్ఞులకుఁ దోఁపకపోదు.

శ్రీశాస్త్రిగారు “ప్రాకటముగ నిట్టిలోకములో” అనుపద్యమునకు ముద్రితప్రతులలోని యపపాఠమునకుఁ దాము ప్రకటించిన సవరణమునుబట్టి నే నీపద్యము వేమనదిగాక ప్రక్షిప్తమో శిష్యకృతమో యని “తుష్యతు దుర్జన” న్యాయమున నేదోకొంత యాక్షేపించితి నని యేమేమో కొంత యనవసరగ్రంథము వ్రాసిరి. శాస్త్రిగారి పూర్వవ్యాసమును, తరువాత రక్తాక్షిసంచికలోఁ బ్రకటితమయిన నావ్యాసమును లెస్సగాఁ బరికించినవా రెవరు నాకీన్యాయము నంటఁగట్టు నన్యాయమున కొడిగట్టరని నానమ్మకము. వేమన పద్యములలోఁ గొన్ని ప్రక్షిప్తములు శిష్యకృతములు చేరియున్నమాట నిర్వివాదాంశము. అందులకుఁ బూర్వోక్తమయిన శ్రీ వీరభద్రరావుగారి వాక్యములు గూడ నిదర్శనములు. అందుచేత వేమనకాలనిర్ణయమునకై మన మాధారములుగాఁ గైకొను పద్యములు ప్రక్షిప్తములు, శిష్యకృతములు కాని సందర్భముననే వానిని బట్టి మన మొనర్చు సిద్ధాంతములు నిలువనేర్చును. అవి ప్రక్షిప్తము లని భావిపరిశీలనములో నిర్ధారితమయినచో మనసిద్ధాంతము లబద్ధము లయిపోవును. కావున వేమనపద్యములనుబట్టి చేసెడి యాతనికాలనిర్ణయ మెవరుచేసినను నీనిబంధనమునకు లోనయియే. శాస్త్రిగా రుదాహరించిన నావాక్యములలో నేనుద్దేశించిన భావ మిదియేకాని మఱొకటి కాదు. భాస్కరునిఁ బేర్కొనిన పద్యమునుగూర్చికూడ నేనిట్లే వ్రాసియుంటిని. ఈసంగతులెల్లఁ బర్యాలోచించియే పయిప్రక్షిప్తములతోఁగూడిన వేమనపద్యములఁబట్టి యాతనికాలనిర్ణయ మొనర్చుట ప్రమాదరహితమయినమార్గముగాదని నేను మునుముందే వ్రాసి అయినను మాఱుదారిలేనందున నదియే శరణ్యమగుచున్నదని వేమనపద్యములఁబట్టియే నాయొనర్చిన కాలనిర్ణయమును జేసియుంటిని. వేమన పద్యములలోఁ జేరిన ప్రక్షిప్తములను శిష్యకృతములను సాధ్యమయినంతవఱకు విడఁదీసి సరియైన వేమనపద్యముల నేర్పఱించుటకుఁ జెన్నపురిలో నివాసమున్న

శ్రీశాస్త్రిగారివంటి పండితోత్తములకే యెక్కువ యవకాశము లున్నవి. గుంటుపల్లి ముత్తామాత్యవిషయికమయిన పయిపద్యమునుగూర్చి ప్రత్యేకముగా నది ప్రక్షిప్తమని గాని శిష్యకృతమని గాని నే నేమియు ననలేదు. ఆపద్యమునుగూర్చి శ్రీవంగూరి సుబ్బారావుగారితోఁ దాము ముచ్చటింపఁగా వారది ప్రక్షిప్తముగావచ్చుననిరని శాస్త్రిగారే తమపూర్వవ్యాసములో నీక్రిందివాక్యములు లిఖించియున్నారు. "ఈవిషయములను గడచినవత్సరములో నేను శ్రీవంగూరిసుబ్బారావుగారితో ముచ్చటింపఁగా వా రాపద్యమును ప్రక్షిప్తముగావచ్చుననిరి. శతకకవులచరిత్రలో నీవిషయము చర్చింతుమనిరి. ప్రక్షిప్తమనుటకు వారప్పుడు చెప్పఁబూనినకారణములు నాకుఁ దృష్టిగొలుపలేదు. వారు కీర్తిశేషులగుట శోచనీయము. వారిశతకకవులచరిత్ర మింకను బ్రకటితముగాకుండుట మఱియు శోచనీయము."

కావున నీపద్యము ప్రక్షిప్తమనినది సుబ్బారావుగారేకాని నేఁగాదు. ఇఁక దీనిపై నేనువ్రాసిన "ఈపద్యము ప్రక్షిప్తముగాని, వేమనశిష్యులు చెప్పినదిగాని కాక వేమన స్వయముగాఁ జెప్పినదే యని యంగీకరించినను దానిని బట్టియే వేమన ముత్తామాత్యునికాలములోనున్నట్లు తలపరాదని నాయభిప్రాయము." అను వాక్యమును దిలకించి శ్రీశాస్త్రిగా రుదాహరించిన "తుష్యతుదుర్జన" న్యాయము మాయిరువురలో నెవరికి వర్తించునో నిర్ణయించుభారమును విజ్ఞులకే విడిచిపెట్టెదను. శ్రీసుబ్బారావుగారి శతకకవులచరిత్రము తరువాతఁ బ్రకటితమైనదఁట. కాని దానిని జూచుభాగ్యము నాకింతవఱకుఁ గలుగలేదు. పై విషయమయి యాగ్రంథములో వారేమయినఁ జర్చించిరేమో తెలియరాదు. "ఈపద్యమును బట్టి నేనీక్రొత్తవిషయమును జూపుట కారణమాయేమి, ప్రక్షిప్తమనియో శిష్యకృతమనియో సందేహముచెందుటకు" అని శాస్త్రిగారు ప్రశ్నించుచున్నారు. సందియమును జెందినది నేఁగాదనియు నాకట్టియూహ లేదనియుఁ బయిసంగతులవలననే విశదము కాఁగలదు. కాని శాస్త్రిగారుప్రకటించిన యావిషయము వారికిఁ గ్రొత్తయేమో కాని లోకమునకు మాత్రము కాదని మనవిచేయుచున్నాను. "గంటుపల్లి"కి సరియైన "గుంటుపల్లి" అను పాఠమును దామొక్కరేకాక శ్రీరాళ్లపల్లి గోపాలకృష్ణశర్మగారు కూడ వేఱె ప్రత్యేకముగ గుర్తించినట్లు శాస్త్రిగారే తమపూర్వవ్యాసములో వ్రాసియున్నాగదా! ఇంతియేకాదు; దీని నంతకుఁబూర్వము చాలఁగాలము క్రిందటనే గుర్తించినవారు కూడఁగలరు. శ్రీగుంటుపల్లి సోమయ్యగారు మొదటఁ బ్రబంధకల్పవల్లరీ పత్రికలోఁ బ్రకటించి తరువాతఁ బ్రత్యేకపుస్తకరూపమున 1912 సంవత్సరములో ముద్రించిన గుంటుపల్లి ముత్తనామాత్యచరిత్రము 12 పుటలో నీపద్యము సరిగా ముద్రింపఁబడియున్నది. ప్రాచ్యలిఖితపుస్తకాలయమునఁ బండితపదవి నలంకరించు శాస్త్రిగారి కీగ్రంథము దృగ్గోచరము గాకపోయెనో?

"అవసరపఠితావాణీ"అను శ్లోకము పండితరాయలదికాదని,యది యాతనిముత్తాతపుట్టుకకుఁగూడ ముందే పుట్టినదని, శా. శ. 1388లో సంకలనము చేయఁబడిన ప్రసంగరత్నావళిలో నిదిగానవచ్చుచున్నదనిశాస్త్రిగారు వ్రాసిరి. ఈశ్లోకము పండితరాయలదని దేవనాగరలిపిలో బెద్దయక్షరములతో శ్రీసుబ్బారావుగారు తమగ్రంథమునఁ బ్రకటించి యున్నారు. వారు తమగ్రంథమును విశేషపరిశ్రమతోఁ జెన్నపురిలో నివాసముండి యచ్చటి పెక్కుపండితులతో సంప్రతించి రచించితిమని ప్రకటించికొనినారు. వారుదాహరించిన పండితమండలిలో మనశాస్త్రిగారుకూడ నొకరు. ఇట్టిసందర్భములలో శ్రీసుబ్బారావుగారు పైశ్లోకము పండితరాయలదని వ్రాసినప్పు డస్మదాదులు దానిశంకించుట యెట్లు? కావున వారిగ్రంథమునుబట్టియే యాశ్లోకమును నేనుగూడఁ బండితరాయలదిగా గ్రహించి వేమనపద్యములలోని తదనుసరణమునుగూర్చి కొంత చర్చించితిని. వేమన గుంటుపల్లి ముత్తనామాత్యుని కాలమువాఁడని తాము నిరూపిం

చుచు వ్యాసము వ్రాయఁబూనినప్పుడు శ్రీశాస్త్రిగారందులకు విరోధముగా శ్రీసుబ్బారావుగారి గ్రంథములోఁ బైవిషయము గాన్పించుచుండఁగా నందుఁగూర్చి యుదాసీనులై యూరకుండనేల? ఇప్పుడు చెప్పినసంగతులతో నీవిషయమును వారు తమపూర్వవ్యాసములోనే విమర్శించియుండినచో నేనిందుఁగూర్చి యొనర్చినచర్చ కవకాశము లేకుండెడిది. సంకలనగ్రంథము లచ్చునకు వచ్చునరికి వానిలోఁ దరువాతికవుల శ్లోకములుగూడఁ బ్రక్షిప్తములుగాఁ జేరుచుండుట యసామాన్యముగాదు. శ్రీశాస్త్రిగారు ప్రసంగరత్నాకర సుభాషితపద్ధతులలో నీశ్లోకమును దిలకించిన నది ముద్రితప్రతులలోనే కావచ్చును. కావున నిది పండితరాయలదికాదని రూఢిపఱచుటకుఁ బయిగ్రంథముల ప్రాచీనమూలప్రతులఁ గూడఁ బరిశోధించి యథార్థమును నిర్ణయించుట కర్తవ్యము. శ్రీసుబ్బారావుగారు దీని నేకారణములచేఁ బండితరాయలదిగా గణించిరో మనకిప్పుడు తెలియరాదు.

ఇఁక నే నుదాహరించిన "పేకు సైదు మొగలు చెలఁగు పఠానులు" అను పద్యమునుగూర్చి శాస్త్రిగారేమియు సెలవిచ్చియుండలేదు. 1913 సంవత్సరమునఁ బందరులో బ్రకటితమయిన "వేమనసూక్తిరత్నాకరము" లోను, ఆసంవత్సరములోనే చెన్నపురిలో పమ్మిత్యాగరాయసెట్టిగారు ప్రకటించిన "వేమనజ్ఞానమార్గపద్యము" లను గ్రంథములలోను గూడ నీపద్య మున్నది. ఇది వేమనచెప్పినదిగాక ప్రక్షిప్తమో శిష్యకృతమో యైనచో నావిషయమును శాస్త్రిగారు నిర్ణయింతురుగాక! అట్లుగాక యిది వేమన స్వయముగాఁ జెప్పినదే యని యంగీకరించినచో నిందుఁ జెప్పఁబడినపాటు తురకలదొరతనమునకు ఔరంగజేబునకుఁ బూర్వమే యనఁగా ముత్తనామాత్యుని కాలమునాఁటికే కలిగియుండు నని తలంచుటకు వీలుండునా? ఏలయన నంతటివైభవోదాత్తుఁడయిన ముత్తామాత్యుఁడుగూడ గోలకొండనబాబగు మహమ్మదల్లి పాదుషా యధికారముక్రిందఁ గొండవీటి సీమకు "అమీను"గా నియమింపఁ బడినవాఁడేకాని వేఱుకాదు. ఆతనికాలమునాఁటికి మహమ్మదీయప్రభుత్వము మహోన్నతదశలోనే యుండియున్నది.

వేమనకాలమును 1650 కంటె నింకను దర్వాతికిఁ దీసికొనివచ్చెడిచోనందులకుఁ గొన్ని బాధకములున్నవని శాస్త్రిగారు వ్రాసిరి. అవి వేమనపద్యములకు వ్రాతప్రతు లిప్పటికి రెండువందలయేండ్లు క్రిందటివి తంజావూరుసరస్వతీమహాలులోను మన దేశములోను నుండుటయఁట. ఈసంగతిని నేను గుర్తింపకపోలేదు. శ్రీశాస్త్రిగారు నేను నిర్ణయించినకాలములకు 60, 70సంవత్సరముల కంటె నెక్కువయంతరము లేదు. వేమన పదునేడవశతాబ్దపూర్వార్ధమున గుంటుపల్లిముత్తామాత్యుని యనంతరమనఁగా క్రీ. శ. 1650 ప్రాంతమున సిద్ధిపొందియుండునని శాస్త్రిగారు వ్రాయగా నాతఁడా ప్రాంతమున జనించి క్రీ. శ. 1720 ప్రాంతమున సిద్ధిపొందియుండునని నేను వ్రాసితిని. కావున బైవిషయములు నాయొనర్చిన కాలనిర్ణయము నంతఁగా బాధింపనేరవు. వేమనపద్యములు వ్రాసిన గ్రంథముగాక వేదమువలె వ్రాయని గ్రంథమనియు నాతఁడు తనకుఁదోఁచినభావముల నెప్పటికప్పుడు పక్షివలెఁ బాడుచుఁ బోవుచుండెననియు నా పూర్వవ్యాసములోఁ జెప్పియుంటిని. ఆపద్యములకు సమగ్రమయిన యేకలిఖితప్రతులు గానరావు. కొన్నిప్రతులు వేమనజీవితకాలమునందే యాతనిశిష్యులచే వ్రాయఁబడియుండును. ఆసంగతి శ్రీసుబ్బారావుగారుకూడ వ్రాసిరి. ప్రాచ్యలిఖితపుస్తకాలయమునను, తంజావూరునందునుగల ప్రాచీనప్రతులలో వేమనకాలనిర్ణయమున కుపకరించు పద్యములలో నున్నవేవియో లేనివేవియో పరీక్షించి సరిగ్నైనకాలనిర్ణయ మొనర్చుటకును, మొత్తముమీఁద వ్యాప్తిలోనున్న లిఖితముద్రితప్రతులనన్నిటిని సమగ్రముగ సమీక్షించి ప్రక్షిప్తములను శిష్యకృతములను సాధ్యమయినంతవఱకు విడదీసి సరియైన వేమనపద్యముల ప్రతిని దయారుచేయుటకును శ్రీవీరభద్రరావుగారు వ్రాసినట్లు భాషాసమాజములును, సాహిత్యపరిషత్తును త్వరలోఁ బూనికవహించుఁగావుత మని ప్రార్థించుచు విరమించుచున్నాను.

హనుమంతరాయ జాతీయపాఠశాల, గొడవర్రు



దత్తమండల కళాశాల హాస్టలు, అనంతపురము

రాయచోటి తాలూకాబోర్డు అధ్యక్షుని ఎన్నుకొనునపుడు తీసినఛాయాచిత్రము
అధ్యక్షులు పి. రామభద్రయ్యగారు



కీ. శే. పి. దొరస్వామినాయుడు గారు

నీలగిరిపత్రికా కార్యనిర్వాహకులు



శ్రీయుత ప. నంజుండప్పగారు
హిందూపురము

సారంగధర చరిత్రము

నిడమర్తి సత్యనారాయణమూర్తి గారు, బి. ఏ. [సారస్వత సమాజము]

సారంగధర చరిత్రమును వ్రాసినది చేమకూర వేంకటపతి. ఇతడు తంజాపురీవల్లభుడగు రఘునాధరాజు కొలువులోనివాడు. రఘునాధరాజు 1630 వ ప్రాంతమువాడు; అనగాఆంధ్రభోజుని యనంతర మొక శతాబ్దము వాడనుట. కృష్ణరాయనికాలమున విజయోల్లాసిని యగు తెనుగుభూమియును, క్రొత్తరీతు లలవరుచుకొనుచున్న తెలుగు కళలును, తల్లికోట యుద్ధానంతరము స్వతంత్ర జీవనమును నిర్జీవములయ్యెను. అస్వాతంత్ర్యముతోపాటు ఆంధ్రులకు భావదారిద్ర్యముకూడ హెచ్చినది. కళలు అనుకరణములై అందుచేత ప్రతిభావిహీనము లాయెను. ఆతరుణముననే వేంకటపతి తన గ్రంథములను రచించెను.

మానవుని భావములు కాలము ననుసరించి మారును. సమకాలికుల భావములు కవిదిక్చక్రమును విశాలముగనో, సంకుచితముగనో యొనర్చును. ప్రపంచమునందలి ప్రతిసారస్వతమును పై వాక్యములను ధ్రువపరుచుచున్నది. ఆంగ్లేయుడగు థామసుగ్రే అట్టివాడు. అతడు మేధావి, మంచికవి. కాని యతనిరచనలు బహుస్వల్పము. గ్రే కాలమున జాతీయజీవనోత్తేజములగు కార్యములుగాని, భావములుగాని దేశమునందు తీవరించి యుండలేదు. షేక్స్పియరు, మిల్టనుల కాలము వేరు. ఎలిజబెత్తు కాలమున నింగ్లాండు తన సామ్రాజ్యపక్షములను సాచి యెగుర నారంభించి జయపరంపరలను బడయుచుండెను. మిల్టను తన దేశమునందుగలిగిన యంతఃకలహములందు బాల్గొని దేశసేవచేసెను. ఆదీక్షాదక్షతలనే తన కవితయందు కూడజూపి యమృతత్వమును బడసెను. ఆదృష్టితో జూచినచో వేంకటపతికాలము సరసకవితా ప్రచారమున కనువైనటులు గాన్పింపదు. తెనుగువారు గర్వపడగల సామ్రాజ్యముగాని యోధుడుగాని యాకాలమున సున్న. దేశము విలాసలాలసులైన చిన్నచిన్న రాజుల వశమైనది. రాజాశ్రయమే నాటికవులకు ముఖ్యజీవనాధారమైయుండుటచే వారు ప్రభువుల చిత్తవృత్తికనువుగ పచ్చిశృంగారమునకు దమ కావ్యములం దగ్రస్థానము నీయవలసియుండెను. అట్టి సంప్రదాయములకు శిరసొగ్గి కావ్యరచనచేసినవారిలో వేంకటపతి యొకడు.

ఇట్టి కవుల కావ్యములను విమర్శించునపుడు వారికాలమునందలి యభిరుచులనుగూడ గణింపవలెనని కొందరి యభిప్రాయము. ఆదర్శప్రాయమగు కవిత్వమెద్దియని మనము ప్రశ్నించుకొని వెదకుచో నిట్టి మోమోటమునకు దావుండదు. విమర్శన మూడువిధములుగా విడదీయవచ్చును.

I. చరిత్రాత్మకము (Historical Estimate).

II స్వకీయాభిప్రాయము (Personal Estimate).

III సత్యవిమర్శన (Real Estimate).

మొదటిదాని ననుసరించి విమర్శించుట యన సమకాలమునందుగల యాదర్శముల నెరింగి సమకాలికులతో బోల్చి కవి బాగోగులను లెక్కించుటయే. ఇది సరియగు మార్గముగాదు. కారణము తెల్లము. ఒక్కొక కాలమందుకవి బిరుదమున కర్హులగువా రుండనేయుండరు. అయిన నారసవిహీనులందు ఎవడోయొకడు మిన్నయగుట తటస్థింపక తప్పదు. అప్పు డట్టివాడే ఘనుడగును. మన సారస్వతమునందలిప్రబంధయుగమే దీనికి తార్కాణము. పింగళి 'సూరనార్యుని యనంతరము కవిశబ్దమునకు నిరాఘాటముగా నర్హుడగునట్టివాడు లేడు. అయినను తరువాతివారిలో కూచిమంచి తిమ్మకవి మొదలగువా రుత్తములుగా పలుకబడుచున్నారు.

రెండవ విషయము విమర్శకుని రుచి ననుసరించునట్టిది. విమర్శకు డొకగ్రంథము చదువుచున్నపుడది యతనికి నచ్చవచ్చును. అంతమాత్రముచే నది యుత్తమగ్రంథమని మనముగాని యతడుగాని తలపరాదు. ఒక్కొక్కప్పుడు మనరుచి సరిగా నుండక పోవచ్చును. ఆ గ్రంథము చదువరికి సమకాలపుకవి దగుచో నిట్టి పొరపాటు సర్వసాధారణముగా జరుగును. జర్మను సారస్వతమును నిష్పాక్షికముగా విమర్శించియెన్నికగాంచిన 'గటీ' యంతవాడు తనకు సమకాలికుడును, ఆంగ్లకవియునగు బైరను షేక్స్పియరుతో సమానుడని ప్రశంసించెను. 'బైరను' గొప్పవాడే. కాని మహాకవియగు షేక్స్పియరుతో తుల్యుడుకాడని యిపు డందరు నొప్పుకొనిరి. ఇట్టి యుదాహరణ లెన్నేని కలవు. మనుచరిత్ర, పారిజాతాపహరణము లిందుకు తార్కాణము. కృష్ణరాయడు పెద్దనార్యుని, అతడు రచించిన మనుచరిత్రము, నెక్కువగ ప్రశంసించిన ట్లగపడును. పారిజాతాపహరణము నెడ నంత మహాభిమానము కానరాదు. కాని ఆరుచి యిపుడు తారుమారైనది. పారిజాతాపహరణము మనుచరిత్రకంటె యుత్తమకావ్య మని చదువరుల యూహ.

మూడవవిధానమగు సత్యవిమర్శనమే యుత్తమమైనది. కవితాసామ్రాజ్యమున మూర్ధాభిషిక్తులై నిరంకుశప్రతాపముతో శాసించుచున్న తిక్కనాదుల ప్రశస్తకవిత్వము నాదర్శమునం దుంచుకొని

యితరకవులను విమర్శించుచో వారిహెచ్చుతగ్గులును, స్థానమును మనకు పూర్తిగ గోచరము కాగలదు. అట్టిరీతిని విమర్శించుచో కాలము యొక్కగాని సమకాలికులయొక్కగాని ప్రాబల్యము లెక్కకు రాదు. అట్టిది రాకూడదు కూడ. వెంకటపతికాలపు రుచులను రీతులను నేటి రుచులతోను రీతులతోను పోల్చి మంచిచెడ్డలు చెప్పుట మంచిదికా దందురు కొందరు. కానిండు; వెంకటపతికాలపువారి ఆచారములను మనము నేడు హర్షింతుమా? అటులే ఆకావ్యరీతులు మనమెచ్చికోలున కర్హములా? అయినను కాకున్నను తెనుగుసారస్వతమును మథింప నెంచు విద్యారంభునకు ఉత్తమ, మధ్యమ, అధమరీతు లొకరు చెప్పక తెలియునా? తెలియకున్న అతనిరుచి సరియగున ట్లుండునా? కనుక బుధులు కాలముతో సంబంధము నిరసించి కావ్యముగాని కవిగాని మానవజాతి కొసంగిన విజ్ఞానానందములనుబట్టి వానివిలువ నిర్ణయింతురు

ప్రబంధకవులలో వేంకటపతికి మంచిపే రున్నది. ఇతని సారంగధరకంటె విజయవిలాసమును తెనుగువా రెక్కువగా మెత్తురు. కారణ మాగ్రంథమున శృంగారము చిప్పిలుటయే. ఎంతవ్రాసినను ముద్దుపళనిని మించలేకపోయెను. విద్యార్థికున కుండవలసిన మొదటి గుణము చిత్తవృత్తినిరోధము. పండితపామరులకున్న భేద మిదియే. పామరుడు తన హాసోల్లాసాదులను మరుగుపరచలేడు.
ద్రౌపది వచించినటులు,

‘............మాటలు చిత్తమునందు నిల్ప కే
కారులు ప్రేలెదర్ విను(డుకర్జమునెగ్గును గాన.........’

పండితుడో అట్టివాడు కాడు. కాని మనకవి పండితు లారీతిని వదలిరి. స్త్రీవిషయమున వీరు చెరదప్పిన సింగములవలె వ్యవహరించిరి. అసమానమగు తమ యూహానంతను ఆమె రహస్యావయవాన్వేషణమున వ్యయపరచిరి. పరమపతివ్రతలగు సీతాదులు కానిండు; కేవలము వెలయాండ్రగు వరూధినీ కలభాషిణులు కానిండు. మనకుమాత్రము వారిదేహమునందు నూదిమొన మోపగలయంతనట్టును దాగియుండలేదు. చూడుడు: సారంగధరచరిత్రమును, విజయవిలాసమును; గయ్యాళియగు చిత్రాంగియు, పతివ్రతలగు ఉలూచీ సుభద్రలు నెటులుండిరో? కవి కంటికి వారు వివస్త్రలుకారా? కవికాలమున నది యనింద్యమేయగు(గాక, మనము దానికీయకొందుమా?

“ఉ. శయ్యకు దార్ప(గా(దురుముజారె నదంతట(జక్కదిద్ద(బో(
బయ్యెదజారె నయ్యదరిపాటున గ్రక్కన నీవిజారె రా
జయ్యెడ నవ్విలాసిని యొయారము చూచి కవుంగలించె, నా
నెయ్యెడ మేలె చూతురు గ్రహింపరు జాణలు జారపాటులన్.
క. పాటలబింబాధర కసి
గాటుల కోపదని పలు(వగల(దెలుపంగా
నేటికి నెఱింగి నడుపుము
మీటినవిచ్చుచనునోయి మీచేతి దీ(కన్."

అని విజయునితో నటగల ముత్తైదువలు పల్కుదురు

ఇట్టివర్ణనలు శృంగారము కానేరవు. కావ్యమునకుఉత్తమత్వము నీయజాలవు. ఇట్టి సందర్భములు హేయములగుటలో నాశ్చర్యముండదు. వేంకటపతి గ్రంథములందుగల శృగారరసమును — ఆదిశృంగారమేయగుచో తీసివేసిన మిగులునది నీరసముమాత్రమే. స్త్రీపురుషుల అంగవర్ణనము మాటచమత్కారము మాత్రమే యాతని దృష్టిపథమునని చిన ముఖ్యలక్షణము కథా గమనము, సరళి, పాత్రపోషణము నితనియందు చాలతక్కువగ నున్నవి. ఇతని కావ్యమగు సారంగధరను విమర్శించినచో పైయంశము తెల్లము కాగలదు.

ఇందలి కథ సుప్రసిద్ధము. మాళవదేశాధీశుడగు రాజనరేంద్రునకు రత్నాంగియను కులసతియు,చిత్రాంగియను వెలసతియు నెలజవ్వనలిరువురు నలరు. రాజరాజు సంతానములేనివాడై తపముచేసి శంభువరమున సారంగధరుని(గాంచెను. సారంగధరుని జన్మమునకు పూర్వమే రాజరాజు చిత్రాంగిని మోహించెను. అప్పటి కామెయెలజవ్వని. కనుక నామె యప్పటికిరువదివత్సరముల ప్రాయమున నుండవలెను. సారంగధరునికన్న నామె యిరువది వత్సరములైనను పెద్దదైయుండవలెను. సారంగధరుడు శిక్షితుడగు కాలమునకు యౌవనుడై, వివాహితుడై యౌవరాజ్యాభిషిక్తుడై యుండెను. అనగా అతని కప్పటికి కనీసము వింశతి వత్సరములుండి యుండవలెను. కావున చిత్రాంగి ఆసమయమునకు నలువది వత్సరముల వయసున నుండి యుండును. అంతపడుచు భామిని సారంగధరుని ప్రేమించుట యెంతహాస్యాస్పదము? అదియునుగాక ఆయెల జవ్వనినిజూచి యారాజంత మురిసిపోయి కేళ్ళొక్కిచ్చి విధేయుడగుట? ప్రతీతి ననుసరించి వేంకట కవి యామెవయసును సారంగుని వయసును దాదాపు సమముగా వర్ణించినచో రసవంతమై యుండును.

కథాగమనమున విషయమునకు దగు ప్రాముఖ్యమునిచ్చుట యందుగూడ నీతడసమర్థుడు. రాజుయొక్క సంతానచింతపదిపద్యముల లోను, శివపూజపంద్రెండుపద్యములలోను, మేటి ఇరువది పద్యములలోను వర్ణించి, సారంగధరుని ఆటమాత్రము టూకీగా తెల్పినాడు. కథయందు హృదయము గరగించు తావు రత్నాంగివిలాపమును, బంధితుడగు సారంగధరుని భావములును, రత్నాంగివిలాపము కొంతభాగము హృదయము కరచుచున్నది. కాని కొంతభాగము భాషాచమత్కారముతోనిండి ‘ఎల్లి’ కల్లయేడ్పువలె నున్నది. సారంగధరుని హృదంతర భావసమితి యెట్టిదో మనకు తెలియదు. కాని రాజరాజు విరహతాపావసరము కూడ చాలవరకు తక్కువయే. కాని శిల్పశాస్త్రము ప్రబంధమున కది యవసరమని చెప్పుచున్నది. కనుక శిల్ప...

చేతులు ఆకురాలినచెట్టునకు చిగురుపట్టువిధమున అంకురించి, ఎదిగి, దిట్టపడినవని కవి వ్రాసెను. కాలుచేతులు తెగినవెనుక రాకుమారుడు మరణించెనన్నచో కావ్యమునందలి కరుణరసము పరిపక్వమొంది జదువరుల హృదయమాలిన్యమును క్షాళితము చేసియుండును. కాని శాస్త్రము విచారాంత విషయము నిషిద్ధమనుటచే నాలంకారికుల ప్రీత్యర్థము కథను, సుఖాంతముగా మార్చి కవి రసమును శిల్పమును పాడు చేసినాడు.

కొన్నిచోటులందు వేంకటపతి యితరుల గ్రంథములందలిపద్యములకు సమాంతరములగు పద్యములను వ్రాసిన ట్లగపడును.

"సీ. కను మాయఁజని సీతఁ జెనకు కాకాసురుఁ
గనుమాయగా బాటికొనినచోటు
తలకెక్కువలపునాఁ దగులు శూర్పణఖ ము
క్కును జెవుల్ రాపాడు కొనినచోటు
సపరివేషంబైన చంద్రబింబము వోలె
గుడి వ్రాసి జానకి నిడిన చోటు
కుహనామృగనిశాటిగహనాధి దేవత
కసురక్తి బలి యిచ్చినట్టిచోటు
గీ. కనుఁగొని విభుండు రామలక్ష్మణులు ధర్మ
సాధువులు విష్ణుమూర్తులు సంచరించి
నార లీపుణ్యమగు నరణ్యానిఁ జూడఁ
గలిగెనని సంతసిలుచు నావలఁ జనంగ. (సారంగధర)

సీ. నిడుదపెన్నెరిగుంపు జడగట్ట సగరు ము
మ్మనుమండు తపముగైకొనినచోటు,
జరఠకచ్ఛపకులేశ్వరు వెన్నుగానరా
జగతికి మిన్నేరు దిగినచోటు
పుచ్చడీకతనంబు పోఁబెట్టి గిరికన్య
పతిఁగొల్వ నాయాసపడినచోటు
వలరాచరాజవాఁ డలికాక్షుకనువెచ్చ
గరఁగిన యలకనికరపుచోటు
గీ. తపసి యిల్లాండ్ర చెలువంబు తలఁచి తలఁచి
మున్ను ముచ్చిచ్చు విరాళి గొన్నచోటు
కనుపపులు వేల్పుఁబడవాలుఁ గన్నచోటు
హర్ష మునఁ జూచి ప్రవరాఖ్యుఁ డాత్మలోన." [మనుచరిత్రము]

సారంగధరయందలి చిత్రాంగీసారంగధరులు వచ్చురంగము మనుచరిత్ర రెండవయాశ్వాసమునందలి వరూధినీప్రవరులసీనులవంటిది. రెంటియందును నాయకుడు పరసతీవిముఖుడు. రెంటియందును నాయిక అగ్గలమైన తమిచే ప్రేరేచబడి పురుషుని బలవంతపెట్టును. ఇక్కడ వేంకటపతి పెద్దనార్యునిమించ యత్నించి సంపూర్ణముగ పరాజయము నొందెను. మనుచరిత్రమునందున్న కొలదిపాటి యౌచిత్యమునుకూడ చెరచి వెంకటపతి యీరంగమును బూర్తిగా రసవిహీనము చేసినాడు.

అక్కడక్కడ ఇతనివర్ణనలు కొన్ని బహురమ్యముగను సహజముగ నున్నవి. మింట నెగయుచున్న పారావతవిషయంబున నిట్లు వ్రాసెను:—

"సీ. కంటికి చేయోరగా నిల్పి కన్గొని
'యన్నన్న యెంతద'వ్వనెడువారు
వాపచేల ముసుంగు వైచి వేమరు నూచి
'హా కంటిఁ గంటినే' ననెడువారు
మెడలపై హస్తంబు లిడి తప్ప కీక్షించి
'యౌర మిక్కిలిపొడ' వనెడువారు
పల్లెంపునీటిలోపలి నీడఁ బరికించి
కనిపింప దేచాయ ననెడువారు
గొబ్బుగొబ్బున తలలెత్తి కొందఱందుఁ
జూడఁజూడంగ పాగలు వీడిపడిన
నవ్వినోదముఁ గని నవ్వినట్టివారు
నైరి యొడ్డిన యొడ్డనివారు మెరయ." (1 ఆశ్వా. 128)

ఇటులే,

"గీ. ఇనకరస్పర్శనంబున నింపుఁగాంచి
చిన్నిసారంగధరుఁడు భాసిల్లుకరణి
నినకరస్పర్శనంబున నింపుఁగాంచి
చిన్నిసారంగధరుఁడు భాసిల్లెనంత. (1 ఆశ్వా. 51)

ననివ్రాసి శాస్త్రజ్ఞానమును చూపుచున్నాడు.

పాత్రపోషణము

ఇందు ముఖ్యముగపాత్రలు నాలుగుమాత్రము కలవు. అందు రాజరాజొకడు. కవి పాత్రపోషణ చేయునపుడు పాత్రము యొక్క గుణగణమును తానుపయోగించు విశేషణములమూలమున గాక వారి కృత్యములవలనను, భావములవలనను, సంభాషణములవలనను దెలియజేయ యత్నించవలెను. అప్పుడుమాత్ర మాపాత్రలు సజీవములై మనతో మాట్లాడుచున్నట్లుండును. తిక్కనార్యుని ద్రౌపదియట్టిది. పోతరాజు కృష్ణుడు నట్టివాడ. కాని యితని రాజరాజు అవ్యక్తిత్వమునందు కొరవడి యున్నాడు.

రాజరాజు వయసుమీరినట్లు కాన్పించును, భాషించును, వ్యవహరించును. కాని అతనికి యెలజవ్వనముంబోలివోని భార్యలుంటచే మునలివాడు కాడేమోయని సందేహము గలుగుచున్నది. సంతానార్థియై యతడు రత్నాంగితో తపమాచరించుటచూడ నాపెపై నతనికి ప్రేమ మెండా, యనిపించును. కాని వనమునం దుండగా నాతనిమనస్సు చిత్రాంగిమీద వ్రాలెను. ఆపెమాటలు విశ్వసనీయములని తలచెను. కావున నాతనికి చిత్రాంగిపై ప్రేమ మెండనిపించును. ఏదినిజమో సరిగా తెలియదు. స్వపరపక్షపాతము లేకుండ ధర్మమును నెరవేర్చును.

కుమారుడు దోషి యని నమ్మి దారుణశిక్ష పాల్చేసి ఇంట కూర్చుండి వాపోవును.

సారంగధరుడు 'వరప్రసాదుడు', 'సద్గుణఖని', 'వివేకి', 'చక్కనిచుక్క', అను బహువిశేషణ సమన్వితుడు. పావురంబుకొరకు నెన్నడును వెళ్లియుండని తండ్రి వెలయాలి యింటికి నొంటరిగాబోవుట—పోయెబో, పినతల్లి దుష్ప్రవృత్తి పసిగట్టగనే తిరిగి రావలదా? అట్లుచేయక నామెకు వివేకము బోధింపజూచుట యవివేకము. 'నవ్యరేఖాసుమకాండ', 'సుకామినీహల్లక బాణ' యని సంబోధించి, తన యపరంజి మేడయందుగల, వినోదమార్గములు, విశేషములు హర్మ్యాలును' జూచి, 'మానికపుటోవరి'లో సొగసుల్నటింపగా గందము పక్కలాకులును గైకొని వేడ్కనొకింతసేపునీవందుల విశ్రమించిచనుమా చనుమానముతోడ' అని యన్నప్పుడైనను పోక, ఆగాయకపు జంత యాయన చెయివట్టి మేడపయికిం జన వెంటబోయెను. అక్కడ:

"ఉ. 'అల్లన గాధిరాజసుతుఁ డర్మిలి మేనక ముద్దొనర్ప రా
గిల్లి కుచంబులాన గమకించుట గంటివె రాకుమార?—'యా
నల్లన గాధిరాజసుతుఁ డర్మిలి మేనక ముద్దొనర్ప రా
గిల్లి కుచంబులాన గమకించుట బాల్యముగాదె మానినీ?

క. అనియటు లతడాకామిని
యనువాక్యము లెల్లవేఱె యర్థముగా నే
ర్పున విఱిచి మాటలాడుచు..........."

కాలము పుచ్చెను. తెలివితక్కువచేసి పైకివచ్చినవాడు తాపీగా యావిధముగా నీతులు గరపుచు నెఱతనము ప్రకటించుట 'నేర్పా?' వివేకమా? అతనిచేలము నచట విడుచుటకూడ హాస్యాస్పదమే. తరువాత అతనిపై చిత్రాంగి మోపిననేరము విషయమున మాటాడ వచ్చిన సేవకులతో 'నేను నిరపరాధిని; రాజును మరల నొకసారామెనే యడుగుమనుడు' అని యిచ్చిన జవాబుకూడ ఆతనివ్యక్తికి పుష్టినిచ్చి యుండలేదు. బాధపడు వేళనైన తండ్రిని దూరకుండుట, కరచరణములు తిరిగి మొలకలెత్తినవెనుక తలిదండ్రులను చూడవచ్చుట, రాజ్యమునెడల విముఖుడగుట నాతని యుత్తమగుణములను వేనోళ్ల చాటును.

'చిత్రాంగి భోగకుటిలశిరోజాతిలకము'. రాజరాజునకుంపుడుకత్తె.

పైన చెప్పినట్లు సారంగధరునకును చిత్రాంగికిని వయస్సునం దిరువదేండ్లు వ్యత్యాసమున్నది. అంత వృద్ధవనిత యాతనివరించుట, అది నిజమని రాజరాజు మొదలగువారు నమ్ముట చిత్రముగా నున్నది. చిత్రాంగి సారంగుని యెంతకాలమునుండియో కామించినది. సమయము చిక్కగనే తన మనోరథము నీడేర్చుకొన యత్నముచేసెను. సిగ్గులగ్గలను వీడి నటించినది. అతడు వశముకాకునికికి గినిసి యాతనిపై పగ దీర్చుకొన నెంచెను. ఆమె మోహోద్రేకము మిక్కిలి బలమైనది. ఆయుద్రేకము హతాశయై యున్న తరుణమున క్రోధముగా పరిణమించెను. ఆమె సారంగుని సమయింప సమకట్టెను. గోడపెట్టినట్టు లబద్ధములాడి లోకమును మోసగించెను. కాని భగవంతుని మోస మెట్లుచేయగలదు! ఆకాశవాణి యామె రహస్యమును వెలిపుచ్చెను. చివర కామె దుర్మరణము పాలయ్యెను.

రసము

రసరాజము లగు శృంగారకరుణము లిందలి ముఖ్యరసములు. చిత్రాంగి సారంగధరు లిద్దరునున్నపుడు కవిపోషించిన శృంగారము నీరసముగ నున్నది. ముఖ్యమగు కరుణరసముకూడ పుష్టి నొందలేదు. రత్నాంగి యొక్క శోకము, సారంగుని వేదన, రాజరాజు పరితాపము నెట్టివారిహృదయమునైనను గరచగల మహిమకలవి. కవికంతకన్న వీలగు విషయములు దొరుకు టరుదు. కాని వేంకటపతిశాస్త్రి వానియందు రసనిష్పత్తిని జూపలేకపోయెను. ఒకటిరెండుచోట్ల సరియగు పద్యములున్నను మిగిలినవన్నియు కూలికేడ్చెడి యరవవారి విచారమువలె నుండెను. పచ్చి శృంగారమును బోషించుట ఎరిగినంతబాగుగా యితరములగు విషయములను పోషించుట వేంకటపతి యెఱుగడు.

శైలి

ఇతనిశైలి మృదువైనది. భావదారిద్ర్యము హెచ్చు కొలదిని భాషాకాఠిన్యము హెచ్చుజొచ్చినది. ద్వ్యర్థికావ్యములు మెండైనవి. సంస్కృత సమాసముల ఆడంబరము హెచ్చినది. వేంకటకవి మాత్ర మీ లోపము లన్నింటికిని లొంగలేదు. ఇతనిమాటలు చిన్నవి. ఎక్కువగా అచ్చతెనుగు పదములే. అట్లగుట ఈతనిశైలి సులభగ్రాహ్యమై భావముపైగల చదువరులదృష్టి నరికట్టుటలేదు.

'మ. వలదమ్మా, యిటువంటి కానిపనియో! వామాక్షి; యీవెఱ్ఱి బు
ద్ధులు నీకేల ఘటిల్లెనమ్మ! తెగువన్ దుర్భాషలిట్లాడి యీ
కొల నాకేటికిఁ గట్టెదమ్మ! మఱి లోకుల్ విన్న నేమందు ర
మ్మ! లఘుత్వంబుగఁ జూతురమ్మ! తగదమ్మా! ధర్మమూహింపుమా!

చ. కఱకుఁదనంబుతోడఁ గసుగందని యాత్మఁ దలంపవైతి, వి
త్తెఱుగు వినం గలుక్క మనదే పగవారిమనంబు? వెన్క ముం
దఱలను బిడ్డపాప మమతం గని పెంచినదానవైనఁగా
యెఱుఁగుదు;గొడ్డురాలి కిల నెక్కడిమోహము లెంచి చూడఁగన్!

ద్వంద్వార్థ ప్రతిపాదకములగు మాట లుపయోగించుట యన్నను పద్యములు వ్రాయుటయన్నను నీతనికి ప్రీతిమెండు. కొన్నిచోటులందవి బాగుగానున్నను సాధారణముగా అనర్థకములుగా నున్నవి; చదువరి యొక్క భావ సంగ్రహణశక్తి నరికట్టుచున్నవి.

"ఆ. ఈసుబుద్ధి మాట లెంతలేయని పోరె
దీసుబుద్ధి నిడుఁజూమీ లతాంగి

నిలు, పరాకుమాని తలపోసి చూడుమ్మా
నిలుప రాకుమనుచు నలుగ నేల?”

పైపద్యమునందలి మాటలు చూచినచో పైయంశము తేట పడగలదు. కాని యితనియం దీశక్తి ప్రయత్నపూర్వకముగ వచ్చి నటులుండక అప్రయత్నజనితమైనట్లు కాన్పించును. కాని అడుగడుగునకు నీవెర్రి తలయెత్తుచుండుటచే చదువరుల శ్రద్ధ నడ్డగించుచు కావ్యమునందును గథయందును గల యభిలాషను పాడుచేయుచున్నది. ఈకొలదిపాటి కొఱతయున్నను శైలివిషయమున నితడు ప్రబంధకవులలో మిక్కిలి యున్నతస్థానము నాక్రమించుచున్నాడు.

ఇతడు తనకాలపువారి రుచుల ననుసరించి కావ్యరచన చేసెను. ఆంధ్రదేశమునందు ప్రతీతిగాంచిన కథనుగొని కొలదిమార్పులతో పద్యకావ్యముగా వ్రాసెను. ఆమార్పులు రసవంతములుకావు. తన పూర్వపు కవుల నందందనుకరింప జూచెను. కాని జయము గాంచజాలక పోయెను. పాత్రపోషణమును రసపోషణమును సంతృప్తికరములు కావు. సులభగ్రాహ్యమును, చురుకుగ నడవగలిగినట్టిదియు నగు నితని శైలి యితనికావ్యమున కొక క్రొత్తవిన్నాణము నద్దుచున్నది.

* * *

“కోకిలా, కూసికొను మింక గుబురులోన”

కాళ్ళూరు వెంకట నరసింగరావు గారు

విమల శైవలినీసైకతముల, లలిత
సలిలకణభారమందప్రచారవిహార
మాణమారుతాహ్వానసన్మానముదిత
మానసుడనయి శయినింప మేనువాల్చ
బూనుకొనుచుండ నమ్లానసూనమధుర
మహితమకరందరసపానమత్తభృంగ
గాన మానందమయమయి వీనులకును
విందుచేయుచు వినవచ్చె విస్ఫుటముగ,
త(త్)క్షణము నేను నావైపు వీక్షణముల
బరపి యరవిచ్చుకల్హారపంక్తినడుమ
తక్కుచును తారివచ్చు క్రొందరగకొదమ
పూవు రేకుల నంటగ బొంగి పొరలి
విఫలయయి బోరగిలబడి విరియుచుంట
గాంచుచుండగనే చంద్రకళ యొకండు
మెల్లనను నొక్కపత్త్రాన మెరసిపడియె.
ఆమృదులభవ్యసంస్పర్శనాంతరమున
ఆమనోహరసమ్మేళనాంతరమున
ఎట్టిసందేశముండెనో ఎవరికెరుక?

... ...

నవనవోన్మేషశుభయౌవనాంగియైన
ముగ్ధ తొలిప్రేమ ముద్దులు మురియువేళ
లేగులాబీతళుకుల నొలికెడు గండ
ఫలకముల మొలకలెత్తు సిగ్గులసుకాంతి;
నిర్మలారోగ్యసుషమా ప్రణీతరుచిర
విలసనములను జెలువొందు తలిరుబోడి
చిరవిరహభారదుఃఖవిశేషవిషమ
కాలవిరమ సంప్రాపితోద్వేలసౌఖ్య
భాజనప్రియ పరిరంభ పారవశ్య
మందు జొక్కెడు వేళ ముఖాంబుజమున
ముప్పిరిగొనెడి యకృతకామోదకాంతి;
తరుణుడగు ప్రాణనాయకు మరులుగొలుపు
ఉరమునను శిరమును జేర్చి యుస్సు రనుచు

శయ్యపయి నోరపయ్యంట సరుదుకొనకె,
హాయలుమెయి విశ్రమించి సంశయము లేక,
కలను రాతిరి నెయ్యంపు టలుకయందు
గట్టిబింకము జూపిన కారణమున,
నాథు బరుషోక్తులాడి యన్యాయమంచు
వాడిజంకెన బ్రహరించి, ప్రౌఢవరపు
భావగర్భిత దృక్పరంపరలదోలకు
తీయనౌమోహపుందేనె తేటకాంతి,
గడుసుదనమున మగడు చొక్కంపుమోవి
గొరికి కసిదీర, రివ్వున నరుగ దవ్వు,
కలిసికొనలేక గాటంపు టలిక నాగి
అలసతను నవ్వు కొమరాలియధరసీమ
రవులుకొని యుడికెడుననురక్తికాంతి;
ఇన్నికాంతుల నీనుచునున్నయొక్క
కాంతియుదయించి తనయందు గ్రమ్ముకొనగ
వర్ణనాతీత లావణ్యవైభవాభి
రామయయి, కల్వ నిజదళసీమలందు
జాలువారెడు రుచులలో నోలలాడె.

...   .

కలసి సహవాసమొనరించు జలతరంగ
మాళ లడుగంట రూపరి యణగిపోయె;
ఎచ్చటనో యుండి వేళకు వచ్చుకిరణ
మధుపమాహ్లాదదాయకమై సుఖించె;
చంద్రికకు పూవునకు గలసరసమేమొ?
తరగకును ననకును గల్గు విరస మేమొ?
ఎంత యబ్బురమని మానసాంతరమున
ప్రకృతిచిత్రంబులును దలచుకొనుచుండ,
మెత్తనగు నేటితిన్నెలమీద సద్దు
సేయకనువచ్చి యెవ్వరో స్నిగ్ధములగు
హస్తతలములచే నానయనయుగంబు
తడబడుచు మూసి చదికిలబడిరి వెనుక.

...   .

తమ్మికళికలవంటినిద్దంపువ్రేళ్లు
కనుల స్పృశియించి నంతనే తనువు పులక
రించుటయు హృదయము పల్లవించుటయును
అనుభవైకగోచరసౌఖ్య మంతలో జ
నించి వ్యాపించుచు నతిశయించుటయును
"తెలిసినదిలే"యటంచు నేచిలుక కేలు
దోయి విడదీసి యనుపమసోయగంబు
హాయి వెదజల్ల నాశ్రుతిపేయముగను
పిలచి ప్రేయసి నాదుముంగలకు వచ్చి
కమ్మ చిరునవ్వు వెన్నెలకాన్కవచ్చె
ప్రేమరూపము వహియించెనేమొ యనగ
ముందునిలిచినప్రియురాలి మూర్తిజూచి
అందమెల్లను మెయిదాల్చె ననగనొప్పు
ప్రకృతిసౌందర్యమెల్ల తప్పకయ చూచి.
శాంతి మూర్తీభవించె నీసరణి ననగ
నిర్జనములైన సీమ లన్నియును జూచి,
కోర్కె లిగురొత్త, తమితీవ కొనలు సాప
పరవశమునొందు నానోట బయలువెడలి
అప్రయత్నంబుగానె వాక్యములు కొన్ని
కదలి మెల్లగా గాలిలో గలసిపోయె
"ఇంత సేపును బంతాన గొంతుకెత్తి
తీవరించి వదరితి వెంతేగెరలితి
కోకిలా! కూసికొను మింక గుబురులోన"

నందూరి బాపయమంత్రి - విఘ్నేశ్వర చరిత్రము

విద్వాన్ దేవరకొండ రామజోగిశాస్త్రి గారు

ఈమధ్య వినాయకచతుర్థికిఁ బుస్తకములు వెదకుటలో నందూరిబాపయమంత్రివిరచిత మగు విఘ్నేశ్వరచరిత్రము తాళపత్రప్రతి యొకటి దొరకెను. ఇది ముద్రితముకానట్లు తోఁచుచున్నది. గణేశాభ్యుదయము, గణనాథాభ్యుదయము మున్నగు నామములతో విఘ్నేశ్వరచరిత్రములు నవీనములు ముద్రితములై కానవచ్చుచున్నవి గాని యీపేరితోఁ గల యీకవిరచితమైనది ముద్రితమయ్యెనో లేదో తెలియదు. దీనిపూర్వవృత్తమును దెలిసిన పాఠకమహాశయులు గాని యాంధ్రభాషాభిమానులు గాని నిజస్థితి నెఱిఁగింతురుగాక యని కోరుచున్నాఁడను. శ్రీకందుకూరి వీరేశలింగముపంతులుగారియాంధ్రకవులచరిత్రము మూఁడవభాగమునందలి నవీనకవులలో నీకవిజీవితమును నీగ్రంథవిషయమును గానరాదు. కాని పీఠికాపురమున వెలయుచున్నట్టియు కీ. శే చెలికాని లచ్చారాయప్రభువర్యునిచే సంస్థాపితమైనట్టియు నైన యాంధ్రపరిశోధకమండలిలో నీయంశము తేలునేమో తెలియదు. అయినను నీగ్రంథము ప్రాచీనప్రబంధఫక్కిని దనరారుచు ద్రాక్షాపాకలలితంబై చదువరులకు మనోరంజకముగా నుండియుండుటంజేసి పాఠకలోకమునకుఁ బరిచయముచేయ నెంచినందులకు మన్నింపఁగోరుచున్నాఁడ.

ఇందు రెండాశ్వాసములుమాత్రము గలవు. ప్రథమాశ్వాసమున గజాసురవధ, పరమేశ్వరగణేశ్వరుల పోరాటము, గణేశశిరశ్ఛేదము, పార్వతీకోపము, గజాసురునిశిరమతికి గణేశుని బ్రదికించి దేవతలు వరమిచ్చి చనుట. విఘ్నేశ్వరచతుర్థిని చంద్రశాపము, దేవతలు పరమేశ్వరుని ప్రార్థించిశాపావధినిదగ్గించుట, శ్రీకృష్ణావతారము, కంసాదిదుష్టరాక్షసవధ, రుక్మిణీకల్యాణము, మున్నగు కథాంశములు గలవు. ద్వితీయాశ్వాసమున శ్రీకృష్ణునకు నింద సంభవించుట, జాంబవంతుని జయించి శమంతకమణి సంపాదించి నిందతొలఁగించుకొనుట. సాత్రాజితీకృష్ణుల వివాహము, ఫలశ్రుతి, మున్నగు నంశములు గలవు.

ఇందుఁ బ్రబంధరీతు లనందగు స్వప్నవృత్తాంతము, షష్ఠ్యంతములు, పురవర్ణనము, సూర్యాస్తమయాదివర్ణనము, సంగ్రామవర్ణనము మున్నుగాఁగల వర్ణనములు పెక్కులు గానవచ్చుచున్నవి. ఈతనిగ్రంథపఠనమువలన నీకవి యుభయభాషాపాండిత్యము గలవాఁడనియును నీతనికిఁ జతుర్విధకవిత్వమును ధారాళముగఁ జెప్పఁగలుగు సామర్థ్యము కలదనియును నొప్పుకొనక తప్పదు. ఆశ్వాసాంతమునను స్తుతులలోను నీతఁడు గర్భకవిత్వమును బంధకవిత్వమును జొనిపియున్నాఁడు. ఇందుఁ గొన్నిపద్యములు సంస్కృతపద భూయిష్ఠంబులుగను, గొన్ని యుభయభాషాపదభూయిష్ఠంబులుగను గానవచ్చును. ఈవిషయము శైలిపద్యములు చదువునపుడు తార్కాణము కావచ్చును. రుక్మిణీపరిణయకథ మాత్రమిందు విపులముగాను, నప్రస్తుతముగాను వర్ణింపఁబడెను.

ఇట్టియుత్కృష్టగ్రంథ మాంధ్రలోకమున కర్పించి ధన్యుఁడై కీర్తిఁగాంచిన మననందూరిబాపయమంత్రియను కవివరేణ్యుడు ఏమండలమున జనించెనో ఏకాలపువాఁడో యనుసంగతి పోల్చుకొనుట కష్టసాధ్యముగానున్నది. కృతిపతి యేమహారాజో యైనచో నాతనిఁబట్టి కొంతవఱకుఁ గాలనిర్ణయమును స్థలనిర్ణయమును జేయవచ్చును గాని యీగ్రంథము వెంటూరుసోమనాథస్వామికిఁ గృతియిచ్చుటచే నదియును గోచరముకాకున్నది. ఈవెంటూరు పూర్వకాలమునను బ్రస్తుతకాల

మునను నెయ్యదియో, యేమండలమున నున్నదియో విమర్శకాగ్రగణ్యులును, జరిత్రకారులును నిర్ణయింప వలసియున్నది. ఈగ్రంథకర్తకు భగవంతుఁడు స్వప్నమున నగపడిచెప్పినపద్యాదులవలనఁ గవివంశాదులుమాత్రము తెలియుచున్నవి.

సీ. నీతాతతండ్రి లోకాతీతవిశదవి
        ఖ్యాతయశస్కుఁడు కామరాజు
నీతాత భూసుర నివహబంధువ్రాత
        పరిపోషణుండు బాపప్రధాని
నీతండ్రి సేతుకాశీతలమధ్యభూ
        విభుసభాపూజ్యుండు వేంకమంత్రి
నీతల్లి భువనర్ణితదానధర్మప్ర
        పూతసద్గుణాలంబ బుచ్చమాంబ
గీ. నీవనేకభవార్జిత నిశ్చలాస్మ
దీయపదభక్తిసంజాత దివ్యసుకృత
వాసనావాసితుఁడవు శ్రీవత్సగోత్ర
పావనుఁడ వెన్న నందూరిబాపమంత్రి.

ఈతఁడు శ్రీవత్సగోత్రజుఁడు. ఈతని ప్రపితామహుడు కామరాజు; పితామహుఁడు బాపయమంత్రి; తండ్రి వెంకమంత్రి; తల్లి బుచ్చమాంబ. పైపద్యమువలన నితఁడు భక్తాగ్రగణ్యుఁడనియు నిశ్చయమగుచున్నది; కాని యితర గ్రంథము లేవియు రచించినట్లు తెలియలేదు. ఆశ్వాసాంతగద్యలలో "ఇతి శ్రీదక్షిణామూర్తివరప్రసాదలబ్ధకవితాధురీణ నందూరి పాపయనామధేయ ప్రణీతంబైన సకలజనమనోరంజనంబగు విఘ్నేశ్వరచరిత్రమున" అని వ్రాసికొనియుండుటచేత శ్రీమేధాదక్షిణామూర్తి పరబ్రహ్మోపాసకుఁడని చెప్పవచ్చును. గ్రంథాదిని గురు స్తుతిచేయునపుడు:

మ. పరమామ్నాయవిశారదుల్ మదమహా ప్రత్యర్థిదోవజ్ఞసిం
ధురపంచాననుఁ బంచవక్త్రపద పాథోజాతసేవాధురం
ధరుశాస్త్రవ్రజపారగుల్ బుచిదారజ్ఞున్ గుణాంభోనిధిన్
గురునిన్ శ్రీయడవిల్లి లక్ష్మాసమాఖ్యున్ గొల్తు వాక్సిద్ధికిన్.

అని వర్ణించియుండుటచేత నీతనివిద్యోపదేశగురువు యడవిల్లి లక్ష్మణసూరి యని తేలుచున్నది. ఇంతియకాక యితఁడు గ్రంథాదిని దనవంశములోని పెద్దలను గొందఱి వర్ణించియున్నాఁడు.

మ. చిరభక్తి న్నుతిసేతు సేతుమిహికాజీమూతపూర్వాస్తభూ
ధరమధ్యక్షితిదేవ మాగధకవీంద్ర ప్రస్తుతోదారు సం
డురి కామేశ్వరదీక్షితున్ సుకృతకర్మోపేతు దుర్మంత్రిసం
హరు భూపాలకపూజ్యు. మత్పితృపితృవ్యాతోత్మస్నేహుం ధీనిధిన్.
మ. అసమానోజ్జ్వలధీయుతున్ గణిశవిన్యాతిత్త్వవేమ్యున్ లసత్
ప్రసవాస్త్రోపమసుందరాంగుని జగత్ప్రఖ్యాతచారిత్రుసన్
రసికాగ్రేసరు దామరాజుకులపారావారశుభ్రాంశుప్రా
ణసమానాప్తు సగోత్రవేంకటప్రధానగ్రామణిన్ గొల్చెదన్.

గృహనామమువలన నీతఁడు నియోగిశాఖకుఁ జెందినవాఁడని నిశ్చయము. విఘ్నేశ్వరచరిత్రములోని యాయాభాగములనుండి రసవంతములగు పద్యములఁ గొన్నింటి నుదాహరించి యీగ్రంథకర్తకు సంబంధించిన నూతనవిషయములు త్వరలోఁ బ్రకటితమగుఁగాకయని వేఁడుచు వ్యాసము ముగించుచున్నాఁడను.

శైలిపద్యములు :

ఉ. వేదవచోనినాద పరివిద్ధధరాగగనాంతరంబు సు
స్వాదుఫలప్రసూనవిలసన్నగ మధ్వరహోమధూమ సం
ఛాదితదిక్తటాంతరవిశాలము పుణ్యనదీతటంబునై
ప్రోదిఁ దనర్చు సర్వమునిపూజ్యము నైమిశకాననం బగున్.
శా. ప్రాసాదాగ్ర విహారముగ్ధసతులా ప్రాంతంబుల న్నేగుతా
రాసంతానము రాత్రిఁ గాంచి యవిహారవ్రాతమానంబుఁ దా
రాసం బట్టుఁడలంచి హస్తములు డాయం జూచి దృక్పాణి ధా
రాసక్తిం గురువిందపూసలని బాయం ద్రోతు రాప్రోలలన్.
ఉ. నాలవజాతి యాపురమునన్ ఘటియింపఁగఁజేయు సర్వథా
న్యాళి విహాయసస్పృశములై తగురాసులువోయ ధాతురిం
ఛోళిలసన్నవాద్రులని శూరత శక్రుఁడు తత్పతత్రని
ర్యూత్తలన మాచరింతునని పూని కనుంగొని విస్మితాత్ముఁడై.
సీ. పాకశాసనవధూ ప్రాకార శిఖరసం
        కలితహాటకరత్న కలశమనఁగ
యామినీసతికంఠసీమ నెంతేనియు
        శోభిల్లు మంగళసూత్రమనఁగ
ప్రాగ్వధూలోచన ఫాలభాగంబున
        దీపించు కాశ్మీరతిలకమనఁగ
కమలజాండవ్యాప్త ఘనతమోవిహృతికై
        దేవత లుంచిన దీపమనఁగ
గీ. తామరలు గ్రుంగఁ గైరవతతి చెలంగ
జలధు లుప్పొంగఁ జీకట్లు గడలుకొనఁగ
జగము లలరంగ జక్కవజతవిడంగ
సోముఁ డుదయించె సత్కళాధాముఁ డగుచు.
ఉ. ఈశతనంబు కంఠమున నింపుగఁదాల్చి ప్రసేనుఁ డుగ్రకాం
తారమునం జరింపఁగ మదగ్రత నాతనిఁ ద్రుంచి నేబలా
త్కారముచేత మానికముఁ గైకొనినాఁడనటంచు బావమరుల్
దూరుచునున్న నిందపడఁ ద్రోచికొనం జనుదెంచి తెంచుమా,"



మ॥ం చిరంజీవి దాసుగారు,బుట్టిమటం,పాలకొండ,విశాఖపట్నజిల్లా

నూకల సుబ్బయ్యగారు,బ్రహ్మోత్తమ విద్యాదాన
సభాధ్యక్షులు, పుల్లంపేట

శ్రీసుబ్రహ్మణ్యభజన సభాద్వైతపాఠశాల, విజయనగరము

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము

శ్రీయుత చిరుమామిళ్ల లక్ష్మీనారాయణప్రసాదుగారు, బి.ఏ., డిస్ట్రిక్టుకలెక్టరు


శ్రీయుత తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రిగారు, సాహితీసమితి సభాపతి


వెల్లంకి అక్కయ్యగారు, బి.యస్.సి. (ఎలెక్ట్రికు యింజనీయరింగు-డండి)


పర్వతనేని శివలింగయ్యగారు, బి.యస్.సి. (యింజనీయరింగు-డండి)

శివరాత్రిమాహాత్మ్యము

విద్వాన్ కట్టి సాంబమూర్తి శాస్త్రి గారు

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యాలయమున నేనుద్యోగిగా నున్న సమయమున శ్రీనాథకవిసార్వభౌమునిచే రచింపఁబడిన శివరాత్రిమహాత్మ్యము దొలుతఁ బత్రికలోఁ బ్రకటింపఁబడెను. పిదప 1928 వ వత్సరమునఁ బరిషత్తువారు దానిని బుస్తకరూపమున వెలయించుచు నాదినుండియు నాగ్రంథము నేకశిథిలాతిశిథిల మాతృకతో నధికపరిచయముగల నన్ను "సంస్కరణము లేమేని తోఁచినఁ జేయుమనియు, దానికిఁ జిన్నపీఠిక నొకదానిని వ్రాయుమనియుఁ" గోరిరి. పరిషత్తువారి యాజ్ఞ నన్యథాకరింపలేకయు నాకంటె నధికముగా నాగ్రంథమును శోధించిన యితరులు నాకుఁ దెలియకయు నేనట్లే యంగీకరించి పీఠిక వ్రాసియిచ్చితిని. ఆ గ్రంథమింకను దాళపత్రముల నుండి బయటఁబడకమున్నే దాని రచనాకాలాది విషయముల వివాదములు బయలుదేఱియుండుటచే నేనావివాదములఁ జక్కఁగఁ జర్చించుకొని నాకుఁ దోఁచిన సిద్ధాంతమును బ్రకటించితిని. ఇట్లుండ శ్రీబండారుతమ్మయ్యగారు శోధన యుగాదిసంచికలో "శివరాత్రిమాహాత్మ్య పీఠికా విమర్శన" మను నొకవ్యాసమును బ్రకటించిరి. ఆవిమర్శనమునందు యుక్తియుక్తములగు సూక్తిరత్నము లనేకములు గలవనుట వాస్తవమే కాని యవియన్నియుఁ గూడ వ్యక్త్యభిమాన దూషితములగుటచే నస్మత్సదృశుల నిశ్చయమును సడలింపఁజాలియుండలేదు. శ్రీతమ్మయ్యగారు "స్వవచనవ్యాఘాతము"లని నావ్రాసిన ప్రమాదములఁ గొన్నింటిని నిరూపించిరి. ఆవిషయమున వారికెంతయుఁ గృతజ్ఞుఁడను. వారుచూపిన ప్రమాణములనువిమర్శించి పాఠకులకుఁ దెలిపిన వారే తమకుఁ బోలిననిర్ణయము చేసికొందురు గాక!

ఈశానసంహిత

అవతారికాదులవలన "నీశివరాత్రిమాహాత్మ్యకథ ఈశాన(శంకర)సంహితనుండి గ్రహింపఁబడిన"దని తెలియుచున్నది. నే నీశానసంహితావిషయమున వ్రాసినప్రమాదము ప్రమాదమే. కాని దానివలనఁ దమ్మయ్యగారివాదమునకు ఫలము లేదనిమాత్రము మనవి చేయుచున్నాఁడ. ఈశానసంహితయే శంకరసంహిత. దానినుండియే యీకథ గ్రహింపఁబడినదాయని విచారింపవలసియున్నది. ఈశంకరసంహిత రెండు భాగములు. మొదటిది శివరహస్యమనియు, రెండవది శైవోత్తరమనియు వ్యవహరింపఁబడుచున్నవి. మొదటిదానియందు సంభవము మొదలగు, నేడు కాండములును రెండవదాన నుపవీతాదిగ బదునాలుగు కాండములును మొత్త మిరువదియొక్క అవాంతరభాగము లిందుఁ గలవు. నేను శ్రీదేవిడీ శైవగ్రంథకార్యాలయమున నీవిషయమై యెంతవెదకినను ఈకథకు మూలమగుగ్రంథ మెచ్చటను గానరాలేదు. శంకర సంహిత నెల్ల నామూలాగ్రముగా నించుమించుగాఁ జూచియుంటిని. ఈకథ మాత్ర మెందును గానరాలేదు. పైఁగా శివరహస్యమునందే వేఱొక "శివరాత్రిమహాత్మ్యద్యోతకమగుకథ యగపడినది. దానివలన నాయభిప్రాయమే మఱింత ధ్రువపడినది. నేనిప్పటికిని శివరాత్రిమహాత్మ్యమునకుమూలము కాశీఖండమందలి గుణనిధిచరితమును బాణునికాదంబరియుననిమాత్రమే నమ్మకముతో నున్నాఁడను. తమ్మయ్యగారుగాని వారింబోలు నితరులుగాని "దీనిమూలము శంకరసంహితలో నీరూపముననున్న" దని ప్రకటించువఱకును నానిర్ణయమున కేభంగమును రానేరదు. శ్రీతమ్మయ్యగారిదివఱకే యావిషయమును సప్రమాణముగా నిరూపింపవలసియుండిరి. అయినను వారట్లొనర్పక పొడియుక్తులతో హేతువాద మొనరించుటచే నయ్యది యాదరణీయము కాజాలదు. మహార్ణవోపమిత మగు స్కాందమ్మునం గథలనుబోలిన కథలే మఱలమఱల వర్ణింపఁబడు టబ్రముగాదనుటలో పసయేమియు గానరాదు. ఉన్నచో చూపుటయే కార్యము. అపుడు నాయూహ మార్చికొందును.

కృతిభర్త - శాంతయ

కృతిభర్తయగు శాంతయనుగూర్చిన నావాక్యములే ప్రస్తుతము తమ్మయగారి వ్యాసమునకు ప్రోత్సాహకములుగా నగపడుచున్నవి. ఆ కీర్తిశేషుని విషయమై యట్లువ్రాయనిచో బహుశః తమ్మయగారు నా పీఠికను సావధానముగ జదువనైనఁ జదువకుందురేమో? ఏదియెట్లున్నను నా నమ్మిన నిర్ణయమునుగదా నేను బ్రకటించియుంటిని. ఈ కృతిభర్తకును గృతికిని గలసంబంధమును విమర్శించుచోఁ జాలచిక్కులగపడుచున్నవి. శ్రీనాథుని మరణానంతరము ముమ్మడి శాంతయ శివరాత్రిమాహాత్మ్యము ప్రతిని సంగ్రహించి దానితోఁ దనకు సంబంధముఁ గల్పించికొన్నాఁడనునది నాయూహ. దానికి అవతారికాభాగము నాశ్వాసాద్యంత పద్యములును మిక్కిలి దోషభూయిష్ఠములై యుండుటయే యాధారములుగ గ్రహించితిని.

తమ్మయగారు అవతారికాభాగమునందుఁ గల దోషముల నెల్లదిద్ది యది శ్రీనాథవిరచితమే యని నిర్ణయించిరి. కాని యట్లుసంస్క

రించుటమాత్రము లోక మంగీకరింపదేమో యని నాయూహ. మనము సంస్కరించునపుడు కవ్యభిప్రాయమును బాగుగ గుర్తించి తదుద్దేశానుసారముగా సంస్కరింపవలయునుగాని మన యిచ్చవచ్చినరీతిని దిద్దుట సాహసము కాకపోదు. 'జరఠమేఘంబు' అనియుండ దానిని గాదంబర్యనుసారముగా 'జరఠ మేషంబు' అని సంస్కరింపగా శ్రీ గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారు దానియందే సంస్కర్తృ స్వైరం కుశ్యము గలదని సెలవిచ్చుచుండఁగా శ్రీ తమ్మయ్యగారి సంస్కరణముల నెవ రంగీకరింతురు ?

మాకాపాటి జ్ఞానము లేక విడిచినతప్పులుగా శ్రీతమ్మయ్యగారు భావించుట ప్రమాదమగును. పోనిండు తమ్మయగారిమార్పులే యంగీకరించినను ఫలమేమి ? అవతారికాభాగ మింకను శ్రీనాథుని రచనమునకుఁ దీసిపోఁతలోనే యున్నది. దానికొఱకై గ్రంథశైథిల్యమును, బరపూరణంబును, లేఖకప్రమాదములు నంగీకరింపవలసియున్నది. అట్లంగీకరించుట కాధారమో ఆశ్వాసాద్యంతపద్యములు శ్రీనాథుని యితర గ్రంథములరచనము ననుకరించుచున్నవను నూహయే. ఇందలి యాశ్వాసాద్యంతపద్యములును శ్రీనాథుని యితర గ్రంథములందలి పద్యములొక్కతీరుననే యున్నఁగదా యీ యూహ ప్రమాణమగుటకు? ఈ వాక్యము వ్రాయునపుడు శ్రీతమ్మయగారు తాము పొరబడియో లోకమును వంచింపనెంచియో చాలప్రమాదమును వ్రాసియున్నారు. నేను శ్రీనాథుని గ్రంథములగు కాశీఖండ, భీమఖండ, హరవిలాస, శృంగార నైషధముల బాగుగఁ జదివితిని. అందలి యాశ్వాసాద్యంత పద్యములకును శివరాత్రిమాహాత్మ్యమందలివానికిని బోలికగలదనుట ప్రమాదము. అతని యితరకృతులు నాలుగింటియందును నాశ్వాసాద్యంతపద్యములును, షష్ఠ్యంతపద్యములును గలిసి నూఱుంబాతికవఱకును గలవు. వానిలో నొకటిరెండు తప్పుపదములకుఁదక్క నన్నింటికి సులభముగ నర్థమగును. అన్వయకాఠిన్యము వానియం దెక్కడను లేనేలేదు. శివరాత్రి మహాత్మ్యమునందు నాలుగు షష్ఠ్యంతపద్యములును పదునాలుగాశ్వాసాద్యంతపద్యములును గలవు. దీనికి అర్థాన్వయవిచారము సేయ వలనుపడదు. గడబడగానుండుట కేవోపదము లమరియున్నవేకాని పరస్పరసంబంధము, అర్థౌచిత్యము మొదలగునవెల్ల వీనియందుఁ బూజ్యమే. శ్రీతమ్మయ్యగారు శైలియను పేరితో బద్యములనడకనుమాత్రము చూచి మోసపోయిరేకాని తా ముదాహరించిన రెండుపద్యములకైన నర్థవిచారము చేయరైరి. పదవిన్యాసము. పద్యములనడకయు మాత్రమే శైలి యన్నచో నట్టిశైలి ప్రతికవియు షష్ఠ్యంతములందును నాశ్వాసాద్యంతములందును గూర్చుచునే యుండును. దానింబట్టి కవులనిర్ణయించుట కెంతయు వలనుగాదు. ఏమో కొంతకల్పన నల్లివర్ణించుట వంశావతారాది వర్ణనముకంటెఁ గేవల విశేషణపదములనే కూర్పవలసిన యాశ్వాసాద్యంతపద్యములందుఁ బదములయాద్ధత్యము బాగుగాఁ గూర్పవలనుపడునుగదా? ఈవిశేషముదక్క నింకభేదమేమియు లేదని యీ గ్రంథమును బాగుగఁజదివినవారి కవగతము గాకపోదు. విస్తరభయముచే నిట నుదహరింపమానితిని గాన నభినివేశముగల పాఠకులు శ్రీనాథీయ కృతిరత్నపంచకము నారయఁదగును.

కృతిపతి కవినుద్దేశించి పలికిన సందర్భమునఁ బ్రథమ పురుష ప్రయోగము శ్రీనాథుని యితరకృతులకు భిన్నమై యవతారికాభాగము శ్రీనాథీయముగాదని చాటుచునేయున్నదిగదా? దానికి శ్రీతమ్మయ్యగా రేమిసమాధాన మూహింతురు. ఖిలగ్రంథపూరణమునం దింతయసందర్భముగూడఁ బ్రవేశించునా? కావున నప్రౌఢకవితాబంధము, అసారకల్పనలు, అలాక్షణిక ప్రయోగములు, ప్రథమపురుషప్రయోగము నిట్టి సుగుణరత్నవిశిష్టమయిన యవతారికాభాగము నాశ్వాసాద్యంత పద్యములతోఁగూడ శ్రీనాథీయము గాదనియే పాఠకులునిశ్చయింతురు గాక! నాపీఠికలో నాశ్వాసాద్యంతపద్యముల విషయము జాఱవిడువం బడినట్లెంచి శ్రీతమ్మయగారు దాని నాధారముగా గ్రహించి ఆ పద్యముల నుదాహరించిరే కాని అవతారికాశ్వాసాద్యంతపద్యము లొకకర్తృగాను, దక్కినకథాభాగమెల్ల నొకకర్తృగాను, నుండుట లోకప్రసిద్ధమను మాట మఱచియున్నారు. ఇప్పుడైన నేనాపద్యములం దడవలేదనుశంక విడుతురుగాక. ఖిలపూరణమగుటచే నవతారికాభాగమునం దప్పు లధికముగాఁ బడినవని శ్రీతమ్మయగారు వ్రాయుచున్నారుగదా? ఒక్క యవతారికాభాగముమాత్రమే. ఖిలమై మిగిలినభాగము గాకుండునా? అట్లు వాదించిన లోకముహర్షించునా? పరిషత్తులోనున్న తాటాకులప్రతి శిథిలాతిశిథిలమని నేను వ్రాసియేయున్నాను. అందు ముక్కలు విఱిగి యక్కరములు . కానరాని చోటులందు మేము చుక్కలు పెట్టియే యున్నాము. ఆగ్రంథపాతములు మొత్తము నాలుగాశ్వాసములందును గలవు. కథాభాగమందలి పాతములను శ్రీనాథుని యితరగ్రంథములయుఁ గాదంబరియొక్కయు సాహ్యమువలన బూరించి పూరించిన స్థలములకు గుర్తులుంచియే యున్నాము. అవతారికాభాగమందు గూడ నటనట మాపూరణము లున్నవానికిఁ గుండలీకరణము చేసియేయున్నాము. అవతారికాభాగముగాని కథాభాగముగాని యున్నదియున్నట్లే (గసడదవాదేశాదులు వినాగా) ముద్రించినాము. కావున నవతారికాభాగ మెల్ల నెవరో మహానీయుని కవిత్వమేకాని మా పైత్యముగాదని యెఱుంగుదురు గాక!

శ్రీతమ్మయ్యగారుగూడ నీవిషయము నంగీకరించియేయున్నారు. కాని యీగ్రంథము శ్రీనాథునిచేతనే ముమ్మిడి శాంతయ కంకితము చేయఁబడినదనుటకై యీవిషయమున నూహలపై నూహ లల్లినారు. ఒకచోట ప్రకృత తాళపత్రప్రతి విలేఖకుఁడో, లేక యాతనికిఁబూర్వులింకెవరో తమకు లభ్యములయిన ప్రతులందు నవతారికా భాగము శిథిలముకాగా నానాగ్రంథపాతములఁ దమసొంతకవిత్వములతోఁ బూరించిరేమోయని దోష విచారణసందర్భమున వ్రాసిరి. మరియొకచోట శాంతయకాలములోనో యాతని వంశమువారికాలములోనో యశ్రద్ధవలన నవతారికాభాగము శిథిలముకాగా వారు సొంతముగానో లేక యొక సామాన్యకవి ముఖముననో పూరించి యుందురు గాబోలును.

దానివలననే అప్రౌఢకవితాబంధమును, గవి ప్రతిజ్ఞయందుఁ బ్రథమ పురుషప్రయోగమును సంభవించినవని శైలీవిమర్శనసందర్భమున వ్రాసిరి. ఇంతకు సంతసింపవలసినదే. గుడిమెట్టువెంకన్నయుఁ దత్పూర్వ లేఖకులును ఒకజంట. శాంతయయు నాతని వంశమువారు నొకజంట, వీరికిఁ దోడుగా నునన్ను, బరిషత్తు మేనేజరు క్రొత్తపల్లి సూర్యారావు గారిని మూడవజంటగాఁ గూర్చి "యీగ్రంథము శ్రీనాఘునిచే శాంతయకుఁ గృతియీయఁబడలేదని సాధించుటకై వీ రీయవతారికా భాగము నిట్లు మార్చి"రని వ్రాసిన నేమిచేయగలము? కావున నింతకు ధన్యులమే.

నాపీఠికలో బదమూఁడుదోషములు ప్రకటింపఁబడి యుండఁగా నాదోషములెల్ల స్వల్పదోషములే యని సెలవిచ్చి యందు రెంటిని గథా భాగములోనివే యని యెనిమిదింటినిమాత్రము దిద్దిరి. మిగిలిన మూటి నేల యుపేక్షించిరో వానినిగూడ సవరించిన బాగుండెడిది. చిక్కయిన స్థలముల నట్లే విడచి గ్రంథమునందుఁ జేయవలసిన సంస్కరణముల ముందు బ్రకటింతుననుటలో సారస్యము గలదా? ఇంతకు నవి నేను పేర్కొన్నదోషములు గానేకావు. ఒకరు చూపగా నే ననువదించినవి. నేను జూపిన దోష మొక్కటియే. అది యవతారికా భాగమంతయు నొక్కటే తప్పు. ఆశ్వాసాద్యంతపద్యములు దానిలోని భాగమే. అవతారికాభాగ మితరపూరితమే యని త్రికరణశుద్ధిగ నంగీకరించుచుఁగూడ నాతప్పులు తప్పులుగావని సవరించుటవలనఁ బ్రయోజనమేమియో కానరాకున్నది.

ఇంతియకాక శ్రీనాఘుని యితరకృతులందేమి, యింకనితరకవుల కృతులందేమి, కృతిపతి కవిని గృతియిమ్మని ప్రార్థించిన పిదపనే కృతి పతివంశము వర్ణింపఁబడుట ప్రసిద్ధముగదా. ఈ యవతారికయం దట్లు గాక కృతిపతియే తనవంశమును వర్ణించికొని పిదప కృతినర్థించికొన్నట్లు గలదు. అవతారిక శ్రీనాథరచితము గాదనుట కిదిగూడ నొకప్రమాణము గాఁజాలదా? పాపము అవతారికాకారుఁడు హరవిలాసమార్గము నించుక యనుసరింప నెంచెను గాని కాలుజారినది.

దోషములు గథాభాగములోఁగూడఁ గలవనిచూపుటకై యెక్కడనుండి శ్రీనాథుని కవిత్వమో నేను స్పష్టముగఁ బేర్కొనలేదని వ్రాసినారు. నేనువ్రాయ నేల? గ్రంథమే చెప్పుచుండలేదా? కథారంభము నలువదినాలగవ సంఖ్యగల వచనముకడ నుండియేకదా! అక్కడనుండి శ్రీనాథునికవితయే యని శ్రీనాథుడే కంఠరవమున వాక్రుచ్చుచున్నాడు. చిత్తగింపుడు.

"పరమేశ్వరప్రియంబై పార్వతీమనోహరంబై శ్రీనాథ సేవితంబై బ్రహ్మరుద్రాదిదేవతాస్తూయమానంబై" యిందు బ్రహ్మరుద్రులనడుమ నుండఁదగిన శ్రీనాథునివేఱుగ సేవకునిగఁ గావించుటలో సారస్యము గలదు. తన పేరునట్లు కథాభాగమున నదుకుటయే మహాకవి తలంపు: కావున నావచనమాదిగ నంతయు శ్రీనాఘునికవిత్వమే. ఇఁకనైన శ్రీనాథునికవిత్వ మేదియో యితర కవిత్వ మేదో సులభముగ గ్రహింప వీలుగలదుకదా?

శ్రీనాథుఁడు సొంతముగా శాంతయ్యకుఁ గృతియే యియ్యనిచో నాతండు రాజమహేంద్రవరము ప్రాంతమువాఁడు గావున నచ్చటనే మరణించిన యాతనికృతి శ్రీశైలప్రాంతమున నున్న శాంతయ్య కెట్లు లభించును అని యొక్క మహాపూర్వపక్షము తమ్మయ్యగారు కావించుచున్నారు. ఇంత నిస్సారమయినయుక్తి తమ్మయ్యగారువ్రాయుట యాశ్చర్యముగా నున్నది. శ్రీనాథుఁడే యంకితమిచ్చె ననుకొందము. అప్పు డాకవి కృతిపతుల కెట్లు సమాగమము గలిగినది? శ్రీనాథుడు శాంతయ్య నెఱింగినపిమ్మట శ్రీశైలమున కేగినాఁడా? శ్రీశైలయాత్ర యందు శాంతయ్య నెఱింగెనా? వీరిరువురకు నెట్లు సమావేశము గలిగిన దనుకొనుచున్నారో; గ్రంథము శాంతయ్యకు లభించుటగూడ నట్లే జరిగియుండును. శ్రీనాథుడు చిన్ననాఁటనుండియు శ్రీశైలము పంచారామములు, సింహగిరి, కంచి, కాళహస్తి మొదలగు దివ్యక్షేత్రములఁ ద్రిమ్మరుచుండెడువాఁ డగుట లోకప్రసిద్ధమే కదా? ఆతని వాసస్థానమిదమిత్థమని నిరాక్షేపముగా నిర్ణయింప నింతవఱకును సమకూడనే లేదు. ఒకయేలికకంచి వాడు; కొందరు కొండవీటివారు; కొందరురాజమహేంద్రమువారు; కాలధర్మమొందుట కృష్ణాజిల్లాలోని బొడ్డుపల్లె ప్రాంతములందగునేమో? మాకుఁ దాళపత్రప్రతి దొరకుట కృష్ణాజిల్లా నందిగామతాలూకా జొన్నలగడ్డగ్రామమున వాసిరెడ్డివారి యింటికడ ప్రతివ్రాసినవెంకన్న, కాపురమగు గుడిమెట్ట నందిగామ సమీపముననే యున్నది. కవులను, గ్రంథములను ఒక్కస్థలమందే యుండవలయునని నియమింపఁగలవా రెవ్వరు?

ఎక్కడి నన్నయభట్టు? ఎక్కడి తిక్కన? ఎక్కడి యెఱ్ఱన? వీరు ముగ్గురు నొక్కకృతి నెట్లు పూరించిరి? ఎప్పటి తిక్కన? ఎప్పటి రామభట్టు? నిర్వచనోత్తర రామాయణము నెట్లు పూరించెను? ఇంతకును బువ్వలముమ్మయశాంతయ్య శ్రీశైలనివాసియేయని యెట్లు నిర్ణయింపవచ్చును? శాంత భిక్షావృత్తి శ్రీశైలనివాసియనుట సిద్ధాంతముగాని యతని శిష్యకోటిలోనివాఁడగు శాంతయ శ్రీశైలవాసి యనుట కాధారమేదైన గలదా? శైవులకెల్ల శ్రీశైలము పవిత్రస్థానము. శ్రీనాథునివలెనే శైవులందఱు శ్రీగిరికి రాకపోకలు చేయవచ్చును. అంతమాత్రమున వారెల్ల శ్రీశైలనివాసులేయనుట సరి గానేరదు. అవతారికలో చేవూరు, ఉత్పలము, లింగాల, చెరువాడు, ఆతుకూరు, ఆముదాలపల్లె, ఆవ అనుగ్రామనామము లగపడుచున్నవి. శాంతయపూర్వుఁడగు పోలయశెట్టి తూర్పునాడెల్లఁ బాలించువాఁడట. ఈ గ్రామములు నీతూర్పునాడు నెఱుకపడినచో శాంతయయు నా ప్రాంతమువాఁడే కాఁదగును. నమ్మందగిన యాధారములు లేనిదే నిర్ణయింపరాదు గదా? శ్రీనాథుఁడు దివి కేగినపిదప శాంతయ గ్రంథమును సంపాదించుట శ్రీ తమ్మయగారి కెంత యసంభవముగా నగపడినదో కాని యితరుల కంతె యసంభవముగాఁ దోఁచదు.

ఇంక నొక్కసంగతి విచారింపవలసియున్నది. శాంతయయు, శ్రీనాథుఁడును సమకాలికులని నిర్ణయించుటకు వివాదాస్పదమయిన ఈ యవతారికాభాగము దక్క నిర్దుష్టమగు ప్రబలాధార మేదైనఁగలదా? వారిరువురు సమకాలమువారే యని నిర్ణయము గలిగినచో నా. యభిప్రాయము దప్పక పొరపాటే యగును. అట్టి ప్రమాణము నైన శ్రీ తమ్మయగారు చూపరైరి. మదీయాత్యంత శ్రేయోభిలాషులును మదీయాచార్య విశేషులు నగు బ్రహ్మశ్రీ వేటూరిప్రభాకరశాస్త్రిగారు తమ "శృంగారశ్రీనాథమున" నీశివరాత్రిమహాత్మ్యవిషయమై కొంత ముచ్చటించియున్నారు. వా రుదాహరించిన ప్రమాణములు గౌరన శాంతభిక్షావృత్తి శ్రీనాథులు సమకాలికులనియు గౌరన నవనాథ చరితము శాంతభిక్షావృత్తి కంకితముచేసెననియు దెల్పుచున్నవి. శివరాత్రిమాహాత్మ్యమునకును పువ్వుల శాంతయ్యకును గల సంబంధమును నిర్ణయించుటకు వారికిఁగూడ నీ యవతారికతక్క వేఱాధారము లభింపలేదు. ఆ కాలమందే శ్రీనాథునిచే స్వయముగానే శాంతయ కీగ్రంథ మంకితము చేయఁబడి యుండెనేని గౌరనకృతులగు నవనాథచరిత్ర, హరిశ్చంద్రోపాఖ్యానము, లక్షణదీపికలవలెను, శ్రీనాథుని యితరకృతులవలెను ఎన్నఁటికో యొకనాఁటికి శిథిలము గాకుండఁ గ్రంథపాతములు లేకుండ, లోకమున సంశయము పాల్సేయకుండనే లభింపక గ్రంథ మనాదరింపఁబడనేల? కొంతభాగము శిథిలముగానేల? దాని నెన్నఁడో యెవరో కవితాహీనులు పూరింపనేల? దాని ప్రారబ్ధమా?

నవనాథచరిత్రమునందు శాంతభిక్షావృత్తి యేయే విశేషణములచే వర్ణింపఁబడినాఁడో యట్టివిశేషణములతోడనే శివరాత్రిమాహాత్మ్యమందు నాతనిభృత్యుని తండ్రియు భృత్యుండు నాగురుసన్నిధానముననే యట్లే వర్ణింపఁబడియుండురా? తా మెంత యున్నతులైనను దమ యౌద్ధత్యమును దమయాచార్యులకడ నాచార్యులతో సమముగఁ బ్రకటించుకొనుట లోకవిరుద్ధము గాదా? ఒకవేళ నా బిరుదములు సర్వశైవ సాధారణములే యగునా? అట్లయినను గురుసన్నిధానమున వినయము ప్రకటింపవలయునే కాని తానును గురునితో సమముగఁ బొగడించుకొనుట తగదు. కావున నీయవతారికాభాగము శ్రీనాథుని సమకాలికుఁడగు శాంత భిక్షావృత్తి కాలమున రచింపంబడి యుండనేరదు. కనుక నవతారికాభాగము శ్రీనాథవిరచితము గాదనియే తేలుచున్నది. మఱియు శ్రీకృష్ణదేవరాయని కాలములో శాంతలింగమను నొక శివభక్తుఁడు శ్రీశైలమున రథమును గట్టించెను. యాత్రికులసౌకర్యమునకై నీటికాలువలను నిర్మించెను. శ్వేతాంబరజైనులశిరములం దీయించెను. లింగధారిబ్రాహ్మణుల కగ్రహారము లొసంగెను. గోపురముల గట్టించెను. శిథిలములైన మంటపాదులను బాగుచేయించెను. ముఖమంటపతోరణములకు బంగారుపూఁత పూయించెను. మల్లికార్జునున కమూల్యాభరణము లొసంగెనని శాసనములవలనఁ దెలియుచున్నది. (చూ. భారతి ౧ వ సంపుటము, 3 వ సంచిక, ౧౩౦ పుట) ఈశాంతలింగముగూడ శ్వేతాంబర జైనుల తలలు దీయించెననుట శైవసామాన్య బిరుదమే కాని వాస్తవము గానోపదు. ఒకవేళ నీతండే యీ యవతారికాకారకుండయి యుండునేమో? శ్రీనాథుని కాలమున కర్వాచీనుండగు నొకశాంతయ లభించెనేని యాతనిగురువు శాంతభిక్షావృత్తి సిద్ధముగనే యుండును. శ్రీశైలమందున్న భిక్షావృత్తి మఠాధిపతులందఱకు శాంతభిక్షావృత్తి బిరుదము పరంపరాయాతముగనే యుండును. దీనింబట్టికూడ శ్రీనాథునికాలమం దీ యవతారికాభాగము రచింపఁబడలేదేమో యనియుఁ దరువాతనే యితరులు దీనిని రచించిరేమో యనియు (నితర ప్రబలాధారములు దొఱకువఱకు) ననుమానింపననువగును.

"కథకు మూలమేది" యను విషయమున మొదటనే కొంత వ్రాసియున్నాఁడను. నాకుం దోఁచిన యితర విషయముల నిటఁ జిత్తగింపుఁడు. శంకరసంహితయం దేఖండమం దేకాండమం దీకథ కలదో తెలుపు భారము శ్రీతమ్మయ్యగారియందే కలదు. నాయభిప్రాయమను సారముగాఁ గాశీఖండమందలి గుణనిధిచరిత్రము విపుల పఱిచి, బాణుని కాదంబరియందలి వాక్యరత్నములతో వాని నలంకరించి, శివరాత్రిని శ్రీనాథుఁడు బూజించినాఁ డనునదియే సరియగు మార్గము. తమ్మయగారు తమవాదమును సమర్థించుకొనుటకై కాదంబరీ రసలోలుండై కొన్నివాక్యము లాంధ్రీకరించినాడని తేలికగా వ్రాసి సత్యమును మఱుగుసేసినారు. ప్రథమాశ్వాసమున నలువదినాలవపద్యము మొదలు నాలవయాశ్వాసము నలువదిమూఁడవ పద్యమువఱకును గల గ్రంథమంతయును గాదంబరీసంబంధమే కలదు. అందును యజ్ఞదత్తచరిత్రమెల్లఁ గాదంబరీ వాక్యములు దక్క వేఱువాక్యము లేనేలేదు. ఇందును గాశీఖండమందునుగూడ గథానాయకుని తండ్రి యజ్ఞదత్తుఁడే. ఆతఁడు రాజపురోహితుఁడు. ఈతఁడు రాజమంత్రి. హేమాంగద వర్ణనమును గాదంబరిలోనివే? సుకుమారజననము, సూతికాగృహ వర్ణనమును గాదంబరీమయములే. రెండవయాశ్వాసమునందలి 96, 97, 98, పద్యముల కీకథయందే ప్రసక్తియు లేకున్నను వాని నాంధ్రీకరించుటయే. కాదంబరీ రసవత్తర కల్పనముల నెల్ల నాంధ్రీకరించుటయే శ్రీనాథుని తలంపని చెప్పుచున్నది. కాదంబరిలోని శుకనాసోపదేశసారమునే యజ్ఞదత్తుడు సుకుమారున కుపదేశించినాఁడు. కాదంబరిలో శూద్రకునికడకు చిలుకను గొనివచ్చిన చండాలకన్యయట్లే యిందు సుకుమారునికడకుఁ గొనివచ్చినాఁడు. శూద్రకునినోటనుండి వెడలినవాక్యములే సుకుమారునిచేఁ బలికించినాఁడు. కాదంబరిలోని యచ్ఛోదము నచ్ఛోదముగానే నిర్మించినాఁడు. సుకుమారుడు కాళికాలయమునందుఁ గపటప్రవర్తనముతో నున్న కాలమున నాతనిమృగయాచార్యాదులు కథాసంవిధానమునకు దోషపాదకము లేయైనను గాదంబరీశబరసేనాపతి చరితము నట్లే దీనియందిమిడ్చినాఁడు. వేయేల! కాదంబరి బాగుగఁజదివి జ్ఞాపకముంచుకొన్న విజ్ఞు లీశివరాత్రిమహాత్మ్యమున నెన్నిపాళ్లు కాదంబరి కలిసినదో తెలియంగలరు. శిరోమణి బిరుదాంచితులగు శ్రీ పేరి వేంకటేశ్వర శాస్త్రిగారు శివరాత్రిమాహాత్మ్యమును జదివి శ్రీనాథుని ప్రతిభ యుందేమి

కలదు?అంతటను గాదంబరినే చొప్పించినాఁడు. ఆభాగములు దీసివేసిన నేఁబదిపద్యములలో స్వతంత్రముగా మిగులునని యొకపరి వచించియున్నారు. వా రూహించినట్లు శ్రీనాథునకు గ్రంథచౌర్య మాపాదింప వలనుపడదుగాని శ్రీనాథుడు కాదంబరి యందలి వాక్యముల తోడనే యొక ప్రబంధము నిర్మింప నెంచి దానికిఁ దనకుఁగల శివరాత్రి భక్తిని జతపరచి యీరూపమున వెలయించినాఁ డనుట యెంతయుఁ బొసంగియున్నది.

భాగవతములోని యాజామిళోపాఖ్యానము, కాశీఖండమందలి గుణనిధిచరిత్రము, పాండురంగమాహాత్మ్యములోని నిగమశర్మోపాఖ్యానము, నిందలి సుకుమారచరిత్రమునుగూడ నొక్కవస్తువునకే ప్రతిరూపములని సూక్ష్మబుద్ధికేకాక స్థూలబుద్ధికిఁగూడ గోచరించును. భిన్నభిన్న గ్రంథములం దెట్లున్నను ఒకగ్రంథమునం దొక్కవిధమునే తెలుపుట కొక్కవిధమయిన కథయే రెండుపర్యాయములు వర్ణింపఁబడుట అసంభవమనియే చెప్పకతప్పదు. ఒకవేళ నట్లేయున్నను అది యీ యాంధ్రీకరణమునకు న్యూనాధికమగు మూలముగా నుండునా? లేక విపరీతముగా నుండునా? ఈవిషయమును శ్రీతమ్మయగారు నిర్ణయింతురు గాక!

గ్రంథముయొక్క సమగ్రతా సమగ్రతల విషయమై నావ్రాసిన వాక్యములందలి ప్రమాదములం దెలిపినందుకు శ్రీ తమ్మయగారి కెంతయుఁ గృతజ్ఞుండను. నా పొరపాటొప్పుకొనుట కభ్యంతరము లేదుగాని గ్రంథసమాప్తి నిర్ణయవిషయమున నా యభిప్రాయము మార్చికొనునంతటి ప్రబలహేతువు లేవియు నేఁటికిని గానరాలేదు. ఉరులింగోద్భవంబును శివరాత్రిమాహాత్మ్యమును రెండే యీగ్రంథమున వర్ణ్యములు. తమ్మయ్యగారు దలంచినట్లు అవతారికలోని 'శివరాత్రిమాహాత్మ్యంబును ... కథావిధానంబునకధీశ్వరుంగా' అనువాక్యము నడుమ రెండక్షరము లుంచియుండును. గాని యంతకెక్కువయుండుట కవకాశము లేదు. అచ్చట చిన్నముక్క క్రిమినష్టమై యక్షరములు గుర్తింప వీలయినది గాదు. అంతియేకాని లేఖకుండుకాని మేముకాని అధికమగు గ్రంథము నక్కడ విడువలేదు. ఆలుప్తాక్షరములు "నన్ను"అని యుండియుండును. అయినచో "ఉగులింగోద్భవంబును శివరాత్రిమాహాత్మ్యంబును నను కథావిధానంబున కధీశ్వరుంగా" అనువాక్య మేర్పడును. ఇప్పుడు తమ్మయ్యగారికెంత కవకాశము లేదుగదా! ఈవాక్యము శ్రీనాథరచితము గాకున్నను శ్రీనాథునిచే రచింపఁబడినకథను వివరించునదియు శ్రీనాథుని గ్రంథమందలి వాక్యము ననుసరించునదియు నగుటచే నే నావాక్యమును బ్రమాణముగా నుదహరించుట స్వవచనవ్యాఘాత మెట్లగునో? వ్యాఘాతమును గలిగించెనే యందము. ఆవచనము కేవలము నిరర్థకము గాలేదుకదా! ఆవచనమునకంటె వేఱొక వాక్యము కథాంశముల వివరించునదియున్నపుడు ఆరెండును సమానార్థకములే యగునప్పుడు నేవాక్యమునకైన నొక్కరీతి గౌరవమే కాని వేఱుగానుండదుకదా? ఋషుల ప్రశ్నమందలి "అందు శివరాత్రిమహత్త్వంబు చెప్పంబడియుండు నమ్మహావ్రతంబెట్టి దవ్వరాచరించి రేఫలంబుల నొసంగు మాకుం బరిపాటి తేటపడ న్వివరింపుమనిన" అనువాక్యమును జిత్తగింపుఁడు. ఈరెండువాక్యములకు వాచ్యాంశ మొక్కటియే కాని వేఱుగాదు. శ్రీ తమ్మయ్యగారు మాత్రము మొదటివాక్యమువలనఁ దమవాదమున కనర్థమువచ్చుచున్నదని యూహించి రెండవవాక్యముచే నభిమతమును సాధింపఁదలంచిరి. కాని నెఱవేఱలేదన సాహసించుచున్నాను. రెండవవాక్యము ననుసరించియే మొట్టమొదట శివు నావిర్భవింపఁజేసి వ్రతచర్యావిధి తెలియఁజేసినాఁడు. పిదప ఆచరణప్రకారమును, దానివలనిఫలమును సుకుమారచరిత్రమువలనఁ దెలిపినాఁడు. ఎవరో, కొందఱు శివరాత్రివ్రతము చేయుచుండఁగా దాని దర్శించినంతమాత్రమునే మహాఘోరపాతకము లాచరించినవాఁడయినను శివసాయుజ్య మందినాఁ డని వర్ణించుటచేతనే శ్రద్ధాభక్తియుక్తులై వ్రతమాచరించిన మహానుభావులకు లభించుఫలము లుక్తప్రాయము లయినవిగదా? ఇంకను వీరు వీరు వ్రత మాచరించి యీయీఫలము లొందినారని వ్రాయలేదే యను శంక కవకాశ మేది? కావుననే ఋషులప్రశ్న మందులేకున్నను వ్రత విధానము చెప్పించుటపై యురులింగోద్భవమను పెద్దగాథను ముందు వర్ణించినాఁడు. ఇంకఁ గావలసినదేది? రెండువాక్యములకును వాచ్యాంశ మొక్కటియే అయినదిగదా యీ రెంటినిబట్టి యాలోచించినను యమప్రమథాధుల యుద్ధము లీకథ కెంతమాత్రము సంబంధించునవి కానేకావని స్పష్టపడుటలేదా? యమభటులు సుకుమారుని విడువకముందే యముండు కూడ వచ్చి ప్రమథులం బరాభవించి సుకుమారుని గొనిపోవుచున్న యెడ నప్పుడు శివుడు సాక్షాత్కరించి యపరమార్కండేయోపాఖ్యానము నవతరింపఁజేసినను గొంత సరిగానుండునేమో కాని యమభటులు నిర్జితులై సుకుమారుండు కైలాసమున కేగి ప్రమథపదవినంది. దివ్యవిమానముతో సంచరించుచున్నప్పుడు యముఁడు చిన్నపోయియయినఁ జేయవలసిన దేమి? తెలివితక్కువగా గతజలసేతుబంధనమునకై యహంకరించి శివునితోఁ బోరాడి పరాభవ మొందవలయును; లేదా యసహాయోద్యమము నవలంబించి తనపదవిని విసర్జింపవలయును ఈరెండు విషయములును వ్యస్తములుగాలేక సమస్తములుగా జరిగినను ప్రకృత కథాంశమున కేమిఫలము లభించునో? కవ్యుద్దేశము శివరాత్రివ్రత మాచరించుటవలన ననంతఫలము లభించునని తెలియఁజేయుటయెకాని యేదో యొక నిర్దిష్టమగు గ్రంథము నెల్ల నాంధ్రీకరించుటకాదని నే నీవఱకే వ్రాసియుంటిని. శంకరసంహితాదీపితకథాభాగమింకను గొలువడియున్నచో నాకథ యెట్లున్నదో ప్రకటించినపిదప మన మభిప్రాయముల మార్చికొనవచ్చును. అంతవఱకు నీగ్రంథము సమగ్రమనియే యూహింతము. ఇంక శ్రీనాథుని యితరగ్రంథములేవియు నయిదాఱాశ్వాసములకంటెఁ దక్కువలేవు గాన నిదియు వానివలె నయిదో యాఱో యాశ్వాసములు గ్రంథమయియుండుననున దొక్క పెద్దచిక్కయిన యూహ. శ్రీతమ్మయ్యగా రిక్కడం గొంచెము పొరపడినారు. శ్రీనాథుని గ్రంథము లేవి

యీ నయిదుగాని యాఱుగాని యాశ్వాసములుగలవి లేనేలేవు. ఇది మాత్రమే నాలుగాశ్వాసములది. శ్రీనాథుండు పూర్వగ్రంథముల నాంధ్రీకరించుటయం దెక్కువ యాదరాతిశయములు గలవాఁడేకాని, స్వకల్పితగ్రంథములం దంత యాసక్తిగలవాఁడు గాఁడు. కాశీఖండ,భీమఖండ నైషధములు విస్తృతగ్రంథములవుటంజేసి కావ్యమంతయు నొక్కవిషయమునను బంధించియే యున్నది హరవిలాసమన్ననో యే డాశ్వాసముల గ్రంథమునందు చిన్నచిన్న ఖండకావ్యములనందగు నైదుభాగములతో నలరారుచున్నది. ఈశివరాత్రిమహాత్మ్యము వానియన్నింటికంటె భిన్నమయినమార్గముగలది. దీనియందుఁ గాశీఖండాదుల వలె విస్తృతమయినకథ లేదు. హరవిలాసమువలె భిన్నభిన్న విషయములు గలదియు గాదు. అన్యూనాతిరిక్తమయిన చిన్నకథ గలది. కావున మిక్కిలిచిన్నదియుఁ బెద్దదియుఁగాక నాలుగాశ్వాసముల గ్రంథమయినది. కావున నితరగ్రంథ పర్యాలోచనము దీని యసమగ్రత నిర్ణయించుటలో సహకారి కాఁజాలదు.

ఇంక నాలవయాశ్వాసము తుదిని ఉత్తరకథా సూచకమయిన పద్యముగలదే; దానికేమిగతి యనుప్రశ్న మొకటి గలదు. దానిగతియేమి యందురా? ఆపద్యమునకు ముందున్నవచనమునందు పుణ్యవంతులభాగ్యమునకుఁ గొలంది కలదే? యను సూతవాక్యముతో శివరాత్రిమాహాత్మ్యమునను బంధించిన గ్రంథమెల్లఁ బూర్తినొందినది. ఆపైని ప్రశ్నింపఁబడిన కథ శివరాత్రిమాహాత్మ్యమున కించుకంతయు నుపకరింపదనుట యెల్లరంగీకరింపవలసిన విషయమే. కావున, నాపద్యము అవతారికాది రచయితచే రచింపఁబడినదని తలంచిన దానిచిక్కు వీడిపోవును. ఆతఁడు నప్రౌఢుఁడు గాన బూర్వాశ్వాసాంతముల నిట్టిప్రశ్న ముండ నిట నేల యుండరాదని యూహించి యీపద్యము నల్లియుండును. ఇదియే దీనికి సమంజసమగు సమాధానముగా నగపడుచున్నది. కావున నీ గ్రంథము నాలుగాశ్వాసములుమాత్రమే కలదియనియు నదియెల్ల సమగ్రముగానే మనకు లభించినదనియు నూహించుట న్యాయ్యము.

శ్రీ తమ్మయ్యగారు నాపీఠికను చాల యుక్తియుక్తముగానే విమర్శించిరి. కాని దానియందలి యుక్తులు కొన్ని యప్రమాణములని నాకుం దోఁచుటచే దానిని దిరిగి విమర్శించితిని. ఈవ్యాసము వ్రాయుటయందుఁగాని తొలుత పీఠిక వ్రాయుటయందుఁగాని నాకు ఏవ్యక్తి విషయమునను గూడ నసూయాభిమానాదులు లేవనియుఁ గేవలము గ్రంథాధారమున నాకుఁగలిగిన నమ్మకమునే ప్రకటించియున్నాఁడననియు నిశ్చయముగాఁ దెలుపుచున్నాఁడను. అనేకదోషభూయిష్ఠమై యప్రౌఢకల్పనాజల్పాకమైన యవతరణికాభాగము, కాశీఖండము నయఃపిండముగాను, నైషధమును విద్వదౌషధముగాను రచించి రాజాధిరాజుల ముత్యాలశాలలందుఁ గనకాభిషేకమందిన కవిసార్వభౌముని చేరచింపఁబడుట యసంభవమని తలంచి దానివిషయమున కనుబంధించిన కీర్తికాయుఁడగు మామ్మడిశాంత సుకృతివరేణ్యునివిషయమై యొండు రెండువాక్యములు వ్రాయవలసివచ్చినందున కెంతయు విచారించుచున్నాఁడను. విమర్శనము వ్రాయువారి కిట్టిపాపము లెట్టును సంభావ్యములే. విమర్శనము యథార్థమయ్యెనేని యీపాపములెల్లం బటాపంచలగునుగదా? ఈవిషయమై శ్రీతమ్మయ్యగారు కేవలాభిమానాభినివేశనములనే యాలంబింపక, హేతువాదమునే యాదరింపక, వాస్తవముబయలుదేఁదీసిన లోకమున కెంతయో మేలుచేసినవారగుదురు. భాషాసేవకులందఱు నొక్కలక్ష్యముగల వారుగానే యుండుదురుగాన నొండొరుల నాదరాభిమానములతో, గౌరవించికొనవలసినదేకాని పరస్పరలోపముల బయలుపెట్టుటమాత్రమే పరమప్రయోజనముగా భావింపక సమర్థములగు ప్రమాణములతో సిద్ధాంతముల వెలయించుచుండవలయును. మఱియు నిట్టి విమర్శనములు దిన, వార, పక్ష, మాసపత్రికలందు దేనియందైనఁ బ్రకటించినచో నొండొరుల యభిప్రాయములు నాతిచిరకాలమునఁ బ్రకటించుట కవకాశముండును. ఏఁడాదికొకసారి ప్రకటింపఁబడుపత్రికలోఁ బ్రకటించినయెడల వ్రాయువారికిని బాఠకులకుఁగూడం గొంత యాయాసము గలుగును. నాకుఁదోఁచిన విషయముతో దిరిగి శివరాత్రిమాహాత్మ్యపీఠికను సమర్థించినాఁడను. దీనియందును లోపము లుండియుండును. పాఠకోత్తములు వానిని గ్రహింపక గుణములనే గ్రహింపవలయునని ప్రార్థించుచున్నాఁడను.

అమృతాంజనము
సర్వవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము
చక్కని డబ్బీతో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే
అమృతాంజనము డిపో, బొంబాయి, లేక, మదరాసు

ఋషిస్తవము

పొన్నలూరి సూర్యనారాయణశర్మ గారు

ఘనతమో దూషిత గర్భంబులగు శైల, కందరంబులయందు డింది డింది
పంచాగ్నిమధ్యదుర్భరతపఃపరిపాక, గాఢతాపముచేతఁ గ్రాఁగిక్రాఁగి
వజ్రనిర్ఘోష మప్రతిహతమైవచ్చు, వర్షపాతములకు బడలిబడలి
యొడళుల నుబ్బూతలూఁపుదుర్దమశీత, భారంబునకు బిట్టు వడఁకివడఁకి
స్వార్థరాహిత్యమహిమ పరార్థయత్న, కలితమై లోకకల్యాణ కాంక్షితోడ
సకలభువనంబులందును సంచరించు, మహితమునిచంద్రులకును నమశ్శతంబు

సీ. కైతలల్లెడువాఁడు ఘనతపోవిభవుఁడై, యుండఁగాఁ దగునంచు నూఁదిపలికి
పండితుండగువాఁడు పరమార్థదర్శన, మందఁగాఁ దగునంచు నరసిపలికి
యాచకుండగువాఁ డనర్ఘగుర్వర్థమై, యడిగికోఁదగునంచు నడఁచి పలికి
శ్రీమంతుండగువాఁ డశేషలోకారాధ, నముసేఁత తగునంచు నమరఁబలికి
పలుకులెల్లను వెలయుప్రాఁబల్కులుగను, నడతలెల్లను ధర్మాయనంబులుగను
సకలభువనంబులందును సంచరించు, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. హరిదశ్వు సృజియింపనైన వలంతులు, హిమకరు సృజియించునీడ్యమతులు
సంకల్పమాత్ర వాంఛలు దీర్చుమేటులు, సృష్టికిఁబ్రతిగ సృష్టించు ఘనులు
నఖికాలికంటిచేనైనఁ జూచెడుమిన్న, లఖిలజగత్పూజ లందు పరము
లస్త్రశస్త్రాదుల నమరించునాచార్యు, లసమానశాంతివిద్యావరిష్ఠు
లింద్రుచేనైనఁ గాళ్లుపట్టించుకొనెడు, బ్రహ్మతేజోవిరాజులు భవ్యమతులు
సకలభువనంబులందును సంచరించు, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. దివ్యతరంగిణీతీరకాననములు, శాంతినెసంగు నాశ్రమచయంబు
ఫలభరానతభూజ బహుళసచ్ఛాయలు, మృదుకృష్ణమృగ దివ్యకృత్తివితతి
దర్భలు గబళించు తటిపిజింకలగుంపు, వటుబృంద వేదరవస్ఫుటతయు
నవిరతహోమ ధూమావృతగగనంబు, దైవతాతిథిపూజ నావిరళత
వేదవేదాంగ వేదాంతవివిధ సద్వి, చారపరితుష్టసకల శిష్యవ్రజంబు
నలరఁ జెలువారునాద్యవిద్యాప్రదత్వ, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. అభ్రగంగావగాహన పరిపూతులై, యర్కున కర్ఘ్యత్రయం బొసంగి

వేలకొలంది సావిత్రిని జపియించి, కనకారవి[illegible]కై నమర్చి

మణిమాలికల నురోమధ్యంబునను దాల్చి, జాంబూనడాంబరచయముఁ గట్టి
తమయాశ్రమంబుల దైవతంబులఁగొల్చి, యతిథిసంతర్పణ మాచరించి
జగములకు శ్రేయములుగల్గు సరణులెల్ల, నరసి రాజాధిరాజులనైనఁ దమకు
సేవకులఁ జేసికొనునట్టి చిత్రమతులు, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. ప్రళయపాథోధిలోపల నీఁది రెవ్వార, లర్ణోధి నొకపాటె యాని రెవ్వ
రవ్వేను నిలువున నడిచి రెవ్వారలు, కెరలి రక్కసుల స్రుక్కించి రెవ్వ
రమరులగర్వంబు నడఁచి రెవ్వారలు, నెఱయ ధర్మంబుల నిలిపి రెవరు
పరతత్త్వమును జూడఁ బడసి రెవ్వారలు, నతిదీర్ఘజీవను లైరియెవరు
సత్యమును శౌచమును నహింసయును క్షాంతి, యార్జవమ్మును దమసౌమ్యములట్లు వెలయ
సకలభువనశుభంబులు సంతరించు, మహితమునివర్యులకును నమశ్శతంబు.

సీ. ఒకకోటిసైన్యంబునకు నాయకత్వంబు, వహియింపఁగల మహాబలధురీణు
లొకకోటిదేశంబులకునైన సమ్రాట్టులై, వెలుంగఁగలట్టి యసమతేజు
లొకకోటి యతిథిపంక్తికినైన మృష్టాన్న, మొసఁగంగఁగల తపోయుక్తిమహితు
లొకకోటి శిష్యావళికినైనఁ బరతత్త్వ, మును జూపఁగలయట్టి బుద్ధిమంతు
లరయఁ దలఁచినయపుడ బ్రహ్మాండమెల్లఁ, జేతనిడికొని తలక్రిందు సేయఁగలుగు
నిరుపములు స్వీయధర్మతత్పరులు నైన, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. 'ఒకదినంబైన మామకమందిరమునందు, నిలచి పవిత్రంబు సలుపుఁ' డనుచు
'నొకసారియైన మామకసభాస్థలి నిల్చి, శ్రవణసుఖంబులు సలుపుఁ'డనుచు
'నొకనిముసంబు మామకపూజఁ గయిసేసి, నిండుదీవన లొసఁగుం'డటంచు
'నొకతేపయైన మామకదేశమున నిల్చి, పాలించువిధము నేర్పఱుచుఁడనుచు
తే. నంజలులు ఫాలమునఁ జేర్చి యఖిల నృపులు, భక్తిసంయుక్తి నెవ్వారిఁ బ్రస్తుతించి
యడిగికొనియెద రయ్యాద్యు లైనయట్టి, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. వలసిన ద్వాదశవార్షికసత్రముల్, మనిచినమీకు నమశ్శతంబు
బహుకాలములు క్షామబాధితులను బ్రోచి, మనిచినమీకు నమశ్శతంబు
సకలలోకములకుఁ జైతన్యమొదవించి, మనిచినమీకు నమశ్శతంబు
అఖిలవేదములకు నాధారమూర్తులై, మనిచినమీకు నమశ్శతంబు
తే. కవులరయి కావ్యములు వ్రాసి ఘనతఁగాంచి, మహితయశమందు మీకు నమశ్శతంబు
అఘటనాఘటనాచణులై తనర్చు, మాన్యమునిచంద్రులార ! నమశ్శతంబు.


OFFICE OF
THE JOINT REGISTRAR
CENTRAL ANDHRA DELEGACY
ANDHRA RESEARCH UNIVERSITY.

ఆంధ్రభారతీతీర్థ దసరాసభల ప్రతినిధులు, పేటపాలెము



రాజమండ్రి



దక్షిణాంధ్ర మహాజనసభ, సాతూరు
అధ్యక్షులు శ్రీయుత శొంఠి వెంకటరామమూర్తి పంతులుగారు
యమ్. ఏ., ఐ. సి. యస్. రామనాధపురంజిల్లాకలెక్టరు

సూరనార్యుని ప్రేమవర్ణనలు

యడ్లపాటి వేంకటసుబ్బారావు గారు, బి. ఏ.

ఆంధ్రప్రబంధకవులలో నెల్ల పింగళిసూరనార్యుడు అద్వితీయుడు; అగ్రగణ్యుడు. ఇం దతిశయోక్తి లేదు. ఇట్లనుట పెద్దనాది కవులకు న్యూనత నాపాదించుటకాదు. ఒకనిని స్తుతించిన మరియొకని నిందించుట యగునా? పెద్దనాదికవివరులు మహాప్రబంధనిర్మాతలు. పెద్దన సలక్షణశృంగారప్రబంధనిర్మాణమునకు తొలిచుక్క. అతని తరువాత యెన్నదగినవాడు రామరాజభూషణుడు. తరువాతికవులు వీరి ననుకరించినవారు. వీరిగ్రంథములలో నెన్నదగిన అంశములు పెక్కులు గలవు. అయినచో సూరనార్యుని యెక్కువేమి? ఇతర కవులకును అతనికిని గల భేద మేమి? అను ప్రశ్నలు వచ్చుచున్నవి. వీనికి సమాధానము లేకపోలేదు. సూరనగ్రంథములు చదివినవారు ఇతర ప్రబంధములలో మనము కనుగొనజాలని విశేషాంశము లందుగలవని యొప్పుకొనక తప్పదు. సూరన స్వతంత్రకావ్యనిర్మాత. ఇతరకవు లన్ననో పురాణములనుండి కథలనుగైకొని తమప్రబంధములను రచియించిరి. సూరనపోకడలు, భావనలు, వర్ణనలు, అన్నియు స్వతంత్రము. ఇతర కవులవి అనుకరణములు. ఇతరులగ్రంథములు చదువునపుడు ముందు రాబోవువిషయములను మన మూహింపగలము. కాని సూరనగ్రంథము లట్టియూహల కెడ మీయవు. సూరనవస్తునిర్మాణకౌశల మొక్కటియే అతని యద్వితీయపరిజ్ఞానమును విశదపరచును. మాటపైమాటగా కథ పెంచుటలోను, కథాసరణిసంభాషణ ప్రధానముగా చేయుటలోను, పాత్రమనోభావవ్యక్తీకరణములోను, సముచితపదప్రయోగములోను, పాత్రానుగుణవర్ణనవిధానములోను సూరన నిస్తులుడు; కావ్యరచనలో నూతనమార్గములుచూపిన కవిశేఖరుడు.

సూరనార్యునిగ్రంథములు మూడుమాత్రమే ప్రచారములో నున్నవి: రాఘవపాండవీయము, కళాపూర్ణోదయము, ప్రభావతీప్రద్యుమ్నము. గారుడసంహితాదికృతులు ప్రక్షిప్తములు. ఇందు రాఘవపాండవీయము సూరనపాండిత్యప్రకర్షకు నిదర్శనము; కళాపూర్ణోదయప్రభావతీప్రద్యుమ్నములు కవి అసాధారణప్రతిభను చాటుచు అతని కళాభిరుచిని, భావనాశక్తిని, వస్తునిర్మాణాదివిశేషములను వెల్లడించుచున్నవి. ప్రస్తుత వ్యాసోద్దేశము సూరనార్యునిప్రేమవర్ణనలు గనుక ఇతరవిషయములను విడిచి ప్రేమవర్ణన లెన్నివిధములుగ చేయబడినవో పరిశీలింతము. బహువిధప్రేమవర్ణనవిధానము సూరనార్యకావ్యవిశేషాంశములలో నొకటి. ఏకావ్యములోగాని, ఏకవిగ్రంథములోగాని ఇన్నివిధములగు ప్రేమవర్ణనలు మనము కనుగొనజాలము.

కళాపూర్ణోదయప్రభావతీప్రద్యుమ్నములు శ్రవ్యదృశ్య ప్రబంధములు. ఒకటి నవలయనియు మరియొకటి నాటకమనియు నిర్వచింపవచ్చును. కథాసరణి సంభాషణరూపముగనుండుట రెండిటిలోనుగల సామ్యము. ఈరెండిటిలోను ప్రేమవర్ణన లేయేవిధములుగ నున్నవో విచారింతము.

కలభాషిణి-వాంఛితేతరలబ్ధసంతుష్టప్రేమ

కలభాషిణి కళాపూర్ణోదయపూర్వకథకు నాయిక. జన్మవలన వేశ్య. గుణములను సత్ప్రవర్తనను ఉత్తమకులస్త్రీ. నాకమ్మృగీనేత్రలకయ్యమునకు కాల్చాచి వారియాదలలను దన్నజాలునంతటి రూపరేఖావిలాసములుగల సౌందర్యరాశి. అట్లయ్యు గర్వరహిత. గణికాజనసామాన్యనిజసౌందర్యస్తుతిపరాయణత్వము కలభాషిణి వినమ్రస్వభావమున స్థలాభావముచే వలసపోయెననిన వింతగాదు. ఇట్లు సలక్షణరూపసౌందర్యవిభవాతిశయముల విరాజిల్లుచు సద్గుణగరిష్ఠయగు కలభాషిణీమనోహరశృంగారచరిత్ర ఆమెప్రేమపరిణామముచే పరిపూర్ణత్వ మందుచున్నది. కలభాషిణీప్రేమ గణికాజనప్రేమవలె అర్థసంపాదనమూలము కాదు. కామోద్ధృతయువతులట్లు ఆంగికముకాదు, ఆమెప్రేమ మానసికము. ఆమె పరిపూర్ణయువతి. సహజవిలసత్కలభావలయొక్క కలికిదనమునను, చతురతను ప్రౌఢకాకటివేశితో కురులుకూడకమున్నె విటావళిని ప్రసూనబాణఘాతముల కడుంగడు నొవ్వజేసిన సహజసుందరి. అట్లగుట ఆసహజవిలాసినీశరీర లావణ్యసరసిలో నీదులాడ యువకహంసగణములెన్నియో తహతహలాడుచుండుట వింతకాదు. అట్టివారిలో మణికంధరు డొకడు. మణికంధరుడు కలభాషిణిని ప్రేమించినటుల నారదుముఖమున వినుచున్నాము. కలభాషిణి మనసు నలకూబరునిమీదికి ప్రసరించినవిషయము కనిపెట్టి ప్రియశిష్యుడగు మణికంధరుని ప్రేమ కెక్కడ అంతరాయము కలుగునో యని నారదుడు సంభ్రమమునకులోనై అట్లుజరుగకుండునట్లు తంత్రములను బన్నినాడు. నలకూబరుని ప్రేమించకముందు మణికంధరుని కలభాషిణి ప్రేమించియుండెనా యను విషయము విచారింత

విలసియున్నది. మణికంధరుడు ప్రేమించుటమాత్రము విస్పష్టము. ఆ విషయ మీపద్యమున ప్రతిబింబితము:

మ. తమిఁ బూఁదీఁగెల తూఁగుటుయ్యెలలఁ బంతాలాడుచుం దూఁగు నా
కొమరుం బ్రాయపు గబ్బిగుబ్బెతలయంఘ్రుల్ చక్కఁగాఁ జాఁగి మిం
టి మొఁగంబై చనుదెంచు తీవిఁ గనుఁగొంటే దివ్యమౌనీంద్ర! నా
కమ్రగీస్త్రెలమీఁదఁ గయ్యమునకున్ గాల్ సాఁచులా గొప్పెడిన్.

ఈవిధముగ కలభాషిణి మణికంధరుని ప్రేమించిన దెక్కడను లేదు. మణికంధరకృతదండకమును కలభాషిణిచే చదివించుట, మణికంధరునియందు కలభాషిణికి ప్రేమోదయ మగునట్లు చేయుట, నారదుని యుద్దేశమై యుండవచ్చును. ఆదండకమును చదువుటయు, తత్కర్తను కొనియాడుటయు, ప్రేమజనితము లేయని చెప్ప వలనుపడదు. అట్లే యైనచో ఇద్దరిని ప్రేమించుట కులస్త్రీలక్షణముగాదు. అయితే కలభాషిణి కులస్త్రీ కాదుగదా వేశ్యగదా యని యందురేమో? జన్మవలన వేశ్యగాచేసినను ప్రవర్తనలో కులస్త్రీగనే చేయవలయునని కవియుద్దేశము. తత్కారణముననే ఆమెను నాయికను చేసెను. కులట ఉత్తమనాయిక యగు టెట్లు? సలక్షణశృంగారప్రబంధమునకు సూరన వంటి మహాకవి అధమనాయిక నేర్పరచుకొనునా? కనుక కలభాషిణి తనప్రేమధనమును ఇరువురకును బంచిపెట్టలేదు. మణికంధరుడు నారదునిశిష్యు డగుటవలన ద్వారకకు అప్పుడప్పుడు వచ్చుచుండుటయు కృష్ణుని స్తుతించి హారమును బడయుటయు మొదలుగా గల పరిచయముచే వానిని మెచ్చి వాని ప్రతిభావిశేషములకు ముదితహృదయయై వానిని పొగడినది. ఇంతమాత్రమున వానిమీద ప్రేమ నిలిపి వానిపొం దభిలషించినదని చెప్ప వలనుపడదు. ఇందు కొక నిదర్శనము చూడుడు: మణికంధరునిపొందు తనకు నభిలషితంబని యెప్పు డనినదో విచారింపుడు. తాను వివిధకష్టములకోర్చి తుదకు పొందినది నలకూబరుడుకాక నలకూబరాకారుడగు మణికంధరుడని తెలిసినతరువాత తనప్రాప్తి అంతయే యనుకొని తనను పొందినవాని మనసు విరిగి తనజీవితము వ్యర్థమగునేమో యను తలపున తనకును మణికంధరునిపొందు నభిలషితంబే యని చెప్పినది. ఇంతయేల? మణికంధరుడు తపోవనమున రంభాపరిష్వంగసుఖలాలసుడై యున్నాడని సిద్ధుడు చెప్పినప్పుడు కలభాషిణి ఈర్ష్యాసూయాగ్రస్తయైనదా? నిజముగ వానిని తా వలచియుండినయెడల, అట్టివాడు వేరొకవనితతో క్రీడించుట, హృదయశల్యమై స్త్రీలబాధించుట సహజముకదా. ఆవార్తవిని ఆమె చకితయైనట్లుగాని వివర్ణవదనయైనట్లుగాని లేదు. పైగా అందుకు హర్షించినది. ఎందుకు? తావలచిననలకూబరునిపొందు లభ్యమగునను నాశచే. ఇక నలకూబరునిపై ఆమె కేవిధముగ ప్రేమహత్తినదో కనుగొందము. ఉద్యానవనవిహారతత్పరయగు నావిలాసిని రంభాసమేతుడై ఆకాశమార్గమున నేగుచు నారదసందర్శనోత్సుకుడై క్రిందికిదిగిన నలకూబరుని గాంచి వారు వెడలిపోయినతరువాత అతడు నలకూబరుడుకాడా యని నారదుని ప్రశ్నించినది. తత్పూర్వము నలకూబరుని వినుకలికలిమి మనసార ప్రేమించియున్నది. ప్రత్యక్షసందర్శనము ఆమోహలతను చిగురింపజేసినది. ఆలత పుష్పఫలసమృద్ధియగునా లేక దోహదాభావముచే కృశించిపోవునా యను విచారము కలిగినది. ఆవిషయ మిందు విస్పష్టము.

క. సవతియన నింక నొకతెన్
భువిలోపల వేఱె వెదకఁబోవలయునె యో
ధవళాక్షి! నీవకానే
రవి దైవనియుక్తిఁ గొంతప్రాప్తి కలిగినన్.

అనినారదు డన అందు కాయువతి ప్రత్యుత్తరము చూడుడు:

క. నావుడు నంతటిరూప
శ్రీవైభవసతికిఁ గాక సిద్ధించునె యా
దైవనియుక్తియు మాబోం
ట్లేవిధమునఁ బాట్లఁబడిన నిద్ధవివేకా!

ఇందు అనుమానము దైన్యము నిస్పృహలతో కూడుకొనిన ప్రేమలహరిద్యోతకము. ఇందులోనే ఆమె దృఢసంకల్పముగూడ విశదమగుచున్నది. ఎన్నిపాట్లనిపడి ఆప్రేమధనము సంపాదించుకొనుటకు సంసిద్ధురాలై యున్నది. తత్సాధనమునకు ప్రథమమున నెయుక్తి పన్నినది. కృష్ణుని భార్యలు నారదునిగానకళానైపుణి నేవిధముగ ప్రశంసింతురో నిగూఢవృత్తి తెలిసికొను వ్యాజమున తనకపేక్షితమైన నారీరూపుధరింప సామర్థ్యమబ్బునట్లు నారదునివలన వరము గైకొనినది. ఇట్లు తనప్రేమసాధమునకు ప్రథమసోపానము నిర్మించుకొనినది. ద్వితీయసోపానము మణిస్తంభుడను సిద్ధునిసహాయమున నిర్మించుకొనదలచి సింగపువారువంబున మునితోగూడ ప్రయాణమొనర్చుట కిష్టపడినదై అట్లాతడు తన్ను తీసికొననియెడల ప్రాణహానికలుగుననియు తత్క్షణము మద్విభునికడకు తీసికొనివెళ్లవలసినదనియు ప్రార్థించినది. దీనివలన నలకూబరునే మనసార ప్రేమించిన దని స్పష్టమగుచున్నది. కాని నిజవాంఛ విఫలమై మణికంధరునికూటమి లభించినది. ఈవిషయము వెల్లడియైనతరువాతనే కలభాషిణి యిద్దరిపొందు నభిలషించియుండెనా యనువిషయము తర్కింపవలసి యున్నది. గణికాప్రవర్తన మామెయం దుండినయెడల అట్లె చేసియుండెడిది. నలకూబరునిపొందు ప్రథమవిఘ్నము గాంచి అనభిలషితపురుషసంగమప్రాప్తి కలిగినపుడు మరల స్వాభిలషితపురుషసంగమ ప్రయత్నము చేసినదా! అట్లుచేసియుండిన వ్యభిచారదోషము సంభవించును. వాంఛితసంగమముపలబ్ధముకాకపోగా మరియొకనితో కూటమి సంభవించినది. కనుక అందని మ్రానుపండునకు నఱ్ఱునుచాచిన నిరర్థకముకదా. లబ్ధవస్తువులో పరితృప్తి వహించి సంతుష్టయగుట ధీరోదాత్తలక్షణము. ధీరస్వాంతలు గతజలసేతుబంధనమునకై ప్రయత్నింపరు. కనుక కలభాషిణి వాంఛితేతరలబ్ధప్రేమగలదియైనను విచారింపక కులస్త్రీసహజలక్షణ మగు

సుహృద్భావముతో మణికంధరుని ప్రాణనాథునిగ స్వీకరించి రంభా శాపగ్రస్తయగుట వానిచేతిలోనే మనఃపూర్వకముగ ప్రాణములను విడిచినది.

సుగాత్రీశాలీనులు - మానసికనిరాడంబరప్రేమ

సుగాత్రి పూజారి యేకపుత్రిక. శాలీనుడు ఇల్లటపుటల్లుడు. మామగారు గృహస్థాశ్రమమును విడిచి వానప్రస్థాశ్రమమును స్వీకరించిరి. ఇక గృహమున అత్తగారిపోరు మిక్కుటము. సుగాత్రితప్ప ఇతరసంతానము లేకపోవుటచే దౌహిత్రుజననమునకై ఆమె యెదురుచూచుచున్నది. కూతురిని నానావిధాభరణాలంకృతగ నొనర్చి శయనమందిరమున కనిపినది. ఫలితమేమి? 'వట్టి రాకపోక లొనర్చువాని సతియు.' అందులకు కారణము వారలకు దురూహ్యము. శాలీనుని తత్త్వము వేరు. అతడు రజోగుణలేశముసోకని సాత్త్వికుడు. సాత్త్వికునకు ఆడంబరజీవితము గర్హితము; సహజసౌందర్యవిలసిత ప్రకృతిసౌభాగ్యానందవిలోలత్వము సాత్త్వికవాంఛితము. సాత్త్వికులకు జీవనాధారము లగు ఆహారాదులుసైతము ప్రకృతిలలామయొసగు కందమూలాదులు; వాహినీనిర్మలోదకములు. శాలీనుడు సాత్త్వికుడు గనుక క్రోధమూర్తియగు అత్తగారిచే ప్రసాదింపబడిన తోటమాలిపని సంతోషపూర్వకముగ స్వీకరించెను. అది అతనిసత్త్వగుణమునకు కఠినశిక్ష; నిరాడంబరజీవితమునకు ప్రాయశ్చిత్తము. అట్లయ్యు అత్తయెడలగాని భార్యయెడలగాని లవమేనియు క్రోధము వహింపలేదు. ఎంచుకన తనకాయుద్యోగము సర్వసమ్మతము; ఆనందావహము. పాపము! సుకుమారహృదయయగు భార్య నాథునికష్టములను చూచి యెట్లు సహింపగలదు? మాత్రాజ్ఞకు నెదురాడునంతటిసాహసికురాలు గాదు. ఏవిధముననైన నాథునితనవలలో వైచుకొనునంతటి ప్రౌఢాంగన కాదు. కులస్త్రీలక్షణసమన్వితయగు ముగ్ధ. ఒకయెడ మాత్రాజ్ఞోల్లంఘనమునకు విముఖత, మరియొకదెస ప్రాణేశుని దీనస్థితికి అనుతాపము, ఇంకొకవంక చెలికత్తెలయొత్తిడి. పిల్లతెమ్మెర విసరుల కొంచెము కొంచెము విడిపోవు చిఱుమొగిళ్లమాదిరి లజ్జ విడిపోవ శృంగారాభినయములను చెలికత్తెలశిక్ష నభ్యసించి వానిని నాథునిపై ప్రయోగించెను. ఫలితము నిరాదరము. పైపైమెఱుగులు, తళుకుబెళుకులు, శృంగారాభినయములు మానసికప్రేమకు ఉద్దీపనవిభావములు గానేరవు. ఇవియన్నియు ఆంగికప్రేమ నభిలషించి కామోద్రేకులగువారికి మాత్రమే ఉద్దీపన విభావము లగును. మానసికప్రేమతత్త్వము వేఱు. అందులను సాత్త్వికమానసికప్రేమతత్త్వము సామాన్యులకు దురవగాహము. సరియే. విభూషితసౌందర్యముచేగాని, శృంగారవిలాసములచే గాని ప్రేమోత్పన్నము కాలేదుకద! ఇక ప్రేమ వీరిమధ్య గగనకుసుమమేనా, లేక తదుత్పత్తి కేమైన మార్గముగలదా? ఎప్పుడు నాథుడు భార్య సాత్త్వికగుణమును, సహజసౌందర్యముకురమున తిలకించునో ఆ క్షణముననే ప్రేమోత్పత్తి యగును. జలధరాచ్ఛాదితచంద్రికాప్రసారమువలె ఆమె సాత్త్వికస్వభావము భూషణాద్యలంకారప్రచ్ఛన్నమగు నంతకాలము నాథునికి ప్రేమశూన్యతయే కన్పట్టుచుండును. సుగాత్రి నాథునికష్టములనుచూచి భరింపలేక తత్సహాయార్థము దేహాలంకృతాభరణములను తీసివైచి నడికట్టు బిగియించి, సహజలావణ్యము వెల్లివిరియ పూమొక్కలకు దోహదము చేయుచు గుద్దలి జేబూని త్రవ్వుచు నీళ్లుపోయుచున్నపుడు శాలీనుని ప్రేమవీక్షణములు ప్రియురాలి సాత్త్వికగుణసంపదను, దయార్ద్రహృదయమును, ప్రేమస్వరూపమును, చూరగొన్నవియై ఆతనిహృదయక్షేత్రమున ప్రేమాంకురములను నాటుకొల్పఁజేసి వానినేవిధమున బహిర్గతము చేయుచున్నవియో కనుగొనుడు :

చ. అపు డతఁ డట్లుపేర్చు కుసుమాస్త్రుని యుద్ధతి నాఁపలేక "వె
ఱ్ఱిపడుచ! యెంతమాన్చిన నెఱింగెడిదానవు గావు నీకుఁ దోఁ
టపనుల కెంతదూర మకటా" యనుచుం దనయుత్తరీయవ
స్త్రపుమునుకొంగునం దుడిచెఁ దన్వికపోలపుఘర్మబిందువుల్.

చ. తుడిచినఁబోక మన్మథునిదుర్జనతామహిమన్ బొరింబొరిం
బడఁతి మెఱుంగుచెక్కిళులఁ బర్విడు ఘర్మముఁగాంచి యంత నా
బడలికచూడలేకిడుమపాట్లకుఁ జొచ్చి నలంగితంచు నె
క్కుడుతమకంబుతోడఁ దలఁగ్రుచ్చి కవుంగిటఁగూర్చె నత్తఱిన్.

ఈప్రేమమాధుర్యము వర్ణనాతీతము; మానసికము; స్వాభావికము; అన్యోన్యహృదయైక్యానుసంధానము; నిర్మలము; నిశ్చలభావసమన్వితము. తళుకుంబెళుకులచూపర హృదయముల తల్లడిల్లజేయు కులుకుమిటారి వయోవిలాసశృంగార చేష్టితముల నాకర్షింపబడి తద్విభావాంతర్ధానముతో ప్రేమరాహిత్యము కలుగు ప్రణయపరిణామముకంటె ఈసాత్వికమానసికప్రేమ—నిరాడంబరసముచితోల్లాసప్రేమ—వేయిమడుంగు లధికము.

శాలీనుని ప్రేమతత్త్వమును తెలిసికొంటిమి. ఇఁక సుగాత్రిప్రేమ యెట్టిది అనువిషయ మాలోచింతము. సుగాత్రి పతివ్రతాశిరోమణి. పతివ్రతా మాహాత్మ్యముచే శారదాదేవిని సుప్రసన్నరాలిగాఁజేసికొని జడివానవలన భర్తకేయపాయము కలుగకుండ కాపాడుకొనిన సాధ్వీలలామ. భర్తృమానసికప్రవృత్తి నెఱుంగకపోవుటచే భూషణాద్యలంకారధారణ మాతని శ్రేయోభివృద్ధి కారణమని ధరించినది. అంతియేకాని వానిజిగిబిగి సోయగముల భర్తృప్రేమ చూరగొనవలయు నని కాదు. భర్తతనయందు నిరాదరణచూపుచున్నను, కారణము దురూహ్యమైనను వానియందు ప్రేమను విడనాడలేదు. ప్రేమ అంగసౌఖ్యమునే ఆసించియుండినయెడల విరక్తికలిగియుండును. కాని ఆమెప్రేమ మానసికము. మనోదర్పణమున నాథుని ప్రతిబింబమీక్షించుచు సంతృప్తివహించినది. మంగళసూత్రం బీపాటి శుభస్థితినుండుట పదివేలనుచు చింతారహితయై మెలంగినది. నాథుని ప్రేమాంబుజము సహజలావణ్యసర[illegible]నందే లభింపగలదని తెలిసికొనినప్పుడు అలంకారముల త్యజించి

నాథునిమనోభీష్టమున కనువగు తెరగున సంచరించినది. సుగాత్రి గాఢతరప్రేమ నేవిధముగ వ్యక్తపరచినదో కనుగొనుడు :

“ఉ. ఆలలితాంగి చాలఁదడఁబచ్చుట నమ్మెయి నుండి సాహసో
ద్వేలత నంతఁజేరి కడుఁద్రిమ్మటచే శ్రమ మొందినారు గాఁ
బోలును బోదునా నిమరఁ బోయెదరేయని కప్పురంపుఁదాం
బూలము తావి భుగ్గురని ముంచుకొనం జెవిదండఁ బల్కినన్.

క. పైకొన్న పరాకున నతఁ
డేకోర్కిని వచ్చితనియె నింతియు వగతో
లోకమువారలు పతికడ
కే కోర్కిని వత్తు రనుచు నెంతయుఁ బొలసెన్.

... ...

మ. అకటా! యేమనిదూరుదాన మిము నాథా, వేగుజామయ్యెఁ బొం
దికగాఁ బాదము లొత్తరమ్మనుటగానీ యొంటి యేమోకదా
నికటక్షోణికి నేఁగుఁదెమ్మనుటగానీ కొంతనెయ్యంపుఁ బూ
నికతోఁ గన్నులు విచ్చిచూచుటయొ కానీ లేద యొక్కింతయున్.

... ...

ఉ. చిత్తము వేఱొక ర్తుపయిఁ జేర్చి మరల్పఁగ నేరకేమొ మీ
రత్తరళాక్షిఁ దెచ్చుకొనుఁ డాయకనావశమైన బంపుఁడేఁ
దెత్తు నవశ్యమున్ మఱియు దేవరకుంబలె నవ్వధూటికిం
దొత్తగుచున్ బనుల్ సలుపుదున్ నిజ మాడెద దైవసాక్షిగాన్.

క. తుదఁ జిక్కులేల మీమది
కొదదీరినఁ జాలు నమ్మ కొనవలసిన వ
చ్చెద నమ్ముకొనుఁడు నన్నో
హృదయేశ్వర! యేమి చింత యిది దెల్పఁదగున్.

అన్యకాంతనైన సమకూర్చెదనన్న విషయము మనము హర్షింపకపోయినను ఆమె గాఢతరప్రేమ యెంతవఱకు ఆమె మనసును స్వాధీనపరచుకొనెనో, తొత్తగుచు వేఱొకవనితకు నూడిగము చేసెదననుట కెంతమనోదార్ఢ్య ముండవలయునో చూపుటకు ‘చిత్తము వేఱొకర్తుపయి’ అనుపద్యము నుదాహరింపబడినది.

సుగాత్రీ శాలీనులకు అన్యోన్యప్రేమావిర్భాము కలిగి యెంతో కాలము కాకమునుపే తద్విచ్ఛిత్తి యేర్పడినది. కారణమేమి? మరల శాలీనుని మానసికతత్వమే యిందుకు హేతువైనది. ప్రియురాలి కౌమరంప్రాయము దినదినప్రవర్ధమానమై ఎల్లకాల మట్లే యుండగలందులకు ఆతన్వికి గర్భధారణ కలుగకుండునట్లు శారదాదేవివలన వరమును శాలీనుడు పడసెను. భర్తృసంగమమున పుత్రోత్పత్తియగునటులు శారదాదేవివలన సుగాత్రి వరమును పొందెను. నిజమనోభీష్టమునకు వ్యతిరేకముగ భార్య ప్రవర్తించినందులకై శాలీనునిమనస్సు చివుకుమన గంభీర హ్రదమున దూకెను. ఇదేటిన్యాయము! ఇట్టి దెక్కడనైననుకలదా! అను నంశము విచారణీయము. ఆవాంఛ వాని మనఃప్రవృత్తికి నిదర్శనము. అతడు వాంఛించినది సహజలావణ్యము. గర్భధారణము తన్నాశనహేతువని అది కలుగకుండుటకై వరము పడసెను. భార్యపొందిన వరమువలన తనకోరిక వ్యర్థమైనది. నిజమనఃప్రవృత్తి భార్య మానసదర్పణమున ప్రతిబింబితమై యుండెనని నమ్మినవాడు గావున అందు భిన్నప్రవృత్తియేర్పడుట గని నిస్పృహకు లోనయ్యెను. ఈప్రేమతత్వమెంతవరకు సత్యమను నంశము విచారణీయము. ప్రేమ అన్యోన్యహృదయైక్యసంధానమనుట నిర్వివాదాంశము. కృత్రిమసౌందర్యమున కన్న సహజసౌందర్యమే ప్రేమనిలయమునకు ప్రధానస్థానమగుట వర్ణనీయాంశము. కాని శాలీనునికోరిక యెట్టిది? అది స్వాభావికమా? ప్రకృతి విరుద్ధము కాదా? వాంఛనీయమా? అనుప్రశ్నలు వచ్చుచున్నవి. ఈ ప్రశ్నలకు ప్రతికూల సమాధానములే ఉత్తమములని తోచుచున్నవి. వైవాహిక తంత్రము కామసంతృప్తికొఱకే కాక వంశోద్ధరణమునకై యేర్పడినది. అట్టిచో వంశనాశనమగు కోరిక దుష్టము. భార్య సహజలావణ్యము తరుగకుండవలయునని కోరిన వేరొకమార్గముగా వరమడిగియుండిన ఉత్తమముగ నుండెడిది. ఈకోరిక అస్వాభావికమను విషయమును కవి విస్మరించియుండలేదు. అందుకనే సుగాత్రికి పుత్రవరమును శారదాదేవివలన ప్రసాదించెను. ఇట్లు శాలీనునికోరిక వ్యర్థముగాక, అటు సుగాత్రివాంఛ నిష్ఫలముగాక సరస్వతీప్రభావమున సుగాత్రీ శాలీనులు సుముఖాసత్తీమణిస్తంభులుగ వ్యవహరించుకాలమున వారికివంశోద్ధారకుడగు కుమారుడు కళాపూర్ణుడు జనకుడు సుముఖాసత్తిగను జనని మణిస్తంభుడుగను యేర్పడ ప్రభవించెను. *

ప్రభావతీ మధురలాలసలు—రాజసాంగికప్రేమ

కళాపూర్ణోదయోత్తరకథకు నాయిక మధురలాలస. పూర్వకథానాయికయగు కలభాషిణి ద్వితీయజన్మమున మధురలాలసగా జన్మించినది. మణికంధరుడు కళాపూర్ణుడయ్యెను. జన్మతోగూడ స్వభావాదులు మారినవి. నాయిక తొలిజన్మమున వేశ్య; ఈజన్మమున రాజపుత్రి. నాయ

---

* ఇక్కడ కథాసందర్భము తెలియనివారి కీ విషయము తెలియదు. గనుక క్లుప్తముగా వివరించెదను. శాలీనుడు హ్రదాంతర్భాగమున జలస్తంభనవిద్యచేనున్న మామగారి కృపను సింహపువారువమును బడసి మహేంద్రవాహనగుడి కేగి ఆదేవిని గొల్చుచుండెను. సుగాత్రిసుముఖాసత్తియనుపేరున నాదేవినే కొల్చుచుండెను. మణిస్తంభుడు (శాలీనుడు) కలభాషిణిని దేవికి బలియీయబోవ సుముఖాసత్తి తనకంఠ మర్పించి ఆయబలను కాపాడెను. దేవి ప్రత్యక్షమై ఆమెను పునర్జీవితనుగా చేసి ఆమె సత్యవచస్స్థితి బరగునని వరమిచ్చెను. సుముఖాసత్తీమణిస్తంభులొండొరుల గుర్తించుకొని కాసారపురమునసుండు కాలమున వినోదముగా సుముఖాసత్తి తాను పురుషుడుగాను భర్త స్త్రీగాను మారిన బాగుండునని యని శారదావర ప్రభావమువలనవా రట్లు మారగా తత్సంయోగమువలన వారికి సద్యోయౌవనుడగు కళాపూర్ణుడుదయించెను.

కుడు పూర్వము గంధర్వుడు, ఇప్పుడు రాజు. నాయికా నాయకులకు రాజకుల లక్షణములన్నియు పట్టుబడినవి. కలభాషిణీ మణికంధరుల యందు లేని విరహవేదనలు, చంద్రాదిదూషణలు, వనవిహారములు పాల యల్కలు వీరియందు గాననగును. స్వభావసల్లక్షణప్రేమ కామోద్ధృత ప్రేమ కెడమిచ్చినది. ప్రభావతీమధురలాలసలప్రేమ సామాన్య ప్రబంధ నాయికల ప్రేమవలెనే వర్ణితమగుటచే అంతవిపులముగ చర్చించవలసిన పనిలేదు.

మధురలాలసాప్రేమ రజోగుణప్రధానము. ఆప్రేమ ఈర్ష్యాసూయా సమ్మిళితమై నాథుని మనోవ్యాకులతకు కారణమగుచున్నది. కళాపూర్ణుని ప్రథమభార్యయగు అభినవకౌముదియందు అనవసరసంశయగ్రస్తయై ఈర్ష్యవెలిదోప యేమనుచున్నదో చూడుడు:

చ. విభుఁ డిఁక వచ్చునెప్పుడొకొ విఘ్నము లేమయినం ఘటిల్లునో
బభినవకౌముదీయుతము లైనవి యాకెకు నాదు సంగమం
మభిమతమాటగూడదద యొకప్పుడు నట్టిది గానినాడు దు
ర్లభము గణించునే సురవిలాసని వల్లభుఁ డన్యకాంతలన్."

అభినవకౌముది మధురలాలసను ద్వేషించిన ట్లెక్కడను లేదు. మీదుమిక్కిలి హర్షించినది. అట్లగుట ఈవిలాపము మధురలాలస కామోద్ధృతస్వభావమును చాటుచున్నది. కామప్రేరితయగు సతికి మానసికానందము దుర్లభము. మానసికానందశూన్యమగు ప్రేమ ఆంగికము. ఈర్ష్యాసూయలు కలుగుట కదియే కారణము. వీనికి గర్వము దోహద మొసంగుచున్నది. నాథుడు కాళ్లమీదపడి వేడవలసినదే. సకలరాజమకుటమణిగణవినిర్మితనూపురములను ఆయమ కాళ్లకు దొడగునట్లు ప్రతిజ్ఞ చేసిననేకాని ఆమెకటాక్షవీక్షణములు ఆయనపై ప్రసరించలేదు. ఈవిషయములో అభినవకౌముదికూడ తీసిపోలేదు. నాథునిశిరస్సు ఈయమపాదరజోలేశముచే గూడ పవిత్రమైనది. అపూర్వవీణావాద్యగానముచే ఆమె ఆగ్రహము శాంతించినది. ఇదియేనా నిష్కళంకమైన పవిత్రప్రేమ! ప్రేమస్వరూపమగు అవ్యాజహృదయానురాగ మెచ్చటనున్నది? మూతిబిగింపులు, తలవిరుపులు, మగనిపొడగని తెచ్చుకోలు ఏడ్పులు మొదలిడుటలు ప్రేమచిహ్నము లగునా? ఇరువురి హృదయముల కార్చిచ్చురగుల్కొనుట కివి సాధనములుమాత్రము కావచ్చును. ఆచిచ్చులో ప్రేమాంకురములు దగ్ధములుకాక నిల్చునా? ఈప్రేమ రాచపుట్టువులకే తగినదికాని యితరులకు తగదు.

ప్రభావతీప్రద్యుమ్నమునకు నాయిక ప్రభావతి. నాయకుడు ప్రద్యుమ్నుడు. ఇరువురు రాజవంశజులు. ప్రద్యుమ్నుడు కృష్ణుని కుమారుడు. ప్రభావతి రాక్షసేశ్వరుడగు వజ్రనాభునితనయ. మధురలాలసాప్రేమవలె ప్రభావతీప్రేమ రజోగుణప్రధానము; ఆంగికము. ప్రేమజనితానంద మనుభవించునది వివిధాంగములేకాని మనసుకాదు. మానసికోల్లాసము ప్రేమఫలముకాదు. ప్రభావతీప్రేమ మానసికమే యైనచో నీవిధముగ ప్రలాపించియుండదు!

సీ. ఆరతికిఁ గరంబు లైతిరే నవ్విభుఁ
గౌఁగిలింపఁగ నబ్బుఁ గరములార!
యాయింతికిఁ గుచంబులైతిరే నతనివ
క్షోనిపీడన మబ్బుఁ గుచములార!
యాలతాంగికిఁ జెక్కు లైతిరే నారమ్య
శీలుచుంబన మబ్బుఁ జెక్కులార!
యానెలంతకు వీనులైతిరే నాకళా
విదుమంతనము లబ్బు వీనులార!
తే. యట్లుగానోఁచకేల నా కైతి రకట!
యని నిజావయవంబుల కాత్మనగచు
బాల్యమునఁ దన్ను రమణ సౌభాగ్యకలిత
యనిన సాముద్రికులమాట లరసి తిట్టు.

ఇక నాయకుని విలాపముగనుడు:

……………………నా………
నీమోవిచిగురు తేనియలు గ్రోలెడియాస
నీమొలకనవ్వు వెన్నెలచలువగొను నాస
నీమృదుకపోల సన్నిధిని మోమిడునాస
నీమోహనశ్రోణి నిమురఁగలిగెదునాస
నీదుపాలిండ్లనానెడు వక్షమను నాస
నీదుశృంగారకళ నెలవులంటెడియాస
నీదుమణితామృతము నిండుఁజెవినను నాస
నీదులలితోరువుల్ నెమ్మినొత్తెడియాస
……………………………

ఈయిరువురిధోరణిచూడ ఆయాసలు లభించుటయే ప్రేమపరమావధిగా నెంచినట్లు స్పష్టమగుచున్నది. అవి లభింపకున్న ప్రేమకు వారిమధ్య తావుండదు. ఇందు ఉన్న తాళిమము గాని, ధీరోదాత్తత గాని, మాధుర్యముగాని లేదు. ఇచ్చట అనురాగము అంగసంతృప్తికేకాని మనస్సంతృప్తికి గాదు. నిశ్చలప్రేమోత్పత్తికి స్థానమేది? అంగసముదాయమా, మనసా? అంగసౌభాగ్యము చిరస్థాయి గాదు. అందువలన తజ్జనితప్రేమ శాశ్వతానందజనకము కాదు. మనసు నిరామయము, నిర్జరము. అట్లగుట మానసిక ప్రేమ నిశ్చలము, నిరవధిక విలాసభాసురము. అట్టి మానసికప్రేమ ప్రభావతియందు మృగ్యము. ప్రియుడు తనయం దనురక్తుడై యున్నవాడని తెలిసియు విరహవేదనపాలై నిజాంగములదుస్థితికి వగచుట, విలపించుట ఉత్తమప్రేమలక్షణము కాదు. హృదయసంతృప్తి మానసికప్రేమకు నిదర్శనము. సుగాత్రీప్రేమకును ప్రభావతీప్రేమకును నెంతతారతమ్య మున్నదియో కనుగొనుడు: సుగాత్రి అంగసౌఖ్య మాసించలేదు. మానసికసౌఖ్యసంతుష్టయై నాథునియందు కినుకవహింపక మంగళసూత్రము శుభస్థితినున్న నంతియే చాలునని సు[illegible]చిత్రయైనది. మనసార ప్రాణేశుని ప్రేమించి తత్ప్రియమహి

ప్రపంచమున ఆనందసౌరభముల నాఘ్రాణించినది. ప్రభావతి కాయానందము గగనపుష్పసదృశము. రతిసమయమున ఆమె పొలయల్కకు కారణమేది? "కడుఁజొక్కితిరతీ! మత్ప్రాణమా" అని ప్రద్యుమ్నుడు ప్రథమభార్యను సంబోధించెనను నీర్ష్యచే నాథు నవతలకు ద్రోసివైచి క్రోధోద్రేకసమన్విత యైనది.

" ఉ. చిత్తము వేఱొకర్తుపయి జేర్చి.........దైవసాక్షిగన్. "

అను సుగాత్రి పలుకులకును,

ఉ. వట్టిప్రియోక్తు లెందుఁ దగవా మిముఁబోంట్లఁ సజ్జ కాత్మ ను
న్నట్టివకాక యిప్పుడివి యట్టివయైనను నీకు మోహపుం
బట్టపుదేవియైన రతిభ్రాంతిన పల్కెదవేమొ నాథ! యే
గట్టిగ నా రతి ప్రమదఁగాను ప్రభావతియంద్రు నన్నిలన్."

క. అని మాన దుఃఖ ముద్దీ
పన మొందఁగ నవ్వధూటి ప్రక్కలెగయ నే
డ్చెను వెక్కివెక్కిలోలో
ననె యకటా యిదియు జీవనమె నాకనుచున్

ఈవిధముగా రోషగ్రస్తయై విలపించు ప్రభావతి పలుకులకును నెంతతారతమ్య మున్నదియో చూడుడు.

ప్రభావతీప్రేమపరిణామమున మరియొక నూతన విశేషమును తిలకింపుడు. భార్యలకు భర్తలయం దత్యధికానురాగ ముండుట సహజమే. కాని యితరులయెడల ప్రేమ (అనగా పితృమాతృభ్రాతృ ప్రేమలు.)యింకిపోవలసినదేనా? సుగాత్రి భర్తను ప్రేమించినది. కన్న తల్లిని ప్రేమించినది మాత్రాజ్ఞవలన భర్త కష్టములపాలాయె నని మాతృప్రేమను త్యజించలేదు. తల్లిమనసు నొవ్వకుండ; ప్రియుని హృదయము విరుగకుండ కార్యసఫలతగాంచిన సాధ్వి సుగాత్రి. ప్రభావతి యేమి చేసినదో చూడుడు:

చ. అని తనుఁగూర్చి దానవకులాగ్రణిపైఁ దెగలేని చింత నే
యునధిపుఁ గోటలగ్గలకు నుగ్రతడగ్గఱు భూరిసైన్యుఁ దం
డ్రినిఁ బరికించి యింతివిభునిందముఁ గాచికొనంగ వేఱ త్రో
వ నెమకికానకంతఁ బితృవత్సల భావముఁ బాఱనూకుచున్.

క. తోఁచని మూలనున్న య
నూనతదీయాసిఁ దెచ్చియొసఁగి గెలువుమీ
దానవపతిఁ దక్కిన యను
మానము మానుమనిపలికె మానవతి పతిన్.

దానవనాథుని తనూజకావున ఆమె హృదయము సహజ కాఠిన్యము వహించినది కాఁబోలును. లేకున్న అట్టి సమయమున స్త్రీజన సామాన్య స్వభావమగు దైన్యమునైనను కనఁబరచదా? ఏదియును లేక సంతోషపూర్వకముగ తండ్రిని సంహరింప ఖడ్గమొసంగుట ఎంత సాహసము!

శల్యాసురుడు-తిరస్కృత తామసప్రేమ

మహిషాసురమర్దనియగు దుర్గపై పగదీర్చుగొన కంకణము గట్టికొనినవాడు శల్యాసురుడు. జన్మమున రాక్షసుడు తాల్చినది భయంకరదీక్ష. అట్లయ్యు ప్రేమశూన్యుడు కాడు. నారికేళఫలము కఠినమైనదయ్యు గర్భగోళమున మధురపదార్థము నిముడ్చుకొనియున్నది. క్రూరత్వము ప్రేమావరోధము గానేరదు. అయినను అట్టివాని ప్రేమ వివేకదూరము; మోహాంధకారము విచక్షణకు తావీయదు. అభినవకౌముదిని చూచినదేతడవుగ "త్వన్మహనీయరూపరమణీయతావాగురం జిక్కినవాడనేను, నన్నేలుకొను" మని శల్యాసురు డామెవెంట బడెను. ఫలితమేమి? రసాభాసము 'నిన్ను మడియించినవానిదక్క యితరుల నేవరింప'నని అభినవకౌముది శపథము పట్టినది. ఎంతఘోర శపథము? ప్రేమించినందుకు ఫలమా యిది? కాని అభినవకౌముది కళాపూర్ణుని ప్రియునిగా గైకొనిపోవుచు రాక్షసుని వరింపజాలదు. వలదన్నను వినక తన్ను వెంటాడుటచే ఆమెకు తామసము హెచ్చి యీకఠినశపథము పూనినది. అంతటితో ఆమెయం దనురక్తిని దనుజుడు విడనాడవలసినదికాని రాక్షసులు తమోగుణప్రధాను లగుట వారిపట్టు మొండి పట్టు. క్రోధము వహించిరేని అమానుషఘోరకృత్యముల నొనర్చెదరు. ప్రేమ వహించిరేని వారు ప్రపంచమునే మరచిపోదురు. సీతమీదిమోహాంధకారమున రావణుడు అదృశ్యుడు కాలేదా? శల్యాసురునకు నదేగతి పట్టినది. అభినవకౌముదిపై వానికత్యధికప్రేమ జనించినది. ఆమె తిరస్కరించిన కొలది ఆప్రేమకు పట్టుదల అధికమైనది. ఎట్టులైనను ఆమె పొందు సమకూర్చుకొనవలయునని వాని యాస. క్రోధాగ్నిగుండమున ప్రేమరసపానమునకై ప్రయత్నించువాడెట్టిమూర్ఖుడో ఎట్టిఅంధుడో వేరే చెప్పబనిలేదు. కామమునకు చేతనాచేతనజ్ఞానము శూన్యము. తామసులగు రాక్షసులవిషయములో వేరుగ చెప్పనవసరములేదు.

శల్యాసురుని ప్రేమ మూర్ఖమై కన్నుగాననిదియైనను క్రోధోద్ధతము కాదు. ప్రేమ లబ్ధముగామికి బరితాపము వారిమాటలలోను ప్రవర్తనలోను సువ్యక్తమగుచున్నది. బలవంతముననైనను పొందగోరుటచే వాని ప్రేమ కామప్రేరితమనుటకు సందియము లేదు. అట్లయ్యు, వాని ప్రేమ నిక్కవము; హృదయస్థమై అగాధమైనది. అందువలననే క్రుద్ధస్వభావము మాత్రము వహించలేదు. ఆయువతి తన్నేకారణమున తిరస్కరించుచున్నదియో వానికి గోచరించలేదు. తాను ప్రేమించెను; తన్ను ఎందులకని ప్రేమింపకపోవలెను? ఇదియే వానిపట్టుదల; విచారము. వీనిలో నిమగ్నుడగుటవలన వానిదీక్ష అంతర్ధానమైపోయినది. కాముకులకు మరియొకప్రపంచ మెక్కడిది?

అట్లు అభినవకౌముదిచే తిరస్కరింపబడి మహేంద్రవాహనాశక్తి దేవాలయమున మూర్ధము గండకత్తెర గూలదన్ని ఆశక్తిచేత నన్ను చంపువాడు చచ్చునట్లు వరముగైకొని తిరిగి అభినవకౌముదిని

కలిసికొనెను. తన్ను చంపువాడు చచ్చును గనుక యెవరును తన్ను చంప ప్రయత్నింపరు. తన్ను చంపినవానినే వివాహమాడునట్లు ఆమె పట్టినప్రజ్ఞ వ్యర్థమగునుగదా. కనుక తనకామె తప్పక లోబడి తీర వలయును. ఈయూహాలచే వాఁడామెను మరల వెంటాడదొడగెను. ఆమెచేతిలోని కృపాణమును చూచి తన్ను స్వయముగా చంప ప్రయత్నించి తాను చచ్చునేమో యని భీతిల్లి యిట్లనుచున్నాడు:

చ. అతఁడపుడాసుధాకరనిభాననఁ గన్గొని సంభ్రమించుచుఁ
మతి గలఁగంగనిట్లనియె నాపయివచ్చిననీకు నిష్టమై
వతములయాన సుమ్ము వరవర్ణిని యెందుఁ దలంకనేనుఁదు
ర్మతివయి నీవు నాకతెగి క్రమ్మగ్గదవో యని తల్లడిల్లెదన్.

ఇంతటనైన ఆమె సమ్మతించునేమో యనివానియాస. ఇందుకు అభినవకౌముది యుక్తియుక్తముగా ప్రత్యుత్తరమిచ్చినది. "నీమీఁదరానంత యెఱుంగనిదాననే యేనునీతలఁపు బడిన నడిచెద"నని చెప్పినది. ఇందు వానికి ఆశాకిరణము గోచరించినది. నిజాభివాంఛిత మనుకూలమైన ట్లెంచుకొని ఆమెతోగూడ శ్రీశైల పర్యంతము ప్రయాణమొనర్చి తుదకు విసిగి యిట్లనియెను:

తే. అంతటవిసివి యతఁడా లతాంగిఁబిల్చి
నాతలంపువెంబడి నీవు నడిచెదనుచుఁ
బలికి తిదియేమి చెపుమ నీభంగు లిపుడు
వనిత! నను భ్రమియించెదో యనుచుఁబలికె.

చ. పలికిననేను నీతలఁపుపద్ధతిగా కిపుడేమి మీఱి వ
ర్తిలితిఁ దొడింబడిన్ నిను వధింపగ వచ్చెదనో యటంచు నా
కలుగుచు రాక మానుమని యానలు పెట్టఁగ నప్పుడేను నీ
తలపుబడిం బ్రవర్తిలఁగ దానవ! పల్కితి తప్ప నిప్పుడున్."

'నీతలపుబడిననడిచెద' ననగా నిన్ను చంప నీమీదికిరానని ఆమెయర్థము. నాయిష్టప్రకారము నడచునుగదాయని దానవు దూహించిన యర్థము. పాపము! మోసపోయినాడు. రసికురాలగు ప్రౌఢాంగనయెక్కడ? వివేకజ్ఞానశూన్యుడగు రాక్షసుండెక్కడ? ఆమెమాటలలోని భావ మర్థముచేసుకొనునంతటి తెలివితేటలు వీనికెక్కడివి? సౌరభములేని పుష్పమువలె వివేకములేని ప్రేమయుండి లాభమేమి?

ఇంతటితో వానికి మరల నిరాశ సంభవించినది. కాని ఆశా లేశము ఒకమూల బాధించుచునే యున్నది. ఆమె తనను బలహీనునిగా నెంచినదని తనశక్తిసామర్థ్యములు చూపువాడై ఆమెకు దాకకుండ గాఢగురుతరద్రుమములు గుదిగుచ్చునట్లుగ, నిఖిలజంతుతతులు నేలఁ గలయునట్లుగ నొడలు వీఁగించి ఘోరశిలలవృష్టి సురియించెను.

ఆ. ఇత్తెఱంగునఁ దనశక్తి యెఱుకపఱచి
యిఁక వరింపక చనియెదే యీవు చనిన
చోటులన్నియు నాబల నూర్తిచేత
బిడుగుపాటిన ఢొంకయై పెంపడంగు.

ఆ. దానవఖిల భయనిధానంబ వసుదు నీ
యన్వయమునలేని యట్టి తిట్టు
గుడువ నీకుఁదగునె కోమలి! యది యెంచి
యైన నను వరింపు మనియుఁ బలికె.

నయమున భయమునఁ బ్రార్థించెను. వానిరోదన మరణ్యరోదన మైనది. కాకేమున్నది! కొండదొలచిన జలమూరునా? అభినవకౌముది వీనియందు కాఠిన్యమువహింప వీనిదీనాలాపము లెట్లు ఫలించగలవు? మణికంధరుని ఖడ్గాహికి ప్రాణవాయుల నర్పించుటయే వాని ప్రేమ ఫలితము.

యజ్ఞశర్మ - విప్రలంభప్రేమ

నిరతాన్నప్రదాతయగు సోమశర్మ పుత్రుడు యజ్ఞశర్మ. సోమశర్మ అవసానకాలమున పుత్రునిజీరి తనవలె నిరతాన్నప్రదానము చేయ వలసినదిగ ఆజ్ఞాపించెను. పితృాజ్ఞ నాదలవహించి వచ్చినవారికి లేదన కుండ భోజనమిడుచుండుటచే యజ్ఞశర్మచేతనున్న ధనము వ్యయము కాగా భార్యల ఆభరణముల సైతము వెచ్చించియు ధనాభావముచే భార్యావిక్రేత యయ్యెను. భార్యలయందుప్రేమ, పితృాజ్ఞ ఆతని నిట్టటుచేయ తుదకు పితృాజ్ఞయే జయముగాంచెను. అగ్నిసాక్షిగ వివాహమై నిజహృదయానురాగాంకురములనుప్రేమరస దోహదముచే పెంపొందించుచున్న నారీమణులను విక్రయించి వారిని మోసగించి తాను మోసముదెచ్చుకొనెను. పితృాజ్ఞానిర్వహణమునంతైనను పితృ భక్తియే ప్రధానకారణమనుటకు వలనుకాదు. అది స్వార్థప్రయోజన ముతో గూడుకొనియున్నది. సంతతాన్నదానమువలన చతురాగమ సంతాన ముదయించునని తండ్రి చెప్పియుండుటవలన తదర్థమై తదాజ్ఞా నిర్వహణమునకు పూనుకొనెను. అందుకని భార్యలతెగనమ్ముకొనుట యెట్టితెలివి? భార్యలు లేక సంతానప్రాప్తి కలుగుటెట్లు? 'బుద్ధిజాడ్య జనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్' అను పెద్దనార్యునివాక్యము ఇతనియందు సార్థకత వహించుచున్నది. అన్నదానఫలము వ్యర్థము కాదుగదా! భార్యల తెగనమ్మినను ఏదోవిధముగ సంతానప్రాప్తి కలుగునని ఆతనిమూఢవిశ్వాసము. భార్యలను విక్రయించెను. ఆతరువాత జరిగినదేమిటి? వియోగవ్యథ. అది భరింపలేక దేశద్రిమ్మరి యయ్యెను. చేసినది మహాక్రూరము; మోసకృత్యము. వానిభార్యలు నలువురు మహాపతివ్రతలు. భర్తృదీక్షాపరిసమాప్తికై ఆభరణములను సంతుష్ట హృదయములతో నొసంగిరి.

ఉ. సొమ్ములు వేడిపుచ్చుకొనుచోట్ల సపత్నులమత్సరంబులో
కమ్మన నెచ్చటం గలదుగాని నిజాభరణంబులెల్లఁ దా
రిమ్మెయి నాథువచ్చమున కిచ్చుట కొండొరుమీఱు పుణ్యపుం
గొమ్మలు వీరె యంచు జనకోటి నుతించెను వారి నర్తతిన్."

ఇట్టి నిష్కళంక ప్రేమస్వరూపిణులను ధనార్జన వ్యాజమున [illegible] పిల్చుకొనిపోయి ఓడనెక్కించి హృదయరుధిరములో చేతులు

కడిగికొనెను. పాపము! వానిభార్యలు పతిమోసమును గ్రహింపజాలక చేహరియే పతిని మోసగించి తమ్ము గొంపోవుచున్నాడని ఆక్రోశించిరి. దుఃఖభారమును సహింపలేక సముద్రమున నురికిరి. యజ్ఞశర్మవంటి మహానుభావులు ప్రపంచమునం దుందురా యని సంశయము. ఒకవేళ యుండిన నుండగూడదా! ధనతృష్ణకు లోనగువా రెట్టి యకృత్యముల నైనను చేయుటకు జంకరుగదా! భార్యల తెగనమ్మి ఆధనముచే అన్నదానముచేసి తత్ఫలితముగ చతురాగమసంతానము బడయనెంచిన యజ్ఞశర్మ వివేకము వేనోళ్ల పొగడినను తీరునా! గగన కుసుమము నాశించి ఆత్మీయోపవన పుష్పచయము నాశమొనరించుకొనుట అజ్ఞానకృతము గాక మరియేమగును?

సరస్వతీ చతుర్ముఖులు—ప్రణయకలహోద్ధృతప్రేమ

కళాపూర్ణోదయ వస్తుసంస్థకు హృదయము సరస్వతీ చతుర్ముఖుల ఘట్టము. వారి ప్రణయకలహము కథోత్పత్తికి ప్రధానకారణము. ఆవిషయము కావ్యము సాంతముగ చదివిననేకాని యర్థముగాదు. ప్రస్తుతాంశ మావిచారణకాదు గనుక అందలిప్రేమవర్ణనము నుమాత్రము పరిశీలింతము. వజ్రమునకు సానయుబోలె ప్రేమవికాసమునకు ప్రణయకలహము మెఱుగుసాధనము. ఈతత్వమును కవి ఈఘట్టమున ప్రదర్శించెను. ఇక్కడ నూతన ప్రేమావిర్భావము వర్ణితముకాదు. అన్యోన్యప్రేమ చిరస్థాపితమై యున్నది. ప్రణయకలహమువల్లప్రేమపొందెడి నూతనవికాసము, మాధుర్యము వర్ణింపబడినవి. ప్రేమ కాలవాల మగు విభావసంస్థ నేవిధముగ ప్రథమముననే సమకూర్పబడియెనో కనుగొనుడు :

గీ. తరుణసంతానకచ్ఛాయఁ దలిరుఁ బాన్పు
నందు నాసరోవరమున కభిముఖముగఁ
బవ్వళించెను దనపాదపల్లవంబు
లూరువులఁ జేర్చుకొని వాణియొత్తుచుండ.

ఈమధురశృంగారసమావేశము అవిరళప్రేమ విస్ఫూర్తికి నిదర్శనము. చతుర్ముఖుడు నాలుగుమోముల సరస్వతీముఖాబ్జమధుపానప్రయత్నింపఆయమ ప్రణయసమ్మోదవిభాసురఫణితి 'మీమొగంబులునాల్గు నీమాడ్కి నువ్విళులూరిన నేకాస్య నొకతె నేనుజాలుదునే'యనివారింపదొడగెను. అందుమీద నాథుడు 'అంగనముఖాబ్జము బల్మినివంచి మోవిపైపలుచేర్చి యొకించుక నాటునట్లుగా,' తత్కారణమున ఆమెకు గళాబంధురమై యొక్క మధురాంచితశబ్దము కంఠసీమలో నుదయించినది. తన్నిర్గమన నిరోధమునకై అవ్వాలిమొగంబుగా మరలిన అవ్విరహంబున నోర్వలేక ఆపాలయల్క మాన్ప మధురవాక్ఫణితి పుణోవర్తి శాఖాసమాసజ్జిత సమంజసరత్నపంజరంబున నున్న చిలుక శోకకథ చెప్పఁబూనిప్రియాప్రణయకలహవృత్తాంతము వస్తుసంస్థగ గ్రహించి విచిత్రముగా కళాపూర్ణుడనురాజు చరిత్ర చెప్ప నారంభించెను. కొంత చెప్ప నప్పటికి వాణి యలుక కొంచెము సడల వాని తలిదండ్రు లెవరని ప్రశ్న వేయగా బ్రహ్మ:

సీ. అభినవకౌముది యనుకాంతచే నంత
వరియింపఁబడియె నవ్వరవిలాసుఁ
డాతనికిని సుముఖాసత్తి యనునది
తండ్రియు మఱి మణిస్తంభుఁ డనెడి
వాఁడు తల్లియునన వాణి హాసంబుతోఁ
గ్రక్కునఁ గ్రమ్మఱి కౌఁగిలించి
యింతలోనన యీర యెన్ని తబ్బిబ్బులు
దద్దరిల్లకుఁడంచు ధవునివీఁపు
గీ. చఱిచి యెట్టెటు లారాజు జనని మొగది
యును జనకుఁ డాఁడువాఁడునా యనుచు మఱియు
మిగులనవ్వుచుఁ జెప్పుడా మీఁదుప్రాణ
రమణ మఱి యేమియయ్యె నారాజనుటయు.

క. ఆనర్మలీలచేత శ
తానందుం డధిక సంభృతానందుండై
తానును మేలొప్పఁగన
మ్మానిని మెడఁ గౌఁగిలించి మక్కువమీఱన్.

కళాపూర్ణుని తదనంతరవృత్తాంతమును చెప్పెను. అందు ప్రతివాక్యమును వ్యాఖ్యగావించి తమప్రణయకలహవృత్తమునకు సమన్వయార్థమును వివరించి సరస్వతి నాథుని ఆనందాబ్ధి నోలలాడించెను. ఈ ప్రేమపరిణామము అమోఘము; మఱి మధురము; హావభావ విలాసవిభాసురము.

పైన వివరించినటులు సూరనార్యుడు ఆఱువిధములను ప్రేమ వర్ణనలు చేసియున్నాడు. వివిధగుణసమన్వితులగు స్త్రీపురుషులను సృష్టించి తద్ద్వారా సామాన్యముగ లోకముననుండు వివిధప్రేమస్వరూపములను విశదీకరించెను. ఇట్టికావ్యనిర్మాణము సూరనార్యుని స్వతంత్రసృష్టి; ఇతరకవు లెవరును త్రొక్కని నూతనమార్గము. ఇతని ప్రతిభావిషయములలో నిదియొకటి. ఈకవిశిఖామణి సంపూర్ణప్రతిభ నెఱుంగవలయుననిన తత్కృతకావ్యములనే చదువవలయును. వానిని చదువమొదలిడిన ముగించుడనుక రసజ్ఞులగువారికి విడువ మనసొప్పదు. కథా చమత్కృతి పాఠకునిహృదయము ముందునకు లాగుకొని పోవుచుండును. ప్రతిపద్యము రసోదంచితమై సరసపదగుంభితమై భావగాంభీర్యసమన్వితమై హృదయరంజకమై యొప్పుచుండును. ఇట్టి సలక్షణ సమన్వితములగునవియేకదా కావ్యములు!

చ. మనమలరించుపోకడల మంజులపద్యము లల్లనేర్పునన్
వినుతవిభావిభావ రసవిస్తృతియందున వస్తునిర్మితిన్
ఎనయునుపజ్ఞ పాత్రగతి హృద్యములైన యపూర్వప్రేమవ
ర్ణనముల నద్వితీయుఁడగు ప్రాజ్ఞకళానిధి సూరనార్యునే
ననయము భక్తి రంజిలఁ గృతాంజలిఁ గొల్తు భజింతు నెమ్మదిన్.

ఆటలలో, నాటకములలో బహుమతులు, పొందిన బాలురు బాలికలు, ఉపాధ్యాయులు, [illegible]



కమిటీమెంబర్లు—ఆరోగ్యవారము, వేటపాలెము

ప్రాణప్రయాణసమయవిస్మృతి

ఎల్లమరాజు వేంకటనారాయణభట్టు గారు

‘ఉన్నది మృత్యు వెల్లర కహో’ యని విజ్ఞులు చాటుచుండఁగాఁ
గన్నులు గానరాక మదగర్వమునన్ జరియించు చుంటి, నీ
మన్నన కింత పాత్రమయి మానితరీతిఁ జరింపనైతి, నా
చన్నయనంతరం బెటులు సాఁకెదొ? నీయదె భార మీశ్వరా!

కనులకు విందుఁ గొల్పు ఫల కమ్రగుళుచ్ఛ సుమాళు లుండఁగా
వనితలఁ జూచి మెచ్చితి, నపారముదంబునఁ దేలియాడు భ
క్తుని సరసన్ వసింపకయె కూళలఁ జేరి రమింపఁ బోతి, నా
చనినయనంతరం బెటులు సాఁకెదొ? నీయదె భార మీశ్వరా!

దేహము తీఱినంతటనె తీవ్రతరంబగు నగ్నికీలలం
దాహుతి సేయ దండధరు నండకుఁ బుచ్చెదరంచు నందు, రా
యూహమె నిక్కమేని యయయో భరియింపఁగఁ జాల, నిప్డె, స
న్నాహము సేసి నిన్ను శరణంబని సొచ్చితి, కావు మీశ్వరా!

పొలుచు సమస్త సంపదలు పోయినవేళఁ గలంత దాఁక బూ
మెలు పచరించు బందుగుల్ మిత్రులు దవ్వగు వేళ, దారయున్
దొలఁగఁ బ్రపంచయాత్ర యతిదుర్భరమై కనుపట్టువేళ, నీ
వెలసి సహస్రబాహువుల నిత్తువు శాశ్వతసౌఖ్య మీశ్వరా!

పలుకుల కందరాక కనుపట్టక దర్శన మీక యున్న, భ
క్తులు మది నిన్న వాఙ్మనసగోచరుఁడంచు నుతింపఁ, గర్మచ(?)
క్షులఁ గననేర్తునే, ఖలుఁడ ఘోరమందాంధుఁడఁ జేరనేర, నం
జలి ఘటియింతుఁ గైకొనుము, సైపుము పాపభరంబు నీశ్వరా!

గ్రహచారము

క్రొత్తపల్లి సూర్యరావు గారు

సూర్య చంద్రులు దేనిసాక్షులు శ్రుతిస్మృ
తివిహితంబులు కర్మలు దేన జరగు
నెద్ది పుణ్యంబు ప్రత్యక్షమేని గోప్య
మట్టి జ్యోతిషమునకు సాష్టాంగనతులు.

[సూత్రధారుఁడు -పుష్పాంజలిచల్లి నిలుచును.]

నటి—(ప్రవేశించి)సభాయైనమః.(అని సభకుమ్రొక్కును.)

సూత్ర—సుందరీ! తిక్కదిరిగినదా, వచ్చితివి!

నటి—తల కెక్కునంతవఱకుఁ గుంటిప్రశ్నలువేసికాదు లేదనినఁగాని తేలదుగదా!

సూత్ర—నీవు క్రొత్తగా నేమి తేల్చెదవు? వేత్తలే తేల్చినారు.

నటి—గణితశుద్ధిలేకయే చెడునుగాని గ్రహగతి లోప మునఁ జెడదనియా?

సూత్ర—ఆఁ! పంచాంగము లబద్ధములైన నక్షత్రము లబద్ధములా!

నటి—ద్వంద్వార్థములో నిదమిత్థమని నిర్ణయింపఁజాలక ధర్మాధికారి హింసకుని నిర్దోషియని విడిచినను హింసాఫలముమాత్రము వానితలపై నెక్కి కర్తవ్యము నెఱపకమానదు.

సూత్ర—ఏదియు నట్లే. నీకు విశ్వాసము లేకపోవచ్చును. ఒకనికున్నను, జక్కని గణితజ్ఞుఁడు దొరకక ఫలములు తాఱుమాఱు కావచ్చును. ముహూర్తకాలమున భేదము లెత్తుకొనుట యొకప్పుడు సంభవించును.

నటి—మఱి పెద్దపెద్దవేయేల విశ్వసింపకున్నారో?

సూత్ర—దుర్వాదములలో దిగి పేరుతెచ్చుకొనుటకు. ఇట్టివారే—

గీ. తుమ్మునకు దగ్గునకు శంక దోఁప నిలిచి
గుమ్మమున నెవ్వరే నిల్వ నుమ్మలించి
లేచునప్పుడె యెవ్వనిఁ జూచినానొ
విధియటంచును వ్రాఁతంచు విసుగువారు.

నటి—మతాంతరుల కీపట్టుదల యున్నదా! శకునములు వారుచూడరు.

సూత్ర—శకునము లన గ్రహసంచారవశములే కాని వేఱుకాదు.

నటి—తుమ్ము గ్రహచార సంబంధమేనా?

సూత్ర—అగును. నీవు పయనమగుదువు; ఎవ్వరో తుమ్ముదురు; తద్దోషపరిహారార్థము కొంతసేపు కూర్చుందువు; ఇంతలోఁ గొన్నినిమిషములు గడచును; సకాలమునఁ బోఁజాలవు; నీవుచూడవలసిన వారెందో పోదురు; రైలు మించును.

నటి—ఇది గ్రహచారమా?

సూత్ర—నీవుకూర్చుండిన రెండునిమిషములు సూర్య గ్రహము చరింపకుండఁ గూర్చుండునా?

నటి—మతాంతరుల కిట్టి వెట్టులు లేవేమో!

సూత్ర—లేకపోలేదు. వారికి శకునము లున్నవి. గ్రహచారముపై నమ్మకమున్నది. కాని పాటింపమని చెప్పచుఁ బాటింతురు. ఆపాటించుట వారెఱుఁగరు.

నటి—అదియెట్లో చెప్పుఁడు.

సూత్ర—విశ్వాసములేని పాశ్చాత్యుఁడు “అదృష్టవశమున దానిం గాంచితిని. ఇదివాని విధి”యనును. అదృష్టమేమి, విధియేమి? ఇట్టివియే గ్రహచారములు. మనకు గోచరింపనివి యదృష్టములు.

నటి—యవనులకుఁ గలవా యిట్టివి?

సూత్ర—అందఱకును గలవు. శుక్రవారమునాఁడేకాని దేవుఁడు పిల్చినఁ బలుకఁడా—ఆదివారమునాఁడేల పని చేయఁగూడదు? అది శుక్రగ్రహబలము, ఇది సూర్యగ్రహబలము గలదినములు. యోజించిన నన్నియు గ్రహచారములోనికి దిగుచుండును.

నటి—ఈభేదములు స్పష్టముగా మన కెట్లు తెలియును?

సూత్ర—జాతక ముహూర్త సిద్ధాంతములు మూఁడును జక్కఁగాఁ దెలిసిన వారివలన.

నటి—ఓవిద్వాంసులార, మా కైశ్వర్య మెపుడుపట్టునో తెల్పరా?

సూత్ర—నీ కీ పరాధీనవృత్తి వదలిననాఁడు.

నటి—నా కీపరాధీనవృత్తి మిమ్ముఁబట్టి వచ్చినది.

సూత్ర—నీకుభర్తనగు నన్నుఁబట్టి యీస్థితివచ్చినది. ఇట్లే కొందఱకు భార్యనుబట్టి గజాంతైశ్వర్యము పట్టును.

నటి—నవ్వుచు ననుచున్నదానను. అడవియుసిరిగకును నంబుధిలవణమునకును సంబంధ మెట్లుకూడునో?

సూత్ర—నీ వొకయింటఁబుట్టితివి; నేనొకయింటఁబుట్టితిని; మనయిద్దఱకు సంబంధ మెట్లుకలిగినది? గ్రహచారవశము.

నటి—మన కీముసుఁగులో గ్రుద్దులాట గ్రహచారమేల? ఈప్రదర్శనఫలమేదో చూతము.

సూత్ర—అగును సర్వము దీనిచే నీకుఁ దెలియును. నీ యన్న యనుమానమును దీఱును.

నటి—అతనికి బొత్తిగా నమ్మకము లేదు. అంతయును ధనమహిమయేకాని యొరులచేయి యందేమియు లేదనును.

సూత్ర—పైపైమాటలవి. ఆతఁ డన్నియు నెఱుఁగును. తన మహిమయే యైనఁ దా నొక మహారాజుగా మాఱరాదా?

నటి—ఇదే యిపు డాతఁడు మహారాజమంత్రిగా మాఱుచున్నాఁడు.

సూత్ర—ఇఁకనేమి చూడుము. గ్రహములు వానిచారము మొదలగువానిపై నమ్మకములేదని చేయు నాతని మిథ్యావాదము చూచి తీరవలసినదే.

[అని నిష్క్రమింతురు]

[మంత్రి, భార్య ప్రవేశించుచున్నారు]

మంత్రి—(కూర్చుండి) ఎవ్వఁడురా! బండి యింకను గట్టలేదా? నేఁడు కొంచెము ముందుగాఁ బోవలయును.

సేవకుఁడు—(ప్రవేశించి) తోలువానికి జ్వరమువచ్చినది.

మంత్రి—అదియేమి గ్రహచారమో పనియున్ననాఁడే యన్ని యాటంకములును! బండివలదు; గుఱ్ఱమును పల్లించి తెమ్మనుము.

సేవ—చిత్తము. (అనిపోవును)

భార్య—ప్రాణేశ్వర! మనముండునది మూఁడుదినములు. నేఁడింట, రేపు మంట. ఉన్ననాళ్లలో మంచిమార్గమునఁ బేరుతెచ్చుకొనుటకై యత్నింపవలయును.

మంత్రి—ఏమీ! నా కాఁడుదానిమాటలు వినుయోగము పట్టినదా! నా కెంతమాత్రమును విశ్వాసములేదు. మహారాజుగారి కావెఱ్ఱి యెక్కుడు. ఇట్టిది దుర్వ్యయమనియే నాయభిప్రాయము. కావుననే నే నాబ్రాహ్మణునకుఁ బారితోషిక మిచ్చుటలో నడ్డు వచ్చితిని.

భార్య—ఇచ్చువారి కడ్డువచ్చుట యొక్కటి - అందునను బ్రాహ్మణుఁడు, విద్వాంసుఁడు; సత్పాత్రత్యాగము కాని దుర్వ్యయముకాదు.

మంత్రి—అపాత్రత్యాగము. బ్రాహ్మణుఁడా! బ్రాహ్మణుఁడే—

భార్య—అదిగో; నే నెఱుఁగుదునుగదా! బ్రాహ్మణులు స్వార్థపరులై యిట్టి జ్యోతిషమును సృష్టించికొన్నా రని మీరనఁ బోదురు.

మంత్రి—అనఁ బోవుట యేమి? ఘంటాపథముగా వేయి సారు లనుచున్నాఁడను.

భార్య—స్వార్థ మిం దేమి కలదు? మన భావిఫలము సూచించుట మనమేలున కే. ఇది పరార్థమేకదా!

మంత్రి—మన యొద్దినుండి ధన మేల కొనవలయును?

భార్య—కష్టములలోఁ జిక్కుకొనకుండ ముందే తొలఁగించినాఁడని ప్రత్యుపకారబుద్ధిచే నిచ్చుచున్నాము గాని బలవంతముగా వారు కొనుచున్నారా! మన ముచేయు పనులలో స్వార్థములేదా! వేతనముగొనకుండ మీ రూరక మంత్రిత్వమున మెలఁగరాదా! నాథా! మంచి యెన్నఁటికిని మంచిది.

మంత్రి—నాకు జాతకాదులపై నమ్మకము కలుగలేదు. ఏమో వేళావిశేషము. వానిదురదృష్టమును బట్టియే సభలో నాకడ్డుపెట్టవలయునని బుద్ధిపుట్టినది.

భార్య—మీరు నోటితో విశ్వాసములేదని చెప్పినను మనఃపూర్తిగా విశ్వాసముకలవారే. అది స్వభావము. మనుజున కది తనంతటనే పుట్టును. గ్రహచార మందురు; యోగమందురు; అదృష్టమందురు; వేళావిశేషమందురు. మీ రాడినమాటలే మీకు విశ్వాస మున్నట్లు తెల్పుచున్నవి.

సేవ—(ప్రవేశించి) గుఱ్ఱము సిద్ధముగానున్నది వేంచేయవచ్చును.

మంత్రి—మంచిది. ఆలోచించెదను. నాకు నచ్చునట్లు చెప్పకున్న నాపట్టువిడువను.

[అని లేచివెళ్లును.]

భార్య—తాటస్థ్యమును వహింపుఁడు. కాని బ్రాహ్మణ తిరస్కారమువలదు. ఇది నాప్రార్థన. సేవకా! ఈదారి నేపోయెదరు. ఆ దైవజ్ఞునితో 'నా కొక్కసారి దర్శన మిచ్చి పిమ్మట సభకు విజయంచేయు' మని చెప్పుమురా. (అని యాలోచించును.)

సేవ—అమ్మగారి యానతి. (అని వెళ్లును)

దైవజ్ఞుఁడు—(ప్రవేశించి) అమ్మగా రెందున్నారు?

సేవ—అయ్యవారు! అల్లదె వారాండికలోఁ గూర్చున్నవారు; రండు.

భార్య—(విని) పండితవర్య! ఇందు విచ్చేయుఁడు. ఎదురేగి నమస్కరించి కూర్చుండబెట్టును.

దైవ—అమ్మా! మంత్రిగారు సభలో నన్నవమానపఱచినారని మీ కిబ్బంది కలిగియుండునుగాని నాకెంతమాత్రమును లేదు.

భార్య—అయ్యా! ఇబ్బందియేకాదు; దుఃఖము వచ్చినది.

దైవ—నాకేమియుఁ గ్రోధమురాదు. ఎవ్వ రెంతప్రశ్నించిన నంత నావిద్యకు మెఱుఁగువెట్టుట—

భార్య—మీ విద్యను బరీక్షించుటకు వీ రెంతటివారు! మహాముని సమ్మతములో మనుష్యుని సమ్మతి యెంతటిది?

దైవ—త్రిముని సంభావ్యము. భాష్యములపై భాష్యములు గల శాస్త్రములలో నిప్పటికిని వాదములు, వాక్యార్థములు, పూర్వపక్షములు, సిద్ధాంతములు జరుగుచునేయున్నవి. విద్య కంతమెక్కుడ?

భార్య—మొద లెఱుఁగనివారికి వాదముతోఁ బనియేమి?

దైవ—అమ్మా! భయములేదు. వాదింపనిమ్ము; ప్రశ్నింపనిమ్ము. సమాధానమైనపుడే వారిని మెప్పించి బహుమానము గొందును.

భార్య—ఎట్లో కరుణింపవలయును. అవసరమైనపుడు నాకు దర్శనమిచ్చుచుండవలయునని ప్రార్థింతును.

దైవ—అమ్మా! అట్లేకానిమ్ము.

[అని నిష్క్రమించును]

భార్య—బహు శాంతచిత్తుడు. విద్యయున్న కొలఁది వినయమును శాంతస్వభావమును వృద్ధియగుచుండును. ఈకాల మద్భుత లక్షణము గలదిగా నున్నది. అమ్మ

వాఁడు గొడ్డుగేదె యనినఁ గొనువాఁడు పాఁడిగేదె యనును. స్పష్టముగా ఫలములు చెప్పుచున్నను మాకు విశ్వాసములేదనుట కర్థమేమి?

[తెరలో గంటలు వినఁబడును]

(విని) అప్పుడే పదునొకొండు గంటలైనది. సభ కూడియుండును. ప్రచ్ఛన్నముగా నేనునుజని యవనిక మాటుననుండి వినుచుండును.

[నిష్క్రమించును]

[రాజు-మంత్రి మొదలగువారిసభ]

రాజు—మంత్రివర్యా! అబ్బ్రాహ్మణుఁడు ఫలములు సరిగాఁ జెప్పినాఁడుచుమా!

మంత్రి—మహారాజ! ఇం దేదో రహస్యమున్న నుండ వచ్చును. మనకృత్యముల నెఱుఁగకుండఁ జెప్పుట కెవ్వరితరము?

రాజు—మనకే తెలియవుగదా, యితరులువాని కెట్లు చెప్పెదరు!

మంత్రి—అభిమానముగలవా రది యెంత స్వల్పాంశమైనను దానిని గొప్పగా నన్వయించుకొందురు.

రాజు—స్వల్పాంశమేకాదు. మహాంశమే చెప్పినాఁడుగదా.

మంత్రి—అతఁడు వచ్చినయెడల నన్నుఁ గొన్నిప్రశ్నలు వేయనిండు. నాకునచ్చునట్లు చెప్పువఱకు నేను నమ్మను.

రాజు—బ్రాహ్మణుఁడు రాకపోవునా!

మంత్రి—నిన్ననే చాలకఠినముగాఁ బల్కియుంటిని. ప్రత్యుత్తర మీయఁజాలఁడు. రాఁడని తలఁచెదను.

సేవ—(ప్రవేశించి) నిన్నఁటిదైవజ్ఞులు వచ్చియున్నారు.

రాజు—ప్రవేశపెట్టుము.

సేవ—చిత్తము (అనిపోవును)

దైవ—(ప్రవేశించి) ఇదె మహారాజుగారు మంత్రియుతులై యున్నారు.

రాజు—పండితవర్య! యిటు దయచేయుఁడు (నమస్కరించి పీఠముచూపును.)

మంత్రి—ఏమి సిద్ధాంతిగారు, నేను నిన్ననే చెప్పియుంటిని.

దైవ—(కూర్చుండి) అమాత్యవర! యేమని?

మంత్రి—ఈ సంస్థానములో మీ విద్యకు గౌరవము జరగదని.

దైవ—మీకటాక్షము! బ్రాహ్మణులు స్వార్థపరులై కల్పించుకొన్న విద్యయని మీయూహయగును. అయినను నిక్కము దెలిసికొన్నవారియొద్ద గౌరవము జరుగక పోయినను గౌరవతుల్యమే. (రాజునుద్దేశించి)

మ. తనవిద్యావిభవంబు స్వార్థము పరా
ర్థంబుం బ్రయోగింప నే
ర్పన నోఁగాని పరార్థహీనముగ వి
ద్యన్నేర్చినన్ నేర్పె మా
ర్గనిరోధం బొనరించి దొంగమనుస్వా
ర్థంబింత దేశాటనం
బునుభిక్షాటనము న్నిమిత్తములె యో
భూపాల, యోజింపుమా!

మంత్రి—మీ విద్యయం దాదరము మాకులేదు.

దైవ—మహారాజ! మంత్రిశేఖరా.

క. నను నిందింపుఁడు మఱి న
న్నును దిట్టుఁడు కొట్టుఁ డీయనుర పొమ్మనుఁ డే
మనఁ దలఁచి రనుఁడు నావి
ద్య నగౌరవ మొనరిచినను దాళంగలనే.

మంత్రి—మీవిద్యలోఁ బటుత్వములేదు.

దైవ—నాలో లేకపోవచ్చునుగాని నా విద్యలోఁ బటుత్వములేదని చెప్ప నిల్చువారుగలరా?

మంత్రి—నేనే యట్లు చెప్ప నిల్చువాఁడను.

దైవ—నావిద్యలోని పటుత్వమెఱిఁగినవానివలె నున్నాఁడవు.

మంత్రి—నాకు మీవిద్యను జదివి కాలము వ్యర్థముచేసికొనునవస్థ పట్టలేదు.

దైవ—పట్టకేమి? పట్టినది.

మంత్రి—పట్టనేలేదు. నిజముగా లేదు.

దైవ—అట్టివాఁడవు నా విద్యాపాటవ మెట్లు తెలిసికొందువు? తెలియనివారు నిందింపరాదు.

మంత్రి—తెలిసికొంటి ననుఁడు.

దైవ—తెలిసియు నిందించుట లోకవంచనము.

మంత్రి—మీమాటలలో మాకు నమ్మకము కలుగలేదు కావున మీవిద్యలోఁ బాటవములేదని యగౌరవము చేయుచున్నాము.

దైవ—మీకుగౌరవ మున్నట్లే యున్నది.

మంత్రి—అది మీ కెట్లు తెలిసినది.

దైవ—నా విద్యావిశేషమునుబట్టి—

మంత్రి—మీవిద్యలోవిశేషమున్న మేము గౌరవించియే యుందుము.

దైవ—నాలోవిశేషము లేకపోవచ్చునుగాని నావిద్యలో లేకపోదు.

మంత్రి—మాకుఁ గనఁబడలేదు. కావున మీ కిచ్చట గౌరవము జరుగదు.

దైవ—నాకు గౌరవము నావిద్యమూలమున జరుగదని నచో, నావిద్యను మెచ్చుకొనువఱకు నేనిచట ననశనవ్రతముపూని కూర్చుందును.

మంత్రి—(నవ్వుచు) ఎత్తి యావల గుమ్మడికాయవలెఁ బడవేయుదుము.

దైవ—నన్ను మీరు స్పృశింపఁజాలినపుడుగదా! దూరమునుండియే మీమాటలు.

మంత్రి—ఏదీ మీవిద్యవలన, మిమ్మిపుడు మేమేమి చేయుదుమో చెప్పుడు?

దైవ—ఈస్వల్పమునకై నావిద్యదాఁకఁబోవలయునా ఎల్లర నూరకుండుఁడని మీరు ప్రశ్నింతురు.

మంత్రి—నాప్రశ్నలకుఁ బ్రత్యుత్తరము చెప్పఁగలరా?

దైవ—మీజ్యోతిషమును నాజ్యోతిషమును నిక్కడ వాక్యార్థము చేయునుగాక.

మంత్రి—నాకు జ్యోతిషము బొత్తిగరాదు.

దైవ—రాకేమి, నా కిక్కడ గౌరవము జరుగదని చెప్పినారే, యెట్లుతెలిసినది?

రాజు—(నవ్వి) మంత్రివర్య! నీవు సిద్ధాంతిగారికి దొరకువడితివి.

దైవ—ఈస్వల్పమునకై జ్యోతిషము దాఁకఁ బోవలయునా? నాచేతిలోని పనియందువా!

మంత్రి—మహారాజ! దొరకువడలేదు.

రాజు—ఆవిద్యలో ననుభవములేనిదే యెట్లుప్రశ్నింపఁగలవు?

దైవ—మహారాజ! తాము మాధ్యస్థము వహింపుఁడు. ప్రశ్నలు వేయనిండు.

మంత్రి—ఎంతసేపును మీరు గ్రహములను లెక్కింతురు, ఈనవగ్రహము లెంతకాలముక్రిందటఁ బుట్టినవి.

దైవ—ప్రపంచముతోఁగూడ బుట్టినవి.

మంత్రి—ఒక్కమాటే పుట్టినవా, క్రమక్రమముగానా?

దైవ—ఒక్కమాటే పుట్టినవి.

మంత్రి—సూర్యచంద్రు లిద్దఱు నొక్కనాఁడు పుట్టిరి. బుధుఁడు చంద్రునితోనే పుట్టినాఁడా! శని సూర్యునితోఁబుట్టినాఁడా! తండ్రియుఁ గొడుకు నొక్కసారి యెట్లుపుట్టుదురు?

దైవ—ఆలెక్క మనలనుబట్టి లెక్కింపరాదు.

మంత్రి—బుధుఁడు లేనినాఁడు, శని లేనినాఁడు?

దైవ—మీకుముందు మఱియేమంత్రియు లేఁడా! అట్లే బుధునకు ముం దింకొక రుండిరి. పేరులు మాఱునుగాని స్థానములు మాఱవు,

మంత్రి—మఱి యొక్కని కొక్కయింటనే చంద్రుఁడు శుక్రుఁడు ఇంకొకని కొక్కనియింటనె చంద్రుఁడు శుక్రుఁడు నెట్లుందురు, ఏకకాలమున?

దైవ—ఏకకాలమనఁగా ఈనాఁడు మహామంత్రులైన మీరు సభలో నున్నారు; ఇంటనున్నారు; యుద్ధరంగముననుందురు. విజయగృహములో నుండఁగలరు.

మంత్రి—అతఁడే వాహనాధిపతి; యొకయింట ధనాదిపతి; యిట్లేమో చెప్పుదురు.

దైవ—క్షమింపవలయును. తమదేదో ప్రశ్న సరిగా ననువదింపలేదు. మీరొకనికి వాహనాధికారమిత్తురు. నాకంటె నన్యునకు ధనమిత్తురు. అట్లే యుండ వచ్చును.

మంత్రి—మన లెక్కను మీరు చెప్పుచున్నారేల?

దైవ—మీరడిగినది మన లెక్కను కాఁబట్టి.

మంత్రి—నాకెవ్వరును సరిగా ఫలములు చెప్పువా రింత వఱకుఁ గనఁబడలేదు.

దైవ—ఇంతకు నేను గనఁబడినట్లు తేలినది.

మంత్రి—(జేబులోనుండి యొకకాగితముదీసి) ఏదీ యీ జాతకఫలము చెప్పుడు చూతము!

దైవ—పన్నిదము వైచినచోఁ జెప్పెదను.

మంత్రి—నామాటలే మీకుఁ బన్నిదము. సత్యమును గప్పి పుచ్చువాఁడనుగాను.

దైవ—ఈమహారాజును మఱియిద్దఱు మధ్యవర్తుల నుండనిండు.

మంత్రి—(జనాంతికముగా రాజుతో) ఇదినాజాతకము; దీనిఫలములు వినుండు. (ప్రకాశముగా) మహారాజ! మధ్యవర్తు లెవ్వరు?

రాజు—సభాపతి యొక్కఁడు; దండనాథుఁ డొక్కఁడు.

దైవ—చాలును. మిగిలినవారు సభ్యులుకూడ వినుచుందురు.

మంత్రి—సభాపతి, దండనాథ, మీరిరువురు నీదైవజ్ఞుఁడు చెప్పుమాటలను వినుచుండుఁడు! ఏ రొకజాతకఫలముం జెప్పఁబోయెదరు.

సభా—జాతక మెవ్వరిదో యడుగవచ్చునా?

దండ—అది జోస్యులే చెప్పవలయును.

దైవ—ఆహా! మంచిమాట. జాతక మెవ్వరిదో నేనే చెప్పెదను. నష్టజాతకము, స్పష్టజాతకము, కల్పితజాతకము నన్నియుఁ జెప్పెదను.

రాజు—చిత్రము; సెలవిండు.

దైవ—(జాతకమును బరిశీలించుచున్నాఁడు)

సభా—రాశిచక్రమును బట్టియేనా; యేచక్రమునుబట్టి యైనఁ జెప్పఁగలరా?

దైవ—అంశ, ఆరూఢము రాశి దేనిలో నిచ్చి దేనిలోనికి మార్చి చెప్పుమనినను జెప్పెదను.

సభా—సాధారణముగా నేచక్రములో జాతకముండును?

దైవ—రాశిలోనుండును.

దండ—మనము మధ్యవర్తులము; ప్రశ్నలు వేయవలదు.

దైవ—అయ్యగారు అడుగనిండు; ఇవి వాడుకమాటలు; నే నెట్లడిగినను జెప్పఁగలను. జాతక ముహూర్త సిద్ధాంతభావములలో శతావధానము గావించెదను.

గీ. భాస్కరులకాదు కేవల వరరుచియును
గాదు సాక్షాత్కరించిన కాలపురుషుఁ
డేని కొమ్ములు దిరిగిన మెట్టిపండి
తుండు వచ్చిన లోఁగింతుఁ జుండు నిజము.

గొప్పలు చెప్పుకొనుటకాదు, హేమాహేమీలు నన్నుఁ బరీక్షింపలేరు.

మంత్రి—జరిగినది యేదియో జరగినది. ప్రస్తుతమును జూడుఁడు.

దైవ—ఆహా! అట్లే; మాటలతో నేమి? మీనమేషములు లెక్కించుచు మిమ్ము విసిగింపను. ఈజాతకమునఁ గనఁబడు ఫలములను మాత్రము చెప్పెదను.

రాజు—సెలవిండు; మీ రేవిచెప్పినను జెప్పవచ్చును.

దైవ—మహారాజ! సభాసదులార! అవధరింపుఁడు.

మంత్రి—అవహితులైయున్నారు; చెప్పుఁడు.

దైవ—ఇది కల్పితముగాదు. జీవించినపురుషునిది.

రాజు—జాతివివక్ష యిం దేర్పడునా?

దైవ—జన్మచే నగ్రజాతిది; కర్మచే నన్యజాతిది.

దండ—బాల్యావస్థ యెట్లుండెను?

దైవ—బాల్యము పండ్రెండేండ్లవఱకు— అంతటనుండి యీజాతకునిచర్యలు నైచ్యోన్ముఖములైనవి. విద్యాపరాఙ్ముఖుఁడై - గురుధిక్కార మొనర్చినాఁడు.

సభా—విద్యాభాగ మెట్లున్నది?

దైవ—విద్య యుద్యోగమునకుఁ జాలినంత లేదు.

రాజు—స్వామీ! మీరుచెప్పుఫలములన్నియు విరుద్ధములుగా నున్నవి.

దైవ—ఆవిరుద్ధ మిందలి గ్రహవిరుద్ధమునుబట్టియే.

సభా—చక్రము సరిగా వ్రాయఁబడలేదా?

దైవ—లేదు, అనేకవ్యతిరేకము లున్నవి.

దండ—అవి యిపుడు సవరింపవచ్చునా?

దైవ—సవరించుచునే నేనుఫలములు చెప్పుచున్నాఁడను.

రాజు—సవరింపకుండఁ జెప్పిన?

దైవ—సవరింపకున్న మీరు తలంచుకొనినట్లేయుండును.

రాజు—దానిలో హాని యేమున్నది?

దైవ—జన్మకాల ముహూర్తప్రమాణములకు మించిన గ్రహము లిందుఁ జూపఁబడినది. స్థూలాధారములపైఁ దత్కాలమున వ్రాయఁబడినది.

రాజు—సెలవిండు, సెలవిండు.

దైవ—తల్లిదండ్రులు కడుఁ బేదలు. ఇది యేకపుత్రవిషయము.

సభా—తల్లిదండ్రులు జీవించియున్నారా?

దైవ—మరణించి చాలకాలమైనది.

రాజు—తర్వాత నేమి జరిగినది?

దైవ—ఈజాతకుఁడు పశ్చాత్తప్తుఁడై విద్యనేర్చినాఁడు. సావాసబలమున నితని కుద్యోగము దొరకినది.

రాజు—ఇట్టివాని కుద్యోగము నిప్పించునంతటి సత్సహవాసము దొరకినదా?

దైవ—మిత్రక్షేత్రబలమువలనఁ గలిగినది.

రాజు—స్వామి! మఱియొకసారి మొదటినుండ జాతకమును జిత్తగింపుఁడు.

దైవ—ఎనిమిదిసారులు చూచినను క్రొత్తవిషయము రాదు.

రాజు—పెండ్లియైనదా, బ్రహ్మచారియా?

దైవ—ఉద్యోగాధారముచేఁ బెండ్లియైనది. కళత్రస్థానమున—

రాజు—కళత్రస్థానమున—ఏమేమి సెలవిండు.

దైవ—అది తర్వాత మనవిచేసెదను.

సభా—సంతానమున్నదా.

దైవ—ఉన్నది. దీర్ఘాయుష్కులు, విద్యాధికులు, లక్ష్మీవంతులు.

రాజు—చిత్తము; సెలవిండు, తరువాత నేమియున్నదో?

దైవ—ఇంత నిర్భాగ్యపు జాతకుఁడు వేఱొకఁడుండఁడు.

రాజు—ధనమువచ్చు నాధారములు లేవా?

దైవ—సన్మార్గమున నెందును లేవు. అసన్మార్గమునకు దిగిన—

మంత్రి—(కోపమునటించి) చాలును లెండు. ఇఁక జెప్ప నక్కఱలేదు.

రాజు—మంత్రీంద్ర!- ఉండుముండుము-దైవజ్ఞశిఖామణీ! తర్వాత!

దైవ—భవిష్యత్తులోఁ గుమారులచర్యయే యెక్కుడు.

మంత్రి—మీరెప్పుడు నొక్కపాటయే పాడుచున్నారు.

దైవ—ఏయాట కా పాట పాడవలదా!

మంత్రి—ఇందుకనియే నాకుఁగోపము.

రాజు—సెలవిండు సెలవిండు, చెప్పవలసినవియున్న.

దైవ—ఈతనితండ్రి గ్రహగతివేత్త; కాని యీజాతక మతఁడు వ్రాసినదికాదు.

మంత్రి—చాలులెండు, చెప్పనక్కరలేదు.

దైవ—ఇఁక జెప్పవలసినదియు లేదు.

మంత్రి—దాఁపనేల, యీజాతకుఁడను నేనే.

దైవ—మీరు కాఁబట్టియే యిట్లున్నది!

మంత్రి—అతిప్రసంగము వలదు; దయచేయుఁడు.

శ్రీ దామెర్ల ప్రబోధచంద్రుడు
రాజమండ్రి

శ్రీ పి. ఉమాపతిరావుగారు, బి. ఏ.
టెన్నిసు ఆటలలో నిపుణులు,
రాజమండ్రి



శ్రీ దామెర్ల సత్యవాణిగారు, కీ. శే. దామెర్ల రామారావు
గారి సతీమణి, చిత్రకారిణి, రాజమండ్రి



ఆంధ్ర చిత్రకారులు, రాజమండ్రి



శ్రీ దిగుమర్తి బుచ్చికృష్ణమ్మగారు, ఆమె చిత్రించిన చిత్రములు, రాజమండ్రి

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



శ్రీయుత కే. యస్. శాస్త్రిగారు



కీ. శే. మొసలి వెంకటస్వామిగారు



శ్రీయుత ఆంధ్రనాటక కళాపూర్ణ ముప్పిడి జగ్గరాజు గారు,
రాజమహేంద్రవరము



కీ. శే. సి. యస్. రెడ్డిగారు, యమ్.ఏ., ఆనర్సు, (ఎడింబరో)

దైవ—మీయింటిలో నతిప్రసంగముచేసినపుడు తమరు నాకీమర్యాదచేయుఁడు.

రాజు—మంత్రివర! తొందరపడవలదు.

మంత్రి—మహారాజ! నిన్ననే యతి ప్రసంగమైనది. నిన్నఁటికంటె నేఁడుమించినది.

దైవ—నిన్నేమార్గమునఁ బొగడుమనెదవు. జాతకమిచ్చి పొగడుమనిన— చెంపగొట్టి నవ్వుమనిన నెట్లు—

మంత్రి—ఆపనియే యిపుడు జరుగనున్నది.

రాజు—ఆఁ,ఆఁ,నలదు వలదు. అమాత్య, శాంతింపుము; బ్రాహ్మణోత్తమ! క్షమింపుఁడు.

దైవ—మహారాజ!నీకు జయము; నేనుబోయి వచ్చెదను. (అని లేచును)

మంత్రి—ఒక్కగ్రహము నాజాతకమునుండి తొలఁగుచున్నది.

దైవ—ఈరాజమందిరములో నీవొక దుష్టగ్రహమవు. వేయేండ్లుండుము.

రాజు—దైవజ్ఞ! ఆయుర్దాయము చెప్పలేదు.

దైవ—ఇట్టివారు, సహస్రమాస జీవులుగా నుందురు.

మంత్రి—పోనిండు 'పాపీ చిరాయు'అన్నాఁడు, నీకెక్కడకేగినను నిట్టిగౌరవము జరుగుచుండును గాకయని దీవించుచున్నాఁడను.

దైవ—నీయట్టిమంత్రు లున్నచో నడుగువెట్టెనఁగదా!

మంత్రి—ఎవ్వరోయి! వీని నావలకుఁ బంపిరమ్ము.

మంత్రిభార్య—(విని తెరలోనుండి వచ్చి) మంత్రివర్యుల యానతి శిరసావహించుచున్నదానను. (అని బ్రాహ్మణుని పాదములమీఁదఁ బడి) దైవజ్ఞశిరోమణి, అధికారసెలవైనది. తమ రీవలకు దయచేయవలయును.

దైవ—దీర్ఘసుమంగళీభవ. అమ్మా, లెమ్ములెమ్ము.

రాజు—(అద్భుతపడి) అమ్మా, యేమి యిట్టిసాహసము?

మంత్రిభార్య—మహారాజ! అత్యాహితము రానున్నది.

దైవ—తల్లీ, నీవేలయుడికెదవు?

మంత్రిభార్య—రాజకులమున కమర్యాద రానున్నదని.

దైవ—దీన రాజకులమున కేమి? నాకమర్యాద, నావిద్యకమర్యాద.

మం-భా—ఇది యెట్లు తొలంగునో సెలవిండు.

దైవ—నేను నీపతి యెదుటినుండి తొలంగినఁ దొలంగును.

రాజు—విప్రోత్తమ! శాంతింపుఁడు. ఈజాతకునియొద్ద నేమియును గుణములు లేవా?

మంత్రి—ఈదైవజ్ఞునియొద్ద లేవు.

దైవ—ఉన్నఁ జెప్పకవిడుతునా, మహారాజ!

మంత్రి—పొమ్ముపొమ్ము,స్వార్థపరుల సంగతి యేయింత.

దైవ—అడవులలో నాకలములు తినుచు గ్రామములలోని జనులకై యనుగ్రహించిన ఋషులు స్వార్థపరులంటివా దోషము.

మంత్రి—వారు మూఁడుచెప్పిన మీ రాఱు కల్పింతురు.

దైవ—శ్రీహరి! అంతకంటెఁ గూలిపని చేసికొనుట మేలు.

మంత్రి—ఇంక నతిప్రసంగము వలదు. మీ కిక్కడ గౌరవము జరుగదు.

దైవ—నాకు గౌరవము జరుగనేజరగినది. ఇంతకంటె గౌరవము నాకెక్కడను జరుగదు. నేనే బ్రాహ్మణుఁడనైతినా నావిద్యయే నిరవద్య విద్యయైనచో నీజ్యోతిషమునకు వ్యతిరేకముగా నిక్కడ బహుమానము పొందియే పోయెదను. ఇపుడుగాదు.

మంత్రి—నీబ్రాహ్మణత్వము నాబ్రాహ్మణత్వము నడుగనక్కఱలేదు.

దైవ—నాబ్రాహ్మణత్వము నీ వెట్లెఱుఁగుదువు? నీబ్రాహ్మణత్వము నీతండ్రి బిచ్చమెత్తుచు నిన్నుఁ బెంచిననాఁడెఱుంగుదును.

రాజు—ఓబ్రాహ్మణద్వంద్వమా! శాంతింపఁ బ్రార్థించెదను. దైవజ్ఞ! ఇందు విచ్చేయుఁడు.

(అని లేచివారించును)

మం-భార్య— దైవజ్ఞచంద్రమా! మా యపరాధము లను క్షమింపవలయును.

[అని కూర్చుండఁబెట్టును.]

దైవ—మంత్రిగారికిఁ గోపముగానున్నది. నే నిచటనుండ రాదు, నాకు సెలవిండు.

రాజు—శాంతింపుఁడు, శాంతింపుఁడు, ఎవ్వరికిని గోపము లేదు.

దైవ—(స్త్రీమొగమువంకఁ జూచి) (రాజుంగాంచి) ఓ మహారాజా! మరల రెండుముక్కలు.

రాజు—రెండుగాదు, పండ్రెండు సెలవిండు.

దైవ—కొన్ని దేశములలో వైద్యులు, పెనిమిటికి జబ్బుగా నుండినఁ బెండ్లమునకుఁగూడ మం దిచ్చెడువాడుక యున్నది. మాశాస్త్రములోఁగూడఁ బెనిమిటి గ్రహగతి స్పష్టముగా లేనపుడు పెండ్లము గ్రహగతిఁ జూచి చెప్పవచ్చును. జాతకము దాఁకవలదు. ఈయమ ముఖముంజూచి మనవిచేసెదను.

మంత్రి—ఇదియొక్కటి తరువాయియున్నదా? చాలును.

దైవ—నేనంతటి జ్ఞానహీనుఁడనా?

రాజు—సెలవిండు. మంత్రివర్యా! ముహూర్తకాల మాఁగుము.

దైవ—మీ రేమనికొనినను మంచిదియే.

ఉ. ఈయమ చెట్టవట్టినది
యేఁ మొదలీతని యాపద ల్పెఁడం
బాయఁగ నీమహాత్మునకు
భాగ్యమురాఁగ సరస్వతీకటా
క్షాయతపుత్రలబ్ధులు ద
యాకర! నీసచివత్వ మింతయుఁ
వేయును జెప్ప నేల ప్రభ
వించిరి పుత్రులు మాతృశోభచేఁ.

[అందఱు నాశ్చర్యము నొందుచున్నారు,]

మంత్రి—(లేచి నడుముకట్టుకొని దైవజ్ఞునకు సాష్టాంగపడి నిలువంబడి) ఓపండితవర్య! ఓమహారాజ! సభాసదులార! చిత్తగింపుఁడు.

గీ. ఎఱిఁగితిని దండ్రిగారిచే నింతవట్టు
నెఱిఁగియుంటిని నాబాల్య మింటిగుట్టు
నెఱుఁగుదును నాదువిద్య నాగృహిణిగతియు
నెఱిఁగి యిటుచేయ నేమందు రేని వినుఁడు.

గీ. బ్రాహ్మణులు బ్రాహ్మణు లటంచు స్వార్థపరులు
స్వార్థపరులంచుఁ దత్కాలవాదులెల్ల
దరచియు నసూయచేతనో తథ్య మెఱుఁగ
లేకయో పల్కుచున్నారు ప్రకటముగ.

ఇట్టి విషమస్థితిలో నసమర్థులెల్లరు వారిమాటలనే పట్టుకొని నిరాలోచనముగ దీన నేమున్నదని ప్రతిపూర్వశాస్త్రమును ముఖ్యముగా నీశాస్త్రమును విశ్వాసము లేక నిందించుచున్నారు.

మ. ఒకయీపాటినృపాలునొద్ద నిటు లీ
యుత్పండితుం బెట్టి యే
యొకనాయట్టిఁడో మొండివాదమున నో
హోయంచు నీయంచుఁ గొం
కక రాపార్చినఁగాక లోకమున వ్య
క్తం బౌనె యీవిద్య పా
టీకరాహిత్యగుణం బటంచు నిలువం
గీల్కొంటి నే నిమ్మెడఁ.

రాజు—(లేచి మంత్రిని గాఁగిలించుకొని)

క. నామానము రక్షించితి
నామహిమకు వన్నె పెట్టితివి మఱియుఁ
నామైత్రి నిల్పితివి నీ
వేమూలము నాసమస్తవిధశుభములకుఁ.

ఓ దైవజ్ఞ శిరోమణి! దీని కింక వ్యాఖ్యాన మక్కఱ లేదుగదా!

దైవ—మహారాజ! ధర్మసంస్థాపనార్థము నాఁటికి ట్టినిట్టి త లుద్భవిల్లుదురు. మంత్రీంద్ర! నేనొకటియు శాస్త్రమార్గమునువిడిచి నిన్నునొప్పించియుండనని నీవెఱింగి యుందువుగద!

మంత్రి— అశాస్త్రీయవాదము చేసి మీ హృదయము నొప్పించినది మీరు మఱచిపోయి యుండిరనికూడ నెఱుందుగును.

రాజు—నేఁడు సుదినము. నాకు నారాజ్యమునకు గౌరవ ప్రతిష్ఠలుతెచ్చినది. దైవజ్ఞరత్నమా! మీ రొక్కసారి నాసింహాసనము నధిష్ఠింపవలయును.

దైవ—దానికి నా కేమి యధికారమున్నది? అది రాజ యోగ్యమైనది.

రాజు—మీరు పండితరాజులు.

మంత్రి—మీరుమాయాస్థానములోవసియింపవలయును.

దైవ—ఎందున్నను మీవాఁడనే.

రాజు—నాకోరికి ముందు తీర్పవలయును.

దైవ—మహారాజ! అదినాతరముగాదు. నేనసమర్థుఁడను.

మంత్రి—(తానేయెత్తి రాజపీఠముపైఁ గూర్చుండఁ బెట్టును)

దైవ—(నవ్వుచు) గుమ్మడికాయవలె నెత్తివైచెదనినిన నీమాట నిల్పుకొన్నాఁడవు.

[అందఱును నానందమున కరతాళములు.]

దైవ—(పీఠముదిగి)ఈమర్యాదకు నే నొడలు మఱచితిని.

రాజు—మానేరములనుగూడ మఱవవలయును.

దైవ—(తెరవంకఁ గనుంగొనును.)

[నటీసూత్రధారులు ప్రవేశించి]

శ్లో. జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం
ప్రత్యక్షమపి గోపితమ్
చంద్రార్కౌ సాక్షిణౌ తత్ర
శ్రౌతస్మార్తాది సాధనమ్.

సభ్యులు—తథాస్తు.

[అందఱును నిష్క్రమింపుచున్నారు]

ఆశీర్వాదము

గున్నేపల్లి అక్షయలింగముగారు

శ్రీ వాగ్వధూసమర్చిత పదాంభోజమై, పరఁగు నేముకురభాసుర కపోల
భువనపాలనకళా పూతచారిత్రమై, యలరు నేచంద్ర రేఖావతంస
బాలసూర్యప్రభా భాసమానాంగిమై, వఱలు నేమహితలావణ్యధామ
భక్తజనాభీష్ట ఫలకల్పశాఖిమై, చెలఁగు నేరత్నకాంచీకలాప
త్రిపురసుందరి యగుచు నేదేవి వెలయు, నట్టిజగదేకమాత, దయాసమేత
వరగుణోపేత యీవధూవరుల నెపుడు, మించుకూరిమి నలరఁ బాలించుఁగాత!

పులి కూన

రాయసం వేంకటశివుడు గారు, యం. ఏ.

మొదటి నీలాద్రిని గుఱించి పత్త్రికాముఖమున తీవ్రమగుచర్య జరుగుచుండెను. ప్రాచీనాంధ్రదేశ పరిస్థితులుఁ గ్రహింపఁ బరిశ్రమముచేయు పండితవర్యులు నీలాద్రి కాలవిషయమై భిన్నాభిప్రాయము గలవారైరి. కొందఱీయన వెలమనాయకులలో నొకరని తలంచిరి. మఱికొందఱు బ్రాహ్మణుఁడనియు, కాకున్న క్షత్రియుఁడేని యగుననియు వాకొనిరి. వేఁగిదేశము నేలినవాఁడని యొకపక్షము వారుచేసిన సిద్ధాంతమును, కళింగదేశపు ప్రభువని ప్రతిపక్షులు పూర్వపక్షము చేసిరి. ఇది యిటులుండఁగా, గోరుచుట్టుమీఁద రోఁకటిపోటనునట్టు, భట్టుగారు తాము నూతనముగఁ గనిపెట్టినయొక తామ్రశాసనము మీఁది లిపిని బ్రచురించి, దానికి విపులమగు వ్యాఖ్య వ్రాసిరి. నీలాద్రి యను ప్రభువు ఉండినయెడల, అతఁడు పులికూనయను పర్యాయనామము దాల్చియుండవలయునని భట్టుగారిసిద్ధాంతము. భట్టుగారు పక్షపాతబుద్ధి గలవారనియును, నిరతము తమవైదికుల యుత్కర్షనే ప్రధానముగఁ జూచుకొను వీరికన్నులకు, లౌకికులగు తమబోంట్ల సిద్ధాంతములు రుచింపకున్నను, తాము సత్యము వక్కాణింప సాహసించుచున్నారనియు పంతులుగారు చెప్పుచు, పెద్దవ్యాసమును వ్యాఘ్రేశ్వరీ పత్రికలో వ్రాసి, "వైదికశిఖామణుల విశ్వామిత్ర సృష్టియనదగు నిట్టిపులికూనలు పిల్లికూనలకంటె నధమములై వేగమే కనులుమూయఁగలవు!" అని తమవ్యాసమును ముగించిరి. పూర్వులయౌన్నత్యము నపహసించెడి రావుగారేలాగో కాని, "పులికూనవిషయమై ప్రచురమైన యీనూతన శాసనము పండితులకు మిగుల సహాయకారిగాఁ గల"దని విశ్వసించిరి.

ఈశాసనము లిఖింపఁబడిన గ్రామముపేరు "కోనపళి" యని యున్నది. ఈకోనపళి, కొనబలి, గొంబలి, కలపర్రు అనువేర్వేరు పేరులుఁగల గ్రామములు కావచ్చునని యెవరికిఁ దోఁచినట్టు వారు తలంచిరి. తామ్రశాసనమునందలి 'న' 'టి'ని బోలియుండుటచేతను, 'ప' 'ఫ' లకంతగ భేదము శిల్పకారులు చూపకుండుటచేతను ఆగ్రామము గోదావరీమండలమందలి పుణ్యక్షేత్రమగు "కోటిఫలి" కావచ్చునని శర్మగారు వాదించి పుణ్యమును గట్టుకొనిరి. దీని కెంతయుఁ గోపించి రెడ్డిగారు "ఈప్రాఁతశాసనములందైనను ఉత్తరాదివారు తమదాక్షిణాత్యమిత్రుల యౌన్నత్య మంగీకరింపవలసి వచ్చునేమోయని వెఱచి, వానినెల్లఁ దమపుణ్యక్షేత్రములకుఁ గొనిపోవుచున్నట్టుగఁ దోఁచుచున్నది! లేకున్న శాసనమునందలి కోనపళి (కోనవళి, కోవళి, కావళి) కావలి కావలయుననుట స్పష్టముగదా!" యని వ్యక్తీకరించిరి. ఇట్లు తాడును బొంగరమును లేకయే, నేనీకోనపళిస్థలనిర్దేశముఁ జేయ బయలువెడలితిని.

ఆంధ్రదేశమందలి యనేకప్రదేశములలోని ప్రాఁతగుడులుఁ జూచి, శిథిలతాళపత్త్రములు, గ్రంథములు తిరుగవేసితిని. పూర్వపు నాణెములందలి నామక్కవయెఱిఁగి యొకచోట నొకగృహస్థుఁడు నాకు రాగినాణెము నొకటిచూపించెను. దానిమీఁద కోసపళి తామ్రశాసనమునందువలెనే యఱిగిపోవు చిత్రముగలదు. ఒకపిల్లవాఁడు పెద్దపులిపాలుఁ గ్రోలుచు, ఒకచేతిని పులిమెడలమీఁదికిని, రెండవచేతిని చెంతనిలుచుండిన యొకస్త్రీవైపునకును జాచియుండెను. ఈనాణెము దొరకినగ్రామమునకుఁ బోయి నేను విచారింపఁగా, కోనపళినిబోలిన పేరుగలగ్రామ మాప్రాంతములం దెచటను లేనట్టు తెలిసినది. కాని, యాసమీపగ్రామములందు "పులికూన" వారివృత్తాంతముగల దండకవిలె లున్నట్టు నాకుఁ దెలిసినది. పేదవానికి పెన్నిధిదొరకినవిధమున నేనాదండకవిలెలను సంపాదించి చూచితిని. వానియందలి కథ నాకెంతో యాశ్చర్యము గలిగించెను. చదువరుల యుపయోగార్థ మది యిచట సంగ్రహముగఁ దెలుపుచున్నాను.

సన్న్యాసి వాక్యములు

రాత్రి రెండుయామము లగుటచేత గ్రామమంతయు సుషుప్త్యవస్థయందు మునిఁగి యుండెను. ఎల్లెడలను నిశ్శబ్దముగ నుండెను. ఏలొకో కాని కంటికి కూర్కు రాని సింహాద్రి, ఇంటి గవాక్షమునొద్దనుండి చూచుచుండెను. చీమచిటుక్కుమనెనా, ఆయన వీనుల కది గోచరింపవలసినదే. అపుడు దూరమున వాకిటఁగునుండి మెల్లనిధ్వని యాయనకు వినఁబడెను. అందు సంస్కృత శ్లోకచరణము లున్నటులు గ్రహించి యతఁడు మఱింతశ్రద్ధగా నాకర్ణింపఁగా

"అస్థిరం జీవనం లోకే
అస్థిరం యౌవనం ధనమ్,
అస్థిరం దార పుత్రాది
ధర్మకీర్తి ద్వయం స్థిరమ్."

అనుశ్లోక మాయన వీనులకు వినఁబడెను

రాత్రి రెండవజామువేళ నీయమంగళవచనము లెవ్వరినోటనుండి వచ్చుచున్నవాయని సింహాద్రి యాశ్చర్యపడెను. నాఁడు తనతనయుని

జన్మదినము. సకలవైభవములతో నాదివసమున నింట నుత్సవము జరిగెను. పేదసాదలచట మృష్టాన్నము భుజించిరి. ఎల్లెడలను ఆయన చిన్ని తనయుని దీవనలు మంగళవచనములు నే వినఁబడెను. అట్టిచో, తన యభ్యుదయమున కసూయపడుచున్న దురాత్ముఁ డెవఁడో యిట్టి యశుభసూచకములను వాక్యములు స్మరించుచున్నాఁడని సింహాద్రి కోపించి, వానినిఁ జేరఁజని, "ఈసంతోషసమయమున నిట్లు తలపోయ నీకుఁగత మేమి?" యనియడిగెను. తానొక సన్న్యాసిననియు, దుఃఖభాజనమగు నీలోకమున జ్ఞానికంటి క్లైసల నిరసింపవలసినవిషయములే కానవచ్చుననియు నతఁడు చెప్పెను. దీనికిఁ గటకటఁబడి, యిట్టి కఠినుఁడు తనవాకిట శయనింపఁగూడదని తలంచి సింహాద్రి యతనిని వెనువెంటనే వెడలఁగొట్టించెను.

సింహాద్రి దురవస్థ

మఱునాఁడు తెల్లవాఱకమునుపే సింహాద్రిభార్య పండుకొనినది పండుకొనినట్టుగనే మంచముమీఁద మరణించిపడియుండెను! ఎదురుచూడని యాపత్తువలన జనించిన దుఃఖపారవశ్యమున సింహాద్రి మతి చలించెను. జడదారి యాగ్రహమువలనఁ దమవానికీ దురవస్థవచ్చెనని తలపోసి, బంధువు లాతనికొఱకై వెదకిరిగాని, వాని జాడలెందును గానరావయ్యెను. సకలైశ్వర్యములలోఁ దులతూఁగు సింహాద్రిగృహము చూచుచుండఁగనే సర్వానర్థములకును బుట్టినిల్లయ్యెను! కష్టముమీఁదనే కష్టమువచ్చెను. తల్లియెడబాటున కోర్చుకొనఁజాలక బాలకుఁడు విరామములేక యేడువసాగెను. అపారశోకాబ్ధిలో మునింగిన యాయర్భకుఁడు, ఆకలి దప్పికలను మఱచి, తల్లినే యెప్పుడును స్మరించుచు, రాత్రింబవళ్లు రోదనము చేయుచుండెను. తండ్రియవస్థకు వగచుచు, వాని పరిచర్యలయందే నిమగ్నులగుబంధువులు, పిల్లవానిరోదనము రోగివీనులకుఁ దగిలెనా చికిత్సకుఁ బ్రతిబంధకమగునని యూహించి, బాలకునిఁ బెరటిసాలలోఁ బండుకొనఁబెట్టిరి. ఇట్లు తండ్రియుఁ దనయుఁడును చెప్పనలవిగాని దుస్థితినుండఁగా నొకరాత్రి అడవినుండి చెదరివచ్చిన పులియొకటి దొడ్డిగోడ దుమికి, హాహాకారము చేయుబాలుని నోటఁ గఱచుకొని, యడవులకుఁ బలాయనమైపోయెను!.

బంధువుల యుపచారములవలనఁ గొంతకాలమునకు మనస్స్వస్థత గాంచిన సింహాద్రి, తనయునిఁ గానమిచే మఱల స్థైర్యమును గోలుపోయెను. సతీవియోగమునకంటె సుతునిగోల్పోవుటయే యతనికధిక దుఃఖహేతువయ్యెను. కాని యీమాఱు దుఃఖప్రకోపముచేత నతనికిఁ గలిగిన యున్మాదము మతిని భ్రమింపఁజేయునది గాక, దాని కేకాకార వృత్తిని గల్పించుచుండెను! స్మృతిలేకయు, జడత్వమూనియు నతఁడిపుడుండఁడు. అతనిబుద్ధి మఱింత తీక్ష్ణతదాల్చియుండెను. రేయుంబవళ్లు వానిమనస్సు ప్రత్తిరాటమువలె గిఱ్ఱునఁ దిరుగుచునేయుండును! జాగ్రత్స్వప్నాద్యవస్థలుగాని, లోకమునందలి విషయసముదాయముగాని, వాని హృదయావేగము నరికట్టలేకుండెను. ఊహలును, ఆలోచనలును నిరంకుశప్రభుత్వము సల్పుచుండఁగా, బానిసవలెనొదిఁగి సింహాద్రి మనస్సును కాలుసేతులు గట్టినట్టుగ నణఁగి, వానిశరీరము, చేవదక్కి యతిదీనదశ యందుండెను!.

ఇపుడహర్నిశము సింహాద్రిమనస్సును గలవరపెట్టు నాలోచనలన్నియు సుతుని సేమమును గుఱించినవియే. ఇతరులందఱును పులినోటఁబడినవానిపుత్రుని గుఱించి నీళ్లువిడిచినను, సింహాద్రి మనోవీథినిమాత్ర మాయర్భకుని యాకారము విస్పష్టముగఁ గానిపించుచునేయుండును! ప్రయత్నము చేసినఁ దప్పక తనతనయుఁడు దక్కునని యాతనివెఱ్ఱిభ్రమ! పుత్త్రికుఁ డేదోవిధమున పులినోటినుండి తప్పించుకొని సజీవుఁడైయుండెనని వాని వెఱ్ఱినమ్మకము! ఎంతటి వెఱ్ఱివైనను, ఈభ్రమవిశ్వాసములే వానిహృదయమున ప్రేమాగ్నిని నిరతము రగుల్కొల్పి, అర్భకునిఁ జూచెదమను నెపమున వానికి ప్రాణమునందలి తీపివాయకుండఁజేసెను!

కాని, యూహ లెంత తీక్ష్ణముగనున్నను, సింహాద్రి వానిని గ్రియారూపమునకుఁ దేనేరకుండెను. ఎప్పుడును మంచము నే యంటిపట్టుకొని యుండుటచేత వానిశరీరము కృశించి పాలిపోయెను. తైలరహితమగు జ్యోతివలె, కార్యరూపమొందని సంకల్పమును నంతరింపవలసినదే. ఇన్నాళ్లును గాఢమగుకోరిక నాశ్రయించియుండు నాతనిప్రాణము, ఇంక మనోరథసాఫల్యమున కవకాశము లేదని గ్రహించెనా యనునట్టుగ మిణుకుమిణుకుమనఁ జొచ్చెను. ఇట్టివిపత్సమయమున వానినొడ్డుచేర్చుటకే తెంచిన దివ్యనౌకవలె వెనుకటి సన్న్యాసి వానికంటఁబడెను. ఆయన కారాత్రి దానుజేసిన పరాభవమునకు సింహాద్రి వగచి తన్ను మన్నింపుమని వేడఁగా, తాపసి వానియెడల ప్రసన్నుఁడై, వాని ‘కచిరకాలములో’ నారోగ్యము నొడఁగూర్పఁగల యొకమూలిక నిచ్చి, సింహాద్రికొమరుఁడు జీవించియుండెననియు, తగుప్రయత్నము చేసినచో దొరకుననియును జెప్పి, తనదారిని దానుబోయెను.

వాడిపోవుమొలక తొలకరి వానకుఁ బచ్చపాఱు తెఱఁగున, కాటికి కాలుసాచిన సింహాద్రి కుమారుని సేమము విని, మెల్లమెల్లగ మేదిని నడుగులు పెట్టసాగెను. ఔషధసేవకంటె సన్న్యాసి గలిగించిన యాసయే సింహాద్రిస్వస్థతకుఁ గారణమయ్యెను. కొంతకాలమునకుఁ బరిపూర్ణారోగ్యమును గాంచి సింహాద్రి, కుమారునివెదకుట కుద్యమించెను. వారి గ్రామమునకుఁ బశ్చిమముగఁ జాలదూరమున నొక పర్వతపంక్తిగలదు. దానిచుట్టును కాకులు దూరని కారడవియుండెను. ఇది వ్యాఘ్రాదుల కునికిపట్టు. చాలకాలముక్రిందట పులినోటఁబడిన బాలుని వెదకుట కచటికిఁ దనకుఁ దోడురమ్మనియడిగిన సింహాద్రినిజూచి పరిహసించువారేకాని, వానికి సాయముచేయుట కిష్టపడువా రాగ్రామమునఁ గానరైరి. కావున, కొంతసత్తువ గలుగఁగనే, సింహాద్రి యొకనాఁడింటఁజెప్పక, యడవులకుఁ బయనమయ్యెను.

పులి - పులికూనలు

తనయునిఁ గనుగొనవలయు ననునాసచే నామానిసి యెన్నికడగండ్లకొన నోర్చి, కారడవులఁ బడిపోయెను. అన్నపానములు వర్జించి

యతఁ డరణ్యఫలము లాహారముగను, సెలయేళ్లజలములు పానీయముగను గైకొని, రేయుంబవల్లు వనమున దిరుగుచుండెను. ఒకనాఁటిప్రాతఃకాల మొకచెట్టుచాటునుండి చూచుచుండఁగా, దూరమున నతని కన్నులకొక చిత్రమగు దృశ్యము గానవచ్చెను. ఒకపొదనుండి లేఁడి కళేబరమును నోటఁబెట్టుకొని వెడలి, పులి చెంగుచెంగున దాఁటిపోవుచుండెను. దానిని వెన్నాడు చిన్నజంతువొకటి వేగముగ పరుగులిడుచుండెను. అది తల్లిని గోలుపోయినలేఁడికొదమ యగునాయని సింహాద్రి మొదట తలంచెను. తల్లిని గబళించుపులి, పిల్లను ముద్దుపెట్టుకొనునా? వెంటనచ్చెడి యీ చిన్నిజంతువు తన్నుగలసికొనుటకై పులి యచ్చటచ్చట నిలుచుండుట వలన నిది పులిపిల్లయనియే సింహాద్రి నిర్ధారించెను. కాని, పులిపిల్లయే యైనచో నిది చిత్రమగు పులిపిల్ల కావలయును! రాలుగ్రుచ్చుకొనియును, అలసటఁజెందియును, అప్పుడప్పుడవి ముందుకాళ్లెత్తి మనుష్యుఁడునడచునట్టె నడచుచుండెను! "ఇంతవింత ఎచటనైనఁగలదా? ఏకాలమందైనను, ఏకల్పనాకథలోఁగాని, పులి మనుష్యునివలె నడచుననియున్నదా ఈపులిపిల్లకు తోఁకకూడ లేదే! ఇదియొకమానిసిపిల్ల వాఁడుకాఁడుగదా!" యనిసింహాద్రి సందియమందెను. ఈయూహ వానిమనస్సునకుఁదట్టఁగనే, చెప్పనలవిగాని యుద్రేకముగలిగి వానికిచెవులు గడులువడెను. కన్నుల మాంద్యము గ్రమ్మెను. కాని యిదియొకక్షణకాలముమాత్రమె. పులి వెంటఁ బరుగిడు బాలుఁడు తానింతశ్రమతో వెదకుచుండెడి తనతనయుఁడేయని సింహాద్రి నిశ్చయించెను. వ్యాఘ్రముకడ కేగనున్న బాలకునిఁబట్టుట కుపాయ మేమాయని యతఁడు బాగుగ నాలోచింపనైన నాలోచింపఁడు. ఆసమయమున నేయూహయు నేయుపాయమును వానికిఁ దోఁపకుండెను. స్వప్రాణసంరక్షణ మనుమాటయె వానికి స్ఫురింపకుండెను. తనముద్దులపట్టినిబట్టుకొని వానిని గేహమునఁజేర్చుట యొకటిమాత్రమె లోకములోఁ దాను సాధింపవలసిన కార్యముగఁ దోఁచెను. ఆకార్య మిపుడె, యీనిముసముననే, నెఱవేర్పవలయును. క్షణకాల మాలస్యమయ్యెనా పిల్లవానిని పులి తిరిగి కారడవులలోనికిఁ గొనిపోవును. మిన్నువిఱిగి మీఁదఁబడినను, పుడమి పాతాళమునఁ బడిపోయినను, సింహాద్రి తోడ్తోడ నీకార్య మాచరింపవలసినదే!.

ఈసంగతి చెప్పుట కింతకాలము పట్టినదిగాని, జరుగుటకుఁ గాదు. కనుగీటు నంతటిలో, జింకకొదమవలని కుఱుకు సింగమువలె, సింహాద్రి నందనుని వెంబడించెను. తఱుముకొనివచ్చు నీనరరాక్షసునివలనఁ దన్ను రక్షింపుమని బాలకుఁడు వ్యాఘ్రమాతకు మొఱలిడెను. వానియఱపు పులిపిల్ల యఱపువలె నుండెను! ఇది విని వ్యాఘ్రము, తనకూన వైపునకు దాట్లువైచి పరుగెత్తిరాసాగెను.

ఇంతలో సింహాద్రి బాలకునిఁ గలసికొని, "నాయనా! నీలా" అని పలుమాఱు వానిని పేరుతోఁ బిలిచి, వానిమొగముదువ్వి ముద్దాడి కన్నీటితో వానియంగకములఁ దడిపెను. పిన్నవాఁడు మానవజన్మ మెత్తినను, చిరకాల సహవాసమున పులిసేదతీయఁగోరుచు, ఆమనుజుని ముఖసందర్శనము చేయుటకు బెదరుచుండును. బాలకుని వదనము నరముఖమునకుండు నున్నదనముతగ్గి, వెంట్రుకలతో నొప్పియుండెను. వానిచెవులను, బుజములను వన్యమృగముల మెడనుండు జూలునుబోలిన రోమములు దట్టముగఁ గప్పియుండెను. తండ్రి తనచేయిస్పృశించునపుడును, దేహము నిమురునపుడును, మందహాసముచేయుటకు మాఱుగా బాలకుఁ డడవిమృగమువలె కీచుమని యఱచి, నిడుపగు తనకోరపండ్లతో జనకుని గఱచుటకును, కాలుసేతులవాడిగోళ్లతో వాని రక్కుటకును, సిద్ధముగుచుండును.

కాని, యీవికృతాకారమును, వికారపుచేష్టలును తనయుని గుఱుతుపట్టుటకు తండ్రి కేమియు నాతంకములు గాకుండెను. పేరుపెట్టి పిలిచినపుడు, పూర్వపుసంగతు లేవియో మననముచేసికొనుచున్నట్లుగానఁ బడి, నీలాద్రి జనకునివైపు తేఱిచూచును. కాని, యొక్కింతసేపటిలో నరప్రకృతితగ్గి, మృగచేష్టలును, మృగప్రకృతియుఁ బైకొనఁగా, తనతల్లివైపునకుఁ బరుగెత్తి కాలుసేతులు సాచును. తిరిగి తనపేరువినునపుడును, జనకుని యాకారము చూచునపుడును, బాలకునికి నరలోకపు స్మృతి జనించుచుండును. ఉయ్యేలవలెనూగుచు నా బాలకునిమనస్సు, కొంతసేపటికి మెల్లమెల్లగఁ దండ్రినిగుఱుతించి ఆతనియెడఁ గొంతయనురాగముఁ జూపఁగలిగెను. వెనుకటిసంగతు లొక్కటొక్కటే యతనిమనో వీథినంతఁ గన్పట్టెను. అపుడతఁడు జనకునియొడిలోఁదలవెట్టి కనులు మూయును. కాని, బాల్యచాపల్యమున వెంటనే లేచి, తల్లికొఱకై యార్చును!

పుత్త్రికునిమీఁదిమోహముచేత పులి దాట్లువైచుచు వానియొద్దకు వచ్చుచుండియు, తన తనయునియొద్ద నరుఁడుండుట చూచి వానిసమీపింప సంకోచించెను. కాని, బాలకుని యఱపు వినునపుడు, వానినిరక్షించుట కుద్యమించుచుండును. నోరుతెఱచి, తనవదన గహ్వరమును జూపుచు, ఆపురుషుని జడిపించి కబళింప నుంకించుచుండును. పరహస్తములు తనముద్దులపట్టి దేహమును హత్తుట కోర్వక, తల్లికుక్కవలె పులిగొంతెత్తియేడ్చును. పులి యాతురత పరికించి, పిల్లవానినది నోటఁ గఱచిపెట్టుకొని పోఁగలదని సింహాద్రి వాని నక్కున నదిమిపట్టియుంచెను. వ్యాఘ్ర మంత కోపావేశముతో బొబ్బరించి, యొక్కసారిగ దుమికి, సింహాద్రిబుజముమీఁది కండను తన దంతములతోఁ గొఱికి, వానికాళ్లను గోళ్లతోఁ జీరెను. సింహాద్రి ధైర్యమున దుడ్డుగఱ్ఱతోఁ బులినిగొట్టి, పెద్దఱాతితో దానిశిరమును మోదెను. కాని, వెంటనే తనగాయముల బాధచేతను, పోరాటమువలని యలసటచేతను, అతఁడు సొమ్మసిలిపోయెను. ఆకారణముచేతనే వ్యాఘ్రమును నేలఁబడియుండెను.

ఎంతకాల మానరవ్యాఘ్రములు రణరంగమున నక్కడక్కడ స్మృతివీడిపడియుండెనో మనకుఁ దెలియదు. సింహాద్రి తానొక యుద్యానవనమున మలయమారుతము ననుభవించుచున్నానని కలగని మేలుకొనఁగా,

కమండలువునుండి నీరు తనమీఁదఁ జల్లుచు,తననాసికకుఁ బరిమళద్రవ్యముఁ జూపించుచుండు తపస్వి యొకఁడు వానిముందట గానవచ్చెను. ఈయన పూర్వపరిచితుఁడగు జడదారియని గ్రహించి, వానికి మ్రొక్కి, వెంటనే తనపరిస్థితులు స్ఫురణకు వచ్చుటచేత, తనయునికొఱకై యిటు నటుచూచెను. దూరమునఁబడియున్న పులి, గాయములబాధచే గోండ్రించుచును, ఇంచుక స్మృతి వచ్చునపుడు మాంసపుముక్కలను గొమరుని నోటి కందించుచునుండెను. దానిపొదుగుమీఁదఁబడి బాలకుఁడు పాలు ద్రావి, సుఖనిద్రఁ జెందియుండెను.

సింహాద్రి కుమారు నిలుసేర్చుట

ఇపుడు తెలివి బాగుగ వచ్చికూర్చుండిన సింహాద్రి సన్న్యాసితో సంభాషించెను. కొంతకాలముక్రిందట సింహాద్రిభార్య మృతినొందిన సమయముననే తన పిల్లనుగోలుపోయిన యాయాఁడుపులి బిడ్డమీఁది మోహముచే మతిచెడి,వనమువిడిచి,గ్రామములు తిరుగఁజొచ్చెను. ఇట్లు తిరుగుచు పులి సింహాద్రిగ్రామమున కొకరాత్రి వచ్చి,యచటబాలకుని రోదనధ్వనివిని, పుత్రమోహముచే జాతివైరమును బాటింపక, ఆబాలకునినోఁట గఱచిపట్టి, వానిని తన యునికిపట్టునకుఁ గొనిపోయెను. వానికచట స్తన్యమిచ్చి పెంచి వ్యాఘ్రము కొంతదుఃఖోపశమనము నొందెనని చెప్పి, జడదారి యిట్లుపలికెను. "కన్నతల్లిగుణములవలెనే పెంపుడుతల్లి స్వభావమును పిల్లలకుఁ బట్టువడును. నీపాపఁడు నరజన్మమెత్తియును, పులిపెనుపువలన రానురాను మృగరూపమును దాల్చుచున్నాఁడు. సింహాద్రీ! ఇంక నీవుపేక్షించితివేని, బాలకుని మానవప్రకృతికి మరల్చుట దుస్సాధ్యము. వానిమీఁద నాసగలదేని,వ్యాఘ్రమునంతమొందించి, యింటికిఁ గొనిపొమ్ము!"

తన కుమారునింటికిఁ దీసికొనిపోవుటకు సింహాద్రి నిశ్చయించుకొన్నను, తల్లిలేనిపాప కిన్నాళ్లును బాలిచ్చిపెంచిన పులిని కృతజ్ఞత లేక చెండాడి, రెండవసారి వానికి మాతృవియోగ దుఃఖముఁ జేతులారఁ దెచ్చిపెట్టుట కతఁడొడఁబడకుండెను. "పోనిండు, కన్నవారుగాకున్న పెంచినతల్లియైన నీపాపనిఁ జూచి సంతోషింపనిండు; పల్లెలుగాకున్న వనములు పట్టుకొనియైన నీపట్ట బ్రతికిన నాకుఁ జాలును. అంతియే కాని,పులిని జంపి పుత్రుని గొనిపోవనొల్ల" నని సింహాద్రి చెప్పివేసెను.

అంత నా తాపసుఁడిట్లు పలికెను. "సింహాద్రీ! నీదయార్ద్రహృదయమునకు మెచ్చితిని. నీకును నీకొమరునికిని మంచిదినములు గలుగనున్నవి. నీవు పులిని జంప నక్కఱలేదు. పులికి నే మత్తుమందిచ్చితిని. దానికి స్మృతిగలుగకమున్నె నీవు పిల్లవానిని గొనిపోయి, అడవులు దాటుము."

ఇట్లుచేసి సింహాద్రి యిలుచేరెనని మొదటి దండకవిలెలో నున్నది. కాని, రెండవదానినిబట్టి, సింహాద్రి యెంతసేపు నడచినను అడవిదాట నేరకుండెను. ప్రొద్దుగ్రుంకుటచేత, ఒకకొలనిలోనినీరు కుఱ్ఱనికిఁద్రావనిచ్చి, వానిని దనయుత్తరీయముమీఁదఁ బండుకొనఁబెట్టి [illegible]డెను. మిక్కిలి యలసియుండుటచేత సింహాద్రికనులకుఁ గూర్కువచ్చెను. ఐన నొకింతసేపటి కదరిపడి తెలివితెచ్చుకొని చూడఁగా, బాలకుని చుట్టును పెద్దసర్పమొకటి చుట్టచుట్టుకొని, వానిశిరసుమీఁదికిఁబడగెత్తి, అస్తమయభానుని కిరణములు వానిముఖకమలమును సోకనీయకుండఁ గాపాడుచున్నటులుండెను! సింహాద్రి యేమిచేయుటకును దోఁచక నిశ్చేష్టుఁడై తేఱిచూచుచుండఁగా, దూరముననొక మనుజుని యడుగుల చప్పుడు వానికి వినఁబడెను. సర్పముకూడనది గనిపెట్టి, పిల్లవానిశిరము ముమ్మాఱుమూర్కొని, పొంతనుండు పొదలోనికి వెడలిపోయెను.

ఇట్లు వారలఁ జేరవచ్చినది వెనుకటిజడదారియె. సమయమునకు వచ్చి, తనయుని సర్పసంవృత్తిలనుండి తప్పించినందుకై సింహాద్రి వానికిఁ బ్రామిల్లెను. అంత సన్న్యాసి, "సింహాద్రీ! నీకుమారుఁడు చిరంజీవి యగును. అతఁడు పుడమిఱేఁడై, వంశోద్ధారకుఁడై, కడుకీర్తిఁగాంచఁ గలఁడు. వేగమె యిలుసేరి, నీబాలకుని రక్షించుకొమ్ము!"అనిపలికి, తన దారిని దానుబోయెను.

సింహాద్రి శీఘ్రముగనె యిల్లుచేరెను. వారినిజూచి బంధుమిత్రాదులత్యాశ్చర్యము నందిరి. కాని సింహాద్రి మనసుమాత్రము చిరకాలము శాంతి ననుభవింపలేదు.తండ్రి తన్ను పులిపొదుగునుండి విడిపించి తీసికొని వచ్చునపుడె యాబాలకుఁ డెంతో విలపించెను. పులిపాలు గ్రోలి పచ్చిమాంసము తినుట కలవాటుపడిన యాపాపనినోటి కన్న్యాహారమేమియు రుచింపదయ్యెను. వ్యాఘ్రసహవాసమునకు మఱిగిన వానికన్నులకు మానవశరీరములు వికృతాకారములుగఁ దోఁచెను. అడవిలోఁ బోయిగఁ దిరుగాడుట కభ్యాసపడిన వానికాలుసేతులకు, జనకుని మందిరము కారాగృహసదృశమయ్యెను. పులితల్లి తలంపునకు వచ్చినప్పుడెల్ల నాబుడుతఁడు పులిపిల్లకంఠముతో బొబ్బరించుచు,రోదనము చేయుచుండెను.

వ్యాఘ్రమాత పుత్రమోహము

ఒకనాఁడురాత్రి నీలాద్రి తల్లిదెసకు ధ్యానము వాఱి విలపించుచుండెను. మాతృవియోగమునొందిన శిశువునకు స్త్రీలోకమంతటిలో [illegible]కమాత సమానులనందురు. అట్టిచో, పులితల్లికి మాఱుతల్లి తనయునకెట్లు చిక్కునాయని సింహాద్రి విచారించుచుండెను. బాలకుని పులినుండి తప్పించి కాచితినని వాని కింతమాత్రమును సంతోషము లేదు. తానరణ్యమునఁ జూచినప్పటికంటె బాలకుఁ డిపుడు కొంతమానిసివాలకము దాల్చుచున్నను, వానిరుచులు వాంఛలు నింకను వనములమీఁదికే పోవుచుండును. ఇంటినుండి తప్పించుకొనిపారిపోవుదమనియే నీలాద్రి పెనఁగులాడుచుండును. వాని నింటనెపుడు నినుపగొలుసులతోఁ గట్టియుంచవలసినదే! త్రిశంకుస్వర్గమునుబోలిన యిట్టిస్థితికంటె, బాలకునికి వెనుకటిదశయే మేలని సింహాద్రి తలంపఁజొచ్చెను.

సింహాద్రికానాఁ డొక వింతసంగతి పొడగట్టెను. అటవనమున బాలకుని పెంచినపులి, తనకుస్మృతివచ్చినతోడనే, కుఱ్ఱనిసంగతి జ్ఞప్తికి వచ్చి, వానిని సింహాద్రి గొనిపోయినదారినే పసిపట్టినడువసాగెను.ఎట్ట

కేల కదివారు నివసించు గ్రామము చేరి, రాత్రిసమయమున విరామము లేక విలపించు బాలకుఁడు తనవాఁడని గ్రహించి, తలుపులుఁ బద్దలు చేసి ఎచ్చి యాయింటఁ బ్రవేశించెను. ఇంట నందఱును భయపడి నలుదెసలకును బరువులిడిపోయిరి. కాని సింహాద్రిమాత్రము నిర్భయముగ బాలకుఁడు పవళించిన మంచముదగ్గఱకుఁబోయి నిలచెను. వ్యాఘ్రము సింహాద్రిని బసిపట్టి, వాని సంగతి యిదివఱకు గ్రహించినది గావున వానితోఁ గయ్యమునకుఁ గాలుద్రవ్వక, తోఁక ముడిచి, గొణుగుకొనుచు గడిమూల గద్దెవేసికొనియుండెను. సింహాద్రి పులిదెసకుఁబోక, తనయుని ముద్దాడి, వానినోటికి రుచ్యములగు ఫలములు పెట్టి, వానిరోదనమునకుఁ గొంతయుపశమనము గలిగించెను.

నరవ్యాఘ్రము లిర్వురును బాలకునికి సమానబంధువులనియు, వాని పురోవృద్ధి సమానముగఁ గోరుటంజేసి యొండొరులతోఁ బోరాడుట లేగదనియు నిపుడు గ్రహించుచున్నటులఁ గానఁబడెను. కాని, పిల్లవాని నడవులలోనికిఁ గొనిపోయెదనని పులితల్లియు, గ్రామమున నుంచెదనని మానిసితండ్రియు, వారివారి స్వభావముల ననుసరించి కోరుచుండిరి. ఈ తినసమస్యను దేల్చుటకే పూర్వపరిచితుఁడగు సన్న్యాసి యిపు డచటికివచ్చెను. అతనియాజ్ఞానుసారముగ నంత విశాలమగు వారినొడ్డిగోడ, బాలకునితోఁ బులిదుమికిపోవుటకు వలనుగాకుండునటుల, మిక్కిలి యెత్తుగఁ గట్టఁబడెను. దీనికంటెయుండు పెద్దగదియె నీలాదిశయన గృహము. తనయిచ్చవచ్చినటులు పెరటిలో సంచారముచేసి పుత్రకునిమీఁద భ్రమవాఁజినపుడు పులి గదిగుమ్మము దగ్గఱకు వచ్చును. తనయుఁ డంత తల్లినిజేరి, కడుపార తీయనిపాలు ద్రావి, లోనికింజని జనకునితోఁ సరస సల్లాపములాడి, ప్రొద్దుపుచ్చుచుండును!.

నీలాద్రిరాజు

ఇట్లు చిన్ననాఁడె తల్లినిగోలుపోయియు, తల్లిప్రేమను దిరిగి చవిచూచి పెఱిగి, నీలాద్రి యాకాలపుబాలురలో మిగులబలిష్ఠుఁడయ్యెను. అతఁ డన్ని విద్యలు నేర్చెను. అన్ని సుగుణములు వానికిఁ బట్టుపడెను. ఇట్టితఱి వానియదృష్టమునఁజేసి యొకసంగతి తటస్థించెను. ఆదేశమును బాలించు భానుప్రతాపుఁ డను ప్రభువునకుఁ బుత్త్రులు లేకుండిరి. ఆయనకుఁ ద్రిపురసుందరి యను పుత్త్రిక యొకతెమాత్రము గలదు. తనకు వార్ధకదశ సమీపించుటఁగాంచి భానుప్రతాపుఁడు, చుట్టుపట్టుల నున్న బలిష్ఠులగురాజులు ముందు తనకొమరితకు రాజ్యము దక్కనీయకుందురను భయమునొంది, వారినందఱ దనయాజ్ఞలో నుంపఁగల పరాక్రమశాలియగు వానికిఁ దనకూఁతును, రాజ్యము నొసంగఁదలఁచునని యోచించెను. సింహశార్దూలములను జయింపఁగల వీరునికిఁ దన కూఁతును రాజ్యము నిచ్చెదనని ప్రతాపనామరాజు ప్రకటించెను. త్రిపురసుందరి కింతటితోఁ దనివితీరక, పులివాహనముగాఁగల యరదమెక్కి రాఁగల శూరునే తా వరింతునని వ్రతముఁబూనెను.

ఇట్టి కఠినశోధనలకులోనై, రానున్న రాజ్యపదవియందలి వాంఛచే ననువులముందుగఁ గోలుపోవుటకు సంసిద్ధులగు వేలలంతగఁ గానరాకుండిరి. అప్పుడు నీలాద్రి తానీ స్వయంవరమునకుఁబోయి చూచెదనుగాక యని తలపోసి, ప్రతాపుని నగరుచొచ్చి, పురజనులు ప్రేక్షకులను జూచుచుండఁగా రంగము ప్రవేశించెను. వ్యాఘ్రరక్షకులంత బోను తలుపుతీసిరి. నడివయస్సున నుండు పులి వానిమీఁదికి కెంగలించెను. పులిచేఁ బెనుపఁబడి చిన్ననాఁటనుండియు పులి జిత్తులు గ్రహించి పులి బలముగల యాబలశాలి పులివలె కూసి, తనను గడియవచ్చు పులికుత్తుకను బట్టి దానిని గ్రిందికిఁ బడవైచెను. తలతిరిగి పులి, తన రౌద్రమును దగ్గించి, తోఁక ముడుచుకొని, వెనుకకొదిఁగి యుండెను. చూచువారందఱును దీని కాశ్చర్యమందిరి. ఈసులభవిజయముతోఁ దనివిఁజెందక, తనమనసు దీఱునట్టుగ నింకను వ్యాఘ్రముతోఁ బోరుటకు నీలాద్రి దాని కెన్నిపర్యాయములు చెనకినను, వ్యాఘ్రము నోరుతెఱచి, 'కుయ్యో' యనుచు, వెనుకకుఁబోవుచు, తుదకు బోనులోని కట్టె పరుగిడిపోయెను.

నీలాద్రి వ్యాఘ్రమును జయించెనని రాజు నిర్ధారించెను. కాని రాచకొమరితనియమము ననుసరించి యాతఁ డింకను తన పౌరుషమును జూపింపవలసివచ్చెను. స్వాభావికముగ నెంతటి బలిష్ఠమృగమైనను వ్యాఘ్రము తనస్వభావము గురుతెఱిఁగి తనతో డీకొనిన నేర్పరియగు బలశాలి భుజబలము నొకపరి చవిగొనినచో వానితోడి సమరమున కిఁక సన్నాహపడకుండెడి సహజభీరువు. ఈ సంగతి గ్రహించిన నీలాద్రి అడవిలోనికిఁజని యందలి వ్యాఘ్రజాలము నుపాయముతో జయించి వానిని మచ్చికపఱచి, వానిని బూన్చినరథమెక్కి, రాజకుమారిని జేపట్టి, సింహాసన మధిష్ఠించెను.

నీలాద్రి ప్రభుత్వమున జనులు సకలైశ్వర్యముల ననుభవించిరి. [illegible] బిడ్డలవలె ప్రజల నీయన కాపాడెను. తన్ను [illegible] ములపాలై, ప్రాగదశనుండి తప్పించి తన్నుఁ బ్రోచుచుఁ గనిపెట్టిన జననిపేరిట నీతఁడెన్నియో దానధర్మములుచేసెను. తన్నుఁ బల్లెలఁజెంచిన వ్యాఘ్రము జీవించినంతకాలమును దాని నెంతో ప్రేమతోఁ గాపాడి, యది చనిపోయినపు డధికముగ విచారమునొంది, ఒకవత్సరమువఱకును కఠిననిష్ఠానియమము లూనియుండెను. తనప్రభుత్వమునఁ జెల్లునాణెములమీఁద దన యిరువురుతల్లుల ప్రతిరూపలను ముద్రింపించెను. తనరాజధానికి "వ్యాఘ్రపురము[2]" నామమిడి తన యా[illegible]మాతృప్రేమను బ్ర[illegible]కృతముచేసెను. తనవ్యాఘ్రమాతమీఁద నింతను మమకారముడీనక, నీలాద్రి, తాను "పులికూన" యను గౌరవనామమును స్వీకరించి,

---

[1] ఇట్లు చెనకుటకు సిద్ధముగ పులి, పసిపట్టి, నీలాద్రి, వ్యాఘ్రమువంశజుఁడగు స్వజాతీయుఁ డని గ్రహించి, వానితో యుద్ధముచేయకుండెనని రెండవ దండకవిలెలో నున్నది.

[2] ఈవ్యాఘ్రపురము రాజధానిగాఁ గల దేశమునే వ్యాఘ్రదేశమని జనులు వ్యవహరించుచువచ్చిరి.. రానురాను, ఇదియే "వేగి" దేశమయ్యెను,



శ్రీయుత యల్. కృష్ణదాసుగారు,బి.ఏ., బి.యల్., హైకోర్టువకీలు
చెన్నపురి-చిత్రకారులు

శ్రీయుత గూడూరు కోటేశ్వరరావుగారు



శ్రీయుత నాదెళ్ల వెంకటదాసుగారు
బి.యస్.సి. అగ్రికల్చర్-(అబర్డీన్)

శ్రీయుత కొలచల సీతారామయ్యగారు
యమ్.ఏ., యమ్.యస్.సి.

కీ. శే. మారే గౌనిగారు

శ్రీయుత మునిసామి గౌనిగారు



బాలభక్తసమాజకార్యదర్శి
శ్రీ పాతకమూరి నాగభూషణాచార్యులు
గారు, బందరు

కీ. శే. మంగు సీతన్న గారు, పర్లాకిమిడి

శ్రీయుత బి. నాగప్పగారు
బార్-అట్-లా
బెంగుళూరు

కీ. శే. బి. జోయన్నగారు
బెంగుళూరు

శ్రీయుత
బ్రహ్మజోస్యుల సుబ్బరావుగారు
గుంటూరు

శ్రీయుతులు యం. జి. రాజుగారు
మునిసిపల్ కౌన్సిలరు, ఇంజనీరు, గుంటూరు

తన్ను పులి యడవులకుఁ గొనిపోయినదినమునఁ దనదేశపుప్రజలు పులి పండుగను పేరితో నుత్సవము జరుపునట్టుగ శాసించెను. ఈపులిపండుగలు, ఈరాజుకాలమున నేకాక, తరువాతనుగూడ, జరుగుచువచ్చెను. వేట రాజధర్మమైనను, తనమాతృవంశజములగు వ్యాఘ్రములవంకకు నీలాద్రిరాజు పోకుండెను. ఒకటేమి,ఆవంశమువారికందఱికి వ్యాఘ్రము కులదేవతయయ్యెను. వారెపుడును పులిరక్తమును జూడనొల్లరు. ఎచటనైనను పులులబాధ యధికమయ్యెనేని, ఒంటరిగ రాజా ప్రదేశమునకుఁ బోవును. నీలాద్రివంశజులు పులియంశమున నవతరించి యుండువారు గావున వారిని బసివట్టి, మిత్రులగు వారిదేశమునుండి పులులంత వెడలి దూరపుటడవులకు వలసపోవును. *

కలివిడంబనము

మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు

[క్రోధన సంవత్సరాదిసంచిక తరువాయి]

క. చారులను విచారించియె
భూరమణులజన్మఫలముఁ బొందుగజోస్యం
బారాధిఁ జెప్పఁదగు, గ్రహ
చారపరిజ్ఞాన మతని సమయంబగుటన్.

గీ. రెండువిధముల ఫలము చర్చింపవలయు
ఫలమునకు రెండుకాలముల్ తెలుపవలయు
రోగములు కష్టములు రాజయోగములును
గలిపిచెప్పంగ వలయును గాలవేత్త.

గీ. చెప్పినట్టులు నూటి నార్జించువాఁడు
కాలవేత్తకు నిచ్చుఁ దాంబూలమొకటి
వేయియార్జించువాఁ డింత పేయఁదిండి
ఫలము తప్పినవాఁడు నిచ్చలును దిట్టు.

గీ. స్వప్నఫలములు చెప్పెడివాఁడు శకున
ఫలము వచియించువాఁడు నుపాసకుండు
ననెడిముప్వురు జ్యోతిషికునకు ధాత
జగతి నిర్మించినట్టి నిసర్గరిపులు.

గీ. రోగములు పూర్తిగాఁ జెలరేఁగుచుండ
రోగు లంతకపురమున కేగుచుండ
రోగతత్త్వంబు లౌషధయోగగతులు
నల్లనల్లఁ జికిత్సకు లరయుచుండ్రు.

క. రోగనిదానంబును మఱి
రోగముపే రిచ్చుమందు రోగస్థితియున్
రోగికడ స్త్రీలవలనన్
రోగచికిత్సకుఁడు ముందెఱుంగును జుమ్మా!

గీ. తీపిమాటలు చెప్పెడితెల్వి, మందు
లిచ్చునేర్పును, జోస్యంబునెఱుక, మాంత్రి
కత్వ మొక్కొక్కటే డబ్బు గడనచేయు
రెండుమూఁడిందు నొక్కచో నుండు టరిది.

గీ. కల్లలాడుట ప్రియవాద కౌశలంబు
ననెడి రెండును ధనయోగ మొనరఁజేయు
సత్యమాడుట మహిత పాండిత్యశక్తి
కలిసి దారిద్ర్యయోగంబుఁ గలుగఁజేయు.

గీ. కవితయొక్కటియే తనగతిని బట్టె
గ్రామ మార్జించు లేక వారణముఁ దెచ్చు
కాక గుజ్జంబును గడించు లేక తుదకు
భోజనం బంబరంబు తాంబూలమేని.

---

* ఈదండ కవిలెలలో నింక నిట్టివి శేషము లేయున్నవి. నీలాద్రియు, వానివంశజులును వ్యాఘ్రమంత్రములు జపియించి, పులులబాధనుండి ప్రజలను రక్షించుచువచ్చిరట. అంతియేకాని, చరిత్రాంశములుమాత్ర మీకవిలలో నంతఁగఁ గానరావు. నీలాద్రి జన్మస్థలములకు "కూనపులి" యను పేరుగలిగెను. ఈగ్రామపుజాడ లిపుడు గానరాకున్నను, ఆప్రాంతమున నేను విచారణచేయఁగా కూనపులివారు, బ్రాహ్మణులలోను తక్కినకులజులలోను పెక్కండ్రు గానవచ్చిరి. పులికోనవారు, పులిపాకవారును, ఆంధ్రదేశమున ననేకప్రదేశములలోఁ గలరు. వీనియన్నిటినిబట్టి యాలోచింపఁగా, "పులికూన"నుగురించిన పైయైతిహ్యములోఁ జాలవఱకు సత్యముండవచ్చునని తోఁచెడిని.

పైనుదాహరించిన దండకవిలెలు నాయొద్దనున్నవి. సవరణచేయక, యథాక్షరముగనే వానిని బ్రచురింపఁగూడదాయని కొందఱుమిత్రులనిరి కాని, అటుచేసినచో, గ్రామ్యభాషావాదులకు [illegible] నని నే నటుచేయ సాహసింపనైతిని.

గీ. దివ్యసాహిత్యసంపదఁ దేజరిల్లు
శబ్దమను బ్రహ్మమును ధనాశాపరుఁడయి
యొక్కొకం డమ్ముచుండును దిక్కులేక
యూరకే వినియోగించు నొక్కొకండు.

గీ. వెఱ్ఱిమొఱ్ఱికవిత్వముల్ ప్రేలనేర్చి
పొగడుచుందురు కాకవుల్ బుద్ధిమాలి
నట్టుమనుజులఁ, గాకున్న నర్థకాంక్షఁ
బరఁగునారు తరించు నుపాయమేది?

గీ. వ్యంగ్య రసపాకవృత్తిభావాదులందు
మానసము నిల్పి గుణహీన మానవులను
బొగడువారలు శంకరుఁ బొగడిరేని
యది సమాధికి నెక్కుడై యలరుఁగాదె?

గీ. మగనిచుట్టాలు పొట్టలు పగులునట్లు
తిందు రిల్లంతయును దోఁచుకొందురనియుఁ
ధనదుచుట్టాలు మితముగాఁ దినుదురనియు
నింటియాఁడుది వచియించు నెల్లయెడల.

ఆ. పెక్కుమంది సుతులు, పెండ్లాము బిడ్డలు,
లేమి, మేనిసుఖములేమి, జీర్ణ
తనువు లైనతల్లిదండ్రులు నన నిందు
నొక్కటొకటె నరక మూహచేయ.

గీ. రోగముల కౌషధంబు, విరోధములకు
సామమును, మిత్తి కీశ్వరస్మరణ, మరయఁ
దగినయట్టి ప్రతీకార మగును గాని
లేమి కెందుఁ బ్రతిక్రియ లేదులేదు.

గీ. మాటఁ దడఁబాటు, తత్తఱపాటు నడకఁ
గన్నుఁగవ-మీలనంబును గలుగఁజేసి
యాచన యొనర్పు మనుచుఁ బ్రేరేచుచుండు
తేనియానతిమాడ్కి దారిద్ర్యదేవి.

గీ. అధికదారిద్ర్యదే వీబలాఢ్యగర్భ
మందు నధికారి కోపంబు లఱిగిపోవు
నవిహితాచారపాపంబు లఱుగుఁ దుదకు
ఱా పలుగూడ

గీ. పురుషు ధనలక్ష్మి వరియించుతరుణమందె
కలఁచు నాతనిమది నహంకారగరిమ
దొంగలకు దారిచూపు మిత్రులను జేరఁ
దీయు దాయాదులను లేవఁదీయు నిజము.

గీ. అతిధనాఢ్యుల నెవ్వార లనుకరింతు
రన్నపానాంబరాభరణాదులయెడ,
వార లున్నది కొంచెము వదలినంత
హాస్యగాండ్రకు ననుకార్యులగుట నిజము.

గీ. తామహాత్ముండ ననియెడి తలఁపు నొరులు
పుర్వు లనుకొని చూచెడి పోతరంబు
సమ్ముఖస్తుతి నిజమని నమ్ముచునికి
పరఁగు నడుమంతరపుఁ గల్మిఫలము లగుచు.

గీ. వించునేయుండు మరలఁ బ్రశ్నించుచుండుఁ
గనుచునేయుండు గుర్తించుకొనఁగ లేఁడు
చూచు మోసపుమాటలు స్తుతులు గాఁగ
ధనికుమత్తత వర్ణింపఁదరమె యహహా!

గీ. శ్రీమదాంధుల-చుట్టును జేరియుండు
వార లన్యోన్యహాస్యసంభాషణములు
సల్పు చున్మత్త బాలపిశాచభంగి
నవ్వుచుందురు వారియానందమునకు.

గీ. తాను గొనియాడఁదగిన విద్వాంసు లెల్లఁ
దన్నుఁ గొనియాడుచుండంగ ధనికుఁ డుబ్బుఁ
దాను గొలువంగఁ దగువారు తన్నుఁగొలువ
సంతసించు భయంబు లజ్జయును విడుచు.

గీ. గాలిసోఁకినఁగల్గు మైకం బొకింత
కాల ముండును జాముండుఁ గల్లుమత్తు
సిరిని దులఁదూఁగుమూఢుల శ్రీమదంబు
తనువుగలయంత కాలము తప్పకుండు.

గీ. నెలయొ పదియేనురోజులో నిలిచి వెలిఁగి
తరలిపోవును సిరి కాని దానివలనఁ
గలిగిన వికారమో యుల్లిగందమట్టు
లుల్లమున నంటి నిత్యమై యుండునౌర!

గీ. ఆల్లకూటి మదంబు గొంతంటియుండు
హృదయమునఁ బట్టుఁ దాంబూలమదముకాని
శ్రీమదం బర్థవంతు శరీరమెల్ల
నలమికొని వానిదారపుత్రులను సోఁకు.

గీ. ఎందు సిరియుండె మున్నది యిప్పుడుండు
నందు మద ముదయింపనీ! యాకులంబు
నంతటనుగూడ మదమేల యలమికొనునొ
కన నపస్మారకుష్ఠరోగములకరణి?

గీ. చేతనైదాఱుకాసులు చేరెనేని
జాతి మఱపించుఁ జెప్పించు శాస్త్రములను
బల్కకుండఁగఁ జేయును బండితులను
నీతిని హరించు మఱి పాపభీతి నణఁచు.

గీ. ఈయఁ దగినది యర్థుల కియ్య నిమ్ము
సేవకులఁ బ్రేమతోడఁ బోషింపనిమ్ము
అట్టి యుత్తమధనికుఁడు యాచకులకు
సాటియగుదాఁక లోకంబు సైఁపకుండు.

గీ. లోకమందలి ధనభార మేకముగను
కొండెగాం డ్రొక్కరే మోసికొంద్రు వారు
స్వయముగాఁగాని యితరులవలనఁగాని
దానిఁ దేలికపఱుపంగఁ దలఁతు రెట్లు?

గీ. శ్రమనుబట్టి విచారించి రాజు లెంత
గారవముచేయుదురొ కొండెగాండ్ర కిందు
దాని కిమ్మడి ముమ్మడి తప్పకుండ
నంతకుం డందు వారల నాదరించు.

గీ. ప్రథితగోకర్ణభద్రకర్ణములఁ జేయు
జపము చిరకాలమునకు దుష్కర్మమణఁచు
రాజకర్ణములోని నిర్భరజపంబు
సర్వకర్మంబు లణఁచు నాక్షణములోన.

గీ. ఉత్తములు దుర్మతులుకూడ నొక్కపోల్కి
స్వప్రయోజన మెన్నఁడు నరకుచేయ
రెవ్వరును గోరకయె వారి యెల్లపనుల
నడ్డుపడుదురు చేతనైనంత చేయ.

గీ. కొంపపై గద్దవాలినఁ గొంతకాల
మున కనర్థంబు గల్గునంచును వచింతు
రింటి ప్రక్కను ఖలుఁడున్నయెడల నపుడె
తప్పకుండఁగ ముప్పులుదాపరించు.

గీ. వ్రతములందెల్ల శుష్కోప వాసవిధియు
గణుతిగను మందులందు లంకణము మఱియు
యజ్ఞములయందు జపయజ్ఞ మాదరమున
నెన్నుకొనుచుండుఁ గోర్కెలీడేర లోభి.

గీ. యాచనార్థము పోయిన యతని మనసు
ధనికుఁ డేమనునోయని తత్తఱిల్లు
నట్టులే, లుబ్ధునింటికి నరుగువేళ
నతఁడు తన్నేమి కోరునో యనుచు జడియు.

క. ధనపాలపిశాచ మహా
యన మరసినవేళ ఱేనికైన నొసంగుఁ
ధనలుబ్ధపిశాచము తే
నిని జెప్పఁగనేల పొట్ట నిండఁగఁ దినునే?

గీ. అర్థు లడుగుదు రిల దాతలైనవారి
నర్థులను గోరుదురు దాతలైనవారు
కర్త కర్మయుఁగర్మము కర్తయగుట
నెచ్చుతగ్గెంత యుండెనో యెఱుఁగుఁ డహహా!

గీ. తాను జచ్చిన తరువాతఁ దనధనంబు
దాఁచి రక్షింపఁగా నొక్కతనయుఁడేని
కలుగఁడను నిశ్చయం బెదఁ గలిగి నంతఁ
గడుపు నిండఁగఁ దినుచుండు గర్భలోభి.

గీ. భార్యమాటలె విన వేద వాక్కులెందు
సర్వ ధర్మంబు లర్థసాధనము లెందుఁ
దనదుబుద్ధి ప్రమాణమై తనరు నెందు
నట్టి కలికి నమస్కార మాచరింతు.

పిచ్చినమ్మకము

పెమ్మరాజు లక్ష్మీపతి గారు

మాణిక్యాంబ ప్రకాశముగారికుమార్తె. తొమ్మిది పదేండ్లవయసు కలది. ఉట్టి నందుకొనగలిగి నను నందలివస్తువుల గ్రిందికి దింపజాలినంతపొడుగైనది కాదు. రెండుమూడేండ్లక్రిందట జబ్బుచేయుటచే నూడిపోయి తిరిగిమొలచిన నల్లనితలవెండ్రుకలు సొగసుగ మెలికలుతిరిగి పాపట కిరుప్రక్కలను కెరటములవలె చెవులక్రిందికి దిగజారుచు భుజముల కంటియు నంటకుండ నుండును. తెల్ల తామరరేకులయందు మోఁగు తుమ్మెదల వలె తెల్లనికనులయందు నల్లనిగ్రుడ్లు చలించుచుండును. కను కొలకులయందు కాటుకరేకలు కనుబడుచుండును. మొగమునడుమ సొగసుగ నగరుబొట్టు పెట్టుకొని పైన కుంకుమము సద్దుచుండును.

* * * * *

అది శ్రావణమాసము. ఆనాడు శుక్రవాసరము. అప్పటికి పెండ్లియై, యైదారునెలలు కావచ్చినది. శ్రావణపట్టీ నింకను నత్తవారు పట్టించుకొని రాలేదు. ఆవారమే తెచ్చెదరో లేక ముందువారమే తెత్తురో యని తలిదండ్రులనుకొనుమాటలు మాణిక్యాంబ విననియట్లుగ వినుచుండును. పొగబండి ఆయూరునకు పదకొండుగంటలకు వచ్చుచుండును. ఆనాడు మనియార్డరు వచ్చుటయో లేక వియ్యాలవారు వచ్చుటయో తప్పక జరుగునని తలంచుచు నెదురుచూచుచుండిరి.

* * * *

మాణిక్యాంబకు ఉదయముననే తలయంటిరి. ఆసమయమున మొగమునకు రాచినపసపుయొక్క మిసిమి ముఖమున నంటుకొనియేయున్నది. మొగము నడుమ గుండ్రముగ కుంకుమబొట్టు పెట్టుకొన్నది. పైన ముడుచుటకుగాని జడయల్లుటకుగాని వీలుగాక తలయంటినకారణముచే దలవెండ్రుకలు నిగనిగనై జలజలలాడు ముఖముపై బడుచుండుటయు మాటిమాటికిని చేతిగాజులు గలగలలాడుచుండ వానిని వెనుకకు త్రోసికొనుచుండుటయు నొకవింత యొయ్యారమును చూపుచుండెను.

* * * * *

పడమటింటియొక్క యుత్తరముగోడ నానుకొని మహాలక్ష్మీపీఠము కలదు. ఆనాడు 'అమ్మవారియరుఁగు' చక్కగ నలికి రంగవల్లికలు దీర్చిరి. దానిపై నొకింత యెత్తున మామిడియాకులు తామరపువ్వులు కలువపూలు కలిగి చెలువులొలుకు పాలవెల్లి వ్రేలాడుచుండెను. అరుగుపై నొకచిన్నకుర్చీపీటయు, దానికి రాచినపసపుపై పిండితో నొనర్చినపట్టును, నద్దానిపై నిగనిగలాడు నారకూటకలశమును పై నొక పచ్చనికొబ్బెరబొండమును కలవు. రైకలగుడ్డ నొకదానిని టోపీవలెమడచి దానికి దొడిగియుంచిరి. ఆపీఠమునకు సమీపమున నొకయిత్తడి పళ్లెము కలదు. దానియందు గన్నేరుపూలు, పత్రి, మందారపుష్పములు, రాధామాధవగుత్తులు మున్నగు పూజాద్రవ్యములు కలవు.

* * * * *

అప్పుడు పదిగంటలైనది. "అమ్మాయీ, త్వరగా పట్టుచీర కట్టుకో నరసింహాశాస్త్రులుగారు వచ్చే వేళైంది." (పురోహితుడు) అని తల్లి చెప్పగా విని మాణిక్యాంబ గదిలోనికిబోయి తనయత్తవారు పెండ్లికి బెట్టిన బరంపురం లక్కరంగు పట్టుచీర కట్టుకొని, దట్టమగుచీర కుచ్చెళ్లుబికి యుండుటచే తనకడు పక్కలించి బంగారపుటొడ్డాణమును పైన బిగించినది. దక్షిణాదియంచుల గళ్లపట్టురవిక

తొడిగికొని మంగళసూత్రము, కంటె పైకికనబడునట్లు పెట్టినది. పైటచెరగుచే కంటెమాత్రము సగము కనబడుచున్నది. ఇట్లలంకరించుకొని చక్కనిచుక్కయగు నా చిన్నిముత్తైదువ తల్లితో ‘అమ్మా, అయిందే’ అని చెప్పి పరుగునబోయి తల్లికి తనసింగారమును చూపినది. తల్లియు సంతసించి “మాబంగారుతల్లీ! బాగుంది; ఇదిగో మీబాబయ్యగారు వస్తారు. ఈలోపుగా—”అని యేమో చెప్పబోవుసరికి యింతలో వీథిగుమ్మముకడ నెవ్వరో “ఏమండో, ప్రకాశముపంతులుగా రున్నారా?” అని కేక వేయుటయు నాకంఠస్వరము పోస్టుబంట్రోతు కంఠస్వరమువలె నుండ గ్రహించి యుత్సాహముతో మాణిక్యాంబ ‘అదిగో పోస్టుబంట్రోతు వచ్చాడే’ అని తల్లితో నని ఒక్కపరుగున బోయి వీథితలుపు తెరచి యతనింజూచి “మాబాబయ్యగారికి మనియార్డరు వచ్చిందా?” అనియడిగినది.



* * * *

ఆబంట్రోతున కా యలంకృతయగు బాలికను చూచుసరికే గుండె లదరినవి; ఒడలు జల్లుమనినది; కాలు సేతులు కంపించుచున్నవి. ఆయుత్తరము నాతడు ముందే చదువుకొనియుండుటయే దీనికి గారణము. నోటమాట రాక జవాబీయక యట్లే నిలువబడి చివరకు డగ్గుత్తికతో నామెతో ‘మీ నాన్నగారిని పిలవండమ్మా’ అన్నాడు. ఇంతలో తల్లి యీవలకువచ్చి “అబ్బాయీ! ఈయన యిప్పుడే అల్లా పోస్టుఆఫీసుదగ్గరకే వచ్చారు. నీకు కనిపించలేదా?” అన్నది. “లేదమ్మా ఆయనకు ఒకఉత్తరం—” అని మాట్లాడలేక యూరకుండెను. “ఉత్తరం వచ్చిందా, నాయనా! ఎక్కడనుంచో చూడు, కొంచెము.” అని యామె చెప్పుటయు నాతడా యుత్తరమును చూచి ‘అమలాపురం నుంచి’ యని యనగానే యామె హర్ష సంభ్రమములతో ‘అయితే మా వియ్యాలవారు వ్రాసిందే; చదువు, నాయనా!’ అని పలికినది. ఆతడది చదువనొల్లక ‘అమ్మా, శేషావతారంగారెవరండి?’ అనియనుమానించుచుదిగులుపడి యడుగుటయు నాతని ముఖవైఖరి నుపలక్షించి యామె తత్తరముతో “ఏం నాయనా, మా అల్లుడే అతడు; ఏం నాయనా, అట్లా అంటావు?” అని పలుక

నతడు “ఏం చదవనమ్మా,మీరుచేసిన ‘నిర్వాకమే’యిది. ఎవరిచేనైనా చదివించుకోండి” అని అన్నాడు.

* * * * *

దానితో గుండెలలో రాయి పడినది. ఆలోచన తోచదయ్యెను. నిశ్చేష్టురాలై నివ్వెరగంది నిలువబడి యుండ నింతలో చిన్నకొమారుడు బడినుండి యింటికి వచ్చినాడు. తెలతెలబోవు తల్లిని చూచి బంట్రోతు చేతిలో నున్నయుత్తరమును పుచ్చుకొని చదువ నారంభించెను. తల్లి యింతలో నొకించుక ధైర్యము చిక్కబట్టి “నాయనా, చూడు ‘క్షేమం’ అని ఉందా పైన.” అన్నది. బాలుడు ఉత్తరము నటునిటు కలయజూచి ‘అమ్మా, లేదామాట’ అన్నాడు.

* * * * *

“ఇం కేమున్నది! సంగతి చాలవరకు తేలిపోయినట్లున్నది.” శోకము కంఠమును దాటి వచ్చుచుండగా నాపుకొని “చదువు, నాయనా, మనఖర్మ మేంకాలిందో?” అనియన్నది. మాణిక్యాంబ వెలవెలబోవుచు చేతులుజోడించుకొని నిలువబడి వెఱ్ఱిచూపులుచూడ మొదలిడినది. వారిమాటలయర్థ మాబాలికకు సరిగ తెలియలేదు. అంత నాపిల్లవా డాయుత్తరము నిట్లు చదువదొడగెను ‘మహారాజశ్రీ ప్రకాశముబావగారికి రాజేశ్వరరావు నమస్కారములుచేసి వ్రాయువిన్నపములు: నాకుమారుడు మొన్న ఆదివారమునాడు జబ్బుచేసి చనిపోయినాడు’ అని చదివి యిక చదువలేక నాబాలు డాలేఖను చేతపట్టుకొని యరుగుపై కూలబడెను. ఆమాట చదివినతత్ క్షణముననే పిడుగుపడినవడువున నొక్క కేక పెట్టి ‘యింకేముంది, మాయమ్మా?’ అని కూతు నక్కున జేర్చుకొని తల్లి వీథిగుమ్మమునందే కూలబడిపోయి రోదనము చేయుచుండెను. తల్లిని జూచి మాణిక్యాంబయు నొకవెఱ్ఱికేక పెట్టి పెద్దపెట్టున ‘నమ్మో, అమ్మో’యని యరచుచు నేడువసాగెను.



‘ఇం కేముంది మాయమ్మా?’ అని కూతు నక్కునచేర్చుకొని

పోస్టుబంట్రోతు నిశ్చేష్టుడై నిలువబడియుండెను. ఆ యాక్రందన ధ్వని నాలకించి యిరుగు పొరుగు జనములు—ముఖ్యముగా స్త్రీలు—పరుగుపరుగున వచ్చి గుమిగూడిరి.

* * *

“ఏం నాయనా, యిల్లా యేడుస్తారు? చెడ్డకబురు విన్నారా యేమిటీ!” అని బంట్రోతునడిగి కారణ మాతనిచే విని, నిర్విణ్ణులై యుండ నందొకస్త్రీ ‘అయ్యో తల్లీ! ఏం జబ్బమ్మా! రాయి లాంటి పిల్లాడు. మాడు

చావు! యిదేం విడ్డూరం' అయ్యో, తల్లీ! ఏడాదైనా కాలేదే పెళ్లి చేసి, అనియు,నింకొకయాపె 'రామరామా! పసికూన తల్లీ! మూడేళ్లపిల్ల కీఖర్మం యేమిటమ్మా! మాయదేవుడు" అనియును ననుసరికి మాణిక్యాంబ కట్టుకొన్నపట్టుచీర నలిగి దుమ్ముచే మాయునట్లు క్రిందపడి పొరలుచును నెప్పటికన్న నెక్కువగరోదనము చేయుచు గిలగిల కొట్టుకొనసాగెను. వేరొకవనిత 'ఊరుకో, తల్లీ! కర్మానుభవం అనుభవించాలి. పెద్దదానవు నీవే యిల్లా అయితే కుర్రదానికి గుండె లాగుతాయా? ఊరుకో అమ్మా!' అని తల్లినూరార్పజొచ్చెను. ఈరీతిగ నచ్చటికి వచ్చువారును,సంగతి తెలిసికొని విచారించుచు నిలువబడువారును, మాట్లాడువారును, నూరడించువారును నైయొకయేబది యరువదిమంది కలకలము గావించుచుండిరి. తల్లియు పిల్లయు నట్లూరార్చినను మానక దురపిల్లుచునే యుండిరి. శుక్రవారం మహాలక్ష్మీపూజ చేసుకొందామని పిల్ల సరదా పడుతూంటే యిల్లాంటి బిడిగల్లు మీద పడింది. "ఇదంతా మాఖర్మం." అనుచు తల్లి యట్లే యేడ్చుచుండెను. మాటలుచెప్పుట యింకను చేతకాక మాణిక్యాంబ మాటలతో చెప్పుటకురాని మనోవేదనను రోదనధ్వనులమూలమున నే చాటుచుండెను. ఆయేడ్పు అచ్చటివారలగుండెలను నీరుగా చేయుచుండెను.

* * * * * *

ఇంతలో నొక్క ముసలియాపె (శూద్రవనిత) "అయ్యో! ఊరుకోండల్లా! ఏగిట్టనిసచ్చినాళ్లో యేశారీ ఉత్తరం. అంతేకాని రాయిలాంటిపిల్లోడి కేంటి, జబ్బేంటి ఊరుకోవమ్మా పిచ్చిదానా! పిల్లదాన్ని అడలబెడుతున్నావు! అయ్యగారిని రానియ్యి. ఉత్తరంసంగతి తెలుసుకుందాం" అని యనుసరికి యామాట లందుకొని వేరొకవనిత "ఔనమ్మా! కొన్ని అల్లాగా ఉంటాయి. మొన్న మాఊళ్లో కరణాలింటికి యిల్లాంటి ఉత్తరమే వచ్చింది." అని చెప్పదొడగినది. మబ్బులు క్రమ్మిన గాఢాంధకారమందలి మెరపులవలె నామాటలు మాణిక్యాంబతల్లి కించుక ధైర్యమునుకలిగింప నామె యొక్కింత యేడ్పుడిగి "అమ్మా! మీమాటలు నిజంకావాలి కదా! మాకంతటి యదృష్టంకూడానా" అని విచార సందేహముల డెంద మాందోళితము నొంద విలపించు చుండెను. మాణిక్యాంబ తెల్లబోయి చూచుచుండెను.

* * * * * *

అంతలో నాయింటిలో నద్దెకు నివసించుచున్న బడిపంతు లప్పుడే బడినుండి యింటికివచ్చి యాజనసమ్మర్దమును, నాకలకలమును గాంచి సంక్షుభితహృదయుడై, తగువారినడిగి కారణ మారయుచుండెను. అప్పు డావృద్ధ శూద్రస్త్రీ బాలునిచేతిలోనున్న ఉత్తరమును తీసికొని పోయి 'పంతులుగారూ, యిది సరిగా చూడండి!' అని యాయనచేత బెట్టెను. ఆయన సాంతముగ నద్దానినిచదివి "ఓహో, యిదంతా మాయగానుందే. చావుత్తరమేమిటి, 'బావగారికి నమస్కారా' లేమిటి? ఆపైన, యీదస్తూరీ రాజేశ్వరరావుగారిది కాదు. నే నిదివరకు వచ్చిన ఉత్తరాలు చూశానుకూడాను. మరేం భయంలేదు, ఊరుకోండి" అన్నాడు. నీటిలో మునుగుచున్న వాని కొకతెప్ప దొరకిన ట్లామె యామాటలకు ధైర్యముతెచ్చికొని స్వస్థపడజొచ్చెను. 'నేచెప్పలేట్టల్లా! మాయసచ్చినోళ్లు! ఆళ్ల కడుపుడకా' అని యా శూద్రస్త్రీ యనుచుండెను.

* * * * * *

తలుపు తెరచుకొని భుజమున నరటిపండ్లు, పనసపండ్లు గల కావడిని మోయుచు నొకమనుష్యు డింతలో లోపలికి వచ్చెను. వచ్చి యాగడబిడగాంచి తెల్లబోవుచు "ఏం టీగొడవ" అని యేమో యనబోవుచుండగా వాని కంఠస్వరము నానవాలుపట్టి మాణిక్యాంబ తల్లిచుట్టునున్న వారిని తప్పించుకొని చూచెను. తమవియ్యాలవారి యింటిచాకలి యతడు. పిపాసాపీడితున కెడారిలో నుదకము కనబడినట్లయ్యెను. "అప్పడూ, అంతాక్షేమమా?" అని యడిగింది దానికివాడు 'నిచ్చేపంగాఉన్నా రేంటీ గోల? యెందుకమ్మా!' అనిచెప్పి యిప్పుడే "ప్రకాశంబాబయ్యగారు టేసిన్ దగ్గిర కొచ్చారు. మాదొరగారిని కలు

షుకొన్నారు. ఆ బాబులిద్దరు వెనక మాలొత్తున్నారు. నేను కావిడేస్కుని ముందొచ్చాను" అన్నాడు.

* * * * *

దానితో మబ్బు విడిపోయిన ట్లయ్యెను. అందరి ముఖములు వికసించినవి. సంశయవిచారము లంతరించినవి. మాణిక్యాంబను చూచి తల్లి "అమ్మా, భయంలేదులే, యింకలే! దబ్బుని వెళ్లి బట్టలు దులుపుకొని కట్టుకో అమ్మా, మీ మామగారు వస్తున్నారంట" అనిచెప్పి పిల్లను లోపలికి పంపి, 'ఏ మాయదారివాళ్లు వేశారో యీ ఉత్తరం; ఎల్లాంటివేళ లేచామో యీవేళ లేనిపోని కలతొచ్చింది. పోనీ అతనిపీడపోయింది దీనితోటి" అనిచెప్పి తాను లోపలికిపోయి తగిన పనివెరవున నుండెను. అట్లచ్చటికివచ్చినవా రందరును సంగతి నెరిగి సంతసించుచుండిరి, కొందరు వెడలిపోయిరి. కొందరు వారి వియ్యంకుని చూచి తత్సందర్భవిశేషము లింకను తెలిసికొను నూహాతో నచ్చట నేయుండిరి.

* * *

ఒకింతసేపటికి వియ్యంకు లిరువురును కబురులు చెప్పుకొనుచు వచ్చి జరిగినసంగతినెఱిగిరి. ప్రకాశముగా రంతట తమ వియ్యంకుని మొగముపై దృష్టినిలిపి 'ఏమి టీవింత'? అనియడుగ నాయన 'బావగారూ! మరేమీలేదు లెండి, వద్దంటే మాన్తారు, మనవాళ్లు? మొన్న మా శేషావతారం ఆడకాకి మొగకాకి ఓ చోటుంటే యేమిటో చూచాట్ట; అది తల్లికి చెప్తే, కీడుపోతుందని మీచెల్లెలు న న్నిల్లారాయమని బాధపెట్టింది. నేను ఇదంతా పిచ్చి యెందుకొచ్చింది అని ఊరుకొన్నాను. తరువాత కుర్రాడిచేత రాయించింది కాబోలు యిల్లాగా" అని యాయుత్తర మందుకొని "ఆ! మా చిన్నాడిదస్తూరీయే యిది. ఇంతేలెండి, యిల్లావుంటుంది మనవాళ్లకి పిచ్చినమ్మకము" అని చెప్పెను.



"ప్రకాశముగా రంతట తమవియ్యంకుని......'ఏమిటీవింత?'అనియడుగ"

అమృతాంజనము

సర్వవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే

అమృతాంజనముడిపో, బొంబాయి, లేక, మదరాసు



ఆంధ్రసోదరీసమాజ ద్వితీయవార్షికోత్సవము, హైదరాబాదు



స్వాస్థ్యదళ స్వచ్ఛందసైనికుల భజన, అహింసాప్రచారము, హైదరాబాదు



స్వాస్థ్యదళము ప్లేగుసమయమున పాలు మందులు పంచిపెట్టుట, హైదరాబాదు

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



శ్రీయుత శివశ్రేష్ఠి యమ్. వి. భాగ్యరెడ్డి వర్మగారు,
స్వాస్థ్యదళనాయకుఁడు, హైదరాబాదు



శ్రీయుత మాడపాటి తిరుమలరావుగారు, హైదరాబాదు



శ్రీయుత బియ్యం రామన్నప్పగారు, హైదరాబాదు



శ్రీయుత వేలూరు
రంగధామనాయడుగారు, ఇంజనీయరు, హైదరాబాదు



శ్రీ యుతపింగిలి
కోదండరామిరెడ్డి దేశముఖుగారు
హైదరాబాదు

శన్యుపాలంభము

కలువలపల్లి రంగనాథ శాస్త్రి గారు

శనిగా! నీవొక కొన్ని తావుల మనస్తాపంబుఁ గల్గించుచున్
జనపీడాకరుఁ డన్న పేరుఁ గని నీచత్వంబు పెంపొంద వీఁ
క నిసర్గంబగు మందతన్ బుధుని సఖ్యం బూనఁ బో కుత్పథం
బున వర్తింతువు పాపివై తగినపాపుల్ నీకుఁ దోడ్పాటుగాన్.

* * *

చ. పరువడి నీనియోగమునఁ బ్రాజ్ఞుఁడుసైతముఁ గిన్క వెన్కముం
దరయక తూలనాడు మరియాదలుఁ దప్పఁగఁజూచు సూనృత
స్ఫురణము గంగలోఁ గలుపుఁ బోరికి నీకొను మచ్చరీఁడగున్
దురితము సల్ప జంకఁ డపదూరున కోర్చి చరించురా శనీ!

శా. నీసంబంధము గల్గినన్ సుజనులున్ నీచా! భవత్ప్రేరణన్
కాసం తేనియు మంచిచెడ్డల నెఱుంగంబోక విభ్రాంతి నా
యాసందర్భములన్ మెలంగుచుఁ ద్వదాయత్తాత్ములై మించి వి
శ్వాసంబున్ బుధునట్ల నొక్కపుడుఁ జూపం బూన రోరీ శనీ!

మ. జనులెల్లన్ శనిగాఁడు చాలఁడనుచున్ సంతాపముం జెందిన
చ్చిన యేశాస్త్రులుగారినో యడిగి, తచ్చిత్తానుసారంబుగా
ననుకూలద్విజులన్ వరించి, జపహోమాదుల్ గడున్ శ్రద్ధతో
డను జేయించుచు నిన్నుఁ దన్పినను వీడంజూడవేలా, శనీ!

ఉ. నీ వెటఁ గాలువెట్టుదో శనీ, యట మూడును గీడులెల్ల నీ
చేవ మెఱుంగకుంటిమె, యినీ! పలుబాములు పెట్టి నొంతు నీ
కావర మేమిచెప్పుదు, నకారణవైరముఁగల్గు నీదశన్
భావన చేసిచూడ గుణవంతులు మెత్తురె, నీదు చర్యలన్.

మ. గురువా భాస్కరుతోడివైర మది నీకున్ శ్రేయమే? కుంటుచున్
దురమున్ సల్పఁగ నోపుదే? విజయసంతోషంబు వాటిల్లునే?
గురువైరంబునఁ బేరు కొండికలకుం గోల్పోక తానిల్చునే
సిరి పెంపారునె? యించుకంత మదిలోఁ జింతింపు మందాత్ముఁడా.

* * *

చ. గుదె యురిత్రాడుఁ దాల్చి, మునికుంజరుఁడైన మృకండునందనున్
మదిఁ గలగుండువెట్టి పోరిమాల్పఁగ వచ్చిననీదుసోదరున్
మదమఱఁ దన్నఁడే శివుఁడు నాఁ డతఁ డాగతి నేఁడుఁబూనినన్
మొదలికి మోసముం గలుగుఁబో శనిగా! యిఁక వేయునేటికిన్

ఉ. నల్లనివాఁడ వైనకతనన్ సరియాదువె కృష్ణమూర్తికిన్
నల్లగలేదె కాకి కలనాదముసేయు పికంబు సాటియే
తెల్లగనుండదే బకము దీటగునే యల రాజహంసకున్
దెల్లము గాకయుండునె సుధీతతి కియ్యది వింతయే శనీ!

ఉ. తల్లియు బిడ్డయుం, గొడుకుఁ దండ్రియు, నాలు మగండు, నన్నయున్
జెల్లెలు నన్నదమ్ములును నెయ్యురు, బావయునున్ మఱంది, మే
నల్లుఁడు మేనమామ మరియల్లుఁడు మామయుఁ దాత మన్మఁడున్
పెల్లగుపోరులం గలిగి వేగుదు రక్కట నీదశన్ శనీ!

మ. సదయుల్ శాంతులు నైన గేస్తులును నీచా? నీదశన్ స్రుక్కుచున్
మది నీజోస్యులకల్లమాట నిఁక నమ్మంగూడ దంచుం, బదిం
బదిగా నల్గురిమ్రోల దూరుదురు ద్రవ్యమ్మెల్ల వమ్మైనన్
వదలం డీశనిగాఁడు మమ్మనుచు నిన్ బల్మారు మందాత్ముఁడా.

శా. నానాస్థావరజంగమాత్మకజగన్నాథత్వముం గాంచు ల
క్ష్మీనారాయణు లార్తరక్షణపరుల్ శ్రేయంబు లశ్రాంతమున్
నానోర్వన్, సమకూర్చుచుం గనికరానన్ మమ్ముఁ గాపాడ, నీ
చా? నీవేమియొనర్పఁగాఁగలవురా, చండాంశుపుత్రా! శనీ!

మ. శనివయ్యున్ వడివ్రాలు దీవ శనివై సర్వత్ర, నీవంటిదు
ర్జను లీధారుణిలోన లేరె? పటుగర్వస్ఫూర్తి నీకేటికిన్
చన వేనాఁడును మంచిదారి, విబుధుల్ శాంతాత్మలౌటన్ నినుం
గినియంజూడరు, చూతురేని శనిగా, నీవిట్లు తెక్కొందువే!

* * *

మ. శనిగా! వంకరచూడ్కిఁ జూచుతులువా! చండాలమిత్రా! నినుం
జెనకన్ రోయుబుధుండు నిక్కువముగ న్నీతోడి సావాస మ
బ్బినఁ దానెట్టులొ ముక్కుమూసికొని, వేవే వీడిపోవంగఁ, జూ
చునుగానీ యెపుడైన నీకలయికన్ సాంపార వాంఛించునే?

శా. నీపేరం దనరారుపల్లియకు నెంతే దీనతన్ జేరిసం
తాపంబుల్ వెసఁ బాఁపు నీశుఁడనుచుం దైలాభిషేకంబు, నో

పాపాత్మా! యొనరించిరన్ విడవు నీబల్మిం గటా! కష్టముల్
నీపేరుం దలఁదాల్చి యీశుఁ డడరెన్ నిశ్శక్తతన్ మందుఁడా!

ఉ. ఒక్కొకచోట మే లొసఁగి యుత్కటలాభముఁ గూర్తువంచు, ని
న్నొక్కొక గేస్తు చాల ముద మొంది నుతించెడి సారెసారె కా
తిక్కదొలంగఁడే హితులు దెల్పిన నాతఁడు నీకు వశ్యుఁడై
అక్కట! కీడువోలె శుభ మర్మిలి నీవొనఁగూర్తువే శనీ!

మ. శనిగా! మచ్చరికించి యేపగిదినో సామ్రాజ్యధుర్యున్ బికా
రిని గావింతువుగాని క్రమ్మఱ బికారిం బ్రాజ్యసామ్రాజ్యధు
ర్యుని గావింపఁగఁ జాలవున్నతులపేరుం బెంపు మాయింపఁగన్
జననం బందితి వెట్టివేళనొకొ దుష్టా! కష్టపాపిష్ఠుఁడా.

* * *

చ. మనుజుఁ డొకొక్కఁ డేయదనుమంచిదొ యెంచక చాల నెమ్మన
మ్మును విసిగించి వీడ్కొనక మూఢత మాటికి మాటలాడినన్
శనివలె బట్టి వీడ విఁకఁజాలును బొమ్మని శాంతులున్ శనీ!
నిను సరిపోల్చి తిట్టుదురు నీదుపురాకృతకర్మ మేమొకో!

చ. అనువగుచోట్ల నయ్యయిగ్రహంబులు వర్తిలుచున్నఁ గుంభరా
శిని విడనాడ కీవు నివసించుటఁబట్టి గుణాఢ్యమై నరున్
మనమున రోసి దాని నధమంబని యొప్పక త్రోసిరా జనున్
గన గతిలేమిఁ గక్కుఱితిఁ గైకొనుఁజుమ్ము క్రియార్థి మందుఁడా!

ఉ. తిన్నదనంబు మాని కుగతిన్ జగతిన్ జనులం గలంచు నీ
కన్న జముండె మేలు మృతికాలము చేరువమైన ప్రాణులన్
దున్నహుమాయినెక్కి సగదుండయి భైరవుఁ డోచు లోఁచుఁ దా
నెన్నఁడు నీదుమాడ్కి నలయింపఁడు చీటికిమాటికిన్ శనీ!

* * *

చ. గురుపదసంశ్రయంబు సమకూరు నొకప్పుడు నీకు, నాఁడు త
త్కరుణకుఁ బాత్రభూతుఁడవుగా వినయంబును జూపి కొల్వమిన్
నిరతము మందనామమె శనీ! వహియించి మెలంగుచుందు వె
క్కరణిఁ దొలంగుఁ బూర్వభవకర్మఫలం బనుభూతి దక్కఁగన్.

చ. కవిబుధయోగమబ్బు శనిగా! గ్రహచారముచేత నీకుఁ ద
త్సవిధచరత్వముం బడసి, జ్ఞానలవంబును గాంచఁజాలు పా
టవము హుళిక్కియయ్యె బలుటక్కరిమందునరున్ నిజంబుగాఁ
గవిబుధయోగ మబ్బినను గల్గునె తెల్వి రవంతయేనియున్.

చ. సిరిఁ దొలగించి సంతతికిఁ జేటొనఁగూరిచి, పాఁడిపంటలన్
సరవిని మాపి స్వస్థతఁ బొసంగఁగనీయక పండువంటి కాఁ
పురములు పాడుచేసి పలుపోకల నెవ్వగఁ గూర్చి గేస్తులన్
దురపిలఁజేయునట్టి నిను దూరక యూరకయుందురే శనీ!

మ. మును సాధ్వీమణియైన చంద్రమతిఁ దత్పుత్త్రుండునౌ లోహితా
స్యుని దంభాకృతిఁ గాలకౌశికుఁడవై శోచ్యస్థితిన్ దాస్యముం
బొనరింపన్ నియమించి నిర్దయత నీవున్ నీదుప్రోయాలు, వా
రి నహోరాత్రముఁ బెట్టుకష్టముల కోరి మేరలున్నే, శనీ!

మ. జననాథవ్రజసేవ్యమానచరణాబ్జాతున్ మనస్విన్ సుధీ
జనసంశ్లాఘ్యుని సార్వభౌముని, హరిశ్చంద్రుం గడున్ నీచభా
జనమౌ దాస్యము సల్పఁగన్ నిలుపఁడే చండాలుఁడై కాలుఁడా
తన్నిసైదోడవు నీవు, నీనడత చిత్రంబే తలంపన్ శనీ!

శా. పాత్రేసమ్మితు గొప్పపండితునిఁగా భావించి మన్నించుచుం
బాత్రుం బండితమానిఁగా దలఁచి భావంబందు గర్హించుచున్
చిత్రం బొప్పగ నీదశన్ గటకటా నీచా వివేకాఢ్యుఁడున్
మాత్రాతీతమదాభిమానుడయి సన్మార్గంబు మీఱున్ శనీ!

శా. నీ వెంతే గణియించుకొందువు నినున్ నీకంటె నీతండ్రియే
భావింపన్ గడుమంచివాఁడు నిజమౌ భక్తిన్ నమస్కారముల్
గావింపన్ సమకూర్చు భద్రము లసంఖ్యంబుల్ దృఢారోగ్యముల్
దేవానాంప్రియ! యేక్రియన్ దనిసి శాంతిం గాంతువోరీ శనీ!

ఉ. కన్నులుగుట్టు నీకు సిరిగల్గినవారినిఁ జూచితేని నీ
వెన్నటికేనియుం గుటిలవృత్తులు మానవటంచుఁ దోఁచెడున్
నిన్నననేమి చెట్టవగు. నిన్నుసృజించినయట్టి బ్రహ్మనే
మన్ననసంగవచ్చు, దురితాత్మ శనీ! పెఱమాటలేటికిన్.

మ. జనులారోగ్య మొకింతయు న్గనక నీచా, నీదశన్ వంతలన్
మన మారాటమునొంద స్రుక్కుచు, విపన్నగ్నత్వముం గాంచి, రో
సినవారై నిను వేమఱున్ విసిగి చీ! చీ! యంచు నిందించినన్
విన వావంతయు సిగ్గుమాలినశిఖండీ! వక్రచారీ! శనీ!

ఉ. దుంతహుమాయికాని సయిదోడుతనంబు వెలార్చు నీదు కా
ర్తాంతికవృత్తిఁ జూచియు నుదాత్తశుభుండు గురుండు సైచు, న
త్యంతమదోద్ధతుల్ సతములా? బలియుండు బుధుం డడంచుఁ బో
ఇంతటిలోనఁ మిట్టిపడ నేటికిఁ మందుఁడ, క్రూరకర్ముఁడా!

శా. నీచత్వంబునుగాని, దౌష్ట్యమునుగానీ క్రూరపుంజూపుఁగా
నీ, చూపోపమిఁగాని, వీడవుగదా, నీజన్మమధ్యంబునన్
ఛీ! ఛీ! సూర్యున కేలపుట్టి తకటా? చీవాట్లమారీ! నీ
నీచర్యల్ గణియించునే బుధుఁ డెదన్ నిర్భాగ్యచూడామణీ.

చ. అసితుఁడ వౌచు సూర్యవిమలాన్వయమంతయు నీజనిన్ మలీ
మస మొనరించినావు ఖలమార్గముఁ బట్టి, దురాత్మ! సాధుమా
నసముఁ గలంతు, నీయవగుణంబు లహో! గణియింప నేర్తురే
ఇసుకరజంబునైన గణియింపఁగ నేర్తురు గాని మందుఁడా!

మ. బలితంపుంజల మూని గేస్తులను దర్పస్ఫూర్తి, మత్తిల్లి, ని
ర్మలవృత్తిన్ విడనాడి యేతువకటా! రాహ్వాదిదుష్టగ్రహం
బులు లేవో? మరివాని నిన్నుఁబలె నెవ్వర్ దూరుచున్నారొ? గే
మలకల్ వర్తనమందు లేనియెడ నిన్మన్నింపరే మందుఁడా!

చ. నలుగడలం జెలంగి సుమనస్తతి బాముల కగ్గఁబెట్టుచున్
నలుగురినోళ్లలోనఁ బడి నానదొఱంగి చరింతువంచు మున్
నలువ, కడంక నీనొసట నల్వుగ వ్రాసెను మూఁడుబంతులన్
దలఁగునె? ధాతవ్రాఁత వసుధాస్థలి నెంతటివానికిన్ శనీ!

చం. తివిరి కుజన్మమైత్రిఁ గని తెంపున వీఁగుచు నీదు తండ్రికిన్
రవి కపకీర్తిఁ దెచ్చినచెనంటివి మందుఁడ! నిన్నెఱింగియున్
కవియు గురుండు నీకలయికన్ గ్రహచారవశంబునం గడుం
దవిలి మెలంగుచుంట మఱితామును గాంతురు మౌఢ్య మక్కటా!

చ. పుట్టిననాఁటినుండి బుధపుంగవగణ్యము సత్పథంబు నే
పట్టుటఁ జేసి మంద! నినుఁ బ్రాజ్ఞునిఁగా మదినెంతుఁ గాని బల్
చెట్టతనంబు దక్క గుణలేశము నీయెడఁ గానరాదు నీ
యట్టిరు పుట్టఁబోరు జగమం దిఁకమీఁదట మొండికట్టియల్.

మ. ననుఁ బల్మాఱు శ్రమంబుపాల్పఱచి యెన్నన్ రానిచిక్కుల్ మన
స్సున కెంతే ఘటియించుచున్ వగపు లస్తోకంబుగాఁ గూర్చుటన్
నిను వేభంగుల దూరినాడను శనీ! నీ వింకనైన్ సుధీ
జనగణ్యుండవుఁ గమ్ము వేఁడెద నమస్కారంబుఁ గావించుచున్.

వరశుల్కము

శ్రీపాద జోగి సోమయాజులుగారు

౧

సాంఘికదుస్థితి

నేత్రములా తామరరేకులబోలె దీర్ఘములు విశాలములు. కురులు నల్లని కాటుకరంగుతో పిరుదుల వరకు వ్రేలాడుచున్నవి. చామనచాయ. వయస్సు పదునొకండు వత్సరములు. పాఠశాలలో నాల్గవతరగతియందు చదువుచున్నది. సంగీత మనిన మిక్కిలి ప్రీతి. దీనులయెడ జాలిమెండు. పాపము! సుశీలకు యిప్పటి బాలికల వలె ఆభరణములు లేక మెడలో మూడుపిల్లకాసులును, కాళ్లకు కడియములు మాత్రమే కలవు. సుశీలకు రాట్నమనిన నెంతయో ప్రియము. తీరుబాటుసమయములం దెప్పుడు కాలము వ్యర్థముచేయక రాట్నము ద్రిప్పుచు, ఇరువదియవనెంబరు వరకు రాట్నముపై నూలును దీయుట కలలాటువడెను. ఆమెకు ఖద్దరు గట్టుటయందే యభిలాష.

సుశీలకు ఇద్దరప్పలును నొక సోదరుడును గలరు. సోదరు డంవరిలోను చిన్నవాడు. తండ్రిపేరు కృష్ణయ్యగారు. సాధారణసంపన్న గృహస్థుడు. తనకు భూమిపైవచ్చు నాల్గువందల రూపాయలతోను, ఋణముచేయక, తనభార్యను నల్గురుపిల్లలను బోషించుకొనుచుండెను. పెద్దకుమార్తెయగు సత్యవతికి అన్నోదకములుగల సంబంధము చేయ నెంచి యెక్కడను తగుసంబంధము దొరకక వెదకివెదకి చివరకు వెయ్యినూటపదార్లు కట్నమిచ్చి భూవసతిలేని యొక స్కూలుఫైనలు విద్యార్థికిచ్చి వివాహము చేసెను. పాప మామె రజస్వలయైన మొదటి వత్సరముననే యా పెభర్తకాలగతి నొందెను. కృష్ణయ్య తన పెద్దకుమార్తె వివాహముకొఱకు చేసిన రెండువేలరూప్యముల ఋణము దీర్చుటకు సాలునకు నూరురూపాయల ఆదాయమువచ్చు తన రెండుయకరముల పల్లపుభూమిని విక్రయించి సత్యవతినిగూడ తన గృహమందే యుంచుకొని కాలము గడుపుచుండెను.

కృష్ణయ్య తన పెద్దకుమార్తెకు వివాహముచేసిన మరువత్సరముననే ద్వితీయ పుత్రిక అన్నపూర్ణకు గూడ వివాహము చేయవలసివచ్చెను. సత్యవతికి వరుని వెదకుటకే పడరాని పాట్లు డెను. యూపసుగలవరునకు గుణవిద్యలు లేవు. విద్యగలవానికి వసతి సున్న. వసతిగలవానికి వయసు తక్కువ. మఱియు నిం దేతరగతివానికైన వేలకువేలు కట్నములు. ఇట్టిస్థితిలో అన్నపూర్ణకు వివాహముచేయుట కెట్టులును దోచకయుండెను. తన కున్న దెల్ల తెగనమ్మి యల్లురకు కట్నముల నొసగి తనయేకపుత్రుని కక్షయపాత్ర చేతి కివ్వజాలను. కట్నము లివ్వక తనగారాబుపట్టిని అన్నములేనివానికిని జ్ఞానహీనునికిని, పరిణయము చేయనొల్లడు. హా! దైవమా! యెటులనాగతి యని విచారించి విచారించి తుదకు ఆరువందలరూప్యములు వరునకును, వందరూపాయలు వరునితల్లికిని, వందరూపాయలు పెండ్లికుమారుని యప్పచెల్లెండ్రకును, యెనిమిదివందలు కట్నములకొఱ కిచ్చియాపెకు బెండ్లిచేసెను. తరువాత నొక వత్సరము గడచెను.

౨

మనసుశీల కిప్పుడే పదునొకండవవత్సరము. వివాహము చేయు సమయము దాటుచున్నది. పిల్ల యీడేరిన తమగృహము నేటిలో గట్టుకొనవలెనని తల్లి దిగులొందుచుండెను. కృష్ణయ్య



భార్య సుశీల వివాహముసంగతి జ్ఞప్తికి దెచ్చుచు ప్రతిదినమును కోతకోయుచుండెను. కృష్ణయ్య యిదివరకే తనకు వచ్చునాదాయమందు సాలుకు నూటయెనుబదిరూపాయల ఆదాయమువచ్చుభూమిని సత్యవతి అన్నపూర్ణలవివాహము నిమిత్తము విక్రయించెను. ఇక మిగిలినయాస్తితో తనకుటుంబపోషణ మెట్లుజరుగును! తనయనుంగుపట్టి సుశీల వివాహము చేయు టెట్లు! సుశీలకు వివాహము చేసి తనయేకపుత్రునికి విద్యాబుద్ధులు గఱపి యాతని నొకకుటుంబికుని

జేసి పోషించు టెట్లా యని తనలో తాను గుందుచుండెను. భార్య జ్ఞప్తికి తెచ్చునపుడు అన్నము సహింపదు. కంటికి రాత్రి కూర్కు రాదు. రాత్రి పరుండునపుడెల్ల "రామచంద్రప్రభూ! ఏల నన్నీలీల సృజించితివి? సృజించియు నేల యీసంసారము గల్పించితివి? కల్పించితివి పో ఆడుసంతానము నేల యిచ్చితివి? అందును బెక్కుపుత్రికల నేల నొసంగితివి. తండ్రీ! యేమహాత్ముడీకట్నముల బెట్టెనో కదా! సామాన్యకుటుంబము లెన్నియోవరకట్నములచేగుల్లలగుచున్నవో కదా! నాబోటివాండ్రనందఱ రూపుమాపుట కీవరకట్నపిశాచ మందరినికూడ యావహించుకొని యున్నది. తండ్రీ! నన్నీసముద్రమునుండి యెట్లుదరిజేర్చెదవు? స్వామీ!" యని విచారించుచుండును.

ఇది యిటులుండ అన్నపూర్ణభర్త తనకు మరల మూడువందల రూప్యములు ఇచ్చినగాని ఔపాసనకార్యమును జరిగించుకొనననని అలిగి కూర్చుండెను. "'గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు"ఇదియేమి భగవంతుండా గొప్పగొప్పవారు పెద్దలు, అందఱుగూడ వివాహములకు గట్నము లనుచు బెట్టి సామాన్యసంసారములను మట్టుపెట్టుచున్నారు. ఇప్పుడు గర్భాధానమునకుగూడ కట్నమేమిరా? అల్లునికి కట్నమివ్వనా? కూతునల్లునికడకు బంపక ఊరకుందునా?' యని కృష్ణయ్య విచారించుచుండెను.

రోజులు జరుగుచున్నవి. ఎక్కడ ప్రయత్నించినను సుశీలకు సంబంధము కుదురలేదు. పదునొకండవ వత్సరము దాటనున్నది. రజస్వలయైన చిక్కు. సాధారణముగా నెక్కడకు వెళ్లినను సంబంధమున కేదో మచ్చ యుండక తప్పినదికాదు. స్వగ్రామములో వాసుదేవశాస్త్రిగారికుమారుడు శ్రీరామమూర్తిఅనుయువకు డొకడు అన్నివిధముల నచ్చినవాడుండెను గాని యాతడు పెద్దయాస్తిపరుడగుటచే వేలకొలది కట్నముల నడుగునేమోయని భయపడి యాసంబంధముకొఱకు ప్రయత్నించక మిన్నకుండెను.

ఇటులుండ కృష్ణయ్య అగ్రహారములో నొకసంబంధ మున్నదని తెలిసి యచ్చటకు వెళ్లెను. వరుడు బి. ఏ. తరగతియందు చదువుచున్నాడు. హూణవిద్యకై విక్రయించినందున బి. ఏ. యనుయక్షరములు రెండుతప్ప వసతి సున్న. తండ్రి వేదాధ్యయనపరుడు. వసతి సంగతి దెలిసికొనుటకు కృష్ణయ్య అగ్రహారముపోయినపుడావరున కాదాయ మేమియు లేకున్నను, ఆతనికి సాలునకు నాల్గువందల రూపాయీలు వచ్చునని అగ్రహారములోనివారెల్లరు, చివరకు కృష్ణయ్యగారి బంధువులుగూడ బల్కుచుండిరి. కాని కృష్ణయ్య పాపమిదియంతయు కల్లయని తెలిసికొనజాలకుండెను. ఎటులయినను బాగున్నదని తలచి, సుశీలకు వివాహము చేయుట అతితొందఱయగుటచేతను, ఇప్పటికే సంబంధములకొఱకు చాలకాలమునుండి తిరుగుచుండుటచేతను, ఈసంబంధమును స్థిరపరుచుకొనవలెనని నిశ్చయించుకొనెను.

వరుని యింటిపేరు సత్యవరపువారు. తండ్రి వీరామధానులుగారు. ఇంతదనుక కట్నములను దీసికొనుట పుత్రులను విక్రయించుకొనుట యనియు, పరులకు సొమ్ముకొఱకు అమ్మబడినవాడు తండ్రికి సుతుడు గాడనియు ధర్మపన్నములు చెప్పుచుండెడు ఘనుడు. అట్టి యీవీరామధానులుగారు తనకుమారుని పదునైదువందల రూపాయీలకు బేరము పెట్టినారు. ఎవరైన పెద్దలు "యేమండీ! మీరు కట్నములు కూడవని పల్కెడువారుగదా?యేమిది?" యనిపలుకగ "ఏమి చేయను బాబు! మాఅబ్బాయి బి. యే. చదువుచున్నాడని ప్రతివారును సంబంధములకొఱకు వచ్చుటతోడనే వందలకొలది కట్నమిచ్చెద మని పల్కుచున్నారు. మే మడుగకుండనే వారిచ్చెదమన్నప్పుడు మే మెట్లు మానుకొనగలము. అయినను కట్నముకొఱకు వేధించు మా స్త్రీలమాటలు తీయుటకు వీలుచిక్కినదికాదు" అని మారు చెప్పుచుండెడువాడు.

కృష్ణయ్య గోత్రాదులనెల్లను తఱచిచూచి అడ్డులేదని తెలిసికొని చివరకు వేయిరూప్యములు రొక్కమున్నూ, ఇంకను యేవియో లాంఛనములు యిచ్చుటకు యేర్పరుచుకుని తాంబూలము చేత బెట్టి ముహూర్తము పెట్టుకొని నిజగృహమునకు బోయెను.

ముహూర్తము మాఘశుద్ధపంచమి. అప్పటికి సరిగా నొకమాసమున్నది. కృష్ణయ్య యొక్కచోట పదునైదువందల రూప్యములు బదులు తెచ్చి వివాహప్రయత్నములు మిక్కిలి చురుకుగా జేసికొనుచుండెను. వివాహము పదిదినము లున్నదనగా నాటి మధ్యాహ్నము తపాలమనిషి మూడుగంటలకు కృష్ణయ్యగారి కొకయుత్తరము దెచ్చెను.



ఆయుత్తరమును దీసికొని కృష్ణయ్య తనలో చదువుకొని నిర్ఘాంతపోయి పెద్ద నిట్టూర్పు విడచెను. అం దిట్లున్నది:

అగ్రహారము,
పుష్య బహుళ ౮, గురువారం.

అయ్యా,

నా కుమారునకు మొన్నటిరోజున నౌకరు వచ్చి పన్నెండు వందలరూప్యములు రొక్కమున్నూ, లాంఛనములున్ను; ఉభయఖర్చు

లున్నా పెట్టుకుని పిల్లనిచ్చుటకు వచ్చియున్నారు. నాల్గు రోజులలో కబురుచేసెదమని వారిని బంపితిమి. మీ యభిప్రాయ మేదియో వ్రాయవలయును.

చిత్తగింపుడు,
స. వీరామధానులు.

"ఆహా! యేమి కలికాల మహిమ. నిశ్చయింపబడిన సంబంధ మెట్లు తిరిగిపోయినది! ఈరోజులలో ఈవరకట్నము లెంతటిపండితులైనను తుచ్ఛపుపనులకు బాల్పడచేయుచున్నవి. ఏనీచుడో నిశ్చయించబడిన సంబంధమునకు యెక్కువకట్న మిచ్చెదనన ధనమున కాశించి యీబ్రాహ్మణు డిట్లుచేసెగదా! నేటి దినములలో బ్రతివాడును పుత్రులను సంతలో గిత్తవలె నమ్ముకొనుటయే కాక నిర్ణయించబడిన బేరములనుకూడ ద్రోసిపుచ్చుచున్నాడు. అందును అగ్రగణ్యులమని చెప్పుకొనువారే యిట్లాచరించుచుండ తక్కినవారిమాట లిక లెక్కయేల!" అని కృష్ణయ్యగారు తనలోననుకొనుచు మనస్సునెంతయు వగచి యేమిచేయుటకును వీలులేకను, ఇక సంబంధముల కొఱకు తిరుగ లేకను, వివాహప్రయత్నములన్నియు బూర్తి యగుట చేతను, కుమార్తెకు తత్క్షణమందే వివాహముచేయుట విధి యగుట చేతను, యేమియు దోచక తాను తన స్నేహితు నొకని వెంటబెట్టుకొని అగ్రహారమునకు బయలుదేరెను. వారిద్దరును అగ్రహారమునకు బోయి వీరావధానులుగారితో "అయ్యా, తమకిది తగునా? నిశ్చయమైనసంబంధము నిట్లు త్రోసివేయుదురా?" యని యడుగ "డబ్బు యిచ్చెదమని వచ్చుచుండగా యేమిచేయమయ్యా" యని బదులు చెప్పెను. అందుమీద వీరిద్దరును యికచేయునదిలేక ప్రయత్నములు పూర్తియగుటచే వివాహమునకయ్యెడి యుభయులఖర్చులనుగూడ కృష్ణయ్యగారే వహించి వివాహము జరుపుటకు నిశ్చయించుకొని తిరుగ నింటికి వచ్చిరి.



పెండ్లి నాల్గుదినము లున్నది. బంధుగులనందరను పిలుచుకొనిరి. బంధుగులంద రొక్కరొక్కరే రామొదలిడిరి. సుశీల పెండ్లికూతురాయెను. అందరు యెట్టకేలకు సంబంధము నిశ్చయమయ్యెగదా యని సంతసించుచుండిరి. కృష్ణయ్యగారియిల్లు వివాహశోభచే కలకలలాడుచుండెను. ఒకయువకు డింతలో "కృష్ణయ్యగారిల్లిదేనా?" యని సైకిలునుండి దిగి ప్రశ్నించి "కృష్ణయ్యగారున్నారా?" యని యడిగెను. కృష్ణయ్యగారు బయటికేగి యేమని నాయువకుని సవాలువేయ నాత డొకకవరు నాయన కిచ్చెను. కృష్ణయ్య యాకవరు నందుకొని చింపి దానిలోనికాగితమును దీసి యందుండునది హూణభాష యనుటచే దెలియక తనయింటికి బంధుత్వమునకై వచ్చిన యొకయువకుని చేతి కా కాగితము నిచ్చి చదువుమనెను. అం దిట్లుండెను:

Agraharam

"My son not willing marriage this year. No marriage.

Veeramadhanulu.

ఆపడిది వరుని తండ్రియగు వీరామధానుల కడనుండి వచ్చిన తంతియనియు, అందు తనకుమారుని కీ వత్సరము వివాహము చేసికొనుట కిష్టము లేదనియు, అందుచే వివాహము లేదనియు వ్రాసియుండెనని కృష్ణయ్య కాయువకుడు చెప్పెను.

ఆమాటలువినుటతోడనే కృష్ణయ్య నిర్ఘాంతపోయి యేమియు దోచక నొక యరగంటవరకు మాటలాడ లేకుండి కొంతసేపటికి లేచి లోనికి జని యాతని భార్యతో నిదిదెల్ప నందఱు నిర్ఘాంతపోయిరి. అప్పు డక్కడి జనులందఱు వారిలో వారు, "వీరామధానులు చదువు తగులబెట్టనా! ఆత డిన్నిసార్లు కృష్ణయ్యగారిని బాధించుట తగునా? ఇష్టములేనివాడు మొదటనే తెల్పరాదా? యీ సమయమందు కృష్ణయ్యగారు పడు క్షోభయంతయు వీరామధానులు గారికి తగులదా! దగాకోరు వెధవలు కావలసినంత కట్నము తీసుకొని, పైగా వివాహపుఖర్చుల కొఱకుయేడ్చి యింకొక సంబంధము వచ్చినదని యుత్తరము వ్రాయగా పాపము కృష్ణయ్యగారు వెళ్ళి ఖర్చులుగూడ వహించెదనని చెప్పగా నొప్పుకొని తిరుగా నిట్లు తంతివార్త నిత్తురా" యని వారిలోవారు వీరామధానులను, "బి. ఏ. చదివినయతని కుమారుని కీమాత్రము జ్ఞానము లేకపోయెనా?" యని యాతని కుమారుని నోటికి వచ్చిన ట్లెల్ల దిట్టుచుండిరి.

పాపము! కృష్ణయ్యగారి కేమియు దోచుట లేదు. కుమార్తె వివాహము నెంతమాత్రము ఆపుటకు వీలు లేదు. వివాహప్రయత్నము



ముచుకుందనదీతీరము, అఫ్జల్ గంజు వారిధి

మచిలీకమాను



చారుమినారు



జనరల్ హాస్పిటల్

హైదరాబాదు









హైదరాబాదు నందలి ప్రసిద్ధభవనములు

లన్నియు జేయబడినవి. బంధుగులందఱు వచ్చిరి. ముహూర్తము నాల్గు దినములున్నది: ఇప్పటికే సంబంధము దొరకక, దొరకియుగూడ పడరాని పాట్లు పడెను. ఇట్టిస్థితిలో, నీ దినమున, నీ సమయమందు కృష్ణయ్య మనస్సెట్లుండునో కృష్ణయ్యబోలు కన్యలు గన్నవారికే యెరుకగాని, వేలకొలది రూప్యములకు తమ కడుపునబుట్టిన పుత్రుల మాంసము నమ్ముచు, కన్యలు గలవారి రక్తమును బిండుచు, గొంతెమ్మ కోర్కెల గోరెడువారి కేమియెఱుక. ఏమైనను సరియే యని కృష్ణయ్య "ఛీ! యిట్టి యధమాధమునియొద్దకు మరల బోగూడ"దని తలచి సర్వమునకు భగవంతునిదే భారమని యప్పటి కూరకుండెను.

3

రామచంద్రమూర్తి

రామచంద్రమూర్తియనియు, రామచంద్రుడనియు రెండు నామముల నితని తన గ్రామములోని వారు పిలచెదరు. ఎఱ్ఱనిచాయగల మేనివాడు. విశాలమగు వక్షస్థలము, వెడదలై విశాలములగు నేత్రములు, పొడవైన బాహువులు గలవాడు. కడు బుద్ధికుశలత గలవాడు. దీనులయందు ప్రేమమపారము. అసహాయులగు నితరులకు జేతనైన సహాయముచేసితీరువాడు. మాతృభాషయం దభిమాన మెక్కువ. వయస్సు పదునెనిమిది వత్సరములు. సాలునకుపదునైదువందలరూప్యములాదాయము వచ్చువాడు. వాసుదేవశాస్త్రిగారికి యేకపుత్రుండు. వార్తాపత్రికలు నిరంతరముచదువుచుండును. ఇంటరు మీడియేటు తరగతియందు చదువుచు గాంధీమహాత్మునిబోధవిని చదువుమానిరాట్నమే శరణ్యమని రాట్నము ద్రిప్పుచుండును. ఖద్దరు గట్టుటయందు మిక్కిలి యిష్టము గలవాడు.

రామచంద్రునకు పంద్రెండవ సంవత్సరము రాకుండగనే నాలుగైదు వేలవరకు కట్నమిచ్చెదమని వచ్చుచుండిరి గాని, తండ్రి రామచంద్రునికి పదునెనిమిదివత్సరములు వచ్చువరకు, వివాహముచేయనని పల్కుటచే వెడలిపోవుచుండిరి. కృష్ణయ్యగారి బుద్ధి రామచంద్రమూర్తిమీద నుండెను. కాని కట్నమివ్వలేక కృష్ణయ్యగారీసంబంధముకొఱకు ప్రయత్నించలేదని యిదివరకే తెల్పియుంటిమి. కృష్ణయ్యగారు తమస్వల్పాదాయముతో తమ మువ్వురుకుమార్తెలకు వివాహముచేయుటయందు పడెడు బాధలజూచి రామచంద్రుడు మిక్కిలి జాలిపడుచుండును. వార్తాపత్రికలలో నొక దినమున వరశుల్కములను గూర్చిన వ్యాసమునుజదివి యీవరకట్నము లన్నిజాతులయందును సామాన్య సంసారముల నెట్లు గుల్లచేయుచున్నదియు జూచి తనలో తాను కట్నము తీసికొనగూడదని నిశ్చయించుకొనెను. మఱియు కట్నము దీసికొను నితరులకుగూడ వరకట్నమన పుత్రులను బానిసలవలె పరుల కమ్ముకొనుటయనియు, కట్నములవల్ల దేశ మెన్నివిధముల పాడగుచున్నదో యవియన్నియు ప్రజలకు దెలియజెప్పుచు కట్నములు మాన్పుటకు ప్రయత్నించుచుండును. మన దేశములో నేనాయకులును, యేపత్రికలును, యేపండితులును, ఈదేశమందుబుట్టిన నిట్టిఘోరమగు సాంఘికదురాచారమను చీడను నశింపచేయుటకు కలుగజేసికొనక యున్నందులకు మిగుల వగచుచుండువాడు.



"బాగు! నాయనా! నీమాటకు నే వెనుదీతునా? సరేకాని"

తండ్రి వాసుదేవశాస్త్రిగారు వీరామధానులు వంటివారుగారు. ఆయన జాలిగల హృదయముగలవాడు. సద్వంశములోనివాడు. పేరు కీర్తులు గలవాడు. ఏకపుత్రుడగుటచే రామచంద్రమూర్తి యెట్లు చెప్పిన నట్లు వినుచుండును. రామచంద్రమూర్తికి కృష్ణయ్యగారి కుమార్తె సుశీలయం దనురాగ మెక్కువ. ఆమె ఖద్దరునందును చరకాయందును జూపు ప్రేమ రామచంద్రునికి సంతసము గొలుపుచుండెను. కృష్ణయ్యగారు నేటివఱకు సుశీల వివాహమునకై పడిన పాట్లు యెప్పటికప్పుడు తనతండ్రికి నివేదించుచు నేడు కృష్ణయ్యగారికి వచ్చినతంతివార్త సంగతి గూడ దెల్పి "నాయనా! యీయన కట్నము నివ్వలేకను, యిచ్చుచుగూడ నిట్లు బాధపడుట నేను చూడజాలను గనుక నేనే సుశీలను వివాహమాడెద"నని తండ్రితో దెల్ప వాసుదేవశాస్త్రిగారు "బాగు! నాయనా! నీమాటకు నే వెను

దీఱునా! సరేకాని" యని ఒప్పుకొని వెంటనే కృష్ణయ్యగారికి కబురుచేసిరి. కృష్ణయ్య "ఏమి మాయదృష్ట" మని యుప్పొంగెను. ఆతని బందుగులయొక్కయు, భార్యయొక్కయు సంతోషమునకు మేర లేకుండెను. సుశీల సంతోషాబ్ధి నోలలాడుచుండెను. వేలకువేలు కట్నమిచ్చెదనని వచ్చువారిని వదలి కట్నములిచ్చి వివాహముచేయజాలక సుశీలకొఱకు పలు కష్టములకు లోనై భగవంతునిమీద భారమువేసికొనియున్నకృష్ణయ్యగారికుమార్తెను రామచంద్రుడు వివాహ మాడనున్నందులకు ప్రజలందఱు వానిని మెచ్చిరి. ఒక్కదినముననే వాసుదేవశాస్త్రిగారికిగూడ సన్నాహము లన్నియు పూర్తికాగా కృష్ణయ్యగారి బందుసులందఱువెడలకుండగనే ఆముహూర్తముననే-మాఘశుద్ధపంచమిరోజున-గాఢానురాగముగల రామచంద్రమూర్తికిని, సుశీలకును, కట్నమేమియు లేక మహావైభవమున పెండ్లి అయ్యెను. ఆహా! వరకట్న దురాచారము మాన్పుటకు రామచంద్రమూర్తియే మార్గదర్శకుడుగావలెగదా!

"కాకమా! నీవు విను విశ్వగానమేమి?"

కాళూరి వెంకటరామారావు గారు

దివ్యగౌతమీజలములఁ దేలివచ్చు
మ్రానిపైనుండి నిశ్చలధ్యానగరిమ
పొంగిపొరలెడి మేటితరంగసంఘ
జనితసలలితమర్మరశబ్దమందు
కాకమా! నీవు విను విశ్వగానమేమి?

౨

గగనకల్లోలినీతరంగప్రశస్త
గతినిరాఘాటదివ్యవాగ్ధాటిమెరయు
నేమహామహుకవితాఝరీవిలాస
మందు ఘనభారతామృతం బడరి పొంగు
నట్టి నన్నయకవిచంద్రు నధికభక్తి
వేయినోళ్లను కీర్తి గావించునేమొ?
విమలగోదావరీనదీవీచికలను
కాకమా! నీవు విను విశ్వగానమేమి?

౩

ధన్యతరమాత్మదేశస్వాతంత్ర్యమునకు
వైరిరాట్సైన్యపవనదావపావకులుగ
నాహవక్షోణిఁ జరియించు నాంధ్రవీర.
దుర్నివారప్రతాపబంధురతనిత్య
విజయగీతావళిఁ మేళవించునేమొ
విమలగోదావరీనదీవీచికలను?
కాకమా! నీవు వినువిశ్వగానమేమి?

౪

తనరామభక్తికీర్తనల నేఁటికి నాంధ్ర
పర్వతతతి ప్రతిధ్వనులనీన
తనదువైరాగ్యతత్త్వముఁగాంచి నిర్వైర
కరకుతురకలెంతొగారవింప
తనదేవతాప్రతిష్ఠను ధన్యతనుగంటి
నని భద్రగిరినాథుఁడడుగులొత్త
తనరామనామమంత్రము గౌతమీ నది
నూర్మికామాలిక లొత్తిపలుక
నదమలానందభక్తిపాశములఁ గట్టి
రామచంద్రునిఁబట్టి భద్రాద్రినిల్పఁ
గలుగు "గోపన" భక్తశేఖరునికీర్తి
గాన మొనరుచునేమొ నిక్కము వచింపు
విమలగోదావరీనదీ వీచికలను
కాకమా! నీవు విను విశ్వగానమేమి?



దశిక సూర్యప్రకాశరావు గారు

బాలుడు—అమ్మా! ఆతని కెవరయినను సహాయము చేసెడివారా ?

తల్లి:—నాయనా! మహావీరునికి సహాయము చేయనివారెవరు? వారి సహాయముననే అతఁడు దేశకల్యాణ మొనరించుచుండును. సాంద్రారణ్యప్రదేశముల సెలయేటి కన్నియల నృత్యము కన్నులార వీక్షించి వీక్షించి, అక్కడి వాయుసంరంభమున కచ్చెరువంది, ఉన్నతములగు పర్వతములఁగని, వనసంతానసంపద నవలోకించి వీరినే తన హృదయవిశాలతకు సహాయులుగ నొనర్చుకొని దేశకల్యాణమునకుఁ బాటుపడుచుండును. తాను స్వయముగ ఏకాంతవాస మొనర్చి సృష్టిశృంగారమునుండి బోధాభ్యసనము గావించుకొని తన దేశము నెదుర్కొన్న కఠినసమస్యలను బరిష్కరించుచుండును. అట్టివారే మహావీరులు.

బా—కొందఱిని చేర్కొన్నగాని నాకు సరిగా బోధపడదు.

త—బౌద్ధమతమును స్థాపించిన బుద్ధభగవానుఁ డట్టివాఁడు. షణ్మతోద్ధారకుఁడై అద్వైతమును నెలకొల్పిన శంకరాచార్యు లట్టివాఁడు. హిందూదేశమున ముసల్మానుప్రతిభ మంటఁగలిపి హైందవ సామ్రాజ్యము స్థాపింప సమకట్టిన శివాజీ యట్టివాఁడు. ఐరోపాసింహమని పేరుగాంచిన నెపోలియను చక్రవర్తి యట్టివాఁడు. కవితా సామ్రాజ్యమునకు పట్టభద్రుఁడయిన కాళిదాసు మహావీరుఁడు. సర్వసంగపరిత్యాగ మొనరించి దేశాంతరముల హిందూమత ప్రాశస్త్యమును జాటివచ్చిన వివేకానందరామతీర్థు లట్టివారు.

బా—అమ్మా! నే నంతటివాఁడను కాఁగలనా?

త—అట్లే కావచ్చును. వారి కలవడిన మంచిగుణములను నీ వభ్యసించితివేని అంతటి మహాకార్యములు చేయఁగలవు.

బా—నేను గవిత్వము నేర్చుకొందును. అమ్మా! ఇప్పటి నుండియే మనగురువుగారియొద్ద పద్యము లల్లుట నేర్చుకొందును. అప్పుడు నే నొకకాళిదాసును కాఁగలను.

త—నాయనా! నీవు తొందరపడుచుంటివి. కాళిదాసు మహావీరులలో నొకఁడు. మహావీరుని గుణాతిశయములను దెలియఁబఱచెదను. అట్టి గుణసంపత్తి నీకలవడిన గాని మహావీరుఁడవు కాఁజాలవు. ఇంక సావధానముగా వినుము.

మహావీరుఁ డెన్నఁడును తన కీపని కావలె నని ఆపని కావలెనని నాందోళన మొందఁడు. తాను వాంఛించిన వస్తువులకై పెనఁగులాడఁడు. తనమానస క్షేత్రము వెండిపళ్లెరమువలె స్వచ్ఛమై నిర్మలమయి వెలుఁగొందుచుండును. తనకోరికలు తనమనస్సులోఁ బ్రత్యేకస్థాన మాక్రమించుకొనఁజాలవు.

బా—అదెట్లు తల్లీ! కోరికలులేనిది, వాటికై పెనఁగులాడనిది కార్యసిద్ధి యెట్లు?

త—అదియే వివరించెదను : ఒక మహారాజు గలఁడు. అతని పట్టాభిషేకసమయమున తన దర్బారు భవన

మును జిత్రాలంకారములచే నలంకరింపవలెనని కుతూహలము కలిగియుండెను. తన దేశములోని గొప్పగొప్ప చిత్రకారులను రావించెను. తన యాస్థానమున ఉన్నతములయి నిడివిగలిగి ఒకదానికొకటి ఎదురుగానున్న రెండుగోడలపైనను చిత్రములను లిఖింపవలసినదని ఇరువురు చిత్రకారులను నియోగించెను. ఎవ రాహ్లాదకరముగ వ్రాయఁగలరో వారికి గొప్పబహుమాన మొసంగెదనని చాటించెను.

ఆ రెండుగోడలకును ఒకరి నొకరు చూచుకొనకుండఁ దెఱలు కట్టఁబడినవి. చిత్రకారులా తెఱలలోపలఁగూరుచుండి ఎవరిగోడమీఁద వారు తమ చిత్తరువులనువ్రాయుచుండిరి. ఎవరిధోరణి వారిదే. ఎవ రేచిత్రములువ్రాయుచున్నారో ఇతరులకుఁ దెలియదు.

ఇట్లు కొన్నిధినములు గడచినవి. చిత్రకారులు తమచిత్తరువులను పూర్తిచేసిరి. పరీక్షాదిన మేతెంచినది. రాజు,ప్రధానుఁడు మొదలగు మంత్రులను,సామంతులను,రాజబంధువులను,పురోహితులను, దేశప్రముఖులను,దండనాథులను వెంటఁగొని ఆ యలంకారములుచూచి చిత్రలేఖకులకు బహుమతులొసంగవలెనని విచ్చేసెను.

మొదట ఒకగోడపైఁగల తెఱ తీసివేయఁబడెను. రాజు మొదలు ప్రజలందఱును ఆశ్చర్యనిమగ్నులయిరి. ఆహాహా!ఆచిత్రములనుండి జీవకళయుట్టిపడుచున్నది గదా! ఆ ప్రతిమలసౌందర్యము, ఆవర్ణ విచక్షత, ఆ మేధాసంపద అపూర్వములని కొనియాడిరి. ఇఁక రెండవ గోడపైఁగల చిత్తరువులను జూడకయే యీచిత్రలేఖకునికే మొదటి బహుమాన మీఁదగునని పెక్కండ్రు దలంచిరి.

రెండవగోడపైఁగల తెఱను దీసివేసిరి. తెప్పవాల్పక మొగమంతయుఁ గన్నులుచేసి చూచువారును, నోరుతెఱచి నివ్వెఱపోవువారును, 'ఓహోహో'యనువారును, 'అపూర్వ'మని యనువారును నయియుండిరి. ఈగోడపైఁ గల ప్రతిమలన్నియు మొదటి గోడపై నున్నవియే. రవంతేనియు భేదములేదు. మొదటి గోఁడమీదఁ ఏబొమ్మకు ఏరంగువేయఁబడినదో రెండవగోడమీఁద గూడ ఆబొమ్మకు ఆరంగే వేయఁబడియున్నది. రెండుగోడలమీఁది ప్రతిమలకును చీమకాలంత భేదమయినను ఎవరును గనిపెట్టలేకపోయిరి. ఒక్కవిషయము: మొదటిగోడ చిత్తరువులకంటె రెండవగోడ చిత్తరువులు మనోహరములుగా నున్నవి; నూతన సౌందర్యమునఁ బ్రకాశించుచున్నవి; స్నిగ్ధములై తళతళలాడు కాంతుల నీనుచున్నవి. రెండవ చిత్రకారుడుచేసినపని యిది: అతఁడు తన గోడమీఁద చిత్రములు వ్రాయలేదు. తనకున్న కాలమునంతయు నా రెండవగోడను శుభ్రపఱచుటయందును,ఇంకను శుభ్రపఱచుటయందును, మఱియింకను శుభ్రపఱచుటయందునే వినియోగించెను. అందుచే నీరెండవ గోడ స్నిగ్ధమై ధవళమై ప్రకాశమానమై అద్దమువలెఁ బ్రతివస్తువును తనలోఁ బ్రతిబింబించుకొనుచుండెను. కనుకనే మొదటిగోడ చిత్తరువులు క్రొత్తమెఱుఁగులతో నీగోడమీఁదఁ బ్రతిఫలించినవి. కావున రెండవ చిత్రలేఖకుని మేధాసంపదను గొనియాడిరి.

అట్లే మహావీరుఁడు తన మనస్సును పరిశుద్ధముగా నుంచుకొనును. అప్పుడే అన్నిసమస్యలను బరిష్కరించుటకు సమర్థత కలిగియుండును. కాళిదాసు మహావీరుఁడు. తా నిట్లు కవిత్వము చెప్పవలెనని కుందుచుండు ననుకొందువా? కవిత్వము చెప్పవలెనని ప్రాకులాడునా? ఆతనికి రసావేశము కలిగినప్పుడు తాటాకును గంటమును జేతఁబూని గూరుచుండును. తన్నుఁ దామఱచును; తానేమి చేయుచుండునో తనకుఁ దెలియదు. తాను రచించు శ్లోకములందు లీనమయిపోవును. తన రచనలనుండి అమృతమొలికినట్లు మనము గుర్తించుచుందుము. తా నెన్నఁడును వికారము నొందఁడు. మనఃఫలకము నిర్మలమై ప్రకాశించుచుండును. ప్రతిమహావీరుఁడును, సామ్రాజ్యస్థాపనకుఁ గడంగిన నెపోలియను సయితము సర్వసేనల

నాయత్తముచేసి శత్రుసేనలతో యుద్ధము సలుపుఁడని తన దండనాథులకు ఆజ్ఞనిచ్చి, తాను తన సేనలకు వెనుకగుఱ్ఱముపైఁ గూరుచుండి ఏయాందోళనలు లేక ఏమానసవికారమును బొందక తనమనస్సునకు సంపూర్ణశాంతి నొసంగి ఎన్నిరాత్రములనుండియో విశ్రాంతి యెఱుంగని తన శరీరమునకు విశ్రాంతినిచ్చి ఒకింతసేపు నిదుర వోయెడివాఁడని వినుచుందుము. ఆ మానసిక స్వచ్ఛతయే తన్ను మహాప్రతిభాశాలిఁగా నొనర్చినది.

స్వామి రామతీర్థులు పర్వతప్రదేశముల ఋషుల చెంగట నిష్టాలాపము లాడుకొనుచుండెను. తన చిన్న కుమారుని మరణము వినిపించుటకై ఆయన బందుగుఁడొకఁడాయన చెంతకువచ్చి నీళ్లు నమలుచుండెను. చివర కావార్త యెఱిఁగించెను. స్వామి రామతీర్థులు మందహాస మొనరించి "దీనికింత కావలెనా, అందు విశేష మేమున్నది? గాలి వీచుచున్నది; సూర్యు డస్తమించుచున్నాఁడు; నదులు ప్రవహించుచున్నవి; తరువులు చిగుర్చుచున్నవి. అని చెప్పుటయెంతో అట్లే ఆతఁడు మరణించెనని చెప్పుటయు"ననెను. అట్టి ప్రశాంతచిత్తము గలిగిన యాతఁడే మహావీరుఁడు. అతఁడే యుత్కృష్టకార్యములు చేయసమర్థుఁడు.

కెమల్‌పాషా ఒక్కఁడు. ఒకవంక గ్రీకుసేనలు తన్నలముకొనుచున్నవి. సామ్రాజ్యసేనలు ముట్టడించుచున్నవి; టర్కీ సేనలు వాటిముందు లెక్కలేనట్లున్నవి; దాస్యశృంఖలములనుండి తన మాతృదేశమగు తురుష్కస్థానమును తప్పించుటకు దండనాథుఁడై శత్రుసేనల నుఱుమాడి సామమున బ్రిటీష్వరాసుమంత్రులతో సంధికొఱకై యత్నించి విఫలమనోరథుఁడై పెక్కుమాఱులు యుద్ధముఁజేసి లాతివారలకు టర్కీప్రతిభఁ జూపి ప్రజాసామ్రాజ్యమును స్థాపింపఁగలిగెను. అతఁడు మహావీరుడు. అతని మానసకేదారము పరీక్షించితిమా శుద్ధమై, వాంఛాశూన్యమై యుండును. అట్టి పరిపూర్ణతయే లేనియెడల అక్కార్యము సాధించియే యుండఁడు.

బా—అమ్మా! కోరికయే లేనియెడల కార్యమెట్లు పుట్టఁగలదు?

త—అది చక్కని ప్రశ్న. మహారాజు దర్బారు భవనమునకువచ్చి ఒకరినిజూచి మందహాసము చేయును; ఒకరితో ఉల్లాసముగఁ బ్రసంగించును; మఱియొకరితో ఆవస్తువు నిటు తెమ్మనును; ఒకని నెక్కడకో పంపును. పై పనులు జరిగినను జరుగకపోయినను ప్రభువునకు విచారము లేదు. ఆపనులకై యతఁడు పరితాపపడఁడు.

కోరికలేనిది కార్యమేలేదు. కాని దానికొఱకు పరితాప పడఁగూడదు. కర్మావలంబుఁడై కృత్యము లాచరించుచుండవలెను. తత్ఫలసిద్ధికై పెనఁగులాడఁ గూడదు. జయలబ్ధి యయినయెడల నే నింతపని చేసితినని గర్వపడరాదు. అపజయమునకు దుఃఖపడఁ గూడదు. దీనినే నిష్కామకర్మ యందురు.

బా—ఏదయినకృత్య మాచరించునప్పుడు అవాంతరములగు దుఃఖముల భంగపఱచు చుండుట సహజము కాదా!

త—అట్టి సమయములందే మహావీరుఁడు ప్రశాంతచిత్తము కలిగియుండును.

ఒకరా జొకప్పు డొకపేదబాలికను వివాహమాడెను. ఆమెపేరు గ్రిశీలద. ఆమెసుగుణవతి. రాచ నగరునకు రాఁగానే అమూల్యములగు వస్త్రాభరణములనలంకరించుకొనియుండెడిది. ఆమెలేఁత మోమున నిరంతరము చిఱునవ్వు నాట్యమాడుచుండెడిది. ఆమె యెప్పుడు నానందదాయినియయి యుండెడిది. ఇట్లుండ నారాజదంపతుల కొకకొమార్తె కలిగెను. ఒకనాఁడు రాజు తన భార్యను బిలిచి "ప్రేయసీ! అనర్థము సంభవించుచున్నది గదా! దేశములో కుట్రదారులు పెక్కండ్రు కుట్రలు సలుపుచున్నారు. నీవు నీచవంశమునుండి వచ్చినదానవని, నీకుమార్తె తదనంతరము రాజ్యార్హ కాదనియు దురాలోచనాపరులు, తంత్రములు పన్నుచున్నారు. నాకిదెం

తయు దుస్తరముగా నున్నది. కావున మనబాలికను కత్తికి నప్పగించితినా యీముప్పు గడచునని తోఁచుచున్నది. ఏమి నీయభిప్రాయ" మనెను.

గ్రిశీలద ధైర్యము తెచ్చుకొని 'మీయిష్టమే నా యిష్ట' మనెను. అంతట రా జాబాలికను జంపించెదనని తీసికొనిపోయెను. ఇట్లు గ్రిశీలద మఱియిద్దఱు పురుష శిశువులును గనఁగా వారినిగూడ రాజు పైకారణము వల్లనే కొనిపోయెను.

నిత్యము గ్రిశీలద చేయుపని యేమో తెలియునా? తనకుఁ బ్రత్యేకముగా నొక ఏకాంతగృహమును ఏర్పాటు చేసికొనెను. ఆగృహమునఁ గూర్చుండి ఆమె విలపించుచుండునని నీవు తలంచుచుందువు. ఏకాంతగృహముఁ జేరి తనరాణీదుస్తులను, అమూల్యాభరణములను దీసి యొకచోనుంచి, పూర్వము తాను పేదబాలికగా నున్నప్పుడు ధరించిన చినిఁగిన పేలికలను గట్టుకొని యిట్లు మననము చేయుచుండును. "ఈరాజభవనములు, ఈభాగ్యభోగ్యములు, ఈ యమూల్యాలంకారములు, ఈమహావైభవములు నాఆత్మతేజస్సును మలినము చేయకుండుఁగాక! నాఆత్మజ్యోతిస్స్వచ్ఛమై, అమలమై, అమృతజ్యోత్స్నమై, అవ్యయమై,నిర్వికల్పమై, సచ్చిదానంద నిలయమై,సహస్ర దీధితులతోఁ బ్రకాశమానమై వెలుఁగొందుఁగాక! ఈశిశువుల అకాలమరణదుఃఖము నాప్రశాంతచిత్తమును, స్వరూపమును భంగపఱుపకుండుఁగాక ! అఖండతేజోనిలయమై, సర్వవ్యాప్తమై; నిత్యానందస్వరూపమై వెలుఁగొందు నాపరంజ్యోతియే నేనన్నయంశము మఱువకుండుఁగాక!" అని తనబ్రహ్మస్వరూపమును నిత్యమును పరిశీలించుకొనుచుండెడిది. అట్లామె దివ్యతేజశ్శక్తులు గలిగి ఐహికభోగములకు సుఖదుఃఖములకు అతీతమై యుండెడిది. ఆమె యానందమును ఏదుఃఖములును కలఁతపఱుప లేకపోయెను.



కొంతకాలమున కామె నీచవంశ సంజాతయని గ్రిశీలదనే రాజు వెడలఁగొట్టించెను. ఆమె సంతోషముతోఁ గొంచెమయినను కలఁతలఁ జెందక తనతండ్రి పర్ణకుటీరమునకు జీర్ణవస్త్రముల ధరించి వెడలిపోయెను.

పిదప రాజు ఇంకొకబాలికను వివాహమాడ నిశ్చయించెను. నూతనవధువును సంభావించుటకు మరలఁ దనరాచనగరునకు రావలసినదని రాజు గ్రిశీలదను బిలిచెను. గ్రిశీలద యందుల కంగీకరించెను. ఈ వైహికకార్యము లేమియు నామెమానసవికాసమునకు వికారము కలిగింపలేకపోయినవి.

క్రొత్తపెండ్లికూఁతురు రాచనగరికి విచ్చేసెను. ఆమెవెంట ఆమెఇరువురుసోదరు లుండిరి. చిన్నపిల్లలు. అపూర్వమయిన వార్త యొకటి వినవచ్చెను. క్రొత్తపెండ్లికూఁతును, ఆయిరువురుబాలురను ఒకరాజుచేఁ బెంపఁబడుచున్నట్లు తెలియవచ్చినది. ఆరాజాపిల్లలను గొందఱు హంతకులయొద్దకొన్నట్లును, జాడలు తీయఁగా ఆపిల్లలుముప్వురును గ్రిశీలదబిడ్డ లయినట్లును దెలిసినది. అట్టిచోఁ దనకన్న బాలికను మనరాజు వివాహమాడఁడుగదా! ఇప్పటికి గ్రిశీలద సుశీలత ఆమెనిత్యప్రశాంతహృదయము కుట్రదారులనుసయితము కరఁగించివేసెను. అంతట దేశప్రజలయనుమతిని రాజు తనపిల్ల

లను గ్రీశీలదను మరల స్వీకరించెను. అప్పుడును గ్రీశీలద తాను బ్రహ్మస్వరూపిణి ననియే తలంచుచుండెడిది.

నాయనా! అట్టి నిర్మలచిత్తము, అట్టిప్రశాంతము మహావీరుఁడు కలిగియుండును. దుఃఖము లాతనిసంకల్పములకు విఘ్నము చేయఁజాలవు.

బా—అమ్మా! నా కొకచక్కని ఆలోచన తోఁచుచున్నది. దానివలన సర్వకార్యములు నెఱవేఱునని తలఁచుచున్నాను. ధనమువలన ప్రాభవము గలుగును; దానివలన పలుకుబడి గలుగును; దానినుండి గౌరవము హెచ్చును; దానినుండి కీర్తిగలుగును. ఇన్ని కలిగినవానికిఁ గార్యములు సుగమము లగుచుండును. అందువలన ధనార్జనమునకుఁ గీర్తిని గడించుటకు, గౌరవమును సంపాదించుటకు మనుష్యుఁడు యత్నముచేసినయెడల మహావీరుఁడు కాఁగలఁడని అనుకొనుచున్నాను; ఏమందువు ?

త—దేశకల్యాణ మొనర్చిన మహావీరు లెవరును ధనవంతులు కారు. ఆసంసర్గము విడిచినతరువాతనే వారు మహాకార్యములు సాధింపఁగలిగిరి. బుద్ధభగవానుఁడు తనసామ్రాజ్యభోగములను, ధనకనకవస్తువాహనములను విసర్జించియేఉత్తమోత్తమధర్మములను బ్రజలకుఁ జాటగలిగెను. దేవేంద్రనాథటాగూరు తనజమీదారీనివిడిచి భోగములను ద్యజించి, కఠిననియమములకు లోనయి హిమాలయ ప్రాంతముల శీతాతపములచే శిక్షనుబొంది బ్రహ్మమతమును స్థాపింపఁగలిగెను. టాల్‌స్టాయ్ ప్రభువుకూడ తనజమీదారీని విడిచి అరణ్యముల కేఁగి ప్రజాసేవామాహాత్మ్యమును జాటఁగలిగెను. ఎందఱో మహావీరులు తమకుఁగల సర్వస్వమును ద్యజించినందునవలననే ఉత్కృష్టధర్మములు చాటఁగలిగిరి కాని ధనతృష్ణవలన నెవరును మహావీరులు కాలేదు.

సూర్యభగవానుఁ డెల్లప్పుడు (తేజస్సు) నొసంగుటయేకాని కైకొనుట యెఱుంగఁడు. అతని మహాత్యాగమువలననే ఇంకను బ్రకాశించుచున్నాఁడు. ఆతఁ డిచ్చుచుండుటయేకాని స్వీకరించుట యెఱుఁగఁడు. కావున త్యాగమువల్ల ఉత్కృష్టమగు ధర్మగుణములు పట్టువడును దానివల్లనే కార్యసిద్ధి యగుచుండును.

ఒకప్పుడు తటాకమునకును నదికిని వివాదము సంభవించెను. తటాకము, నదిని జూచి, "ఓసీ! నదీ! నీ వెంతపిచ్చిదానివలె నున్నావు. నీకుఁగల అమృతోదకములను ఏల వెఱ్ఱిదానవై తీసికొనిపోయిపోయి ఉప్పసముద్రములోఁ బాఱఁబోయుచున్నావు? నీయుదకమును నీలోననే యుంచుకొన్నయెడల నీయంతటిభాగ్యశాలు లింక నుండఁబోరు. నన్నుఁజూచి నీళ్లను ఎక్కడకును బోనీయక చుట్టును కట్టలు నే నెంతయానందముగా నున్నానో? నాలో నెన్ని తామరలు, ఎన్ని కలువలు ఎట్లానందించుచున్నవో కావున నామాటవిని నీనీటిని పంటకాలువలకని, తటాకములకని, సముద్రమునకని వృథాచేయక ప్రవహించుట మాని నిలువ చేసికొమ్ము" అనెను.

నది, తటాకమును జూచి నవ్వి "నీయుపదేశము సరియయినది కాదు. నే నిట్లు ప్రవహించుచుండుటచేతనే ఎల్లప్పుడు నారాయణస్వరూపిణియే యయియుందును. ఇదియే నాపరమధర్మము" అనెను.

కొంతకాలమునకు తటాక మెట్లయినదో తెలియునా? దానియందు నాచు, జెల్లు, తుంగ మొలచి నీరు దుర్వాసనఁబట్టి అందఱికిని నిరుపయోగమై అందఱును దిట్టుచుండ వ్యర్థజీవితము గడపుచు తుదకు నీటిచుక్కయినను లేకుండ సాంతముగ నెండిపోయెను.

నదీదేవియో కలకలలాడునెమ్మొగముతో, పవిత్రోదకములు గలిగి, జనులచేఁ బూజింపఁబడుచు నిజేశ్వరుఁడగు సముద్రునియంకముఁ జేరుచుండెను.

కావున త్యాగమువల్ల యశము, గౌరవము, కార్యసిద్ధి తమంతట తామే వచ్చుచుండును. మహావీరుఁ డట్టి త్యాగమునే ముంజేతికంకణముగా ధరించును.

బా—త్యాగము దేనివలన లభించును?

త— ఐహికభోగము లశాశ్వతములని ప్రగాఢముగఁ దెలిసికొనుటవల్లను, అకల్మషమగు ప్రేమవల్లను అది లభించుచున్నది.

పూర్వమున ధారానగరమును రాజధానిగాఁ గొని సింధులమహారాజు మాళవరాజ్యమును బాలించుచుండెను. మరణకాలమందుఁ దన చిన్నకుమారుఁడగు భోజమహారాజును దనతమ్ముఁడగు ముంజమహారాజునకు అప్పగించి స్వర్గస్థుఁ డయ్యెను. ముంజునకు రాజ్యకాంక్షఁ గలిగి భోజునిఁ జంపుటకుఁ గొందఱు కిరాతుల నియమించెను. వారు భోజుని దీసికొని అరణ్యమునకుఁ బోయి తాము నెరవేర్పనున్న కార్యమును భోజున కెఱిఁగించెను. భోజుఁడు పదమూఁడువత్సరముల ప్రాయమువాఁడు. చెంత ఱాలిన పండుటాకు నొకదానిని దీసికొని ఒఱనుండి మొలబాకును బెఱికి, తొడచీఱి, అందలిరక్తమునఁ దడిపి ఆయాకుపై నొకశ్లోకము వ్రాసి తనపినతండ్రియగు ముంజున కీయవలసినదని కిరాతకుల కిచ్చి తమ కార్యము నెరవేర్చుకొమ్మనెను.



కిరాతు లాబాలునిఁ జంపఁ జేతులాడక విడిచిపుచ్చి వెడలిపోయిరి. కిరాతులు దెచ్చినలేఖను ముంజమహారాజు చదువుకొనెను. అం దిట్లున్నది. "కృతయుగమునకు అలంకారభూతులయిన మాంధాతాది నృపాలురును, త్రేతాయుగమున మహాతేజశ్శాలురై పాలన మొనర్చిన శ్రీరామాదులును, ద్వాపరమున విశేషయశము గడించిన పాండవేయులు మొదలగు ధరణీశ్వరులును అంత్యకాలమునఁ దృణమయినను దీసికొనలేకపోయినారు. నీవుచూడఁగా నీకలియుగమున సమస్తసామ్రాజ్యమును మూర్ధముపై నలంకరించుకొని దివి కేఁగఁ గలవని తోఁచుచున్నది."

ఈలేఖను జదువుకొని నేలపైఁబడి పొరల నారంభించెను. "ఓహో! ఈమాత్రము ఐహికవిరాగము నాకుఁ గలుగలేదుగదా" యని దుఃఖించి తాను జేసినపనికి మిక్కిలి వగవ నారంభించెను.

ఐహికవిరాగమువల్లనే త్యాగగుణ మలవడును.

బా—మహావీరునకు సంపద లుండవని యర్థమా? త్యాగి దరిద్రుఁడేకదా!

త—మహావీరునకు సంపద లున్నను లేకపోయినను సమానమే. విదేహరాజ్యమును బాలించిన జనకమహారాజునకు రాజ్యము లేదా? కలదు. ఉన్నను ఆధనమదాంధత అతనిఁ జేర లేదు. ఆతఁడు మహాజ్ఞాని; వేదవ్యాసుఁడు తనకుమారుఁడగు శ్రీశుకుని జ్ఞానార్జనకై ఆజనకచక్రవర్తికడకుఁ బంపెను.

త్యాగి దరిద్రుఁ డెన్నఁడును గాఁడు. అతఁడే భాగ్యశాలి. 'నాయిల్లు' అన్నవస్తువే లేనప్పుడు అందఱి భవనములు నతనివే యగుచున్నవి. ఒకరికి అమూల్యవస్తువు లున్నప్పుడు, అవితనకుఁగలిగినట్లే సంతసించును అవి తనకు లేవనుకొన్నప్పుడు దుఃఖము గాని ఉన్నవనుకొన్నప్పుడు లేదుగదా! లోకములోని సమస్తపదార్థములు తనవగుటవల్లనే ఆతఁడు మిగుల భాగ్యశాలి. త్యాగి: విత్తమంతయు ప్రేమవలననే ఆర్జించుచుండును. అన్నియు మనవస్తువులే యనుచుండును.

బా—మహావీరుని యితరగుణము లెవ్వి?



మదిరాజ సంఘముయొక్క వార్షికోత్సవసభ-హైదరాబాదు



శ్రీయుత చిరాగు వీరన్న గారు, కలాలీసంఘనాయకులు, హైచరాబాదు



శ్రీయుత శ్రీకృష్ణస్వామి ముదిరాజగారు, హిందీసభా కార్యదర్శి



దేశభక్త వామననాయకు గారు, జాగీర్దారు హైదరాబాదు



నీలగిరి పత్రికాధిపతి

త—సత్యసంధతయు, ఋజుమార్గమును, కార్యదీక్షయు త్యాగసంసర్గమువలననే లభించును. ప్రశాంతహృదయమువలన నిత్యానంద మనుభవించుచుండును.

బా—కవియగు మహావీరుఁడును, మతప్రవక్తయగు మహావీరుఁడును, చక్రవర్తి యగు మహావీరుఁడును, రాజకార్యధురంధరుఁ డగు మహావీరుఁడును ఇందఱు గలరని చెప్పితివి. వీరిలో నెవ రధికులు?

త—వీరందఱును మహావీరులే. వలయు గుణములన్నియుఁ గలిగియుండుటయే ప్రధానముగాని, అతఁడు కవియైన నేమి? చక్రవర్తియైన నేమి? అం దధికు లెవ్వరు?.

కాలస్వభావమునుబట్టియు, పూర్వజన్మ వాసననుబట్టియు వారిలో నొకరు మతప్రవక్తయు, రాజనీతివిశారదుఁడగుటయు సంభవించుచున్నదిగాని వారందఱు పూజ్యులే. అట్టివారే దేశకల్యాణ మొనరింపఁగలరు. అందఱును సమానులే.

బా—ఒక్కముక్కలో మహావీరుఁడు కార్యములెట్లు చేయఁగలఁడో చెప్పఁగలవా?

త—ఈకథ వినుము: ఒకప్పు డొకయోగిపుంగవుఁడుగలఁడు. అతఁడు తేజశ్శాలి. ఆయన తేజఃప్రభావమున కచ్చెరువంది దేవతలు దేవేంద్రునికడకుఁ బోయి, "మహాప్రభూ! భూలోకముననున్న యాఋషిచంద్రునకు వర మేదయినఁ గటాక్షింపవే" యని యడిగిరి. అట్లయిన ఏవరము కావలెనో కనుఁగొనిరం డని దేవేంద్రుఁడు వారిని బంపివేసెను. దేవత లాయనచెంతకు వచ్చి, 'స్వామీ! దేవేంద్రుఁడు తమ్మనుగ్రహించి వర మీఁదలఁచియున్నాఁడు; తమయిచ్ఛ వచ్చినది కోరుకొనుఁ" డనిరి.

"పరమేశ్వరునిదయ యున్నది; చాలును. నాకేమియు నవసరములే" దనెను ఋషి.

దేవత లాయనను బలవంతపెట్టి ఏదయిన వర మడుగక తప్పదనియు, అడుగకపోయినయెడలఁ దాము బలవంతముననైన నేదే నొకటి యిచ్చిపోవుదుమనియు నిర్బంధపఱచిరి.

వారి కాయన యిట్లనెను. "నాకుఁ దెలియకుండ నిరంతరము నేను సేవచేయున ట్లనుగ్రహింపుఁడు" అని వేఁడెను.

అంతట ఋషిపుంగవుఁడు పోయిన బాటపొడుగనను, ఆయన క్రీనీడ పడినంతమేరను పాపులు పుణ్యవంతులగుచుండిరి; రోగు లారోగ్యముఁ గాంచుచుండిరి; ఎండు మ్రాకులు చిగిర్చి పుష్పించుచుండెడివి. ఆయనగాలి సోఁకినంతమేర సమస్తము పవిత్ర మగుచుండెడిది. ఆయనందఱును "దివ్యచ్ఛాయ" యని పిలుచుచుండిరి.

కావున మహావీరుఁడు తనకుఁ దెలియకుండ, నిరంతరసేవానిమగ్నుఁడై యుండునని చెప్పినఁ జాలును.

అమృతాంజనము

సర్వవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము

చక్కని డబ్బీలో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే

అమృతాంజనముడిపో, బొంబాయి, లేక, మదరాసు

అరుణోదయము

దేశరాజు రామదాసుగారు

కమలంబు లెప్పుడు కనువిచ్చునో యంచు, నిందిందిర శ్రేణు లెదురుచూడ
మన ప్రతాపం బిఁక మాసిపోవునటంచు, తిమిరకాండంబు చింతించుచుండ
లోకబాంధవు రాక మాకు దిక్కగునని, పాంథకోటులు బిట్టు పల్వరింప
తొలిమలపై హింస దోఁచె నఁటంచును, కవిసంతతులు కావుకావుమనఁగ
పాపచిత్తుల హృయముల్ పగులువార, తళతళని దీధితుల్ దిశాతలముఁ గప్ప
నరుణముగ దీర్ఘముగ వలయంబుగాఁగ, జ్ఞానభాస్కరుఁ డుదయాద్రిపైని బొడిచె.

క. మానవనికురుంబంబు ల, నూనానందంబు నొంద నుదయాచలమున్
శోణత పాయఁదొడంగెను, జ్ఞానముచే రాజసంబు గ్రాఁగెడుభంగిన్.

క. తెలివొందెను దిశలెల్లను, కలకల నాదములు సెలఁగె కమనీయంబై
జలజాతాప్తుఁడు పొడుచుటఁ, గలుగదె మిత్రులనుజూడ ఘనమోదంబున్.

సీ. భానునిముంగల పరతెంచురక్తిమ, తెరలివచ్చెడు జ్ఞానదీప్తి గాఁగ
చిందరవందరై చెదరిపారెడునిరుల్, పరువెత్తు నజ్ఞానపటలి గాఁగ
ఆశాతలంబెల్ల నలమెడు పాండిమ, స్వర్గంబునకు నాదిశాంతిగాఁగ
కలకలమనియెడు ఖగసంతతులయొక్క, కూజితంబులు మేలుకొల్పు గాఁగ
నిఖిల సద్గుణనికురుంబ నిలయుఁడైన, యాదివిష్ణుని యవతార మనఁగ నొప్పి
జ్ఞానభాస్కరుఁ డుదయాద్రిపైనిఁ బొడిచె, పంచజనులఁ బ్రబోధింపవచ్చునట్లు.

సీ. పెట్టింపరేలకో పెద్దలిం కెల్లెడ, బాలుర కుచితవిద్యాలయములు
కట్టింపరేలకో కమనీయమహనీయ, ఖద్దరువస్త్రంబు లుద్దవిడిగ
పుట్టింపరేలకో పుణ్యాత్ము లంతట, దేశభక్తి యటన్న దివ్యశక్తి
దట్టింపరేలకో తతశాంతియుతమైన, యధ్యాత్మికము ప్రజ యాత్మయందు
స్వమతపరమతద్వేషముల్ సమయఁజేసి, జ్ఞానభాస్కరుఁ డపరాద్రి జనకమున్న
ధీరతములార! యోభారతీయులార! కాఁగలట్టిపనుల్ వేగ సాగనిండు.

సంపూర్ణము

౫. చరిత్ర

*ఔరంగజీబు భార్యలు

ఆంధ్ర శేషగిరిరావు గారు [సారస్వత సమాజము]

౧

ఔరంగజీబు ప్రథమవివాహము ఆగ్రాపట్టణములో 1637వ-సంవత్సరము మే ఎనిమిదవ తేదీని నితాంత వైభవముతో జరిగెను. వధువునామము 'దిల్ రసుబాను.' ఈమె 'షానవజ్ ఖాను' కొమార్తెలలోనొకతె. ఔరంగజీబున కీ'దిల్ రసుబాను' ప్రథమ కళత్రమగుటచే బీగము బిరుదువహించి గౌరవింపబడుచు వచ్చెను. పట్టుదల, గర్వము ఈమె సహజగుణములు. అందువలన ఔరంగజీబునకుగూడ ఈమెయనిన పక్క బెదురుగనే యుండెడిది.

ఈమె చాలకాలము జీవించిన ట్లగుపింపదు. ప్రసూత్యంతమున ఆమెకు జబ్బుచేసెను. తుద కాజబ్బు వలననే ఆమె 1657వ-సంవత్సరమున అక్టోబరు ఎనిమిదవ తారీఖున ఔరంగబాదులో మరణించెను. అట్లగుట వివాహానంతర మామె ఇరువది సంవత్సరములు మాత్రమే జీవించినదన్నమాట. ఆమెను పాతిపెట్టినచోటనొకసమాధి కలదు. అద్దానిని ఆమెకొమారుడు 'ఆజమ్' అనువాడు ఔరంగజీబు ననుమతి వడసి బాగుచేయించెను. ఔరంగబాదు నందలి రమ్యదృశ్యములలో నాసమాధి యొకటి.

౨

ఔరంగజీబు రెండవభార్య పేరు 'రహమతున్నిసా.' 'నవాబుబాయి' అని ఈమెకు మఱియొకనామము కలదు. ఔరంగజీబు ననంతరము మొగలాయిసామ్రాజ్య సింహాసన మధిష్ఠించిన' మొదటి'బహదూరుషా' 'రహమతున్నిసా' కొమారుడే. కాశ్మీర దేశమందలి 'రాజేరి' సంస్థాన పరిపాలకుడగు రాజరాజునకీ 'నవాబుబాయి' తనయ. రాజపుత్రస్త్రీయగు 'నవాబుబాయికి' పుట్టిన వాడగుటచే 'బహదూరుషా' చక్రవర్తి సయ్యదు అని పిలిపించుకొనుటకు వీలులేకుండెను. ఈచిక్కు విడదీయుటకై రాజాశ్రయులు 'రహమతున్నిసా'కు అయథార్థమైన వంశావళి నేర్పఱచి ఈక్రిందికథను కల్పించిరి.

సయ్యదు అబ్దుల్ ఖాదర్ జిలానీ వంశీయుడైన సయ్యదుషామీర్ అను కాఫరు రాజేరిసంస్థానమునకు చెందిన పర్వతములలో శాంతజీవనము చేయుచుండెను. ఆసంస్థానాధిపతి ఆకాఫరును భక్తితాత్పర్యములతో నారాధించి, అవివాహితయగు తనకొమార్తె నాతనికి నుపహారముగా నర్పించెను. అత డాయావనవతిని సంతోషపూర్వకముగ స్వీకరించి, మహమ్మదీయమతమున చేర్చుకొని, పరిణయ మాడెను. కాఫరున కామెయం దొక పుత్రుడును పుత్రికయు జనించిరి. అనంతర మాకాఫరు మెక్కామెదీనాలకు తీర్థయాత్రకై వెడలెను. ఆతని తరువాతి వృత్తాంత మేమియు తెలియవచ్చినదికాదు. రాజేరి సంస్థానాధీశుడు మనుమని మనుమరాలిని చేరదీసి హైందవ వాతావరణములో పెంచెను. ఆబిడ్డల పితృత్వవిషయ మాత డెప్పుడును రహస్యముగనే యుంచెను. షాజహాను చక్రవర్తి ఒకప్పు డీ సంస్థానాధిపతిని ఆతని వంశ సంభూతురాలైన కన్య నొకదానిని అరణముగా నీయవలసినదని యాజ్ఞాపించెను. అందుపై నాతడు మనుమరాలిని చక్రవర్తి కర్పించెను. అప్పటికే ఆమె నిండుజవ్వనము, నిర్మలహృదయము, నిశితప్రతిభ, వీను మిగిలియుండెను. రాణివాసమున పెర్షియను స్త్రీలు నవాబుబాయికి నానాభావ

---

* ఈవ్యాసరచన కాధారములు (i) Sarkar : Life of Aurengzeb. (ii) Anecdotes of Aurengzeb. (iii) Annals of rewar : Todd.

లతో పరిచయముచేసిరి. అనతి కాలముననే ఆమె ఔరంగజేబున కర్ధాంగియయ్యెను. నవాబుబాయి వంశపరంపరనుగూర్చి వాడుకలోనున్న అసంఖ్యాకములగు కల్పితగాథలలో నిదియొకటి. చరిత్రకారుడు ఖాఫీఖాను డీవృత్తాంతము జనప్రవాద మనుచున్నాడు. బహదూరుషానుబ్బవేయుటకు తదాశ్రయులల్లిన కల్లబొల్లి కతగాని ఇది అన్యముకాదని చరితజ్ఞుల నిశ్చితాభిప్రాయము. కాని ఆకథనమున అసత్యతాసంశయమునకు తావులేదని చరిత్రకారుడు సర్కారు అభిప్రాయ పడుచున్నాడు. కాశ్మీరదేశములోనే 'భీమభర్' మండలమున ముసల్మానులకును హైందవులకును మతాంతర వివాహము లుండెను. జన్మముచే ఏమతమునకు చెందినను స్త్రీ తరువాత తాను వివాహమాడిన పురుషునిమతమును పొందుచుండు నాచారముండెను. 1634వ-సంవత్సరమున అక్టోబరు మాసములో షాజహాను చక్రవర్తి ఆయాచారమును నిషేధించి హైందవుడు మహమ్మదీయస్త్రీనివివాహమాడుచో మహమ్మదీయమతమును స్వీకరింపవలయుననియు లేనిచో వివాహము మానివేయవలయుననియు శాసించెను. దీనినిబట్టి కాఫరు రాజపుత్రకుల సంజాతయగు రాజరాజుపుత్రికను పెండ్లియాడుటలో విరుద్ధమేమియు లేదని సర్కారువాదన.

'నవాబుబాయి' చరమదశయందు కష్టముల పాలయ్యెను. ఆమెపుత్రులగు మహమ్మదుసుల్తాను, మజ్జాము అనువారలు చెప్పుడుమాటలు విని చక్రవర్తిని తిరస్కరించి మెలగజొచ్చిరి. ఇది 'నవాబుబాయికి' ఎంతయో మనస్తాపము కల్గించెను. మజ్జామును ఆమె బ్రతిమాలెను, బామాలెను, దుష్టబుద్ధులు చక్రవర్తియెడ తిరస్కారభావము మానుమని. కాని ఆతడు వినిపించుకొనలేదు. తుద కాతడు బందీకృతుడయ్యెను. 'నవాబుబాయి' అప్పటికే వీడు జవ్వనమున నుండుటచే ఔరంగజేబు ఆమెయందలి ప్రేమను అన్యథా పరివర్తించెను. పతిని పుత్రులను పెక్కువత్సరములు బాసియుండి తుద కామె 1691వ-సంవత్సరమున ఢిల్లీనగరములో మృతినొందెను.

౩

ఔరంగజేబు మూడవభార్య 'ఔరంగబదిమహల్', ఔరంగబాదునగరమున నుండగా మొగలాయిరాణివాసమున ప్రవేశమొనర్చుటచే నీమె కాపేరు కల్గినది. బీజపురమున1688వ-సంవత్సరమున నీమె బొబ్బరోగమువలన (bubonic Plague) మరణించెను. వెనీసు దేశయాత్రికుడగు 'మునూసి' అనువాడీమె సమాధినిగురించి వ్రాసియున్నాడు. 'ఔరంగబదిమహల్' రాణిపేరిటగొప్పసమాధి నెలకొల్పుటకు ఔరంగజేబు పూనుకొనెను. ఆసమాధి శిఖరము మిక్కిలి ఎత్తుగానుండెను. అజ్మీరు రాష్ట్రము నుండి కొని తేబడిన చలువరాళ్లచే నాసమాధి నిర్మింపబడియెను.

౪

'ఉదిపురిమహల్.' ఈమె ఔరంగజేబు ఉంపుడుకత్తె. 'కామ్‌బక్షీ' ఈమెతనయుడు. ఆమె దాసీపుత్రిక. తొలుత 'దారా' రాణివాసమున నుండెను. 'దారా' చేటునొందిన తరువాత 'ఉదిపురిమహల్' ఔరంగజేబునకు ఉపస్త్రీయయ్యెను. వెనీసు యాత్రికుడైన 'మునూసి' వ్రాతలవలన ఈవృత్తాంతము తెలియుచున్నది. ఔరంగజేబు రాణివాసమున జేరుసరికి ఉదిపురి మంచి పడుచుతనములో నుండియుండును. 1667-వ సంవత్సరమున తొలుసారి ఆమె సంతానవతియయ్యెను. అప్పటికి ఔరంగజేబునకు ఏబదవపడి. ఆమె యౌవన విలాసములకు ముగ్ధుడై ఔరంగజేబు ఆమె త్రాగుబోతుదనమును ఆమె పుత్రుడు 'కామ్‌బక్షీ' తప్పిదములను మన్నించుచు వచ్చెను.

ఉదిపురిమహల్ దాసీపుత్రిక యనుటకును, ఆతని ఉంపుడుకత్తెయనుటకును ఔరంగజేబు వ్రాతలే ప్రబలసాక్ష్యము. 'జింజీ' నగరమును ముట్టడించు సందర్భములో శత్రువులతో లాలోచీయైన 'కామ్‌బక్షీ'ని గురించి ఔరంగజేబు ఇట్లని వ్రాయుచున్నాడు. 'చక్రవర్తివలన జనించినవాడయ్యు దాసీదాని కొమారుడు మంచి చేయజాలడు.

ఉదిపురి కొంద అనుకొనునట్లు దాసీపుత్రికగాక రాజపుత్రస్త్రీయని 'మీవారు దేశచరిత్ర'లో 'టాడ్' వ్రాయుచున్నాడు. 'కామ్బక్షీ' పేర తన అవసానకాలమున ఔరంగజీబు వ్రాసిన ఉత్తరములో 'నీతల్లియైన ఉదిపురి నాకు జబ్బుచేసి నప్పటినుండియు ఇచ్చటనే యున్నది. నాతోపాటు తానుకూడ మరణించెదనని చెప్పుచున్నది' అని ఉన్నది. ఈవ్రాత నాధారముగైకొని 'టాడ్' చరిత్రకారుడు ఉదిపురి రాజపుత్రస్త్రీఅయియుండు ననుచున్నాడు. ఇదిసత్యదూరము. హైందవవనితమహమ్మదీయుని పరిణయమాడుచో మహమ్మదీయమతమును స్వీకరింపవలసియుండును. మహమ్మదీయులు శవములను ఖననము చేయుదురు గాని హిందువులకువలె దహనము చేయరు. అదియునుగాక, మొగలాయి రాణీవాసమున చేరిన మఱి యేరాజపుత్రస్త్రీగాని సహగమనము చేసినట్లు కనిపించదు. ఔరంగజీబునం దుండెడు అనురాగాతిశయము కొలదిని తనజీవితమును తుద ముట్టించుకొనెదనని ఉదిపురి అనియుండును. కానిసాగుమానముసంగతి తలచియుండదనుట వాస్తవము. అందువలన 'ఉదిపురి' రాజపుత్రస్త్రీకాదని చరిత్రకారుడు సర్కారు వ్రాయుచున్నాడు.

౨

'జెయినాబది.' ఈమెకు హీరాబాయి అన్ని మఱియొక నామము కలదు. ఈమె ఔరంగజీబు పినతండ్రి (పినతల్లి పెనిమిటి) 'మీరుఖలిమ్' సేవకురాండ్రలో నొకతె. దక్కనుకు వైసురాయిగానున్నప్పుడొకసారి ఔరంగజీబు పినతల్లిని చూడబోయెను. అప్పుడు తపతీతటమునందలి ఉద్యానవనమున పినతల్లి సేవకురాండలో మేలిముసుగు వేసికొనక నిలిచియున్న హీరాబాయిని ఆతడు చూచుట తటస్థించెను. ఆలావణ్యరాశి సమీపమున ఫలభారానమితమైయున్న సహకార వృక్షముచెంత కేగి మునివేళ్లపై నిలబడి కొమ్మలువంచి కాయలుకోయ దొడగెను. అప్పటిఆమె నిరుపమాన లావణ్యము తిలకించి ఔరంగజీబు మోహపరవశుడయ్యెను. తాను తిరిగిపోవునపుడు తనతోకూడ నామెను తీసికొనిపోయి ఆమె కనుసన్నల మెలగుచుండెను. ఈవృత్తాంతము 1653-వ సంవత్సరమున జరిగియుండును. అప్పటికి ఔరంగజీబునకు ముప్పదిఅయిదు సంవత్సరము లుండును.

'జెయినాబది'కి ఔరంగజీబు ఎంత వశవర్తుడై మెలగినదియు తెలియజేసెడి కథయొకటి యీదిగువ నుదహరింపబడుచున్నది. ఒకనాడు జెయినాబది ఒకగ్లాసులో కల్లుసారాయముపోసి ఔరంగజీబున కందిచ్చి త్రాగుమని బలవంతపెట్టెను. మతాభిమానియైన ఔరంగజీబు అట్టి పాపకార్యము చేయనొల్లక అనుచితమైన అట్టికోరిక కోరవలదని 'జెయినాబది'ని సహస్రవిధముల బతిమాలెను. 'జెయినాబది' వినలేదు. ఔరంగజీబు చేయునదిలేక సారాయము త్రాగ నుద్యుక్తుడయ్యెను. వెంటనే ఆమాయలాడి ఔరంగజీబుచేతినుండి కల్లుగ్లాసు లాగికొని ఇట్లనియెను. 'మీకు నాయందుండెడు అనురాగాతిశయమును నిర్ణయించు కొనవలయునను కుతూహలముతో నే నిట్టికోరిక కోరితినిగాని, మతాభిమానులైన మీచే నిట్టి అకార్యము చేయింపవలెనను దుశ్చింతతో కాదు.' నిండు జవ్వనమున నుండగనే ఈమె మరణించి ఔరంగజీబునకు కొలది ఇడరాని విచారము కల్గించెను.

ఆతిథ్యము

పండితారాధ్యుల నాగభూషణం గారు

కందెఁ బదద్వయంబుఁ గసుగందెను మేను ముఖాంబుజంబునన్
గ్రందుగ బాష్పబిందువులు గ్రమ్మె శరీరపటుత్వమంతయున్
డిందెను బాంథ మిత్రమ! కడింది శ్రమంపడినట్లు తోఁచు నీ
వెందులనుండివత్తు విటు లెచ్చటి కేగెద విట్టు లొంటిమై.

ముందున కేగలే విఁక నభోమణి గ్రుంకె దిశాప్రతానమ
స్పందిత సాంధ్యరాగ రుచిబంధురమయ్యె దమఃపిశాచి రాఁ
దందర చెందుచుండె భయదంబుగఁ గ్రొత్తలు దారులెల్ల నీ
కిం దతిదుర్గమంబు లెటులేగెదు గుండెఁ బగుల్చు నీవనీ
బృంధచరన్మృగ ప్రచయభీకర ఘోరకఠోరరావ మం
దందుఁ జరించుచుం బదములందుఁ దగుల్కొను పన్నగాళి మి
న్నందు ధరాధరేంద్రశిఖరాళి సరస్సరిదుత్కరంబులన్
గందరముల్ ప్రతిధ్వను లొనర్పఁగ వీచు ప్రభంజనాహతిన్
జిందరవందరై తొఱఁగుచెట్లు మధుద్రవమాని మత్తమైఁ
గ్రిందునుమీఁదు గాన కొకరీతి గతస్మృతులై పొరింబొరిం
జిందులు ద్రొక్కు భిల్లజనచేష్టితముల్ ప్రతిబంధకంబుగాఁ
గందరగోళమై తెలువుఁగానక గాసిలు దయ్య! నేఁటికిన్.

విందవు గమ్ము మా కిచట వేకువఁ బోవఁగవచ్చు నల్లదే
కందువు చెట్లతోఁ పచట గద్దుసుమీ యొకపూరిటిల్లు మే
మందు వసించుచుందు మిఁక హాయిగఁ జేరి యటన్ సుధారసం
బుం దలపించుపక్వఫలముల్ కడుపార భుజించి జుంటితే
నెం దనివారఁ గ్రోలి సుఖనిద్రను జెంది శ్రమంబు వాసి నేఁ
డిందుల విశ్రమింపుము గ్రహింపుము మాయిదు నాతిథేయమున్.

తొల్లి భారతీయు లేకజాతీయులుగా నుండిరా?

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి గారు

మన పూర్వదేశచారిత్రమెఱుంగని పాశ్చాత్యులును, వారినే పరమప్రమాణముగాఁ దీసికొను హైందవులనుగూడఁ దొల్లింటి హైందవు లేక జాతీయతయననేమో యెఱుంగరనియు నయ్యది, యాంగ్లసారస్వత పరిజ్ఞానమువలనను, దత్ప్రభుత్వానుభవమువలనను నూతనముగా గ్రహింపఁబడినదనియు సాహసించి చెప్పుచున్నారు. అది సత్యముకాదు. ఏక జాతీయతయుఁ దత్సాధన సామగ్రియు మన ప్రభువులకాలములోఁ బరిపూర్ణముగ నుండెడివి. ఇటీవల గ్రహచారవశమున దేశము పరప్రభుత్వముల పాలైపోయి ప్రజలు దాస్యమున కలవాటుపడిపోయినతర్వాతఁ దమపెద్దలనాఁటి యున్నత జాతీయభావములు తొలంగిపోయి ప్రజలు తమపూర్వస్థితినిగూడ మఱచి హీనములగు నభిప్రాయభేదములను పరస్పరద్వేషములను దెచ్చిపెట్టుకొని తమయేక జాతీయతావిస్మృతి నంది, యెప్పుడు నిప్పటివలెనే యున్నట్లు భావించుకొనుచున్నారు. వీరియిప్పటి స్థితిఁగని పరదేశస్థులును భారతవర్షీయు లేక జాతీయత నెప్పుడు నెఱుంగరని తలంచుచున్నారు. కాని మన దేశపు పూర్వచారిత్రములను బాగుగఁ బరిశీలించిచూచిన నట్టి యపోహలకెంత మాత్రము నెడముండనేరదు. ఏకజాతీయతకు (1) దేశ మొకటియగుట, (2) భాష యొకటియగుట, (3) మత మొకటియగుట, (4) రాజ్యమొకటియగుట, ముఖ్యమని ప్రాజ్ఞులు తలంచుచున్నారు. అవి మన కెన్నఁడును సరిగలేదని నాగరకులు భ్రమపడుచున్నారు. మనతొల్లింటి చారిత్రమారసి చూచిన నీనాలుగుధర్మములును మనయందు సరిగ బట్టినట్లును మనయం దేకజాతీయత వెలసినట్లును రూఢిపడకపోదు. చదువరుల యుపయోగార్థమై యాయంశముల నిందు సంగ్రహముగఁ జర్చించుచున్నాఁడను.

దేశమొకటియగుట

భారతవర్షమున నివసించు ప్రజలెల్లఱును నావర్షమునే మాతృభూమిగాఁ దలంచుచున్నారు. మన గ్రంథములం దెచ్చటఁ జూచినను నాసేతుశీతనగముంగల మనభారతవర్షప్రశంస విశేషముగాఁ గావింపబడుటయు, నితరదేశములు మ్లేచ్ఛభూములుగ నెన్నఁబడుటయుఁ గన నీభరతఖండమునంగల ప్రజలు తాము భారతవర్షీయులమను నేకభావ మాదినుండియుఁ గలిగియున్నారని తెలియవచ్చుచున్నది. మహాసంకల్పములో వీరు భారతవర్షమునంతను గొనియాడుకొనుచున్నారు.

భాషయొకటి యగుట

హిందూదేశమునఁ బలువిధములగు దేశభాషలు వాడుకలో నున్న మాటనిజము. ద్రవిడదేశస్థునకు వంగదేశస్థునిభాష బోధపడదు. మహారాష్ట్రునిబాస యాంధ్రునకుఁ దెలియదు. కర్ణాటకునినుడి యుత్కళునకెఱుకపడదు. ఈరీతిగ దేశభాషలస్థితియుండఁగా భారతవర్షీయులకేకజాతీయత యెట్లుకలుగగలదనుప్రశ్న స్థూలదృష్టితో జూచువారికి సరియగునదిగాఁ దోఁపకపోదు. కాని, దేశభాషలు పెక్కులు మనభరతఖండమున నుండినను కన్యాకుమారిమొదలు హిమవంతమువఱకునుగల భరతఖండమునందలి ప్రజలు తమభావముల నన్యోన్యమును తెల్పుకొనుటకుఁ దగు భాషారాజ మొకటికలదు. అయ్యది సంస్కృతభాష. అది ఛప్పన్న దేశములందలి ప్రజల పరస్పరభావబోధమును కలిగించి యొకరితో నొకరిని కలుపునదిగా నున్నది. ఉత్తరదేశనివాసులగు రామలక్ష్మణులు కేవల దక్షిణదేశమగు కిష్కింధకుఁ జనినప్పు డచ్చటి ప్రజలతో భావముల మార్చుకొని యొకరినొకరు గ్రహిం

చుకొనునట్లు చేసినది సంస్కృతభాష. న్యాయముచే రాముని దేశభాష వేఱు; హనుమదాదుల దేశభాష వేఱు. అయినను దేశమునకంతకును మాతృభాషయై సంస్కృతము వ్యాపించియుండుటచే నౌత్తరాహులగు రామాదులును, దాక్షిణాత్యులగు సుగ్రీవాదులును దద్భాషలో మాటలాడుకొని యొకరియూహాలనొకరు గ్రహించుకొని నవనాగరకులచే నార్యులుగా నెన్నఁబడు దాశరథులును, ననాగరకులుగను ననార్యులుగను దెలుపఁబడువానరులును సంస్కృతమునఁ బ్రవీణులైయున్నట్లును చక్కఁగ వ్యాకరణయుక్తముగ సంస్కృతసంభాషణము కావించినట్లును శ్రీమద్రామాయణము తెలుపుచున్నది. భారతీయులెల్లఱును సంస్కృతమును పవిత్రభాషగానెంచి దానిని జదువుకొనుట ఘనకార్యముగాఁ దలంతురు. నేఁటి వఱకునుగూడ నానోపదేశవాసులగు భారతీయులు కలసి సభలుచేయుటయు, నందు సంస్కృతద్వారముగా నొకరి యభిప్రాయముల నొకరు గ్రహించుకొనుటయు వాడుకయైయున్నదనియు సత్యరతులెల్లఱు నెఱుంగుదురు. కాని యీదినములలోఁ బ్రజల నేకీభావమునకుఁ దెచ్చు నీ సంస్కృతభాషా వ్యవసాయము చాల తగ్గిపోవుచున్నది. అయ్యది యిక్కాలమునఁగల్గిన దురవస్థగాని తొల్లింటిది కాదు. కాఁబట్టి భారతీయుల నేకజాతీయులనుగా సంఘటింపఁజేయు పవిత్రభాషయొకటి వీరికిఁ గలదనియు, అది సంఘీభావమును గలిగించి తీరినదనియు మనము గ్రహించికొనవలెను.

మత మొకటియగుట

భారతవర్షీయులెల్లరును వేదమునే పరమప్రమాణముగాఁ దీసికొను నేకమతస్థులై యున్నారు. ఈమతమునకే హిందూమతమని పేరు. ఈమతమున నంతశ్శాఖలుండుఁగాక. అవి లెక్కలోనికి రావు. ఏమన, ప్రమాణగ్రంథమొక్కటియే. అంత శ్శాఖలఁగూడ లెక్కలోనికిఁ దీసికొనివచ్చిన, నే దేశమునందును, నెప్పుడును నేకజాతీయత యుండునని తెలుపుటకే యవకాశ ముండకుండును. ఒకయుదాహరణము తీసికొందము:— ఆంగ్లదేశమునందలిప్రజ లెల్లఱును క్రైస్తవులేయైనను వారిలో ననేకోపశాఖలు గలవు. అందఱునొక్కశాఖవారుకారు. క్రైస్తవమతమునందున్నన్ని యుపశాఖలు మఱియే యితరమతమునందును లేవు. అందు 155 ఉపశాఖలుగలవు. అవి పరస్పరద్వేషమును బెంచునవిగా నున్నవి. అంత దురవస్థ హిందూమతమున కెన్నఁడునుగలుగలేదు. వివిధోపశాఖలుగల యాంగ్లదేశ మేకజాతీయతకు నవకాశముకలదై యున్నప్పుడు మన భారతవర్షముమాత్ర మట్టిదేలకాదు? కానహిందూధర్మ(మత) బద్ధులైన భారతవర్షీయులెల్లరును జాతీయతనుగూర్చు మతైక్యమును గలిగియున్నారనుటకు సందేహ మెంతమాత్రమును లేదు.

రాజ్య మొకటియగుట

తొల్లి భారతఖండమంతయును నేకచ్ఛత్రాధిపత్యమునకు లోనైయుండెడిది. మన పవిత్రభాషయందుఁగల యేకచ్ఛత్రాధిపత్యము, సామ్రాజ్యములోనగు పదములే యీయంశమును రూఢిచేయుచున్నవి. తొల్లి యెన్నఁడైననట్టి యాధిపత్యముకలదా యందురేని, నిస్సంశయముగఁ గలదు. భారతీయులు స్వాతంత్ర్యము గలిగి విరాజిల్లిన తొల్లిటికాలమున శమునఁ జిన్నచిన్న రాజ్యము లనేకములున్నను వానినన్నిఁటిని పైనుండి పరిపాలించు మహారాజ్యమొక్కటి యుండెడిది. ఆమహారాజ్యమునకుఁ జిన్నిచిన్ని రాజ్యములన్నియు లోఁబడి తదాజ్ఞానుసారముగాఁ బోవుచుండెడివి. ఏకచ్ఛత్రాధిపత్యముచేయు సమ్రాట్టులు రాజసూయాశ్వమేధాదికముల ద్వారముగాఁ జిన్నచిన్న రాజ్యములపైఁదమకుగల యధికారమును స్థిరీకరించుకొనుచుండెడివారు. రామాయణకాలము నుదాహరణముగాఁ దీసికొందము. ఆ కాలమున భారతదేశమునకంతకును నయోధ్య ముఖ్యపట్టణముగానుండెడిది. అయోధ్యాధిపతియే సర్వదేశమునందును దనయధికారమును చెల్లించు మహాప్రభువై యుండెడివాఁడు. ఈయంశము శ్రీరాములకును వారికిని జరిగిన సంభాషణమువలన విస్పష్టమగుచున్నది. 'పరుఁడవగునీవు నన్నేలకొట్టితి'వని వాలి రాముని శంకింప నీవు సోదరదారాపహరణాదులగు నేరము

పద్మశాలి తృతీయమహాజనసభ, కాంచీపురము

రిక్రియేషన్ క్లబ్, బొబ్బిలి



బోర్డుహైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు-పార్వతీపురము

లొనరించితివి కావున రాజదండనమున కర్హుఁడవనియు సర్వవర్షాధిపతియగు భరతుని పక్షమువారము కావున నిన్ను దండింపనర్హులమనియు శ్రీరామచంద్రుఁడు సమాధానమిచ్చె. ఉత్తరదేశమునంగల యయోధ్యం బరిపాలించురాజే దక్షిణదేశమునంగల కిష్కింధాపురస్థులపై నధికారము కలిగియున్నాఁడనునంశము పైప్రసంగమువలన రూఢిపడుచున్నది. దీనిని జదువరులు ముఖ్యముగా గమనింపవలెను.

ఇఁకఁ గౌరవులనాఁటిస్థితిగతులంగూర్చి ముచ్చటించుకొందము. ఇక్కాలమున దేశమునకంతకును నింద్రప్రస్థము (Delhi) ముఖ్యపట్టణముగ నుండెడిది. అంతకుఁబూర్వమునందు హస్తిపురము రాజధానిగా నుండెడిది. తొల్లి యింద్రప్రస్థపురంబున ధర్మజుఁడు సమ్రాట్టై యాసేతుహిమాచలముంగల దేశమునంతను తనయధికారములోనికిఁ దీసికొనివచ్చె. ఆతఁడు రాజసూయమును, నశ్వమేధమును నొనరించి కౌరవులసామ్రాజ్యత్వమును స్థిరపఱచె. ఇంతయేల? మనవర్షమునకు భరతఖండమనియు భరతవర్షమనియు నామమెట్లువచ్చినదో తెలిసికొన మనము ప్రయత్నింతుమేని మనసంశయములన్నియు విడిపోవును. తొల్లి భరతుఁ డీవర్షమున నేకచ్ఛత్రాధిపత్యము గావించెఁ గాన నీవర్షమునకు భరతవర్షమని పేరువచ్చినది. ధర్మజునినాఁడు మరల నది స్థిరీకరింపఁబడినది. యీతఁడు రాజసూయాశ్వమేధముల నొనరించినప్పుడు సమస్తదేశాధిపతులును గప్పములఁ గట్టిరి. లంకాధిపతికూడ కప్పమును చెల్లించె. అశోకాదుల కాలమునను నీవైభవము మన దేశమునకు లేకపోలేదు. ఇటీవల చెడిపోయినది. అంతమాత్రముచేత హైందవులందు మొదటినుండియు జాతీయత లేదని యిప్పటివారు వాదింపఁబోవుట యసంగతము. ఆ యాదేశీయసమ్రాట్టులకాలములో బార్హస్పత్యనీతి, శుక్రనీతి, చాణక్యనీతి మున్నగు రాజనీతులును యాజ్ఞవల్క్యాది ధర్మస్మృతులును దేశమున వెలసియుండెడివి. ప్రాడ్వివాకాదులు (డిస్ట్రిక్టు మునసబుమున్నగువారు) న్యాయస్థానములలోఁ గొలువుండి న్యాయము తీర్చుచుండెడివారు. గ్రామాధికారము లుండెడివి. రాజ్యతంత్రము చక్కఁగనే సాగింపఁబడెడిది. మనలో వర్ణభేదమున్నను యయ్యది తొల్లి యైకమత్యమునకే యనుకూలించెడిది. రాజసభలో నాల్గువర్ణముల వారును సభ్యులుగ నుండెడివారు. మంత్రిత్వాదిపదవులు నాల్గుజాతులవారియందును నుండెడివి. మత్స్యపురాణాదికము దీనిని బోధించుచున్నది. కౌరవరాజ్యమునకు విదురాదులు మంత్రులుగానుండుట దీనిని దృఢపరచుచున్నది. ప్రజలను రంజింపఁజేయుటే రాజుయొక్క ముఖ్యధర్మమను నంశమును 'రాజ'ను పదమే తేల్చుచున్నది.

"కం. రాజునకుఁ బ్రజశరీరము
రాజుఁ బ్రజకు నాత్మగాన రాజిలువేడ్కన్
రాజోత్తమ! యన్యోన్య వి
రాజితులై యుండవలయు రక్షార్చనలన్."

అను మహావచనముంబట్టి మన భారతవర్షమునఁ దొల్లింటికాలమునఁగూడ నేకజాతీయత, సత్పరిపాలనము, నాగరకత, అర్థ, ధర్మ శాస్త్రాభివృద్ధి, చక్కఁగ వెలయుచుండెడివని చదువరులు గ్రహించుకొనవలెను. గ్రంథవిస్తరభీతిచేఁ బ్రమాణవాక్యాదికముల నుదాహరింపలేదు. సత్యరతు లెవరైన విషయమును వివాదమునకుఁ దెచ్చిన ఋజువు లొసంగఁబడును.

శ్రీరాముని నిర్వేదము

[జ్ఞానవాసిష్ఠము]

భాగవతుల నృసింహశర్మ గారు

శ్రీరాముఁడు వసిష్ఠునిఁజూచి పలుకుచున్నాఁడు:

వఖ్యాతిఁ గన్నట్టి, భానువంశంబునఁ, బుణ్యావశంబునఁ బుట్టినాఁడ
ననుఁ గడుసారఁ గాంచినతల్లిదండ్రుల, ముద్దుల నభివృద్ధిఁ బొందినాఁడ
సద్గురుకరుణాప్రసాదంబుచే సర్వ, నిర్ణీతవిద్యల నేర్చినాఁడ
నఖిలసజ్జనలోక మంగీకరించిన, నడవడికలయందు నడచినాఁడ
తీర్థయాత్రార్థినై సర్వవార్ధిమేఖ, లావృతావనీభాగంబు నరసినాఁడఁ
గాని నాకు సంసారాస్థ గలుగకుండె, నక్కతంబునఁ జింతచే స్రుక్కుచుంటి.

గీ. ఎఱుఁగఁజేయుమీ సంసార మెట్టిసుఖము? జనుఁడు పుట్టుచునున్నాఁడు చావుకొఱకు
చచ్చుచున్నాఁడు వెండియు జన్మకొఱకు, ఈయనర్థంబులు ఘటిల్ల హేతువేమి ?

గీ. చంచలములు చరాచర సంచయములు, పాపభూయిష్ఠములు సర్వవైభవములు
అస్థిరంబులు సకలపదార్థతతులు, కలిమిలేములు పటుదుఃఖకారణములు.

గీ. విశ్వ మైశ్వర్య మఖిలంబు నశ్వరంబు, ప్రాజ్యరాజ్య సామ్రాజ్యవైభవము వలదు
వ్యర్థమైన యసత్య వివాహమునకు, నృత్తగీతవాద్యములతో నేమిఫలము?

గీ. ఏ నెవండను? నాదేహ మేమియగును? ఆత్మకు శరీరమునకు వ్యత్యాసమేమి?
మిథ్య యనునదిగలదేని మిథ్యయేది? మిథ్యయనునది లేదేని తథ్య మేది?.

గీ. ఎండమావులలో నీర ముండదనుచు, భ్రాంతి శాంతిఁ బొందినయట్టి పథికుఁబోలి
అఖిలభావపదార్థములందు నాక, నాస్థ యుదయించినది విచారాధికమున.

గీ. ఘోరసంసారపంకసం కుచితమతికిఁ, దెలియ దీదుఃఖ మెట్లు శాంతించు ననుచు
మించినవిచారవహ్నిఁ దపించుచుంటిఁ, గోటరస్థాగ్ని సంతప్తకుజమువోలె.

సీ. సకలాఘభూయిష్ఠ సంసారసిద్ధికి, ధనవిచారంబు ప్రధానమగును
ధనము లభించిన ఘనముగ భోగింపఁ, జిరజీవితము నపేక్షింపవలయు

నీ రెండుఁగలిగిన నేను భోక్తను భర్త, గర్తననెడు నహంకార మొదవు
నయ్యహంకారంబ యఖిలసంకల్పవి, కల్పంబులంగూర్చు స్వల్పమతికి
అధికభోగేచ్ఛ కాటపట్టైనచిత్త, మందు నభిమానమనునది యంకురించు
నీవి శేషంబు లిట్లుండ నెఱుఁగ వలయు, బాల్యయౌవనాదులఁ బుట్టు లౌల్యములను.

గీ. బాల్య మెట్టులోఁ గడచు నపాయములను, యౌవనంబు కాంతాభోగభావనంబు
శక్తి లేకున్న భోగింప రక్తిఁగూర్చు, ముదిమియుం బుట్టు మరణంబుఁ బొందుఁ బిదప.

ధనము

సీ. తండ్రి హర్షింపఁడు తల్లియు నిందించు, భ్రాతలు పిలిచినం బలుకకుంద్రు
భృత్యుఁడుఁ గోపించుఁ బ్రేమఁజూపఁడు పుత్త్రు, నాలింగనము నీయ దాత్మకాంత
అర్థంబుఁ బ్రార్థించు ననుశంకచే మిత్త్రుఁ, డైనను దఱిసి మాటాడకుండు
నడయాడు పీనుఁగు నట్టింటి కేతెంచె, నని రోసి భాషింప రాప్తజనులు
ధనములేకున్న నొల్లదు దయ్యమైన, హీనుఁడున్ ధనంబున్నఁ గులీనుఁడగును
మలినభూయిష్ఠమైన సంసారమునకు, ధనము మూలమైయున్నది, తాపసేంద్ర!

చం.వనితలఁ గూర్చు నాపదలఁ బాపములన్ భయమున్ ఘటించు నె
మ్మనమున న్యాయధర్మగుణ మార్గములన్ దలపెట్టనీయ దీ
తనువునకై గడింపవలె దాఁచవలెన్ గడువృద్ధి గావలెన్
ధనము విపత్పరంపరకు ధామముగాదె మహర్షిసత్తమా!

ఉ. అంచితమై మనోరమయునై చెలిమై, హృదయప్రవృత్తిఁగ
ర్షించు నసాధ్యకార్యఫలసిద్ధి ఘటించు క్షణాభివృద్ధితోఁ
జంచలమై యదృష్టయగు, సర్పములం గలపాడుబావి జ
న్మించినయట్టి పుష్పలత నీటుగలట్టిది లక్ష్మియేకదా?.

ఆయువు

గీ. లలితపల్లవకోణాగ్ర లంబమాన, నీరకణభంగురం బాయు వేరికైనఁ
గాలగతి శరీరంబు నకాండవేళఁ, బాసిపోవు నున్మత్తునిభాతి. సనఘ!

అహంకారము

గీ. ఈయహంకారవశమున నీవణత్ర, యాదిదుష్కాంక్ష లాత్మలో నంకురించు
ధర్మనశ్చింత కాపదల్ దొడరుచుండు, ఘోరశత్రువు మనయహంకార మనఘ!

ఉ. ఆపదకున్ గృహం బవగుణాలయ మధ్రువ మంతరస్థసం
తాపము ఘోరదుర్ణయపదక్రమ మక్రమ మర్థదుర్మదా
వాపము దుష్టవర్తనము పాపదురాధులకాలవాల ము
ద్దీపితకామమోహము మతిం దలపెట్టను దీని నామమున్.

చేతము

గీ. అవయవవ్యాప్తదేహపురాంతరమున, వ్యగ్రముగ వ్యర్థముగఁ దీఱుపాటు లేక
దూరముగ దీర్ఘముగ వేగఁ బరువువారు, హృదయశునకంబులకు భేద మెన్నఁదగునె?

గీ. ప్రాప్తధనము విసర్జించి తృప్తిఁగనక, ఎందులోన సంపూర్ణతఁ జెందలేక
ఉదకమున నిండకుండెడు వెదురుబుట్ట, చొప్పున ధనంబున కెదురు చూచుచుండు.

గీ. ప్రళయకల్లోలవారాశిఁ ద్రావవచ్చుఁ, గెరలి మేరుమూలముఁ బెల్లగింపవచ్చుఁ
బ్రీతిమెయి నగ్నిహోత్రంబు మ్రింగవచ్చు, నెట్లయినఁ జిత్తమును నిగ్రహింపరాదు.

తృష్ణ

గీ. చటులమోహాంధకారసంఛన్నతతని, శీథతృష్ణాసమావృత చిత్తగగన
రంగమునఁ బాపకౌశికవ్రాత మహహా, సంచరించుచు నున్నది సంతతంబు.

గీ. ముదిమిచే సన్నగిల్లి మై పొంక ముడిఁగి, యధికయత్నంబుతో నాడు నాటకత్తె
యట్టు లీతృష్ణ తన కశక్యంబ్మైన, నఖిలవిషయంబులఁ జరించి వృథలఁ బొందు.

కాయము

గీ. రక్తమాంసబాహ్యాభ్యంతరములతోడ, నాశధర్మైకమునను సంతతముఁ గ్రాలు
గాత్రమున కెట్టిరమ్యత గలదు చెపుమ, దానిపై మోహాముం జెందఁదగునె మనసు?

గీ. పంక్తిబద్ధావయవపశు వల్గనంబు, అధికజాగ్రదుదగ్రతృష్ణాంగణంబు
చిత్తభృత్యకృతానంద చేష్టితంబు, ఈశరీరగృహంబు నా కిష్టమగునె?

బాల్యము

గీ. ఘనశమం బొందు స్వల్పోప కారమునను, ఘోరదశఁ బొందు స్వల్పాప కారమునను
డీలువడి యమేధ్యమునఁ గ్రీడించుచుండు, బాలశునకంబులకు లేదు వ్యత్యయంబు.

యౌవనము

గీ. దివ్యవిద్యాభివృద్ధి వి స్తీర్ణమైన, సద్గురూపదేశమునఁ బ్రసన్నమైన
బుద్ధి, యౌవనావిర్భూత మోహమునను, కలుషితమగుఁ బ్రావృణ్ణదీ జలముఁబోలి.

గీ. తుచ్ఛకామసంక్రాంతయోషిచ్ఛరీర, వికటమరుభూజనితమరీచికలఁ గాంచి
పురుషవరమృగంబులు భ్రాంతిఁ బరువులెత్తి, పడుచునున్నయవి విషయావటములందు.

వనిత

గీ. కేశకజ్జలధారిణుల్ కృష్టమతులు, ఘోరదుష్కృతానలశిఖాకార లధిక
దుర్విషయలు దుస్స్పర్శలు దోషఖనులు, నరతృణంబుల దహియింత్రు నయనకాంతి.

చం. స్తనములు మాంసకందుకవిధంబులు, కాయము రక్తమాంసశో
భనము, మనంబు కామశుకపంజర, మాకృతి లోలయంత్ర, మా
ననము మనోమృగామిషము, నారకలోక మనంగగహ్వరం,
బనయము వర్తనంబు, వనజాక్షులసౌఖ్యముఁ జెప్ప శక్యమే!

గీ. పాపభూయిష్ఠసంసారపల్వలాత్త, చిత్తకర్దమసంచార మత్తపురుష
మత్స్యములకు దుర్వాసనామహితరజ్జు, బడిశపిండికల గారె యువ్వనిత లనఘ!

జర

గీ. సర్వకార్యప్రశక్తి కశక్తిఁ గూర్చు, నఖిలరోగములకును జన్మాలయంబు
ఆర్జనమునం దసత్య మత్యధికమగును, అంత్యదశయేల? సుతకృతానాదరంబు.

గీ. దోషయుగ్జరాతూరవి ధూసరంబు, జనశిరోనామపక్వకూశ్మాండకంబుఁ
గాలుఁడను నీశ్వరుండు భక్షణము సేయు, ముదిమి యేటికిఁ? గాటికిం బోవుఁగాక!

కాలము

గీ. ఘుమఘుమారావకృద్భూత సంఘమశక, ధూర్వహాజాండఫలగణోదుంబరంబుఁ
బతనశీలంబుఁ గాలంబు మతి నెఱుంగ, నెట్టివారికైనఁ దరంబె ఋషివరేణ్య!

మ. అభినందింపను సుంతయున్ మరణమున్ స్వాంతంబునన్ జీవితం
బభినందింపను బుద్బుదంబయిన దేహారోగ్యముం గోర నీ
ప్రభృతిన్ ప్రాభవవైభవంబులను సౌభాగ్యం బపేక్షింప, లో
నభిమానంబు వహింప, మానమున శుద్ధాత్ముండనై యుండెదన్.

కుశనగరము - బుద్ధనిర్వాణము

కో. నరసింహాచారి గారు

సృష్టి స్థితి లయకారకుడగు భగవంతుడు సహితము కర్మబద్ధుడై లోకోద్ధారకుడయ్యును తన యవతారములయం దాయా కాలానుగుణముగ ప్రవర్తించుచు, కర్మపరిపాకము కాగనే నిర్వాణము పొందుచు వచ్చెను.

మ. బలహీనాంగులకున్ బలాధికులకుం
ప్రత్యర్థి భావోద్యమం
బులు గల్పించి వినాశమున్ నెఱపి యీ
భూభారముం బాపి ని
శ్చలబుద్ధిన్ కృతకార్యుఁడై చనియె నా
సర్వేశ్వరుం డచ్యుతుం
డలఘుం డేమని చెప్పుదున్ భగవదీ
యాయత్తి నుర్వీశ్వరా !

(భాగ. ప్రథమస్కంధము, 379 పద్యము.)

కర్మబలముననే ప్రతిప్రాణియు జనన మరణాదికముల నొందుచు వచ్చుచుండును. కర్మ నిష్పక్షపాతి. రాజని చూడదు; భిక్షువని చూడదు. బ్రహ్మయని చూడదు; పిపీలికమని చూడదు.

శాక్యవంశార్ణవ రాకాశశాంకుడయి జనించిన గౌతమబుద్ధుడు దశావతారములలోని బుద్ధుడైనను, కాకున్నను, బుద్ధుడై ధర్మబాహ్యముగుచు వచ్చుచుండిన లోకమును ధర్మమార్గగామి గానొనర్చి, యవతార బుద్ధు డనదగి, తుదకు కర్మబద్ధుడై కాలగతి నందవలసి వచ్చెను. కపిలవస్తునగరమున సుప్రసిద్ధమగు శాక్యవంశమునబుట్టి, శాక్యసింహ,సర్వార్థసిద్ధాది సార్థక నాముడై, సకలైశ్వర్యముల ననుభవింప ననువగు రాజపదమును విడనాడి,సన్న్యాసియై,గయనుచేరి యందు తపోనిష్ఠుడై అరిషడ్వర్గస్వరూపుడగుమారుని నిగ్రహించి జితేంద్రియుడై బుద్ధత్వమునుబడసి, వారణాసియొద్ద సార్గాదుఅను ప్రసిద్ధమగు కురంగారామ క్షేత్రమున,తన యహింసాధర్మమును జనులకు బోధించుట ప్రారంభించి 80 వత్సరముల వయసువరకును ధర్మచక్రమును ద్రిప్పుచుండి మరణకాల మాసన్నమగునప్పటికి, 'పావా' యనుచోటికి పోయెను. పావాయును, కుశీనగరమును సమీపముననుండు క్షేత్రములు. పావాయందు చండుడను బౌద్ధుడుండెను. అతడు బుద్ధుని, శిష్యజనపరివేష్టితుని భిక్షయొసగి యాదరింపనెంచెను. బుద్ధుడు, చండుడు తనకొసగు భిక్షయే, కడసారిభిక్షయనియు, తన మరణకాల మాసన్నమయినదనియు అనాగతము నెఱింగి తనకిచ్చు భిక్షాన్న శేషమును తనశిష్యుల కెవ్వరికి నీయవలదని చండుని కాదేశించెను. చండు డీతరుణమున గురువున కిట్టి మాంసయుతాహారము నొసగెనని కొందరి మతము. కొంద రీమతము నొప్పుకొనరు. పాళిభాషయందుగల మూలగ్రంథమున నుండుపదము ద్వ్యర్థిపదమయినందున కొందరు, ఛండుడు బుద్ధునికి పందిమాంసమును బెట్టెననియు, కొందరు ఒకవిధమగు పాలతోగూడిన తండులాహారమునే యొసగెననియు అభిప్రాయభేదములు కలిగియున్నారు. ఏది ఎట్లున్నను అహింసాధర్మస్వరూపుడగు బుద్ధుడే, మాంసాహారియయ్యెనన్న నింతకన్న విపరీతము వేరుండదు.

దేవతలందఱును,"సుజాతయనుకన్య,ఊర్వేలానగరవాసి యొసగిన భిక్షాన్నమహిమవల్ల గౌతముడు దివ్యజ్ఞానయుతుడై 45 సం.లు లోకోద్ధారకుడయి వర్తించుచుండెను. ఇపుడు చండుడొసగు భిక్షాన్నమే కారణమాత్రముగ బుద్ధుడు నిర్వాణమును పొందఁగలడు"అని తలపోయసాగిరి.చండదత్త భిక్షాన్నమును దినిశిష్యసమేతుడై బుద్ధుడు, పావాను విడచి కుశీనగరమునకు పయనమయ్యెను. మార్గమధ్యమున ఆయనకు గర్భమున నొకయారాటము కలుగ నారంభించెను. క్రమముగా బాధహెచ్చెను. తుదకు అతిసారవ్యాధిగా పరిణమించెను. కావున, నిక ముందు నడువజాలక, కొంత విశ్రమింప నెంచి మార్గముప్రక్కనున్న యొక వృక్షచ్ఛాయనుజేరి ప్రియశిష్యుడగు ఆనందుని బిలిచి "ఆనందా, నేను మిక్కిలిడస్సియున్నాను.నాయొక్క కాషాయాంబరమును నాలుగుగా మడిచి క్రిందపఱచిన కొంత విశ్రమించెదను" అనెను. ఆనందుడు పఱచిన శయ్యపై విశ్రమించి కొంతసేపటికి "ఆనందా, నాకు మిక్కుటమగు దాహ మెత్తుచున్నది. కొంచెము నీరిమ్మ"నెను. ఆనందుడు నీరివ్వగా త్రాగి, బుద్ధుడు, మరల ప్రయాణమును సాగించెను. మార్గమున కుక్కుటానది యుండెను. దానియందు స్నాతుడై దగ్గరగల ఆశ్రమవనమునుచేరి ఆనందునిచే శయ్య నొకదానిని మరల వేయించుకొని విశ్రమించెను. 80 వత్సరముల ప్రాయమునగూడ బుద్ధుడు గజబలుడై యుండెను; కాని,ప్రస్తుతమునమాత్రము వ్యాధిబలమువల్ల నిలువనుగూడ శక్తి లేకుండెను. మాటిమాటికిని ఆనందుని పిలుచుచు అతనిచే శుశ్రూషల జేయించుకొనుచుండెను. ప్రతిప్రాణియు జరామరణములకు గురికాక తప్పదనియు, సుఖమువలెనే కష్టముగూడ ననుభవింపవలసియుండుననియు, కావుననే ప్రాణులు పరస్పరపీడాకరులు కాగూడదనియు జనులకు దెలియజేయుటకొరకే తనబాధల నన్నిటిని అణచుకొనగలుగు జితేంద్రియు డయ్యెను. బుద్ధుడు ఆనందాది శిష్యులతో, "ఇప్పుడాయాసముగా నున్నది;ఇపుడు దాహబాధ తీవ్రముగానున్నది;

ఇపుడు నిద్రింపనిది, ప్రాణముల భరింపజాలను; నాకు మూర్ఛ వచ్చునట్లున్నది"అని చెప్పుచువచ్చెను.

బుద్ధుడు ప్రయాణ మొనరింపవలసినదూరము పదిరెండుమైళ్లేయైనను ఇరువదియైదుమారులు మార్గమధ్యమున విశ్రమింపవలసి వచ్చెను. ఇట్లు బహుప్రయాసల కోర్చి కుశీ నగరసమీపమునగల యొక మామిడి తోటనుజేరి, ఆనందునితో, నిట్లనెను. "ఆనందా! నీవు చందునిపాలి కరిగి వానితో, 'చందా! బుద్ధుడు నీవర్పించిన అంతిమభిక్షను స్వీకరించి నిర్యాణమును పొందుచున్నాడు. అందువలన నీకపరిమితశుభము చేకూరును'అనుము. చందుడు ఈవిషయమునుగురించి సందేహించిన యెడల 'బుద్ధుడే నాతో స్వయముగ నీమాటల నుడివెను. కావున నీకు శుభము తప్పక చేకూరును' అనుము. మరియు నాకు పూజలొనర్చినవారిలో దివ్యజ్ఞానప్రాప్తికి కారణమగు ఆహారమిచ్చిన సుజాతాకన్యయు, నిర్యాణప్రాప్తికి కారణమగు నాహారమొసగిన చందుడును మిక్కిలి ప్రశంసార్హులు. ఈమాటలు మదుక్తములని చెప్పి చందుని సందేహమును బాపుము" అనెను. చందుడు చేసిన సత్కారమే బుద్ధుని కీలోకమున అంత్యసత్కారమని యెరిగినవారు కాన భిక్షాన్నమునకు దేవతలు లోకోత్కృష్టపదార్థముల సారమును, రుచియు, కలుగజేసియుంచిరి. బుద్ధుని నిర్యాణమునకు ఇట్టి భక్తిపూర్వకముగ నొసగబడిన యుత్కృష్టపదార్థము కారణముగా నుండజాలను; కాని కాకతాళీయముగ నిది యొకకారణమాత్రముగ నెంచబడినది. ఇదియును గాక బుద్ధుడు; వైశాలియందుండగనే, అనగా పావాకురాకపూర్వమే, తననిర్యాణకాల మాసన్నమగుచున్నదని చెప్పియుండెను.

బుద్ధుడు ఆమ్రవనమును వదలి హిరణ్యావతియనునదిని దాటి కుశీనగరమునొద్ద, ఉపవర్తనమను, నొకసాలవనమును, ప్రవేశించెను. ఉపవర్తనవనము మల్లరాజపుత్రులు విహారార్థమేతెంచు ప్రదేశమైయుండెను. బుద్ధుడీవనమును, చేరునప్పటికి మిక్కిలి, శ్రాంతుడైయుండెను. కాన, ఆనందుని చూచి "నీ వీరెండు సాలవృక్షములమధ్య ఉత్తరపు తలగడగా నొకశయ్య నేర్పరపుము విశ్రమించెదను" అనెను. శిష్యుడును తత్క్షణమున నొకశయ్యను, గురువునభీష్టానుసారముగా నేర్పరుపగా బుద్ధుడందుశయనించెను. మరల లేవలేదు; కాని స్మృతియుండగనే మరల నానందునితో నిట్లనెను. "నేనీయుపవర్తనవనమున మల్లియరాజపుత్రులవిహారారామమున, వారి కెఱుకలేక నిర్యాణము చెందినయెడల "ఇంత సమీపమున మననగరముననే యుండి మనకు తనయంత్యదర్శనభాగ్యము చేకూర్పకపోయెను. మనమెంత పాపులమో! లోకోద్ధారకుని యంతిమవాక్సుధారసమునుగ్రోలి, ఆయన చరణకమలములకు మ్రొక్కు భాగ్యము లేకపోయెను గదా!" యని మిక్కిలి పరితపించెదరు. వారి కిట్టిదుఃఖము కలుగకూడదు కాన నీవు పోయి మనరాక వారి కెరిగింపుము" అనెను. ఆనందుడును రాజకుమారులకడ, కతి త్వరితముగ బోయి "మహారాజకుమారులారా బుద్ధభగవానుడు సాలవనమున నున్నాడు, ఈదినమున నిర్యాణము చెందగలడు. మీపురద్వారమునందియు నిర్యాణకాలమున దర్శనభాగ్యముగూడ లభింపకపోయెనను చింత మీకు కలుగకుండుగాకయని నన్ను మీయొద్ద కావహామహుడే పంపియున్నాడు" అనెను. ఈవార్త విన్నతోడనే, మల్లియ రాజకుమారులు, అరువదివేలమందియు పుత్రకళత్ర పరివారసమేతులై బుద్ధునినిర్యాణమును దలంచుకొని దుఃఖించిరి. కొందరు దుఃఖాతిశయమున తలలను నేలకు గొట్టుకొనిరి. కొందరున్మత్తులరీతి కేశముల బెఱికికొనిరి. కొందరు నానాముఖముల పరువులిడిరి. సమస్తజనమును ఇట్లు దుఃఖోన్మత్తులై ఉపవర్తనమునుజేరి బుద్ధునెదుట సాష్టాంగపడి రోదించుచుండగా బుద్ధుడు వారి నవలోకించి సాంత్వనవాక్యముల బలికి వారికి దుఃఖోపశమనము గావించెను.

బుద్ధదర్శనార్థము వచ్చినవారిలో సుభద్రుడను బ్రహ్మవాది (బౌద్ధేతరుడు)యొకడుండెను. అతని వయసు 120 సంవత్సరములు. సుభద్రుడు వయోవృద్ధుడేకాక అనుభవేంగితజ్ఞానములయందు వృద్ధుడైయుండెను. వార్ధక్యమున తటస్థించుచంచలబుద్ధి ఆయనకు లేదు. బుద్ధుని దర్శించి తనకుగల కొన్నిసందేహముల బాపుకొనదలంచి ఆతురుడయి తల్పగతుడగు బుద్ధునిసమీపమున కేగుచుండెను. గురువునకుగల శరీరప్రయాసనెరింగినవాడు కాన ఆనందుడు సుభద్రుని బుద్ధునొద్దకు పోనీయక ఆపెను. బుద్ధుడిదియెఱింగి సుభద్రుని తనయెదుటికి రానిమ్మని కోరెను. సుభద్రుడును బుద్ధునిసమీపించి తన సందేహముల నామహనీయునివలన బాపుకొనినదే కాక శుద్ధుడై యాక్షణముననే నిర్యాణము చెందెను. బుద్ధుడు మతస్వీకారమునిచ్చి అనుగ్రహించినవారిలో సుభద్రుడు కడపటివాడు.

బుద్ధుని దర్శించుటకు శక్రాదిదేవతలునువచ్చియుండిరి. అపుడు ఆయన శక్రునిచూచి "దేవేంద్రా, నామతము సింహళమున విశేషవ్యాప్తి నొందగలదు. సింహబాహునిపుత్రుడు విజయబాహుడు లాటదేశమునుండి అయిదువందలజనముతో సింహళమునకు పోగలడు. అచ్చట వానిని, వానిరాజ్యమును మీయొక్కరక్షణలోనికి దీసికొనవలసిన"దని చెప్పెను. అప్పుడే తనశిష్యులను, బౌద్ధప్రచారకులను బిలచి ఈ నలువదియైదు వత్సరములకాలమున తానొనర్చిన ధర్మబోధను గురించి వారికేమైన సందేహము లున్నయెడల తన నిర్యాణమునకు పూర్వమే నివర్తించుకొనవచ్చునని కోరెను. శిష్యుల కేరికిని ఎట్టిసందేహములును లేనందున వారును మౌనముద్ర దాల్చియుండిరి. బుద్ధుడును తృప్తి జెంది "నేనీలోకమును విడిచిపోవుచున్నాను. త్రిరత్నములగు బుద్ధ(మతము), ధర్మ, సంఘములుమాత్రము శాశ్వతముగ నిలచియుండుగాక" యనుచు ప్రాణముల విడిచెను.

మల్లియ రాజకుమారులును, తమబంధుమిత్రపరివారములతో దుఃఖాతిశయమున రోదించి రోదించి కొంతతడవునకు దుఃఖముపశమింపగనే బుద్ధునికి ప్రేతకార్యముల జేయుట కున్ముఖులయిరి. సన్ని

వలిపమును మిక్కిలి మృదువగు దూదియు తెచ్చి గుడ్డను ఒకమడతవేసి అందు దూదిని మెత్తగా పఱచి, మరలదానిపై వస్త్రమును కప్పి మరల దూదిపరచి ఈవిధముగ వేయిమడతలగువరకును చేసిరి. అయిదువందల మూటలదూదియు, అంతియవస్త్రమును వ్యయమయ్యెను. బుద్ధునికళేబరమును ఆపఱపుపై నుంచిరి. దహన సంస్కారమునకుముందు ఆరుదినములు నానాదేశములనుండియు, శతసహస్రసంఖ్యాకులు జనులువచ్చి పూజలొనరించిరి. కుశీనగరమున నెచ్చట చూచినను ఒకనిలువెత్తునకు పుష్పముల జల్లియుంచిరి. దేవలోకమునుండియు, మానవలోకమునుండియు, గాయకులు అనేకులువచ్చి శ్రోత్రానందకరమగు గానముతో భజనలను జేసిరి. రాకుమరులు దహనసంస్కారమునకు తమ సభాభవనమును సర్వాలంకారసంపన్నముగా నొనర్చియుంచిరి. కళేబరమును ఒకబంగారుమందసమున సుగంధ తైలాదికముల మధ్య నుంచి ఎనమండ్రుప్రధాన రాజకుమారులు స్నాతులై, నూతనవస్త్రముల ధరించి ఆమందసమును మోచికొనిపోయి సభాభవనమును జేరిరి. అచ్చట 120 అడుగులఎత్తున నొకచితి నమర్చియుండిరి. చితిపై మందసము నుంచి, రాజకుమారులు అగ్నిసంస్కారమును చేయ యత్నించిరి కాని చితి యంటుకొనదయ్యెను. వీవనలచే వీచియు, ఆజ్యాదుల బోసియు చూచిరి కాని చితి ఇంకను అంటుకొనదయ్యెను. అపు డచ్చట సమావేశమయినవారిలో అనిరుద్ధుడుకూడ నుండెను. అనిరుద్ధుడు బుద్ధుని మాతులుడగు అమృతోదనుని పుత్రుడు. బౌద్ధగురువులలో నగ్రగణ్యుడును, ఆగతానాగతవేదియగు అనిరుద్ధుని సమీపించి రాకుమారులు అగ్ని జ్వలింపనందుకు కారణము నడిగిరి. "మహాకశ్యపుడురాకయీచితి దహనముకాదు; ఆమహనీయుడు వచ్చువరకును మనము వేచియుండవలసినది. కొలదికాలముననే మహాకశ్యపఋషి రాబోవుచున్నాడు" అని అనిరుద్ధుడు చెప్పగనే కశ్యపునిరాకకై యందఱును నిరీక్షించుచుండిరి.

కశ్యపుడు రాజగృహమున నుండెను. శిష్యులతో సంభాషించుచుండగా నొకజ్యోతి కానవచ్చెను. భూమి కంపించెను. కశ్యపుడు దివ్యదృష్టిని జూడ కుశీనగరమునసాలవృక్షముల మధ్య నిర్వాణము నొందిన బుద్ధుడు గోచరించెను. తత్క్షణమే తనశిష్యులతో కుశీనగరమునకు పయనమయి బుద్ధకళేబరమున దహనాదిక ప్రయత్నములు జరుగునప్పటికి కుశీనగరమునకు ఈశాన్యమున 12 మైళ్లదూరమున నుండిన పావాకు వచ్చి చేరెను. తర్వాత కుశీనగరమునకు వచ్చునప్పటికి మల్లియరాజకుమారులు కశ్యపుడు వచ్చుమార్గమును శిలాకంటక రహితముగను నిమ్నోన్నతములు లేక సమముగను చేసియుంచి, పుష్పాంజలులతోను, ధూపదీపములతోను ఎదురేగి ఆయనను సాలవనమునకు దోడ్కొని వచ్చిరి. కశ్యపుడు తనకుడిభుజమునుండి కాషాయాంబరమును (గౌరవార్థము) తొలగించి, చితిచుట్టు మున్మారు ప్రదక్షిణ మొనరించి బుద్ధుని పాదములవైపున నిలచి "కడసారి బుద్ధుని పాదముల దర్శించి పూజించుభాగ్యము నాకు కలుగుగాక" యని ధ్యానించెను.

వేయిమడతల లోపలనుండిన ఆమహాత్ముని పాదములు కశ్యపు మనోభీష్టప్రకారము మేఘుమధ్యమునుండి వెలువడు. పూర్ణచంద్రుని కాంతి నధఃకరించుచు, వెలువడి దర్శన మొసగెను.

ఆ. జగములెల్ల దాటి చనినత్రివిక్రము
చరణనఖరచంద్ర చంద్రికలను
బొనుగుపడియె సత్యమున బ్రహ్మతేజంబు
దివసకరునిరుచుల దివియభంగి.

(భాగవతము అష్టమస్కంధ. 682 వ పద్యము)

"మ. తనపుట్టిల్లిదె పొమ్మటంచునజుడుం దన్నాభి పంకేరుహం
బు నిరీక్షించి నటించి యున్నతపదంబుం జూచి తత్పాదసే
చనముం జేసెం గమండలూదకములం జల్లించి తత్తోయముల్
వినువీథిం బ్రవహించె దేవనది నా విశ్వాత్ము కీర్తిప్రథన్."

కశ్యపుడు ఆపాదములను పూజించి సంతసించెను. అచ్చట గూడిన జనులందరును ఈచిత్రమునుజూచి కశ్యపుని ప్రభావమును వేనోళ్ల నుతించిరి. గరుడగంధర్వోరగాది దేవలోకమువారును ఆదివ్యపాదములకు పూజ లొనర్చిరి. తర్వాత నాపాదద్వయము చితి కెవిధమగు భంగమును కలుగక అంతర్గతమయ్యెను. 60000 మల్లియ రాజకుమారులును తదితర జనమును ఏకకంఠ్యముగ రోదింప మొదలిడిరి. అర్హతులుమాత్రము దుఃఖదూరు లయినందున తక్కినవారిని బుద్ధసూక్తముల జెప్పుచు తగుమాటల ననునయించిరి. తత్క్షణమే ఇంద్రజాలమోయన దేవతలమహిమవల్ల చితియంతయు దగ్ధము కాజొచ్చెను. అనతికాలముననే బుద్ధకళేబరమంతయు దహనమయి ఆయనశల్యములు ముక్తాసముదాయముభంగి, ఆకాశమున నక్షత్రములరీతి ప్రకాశించుచు నిలచినవి. ఇందు ప్రధానములయినవి, నాలుగుదంతములు, రెండుదవడ ఎముకలు కపాలము.

అగ్నిజ్వాలలు ఆకాశపర్యంతము వ్యాపించియు అచ్చటనుండు సాలవృక్షములయందు ఒక ఆకుగాని కొమ్మగాని వాడినదిలేదు. పిపీకాదులు మాత్రము చితికిసమీపమున నుండినవి అగ్ని బారిని బడక తత్కాలజనితమారుత సహాయమున స్థలాంతరమును జేరి బ్రతికినవి. ఏప్రాణికిని ఎట్టియాపదయు కలుగలేదు. కడపట దేవతల ప్రభావమున నొకవర్షము సంభవించి అగ్ని నార్పగా రాజపుత్రులు, దంతమయవేత్రములతో భూతిరాశిమధ్య నుండు అస్థులను వెదకి సాధ్యమగునంతవరకు నొకటిపోకుండ అన్నిటిని సేకరించి మహావైభవముతో వాటిని నగరమునకు గొంపోయి యొక ప్రధానభవనమున నుంచిచుట్టును సైనికుల గాపుంచిరి. జంబూద్వీపవాసులగు రాజులు బుద్ధుని నిర్వాణవార్తను విన్నయెడల శల్యములకై యెట్టి ప్రయత్నములైన జేయుదు


గంగానదీ భూములందు
హ్యూఎన్ త్సాంగ్ కు
ముఖ్య పర్యటనము
క్రీ.శ. 637-639.
స్కేలు 1":32 మైళ్లు

పటము ౧




1
2
3
4
5
6
7
8
10
11
12

పటము ౨

రని భీతిల్లి వాటిని పరహస్తగతములు కాకుండునట్లు సైన్యము నుంచుకొనవలసివచ్చెను.

ఇట్లుండ బుద్ధుని మరణవార్త రాజగృహమున దెలిసెను. రాజగృహమున, బింబిసారుని పుత్రుడు అజాతశత్రుడనురాజు పాలించుచుండెను. అతని మంత్రులు బుద్ధుని మరణవార్తవిని రాజునకు దెలిసిన యెడల ఆకస్మిక దుఃఖమున జీవనముల విడుచునని వెఱగొంది తత్ప్రాణరక్షణార్థము మూడుపెట్టెలయందు వేర్వేరు శైత్యోపచార పదార్థముల నుంచి పిమ్మటరాజును సమీపించి కుశీనగరమువైపు చూపి "మహారాజా! ప్రతిప్రాణియు మరణించుట ధ్రువము. బుద్ధుడుగూడ నిట్టిస్వాభావికపరిస్థితి నొందినాడు." అని విన్నవించిరి. రాజు ఈ దుఃఖవార్తవిని గాలితాకుడున కూలువృక్షమువలె క్రిందబడి మూర్ఛిల్లెను. వెంటనే మంత్రు లావెన్నొకపెట్టెయం దుంచి శైత్యోపచారముల జేసిరి. మంత్రుల ప్రయత్నములవల్లను పెట్టెయందుగల శైత్యపదార్థ సంస్పర్శమువల్లను రాజు కొంత తెలిసి కన్నులు దెఱచిచూచెను; కాని మరల మూర్ఛిల్లెను. మంత్రు లాయనను మరియొకపెట్టెయం దుంచిరి. ఇప్పటికిని పూర్ణస్మృతికి రానందున మూడవపెట్టెయందుంచిరి. రాజును తెలివిగలిగి మాటలాడుటకు శక్తిరాగా మంత్రులజూచి బుద్ధుని మరణవార్తను పూర్తిగా దెలిసికొని యున్మత్తునివలె దనయొక్క పదునారువేలయంతఃపురకాంతలును, ఇతరపరివారమును వెంబడిరా పురవీథుల సంచరించుచు, బుద్ధుడు రాజగృహమున నుండగా నివసించుచుండిన ప్రతిపవిత్రస్థలమున కేగుచు, "ఇచ్చటనేకదా తథాగతుడు ధర్మచక్రమును త్రిప్పెను. ఇచ్చటనేకదా రోగుల రుగ్మత మాన్పెను. ఈప్రదేశముననేకదా అంగవిహీనుల కంగముల గలుగజేసెను. ఇచ్చటనేకదా, వేనవేలుజనులకు అహింసాధర్మము నుపదేశించెను. ఇచ్చటనేకదా శరణార్థిని నన్ను శిష్యునిగా స్వీకరించెను." అని పలువిధముల పలవించెను. ఇంతవరకును బుద్ధుడు ప్రయాణముచేయుచుండిన ప్రదేశముల గురించి యనవరతము విచారించుచుంటిని. ఇక మీద నా కట్టిభాగ్యము లేకపోయెను గదా యని చింతించుచు, ఇక నెంత దుఃఖించిన కార్యము లేదని నిశ్చయించుకొని బుద్ధుని శల్యముల దెచ్చియైన వాటిని పూజించుచు కాలము గడప నిశ్చయించి మల్లియరాజపుత్రులకు రాయబారులను పంపుచు నిట్లుత్తరము వ్రాసెను. "మహాపుణ్యవంతులగు రాకుమరులారా! బుద్ధుడొకయుత్కృష్ట రాజవంశస్థుడు. నేనును అట్టివంశమున బుట్టినవాడను. ఆయన మాతండ్రిబింబిసారునికన్న అయిదువత్సరములు పెద్దయై మాతండ్రి కాబాల్యస్నేహితుడై యుండెను. బుద్ధత్వము పొందుటకుపూర్వము మాతండ్రియొద్దకువచ్చి పూజలనంది గయకేగి తపమాచరించి బుద్ధుడై మరల మాపురమునకే వచ్చి ప్రప్రథమమున మాతండ్రిని శిష్యునిగా స్వీకరించెను. మానగరమున నూటపదివేలు బ్రాహ్మణులకును, గృహస్థులకును ధర్మబోధ గావించెను. మాతండ్రి బింబిసారునివలెనే నేనును బుద్ధుని పాదముల శరణందితిని. కాన బుద్ధుడు మాకు బంధుడును, మిత్రుడును గురువునునై యుండెను; ఆయన శల్యముల నేనును పూజించి చరితార్థుడనగుటకు వేచియున్నాను. ఆయన ధాతువులలో నాకును కొన్ని పంపవలెనని ప్రార్థించుచున్నాను." ఈయుత్తరమును పంపుటయేకాక రాజకుమారులు ఏకారణముననైన శల్యభాగమును సామమున నివ్వని పక్షమున దండోపాయము ప్రయోగించుటకు సిద్ధపడియుండుట శ్రేయస్కరమని చతురంగబలసమేతుడై తాను స్వయముగా కుశీనగరమునకు వెళ్లెను.

ఈమధ్యకాలమున బుద్ధుని మరణవార్త సకలరాజ్యములందును వ్యాపించెను. కపిలవస్తులోని శాక్యరాజులును వైశాలి రాజపుత్రులును, అలకప్పలోని రాజులును రామగ్రామ పాలకులును, శ్వేతద్వీపపు బ్రాహ్మణులును, పావాలోని మల్లియులును బుద్ధుని శల్యములకై యుద్ధసన్నాహములతో వచ్చిచేరిరి. ఇట్లు బుద్ధశల్యసేకరణార్థము వచ్చిన సప్తరాజవంశములవారును కుశీనగరమును చుట్టి సైన్యములనిలిపి శల్యములయందు మాకును భాగముగలదనియు, లేనియెడల యుద్ధమునకు సిద్ధముకావలయుననియు మల్లియరాజులకు వార్తనంపిరి. మల్లియులుచలించలేదు. ధీరతతో ప్రతిస్పర్థులకోరికను నిరాకరించుచు బుద్ధుడు దయాచిత్తముగ మానగరమునకువిచ్చేసి ఇచ్చటనే నిర్యాణముచెందినందున ఆయన శల్యములు సర్వమును మాయవికాని ఇందులకందు భాగముకాని శోక్యముకాని కలుగుట కవకాశము లేదని ప్రతివార్తనంపిరి. ప్రతిపక్షమువారును యుద్ధవార్తనంపిరి. అయినను మల్లియులు భీతిచెందలేదు. గొప్ప సంగ్రామము తటస్థించునట్లుండెను. అహింసాపరతయే మూర్తీభవించి బౌద్ధమత మూలపురుషుడైన బుద్ధుడు భౌతికశరీరమును విడనాడిన యుత్తరక్షణముననే ఆయన శల్యవిభాగమునకై పరమబౌద్ధులని ప్రసిద్ధిగాంచిన రాజులు పరహింసాపరులై యుద్ధమునకు బూనుకొనుట విధివైపరీత్యమే కాని వేరుకాదు. ఇట్టి అనుత్తమమగు స్థితినిచూచి ద్రోణుడను బ్రాహ్మణుడు బౌద్ధశ్రేష్ఠుడొకడు ప్రతిస్పర్థులకు మధ్యవర్తిగా వచ్చి యొకయున్నతప్రదేశమున నిలచి యందరునువినునట్లుగా "రాజోత్తములారా! మీరిచ్చటగూడినది సర్వలోకమాన్యుని గౌరవించుటకే యనునది నిర్వివాదాంశమయినను, మీరిపుడొనర్పబోవు సంగ్రామాది దౌష్ట్యములవల్ల బుద్ధునికి కళంకమునుగూర్చుటయేకాక మీకును తులలేని కళంకపంకనిమగ్నతకలుగ జేసికొనుచున్నారు. శాంత్యాదార్యాది సుగుణఖనియగు బుద్ధునికి శాంతిగుణదూరులగు మీరు శిష్యులమని చెప్పయోగ్యత లేకపోవును. నిజముగ మీకు బుద్ధునియందు గౌరవము కలదేని ఆయన లోకోద్ధారకుడని మీకు నమ్మికకలదేని కయ్యముల జాలించి నెయ్యమున కార్యసాధనకు గడంగుట శ్రేయస్కరము. పవిత్రములై యమూల్యములగు శల్యములను ఒకరుమాత్ర ముంచుకొనక సకలజనులును పూజించుట కవకాశ మొసగినయెడల బుద్ధునియందు మీరు చూపుగౌరవము వేవిధముల నెక్కుడుగా జూపినవారగుదురు. కావున శల్యముల నెనిమిదిభాగములుగా భాగించుకొని మీ రెనిమిది రాజవంశములవారును పొందవలసిన"దని నీతిబోధ గావించెను. రాజ

లందరును ఇంగితజ్ఞానముకలవారై ద్రోణుడే తమ కీశల్యవిభాగముచేయ సమర్థుడని ఆతని కోరిరి. ద్రోణు డొక హేమకుంభముకొని శల్యముల భాగింపమొదలిడెను. నానాజనులును ఆసమయమున దుఃఖపరవశులై రోదించుచుండిరి. రాజపుత్రులును దుఃఖాతిశయమున అన్యాయత్త మనస్కులైయుండగా ద్రోణుడు శల్యములనుండి యొకదంతమును తన శిఖయందు దాచుకొని తక్కినవాటిని కొలువగా మగధరాజ్యపు పళ్లు పదునారయ్యెను. ఒక్కొక్కరాజును రెండుపళ్లశల్యముల గొనెను. ద్రోణుడుచేసిన చౌర్యమును ఎవరును తెలిసికొనరైరి. కాని సహస్రాక్షుడుమాత్రము దాని గనిపట్టి సహింపక ఆదంతమును తాను ద్రోణునికి తెలియక అతనిశిఖనుండి తీసికొని దేవలోకమునకుగొనిపోయి బుద్ధుని కేశములతో చేర్చి ప్రతిష్ఠించెను. శల్యవిభాగానంతరము ద్రోణుడు తనశిరమున దాచుకొన్నదంతమునకై చూడగా నది కానరాదయ్యెను. చౌర్యసంపాదితము కాన నెవరినడుగుటకును లజ్జించి తుదకు తన కేమియు లేకుండుటకు వగచి రాజులయనుమతి శల్యముల గొలిచిన హేమపాత్రమునుగొని తృప్తిపొందెను. శల్యములనుకొని ఎచ్చటివారచ్చటకుపోవుకాలమున పిట్టలీదేశరాజకుమరులు తమకును శల్యభాగము కావలెనని కుశినగరమునకు వచ్చి యచ్చటి రాజులనడిగిరి. ఎవరునువారి భాగమును వీడుటకు సమ్మతింపరైరి. అందువలన పిట్టలీ రాజకుమారులకు బుద్ధుని శరీరము దహనమయిన భూతియే దొరకెను. దానిని వారు కడు భక్తితో గొంపోయిరి.

అజాతశత్రుడు తనభాగమును రాజగృహమునకు మహావైభవమున గొనిపోవుచు తననగరమున వాటిని తగుగౌరవముతో ప్రతిష్ఠించుటకు తగు నేర్పాటులనుచేయుమని యుత్తరువు చేసెను. అట్టి ఏర్పాటులుచేయుటకు తగువ్యవధి నొసగుటకై తాను మార్గమున నొక్కొక్క ప్రదేశముననను దీర్ఘకాలము నివసించుచు 7 సంవత్సరములు 7 మాసములు 7 దినములైనను నగరము చేరలేదు. తీర్థికులను బౌద్ధేతరులు, పామరులు బుద్ధుని శల్యముల బూజించుటకై యొసగు అమూల్యపూజాద్రవ్యలాభమును పొందుటకై అజాతశత్రుడు తనయూరుచేరక మార్గముననే ఇట్లు కాలయాపనచేయుచున్నాడని యొక యపవాదమును కలుగజేసిరి. ఇట్టి యపవాదమునకై తీర్థికులకు నరకప్రాప్తి కలిగెను. అయినను బౌద్ధులలో అర్హతులగు ఉత్తమజ్ఞానులుగూడ రాజిట్లుతామసించుటవల్ల జనులయందు మతద్వేషము అగౌరవమునుకలుగునని భీతిల్లి శక్రునిపాలి కరిగి అజాతశత్రుడు శల్యములతో శీఘ్రముగ నగరమును చేరునట్లు చేయుమని ప్రార్థించిరి. ఇంద్రుడును, ఇంకనుపూర్ణముగా పరిశుద్ధాత్ముడుకాని అజాతశత్రుడు తనమాటయందు గౌరవముంచునో లేదోయని శంకించి యక్షుల నంపి అజాతశత్రుని పరివారమునందు రుగ్మతలు ప్రబలునట్లును, అదేసమయమున అర్హతులు రాజునొద్దకు పోయి శల్యముల శీఘ్రముగా నగరమునకు గొనిపోక మార్గమున కాలయాపన చేయుటవల్ల దేవతల కాగ్రహముకలిగి పరివారమున నిట్టి రుగ్మతలు ప్రబలుచున్నవని చెప్పునట్లును ఒకయుపాయమును పన్నెను.

రాజును ఇప్పటికి తెలివి గలిగి అప్పటికి ఏడవనాటికి నగరప్రవేశము చేసి రాజధానియందొక గొప్పదాగోబాయందు బుద్ధుని శల్యముల స్థాపించి పూజించుచుండెను. ఇటువలెనే తక్కిన రాజపుత్రులును కపిలవస్తు, కుశీనగరము, రామగ్రామము, పావా, వైశాల మొదలగు నగరములయందు మహావైభవముతో శల్యములను స్థాపించిరి. పిట్టలీరాజపుత్రులు తాము తీసికొనిపోయిన భూతిపైనను, ద్రోణుడు తనకు వచ్చిన హేమకుంభముపైనను ఆలయముల గట్టించిరి.

శాక్యసింహుడు తన ఇరువదితొమ్మిదవయేట సంసారసుఖమును త్యజించినదాది ఆరుసంవత్సరములు ఊర్విల, లేక గయయందు తపోనిష్ఠనుండి బుద్ధుడై తదాది నిర్యాణపర్యంతమునుగల నలుబదియైదు సంవత్సరములు దేశాటన మొనరించుచు, రాజగృహము, సార్నాదు, కపిలవస్తు, కోశాంబి, వైశాలి, పాటలీపుత్రము, శ్రావస్తి, సాకేతము, సింహళము మొదలగు మహానగరముల దర్శించుచు నిర్యాణకాలమునను పావానగరమార్గమున కుశీనగరమును చేరి అందు తన భౌతికశరీరమును వదలి శాశ్వత బ్రహ్మపదవిని పొందెను.

కుశీనగరము బుద్ధనిర్యాణమువల్ల బౌద్ధమహాక్షేత్రములలోనొకటియై వాసి కెక్కెను. కుశీనగరము, లేక, కుశనగరము అనునది, ఆప్రదేశమునగల యొకవిధమగు కుశమువల్ల గలిగిన సార్థకనామము. దీనిని కుశీనగరమనికూడ వాడుదురు. ప్రస్తుతము కాశ్యాయని దీనికిపేరు. ఇది ఆగ్రా అయోధ్యా సంయుక్తరాష్ట్రములోని గోరకపురము అను తూర్పుజిల్లాలో గోరకపురమునకు 35 మైళ్లు తూర్పున గంగ కుపనది యగు గండకీనదీపార్శ్వమున నున్నది. కుశీనగరమునకు వాయవ్యమున అజితావతి నదిని దాటి సుమారు ఒకమైలుదూరమున బుద్ధుడు నిర్యాణముచెందిన సాలవన ముండెను. బుద్ధుడు సంచారముచేసిన ప్రతి ప్రదేశమునను స్తూపములో, ఆలయములో, తోపులో, మఠములో, విహారములో కట్టబడియుండెను. ఆయన స్నానమొనర్చిన స్థలములయందేమి, జపమొనర్చిన చోటులందేమి, ఆహారించిన ప్రదేశములందేమి, విహరించినయెడలందేమి, విశ్రమించినట్టియు, శిష్యులతో సంభాషించినట్టియు, ప్రదేశములయందును, ఇంతయేమి, బుద్ధుని జీవితమున ప్రతిచర్యకును సంబంధించిన ప్రదేశములందంతటను అసంఖ్యాకములగు ఆలయాదులు ప్రబలియుండెను. కేవలము బుద్ధునివిషయమున మాత్రమే కాక బుద్ధుని శిష్యులవిషయమునగూడ నిట్టి గౌరవచిహ్నములు ప్రబలముగానుండెను. ఇట్టిఆలయాదులు పూర్వకాలపుశిల్పకళాచాతుర్యమవేవిధముల మూర్తీభవించినదో యనున ట్లొప్పి, కల్పాంతములగు కొలదిని కాలచక్రపరివర్తనాకల్పితమారుతోద్ధూతపరాగముచే గప్పబడి భూమ్యంతరితములై యుండి, ఏప్రాజ్ఞుని ఖనిత్రముచేతనో ఉద్ధరింపబడి ప్రస్తుతకాలమునగూడ నాటిశిల్పుల ప్రజ్ఞాజ్యోతిని దిగంతముల వ్యాపింపజేయ గలిగియున్నవి. అట్టి ఆలయములు కుశీనగరమున నెన్నియో యుండినవి. బుద్ధునియనంతరము వేయిహాయనముల తర్వాత భరతఖండమునందలి బౌద్ధక్షేత్రదర్శనార్థమేతెంచి చీనాదేశ యాత్రికులగు

ఫాహియాన్, హివెన్‌ట్సాంగ్, సంగ్‌యన్ మొదలగువారు చూచునప్పటికే అనేకక్షేత్రములు శిథిలములై నామమాత్రావశిష్టములై విజనారణ్యములైనట్లును, ఆలయాదులు రూపులేక పోయినట్లును వ్రాసియున్నారు. భరతఖండము బుద్ధుని యనంతరము మొదటి సంవత్సరములలోకన్న రెండవ వేయిసంవత్సరములలో అనేక పరదేశాగతులగు మ్లేచ్ఛాదుల దండయాత్రలవల్లను, అసంఖ్యాకులగు భరతఖండరాజుల పరస్పర వైరములవల్లను, భిన్నమతములవారి మతవైషమ్యములవల్లను కడుబాధల నలగియుండినందున ఫాహియాన్ ఆదిగాగల బౌద్ధయాత్రికుల పర్యటనమునాటికే శిథిలములయినట్లు వర్ణింపబడిన ఆలయములు నేటి కెట్టిస్థితియం దుండగలవో, వర్ణించుటకన్న నూహించుటయే సులభము.

అట్లు శిథిలమైయుండి గుర్తించుట కలవికాక యుండినందున ప్రస్తుత‘కాశ్యా’యనుగ్రామమే పూర్వకుశీనగరక్షేత్రమని నిర్ణయించుటకు బలవత్కారణములు లేక సాధ్యపడకుండెను. బౌద్ధక్షేత్రములగు శ్రావస్తి, సార్నాదు లేక కురంగారామము, రాజగృహము కపిలవస్తు మొదలగునగరముల గుర్తించుట సులభమయినట్లు కాశ్యావిషయమున సులభము కాకుండుటకు కాశ్యాయొక్క పూర్ణశిథిలావస్థయే కారణము. కొందరు కుశీనగరము ప్రస్తుతపు కాశ్యాయనియు, కొందఱు కాశ్యాకు, 80 మైళ్ల ఈశాన్యముననుండు నేపాళదేశములోని తెరాయి గ్రామమనియు చెప్పుచుండిరి. కార్లయిల్‌గారు యేబదివత్సరముల క్రింద కాశ్యా యందలి పురాతనాలయములం ద్రవ్వించుచుండినకాలమున అందు ఒకఆలయమును, అపూర్వదృష్టమగు, నిర్వాణ బుద్ధుని గొప్ప శిలావిగ్రహముతో గూడినదానిని కనుగొనిరి. హివెన్‌ట్సాన్‌గు తన పర్యటనకాలమున కుశీనగరమున నొకఆలయమున ఉత్తర ముఖముగ శయనించియుండు నిర్వాణబుద్ధుని శిలావిగ్రహము 20 అడుగుల నిడివి కలదానిని చూచినట్లు సులభగ్రాహ్యముగ వర్ణించి యుండెను. ప్రస్తుతము కార్లయిల్‌గారు కనుగొనిన శిలావిగ్రహము చీనాయాత్రికుని వర్ణన కనుగుణ్యముగ నున్నది. మఱిచ్చటను ఇట్టి విగ్రహము లేదు. ఈకారణమునను నిర్వాణకాలమున దహనసంచయనాదుల నెరవేర్చిన అనిరుద్ధ, మహాకశ్యపాది బౌద్ధగురువులజ్ఞాపకచిహ్నములుగా నున్న కొన్నిస్తూపములు ఆలయములు కాశ్యాయందే యుండుటవల్లను కాశ్యాయే కుశీనగరమని నిర్ణయించుట కవకాశము కలిగెను. కుశీనగరము ప్రస్తుతపుకాశ్యా, అనిరుద్ధగ్రామము, ఇంకను చుట్టునుండు కొంత ప్రదేశమువరకును వ్యాపించియుండెను. ఇందు ముఖ్యములగు పురాతనాలయములలో పేరెన్నికగన్నయవి. (1) బుద్ధనిర్వాణస్తూపమును, దానిచుట్టియుండు అనేకమఠములును చేరిన మాతాకువార్ కోట లేక మృత రాజపుత్రుని కోటయు, (2) మృతరాజపుత్రుని కోటకు 1600 గజములదూరముననుండు దేవిస్థానము లేక రామాభరస్తూపము; (3) అనిరుద్ధగ్రామము నైయున్నవి.

మృతరాజపుత్రునికోట లేక మాతాకువార్‌కోట

కాశ్యాకు సుమారు అరమైలు దూరమున వాయవ్యమున సాలవనముండెను. వనమునకును నగరమునకును మధ్య అజితావతియను నామాంతరము కల హిరణ్యావతియను నది ప్రవహించుచున్నది. వాయవ్య ఆగ్నేయమూలలుగాను కోట 600 అడుగులు పొడవై, 200 మొదలు 300 అడుగుల వెడల్పు గలిగియున్నది. బుద్ధుడు రాజపుత్రుడు కాన కొన్నిగ్రంథములయందు బుద్ధుడని మాత్రమేకాక రాజపుత్రుడనియు పేర్కొనుట కలదు. ఆరాజపుత్రుడు మరణించిన చోటుకాన, మృతరాజపుత్రుని కోటయని ఈప్రదేశమునకు పేరు. మాతాకువార్ కోట అనేక బౌద్ధాలయముల సముదాయమై యున్నది. (పటము 2 చూడుడు.) ఈసముదాయమున మధ్యభాగమున నొక ఆలయమును దానివెనుక నొకస్తూపమును కలవు. ఆలయము 30 అడుగులు పొడవును, 12 అడుగుల వెడల్పును కలిగియున్నది. దానియందు గొప్ప శిలావిగ్రహము బుద్ధునిది, 20. పొడవు కలది, గందపు మ్రాకువర్ణము వంటిది యున్నది. బుద్ధుడు మరణకాలమున శయనించిన రీతినే శిలావిగ్రహమును శిరస్సు ఉత్తరముగాను, కుడిచేతిని తలగడగాను పశ్చిమ ముఖమున శయనించినట్లు అమర్చియున్నారు. (పటము 3 చూడుడు.) విగ్రహము క్రింద నొక సింహాసనము 24′ × 5½′ పరిమాణము కలది యున్నది. సింహాసనమునకు నాలుగుమూలలయందును స్తంభములుచెక్కియున్నారు. యీపీఠముయొక్క పశ్చిమముఖమున అనగా బుద్ధుని ముఖముండు వైపుననే మూడువిగ్రహములు కలవు. ఇందొకరు బుద్ధుని భార్య యశోధరాదేవియు, ఒకరు కుమారుడగు రాహులుడునుగా నుండనోపును. వీరిద్దరిమధ్యనుండు విగ్రహము, బుద్ధుడు అంత్యకాలమున శిష్యుడుగా స్వీకరించిన సుభద్రునిదిగా నుండవచ్చును. ఆలయకుడ్యము 10″ మందము కలవైయున్నవి. శిలావిగ్రహముండు గర్భగృహమునకు ముందు మఱియొకగది యున్నది. విగ్రహముండు పీఠముపై విహారాధిపతియగు హరిబలుడనువాడు యీబుద్ధవిగ్రహమును ఆలయమునకు సమర్పించినట్లును, శిల్పికారుడు మధురాపురవాసియగు దినుడనువాడయినట్లును ఒకశాసనము కలదు. ఆలయాంతర్భాగమున కొంతదారువు దగ్ధమయినది కనిపించెను. ఇదికాక మనుష్యశల్యములు గూడ దొరకినవి. ఇందువలన సార్నాదునందువలెనే కుశీనగరమునందు గూడ బౌద్ధులు బౌద్ధద్వేషుల దౌర్జన్యములకులోనై నశించినట్లు తోచుచున్నది.

నిర్వాణస్తూపము

(పటములు, 3, ౪, ౫, ౧౦, ౧౧ చూడుడు)

పైన పేర్కొనిన నిర్వాణాలయము వెనుక నొకశిథిలమయిన స్తూపమున్నది. శిథిలమయి మిగిలియుండు భాగములందు పీఠము 25′ ఉన్నతియు, 56′ చుట్టు కొలతయు, స్తూపము 20′ ఉన్నతియు కలిగియున్నది. స్తూపముయొక్క నిజరూపము ౧౦వ పటమున

గల రీతిగానుండవచ్చును. స్తూపమును త్రవ్వగా తద్గర్భమున మరియొక చిన్నచైత్యాలయము కనుపడెను. (పటములు ౪, ౫, చూడుడు) ఇందు బుద్ధుని విగ్రహమును, ఒకతామ్రపాత్ర (పటము ౮ లో 1,2,3 చూడుడు.) యు, తామ్రశాసనమును, ఇతర శిల్యాదిపదార్థములును దొరకినవి. శాసనమునందు పూర్వము పేర్కొన్న హరిబలుడే స్తూపమును కట్టించెనని వ్రాసియున్నది. హరిబలుడు అనేకప్రదేశములయం దిట్టి ధర్మకార్యములజేసినట్లు శాసనములు కలవు.

నిర్వాణ స్తూపమునకు దక్షిణముననుండు స్తూపసముదాయము (పటము ౬ చూడుడు)

నిర్వాణాలయమునుజుట్టి అనేకస్తూపములును, ఆలయములును, మఠములును కలవు. పరివారబలమునుబట్టి రాజుయొక్క ప్రాముఖ్యమును గమనింపగలుగునట్లు పరివేష్టించియుండు ఆలయాదుల సంఖ్యనుబట్టి మధ్యనుండునిర్వాణాలయస్తూపముల ప్రాముఖ్యము తేటపడగలదు. ఇట్లు నిర్వాణాలయమునకు దక్షిణమున సుమారు ఇరువది ఆరు స్తూపములు వివిధపరిమాణములు కలవి యున్నవి. ఇందు అనేకములు పాదములుమాత్రము మిగిలియున్నవి. కొన్నింటికిమాత్రము నేలమట్టముపైన కొంత కుడ్యభాగములు మిగిలియున్నవి. ఇందు ముఖ్యమగునవి పటము ౬ లో 28, 9, 12 సంఖ్యలు 28 ఒక దీర్ఘచతురాకారముగల ఆలయము. దీనియందు ఇటుకలు 15" × 8½" × 2" పరిమాణముకలవి. కుడ్యముల మందము 4'-8". దీనియందు ఒకచోట 8'-10" వెడల్పుగల జాలమార్గము (Window) యొక్కచిహ్నమున్నందున ఈప్రాకారముపై, కప్పుండినట్లు తోచుచున్నది. దీనినుండి ప్రధానాలయమునకుపోవుటకు పశ్చిమముఖమున 5'-2" వెడల్పు ద్వారమున్నది.

సంఖ్య 9 స్తూపము పీఠమున 15' చదరము కలిగియున్నది. ఇందు అందముగా చెక్కిన ఇటుకలు విశేషము కానవచ్చుచున్నవి. పీఠముపై నాలుగువైపుల స్తంభాకారములు చెక్కబడియున్నవి. సంఖ్య 12. వర్తులాకారస్తూపము. దీనియందుకూడ అందమగు ఇటుకలు కానవచ్చినవి. చుట్టును ఎనిమిది స్తంభాకృతులు పీఠముపై కలవు.

మఠము 4 (పటము ౨)

ఈమఠమున భూమ్యుపరి విశేషభాగము రైతులచే పొలములుగా లోగొనబడియున్నది. ఇది 150' × 150' వైశాల్యము కలిగి బహిఃకుడ్యములు 8½' మందమును అంతఃకుడ్యములు 5" మందమును అయియున్నవి. ఇంత బలిష్ఠములగు కుడ్యములున్నందున నిది అనేక అంతస్తులు కలిగియుండెనని తోచుచున్నది. ప్రస్తుతము శేషించియుండుభాగమున పెక్కుగదులు నాలుగు వైపులను ప్రక్కకు ఏడువంతున బారులు దీరియున్నవి. తూర్పునను, దక్షిణమునను గదులవరుసలకుముందు వసారాలుగలవు. మఠమున మధ్యావరణము మిక్కిలి విశాలమై 87' × 87' వైశాల్యము కలిగియున్నది. మఠముయొక్క ద్వారము నిర్వాణాలయము వైపునకలదు. ద్వారమువెడల్పు సుమారు 25'. ద్వారమున కిరుపార్శ్వములయందును. రెండు గొప్ప గోపురములు 15' వెడల్పును 18' పొడవునుకలిగి గొప్ప కోటద్వారమువలె గన్పట్టుచున్నది. మఠమున క్రిందనుండుగదులు కొన్ని ఒంటిరాతిగోడలతో మూయబడియుండినందున మఠము కొంతకాల ముచ్ఛ్రదశయందుండి, క్రమముగా క్షీణించి, తర్వాత కొంతకాలమునకు మరల కొలదిమంది బౌద్ధులే వసించుచుండినందునను వారును పైయంతస్తులయం దుండుటవల్ల క్రిందిపునాదికి బలముగా నుండుటకై ఈగదు లిట్లు మూయబడి యుండునని తోచుచున్నది. ఇంచుమించు అన్నిగదులలోను మఠగురువులు పూజించువిగ్రహ ముండుటకు గూండ్లు కలవు. మధ్యావరణమున రెండుకూపము లున్నవి. ఆవరణమున ఉత్తరముననుండు కూపముయొక్కవ్యాసము 5'-8"; దక్షిణముననుండు కూపవ్యాసము 8'-6".

మఠము 5, 6, 7, 8 (పటము ౨)

4. మఠమునకు దక్షిణమున నొకబ్రాహ్మణుని నివేశనముండెను దానిచుట్టి యాబ్రాహ్మణు డొకయారామము వేసికొనియుండెను. బ్రాహ్మణుకి నష్టపరిహారము (Compensation) నిచ్చి యతని గృహమును ఆరామమును త్రవ్వించి చూడగా నాప్రదేశమున కొన్ని మఠము లుండుట తెలిసెను. ఇందు మఠమును ఆనుకొని దక్షిణము 5, 6 మఠములును, వాటి కింకను దక్షిణమున 7, 8 మఠములును ఉన్నవి. 5, 6 మఠము లొక్కొక్కదానియందును మధ్య ఆవరణమును, దానిని చుట్టి గదులును కలవు. 5, 6 మఠముల ప్రధానద్వారము నిర్వాణాలయమున కెదుటనే యున్నది. నిర్వాణ స్తూపముయొక్కయు నిర్వాణాలయముయొక్కయు మధ్యరేఖపై నీ రెండుమఠములుగూడ నున్నందున నివి ఆయాలయస్తూపములకు సమకాలీనములయి యుండవలెను. తక్కినవి యొకటివెనుక నొకటి తర్వాత యేర్పడి యుండవచ్చును. మఠము 5 నందు అయిదుగదులును, మఠము 6 నందు పండ్రెండుగదులును కలవు.

మఠము 6 నందు ఆగ్నేయ మూలయందు 9, 10 గదులమధ్య మఠము 7 నకు పోవుటకు మార్గమున్నది. మఠము 6 నందు మధ్యావరణమునుచుట్టి నలుప్రక్కలను గదులు కలవు. మఠము 5 నందు అట్లుకాక ఉత్తర పశ్చిమములయందుమాత్రము గదు లున్నవి. మఠము 5 నందు మధ్యనొక చతురమగు నీటితొట్టి యున్నది. దీనికి నీరు మఠము 6నుండి 6, 7 గదులమధ్యగా పోవు జలదారిగుండా పోవును. తొట్టినుండి వెలుపలపోవలసిననీరు వాయవ్యమూలగా 2, 3 గదులమధ్యనుండు మార్గముగుండా పోవును. కట్టడము 7 నకు చుట్టునుండుమఠములు 5, 6, 8 నుండి మార్గములున్నవి. శాల 7 నందు వంటసంబంధమగు సామగ్రులు దొరకినందున నిది మహానసగృహమై యుండవచ్చును.

మఠము 8, యందు విశాలమగు మధ్యావరణమును దానిజుట్టి, నలుప్రక్కలను ప్రక్క కైదువంతున ఇరువదిగదులును కలవు. ఇందు నాలుగుమూలలయందు నుండుగదులుమాత్రము పెద్దవి. మఠముయొక్క పరిమితి 110′ × 110′ (పటము ౧౦ చూడుడు.)

మఠము 9 (పటము ౧౧)

నిర్వాణాలయమును దానిచుట్టియుండు ఇతరాలయస్తూపసముదాయమునందు చేరక మఠము 9 నిర్వాణాలయమునకు ఈశాన్యమున నున్నది. మఠములో నలువైపులను గదులున్నవి. తూర్పుననుండు సింహద్వారమున కిరుప్రక్కలయందును ముందునకు వ్యాపించియుండు గదులు కలవు. మఠమున ప్రవేశించగనే యొకకూటము (నడవ) ఉన్నది. మధ్యావరణమువైపున కూటమునకు ద్వారములేదు. కాని ఇచ్చట దారువులోచేసిన విభాగిక యుండినట్లు కానవచ్చును. మధ్యావరణమున మరియొకగది 30′ × 30′ పరిమితి కలది యున్నది. దీనియందు ఉత్తరమున ద్వారముకలదు. తక్కిన మూడుప్రక్కలయందును రెండేసి కిటికీలున్నవి. ఈగదిలోపల నొకయరుగు 12′ × 12′ విశాలమయినది యున్నది. మఠము 9 యందు పశ్చిమమున నిర్వాణస్తూపమునకు వచ్చుటకు ద్వారమున్నది.

అనిరుద్ధగ్రామము (పటము ౧౩)

అనిరుద్ధగ్రామము మాతాకువార్‌కోటకు అనగా నిర్వాణాలయమునకు 2500′ ఆగ్నేయమున నున్నది. ఇంతవరకును వర్ణించిన ఆలయసముదాయములు కుశీనగరమున నున్నవనుటలో కుశీనగరావరణమున నున్నవని కాదు. బుద్ధుడు నిర్వాణమొందినది కుశీనగర బహిర్భాగమున ఉపవర్తనమను సాలవనమునందు కాన నచ్చట పైత్యాలయాదులు ప్రబలియున్నవి. ఇక కుశీనగరముయొక్క ప్రాకారము అనిరుద్ధగ్రామ మందుచోట నుండెను. ఇచ్చట కొన్ని స్తూపములు కలవు. బుద్ధుని మాతులుడగు అమృతోదనునిపుత్రుడు,అనిరుద్ధుడు—బుద్ధునికి ప్రియశిష్యుడు—బుద్ధుని దహనాదికముల జేయించెను. ఇతనిపేరనే యీగ్రామమునగల స్తూపాదులు ప్రబలియుండవలెను. ఇచ్చటనే మల్లియ రాజపుత్రులయంతఃపుర ముండెనని తోచుచున్నది.

(దేవీస్థానము) రామాభారస్తూపము (పటము ౧౨)

బుద్ధుని నిర్వాణానంతరము ఆయనకళేబరమును ఉపవర్తనము నుండి నగరమునకు గొంపోయి దహనము కావించిరి. ఈప్రదేశమున నొకస్తూపమును కట్టి దానియందు మల్లియరాజపుత్రులభాగమునకు వచ్చిన శల్యముల నుంచిరి. ఈస్తూపమే రామాభారస్తూపము. దీనికి మకుట బంధనప్రదేశ మనికూడపేరు. ఈస్తూపముననుండిన శల్యములను అజాతశత్రుడు త్రవ్వించి కొనిపోయెనని ప్రతీతి కలదు. స్తూపము వర్తులాకారము కలది. పీఠముయొక్క వ్యాసము 155′. స్తూపముయొక్క వ్యాసము 112′. దీని నానుకొని యొకశాలకలదు. ఈశాల 40′–6″ × 27′–6″ విశాలమై, 56′–9″ × 44′–0″. పరిమితిగల అరుగులపై నున్నది. స్తూపమును త్రవ్వి పరీక్షించునపుడు 2½′ పొడవు, 7½″ వెడల్పు 5″ మందముగల ఇటుకలు చిత్రపుపనిచేసినవి దొరకినవి. ఒక్కొక ఇటుకకును చిన్నరంధ్రము లున్నవి. ఇటుకలను కాల్చునపుడు జ్వాలలు చక్కగా ఇటుకలకన్నిటికిని తగులుటకై యీరంధ్రము లుంచబడియున్నవి. ఈయిటుకలను కొన్నిటిని చేర్చియుంచినయెడల వాటిపై నుండు చిత్రభాగములన్నియుగూడ నేదోయొక అలంకారరూపముగా నేర్పడును. (పటము ౧౪)

* ప్రేమలత

సందెనును దేటచీకటి జాలువారె, వెస దివాంధము పుల్గుల న్వేటలాడె
బండిగూబ భయానకధ్వనులు సల్పె, నడవి ఝిల్లీరవంబులు గడలు నిండె
గీ. అంబరాంతరసీమఁ దారాళిపగిదిఁ, దిమిరతతిలోన ఖద్యోతసమితి వెలుఁగ
ఘనమహీజావృతంబగు గట్టు నెక్కి, ప్రేమలత యిట్లు తలపోసె విన్నుఁ జూచి
చ. దురమున కేగకన్ బ్రియుడు తొల్లి నను౦ గనవచ్చి నిల్వ నా
సరసఁ బ్రియాకరగ్రహణ సౌఖ్యరసాప్తి కిదాన వేళ యో
పిరికి! రణాంగణంబునకు వేగఁ జనందగుఁగాని యంచు, సం
గరమున కంపితిన్, జయముఁగాంచి నను౦గన నెప్డు వచ్చునో!

ధుంధుభిసం. ఉగాదిసంచికను 193 పేజీనున్న "ప్రేమలతాకథ" శేషోత్తరభాగము.

చ. జయ మెవ రొందిరో తెలియఁజాలను నేఁ డొకవార్తయైన లే
దయయొ! తురుష్కవీరులు రయంబున నీతిమిరంబువోలె మా
పయి నిఁక నేనిమేషమున వ్రాలుదురో కద! యెంతవచ్చె? నాం
ధ్రయశము మాసె నేమొ, సమరం బగుచున్నదొ యింక తీవ్రమై.

చ. మగపురు గన్నవాఁ డొకఁడు మానక యేగె దురం బొనర్పఁగా
మగువలు మాత్రమే పురరమామణిఁ గాచుకయున్నవార లే
పగిది నెసంగునో కదనపర్యవసానము, సానుకూలమై
తగునెడ మేలు, కానియెడ దారుణమా పెనుముప్పు తప్పునే!

చ. సహగమనంబె దిక్కగు నిజంబుగ నట్టిపరిస్థితుల్ సమా
-వహమగువేళ నాంధ్రజలజాయతనేత్రల కెల్ల రాజ్యమం
దహితులబారిఁ జిక్కు టదియెంతయుఁగల్ల- ప్రశాంతి నొందుమా
తహతహమాని డెందమ! రుతంబెదయో వినునట్టులయ్యెడున్!

మ. అదిగో! శృంగనినాదమయ్యె వరవీరాంధ్రాళి రానోపు, నా
మది శాంతించెడు, నంధకారమున “సేమంబయ్యె” సన్నాట స
మ్ముదమై త్రోఁచెడుఁ గాంచనాతుమురలన్ బూతాత్మ్మ లోహో!,జయం
బాదవెన్ గానియెడన్ దదుత్సవము లేకుండుంగదా త్రోవలో!

శా. రండో! యాంధ్రవరేణ్యులార! వరశూర శ్రేష్ఠులారా! జయా
ఖండప్రాభవులార! స్వాగత మిదే కాంతాళిపక్షంబునన్
జండోద్భండన ముద్ధతిన్ గెలిచి యుత్సాహంబుమై మీరు మా
యండన్ జేరఁగవచ్చువా రనుచు నూహం జేతు నే నియ్యెడన్”

గీ. అని మహోత్సాహమును బొందు నంతలోనఁ, గటికచీకఁటి బోలెడు గడ్డ మమర
మీసముల్ బెనవెట్టి పెఁకరోస మొప్ప, వచ్చి యొకరౌతు బాలికపజ్జ నిలిచి.

“శా. హైరో! కాఫరుకన్నియా! యిచట గోటన్ గాచుచున్నావొ? మీ
వీరుల్ చచ్చిరి పోరులో విజయ మబ్బెన్ మాకు- మాసైన్య మీ
దారిన్ వచ్చెడు నల్లదే! యరయుమా! తత్సైన్యనాథుండ నే
నో రామామణి! చూడుమీ కవచ, మీయుగ్రాసి, నీబల్లెమున్.

మ. అరిసైన్యం బరుదెంచు కారణము నూహం జేయలేవేమొ, మీ
పురమున్ ముట్టడిఁగొంటకున్ ధనముఁ గొంపోవచ్చుచున్నా మిదే!
తరుణీసంచయ మానభంగమును వింతన్ జేతు మిండ్లన్నియున్
వరవహ్నిన్ దగఁ గాల్చి కూల్చెదము- కాంతా! యింక నెన్నోయగున్!

మ. అరికిన్ లొంగినవారి కెల్లరకు నూత్నాగారము ల్గట్టి పెన్
సిరిఁ జేకూర్చి తదన్యులౌ జనుల భస్మీభూతులం జేతు, మీ
వెఱుఁగన్ జెప్పితి, భీతినొందకుము ని న్నెల్లేనిఁ గాపాడి నా
తరుణీరత్నముఁ గాఁగఁ జేకొనెద సౌధాంతస్థఁగాఁ జేసెదన్,”

మ. అను నాకర్ణకఠోరవాక్యములఁ దానాలించి "మ్లేచ్ఛాధమా!
విను మాంధ్రాంగన నేను; నీనుడికి నేభీతిల్ల; నుష్ణోదకం
బున కిం డ్లెందునుఁ గాలునే? యరియనన్ భూతంబుగా నెంచి తా.
జన దాంధ్రాంగన- యాంధ్ర కాంతయన వజ్రంబంచు నూహించుమా!

క. ధనమును దృణముగ నెంచుచు, ఘనసౌధముఁ బూరిగుడిసెగా నెంచుచు నాం
ధ్రనవలమానంబునకై, తనప్రాణము ధారవోయుఁ దథ్యము వినుమా!

చ. ప్రజలను గెల్వఁజాలినను వారలయాత్మల గెల్వఁజాల, వీ
నిజము నెఱుంగఁజేసెదను నిన్నిటఁ జాపియు నేనుఁ జచ్చియున్
విజయము నొంది యాల్గెదను, వీగియు నీల్గెదఁ గాని యాంధ్రవా
రిజనయనల్ పరాభవపరీత లొకప్పుడుఁ గా రెఱుంగుమా!

చ. అనిమొన నాంధ్రవీరనిచయం బెపుడోడెనో, యప్పుడేగ మా
ధనమును, భూములున్, గృహవితానముఁ బ్రాణము లెల్లనింక, నూ
తనముగఁ బోవు నన్నుడి దబ్బర- యాంధ్రులు శాంతిపుత్రులై
యని కిలదత్తులౌట సమరావని నోడుట సర్వ మోడుటే!

మ. కరవాలంబు నెఱుంగనో- కవచ మీకన్నుంగవన్ గాంచనో?
యరులన్ జూడనో మున్ను? నూతనముగా నవ్వాని నామాళిచే
గురిగా నన్బెదరింప నెంచకుము; జంకుం గొంకు నీకేల? నీ
కరవాలంబును బూని నగ్గదిసి వీఁకన్ బోరు మోయోధుఁడా!

మ. కరవాలంబును, బల్లెమున్, గవచమున్; ఖండించు స్త్రీశీల శ
క్తి రహిన్ గల్గుదుఁగాని నిన్నిపుడు హేతిన్ జంపుటే యుక్తమా
నోరపాఁ జూడు కృపాణరాజ మిదె నాయొడ్డాణమై; నిల్వుమా
దురితాత్మా! నినుఁ జంపి చచ్చెదను నీతో జల్ప మింకేలకో!"

చ. అని దరిఁజేరుఁ బ్రేమలత నారసి రాతు "సఖ! త్వదీయశ
క్తినిఁ బరవేషమూని పరికింపఁగ వచ్చితి- రాయచూరు కో
టను వశపర్చుకొంటిమి దిటంబుగ నాదుగళాన నాఁడు వై
చిన లతఁ జూడు మంచు విడిచెన్ దనవేసము బాల మెచ్చఁగన్."

గీ. కలువకన్నెను దనకరములను లేపి, వెసఁ జకోరాక్షులకు మంచివిందుఁ జేసి
లలినిఁ బున్నాగమున్ జుట్టు లతకు నాపి, తోయదంబును విడి రాజు దోఁచె నంత!

మ. హారిహేషాకరిఘీంకృతాంధ్రరథ చక్రారావశంఖోదిత
స్వరశృంగస్వనదుందుభిధ్వనులతో శస్త్రాంధ్రసైన్యంబు న
త్వర మచ్చోటును జేరి యాంధ్రవిజయధ్వానంబులన్ సల్పె న
త్తరి భూభృత్తిలకంబు లెంతయుఁ బ్రతిధ్వానంబులన్ సల్పఁగన్.

నిజామురాష్ట్రము-చరిత్ర పరిశోధనము

శ్రీ శేషాద్రి రమణకవులు (శతావధానులు)

పద్మనాయక మహాయుగము

గతసంవత్సరపు సంచికలోఁ గాకతీయులకాలమున జరిగిన ఆంధ్ర సేవను గూర్చి కొంతవరకుఁ జర్చించి నిజామురాష్ట్రాంధ్ర వాఙ్మయ చరిత్రమునఁ గాకతీయరాజన్యులకుఁ గల యుత్తమస్థానమును సూచించియుంటిమి. ఇపుడు దానికావలియుగ మగు పద్మనాయకమహాయుగమునాఁటి ఆంధ్రవాఙ్మయ పరిస్థితులఁ దెలిసికొందము.

ప్రతాపరుద్ర దేవుఁడు ఢిల్లీనగరమునకుఁ గ్రీస్తుశకము ౧౩౨౧ ప్రాంతమునఁ గొనిపోఁబడినదిమొదలు ఆంధ్రరాజ్యము విచ్ఛిన్నమయ్యెను. రాజసోదరుఁడగు అన్నమదేవుఁడు పరసీమలకుఁ దల దాచుకొన నెలవులేక వలసపోయెను. చిరకాల భోగ్యమగు ప్రదేశములను వదలి సామ్రాజ్యోద్యోగులు నూతనరాజ్యస్థాపన వాంఛతో దూరదేశముల కేగిరి. అటులేగి ఆంధ్రసామ్రాజ్య పునర్నిర్మాణమునకు దారితీసినవారిలో కాకతీయసామ్రాజ్యసుగంధభాండాగారాధ్యక్షులగు హరిహరరాయలు బుక్కరాయలు ప్రథమగణ్యులు. కాకతీయ సామ్రాజ్యమున నిజమగు సేనానాయకులు రేచెర్లగోత్రీయులగు వెలమవీరులు. అవిచ్ఛిన్నముగాఁ గాకతీయ సామ్రాజ్యము రెండువందల సంవత్సరములు నిలుచుటకుఁ బద్మనాయకుల విక్రమవిహారము, స్వామిభక్తి, తత్పరతకారణము లని చెప్పవచ్చును. కాకతీయ సామ్రాజ్యము విచ్ఛిన్నమైనంతన అంతకుమున్న సేనానాయకులు, రాజప్రతినిధులుగా నున్న వీరాధివీరులందరు, తమ తమతావులలోఁ నున్న బలము లుపయోగించి నూతనరాజ్యములు స్థాపించిరి. అట్టివానిలోఁ గొండవీడు ప్రాంతములను బరిపాలించిన రెడ్డిరాజ్య మొక్కటి.

ఓరుగల్లురాజ్యము శత్రు హస్తగతమై ప్రతాపరుద్రదేవుడు డిల్లీనగరమునకుఁ గొనిపోవఁబడినప్పుడు రణరంగమున నిలిచి పడిపోవనున్న ఆంధ్రపతాకమును నిలువఁబెట్టి, మాసిపోవనున్న ఆంధ్రతేజమునకు మెఱుగువెట్టి ఆంధ్రజాతీయత, ఆంధ్రవికాసము, ఆంధ్రవ్యక్తిత్వము సుప్రతిష్ఠితము గావించిన వెలమవీరుల నామకీర్తనము ప్రత్యాంధ్రసోదరుని విధి.

ప్రతాపరుద్రదేవచక్రవర్తి బందీకృతుఁడైనంతన మహమ్మదీయరాజ్యమున నిలువ నీడ చిక్కెను. ఆంధ్రుల యాలయములు కొలఁదిగ రూపుమాపఁబడెను. ఆంధ్రులు దిక్కులేనివారై దాస్యకవచము దాల్పనున్న సమయమున నిలువఁబడిన వీరుఁడు రేచర్లసింగమనాయఁడు. ఇతఁడు ధరించిన రాయబంధిమోచకబిరుదమువలనఁ బ్రతాపరుద్రుఁడీయనచేఁ జెఱనుండి విడిపింపఁబడెనని యూహింపనగునుగాని తరువాత నాతఁడు పాలించినట్లు తెలియమిచే రాయబంధివిమోచకబిరుదమునుగూర్చి మనము దూరము చర్చింపవీలులేదు.

రేచర్లసింగమనాయఁడు

ప్రతాపరుద్రచక్రవర్తి సేనానాయకులలో నొకఁడగు ఎఱ్ఱదాచానాయకుని కుమారుఁడే ప్రకృతసింగమనాయఁడు. సింగమనాయఁడు జనకుని యంత్యకాలమునఁ గాకతీయ సామ్రాజ్యమున సేనానిగానుండి తద్రాజ్యపతనానంతరము రాచకొండ, దేవరకొండ, ఓరుగల్లు, భువనగిరి లోనగు దుర్గములను సాధించి శ్రీశైలము ఓరుగల్లునకు మధ్యగల దేశమునంతయుఁ గృష్ణయే సరిహద్దుఁజేసికొని పాలించుచుండెను. ఈ సింగమ నాయనిపరాక్రమమునకు వెఱచి రాజులందఱు నంకితులైరి. సింగమనాయకుఁడు జల్లిపల్లికోట ముట్టడించుట కేగఁగా సంధిగోరువానివలె నటించి దమ్మశి బ్రహ్మాజియను వంచకుఁడు సింగమనాయనిఁ గత్తితోఁ బొడిచి పాఱిపోయెను. సింగమనాయఁడు తనకుమారులగు అనపోతనాయకునకు, మాదానాయకునకు ఈసంగతి నివేదించి తన్నుఁగపటోపాయముచేఁ జంపించిన ఇనుగుర్తి రాజుల నెత్తురుతోఁ దర్పణాదుల నొసంగిన గాని యాత్మశాంతి కలుగదని తెలిపి మరణించెను. కుమారులు పితృమరణానంతరము వీరవ్రతదీక్షాధురంధరులైరి. రేచెర్ల సింగమనాయఁడు ఏలేశ్వరమునఁ బెక్కుబ్రహ్మప్రతిష్ఠాపనములు, ధర్మములు, గావించెను. ఈవీరాధివీరుని గూర్చి యాంధ్రకవు లిట్లు కీర్తించిరి.

"ఉ. లాలితశౌర్యశక్తి నవలక్ష తెలుంగు దళంబు నాజిలోఁ
దోలినపాండ్య భూవిభునితోడి పెనంకువ గోర్చి సన్నుతిన్
వ్రాలి ప్రతాపరుద్ర ఘథ సెన్నికకెక్కిన యెఱ్ఱదాచభూ
పాలకుతుండు సింగని కభంగుని కేబిరుదైన జెల్లదే."

అనపోతనాయకుఁడు, మాదానాయకుఁడు తనతండ్రిని జంపిన రాచవారినెత్తుటితోఁ దర్పణాదులు నిర్వర్తించిన వీరాథ్ధీరుఁడగు అనపోతానాయకుని ప్రతిభ సామాన్యమైనది గాదు. ఇతఁడు పసివాఁడగు మాదానాయకుఁడను సోదరునితోడ్పాటుతో జల్లిపల్లి, ఇనుగుర్తికోటలు ముట్టడించి రాచవారినందఱను వధించి వారిరక్తములోఁ



1. నిర్వాణస్తూపము. 2. నిర్వాణాలయము.

పటము 3



నిర్వాణస్తూపము యొక్క
సెక్షన్.

పటము ౪

దండ్రికి దర్పణాదు లొసంగినట్లు వినవచ్చుకథ చాల బీభత్సమైనది. ఈవిషయమును దెలుపు బిరుదగద్యము సురభివారి వంశచరిత్రమునఁ గలదు. అనపోతనాయకుఁడొందిన యీవిజయము సూచించు నాధారములుగూడఁ గొన్ని కలవు. అయ్యనవోలుశాసనములోని ఇనుగుర్తి గండగోవాళ సోమకుల పరశురామాది బిరుదములును, ఈక్రింది శ్లోకములుగూడ అనపోతనాయని విజయమును సాటుచున్నవి.

శ్లో. సోమకులపరశురామే భుజబలభీమేధిభూమిగోపాలే,
యత్రచజాగ్రతి శాస్తరి జగతాం జాగ్రత్తి నిత్యకళ్యాణమ్.''
—రసార్ణవసుధాకరము.

శ్లో. ముని రజని పరశురామః స్థానే వినియుజ్య వైష్ణవం తేజః,
సోమకులపరశురామే ధరా మవ త్యన్నపోతభూపాలే''
—అయ్యనవోలుశాసనము.

అనపోతనాయకునితో సంగ్రామరంగములందు సోదరుడగు మాధవరాయఁడు సంచరించి విజయములలోఁ దోడ్పాటుగావించినట్లు అయ్యనవోలుశాసనమునందలి "యోమాధవేనగుణినా సహజేన సార్థం జిష్ణుః ప్రశాస్తి వసుధాం సురరాడివ ద్యాం" అను శ్లోకమువలన దెలిసి కొనవచ్చును. ఆంధ్ర దేశమునఁ దిరిగి రాజ్యము నెలకొల్పి ఆంధ్రదేశాధీశ్వరబిరుదమును శాసనములలో వ్రాయించికొని కాకతీయరాజ్యానంతరము ఆంధ్రప్రత్యేక వ్యక్తిత్వమును మఱలనిలువఁబెట్టిన అనపోతనాయకుని జీవితము స్మరణీయము. అనపోతనాయకుఁడు రాచకొండలో రాజ్యముఁ జేసెను. ఈతనిరాజధానియగు రాచకొండ చూడదగిన దుర్గము. ఇయ్యది హైదరాబాదునకుఁ దూర్పుగా 34 మైళ్లదూరమున నున్నది. రాచకొండదుర్గము నాగానాయకునికొండ, రాచకొండయను రెండుశైలములకుఁ జుట్టివచ్చిన గొప్పప్రాకారములో నున్నది. ప్రత్యేకించి రాచకొండపైఁ గట్టఁబడిన నాలుగుకోటలు, నాగానాయనికొండపైఁ గల రాతికోట తిలకింతుమేని అనపోతనాయకునిదుర్గ మెంత శత్రుజనదుర్గమమో తెలిసికొనవచ్చును. మాధవనాయకుఁడు దేవరకొండకు గొప్పదుర్గమును గట్టించి దానికి 360 బురుజులు, 9 ద్వారములు, 32 దొడ్డిద్వారముల నేర్పఱచి మహోన్నతమగు రాజ్యమును బరిపాలించెను. ఈ సోదరులిరువురు ధర్మమూర్తులై ప్రత్యర్థులను ముందున కడుగు పెట్టనీక పశ్చిమాంధ్రదేశము, నేకధాటిగఁబాలించిరి. కాని పలుమాఱు కొండవీటిరెడ్లకు నీ వీరసోదరులకు సంగరములు కృష్ణాతీరమున జరిగినట్లును, ఉభయులు నష్టపడినట్లును జరిత్రగ్రంథములవలనఁ దెలియుచున్నది. అనపోతనాయకున కవసానకాలమున నించుక పలుకుబడి తగ్గుటయు, మహమ్మదీయులు విజృంభించి గోలకొండలోనగు దుర్గములు గైకొనుటయు, అనపోతనాయకుఁడు తిరుగలాగుకొన యత్నించుటయు జరిగినది. కాని మొక్కవోని పరాక్రమములో అనపోతనాయకుఁడు విజయముల నందుచువచ్చెను. క్రీ. శ. 1844-1880 అనపోతనాయకునిరాజ్యకాలమని యాతని శాసనములవలనఁ దెలియుచున్నది.

అనపోతనాయకుఁడు, మాదానాయకుఁడు వీరవిహారములు, సంగ్రామములు, నూతనరాజ్యస్థాపనము, విరోధిసంహారము లోనగు దుర్భరభారములతో నవస్థపడుచుంటచేఁ బ్రతాపరుద్రునియంత్యము మొదలు అనపోతభూపతి రాజ్యాంతమువఱకుఁ బద్మనాయక మహాయుగమున నొక ప్రకరణమున సారస్వతకృషి జరుగలేదని తోఁచుచున్నది. పరరాజులదాడులు, అంతఃకలహములు, సామంతుల తిరుగబాటులతోఁ దన్మయులగుటచే నీరాజసోదరులు సారస్వత విషయమున శ్రద్ధఁ దీసికొనకున్నను వారిభవిష్యత్సంతానము భాషాసేవ సహస్రభంగులఁ గావించుటకుఁదగిన స్థిరవసతులు గూర్చుటలో మిగులఁ గృషిచేసిరిగాన మన మీరాజసోదరులఁ బ్రశంసించుట ధర్మముకాకపోదు. అనపోతానాయని సంపూర్ణశాసనమొకటి అయ్యనవోలు మైలారుగుడిలోఁ గలదుగాని యాశిల ఛిన్నభిన్నముగఁ బగిలిపోవుటచే నందలియంశములు పెక్కులు తెలియరాకున్నవి. మేము స్వయముగాఁ దీసినప్రతియు జటప్రోలుసంస్థానమువారు దీయించిన ఛాయాపటము సహాయముతో నీశాసనమునందలి చరిత్రాధారములఁ బరిశోధింపఁగలిగితిమి. అనపోతనాయకుఁడు, మాదానాయఁడు గొప్పదాతలు. పెక్కులాలయములు గట్టించి తటాకములు ప్రతిష్ఠించి కీర్తిగాంచిరి. మేము వెలమవీరుల సారస్వత జీవితమును వ్రాయ సమకట్టుటచే, వీరజీవిత మంతగాఁ బ్రశంసింపమైతిమి.

ప్రకృతము వ్రాయఁబోవునది సింగమనాయకునిగూర్చి. ఈ మహనీయునిచరిత్రముపట్ల చరిత్రకారులు భిన్నాభిప్రాయులై యున్నారు. ఈసింగమనాయని వెలుగోటివారివంశచరిత్రము ఏడవ తరమువారని చెప్పుచున్నది. శృంగారశ్రీనాథమునఁ బ్రభాకరశాస్త్రిగారు ఇచ్చిన వంశవృక్షముప్రకారము దాచానాయకునకు నాలుగవ తరమువాఁడు. ఇతఁడే సర్వజ్ఞబిరుదశోభితుఁడు. సంస్కృతమునందసాధారణ పండితుఁ డని పేరొంది శ్రీనాథునకుఁ బోతరాజునకు సమకాలికుఁడై సారస్వతసేవ గావించిన ధన్యుఁడు. రసార్ణవ సుధాకరమను నుత్తమాలంకార గ్రంథమును రచించిన యీతనికే సర్వజ్ఞ బిరుదము గలదు. సర్వజ్ఞ సింగభూపతి యాస్థానమునందున్న బొమ్మకంటి యప్పలాచార్యుఁడను పండితుఁడు అమరకోశమునకు వ్యాఖ్యానము వ్రాయుచు

శ్లో. కుమారసింగభూపేన లక్ష్యలక్షణ వేదినా,
శోధిత శ్చే దయం గ్రంథః కింశోధ్య శ్శోధనాంతరైః
శ్లో. కుమారసింగభూపేన యఃకదాపి నశోధితః,
సగ్రంథః శోధితో ప్యన్యైః కిం బుధై ర్వ్యవహీయతే॥

అని చెప్పియున్నాఁడు. దీనిచే సింగభూపాలుఁడు లక్ష్యలక్షణవేది యనియు, నతఁడు శోధించిన గ్రంథము నితరులు శోధింపఁ

బనిలేదనియు, సింగభూపతిచేఁ బరిశోధితముగాని గ్రంథము విమర్శనీయమనియు నిందుఁగల భావములవలన ఏడవతరము సింగభూపాలుఁడు సమస్తకలాపారంగతుఁడు, విద్వన్మౌళి, సర్వజ్ఞ బిరుదశోభితుఁడనుట కెట్టిసంశయ ముండఁజాలదు. ఈసర్వజ్ఞసింగభూపతి విద్యావినోదములతోఁ గాలయాపనము గావించుచు రాచకొండ దుర్గమున మిగుల సౌఖ్యముగాఁ గాలము గడిపెను. ఈతనితండ్రి అనపోతానాయకుఁడు రాజ్యము నిష్కంటకము గావించి చనుటచే సారస్వతజీవనమును జేయుటకు సింగభూపాలునకు మంచియవకాశము చిక్కినదిగాని యీయవకాశమును జూచుకొని మహమ్మదీయులు రాజ్యములోని ముఖ్యభాగములు – గోలకొండదుర్గము, ఓరుగల్లు ప్రాంతములు – తిరిగి వశముచేసికొనినట్లును, అనపోతనాయకునికాలమున భిన్నమైన మహమ్మదీయరాజ్యము సింగభూపతికాలమునఁ బునఃప్రతిష్ఠిత మెనట్లును దెలిసికొనవచ్చును. ఈకాలముననే మెదకుదుర్గము మహమ్మదీయ హస్తగతమగుటయు, వెలమవీరులకు శత్రువగు రెడ్డివీరుఁడైన కాచారెడ్డి కర్ణాటదేశమునుండి మెదకుదుర్గమును బాలించుటకు వచ్చినట్లు తెలియుచున్నది.

సర్వజ్ఞసింగభూపతికాలమున మెదకుమండలమునందలి కొలిచలమ వాస్తవ్యులు, దేవ్యుపాసనాపరులు, విద్వత్సోదరులును కామకాయన గోత్రులు నగు పెద్దిభట్టు, మల్లినాథసూరి గౌరవములఁబడసి రాచకొండకు వచ్చుచుఁ బోవుచున్నట్లు నారాయణపండితుని చంపూరామాయణవ్యాఖ్యలోని “సర్వజ్ఞే నాభివర్ణితః” అను శ్లోకభాగము తార్కాణయగుచున్నది. మల్లినాథుఁడు, శ్రీనాథకవి, బమ్మెరపోతరాజు, మదనవిలాసాది భాణములు, విష్ణుపురాణమును వ్రాసిన నాగనాథుఁడు, చమత్కారచంద్రిక వ్రాసిన విశ్వేశ్వరకవి, నవనాథచరిత్రము హరిశ్చంద్రద్విపద వ్రాసిన గౌరనమహాకవి, వినుకొండ వల్లభరాయఁడు, మనకుఁ దెలిసినంతలో సర్వజ్ఞసింగభూపాలుని సమకాలపండితకవులు. గౌరన సర్వజ్ఞసింగభూపాలుని కాలమువాఁ డనుటకుఁ గావలసినంత చరిత్రాధారము గలదు. సింగభూపతి పినతండ్రియగు ఆఱవతరపు మాదానాయఁడు ఉమామహేశ్వరశాసనములోని

శ్లో. శ్రీమతో మాధవేంద్రస్య రాజ్యాంగైకధురంధరః,
మంత్రీ పోతననామాసీ త్సర్వశాస్త్రవిశారదః.

శ్లో. యస్యామాత్యశిఖామణేః కవి వరస్తోత్రైకపాత్రీకృతాం
మత్వా వాక్పతి రిద్ధనీతిసుభగాం వాగ్వైఖరీం లజ్జతే;
సోఽయం పెద్దనమంత్రివర్యతనయః శ్రీపోతరాజః.

అనుశ్లోకములవలన సింగభూపతి పినతండ్రియుఁ దేవరకొండ పాలకుఁడునగు ఆఱవతరము మాదానాయకునిచెంత పోతరాజనుమంత్రి యున్నట్లు తెలియును. ఈపోతరాజునకుఁ దమ్మునికుమారుఁడె గౌరనమహాకవి. ఇటు లనుటకు గౌరనకవి గ్రంథములు సాక్ష్యము కాఁగలవు.

శ్లో. అస్తి ప్రశస్తావనిపాలమౌళిరత్నావళీరంజితపాదపీఠః,
రేచర్లవంశార్ణవ పూర్ణచంద్రో మహాబల స్సింగయమాధవేంద్రః.
—లక్షణదీపిక.

ద్విపద. సింగనమాధవ క్షితిపాలమణికి
మంగళమూర్తికి మంత్రియై జగతిఁ
బొగడొందు పెద్దన పోతరాజునకు
తగిన తమ్ముఁడు యశోధనుఁ డెల్లమంత్రి
చెట్టనట్టంగ నోఁచినభాగ్యవతికి
చుట్టాలసురభికి సుందరీమణికి

* * * * * *

...పోచాంబకు గారాబు సుతుఁడ
గౌతమగోత్రుఁడ గౌరనాహ్వయుఁడ.
—హరిశ్చంద్ర ద్విపద.

పైగ్రంథభాగములవలన సర్వజ్ఞసింగభూపతియు గౌరనమంత్రియు సమకాలికులనియుఁ గవి పెద్దతండ్రి పోతరాజు, సింగభూపాలునిపినతండ్రి మాదానాయకుఁడు సమకాలికులని తెలియుచున్నది. వీరేశలింగము పంతులువారీచరిత్రమునంతయు గ్రహించి కాలనిరూపణముచేయుతటి నింక రెండుతరములకావలనున్న యెనిమిదవతరము మాధవరావుశాసనమును దృష్టాంతముదీసికొని కాలనిరూపణమునఁ బ్రమాదమునకు లోనైరి. ఆఱవతరము మాధవనాయకుని శాసనము వెలుగోటివారి వంశచరిత్రమున అనుబంధము 30 యవపుటలోఁ గలదు. అందుశాసనకాలము ‘దంత్యంకార్కశకాబ్దశాలిని’ యనుటచే శా. శ. 1218–న మాధవభూపతియుండెనుగాన ఆవల గౌరన ముప్పదియేండ్లకు, అనఁగా—క్రీ. శ. 1410 ప్రాంతమున సర్వజ్ఞ సింగభూపతికాలము నందుండెననుట పొసఁగియున్నది. ఈసింగభూపతియే రసార్ణవసుధాకరకర్తయని చెప్పుటకు నందలి వంశక్రమముగూడ సరిపోవుచుండఁ బ్రభాకరశాస్త్రిగారీసింగభూపతిపితామహుఁడు రసార్ణవసుధాకరకర్తయని సర్వజ్ఞబిరుద మీతనికి లేదని వ్రాయుటలో సందర్భము గోచరింపకున్నది. ఏడవతరము సింగభూపాలునికాలము ప్రత్యేకించి తెలుపుశాసనములు లేకున్న అతనితండ్రి అనపోతనాయకుని శాసనములు క్రీ. శ. 1380 వఱకును అతనిమనుమఁడు ఎనిమిదవతరము మాధవరావు క్రీ. శ. 1427 లో శాసనము నెలకొల్పుటవలనను, సర్వజ్ఞసింగభూపతి ఏడవతరమువాఁడై క్రీ. శ. 1400 ప్రాంతమున నుండెననియు అందుచేఁ బూర్వోక్తకవులకు సమకాలికుఁడై యుండెనని మావిశ్వాసము. ఇప్పటికి సర్వజ్ఞసింగభూపతికాలము, సమకాలికగ్రంథకర్తలు దెలిసికొంటిమి. సర్వజ్ఞ సింగభూపతి రసార్ణవసుధాకరములో నుదాహరింపఁబడిన కందర్పసంభవము, అభిరామరాఘవము, అనపోతనాయకీయము, పద్మావతీకామదత్తము, శృంగారమంజరి, పయోధిమథనము, వీరానందములోనగు గ్రంథములు, మల్లినాథుఁడు వ్యాఖ్యానములలో నుదాహరిం

చిన రాజపుత్త్రీయము, మతంగము, చాక్షుషము, మృగచర్మీయము, లోనగుగ్రంథములు నిపుడు లభించుట లేదు. ఇదియంతయు సమన్వయించితిమేని సింగభూపతికాలమున వాఙ్మయసేవ యెంతజరిగినది, యెన్ని యుత్తమగ్రంథములు రచింపఁబడినది తెలిసికొనవచ్చును. ఈసింగభూపతికిఁ బలువురుతనయు లుండుటచే నేకీభావముగనున్న సంస్థానము చీలికలగుటయు, ఒక్కొక్కని జయించి మహమ్మదీయులు బలవంతులగుటయుఁ దటస్థించినది.

సింగభూపతి కావలఁ గొలఁదికాలమువఱకు వెలమవీరులు మఱల స్వతంత్ర సమరములలోఁ బాలుగొనుచు నొకప్రక్క మహమ్మదీయుల ధాటికి, కృష్ణాతీరముననుండి వచ్చుకొండవీటి రెడ్ల ధాటికి, మఱికొంత కాలమునకు రాజమహేంద్రవరపు రెడ్లధాటికి నేకముఖముగ నెదుర్కొనవలసి వచ్చుటచే ఒక శతాబ్దమువఱకు సింగమనాయని కావల గావించిన సారస్వతసేవ గానరాదు. క్రమక్రమముగ బలవంతములైన మెదకు, గోలకొండ, భువనగిరి, ఓరుగల్లు, సింగవరము, రాచకొండ దేవరకొండ, క్రొత్తగట్టు, చంద్రగిరి, జల్లేపల్లి లోనగు దుర్గములు శత్రుహస్తగతము లగుటచే నీ రేచెర్ల గోత్రీయు లెల్లరు చెల్లాచెదరై కొందరు విజయనగరరాజులకు సామంతులుగ మఱికొందఱు యవనులకు సామంతులుగా మాఱిపోయిరి. కొన్ని కుటుంబములు వలస పోవలసివచ్చెను. అటులేగిన సంస్థానములే వెంకటగిరి, పిఠాపురము, బొబ్బిలి, మైలవరము లోనగు సంస్థానములై యున్నవి. నిజామురాష్ట్రమునఁ జరిత్రపరిశోధనము సమగ్రముగా జరుగకపోవుటచే వీరావతంసులగు లింగమనాయఁడు, యాచమనాయఁడు లోనగువారల సమగ్రజీవితములు తెలియుట లేదు. కృష్ణదేవరాయలరాజ్యకాలమునాఁటికీ వెలమరాజ్యము భిన్నమయ్యెను. రేచర్ల గోత్రీయులలో నొకశాఖవారు వెలుగోటిలో, మఱియొకశాఖవారు జటప్రోలులోఁ జేరిరి. కృష్ణదేవరాయల పట్టాభిషేకమహోత్సవమునకు సామంతులతోపాటు వెలుగోటి వారును వచ్చిరనుట కీకృష్ణరాయవిజయములోని పద్యభాగము తోడ్పడఁగలదు.

సీ. ధాటీ నిరాఘాటకోటీహతవిరోధి .
కోటులై వెలుగువెల్గోటివారు.

వెలుగోడులో రాజ్యము నెలకొల్పిన రాయప్పయను నిర్వాణరాయఁడుత్తమవర్తనుఁడు. ఈయన మరణమునుగూర్చి కవిమల్లనయను నతఁడు వైకుంఠారోహణమను ప్రబంధము వ్రాసినట్లు వినుచున్నాము: ఈరాజు ధర్మాత్ముఁ డనుట కీక్రిందిపద్యము సాక్షి కాఁగలదు.

మ. తలపెల్లన్ హరిభక్తియుక్తి దనకర్తవ్యంబులున్ ధర్మముల్
నిలువెల్లం దయ రూప మెల్లయెడలన్ నిర్గర్వ మశ్రాంతమున్
గొలువెల్లం గవిగాయకాళి యితరుల్ క్షోణీశ్వరుల్ సాటియే
వెలుగోటేచయశౌరిసింగ సకలోర్వీనాథు రాయన్నకున్.

రేచెర్లగోత్రీయులగు వెలమవీరులు కాలము కలిసిరాకపోవుట వలనను, మహమ్మదీయుల సంఘర్షణమువలనను దూరదేశములకు వలసఁబోయినను ఒకకుటుంబమువారుమాత్రము జన్మభూమి నాశ్రయించికొని నూతనదుర్గముల నిర్మించుచు విజయము లొందుచు నపజయముల పాలగుచు గోదావరీతీరమున రామగిరి ప్రాంతములనుండి వెనుకడుగిడుచు బదుమూఁడవతరము మాదానాయని కాలమునాఁటికి జటప్రోలునకుఁజేరి స్వల్పరాజ్యమును గైవసముగావించుకొని విద్యానగర సంస్థానమునకు నంకితులైరి. రేచెర్లగోత్రీయులలో నొకశాఖవారిని చాల కాలమునుండి సురభివారని వ్యవహరించుచుండిరి. శా. శ. 1181-సరియగు క్రీ. శ. 1257 కామిరెడ్డి గోపయ్యకు సురభి మల్లారాయనింగారు శాసన మొసంగినటు లొకలిఖితపత్త్రిము గానవచ్చుటచే సురభియను గృహనామము. చిరకాలాగతముగా నీకుటుంబమునకు వచ్చుచున్నట్లును నామము గ్రామనామమైనట్లును

శ్లో. తద్వంశే కిల పెద్దశౌరిరితి విఖ్యాతో వినీతో గుణై
రాసీ ద్భాసితకీర్తిభూషితదశాధీశాలయప్రాంగణః;
రాజ్యం పాలయతి స్మ యస్తు సురభిగ్రామేఽతిధీమేదుర
స్తద్వంశ్యా యదుపజ్ఞమేవ సురభిక్ష్మాపాలతాం బిభ్రతి.

—నృసింహవిలాసము.

గోదక్ప్రాంతమునఁ గలసురభిలో నీకుటుంబమువా రుంటచే నీయింటి పేరు వచ్చియుండు నను నూహ సమంజసముగా నున్నది. నిజామురాష్ట్రమునందలి పద్మనాయకవీరుల సారస్వతజీవనము చెప్పవలసివచ్చినపుడు ప్రశంసింపఁదగినది, ప్రథమగణ్యమైనది జటప్రోలుసంస్థానము. రాజ్యము విచ్ఛిన్నమైనను బూర్వవైభవములు సన్నగిల్లినను తమవిజయాదికములు కీర్తించుకవుల బహూకరించుచు, వందిజాతులనఁబడు భట్టురాజకులము నుద్ధరించుచు నుత్తమకావ్యములు రచించుచు నంకితములొందుచు సుప్రసిద్ధులైన జటప్రోలుసంస్థాన పూర్వప్రభువులచరిత్రము నిజామురాష్ట్రాంధ్రవాఙ్మయచరిత్రమునం దుచితస్థానము నలంకరింపఁదగియున్నది. ప్రకృతోపలభ్యములగు నాధారములను బురస్కరించికొని జటప్రోలు సంస్థాన ప్రభువంశీయులు భాషాసేవ యెట్లు గావించినదియుఁ గళల వా రెట్లు వృద్ధిలోనికిఁ దెచ్చినదియుఁ దెలిసికొనఁ బ్రయత్నించెదము.

సురభి మాధవరాయకవి

ఈకవిరాజు సంస్కృతాంధ్రభాషలలోఁ గాక తర్కవ్యాకరణాది శాస్త్రములలోఁగూడ జితశ్రముఁడు. సర్వజ్ఞసింగభూపాలుని పిమ్మట నగ్రగణ్యుఁ డీమాధవరాయప్రభువర్యుఁడే. ఈయనవ్రాసిన చంద్రికాపరిణయము విపులవ్యాఖ్యాసహితముగ ముద్రితమై యాంధ్రమహాజనుల సాదరమును జూఱగొనుచున్నది. ఇమ్మహాకవి కవిత వసుచరిత్రను బోలిన శ్లేషగుంభనములతోఁ గ్లిష్టముగ భావవంతముగ నుండును. ఈయుత్తమగ్రంథప్రశస్తినిగూర్చి రుధిరోద్గారి సంవత్సరాది సంచికలో వ్రాసియున్నారము. మాధవరాయకాలనిరూపణమునఁ జరిత్రకారులు తలకొకత్రోవ దీసిరి. వానిని సమన్వయించి యీక్రింది

విధముగ నిజాంరాష్ట్రీకవిజీవితమున నిట్లు వ్రాసియున్నారము.

మాధవరాయకవి తనవంశాదికమును జంద్రికా పరిణయములోఁ జెప్పుచుఁ దొలుత మూలపురుషునిగూర్చి

"అవనిఁ బొగడొందె సర్వజ్ఞుఁ డనఁగ సింగ
ధరణిభృన్మౌళి తీవ్ర ప్రతాపహేళి"

ఇట్లు సర్వజ్ఞ సింగభూపాలుని బ్రథమునిగా వర్ణించి యావంశమునఁ బెద్దశౌరి జనించెననిచెప్పుచు నటనుండి తనవఱకు మాధవరాయకవి వంశక్రమముఁ జెప్పికొనినాఁడు. అందుచే మాధవరాయ కవి ఏడవతరమువాఁడును సర్వజ్ఞబిరుదాంకితుఁడును క్రీ. శ. ౧౩౭౯–౧౪౧౦ వఱకు రాజ్యముఁబాలించిన సింగమనాయని కెంతయో యావలివాఁడు. మాధవరాయని కాలనిరూపణమున సురభివారి చరిత్రమందలి యీక్రిందిసనదు నాధారముగఁ దీసికొనవచ్చును.

సనదు

"పంపావిరూపాక్షపద సేదాలైన విజయవిఠలపాదసేవకులైన, శ్రీరంగనాయకుల పాదసేవకులైన, చక్రతీర్థ సన్నిధానులైన, విద్వద్గజపతి ప్రౌఢదేవరాయల సంప్రదాయకులైన, అచ్యుతరాయ కృష్ణరాయ సంప్రదాయకులైన రామరాజు మహారాజుగారు.

ఆనెగొంది తఖ్తు సింహాసనానికి అధిపతులైన సూర్యచంద్రాదులకు సృష్టికి అధిపతులైనవారు మాధవరావు వరజందు మాధవరావు దేశముఖు దేశపాండ్యా పరగణే జటప్రోలుగారికి అయితే మీరు తఖ్తు సింహాసనానికి హర్షాయమానులై మనఃపూర్వకముగా వస్తిరిగనుక మీమీద తాత్పర్యంఉంచి సంస్థానం జటప్రోలుగ్రామాలు మీరుసదానుకాలము అనుభవించడానకు అమరచేసి యిచ్చినాము. మీపుత్రపౌత్రపారంపర్యంతంఆచంద్రార్కంగా సూర్యచంద్రులున్నంతసేపు అనుభవించుక కాతరుగావుండవలెను.దీనికి నరపతులెవ్వరైనా ఆక్షేపణచేసిరాయనా కాశీలోగోహత్య బ్రహ్మహత్యచేసినపాపానబోదురు.మ్లేచ్ఛు లాక్షేపణచేసిరాయనా మక్కాలోవరహవతారాన్నికోసిన పాపానబోదురు. ఇట్లని మాపెద్దల సుకృతముగాను విరూపాక్షసాక్షిగాను శ్రీపర్వతసాక్షిగాను అమర(క్రం) వ్రాసియిచ్చిన దానపత్రంవహి.

శ్లో. స్వదత్తా ద్ద్విగుణంపుణ్యం పరదత్తానుపాలనం,
పరదత్తా పహారేణ స్వదత్తం నిష్ఫలంభవేత్.

ద. సాళ్వ అప్పాజి."

సనదునందుఁ గాలములేకున్నను ఇందలిరామరాజు సదాశివరాయలపక్షమున విద్యానగరసంస్థానముఁ బాలించి క్రీ.శ. 1565 లో దళ్లికోట సంగ్రామమున మరణించినవాఁ డనుట సత్యము. ఈరామరాజువలన సనదునొందిన మాధవరావే గ్రంథకర్తయని రూపింపఁ బెక్కులాధారములు గలవు. సురభివంశచరిత్రకారులు తిరుమలసెట్టిజగన్నాథకవిగారు. వీరేశలింగముపంతులువారీవిషయములో నేకీభవించిరిగానఁ జర్చనీయముగఁ దీసికొనమైతిమి. మాధవరాయకవి పదునేడవశతాబ్దమున నుండెననియు నతఁడు సనదుపొందిన మాధవరావునకుఁ బదితరములకీవలనుండెననియుఁ దెలుపుటచేమరల కాలనిర్ణయము ప్రమాదములపాలైనది. సంస్థానపు సనదుపొందినమాధవరావే కవి. ఈయన యాస్థానముననుండియే ఎలకూచి బాలసరస్వతి మల్లభూపాలీయమను పేర భర్తృహరిశతకత్రయిని నతనితండ్రిపేరఁ దెలిగించెను. రామరాజునకు మాధవరావు సమకాలికుఁడుగాన,భట్టుమూర్తియు మాధవరాయకవి సమకాలికులు కాననే యుభయులు కలసికొనుచుండి గ్రంథరచనము గావించికొనిరనుట కీక్రిందిపద్యము సాధనముకాఁగలదు.

ఉ. సురభికులామలాబ్ధిఁ బొడసూపిన మాధవరాయచంద్రుఁ డా
సరసపదార్థరంజనము సత్కవిహృద్యముగాఁగఁ జంద్రికా
పరిణయముఁ రచించె నది భావ్యము నీవనుచర్యచూడఁగాఁ
బరగె నిగూఢవృత్తినటు వర్తిలె నీకును మూర్తినామముఁ.

మాధవరాయకవి క్రీ. శ. 1680–లో నుండెనని మా. రామకృష్ణకవిగారు రాజకవులనుగూర్చి వ్రాయునపుడు నిశ్చయించిరిగాని యదియుఁ బొసఁగదు. మాధవరాయనికి బాలసరస్వతి సమకాలికులు. బాలసరస్వతి వ్రాసిన చంద్రికాపరిణయము శా. శ. 1575–నకు సరియగు 1653లో వ్రాయబడిన అప్పకవీయమునకంటె ముందు వ్రాయబడినదగుటచే బాలసరస్వతిగూడ క్రీ. శ. 1600 లకు ఇంచుక పూర్వుఁడని ద్యోతకమగుచున్నది. మాధవరాయఁ డీబాలసరస్వతికి సమకాలికుఁడని మున్నె తెలిపియున్నారము. మాధవరాయని కుమారులగు నారాయణరావు, తిరుమలరావు, నరసింహరాయ ప్రభువులు తాళికోటలో రామరాజు గతించి విద్యానగరసంస్థానము నాశనమైనపిమ్మట గోలకొండ నవాబులకు వశులై వారివలన సంస్థానాధికారము,బడసియున్నారు. అపర్మానా నిటనుదాహరించుచున్నారము.

"మీతండ్రి కారకిర్దున నడుచుచున్న సంస్థానములు కదీము,జటప్రోలు. ఘాటుమొఖాసాలు వ. నూగూరు కొత్తకోట, వదేహ యనిడి వెన్ను ఇజారతిదేశీలు యెప్పటివలె మీతండ్రి మాధవరాయని కారకిర్దున నడిచినట్టు మీకు శాశ్వతముగా నిరాచ్ఛేదముగా మొకరరు చేయ నవధరించినారము. కానఖాతరు జమాతోటి కమావిసు చేసుకునేది...

సుల్తాన్ అబ్దుల్ హసన్ కుతుప్‌షా
సిత్ సమానీసు అలఫ్ (హిజరి 1068)

ఈసనదు మాధవరాయ కవిపుత్రులు తానీషా యనఁబడు పైప్రభువువలన క్రీ.శ. 1650 ప్రాంతములలోఁ బొందిరి కావున మాధవరావు అంతకుమున్ను ఏబది సంవత్సరముల క్రిందట నుండెననుట పొసంగియే యున్నది. ఈవిధముగ నెంతయోచించినను మాధవరాయప్రభువు రామరాజు కాలమున క్రీ. శ. 1570 మొదలు 1610 లోగా

నుండెననుట సత్యము. అందుచే భట్టుమూర్తి, బాలసరస్వతి, మాధవరాయలు, పింగళిసూరన లోనగువారేక కాలమున నుండిరని విశ్వసింపవలయును. మాధవరావు ఆకాలమున సుప్రసిద్ధముగానున్న విద్యానగర సంస్థానమునకు రామరాజు, తిరుమలరాయలు, సదాశివదేవరాయలను దర్శించిపోవ నేతెంచుపండితుల నాదరించుచు విద్యావ్యాసంగములలో గృషి చేసె ననుటకును రామరాజు సమకాలిక కవులు మాధవరాయని వలన గౌరవమొందిరనుటకు,మాధవరావు భట్టుమూర్తికి, బాలసరస్వతికి సమకాలికుఁడనుటకు నింతే చర్చ చేసితిమి. మాధవరాయని యాస్థానమున తోరణాల చొక్కయామాత్యుఁడను కవి యొకఁడు గలఁడని తెలియుచున్నది. ఈకవి యేయుత్తమ గ్రంథములను రచించి సారస్వతసేవ యొనరించి ధన్యుఁడయ్యెనో తెలిసికొనవలసిన భార మింకను బరిశోధకులపైననే కలదు.

మాధవరాయకవి చంద్రికాపరిణయమే కాక తద్గ్రంథమునకు వ్యాఖ్యానముగూడ స్వయముగా వ్రాసియున్నాఁడు. అందలి పద్యములవలన మాధవరాయఁడు మామిడిదుర్గమును భేదించెననియుఁ బెక్కుకావ్యములు రచించెననియు వ్యాఖ్యానమునకుఁ బేరుకువలయామోదమనియుఁ దెలియుచున్నది. మాధవరాయని వ్యాఖ్య మదరాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయమున 508వ పుస్తకముగ నున్నది. ఎలకూచి బాలసరస్వతి మహోపాధ్యాయ బిరుదాంకితుఁడు. వెలమవీరుఁడును దేవరకొండ నల్లగొండాది దుర్గముల నేలిన రాజవంశీయుఁడు నగు జూపల్లి వేంకటాద్రి కంకితము గావింపఁబడెను. బాలసరస్వతి చంద్రికాపరిణయము, కార్తికేయాభ్యుదయము, ఆంధ్రశబ్దచింతామణివ్యాఖ్య బాహట వామనాది పురాణములు, షడ్భాషావివరణము, రంగకౌముది, లోనగు నుత్తమ గ్రంథములను రచించెను. మాధవరాయని కాలమున భాషాసేవ మిగులజరిగినట్లు పైచర్చనుబట్టి పాఠకమహాశయులు గ్రహింపఁగలుగుదురు.

స్వతంత్ర రాజ్యములు స్థాపించిన జగదేక వీరులగు వెలమవీరులు పరరాజులకు సామంతులై క్రమముగ విదేశీయులగు మహమ్మదీయ రాజులకుఁ గప్పములుగట్టు జమీందారులుగా మాఱుటతో వారి యైశ్వర్యజీవితము నశించినను సారస్వతసేవమాత్రము సన్నగిల్లలేదు.

మాధవరాయప్రభువర్యుని కుమారుఁడు నరసింగరాయనింగారు నక్షత్ర ఖేలనమను జ్యోతిషగ్రంథమును రచించి వంశపరంపర హక్కుగాఁగ వచ్చుచున్న కవితాసతికిఁ దావొసంగిరి. వీరికుమారులగు చినమాధవరాయనింగారు శూద్రస్మృతియను నొకగ్రంథమును జేయించిరి. ఈవంశమున 26-వ తరమువారగు వేంకటజగన్నాథరావుగారు విద్యాభిమానులై కవిసార్వభౌమ బిరుదాంకితులు, బ్రహ్మతంత్రపరకాలస్వాములవారని పిలువఁబడు కృష్ణమాచార్యులవారిచే సంస్కృతమున లక్ష్మీనృసింహ విలాసము, మదనగోపాల మాహాత్మ్యమును గ్రంథరత్నముల రచింపఁజేసి సత్కరించిరి లక్ష్మీనృసింహవిలాసము సరసముగను మనోహరముగను నుండి సురభివంశీయులగు వెలమవీరుల సంపూర్ణచరిత్రము నుద్ఘోషించుచున్నది.

ఉపసంహారము

వెలమవీరులలో రేచెర్లగోత్రీయుల నామము క్రీ. శ. ౧౦ వ శతాబ్దమునుండి వినవచ్చుచున్నది. వెలమ వీరులలో మిగులఁ బ్రాచీనులగు బ్రహ్మసేనాని భీమసేనాని లోనగు వీరులు కాంచీదుర్గమును భేదించి రాజ్యలక్ష్మిని గాకతీయుల కప్పగించిరి. వీరాధివీరుఁడగు రుద్రసేనాని రుద్రదేవునికాలమునాఁడు విచ్ఛిన్నమైనకాకతీయ రాజ్యమును బునరుద్ధరించి కాకతీయ సామ్రాజ్యస్థాపక బిరుదపాత్రుఁ డయ్యెను. ఇతఁడు నిర్మించిన సముద్రముతోఁబోలు తటాకము, చిత్రశిల్పావృతమగు దేవళము, ఒరంగల్లునకు నాల్గామడలదూరములోనున్నవి. నామిరెడ్డి, బేతిరెడ్డి లోనగు వీరులు నెలకొల్పిన దేవళములు పివ వీరభద్రమహాకవి జన్మస్థానమగు పిల్లల మఱ్ఱిపురమందు మనోహరములుగ,కనులపండువులుగ నేఁటికిని దృష్టిపర్వముఁగూర్చుచున్నవి. ఈ వీరయుగళమునం దొకఁడగు బేతాళనాయకునిగూర్చి యొకసంస్కృతకావ్యము, ఒక ద్విపదకావ్యము గుణప్రశంస చేయుచున్నవి. ప్రసాదాదిత్యనాయఁడు, రుద్రమనాయఁడు లోనగు రేచెర్లగోత్రీయవెలమవీరులు గణపతిదేవుని కాలమున సుప్రసిద్ధులై యుండిరి. దాచానాయకుఁ డనువీరుఁడు పాండ్యరాజులనుజయించి సింహాసనమును గడించెను. రెండవ ప్రతాపరుద్రునికాలమువఱకు సేనానాయకులుగాను వెలమవీరులు శిల్పములు కవిత లోనగుకళలఁ బోషించిరి. పౌరసంతృప్తికి దేవళములు, తటాకములు, దుర్గములు నెలకొల్పి ప్రజావిశ్వాసముచూరఁగొని ప్రభుభక్తి నద్వితీయముగఁ జూపి రాజరక్షణమునకుఁ బోరాడి, యనంతరము స్వతంత్రరాజ్యము స్థాపించుటఁబట్టిచూడ వెలమవీరులు సమయాకర్షణము, వితరణవిభవము, ప్రజాకర్షణశక్తి గలవారనుట కెట్టి సంశయము లేదు. ఈ వీరలజీవితము వ్రాయఁబూనినఁ బ్రత్యేకగ్రంథములు కొన్నియేని కాకమానవు. నిజాము రాష్ట్రమునఁ బలుతావుల వెలమవీరులు గలరు. వీరలందఱును వీరకుటుంబ సంజాతులే.సాధారణముగ వీరలగృహములలో వీరలాంఛనములగు పూర్వాయుధములు శాసనపు పత్రములు సనదులు తాళపత్రిగ్రంథములు పెక్కులు నేఁటికిని దృశ్యములగుచున్నవి. వీరల యాదరణమునఁ బలువురుకవులు సారస్వతజీవనము గావించిరనుటకుఁ బూర్వోక్తవిషయములు సాక్ష్యమీయఁగలవు. వృత్తిస్వాస్థ్యములు గలవారగు వెలమవారు నేఁటికిని కవులను, భట్టులను బోషించుచు మాతృభాషాసారస్యమును గ్రహించి తన్మయులగుచున్నారు. పద్మనాయకవీరులనుగూర్చిన చాటుపద్యములు, చాటుపద్యమణిమంజరి. చాటుపద్య రత్నాకరము, వెలుగోటివారి వంశచరిత్రము, సురభివారి వంశచరిత్రము లోనగు గ్రంథములలోఁ గలవు. అవి మనోహరభావసమన్వితములై వీర రసోద్రేకాతిశయమును గలుగఁజేయుచు నాకాలపు టాంధ్రమహాకవుల వీరజీవనాభిలాషను జాటుచున్నవి.

వెలమవీరులలో దేవరకొండ దుర్గాధ్యక్షుఁడగు పళ్లచెళ్ల గోత్రీయుఁడునగు జగన్నాథకవియొక్కఁ డీ మహాయుగమునఁ జేరఁదగి యున్నాఁడు. ఇక్కవి తన వృత్తాంతము నిట్లు * కుముదవల్లీవిలాసమను తన ప్రబంధమునఁ జెప్పుకొనియున్నాఁడు.

సీ. పానుగోటివంశాబ్ధి పూర్ణచంద్రుఁడ పళ్ల
చెళ్లగోత్రాంక ప్రఫుల్లయశుఁడ
దేవాద్రిపట్టణాధిపుఁడ ... ...

....

తే. గీ. అశ్వపతిదత్తమత్తేభహయదభూమి
కాభ్యజచ్ఛత్రచామరకల్పవిభవ
సకలసామ్రాజ్యశాశ్వతైశ్వర్యధుర్య
రాజవరుఁడ జగన్నాథరాయవిభుఁడ.

కుముదవతీ విలాస మైదాశ్వాశముల రసవత్తర శ్రీప్రబంధము ఈ కవి దేవరకొండలో దుర్గాధ్యక్షుఁడుగనుండి మహమ్మదీయ ప్రభువులచే నుచిత గౌరవము లొందెననుటచేఁ బ్రబంధయుగమునాఁటి కవి యనఁదగును. ఇటులె యింక నెందఱు కవులపేరులు మఱుగుపడి యున్నవో తెలుప నయితిగాకున్నది.

నిజామురాష్ట్రమునందలి యన్నిప్రాంతములయందును వెలమ వీరులు గలరు. వీరలు స్థాపించిన దేవళములు, తటాకములు, పొందిన కృతులు చేసిన ధర్మకార్యము లసంఖ్యాకములు. ఏలేశ్వరము, శ్రీశైలము, వేల్పుకొండ, అయినవోలు, యాదగిరి, లోనగు క్షేత్రములలో వీరిశాసనములు గలవు. భువనగిరి, సింగవరము, దేవరకొండ, జంద్రగిరి, క్రొత్తగట్టు, నల్లకొండ, రాచకొండ, రామగిరి, గోలకొండ లోనగు చోటుల వీరలు గట్టిన దుర్గములుకలవు. ఇంకను సమగ్రముగ పరిశోధనము జరిగినగాని యీ వ్యాసమునకుఁ దగిన చరిత్రాధారములు లభింపఁజాలవు.

ఈ పద్మనాయకమహాయుగముతో పాటు రెడ్డిమహాయుగమునుగూడఁ బ్రశంసించి రెడ్డివీరుల సారస్వతజీవనముతోపాటు గద్వాల, వనపర్తి, ఆత్మకూరు, దొంతి, దోమకొండ, పాపన్నపేట సంస్థానాధీశ్వరులు భాషకై కావించిన యనల్పత్యాగమును ప్రశంసించుటకు ఇప్పటికే గ్రంథవిస్తరమగుటచేఁ బూనుకొనఁ జాలనైతిమి. ఆంధ్రవాఙ్మయమునం దనుపలబ్ధములై యున్న ప్రబంధములు పెక్కులు నిజామురాష్ట్రమునందలి వెలమరెడ్డివీరుల సంస్థానములలోఁ గలవు. ఈ గ్రంథమునుఁ దగినప్రయత్నములు సల్పి యుద్ధరించి కాపాడవలసినభారము, భాషాసేవకు, దేశసేవకు, ఆంధ్రసేవకుఁ బూనుకొనిన నిజాం రాష్ట్రాంధ్రసంఘము పైననను, త్యాగధనులగు నిజామురాష్ట్రాంధ్ర సోదరులపైనను గలదు. వారు తమ విధుల సక్రమముగ నెఱవేర్చినపుడే నిజాము రాష్ట్రాంధ్రదేశము ప్రత్యేకవ్యక్తిత్వముగడించి ప్రత్యేకాంధ్రవాఙ్మయచరిత్రమును, ప్రత్యేకదేశచరిత్రమును, ప్రత్యేక ప్రాచ్యలిఖితపుస్తకాలయమును, ప్రత్యేకకవిజీవితమును బడసి నాగరికయుగమునం దగ్రస్థానముఁ బడయఁగలదని తలంచి యట్టి శుభారసరముకొఱకు నిరీక్షించుచున్నారము.

సీ. భువనగిరీ దుర్గమును జూచి యాంధ్రుల
దివ్యప్రభావంబుఁ దెలియవచ్చు
రామప్పగుడులయారజముచే నాంధ్రుల
శిల్పశక్తిని దెలిసికొనవచ్చు
ఒరుగల్లుకోట పెంపూహించి యాంధ్రుల
శేముషీబలము చర్చింపవచ్చు
పాకాల చెఱువుచెల్వముఁ జూచి యాంధ్రుల
యైశ్వర్యవిభవంబు లరయవచ్చు
తే. చిరయశంబునుగాంచిన చిహ్నాంకె
దేశచారిత్రములను జిత్రించువఱకు
నిలువకుండునె? యంచుఁ జిత్రింపవలదు
శాంతి కిది వేళ గాదు నిజాము భూమి.

ఓంశాంతిశ్శాంతి శ్శాంతికి

---

* కుముదవల్లీవిలాసము ప్రకటించినవారు గ్రంథకర్తకుఁ బదియవతరమువారు గాన కవి యిప్పటికి మూఁడువందల సంవత్సరము నాఁటివాఁడు.

అన్యాపదేశము

శ్రీరాం వీరబ్రహ్మం గారు

ఓకీరరాజమా! యోవన్నెకాఁడ!
నాకయి యడియాస నీకేల యింత?

ననుఁ జూచి మిగుల నానందంబుఁ గొనుచు
కను మూయ కెప్పుడు గాంచుచుండెదవు
ప్రేమ లూరఁగ ముద్దు పెట్టఁ జూచెదవు
ఏమేని ఫలహార మీయ నెంచెదవు
ఇట్టి నీప్రేమంబు నెంతవర్ణింతు
చెట్టుకొమ్మను జేరి చేయు నీచేఁత
కాంచ నెంతయుఁ గౌతుకము నించి నన్ను
మించు ప్రేమాంబుధి ముంచె రేవగలు
నినుఁ జూడకుండిన నిలువ లేకుంటి
కనులు మూఁతవడవు కలుగ దాఁకలియు
చిత్తసంక్షోభంబుఁ జెప్పికోనైన
యిత్తఱి నోరులేరి? ఖీశుఁడై దక్క.

ఓకీర.

సంజకెంజాయఁ గాంచఁగ నేని లేక
పంజరంబున నిట్లు బంధింపఁ బడితి
మోహాంబురాశిలో మునిఁగి నేనుంటి
మోహాంబు దీర నిన్ ముద్దాడనైన
ఱెక్కలుండియును నీచక్కి కీక్షణమ
చక్కఁగా నెగిరిరాఁ జాలంగనైతి

ఏమిచేయుదును నాప్రేమ నేరీతి
నామనోహర! చూప నోపుదు నింక
ఇదియె నాసల్లాప మిదియె నాముద్దు
ఇదియె నాకౌఁగిలి యిదియె సయ్యాట
యంచు నిందుండియె యంగలార్చుటయె
పంచశిలీముఖు బారి మ్రందుటయె
కాక యేమొనరింతునో కీరరాజ!
నీకేమి? వలయుచో నీకు వేవేలు
నను మించుబింబోష్ఠు లనిశ మబ్బుదురు
ఘనమోహమున వారిఁ గలయునాఁడైన
నను స్మరియింతువే నాముద్దుచిలుక!

వినిపించుకొనవు నా విన్నపం బలుక?
అక్కటా! నీదుప్రేమామృతం బొలుక
యొక్కసారి గనుమి యోర్వాచచిలుక!

అనుచుఁ దాఁ బంజర మందుండి యెటులుఁ
జనలేక యొకవృక్ష శాఖాగ్రసీమఁ
జేరి తన్గను నొక కీరరాజమును
భూరి మోహాంధయై పొడఁగాంచుచుండి
నిండు దుఃఖాబ్ధి మునింగి వాపోవు
చుండెఁ బంజరమున నొకయాఁడుచిలుక.

శాసనావళి

సి. ఆర్. కృష్ణమాచార్యులు గారు

1923-24 సంవత్సరమున చెన్నరాజధాని శాసన శాఖవారివలన దాదాపు 710 శిలాశాసనములు సేకరించబడి పరీక్షింపబడినవి. ఇవిగాక తొమ్మిది తామ్రశాసనములున్ను పరీక్షింపబడినవి.

ఈ తామ్రశాసనములలో కొన్ని ప్రాచీనములై యున్నవి. తూర్పుగంగవంశము (అనగా) కళింగ గంగవంశమునకు సంబంధించిన దానార్ణవుని కుమారుడైన ఇంద్రవర్మ రాజుయొక్క శాసనమొకటిన్ని ఇదేవంశపు రాజేంద్రవర్మ కుమారుడైన దేవేంద్రవర్మ మహారాజుయొక్క శాసనమొకటిన్ని దొఱకియున్నవి. తూర్పుచాళుక్యరాజైన సర్వలోకాశ్రయ విష్ణువర్ధన అమ్మరాజు (I) యొక్క శాసనమొకటి పరీక్షింపబడినది. ఇది శ్రీయుత జయంతి రామయ్యపంతులవారివలన తొలుత కనుగొనబడినది. ఇందు, మాన్యఖేట ప్రభువులైన రాష్ట్రకూటులకుసంబంధించిన ఇందపరాజను ప్రభువు అమ్మరాజునకు సామంతుడై యతనివలన నొక భూదానమును బడసినట్లు తెలియవచ్చుచున్నది. ఇయ్యది చరిత్రకు ముఖ్యమైన యంశము. ఈ చాళుక్యవంశపు రాజైన రెండవ జయసింహవల్లభుని తామ్రశాసనమొకటి శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు గారివలన నాయొద్దకు పంపబడి రక్తాక్షి సం. ఆశ్వయుజమాస 'భారతి' సంచికలో ప్రచురింపబడియున్నది. ఈ జయసింహునికి సంబంధించి దొఱకిన శాసనములలో నియ్యదియే ప్రథమమైనది. దీనినిబట్టి ప్రథమజయసింహునికుండిన 'సర్వసిద్ధి' యను బిరుద మితనికిన్ని ఉండినట్లు తెలియవచ్చుచున్నది. ఇవిగాక మధుర తిరుమల నాయకుని కుమారుడైన చొక్కలింగమ నాయకుని శా. శ. 1595 సంవత్సరపు తామ్రశాసన మొకటిన్ని పరీక్షింపబడినది.

ఈసంవత్సరము దొఱకిన శిలాశాసనములలో చాల ప్రాచీనమయి ముఖ్యమయినది కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోని అల్లూరుగ్రామమున దొఱకిన బ్రాహ్మీలిపిలోనున్న ప్రాకృతశాసనము. ఇది యీశాసనశాఖకు సంబంధించిన శ్రీయుత లక్ష్మీనారాయణరావుగారి వలన కనుగొనబడినది. ఈగ్రామము చెంతనే యొక పురాతనపు దిబ్బ యున్నట్లును దానివద్ద ప్రాచీన బౌద్ధ స్తూపములకు సంబంధించిన పెద్దయిటుకలు మున్నగుచిహ్నములు విస్తారముగ నున్నట్లు వీరి నివేదికవలన తెలియవచ్చుచున్నది. ఈతాలూకాలోననే మఱియొకగ్రామమున ననగా రామిరెడ్డిపల్లెయందును నొకస్తూపశిథిలమున్నట్లు వీరు తెలిపియున్నారు. పైఅల్లూరువద్దనే సుమారు 20 సంవత్సరముల క్రిందట నొక గొప్పబుద్ధశ్వేతశిలాప్రతిమ దొఱకి యదియిప్పుడు బెజవాడ డిస్ట్రిక్టుబోర్డు మ్యూజియములో నుంచబడియున్నది. పైని చెప్పబడిన బ్రహ్మలిపిలోని శాసనమునుబట్టిన్ని యీ బుద్ధప్రతిమనుబట్టిన్ని అల్లూరు చెంతనున్న పురాతనస్థలము చాలముఖ్యప్రదేశమని చెప్పవలసియున్నది. దీనిని త్వరలో విచారణ శాఖవారు త్రవ్వించి పరీక్షలు సల్పెదరు.

ఈబ్రాహ్మీశాసనమున మొదలు చివరలు కానరావు. శాసనము మనకు ఖండశఃమాత్రము లబ్ధమయియున్నది. రాజుపేరు గాని సంవత్సరము గాని తెలియవచ్చుటలేదు. కాని 'పూర్వశైలీయుల'ను బౌద్ధతెగవారిని గుఱించి ప్రసంగించుటచే నిదియొక ముఖ్యశాసన మగు



నిర్వాణస్తూపగర్భమునగల యొక చిన్న చైత్యాలయము.

పటము ౭


23
14
15
19
20
ర
ప
2
3
4
8
11
12
13
17
ప-ప,పైని సెక్షన్.
2
5
7
9
10
12
13
17
22

నిర్వాణస్తూపమునకు దక్షిణమున నుండు ఆలయములు

పటము ౬

చున్నది. హ్యూయన్ త్సాంగ్ అను చీనాదేశీయ బౌద్ధ యాత్రికుడు ధాన్యకటక దేశమును గుఱించి వ్రాయుచో నాదేశముయొక్క ముఖ్యపట్టణమువద్ద 'పూర్వశైల' 'అపర శైల'యను రెండు బౌద్ధమఠము లుండియున్నట్లు చెప్పియున్నాడు. అంతియేగాని యిదివఱకు దొఱకిన శాసనములలో 'పూర్వశైలీయు'ల ప్రశంస యెచ్చటను కానరాదు. అందుచేత నేయీశాసనముయొక్క ప్రాముఖ్యము హెచ్చుచున్నది. ఇందొక 'విహార'మునకు భూమి, దాస దాసీ జనము, పశువులు మున్నగువాటిని 'మహాతలవరు' డను వాడు దానముచేసినట్లు చెప్పబడియున్నది.

శాసనమున సంవత్సరము చెప్పబడకపోయినను అక్షరములనుబట్టి రూఢిగనది క్రీ. శ. రెండవశతాబ్దము నాటిది యని చెప్పవచ్చును. సాతవాహనవంశపు రాజులైన ప్రథమద్వితీయ సాతకర్ణుల శాసనములలోని యక్షరముల నివి పోలియున్నవి.

బళ్లారిజిల్లా రాయదుర్గము తాలూకాలోని పులకుర్తిగ్రామమున శా. శ. 899(=క్రీ. శ. 977) సంవత్సరపునాటి కన్నడశాసన మొకటి దొఱకినది. ఇందు నొళంబపల్లవ వంశపు మద్దయమ్మరసు అనుప్రభువు ఎఱిగూరు అను నూరనుండి రాజ్యము చేయుచుండినట్లున్న ఆసందర్భమున ఎఱగంగయను ప్రభువొకడు స్వర్గస్థుడయినట్లును చెప్పబడియున్నది. ఈ మద్దయమ్మరసునకు వీరమహేంద్ర నొళంబాధిరా జనునామముండినట్లగుపడుచున్నది. ఎఱగంగు పశ్చిమ గంగవంశమునకు సంబంధించియుండవలయును. రాయదుర్గము తాలూకాలో దొఱకిన మఱికొన్ని శాసనములనుబట్టి పశ్చిమ చాళుక్యరాజైన త్రైలోక్యమల్లునికి (శా. శ. 980=క్రీ. శ. 1058-59) కరికాలచోళుని వంశమువారైన కొందఱు ప్రభువులు సామంతులయి యున్నట్లు కనబడుచున్నది.

ప్రాచీనచోళరాజైన రాజకేసరివర్మయొక్క కాలమున దేవాలయములలో వేదాధ్యయన పరీక్షలున్న అందు ప్రవీణులకు బహుమానము లిచ్చుటయును వాడుకలోనున్నట్లు శాసనములవలన తెలియవచ్చుచున్నది. దేవాలయాధికారుల వశమున నొకభక్తుడు 30 కాసు లిచ్చెను. ఇందువలన ప్రతిసంవత్సరమువచ్చినవడ్డి మూడుకాసులకు మార్గశిరమాసమున ఆర్ద్రానక్షత్రమునాడు జైమిని సామవేదమును వల్లించుటలో నుత్తమునికి బహుమతియిచ్చుటకేర్పాటుచేయబడెను. ఒకపర్యాయము బహుమతిని పొందినవారు మఱియొకపర్యాయము పరీక్షకు రాకూడదనియు నిర్ణయింపబడెను. కుంభకోణములోని నాగేశ్వరస్వామి యాలయమున 'ప్రభాకర'మను న్యాయగ్రంథమును వ్యాఖ్యానముచేయు బ్రాహ్మణులకు పూర్వము భూదాన మివ్వబడినట్లు శాసనములవలన తెలిసియున్నది. ఈసంవత్సరము దొఱకిన శాసనమునుబట్టి రామనాథజిల్లాలోని తిరుక్కోష్టియూ రనుగ్రామమున చండేశ్వరాలయములో నొక శాసనమువలన నట్టి మఱియొకదానము చోళచక్రవర్తి రాజకేసరివర్మ రాజరాజు కాలమున చేయబడినట్లు తెలియనగును.

తంజావూరులోని బృహదీశ్వరస్వామి యాలయమున గర్భగృహముయొక్క దక్షిణద్వారముపైని 'విక్రమశోళన్ తిరువాశల్' అను శాసనము క్రొత్తగ కనుగొనబడినది. ఈద్వారము చోళచక్రవర్తియైన విక్రమచోళుని స్థాపనయనుటకు సందేహము లేదు.

చోళరాజైన రెండవరాజరాజు (క్రీ.శ.1146-1162) కాలమును గుఱించి కొన్నిముఖ్యమైన సంగతు లీసంవత్సరపు శాసనములవలన బయలుపడుచున్నవి. ఇతనికి ముఖ్యమంత్రియు ప్రధానసేనానియునైన పల్లవరాయన్ అనునొక పల్లవప్రభువు చాలప్రముఖుడైయుండెను. ఈ కాలమున పాండ్యదేశముపైకి దండెత్తివచ్చిన సింహళసేనానియగు లంకాపురిదండనాథుడను వానిపైకి పాండ్యరాజునకు సహాయముగ చోళసేనలను నడపి యతని నీ పల్లవరాయడు జయించెను.

ఇంతవఱకును యీరాజరాజుకు తరువాత సింహాసనమెక్కిన రాజాధిరాజు యితని కుమారుడని చరిత్రకారు లభిప్రాయపడియుండిరి. కాని యది యట్లుకాదు. రాజరాజు మృతినొందినప్పటికి యితనికి ఒకసంవత్సరము రెండు సంవత్సరములు వయసుగల కుమారులిరువురు మాత్ర ముండిరి. రాజ్యమునకై కొంతకల్లోలము పుట్టసాగెను. రాజరాజుపుత్రులపక్షమున నతని ముఖ్యమంత్రిగానుండిన పల్లవరాయడు వారితోటి కోటవెడలిపోయి మఱియొక నిరపాయస్థలమున వీరినిన్ని రాణివాసమునున్ను చేర్చెను. అటుపై తగినవా రెవరును లేనందున గతించిన చక్రవర్తి విక్రమచోళదేవుని మనుమడైన ఎదిరిలిపెరుమాళ్ అను నాలుగు సంవత్సరముల బాలుని పల్లవరాయడు పట్టాభిషిక్తు జేసెను. ఇతడే రాజాధిరాజు (II) అనునామమున రాజ్యము చేసెను.

రాజరాజుయొక్క ఔరసపుత్రుడైన మూడవకులోత్తుంగచోళుడు కొంతకాలమైన పిమ్మట క్రీ. శ. 1178 సంవత్సరమున సింహాసన మధిష్ఠించెను.

1913 సంవత్సరమున దొఱకిన కొన్నిశాసనములనుబట్టి శైవగోళకీమఠము యొక్క ప్రచారము కర్నూలు జిల్లా ప్రాంత్యమున పూర్వ ముండినట్లు తెలిసియుండెను. తరువాత 1916 సంవత్సరమున దొఱకిన గుంటూరు తాలూకా మందడములోని శాసనమువలన నీమఠము కాకతీయరాజయిన గణపతిదేవ మహారాజు వలనను, నతని తరువాత రాజ్యముచేసిన యతని కూతు అయిన రుద్రాంబవలనను గౌరవింపబడి పోషింపబడినట్లును తెలిసియుండెను. ఈసంవత్సరము దక్షిణదేశమున దొఱకిన కొన్నిశాసనముల వలన నీమఠముయొక్క ప్రచారము రామనాథజిల్లాలోని పిరాన్మలై యనుగ్రామమునకూడ నుండినట్లు తెలియవచ్చుచున్నది. ఆర్యావర్తములోని గోళకీమఠమునకు సంబంధించిన లక్షాధ్యాయిసంతానమునకు చేరిన దేశికేంద్రుల ప్రశిష్యులయిన ఈశాన శివరావళర్ అనునాయన నిచ్చట శ్రీ పార్వతిమఠ మనుపేర నొకమఠము కట్టించినట్లున్ను అందలి సన్న్యాసుల యాహారాదులకుగాను భూదానము చేయబడినట్లును తెలియవచ్చుచున్నది. ఈశాసనములు మారవర్మ సుందర పాండ్యదేవ యను పాండ్యరాజు కాలము నాటివి. వీటికాలము సుమారు క్రీ. శ. 1243 సంవత్సరము. సాళువవంశప్రభువైన ఇమ్మడి నరసింగరాయ ధర్మరాయలకాలమున శా.శ. 1422 (క్రీ. శ. 1500) సంవత్సరమున యీయూరనే ఇట్టి మఠమునకే ఒకగ్రామము దానము చేయబడియెను. ఈలక్షాధ్యాయి సంతానమునకు భిక్షామఠసంతానమనియు పరనామ ముండినట్లు తెలియవచ్చుచున్నది.

కాళహస్తిలో క్రొత్తగదొఱకిన యొక శాసనమువలన విజయనగర చక్రవర్తియగు అచ్యుత దేవరాయల యొక్క పట్టబంధోత్సవము శా. శ. 1452 (క్రీ. శ. 1530) సంవత్సరమున కాళహస్తిలో శ్రీ కాళహస్తీశ్వరుని సన్నిధిలో జరిగినట్లు తెలియవచ్చుచున్నది.

ఇయ్యది చరిత్రకు నూతనాంశము. మఱియొక శాసనమున అచ్యుతరాయల ప్రధానమంత్రియైన భూతనాథ (చిట్టంభట్టుయొక్క కుమారుడు) రామాభట్లు చంద్రగిరి రాజ్యములోని కృష్ణరాయపురమునకు సంబంధించినవాడని చెప్పబడియున్నది.

కృష్ణదేవరాయలకాలమున శ్రీగిరిలేక శ్రీశైలమును ఒకరాజ్యమునకు రాజధానిగ నుండినట్లు యిదివఱకే శాసనములవలన తెలిసియున్నది. ఈ సంవత్సరము దొఱకిన మఱియొక శాసనమువలన తరువాత రాజ్యముచేసిన వెంకటపతి (I) రాయలకాలమున (క్రీ.శ. 1617) కూడ శ్రీగిరిరాజ్యము నిలిచి యుండినట్లున్ను దానికి గంగపనాయడను ప్రభువు అధిపతిగానుండినట్లున్ను కనబడుచున్నది. వెంకటపతిరాయలు క్రీ. శ. 1614 లోననే చనిపోయినట్లు చరిత్రకారు లిదివఱ కభిప్రాయపడి

యున్నారు. కాని యీనూతన శాసనము వలన నతడు తరువాత మూడుసంవత్సరము లేలినట్లు కన్పించుచున్నది. ఇదియు చరిత్రకు నవీనాంశము.

ఈవ్యాసమును ముగించుటకు ముందు నందిగామ తాలూకాలోని కొన్ని శాసనములవలన బయలుపడ్డ చాగి వంశపు ప్రభువులచరిత్రను కొంత వివరించెదము. వీరి వంశనామము 'చాగి' యనునది సంస్కృత నామమైన 'త్యాగి' యొక్క తద్భవముగా కానవచ్చుచున్నది. వీరికి తొలినుండి యీనామ మున్నట్లు కన్పించదు. ప్రథమమున నీవంశమువారు 'విప్పర్ల'వారు. వీరు నందిగామ బెజవాడ ప్రాంతములలో శా. శ. 1083 (క్రీ. శ. 1161-62) సంవత్సరమునుండి ప్రముఖులయి యుండిన ట్లగుపడుచున్నది. వీరు బ్రహ్మయొక్క బాహువునుంచి జన్మమొందినట్లు చెప్పకొనుట చేతః క్షత్రియులని యూహింపవలసియున్నది. ఈవంశమున మొదట ప్రసిద్ధికెక్కిన ప్రభువు దుర్జయుఁడనువాడు. కావున దీనికి దుర్జయవంశమను రెండవపే రుండెనట్లు తెలియవచ్చుచున్నది. ఆరుతరములవరకు వీరి వంశవృక్షము నీక్రిందివిధముగ నేర్పఱుప వచ్చును.

1. దుర్జయుడు
2. ముప్పరాజు
3. దొర(I) రాజు అప. త్యాగి
   చిమ్మాంబిక
4. పోత(i) రాజు=రాజాంబిక
5. దొర(II) రాజు అప. త్యాగి
6. త్యాగిపోత (II) రాజు.

త్యాగిపోత (II) రాజు శా. శ. 1121 (=క్రీ. శ. 1199) సంవత్సరము ప్రాంతమున నేలుచుండెను. తరమునకు సుమారు 25 సంవత్సరముల లెక్కను గణించినచో దుర్జయప్రభువు శా. శ. 971 (=క్రీ. శ. 1049) ప్రాంతమున ప్రముఖతపడసియుండవలయును. దుర్జయునికి తరువాతవచ్చిన ముప్పరాజు (చోళప్రభువైన) రాజేంద్రచోళునివలన భేరి, శంఖము, ఆనకము, కాహళము మున్నగు ప్రభుచిహ్నములను బడసినట్లు చెప్పబడియున్నది. ఈవంశమువారి దేశమునకు నాతవాడియని పేరు. వీరి ముఖ్యనగరము గుడిమెట్టనగరము. ఇది యిప్పటి నందిగామతాలూకాలోని గుడిమెట్టయను గ్రామమే. ఈ వంశపు చాగిపోత (II) రాజునకు నరసింహావర్ధనయను బిరుదముండినట్లు చెప్పబడియున్నది. ఇతడు ముక్త్యాలలో ముక్తీశ్వర దేవాలయమును కట్టించెను. ఇదిగాక త్రిపురాంతక కాశ్మీరమల్లేశ్వర, విశ్వనాథ, బోడ నారాయణాలయములకు స్వర్ణకలశముల నెత్తించెను. శ్రీ పర్వతమున మల్లికార్జునస్వామి ముందట నందికేశ్వరుని స్థాపించెను. జింహరి నరసింహస్వామికిగాను చాగిపోత సముద్రమను కొలను కట్టించి సమర్పించెను. జింహరి యనునది విశాఖపట్టణము జిల్లాలోని సింహాచలము. ఈ కారణముననే యితనికి నరసింహావర్ధనయను బిరుదము వచ్చియుండవలెను. ఇతడు చాల భక్తిపరుడుగను విశాలధర్మిష్ఠుగను కన్పించుచున్నాడు.

కీర్తిశేషులగు శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు నెల్లూరుజిల్లా కందుకూరు గ్రామములోని పురాతన తెనుగుపద్య శాసనము నొకదానిని పరీక్షింప నెంచియుండిరి. ఈ శాసనము 1903 సం. మున కనుగొనబడి నెల్లూరుశాసనములు అనుగ్రంథమున నొకరీతిని ప్రచురింపబడి యున్నది. ఆంధ్రపద్యకావ్యాదిని నిర్ణయింపనెంచి శ్రీ రావుగారు కోరగ దానిని తిరుగశాసనశాఖవారు పరీక్షింపపోయినపుడు శాసనము దొఱకదాయె. ఇది తాలూకా ఆఫీసులో నుంచబడియుండెను. అచ్చటి శాసనమే మాయమగుట కడుశోచనీయము. చదువరు లెల్లరును నికమీద నాంధ్రదేశమున నొకశాసనమునకు కూడ నపాయమురాకుండునట్లు శ్రీ లక్ష్మణరావుగారిపేర కంకణము కట్టుకొనుట యవసరము. ధనముపోయినను సంపాదించవచ్చును. కాని పురాతన శాసనము పోయినచో దానివలని నష్టమెంతయనునది చదువరులే యూహింపవచ్చును. శాసననాశము శాసనోపేక్ష యివి రాజహత్యయని చెప్పవలయును. అట్టిపాపమిక నాంధ్రదేశమున జరుగకూడదను అని ప్రార్థన.

కపిలధార

కొత్తపల్లి సుబ్బణ్ణాచార్యులు గారు

(సాహితీసమితి)

ధారలుగురిసె నిరర్గళధారలు
ధారలుగురిసె మహాద్భుతధారలు
ఉద్యద్భాను స
ముద్యత్కాంతుల
హృద్యములై యన
వద్యములై
గజిబిజితోన్మద
విజృంభణోద్ధతి
నజాండ మడలుచు
గజములనడకల
ధారలుగురిసె......

తటతటరవములఁ
జటచట లేచుచుఁ
బటపటకటుశిల
మటమటఁ జీల్చుచు
గదమోదులచే
గదగదమని ధర
యదరెడుశబ్దము
లొదవగ సదమల
ధారలుగురిసె......

నదీహ్రదోల్లస
దదభ్రవిభ్రమ
మొదవించుచు నెద
విదళించుచుఁ బల్
పెల్లువెల్లిగొని
కల్లోలంబుల
ఝల్లున నేలకుఁ
జల్లించుమహా
ధారలుగురిసె......

బోరునఁగూలిన
తీరునధవళిమఁ
దేఱినబుడగలు
నీరునఁబారఁగ
రంగారఁగ ను
ప్పొంగుచుఁబయికిఁ దు
ఱంగలించెడు త
రంగమాలికల
ధారలుగురిసె......

తెగఁబడినగములఁ
దిగిచి పగుల్చుచుఁ
బొంగవలెఁ దుంపఱ
లెగయఁగ దడదడ
దిగబడుజలముల
బుగులు బుగుల్లని
తగఁ జప్పళ్లొద
వగ గమకించుచు
ధారలుగురిసె......

బలుముత్తెపుఁజి
ప్పలసరములవలె
వెలయుచు నొలయుచు
జలజల రాలుచు
పలువిధముల రం
గుల యింద్రధను
సులఝురుల పయిం
జెలఁగి నటింపఁగ
ధారలు గురిసె........

శ్రీ ద్విజేంద్రలాల్ రాయల జీవితము

జంధ్యాల శివన్నశాస్త్రి గారు

కొలఁది కాలమునుండి వంగనాటక లేఖకులలో నగ్రగణ్యుఁడగు శ్రీబాబూ ద్విజేంద్రలాల్ రాయల నామమును ఆంధ్రులు కూడఁ దలుచు వినుచునేయుండిరి. ద్విజేంద్రుఁడు అసమాన ప్రతిభా సంపన్నమగు తన లేఖినిచే వంగరాష్ట్రమునకేకాక భారతవర్షమునకే యమూల్యమగు మేలొనరించెను. ఒక హిందీసాహిత్యవిమర్శకుఁడు హిందీనాటకముల విమర్శించుచు హిందీభాషలో ఉత్తమనాటకము లేవేనియున్నవనిన అవి ద్విజేంద్రలాల్ రాయలనాటకములకుఁ జేయఁబడిన అనువాదములే యని వ్రాసెను. ప్రస్తుతము మన ఆంధ్రసారస్వతమునకుఁగూడఁ గొంతవఱకు ఈమాట చెల్లకపోదు. నాటక వాఙ్మయమున కిట్టి మహోపకార మొనరించి భారతీయులకుఁ జిరస్మరణీయుఁడైన శ్రీరాయలజీవితమును ఎఱిఁగినవారు ఆంధ్రులలోఁ జాల అరుదుగనుందురనియెంచి కొన్ని హిందీఁ బంగాళీపత్రికల యాధారమున నీవ్యాసమును వ్రాయుచుంటిని.

ద్విజేంద్రుఁడు క్రీ. శ. 1864 జులైమాసమున కృష్ణనగరు అను పురమున జన్మించెను. కృష్ణనగరు ఒకప్పుడు నదియారాజులకు రాజధానిగా నుండెను. ద్విజేంద్రునితండ్రియగు కార్తికేయచంద్రరాయలు కృష్ణనగరు మహారాజునొద్ద దివానుగానుండెను. ఈదివానుపదవిరాయల వంశజులకు తరతరములనుండియు వచ్చుచుండెను. కార్తికేయ బాబు మృదుభాషి, సరళహృదయుఁడు, సుందరుఁడు, రసజ్ఞుఁడు, సత్యవాది, సదాచారి, పరోపకారి, కర్తవ్యపరాయణుఁడు, చక్కని కంఠస్వరము గలవాఁడు నయి యుండెను. తండ్రిగుణములన్నియు ద్విజేంద్రునియందుబూర్తిగాఁ బ్రతిఫలించెను. తనతండ్రిని ఆదర్శముగ నుంచుకొనియే ద్విజేంద్రుఁడు దుర్గాదాసునాటకమందలి దుర్గాదాసు పాత్రను చిత్రించెనని చెప్పుదురు. కొందఱు "దుర్గాదాసు" స్వభావమునకు మించి చిత్రింపఁబడెనని యాక్షేపింపఁగా ద్విజేంద్రుఁడు దుర్గాదాసువంటివారు నేఁటికిని కలరని తనతండ్రిని జూపెనఁట.

ద్విజేంద్రునితల్లియగు ప్రసన్నమయీదేవి శాంతిపురమందలి అద్వైతాచార్య గోస్వామివంశమునఁ బుట్టెను. దయ, దాక్షిణ్యము, ప్రేమ, సహనము, నిరహంకారము, ఔదార్యము, తేజస్విత మున్నగు సద్గుణము లీసాధ్వియందు సంపూర్ణముగనుండెను. ద్విజేంద్రునియందును ఈగుణములు బాగుగఁ గనుపట్టుచుండెను.

కార్తికేయబాబునకు ఏడుగురు పుత్రులును ఒక పుత్రికయు జన్మించిరి. ద్విజేంద్రుఁడు ఐదవవాఁడు. దిజ్వేంద్రుని తృతీయసోదరుఁడగు జ్ఞానేంద్రలాల్ రాయలు కొంతకాలము సుప్రసిద్ధమగు వంగవాసి యను పత్రికకు సంపాదకులుగా నుండిరి.

బాల్యజీవితము

ద్విజేంద్రుఁడు బాల్యకాలమంతయు జన్మస్థానమగు కృష్ణనగరు నందే కడపెను. ఈయనకు బాల్యమునఁ బ్రాణాపాయములగు పెక్కుగండములు తప్పెను. ఆఱునెలల ప్రాయమున దాది ఒడినుండి పడుటచే ఈయనకు పెద్దదెబ్బఁ దగిలెను. ప్రాణము దక్కెనుగాని మూతి మాత్రము శాశ్వతముగ వంకర దయ్యెను. వయస్సు ముదిరిన కొలఁది యావంకర సాధారణముగఁ గనుపట్టెడిది కాదు; కాని ఉద్రేకముతో మాటాడునపుడును సంగీతము పాడునపుడును క్రిందిపెదవి కొంచెము వంకరగా తిరిగెడిది. ఒకమాఱు ఓటిపైనుండి పడుటచే చేయివిరిగి కొంతకాలమునకు నయమయ్యెను. ఐదేండ్ల ప్రాయమున మలేరియా జ్వరముచే మృతప్రాయుఁడై, స్థానము మార్చుటకై శాంతిపురము మేనమామయింటికిఁ గొంపోఁబడెను. వీరు ఉన్నయిల్లు శిథిలమై కూలుటకు సిద్ధముగా నుండెను. అందువలన ఈయనతల్లి ఈయనను, ఈయన చెల్లెలగు మాలతిని దీసికొని మఱియొకయింటికిఁ బోవుటకై మేనా ఎక్కి కొంతదూరముసాగెను. ఇంతలోఁ దటాలున ఇల్లు విఱుచుకొని పడెను. మూల డాఁగియున్న యొక త్రాఁచుపాము బయటకువచ్చెను. ఈవిధముగ బాలుఁడగు ద్విజేంద్రునకు రెండుచావులు తప్పెను. కాని మలేరియామాత్రము విడువలేదు. ఎంతక్వినైను తిన్నను ఫలములేదయ్యెను. కాయము శల్యావశిష్టమయ్యెను. ముక్కునుండి నెత్తురుకండలు పడుచుండెను. శరీరము పాలిపోయెను. నోరంతయుఁ బుండ్లుపడెను. డాక్టరులు చేతకాక సలాము పెట్టిరి. కాని తుదకుఁ గొంతకాలమునకు ద్విజేంద్రుఁడు ప్రకృతిచేతనే వ్యాధిముక్తుఁడు ఆరోగ్యవంతుఁడు నయ్యెను.

ద్విజేంద్రునకుఁ గవిత్వశక్తి సహజముగనే కలిగెను. మాతృభాషయగు బంగాళీ చదువునపుడే ఈయన పద్యము లల్లుచుండెడివాఁడు. తఱుచుగా ఏకాంతమునఁ దాను వ్రాసిన గీతములఁ బాడుకొనుచుండెడివాఁడు. బాల్యమునుండియు ద్విజేంద్రునియందు బాలసహజమగు చాపల్యము గనుపట్టెడిది కాదు. తోడిబాలురు ఆడుకొనుచుండఁ దాను పచ్చిక పానుపుపైఁ బరుండి అనంతము, ప్రశాంతమునగు నీలాకాశమును ఱెప్పయార్పక చూచుచు ఏకాగ్రహృదయముతోఁ బద్యములు వ్రాయుచుండెడివాఁడు. వర్డ్స్‌వర్త్(Words worth) షెల్లీ

(Shelly) మున్నగు కవుల బాల్యజీవితమందువలె ద్విజేంద్రుని బాల్యజీవితమందును ఆతని విషాదమలినము, చింతాగ్రస్తము నగు ప్రకృతి గనుపట్టుచుండెను. ద్విజేంద్రుఁడు బాల్యమునఁ జాలతక్కువగా మాటాడుచుండెడివాఁడు. గంభీర విషణ్ణభావముతో అతఁడెప్పుడు తనలోఁదా నేదియో ఆలోచించుకొనుచుండెడివాఁడు. ఆకాలమున ఈశ్వరచంద్ర విద్యాసాగరుఁడు, బంకిం చంద్రుఁడు, దీనబంధుమిత్ర, నవీనచంద్రసేను మున్నగు సాహిత్యోపాసకులగు మహాపురుషులు తఱుచు ద్విజేంద్రుని యింటియొద్దకు వచ్చుచుండెడివారు. బాలకుఁడగు ద్విజేంద్రుని మధురసంగీతమును విని వారంతయు నానందించెడివారు.

విద్యాభ్యాసము

ద్విజేంద్రుఁడు తొలుత కృష్ణనగరులోని ఆంగ్లోవర్నాక్యులర్ స్కూలు ప్రవేశించెను. ఆతని బుద్ధికుశలతయు, మేధాశక్తియు నసాధారణములై యుండెను. క్రీ. శ. 1878 సం.లో అతఁడు మెట్రిక్యులేషను పరీక్షలో నుత్తీర్ణుఁడయ్యెను. ఆతనికి పదిరూప్యములు విద్యార్థివేతనము కూఁడ నిచ్చుచుండెడివారు. ద్విజేంద్రుని తృతీయసోదరుఁడగు జ్ఞానేంద్రలాల్ రాయలు ఆకళాశాలయందే ఉన్నతకక్ష్యలందు ఆంగ్లసాహిత్యాధ్యాపకుఁడుగ నుండెను. ఆసమయమున ప్రొఫెసరు రో దొరగారు ప్రవేశపరీక్షార్థులకు ఆంగ్లసాహిత్య పరీక్షకుఁడుగ నుండెను. పరీక్షఅయినపిమ్మట దొరగారు జ్ఞానేంద్రునితో "ఈక్లాసులో ద్విజేంద్రలాలు అను పేరు ఏవిద్యార్థిది? నే నతనిఁజూడ గోరుచున్నాను" అనెను. అప్పుడు జ్ఞానేంద్రబాబు తనతమ్మునిఁ దీసికొనివచ్చి దొరగారికిఁ జూపింప వారు ఆనందించి "ఈపిల్లవాఁడు ఆంగ్లసాహిత్యపరీక్షలోఁ గనుపఱిచిన ప్రతిభ ఆంగ్లేయవిద్యార్థులకుఁగూడ దుర్లభమైన" దనినుడివిరి. ద్విజేంద్రుఁడు కృష్ణనగరు కళాశాలలో యఫ్. ఏ. పరీక్షలోఁ బ్రథముఁడుగనుత్తీర్ణుఁడై బి. యే చదువుటకు హుగ్లీ కాలేజిలో ప్రవేశించెను. 1882 సం.లో ప్రథముఁడుగ బి.యేలో నుత్తీర్ణుఁడై కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో యం. ఏ. తరగతియందుఁజేరి 1884 సం. లో అందుత్తీర్ణుఁడై విశ్వవిద్యాలయమువలన Honour ప్రమాణపత్రముఁ బడసెను. క్రిందితరగతులనుండి యం. ఏ. వఱకును ద్విజేంద్రుఁడు మలేరియాజ్వరముచే బాధితుఁడై అస్వస్థతగ నుండినను కొలఁది పరిశ్రమముననే ప్రతిపరీక్షయందును ప్రథముఁడుగ నుత్తీర్ణుఁడగుచుండెను.

ద్విజేంద్రుఁడు మెట్రిక్యులేషన్ పరీక్షకుఁ జదువుచునే సంస్కృతాంగ్లములందలి గొప్పగొప్ప గ్రంథములన్నియుఁ జదివెను. బి.ఏ. తరగతిలో చదువునపుడు ఆయన తాను పండ్రెండవ సంవత్సరమునుండి పదియేడవ సంవత్సరమువఱకు వ్రాసియుంచిన గేయములను "హోమరుగాథ ప్రథమభాగము" అనుపేర నొకగ్రంథము ప్రకటించెను. అప్పటి పత్రికాసంపాదకులును, విమర్శకులును హోమరుగాథను మిగులఁ బ్రశంసించిరి. విద్యాభ్యాసకాలమందే ఆయన 'నవ్యభారత్, ఆర్యదర్శన్, బాంధవ్' మున్నగు ఉత్తమ మాసపత్రికలకు వ్యాసములు, పద్యములు వ్రాయుచుండెడివాఁడు.

యూరప్ యాత్ర

యం.ఏ పరీక్షలో నుత్తీర్ణుఁడయినపిదప ద్విజేంద్రుఁడు దొరతనమువారివ్యయముపై కృషివిద్య నభ్యసించుటకు యూరపునకుఁ బ్రయాణమయ్యెను. సంఘపుఁ గట్టుపాటులకు వెఱచి తొలుత ద్విజేంద్రుని విదేశయాత్రకు ఆతనితల్లిదండ్రు లనుమతింపలేదు. కాని విదేశమునకుఁ బోవుటచే ఆతని స్వాస్థ్యము చక్కపడునని ఆప్తులు చెప్పుటచే నెటులో యంగీకరించిరి. ద్విజేంద్రుఁడు యూరపునుండి పంపుజాబులు "యూరపుప్రవాసీ" అనుపేర "పతాక"యను వారపత్రికయందు ప్రకటింపఁబడి జనులచే అతికుతూహలమునఁ జదువఁబడుచుండెడివి. ద్విజేంద్రుని సోదరులగు జ్ఞానేంద్రలాల్ రాయలు, హరేంద్రలాల్ రాయలును దానికి సంపాదకులుగ నుండిరి. లండనునగరము చేరిన పిమ్మట ద్విజేంద్రుఁడు ప్రస్తుతము వంగవాసికళాశాలకు అధ్యక్షులును, అధికారులు నగు గిరీశ చంద్రవసువును గలిసికొనిరి. ఆయనయు కృషివిద్య నభ్యసించుటకే లండనులో నివసించుచుండిరి. మఱునాఁడు గిరీశునితోఁగలసి వ్యవసాయకళాశాలకు వెళ్లి అందుఁ జదువసాగెను. అచ్చట శ్రీనృత్య గోపాల్ ముఖర్జీ, యం.ఏ, శ్రీఅత్షుల కృష్ణరాయి, యం.ఏ, రాయబహదుర్ భూపాలచంద్రవసు, యం.ఏ., గిరీశచంద్రవసు యం.ఏ. మున్నగు మేధావులగు మహాపురుషులు ద్విజేంద్రునకు సహాధ్యాయులై యుండిరి. మఱియు అసుతోష చౌదరీ, యం.ఏ, యల్ యల్ బి. కలకత్తా హైకోర్టుజడ్జి, శ్రీవ్యోమ కేశవచక్రవర్తి, యం.ఏ., బారిష్టరు, సత్యేంద్రప్రసన్నసింహ (బీహారు గవర్నరు) మున్నగు విద్వాంసులు ఈయనకు అత్యంతస్నేహితులు. నిష్కళంకమగు ప్రవర్తన, నిరభిమానమగు సరళప్రకృతి, అసాధారణమగు ప్రతిభ గలుగుటచే నీతని వారు చాల గౌరవముతోడను, స్నేహముతోడను జూచుచుండెడివారు.

ద్విజేంద్రునకు మొదటనుండియు సాహిత్యమందు ఎక్కువరుచి కలదు. అసుతోషముఖర్జీ ఈయనకు ఫ్రెంచిసాహిత్యమును వినిపించుచుండెడివాఁడు. క్రమముగ ఈయన ఫ్రెంచిభాషనుగూడ కొంత నేర్చుకొనిరి. ఆంగ్లదేశములో నున్నపుడు ఈయన ఆంగ్లభాషలో చాల పద్యములు వ్రాసెను. వానిని Lyrics of Ind అనుపేర బ్రకటించెను. ఆదేశపు విద్వాంసులు వానినిఁ జాలప్రశంసించిరి. ఆదేశమున నుండగనే ఈయనతండ్రి పరలోకవాసియయ్యెను. పరమపూజ్యుఁడగు తండ్రిగారి అంత్యదర్శనము లభింపదయ్యెను. ఒకమాసమువఱకును ద్విజేంద్రుఁడు పితృశోకముచే నిర్విణ్ణుఁడై యుండెను.

ఆంగ్లదేశమున నున్నపుడు ద్విజేంద్రుఁడు తఱుచుగా గొప్పగొప్ప నాటకశాలలకుఁ బోయి అచ్చట విశ్వవిఖ్యాతులగు నటీనటుల యభినయము చూచుచుండెడివాఁడు. అందుచే ఈయనకు నాట్యకళయందు

మంచియనుభవముగలిగి మునుముందు నాటకములు వ్రాయుటకు మంచి సాయము లభించెను.

ఆంగ్లదేశమున నొక ఆంగ్లయువతి ద్విజేంద్రుని ప్రేమదృష్టితోఁ గాంచుచుండెడిది. ఆమె పెద్దకుటుంబమునకుఁ జెందినదియు, విదుషియు, గుణవతియునై యుండెను. ఆదినములలో గ్రంథరచనచే గొప్ప కీర్తినిఁగూడ సంపాదించియుండెను. ఆమెను ద్విజేంద్రుఁడు చాల గౌరవముగఁ జూచుచుండెడివాఁడు. కాని ఆమెను వివాహము చేసికొనవలయునని ఈయన యెన్నఁడును తలఁచియుండలేదు. కాని ఆయువతి ఈయనను బెండ్లిచేసికొనవలయునని కోరెను. ఆమెతండ్రికూడ ద్విజేంద్రునితో ఈవిషయమై ప్రసంగించెను. కాని ద్విజేంద్రుఁడు ఒక మిత్రునియాలోచనచే అందు కిష్టపడలేదు. లండనులో దాదాపు మూఁడుసంవత్సరములుండి 1886 సం.లో సిసిటరు కాలేజిలో కృషివిద్యను ముగించి ద్విజేంద్రుఁడు F. R A. S బిరుదమునందెను. అప్పుడే రాజకీయకృషికళాశాలకును, కృషిసభకును సభ్యుఁడుగ నెన్నుకొనఁబడి క్రమముగ M R. A. C, M. R, S,A,E, పదవులనందెను.

ద్విజేంద్రుఁడు కొలఁదిదినములకు స్వదేశమునకు దిరిగివచ్చుననఁగా ఈయన తల్లికూడఁ బరమపద మొందెను. ఒకసంవత్సరములోనే ద్విజేంద్రుఁడు పితృమాతృరహితుఁడయ్యెను. ఈసమాచారము శ్రీమతి హార్మరునొద్దకు పంపఁబడెను. ఆమెయింటియొద్దనే ద్విజేంద్రుఁడు నివసించుచుండెను. ద్విజేంద్రుని పితృశోకవిచారమును ఆమెచూచిన దగుటచే ఈవార్తను ఆయనకు దెలుపక ఆమె చాల జబ్బుగానున్నదని మాత్రమేచెప్పెను. దానికే ద్విజేంద్రుఁడు వికలహృదయుఁడై వెంటనే స్వదేశమునకుఁ బ్రయాణమయ్యెను. హార్మరు ఈమృత్యువార్తను ఫ్రాంసులో నొకమిత్రునకుఁ బంపి ద్విజేంద్రునకుఁ దెలియఁజేసెను. అప్పుడు ద్విజేంద్రుఁడు దుఃఖితుఁడై ఆత్మహత్యకుఁగూడఁ బ్రయత్నించె నందురు. ఆదుఃఖములోనే ఆయన ఇంటికిఁ జేరెను.

కార్యక్షేత్రము

ద్విజేంద్రుఁడు విదేశములో మూఁడు సంవత్సరములు గడపెను. స్వదేశమునకు వచ్చినపిమ్మట ఆయన గవర్నరును సందర్శించెను. ఆసమయమున ఆయన గనుపఱచిన స్వతంత్రప్రకృతికి ఫలితముగ గవర్నరు ఆయనకు మంచియుద్యోగ మీయఁడాయెను. తనతోపాటుగ కృషివిద్య నభ్యసించిన యొకవంగీయుఁడు statutory Civilian ఉద్యోగిగానుండ ద్విజేంద్రుఁడు డిప్యూటిమేజిస్ట్రేటుగనే యుండెను. కొలఁది దినములలోనే ప్రభుత్వమువారు ఈయనను Survery settlement పనినేర్చుకొనుటకై రాయపూర్ జిల్లాకుఁబంపిరి. మూఁడుమాసము లచ్చట ఆపనినేర్చుకొని ఈయన కలకత్తాకు తిరిగివచ్చిరి.

విదేశముననుండి వచ్చుటచే బంధువులు, జ్ఞాతులు ఈయనను వెలిపెట్టిరి. కొందఱు ప్రాయశ్చిత్తము చేసికొనవలసినది అని చెప్పఁగా ద్విజేంద్రుఁడు విదేశయాత్ర పాపకార్యమని భావింపనివాఁడగుటచే నందు కియ్యకొనలేదు. ద్విజేంద్రుఁడు మొదటినుండియు స్వతంత్రప్రకృతి గలవాఁడు. ఆయన యెవ్వరిని లక్ష్యముచేసెడివాఁడుకాఁడు. మరణపర్యంతము ఈగుణము ఆయనచేయు ప్రతికార్యమందును గోచరించెడిది. ఈసాంఘిక వ్యవహారమునకు విసుగుచెంది ద్విజేంద్రుఁడు 'ఏకఘరే' అనునొక ప్రహసనము వ్రాసెను. అది ఆయన చిత్తవృత్తిని దెలుపుచున్నది. ద్విజేంద్రుఁడే దాని భూమికలో నిట్లు వ్రాయుచున్నాఁడు— "దీనిభాష పరిహాసమయముగాదు. ఇది అన్యాయసంతప్తుని విప్లవకరమగు ఖడ్గఝణత్కారము; ఇది దండతాడితమగు కాలభుజంగముకాటు; ఇదియొక మహానలజ్వాల."

ఈసమయముననే ప్రసిద్ధహోమోపతి వైద్యులగు శ్రీప్రతాపచంద్రముజుందారుకన్యయగు సురబాలాదేవిని హిందూపద్ధతిని బెండ్లియాడెను. ఎందఱో వేలకొలది రూప్యములు కట్నము ఇచ్చెదమనినను ద్విజేంద్రుఁ డందులకు సమ్మతింపక రూపగుణసంపన్నయగు సురబాలాదేవినే పెండ్లియాడెను. విదేశమునుండివచ్చినపిమ్మట చాల కాలమువఱకు ఆయన వేషభాషలందు దొరలవలె నుండెడివాఁడు. 'మిస్టరు'అనియే తప్ప 'బాబూ' అని పిలిపించుకొనుట అవమానముగ భావించెడువాఁడు. గవర్నమెంటు గెజెటునందును, సివిలు లిస్టునందును ఆయన పేరు ఆంగ్లేయపద్ధతిని డి. యల్. రాయి అనియే ముద్రింపఁబడుచుండెడిది. కనుకనే నేఁటికిని పెక్కుమంది ఆయనను డి. యల్. రాయి అనియే చెప్పికొందురు. ఆయనసంపూర్ణనామము నెఱిఁగినవారు చాలఅరుదు. ఈయన బనైలీస్టేట్‌లో సెటిల్‌మెంటు ఆఫీసరుగా నున్నపుడు తన పైయధికారియగు నొకయాంగ్లేయునితో తనకుఁ బొత్తు కలియమిచే ఈయన తనయుద్యోగమును జాలించుకొని కలకత్తాకువచ్చెను. అచ్చట కొన్నిదినములు ల్యాండ్‌రికార్డుడైరెక్టరుగా బనిచేసెను. ఈసమయముననే ఈయన కవితాకృషియందుఁగూడ నెక్కువపాల్గొనెను. అంతకుమున్ను దానురచించిన గీతముల నన్నిటిని కలిపి "హాసీర్‌గాన్" అనుపేరఁ బ్రకటించెను. అప్పుడే 'ఆర్యగాథ' ప్రథమ భాగమునకు ద్వితీయముద్రణమును, దాని రెండవభాగమునకు ప్రథమ ముద్రణమును గావించెను. ఈకాలము ద్విజేంద్రునకెంతయు సుఖమయముగ నుండెను. ఆయనజీవితము ప్రేమ 'పరిపూరితమును, ఆనందోద్వేలితము నగుచుండెను; విచార మనునది ఏమాత్రము లేకుండెను. పెద్దనకవీంద్రుఁడు చెప్పినట్లు ఇట్టిసమయమే కవికిఁ గవిత్వవ్యవసాయమున కనుకూలముగనుండును. ద్విజేంద్రుని యప్పటికవిత్వమందు హాస్యరసము అద్భుతముగఁ బ్రవహించుచుండెను. 'ఆషాఢే' 'హాసీర్‌గాన్' అనుగ్రంథములందలి గీతములు విశేషించి అప్పుడు వ్రాసినవే. ఈకాలముననే ద్విజేంద్రుఁ డెక్కువ భాషాసేవ చేసెను.

ద్విజేంద్రునితండ్రియగు కార్తికేయచంద్రరాయి సుప్రసిద్ధుఁడగు గాయకుఁడు. ద్విజేంద్రునియందును విచిత్రమగు గానసంపద సహజముగనున్నను సంగీతము ఆయన శిక్షగాఁ జెప్పికొనినది కాకపోవుటచే లయజ్ఞానము తక్కువగ నుండెడిది. ముంగేరులో నుండునపుడు

గానశాస్త్రమునుగురునియొద్ద నేర్చుకొని ఆకొఱఁతతీర్చుకొనిరి. ఈయన బర్ద్వానురాజ్యములో సెటిల్‌మెంటు ఆఫీసరుగానున్నపుడు ప్రభుత్వమువారు ప్రజలపైఁజూపు అన్యాయమును సహింపఁజాలక ఈయన ప్రజాపక్షపాతమును వహించినందులకు ఈయనపురోభివృద్ధికిఁ గొంతహానికలిగినను అచ్చటిప్రజలచే నేఁటికిని దయాలురాయియని పిలువఁబడు భాగ్యము ఈయనకుఁ గలిగెను. తర్వాత కొన్నిదినములకు ఆయన ఈయుద్యోగమును విసర్జించెను.

1883-సం. ఫిబ్రవరిలో ద్విజేంద్రుఁడు దీనాజ్‌పురమునకు డిప్యూటీమేజిస్ట్రేటుగా వెళ్లెను. అచ్చటనే ఈయన 'కల్కిఅవతార్' అను ప్రహసనము వ్రాసెను. తర్వాత 1894-సం. ఆగష్టులో ఆబ్కారీ సూపరింటెండెంటు ఇనస్పెక్టరుగా ప్రవేశించి ఎనిమిదిసంవత్సరములు చాలసమర్థతతోఁ బనిచేసిరి. మధ్య కొంతకాలము ల్యాండురికార్డు-అగ్రికల్చర్ విభాగములకు అండర్‌డైరక్టరుగాఁగూడ నుండిరి. ఇన్‌స్పెక్టరుగా నున్నకాలమున వీరికి పెక్కుగ్రామములు, పట్టణములు తిరుగు నవకాశము గలిగెను. అందుచే వీరికి మంచియనుభవము గలిగి ముందుముందు గ్రంథరచన కెంతయు సాయపడెను. ఈదినములలోనే కలకత్తాలో ఇండియన్‌క్లబ్బు స్థాపింపఁబడెను. అందు మహాకవిరవీంద్రనాథఠాగూరునకును ఈయనకును గాఢస్నేహము కలిగెను. వీరుభయులును ఒండొరుల గుణములచే నాకృష్టులై అన్యోన్యానురాగముతో నుండెడివారు. కాని కొంతకాలమునకు సాహిత్యమునందు మతభేదము గలుగుటచే వీ రుభయులును విరోధిప్రాయులగనైరి. ఆదినములలోనే ద్విజేంద్రుఁడు మధుపురమున నొకగృహమును గొని తనయారోగ్యము బాగుపఱచుకొనుటకై తఱచు అక్కడకు వెళ్ళుచుండెడువాఁడు.

వివాహానంతరము కలకత్తాలో నుండుకాలమున ద్విజేంద్రుఁడు వరుసగా 1 కల్కిఅవతార్, 2 విరహ్, 3 ఆషాఢే, 4 త్ర్యహస్పర్శ, 5 ప్రాయశ్చిత్త, 6 పాషాణీ, 7 సీతా, 8 మంద్రకావ్య, 9 తారాబాయీఅను గ్రంథములను బ్రకటించెను. ద్విజేంద్రుని నాటకములలోఁ బ్రప్రథమమున తారాబాయీ నాటకము నాట్యరంగమున అభినయింపఁబడినది. ఈనాటకము ద్విజేంద్రుని కీర్తిని నలుప్రక్కల వ్యాపింపఁజేసెను. అభిజ్ఞులు ఈయనను ఒకగొప్పనాటకకారునిగ గణింపసాగిరి. కాని ఈసమయముననే నిర్దయమగు దుర్దైవము వీరిస్వర్గీయసుఖమును దనపాట్టఁ బెట్టుకొనెను. ద్విజేంద్రుఁడు సంచారములో నుండెను. గర్భవతియగు ఆయనభార్య సురబాలాదేవి ఒక మృతశిశువునుగని వెంటనే హృదయచలనము ఆగుటచే నెత్తురు కక్కుకొని చనిపోయెను. ఒక పుత్రుని (దిలీపకుమారరాయి) ఒకపుత్రికను (మాయ) మాత్రము ద్విజేంద్రునకప్పగించి సురబాలాదేవి సురధామముచేరెను. పాపము ద్విజేంద్రుఁడు అంత్యకాలమునఁ దన స్వర్గీయసుమముతో రెండుమాటలేని మాటలాడుటకు నోచుకొనఁడయ్యెను.

పత్నీవియోగానంతరము ద్విజేంద్రుఁడు పూర్తిగా మారిపోయెను. అతని ముఖచంద్రునిపైఁదోఁచు సాహసచంద్రిక యేమయ్యెనో తెలియదు. ఆయన యెప్పుడేని ప్రయత్నపూర్వకముగ నవ్వినను ఆనవ్వు కరుణభరితమును వేదనాపూరితమును, అశ్రురూపాంతరమాత్రమును అగుచుండెడిది. తనబంధువులు, మిత్రులు నెందఱో తిరిగి వివాహముచేసికొనుటకు అనురోధించిరి. కాని ఆయన అందు కియ్యకొనలేదు. ఆయన తనజీవితశేషమును దృఢవ్రతుఁడును, సన్న్యాసియునయి కడపెను. ఈమహనీయుఁడు పత్నీవియోగానంతరము పదిసంవత్సరములు జీవించెను. ఆరోజులలో సబ్బు, సుగంధతైలము మున్నగు విలాసవస్తువుల నీయన యుపయోగించినటు లెవ్వరును జూడలేదు.

ఈయన ఖులనాలోనుండగా దుర్గాదాసునాటకము ప్రారంభించెను. అంతకుమున్నే "రాణాప్రతాపసింహ" వ్రాసియుండిరి. జనుల యనురోధముచే ప్రతాపసింహనాటకమచ్చటప్రదర్శింపఁబడెను. అందే ద్విజేంద్రుఁడు శక్తిసింహునిభూమిక ధరించెను. ఆతని యభినయకౌశలమున కెల్లరు నచ్చెరువందిరి. తర్వాత, ఈయన గయలో మూఁడుసంవత్సరములు మేజస్ట్రేటుగాపనిచేసెను. 'మేవాడుపతనము' 'నూర్జహాన్' ఈరెండునాటకములు నచ్చట ప్రదర్శింపఁబడెను. అప్పుడే'ఆలేఖ్య'కావ్యముకూడఁబ్రకటింపఁబడెను. గయలో నుండగనే ఈయనకు సెలవు మంజూరగుటచే వీరు గయను విడిచిపోయినపుడు వంగీయులును విహారవాసులును గలసి వీరికి విందుచేసిరి. మఱియు "ద్విజేంద్రలాల్ లైబ్రరీ" అనుపేర నొకగ్రంథాగారమును స్థాపించి ద్విజేంద్రునిపైఁ దమకుఁగల కృతజ్ఞతను వెల్లడించిరి.

ద్విజేంద్రుఁడు కలకత్తానగరమునకు వచ్చి తనబంధుమిత్రుల నానందపెట్టెను. ఈసమయముననే తాను అంతకుమున్ను ప్రారంభించినభవనము దయారయ్యెను. దానికిఁ దనస్వర్గీయధర్మపత్నియగు సురబాలాదేవిపేర "సురధామము" అని పేరుపెట్టెను. తన యంతిమసమయమువఱకు ద్విజేంద్రుఁ డందే నివసించెను. ద్విజేంద్రుని సంపాదననుండి సురబాలాదేవి కూడఁబెట్టినధనముచే ఈభవనము నిర్మింపఁబడెను. ద్విజేంద్రుఁడు కలకత్తాకువచ్చిన నాలుగు సంవత్సరములలోఁ గ్రమముగా సీత, మేవాడుపతనము, శాహజహాను, సోహరాబ్‌రుస్తుమ్, చంద్రగుప్త, పునర్జన్మ, త్రివేణి, పర్‌పారే అను ఎనిమిది పుస్తకములు ప్రకటించెను.

ద్విజేంద్రునిసెలవు పూర్తిఅయినపిమ్మట ఆయన చౌబీస్ పరగనా, బాంకుడా, ముంగేర్ అనుస్థానములందు ఉద్యోగముచేసెను. ముంగేరులో నుండగా ఆయన ఆరోగ్యముచెడెను. నిద్ర సరిగాఁబట్టెడిది కాదు.

తలనొప్పి, తలతిరుగుట తఱుచుగా బాధించుచుండెడివి. శరీరము చాల బలహీనముగనుండెడిది. కలకత్తామెడికల్‌కాలేజిప్రిన్సిపా


3
2
1
4
3
2
1
4
5
5
6
6
12
5
11
7
8
9
10
7
6
5
4
3
2
1
28
19
7
8
18
8
17
9
10
16
11
12
13
14
15

5, 6, 7, 8 మఠములు, మహానసగృహము.

పటము ౨



6,7,8, మఠము, నైఋతి మూలనుండి చూచునది.

పటము ౮

లను డాక్టర్ కల్వర్టుగారిచే రక్తము, మూత్రము పరీక్షింపఁజేయఁగా Albumen అధికముగాఁ గలదనియు, కొంతకాలము నిర్వ్యాపారముగ నుండవలయుననియు, ఆహారపానీయములందు నియమమావశ్యకమనియుఁ జెప్పెను. డాక్టరుచెప్పినప్రకారము ద్విజేంద్రుఁడు ఉద్యోగము చాలించి నిపుణులగు వైద్యులచే ఎల్యూపతి, హోమోపతి, ఆయుర్వేదము మున్నగుచికిత్సలు చేయించెనుగాని ద్విజేంద్రుని కేయౌషధముచేతను ఆరోగ్యము కలుగలేదు. కల్వర్టుదొరగారు ద్విజేంద్రుని శారీరకమానసిక పరిశ్రమములు చేయవలదని చెప్పెనుగాని ద్విజేంద్రుఁడట్లు నడుచుకొనఁజాలకపోయెను. ఆరోజులలోనే ఆయన "భారతవర్ష" యను సర్వోత్తమమాసపత్రికను నూతనపద్ధతులతో స్థాపించుటకు నిరంతర పరిశ్రమచేసెను. డాక్టరు ఉత్తేజకములగు మాంసాద్యాహారములు వర్జింపవలెనని చెప్పెను. ద్విజేంద్రుఁడు సంగీతము పాడుసమయమున ఉత్తేజితుఁడగుచుండెడివాఁడు. కాన డాక్టరు సంగీతమునుగూడ నిషేధించెను. కాని ద్విజేంద్రుఁ డీరెండు నియమములను బాలింపఁజాలకపోయెను. తనయారోగ్య మెంతచెడుచున్నను ఆయననాటకరచనయు, సంగీతమును విడిచెడివాఁడు కాఁడు. విశేషించి "భారతవర్ష"ను ఆదర్శప్రాయముగఁ జేయుటకై ఆయన యెంతయో కష్టపడెను. చెడిపోయిన తనయారోగ్యమును ఇంకను బాడుచేసికొని ఆయన తన యమూల్య జీవితయాత్రను ముగించెను.

1913–సం. మే 17–వ తారీఖున ద్విజేంద్రబాబు ఒంటరిగాఁ జాపపై దిండునానుకొని కూర్చుండి 'సింహలవిజయము' చిత్తుప్రతిని సంశోధించుచుండెను. హఠాత్తుగ రెండుచేతులు పైకెత్తి ఒక్కమారు ఆవలించెను. అట్లేయుండి ఒక్కమాఱు అఱచి నిశ్చేష్టుఁడయ్యెను. దగ్గఱిగదిలో "బిలియర్డు" ఆడుచున్న ఇద్దఱుయువకులు ద్విజేంద్రునియఱపు విని వెంటనేపరుగెత్తికొని వచ్చిచూడగా ఆయన నిశ్చేష్టుఁడై పడియుండెను. మిత్రులకు బంధువులకును గబురంపిరి. ద్విజేంద్రునిమామగారగు డాక్టరుప్రతాప్ బాబు, స్యాలకుఁడగు జితేంద్రబాబు, డాక్టరు సత్యేంద్రబాబు మున్నగువారు వచ్చిరి. మెదడునకు శైత్యోపచారములు చేసిరి. మనుష్యసాధ్యములగు చికిత్సలన్నియుఁ జేసిరి. కాని ఫలము లేకపోయెను. రాత్రితొమ్మిదిగంటలకు ఒక్కమాఱు కన్నులు తెఱచి మహాపురుషుఁడు, మహాకవి, మహాత్ముఁడు నగు ద్విజేంద్రలాలురాయి అంతిమశ్వాసము విడిచెను.

ఆదర్శగుణములు

ద్విజేంద్రబాబు ఒక మహాకవియే కాఁడు. ఆయన మహాపురుషుఁడునై యుండెను. ఆయనసుగుణము లాదర్శప్రాయములు. వానినిఁ బూర్ణముగఁ జర్చించుట కిందు స్థానములేదు. వాస్తవమున కాయన యొకవీరపురుషుఁడు. గవర్నరుతోఁ బ్రతివాదము నేయుటలో ఆయన తన వీరత్వము చూపించెను. ఆయన సత్యప్రియుఁడును న్యాయనిష్ఠుఁడునై యుండెను. ఎవ్వరిపైనేనియు అన్యాయము జరుగుట చూచి సహింపలేకుండెను. కనుకనే ఆయన ప్రజాపక్షము వహించి తనయుద్యోగాభివృద్ధిని బోఁగొట్టుకొనెను. తనప్రియమిత్రుఁడగు శ్రీరవీంద్రనాథ ఠాకురుయొక్క కవిత్వము అస్పష్టమనియు, లాలసామూలకమనియు విమర్శించుటలో నాయన యేమియు సంకోచింపలేదు. 'ఇందుచేఁ గొందఱు క్షుద్రులు తన్ను దూషించినను, తనకర్తవ్యమునుండి ఆయన చలింపలేదు. గవర్నమెంటు నౌకరు అయియుండియు ఆయనదేశభక్తిలో ఎవ్వరికిని దీసిపోలేదు. ఆయన సత్యము చెప్పుటలో నెవ్వరికిని వెఱచువాఁడుగాఁడు. ఆయన జాతీయగురువు, జాతీయకవి. ఆయన రచించిన గీతములు, ఆయన రచించిన నాటకములు అమూల్యరత్నములు. వానిచే ఆయన మాతృభాష ధన్యతను గాంచినది.

ఆయన గవర్నమెంటు నౌకరిలోనున్నను దనకర్తవ్యమునుండి భ్రష్టుఁడు గాలేదు. యూరపులోఁ బాశ్చాత్యనాగరికతలో నున్నవాఁడయ్యును ఆయన తనజాతిని, తనదేశమును, తనమతమును, తనభాషను ఏవగించుకొనువాఁడు కాఁడు. ఇదియే ఆయన వీరత్వము! ఆయన ఐశ్వర్యములో మునిఁగియు, సంగీతామృతసాగరమున నోలలాడుచుండియు, విలాసముల మగ్నుఁడయ్యును దన మాతృభూమియొక్క ప్రస్తుతదుర్దశను మఱవలేదు. నిరుపేదలగు ముప్పదికోట్లసోదరుల యార్తనాదములు విని విలపించుచుండియు వారియుద్ధరణమున కెన్నఁడును నిరాశుఁడు గాలేదు. కనుకనే ఆయన మహాపురుషుడు ఈయాదర్శగుణములచే నాయన అమరుఁ డయ్యెను. ఆయన ఆదర్శసాహిత్యప్రవర్తకుఁడగు మహాకవి. ఆతని కవిత్వములోఁ బ్రతిపాదమునందును, ఆతని నాటకములో ప్రతిపృష్ఠమునందును దేశభక్తి, దేశవాసులపై మమకారము వెల్లివిరియుచుండును. ఆయన దేశమునకు నవీనచిత్రములు, నవీనభావములు, నవీనభాష, నవీనసాధన, నవీనాశ, నవీనాభిలాష చూపించెను. ఆయన స్వపరభేదములేక యేభావావేశముతో విశ్వమంతయుఁ దనయిల్లుగా భావించుచుండెనో, ఏ ఉత్సాహముతో భారతమాత యొక్క దర్శనీయమగు నూతనరూపమును ప్రత్యక్షముగఁ జూచుచుండెనో ఆభావముతోడనే కావ్యనాటకములద్వారా ఆయన దేశము నుజ్జీవితముజేసెను. ఇన్ని సుగుణము లున్నను ద్విజేంద్రునియందు అహంకారము లేశమును లేదు. ఆయనహృదయము శిశుహృదయమువలెఁ బరిశుద్ధమును సరళమును నయి యుండెను. ఆయన బయట లోపల నొక్కవిధముగనుండెడివాఁడు. తనసోదరునియందును దోషములు గాంచినచో ముఖమెదుట నుగ్గడించెడువాఁడు. నిజమాడిన నిష్ఠురమందురుగదా! కనుకనే పెక్కుమంది ఆయనకు విరోధులుగ నుండెడివారు. అయినను ఆయన లక్ష్యము చేయువాఁడు గాఁడు. ఆయననుండి నేర్చుకొనఁదగిన యంశము లెన్నియోకలవు.

గ్రంథరచన

ద్విజేంద్రుఁడు దిగువవ్రాసినగ్రంథములు రచించెను:

నాటకములు

*౧. దుర్గాదాసు
*౨. మేవాడుపతనము
*౩. రాణాప్రతాపసింహ
*౪. చంద్రగుప్త
*౫. భీష్మ
౬. సింహలవిజయము
౭. తారాబాయి
౮. శాహజహాన్
౯. నూర్జహాన్
౧౦. వంగనారీ
౧౧. పాషాణీ
౧౨. సీతా
౧౩. పర్‌పారే
౧౪. విరహ
౧౫. సోహరాబ్‌రుస్తుమ్

ప్రహసనములు

౧. పునర్జన్మ
౨. కల్కి-అవతార్
౩. త్ర్యహస్పర్శ
౪. ప్రాయశ్చిత్త
౫. ఏకఘురే
౬. బహుత్ అచ్ఛా
౭. ఆనందబిదాయ్ (Parody)

కావ్యములు

౧. మంద్ర
౨. ఆషాఢే
౩. హాసిర్‌గాన్
౪. ఆలేఖ్య
౫. త్రివేణీ
౬. ఆర్యగాథా

ప్రకీర్ణములు

౧. కాళిదాస ఓ భవభూతి (విమర్శనము)
౨. గాన్
౩. Lessons in English
౪. Crops of Bengal

ద్విజేంద్రుఁడు హాస్యరస లేఖకుఁడగు మహాకవియనియందురు. హాస్యగీతములమూలముననే ఆయనవంగసాహిత్యమున అమరుఁడైనమాటయు వాస్తవము. ద్విజేంద్రుని "హాసిర్‌గాన్" అనుకావ్యమునకు వంగదేశమునఁ బ్రతియింటను బ్రచారముగలదు. కాని ద్విజేంద్రుఁడు హాస్యరచనయందువలె నాటకములు, ప్రహసనములు, గీతములు వ్రాయుటయందును అసాధారణ ప్రతిభను గడించెను. నాటకములందు ఆయనకుఁ గల గొప్పయనుభవము తెలియవలయునన్న ఆయనరచించిన 'కాళిదాసభవభూతులు' విమర్శనను జదివి తదుపరి ఆయననాటకములు చదువవలయును. ఆయన గ్రంథముఁగూర్చి విపులముగఁ జర్చించుట కిందు స్థానము లేదు. మఱియొకవ్యాసమున గావించెదను.

ద్విజేంద్రుని గ్రంథములందలి భావములు భాషయుఁ జాల స్వాభావికముగ నుండును. అందుఁగృత్రిమత్వముగాని, క్లిష్టకల్పనగాని ఏమాత్రమును గానరాదు. ఆయన కెవ్వరియందును బక్షపాతము లేదు. ఆయన కెచ్చట మోసము, కపటము గోచరించుచుండెనో అచ్చటనెల్ల తనవ్యంగ్యకశాఘాతము నుపయోగించెను. ఒక్కచో, విదేశమునకుఁ బోయి దొరలుగామారిన దేశీయులపైనను, ఒక్కచో దురాచారులగు బ్రాహ్మణులపైనను, ఒక్కచో దేశమును మోసగించు స్వార్థపరులగు దేశనాయకులపైనను, ఒక్కచో 'పరోపదేశవేళాయాం సర్వో వ్యాసాయతే జనః' పద్ధతి వారిపైనను. తన సరసకోమలనిశాతములగు వ్యంగ్యబాణములఁ గురిపించెను. అయిన ద్విజేంద్రుని యీదాడి—ఈవ్యంగ్యము అంతటను న్యాయసంగతము, యుక్తియుక్తము నని చెప్పుటకు వీలులేదు. కాని ఆయన అన్యాయమనియెఱింగియు నిరపరాధులపై వ్యంగ్యోక్తులవ్రాసెనని చెప్పుటకు వీలు లేదు. తనహృదయమునకు న్యాయమని తోఁచునపుడే ఆయన సరసమగు వ్యంగ్యము నుపయోగించెను.

మహాత్మాగాంధిమున్నగు ప్రస్తుతదేశనాయకు లిపు డుద్ఘోషించుచున్న అహింస, హిందుమహమ్మదీయమైత్రి, విశ్వమానవప్రేమ మున్నగు సిద్ధాంతములు ద్విజేంద్రుఁడు చాలకాలముక్రిందనే తనగ్రంథములందు ప్రవేశపెట్టెను. ఆయననాటకములందు స్వదేశభక్తి సంపూర్ణముగ నుండును. అయితే సర్వమానవులందును దయాస్నేహములును, శుభకామనయు దానికి మూలములు. ఆయన దేశభక్తి దేశకాలపాత్రభేదము పాటింపని విశ్వమానవకల్యాణకామనయందుఁ బరిణమించును. ఆయనదేశభక్తి ఒకదేశమును, ఒకజాతిని ద్వేషించుటచేఁ బుట్టునదికాదు. ధర్మోన్నతిచేతనే జాతికిఁ గల్యాణము గలుగుననియు, దేశ ముద్ధరింపఁబడుననియు ఆయన యెఱుఁగును. బాహ్యాచారాడంబరముచే ధర్మదేవతయొక్క వాస్తవికరూపము మఱుఁగుపడినదని ఆయన నమ్మకము. కనుకనే పెక్కుస్థలములందు ఆయన ఆచారములపై నిస్సంకోచముగ దాడివెడలినాఁడు.

ద్విజేంద్రుఁడు స్వభావముచే నిరాశావాది (Pessimist). ఆయన పాశ్చాత్యభావములుగల తత్త్వవేత్త. ఆయన తార్కికుఁడును, యుక్తివాదియు నయియుండెను. కాని తర్కమున కెన్నఁటికిని అంతము లేదు. ఆయన ప్రపంచములోని అన్నివిషయములను తర్కముచేఁ దెలియఁగోరుచుండెను. తర్కమున కంతము గనలేక తుదకు పెక్కుస్థలములందు ఆయన సందేహవాదియగుచు వచ్చెను. కనుకనే ఆధ్యాత్మికదృష్టిచే ఆయన కావ్యము ఉన్నతస్థానము నందఁజాలకపోయెను. ఆయన కావ్యములు చదువుటచే ఆయన Personal God ను అంగీకరించువాఁడు కాఁడని తెలియును.

ప్రపంచములో అనేక బీభత్సవ్యాపారములఁ జూచుటచే వానిపై ఏవగింపుగలిగి మానవుఁడు క్రమముగ విశ్వాతీతుఁడు, అగోచరుఁడు, చైతన్యమయుఁడు, సర్వశక్తిమంతుఁడునగు పరమాత్ముని యస్తిత్వముపై విశ్వాసముంచి శాంతినొందుచుండును. ఈవిశ్వాసప్రభావమువలననే జనులు ప్రపంచములో నిన్నిదుఃఖములు, ఇన్ని బీభత్సములు ఉన్నను బూర్తిగా నిరాశావాదులు (Pessimists) అగుటలేదు. కాని తర్కముచే అతీంద్రియపదార్థముయొక్క అస్తిత్వము తెలియఁజాలనివారు

---

* ఈగుఱుతుగల గ్రంథములు "ఆంధ్రగ్రంథరత్నాకరము, గుడివాడ" వారిచే తెలుఁగున అనువదింపఁబడి ప్రకటింపఁబడినవి.

ప్రాపంచికవ్యవహారముచే విసుగుచెందునపుడు నిరాశావాదులు కాక తప్పదు. ద్విజేంద్రుని స్థితిగూడ యిట్టిదే. కనుకనే ఆయన తననాటకములందు విశేషించి సందేహవాదులను కర్మకారుల చిత్రములనే చిత్రించెను. శక్తసింహుఁడు, దారా, చాళుక్యుఁడు మున్నగు పాత్రములు ఆయనచిత్రించిన దీనికి గొప్పఉదాహరణములు.

ద్విజేంద్రలాలు అంతర్జగత్తునకుఁ జెందిన కవియనిచెప్పవచ్చును. ఆయన దార్శనికదృష్టితో రచనకుఁ గడంగును. అనఁగా బాహ్యప్రకృతికన్న అంతఃప్రకృతియందే ఆయన యెక్కువ మగ్నుఁడగును. కనుకనే ఆయన కవిత్వశక్తి తుదకు నాటకరచనయందుఁ బరిణమించెను. ఆయన చంద్రుఁడు, సూర్యుఁడు, వనములు మున్నగు ఆలంకారికశాసితములను అష్టాదశవర్ణనములకంటె స్నేహము, దయ, భక్తి మున్నగు హార్దికసౌందర్యమునే ఎక్కువ వర్ణించును. ఆయన తననాటకములందు అంతఃప్రకృతిద్యోతనమున కుపాయమాత్రముగనే బహిఃప్రకృతిని వర్ణించెను. తనస్వభావమునుబట్టి ఆయన ప్రకృతి (Nature)లో ఆనందమయుఁడగు జగదీశ్వరుని విలాసమునుజూచి భక్తిచే పులకితుఁడుగా లేదు. రూపములో ఆయరూపునిస్పృశించి డగ్గుత్తికతోఁ దాండవము సలుప లేదు. ప్రకృతియొక్క కార్యకారణశృంఖలను నిర్ణయింపఁజాలక ఒకరహస్యముచే ముగ్ధుఁడును విస్మయముచే అవాక్కును అయ్యెను. ఆయన ప్రకృతిని తర్కముచేతను విజ్ఞానముచేతను దెలిసికొనయత్నించెను. ఇట్లెవ్వరును దెలిసికొన లేదు. ద్విజేంద్రుఁడును దెలిసికొనఁజాలక పోయెను. కనుకనే ఆయన హృదయమందు సందేహవాదము పాదుకొనెను. ద్విజేంద్రుఁడు తన రచనలందుఁ బ్రత్యక్షమును పుచ్చుకొని దానినే వ్యక్తీకరించి తృప్తిచెందెను. కనుకనే ద్విజేంద్రుఁడు Realistic.

శ్రీయుత శ్రీపాద కామేశ్వరరావుగారు ఒక్కచో నాటకములలో పద్యము లనావశ్యకములనియు గద్యనాటకములే ఖేలనయోగ్యములనియుఁ గాబోలు వ్రాసిరి. మఱియు ద్విజేంద్రలాలు రాయలు తననాటకములన్నియు గద్యమందే వ్రాసిరనియు ఉదాహరణము చూపించిరి. అది సత్యేతరము. ద్విజేంద్రబాబు పాషాణి, తారాబాయి, సోహరాబ్‌రుస్తుమ్, సీత, భీష్మ అనునాటకములు పద్యములందే వ్రాసిరి. నీచపాత్రములకుమాత్రము గద్యమును వాడిరి. పద్యము గద్యముకన్న సహజముగ ప్రభావోత్పాదకమై యుండును. కాన ఔచిత్యము నెఱింగి నాటకములందు పద్యములుకూడ ఉండుట శోభ నాపాదించును. నాటకములందు పద్యము లుండఁగూడదని నాటకరచనాసార్వభౌముఁడగు ద్విజేంద్రలాలరాయల యభిప్రాయముగాదు. ఆయ నరచించిన "కాళిదాస భవభూతులు" చదివినవారికి ఇది స్పష్టమగును.

ద్విజేంద్రుని నాటకములు సాంఘికములు, చారిత్రికములు, పౌరాణికములు అని మూడువిధములుగనుండును. పౌరాణిక నాటకములందును ఆయన తనస్వతంత్ర ప్రకృతిని జూపించెను. వీనినిగూర్చి ముందు వ్రాయఁబడును.

ద్విజేంద్రుని నాటకములలో పాషాణి, సోహరాబ్‌రుస్తుమ్ ఈరెండుమాత్రము తుచ్ఛములని పెక్కువిమర్శకులువ్రాసిరి. తక్కిననాటకములపై కొన్ని మతభేదము లున్నను విమర్శకులెల్లరు అవి అమూల్యరచనలని యంగీకరించిరి.

నాటకరచనలో చాల వెనుకబడియున్న ఆంధ్రులకు ఆదర్శనాటక రచనాసార్వభౌముఁడును, మహాకవియు నగు ద్విజేంద్రుని గుణము లవశ్యానుకరణీయములు.

చిత్రలేఖనము

వెలగపూడి భుజంగరావు గారు

పుడమి గౌరవార్హంబులై, భూపతుల స
    మాదరణ వన్నె కెక్కు మహత్తరంపుఁ
జిద్విలాసగరిమ సుప్రసిద్ధములగు
కళలలో నెల్లఁ జిత్రలేఖనము ఘనము.

మ. కమనీయంబగుఁ జిత్రలేఖనము స్వర్గారోహ సోపానమై
విమలోత్సాహము నేత్రపర్వమును నువ్విళ్లూరు సద్భావజా
లములన్ గూర్పఁగ నోలలాడుదురు వాలాయంబు విభ్రాంతులై
అమితానందపయోధివీచికలయం దాబాలగోపాలమున్.

ఉ. పురపురఁబొక్కుఁ గందువును మోదనిమగ్నగఁ జేయఁజాలు ద
చ్చిరువుగ నిన్ను ముందునిడ శ్రీఘుమ రాజకులీనులౌ వధూ
వరులకు బిట్టుసేర్పన వివాహముగూర్తవు రాయబారివై
అరయఁగఁ జిత్రలేఖనమ! యద్భుతముల్ గద నీదు చెయ్దముల్.

చ. నునుపను గచ్చుగోడపయి నూల్కొనిసర్గమరీచిదీప్తి సొం
పునఁ గల పండ్లబుట్ట పటముం గని, నిక్కపుఁ బండ్ల బుట్టయం
చును భ్రమఁజెంది వ్రాలెనట! చోద్యముగా ద్విజముల్ కడిండి ని
స్వనమునఁ, జిత్రలేఖనమ! శక్యమె నీవనుశక్తి నెన్నఁగన్?

చ. కవితగ్రహింప లేరు; వినఁగావలె గానమటంచుఁ బోరు; నిన్
జవిఁగని, చిత్రలేఖనమ! సంతసమందుచునుంద్రు పామరుల్
ఎవరునుగాని నీకృపవహించిన యా రవివర్మమాడ్కి భూ
భువన నుతోజ్జ్వలాకలున భూరియశోధన మందనేర్తురే!

శ్రీ విఖనసమహర్షి - వైఖానసులు

శ్రీమాన్ వైయాకరణ పంచానన ఆర్. బి. పార్థసారథి కృష్ణమాచార్యులు గారు

అపరిచితములగు నంశములను బరిచయము చేసికొనఁ గుతూహలము గలుగుచున్న యీకాలమునఁ బరిచితములగు నంశములం దెలియ పరిచయప్రకారము నీ చిన్ని యుపన్యాసమందు సంక్షేపించి యీ సంచికయందుఁ బ్రకటింప నవకాశము గలిగినందుల కెంతయు నంతసించుచున్నాఁడను.

విగ్రహారాధనము మన కర్మభూమియందు బహు ప్రాచీనకాలమునుండి నిరంతరముగ వ్యాపించియున్నయది. దీనిని సగుణోపాసనమనియు, సాకారోపాసనమనియుఁ బిలుచుచున్నారు. సామాన్యముగ ప్రతిగ్రామమందు నొక్కటిగాని, యెక్కుడుగాని దేవాలయములు లేకయుండ లేదు. ఈయాలయములు వైష్ణవ, శైవ, శాక్తేయములుగ నాయా భక్తుల యిచ్ఛాధీనములై ప్రతిష్ఠింపఁబడి యారాధింపఁబడుచున్నవి. ఈ యంశము నేఁడును బ్రత్యక్షమగుటచే సమస్తజనులకును బరిచితమైయున్నదనుటకు సందియ మేమాత్రమును లేదు. ఇట్టి పరిచితములగు నాలయములను, తదుచిత సంస్కారవిశేషములను శాసించిన మహర్షుల చరిత్రములను గాని, మతములను గాని. మన మెఱుఁగఁజాలక పోవుటయే యందలి యపరిచయ మని చెప్పవలసివచ్చినది. ఇచ్చట మనకు విష్ణ్వాలయములనుగుఱించి ప్రస్తావించుట ప్రకృతమై యుండుటచే యావిషయములను మాత్ర మిందు ముచ్చటించెదను. ఈ దేవాలయములలో అర్చకత్వము (పూజావిధులను) చేయువారు (అర్చకులు) వైఖానసులు, పాంచరాత్రులు, అని రెండు తెగలుగ నున్నారట. అందును మనకు ప్రకృతమగునంశము వైఖానసవిషయ మై యున్నది. వైఖానసులన విఖనసమునిచేఁ జెప్పబడిన విఖనససూత్రము లేక వైఖానససూత్రముచే నిషేకాది పదునెనిమిది శారీరసంస్కారములను బొంది వైఖానస భగవచ్ఛాస్త్రము ప్రకారము భగవదర్చనము చేయువారలని యర్థము. ఈ యర్థమం దీ పదమునకు ముఖ్యవృత్తియు, వానప్రస్థాదులయందు గౌణవృత్తియు నంగీకరింపఁబడియున్నది. ఈయాలయములయందు జరిగెడి పూజావిధాన మీ మహర్షి చేఁ జెప్పఁబడినది. ఇట్టిశాస్త్రమును లోకమందుఁ బ్రవర్తింపఁజేయుటకై భగవానునిచే నీతడు సృష్ట్యాదియందే సృజియింపఁబడెను. ఒకానొక సమయమందు భగవానుఁడు యోగనిద్రనుండిమేల్కాంచి సకల చేతనాచేతన సముపస్కృతమగు సృష్టిం జేయఁ దలఁచి బుద్ధిస్థమగు నాసృష్టి యవిచ్ఛిన్న ప్రవృత్తికంబై వెలయుటకుఁ దాను భక్తుల సౌకర్యంబు నుద్దేశించి యర్చారూపియగుచు మహాలక్ష్మితోఁగూడి యా సృష్టియందు సన్నిహితుఁ డగునటుల సంకల్పించి యదేతీరున సృష్టికార్యమున కుపక్రమించి తనకార్యనిర్వహణమందు సాహాయ్యముగఁ జతుర్ముఖుని సృజియించి యాతనికి వేదముల నుపదేశించెను. ఇట్లు తన మానసమందు "ఖననము" అను నర్థ మిచ్చు తత్త్వచింతనము చేయుటచే యావిష్ణునకును, అట్టి చింతనచే జనించుటవలన నాచతుర్ముఖునకును విఖనసుడను నామముచే సైతము వ్యవహారము గలిగియున్నయది. ఇందుకు "యత్తస్మి న్నుపలభ్యంతే తత్తేజ స్తత్త్రయీమయమ్। తద్వైఖానః పరం బ్రహ్మ ఇతి వేదవిదో విదుః" అను భారతవచనమును "విశేషఖననాజ్జాతో యస్మాత్త్వం విఖనాభవ" అను

మరీచి వచనము మొదలగునవి ప్రమాణముగ తెలియుచున్నది. ఈయర్థమే "త్వత్తో మే మానసం జన్మ ప్రథమం ద్విజపూజితం" అను హాయశిరోపాఖ్యాన వచనములయందు వ్యక్తపరుపఁబడినది. ఈ చతుర్ముఖుఁడు జగంబును సృజియించి యా జగదుజ్జీవనమునకై యందర్చారూపియై యవతరించిన మహావిష్ణువు నారాధించుచు నాయారాధన మార్గమును బ్రవర్తింపఁజేయుటకై యొకానొక కాలమందు భూలోకమం దవతరించెను. ఇట్లే "తతః పరం చతుర్వక్త్రో జటీ కాషాయదండభృత్, తపస్తత్త్వా చిరం కాలం ధ్యాయం స్తేజస్తు వైష్ణవమ్, పశ్చాదపశ్య ద్విష్ణూక్త మాగమం విస్తరా త్తదా,సంక్షిప్య సారమాదాయ శాణోల్లిఖితరత్నవత్; ధాతావిఖనసోనామా మరీచ్యాది సుతా న్మునీన్, అబోధయ దిదం శాస్త్రమ్" అని పంచరాత్ర సంహితావచనములు చెప్పుచున్నవి.

చతుర్ముఖుఁడు తన చతుర్ముఖస్వరూపమును వదలి విలక్షణ మగు నొక రూపాంతరముతోఁ గూడి నైమిశారణ్యమునం దుద్భవించెను. ఆ యవతారకాలము గూడ "స్వాయంభువమనోః కాలే యుగాదా శుక్లవత్సరే, శ్రవణేశ్రావణే శుక్లపూర్ణిమా సోమవాసరే, సింహలగ్నేన సంయుక్తే విఖనాః ప్రాప నైమిశమ్" అను మరీచి వచనమువలన స్పష్టముగఁ దెలియుచున్నది.

ఆవల విఖనసుఁడు భగవదర్చావిధానమును సార్ధకోటిప్రమాణముగ వైఖానసభగవచ్ఛాస్త్ర మనుపేరిట శాస్త్రమును రచించి భృగు, మరీచి, అత్రి, కాశ్యపులనునలువురు అంతరంగశిష్యుల కుపదేశించెను. ఇట్లే యీశాస్త్రము ననుష్ఠించుటకా శిష్యవర్గమందలి యాయాకుటుంబములను బ్రత్యేకించి వారలకుఁగలసంస్కారపరంపరను విఖనససూత్ర మనుపేరిట కల్పసూత్రమును గూడ ముప్పదిరెండుప్రశ్నములలో రచియించి వారల కుపదేశించెను. ఈ ముప్పదిరెండుప్రశ్నములలో మొదటి పదునొకండు ప్రశ్నములును స్మార్త కర్మభాగములును, తక్కుంగల యిరువదియొక్కప్రశ్నములును శ్రౌతభాగమును జెప్పునవి యైయున్నవి. ఇట్లే యీకల్పసూత్రశాస్త్రములలో వినియోగింపఁబడు మంత్రజాలమునుసైత మెనిమిదిప్రశ్నములలో నీతఁడు సంగ్రహించియుండెను. ఈతీరుగ విఖనసుఁడు కల్పసూత్రప్రవక్తయై కాలక్రమమున నేర్పడినకల్పసూత్రకారులవర్గమందును, విఖనససూత్రము కల్పసూత్రవర్గమందును జేర్పఁబడి నేఁటికిని వ్యవహారమునందు వచ్చుచున్నయది. "కాలపక్వైః స్వయంశీర్ణై ర్వైఖానసమతే స్థితః."(మనుః ౬-౨౧) "తతో వైఖానసం మార్గ మాస్థిత స్సహ లక్ష్మణః" (శ్రీమద్రామాయణమ్-అయోధ్యాకాండ.) మొదలగు వచనములచే నీకల్పసూత్రముయొక్క సనాతనత్వము వ్యక్తమగుచున్నది.

విఖనసుఁడు విష్ణుపారమ్యవాదియై తనసూత్రమందును శాస్త్రమందును నాసిద్ధాంతమునే పలుతెఱంగులఁ బ్రకటనచేసెను. "విశిష్టాద్వైతవాదీచ విఖనా బ్రహ్మవిత్తమః" అను భార్గవాదివచనములచే నీ ఋషి తత్త్వత్రయవాదియగు విశిష్టాద్వైతమతస్థాపకుఁ డనియుఁ దెలియుచున్నది. కల్పసూత్రకారులలో నీమహర్షియందిది యసాధారణధర్మ మని చెప్పవచ్చును.

వీరి శిష్యులగు భృగ్వాదులును తమయాచార్యునిచేఁ జెప్పఁబడిన విస్తారమగు భగవచ్ఛాస్త్రమును దేశకాలానురోధముగ సంక్షేపించి నాలుగులక్షలగ్రంథమును వ్రాసియున్నారు. ఈగ్రంథములనామములను సంఖ్యనుగూడ మరీచి యానందసంహితయం దిట్లు చెప్పియున్నారు. అందు మరీచి, జయసంహిత, ఆనందసంహిత, విజ్ఞానసంహిత, వీరసంహిత, విజయసంహిత, విజితసంహిత, విమలసంహిత, విమానార్చనకల్పము (కల్పసంహిత) అను నెనిమిదిగ్రంథములను 184000 పరిమితమగు గ్రంథముగను, భృగుమహర్షి, ఖిలము, ఖిలాధికారము, పురాధికారము, వాసాధికారము, అర్చాధికారము, మానాధికారము, క్రియాధికారము, నిరుక్తాధికారము, ప్రకీర్ణాధికారము, యజ్ఞాధికారము అను పదిగ్రంథములను 64000 పరిమితగ్రంథముగను, అత్రిమహర్షి, పూర్వతంత్రము, విష్ణుతంత్రము, ఉత్తరతంత్రము, మహాతం

త్రము అను నాలుగుతంత్రములను 88000 పరిమితముగను, కశ్యపుడు, సత్యకాండము, కర్మకాండము, జ్ఞానకాండము అను మూడుకాండములను 64000 పరిమితగ్రంథముగను రచించిరి. ఈ నాలుగులక్షలగ్రంథములును గాక సనాతనకాండ మనుపేర 24000 వేల గ్రంథములును కశ్యపుఁడు రచియించెను.

తదాదినుండియు నాసూత్రముచే శారీరసంస్కారములను ఆశాస్త్రముచే భగవత్ప్రతిష్ఠార్చనాదులును జేసికొనుచు వచ్చుచుండెడు కుటుంబములవార లామహర్షియొక్క నామముచొప్పున వైఖానసు లని పిలువఁబడుచు వచ్చుచున్నారు. వైఖానససూత్రానుష్ఠాతలలో విశిష్టాద్వైతవాదులును, విష్ణుపారమ్యవాదులును దప్ప మతాంతరు లెచ్చటను గానరారు. ఇది యీసూత్రమందలి యొకవిశేషమని ముందే చెప్పఁబడినది.

తక్కినసూత్రములవారలలోఁగూడ విశిష్టాద్వైతవాదులును విష్ణుపారమ్యవాదులును గలరు. వీరలు వైష్ణవశాస్త్రములగు పైఁజెప్పిన వైఖానసపంచరాత్రశాస్త్రముల ననువర్తించెదరు. ఇందు భగవద్రామానుజసిద్ధాంతసంప్రదాయప్రవర్తకుల నొకభాగముగ మనము తీసికొనఁదగును. వీరు ద్రావిడప్రబంధద్రష్టలగు నాళ్వారులను ఆచార్యులను దమగృహములలోఁ బూజింతురు. తప్తములగు శంఖచక్రములచే భుజములయం దంకనము చేసికొందురు. వైఖానసు లీరెంటిని జేయరు. ఇట్టి యవాంతరభేదము లొక్కొకతెగయందును కన్పట్టుచున్నవి కాని అయ్యవి మనకిప్పుడు ప్రకృతముగాదు. ప్రతియాలయమందును యీవైఖానసులు స్వరూపజ్ఞానముచేఁ బ్రధానస్థానము నాక్రమించియున్నను, పలువురకీ విభేదము తెలియమిం జేసి యీయది యల్పప్రచారము గల వైష్ణవసంఘమని విమర్శకులు వ్రాయుచు నిందులకుఁ గారణమునుగూడ సయూధ్యులయాదార్యసంపదయని తలఁచుచున్నారు.

భారతీయుల యాధ్యాత్మిక జ్ఞానసాధనములును, చారిత్రకావలంబములును నగు ఆలయములు మన కన్నుల యెదుట నుండువఱకును పైచరిత్రమునుఁ దెలిసికొనకుండుటయు, తెలిసి యౌదాసీన్యముఁ జెందుటయు న్యాయ్యము కాఁజాలదు. కావున అల్పప్రచారముగల యీసంఘమును దత్ప్రతిష్ఠాపకుఁడగు నాచార్యునిఁ బాఠకలోకమున కొక్కమారు పరిచయము చేసితిని.

వనలక్ష్మి

సుసర్ల రామమూర్తి గారు

నవసవస్ఫూర్తి విన్నాణంపు ఫలములు, రాజితంబగు దీపరాజిగాఁగ
సమదద్విరేఫాళి ఝుంకారకృతులు ము, త్తైదువల్ పాడు గీతములు గాఁగ
పికశారికాకీరనికరమంజులగాన, రావమ్ము వంది పరాకు గాఁగ
నానావిధానూన సూనవితానంబు, జనులు పైఁజల్లు నక్షతలు గాఁగ
ధవు నెదుర్కొన వనలక్ష్మి తరలుచుండ, రాజభక్తియుఁ బతిభక్తి రాణఁ దెలుపు
చున్నయది చూడు మీవసంతోదయంబు, భాసురంబగు మధుమాసవాసరమున.
గీ. వరవసంతమనోహరుఁ డరుగుదేర, రాచిలుకచాలు పచ్చతోరణముగట్ట
శారికావ్రాతము లొసంగ స్వాగతంబు, ఎదురుకొనుచుండె వనలక్ష్మి యదిగో విభుని.

సూర్యోదయము

గీ. తూర్పుజవరాలి మొగపు సిందూరమనఁగ, సాధురక్షణఁ జేసెడు చక్రమనఁగ
తామరసములపాలి కైదండ యనఁగ, భానుఁ డుదయించె, దేదీప్యమానుఁ డగుచు.

మన ప్రాచీన విద్యాసంస్థలు

మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు

మన పూర్వపువిద్యాపద్ధతి ఇప్పటి విద్యాపద్ధతి కంటె ఉత్తమమైనది అయినను కాకపోయినను అశోక, కృష్ణదేవరాయ, శివాజీలవంటి ప్రభుపుంగవులును, యుగంధర, తిమ్మరసాదులవంటి మంత్రివరేణ్యులును, కాళిదాస, భవభూత్యాదులవంటి కవివతంసులును, నాగార్జున, శంకరాచార్యాదులవంటి మతసంస్కర్తలును విలసిల్లుటకు కారణభూతమై, జాతీయాభ్యుదయమునకును, వాఙ్మయ వికాసమునకును, దేశీయ పురోభివృద్ధికిని దోడ్పడి, హైందవవిజ్ఞాన కాంతి కిరణములను నలుదెసలఁ బ్రసరింపఁజేసి, భారతజాతికి అఖండగౌరవ ప్రతిష్ఠలను సముపార్జించిపెట్టినదగుటచేత నది సంస్తుతిపాత్రమును, చిరస్మరణీయార్హమును గాకపోదు. అందువలన రమారమి రెండువేల యేండ్లు మన జాతీయహృదయమును పూర్తిగ స్వాధీనపఱుచుకొని, ఐహికాముష్మికసుఖంబులకు దారిచూపిన మనపూర్వకాలపువిద్య ఎచ్చటెచ్చట ఎట్లెట్లు వర్ధిల్లినదియు తెలిసికొనుట యుక్తము.

మన దేశచారిత్రము బౌద్ధయుగమున ఆరంభమగుచున్నది. బౌద్ధయుగమునకు పూర్వపు విద్యాసంస్థలనుగుఱించి మనకు బాగుగ తెలియదు; కాని వేదకాలమున పరిషత్తులుండెడివనియు, అచ్చటికి బహుశాస్త్రవేత్తలు, వేదవేదాంగవిదులు అయిన విద్వత్ప్రకాండులు చేరువారనియు, గురువు శిష్యునికి వాగ్రూపముననే విద్య నేర్పుచుండెననియు, గురువు నేర్పినదానిని శిష్యుడు కంఠస్థముచేయువాడనియు మాత్రము మనకు తెలియును. అదియునుంగాక ద్విజులుమాత్రమే విద్య నభ్యసించువారనికూడ మన మెఱుంగుదుము.

బౌద్ధ యుగము

కాని సర్వ వర్ణములవారికి అందుబాటులోనుంచని ఆ విద్యాపద్ధతికి బౌద్ధయుగమున కొంతమార్పు కలిగెను. ఈ వర్ణము ఆవర్ణము అనక ఎల్లవర్ణములవారును బౌద్ధమతమున చేరుటకు అవకాశము కలిగినట్లే బౌద్ధవిద్యాపీఠములలో విద్య నేర్చుకొనుటకుకూడ మంచి యవకాశము లేర్పడెను. ఈకాలముననే గొప్పగొప్పవిద్యాపీఠములు వెలసినవి. ఆవిద్యాపీఠములలో భరతఖండములోని సర్వవర్ణములవారు మాత్రమే కాక దేశాంతరములవారుకూడవచ్చి విద్యనభ్యసింపజొచ్చిరి: తక్షశిల, నాలంద, ఓదంతపురి మున్నగు గొప్పవిద్యాపీఠములు ఈ బౌద్ధయుగమున పేరుగాంచినవియే.

దక్షిణాపథమునగూడ బౌద్ధయుగమే సమస్తకళలకు ఉత్తేజనమిచ్చినకాలము. అయినను అచ్చట ఈకాలమున విలసిల్లిన విద్యాపీఠములనుగుఱించి మనకు ఎక్కువ తెలియరాదు. అజంతాలోని చిత్తరువులు, అమరావతిలోని స్తూపనిర్మాణములు—ఈ మొదలగునవియే దక్షిణాపథములోని బౌద్ధకాలపు కళాభినిరతిని దెలుపుగొప్ప యుదాహరణములుగ ఉన్నవి. ధాన్యకటకము, వేంగి, కాంచీపురము, శ్రీశైలము - ఇవి యాకాలమున పేరొందిన విద్యాపీఠములని తెలియవచ్చుచున్నది.

ధాన్యకటకము

ధాన్యకటకమును ఇప్పుడు ధరణికోటయందురు. ఇది కృష్ణానదీ తీరమున అమరావతికి అనతిదూరమున గుంటూరు మండలమునన్నది. శాతవాహనవంశజులు ఆంధ్రదేశమును పరిపాలించుచుండినప్పుడు బౌద్ధమతస్థులు రెండవబుద్ధునిగ పరిగణించు సిద్ధనాగార్జునుని కాలమున ఈధాన్యకటక విద్యాపీఠము మిగుల ప్రసిద్ధికెక్కెను. ఇచ్చట బ్రాహ్మణవిద్యయు, బౌద్ధవిద్యయు కూడ నేర్పుచుండిరి. ౨,౭౦౦ల బౌద్ధభిక్షువులతోను, ఆఱుకళాశాలలతో కూడిన ఒక విశ్వవిద్యాలయముతోను విలసిల్లు టిబెట్టు (త్రివిష్టపము) లోని 'లాసా' నగరసమీపమున నున్న 'డాపంగ్' సంఘారామము ఈ ధాన్యకటక సంఘారామమును ఆదర్శముగ గైకొనియే నిర్మింపబడినదని టిబెట్టు చరిత్రకారులు తెలుపుచున్నారు. ధాన్యకటకసంఘారామ విశ్వవిద్యాలయములనుగుఱించిన వర్ణనములు నాలంద, విక్రమశిల విహారములలోని పుస్తకభాండారములలో పదిలపఱుపబడి ఉండెడివట. క్రీస్తుశకము ఏడవశతాబ్దిలో దక్షిణాపథమునకువచ్చిన యువాన్ చ్వాంగ్ (Hieun Thsang) అను చీనాదేశపుబౌద్ధయాత్రికుడు మిక్కిలి రమ్యములైన అనేక బౌద్ధనిర్మాణములను తాను చూచినట్లు తెలుపుచున్నాడు.[2]

వేంగి

ఇట్లే వేగి లేక వేంగికూడ బౌద్ధయుగమున ప్రసిద్ధికెక్కిన ఒక గొప్పవిద్యాపీఠముగ ఉండినట్లును, అచ్చటకూడ ఒక సంఘారామము ఉండినట్లును, "అందు అంతస్తులుగల హర్మ్యములును, సొగసుగ చెక్కబడిన స్తంభములచే నలంకరింపబడిన ఇతరగృహములును" ఉండినట్లును, "ఈసంఘారామముప్రోల నూఱడుగులయెత్తుగల యొక స్తూపము" ఉన్నట్లును, "ఇచ్చటిబుద్ధవిగ్రహమును శిల్పితననేర్పంతయు

---

[1] Journal of Buddhist Text and Research Society, Vol. VII part IV.

[2] Cunningham: Anc Geo. Ind. I, 540.

జూపి కళలారునట్లు చెక్కినట్లును" తెలియుచున్నది. ఈవేంగీవిద్యాపీఠమునకు శ్రీదిఙ్నాగాచార్యులవారు అధ్యక్షులుగనుండిరి.[1]

కాంచీపురము

ఈకాలముననే దక్షిణాపథమున విలసిల్లిన మఱియొక విద్యాపీఠము కాంచీపురము. ఇదికూడ ధాన్యకటక విద్యాపీఠమువలెనే బ్రాహ్మణ బౌద్ధవిద్యలు రెంటికి నిలయముగనుండెను. పెక్కు సంఘారామములతో శోభిల్లుచు బౌద్ధమతము క్షీణించినపిదపకూడ ఇది బ్రాహ్మణమతమునకు ప్రధానస్థానమై కీర్తికెక్కినది. కాంచీపురము రాజధానిగ పరిపాలించిన పల్లవరాజులు విద్యలను కళలనుకూడ పోషించి శిల్పుల నెక్కువగ ఆదరించియున్నారు. క్రీస్తుశకము మూడవశతాబ్దిలో కాశీప్రాంతములనుండి బౌద్ధులు అనేకులు ఇచ్చటికి వచ్చినట్లే కాక[2], ఈ పల్లవరాజ్యమునుండియే బౌద్ధభిక్షువులు విజ్ఞానజ్యోతిని గొనిపోయి సింహళమునుకూడ ప్రకాశవంతముగ చేసినట్లు చెప్పెదరు[3]. క్రీస్తుశకము ఏడవశతాబ్దిలో దక్షిణాపథమునకు వచ్చిన యువాన్ చ్వాంగ్ ధాన్యకటకముమొదలు కాంచీపురమువఱకు అనల్పశిల్పకళాకౌశలముతో అలరారు పెక్కుదేవాలయములను బౌద్ధనిర్మాణములను జూచినట్లు తెలుపుచున్నాడు. ఇట్లు బౌద్ధయుగమునను, పల్లవరాజులపరిపాలనమునను కాంచీపురమున విద్యలు చక్కగ వర్ధిల్లినట్లు మనకు అనేకాధారములవలన తెలియుచున్నది. బ్రాహ్మణమతము పునరుద్ధరింపబడిన కాలమునకూడ ఈకాంచీపురము గొప్ప విద్యాపీఠముగనుండి గొప్ప 'ఘటికాస్థానము' అని పేర్వడసెను.

శ్రీశైలము

శ్రీశైలముకూడ బౌద్ధయుగమున గొప్ప సంఘారామములలో ఒకటిగ నుండెను. ఇచ్చటి సంఘారామమును గుఱించి వ్రాయుచు డాక్టరు బర్గెస్‌దొరగారు ఇట్లు తెలుపుచున్నారు. "ఇచ్చటికివచ్చి నివసింపవలసినదని నాగార్జునుడు బౌద్ధభిక్షువులను ఆహ్వానించి ఈసంఘారామమున బౌద్ధమతమునకు సంబంధించిన ముఖ్యగ్రంథములను, వాటి వ్యాఖ్యానములను సంపాదించి ఉంచెను." ఈవిధమున శ్రీపర్వతసంఘారామము గొప్పపుస్తకభాండాగారముతో మంచివిద్యాపీఠమై, ఛరమదశలో సిద్ధనాగార్జునుని నివాసమై పేరుకెక్కెను. బౌద్ధయుగము కడచినపిదప ఇది కదంబరాజపుంగవులకు స్వాధీనమై, బ్రాహ్మణక్షేత్రమయి పేరెన్నికగాంచెను.

ఈపైసంగతులను గమనించినచో ఒక్కవిషయము మనకుబోధపడును. అది యేదన, బౌద్ధయుగమున సంఘారామములు విద్యానిలయములుగనుండినట్లు స్పష్టమగును. బౌద్ధసన్న్యాసులు ఈసంఘారామములలోనివసించుచు విద్యాపిపాసార్దితులకు విద్యాప్రదానము గావించుచుండువారు.

హిందూయుగము

బౌద్ధయుగమునువదలి హైందవయుగమునకు వచ్చినచో మనకు గొప్పమార్పు గోచరమగును. బౌద్ధయుగమునందువలె తక్షశిల, నాలందలవంటి విశ్వవిద్యాలయములు మనకు గాన్పింపవు. విద్యయంతయు బౌద్ధయుగమున బౌద్ధభిక్షువుల స్వాధీనమున నున్నట్లుగనే హైందవయుగమున బ్రాహ్మణులయొక్క యధీనములో ఉండెను. బౌద్ధమతమునకు ప్రజాదరణమును తగ్గించి, తనమతమునకు ఆదరణము హెచ్చించుకొనుటకై అవసరమైనట్టియు, అనుకూలమైనట్టియు ఆకర్షణములనన్నిటిని కలిగించి బ్రాహ్మణుడు జనానురాగమును సంపాదించి తిరుగ విజృంభించిన తన బ్రాహ్మణమతముతోపాటు తన్మతావరణములోనికి వచ్చిన హిందూసంఘమునకంతకు ఆచార్యుడై ఎల్లరికి విద్యాగురువర్య్యెను. బ్రాహ్మణుడు ఆచార్యుడై నేర్పిన ఈ బ్రాహ్మణవిద్యకు ఆరంభకాలమేదియో, ఎప్పుడెప్పుడు ఏయేవిధమున విద్యను అభ్యసింపవలయునో ఈమొదలగు విషయములన్నియు సూత్రవాఙ్మయమువలన విశదపడుచున్నది.

గురుకులములు

వేదవేదాంగవిదులైన బ్రాహ్మణులు ఎచ్చట నున్న అచ్చటికరిగి విద్యార్థులు గురుకులవాసము చేసి విద్యను ఆర్జించువారు. గురువు శిష్యుని కుమారునిగభావించి ఆదరించువాడు. శిష్యుడు తన వినయ విధేయతలచేతను, భక్తిశ్రద్ధలచేతను, సపర్యలచేతను గురువును మెప్పించి ఆతని మన్ననలకు పాత్రుడగువాడు. చంద్రుని వెన్నెలవలె గురువును శిష్యుడు ఎల్లప్పుడు అనుసరించి యుండువాడు. గురుపూజనము, అధ్యయనము ఇవితక్క అతనికివేఱు చింతలు లేవు. ఈవిధమున నిల్లువదలి, తల్లిదండ్రులనువదలి గురుకులవాసముచేసి విద్యపరిపూర్తిగ నేర్వవలయునన్న పండ్రెండేండ్లు మొదలు నలువదియెనిమిదేండ్లవఱకు పట్టుచుండెడిది. కొందఱు కులపతులయొద్ద విద్యాభ్యాసము పదునాఱేండ్లతోనే ముగించువారు.

విద్యాపూర్తియైన 'స్నాతకులకు' కులపతి ఉపదేశముచేసి వారిని దీవించి స్వగృహమునకు బంపువాడు. విద్యపూర్తియగునంతవఱకు ఆర్యవిద్యార్థి బ్రహ్మచర్యవ్రతమునే పరిపాలించుచుండవలెను. విద్యపూర్తిగావించుకొని శిష్యుడు స్వగృహాభిముఖుడై వెడలిపోవునప్పుడు గృహస్థులగువారు ఆతనిని గౌరవమర్యాదలతో తమగృహమునకు ఆహ్వానించి తమకూతుళ్లను ఇచ్చి పరిణయముగావించి కన్యాప్రదాన

---

[1] ప్రాచీన విద్యాపీఠములు, పుట ౧౫౧

[2] Rice; Mys. Ins. p. 1. XXXVIII; Wilson, Cat. Mec, Mss 1. p. 1, XV, XXVII.

[3] Turnour, Mahawanso, 1, 171; Fergusson—Tree and ser-pent worship, p. 195.

[4] Julien, Memoires 11, 118; Beal's Bud. Rec. West World, II, 229.

క · క, పై ని. సెక్షను



౧. మఠము

పటము ౮

నిర్వాణస్తూపము, విహారము.

'1, 2, 3, 4, 5, 6, 7. మొదట త్రవ్విన భాగము


శిథిలావస్థకు
పూర్వస్థితి.
5
6
4
1
2
3
7
భూమియంది
మట్టము
త్రవ్వుటకు పూర్వము
విహారము
స్తూపము

ఫలమును సంపాదించుకొని చరితార్థులగువారు. ఇప్పటివలె వరశుల్క కన్యాశుల్కములుకాని, కన్యాప్రదాతలకు కష్టములుకాని ఉండెడివి కావు. ఈపూర్వ విద్యాపద్ధతిఅంతయు మారిపోయినను, గురుకులవాసశ్రమకాని, కులపతి సంపూజనబాధకాని యిప్పుడుతప్పిపోయినను, తుదకు వేదాధ్యయనమే ఆకాశపుష్పమైనను బ్రాహ్మణసంఘమున వివాహకాలమున 'స్నాతకము', కాశీప్రయాణము—వరుని బ్రతిమాలి త్రోడితెచ్చి కన్యనొసంగి పెండ్లిచేయుట - అనునీయాచారములు మాత్రము పూర్వపువిద్యాపద్ధతిని జ్ఞాపకము తెచ్చు పరిశిష్టములై నిలిచియున్నవి.

బ్రాహ్మణవిద్య

బౌద్ధయుగానంతరము వర్ధిల్లిన విద్యయంతయు బ్రాహ్మణవిద్యయే. బ్రాహ్మణవిద్యయనగా కేవలము వైదికవిద్య; అనగా వేదశాస్త్రములకు సంబంధించినవిద్య. సాంకేతికవిద్య(Technical Education అనగా వాస్తు, శిల్పాది పారిశ్రామికవిద్యలు) బ్రాహ్మణుడు వదలిపెట్టెను. హేతుజ్ఞానము, ఆధ్యాత్మికజ్ఞానము నొసంగు పారమార్థికవిద్యకు తానుఅధికారియై ప్రభుపుంగవుల గౌరవసమ్మానములకు పాత్రుడయ్యెను.

చతుర్దశవిద్యలు

ఋగ్యజుస్సామాధర్వణంబులనియెడు నాలుగువేదములు, శిక్ష, వ్యాకరణ, కల్ప, నిరుక్త, జ్యోతిశ్శాస్త్ర, ఛందశ్శాస్త్రములనంబడు ఆఱువేదాంగములు, మీమాంస, న్యాయము అనుదర్శనములు, పురాణములు, ధర్మశాస్త్రములు—ఇవి ఆర్యకుమారుడు విద్యార్థియై చదువవలసిన విద్యలు మొత్తము పదునాలుగు.

విద్యలెన్ని అనువిషయమున కొన్ని మతభేదములు కలవు. కొందఱు పదునాలుగనిరి. మఱికొందఱు పదునెనిమిదనిరి. ఇకగొందఱు ముప్పదిరెండనిరి. పైనుడివిన పదునాలుగువిద్యలకు ఉపవేదములైన ఆయుర్వేద, గాంధర్వవేద, ధనుర్వేద, స్థాపత్యములు[1] (శిల్పము మొదలగు సాంకేతిక విద్యలను గుఱించినది) నాల్గింటిని చేర్చిన పదునెనిమిది విద్యలు అగుచున్నవి. కాలముగడచిన కొలది వీటిసంఖ్య పెరుగుచు వచ్చెను. శుక్రుడు మొదలగువారు విద్యలను కళలను విడదీసినను కాలక్రమమున కొన్నివిద్యలు కళలలో కలిసిపోయినవి. అయినను చతుష్షష్టికళలువేఱు, వేదవేదాంగాదివిద్యలువేఱు అను అప్రాచీన విభాగము మాత్రము అంతరింపలేదు.

బ్రాహ్మణవిద్యాసంస్థలు

ఈవిధమగు బ్రాహ్మణవిద్య ముఖ్యముగ మూడువిధములగు సంస్థలలో పెరిగి పెంపుగాంచెను. అవియేవన (౧)అగ్రహారములు, (౨) దేవాలయములు (3) మఠములు. ఈమూడును బ్రాహ్మణవిద్యయను తీగెకు పాదులుగనుండెను. ఇవిగాక ఘటికాస్థానములు అనుపేరుగల సంస్థలుకూడ నుండినట్లు శాసనములవలన దెలియవచ్చుచున్నది. శాసనములలో వీటినిగుఱించి చెప్పబడిన విధమును బట్టిచూడగా ఇవియు విద్యాసంస్థలే అని తెలియుచున్నది. కాని వీటినిగుఱించిన వివరములు మాత్రము మనకు తెలియవచ్చుటలేదు.

ఘటికాస్థానములు ముఖ్యముగా దక్షిణాపథములోని శాసనములందుమాత్రమే పేర్కొనంబడినవి. వేంగీచాళుక్యవంశజుడైన మొదటిజయసింహవల్లభుని నిడమఱ్ఱు శాసనమున ఇట్టిఘటికాస్థానమొకటి పేర్కొనంబడినది.[2] ఈమొదటి జయసింహ వల్లభునికాలమున (క్రీ. శ. ౬౩౩–౬౬౬) వేంగీ చాళుక్యులకు రాజధానియైన అసనపురమున ఒకఘటికాస్థానము ఉండినట్లును, అందు జయసింహవల్లభమహారాజునుండి నిడమఱ్ఱుగ్రామమును దానముగ ప్రతిగ్రహించినకాటిశర్మతాతగారైన మండశర్మ 'ఘటికాసామాన్యుడు' అనియు చెప్పబడినది.

ఘటికాస్థానములు

ఘటికాసామాన్యుడనగా ఘటికాస్థానములోని ఒక అధ్యాపకుడనియో సభ్యుడనియో తలంపవలసి యుండును. కాంచీపురముకూడ బ్రాహ్మణవిద్య ప్రబలినదినములలో ఒకఘటికాస్థానముగ ఉండెనని ఇదివఱకేచెప్పబడెను. కదంబరాజులకు మూలపురుషుడైన మయూరశర్మ తనగురువగు వీరశర్మతో పల్లవరాజులరాజధానియైన కాంచీపురమునకు బైలుదేఱి వెళ్లెననియు, అతడు ప్రవచనమున గొప్పపండితుడు కావలెననుకోర్కెతో అన్నిఘటికలకునువెళ్లి గొప్ప ఆశుతర్కకుడు (Debator or disputant) అయ్యెననియు ఒకశాసనము[3] తెలుపుచుండుటచేతను, కాంచీపురము నేలిన (రెండవ) నరసింహవర్మ పల్లవరాజు బ్రాహ్మణుల ఘటికాస్థానమును నిర్మించెనని వేఱొకశాసనము[4] తెలుపుచుండుట చేతను ఘటికాస్థానముఅనగా విద్యకును, ధర్మమునకును ఆలవాలమైన విద్యాపీఠమని ఊహింపవీలగుచున్నది. ఈఘటికాశ్రమ నిర్మాణమునుగుఱించి ఉత్తంకుడు సామవేదమున చెప్పినట్లు తెలియుచున్నది.[5] ఇంతకంటె ఘటికాస్థానమునుగుఱించిన వివరములు మనకు తెలియవు.

---

1. ఉపవేదములలో నాలుగవది ఏది అనువిషయమున చాలవివాదము కలదు. కొందఱు అర్థశాస్త్రమందురు; మఱికొందఱు తంత్రమందురు; వేఱొక కొందఱు స్థాపత్యమందురు. సాధారణముగ వాడుకలోనున్న అభిప్రాయము అర్థశాస్త్రమనియే.

శ్లో. అంగాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః, ధర్మశాస్త్రం పురాణంచ విద్యా హ్యేతా శ్చతుర్దశ;
ఆయుర్వేదో ధనుర్వేదో గాంధర్వ శ్చేతి తే త్రయః, అర్థశాస్త్రమ్ చతుర్థంచ విద్యా హ్యష్టాదశైవ తాః.

2. Cp. No. 7 of 1916–1917., భారతి, సంపుట. ౨, సంచిక ౫, పుట ౯౦.

3. Ep. carn. Vol. VII, SK. 176.

4. Cp. No. 24 of 1910—1911.

5. Ep. Carn. Vol. V, cp. [illegible]8

అగ్రహారములు

ఘటికాస్థానములమాట ఎటులున్నను అగ్రహారము పూర్వకాలమున సుప్రసిద్ధమైన విద్యాసంస్థగనుండెననుటనిర్వివాదాంశము. మానసారము అను సుప్రసిద్ధ పురాతనశిల్పశాస్త్రములో పండ్రెండువిధములైన గ్రామభేదములు పేర్కొనంబడినవి. అందు అగ్రహార మనునది యొకటి. అది విద్వాంసులైన విప్రవరులకు స్థానమనియు, దానికే మంగలమనికూడ పేరుకలదనియు కామికాగమము ౨౬ వ పటలమున వర్ణింపబడినదని మానసారమిట్లు తెలుపుచున్నది.

విప్రై ర్విద్వద్భి రాభోగ్యం మంగలం చేతి కీర్తితమ్,
అగ్రహార స్తదేవోక్తం విప్రేంద్రైః కామికాహ్వయే.

కన్నడదేశమునను, ఆంధ్రదేశమునను వీటిని అగ్రహారములనియే అందురుకాని ద్రవిడదేశముననే వీటికి మంగలములనియు, చతుర్వేదిమంగలములనియు పేరు. చాళుక్యచోళులు ఆంధ్రదేశమును పరిపాలించుచుండినప్పుడు కలిగిన ద్రావిడసంపర్కమువలన ఆనాడు మన తెలుగుదేశమునకూడ అచ్చటచ్చట అరుదుగనైన ఒకటిరెండు చతుర్వేదిమంగలములపేళ్లు వినబడుచున్నవి. ప్రోలునాటిలోని వీరచోడ చతుర్వేదిమంగలము ఇట్టిదే.

అగ్రహారములన్నియు వైదికవిద్య వ్యాపింపజేయుటకై తద్విద్యాభిమానులైనరాజులు, నాయకులు, జమీందారులు మొదలగువారు బ్రాహ్మణులకు ఒసంగినవియే. సపదక్రమానుక్రమాధీతవేదద్వయులు, సకలోపనిషత్పురాణేతిహాసానేక ధర్మశాస్త్రవిదులు, అగ్నిష్టోమయాజులు, యజ్ఞాగమమంత్రార్థతత్వజ్ఞులు, యజనయాజన అధ్యయన అధ్యాపనాదిషట్కర్మ నిరతులు అయిన బ్రాహ్మణులకు రాజులు ఏపుణ్యకాలముననో అనగా ఉత్తరాయణపుణ్యకాలముననో సూర్యచంద్రగ్రహణముల నిమిత్తముననో, లేకపట్టబంధసమయముననో గ్రామములను అగ్రహారములనుజేసి ఒసంగువారు. ఆ యగ్రహారమువలనవచ్చు రాబడిని అనుభవించుచు, విద్యార్థులైవచ్చిన బాలురకు విద్యాప్రదానముగావించుచు, జీవనోపాధినిమిత్తము వేఱుచింతలులేక యాబ్రాహ్మణులు సుఖముగా కాలక్షేపముచేయువారు. కొన్నికొన్ని చోట్ల బ్రాహ్మణులకు ఫలాన, ఫలానవిద్యలు నేర్పుటకు ఇన్ని వృత్తులు అనికూడ ఒసంగబడుచుండెడివి. వీరచోడ చతుర్వేదిమంగలమున నట్లే. ఈవిధమైన విద్యావృత్తులనుగుఱించి తెలుపు వీరచోడ చతుర్వేది మంగలశాసనములోనిభాగము ఈక్రింద పొందుపఱుపబడుచున్నది.

అత్ర వ్యాకరణం వ్యాచక్షాణస్య వృత్త్యర్థం భాగఏకః
మీమాంసా వ్యాఖ్యాత్రే ద్వా
వేదాంతం వ్యాఖ్యాతు రేకః
ఋగ్వేద మధ్యాపయితు రేకః
యజుర్వేద మధ్యాపయితు రేకః   వైద్యస్యైకః
సామాని గాపయితు రేకః   అంబష్ఠస్యైకః
రూపావతారం వ్యాచక్షాణస్యైకః   విషవాదిన ఏకః
పురాణం వాచయితు రేకః   జ్యోతిర్విద ఏకః

ఈవిధమున ఋగ్వేద, యజుర్వేద,సామవేదములను, మీమాంసా వేదాంత, వ్యాకరణ, రూపావతారములను జెప్పువారికి మాత్రమేకాక పురాణముచెప్పువానికిని, వైద్యునికిని, వ్రణవైద్యము మొదలగువానిని చేయుమంగలికిని, విషవైద్యునికిని, జ్యోతిష్కునికినికూడ అగ్రహారములందు వృత్తులుండెడివి; అనగా పూర్వము గ్రామములుకాని, అగ్రహారములుకాని ఇతరగ్రామములమీదకాని, ఇతర పట్టణములమీదకాని ఆధారపడకుండ తమజీవనమును తాము స్వయముగ గడపుకొనజాలుటకు ఏయేవృత్తులవా రవసరమో అట్టివారి కందఱికి వృత్తులుండెడివి. ఈవిధమైన అగ్రహారములను ఒకవిధమగు విద్యాపీఠములు(Chartered Universities) అని నుడువవచ్చును. రాజొసంగిన అగ్రహారమునో, వృత్తులనో అనుభవించుచు గురువు చదువుచెప్పువాడు; శిష్యుడు గురుకులమునచేరి మధుకరవృత్తిని జీవించుచు విద్య నేర్చుకొనుచుండువాడు. గురువునకు జీవనోపాధిని గుఱించిన విచారము ఉండెడిదికాదు. శిష్యునికి భోజనముకొఱకు వెదకికొనవలసిన అవసరముండెడిది కాదు.

ఏకభోగ, బహుభోగములు

అగ్రహారములు సాధారణముగ ఏకభోగములుగను, బహుభోగములుగను ఉండెడివి. ప్రత్యేకము ఒక్కనియొక్క హక్కుభుక్తములలోనే ఉండు అగ్రహారమును ఏకభోగమందురు. ఒకేయగ్రహారమున పెక్కుమంది బ్రాహ్మణులకు వృత్తులున్నచో దానిని బహుభోగమందురు. ఏకభోగమైనను, బహుభోగమైనను బ్రాహ్మణులు ఎప్పుడును వ్యవసాయము చేయువారుకారు. అధ్యయన అధ్యాపనాదిషట్కర్మనిరతులు బ్రాహ్మణులు. అందువలన అగ్రహారపు భూములను సేద్యముచేయుటకు కొంతమంది రైతులు కావలసివచ్చువారు. సాధారణముగ వీరు అగ్రహారముల నివసించువారుకారు. అగ్రహారమనగా ప్రత్యేకము బ్రాహ్మణుల నివాసముకొఱకేర్పడినపల్లె. అందు రెండవవర్ణమువారు నివసించుటకు చోటు లేదు. అందువలన వ్యవసాయకులైన అగ్రహారపుకాపులు నివసించుటకు అగ్రహారములను అంటి చిన్నపల్లెలుండెడివి. వీటికి పూండ్లనియు పాలెములనియు పేరు. పూడి అంతమునగల ఊళ్లన్నియు కొంచెమించుమించుగ నిట్టివే అని నుడువవచ్చును; అనగా అగ్రహారమునకు కావలసిన కూరగాయలన్నియు ఈపూడియను పేరుగల పల్లెలలో పండింపబడును. అంతియగాక అగ్రహారపు భూములు సేద్యముచేయు 'రైతాంగము' అచ్చట నివసించుచుందురు. ఈపూండ్లకే గ్రామగ్రాసములనియు, గ్రామోపహారములనియు కూడ పేళ్లుకలవు. సాధారణముగ రాజులు అగ్రహారదానములు చేయునప్పుడే వాటితో ఇట్టి పూండ్లనుకూడ నొసం

సువారు. గ్రామగ్రాసములతో మాత్రమే కాక దాతయైన భూతలపతి ‘సర్వకరపరిహారము’గను, ‘సధాన్యహిరణ్యాదేయము’గను, ‘సదండదశాపరాధము’గను, ‘సోత్పద్యమానవిష్టికము’గను, ‘చాటభటదూతరాజపురుషాప్రవేశనీయము’గను అగ్రహారములను దానమొసంగువాడు; అనగా దానమొసంగిన అగ్రహారమునకు పన్ను పర్యాయములు ఉండెడివి కావు.

అగ్రహారములు : నిబంధనలు

అగ్రహారమునకువచ్చు ధాన్యరూపమైనట్టియు, ధనరూపమైనట్టియు రాబడి ప్రతిగ్రహీతలది. అగ్రహారమున ప్రజలుచేయు దశాపరాధములను విచారించి జరిమానా విధించుటకుగాని, దండించుటకుగాని హక్కు అధికారములు అగ్రహారీకులకే ఉండెడివి. రాజునకు చేయబడవలసిన వెట్టివేములు అగ్రహారీకులుచేయించుకొనుటకు హక్కుండెడిది. విద్యార్థుల విద్యాభ్యాసమునకుగాని, అగ్రహార శాంతికిగాని, భంగముకలుగకుండ సైనికులు(చాటభటులు- Regular or Irregular troops) గాని, దూతలు (Messengers) కాని, రాజపురుషులు (King's Servants) కాని అగ్రహారములలో ప్రవేశింపరాదని రాజు అగ్రహారము దానమొసంగునప్పుడే శాసించువాడు. అగ్రహారనియమములలోనెల్ల ఈనియమమే కడు ముఖ్యమైనది. ప్రభుత్వముతో నెట్టి సంబంధమును లేక, ‘సివిలు, క్రిమినలు’ మొదలగు సర్వాధికారములతో సర్వతంత్రస్వతంత్రమైయుండు నాయగ్రహారమున విద్యావిధాననిర్ణయమునగాని, కార్యనిర్వహణమునగాని బ్రాహ్మణేతరుల కెవ్వరికి జోక్యము కలుగజేసికొనుటకు అధికారము లేకపోవుటయే కాక వారి కెవ్వరికి నాయగ్రహారమున ప్రవేశించుటకైన హక్కుండెడిదికాదు. ఈకారణముననే పూర్వపువిద్యాపద్ధతి అంతరించినను పంచమవర్ణమువారి కిప్పటికి అగ్రహారపువీధులలోగాని అగ్రహారములలోగాని నడచుటకు హక్కులేదు అను నాచారముమాత్రము నిలిచిపోయెను. ఈ నియమములను నిబంధనలను బరిశీలించినచో రాజులకు అగ్రహారములన్న ఎట్టి గౌరవప్రపత్తులుండెడివో, విద్యార్థుల విద్యాభ్యాసమునకు భంగము కలుగకుండ ఎట్టిరాజశాసనము లుండెడివో తెలిసికొనవచ్చును. ఈ నియమనిబంధములనుబట్టి అగ్రహారములను చిన్నసంస్థానములుగ పరిగణింపవచ్చును.

కొన్ని కొన్ని చోట్ల అగ్రహారములనుచేసి బ్రాహ్మణులకు దానమొసంగుటయేకాక అమితవిద్యాభిమానులైన రాజులుకొందఱు నాయకులు మొదలగువారు అగ్రహారములోని బ్రాహ్మణులకు గృహములను కట్టించియిచ్చుట యటుండ ఒక్కొక్కగృహమునకు కావలసిన సర్వవిధములైన పరికరములనుగూడ చేయించి యిచ్చుచువచ్చినట్లును కొన్ని నిదర్శనములుకలవు. ఈవిధమైన ఉదాహరణ మొక శాసనమున[1] తెలుపబడియున్నది. ఆభాగ మందుండి తీసి యిందు పొందుపఱుచుచున్నాడను.

గృహాన్ విధాయ విపులాన్ వృత్తివృత్తి విభాగతః
శయ్యోపధానపర్యంక విచిత్రాస్తరణాసనైః
దేవోపకరణైర్గోభి ర్గృహోపకరణై స్తథా
శాలితండులముఖ్యైశ్చ ధనధాన్యై ర్గుడై ర్ఘృతైః
తిలాదిసర్వసంభారై స్సంభృతాంస్తాన్ గృహోత్తమాన్
ప్రవేశ్యద్విజవర్యాంశ్చ పత్నీపుత్రముతాన్ ముదా
వస్త్రయుగ్మంచ సోష్ణీషం కౌశేయం రత్నకుండలే
అంగుళీయకముఖ్యాని కల్పయిత్వా పృథక్ పృథక్
వస్త్రాభరణతాటంక కంఠసూత్రాది భూషణైః
బ్రాహ్మణాంశ్చ సపత్నీకాన్ పూజయిత్వాతి భక్తితః
సహిరణ్యపయోధారాపూర్వకం ప్రదదౌ నృపః.

ప్రతి అగ్రహారము ఈరీతిని ఉండకపోయినను అగ్రహారములన్నియుకూడ విద్యానిలయములుగ ప్రసిద్ధివహించినట్లును, ప్రాచీన విద్యాసంస్థలలో అగ్రహారము అగ్రగణ్యముగ నుండినట్లును అంగీకరింపక తీరదు.

మహాసభలు : పంచాయతీలు

అగ్రహారములకైననేమి, గ్రామములకైననేమి మహాసభలుండెడివి. ఈసభలే ఆయా అగ్రహారములయొక్కయు, గ్రామములయొక్కయు వ్యవహారములను చక్కబెట్టుచుండెడివి. అగ్రహారవ్యవహారములను చక్కబెట్టుట కేర్పడినవారికి మహాసభవారనియు, సభవారనియు, మహాజనులనియు పేళ్లుండెడివి. ఒక్కొక్క అగ్రహారముయొక్క వైశాల్యమునుబట్టియు, వ్యవహారములో చూపవలసిన దక్షతనుబట్టియు సభవారిసంఖ్య కొన్నికొన్నిచోట్ల తక్కువగను, కొన్నికొన్నిచోట్ల ఎక్కువగను ఉండెడిది. ఇట్లే గ్రామవ్యవహారములను చక్కబెట్టుటకు ఏర్పడినసభకు పంచాయతీ అని పేరు. దీనినికూడ సభయనుటకలదు. అగ్రహారమహాసభలకును, గ్రామపంచాయతీసభలకును ఇంచుకంత భేదముకలదనియే నానమ్మకము. ఈవిషయమునుగుఱించి యిచట విస్తరించివ్రాయుట అప్రస్తుతము.

ప్రత్యేకము విద్యాప్రదానము నిమిత్తముగాని, లేక దేవస్థానములనిమిత్తముకాని చేయబడుదానధర్మములకు ఈసభవారు ధర్మకర్తలుగ నుండువారు. కొన్నికొన్నిచోట్ల విద్యావిషయకమైనట్టికాని, మరియితరమైనట్టి ధర్మకార్యముల నిమిత్తముకాని దానధర్మములు కొన్నికొన్నిచోట్ల ఈసభవారిపరముగనే చేయబడుచుండెడివి. అందువలన నట్టి సందర్భములలో సభవారే దాతయొక్క యాశయముల కనుగుణ్యముగ నాయాధర్మకార్యములను ఆచరణమునకు తెచ్చుటకు తగినకట్టుబాటులు చేయుచుండువారు.

ఈవిధమైనశాసన మొకటి[2] బళ్లారిమండలములోని ఆదవాని తాలూకా చిన్నతుంబళము గ్రామమున గానవచ్చుచున్నది. అదిపశ్చిమచాళుక్యప్రభువును, త్రిభువనమల్లదేవబిరుదాంకితుడు నైన (ఆఱవ) విక్రమాదిత్యునికాలమునాటిది(క్రీ. శ. ౧౧౦౮). మలయమతీ

---

[1] Ep. Cran. Vol. III, Tn 63,

[2] Ep. Coll. No. 518 of 1915.

దేవి విక్రమాదిత్యుని పట్టమహిషి. విక్రమాదిత్యుని రాణులకు ప్రత్యేకము తమ సొంతఖర్చులనిమిత్తము గ్రామములును, మండలములునుకూడ ఉండెడివి. శాసనమున కానవచ్చిన చిన్నతుంబళము మలయమతీదేవిది. దండనాయకశ్రీసరయ్య విజ్ఞాపనముచేసికొనగా సత్రము (భోజనశాల) జరుపుటకును, పురాపణపఠనమునకై ఒకపౌరాణికుని ఏర్పఱుచుటకును, ఋగ్వేద, యజుర్వేదములకు ఒక్కొక్క అధ్యాపకుని నియమించుటకును మలయమతీదేవి తుంబళము నూటనలువది మంది మహాజనులకు ఆగ్రామమునుండివచ్చు 'సిద్ధాయము'లో ముప్పదిసువర్ణగద్యాణములు దానముచేసెనని ఆశాసనమువలన తెలియవచ్చుచున్నది. ఈవిధమున రాణులు మొదలైనవారుకూడ విద్యాభిమానము కలిగి విద్యాభివృద్ధికి బాగుగ తోడ్పడువారు.

ఇట్టిదే పుదుచ్చేరి సమీపమునగల బాహూగ్రామమున మఱియొక శాసనము[1] కానవచ్చినది. అది కాంచీపురము రాజధానిగ నేలిన నందివర్మకుమారుడగు నృపతుంగదేవని కాలమునాటిది: అనగా క్రీస్తుశకము తొమ్మిదవ శతాబ్దిలోనిది. నృపతుంగదేవని ప్రధాని-కురుకులోద్భవుడును, బళాలివంశ మార్తాండుడు నగువాడు- తనప్రభువుయొక్క అనుమతితో బాహూగ్రామ విద్యాస్థానమునకు మూడుగ్రామములను దానమొసంగి వాటిని ఆగ్రామసభవారి వశముచేసెను. ఊర్మివంశసమాకులమై క్రిందికిదిగు మందాకినీ నదిని ఏవిధముగా ధూర్జటి తనయొక్క జటలోనిలిపి వహించెనో అట్లే సభవారుకూడ పదునాలుగు గణములతోడం గూడిన విద్యానదిని స్వాధీనముచేసికొని కాపాడిరి. ఈవిషయము ఈక్రిందిశ్లోకములవలన సువ్యక్తమగుచున్నది.

* * * *

"ఏవం గ్రామత్రయం లబ్ధ్వా విద్యాస్థానాయ దత్తవాన్
మందాకినీం సమాయాంతీ మూర్మివంశ సమాకులాం
సంబభార యథా దేవో ధూర్జటి ర్జట యైకయా
విద్యా నదీ తథాఽగాథా చతుర్దశ గణాకులా
బాహూగ్రామ జుషాం స్థానం వ్యాప్య యస్మా ద్భవస్థితా."

చతుర్దశ గణములనగా చతుర్దశ విద్యావిభాగములని భావింపసుచున్నది. చతుర్దశవిద్యలు ఏవియో ఈవఱకే తెలుపబడినది. ఈరీతిని పూర్వకాలమున వైదికవిద్య అభివృద్ధి చెందుచుండెడిది. అగ్రహారములు పైనిచెప్పినరీతిని వైదికవిద్యకాలంబనములై ప్రసిద్ధి గాంచుచుండెడివి.

దేవాలయము

అగ్రహారములపిదప పరిగణింపదగిన ప్రాచీన విద్యాసంస్థ దేవాలయము. పూర్వకాలమున దేవాలయముతో సరిపోల్పదగిన మహాసంస్థ ఇంచుమించుగ లేదనియే చెప్పవచ్చును. అది మతధర్మముల నుద్బోధించు గురుపీఠము; వేదచోదిత విద్యాప్రదానముగావించు విద్యానిలయము; మతబోధకులు ఉపన్యాసములిచ్చు ఉపన్యాసవేదిక; శాస్త్రజ్ఞులు వాక్యార్థములు చేయు సభాభవనము; పౌరాణికులు ఇతిహాసములు వినుపించుసత్రశాల; భాగవతోత్తములు పరమేశ్వరారాధనము గావించు పూజా మండపము. అట్టిది పూర్వకాలపు దేవాలయము. సాధ్యమైనంతవఱకు ప్రాచీనగ్రామజీవనము కలకబారకుండ జాగ్రతగ కాపాడుచు వచ్చిన మహాసంస్థ అదియే.

దేవాలయము గొప్పవిద్యాసంస్థయై వైదికవిద్యకు గొప్ప ఆలంబనముగ నుండినట్లు ముఖ్యముగ దక్షిణాపథములోని ప్రాచీనశాసనముల వలన తెలియవచ్చుచున్నది. పూర్వకాలమున దేవస్థానములకు చేయబడుచుండిన దానధర్మములలో విద్యాప్రదానమునకుగూడ ఏర్పాటులుండెడివి. మండలేశ్వరులు, సైన్యాధిపతులు, రాజులు, చక్రవర్తులు, విద్యాభిమానమును, మతాభిమానమును గల ఇతరులు వీరందఱును ఒకప్పుడు కాకపోయిన మఱియొకప్పుడైన తాము దేవస్థానములకు చేయు దానధర్మములలో విద్యాప్రదానమునకు కూడ ఏర్పాటులు చేయువారు. దానంజేసియే దేవస్థానముకూడ విద్యానిలయమై పేరొందగలిగెను. ఇట్టి విద్యావిషయకపు ఏర్పాటులుకలిగిన ఒకదానశాసనము[2] దక్షిణార్కాడుమండలములోని త్రిభువణి గ్రామమున గానవచ్చుచున్నది. ఇది చోళదేశమును పరిపాలించిన రాజకేసరివర్మాభిధానుడగు (మొదటి) రాజాధిరాజుకాలమునాటిది (క్రీ. శ. ౧౦౧౮—౧౦౫౦). ఈరాజుయొక్క ముప్పదవయేట ఆగ్రామములోని మహాసభవారు అచ్చటి సభామండపమున సమావేశమై రాజేంద్రచోళునికి ఆరోగ్యాభివృద్ధి యగునట్లుగా సేనాపతియైన రాజేంద్రచోళ మహాబలివానరాయరు అనునతడు చేసిన 'రాజేంద్రచోళనుత్తమాగ్ర' మను పేరబరగు ధర్మమునకు సంబంధించిన వివరములను ఆచరణలోనికి తెచ్చుటకవసరమైన (సాలుకు) ౧౨,౦౦౦ కలములధాన్యము వచ్చు ౭౨ వేలీలభూమికొని, దేవరలహవిర్బల్యర్చనాదులకును, ఉత్సవాదులకును, శ్రీవైష్ణవ సంతర్పణములకును, తిరువాయిమొష్షి పఠనమునకును సంవత్సరమునకు ౨,౮౭౫ కలములధాన్యమును ఏర్పాటుచేసి, మిగిలిన ధాన్యమును ఈక్రిందివిధమున వినియోగించిరి.

(౧) ఋగ్వేదాధ్యాపకులు ముగ్గురు
యజుర్వేదాధ్యాపకులు ముగ్గురు
ఛందోగసామాధ్యాపకుడు ఒక్కడు
తలవకార సామాధ్యాపకుడు ఒక్కడు,

ఆపూర్వ
వాజసనేయ
బోధాయనీయ
సత్యాషాఢ
} సూత్రాధ్యాపకులు ఒక్కొక్కరు

---

[1] S. I, I, Vol. II P. 513.

[2] Ep. coll. No. 176 of 1919.

మొత్తము పండ్రెండుగురికి దినమునకు నాలుగుకలములధాన్యము;

(౨) వేదాంతము
వ్యాకరణము
రూపావతారము
శ్రీభారతము
రామాయణము
మనుశాస్త్రము
వైఖానసశాస్త్రము
వీటిని బోధించు అధ్యాపకులు ఒక్కరొక్కరు

(౩) ఋగ్వేదాధ్యయనపరులు అరువదిమంది
యజుర్వేదాధ్యయనపరులు అరువదిమంది
ఛందోగసామాధ్యయనపరులు ఇరువదిమంది
ఇతరశాస్త్రాధ్యయనపరులు ఏబదిమంది

మొత్తము నూటతొంబదిమందికి దినమునకు పదునొకండుకలముల, పదికురుణీల, నాలుగు నాళీలధాన్యమును,

(౪) వేదాంతము
వ్యాకరణము
రూపావతారము
వీటి నభ్యసించు ఇతరవిద్యార్థులు డెబ్బదిమందికిని

ఏర్పాటుకావింపబడెను. పై విధమున చేయబడిన ఏర్పాటులనుబట్టి అధ్యాపకులకును, విద్యార్థులకును భోజనాదికములకై వినియోగింపబడిన ధాన్యము మొత్తము ౯,౫౨౫ కలములు. ఈపైని చేయబడిన ఏర్పాటులవలన ఆవిద్యాస్థానమున నేర్పబడుచుండినవిద్యలేవియో, ఏయేవిద్యను ఎందఱెందఱు విద్యార్థులు నేర్చుకొనుచుండిరో, ఏయేవిద్య నేర్పుటకు ఎందఱెందఱు అధ్యాపకులుండిరో మనకు వివరముగ తెలియుచున్నది. విద్యార్థులకు భోజన వసతిగృహములతో నేర్పాటైన చిన్న విశ్వవిద్యాలయమువంటిదికాదా యీత్రిభువని దేవస్థానవిద్యాపీఠము?

ఇట్టిదే మఱియొకశాసనము[1] ఎణ్ణాయిరము గ్రామమున గానవచ్చినది: చోళదేశమునేలిన మొదటిరాజేంద్రచోళునికాలమునాటిది (క్రీ. శ. ౧౦౧౩–౧౦౪౫). ఈయెణ్ణాయిర గ్రామమునకే రాజరాజచతుర్వేదిమంగల మనియు పేరు. రాజునకు విజయాభ్యుదయములు కలుగునట్లు ఈచతుర్వేది మంగలము మహాసభవారు 'రాజరాజవిన్నగరు' అను దేవాలయమున సమావేశమై కొన్ని ధర్మకార్యముల నొనరించిరి. అవి విద్యావిషయకమైనవి. విద్యార్థులకు విద్యాప్రదానము గావించుటకు వలసిన ఏర్పాటులు చేయుటయు, ఆవిధమున విద్య నేర్చుకొను విద్యార్థులకు ఒక భోజనశాల నేర్పఱచుటయు ఆ ధర్మము యొక్క ముఖ్యోద్దేశము. ఇందును గూర్చిన వివరములను శాసనము ఈరీతిని దెలుపుచున్నది.

(౧) దేవస్థానమునతిరువాయిమొఴిస్తోత్రమును పఠించుటకు నలువురు నియమితులైరి. వారికొక్కొక్కరికి కొంతధాన్యము ఏర్పాటు చేయబడెను. ఈ ధాన్యమునిమిత్తము కొంతభూమి యొసంగబడెను.

(౨) దేవాలయమున కంటియుండు మఠములో ఇరువదియైదుగురు శ్రీవైష్ణవులకు భోజనము పెట్టునిమిత్తము కొంతభూమి యొసంగబడెను.

(౩) సప్తాహమువంటి యొకానొక యుత్సవసందర్భమున వేయిమంది వైష్ణవులకును, ఆయుత్సవముచూచుట కేతెంచిన దాసులకును భోజనము పెట్టునిమిత్తము ౬౦ కలములధాన్యము, ౩ కలంజుల బంగారము నొసంగబడెను.

(౪) గంగైకొండచోళమండపములో నీక్రిందివిద్యార్థులకు భోజన వసతి కల్పింపబడెను :

ఋగ్వేదాధ్యయనపరులు ౭౫ గురు;
యజుర్వేదాధ్యయనపరులు ౭౫ గురు;
ఛందోగసామాధ్యయనపరులు ౨౦ మంది;
తలవకార సామాధ్యయనము చేయువారు ౨౦ మంది;
వాజసనేయాధ్యయనపరులు ౨౦ మంది;
అథర్వవేదాధ్యయనపరులు ౧౦ మంది;
బౌధాయనీయ గృహ్యకల్ప, గణాధ్యయనపరులు ౧౦ మంది.

పై నుడివినవేదము లభ్యసించు బ్రహ్మచారులు మొత్తము ౨౩౦ మంది; రూపావతారము నభ్యసించువారు ౪౦ మంది; మొత్తము విద్యార్థులసంఖ్య ౨౭౦ మంది: వీరందఱికి ఒక్కొక్కరికి దినమునకు ఆఱునాళీల ధాన్యమేర్పాటు చేయబడెను.

పై నుడివిన వీరుగాక వ్యాకరణము నభ్యసించువారు ౨౫ గురు, ప్రాభాకరము నభ్యసించువారు ౩౫ గురు, వేదాంతమునభ్యసించువారు ౧౦ మంది – వెరసి ౭౦ మంది విద్యార్థులు కలరు. వీరికందఱికి ఒక్కొక్కరికి దినమునకు ౧ కురుణి, ౨ నాళీలధాన్యము ఏర్పాటుచేయబడెను.

వ్యాకరణాధ్యాపకునికి దినమునకు ఒక్కకలము ధాన్యమును, ప్రాభాకరాధ్యాపకునికి ఒకకలముధాన్యమును, వేదాంతము చెప్పువానికి దినమునకు ఒక్కకలము, ఒకతూనిధాన్యమును ఏర్పాటుకావింపబడెను.

వేదాధ్యయనముకై ౧౦ మంది అధ్యాపకులు నియమింపబడిరి ఎట్లన :

ఋగ్వేదమునకు ముగ్గురు
యజుర్వేదమునకు ముగ్గురు
ఛందోగసామమునకు ఒకరు
తలవకారసామమునకు ఒకరు

---

[1] Ep. coll. No. 333 of 1917.

వాజసనేయమునకు ఒకరు,
బౌద్ధాయనీయగృహ్య కల్ప కారకములకు ఒకరు.

రూపావతారము నేర్పువానికి దినమునకు ౩ కురుణీలధాన్య మేర్పాటుచేయబడెను. ఈవిధమున దినమునకు 'రాజరాజమరక్కాలు'తో ౩౦ కలములధాన్యము కొలుచువారు. ఈరీతిని సంవత్సరమునకు ౧౦,౫౦౬ కలముల ధాన్యమగుచుండెను. అధ్యాయమునకు ఒక కలంజుచొప్పున వ్యాకరణమున ౭ అధ్యాయములకు వ్యాకరణాధ్యాపకునికి ౭ కలంజుల బంగారమును, అధ్యాయమునకు ఒక కలంజు చొప్పున ౧౨ అధ్యాయములకు ప్రాభాకరాధ్యాపకునికి ౧౨ కలంజుల బంగారమునుకూడ నొసంగబడుచుండెను. వేదాధ్యాపకులు, రూపావతారము బోధించువారు మొత్తము పదుముగ్గురికి ఒక్కొక్కరికి అర కలంజుచొప్పున ఆరునరకలంజులు బంగారమును, ఒక్కొక్కరికి అర కలంజుచొప్పున వ్యాకరణ, మీమాంసాశాస్త్రము లభ్యసించు ౮౦ మంది విద్యార్థులకు ౩౫ కలంజులబంగారమును (విద్యార్థివేతనము?) ఇచ్చుటకు ఏర్పాటుకావింపబడెను.

మొత్తముమీద కావలసిన ౬౧½ కలంజుల బంగారమునకును, ధాన్యమునకును దేవస్థానమునకును ౪౫ వేలీలభూమి యొసంగబడెను.

ఈవిధమైన దానశాసనములనెన్నియైనను చూపవచ్చును. వీరరాజేంద్ర చోళదేవుని (క్రీ. శ. ౧౦౬౨-౧౦౬౮) తిరుముక్కూడల్ శాసనము[1] కూడ నిట్టిదే. ఆశాసనము ననుసరించి యీక్రింది సంగతులు తెలియుచున్నవి.

తిరుముక్కూడల్ మహావిష్ణ్వాలయమున 'జననాథమండపము' అనుపేర నొకమండపముకలదు. అందు వేద, శాస్త్ర, వ్యాకరణ, రూపావతారములను బోధించు నొకవిద్యాస్థానమును, అధ్యయనపరులగు బ్రహ్మచారులకు ఒకభోజనశాలయు, అవసరమైనచో వైద్యము నిమిత్తము ఒక వైద్యాలయమును ఉండెను. బ్రహ్మచారులకు భోజనమును, ప్రతిశనివారము అభ్యంగన స్నానమునకు తైలమును, రాత్రులు చదువుకొనుటకు దీపములకు చమురును ఏర్పాటుచేయబడెను. ఈదేవస్థానములోని వైద్యాలయమునకు వీరచోళ వైద్యాలయమని పేరు. అందులో రోగులుండుటకు పదునైదు మంచములు ఏర్పాటు చేయబడెను. వారిసౌఖ్య సౌకర్యముల నిమిత్తము ఈ క్రిందివిషయములకగు వ్యయములు ప్రత్యేకము ఏర్పాటు చేయబడెను: (౧) బియ్యము, (౨) వంశపారంపర్యముగ వైద్యము అభ్యసించు కుటుంబములోని ఒకవైద్యుడు, (౩)ఒకశస్త్రవైద్యుడు, (౪)మూలికలుతీసికొని వచ్చుటకును, వంటచెఱకు సప్లయిచేయుటకును, ఇంక వైద్యాలయమునకు సంబంధించిన ఇతరపనులు చేయుటకు నిరువురు నౌకర్లు, (౫) రోగులకు సపర్యచేయు నిమిత్తము ఇరువురుదాసీలు (౬) భోజనశాల, వైద్యశాలలనిమిత్త మొక సేవకుడును.

సంవత్సరమునకు సరిపోవు ఈక్రిందిమందులు వైద్యాలయమున నిలవచేసి యుంచువారు: (౧)...ఆశాహరీతకి - రెండుపళ్లు (౨) గోమూత్రహరీతకి - రెండుపళ్లు (౩) దశమూలహరీతకి - ఒకపడి (౪) భల్లాతకహరీతకి - ఒకపడి (౫) గండేరం - ఒకపడి (౬) బలాకోరండతైలము - ఒకతూని (౭) పంచా......తైలము - ఒకతూని (౮) లశు......ండతైలము - ఒకతూని (౯) ఉత్తమకర్ణాదితైలము-ఒకతూని (౧౦) ......ఘృతము-ఒకపదక్కు (౧౧) బిల్వాదిఘృతము-ఒకపదక్కు (౧౨) మండూకరవటకము-౨,౦౦౦ (౧౩)త్రివృత్తి ఒకనాళి (౧౪) విమలై - ౨,౦౦౦ (౧౫) తామ్రాది - ౨,౦౦౦ (౧౬) వజ్రకల్పము - ఒకతూని, ఒకపదక్కు (౧౭) కల్యాణలవణము - ఒకతూని, ఒకపదక్కు (౧౮) ఈమందులను ఉపయోగించుటకు అవసరమైన ఇతరమూలికలు. పురాణసర్పి తయారుచేయుటకు ఆవునేయియు, రాత్రిఅంతయు దీపము పెట్టుటకు నూనెయు ఏర్పాటుచేయబడెను.

ఇట్టిశాసనములవలన దేవాలయధర్మములు కేవలము హవిర్బల్యర్చనాదులనిమిత్తమేకాక విద్యావిషయములకుకూడ పూర్వము ఎట్లు వినియోగపడుచుండెనో తెలియగలదు. ఇంతటి కట్టుబాటులమీదను, ఇంతటి ఉదారాశయములమీదను ఏర్పాటైన విద్యాస్థానములు ప్రశంసింపదగినవికదా! ఇంకను ఇట్టివిషయములను దెలుపుశాసనములు పెక్కులున్నను గ్రంథవిస్తరభీతిచే విరమించుచున్నాడను.

మఠములు

దేవాలయములపిదప పేర్కొనదగిన విద్యాసంస్థలు మఠములు. బౌద్ధులసంఘారామ విహారములవలెనే జైనమతస్థుల బస్తీలును, జినాలయములును, శైవ, వైష్ణవాదిమతములకు సంబంధించిన మఠములును ఆయామతముల వ్యాపనమునకు మాత్రమేకాక విద్యాభివృద్ధికినిఎక్కువగ తోడ్పడియున్నవి. పూర్వమిట్టిమతములు దక్షిణాపథమున చాల విరివిగనుండెడివి. అగ్రహారములు, దేవాలయములు పూర్వము విద్యావ్యాపనమునకు ఏవిధముగ తోడ్పడుచుండెనో అట్లే యీమఠములు కూడ గొప్పవిద్యావ్యాపకసంస్థలుగ ప్రసిద్ధికెక్కి అమితప్రయోజనకారులయ్యెను.

బౌద్ధమతము దక్షిణాపథమున రూపుమాయుటకు గలప్రబల కారణములలో జైనమతవిజృంభణమొకటి. క్రీస్తుశకము రెండవశతాబ్ది నుండి జైనమతము బాగుగవర్ధిల్లజొచ్చినది. సామంతభద్రుడు, అకలంకచంద్రుడు, విద్యానందుడు, మాణిక్యనంది, ప్రభాచంద్రుడు, జినసేనుడు, గుణభద్రుడు—ఈమొదలగు విద్వద్వతంసులైన జైనాచార్యులు గొప్పగొప్ప గ్రంథములువ్రాసి, రాజాస్థానములకేగి విమతవాదులతో ప్రతివాదములుచేసి, జైనమతమును దేశమున వ్యాపింపజేసిరి. అందువలన దక్షిణగాంగులకాలమునను, రాష్ట్రకూటులకాలము

1, Ep. coll. 182 of 1915.

నను, కళచురి ప్రభువులకాలముననను రాజమతమై ప్రసిద్ధినొందెను. కన్నడదేశమున 'శ్రవణబెళగోళ' మొదలగు గ్రామములు జైనమత విద్యకు ప్రధానపీఠములయ్యెను.

జైనబస్తీలు

తెలుగు దేశమునకూడ జైనమతము వ్యాపింపకపోలేదు. ఆంధ్ర దేశమునందలి ఆయాగ్రామములలో గానవచ్చు జైనవిగ్రహములే ఆమతము ఒకప్పుడు ఇచట బాగుగవ్యాపించియుండెననుటకు ప్రబలనిదర్శనములుగ నున్నవి. ఆంధ్రదేశమునేలిన పూర్వచాళుక్యప్రభువులు జైన, శైవమతములు రెంటినికూడ సమానముగ ఆదరించినట్లు శాసనాధారములు కలవు. (మూడవ)విష్ణువర్ధనుడు (క్రీ. శ. ౭౧౮–౭౫౧), అమ్మరాజ విజయాదిత్యుడు (క్రీ. శ. ౯౪౫ – ౯౭౦), విమలాదిత్యుడు (క్రీ. శ. ౧౦౧౫ – ౧౦౨౨) ఈ మొదలగు వారందఱు జైనమతము నాదరించినట్లును, జినాలయములకు దానము చేసినట్లును తెలియుచున్నది. జైనమతము ఆంధ్రదేశమునందంతట వ్యాపించినట్లు నిదర్శనములున్నను జైనగురుపీఠములు కొన్నిమాత్రమే ప్రధానవిద్యాస్థానములుగ నుండినట్టు కన్పట్టును. బెజవాడ (కృష్ణాజిల్లా), ధర్మవరము (నెల్లూరు), రామతీర్థము (విశాఖపట్టణము), హనుమకొండ (వరంగల్లు), దానవులపాడు (కడప) ఈమొదలగునవి ఆంధ్రదేశములోని సుప్రసిద్ధ జైనవిద్యాపీఠములు. జైనుల 'పల్లె'లు 'బస్తీ'లు జైనమతవిద్యను వ్యాపింపజేయుటకు ఎక్కువగ తోడ్పడినవి. జైనబస్తీ చిన్న చిన్న పేటలతోను, పెక్కుజినాలయములతోను కూడిన బ్రాహ్మణాగ్రహారమువంటి యొకజైనాగ్రహారముగభావింపవచ్చును. జైనమతము స్వీకరించిన పురుషులమఠముల తోపాటు సన్న్యాసినులకుగూడ ప్రత్యేకమఠము లుండెడివని తెలియుచున్నది.[1] అరవదేశమున చోళరాజధానియైన కావిరిప్పూంపట్టణముననను, కావేరీతీరమునగల ఒరయూరిలోను జైన మఠము లుండెడివి. అది యటుండ జైనులకు మధుర ప్రధానస్థానముగ నుండెను. ఇట్టి జైనమఠములను గుఱించి కాని, అందలి మతవిద్యావిధానమును గుఱించి కాని మనకు వివరములు తెలియవు.

జైనమతము పిదప బాగుగ దక్షిణాపథమున వర్ధిల్లినది శైవమతము. శైవమతము చోళదేశమున అనాదిగ ప్రవర్ధిల్లుచుండినను దానిని ఆదేశముననేకాక దక్షిణాపథమంతటిలోను ఎక్కువగ వ్యాపింపజేసినవారు కాలాముఖులు, పాశుపతులు అను శైవులు. కాలాముఖ, పాశుపతములనునవి శైవములోని అంతర్భేదములు. క్రీస్తుశకము తొమ్మిది, పది, పదునొకండు, పండ్రెండు శతాబ్దులలో నీమతము ఎక్కువగ విజృంభించెను. అప్పుడు చేది, చోళ,మాళవ దేశాధిపతులును, పశ్చిమచాళుక్య,పూర్వచాళుక్య, కాకతీయాదిరాజవంశజులునుకూడ ఈమతము నవలంబించి, దాని కెక్కువయాదరప్రోత్సాహముల నొసంగిరి. శైవమతవిజృంభణముయొక్క ప్రథమదశలో కాలాముఖులే ప్రబలులుగనుండి పెక్కుదేవస్థానములలో ఆచార్యపీఠమును సంపాదించి స్థానపతులుగనుండి మతమును, విద్యను వ్యాపింపజేసిరి. వీరు అసలు కాశ్మీరదేశమునుండి వచ్చినవారని కొన్నిశాసనములు తెలుపుచున్నవి. గంగాతీరమునుండి వచ్చినవారని మఱికొన్నిగాథలు కలవు. ఎట్లయిననేమి వీరు ఆర్యదేశ, మత్స్యదేశ, గాడదేశవాసులనియు, ఉత్తరాపథమునుండి వచ్చినవారనియు స్పష్టము. సాధారణముగ ఈకాలాముఖులయొక్కయు, పాశుపతులయొక్కయు నామములచివర పండిత, శివపండిత, శక్తి, శివ, రాసి అనుపదములు గానవచ్చును. ఉదా:–విశ్వేశ్వరపండిత, ఈశానశివపండిత, వామశక్తి, జ్ఞానశివ, నాగరాసి. పండిత, శివపదములు పేరుచివరవచ్చువారు సాధారణముగ పాశుపతులు. మంచనపండితుడు, శ్రీపతిపండితుడు, మల్లికార్జునపండితుడు వీరలెల్లరు నాయభిప్రాయమున పాశుపతశైవులే. దానంజేసియేకావచ్చును మల్లికార్జునపండితారాధ్యులు తనశివతత్త్వసారమున 'పశుపతి' మతమునే యుద్ఘాటించెను.

ఆంధ్రదేశమున నీమతమునకు పూర్వచాళుక్యులును, కాకతీయులును ఎక్కువప్రోత్సాహమును ఆదరమునుచూపి దానికాలంబమై నిలిచిరి. పూర్వచాళుక్యులకాలమున, అనగా అమ్మరాజవిజయాదిత్యునికాలమునుండి కాలాముఖము మొగ్గతొడుగ కాకతీయులకాలమున పాశుపతము కాయకాచి పంటపండెను.

ఇంతవఱకు ప్రకటింపబడిన ఆంధ్రదేశశాసనములలో మొట్టమొదటిమారు కాలాముఖుల ప్రస్తావము పూర్వచాళుక్య ప్రభువైన అమ్మరాజవిజయాదిత్యుని తా(ం)డికొండ దానశాసనమున కలదు. అందు వీరు 'కాళముఖుల'ని పేర్కొనంబడియున్నారు. శాసనములందు కాలాముఖులనియు కలదు. వీరు వేదవేదాంగాది సర్వవిద్యాసంపన్నులు. విద్యాప్రదానముగావించుటలో దీక్షాకంకణము కట్టినవారు. వీరిని శిష్యచాతకవర్షాగమములని కన్నడశాసనములు వర్ణించుచున్నవి. వీరి ప్రశస్తి కన్నడశాసనముల నిట్లు కలదు.

“యమ, నియమ, స్వాధ్యాయ, ధ్యాన ధారణ మౌనానుష్ఠాన జపసమాధి శీల గుణసంపన్నరుం, విబుధజనప్రసన్నరుం, సకల సుకవినికురుంబాధారరుం, అన్నదాన, సువర్ణదాన, కన్యాదాన, గోదాన, భూదాన, అభయ, భైషజ్యానేకదానవినోదరుం, లాకుళాగమా భరణరుం, సమస్తశాస్త్రాగమ విచారచార చతురరుం.........’

కాలాముఖులును, పాశుపతులునుకూడ మఠములద్వారముననే తమ మతమును, విద్యనుకూడ వ్యాపింపజేసిరి. ఆశైవమతవిజృంభణకాలమున శైవమఠములు దేశమున నెల్లెడల నల్లుకొనినవి.

శైవమఠములు

కన్నడదేశమునను, అరవదేశమునను, ఆంధ్రదేశమునకూడ ఆకాలమున విద్యాప్రదానముగావించు పెక్కుశైవమఠములు మొలకలెత్తెను.

---

[1] Studeis in South Indian Jainism—by M. S. RamasamyAyyangar, M. A. and B. Seshagiri Rao, M. A., part I p 47.

ఆంధ్రదేశమున శ్రీశైలము, కాళేశ్వరము, భీమేశ్వరము ఈ మొదలగునవి శైవులకు ప్రధానస్థానములుగ నుండెను.

ఈశైవసంతానమునకు భాగీరథీ, నర్మదానదులకు మధ్యనుండు డాహలదేశములోని గోళకిమఠము ప్రధానమైనది. తెలుగు దేశమున పెక్కుమఠములు కట్టించినది ఈమఠమునకు సంబంధించినవారలే. ఈ గోళకిమఠముయొక్క ఉపమఠములు కన్నడదేశమునను అరవదేశమునను కూడ గలవు. దీని యొక్క శాఖలు తెలుగుదేశమున కడపమండలమున పుష్పగిరిలోను, కర్నూలుమండలమున త్రిపురాంతకములోను, గుంటూరుమండలమున మందడములోను గలవు. తిరుప్పరంకున్ఱమ్, మధుర, శెయ్యాలు దక్షిణతీరమునగల దేవికాపురము—ఇవి యీమఠమునకు అరవదేశమున ప్రసిద్ధికెక్కిన గ్రామములు.[1] ఈగోళకిమఠము క్రీస్తుశకము పదునొకండవశతాబ్దినుండి దక్షిణాపథ మంతటిలోనుకూడ మిక్కిలి ముఖ్యమైన మతవిద్యాసంస్థగ నుండినట్లు శాసనములవలన కనబడును.

విశ్వేశ్వరగోళకి

ఆంధ్రదేశమున గుంటూరుమండలములోని మందడమునందలి విశ్వేశ్వరగోళకి సుప్రసిద్ధమైనది. దానిని నెలకొల్పిన శివాచార్యుడు కాకతీయగణపతిదేవచక్రవర్తికి చిన్మయదీక్ష నొసంగిన రాజగురువగు విశ్వేశ్వరశివమహాముని. గణపతిదేవచక్రవర్తికూతురైన రుద్రమదేవి అతనికి శాలివాహనశకము ౧౧౮౩-వ దుర్మతినామసంవత్సర చైత్రబహుళ శుక్రవారమునాడు వెలగపూడిసహితముగ మందరగ్రామమును దానముచేసెను.[2] విశ్వేశ్వరశివమహాముని ఆదానము పరిగ్రహించి యచ్చట నొకవిశ్వేశ్వరాలయమును, మఠమును, బ్రాహ్మణుడుమొదలు చండాలుని పర్యంతము వర్ణవివక్షలేకుండ నిరతాన్న ప్రదానము చేయుటకొక సత్రమును కట్టించి బ్రాహ్మణులనురప్పించి వారికి వృత్తులు, నివేశనములు నిప్పించి ఆగ్రామమునకు విశ్వేశ్వరగోళకి యని పేరిడెను. వెలగపూడిసహితమైన మందడగ్రామము అరువదిద్రావిడ బ్రాహ్మణకుటుంబములకు ఒక్కొక్క కుటుంబమునకు రెండుపుట్లభూమిచొప్పున నీయగా మిగిలిన దానిని మూడుభాగములు చేసి, అందొకభాగము విశ్వేశ్వరునికిని, మరియొకభాగము విద్యార్థులకును, శుద్ధశైవమఠమునకును, మూడవభాగమును ప్రసూత్యారోగ్యశాల (A maternity Hospital) నిమిత్తమును, విప్రసత్రము నిమిత్తమును ఇచ్చివేసి యీక్రింది ఏర్పాటులు కావించెను.

ఋగ్యజుస్సామవేదములు నేర్పుటకు మూవురధ్యాపకులు,
పదవాక్యప్రమాణము(Logic) } బోధించుటకు అయిదుగురు వ్యాఖ్యాతలు.
సాహిత్యము(Literature)
ఆగమములు
వైద్యుడొకడు
కాయస్థుడొకడు (గణకుడు)

ఈపైనుడివిన పదిమందికి ఒక్కొక్కరికి రెండుపుట్లభూమి నిర్ణయము. దేవాలయమున పదిమంది నర్తకులు, ముఖరీద్వయ సంయుక్తులగు ఎనమండ్రు మార్దంగికులు, ఒక కాశ్మీరదేశపు గాయకుడు, పదునలుగురు గాయినులు, "కరడా" వాద్యమునందును, నాట్యమునందును నేర్పరులైనవారు ఆరుగురు ఈవిధముగ నియమితులైరి. వీరికి వృత్తులేర్పాటుచేయబడెను. అంతియేకాక, చాతుర్వర్ణ్య సముద్భూతులైనట్టియు, జటాధారులైనట్టియు, గ్రామసంరక్షణమునిమిత్తము బీజచ్ఛేద శిరచ్ఛేద, కుక్షిభేదాదికర్మలం జేసికొనునట్టియు చోళదేశాగతులైన వీరభద్రులను పేరంబరగు గ్రామరక్షకులు పదిమందికిని, గ్రామభటులును భక్తులు నగు వీరముష్టు లరువదిమందికిని బంగారము, రాగి, తాపీ, మేదరి, కమ్మరి, కుమ్మరి, వడ్రము, శిల్పము, మంగలి పనులం జేయువారును, వాస్తుశాస్త్రజ్ఞులునగు గ్రామభటులు పదిమందికిని కూడ వృత్తులొసంగబడెను.

ఇట్లు విశ్వేశ్వరగోళకిలో కేవలము విద్యాప్రదానముమాత్రమే కాక ప్రసూత్యారోగ్యశాలకూడ ఏర్పాటుచేయబడెను. ఇదియెంతయు ప్రశంసింపదగినదికదా! ఆనాడు వైదికవిద్యా ప్రదానముగావించు మఠములలో వైద్యశాలలుకూడ నుండినట్లు శాసనముల వలన దెలియుచున్నది. కన్నడదేశమునందలి బెళగామిలోని కోడియ మఠ నామాంతరమునంబరగు కేదారేశ్వరాలయము సుప్రసిద్ధ విద్యాస్థానముగ నుండెను. అచ్చట 'నానానాథరోగిజనరోగభైషజ్యస్థానము' (దిక్కుమాలినరోగులకు చికిత్సచేయు వైద్యశాల) కూడ నుండెడిది. మఱియు నచట వేదవేదాంగములు, కుమార, పాణిని, శాకటాయనుల వ్యాకరణశాస్త్రములు, న్యాయ, వైశేషిక, మీమాంసా, సాంఖ్యాది దర్శనములు, లకులీశ పాతంజల్యాది యోగ శాస్త్రములు, కావ్యనాటకధర్మశాస్త్రేతిహాసాదులు బోధింపబడు చుండెడివి. ఇట్టిమఠములు శ్రీశైలమున నాలుగైదు ఉండెడివి. అవియేవన (౧) భిక్షావృత్తిమఠము, (౨) అరిసమఠము, (౩) కలుమఠము, (౪) సారంగమఠము, (౫) గణమఠము.

ఇట్లే ఇతరమఠములుకూడ గొప్పవిద్యాసంస్థలుగ పేరొందినవి.

వైష్ణవాదిమఠములు

వైష్ణవ మతోద్ధారమునకై శ్రీ రామానుజాచార్యుల వారికి పూర్వమే నాథముని, పుండరీకాక్షులవారు, యామునాచార్యుల వారు పనిచేయుచుండినను రామానుజాచార్యులవారితోగాని శ్రీ వైష్ణవమునకు బలము కలుగలేదు. వా రామతమును సరియైన మార్గమునకు దెచ్చి దక్షిణాపథరాజన్యులను కొందరిని వశపరుచుకొని వారికి వైష్ణవమతమిప్పించినపిదపనుండి క్రమక్రమముగా నామతము పురికొని తీగసాగజొచ్చెను. ఈవిధముగ శ్రీరామానుజాచార్యులవారు చేపట్టిన మహాత్కార్యమునకు వారిపిదప శ్రీవేదాంత దేశికులవారు, శ్రీమనవాళ మహాముని మొదలగువారాదుకొని దానిని కొనసాగించిచరితార్థులైరి.

---

1. Ep. Rep. 1924.
2. Ep. Coll. No. 94 of 1917.
3. Ep. Car; Vol. VII, Sk. 102.



కుశనగరము-బుద్ధనిర్వాణము

౬ నిర్వాణస్తూపముచుట్టును గల స్తూపసముదాయము. పటము ౧౧

న-న, పైని సెక్షన్.





"1-2, పై సెక్షన్

రామాభారస్తూపము
లేకదేవీ స్థానము.

పటము ౧౨

అయినను కర్ణాటాధీశుడైన శ్రీకృష్ణ దేవరాయల నుండి కాని వైష్ణవమతము బాగుగ విజృంభింపలేదు. కృష్ణదేవరాయలు మొదలు కర్ణాటాధీశులైన అచ్యుతదేవరాయలు, సదాశివరాయలు, వేంకటపతిరాయలు, శ్రీరంగదేవరాయలు ఈమొదలగువారిఆదరప్రోత్సాహముల వలన అది దక్షిణదేశమున నురకలువైచుచు అభివృద్ధినందెను. శైవమతము క్రీస్తుశకము పదునొకండు, పండ్రెండు, పదమూడు శతాబ్దులలో నెట్లు చోళ, చాళుక్య, కాకతీయాది రాజవంశములయవలంబనమున రాజమతమై విజృంభించెనో అట్లే వైష్ణవమతమును పదునాఱు పదునేడు శతాబ్దులలో విజయనగరము కర్ణాటాధీశులకాలమున రాజమతమై జనాదరమును పొందెను. కందాళమువారు, తాళ్లపాకము వారు మొదలగు సుప్రసిద్ధవైష్ణవాచార్య కుటుంబములు ప్రముఖత వహించి వైష్ణవమతోద్ధారమునకై నడుముకట్టి పనిచేసినవి. శ్రీతిరుమల తాతాచార్యులవారు, తిరుమల శ్రీనివాసాచార్యులవారు, కందాళం అప్పలాచార్యులవారు, కందాళం భావనాచార్యులవారు, కందాళం దొడ్డయాచార్యులవారు, తాళ్లపాక తిరుమలాచార్యులవారు, పరవస్తు ముమ్మడి వరదాచార్యులవారు, కోటికన్యాదానం తాతాచార్యుల వారనబడు ఏటూరు తిరుమలకుమారతాతాచార్యులవారు- పరాంకుశం వకశఠగోపజీయంగారు — ఈమొదలైన విద్వద్వరేణ్యులు వేదమార్గప్రతిష్ఠాపనాచార్యులును, ఉభయవేదాంతప్రవర్తకులునై విజయనగర కర్ణాటాధీశులకాలమున ప్రసిద్ధులైరి. గాఢమైన వీరి మతాభిమానమువలనను, కార్యదీక్షవలననుమాత్రమే వైష్ణవమతము రాజమతమై పెంపుచెందగలిగెను. శ్రీకృష్ణదేవరాయలనాడు విజృంభింపమొదలిడిన యీమతము వీరప్రతాపశ్రీరంగదేవరాయల కాలమునాటికి అత్యుచ్చదశలోనికి వచ్చెను. ఆకాలమున కర్ణాటాధీశులేకాక. వారికి సామంతులుగను సేనాపతులుగను ఉండినవారుకూడ నీమతము నవలంబించి యాదరించిరి. మన యాంధ్రదేశమునందలి జమీందారులెల్లరు శ్రీవైష్ణవమతము నవలంబించినది ఈకాలముననే. అప్పటినుండి యిప్పటివఱకు తన్మతాచార్యుల గాఢదీక్షయు, మతాభిమానమును తెలుగుదేశముపై చెక్కుచెదరకుండునట్లు తనముద్ర నచ్చొత్తినది.

శ్రీరామానుజాచార్యులవారు మేలుకోటలో స్థాపించిన యతిరాజమఠము1, మన్నార్ కోయిల్ లోని వైష్ణవమఠమైన శెండలంగార మాముని, అహోబలమఠము, పుష్పగిరిమఠము ఇవియన్నియు వైష్ణవ మఠములు. ఇవిగాక వ్యాసరాయమఠము శృంగేరీ మఠము, ఈ మొదలగు మాధ్వాద్వైతాదిమఠములును కలవు. కాని వీటినిగుఱించిన వివరములు వైష్ణవమఠముల వివరములవలె శాసనముల ననుసరించి బాగుగ తెలియవచ్చుట లేదు. కాని యివియన్నియు ఆయామతములను దేశమున సుస్థిరముగ పాదుకొలుపుటలో మాత్రమేగాక వైదికవిద్యాప్రదానము గావించి గొప్పగొప్ప పండితులను తయారుచేయుటలోకూడ చాల తోడ్పడియుండెను. ఈవిధముగ ఎన్నిమఠములనైనను పేర్కొనవచ్చును; ఎన్నెన్నియుదాహరణములనైన నీయవచ్చును. కాని మన ప్రాచీన విద్యాసంస్థలు ఏవి అనువిషయమునుగుఱించి చర్చించుకొనుటకు ఈ యుదాహరణములు చాలును. ఈవిద్యాసంస్థల కార్యనిర్వహణాదికములనుగుఱించి తెలుపుట కిది తావుకాదు.

ప్రాచీనవిద్యాసంస్థలనుగుఱించియు, విద్యాపద్ధతినిగుఱించియు మనము గాఢముగ యోజించినచో పల్లెటూరి జీవన మెంత నిరాడంబరముగ నుండునో ఆపద్ధతి అంతనిరాడంబరముగ నుండెడిదని స్పష్టమగును. పెద్దపెద్ద కళాశాల లక్కఱలేదు. కూర్చుండుటకు పెద్దపెద్ద కుర్చీలుకాని బల్లలుకాని అక్కఱలేదు. పవిత్రమై, భక్తిభావముల తోడను, త్యాగదీక్షతోడను నిండి నిబిడమైయుండు దేవాలయములును, మఠములును విద్యాస్థానములు. చక్కనిపంటపైరులతోను, తోటలతోను ప్రకృతికి కంఠాభరణములవలెనుండు అగ్రహారములే గొప్ప విద్యాపీఠములు. నిత్యము విద్యార్థులకు గురుజనపూజనము; పరమేశ్వరారాధనము; సజ్జన సాంగత్యము. గురువు శిష్యుని ఛాయవలె ననుసరింపవలసినదే; తండ్రివలె శుశ్రూష చేయవలసినదే; దైవమువలె పూజింపవలసినదే. అచ్చట ఆచార్యుడు పారలౌకికజ్ఞానము నొసంగి దేవుడగుచున్నాడు; కన్నకొడుకువలె నాదరించి తండ్రియగుచున్నాడు; ఐహికజీవితము నెట్లుగడపవలెనో తెలిపి గురువగుచున్నాడు. భక్తిప్రేమములే వారికుండు అనుబంధములు; గురుజనమార్గానుసరణమె వారిరాచబాట; స్వధర్మనిర్వహణమే వారి కార్యదీక్ష; సనాతనధర్మసంరక్షణమే వారి నిరంతరకృషి. పడిపోయినది ఎప్పుడో రాజమార్గము. విజ్ఞానజ్యోతి దేశమునవెలిగించి త్రోవచూపినారు ఆర్యమహర్షులు. అంతే. నిరాతంకముగ, నిరాడంబరముగ అంతములేని కాలవాహినివలె ఆవిద్యాతంతువు భంగమురాకుండ సాగిపోవలసినదే. దానికి తెంపు ఉండకూడదు; అడ్డు ఉండకూడదు. గురువునుండి శిష్యుడు, శిష్యునినుండిగురువు; గురువులో శిష్యుడు, శిష్యునిలో గురువు తయారైనకాలమది. భావికాలముయొక్క బీజములు భూతకాలములో నుండెను. భూతకాలముయొక్క యైశ్వర్యప్రతిభలు భావికాలమున ఇనుమడించినకాంతితో తెరలి తేజరిల్లుచువచ్చినవి; కాని ఒక్కటేమార్గము; ఒక్కటేచుట్టు; బింబమునకు ప్రతిబింబము; అంతే. మార్పులేదు; క్రొత్తకూర్పులేదు.— ఆకాలమువేఱు; ఈకాలమువేఱు; కాని యిదికూడ ఆగతకాలముయొక్క పరిణామమే.2

---

1. Ep. Carn, Vol. III, Sr. 64.

2. ఈవ్యాసమునవచ్చు మందులతూనికలకు, కొలతలకు సరియైన తెలుగుతూనికలు, తెలుగుకొలతలు తెలియకపోవుటచేత అరవ తూనికలపేళ్లు అరవకొలతలపేళ్లు శాసనమున పేర్కొనబడినవి పేర్కొనబడినట్లే ఇందు పొందుపఱుపబడినవి.

గాంధీమహాత్మ!

సోమంచి సూర్యనారాయణశర్మ గారు

తాను ఖద్దరుబట్టఁ దాల్చినంతఫలంబు, కట్టువారల నడ్డువెట్టకున్న
మధుపానమును దాను మానినంతఫలంబు, మానువారలఁ గొట్టఁబూనకున్న
మించు శాంతానఁ జరించినంతఫలంబు, శాంతులఁ గోపింప సాగకున్న
ఐకమత్యస్ఫూర్తి నడరించినఫలంబు, అనుజాతులను పోరఁ బెనుపకున్న
తాఁజెడినకోఁతి వనమునంతటిని జెఱచు, చందమున నెల్లరకుఁ బీడసల్పిమీఱు
కుచ్చితునితీరు వేఱ వాక్రువ్వనేల? ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!

సీ. నీమీఁదఁ జిత్తంబు నిలుపఁ డింతియెకదా, నిలుపువారలనైన నిలుపనీఁడు
ఎన్నఁడు నీమాట నెన్న నేరఁడుకదా, ఎన్నువారలనైన నెన్ననీఁడు
నీసద్గుణంబుల నెఱుఁగనేరఁడుకదా, ఎఱుఁగువారలనైన నెఱుఁగనీఁడు
నీసెప్పునియమము ల్నెఱపనేరఁడుకదా, నెఱపువారలనైన నెఱపనీఁడు
తాఁజెడినకోఁతి వనమునంతటిని జెఱచు, చందమున నెల్లఱకుఁ బీడసల్పిమీఱు
కుచ్చితుని తీరు వేఱ వాక్రువ్వనేల? ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!

సీ. రాట్టంబు లింటింటఁబెట్టిన నేమాయె, బడిబడిఁద్రిప్పి నూల్వడుకవలయు
వడికిననేమాయె వస్త్రంబులన్ని చే, మగ్గాలనే యించి నెగ్గవలయు
నెగ్గిననేమాయె నిరతంబు దీక్షనా, ఖద్దరుబట్టలే కట్టవలయు
కట్టిననేమాయెఁ గడమకర్జంబుల, దేశహితంబె పాటింపవలయు
వేసమున కనుగుణంబగు వినయవృత్తి, తాలిమియు వెలయవలయు నీదాసులకును
ఎంతవింతగుశిక్షఁ గల్పించినావు, ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!

సీ. జేనెఁడుగుడ్డ కౌపీనమాత్రమెచాలు, ఖదరునిర్మితమయి క్రాలుచున్న
గంజియుఁబట్టెడు కబళమైననుజాలు, వేళకు లభియింపఁ జాలియున్న
కుదిరియుండఁగఁ జిన్న గుడిసెయేచాలును, విరివిని గాలి లభించుచున్న
ఒదిగిపండఁగఁ జాఁప యొక్కటేచాలును, గాఢసుషుప్త్యవకాశమున్న
నిమిషమాత్రంబు జీవించెనేనిఁజాలు, పౌరుషబలంబు లంది యొప్పారుచున్న
నీదుభక్తున కిదియె పెన్నిధిగదయ్య? ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!

సీ. ఆకలియుడిపిన యన్నంబ యన్నంబు, మానరక్షకమైన బట్ట బట్ట
అన్నవస్త్రములున్న యైశ్వర్య మైశ్వర్య, మైశ్వర్యయుక్త గృహమ్ముగృహము
గోరాలలోఁజూపు ధీరతధీరత, శత్రునిసైరించు శాంతి శాంతి
తనుసౌఖ్య మెంచని త్యాగంబుత్యాగంబు, త్యాగార్జితంబైన యశముయశము
సద్యశస్కాముని భవంబు సార్థకంబు, అందు నీదాసుఁ డెందు నిరంతరంబు
సరసమానసవర్తి ప్రశాంతమూర్తి! ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!

౭. నైతికము



ఎవఁడుత్తముఁడు?

కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి గారు

శ్రీరాముఁడు పితృవాక్యపరిపాలనమునకై యయోధ్యను వీడి కాంతారమునఁ గాంతానుజులతోఁ శాంతముగాఁ గొంతకాలము గడపిన పిదప శూర్పణఖ యను నసురకామిని యచటకువచ్చి శ్రీరామచంద్రుని జగన్మోహనాకారమునుగాంచి కామమోహితయై వలపు నిలుపజాలక తనతలఁపు నాసుందరాంగునకుఁ దెలిపి తన మనోరథ మీడేర్పుమని ప్రార్థించెను. కాని యేకపత్నీవ్రత నిష్ఠాగరిష్ఠుఁ డగు రాముఁ డా రక్కసిముక్కునకుఁ బక్కననవ్వి దానియాసకు బాసటగాక వేఱుగా బాస లాడుటచే నా దనుజభామిని కినిసి క్రౌర్యమునకుఁ బూన రామానుజుఁ డా రక్కసి ముక్కుచెవులు గోసి యీసడించెను.

పిమ్మట నిజసోదరీపరాభవమును విని ఖరాది రాత్రించరవీరులు రాముని హతమొనర్ప రా నామహావీరుఁ డవలీలగా వారినందఱ రణమున మరణమొందించెను. వెంటనే శూర్పణఖ లంకకేగి దశవదనునితో దశరథనందనుఁ డొనర్చిన ఘోరాపకారమును వివరించి చెప్పెను. రాక్షససార్వభౌముఁ డగు రావణుఁడు శ్రీరామునివలనఁ దనకుఁగలిగిన యవమానమును సహింపఁజాలక కోపావేశపరవశుఁ డగుటయేకాక శూర్పణఖ వర్ణించిన సీతాసౌందర్యమును విని కామమోహితుఁడు కూడ నయ్యెను. ఇట్లు కామక్రోధములు మనసున క్రమక్రమాభివృద్ధములు కాఁగా రావణుఁడు శ్రీరామపరాభవమునకుఁ దగు మార్గముల నరయుచు మొదటఁ దనసోదరి నవమానించినందులకు బదులుగ రామభార్యయగుసీత నపహరింపఁగోరి శ్రీరామ పరాక్రమభీతుఁడై రామలక్ష్మణుల ప్రత్యక్షమున జానకి నపహరింపఁజాలక మాయోపాయముచే వైదేహిని లంకకుఁ గొంపోయెను.

అనంతరము శ్రీరాముఁడు పావనివలనఁ బరమపావనియగు నవనిజ లంకలో నున్న సందేశమును దెలిసికొని వీరవానరానీకముతోఁ గూడి లంకాపట్టణమును ముట్టడింప సిద్ధముగానుండ రావణుఁ డా సమాచారము చారులవలనఁ దెలిసికొని యట్టి ప్రబలశత్రువు నెదుర్కొనుటకు బంధుమిత్రాది నిజజనసాహాయ్య మత్యవసరమని గుర్తించి, యాప్తులనెల్ల రాఁబిలిచి రహస్యముగా మంత్రాలోచనమున కుపక్రమించి, రాముని యుద్ధమున జయించి విజయమొందుటయే తనకు ముఖ్యాభిప్రాయమని తెలిపి, పిమ్మట ప్రస్తుతకర్తవ్యముంగూర్చి మీమీ యభిప్రాయముల దెలుపుఁడని సభలోనున్న యాప్తులఁ గోరెను. అట్టితఱిని విభీషణుఁడు రాముని నిర్జించుటయే ముఖ్యకర్తవ్య మని పలుకుచున్న నికుంభాది రాక్షసవీరుల నివారించి యిటులఁ దెలిపెను. "రాక్షస సార్వభౌమా! రామునితో యుద్ధముచేయుట ప్రస్తుత కర్తవ్యమెంతమాత్రమును గాఁజాలదు. రాముఁడు సామాన్య మానవుఁడు కాఁడు. ఆతఁ డపారపరాక్రమ ప్రభాభాసమానుఁడు; స్వధర్మనిరతుఁడు; ప్రబల కపివీరసేనాసమేతుఁడు. కావున నట్టిదుర్జేయుఁడగు విరోధితో యుక్తియుక్తముల నారయక కయ్య మొనర్చుటకుఁ గాలు దువ్వుట యెంతమాత్రమును దగదు. హితులబోధల నాలింపక, యజ్ఞుల ప్రియోక్తులఁ బ్రేమించి, శ్రీరామునితో యుద్ధము చేయఁబూనుట స్వయముగా మృత్యువును గొనితెచ్చికొనుటయే కావున వెంటనే సాధ్వీలలామయగు జానకిని శ్రీరామునకు సమర్పించి యామహానుభావునితో సంధిచేసికొనుట యెంతయు లెస్స. అట్లు చేయనినాఁడు శ్రీరాముని కోదండమునుండి వెలువడిన వాఁడికోలలుమనసోఁకుమూఁకల మొదలంటఁదునుమాడు

ననుట నిక్కువము. మఱియుఁ బరదారాపహరణము పరమహేయము; నరకహేతువు. పతివ్రతాపరాభవజనిత దావానలము దనుజవంశమును సమూలముగా దహించి తీఱును. కావున సోదరోత్తమా! శ్రీరామునకు సీత నొసఁగి, యాతనిమూలమున రాక్షసజాతికి రానున్న విపత్తును నివారించి యిహపరసుఖముల ననుభవింపఁ బ్రార్థించుచున్నాను.”

కాని కామక్రోధ బధిరుఁ డగు రావణుఁడు విభీషణుని సద్బోధలు చెవినిబెట్టకపోవుటయే కాక నిండు సభలో నాతని నవమానించెను. అందువలన విభీషణుఁడు కుపితుఁడై “లంకానాయకా! నీవు నాకు జ్యేష్ఠసోదరుఁడ వగుటచే నన్నుఁగూర్చి నీయిచ్చవచ్చిన రీతిని బలుకవచ్చును. కాని ఓ రాక్షసరాజా! యీలోకములో ముఖప్రీతికై యిచ్చకములఁ బలుకు ప్రియు లతిసులభముగాఁ జేకూరుదురు. పథ్యమును బోధించు హితులును, నట్టి హితోక్తుల నాలించు సుమతులును, సమకూడుట మాత్రము దుర్లభము. శ్రీరామ నిశితసాయకములచే నిహతుఁడవై రణరంగమునఁ బడియున్న నిన్నుఁ జూడఁజాలక నీయందలి భక్తిచే నే తెలిపిన మాటలకుఁ గినియకుము. ఓయన్నా! యీ నా తుదిపలుకుల నాలింపుము. నిన్నును, రాక్షసరాజధాని యగు నీ లంకాపట్టణమును నప్రమత్తుఁడవై కాపాడుకొనుము. నీకు శుభమగుఁగాక. నేను బోయెదను. నన్నువీడి సుఖింపుము. నే నెంతహితము బోధించినను వినవైతివి. కాలమాసన్నమై యున్నయపుడు సుహృద్బోధలు చెవి సోఁకవు” అని పలికి యన్ననువీడి వెంటనే నిజసోదరునకేకాక స్వజాతికిఁ గూడ శత్రువగు రామునిపక్షమునఁ జేరెను.

విభీషణునివలెనే కుంభకర్ణుఁడును రావణున కీక్రిందిరీతిని హితము బోధించెను. “రాక్షసేశ్వరా! నీవు సీత నపహరించుటకు ముందుగా మాతో నాలోచింపకయే స్వేచ్ఛగాఁ బరదారాపహరణపాపకార్య మొనర్చి బలవద్విరోధమును దెచ్చిపెట్టికొని, యది యిపుడు ప్రాణముమీఁదికి వచ్చుటచే నీయంత్యావస్థలో మాతో మంతన మొనర్పఁ బూనితివి. రాజనీతికోవిదులు, చేయవలసిన కార్యమును ముందుగా నాప్తులతో నాలోచించి, కర్తవ్యమునకుఁ బూనుకొందురేకాని యనాలోచితముగఁ ద్వరపడి కార్యమొనర్చి కష్టములఁబడి పిమ్మట వానిఁ బోనడచుకొనుటకుఁ దగునుపాయముల నారయఁగోరరు. నీవొక్కఁడ వొనర్చిన యీ యనాలోచితకృత్యముచే రాక్షసజాతియెల్ల వినాశమగునట్లు పొడగట్టుచున్నది. కావున నీసౌఖ్యమును మనజాతిక్షేమమును గోరు నీ యీ సోదరుని మాటలఁ బాటించి రామునకు సీత నొసఁగి సంధి చేసికొనుటయే సరియగుమార్గము. ప్రాజ్ఞుఁడగు ఱేఁడు దేశకాలముల ననుసరించి సామాద్యుపాయములలో నేది యుచితమో దానినిఁ జేకొనుచుండును; కాని సదా యొక యుపాయమునే యవలంబింపఁడు. మఱియు రాజనీతిరహస్యము నెఱుంగక దాంభికవాదములఁ జేయుచుఁ గార్యాలోచనమున కడ్డువచ్చు సచివాధముల మాటలఁ బాటింపకుండుటయే కాక యవసరమగుచో నట్టి యల్పబుద్ధుల మంత్రాలయమునుండి వెడలఁగొట్టుటయే యుక్తము. విపరీతకృత్యములకు నేలికను బ్రోత్సహించు మంత్రులు స్వామిద్రోహుఁ లగుటచే నట్టివారిని శ్రేయస్కాముఁ డగు ఱేఁడు శత్రుసములనుగా భావింపవలయునుగాని చపలచిత్తుఁడై వారి వెడఁగు వాదముల నాధారముగాఁ దీసికొని కార్యమున కుపక్రమింపఁ జనదు. కావున శ్రీరామవైరమునకుఁ బ్రోత్సాహకులుగానున్న యవివేకుల మాటలఁ బాటిగాఁ దీసికొని రామునితో యుద్ధమునకు సన్నద్ధుఁడవు కాక నీ హితమును గోరు ననుజుల మతమును మన్నించి రామునితో సంధి చేసికొనుట యుక్తము. ఆపైని నీయిష్టమెట్లో అట్లు చేయుము.”

ఇట్లు హితబోధ కావించెనుగాని, తనమాటల నాలింపక తనయన్న కోపోద్దీపితుఁ డగుటను గుర్తించి జరిగినదానికి వగచి ప్రయోజనములేదని నిశ్చయించుకొని తిరుగ నిట్లు పలికెను. “అన్నా! నాపైనలుగక నన్ను గరుణింపుము. నిజమగు బంధు వాప్తుల కాపత్కాల మాసన్న

మైనప్పుడు ధర్మబుద్ధితోఁ దగుహితము బోధింపవలయును గాని కపటభావముతోఁ జయములఁ బలుకరాదు. కావున సోదరప్రేమచే రామునితో సంధిచేసికొనుట తగవని నీకు హితము నివేదించితిని. అది నీకహిత మగుచో నీయాజ్ఞానుసారము యుద్ధమున రాముని హత మొనర్చి నీమనోరథ మీడేర్తును." అనిపలికి యన్నపక్షము నవలంబించి రామునితోఁబోరాడి యాతనిచే యుద్ధమున హతుఁడాయెను.

కావున కుంభకర్ణవిభీషణులలో నెవఁ డుత్తముఁడో నిర్ణయింపవలసియున్నది. కొందఱు విభీషణుఁ డుత్తముఁ డనుచున్నారు; మఱికొందఱు కుంభకర్ణుఁ డుత్తముఁ డనుచున్నారు. అందు మొదటివారివాద మేదియన "యుక్తాయుక్తవివేకదూరుఁడై కుటిలమార్గమునఁ బోవు గర్వితుఁడు, గురుఁడైనను బరిత్యాజ్యుఁడేకాని సేవ్యుఁడు కాఁడు. కావునఁ బరస్త్రీపరాయణుఁడైనింద్యమార్గమునఁ గార్యములసాధింపఁ బ్రయత్నించు రావణుఁడు తన కన్నయైనను త్యాజ్యుఁడే యనితలఁచి విభీషణుఁడు రావణుని విడచి రామునికడ కేగెను." అని. రెండవపక్షమువారు "ఎవఁడు విపన్నుఁడైయున్న బాంధవు నాపదనుండి యుద్ధరించుటకు సిద్ధపడునో వాఁడే నిజమగుబంధువనియు, నెవఁడు భయగ్రస్తుఁడగు స్వజనునిఁ బరిత్యజించి పరాభవించునో వాఁడు బంధువు కానేరఁడనియుఁగావున నాపత్కాలమున నన్నను విడువక కంఠమునఁ బ్రాణములున్నంతవఱకు నరులతోఁ బోరి రణమున హతుఁడైన కుంభకర్ణుఁ డుత్తముఁడుగాని యాపన్నుఁడై యున్న యన్నకు సాయపడకపోవుటయే కాక సోదరుని బరిత్యజించి స్వజాతివిద్వేషియగు శ్రీరామునిఁ జేరిన విభీషణుఁ డుత్తముఁడనఁ దగదు." అని తెలుపుచున్నారు.

ఈ యిరువురిలోఁ గష్టసమయమున నన్నను విడచి పరాశ్రయ మొనర్చి యైహికసుఖముల నపేక్షించినవాఁ డొకఁడు. ఆపత్కాలమున నన్నకుఁదోడై ప్రాణములఁ బరిత్యజించి పరానందమును బడసినవాఁడు వేఱొకఁడు. వీ రిరువురిలో మొదటివానికంటె రెండవవాఁ డుత్తముఁడని తెలియనగును. రావణుఁడు దిక్పాలాది దేవతల నిర్జించి యార్జించిన సంపదల నాతనిదరిఁజేరి హాయిగా ననుభవించి తుద కట్టిసోదరున కాపదరా విడనాడిపోవుట మానధనులకును, ధర్మనిరతులకును రుచింపదు. కావుననే దుర్యోధనుఁ డెంతటికుటిలుఁడైనను, ధర్మరా జెంతటి సచ్చరితుఁడైనను భీష్మద్రోణవిదురాది విద్వాంసులు దుర్యోధనునకు నీతుల బోధించిరేకాని పాండవులతో యుద్ధ మాసన్నమైనపుడు దుర్యోధనునివీడి పాండవపక్షమునఁ జేరరైరి. మఱియుఁ గర్ణుఁడు పాండవులు తన సోదరులని తెలిసియుఁ దన్ను బిన్ననాఁటనుండియు మహారాజమర్యాదలతో గారవించి ప్రేమించిన దుర్యోధనుని వీడి పాండవపక్షమున జేరకుంటకు ధర్మభీతియు, మానవనీతియు హేతువులు. కావుననే యార్యు లిట్లు తెలిపియున్నారు. "ఎవఁడు శుభాశుభాది సకల సమయములందును బంధువుల విడనాడక సదా కాచియుండునో వాఁడే బంధువుఁడు; కాని, తనకు సౌఖ్య మబ్బినంత కాలము బంధువులతోఁ గలసియుండి వారికి నాపద రానున్నప్పుడు చల్లగా విడచిపోవుట చెల్లుబడి కానేరదు" అని. రావణుఁడు సీత నపహరించిన పాతకుఁ డగుటచే విభీషణుఁడు రావణుని విడచెనందుమా? యట్లనుట పొసఁగదు. ఇంతకుఁ బూర్వ మనేక పరభార్యల నీతఁడు చెరగొనియున్నవాఁడే. యప్పు డేల విడువలేదు? నిజముగా విభీషణుఁడు సుగుణపక్షపాతియు, విగుణ దూరుఁడు నగుచోఁ జిరకాలమునకు ముందే రావణుని విడచియుండవలసియుండును. కాని యట్లుచేయక దుర్జేయుఁడగు రామునివలన రావణున కాపద సమీపముకాఁగా నాతఁడాప్తులసాయ మపేక్షించు సమయమునఁ దనబోధలవినక తృణీకరించినమాత్రమున సోదరుఁడగు సార్వభౌమునివిడచి పరరాజు ప్రక్కఁ జేరెను. అది యెంతమాత్రమును యుక్తముకాదు. కావుననే కుంభకర్ణుఁడు తనబోధలకుఁ గినిసిన యన్నను విడువక యతనికి సాయపడెను.

మఱికొందఱు విభీషణుఁడు విష్ణుభక్తుఁ డగుటచే నారాయణస్వరూపుఁడగు రామునిఁ జేరె ననుచున్నారు.

ఈవేదాంతార్థ మంతగా నిట సరిపడుటలేదు. విభీషణుఁ డట్టి పరమభాగవతోత్తముఁ డైనచో రావణునితో మాటలాడునపుడు రాముని యవతారమహిమలను వెల్లడించి యుండవలయును. అట్లుచేయక రాముఁడు పరాక్రమశాలి యనియు, ధర్మాత్ముఁడనియు, సామాన్య మానవ సామర్థ్యములఁగూర్చియే తెలిపెను. మఱియు నీక్రిందిసందర్భమునుబట్టిచూడ విభీషణుఁడు రాముని కడకు భక్తుఁడుగాఁబోక రాజ్యాభిలాషియై పోయినట్లు పొడకట్టుచున్నది. కనుఁడు: విభీషణుఁడు శరణార్థియై రామునికడకు వచ్చినప్పుడు రాజనీతికోవిదులగు సుగ్రీవాదులు విభీషణుఁడు విరోధిసోదరుఁ డనియు, కుటిల స్వభావము గల రాక్షసుఁడనియు, నందువలన మన మీతని చేరనీయరాదనియుఁ దెలుపుచున్నప్పుడు వారితో శ్రీరాముఁడు "విభీషణుఁడు రాజ్యకాంక్షియై వచ్చినట్లు పొడగట్టుచున్నది. కావున మన మీతని రావణునకు వ్యతిరేకునిగాఁ దలఁపవచ్చును." అని విభీషణుఁడు రాజ్యాభిలాషియై వచ్చినట్లు స్పష్టముగాఁ దెలుపఁబడినది. మఱియు విభీషణుఁడు రామ లక్ష్మణు లిరువురు నింద్రజిద్బాణబద్ధులై యుద్ధభూమినిఁ బడియుండుటను జూచి ఖిన్నుఁడై 'అయ్యో! నారాజ్యమనోరథము విఫలమైనది యిక నేఁ జచ్చినవానితో సముఁడను' అని విలపించుచున్న విభీషణునిఁజూచి సుగ్రీవుఁడు 'ఓమిత్రుఁడా! నీవు తప్పక లంకారాజ్యమును బొందఁగలవు.ఇందు కెంత మాత్రమును సంశయింపకుము!"అని యోదార్చెను. ఈ సందర్భములఁ బట్టిచూడ విభీషణుఁడు రాజ్యకాంక్షచే రావణుని వీడి మహాపరాక్రమశాలియగు రాముని శరణు చొచ్చినట్లు స్పష్టమగుచున్నది. కావున విభీషణుఁడు భక్తునకును భగవంతునకునుగల సంబంధమును పురస్కరించుకొని రామునిఁ జేరలేదు. రావణునికంటె రాముఁడు ప్రబలుఁడగుటచే నాతనినాశ్రయించుట నిజకార్యానుకూలమని తలఁచినట్లు కనుపట్టుచున్నది. కావున స్వార్థపరత్వముచేఁ బరునిఁజేరి సోదరద్రోహియై లంకాసింహాసనము నెక్కిన విభీషణుఁ, డుత్తముఁడో స్వార్థత్యాగియై సోదరసహాయార్థమై ప్రాణములఁ ద్యజించి వీరస్వర్గమున కేగిన కుంభకర్ణుఁ డుత్తముఁడో ప్రాజ్ఞులు తెలుపుదురుగాక!

* * *

ప్రియలేఖ

వేదము వేంకటకృష్ణశర్మ గారు

శ్రీయుత! చంద్రవంశఘన సింధుసుధానిధి! స్వీయఘోరకా
క్షేయక మర్దితారి! పరికీర్తితసర్వదిగంతసద్గుణా!
కాయజసన్నిభాంగ! రవికాంతివిభాసుర! హస్తినాపురీ
నాయక! ప్రాణనాథ! నిను నమ్మినప్రేయసి నే శకుంతలన్.

కం. లలితప్రేమామృత తుం,దిల మానసనగుచు నిట్లు దీనతతో, నే
విలిఖింపఁగఁ బూనితి రా, ట్తిలకా! యీలేఖ సమ్మతిం గనుఁగొనుమా!

సీ. సర్వసర్వంసహా చక్రభరణధురీ, ణ సుభుజా! నన్బ్రోవ విసుగువడితె?
దీనమానవరక్షణానూనమానస,పంకజ! ననుంబ్రోఁవ జంకువడితె?

పరిపంథి పరివృఢప్రాభవ భంజన,ప్రౌఢ! ననుంబ్రోవ భయము వడితె?
బుధజనకాండసంపూజ్యపుణ్యాపుణ్య,విజ్ఞ! ననుంబ్రోవ బిడియపడితె?
సత్కృపాపూర్ణ దృష్టి ప్రసారితాఖి, లాండజానందదాయక! యరసి, నన్ను
నోమ నయ్యయ్యొ! నీ విటు లోటువడితె? భవదవన దీక్ష యేమయ్యెఁ బలుకు నృపతి!

గీ. మాలతీలత నాకంఠ మండనముగ, సలిపి కచభరమునసుమావళులఁగూర్చి
“యమృతవాహిని నీవో”మ టంచుఁబ్రేమ,ముద్దుఁగొనునాఁటిమాటలువోయెనెటులు?

కం. దూతలఁ బుత్తెంచెదనం, చాతీవను ముఖము నూఁగునపుడంటివిగా
దే? తలఁపవ యద్దానిని, భూతలనాధా! మదీయ పుణ్యమెయదియున్.

కం. ఆనాఁటిపల్కులింతయు, మానసమునఁ దలఁపవొక్కొ! మఱచితొ? నీరా
జ్యానందానుభవంబునఁ, గానవొ యొక్కింత తీరికయె మనుజేశా!

చం. కురుకులమండనుండవయి, కోవిదసంస్తుత కీర్తివై, మహా
గురుజనబోధితుండవయి, క్షోణితలేశ్వరపూజితాంఘ్రివై
పరమగుణోన్నతుండ వయి, ప్రస్తుతధారుణి చక్రవర్తివై
హరిహరి! మాటఁదప్పితివి ఖ్యాతిని బొందుపథంబె యిద్దియున్.

ఉ. నీసువిశాలఫాలమును, నీకమలాయతనేత్ర యుగ్మమున్
నీసమదంతపఙ్క్తియును, నీచిఱునవ్వును, నీవిలాసమున్
నీసుకుమారదేహమును, నీహొయలుం గని నిశ్చయంబుగన్
మోసముపోతి సుమ్ము! మనముం గనిపెట్టఁగలేక ముగ్ధనై.

సీ. సదయావలోకనప్రదరసంహతి నాదు, హృదయంబుఁ జీల్చుట నెంచలేదె?
హస్తసంస్పర్శ నా కబ్బున ట్లొనరించి, తహతహఁ గూర్చుటఁ దలఁపలేదె?
చంద్రశిలావేది సరసనుగూర్చుండి, యెన్నొ బాసలు సేయు టెంచలేదె
మునియానతిని సైతమునుగొనకే నిన్ను, దయితునిఁగాఁ గొంటఁ దలఁపలేదె
కనికరములేదె? నాపయి మనములేదె? ధర్మపద్ధతి నెద నింత దలఁపలేదె?
యేల దూతలఁ బుత్తెంచ వింకనైన, దీనురాలిని నన్ బ్రోవు మానవేంద్ర.

గీ. అహరహంబును నీయందె యాత్మనిలిపి, నిన్నె స్మరియించుచే నిట నున్నదాన
నధిప! గావున నాహార మరుచియయ్యెఁ, గంటికిని నిద్రసహితము గఱవె సుమ్ము!

గీ. చారుభూషణరాజియు భారమయ్యె, నతులితాలంకృతులు నసహ్యంబులయ్యె
ప్రియసఖీజనభాషణల్ వెగటులయ్యెఁ, జిక్కి సగమైతి వేయేల? క్షితితలేశ!

గీ. వేగఁదోఁకొని పోకున్న వెతలఁ బడుచుఁ, గష్టజీవినిగా నిట్లు గడుపుకంటె
నిన్నె యెద నిల్పి ఘనతపోనియతిఁ బూని, యెన్నఁటికినైనఁ బతిగ నిన్నే వడసెద.

ఆ. వె. “ఎట్టిసాధ్వులకును బుట్టినయిండ్లను, బెద్దకాల మునికి తద్దతగదు”
అనుచు బుద్ధిసెప్పి యందఱు వనుపంగ, వచ్చి నిన్నుఁజేర వలయునేమొ!

కం. అంతకు రాకుండఁగ నన్, జెంతకు రప్పించుకొనుము శీఘ్రంబ, మహీ
కాంతా! నిన్నిదె వేఁప్రా, ర్థింతున్ నామనవిఁగొనుము ప్రియ మెసఁగంగన్.

—శకుంతల.

౭. సాంఘికము



సంఘసంస్కరణము

వల్లభనేని వేంకటరావు చౌదరి గారు

నాగరికతకు సరియగు నిర్వచన మింతవరకు నెవరును జేసియుండలేదు. నాగరికత యన కేవల జ్ఞానముకాదని యెల్ల దేశములయందలి బుద్ధిమంతులును ఒప్పికొనియున్నారు. నాగరిక దేశములని చెప్పబడుచున్న పాశ్చాత్య దేశములందు ఏకొలదిమందియో తప్ప తక్కిన విద్యావంతులు ఆధిభౌతికజ్ఞానమునే నాగరికతగా భావించుచున్నారు. కాని యాధ్యాత్మికమును పరిగణించుట లేదు. ఆధిభౌతికము నతిక్రమించి యాధ్యాత్మికమున మించి యొరులకు బోధించిన యార్యావర్తము, నేడు యోగాభ్యాసమహోత్సవమున సకలధర్మసాధన మగు స్వశరీరము నుపేక్షించి కృశించి నశించిన వెడగుబోలె, నన్యాయత్తమై, విస్మృతపూర్వానుభవమై, శిథిలమై తుదకు పాశ్చాత్యులనుజూచి తనను సంస్కరించుకొనుటకు ప్రయత్నించుచున్నది. సంస్కరణము సర్వతోముఖముగ నారంభ మగుచున్నది. చిత్రవిచిత్రస్వభావములు గల నాయకు లుద్భవించుచున్నారు. నీత నేతృ సంబంధము దురవగాహముగ నున్నది. సంస్కరణాభిలాష జనముల మనముల బ్రబలినకొలది, యల్పజ్ఞానులును, పక్షాభిమానులును, హ్రస్వదృష్టులును, ఆత్మసంతర్పణముకొరకు నాయకులై జనుల నపమార్గములకు గుంజుచున్నారు. భ్రమపడి తాము తప్పుడుద్రోవల కలవడి యమాయకులై కొంద రవియే సన్మార్గములని నమ్మి యితరుల నాత్రోవల నడపుచున్నారు.

మతసంస్కర్తలు, రాజకీయసంస్కర్తలు, పాపము, లోకవిస్మయకారణము ననన్యగ్రాహ్యము నగు వర్ణాశ్రమవిభాగమును హిందూమతములోని కళంకముగ దలంచి క్రైస్తవుల ననుకరించి తుండుతుపాకి నెగురగొట్టివేయుచుండ; పంచముల నెంతదూరమున నుంచిన నంత బాగుగ వర్ణాశ్రమధర్మములు నిలుచునని వేరొకమూల నుండి మహాబుద్ధిశాలురగు నపూర్వవిద్వాంసులు ముక్తకంఠముగా చాటుచున్నారు. సర్వస్వము, స్వశరీరమును కూడ దేశముకొరకు ధారవోసి దేశవిముక్తిని బడయుటకు కొందరు బూనియుండ; మరికొందరు స్వలాభపరాయణులై నిర్లజ్జముగ ప్రభుత్వదాస్యమునకు దోడ్పడి, యమాయికప్రజల నన్యథామనస్కుల జేయుచున్నారు. అందరిలోనికి సంఘసంస్కర్తల మనుపేర దిరుగు వారివిషయము హాస్యాస్పదముగ నున్నది. నియోగి సంఘము, వైశ్యసంఘము, విశ్వబ్రాహ్మణసంఘము, వైఖానససంఘము, కమ్మసంఘము, రెడ్డిసంఘము, ఎఱుకల వారిసంఘము, యాకమూరి చాకలిసంఘము, అన్నియు సంఘములే; అన్నియు వేర్వేరుసంఘములే. దేని నాయకులు దానికి; కంసాలియత్తెసర్లు; ఎవరిబాగు వారికే కావలెను. ఒకరిజోలి యొకరికిపట్టదు. ఒకరు సమావేశమైనప్పుడు రెండవవారికి పనిలేదు. సమావిష్టులకు నితరుల విచారణ మక్కరలేదు. తా మెట్లు సర్వవిషయములలో సర్వోన్నతత్త్వమును బడయగలరో యదియే కావలెను. కాదు, కాదు, పొరబాటు! ఆరంభముననే, అందరిలోన తమరే, తమసంఘమే, యుత్కృష్టమైనదని సంభావన. సమావేశములోని ప్రతివ్యక్తికినికూడ నమ్మకము. ప్రతిసంఘమునకును, తక్కినసంఘము లన్నియు

అనిరుద్ధగ్రామములోని శిథిలములు.


మాతాకువర్‌కాకోట
రామభారస్తూపము
అనిరుద్ధస్తూపము.
ఆమ్రవనము
న
న
న
క
క
క
100 50 0 100 200 300 400 500 600 700 800 900 1000 అడుగులు
10 20 30 40 అడుగులు

పటము ౧౩

రామాభారస్తూపములోని ఇటుకలు.



పటము ౧౪

తమను తలలెత్తనీయక ద్రొక్కుచున్నవని పిచ్చినమ్మకము, పిచ్చిభయము.

ఇదంతయు నప్రాజ్ఞులగు నాయకులవలన కలిగినది. ప్రతిసంఘముపేరను మేము ప్రతినిధులమని, సభలలో వాగువారు కొందరుందురు. అట్టినాయకులే కొంపదీయుచున్నారు. ఇట్లనుట చదువరులకు బరుసముగా నుండవచ్చును. కాని, ఇదియథార్థము. సమష్టికుటుంబములో నన్యోన్యము, నవిశ్వాసము కల్పించి, ఒండొరుల దురర్థములు జేసికొన జేసి, తుదకు విచ్ఛిత్తికి లాగుట కొంపదీయుట కాదా ?

ప్రతిపురుషుడును నిర్వర్తించవలసినవిధులు, వివిధములును బహుళములుకాక, సాధారణాపవాద శాస్త్రములవలె న్యూనాధికబలవత్తాకములు ; స్వశరీరమునకు సంబంధించినవి, స్వగ్రామమునకు సంబంధించినవి ; ఇట్లు వ్యాప్తి స్వదేశమువరకేకాదు, స్వఖండమువరకే కాదు, స్వలోకమునకును నవి విస్తరించును.

మనపూర్వులు వీనినన్నిటిని చక్కగ విభజించి సుస్పష్టముగ దెలిపియుండిరి. దూరదృష్టిగల ప్రతివానికిని, పైజెప్పినవరుసలో, నొకదానికంటె నొకటి బలవత్తరమైనదిగా కన్పడును. సంకుచితదర్శనులకు విపరీతముగా గన్పడును. అట్టివాడు గ్రామమంతకును సంబంధించిన కార్యము వచ్చినప్పుడు దానిముఖ్యతను గ్రహింపజాలక స్వకుటుంబకార్యమునే చూచుకొనుచుండును. "గ్రామస్థులందరిమాట నా కెందుకు? నా చేనుకు నీరు రానిమ్ము; తర్వాతచూతము. ఇంటగెల్చిరచ్చగెల్వవలెను. గ్రామస్థులకొంప లంటుకొన్నవని నే నేమిచేయగలను? నాయింటిని నేను కాపాడుకొనవలెను. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గమున కెక్కగలదా? నాయింటికి కలరా రాకుండ నుండవలెను; నాగృహమును, కుటుంబమును పరిశుభ్రముగా నుంచుకొనవలెను. ఎవరికి వారిట్లుచేసికొనిన చాలును." ఇట్లు సమాధానపరచుకొనును.

గాలియు, వానయు, నెండయు, శీతోష్ణములును తగురీతి నుండుట జీవియొక్క జీవనమున కెంతప్రధానములో, రెండవదిగా సమష్టిజీవనము వ్యష్టిజీవనమున కంతయావశ్యకము. [illegible] లేకపోవుటేకాని, వ్యష్టి [illegible] మనుజుని వలె జీవనము సలుపజాలడు. [illegible] సంఘాతర్భూతుడైనవా డొక్కనాడు [illegible] జాలడు. సంఘావయవముగ జనించి [illegible] గా జనించిన బాలునివలె, యవయవియగు సంఘమును, తత్సంబంధమును గ్రహింపజాలక, ప్రత్యేకముగా తన కొక్కనికేమో శక్తికలదని భ్రమపడి ప్రయత్నించి తుదకు వ్యర్థప్రయత్నుడగును.

సంఘము ప్రాణికి శరీరమువంటిది. వివిధజాతులును, కులములును, కుటుంబములును, అవయవముల వంటివి. ప్రభుత్వము హృదయమువంటిది. హృత్పిండమున దోషమేర్పడినప్పుడు సర్వావయవములకును బలము క్షీణించును. అట్టి సమయమున హృత్కోశమును బాగుజేయ ప్రయత్నించవలెగాని యొక్కయంగమునకు బలమెక్కట, కృషి సేయుట హాస్యాస్పదము కాదా!

పక్షసంస్కారప్రియు లగు నోనేతారమ్మన్యులారా! జిజ్ఞాసువులై తపమాచరింపుడు. చేయదగినపని యిది కాదని గోచరించును. వారుణియగు భృగువు, తపముచే నన్నమయమునుండి యానందమయకోశము వరకును, స్వయముగా క్రమక్రమముగా, నెక్కినట్లు మీకును క్రమముగా నిదికా దిదికాదని తోచి, తుదకు కర్తవ్యము గోచరించును. ఎవనిశక్తికి దగినంత వాడుచేయును. కాని చేయుప్రయత్నము, సుస్నిగ్ధముగను, సువిమృష్టముగను నుండవలెను. మన దేశమందలి మహానాయకు లందరు (మధ్యములు) పక్షసంస్కారములకు బ్రయత్నించి, వ్యర్థప్రయత్నులై తుట్టతుదకు సర్వము నిర్ణయింపగలది స్వరాజ్యమే యని యెరింగిరి.

దేశకాలముల గమనించి మనము కృషిసలుపవలెను. సందిగ్ధవిషయములను నిర్ణీతములుగా భ్రమపడిన యాచరణలోనికి తేరాదు. మన మొద్దుననే యుంటిమనుకొందము. వరదలో గొట్టుకొనిపోవువారిలో

మనవారిని యేరిలాగుదుమా! ముందుగ నందిన పెరవారిని వీడుదమా!! మతాంతరుల నుపేక్షింతమా? విరోధుల బహిష్కరింతమా? ప్రవాహములో వచ్చుచున్న మహాజనమును బైకిదీయుప్రయత్నము మాని, యుత్తారితులై, నిస్సందేహముగ సజీవులై, నస్మారులైయున్న బంధుమిత్రపరిచితవర్గమున కభ్యంజనాదికములచే సౌఖ్యము గల్పించి విందులు గుడిపించుటా మనకర్తవ్యము?

పాశ్చాత్యదేశములందు, సంఘసంస్కారము వేరు; మతసంస్కారము వేరు; రాజకీయసంస్కారము వేరు. వారి భావనయే వేరుగానుండును. ఒక్కొక దేశమున నొక్కొక భాషలో నొక్కొకయర్థముగల పదమేర్పడినట్లు (దానిని భాషాంతరీకరించుట యసాధ్యము) మతములందును, సర్వకార్యములందు మనుజుని ప్రవర్తనమునందును వారివారి భావానుసారముగ విభాగము లేర్పడును. ప్రాగ్దేశములందు, ముఖ్యముగా భారతవర్షమునకు, సాంఘికములును, రాజకీయములును, మతవిషయములును అని మూడుగా నితరులకు కన్పడున వన్నియు నొక్క "ధర్మ" మను రూపమున బరగుచున్నవి. మనకు మతమన నొక్కపురుషుని యభిప్రాయముకాని వేరుకాదు. ఒక్కని బోధనములే ప్రమాణముగానేర్పడిన పాశ్చాత్యమతములకును, ఋషులనబడు (లోకజ్ఞానపూర్ణులగు) తత్త్వవేత్తల యభిప్రాయము లన్నిటి (మతములన్నిటి) సమన్వయమగు మన "ధర్మ" మునకును పోలిక యెక్కడ? ఒక్కసారి "హిందూమతమును" సూక్ష్మదృష్టితో బరికింపుడు. దాని సూక్ష్మశరీరము దర్శన మగును. మన సనాతన ధర్మము (హిందూమతము) సర్వగ్రాహకమని తెలియగలదు. ఒకవ్యక్తిని మానముగా దీసికొని, పురుషుడుగాని, స్త్రీగాని, ఏవర్ణమునకైన జెందనిమ్ము! ఏస్థితిలోనైన నుండనిమ్ము! ఆవ్యక్తి తనస్థితిగతులను అప్పటిదేశకాలముల ననురించి మార్చుకొని, తాను నెరవేర్చవలసిన విధులు స్పష్టముగను, వివరముగను విధిరూపమున జెప్పబడియున్నవి. ఇదియే ధర్మస్వరూప నిరూపణము. ఈధర్మము దేశమును బట్టి కాలమునుబట్టి మారుచుండును. ఒకవ్యక్తికి కాక, యొక జనసంఘముయొక్క ధర్మము మారవలసినప్పుడు, సంస్కరింపబడవలసినప్పుడు, అది ప్రభుత్వమునకు సాధ్యమగును కాని యొకవ్యక్తిచేయు పనికాదు. ఆరంభించునది యొక్కపురుషుడు; వ్యాపింప జేయునది ప్రభుత్వము. ప్రపంచములోని మతములన్నియు నిట్లే యాచరణలోనికివచ్చినవి. సంస్కార్య జనసంఘములుగల యాయాదేశములలోని ప్రభువులచేగాని ప్రజలచేగాని చేయబడుచున్నను, నొకగొప్ప సంస్కారము జరుగవలెనన్న (సాంఘికముగాని, మతవిషయికముగాని) ముందుగాప్రభుత్వములో మార్పుజరుగక వీలుకలుగలేదు.

ఇది యిట్లుండ, మనమతమునకుగాని, భాషకుగాని, యాచారవ్యవహారములకు గాని సంబంధించని, శుద్ధవిజాతీయుల చేతులలోనుండి, లుప్త సంప్రదాయకులమై, ప్రతి విషయమునను శుష్కించియున్న మన దేశమునకు, ఏకైకశః సంస్కారము జేయ బూనుటవట్టి యడియాస, హాస్యాస్పదము.

జుట్టు వారిచేతిలోనున్ననేమి, తక్కిన శరీరమునంతను వారు బట్టుకొనలేరుగదా? మనయవయవములు మన స్వాధీనములో నున్నవిగదా! వీనితో నభినయమొనర్చి నాట్యము జేయుచు మనమేల యానందింపరాదనువారెక్కడనైన నుందురా?

నా ప్రియదేశీయ సోదరులారా! భారతవర్షమునకు స్వరాజ్యమును సంపాదించనిది, సంఘ సంస్కారములకు యత్నించుట నిష్ప్రయోజనము. రాజకీయ సంస్కారము జరుగనిది మరేసంస్కారము గాని జరుగుట కలలోని వార్త.

శ్లో. సర్వో దండజితో లోకో దుర్లభో హిశుచిర్నరః,
దండస్య హి భయాత్సర్వం జగద్భోగాయ కల్పతే.
(మనుస్మృతి)

లెండు! స్వతాజ్యమును సంపాదింపుడు, ధర్మము నుద్ధరింపుడు.

కవిత

శాంతి · శ్రీపతిశాస్త్రి గారు

భావతరంగడోలికలపై సిరిదూఁగగ నూఁగులాడు లో
కావనదక్షుఁడైన పరమాత్మకు సత్కవి కాన్కయిచ్చు దాఁ
బ్రోవొనరించి యక్షరపుఁ బూసల, లక్షణసూచి గ్రుచ్చి, యా
త్రోవనె గానసూత్రమును దూర్చుచుఁ గూర్చిన మాలికావళిన్.

మ. దివసాంతంబున భానురాగచయముల్ దీపింపఁ బక్కింగముల్
వివశత్వంబున నాలపించెడుగతిన్ స్వీయప్రమోదార్థియై
కవితావేశ విశేషకారణమునన్ గానంబు గావించు స
త్కవిలోకుల్ దను మెచ్చుకొన్ననుసరే- కాకున్న నింకన్సరే.

మ. తనజన్మాంతర పుణ్యకర్మఫల మాత్ర ప్రాప్తి హేతుస్వయం
జననంబైననె కాక, కేవలము ఛందశ్శాస్త్రము న్నేర్చినం
తనె ధారాపతనంబుగాఁ గవిత సాధ్యంబా? ప్రయత్నించి య
ల్లినచోఁ బేలవమైన కుంటినడకల్ సిద్ధంబు గాకుండునే.

మ. ప్రకటంబై బహిరింద్రియావళి కి, వర్ణస్పర్శ తేజః కళా
దికనైజంబులఁ దెల్లమౌ ప్రకృతిరీతిన్ బ్రస్తుతాంశప్రపో
షకతాలంకృతి రమ్యమై కవితయుం జాటించుఁ దత్త్వప్రబో
ధకమౌచుం బరమార్థమందు సకలాంతర్యామి లీలాదులన్.

శా. ఆద్యంతద్వయ హీనభావమయి, బాహ్యాగోచరంబై, మహో
ర్వీద్యోమండల భిన్నమైతగు, సదా విచ్ఛిన్న భావప్రపం
చోద్యానాంతనితాంత శాంతద విహారోత్సాహభాగ్యంబు, దు
శ్ఛద్యంబుం, గవిమాత్రసాధ్యమగుఁ వ్యాకృద్వర్ణనా భోగ్యమై.

చ. సుకవి విశాల చిత్తము వసుంధరపై దివిరాజ్య; మందుఁ బా
లకుఁడును బాలితుండతఁడె; లక్ష్య మొకింతయుఁ జేయఁడాతఁడై
హిక విభవాదు; లాతనికి సృష్టివిచిత్ర గతాగతప్రద
ర్శకతయె నైజమౌ; నతని సంగడికాఁడగు విశ్వమూర్తియున్.

చ. అరువదినాల్గు సత్కళలయందుఁ బ్రధానములై, క్రమంబునం
దరతమ భేదమాత్రము గనంబడు చిత్రవిలేఖనా కవి
త్వరచనలందుఁ—బై యవయవంబులతోనె ప్రమేయమౌ నొకం
డరయ; నొకండులోని పరమాత్మ ప్రమేయమునై వెలింగెడున్.

చ. సరసవిచిత్రభావములు స్వాంతమునం బొడసూపఁగాఁ గవీ
శ్వరుఁ డవి పద్యరూపము నొసంగి వెలార్చుచు సాఁగుచుండ, న
క్కరకగు నొక్కమాట వొడకట్టక వేఁటరికిన్ మృగంబు మా
దిరి మదికన్నె త్రిప్పటలఁ దెచ్చును దాటునె యీ పెపోటులన్.

చ. తటుకునఁ దోఁప లేదొకపదంబని యెంచి కలంగిపోఁడు, బల్
దిటముగ నాత్మభావము చలింపక—వేఁచువవేళఁ బూర్వది
క్స్ఫుటమగువేఁగు జుక్కవలె; ముల్లుకొన స్నెలపూని జారకం
తటికిని గాంచనౌ హిమకణంబటు—లుండిన నిర్మలంబుగాన్.

మ. కవితా కష్టమునందొకానొక యమోఘంబైన యానంద ము
ద్భవమొందున్; గవిమాత్రమే యనుభవింపంజాలు నద్దాని త
త్త్వవిశేషంబుల; నట్టులయ్యు నిదమిత్థమ్మం చొకింతేనియుం
బ్రవచింపంగ నశక్తుఁ డౌనతఁడు, బ్రహ్మానందలీనాత్ముఁడై.

ఉ. కాలముఁ బట్టియే నడుపఁగావలయుం గవనంబు; పూర్వమా
ర్గాలును ఛాందసంపు నడకల్ విడనాఁడుట న్యాయమేయగున్
మేలని చేత షెయ్యలను నిల్పఁగనౌనె తృణీకృతంబుగా?
శైలి సుబోధ్యమానటుల సాఁగుట కయ్యది లక్షణంబొకో?—

మ. చవులూరించెడు మాటలేర్చి; రస విస్తారంబు సంధించుచున్
గవనంబు న్నడిపింపఁగావలెఁ దరంగ శ్రేణిపై నీఁదు హం
సవిధానంబున; నంతెకాని పరిభాషా పూజ్యగావించుచున్
గవితాకన్యక మానముం జెఱచి దైగంబర్యఁ గావింతురే?

సీ. ప్రకృతంపువిషయ మెముకలకూరుపుగాఁగఁ,
బద సముదాయంబు పలలముగను;
ప్రతిపదార్థమొకొక్క రక్తబిందువుగాఁగ,
సరసవాక్యరచన చర్మముగను;
వ్యాకరణపుఁగట్టుఁబాటు వస్త్రము గాఁగ,
నిఖిలరసంబు లింద్రియములుగను;
భావ ప్రతిష్ఠయే ప్రాణ ధారణగాఁగ;
ధ్వని, ముఖ్యజీవనాధారముగను;
ముద్దుతెలుఁగు పల్కు మునుపలినము గాఁగఁ,
బ్రథిత గీర్వాణోక్తి ప్రౌఢతగను;
ఉపమాద్యలంకృతు లొడలి సొమ్ములు గాఁగఁ,
బద్యగద్యలు పాట పల్కులుగను;

గీ. అమర, నాంధ్రదేశంబున నధివసించి
పరమతత్త్వ ప్రబోధనా నిరతితోడఁ
బ్రథితసాహిత్య పీఠంబుపై వెలుంగు
తెలుఁగువారల పాలిటి కలిమిచెలువ
యైన సత్కవితాకన్య కాచరింతు
భక్తిపూర్వక నిత్యాభి వందనములు.

నాగరికత

బోడూరి రామచంద్రరావు గారు, బి.ఏ.

నాగరికతనుగూర్చి ముచ్చటించుటలో నాగరికత యను పదము సరియా కాదా యను విషయముఁగూర్చినచర్చ మన కవసరము లేదు.

నాగరికత యననేమి యను విషయ మించు కాలోచింపవలసి యున్నది. నగరవాసులయొక్క రీతి నాగరికత యని వాడఁబడు చున్నది. అనుటచే నాగరికతయన విన్నాణమని యూహింపఁ బడు చున్నది. ఒకసంఘము తన యభివృద్ధికయి చేసికొనెడు సౌకర్యముల సంపుటీకరణమే నాగరికత యనఁబరఁగుచున్నది. ఇది సామాన్యాభిప్రాయమని విద్యావంతులు, నుదారాశయులు నెంచుచున్నారు.

మార్విన్ అను పాశ్చాత్యవిద్యావతంసుఁడు తన పూర్వప్రస్తుత కాలములు (1 Past & present) అను గ్రంథమునందు నాగరికతయన నెట్టిదో, అది యెట్లు క్రమక్రమాభివృద్ధి గాంచినదో, ప్రస్తుతపు ప్రాపంచిక నాగరికతక కెట్టిస్థానము నొసంగఁదగునో యనువిషయములను యుక్తియుక్తముగ, విపులముగ చర్చించి యున్నాఁడు. భారతదేశపు కవిశిఖామణి యగు రవీంద్రుని యాశయమును మార్విన్ అభిప్రాయముల ననుకరించుచున్నదని నా యభిప్రాయము. వారిరువురును సామాన్యులు తలంచుచుండినట్లు నాగరికతయన మానవసంఘము స్వీయాభివృద్ధికొరకు గావించుకొనిన సౌకర్యములసంపుటి కాదనియు, నాగరికతయొక్క ముఖ్యోద్దేశము సర్వసంఘములసమ్మేళన మనియు నభిప్రాయ పడుచున్నారు. మానవసంఘ మన్యోన్య వైషమ్యములను విస్మరించి యేకాభిప్రాయముగలదై సౌహార్దభావమును పెంపొందించుకొని, సమభావముతో మెలంగుటయే సరియగు నాగరికతయని వారపోహ పడుచున్నారు. ఇది యుదారాభిప్రాయము. దీని ఫలితమే సమభావ సంస్థాపన. ఇయ్యది హృదయవైశాల్యసూచన. అయ్యది ఘటియింపనంతవఱకు నాగరికత యొక్క పూర్ణాభిప్రాయము బోధపడలేదని యూహింపవలెను. అనగా నాగరికత ప్రఫుల్లము కాలేదనుట. అట్టిది చేకూరినచో నాగరికత కగ్రస్థానము నీయవచ్చును. ఇదియే సౌమనస్యము. ఇదియే ప్రాక్పశ్చిమార్ధగోళముల సమ్మేళన. ఇదియొక ఆదర్శకభావము.

ఈవిషయమున ప్రాక్పశ్చిమభాగము లెంతవఱ కభివృద్ధిగాంచి యున్నవో గమనించుటకు పూర్వము, మానవసంఘ మనాగరికతావస్థనుండి యెట్లు మార్పునొందియున్నదో యించుక విచారింపవలసి యున్నది. అట్టిపరిశోధన కొనసాగించుటయే మానవజీవిత పరిణామ చరిత్రావలోకన; అదియ, ప్రస్తుతకర్తవ్యము.

ప్రాణికోటియందు మానవుఁడు బుద్ధిసూక్ష్మతావిశేషమున నగ్రస్థాన మలంకరించుచున్నాఁడు. ప్రాథమికావస్థనుండియు మానవుఁడిట్లుండెనా యనుశంక ప్రతిమనుజునకును గలుగును. దానికిఁ బ్రత్యుత్తరము మానవజీవితమునందుఁ గలిగిన మార్పులను గమనించి తెలిసికొనవచ్చును.

నేఁడు జీవరాసులయం దగ్రస్థాన మలంకరించుచుండిన మానవుఁడు తొల్లి వానరాకృతిఁ దాల్చియుండెననియు, దానికి నిదర్శనము, మనుష్యుని వెన్నెముక చివరభాగము వాలాగ్రమనియు, డార్విన్ మొదలగుచరిత్రకారులు తలంచిరి. క్రమక్రమముగ బలోద్ధతులవిజయసార మను(Doctrine of the Survival of the Fittest) సిద్ధాంతము ననుసరించి, బుద్ధిబలమునఁ దక్కినజీవములనుఁ దనకులోఁబరచుకొని మానవుడు వారికి నాయకుఁడయ్యెను. అట్లు విజయలాభ మొదవినపిదప, పరులదాడికి నిలుచుట కనువగుపరికరములును, తనకు సౌకర్యార్థ మావశ్యకములగు పనిముట్లును మానవుఁడు తయారు గావించెను. ఇం దాతఁడు తన యోజనాశక్తియు, వివేకసంపన్నతయు, వినియోగించెను. శిలావినిర్మితఖడ్గములు, కుడ్యములు, గృహములు మొదలయినవి కాలక్రమమున నేర్పడియెను. వీనిలోఁ గొన్ని నేఁటికిని వస్తుప్రదర్శనశాలలయందుఁ గానవచ్చుచున్నవి. ఒకదానివెనుక నొకటిగా మనుష్యుఁడు వస్తుసామగ్రుల నెట్లుకనిపెట్టెనో ల్యాంబువ్రాసిన 'పందిమాంసపు పచన'[2] మను హాస్య రస ప్రధాన మగుకథవలనఁ దెలిసికొనవచ్చును. అవకాశము గలిగినపుడెల్ల నూతనవిషయముల నెఱుంగుచు మానవుఁడు జ్ఞానాభివృద్ధి గావించుకొనుచుండెను.

ఇట్లు గృహనిర్మాణము మొదలగు కార్యములు ప్రాథమికావస్థకుఁ జెందుచున్నవి. రెండవదశ సంఘములయేర్పాటు.[3] బలహీనుల

---

[1] See Marwin's Past&present. ఇదిచాల ఉత్తమ గ్రంథము. ఇట్టివానిని ఆంధ్రీకరించిన నెంతయు బాగుండును.

[2] The Roasingt of pig. see Lamb's Essays of Elia

[3] Fouler's City state

సంరక్షణార్థము సంఘము లేర్పడియెను. వారు తమయందన్నివిషయములయం దగ్రేసరుఁడగువానిని దమకు నాయకునిగ నేర్పరచుకొనుచుండిరి. అతఁడే రాజు. ఆతనియాజ్ఞానువర్తులై సాంఘీయు లెల్లరునుండిరి. ఇట్లు చిన్నచిన్నసంఘము లేర్పడుటచేత నాహారాదికములను గూర్చి యొండొరులకుఁ దరుచుగ కయ్యములుగలుగుచుండెను. అవియే యుద్ధములు. ఇందు బలహీనులు జితులయి బలవంతులకు లొంగుచుండిరి. కాలక్రమమున బలహీనులరాజ్యములు నశించి, బలవంతులరాజ్యములే, నిలఁబడుచుండెను. ఇది ద్వితీయదశ.

తురీయావస్థ సంఘములకట్టుబాట్లు. రాజ్యస్థాపన, సంఘస్థాపనయు నైనవెనుక సంఘసంరక్షణార్థమయి కట్టుబాట్లు చేసికొనవలసివచ్చెను. ఆనియమముల నుల్లంఘించినవారికి శిక్ష యగుచుండెను. ఇవియే చట్టములు. ఈశిక్షలే నేఁటిశిక్షాస్మృతులు. స్వసంఘసంబంధములగు చట్టములు, పరసంఘములకు సంబంధించిన చట్టములు[1] (Natianal& International Laws)ను స్థాపితము లయ్యెను. ఇట్టి న్యాయశాస్త్రము లభివృద్ధి గాంచుచున్నవి. అభివృద్ధి కావైయున్నవి.

ఇట్లు రాజ్యస్థాపన, చట్టనిర్మాణము, ధర్మశాస్త్రనిర్ణయము నైనపిదప వాణిజ్యము, వ్యవసాయము, శాస్త్రములు, కళలు, మతము, వేదాంతము మొదలగునవి యభివృద్ధి కాఁజొచ్చెను. ఇవన్నియు నొకటితరువాతనొకటి యుద్భవించెనని తలంపఁజనదు. శిశూదయమైనతోడనే సర్వాంగము లెట్లు చలింప నారంభించునో, క్రమేణ యెట్లభివృద్ధి నొందునో, అట్లే అన్నియు వృద్ధిగాంచెనని యూహింపవలసియున్నది.

ఇట్లుత్పత్తివిషయము నించుక యోజించినపిదప వీనిప్రస్తుతావస్థ యెట్లున్నదో గమనింపవలసియున్నది.

మానవజనన మైనంతనే ప్రథమావశ్యకత భాష. ఒండొరుల యభిప్రాయము లెఱుంగుటకు భాష ప్రధానాంగము. దీనియుత్పత్తిఁ గూర్చి వివిధాభిప్రాయములు ప్రబలియున్నవి.[2] మానసికశాస్త్రజ్ఞులు, భాష సహజముగనే జనించినదనియు, వానరముల కిచకిచలు, పక్షుల కలకలములును ప్రకృతిసహజమగు భాషలే యనియుఁ దలంచుచున్నారు. బైబిలు మొదలగుపురాణములయందు భాషయు పుట్టుకతోడనే కలిగినట్లు వ్రాయఁబడియున్నది. ఈజిప్టుదేశము నాగరికతగల దేశములలో మిక్కిలి ప్రాచీనదేశము. అందు 'లిపి' పశుపక్ష్యాదులరూపముల యనుకరణము వ్రాయుట యైయున్నట్లు తేలుచున్నది.[3]

ఇట్లు భాషోత్పత్తిని సూచించినచాలును. భాషలు దేశములను బట్టియు సంఘములనుబట్టియు వివిధములైయున్నవి. వాని నన్నింటిని గాని, కొన్నింటినిగాని, గూర్చి తెలుపుటకు తగినయవకాశము లేమిని విడువఁబడినది.

మనయాంధ్రభాష యెన్నిమార్పులు చెందినదో, నేఁడెట్లు సహజాలంకృతస్వరూపిణియై, వింతవింతనడకలతో, వింతసొబగు లీనుచు విరాజిల్లుచున్నదో తెలుపుట కొక గ్రంథమైనను చాలదుకదా! ఇట్లే తక్కినభాషల విషయము నూహ్యము.

భాషవెనుక చర్చింపదగినది మతము. మతము సంఘములతో జనించినది. ప్రప్రథమున మధ్యాసియాప్రాంతస్థులై, మనకనాదిపురుషులగు ఆర్యులు ప్రకృతిదేవతారాధకులై యున్నట్లును. పంచభూతములను వారిచేఁ బూజింపబడుచున్నట్లును చరిత్రలు నుడువుచున్నవి. అట్టివారియందు బుద్ధిమంతులు బయలుదేరి ప్రవక్తలై తమచిత్తానుసారము వివిధమతములను ప్రచారమొనరించియుండిరి. అట్లుద్భవమైనవే బుద్ధ, జైన, రామానుజ, మహమ్మదీయ, క్రైస్తవాదిమతములు.

మతముతోడిదే సంఘము. సంఘముతోడిదే మతము. వివిధమతములుబయలుదేరుటఁబట్టియన్యోన్యవైషమ్యములభివృద్ధియయ్యెను. పరమతనిరసనము, స్వమతగౌరవమును సహజము లయ్యెను. ఇదియే దేశమున కరిష్టకారణ మయ్యెను. ఒకేజాతియందు వివిధమతము లున్నవి. అసలు 'జాతి' యను పదమునకు నిర్వచనమునుగూర్చియు వివిధాభిప్రాయములున్నవి. శ్రీ అరవిందయోగి జాతికి ప్రధానాంగ 'మేకాభిప్రాయము.' అదియే 'జాతీయత.' దానిని గౌరవింప లేకుండుటయే హైందవరాజ్యవినాశమునకు మూలహేతు వని అభిప్రాయపడెను. ఈయేకాభిప్రాయమే నాగరికతాసూచకము. మతము యొక్క ఆధిక్యము కలకాలము నిలచుటబట్టియు, నెన్నిప్రమాదములు తటస్థించినను చెక్కుచెదకుండుటంబట్టియు సువ్యక్తమగును. దీనికిఁ దార్కాణము హిందూమతమని నుడువవచ్చును. దీని కెన్నియిక్కట్టులు సంఘటిల్లినను, పరమతములలోని కొందరు వెడలిపోయినను, అనాదిసిద్ధమై యీమతము పెక్కుగాలివానల కోహటించి నిలచిన పర్వతశృంగమువలె నిలిచియున్నది. ఇట్లనుటచే పరమత నిరసనమని యభిప్రాయపడకుందురు గాకయని మనవిచేయుచున్నాను. హిందూమతమనునది యొకటి కలదా యనుశంక గలుగవచ్చును. వేదశాస్త్రసమ్మతమై హైందవులచే నాదరింపఁబడుచున్నదే హిందూమతము. దీని యౌన్నత్యమును గూర్చి యెఱుంగవలె నన్న రవీంద్రనాథుని 'గోరా' చదివినఁజాలును.

మతమైనపిదప విచారింపవలసినది కళాభివృద్ధి. కళయన చిత్రలేఖనాదులేకాక సర్వశాస్త్రములని నాయభిప్రాయము. శిల్ప, చిత్ర, వాణిజ్య, వ్యావహారిక, ఆర్థిక, రాజకీయాదికములును, భౌతిక, రసాయన, భూగర్భ, వాస్తుశాస్త్రాదికములన్నియు కళలలోఁ జేర్పవచ్చును. కళయను పదమునకు నిర్వచనమును గూర్చి సాధారణముగ అన్ని

---

1 Legal Jurisprudence.
2. See Angel's Psychology
3. See any history on Greece or Egypt
4. See Mackenzie,s Ethics or Crighton's Logic for the differentiation of art & science

శాస్త్రములయందును జర్చింపఁబడుచున్నది. శాస్త్రమొనర్చు పని సిద్ధాంతీకరణము. వివిధ విషయములను గూర్చి సిద్ధాంతముల నేర్పరచునది శాస్త్రము (Science). దానిని ఆచరణలోనికిఁ దెచ్చునది కళ (Art). ఫోటోగ్రాఫి (Photography –చిత్తరువు లెత్తుట) అనునదిశాస్త్రము. అదికళయునగు. రసాయన, పదార్థవిజ్ఞానశాస్త్రముల సిద్ధాంతముల ననుసరింపవలసినభాగమం దదిశాస్త్రము. తక్కినభాగమం దదికళ. ఇట్లే ప్రతిశాస్త్రమును కళయనికూడ నుడువవచ్చునని చాలమంది యభిప్రాయపడియున్నారు.

శాస్త్రముల, లేక కళలయభివృద్ధిని గూర్చి సూచించుటయే గాని వానినిగూర్చి విపులముగా వ్రాయవలసివచ్చిన నొక పెద్దగ్రంథమగును; కాని ప్రస్తుత మన్నిశాస్త్రములయందును పాశ్చాత్యదేశములు చాలవఱ కభివృద్ధినొందియున్నవి.‘కానైయున్నవి. ఇట్టివి హిందూదేశమునకు కేవల మపరిచితవిషయములు కావని తెలుపుటకు మన ఆయుర్వేదవిద్య, మనవైమానికప్రశంస, మన పంచాంగములు మొదలగునవియే సాక్షులు. ఇంకను దగినకృషి సలిపినచో నెచటనైనపుష్పకాది విమానము లెట్లుచేసియుండిరో, యెట్టిశాస్త్రములు హిందూదేశమున భూగర్భస్థములై మాటుపడియున్నవో తెలియవచ్చునేమో. కాదనుటకు శక్తుఁ డెవ్వఁడు?

ఇక సామాన్యాభిప్రాయానుసారము కళలని యూహింపఁబడుచున్న[1] చిత్రలేఖనము సంగీతము మొదలగువానినిగూర్చి ప్రసంగించుట యనావశ్యకము. అజంతాలయము, త్యాగరాజకీర్తనలే నిదర్శనములు.

ఇట్లు వివిధవిషయములయందు మానవుఁ డెంతేని యభివృద్ధిఁ గాంచియున్నాఁడు. కాంచుచున్నాఁడు. కాంచనలసియున్నాఁడు. ఈయభివృద్ధి కప్పుడప్పు డాటంకములు కలుగుచుండును. అవి యుద్ధాదులు. రణములు దేశారిష్టకరములు. అవి వ్రణములవంటివి. దాన దేశమందలి సత్వమంతయు సన్నగిలును. 1914 సం. జరిగిన ఐరోపా, మహాసంగ్రామ మెన్నివిధముల నష్టదాయకమయ్యెనో చదువరులే యూహించుకొనఁగలరు. అయ్యవి, మానవులయసహిష్ణుత, యసంతృప్తి, పశుత్వప్రకటనము, నాగరికతావశ్యకతను దెలుపునేకాని యుదారభావమును సూచింపఁజాలవు. కాని, యట్టియాదర్శకప్రాయము, నూహామాత్రము నగు భావోదయము దేశమున సర్వత్ర వ్యాప్తి చెందఁగలదా యనునదియే పెద్దశంక. దాని కెన్నియుగములు పట్టునో యెవ్వఁ డెఱుఁగు?

అదియుఁగాక యింకొకవిధముగ నాలోచించినమానవునిజీవితమే యొకవిధమగు సంగ్రామము. అనుదినమును వానికి యుద్ధమేతటస్థించుచున్నది. యుద్ధాదులవలన సమకూడులాభములు కొన్నియుండవచ్చును. ఐరోపాసంగ్రామమే తటస్థింపకుండిన నిన్నివిధముల మారణయంత్రములు, విషవాయువులు, నూతనకల్పనలును గలుగకుండెడివేమో! ప్రచారములోనికి వచ్చియుండకుండెడివేమో? కాని, యివన్నియు నెట్లుపకరించుననుసందేహము పీడించుచున్నది. అందులకుఁ బ్రత్యుత్తరము దేశాభ్యుదయమునకును, సౌకర్యాభివృద్ధికేకాక బహువిధహింసలకు నుపయోగించుచున్నవని. ఒకసినిమాప్రదర్శనము చూడనేగినప్రేక్షకులలో సజ్జనులకు సన్మార్గములు, స్వార్థసంరక్షణసాధనములును బోధపడును; దుర్జనులకు దుర్మార్గములు, వానికిఁ దగినసాధనములు, సజ్జనులప్రతిఘటించుట కనువగురీతులును దెలియుచుండును. అన్నియు రక్షణోపాయములే. దుర్మార్గులకు సన్మార్గులనుండియు సన్మార్గులకు దుర్మార్గులనుండియు రక్షించుకొనుటకుపాయములు. ఈప్రశ్ననే బాగుగా నాలోచించినచో,తర్కకుతర్కములలోనికిని, "చెట్టుముందా విత్తుముందా" యనునసందర్భపు ప్రశ్నలలోనికిని దింపుచున్నది. ప్రతివిషయమునకును సాధకబాధకములు రెండు నుండును. వాదప్రతివాదములకు తావులేనివిషయమే లేదుకదా?

మానవసంఘమునం దిట్టివింతవింతమార్పులు, సౌకర్యములును ప్రబలుచున్నతరుణములో వానినిగూర్చి ప్రసంగింప నుద్యమించుటయు, ఇదమిత్థమని నిర్ణయించుటయు దుస్సాధ్యము. కాని వీని నన్నింటిని యుక్తమార్గముల నుపయుక్తపరచుటకు మనస్సే ప్రధానము; అదియే ముఖ్యము. సన్మార్గులమనస్సుసర్వదా సన్మార్గాచరణమునకేములుసూపును. దుర్మార్గులమనస్సు దుర్మార్గాచరణమునకై ప్రతీక్షించుచుండును. ఇది ప్రకృతి. ఇదియే సృష్టివైచిత్ర్యము. ఇట్టి బాగోగులుండుట ఏటికో, సుఖదుఃఖములు, కలిమిలేములు నేటికుండవలెనో, అందేభావ మిమిడియున్నదో, సృష్టియుద్దేశ మేమో భగవంతునికే యెఱుక. కష్టములు గలిగిననే నిజము తేలును. విలువ వ్యక్తీకృతమగును. పుటములచేతనే బంగారు ప్రకాశవంతమగుచున్నది. కావుననే దుర్మార్గసన్మార్గుల మిశ్రమము, కష్టనిష్ఠురముల సమ్మేళనము, సుఖదుఃఖముల కలయికయు విధాత యుద్దేశించెఁగాఁబోలు!

ఇకఁ జెప్పఁదగినవిషయ మొకటియే కలదు. పైన సూచించిన సర్వకార్యములకును మూలము మనస్సు. దానియందే సర్వము నిమిడియున్నది. ఉదారమానసుల కంతయు మోదావహమే. సంకుచితాభిప్రాయుల కంతయు సంకటమే. కావున మానవకోటి కెన్నఁ డుదారాశయము లుద్భవించునో, ఎన్నఁడు సర్వసహిష్ణుతయు నేకాభిప్రాయములు నుత్పత్తినొందునో, నాఁడే దానికి నాగరికతాగ్రస్థానప్రాప్తిగలుగును. అన్నిహృదయములు నట్లు ప్రఫుల్లమై, యెల్లరును మహాత్మగాంధులగుట మానవప్రకృతికి సాధ్యమా యనుశంక యెల్లరను పీడించుచుండును. అందరును ప్రయత్నింపవచ్చును. నెపోలియను బోనపార్టి వాక్రుచ్చినట్లు "అసంభవ"మనునది లేదు. అట్టివిశ్వాసము గల్గి కృషిసలుపుచో నన్నియు సాధ్యములే.

అంతయును సుకరమే. ఇట్టిదశ సంప్రాప్తమగుట యెన్నఁడో కదా! ఇదివెఱ్ఱివ్రాఁత యనుకొందురా? దీనిఫల మెన్నటికైన ననుభవనీయమగునా? ఇదియే నేటిధీమంతుల యాశయముకదా! ఇది యెన్నఁడు గలుగును? ఎవఁడు చెప్పఁగలఁడు? ఆపరమాత్మయే.

---

[1] Vide my article on చిత్రలేఖనము, 1919 Andhra patrika anual supplement.

చిలుక గోరువంక

మొసలికంటి రామాబాయమ్మ గారు

రామచిలుకను గోరువంకను
ప్రేమమీరగ బెంచుచుంటిని
మధురరుతములు చెవికివిందయి
మానసంబలరన్.

భావమయమగు పాటలెన్నియొ
పాడనేర్పితి వింతమాటల
నాటనేర్పితి భేదమన్నది
చూడకుండగనే.

పంజరంబుల పదిలముగనిడి
ఫలములను పానీయములనిడి
చిత్రకథలనుజెప్పి రెక్కలు
చేత నిమురుచునే.

కలసిమెలసి వసించుచుండుట
కీరశారికలును ప్రియంబున
వర్ణభేదముపలుకు భేదము
విడిచి చరియించెన్.

కలహమన్నది యేమొమెరుగక
కలపినే నేర్పిన సుశిక్షలు
పలుకుచుండగ నాదుహాయిని
పద్మజుండెరుగన్.

వింతపులుగులు దొరకె నీకని
వెరగుపడుచు జనంబుల లరగ
మోదవారిధి పొంగివేలను
ముంపగాసాగెన్.

జాతిధర్మములో సమానము
చేసితిని పక్షులను రెంటిని
పంజరం బొక్కటిగజేసిన
బాధ లేదనుచున్.

వెడగుకోరిక పుట్టగానటు
గడగుటను గలకష్టసుఖముల
దలపకమె రెండిటిస్వరంబుల
గలిపి వినునాశన్.

కలికిపలుకుల చిలుకయును
గంభీరభాషలు గలుగుశారిక
గలసి పలుకగ వినగవినగను
కయిపులైతోచెన్.

నాదు నాశయ మతలజలముల
యడుగునంటెను కీరశారిక
ఏకస్వరమై కలియజాలక
శోకమును బొందెన్.

సంపూర్ణము

పురుషసూక్తము

యస్. కే. వేంకటేశం గారు, యం. ఏ., యల్. టి.

“సహస్రశీర్షాపురుషః” అని ప్రారంభముచేసి, పదునైదు ఋక్కులుగల “పురుషసూక్తం” అను నీ మంత్రమును, మన మందరము, పఠన చేయుచున్నాము. ఈ మంత్రము ఋగ్వేదమునందు పదియవ మండలమున తొంబదియవ సూక్తముగాను, యజుర్వేదమున తైత్తిరీయ ఆరణ్యకమునందు మూడవ ప్రపాఠకమున పండ్రెండవ అనువాకముగానున్న అధర్వణవేదము పందొమ్మిదవకాండయందు ఆరవ సూక్తముగాను పఠియింపబడియున్నది. ఋగ్వేదము అతి పురాతన మనియును, యజుర్వేదము తత్పరమున ఏర్పడిన దనియు, అధర్వణవేదము, ఇటీవల ఏర్పడినదనియు పాశ్చాత్యపరిశీలనాపద్ధతి ననుసరించు శాస్త్రవేత్తలు చెప్పెదరుగదా! మూడు వేదములయందును పఠింపబడియుండు నీ మహామంత్రమును కొంతవరకు పరిశీలన చేయగ నాకుతోచిన కొన్నివిషయములు ఈవ్యాసమునందు చెప్పదలచియున్నాను. ఇందువలన మన సనాతనధర్మానుసారముగా వేదములకు కాలనిబంధన లేదనియు, అవి అపౌరుషేయములనియు శాస్త్రములయందు చెప్పినమాటను నేను నమ్మలేదని యర్థముకాదు; తత్కాలమునకు నమ్మకమును మరచి మంత్రమునందు వెల్లడిపడు కొన్నివిషయములను మాత్రము చెప్పదలచినాను.

ఋగ్వేదమునందు ఈమంత్రమునకు వినియోగము ఇట్లు కనబరచియున్నారు. “సహస్రశీర్షేతి” షోడశర్చం సప్తం సూక్తం॥ నారాయణోనామ ఋరంత్యా త్రిష్టుప్ శిష్టా అనుష్టుభః। అవ్యక్తమదాది విలక్షణశ్చేతనోయః పురుషః। పురుషాన్నపరం కించిత్। ఇత్యాది శ్రుతిషు ప్రసిద్ధః స దేవతా। తథాచానుక్రాంతం। సహస్రశీర్షా షోడశనారాయణః పౌరుష మానుష్టుభం త్రిష్టుబంతంత్వితి।” అని శాయనాచార్యులవారు ఋగ్వేద భాష్యమునందు అవతారికనేర్పరచి, ఈమంత్రమునకు ముందుమంత్రముతోగూడి యశస్కాముడు సూర్యునుద్దేశించి స్తుతిచేయుటకు ఉపయోగించునని వ్రాసియున్నారు. ఇందువలన పురుషుడనగా అవ్యక్త మహదాది విలక్షణుడుగా నుండెడి నారాయణమూర్తి యనియు, ఆ నారాయణమూర్తిని స్తుతించి యశస్సును పొందుట కీమంత్ర ముపయోగపడుననియు నర్థమగుచున్నది. యజుర్వేదమునందు చాతుర్హోత్రీయంబైన మంత్రమున కానుకొని; ఈనారాయణనామధేయము గలిగిన పురుషసూక్తమని పేరుగల యీ మంత్రము పఠించబడినది. బ్రహ్మమేధమునందు యజమానుడు ఈమంత్రముతో ఉపస్థానము చేయును అని భాష్యమునందు వ్రాయబడియున్నది. మరియు ఉత్తరనారాయణ మను “అభ్యస్సంభూతః” అని ప్రారంభింపబడియుండు మంత్రముగూడ పురుషమేధమునందు ఉపస్థానమునకు వినియోగింపబడునని వ్రాసియున్నారు.

అధర్వణవేదమునందు ఈమంత్రము కొన్నిముఖ్యమైన వ్యత్యాసములతో పఠియింపబడియున్నది. ఈ ఋక్కులే రెండుసూక్తములుగా విభజింపబడి వినియోగపరచబడియున్నవి. ఈ రెండు సూక్తములను కలిపి పురుషమేధము అను క్రతువునందు పురుషపశువు అనుమంత్రణకు వినియోగింపవలయునని వైతానసూత్రము వలన తెలియుచున్నది. ఈపురుషమేధము అశ్వమేధవత్ చేయబడెడు క్రతువు అనియును ఏర్పడుచున్నది. మరియు శాంతికల్పము ప్రకారముగా శనైశ్చరగ్రహమునుద్దేశించిచేయు హోమమునందు, సమిదాధానమునందు, ఉపస్థానమునందుగూడ ఈ రెండు సూక్తములు వినియోగింపబడును. మరియు సౌవర్ణభూమిదానమునందు

శిలామయ పాత్రము



పిప్రావా స్తూపమునందలి తామ్రపాత్రము



మృణ్మయ 3 పాత్రలు



రామాభారస్తూపమునందలి ఇటుకలు





5, 6. మఠమున దొరకిన లోహపాత్రములు

పటము [illegible]

A M R U T A N J A N

AMRUTANJAN
Best in
Pain

AMRUTANJAN DEPOT,
Bombay or Madras

గూడ ఆజ్యహోమమునందు ఈరెండు సూక్తములు వినియోగపడునని అధర్వపరిశిష్టమువలన దెలియుచున్నది. ఇట్లు మూడు వేదముల భాష్యములను చూడగా ఋగ్వేదప్రకారము కేవలము ఆదినారాయణుని స్తుతికి ఈపురుషసూక్త మంత్రముపయోగపడునట్లును, యజుర్వేద ప్రకారము పురుషమేధ బ్రహ్మమేధములందు పురుషుని నారాయణరూపముగా భావించి ఉపస్థానముచేయుటకు ఈమంత్రము ఉపయోగపడుచున్నదనియు అధర్వణ వేదముప్రకారముగా పురుషమేధమను నొక క్రతువునందును, శనైశ్చరగ్రహప్రీతికిని, దానకర్మయందును ఈ మంత్ర ముపయోగింపబడుటయేకాక పురుషపశువును అనుమంత్రణచేయుట కీమంత్ర ముపయోగపడునని స్పష్టముగా వ్రాసియున్నారు. ఈవిషయమును బరిశీలింపగా ఋగ్వేద యజుర్వేదములయందు ఈమంత్రమునకు వేదాంతపరమైన అర్థముతో వినియోగమగుచున్నదనియు అధర్వణవేద మందుమాత్రమే కర్మానుష్ఠానమునకు సయుక్తికమైన అర్థముతో నీమంత్ర ముపయోగింపబడుచున్నదనియు తోచుచున్నది. కనుకనే కాబోలు శాయనాచార్యులవారు ఋగ్వేద యజుర్వేద భాష్యములయందు కేవలము వేదాంతపరమైన అర్థమునే ఈ పురుషసూక్తమునకు వ్రాసినవారు అధర్వణభాష్యములో మాత్రము ఈమంత్రమునకు రెండు అర్థములు వ్రాసియున్నారు. "సర్వాతిశాయిత్వా సర్వభూతాత్మకత్వకామేన నారాయణాఖ్యేన పురుషేణ అనుష్ఠితస్య పురుషమేధక్రతోః ప్రతిపాదకత్వాత్, జగత్కారణస్య ఆదినారాయణపురుషస్య ప్రతిపాదకత్వాద్వా ఏతత్ పురుషసూక్తం ఇతి ఉచ్యతే । అతః అస్యసూక్తస్య ద్వివిధోర్థః. ఆధియజ్ఞ ఏకం ఆధ్యాత్మికోపరః" అని స్పష్టముగాచెప్పి ప్రతిమంత్రమునకును రెండుపక్షముల వ్యాఖ్యానము వ్రాసియున్నారు.

ఇందులో విమర్శన చేయవలసిన విషయములు కొన్ని గలవు. అవి యేవన:—

(1) స్తోత్రములుగాని మంత్రములుగాని ఐహిక ఫలములను ఉద్దేశించి మనము మొదట ఉపయోగించిననేకాని కేవలము ఆముష్మికఫలమును మొట్టమొదట కోరము. కనుక వైదికకర్మలన్నియు అదృష్టఫలములను ఇవ్వగలవని చెప్పుట ఐహికఫలములను ఇవ్వనేరవు అనే అర్థములో తెలిసికొనుట అసంభావితము. దృష్టఫలము నుంచి మనుజులకు ఏవిషయమునందును నమ్మకము పుట్టును. కనుక వేదమంత్రములు వైదికకర్మలు దృష్టఫలములను ఇచ్చుట కావనిచెప్పుట ఋషుల ఉద్దేశ్యము గాదు. ఆ మంత్రములయొక్క, కర్మలయొక్క, మహిమను అనువర్తించినచో ఐహికాముష్మికఫలములు రెండును సిద్ధించగలవనియే మహర్షుల నమ్మకము. జ్ఞానము ముక్తికి ముఖ్యసాధనమని బోధించెడు శాస్త్రము కర్మను బోధించెడు వేదమునందు బుట్టిన వేదాంతశాస్త్రముయొక్క సిద్ధాంతము. వేద వేదాంతములయొక్క సన్నిహితమును జూడగా కర్మజ్ఞానములు ఒకటికొకటి కాధారములని తెలియుచున్నది. వీనిలో కర్మానుష్ఠానమువలన చిత్తశుద్ధికలిగి జ్ఞానముగలుగునని శ్రీమచ్ఛంకరభగవత్పాదులవారు చెప్పియున్నారు. యజుర్వేదభాష్యమునందు శాయనులవారుకూడ ఈ యభిప్రాయమును వేదమంత్రములలో నచ్చటచ్చట "యఏవంవేద" యను పదము సూచించుచున్నదని చెప్పియున్నారు. కనుక కర్మయందు వినియోగపడు అర్థమే ఏమంత్రమునకుగాని మొదటిపక్షమనియు వేదాంతపరమైన అర్థము రెండవపక్షమనియు చెప్పనగును. ఈప్రకారముచూడగా అధర్వణవేదమునందు పఠించబడిన ఈపురుషసూక్తమునకు కర్మపక్షమైన అర్థమే ముఖ్యమనియు జ్ఞానపరమైన అర్థము కాలాంతరములో ఏర్పడియుండవలెననియు తోచుచున్నది.

(2) ఈ పురుషసూక్తమును శనైశ్చరగ్రహమునకు వినియోగించవలయునని అధర్వణభాష్యములో వ్రాసియుండడములో ఒక విశేషముగలదు. ఆదినారాయణమూర్తిని స్తుతించుటకు ఉపయోగింపబడవలయునని

చెప్పిన యీ ఋక్కులు శనైశ్చరునుద్దేశించి ఉపయోగింపవలసిన అవసరమేమి? (దేవతలగురువగు బృహస్పతి అనగా పాశ్చాత్యులు జ్యూస్ (Zus), జూపిటర్ (Jupitor) అందురు) దేవతలలో మొట్టమొదటివాడుగా ననుకొనబడుటకుముందుశనైశ్చరుఁడు (పాశ్చాత్యులుసాటః [illegible] (Saturn) అందురు) మొదటి దేవతగా కొలువబడియెనని పాశ్చాత్యుల గ్రంథములవలన తెలియుచున్నది. అది చూడఁగా శనైశ్చరుడే - ఆదినారాయణుడుగా మొట్టమొదట కొలువబడియుండును. కావున ఈవిశేషార్థముగల ఋక్కు శాంత్యర్థము శనైశ్చరునికి వినియోగపడునని అనుకొనుటకు ఆధారముగా నున్నది. కనుక అథర్వణవేదమునందు సూచింపబడియుండు నీ వినియోగము చాల పురాతనకాలమునందు ఈ పురుషసూక్తముయొక్క ఉపయోగమును సూచించునని తోచుచున్నది. ఈ రెండు విషయములను జూడగా అథర్వణమునందుండు మంత్రము వినియోగము ప్రథమముగానెత్తుకొనబడవలయును. ఋగ్యజుర్వేదములయందు పఠింపబడిన పురుషసూక్తమును ఆమంత్రముయొక్క వేదాంతపరమైన వినియోగమును కాలక్రమమున ఏర్పడియుండవలయుననియు తోచగలదు.

అశ్వమేధవతుగా పురుషమేధమనెడి క్రతువు పూర్వకాలమునందు సహజముగా వైదికకర్మగా అనుష్ఠింపబడినదని తెలియుచున్నది. అశ్వమును పశువుగా యూపమునకుగట్టి క్రతువుచేయుట రాజులకు ఎట్లునియమింపబడియెనో అట్లే సాధ్యులు, వసువులు, దేవతలు పురుషపశువును యూపమునకు గట్టి యాగముచేసిరని ఈమంత్రమున జెప్పబడియున్నది. ఇట్లుచేయుట పరమహింసఅని చెప్పువారుకొందరు ఇందువలన పూర్వకాలమున మన ఆర్యులు మనుష్యులను పశువులుగ యాగమునందు చంపిరని అపవాదము చెప్పువారు కొందరు దీని మర్మము తెలిసికొనదగును. యాగమునందు పశువులను ఉపయోగించుట హింసగాదని వేదమునందు విధివాక్యములు ఉన్నవి. ఆవాక్యములను నమ్మకపోయినను అట్టి హింసవలన లోకోపకారముగలుగునని చెప్పిన విధివాక్యములను నమ్మ్మైన ఆహింస, హింసగా పాటించగూడదని నమ్మవచ్చును. మరియు అన్నమే ఆధారముగాగల యీయుగమునకు పశువధ హింసగా తోచుననియేతలచి యాగమును ఈయుగమునకు నిషేధముచేసియున్నారు. ఈ పురుషసూక్తమునందు ఒకమంత్రమునందు "సాశన" "అనశన" అని ప్రాణులను రెండుభాగములుచేసి అందుకు భాష్యములో అన్నమును భుజించుప్రాణులు, అన్నముగాక తదితర వస్తువులను భుజించు ప్రాణులు అని వేరుపరచబడినవి. అన్నమే ఆధారముగాగలవాడు మనుష్యుడొకడే. తదితరస్థావర జంగమములన్నియు మనుష్యుని అధీనమునకు లోబడియుండుట సృష్టిక్రమము గనుక లోకహితార్థముగామనుష్యేతర స్థావరజంగమములన్నిటినిమనుష్యుడుపయోగపరచవచ్చును. అట్లు ఉపయోగించుటలో దేవతలకొరకు లోకహితముకొరకు కావలసినంతయే ఉపయోగించవలెనని నిబంధనపెట్టుటకై యాగయజ్ఞములను విధించిరి. అట్టి యాగయజ్ఞములలోగూడ సృజింపబడిన స్థావరజంగమములకు కలుగు బాధవలన ఏర్పడు పాపముగూడ నివారణమగుటకు మంత్రములయందు అచ్చటచ్చటనే ప్రాయశ్చిత్తములను విధించియున్నారు; కనుక యజ్ఞములు విధివిహితములనియు, నిత్యకర్మలనియు, వానిలో ఏర్పడుస్థావరజంగమ హింసలు హింసగా భావింపవలసినవి గావనియు ఇట్టి వైదికకర్మలు మనకు ప్రథమధర్మములనియు ఏర్పడినది. అశ్వమేధమువలె పురుషమేధము చేయతగినదని చెప్పుటవలన పురుషమేధము ముఖ్యమైన క్రతువని ఏర్పడుచున్నది. అన్నమువలన జీవించు పురుషుని యూపమునందు గట్టి యాగమునం దుపయోగించుట నరబలి ఇచ్చినట్టుకదా! అనిన అట్లు కానేరదు. పురుషమేధమునకు పశువుగ ఉపయోగింపబడు పురుషుడు స్వర్గప్రాప్తికి అర్హుడైనవాడు కావలయును. ఏలయనగా అజమును యాగమునం దుపయోగించిన ఆ యజము ఇరువదియొక్క సోపానములు

దాటి స్వర్గమును పొందునని చెప్పుచుండగా పురుష మేధమునందు పశువుగ ఉపయోగింపబడు పురుషుడు మరునటి మెట్టైన స్వర్గమును పొందవలయుననుట నిక్కము. అట్టి పురుషుడు జ్ఞానవంతుడైనచో జ్ఞానసాధనము తోనే స్వర్గాదిలోకములను పొందగల డని వేదాంత సిద్ధాంతము. కర్మయందు ఆసక్తిగలవాడు కర్మానుష్ఠానముచే చిత్తశుద్ధిపొంది జ్ఞానమార్గము నవలంబించి స్వర్గాదిలోకములను బడయగలడు. కనుక స్వర్గాదిలోకముల కేలాటి అర్హతయుండినను పురుషుడు యాగపశువు గానేరడు. కర్మజ్ఞానమార్గముల రెండిటికి ఉపయోగపడని పురుషుడే యాగమునకు పశువుగా నేర్పడవలయును. అన్యాయమార్గము నవలంబించి అధర్మచర్యలు గావించి లోకమునం దుండతగనివారు శిక్షను పొందగా, వారిని పశువులుగా నేర్పరచి సాధ్యులు, వసువులు, దేవతలు ఇట్టి మహనీయులు స్వర్గస్థుల గావింతురు. అట్టి మూఢాత్ములకు పశురూపముగా స్వర్గప్రాప్తి గలుగుటకు పురుషమేధము వైదికసాధనము. అట్లు వా రాపశువులుగానిచో ఈలోకమునందు అధర్మము ఎక్కువగుటయేకాక వారికి స్వర్గప్రాప్తియును, సద్గతియును ఏకాలమునను గలుగనేరవు. కనుకనే ఈపురుషమేధమను యజ్ఞమును సాధ్యులు, దేవతలు, వసువులు, చేయుదురని ఈమంత్రము చెప్పుచున్నది. ఈభాగమునందు సిద్ధాంత మేమనగా ఈ పురుషసూక్తమంత్రము పురుషమేధము అను వైదికకర్మయందు దేవతలు సాధ్యులు వసువులు వినియోగపరచిరనునది.

ఇట్టి పురుషమేధమునం దుపయోగింపబడు పురుషుని అనుమంత్రించుటకు ఈపురుషసూక్తమంత్రము ఉపయుక్తమగునని కర్మపరమైన వినియోగమును, తైత్తిరీయారణ్యకమునందు స్వర్గప్రాప్త్యుద్దేశముతో బ్రహ్మమేధమునందు పురుషుని నారాయణస్వరూపునిగా జూచి యజమానుడు ఉపస్థానముచేయదగునని చెప్పుటయు, ఋగ్వేదమునందు యశస్కాముడు ఆదినారాయణస్వ[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అను [illegible] [illegible] [illegible] అను మంత్రించిన ఈఋక్కులకు వేదాంతపరమైన అర్థముండగా ఆయర్థముతో బ్రహ్మమేధమునందు జగత్స్రష్టయైన నారాయణమూర్తి స్తుతియందు యజుర్వేద ఋగ్వేదములయందు నీ పురుషసూక్త ముపయోగింపబడెనని తలచుటకు ఆధార మున్నది.- ఈ కారణములవలన కాల నిర్ణయము చేయవలయునని అభిలాషపడినయెడల అథర్వణవేదము మొదటిదని ఋగ్యజుర్వేదములు తరువాతవని చెప్పవచ్చును.

ఈ ఋక్కులయొక్క పదములను క్రమమును గూడ జూడగా అథర్వవేదమునకును ఋగ్యజుర్వేదములకును తారతమ్య మున్నది. యజుర్వేదమునందుండు మంత్రముల క్రమము ఒకటి మొదలుకొని పదునైదువరకు లెక్కించి, పదునారు, పదునేడు, పదునెనిమిది ఈమూడు ఋక్కులను ఫలశ్రుతిగా నెంచుకొనెదము. ఈఋక్కులు ఋగ్వేదమునందు ఒకటినుంచి ఆరువరకు మరల ఎనిమిది నుండి పదునైదువరకు చెప్పబడి యజుర్వేదమునం దుండు నేడవ ఋక్కు పదునైదు కావలనుంచబడి, పదునారు, పదునేడుఋక్కులు తప్పించి పదునెనిమిదవది మాత్రము ఫలశ్రుతిగా పఠియింపబడియున్నది. ఋగ్యజుర్వేదములయందు పదములలో వ్యత్యాసములు లేవు. ఫలశ్రుతిలో యజుర్వేదములోనుండు రెండు ఋక్కులు మాత్రము తీసివేయబడియున్నవి. కనుక ఈ రెండు వేదములలోను వేదాంతపరమైన అర్థమే చెప్పబడి ఈ మంత్రపఠనమువలన స్వర్గలోకప్రాప్తి గలుగునని విశదముగా చెప్పబడియున్నది.

అథర్వణవేదమునందు ఈఋక్కులు చాలవ్యత్యాసములతో పఠియింపబడినవి. యజుర్వేదఋక్కులు ఇచ్చట రెండు సూక్తములుగా విభజింపబడి 1, 4, 3, 2, 9, 10, 15, 11, 14, 13, 12, 5, 6, 7, 8. ఈ

క్రమమున ఉన్నవి: 16; 17, 18 ఋక్కులు లేవు. అనగా ఫలశ్రుతిలేదు. 16-వ ఋక్కు మరియొకటి ఉన్నది. అది యేదనగా "మూర్ధ్నో దేవస్య బృహతో అంశవః సప్తసప్తతీః । రాజ్ఞః సోమ స్యాజాయంత . జాతస్య పురుషాదధీ॥" అనగా "ఈ యజ్ఞాత్మకమైన పురుషునినుండి పుట్టిన యజ్ఞమునకు రాజగు బృహద్ దేవతయైన సోముని శిరస్సునుండి ఏడంతలగు డెబ్బది కిరణములు వెలువడినవి." అనగా "యజ్ఞపశువైన పురుషుడు పురుషమేధాంతరమున ఆదినారాయణ స్వరూపుడై సోమరాట్ అయి నన్నూటతొంబది కిరణములతో సోమదేవత ప్రకాశించెను" అని యర్థమగును. సహస్రకిరణములు గల ఆదిత్యుడు నాల్గునూర్లతొంబది కిరణములు గల సోమరాజుగ ప్రకాశుడై యజ్ఞములకు ముఖ్యదేవత యయ్యెను. మరియు ఈ సోముడే చంద్రుడగుటచే నోషధుల కధికారియైనందున యాగార్హమైన సోమలతె యోషధులలో ప్రాధాన్యమును పొందెను. వేదమునందు సోము డను నామము యజ్ఞరాట్ అయిన సోమునకును సోమలతకును పర్యాయపదముగ నుపయోగింప బడియున్నది. పురుషసూక్త మంత్రమువలన అథర్వణవేదరీతిగా సృష్టికర్తయైన పురుషునికి పురుషస్వరూపుడైన ఆదినారాయణునకు ఆదినారాయణ స్వరూపుడైన సహస్రకిరణములు అనగ ననంత కిరణములు గలిగిన ఆదిత్యునకు తదంశమైన యజ్ఞరాట్టు, ఓషధీపతియునగు సోమునకు గలిగిన అత్యంతసంబంధము సూచింపబడినది. ఈ యర్థముతో చూచినయెడల పురుషసూక్తము అథర్వణక్రమముగా మనకు దేవతలకుగల అన్యోన్యసంబంధమును వెల్లడిపరుచు మహామంత్రము.

అదియునుగాక వేదాంతపరమైన అర్థము సాధారణముగా తెలుసునుగనుక అథర్వణవేదమునందీఋక్కులు పఠించబడిన క్రమము ననుసరించి అర్థములో కొన్నిముఖ్యాంశములు సూచించెదను. "సహస్రశీర్షాపురుషః" అనుటకు బదులుగా "సహస్రబాహుఃపురుషః"అనిచెప్పుటవలన పురుషునియొక్క అంగములను చెప్పినవారై కిరణములనుబోధించునట్లు అర్థముఏర్పడినది. రెండవఋక్కునందు"త్రిపాదూర్ధ్వ ఉదయిత్ పురుషః।పాదోస్యేహాభవాత్ పునః।తతోవిష్వఙ్ వ్యక్రామత్ ।సాశనానశనేఅభీ" అనుటకుబదులుగా"త్రిభిఃపద్భిర్ద్యామరోహత్।పాదస్యేహాభవత్ పునః।తతో వ్యక్రామద్ విష్వఙ్ శనానశనేను,"అని అథర్వణమునందుండుటవలన అర్థము ఏమనిన యజ్ఞానుష్ఠాత మూడు పాదములతో అనగా మూడు భాగములు స్వర్గలోకము జేరి ఒక భాగమే ఈలోకమునందు పునర్జన్మమెత్తగలడు. చేతనాచేతనములైన అన్ని సృష్టి వస్తువులను అతిక్రమించిన వాడాయెను. అనగా యజ్ఞమును చేయువాడు పురుషమేధము వలన పునర్జన్మమును పాతికభాగము చేసికొనినవాడాయెను. పురుషపశువునకు స్వర్గము లభించుటకు కారణభూతుడాయెను. ఈమార్పువలన ఈ ఋక్కుకు ఋగ్యజుర్వేదములనుండి వేరైన అర్థము లభించినది. మూడవ ఋక్కువలన ఈ పురుషునియొక్కపాతికభాగముసృష్టిభూతమనియుమూడు భాగములు స్వర్గమునందు అమృతత్వముగలదనియు ఏర్పడినది. ఈ పురుషుడే అమర్త్యుడైన ఈశ్వరుడు అని చెప్పి అయిదవ మంత్రమునందు ఇట్టిపురుషునకు ఎన్నిభాగములు,ముఖము, బాహువులు, ఊరువులు, పాదములు ఏవి అని అయిదవ మంత్రమునందు ప్రశ్న చేయుచు మొదటి సూక్తము సమాప్తమైనది. ఈయైదవ మంత్రమునందు యజుర్ ఋగ్వేదములవలె పుంలింగ ద్వివచన ముపయోగించక నపుంసకలింగమైన "కిం" అనుపద ముపయోగింపబడినది. ఇట్లు మొదటి సూక్తమునందు పురుషుడు స్వర్గమునుపొందుననియు, పునరావృత్తిని తగ్గించుకొనుననియు ఈశ్వరస్వరూపుడగుననియు చెప్పి పురుషునకీశ్వరస్వరూపము కల్పించి ఆపురుషుని స్వరూపవర్ణన చేయుటకు రెండవసూక్తము ప్రారంభింపబడెను. ఈ రెండవ సూక్తములో 10 ఋక్కులు గలవు. ఈయీశ్వరస్వరూపమైన పురుషుని ముఖము బ్రాహ్మణుడు, బాహువులు రాజన్యులు, మధ్యభాగము వైశ్యుఁడు, పాదములనుండి శూద్రుడు పుట్టెను. మనస్సునుండి చంద్రుడును, కంటి

నుండి సూర్యుడును, ముఖమునుండి ఇంద్రాగ్నులును, ప్రాణమునుండి వాయువును పుట్టిరి. నాభినుండి అంతరిక్షమును, శిరస్సునుండి ద్యులోకములును, పాదములనుండి భూమియును, శ్రోత్రములనుండిదిశలును, ఈప్రకారముగనే లోకములును సృష్టింపబడినవి. అని మూడు ఋక్కులలో 5-వ ఋక్కులో అడిగిన ప్రశ్న కుత్తర మీయబడినది. ఇకను దేవతలుచేయు యజ్ఞమును వర్ణించుటకు మిగత ఏడు ఋక్కులు ఏర్పడినవి. అదెట్లన మొట్టమొదట విరాట్ పుట్టెను. విరాట్‌నుండి పురుషుడు పుట్టెను. ఈ విరాట్పురుషుడు పుట్టినప్పుడు ముందును వెనుకను భూమిని అతిక్రమించినవాడాయెను. ఋగ్యజుర్వేదములలో ఈ ఋక్కు సృష్టిక్రమమును, సూచించుచున్నది. శరీరసృష్టిని ఈ ఋక్కువలన సాధించియున్నారు. పురుషుని ఈ మేధమందు హవిస్సుగా ఉపయోగించునపుడు ఈ దేవయాగమునందు రసముల కధికారము గలిగిన వసంతఋతువు ఆజ్యమనియు శోషకఋతువైన గ్రీష్మము ఇధ్మమనియు ఓషధులను పచనముచేయుశక్తిగల శరదృతువు హవిస్సనియు నిరూపింపబడియెను. యజుర్వేద ఋగ్వేదములలో దేవతలు సాధ్యులు ఋషులు ఈయజ్ఞమును బర్హిస్సుతో ప్రోక్షించిరని చెప్పగా అధర్వణమునందు ఈయజ్ఞమును దేవతలు సాధ్యులు వసువులు "ప్రావృషాప్రోక్షన్" అనగా తొలకరివర్షఋతుతో నీయజ్ఞపురుషుని ప్రోక్షించినట్లు చెప్పబడినది. అందువలన ఋతుక్రమము సూచింపబడినది. ఈదేవతలు గావించిన యజ్ఞమునందు అనగా విరాట్పురుషునినుండి అశ్వములు, దంతములుగలప్రాణులు, గోవులు, అజములు, ఋక్కులు, సామములు, ఛందస్సులు, యజుస్సులు, పృషదాజ్యము అనగా దధిమిశ్రితమైన ఆజ్యము, వాయుసంబంధమైన అరణ్యపశువులు, గ్రామపశువులు పుట్టెను అని చెప్పుటవలన ఈశ్వరైక్యము పొందిన యజ్ఞపశువైన పురుషుడు విరాట్‌స్వరూపమును బొంది సృష్టికర్తయై చతుర్వర్ణములను, దేవతలను, సర్వభూతములను చేతనాచేతనములను ఋగ్యజుస్సామములను ఛందస్సునుగూడ సృజించెనని చెప్పుటవలన ఈపురుషమేధమువలన ఆదినారాయణమూర్తికిని ఈలోకమునకును గలిగిన సంబంధము తెలుపబడెను. ఈపదమూడవ ఋక్కునందు ఋగ్యజుస్సామములను ఈపురుషుడు సృష్టించెనని చెప్పుటవలన ఈమూడువిధముల సంబంధములైన యాగయజ్ఞములనుగూడ సృష్టించెనని తెలిసికొననగును.

పదునైదవ ఋక్కు "సప్తాస్యాసన్"అనునది యజుర్వేదమునందు మాత్రము ఏడవఋక్కుగ నుండినను ఋగ్వేదమునందుగూడ చివరలో నుంచబడినది. దీని కర్థ మిట్టి యజ్ఞమునందు పశువైన పురుషుని యూపస్తంభమునకు గట్టినపుడు దానిచుట్టు ఏడుపరిధులును మూడేడులు అనగా ఇరువదియొక్క సమిధలుగల ఇధ్మమును పరచిరి అని ఆపురుషుని యజ్ఞసంబంధమును చూపి పదునారవ ఋక్కునందు ముందు చెప్పినప్రకారము నన్నూటతొంబది అంశలు పురుషునివలన బుట్టిన సోమరాట్ వద్దనుండి ప్రకాశమాయెను. అని యజ్ఞమునకు రాజగు సోమదేవునియొక్క ఉత్పత్తియు ఆసోముడు నారాయణునియొక్క అంశస్వరూపుడని చూపినందువలన ఈ అధర్వణవేదములో పఠింప బడిన క్రమప్రకారము పురుషసూక్తమును అర్థముచేసినయెడల వేదమునకు వేదార్థమునకు వేదాంతార్థమునకు సమంజసమైన భావమేర్పడి, ఆధియజ్ఞిక, ఆధ్యాత్మికపరములయిన అర్థములు సకారణములతో సక్రమముగా వెలువడుచున్నది. ఋగ్యజుర్వేదములయందు పఠించినరీతిగ అర్థముచేసినయెడల ఈపురుషసూక్తమునకు కర్మపరమైన అర్థము కుదరక జ్ఞానపరమైన అర్థము కొంతవరకు సమంజసముగ ఏర్పడకపోవుచున్నది. ఇట్లు పరిశీలనచేయగా అధర్వణ వేదమునందు పఠించబడియుండు పురుషసూక్తము మొదటిదనియు ఫలశ్రుతులతో వేదాంతార్థముతో ఋక్‌క్రమములు మార్చబడి ఋగ్యజుర్వేదములలో పఠియింప బడియుండు పురుషసూక్తము అధర్వణఋక్కులాధారముగా గలిగియున్నవని చెప్పుటకు వీలున్నదని తోచుచున్నది.

ప్రణయలేఖ

శ్రీమాన్ దూపాటి కొండమాచార్యులు గారు

గీ. జీవితేశ్వర! శ్రీకృష్ణ! చిత్స్వరూప!
డెందమున నీదుపాదార విందములను
సంస్మృతియొనర్చియిపుడు నీ చరణదాసి
రాధికామనోహారిణి వ్రాయునట్టి
విపులలేఖార్థములనెల్ల వినుమ దయను—

నీవె సర్వస్వమనుచును నెమ్మనమున
నమ్మినట్టి నను న్వీడ న్యాయమగునె!
నిముసమం దర్థమైనను నిన్నుఁగనక
నొంటిగా నుండుటకు నెట్టు లోర్వఁగలను!!

ఇంత దయలేకపోవుట కేమికతము?
ఇంతకఠినతఁ బూనుట కేమికతము?
ఇంత విముఖత జనియింప నేమికతము?
ఇంత కోపంబుగల్గుట కేమికతము?

ఇట్టి విరహాగ్ని నే భరి యింపఁజాల
కష్టతమమైనకాలంబు గడుపఁజాల
నిక్క మిఁక జీవములనైన నిలుపఁజాల
వచ్చి ప్రోవకయున్నగో పాలబాల!

స్త్రీని పురుషుండు వేఁడుట చెల్లెఁగాక
పురుషు నెప్పుడైనతనదు పూఁబోణి యిట్లు
వేఁడుకొను టదియెంతయు వింతగాదె
సాగిరాకుండు టెది నీకు జగతియందు!

లీలమై నీవు నాకడ లేనికతన
కనుల కిప్పుడు జగ మంధ కారమయ్యె!—
బాష్పధారలచేఁ బాద పద్మములను
గడిగివైచియు నానమ స్కారశతము
లర్పణముచేసి మన్నింపు మా! యటంచు
వేఁడ సంసిద్ధనైయుంటి వేగవచ్చి
నాకు సాక్షాత్కరింపుమా! నందతనయ!!

వేణునాదంబు శ్రావ్యమై వీనులకును
విం దొనర్పగ వేసారి బృందలోన
నాఁడు చంద్రాతపమున విన్నాణమెసఁగ
లోఁబఱచుకొంటి నిపు డింతలోనె నాదు
పాట్ల నన్నింటి మఱచితే ప్రాణనాథ!

ఉ. ఏయెడఁ జూచుచున్న జగ
దేకమనోహర! నీదురూపమే
పాయక కానవచ్చెడిని
భావమునం దిది యేమిచిత్రమో!
యేయెడ విన్న వీను లల
రించుచు వేణురవంబె తోఁచె నా
థా! యిటుమాయలేటికి ద
యన్ ననుఁ బ్రోవఁగ రమ్ము వేగమే!

చం. అల యమునానదీతటవి
హార మొనర్చెడివేళ జంద్రికా
పులకిత యామినిన్ బ్రణయ
పూర్వకగీతిక లాలపించి వీ
నుల నలరించియెంతయు న
నుంగికురించిన పుణ్యమూర్తి! ము
ద్దులకును మూఱుముద్దులిడ
తోడనె రాఁగదవే! దయానిధీ!

మ. ఇనుఁ డస్తాద్రికిఁ జేరనుండె నిపుడే
యేతెంచునాథుండు గో

పనికాయంబులతోడ నల్లదిగొ శ్రా
వ్యంబైన వంశీరవం
బనుచు న్నిత్యము వేచియుంటిఁగద నీ
కై సాంధ్యవేళం బ్రియా!
నను నీవిట్టుల దోసిపుచ్చఁజను నా
న్యాయంబుగాఁ దోఁచెనా?

శా. నానాలీలల నేడుఁగూడఁగడు వి
న్నాణంబుగా బృందలో
గానంబుం బొనరించి "యోచెలియ! నా
కష్టంబుపాటించియే
దీ? నాకాన్క?" యటంచు ముద్దుఁగొన ర
మ్మా ! చాలు నాకద్దియే
యానందంబిడు సార్థకంబగుచుఁ గృ
ష్ణా! దీన సంరక్షణా!

మ. "రమణీ! యియ్యది నిశ్చయంబు విను మ
ర్మంబేల? నాజీవితాం
తము ని న్నేమరియుంట కల్ల "యని స్వాం
తం బిచ్చి, నేఁడెట్టి దో
సముఁ గావించితినంచువీడితివి వి
శ్వంబేలు నీవే యిటుల్
క్రమముం దప్పిననీకుఁ జెప్పఁగల వి
ఖ్యాతాత్ము లేరీ! ప్రియా!

సీ. శిరమున న్నాట్యంబు సేయుచు నందమై
యలరారునట్టి బర్హంబుతోడ
ఉరమునందురుకాంతినొప్పుచు భవ్యమై
పరగుచుండెడు కౌస్తుభంబుతోడ
తనువునందుమనోజ్ఞ మనసొప్పిదివ్యమై
రహిమీరుపీతాంబరంబుతోడ
మోవి యందతిమోద మొదఁగూర్పసిద్ధమై
చెలువొందుచిఱునవ్వు మొలకతోడ

గీ. లలితకళలీను మణికుండలములతోడఁ
చిత్రముగమ్రోయుచిఱుత గజ్జియలతోడ
ధన్యత నొసంగు వేణునాదంబుతోడ
ప్రేమరాశివి పాలింప రమ్ము!
రమ్ము! రాధానాథ! యోప్రాణనాథ.

గీ. జలదమా ! వేచియున్న దీచాతకంబు
నీవు కరుణింతువనినమ్మి నెమ్మనమున
జాగుసేయుట నీబోటిసరసునకును
తగదు రమ్మింక నీకు వందన మొనర్తు!
ఇంకనైనను మాట పాటింపవేని
భావపథమున నీమూర్తి పాదుకొలిపి
సారెకును నీదునామంబె సంస్మరించి
రాధికాయోగిని దొఱంగు ప్రాణములను—

—రాధ

శ్రీనాగభూషణ రత్నావళి

"వేంకటశేషేశ్వరా" అవధానినా

అనేకజన్మ సంప్రాప్త దురితౌఘ నివారణమ్ ౧
కాయేన మనసా వాచా భజామి శివదంశివమ్.
కైలాస శిఖరే రమ్యే చరంతం పార్వతీ సఖమ్,
ఆరోహణాయ మోక్షాద్రేః యాచే యాచక కల్పకమ్. ౨
అవాప్తసర్వకామోఽపి ప్రకుర్వంతం మహాతపమ్,
మోహాంధహరణే దక్షం భజామి శివభాస్కరమ్. ౩
క్రోధాగ్నిదగ్ధపుష్పాస్త్ర ముజ్జీవిత దయామృతమ్,
వందే సంసార తప్తోఽహం మోక్షపీయూష సిద్ధయే. ౪
తోషణం బుధలోకానాం సుధానిష్యంది భాషణమ్,
నమామి గాయకానాంచ భూషణం నాగభూషణమ్. ౫
బ్రహ్మాద్యైశ్శిష్యభూతైశ్చ బృంధావన వనోత్తమే
సేవితం స్వప్రకాశంచ భజే భువన శంకరమ్. ౬
సర్వే విదంతి సంగీత మితి మన్య న్న భూ ద్భవాన్,
ఆశ్రితావన సఙ్కల్ప శ్రీహరి ర్నాగభూషణః. ౭
శివకేశవయో ర్భేదం వినేతుం నియతాత్మనా,
బ్రహ్మణా కల్పితం ధ్యాయే శ్రీహరిం నాగభూషణమ్. ౮
అద్వైతార్థావ బోధాయ లీలామానుష రూపిణే,
నమస్తస్మై నమస్తస్మై బ్రహ్మణే నాదరూపిణే. ౯
స్మారంస్మారం విబుధనికరై ర్లభ్యతే జ్ఞానయోగో
ధ్యాయన్ధ్యాయ న్యమఖిల జనైః ప్రాప్యతే మోక్షసిద్ధిః,
క్షుణ్ణక్షుణ్ణ స్త్వమలచరితా యస్య కామాదిషట్కః
త్యక్త్వా భక్త్యా త్రిభువనగురుం, తం భజే రాజయోగిమ్ ౧౦
గాయకైః కవిభి ర్విద్వై ర్నుతాఖండ గుణాకర!
మయార్పితాని రత్నాని స్వీకురుష్వ జగద్గురో! ౧౧

౧౦. జ్యోతిషము-ఖగోళవిజ్ఞానము

చంద్రుఁడు

దర్భా యజ్ఞేశ్వరసోమయాజిగారు, బి. ఏ., యల్. టి.

శా. క్షీరాంభోనిధి నుద్భవంబగుట లక్ష్మీకాంత కైదోడుగా, నారూఢిం గిరిజేశుమౌళిపయి నుద్యల్లీల శోభిల్లి బృం
దారశ్రేణి కెలర్చి దక్షతనయా ద్వాహోన్నతిం బొల్చు లో, కారాధ్యుండగు చంద్రు సర్వభువనాహ్లాదుం బ్రశంసించెదన్.



చిత్రము ౧:—1. సూర్యుఁడు; 2. భూమికక్ష్య; 3. చంద్రుఁడు; 4. భూమి; 5. చంద్రునికక్ష్య.

శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండసృష్టికర్తయగు నాజగత్స్రష్టచే నిర్మింపఁబడిన వింతలలో మనసౌరకుటుంబ మొకటి. ఈ కుటుంబమునకుఁ బ్రధానపురుషుఁడు సూర్యుఁడు. ఇతని నాధారముగాఁ జేసికొని యీకుటుంబములోని యితరగ్రహములు వీనిచుట్టుఁ దిరుగుచున్నవి. ఈకుటుంబమునఁ దొమ్మిదిగ్రహము లున్నవి. వీనిలో గ్రహపతియగు సూర్యుఁడు స్థిరగ్రహము. చంద్రుఁడుదక్క తక్కిన యేడుగ్రహములును, సూర్యుఁ డొక కేంద్రముకడనున్న యండవృత్తాకారపు కక్ష్యలమీఁదఁ గదలుచు సూర్యునిచుట్టు ప్రదక్షిణములుచేయుచున్నవి. భూమియొక కేంద్రము కడనున్న యండాకారపు కక్ష్యమీఁదఁ దిరుగాడుచు చంద్రుఁడు భూమికి ప్రదక్షిణము చేయుచున్నాఁడు. సూర్యునిదగ్గరనుండి క్రమముగా గ్రహములను పరీక్షించినచో బుధుఁడు మొదటివాఁడు. ఈతఁడు సూర్యునిచుట్టు నెనుబదియెనిమిదిదినములలో నొక్కప్రదక్షిణము చేయును. రెండవగ్రహమగు శుక్రుఁడు 225 దినములలో సూర్యునిచుట్టు నొక ప్రదక్షిణము చేయుచున్నాఁడు. భూమి 365 దినములలో సూర్యునిచుట్టు ప్రదక్షిణముచేయుచున్నది. అంగారకుఁడు 687 దినములలోను, బృహస్పతి 12 సంవత్సరములలోను, శని 29 సంవత్సరములలోను, వరుణుఁడు (Euranus) 84 సంవత్సరములలోను, నభస్థూణుఁడు (Neptune) 65 సంవత్సరములలోను సూర్యుని చుట్టి వచ్చుచున్నారు.

ఈసౌరకుటుంబములో నాబాలగోపాలమెఱిగిన గ్రహములు సూర్యుఁడు, భూమి, చంద్రుఁడు నన్నవే. ఈమూఁడు గ్రహముల పరస్పరస్థానములను మనవ్యాసముఖముననున్న పటము ప్రకటించుచున్నది. ఈమూఁడు గ్రహములలో మనమున్నది భూమి, మనకు దగ్గఱగానున్నది చంద్రుఁడు. మనకు రేయుంబవళ్లనుకల్పించి మన కాహారాదుల మెలవఁజేయుటకు వలయునుష్ణమునిచ్చి మనప్రాణములను రక్షించునాతఁడు సూర్యుఁడు. ఈమూఁడు గ్రహములలో చంద్రునిగూర్చి కొంచెము తెలిసికొనుకుతూహలము మనకుఁ గలుగవచ్చును.

పున్నమనాఁటినిండుచందురుఁడు, తన చల్లనికాంతులను వెదచల్లుచు, సృష్టియందలి వస్తుజాలమునకు వింతరామణీయకమును గల్పించి, మనల నానందింపఁజేయుచున్నాఁడు. చంద్రునిగూర్చి మనము చదువుతరి మనపాఠక్రమమును రెండుభాగములుగ విభజింపవలెను. ఇందు చంద్రునియాకారము చంద్రకళలు చంద్రగ్రహణములు, జంద్రుని భౌతికస్థితులు చంద్రునియందు జీవులున్నవా? సముద్రమునకు పాటుపోటులను కల్పించుటకుఁ జంద్రుఁ డెట్లు కారణభూతుఁ డగుచున్నాఁడు? నావికాయాత్రలుసల్పువారికిఁ జంద్రుఁ డెట్లుతోడ్పడుచున్నాఁడనునవి ప్రథమభాగమునకుఁ జెందుచున్నవి. చంద్రుని సంచారమునకు సంబంధించిన గణితసిద్ధాంతములు రెండవభాగమునకుఁ జెందుచున్నవి. మనకుఁ జిరపరిచితుఁడైన యాజక్కవలరేనింగూర్చి పైశీర్షికలకు సంబంధించిన విషయజాలమును నానేర్చినకొలఁది నీ దిగువఁ బొందుపఱచెదను.

భూమి యొక కేంద్రమునందుఁగలయండవృత్తముమీఁదఁ జంద్రుఁడు తిరుగుచున్నాఁడని పైన చెప్పియున్నాను. చంద్రుఁడు భూమిచుట్టు నొకప్రదక్షిణముచేయుటకు 27 దినముల 7 గంటల 43 నిమిషముల 111 సెకనుల కాలమును దీసికొనుచున్నాఁడు. దీనికక్ష్యయొక్క యుత్కేంద్రతనుబట్టియు, తదితర యుపప్లవములనుబట్టియు నీకాలపరిమాణమునందు 3 గంటలవ్యత్యాసముగూడఁ గల్గుచుండును. చంద్రుఁ డొక సంపూర్ణభ్రమణముచేసి తాను బయలుదేరిననక్షత్రమునకే తిరిగి వచ్చును. కాని యీమధ్యకాలములో సూర్యుఁ డానక్షత్రమునుండి ముందునకు సాగిపోవును. సూర్యునిఁగలిసికొనుటకుఁ జంద్రుఁ డింకను ముందునకు సాగిపోవలసియున్నది. కావున చాంద్రమాసము చంద్రునిసంపూర్ణభ్రమణకాలముకంటెఁ గొంచెమెక్కువగానుండవలెను. కావునఁ జాంద్రమాసము- సమానకళలచేఁ బ్రకాశించు రెండుసారూప్యస్థితులందుఁ జంద్రుడు మన కగపడుటకు వలయుకాలావధి 29.53దినముల ప్రమాణముగలది యగుచున్నది.

ప్రొఫెసరునాగలింగము సకలేశ్వరరావుగారు,నవయుగార్జునుడు, శృంగారపురము, దుగ్గిరాల

బొబ్బిలి పోలోటీము


HINDI PRACHARAK VIDYALAYA
हिन्दी प्रचारक विद्यालय

హిందీప్రచారక విద్యాలయము, చెన్నపురి

శ్రీయుత కూచి నరసింహం పంతులుగారు, పిఠాపురము



శ్రీ. కోలంక వెంకట్రాజు, కాకినాడ

సాధారణముగాఁ జంద్రుఁడు ప్రతిమాసారంభమునను నాకసమున పశ్చిమ దిశయందు తెల్లనివెలుతురుగల వక్రరేఖవలె పొడగట్టుచుండును. ఆకసము నిర్మలముగా నున్నపుడు, మనభూమిచేఁ బ్రతిబింబితమగు కొలఁది వెలుఁగుచే స్వల్పప్రకాశమును బొంది, మిగిలిన చంద్రబింబము కూడ మన కగపడుచుండును. ఆరాత్రినుండి యారాత్రి కాతఁడు తూర్పువైపునకు సమీపముగా నుదయించుచు, కాలక్రమమున నభివృద్ధిఁజెందుచు, నాదినముకంటె నాదినము 48 నిమిషములకాల మెక్కువగా నాకసమునఁ బ్రకాశించుచు, నెట్టకేలకుఁ బున్నమనాఁటికి నిండుచంద్రుఁడై నాఁడు సూర్యాస్తమయముతోనే తూర్పుదిక్కున నుదయించుచుండును. పున్నమనాఁటినుండి చతుర్దశిపర్యంతముఁ జంద్రబింబము క్షీణించుచుండును. ఈకృష్ణపక్షదినములలోనే మనము ప్రొద్దునఁ జంద్రుఁ డాకసమునఁ బ్రకాశించుచుండుట చూచుచుందుము. దినములు గడచినకొలఁదిని నాతఁడు క్షీణించి క్షీణించి యెట్టకేలకు వక్రరేఖాకారమును దాల్చుచుండును. చంద్రరేఖ సూర్యుని డాసినకొలఁది క్షీణించి క్షీణించి తుట్టతుదకుఁ దీక్ష్ణమగు సూర్యరశ్మిం బడి మన కగోచరమగుచున్నది. తరువాతఁ జంద్రుఁ డీమార్పులతోనే మన కగుపడుచుండును.

సూర్యునివలెఁ జంద్రునికి స్వయంప్రకాశగుణము లేదు. చంద్రుఁడు తనవెలుతురునకు సూర్యునిమీఁదనే యాధారపడియున్నాఁడు. అనంతమగు ప్రభతో సూర్యుఁడు ప్రసరింపఁజేయు వెలుఁగులోఁ దనమీఁదఁ బడినభాగమును గ్రహించి, దానిలోఁ బ్రతిబింబితమగు వెలుతురుతోఁ జంద్రుఁడు భూమిని బ్రకాశవంతముగా నొనరించుచున్నాఁడు. ఒక్కొకప్పుడు చంద్రుని కాంతిని, వెన్నెలను జూచి, వానిప్రకాశాతిశయమునుబట్టి చంద్రుఁడుగూడ స్వయంప్రకాశ గుణము కలవాఁడేమో యను భ్రాంతి మనకుఁ గలుగుచుండును. చంద్రునికాంతి సూర్యరశ్మియే యని యీదిగువయవలోకనమువలన తెల్లమగును. ఏదేని యొకనాఁటియుదయమున, సూర్యోదయానంతరమున సూర్యరశ్మిలోనున్న చంద్రబింబమును, దానిపరిసరమున నున్న మబ్బులను బరిశీలించి చూడుఁడు. అప్పుడు చంద్రునికాంతిని, యామబ్బులకాంతిని బోల్చిచూచుటకుఁ జాలననుకూలముగా నుండును. ఆమేఘములను గాంతిమంతములుగా నొనర్చు సూర్యరశ్మియే చంద్రబింబమును గూడ వెలిఁగించుచున్నదని మనకు విదితగుగును. ఆమేఘములకాంతియు, నాచంద్రబింబపుఁగాంతియు నొక్కటిగానే యున్నట్లు మనకు గోచరించుచుండును. దీనంజేసి చంద్రునికాంతి సూర్యరశ్మియే యని విదితమగుచున్నది. చంద్రసూర్యుల తేజస్తీక్ష్ణతలను బోల్చిచూచుటకై చేసిన యత్నములవలనఁ జంద్రునికంటె సూర్యుఁడు 5,70,000 రెట్లు ప్రభ గలవాఁడని తేలినది. 5,70, 000 చంద్రబింబము లొక్కసారి యుదయించినచో సూర్యరశ్మివంటి వెలుతురు మనకుఁ గల్గును.

మనసౌరకుటుంబమునందలి గ్రహములన్నిటిలోఁ జంద్రుఁడేమనకుఁ జాలదగ్గఱగానున్న గ్రహము. వాని యన్నిట నిదియే చిన్నది. చంద్రుఁడు భూమిదగ్గఱనుండి 2,40,000 మైళ్లదూరమున మాత్రమే యుండుటచే నది చూపులకుఁ బెద్దదిగాను, కాంతిమంతముగాను నగుపడుచుండును. ఈదూరము భూమియొక్క చుట్టుకొలతలోఁ బదియవవంతునకు సమానము. భూమికిని ఇతరనక్షత్రములకును గల దూరములతోఁ బోల్చిచూచినచో నిది చాల తక్కువ.

భూగోళముయొక్క వ్యాసము 7,918 మైళ్లు. చంద్రబింబముయొక్క వ్యాసము 2160 మైళ్లు. భూమివ్యాసము చంద్రునివ్యాసమునకు దాదాపుగా నాల్గురెట్లున్నది. భూమి నేబదిసమానభాగములుగాఁ జేసి వానిలో నొకదానిని గోళాకారముగాఁ జేసితిమేని యది చంద్రబింబమంత యుండును. వానివాని పరిమాణముల యనుపాతములను బట్టిచూడ భూమికంటెఁ జంద్రునికే పెద్దయుపరిభాగ మున్నది. భూమి ఘనపరిమాణము చంద్రునిఘనపరిమాణములో 50 వ వంతున్నను జంద్రుని యుపరిభాగపు వైశాల్యము, భూమియొక్క యుపరిభాగపు వైశాల్యములో నేబదియవవంతుండుటకుబదులు పదుమూఁడవవంతే యున్నది. ఈ సంఖ్యలు చాలఁ బ్రయోజనకరములై హృదయరంజకములుగా నున్నవి. చంద్రునికి విశాలమైన యుపరిభాగముండుటచేతనే యాతఁడు భూమికంటెఁ ద్వరితముగాఁ జల్లఁ బడిపోయెను. ఇయ్యదియే దాని చల్లదనమునకును, దానియందు జీవకోటులు లేమికిని, దాని యల్పపుటద్భుతజీవితమును బ్రకటించు దానియుపరిభాగాకృతికిని గారణభూత మగుచున్నది. చంద్రుని యుపరిభాగము త్వరితముగఁ జల్లనై, దానిగర్భస్థపదార్థములను దీవ్రమగు ప్రేరణముతో నొక్కి, దాని యుపరిభాగమును లోపలికి గ్రుంగఁద్రోసి, దానియందనేకోపద్రవములను గలుగఁజేసినది. ఈ యుపద్రవములు దాని యుపరిభాగమునఁ గల్పించిన యావింతచిహ్నములే మన హృదయముల నాకర్షించి రంజింపఁజేయుచున్నవి. మనకగపడు చంద్రబింబార్థపుటుపరిభాగము భూమియొక్క యుపరిభాగములో 26వ వంతుండును. భూమియందలి పదార్థముల సాధారణమైన బరువు, చంద్రునియందలి పదార్థముల సాధారణమైనబరువుకంటెఁ జాల ఎక్కువగానున్నది. 80 చంద్రబింబములుకలిసి భూమియంతబరువుండును. భూమియొక్కబరువులో చంద్రుఁడు $\frac{1}{80}$ వంతున్నాఁడు. చంద్రునిసాంద్రత భూమిసాంద్రతలో 0.61 వ వంతు, భూమిగురుత్వాకర్షణశక్తిలోఁ జంద్రుని గురుత్వాకర్షణశక్తి $\frac{1}{6}$ వంతున్నది.

చంద్రుఁ డనేకమార్పులకు లోఁబడుచున్నను వానియం దొక స్థిరమగు గుణము కాన్పించుచున్నది. అన్నిస్థితులందును జంద్రబింబము మనచూపుల కొకేపరిమాణముగలదానివలెఁ బొడగట్టుచున్నది. మనచూపులకగుపడు చంద్రబింబపరిమాణము భూమినుండి దానికున్నదూరమునుబట్టి మారుచుండును. చంద్రబింబము భూమినుండి దూరముగాఁబోయినచోఁ జిన్నదిగాను, భూమికి దగ్గఱగావచ్చినచోఁ బెద్దదిగాను గాన్పింపవలెను. సాధారణముగాఁ జంద్రబింబముయొక్కపరిమాణ మొకేవిధముగానుండుటచే నది భూమినుండి సమానదూరస్థముగానుండియే సంచారము చేయుచున్నట్లు గ్రహించుచున్నాము. భూమికిని జంద్రు

నకును నుండు దూరపరిమాణముల సాధారణపరిమాణము 2,39,000 మైళ్లు. ఇది భూమిని సమీపించినపుడు 2,21,000 మైళ్ల దూరమునను, భూమినుండి దూరముగాపోయినపుడు 2,53,000 మైళ్లదూరమునను నుండును. సాధారణముగా నీరెండుగ్రహములమధ్యనున్న దూరమునందు 13,600 మైళ్లకంటె నెక్కువమార్పు సంభవించుట లేదు.

చంద్రునియందు మార్పులను మనము చూచుచున్నప్పటికిని నది సర్వదా సంచరించుచునే యున్నది. దీనిసంచార మెట్టిదైనను చంద్రుఁడు భూమినుండి రమారమి యొకేదూరమున నుండి యుండవలెను. చంద్రుఁ డాకసమున నొకేతలమునందు సంచారముచేయుచున్న ట్లూహించితిమేని, యాతని కక్ష్య భూమి కేంద్రముగాగల యొకవృత్తమును బోలుచున్నట్లు మనము గ్రహించుచున్నాము. భూమికిని జంద్రునికిని గల పరస్పరాకర్షణశక్తులనుజూడఁ జంద్రుఁడును భూమియు నొక్కటిగా నగుటయో లేక భూమిచుట్టు చంద్రుఁడు తిరుగాడుచుండుటయో సంభవింపవలెను. దైవమాయచే నాచంద్రుఁడు మనఁమీఁద బడకుండ భూమిచుట్టుఁ దిరుగుచు మనకాహ్లాదమునుగల్పించుచున్నాఁడు. భూమికిని జంద్రునికిని గల పరస్పరాకర్షణశక్తి చంద్రునిఁదనకక్ష్యమీఁదఁ దిరుగునట్లొనర్చుటకు వినియోగపడుచున్నది, చంద్రునికక్ష్య 0.055 యుత్కేంద్రతగలయండవృత్తము గావున నయ్యది యించుమించుగా వృత్తాకారముగా నున్నదని భావించుచున్నారు. నక్షత్రములనుజూచి భూమిచుట్టు చంద్రుఁడు తిరుగుచున్నట్లు నిరూపింపవచ్చును. సూర్యునికిని నక్షత్రములకునుఁ గల సాధారణధర్మములగు నుదయాస్తమయములు చంద్రునికిఁగూడఁ గలవు. చంద్రోదయచంద్రాస్తమయములు భూమియొక్క భ్రమణమువలన నేర్పడుచున్నవి. నక్షత్రపథమునఁ జంద్రుని స్థాన మెల్లపుడును మారుచునే యుండును. చంద్రునిస్థానములు మారుచున్నట్లు మనదృష్టి కనుదినమును గోచరించుచునే యుండును. భూమిచుట్టు నొక్కప్రదక్షిణము చేయుటకుఁ జంద్రుఁడు 27.3 దినములుతీసికొనుననిచెప్పియేయున్నాను.



చిత్రము 2:—1. $చ_1$; 2. $చ_2$; 3. $చ_3$; 4. $చ_4$; 5. $చ_5$; 6. $చ_6$; 7. $చ_7$; 8. $చ_8$; 9. భూ; 10. ఈమధ్యదూరము “$చ_1$,$చ_5$”లకుమధ్యదూరమునకు 190 రెట్లున్నది. 11. సూర్యుఁడు.

ఈపటము సూర్య, భూ, చంద్రుల సంబంధస్థితులను బ్రకటించుచున్నది. సూర్యునికెదురుగానున్న చంద్రగోళార్ధ మాతనిచేఁగాంతిమంతముగా నొనర్పఁబడుచున్నది. వెలుఁగుగల యీయర్ధగోళములో మనకెన్నవవంతు కనుపడుచుండునో దానినిఁబట్టి చంద్రుని యర్ధచంద్రుఁడనియుఁ బూర్ణచంద్రుఁడనియు వ్యవహరించుచుందుము.



చిత్రము 3:—1. సూర్యకిరణములు; 2. సూర్యరశ్మివలనఁ బ్రకాశము చెందిన చంద్రబింబాకారములు; 3. అమావాస్య; 4. భూమి; 5. భూమిమీఁదిజనుల కగుపడు చంద్రబింబాకారములు; 6. పున్నమ.

ప్రక్కపటమునందువలెఁ జంద్రుఁ డగుపడుచుండును. వానికళలను లోపలివృత్తముమీఁది చిన్నవృత్తములు ప్రకటించుచున్నవి.

“సూర్యునికిని జంద్రునికిని మధ్య భూమియున్న దిగదా చంద్రునిమీఁద సూర్యరశ్మి యెట్లుపడుచున్నది? భూమి వానినడుమ ప్రవేశించి సూర్యకిరణములనుఁ జంద్రునిమీఁదఁబడకుండునట్లొనర్చుట లేదా” యని కొంద ఱడుగుదురు. ఈవిషయము రెండవపటమువలన బాగుగాఁ దెలియును. చంద్రునికక్ష్య తలమును, భూమికక్ష్యతలమును నొక్కటేయైనచో నిట్టిదుస్థితి సంభవించియే యుండెడిది. చంద్రునికక్ష్యతలము భూమికక్ష్యతలముతో 5° కోణమును జేయుచున్నది! అనఁగాఁ జంద్రకక్ష్యతలము భూకక్ష్యతలముమీఁది కైదుభాగముల పరిమాణమున వాలియుండి దానితో సంపాదితము నందుచున్నది. ఇందుచేఁ జంద్రుని కక్ష్య భూకక్ష్యతలమునకు సగము పైభాగమునను, తక్కినసగము దాని క్రిందిభాగమునను నున్నట్లెలుకపడుచున్నది. మన కాగితపుతలము భూకక్ష్యతలమును బ్రకటించుచుండినచోఁ జంద్రునికక్ష్య మన కాగితముపైన సగమును, కాగితముక్రింద సగమునునుండి దీనిమీఁతికి బ్రాలియుండును. రెండవపటమునందు “కక” రేఖ కక్ష్యతలముల సంపాతరేఖ వతె కక్ష్యాపాతమైనచో “$చ_2చ_5$” కక్ష్యభాగము కాగితపుతలముయొక్క పైభాగమునను తక్కినభాగముకాగిదపు టడుగుభాగమునను నుండును. “చ $చ_5$” మున్నగు పరిస్థితులందు చంద్రుఁడు, సూర్యుని, భూమిని సంధించు రేఖకు బైభాగమునసుండును. కావునసూర్యకిరణములు భూమిమీఁదుగాఁ

బోయి చంద్రునిపైఁబడి కాంతిమంతునిగాఁ జేయుచున్నవి. ఈ పై భాగముననున్నపుడే చంద్రునికాంతిమంతమైనభాగము మనవైపునకుఁ దిరిగియుండును. ఈకక్ష్యభాగమునందుఁ జంద్రుఁ డున్నపుడే మనకు శుక్లపక్షము గలుగుచున్నది. చంద్రుఁడు "చ$_1$" స్థితియందున్నపు డమావాస్యయు "చ$_5$"నం దున్నపుడు పున్నమయు గలుగుచున్నవి.

భూమి సూర్యుల యనిబిద్ధస్థానములు (Relative positions) మారుచుండును; కావున సూర్యుఁడు కక్షాపాతముమీఁదికిఁ బ్రతిభ్రమణమునందును రెండుసారులు వచ్చుట సంభవించుచుండును. ఈ రాక పున్నమనాఁడే సంభవించినచో భూమి సూర్యచంద్రులకు మధ్యగా వచ్చును. అప్పుడు చంద్రుఁడు భూమియొక్క ఛాయలోనికి మునుంగును. సూర్యరశ్మి చంద్రునిమీఁదఁ బడకుండ భూమిచే నడ్డగింపఁబడుచున్నది. ఈస్థితియందుఁ జంద్రుఁడున్నపుడే చంద్రగ్రహణము పట్టినదందురు. చంద్రుఁడొక కొన్నిసమయములందు భూమి ఛాయలోనికొక కొంతవఱకుమాత్రమే పోవుట తటస్థించును; అప్పుడు పక్షగ్రహణము పట్టినదని యందురు.

అమావాస్యనాఁడే సూర్యుఁడుకక్షాపాతముమీఁదికివచ్చెనేని యప్పుడు చంద్రుఁడు సూర్యునికిని భూమికిని మధ్యగా వచ్చియుండును. కాంతిరహితమగు చంద్రబింబము సూర్యరశ్మిని భూమిమీఁదికి రాకుండ నడ్డుపఱచును; అప్పుడు సూర్యగ్రహణము పట్టుచుండును. సాధారణముగా సూర్యబింబములో నొకకొంతభాగము మాత్రమే మఱుఁగుపడుచుండుటఁ జూచుచున్నాము; ఈస్థితియందు సూర్యునికిఁ బక్షగ్రహణము పట్టినదని యందుము. చంద్రుఁడు సూర్యునికి మధ్యగాఁ బోవుటే తటస్థించినచో నప్పుడు సంపూర్ణసూర్యగ్రహణమో లేక మండలాకారపు సూర్యగ్రహణమో పట్టును. చంద్రునిచే సూర్యుఁడు సంపూర్ణముగా మఱుగుపఱుపబడినపుడు అనగా సంపూర్ణసూర్యగ్రహణము పట్టినపుడు సూర్యునందలి వింతవిశేషములం గొన్నిఁటిని జూడఁగలుగుచున్నాము. చంద్రబింబము సూర్యునికి మధ్యగానుండి బింబమును బూర్తిగా మఱుఁగుపఱుప లేకపోయినప్పుడు చంద్రునిచుట్టు కాంతిమంతమగు మండలాకారభాగము (ringlike portion) కాన్పించుచుండును; అప్పుడు మండలాకారపు సూర్యగ్రహణము పట్టినదని యందురు.

చంద్రబింబ మొకప్పుడు సూర్యుని సంపూర్ణముగా మఱుగుపఱుపగల్గుటయు, మఱికొన్ని సమయములందు మఱుగుపఱుప లేకపోవుటయుఁ గల్గుచున్నది. సూర్యచంద్రులు మనచూపునకు సాధారణముగా సమానముగా నున్నట్లు కాన్పించుచుందురు; కాని వారివారి దూరములందుఁ గల్గు చాంచల్యములంజేసి యీ రెండుబింబములయొక్క పరిమాణములు మారుచున్నట్లగుపడుచుండును. కొన్నిసమయములందుఁ జంద్రబింబముసూర్యబింబముకంటెఁ బెద్దదిగాఁ గానుపించుచుండును. ఇట్టిస్థితియందుఁ జంద్రుఁడు సూర్యబింబమునకు మధ్యగావచ్చినచోఁ బూర్ణగ్రహణము పట్టును; కొన్నిసమయములందుఁ జంద్రబింబముకంటె సూర్యబింబమే పెద్దదిగా నగుపడును. అప్పుడు చంద్రుఁడు మధ్యగాఁ బోయినచో మండలాకారపుగ్రహణము పట్టును.

గ్రహణములవర్ణనలకంటె హృదయరంజకమగు విషయము వేఱొండు లేదు. గ్రహణముపట్టినపుడు బింబ మెట్లు ఛాయలోఁ బ్రవేశించుచున్నదో రానురాను ఛాయబింబము నెట్లాక్రమించుచున్నదో యను విషయములు చూడ సొంపుగా నుండును. అది సంపూర్ణగ్రహణమే యైనచో ఛాయ బింబమును జాలవఱ కాక్రమించుకొని యొకకొంచెము చంద్రవంక కాన్పించుచుఁ గ్రమక్రమముగా దానిని గప్పివేయుటఁ జూడఁ జాల నానందముగా నుండును. బింబము సంపూర్ణముగా ఛాయాగ్రస్తమైనపుడే యానందదాయకమై, రమ్యముగానుండు దృశ్యము పొడగట్టుచుండును. చంద్రబింబము భూమికి వెనుక భాగముననే యుండుటచే సూర్యకిరణ మొక్కటియేని చంద్రునిమీఁదఁ బడకపోయినను, సాధారణముగాఁ జంద్రబింబము మాత్రము మన కగుపడుచునేయుండును. ఇప్పుడు స్వచ్ఛమైన తామ్రవర్ణముతో విలసిల్లుచుఁ జంద్రుఁడు తనలోని వివిధచిహ్నములను మనకుఁ బ్రకటించుచుండును.



చిత్రము 4:—1. సూర్యుఁడు; 2. భూమి; 3. రాహుచ్ఛాయ; 4. చంద్రుఁడు; 5. కేతుఛాయ (క్రిందివైపున గూడును).

పూర్ణగ్రహణమునందుఁ జంద్రుఁడు కాంతిమంతుఁడుగాఁ నుండుటకు భూమియొక్క యంచుల నంటిపోయెడి సూర్యకిరణములే కారణభూతములగుచున్నవి. ఇవి భూమినంటిపోవునపుడు భూమిచుట్టునున్న గాలిపొరలచే వక్రీభవింపఁబడి ఛాయలోనికి పంపఁబడుచున్నవి. సూర్యకిరణములు సాంద్రమైన యీ వాయుమండలముగుండఁ బోవునపుడు, తామ్రవర్ణమును బొందుచున్నవి. మనవాయుమండలము సూర్యరశ్మికిఁ దామ్రవర్ణము నొసఁగుచుండుట మనమనుదినమును జూచుచున్నాము; సూర్యోదయ సూర్యాస్తమయ సమయములందు సూర్యుఁ డెఱ్ఱగానుండుటే దీనికిఁ దార్కాణము. మట్టమధ్యాహ్నమునం దట్టి యరుణిమ వానియం దగపడుట లేదు. సూర్యోదయ సూర్యాస్తమయ సమయములందు మనకన్నులమీఁదఁబడు సూర్యకిరణములు మనవాయుమండలముగుండఁ జాలదూరము ప్రసరింపవలసియుండును; అందుచేతనే యది యాకిరణజాలమున కావింత కషాయతఁ గల్పించి చూపర కుల్లాసము గల్పించును. మట్టమధ్యాహ్నమునందుఁ గిరణజాలము, వాయుమండలముగుండ, సూర్యోదయసూర్యాస్తమయ సమయము లప్పుడు ప్రసరించినంతదూరము, ప్రసరింప నవసరము లేమింజేసియే వానియం దట్టిమార్పులు గల్గుట లేదు.

ఈమార్పులు లేమింజేసియే సూర్యబింబము తెల్లనికాంతితోనే ప్రకాశించుచుండును. సూర్యుఁడు దిఙ్మండలగతుఁడైనపుడాతని కిరణములను విశ్లేషించిచూచిన నా దృశ్యప్రతిమ (Spectrum) యందలి నీలియూదాకొనలందు నల్లనిగీఁతలు చాలఁ గన్పట్టుచుండును. వాయుమండలముగుండా సూర్యకిరణములు ప్రసరించునపుడు వాని వెలుతురులో కొంతనిపాతమగును (Absorbed). ఆయాపరిస్థితుల ననుసరించి సూర్యుఁడు వివిధాంతరములుగల యరుణదీధితులతోఁ బ్రకాశించుచుండును. సంపూర్ణచంద్రగ్రహణకాలమునఁ జంద్రునిమీఁదఁ బడు సూర్యకిరణములు సూర్యోదయ సూర్యాస్తమయ వేళలందు మన కగపడు కిరణములకంటె సుమారు రెండురెట్లదూరము-వాయుమండలముగుండఁ బ్రసరింపవలసియుండును. అందుచేతనే చంద్రబింబమున కట్టివింత యరుణిమ గల్గుచున్నదని పెద్దలు చెప్పుచున్నారు.

ఆయాసంవత్సరములందు సంభవించు గ్రహణములను గూర్చి యన్నివిషయములును బంచాంగములం దుండును. చాల శతాబ్దముల నుండి సిద్ధాంతులు చంద్రుని గడుజాగరూకతతోఁ బరీక్షించి చెప్పిన విషయము లగుడు నివియన్నియు విశ్వసనీయములే. మన సిద్ధాంతుల యవలోకనములనుండి చంద్రుని ప్రస్తుత సంచారవిషయమును గూర్చి తెలిసికొనుటయేకాక యిక రాఁబోవుకాలములం దది యేతీరున సంచరించుచుండునోకూడ నెరుకపడు చుండును. చంద్ర గ్రహణములం గూర్చిన గణితాంశములు క్లిష్టముగా నుండును. కావున వాని నిచ్చటఁ బ్రకటింప లేదు; కాని యొక్క-విషయమునుమాత్ర మిచ్చట పొందుపఱచెదను. ఈసంవత్సరమునఁబట్టిన గ్రహణములకును, రాఁబోవు సంవత్సరమునఁబట్టు గ్రహణములకును, గతసంవత్సరమునఁ బట్టిన గ్రహణములకును నెట్టిసంబంధమును నున్నట్లు కాన్పింపదు. కాని చాలగ్రహణములనుగూర్చియు, వాని గుణవిశేషములను గూర్చియు, వానితటస్థక్రమములను గూర్చియు,నవలోకనములను సల్పితిమేనిమనకొక సూత్రము చేకుఱును. మనము పదునెనిమిది లేక పందొమ్మిది సంవత్సరముల కాలావధియందుఁ బట్టినచంద్రగ్రహణములను శ్రద్ధతోఁబరిశీలించితిమేని రాఁబోవుచంద్రగ్రహణముల నన్నిఁటిని గొంచెమించుమించుగా నెప్పుడెప్పుడు పట్టునో చెప్పఁగలము.

సూర్యునికి సంబంధించి, చంద్రునికక్షాపాతములు 346.62 దినములలో నొకసంపూర్ణభ్రమణమును జేయుచున్నవి. 19 చంద్రకక్షాపాతభ్రమణములకు 6585.78 దినములు పట్టును. 223 చాంద్రమాసములకు 6585.32 దినములు గలవు. సూర్యునికి సంబంధించి, చంద్రునికక్షాపాతములు 6585⅓ దినములలో 19 భ్రమణములను జేయుచున్నవి. ఈకాలములోనే చంద్రుఁడుకూడ 223 సంపూర్ణభ్రమణములను చేయుచున్నాఁడు. ఈకాలావధికి మొదట సూర్యచంద్రు లేయే పరస్పరస్థితులందున్నారో యాస్థితులలోనే యీకాలావధిచివరకూడ నుండుట తటస్థించుచున్నది. కావున గ్రహణము లీకాలావధియందుఁ దిరుగఁదిరుగ సంభవించుచుండును.

కావున నొకగ్రహణము పట్టిననాఁటినుండి 65851⅓ దినములకు అనగా 18 సం. 11 దినములకు దానివంటి చంద్రగ్రహణము మఱియొకటి పట్టును. ఈసూత్రమునుబట్టి మనపూర్వులు చంద్రగ్రహణములకాలములను ముందుగనే చెప్పఁగలిగెడివారు. 1924 సంవత్సరము ఆగష్టు 14 వ తేదిని (రక్తాక్షినామసంవత్సర శ్రావణ 15 నాఁడు సూర్యాస్తమయమైనతరువాత (౧౮-౧౦ లకు) సంపూర్ణచంద్రగ్రహణము పట్టినదిగదా, ఇట్టిసంపూర్ణగ్రహణమే 1942 సం. ఆగష్టు 8 వ తేదీ నాఁడుగూడఁ బట్టునని చెప్పఁగలుగుచున్నాము.

మనభూమియందు భూగోళశాస్త్రజ్ఞు లెఱుఁగనిచోటు లొక్క కొన్నియుండిన నుండవచ్చును కాని చంద్రునియందు ఖగోళశాస్త్రజ్ఞు లెఱుఁగనితా వెద్దియు మాత్రము కానరాదు.

పున్నమనాఁడు మనకు స్ఫుటముగఁ గాన్పించు నల్లని భాగముల నట్టె గ్రహింపఁగలము. దూరదర్శక యంత్రములను గనిపెట్టక పూర్వము వీనిని సముద్రములని యనుకొనిరి; కాని వీనిలో నీరు లేనట్లే ధ్రువమగుచున్నది. చంద్రబింబమునం దెత్తైన ప్రదేశములను గూడఁ జూచుచున్నాము; వీనిని గొలిచిచూడఁగా నివి గొప్ప పర్వతపంక్తులని తేటపడుచున్నది. చంద్రునిఁజూచినచో దానిమీఁద నుంగరములవంటి వస్తువు లనేకము కాన్పించుచుండును. వీనిని జంద్రునియందలి యగ్నిపర్వతముఖములని వ్యవహరించుచున్నారు. ఈదిగువ పటము చంద్రునియందలి విశేషములను గ్రహించుటకుఁ దోడ్పడును. సముద్రములని పిలువఁబడెడి భాగములను, “అ,ఆ,ఇ,ఈ,” మున్నగు నచ్చులచేతను; పర్వతపంక్తులను “క,చ,ట,” మున్నగు హల్లులచేతను అగ్నిపర్వతముఖములను “1,2,3,4,” మున్నగు సంకెలచేతను బ్రకటించితిని.



చిత్రము 5

దూరదర్శక యంత్రములందగుపడు చంద్రబింబమునందలి
విశేషములను బోధించు చిత్రదర్పణము

సముద్రములు
అ. క్రిసియమ్
ఆ. ఫికండిటాటిస్
ఇ. ట్రాంక్విల్లిటాటిస్

ఈ. సెరినిటాటిస్
ఉ. ఇంబ్రియమ్
ఊ. నెనస్ ఇరిడమ్
ఋ. మేరీవేపోరియమ్
ౠ. ప్రోకల్లేరమ్
ఌ. హ్యుమోరమ్
ౡ. న్యుబియమ్
ఎ. నెక్టేరియస్

పర్వతములు

క. కాకసస్
చ. ఆల్ప్స
ట. అపినైన్స్
త. కార్పేథియన్స్
ప. కార్డిల్లెరాస్
& డాలంబర్టు
డ. రూర్
జ. డార్వెల్
గ. లీబ్నిట్జ్

అగ్నిపర్వతముఖములు

1. పొజిడోనియస్
2. లిన్నె
3. ఎరిస్టోటిల్
4. ఆల్ప్సలలోని పహాలోయ
5. ఎరిస్టిల్లియస్
6. అటాలికస్
7. ఆర్కిమెడీస్
8. ప్లేటో
9. ఇరాటాస్థనీస్
10. కోపెర్నికస్
11. కెప్లర్
12. అరిస్టార్కస్
13. గ్రిమాల్డీ
14. గాస్సెండీ
15. స్కిస్కార్డ్
16. వార్జెంటిన్
17. క్లేవియస్
18. టికో
19. ఆల్ఫాన్సస్
20. టాల్మీ
21. కేథారినా
22. క్రిల్లస్
23. థియోఫిలస్
24. పెటేవియస్
25. హిగినస్
26. ట్రూయిస్ నెకర్

ప్రతిభూగోళపటమునందును బూర్వార్ధగోళము పశ్చిమార్ధగోళము నను రెండర్ధగోళములపటములను జూచుచున్నాము. కాని చంద్రగోళముయొక్క యొక యర్ధగోళము మాత్రమే మనవైపున కెల్లపుడును తిరిగియుండుట చూచుచున్నాము. ఇందుచేతనే రెండవ గోళార్ధమును మన మెన్నడును జూడ లేకపోవుచున్నాము. చంద్రుడుభూమి చుట్టుదిరుగుట కెంతకాలము దీసికొనుచున్నాడో యంతకాలములోనే యాతడు తన యక్షముమీద నొక సంపూర్ణభ్రమణమును జేయుచున్నాడు. దీనంజేసి చంద్రబింబముయొక్క యొకేభాగ మెల్లపుడును మనవైపునకు దిరిగియుండుట తటస్థించుచున్నది. చంద్రుడు తనయక్షముమీద నొకేసరళవేగపరిమాణముతో భ్రమించుచున్నాడు; కాని చంద్రుడు భూమినిజుట్టివచ్చు వేగపరిమాణ మెల్లపుడును స్థిరముగానుండుట లేదు. ఇందువలననే యొకప్పుడు చంద్రబింబముయొక్క తూర్పుటంచునకు గొంచెము వెనుకనున్న భాగము, మఱియొకప్పుడు పశ్చిమపుటంచునకు గొంచెము వెనుకనున్న భాగమును గాన్పించుచుండును. ఈకారణముచే జంద్రునిగోళమునం దించుమించుగా 6/10 వ వంతు మనకగపడుచున్నది. మిగిలిన 4/10వ వంతును మన మెన్నడును జూచియుండ లేదు.

చంద్రునియందలి పర్వతశిఖరములనీడలు దీర్ఘములై, ప్రస్ఫుటములై భూమిమీది నీడలకంటె తీక్ష్ణములుగాను నుండును. చంద్రుని చుట్టును వాయుమండలము లేకపోవుటయే భేదమునకు గారణము భూమిచుట్టునున్న వాయుమండలముచే గొంత వెలుతురు మిశ్రమగును (Diffuse). కావుననే భూమిమీదిఛాయ లంతనల్లగానుండవు. వాని ప్రాంతసీమలు తీక్ష్ణత లేక యలుకుకొనిపోయినట్లగపడును. ఇట్టి విచ్ఛిన్న హేతువులు చంద్రునియందు లేకుండుటచే జంద్రునందలి ఛాయల తైక్ష్ణ్యము నాధారముగ జేసికొని దాని యందలి పర్వతముల యెత్తుగను గనుగొనుచున్నారు.

చంద్రునియందలి కొన్ని ప్రాముఖ్యదృశ్యములంగూర్చి కొంచెము విస్తరించి ప్రకటించెదను. వీనిలో జాలవిశేషములను సాధారణమగు దూరదర్శకయంత్రముల సాహాయ్యమున గ్రహింపగలము. వీని నన్నిటిని మన మొక్కసారి చూడలేము; కాని యాయాదృశ్యములు చంద్రబింబమునందు గాంతిమంతమైన భాగమునకును జీకటిభాగమునకును మధ్యస్థానమునం దున్నపుడు మనకు జక్కగా గాన్పించును. కావున జంద్రునియందలి చిత్రములను బరీక్షింపగోరువారు బింబముయొక్క ఛాయాఖండమునకును, తేజోఖండమునకును మధ్యగా నవి వచ్చినప్పుడే వానిని జూడవలెను.

1. పొజిడోనియస్.

ఈయగ్నిపర్వతముఖముయొక్క వ్యాసము 60 మైళ్లున్నది. దీని చుట్టు నున్నగోడ మిక్కిలి వెడల్పైనది కాకపోయినను మనకగుపడుటకు వలయునంత వెడల్పున్నది. చంద్రునియందలి యగ్నిపర్వతములన్నిటియందువలెనే దీనిముఖముయొక్క యడుగుభాగ మాపర్వతప్రాంతసీమకంటె పల్లముగానే యుండును. దీనిలోపల ప్రదేశము, చుట్టుపట్లనున్న ప్రదేశముకంటె 2,500 అడుగులు పల్లముగా నున్నది.

2. లిన్నె

ఇది సెరినిటాటస్ సముద్రమునందున్న చిన్నయగ్నిపర్వతముఖము. నూరుసంవత్సరములక్రిందట దీనిముఖము $6\frac{1}{2}$ మైళ్లవ్యాసముగల్గి, ప్రాముఖ్యమైనదిగానున్నట్లు వర్ణింపబడినది. క్రీ. శ. 1866 సంవత్సరముననే ధెన్సునందలి ష్మిట్‌గా రీయగ్నిపర్వతముఖము కాన్పించుట లేదని ప్రకటించిరి. అప్పటినుండియు నది చిన్నపల్లముగామాత్రమగపడుచున్నది; పూర్వమువలె నిది యిప్పుడంత ప్రశంసాపాత్రముగా లేదు. చంద్రునియందు మార్పుల నందుచున్న విశేషవస్తువిదియే. ఈ యగ్నిపర్వతముఖముయొక్క గోడలు లోపలికిబడి దానిపల్లమును కొంతవఱకు పూడ్చివైచియుండవచ్చును; కొందఱీహేతువును శంకించుచున్నారు.

3. ఎరిస్టాటిల్

ఈయగ్నిపర్వతముఖముయొక్క వ్యాసము 50 మైళ్లు. దీని లోపలిభాగము పర్వతమయముగానున్నను దీనియందు కేంద్రశంకువు (Central Cone) లేదు. ఈయగ్నిపర్వతముఖముయొక్క గోడ 10,500 అడుగులకంటె నెక్కువ యెత్తున్నది. దీనిగోడలఛాయ లెల్లపు

డును దీని ముఖముమీఁదఁ బడుచుండును. ఇందుచే దీనిపల్లములలోని విశేషములను బాగుగాఁ జూడలేకపోవుచున్నాము.

4. ఆల్ప్సులలోయ

ఇది యద్భుతమై సరళరేఖవలె నుండులోయ. ఇది 3½ మొదలు 6 మైళ్లవఱకుఁగూడ వెడల్పులుగల భాగములుగలిగి చంద్రునందలి యాల్ప్సులనుండఁ బోవుచున్నది. ఇది యగమను 11,500 అడుగుల లోఁతుగల్గి 80 మైళ్లు పొడవున్నది. దీని గోడలపొడుగున నున్న చిన్నమిట్టలు గోడలు విరిగిపడుటచేఁ గల్గినవే కావచ్చును.

5. ఎరిస్టిల్లియస్

అనుకూలపరిస్థితులం దీమహత్తరమైన యగ్నిపర్వతముఖమును జూచిరి. దీనిమధ్యనుండి పెక్కు లెండిపోయిననదులవాగులు నలుగడలకు వ్యాపించియుండుట చూచిరి. ఇది 34 మైళ్లు వెడల్పును, 10,000 అడుగులు లోతును గలిగియున్నది.

6. అటాలికస్

పైదానికంటెఁ గొంచెము చిన్నదై దానికి సన్నిహితముగా నున్నది. చంద్రునియందలి యగ్నిపర్వతముఖములు జంటజంటలుగా నేర్పడినవనియు, వానిలోఁ జిన్నది సాధారణముగా దక్షిణ దిక్కున నుండుననియు నొకయూహ కలదు. ఈయూహప్రకారము ఎరిస్టిల్లియస్‌ను అటాలికస్‌ను నొక్కపర్యాయమే యేర్పడి యుండనోపు.

7. ఆర్కిమెడీస్

ఈపెద్దమైదానముయొక్క వ్యాసము 50 మైళ్లు. దీని చదునైన లోపలిభాగము తూర్పునుండి పడమటగాఁబోవు పలువిధములైన కాంతులుగల రేఖలచే, నేడుఖండములుగా విభజింపఁబడియున్నది. పూర్వమీయగ్నిపర్వత మగ్నిపదార్థములను వెడలఁగ్రక్కిన జాడలను జూపు కేంద్రపర్వతముగాని, తదితరచిహ్నములు గాని దీనియం దగపడుట లేదు. దీనిగోడ లచ్చటచ్చట సెత్తుగానుండి గోపురములవలెఁగాన్పించుచుండును.

8. ప్లేటో

ఇదియొక గుండ్రని గొప్పమైదానము. ఇది యెంత చిన్నదూరదర్శకయంత్రమునందైనను బాగుగా నగుపడుచుండును. ఇది తూర్పుదిక్కున 3800 అడుగుల యెత్తున్నది; పశ్చిమమున నిది యంత యెత్తు లేదు; కాని యీదిశయందు 7,300 అడుగుల యెత్తుగల పర్వతశృంగ మొకటి కలదు. ఈపర్వతములచేఁ జుట్టఁబడిన యీమైదానము చాల విశాలమైనది. ఇది కొంచె మించుమించుగా వంకరటింకరలుగల వృత్తమును బోలుచున్నది; దీనివైశాల్యము 2,700 చదరపుమైళ్లు. దీనియం దగ్నిపర్వతముఖములున్నవి. ప్లేటోకు పైన ననేకవిడిపర్వతములున్నవి. వీనిలో పికోయనునది యున్నతమైనది. ఇది దాదాపుగా 8,000అడుగుల యెత్తున్నది. ప్లేటోలో ముప్పది యగ్నిపర్వతముఖము లున్నవి. నింకను గొన్ని యగ్నిపర్వతముఖములుకూడ దీనియం దగపడుచున్నవని చెప్పుచున్నారు.

9. ఇరాటాస్థనీస్

ఇదియొక పెద్దయగ్నిపర్వతముఖము. దీనివ్యాసము 37 మైళ్లకంటె కొంచెమెక్కువగా నున్నది. ఇది యపినైన్స్‌పర్వతరాజియొక్క యొకచివరగా నున్నది. ఈచుట్టుపట్ల పర్వతశిఖరము లేర్పడినపుడు బయలుదేరిన యాయద్భుతప్రేరణములతోఁగూడిన పదార్థజాలమును వెడలఁగ్రక్కిన యగ్నిపర్వతముఖ మిదియేయై యుండునోపు.

10. కోపెర్నికస్

చంద్రునియందలి యగ్నిపర్వతముఖములలో గొప్పదియు, నందఱకుఁ దెలిసినదియు నిదియే. దీనికిఁ బడమటగానున్న భాగ మనేకచిన్నచిన్నయగ్నిపర్వతముఖములతో నిండియున్నది. దీనికేంద్రమునందు 2,400 అడుగులయెత్తుగల్గి చాలశిఖరములుగల యొకపర్వతము గలదు. దీనియందలి శిఖరము లగ్నిపర్వతములనుండి వెలువడిన పదార్థజాల మచ్చోటులఁబడి చల్లారుటచేఁ గల్గెనని యూహించుటకుఁ దగిన ప్రమాణనిదర్శనము లున్నవి. పూర్ణచంద్రునిఁజూచినచో దీనిముఖము చుట్టు ప్రకాశించుచున్న కొన్నిరేఖ లగపడుచుండును.

11, కెప్లర్

దీనిముఖము 1,000 అడుగులకంటె కొంచెము తక్కువలోతుగా నున్నది. దీనిచుట్టునున్న గోడ యంతయెత్తైనది కాదు. ఈగోడ కాంతిమంతమైన పదార్థమయముగా నున్నది.

12. అరిస్టార్కస్

చంద్రునియందలి యగ్నిపర్వతముఖములలో నెల్లఁ గాంతిమంతమైన దిదియే. అమావాస్యవెళ్లినమొదటిదినములలోఁ జంద్రబింబపుటసితార్ధమున యగపడునంతకాంతి దీనికిఁ గలదు. దీనిమూలముననే మనవారు చాలమంది చంద్రునియందిప్పటికిని యగ్నిఁగ్రక్కుపర్వతము లున్నవని యూహించుచున్నారు. దీనియాగ్నేయమూలగా హెరోడటస్ అను నగ్నిపర్వతముఖము మఱియొకటి కలదు. దీనికుత్తరమున 2½ మైళ్లువెడల్పుగల్గి, లోతై వంకరటింకరలుగానున్న లోయయొకటి గలదు. చంద్రబింబమునందలి పెద్దపల్లపుప్రదేశములలో నిది యొకటి.

13. గ్రిమాల్డి

ఇదియొక నల్లనిమచ్చ. విశేషపరిస్థితులందిది యంత్రసహాయము లేకయే మన కగపడును. దీనివైశాల్యము 14,000 చదరపుమైళ్లు. ఇయ్యది మనకు చిన్నదానివలెనే కాన్పించుచుండును.

14. గాస్సెండీ

దీనియం దనేకమైన బీటలువారినప్రదేశము లున్నవి. ఇందుచేతనే దీనిఛాయాపటములను దరుచుగాఁ దీయుచుందురు. దీనియుత్తరదిశయందు లోతైన చిన్న యగ్నిపర్వతముఖ మున్నది. గెస్సండీ ప్రకాశించునపుడీ చిన్నయగ్నిపర్వతముఖము దానినీడచే కప్పఁబడుచున్నది.

15. స్కిక్స్‌కార్డు

చంద్రబింబములో నెత్తుగోడలు గల మైదానములలో నిదియొకటి. దీనివెడల్పు 184 మైళ్లు. దీనియం దిరువదిమూఁడగ్నిపర్వతముఖముల నొకరుగుర్తించియున్నారు. దీనిచుట్టునున్న గోడయొకచోట 10,000 అడుగుల యెత్తున్నను, నిది దృక్చక్రమునకు క్రిందుగానే యున్నది.

16. వార్జెంటిన్

ఇది పైద్దానికి దగ్గఱగానున్నది. ఇది గడ్డకట్టిన యగ్నిపర్వతపదార్థపూరితమగు నొక యగ్నిపర్వతముఖము.

17. క్లేవియస్

ఇదిచంద్రుని 600/° యునదక్షిణపుటక్షాంశముకడ నున్నది. దీనివైశాల్యము 16,500 చదురపుమైళ్లకు తక్కువయుండదు. దీని లోపలను, దీనిగోడలయందును, చాలపర్వతశిఖరములును, యగ్నిపర్వతముఖములును నున్నవి. దీనియందు సూర్యోదయమైనపుడు దీనియుపరిభాగపుదృశ్యము దూరదర్శకయంత్రములలో చాలసొంపుగా నున్నట్లగపడును. దీనియందు 24,000 అడుగులయెత్తుగల పర్వతశృంగ మొండుగలదు. దీని చుట్టుపట్ల నసంఖ్యాకములగు నగ్నిపర్వతశిఖరము లున్నవి.

18. టికో

పున్నమనాఁడు చంద్రుని దూరదర్శకయంత్రముతోఁ జూచితిమేని దానియందు మిక్కిలి కాంతిగల యగ్నిపర్వతమొకటి యగపడును. ఇది 17,000 అడుగులులోతుగల్గి 50 మైళ్ల వ్యాసపరిమాణము గల్గియున్నది. దీనిమధ్య 5,000 అడుగులయెత్తుగల పర్వత శృంగమున్నది; కాని దీనినంటుకొని కొన్నిశిఖరములసముదాయ మున్నది. దీనియందుఁ గాంతిమంతమైనరేఖ లగుపడుచుండును. ఇవి కొన్నివందల మైళ్ల పొడవువ్యాపించి యున్నవి. వీనివంటిరేఖలు మన భూమిమీఁద నెచ్చటను గానవచ్చుటలేదు. ఇవి మైదానములందును, నగ్నిపర్వతముఖగహ్వరములందును, నెత్తైన పర్వతములమీఁదనుగూడఁ గాన్పించుచుండును. ఇవి పున్నమప్రాంతముననే బాగుగా నగపడుచుండుటచే నివికూడ వీనిమీఁదఁబడు సూర్యకాంతిమూలముననే ప్రకాశించుచున్నవని యూహించుచున్నారు. రేఖలవలెఁ బ్రకాశించు నీభాగములు గోళాకృతినున్న స్ఫటికముల వరుసలో లేక గోళాకారమున నున్న గుంటలలో నైయుండవలెనని యూహించుచున్నారు.

19. ఆల్ఫాన్‌సస్

చంద్రబింబముయొక్క మధ్యభాగమున నుంగరము లుంగరములుగా నున్నప్రదేశ మున్నది. ఈభాగము మనకెల్లసమయములందును గాన్పించుచునే యుండును. వీనియందాల్ఫాన్‌సస్, టాల్మీ యనునవి మాత్రమే ప్రశంసార్హములుగా నున్నది. ఆల్ఫాన్‌సస్‌యొక్క యుపల భాగమున రెండుకాంతిమంతమైన మచ్చలును, నసంఖ్యాకములగు నల్లిమచ్చలును నున్నవి.

20. టాల్మీ

దీనియందు కొన్నియగ్నిపర్వతముఖము లున్నవి. ఇవికాక యింకను గొన్నిచిన్నపర్వతపంక్తులు దీనికడ్డముగాఁ బోవుచున్నవి.ఇవి సూర్యోదయసూర్యాస్తమయసమయములందు మాత్రమే యగపడును.

21. కెథారినా, 22. క్రిల్లస్, 23. థియోఫిలస్

ఈమూఁడగ్నిపర్వతముఖములును పంచమి షష్ఠి దినములందు బాగుగా నగపడును. ఈమూఁడిటిలో దక్షిణమున నున్నది కెథారినా ఇది 16,000 అడుగులకంటె నెక్కువలోతున్నది. దీనిని క్రిల్లస్‌ను సంధించు వెడల్పైనలోయ యొకటి యున్నది. క్రిల్లస్, థియోఫిలస్‌ల నిట్లుసంధించులోయ యేదియును లేదు. థియోఫిలస్‌గోడ క్రిల్లస్‌యొక్క ప్రాంతప్రాకారముమీఁది కావరించియుండుటచే, థియోఫిలస్ పుట్టునప్పటికే క్రిల్లస్‌యొక్క చుట్టుగోడ యేర్పడినట్లు గోచరించుచున్నది. థియోఫిలస్‌నకు 64 మైళ్లవ్యాసపరిమాణముగల వృత్తాకారపుముఖమున్నది. ఇది 14,000 నుండి 18,000 అడుగులలోతువఱకు నున్నది. ఈయగ్నిపర్యతముఖమధ్యమునఁ గొన్నిపర్వతము లున్నవి. చంద్రునియందలి యగ్నిపర్వతముఖములన్నిటిలో థియోఫిలస్ లోతైనది; కాని యిది తదితరయుపాగ్నిపర్వతములవలన నెట్టిరూపవైకల్యమును బొందలేదు. కెథారినాయొక్క యుపరిభాగమును, గోడలును చాల చిన్నచిన్నయగ్నిపర్వతములతో నిండియున్నవి. ఇవి యొకదానచే మఱియొకటి యాక్రమింపఁబడి రూపవైకల్యమును జెందినట్లగుపడుచున్నవి. శుక్లపక్షముయొక్క మొదటిపాదమునందే సాయంకాలమునందైన నీయగ్నిపర్వతములసమూహము చాలబాగుగా నగపడుచుండును.

24. పెటేవియస్

ఈ యగ్ని పర్వతముఖమునకు రెండుగోడ లున్నవి. ఇది యమావాస్య తరువాతను, పున్నమ తరువాతను నొకటి రెండుదినములు చాలసౌందర్యముగాఁ గాన్పించుచుండును. సూర్యుఁడు దిఙ్మండలము పైన 450 లు వచ్చునప్పటి కిది యదృశ్యమగును. దీనియుపరిభాగము న్యుబ్జాకారముగా నుండి మధ్య నొకకొన్ని గుట్టలతో నిండియున్నది. దీనిమధ్యనొకలోతైనపల్ల మున్నది.

25. హిగినస్

ఇది చంద్రబింబము యొక్క కేంద్రమునకు దాపుననున్న చిన్న యగ్నిపర్వతముఖము. దీనిగుండ నొక పెద్దలోయ పోవుచున్నది.

26. ట్రీయిస్‌నెకర్

ఇది 20 మైళ్ల వ్యాసపరిమాణముగల యగ్నిపర్వతముఖము. దీని యం దొక రెుత్తైన పర్వతమున్నది. దీనియందుఁ జాలాపల్లముల సమూహమున్నది. ఈపల్లములపంచలు కొంచెమెత్తుగా నున్నట్లగపడుచుండును. ఇవి చంద్రుని యుపరిభాగమునందలి బీటలై యుండనోపు.

చంద్రబింబముయొక్క వంచనున్న పర్వతములలో లీబ్నిట్జనునది యున్నతమైనది. దీనియందు 41,900 అడుగులెత్తుగల యొకశిఖరమున్నది.

చంద్రునియం దిట్టివింతలు పుట్టుటకు కారణములేవియో యరయుదము. దీనికి ప్రత్యక్షనిదర్శనములు లేవుకాని యివన్నియు నవలోకనములను జల్పిచేసిన యూహలు. మండలాకారపుముఖములుండుటయు, వాని మధ్యప్రదేశమునఁ బర్వతశిఖరములుండుటయు, జూడఁ జంద్రుని యందలి యీవింతలన్నియు నగ్నిపర్వతముల చురుకుదనమునసే యేర్పడినవని చెప్పుటకుఁ గారణభూతములగుచున్నది. చంద్రుని యందలి యగ్నిపర్వతము లిప్పుడు మంటలను వెడలఁగ్రక్కుట మనము చూచుటలేదు; కాని చంద్రునియం దచ్చటచ్చట నలతిమార్పులుగల్గుచున్నట్లు కొంద ఱప్పుడప్పుడు ప్రకటించుచుందురు. లిన్నెవిషయమును గూర్చి యిదివఱకే ప్రకటించి యున్నాఁడ. హిగినస్‌నకు దగ్గఱగా నొకయగ్నిపర్వతము ప్రజ్వలితమైనదని యనుకొనిరి. ఇవి నిక్కమేయని నిరూపించినను, మిగిలినవానితోఁ బోల్చిచూచిన నివి తృణప్రాయములుగా నగుపడుచున్నవి.

సూర్యుఁడు, భూమి, చంద్రుడు ననునీమూఁడు గ్రహములను బోల్చిచూతము. వీనిలో సూర్యుఁడు చాలపెద్దవాడు. చంద్రుఁడు భూమికంటె మిక్కిలి చిన్నవాఁడు. సూర్యుఁడు చాలవేఁడిగానున్నను గ్రమక్రమముగా సాతనివేఁడివ్యయపడుచునేయున్నది. భూమియందు పర్వతములు, బంకమన్ను, జలరాసులు నున్నను దీనియందుఁగూడ నెక్కుడుష్ణమున్నట్లు స్వల్పనిదర్శనములు మాత్రమే కలవు. అగ్నిపర్వతములు, భూమియొక్క కేంద్రముకడ తీవ్రమైన యుష్ణ మిప్పటికిఁగూడ నున్నదను నమ్మకమును గల్పించుచున్నవి. ఒకేయుష్ణోగ్రతగల రెండు వస్తువులలో, చిన్నది పెద్దదానికంటె శీఘ్రముగాఁ జల్లారును. మన సౌరకుటుంబములోని గ్రహములందలి యుష్ణమునకుఁ గారణమేదియై యుండినను, నివి క్రమక్రమముగా ననేక యుగములనుండి చల్లారుచునేయున్నవి. సూర్యుఁడు పెద్దవాఁడగుటచే నాతఁ డిప్పటికిని చల్లారలేదు. మధ్యస్థప్రమాణముగల భూమియొక్క యుపరిభాగము మాత్రమేచల్లారెనుగాని దీనిగర్భమునఁ జాలవేఁడియున్నది. చంద్రుఁడు చిన్నగ్రహమగుడు దాని గర్భస్థోష్ణముచే నిఁక నెట్టినూతనములైన మార్పులును నుద్భవిల్లనంతచల్లగాఁ జల్లారిపోయినది. దీనినిఁబట్టి చంద్రునియం దగ్నిపర్వతముఖములు, కొన్నియుగములకు పూర్వమే యేర్పడ్డినవని చెప్పవలసి వచ్చుచున్నది. చంద్రునియం దీవింతలు పుట్టిన కాలమునందు భూమికూడఁ జాల వేఁడిగానుండియే యుండవలెను. చంద్రునియందలి యగ్నిపర్వతములు చురుకుగానున్నపుడు భూమి దానిమీఁద జీవరాసులకు వసింప శక్యముగానంత వేఁడిగానే యుండి యుండవలెను.

ఇకఁ జంద్రునియందలి యగ్నిపర్వతముఖము లుద్భవించుటకుఁ గారణములను యోజింతము. అగ్నిపర్వతములు తొలుదొల్తఁ దీవ్రమైన యంతఃప్రేరణముతో రాలను, తదితరపదార్థములను వెడలఁగ్రక్కునపు డవి దానిముఖమునుండి యన్నిదిశలకుఁ బడి దానిచుట్టును గోడలవలె నేర్పడియుండును. కొంతకాల మీయగ్నిపర్వతము జడిమపడియుండి మఱలఁ జురుకుదనము వహించును. ఇప్పటికప్పుడే యాగ్రహము కొంత చల్లఁబడియుండును. గ్రహము చల్లారినకొలఁదిని దాని గర్భస్థప్రేరణములఁ దీవ్రము తగ్గును. దీనంజేసి దానియందలి పదార్థములు దూరమునకుఁ బోఁజాలక యాచుట్టుపట్లగుట్టగాఁజేరి యొకపర్వతముగా నేర్పడును. కొన్నియగ్నిపర్వతముఖములు చదునుగానున్నవి. ఇయ్యది యగ్నిపర్వతములందలి పదార్థజాలము ప్రక్కలకుఁబ్రసరించి ఘనీభవించుటచే నేర్పడియుండవచ్చును. ఇది యిట్లుండ నీయగ్నిపర్వతముఖములచుట్టునున్న గోడలు 50 మైళ్ల వ్యాసపరిమాణము గలవని చెప్పియుంటిని. అగ్నిపర్వతములు తమలోనిపదార్థముల నింతదూరము వెడలఁగ్రక్కఁగలవాయని కొందఱు శంకింపవచ్చును. ఇం దేమియు నద్భుతములేదు. చంద్రుని గురుత్వాకర్షణశక్తి భూమియొక్క గురుత్వాకర్షణశక్తిలో నారవవంతున్నదని యిదివఱకే ప్రకటించియున్నాఁడ. దీనంజేసి భూమిమీఁద 6 వీసెల బరువున్న వస్తువు చంద్రునిమీఁదనొక వీసెబరువుమాత్రమే యుండును. భూమిమీఁద నొకరాతిని 20 గజములు రువ్వుటకుఁ గావలసిన ప్రేరణముతో దానినిఁ జంద్రునిమీఁద 120 గజములదూరము రువ్వఁగలము. చంద్రునియందు ముప్పదితొమ్మిది మైళ్లదూరమున కగ్నిపర్వతపదార్థములను వెడలఁగ్రక్కుటకుఁ గావలసిన ప్రేరణము; భూమిమీఁద వానిని నాఱేడుమైళ్లు దూరమునకు వెడలఁగ్రక్కుటకు వలయు ప్రేరణమునకు సమానముగా నుండవలెను. నవీన శతఘ్నులు సాధారణముగా నాఱేడుమైళ్లదూరమున నున్నవస్తువులను నాశనముచేయుటచూచుచున్నాముకదా! ఇట్టిపాటిశక్తి యగ్నిపర్వతముల కుండుటలో వింత యేమున్నది.

ఇది యిట్లుండ చంద్రునియందలి దృశ్యవిశేషము లొకకొన్ని యితరఖగోళవస్తువులపతనసంఘట్టనమునంజేసి గల్గినవని యనుచున్నారు. ఇంగ్లియమ్‌సముద్ర మిట్టిసంఘట్టనముల కాలవాలమగుడు దాని చుట్టుపట్ల దృశ్యవిశేషము లిట్టివేయని యనుచున్నారు. ఉల్కముల



అహింసావ్రత ప్రచారకులు, కోయిలకుంట్ల



శ్రీ ఎ. అగ్బరల్లీ సాహెబుగారు, కోయిలకుంట్ల



శ్రీ మహమ్మద్ అబ్దుల్ రసూల్ సాహెబ్‌గారు

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



శ్రీయుత జంపాల వెంకటసుబ్బారాయుడు చౌదరి గారు

వంటి వేగముగల పెద్దపదార్థములగతివలనఁ జంద్రునియందలి చాళ్లేర్పడి మనకు రేఖలవలె నగుపడుచున్నవని చెప్పుచున్నారు.

చంద్రదృశ్యములు శిలామయమై గంట్లుగంట్లుగా నుండును. భూమిమీఁద మనము చూచునట్టి పచ్చికబయళ్లుగాని, యడవులుగాని చంద్రునియం దగుపడకుండుటచే వీనిని జూచినపుడెల్ల యెడారులు తలఁపునకు వచ్చుచుండును. కొన్ని విషయములందుఁ జంద్రునికిని భూమికిని జాలపోలిక గలదు. చంద్రునియందుఁగూడ రేయింబవళ్లు గల్గుచున్నవి; కాని యవి మనరేయింబవళ్ల కిరువదితొమ్మిదిరెట్లుపరిమాణము గలవిగా నున్నవి. భూమికిని జంద్రునికినిఁ గూడ నుష్ణమునిచ్చు గ్రహము సూర్యుఁడే. చంద్రాహ్నమెంత యుష్ణముగా నుండునో కాని చంద్రునియందలి రాత్రులు భూమిమీఁద నున్న చల్లనితావులకంటె శీతలముగా నుండును. చంద్రునుండి భూమికివచ్చువేఁడిని కొలిచి కనుఁగొనిరి. చంద్రునుండి వచ్చువేఁడిలో 86 చంద్రబింబమునుండియే వచ్చుచున్నది; మిగిలిన 14° చంద్రబింబముచేఁ బ్రతిబింబితమగుచున్న సూర్యునివేఁడియనినిర్ణయించిరి. స్టీఫెనుగారి యుష్ణప్రసారసిద్ధాంతములవలనఁ జంద్రునినుండి మనకు వచ్చుచున్నంతయుష్ణమును ప్రసరింపఁజేయుటకుఁ జంద్రుఁడు దాదాపుగా నీళ్లు మసలునుష్ణోగ్రత (100° శ. వి.) గలదిగా నుండవలెనని నిర్ణయించిరి. చంద్రునిమీఁదిప్రతిబిందువును సూర్యరశ్మియం దిరువదితొమ్మిదహములకాలమున్నను చంద్రబింబముయొక్క యుష్ణోగ్రత యంతయెక్కువగా నుండదు. సూర్యునుండి చంద్రుఁడు గ్రహించు నుష్ణమును బోకుండఁ జంద్రునియందుఁ గూడబెట్టి యుంచుటకుఁ జంద్రునిచుట్టును వాయుమండలమే లేదు.

ఇప్పటివఱకుఁ జేసిన పెద్దపెద్దదూరదర్శకయంత్రములసహాయమునఁగూడఁ జంద్రునియందు జీవరాసు లున్నవా లేవా యను సంగతిని నిర్ణయించుటకు శక్యముకాకున్నది. కావున నీవిషయమును గూర్చి చర్చించుటలో, జీవనమున కావశ్యకములైన యితరపదార్థములు దానియం దున్నవో లేవో చూచి దానినిబట్టియూహలను జేయవలెను. మనము భూమిమీఁదఁ జూచుచున్న జీవకోటులవంటి వేవియును జంద్రునియందుండుట కవకాశము లేదని ఖగోళశాస్త్రజ్ఞులు ప్రకటించుచున్నారు. జీవమునకు ముఖ్యాధారము నీరు. అన్నివృక్షజాతులజీవనమునకును నీరావశ్యకము; అన్ని చెట్లలోనిపదార్థములందును నీరుండుటే చూచుచున్నాము. జంతువులజీవనమునకుఁగూడ నీరావశ్యకము. నీరు లేనిచో జంతుజీవనమేకాక మనుష్యజీవనముకూడ దుస్తరము. చంద్రునియందు నీరు లేనిచో దానియందు జీవరాసులుండుట దుస్తరమని మనము వచింపవచ్చును. చంద్రునియందు నీరు లేదు. నీరేయున్నచోఁ జంద్రునియందు మబ్బులును, వానికిసంబంధించిన యితరమార్పులును కూడ మన కగపడుచుండవలెను. చంద్రునియందు నీరేయున్నచో దానియందు సూర్యబింబముయొక్క ప్రతిబింబము ప్రకాశించుచు, నొకనక్షత్రమువలెనైన మన కగపడవలెను. చంద్రునియందు జలపూరితములైన సముద్రములుగాని, మహాసముద్రములుగాని, నదులుగాని, చెరువులుగాని యున్నట్లు దూరదర్శకయంత్రములు ప్రకటించుటలేదు. చంద్రదృశ్యములు మేఘములచే మఱుగుపడుట నెన్నఁడును నెవ్వరును జూచియుండలేదు. దీనంజేసియే ఖగోళశాస్త్రజ్ఞులు చంద్రుని జలరహితమై నిస్సారమైన గ్రహమని తలఁచుచున్నారు. కావుననే చంద్రునియందు జీవరాసులుండుట యసంభవమని చెప్పవలసి వచ్చుచున్నది.

జీవమున కత్యావశ్యకమైన వాయువుకూడఁ జంద్రునియందుఁ గానరాదు. భూమిమీఁద 200 లేక 300 మైళ్లయెత్తువఱకుమాత్రమే వాయుమండలము వ్యాపించియున్నది. ఇట్టి వాయుమండలము చంద్రునిచుట్టు నున్నదా లేదా యను విషయమును నిర్ణయించినచోఁ జంద్రునియందు జీవు లున్నవో లేవో చెప్పఁగలుగుదుము. చంద్రునిచుట్టు నత్యల్పముగా వాయుపదార్థము లున్నట్లు నిదర్శనము లున్నవి. [చంద్రునిచుట్టునున్న వాయువుయొక్క సాంద్రత మన వాయువుయొక్క సాంద్రతలో 1/5000 వంతుకంటెఁ దక్కువేయని నిర్ణయించిరి.] ఇది మనవాయుమండలమునం దత్యల్పాంశమగుడు దీనియందు నుచ్ఛ్వాసనిశ్వాసములనుజలుపుట దుస్తరము. ఇందుచేతఁ జంద్రునిచుట్టునున్న వాయుమండలము లేనిదానితోనే జమయైనది.

ఈవిషయమును నిరూపించుట కనేకమార్గము లున్నవి. వీనియం దాచ్ఛాదనమునుబట్టి నిర్ణయించినదే సునిశ్చితమైనది. చంద్రుఁడు సాధారణముగా భూమికిని నేదేని యొకనక్షత్రమునకును మధ్యగా వచ్చుచుండును. తాత్కాలికముగా నానక్షత్రము మఱుగుచెందుట నాచ్ఛాదన (occultation) మందురు. ఇట్టిస్థితి యేతెఱఁగున సంభవించుచున్నదో గుర్తింపవచ్చును. సాధారణముగా నీస్థితులం దాయా నక్షత్రములు హఠాత్తుగా మఱుగుఁజెందుచుండుటే చూచుచున్నాము. చంద్రునిచుట్టు వాయుమండలమే యున్నచో నాయానక్షత్రములు క్రమక్రమముగా మఱుగుబాటుఁజెందవలెనేకాని హఠాత్తుగా మాత్రము మఱుఁగుపడవు.

చంద్రునియందు గాలియు నీరును లేమింజేసియే చంద్రదృశ్యములందలి మిట్టపల్లములంత యుత్కృష్టముగానుండుటకుఁ గారణభూతమగుచున్నది. భూమిమీఁదిపర్వతములు వర్షమువలనను, వాయువులనను, మంచువలనను, నానాట రూపవైకల్యముఁ జెందుచు మార్పుల నందుచున్నవి. కాని చంద్రదృశ్యములట్టివి నాశనముల పాలుగామిం జేసి యెల్లపుడును నొకేవిధముగా నున్నవి. కొన్నిశతాబ్దములక్రిందట నేర్పడిన చంద్రునియందలి యగ్నిపర్వతములు నేఁటికిఁగూడ నిప్పుడే యేర్పడిన వానియంత క్రొత్తగా నున్నవి. చంద్రునియందుఁ గాలియు నీరును లేకపోవుటచే దానియందలి దృశ్యవిశేషము లెన్నిశతాబ్దములకైనను క్రొత్తవిగానే యుండును.

మనభూమిమీఁద వేనవేలు జీవరాసు లున్నవి. వివిధపరిస్థితులందు వీనినన్నిచోటులయందును జూచుచున్నాము. వేఁడిదేశములందును, శీతదేశములందును, భూమిమీఁదను, లోఁతైన సముద్రముల

యడుగునను, కొండగుహలందును, భూవివరములందును గూడ మనము జీవరాసులను జూచుచున్నాము. బాహ్యపరిస్థితు లెట్టివైనను వానికనుగుణమైన జీవకోటుల నాయాతావులందు దేవుఁడు సృజించియే యున్నాఁడుగదా! మానవులును గొన్నివృక్షములును,భూమిమీఁద జీవించుటకే యనువైనవిగా నున్నవి. చంద్రునియందు మనకుఁ దెలిసినట్టి జీవకోటులుండుట యసంభవము; కాని యాపరిస్థితుల కనువైన జీవరాసులం దున్నవేమో మనము నిర్ణయింపఁజాలము. చంద్రునిడాసి యాతనియందు జీవులున్నవో లేవో తెలిసికొనుట దుస్తరము. దూరదర్శకయంత్రము లిద్దానినిఁ బ్రకటింపఁజాలకున్నవి. కావుననే చాలమంది పెద్దలు మన మెఱిఁగిన జీవకోటులవంటివి చంద్రునియందు లేవని గాఢముగాఁ బలుకుచున్నారు.

ప్రపంచకమునందలి యాయాదేశములకు ఘనత వానివానియార్థికస్థితులనుబట్టియే కలుగుచున్నది. ఆయాదేశముల యార్థికస్థితులు వానివానివర్తకములయొక్క స్థితుల నాశ్రయించికొనియే పెంపొందుచుండును. వర్తకమునకు నావికాయాత్ర లావశ్యకము. నౌకాజీవనముచే బ్రతుకువారియుచ్చస్థితియే యాయాదేశముల యార్థికాధిక్యమునకును గారణభూతమగుచున్నది. నావికులకుఁ జంద్రుఁడు రెండువిధములుగా నుపయోగపడుచున్నాఁడు.

దూరప్రయాణములందును, కొన్నికొన్ని విషమస్థితులందును, చంద్రుఁడు నావికుల కమూల్యమైన యుదంతములనుఁ బ్రకటించుచుండును. ఓడనునడుపుటకు నావికుఁడు తనయోడ యేయేతావులందున్నదో యనుసంగతిని యెప్పటికప్పుడు నిర్ణయించుకొనుచుండవలెను. ఇది నిర్ణయింపలేనివాఁడు బాటలులేని సముద్రముమీఁదఁదా నెట్లుపోవలెనో తెలిసికొనఁజాలఁడు.

సూర్యునిఁగూర్చిన యవలోకనములవలన నావికుఁడు తా నే యక్షాంశముమీఁద (Latitude) నున్నాఁడో తెలిసికొనఁగలుగును. దీనంజేసి యప్పుడచ్చోట నెన్నిగంటలైనదో తెలిసికొనును. భూగోళపటముమీఁదఁ దనయోడ యెచ్చటనున్నదో తెలిసికొనుటకు నావికుఁడప్పుఁడు గ్రీనిచ్‌లో నెన్నిగంటలైనదో తెలిసికొనవలెను. సాధారణముగా నోడలలో గ్రీనిచ్‌కాలపరిమాణమును దెలుపు గడియారములు రెండో మూఁడో యుండును. వీనిని ఓడ బయలుదేరునపుడు గ్రీనిచ్‌కాలమును సునిశ్చితముగాఁ బ్రకటించునట్లు సరిచేయుదురు. ప్రమాదము లేమైన గలిగి, గడియారములు సరిగా పనిచేయవేమోయనుభయమువలననే వారు రెండుమూఁడింటిని యోడలం దుంచుకొందురు. గ్రీనిచ్‌కాలపరిమాణమున నొక్కనిమిషము వ్యత్యాసముకలిగినచో నానావికునియోడ ఋజుమార్గమునుండి 15 మైళ్లు బాహిరముగాఁ బోవును.

సముద్రయానమును జేయుతరి నోడయందలి గడియారములను సరిచూచికొనువిధ మొకటి యావశ్యకము. ప్రతినావికునికిని ఇచ్చవచ్చినపుడెల్ల గ్రీనిచ్‌కాలమును కొంచెమేని వ్యత్యాసములేకుండఁ దెలిసికొనుట కొకసునిశ్చితమైన విధమేదియేని యున్నచో వారికెంతో ప్రయోజనకారిగా నుండును. ప్రపంచకమునం దందఱికిని గనుపడెడి గ్రీనిచ్‌గడియారమొకటి యున్న నెంతో బాగుగా నుండెడిది. అట్టి గడియారమును దేవుఁడు నిర్మించియే యున్నాఁడు. అన్నిగడియారములవలెనే దీనిముఖమునందుఁగూడ నొకకొన్నిగుర్తులున్నవి. ఈగడియారముయొక్క ముఖమున నొకముల్లు తిరుగుచున్నది. ఈగడియారముయొక్క ముఖముఖగోళముయొక్క ముఖమే; నక్షత్రములే దీనియందలి గుర్తులు. దీనిముఖముమీఁదఁ దిరుగు ముల్లు మనచంద్రబింబమే. నావికుఁడు తనగడియారమును బరిశోధించికొనఁగోరినపుడు చంద్రునికిని వానికి దగ్గఱగానున్న నక్షత్రమునకును గలదూరమును గొలుచును. చంద్రుఁడు హస్తనక్షత్రమునుండి 8° దూరముననున్నాఁడనుము. ఆదినమునచంద్రుఁడు హస్తనక్షత్రమునుండి 8° దూరమున నుండునప్పటికి గ్రీనిచ్‌కాల మెంతయగునో యనునది నౌకాపంచాంగమునుండి తెలిసికొందురు. దీనినిబట్టియే యాయాయోడలలోని నావికులు తమతమ గడియారములను సరిచేసికొనుచుందురు.

చంద్రుఁడు సముద్రమునందుఁ బాటుపోటులనుగల్పించి నావికులకుఁ దోడ్పడుచున్నాఁడు. కావునఁబాటుపోటులనుగూర్చికూడఁ గొంచెము తెలిసికొందము. సూర్యచంద్రులగురుత్వాకర్షణశక్తుల వలన భూమిమీఁదిజలపదార్థవాయుపదార్థములలో నియతకాలావధులందుఁ గల్గుసంక్షోభములను బాటుపోట్లని వ్యవహరించుచున్నారు. సూర్యచంద్రుల వివిధాకర్షణశక్తులతీక్ష్ణమువలన వానికి దగ్గఱగాను, దూరముగాను నున్న భూమియొక్క యిరుపార్శ్వములును కొంత యొత్తిడి (stress) కి వశమగుచున్నవి. ఈయొత్తిడి శక్తిని, దానియందుఁ గల్గువివిధమార్పును, గణితశాస్త్రవిధుల నవలంబించి నిర్ణయించిరి. వాయువునందలి సంక్షోభములను (పాటుపోటులను) భారమితియంత్రములందుఁగల్గు నలఁతిమార్పులు ప్రకటించుచున్నవి. సముద్రజలంబులందుగల్గు సంక్షోభములు చాల మహత్తరములైనవి. చంద్రుని ప్రబలప్రభూతి ప్రతి 24 గంటల 51 నిమిషములకును నొక్కొక్కసారి వ్యక్తమగుచుండును.

సముద్రముయొక్క క్షోభములకుఁ గారణభూతులు సూర్యచంద్రులే. గురుత్వాకర్షణశక్తి యాయాపదార్థములయొక్క బరువుతో సరళముగాను వానిదూరములతో విలోమముగాను మారుచుండును. చంద్రునియొక్క గురుత్వాకర్షణశక్తిని సులువుగాఁ దెలిసికొనవచ్చును. చంద్రుఁడు భూమిలో వంతు $\frac{1}{80}$ బరువున్నాఁడు; భూమినుండియాతఁడు భూమిత్రిజ్యకు 60 రెట్లుదూరమున నున్నాఁడు. భూమియొక్క కేంద్రము "క" కడ నుండు చంద్రునియాకర్షణము $=\frac{\gamma}{85\times 60^2}$ *; చంద్రునికి క్రిందుగా నున్న "అ" బిందువుకడ $\frac{\gamma}{80\times 59^2}$; "అ"కు నెదు

---

* భూమియొక్క గురుత్వాకర్షణ శక్తి 'γ'.

రుగా చంద్రునికి అవతలవైపుననున్న "ఆ" బిందువుకడ $\frac{\text{గ}}{80-612}$నగును. "అ,క"ల కడ చంద్రుని యాకర్షణములకుఁగల వ్యత్యాసము $\frac{\text{గ}}{8424000}$; "కఆ"ల కడ చంద్రుని యాకర్షణములకుఁ గల వ్యత్యాసము $\frac{\text{గ}}{8835000}$నగుచున్నది. చంద్రుఁడు నెత్తిమీఁదనున్నను, నడుగుననున్నను 4000 టన్నుల బరువుగల పదార్థమునందు 1 పౌనుబరువును తగ్గఁజేయునంతటి ప్రేరణములో పైకెత్తునట్టిగుణమును గల్పించుచున్నాఁడు. దీనం జేసియే భూమిమీఁద నీరీపటమునందు ప్రకటించినట్లుబుకుచున్నది. "అ, క, ఆ" బిందువుల కెట్టిసంబంధమును లేదనుకొనినచో "ఆ" బిందువుకడనున్న యుత్క్షిప్త (Lifting force) ప్రేరణమును గూర్చి మనము బాగుగా గ్రహింపఁగలుగుదుము. ఇట్టి సంబంధము లేనిచో నివి వివిధ వేగపరిమాణములతో భూమిమీఁదికిఁ బడుచు నొకదానినుండి యొకటి దూరస్థమగుచుండును. ఇవి నిక్కముగా నొకదానితో నొకటి సంధింపఁబడి యుండుటచే వీనిని వేరుచేయుట కంతఃప్రేరణములు యత్నముఁ జేయుచుండును. దూరమునుండి యాకర్షించుపదార్థముయొక్క బృహదుత్క్షిప్తప్రేరణము, వానిమధ్యనుండుదూరపుఘనమునకు (Cube of the distance) విలోమముగా మారుచుండును. చంద్రునికిని భూమియొక్క కేంద్రమునకును మధ్యనున్న దూరమును 'ద' యనియు, చంద్రునిబరువును 'చ' యనియు, భూమియొక్క త్రిజ్య 'త' యనియు ననుకొనినచో; "అ" కడనాకర్షణము=$\frac{\text{చ}}{(\text{ద}-\text{త})^2}$ను, "క"కడ నాకర్షణము=$\frac{\text{చ}}{\text{ద}^2}$ నః నగును. "అ"కడనుత్క్షిప్త ప్రేరణము=$\frac{\text{చ}}{\frac{1}{(\text{ద}-\text{త})^2}-\frac{1}{\text{ద}^2}}$



చిత్రము 6

'ద' తోఁ బోల్చిచూడ 'త' చాల చిన్నది కావున

$$\frac{\text{చ}}{2\text{ద}.\text{త}.\ \frac{\text{త}^2}{\text{ద}^4-2\text{ద}^3\text{త}+\text{ద}^2\text{త}^2}}=\frac{\text{చ}\cdot 2\text{త}}{\text{ద}^3}$$ అగును.

సూర్యుని యాకర్షణమంత యల్పముగా నుండుటకుఁ గారణ మిదియే. వీని దూరముల (28,500త) వర్గములకు విలోమముగా మారుచుండు నాకర్షణము చంద్రుని యాకర్షణమునకు 200 రెట్లున్నను వీని దూరములఘనమునకు విలోమముగానున్న పోటులను లేవనెత్తు నుత్క్షిప్తప్రేరణము చంద్రునియుత్క్షిప్తప్రేరణములో 2/5 నంతు మాత్రమే యగుచున్నది. భూమిచుట్టు నొక్కెలోతుగలసముద్రమునుండి, ఘర్షణము (Friction) లేనిచో నాజలరాశియందు సూర్యచంద్రులిరువురి కూటాకర్షణమువలనఁ గలుగు మార్పుల నీదిగువపటము ప్రకటించుచున్నది.

సముద్రములపాటు పోటు

పున్నమనాఁడును నమావాస్యనాఁడును సూర్యచంద్రు లిరువురు నొకరేఖమీఁదనుండి భూమి నాకర్షించుచున్నారు. ఇప్పు డుచ్ఛ్వానపుపోటులు గలుగుచుండును. సప్తమి ప్రాంతమున సూర్యచంద్రులయాకర్షణములు లంబమానముగా నుండును. చంద్రునికిఁ గ్రిందుగానున్న భాగములందుఁ బెద్దపోటులును, సూర్యునికిఁ గ్రిందుగానున్న భాగములందుఁ జిన్నపోటులును గలుగుచుండును. వీనిని నిమ్నపుపోటులని వ్యవహరించుచున్నారు. అమావాస్యపున్నమలందుఁ దక్కినదినములందు సాధారణముకంటె నెత్తైన పోటులును, లోతైన పాటులును సంభవించుచుండును.

సప్తమీప్రాంతపు నసాధారణముకంటెఁ దక్కువయెత్తుపోటులును, సాధారణముకంటె తక్కువలోతుపాటులును నగు నిమ్నపుపోటులు గల్గుచున్నవి, ఇప్పుడు చంద్రుఁడే ప్రధానమైన పోటుల నుత్పన్నము చేయుచుండును; సూర్యుఁడు వీనికి ప్రతికూలముగా చిన్నపోటులను కల్పించుచున్నాడు. చంద్రుఁడు నేదిష్ఠస్థానమున (Perigee) నున్నపు డుచ్ఛ్వానపుపోటు లెత్తుగా నుండును. భూమి సూర్యునికి దగ్గఱగా నున్నపుడనగా జనవరి 1-వ తేదీ ప్రాంతమున నిది సంభవించినచో మిక్కిలి యెత్తయినపోటులు గల్గును. ఈరెండు స్థితులందును గూడ పాటులు సన్నగిల్లుచున్నవి. ఉచ్ఛ్వానపుపోటులయు, నిమ్నపుపోటులయు నెత్తులనిష్పత్తి దాదాపుగా 7:4 అగుచున్నది.



చిత్రము 7:—(సముద్రముల పాటుపోటులు.) 1. పూర్ణిమ; 2. భూమి; 3. పోటు; 4. పాటు; 5. సూర్యుఁడు; 6. ఉచ్ఛ్వానపుపోటులు; 7. నిమ్నపుపోటులు; 8. బహుళసప్తమి; 9. శుద్ధసప్తమి; 10. పోటు; 11. పాటు; 12. భూమి.

భూమి దానిని జుట్టియున్న నీటితోఁగూడ భ్రమించుచుండుటచే, దానిమీఁది ప్రతిస్థలమును బహిరాకర్షణలకు వశమగుచున్నది. దీనం జేసి యాయాస్థలములందలి నీరు మిక్కిలి పైకి లేవనెత్తఁబడుటయు, నటుతరువాత క్రమక్రమముగా తగ్గి తగ్గి నీరు మిక్కిలి లోతునకుఁ బోవుటయుఁ దటస్థించుచున్నది. ఇందు మొదటిది పోటనియు రెండవది పాటనియు వ్యవహరించుచున్నారు. పోటుపాటు లొకదానితరువాత మఱియొకటి ప్రతి యిరువదినాలుగు గంటలకాలావధియందు

రెండుపర్యాయములు సంభవించుచుండవలెను. భూమియొక్క భ్రమణముఁ జేయునప్పటికిఁ జంద్రుఁడు తనకక్ష్యమీఁదఁబండ్రెండు భాగలు (12°) ముందునకుఁ బోవుచున్నాఁడు. మన మొకపోటును చూచినస్థలము తిరుగఁ జంద్రునిక్రిందికి రావలెనన్న భూమి యొకసంపూర్ణ భ్రమణమును జేసి యింకా 12° ముందునకు భ్రమింపవలెను. ఏ దేని యొకస్థలము చంద్రునికిఁ గ్రిందుగా వచ్చుటకు 24 గం. 51 ని. కాలావధి పట్టుచుండును.

ఉచ్ఛ్వానపుపోటునకు సమీపమునఁ బోటులు త్వరితముగాఁ గల్గుచుండును. ఇవి సాధారణముగా 23 గం. 38ని. కాలావధియందు సంభవించుటనే చూచుచున్నాము. నిమ్నపుపోటులకు సమీపమునఁ బోటు లాలస్యముగా సంభవించుచుండును; ఇవి సాధారణముగా 25 గం. 6ని. కాలావధియందుఁ గల్గుచుండును. సూర్యచంద్రులవలనఁగలుగు పోటులయాకుంచనమునంజేసియే యవి ముందుగా సంభవించుటో లేక వెనుకఁ బడుటో సంభవించుచుండును. అమావాస్యపూర్ణిమలం దీ రెండుపోటులును లీనమై వీనియగ్రములు చంద్రునికిఁ * గ్రిందుగనే యుండును. పదసంస్థానమునందు (Quadrature) చంద్రునిపోటుల యగ్రములు చంద్రునిపాటులనిమ్నతలతోను, చంద్రునిపాటుల నిమ్నతలు సూర్యునిపోటులయగ్రములతోను లీనమై వీని రెండిటిపరిమాణ వ్యత్యాసములకు సమానమగు పరిమాణములుగల పాటుపోటుల సంభవింపఁజేయుచుండును. ఇతరస్థానములందు సూర్యచంద్రులపోటుల యగ్రములయోగమునంజేసి నానికి స్థానభ్రంశము (Displacement) కలుగుచుండును. చంద్రుని యాకర్షణశక్తికిఁ బడమరగా సూర్యునియాకర్షణశక్తి వర్తించుచుండినచో 45° స్థలములందుఁ దదియలందు మిక్కిలి యెత్తైన పోట్లు 30 నిమిషములకు ముందుగానే సంభవించుచుండును. గడచిన రెండుదినములలోను గ్రమక్రమముగా నియతకాలమునకు ముందుగానే పాటుపోటులు సంభవించుచు నెట్టకేలకుఁ దదియనాడు 30 నిమిషములు ముందుగానే కలుగుచుండును. సూర్యుని వలనఁగల్గు పోటుయొక్కయగ్రము చంద్రునివలనఁ గలుగుపోటుయొక్క యగ్రమునకుఁ దూర్పుదిక్కుగా నొకపాదము (Quadrant) దూరస్థముగా నున్నపుడు వీనిసూటమునఁ గల్గుపోటుయొక్క యగ్ర మింకాఁ దూర్పుగా నేర్పడును. దీనంజేసియే యిట్టి స్థితులందుఁ బోటు లాలస్యముగా సంభవించుచు వెనుకఁబడుచుండును.

నెలకు రెండుసారులు చంద్రుఁడు నాడీమండలరేఖ యొక్క (Celestial equator) మిక్కిలి యుత్తరపుబిందువునందుండును (28.0 ఉ.) కావున పోటుయొక్క యగ్ర ముత్తరార్ధగోళమునందును దాని కడుగున దక్షిణార్ధగోళమునం దెట్టయెదురుగా నున్న బిందువుకడను నేర్పడుచున్నవి. పోటులయగ్రములను సంధించు భూమియొక్క వ్యాసమున కేటవాలుగా వానియే భూమి భ్రమించుచున్నదిగావున చంద్రునికి నట్టయడుగున నున్నస్థానములుకూడ చుట్టుతిరుగుచుమారుచుండును. దీనంజేసి యచ్చోటి కెట్టయెదురుగా నున్నపోటుయొక్క యగ్రము కొంచె మొకప్రక్కగనే యేర్పడును. రెండవయుచ్ఛ్వానపుపోటు మొదటిదానికంటెఁ దక్కువగా నుండును. ఇయ్యది యనుదిసాసమత యనఁబడుచున్నది.

జార్జిడార్వి ననునాతఁడు పాటుపోటులనుగూర్చి చాల విపులముగాఁ జర్చించి యనేకహృదయరంజకములగు ఫలితములను బ్రకటించియున్నాఁడు. ముప్పదియాఁడేండ్లు ప్రక్కరణపూర్వకములగు నవలోకములనుజరిపి లార్డు కెల్విన్‌గారు భూగోళమును మొత్తముగాఁ జూడ నుక్కుకంటెఁ గఠినముగానున్నదేకాని గాజంతకఠినమైనదిగా (Rigid) లేదని నిర్ణయించెను. పాటుపోటులవలనఁగల్గు ఘర్షణము వలన భూమియొక్క భ్రమణశక్తిలోఁ గొంతనష్టమగుటచే, దానిభ్రమణవేగము జడిమఁబడి దినప్రమాణము హెచ్చుచున్నది. దీనికిఁ బ్రతిహితములగు నితరప్రేరణము లుండుటచే నీమార్పులు సంభవించుచున్నట్లెవరును గనుగొనియుండలేదు. దీన సంభవించు మార్పత్యల్పము. సంవత్సరమునకు దాదాపుగా నొకసెకనులో పదిలక్షవవంతుకంటె తక్కువమార్పు గల్గుచున్నట్టు లూహించుచున్నారు. గురుత్వాకర్షణజన్యమగు నీవేగ పరిమాణమునందుఁ గల్గునష్టము చంద్రునిప్రదక్షిణవేగమును వృద్ధిఁజేసి, దానిని భూమినుండి దూరస్థముగాఁ బోవఁజేసి, నవమాసములను దీర్ఘములుగా నొనరించును. ఉపగ్రహములు మాతృగ్రహము నుండి విడిపోయినతరువాత దూరదూరముగాఁ బోవుట కిదియే కారణమని ప్రకటించిరి. ఇదియే డార్వినుగారి పాటుపోటులఁగూర్చిన తత్త్వములసారాంశము.

భూమియు నీరును గూడ మనగోళమునం దుండుటయు, సముద్రములలోతు లాయాస్థలములందు వేలువేలుగా నుండుటయు, నన్నవి గణితసిద్ధాంతములను దాఱుమాఱుగ నొనర్చుచున్నవి. చంద్రుఁడు నడినెత్తిమీఁదికి రాకపూర్వమునను, వచ్చినతరువాతనుగూడ నెత్తైన పోటులు సంభవించుటఁ జూచుచున్నాము. ఆయా యోడరేవులందుఁ గల్గు పోటుపాటులమధ్య కాలావధులను నాకాశయనిగమన మందురు.

సముద్రమధ్యమునఁగల్గు పోటులయెత్తులను సూక్ష్మముగా నెవరును నిర్ణయింపలేదు గాని వీనిసాధారణపు టెత్తు 2 లేక 3 అడుగులుండును. లోతుతక్కువసముద్రములు పోటులవేగములను తగ్గించి, వానియెత్తులను పెంపొందఁజేయును. ఇవి వెడల్పులేని నదీముఖములను, వాగులను జొచ్చి మఱింతయెత్తుబుకుచున్నవి. ఫండీయఖాతమునందు దాదాపుగా 100 అడుగుల యెత్తుగలపోటు సంభవించినట్లును, బ్రిష్టలునొద్ద 50 అడుగుల యెత్తుగలపోటు గల్గినట్లును నిదర్శనములగుపడుచున్నవి. కాని ఐర్లాండుతూర్పుతీరమున నెప్పుడును 2 అడుగులయెత్తుగల పోటులు సంభవించుటే చూచుచున్నారు.

నిక్కముగా పాటుపోట్లెట్టి ప్రవాహములను గల్పించునంశములను కల్పింపకున్నను మిట్టసముద్రములును సముద్రములోనికి చొచ్చుకొనిపోవు భూప్రదేశములునుపోటులను బ్రతిబింబించుచు వానికిఁ బ్రతిహతములుగానుండి పాటుపోటువాహినులను జనింపఁజేయుచున్నవి

ఇట్టి వాహినులు ద్విగుణితములగు పాటుపోటులను గల్పించుచున్నవి. ఇట్టి వాహినులు నదులం బ్రవేశించి నదీముఖములందలి యిసుకదిమ్మలు మున్నగు వానిని మఱియొకచోటునకుఁ గొనిపోవును.

పాటుపోటులు సముద్రపుటొడ్లను బాగుచేయుటకు నదీముఖము నందలి యిసుకదిబ్బలను సముద్రములోనికిఁ గొనిపోవుటకును నదీముఖలందుఁ జిన్నచిన్న దీవులు పెరుగకుండున ట్లొర్చుటకును, నదులందు నుత్తున సముద్రప్రదేశములను గల్పించుటకును నుపయోగపడుచున్నవి. పాటుపోటులకు మధ్యకాలమున సముద్రపుటొడ్లనేకములైన వింతజీవుల కునికిపట్లై వానికి నెలవులుగా నేర్పడుచున్నవి. గాలి యపేక్షగాని యావిరి యపేక్షగాని యక్కరలేకయే పోటు లోడలను సముద్రపుటొడ్లకు దగ్గఱగా గొనివచ్చి నావికుల కమూల్యమైన సదుపాయముల నొనర్చుచున్నవి.

గణితశాస్త్రసిద్ధాంతముల ప్రకారము జలరాసులన్నిట పాటుపోటు లుప్పతిల్లుచుండవలెను. కానికొన్నిచోట్ల నివి గుర్తింప నలవి కానంతయల్పముగా నుండుటఁగూడ చూచుచున్నాము. మిచిగాన్. సరోవరమునందు 2 అంగుళములెత్తు పోటుమాత్రమే సంభవించుచుండును. మధ్యధరాసముద్రము బాల్టిక్ సముద్రమువంటి చుట్టుగట్టులుగల సముద్రములందు 1 లేక 2 అడుగులయెత్తుగల పోటులు గలుగుచుండుటను మాత్రమే చూచుచున్నాము.

చంద్రునిగూర్చిన వివిధవిషయవిశేషములను పొందుపఱిచియుఁక నాతనిచలనమునుగూర్చి నవియు, నాతనిగ్రహణములకు సంబంధించినవియు,నాతఁడు సముద్రములందుఁ బాటుపోటులను కల్పించుప్రేరణములకు సంబంధించినవియు నగుగణితభాగములను బ్రకటింపవలసిన బాధ్యత నాదైయున్నది. ఈగణితవిశేషములు మిక్కిలి క్లిష్టములై సులువుగా గ్రహింపశక్యమైనవిగా నుండమింజేసి వాని నిచ్చట పొందుపఱుప లేదు. ఆయాగణితభాగములను గోళీయఖగోళగ్రంథములందును, జలగతవిద్యాగ్రంథము లందును బాగుగఁ జర్చించి ప్రకటించియున్నారు. వానిజ్ఞానము నపేక్షించు వారాగ్రంథముల నుండి గ్రహింపవలెను. అట్టిగ్రంథము లాంధ్రమున లేవు. అవి ఆంధ్రమున వెలువడు భాగ్యమెప్పటికబ్బునో నిర్ణయింపఁజాలము. కొందఱు తలఁచునట్లు ఆంధ్రమున గణితగ్రంథములను రచియించుట దుస్తరముకాదు. భోజనపదార్థముల పేరులను సహిత మాంగ్లభాషాపదములతోనే వ్యవహరించు మన యీ నవనాగరికుల మనంబుల కిది యసాధ్యమనితోఁచినఁ దోఁచవచ్చును కాని యాంధ్రమున గణితగ్రంథములను వ్రాయుటమాత్రము సులభసాధ్యమనియే నాతలంపు. మన యాంధ్రసరస్వతి యాయమూల్య గణితాభరణభూషితయై యాంధ్రదేశమున స్వల్పకాలములోనే చిందులాడుచుండుటఁజూచు భాగ్యము గల్పింపఁజేయుట కా జగదేకశరణ్యుండగు నారాయణమూర్తిని బ్రార్థించుచు నింతటితో విరమించుచున్నాఁడ.

పుణ్యాలగ్నము

(కవికుమారులు)

వచ్చినది పుణ్యాలగ్నము వార్ధితీర
మున నిరీక్షించుచున్నది పూలనావ
అందుజేరి వధూవరులార నేడు
ఈయనంతసాగరము తరింపరండు
నీహృదయ సరోజమ్ము వివాహమందె
ప్రణయినీహస్తమందు చిందినది మధువు
నీదు ప్రేమార్పణంబంచు నీకవోష్ణ
రక్తపూరంబు నర్పింప రాగదోయి
త్వత్ప్రదర్శన దర్శనోత్సాహ కాంక్ష
ఎదురు చూచుచున్నది బంధుబృందమదిగొ
నాంది వాక్యంబు పఠియించనారలింక
రంగభూమికి నాయనులార రండు
మోహమున ముంచి మాయమై పోవుచున్న
ఆమనోహర విద్యుల్లతామల్లి
కల్పకమువోలె విశ్రుతిగాంచుగాక!
కానినాడు వ్యర్థుండవు కవివతంస

త్రిభువ నాధారసూత్రమో ప్రేమవాక్కు
మోహసూత్రంబులందు నుదాహరించి
రెంటి కర్థసామ్యంబు కల్పింపవంచు
విశ్వసించుచున్నాడు నీ ప్రియసఖుండు
సరసశృంగార శయనమందిరమువోలె
అస్మదీయ విద్యాలయంబందుగూడ
యుష్మదభినవయౌవనజ్యోతి సఖుడ!
గృహిణి తోడునీడగ వెలిగింపరమ్మ
శ్రీయుతులు నిర్వచించుతృతీయపాద
మన్వయించి సమస్యాంతరార్థమెంచి
పూర్తిజేసిన పురుషార్థవర్తివీవు!
మాధవ కృపాకటాక్ష సామ్రాజ్యమేలి
ఈరసాల తల్లజ మభివృద్ధి గాంచి
వివిధ శాఖోపశాఖలై వెలయుగాక
కల్పకమువోలె విశ్రుతిగాంచుగాక!
కానినాడు వ్యర్థుండవు కవివతంస!



మహాత్ముని జాతకము

వి. కే. శఠకోపాచారి గారు

శ్లో. మేషే. వాక్పతిసంయుతే విధుయుతే సింహే దినాధీశ్వరే
కన్యారాశి ముపాగతే విధుసుతే రాహౌచ రిప్ఫస్థితే,
భౌమే తౌ ళీగతే సితేన సహితే సౌరేచ కీటంగతే
ధీమాణ్ శ్రీకర సింహజో విది సుతో గాంధీ మహాత్మా భువి.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలీవాహనశకాబ్దా 1791, కలియుగాబ్దాః 4970 సం, ఇంగ్లీషు 1869సం, అక్టోబరునెల 2-వ తేదికి సరిఅయిన శుక్లనామ సం. (కన్యామాసం) పెరటాశినెల 19-వ తేది శనివారము ద్వాదశి 53-42, ఆశ్లేష 3_50, సాధ్యం 29-44, కౌలవ 26-0 రాత్రి 2-29, ఈ శుభదినమందు రాత్రి 3 గంటలు 30 నిమిషములకు మహాత్ముడు అవతరించెను.

<table>
<tr><td></td><td>గురు</td><td></td><td></td></tr>
<tr><td></td><td colspan="2" rowspan="2">రాశికుండలి</td><td>రా</td></tr>
<tr><td>కే</td><td>ల
చం</td></tr>
<tr><td></td><td>శని</td><td>కుజ
శుక్ర</td><td>ర
బు</td></tr>
</table>

<table>
<tr><td></td><td>కేతు</td><td>ర
శు</td><td>కు</td></tr>
<tr><td></td><td colspan="2" rowspan="2">అంశకుండలి</td><td>చం</td></tr>
<tr><td></td><td></td></tr>
<tr><td>గు</td><td>శ</td><td>రా</td><td>బుధ</td></tr>
</table>

<table>
<tr><td>రాజ్య పదము</td><td>భాగ్య పదము</td><td></td><td></td></tr>
<tr><td></td><td colspan="2" rowspan="2">ఆరూఢకుండలి</td><td></td></tr>
<tr><td></td><td>దారపదము
మంత్ర పద [ము</td></tr>
<tr><td></td><td></td><td>ఆరూఢ పదము</td><td>ఉపపదము
కోశపదము
వాహనపద</td></tr>
</table>

దశాంతర్దశల వివరము

అవతారకాలమందు కేతుమహాదశలో	సం. నె.ది.
నిలువ	0-9-16
ఉపరిశుక్రదశ	20-0-0
సూర్యదశ	6-0-0
చంద్రదశ	10-0-0
కుజదశ	7-0-0

రాహుదశ	18-0-0
అంతు	61-9-16
12-11-'25-కి, వయస్సుప్రమాణము	56-1-10
తత్కాల రాహుదశ శేషము	5-8-6

౧౧. తత్త్వము

“ప్రారబ్ధము”

చేపూరు సింహాచలము గారు

ప్రారబ్ధవాది—ప్రారబ్దమును తప్పించుకొనుట కెవ్వరికిని సాధ్యముకాదు. భోగమువలననే కాని ప్రారబ్ధము నశింపదు. “ ప్రారబ్ధం భోగతో నశ్యేత్ ” యోగ ముండినగాని మన కీజన్మమం దేకార్యమును తటస్థింపదు. అనగా పూర్వజన్మకర్మయుండినగాని అనుమాట. “స్వకర్మసూత్రగ్రథితోహిలోకః” ఇది సత్యము, ఈసత్యమును చిరకాలపరిశ్రమవలననే గ్రహించితిని.

స్వతంత్రవాది—మిత్రుడా! ప్రారబ్ధమును దప్పించుకొనుట కెవ్వరికిని సాధ్యముకాదనుట శుద్ధ పొరబాటు. దేనికైనను ప్రతీకారముండునేకాని లేదనుట ప్రకృతివిరుద్ధము. ప్రారబ్ధమే తప్పదన్న వైద్యమంత్రయోగశాస్త్రములు నిష్ప్రయోజనము లనవలయును. లోకమం దవి యుపచరించుచుండుట అనుభవసిద్ధము. ప్రారబ్ధము తప్పదని చెప్పుటకు ముందు ప్రారబ్ధమన నేమియో, అయ్యా దేవిధముగ ఫలానుభవములోనికి వచ్చుచున్నదో మొదలగు సంగతులను తపముచే తెలిసికొనవలయును. గురుప్రసాదముచేతనే ధర్మసూక్ష్మముల ,నెరుగవలెనుగాని తదితరమార్గము లేదు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, బుద్ధుడు, శంకరాచార్యులు, ఏసుక్రీస్తు, వివేకానందుడు మొదలగు అవతారపురుషులకే గురువులు కావలసివచ్చినప్పుడు మనకక్కర లేదనుట మూర్ఖమేకాని వేరుకాదు.

“యథాజన్మాంధస్య స్వరూపజ్ఞానం నవిద్యతే తథా గురూపదేశేన వినా కల్పకోటి శతైరపి తత్వజ్ఞానం నజాయతే”

పుట్టుగ్రుడ్డికి వస్తువులయొక్క స్వరూప మెట్లుతెలియదో యదేవిధముగ గురూపదేశము లేక నూరుకోటి కల్పకాలములైనను తత్త్వజ్ఞానము కలుగనేరదని మహానారాయణోపనిషత్తు చెప్పుచున్నది.

“ఉత్తిష్ఠత జాగ్రత పాప్య వరాన్నిబోధత క్షురస్య ధారా నిశితాదురత్యయా దుర్గం పథ స్తత్క వయో వదన్తి” కఠోపనిషత్.

పెద్దలయొద్దకుబోయిఆత్మతత్త్వమును తెలిసికొనుమని ఈశ్రుతి బోధించుచున్నది. కాబట్టి గురుశుశ్రూషచేయువారికే ధర్మసూక్ష్మములను గ్రహించుశక్తి కలుగును. “స్వకర్మసూత్రగ్రథితోహి లోకః” అనునది మీరెందుకు వాడుకచేసితిరో కాని నావాదన కది బలమునిచ్చును.

ప్రారబ్ధవాది—సంచితాగామి ప్రారబ్ధములనికర్మ మూడువిధములు. జన్మజన్మాంతరములలోచేసిన కర్మయే సంచితము. అందుండి ప్రస్తుత జన్మలో (పుట్టినదిమొదలు చనిపోవువరకు) జరిగినదంతయు ప్రారబ్ధము. ఈజన్మలోచేసిన పుణ్యపాపకర్మ ముందుజన్మలలో అనుభవింపవలయును. అదియే ఆగామి,

స్వతం—పూర్వజన్మకర్మానుసారముగ సుఖదుఃఖము లీ జన్మలో అనుభవింపవలయుననియు, పూర్వజన్మ కర్మలేనిది (యోగము) ఇప్పుడు కాలయిన కదప లేమనియు మొదట మీరు చెప్పితిరికదా. ఈ జన్మలో చేసిన ప్రతికర్మయు పూర్వజన్మ కర్మఫలమే మైనయెడల ఆగామికి దారిలేకుండును కాదా?

ప్రా—బ్రహ్మకైనను ప్రారబ్ధము తప్పదని లోకములో వాడుకున్నదిగదా. సాక్షాత్తు విష్ణుమూర్తియే కదా శ్రీరాముడుగాను, శ్రీకృష్ణుడుగాను, అవతరించిరి. వారికి కష్టములు తప్పినవా? ఏసుక్రీస్తు యెంత ఘోరముగా చంపబడెను!

స్వా—మంచిప్రశ్నయే వేస్తిరి. అవతారముల తత్వము మీకు తెలియలేదని మీప్రశ్నయే చెప్పుచున్నది. క్రమశిక్షణలేనివారి కది గోచరింపదు. ఆయంశ మట్లుండనిండు. బ్రహ్మకు ప్రారబ్ధము తప్పదని చెప్పితిరే. బ్రహ్మయననెవ్వరు? ఏమిపనిచేయును? ఎక్కడుండును?

ప్రా—పాలసముద్రమునపవళించియున్న ఆదినారాయణుని నాభికమలములోనుండి యుద్భవించిన నలుమొగముల వేల్పు. సత్యలోకమందుండును. సృష్టిచేయుటయే అతనిపని.

స్వా—స్నేహితుడా! దీనికంతటికిని అంతరార్థమున్నది. దాని నిప్పుడు చెప్పుటకు సమయముచాలదు. మరియొకసారి మనవిచేతును. ఆదినారాయణుడు బ్రహ్మనేల సృజించెను? సృష్టిచేయుటకు. ఒకడు కలక్టరు పనిచేయుచుండుటచే వానిని కలక్టరని పిలుచుచుందుము. కలక్టరుపని నాతడు మానివేసిన నాతనిని కలక్టరనిపిలుచుట మానివేయుదుము. వాడు కలక్టరుపనిచేయుటకు నియమింపబడినాడు. కలక్టరునకు కలక్టరని తప్పినది కాదనుట అవివేకము. బ్రహ్మకును ప్రారబ్ధము (సృష్టిచేయుట) తప్పినదికా దేద:వలననని అడుగుటయు నట్టిదే పిపీలకాదిబ్రహ్మపర్యంతముగల ప్రతివస్తువునందును గల చతుర్ముఖబ్రహ్మను క్రమశిక్షణనుబొంది తపోబలముచే మీరు చూడగలిగితిరేని బ్రహ్మకుఁగల ప్రారబ్ధస్వరూపము గోచరించును. కష్టములు దుఃఖములు పాపకర్మఫలితములే కదా? రామకృష్ణాదులుకూడ కష్టముల ననుభవించుటవలన ఆకష్టములకు తగిన పాపకర్మ వారంతకుముందు జన్మలో నాచరించిరని మీ రొప్పుకుందురా? పెద్దలు సమ్మతింతురా? ఆయా కాలములలో ఆయాపరిస్థితులకు తగినట్లు రామకృష్ణాదు లవతరింను ప్రజలమనంబుల కెక్కునటుల సంచరింపుచు తత్త్వమార్గమును (ధర్మమును) బోధించిరిగాని వారికి ప్రారబ్ధమేమిటి?

మ. "సుమతీ! రాముఁడు నిర్వికారము సదా
శుద్ధంబు బుద్ధం బచిం
త్య మవాచ్యం బతులం భతీంద్రియముస
త్తామాత్రమున్ స్వప్రకా
శము నిర్ద్వంద్వము నిర్వికల్ప మజమున్
సత్సంవిదానంద రూ
ప మమూర్తం బజరంబు కేవల పర
బ్రహ్మంబు చింతింపగన్"

ఉ. "రాముఁడు నిర్వికారుఁడు ని
రామయుఁ డవ్యయుఁ డక్షరుండు ని
ష్కాముఁ డతీంద్రియుం డజుఁ డ
కర్త యభోక్తయసంగుఁ డంతరా
రాముఁడు నిర్వికల్పుఁడు ని
రంజనుఁ డద్వయుఁడైన యాపరం
ధాముఁడుగాని చారుగుణ
ధాముఁడుగాఁడు సమీరనందనా!"

(సీతారామాంజనేయము)

పూర్వజన్మకర్మానుసారముగ నీజన్మమున ప్రతికార్యమును, ప్రతిఆలోచనయు జరుగుచున్నదని మీ రనుచుంటిరిగదా! అట్టులయిన "ధర్మంచర", "సత్యం

శ్రీయుత బి. నంజుండగౌనిగారు, సూతాలం, హోసూరుతాలూకా

శ్రీయుత భమిడిపాటి అయ్యప్పశాస్త్రిగారు, గుడివాడ

శ్రీయుత లింగం వీరభద్రయ్యగారు

శ్రీయుత వీరిని నారాయణమూర్తిగారు, వర్తకులు, రాజమహేంద్రవరము

శ్రీయుత పి. సి. అయ్యావారప్పగారు, పేరి దేపి



కీ. శే. మోచుసంటు నరసింహశాస్త్రిగారు,
లక్ష్మీనరసమ్మగారు, అరిమలం, తిరుచినాపల్లిజిల్లా



శ్రీయుత కారుపల్లి శివరామదాసుగారు

ప్రొఫెసరు వై. రమణయ్యగారు, విజయనగరము

వద"అను శ్రుతివాక్యములు నిరర్థకములే యనవలయును. ఏలా గనిన రాముడనువాడు దొంగ; భీముడనువాడు దొంగతనము చేయనివాడు. రాముని ప్రారబ్ధము దొంగతనము చేయుటయే; భీముని ప్రారబ్ధము దొంగతనము చేయకుండుటయే. "దొంగతనము చేయకూడదు" అను పెద్దలవాక్యము రామునివద్ద పనికిరాదు. ఎందువలన ననగా, దొంగతనముచేయుట అనే రాముని ప్రారబ్ధము తప్పనందువలన, భీమునివద్దకూడ "దొంగతనము చేయకూడద"ను వాక్యము నిష్ప్రయోజనమే. ఏలాగన భీముని ప్రారబ్ధము దొంగతనము చేయకుండుటయే. ఈ లోకమునగల జనులందరును రెండు తెగలవారు. దొంగలు కొందరు, దొంగలుకానివారు కొందరు. ఇందువలన తేలినసారాంశమేమనగా "దొంగతనముచేయకూడ"దను మాట జనులకెవ్వరికిని పనికిరాలేదని స్పష్టమయినది. ఆలాగుననే "ధర్మంచర" "సత్యంవద" అను శ్రుతివాక్యములు మానవులకు పనికిరాకపోవలయును. శ్రుతులెన్నడయిన నిరర్థకములగునా?

ప్ర.—అయితే "బుద్ధిఃకర్మానుసారిణీ" యను వాక్యమునకేమి చెప్పెదరు?

స్వా.—దానికి మీ రేమర్థముచెప్పుచుంటిరో సెలవిచ్చిన పిమ్మట నే చెప్పెదను.

ప్ర.—పూర్వజన్మకర్మ ననుసరించియే ఈజన్మమందు బుద్ధి ప్రసరించును. తద్వ్యతిరిక్తముగ నెప్పుడును ప్రసరింపదు.

స్వా.—అట్టి అర్థ మందు లేదు. "కర్మను బుద్ధి అనుసరించును" అని దానికర్థము. ఆకర్మ పూర్వజన్మకర్మ గావచ్చును. ప్రస్తుత జన్మకర్మయు గావచ్చును.

ప్ర.—కర్మాచరణానంతరము కదా బుద్ధి కర్మ ననుసరించును. మొదట కర్మచేయుటకు బుద్ధి పుట్టవలదా?

స్వా.—ఆలాగుకాదు. అంతఃకరణమనున దొక్కటియే. వృత్తిభేదమునుబట్టి అది మనోబుద్ధిచిత్తాహంకారములని నాలుగు వేరువేరు నామముల పిలువబడుచున్నది. కర్మాచరణానంతరము గాక కర్మాచరణయందే బుద్ధి కర్మవాసనను బట్టుచున్నది: "మొట్టమొదట కర్మాచరణకు సంకల్పముకలుగవలెననియు నాసంకల్పము గలుగుటకే పూర్వజన్మకర్మయుండవలెననియు"మీవాదన. ఆసంకల్పము పూర్వజన్మవాసనవలనను కలుగవచ్చును. ప్రస్తుత జన్మలో కర్మవలనను గలుగవచ్చును. ఏలాగనిన రాముడనువానికి ప్రతిదినమును దేవాలయమునకు వెళ్లవలెననెడి సంకల్పము నేడు కలిగినది. ఆసంకల్పము వాని పూర్వజన్మవాసనాబలమునను గలుగవచ్చును; లేదా, మీవంటివారు ప్రతిదినమును దేవాలయములోనికి వెళ్లుచుండుట రాముడు చూచుచుండుటచే వానికికూడ దేవాలయమునకు వెళ్లవలెనను సంకల్పము నూతనముగా కలుగవచ్చును. ఈలాటి అవకాశముండుటచేతనే సకలశాస్త్రములు, సకలగురువులు, సకలబోధలు ప్రయోజనకారులగును. లేకున్న నిరర్థకములే యగును. సాధారణముగ ప్రారబ్ధములేదనికాని మాటమాత్రముచే తప్పిపోవునని కాని నావాదనకాదు. మీరట్లు తలచినది గొప్ప పొరబాటు. పెద్దల సాంగత్యమున వివేకి ప్రారబ్ధమునెరిగినవాడయి వారియనుగ్రహమున కృషిసల్పి తప్పించుకొనగలడని నాయభిప్రాయము.

"సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వమ్,
నిర్మోహత్వే నిశ్చలతత్వం నిశ్చలతత్వే జీవన్ముక్తిః."

ప్రారబ్ధమున లేనిది సాంగత్యమున లభించునను దానికి పైశ్లోకమే ప్రమాణము.

ప్ర.—సత్సాంగత్యము తటస్థించుటయు ప్రారబ్ధమే.

స్వా.—మంచియుక్తియే. మీప్రారబ్ధవాదుల కున్నపట్టుగొమ్మఇదియే. యుక్తితట్టని వారికిది కొంగుబంగారము. దీనినే మొండివాద మందురు. దీనికింతకుపూర్వమే సమాధానము చెప్పితిని. తిరిగి

౨౮౯

చెప్పుచున్నాను. మనమీజన్మలో చేసిన ప్రతి ఆలోచనయు, ప్రతికార్యమును, ప్రారబ్ధమే అయిన ఆగామి లేకపోవలయును.

ప్ర.—ఆలాగయిన ప్రారబ్ధమును తప్పించుకొనుటకు మార్గ మున్నదా? పూర్వ మెవరయినను తప్పించు కొనిరా? ఇప్పుడు తప్పించుకొనుచుండిరా?

స్వ.—ఆలాగున దారికి రండు. పూర్వకాలమున ఉద్దాలకుడు, వీతిహవ్యుడు మొదలగువారు తప్పించుకొనిరని విద్యారణ్యులవారు జీవన్ముక్తి ప్రకరణమున స్పష్టముగా వ్రాసిరి.

“యథాప్రారబ్ధకర్మ తత్వజ్ఞానాత్ప్రబలం,
తథా తస్మాదపి కర్మాణం యోగాభ్యాసప్రబలం.
జీవన్ముక్తి. ప్ర.

“స్వదేహారంభకస్యాపి కర్మణః సంక్షయావహః,
యో యోగః పృథ్వీపాల! శృణు తస్యాపి లక్షణమ్.
విష్ణుధర్మము.

“దేహం జహ్యా త్సమాధినా” భాగవతము.

శ్లో. యోగసన్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్,
ఆత్మవంతంనకర్మాణి నిబధ్నంతి ధనంజయ. భగ.

శ్లో. సుషుమ్నావాహిని ప్రాణే శూన్యే విశతి మానసే,
తదా సర్వాణి కర్మాణి నిర్మూలయతి యోగవిత్.
యోగశాస్త్రము.

శ్లో. ఖాద్యతే నచ కాలేన బాధ్యతే నచ కర్మణా,
సాధ్యతే న స కేనాపి యోగీ యుక్తసమాధినా.
యోగశాస్త్రము.

మ. వైరాగ్యంబు దృఢంబుచేసి పరతత్త్వజ్ఞాన మార్జించిస
ర్వారంభోపరమంబుఁగైకొని తురీయంబంది యీరీతి
యోగారూఢుండగు వానికింగలుగునే యాగామియు
స్సంచిత, ప్రారబ్ధంబులు సంతతంబును పరబ్రహ్మా
త్ముఁడై యుండగాన్.
సీతారామాంజనేయము.

ప్ర.—మీసమాధానము నాకు తృప్తికరముగ లేదు. ఒకడు తన ప్రారబ్ధవశమున పురుషుడైపుట్టెను. వాడు స్వప్రయత్నమున స్త్రీకాగలడా?

స్వ.—అవశ్యము కాగలడు. పూర్వకాలమున “ఇల” అను నొక స్త్రీయుండెను. వైవస్వత మనువుకూతురు. బుధునిభార్య. పురూరవుడు పుత్రుడు. వసిష్ఠుడు “ఇల”ను పురుషునిగా జేసెను. పురుషుడైన “ఇల” “సుద్యుమ్నుడని” పిలువబడి వేరొకస్త్రీని వివాహమాడెను. ఆస్త్రీకి సుద్యుమ్నునివలన “ఉత్కలుడు, గయుడు, విహ్వాలుడు అను ముగ్గురు పుత్రులు గలిగిరి.

పూర్వకాలమున ద్రుపదమహారాజుకు శిఖండి యను కూతురు పుట్టెను. ఆస్త్రీ కుబేరునియొక్క ఉద్యానవనపాలకుని స్థూలకర్ణుని బ్రార్థించి వాని పురుషత్వమును తాను బుచ్చుకొని తన స్త్రీత్వమును ఆవనపాలకున కిచ్చెను.

పై పురాణగాథలను బట్టిచూడ పురుషులను స్త్రీలనుగాను స్త్రీలను పురుషులనుగాను మార్చుశక్తి పూర్వకాలమందు జనులలో వ్యాపించియున్నట్లు కనబడుచున్నది.

ఐరోపాయుద్ధమునకుముందు పాశ్చాత్య విజ్ఞానవేత్తయొకడు కోడిపెట్టను శస్త్రచికిత్సచేసి దానిని పుంజుగాచేసి ఇంకొకపెట్టతోకలిపి గుడ్లుపెట్టునటుల చేసెను. ఆప్రకారముగానే తన చికిత్సాసామర్థ్యమును షంఢపై ప్రయోగించి విజయమును పొందెను. కాబట్టి యోగబలముచే ప్రారబ్ధవశమున పురుషుడైనవాడు స్త్రీగాను, స్త్రీ పురుషుడుగాను మారుటకు అవకాశమున్నది.

ప్ర.—ఒకడు ప్రారబ్ధవశమున ముసలివాడాయెను. తిరిగి యౌవనవంతుడు కాగలడా? యౌవనములో నున్నవాడు వెంటనే ముసలివాడుకాగలడా?

స్వ.—పూర్వము యయాతిమహారాజును శుక్రాచార్యులు ముసలివాడవుకమ్మని శపించెను. యయాతి ముసలివాడాయెను. అంత నారాజు భోగాసక్తుడై యుండుటచే రెండవభార్యకుమారుడగు పూరునకు తన ముసలితనము నిచ్చి వాని యౌవనమును దాను పుచ్చుకొని యిష్టభోగముల నను

భవించి తృప్తుడై తిరిగి కుమారునకు యౌవన మిచ్చి తన ముసలితనమును స్వీకరించెను.

అమెరికాలో నొక విజ్ఞానవేత్త అరువది సంవత్సరములు మించిన యొక తగుమనుష్యునికి శస్త్రచికిత్సచేసి ముప్పదివత్సరముల ప్రాయముగలవానిగా మార్చెను. ఈసంగతి లోకులందరికిని దెలియును. మరియొక విజ్ఞానవేత్త చిన్నపిల్లలకు ఆపరేషనుచేసి లోపల నేదో యొక భాగము తీసివేసిన ఆపిల్ల డెల్లప్పుడు పిల్లడుగానె యుండుననియు, వేరొకభాగమును మార్చిన కొద్దిదినములకే ఆబాలుడు యౌవనవంతుడు కాగలడనియు కనిపెట్టెను. ఈసంగతి యెల్లరకును దెలిసినదే. ముదిమిరాకుండనుండు సాధన యోగశాస్త్రమందుకూడ చెప్పబడినది. కాబట్టి ప్రారబ్ధవాదన నిలువదు.

ప్రా.—మానవుడు ప్రారబ్ధానుభవముకొరకు భూమిచరుడై పుట్టెను. దాని నతిక్రమించి నీటియందొక గంటకాల ముండగలడా?

స్వా.—దుర్యోధనాదులు యోగబలముచే నీటిలో నుండగలిగిరని పురాణములు చెప్పుచున్నవి.

పాశ్చాత్యవిజ్ఞానవేత్త "కెప్టెన్ చార్లెస్ విలియం" అనునతడు మునిగిన స్టీమర్లను జూచుటకు ఒకకవచమును కనిపెట్టినాడు. దాని సాయమున సముద్రములో నయిదారుమాసములు బయటికి రాకుండ స్వచ్ఛంద విహారము సల్పగలడు.

ప్రా—మానవుల కర్ణేంద్రియమునకు గలశక్తి స్వల్పము. కొలది దూరములోనున్న ధ్వనినిమాత్రమే గ్రహింపగలదు. అతిస్వల్పమగు ధ్వనినిగూడ గ్రహింపజాలదు. మానవుని చెవికి ప్రారబ్ధవశమున శక్తి నిర్ణయింపబడినది. స్వతంత్రముచే ఆశక్తిని ప్రబలము చేయగలడా? కర్ణేంద్రియము వినుటయు, నేత్రేంద్రియము చూచుటయుగదా? కర్ణేంద్రియముతో చూచుటయు నేత్రేంద్రియముతో వినుటయు మానవుడు చేయగలడా? ఇప్పుడు మీ స్వతంత్రవాదన నిలుచునా?

స్వా—నాయనా, నావాదన అవశ్యముగా నిలచును. తీవ్రప్రయత్నమున్న మానవుడు చేయలేని కార్యమేమున్నది?

"శ్రోత్రాకాశయో స్సంబన్ధసంయమాద్దివ్యశ్రోత్రం" పతంజలి యోగ శాస్త్రమందు దూరశ్రవణ విధానము స్పష్టముగా చెప్పబడియున్నది. యోగ సిద్ధులకట్టివి కరతలామలకములని ప్రతిభారతీయునకును దెలిసినదే. యోగబలముచే సృష్టిస్థితిలయము లొనర్చు శక్తి కలుగును. వైర్‌లెస్ టెలిగ్రామును జూచితివా? లండనులో మాట్లాడు మాటలను దానిసాయమున భారతదేశములో వినగలుగుచున్నారు. చీమలు మొదలగు చిన్నపురుగులు మాట్లాడుకొను నప్పుడు గలుగు ధ్వని బహుస్వల్పము. అది ఒక్క సెకండులో 20,000 స్పందము లొనర్చును. అమెరికాలో హేస్టింగ్సు వాసులోని తత్వవేత్త డాక్టరు "ఫిలిపీటామస్" అను నత డొకఅణుశ్రవణయంత్రమును (Ultra audible radio mierophone) నిర్మించెను. దాని సాయమున కీటకముల శబ్దములను జక్కగ వినగలడు.

అమెరికాలోపుట్టు గ్రుడ్డిది, చెవిటిది అగు నొక బాలిక గలదు. ఆమెపేరు "ఎలియట్టువాగన్సు" ఆమె ముక్కుతో సమస్తమును చూడగలదు, వ్రేలితో వినగలదు. గొప్పడాక్టర్లు ఆమెను పరీక్షించిరి. కేవలము అభ్యాసమువలననే ఆమె అట్లుచేయగలుగుచున్నదని వారు చెప్పిరి. "గల్డు" అనే విజ్ఞానవేత్త ఈమెనుచూచి తన శిష్యులచే పైవిధమున సాధనచేయించి జయమునుపొందెను. ఎముకలతో వినవచ్చుననియు, శరీరమునందుండు ప్రతిరోమకూపమును నేత్రమేయనియు పాశ్చాత్యవిజ్ఞానవేత్తలు చాటుచున్నారు. ఇంద్రునకు శరీరమునిండ నేత్రము లున్నవ.ని పురాణములయందు చెప్పబడినది.

ప్రా—దూరముననున్న పదార్థములను గద్దమొదలగు పక్షులు చూడగలవు. మానవుని ప్రారబ్ధమున నంత దూరదృష్టిలేదు. పక్షులవలె మానవులు దూరముగల వస్తువులను చూడగలరా? పక్షులవలె మానవులు ఆకాశమున సంచరింపగలరా?

స్వా—యోగసిద్ధునకు దూరదృష్టి, ఆకాశగమనము మొదలగునవి సులభసాధ్యములు. దూరదర్శియంత్ర సహాయమున దూరమునందుగలవస్తువులను మానవుడు చూచుచున్నాడు. విమానములసహాయమున ఆకాశమున సంచరింపగలుగుచున్నాడు.

ప్ర—సరే: ఇవన్నియు చెప్పితిరి. దీనికి సమాధానమేమి చెప్పెదరో? మానవుడు తన యిచ్ఛానుసారముగ వర్షమును కురిపింపగలడా? పిడుగులను మెరుపులను పుట్టించగలడా ?

స్వా—ప్రారబ్ధవాదీ! ప్రపంచమున నేమిజరుగుచున్నదో నీవింకను తెలిసికొనలేదు. అందుచేతనే ప్రారబ్ధము తప్పదని వాదించుచుంటివి. అమెరికాలో కార్నెల్ యూనివర్సిటీ పండితుడగు డాక్టరు "నైడర్ ఛాన్ క్రాతును, ఫ్రాన్సెస్ వలెను"గార్లునుతమయిచ్ఛానుసారముగ వర్షములను గురిపించుటయు, ఇష్టములేనప్పుడు ఆకసమందున్న మేఘములను చెదరగొట్టుటయు మొదలగు కార్యములనుచేయుచున్నారు. అందుకు తగినయంత్రములను వారు తయారుచేసిరి.

"ఫ్రాంకు విలియం పీకు" అను విజ్ఞానవేత్త ఫటన్ ఫీల్డను పట్టణమునగల ఎలక్ట్రిక్ కంపెనీలోనుండి 50 లక్షల గుఱ్ఱముల బలముగల పిడుగును తయారుచేసి విడిచెను.

ప్ర—అయ్యా: దీనికి సమాధానముచెప్పండి; నిద్రాహారములు జీవులకుస్వభావములు కదా: మానవుడు ప్రయత్నముచే నీరెంటిని జయింప గలడా ?

స్వా. ఋషిపుంగవులు నిద్రాహారములు లేక సమాధిలో నానందానుభవమును పొందుచుండిరని మన గ్రంథములలో విరివిగా వ్రాయబడియున్నది.

శ్లో. నరోగోమరణం తంద్రా ననిద్రా నక్షుధా తృషా,
నచ మూర్ఛా భవే త్తస్య యోముద్రాం వేత్తి ఖేచరీమ్.

ఖేచరీముద్రను తెలిసికొన్నవానికి రోగము, మరణము, తంద్ర, నిద్ర, ఆకలి, దప్పి, మూర్ఛ కలుగదని యోగశాస్త్రము చెప్పుచున్నది.

"కణ్ఠకూపే క్షుత్పిపాసానివృత్తిః" పతంజలి.

కంఠములోపలిభాగము గురుప్రసాదమున సంయమము చేయుట తెలిసికొన్నవానికి ఆకలిదప్పులుండవని యోగశాస్త్రము చెప్పుచున్నది. లక్ష్మణునిభార్య ఊర్మిళాదేవి తనభర్త దండకారణ్యములోనున్నంతకాలమును తానెల్లప్పుడును నిద్రించుచునే యుండెడిది. అందువలన లక్ష్మణునికి నిద్ర రాలేదు. గ్రహించితివా యోగబలమును ?

ఖేచరీముద్రసాధించుచున్నవానిని నేను నీమధ్యనే చూస్తిని. ఆయనకు భోజనము నిద్ర జరుగురులేకుండెను.

ప్ర—ఇవన్నియు యంత్రసహాయమున కదా జరుగుచున్నవి.

స్వా—అయ్యా! మీబుద్ధి సూక్ష్మమునకు చాలసంతోషించితిని. మీ ఆక్షేపణమునకు బుధులు హర్షింపరు. యోగులకు స్వశరీరమున ఆయాశక్తులు యోగబలమున కలుగుననియు, విజ్ఞానవేత్త తన యోగబలమున యంత్రమును నిర్మించెననియు నైన రుజువుచేస్తిని. ఏసూత్రాధారమున యోగుల కాయాశక్తు లలవడినవో ఆసూత్రాధారముననే విజ్ఞానవేత్తలు యంత్రములను నిర్మింపగలిగిరని తపముచే తెలిసికొనుడు.

ప్ర—మంచిబుద్ధికాని చెడ్డబుద్ధికాని పుట్టుటయే వాని ప్రారబ్ధము.

స్వా.—అయ్యా, ఈమాటనే మీ రిదివరకు రెండుమూడుసారులు చెప్పితిరి.

ప్ర—అవును. అన్నిచిత్తవృత్తులు ప్రారబ్ధవశములయియున్నది. భోగముతోగాని అవిపోజాలవు.

స్వా—అయితే "యోగస్య చిత్తవృత్తినిరోధః" అను యోగసూత్రమునకు దారేమి ? మంత్రభక్తికర్మయోగములు పనికిరానివేనా? థామస్ విల్ ఫ్రేడ్ (Thomas wilfred) అనునొకవైజ్ఞానికుడు కలర్ ఆర్గన్(Colour Organ)అనునొక నూతన యంత్రమును గనుగొనెను. మానవులయం దిమిడి

యున్న ఇచ్ఛాశక్తిని ఆయంత్రసహాయమున తన యిష్టమువచ్చినటులు మార్చ గలుగుచున్నాడు. యోగులకుగూడ శిష్యులచిత్తవృత్తులను మార్చ గలశక్తియున్నదని మన గ్రంథములయం దున్నది.

ప్రా—మార్చి వేసినంతమాత్రమున మొదటివృత్తి చిత్తములో లేకుండపోయినదని యనుకొననేల? తాత్కాలికముగనావృత్తి నిద్రించినదనియు తిరిగి మరియొకప్పుడు ప్రకోపించుననియు ననుకొనగూడదా?

స్వా—ఇది మరియు వింతైనవాదన. పెద్దల సాంగత్యమువలనగాని, శాస్త్రములు చదువుటచేగాని, యోగము నభ్యసించుటచేగాని ఇంద్రియ నిగ్రహమొనర్చుట ప్రయోజనములేదనియే చెప్పవలెను. ఏలనన, ఇప్పుడు నిగ్రహించినను మరియొకప్పుడవి విషయముల పైకిబోక యుండవనియు, అటులు పోకుండుటకు వీలులేదనియు మీవాదన. అటులయిన సర్వమతములు, సకలశాస్త్రములు, సకలబోధలు నిరర్థకములేయగునని మీకు తట్టలేదా? ప్రారబ్ధవశమున మీకొక రోగము వచ్చినది; దానికి ఔషధమును ప్రయోగించుటవలన బాగుపడుచుండలేదా?

ప్రా—అప్పటికి ప్రారబ్ధముకూడ భుక్తియగుటవలన బాగుపడినదని యనుకొనగూడదా?

స్వా—మందు పని చేయునందురా, పనిచేయదందురా? మందుపుచ్చుకొనకపోవుటచే రోగ మభివృద్ధియగుటయు, మందుపుచ్చుకొనుటచే రోగము కుదురుటయు లోకములో మనము చూచుచుండుట లేదా? మందుపని చేయుటచే రోగము తగ్గుచుండుటలేదా? ప్రయత్నవిశేషమున ప్రారబ్ధము నశించునని ఇందువలన గ్రహింపుడు. యోగముచే సమస్త ప్రారబ్ధములను దాటవచ్చునని శ్రుతిస్మృతులు ఘోషించుచున్నవి. జనసామాన్యమునందు కూడ "యోగములేనిదియేదియు తటస్థింప"దని వాడుక యున్నది. జనసామాన్యమునందున్న యీవాక్యమునకు అపార్థము కల్పించి ప్రచారము చేయబడినది. ఇట్టి శుష్కవేదాంతము ప్రబలి యుండుటచేతనే మన భారతదేశమున కిట్టి దురవస్థ నేడు తటస్థించినది. భగవద్గీత చంకబెట్టి తెలిసియు తెలియని వేదాంత పరిభాషాపదములను పల్కుచు అంతా ప్రారబ్ధమేయనియు, మన ప్రయత్నమువలన ప్రయోజనములేదనియు మూర్ఖులమై దేశ దారిద్ర్యమునకు కారకులమైతిమి. అకటా! సృష్టికి ప్రతిసృష్టిచేయసమర్థతగల మహర్షులసంతతివారమై, సకలైశ్వర్యములచే తులతూగుచు ప్రపంచమున కంతటికిని జ్ఞానోపదేశము చేసి గురుపీఠము నధిష్ఠింపగల భారతజనని బిడ్డలమైన మనము శ్రుతిస్మృతులకు నేడట్టి విపరీత వ్యాఖ్యానమును జేయుచుంటిమి? యోగమహిమచే అణిమాదిసిద్ధులను కరతలామలకముగా జేసికొని మహామహిమ లొనర్చు మూలికలను సంగ్రహించి పదునాలుగుభువనముల నల్లలనాడింపగలతపోబలమున దేదీప్యమానముగ బ్రకాశించుచు"ఇచ్ఛామాత్రాప్రభోఃసృష్టిః", "బహుస్యాంప్రజాయేయేతి"; "తత్త్వమసి", "అహంబ్రహ్మాస్మి", "సర్వంఖల్విదంబ్రహ్మ" మొదలగు మహావాక్యముల గానంబుసేయ దశదిశలు ప్రతిధ్వనింపుచు వారిగానమునకు శ్రుతి సమ్మేళనముచేయ ప్రకృతియంతయు మేల్మేలనుచు పులకరించుచుండ సచ్చిదానంద జ్ఞానమూర్తులై యాసేతు హిమాచల పర్యంతము చరింపుచుఋషిసత్తముల గన్న యో భారతజననీ! నేడు నీపుత్రులు సర్వము ప్రారబ్ధవశమనియు, స్వప్రయత్నము ఫలింప నేరదనియు, చెప్పుచు చేతులు ముడుచుకొని గుటకలు మ్రింగుచు నిహపరదూరులయి నిన్నిక్కట్ల పాలొనర్చిరిగదా, సత్యమును గ్రహింపలేకుండిరికదా!

శ్లో. ఉద్యోగినం పురుషసింహ ముపైతి లక్ష్మీః,
దైవం హి దైవమితి కాపురుషా వదంతి;
దైవం నిహత్య కురు పౌరుష మాత్మశక్త్యా,
యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్రదోషః

మన కీజన్మమున ప్రారబ్ధ మనుభవించుటయే కాని స్వాతంత్ర్యములేదన్న ఈ అవతారములేల? శ్రీకృష్ణుడు, శంకరుడు, బుద్ధుడు, ఏసుక్రీస్తు, వివేకానందుడు మొదలగు మహానుభావుల బోధలేల? ప్రఖ్యాతి వహించిన రవీంద్రుడేల దేశదేశములు తిరిగి ఉపన్యాసములిచ్చుచున్నాడు? గాంధిమొదలగుదేశభక్తులు భారతదేశస్వాతంత్ర్యమునకు తమసర్వస్వమును ధారబోసి నిద్రాహారములులేక ఏల ప్రయాసపడుచున్నారు? ఇంతయేల ప్రారబ్ధమునకు విడువక మనపిల్లలకేలమనము బుద్ధులు నేర్పుచుంటిమి? మిత్రులా! అది అటులకాదు. దాని సత్యమును చెప్పెద సావధానముగ నాలించుము.

మనలోనుండు దుర్గుణంబులను, ప్రాపంచిక సంబంధమైన వాసనలను తప్పించుకొనుటకేకదా పెద్దల సేవసేయుట, సద్గ్రంథములను చదువుట, సాధనల నవలంబించుట మొదలగుకార్యములు చేయుచున్నాము. ఆవాసనాఫలమును (ప్రారబ్ధఫలమును) అనుభవించియే తీరవలెనన్న సకలశాస్త్రములు, సకలకర్మలు, సకలమతములు నిరర్థకములే యగును. వాసనాబలమును మించిన కృషియున్న ఆవాసనాబలము క్షీణించును. ప్రారబ్ధమననేమియో, అది ఏవిధమున బుట్టుచున్నదో, ఏలాగున అమలులోనికి వచ్చుచున్నదో జాగ్రతగ నాలోచించి తెలుసుకున్న తిరిగి తప్పించుకొను మార్గ మున్నదని తెలియగలదు.

"ఆశయా బద్ధతేలోకే" లోకమంతయు నాశచే బంధింపబడినది. రజ్జుసర్పన్యాయమున ఈప్రపంచమంతయు భ్రమాజనితమైనది. ఆశాపరునకు భ్రమయుండుట సహజము. భ్రమచే ఒకడు ఒకపనిని చేయుటవలన తనకు సౌఖ్యము కలుగునని తలచును. అంత వాడాకార్యమును చేయ సమకట్టును. ఫలాపేక్షతో వాడాకార్యమునుచేయబూనుకొన్నాడు. కాన వానిమన సాకార్యమందు దృఢముగ సంయోగమగును. పలుసారులు వాడాపనినే కార్యార్థియై చేయుచుండుటచే ఆపనియందు కౌశలము వానికలవడును. అభ్యాసవశమున గలిగిన కౌశలము ఆశతో కూడుకొనినదగుటచే నయ్యది వానియందు దృఢముగా నాటియుండును (ఇమిడియుండును). ఇష్టఫలప్రాప్తి కాకుండగనే వానికి మరణము తటస్థించినది. ఆశతో కూడుకొనిన ఆకౌశలము (వాసన) తిరిగి జన్మాంతరమున మొలకెత్తును. అదియే ప్రారబ్ధము, అదియే జీవభావము.

రాముడనువాడు తనయిరుగుపొరుగులనున్న సంగీతపాటకులనుచూచి తానుకూడ సంగీతము నేర్చుకొన్న విశేషధనమును సంపాదింపవచ్చుననియు నందువలన సకలభోగముల ననుభవించుచు సుఖమును బొందగలననియు భ్రమచెంది తత్ప్రియత్నముచేయును. వానికాసంగీతముగాని, సంగీతవిద్యాఫలితముగాని తృప్తిగా లంభించకముందే మరణము తటస్థించినది. ఇచ్చట నొకసంగతిచెప్పవలెను. ప్రపంచసంబంధమగు నేవస్తువందును సత్యమైన ఆనందము బాహ్యదృష్ట్యా లేనందువలనను తానాశచే బంధింపబడియుండుటచేతను, మాయాజనితమైన భ్రమతో కూడుకొనియుండుటచేతను సాధారణ మానవునకు తృప్తియుండదు. "ఆశ కంతములేద"ను సామెతకూడ ప్రచారమునందున్నది. ఈప్సితఫలప్రాప్తిని పొందుటకు రాముడు తిరిగి పుట్టుచుండెను. ఇప్పటి జన్మకు కారణమేది? సంగీతవిద్యవలన లభ్యమగు ధనముచే భోగముల ననుభవించి సుఖమునుపొందుదుననుకోరికయెకదా! వానిరూపము సంగీతాభిలాషయే కాబట్టి అదియె ఇప్పుడును ప్రకాశించుచున్నది. అదియే ప్రారబ్ధము. ఇప్పుడు మిత్రులసహవాసమునను, వారిబోధవలనను సంగీతమునం దెక్కుడుధనము లభ్యముకాకుండుటయేకాక దుఃఖములుకూడ సంభవించునని తెలిసికొని ఆయాసములేకుండ విశేషధనవంతుడగుటకు వర్తకమే మార్గమనియు తలచి సంగీతమునందు విముఖుడయి వర్తకమున కృషిసల్పును. మరికొంతకాలమునకు సత్పురుషుల సహవాసమున "కౌపీనసంరక్షణార్థం అయంపటాటోపః" అను సామెతకు సంబంధించిన

కథను విన్నవాడయి వారియనుగ్రహమున భగవదారాధనమే యుత్కృష్టసుఖము నిచ్చునని గ్రహించి వైరాగ్యము నవలంబించును. ఇప్పుడు అభ్యాసబలముననే కర్మఫలము ననుభవించుచున్నాడని తెలసికొంటివా ? ఒక వాసనకు (కౌశలమునకు) అభ్యాసమే కారణమైనప్పుడు దానినిర్మూలమునకును అభ్యాసమే కారణమని గ్రహించితివా ? ఈవాసన లన్నియు వృత్తిరూపమున చిత్తము నాశ్రయించుకొనియుండును. అందువలననే "యోగస్య చిత్తవృత్తినిరోధః." అను సూత్రమున్నది. యోగముచే చిత్తవృత్తుల నిరోధించవలయును. ఏలాగునన, "అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః" అభ్యాసముచేతను వైరాగ్యముచేతను చిత్తవృత్తులను నిరోధించవచ్చును. వైరాగ్య మెట్లు కలుగుననిన వస్తుతత్వము నెరుగుటవలన; వస్తుతత్వ మెట్లుతెలియు ననగా పెద్దల సాంగత్యమువలన. మిత్రుడా ! ఇప్పుడయినను ప్రారబ్ధస్వరూపము నీకు గోచరించినదా?

శ్రీశంకరాచార్యులవారు. "అపరోక్షానుభూతి," "వివేక చూడామణి" మొదలగు గ్రంథములయం దేమి చెప్పిరో చూచితివా ?

ప్రారబ్ధం సిద్ధ్యతి తదా యదా దేహాత్మనా స్థితిః,
దేహాత్మ భావో నైవేష్టః ప్రారబ్ధం త్యజ్యతా మతః.
(వివేకచూడామణి)

ఎప్పుడు దేహము తానను తలంపుతో నుండునో అప్పుడు ప్రారబ్ధము వచ్చును. అనిత్యమైన దేహమే తానని తలంచుట సమ్మతముకాదు. కావున ప్రారబ్ధమును విడువవలయును.

"జ్ఞానే నాజ్ఞాన కార్యస్య సమూలస్య క్షయో యది,
తిష్ఠ త్యయం కథం దేహ ఇతి శఙ్కావతో జడాన్;
సమాధాతుం బాహ్యదృష్ట్యా ప్రారబ్ధం శ్రుతిః, (?)
నతు దేహాది సత్యత్వ బోధనాయ విపశ్చితామ్,
యతు శ్రుతే రభిప్రాయః పరమార్థైక గోచరః.
(వివేకచూడామణి)

బ్రహ్మాత్మైక్య జ్ఞానముచేత అజ్ఞానకార్యము సమూలముగా నశించునేని, ఈదేహ మేలాగు నిలచియున్నది? అని సంశయించు మూర్ఖులకు వారి పామరదృష్టిచొప్పున సమాధానము చెప్పుటకై ప్రారబ్ధ మొక్కటిగలదని శ్రుతి చెప్పుచున్నది. కాని వివేకులకు దేహాదులు సత్యములని బోధించుటకుకాదు. ఏలయన పరబ్రహ్మము ఒక్కటే సత్యమని శ్రుత్యభిప్రాయము.

"దేహస్యాపి ప్రపంచత్వాత్ ప్రారబ్ధావస్థితిః కుతః,
అజ్ఞానిజనబోధార్థం ప్రారబ్ధం వక్తి వైశ్రుతిః.
(అపరోక్ష)

శరీరమును ప్రపంచమగుటవలన ప్రారబ్ధస్థితి యెక్కడిది? అజ్ఞానులకు బోధించుటకొరకు ప్రారబ్ధమును శ్రుతి చెప్పుచున్నది.

మిత్రమా! వైరాగ్యము కలుగనంతవరకును పూర్వజన్మవాసన పరిమళించుచునేయుండును; వైరాగ్యము కలిగిన నావాసన నశించును. ఇప్పుడు ప్రారబ్ధమును తప్పించుకొనుమార్గమును వెతకుము. ప్రారబ్ధము తప్పదని మీనమేషములు లెక్కించుకొనుచు నూరకుండకుము. నిష్కామకర్మ నాచరింపుము. దాన శుభము కలుగును.

ప్రారబ్ధము తప్పదని శ్రుతులలోను శాస్త్రములలోను పలుచోట్ల వ్రాయబడుటకు గొప్పకారణముకలదు. పూర్వజన్మవాసన అంతసులభముగా నశించునదికాదు. విశేషప్రయత్నముననే గాని నశింపదు. మాటలవలననేమియు ప్రయోజనములేదు. "ప్రారబ్ధముతప్ప"దనుమాట సర్వసాధారణముగ కష్టకాలముననే జనసామాన్యమునందు వాడుకలోనున్నది. ఆపద వచ్చినప్పుడు దుఃఖోపశమనమును చేయుటకును, అసత్యములయిన ప్రాపంచిక వాసనలనుండి తప్పించుటకును బుద్ధిమంతులగు ప్రాచీనబుధులు జాగ్రత్తగ నాలోచించి "ప్రారబ్ధం భోగతో నశ్యేత్" అనివ్రాసిరి.

రంగ డనువాని ఏకపుత్రుడు జ్వరమువలన చనిపోయెను. విచారగ్రస్తుడగు రంగని యొద్దకు వెళ్ళి పరామర్శ

చేయుచు "రంగా! పడగలిగినన్నిపాట్లు పడినావు. నీవేమి చేయగలవు? ప్రారబ్ధ మనుభవింపక తప్పదు. ధర్మరాజంత వానికి, దశరథుడంతవానికి, ప్రారబ్ధమనుభవింపక తీరినది కాదు. మనమనగనెంత, మనపిల్లలైన మన దగ్గరనేయుండును. దుఃఖించినలాభమేమి? ధైర్యము తెచ్చుకొనుము" అనియే పలుకవలెను. ఆలాగుకానప్పుడు ఆరంగడు "అయ్యో ఆమందు తెచ్చిన బ్రతుకునేమో, ఈవైద్యుని పిలిచిన పిల్లవానిని బ్రతికించునేమో, డబ్బుఖర్చుపెట్టక చేతులార నేనే పిల్లవానిని చంపితిని" అని వాడు బ్రతికియున్నంతకాలము దుఃఖించుచుండును దాన సంసారబంధముబిగియుచుండును. వానికి శాంతిలేదు. కాన సర్వసాధారణముగ ప్రారబ్ధము తప్పనని చెప్పకూడదు. దానవెక్కడ నర్థకమున్నది. కాని వాస్తవముచే ప్రారబ్ధములేదు. సాధకునకున్నది. వాడు సాధనాబలమున నిరాటంకముగాప్రారబ్ధమును తప్పించుకొనగలడు. మిత్రుడా! ఇప్పుడు నీసంశయములన్నియువిడచినిర్మలహృదయుడవైభగవదారాధన నేయుము; నిశ్చలమైన భక్తునకు జగన్మాతకృపవలన జ్ఞానమలవడును. దానసంసారసముద్రమును దాటగలవు. ప్రారబ్ధము తప్పదని యూరకుండకుము. భగవంతుడు నిన్ను రక్షించుగాక. ఓమ్ శాంతి శ్శాంతిశ్శాంతిః—

ప్రాచీనగురుశిష్యులు

కోలాహలం సీతారామరాజు గారు

సరస శాల్యన్న భోజనముగల్గదునాఁడు
కందమూలఫలాదికములెకాని
ఎలుక, కాకము, పాఠములను జెప్పరునాఁడు
పరమాత్మబోధకత్వంబెకాని
నిర్జీవవస్తుసన్నిధి యెక్కడిదినాఁడు
ప్రకృతిజీవైక్యభావంబెకాని
స్వార్థపరాయణత్వంబు గల్గదునాఁడు
సకలవిశ్వహిత ప్రసక్తికాని
గీ. కాలహరణంబొనర్చు టెక్కడిదినాఁడు
ధరపరోపకృతి ప్రయత్నములెకాని
ప్రకటడాంబికములు గానరావునాఁడు
దంభరహితనిసర్గవర్తనమెకాని.

సీ. నేర్చుకొందురుఫలానీక మిచ్చెడు వన
స్పతులయస్వార్థస్వభావములను
గ్రహియించుచుందురు ప్రకృతియందలివస్తు
యాథార్థ్యమైన రహస్యములను
ఆనుచుందురుపావనాశ్రమంబులపొంత
హరిణశాబకము ప్రేమామృతంబు
అభ్యసింతురు దేశికాగ్రణిపదదాస్య
మున దేశసేవా సముద్యమంబు
గీ. అనుగమింతురు వైదికాధ్యయనములను
పావనాభీష్టదము, పరబ్రహ్మపదము,
సతతసదసద్వివేక ధీశాలురైన
బ్రహ్మచారులు గురుకులావాసులగుచు.

సీ. ధనములేకున్నఁ బొమ్మనరు దేశికులు వి
ధ్యుక్తప్రవర్తనం బున్నఁ జాలు
ప్యాసైననే లాభమను నిబంధనలేదు
విజ్ఞానపదవి యబ్బినను జాలు
పట్టణావాసంబు పనిలేదు విద్యకై
మునిపల్లియను వసించినను జాలు
చీనిచీనాంబరాలూన నక్కఱలేదు
రచితకౌపీనధారణముచాలు
గీ. హర్మ్యములుబళ్లకై యగత్యమ్ములేదు
పర్ణశాలలు నాశ్రమోపాంతములును
జాలు నేమియు ద్రవ్యనష్టంబులేదు
శిష్టులైనట్టి ప్రాచీనశిష్యులకును.

ఆ. శమము, దమము, తపము, సత్యంబు, శౌచంబు,
పౌరుషంబు నుగ్గుబాలతోడ
శిష్యవరులకుఁ గ్రమశిక్షతో బోధించు
ధన్యతముల గురులఁ దలఁతు మదిని.



ఆంధ్రసోదరసంఘము, జమషెడుపూరు



శ్రీయుత తుర్లపాటి గోవర్ధనరావుగారు, బెజవాడ



శ్రీమతి వేమగంటి పాపాయమ్మగారు, కాకినాడ



శ్రీయుత గోటేటి వెంకటచలం పంతులుగారు



శ్రీయుత వాసిరెడ్డి నాగేశ్వరరావుగారు, నేమూరు, గుంటూరుజిల్లా



బదరీనాథ సాధు, శ్రీమత్పరమహంస పరబ్రహ్మానంద యోగీంద్ర
సరస్వతిస్వామిగారు, పరబ్రహ్మానందాశ్రమము, తిరువణ్ణామలై



శ్రీయుత జయంతి చినకామేశంగారు,
యం, యస్. సి., పి. హెచ్. డి.



శ్రీయుత కుసుమ ధర్మన్నగారు,
రాజమహేంద్రవరము



శ్రీయుత వల్లభనేని
రామబ్రహ్మ చౌదరిగారు,
గొల్వేపల్లి, గుడివాడతాలూకా

పారలౌకికతత్త్వము

సోమయాజుల వేంకటరామమూర్తి గారు, బి.ఎ., యల్. టి.

౧

మానవుడు మృతిజెందినవెనుక నెచ్చటికేగును? దేహము త్యజింపబడినను, అస్తిత్వము నాశనమగునా, లేదా? ఇట్టి ప్రశ్నలకు, నిశ్చయముగా నుత్తరమొసంగుట సులభసాధ్యము కాదు. మనకు సాధారణముగా గోచరమయ్యెడి మానవ జీవితాద్యంతములు వరుసగా సూతికాగృహమును, శ్మశానవాటికయును. శ్మశానము లేక సమాధికానల మానవజీవితమున కెట్టి యవస్థాంతరముండును? అనుసమస్యను పగులగొట్టుట చాలకష్టము. అయినను పుణ్యపురుషులగు కొందరు ఋషులు, ఋషితుల్యులగు కొందరు పాశ్చాత్యతత్త్వ విజ్ఞానులును ఈ సమస్యకు తగిన సమాధానమును గావించియున్నారు.

సాధారణముగా మానవులందరును, మరణానంతర మేమియు లేదనియును, మృత్యువే అన్నిటికిని అంత్యపరిణామమనియును, జీవితకాలము పరిసమాప్తి నొందినపిదప అంతయు నొక పెద్ద యంధకారము లేక శూన్యమనియును, ఈ జడదేహమే దేహమనియును, ఈజడజగత్తే జగమనియును విశ్వసించుచున్నారు. భారతదేశమందలి ప్రాచీన ఋషులుమాత్రము సత్యమును సిద్ధాంతము చేసియున్నారు. మానవుని జడదేహమం దొక సూక్ష్మదేహము వ్యాపించియున్నదనియును, ఆ సూక్ష్మశరీరమున కీస్థూలశరీరము ఆవరణమాత్రమనియును వారు పరిశీలించి తెలిసికొనిరి. ఇందు భారతీయులు ఇతరదేశీయులకంటె మేధావంతులనియును, సత్యగ్రాహులనియును గోచరింపకమానదు. హైందవులు ప్రాచీనార్యఋషుల సంతతివారు.

‘హిందూ’ అను శబ్దమునకు ఉత్పత్తిట్లున్నను వర్తమానకాలమునం దధఃపతితులైయున్న హిందువులు తపోధనులగు ఋషుల సంతతివారలే. ఆకారణముననే ఆధ్యాత్మిక పక్షద్రష్టయగు హిందూజాతియందు శిష్టాచారములును, ధర్మకర్మములును, యోగ తపములును నశింపక వంశపరంపర వచ్చియుండి నేటికిని దృఢముగా నిలిచియున్నవి. క్రొత్తమతము లెన్నియోవచ్చి నశించినవి; కాని హిందూమత మెన్ని గాలివానలు వచ్చినను ప్రాలక ధ్రువమై, ప్రత్యక్షమై నిలిచియున్నది. కొంతకాలమున కన్ని మతములును హిందూమతసూత్రములేసత్యములని గ్రహించి హిందూమతమునం దైక్యము చెందినచో యాశ్చర్యమేమియును లేదు.

బౌద్ధమతమును ఆధ్యాత్మిక తత్త్వమందే దృష్టినిలిపి ధర్మమును సృష్టించి శ్యామ (Siam), సింహళ,బర్మా,(Burma)చీనా, జపాను, మున్నగుదేశములందు తన మతతత్త్వ ప్రచారముగావించి ఒకక్రొత్త జాతిని నిర్మించినది. ఆసియాఖండమునకు పశ్చిమదిశ నున్న పేలెస్టేను రాజ్యమందలి యహూదీవారి తత్త్వముకూడ నిట్టిదియే. యహూదీల యంతిమగురువగు ఈసామసీహ్ అనునాతడు జడజగమునందలి సుఖదుఃఖములకు ప్రాముఖ్యమునీయక, మానవుల బాహ్యశరీరము క్షణభంగురమనియును, అసారమనియును దేహమునందలియాత్మ యొక్కటియే శాశ్వతమనియును బోధించెను.

పాశ్చాత్యదేశములందు మాత్రము నాస్తికత్వము ప్రబలము. ప్రాగ్దేశములకును, పశ్చిమదేశములకును ముఖ్యమగు భేద మిదియొక్కటి. పాశ్చాత్యదేశస్థులైహికవ్యాపారములందు తగుల్కొని పరలోకమును మరతురు. ఈప్రబలనాస్తికత్వము, ప్రచండమగు ఈ యవిశ్వాసము ఒక్కచినమున మేలే. అవిశ్వాసమే లేకున్న శాస్త్రచర్చకును, తర్కమునకును తావుండదు. చర్చలేకున్న సత్యము దురవగాహ్యమగును. ఆకారణముననే కాబోలును పుణ్యశీలురగు ఆధ్యాత్మికవాదులు వారలకు, అనగా పశ్చిమదేశీయులకు, నిజతత్త్వమును దెలుపుటకై పృథ్వితో నూర్ధ్వలోకమునకు సంబంధము కల్పించి, వారలమానసికాంధకారమును పోగొట్టుట కిపుడు ప్రయత్నించుచున్నారు! పాశ్చాత్యదేశములం దిపుడు పరలోకవాసుల యాగమనమును గూర్చియు, సాంకేతికములవలనగాని, పూర్వరూపధారణమువలనగాని వారివారి బంధువులకును మిత్రులకును కాన్పించి వారలకు సత్యమగు తత్త్వమును బోధించుచుండుటయును మన మిటీవలవినుచున్నాము. సర్ ఆలివర్ లాడ్జి, ఆర్థర్ కోనన్డాయిలు మున్నగు శాస్త్రజ్ఞు లొకానొకప్పు డాధ్యాత్మికతత్త్వము, పరలోకము— వీనిని విశ్వసింపకుండెడివారు. వారసహితము నేడు, స్వానుభవమువలనను, స్వయంకృషివలనను, పరలోకవాసులను ఛాయామూర్తులను సందర్శించి వారితో సంభాషించి, నిజమును గ్రహించి నాస్తికత్వమును పారదోలి, పరలోకమును విశ్వసించుటయేకాక ప్రపంచమున కంతకును ప్రబోధము చేయుచున్నారు.

ఇదియంతయు మన కత్యాశ్చర్య జనకమై యుండవచ్చును. ఏలనన — అదృశ్యమై, కేవలమూహ్యమైయుండు పరలోకమెచ్చట, దేవశక్తి సంపన్నులగు ఏతల్లోకవాసు లెచ్చట, పాపభూయిష్ఠమగు పృథ్వి యెచ్చట? — ఈరెంటికిని సంబంధవ్యాపారములు సాధ్యమగునా? వట్టిది; ఇదియంతయును భ్రమ — అని మనకు తోచవచ్చును. మనము సాంసారిక విషయ వ్యాపారములందు మునిగి తేలువారమగుటచే మన కిదియంతయును మిథ్యవలె గానవచ్చును. పరలోకనివాసులు సద్జ్ఞాన, సముజ్జ్వల, సదాశయ మహాపురుషులనియును, అవసరమైనచో వారు పృథ్విపై సంచారము గావింతురనియును, మానవులకు మంచికార్యములందు వారు సహకారులగుచు మేలుచేయుచుందురనియు నూహించుట మనవంటివారికి చాలకఠినము. కాని, అదృష్టవశమున, పాశ్చాత్యశాస్త్రజ్ఞు లనేకు లీవిషయమును చక్కగా పరిశీలించి, పరలోకవాసులు, నరులకు మిత్రులనియును, మానవులమంగళమునకే వారు సదాపాటుపడుచుండువారనియును ఎరింగిరి.

అమెరికా ఖండమందలి విశాలసంయుక్త రాజ్యవాసు లిపుడు ఆధ్యాత్మికతత్త్వమును — పదార్థ విజ్ఞానతత్త్వమువలెను, రసాయన శాస్త్రతత్త్వమువలెను నిశ్చయమనియు, ప్రత్యక్షమనియు నమ్ముచున్నారు. న్యూయార్కు, బోస్టను మున్నగు ప్రసిద్ధనగరములందు ఆధ్యాత్మిక తత్త్వవిజయపతాక మెగురుచున్నది. ఆయాస్థలములందు సభలుస్థాపింపబడినవి. జడవాదులగు నాస్తికు లనేకులుఛాయామూర్తులను కన్నులారసందర్శించి, కర్ణములచేవారివాక్కుల నాకర్షించి ఇంక ననేకమార్గముల వారిసాక్షాత్కారమును గాంచి భక్తిపూర్వకముగా హస్తములజోడించి పరమేశ్వరునకు ప్రణమిల్లుట నేర్చుకొనిరి. ధర్మకర్మములను త్యజించినవారు సహితము భక్త్యుచ్ఛ్వాసమున కన్నుల నశ్రుజలంబులురాల్చి ఈశ్వరోపాసనమావశ్యకమని యొప్పుకొనిరి. సుప్రీముకోర్టుకు ప్రధానజడ్జియగు జార్జి ఎడ్మండు, వైజ్ఞానికాగ్రగణ్యుడగు ప్రొఫెసర్ రాబర్టు హైర్, జేమ్సుమేప్స్ మున్నగు ప్రతిష్ఠితవ్యక్తులు వైజ్ఞానిక పద్ధతుల ననుసరించి, స్తనశల్యపరీక్ష గావించి, తుదకు పారలౌకికతత్త్వమును గ్రహింపగలిగిరి.

మానవుడు మరణానంతరము బాష్పములందు లీనమై యంతరింపడనియును, మృతిజెందినను ఆత డన్నియవయవములను గలిగి, ప్రకృతియుక్తమగు సూక్ష్మశరీరమునుధరించి, సూక్ష్మజగత్తునందు నివసించుచుండునని వారు తెలిసికొనిరి. అమెరికాయం దుద్భవించిన ప్రబలతరంగమగు, ఈ యాధ్యాత్మికసారము కొలదిదినములకె యూరపుఖండము * వరకు వ్యాపించెను. ఇతిహాసప్రసిద్ధులగు మాధ్యమికులు (Medium) అమెరికానుండి యూరపువిచ్చేసి పరలోకతత్త్వము నుపదేశింప మొదలిడినపుడు సర్ విలియమ్ క్రూక్సు, డాక్టరు వాలెస్ మున్నగు శిల్పవిజ్ఞానశిరోమణులు కొందరు ౫-వత్సరములును, మరి కొందరు పదివత్సరములును పరీక్షించి, ఆధ్యాత్మికవాదము నిజమని గ్రహించిరి. ఈరీతి నింగ్లాండు, ఫ్రాంసు, జర్మనీ, రష్యా, ఇటలీ దేశములందనేకులువైజ్ఞానికులు ఆధ్యాత్మికతత్త్వము విశ్వసించువారైరి. వారందరును పరలోకము ప్రత్యక్షసత్యమనియును, పృథ్వినివిడనాడిన వారచట సూక్ష్మశరీరధారులై జీవించియుందురనియును ఏకగ్రీవముగ పలికిరి. స్థూలశరీరమునుండి విముక్తులైన యాత్మలకు కొన్నింటికి దేవత్వము సిద్ధించుచుండును. కొన్ని ఉపదేవత లగును. మరికొన్ని వీరికి మధ్యవర్తులై అనుతాపదగ్ధులగు మోక్షాభిలాషులగును.

పాశ్చాత్య వైజ్ఞానికులనేకులు, సూక్ష్మశరీరధారులగు ఛాయామూర్తులను సందర్శించి వారివారియనుభవములను వ్రాతమూలముగ నుంచి యుండుటచే, ఈశాస్త్ర మొక పెద్దసాహిత్యమై యలరారుచున్నది. దీనినే ఛాయాదర్శనశాస్త్రము(Philosophy of apparitions) అందురు. ఈ పారలౌకిక శాస్త్రమునకు వర్తమానమున శిక్షిత జగమునందు — ఆధ్యాత్మిక విజ్ఞానము, ఆధ్యాత్మ దర్శనము, ఆధ్యాత్మధర్మము — అనుపర్యాయపదములు కలవు. ఇంగ్లాండునందు విలియంస్టేంటను మొదలగులోకమాన్యపండితులయొక్కయు, సూక్ష్మానుసంధాననిపుణులగు అనేక మాధ్యమికులయొక్క యనుభవములసారమే నేడు ఆధ్యాత్మ ధర్మమను పేర బరగుచున్నది. ఈతత్త్వసార మీదిగువ కొన్ని సూత్రములుగా వ్రాయబడియున్నది:—

1. ఈ విశాలజగమునకు కారణుండును, కర్తయు, జీవమును జగదీశ్వరు డొకడుకలడు, ఆతడద్వితీయుడు; అనంతుడు; అనంతజ్ఞాని; అనంతశక్తి; మరియు నాతడు సర్వాశ్రయుడు, సర్వవ్యాపియగు పరమాత్మ.

2. జీవము కీటానుకీటములనుండి క్రమముగా ఉన్నతమై, ఇహలోకమునందు మానవరూపముతో నుత్పన్నమై, జడదేహమును విడిచినపిమ్మట చర్మచక్షురింద్రియముల కగోచరమగు ఆధ్యాత్మిక జగమునందు సూక్ష్మశరీరముతో నియమానుసారముగ ఉన్నతమార్గమున బోవుచుండును. ఈయౌన్నత్యము సర్వజనలభ్యము. నేడత్యంత నిష్ఠురులును, పాపులును, పరపీడకులును, విశ్వాసఘాతకులును, పరస్వాపహారకులు నగువారు ఆధ్యాత్మికజగమునందు తాపాగ్నిచే దహింపబడి, శుద్ధులై, తుదకుచ్చశ్రేణిదగు దేవత్వమును పొంది, దేవభోగ సుఖసంపదల కధికారులై జగదీశ్వరునికి ధన్యవాదములు చేయుదురు.

3. మనుష్యుడు ఈలోకమునం దొనరించిన ప్రతికృత్యమును, ప్రత్యేకమానసిక భావమును — అదిమేలైనను, కీడైనను, పవిత్రమైనను, అపవిత్రమైనను, సత్యమైనను, అసత్యమైనను, కఠోరమైనను, మధురమైనను — ప్రతిముహూర్తమునందును పరలోకమునం దంకితమగుచుండును. ఆయాకార్యములను, భావములను, వాక్కుల ననుసరించి ఆతడాధ్యాత్మిక జగమునందు సుఖపూరితశీతల సమీరమునుగాని, దుఃఖజనిత దగ్ధవాయువులనుగాని యనుభవించుచుండును. కాని పతితపావనుండును, అధమతారణుండునగు పర

---

* వీరిసాహాయ్యమున పరలోకవాసులతో సంభాషించుట సాధ్యమగును. వీరి కిట్టి శక్తికలదు.

మాత్మని కృపచే దుఃఖ మచిరకాలమునందే పరిసమాప్తినొందును. దుఃఖరూపమగు నగ్నియందు విశుద్ధుడైనపిమ్మట ఆపతితుడు మెల్లగా నవజీవనము నవలంబించి, ఉచ్చతరధామమునందు స్థానమునుగొనును. అనగా మనచరిత్రయొక్క నిర్మలతయే మనముక్తికి సోపానము.

4. సాంసారిక ధనసంపత్తియును, వైభవములును ఒక్కరి భోగమునకై నిర్మింపబడినవికావు. "పరోపకారార్థమిదంశరీరమ"ను సుభాషితము ననుసరించి, ఐహికసంపదలను తనమానవ సోదరులబాధ నివారించుటకై వినియోగించువాడే ధన్యుడు. ఏమానవుడీవిషయమును మరచి తుచ్ఛములగు భోగముల నపేక్షించి, ప్రాణులను హింసింప స్వార్థపరుడై మెలంగునో ఆతడు సింహాసనారూఢుడగు సామ్రాజ్యాధిపతియైనను, ఆతనిసామ్రాజ్యము దిగంతవిశాలమైనను, పరలోకమునందు కల్పనాతీతదుఃఖమును దుర్గతిని పొందును.

5. పరలోకమును, సూక్ష్మతరపరమాణువులచే రచితమగు విస్తృత ప్రపఞ్చవలెనేయుండి, సూక్ష్మతర. పరమాణువులకంటెగరితమగు సర్వాంగసంపన్నులగు మూర్తులకు నెలవైయుండును.

6. ఈశ్వరునియం దంతఃకరణ పూర్వకమగుభక్తి, మానవులయెడ ప్రేమను, గురు, జననీజనకులసేవ, ఉపకార మొనర్చిన వారియెడ కృతజ్ఞత, కర్తవ్యపాలనము, మానసికపారిశుద్ధ్యమునకు ప్రయత్నము, సర్వయత్నములందును సత్యమును పాలించుట—ఇవి జీవితకాల నిత్యధర్మములు.

7. లోభ,లాలస, స్వార్థాభిలాషములచే,పరావమాన, పరపీడనముగావించువారలు పరలోకమునందు దేవాత్మలశాసనముచే—వారిహలోకమునందు పీడించిన యాత్మలను క్షమాప్రార్థనము గావింపవలసిన బాధ్యులగుదురు. వారట్లు క్షమాప్రార్థనమును గావింపకుండినంతవరకును, వారిపాపములకును ప్రాయశ్చిత్తము కానేరదు. అందుచే వారున్నత మార్గపథికులు కాజాలరు. ఈవిషయము దేవతలయాజ్ఞ; బహుకఠినము.

8. ఇహలోకమునందు దుష్టులై, వారివారికర్మఫలములనుబట్టి ప్రేత, పిశాచగణములలో చేరెడువారును అతి భయంకరశాసనములకు వశవర్తులై, క్రమముగా సన్మార్గమున నడుచుటకు బాధ్యులయ్యెదరు. తుదకు వారికిని ముక్తి సంప్రాప్తించును.

౨

హైందవులు పారలౌకిక విజ్ఞానమందు ప్రాచీనకాలమునుండియు ప్రావీణ్యులనియును, వారీవిషయమునం దత్యంతకృషిగావించి అనేకమర్మముల దెలిసికొనిరనియు నీవరకే తెలిపియున్నారము. వేద, పురాణేతిహాసములును, ఉపనిషత్తులు నీవిషయమును వేనోళ్ల ప్రబోధించుచున్నవి. హిందువులు పరలోకగత. జననీజనకుల స్వర్గశాంతికై యథావిధి శ్రాద్ధతర్పణాదికార్యముల నెరవేర్తురు.. స్వర్గవాసులగుపితరులను పూజించినగాని వారు పసిబిడ్డలకుసహితము మాహార మొసంగరు. పితృదేవతల కగ్రభాగమొసంగినగాని వారేనూతనపదార్థమును భుజింపరు. వారిశ్రాద్ధపార్వణాది కార్యములు వస్తుతః పితృగణములను పూజించు నిమిత్త మేర్పరుపబడినవే. పరలోకగత మాతాపితరులను - పూజించు వారిని పితృవ్రతులని పిలుచుచున్నారము. శ్రీమద్భగవద్గీతయందును "పితౄన్యాన్తి పితృవ్రతాః" అని చెప్పబడియున్న విషయము అందరికిని తెలిసియేయున్నది.

మనలో నింగ్లీషుచదివిన పండితులు కొందరు ఈశ్రాద్ధవిషయమును హేళనముగావించి, నిరసించి, కుతర్కము గావించుటకు ప్రారంభించిరి. అట్టిసమయమున దైవవశమున యూరపుఖండవాసియును,ప్రత్యక్షవాదియును, వైజ్ఞానికుడునగు విద్వాన్ ఆగస్టుకామ్టె అను మహానుభావుడు తనస్వర్గగతప్రణయినికై శ్రాద్ధ సదృశముగావించెను. ఈసమాచారమునువిని అనేకయువకులీశ్రాద్ధతర్పణాది విషయమందలి సత్యమునుగ్రహింప మొదలిడుటయేకాక వారితల్లిదండ్రులకు యథావిధిగను, శ్రద్ధాపూర్వకముగను శ్రాద్ధక్రియలు గావింప నారంభించిరి. ఇదిచాల ప్రశంసనీయమగు విషయమేకాని, దీనివలన మనకొక సంగతి (చాల విచారకమగునది) ప్రత్యక్షముగా రుజువగుచున్నది:— ఏసత్యమునను పాశ్చాత్యులు చెప్పినగాని మనకు పథ్యముకాదు. శంఖమునబోసినగాని తీర్థముకాజాలదుకదా?

* * * * * *

తనసేనచే సురక్షితుడై, భద్రసింహాసనారూఢుడైన సామ్రాజ్యాధిపతి మరణించెను. అల్లెందరు చక్రవర్తులు మరణించలేదు,రూపగుణహీనుడును, భోజనవస్త్రములకు దూరమై చెట్టుక్రిందకూరుచుండి దారినివచ్చిపోయెడు ధనమత్తుల ధర్మమునకై చేయిచాచెడు భిక్షుకుడును మరణించెను. తల్లిహృదయసీమను పరుండి ఆనందముగా ఆటలాడెడు శిశువును తనతల్లిదండ్రుల కర్మదోషమున అకాలమరణము నొందెను. యువకుడు తన నవయౌవన సుందర పత్నితో నేకాంతగృహమున ప్రణయోల్లాసమనస్కుడై కర్మవశమున కాలధర్మమునొందెను. మృత్యువు ప్రతిదినమును అందరకేదోయొకవిధమున గోచరించుచు అనుభవవేద్యమే యగుచున్నది. "జాతస్య మరణం ధ్రువం"— ప్రపంచమున ప్రవేశించిన వారందరును మృత్యుమార్గారూఢులై యున్నారు. ఇట్టిసందర్భమున ముఖ్యముగా నీక్రిందిప్రశ్న తోచకపోదు:— మానవుడు మరణానంతర మెచ్చటికేగును!—ఆతని దేహపంజర మగ్నిలోదహింపబడినకాని, జడప్రకృతిగర్భమున పూడ్చబడినకాని నశించునుకదా! శరీరముదక్క అవశిష్టమగునది వేరెద్దియైననుకలదా? అదిమనకు దృష్టిపథమునఁ బడికాని, వేరొకవిధమునకాని అనుభవవేద్యమగునా?—మనశాస్త్రములం దీప్రశ్నములకు సమాధానము చిక్కుచున్నది. మరణము మానవజీవితమునకంతము కానేరదు ; జీవితమను మాసపత్రికా ముఖంబున ముద్రితములగు కొన్నికథలవలె 'సశేషము' ; ఈమాసపత్రికయందు కొంతవరకు ముద్రింపబడి

స్థలము లేమిచే ముందురాబోవు పత్రికయందు శేషము ముద్రింపబడునని, మానవజీవితముజన్మాంతరము గొనును.

హిందూశాస్త్రములు వేలకొలది సంవత్సరముల క్రిందట, అనగా యూరోప్, అమెరికా, ఆస్ట్రేలియా మున్నగు రాజ్యములు ఘోరమృగములకీతిని వనచరులగు మానవులకు నివాసభూములై యుండినపుడు— గంభీరస్వరమున, సమస్త సభ్యజగమునకు నీవిధముగ చాటినవి:— "జీవాత్మనాశనమొందు; దానినస్త్రము ఛేదింపజాలదు; అగ్నిదహింప జాలదు; జలము తడుపజాలదు; వాయువెండింపజాలదు"— భగవద్గీతను దిలకింపుడు.

నైనం ఛిందంతి శస్త్రాణినైనం దహతి పావకః,
నచైనం క్లేదయ న్త్యాపో నశోషయతి మారుతః.

గీతయింకను ఉపదేశించుచున్నది. ఏవిధముగామానవుడు జీర్ణవసనమును త్యజించి నూతనవస్త్రమును ధరించునో అదే విధి జీవాత్మ శరీరమును వీడినపిమ్మట సూక్ష్మతరనవీనదేహమును ధరించి జీవితకార్యములం దగ్రసరమగును.

వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి;
తథాశరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ.

వ్యాస, వసిష్ఠ, వాల్మీకాది మహామునులెల్లరును ఈయమూల్య సత్యమును భిన్నవిధముల నుపదేశించియున్నారు. వాల్మీకికి హృదయారాధ్యుడగు శ్రీరామచంద్రుడు జానకిమాత యగ్నిపరీక్షాసమయమున సూక్ష్మశరీరధారుడగు దశరథుని దర్శించెననియు, అతనికి శ్రీరాముడు ప్రణమిల్లెననియు చెప్పియున్నాడు. కృష్ణద్వైపాయనుడు వ్యాసవర్ణిత మహాభారతమునందు, కురుక్షేత్రయుద్ధము సమాప్తమైనపిమ్మట, రణరంగమున మరణించి వీరస్వర్గమును జూరగొన్న కురువీరులనేకులు గంగాతీరమున, శోకాకలితలగు తమతమ సహధర్మిణులకు స్పర్శయోగ్యమూర్తులై చూపట్టి మనశ్శాంతి కలిగించిరని వ్రాసి యున్నాడు. మన మీకన్నియు అస్వాభావికములనియును, అశ్రద్ధేయములనియును భావించుచుంటిమి. కారణమేమన, వీనికి ప్రమాణము జడవిజ్ఞానమునందు దొరకకుండుటే. ఆధ్యాత్మికవిజ్ఞానమందు వేలకొలదిప్రమాణము లున్నను మనకవి ప్రమాణములు కావు. కాని సౌభాగ్యవశమున నేడు పశ్చిమదేశములందు ఇటీవల వీనికి జడసంబంధములగు ప్రమాణములు దొరకుటచే; ప్రాచీనభారతఋషుల వాక్కులు రిత్త పోలేదు ఋషిగణములు పరలోకగత మాతా పితరులతో సంభాషించు సమయమున

ఆకాశస్థ నిరాలంబ వాయుభూత నిరాశ్రయ,
ఇదం నీర మిదంక్షీరం స్నాత్వా పీత్వా సుఖీ భవ.

అని యందురు. ఉక్తశ్లోకమునకు భావార్థమేమన, "మీరీసమయమున ఆకాశిక దేహమును ధరించియున్నారు. ఈ పృథ్వియొక్క పదార్థము లేవియును మీకవలంబులు కావు. వాయువు నేత్రముల కగోచరమగునట్లు మీరు నాకు గోచరముకారు. మీకొరకు నే నీజలదుగ్ధపూర్ణాంజలినొసంగుచున్నాను. మీరు పరితృప్తు లగుదురుగాక !"

* * * * * * *

పైని ఆకాశిక దేహమని చెప్పబడినదానినే నేడు విజ్ఞానశాస్త్రమందు Ethereal Body అని పిలుచుటకు శాస్త్రజ్ఞులు సమ్మతించియున్నారు. అందరియందును కొలదిగనో గొప్పగనో ఒకానొక ఆకర్షణ శక్తిగలదు. దాని సాహాయ్యమున సూక్ష్మశరీరులగు ఆత్మలు జడజగముతో సంబంధము కలుగజేసికొనుటకు సమర్థులగును. ఈయాకర్షణశక్తి (Magnetism) అధికముగా నున్నవారు పరలోకగతాత్మల నాకర్షింతురు. అట్టివారినే మాధ్యమికులు (Mediums) అని పిలుచుచున్నారు. ఈమాధ్యమికవ్యక్తి ఇంకను శక్తిమంతుడు, కాక శక్తిమంతురాలైనచో అతని, లేక ఆమెయొక్క శరీరమునుండి ఒకానొకసూక్ష్మతరశక్తి (లేక అది పదార్థము కావచ్చును) ప్రవహించుచుండును. ఆత్మ పదార్థము నాధారముగా జేసికొని, నయనేంద్రియగోచరమగురనపూర్వ శరీరమును ధరించి మానవులకు దర్శన మొసంగును. ఇట్టియాత్మల ఛాయాపటములు సహితముతీసియున్నారని మనమిటీవల వినుచున్నాము. ఈసూక్ష్మతరపదార్థమునే శాస్త్రజ్ఞులు ఎక్టోప్లాస్మ (Ectoplasm)అని చెప్పుదురు.

ఆధునికేతిహాసము

3

పాశ్చాత్యులుకొంతకాలము వరకును పరలోకమును, ఆలోకవాసులగు ఆత్మలను, ఇంద్రియముల కనుభవవేద్యము కాకుండుటచే శాస్త్రసమ్మతముకావని వక్కాణించి యుండిరని ఈవరకే తెలిపియుంటిమి. కాని ఈకర్కశ నాస్తికులందరును ఒక్కదినమున కండ్లుతెరచి సత్యమును గ్రహించిరి. 1848 సంవత్సరము మార్చి 31 తేది, ఆధ్యాత్మికతత్త్వేతిహాసమున స్వర్ణాక్షరములతో లిఖించుటకు యోగ్యమగు దినము. ఏలనన ఆదినమున అమెరికాఖండమునందు నాస్తికత నాశనమొందుటకు ప్రారంభించెను.

అమెరికా దేశమునందు న్యూయార్కుమహాపట్టణమునకు సమీపమున హైడ్స్విల్ (Hideswill) అనుచిన్న నగరముకలదు. అందు జాన్ ఫాక్సు (John fox) అను కర్షకుడు తన గృహమున భార్యతోడను, ఇరువురు కుమార్తెలతోడను కాపుర ముండెను. వారాయింటియం దనేకసార్లు టక్, టక్, దప్, దప్ అనుశబ్దములను వినుచుండుటచే, గృహము పిశాచపీడితమని యోచించి భీతిల్లుచుండిరి. ఈయుపద్రవము 1848 ఫిబ్రవరి మాసము వచ్చుసరికి అన్యరూపమును ధరించెను. ఇంటియందలి కుర్చీలు, మేజాబల్లలు మున్నగు సామానులటునిటు ఆకారణముగా కదలుచుండుటయును, వస్తువులు తమ యథాస్థానముల వీడివేరు ప్రదేశముల నలంకరించుటయును ప్రారంభమయ్యెను.

ఇట్లుంటచే గృహయజమానుడగు ఫాక్సును, ఆతనికుటుంబమును కంటికి నిద్దుర లేక, మనశ్శాంతిని గోల్పోయి బాధపడుచుండిరి. మార్చి 31 తేది రాత్రి జాన్ ఫాక్సు ఒకగదిలో పండుకొనెను. ఆతని భార్యయు, పిల్లలును వేరొకగదిలో శయనించిరి. ఇట్లు కొంతకాలము వారు శయినించిన పిదప కుమార్తె లిరువురును (వారినామములు కేట్, మార్గరేట్,) త్రుళ్లిపడిలేచి, “అమ్మా, అది మరలవచ్చినదమ్మా నాచేయినిప్పుడే పట్టుకొనినది. ఆచే యెంత చల్లగా నున్నది!” అనికేకలు వేయ నారంభించిరి. తల్లిదండ్రు లిరువురును మనమున భీతిచెందినవారేయైనను యథారీతిని గాలి వీచుటచే గలిగిన శబ్దమనియును, ఎలుకలు ప్రాకుటచే అట్టిస్పర్శ కలిగినదనియును ఏమేమో సమాధానములు చెప్పసాగిరి; కాని వారిబిడ్డల కది సమంజసముగా తోచలేదు. వారిలో చిన్నదియగు కేట్ ధైర్యమువహించి ఆయదృశ్యశక్తి నుద్దేశించి, “ఓయీ, నీవెవ్వరైనను సరియే. సరిగాపదిసార్లు శబ్దముచేయగల్గుదువా? “అని ప్రశించెను. ఆమెమాట లింకనుపూర్తికాక పూర్వమే—ఆశ్చర్యము—సరిగా పదిదెబ్బలు టక్కుటక్కుమని విననయ్యెను. అప్పుడు ఫాక్సు గృహిణి కొంచెము ధైర్యము దెచ్చుకొని, “నాపెద్ద కుమార్తెవయస్సెంత? అని అడిగెను. సరిగా 12 దెబ్బలు విననయ్యెను. (మార్గరేట్ వయస్సుసరిగా 12 వత్సరములే). కేట్‌వయస్సును అట్లే సరిగా చెప్పబడెను. అప్పుడు ఫాక్సు గృహిణి ఇరుగు పొరుగమ్మలక్కలను బిలిచి ఆయాశ్చర్యకరమగు సమాచారమును జూపెను. అందరును శబ్దకారితో మాటలాడి శబ్దమార్గమున యుక్తప్రత్యుత్తరముల బడసిరి. శబ్దకారి వారల ప్రశ్నలకు ఎట్లు సమాధానము చెప్పగలిగెనో మనకు సందేహము కలుగవచ్చును. ఇంగ్లీషు అక్షరమాలయందు 26 అక్షరములున్నవి కదా. అందుమొదటిదగు, ‘ఏ’ (a) కు ఒక్కసారిశబ్దము, (b) ‘బి’ కి రెండుదెబ్బలును......ఇట్లే దెబ్బల సంఖ్య అక్షర సంఖ్యకు సరిపోవునట్లుగా శబ్దమాలమున నొకభాష ఏర్పరుపబడి సంభాషణము జరుపబడియెను. ఈభాషవలన ప్రత్యుత్తరములను బడయుట కొంతఆలస్యమైనను సరిగా సమాధానములు వచ్చుచుండుట నెరింగి అచ్చట సమావేశమైన ప్రేక్షకులందరును అపరిమితాశ్చర్యము నొందిరి. ఈప్రశ్నోత్తరములవలన వారికాశబ్దకారియగు పరలోకానుగత యాత్మయొక్క పూర్వపు చరిత్రయంతయు నీరీతిని తేటతెల్లమయ్యెను:—

ఆ శబ్దకారి గతజన్మమునందొక (Pedler) అనగా వీధులందుచిల్లర వస్తువు లమ్ముకొని జీవించువాడు. ఆతడు విలువైన వస్తువులసహితమమ్ముచు గ్రామములు తిరిగి ధనమునుసంపాదించెను. నాటికి నాలుగైదు వత్సరముల క్రిందట నాతడొక మంగళవారమునాడు రెండుయామములకు కొంచెముపూర్వము ఆగృహమునకు(అనగా ఇప్పుడు ఫాక్సు కాపురమున్నగృహమునకు)విచ్చేసి యుండెను. అప్పటి కాగృహమునందు జాన్ సి. బెల్ (Jonn C. Bell) నామకుడును బలిష్ఠుడునగు ఒక కమ్మరివాడు నివసించుచుండెను. ఆతడు తనభార్యతోడను, లుక్రీషియా (Lucretia) అను పుత్రికతోడను ఆయింటియందు వసించుచుండెడివాడు. ఆచిల్లరవర్తకుని (Pedler) పేరు రజ్మా. ఆతనివద్ద నాడు 300 డాలర్లు(సుమారు వేయి రూపాయలు) నగదుండెను. ఆతడారొక్కమును ‘బెల్’ వద్దనుంచి ఆతని యాతిథ్యమును గ్రహించి, తనవద్దనుండినకొన్ని విలువైన యాభరణములను వేర్వేరుగా ‘బెల్’నకు జూపెను. వర్తకుడు భోజనాది కృత్యము లొనర్చిన పిమ్మట, తన గృహిణితో నేమో రహస్యము మాటలాడి భార్యను పుత్రికను వేరొకగృహమునకు బంపివేసెను. ఈరీతిని నాడాగృహమున బెల్ ఒక్కరుడే యుండెను. సాయంసమయమున బెల్లును, రజ్మాయును కలిసి భోజనముగావించిరి. కొంతసేపు వారచ్చటనేయుండి యిష్టాగోష్ఠి సలిపి రాత్రి నిదురించుటకు వేరు వేరు గదులలో శయనించిరి.

గంభీరమగురాత్రి అర్ధరాత్రి కావచ్చినది. ఇట్టిసమయమున రజ్మా మెడమీదనుండి ఒకవాడిగల ఆయుధము గీచినట్లయ్యెను. అతడరచుటకు ప్రయత్నించెనుకాని మాటలాడనశక్తుడయ్యెను. అప్పుడాతడు తన పార్థివదేహమును శాశ్వతముగా విడిచి పరలోకగతుడైనట్లు స్పష్టమయ్యెను. నిష్ఠురుడగుబెల్ ధనలోభముచే తన యింటికభ్యాగతుడై విచ్చేసిన రజ్మాను హత్యగావించి పాప మొడికట్టుకొనెను.

ఈవిషాదకరమగు కథను వినినవారిలో నానేక సుప్రసిద్ధులు కలరు. వారిలో ముఖ్యుడు డాక్టర్ డ్యుస్లర్ (Dr Dusler) అనునాతడు. ప్రశ్నోత్తరములవలన కేట్ శరీరమున ఆత్మల నాకర్షించు శక్తి (Magnetism) ఎక్కువగానున్నదనియును, దాని నాధారము చేసికొని రజ్మాయొక్క ఆత్మకు శబ్దములుచేయు శక్తి కలిగెననియును కూడ స్పష్టమయ్యెను.

1848, మార్చి తే 31 ది శుక్రవారమునాడీకథయంతయును సుమారు 70, 80 తగుమనుష్యులయెదుట శబ్దకారి వినిపించెను. తరువాత ఏప్రిల్ 10 తేదినుండియు నాగృహ మొకపుణ్యతీర్థమయ్యెను. యాత్రికుల సంఖ్య అపారమయ్యెను. వచ్చినపుడు వారిలో కొందరు, ఆశబ్దములు ఫాక్సును, ఆతని గృహిణియును గావించిన మోసముకాని వేరొకటికాదని నుడువసాగిరి. కాని, ప్రత్యక్షముగ జరిగిన దంతయును చూచి, వినుపించిన దంతయువిని, వారియభిప్రాయములను మార్చుకొని, అత్యాశ్చర్యమునొంది ఆగృహమునుండి వెలువడిరి. పారలౌకికతత్త్వము స్వప్నవార్తకాదని నాడు నిశ్చయమైనది.

ఈ వ్యాసమును వ్రాయుటయందు ముఖ్యోద్దేశ మేమన—దేశమున విద్వాంసులందరు నీవిషయమును చర్చించి, పరీక్షించుటకై

ఎల్లవేళలను దత్తచిత్తులై యుందురనియు, విద్యావంతులంద రారీతిని గావించి పాశ్చాత్యపారలౌకిక సాహిత్యము వెనువెంట ప్రాచీన భారతాధ్యాత్మిక తత్త్వమును బరీక్షించినచో ఈ గూఢతత్త్వము తేటపడగలదనియును నమ్ముచున్నాము. ఈస్థిరవిశ్వాసమే మమ్మీవ్యాసమును వ్రాయుటకు పురికొల్పినది. అట్లుసత్యసిద్ధాంతమును గావించిన, ఈప్రపంచమునకు నిరంతరకల్యాణము ప్రాప్తించునని వేరుగా వక్కాణింప వలసిన పనిలేదు. ధరాకాంతహృదయమునుండి పాపరాశియొక్క భారమును తొలగించి, ఎల్లయెడలను, శాంతిప్రేమముల సామ్రాజ్యమును స్థాపించుట కింతకంటె వేరొక యుపాయము లేదని మాదృఢ విశ్వాసము. మావ్యాసము సార్థకముగా నుండునుగాక!

సంపూర్ణము

అగస్త్యుఁడు

వెలగపూఁడి దానయ్యచౌదరి గారు

అనుపమ దివ్యతపోధన !
వనజోద్భవవంశ ! దానవావళివైరీ!
ఘనజీర్ణశక్త్యుపార్జన !
వననిధిజలహరణ ! మునివర్య ! యగస్త్యా !

గీ. చెడు దురభిమాన మావంత విడువలేక
ముని ననుమాటబొత్తిగా మఱచిపోయి
పరమపుణ్యు నింద్రద్యుమ్నప్రభువరేణ్యుఁ
బట్టి తిట్టితి విది మెట్టిపని యగస్త్య !

చం. అతులితభక్తిభావమున
నక్షులు మూసి హరిం దలంచుచున్
గుతలపుగోడు వీడి ముని
కుంజరునట్లు సమాధినున్న భూ
పతికడ కేఁగి "నన్నుఁగని
భక్తిమెయిం జరియింప వంచుఁ గ్రూ
రతఁ "గరియోనిఁబుట్టఁగద
రా" యని శాప మొసంగఁ బాడియే.

కం. పనిలేక దెసలఁ దిరుగుచు [కడకున్
మనమున హరిఁ దలఁచుచుండు మాన్యుల
జని చూచి యోర్వఁజాలక
"వనకరి వగు"మనుచుఁ దిట్టవచ్చునె నీకున్.

గీ. భాగ్యభోగ్యంబు లొదవిన ప్రభుఁడె యయ్యు
నఖిలమును వీడి మునియై యచలమందుఁ
జేరి, కడుభక్తితో మది శ్రీశుఁ దలఁచు
నట్టి, మహనీయుపట్ల నిదెట్టిచేఁత.

సీ. వరముని యనుకీర్తి వడయఁగాఁ జేసిన
పటుతరంబైన తపంపుమహిమ
కాలకేయులఁ గూల్పఁ గంధినీరం బెల్లఁ
బుడిసిటన్ గ్రోలిన భూరిమహిమ
పాపియౌ వాతాపి పలలమ్ము లీలమై
జీర్ణించుకొనిన విశేషమహిమ
ఆకసంబంటు వింధ్యాద్రిని గ్రిందికి
వ్రేలితో నడచిన విపులమహిమ

గీ. మరుగువడిపోవ, మునులు ప్రాన్పడంగ
వినినవారెల్ల నిరసింప, వెఱ్ఱివగుచుఁ
జెడు దురభిమానమువహించి కడ కగస్త్య!
పావనుఁ శపించి తిదియేటి పాపమయ్యా!

పురాణహరికథ

బం. మల్లయ్యశాస్త్రి గారు

అంగాని వేదా శ్చత్వారో మీమాంసాన్యాయవిస్తరః,
పురాణం ధర్మశాస్త్రంచ విద్యాహ్యేతా శ్చతుర్దశ.

అను వచనానుసారముగఁ బురాణము పదునాలుగు విద్యలలోనిదై యున్నది. పురాణ హరికథయందుఁ బురాణపఠనమాత్రమెకాక తదర్థ వాఖ్యానము గూడ నభిప్రేతమే. ఇందలి హరికథాశబ్దము రూఢము. హరికథాశబ్దమునకుఁ బ్రస్తుతలోకమున యక్షగానము లగు భగవత్కథలును నీతిబోధక చరిత్రములునుగూడ నర్థమైయున్నవి. అట్లెశ్రుతి వాద్యములతోఁ దాళానుగుణముగఁ బురాణములను బాడి తదర్థమునువ్యాఖ్యానించుటకే పురాణహరికథయని నవ్యసంకేతము. ఇతరమందువలె దీనియందు నాట్య మనుకూలముగాదు. ఎత్తైనబల్లపై పుస్తకము తెరచి నిలువబడియే చదువుచు వ్యాఖ్యానింపవలెను.

రామాయణమున "తంత్రీలయ సమన్విత" మ్మనియు "పాఠ్యే గేయేచమధుర"మ్మనియుఁ జెప్పి"అగాయతామ్" అనిగైధాతు వుపయోగించుటయుఁజూడ పురాణగానము ప్రాచీనానుగృహీతమేకాని నవ్యకల్పితముగాదని స్పష్టము. సంస్కృతమున నీపద్ధతి యొక్క శ్రీమద్భాగవతమునకే చెల్లును. తక్కినపురాణములు అనుష్టుప్ఛందో భూయిష్ఠములవుట నంతరంజకములు గానేరవు. తెలుఁగున నిది చాల మనోరంజకమైయున్నది.

శుక్రనీతిలోఁ జెప్పినట్లు పౌరాణికుఁడు ('సాహిత్యశాస్త్రనిపుణః సంగీతజ్ఞశ్చసుస్వరః; సర్గాది పంచకజ్ఞాతా సవై పౌరాణికస్స్మృతః') సంగీతజ్ఞుడైయుండవలెను.

ప్రస్తుతము నాయనుభమునఁ జరిగించుచున్న పురాణహరికథలు పండిత పామరులకు రంజకములై కానవచ్చుచుంటచేఁ బౌరాణికులెల్లరు నీపద్ధతి నభ్యసించి లోకమునఁ బ్రచురింప నీపత్రికామూలమున మనవిచేయుచున్నాను. ఎత్తైనబల్లపైఁ బుస్తకముదెరచి యిరువంకల శ్రుతి మృదంగము లుంచి చేతతాళముపట్టి పురాణమున శయ్యాబాహట ప్రత్యక్ష పాంచాలముల జూపవలెను.

ఇదియే పురాణహరికథ. పైజెప్పిన పాంచాలమను నది తాళలయానుబద్ధమై యుండును. తక్కినమూఁటిని బండితు లిదివరకే వాడుచున్నారు. తెలుగుపద్యములకు దాళముల, నా యభ్యాసవిధము నీదిగువ సూచించుచున్నాను.

కందపద్యమును వ్రేలికి నాలుగుమాత్రలచొప్పున నడిపించునపుడు చతురశ్రజాతి త్రిపుటలో (ఆదితాళములో) రెండావృత్తులకుఁ దెగుచున్నది. ఎట్లన "నదమా-పొక్కిలి-జాంభూ- నదమా- మేచా- యకోక- నదమా-పదమా"మిగిలిన సగముకూడనిట్లే యెనిమిదక్షరములలో దెగును. దీనినే రూపకమునఁ జదువవలసినచో మూఁడు నాల్గుచరణములు పైకాలమునఁ జదువవలెను. పద్యమంతయు నాల్గావృత్తులకుఁ దెగును.

తజ్జ్ఞులకు సులభము. ఇట్లే చంపకోత్పలమాలికలు వ్రేలికినాలుగుమాత్రలు చొప్పున నడిపించగాఁ బ్రతిచరణమును ద్రిపుటతాళమునకుఁ దెగును(7 అక్షరాలు). వీటినిరూపకమునఁ జదువఁదలచినచో మూఁడునాల్గు చరణములు పైకాలమునఁ జదువనగును. మత్తేభ శార్దూలములుమాత్రము వాడుకలోనున్న తాళమునకుఁ దెగవు. త్రిశ్రజాతిరూపకమున వ్రేలికి రెండు మాత్రలచొప్పున

నడిపించినచోఁ బ్రతిచరణమును మూఁడేసి యావృత్తులకుఁ దెగును. వ్రేలికినాలుగు మాత్రలచొప్పున నడిపించుచు యతిస్థానమునకుఁ గల రెండు గుర్వక్షరములు మూఁడేసి మాత్రలుగ నుచ్చరించినచోఁ బ్రతిచరణమును ఆదితాళమునకుఁ దెగును. ఎట్లన "తుదిరాజ్యంబు సగంబుగొమ్మడవియందుం బేరు వంచించియుఁ."

సీసపద్యము మాత్రము గణవ్యవస్థనుబట్టి మాత్రాభేదము గలదగుటచే త్రిశ్రమిశ్రఖండ చతురశ్రగతులలో నేది దేనికి సరిపడునో యనుభవమునఁ దెలిసి నడిపింపవలెను. సులభమే. ఎత్తుగీతిమాత్రము మీదిదానికి సరిగా నడిపించునపుడుకన్ను చేయి జాగ్రత్తగలిగి యుండవలెను.

కనుక విద్యార్థులు సాహిత్యముతోఁ బాటు సంగీతమునుగూడ నభ్యసింప నావశ్యకము. పండితు లిద్దాని ననుభవములోనికిఁ దేఁ బ్రార్థితులు.

సత్యావిరహము

పి. అన్నాజిశర్మ గారు

నామనోనాథు నొనర్పు మోహరురాణి, మురళిబాడెడు గొల్లచిఱుతవాని
నాపెన్మిటిగ శేయు మోపురందరు రాణి, నందునింట గలట్టి నల్లవాని
నాజోడునల్పు మోనలినసంభవు రాణి, వేదము ల్వర్ణించుపిన్నవాని
నీకు జెల్లెలిగాగ నెనరుంచికూర్పు మో, హరిరాణి నీసరియందగాని
గరుడగంధర్వకిన్నర కాంతలార, సత్యమెడయనివేలుపు చానలార
నామగనిజేయుడమ్మ నానోముపంట, నెలత దేవకీదేవి యెన్మిదవకాన్పు

నినుదక్క నన్యుల నే వరింపనుజుమ్ము, నను జెట్టపట్టు మోనల్లవాడ
నీపయి న్నాతండ్రి నిందమోపెనటంచు, నలుగకుమోయి దయాలవాల
చెనటిరుక్మిని లెక్కసేయక రుక్మిణిం, గొన్న ప్రేముడిజూపు గొల్లవాడ
సాధించి మణినెట్లొ శతధన్వితెచ్చి నన్, వానినొల్ల సమాశ్రితానుకూల
తావకీనసురూపరేఖావిలాస, ములునిజమ్ముమదీయ హృత్ఫలకమునను
జిత్రతములయ్యె నెటు పెండ్లిచేసికొనెదొ? భక్తపాలనకృష్ణ, గోపాలకృష్ణ.

అధరామృతముగొంత యానియుందునుగదా, మ్మురళిగానైన నే బుట్టనైతి
గౌరవంబిడు నలంకారమూడునుగదా, నెమిలిపింఛెముగ జన్మింపనైతి
వదలక సతము చేపట్టియుందునుగదా, వ్రేలిభూషగ బ్రభవింపనైతి
ననిశమ్ముసంరక్ష నందియుందునుగదా, తొడుగుగానైన నేపాడమనైతి
నేలమానుషజన్మంబు నెత్తినాను? తలప నాజీవితంబు వ్యర్థంబు చూవె
నందనందను డల్లముకుందుడట్టి, యనఘునకు గొరగాని జీవనమువనము.



చాత్తాద శ్రీ వైష్ణవసంఘ సమావేశము, తిరుప్పూరు, జనవరి, 1926



వీరేశలింగకవి సమాజము, కుముదవల్లి, భీమవరం తాలూకా, గోదావరిజిల్లా

౧౩. ప్రకీర్ణకము

స్వరక్షణ స్వభావము - ఒక వాసన

పారనంది జగన్నాథస్వామి గారు, యం. ఏ., యల్. టి.

ప్రతి మనస్సును ఆశ్రయించి మూడు ముఖ్యవాసనలు[1] ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ వాసనల ప్రభావముచేత వ్యక్తియొక్క మనోనిర్మాణము సిద్ధమవుతూవుంది. ఇవి వ్యక్తితనజన్మలో సంపాదించినవిగాక జాతిపరిణామములోను సంఘపరంపగలోను పొందినవి. కాబట్టి వీటిమూలతత్త్వములో మనుజునికిన్నీ జంతువులకున్నూ చాలా సామ్యమున్నది. "ఆహార నిద్రా భయ మైథునంచ సామాన్యమే తత్ పశుభి ర్నరాణాం" అనే లోకోక్తి ఈ సిద్ధాంతమునకు సరిపడియున్నది. ఆహారాదుల సంపాదనకై కారణమైన స్వరక్షణ వాసన మొదటిదిన్నీ, చాలా ముఖ్యమైనదిన్నీ. మిగిలిన రెండూ సంతానప్రాప్తితోను, సాంఘికనివాసముతోను సంబంధము కలవి. ఈమూడుకూడా మనుజునిస్థితికి చాలా అవసరములగుటచేత, అతని నిత్యవ్యాపారము లన్నిటినీ పురస్కరించుకొని ఉన్నవని చెప్పగలము.

వ్యక్తి వ్యక్తిగా వుండేటట్టు చేసేది ఈస్వరక్షణ వాసన. జీవించి వుండవలెనని సర్వవిధముల ప్రయత్నిస్తూ చక్కగాను, సుఖముగాను తనను కాపాడుకొంటూ, తన శక్తి ప్రభావములు విజృంభించేటట్లు పాటుపడుతూ వ్యక్తి ఉండుటకు కారణము ఈవాసనే. ఆహారసంపాదనకొరకు, అపాయనివారణకొరకు ఎల్లప్పుడూ ప్రతిప్రాణీ ప్రయత్నిస్తూఉంటుంది. జీవించి ఉండాలని పీకులాడుతూ ఎన్నికష్టములకు శరీరబాధలకు లొంగి ఓరుస్తూ చచ్చిపోవాలని కోరుతూఉన్నా తీరా ప్రాణము పోయేటప్పుడు జీవించాలని అబుద్ధిపూర్వకముగా ప్రతిప్రాణీచేసే ప్రయత్నము ఈవాసనయొక్క ప్రవృత్తిగా చెప్పగలము.

కాని ఇంతవిరళముగానే ఉండక, ఇంత అల్పకార్యములకే వినియోగముకాక, పరిసరములలోఉండే వస్తుసామగ్రి ననుసరించి విస్తరించి అనేకవిధములైన మనోనిర్మాణములుగా పరిణమిస్తున్నది. అట్టికూర్పుల నన్నిటినీ వ్యక్తిత్వస్థాపనము, వ్యక్తిత్వనాశనము అనే రెండింటినిగా విభజింపవచ్చును. వ్యక్తిత్వస్థాపనము అనేకూర్పుక్రింద పోట్లాడే స్వభావము, కుతూహలము, క్రొత్తవస్తువులను కల్పించిచేయడము, ఆహారసంపాదనము అనే కూర్పులను చేర్చవచ్చును. వ్యక్తిత్వనాశనముక్రింద, పారిపోవడము, ఆకర్షించలేకపోవడము అనేవాటిని చేర్చవచ్చును. ఈరెండుకూర్పులలో వ్యక్తిత్వస్థాపనకూర్పు చాలాముఖ్యమైనది. కాబట్టే పరిణామములో ఇది అతిప్రాచీనముగా వ్యక్తమైనది. అందుచేతనే ఈవాసనానిర్మాణము మనోవృత్తులలో అతి లీనమైన స్థానమును ఆక్రమిస్తూఉన్నది. వాస్తవముగా దీనియొక్క భావోద్రేకమును పరిగణించి చెప్పుట అసాధ్యమవుతున్నది. ఈకూర్పుయొక్క ప్రభావములేని సమయముగాని మనోవృత్తిగాని ఉండదని చెప్ప సాహసింపవచ్చును. ఇతరవాసనల కూర్పులు ఎప్పుడైనా వృద్ధిజెందవచ్చును, లేక కృశించవచ్చును. కాని స్వరక్షణ వాసనమాత్రము ఎల్లప్పుడూ విజృంభిస్తూనే ఉంటుందని అంగీకరించకతీరదు. ఈవాసనకు ఆశ్రయము ముఖ్యముగా శరీరము. ఆశరీరము ఆరోగ్యముగాను, దృఢముగాను ఉన్నంతవరకూ శరీరాంగములనుండి మనోవృత్తులున్నూ, సుఖదుఃఖభావములున్నూ ప్రసరిస్తూఉంటవి. ఇవిఅన్నీ ఈ వాసననుపోషిస్తూ దానికూర్పులను నిర్మిస్తూఉంటవి. ఈకూర్పులు శరీరముతో సంబంధించి యున్నంతవరకూ అతిలీనములుగా ఉండునుగాని మనస్సుతో సంబంధించి ఉండేటంతవరకూ వ్యక్తిచైతన్యప్రవాహములోనికి వస్తూ పోతూఉంటవి.

---

[1] వాసనఅనేపదమును వేదాంత పరిభాషలో వాడలేదు. ఇంగ్లీషుభాషాపదమైన Instinct కు తర్జుమాగా వాడుతున్నాను. ఈరెండుపదములకు అర్థములో కొంత సామ్యమున్నది.

దీనిగురించి వ్యక్తి ఎంతవరకూ తనలో తాను ఆలోచనచేస్తాడో అంతవరకు ఈకూర్పు బలపడుతుంది. ఇతర వాసనలకంటె దీనిప్రకర్ష ఎక్కువగా ఉండుటకు ఇదొక కారణము. తనవ్యక్తిత్వమును బాగా మనస్సులో ఉంచుకొన్నవాడు ఎక్కువ వ్యక్తిత్వపరుడై యుంటాడు. వ్యక్తిత్వపరాయణత్వము మంచిపనులకు చెడ్డపనులకుకూడా వినియోగము కావచ్చును. ఆవ్యక్తిత్వశక్తిని తనస్వార్థమునకు ఉపయోగించి కేవల స్వార్థపరాయణుడు కావచ్చును. లేదా సంఘసేవకై ఆశక్తిని ఉపయోగించి కేవల పరార్థపరాయణుడు కావచ్చును. స్వాధిక్యబుద్ధి, అహంకారము, స్వాభిమానము, స్వాతిశయము; స్వగౌరవము మొదలైన గుణములు అన్నీ అందుచేత ఈ ఒక్కవాసనయొక్క పరిణామములే అగుట సంభవించినది.

అంతేకాకుండా తనవ్యక్తిత్వము గురించి అంతరాలోచన లేకుండానే వ్యక్తులు కేవల స్వార్థులై యున్నవారు కలరు. కేవల స్వార్థప్రవృత్తికి కారణము లీనముగా ఉన్న ఈస్వరక్షణవాసనా నిర్మాణము. అది ఆలీనస్థితిలో ఉండే మనుష్యుని నడిపిస్తూఉంటుంది.

జీవించి యుండవలెననే ఇచ్ఛ, అధికారము చెల్లించాలనే ఇచ్ఛ, ఈవాసనయొక్క వ్యక్తస్వరూపములు. ఈయిచ్ఛలఫలమును అనుభవించుటకు తగిన పరిసరములను చేర్చుకొంటూ వ్యక్తిత్వము రాజ్యమును స్థాపించుకొంటుంది. ఎంత యెక్కువగా పరిసరములను చేర్చుకొనుట సాధ్యమైతే అంతవిస్తృతి పొందవలెనని ప్రయత్నము చేస్తూఉంటుంది. ఎట్లంటే ఆహారసంపాదనకు కావలసిన ఇచ్ఛాప్రయత్నములు క్రమముగ విస్తరించి,ఇతరవస్తువుల సంపాదనకుకూడా ఉపయోగిస్తవి. ఆసంపాదించిన వాటిద్వారా తనఅధికారము ఎక్కువవుతూ ఉంటుంది. ఈ ఇచ్ఛాప్రయత్నములు మరీఎక్కువకాగానే సాంఘికనియమములతో వ్యక్తికి పోరాటము సంభవిస్తుంది. ఇవేకదా ప్రపంచమందున్న అన్నిసంక్షోభములకు కారణములు.

ఇటువంటిదికాదు క్రొత్తవస్తువులను కల్పించేటందుకు ప్రవర్తించేకూర్పు. తాను చేసినదానివలన తనకెంతవరకు లాభముండునో అందులో కొంచెమైనా ఏదో భాగము లాభము తనసంఘమునకుకూడా చెందుతుంది. అందుచేత సంపాదనకూర్పువలె ఇది విజృంభించి సంక్షోభమునకు బీజముగాక సంఘక్షేమమునకు సాధనమవుతుంది. అందుచేతనే ప్రతివ్యక్తి తనఅపారమైన శక్తిని ఈపనులక్రింద నుపయోగించ వలసినదని సంఘతత్వవేత్తలు ఉపదేశిస్తున్నారు. అందరికీ ఈవాసనలు సమముగా ఉన్నా అందరూ ఒక్కరీతినే పామరులుగా ఉండి స్వార్థపరులేమై సంఘహానికి కారకులు కాకపోవుట సంభవము అవుతున్నది.

వ్యక్తిత్వస్థాపన నాశన నిర్మాణములస్థితి వ్యక్తియొక్క వ్యాపారముల జయాపజయములనుపట్టి ఉంటుంది. జయాపజయములు వ్యక్తిపైనే ఆధార పడియుండలేదు. వ్యక్తి సంఘములో ఉన్నవాడగుటచే సంఘములో వ్యక్తికిగల స్థానమును పట్టిన్నీ, వ్యక్తికి సంఘముయెడల ధర్మబుద్ధిని పట్టిన్నీ ఉంటవి. ఆజయాపజయములు మనోనిర్మాణములో ఉన్నవాసనలు అన్నీకలిసి ప్రవర్తిస్తూఉంటవి. కాని ఒక్కస్వరక్షణ వ్యక్తిత్వవాసనే ప్రభవిస్తూఉండదు. మనస్సు అంతా వ్యాపారములో పనిచేయుటచేత, అన్నివాసనలు, వాటివాటి కూర్పులు, వాటి సామగ్రి, కలిసి ఏకార్యమునకైనా కారణములు అవుతవి. వ్యక్తిలో విజృంభిస్తూ ఉండే సాంఘికవాసన వ్యక్తిని నిరోధిస్తూఉంటుంది. అందుచేత సంఘములోనివారి భావనలో తాను ఎట్లు పరిగణింపబడుతున్నదీ అనే భావన చాలాముఖ్యమైనది. ఈవిధమైన సంఘనిరోధము వ్యక్తిస్వాతంత్ర్యమునకు బంధనమువంటిది.

ఆలాగని దీనిని దాటవీలులేదని సమన్వయించరాదు. ఈబంధనమునుండి వ్యక్తి అప్పుడప్పుడు తప్పించుకోగలడు. తనబుద్ధిని ఉపయోగించి తర్కించేటప్పుడూ, తన బుద్ధిశక్తిచేత దేనినైనా సృజించేటప్పుడూ, తీవ్రమైనకోరిక ననుసరించి పూనికతో పనిచేసేటప్పుడూ, ఆవేశములో మునిగినప్పుడూ, ఈబంధనము చాలావరకు ఒసిలిపోతుంది. తన ధ్యానశక్తిచేత పూనికతో పద్దేపద్దే

ఆలోచిస్తూ తన వ్యక్తిత్వమును వృద్ధిచేసికొన్నవాడు కూడా ఈ బంధనమును ఒసల్చుకొనగలడు. అహంకార వినమ్రతలు రెండుకూడా మిక్కిలి లేనివాడు, ఆత్మగౌరవమును వృద్ధిపరచుకొన్నవాడు వ్యక్తిత్వమును ఎక్కువగా అనుసరిస్తాడు. సంఘమును నిరాకరించకుండాను, సంఘమునకు పూర్తిగలొంగిపోకుండాను ప్రవర్తించేవాడే ఇట్టి వ్యక్తి. వాడు అన్ని సమయాలలోను తనబుద్ధిని, తనతర్కమును ఉపయోగించ గలిగియుండవలెను. ఇందుకు జ్ఞానము చాలా ఆవశ్యకము. ఇట్టివానిలో ఈస్వరక్షణవాసన శక్తి ఆహారము మొదలైన భౌతికసామగ్రి ప్రాప్తికై వినియోగము కాకుండా జ్ఞానప్రాప్తికై వినియోగమవుతుంది. కుతూహలము, సంపాదనము, కల్పన అనేనిర్మాణములు కలహప్రియములుగాక శాంతిప్రదాయకము లవుతవి. ఈజ్ఞానసంపాదనకు ఈవాసనాశక్తిని ఉపయోగించుట ఎంతసులభముగా మాటలలో కనబడుతుందో పనిలో అంతక్లేశమైనది. ఎన్నోతరములనుండి పరిణామములో స్థూలసామగ్రికి స్థూలసౌఖ్యమునకు అలవాటుపడియున్న మనస్సు ఒకక్రొత్తవ్యాపారమునకు తిరుగవలసియున్నది. ఆహారాదులను సులభముగా తక్కువశ్రమతో ఆర్జించుటకు అలవాటుపడియున్న మనస్సు జ్ఞానమునుకూడా అంతసులువుగా ఆర్జించాలని ప్రయత్నించి విఫలమై సాధారణముగా పాతదారికి తిరిగిపోతుంది. వాసనలకు సహజముగా ప్రీతిని కలుగజేసేవగుటచేత అసత్యమును సత్యముగాను, అపూర్ణమైనదానిని పూర్ణమైనదానిగాను అందరమూ ఆమోదిస్తూ ఉంటాము. వాసనలకు అత్తని సత్యమును త్యజిస్తాము కాని జ్ఞానసంపాదనలో ఈదారులు పనికిరావు. కాబట్టి ఈఉత్కృష్టవృత్తి అంత సులువైనదికాదు.

అట్లు ఉత్కృష్టవ్యక్తిత్వమును స్థిరపరచుకొనలేకయే అనేకులు చదువుకొన్నవారుకూడా వాసనావ్యక్తికే లొంగిపోతున్నారు. వాసనావృత్తిలో స్వరక్షణస్వభావమునకున్నూ సాంఘికస్వభావమునకున్నూ అప్పుడప్పుడు ఈ రోజులలో తరుచుగా పోరాటము సంభవిస్తూ ఉంటుంది. అప్పుడు సాంఘికవాసనాబలమే ఎక్కువవుతూ ఉంటుంది. పెద్దఅయిన తరువాత ఉత్కృష్టవ్యక్తిత్వస్థాపన చేసుకొనలేక వీగిపోయిన తరువాత ఈమార్పుజరిగేమాట ఉంటే చాలాబాగుండును. ఆలాగుకాకుండా చిన్నతనమునుండీ ప్రారంభమవుతుంది. అప్పుడే పెద్దయయ్యేసరికే ఈవిధమైన మనోనిర్మాణము సిద్ధమైయున్నప్పుడు దీనినిదాటి ఉత్కృష్ట వ్యక్తిత్వమును స్థిరపరుచుకొనుట ఎంతోకష్టమవుతున్నది. సంఘనిరోధమే ఒకవేళ ఎక్కువైతే వ్యక్తిత్వమునకు భంగమువచ్చి వ్యక్తి బానిసఅగును. సంఘము ఒనర్చిన మార్పులను పొందిన్నీ తనవ్యక్తిత్వమును మాపుకానీయకుండా ఎవడు తనఆత్మను తనధ్యానశక్తిచేతను తన ఆదర్శముల ప్రభావముచేతను వృద్ధిచేసుకొంటూ ఆత్మగౌరవమును, ఆత్మజ్ఞానమును సంపాదిస్తాడో వాడే ధన్యుడు.

అమృతాంజనము
సకలవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము
చక్కని డబ్బీతో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే
అమృతాంజనం డిపో
బొంబాయి శాఖ మదరాసు

భారతమాతృ సమాశ్వాసము

భాస్కరమాలిక

నేమాన సూర్యప్రకాశకవిగారు

అక్షయనామవత్సర ముదంచిత శాంతికరంబు సర్వపా
పక్షయకారణం బతిశుభప్రదమై యిదె వచ్చె, నిందిరా
ధ్యక్షకృపాకటాక్ష విభవాన్వితవీక్షణ వీచికాప్తి నీ
వక్షయ సౌఖ్యసంపదల నందెదు భారతమాత శ్రీయుతా !

శా. నానార్థంబుల నెల్లదేశములలోన న్నీవ కన్యాకవైఁ
జానొందంగల వంచు బద్మజుడు నిన్నంప్రీతి నిర్మించి స
న్మానంబొప్ప నొసంగె దీవనల దథ్యంబుల్తదీయోక్తు లెం
దైనన్ భారతమాత సద్గుణసమేతా సద్యశస్సంయుతా.

శా. సంతాపం బదియేల చెందెదవు నీస్వాంతంబునం దల్లి, నీ
సంతానంబు నిజాంతరంగమున యుష్మత్సంతతౌన్నత్యమున్
సంతోషంబు స్వరాజ్యవైభవము సుస్వాతంత్ర్యముం గోరి నీ
వంతం దీర్పగడంగె నీతినిపుణత్వంబొప్ప సాధ్వీమణీ !

సీ. నీకుమారుడొకండు నియతిమై నలమహా, సాగరాంబువులెల్ల ద్రాగినాడు
నీనందనుడొకండు నిర్జరుల్వెరగొంద, సృష్టికి బ్రతిసృష్టిచేసినాడు
నీసుపుత్రుడొకండు నిరుపమగతి సుర, దీర్ఘిక నవనికి దెచ్చినాడు
నీతనూజు, డొకండు నిశ్చలోద్భటవృత్తి, మేటికొండను గోట మీటినాడు
నీసుతులు పల్వురింక ననేకలోక, విస్మయములగు బనుల గావించినారు
తలప నీవిట్టు దివ్యసంతానవతివి, కాంతనీకింతయైన గొరంతకలదె.

ఉ. శౌర్యము ధైర్యమున్ బలము సాహస మింద్రియనిగ్రహంబు నౌ
దార్యము భూరివైభవము ధర్మము సత్యము నీతి శాంతి స
త్కార్యపరత్వముం బ్రబలగౌరవముం గలవారు సద్యశో
ధుర్యులు నీకుమారులు బుధుల్ సతి నీకు విచారమేటికిన్.

క. దౌర్జన్యరహితచరితులు, నిర్జరగురుసదృశనీతి నిపుణులు సుగుణో
పార్జితయశులగునీసుతు, లార్జింత్రు స్వరాజ్యమాత్మ నడలకు జననీ!

క. ఆంధ్రదినపత్రికయు మరి, యాంధ్రమహారాష్ట్ర వైభవాభిరతియు న
య్యాంధ్రజన సభయు మున్నగు, నాంధ్రోద్యమములు భవద్ధితార్థములుగదే.

సీ. పట్టాభిషేకవైభవహానిగని వని, రమణిగోల్పోయిన రాఘవుండు
రాజ్యంబు సిరి వధూరత్నంబు సుతువీడి, సంచరించిన హరిశ్చంద్ర నృపతి
వెలది రాష్ట్రము వీడి వికృతాకృతివహించి, యన్యు సేవించిన యట్టినలుడు
వసుధ సంపద బాసి వనమొంది యజ్ఞాత, విధి మెలంగిన పాండువిభుసుతుండు
ధర్మమును శాంతమునుగల్గి దనరుకతన, జెందిరి స్వరాజ్యసుఖముల ముందుమరల
నట్లెపుడు నీసుతులు ధీరులడవియున్న, బడయుదురు వేగమె స్వరాజ్యపదవిజనని.

సీ. జిష్ణుడై సూర్యరోచిష్ణుడై గోపాల, కృష్ణుండు గోపాలకృష్ణు జేరి
ధన్యుడై సుజనమూర్ధన్యుడై యల లోక, మాన్యుండు సురలోకమాన్యు జేరి
ఘనుడయి సద్యశోధనుడయి చిత్త, రంజనుడుమాచిత్తరంజనుని చేరి
శ్రీంద్రుడై వాచాఫణీంద్రుడై శ్రీమత్సు, రేంద్రనాథుండు సురేంద్రు జేరి
వెలది నీబన్నములనెల్ల విన్నవించు, చున్న వారలు నీవు మేలొందగలవు
డెందమునగుందకానందమందుమింక, భవ్యపుత్రసమేత యోభరతమాత,

శా. ఆలీసోదరముఖ్యధీరులు విశుద్ధాచారులై తావక
శ్రీలీలాతిశయంబు గోరుచు లలిన్ శ్రీకృష్ణజన్మస్థలిన్
హాళిం జెంది బుధాళిమేలన స్వరాజ్యప్రాపకోద్యత్తపః
కేళి న్సల్పిరి నీవు తత్ఫలము రక్తింబొందె దబ్జాననా !

సీ. ఎవనిపావననామ మెల్లజనంబులు, రామనామముబోలె రహిస్మరింతు
రెవనిచిత్రచరిత్ర మెల్లలోకంబులు, రామాయణంబు కరణిబఠింతు
రెవని సత్యహితోక్తులెల్ల మానవులును, వేదవాక్కులవలె విశ్వసింతు
రెవనిమంగళమూర్తి నెల్లదేశస్థులు, దైవభావంబున దగభజింతు
రతడు నీపుత్రవరుడు మహాత్ముడనఘు, డతులగుణకంధి గాంధి నీహితముగోరి
జేయుచున్నాడు తపము మేల్సెందెదీవు, గుందవలదమ్మ, యుత్సాహ మొందుమమ్మ!

ధీ శా.శుం డున్నతభావసూచక మహా దివ్యాంధ్ర వాక్పత్రికా
ధీశుం డుజ్జ్వలకీర్తిసంయుతుడు నాగేశుండు నాగేశుడై
దేశోద్ధారకుడై సహస్రముఖుడై దీపించుచున్నాడు నీ
యాశాపూర్తి ఘటింపగాగల డికేలా వంత కాంతామణీ!

గీ. భారతీ భూరితర సత్కృపావిలాస, మహిమ గూర్చెనీభాస్కరమాల లీల
శ్రీశ నేమానసూర్యప్రకాశనామ, ధేయుడు సుధీనికాయ విధేయుడగుచు.

* * *

ఆంధ్ర వార్తాపత్రికలు

ఆంధ్రదేశమునకు గలిగించిన యభివృద్ధి

కొడాలి శివరామకృష్ణరావు గారు

[సుమారు 60 సంవత్సరముల చరిత్ర]

ఆంధ్రమున వార్తాపత్రికలను బ్రచురించుటకు బ్రారంభించి సుమారు 60 సంవత్సరములకు పైబడియుండదు. ఆంధ్రమున బ్రచురింపబడిన మొదటి వార్తాపత్రిక యెద్దియో తెలుపజాలనుగాని పుట్టి గిట్టినవి వందలకొలది గలవు. కొన్ని మొదటిసంచికతోను, కొన్ని మొదటిమాసముతోను, మరికొన్ని మొదటిసంవత్సరముతోను అంతరించినవి. ఒకసాలు నష్టమునైన భరించి పత్రికను సాగించుటకగు ద్రవ్యమును మూలధనముగా నేర్పరచుకొనక పత్రికను బ్రారంభించుటచే ధనలోపము వలనను, చదువరుల యాదరణ లేకయు పెక్కుపత్రిక లంతరించినవి. మొత్తమున ఆంధ్రదేశమునందలి బ్రతిముఖ్యపట్టణమును వార్తాపత్రికను కొన్నిరోజులైన బ్రచురించెనన్న భాగ్యము కలిగియుండెనని చెప్పవచ్చును. ఒకతల్లి సంతానమున పెక్కురు రాలిపోయినను అందొక్కొకరి తెలివితేటలను యోగ్యతలను స్మరణకు దెచ్చుకొని విలపించురీతి గిట్టినపత్రికలలో కొన్ని దేశమున కొనర్చినలాభములను ఎప్పటికప్పుడు గ్రంథస్థముచేసిన భావికాలపువారికి పూర్వపుగాథలు తెలియుట కొకర మగుననుతలంపున నీవ్యాసమును క్లుప్తముగ వ్రాయసమకట్టితిని. గిట్టినవానిని గూర్చియేకాక ప్రస్తుతము నడచుచున్న పత్రికలప్రస్తాపనయునిందురావచ్చును. గిట్టిన పత్రికలలోగాని ప్రస్తుతము నడచుచున్న పత్రికలలోగాని ఏపత్రికను గూర్చియైన నుదహరింపక మిన్నకున్నచో నాపత్రిక యేమియు మేలు చేయలేదను తలంపున విడిచినట్లు భావింపజనదు. ఎప్పటికప్పటికి ఎక్కువ ప్రచారమును జనాదరణమును గలవానినిగూర్చి సుమారు 10 ఏండ్ల పాటైన నడచిన వాటినిగూర్చి ప్రస్తాపించిన చదువరుల కించుక రుచించుననను నభిప్రాయముతో నట్టివానినిగురించియే వ్రాయబూనితిని.

కొన్నిపత్రికలు ముఖ్యముగ రాజకీయవిషయములను, కొన్ని పత్రికలుసాంఘిక మతసమస్యలను, కొన్ని భాషావిషయములను ప్రచురించుచుండెడివి. కావున ఆయా విషయ విభాగముల క్రింద ఆయా పత్రికలను గూర్చియు, వాటి సంపాదకులను లేక యధిపతులను గూర్చియు వ్రాయుట యుక్తముగా నుండునను తలంపున నట్లు చేయుచున్నాను.

రాజకీయపత్రికలు

రాజకీయవిషయములనే ప్రధానముగ జర్చింపుచు రాజకీయవిషయిక జ్ఞానాభివృద్ధికి తోడ్పడిన పత్రికలలో ఆంధ్రప్రకాశిక, శశిలేఖ, కృష్ణాపత్రిక, దేశోపకారి, దేశాభిమాని, రవి, వివేకవర్ధని, ఆంధ్రపత్రిక, ముఖ్యముగ పేర్కొనదగియున్నవి. ఇందు శశిలేఖ దేశోపకారి, దేశాభిమాని, వివేకవర్ధని నిలిచిపోయినవి. ఆంధ్రప్రకాశిక సుమారు 42 సంవత్సరములనుండి మదరాసు పురంబున ఏ. సి. పార్థసారథి నాయుడుగారి సంపాదకత్వమున అవిచ్ఛిన్నముగ ప్రచురింపబడుచున్నది. క్రమముతప్పక ప్రతివారమును చదువరుల కందింపుచుండుటచేతనే ఈపత్రిక యింతదనుక సజీవియై యున్నది. కాంగ్రెసుతోపాటే పత్రికయు జన్మించినది. పత్రికాధిపతి కాంగ్రెసుపక్షమునకు జేరియుండుటచే కాంగ్రెసుఉద్దేశ్యముల కనుగుణముగనే మకుటోపన్యాసము లుండెడివి. ఈపత్రిక వారపత్రికగా ప్రారంభింపబడి సుమారు 25 సం॥రము లట్లు వెలువడిన పిమ్మట వారమునకు రెండుసారులు ప్రచురింపబడుపత్రికగా మారెను. జస్టిసుపక్షము బయలుదేరిన తర్వాత ఈపత్రిక జస్టిసుపక్షము తరఫున కొంతకాలము దినపత్రికగా ప్రచురింపబడెను గాని యీ యవస్థ త్వరలోనే యంతరించి తిరిగి వారపత్రికగా నాయుడుగారి యాజమాన్యముననే ప్రచురింపబడుచున్నది. ఇందు విశేషముగా రాజకీయ విషయములపై సంపాదకీయములు వ్రాయబడుచుండెడివి. వార్తలు వృత్తాంతలేఖలును ఇందు ఒప్పియుండెడివి. సంపాదకులకు 5,6 భాషలయందు ప్రవేశముండుటచే సంపాదకీయములయందు ఆయాభాషలలోని పదములు సామెతలు దొర్లుచు చదువుటకు సొంపుగానే యుండెడిది. చందానెగవేసినవారిని తిట్టుట వీరిసొమ్ము. వీరు యువకులను ప్రోత్సహించుచు విలేఖకులనుగ తరిబియతుచేయుచుండెడివారు. మదరాసునం దీపత్రిక ప్రచురింపబడుట, నాయుడుగారిపలుకుబడియు నీపత్రిక యింతకాలము నిలుచుటకు హేతువైనవి. ఆంధ్రవార్తాపత్రికారచనకు నాయుడుగారు భీష్ములనదగియున్నారు. వీరిపుడు వృద్ధాప్యదశయం దుండినను పత్రికాప్రచరణాభిలాష యావంతయేనియు తగ్గలేదు. ఈపత్రికను మదరాసు నాయుడుసంఘమువారు స్థిరస్థాయిగా నుండునట్లు గావింతురని విందుము. ఇట్లు గావించిన ఆంధ్రలోకమునకు మర్యాద నిల్పినట్లే. లేకున్న నాయుడుగారితోపాటు యిదియు దేహయాత్ర చాలించవలసినట్లు తటస్థించె

నేని అవమానకరముగ విషయమింకొక టుండబోదు. ఇంతదనుక నాయుడుగారిని ప్రభుత్వమువారు గౌరవింపకుండినను ఆంధ్రులయిన నాయుడిగారిని ఉచితరీతిని గౌరవించిన కృతఘ్నులు కాకుందురు.

ఆంధ్రదేశమున మున్నొకసారిమంచిప్రచారము గలిగి పత్రికాపతనాభిలాష గలిగించి రాజకీయజ్ఞానబీజములను చల్లి ప్రోదిచేసిన ఈ పత్రికకొకతూరి సిల్వర్ జూబిలీజరుపవలెననియత్నములు జరిగెనుగాని పట్టుదల లోపించుటచేనట్లు జరుగలేదు. ఈపత్రికను చిరస్థాయిగా నుండునట్లుచేసిన నాయుడుగారికి మనము తగినగౌరవము జూపినట్లే.

శశిలేఖ

ఆంధ్రప్రకాశిక నడచుచున్న కొన్నివత్సరములకు మదరాసు నుండియే శశిలేఖవారపత్రిగ వెలునడుట కారంభించెను. దీనికి గట్టుపల్లి శేషాచార్యులుగారు, సేలటూరు పార్థసారధి అయ్యంగారును సంపాదకులు. పార్థసారధిఅయ్యంగారు కొంతకాలమైన తర్వాత దీని సంబంఘమును వదలుకొనినట్లు గన్పట్టుచున్నది. ఇదియు వారపత్రికగ కొన్నాళ్లు, ద్వివారపత్రికగ కొన్నాళ్లు నడచినది. కొన్ని దినములు దినపత్రికగకూడప్రకటితమైనట్లు జ్ఞాపకము. ఆంధ్రప్రకాశిక, శశిలేఖ తమతమ స్వంతముద్రాయంత్రముల ప్రచురింపబడుటచే సకాలమునకు వెలువడుచు క్రమముతప్పక చదువరుల కందుచుండెడివి.

దీనిసంపాదకు లిరువురును గొప్పపండితులు. దానంజేసి శశిలేఖ శైలియు సలలితభావయం దొప్పుచుండెడిది, దీని కొకప్రతీతిగలదు. మదరాసుస్టాండర్డుపత్రికకు తెలుగుకాపీయని. ఒకసారి మదరాసు స్టాండర్డుపై అభియోగము రాగా దీనిపైగూడ వచ్చెను. బోయరు యుద్ధసమయమున దీనివ్యాప్తి హెచ్చియుండెను. ఆంధ్రప్రకాశికలో యుద్ధవార్తలు క్లుప్తముగా నుండ దీనియందు టెలిగ్రాములన్నియు తర్జుమా యగుచుండుటచేత ఆరోజులలో పల్లెలవారు దీనిని గ్రహింపుచు వచ్చిరి. యుద్ధవార్తలను జదువుటకు అభిలాష గలిగించిన దీపత్రికయే. సూర్యచంద్రులపగిది ఆంధ్రప్రకాశికయు, శశిలేఖయు మదరాసునుండి వెలువడి ఆంధ్రప్రపంచమున కొకమారు ముదము గలిగించినదినములు కలవు. అట్టి శశిలేఖ యంతరించె. సంపాదకులు శేషాచార్యులుగారు వృద్ధాప్యదశయందు గృహసౌఖ్యమునకు దూరులై తాము రచించిన గ్రంథరాజములు ప్రకటకై యోజింపుచు భగవద్ధ్యానము చేయుచున్నారు.

దేశోపకారి

ఏలూరునందు దేశోపకారి వెలువడుచు వచ్చెను. దీనిని సత్తిరాజు సీతారామయ్యపంతులుగారు వెలువరింపుచువచ్చిరి. కొంతకాలము చిలుకూరివీరభద్రరావుగారు కూడ సంపాదకత్వము వహించిరి. ఈదినములు వీరేశలింగయుగములోని వగుటచే ఈవారపత్రిక సాంఘికరాజకీయవిషయములచే నొప్పారుచువచ్చెను. సాంఘికభాషాచర్చలు ప్రచురితమగుచువచ్చెను. స్త్రీవిద్యనుగూర్చినచర్చ ప్రబలముగా నుండెను. ఆంధ్రభాషకు నడిబొడ్డనదగిన గోదావరిమండలమున ప్రచురింపబడినపత్రిక యగుటచే దీనిశైలి ఆంధ్రుల కమృతతుల్యముగ నుండెను. ఈపత్రిక పోస్టేజీక్రింద 1-8-0 చందాపంపినవారికెల్ల పంపబడుచువచ్చెను. అప్పుడు ప్రతికలకు కానీ చీట్లు అంటించవలెనను నియమములేదు. ఎర్రపోష్టుముద్రవేసి పంపెడరు. ఒకయెర్రముద్ర నాలుగుదమ్మిడీల కిమ్మతని జ్ఞాపకము. దీనినే ప్రివిలేజ్డ్ పోస్టేజి యనెడివారు. వారమునకు అర్ధణాచొప్పున సాలుకు 1-8-0 అగును గదా! అందు సంచిక 1కి 0-0-4 పైసాలు పోస్టేజిక్రింద పోతే మిగులునది 0-0-2 పైసలు. ఈ రెండుపైసలే కాగితములకు, అచ్చుకు నిలుచునది. ఇట్లనే ప్రచురింపుచు చౌకపద్ధతిని పత్రికవ్యాపనమునకై సీతారామయ్యపంతులుగారు చాల పాటుపడిరి. పల్లెటూళ్లయం దీపత్రికకు యెక్కువ వ్యాపక ముండెడిది. కృష్ణా, గోదావరిజిల్లాలలో నీపత్రిక బాగుగ నాదరింపబడినది. స్వముద్రాయంత్రలోపము కొంతవరకు దీని నిలుపుదలకు కారణమైనది. సీతారామయ్యపంతులుగారు కంతేరులో సుఖులైయున్నారు. ఈపత్రిక మూలమున వార్తాపత్రికాపతనాసక్తి చాలవరకు గలిగించినందుకు ఆంధ్రులు పంతులుగారికి కృతజ్ఞులై యుండకతప్పదు.

రవి

కనేడియన్ బాప్టిస్టుమిషన్‌వారిచే సుమారు 30 ఏండ్ల నుండి కాకినాడలో 'రవి' పత్రిక ప్రకటితమగుచున్నది. దీనిచందా స్వల్పము. చౌకచందాకు పత్రిక బయలుదేరుటచే దీనికిని చందాదారులు విరివిగ జేరిరి. ఈవారపత్రిక మతవ్యాపనకై బయలుదేరినను లోకవార్తావళిగూడ ప్రచురింపబడుచుండుటచే నీపత్రిక చాలమంది ఆమోదమునకు పాత్రమయ్యెను. ఆంధ్రక్రైస్తవులలో ప్రబోధము గలిగించుటకు హేతుభూతమై యిప్పటికిని ప్రచురింపబడుచున్నది. దీనివ్రాత లన్నిటితో ఏకీభవించినను ఏకీభవించకున్నను ఏదో విధముగ ప్రబోధమునకు తోడ్పడుచున్నందుకు సంతసమగుచున్నది.

దేశాభిమాని

కృష్ణాగుంటూరుజిల్లాలయందు సమాదరణ గలిగి బెజవాడయందును గుంటూరునందును ప్రకటింపబడిన దేశాభిమానిపత్రిక కీర్తిశేషులైన దేవగుప్తం శేషాచలపతిరావుపంతులుగారిచే ప్రచురింపబడుచువచ్చెను. పంతులుగారితోపాటు ఇదియు అంతరించెను. వీరు కృష్ణావృత్తాంతిని యనియు కృష్ణాన్యూసు అనియు కొంతకాలము బెజవాడలో ప్రచురించి దానినే దేశాభిమానిగ మార్చివేసిరి. ఈపత్రిక సర్వావస్థలను పొందినది. కొంతకాలము ఆంధ్రాంగ్లములను కొంతకాలము ప్రత్యేకముగ నాంధ్రమునను ప్రచురింపబడెను. శేషాచలపతిరావుపంతులుగారు దేశాభిమానియనునామముచే పేర్కొనబడుచుండెడువారు. ఈపత్రిక కొంతకాలము పక్షపత్రికగను కొంతకాలము వారపత్రికగను, మరికొంతకాలము ద్వివార, త్రివార, దినపత్రికగను

ప్రచురింపబడినది. ఈదినపత్రిక రోజు 1కి 0-0-3 చొప్పున అమ్మబడెను. పంతులుగారుతమ జీవితాంతము వరకు అష్టకష్టములపడి పత్రిక నెట్లోనడపుచు వచ్చిరి. పట్టుదలకు వీరు పెట్టినది పేరు. దూరముననున్న అధికారులపై ఏపత్రికయైన దూకునుగాని స్థానికాధికారులపై ధ్వజమెత్తుటలో నీపత్రికకున్న చొరవ మరియొకపత్రికకు లేదని నానమ్మకము. నిర్మొఖమాటముగ నెట్లు మాట్లాడెదరో వ్రాతలలో గూడ యొకానొకప్పుడు అంత నిర్మొఖమాటముగనె వ్రాయుచుండెడివారు. సామాన్యస్థితిలోనుండియు ద్రవ్యము నెట్లనో సంపాదించి పత్రికను 30 సంవత్సరములపాటు నడిపినవీరిధైర్యసాహసములు వర్ణనాతీతములు. వీరికి యువకులను పైకిగొనిరావలయుననెడి మంచిసద్బుద్ధికలదు. అస్మదాదులు పత్రికావృత్తికి దేశసేవకు సుముఖులగుటకు వీరే ప్రోత్సాహకు లనుటలో అతిశయోక్తి లేదు. కృష్ణాగుంటూరుమండలముల విహరించిప్రజలకు పత్రికాపఠనాసక్తి గలిగించి యంతరించిన దేశాభిమాని చిరస్మరణీయముకదా!

వివేకవర్ధని

ఈవారపత్రిక రాజమహేంద్రవరమున కీ. శే. రాయబహద్దర్ కందుకూరి వీరేశలింగంపంతులుగారివలన కొన్నిసంవత్సరములు ప్రచురింపబడెను. వీరు సర్వవిషయముల నూతనఫక్కి త్రొక్కినటులనే పత్రికా నిర్వహణమందును నూతనఫక్కిని త్రొక్కిరి. ఈ పత్రిక యనిన లంచగొండి యధికారులకు గుండె దడగా నుండెడిది. ఇందు కొన్నివ్యాసములు ఆంగ్లేయమునను ప్రచురింపబడుచు వచ్చెను. దీని శైలినిగురించి వ్రాయవలెనా? వీరేశలింగముగారిశైలి నెరుంగనివారు ఆంధ్రప్రపంచమున గలరా? ఇందు రాజకీయవిషయములు వార్తలే కాక, సాంఘికవిషయములపై చర్చలు, ప్రహసనములుప్రకటింపబడుచువచ్చెను. ఈపత్రికనుగూర్చి కొన్నికథలు వినవచ్చుచుండెను. ఈపత్రికయందొక ప్రహసనము ప్రకటింపబడెనట. అందొకమంగలి యొకరికి తలగొరుగుచు కొంతగొరిగి పరుగెత్తుచుండినట్లును, ఇట్లుపరుగెత్తెదవేమి రాయని యడుగ జడ్జీగారు ఆశ్రయించినవారికి ప్లీడరుపట్టా లిస్తున్నారు నేనుకూడాపోయి తెచ్చుకొనవలెనని చెప్పినట్టును ఈప్రహసనము ప్రచురింపబడినపిమ్మట ప్లీడరుపరీక్షయనునది బయలుదేరినట్టును లోకప్రతీతి గలదు. ఒకజిల్లా మునసబుగారు హెచ్చులంచము పుచ్చిన కతమున వ్రాసుకొనివచ్చిన జడ్జిమెంటును చింపి దానిని బల్లక్రింద బుట్ట దాఖలు చేసిరట. ఈసంగతి విని పంతులుగారు ఆ బుట్టలోని కాగితపుముక్కలను బైట పారవేయునపుడు కనిపెట్టియుండి ఆముక్కలన్నిటి ప్రోగుచేసి అతికించి జడ్జిమెంటును పూర్వపు రూపమున తయారుచేసి ఈకథనంతయు పత్రికయందు ప్రచురింపగా నీఅధికారిపై కేసుచేయబడి సదరు అధికారబలవన్మరణముపాలైనట్టు చెప్పుదురు. మ్యునిసిపల్ వ్యవహారములనుగురించి ప్రహసనములను ప్రచురింపుచు వచ్చిరి. వారి సంపుటములయందలి తిర్యగ్విద్వన్ మహాసభయను ప్రహసన మట్టిదానిలో నొకటియని చెప్పెదరు. సాంఘికవిషయమైన చర్చలలోదీనికిని బందరులోని పురుషార్థప్రదాయినికిని వాదోపవాదములు పెల్లుగ జరిగెను. ఇట్లు సమర్థతతోనిర్వహింబడిన పత్రికయంతరించుట దురదృష్ట మనతిగియున్నది.

ఈపైపత్రికలన్నియు ప్రజలలో పత్రికాపఠనాసక్తి కొంతకలుగజేసినతర్వాత 1902 సం.లో కృష్ణాజిల్లా సంఘమువారిచే.

కృష్ణాపత్రిక

కృష్ణాపత్రిక బయలువెడలినది దీనికి దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారును దాసు నారాయణరావుపంతులుగారును సంపాదకులుగా నుండిరి. నారాయణరావుగారు చనిపోవుటచే వేమవరపు రామదాసుపంతులుగారు ఆస్థానసంపాదకులైరి. ఈపత్రిక బయలుదేరి విద్యార్థులచే వ్యాసములువ్రాయించుటయు తెలుగుపత్రికలన్న లక్ష్యముచేయని ఆంగ్లభాషావ్యామోహితులగు విద్యార్థులచే తెలుగుపత్రికను విప్పిచదువునట్లు చేయుటయు చేయగలిగినది. ఆయావిషయములమీద సదరువిషయమునందు పరిచయముగల విద్యార్థులు వ్యాసములు వ్రాయుచువచ్చిరి. శాస్త్రవిషయములను (Science) గురించి వ్యాసములు ప్రచురించుటకు ప్రారంభించెను. ఇయ్యది పక్షపత్రికగ ప్రారంభింపబడి దరిమిలాను వారపత్రికగా మారినది.

ప్రజలలో రాజకీయప్రబోధమును గలిగించుటకు ప్రప్రథమమున మొదలిడినది కృష్ణామండలసభయును కృష్ణాజిల్లాసంఘమునియు జెప్పవచ్చును. కృష్ణాజిల్లాసంఘమువారు గావించిన ఘనకార్యములలో కృష్ణాపత్రికస్థాపన యొకటియని చెప్పగలను. కీ. శే. రెంటాల వెంకటసుబ్బారావు పంతులుగారు 1899 సం.లో బందరులో 8-వ కృష్ణామండలసభకు అధ్యక్షత వహించి ఇట్టి పత్రికయొక్క ఆవశ్యకతను గురించి తెలిపియుండిరి. దానిపై ద్రవ్యసముపార్జన ప్రయత్నములు జరిగెను. సంచారకార్యదర్శిగ నుండిన శనగపల్లి రామస్వామిగుప్తగారు కొంతసొమ్మును ప్రోగుచేసిరి. దరిమిలాను పత్రికాస్థాపనకై సంఘమువా రొకఉపసంఘమును ఏర్పాటుచేసిరి. 1902 సం. లో నేను ఉపసంఘమువారిని ప్రోత్సహించి ఈపత్రికను దేశభక్త కొండవెంకటప్పయ్య పంతులుగారి సంపాదకత్వముక్రింద 1902 సం. ఫిబ్రవరి నెలలో బయలుదేరువరకు కృషిసల్పితిని. మొదటినంచిక బయల్వెడలిన నిక పత్రిక నిర్విఘ్నముగా సాగునని నాకు నమ్మకముండెడిది. పంతులుగారేపనికిబూనినను పట్టుదలతో నిర్వహించుగుణముగలవారగుటచే తక్కినసభ్యులమాట యెట్లున్నను ఈభారమును పంతులుగారతిఉత్సాహముతో వహించి తమప్లీడరీ వృత్తిని గూడ మూలకు ద్రోచి దీనిప్రచురణకై కాలమును వినియోగించిరి. అప్పటికి స్వంతముద్రణాలయము లేదు. శ్రీరాజారంగయ్యఅప్పారావుబహద్దర్ గారివలన ముద్రాయంత్రము లభింపవలసియుండెను గాని వారి మరణమువలన నట్టిది లభింప లేదు. ఇట్లు కొంతకాలము పత్రికసంఘమువారియజమాన్యముననే నడచుచుండెను. ఇంతలో బంగాళారాజ్య విభజన స్వదేశీ మున్నగు సమస్యలు దేశమున తాండవమాడుచుండెను.

ఈసందర్భమున పత్రికవ్రాతలు ప్రభుత్వమువారి నాకర్షించెను. అప్పుడు స్కాటుదొర కృష్ణామండలమున కలెక్టరుగానుండెను. కృష్ణాపత్రికపై ప్రభుత్వమువారుచర్యదీసికొనదలచిరి.పత్రికపై చర్యజరుపుటయన జిల్లాసంఘసభ్యులందరిపై చర్యజరుపవలసినట్లు తటస్థించెను. అప్పుడు జిల్లాసంఘమునకు ప్రెసిడెంటుగానున్న రాయబహద్దర్ శెడింబి హనుమంతరావు పంతులుగారు పబ్లికు ప్రాసిక్యూటరుగగూడ నుండిరి.వీరన ప్రభుత్వమువారికేమి ప్రజలకేమి మితవాదులకేమి అతివాదుల కేమి బ్రాహ్మణులకేమి, బ్రాహ్మణేతరులకేమి సమానగౌరవము కలదు. వీరు సంఘముక్రింద ప్రచురింపబడుచున్న పత్రికగనుకను సంఘమునకు తాము ప్రెసిడెంటుగనుకను పత్రికను జాగ్రత్తగ ప్రచురించులాగున చూతుమని ప్రభుత్వోద్యోగులకు దెలిపి తమ నిత్యకృత్యముల భారమునకు తోడు ఈపత్రికానిర్వహణముపై నధికారమునుగూడ వహించి ఒక సంవత్సరముపాటు పత్రికను సాగించిరి. కృష్ణాపత్రిక తప్పించుకొనినను ఈతరుణముననే బెజవాడయందలి స్వరాజ్యపత్రికయు దాని సంపాదకులని హరిసర్వోత్తమరావుగారును రాజద్రోహనేరారోపణకు లోనైరి. హరిసర్వోత్తమరావుగారి కేసువిచారణకు ప్రభుత్వము వారి పక్షమున మదరాసునుండి కల్లె నారాయణరావుగారు పబ్లికుప్రాసిక్యూటరుగ నచ్చుటయు సర్వోత్తమరావుగారికి కృష్ణాజిల్లాకోర్టులో విధించినశిక్ష చాలదని హైకోర్టులో అపీలుచేయుటయు వారు శిక్షను హెచ్చించుటయు ఈకేసును విచారించినజడ్జీ కర్నాస్పుగారు ఎన్ని అవస్థల నందినదియు లోకవిదితములే. రాజద్రోహనేరమునకై విధింపబడినశిక్ష అపీలులో హెచ్చినది ఇండియామొత్తమున ఈకేసులోనే ప్రథమమని చెప్పవచ్చును.

తరువాత ఈప్రతిక సంఘవశమునుండి స్వ.వి. రామాచార్యులు బి.ఏ. బియల్ గారి కైవశ మాయెను. ఇత్తరి డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు కూడ కొంత కాలము సంపాదకత్వము వహించినట్టు జ్ఞాపకము. అట్లు కొన్నాళ్లునడచిన పిదప ముట్నూరు కృష్ణరావుగారు దీనికి స్వామ్యదారులును సంపాదకులు నైరి. దైవకృపవలన నేటికి 25 సంవత్సరంబుల నుండి అవిచ్ఛిన్నముగ పత్రిక నడుపబడుచున్నది. చదువరులు దీనిసిల్వర్ జ్యూబిలీయుత్సవమును జరిపిన బాగుండును.కృష్ణాపత్రికశైలి ప్రజల నుత్సాహతరంగముల ముంచినదనవచ్చును. నూతనభావములను నూతనవిషయములను వెదజల్లుచు పత్రిక కృష్ణామండలముననేకాక ఆంధ్రదేశమంతటను విహరించి ప్రజలవికాసమున కెంతయో తోడ్పడినదనుట నిస్సంశయము.

ఆంధ్ర పత్రిక

దీనిని దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు సుమారు 18 సం॥ లనుండి వారపత్రికగ బొంబాయినుండి వెలుపరించుటకు ప్రారంభించిరి. సుమారు 14 సం॥ ల క్రిందట బొంబాయి నుండిమారి మదరాసునుండి వారపత్రికగను దినపత్రికగను ప్రస్తుతము వెలువడుచున్నది.ఈపత్రిక పల్లెపల్లెకునువ్యాపించినది.ఈపత్రిక ఆంధ్రోద్యమ,సహాయనికారణోద్యమ వ్యాప్తిపట్ల లోకవార్తలను ప్రకటించుపట్లను అద్వితీయస్థానము నలంకరించెను. ఇయ్యది దినపత్రికకుండదగిన సర్వలక్షణములతో నొప్పియున్నది. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు నడపినగౌతమి, దేశాభిమాని, ఆంధ్రప్రకాశిక, శశిలేఖ, న్యాయదీపిక పత్రికలు దినపత్రికలుగ కొంతకాలమువిహరించినవిగాని ధనలోపముచే నిలిచిపోయినవి. దేశోద్ధారకుని వితరణచే నీపత్రిక సుమారు 14 సం॥ లనుండి దినపత్రికగ క్రమముతప్పక ప్రచురింపబడుచు ఆంధ్రులప్రతిభను లోకమునకు వెల్లడించుటకును ఆంధ్రులపురోభివృద్ధికిని తోడ్పడుచున్నది. శివకేశవులభంగి ఆంధ్రపత్రికయు కృష్ణాపత్రికయు తమశక్తి సామర్థ్యములచే ఆంధ్రదేశమును ప్రస్తుతపు ఉన్నతస్థితికి తేగలిగినవి. సహాయనిరాకరణ దినములలో ఆంధ్రపత్రికయు ప్రభుత్వమువారి వీక్షణమునకు లోనుగాక పోలేదు. రాజద్రోహనేర మారోపణచేయదలపెట్టి ప్రభుత్వమువారట్టిప్రయత్నమును ఉపసంహరించుకొనిరి. పాఠకమహాశయులకు ప్రత్యక్షానుభవమందున్న కృష్ణాంధ్రులగురించి హెచ్చువ్రాయ నక్కరలేదు. ఆంధ్ర దినపత్రికలైనను చిరజీవులై ఆంధ్రులప్రతిష్ఠకు మూలమై నెగడుగాకయని భగవంతుని ప్రార్థించుచున్నాను.

సెక్యూరిటీని గోల్పోయిన దేశమాతయు, ఆంధ్రకేసరి, రాజయోగి మున్నగు వారపత్రికలు స్వల్పాయువులయ్యు యథాశక్తి దేశసేవ చేయగలిగినవి. మొత్తమున పైపత్రికలన్నియు రాజకీయాభిప్రాయములు కాంగ్రెసు ఆదర్శముల కనుగుణ్యముగ మకుటోపన్యాసముల వ్రాయుచు దేశమునందు సంచలనము గలిగించినవి. కాంగ్రెసు ప్రభుత్వప్రార్థనలతో ప్రొద్దుపుచ్చినంతవరకు పత్రికలును వేడుకోలులతోనే ముగించినవి. కాంగ్రెసు స్వశక్తిని బోధించినప్పుడు పత్రికలును అట్లనే ప్రబోధించినవి. సహాయనికారణ సిద్ధాంతమును కాంగ్రెసు చేపట్టినపుడు పత్రికలును దేశమును ఉఱ్ఱూతలూగించినవి.

దేశమునందు అభిప్రాయములు అభిలాషలు, ఆదర్శములు కాలక్రమమున మార్పుజెందుచున్నట్లే పత్రికలవ్రాతలును సమయానుగుణ్యముగ మార్పుజెందుచువచ్చినవి. పూర్వము అనగా 20 సం॥ ల క్రిందటి వ్రాతలకును యిప్పటివ్రాతలకును హస్తిమశకాంతర తారతమ్యము గలదు. అప్పుడు విలేఖరులపురూపముగ నుండెడివారు, ఇప్పుడో తమకష్టసుఖముల తెలుపగలవారు ప్రతిగ్రామము నుండియు విరివిగ బయలుదేరుచున్నారు. నిరోధచట్టము లెన్నియో బయల్వెడలినను పత్రికలు దేశముపట్ల తమవిధ్యుక్తమును నెరవేర్చుచున్నవి. స్వరాజ్యమని కలనైన దలపనిరోజులలోని వ్రాతలకును స్వరాజ్యాభిలాష పొంగిపొరలు నీరోజులలోని వ్రాతలకును హస్తిమశకాంతరముండునని వేరుగ దెలుప నక్కరలేదు. ప్రస్తుతము కృష్ణాంధ్రులుగాక రాజద్రోహపు దెబ్బతినిన కాంగ్రెసు సత్యాగ్రహి మున్నగుపత్రికలును దేశాభివృద్ధికి తగువిధమున తోడ్పడుచున్నందులకు స్తుతింపదగియున్నది. ఇక్కడికి రాజకీయపత్రికల సంగతి ముగింతము.

భాషావిషయిక పత్రికలు

తాళపత్రముల ఖిలమైపోవుచున్నగ్రంథములను వ్రాతప్రతులను సేకరించి, తప్పులకుప్పలుగ నచ్చుపడిన గ్రంథములను పరిష్కరించి యొప్పుగ ప్రచురించుటకును తద్వారా భాషాసేవచేయం దలచి, అముద్రిత గ్రంథచింతామణి, చింతామణి, కళావతి, సరస్వతి, మనోరమ, ప్రబంధ కల్పవల్లి, మంజువాణి, కల్పలత, పరిషత్పత్రిక మున్నగు మాసపత్రికలు బయల్వెడలినవి, నెల్లూరునుండి బయల్వెడలిన అముద్రితగ్రంథచింతామణి పూర్వకవి ప్రబంధములు ప్రచురించుటయేకాక చక్కని విమర్శలతో నిండి ముదమొనగూర్చుచుండెడిది. కందుకూరి వీరేశలింగము పంతులుగారును, న్యాపతి సుబ్బారావుపంతులుగారును నడపిన చింతామణి అపూర్వగ్రంథముల వెలువరించుటయేకాక నవలలను ప్రహసనములను బ్రచురింపుచు సంఘసంస్కార విషయములను గూర్చియు బ్రచురింపుచు వచ్చెను. పోలవరంసంస్థానాధీశులగు రామచంద్ర వెంకటకృష్ణారావుగారిచే వెలువరింపబడుచువచ్చిన సరస్వతియు పూర్వకవివిరచిత గ్రంథముల ప్రచురించి భాషాసేవసేయగలిగెను. చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే ప్రచురించబడిన మనోరమ మనోహరమైన కథలతోను ఆధునిక నాటకములతోనునిండి చదువరులమనోవీథిని నాట్యమాడజొచ్చెను. మహామహోపాధ్యాయ కొక్కొండ వెంకటరత్నకవిగారిచేవెలువరింపుచువచ్చిన ఆంధ్రభాషాసంజీవని వ్యాకరణయుక్తమగు భాషతోనిండి వింతగొల్పుచుండెను. ఈపత్రికయందును అముద్రితగ్రంథ చింతామణియందును భాషావిషయక వాదప్రతివాదములు జోరుగ జరుగుచువచ్చెను. ఈపత్రికలు బయలుదేరుటవలన కొన్నియుద్గ్రంథములు బయల్వెడలి భాషకమూల్యాభరణములై తనరినవి. నూతనముగ నవలారచన బయలుదేరినది. ప్రస్తుతము నాటకరంగమున ప్రదర్శింపబడుచున్న నాటకముల రచన బయలుదేరినది. ఈపత్రికలవలనప్రజలలో పూర్వకవిప్రణీతగ్రంథములను, నవలలను, నాటకములను జదువునభిలాష హెచ్చినది. అభిలాష హెచ్చినకొలది నిట్టిపత్రికలలో గ్రంథములు భాగభాగములుగా ప్రచురించుటవలన లాభము లేదని గ్రహించి గ్రంథములను ఆమూలాగ్రముగ ప్రచురింపవలసివచ్చినది. చదువరుల పఠనాసక్తి నెలలకొలది ఆగునా? పుస్తకమును ప్రారంభించిన అంత్యమువరకు జదువకయుందురా? అట్టితరి యిట్టిపత్రికల ఆవశ్యకత తగ్గిపోయినది. గ్రంథమాలలు బయలు దేరినవి. పరిషత్పత్రికదప్ప పైనివ్రాసిన తక్కిన పత్రికలు నిలిచిపోయినవి. మొత్తమున ఈపత్రికలు భాషాభివృద్ధికి తోడ్పడుటయేకాక ప్రజలయందు గ్రంథపఠనాసక్తిని బాగుగ పురికొల్పినవి. ప్రస్తుతము భాగవగీతముల రచనయందున్నాము. గ్రామ్యగ్రాంథిక భాషావివాదలయందున్నాము. లలితకళలను వృద్ధిపరచు నభిలాషయందున్నాము. ఇప్పటిరుచుల కనుగుణముగనే భారతి, సారస్వతసర్వస్వము, శారద, సాహితి, వజ్రాయుధమున్నగుపత్రిక లిపుడు బయలుదేరినవి. భారతి వజ్రాయుధములు మాత్రమే నిలిచియున్నవి. సచిత్రపత్రిక భారతి నిండుకళతో తేజరిల్లుచున్నది. ఏదోవిధమున ఆందోళనము జరుగుట యభివృద్ధిసూచకమే కదా.

ఇతర పత్రికలు

సంగీతము మున్నగు కళలనుగూర్చివ్రాయుచు సంఘసంస్కారమును డీకొనుచు పురుషార్థప్రదాయిని బందరునందు ముప్పది వత్సరములపాటు నడయాడి నిలిచిపోయినది. మహామహోపాధ్యాయ పరవస్తు రంగాచార్యులవారు తమకళాభివృద్ధినిలో 30 సం॥ల నాడే రసాయనశాస్త్రమును గురించి వ్రాసియుండిరి ఇదియునిలిచెను. కేవలము సంఘసంస్కారమును గురించి ప్రచురించిన పత్రికలు బయలువెడలకున్నను దేశోపకారి, వివేకవర్ధని మున్నగు రాజకీయపత్రికలే ఈకార్యభారమునుగూడ వహింపుచువచ్చినవి. సత్యసంవర్ధని, హిందూజనసంస్కారిణిగూడ యిందుకు తోడ్పడినవి. హిందూజన సంస్కారిణిని మన్నవ బుచ్చయ్యపంతులుగారు మదరాసునుండి మాసపత్రికగ ముప్పదివర్షములపాటు ప్రచురించిరి. వీరు ఉపనిషత్తులను సటీకాతాత్పర్యముతో ప్రచురింపుచు వచ్చిరి. చందాదారు లున్నగ్రామములకు బోయి చందాలు వసూలుచేసి తెచ్చుకొనుచు ఎంతయో ప్రయాసపడి దీనిని నడుపుచువచ్చిరి. స్త్రీలశ్రేయస్సుకోరి ప్రథమమున వీరేశలింగంపంతులుగారు సతీహితబోధిని ప్రచురింపసాగిరి. ఇదియు నిలిచిపోయినది. రాయసం వెంకటశివుడుపంతులుగారు జనానాపత్రికను 20 సం॥లపాటు నిర్వహించినిలిపిరి. సత్తిరాజు సీతారామయ్యగారు హిందూసుందరిని ప్రారంభించిరి. నామినీ పూర్ణతిలకమ్మగారు హిందూయువతిని ప్రారంభించిరి. వీనినిప్పటికిని స్త్రీలే స్వయముగ నిర్వహించుచున్నారు. నిలచిపోయిన సావిత్రి, బాలిక మున్నగు పత్రికలును స్త్రీలోకమున కమితోపకార మొనర్చినవి. వీరేశలింగముగారు సంస్కరణతలపెట్టినరోజులలోని బహిష్కారపుబెదరింపులు, రాళ్లురువ్వుటలు యిపుడు లేవు. నావికాయాత్ర సల్పినవారినిగురించి, విధవావివాహమాడినవారిని గురించి గలుగుచుండిన చర్చ లిపుడు లేవు. స్త్రీవిద్యావశ్యకతనుగూర్చిన వాదోపవాదము లిపుడు లేవు. అస్పృశ్యత తొలగినగాని దేశమోక్షములేదను దినములయం దున్నాము. కాలమెట్టిమార్పులను దెచ్చునో అనుభవజ్ఞులకే తెలియును. తమతమకులోద్ధరణకై కులపత్రిక లెన్నియో బయలువెడలినవి. కమ్మపత్రిక, వైశ్యపత్రిక, దేవాంగపత్రిక, క్షత్రియపత్రిక మున్నగునవన్నియు నట్టివే. వ్యవసాయవిషయముల దెలుప వ్యవసాయపత్రిక కొన్ని ఏండ్లపాటు ఏలూరునందు బయలువెడలి నిలిచిపోయినది. పరిశ్రామికముల దెలుప ఇండస్ట్రీపత్రికయు ఏలూరునుండి బయలువెడలుచు నేలరాలినది. హాస్యరసమును గుప్పింప కీ. శే. రెంటాల వెంకటసుబ్బారావుపంతులుగారుకొంతకాలము జనరంజనినినడిపిరి. ఇపుడునవ్వులతోటవంటిపత్రికలునుబయలుదేరినవి. పూర్వము మనవారుపత్రికలకు రత్నాకరము, కళానిధి, సకలకళాభివర్ధని, ధీరంజనియను ముద్దునామములబెట్టెడివారు, ఇప్పుడు అమృతబజారుపత్రికరీతి, గోదావరిపత్రిక, నెల్లూరుపత్రిక,

పినాకినీపత్రిక మున్నగునవి పత్రికాంతపదములతో బయలుదేరుచున్నవి. ఒక్కపత్రికకేని అధమము 5 వేల మంది చందాదారులయిన లేకుండుట దేశదౌర్భాగ్యము సూచించుచున్నది. ఆంధ్రమాతకు పత్రికారచన విషయమున హంసలు చాలవరకు సమకూరినవన్న మాటయేకాని ఐఘువతనము తక్కువనురీతి పత్రికలకు నిల్వ నాధారము లేకుండబోవుటనే విచారణీయాంశము.

ఈ పత్రికలయందు రాలినరత్నములకు వగచుచు సజీవులయిన వాటికి చిరాయువునర్థించుచున్నాను. ఈపత్రికలు రాలుటకుగలముఖ్య కారణములు నాలుగు. స్వముద్రాయంత్రములేక సకాలమునకు వెలువడకుండుట, ఒకటి రెండు సంవత్సరముల నష్టమునకైన తగిన డబ్బు చూచుకొని ప్రారంభింపకుండుట, ప్రజాదరణ తగినట్లు లేకుండుట, తామర్హులమను తలంపున ప్రతివారును సంపాదకత్వమునకు బూనుట. గిట్టుచు లేచుచు,సంచరించుచున్నను మొత్తమునపత్రికలన్నియు కాలానుగుణ్యముగ దేశాభివృద్ధికి తోడ్పడినవనియు నిరాశకు తావులేదనియు భావించుచున్నాను. జ్ఞాపకలోపమున ఈవ్యాసమునందు కూడలోపములుండును అన్యథా భావింపకుందురు గాక!

గీ. వార్తయందు జగమువర్తిల్లుచున్నది
యదియు లేనినాఁడ యఖిలజనులు
అంధకార మగ్న లగుదురు గావున
వార్త నిర్వహింపవలయుఁబతికి. (భారతము)

* * *

మేలుకొను మాంధ్ర మీదేశ మేలుకొనుము!!

గాడేపల్లి సూర్యనారాయణశర్మ గారు

ఛత్రపతి శివాజి సంరంభమున కింత,
కదలి వెంటనె నిద్ర కొదిగినావు
నానాయొనర్చు ప్రస్థాన భేరీధ్వని,
కులికి నిల్వఁగలేక కునికితీవు
బెంగాలుబెబ్బులి పెనుబొబ్బలిడునప్డు,
డడరి స్వప్నావస్థ జడిసినావు
పాంచాలికావమానాంచితరోషాగ్ని
నులివెచ్చఁదనమంచు నులికితీవు
గీ. తల్లితమ్ములు బందుగు లెల్లఁ జేరి
నిన్ను మేల్కొల్ప నెపుడు యత్నించుచున్న
నిద్రవీడవిదేటి దరిద్రమన్న
మేలుకొను మాంధ్ర, మీదేశ మేలుకొనుము.

సీ. పరమతంబులు దూరి పరువు దుల్చిననీకు
మానాభిమానముల్ మసలలేదు
ఇతరదేశీయు లుద్ధతి నిన్ను బంధింపఁ,
బౌరుషజ్ఞానముల్ పడయలేదు
పలుమొగంబుల సంపదలు పోయి దౌర్భాగ్య
గతిపట్టినను బుద్ధి గలుగలేదు
బానిసీఁడితఁడని ప్రజ లీసడించిన
గౌరవోద్రేకంబు కలఁచలేదు
గీ. ఎన్నితలవంపులు ఘటిల్లి హీనమైన
మానవత్వంబు కలయట్లు గానరావు
నిద్రపోదు విదేటి దరిద్రమయ్య,
మేలుకొను మాంధ్ర, మీదేశ మేలుకొనుము.

సీ. కౌలట్టుచట్టాది రక్షస్సమూహంబు
చెలరేగి నినుమ్రింగఁ దలఁచుకొనియె
అడుగడ్గునకుఁ బన్ను లనుపిశాచము లెన్నొ
యావేశ మడర నాట్యాళి సలిపె
పరవస్తుసంచయవ్యాపార మనుదయ్య,
మొయ్యనఁ గబళింపనయ్యె నిన్ను
ఘనదరిద్రంబన్న పెనుభూత మురిఁ బన్ని
నినుఁబట్ట వెనువెంట మొనసి తిరిగె
గీ. బోసిరాకాసి నీమెయిఁ బూసినట్టి
మత్తుమందులదోసంబు నెత్తికెక్క
నిద్రపోయెద వేటి దరిద్రమన్న
మేలుకొను మాంధ్ర, మీదేశ మేలుకొనుము!

36,00,000 (ముప్పదియారులక్షల) దాక్షిణాత్యాంధ్రులకు గతియెవరు ?

సాధు వరదరాజం పంతులు గారు

ఆంధ్రసోదరసోదరీమణులారా! దాక్షిణాత్యాంధ్రుడ నగుటచేత నేను వ్రాయువ్యాసములో చాల తప్పులున్నను వాటిని క్షమించి నన్నాదరింతురుగాక!

నవీననాగరికప్రపంచమందు, దేశము, మతము, సంఘము,సారస్వతము,భాష, వీటియభివృద్ధికొరకు చాల ఉద్యమములు బయలుదేరినవి. వీటిలో మనము ముఖ్యముగా భాషాభివృద్ధిశాఖలో దాక్షిణ్యాత్యాంధ్రుల వాఙ్మయము ఎలాగున్నది, ఎట్టి అభివృద్ధిచెందియున్నది అను విషయమునుగురించి కొంచెము పరిశీలింతము.

అనేకశతాబ్దముల క్రిందట విజయనగరపురాజులు ఏకఛత్రముగ రాజ్యమేలినకాలమున దక్షిణదేశమందు చేర, చోళ, పాండ్య మొదలుగాగల చిన్నచిన్న రాజులు పాలించుచుండిరి. అట్టికాలమందు విజయనగరపురాజైన శ్రీకృష్ణదేవరాయలవారు ఆదక్షిణరాజ్యములపై దండెత్తివశపరచుకొని వాటిపై తన సేనానాయకులను తనకు ప్రతినిధులుగా నియమించి దక్షిణదేశమంతయు నేలుచుండెను. అప్పుడు నాయకరాజుల వెంబడి వేలకొలది ఆంధ్రకుటుంబములు చోళ, పాండ్య, కేరళ దేశంబులకు వెళ్లి అచ్చట స్థిరనివాసమేర్పరచుకొని వారిఆదరణకుపాత్రములై కాలము గడుపుచుండినవి. ఇట్టికుటుంబములలో ముఖ్యముగా మురికినాటి బ్రాహ్మణులు విశేషముగా గలరు. వీరుగాక కాసల్నాటివారు, తెలగాణ్యులు, కరణకమ్మలు, వైదీకులు, నియోగులు మొదలుగాగలవారు, ఇంతయేల అష్టాదశవర్ణములవారును గలరు. వారిలో కొందరు పెద్దయుద్యోగములలో నుండిరి. కొందరు రాజాస్థానములలో పండితులుగా నుండిరి. నాయకరాజులు మాతృభాషయందు అభిమానముగలవారగుటచేత ఆంధ్రభాషను గౌరవించి పోషించిరి. కావున ఆకాలమందు పెక్కుఆంధ్రగ్రంథములు రచింపబడెను. ఇప్పుడు మనదాక్షిణాత్యఆంధ్రులయొద్ద కనబడు తాళపత్రగ్రంథములే ఇందులకు సాక్ష్యము. శ్రీయజ్ఞనారాయణదీక్షితులు, రాజచూడామణిదీక్షితులు, అప్పయ్యదీక్షితులు, రత్నశేఖరదీక్షితులు మున్నగువారు ఆంధ్రవాఙ్మయాభివృద్ధికి చాలకృషిచేసియున్నారు. దాక్షిణాత్యాంధ్రులచే రచింపబడిన వేలకొలదియక్షగానములు, కీర్తనలు, పాటలు, పద్యకావ్యములు చాల ప్రఖ్యాతిగాంచినవి. సాహిత్యరత్నాకరము, వేదాంతవేద్యావళి, భైష్మీపరిణయము, శితికంఠవిజయము,రుక్మిణీకళ్యాణము, సంగీతసుధ, విజయవిలాసము, సారంగధరచరిత్రము, నైషధపారిజాతము, రామాయణము మొదలుగాగల గొప్పగ్రంథములును, పెండ్లిపాటలు, బువ్వముబంతిపాటలు, లాలిపాటలు మొదలైనపాటలును ఈకాలమందే వ్రాయబడెను. ఇవిగాక వేమన్నపద్యములు, సుమతీశతకములు వీటిప్రతులుకూడ చాలగలవు.

ఇదియిటుండ తేవారము, తెమ్మాగు, తిరుప్పుగళు, తిరువాచగము, మొదలైనవితప్ప ఇతరములేవియు ఎరుగని ఈ ద్రవిడరాష్ట్రమును ఆంధ్రసంకీర్తనములచే నిబిడీకృతముచేసిన మనఆంధ్రపుణ్యపురుషుని ఇచ్చట పేర్కొనకుండుట అనుచితము. మేలైనవైదిక మురికినాటి బ్రాహ్మణజాతిలో పుట్టిపెరిగిన శ్రీత్యాగరాజు సంగీతసాహిత్యమునకొనరించిన మేలునకు మితిలేదు. మనఆంధ్రజాతిలో ఎందరోజన్మించినారు. ఎందరో ఆంధ్రవాఙ్మయాభివృద్ధికి పాటుపడినారు; కాని ఇట్టిమహాసత్కార్యము చేసిన ఈపుణ్యపురుషునికిఎవరుసాటి?సకలజాతులవారును వివిధమతములవారును మన త్యాగరాజు మధురగానమును విని ఆనందపరవశు లగుచున్నారు. ఆహా! తెనుగుతేనె యనుట తప్పగునా? భక్తిమార్గములందేమి, భజనగోష్ఠు

లందేమి, వివాహమహోత్సవములందేమి, సంగీతకచ్చేరీలందేమి మనత్యాగరాజుకృతులే మ్రోగిపోవుచున్నవి. ఇట్లు శ్రీత్యాగరాజు సంగీతక్షేత్రమున మధురమైన ఆంధ్రభాషాబీజములను వెదచల్లి మనఆంధ్రభాషకు అపరిమితమైన మేలుచేసియుండుట ఆంధ్రలోకమెరుగనిదికాదు. ద్రవిడబ్రాహ్మణులుగాబుట్టి తనజీవితమంతయు ఆంధ్రభాషకుధారపోసిన అప్పయదీక్షితులుగారి కీర్తికి మేరలేదు. వారుచెప్పియుండు మహాకావ్యాదులలో ఈ క్రిందిదానినిబట్టి

"ఆంధ్రత్వ మాంధ్రభాషాచ
ప్రాభాకర పరిశ్రమః;
తత్రాపి యా జుషీ శాఖాఽ
నల్పస్య తపసఃపలమ్"

ఆంధ్రుడుగా బుట్టుటయు, ఆంధ్రభాషచదువుటయు ఎంతో తపఃఫలంబుచే లభించవలయునేకాని సాధారణముగా అందరికిలభించదని అప్పయ్యదీక్షితులువారు ప్రపంచమునకు ఎరుకపరచియుండుటచేత ఆంధ్రులకుగల గౌరవమును, ఆంధ్రభాషకుగల ఔన్నత్యమును చదువరులు గ్రహింతురుగాక! ఇదియుగాక తంజావూరులో మహారాష్ట్రులు ఏలుచుండుకాలములో తోడిరాగముపాడి జనులనందరిని ఆకర్షించిన మన తోడిరామయ్యగారి సంగీతనైపుణ్యము ఎంతయైనను గొనియాడవచ్చును. మహారాష్ట్రరాజులు రామయ్యగారికి ఈతోడిరాగము పాడినందులకై వేలకొలదిధనమును వేతనముగా నిచ్చుచుండెడివారు. ఈవిధముగా పూర్వము ఈదక్షిణదేశము ఆంధ్రపండిత, గాయక, కవిశ్రేష్ఠులచే నిబిడీకృతమై ఉండెడిది. అట్టిదేశము ప్రస్తుతము ఎట్టిమార్పును చెందినదియు, మన దాక్షిణాత్యాంధ్రులభాష ఇప్పుడెట్టి స్థితిలోనున్నదియు కొంచెము గమనింతము.

క్రమక్రమముగా నాయకరాజుల రాజ్యవైభవము తగ్గెను. తత్ఫలితముగా దాక్షిణాత్యాంధ్రుల సిరిసంపదలును ఆంధ్రభాషయొక్క ఔన్నత్యమును క్షీణించసాగెను. తుదకు నాయకరాజులు అంతరించిరి. ఆదరణలేక ఆంధ్రభాష అడుగంటెను. దాక్షిణాత్యాంధ్రులు నివసించుచుండు రాష్ట్రము ద్రవిడదేశమగుటచేత ఆంధ్రభాష అరవశబ్దములచే నలంకృతమయ్యెను "ముందేదుర్బలం దానితో గర్భిణి" అను సామెతవలె అసలే క్షీణించుచున్న ఆంధ్రభాషపై ఆంగ్లేయపాఠశాలలువచ్చిన వెనక [illegible]త్తిగా అభిమానము తొలగిపోయెను. ఇచ్చటి ఆంధ్రులు తెలుగు అక్షరస్వరూపములనే మరచిరి. కనుక వీరికి ఒండొరులతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుకొనుటకు అరవఅక్షరములే శరణ్యములయ్యెను. వారిస్వభాషను మరచి జాతీయాభిమానమును మొదలంట నిర్మూలము జేసికొని తమదుస్థితిని తెలిసికొనజాలక కుందుచున్నారు. ఆంధ్రజాతీయాచార వ్యవహారసాంప్రదాయములు మొదలయినవి వీరికి తెలియకుండనే నశించుచున్నవి. దక్షిణమునకు పోను పోను, తాము తెలుగువారమని తెలియనివారును చాలమంది గలరు. సోదరులారా! మాతృభాష క్షీణించినమాత్రాన మన దాక్షిణాత్యాంధ్రసోదరులకు ఎట్టిదురవస్థ చేకూరినది? ఇట్టివిపత్తును ఆంధ్రసోదరులందరు గమనింతురుగాక! ముప్పదియారులక్షల జనసంఖ్యగల దాక్షిణాత్యాంధ్ర సోదర సోదరీమణులు ఇట్టిదురవస్థకు పాలగుట ఆంధ్రులకుగౌరవమా? శ్రీత్యాగరాజాది ఉత్తమపురుషులు బైలుదేరినదాక్షిణాత్యాంధ్రులగతి దుర్గతికావలసిన దేనా? యక్షగానములుపాడి జనులనురంజిల్ల జేసిన దాక్షిణాత్యాంధ్రశాఖ ఇట్టిదుస్థితిపాలయి క్షీణించుట ఆంధ్రదేశీయులకు గౌరవప్రదముగాదు. దాక్షిణాత్యాంధ్రులకిట్టి దుస్థితితప్పించి తొల్లిటిఔన్నత్యము పడయజేయుటకు ఆంధ్రులు మాతృభాషను తమజాతీయతను సంరక్షించుకొనవలయును. ఇప్పుడే వారు ఇందుకొరకు తీవ్రముగ కృషిచేయవలయును. ఇట్టిమహాత్కార్యమునకు ఆంద్రదేశీయులుకూడ ఎక్కువగ తోడ్పడవలెను. దాక్షిణాత్యాంధ్రులకు చేయూత ఈయవలసిన బాధ్యత వారిపైగూడ గలదు. 36, 00,'000 దాక్షిణాత్యాంధ్రులను చేరదీసి ఆదరింపదా ఆంధ్రజాతి? ఈ 36, 00,000 దాక్షిణాత్యాంధ్రులకు దిక్కుకాదా ఆంధ్రదేశము?

"ఆంద్రం అతిమధురం
అతిమధురముల్ ఆంధ్రశబ్దముల్"

విరాగి

కొణిదెన వెంకటనారాయణ గారు

మనమును జింతనేర్చు కొఱమాలినకాపురమున్ దృణంబుగా
గని విడి లోకచిత్రములు కంటనుజూడక నేవగించి యా
త్మను నొకదానిఁ బ్రీతి నిరతంబు నుపాసనసేయుచున్ మనం
బున వసియించు; శాంతము ప్రమోదముతోడ విరాగినేర్పునన్

ఉ. చింతిలఁ డెట్టికష్టములు సేకురినన్ సుఖమేమి లేమికిన్
వంతనుబొందఁ డామయము వచ్చినఁ గుందఁడు చావుకేని దా
నింతయు జంకఁ డాస ఫలియింపమి నొవ్వఁడు చిత్తమందుఁ దా
నెంతయు సంతసంబున సహించి యవెల్ల సుఖించు నెప్పుడున్

సీ. కలుషహారంబగు గంగాస్రవంతినీ, చెంగటఁ జల్లని చెట్లనీడ
లలితమౌ తృణముల విలసిల్లి సెజ్జల, వలె నొప్పు పచ్చికపట్టులందు
వనవిహంగముల సుభాషితంబులఁ బ్రతి,ధ్వానంబు లిడు కొండ కోనలందు
విశ్వమోహనములై వెలసిపేరొందిన, పూజ్యంపుగుడుల,గోపురములందు
గీ. నించి సద్భక్తి శ్రీపతి నిర్మలంపు, చరణరాజీవములు పూజ సల్పుకొనుచు
సవని దోసంబు లేమి తి న్నలమకుండ, బ్రదుకును విరాగి జన్మ సాఫల్యమంద

ఉ. చల్లనిగాలి నీరములు స్వాదుఫలంబులు నాకుదుంప లే
యుల్లముమెచ్చు నన్నములు; నొప్పగు వల్కలముల్ ధరింపఁగాఁ
జెల్లినవస్త్రముల్, నిదుర చెందెడుతావులు సైకతస్థలుల్;
తల్లియుఁ దండ్రి యాప్తులును దైవము; వానికి కాననంబునన్

సీ. పరరాష్ట్రముల కేగి ప్రజనేర్చి సుఖియించు, ధరణీధవుని దురితంబు లేక
కులవృత్తులను వీడి ఖలవృత్తులకుఁ జొచ్చి, బ్రదుకు జాతులపాపభయము లేక
ద్రవ్యసంపూర్ణతఁ దనరి బీదలయార్తి, మాపని లోభికల్మషము లేక
దేశసేవనుగల్ప నాసగొల్పని తగు, శక్తిమంతుని కలుషంబు లేక
ఆ. నౌకరియాజ్ఞ లేక నౌకరియొత్తిడి లేక, నొక్కయాస లేక చిక్కు లేక
స్వేచ్ఛ గల్గి బుధులచే నర్చలనుబొంది, తనువు వీడి ముక్తిగను విరాగి.

సీ. వరవివేకిని తపోనిరతుండ శాంతుఁడ, శమదమాన్వితుఁడను సత్యపరుఁడ
ధర్మాత్ముఁడను శీలధనుఁడ విరాగిని, బ్రహ్మనిష్ఠుఁడను సద్బ్రాహ్మణుఁడను
సకలకలావేది నకలంకచరితుండ, దానఘనుండను జ్ఞానయుతుఁడ
మాధవుభక్తుండ మానఘనుండను, మౌనావలంబిని మాన్యయశుఁడ
గీ. ననుచు నపుడప్డు మనమున నంకురించు, దుష్టగర్వాంకురములను దున్మివైచు
చింద్రియములను గురియించి యెపుడుమాన, సంబు నిర్విషయంబుగ సలుపుచుండు.

సీ. "శాశ్వతంబేది యీజగతియందున సర్వ,మణఁగు; కాలమురాగ" ననుచుఁదలఁచు
"మానసమా! నీవు మానకే మాధవు, చింతన యని, తాను సెప్పుకొనును
ప్రాణులఁగాంచి "యాపరమాత్ముఁడన్నింటఁ, గలఁ డంచు, మోము వికాసపఱచు
జీవులకష్టముల్ చిత్తగించుచు "రాగ,మిటు నేసె వీనినం" చిస్సిరోయను.
గీ. గాని,యెక్కప్పుడును తాను మానసమును, వేఱవిషయములకుఁ ద్రిప్పివిడచినిలుపఁ
డే సమయమందు మానసమేమిచింత,మునిఁగిమఱచునొ పరమార్థమని యెఱింగి.

సీ. ఐకమత్యములేక నన్నింటగతిమాలి, చెడుదీనులకుబుద్ధి చెప్పుచోకట
"వేదధర్మంబిది! విడువకుండని" ధర్మ, మార్గంబునకుఁ బ్రజ మలుపుచోకట
"బాపురే మీరెంత భవ్యాత్మ"లనిసాధు, సంయములకు సేవ సలుపుచోకట
అతిదరిద్రుల కింతయన్నవస్త్రములకు, వృత్తి నేదైనఁ గల్పించుచోకట.
గీ. దిరుగుచుండును; గడియైనదీరుకనక, నుపకృతిని సేయుచెల్లెడ నోర్పుగలిగి;
"తనుపరోపకారార్థ మిదంశరీర", మనెడు నార్యోక్తిఁ దెలిసినయతఁడుగాన.

సీ. అలకాపురాధీశు నపహసించునుగాని, ధనములోనను దరిద్రంబులేదు
నాకేశుగర్వంబుఁ గాకుసేయునుగాని, విభవంబులకునేమి వెలితిలేదు
భోగీంద్రుమర్యాదఁ బులిమిపుచ్చునుగాని, భోగంబుకేమియు నోగులేదు
చతురాననుని పెంపు సడలసేయునుగాని, భవ్యంపువృత్తి కల్పంబులేదు.
గీ. గాఢవైరాగ్యసంపదగలనరునకు; నాత్మయేసర్వమును వానికగుచునుండ
మేటిసంపన్నుఁడై శక్తి మించిభువిని, మానసానందమొందుచు మనుసతంబు.

సీ. ప్రాణ సంయమనానుభవమైన మనమును, భువనరక్షకునితోఁ బొందనిలిపి
సకలేంద్రియములు స్వస్థానంబునకుఁ జేరఁ, గాయంబువీడుచోఁ గాంచుచుండి
సచ్చిదానందసుజ్ఞానాత్మ తానను, ప్రజ్ఞయొక్కటి నేమిపాయకుండి
రాగంబులేమిఁ దొరంగెడునాగామి, సంచితంబులకెల్ల స్వస్తి జెప్పి
గీ. అనుభవించి ప్రారబ్ధంబు నంతమొంద; జన్మకారణ విద్యను సమయఁ జేసి;
బ్రహ్మబిలమును నగలించిపరమమైన, మోక్షమునుబొందు; నవసానమునవిరాగి.

అమెరికా సంయుక్తరాష్ట్రములందొక పల్లెటూరు

మాగంటి. బాపినీడు చౌదరి గారు

నేను పుట్టినది పెరిగినది పల్లెటూరు. తండ్రి తాతబంధుకోటికంతకు కూడ నివాసస్థలము పల్లెటూరే. అందులకే పల్లెటూరన్నను పల్లెటూరిసమస్యలన్నను అత్యంతాభిమానము. ఇంతేకాక హిందూ దేశసమస్యలన్ను పల్లెటూరిసమస్య లనవచ్చు. కారణము మనదేశమున 685665 పల్లెటూళ్లున్ను 2316 పట్టణములు మాత్రమేకలవు. జనసంఖ్యచూచినను నూటికి 80 మంది గ్రామవాసులై యుండ నూటికి 20 మందిమాత్రమే పట్టణవాసులై యున్నారు. హిందూదేశమునకు పునాది పల్లెటూళ్లుగావుననే దేశబంధుదాసు, మహాత్మాజీ మున్నగు దేశభక్తులు మనదృష్టి గ్రామములపై మరల్చినారు.

ఆంధ్రదేశమువదలి అన్యరాష్ట్రముగాని, అన్యదేశముగాని వెళ్లినపుడు ఆరాష్ట్రముయొక్క లేక ఆదేశముయొక్క ప్రజలను పల్లెటూళ్లను ఆంధ్రదేశముతో పోల్చిచూచుట ఒకఅలవాటు కలదు. అన్యదేశాభివృద్ధి పరిశీలన మాతృదేశౌన్నత్యమునకు తోడ్పడగలదనునమ్మక మొకటి గలదు. అమెరికా సంయుక్తరాష్ట్రములందు అభిమానవిద్య నభ్యసించుచున్నపుడు, ఈ అలవాటే, ఈనమ్మకమే, మాతృదేశాభివృద్ధికి తోడ్పడవలెనను ఆకాంక్షయే, ఆదేశమునందు అవకాశము చిక్కినపుడెల్ల పల్లెటూళ్లకుపంపి రైతుసంతలు, సమావేశములు, సందర్శింపజేసి అచ్చటి గ్రామజీవన పరిస్థితులతో పరిచయము కలుగజేసినవి. 1922 సంవత్సరము సెప్టెంబరుమాసమున ఒక పల్లెటూరువెళ్లి, ఒకరైతుతో కొన్నిదినములు గడిపి, కొంత అనుభవము సంపాదించు అవకాశము గల్గినది. ఈఅవకాశఫలితమే ఈ వ్యాసమునకు మూలము. అప్పుడే గ్రామనిర్మాణశాస్త్రమునం దొక భాగమున పాఠములు ముగించియుంటిని. ఆశాస్త్రపండితుడగు డాక్టరు సాండర్సనుతోను మావ్యవసాయకళాశాల కొకప్పుడు అధిపతియు అనేక గ్రంథములకు కర్తయు, రైతు సమస్యలందు విశేషానుభవముగల బెయిలీ పండితునితోను నాకోరిక చెప్పి స్థలము రైతుగూర్చి సంప్రతించగా ఇతాకాకు (కార్నెలు విశ్వవిద్యాలయముండు స్థలము) దగ్గరయున్న ఒక పల్లెటూరునకు వెళ్లమని ఆరైతుపేరు చెప్పిరి. ఆపల్లెటూరిగూర్చి వివరములు చెప్పకపూర్వము ఆదేశపు పల్లెటూళ్లకు మనకు తారతమ్యమున్నదని చదువరులు తెలిసికొనుట మంచిది. మనదేశ చరిత్ర అతి పురాతనమైనది. గ్రామనిర్మాణము ప్రారంభమై దాదాపు మూడు వేల సంవత్సరములైనను కావచ్చును. అమెరికాదేశము కనిపెట్టి 600 సంవత్సరములు మాత్రమే అయినది. అమెరికా సంయుక్తరాష్ట్రములు హిందూదేశమునకంటె వైశాల్యమున మూడురెట్లున్నను, జనాభాలో మనలో మూడవవంతే. దీనింబట్టి జనసంఖ్య తక్కువ, దేశవైశాల్య మెక్కువయినపుడు సహజముగా, ప్రతివానికి చేతినిండ భూమి దొరకునుగదా! మరియు చేతినిండ భూమియున్నపుడు నిస్సారమైన భూమికి ఎరువువేసి వ్యయము పొందుటకంటె సారవంతమగు మరియొక చోట ఫలసాయము చేయుటయే లెసుపనిగా నుండెను. ఈ కారణములంబట్టి మనదేశపు రైతులవలె నందరు ఒకచోట నివసించి ప్రాతఃకాలమున ఎవరిపొలములకు వారు పోయి సాయంకాలమునకు వచ్చుటగాక, అచట రైతులు ఎవరిపొలమున వారు స్థిరనివాస మేర్పరచుకొని యున్నారు. కాని మాతృదేశముపై కోపముచే లేచి వచ్చిన యింగ్లీషువారు న్యూఇంగ్లాండు రాజధానిలో మొదట నివాస మేర్పరచుకొన్నపుడు అచటచట గుంపులుగుంపులుగా మన పల్లెటూళ్ల పద్ధతిని కాపురమున్నారు. వీరు ఏకదేశ ఏకమతస్థులై యుండుటయే కాక, ఆర్యజాతికి జెంది ఆర్యసాంప్రదాయములు కలిగియుండుట కూడ దీనికి కారణమైయుండు. జర్మనీ, స్కాటులెండు దేశములందు గూడ ఇదియే పద్ధతి. అమెరికాదేశమందు న్యూఇంగ్లాండు ప్రాంతములం దక్క రైతులందరు ఎవరిపొలమున వారే యుండుట అలవాటు. స్టేటు (రాజధాని) అంతయు చక్కని రాజబాటలతో నుండును. ప్రతి కౌంటీ—మన తాలూకామాదిరి— లోను రోడ్లు బాగుగ నుండును. రైతుల పొలములు ఈబాటల నంటియుండును. గృహములు బాటలదగ్గరనే యుండును. ఇట్లుండి, ఎవరిపొలమున వారు పనిచేసికొందురు. ఇందు లాభము లేకపోలేదని, భూమి అంతయు ఒకచోటయుండి అచటనే పశువులచావడి పాలేళ్ల కొంపలున్న మన రైతులకు తెలియును. పనిముట్లు, పాలేళ్లు మైళ్లకుమైళ్లు వృథాగా నడచి కాలము ఖర్చుచేయుట, రైతు యింటివద్ద పనిచూచిన పొలమునకు పోకుండుట, పశువులకు పాలేళ్లకు ఆహార విహారములు సరిగా నందకపోవుట మున్నగునవి యుండవు. పొలములలో ఏకాంతమున నున్నను నాగరికతకు దగ్గరనేయుందురు. సగటున ప్రతియింటికి టెలిఫోను ఉండును. ఎంతదూరముననున్నవారితో నైనను మాట్లాడవచ్చును. డాక్టరు, వర్తకుడు, స్నేహితుడు, పొరుగింటి పెద్దమ్మ, అందరు టెలిఫోనువల్ల అందుబాటులో ఉందురు. ఏదైన మీటింగు జరుగవలసిన టెలిఫోనువల్ల చప్పున సమావేశపరచెదరు. బజారుధరలు, శీతకాలమునందు వాతావరణస్థితి, వర్షమురాక, అన్నియు ఎప్పటికప్పుడే కబురందును. ఇప్పుడు రేడియో—తంతిలేకుండ,

వినుటవల్ల పెద్దపట్టణములనుండి బజారుధరలు, రైతుసంఘముపక్షమున ప్రతిఉదయము పొలమునుండియే వినుచున్నారు.

ఎచటకైన వెళ్ళవలసివచ్చిన మోటారు లుండును. సమీపస్థలములకు గుర్రపుబళ్ళమీద వెళ్లుదురు.(?) సొంత వుత్తరము పెట్టి రోడ్డుమీద పేరు వ్రాసియుంచును. విద్యుచ్ఛక్తి ఎంతదూరమున్నను సప్లయి చేయబడును. ఇంకేమి కొదువ?

క్రయవిక్రయములకు, వినోదములకు, దైవప్రార్థనకు, బళ్ళమరమ్మతులకు, సంఘసమాచారములు ప్రచురించుటకు ప్రెస్సుకు, పత్రికకు, పిల్లలచదువుకు ఒకవిద్యాలయము, తమకు గ్రంథాలయము, డబ్బునిచ్చు వడ్డీవ్యాపారస్తుడు ఉండుటకు, అయిదుమొదలు పదిమైళ్లలోనుండు రైతులందరకు ఒకకూడలి కావలెను గదా! ఇట్టి కూడలియే ఆదేశపు పల్లెటూరు అనబడుచున్నది. రక్తనాళములులేనిదే హృదయమెట్లుండదో రైతులులేనిదే ఇట్టి పల్లెటూళ్లుండవు; ఇట్టి పల్లెటూళ్లులేనిది పట్టణములుండవు. న్యాయవాదులు, న్యాయస్థానములు, వైద్యులు, నాటకములు, కళలు, పత్రికలు, కళాశాలలు, ఇన్ననేల? నాగరికతయే యుండదు. పట్టణవాసులు ఇది సదాజ్ఞప్తికి దెచ్చుకుందురు గాక!

ఇతకాపట్టణ సమీపముననున్న ఇంటరు లేకను పల్లెటూరివంటిదే. ఇందు రైతులుగూడ గలరు. ఇక వృత్తాంతము విపులముగా జెప్పెద.

సెప్టెంబరు మాసము వేసంగి యగుటచే ఉదయము చలి లేక చక్కగ నుండెను. రైలుదిగి తోలుసంచి చేతబట్టి (తోలుసంచులు మోసుకువెళ్లుట తప్పుగాదు, ముసలివారు తప్ప ఎవరు కూలీలను పెట్టరు) తిన్నగా మాపండితులు చెప్పిన క్రీస్టోను రైతు యింటికివెళ్లి తలుపుననున్న గంటనుకొట్టితిని. తక్షణమే యొకరు అమెరికనులకు సహజముగు చిరునవ్వుతో "మంచిఉదయము(Goodmoring);బాగున్నారా" యని మర్యాదతో నడిగెను. అప్పుడు క్రీస్టోటునుగారిని చూడవలెనని అనగా ఆసంచి అచట పెట్టించి యింటివెనుకనున్న పశువులసావడి దగ్గర ఉన్నారని అచటకు తీసుకువెళ్లెను. ఆముసలిరైతునకు సలాముచేసి నావృత్తాంత మిట్లు చెప్పితిని. "నేను హిందూదేశ విద్యార్థిని కార్నెలు వ్యవసాయ కళాశాలలో చదువుచుంటి. మీదేశపల్లెటూళ్ల రైతులనుగూర్చి వారితోనుండి స్వయముగా దెలిసికొనవలెననియున్నది. ప్రొఫెసరు సాండరుసన్ డాక్టరు బేయిలీ మీదగ్గరకు పంపినారు. నాకు మీయింట్లో బస, భోజనము, ఏర్పాట్లు చేయగలరా అందుకు బదులు మీపొలములో పనిచేసెదను." అతిథి సత్కారమన్న పెట్టినపేరు మనకే చెల్లును. హిందువులు, వారితరువాత యూరపు బొహీమియనులు ఈరెండుజాతులు అతిథిసత్కారమునకు ప్రపంచములోకెల్ల పేరుపొందినవారు. నేను క్రొత్తవాడను. నాకూరకయే బస భోజనమెందు కివ్వవలెను? స్నేహితులు బంధువులు వచ్చినను రోజులు, నెలలు మన దేశములోవలె తినిపోరు. ఇట్లు సత్కరించరుకూడాను. ఒకటిరెండుపూటలకంటె ఎక్కువయుండవలసిన ప్రతిఫలమైనా యిత్తురు, లేక వారికేదో పనిచేయుదురు. మరొకమాట: స్నేహితులను విందుకు పిలచునపుడు అధికారి ఆరోజు భార్యకు వీలగునో లేదో ముందు తప్పక విచారించును. ఆవృత్తాంతము విని భార్యను సంప్రతించి సరే యని సమ్మతమిచ్చెను. లోనకు ఆహ్వానించి భార్యకు, మొదట తలుపుతెరచిన యౌవనుడు-కొడుకునకు పరిచయముచేసి, నాకొక గదినిచ్చెను. ఆదినము ఆదివారమగుటచే దుస్తులుధరించి అందరము గుడికి-చర్చికి-వెళ్లితిమి. మనగ్రామములలో రెండుమూడుదేవాలయములుండునట్లే అచటను రెండుశాఖల క్రైస్తవగుళ్లు గలవు. మన రైతుకు చెందినగుడికి వెళ్లియుంటిని. ఉపాసనకు ముందువెనుక, చుట్టుప్రక్క అయిదారుమైళ్ళదూరమునుంచి వచ్చిన సోదరరైతులతో పరిచయము కలిగించెను. ప్రార్థన పిమ్మట పెద్దవారలసంఘము కూడినది. పాదిరి, పెద్దలందరు, నీతి, మతము, సంఘముకట్టుబాటులు, శాంతి మున్నగు విషయములు చర్చించిరి. క్రైస్తవమతము ఆస్తికముగా ఎట్లున్నను సాంఘికముగా మాత్రము మన హిందూమతముకంటె బాగుగ ప్రజలకు పనికి వచ్చుచున్నది. మన దేవాలయములలో ఎప్పుడైన మన గ్రామ, దేశ, లేక సాంఘిక, మతసమస్యలు, అందరమునుగూడి చర్చించితిమా? లేదు. పూజారులు, పీఠాధిపతులు మూర్ఖులై యున్నంతకాలము మనమతము, మనము ఇట్లేయుందుము.

భోజనానంతరము విశ్రాంతి దీసికొని కుటుంబమంతయు అతిథితోగూడ తమ మోటారులో దూరముననున్న స్నేహితులను చూచుటకు బయలుదేరెను. రైతులకందరకు మోటారులుండునని పైన నేచెప్పియుంటినిగదా! ఎవరికారు వారే నడుపుకొనుచుందురు. పదునేనుమైళ్లదూరముననున్న ఒక స్నేహితునియింటికి వెళ్లితిమి. మానవస్వభావము అంతటను ఒకటేగదా! వెళ్లగానే దొడ్లోపండిన ద్రాక్షపళ్లు, యింట్లోవండిన పప్పులు బెట్టెను. అవి తింటూ పంటలు, ధరలు, యితర రైతులనుగూర్చి కబుర్లు చెప్పుకొన్నారు. మనదేశములోను మొదట క్షేమము విచారించి పంట బాగాయున్నదా; ధర లెట్లున్నవి;పాడియున్నదా;యని అడుగుట మర్యాద కాదా! కొన్నిగంటలచట గడపి మరల కులాసాగా సాయంకాలము చల్లగాలిలో కారులో యింటికి వచ్చినాము. ఆదివారంరాత్రి చర్చిలో పిల్లలు పెద్దలు స్త్రీలు పురుషులు కలసి పల్లెటూరిపాటలు, ప్రార్థనాగీతములు, హాస్యపద్యములు, జాతీయగేయములు ఒక్కగొంతుకతో పాడుట జూచి ఆనందించినపుడు ఆంధ్రదేశమున పూర్వమున్న ఆభజనలు, పాటలు, కథలు ఎందులకు మరచుచుంటిమా యని అనుకొంటిని.

రైతు కుటుంబము

ప్రతిదినము కాల మెట్లు గడపెదరో చూతము. కుటుంబము కుమారునితో ముగ్గురు వేసంగి సెలవులలో తండ్రికి వేరేకూలీ లేకుండగ పొలముపని చేయును. జమా ఖర్చులు చూచుకొన్నపుడు కొడుకు

చేయుపని కూలిపనులక్రింద వచ్చును. క్రీస్టోనురైతు యేబదిసంవత్సరములు దాటిన ముదుసలి. ఈయనభార్యయు సమానవయస్కురాలే మొత్తము వందఎకరములుగల భూస్వామి. 60 ఎకరములు ఆపిలుతోట. మిగిలినదానిలో గోధుమలు మొక్కజొన్నలు పశువులమేతకు గడ్డి మొదలైనవి పండించును. దున్నుటకు మరి యితర పనులుచేయుటకు ట్రాక్టరుమరగలదు. సామాన్యములైనపనులకు, మోతకు నాల్గుగుఱ్ఱములున్నవి. రెండు ఆవులు బాగుగపాడిఇచ్చును. పాలుదగ్గిరమార్కెట్టుకు పంపును. పాలవర్తకము చేయదలచిన రైతులు పాలా, లేక వెన్నా అని నిశ్చయించెదరు. పాలు అమ్మదలచిన పాలెక్కువనిచ్చు ఆవులనే పెంచెదరు. వెన్నవర్తకముచేసిన వెన్న ఎక్కువయుండుజాతిని జాగ్రత్త పెట్టెదరు. ఒకటిరెండు ఆవులున్న యింటిఖర్చు పోను మిగిలిన పాలను మనవలెనే పాలవర్తకుల కమ్మెదరు. పాప మీ ముసలిరైతు బాగుగ కష్టపడవలెను. తెల్లవారుజామున లేచి పాలుపితుకుట మొదలు పొలము పనివరకు అంతయు స్వయముగా చేయును. వేసవికాలమందు కొడుకుగాక కోతలసమయమున ఒక కూలివానితో కాలముజరుపును. మన రైతుభార్య గృహకృత్యములన్ని తాను చేసికొనవలసినదే. ఎవరు సాయముచేయువారు (పనివాండ్రకు సాయముచేయువారందురు)దొరకలేదని మొరపెట్టుకొన్నది. ఈమె కార్యక్రమము మనస్త్రీల కుపయోగముగ నుండకపోదు. ప్రొద్దున లేచి 6 గంటలకే ప్రాతఃకాలభోజనము సిద్ధముచేయును. 12 గంటలకు, మధ్యాహ్నభోజనము వడ్డించును. రాత్రి 7 గంటలకు తిండ్లు ముగియును. అప్పుడు ఎంగిలి చిప్పలు శుభ్రముచేసి చావడిలో అందరు గ్రామఫోనుమెటో, పత్రికలు, పది వరకు చదివి నిద్రపోయెదరు. ఈమెకున్న చక్కని ప్రోగ్రాము మన ఆఫీసర్లకున్న ఎంతబాగుండును? సోమవారమునాడు బట్టలన్నియు ఇంటివద్దనే వుతుకును. వారమునకు సరిపోవురొట్టెలు, కేకులు, మంగళవారము తయారుచేయును. బుధవారం బట్టల ఇస్త్రీ, లక్ష్మివారం లక్షణం, తన చిన్నగుఱ్ఱపు బగ్గీవేసికొని పొరుగు పెద్దమ్మలను చూచుటకు వెళ్లును. శుక్రవారంరాగానే గృహమంత శుభ్రపరచును, శనివారం, ఆదివారంరోజుకు సిద్ధముగా నుండును. ఆదివారంరోజునఅంతా విశ్రాంతి. ఈయింటియందు పనిముట్లు మనలక్షాధికారుల యిండ్లలో గూడ చూడము. మెత్తని సోఫాలు, గిఱ్ఱున దిరుగు కుర్చీలు, త్రొక్కుడు హార్మోనియము, చక్కని గ్రామఫోను, గోడమీద అందమైనట్టి బొమ్మలు చిన్నగ్రంథాలయము, వివిధరకముల మాసపత్రికలు, టెలిఫోను, రేడియో-ఎచట సంగీతము పాటలు, ఉపన్యాసములైనను విననవచ్చును-మోటారు ఇవి వారియింట నున్నవి. ముసలిజోడు పని అంతా ఎట్లు చేసుకొనగల్గుదురని సందేహము వచ్చునేమో. దానికి రహస్యము అమెరికా దేశమునందలి పనితొలగించు యంత్రములే. ముసలామెకు వంటయింట్లో ఒకప్రక్క పొయ్యి, దానిప్రక్క పళ్లెములు శుభ్రపరచు తొట్టె, దీనిదగ్గరనే నీళ్లపంపు, వంటసామానుకు బీరువా, ఇంకొకగదిలో బట్టలవుదికి పిండుమర; డబ్బున్న తివాసీలు ఊడ్చుటకు, పళ్లెములుకడుగుటకు,పాలుపితుకుటకు, రొట్టెకోయుటకు, దుంపలపై పొట్టువలచుటకు మరెన్నిటికో మరలు దొరకును.

దంపతులు ముసలివారై పోవుచున్నారు. వారి అబ్బాయి జాను మతబోధకుడుకాబోవుచున్నాడు.కాని పిత్రార్జితమునకువచ్చుట లేదు. తండ్రితాతల ఆస్తిమీద మనకుండు ఆమక్కువ వారికి లేదు. కాన వారు ఆపొలము అమ్మి వేయవలసివచ్చును. ఈగతియే అనేక కుటుంబములకు పట్టుచున్నది.

మరునాడు క్రీస్టోనురైతుతో కలసి పొలములో పనిచేసితిని. ఉదయమంతా మేము పెంటపోగుఎత్తి పొలములో విరజల్లితిమి. రెండుజాములయినతరువాత చావడిలో గడ్డి తీసి ఆపిలుచెట్ల మొదళ్ళలో వేసినాము. మాపని బాగా సాగలేదు. క్రీస్టోను మనదేశమందలి రైతుల స్థితిగతులగూర్చి, కొంచెముసేపు రాజకీయవిషయములగూర్చి మరికొంతసేపుప్రశ్నలువేసి పని సాగనిచ్చేవాడుకాడు. ఒకొక్కసారి తీసివేసే గడ్డి అట్లేయుంచినీమూ "ఏమిటోచెప్పుతావు, ముప్పదిమూడు కోట్ల ప్రజలున్నారంటావు, యింగ్లీషువారు కొన్నివేలే యున్నారు. మీ దేశమునకు మీరు స్వాతంత్ర్యము సంపాదించుకోలేకపోతే ఎవరి లోపము చెప్పు మేము సంపాదించుకోలే" యని నవ్వుచు అన్నమాటలు నాకెప్పుడుమరుపురావు."సెబాసు రైతు అన్నా సెబాసు హిందూదేశములోని నీ సోదరరైతులు గూడ నీబోటిజ్ఞాను లెప్పుడయ్యెదరో గదా!"

ఇంటరు లేకిను పల్లెటూరు

పైనజెప్పినట్లు రైతులమీద ఆధారపడి వర్తకులు, ఉపాధ్యాయులు, షాహుకార్లు, మతబోధకులు వ్యవసాయము చాలించి, విశ్రాంతి పొందుచున్న ముసలిరైతులతో ఇంటరు లేకను నిండియున్నది. జనసంఖ్య 700 అయినను 7000 గల మనపట్టణములకంటె అన్ని సౌకర్యములుగలవు. ఆవిశాలములగు వీధులు, సుందరమందిరములు వివిధరకముల విక్రయశాలలు, వినోదములకై ఏర్పడిన విశ్రాంతి నిలయములు, పిల్లలాటలకు పార్కులు, ప్రార్థనకు ప్రార్థనామందిరములు, విజ్ఞానము వెదచల్లువిద్యాసంస్థలు, విచారములేని ప్రజలు, పాశ్చాత్యదేశీయులు ప్రపంచమున సౌఖ్య మనుభవించుటకు బుట్టినట్లును మనము దుఃఖ మనుభవించుటకు బుట్టినట్లును తోచెను.

మనగ్రామములు వేనకువేలు జనసంఖ్యతో నిండియుండినను ఒక విద్యాసంస్థయైన లేక గొడ్డుపోయి ఎట్లున్నవో చూడుడు. లక్షాధికారులున్న గ్రామము లెన్నియో తపాలాఆఫీసు సౌకర్యములు లేక ఒక పత్రికయైన దెప్పించుకొనుభాగ్యము లేక పట్టణములకు పోవలసిన నరకమునకు పోవుమార్గములకంటె కష్టతరమగు తొడవరకు దిగు బురద రోడ్లతో యిబ్బందులకు నిలయమై యుండుటేమి? అచట ప్రతి రైతు గృహమునకురోడ్డు, ప్రతిగ్రామమున ఒక గ్రంథాలయము, ఒక ఉన్నత పాఠశాల, పత్రిక, ముద్రాలయము, నాటకశాల, హోటలు

యుండుటేమి? వంగదేశ గ్రామము వెళ్లిన హిందూదేశస్థితి యింకను దెలియగలదు. కాలిఫోర్నియా రాష్ట్రమున సంచార పాఠశాలల ఈజిప్టు మిత్రులు నేను కలసి రాష్ట్రమంతయు మోటారులో దిరిగితిమి. ఒక్కొక్క పట్టణము, అందలి చుట్టు తోటలు, పచ్చని బయళ్లతో ముద్దులొలుకు సుందర మందిరములు అందమైన రాచబాటలు చూచినప్పుడు “సోదరా! చూచితివా ఈదేశ మెట్లున్నదో, మనము దుఃఖము అనుభవించుటకు పుట్టినట్లున్నది” అని అంటిని. నామిత్రుడొక గొప్ప పాషాకుటుంబమున జన్మించెను. అత డిట్లనెను “నీకూ” నాకెంతో డబ్బున్నది. ఇచట పెండ్లిచేసికొని ఇచటనే స్థిరనివాస మేర్పరచుకొనవలెనని యున్నది. మన దేశములలో ఎంతడబ్బున్న ఏమి? కాని, మనమే యిచటనున్న! మన మాతృదేశ మెట్లు అభివృద్ధికి వచ్చును? మన దేశమున కూడ యిట్లే అందరుసౌఖ్య మనుభవించునట్లు చేయవలెనని సంకల్పము మాత్రము ఇచట నుండనివ్వదు., భోగమున నేమున్న దను వేదాంతులకు ఇది నచ్చకపోవచ్చును.

ఇచట ప్రచురింపబడు వారపత్రిక ప్రతివారును చుట్టుప్రక్కనున్న రైతులుగూడ పోషించెదరు. వారికి సంఘపత్రికయన్న అభిమానము ఎచటనున్నను తెప్పించుకొనెదరు.

విద్యాలయము

ఇదివరలో ప్రతి రెండుమూడుమైళ్ళకు బాటలకూడలిలోగాని బాటలమీదగాని ప్రాథమికపాఠశాలలు చుట్టుప్రక్క పిల్లల అందుబాటులో నుండెడివి. ఒకగది ఒక ఉపాధ్యాయుడు, ఇవి మార్చి అచ్చటచ్చట ఉన్నతపాఠశాలలు పెట్టుచున్నారు. ఇట్టిది ఇందొకటి గలదు. అయిదారుమైళ్ళదూరమునుంచి విద్యాలయముమోటారులమీద, పిల్లలు వచ్చెదరు.. రైతులందరుకలసి విద్యాలయము నడపెదరు. విద్య ఉచితము; నిర్బంధము. కొన్ని తరగతులకువిద్యాలయాధికారులే పుస్తకముల నిచ్చెదరు. అధికారి అతిమర్యాదతో నన్నాహ్వానించి కావలసిన విషయములన్నియు చెప్పెను. మొదటితరగతి మొదలు పై తరగతివరకు అన్నిక్లాసులకు పాఠములు చెప్పుచుండగా వినియుంటిని. చిన్నపిల్లలకు స్త్రీలే బోధించెదరు. నిజముగా వారికే పిల్లలను లోపరచుకొనుట తెలియును. మన దేశములో బడికిపోవు పిల్లలు గుడికి పోవు మేకలవలె నుండక, ఎక్కువ ఉత్సాహముతో నుందురు. మధ్య మధ్య ఆటలు పాటలు ఉండును. పాఠముల మధ్య పిల్లలకు అపుడపుడు కసరతు. ఆవిద్యావిధానముతో నేర్చుకొనవలసినవి చాలకలవు. విద్యార్థిపరీక్షలో ఒకశాస్త్రమున తప్పిన మరల దానితో తక్కినవి ఆతరగతిలోనే చదువ నవసరము లేదు. ఒకబాలుడు గణితములో ౭ వ తరగతిలోయుండి, చరిత్రలో ఆరవతరగతిలో చేరవచ్చును. ప్రతి విద్యాలయములో వృత్తివిద్య ఉండును. బాలురకు వ్యవసాయము నేర్పెదరు. విద్యాలయమునకు అంటి కొంతభూమి యుండును. బాలురు తమ సొంతపొలములో తండ్రివద్ద అద్దెకు తీసికొనికూడ ఉపాధ్యాయుని యాజమాన్యముక్రింద సాగుచేయును. ఇదిగాక అనుభవముగల రైతులు వచ్చి బాలురకు సలహాల నిత్తురు. రైతులు, విద్యాలయవ్యవసాయపండితుడు, వ్యవసాయాధికారి కలసి మోటారులమీద యితరతాలూకాలలో పొలములను చూడబోవుదురు. పిల్లలు మెట్రిక్యులేషను క్లాసు ముగించుసరికి తమపొట్ట తాము పోసుకొనే శక్తిసంపాదించుకొందురు.

స్త్రీబాలికలకు గృహనిర్మాణము, వంటపని, కుట్టు మొదలగునవి నేర్పెదరు. చదువుకున్నవానికంటెచాకలిమేలనుసామెతగా మనవిద్య మనవలెగాక బాలబాలికలకు స్వయంశక్తియు, జ్ఞానము(Vocational as well as Cultural) రెండు నిచ్చును.

విద్యాలయము తదితరసంస్థలు జూచి క్రీస్తోసుదంపతులకు వందనము లర్పించి కాలేజికి చేరుకొంటిని.

ముగింపు

చూచితిరా! ఆదేశమునందు రైతులెట్లున్నారో పల్లెటూళ్లెట్లున్నవో విద్యాలయము చూడుడు: బాలబాలికలు కలసి 160 కంటె ఎక్కువ లేరు. ఉపాధ్యాయులు 9 మంది గలరు. ఉన్నత పాఠశాల పెద్దభవనము, వృత్తివిద్య, గ్రంథాలయము, ఒకపత్రిక. వేలకు వేలు జనులున్నను పాఠశాలలు లేనిగ్రామములెన్నియో గలవు. పాఠశాలలున్న తగినభవనములు లేవు. భవనములున్న తగినవిద్య లేదు. గ్రామపెద్దలు ఏవిద్యకావలెను; ఎట్టివిద్య చెప్పుచున్నారు; అను విషయములేమియు పట్టించుకోరు. బోర్డుఅధ్యక్షులు తమపార్టీ తమహోదాకై చూచుకొనుచున్నారేకాని గ్రామములందు సరియైనవిద్యావ్యాప్తికితగు ప్రయత్నములుచేయుట లేదన్న అతిశయోక్తికాదు. వర్షకాలమున పల్లెటూరి రోడ్లసంగతి చూచిన తెలియును గాని చెప్పనలవిగాదు. బోర్డువారు తమంతటతామే చేయుట విధియైనను యిబ్బందులు చెప్పుకొనలేని సోమరులున్నారు.

గ్రంథాలయములు లేని గ్రామము లెన్నోకలవు. పత్రికలన్న మచ్చు చూడని ప్రజ కొందరు గలరు. ఇట్లున్న మనదేశ మెట్లు అభివృద్ధికి వచ్చును. దేశసౌధమునకు పునాదులైన గ్రామము లిట్లుండ, జాతీయ వృక్షమునకు వేళ్లగు రైతులు అజ్ఞానములో మునిగియుండి కొందరును దేశమెట్లుపోయినను మనకేమియను నిర్లక్ష్య భావముతో కొందరును ఉన్న మనకు ముక్తియెన్నాళ్లకు? విశాలమైన ఫలవంతమైన పవిత్రమైన పుణ్యభూమియగు భారతవర్షమున బుట్టియు, భారతీయుడని గర్వపడుచును ఆంధ్రుడనని చెప్పుటకు! ఆనందించుచు తక్కిన రాష్ట్రములకు తక్కిన దేశములకు నీవు తీసిపోదువా సోదరా? లెమ్ము, స్వర్గభూమియగు మాతృభూమి ఇతరదేశముకంటె వెనుకబడియున్నదను కళంకమును దీర్చి, తల్లి గౌరవము కాపాడుము.



శివకవులు

[క్రీ. శ. 950—1485]

నిడుదవోలు సుందరము పంతులుగారు

శ్రీగౌరీ హృదయేశ్వర!
వాగీశ్వరవదన కమలవాసిత! శుభ ల
క్ష్మీగణపతి, సురపూజిత!
రాగరహిత! విజయనగరరామయలింగా!

అవధారు! మహాదేవా!
భవదంకిత మొప్పఁ గందపద్యశతక సం
స్తవ మొసరించెదఁ గొనుమా
ప్రవిమలకృప విజయనగర రామయలింగా!

కవు లెందఱో శతకంబుల
శ్రవణానందముగఁ జెప్ప సంతసపడి నీ
వవునంటివి నావాక్కుల
రవమట్టులె వినెదో? లేదో రామయలింగా!

కవులు నిరంకుశధిషణన్
భవదంశజు లగుట వారి పాదాబ్జరజం
బవతంసముగ ధరించెద
రవణించగ, విజయనగర రామయలింగా!

భవదమల తత్త్వసారము
కవియెఱుఁగును; భవియెఱుంగఁ గలఁడే? వినమే
కవిగాంచు నన్నియెడలన్
రవిగాననిచోటు నేని రామయలింగా!

కవులెల్ల మహాశయులను
భవశాలురు; వారిహృదయఫలకంబుల 'నోం'
'శివ' యని లిఖింపఁబడుటం
బ్రవరులు సత్కౌశల విజయరామయలింగా!

అవలోకించఁగ లోకముఁ
గవి లోకముచేఁ బొగడ్తఁ గాంచినగాదే
యవిరళ చరితావాహిని
బ్రవహించుట గల్గె విజయరామయలింగా!

పవమానజవము కలమున
కవలీలంబుట్టఁ జేయునట్టిఁడుకవిగా
కెవఁడు భువిఁగలఁడు విద్యా
ప్రవణుఁడు, సర్వజ్ఞమూర్తి రామయలింగా!

శివకవులకు నవకవులకు
శివతత్త్వపరాయణులకుఁ జేమోడ్పులు వే
దవిధిం గావింతుఁ బున
ర్భవ మిఁక లేకుండ విజయరామయలింగా!

శివతత్త్వసారవేత్తకు
సవినయ సాష్టాంగనతుల సాహస్రము నే
దవిలినభక్తి నొనర్చెద
రవికోటినిభాంగ! విజయరామయలింగా!

శ్రీపతి పండితకవి శివ
దీపిక విరచించి శైవదీక్షాగురుఁడై
చేపట్టె ముక్తి పేరిటి
రాపట్టిని విజయనగరరామయలింగా!

అల యుద్ధమల్లు పనుపునఁ
దెలుఁగున మధ్యాక్కరలను దెల్పెను దొలిఁదా
నిల శ్రీపతి పండితకవి
లలితగతి న్విజయనగర రామయలింగా!

అక్కరలఁ జెప్పటాఁ దెలుఁ
గక్కరముల యుద్ధమల్లుఁ డవిఁ జెక్కించెఁగా
నిక్కమతఁ డొక్క శివకవి
రక్కన నుతియింతు నతని రామయలింగా!

గరగలకుమఠము; గుడియుఁ గొ
మరు సామికిఁగట్టి యుద్ధమల్లుఁడు తెలుగ
క్కరములలిపి శాసనమే
ర్పరిపించెం దొలుత విజయరామయలింగా!

మును 'యత్నవిత్త'ను వా(?)
క్కునకుఁ జెప్పె నాల్గువేల గోష్ఠార్థంబుల్
ఘనుఁడు శివలెంకమంచన
రనయనఘాలాంగ! విజయరామయలింగా!

|(సశేషము)

అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



పెన్సిళ్ల కర్మాగారము, చెన్నపురి



పెన్సిళ్ల కర్మాగార స్థాపకులు, కార్మికులు, చెన్నపురి

MADRAS MADE PENCILS
ہندوستان میں سب سے بڑا پنسلوں کا کارخانہ
Madras Pencil Co. Madras
مدراس پنسل کمپنی مدراس

RI JAGADGURU VISHWARADHYA
INANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7641


FACTORY
MADRAS MADE PENCILS

చెన్నపురి పెన్సిళ్ల కర్మాగారము తాలూకు ప్రదర్శనములు